Regd. No. A-4
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ANDHRA PRABHA, VIJAYAWADA.
ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
801741
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 240 ★ విజయవాడ 1-9-1961 శుక్రవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

కె. వోర్ గారి
ఆయుర్వేద
మహా భృంగరాజ
తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలను నివారించును

గంటకు నూరు కిలో గ్రాములు

మాస్కో, ఆగస్టు 31:—
... పత్తి నుండి గింజలు ఏరే యంత్రాల ఉత్పత్తిని ప్రారంభించింది. 1958 ... వాణిజ్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి పొందిన బ్రిటిష్ ... గంటకు 6 కిలోగ్రాముల పత్తిలోని గింజలను మాత్రమే ఏరగలదు. యీ కొత్త యంత్రం గంటకు 100 కిలోగ్రాముల పత్తిలోని గింజలను ఏరు తుంది. దీనివల్ల కార్మికుల పని సులభమవుతుంది.

అణ్వస్త్రపరీక్షలు తిరిగి ప్రారంభించాలని సోవియెట్ రష్యా నిర్ణయం

ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థ విధానంవలన తనకు గత్యంతరం లేకపోయినదని మాస్కో వివరణ

—: x :—

ఈచర్యవల్ల ప్రపంచం సర్వనాశనమయ్యే ప్రమాదం అధికమైనదని అమెరికా ప్రెసిడెంట్ విమర్శ

—: x :—

జెనీవాలో రష్యాతో అణ్వస్త్ర పరీక్షల నిషేధ చర్చలు సాగిస్తున్న అమెరికా ప్రతినిధిని వెంటనే పిలిపించి వేస్తున్నట్లు కెన్నెడీ ప్రకటన

మాస్కో, ఆగస్టు 31:—

అణ్వస్త్రపరీక్షలను తిరిగి ప్రారంభించనున్నట్లు సోవియట్ యూనియన్ ఇవాళ ప్రకటించింది.

"అంతర్జాతీయ పరిస్థితి వత్తిడి కారణంగా" రష్యా ఈ నిర్ణయానికి రాక తప్పకపోయిందని అధికార వార్తాసంస్థ టాస్ ప్రకటనలో ఉదహరించబడింది.

అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ ఇవాళ వాషింగ్టన్‌లో వైట్ హౌస్‌నుంచి ఒక ప్రకటనచేస్తూ సోవియెట్ యూనియన్ "సకల మానవాళిపట గురుతరబాధ్యత వహించవలసివస్తున్న"దని అన్నారు. జెనీవాలో రష్యాతో అణ్వస్త్రపరీక్షలపై సంభాషణలు సాగిస్తున్న అమెరికా ప్రతినిధివర్గ ముఖ్యుడైన శ్రీ ఆర్థర్ డీన్‌ను తక్షణం పిలిపించివేస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

ఇరవై—మూడు—యాభై, నూరు మిలియన్ల టి. ఎన్. టి. తో సమానమైన పేలుడు శక్తిగల ప్రబల అణ్వస్త్రాలు చాలా వాటిని తయారు చేయడానికి సోవియట్ యూనియన్ కార్యక్రమాలను రూపొందించుకొని వున్నది. సోవియట్ యూనియన్, తదితర ...

... మంతంగా ఉపయోగించేటందుకుగల అవకాశాలు వినియోగించుకుంటే తప్ప, శాంతి జీవన సాధనకై కృషిచేస్తున్న సకలప్రజపట్ల తనకుగల పవిత్ర కర్తవ్యాన్ని సోవియెట్ యూనియన్ నెరవేర్చినట్లు కాదు.

"భాగ్యస్థంలో అణ్వస్త్ర పరీక్షలను పాగించ ...

రామేశ్వరానంద్ నిరశనదీక్ష విరమణ

దీక్ష విరమించవలసిందిగా తారాసింగ్‌కు విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 31:—

పంజాబీసుబా నిర్మాణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా, మాస్టర్ తారాసింగ్ నిరశనదీక్షకు పోటీగా నిరాహారదీక్ష సాగించిన పంజాబ్ హిందీ రక్షా సమితి అధ్యక్షుడు స్వామీ రామేశ్వరానంద్ నేటి ఉదయం 8 గంటలకు దీక్షను విరమించారు. వేదమంత్రపఠనం జరుగుతూ వుండగా ఆయన తేనెకలిపిన పండ్ల రసాన్ని సేవించారు.

ఆయన నేడు ఉల్లాసంగా ఉన్నారు. ఆగస్టు 16 వ తేదీన ఆయన నిరశనదీక్ష ప్రారంభించారు.

స్వామీ రామేశ్వరానంద్ వయస్సు 71 సంవత్సరాలు. ఆయన నిరాహారదీక్షను విరమిస్తున్న సందర్భంలో ఆర్యసమాజం హాలు అంతా కిటకిట ...

...

అసనరిస్తున్నందుకు ఆయన ప్రధానినెహ్రూకు కృతజ్ఞత తెలియజేశారు.

తన ప్రాణాలను అర్పించడం ద్వారా మాస్టర్ తారాసింగ్ ప్రభుత్వాన్ని భయపెట్టాలనిచూస్తే తాను అతని ప్రాణాన్ని దేశసమైక్యతకంటే ఎక్కువగా పరిగణించబోనని ఆయన అన్నారు.

సిక్కులను బాధించే విధంగా ప్రవర్తించరాదని ఆయన హిందువులకు విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర ప్రయోగాలపై రష్యా నిర్ణయం:

తటస్థరాజ్యాల నాయకుల విస్మయాశ్చర్యాలు

—: x :—

వెంటనే ఎట్టి వ్యాఖ్యానం చేయజాలనని ప్రధాని నెహ్రూ ప్రకటన

బెల్గ్రేడ్, ఆగస్టు 31:—

తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు సోవియెట్ యూనియన్ నేడుచేసిన ప్రకటన బెల్గ్రేడ్ సభలో పాల్గొనడానికై వచ్చిన తటస్థరాజ్యాల నాయకులందరికీ ఎంతో ఆందోళన కలిగించింది.

నేటి మధ్యాహ్నం ఇక్కడికి చేరుకొన్న భారత ప్రధాని శ్రీ నెహ్రూను విలేఖరులు ఈ విషయమై ప్రశ్నించగా "అణ్వస్త్ర పరీక్షలకు నేను వ్యతిరేకిని. వాటిని ఎవరు, ఎక్కడ ప్రారంభించినా నేను వ్యతిరేకిస్తాను" అని అన్నారు ఆయన.

బర్మా, సిలన్, తదితర దేశాల ప్రతినిధి వర్గాల నాయకులు కూడా శ్రీ నెహ్రూ అభిప్రాయాలతో ఏకీభవించి ఆయనవలెనే తమ వ్యతిరేకతను వ్యక్తపరిచారు.

తటస్థరాజ్యాల శిఖరాగ్రసభ ప్రారంభం కాబోతుండగా సోవియట్ యూనియన్ ఇట్టి ఏకపక్ష నిర్ణయం గైకొనడం తమందరికీ ఎంతో ఆందోళన కలిగించిందని అనేక ప్రతినిధివర్గాల వారు అన్నారు.

బెల్గ్రేడ్‌సభకు హాజరవుతున్న కొన్నిదేశాల్లవారిపట్ల తన ఉపేక్షతను వెల్లడించేందుకు సోవియట్ యూనియన్ నేడు ఈ ప్రకటన చేసి ఉంటుందని కొందరు ప్రతినిధులు సూచించగా, మరికొందరు ప్రతినిధులు అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యను శీఘ్రంగతిని పరిష్కరించడానికి ఇష్టం లేకనే రష్యా ఈ నిర్ణయం గైకొని ఉండవచ్చునని అభిప్రాయం వెల్లడించారు.

బూడిదరంగు సూటు ధరించి మార్షల్ టిటో శ్రీ నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికై వేచి ఉన్నారు.

ఇద్దరు సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ ఎడ్వర్డ్ కార్డెల్జ్, శ్రీ అలెక్సాండర్ రాంకోవిక్ ప్రభృతులతోసహా అనేకమంది యుగోస్లేవియా అధికారులు శ్రీ నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికై విమానాశ్రయానికి వచ్చారు.

ఫోటోగ్రాఫర్లు, పత్రికావిలేఖరులు అనేక

(మిగతా 3 వ పేజీలో)

భారత ప్రధానికి టిటో స్వాగతం

...

విమానం నేలమీద దిగగానే శ్రీ నెహ్రూ నవ్వుతూ బైటికివచ్చి విమానం తలుపుదగ్గర కాసేపు నిలబడ్డారు. ఆ తర్వాత నెమ్మదిగా మెట్లుదిగి టిటోవైపు చూసి నవ్వుతూ క్రిందికి వచ్చారు.

శ్రీ నెహ్రూకు స్వాగతంఇచ్చే నిమిత్తం సంప్రదాయానుగుణ్యంగా విమానాశ్రయంలో ఎర్రతివాసీ పరచబడింది. తివాసీ అవలివైపున ...

ప్రదేశ్ కాంగ్రెస్‌కు పదిమంది ప్రత్యేక కార్యకర్తలు

ఏర్పాటుచేయడానికి నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 31:—

కాంగ్రెస్ ప్రచారానికి పూర్తి కాలాన్ని వినియోగించే 10 మంది కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది. వీరిలో ఇద్దరు స్త్రీ కార్యకర్తలు వుంటారు.

ఎన్నికల సందర్భంగా ప్రతి జిల్లాలోను కాంగ్రెస్ కార్యకర్తలకు వారం రోజులపాటు శిక్షణ యివ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలు గురించి ప్రజలలో వీరు ప్రచారం చేయడానికి తగిన శిక్షణ యివ్వడం జరుగుతుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ పి. రంగారెడ్డిగారు యీ విషయాలను నేడు వెల్లడి చేశారు. నెల్లూరుతో సహా రాయలసీమ జిల్లాలలో అక్టోబరు తొమ్మిది నుండి యీ శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని ఆ తరువాత అక్టోబరు 18 నుండి 24 వరకు సర్కార్ జిల్లాలలో 25 నుండి 31వ తారీఖు వరకు తెలంగాణా జిల్లాలలో శిక్షణ తరగతులనుఏర్పాటు చేస్తారు.

ఎ. ఐ. సి. సి. క్రింద నైనిటాల్‌లో శిక్షణ పొందిన ఆర్గనైజర్ యీ శిక్షణ తరగతులను నిర్వహించగలరని శ్రీ పి.రంగారెడ్డి వెల్లడిచేశారు.

అభ్యర్థుల సెలక్షన్‌లో అనుసరించే విధానం

—: x :—

రాష్ట్ర కాంగ్రెస్ వాదులలో తర్జన భర్జనలు

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 31.—

కాంగ్రెస్ అభ్యర్థుల సెలక్షన్ సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం అవలంబించే విధాన మేమిటి? ఇది నేడు రాష్ట్ర కాంగ్రెస్‌వాదులు తమలోతాము ప్రధానంగా తర్కించుకుంటున్న ప్రధాన సమస్య.

...

లను ఎన్నికల కమిటీకి నివేదిస్తారు.

గత ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయిన లోక్ సభ, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల సెలక్షన్ విషయంలో యిదే విధానాన్నే అనుసరించడం జరిగింది. అందుచేతనే ప్రస్తుతం కూడా యిదే విధానాన్నే అనుసరించే అవకాశం కలదని భావిస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్‌లో శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానంద రెడ్డి గార్లు యిరువురు రెండు వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున వారు ఏకగ్రీవంగా సమర్పించిన అభ్యర్థుల జాబితా అందరి సమ్మతిని పొందే అవకాశం వుంది.

లోక్ సభ, అసెంబ్లీ స్థానాలకు చాలామంది కాంగ్రెస్ అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకొనడం ఆశ్చర్యంగా వుంది. ఇంతమంది కాంగ్రెస్‌వాదులు దరఖాస్తులు వేయడం కాంగ్రెస్ పలుకుబడికి నిదర్శనమని భావించినప్పటికీ అభ్యర్థుల సెలక్షన్ సందర్భంలో వీరిలో వీరికి పోటీలు, తగాదాలు వచ్చే ప్రమాదం లేకపోలేదు.

ఒక వైపు రాష్ట్రమంతటా అభ్యర్థుల యోగ్యతల పరిశీలన నిమిత్తం రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు పర్యటిస్తున్నారు. వీరు వెళ్లిన ప్రతిచోట వందలాది ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా వుండగా తమకు నచ్చిన అభ్యర్థులను బలపరుస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయానికి వేలాది ఉత్తరాలు వచ్చి పడుతున్నాయి. దీనితో ప్రతి అభ్యర్థి గురించి నివేదికను తయారుచేసే పని ఎక్కువైంది. ఉదాహరణకు ఒక అభ్యర్థిని బలపరుస్తూ వేయి ఉత్తరాలు వచ్చాయి. వీరందరి గురించి విడివిడిగా రిపోర్టులను తయారుచేయవలసివుంది.

కాంగ్రెస్ అభ్యర్థులను ఒక్క కాంగ్రెస్ వారే బలపరచడం లేదు. అనేక సందర్భాలలో కమ్యూనిస్టులు, స్వతంత్ర పార్టీ వారు కాంగ్రెస్‌అభ్యర్థుల యోగ్యతాయోగ్యతలను విమర్శిస్తూ తమకు నచ్చినవారిపేర్లను సూచిస్తూ ఉత్తరాలు ...

... ఎన్నికల కమిటీ సమావేశంలో ప్రతి అభ్యర్థి గురించి క్షుణ్ణంగా చర్చ జరగాలని యీ విధానం అందరకు సంతృప్తికరంగా వుండగలదని శ్రీ వి. బి. రాజు అన్నారు.

సెప్టెంబరు ఏడవ తేదీన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల సమావేశం జరుగుతుంది.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి లోకసభచే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

శ్రీ నెహ్రూ ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించటానికి లోకసభ నేడు సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్‌కు అనుమతి నిరాకరించింది.

విశ్వాస రాహిత్య తీర్మానాన్ని బలపరుస్తూ సోషలిస్టు సభ్యులు 5 గురు మాత్రమే లేచి నిలబడ్డారు. సభా నిబంధనల ననుసరించి ఇలాంటి తీర్మానానికి అనుమతి లభించాలంటే 50 మంది సభ్యులు లేచి నిలబడవలసి ఉన్నది.

విశ్వాసరాహిత్య తీర్మానానికి అనుమతి నిరాకరించేముందు సోషలిస్టు సభ్యుడు శ్రీ ప్రభునారాయణ్‌సింగ్ లేచి ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చారు. విశ్వాసరాహిత్య తీర్మానానికి గల కారణాలను సభవారికి చదివి వినిపించాలని, అలాచేస్తే సభ్యులు దానిని బలపరచాలో లేదో నిర్ణయించుకొనగలరని ఆయన తన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు ఆచార్య రంగా, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హీరేన్‌ముఖర్జీకూడ విశ్వాసరాహిత్య తీర్మానానికి గల కారణాలను చదవాలి అన్నారు.

విశ్వాస రాహిత్య తీర్మానానికిగల కారణాలను ... సంఅయ్యంగార్ పాయింట్ ... చేశారు. 50 మంది ... రవాలి, దానికి అనుమతి ... తీర్మానం స్వీకర్య సందర్భంలో దానికిగల కారణాలను పరిశీలించవచ్చునని, లేనిపక్షంలో ఈ కారణాలకు సమాధానం చెప్పే అవకాశం ప్రభుత్వానికి ఉండదు కనుక ముందే వాటిని వెల్లడించటం ప్రభుత్వానికి అన్యాయంచేయటం అవుతుందని స్పీకర్ చెప్పారు.

స్పీకర్ రూలింగుకు నిరసన తెలుపుతూ సోషలిస్టు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

విశ్వాసరాహిత్యతీర్మానం, అభిశంసన తీర్మానం ఒకటి కాదని చెపుతూ, వాటికిగల వ్యత్యాసాన్ని స్పీకరు విశదీకరించారు. విశ్వాసరాహిత్యతీర్మానములో కారణాలు చెప్పనవసరం లేదని, అభిశంసన తీర్మానంలో కారణాలు తప్పక చెప్పాలని ఆయన అన్నారు. సభలో అధికసంఖ్యాకులు ప్రభుత్వం నడవడానికి అంగీకరించని పక్షములో ఎవరూ దానికి కారణాలు చెప్పనవసరం లేదని, 50 మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా ఉంటే దానిని తాను అనుమతించి చర్చకు తేదీ నిర్ణయించగలననికూడా స్పీకరు చెప్పారు.

విశ్వాసరాహిత్యతీర్మానానికి కారణాలు ఉదహరించవలసిందిగా అడిగే అధికారం స్పీకరుకు లేనప్పుడు తీర్మానప్రతిపాదకుడు కారణాలు వ్రాసి పంపినంతమాత్రాన స్పీకరు వాటిని చదువవలెనా అని కూడా స్పీకరు ప్రశ్నించారు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ కీలక రహదార్లు

నిర్మిస్తున్నట్లు శ్రీమతి లక్ష్మీమీనన్ ధృవీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

కాశ్మీర్‌లో తన ఆక్రమణ క్రిందనున్నభూభాగంలో పాకిస్తాన్ కీలకప్రాముఖ్యంగల రోడ్లను అక్రమంగా నిర్మిస్తున్నదని విదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ లోకసభతో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఆక్రమితకాశ్మీరు భూభాగంలో పాకిస్తాన్ ఇంతవరకు 600మైళ్ళ పొడవున కీలక ప్రాముఖ్యంగల రోడ్లను నిర్మించినవిషయం నిజమేనా ...

... త్వానికి సమాచారంలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు.

గిల్గిట్‌వద్ద విమానాశ్రయం సూపర్‌సానిక్ విమానాంకొరకు సిద్ధం చేయబడుతున్నమాట నిజమేనా అని ప్రశ్నించగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంలో విమానాశ్రయాల అభివృద్ధి జరుగుతున్నట్లువార్తలు వస్తున్నవికనుక, అమెరికా పాకిస్తాన్‌కు సూపర్‌సానిక్ విమానాలను సరఫరా చేస్తున్నదికనుక అలా వూహించడం నిర్హేతుకం కాదని ఆమె చెప్పారు.

కర్నల్ భట్టాచార్య విచారణ ప్రారంభం

విచారణ రహస్యంగాజరిపేందుకు కోర్టు నిర్ణయం

డాకా, ఆగస్టు 31:—

భారత సైనికోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ శ్రీ జి. యల్. భట్టాచార్యపై గూఢచారి చర్యల ఆరోపణలకుగాను విచారణ జరుపుతున్న ప్రత్యేక న్యాయస్థానం నేడు రెండుగంటల బహిరంగ విచారణ అనంతరం ఈ కేసు విచారణ ఆసాంతంవరకు రహస్యంగా జరిపేందుకు నిర్ణయించింది.

తనపై చేయబడిన ఐదు అభియోగాల విషయంలోను తాను నిర్దోషినని తెలియజేసిన అనంతరం న్యాయమూర్తి కర్నల్ అల్లాదాద్ కోర్టు నిర్ణయాన్ని ప్రకటించారు. విచారణ ప్రారంభించే లోపున తనకు కొన్ని పరిహద్దు పటాలు, ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందాలు అందజేయాలని శ్రీ భట్టాచార్య కోర్టునుకోరారు. ఏప్రిల్ 4 వ తేదీన అరెస్టు చేయబడినప్పుడు తాను భారత భూభాగంలోనే వున్నందున తనను విచారించే హక్కు ఈ కోర్టుకు లేదని శ్రీ భట్టాచార్య సవాలు చేశారు.

కాటంగాలో ఖైదీల తిరుగుబాటు

వందలాదిగా తప్పించుకుపోయినట్లు వార్త

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 31:—

కాటంగాలోకెల్లా పెద్దదైన ఎలిజబెత్‌విల్లీ సమీపంలోని కసపా ఖయిదునుండి నేడు వందలాది ఖయిదీలు తిరుగుబాటు జరిపిన అనంతరం తప్పించుకొని పోయినట్లు పోలీసు కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

పారిపోయిన ఖయిదీలను పట్టుకునేందుకు పోలీసులు హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు. రోడ్లను మూసివేస్తున్నారు.

అమృతసర్, ఆగస్టు 31:—

మాస్టర్ తారాసింగు ఇవాళ మరీ నీరసంగా ఉన్నారు. ఆయన సంస్థితి చాలా ఆందోళన కలిగిస్తోంది.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం విస్తరణ

—: x :—

తృతీయ ప్రణాళికలో కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 31:—

విశాఖపట్టణంలోని నౌకానిర్మాణ కేంద్ర విస్తరణ కార్యక్రమాన్ని డ్రైడాక్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

ఈ పథకాలను పూర్తిగా అమలు జరిపిన అనంతరం విశాఖపట్టణం నౌకానిర్మాణ కేంద్రంలో 50 వేల నుండి 60 వేల టన్నుల వరకు బరువుకల నౌకలను తయారుచేయడానికి వీలుండగలదు.

గత సంవత్సరం హిందుస్థాన్ నౌకాకేంద్రంలో 24 నౌకలు, రెండు చిన్న పడవలు తయారయ్యాయి. ఈ నౌకల మొత్తం బరువు 1,16,943 టన్నులు. 1959—60 లో తయారైనవి ... ఈ నౌకల విలువ 401.48 ... 1958—59 లో తయా...

రయిన నౌకల విలువ 345.36 లక్షలరూపాయలు మాత్రమే.

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రానికి చెందిన 104.25 లక్షల రూపాయల విలువగల వాటాలను 80.38 లక్షల ...

(మిగతా 3 వ పేజీలో)

బ్యాంక్ డిపాజిట్ల భీమా కార్పొరేషన్ బిల్లు

—: x :—

లోకసభలో ఆర్థిక మంత్రిచే ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

బ్యాంకులలోని డిపాజిట్లకు భీమా కార్పొరేషన్ ఒకదానిని పూర్తిగా రిజర్వు బ్యాంకుకు అనుబంధంగా ఉండేరీతిగా ఏర్పాటుచేసే బిల్లును ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోకసభలో ప్రవేశపెట్టారు.

స్టేట్‌బ్యాంక్, దానిశాఖలతో సహా అన్ని వాణిజ్య బ్యాంకులలోనుగల డిపాజిట్లను భీమా చేయడానికి కోటి రూపాయలు చెల్లించిన మూలధనంతో ఒక కార్పొరేషన్ ఏర్పాటును ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, విదేశీ ప్రభుత్వాలకు, భీమా అయిన బ్యాంకులకు చెందిన డిపాజిట్లకు మాత్రం ఈ భీమా పథకం వర్తించదు.

రు.1,500వరకు గల డిపాజిట్లకు ఈభీమా ...

డిపాజిట్ల ప్రీమియం రేటుకు ఈ కార్పొరేషన్ ఎప్పటి కప్పుడు కేంద్రం అనుమతితో నిర్ణయిస్తుంటుంది. వందరూపాయలకు ఏడాదికి 15 నయాపైసలు గరిష్ఠమైన ప్రీమియం రేటుగా ఈ బిల్లులో ప్రకటించారు.

ఒక బ్యాంక్ రద్దు అయినా, లేక పునర్నిర్మాణం అయినా, లేక మరొకదానితో విలీనం అయినా దానిలోని డిపాజిట్లకు ఈ కార్పొరేషన్ బాధ్యత వహించవలసి వుంటుంది.

ఈ కార్పొరేషన్ నిబంధనలప్రకారం భీమా ...

ప్రెసిడెంట్ కెన్నెడీ వ్యాఖ్య

వాషింగ్టన్, ఆగస్టు 31:—

అణ్వస్త్ర పరీక్షలను తిరిగి సాగించాలని సోవియట్ యూనియన్ ... "సకల మానవాళిపట్ల గురుతర బాధ్యత వహించవలసి వస్తుంది" అని అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటించారు. ...

[మిగతా 2 వ పేజీలో]

కార్టూన్



"మా అమ్మకి నుస్తీగా వుండిట. మీ ప్రయత్నంలో ఉచిత వైద్య సహాయ పథకంలోని చికిత్స దేనికి అవేమెన ఇక్కడికి వచ్చారు..."

VENUS
TRADE MARK
BANIANS
వీనస్ బనియనులు

కావలెను

అక్కౌంట్సు అసిస్టెంటు—కం—పేటో గ్రాఫర్—పిక్చర్సు డెవలపింగ్, ప్రింటింగ్ లో స్పెషలైజ్ చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం క్షుణ్ణంగా తెలిసివున్నవారు ఒక న్యూస్ పేపరు సంస్థకు కావలెను. అర్హతలు, అనుభవము తెలుపుతూ 15—9—61 లోగా దిగువ అడ్రెసుకు వ్రాయుండి.

బాక్సు నం. 1103
కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

పేరొందిన వనా భవాని జంపకానాలకు దువ్వట్లకు కమిషన్ మీద ఏజంట్లు కావలెను.

వివరములకు:
జి. కే. ఎస్. హాండ్ లూం టెక్సుటైల్సు, భవాని పి. ఎస్ ఒ (వయా) ఈరోడ్డు.

టెండర్లు

చెల్లూరు గ్రామ పంచాయతీ,
తూ. గో. జిల్లా.

ఈ దిగువ పనులకు చేసిన వారిచే ఈ క్రింది పనికి తే 5—9—1961 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అదేరోజున 4 గంటలకు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేయు కాలమున తెలుసుకొనవచ్చును.
1. మెయిను రోడ్డు కి మెటలు వేయుట రు. 5,000/— ధరావతు రు. 250/—
(సం) ఎస్. రామచంద్రరావు, బి. ఎ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసులు

విజయనగరంలోని విశాఖపట్నం డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ కు విజయనగరంలో ఒక ఆయిల్ మిల్లు, గోడౌన్ కట్టడాలు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములు, పని వివరములు టెండరుదారుకి 1 కి రు. 5 —చొప్పున ... నుంచి ఆఫీసు రోజులలో

పేరూరు పంచాయతీ

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా, పేరూరు గ్రామపంచాయతీ ఆఫీసుకు ఈదిగువ సుద పొరించిన వివరములు కలిసి సన్నాయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు తే. 9—9—61 సాయంత్రము గం. 4—00ల వరకు ఈ క్రింది సంతకము చేసినవారిచే తీసుకొనబడును. సకాలములో చేరిన టెండర్లు అదేరోజు సాయంత్రం గం. 4—30 ని.లకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ధరావతులేక ఎట్టి టెండర్లు ఆమోదించబడవు. వివరములు తెలియగోరువారు ఆఫీసు పనివేయు వేళలందు తెలిసికొనవచ్చును.
1. ఆర్. సి. సి. పైపులు 1½', 1' మరియు 0—9" డైమీటరు గలిగి 6' పొడవుతో "గవర్నమెంటుచే రికగ్నైజు చేయబడిన కంపెనీల నుండి మాత్రమే".
చెల్లించవలసిన ధరావతు రు. 25—00.
టి. వేమన్న, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఒంగోలులో పంపుల పనికి ప్రారంభోత్సవం

ఒంగోలు, ఆగస్టు 31:— ఒంగోలు శాశ్వత నీటి పథకం అమలు సందర్భంగా పట్టణంలో నీటిసరఫరా పంపులు వేసే పనికి చర్చివద్ద నిన్న ప్రారంభోత్సవం జరిపారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భానుకృష్ణ, కమిషనర్ శ్రీ రామకోటయ్య నాయుడు ప్రభృతులు హాజరైనారు.

నీటిసరఫరా పంపుల పనికి ఎనిమిదిన్నర లక్షల రూపాయలు ఖర్చుచేయదలిచారు. 150 సిది కొళాయిలు నిర్మిస్తారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సి. ఆర్. రామప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ మల్లికార్జునరావు ఆధ్వర్యాన ఈ పథకం అమలు జరుగుతున్నది.

శాశ్వత నీటి పథకానికి రు 36.4 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిన సంగతి పాఠకులకు విదితమే. ఇందులో రు 17 లక్షలు నీటిగొట్టాలు ప్రాటుకు, గుండ్లకమ్మనుండి ఒంగోలు వరకూ గొట్టాలువేయుటకు ఖర్చుచేశారు. ఇతరపన్నులకు మూడులక్షలు ఖర్చుపెట్టారు. రిజర్వాయరునిర్మాణం పూర్తికావచ్చున్నది. ఒక సంవత్సరం లోపల పూర్తి చేయడానికి కృషిచేస్తున్నారు.

గోదావరి వరద తగ్గుముఖం

భద్రాచలం, ఆగస్టు 31:— గోదావరి వరద నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. మోటారులాంచి సర్వీసు 29 నుండి తిరిగి ప్రారంభమైనది.

శ్రీ ప్లవనామ సంవత్సర
శ్రావణ బహుళ సప్తమి
1961 సెప్టెంబరు 1, శుక్రవారం
బహుళ సప్తమి సా. 4—27 వరకు
కృత్తిక సా. 5—30 వరకు
వర్జ్యం: తె. వ. ఉ. రాత్రి 7—21 వరకు

ఆంధ్రపత్రిక

1961 సెప్టెంబర్ 1, శుక్రవారం

తటస్థరాజ్యాధినేతల సమావేశం

యుగోస్లావియా రాజధానియైన బెల్గ్రేడులో, ఇరువదినాల్గు తటస్థరాజ్యాల అధినేతలు నేడు సమావేశమై, ప్రపంచాన్ని కలవరపెడుతున్న కొన్ని ముఖ్య సమస్యలను చర్చించబోతున్నారు. తమ చర్చాఫలితాలు ఆ సమస్యల పరిష్కారానికి తగిన దోహదంచేసి, తద్వారా ప్రపంచ శాంతిసందాయకాలు కావాలని వారి ఆశయం.

తటస్థరాజ్యాలనేమాట ఇపటి ఒక విలక్షణమైన అర్థంలో వాడబడుతూ వున్నది. ఈ తాటస్థ్యం ఎవరెలా పోతే మాకేమన్న ఉపేక్ష కాదు, ఒకరి తగాదాలలో మేము జోక్యం కల్పించుకోకూడదన్న ఔదాసీన్యమూ కాదు. ప్రపంచంలో అన్ని రాజ్యాలూ కలహాలులేకుండా కలసి మెలసి వుండి, ప్రపంచవాసుల శాంత్యభ్యుదయాలకు పాటుపడాలనే సుహృద్భావం దీనికి మూలం.

దురదృష్టవశాత్తూ నేడు ప్రపంచంలో, పరస్పరం ద్వేషించుకునే రెండు ప్రబలమైన కూటాలేర్పడి, తమ తీవ్ర సంఘర్షణతో విశ్వవినాశమే తెచ్చిపెట్టగల ధోరణిలో విజృంభిస్తూ ఉన్నవి. వినాశం కల్పించాలనే కోర్కె ఇరువురిలో ఎవరికీ లేదు. ఉభయులూ శాంతి నభిలషించేవారే. కాని, ఎవరికి వారు ఎదుటివారివలన ఉపద్రవం శంకిస్తూ, ఆ భయ సంశయాల ముదిగుండంలో బయటపడలేకపోతు

శాంతిని కాపాడేది యుద్ధ సన్నద్ధతయేనని వీరివిశ్వాసం. ఈ విశ్వాసంతోనే సైనిక సమాఖ్యలతో ప్రబలమైన కూటాలను నిర్మించే ప్రయత్నం జరుగుతూ వచ్చింది. ప్రపంచంలోని రాజ్యాలన్నిటినీ తమ తమ కూటాలలోనికి లాక్కోడానికి తంటాలు పడుతూ వచ్చారు. ఆ విధంగా ప్రపంచ రాజ్యాలన్నీ రెండే కూటాలుగా విభక్తమైతే, ప్రపంచానికి సన్నిహితమయ్యేది శాంతియా, లేక వినాశమా?

నిశ్చయంగా అది వినాశాన్ని సన్నిహితమొనర్చే మార్గమే. కావుననే భారతప్రధాని మొదటి నుంచీ ఆ మార్గం త్రొక్కడానికి గట్టిగా నిరాకరిస్తూ వచ్చాడు. ఎవరి కోపతాపాలనూ ఆయన లెక్కచెయ్యలేదు. ఎవరు ఏ ఆశలు చూపినా భ్రమించలేదు. ఏ కూటంలోకీ చేరకుండా తటస్థంగా వుండడానికికూడా ఎంతో ధైర్యం, సాహసం కావాలి. కాని, ఆ గుణాలకు నెహ్రూ వెతుక్కోవలసిన పనిలేదుగదా.

నెహ్రూప్రధాని మూలంగానే తాటస్థ్యమనేది నేడు ఒక శక్తిమంతమైన విధానంగా రూపొందింది. మొదట్లో ఈ తాటస్థ్యాన్ని గర్హించి భారతదేశంపట్ల వైమనస్యం చూపుతూ వచ్చిన కూటాధినేతలుసైతం ఇప్పుడు దీని ఘనతను గుర్తించి గౌరవించడం నేర్చుకున్నారు. అయితే, ఇంతమాత్రాన వారి పరస్పర సంఘర్షణలలో ఏమీ మార్పు రాలేదు. అంతకంతకు అవి మహాభయంకరంగా పెరిగిపోతున్నాయికూడా.

ఈ పరిస్థితులలో, సంఘర్షణలు పరిలింపజేయడానికి తటస్థరాజ్యాలు చేయదగినది ఏమైనా ఉన్నదా అన్వేషణ్చ ఉత్పన్నం కావడం అసహజం కాదు. రష్యా అమెరికా కూటాలమధ్య ఇటీవల సంఘర్షణలు మరింత ముమ్మరపాకంలోపడినకొద్దీ, తటస్థరాజ్యాలలో ఈ ఆరాటం ఎక్కువై కర్తవ్య మన్వేషించింది. దాని పర్యవసానమే నేడు బెల్గ్రేడులో జరుగుతూన్న తటస్థరాజ్యాధినేతల మహాసభ.

తటస్థరాజ్యాలన్నీ ప్రత్యేకంగా ఒకకూటంకట్టాలని సూచించినవారు కొందరున్నారు. కాని, నెహ్రూ దాని కెంతమాత్రం ఆమోదించలేదు. తటస్థులంతా అలా ఒక కూటంగా కట్టుకోడంవల్ల కలిగే ప్రయోజనం శూన్యం. పైపెచ్చు అనర్థం కూడా వాటిల్లవచ్చు. కూటవిధానాలతో నిమిత్తంలేకుండా ప్రతి సమస్యనూ నిష్పాక్షికంగా సమీక్షిస్తూ, ధర్మసమ్మతమైన, శాంతి సంధాయకమైన నిర్ణయా లెప్పటికప్పుడు తీసుకోడంవల్లనే తాటస్థ్య ధర్మమనేది రక్షింపబడి లక్ష్యసిద్ధికి దోహదంచేస్తుంది. ఈ నిష్ఠతో కూడిన ప్రయత్నంలో ఒక్కొక్కప్పుడు రష్యా అమెరికా కూటాలలోఏవారు సైతం ఈ తటస్థుల సూచనలను బలపరచవచ్చు.

మిత్రరాజ్యసమితి సమావేశాల్లో, కూట విభేదాలను భేదించగలిగిన ఇటువంటి సన్నివేశా లనేకం లోగడ సంభవించాయి. కనుక, తటస్థులంతా ప్రత్యేకించి ఒకకూటం కట్టడం అనావశ్యకం, అనర్థదాయకం. వ్యవస్థానిర్మాణంతో నిమిత్తం లేకుండా తటస్థులంతా తమ తాటస్థ్యాన్ని దీక్షతో కాపాడుకుంటూ వుంటే చాలు.

ఇప్పుడు బెల్గ్రేడులో సమావేశమౌతున్నవారిలో, అన్ని మైన తాటస్థ్యధర్మం గుర్తింపవచ్చునవా రెందరో చెప్పలేము. చెప్పక పోయినా, ఇంత

రుండవచ్చు. ఆ అభిమానాలు ఇప్పుడు తొలగించివేసుకోడం అసాధ్యమైనా, ఉభయకూటాల మధ్య సామరస్యం సాధించడమే ముఖ్యలక్ష్యమైనప్పుడు, వాటికి అతీతంగా వ్యవహరించడం చాలా అవసరం. ఏ ఒక కూటాన్నో అభిమానించు తున్నట్లు కనిపించే సూచనలు సామరస్య సాధన కెంత మాత్రమూ ఉపకరించవు.

వలస రాజ్యాల స్వాతంత్ర్యం, జాతి వివక్షణ, స్వయం నిర్ణయ సూత్రం, వెనుకబడ్డ దేశాల అభివృద్ధికి రాజకీయబంధనాలు లేని సహాయపద్ధతి, ఆయుధ విసర్జనం, మిత్రరాజ్యసమితి వ్యవస్థా నిర్మాణంలోచేయవలసిన మార్పులు, బెర్లిన్, అంగోలా, బిజెర్టా మొదలైన సమస్యలు—ఇలాంటివి ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. ప్రధాని నెహ్రూ ఈ సమాలోచనల్లో ప్రముఖపాత్ర వహించనున్నారు గనుక, ఇచటి నిర్ణయాలకు తప్పక ఒక విధమైన విశిష్టత ఉండగలదనే అనుకోవచ్చు. రష్యా అమెరికా కూటాలమధ్య సామరస్యాన్ని అవి ఎంతవరకు సాధించగలుగుతా యనేది ఆ తర్వాతిమాట.

'పంచవేణీ సంగమం'

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన శాస్త్ర విజ్ఞాన, చరిత్రల తెలుగు, ఉరుదూ అకాడమీ సాహిత్య ప్రచురణల ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రసంగిస్తూ, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు హైదరాబాద్ ను 'పంచవేణీ సంగమ'మని అభివర్ణించారు.

తెలుగు, ఉరుదు, హిందీ, మరాఠీ, కన్నడ భాషలు అయిదింటికి నిలయమైన కారణంగా హైదరాబాద్ ను పంచవేణీ సంగమంగా వర్ణించడంలో ఔచిత్యం తొణికిసలాడుతున్నది.

ప్రాదేశికంగా ఉత్తర, దక్షిణ భారతాలకు హైదరాబాద్ వారధి. సాంస్కృతికంగా దక్షిణోత్తర భాషలకు, ఆ భాషా సంప్రదాయాలకు కూడలి. అశేష భారతావనికి హైదరాబాద్ అద్దం వంటిదన్నా అతిశయోక్తి కాజాలదు.

ఈ వైవిధ్యం సంతోషదాయకమే. ఒకే నగరంలో పలు భాషా సంస్కృతుల సమన్వయం సహజీవనానికి, సమగ్ర భారత జాతీయతకు దారితీయగలదు. అందుచేత, ఈ వైవిధ్యాన్ని పోషిస్తూ, భాషరీత్యా అల్పసంఖ్యాకులైన ప్రజలకు అభయమివ్వడం అధిక సంఖ్యాకుల ప్రథానధర్మం.

ఆంధ్ర, తెలంగాణాల లీపికరణకు పూర్వం హైదరాబాద్ రాష్ట్రంలో కన్నడ, మరాఠీ ప్రజలకుగల సంఖ్యాబలం ఇప్పటి ఆంధ్రప్రదేశ్ లో లేనంత మాత్రాన పై రెండు భాషలకు చెందిన ప్రజలు తమ యోగక్షేమాలనుగురించిగానీ, వివిధ రంగాలలో తమ అభ్యుదయాన్ని గురించిగానీ, ఏమాత్రం ఆందోళన పడవలసిన అవసరం ఉండరాదు.

విద్యా విషయంలో నేమి, ఉద్యోగాల సందర్భంలో నేమి న్యాయతః వారి పౌర హక్కులకు కెంతమాత్రం భంగం వాటిల్లరాదు. అంతేకాదు; హైదరాబాద్ పౌర జీవితంలో వెనకటి వలెనే వారు సముత్సాహంతో భాగస్వాములుగా పాల్గొనే అవకాశాలు సంకుచితం కారాదు.

భాషా అల్పసంఖ్యాకవర్గాలపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ... [illegible] ... మైన ఉదారమైన వైఖరి నవలంబిస్తున్న సంగతి సర్వసిద్ధం. అయితే, ఇది కేవలం ప్రభుత్వశాసనాలు, పరిపాలనా విధానాల వల్లనే సాధ్యమయ్యే పని కాదు. ప్రజలు, అధికారేతర ప్రజాసంస్థలుకూడా ఈ సామరస్యానికి సర్వవిధాలా తోడ్పడాలి.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద శ్లాఘనీయమైన కృషిచేస్తున్న శాస్త్ర విజ్ఞాన, చరిత్రల అకాడమీ వలెనే, తదితర సంస్థలుకూడా ఈ 'పంచవేణీ సంగమ' భావాన్ని ప్రోత్సహించి, జాతి సమైక్యతకు ఆంధ్రులదే అగ్రస్థాన మన్న కీర్తిని సాధించగలరని మనసారా ఆశిస్తున్నాము.

పంచాయతీ రాజ్యం కమీషనర్ పదవి

శ్రీ కె. ఎస్. అనంతరామన్ నియామకం

హైదరాబాద్, ఆగస్టు 31— ఆంధ్రప్రదేశ్ రివిన్యూబోర్డు ద్వితీయ సభ్యుడు శ్రీ కె.ఎస్. అనంతరామన్ పంచాయతీరాజ్యం కమీషనరుగా నియామకమయినట్లు అధికార పూర్వకంగా తెలుస్తున్నది. రివిన్యూబోర్డు సభ్యుడుగా ఆయన పదవి కొనసాగిస్తారు.

పంచాయతీ రాజ్యానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

పంచాయతీ రాజ్యం శాఖ రేపటినుంచీ అమలులోకి వస్తుంది.

జాయింటు డెవలప్ మెంటు కమీషనరు శ్రీ కె. వి. లాల్ పంచాయతీ రాజ్యానికి జాయింటు కమీషనరుగానియామకం కావచ్చునని తెలుస్తున్నది.

విజయవాడలోపోస్టుకార్డుల కొరత

విజయవాడ, ఆగస్టు 31:— విజయవాడ పోస్టాఫీసులలో ఇన్ లాండ్ కవర్లు దొరకడంలేదు. దానివల్ల గత నాలుగురోజులుగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

అంతర్జాతీయ కాఫీ ఒప్పందం

సభ్యత్వానికి భారతదేశానికి ఆహ్వానం

కోయంబత్తూరు, ఆగస్టు 31:— అమెరికాలోని కాఫీ ఉత్పత్తిదార్లు కొన్ని ఇతర దేశాల కాఫీ ఉత్పత్తిదార్లతో చేసుకున్న అంతర్జాతీయ కాఫీ ఒప్పందంలో చేరవలసిందిగా భారతదేశాన్ని కూడా ఆహ్వానించారని కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ ఒప్పందంలో ఇండియా, ఇండోనేషియా మినహాయించి చాలాదేశాలు సభ్యులుగా ఉన్నాయి.

వివిధ దేశాలలో కాఫీపంట ఉత్పత్తి ఎగుమతులు, ధరల కంట్రోలు విషయాలను ఈ సంఘం వారు నిర్వహిస్తారు.

శ్రీ సీతారామరెడ్డి ఇక్కడ జరిగే కాఫీ ఎగుమతుల వేలం సందర్భంగా వచ్చారు.

ఆయన ఇటీవల మైసూరులోని చిక్ మగళూరు జిల్లాలో సంభవించిన వరదలవల్ల 600 ల ఎకరాల కాఫీపంట దెబ్బతిన్నదని కూడా అన్నారు. వచ్చే సంవత్సరం 50 నుంచి 55 వేల మెట్రిక్ టన్నుల కాఫీపంట ఉత్పత్తి కాగలదని ఆయన అంచనా వేశారు. ఈఏడు 67 వేల టన్నుల పంట ఉత్పత్తి అయింది.

కర్నల్ భట్టాచార్య కేసు

సైనిక న్యాయస్థానమే విచారించాలని తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం పునరుద్ఘాటన

ఢాకా, ఆగస్టు 30:— కర్నల్ భట్టాచార్య కేసుకు సంబంధించిన ప్రతి విషయాన్ని సైనిక న్యాయస్థానానికి సమర్పించాలే కాని, ఇతర అధికారులకు సమర్పించరాదనే తన నిశ్చయాన్ని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

కర్నల్ భట్టాచార్య కేసు విషయములో తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరిని తెలుపుతూ తూర్పు పాకిస్తాన్ చీఫ్ సెక్రటరీ ఢాకా లోని భారత హైకమీషనర్ కు ఒక లేఖను పంపారు.

బ్రాజిల్ ప్రతిష్టంభన

ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నట్లు వార్తలు

రియొ, డి, జనీరో, ఆగస్టు 30:— బ్రాజిల్ ప్రెసిడెంటు రాజీనామా ఫలితంగా ఏర్పడిన ప్రతిష్టంభన ఇంతవరకూ పరిష్కరింపబడలేదు. సీనియర్ గౌలార్ట్ కు ప్రెసిడెంట్ అధికారాల నిస్తూ పార్లమెంటు సిఫార్సు చేయవచ్చుననీ, అయితే అసలు అధికారాలన్నీ మంత్రిమండలి చేతిలోనే ఉండగలవని రాజధాని బ్రాసిలియా వార్తలద్వారా తెలియవస్తున్నది.

వరంగల్ జిల్లాలో ప్యాకేజీ పథకం

వరంగల్, ఆగస్టు 31:— ... 1961 ఖరీఫ్ పంట సందర్భంగా 1800 ఎకరాల ప్రాంతములో ప్యాకేజీ పథకాన్ని అమలుపరచడానికి పదకొండు గ్రామాలను ఎంచడానికి నిర్ణయించారు.

ఈ ఏడాదికి సమితి, పని కేతర ప్రాంతాలకు ప్రత్యేక ఖరీఫ్ అప్పులకు గాను రెండు లక్షల రూపాయలను కేటాయించారు. 1961—62 లో చిన్న నీటి వనరుల పనులకు రు. 61948 మంజూరు చేశారు.

1961—62 మే మొదటి అభివృద్ధి అప్పు క్రింద సమితికి రు. 750 వంతున, మహబూబాబాద్, అబ్బాయి పాలెం, కొడకండ్ల, వర్ధన్నపేట, జనగామ్, సంగెం, ఘన్ పూర్, ములుగు, పరకాల, కమలాపూర్ లకు మొత్తం రు. 7500 లు కేటాయించారు.

కలెక్టరు శ్రీ మొహసిన్ బిన్ జబ్బార్ అధ్యక్షత వహించారు.

ఒంగోలు సమితికి ప్రభుత్వ ఆదేశం

(మన విలేఖరి)

ఒంగోలు, ఆగస్టు 31:— 1961—62 బడ్జెట్టును మంజూరు చేయలేక పోయినందున, జిల్లా పరిషత్తుల, సమితుల చట్టంలోని 63 వ సెక్షను క్రింద ఒంగోలు సమితికి కారణం తెలియజేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం నోటీసు జారీ చేసింది.

ముప్ఫై రోజులలోగా బడ్జెట్టును మంజూరు గొనా తీర్మానం చేయాలనీ, లేదా సంతృప్తికరమయిన సంజాయిషీ పంపాలనీ, ఆదేశించారు.

ఒంగోలు సమితి ప్రెసిడెంటు శ్రీ కె. రామలింగారెడ్డి సెప్టెంబరు 4 న సమావేశం ఏర్పాటు చేసారు.

ఇండియాలో తొలి స్వేచ్ఛా వాణిజ్యమండలం

కాండ్లావద్ద స్థాపించడానికి నిర్ణయం

అహమదాబాద్, ఆగస్టు 30:— ఇండియాలో తొలిగా స్థాపించబడనున్న స్వేచ్ఛా వాణిజ్య మండలం కాండ్లావద్ద స్థాపించబడగలదు. కాండ్లా రేవుకు అయిదుమైళ్ల దూరంలో స్థాపించబడనున్న ఈ వాణిజ్య మండలం మొదట్లో, 600 ఎకరాల మేరవరకు వ్యాపించి ఉంటుంది.

కాండ్లా స్వేచ్ఛా వాణిజ్య మండలం ప్రత్యేకాధికారి శ్రీ జి. ఎల్. మెహతా నేడు ఈ విషయాన్ని పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఆగస్టు 31:— నిన్న ఉదయం రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా వ్యవహారాలమంత్రి శ్రీ మండుమల నరసింగరావు గవర్నరు గారిని సందర్శించారు.

జన్మలిస్టుల చట్టం సవరణలు

త్రైపాక్షికసమావేశంలోచర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— నేడు ఇక్కడ కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆబిద్ ఆలీ అధ్యక్షతన జరిగిన త్రైపాక్షిక సమావేశములో, వర్కింగ్ జర్నలిస్టుల చట్టంలోని కొన్ని సవరణలకు సంబంధించిన సమస్యలు చర్చించబడినవి.

ఈ సవరణలో ముఖ్యమయినది 15 సంవత్సరాల సర్వీసు పిదప రాజీనామా ఇచ్చిన జర్నలిస్టులకు గ్రాట్యుయిటీని ఇచ్చే విషయం.

పంచాయతీలకు భూమిశిస్తు అప్పగించాలి

గ్రామాభివృద్ధిసంఘ పరిశీలకుల అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 31:— గ్రామాభివృద్ధి సమస్యల పరిశీలక సంఘమువారు భూమి శిస్తును, గ్రామ పంచాయితీలకు పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఇవ్వడం మంచిదని అభిప్రాయపడ్డారు.

ఈ పరిశీలక బృందం నల్గొండ జిల్లాలో పర్యటించి, ప్రజలు పంచాయితీ రాజ్య పాలనలోనూ, అభివృద్ధి కృషిలోనూ చూపుతున్న ఉత్సాహాన్ని అవగాహన చేసుకున్నారు. వీరు జిల్లా పరిషత్ సమావేశములో పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ అబిద్యూర్ ఖాన్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి గార్లు స్వాగతం చెప్పారు.

గూడూరు-మనుబోలు మధ్య కొత్తరైలుమార్గం

(మన విలేఖరి)

గూడూరు, ఆగస్టు 31:— గూడూరు — మనుబోలు మధ్య కొత్తగా నిర్మించిన రైల్వే (స్లో) మార్గానికి నిన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. కె. శ్రీనివాసన్ లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ రైలుమార్గ నిర్మాణానికి తొంభైతొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు అంచనా వేస్తున్నారు. ఈ రైలుమార్గంవల్ల ఆ రెండు స్టేషనులమధ్య రద్దీ తగ్గగలదని ఆశిస్తున్నారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి. సింగ్ గూడూరు రైల్వే స్టేషనును నిన్న సందర్శించారు. మనుబోలు — గూడూరు మధ్య కొత్తగా వేసిన "స్లో" రైలు మార్గాన్ని విజయవాడకు వెళుతూ పరిశీలించారని తెలిసింది.

సోషలిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం

కటక్, ఆగస్టు 31:— అఖిల భారత సోషలిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో సెప్టెంబరు 13నుండి 16వరకూ జరుగుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాబిరాయ్ ఇక్కడ ప్రకటించారు. ఇతర విషయములతో పాటు వచ్చే జనరల్ ఎన్నికలకు పార్టీ సన్నాహాలను గురించి ఈ సభలో ప్రధానంగా చర్చిస్తారు.

తృతీయ ప్రణాళికలో ఎరువుల ఫ్యాక్టరీలకై రు.250 కోట్లు ప్రత్యేకింపు

—శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 31:— ప్రతి రాష్ట్రంలోను ప్రభుత్వ ప్రైవేటురంగాలు రెంటిలోను అనేక ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించే నిమిత్తం తృతీయ ప్రణాళికలో రు. 250 కోట్లు ప్రత్యేకించబడినవని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఇక్కడ చెప్పారు.

అనుకున్న ప్రకారం తృతీయ ప్రణాళిక సాగితే వ్యవసాయోత్పత్తి లక్ష్యం సాధించడానికి అదనపు ఆధారాలు అన్వేషించడం అవసరమని రాష్ట్ర వ్యవసాయ మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ఆయన తెలియజేశారు.

వ్యవసాయోత్పత్తికి, అంటే ఆహారపంటలు, వ్యాపార పంటలు రెంటికి ప్రణాళికా సంఘం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందని ఆయనచెప్పారు.

పెద్ద, చిన్న నీటివనరులు, భూసార సంరక్షణ, సహకారం, వీటికి సంబంధించిన పథకాలకు రు. 1280 కోట్లు తృతీయ ప్రణాళికలో కేటాయించారని చెప్పారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి పదికోట్ల టన్నులు, బెల్లం కోటి టన్నులు లక్ష్యంగా నిర్ణయించారని చెప్పారు.

రసాయనిక ఎరువులు తగినంతగా సరఫరా చేయవలసినఆవశ్యకతనుగురించి నొక్కి చెపుతూ ప్రస్తుత అంచనాల ప్రకారం తృతీయ ప్రణాళిక అంతానికిదేశంలో 8 లక్షల టన్నుల నత్రజని ఎరువులు మాత్రమే తయారు కాగలవని, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సూచించినదని, అయితే అప్పటికి 10 లక్షల టన్నుల ఎరువులు దేశంలో తయారు చేయటం ప్రణాళిక లక్ష్యమని శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు.

ప్రతి రాష్ట్రంలోకూడా ప్రభుత్వ ప్రయివేటు రంగాలు రెండింటిలోను, అనేకమయిన ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించడానికి ప్లానింగ్ కమిషన్ అవకాశాలను కేటాయించినదని ఆయన తెలియజేశారు. తృతీయ ప్రణాళికా కాలంలో ఈ ఫ్యాక్టరీల స్థాపనకు రు. 250 కోట్లు ప్రత్యేకించబడినవనికూడ ఆయన చెప్పారు.

ప్రణాళిక షెడ్యూలు ప్రకారం వివిధ రాష్ట్రములలో తగినన్ని ఎరువులు ఫ్యాక్టరీలు స్థాపించడానికి దానికి సంబంధించిన మంత్రిత్వ శాఖ చర్యలు గైకొనటంఆవసరమని శ్రీమన్నారాయణ్ అన్నారు.

ఈ విషయంలో తగిన జాగ్రత్త తీసుకోని పక్షంలో దేశంలో రానున్న సంవత్సరాలలో నత్రజని ఎరువుల కొరత ఏర్పడగలదనీ, వ్యవసాయోత్పత్తిని అధికం చేయుడానికి ఈ కొరత ప్రతిబంధకం కాగలదనీ, ఆయన చెప్పారు. విదేశీ మారక ద్రవ్యస్థితి కష్టంగా ఉండడం చేత రసాయనిక ఎరువులను దిగుమతి చేసుకొనగల శక్తి మనకు చాలా పరిమితంగా ఉన్న సంగతి అందరకూ తెలిసిన విషయమేననీ, అందుచేత ఎరువుల ఫ్యాక్టరీలను దేశంలోనే అకుంఠిత దీక్షతో స్థాపించడానికి చర్యలు గైకొనటం అత్యవసరమనీ, ఆయన నొక్కివక్కాణించారు.

వ్యవసాయోత్పత్తిని అధికం చేసే నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ ప్రాంతాలలో భూసంస్కరణ శాసనాలను పూర్తి చేయుడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీ శ్రీమన్నారాయణ చెప్పారు. ఈ భూసంస్కరణలు కూడ రానున్న రెండు సంవత్సరాలలో పూర్తి కావాలని ఆయన చెప్పారు.

వాణిజ్యపు పంటలకు, ఆహార ధాన్యాలకు, ప్రతి సంవత్సరం పంటలు వేయడానికి బాగా ముందుగనే కళ్ళంలో ధరలు ఎంత ఉండాలో నిర్ణయించవలసిన అవసరం గురించి నొక్కి చెపుతూ, బహిరంగ మార్కెట్టు ద్వారా నిల్వలు ఏర్పాటు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఇలా చేస్తే, వ్యవసాయ ధరలు ఉత్పత్తి దారులకు వాడకం దారులకు కూడా సమంజసంగా ఉండే స్థాయిలో స్థిరం కాగలవని, ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో లక్షలాది రైతులకు ఇచ్చిన ఈ హామీని ప్రభుత్వం అసలు పరచగలదనే ఆశిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రైతులకు వారి పంటల ధరలను గురించిన ఇలాంటి హామీ లేకుండా వారు తమ ఉత్పత్తిని అధికం చేయాలని ఆశించటం నిష్ప్రయోజనమని శ్రీ మన్నారాయణ్ వక్కాణించారు.

వ్యవసాయ శాఖకు, పశుపోషణ శాఖకు, నీటి పారుదల శాఖకు, సహకారాభివృద్ధి శాఖకు మధ్య సన్నిహితమయిన సమన్వయం అవసరమని ఆయన కోరారు. వ్యవసాయ, పశు సంక్షేమ శాఖలకు సక్రమమయిన వారిని శిక్షణనిమిత్తం ఆకర్షించడానికి ఆ శాఖలలోని వేతనాలను పెంచటంకూడ అవసరమని ఆయన సూచించారు.

రష్యా నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

ప్రయోజనాల రక్షణకు అవసరమౌ... ... ఆలకు దారితీసివస్తున్నది.

"మిత్రరాజ్యసమితి ని రష్యనిర్ణయం పూర్తిగా ఉపేక్ష్యం చేస్తున్నది.

"ఈ నిర్ణయం ... ప్రమాదం అధిక ... యుం యావత్ ... తున్నది.

"సంపూర్ణ, సమగ్ర ఆయుధ విసర్జనయంలో సోవియట్ యూనియన్ చేస్తున్న ప్రకటనలు పూర్తిగా వంచనతో కూడినవని అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభించనున్నట్లు మాస్కోనుంచి వెలువడిన ప్రకటన సూచిస్తున్నది."

ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటనను వైట్ హౌస్ ప్రచారశాఖ కార్యదర్శి శ్రీ ఆండ్రూ హాచర్ పత్రికా విలేఖరులకు చదివి వినిపించారు. అయితే, అమెరికా కూడా అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభిస్తుందో లేదో ఆయన తెలియజేయలేదు.

వైట్ హౌస్ ప్రకటన ప్రతులను విలేఖరులకు అందజేసినపిమ్మట, "అణ్వస్త్ర పరీక్షలను మేము ప్రారంభించనున్న సూచనలేవీ ఇక ఇంతలో లే"దని శ్రీ హాచర్ అన్నారు.

ఇటువంటి నిర్ణయానికి అమెరికా రావచ్చునో లేదో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ఈ ప్రభుత్వంలోని అత్యున్నతాధికారులతో ప్రెసిడెంట్ కెన్నెడీ రాత్రి 24 గంటలలోను ఉన్నతస్థాయి సమావేశాలు వరుసగా జరుపుతున్నట్లు మాత్రం ఆయన తెలియజేశారు.

రష్యా నిర్ణయాన్ని గురించిన తొలి సూచన రాత్రి ఏడుగంటల 40 నిమిషాలకు (గ్రీనిచ్ కాలం) వైట్ హౌస్ కు అందినదనీ, అప్పుడు ప్రెసిడెంట్ కెన్నెడీ పత్రికా విలేఖరుల సమావేశానికి వెళ్లబోతున్నారని శ్రీ హాచర్ అన్నారు.

విలేఖరుల సమావేశంలో ప్రెసిడెంట్ ఇరువది నిమిషాలసేపు ప్రసంగించే పనికి, సోవియట్ యూనియన్ ఒక ప్రకటన చేయనున్నట్లు వైట్ హౌస్ కు వార్త అందింది. గూఢచారి వర్గాలనుంచి వచ్చిన సమాచారంతో కొంత వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. ఈ వర్గాలు కొవటో వెల్లడించే శ్రద్ధ శ్రాతింపా తీసుకొన బోవడంలేదని ఆయన అన్నారు. ఈ సమాచారం "ఇటువంటి విషయాలకు మూడు(మా)టు (వైట్ హౌస్) సిబ్బంది ఇద్దరు ముగ్గురికి" చేరినదని ఆయన అన్నారు.

రాత్రి ఏడుగంటల 40 నిమిషాలకు అందిన "సావధానిక", మాస్కోనుంచి "అత్యంత విశిష్ట ప్రాధాన్యంకల ప్రకటన ఒకటి రానున్న సూచనా" అని శ్రీ హాచర్ తెలియజేశారు.

పంచాయితీరాజ్ పరిశీలకబృందం

ఏలూరు, ఆగస్టు 31:— గ్రామీణ అభివృద్ధి సలంటరీ ఏజెన్సీల సంఘం పరిశీలక బృందం శ్రీ ఆర్. కె. పాటిల్ అధ్యర్యాన 26 న ఇక్కడకు వచ్చింది. పెదపాడు, దెందులూరు, భీమడోలు బ్లాకులు సందర్శించారు. పెదపాడులో సమితి అధ్యక్షుడు శ్రీ వి. దశరథరామయ్య స్వాగతం చెప్పారు.

ఏలూరు బ్లాకును కూడా సందర్శించారు. కలెక్టర్ శ్రీ సర్దార్ ఖాన్ అధికార వికేంద్రీకరణను గురించి వివరించారు.

పీనల్ కోడ్ సవరణ బిల్లు లోకసభలో చర్చ ప్రారంభం

బిల్లుపై ప్రజాభిప్రాయం తీసుకోవాలని వివిధ పక్షసభ్యుల సూచనలు

ఢిల్లీ, ఆగస్టు 31:— విచ్ఛిన్నకర ధోరణులను, కులమత ధోరణులను సమర్థవంతంగా అణచివేయటానికి ప్రభుత్వానికి అదనంగా అధికారాలు ఇస్తున్న భారతీయ శిక్షాస్మృతి సవరణబిల్లును నిన్న లోకసభలో ప్రతిపక్ష సభ్యులు, కొందరు కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం తెచ్చిన బిల్లులన్నిటిలోకి ఇది లోపభూయిష్టమైనదని శ్రీ హూవర్ హసిటా (స్వతంత్ర—అస్సాం) తర్కించగా, ఇంతవరకు సభముందుకు వచ్చిన బిల్లులన్నిటిలోకి ఇది అత్యంత వివాదాస్పదమైనదని శ్రీ నషీర్ జబూవా (స్వతంత్ర) అన్నారు.

ఈ బిల్లును ప్రజాభిప్రాయార్థం సర్క్యులేట్ చేయాలని లేదా ఇప్పుడు కాక తర్వాత ఎప్పుడైనా దీనిని ప్రవేశపెట్టాలని శ్రీ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు), శ్రీ నాథ్ పాయ్ (పి. ఎస్. పి), శ్రీ వాజపేయి (జనసంఘ్) కోరారు.

ఈ బిల్లు భారతీయ శిక్షాస్మృతిలోని 153— ఎ సెక్షన్ ను సవరిస్తున్నది. భిన్న మతవర్గాలమధ్యగాని, భిన్నభాషలవారి మధ్యగాని, భిన్నకులాలవారిమధ్యగాని,భిన్నవర్గాలవారిమధ్యగాని శత్రుత్వాన్ని, ద్వేషాన్ని పెంచినా, లేక పెంచటానికి ప్రయత్నించినా అలాంటి చర్య శిక్షార్హమైన నేరం అని ఈబిల్లు ప్రతిపాదిస్తున్నది.

మతసామరస్య నిర్వహణకు హానికరమైన ఏచర్య అయినా శిక్షార్హమని కూడ ఈబిల్లు చెప్పుతున్నది. ఈ నేరాలు చేసిన వారికి 3 సంవత్సరాల వరకు ఖైదుశిక్ష, జరిమానా విధించటానికి ఈబిల్లు అధికారం ఇస్తున్నది.

హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ బి.ఎన్. దాతార్ ప్రసంగిస్తూ ఈబిల్లు, ప్రజాప్రతినిధుల చట్టానికి ప్రతిపాదించ తలచిన సవరణలు ప్రభుత్వం విచ్ఛిన్నకర ధోరణులను అరికట్టి జాతీయ సమైక్యతను పెంపొందించటానికి తీసికొన్న చర్యలలో ఒక భాగమని చెప్పారు.

కాంగ్రెసు సభ్యులలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారిలో శ్రీ మహావీర్ త్యాగి, పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ ఉన్నారు. వారు ఈబిల్లు సూత్రాన్ని బలపరిచారు. అయితే మత విద్వేషాలను రెచ్చగొట్టేవారిపై చర్యలు తీసికొనటానికి తగినన్ని అధికారాలు ఇప్పటికే ఉండటంచేత ఈ బిల్లు అనవసరమని వారు అన్నారు. రాజ్యాంగంలో హామీ ఇవ్వబడిన వాక్, ప్రసంగ స్వాతంత్ర్యాలకు ఈ బిల్లు హానికలిగించ వచ్చునని శ్రీ భార్గవా అన్నారు.

శ్రీ హెూవర్ హసిటా ప్రసంగిస్తూ, అస్సాం ప్రభుత్వం కొంత ప్రజలకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.

శ్రీ ఎన్. సి. కాశ్లివాల్ (కాంగ్రెస్ — రాజస్థాన్) బిల్లు ఆశయాన్ని ప్రశంసించారు. అయితే కుల మత తత్వ రాజకీయపార్టీలను నిషేధిస్తూ రాజ్యాంగాన్ని సవరించని పక్షంలో దీని ఆశయం నెరవేరదని ఆయన అన్నారు.

డాక్టర్ ఎ. కృష్ణస్వామి (స్వతంత్ర — మద్రాసు) బిల్లును వ్యతిరేకిస్తూ ఇది విశాల దృష్టిగల మనస్తత్వాన్ని సంకుచితం చేసే చర్య అని అన్నారు.

ప్రవర్తనా నిబంధనలను తయారు చేయుటం కోసం అన్ని పార్టీలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీ మహావీర్ త్యాగి సూచించారు. జాతీయ సమైక్యతకు, మత సామరస్యానికి హానికరమైన చర్యలలో దిగకుండా అన్నిపార్టీలు తమంతటామే చూసుకోవాలని ఆయన అన్నారు.

త్వరపడి ఈ బిల్లును ప్రవేశపెట్టేబదులు దేశంలో జాతీయ వ్యతిరేక శక్తులను ఎదుర్కొనే నిమిత్తం దీనిని ప్రజాభిప్రాయార్థం సర్క్యులేట్ చేయవచ్చునని శ్రీ నాథ్ పాయ్ సూచించారు.

శ్రీ రఘునీర్ సహాయ్ (కాంగ్రెస్ — యు.పి.) బిల్లును బలపరుస్తూ ప్రజల సామరస్యాన్ని కాపాడటానికి గట్టి చర్యలు తీసికొనే అధికారం ఇస్తున్న ఈ బిల్లును ఎవరైనప్పటికి ఎందుకు వ్యతిరేకించాలో కారణం కనిపించటం లేదని అన్నారు.

శ్రీ కె. సి. శర్మ (కాంగ్రెస్ — యు. పి.) బిల్లును సమర్థిస్తూ ఈ సవరణలో అసాధారణంకేమీ లేదని, అన్ని అభ్యుదయకర దేశాలలోను ఇలాంటివి ఉన్నవని అన్నారు.

శ్రీ గణపతిసహాయ్ (స్వతంత్ర — యు. పి.) బిల్లుకు మొత్తంమీద తాను అంగీకరిస్తున్నానని, అయితే మత విద్వేషాలను అంతం చేయటం ఈ బిల్లు ద్వారా సాధ్యమవుతుందని తాను అనుకోవటం లేదని చెప్పారు.

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

బెల్‌గ్రేడ్ సభకు ప్రధాని నెహ్రూ పయనం

విమానాశ్రయంలో శ్రీ రాధాకృష్ణన్ ప్రభృతులచే ఘనంగా వీడ్కోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30—

తటస్థ రాజ్యాల శిఖరాగ్రసభలో పాల్గొనే నిమిత్తం ప్రధాని నెహ్రూ నేడు బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెళ్లారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విదేశరాయబారులు పాలెం విమానాశ్రయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు చెప్పారు.

ఏర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు చెందిన బోయింగు విమానంలో ఎక్కేముందు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ శ్రీ నెహ్రూను సమీపించి 'ఆరోగ్యంగా ఉండండి, తిరిగి క్షేమంగా రండి'' అని చిరునవ్వుతో అన్నారు.

తటస్థరాజ్యాల శిఖరాగ్రసభ విజయావకాశాలు గురించి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ''శాంతియుత సామరస్య వాతావరణాన్ని ఏర్పరచడమే మా ఆశయం'' అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధాని నెహ్రూ నేడు బయలుదేరేముందుగా ...

ప్రెసిడెంట్ షోంబీకి హృద్రోగం

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 31:—

కటంగా ప్రెసిడెంటు మోయిస్ షోంబీ నేడు ఆకస్మికంగా గుండెపోటు వచ్చి క్రింద పడిపోయినట్లు ఆయన పరివారానికి చెందిన ఒక సభ్యుడు తెలియజేశారు.

శ్రీ షోంబీ ఆ సమయంలో తన గృహంలో ఒక ప్రతినిధి వర్గంతో మాట్లాడుతున్నాడని, ...

డి.ఎస్.పి.పై కాల్పులు జరిపిన సబిన్‌స్పెక్టర్

రాజకోట, ఆగస్టు 31 —

... డిప్యూటీ సూపరింటెండెంటు మీద, ఆయన గుమాస్తా మీద గత అర్ధరాత్రి కాల్పులు జరిపినట్లు ఇక్కడ వార్త అందింది. ఈ విషయం తెలియగానే రాజకోట జిల్లా పోలీసు సూపరింటెండెంటు వెంటనే వాంకనీర్ బయలుదేరి వెళ్ళారు.

వాకనీరులో గల ఈ పోలీసు సబిన్‌స్పెక్టరు పేరు అజిత్‌దాన్ గాధ్వి అని, ఈ కాల్పులు జరిపిన ... తర్వాత అతని శవం కాల్పులు జరిపిన స్థలానికి ... దూరములో కనిపించినదనికూడ ఈ వార్త ... తున్నది.

కాల్పులకు గురి అయిన డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ..., ఆయన ... శ్రీ రాణాను అర్ధరాత్రి తరువాత రాజ ... ఆసుపత్రికి చేర్చినట్లు తెప్పుడింది.



ప్రధాని తొలుత ... అలంకరించారు. ... శ్రీ లాల్ బహదూర్ ... ప్రమిషంపాటు శ్రీ ...

ఢిల్లీ, ఆగస్టు 30:—

ప్రధాని నెహ్రూ బెల్‌గ్రేడ్ ప్రయాణం విజయవంతం కావాలని తాను మనసారా వాంఛిస్తున్నట్లు రాజ్యసభలో శ్రీ దివాన్ చమన్‌లాల్ ప్రసంగిస్తూ అన్నారు. పంజాబీసుబాపై జరిగిన చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ లేని సమయంలో పంజాబులో ఎట్టి అవాంతర పరిస్థితి ఏర్పడకుండా చూడగలమని హామీ ఇచ్చారు.

దీనిపై నెహ్రూ అందుకొని బెల్‌గ్రేడ్ నుండి తిరిగివచ్చిన అనంతరం పంజాబులో అవాంతర పరిస్థితి ఏర్పడాలని ఆశించవద్దని చలోక్తిగా అన్నారు.

దానిపై శ్రీ చమన్‌లాల్ మాట్లాడుతూ బెల్‌గ్రేడ్‌నుండి వచ్చినతరువాత ప్రధాని నెహ్రూయే స్వయంగా పరిస్థితిని తన ఆదుపులోవుంచుకొనగలరని అన్నారు.

తాత్కాలిక ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు కల్పించే సమస్య

లోకసభలో శ్రీ దేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భంలో తొలగించబడిన తాత్కాలిక ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు కల్పించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోకసభలో చెప్పారు. ...

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి తృతీయపుత్రిక సౌభాగ్యవతి సీలవేణికి, శ్రీ దాట్ల వెంకట నరసింహరాజుగారి కుమారుడు చి. వెంకటపతిరాజుకు ఆగస్టు 28 వ తేదీన హైదరాబాద్‌లో వివాహమహోత్సవం జరిగినప్పటి చిత్రం

గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ పరిశీలకుల పర్యటన

అభ్యర్థుల దరఖాస్తుల విషయంలో అభిప్రాయ సేకరణ సమాప్తి

గుంటూరు, ఆగస్టు 30:—

ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులు శ్రీ ఆలెం సంజీవరెడ్డి, శ్రీ పి. వెంగళ్రాయ నాయుడు గార్లు (శాసనసభ్యులు) నేడు గుంటూరుజిల్లాలో ఒకపార్లమెంటు స్థానానికి, 18 అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల విషయంపై పట్టణ, జిల్లా, మండల కాంగ్రెస్ కమిటీలను ... అభిప్రాయ సేకరణ పూర్తిచేశారు.

... ప్రశ్నించగా ''పోటీచేస్తున్న ఇతర అభ్యర్థులను అడగండి. వారే నా విషయం చెపుతారు'' అని అన్నారు ఆయన.

గుంటూరులో పట్టణ, గ్రామీణ నియోజక వర్గాల గురించి, మంగళగిరి, పెదకూరపాడు నియోజకవర్గాల గురించి పరిశీలకులు దర్యాప్తు జరిపారు.

గుంటూరు పార్లమెంటు స్థానానికి ... తెనాలి, ఒంగోలు, బాపట్ల, నరసరావుపేట, సత్తెనపల్లి ... అసెంబ్లీ స్థానాలకు మొత్తం 83 మంది కాంగ్రెస్ వారు దరఖాస్తులు దాఖలు చేశారు. ...

తటస్థరాజ్యాల నాయకుల విస్మయం

(1 వ పేజీ తరువాయి)

మంది పెద్దగుంపుగావచ్చి శ్రీ నెహ్రూను, శ్రీ టిటోను చుట్టివేశారు. ఆ గుంపుమధ్య చిక్కుకొని శ్రీ నెహ్రూ, శ్రీ టిటో కొన్ని నిముషాలవరకు ఎవరికీ కనపడలేదు.

తర్వాత శ్రీ నెహ్రూ, శ్రీ టిటో ఆగుంపును చేదించుకొని ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ ఎర్రతివాసీ పైన నడిచి వెళ్లారు.

నెహ్రూకు స్వాగత సూచకంగా యుగోస్లావియా సైనిక వాద్యబృందం వారిచే భారత, యుగోస్లావియా జాతీయగీతాలు ఆలపించబడ్డాయి.

తర్వాత మిలిటరీ రక్షక దళాలు సమర్పించిన సైనిక వందనాన్ని శ్రీ నెహ్రూ స్వీకరించారు.

అణ్వస్త్ర పరీక్షలను పునఃప్రారంభించే విషయంపై సోవియట్ రష్యా నేడు ప్రకటించిన నిర్ణయాన్ని గూర్చి మీ అభిప్రాయం ఏమిటని ఒక భారతీయ విలేఖరి శ్రీ నెహ్రూను ప్రశ్నించగా ''ఆ నిర్ణయం ఏమిటో స్పష్టంగా ఇంకా తనకు తెలియదని దానిపై ఎట్టి వ్యాఖ్యానం ...'' ...

కాకినాడ ఆసుపత్రిలో ఔట్-పేషెంట్ వార్డులు

విస్తరణకు ప్రభుత్వం రు. 18 లక్షలు మంజూరు చేసిందని మేజర్ రావు ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)　　కాకినాడ, ఆగస్టు 31:—

కాకినాడ వైద్యకళాశాల ఉపయోగార్థం, ప్రభుత్వ ఆసుపత్రిలోని ఔట్-పేషెంట్ వార్డుల విస్తరణకు ప్రభుత్వం రు. 18 లక్షలు మంజూరు చేసిందని వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు ఇక్కడ ప్రకటించారు.

జనరల్ ఆసుపత్రి ఆవరణలో రంగరాయ వైద్య కళాశాల క్లినికల్ లేబరేటరీలకు, లెక్చర్ థియేటర్‌కూ శ్రీ కె. ఎన్. రావు నిన్న శంకుస్థాపన చేశారు. కళాశాల పాలకవర్గం ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్. హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ఎమ్. వి. కృష్ణారావు కాలేజీ నివేదికను సమర్పిస్తూ క్లినికల్ లేబరేటరీల నిర్మాణానికి దాదాపు మూడు, నాలుగు లక్షల రూపాయలదాకా ఖర్చు కాగలదన్నారు. విశాఖపట్టణం ఆంధ్ర వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నరసింహారావు సాధించిన విజయాలకు పాలకవర్గాన్ని, మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులను అభినందించారు. రంగరాయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు శంకుస్థాపన చేయాలని శ్రీ రావును కోరారు. జనరల్ ఆసుపత్రిసూపరింటెండెంటు లెఫ్టినెంట్‌కల్నల్ శ్రీ పి. ఎన్. రావు తమ నివేదికలో ఆసుపత్రి చరిత్ర వివరించారు.

ఏలూరు ఆసుపత్రిస్థాయి పెంపుదల

మేజర్ కె. ఎన్. రావు కృతజ్ఞత తెలియజేస్తూ ...

... ఆవసరమని అన్నారు. ఈవిషయంలో మనం ఏరాష్ట్రానికన్నా వెనుకపడరాదని, గ్రామీణ పట్టణ ప్రాంతాలకు వైద్య సౌకర్యాలు వెంటనే విస్తరింపచేసేటట్లు చూడాలని అన్నారు. ఒక ప్రసూతి వైద్యశాలను కట్టి, దానిని మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీకి అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. శ్రీ పి. ఎన్. రావు వందన సమర్పణ చేశారు.

పశ్చిమ అగ్రరాజ్యాల విదేశమంత్రుల సభ

సెప్టెంబరు 14 న వాషింగ్టన్‌లో జరుగనున్నట్లు కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 31:—

బెర్లిన్, జర్మనీల విషయం చర్చించడానికి గాను నాలుగు పశ్చిమ అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు సెప్టెంబరు 14 న వాషింగ్టన్‌లో సమావేశమవుతారని అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ పత్రికా విలేఖరుల సమావేశంలో విశ్వసనీయంగా తెలియజేశారు.

అక్కడ తమ హక్కులను సోవియట్ యూనియన్ సవాల్ చేస్తూండటం దృష్ట్యా ఈ సమావేశం జరుగనున్నట్లుకూడా శ్రీ కెన్నెడీ వెల్లడించారు.

ఈ సంవత్సరంలో దరిమిలా జరుగుతాయను కొంటున్న ప్రాక్—పశ్చిమరాజ్యాల మంత్రిత్వాల సందర్భాన పశ్చిమ మిత్రరాజ్యాలు ...

పశ్చిమ బెర్లిన్‌ను సోవియట్ యూనియన్ 1949 లో దిగ్బంధనం చేసినప్పుడు విమానాల ద్వారా రాకపోకలు ఏర్పాటుచేసిన మేధావి జనరల్ క్లే, విభజనకు లోనైవున్న బెర్లిన్ పౌరుల ధైర్యస్థైర్యాలను ఇనుమడింప చేయడానికై వైస్ ప్రెసిడెంట్ విండన్ జాన్సన్‌తోపాటు ఈ సూహారతభాన ఆయనకూడా వెళ్ళారు.

[1] పంజాబీసుబా సమస్యపై శుక్రవారం నాలుగు గంటలకు పార్లమెంటు ముందు ప్రదర్శన జరపడానికి ఢిల్లీ రాష్ట్ర అకాలీదళ్ నేడు నిర్ణయించింది.

విశాఖ నౌకా కేంద్రం

[1 వ పేజీ తరువాయి]

నిర్మాణసంస్థ దాదాపు కరువడానికి వెంటనే సంస్థగా మారిపోయింది. కాని ప్రస్తుతానికి హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ కంపెనీ వారే ఈ సంస్థను నిర్వహిస్తున్నారు. ఇప్పుడిప్పుడే ప్రత్యేకంగా ఈ సంస్థ నిర్వహణకు ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదుకూడా.

వచ్చే కొద్ది సంవత్సరాలలో నౌకా నిర్మాణానికి అధికప్రాధాన్యం ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. విదేశ నౌకలను వినియోగించడంవల్ల ప్రతి ఏటా కొన్ని కోట్ల రూపాయల విలువగల విదేశమారక ద్రవ్యం నష్టపోతున్నది. ఈ మొత్తాన్ని మిగుల్చుకునే లక్ష్యంతో ఎక్కువ నౌకలను సమకూర్చడానికి, తయారు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళికాకాలంలో నౌకలను సమకూర్చడానికి, నిర్మించడానికి 18.70 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టింది. రెండవ ప్రణాళికాకాలంలో 52.70 కోట్లను ఖర్చుచేయడం జరిగింది. తృతీయ ప్రణాళికాకాలంలో 55 కోట్ల రూపాయలను ...

... 3.9 లక్షల టన్నులమేర ... 2.92 లక్షల టన్నులు. ... 82 వరకు ఉన్నాయి. ... 68 మాత్రమే ఉన్నాయి.

వచ్చే ఐదేళ్లలోను అదనంగా 3,75,000 టన్నులవరకు ... 57 నౌకలను ... 194,000 టన్నులవరకు ... 10 లక్షల టన్నులవరకు ...

కృష్ణ, గోదావరి కమిషన్

మద్రాసు వాదాన్నికూడ వినాలని కోరగలరట

మద్రాసు, ఆగస్టు 31:—

కేంద్రం నియమించిన కృష్ణా—గోదావరి కమిషన్ తన సిఫారసులను తుదిరూపం ఇచ్చేముందు మద్రాసు ప్రభుత్వం చెప్పేవిషయాలను కూడ వినాలని తాము దక్షిణమండల సమావేశంలో కోరగలమని మద్రాసు మంత్రి శ్రీ సి. కన్నన్ నేడు శాసనసభలో చెప్పారు.

ఈ కమిషన్ విషయమై కేంద్రం నుంచి మద్రాసు ప్రభుత్వానికి ఇంతవరకూ ఎలాంటి వర్తమానం రాలేదని, ఏ మైనప్పటికీ దక్షిణ మండల సమావేశంలో రాష్ట్రప్రభుత్వం ఈవిషయంపై తన దృక్పథాన్ని స్పష్టం చేయగలదని కూడ ఆయన చెప్పారు.

ఒరిస్సా శాసనసభలో అల్లరి

పోలీసు పద్దు చర్చ సందర్భంగా

భువనేశ్వర్, ఆగస్టు 31:—

ఒరిస్సా రాష్ట్ర శాసనసభలో నిన్న పోలీసు పద్దుపై చర్చ జరిగినప్పుడు అల్లరి జరిగింది. ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ ధృవచరణ్ సాహు న్యాయశాఖామంత్రి శ్రీ బిరేన్‌మిత్రాపై కొన్ని ఆరోపణలు చేశారు. అప్పుడు మంత్రి సభలో లేరు. తర్వాత ఆయన సభకు వచ్చి ఆ సభ్యుని ఆరోపణలు ఖండించారు. అవి ఏదో ఉద్దేశ్య పూర్వకంగా చేసినవనీ, సత్యమైనవి కావనీ అన్నారు. దానివల్ల ప్రతిపక్ష సభ్యులు అల్లరి ప్రారంభించారు. డిప్యూటీ స్పీకర్ సభ్యులను ప్రశాంతంగా వుండమని విజ్ఞప్తి చేశారు. హోంమంత్రి శ్రీ సింహ(?)... చర్చకు జవాబుచెప్పిన తర్వాత పోలీసుపద్దును సభవారు ఆమోదించారు.

పాకిస్తాన్‌చే యుద్ధవిరమణ రేఖ అతిక్రమణ

గత ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకు 244 సార్లు జరిగినట్లు శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

గత ఏప్రిల్‌నుండి యిప్పటివరకు జమ్ము, కాశ్మీరు యుద్ధ విరమణ రేఖను పాకిస్తాన్ 244 సార్లు అతిక్రమించినదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. యుద్ధవిరమణ రేఖను అతిక్రమించినట్లు మిత్రరాజ్య సమితి చీఫ్ మిలిటరీ అబ్జర్వర్‌కు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని ఆయన తెలియజేశారు.

గృహనిర్మాణ పథకాలకు ఆర్థిక సహాయం

అందజేయడానికి కేంద్ర గృహనిర్మాణ కార్పొరేషన్‌నుస్థాపించాలని ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

గృహనిర్మాణ పథకాలను అమలుజరపడంలో రాష్ట్రప్రభుత్వాలకు ఆర్థిక సహాయంచేసే నిమిత్తం ఒక కేంద్ర గృహనిర్మాణ కార్పొరేషన్‌ను స్థాపించాలని కేంద్రప్రభుత్వం తలపెట్టిందని గృహనిర్మాణ, సరఫరాలశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా నేడు లోకసభలో తెలియజేశారు.

గృహనిర్మాణ కార్యక్రమాలకు గాను 60 ... సంబంధించిన వివరాలు తయారు చేయబడుతూ ... రాష్ట్రాలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఆర్థికశాఖ ఆర్థిక, వ్యవహారాలశాఖతోనూ, రిజర్వు బ్యాంకుతోనూ, జీవితభీమా కార్పొరేషన్‌తోనూ, న్యాయశాఖా మంత్రితోనూ చర్చించినమీదట ఈ కార్పొరేషన్ నిర్మాణానికి ...

కుష్టు నిమిత్త పథకం!!! బొల్లి 40% 10% ... లెప్రెసిన్ అమోఘ ఔషధము!!! ... గ్రంధే రఘురామ గుప్త అమరశక్తి మెడికల్స్ ...

గరీబ్　　ఉయ్యాల ముచ్చట



''కావలిస్తే మీరిక్కడ పడుకోవచ్చు — కాని, నీకివ్వడానికి నావద్ద మరొక మంచం లేదు.''　''అయితే, నువ్వు పడుకోడానికి ఒక గుడ్డ ఉయ్యాలా కడుతున్నాను''　''పోనీ, నేను క్రింద పడుకుంటే పోదూ? బాధ ఏముంది?''　''అబ్బే, వరదలు వచ్చి తగ్గాక, ఈ ప్రాంతంలో పాముల బెడద ఎక్కువైంది.''

ఇండియాలో సింహళీ చిత్రాల నిర్మాణం

నిషేధించడానికి సింహళ ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— ఇండియాలో సింహళీ చలన చిత్రాల నిర్మాణాన్ని, భారతీయ చిత్రాలను సింహళం లోనికి డబ్ చేయడాన్ని నిషేధించడానికి సింహళ ప్రభుత్వం చర్యలు గైకొన్నదని సమాచార శాఖామంత్రి శ్రీ బి. వి. కేస్కర్ నేడు రాజ్యసభలో తెలియజేశారు. 1956 నుంచి 1959 వరకు మద్రాసులోని ఫిలిం స్టూడియోలలో సింహళీ చిత్ర నిర్మాతలు సింహళీ చిత్రాలను నిర్మించినట్లు తెలియ వచ్చిందనీ, 1960 సంవత్సరపు సమాచారం తెలియలేదనీ ఆయన తెలియజేశారు.

సింహళం ప్రభుత్వం అట్టి చర్యలను గైకొనడానికి కారణం తనకు తెలియదనీ, బహుశః ఆర్థిక కారణం ఏదైనా వుండవచ్చుననీ కూడా ఆయన చెప్పారు.

ఇండియా, ఆస్ట్రేలియాలపై యూరోపియన్ ఉమ్మడి మార్కెట్ ప్రభావం

ఆస్ట్రేలియన్ వాణిజ్య కమిషనర్ వివరణ

మద్రాసు, ఆగస్టు 30:— యూరోపియన్ ఉమ్మడి మార్కెట్టులో చేరడానికి బ్రిటన్ నిర్ణయించినందువల్ల ఆగ్నేయ ఆసియా దేశాలతో ఇండియా, ఆస్ట్రేలియాల వాణిజ్యం అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడగలదని బొంబాయిలోని ఆస్ట్రేలియా వాణిజ్య కమిషనర్ శ్రీ జి. ఎం. కార్ అన్నారు.

శ్రీ కార్ దక్షిణ భారత వాణిజ్యమండలిలో మాట్లాడుతూ, పై విధంగా అన్నారు. ఆస్ట్రేలియాకు, ఇండియా తేయాకు ఎగుమతులు దెబ్బ తినడానికి సింహళం పోటీ చాలావరకు కారణమని కూడా ఆయన వివరించారు.



రు. 14.54 కోట్ల అనుబంధపు పద్దులకు లోకసభ ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 30:— **1961-62** బడ్జెట్‌కు సంబంధించి రు. 14.54 కోట్ల అనుబంధ పద్దులక్రింద, ఇవాళ కొద్దిపాటిచర్చ జరిగిన పిమ్మట, లోకసభ ఆమోదించింది. కోత తీర్మానాలన్నీ ఉపసంహరించడమో లేక నిరాకరించడమో జరిగింది.

ఈ మొత్తంలో రివిన్యూ పద్దుల క్రింద రు. 9. 86 కోట్లు, పెట్టుబడిక్రింద రు. 4.68 కోట్లు కేటాయించారు.

రివిన్యూ క్రింద ప్రధానపద్దులు:— పంచదార ఎగుమతి చేయడంలో వచ్చిన నష్టం భర్తీ చేసేందుకు గాను పంచదార పరిశ్రమకు చెల్లించడానికి రు. 5.5 కోట్లు, రైలుమార్గంద్వారా కాక రైలు సముద్రమార్గాలద్వారా బొగ్గు సరఫరాకు సబ్సిడీ చెల్లించడానికి రు. 2.75 కోట్లు, సిక్కిం, భూటాన్ పథకాలకు అదనపు ఆర్థిక సహాయం క్రింద రు. 1.24 కోట్లు, గాజాలో మిత్రరాజ్య సమితి అత్యవసర దళాల కయిన ఖర్చు క్రింద మిత్రరాజ్య సమితికి భారతదేశం చెల్లించవలసిన భాగానికి రు. 24.77 లక్షలు కేటాయించారు.

ఆయిల్ ఇండియా కంపెనీలో అదనపు వాటాలు కొనడానికి రు. 4.84 కోట్లు కేటాయించవలసి వచ్చింది. యీ కంపెనీ వాటాలలో సగం ప్రభుత్వానికి, అదనపు వాటాలు కొనడం, వల్ల సంక్రమిస్తాయి. పెట్టుబడి పద్దులలో వాటాల పద్దు ప్రధాన మైనది.

గుజరాత్ పాకిస్తాన్ సరిహద్దు

గుజరాత్ పాకిస్తాన్ సరిహద్దులో గస్తీ చర్యలు తీవ్రతరం చెయ్యబడ్డాయని ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ చెప్పారు.

1961 జనవరి ఒకటవ తేదీమొదలు జూన్ 30 వరకు గుజరాత్‌లో 161 మంది పాకిస్తానీయులు చట్ట వ్యతిరేకంగా ప్రవేశించారనీ దొంగచాటుగా వస్తువులు చేరవేస్తున్నందుకు 12 మందిని ప్రభుత్వం అరెస్టు చేసిందనీ చెప్పారు. చట్ట వ్యతిరేకంగా ప్రవేశించిన వారిపై కేసుపెట్టి విచారణ జరిపి ప్రభుత్వం పంపించి వేస్తున్నదని చెప్పారు.

కేబుల్ ట్రెయిన్ ప్రమాదం

ఆకాశమధ్యంలో వ్రేలాడుతున్న యాత్రికులు రక్షించబడిన వైనం

చామానిక్స్ (ఫ్రెంచి ఆల్ప్సు), ఆగస్టు 30:— ఆల్ప్సు పర్వత శ్రేణిలో మాంట్ బ్లాంక్ వద్ద లోయపైగల కేబుల్ ట్రెయిన్‌కు నిన్న రాత్రి సంభవించిన ప్రమాదంలో చిక్కుపడిన 80మంది యాత్రికులను అయిదు హెలి[illegible]

...ట విమానం ఒకటి ఎగురుతూ యీ ట్రెయిన్ తీగలలో ఒకదానిని చేదించివేసిన ఫలితంగా ఒక రైలు పెట్టె క్రింద అగాథంలో పడిపోయి దానిలోని తొమ్మిది మంది యాత్రికులు మరణించిన సంగతి పాఠకులకు విదితమే. ముందుకు, వెనుకకు కదలక ఆకాశమధ్యంలో వ్రేలాడుతున్న తక్కిన పెట్టెలలోని 80 మంది యాత్రికులు నేడు పై విధంగా రక్షించబడ్డారు.

పారిస్ వద్ద రైలు ప్రమాదం

ఎనిమిదిమంది మరణం

రీమ్స్, (ఫ్రాన్సు), ఆగస్టు 30:— పారిస్, రాస్బర్గ్ నగరాల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలును ఒక డీసెల్ రైలు ఇంజను ఢీకొన్నందున ఎనిమిదిమంది మరణించారు. 32 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. 30 మందికి స్వల్పంగా గాయాలు తగిలాయి.

డిస్ట్రాయర్ నౌకలు

భారతదేశంలో నిర్మించాలనే యోచన

ఢిల్లీ, ఆగస్టు 30:— భారతదేశంలోనే డిస్ట్రాయర్ నౌకలను నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య ఇవాళ లోకసభలో ప్రకటించారు. ఈ సందర్భంలో ఎట్టి పథకానికి తుదిరూపం ఇవ్వలేదని చెప్పారు.

అంగోలా తిరుగుబాటులో 110 మంది పోర్చుగల్ సైనికుల మృతి

లిస్బన్, ఆగస్టు 30:— అంగోలాలో తిరుగుబాటు ప్రారంభమైనది మొదలుకొని ఇప్పటివరకు పలుచోట్ల జరిగిన సంఘర్షణలలో 110 మంది పోర్చుగల్ సైనికులు మరణించారని పోర్చుగల్ రక్షణశాఖ నేడు ప్రకటించింది.

ఉస్మానియా డిగ్రీపరీక్షల అభ్యర్థుల హాలుటిక్కెట్లు

హైదరాబాద్, ఆగస్టు 30:— వచ్చేనెలలో జరిగే డిగ్రీ పరీక్షలకూ, యూనివర్శిటీ పరీక్షలకూ హాజరయ్యే ప్రైవేటు, ఉపాధ్యాయులు అభ్యర్థుల హాలుటిక్కెట్లు, వారి వారి చిరునామాలకు పంపినట్లుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలరు ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఎవరికైనా హాలుటిక్కెట్లు చేరకపోతే వారు వెంటనే కంట్రోలరుకు ఆ విషయం తెలియజేయవలసిందిగా ఆ ప్రకటనలో కోర్కొన్నారు.

ఇండియానుంచి టిబెట్‌కు అక్రమ రవాణాలు

ప్రభుత్వందృష్టికి రాలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30:— ఇండియానుంచి సిక్కిం — భూటాన్ — టిబెట్ సరిహద్దుగుండా టిబెట్‌లోనికి దొంగతనంగా భారీఎత్తున సరకుల రవాణా జరుగుతున్న విషయం ప్రభుత్వానికి ఏమీ తెలియదని, విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

బియ్యం, పంచదార, కిరసనాయిలు, సిమెంటు, పెట్రోలు మొదలయిన సరకుల రవాణా భారీఎత్తున జరుగుతున్న విషయం నిజమేనా అని శ్రీ గురుపాదస్వామి ప్రశ్నించగా ఆమె పై విధంగా తెలియజేశారు. ఏమయినా ఇండియా — టిబెట్టు సరిహద్దుగుండా అక్రమ రవాణాలు జరుగకుండా వుండేందుకు అప్రమత్తతతో వుంటున్నారని ఆమె తెలియజేశారు.

సభానాయకుడుగా శ్రీ మొరార్జీదేశాయ్

శ్రీ నెహ్రూ తిరిగివచ్చేవరకు

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— బెల్‌గ్రేడ్‌లో జరిగే తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సభలో పాల్గొని ప్రధాని నెహ్రూ తిరిగి వచ్చేవరకు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సభానాయకుడుగా వ్యవహరించగలరని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

శ్రీ నెహ్రూ నేడే బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెళ్ళారు.

తాతాసంస్థకు ఇచ్చిన ఋణం

తిరిగి చెల్లింపుపద్ధతిపై త్వరలోనే తుది నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— 1954 సంవత్సరంలో తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీకి, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీకి మంజూరు చేసిన ఋణం తిరిగి చెల్లింపు పద్ధతి ఏవిధంగా వుండాలన్న విషయంలో తుది నిర్ణయం టారిఫ్‌కమిషన్ తననివేదికను సమర్పించగానే జరుగుతుందని ఉక్కు, గనుల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో తెలియ జేశారు.

కర్మాగారాల విస్తరణకు, అభివృద్ధికిగాను తాతా సంస్థకు 10 కోట్ల రూపాయలు, ఇండియన్ ఐరన్ స్టీల్ కంపెనీకి 11 కోట్ల రూపాయలు ఋణం ఇవ్వబడింది.

బ్రెజిల్ వైస్ ప్రెసిడెంట్ స్వదేశానికి ప్రయాణం

పారిస్, ఆగస్టు 30:— బ్రెజిల్ వైస్ ప్రెసిడెంట్ జోవా గోలార్ట్ నేడు పారిస్‌నుంచి న్యూయార్క్ బైల్దేరివెళ్ళారు. అక్కడినుంచి ఆయన తన దేశం వెళతానని అన్నారు.

జాతీయ రోడ్డు రవాణా సర్వీసులకు రు. 40 కోట్లు

తృతీయ ప్రణాళికలో ఖర్చుకాగల సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 31:— **రో**డ్డు రవాణాకార్పొరేషన్లకు రైల్వేశాఖపెట్టే ఖర్చుతోసహా జాతీయం చేయబడిన రోడ్డు రవాణాసర్వీసులకు తృతీయ ప్రణాళికాకాలంలో మొత్తం 40 కోట్ల రూపాయలవరకు ఖర్చుకాగలదని తెలుస్తున్నది.

[illegible]గా ప్రైవేటురంగంలో జరుగుతుంది. [illegible]యం చేయబడిన ప్రయాణీకుల రోడ్డు రవాణా సర్వీసుల విస్తరణకుగాను ప్రణాళికలో 26 కోట్ల రూపాయలు కేటాయించ బడినవి. ఇదికాక రోడ్డు రవాణా కార్పొరేషన్లకొరకు ఖర్చుపెట్టడానికిగాను రైల్వేలకు 10 కోట్ల రూపాయలు ప్రణాళికలో కేటాయించబడింది. 7,500 బస్సులను కొత్తగా ప్రవేశ పెట్టడానికి, వర్క్‌షాపులను నిర్మించడానికి ఈమొత్తం కేటాయింపు ఉద్దేశించబడింది.

జాతీయం చేయబడిన రోడ్డురవాణా సర్వీసుల నిర్వహణకై కార్పొరేషన్లను స్థాపించిన రాష్ట్రాల కొరకు, కార్పొరేషన్లను స్థాపించడానికి అంగీకరించిన రాష్ట్రాలకొరకు మాత్రమే ఈ 26 కోట్ల రూపాయలు కేటాయించబడింది.

రోడ్డురవాణా కార్పొరేషన్లను స్థాపించడానికి అంగీకరించని కొద్ది రాష్ట్రాలలో రోడ్డురవాణా కార్యక్రమాలకొరకు కేటాయింపు ఏమీ చేయబడలేదు. ఈ రాష్ట్రాలకు తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో రోడ్డురవాణా కార్యక్రమాల కొరకు తగినంత ఎక్కువగానే ఖర్చు కాగలదని భావించబడుతున్నది.

మద్రాసు, రాజస్థాన్, జమ్ము, కాశ్మీర్ రాష్ట్రాలు తమ తృతీయ ప్రణాళిక ముసాయిదాలలో రోడ్డు రవాణాకు ఏమీ కేటాయింపులు చేయలేదు. కాని రోడ్డురవాణా జాతీయకరణ కార్యక్రమాలలో వాటికికూడా ఎక్కువగానే ఖర్చు కావచ్చును. అస్సాం, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మద్రాసు, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాలు ఇంతవరకు రవాణా కార్పొరేషన్లను స్థాపించడానికి అంగీకరించలేదు. జాతీయం చేయబడిన రోడ్డు రవాణా సర్వీసుల నిర్వహణకు తమ రాష్ట్రాలలో ప్రస్తుతంవున్న ఏర్పాట్లు సంతృప్తికరంగానే వున్నాయనీ, ఇప్పుడు రవాణా కార్పొరేషన్లు స్థాపించేటట్లయితే ఆదాయంవన్ను పేరిట తాము కేంద్ర ప్రభుత్వానికి బోలెడంత ధనాన్ని చెల్లించవలసివస్తుందనీ ఆరాష్ట్రాలు కారణాలు చెబుతున్నాయి.

అమెరికన్ కారు అటకాయింపు

తూర్పుబెర్లిన్ సరిహద్దువద్ద

బెర్లిన్, ఆగస్టు 30:— నేడు తూర్పు బెర్లిను సరిహద్దు ప్రాంతాలలో ఒక అమెరికన్ సైనిక కారును ఒక అరగంటసేపు ఆపివేయటం జరిగింది. ఏ కారణంవల్ల ఈకారును అటకాయించారో ఈ కారులో ఎవరున్నారో, వివరాలేమీ తెలియవని ఒక అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

అమృత్‌సర్, ఆగస్టు 31:— యోగిరాజ్ సూర్యదేవ్ నేడు మరొక పౌను బరువు తగ్గినట్టు ఆయనను పరీక్షచేసిన వైద్యులు ప్రకటించారు. దీక్ష ప్రారంభించినప్పటినుంచి ఇంతవరకు ఆయన మొత్తం 19 పౌనులు బరువు తగ్గిపోయారు.

భారత ప్రభుత్వానికి 'మిన్నిసోటా' విశ్వవిద్యాలయం క్షమాపణ

భారతీయ విద్యార్థులిద్దరిని దుండగులు కొట్టిన ఫలితం

ఢిల్లీ, ఆగస్టు 31:— ఇరువురు భారతీయ విద్యార్థులను దుండగులైన యువకులు కొట్టిన సంఘటనపై అమెరికాలోని 'మిన్నిసోటా' విశ్వవిద్యాలయం అధికారులు భారత ప్రభుత్వానికి క్షమాపణ చెప్పారని పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శి శ్రీ సాదత్ ఆలీ ఖాన్ నేడు లోకసభలో చెప్పారు.

ఆ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులనుంచి ఈ క్షమాపణ వచ్చినదని, కొట్టిన దుండగులను పట్టుకొనటం కూడ జరిగినదని వివరిస్తూ మనకు సంబంధించినంతవరకు ఈవిషయం ఇంతటితో ముగిసినదని ఆయన చెప్పారు.

కె. జి. నాయర్, ఎ. విశ్వేశ్వరరావు అనే భారతీయ విద్యార్థులను జూన్ 19 వ తేదీ సాయంకాలం కొందరు దుండగులు పట్టుకొని కొట్టారు.

కాసాబ్లాంకా రాజ్యాల విదేశాంగమంత్రుల సభ

ప్రథమ సమావేశం సమాప్తం

కెయిరో, ఆగస్టు 30:— అరబ్ రిపబ్లిక్, ఘనా, గినియా, మొరాకో, మాలి, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి చెందిన విదేశాంగ మంత్రుల (కాసాబ్లాంకా) ప్రథమ సమావేశం నిన్న ముగిసింది.

సమావేశానంతరం ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఘనా, గినియా, మొరాకో దేశాల అధినేతలు స్వయంగా పాల్గొనని కారణంగా విదేశాంగ మంత్రులు ఎట్టి నిర్ణయానికి రాలేకపోయారు. మొరాకోరాజు హస్సన్ ఆకస్మాత్తుగా నిన్న సమావేశంనుండి బయలుదేరి స్వదేశానికి వెళ్ళిపోయిన విషయం తెలిసినదే.

ఆఫ్రికన్ సమష్టి సైనిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ఇదివరకే కాసాబ్లాంకా సభలో చేసిన నిర్ణయాన్ని అనుసరించి, అరబ్ రిపబ్లిక్‌కు చెందిన జనరల్ మహమ్మద్ ఫౌజీని ఆఫ్రికన్ సమష్టి సైనిక కార్యాలయాధిపతిగా నిన్నటి సమావేశంలో ఎన్నుకొన్నారు. బహుశా ఈ కార్యాలయాన్ని కెయిరో నగరంలోనే ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది.

బెల్‌గ్రేడు, ఆగస్టు 31:— కాంగో ప్రధాని శ్రీ అదొలా, అక్కడి వివిధరాజకీయ వర్గాలతో తన విభేదాలను పరిష్కరించుకొనేవరకూ, ఆయనను సమావేశానికి ఆహ్వానించరాదని బెల్‌గ్రేడ్‌శిఖ రాష్ట్రసభ కార్యవర్గం నిర్ణయించింది.

ఎలిజబెత్‌విల్లిలో ఉద్రిక్త వాతావరణం

యూరపియన్ సైనికులు విప్లవం తీసుకురావచ్చునన్న అనుమానంపై మరింతగా గస్తీ బందోబస్తు

ఎలిజబెత్‌విల్లి, ఆగస్టు 30:— **త**మవద్ద శరణుజొచ్చిన యూరపియన్ సైనికాధికారులందర్నీ స్వాధీనం చెయ్యాలని కాటంగా రాజధానిలోని విదేశ రాయబారులందరికీ మిత్రరాజ్యసమితి ఇచ్చిన అల్టిమేటమ్ దగ్గరపడడంతో నేటిఉదయం ఇక్కడి వాతావరణం మరింత ఉద్రిక్త పూరితమయింది.

విరాశాపూరితులైన యూరపియన్లు ఎలిజబెత్‌విల్లిలో ఆకస్మిక 'సైనిక విప్లవం' తీసుకువచ్చే ప్రమాదం ఉన్నదని మిత్రరాజ్యసమితి ప్రధాన ప్రతినిధి శ్రీ కొనార్ ఓబ్రీన్ చేసిన హెచ్చరికను పురస్కరించుకొని రాజధానిలో బందోబస్తు ఏర్పాట్లు మరింత ఎక్కువయాయి కూడా. రాజధాని వీధులలో సాయుధ గస్తీ శకటాలు పదేపదే తిరుగుతున్నాయి.

తమవద్ద శరణుజొచ్చిన వారినందర్నీ నేటి ఉదయం 9 గంటలలోగా అప్పగించాలని విదేశ రాయబారులకు మిత్రరాజ్యసమితి నిన్నరాత్రే అల్టిమేటమ్ ఇచ్చింది.

అయితే ప్రయాణపు ఏర్పాట్లు జరిగేవరకు బెల్జియన్ సైనికాధికారులు తన కార్యాలయంలోనే ఉంటారని బెల్జియన్ కాన్సల్ జనరల్ హెన్రీ క్రీనర్ సమితికి తెలియజేశారు. బైటకి వస్తే అరెస్టుచేస్తారన్న భయంతో 30 మంది బెల్జియన్ సైనికాధికారులు కాన్సులేట్ కార్యాలయంలో పండుకొని నిద్రపోతున్నారట.

కాందిశీకునిపై తూర్పు బెర్లిన్ పోలీసుల కాల్పులు

గడిచినవారం రోజులలో ఇద్దరి మృతి

బెర్లిన్, ఆగస్టు 30:— తూర్పు బెర్లిన్‌లోని ఒక కాలువగుండా ఈదుకుంటూ పశ్చిమబెర్లిన్‌లోకి పారిపోవడానికి ప్రయత్నించినఒక కాందిశీకునిపై తూర్పు బెర్లిన్ పోలీసులు నేటి ఉదయం కాల్పులు జరిపినట్లు పశ్చిమ బెర్లిన్ పోలీసులు వెల్లడించారు. అయితే అతనికి ఎట్టి ప్రమాదం సంభవించలేదు.

గడచిన వారం రోజులలోను పశ్చిమ బెర్లిన్ లోకి ప్రవేశించడానికి యత్నించిన మరో ఇద్దరు కాందిశీకులు తూర్పు బెర్లిన్ పోలీసుల కాల్పులకు గురియై చనిపోయినట్లు కూడా వారు వెల్లడించారు.

సైనికశకటం అటకాయింపు

ఫెడరిక్‌స్ట్రాసీ సరిహద్దు కేంద్రంవద్ద తూర్పు బెర్లిన్‌వైపున ఒక అమెరికన్ సైనిక శకటం అటకాయించ బడినట్లు నేటిరాత్రి జేరిన తాజా వార్తలు తెలుపుతున్నాయి. సైనిక శకటాన్ని మధ్యాహ్నం ఒకగంటసేపు అక్కడ నిలిపివేశారట. శకటంలో ఉన్న వ్యక్తుల వివరాలు తెలియవు.

తుంగభద్ర డామ్‌వద్ద మరొక బృందావన్ గార్డెన్

ఏర్పరచడాని మైసూరు నిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 30:— తుంగభద్ర డామ్‌వద్ద మరొక బృందావన్ గార్డెన్‌ను మైసూరు ఏర్పరచగలదని తుంగభద్రబోర్డు అధ్యక్షుడు శ్రీ డి. కె. గోఖలే నేడు ప్రకటించారు.

కృష్ణరాజ సాగర్‌కంటె తుంగభద్రడామ్ ప్రాంతాన్ని మరింత అందంగా తాము రూపొందించగలమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టీ అన్నారు.

ప్రస్తుతం కృష్ణరాజసాగర్‌వద్ద ప్రసిద్ధికెక్కిన బృందావన్‌గార్డెన్ వున్నది. మైసూరులోకెల్లా యిది ఎంతో అందమైనది.

గిడ్డంగుల బోర్డుపాలకవర్గ సభ్యుల నియామకం

హైదరాబాద్, ఆగస్టు 30:— ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగు బోర్డు సభ్యులుగా శ్రీయుతులు బి.రాజగోపాలరావు, వ్యవసాయశాఖ డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రారు, రెవెన్యూశాఖ చీఫ్ ఇంజనీరు, ట్రాన్సుపోర్టు కమిషనరు, (ఎక్సు ఆఫీషియో) లను ఆగస్టు 5 వ తేదీనుంచి మూడు సంవత్సరాలపాటు ప్రభుత్వం నియమించింది.

కచ్‌ప్రాంతంలో ప్రవేశించిన పాకిస్తాన్ పౌరుల అరెస్టు

భుజ్, ఆగస్టు 30:— అనుమతి పత్రాలు లేకుండా కచ్ ప్రాంతంలో ప్రవేశించిన 62 మంది పాకిస్తాన్ పౌరులను సరిహద్దు పోలీసులు నేడు అరెస్టుచేశారు.

పంజాబీ ముస్లిముల దౌర్జన్య చర్యలు మితిమీరినందున పాకిస్తాన్ వదలిపెట్టి తాము రావలసి వచ్చిందని వీరు పోలీసులతో చెప్పారని తెలుస్తున్నది.

కచ్ప్రాంతంలోకి ఇదివరకే పాకిస్తాన్‌నుండి కొంతమంది వచ్చారు. నేడు అరెస్టయినవారు రెండవ జట్టుకు చెందినవారు.

విజంట్లు కావలెను

జ్యోతి ఆర్టు క్యాలెండర్లు, శివకాశి

1962 ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ఆకర్షణీయమైన వివిధ డిజైనులలో సరసమైన ధరలకు. మంచి కమిషను మీద సమర్థులైన ఏజంట్లు కావలెను.

కిళ్లీలకు, తాంబూలములకు

రూచి

ప్రత్యేక సుగంధద్రవ్య సమ్మేళనము ...

ప్రతిచోట ... ధరించుటకు

పనామా బనియన్లు

కొత్తగా పనామా హోజరీస్ తిరుప్పూరు

శుక్లహారిణి



... 177, గోవిందప్పనాయక్‌వీధి, మద్రాసు-1

డాక్టరు కంది ... INDIAN HOMEOPATHIC COLLEGE, (A.P.), Jullundur City.

మాయాలోకం ... "మాయాలోకం" మద్రాసు-5.

రాంతీర్థ బ్రాహ్మీ నూనె

(రిజిస్టర్డ్ నెం. 1) ... ధర రు: 4/50, పోస్టేజి: 2/25. ... పోస్టేజీ ధర రు. 3/— ...

శ్రీ రాంతీర్థ యోగాశ్రమం దాదర్, బొంబాయి - 14.



మీరు సబ్బు నురుగు లేక బ్రష్‌లేని షేవింగ్ క్రీమ్ వీటిలో ఏది కావలెన్నా పామోలివ్ తయారులలో నున్నగా ఉండేలా, ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోవచ్చును. రోజంతా హాయిగా ఉంటుంది!

పామోలివ్ - సర్వత్ర ... పొందుచున్న వారు ...



పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

వాడి స్నానానంతరపు తాజాదనము మరియు సువాసనతో రోజంతా ఉండండి



పరిశుభ్రము మరియు సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కుతో ... రోజంతా ...

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కుం పౌడరును వాడండి.

చెస్‌బ్రో - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్

రేడియో

శనివారం, సెప్టెంబరు 2
శక 1883 భాద్రపద 11

హైదరాబాద్ - ఎ 405.4 మీ

సా: 6—15 గ్రామీణ శ్రోతలకు, 7—40 టాంటాంపూర్ (వృత్తాంతము) (ఉర్దూ) 7—50 విరామసంగీతం, 7—55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8—15 వార్తలు, 8—40 సంగీత రూపకం, 8—45 నేటి ప్రసంగము, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, సంగీత విష్ణునారాయణ భట్ఖాండే, ఖ్యాలు (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉ: 2—00 రామదాస్ కీర్తనలు: పి. పిచ్చయ్య చౌదరి, సా: 7—40 ప్రాదేశిక్ సంగీత్, 9—15 దొంగదారి, నాటిక, రచన: కె. చిరంజీవి, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉ: 7—15 ఎ. రామస్వామి: వయొలిన్, సా: 7—30 కృష్ణావతార తత్వము, ప్రసంగము 8—00 ఎ. రామస్వామి: వయొలిన్, 8—40 లలిత సంగీతం: ఎ. ఎమ్. రాజా, పి. నాగేశ్వరరావు, 11—00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఎస్. బాలచందర్: వీణ, సా: 2—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు, 2—30 తిరువాయిమొళి, కె. వెంకటరామన్, సా: 5—30 వారి అమృతరామశాస్త్రి, 7—30 ఇందిరా పార్థసారధి, 8—00 రంగానాయకీ రాజగోపాలన్, 8—45 వాద్యగోష్ఠి, 9—00 టి. కె. త్యాగరాజన్, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, సంగీత విష్ణునారాయణ భట్ఖాండే, ఖ్యాలు (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉ: 7—15 'సుప్రభాతమ్' సంస్కృత కార్యక్రమం, కాళిదాసుని 'శకుంతల' (6 వ అంకం) సా: నిర్వహణ: డా. వి. రాఘవన్, పాల్గొనువారు: ఎన్. రాజగోపాలశాస్త్రి, నిర్మలా రామదాస్, రవనాబాయ్, సా: 6—20 పల్లడం నాగరాజరావు: వేణువు, 8—30 అయ్యలూర్ కృష్ణన్, 11—00 ప్రసార సమాప్తి.

శ్రీ మెయప్పన్

మద్రాసు, ఆగస్టు 30:—

ప్రఖ్యాత సినిమా పారిశ్రామికుడు శ్రీ ఎ.వి. మెయ్యప్పన్, వారి సతీమణి ఇటీవల హాంకాంగ్, స్టాక్‌హోం, కోపెన్‌హేగన్, లండన్, జినీవా, రోమ్ మొదలైన నగరాలలో పర్యటించి ఈనెల 28న మద్రాసుకు తిరిగి వచ్చారు. వారికి విమానాశ్రయంవద్ద ఘనమైన స్వాగతం ఇవ్వబడింది.



RICHARDSON & CRUDDAS LTD
FIRST LINE BEACH, MADRAS-1.



మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదూ?

అయితే సకాలములో ప్రీమియం పోలీసుతో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత బీమా — మీరు బీమా చేసిన నాడే మీకు రక్షణ

ASP/LIC/AS-140 TEL

వ్యవసాయ ఉత్పత్తులపై కంట్రోళ్లు తగదు

రూరల్ పీపుల్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

వ్యవసాయోత్పత్తుల, ప్రధానంగా ఆహారధాన్యాలపై కంట్రోళ్లను వ్యతిరేకిస్తూ, రూరల్ పీపుల్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ ఇటీవల ఢిల్లీలో సమావేశమై తీర్మానించింది.

తృతీయ ప్రణాళిక ఉద్దేశించిన ప్రకారం తిరిగి కంట్రోళ్ళు ప్రవేశపెట్టే పక్షములో దేశపు ఆర్థిక వ్యవస్థ బలహీనపడగలదనీ, అవినీతి, అసమర్థత పెరుగగలదనీ, కొనుగోలుదారుల శ్రమవ్యయం పెరుగగలదనీ, ఉత్పత్తి దారులకు దెబ్బ తగులగలదనీ, ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

పంచదారపై కంట్రోలు తొలగించి, చెరుకు రైతులకు, కొనుగోలు దార్లకు సహాయపడాలనీ, ధరలు పడిపోకుండా చూస్తామని హామీ ఇచ్చే పక్షములో చక్కెర ఎగుమతి విధానాన్ని బలపరుస్తామని ఫెడరేషను ప్రభుత్వానికి సూచించింది.

ప్రణాళికలవల్ల ఆర్థిక వ్యవస్థ ఎలా దెబ్బతింటున్నదీ పేర్కొంటూ, గాంధీయ పథకాలో ప్రణాళికలను రూపొందించడానికి పూనుకోవాలని కోరారు.

కార్యవర్గాన్ని నియమించుకోవడానికి అధ్యక్షులైన శ్రీ రంగాకు అధికారం ఇచ్చారు.

కాకినాడ మున్సిపల్ చైర్మన్‌పై దావా

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 30:—

దఫాకు రు. 250 లకు పైగా మున్సిపల్ నిధులను కాకినాడ మున్సిపల్ చైర్మన్ ఖర్చు చేయడాన్ని నివారిస్తూ 1959 డిసెంబర్ మున్పైన కౌన్సిల్ ఆమోదించిన పాత తీర్మానాన్ని రద్దుచేస్తూ 1961 ఆగస్టు 3 వ తేదీన కౌన్సిల్ ఆమోదించిన తీర్మానం చెల్లదని ప్రకటించాలని కోరుతూ, శ్రీ శ్రీరామమూర్తి మరి పదిహేనుమంది కౌన్సిలర్లు ప్రిన్సిపాల్ జిల్లామున్సిఫ్ కోర్టులో దావావేస్తూ, తాత్కాలిక ఇన్‌జంక్షన్‌కూడా మంజూరుచేయాలని కోరారు. ప్రిన్సిపాల్ జిల్లామునసబ్ శ్రీ డి. మధుసూదన రావు నాయుడు కాకినాడ మున్సిపల్ చైర్మన్‌ను విచారిస్తూ తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వు జారీచేశారు. శ్రీ టి. ఎన్. ఎస్. శెట్టి, శ్రీ ఆర్. జగన్మోహన్‌సెట్టిగార్లు తరఫున వాదించారు.

విత్తనాభివృద్ధి క్షేత్రంలో గొట్టపుబావికి ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 30:—

వెంకట్రామన్నగూడెం విత్తనాభివృద్ధి క్షేత్రములో గొట్టపు బావికి జిల్లా కలెక్టరు శ్రీ సర్దార్ ఖాన్ ప్రారంభోత్సవం చేశారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ పి. వి. లక్ష్మణరావు ఈ విత్తనాభివృద్ధి క్షేత్రం ప్రారంభించటంతో రైతులకు మేలురకం విత్తనాలు సరఫరా చేయ గలుగుతారన్నారు. ఈ క్షేత్రానికి త్వరలో మరి 120 ఎకరాలు కలుపుతారన్నారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ బి. ఆర్. వెంకటరామన్ ఈ క్షేత్ర అభివృద్ధికి వినియోగపడే ఈ బావి ఏర్పాటు విషయములో సహాయపడిన జిల్లా కలెక్టరుకు కృతజ్ఞత తెలిపారు.

ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ పి. హనుమంతరావు ఈ క్షేత్రాల ప్రయోజనాన్ని వివరించారు. మార్టేరు వెంకట్రామన్నగూడెం, క్షేత్రాలలో విత్తనాల పరీక్షకు అవసరమయ్యే ఆధునిక పరికరాలు సరఫరా చేయబడగలవన్నారు.

శ్రీ సర్దార్‌ఖాన్, శ్రీ కె. వేణుగోపాలరావు కొబ్బరి మొక్కలు నాటారు.

ప్రారంభంలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్. అక్కయ్య ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకు మహాజనసభ

శ్రీకాకుళం, ఆగస్టు 29:—

శ్రీకాకుళం కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు మహాజనసభ ఇటీవల బ్యాంకు ఆవరణలో జరిగినది.

శ్రీ రాజగోపాలరావు బ్యాంకు చరిత్రను సమీక్షిస్తూ 'సి' క్లాసునుండి 'బి' క్లాసుకి బ్యాంకు వచ్చింది. కొద్ది నెలల్లో 'ఏ' క్లాసు బ్యాంకుగా రాగలదన్నారు. శ్రీకాకుళం జిల్లాలోవున్న అయిదు తాలూకాలు, విజయనగరం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆధీనంలోవున్నాయనీ, త్వరలోనే ఆ అయిదు తాలూకాలు మన బ్యాంకుకు చేర్చబడుతాయనీ, అప్పుడు జిల్లాబ్యాంకుగా రూపొందగలదనీ చెప్పారు.

బ్యాంకుకార్యదర్శి శ్రీ జలీల్ గారికి వీడ్కోలు యిచ్చారు. మేనేజరు శ్రీ పాపారావు తదితరులు మాట్లాడారు.

నెల్లూరు గృహనిర్మాణ సంఘ డైరెక్టర్ల ఎన్నిక

(మన విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 31:—

నెల్లూరు కో ఆపరేటివ్ గృహనిర్మాణ సంఘం డైరెక్టరుల బోర్డు ఎన్నికలు 27 వ జరిగాయి. శ్రీయుతులు శ్రీనివాసులు, ఆర్. ఎల్. నరసారెడ్డి, పి. వి. సుబ్బరామయ్య, బి. సుబ్రహ్మణ్యం, వెంకట సుబ్బారెడ్డి, పి.వి. సుబ్బారెడ్డి, బి. వెంకటరామరెడ్డి, రేబాల సుబ్బరామిరెడ్డి ఎన్నికైనారు.

జిల్లా మున్సిపల్ ఉపాధ్యాయ మహాసభలు గుంటూరులో సెప్టెంబరు 2, 3 వారములలో జరుగును. వివరములకు: శ్రీ ఎ. సత్యనారాయణరావు, సెక్రెటరీకి వ్రాయవచ్చును.

కాంగ్రెసు పరిశీలకుల పర్యటన

రేపల్లె

రేపల్లె, ఆగస్టు 31:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులు శ్రీయుతులు యమ్.పి. చెంగల్వరాయ నాయుడు, ఆనం సంజీవరెడ్డి, వీరితో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెలిగల్ల సత్యనారాయణరావు ఇప్పటికి కాంగ్రెస్ టిక్కెట్టు కొరకు దరఖాస్తులు పెట్టుకొన్న వార్లపై గల ప్రజాభిప్రాయమును తెలుసుకొనుటకు వచ్చిరి. తాలూకా కాంగ్రెస్ ఆఫీసులో విచారణ జరిపినారు.

బాపట్ల

బాపట్ల, ఆగస్టు 30:—

కాంగ్రెసు పరిశీలకులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ చెంగల్వరాయ నాయుడు నిన్న ఇక్కడకు వచ్చారు. వారితో పాటు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెలిగల్ల సత్యనారాయణరావు వచ్చారు. బాపట్ల, చీరాల, పొన్నూరు నియోజకవర్గాల కాంగ్రెసు అభ్యర్థులను గురించి అభిప్రాయాలను సేకరించారు. చీరాల నియోజకవర్గంలో శ్రీ ప్రగడ కోటయ్యకు, పొన్నూరు నియోజకవర్గంలో శ్రీ అద్దేపల్లి శేషగిరిరావుకు, బాపట్ల నియోజకవర్గంలో శ్రీ ముప్పలనేని కృష్ణమూర్తికి ఎక్కువమంది అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తున్నది. (మ. వి.)

నూజివీడు

నూజివీడు, ఆగస్టు 30:—

నిన్న ఉదయం ఇచ్చటకు ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థుల నామినేషనుల విషయంలో మండల కాంగ్రెసు, సమితి కాంగ్రెసు సభ్యుల అభిప్రాయ సేకరణ నిమిత్తం కాంగ్రెసు పరిశీలకులు శ్రీ బి. పాండురంగారెడ్డి, శ్రీ పి. వి. నరసింగరావుగారలు వచ్చారు.

కాంగ్రెసు సభ్యులేగాక కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో పంచాయతీ అధ్యక్షులుగా ఎన్నిన వారుకూడా కాంగ్రెసు అభ్యర్థులను బలపరచుట విశేషమని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు శాసనసభ టికెట్‌కొరకు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు, అగిరిపల్లి పంచాయతీ అధ్యక్షులు నూజివీడు మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు శ్రీ మాదల వెంకటేశ్వరరావుగారలు దరఖాస్తులు పెట్టారు.

ఈ నియోజకవర్గంలో తాలూకా కాంగ్రెసు పట్టణ కాంగ్రెసు, మండల కాంగ్రెసు సభ్యులు దాదాపు అందరూ శ్రీ యం. ఆర్. అప్పారావు గారినే బలపర్చారని తెలుస్తున్నది. శ్రీ మాదల వెంకటేశ్వరరావును బ్యాంకుల అధ్యక్షులు పెక్కుమంది బలపర్చినట్లు చెబుతున్నారు. (ఓ.వ)

మంగళగిరి

మంగళగిరి, ఆగస్టు 30 :—

గుంటూరు జిల్లాలోని మంగళగిరి, పెదకూరపాడు, గుంటూరు ఒకటి, రెండు నియోజకవర్గాల కాంగ్రెసు అభ్యర్థుల విషయమై విషయ సేకరణార్థం కాంగ్రెసు పరిశీలకులు శ్రీయుతులు ఎం. పి. చంగల్వరాయనాయుడు, శ్రీ ఎ. సంజీవరెడ్డి నే డిక్కడకు వచ్చారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీవి. సత్యనారాయణవారితో వున్నారు. తాలూకా కాంగ్రెసు ఆఫీసులో మండల కాంగ్రెసు పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లను, ఇతరులనుఅభ్యర్థుల గూర్చి దర్యాప్తు చేశారు.

కాలేరులో పాఠశాలకు ప్రారంభోత్సవం

కాలేరు, ఆగస్టు 30 :—

తూర్పు గోదావరిజిల్లా, కాలేరులో మాధ్యమిక పాఠశాలకు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. కె. ఎస్. శర్మ మంత్రికి పుష్పమాల వేశారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సి. వెంకట్రావు సన్మానపత్రాలు సమర్పించారు.

అమ్మిగుంటచెరువు మరమ్మత్తుకు ప్రారంభోత్సవం

నిడదవోలు, ఆగస్టు 31:—

కొవ్వూరు తాలూకా నిడదవోలు సమితి గ్రామం ఊనగట్లలోని అమ్మిగుంట చెరువుమరమ్మత్తుకు ఈమధ్య ఆంధ్రరాష్ట్ర తాటిబెల్లం సహకారపరిషత్తు డిప్యూటీ రిజిస్ట్రారు—కార్యదర్శి శ్రీ దాసరి రామయ్య శంకుస్థాపన చేశారు.

ఈ చెరువును రాష్ట్ర తాటిబెల్లం ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతి లోగడ పరిశీలించి, జిల్లా పరిషత్తు, గ్రామ పంచాయతీలు, కొవ్వూరు, నిడదవోలు పంచాయతీ సమితులు కూడా ఈ చెరువు మరమ్మతుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి పాఠకులకు విదితమే.

అయన్సు క్లబ్ సమావేశం

గుంటూరు, ఆగస్టు 31:—

గుంటూరు లయన్సుక్లబ్ డైరెక్టర్ల సమావేశంలో హైదరాబాద్ లయన్సుక్లబ్ వ్యవస్థాపక ప్రెసిడెంటు శ్రీ ఎమ్. రామారావు సేవావశ్యకతను వివరించారు. శ్రీ కె. వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎమ్. ఆర్. సైల్, శ్రీ ఎమ్. పి. సుదర్శనం స్వాగతం చెప్పారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి. సుదర్శనరావు వందన సమర్పణ చేశారు.

సహకార సంఘాలు నెలకొల్పండి

శిక్షణాసంస్థ విద్యార్థులకు రిజిస్ట్రార్ సలహా

విజయవాడ, ఆగస్టు 31:—

సహకార శిక్షణ పూర్తి అయినాక తమ తమ గ్రామాలలో సహకార సంఘాలను స్థాపించేందుకు కృషిచేయవలసిందిగా సహకార శిక్షణా సంస్థ విద్యార్థులకు సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ టి. చంద్రశేఖరం నాయుడు సలహాఇచ్చారు.

విజయవాడ కో—ఆపరేటివ్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల వీడ్కోలు సభలో శ్రీ నాయుడు మొన్న ప్రసంగించారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ నాయుడు ప్రతి విద్యార్థి కనీసం ఒక సహకార సంస్థను ప్రారంభించాలన్నారు. గ్రామ తగాదాలలో తలదూర్చ వలదని కూడా విద్యార్థులకు సలహా ఇచ్చారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. సీతారామనాథరావు తమ నివేదికలో ఇన్‌స్టిట్యూట్ పదకొండు నెలల కార్యకలాపాలను వివరించారు. ఈ సెప్టెంబర్ ఒకటవ తేదీనుంచి ఒక అనధికార సంఘానికి అప్పగించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందనీ, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని నాలుగు సెంట్రల్ బ్యాంకుల ఆధీనంక్రింద ఉన్న ప్రాంతాలవారికి ఈసంస్థ ఉపకరిస్తుందన్నారు.

విద్యార్థుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎన్. మహాదేవరావు వందనసమర్పణ చేశారు.

బాలబ్రహ్మానంద భాగవతార్ వర్ధంతి

రాజమండ్రి, ఆగస్టు 31:—

సుప్రసిద్ధ హరికథా కథకులు స్వర్గీయ కొవ్వూరి బాలబ్రహ్మానంద భాగవతార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుప్రసిద్ధ చిత్రకారులు శ్రీ దార్ల అప్పారావు చిత్రించిన స్వర్గీయ బాలబ్రహ్మానంద భాగవతార్‌గారి తైలవర్ణచిత్రాన్ని రాజమండ్రి మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు ఇటీవల ఇక్కడ కాంగ్రెస్ భవనంలో ఆవిష్కరించారు. అధ్యక్షత వహించిన రిటైర్డు జడ్జి శ్రీ ఆర్. వి. సీతారామారావు మరియు, శ్రీయుతులు యరసూరి మల్లికార్జునరావు, బుర్రా సాపయ్యశాస్త్రి, ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, చేబోలు చిన్నయ బ్రహ్మం, కడప ప్రఫుల్లాచారి, వనం నాగేశ్వరరావు గార్లు, ప్రసంగించారు.

వర్ధంతి సంఘ కార్యదర్శి శ్రీ కొల్లూరి ఉమామహేశ్వరరావు వందనసమర్పణ గావించారు.

ఈ నెల 15 న ప్రారంభింపబడిన స్వర్గీయ కొవ్వూరి బాలబ్రహ్మానంద భాగవతార్ వర్ధంతి యుత్సవములు ఈ నెల 20 న సమాప్తి చెందినవి.

శ్రీ నేలగోటి వెంకటాచారి కవిగారు నేపథ సందేశం పై కవితాగానం చేశారు. చివరి రోజున జరిగిన సభలో వర్ధంతి యుత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పోతుల వీరభద్రరావు, కొల్లూరి ఉమామహేశ్వరరావుగార్లు ఈ ఉత్సవ విజయానికి తోడ్పడిన కళాకారులను, పౌరులను అభినందించారు.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు కార్యవర్గ సభ

గుడివాడ, ఆగస్టు 31:—

ఆంధ్ర నాటక కళా పరిషత్తు కార్యవర్గము, 22 వ వార్షిక మహాసభల ఆహ్వాన సంఘ కార్యవర్గముల సంయుక్త సమావేశము 3—9—61 (ఆదివారం) ఉదయం 10 గం.లకు గుంటూరులో, శ్రీ ఏకా అంకయ్య పంతులు హాలులో జరుగును.

వృత్తి శిక్షణ కేంద్రాలు

భద్రాచలం, ఆగస్టు 31:—

బీడీలతయారీకి, తయారీనేర్పడానికీ, వ్రడంగము, కమ్మరము వస్తువులు చేయడానికీ, చేతులు నేర్పడానికి భద్రాచలంలో కేంద్రాలునిర్మించుటకున్నూ, వ్రడంగిపనిలో శిక్షణ ఇవ్వటానికి నాగారంలో ఒక కేంద్రం నెలకొల్పటానికి మూడవప్రణాళికలో నిర్ణయించబడినది.

ఆ సంస్థలను తొందరగా ఏర్పాటు చేయవలసినదని, భద్రాచలం కోయసేవకసంఘ కార్యదర్శి డాక్టర్ టి. కోదండరాం ప్రభుత్వాన్ని కోరారు.

సాధ్యమైనంతవరకు యీజన్సీ వాసులకే ఇక్కడ ఉద్యోగాలు ఇచ్చే యుక్తమైనదే విధానాన్ని ప్రభుత్వం మరింత శ్రద్ధగా పాటించవలసిందని కూడా వారు కోరారు.

స్వతంత్రపార్టీ ప్రచార సభ

నర్సరావుపేట, ఆగస్టు 29:—

స్వతంత్రపార్టీ ఎన్నిక ప్రచార బహిరంగసభ మొన్న శ్రీ కొన్నల వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ తెల్ల కృష్ణమ్మ ప్రణాళికలోని లోపాలను విమర్శించారు. జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ నాగళ్ళమూడి చంద్రమౌళి బలమైన ప్రతిపక్షాన్ని ఇచ్చుటకు దేశంలో నిర్మించాలనే ఆశయంతో స్వతంత్రపార్టీ కృషి చేస్తున్నదన్నారు. శ్రీ ఎన్. పిరాచారి సహకార వ్యవసాయాన్ని విమర్శించారు.

నల్లపాటి వెంకట్రామయ్యగారి ఇంట్లో ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో నర్సరావుపేట, మాచర్ల ఫిర్కాలలో తగిన అభ్యర్థులను ఎంపిక చేయుటకు రెండు సంఘాలను ఏర్పాటుచేశారు.

అఖండ హరినామ యజ్ఞం

లోక కళ్యాణార్థం కృష్ణాజిల్లా పెదముత్తేవి లోని శ్రీలక్ష్మీపతిస్వామి ఆలయంలో సెప్టెంబర్ రెండునుండి డిసెంబర్ 18 వరకూ 108 రోజులు శ్రీ సీతారామయ్య యతీంద్రులువారు అఖండ హరినామ యజ్ఞం జరుపదలిచారని విజ్ఞాన పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ముక్తేవి శ్రీ రంగాచార్యులు వ్రాస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నంగారు తమ సంఘ కార్యవర్గ సమావేశం తాడేపల్లిగూడెంలో సెప్టెంబరు 1 వ తేదీన ఉదయం 11 గంటలకు రైల్వే స్టేషన్‌వద్దగల సంఘ కార్యాలయంలో జరుగుతుందని వ్రాస్తున్నారు.

శ్రీ బాలమురళీకృష్ణకు నెల్లూరులో సన్మానం

నెల్లూరు, ఆగస్టు 31:—

విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణను ఇక్కడ 27 న సన్మానించారు. నెల్లూరు కస్తూరి దేవి పారిశ్రామిక పాఠశాల వ్యవస్థాపక ప్రెసిడెంటు శ్రీమతి పొణకా కనకమ్మ నూతన వస్త్రాలు సమర్పించారు. సన్మానపత్రం ఆమె తరఫున ఒకరు చదివారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎమ్. వి. కృష్ణారెడ్డి ప్రభాను అతిథిని పరిచయం చేశారు. "మందాకిని" ఎడిటర్ ఎమ్. కోదండరామిరెడ్డిగారు శ్రీ బాలమురళీకృష్ణ ప్రతిభను కొనియాడారు. శ్రీ బాలమురళీకృష్ణ సముచితరీతిని సమాధాన మిచ్చారు. తర్వాత త్యాగరాజకీర్తనలు పాడి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

"సంచార వైద్య వ్యాన్"

గుంటూరు, ఆగస్టు 31:—

వైద్య శాఖ డైరెక్టర్ మేజర్ శ్రీ కె. ఎన్. రావు, భారత ప్రభుత్వం కుగ్‌లర్ ఆసుపత్రికి బహూకరించిన "సంచార వైద్య వ్యాన్"కు మొన్న ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పి. మృత్యుంజయరావు నివేదకచదివారు. వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. జగన్నాథరెడ్డి అధ్యక్షతవహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. కాంతయ్య వందన సమర్పణ చేశారు.

మండల కాంగ్రెసుసంఘాల సూచన

గుంటూరు, ఆగస్టు 28:—

పట్టణంలోని నాలుగు మండల కాంగ్రెసు సంఘాలు గుంటూరు గ్రామీణ నియోజకవర్గానికి శ్రీ టి. రంగారెడ్డిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించవలెనని కోరారు.

ట్రక్కు టైర్లు

తయారీ: రష్యా, హాలండ్, జెకోస్లోవేకియా

రెడీ స్టాకు:

825—20—10 ప్లై	రు. 450—23 ఎకి
825—20—12 ,,	రు. 509—20 ,,
750—20—10 ,,	రు. 398—48 ,,
900—20—12 ,,	రు. 577—45 ,,

750—20—10 మరియు 825—20—12 సైజులకు ఎక్కువ బండ్లు యున్నవారికి, స్టేట్ ట్రాన్సుపోర్టు సంస్థలకు, గవర్నమెంటు డిపార్టుమెంట్లకు 15%; ఇతర అసలు వాడుకదారులకు 5% డిస్కౌంటు ఇవ్వబడును.

825—20—10 మరియు 900—20—12 సైజులకు, బండ్లు యున్నవారు అందరికీ 20% డిస్కౌంటు ఇవ్వబడును.

ఒక టైరు, ట్యూబు, ఫ్లాప్‌సెట్టు, 1 1/2—ఎమ్. జి. ఆర్. సమ్మసాధనమునకు—గుడ్సు బండిలో అసలు వాడుకదారులు తమ అవసరములను 25% అడ్వాన్సుతో రిజిస్టరు చేయించుకొనవచ్చును.

వివరములకు:

ఖెంకా అండ్ కంపెనీ (ఏజన్సీస్) ప్రైవేట్ లి;

ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు-1.

Phone : 55236. Grams : EXPORTIRON.





ఈ కళాకారుడు, ఇతనివంటి వేలాది భారతీయ హస్తకళాకారులు మనకు ఆనందం కలిగించడానికి తమ జీవితాలను అంకితం చేశారు. అనేక విషయాలలో ఈ దేశపు మట్టిపాత్రలు, అలంకారాలు, ఇత్తడి పాత్రలు, రేఖలు, ఎంబ్రాయిడరీలు, లినెన్లు కరు మనోహరంగా తయారుచేసి, వర్తమాన ప్రస్తుతిందివి. జరిగిపోయిన భూతకాలానికి, నడుస్తున్న వర్తమానానికి వారధిగా ఏలిన, నేటి మన సంస్కృతిలో లీనమైపోయినవి.

వారి నైపుణ్యమే మన దేశ పరిశ్రమలు మనసు ఆనంద కారణం చేసే, మన సంస్కృతి ప్రతిబింబాలుగా విలసిల్లుతున్నవి.

అఖిలభారత హాండిక్రాఫ్ట్స్ బోర్డు
వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం



జొన్న, మొక్క-జొన్న మేలిరకం విత్తనాల తయారీ

—: x :—

ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయించినట్టు శ్రీ పాటిల్ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 31:—

మేలిరకం జొన్న, మొక్క-జొన్న విత్తనాలు తయారుచేయటానికి ఒక కార్పొరేషన్‌ను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించినదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ నిన్న ఇక్కడ తెలియ చేశారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న యిక్కడ ప్రసంగిస్తూ శాస్త్రీయ పరిశోధనల ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు.

రెండవ ప్రణాళికా కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తగినంత అభివృద్ధి జరిగినదని, మొత్తం వ్యవసాయోత్పత్తి లక్ష్యాన్ని చేరుకొనక పోయినప్పటికీ దానిని గురించి విచారిస్తూ, సమయం కాలం వృధా చేసుకొన నవసరం లేదని ఆహార మంత్రి అన్నారు.

మొక్క-జొన్న, జొన్న మేలిరకం విత్తనాలు తయారు చేయడానికి ఒక కార్పొరేషనుస్ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని మంత్రి తెలియజేశారు. మిరియాలు, యాలకులు, అల్లం మొదలైన సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి, మార్కెటింగ్, ప్రాసెసింగ్, మొదలైనవాటికి ప్రత్యేకంగా ఒక సరుకుల సంఘాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని శ్రీ పాటిల్ చెప్పారు.

వివిధమయిన సరుకుల విషయములో గత రెండు, మూడు దశాబ్దాలలో మొత్తం ఉత్పత్తి పెరిగినప్పటికీ ఎకరానికి సగటు ఉత్పత్తి బాగా పెరగలేదని కూడా ఆయన తెలియ జేశారు.

మద్రాసు భూకమతాల పరిమితి బిల్లు

కొన్నిమార్పులు అవసరమని శ్రీ గోపాలన్ సూచన

మద్రాసు, ఆగస్టు 30:—

మద్రాసు ప్రభుత్వం భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లులో కొన్ని మార్పులు చేయడం అవసరమని అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. గోపాలన్ విజ్ఞప్తిచేశాడు.

కేంద్ర ప్లానింగు మంత్రి శ్రీ జి. యల్. నందాకుతానొకలేఖ వ్రాశననీ, రైతుకుతగిన భద్రత చేకూర్చడానికి వ్యవసాయోత్పత్తులను పెంచడానికి వున్న ప్రతిబంధకాలను తొలగించాలని తాను సూచించినట్లు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ గోపాలన్ వెల్లడి చేశారు

మద్రాసు ప్రభుత్వం రూపొందించిన భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లువల్ల రైతులకు ఎలాంటి మేలు చేకూరదని శ్రీ గోపాలన్ స్పష్టం చేశారు

భూకమతాల గరిష్ఠపరిమితి బిల్లుకు మద్రాసు అసెంబ్లీ ఆమోదం

ప్రతిపక్షసభ్యుల వాకౌట్

నాలుగురోజులపాటు చర్చఅనంతరం భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లును మద్రాసు శాసన సభ ఆమోదించింది. ఈ బిల్లును అనుసరించి 30 ఎకరాలకు పరిమితి విధించబడింది.

రెవెన్యూమంత్రి ప్రసంగం ధోరణికి నిరసనగా ఇండియన్ నేషనల్ డెమొక్రటిక్‌పార్టీ సభ్యులుతప్ప మిగిలిన ప్రతిపక్ష సభ్యులు అందరు శాసనసభనుండి వాకౌట్ చేశారు.

చిన్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా

శ్రీ మనుభాయ్ షా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 30 :—

వచ్చేకాలంలో శ్రీనగర్‌లో జరుగనున్న చిన్న పరిశ్రమల బోర్డు సమావేశములో చిన్న పరిశ్రమలకు ముడి వస్తువులను విద్యుచ్ఛక్తినీ సరఫరా చేసే విషయం సమాలోచించగలదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా నే డిక్కడ పత్రికా విలేఖరులతో యిష్టాగోష్ఠి జరుపుతూ చెప్పారు.

భారత దేశములో చిన్నపరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతో వున్నదని అంటూ తృతీయ ప్రణాళికలో చిన్న పరిశ్రమల కొరకు 115 కోట్ల రూపాయలు కేటాయించ బడిన వని ఆయన అన్నారు.

కేరళ ముఖ్యమంత్రికి శ్రీ మినన్ ఆహ్వానం

నావికాప్రదర్శనాలలో పాల్గొనవలసిందిగా

తిరువనంతపురం, ఆగస్టు 31:—

సెప్టెంబరు 19 నుండి 23 వరకూ జరిగే నావికా ప్రదర్శనాలు[illegible]

కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమినన్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాణుపిళ్లెను ఆహ్వానించారు.

తృతీయప్రణాళిక నొక సవాల్

శ్రీ వి. టి. కృష్ణమాచారి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 30:—

తృతీయ ప్రణాళిక ప్రమాణం ఇష్టాను సారం నిర్ణయించలేదనీ, తప్పనిసరిగా నిర్ణయించవలసివచ్చిందనీ, అదొక సవాల్ అనీ, దేశం ఆ సవాలును ఆమోదించాలని ప్రణాళికాసంఘం మాజీ డిప్యూటీ చైర్మన్ శ్రీ వి. టి. కృష్ణమాచారి రాజ్యసభలో నేడు తృతీయ ప్రణాళికపై జరిగిన చర్చలో పాల్గొంటూ వక్కాణించారు.

శ్రీ కృష్ణమాచారి ఇటీవలనే రాజ్యసభకు నామినేటు చేయబడ్డారు. ప్రణాళికా ప్రమాణాన్ని మొత్తంమీద, సభ్యులు సభలో అంగీకరించినందుకు శ్రీ కృష్ణమాచారి హర్షం వెలిబుచ్చారు.

దేశంలో నిర్బంధ ప్రాథమిక విద్యావ్యాప్తి ప్రధాన సంస్కరణ అని ఆయన అభివర్ణించారు. పాఠశాలను ప్రతి గ్రామం గ్రామజీవితంలో భాగంగా అంగీకరించాలని చెప్పారు. వ్యవసాయోత్పత్తికి నిర్ణయించిన లక్ష్యాలను సాధించగలమనే విశ్వాసాన్ని వెల్లడిచేశారు. ధరల విధానాన్ని జాగరూకతతో నిర్ణయించాలనీ, ప్రభుత్వ రంగంలో పెట్టుబడులకు ఎక్కువ లాభాలు రావాలనే వాదాన్ని శ్రీ కృష్ణమాచారి బలపరిచారు.

నోట్ల ముమ్మరం లేకుండా చూడవలసిందిగా శ్రీ కె. సంతానం హెచ్చరించారు.

లఘు పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చేయాలని ప్రొఫెసర్ వాడియా, శ్రీ డి. నారాయణ సూచించారు.

ఎగుమతిచేసే వస్తువుల ధరలను ఆకర్షణీయంగా నిర్ణయించాలని శ్రీ సత్యచరణ శాస్త్రి సూచించారు.

అంతట సభలో పంజాబీసుబా సమస్యను చర్చకు తీసుకున్నారు. అప్పటికి ప్రణాళికపై చర్చ పూర్తికాలేదు.

కస్టమ్సు ఆఫీసర్లు పోలీసు ఆఫీసర్లు కారు

సుప్రీం కోర్టు రూలింగ్

ఢిల్లీ, ఆగస్టు 30:—

కస్టమ్స్ ఆఫీసర్లు పోలీసు ఆఫీసర్లుకారని ఇవాళ సుప్రీం కోర్టు రూలింగు యిచ్చింది.

బంగారం దొంగతనంగా చేరవేస్తున్నాడనే నేరానికి బరకత్‌రాం అనే ఇంజన్ డ్రైవరును పంజాబ్ హైకోర్టు విడుదలచేస్తూ ఉత్తర్వు జారీచేసింది. యీ ఉత్తర్వు చెల్లనేరదని పంజాబ్ హైకోర్టు సుప్రీం కోర్టులో అపీలు దాఖలు చేసింది. సుప్రీం కోర్టు బెంచిలో ముగ్గురు న్యాయమూర్తులలో ఇరువురు అపీలు అంగీకరిస్తూ యీ రూలింగు యిచ్చారు.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, ఆగస్టు 31 :—

టాటా స్టీల్ ఆర్డినరీ—	రు. 151.25
ఇండియన్ ఐరన్	రు. 25.20
వెండి)ఖాద్ర(	రు. 204.75
బంగారం)ఖాద్ర)	రు. 124.45
ప్రత్తి జరిల్లా)మార్చి(	రు. 598.25
ఆముదాలు)సెప్టెంబరు)	రు 167.25
వేరుశనగ)జనవరి) రు.	214.37

విజయవాడ మార్కెట్‌లో ధాన్యం, బియ్యం ధరలు

విజయవాడ, ఆగస్టు 31 :—

అక్కుళ్ళు ధాన్యం	రు. 28.75
డి.బి. సన్నాలు బియ్యం	68.00
264 పిన్న బస్తా, అక్కుళ్ళు బియ్యం	66.00
24 నెంబరు బియ్యం	75.00
సన్నాలు ధాన్యం	30.25

అపరాల ధరలు

వరాగాణి పెసలు 100 కి. గ్రా. బస్తా	42.00
కందులు	34.00
మినుములు 100 కి. గ్రా.	53.00
మెట్ట పెసలు	38.00
ఎండుమిర్చి ధరలు 10 కిలోగ్రాములు	17.5
పసుపు దుగ్గిరాల పుట్టి 1 కి	210.000

విజయవాడ బులియన్ మార్కెట్

బంగారం మూసా 10 గ్రాములు	122.00
,, సావరిన్ 8 ,,	97.00
వెండి 1 కి గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2. 10

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, ఆగస్టు 31 :—

వేరుశనగ బస్తా (సుపీరియర్ రకం)	84.00
వేసవి పిండు	81.00
వేరుశనగనూనె (క్వీన్‌టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	196.20
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వీలన్ కొబ్బరినూనె	41.50
రాజా ఆరోస్	40.75
వేరుశనగా కేకు	30.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మూసా బంగారం రెడి 10 గ్రాములు	127.00
పెట్టా బంగారం రెడి 10 గ్రాములు	125.25
బార్‌సిల్వర్ రెడి కె. జి.	207.50
చిల్లర ధర 10 గ్రాములు	2.15



శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా తాజా తనము పొందుటకు పట్టువలె మెత్తనిది, మృదువైనదీ, సౌమ్యమైన ఔషధములు చేర్పబడినది మరియు తేలికైన సువాసనగలదగు కుటికురా టాల్కం పౌడరు వాసుకోండి.

కుటికురా సౌమ్యమైన ఔషధములుగల టాల్కం పౌడరు



గ్రీన్ కోలినోస్ టూత్ పేస్టు

నోటిదుర్గంధమును నిరోధించును

పనుచిగుళ్ల కండరములను గట్టిపరచును



Registered Users: GEOFFREY MANNERS & Co. LIMITED.







Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.



ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 242
8 పేజీలు వెల : 13 నయాపైసలు
చిత్తూరు : ఆదివారం
3-9-1961

తటస్థరాజ్యాలు ప్రాదేశిక సమస్యలలో కాలాన్ని వృథాచేయరాదు

శ్రీ నెహ్రూ సూచన ప్రకారం శ్రీ టిటో విజ్ఞాపన

సమితి పద్ధతులలో మార్పు అవసరమని బూర్జిబా హెచ్చరిక

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 2—

తటస్థ రాజ్య అధినేతల మహాసభలో శ్రీ టిటో చేసిన ప్రసంగం శ్రీ నెహ్రూ అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ ఉండడంవల్ల శ్రీ నెహ్రూ విధానాలకు చక్కటి విజయం చేకూరిందని చెప్పవచ్చు. సమావేశ ప్రారంభానికి ముందు శ్రీ టిటో రెండుసార్లు శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. శాంతి పరిరక్షణకు అనువైన మార్గాలను అవలంబించడమే ముఖ్యమని శ్రీ నెహ్రూ భావన — ప్రాదేశిక సమస్యలపై పరిష్కారం కుదరదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

మహాసభ తీర్మానాన్ని రచించడానికి ఒక మంత్రుల సంఘాన్ని నియమించారు. అన్ని దేశాలూ ఆమోదించడానికి అనువుగా సిద్ధ తీర్మానాన్ని రచిస్తారు. ఈ సంఘంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా ఉన్నారు.

రష్యా అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభిస్తాననడం, శాంతికాముక రాజ్యాల సన్నింటినీ ధిక్కరించడమేనని, పైగా రష్యా వైఖరి చూడగా, పరీక్షలకు అన్ని ... ఈ ప్రకటన చేసినదని ... వస్తున్నదని అనుకుంటున్నారు.

సమితి ప్రణాళిక మారిపోవాలి

సమితి ప్రణాళిక మారడం అవసరమని ట్యునీషియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బూర్జిబా మహాసభలో అన్నారు.

శ్రీ బూర్జిబా ఇట్లా ప్రసంగించారు. పశ్చిమ రాజ్యాలతో రష్యా స్నేహం నెరపుతున్నప్పుడు సమితి ప్రణాళికను తయారు చేశారు. ఆ తర్వాత రష్యా కూటమి, అమెరికా కూటమి అని రెండు వర్గాలు ఏర్పడిపోయాయి. ఇదిగాక, అనేక చిన్న రాజ్యాలు సమితిలో చేరినాయి. దీనివలన సమితిలోని కూటముల సమతూకం అస్తవ్యస్తం అయింది. ఈ అసమతూక పరిస్థితిని మరింత జటిలం చేస్తున్న మరొక అంశం, సమితిలో చైనాకు స్థానం ఇవ్వకపోవడం. ఏమయినప్పటికీ సమితి గొప్ప సంస్థ—చిన్న రాజ్యాలకు ఆశ్రయం. సమితి లేకుంటే ఆటవిక న్యాయమే సాగుతుంది. గత మాసం బిజెర్టాపై సమితిలో జరిగిన చర్చలో తటస్థ రాజ్యాల ప్రభావం విదితమైనది. సమితి కార్యదర్శి చాలా దృఢంగా వ్యవహరించడానికి తగిన అధికారాలు కలిగిఉండాలి. అయితే సమితి కార్యదర్శికి తగు సహాయకులు ఉండాలి. తగు సలహా లివ్వడానికి సహాయక బృందం ఏర్పడాలి. ఆర్థికాభివృద్ధి కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో జరగడం అవసరం. అణ్వస్త్రాలు లేని దేశాలు కొన్ని భౌగోళిక ప్రాతిపదికపై నిరాయుధీకరణ సంఘంలో విధిగా ఉండాలి. దీనివలన ... శాంతి తీరుతుంది మన మహాసభకు నిర్దుష్టమైన నిబంధనలు అవసరం. నిబంధనలు వర్గాలు ఉంటే ఇదొక మోసపు కూటమి అయిపోతుంది. అది మరొక చిక్కు అవుతుంది. సంఘర్షణలను శాంతియుత కార్యక్రమాలుగా మార్చగలగడమే మన ధర్మం.

పెద్ద రాజ్యాలకూ యుద్ధ భయం

ఆదే రక్ష అని శ్రీ సెలాసీ భావం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 2— అగ్రరాజ్యాలు కూడా ప్రపంచ అభిమతానికి ... శాంతిని భగ్నంచేసి యుద్ధానికి దిగడానికి భయపడుతున్నాయి. అదే మనకు రక్ష" అని ఇథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీ సెలాసీ తటస్థ రాజ్యనాయక సభలో అన్నారు.

"మన శక్తిని వ్యాయం, ధర్మం ఉన్న పక్షాన కలిపి కట్టుగా మోపడం మన బాధ్యత అని శ్రీ సెలాసీ అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)



బెల్‌గ్రేడ్‌లో తటస్థ రాజ్యాల మహాసభలో పాల్గొనడానికి వచ్చిన శ్రీ నెహ్రూకు, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో స్వాగతం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రమోషన్లు

వయస్సు, ... లగింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 2—

దేహదారుఢ్యం అత్యవసరమయిన శాఖల ఉద్యోగాలలో తప్ప మిగతా ఉద్యోగాలలో ప్రమోషన్లకు వయస్సు ... అన్ని నిబంధనలనూ తొలగించాలని రాష్ట్ర మంత్రి మండలి నిశ్చయించినది.

ప్రభుత్వ ప్రతినిధి ఇట్లా వివరించారు: "కొన్ని ఉద్యోగాలలో ప్రమోషన్లు యివ్వడానికి వయస్సు నిబంధనలు ఉన్నాయి. ఉదాహరణకు 45 ఏండ్లు పై బడిన డిప్యూటీ తాసిల్దారును తాసిల్దారుగా నియమించడానికి వీలులేదు. 47 ఏళ్లు పై బడిన తాసిల్దారుకు డిప్యూటీ కలెక్టరుగా ప్రమోషన్ యివ్వడానికి వీలులేదు.

"కాని ప్రత్యేక సాయుధపోలీసులు, అగ్ని మాపకదళాలు, అటవీ రక్షకోద్యోగులు మొదలయిన వారికిమాత్రం ప్రస్తుత వయస్సు నిబంధనలు మామూలుగానే ఉంటాయి.

వయస్సు 70 దాటిన వారికి పింఛన్లు

"70 ఏళ్లు పై బడి పేదరాబడిలేని ప్రభుత్వ మాజీ ఉద్యోగులకు పింఛన్లు యివ్వాలని కూడా మంత్రి మండలి నిశ్చయించినది. జంట నగరాలలో వారికి నెలకు రూ. 25, లక్షల జనాభాగల ఇతర పట్టణాలలో వారికి రూ. 20, ఇతర ప్రాంతాలలో వారికి రూ. 15 వంతున పింఛన్లు ఇస్తారు. తనవల్లగానీ, కొడుకులులేక మనుమలు వల్లగానీ, భర్తలేక సోదరుడు ప్రభృతులవల్ల గానీ ఆదాయం లేక జీవనంగడవని వారికే ఈ పింఛన్లు ఇస్తారు. ఇందుకు ఈ సంవత్సర బడ్జెట్ క్రింద రూ. 306 వేలు కేటాయించారు. ఈ సదుపాయం వల్ల వెయ్యి మందికి పింఛన్లు వస్తాయని అంచనా.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యాన్ని జీతంలో కలిపే విషయమై మంత్రిమండలి అసంపూర్తిగా చర్చించింది. మంత్రి మండలి తిరిగి సెప్టెంబరు 15న సమావేశమవుతుంది.

తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

అమృతసర్, సెప్టెంబర్ 2 :—

అతి బలహీనతవల్ల మాస్టర్ తారాసింగ్ బరువు తూకం యంత్రంపై కూర్చోలేకున్నారని అందువల్ల 3 రోజులుగా ఆయన బరువు నిర్ణయించే అవకాశం లేకపోయిందని నిన్న వైద్యులు ప్రకటించారు. నిరాహారదీక్ష 19 వ రోజున నేడు తారాసింగ్ ఆరోగ్యాన్ని గురించి జారీచేసిన ప్రకటనలో ఆయన ఉత్సాహంగానున్నారని నిస్సత్తువ పెరిగిందని తెలియజేశారు.

పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారి ఊపిరి తిత్తులలో ఏర్పడిన అవరోధం అట్లాగే ఉందని చెప్పారు.

... నిన్న ... కిలోగ్రాములు. ఆగష్టు 18 రోజుతో 20 పౌన్ల బరువు తగ్గారు. ఆయన చాలా బలహీనంగా ఉన్నారని, పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని వైద్యులు పేర్కొన్నారు.

రష్యాచే తిరిగి అణ్వస్త్ర పరీక్షలు

మధ్య ఆసియాలో ప్రారంభించారట

...న్, సెప్టెంబర్ 2— తిరిగి ఆసియా మధ్యలో సెమిప్లాటిన్‌స్క్ వద్ద అణ్వస్త్రం ఒకటి గాలిలో పేల్చి అణ్వస్త్ర పాటవపరీక్ష ప్రయోగాలు తిరిగి ప్రారంభించినట్లు అమెరికా ప్రభుత్వ కార్యాలయం ప్రకటించింది.

ఈ విషయం అధ్యక్షుడు కెన్నెడీ ప్రచార శాఖ సహాయ కార్యదర్శి ఆండ్రూ హేచర్ 'వైట్‌హౌస్'లో అత్యవసరంగా ఒక పత్రికా సమావేశం ఏర్పరచి వెల్లడించారు.

రష్యా ప్రయోగించిన అణ్వస్త్రం, మధ్యరకంవాటిలో కావలసినంత ఎక్కువగా విలయశక్తిని ప్రదర్శించి ప్రయోగాన్ని నెరవేర్చినదని హేచర్ తెలిపారు.

1958 నవంబర్ 1, 3 తేదీలలో రష్యా చివర అణ్వస్త్ర పాటవ పరీక్షా ప్రయోగాలు జరిపింది. జెనీవాలో పాటవ పరీక్షల నిషేధంపై సమావేశం అక్టోబరు 31న ప్రారంభమయిన మరుసటి మూన్నాళ్లలోనే రష్యా ఈ ప్రయోగాలు జరిపింది. అమెరికా చివరిసారి చేసిన ప్రయోగం 1958 అక్టోబరులో.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ప్రాక్షస్థమమ సమావేశాలు జరుగుతున్నకాలంలో పాటవ పరీక్షా ప్రయోగం జరిపినది ఒక్క ఫ్రాన్సు మాత్రమే.

సెమిపాలాటిన్‌స్క్, మాస్కోకు 450 దూరాన ఆగ్నేయంగా, మధ్య ఆసియా కజక్ ప్రాంతంలో ఉన్నది.

రష్యా ప్రయోగించిన అస్త్రం హిరోషిమాపై ప్రయోగించిన అటంబాంబుకన్నా పెద్దదే కాని, 'మెగాటన్' అణ్వస్త్ర శ్రేణిలోది కాదని హేచర్ వివరించారు. ('మెగాటన్' అనగా పది లక్షల టన్నుల డైనమైట్ ప్రేలుడు శక్తి గలది)

కర్నూలుజిల్లాకాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

శాసనసభకు 3 పేర్లు - లోక్‌సభకు 2 పేర్లు మాత్రం ఏకగ్రీవంగా సిఫార్సు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 2—

కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం శాసనసభ స్థానాలకు మూడు పేర్లను, లోక్‌సభ స్థానాలకు రెండుపేర్లను మాత్రం ఏకగ్రీవంగా నిర్ణయించగలిగింది. పూర్తిగా ఏకగ్రీవమైన జాబితా తయారుచేయడానికి జరిగిన ప్రయత్నాలు విఫలమైనాయి.

కార్యవర్గం శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిన్న సమావేశమై అభ్యర్థుల విషయమై చర్చలు జరిపింది. ప్రస్తుతం శాసన సభ్యులుగా ఉన్న తొమ్మిదిమంది అభ్యర్థిత్వంకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. వీరిలో నలుగురి పేర్లు మాత్రమే ఏకగ్రీవంగా సిఫార్సు చేశారు. శాసనసభ్యుడు శ్రీ ఎస్. కె. లింగం పేరును చేర్చే విషయం మాత్రం ప్రదేశ్ కాంగ్రెసుకు వదులుతున్నామన్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గం తిరస్కరించిన దరఖాస్తులలో శ్రీ సందుల ఓబుల రెడ్డిది ఉన్నది.

ఏకగ్రీవంగా సిఫార్సు చేసిన పేర్లు: గిద్దలూరునుంచి శ్రీ పిడతల రంగారెడ్డి, ఎర్రగొండపాలెంనుంచి శ్రీ జంకే రామిరెడ్డి, నందికొట్కూరునుంచి శ్రీ పుల్లా రామభూపాల రెడ్డి.

ఈ క్రింది పేర్లను అధికసంఖ్యాక సభ్యులు సూచించారు: శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, శ్రీ ఎస్. రఘురామిరెడ్డి. కోయిలకుంట్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మార్కాపురానికి శ్రీమతి ఇందిరమ్మ, కోయిలకుంట్లకు శ్రీ ఎం. కె. వి. రెడ్డి, మిడుతూరుకు శ్రీ గుండం వెంకటరెడ్డి, ఆలూరుకు శ్రీ లక్ష్మీకాంతరెడ్డి, కోసిగికి శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టి.

ఎమ్మిగనూరు నియోజకవర్గానికి శ్రీ పి. లక్ష్మీరెడ్డిని గానీ, శ్రీ కె. సత్యనారాయణ శెట్టిని గానీ నిర్ణయించవచ్చునని సిఫార్సు చేశారు. ఆదోని నియోజకవర్గానికి ప్రదేశ్ కాంగ్రెసు ముఖ్యమంత్రితో సంప్రదించి ఈ క్రిందివారిలో ఒకరిని ఎన్నుకోవాలని సిఫార్సు చేశారు: శ్రీ రాయచోటి సుబ్బయ్య, శ్రీ హిందూమల్‌షా, శ్రీ బషీర్ అహమద్.

ఇక కర్నూలు స్థానానికి ఈ క్రింది పేర్లను వరుసక్రమంలో సూచించారు: శ్రీ గనిఖాన్, శ్రీ ఎస్. రామలింగయ్య, శ్రీ కె. మాదన్న, శ్రీ జంపాల ఈశ్వరయ్య. ద్రోణాచలంనుంచి ఈ క్రిందివారిని వరుస క్రమంలో సూచించారు: శ్రీ రహిమాన్ ఖాన్, శ్రీ ఎం. శేషన్న.

ఆళ్ళగడ్డ నియోజకవర్గానికి పది దరఖాస్తులు వచ్చినాయి. వీరిలో శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఎం. లింగం ఒకరు. ఈ పదిమంది నుంచి ఒక పేరును నిర్ణయించే బాధ్యతను ముఖ్యమంత్రికి వదిలారు.

కోయిలకుంట్ల శాసనసభ్యుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఏ నియోజకవర్గంనుంచీ దరఖాస్తు పంపలేదు—కానీ ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలకులు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, వీరి పేరును తప్పక అభ్యర్థుల జాబితాలో చేర్చాలని సూచించగా, ఆ సూచనకు కార్యవర్గంలో అధిక సంఖ్యాకులు ఆమోదం తెల్పారట.

ఇక కర్నూలు లోక్‌సభ స్థానానికి శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్యను, మార్కాపురానికి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిని నిర్ణయించారు. ఆదోని స్థానానికి శ్రీ మాదాసు సోమప్పను గానీ, శ్రీ అయ్యపురెడ్డిని గానీ నిర్ణయించాలని సిఫార్సు చేశారు.

బా బూ జీ....



"ఔను సార్ : అన్ని భాషలకు దేవనాగరిలిపి వాడమనండి. ఈ చిరునామాలు చదవటమైనా తేలికవుతుంది"

బ్రెజిల్ పరిస్థితి

రియోడిజనైరోలో గౌలార్ట్‌కు ఘన స్వాగతం

రియోడిజనైరో, సెప్టెంబరు 2—

నేడు స్వరాష్ట్రానికి వచ్చిన గౌలార్ట్‌కు రియోడిజనీరో ప్రజలు ఘనస్వాగత మిచ్చారు. ఈ ఉత్సవం ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా మాపుతారేమో చూడవలసి ఉంది.

కాంగ్రెస్ ప్రకారం రాజ్యాంగ రీత్యా గౌలార్ట్ అధ్యక్ష పదవి స్వీకరించాలని, సైనికాధికారులకు సంతృప్తి కలిగించడం కోసం రాజ్యాంగంలో తొందరపడి సవరణ చేయడం జరగదని ప్రకటించింది.

గౌలార్ట్ తన రాష్ట్రం రాజధాని పోర్టీ అలెగ్రేకు చేరగానే, గౌలార్ట్ కాంగ్రెసు చేయదలచిన రాజ్యాంగ సవరణను ఆమోదించాడని అలెగ్రే రేడియో ప్రకటించింది.

నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు మౌరో ఆండేంద్ నిన్న కాంగ్రెసులో ప్రసంగిస్తూ గౌలార్ట్ అధ్యక్ష పదవీ స్వీకారానికి బ్రాసీలియాకు రావడానికి ముందు, అలెగ్రేడ్‌నుంచే శాంతికొక ప్రకటన చేస్తాడని అన్నాడు.

కాని ఆయన ఈ విధంగా ప్రకటించినా పరిస్థితి మాత్రం తీవ్రంగానే ఉంది. సైన్య ప్రధానాధికారులు ముగ్గురు మాత్రం వసేమిరా వామపక్షం వాడయిన గౌలార్ట్ ఎంత మాత్రమూ అధ్యక్షుడు కావడానికి అవకాశం లేదని పట్టుదలతో ఉన్నారు.

గమనిక:

ఆదివారం సారస్వతాను బంధంలో ప్రచురించే "శ్రీమదాంధ్ర మహాభాగవతం" నేడు స్థలాభావం వల్ల ప్రచురించలేకపోతున్నాము.
—సంపాదకుడు

పంజాబీసుబా సమస్య:

పరిష్కారానికి జైప్రకాశ్ జోక్యంపై ఆశలు

కమ్యూనిస్టుల ఎత్తునకు ఓటమి పంజాబ్ ముఖ్యమంత్రి విమర్శ

అమృతసర్, సెప్టెంబరు 2— పంజాబీ సుబా వ్యవహారంలో శ్రీ జైప్రకాశ్‌నారాయణ్ జోక్యం అకాలీలకు ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన ప్రతిష్ఠంభనను వెంటనే గాకపోయినప్పటికీ కొంతకాలం తర్వాత అయినా పరిష్కరించడంతో తోడ్పడవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలు భావిస్తున్నవి.

శ్రీ జైప్రకాశ్ రాకకు రాజకీయ ప్రాముఖ్యం లేదని అకాలీ దల్ వారు పదే పదే ఖండించినప్పటికీ స్వర్ణ దేవాలయానికి ఆయన రాక వల్ల పరిస్థితి కొంత ఉల్లాసంగా మారింది. పలురంగుల తలపాగాలు ధరించిన సిక్కులు శ్రీ జైప్రకాశ్ మాస్టర్ తారాసింగ్‌తో సంభాషణలు సాగించిన గుడిసె చుట్టూ మూగారు.

శ్రీ జైప్రకాశ్ వెలుపలికి రాగానే సిక్కులు 'జైప్రకాశ్ జిందాబాద్', 'పంజాబీ సుబా జిందాబాద్' అని పెద్ద నినాదాలు చేశారు.

శ్రీ జైప్రకాశ్ తర్వాత శ్రీ ఫతేసింగ్‌తో చర్చలు జరుపుతుండగా శ్రీ జె జె సింగ్ టెలిఫోను ద్వారా ఢిల్లీలోని పాటియాలా మహారాజుతో సంభాషించారు.

శ్రీ జైప్రకాశ్ దాదాపు 90 నిమిషాలు ఫతే సింగ్‌తో, ఇతర అకాలీ నాయకులతో చర్చలు సాగించారు.

శ్రీ జైప్రకాశ్ రాకవల్ల కలిగిన మార్పు ఏమిటని అకాలీ దల్ ప్రతినిధిని ప్రశ్నించగా పాత స్నేహితుడిని కలుసుకోవడం వల్ల తారాసింగ్ కాస్త ఉల్లాసంగా ఉన్నారని చెప్పారు. శ్రీ జైప్రకాశ్ తన వెంబడి ఏ ప్రతిపాదన తీసుకొని రాలేదని, అకాలీల వద్దనుండి ప్రతిపాదన ఏదీ తీసుకొని పోలేదని వివరించారు.

అకాలీల వైఖరితో శ్రీ జైప్రకాశ్ అంగీకరించారా— అని ప్రశ్నించగా, ఆయన అకాలీల కోర్కెపట్ల సానుభూతితో ఉన్నారని పేర్కొన్నారు.

మాస్టర్ తారాసింగ్‌తో శ్రీ జైప్రకాశ్ భేటీవల్ల అకాలీల వైఖరిలో మార్పు ఏమీ లేదని అన్నారు.

మాస్టర్ తారాసింగ్ సూచించినట్లు సిక్కుల పట్ల వివక్షణ సమస్యను సమితిలో ప్రస్తావించమని అకాలీలు ఏ విదేశాన్ని కోరే ఆలోచన లేదని తారాసింగ్ అంతరంగిక కార్యదర్శి సర్దార్ దిలీప్‌సింగ్ నిన్న వివరించారు.

గవర్నర్ ముఖ్యమంత్రి సంప్రదింపు

చండీఘర్, సెప్టెంబరు ...

రోజులుగా రాష్ట్ర పరిస్థితిని గూర్చి గవర్నర్ శ్రీ యస్ ఎ గాడ్గిల్, ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడు సముచిత స్థాయిలో సంప్రదింపులు జరిపారు.

పంజాబీసుబా ఆందోళనలో చేరాలని కమ్యూనిస్టులు నిశ్చయించుకొన్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించిన విషయము కూడా చర్చించినట్లు తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష చేస్తున్న స్వర్ణదేవాలయంలో పరిస్థితులను శ్రీ ... శ్రద్ధగా గమనిస్తున్నట్లు తెలుస్తున్నది. మాస్టర్ తారాసింగ్‌ను అరెస్టు చేయడం కోసం ఏ పరిస్థితులలో కూడా పోలీసులు స్వర్ణదేవాలయంలో ప్రవేశించరని ప్రభుత్వోద్యోగులు నిన్న మరల ఒకసారి వివరించారు.

కమ్యూనిస్టుల ఎత్తుపై ముఖ్యమంత్రి హెచ్చరిక

శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు వచ్చే ఎన్నికలలో లాభపడాలనే ఉద్దేశంతో కమ్యూనిస్టులు పంజాబీ సుబా ఆందోళనలో చేరాలని నిశ్చయించుకొన్నట్లు పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ కైరాన్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

కమ్యూనిస్టుల కార్యకలాపాలను పంజాబ్ ప్రజలను హెచ్చరిస్తూ, ... చేరేందుకు కమ్యూనిస్టులు చేసిన ప్రయత్నాలను అకాలీలపట్ల, మాస్టర్ తారాసింగ్‌పట్ల ...

(మిగతా 2 వ పేజీలో)

ఎన్నికల ప్రచారానికి కాంగ్రెసు కార్యకర్తలు

ప్రతి నియోజకవర్గంలోనూ 10 మందికి శిక్షణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2—

జాతీయ ఎన్నికలలో కాంగ్రెసు పక్షంగా ప్రచారం చేయడానికి ప్రతి నియోజక వర్గంలోనూ ఇద్దరు స్త్రీలతో సహా మొత్తం 10 మంది వంతున కార్యకర్తలకు శిక్షణ ఇస్తారని ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెలిపారు.

శ్రీ రంగారెడ్డి ఇంకా ఇట్లా తెలిపారు. "ప్రతి జిల్లాలోనూ కార్యకర్తలకు వారంరోజుల పాటు శిక్షణ ఇస్తారు. కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన సత్ఫలితాలు, కాంగ్రెసు ఆశయాలు, ఆదర్శాలను గురించి ప్రజలకు ఎట్లా తెలియచెప్పాలో కూడా నేర్పుతారు.

"ముందు రాయలసీమ జిల్లాలలో, నెల్లూరుజిల్లాలలో శిక్షణ తరగతులు అక్టోబరు 9 నుంచి ప్రారంభమవుతాయి. తరువాత కోస్తా జిల్లాలలో శిక్షణ తరగతులు అక్టోబరు 18 నుంచి అక్టోబరు 24 వరకూ జరుగుతాయి. తెలంగాణా జిల్లాలలో శిక్షణ తరగతులు అక్టోబరు 25 నుంచి అక్టోబరు 31 వరకూ జరుగుతాయి.

"అఖిలభారత కాంగ్రెసు సంఘం శిక్షణ ఇచ్చిన సంచాలకుల ఆధ్వర్యాన ఈ శిక్షణ తరగతులు జరుగుతాయి. తరగతులకాలంలో ప్రముఖ కాంగ్రెసు నాయకుల ఉపన్యాసాలు కూడా ఏర్పాటు చేస్తారు."

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ప్రచార వ్యవహారాలను శ్రీ రంగారెడ్డి చూస్తున్నారు.

అతి నవీన అణ్వస్త్రాలతో రష్యా సైనిక ప్రదర్శనం

మాస్కో, సెప్టెంబర్ 2 :—

సోవియట్ రష్యా నౌకా, వైమానిక రాకెట్ దళాలు అన్నీ కలిసి సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో, రష్యాకు ఉన్న అతి నవీన అణ్వస్త్రాలను ప్రత్యక్షంగా ప్రయోగిస్తూ, బేరెంట్స్, కారా సముద్ర ప్రాంతాలలో సైనిక ప్రదర్శనలు జరుపనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని టాస్ వార్తా సంస్థ గత రాత్రి తెలిపింది.

రక్షణశాఖ క్రాస్నాయా జ్వెజ్డా పత్రికలో ఈ విషయాన్ని ప్రకటిస్తూ సెప్టెంబరు, నవంబరు నెలల మధ్య బేరెంట్స్ కారా సముద్రాలు నౌకా విహారానికి ప్రమాదకర ప్రాంతాలు అని హెచ్చరించాయి.

★ ఆంధ్రప్రభ ★
దీపావళి కథానికల పోటీ
గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథానికల పోటీ గడువును సెప్టెంబర్ 15 తేదీ వరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు
రెండవ బహుమతి రు. 300 లు
మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.



మద్రాసు సేల్సు డిపో
2/121 ఆదియప్ప నాయక్ వీధి
జి. టి. మద్రాసు.

కావలెను

ఒక వార్తాపత్రిక సంస్థలో ఫోటోగ్రాఫరుగా, డార్క్‌రూం అసిస్టెంటుగా పనిచేయడానికి, డెవలప్పింగ్‌లో, బొమ్మల ప్రింటింగులో నిపుణుడైన వ్యక్తి కావలెను. యోగ్యతలు, గత అనుభవం తెలుపుతూ, 1961 సెప్టెంబరు 15 లోగా దరఖాస్తు పంపండి. బాక్సు నెం 14 కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

ఏజెంట్లు కావలెను

1962—ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు—ఆకర్షణీయమైన వివిధ నమూనాలలో—ధరలు సరసం — మంచి కమీషన్. ఎమర్జులైన ఏజెంట్లు కావాలి.

JOTHI ART CALENDARS,
SIVAKASI.

అతనివంక చూడండి

★ అతనికి ముక్కు జలు—గొంతులో జలుబు
★ పడకమీద కూర్చుంటాడు లేదా కిటికీ వద్దకు పరుగెత్తుతాడు
★ ఊపిరాడక గొంతు పట్టుకుంటుంది
★ శ్వాసం హ్రస్వం
★ ఉచ్ఛ్వాసం దీర్ఘం
★ దగ్గినప్పుడు చెమటపోస్తుంది
★ పెదిమలు పాలిపోయినై
★ అల్లాడి ముఖమే చెబుతున్నది.

రెండు సీసాల ఉపయోగం

శ్వాసకోశ ఉబ్బసం
దైన్యం - ఆందోళన
మూ రోగ్యభంచి
మాలపుడుగా ఉన్నా
అసందం కలిగించుండి.
వెంటనే దిగువవారిని సంప్రదించండి



కవిరాజ్
పండిట్
దురాదత్త శర్మ
వైద్యవాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY
Jullundur City (India)
61

ఇల్బర్ట్‌లో భారతీయ న్యాయవాది మరణం

సారాలో నిద్రమందు కల్పిన ఫలితం

సెప్టెంబరు 2—సెప్టెంబరు ... పట్నంలో, ... న్యాయవాది ... మరణం' అని నిర్ణయించారు.

నిద్రపట్టనందుకు మాత్రలు, ఆల్కహాల్ కూడా పుచ్చుకొన్నందున ప్రమాదం సంభవించినట్లు ... తెలిపారు. "ఆల్కహాల్‌తో ప్రయత్నించినట్లయితే ప్రాణాలు తీసుకొనేందుకు చాలినన్ని మాత్రలు భాటియా వద్ద ఉండనే ఉన్నాయి. కాని ఆయన తీసుకొన్న డోసు చిన్నదైనా, తెలియక ఆల్కహాల్‌తో కలిపి పుచ్చుకోటం వల్ల ప్రాణాపాయం సంభవించినది." అని వివరించారు.

ఆకాశంలో మృత్యుధూళి అంతరించింది

వాషింగ్టన్, సెప్టెంబరు 2—మానవ కృతమైన అణ్వస్త్రాది ప్రయోగాల వల్ల ఏర్పడిన మృత్యుధూళి దాదాపు తరించిందని, భూమి పైన ఇక ముప్పు తక్కువ ... ఇంకా కొంచెం రేడియో ఆక్టివ్ ... విజ్ఞానులు నిన్న ఒక నివేదికలో తెలిపారు.

హిరోషిమాలో బాంబు వేసినదాదిగా 1958లో అణ్వస్త్ర ప్రయోగాలు మాను కొనేలోగా దాదాపు 10,000 పౌనుల మృత్యుధూళి వాతావరణంలో అలముకొని ఉన్నదట. దీనిలో 95 పాళ్ళకు పైగా (నూటికి) ఆకాశంలోనే పోయి నేలకు రాకుండా అంతరించిపోయింది ... ఇంకా కొంత మిగిల్చి ఉంది.

ప్లవనామ సంవత్సరం
శ్రావణ బహుళ నవమి
1961 సెప్టెంబర్ 3, ఆదివారం
బహుళ నవమి: రా. 9—34 గం. వరకు
మృగశిర: రా. 12—36 గం. వరకు
వర్జ్యం: లేదు.

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 3, ఆదివారం

అనాగరక వైఖరులు

గూఢచారి అనే నిందారోపణపై నేడు ఢాకా నగరంలో లెఫ్టినెంట్ కర్నల్ భట్టాచార్యను ప్రత్యేక సైనిక న్యాయస్థానాని కెక్కించి పాకిస్తాన్ ప్రభుత్వం రహస్యంగా విచారణ చేస్తున్న తీరునుబట్టి పాకిస్తాన్‌లో న్యాయ విచారణ పద్ధతి యెంత ఘోరమో స్పష్టపడుతుంది.

ఐదు నెలల క్రిందట గత ఏప్రిల్ 4 వ తేదీ భారత భూభాగంలోనే ఉన్న శ్రీ భట్టాచార్యను బలాత్కారంగా ఎత్తుకొనిపోయి పాకిస్తాన్ అధికారులు గూఢచారపు కేసును అతనిపై బనాయించారు. అటువంటి నేరం శ్రీ భట్టాచార్య చేసి ఉంటే, బహిరంగ విచారణ ద్వారానే ఆ విషయం వారు లోకానికి వెల్లడి చేయించి ఉండవలసింది. అలా చెయ్యడానికి బదులు అతి గోప్యంగా యీ విచారణ జరిపించుకోవలసిన ఖర్మమేమి వచ్చింది?

శ్రీ భట్టాచార్య అరెస్టు పాకిస్తాన్ భూభాగంలో కాక భారత భూభాగంపై జరిగిందనే సంగతి బహిరంగ విచారణలో నిరూపణ అయ్యే అవకాశ మున్నది. అట్టిది నిరూపణ అయితే, ఈ విచారణ కృషి దే కదలిపోయినట్టవుతుంది. ఈ విషమ పరిస్థితి ఎదుర్కోడం పాకిస్తాన్ అధికారులకు ఇష్టంలేదు — రహస్య విచారణ జాలలో, ఇది ఒకటని నిశ్చయంగా చెప్పవచ్చు

జరిగేది రహస్య విచారణ, విచారించేది ప్రత్యేకంగా నియమించబడ్డ సైనిక విచారణ సంఘం. లోక సమ్మతమైన న్యాయ పద్ధతులను అనుసరించవలసిన బాధ్యత వీరికి ఉండదు. వీరి చిత్తానికి వచ్చిందే న్యాయం. పాకిస్తాన్‌లో ప్రస్తుతం అమలులో ఉన్న సైనికాధికారి నియంతృత్వానికి ఇది అనుగుణమైనదే.

అందుచేతనే భారత న్యాయశాఖామాత్యుడు శ్రీ ఏ. కే. సేన్ పాకిస్తాన్‌లోని న్యాయ విచారణ పద్ధతిని గురించి ప్రస్తావిస్తూ, వట్టి ఆటవిక విధానమని వ్యాఖ్యానించారు. శ్రీ భట్టాచార్య విషయంలో ఇపుడు పాకిస్తాన్‌లో జరిగిన సంఘటన వంటిది భారతదేశంలోనే గనుక సంభవించి ఉంటే, భారత న్యాయస్థానాలు భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడమేకాక సందితుడికి న్యాయం చెయ్యడానికి పూనుకొని ఉండేవన్నారు. నిరంకుశ పాకిస్తాన్‌కు ఇలాంటి ఘనతలతో నిమిత్తం లేదు.

శ్రీ భట్టాచార్యను తూర్పు పాకిస్తాన్‌లోని భారత డిప్యూటీ కమిషనర్ ఏకాంతంగా కలుసుకోడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. పాకిస్తాన్ అధికారుల సమక్షంలో మాత్రమే కలిసికొని మాట్లాడవలసి వచ్చింది. శ్రీ భట్టాచార్య తరపున వాదించే నిమిత్తం భారత దేశంనుంచి ఒక న్యాయవాదిని పిలిపించుకోడానికి వీలుగా విచారణను వాయిదా వేయించవలసిందని కోర్టులో ముద్దాయి తరపున కోరబడిన కోర్కె నిరాకరించబడింది. ఈ కోర్కె ముద్దాయి మొదట్లోనే ఎందుకు కోరలేదనే కుంటిసాకుతో దానిని త్రోసిపుచ్చారు.

తాను ఎటువంటి గూఢచారమూ చేస్కి ఉండలేదనీ, పాకిస్తాన్ అధికారులు అక్రమంగా తనను భారత భూభాగంలోకి చొరబడి ఎత్తుకొనిపోయి ఈ కేసు పెట్టారనీ శ్రీ భట్టాచార్య వాదం. దీనిని ఋజువు చెయ్యడానికి సంబంధించిన కొన్ని కాగితాలు తనకు కావాలని అతడు కోర్టులో కోరాడు. కాని, తాము పెట్టిన కేసుకే ఎదురు తిరిగే ఆ కాగితాలను పాకిస్తాన్ అధికారులు బయటపెట్టుతారన్న నమ్మకం కలగడం లేదు.

శ్రీ భట్టాచార్య విచారణ విషయమై పాకిస్తాన్ అనుసరించే పద్ధతులు న్యాయసమ్మతమైనవిగా భారత ప్రభుత్వానికి కనిపించక పోవచ్చు. అయినప్పటికీ, అతని 'డిఫెన్స్'కు కావలసిన యేర్పాట్లు చెయ్యడానికి తానే స్వయంగా పూనుకొని ఉండవలసినది. శ్రీ భట్టాచార్య కుటుంబమువారు ఆ యేర్పాట్లు చేసుకుంటే తామందుకు ఆర్థికంగా తోడ్పడుతామని డొంక తిరుగుడు త్రోవ త్రొక్కవలసిన పని యేమున్నది? పాకిస్తాన్ మిలిటరీ కోర్టులో శ్రీ భట్టాచార్యకు న్యాయం జరిగే అవకాశం లేదన్నంత మాత్రాన ప్రభుత్వం చేయవలసిన పనులు చేయకపోతే ఎలాగా?

పంజాబీసుబా సమస్య

(1 వ పేజీ తరువాయి)

సుబా పట్ల లేదా కనీసం పంజాబీ భాషపట్ల అభిమానం కారణంకాదని, సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్‌ను బలహీనపరిచేందుకు దొరికిన అవకాశాన్ని వినియోగించుకోవడమే వారి ఉద్దేశమని ప్రకటించారు.

అకాలీ ఉద్యమం ముసుగు క్రింద కమ్యూనిస్టులు విధ్వంసక చర్యలకు దిగవచ్చునని ఆరోపిస్తూ, కాబట్టి పంజాబ్ ప్రజలు అందరూ ఈ దుష్ట శక్తి ని కనిపెట్టి ఉండాలని కోరార్చు ఇట్లా చెప్పారు.

దేశభక్తి అలవరచుకుంటే తప్ప పంజాబ్‌లో కమ్యూనిస్టులకు భవిష్యత్తు లేదు. చైనా పట్ల వారి సువ్యక్తమైన అభిమానం సర్వజన విదితమైన వారి రాజకీయ అవకాశవాదం భారతదేశం పురోగమించకుండా అడ్డుకొట్టాలనే మనసులోని కోర్కెవల్ల వారు గ్రుడ్డిగా బాధ్యతా రహితంగా వ్యవహరించగలుగుతారు.

సమైక్య పంజాబ్‌లో (దేశ విభజనకుముందు) మొదటిసారిగా ముస్లింలీగ్ పతాకాన్ని భుజాలపై వేసుకొని భారతదేశ సమైక్యతను ధ్వంసం చేయాలనే కోర్కెతో ముస్లింలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని పాకిస్తాన్ జిందాబాద్ అని కేకలువేస్తూ బజార్లవెంబడి ప్రదర్శనం జరిపింది కమ్యూనిస్టులే. అభ్యుదయవాదులని చాటుకున్నప్పటికీ ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రచారం చేసింది వారే. భారతదేశం విచ్ఛిన్నమైపోవాలని వారిఆశ. అప్పుడు బలహీనమైన భారతదేశంలో బలపడవచ్చునని వారి కోర్కె. భారత దేశ సరిహద్దులపై దూకిన చైనా తమ మిత్రదేశమని సిగ్గువిడిచి బహిరంగంగా చాటుతున్నది వారే. భారతదేశ స్వాతంత్ర్యం సముపార్జనావకాశాలకు విఘాతం కలిగించేందుకు రెండో ప్రపంచయుద్ధ సమయంలో జాతి విద్రోహకర పాత్రను నిర్వహించినది కమ్యూనిస్టులే నన్న విషయం అందరికీ తెలుసు. స్వాతంత్ర్య సమరయోధులైన పంజాబ్ ప్రజలకు కమ్యూనిస్టుల ఎత్తులు చక్కగా తెలుసునని నా నమ్మకం. అయినప్పటికీ అందరినీ హెచ్చరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను.

కమ్యూనిస్టులు అందరినీ నేను నిందించడం లేదు. వారిలో కొందరు దేశ భక్తులు ఉన్నారని వారు తమ పార్టీ పచ్చి అవకాశవాదంపై తిరుగుబాటుచేసి దేశానికి అండగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి గినియా కర్తార్ సింగ్ రాజీనామా యిచ్చారనే వార్తలపై వ్యాఖ్యానించమని కోరగా ఆయన ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు తెలుస్తున్నదని తర్వాత ఆ విషయం తెలుసుకుంటామని శ్రీ కైరాన్ సమాధానం యిచ్చారు.

ఢిల్లీ ప్రదర్శనం రద్దు

ఢిల్లీ, సెప్టెంబర్ 2—అమృతసర్ నుండి అకాలీదళ్ అధిష్ఠానవర్గం పంపిన ఆదేశంమేరకు ఢిల్లీ అకాలీదళ్ నిన్న సాయంత్రం పార్లమెంటు భవనం ముందు తలపెట్టిన ప్రదర్శనం విరమించు కున్నారు.

శాసనోల్లంఘన కార్యక్రమం లేనందువల్ల ప్రదర్శనం రద్దుచేయాలని కార్యవర్గం నిర్ణయించినట్లు ఢిల్లీ అకాలీదళ్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

22 మహిళా సంఘాలు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ మహిళా నాయకులు నిన్నఒక విజ్ఞప్తి చేస్తూ మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష విరమించాలని కోరారు. ఏ ఒక్క జాతి యిబ్బందులను కూడా తీర్చకుండాఉండరని పార్లమెంటులో వ్యక్తం చేసిన భావాలలో విశ్వాసం ఉంచి దేశ క్షేమంకోసం శాంతి సామరస్యాలను కాపాడేందుకు కోసం దీక్ష విరమించవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఆయుధాల పోటీలో ఒప్పందం కుదరని ఫలితం

జర్మనీసమస్యకు కారణాలు: నాసర్ వివరణ

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 2—ఆయుధాల పోటీ తంతులో ఒప్పందం కుదరనందువలనా, శాంతియుత సహజీవనం ఒనగూడనందువలనా జర్మనీ సమస్య విషమించిందని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ ఈటస్థ రాజ్య నాయకుల మహాసభలో చెప్పారు. అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించాలని రష్యా చేసిన నిర్ణయం ప్రపంచ ప్రజల్ని దిగ్భ్రాంతి చేసినదని కూడా శ్రీ నాసర్ అన్నారు.

శ్రీ నాసర్ ఇట్లా ప్రసంగించారు:— ఇటువంటి స్థితిలో రష్యా అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించి నిర్ణయించడం విచారకరం.

ఈ విషయంలో రష్యా లక్ష్యాలు ఏమైనప్పటికీ, ఈ నిర్ణయం వలన అసలే ప్రమాదకరంగా రూపొందిన అంతర్జాతీయ పరిస్థితి మరింత దిగజారిపోయింది. ఆయుధాలపోటీ రష్యా అమెరికాలకే పరిమితమై లేదు. ప్రాంతీయ ప్రజలు పెద్దని గగ్గోలుచేస్తున్నా ఆ ప్రాంతాలలో అణ్వస్త్ర పరీక్షలను జరపడం పనిగా పెట్టుకొన్న మరొక దేశం ఫ్రాన్సు. ఇప్పుడు యుద్ధమో లేక శాంతియుత సంప్రదింపులో తప్ప గత్యంతరం లేదు. నాయకులు వీలయినంత త్వరలో కలుసుకోవడం అవసరం. అస్త్రాల మూలంగా న్యాయం సిద్ధించదు.

న్యాయమూ, సమితి స్వరూపం మారాలని రష్యా చేసిన కొన్ని సూచనల మూలంగా సమితి నిరుపయుక్తం కాకుండా చూడాలని ఇండోనేషియా ప్రధాని శ్రీ ఉను అన్నారు. సమితి పట్ల అయిష్టంతో ఫ్రాన్సు చేస్తున్న కొన్ని పనులనూ, అణ్వస్త్ర పరీక్షల తతంగాన్నీ బర్మా ప్రధాని నిరసించారు. చైనాను సమితిలో చేర్చుకొనక పోవడం కూడా సబబు కాదన్నారు. "అగ్రరాజ్యాలు యుద్ధ సన్నాహాలన్నీ చేసుకున్నాయి— మీట నొక్కడమే తరువాయి ప్రమాదవశాత్తు కూడా సంపూర్ణ రోగనాశనం, ఈ పరిస్థితిని మానవాళి ఇక ఎంత కాలం భరించ లేదు" అని శ్రీ ఉను చెప్పారు. సైనిక కూటాలు ఉన్నంతకాలం, శాంతియుత సహజీవనం అసాధ్యం అంటూ, రష్యా అమెరికాలు యుద్ధాన్నిగానీ శాంతినిగానీ సాధించగల బాధ్యత గలవన్నారు.

గిజెంగా రాక

కాంగో ప్రతినిధిగా శ్రీ అంటైన్ గిజెంగా మహాసభకు హాజరు కానున్నాడని తెలియ వచ్చింది. మహాసభలో కాంగో పాల్గొంటుందని కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదూలా గత శనివారం నాడు ప్రకటించారు.

ఉగాండా జాతీయ వాదుల ప్రకటన

మహాసభకు పరిశీలకుల హోదాలో హాజరవుతున్న ఉగాండా జాతీయ కాంగ్రెసు ప్రతినిధులు ఇట్లా ఒక ప్రకటన చేశారు:—వలసలను వదలుకునే ముందు, సామ్రాజ్యవాదదేశాలన్నీ ఫాసిస్టు దేశాలవలెనే, సమితి నియమాలను ఉల్లంఘించి వ్యవహరిస్తాయి. తటస్థరాజ్యాలు, దౌర్జన్యానికీ స్వయం నిర్ణయాధికారానికీ మధ్య ఊగులాడుతూ తటస్థంగా ఉండే వీలులేదు. ఉగాండాకు 1962 లోగా స్వాతంత్ర్యం యివ్వాలని బ్రిటన్‌ను మహా సభ కోరాలి. ఆల్జీరియాలో ఫ్రాన్సు జరుపుతున్న మారణకాండను, అంగోలాలో పోర్చుగల్ సాగిస్తున్న పైశాచికాలను ఉగాండా కాంగ్రెసు ఖండిస్తున్నది. ఉగాండాలోని సామ్రాజ్యవాదులు ఉద్రేకాలను, రక్తపాతాన్ని అరెస్టులను, జాతివిద్వేషాన్ని, ఆర్థికంగా అన్యాయాలను సాగిస్తూ ప్రజలను అణచివేస్తూ ఉన్నారు. బ్రిటన్ ఈ జిత్తులను దుర్మార్గాలనూ మానివేసి ఉగాండాకు స్వాతంత్ర్యం ఇచ్చేటట్లు చేయాలి.

యుద్ధం - లేక - శాంతి

ఇప్పుడు ఇదే ప్రధానం అని నెహ్రూ భావం

తటస్థ రాజ్యాల మహాసభకు ముఖ్య చర్చనీయాంశం "యుద్ధం — లేక — శాంతి — ఇదే ప్రధానమైన ప్రశ్న—మిగిలినవన్నీ ఆ తర్వాత సమస్యలు" అని శ్రీ నెహ్రూ ఇక్కడ భారతీయ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

బెర్లిన్, నిరాయుధీకరణ వగైరా సమస్యలన్నీ 'యుద్ధం—శాంతి' అంత ముఖ్యమైనవి కావని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రాదేశిక సమస్యలతో మహాసభ కాలం వృధా వేయరాదని శ్రీ నెహ్రూ భావంగా పరిశీలకులు దీనిపై వ్యాఖ్యానం చేశారు.

శ్రీ నెహ్రూ నిన్న సమావేశానికి ముందు శ్రీ టిటో, శ్రీ సుకర్నో, శ్రీ హెయిలీసెలాసీ, శ్రీ నాసర్‌లతో మాట్లాడారు.

ఆఫ్రికాఖండం తటస్థప్రాంతం కావాలి

అణ్వస్త్ర పరీక్షలు సాగరాదని అబ్బూద్ విజ్ఞప్తి

ఆఫ్రికా ఖండాన్ని సైనిక సంరంభాలు వ ...క్కడ జరగరాదనీ సూడాన్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం అబ్బూద్ మహాసభలో అన్నారు.

ఈ విధంగాచేస్తే ఆఫ్రికా ఒక ఆదర్శ తటస్థ ప్రాంతం కాగలదని అంటూ శ్రీ అబ్బూద్ ఇంకా యిట్లా చెప్పారు:—నిరాయుధీకరణకూ అణ్వస్త్ర పరీక్షల విరమణకూ ముడిపెట్టకుండా, అగ్రరాజ్యాలు వెంటనే అణ్వస్త్ర పరీక్షల విరమణపైన ఒప్పందానికి రావాలి. సెప్టెంబరు 19 వ ప్రారంభం కానున్న సమితి సమావేశంలో నిరాయుధీకరణ మండలికి కొత్త కార్యాచరణ పద్ధతిని నిర్ణయించాలి. ఆ మండలి ఒక నిర్ణీతకాలంలోగా తన సంప్రదింపుల ఫలితాలను, నిర్ణయాలను తెలియజేయాలి. ఈలోగా అస్త్రాల పోటీలు పెరగడానికి అవకాశం లేకుండా చేయాలి. ఆయుధాలను పూర్తిగా నిషేధించేటట్లుగా, సమితి ప్రణాళికను సవరించాలి. అగ్రరాజ్యాలకు వీటో ఉండరాదు—ఉన్నా పరిమితంగా వాడేటట్లుండాలి. అధికారం అంతా సమితి సర్వప్రతినిధి సభలో కేంద్రీకృతం కావాలి. ప్రత్యేక సంఘాల అధికారాన్ని పెంచవచ్చు. ఆఫ్రికాలో 25 లక్షల మంది తెల్లవారు, కోటిమంది ఆఫ్రికావారిని ఆయుధబలంతో అణచి ఉంచుతున్నారు. వ్యవసాయానికి, నివాసానికి అనువైన 47 శాతం భూమిని తెల్లవారే ఆక్రమించుకున్నారు. ప్రజలను నానా హింసలు పెడుతున్నారు. జాతి విద్వేషాన్ని విశృంఖలంగా అమలు చేస్తున్నారు."

'బెల్‌గ్రేడ్ ప్రకటన'

సమితిలో ప్రతిపాదించాలి అని సుకర్నో భావం

తటస్థ రాజ్యాల "బెల్‌గ్రేడ్ ప్రకటన"ను సమితిలో తగు చర్యకై ప్రతిపాదించాలని ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో అన్నారు.

శ్రీ సుకర్నో ప్రసంగంలో అంశాలు:— "పెద్ద రాజ్యాలకు బెర్లిన్ సంఘర్షణల రంగం కారాదు. బెర్లిన్ ప్రజలు వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకో గలగాలి. పశ్చిమ బెర్లిన్‌కు రాకపోకలకు అంతరాయములు ఉండరాదు. రెండు జర్మనీలు ఏర్పడినవి—ఈ సత్యాన్ని గుర్తించి తీరాలి. అగ్రరాజ్యాలు ప్రపంచం పట్ల తమ బాధ్యతలను గమనించి, ఒకచోట చేరి చర్చించుకొని ఒక దోవకు రావాలి. సమితి స్వరూపం మారాలి. 60 కోట్ల జనాభా కలిగిన చైనాకు సమితిలో స్థానం లేకపోవడం బాగా ఉన్నదని ఎవరనగలరు? సమితి స్వరూపాన్నీ, భద్రతామండలి స్వరూపాన్నీ, సమితి కార్యాలయ స్వరూపాన్నీ మార్చాలి. కొత్తగా తలఎత్తుతున్న వారికి తగు పరిగణన వచ్చేటట్లు చూడాలి. కొత్తవారికి ప్రపంచ సమస్యలపైన ప్రయోజనకరంగా అభిప్రాయం ప్రకటించే వీలు ఉండాలి."

సమితి నిరుపయుక్తం కారాదని ఉను ఆశయం

సమితి చేసే నిర్ణయాల పట్ల ఇష్టంలేక కొన్నిదేశాలు విపరీత వైఖరిని అవలంబిస్తు...

బెల్‌గ్రేడ్ సభలో చర్చనీయాంశాలు

తటస్థ రాజ్యాల అధినేతల సమావేశం ... చర్చనీయాంశాలను ఈ క్రిందివి యెంచుకున్నారు:—

1. ... ఆరతరా తీయు ... కనుక్కరం తెలుపు.
2. అంతర్జాతీయ ... నెలకొల్పి వాటిని పరి...

జాతులకు, ప్రజలకు స్వయం నిర్ణయాధికారం, సామ్రాజ్యవాదం నుంచి విముక్తికై పోరాటం, సామ్రాజ్యవాద వినాశనం, నవీన సామ్రాజ్యవాద వినాశనం—వీటివల్ల ఆసక్తి.

రాజ్యాల ప్రాదేశిక సర్వాధికార వ్యవస్థపట్ల మర్యాద—రాజ్యాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనకపోవడం.

జాతి విద్వేషాలు, వివక్షణలు.

సంపూర్ణ నిరాయుధీకరణ—అణ్వస్త్ర పరీక్షల నిషేధం, విదేశాల సైనిక స్థావరాల సమస్యలు.

విభిన్న రాజకీయ సాంఘిక వ్యవస్థలు గల రాజ్యాల సహజీవనం.

సమితి స్వరూపం, పాత్ర—దాని తీర్మానాల అమలు.

3. ఆర్థికాభివృద్ధిలో ఎగుడుదిగుడులు. అంతర్జాతీయంగా ఆర్థిక సాంకేతిక సహకారాన్ని వృద్ధి చేయడం.
4. మహాసభ ప్రకటన.

మహాసభలో భాషలు

24 రాజ్యాల అధినేతలు హాజరవుతున్న ఈ మహా సభలో నాలుగు భాషలలో అనువాదాలు వినిపించే ఏర్పాట్లు చేశారు—అవి, ఇంగ్లీషు, ఫ్రెంచి, స్పానిష్, అరబిక్.

సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ నిడుపైన బుట్టలాంటి టోపీని ధరించి ఉన్నందువలన వారికి, అనువాదాలను వినే శ్రవణ యంత్రాన్ని నెత్తిపైన పెట్టుకునే వీలులేక పోయింది. అందువల్ల గడ్డంకింద దానిని తగిల్చు కున్నారు.

ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, ఈ శ్రవణయంత్రం సరిగా పనిచేయక తికమక పడ్డారు, ప్రక్కన షెర్వానీలో గులాబీపూవు పెట్టుకుని కూర్చుని ఉన్న శ్రీ నెహ్రూ భుజాన్ని భుజంతో త్రోశారు. ఇదిచూచి వెనకనే ఉన్న ఇండోనేసియా విదేశాంగ మంత్రి శ్రీ సుబాండ్రియో, ముందుకు వంగి, శ్రీ సుకర్నో శ్రవణ యంత్రం యొక్క శబ్దం పరిమాణాన్ని సరి చేశారు.

ప్రతినిధులు తమ దేశాల పేర్లనుబట్టి అకారాది వరసలో కూర్చున్నారు. మొదట ఇథియోపియా చక్రవర్తి, తర్వాత ఘనా అధ్యక్షుడు, ... అధ్యక్షుడు—ఇట్లా వరసలో

అణ్వస్త్ర పరీక్షల పై ఆందోళన

సమావేశ వాతావరణం, అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రష్యాచేసిన ప్రకటన మూలంగా, ఆందోళనతో నిండిపోయింది. సమావేశంలో పాల్గొనే వారు ప్రపంచంలో నాలుగవ వంతు జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మార్షల్ టిటో, సమావేశానికి ముందు వారం రోజులూ ఎక్కువకాలం, విమానాశ్రయం లోనే గడిపారు. విమానాశ్రయం నగరం బయట 13 మైళ్ల దూరాన ఉన్నది. మొత్తం 24 రాజ్యాల తరఫునా 300 మంది ప్రముఖులు సమావేశానికి హాజరవుతున్నారు.

ప్రతినిధులకు ఏర్పాటు, భద్రత ఏర్పాట్లు చాలా కట్టుదిట్టంగా చేశారు.

పెద్ద రాజ్యాల యుద్ధ భయం

(1 వ పేజీ తరువాయి)

కెన్నెడీ కృశ్చేవ్‌లు కలవాలని ఘనా విజ్ఞప్తి

ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామె ఎన్‌క్రుమా ఇట్లా ప్రసంగించారు:—గతరాత్రి రష్యా ఒక అణ్వస్త్ర పరీక్షను జరిపింది. ఇది ఒక అఘాతం వంటి వార్త. దీని మూలంగా మనకు శాంతి ఎంత ప్రధానమో తెలియవస్తున్నది. సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందం అత్యవసరం అని ఈ సంఘటన తెలియజెప్పుతున్నది. బెర్లిన్‌ను గురించీ, జర్మనీని గురించీ శ్రీ కెన్నెడీ, శ్రీ కృశ్చేవ్ ఎక్కడో ఒక చోట కలుసుకుని చర్చించడం అవసరం. ఘనాలో సమావేశమై చర్చించుకోమని కోరుతున్నాను. సంపూర్ణ నిరాయుధీకరణ బెల్‌గ్రేడ్ మహాసభ లక్ష్యం కావాలి. రెండు జర్మనీలు ఉంటాయని గుర్తించాలి. అగ్రరాజ్యాలు శాంతి ఒడంబడిక చేసుకునేటట్లు చూడాలి. 1962 డిసెంబరు 31 నాటికి వలసవాదం అంతంకావాలి. సమితి కార్యదర్శికి తూర్పు పశ్చిమ తటస్థ రాజ్యాలకు ప్రాతినిధ్యం వహించే ముగ్గురు సహాయకులు ఉండాలి. సమితిలో చైనాను చేర్చుకోవాలి. ఆఫ్రికాను తటస్థ ప్రాంతంగా నిర్ణయించాలి."

మొరాకోరాజుకు నెహ్రూ ఆహ్వానం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 2— మొరాకో రాజు శ్రీ హసన్‌ను భారతదేశానికి రావలసినదిగా శ్రీ నెహ్రూ ఆహ్వానించారు. మొరాకోకు రావలసినదని శ్రీ హసన్ చేసిన ఆహ్వానాని ఘనా అధ్యక్షుడు అంగీకరించారు.

జపానులో 30 సెకనుల పాటు భూకంపం

టోక్యో, సెప్టెంబర్ 2—నేడు తెల్లవారు జామున జపాన్‌లో భూమి కంపించింది. ఈ కంపం దాదాపు 30 సెకెండ్లపాటు వుంది.

20 ఏళ్లనాటి స్థితి తిరిగి నెలకొన్నది

రష్యా ప్రధాని సందేశం

మాస్కో, సెప్టెంబరు 2—ఇరవై ఏండ్ల క్రిందట యుద్ధం ప్రారంభం అయ్యేముందు నెలకొన్న దౌర్జన్య క్రోధ శక్తులు నేడూ తల ఎత్తినాయని, తటస్థరాజ్య నాయకుల సభకు రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఒక సందేశం పంపించారు.

"రష్యా విధానానికి శాంతియుత సహజీవనమే ప్రాతిపదిక. యుద్ధ శక్తులను తొలగించే కృషికి మా సంపూర్ణ ఆమోదం ఉన్నది" అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

కాశ్మీర్ భూభాగం ఆక్రమణకు పాకిస్తానీల విఫల ప్రయత్నం

కాల్పులలో ముగ్గురు పాక్ ఉద్యోగులుమృతి

జమ్మూ, సెప్టెంబరు 2— సరిహద్దు గ్రామం పెండిపెరకం సమీపంలో గత మాసం 24 తేది పాకిస్తాన్ గస్తీ సైనికోద్యోగులకు భారత సరిహద్దు పోలీసులకు మధ్య కాల్పులు జరగడంవల్ల ముగ్గురు పాకిస్తాన్ ఉద్యోగులు మరణించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్‌కు పశ్చిమ పంజాబ్ (పాకిస్తాన్)కు మధ్య నిర్ణయించిన ఎల్లను దాటివచ్చి 200 గజాల భూమిని ఆక్రమించడానికి పాకిస్తానీలు గత 12 రోజులుగా విఫల ప్రయత్నాలు చేసినట్లుగా కాశ్మీర్ ప్రభుత్వ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కాశ్మీర్‌కు చెందిన యీ భూభాగం తమదని పాకిస్తాన్ పేర్కొంటున్న హక్కు నిరాధారమైనదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఖండించారు. ఆ హక్కును నిరూపించే పత్రాలు ... పాకిస్తాన్ ఉద్యోగులు ... వాటిని ... యిచ్చి ... అన్నారు.

బెర్లిన్‌కు అమెరికా సైన్యాలు

తూర్పుజర్మనీ ప్రభుత్వ ఆక్షేపణ

బెర్లిన్, సెప్టెంబరు 2—బెర్లిన్‌కు యుద్ధ సన్నాహంతో 1500 మంది అమెరికన్ సైనికులను పంపటానికి అభ్యంతరం తెలుపుతూ తూర్పు జర్మనీ ప్రభుత్వం ప్రేగ్‌లోని అమెరికన్ రాయబారికి నిన్న ఒక లేఖను అందించింది. తూర్పు జర్మనీలో ఆటోబాన్‌నుండి తూర్పు జర్మనీ రహదారులపై తమ సైన్యాలను పంపటం తూర్పు జర్మనీ ప్రజాస్వామ్య ప్రభుత్వ అవకాశాలను దుర్వినియోగం ... ఈ అన్యాయ స్థితిలో చెరిపారు.

క్రీడా లోకం

ఆస్ట్రేలియనులతో జెంటిల్‌మెన్ పోటీ డ్రా

మైక్‌స్మిత్, డెక్స్టర్‌ల కృషి ఫలితం

లండన్, సెప్టెంబరు 1—మైక్‌స్మిత్, డెక్స్టర్‌లు నిలకడతో ఆడి ఎక్కువ పరుగులు చేసిన కారణాన జెంటిల్‌మెన్ జట్టు యీనాళ ఆస్ట్రేలియనులతో తమ పోటీ డ్రా చేసు కోగలిగిగారు. 227 పరుగులు తేడా ఉండిన జెంటిల్‌మెన్ జట్టు యీదినమంతా ఆడుతూ 8 వికెట్ల నష్టానికి 325 పరుగులు గావించి పోటీ డ్రా చేసుకున్నారు. ప్రారంభ ఆటగాళ్లను యిరువురిని మొదటి 15 నిమిషాలలో గోల్పోయి నందువల్ల జెంటిల్‌మెన్ జట్టు ఆటగాళ్లు అత్యంత నిలకడతో ఆడడం ప్రారంభించి ఫలహార సమయానికి ముందుగా రెండు గంటలలో 51 పరుగులను మాత్రమే చేశారు. ఈ శీతకాలంలో భారత్, పాకిస్తాన్ దేశాలలో పర్యటించనున్న యం. సి. సి. జట్టు నాయకుడు, ఉపనాయకుడు డెక్స్టర్, మైక్‌స్మిత్‌లు యీ పద్ధతి ముఖ్యంగా అవలంబించారు. డెక్స్టర్ తన 26 పరుగులు చేయటానికి 102 నిమిషాలు తీసుకున్నాడు.

స్మిత్ తన మొదటి 18 పరుగులు చేసేందుకు 105 నిమిషాలు పట్టింది. కాని ఆయన మధ్యాహ్నం సాహసంతో విజృంభించి 95 నిమిషాలలో 72 పరుగులు తనమొత్తానికి చేర్చాడు. ఆయన 90 పరుగులలో 14 బౌండరీలు కొట్టాడు. ఆ తరువాత జెడ్‌పోర్టు ఆలెన్‌స్మిత్ పట్టుదలతోఆడి జెడ్‌పోర్టు 63, ఆలెన్‌స్మిత్ 37 పరుగులు సంపాదించారు. 7 వ వికెటుకు 78 నిమిషాలలో 82 పరుగులు దక్కింది. సాయంత్రం ఆటముగిసే వరకు 8 వికెట్లు నష్టపడి 325 పరుగులు చేసి పోటీని డ్రా చేసుకున్నారు.

పర్యాటకుల మరో పోటీ

హేస్టింగ్స్ (ససెక్సు) సెప్టెంబరు 1—రేపు ఏ. ఇ. ఆర్. గిల్లిగన్ జట్టుతో పోటీ ఆడగల ఆస్ట్రేలియనుల జట్టు సభ్యులలో వాల్లీ గ్రౌట్ అనంతరం ఎడమ చెయ్యి బొటనవ్రేలికి ఆడని కొలిన్ మెక్డొనాల్డును చేర్చి ఉన్నారు. వీపులో బాధవల్ల కడపటి టెస్టు నుంచి కష్టపడుతున్న ఫాస్టు బౌలర్ఆలెన్ డేవిడ్సన్ కూడా ఉన్నాడు.

జట్టు సభ్యులు: ఆర్. బెనాడ్ (కెప్టెన్) ఆర్. ఎన్. హార్వే, సి. సి. మాక్డొనాల్డు, ఆర్. బి. సింప్సన్, ఓ. నీల్, బూత్, ఎ. కె. డేవిడ్సన్, గ్రౌట్, ఆర్. ఏ. గాంట్, క్విక్‌మెకెంజీ, మిషన్.

దక్షిణ రైల్వే జట్టుపై నెల్లూరు జట్టు విజయం

నెల్లూరు, ఆగష్టు 31—నెల్లూరు యునైటెడ్ క్లబ్‌జట్టు దక్షిణరైల్వేజట్టుపై (బిట్రగుంట) గత ఆదివారం వి. ఆర్. కాలేజి ఆటస్థలంలో జరిగిన క్రికెట్ పోటీలో 9 వికెట్లతో విజయం పొందినారు.

దక్షిణరైల్వే ఇన్‌స్టిట్యూట్ (బిట్రగుంట) 70 పరుగులు; నెల్లూరు యునైటెడ్ క్లబ్ 1 వికెటుకు 72 పరుగులు. వెంకటేశ్వరులు 25, చారి 24.

లయోలాకు డబుల్సు బిరుదు

మద్రాసు, సెప్టెంబరు 1—మద్రాసు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ టెన్నిస్ పందాలను గెలిచిన లయోలా కాలేజి డబుల్సు జట్టు యీ సాయంత్రం యీ కాలేజి జట్టును ఓడించి లయోలా కాలేజి టెన్నిస్ డబుల్సు బిరుదును గెలుచుకున్నారు.

రవి వెంకటేశన్ శ్యామ్‌భగత్ (లయోలా) వి. శ్రీ దేవన్, ఖాజా మొహిదీన్ (లా) జట్టును 2—6, 7—5, 6—4, 6—2 తో ఓడించారు.

తిరుపతి కాలేజిపై తిరువేండ్రం కాలేజి గెల్పు

వాలీబాల్ పందాలు

మద్రాసు, సెప్టెంబరు 1—తిరువేండ్రం మార్ ఇవానియస్ కాలేజి, తిరుపతి శ్రీ వెంకటేశ్వరకాలేజీని యీదినం ప్రారంభమైన వాలీబాల్ మొదటివరుస పోటీలో వరుసగా రెండు గేములలో ఓడించింది. థామస్, రామచంద్రన్, జేమ్సురాజ్, యం. యస్. జోసెఫ్, విజేతల జట్టు ఆటలో ప్రకాశించారు. తిరుపతి జట్టులో ఆదిశేషన్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

ఈ దినం రెండవ పోటీలో కుంభకోణం ప్రభుత్వ కళాశాల జట్టు సెంట్రల్ పాలిటెక్నిక్ జట్టును సులభంగా ఓడించింది.

ఈ ఉభయజట్లు క్వార్టరు ఫైనలు చేరుకున్నాయి

స్కోర్లు:—మార్ ఇవానియస్ కాలేజి తిరువేండ్రం, శ్రీ వెంకటేశ్వర కాలేజి (తిరుపతి) 15—5, 15—4 తో ఓడించింది. కుంభకోణం గవర్నమెంటు కాలేజి, సెంట్రల్ పాలిటెక్నిక్‌ను 15—3, 15—4 తో ఓడించింది.

ప్రపంచ విద్యార్థుల ఆట పోటీలు

రష్యాకు వాలీబాల్ బంగారు పతకం

సోఫియా, సెప్టెంబరు 2— ప్రపంచ విద్యార్థుల ఆటపోటీలలో యిక్కడ నిన్న సోవియట్ రష్యా వాలీబాల్ బంగారు పతకాన్ని గెలుచుకుంది. బల్గేరియాకు ద్వితీయస్థానం, రుమేనియాకు తృతీయస్థానం దక్కింది.

రేడియో

(సోమవారం, సెప్టెంబర్ 4)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: శివస్తుతి, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 గులామ్ ముస్తఫాఖాన్: ఖయాల్ ఆహిర్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్తానీ సంగీత శిక్షణ: రాగ్ దుర్గ, మధ్యాహ్నం: 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 ఎస్. సంకజం, 1—30 విశ్వవిద్యాలయాలకు దాదాభాయ్ నౌరోజీ (ప్రసంగము, పి.వి. నరసింహారావు (136—వ వర్ధంతి పురస్కరించుకొని), 1—45 విరామ సంగీతం, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమం, (హిందీ), 7—00 తె. వా., 7—15 కె. ఎస్. జోగ్: ఫుజిలే, 7—30 కర్నాటక సంగీత కచేరీ, (విజయవాడనుండి రిలే), 9—00 ఆం. వా., 9—30 దాదాభాయ్ నౌరోజీ రూపకం (విజయవాడనుండి రిలే), 9—45 రసమయి (విజయవాడనుండి రిలే), 10—00 విజయవాడ వశి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వేణువు: ఎన్. కేశి, రమణి, 2—00 ఎస్. పంకజం, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థులకార్యక్రమం, 9—15 లలిత సంగీతం: వి. సరళ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, (హైదరాబాదునుండి రిలే), 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 హైదరాబాదు వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 12—10 గోటు వాద్యం: నిలయవిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ఎస్. కనకం, 1—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి రిలే), సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 చిలకలపూడి వెంకటేశ్వర శర్మ. గాత్రం, టి. కేశవులు: వయొలిన్, జె. సింహాచల శాస్త్రి: మృదంగం, 9—00 ఆం. వా., 9—30 జాతీయ రూపక కార్యక్రమం, 'ది గ్రాండ్ ఓల్డ్ అఫ్ ఇండియా' (తెలుగు) (దాదాభాయ్ నౌరోజీ 136—వ వర్ధంతి సాధారంగా), 9—45 రసమయి సారస్వత కార్యక్రమం 'తిక్కన నాటకీయత' ప్రసంగము. డా. కె. వి. ఆర్. నరసింహం, 10—00 భక్తిరంజని: నృసింహభారతి దేవస్తుతి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—30 టి. ఎస్. వర్మ్లీ ఇవ్: గాత్రం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం. 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 ఎల్. ఎస్. ప్రభావతి: వీణ, 7—50 వాద్య సంగీతం, 8—00 తేదియూర్ ఆర్. నారాయణస్వామి, 8—30 ఎస్. సి. సుందరవల్లి, 6 వ సీరియల్ ప్రయుక్త బాండ్ల ఫలితాలు—న్యూసు బులిటన్ 9—00 కదంబం, 9—15 ప్రసంగము (హిందీ), 9—30 బూదలూర్ ఎస్. కృష్ణమూర్తి శాస్త్రి: గోటువాద్యం, ఆర్. కె. వెంకట్రామ శాస్త్రి: వయొలిన్, సి. ఎస్. రామస్వామి: మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 రంజీ ట్రోఫీ క్రికెట్ హైదరాబాద్, మద్రాసు 6—35 వి. జయలక్ష్మి, 7—00 తె. వా., 7—15 ఎస్. ఎస్. చిదంబరం కృతులు: పి. జి. రత్నప్ప, 8—00 శ్రోతలు కోరినపాటలు, 9—00 ఆం. వా., 9—15 "పెద్దమనుషులు" సీరియల్ నాటిక (2 వ భాగం) రచన: ఎస్. ఎస్. వై. శాస్త్రి, నిర్వహణ: శుభ, 9—30 దాదాభాయ్ నౌరోజీ రూపకము (విజయవాడ నుండి రిలే), 9—45 ప్రధాని నెహ్రూ యూరప్ పర్యటన న్యూస్‌రీల్ 10—00 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

నగరి పంచాయతీ సమితిలో పాఠశాలలు

నగరి, సెప్టెంబరు, 2—నగరి పంచాయతీ సమితిలో తిరుమలరాజకండ్రిగ, వెల్లలతడుకు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం చేశా.

(మ. ప.)

గ్రామోద్యోగులకు వంశపారం పర్యపు హక్కు

భూమి తగాదాల పరిష్కారానికి తేలిక మార్గమని సూచన

పీలేరు, సెప్టెంబరు 1— గ్రామాలలో రైతులు భూస్వాములు ఎటువంటివారో, వారి తండ్రులు తాతలు ఎటువంటివారో, వారికి ఉన్న భూములు, ఇతర ఆస్తిపాస్తి వివరాలు వంశపారం పర్యంగా గ్రామోద్యోగులయేవారికే తెలుస్తుంది. అప్పుడు గ్రామాలలో భూమి తగాదాలను గ్రామోద్యోగులు తేలికగా పరిష్కరించ గలుగుతారు. కాబట్టి గ్రామోద్యోగుల వంశ పారంపర్యపు హక్కులను తొలగించకూడదు'' అని పీలేరు ఫిర్కాసంఘం విజ్ఞప్తి చేసినది.

దస్తావేజులు వ్రాయడానికి గ్రామోద్యోగులకు ఉచితంగా అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫారసు చేయవలసినదిగా ఫిర్కా గ్రామోద్యోగులు జిల్లా కలెక్టరును అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేశారు.

నంద్యాలలో ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులు

నంద్యాల, సెప్టెంబర్ 1—కాంగ్రెసు అభ్యర్థుల నియామకాలను జిల్లా స్థాయిలో పరిశీలించడానికి ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలకులు శ్రీ ఆదినారాయణరెడ్డి, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యతోసహా ఇక్కడికి వచ్చి నంద్యాలకు చెందిన శాసనసభ, పార్లమెంటు నియోజకవర్గాలకు దరఖాస్తులు దాఖలు చేసుకొన్నవారిని గురించి పట్టణ కాంగ్రెసుతో, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ నాగభూషణం శెట్టితో, మిగతా పురపాలక సంఘ సభ్యు లందరితోను, సమితి సభ్యు లందరితోను మాట్లాడారు. కోయిలకుంట్ల, ఆళ్ళగడ్డ, మిడుతూరు నియోజకవర్గాలకు చెందిన స్థానాలకు దరఖాస్తులు దాఖలు చేసుకొన్న అభ్యర్థులను గురించి కూడా ఆయా ఫిర్కాలవారితో, సమితి అధ్యక్షునితోను, సమితి సభ్యులతోను మాట్లాడినారు. శాసనసభ స్థానాలకు దరఖాస్తులు నంద్యాలలో 4, ఆళ్ళగడ్డలో 9, కోయిలకుంట్లలో 6, మిడుతూరులో 4 దాఖలయినాయి. (మ. వి.)

ప్రభుత్వ పరిశ్రమలవద్ద పారిశ్రామికవాడలు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై శ్రీ కె. సి. రెడ్డి వివరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 1—దేశంలోని ప్రతిఒక్క ప్రభుత్వ పరిశ్రమకు అనుబంధంగా మూడో ప్రణాళికక్రింద సహాయ-పారిశ్రామికవాడలు నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి చెప్పారు.

శ్రీ రెడ్డి నిన్న లఘు పరిశ్రమల సమాచార ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ సహాయ పారిశ్రామిక వాడల ఏర్పాటుకోసం ఒక ప్రత్యేకోద్యోగిని నియమించాలని నిర్ణయించినట్లు కూడా వెల్లడించారు.

సహాయ పరిశ్రమల ప్రాముఖ్యాన్ని గూర్చి శ్రీ రెడ్డి నొక్కి చెబుతూ బెంగుళూరులోని హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం భోపాల్ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం మొదలగు సంస్థలు సహాయ పారిశ్రామిక వాడల ఏర్పాటుకు కృషి ప్రారంభించినట్లు వివరించారు. అనధికార రంగంలో కూడా యిలాంటి ఆలోచన సత్వరంగా అల్లుకొని పోతున్నదని చెప్పారు. అనధికార రంగంలో భారీ పరిశ్రమలు కొన్ని సహాయ పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తున్నవని యితర సంస్థలు కూడా అందుకు పూనుకోగలవని ఆశిస్తున్నట్లు చెప్పారు.

పట్టణ ప్రాంతాలలో పారిశ్రామిక వాడలు ఏర్పాటుచేయడమేగాక గ్రామీణ ప్రాంతాలలో 1000 పారిశ్రామిక వాడలు నెలకొల్ప దలచినట్లు శ్రీ రెడ్డి వివరించారు.

మొదటి రెండు ప్రణాళికల క్రిందట లఘు పరిశ్రమల అభివృద్ధిని సమీక్షచేస్తూ యీ పరిశ్రమలకు పరికరాలు ముడివస్తువులు సాంకేతిక సహాయం లభించడంలో గల యిబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చర్యలు తీసుకున్నదని చెప్పారు. అద్దె చెల్లించే పద్ధతిలో పరికరాలు కొనుగోలుచేయడంలో అనవసర ఆలస్యానికి కారణమైన యిబ్బందులను యిటీవల తొలగించినట్లు పేర్కొన్నారు.

అయినప్పటికీ ఎల్లప్పుడూ విదేశాల నుండి పరికరాలు లేదా ముడి వస్తువుల దిగుమతిపై ఆధారపడిన పరిశ్రమలు ప్రారంభించవద్దని కొత్త పారిశ్రామికులకు సలహా యిచ్చారు.

అంతకుముందు లఘు పరిశ్రమల అభివృద్ధి కమీషనర్ డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ ప్రదర్శనం ఉద్దేశాలను, దేశ పారిశ్రామికాభివృద్ధిలో లఘు పరిశ్రమల తోడ్పాటును వివరించారు. మూడో ప్రణాళికలో లఘు పరిశ్రమల అభివృద్ధి మొదటి ప్రణాళికలో కన్నా 100 రెట్లు ... చెప్పారు.

వాణిజ్య పరిశ్రమల శాఖ ... శ్రీ కె. వి. వెంకటాచలం ... మొత్తం మీద యిలాంటి ప్రద... చేయదలచినట్లు చెప్పారు.

భట్టాచార్యకు న్యాయవాదిసహాయం

బంధువుల ఏర్పాటు

ఢిల్లీ, సెప్టెంబర్ 2—ఢక్కా సైనిక న్యాయస్థానంలో విచారిస్తున్న కల్నల్ భట్టాచార్య తరఫున వాదించడానికి ఆయన బంధువులు కలకత్తా హైకోర్టుకు చెందిన బారిస్టర్ శ్రీ యస్. ఆర్. దాస్‌ను ఏర్పాటు చేశారు.

శ్రీ దాస్ కల్నల్ భట్టాచార్యను కలుసుకొని ప్రతివాదం ఏర్పాటు చేసేందుకు సైనిక న్యాయస్థానంలో హాజరు కావడానికి అనుమతించవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వాన్ని అర్థించమని భారత ప్రభుత్వం ఢక్కాలోని భారత డిప్యూటీ కమీషనర్‌ను కోరినట్లు తెలుస్తున్నది.

విచారణను వాయిదా వేయాలనే భారత ప్రభుత్వ సూచనను నిరాకరించి ప్రతివాదానికి తగు సౌకర్యం లేకుండానే సైనిక న్యాయస్థానం ఆగస్టు 31 తేదీన విచారణ కొనసాగించినందుకు భారత ప్రభుత్వోద్యోగులు ఆశ్చర్యం ప్రకటించారు.

విచారణను రహస్యంగా సాగించడం ప్రతివాదానికి తగిన అవకాశాలు యివ్వకపోవడం మూలాన యీ విచారణ అంతా ఒక ప్రహసనమని స్పష్టం అవుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రెండోరోజు విచారణ

ఢక్కా, సెప్టెంబర్ 2—కల్నల్ భట్టాచార్యపై మోపిన గూఢచారి ఆరోపణలను గూర్చి నిన్న సైనిక న్యాయస్థానంలో రెండో రోజు విచారణ రహస్యంగా 3 గంటలసేపు జరిగింది.

రైలు పెట్టెలు—మంత్రులు

ఢిల్లీ, సెప్టెంబరు 1— రైలు పెట్టెలు తగుసంఖ్యలో లభ్యంకాక ఎరువులు సరిగా రవాణా కావడం లేదనే సమస్యపై లోక్‌సభలో చర్చ సాగగా, సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రజరాజ్ సింగ్ "ఒక్క మంత్రికూడా హాజరులో లేనిదే ఎట్లా?" అని అడిగారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మహావీర్‌త్యాగి "మంత్రులకు కొదువలేదు, రైలు పెట్టెలు కొదువ అయినాయి" అని అనగా అందరూ నవ్వారు. ముగ్గురు పార్లమెంటు సభ్యులను ఒక సంఘంగా ఏర్పాటుచేసి, తరుచు వినవస్తున్న రైలు పెట్టెల కొరత ఫిర్యాదును పరిశీలింప జేయాలని సభాధ్యక్షుడు శ్రీ అనంత శయనం సూచించారు.

త్వరలో చక్కెరపై అన్ని నిర్బంధాల రద్దు

శ్రీ పాటిల్ వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 2—వారం లేదా పక్షం రోజుల్లో చక్కెరపై గల అన్ని నిర్బంధాలు తొలగిపోగలవని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

శ్రీ పాటిల్ నిన్న భారత జర్మనీల సాంస్కృతిక కేంద్రంలో ప్రసంగిస్తూ కొన్ని రాష్ట్రాలలో యీ నిర్బంధాల సడలింపు కార్యక్రమం యిదివరకే ప్రారంభం అయిందని చెప్పారు.

భారతదేశంలో విస్తారంగా చక్కెర ఉత్పత్తి చేస్తున్నారని, యిటీవల తను విదేశాలలో పర్యటించిన సందర్భంగా ప్రతి ఏటా 500 లేదా 600 లక్షల డాలర్ల చక్కెరను భారతదేశంనుండి దిగుమతి చేసుకోవలసిందిగా అమెరికాను బ్రతిమలాడినట్లు శ్రీ పాటిల్ వివరించారు.

భూకంప ప్రాంతాలలో జలాశయాల నిర్మాణం

ఢిల్లీ, సెప్టెంబర్ 1— భూకంపం సంభవించే ప్రాంతాలలో ఎత్తైన ఆనకట్టలు కట్టలేదని జల, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఆరేడు ఆనకట్టలు నిర్మాణంలో వున్నాయని, ఇవేవీ భూకంప ప్రాంతాలలో లేవని ఆయన మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

అంతకుముందు శ్రీ హాథీ శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు సమాధానంగా, ఇద్దరు మన సీనియర్ ఇంజనీర్లు జపాన్ వెళ్ళి అక్కడ భూకంపం కలిగినా చెక్కుచెదరని ఆనకట్టలు పరిశీలించి వచ్చారని అన్నారు.

ఈ విషయమై పరిశీలన జరిపిన ప్రత్యేక సంఘం భూకంపానికి సంబంధించిన ఇంజనీరింగు పరిశోధనలు ప్రతి విశ్వవిద్యాలయం ప్రయోగ శాలలలోను, ఇంజనీరింగ్ కాలేజీల, జల విద్యుచ్ఛాఖ రక్షణ, రైల్వే భవన నిర్మాణ పరిశోధనాలయాలలోను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిందని, భూకంపపు ఇంజనీరింగులో అభివృద్ధిపొందిన జపాన్ వంటి దేశాలకు ప్రత్యేక పరిశ్రమకు చేసిన ఇంజనీరింగ్ దళాలను పంపాలని ఈ సంఘం తెలిపిందని అన్నారు.

భూకంపం సంభవించే ప్రాంతాలలో జలాశయాలు, ఆనకట్టలు నిర్మించడానికి ఎలాటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా, గంగా బ్రహ్మపుత్రా నదీ జలాల ప్రత్యేక సంఘం భూకంప ప్రాంతాలలో పెద్ద జలాశయాల నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ప్రత్యేక సంఘం నియమించిందని శ్రీ హాథీ సమాధానం చెప్పాడు. భూకంప ప్రాంతాలలో జలాశయాల నిర్మాణానికి తాజా పద్ధతులను అనుసరించే దృష్టితో రూర్కీలోని ప్రయోగ శాలలలోను, పూనాలోని కేంద్ర జల విద్యుత్పరిశోధన శాలలోను, ఢోర్హాట్‌లోని పారిశ్రామిక వైజ్ఞానిక పరిశోధన కేంద్రంలోను భూకంపం ప్రాంతంలో కంపన లేనప్పుడు ఉన్నప్పుడు కలిగే మార్పులను పరిశీలించడానికి యంత్రాలు అమర్చామని ఆయన వివరించాడు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

విజయనగరంలోని విశాఖపట్టణం డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్‌కు విజయనగరంలో ఒక ఆయిల్ మిల్లు, గోడవున్ వగైరా నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండరు ఫారములు, పని వివరములు టెండరు కాపీ 1 కి రు. 5— నగదు చెల్లించి, సై. సొసైటీనుండి ఆఫీసు వేళలలో పొందవచ్చును. టెండర్లు విజయనగరం సొసైటీ ఆఫీసులో 10—9—61 వరకు తీసుకొనబడును.

పి. మాణిక్యవర్మ, ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

మేడూరు పంచాయతీ

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా, మేడూరు గ్రామ పంచాయతీ ఆఫీసుకు ఈ దిగువ మదహరించిన వివరములు కలవి సప్లయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు తి 9—9—61 సాయంత్రము గం. 4—00 ల వరకు ఈ క్రింది సంతకము చేసినవారిచే తీసుకొనబడును. సకాలములో చేరిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం. 4—30 ని. లకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ధరావతులేని ఎట్టి టెండర్లు ఆమోదింపబడవు. వివరములు తెలియగోరువారు ఆఫీసు పనివేయు వేళలందు తెలిసికొనవచ్చును.

1. ఆర్. సి. సి. పైపులు 1½', 1' మరియు 0—9" డైమీటరు గలిగి 6' పొడవుతో "గవర్నమెంటుచే రికగ్నైజ్డు చేయబడిన కంపెనీలనుండి మాత్రమే."

చెల్లించవలసిన ధరావతు రు. 25—00.

టి. జేమ్సు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

అప్పులు

విద్యార్థులు రు. 300/— రు.800/—లేదా రు. 1200/—తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు. 2— వంతున తిర్చుకోనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

టెండర్లు

చెల్లూరు గ్రామ పంచాయతీ,

తూ. గో. జిల్లా.

ఈ దిగువ సంతకము చేసినవారిచే ఈ క్రింది పనికి తి 5—9—1961 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అదేరోజున 4 గంటలకు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమున తెలుసుకొనవచ్చును.

1. మెయిను రోడ్డు రి మెటలు చేయుట రూ.5,000— ధరావతు రు. 250—

(సం) ఎస్. రామచంద్రరావు, బి.ఏ. ఎగ్జిక్యూటివ్ఆఫీసరు.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులతో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్. వివరాలకు వ్రాయండి.

AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 256 MADRAS-1

మా ప్రఖ్యాతిగాంచిన బంతాలకు ఇండియాలో కమీషన్ పద్ధతిపై ఆర్డర్లు సేకరించుటకు యేజంట్లు కావలెను. ధారాళమైన షరతులు— మంచి లాభము— వివరాలకు:

Prathiban Textiles Bhavani, P.O.

అమ్మకానికి

11/325, శివాలయం వీధి, విజయవాడ కాశీశ్వరరావు మార్కెటువద్ద, ఖాళీగా ఉన్నది. బ్యాంకులు, హోటళ్ళు, అంగళ్ళు కట్టుకొనడానికి అనువైనది. రూ. 125000 దరిదాపు. వ్రాయండి: పి. సచ్చిదానందరావు, వెటరన్ లైన్స్, పల్లావరం, మద్రాసు.

మా మేలురకం బనియన్లకు ఆంధ్రప్రదేశ్‌లో కమీషన్ పద్ధతిపై ఆర్డర్లు బుక్‌చేయుటకు డిస్ట్రిక్టు యేజంట్లు కావలెను. వివరాలకు: రాధికా నిట్టింగ్ కంపెని, 40/12 కుమరన్‌రోడ్డు, తిరుప్పూర్.

అందమైన కేలండర్లకు, డైరీలకు ఆర్డర్లు సేకరించుటకు కమీషన్ పద్ధతిమీద ఏజంట్లు కావలెను.

DIPTI PRINTING, 66, COLLEGE STREET: CALCUTTA-12. (Winners of certificate of merit in offset picture printing at All India Competition).

వేలం నోటీసు

కర్నూలు మునిసిపాలిటీ

కర్నూలు కింగ్సు మార్కెట్‌లోని మునిసిపలు మాంసపు కొట్లలో 1962 మార్చి 31 వరకు గల కాలానికి రుసుము వసూలు చేయుటకు హక్కును దిగువ అధికారి వల్ల 19—9—61 తేదీ ఉదయం 10—30 గంటలకును అవసరమైతే తరువాత రోజుల్లోను బహిరంగవేలం వేయడం జరుగుతుంది. ఈ అమ్మకం షరతులు మొదలైన వివరాలు యే పనిరోజులోగాని మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. ఈవేలంలో పాల్గొన దలచేవారు రూ. 300 ఎర్నెస్టు సొమ్మును మునిసిపల్ ఖజానాలో చెల్లించి ఆ రసీదుతో బహిరంగవేలంలో 1961—62 అమ్మకం ప్రకటన షరతులకు లోబడి పాల్గొనవచ్చును.

(సం.) ఓ. రామచంద్రారెడ్డి, కమిషనరు.

PASS PRIVATELY (LAST CHANCE)

MATRIC, I.A., I.Com., B.A., (Govt. Recogd.) Send Re. 1/- for prospectus, E.B.T. College (A.P.), 208 R.B. Avenue, Calcutta-29.

కావలెను

మా అందమైన ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు, వివిధరకాల డయిరీలకు ఆర్డర్లు సంపాదించడానికి మంచి కమీషన్‌మీద ఏజంట్లు కావలెను. శ్రీ ఏజన్సీ వివరాలకు వ్రాయండి.

RELIABLE CALENDAR CO., 170, Mahatma Gandhi Road, CALCUTTA-7.

టెండరు నోటీసు

9161—62 సంవత్సరానికి ఈ మునిసిపాలిటీకి ప్రింటింగ్ అండ్ బైండింగు పనులకు 20—9—61 సం. సా. 4 గంటల వరకు సీలు చేసిన టెండర్లు స్వీకరించబడును. టెండర్లతో రు. 25/— డిపాజిట్టుగా పంపవలెను. ఇతర వివరాలకు మునిసిపల్ ఆఫీసులో యే పని రోజులోనైనా రు. 2/— చెల్లించి పొందవచ్చును.

ప్రొద్దుటూరు, (సం.) ఎస్. ఎస్. చెన్నారెడ్డి, 30—8—61. కమిషనర్.

వైద్యము

మీరు ఏ వ్యాధితోనైనా సంవత్సరాలనుండి బాధపడుతూవున్నా, వ్యాధి నిర్ణయం సరిగా జరిగితే నివారణ సులభం. డాక్టరు రావు నాడి పరీక్షతో వ్యాధి నిర్ణయిస్తారు. ఎక్కడవున్నా చికిత్స పొందవచ్చును. వ్యాధినిర్ణయ ఉచిత ఫారం పూర్తిచేస్తే చాలు.

వ్రాయండి: రావూస్ ప్రొడక్ట్సు గుంటూరు—1, (ఏ..)పి

కావలెను

ఒక పారిశ్రామిక సంస్థకు గుంటూరుజిల్లా, గురజాల తాలూకాలో వారికర్మీలకు ఒక మెడికల్ ఆఫీసరుగా నియమింపబడేనిమిత్తం అర్హులైన రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనరులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తుదారులు తమ వయస్సు, అర్హతలు, లోగడ అనుభవం మొదలైన వివరములున్ను, కావలసిన కనీస జీతమున్ను తెలియపరచవలెను. కంపెనీ పనికి భంగంలేకుండా ప్రైవేటు ప్రాక్టీసుకూడా చేసుకొనవచ్చును. దరఖాస్తులు : 10—9—61 లోగా బాక్సు నం.1104, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—2 అడ్రసుకు పంపవలెను.

విత్తనాలు, మొక్కలు

12 మామిడి అంట్లు మొక్కలు రు. 15 మంచి రు. 18—

12 రకాల పండ్ల మొక్కలు రు. 12—

12 నిమ్మ, నారింజ, మోసంబి మొక్కలు రు.15

12 దేశీ పూలమొక్కలు (పూజకు) రు. 6—

12 దేశీగులాబి మొక్కలు రు. 6—

12 ఇంగ్లీషు గులాబి మొక్కలు రు. 12—

12 రకాల క్రోటన్ మొక్కలు రు. 6—

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు రు. 3—

12 ప్యాకెట్లు ఇండియన్ కూరగాయల విత్తనాలు రు. 3—

12 ప్యాకెట్లు యింగ్లీషు కూరగాయల విత్తనాలు రు. 3—

ప్యాకింగు పోస్టేజి, రైల్వే చార్జీలు అదనం. అడ్వాన్సుతో మా ఆర్డర్లు పంపండి.

ఎం. దేవప్ప అండ్ సన్, లాల్‌బాగ్‌రోడ్డు, బెంగుళూరు—2.

పాకిస్థాన్ న్యాయవిచారణ పద్ధతి

అమానుషమైనదని శ్రీ సేన్ విమర్శ

ఢిల్లీ, సెప్టెంబరు 2— పాకిస్థాన్ న్యాయవిచారణ పద్ధతి అమానుషమైనదని యావత్ప్రపంచం యీ పద్ధతిని ఖండించగలదని విశ్వసిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

నేరస్థుల మార్పిడి బిల్లును ఉభయ సభల పరిశీలక సంఘానికి నివేదించాలని సూచిస్తూ తను ప్రతిపాదించిన తీర్మానంపై చర్చకు శ్రీ సేన్ సమాధానమిస్తూ ప్రజాస్వామ్యం లోపించిన పాకిస్థాన్‌ను రాజకీయ ఖైదీల మార్పిడి విషయంలో ఇతర కామన్వెల్తు రాజ్యాలతో సమానంగా పరిగణించరాదనే విమర్శనతో అంగీకరించారు. రాజకీయ కారణాలవల్ల ఎవ్వరిని కూడా ఇతర ప్రభుత్వాలకు అప్పగించకుండా చూచేందుకు ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుందని సభకు హామీ ఇచ్చారు. ఇతర కామన్వెల్తు రాజ్యాలతో సమానమైన అవరణ పాకిస్థాన్‌కు లభించదని కూడా స్పష్టం చేశారు.

సైనిక ఉద్యోగులు అధ్యక్షత క్రింద పనిచేసే సైనిక న్యాయస్థానాలు గాక స్వతంత్రమైన న్యాయస్థానాలు కలిగివుంటూ నాగరిక న్యాయపద్ధతి అనుసరించే దేశాలకు మాత్రమే భారతప్రభుత్వం నేరస్థుల మార్పిడి చట్టాన్ని వర్తింపజేస్తుందని శ్రీ సేన్ చెప్పారు.

నిష్పక్షిక న్యాయవిచారణకు అవకాశం లేకుండా సైనిక న్యాయస్థానాల ద్వారా న్యాయవిచారణకు అవకాశమిస్తున్న పాకిస్థాన్ లాంటి దేశం మరొకటి లేదనే విమర్శతో శ్రీ సేన్ పూర్తిగా అంగీకరించారు.

భారత భూభాగం నుండి అపహరించిన భారతీయ ఉద్యోగిని పాకిస్థాన్ సైనిక న్యాయస్థానంలో విచారణచేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ భారతదేశంలో అలాంటి సంఘటన జరిగి ఉండిన ఎడల భారతీయ న్యాయస్థానాలు ప్రభుత్వాన్ని ఖండించి న్యాయస్థానానికి తీసుకొని వచ్చిన వ్యక్తికి న్యాయం సమకూర్చి ఉండేవనే వివరించారు.

భారత భూభాగంనుండి పాకిస్థాన్ ఒక భారతీయ ఉద్యోగిని అపహరించి అతనిని సైనిక న్యాయస్థానంలో రహస్యంగా విచారించడం దురదృష్టమని పేర్కొన్నారు.

విచారణను వాయిదా వేయాలనే సహేతుకమైన అభ్యర్థనను కూడా నిరాకరించినట్లు చెప్పారు. పొరుగున ఉన్నదేశం (పాకిస్థాన్) యీ విధమైన న్యాయవిచారణ పద్ధతి అనుసరించే ఎడల ఆ పద్ధతిని ఖండించాలని, యావత్ప్రపంచం కూడా తప్పక ఖండిస్తుందని అన్నారు. ఇంతకన్న ఉత్తమ న్యాయ విచారణ పద్ధతిని చూచిన పాకిస్థాన్ ప్రజలు నేటి పరిస్థితులతో విస్మయం చెందినట్లు తన విశ్వాసమని పేర్కొన్నారు.

అమానుష విచారణ పద్ధతితో కూడిన ఏ న్యాయ చట్టాన్ని కూడా సహించమని పాకిస్థాన్ ప్రజలు గట్టిగా ప్రకటించాలని చెప్పారు.

భారతదేశంలోని న్యాయశాఖ సమున్నత సంప్రదాయాలకు భారతీయులు అందరూ గర్విస్తున్నారని యీ పద్ధతి కొనసాగాలని కూడా ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. భారతీయ పద్ధతి క్రింద భారత పౌరులకే కాక భారతదేశంలోని ప్రతిఒక్క విదేశీయుడికి కూడా నిష్పక్షిక అవకాశాలు న్యాయం లభించడమే ఇందుకు కారణమని చెప్పారు.

దేశ ద్రోహ నేరం క్రింద నేరస్థుల మార్పిడి విషయంలో ప్రభుత్వం స్వతంత్రంగా ఆలోచిస్తుందని, పరిశీలక సంఘం యీ విషయాలు అన్నిటిని సమగ్రంగా విచారించగలదని శ్రీ సేన్ చెప్పారు. వివిధ దేశాలమధ్య నేరస్థుల మార్పిడి సౌకర్యాలు పరస్పర ధోరణిలో అమలు జరుగ గలవని వివరించారు.

అంతకు ముందు జరిగిన చర్చలో శ్రీ యుతులు గురుపాదస్వామి (ప్రజాసోషలిస్టు) పథక్ (కాంగ్రెసు) మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలలో కుల మత ప్రచారం

లోక్‌సభలో చర్చలు

ఢిల్లీ, సెప్టెంబర్ 1—ఎన్నికల అభ్యర్థులు గాని, వారి ఏజంట్లుగాని కుల, మత, జాతి, భాషా ప్రాతిపదికపై తమవారిని ఎన్నుకోవాలని ప్రజలను అభ్యర్థించడం అవినీతికరమైన విధానమని, ఎన్నికల చట్టంకింద శిక్షార్హమని ప్రకటించే ప్రజా ప్రాతినిధ్యపు (సవరణ) బిల్లుపై ప్రత్యేక పరిశీలక సంఘం పంపిన నివేదికపై లోక్‌సభ నేడు చర్చలు ప్రారంభించింది.

నిన్న లోక్‌సభ ఆమోదించిన భారతీయ శిక్షాస్మృతి ప్రయోజనాలే ఈ సవరణ బిల్లు ప్రయోజనం కూడా.

ఒక అభ్యర్థి ఎన్నికకు భంగకరంగా పరిణమించే రీతిగా కుల, మత విద్వేషం రెచ్చగొట్టడం కూడా ఈ బిల్లుకింద శిక్షార్హం.

అవతారమూర్తి ఆదిశంకరులు

(. వ పేజీ తరువాయి)

కడనే యుండును. వావ్రపన్నుడు ఆడవుల తపోధ్యానములలో కాలము గడుపును. ... ఏ ఒక్క చోటునను ... మించి గడుపక చరించు ... వేదాంతోప... ముముక్షువైనవాని ... ముమును ఒడిన మానవ ... మోక్షమార్గమును చూపెను.

ముందు చెప్పిన మంత్రమున 'మయుభ' నమోమయోభువే, నమో మయస్కరాయ' — అను పదములున్నవి. 'మయః' అను పదమునకు మనము అర్థము తెలిసికొనవలెను. 'మయస్' యనగా మోక్షసుఖము. "మయః సుఖం భావయతి ఇతి మయో భూః" "ఆచార్య శ్రస్త్రాది రూపేణ మోక్షసుఖం కరోతి ఇతి మయస్కరః" మయస్ యనగా నిత్యసుఖము. ఈ నిత్య సుఖము నుత్పాదన చేయువాడు 'మయోభూః'. మయస్కరుడు యీ నిత్యసుఖమును దెచ్చి యిచ్చెడివాడు. 'యచ్ఛ్రేయం తన్మయః' యని యజుర్వేదము. 'శాంతం శివం అద్వైతం' యని చెప్పబడు ఆ పరబ్రహ్మమే — మయః.

ఈ నిత్యసుఖమును అందుకొనవలెనన్న శాంతి అవసరము. అదియే మన నైతిక ఆధ్యాత్మికసాధనలకు అంతిమఫలము. వృక్షములకు షడ్రసములు కలవు. అవి అమ్ల లవణ కటు కషాయ తిక్త మధురములు. వృక్షములో ఫలించెడు ఫలములకు సహిత మీరసములే. వృక్షము ఫలోన్ముఖమై ఫలించుటయే దాని పరిపూర్ణదశ. కాయలు ఫలించినపిదప వృక్షమునకు వేరు పరిణామముగానీ, అభివృద్ధిగానీ యుండదు. షడ్రసములలో కడపటిది మధుర రసము.ఏకాయ పండు నకే — ఫలించిన మధుర మగును. చేదగు వేపకాయలు సహితము ఫలించినపుడు చేదు పోవగ యించుక తీపగును. కానీ కొన్ని ఫలములు వెర్రి తీపు.

ఫలములలోని షడ్రసములవలెనే మనః పరిణామమును గూర్చి పలుకునపుడు నవరసములని వ్యవహరించుదురు. అవి శృంగార వీర కరుణ అద్భుత హాస్య భయానక బీభత్స రౌద్ర శాంత రసము ౹. అన్నిటికీ కడపటిది శాంతము.

అమ్ల లవణ రసాదు లెట్లు మధురమున లయించుచున్నవో అటులనే శృంగారవీరకరుణ రసాలు శాంతమున లయించి పరిపూర్ణత నొందును. శాంతి సత్వమనోస్థితికి చిహ్నము. మనస్సు వృత్తిరహితమైనచో శాంతినొందును. బాహ్యవిషయసంపర్కముచే కలుగు మనోవ్యాపారములోని మార్పులను నవరసములు సూచించును. అడవిలో పొక పులిని చూచిన తోడనే మనిషి భయకంపితు డగును. శృంగారోద్దీపకమగు యొక్క మగువ సౌందర్యమును చూచి కాము వివశుడగును. ఏ స్థితియందు మగువ సౌందర్యము కామునికుగాని, వ్యాఘ్ర దర్శనము భీతినిగాని కల్గింపదో అదియే శాంతము. ఆ స్థితియందు వస్తుదర్శనముగాని, వస్తుస్మృతిగానీ ఎట్టి మనోవికారమును గల్గింపదు. ఆ స్థితి మనస్సుయొక్క అసంగత్వమును స్వచ్ఛతను తెలుపును. సత్త్వరజస్తమోగుణముల ననుసరించి మనోవృత్తుల మార్పులను గ్రహింపదగును. ఇందు సాత్త్వికచిత్తవృత్తి ఉత్తమము. సాత్త్వికచిత్తవృత్తి వృద్ధి అయినదనిన తక్కిన రెండుగుణములు రజస్తమములు క్షీణించినవని యర్థము. కానీ యీ సాత్త్వికచిత్తవృత్తిని సహితము నిరోధింపవలెను. అప్పుడే శాంతి. ఈ శాంతిచేతనే మయస్ యనెడు నిత్యసుఖమును అందుకొనగలము.

మయోభూభాః యనియు, మయస్కరః యనియు వర్ణింపబడిన శంకరులు యిరియ్యేదేశాటనము గావించి రక్షణకును విమోచనకును కారకులైరి.

మనమందరము యీ శాంతిని సాధించవలెను. ఈ శాంతి వందుటయే మోక్షము. ముక్తుడు సంసారమునుండి విడివడును. అతనికి ... 'ఆ మేవం విద్వాన్ ... శ్రుతి. ఈ లోకము నందే యీ ... ముక్తి నందవచ్చునని దీని తాత్పర్యము. ... జీవన్ముక్తిని గూర్చి ముచ్చటించుచున్నది గాని విదేహ ముక్తినిగూర్చి కాదు.

మరణసమయమున మన మనోవృత్తులు మనో వ్యాపారములు ఎట్లుండునో దాని ననుసరించి మనుష్యునకు పునర్జన్మ కలుగుచున్నదని శాస్త్రములు చెప్పుచున్నవి. విదేహముక్తియే సత్యమైనచో మరణానంతరము శాంతినొంది ఆ శాంతిద్వారా ముక్తి నందవలెను. కానీ చావునకు ముందులేని శాంతి చచ్చిన తర్వాత ఎట్లు వచ్చును? కావున ముక్తికాములు, జనననివృత్తి కొరకు ప్రయత్నించెడివారు యీ జీవితముననే బ్రహ్మజ్ఞానమునొంది తద్ద్వారా శాంతి నంగవలెను. శ్రుతిలోని 'ఇహ భవతి' యనుటకు అదియే అర్థము. 'ఇహ' అనుపదమే భగవద్గీతలోని యీ క్రింది శ్లోకమున వాడబడినది.

"శక్నో తీహైవ యః సోఢుం
ప్రాక్ శరీర విమోక్షణాత్
కామక్రోధోద్భవం వేగం
స యుక్తః స సుఖీనరః"

ప్రాక్ శరీర విమోక్షణాత్ శరీరమును వదలి పెట్టుటకు మునుపే కామక్రోధోద్భవ వేగమును సహించి ఇహ జీవితముననే శాంతిద్వారా మోక్షము నందవలెనని భగవానుడు బోధచేయును.

నిత్యసుఖము శాంతి స్వరూపము. దానికై మనము అనుదినమును యత్నించవలెను. విషయ సుఖములపై మనస్సును మక్కువీయక అనవరతము కడు జాగరూకతతో ఇంద్రియములనియమము నొనర్చవలెను. దానికిమార్గములు రెండు. నిరత సాధన యొకటి. నిత్యధ్యానముచే లబ్ధమగు పరమాచార్యుని దయ రెండు.

ఏ విద్యకైనను గురువనుగ్రహము, శిష్యుని అభ్యాసము రెండు ముఖ్యమైన అంగములు. శిష్యునికి దైవమందెంత భక్తి యుండునో అంత భక్తియే గురువునందు సహితముయుండవలెను. లేనిచో మనస్సున యొక విరాదరణ ఏర్పడును. గురువునే భగవత్స్వరూపముగ భావింపవలెను. గురువులు సాధారణులైన అట్టి మనోభావమును కల్పించుకొనవలెను. కానీ మన ఆచార్యులకడ ఆ భావము స్వభావసిద్ధముగ అయత్నముగా కల్గుచున్నది. శంభువే శంకరుడుగ అవతరించెను. వారు సాక్షాత్ శంకరులే. అందుచే మనకు సులభముగా వారియందు భక్తి జనించును. మన మనస్సును, మనోవృత్తులను నిరోధించి మన ఆచార్యులకడ భక్తి ప్రపత్తులను నెరపినచో మనకు యీ జీవితమునందే ముక్తి సులభ సాధ్యమగును.

చాలమంది తమ జీవితములను వృథ యొనర్చుకొందురు. మోక్షాన్వేషణ ఏ గొప్ప ధీమంతులకోగానీ సాధారణులకు గాదని వారి అభిప్రాయము.ఇదిమిథ్యా శంక.తప్పు అభిప్రాయము. స్వల్పమైనను కొంచెము సాధనచేసి ఏమను—చిత్తశుద్ధి నొందుటకు యత్నించిన అంతవరకు మన మెంతయో ధన్యులము. ఆ చేసిన కొంచెము మరుజన్మకు మూలధనమగును. మోక్షమునకు పెట్టుబడియగును. అందుచే పురుషయత్నము చేసి ఆచార్యుల దయ సంపాదించుట మనకందరికిని విధి. అపుడే మనకు ఉత్తమ పుణ్యగతి సిద్ధిస్తుంది.

(అనుకృతి - విశాఖ)

రష్యా భారతదేశాల మధ్య సహకారం

సాంస్కృతిక శాస్త్ర విజ్ఞాన కార్యక్రమంపై సంతకాలు

మాస్కో, సెప్టెంబర్ 1—రష్యా భారతదేశాల మధ్య సాంస్కృతిక శాస్త్ర విజ్ఞాన సహకారానికి సంబంధించిన కార్యక్రమంపై నిన్న ఉభయదేశ ప్రతినిధులు సంతకాలు చేసినట్లు 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది. రష్యా తరఫున విదేశాలతో సాంస్కృతిక సంబంధాల ప్రభుత్వ సంఘాధ్యక్షుడు మార్షల్ జార్జి ఝుకోవ్, భారతదేశం తరఫున మాస్కోలోని భారత రాయబారి శ్రీ సుబిమల్ దత్ సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమం ప్రస్తుత సంవత్సరం మిగులు భాగానికి వచ్చే ఏడాది జనవరినుండి మార్చివరకు వర్తిస్తుంది. దీని క్రింద ఉభయ దేశాల సాంస్కృతిక పారస్పర శాస్త్ర విజ్ఞాన ప్రజారోగ్య విద్య క్రీడారంగాలకు చెందిన వ్యక్తుల మార్పిడి ధారాళంగా జరుగుతుంది.

జార్జియా రాష్ట్రానికి చెందిన సంగీత నృత్య సంస్థవారు సర్కస్ జట్టు భారతదేశానికి వెళ్ళుతారు. భారతదేశంనుండి నాటక ప్రదర్శకుల జట్టు లేదా కుమారసంభవ సంగీత నాట్య బృందం రష్యాకు వస్తారు.

భారతదేశంలోని వన్యమృగాలను గూర్చి రష్యా దర్శకుడు ఒక సమాచార చిత్రం తీస్తారు. భారతీయులు యీ చిత్రంలో పాల్గొంటారు.

భారతదేశంలో ఆర్థిక మండలాల ఏర్పాటుకు భారతదేశ సహజ సంపద సమగ్ర పరిశీలనకు రష్యా శాస్త్రజ్ఞులు సహాయ పడతారు.

రష్యా సాగిస్తున్న సముద్రగర్భ పరిశోధన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా భారత శాస్త్రజ్ఞులను ఆహ్వానించారు.

రష్యా భారతదేశాలలోని గొప్ప విశ్వవిద్యాలయాల మధ్య శాస్త్రీయ సంబంధాల స్థాపనకు కూడా యీ కార్యక్రమం అవకాశం కలిగిస్తున్నది.

సంతకాలు చేసినమీదట మార్షల్ ఝుకోవ్ మాట్లాడుతూ యీ కార్యక్రమ విజయం ఉభయదేశాల మధ్య సహకారాన్ని దృఢతరం చేయగలదని చెప్పారు. రవీంద్రనాథ్ టాగూర్ శతవార్షిక జయంతి ఉత్సవాలను రష్యాలో విస్తృతంగా జరుపడంవల్ల రష్యా సంస్కృతికి పుష్టి చేకూరిందని అన్నారు. త్వరలో రష్యాకు శ్రీ నెహ్రూ రాకవల్ల ఉభయదేశాలు మరింత సన్నిహితం కాగలవని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

భారత రాయబారి సమాధానమిస్తూ భారత ప్రభుత్వం ప్రజలు ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలకు ఎక్కువ ప్రాముఖ్యం యిస్తున్నట్లు, రెండుదేశాల మధ్య సహకారం మరింత అభివృద్ధి చెందడానికి నిర్విరామంగా కృషి చేయడం తన బాధ్యత అని చెప్పారు.

30 మంది నాగవిద్రోహుల అరెస్టు

ఇంఫాల్, సెప్టెంబరు 2—గత బుధవారం మణిపూర్ రాష్ట్రంలోని ఉక్రుక్ ఉపమండలం పశ్చిమ ప్రాంతంలో భారత సైనికుల గస్తీ జట్టు 30 నాగావిద్రోహులను అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చినవి. వారివద్ద 5 తుపాకులు, మందు గుండు దొరికినట్లు కూడా తెలుస్తున్నది.

ఆదర్శమైన వివాహ కానుకలు

అట్లాస్ ఈస్టరన్ స్టార్ ఆర్మీ

ఈ నాటి మన్నాటు మేటి సైకిళ్ళు

అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్ - ఢిల్లీనివ్వ.



ఏమీ బాధ లేదు

అది ఒక బుష్ ఇ ఎమ్ ఎస్ - 82 రేడియో అయితే

ప్రింటెడ్ సర్క్యూట్ టెక్నిక్‌తో తయారైన క్రొత్త బుష్ ఇ.ఎమ్.ఎస్ 82 మోడలులో శ్రావ్యమైన ధ్వని, అమోఘమైన నమ్మకము మరియు చూడముచ్చటైన ఆకారము అను బుష్ యొక్క లక్షణములన్నీ ఉన్నాయి. దానికి మెరిసే క్యాబినెట్ కలదు మరియు బుష్ అనే పేరే దానికి గల గ్యారంటీ.

ఎక్సైజ్ డ్యూటీతో సహా మాత్రమే రు. 250.00 స్థానికపన్నులు అదనము

భారతదేశములో తయారుచేయువారు: మూల్‌చంద్‌నీ ఎలెక్ట్రికల్ & రేడియో ఇండస్ట్రీస్ లిమిటెడ్ బొంబాయి-7

రేంక్ ఆర్గనైజేషన్ లిమిటెడ్‌తో కలిసి పనిచేస్తున్న కంపెనీ

Advert 5, 191 TEL

పాత టైర్లకు కొత్త టైర్లు.

రిట్రెడింగ్ పద్ధతిని

అవును. రిట్రెడింగ్ పద్ధతి నిజముగా మీ పాత టైర్లను కొత్తగా చేయగలదు. ప్రతి ఏమనగా మూర్కు రిట్రెడింగ్ టైరు "ఫుల్ సర్కిల్" పద్ధతిలో నిర్మాణము చేయబడినందువలన దానికి పునర్జన్మ కలుగును—దానికి ఖర్చు కూడ అతి సూక్ష్మముగాను క్రొత్త మార్పుతోను చేయబడును.

"ఫుల్ సర్కిల్" రిట్రెడింగ్-పద్ధతిలో సిద్ధహస్తులు.

TYRE TREADS

కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ,

హెడ్ ఆఫీస్:— కాలికట్

బ్రాంచీలు: నాగపూరు, విజయవాడ, మద్రాసు మరియు ఎర్నాకులం.



కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ

మద్రాసురోడ్డు. క డ ప.

TEL: 129. Grams 'TYRETREADS'

విదేశాలకు అమెరికా సహాయం

కెన్నడీ కోరిన మొత్తానికి 8960 లక్షల డాలర్లు తగ్గింపు

వాషింగ్టన్, సెప్టెంబరు 2—1961 జూలైలో ప్రారంభమయిన పాలక సంవత్సరంలో అమెరికానుండి విదేశాలకు సహాయంగా అధ్యక్షుడు కెన్నడీకోరిన మొత్తంలో, నిన్న అమెరికా ప్రతినిధుల సభ, సెనేటుల సమావేశ సంఘం, 8960 లక్షల డాలర్ల ఖర్చును కోసివేస్తూ తీర్మానించింది. ఈ కోతకు సెనేటు, ప్రతినిధుల సభలు రెండూ కలసి తుది ఆమోదం ఇవ్వవలసి ఉంది. విదేశాలకు సహాయంపై పరిమితిని నిర్ణయించే బిల్లును నిన్న సెనేటు, ప్రతినిధుల సభలు, మొత్తం 4,253, 500,000 డాలర్ల మంజూరుకై చర్చను పూర్తిచేశాయి.

నందిగామలో కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి

శ్రీ కాశేశ్వరరావుచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెంబర్ 2—కృష్ణా జిల్లా నందిగామనుంచి తనకు "ట్రంక్‌కాల్" వచ్చిందని పి. పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీ మార్కస్ డెకేమా ఆశ్చర్య చకితులయినారు. ఫోన్‌కు అవతలినుంచీ శాసన సభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు మాట్లాడుతూ నందిగామ కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజీనుంచీ తనే ప్రప్రథమంగా మాట్లాడుతున్నానని చెప్తూతూ తపాలాశాఖవారు తమ కార్యక్రమాలను సక్రమంగా కొనసాగిస్తున్నందుకు హర్షం ప్రకటించారు.

శ్రీ కాశేశ్వరరావు స్వంతగ్రామం నందిగామమే.

సమితి కేంద్రకార్యాలయం బెర్లిన్‌లో ఏర్పరచవచ్చు

నగర స్వతంత్ర ప్రతిపత్తికి హామీగా క్రుశ్చేవ్ సూచన

మాస్కో, సెప్టెంబరు 2—

సమితి కేంద్ర కార్యాలయాన్ని గాని లేక సమితి అనుబంధ సంస్థలో ఏ ఒక దానినిగాని జర్మనీలో ఒడంబడిక అనంతరం బెర్లిన్ నగర స్వాతంత్ర్య ప్రతిపత్తికి హామీగా బెర్లిన్‌కు మార్చటానికి సోవియట్ ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరమూ ఉండదని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నిన్న తెలిపారు.

ఈ విషయం ఇద్దరు బ్రిటిష్ పార్లమెంటు కార్మిక సభ్యులు (శ్రీయుతులు కోనీ జిల్లియేకస్, లెస్లీ హేల్‌లు) నల్లసముద్రం ఒడ్డున శ్రీ క్రుశ్చేవ్ విశ్రాంతి స్థావరంలో క్రుశ్చేవ్‌తో మూడు గంటలు జరిపిన సంభాషణలలో సోవియట్ ప్రధాని తమతో చెప్పినట్లు యాల్టానుండి ఒక టెలిఫోన్ సంభాషణలో జిల్లియేకస్ వెల్లడించారు.

ముగ్గురు కార్యదర్శుల సూత్రం తెగనిసమస్యల మాత్రానికే

"సమితి కార్యదర్శివర్గం, ముగ్గురు కార్యదర్శుల ఆధీనంలో ఉండాలని తాము సూచించినది, సమితిలో విభేదాలవల్ల పరిష్కారానికి నోచుకోని రాజకీయ సమస్యల మాత్రానికే" అన్న మరొక ముఖ్యాంశాన్ని కూడా శ్రీ క్రుశ్చేవ్ వివరించారట.

"ట్రోయికా (ముగ్గురు కార్యదర్శులు) విధానం సమితి నిత్యవ్యవహారాలకని మా అభిప్రాయంకాదు" అని క్రుశ్చేవ్ అన్నారు.

శ్రీ జిల్లియేకస్, అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభిస్తామని సోవియట్ ప్రభుత్వ ప్రకటన జరిగాకే క్రుశ్చేవ్‌ను కలుసుకొన్నారు.

"అణ్వస్త్రపాటవ పరీక్షలను తిరిగి ప్రారంభిస్తామని రష్యా చేసిన ప్రకటన పాశ్చాత్యవర్గాలలో వ్యతిరేకభావాలు కల్గిస్తుంది కదా?" అని జిల్లియేకస్ క్రుశ్చేవ్‌తో అన్నారట. కాని క్రుశ్చేవ్ సమాధానాన్ని ఈయన వివరించలేదు.

"బెర్లిన్‌లో ఐక్యరాజ్యసమితి కార్యాలయ స్థాపన, ముగ్గురు కార్యదర్శులు కావాలనటంలో రష్యా ఉద్దేశమూ వివరించటంలో ప్రధాని క్రుశ్చేవ్ ప్రకటన సామరస్య సాధనలో ఒక పెద్ద అంగగానే నేను విశ్వసిస్తున్నాను" అని జిల్లియేకస్ అన్నారు. అణ్వస్త్ర పాటవ పరీక్షల పునఃప్రారంభ నిర్ణయంపై చర్చలోనే పై రెండు అంశాలు బయల్పడ్డవన్నారు.

ప్రధాని క్రుశ్చేవ్ మాటల విధానం చూస్తే ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలోని అపాయాన్ని ప్రజల హెచ్చరికలోకి తేవాలని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు కనబడిందని జిల్లియేకస్ అన్నారు.

దృష్టి వైవిధ్యం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 2—రు. 5000 లు పెట్టుబడితో నిర్వహిస్తున్న కుండల పరిశ్రమ కేంద్రంలో సంవత్సరంలో తయారైన కుండల విలువ రు. 50. తప్పను పొందినవారు కొద్దిమందిమాత్రమే అవటంవల్ల, తాడేపల్లిగూడెం పంచాయతీ సమితి ప్రాంతంలోని కుంచనపల్లిలోవున్న ఆ కేంద్రాలను ఆపుచేయటం అవసరం అయింది.

ఈ పంచాయతీ సమితిలోనే నల్లజర్లలోవున్న గ్రామీణ కుటీరపరిశ్రమల కర్మాగారంకు సంవత్సరంలో ప్రారంభమయిన వ్యవసాయ పనిముట్లు తయారు చేయుటకూ అవకాశంలేకపోయినా రు. 10 వేల పెట్టుబడితో ఇంకో సంవత్సరం నడుపుటకు కాలపరిమితిని పొడిగించారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ 2—

సవరన్ 8 గ్రాములు	97—00
పాటా బంగారు 10 గ్రాములు	126—60
మూసా బంగారం 10 గ్రాములు	124—75
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—00
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)

కొరమాండల్ మేలురకం సరకు రు.	83—00
మధ్యరకం రూ.	80—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా)

రెడీ రు.	196—50
సెప్టెంబర్ రు.	196—50
1962 జనవరి రు.	175—00

ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు సరకు మద్రాసు వద్ద రు.	355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా పన్నుతో సహా) క్రీలన్ రు.	42/00
రాజా ఆంబు రు.	41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం రు.	31/50

నగరి మార్కెట్

నగరి, సెప్టెంబరు 2:— రాజాసంబావుపడ్లు

64 శేర్ల బస్తా ధర రు.	35—00
సంబావు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	30—50
ఎరకారు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	27/00
తెల్లకారు వడ్లు 64 శేర్ల బస్తా ధర రూ.	26/00
ఒట్టుకిచ్చిలి వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	28/50
చిన్న బైకొండ వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	32/00
పెద్ద బైకొండ వడ్లు 64 శేర్ల బస్తా ధర రూ.	27/00
బుడ్డసంబావు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	26—50
రాగులు 64 శేర్ల బస్తా ధర రు.	35/00
సజ్జలు 64 శేర్ల బస్తా ధర రు.	40/00
నూగులు 64 శేర్ల	
వేరుశనగపప్పు బారుస్	

న్యూయార్కు [illegible] ధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 31—

నేటి ప్రారంభ ధర	34—46
నేటి ముగింపు ధర	34—48

బ్రెజిల్ అధ్యక్షపదవి: 4న గౌలార్ట్ స్వీకారం

రాజ్యాంగసవరణకు కాంగ్రెసు సభ నిరాకరణ ఫలితం

రియోడిజనీరో, సెప్టెంబరు 2—

బ్రెజిల్ రాజకీయ కల్లోలం నిన్నరాత్రి బ్రెజిల్ కాంగ్రెస్ రాజ్యాంగాన్ని సవరించడానికి నిరాకరించడంతో పరిస్థితి తారుమారయింది. ఉపాధ్యక్షుడు గౌలార్ట్ సోమవారం అధ్యక్షుడుగా పదవి స్వీకారం చేస్తాడని అసెంబ్లీ అధ్యక్షుడు ప్రకటించాడు.

గౌలార్ట్ దక్షిణ బ్రెజిల్‌లోని తన జన్మస్థానమయిన రియోగ్రాండే డిసల్ రాజధాని [illegible] విమానంలో వెళ్లాడు [illegible] తెలిసింది.

బ్రెజిల్ కాంగ్రెస్, అధ్యక్షుని అధికారాలు [illegible]ంచడానికి రాత్రి పగలు శ్రమపడింది. [illegible] గౌలార్ట్ అధికారానికి [illegible] సైన్యాధికారులు కూడా అంగీకరించే [illegible]గా రాజ్యాంగంలో సవరణలు చేయడానికి ప్రతిపాదన చేసింది. కాని, నిన్న డిప్యూటీలు, సైనికాధికారులు తమపై చర్య తీసుకుంటామని బెదిరిస్తున్నారనే కారణంగా రాజ్యాంగపు సవరణలకు ప్రతికూలంగా వోటుచేశారు.

సోమవారం సెప్టెంబర్ 4 వ తేదీ గౌలార్ట్ బ్రెజిల్ అధ్యక్షపదవిని స్వీకరించాలని బ్రెజిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిర్ణయించాడు.

గౌలార్ట్ దక్షిణ బ్రెజిల్ చేరకముందు గవర్నర్ బ్రిజ్జోలా రేడియోలో ప్రసంగిస్తూ, గౌలార్ట్ మోటారు కారులో బ్రెజిల్ సరిహద్దులలో ప్రవేశించారని, త్వరలో స్వస్థానం చేరుతారని ప్రకటించారు.

లోక్‌సభలో మంత్రులు లేని సోషలిస్టు ఫిర్యాదు

సభాపతి సమాధానం

[illegible], సెప్టెంబర్ 2—నిన్న లోక్‌సభ [illegible] సమయంలో మంత్రివర్గ సభ్యులైన మంత్రులు ఎవ్వరూ సభలో లేరని సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రజరాజ్‌సింగ్ ఫిర్యాదు చేసినందుకు సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ సభ్యుడిని నెమ్మదిగా మందలించారు.

సభా కార్యక్రమం 25 నిముషాల క్రిందట ప్రారంభమైనప్పటికీ ఒక్క మంత్రి కూడా సభకు హాజరు కాలేదని శ్రీ బ్రజరాజ్‌సింగ్ సభాపతితో చెప్పారు.

ఈ దశలో సహాయ మంత్రులు ఉపమంత్రులు ప్రశ్నలకు సమాధానం యిస్తుండినారు.

[illegible] ఫిర్యాదుచేసిన సభ్యుడు క్రిందటి రోజు ప్రతిపాదించిన (అవిశ్వాస) తీర్మానం ప్రకారం ఉపన్యాసం చేయదలచినట్లు భావిస్తున్నానని, మంత్రుల తరఫున ఉపమంత్రులు సమాధానాలు యిస్తున్నారని చెప్పారు. పిల్లైనంత త్వరగా సహాయ మంత్రులు ఉపమంత్రులు వారి వారి శాఖలను నిర్వహించడం తనకు హర్షదాయకమని చెబుతూ, అంతేగాక మంత్రులు దేశంలో పర్యటించి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించే వీలు చేకూరుతుందని అన్నారు. మంత్రులు లేని సమయంలో ఉపమంత్రులు సహాయ మంత్రులు [illegible] వారిలాగే సమాన శక్తి సామర్థ్యాలతో వ్యవహరించగలరని భావిస్తున్నట్లు సభాపతి చెప్పగా సభ్యులు గొల్లుమని నవ్వారు.

ఆహారధాన్యాల కనీసపు ధరలు

నిర్ణయించడం సాధ్యంకాదని లోక్‌సభలో శ్రీ థామస్ జవాబు

ఢిల్లీ, ఆగస్టు 1—వివిధ ఆహారధాన్యాల కనీసపు ధరలు నిర్ణయించాలనే వాంఛను ప్రభుత్వం అంగీకరించిందని, ఎందుకంటే, అలా నిర్ణయించి అమలు పరచడం ఆచరణ సాధ్యం కాదని ఆహార శాఖ ఉప మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు లోక్ సభలో ఆహార ధాన్యాల ధరలను నిర్ణయించాలని శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రతిపాదించిన బిల్లుపై చర్చలో అడ్డువచ్చి చెప్పారు. ఈ బిల్లును తర్వాత శ్రీ సింగ్ ఉపసంహరించుకున్నాడు. శ్రీ థామస్ యింకా యిలా అన్నారు:

"ప్రభుత్వం ఈ విషయంలో సిద్ధాంత రీత్యా సానుభూతితో ఉన్నప్పటికీ, ఆచరణీయ దృష్ట్యా ఈ బిల్లును ఆమోదించడానికి అడ్డు వస్తున్నది. ఈ విషయమై ప్రభుత్వం వ్యవహార దృష్టితో పెక్కు చర్యలు తీసుకుంది. తృతీయ ప్రణాళిక లోను ఆహార ధాన్యాల ధరల విషయమై సాధారణ విధానం రూపొందించాము. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు తక్కువగా అమ్మితే శిక్ష విధించాలని ఈ బిల్లు సూచిస్తున్నది. వ్యవసాయం సువ్యవస్థితమైన వ్యవసాయం కానప్పుడు అలాటి శిక్ష ఎలా విధించాలో నాకు తెలియడంలేదు.

"ప్రభుత్వం 1954—'55 లో ధరలను నిలబెట్టాలనే విషయాన్ని సూత్రప్రాయంగా అంగీకరించింది. తర్వాత 1957 లో ఆహార ధాన్యాల, ఇతర వ్యవసాయోత్పత్తుల ధరలు ఆర్థిక స్థాయికి తక్కువగా పడిపోకుండా చూస్తామని కూడా ప్రభుత్వం హామీ యిచ్చింది. ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడం వల్ల, ప్రస్తుతం ధరలు పై స్థాయిలోనే వుండడం వల్ల ఇప్పుడు వాటిని సవరించ నక్కరలేదు.

"అంతేకాక ఆహార ధాన్యాల ధరలు వ్యవసాయపు ఖర్చులను బట్టి నిర్ణయించడం సాధ్యం కాదు. ఎందుకంటే, ప్రాంతం ప్రాంతంలోను, [illegible] ఇది మారుతూ ఉంటుంది. వ్యవసాయోత్పత్తికి సలహా సంఘం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను పాటించలేదు. జపాన్, ఇంగ్లాండులలోను వ్యవసాయోత్పత్తుల ధరలు నిర్ణయించారు కదా అని కొందరంటారు. కాని, ఆదేశాలలోనిది పారిశ్రామికార్థిక వ్యవస్థ. మనది వ్యావసాయికార్థిక వ్యవస్థ."

ప్రారంభంలో బిల్లును శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్ర), శ్రీ రఘునాథ్‌సింగ్ సమర్థించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సంప్రదింపులు

వాషింగ్టన్, సెప్టెంబర్ 2—రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలు ప్రారంభించినా అమెరికా తిరిగి ప్రారంభించబోదు అన్న నిర్ణయాన్ని అమెరికన్ అధ్యక్షుడు కెన్నడీ ప్రకటించిన సందర్భ, జెనీవాలో [illegible] మధ్య అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధంపై చర్చలు తిరిగి సోమవారం నుండి ప్రారంభంకాగలవని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

విద్య విషయంలో పరిమితులు కూడదు

శ్రీ పి. వి. జి. రాజు హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 2—

"విద్య విషయంలో పరిమితులు పెట్టుకొంటే దేశవైజ్ఞానికాభివృద్ధి కుంటుపడుతుంది. సరాసరి 45 లేక 50 శాతం మార్కులు వచ్చిన వారందరికీ వైద్య కళాశాలలలో కానీ మెడికల్ కోర్సులలో కానీ ప్రవేశం ఇవ్వాలి. ఆ తరువాతనే ప్రవేశాలకు పరిమితులు"—అని ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

"వెనుకబడిన కులాల వారికి స్థానాల ప్రత్యేకింపు పద్ధతి మరి పది పదిహేను ఏండ్ల కంటే ఎక్కువకాలం ఉండకూడదు. ప్రస్తుతం వెనుకబడినవారు ఎక్కువగా కొన్ని కులాలలోనే ఉన్నారు కాబట్టి యీ పద్ధతి ఉచితమే. కాని పది పది హేను ఏండ్ల తర్వాత ఆర్థిక స్తోమతునుబట్టి వెనుకబడిన వారిని వర్గీకరించాలి. ఇది ప్రజాస్వామ్యవాద తత్వం." అని శ్రీ రాజు అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ అందరికీ సమమైన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగంలో ఉన్నట్లు తెలిపారు. సమాజంలో భేదాలను సర్మూలించడం కోసమే వెనుకబడిన కులాలవారికి ప్రత్యేకింపుల అవకాశాన్ని రాజ్యాంగం కలిగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాంతీయ విభేదాలు తొలగాలంటే సమాజ వ్యవస్థలో కొన్ని వర్గాలవారికి అన్యాయం జరుగకుండా చూడాలని అన్నారు.

రామచంద్రాపురంలో నెలకొల్పే భారీ విద్యుత్ కర్మాగారం వల్ల రాష్ట్రానికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు, రామచంద్రాపురంలో 50 వేల జనాభాతో ఒక కొత్త పట్టణం వెలుస్తుందని అన్నారు.

గుంటలోకి దొర్లిన ప్రయాణీకుల బస్సు

ఒకరి మృతి: మరికొందరికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 2—కలకత్తాకు 40 మైళ్ల దూరంలో భోలాపోట సమీపంలో నిన్న ఒక ప్రయాణీకుల బస్సు 20 అడుగుల లోతు గుంటలోకి దొర్లడం మూలాన ఒకరు మరణించారు. మరో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

పోలీసులు చెప్పిన విషయాన్ని బట్టి ఆ బస్సులోని 35 గురు ప్రయాణీకులలో 13 మందికి బలమైన గాయాలు తగిలినట్లు వారిని బసిర్హాత్ ఆసుపత్రిలో చేర్చారని ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నదని తెలుస్తున్నది.

బస్సు భారత పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని ఇతిందాహాట్‌కు వెళ్ళుతుండగా ముందు చక్రాలలో ఒకచక్రం పగిలిపోవడం మూలాన బస్సు గుంటలోనికి దొర్లింది.

డ్రైవరు, ఒక తల్లి ఆమె పసికందు ప్రమాదం నుండి తప్పించుకొన్నారు.

డ్రైవరును, ఇద్దరు కండక్టర్లను పోలీసులు అరెస్టు చేశారు.

Printed and Published by S V Swamy B A on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor Editor Neelam Raju Venkataseshaiah."





THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 243
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
4-9-1961

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802274

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

'మంద' మతం

రష్యా అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభించడం సముచితమని జెకోస్లొవాకియా, బల్గేరియా, రుమేనియా, తూర్పు జర్మనీ, చైనా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాం ప్రభుత్వాలు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు ప్రకటనలు చేశారు. అణ్వస్త్ర శక్తిగల వెర్రివారిని నిర్వీర్యులను చేయడానికి తగు పద్ధతి అని రుమేనియా నాయకుడు ప్రకటించాడు.

యుద్ధ నివారణ కీలకం రష్యా అమెరికాల చేతులలోనే ఉన్నది

సంప్రతింపులే శరణ్యం అని నెహ్రూ హితవు

తటస్థ రాజ్యాలు మర్యాదగా కృషిచేయాలని విజ్ఞాపన

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 3—

"యుద్ధం — శాంతి — అనేవి ప్రస్తుతం రష్యా అమెరికాల చేతులలోనే ఉన్నవి. రష్యా తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించడంతో యుద్ధ ప్రమాదం మరింత సన్నిహితమైనది. ఒకరినిచూసి ఒకరు ఈపరీక్షలకు పూనుకొని వాతావరణాన్ని కలుషితం చేయడం ఇక సాగుతుంది. అగ్రరాజ్యనాయకులు సంప్రగింపులు మొదలు పెట్టాలి. సంప్రదింపులు ఇట్లా సాగాలి అని ఎవ్వరూ నిర్దే[illegible] దానివలన అవునుకాదు' అనే వివాదం తలయెత్తే ప్రమాదం ఉన్నట్లయితే సంప్రదింపులు కావాలి అని మొదట అడిగేవారు అభినందనీయులు — అడగడానికి వెనుదీసేవారు అభినందనీయులు కారు" అని శ్రీ నెహ్రూ తటస్థ రాజ్య నాయకుల సభలో ప్రస్తుత ప్రపంచ పరిస్థితినిగురించి వివరిస్తూ తేటతెల్లం చేశారు.

శ్రీ నెహ్రూ 50 నిముషాలసేపు మాట్లాడారు. శ్రీ నెహ్రూ మాట్లాడడానికి లేచినాసే శ్రీ ఎన్‌క్రుమాతోసహా చాలామంది ప్రతి[illegible]



నిధులు తమ స్థానా[illegible] విరామం పొందారు. శ్రీ నెహ్రూ [illegible]

కుంటున్నాయి. ఏదో ఎక్కడో లోపం వచ్చింది. మనం నిరాయుధులమైనా కావాలి. గత్యంతరం లేదు".

సంప్రదింపులు తప్ప గత్యంతరంలేదు

"సంప్రదింపులు తప్ప ఇప్పుడు గత్యంతరం లేదు. అగ్రరాజ్యాలు సంప్రదింపులకు ఉపక్రమించాలి. మానవాళి భవిష్యత్తుకు సంబంధించిన ఇటువంటి అంశంపై సఅగ్రరాజ్యాలు ప్రతిష్ఠ కోసం ప్రాకులాడరాదు. సంప్రదింపులు ఎట్లా జరపాలో నిర్ణయించలేము. సంప్రదింపులు జరపాలని మాత్రమే చెప్పగలం. అగ్రరాజ్యాలు ప్రతిష్ఠను ప్రధానంగా ఎంచుకుంటాయి. మనం సంప్రదింపులకు షరతులు సూచిస్తే వారు విరుద్ధ వైఖరుల నవలంబించవచ్చు. నిరాయుధీకరణద్వారానే యుద్ధ ప్రమాదాన్ని నివారించవచ్చు. అణ్వస్త్రశక్తిగల ఈ రాజ్యాలు నిరాయుధీకరణ గురించి సంప్రదించాలి.

(మిగతా 2 వ పేజీలో)

రష్యా అణ్వస్త్ర పరీక్షల ప్రారంభం

బెర్లిన్ సమస్యకు సంబంధించినదేనట

కోపెన్ హెగన్, సెప్టెంబరు 3—దాదాపు మూడేండ్ల తరువాత రష్యా మళ్ళీ జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్ష తప్పకుండా బెర్లిన్ సమస్యకు సంబంధించినదే అయిఉంటుందని ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మారిస్ మూర్విల్లీ నేడిక్కడి నుండి పారిస్‌కు బయలుదేరే ముందుగా తెలియజేశారు.

అయితే దీని మూలంగా బెర్లిన్ పరిస్థితిలో ఏలాటి మార్పు ఉండదనీ, కనీసం బెర్లిన్ సమస్య పై దీని ప్రభావం కూడా లవలేశమైనా ఉండదని తాను భావిస్తున్నాననీ అన్నారు.

సహారాలో ఫ్రాన్సు అణ్వస్త్ర పాటవ పరీక్షలను జరుపుతున్నందు వల్లనే రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలను పునఃప్రారంభించవలసి వచ్చిందని చెప్పేవాదం కృత్రిమమైనదని అన్నారు. రష్యా అనుసరిస్తున్న బెదరింపుల విధానంలోని అంతర్భాగమే గాని ఇది ఇతరంకాదని కూడా అన్నారు.

అల్జీరియా ప్రభుత్వ నాయకత్వం శ్రీ ఫెర్హాట్ అబ్బాస్‌నుండి శ్రీ బెన్‌ఖెద్దాకు లభించిన విషయమై ప్రసంగిస్తూ, దీనివల్ల అల్జీరియా జాతీయ ప్రభుత్వం పూర్తిగా తీవ్రవాదుల [illegible] అన్నారు. [illegible] యుక్తమైన మార్పే లేక దీనివల్ల అల్జీరియా శాంతి సంప్రదింపులు జటిలమవుతాయో తాను చెప్పలేకుండా ఉన్నానని కూడా అన్నారు. ఏది ఏలాగున్నా ఈ సంప్రదింపులను పునఃప్రారంభించడానికి ఫ్రాన్సు సిద్ధంగా ఉన్నదని కూడా తెలిపారు.

బిజెర్టా సమస్య [illegible] ఫ్రాన్సుకు [illegible] సంబంధించినది [illegible] సమస్య పై తన వాదాన్ని బలపర్చుకోవడానికై ట్యునీషియా అరబ్ దేశాల సహాయాన్ని కోరుతున్నదనీ, అయితే ఈ సమస్యను ఎప్పటికైనా ట్యునీషియా ఫ్రాన్సులు పరస్పరం పరిష్కరించుకోవలసిందేననీ అన్నారు.

బిజెర్టా సమస్యపై చైనా ప్రభావాన్ని లంకెవేస్తూ ప్రచారం చేస్తున్న ప్రవాదాల విషయమై తాను ఏలాటి అభిప్రాయాన్నీ వెల్లడించజాలనని అన్నారు.



రెండు ప్రాంతీయ చేనేత సంఘాలపై విచారణ జరగాలని శ్రీ చంద్రమౌళి భావం

తెలంగాణా సంఘంపై ఆరోపణల సమర్థన

హైదరాబాదు, [illegible] 3— తెలంగాణా [illegible] టించారు. [illegible] కార తీవ్రంగా సంఘంపై శ్రీ [illegible] య్య చేసిన ఆరోపణలు సమర్థనీయంగానే ఉన్నవనీ, న్యాయ దృష్టితో రెండు సంఘాలపైన విచారణ జరిపించటం ఉచితమనీ రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అన్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘాలపై మాత్రం విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వును ఉదహరిస్తూ మంత్రి శ్రీ చంద్రమౌళి ఇట్లా అన్నారు:— దేశంలోని సహకార బ్యాంకులన్నిటికీ ధన సహాయంలో కల్పతరువుగా ఉన్న రిజర్వు బ్యాంకు ఆంధ్ర చేనేత సహకార సంఘాన్ని పరిశీలించింది. ఈ పరిశీలనపై రిజర్వుబ్యాంకు ఇంకా నివేదిక సమర్పించలేదు.

ఆ నివేదిక అందినమీదట తిరిగి ఇంకొక పర్యాయం విచారణ జరిపించడం ఏమంత అవసరంగా లేదని భావిస్తున్నాను. రిజర్వు బ్యాంకు నివేదికను పరిశీలించి, అవసరమని తోచితే తిరిగి విచారణ జరిపించడం ఉచితంగా ఉండేది. అంతవరకూ రాష్ట్రప్రభుత్వం వేచివుంటే బాగుండేది.

శ్రీ ప్రగడ కోటయ్య తన ఆరోపణలను శాసనసభలో కాకుండా, పార్టీ సమావేశాలలో వేసిఉంటే ఇంత తగాదా వచ్చేది కాదని, ఒప్పుకొంటున్నాను. కానీ శ్రీ కోటయ్య తెలంగాణా చేనేత సహకార సంఘంపై చేసిన ఆరోపణల్లో వాస్తవమైనవే. ఈ పరిస్థితి దృష్ట్యా ఉభయ సంఘాలపైన విచారణ జరిపించడం న్యాయమని భావిస్తున్నాను.

కన్నెడీ హత్యకు ఉన్మత్తుని యత్నం?

అధ్యక్షుని బసపై పోలీసులకాపలా హెచ్చరిక

హయాన్నిస్‌పోర్ట్, సెప్టెంబర్ 2—టెక్సాస్‌లోని ఒక పిచ్చాసుపత్రి నుంచి తప్పించుకున్న ఒక పిచ్చివాడు శ్రీ కెన్నడీని చంపుతాననే ప్రతిజ్ఞతో మస్సాచూసెట్స్‌కు విమానంలో బయలుదేరాడనే వార్త విన్న మీదట ఇక్కడి శ్రీ కెన్నడీ నివాస భవనం కాపలాను మరింత కట్టుదిట్టం చేశారు.

ఈ తప్పించుకొని వెళ్ళిన ఉన్మత్తుని పేరు హెవార్డ్ కనావర్. బోస్టన్ నివాసి. వయస్సు 48 సంవత్సరాలు. ఇతని వద్ద ఆయుధాలున్నాయని, ప్రమాదకారి అని తెలిసింది.

మస్సాచూసెట్స్ పోలీసులు శుక్రవారం సాయంకాలం హెచ్చరించిన మీదట, లండురు విమాన ప్రయాణీకులను, ముఖ్యంగా న్యూయార్క్, టెక్సాస్ నుంచి వచ్చే వారిపైన నిఘా పెట్టారు.

జెనీవాకు హారిమన్ ప్రయాణం

న్యూయార్కు, సెప్టెంబరు 3—అమెరికా సంచార రాయబారి ఆవెరిల్ హారిమన్ తిరిగి జెనీవాలో లావోస్ సమావేశానికి హాజరయ్యేందుకు గత రాత్రి విమానంలో బయలుదేరి వెళ్ళారు. త్రోవలో లండన్‌లో ఆగి బ్రిటిష్ ప్రతినిధి శ్రీ మాల్కొం మాక్డొనాల్డుతో జెనీవా లావోస్ సమావేశ చర్చలలో వివిధ అంశాలపై సంప్రదింపులు జరుపుతున్నట్లు హారిమన్ వెల్లడించారు.

తూర్పు జర్మనీకి అమెరికన్ల యానాలు

అత్యవసరమైతే తప్ప వెళ్ళవద్దని ప్రభుత్వం హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 3—అనివార్యమైన కారణాలు ఉంటేతప్ప, తూర్పు జర్మనీ పర్యటనలు పెట్టుకోవద్దని అమెరికన్ ప్రభుత్వం గత రాత్రి అమెరికన్లందరికీ ఒక హెచ్చరిక చేసింది.

పశ్చిమబెర్లిన్ విషయంలో ఇంత తీవ్రత లేకుండా వెళ్ళదలచుకొన్న వ్యాపారులు కూడా తూర్పు జర్మనీ మీదుగా ధారాళంగా వెళ్ళ గలిగిన బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ వైమానిక మార్గాలలో ఆ విమానాలతోనే వెళ్ళవలసిందనీ, అప్పుడు తూర్పు జర్మనీ అనుమతి పత్రాల జోక్యం ఉండదనీ" ఈ ప్రకటనలో తెలిపారు.

తూర్పు జర్మనీ నుంచి పిల్లల అపహరణ

పాశ్చాత్యరాజ్యాలకు తూర్పు జర్మనీ నిరసన

బెర్లిన్, సెప్టెంబర్ 3—తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ జర్మనీకి రెండు సంవత్సరాలలో జరిగిన పిల్లల "అపహరణ"ను నిరసిస్తూ తూర్పు జర్మనీ ప్రభుత్వం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు లేఖలు పంపిందని తూర్పు జర్మనీ వార్తా సంస్థ "ఎడన్" నేడు తెలిపింది.

[illegible], సెప్టెంబరు 3—[illegible] ప్రకటన [illegible] "జుగాంతర్" [illegible] నాడు ఇక్కడ [illegible] ఏలుగ 10000 డాలర్లు.

రాజ్యాంగం సవరణకు బ్రాజిల్ సెనెట్ సమ్మతి

గౌలార్ట్ గద్దె ఎక్కితే సైనిక మంత్రులు రాజీనామా ఇస్తారని వదంతి

బ్రాసీలియా, సెప్టెంబరు 3—

బ్రాజిల్ రాజకీయాలలో మరల కొత్త మార్పులు వచ్చాయి. కాంగ్రెస్ ఉభయసభలలో అధ్యక్షుని అధికారాలను తగ్గించి ప్రధానికి విశేషాధికారాలు ఉండే పార్లమెంటరీ పరిపాలనకు అవకాశమిచ్చే రాజ్యాంగపు సవరణను ఆమోదించాయి.

డిప్యూటీల సభలో (ఛేంబర్‌లో) 234 ఓట్లు అనుకూలంగాను, 59 ఓట్లు ప్రతికూలంగాను సవరణకు మొదటి పఠనంలో వచ్చాయి. ద్వితీయ పఠనంలో 233 అనుకూలంగాను, 55 ప్రతికూలంగాను వచ్చాయి. సవరణ ఆమోదం పొందడానికి మూడింట రెండువంతులు మెజారిటీ అవసరం.

డిప్యూటీల సభ సవరణను ద్వితీయ పఠనం తర్వాత సెనేట్‌కు ఎగువ సభ ప్రతిపాదించింది. సెనేట్‌లో 48 మంది అనుకూలంగాను, ఆరుగురు ప్రతికూలంగాను ఓటు చేశారు.

తర్వాత సెనెట్ అధ్యక్షుడు ఆరోడీ మూర్ ఆండ్రేడ్ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు గౌలార్ట్ అధ్యక్షపదవి స్వీకరించడానికి కాంగ్రెస్ ఉభయ సభల సమావేశం జరుగుతుందని ప్రకటించాడు.

సైనికశాఖ మంత్రుల ప్రాతికూల్యం

మూడు సైనిక శాఖల మంత్రులకు సలహా దార కార్యాలయంగా ఉన్న "నేషనల్ కమ్యూనికేషన్ కౌన్సిల్" నేడు చేసిన ప్రకటనలో గౌలార్ట్ సోమవారం అధ్యక్షుడుగా నియమితుడౌతాడన్న వార్తను ఖండించింది.

[illegible] రించే వున్నాయని "సంఘ విద్రోహుల చర్యలను అణచివేయ నిశ్చయించాయని యుద్ధ మంత్రి కార్యాలయం ప్రకటించింది.

దక్షిణానికి సైన్యాల తరలింపు

ఇది ఇలా ఉండగా దక్షిణ బ్రాజిల్‌కు కేంద్ర ప్రభుత్వం సైన్యాలు తరలి వెళ్తున్నాయని అర్ధాధికార సంస్థ అయిన "రేడియో నేషనల్" (రియోడిజెనీరో) ప్రసారంచేసింది.

"కాంగ్రెస్ నిర్ణయానికి తల ఒగ్గుతాను"

గౌలార్ట్ ప్రకటన

రియోడిజెనీరో, సెప్టెంబరు 3—

[illegible] గౌలార్ట్ సెనేట్ అధ్యక్షుడు ఆరోడ్ ఆండ్రేడ్‌మా [illegible] వేడు చేసిన ప్రకటనలో బ్రెజిల్‌కు పార్లమెంటరీ పద్ధతిరాజ్యాంగం మంచిదా కాదా, అని అనడం తనపని కాదన్నాడు. కాని కాంగ్రెస్ ఏ నిర్ణయం చేసినా, మంచి రిపబ్లిక్ పౌరుడుగా కట్టుబడి ఉంటానని అన్నాడు.

గౌలార్ట్ నిన్న రాత్రికి రియోడిజెనీరోకు [illegible]

పంజాబీ సుబా కోర్కెపై జైప్రకాశ్ మధ్యవర్తిత్వం

నిరాహారదీక్ష విరమణకు తారాసింగ్ కొత్త సూచన

అమృతసర్, సెప్టెంబరు 3—

మధ్య వర్తిత్వంకోసం పంజాబీ సుబా సమస్యను భారత ప్రభుత్వం శ్రీ జైప్రకాశ్ నారాయణ్‌కు నివేదించే పక్షంలో నిరాహారదీక్ష విరమణకు అంగీకరించగలమని మాస్టర్ తారాసింగ్ నిన్న పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

"లోగడ నేను ఒకసారి శ్రీయుతులు సి. రాజగోపాలాచారి, అశోక మెహతా, అజయ్‌ఘోష్‌లను మధ్యవర్తులుగా నియమించాలని సూచించాను. కాని నా సూచనను ఎవ్వరు వినిపించుకోలేదు. ఇప్పుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్‌లాంటి తటస్థ వ్యక్తికి మధ్యవర్తిత్వం బాధ్యత అప్పగించే ఎడల అందుకు నేను అంగీకరిస్తాను." అని తారాసింగ్ వివరించారు.

ఈ సూచనను (ప్రభుత్వం) అంగీకరించిన పక్షంలో నిరాహారదీక్ష విరమిస్తారా అని మాటిగా అడిగిన ప్రశ్నకు మాస్టర్ తారాసింగ్ సమాధానమిస్తూ ఆమోదం మీదట దీక్షా విరమణ జరుగుతుందని చెప్పారు.

గత శుక్రవారం తను ఇద్దరు విదేశీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పంజాబీ సుబా సమస్యపై మధ్యవర్తిత్వానికి ఆంగ్లేయుడైన మాజీ పంజాబ్ గవర్నర్ ఇవాన్‌జెంకిన్స్ పేరును [illegible] విస్తూ ఐక్యరాజ్య సమితి లాంటి సంస్థ అభిప్రాయాన్ని తనతో సహా ఎవ్వరు ఉల్లంఘించలేరని చెప్పడమే ఈ సూచన చేయడంలో తన ఉద్దేశమని, యీ విషయమై అడిగిన ప్రశ్నకు

(మిగతా 2 వ పేజీలో)

త్వరలో అజాద్ కాశ్మీర్ ప్రత్యేక దేశంగా మార్పు

కరాచి వార్తాపత్రిక వెల్లడి

కరాచి, సెప్టెంబరు 3—అజాద్ కాశ్మీర్ అధ్యక్ష ఎన్నికలు జరిగిన అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం, అజాద్‌కాశ్మీర్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించి, దానితో దౌత్యసంబంధాలను నెలకొల్పుకొనునున్నదని "మార్నింగ్ న్యూస్ ఆఫ్ కరాచి" అనే పత్రిక ప్రకటించింది.

[illegible] కాశ్మీర్ ప్రజల న్యాయం [illegible] యాధికార [illegible] గుర్తిస్తూ [illegible] విదేశాలన్నీ కూడా ఆజాద్ కాశ్మీర్ ప్రత్యేక దేశంగా ఏర్పడిన అనంతరం దాన్ని గుర్తించి దానితో దౌత్యసంబంధాలు ఏర్పరచు కొంటాయని అనుకుంటున్నట్లు కూడా ఈ పత్రిక ప్రకటించింది.

అప్పుడు ఇతర దేశాలలో ప్రత్యక్ష సంబంధాలను [illegible] చేసుకోడానికై అజాద్ కాశ్మీర్ ప్రభుత్వం [illegible] [illegible] పాక్ అధికార [illegible] ద్వారా [illegible] ఈ వార్తాపత్రిక [illegible] చింది.

"[illegible] కాశ్మీర్ [illegible] [illegible] ప్రభుత్వానికి [illegible] అజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి [illegible] ఉంటుంది" అని కూడా ఈ పత్రిక ప్రచురించింది.

పారిశ్రామిక రంగంలో ఇతరులకు ప్రోత్సాహం

అమ్మకంపన్ను, విద్యుచ్ఛక్తిలో ప్రత్యేక మినహాయింపులు

హైదరాబాద్, సెప్టెంబరు 3—

మన రాష్ట్రంలో నూతనంగా స్థాపించనున్న పరిశ్రమలపై రాష్ట్రేతరులను హెచ్చుగా ప్రోత్సహించేందుకు అమ్మకం పన్ను విద్యుచ్ఛక్తి విషయంలో ప్రత్యేక మినహాయింపులు చేశారని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

రాష్ట్ర ప్రణాళికాశాఖ సలహాసంఘంలో అంతము సమావేశంలో ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. వీరిట్లా అన్నారు:— రాష్ట్రంలో వ్యాపారులు పారిశ్రామిక రంగాన ఏమి సరఫరా విషయంలో కూడా హెచ్చు [illegible] కూడా ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమాలన్నీ సక్రమంగా జరుగడానికి సభ్యులందరూ హెచ్చుగా సహకరించినందుకు కృతజ్ఞత తెలియచేస్తున్నాను. పారిశ్రామిక రంగంలో ప్రాంతీయ సమస్యలు ఎదురైనప్పుడు మీరు పార్లమెంటు సభ్యులందరూ హెచ్చుగా ఉత్సాహంతో సహకరించారు. ఇది కాకుండా రాష్ట్ర తృతీయ ప్రణాళికను రూపొందించడంలో కూడా మీ సభ్యులందరూ హెచ్చుగా సహకరించినందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను.

పారిశ్రామిక అభివృద్ధి పథకాల క్రింద ద్వితీయ ప్రణాళికలో రూ 175.7 కోట్లు మాత్రమే కేటాయించినా రూ 181.12 కోట్లవరకూ ఖర్చు చేయగలిగాము. ఈ విధంగా దేశంలో కొన్ని రాష్ట్రాలు మాత్రమే కేటాయింపు ఉండగా హెచ్చుగా ఖర్చు చేయగలిగాయి.

ద్వితీయ ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధికార వికేంద్రీకరణ విధానాలను [illegible] ఉన్నాము. [illegible] కొలువాటి [illegible] [illegible] ఉండా పని ప్రారంభించ గలము.

బా బూ జీ....



"కృష్ణ జన్మాష్టమి, జీతాలరోజూ కలసి రావడంతో, వీళ్ళందరికీ కడుపునొప్పులు పట్టుకొన్నాయి"

కీలకం మన చేతులలో లేదు

[illegible]

"నేను నా [illegible] జీవితంలో కొంత [illegible]

సైనిక శాఖామంత్రుల రాజీనామా సంభవమా?

[illegible]

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవ సరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదపుఔషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ—2.

ఆవడి వ్యవసాయ మంత్రిత్వశాఖ

No. 2 (34) 61-STI (P & D) A:

ఆవడి ఇండియా గవర్నమెంటు గిడ్డంగులలో ఉన్న దిగుమతి చేయబడ్డ షుమారు 3000 టన్నుల మైలో మద్రాసు, సదరన్ రీజియన్, రీజనల్ డైరెక్టరు (ఆహారం) వారిచే 15—9—61 ఉ. 10 గం. కు, మద్రాసు—7, నం. 2 డిమెలో రోడ్, చూలై యందు అసిస్టెంటు డైరెక్టరు (డిపో) ఆఫీసువద్ద వేలములో అమ్మబడును. మద్రాసు, సదరన్ రీజియన్ రీజనల్ డైరెక్టరు (ఆహారం) గారిచే సమంజసమని తలంచబడిన హెచ్చుపాట, వేలం నియమ నిబంధనలకు లోబడి అచటనే అంగీకరింపబడును. వేలం నియమ నిబంధనలు దరఖాస్తుమీద ఉచితముగా మద్రాసు—17, త్యాగరాయనగర్, నం. 5, వెంకటనారాయణనాయుడు రోడ్డు నందలి రీజనల్ డైరెక్టరు (ఆహారం) నుండి పొందవచ్చును.

DA: 540(19)|61.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

6-9-61 గడువుగల నం. 15 సిసి/1/61-62 టెండరునోటీసు పొడిగింపు

పెద్దవాగునుంచి లోడింగు, రవాణా వగైరా సహా ఏడమమైపు బ్యాచింగు ప్లాంట్సువద్ద 12,500 యూనిట్ల యిసుక సప్లయిచేయడానికి, టెండర్లు తీసుకొను గడువు తేదీ 6—9—61 నుంచి యిందు మూలముగా 15—9—61 వరకు పొడిగింపబడింది.

సూపరింటెండింగ్ ఇంజనీర్,

కన్‌స్ట్రక్షన్ సర్కిల్, నం. 1 ఎన్.ఎస్. డాం.

BOILER TUBES

బాయిలర్ ట్యూబులు

స్టీల్ ఫ్లాంజెస్ సి.ఐ. అండ్ ఎం. ఎస్. పైపులు

M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3.
Phone: 39183.

పగంధరకంటె తక్కువకే

15 రోజుల వరకే

వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్విస నిర్మాణం. 10 సంవత్సరములకు గ్యారంటీ. సైజు $10\frac{1}{2}$"



జ్యూయెల్ క్రోమ్ రు. ~~30~~ 38.
15 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~90~~ 48.
17 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~100~~ 58.
21 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~120~~ 68.

వైవుదహరించిన ఏ వాచీకైనా రోల్డుగోల్డు కేసు నిమిత్తం రు. 5/- అదనం, తపాలా ఖర్చులు రు. 2/- ఏజెంట్లు కావలెను. కేటలాగ్ కోసం వ్రాయండి.

ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY-1

15 రోజులవరకు మాత్రమే

33% తగ్గింపు

కాశ్మీరు శాలువ



సైజు 100" × 50"

మెత్తగాను, అందంగాను వుంటుంది

ధర రు. 10/- మాత్రం

(మామూలు ధర రు. 15)

రెండు శాలువలు రు. 18/— పోస్టేజి ఉచితము

SATISH & CO. (A.P.)
Jama Masjid, Delhi-6

సమితి దౌత్యవర్గాలకు ఉచిత మర్యాదలు

సమితి, సెప్టెంబరు 2—సమితి ఆసియా ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు తమ తమ దౌత్యోచిత మర్యాదలన్నీ అమెరికాలో తమకు సరిగ్గా జరిగేటట్లు హామీ ఉండేందుకు కావలసిన అవసరచర్యలు వెంటనే తీసుకోవలసిందని సమితి కార్యదర్శి డాగ్ హామర్షెల్డును నిన్న కోరారు.

తమ తమ ఆత్మగౌరవము, మర్యాదలు స్వేచ్ఛ, వర్ణవిద్వేషం వల్ల భంగపడకుండా, తాము సక్రమంగా తమ తమ వ్యవహారాలు జరుపుకునేందుకు వీలైన వాతావరణం తమకు ఏర్పాటు చెయ్యాలని వీరు కోరారు.

పాక్ ఆఫ్ఘన్ సంబంధాలు

క్రమంగా విచ్ఛిన్నానికి దారితీస్తున్న పరిణామాలు

కరాచీ, సెప్టెంబర్ 3:—

ఆఫ్ఘనిస్తాన్ సామ్రాజ్య విస్తరణ కాంక్షతో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నదని ఆరోపిస్తూ పాకిస్తాన్ వెలువరించిన శ్వేతపత్రం మూలంగా పాకిస్తాన్ — ఆఫ్ఘనిస్తాన్‌ల సంబంధాలు విచ్ఛిన్న దశకు మరింత సన్నిహిత మయ్యాయి.

పాకిస్తాన్‌లోని ఆఫ్ఘనిస్థాన్ రాజకీయ, వాణిజ్య సంబంధాల కార్యాలయాలను మూసి వేయడమేగనుక జరిగితే తాము పాకిస్తాన్‌తో గల రాయబార సంబంధాలకు పూర్తిగా తిలోదకాలర్పిస్తామని ఆగస్టు 30న ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను హెచ్చరించింది. దానికి పాకిస్తాన్ యిచ్చే సమాధానం ప్రస్తుతం వెలువడిన శ్వేతపత్రాన్ని పోలి ఉంటుందని ఇక్కడి పరిశీలకులలో చాలామంది భావిస్తున్నారు.

ఆఫ్ఘనిస్తాన్ చేసిన హెచ్చరికను పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న సాయంత్రం వరకూ పరిశీలిస్తూనే ఉండింది. ఏలాటి జవాబు పంపలేదు.

పాకిస్తాన్ యిచ్చే సమాధానం వల్ల పరిస్థితులు మారని పక్షంలో, సెప్టెంబరు 6న తాము పెట్టిన వారం రోజుల గడువు పూర్తి అయిన వెంటనే పాకిస్తాన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని తాము మూసివేయనున్నామని కరాచీలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయోద్యోగి ఒకరు తెలియజేశారు.

ఈ విషయంలో ఆఫ్ఘనిస్తాన్—పాకిస్తాన్ సంబంధాలను మళ్లీ మామూలు దశకు తీసుక రావడానికై అమెరికా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయనీ, పాకిస్తాన్ తన వైఖరిని మార్చుకో లేదనీ తెలుస్తోంది.

పాకిస్తాన్‌లోని ఆఫ్ఘనిస్తాన్ రాజకీయ వాణిజ్య సంబంధాల కార్యాలయాలను మూసి వేయడానికై తాను జారీచేసిన ఉత్తరువు తొందరపడి చేసినది కాదని, తగు కారణాలు ఉండడం వల్లనే తాము అలా ఆజ్ఞాపించామని పాకిస్తాన్ ఉద్యోగులు అమెరికా రాయబారి శ్రీ విలియం రౌంట్రీకి తెలియ జేశారు. ఆఫ్ఘనిస్తాన్‌తో రాజకీయ సంబంధాలను తెగతెంపులు చేసుకోవడం తమకు ఇష్టం లేదని చెబుతూ, ఆఫ్ఘనిస్తాన్ రాజకీయ, వాణిజ్య సంబంధాల కార్యాలయాల మూసివేతకై తాము జారీచేసిన ఉత్తరువును రద్దుచేసుకొన బోవడం లేదని కూడా తెలియజేశారు.

కాబూల్ ప్రభుత్వం కమ్యూనిస్టు దేశాల కూటమికి మరీ సన్నిహితంగా వెళ్లి, క్రమేణా రాకపోకలు, వాణిజ్య విషయాలలో కూడా రష్యాపై ఆధారపడవలసిన పరిస్థితికి దిగజారకుండా చూడడానికే అమెరికా ఈ విషయంలో జోక్యం కలిగించుకొన్నదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

అయినా పాకిస్తాన్ తన జవాబులో పాక్—ఆఫ్ఘన్ సంబంధాల సముద్ధరణకు కొంత అవకాశం ఉండేటట్లు చూస్తుందనీ, దీనివల్ల వీటి సంబంధాలు వెంటనే కాకపోయినా మరీ ఆలస్యం కాకుండానే బాగుపడగలవనీ ఇక్కడున్న పాశ్చాత్య దౌత్యవర్గాలవారు కొందరు భావిస్తున్నారు.

ఆఫ్ఘనిస్తాన్ విషయమై వెలువరించిన శ్వేతపత్రంలో పాకిస్తాన్ ప్రభుత్వం, తన పట్ల ఆఫ్ఘనిస్తాన్ "విరోధ, దురాక్రమణ" విధానాలను అనుసరిస్తున్నదని ఆరోపించింది.

దీనికి కారణం ఆఫ్ఘనిస్తాన్‌కున్న "సామ్రాజ్యవిస్తరణ కాంక్ష" తప్ప ఇతరం కాదని కూడా తెలిపింది.

ఆఫ్ఘన్ ప్రభుత్వం తమదేశంలోని పఠాన్ల విషయాన్ని ఆలోచించకుండా, పాకిస్తాన్‌లోని పఠాన్లు కష్టపడుతున్నారనీ, అందువల్ల పాకిస్తాన్‌లోని పఠాన్ల ప్రాంతంలో ప్రజావాక్య సేకరణ జరపాలని వాదించడం పాకిస్తాన్‌పై దురాక్రమణ జరపాలన్న ఉద్దేశంతో చేస్తున్నదే నని ఆ శ్వేతపత్రంలో తెలియజేశారు.

పఖ్తూన్ల స్వతంత్ర రాష్ట్ర వాంఛ

దౌర్జన్యాలతో సహించదని ఢిల్లీ సభలో ప్రసంగం

ఢిల్లీ, సెప్టెంబర్ 1—భారతదేశంలోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ మొహమ్మద్ ఓమర్ నేడిక్కడ "పఖ్తూనిస్తాన్ దినోత్సవం" సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ, పఖ్తూనిస్తాన్ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఎవ్వరూ పఖ్తూనిస్తాన్‌లో వుండడానికి చట్టరీత్యా గాని, నైతికంగా గాని అధికారం లేదన్నాడు. ఈ సమావేశాన్ని పఖ్తూన్ జిర్గా—ఇ—హింద్ ఏర్పాటు చేసింది.

పఖ్తూనిస్తాన్, అంగోలా, అల్జీరియాలలో ఇటీవల జరిపిన దౌర్జన్యాలవల్ల ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను అణచివెయ్యగలమని సామ్రాజ్యవాదులు అనుకోడం పొరపాటని ఆయన అన్నాడు.

పఖ్తూనిస్తాన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆఫ్ఘనిస్తాన్ ఎప్పుడూ కోరుతున్నదని అన్నాడు.

భారతదేశంలో పఖ్తూన్ నాయకుడు ఖాన్ హాజీ కాబ్లీ ప్రసంగిస్తూ, పాకిస్తాన్ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌పైన పఖ్తూనిస్తాన్‌ను సమర్థించే ఇతర నాయకులపైన జరిపిన అన్యాయాలను వివరించాడు. కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారమని గోల పెడుతున్న పాకిస్తాన్ పఖ్తూన్ ప్రజలకు కూడా ఇలాటి అవకాశం ఇస్తుందా?—అని ఆయన ప్రశ్నించాడు.

విజయవాడ, సెప్టెంబరు 2—విజయవాడ పోస్టాఫీసులలో ఫేస్‌లాండ్ కవర్లు దొరకడంలేదు. దానివల్ల, గత నాలుగు రోజులుగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

ప్రపంచ యుద్ధం సర్వనాశకరం

బెర్లిన్ పత్రాల సంపుటి పీఠికలో కృశ్చేవ్ సూచన

మాస్కో, సెప్టెంబర్ 2—నూతన ప్రపంచ యుద్ధం చరిత్రలోని ఇతర ప్రపంచ యుద్ధాలన్నింటికన్నా కన్నా హెచ్చు నష్టాలను కలిగిస్తుందని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ బెర్లిన్ కల్లోలాన్ని గురించిన పత్రాల సంపుటానికి వ్రాసిన ఉపోద్ఘాతంలో తెలిపాడు. ఈ పత్రాల సంపుటాన్ని అమెరికాలో ప్రచురించారు.

పాశ్చాత్యరాజ్యాలు బెర్లిన్ వివాదాన్ని అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని మరింత ఉద్రేకపరచి, సోవియట్ యూనియన్‌పై యుద్ధం తలపెట్టడానికి పీఠికను సిద్ధపరచ దలచాయని ఆయన ఈ ఉపోద్ఘాతంలో ఆరోపించాడు. ఆయన యింకా యిలా అన్నాడు:

"పాశ్చాత్య దేశాలు ఉభయ జర్మనీలతోను శాంతి ఒడంబడిక చేసుకోదలచకపోతే, సోవియట్ యూనియన్ విధిలేక తూర్పు జర్మనీతో శాంతి ఒడంబడిక చేసుకోవలసి వస్తుంది. ఈ ఒడంబడికను ఇకమీద కూడా వాయిదా వేయడం ప్రతీకార భావాన్ని ప్రోత్సహించడమే అవుతుంది. ఇది కేవలం వెర్రితనం. దీనివల్ల దుష్ఫలితం ప్రపంచ యుద్ధమే.

"పశ్చిమ బెర్లిన్ శాంతి ఒడంబడికలో సంతకం చేయాలని రష్యా బెదరించడంలేదు. తద్విరుద్ధంగా పశ్చిమ బెర్లిన్ స్వేచ్ఛా నగర ప్రతిపత్తికి ఈ ఒడంబడిక భంగకరం కాదని కూడా అంటున్నాము.

"జర్మనీ సమస్యా పరిష్కారం, ఈ కాలానికి ప్రధాన సమస్య అయిన సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యా పరిష్కారానికి దారులు తీస్తుంది."

స్టాలిన్‌గ్రేడ్‌కు కృశ్చేవ్ పయనం

శ్రీ కృశ్చేవ్ స్టాలిన్‌గ్రేడ్‌లో ఒక పెద్ద హైడ్రో ఎలెక్ట్రికల్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి నేడు మధ్యాహ్నం మాస్కో నుంచి బయలుదేరాడు. అక్కడ ఆయన ప్రసంగించ వచ్చునని కూడా నేటిరాత్రి మాస్కో రేడియో తెలిపింది.

కృశ్చేవ్ నేడు కొన్ని గంటలు మాత్రమే మాస్కోలో వున్నాడు. ఆయన నల్ల సముద్ర తీరంలోని సోచి విశ్రాంతి భవనంలో రెండు వారాల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత నేడు ఉదయం మాస్కోకు తిరిగి వచ్చాడు.

స్టాలిన్‌గ్రాడ్‌కు ఆయన వెంట సోవియట్ అధ్యక్షమండల సభ్యులు, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సభ్యులు పలువురు వెళ్లారు.

స్టాలిన్‌గ్రేడ్‌లో కొత్త హైడ్రో ఎలెక్ట్రికల్ స్టేషన్ నిర్మాణం ఇప్పుడే పూర్తయింది. ఇది సోవియట్ యూనియన్ లోని పెద్ద జల విద్యుత్కేంద్రాలలో ఒక్కటి.

పాశ్చాత్య రాజ్యాలకు రష్యా ఆక్షేపణ

విమానయానం హక్కులను దుర్వినియోగం చేస్తున్నారని

మాస్కో, సెప్టెంబర్ 2—పాశ్చాత్య మిత్ర రాజ్యాలు బెర్లిన్ ప్రవేశానికి తమకున్న ఆకాశయానం హక్కులను దుర్వినియోగ పరుస్తున్నాయని ఆరోపిస్తూ, సోవియట్ యూనియన్ నేడు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలకు మూడు తాజా లేఖలు పంపింది.

ఈ లేఖలను రష్యా విదేశాంగ శాఖ వార్తావాహులు ఈ మూడు రాజ్యాల రాయబారుల కార్యాలయాలకు అందజేశారు.

బెర్లిన్ ప్రవేశానికి గల ఆకాశ మార్గంలో జోక్యం కలిగించుకుంటే, దురాక్రమణగా పరిగణించబడుతుందని వారం క్రితం యీ మూడు రాజ్యాలూ పంపిన లేఖలకు ఇవి సమాధానమట. ఈ లేఖల వివరాలు తెలీవు. కాని, త్వరలో ప్రకటిస్తారట.

పది రోజుల క్రితం సోవియట్ రష్యా బెర్లిన్ ప్రవేశానికి ఆకాశ మార్గాలు వినియోగించుకోవడంలో పాశ్చాత్య రాజ్యాలకు గల హక్కులను సవాలు చేసింది. పశ్చిమ బెర్లిన్‌లో ఉద్రేకాలు రెచ్చగొట్టడానికి పశ్చిమ జర్మనీ గూఢచారులను దుండగులను రాజకీయ నాయకులను విమానాలలో చేరవేస్తున్నారని కూడా సోవియట్ ఆక్షేపించింది.

తూర్పు జర్మనీతో పోరు నూరుకోట్లతో పోరు

వాల్టర్ ఉల్‌బ్రిష్ ప్రసంగం

బెర్లిన్, సెప్టెంబర్ 2—తూర్పు జర్మనీ ప్రభుత్వాధినేత, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి హెర్ వాల్టర్ ఉల్‌బ్రిష్ నేడిక్కడ రోదసీ యాత్రికుడు మేజర్ తితోవ్ గౌరవార్థం జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తూర్పు జర్మనీపై దండయాత్రకు పూనుకునేవారు 100 కోట్ల సోవియట్ జల సంపూర్ణ బలాన్ని ఎదిరించవలసివుంటుందన్నాడు.

జైప్రకాశ్ మధ్యవర్తిత్వం

(1 వ పేజీ తరువాయి)

తను విద్యాంసుడి ధోరణిలో సమాధానం చెప్పినట్లు వివరించారు.

సిక్కుల పట్ల విచక్షణ సమస్యను సమితికి నివేదించాలనే తన సూచన స్వతంత్ర సిక్కు రాష్ట్ర నిర్మాణం కోర్కెకు నాంది అనే ఆరోపణను తారాసింగ్ ఖండిస్తూ అలాంటి రాష్ట్ర నిర్మాణం ప్రశ్నలేదని స్పష్టీకరించారు.

సమితికి నివేదించడం అంటే భారత పార్లమెంటును నిర్లక్ష్యం చేయడం కాదా అని ప్రశ్నించగా మాస్టర్ తారాసింగ్ సమాధానమిస్తూ పార్లమెంటు సమున్నత అధికారాన్ని తను ఆక్షేపించడం లేదని, కాని ఆ సభ నెహ్రూగుప్పిట్లో ఉన్నదనిడమే తన ఫిర్యాదు అని వివరించారు. సిక్కుల దేశభక్తిని గూర్చి ఆక్షేపించడానికి వెళ్లేదు, అసలు దేశ రక్షణ బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం సిక్కులకు అప్పగించాలని కోరుతాను. మాతృదేశ సరిహద్దుల రక్షణకు సిక్కులు సర్వదా సిద్ధంగా ఉండగలరు—అని కూడా చెప్పారు.

మధ్యవర్తిత్వానికి సంబంధించిన మాస్టర్ తారాసింగ్ సూచనకు, సిక్కుల పట్ల విచక్షణ చూపుతున్నారనే ఆరోపణలపై విచారణకు ఉన్నతాధికార సంఘం నియమిస్తామని శ్రీ నెహ్రూ లోగడ చేసిన సూచనకు మధ్య తేడా ఏమిటని అకాలీదళ్ ప్రతినిధి ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ సూచించిన సంఘం విచక్షణకు సంబంధించిన సాధారణ ఆరోపణలను గూర్చి విచారణకు ఉద్దేశించినదని అకాలీలు విస్పష్టమైన పంజాబీసుబా ప్రశ్నపై మధ్యవర్తిత్వం కోరుతున్నారని వివరించారు.

జైప్రకాశ్ అంగీకరించ వచ్చునని సూచన

ఢిల్లీ, సెప్టెంబర్ 3—అమెరికాలోని భారతీయ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ జె. జె. సింగ్ నిన్న ఢిల్లీలో ఒక ప్రకటనచేస్తూ పంజాబీ సుబా ప్రశ్నపై మధ్యవర్తిత్వ సూచనకు ప్రభుత్వం అంగీకరించేయెడల మధ్యవర్తి పాత్ర నిర్వహణకు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ అంగీకరించవచ్చునని భావిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ సింగ్ పంజాబ్ వ్యవహారాలలో ఇటీవల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. శ్రీ జైప్రకాశ్ వెంబడి గత శుక్రవారం అమృతసర్‌కు పోయి వచ్చారు.

కమ్యూనిస్టుల అరెస్టు

చండీఘుడ్, సెప్టెంబర్ 3—శాంతికి భంగం కలుగుతుందనే అనుమానం క్రింద గత 5 రోజుల్లో పంజాబ్ వివిధ ప్రాంతాలలో పోలీసులు 40 మంది కమ్యూనిస్టులను నిర్బంధించారు. ఇంతవరకు 372 మంది అకాలీలను అరెస్టుచేసినారు. అంతేగాక అవాంఛనీయ ప్రవర్తన కలిగిన వారనే కారణంతో దాదాపు మరో 90 మందిని కూడా పోలీసులు లోగడ అరెస్టు చేశారు. జలంధర్ హెషియా పూర్‌లలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలను పోలీసులు సోదాచేశారు. నిన్న జలంధర్‌లో 5 గురు కమ్యూనిస్టులను ఒక అకాలీ కార్యకర్తను మరో 6 గురు చెడుప్రవర్తకులను అరెస్టు చేశారు.

ఢిల్లీ, సెప్టెంబర్ 3—తన రాజీనామాను గూర్చిన పత్రికా వార్తలపై పంజాబ్ వ్యవసాయ మంత్రి గినియా కర్తార్‌సింగ్ నిన్న ఒక ప్రకటన జారీచేస్తూ పంజాబీసుబా ప్రశ్నపై ప్రధాని తీసుకున్న వైఖరిని తను హృదయపూర్వకంగా బలపరచడంవల్ల పంజాబ్ మంత్రివర్గం నుండి రాజీనామా పెట్టే అవకాశం లేదని స్పష్టీకరించారు.

అమృతసర్ కాంగ్రెస్ కార్యవర్గం విమర్శ

అమృతసర్, సెప్టెంబర్ 3—పంజాబీసుబా సమస్యను సమితికి నివేదించాలని విదేశీ విలేఖరులు చేసిన సూచనను మాస్టర్ తారాసింగ్ బలపరిచారనే వార్త విపరీతమైనదనీ, మధ్యవర్తిత్వం కోసం తారాసింగ్ యిద్దరు ఆంగ్లేయులపేర్లు సూచించడం విమర్శనీయమని అమృతసర్ నగర కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నది. 4 గంటలసేపు పంజాబ్‌లో ప్రస్తుత పరిస్థితిని గూర్చి చర్చించిన మీదట జారీచేసిన పై ప్రకటనలో తారాసింగ్ సూచనలు హాస్యాస్పదమైనవని ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి భంగకరమైనవని పేర్కొన్నారు. తారాసింగ్‌లో బ్రిటన్‌పట్ల అనుకూల ధోరణులు కలవని ఆరోపిస్తూ వాటిమూలంగా ఒక రోజున భారత దేశ వ్యవహారాలను బ్రిటన్ నిర్వహించాలని ఆయన కోరవచ్చునని కూడా ఆరోపించారు.

వైద్య ప్రకటనలు

నిరాహారదీక్ష 20—వ రోజున నేడు మాస్టర్ తారాసింగ్ చాల ఎక్కువగా నీరసించిపోయినట్లు నిన్న రాత్రి రెండున్నర గంటలు మాత్రమే నిద్రపోయారని వైద్య ప్రకటనలో తెలియజేశారు.

సూర్యాదేవ్ నిన్న మళ్లీ ఒక పౌను బరువు కోల్పోయారు. రక్తపుపోటు హఠాత్తుగా తగ్గినందువల్ల ఆయన పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఏర్పడినట్లు వైద్యులు ప్రకటించారు. నాలిక తడి ఆరిపోయింది. గుండె చాల నీరసంగా కొట్టుకుంటున్నది. నిస్సత్తువ పెరిగిపోయిందని వివరించారు.

వేతనంతో కరువుభత్యం కలయిక

మంత్రికి ఉపాధ్యాయులు ఎన్. జి. ఓ. లు ఇంజనీర్ల వినతి

హైదరాబాదు, సెప్టెంబరు 2:—

వేతనంతో కరువుభత్యాన్ని ఏకం చేసే విషయమై రాష్ట్రీ ఉపాధ్యాయ సంఘం, హైదరాబాదు నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం, హైదరాబాదు ఇంజనీర్ల సంఘాల ప్రతినిధులు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి వద్దకు రాయబారం వెళ్ళి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

వినతిపత్ర సారాంశం: పాత హైదరాబాదు ప్రభుత్వంలోని పెక్కుమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, హైదరాబాదు వేతనాలు పొందుతున్న కొందరు ఆంధ్ర ఉద్యోగులకు వేతనాల పునర్వ్యవస్థీకరణ సదుపాయాన్ని కలిగించలేదు.

కరువుభత్యాన్ని జీతంతో కలిపేటపుడు ఈ సూచనలను అనుసరించాలి:—ఉద్యోగులు ప్రస్తుతం తీసుకొంటున్న వేతనాలు, కరువుభత్యంతో సంబంధం లేకుండా వేతనాల సంఘం సిఫారసు చేసిన పద్ధతిని కరువు భత్యాన్నంతనూ వేతనాలతో కలిపివేయాలి. అదనంగా రూ. 20 కరువుభత్యం మంజూరు చేయాలి. కరువుభత్యం వేతనంతో కలిపినవుడు వేతనం పునర్వ్యవస్థీకరించిన వేతన గరిష్ఠ పరిమితిని దాటినపుడు భవితవ్యంలో ఇంక్రిమెంట్లు ఆపివేయరాదు. కేంద్ర కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకూ, క్రింది కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకూ వేతనాలలో తేడా ఉండరాదు. వేతనాల పునర్వ్యవస్థీకరణవల్ల ఎదురయ్యే చిక్కులను కరువుభత్యం కలిపిన తరువాత కొత్త వేతనాల నిర్ణయానికి ముందే పరిష్కరించాలి.

శ్రీయుతులు పి. రామయ్య, సురేంద్రనాథ్ ప్రభృతులతోకూడిన ఈ రాయబారవర్గం వ్యవసాయ మంత్రి, ఎక్సైజుమంత్రి, స్థానిక సంస్థల మంత్రినికూడా కలుసుకొన్నారు.

నడవలూరులో ప్రసూతి వైద్యశాలకు శంకుస్థాపన

[illegible]గిరి, సెప్టెంబరు 2—ప్రణాళికలశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి సెప్టెంబరు 5 సాయంత్రం 4 గంటలకు పుత్తూరు పంచాయతీ సమితిలోని నడవలూరు గ్రామంలో ప్రసూతి వైద్యశాల భవనానికి శంకుస్థాపన చేస్తారు. (మ. వి.)

బాలమురళీకృష్ణకు నెల్లూరులో సన్మానం

నెల్లూరు, సెప్టెంబరు 1— విజయవాడ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు కస్తూరిదేవీ పారిశ్రామిక పాఠశాల సంస్థాపకురాలు శ్రీమతి పొణకా కనకమ్మనూతన వస్త్రాలు ఇచ్చి సన్మానించారు.

శ్రీ బాలమురళీకృష్ణను పురపాలక కమీషనరు శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి పరిచయం చేశారు. 'మందాకిని' సంపాదకుడు శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ, శ్రీ బాలమురళీకృష్ణ తెలుగు సంగీతంలోనేకాక కర్ణాటక సంగీతంలోకూడా గణనీయమైన ప్రతిభను సంపాదించి ఆచార్య సాంబమూర్తి ప్రశంసల నందుకోగలిగారని అన్నారు. "సంగీత కళానిధి" బిరుదు పొందదానికి అర్హులని వారు అన్నారు.

తరువాత శ్రీ బాలమురళీకృష్ణ సంగీత కచేరీ చేశారు.

కరుంబూరు పాఠశాల

కరుంబూరు, సెప్టెంబర్ 1—అంబూరు ప్రక్కనగల కరుంబూరు గ్రామంలో హిందూ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం అధ్యక్షత క్రింద పాఠశాల విద్యార్థులు కూడి శ్రీ ఎం. ఆనందన్‌ను పాఠశాల బాలుర నాయకుడుగాను, పి. కె. పాండురంగంను ఉప నాయకుడుగాను, కుమారి వి. కె. గుణాబాయిని పాఠశాల నిర్వాహక నాయకురాలుగాను, శ్రీ ఉమాపతిని ఉప నాయకుడుగాను, శ్రీ టి. జయరాములును తమిళ బాలుర సంఘ కార్యదర్శిగాను, శ్రీ ఎస్. కనకరాజును ఉపకార్యదర్శిగాను, శ్రీ ఆర్. కోదండరాములును బాలుర సంఘ కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయులు బాలుర కార్యక్రమాలను గురించి ఉపన్యసించారు. శ్రీ దశనాథన్ వందనలు సమర్పించారు.

కార్మికుని దుర్మరణం

కాకినాడ, సెప్టెంబరు 2—ఒక మోటార్ రవాణా సంస్థ కార్మికుడు శ్రీ కె. సాంబశివరావు 24 వ విద్యుదాఘాతంవల్ల మరణించాడని తెలుస్తున్నది. ఆ సంస్థ ఆరోజు సెలవు ప్రకటించారు. ఊరేగింపు జరిపారు. కాకినాడ, జగన్నాయక్‌పూర్‌లోని దాదాపు అన్ని వర్కుషాపులు మూసివేశారు.

యుద్ధ నివారణ కీలకం

(1 వ పేజీ తరువాయి)

మనం సంప్రదింపులు జరగాలనే చెప్పాలి. అగ్రరాజ్యాలకు పరస్పరంగల భయాన్ని పోగొట్టాలి."

బెర్లిన్ సమస్య

"జర్మనీ బెర్లిన్ సమస్యలపైన ఎట్లా పరిష్కారం కుదుర్చుకోవాలో మనం నిర్ణయించలేము. తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ [illegible] ఏర్పడి ఉన్నాయి. ఈ సత్యాన్ని సుర్తించాలి. లేకుంటే తప్పుడు నిర్ణయాలు ఉత్పన్న మవుతాయి. తూర్పు జర్మనీలో ఉన్న బెర్లిన్‌లో ఒక అంతర్జాతీయ విభజన రేఖ నెలకొని ఉండడం పెద్ద చిక్కు సమస్య అయింది. పశ్చిమ బెర్లిన్ ప్రాంతం పశ్చిమ జర్మనీతో సాన్నిహిత్యం కలది. పాశ్చాత్యులు, రష్యా ప్రధాని గూడా పశ్చిమ బెర్లిన్‌కు పాశ్చాత్య రాజ్యాలకు మార్గం ఉంటుందని హామీ యిచ్చారు. ఇదే సాగితే తక్షణయుద్ధం సంభవించే అవకాశం లేదు—ఉద్రేకాలు తగ్గుతాయి. ఇతర వ్యవహారాలపైన సంప్రతింపులు జరుపుకోనూ వచ్చు. ఇటువంటి సంప్రతింపుల కోసం, ఈ మహాసభ తన శక్తిని కేంద్రీకరించవచ్చు."

సమితి చర్చించాలి

"సమితి ఈ విషయమై త్వరగా చర్చించాలని నా అ కాంక్ష. అదృష్టవశాత్తు సమితి త్వరలోనే సమావేశం కానున్నది. యుద్ధం—శాంతి—ని గురించి సమితిచర్చించడం ప్రధానమైన విషయం. మనం ఎవ్వరికీ ఆదేశాలు పంపలేము. మనకు పెద్ద సైనిక శక్తి లేదు. కాని [illegible] మాటకు విలువ ఉన్నది. అయినా మనం మన విలువను హెచ్చుగా పరిగణించుకోరాదు. మన ఉత్తరువులు అన్నిచోట్లా అమలు కావు. అందువలన సదాలోచనకు మార్గం చూపించగలగాలి. రష్యా అణ్వస్త్ర పరీక్షలు పునః ప్రారంభించడంలో యుద్ధ అవకాశాలు సన్నిహితమైనాయి. దీనికి [illegible] నిక మైన కారణాలుగాని, మరే కారణాలు [illegible] న్నప్పటికీ, ఇది నివారించదగిన విషయం. ఈ ప్రమాదం దృష్ట్యా సంప్రదింపులు తిరిగి సాగడం అత్యవసరం. ఎవరు ముందుగా దీనికి పూనుకుంటారో వారు అభినందనీయులు.

ఎవరిని నిందించి ప్రయోజనంలేదు

"అగ్రరాజ్య నాయకులు సంప్రదింపులకు ఉపక్రమించడమే ముఖ్యం. ఏ పక్షాన్నీ నిందించి ప్రయోజనంలేదు. వారు శా[illegible]నికి రావడానికి మనం ప్రేరేపించాలి. వారిని అగ్రహావేశులను చేసి శాంతి మార్గానికి రావడం కష్టతరం చేయరాదు. అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించడం వలన, నిరాయుధీకరణ సాధన చేతికి అందనిదై పోతున్నది. అందువలన ఏవేవో వివాదాలలోపడి మనం అసలు సమస్య అయిన 'యుద్ధం—శాంతి' ని మరుగు చేయరాదు. తటస్థ రాజ్యాల విజ్ఞతను, శక్తినీ మర్యాదగా ప్రయోగించుకుందాము."

కేంద్ర మద్య నిషేధ సంఘం

ఢిల్లీ, సెప్టెంబర్ 2—కేంద్ర మద్యనిషేధ సంఘంలో, గుజరాత్ మద్యనిషేధ మండలి అధ్యక్షుడు శ్రీ జగత్‌రాం దవే సభ్యుడుగా నియమించారు.

వ్యవసాయోత్పత్తులపై ఆదుపులు

గ్రామ ప్రజల సంఘ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నిడుద్రోలు, సెప్టెంబరు 2—

వ్యవసాయోత్పత్తుల ప్రధానంగా ఆహారధాన్యాలపై అదుపులను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో జరిగిన గ్రామ ప్రజల సంఘం సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

తృతీయ ప్రణాళిక ఉద్దేశించిన ప్రకారం తిరిగి అదుపులు ప్రవేశపట్టే పక్షంలో సంపు ఆర్థిక వ్యవస్థ బలహీనపడగలదనీ, అవినీతి అసమర్థత పెరుగగలదనీ, కొనుగోలుదారుల జీవనవ్యయం పెరుగగలదనీ, ఉత్పత్తిదారులకు దెబ్బ తగులగలదనీ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

చక్కెరపై అదుపు తొలగించి, చెరుకు పంటదార్లకు, కొనుగోలుదార్లకు సహాయపడాలనీ, ధరలు పడిపోకుండా చూస్తామని హామీ యిచ్చే పక్షంలో చక్కెర ఎగుమతి విధానాన్ని బలపరుస్తామనీ సంఘం ప్రభుత్వానికి సూచించింది.

ప్రణాళికలవల్ల ఆర్థిక వ్యవస్థ ఎలా దెబ్బతింటున్నదీ పేర్కొంటూ, గాంధేయ పంథాలలో ప్రణాళికంను రూపొందించడానికి పూనుకోవాలని కోరారు.

కార్యవర్గాన్ని నియమించుకోడానికి అధ్యక్షుడు శ్రీ రంగాకు అధికారం యిచ్చారు.

అయ్యలునాయుడు చెరువులో మానభంగం

ముద్దాయిలకు శిక్ష

కాళహస్తి, సెప్టెంబర్ 1—అయ్యలు నాయుడు చెరువులో మట్టిపని చేస్తున్న చంచమ్మ అనే యువతిని మానభంగం చేయడానికి ప్రయత్నించిన నేరానికి షేక్ మస్తాన్, గౌస్‌బేగ్ అనే బాబ్జాన్, షేక్ సత్తార్ అనే ముగ్గురికి ప్రథమ తరగతి మేజిస్ట్రేటు మూడు నెలలు కఠినఖైదు, రూ. 50 జరిమానా వంతున విధించారు.

ప్రభుత్వ అదవపు న్యాయవాది శ్రీ కృష్ణారెడ్డి పోలీసుల తరపున, శ్రీ సి. వి. రాఘవరెడ్డి ముద్దాయిల తరపున వాదించారు.

ఒరిస్సాకు ఆంధ్ర వైద్య బృందం

హైదరాబాదు, సెప్టెంబర్ 2—బాలల జబ్బులకు చికిత్సచేసే ఆసుపత్రిని కటక్‌లో స్థాపించే నిమిత్తం సహాయం చేయడానికి ఒరిస్సాకు ఒక వైద్య బృందాన్ని పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినది. ఉస్మానియా వైద్య కళాశాలలో ఆచార్యుడు డా. తిరుమలరావు ఈ బృందానికి నాయకత్వం వహిస్తారని తెలుస్తున్నది.

ఆషామాషీ

బుర్ర వట్టి బ్లాంకు షీటు

'తీరిక లేదు... బొత్తిగా తీరికలేదు. ఇరవై నాలుగు గంటలూ ఏమూలకీ చాలడం లేదు... రేం చెయ్యాలో ఏమిటో, తోచడంలే దసలు—'

— ఇండియా ప్రధాని నెహ్రూజీ నుంచి ఇవే మాటలు ... ఇన్‌కంటాక్సు ఆఫీసులో అక్టింగ్ గుమాస్తానోటమంచి ఇవేమాటలు. ఇంతదాకా ఎందుకు అసలు పనివున్నా, లేకపోయినా ఎవడికీ తీరుబడి వుండటంలే దీరోజుల్లో... పని లేకపోతే బుర్ర వట్టి బ్లాంక్ షీటు క్రింద మారిపోయి ... ఏమీ తోచక తిరుగుతూ వుంటాడు. బుర్రలో ఏవో కిచకిచలు వినిపించి, చికాకు పడుతూ వుంటాడు.

'ఏమిటి బ్రదర్ ఆలోచిస్తున్నావు' అంటే... 'అదే నేమా ఆలోచిస్తున్నా...ఇంతకు ముందు దాకా ఒక విషయాన్ని గురించి ఆలోచించాను ... ఇప్పుడా ఆలోచించిన విషయమేమిటా ? అని ఆలోచిస్తున్నాను... వూరికే భావాలు దొర్లుకొస్తున్నాయి బ్రదర్. బొత్తిగా ఈమధ్య బుర్ర "బే ఆఫ్ బిస్కే" అయిపోయింది' అంటాడు.

"ఎందుకొచ్చిన ఆలోచనలు బ్రదర్ ... ఏదైనా పనివుంటే ఆలోచించు... లేకపోతే మానెయ్యి...అనవసరంగా మెదడుఅరిగిపోతుంది... లక్కులాగా అరిగిపోతుంది'' అని సలహా ఇస్తే...

ఇదేమన్నా హార్మోనియమా బ్రదర్!

'ఇదేమన్నా హార్మోనియమా బ్రదర్? ... అక్కరలేనప్పుడు మూడేసి ఓ ప్రక్కనపెట్టడానికి! ఇరవై నాల్గు వవర్ల బలంతో, గంటకు 300 మైళ్ల వేగంతో, ధగధగమెరిసే మెరుపుల్తో, ఉరుముల్తో సృష్టించాడు బ్రహ్మదేవుడు... అలాటిదాన్ని ఆపాలంటే మళ్లీ ఆయనే ఆపాలి... నావేత కాదు' అంటాడు.

ఇలా ప్రతివ్యక్తీ తరుముతున్నట్లు పరుగెడుతున్నారేగాని, తమకు అవసరమైన పనులు చూచుకొని వూరుకోరు. అందువల్ల, వారికి ఇరవైనాలుగు గంటలు చాలడంలేదు. 'పాపి ఆయువు తక్కువచేసి —రోజు కింకో పదిగంటలు పెంచితే బాగుండును' అన్నాడొకాయన. ఆయన చేస్తున్నపని ఏమిటయ్యా అంటే — క్లబ్బుల్లో పిట్టపేక ఆడటం.

అలా రాత్రింబవళ్లు ఆడేవాళ్లకు ఆయువు తగ్గడమనేది దానంతట అదే జరిగేపనే నను కోండి. పోతే ఇంకో పదిగంట లెక్కువ ఎలా అవుతాయా? అనేదే ప్రశ్న. అలాటివాళ్ళు రాత్రంతా మేలుకొని మర్నాడు మధ్యాహ్నం పన్నెండు గంటలకు లేచి ముఖం కడుగుతూ వుంటారు. కనుక ఆరోజు నో, ఆరుగంటలు పెరిగినట్లే! ... రోజు విడిచి రోజు అలాటి [illegible]గంటలరోజు అనుభవిస్తూ వుంటారు:

వాళ్లు...

ఉడిపిహోటల్ ఇడ్లీ ....

బ్రాహ్మణ హోటల్ ఉప్మా.

ఈమధ్య ఒకాయన్ని కలుసుకొంటే "కలుసుకొందా మనుకొంటాగాని, తీరిక వుండటంలేదు... బొత్తిగా వుండటంలేదు'' అన్నాడు. 'ఎందువల్ల?' అంటే —నా ప్రోగ్రాం చెపుతా వినండి:

"ఎనిమిది గంటలకు నిద్ర లేస్తాను ... స్నానపానాదులు అయ్యేసరికి తొమ్మిది దాటుతుంది — అప్పుడు బయలుదేరి వూరికి మరోప్రక్కనవున్న ఉడిపి హోటల్‌కి పోవాలి... అక్కడ ఇడ్లీతినాలి.. మరోప్రక్కన వున్న బ్రాహ్మణ హోటల్‌కి పోవాలి — అక్కడ ఉప్మా తినాలి... మరోచోట మలబార్ హోటల్లో టీ త్రాగాలి... —

అప్పటికి పదకొండు అవుతుంది. "అప్పుడు సిగ్నాకిల్లీ కట్టించి సిగరెట్లు కొని కాసేపలా పార్కులోకి వెడతాను ... శీతలచ్ఛాయల్లో సిమెంటు బెంచిమీద వ్రాలతాను. ఎక్కడికి పోతుందో ప్రాణి ... రెండూ, రెండున్నర వరకు ఈజీవుడు మ్యునిసిపాలిటీ అధీనంలో వుంటాడు. అప్పుడు మెలకువ వస్తుంది.

"సరిగ్గా ఆవేళకు సింగ్ పకోడీల దుకాణం తెరుస్తాడు. బోణీ చెయ్యకపోతే కోప్పడతాడని వడివడిగా పరుగెత్తుతాను. అక్కడ మాట దక్కించుకొంటాను. 'సాలిడ్' తర్వాత 'లిక్విడ్' తప్పదు గనుక — మళ్లీ కాఫీ పోస్తాను. ఇంటికి వెళ్లి స్నానం చేస్తాను. ఊళ్లో ఆరు సినిమా హాలు లున్నాయి. మూడింటికన్నా హాజరు కావాలి. మొదటిషో తర్వాత రెండుమొతుకు లే హోటల్లో నన్నా కొరకాలి... లేకపోతే 'నిరశనవ్రతం' క్రిందికి వస్తుందని భయం.

ఇలా తిరిగి రెండు గంటలకి ఇల్లు చేరితే అప్పుడు బుద్ధిమారితే నిద్ర పోదామనిపిస్తుంది. లేదా ఏ డిటెక్టివో మన హస్తం నలంకరించి, మస్తిష్కాన్ని కదిలిస్తుంది. ఇంతలో 'కుక్కుటం' గొంతెత్తుతుంది. మనకుకు సుకుమీద అభిలాష పుడుతుంది' అని చెప్పాడు —

చెపితే వారికి కోపం ....

చెప్పకపోతే మీకోపం....

ఒకావిడ అంది—'మావారెక్కడా కనిపించడం లేదేం'అంటే—"వారికి మరినాలుగురోజులనుంచి బొత్తిగా తీరుబడే లేదు" అని. 'ఎందువల్లనండీ' అంటే —"చెపితే వారు కోప్పడతారేమో.. చెప్పకపోతే మీకు కోపం వస్తుంది... పదిరూపాయలు అప్పుకావలసివచ్చి తిరుగుతున్నారు. ప్రతివాళ్లూ 'ఒక్కరోజు ఆగి రండి, రెండురోజులు ఆగి రండి' అంటున్నారుట.

"వాళ్లమాట తీసెయ్యడ మెందుకా అని, అక్కడో రెండూ, ఇక్కడో రెండూ బదులుచేసి అలాగే రిక్షాలో తిరుగుతున్నారు. ఎవరన్నా ఆ పదీ ఇస్తే—తిరగడంకోసం తెచ్చిన అప్పులు తీర్చేసి తక్కింది వాడుకోవాలి'' అంది.

ఇలా మామూలువాళ్ళకే తీరిక లేకపోతుంటే—నిజంగా పెద్దపెద్ద హోదాల్లో వున్నవాళ్లపని ఎలావుంటుందో చెప్పడం కష్టం.. అందులో మంత్రులమాట ఆలోచిస్తే వారికెంత బిజీ ప్రోగ్రాములుంటాయి. ఇక్కడో ప్రారంభోత్సవం. అక్కడో సన్మానసభ ... అక్కడో సమావేశం ... ఇక్కడో సభాధ్యక్ష పదవి... ఇలా తిర్పున తిరుగుతూ వుండాలి పాపం.

మధ్యమధ్య ఎసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రశ్నలకు జవాబులు చెపుతూ వుండాలి... స్టేటుమెంట్లు ఖాస్తూ వుండాలి... కార్యక్రమాల్ని సమర్థిస్తూ వుండాలి. 'దేశం సుభిక్షంగా, శాంతంగా వుండేందుకు తాము చేస్తున్న కృషిని గూర్చి సమీక్ష చేస్తూ వుండాలి... ఇంతట్లో ఢిల్లీనుంచి ఏ పిలుపో వస్తే, ఆర్రాత్రికార్రాత్రి విమానంలో ఎగిరి తెల్లవారేటప్పటికి అక్కడ హాజరు కావాలి.

ఒకప్పుడు కృష్ణార్జునులు

ఒకప్పుడు పంచపాండవులు

ఒక్కొక్కప్పుడు కృష్ణార్జునుల్లాగా ఇద్దరి మంత్రులు పర్యటిస్తూ వుంటారు. ఒక్కొక్కప్పుడు పంచపాండవుల్లాగా అయిదుగురు బయలుదేరాలి. ఏదైనా రాజకీయ మహాసభ జరిగితే — మంత్రిమండలి అమాంతం అక్కడికి పోవాలి... పాపం ఎక్కడ తీరుబడి వీరికి. అక్కడ ఒకసనికి అంటూ బయలుదేరి పనిపనులు [illegible] కూలం చేసుకువవన్నానే వుంటారు.

వారి కార్యక్రమాలు ముందుగా వెలువడుతూ వుంటాయి. "ఫలానా మంత్రిగారు, విమానంలో ఫలానాచోట ఉదయం ఎనిమిది గంటలకు దిగుతారు. పదిగంటలకి కారులో ఫలానాచోటికి బయలుదేరతారు. 12 గంటలకి అక్కడికి చేరతారు. (వైర్లు సరిగ్గావుంటే) అక్కడ ఉపన్యసిస్తారు. భోజనం చేస్తారు. నిద్రపోయి రెండు గంటలకు బయలుదేరుతారు. 3 గంటలకు వర్కర్ల సభలో పాల్గొంటారు. 3 న్నర గంటలకు ఎలిమెంటరీ స్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. 4 గంటలకు పంచాయితీ భవనానికి శంకుస్థాపన, 5 గంటలకు ప్రసూతి ఆస్పత్రి దర్శిస్తారు. 6 గంటలకు బహిరంగసభ. 7గంటలకు కారులో బయలుదేరి విమానాశ్రయం చేరుతారు. తిరిగి రాజధానికి వస్తారు.

— ఇలా ఉక్కిరి బిక్కిరిగా వుంటుంది ప్రోగ్రాం. ఇన్నిచోట్లా కొద్దో, గొప్పో ఉపన్యసించాలి. ఒక్కొక్కప్పుడు చెప్పిన మాటలే చెప్పక తప్పదు. ఎందువల్ల నంటారు! బోధించవలసింది ఒకటే గనుక.

బెర్లిన్‌రాలేను..బెల్‌గ్రేడు తప్పదు

కేంద్ర మంత్రులకైతే ఇంకా విశేషం విదేశయాత్రలు ... వరి అనక, వాన అనక విమానాల్లో ఎక్కి పరుగులు తీయాలి. వెళ్లిన తర్వాత పదిపూళ్ళు చూడాలి... ఒక వందమందితో మాట్లాడాలి. విందుల్లో పాల్గొనాలి. భారతదేశాన్ని గూర్చి ప్రసంగించాలి. ఒక్కపూట తలకాయ నొప్పి అనడానికి వీల్లేదు. బద్ధకం అనడానికి అంతకుముందే వీల్లేదు —

ఢిల్లీలో వుంటే వారిని చూడాలి.. వీరితో మాట్లాడాలి. విమానాశ్రయానికి వెళ్లి ఆహ్వానించాలి. ఎంతపని! ఢిల్లీని మరి ఎందరు విదేశస్థులు వచ్చిపోతూ వుంటారు ... వచ్చి ఉపన్యాసిస్తూ వుంటారు.

వీరి సంగతే ఇలావుంటే నెహ్రూజీ సంగతి చెప్పాలి... ఇక్కడ బోలెడు సమస్యలు. తారాసింగు నిరశనవ్రతం వద్దమంచి ఎన్నో సమస్యలు. వీటన్నిటినీ విడిచి బెల్‌గ్రేడుకు వెడుతున్నారు. బెర్లిన్ రమ్మని పిలుపు. రాలేను చెప్పేశారు. హంగేరి కాబోలు వస్తానన్నారు... ఇవన్నీ చూచుకొని ఇంటికి రావాలి. అక్కడున్నా ఇక్కడచూపు తప్పదు. ఏది విడుద్దామన్నా మనస్సు ఒప్పదు. అందుకనే ఆయన అన్నారు మొన్న 'విందులు ప్రారంభోత్సవాలు, పిక్నిక్కులు, వీటితోనే సరిపోతోంది నాకు — ఏదైనా విలువైన పనిచేద్దామంటే వేళ చిక్కడంలేదు' అని

— [illegible]

చెపితే వారికి కోపం.... చెప్పకపోతే మీకోపం

ప్రభవనామ సంవత్సరం
శ్రావణ బహుళ దశమి
1961 సెప్టెంబర్ 4, సోమవారం
బహుళ దశమి: రా. 10—6 గం. వరకు
ఆర్ద్ర: రా. 2—7 గం. వరకు
వర్జ్యం: 7—27 ఘడియలకు సైగా

రేడియో

(మంగళవారం, సెప్టెంబర్ 5)

తెలుగులో వార్తలు:
ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8: మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఏ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 విజయవాడవారి, 7—45 సంగీత శిక్షణ, (విజయవాడనుండి రిలే), 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 కె. ఎస్. జేగ్: తుమ్రీ దాద్రా, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలకు, 12—10 ఉన్నత పాఠశాలకు 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 సుగమ సంగీత్, 1—15 రాగరంజని, 1—30 వార్తాగోష్ఠి 1-50 తె. వా., 2—10ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య నందిని సాహిత్యములో విమర్శకుల స్థానము ప్రసంగము డా: పి. ఎస్. ఆర్. ఆస్పారావు, 6—30 నగరవాణి కార్యక్రమం, 7—00 తె. వా., 7—40 విరామ సంగీతం, 7—45 రేడియో వార్తావాహిని, 7—55 విరామ సంగీతం, 8—00 ప్రసంగము (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—25 విరామ సంగీతం, 8—30 సంగీత రచయితలు సంగీత సంచిక సమర్పణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 కె. ఎమ్. జేగ్ తుమ్రీ, దాద్రా, 9—45 సుగమ సంగీత్: జి. ఎస్. జనార్దనరావు, 10—00 అలీ అక్బర్‌ఖాన్: సరోద్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వార్తలుయు: నిలయవిద్వాంసులు వయొలిన్, వేణువు, వీణ, 2—00 ఐ. భువనేశ్వరి, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 ఎమ్. ఎల్. వసంత కుమారి, 9—15 లయచిత్రం, 9—30 హరికథ (విజయవాడ నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, 6—35 భక్తిరంజని: వదాన్య ప్రభోత్పత్తి కీర్తనలు, ఎమ్. బాలమురళీకృష్ణ, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 తుమ్రీ వరలక్ష్మి: 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 ఉన్నత పాఠశాలకు (హైదరాబాదునుండి రిలే), 12—10 దేనువు విజయవిద్యాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదునుండి రిలే), 1—00 పేరంటం స్త్రీల కార్యక్రమం, 1—30 లలిత సంగీతం: ఐ. నరోజిబి: ఐ. సద్భావన, 1—50 తె. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్యనందిని (హైదరాబాదునుండి రిలే), 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 యామినీ వరలక్ష్మి: 8—30 ఉభయ తారలవారి— శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 పిల్లలసంగీతం, 9—00 ఆం. వా., 9—15 పి. కీల, 9—30 వీణ మల్లికార్జునరావు కచేరీ: ఎ. ఎ. కామరాయ్: ఫ్లూట్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 పంగళగానం, 7—30 వి. లలితా శాస్త్రి, వయొలిన్, 8—00 విభూతిగీతం, మధ్యాహ్నం: 1—00 కచేరీ, 1—15 వార్తాగోష్ఠి 1—30 గానుబంటరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంకాలం: ఎ. వి. ఆనంతరామన్, 7—30 చిత్రగానం, 9—00 సంగీత మాల, 9—15 హిందీపాటలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.2 మీటర్లలో ఉదయం 7—00 తె. వా., 7—15 సంగీతగానం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గానుబంటరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 6—30 వార్తాగోష్ఠి, 6—50 స్థానిక ప్రకటనలు, వరలక్ష్మి వర్ధిలు (అంగ్లము), 6—00 ఆం. వా., 6—20 ఐ. ఎస్. లలితాబాయి: భజనలు, 7—00 తె. వా., 7—15 సంగీత సాయంకాలము, 8—00 ఆం. వా., 8—30 హిందుస్థానీ సంగీతం: పిల్లలమర్రి వరలక్ష్మి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

క్రీడా లోకం

హైదరాబాద్-మద్రాస్ రంజీ క్రికెట్ పోటీ

మొదటి ఇన్నింగ్స్‌లో మద్రాసు పైచేయి

మద్రాసు, సెప్టెంబరు 3—హైదరాబాదు-మద్రాసు జట్లమధ్య నిన్న ప్రారంభమైన మూడు రోజుల రంజీ క్రికెట్ పోటీలో మద్రాసు మొదటి ఇన్నింగ్సులో ఆరు వికెట్ల నష్టానికి 265 పరుగులు తీసింది.

మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్సులో 294 పరుగులు చేశారు. నేడు ఆట ప్రారంభమయిన 36 నిమిషాలకు మద్రాసు జట్టు ఇన్నింగ్స్ పూర్తి అయింది.

లంచ్ వేళకు హైదరాబాద్ జట్టు ఒక వికెట్ నష్టానికి 49 పరుగులు చేశారు.

వేటి విరామ సమయానికి హైదరాబాదు ఆటగాళ్ళందరూ 78 పరుగులకు ఔటు అయిపోయారు. మద్రాసు రెండవ ఇన్నింగ్సు ఉన్నంతవరకూ అడవానికి హైదరాబాదుకు వికెట్ ఇవ్వలేదు.

పరుగుల మొత్తం 11 అయి ఉన్నప్పుడు బెర్లియ్యా 5 పరుగులతో వెంకటేశాయుడు. జే. పి. కపేల్ లంచికి 13 నిమిషాల ముందు 52 పరుగులవద్ద 22 పరుగులతో అవుట య్యాడు.

మిల్కాసింగ్, కృపాల్ సింగ్ ఉభయులూ ఫలహారం వేళకు అవుటుగాక మొదటి అతను 23 పరుగులు, రెండవ అతను 4 పరుగులు చేసి ఉండినారు.

ఆతర్వాత మిల్కా, కృపాల్ సోదరులు స్థిరంగా పరుగులు పెంచుతూ 148 వరకూ స్కోర్ పెంచగలిగారు. కృపాల్ 45 పరుగులువేసి అవుట్ అయారు. ఆ తర్వాత మిల్కా, శేఖర్‌లు ఆడుతూ టీ వేళకు 120 నిమిషాలలో 126 పరుగులు తీసి, మూడు వికెట్ల నష్టానికి 193 పరుగులతో విజయం వీరు.

తర్వాత 200 పరుగుల అవ్వడు బంతి మార్చడంతో మిల్కాసింగ్‌లో నవ్ మూడు వికెట్లు వరుసగా పడిపోయింది. శేఖర్ 26 పరుగులువేసి అవుట్ అయారు. మిల్కాసింగ్ 203 నిమిషాలపాటు ఆడి, 9 బౌండరీలతో నవ్ 92 పరుగులు చేశారు. సెంచరీ పూరం 9 పరుగుగురలలో తప్పిపోయింది.

హైదరాబాద్-కేరళ రంజీ పోటీ

కేరళ జట్టు పేర్లు

కోట్టాయం, సెప్టెంబర్ 3—కేరళ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ జట్టుతో రంజీ క్రికెట్ ట్రోఫీ పందాలో ఆడేందుకు ఖరిదించిన కేరళ జట్టులో తీసుకున్నది.

శీయుతులు బాలన్ పండిట్ (కెప్టెన్) పి. కె. భాస్కర్ (వైస్ కెప్టెన్) బి. బాలచంద్రన్, బి. భాస్కర్ పిళ్ళై, దేవరాజ్ (వికెట్ కీపర్) ఐ. వి. గోవింద్ కె. కేలప్పన్, కె. మథన్ మోహన్, టి. కె. మాధవన్, యస్. పి. తాళిం, టి. వి. యస్. మణి, కె. యస్. యస్. మీనన్ ఆర్. వి. ఆర్. తంపురన్.

సోఫియా ప్రపంచ పోటీలు

సోఫియా, సెప్టెంబరు 3—సోఫియాలో ప్రపంచ విద్యార్థుల వ్యాయామ క్రీడలలో రష్యా 18 బంగారు పతకాలను, 20 రజత పతకాలను, 7 కాంస్య పతకాలను పొగ్గింది. జపాన్ ఆటగాళ్ళు 9 బంగారు పతకాలు, 3 కాంస్య పతకాలతో ద్వితీయ స్థానం ఆక్రమించుకొన్నారు. అమెరికా పంపిన క్రీడాకారులు పదింటిలో ఏమీ గెలవలేకపోయారు.

స్త్రీల లాంగ్‌జంప్‌లో ప్రపంచ రికార్డు

సోఫియా, సెప్టెంబరు 3—రష్యన్ వ్యాయామ క్రీడా ప్రముఖురాలు, శ్రీమతి తాతియానా స్టెల్కనోవా, నిన్న ఆరు మీటర్ల 49 సెంటీమీటర్లదూరం ఉరికి, స్త్రీల లాంగ్‌జంప్‌లో కొత్త గరిష్ఠ ప్రమాణం స్థాపించింది. ఇంతకు ముందు కూడా 6 మీటర్ల 48 సెంటీమీటర్ల రికార్డు జంప్, గత సంవత్సరం మాస్కో చంద్రలో శంపే స్థాపించింది.

హైజంప్‌లో కొత్త రికార్డు

సోఫియా, సెప్టెంబర్ 3—స్వీట్జర్లాండు జెట్టే గెరార్టు బారన్, నిన్న ఇక్కడ క్రీడా సమాయంతో దుముకటంలో 4 మీటర్ల 46 సెంటీమీటర్ల దూరం దుమికి కొత్త యూనివర్సిటీ రికార్డు స్థాపించాడు. స్విస్ జాతీయ చందాతో ఇదివరకే మునుపు 4 మీటర్ల 45 సెంటీమీటర్ల దూరం క్రీడా ఊతతో దుమికి స్విస్ రికార్డు స్థాపించాడు.

కెనెడీ కృశ్చేవ్‌ల సమావేశంపై కృషి

బెల్‌గ్రేడ్ మహాసభ ప్రతినిధుల మంతనాలు: సామ్రాజ్యవాద చర్యల నిరసన

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 3—శ్రీ కెన్నెడీ, శ్రీ కృశ్చేవ్‌లు కలసికొని సంప్రదింపులు జరపడానికి తటస్థ రాజ్యాల నాయకుల మహాసభలో, తగు ప్రయత్నం జరగాలని పలుపురు ఆశిస్తున్నారు. ఈ ఇద్దరూ కలవాలని ఒక తీర్మానం చేయాలని కొందరి అభిమతం. తీర్మానాన్ని లేఖ రూపంలో శ్రీ కెన్నెడీకి, శ్రీ కృశ్చేవ్‌కు పంపాలని కొందరి భావం.

మహాసభ తీర్మానాలను 'బెల్‌గ్రేడ్ ప్రకటన'గా నమిలిలో ప్రతిపాదించాలి ఇండోనీసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో నిన్న చెప్పారు.

ఇంతవరకూ మహా సభచేయబడగు నిర్ణయాల చిత్తుల తయారుచున్నాయి.

గత సెప్టెంబరులో నమితికి వివిధ దేశాల నాయకులు హాజరై వచ్చాడు, శ్రీ నెహ్రూ, శ్రీ నాసర్, శ్రీ ఎన్‌క్రుమా, శ్రీ సుకర్నో, శ్రీ టిటో వీరు ప్రయత్నించి, శ్రీ కృశ్చేవ్, శ్రీ జాన్ ఎఫ్ కెనెడీ అంతకాలానికి ధైర్యం చేశారు. కాని ఆ ప్రయత్నం సాధ్యంకాలేదు.

విన్న ధాత్రి సమావేశం అల్జీరియా నూతన ప్రధాని శ్రీ యూసుఫ్ బెన్‌ఖెద్దా అధ్యక్షత్వన జరిగింది.

శ్రీ యూసుఫ్ బెన్‌ఖెద్దా భారత ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న వీడుకు పలికారు. అల్జీరియా అధికారులు, భారతీయ ఉద్యోగులు గూడా వీడుకు హాజరైనారు.

అల్జీరియా విప్లవ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించలేదని సాకులకు వివిధమే. శ్రీ బెన్‌ఖెద్దాతో సంభాషణ సంతుష్టి నిచ్చిన దని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

శ్రీ నెహ్రూ ప్రసంగం ఫలితం

నిన్న శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగం పంయము నంతో కూడుకున్నదే గాకుండా ముఖ్యమైన సమస్యలపై మహాసభకు చిత్తస్థైర్యం నూచనలు కూడా ఈ ప్రసంగం ద్వారా లభించినాయి. యుద్ధం—శాంతి, చారిత్రక ప్రాధాన్యమైన సమస్య అని గుర్తించారు. శ్రీ నెహ్రూ ప్రసంగంలో ఎవ్వరిపైనా ఆరోపణలు లేకపోవడం గమనార్హం. సామ్రాజ్య వాదాన్ని గురించి ప్రతినిధులు ఇంకా పూర్తిగా విశ్లేషించి మాట్లాడలేదు. ప్రతినిధులు ఒకరి నొకరు కలుసుకొని వివిధ సమస్యలపైన చర్చలు జరుపుతున్నారు.

సామ్రాజ్యవాద ప్రస్తక్తి

నిన్న శ్రీ నెహ్రూ ప్రసంగం అయినపోయిన వెంటనే క్యూబా అధ్యక్షుడు డాక్టర్ అస్వాల్డో ప్రసంగిస్తూ, అమెరికాను దుయ్యబట్టారు. అమెరికా దేశం నమితికి కేంద్ర స్థానంగా ఉండరాదని, మరొకచోటుకు నమితి కార్యాలయాన్ని మార్చాలని సూచించారు. జాతి విద్వేషాలను, సామ్రాజ్యవాద చర్యలను, పోర్టోరికోలో వలస శతాబ్దాన్ని ఖండించాలంటూ, అమెరికాలో గినియా ప్రతినిధికి జరిగిన అవమానాన్ని ఉదహరించి, నమితి ఇటువంటి విధానాలను నిషేధించాలని సూచించి ఉన్నారు. క్యూబాను బహిష్కరించాలని, దక్షిణ అమెరికా దేశాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని అమెరికా కుట్రలు చేస్తున్నదని శ్రీ డార్టికోస్ ఆరోపించారు.

నేపాల్‌రాజ శ్రీ మహేంద్ర, సామ్రాజ్యవాదాన్ని గురించి మాట్లాడుతూ ఈ విషయంలో బ్రిటన్ విధానాన్ని ప్రశంసించారు. పోర్చుగల్ సామ్రాజ్యవాదం అంగోలాలో మొజాంబిక్‌లలో ప్రజలను చాలా బాధలు పెడుతున్నదని అన్నారు. అయితే బిజెర్టాలో జరిగిన సంఘటన చూడగా సామ్రాజ్యవాదం చాలా దుర్భరులకు దిగగలదని తేలుతున్న దన్నారు. సమితికి ముగ్గురు కార్యదర్శులు ఉండాలనడం పనుకూలంగానిని అభి, నమితో అన్ని దేశాలకూ తగు ప్రాతినిధ్యం వుండాలి శ్రీ మహేంద్ర అన్నారు.

వెంటనే ఇరాక్ ప్రతినిధి శ్రీ సామీ జవాద్ మాట్లాడుతూ కువాయత్‌కు బ్రిటన్ మళ్ళీ రావడం వంగతిని ప్రస్తావించి సామ్రాజ్యవాదంపై విమర్శకు ఉపక్రమించారు. కువాయత్‌ను ఒక స్వైనిక స్థావరంచేసి, ఆరబ్‌దేశాల భద్రతను తారుమారు చేయాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని శ్రీ జవాద్ ఆరోపించారు. ఈ మహాసభ శాంతికోం తగు ప్రతాలకు తయారుచేయాలి చెప్పి, పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలు కొన్ని దేశాలకు సహాయం చేస్తున్నవన్నారు.

ఆంతరంగిక మంత్రి శ్రీ గాడ్‌ఫ్రాయిడ్ ముసుంగోను మంత్రి పదవినుండి తొలగించినని తెలియజేస్తూ, కటాంగాను కాంగోతో విడం చేయడానికై కాంగో కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్రలో సమితి కూడా భాగస్వామిగా ఉన్నదని ఆరోపించారు.

కాంగో సైన్యాధిపతిగా జనరల్ లుండులా

కాంగో జాతీయ సైన్యాధిపత్యం జనరల్ లుండులాకు ఇవ్వడానికి కాంగో ప్రధాని శ్రీ పిరెల్ ఆదౌలా అంగీకరించాడని, క్రీతలో బదౌలా—గిజెంగాలు కుదుర్చుకున్న ఒడంబడికలో ఇది కూడా ఒక అంశమని మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది. ఇదే నిజమైతే ప్రస్తుతం కాంగో సైన్యాధిపతిగా ఉంటున్న జనరల్ మొబుటూ ఆ పదవినుండి దిగిపోవడమో దిగిపోవడమో ఏదో ఒకటి చేయవలసి ఉంటుంది.

గిజెంగా సైనికులతో సమితి సేన ఘర్షణ

స్టేన్లీవిలేలో నిన్న సమితి సైన్యాలకూ శ్రీ గిజెంగా సైన్యాలకూ జరిగాయని అనిశ్చయమైన వివరాలున్నాయి. అసలు విషయమేమిటంటే, స్టేన్లీవిలేలోని విమానయానాల అధుపు కేంద్రంలో పనిచేసే కెనడాజాతీయుడైన సాంకేతిక నిబ్బంది భోజనశాలపై స్టేన్లీవిలే సైనికులు కొందరు కాల్పులు జరుపగా సమితి ఎథియోపియా సైనికులు వారిని నిరాయుధులను చేశారని దానిపై ఈ రెండు వర్గాలవారికీ కొట్టిపోట్లు పుర్ర్లజులు జరిగాయని, ఈ సందర్భంలో స్టేన్లీవిలే ప్రభుత్వం లుమంబా అనుకూలురైన యువజనోద్యమం సభ్యులకు ఆయుధాలను పరవరా చేసిందని నిరాధారమైన ఈ వార్తలు తెలుపుతున్నాయి.

బెల్‌గ్రేడ్‌కు రమ్మని అదౌలాకు ఆహ్వానం

తన పర్యటనలో పరిస్థితులను ప్రశాంతంగా ఉండేటట్లు చూస్తే నమిత్వం స్టాన్లీవిలే రాజకీయ వాయకులతో సంప్రదింపులు జరపడానికై శ్రీ గిజెంగా నిన్న లియోపాల్డ్‌విలేకు బయలుదేరకుండా తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. ఈ రోజు సాయంత్రం వీరు కాంగో ప్రధాని శ్రీ పిరెల్ అదౌలాతో కలసి విదేశాంగమంత్రి శ్రీ బాస్టిన్ బాంబోకోతో పాటు లియోపాల్డ్‌విలేనుండి బెల్‌గ్రేడ్‌కు బయలుదేరవలసిఉంది. తటస్థరాజ్యాధినేతల సమావేశంలో పాల్గొన దానికి రావలసిందిగా యుగోస్లావియా ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని కాంగో ప్రధాని అంగీకరించారు.

నేడు కటాంగా నుండి 70 మంది బెల్జియం జాతీయులైన సైనికోద్యోగులు తమ కుటుంబాలతో పాటు బ్రస్సెల్స్‌కు చేరుకున్నారు. విన్న మొత్తం 61 గురు సైనికోద్యోగులు ఖ్యాడికి వచ్చారు. విన్న వచ్చినవారిలో కొందరు బ్రిటన్ స్థించి జాతీయులు కూడా ఉన్నారు.

కాంగోలో సమితి కార్యక్రమాల ముఖ్యోద్యోగిగా నిన్నటినుండి ట్యూనీషియా జాతీయుడైన శ్రీ మహమ్మద్ ఖియారిని నియమించారు.

ప్రస్తుతం కటాంగాలో ఉన్న మొత్తం ఎనిమిది వేలమంది శ్వేతజాతీయుల భద్రత విషయమై తీసుకోవలసిన ఒక్కమనుకరించి సమితి పరిశీలిస్తూ ఉన్నదని తెలుస్తున్నది.

కటాంగాతో తమ సంబంధాల సన్నిహితీని బహిష్కరించ బయలుకున్నట్లు ప్రకటించిన సమితి నేడు బహిష్కరణను తాత్కాలికంగా పదిలపెట్టుతున్నట్లు తెలియజేసింది. కటాంగాలో పరిస్థితులు కల్లోలానికి దారి తీస్తాయేమోనన్న భయంతోనే తనిలా చేశాను తెలియజేసింది.

కటాంగాతో సంబంధాలు తెంచుకున్నట్లు టీకీ సమితి శాంతి భద్రతల రక్షణకై పాటు పడుతుందని శ్రీ ఓబ్రియెన్ చెప్పారు.

సమితి శిబిరాల్లో 10 వేలమంది

కటాంగా శరణాగతులు

పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని సమితి అధికారుల వెల్లడి

ఎలిజబెత్‌విలే, సెప్టెంబరు 3—ప్రస్తుతం 10 వేల మంది కటాంగా పౌరులు సమితి శిబిరాలలో శరణాగతులై నివసిస్తున్నారని ఎలిసబెత్‌విలేలోని సమితి ప్రతినిధి శ్రీ క్రోమ్మెన్ ఓబ్రియెన్ ప్రకటించారు. పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయని కూడా తెలియజేశారు.

ఈ శరణాగతుల విషయమై శ్రీ ఓబ్రియెన్ కటాంగా నాయకుడు శ్రీ త్షోంబేతో సంప్రదింపులు జరిపారు. కటాంగాలోని రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయడానికి అంగీకరిస్తూ శ్రీ త్షోంబే, ప్రస్తుతం సమితి శరణుపొందిన వారిలో ఉన్న కొందరు మామూలు నేరస్థులను శిక్షించక మానమని సమితికి ఒక లేఖద్వారా తెలియజేశారు.

అంతరంగిక మంత్రి శ్రీ గాడ్‌ఫ్రాయిడ్ ముసుంగోను మంత్రి పదవినుండి తొలగించినని తెలియజేస్తూ, కటాంగాను కాంగోతో విడం చేయడానికై కాంగో కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్రలో సమితి కూడా భాగస్వామిగా ఉన్నదని ఆరోపించారు.

ఫుట్‌బాల్ ఐ.ఏ.యఫ్. మీట్లు పందాలు

కలకత్తా, సెప్టెంబర్ 3—జి. ఏ. యఫ్. షీల్డు ఫుట్‌బాల్ టోర్నమెంటులో మొదటి రెండు రౌండులు పోటీలు నిన్న ఇక్కడ జరిగాయి. రాజస్థాన్ జట్టు, కాశ్మీరీ జట్టుపై ఘనాయసంగా ఏడు గోల్సు చేసి వెళ్ళింది. పీటి రెండు గోలులు మాత్రమే అయ్యాయి. రాజస్థాన్ జట్టు తర్వాత రౌండులో ఢిల్లీ జట్టుతో ఆడవలసి వున్నది.

'వారీ' ఎ. సి. జట్టు బాటాసి జట్టుపై మూడు గోలులు చేసి తమకేమీ గోల్ కాకుండానే వెళ్ళింది. ఈ పాటలో కూడా 'వారీ' జట్టు మొదటినుంచీ స్కోరింగనే ఆటలో ప్రజ్ఞ చూపింది.

బీహార్‌లో శ్రీ సంజీవరెడ్డి పర్యటన

పాట్నా, సెప్టెంబరు 3—బీహార్‌లో 6 రోజులపాటు పర్యటించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్నవిమానంలో ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ కయ్యూం అన్సారీ, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పాదులు స్వాగతం ఇచ్చారు.

తర్వాత సంజీవ రెడ్డిని పాట్నా పట్టణ భాగంలో రాజ భవన్‌కు వెనుకగా కాంగ్రెస్ మహాసభ కోసం నిర్మించిన పట్టణం వద్దకు తీసుకొని పోయారు.

పాట్నాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సీతా రాంపేరి ఏర్పాటు చేసిన మధ్యాహ్నం విందులో పాల్గొన్న మీదట శ్రీ సంజీవరెడ్డి విమానంలో జంషెడ్‌పూర్‌కు వెళ్ళారు.

సంగ్రహ ప్రకటనలు

రెండవ నోటీసు

రాజమండ్రి మునిసిపాలిటీ

తొలి పుడుబండ్లు 25 మరియు 26 కైలు సంయిలు (డ్రయిములు 1961—62 సం. కు సున్నంయు చేయుటకు మునిసిపల్ కమిషనర్ గారికి ది 7—9—61లోపే సాయంత్రం 3 గంటలలోగా చేరులాగున రు. 200 మరియు 100లు డిపాజిట్టు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి రెండవ పెట్టుకొనవలెను. స్పెసిఫికేషను వగైరా కావలసిన ఇతర వివరములు మునిసిపల్ హెల్త్ ఆఫీసరుగారి ఆఫీసులో ఆఫీసు పనివేయు కాలమందు తెలుసుకొనవచ్చును. రెండవ ఫారములు మునిసిపల్ ఆఫీసులో రు. 2లు లపు కట్టి రసీదు పొందినచో నమ్మలు చేయబడును.

మహమ్మద్ బషీర్ అహమ్మద్,
కమిషనరు.

కావలెను

పొందిన మా భవిని జంపభానాలకు దుప్పట్లకు కమీషన్‌మీద ఏజంటు కావలెను. వివరములకు:
జి. కే. ఎస్. హాండ్‌లూం వెక్కుప్పెల్లు, భవని పి. ఎస్ ఓ (వయా) ఈరోడ్డు.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేటును మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగానూ, క్లర్కులుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలలో శిక్షణ లివ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. పంపవలెను.

A. T. & W. T. COLLEGE,
Pothuriyarithota, Guntur-1.

రెండవ నోటీసు

విజయనగరంలోని విశాఖపట్టణం డిస్టిల్లరీస్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్‌కు విజయనగరంలో ఒక అయిల్ మిల్లు, గోడవున్ వగైరా నిర్మించే నిమిత్తం సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరు ఫారములు, పని వివరములు టెండరు ఫీ 1 రు. 5—లు చెల్లించి, సెక్రటరీ, సొసైటీ ఆఫీసు రోజులలో పొందవచ్చును. టెండర్లు విజయనగరం సొసైటీ ఆఫీసులో 10—9—61 వరకు తీసుకొనబడును.

పి. మాధవవర్మ, ప్రెసిడెంటు.

రెజిస్టర్డ్
హంగేరియన్ కార్టాటిక్ జయింట్ ట్రక్లు
6.25×20×10 PLY
7.50×20×10 PLY
ఎస్. టి. సి. నిర్మయించిన ధరలు.
బొంతదొరలో సోల్ డ్రిబ్యూటర్స్:—
రాంభుపాల్ కుల్వంత్ రాయ్
ఎస్, శంజుదాసు స్ట్రీట్, మద్రాసు -1.
ఫోన్: 22625, 22626.

'ఆస్పో' వేసుకోండి తలనొప్పినుండి స్వస్థత పొందండి

తల పేలిపోయేలా నొప్పిగా ఉంటే ఏమీతు కాక పడతారు: 'ఆస్పో' వేసుకోండి. మీరు నొప్పి పోయినట్లు చూస్తారు. మీకు అద్భుతముగా తక్షణమే మీరు కలుగుతుంది కాని తదుపరి కలిగే మంతకోతి దినమ్ము లేక నిస్తేజ ఉండదు.

'ఆస్పో' నొప్పిని, తల నొప్పిని రెండవ మరియు ప్లూలను మరియు ఒళ్లు నొప్పులను పోగొట్టుతుంది.



నిదర్శనము యిదిగో

కొప్పు పోగొట్ట, ఆకలిమాను తగ్గింపు మందులను అన్నిటిని పరీక్షించి పరీక్షించి, ప్రత్యేక గుణములుగల ఒక మందును వారు పట్టుకొనిరి. ఆది మిమ్మల్ని హాయిగా, శాశ్వతంగా మరియు హాయిగా ఉంచ ఉంది.—అదే 'ఆస్పో'!

నికొలస్‌వారి తయారు

వెంటనే గుణము—రగిలించే మండును వెనకా ముందూ చూడక వేసుకోండి!

మరల నిజముగా స్వస్థత పొందండి!

ఆస్పో చేకూర్చే ఆరోగ్యము పొందండి

హాయిగా-తాజాగా-హుషారుగా ఉండండి

AD 108 TEL

సమగ్రమైన పార్శిల్ సర్వీసు



సమగ్రమైన సర్వీసు అంటే:

- పదుకులు ఎత్తిదించడంలో పూర్తిగా శ్రద్ధ పొందిన పనివారు.
- ప్లేషన్‌నుంచి అయులుదేరేముందు ప్రతిలారీకి తాగాలు వేయడం.
- ప్రతిలారీని మరకీశమైన మూర్ఖన, ఒకే స్పీడ్‌లో వడపడం.
- క్రైమ్రమకారం ప్రతిలారీ వడిచేటట్టుచూడడం.
- మీ సరుకులు టట్వాడా అయ్యేవరకు సురక్షితంగా పుంచడానికి 348 కేంద్రాలలో పూర్తిగా ఆచ్ఛాదం కలిగివున్న గిడ్డంగులు.
- మీకు కావలసినపుడు ఒక లారీని పూర్తిగా విని మోగించుకొనే సౌకర్యం.

వసిలిక్షను తీసుకునేలోపల్ మా గ్రాహక మీ పార్శిలోను రవాణా చేయుగలము.

మీ సరుకును రోజ్దు మార్గాన రవాణా చేయండి

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

మధురై

క్రమం తప్పకుండా సదరన్ రోడ్‌వేస్ వారిద్వారా తన గాజు, పింగాణీ సామగ్రిని రవాణా చేస్తున్న శ్రీ రామలింగం ఇలా అంటాడు: "నా సరుకును సదరన్ రోడ్‌వేస్ వారికి అప్పజెప్పినంతో అదమరచి నిద్రపోగలను. దీనికి కారణం సమర్థవంతంగా నిర్వహించబడుతున్న సమగ్రమైన సర్వీసుతో నా సామగ్రి అప్పగించానని నాకు తెలిసివుండడమే."



FDS-SR 2 TE

గరీబ్....

ఇటు వైద్యం—అటు గోదానం



డాక్టరుగారు చూపుతున్న ఉద్యోగం చేయ్

ఆసుపత్రిలో పని ఏమీలేదు. అయన ఇప్పుడిప్పుడే వైద్యం ప్రారంభించాడు

ఆతడి వైద్యం పంగతి నీకెందుకూ నీకు నీ జీతం వస్తుంది — చాలు.

ఆసుపత్రిలో పని లేనప్పుడు నేను ఆయనకు పంట చేసిపెట్టాలట!

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి 1 నుంచి 3 అయిటములకు 14—9—61 మ. 2 గం. వరకు, నం. 4 అయిటముకు 21—9—61 మ. 2 గం. వరకు చేరులాగున కోరబడుతున్నవి. సదరు టెండర్లు అదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును.

వరుస నం.	పని పేరు. స్థలము.	సుమారు విలువ రు.	ధరావతు సొమ్ము డిపాజిటు రు.
	ఖమ్మంలో బస్‌స్టేషన్ నిర్మాణం.	15,000/—	300/—
	సుంధనివద్ద బస్‌స్టేషన్ నిర్మాణం.	9,200/—	164/—
	జగతియాల్‌వద్ద బస్‌స్టేషన్ నిర్మాణం.	15,600/—	312/—
	మచిలీపట్నంలో బస్‌స్టేషన్ నిర్మాణం.	54,700/—	1094/—

రిజిష్టరుకాని కంట్రాక్టర్లు కూడ సాల్వెన్సీ, ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు సర్టిఫికెట్లు ఎవ్వరా పనింపేముందు దాఖలుచేసి తమపేరు రిజిష్టరు చేయించుకునే షరతుపైన టెండర్లు వేయవచ్చును. ధరావతు సొమ్ము డిపాజిట్లు క్రింద చెక్కులు అంగీకరించబడవు.

టెండరు స్పెసిఫికేషను, ప్లానులు, ఒక్కొకదానికి రు. 5/—చెల్లించి (వాపసుచేయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (సివిల్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్‌నుంచి ఆఫీసు పొందవచ్చును.

చీఫ్ ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
హైదరాబాద్.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

ని భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ పరిష్కైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన [illegible]

[illegible]

లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా పూసవారంగా వ్రాసి రు. 1—4—0 వి పి ప్రాతము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేనియెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూవుపైన పంప బడును. మేము పంపిన ఫోటోలు మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయ బడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City.

అనావృష్టిలో పరిపంట

కొత్త రకం తయారీకి పథకం

ఢిల్లీ, సెప్టెంబరు 2—భారత వ్యవసాయిక పరిశోధన మండలి నిర్వాహకవర్గం 1962—63 సంవత్సరంలో అమలు జరిపేందుకు 75 కొత్త పథకాలను ఆమోదించింది. ఇవి వ్యవసాయం పశుపోషణ తత్సంబంధమైన విషయాలకు సంబంధించినవి.

ప్రస్తుతం అమలులో ఉన్న 100 పథకాల విస్తరణ కార్యక్రమాన్ని కూడా నిర్వాహక వర్గం మంజూరు చేసింది.

మండలి అధ్వర్యం క్రింద సాగించిన పరిశోధనా ఫలితలను వ్యాపారధోరణిలో పరీక్ష చేసేందుకు నిర్వాహక వర్గం రు. 25 లక్షలు మంజూరు చేసింది.

వ్యవసాయం, పశుపోషణ తత్సంబంధమైన రంగాలలోని పరిశ్రమలలో సహకార పద్ధతిలో పరిశోధన సాగించకోరే పరిశ్రమలకు ద్రవ్య సహాయం చేయాలని నిర్వాహకవర్గం సూత్ర ప్రాయంగా నిశ్చయించింది. ఇందుకోసం ఒక ఉపసంఘాన్ని నెలకొల్పారు.

మేలురకం విత్తుల సంస్థను నెలకొల్పే విషయంలో ప్రభుత్వం దానిని లాంఛనంగా ఏర్పాటు చేసేవరకు ఆ సంస్థకు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు చేయాలని, ఖర్చులు భరించాలని నిశ్చయించారు.

నిర్వాహక మండలి ఆమోదించిన కొత్త పథకాలలో కాశ్మీర్‌లో సమున్నత ప్రదేశంలో పరిశోధన క్షేత్రం ఏర్పాటు, ఏలక్కాయల పరిశోధన కేంద్ర స్థాపన ప్రతిపాదనలున్నవి.

అనావృష్టిని కొన్నిరకాల కీటకాల బాధను తట్టుకొనగల కొత్తరకం వరి తయారీ కార్య క్రమం కూడా తలపెట్టారు.

స్థానిక పశుగణాభివృద్ధి, గుర్రాలకు వచ్చే ఆఫ్రికా వ్యాధిపై పరిశోధన మొదలగు పథకాలను కూడా ఆమోదించారు.

నిర్వాహకమండలి సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ పెంపొందుతున్న మండలి కార్య కలాపాలను ప్రశంసించారు.

చిత్తూరులో ప్రభుత్వ కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు ముఖ్యమంత్రికీ, మంత్రి శ్రీ సత్యనారాయణరాజుకూ ప్రణంటూ స్వాగతం చెప్తున్నప్పుడు —



చిత్తూరులో ప్రభుత్వ కళాశాలకు ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. కళాశాలకు విరాళాలు ఇచ్చినదాతలతో కళాశాల స్థాపకసంఘ సభ్యులతో—కలెక్టరు శ్రీ తహీర్, స్థాపకసంఘ అధ్యక్షుడు శ్రీ వెంకటకృష్ణయ్యనాయుడు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, కళాశాల స్థాపకోద్యోగి శ్రీ విశ్వనాథం, స్థాపకసంఘ కార్యదర్శి శ్రీ సుబ్బరామయ్య ప్రభృతులు.

$4\frac{1}{4}$ పెర్ సెంట్

రాష్ట్రప్రభుత్వముల ఋణములు 1972

పేరు	మొత్తం	ఏనాటికి జారీచేయు వెల
ప్రదేశ్	రు. 10 కోట్లు	రు 99—75
[illegible]	రు. 3 కోట్లు	రు. 99—50
[illegible]	రు. 6 కోట్లు	రు. 100—00
[illegible]	రు. 4 కోట్లు	రు 99—50
ప్రదేశ్	రు 5 కోట్లు	రు. 99—50
[illegible]ను	రు 10 కోట్లు	రు. 99—75
[illegible]రాష్ట్ర	రు 10 కోట్లు	రు. 100—00
[illegible]రు	రు 7 కోట్లు	రు. 99—75
ఒరిస్సా	రు. 5 కోట్లు	రు. 99—50
10 పంజాబ్	రు. 3 కోట్లు	రు 99—50
11 రాజస్థాన్	రు. 4 కోట్లు	రు. 99—50
12 ఉత్తర ప్రదేశ్	రు. 6 కోట్లు	రు. 99—75
13 పశ్చిమ బెంగాల్	రు. 7 కోట్లు	రు. 99—75

ప్రకటించిన మొత్తమునకు మించి అదనంగా నూటికి పదివంతుల మేరకు తీసుకొనే హక్కు అన్ని రాష్ట్ర ప్రభుత్వములు ఉంచుకొన్నవి.

పైన పేర్కొన్న ఋణములు అన్నీ 1972 సెప్టెంబరు 4 వ తేదీని పూర్తిగా తిరిగి చెల్లింపబడతాయి.

ఈ ఋణములకు చందాలు తీసుకొనడం 1961 సెప్టెంబరు 4 వ తేదీన ప్రారంభం అవుతుంది. 1961 సెప్టెంబరు 9 వ తేదీనగాని, ఋణం మొత్తం ఇంచుమించుగా వసూలు అయితే అంతకుముందుగానీ వేరె నోటీసులేకుండానే చందాలు తీసుకొనడం నిలుపుచేయబడుతుంది.

ఈ అన్ని ఋణములమీద 1961 సెప్టెంబరు 4 వ తేదీ నుంచి వడ్డీ చెల్లింపబడుతుంది.

అన్ని ఋణములకు రొక్కం రూపంలోగాని, చెక్కుల ద్వారాగాని చందాలు చెల్లించవచ్చును.

1961 వ సంవత్సరం 3% తపతి ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ఋణపత్రాలను మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త ఋణపత్రాలలోనికి, 1956—సంవత్సరాల $3\frac{1}{2}$% కొచిన్ ఋణపత్రాలను కేరళ ప్రభుత్వం కొత్త ఋణపత్రాలలోనికి సమానమైన విలువకు మార్చుకొనడం అంగీకరింప . 1956—61 సంవత్సరాల 3% మైసూరు ప్రభుత్వ ఋణపత్రాలను, 1961 వ సంవత్సరం $2\frac{3}{4}$% మద్రాసు ప్రభుత్వ ఋణపత్రా 1961 వ సంవత్సరం $2\frac{3}{4}$% ఉత్తర ప్రదేశ్ ఋణపత్రాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల కొత్త ఋణపత్రాలలోనికి సమానమైన విలువకు కొనడం అంగీకరింపబడుతుంది.

విధంగా మార్చుకొనే సెక్యూరిటీలమీద రావలసిఉన్న వడ్డీ ఈ దిగువ పేర్కొన్న విధంగా చెల్లింపబడుతుంది.

	ఋణం పేరు	సాలుకు నూటికి వడ్డీ రేటు
	1961 వ సంవత్సరం 3% తపతి ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ఋణం	1961 ఏప్రిల్ 30 వరకు ఆ రోజుకు కూడా 3% 1961 మే 1 నుంచి 1961 సెప్టెంబరు 3 వరకు ఆ రోజుకుకూడా $4\frac{1}{4}$%
	1956—61 సంవత్సరాల $3\frac{1}{2}$% కొచిన్ ఋణం	1961 మే 31 వరకు ఆ రోజుకుకూడా $3\frac{1}{2}$% 1961 జూన్ 1 నుంచి 1961 సెప్టెంబరు 31 వరకు ఆ రోజుకు కూడా $4\frac{1}{4}$%
3	1956—61 సంవత్సరాల 3% మైసూరు ప్రభుత్వ ఋణం.	1961 ఏప్రిల్ 19 వరకు ఆ రోజుకుకూడా 3% 1961 ఏప్రిల్ 20 నుంచి 1961 సెప్టెంబరు 3 వరకు ఆ రోజుకు కూడా $4\frac{1}{4}$%
4	1961 వ సంవత్సరం $2\frac{3}{4}$% మద్రాసు ప్రభుత్వ ఋణం.	1961 ఆగస్టు 31 వరకు ఆ రోజుకుకూడా $2\frac{3}{4}$%. 1961 సెప్టెంబరు 1 నుంచి 1961 సెప్టెంబరు 3 వరకు ఆ రోజుకుకూడా $4\frac{1}{4}$%.
5	1961 వ సంవత్సరం $2\frac{3}{4}$% ఉత్తర ప్రదేశ్ ఋణం.	1961 ఆగస్టు 31 వరకు ఆ రోజుకుకూడా $2\frac{3}{4}$%. 1961 సెప్టెంబరు 1 నుంచి 1961 సెప్టెంబరు 3 వరకు ఆ రోజుకుకూడా $4\frac{1}{4}$%.

ఈ ఋణములు అన్నిటికి బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీలలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలో దరఖాస్తులు తీసుకొనబడతాయి.

ఆయా రాష్ట్రాలలో ఈ దిగువ పేర్కొన్న ప్రదేశాలలోకూడా దరఖాస్తులు తీసుకొనబడతాయి.

1 మహారాష్ట్ర ఋణం విషయంలో నాగపూరులోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో.

2 ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ ఋణాల విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, ట్రెజరీలలోను, సబ్—ట్రెజరీలలోను.

3 పశ్చిమ బెంగాల్ ఋణం విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను.

4 ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఋణాల విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోను, ట్రెజరీ పే ఆఫీసులలోను.

5 మైసూరు ఋణం విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు (బెంగుళూరు, మంగుళూరు, గుల్బర్గాలలోతప్ప) బ్రాంచీలు, ట్రెజరీ ఆఫీసులలోను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోను, మైసూరు రాష్ట్రంలోని ప్రభుత్వ తాలూకా ట్రెజరీలలోను.

6 గుజరాత్ ఋణం విషయంలో భావనగర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, రాష్ట్రంలోని ఆ బ్యాంక్ బ్రాంచీలు దరఖాస్తులు తీసు [illegible]

[illegible]

నీటి వసతులకై ముందు విద్యుచ్ఛక్తి

శ్రీ అల్లూరి వివరణ

విజయవాడ, సెప్టెంబర్ 2—విద్యుచ్ఛక్తిని ముందు నీటివసతులకూ తరువాత లఘు పరిశ్రమలకూ సరఫరాచేయుడం ప్రభుత్వ విధానమని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు స్పష్టం చేశారు.

రూ. 6 లక్షలతో నిర్మించే సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయ భవనానికి శంకుస్థాపనచేస్తూ — ముఖ్యంగా మెట్టప్రాంతాలు, తెలంగాణా ప్రాంతంలో పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలసిందిగా విద్యుచ్ఛక్తి బోర్డుకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు శ్రీ అల్లూరి తెలిపారు.

శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టును వెంటనే అమలు జరుపవలసిన ఆవశ్యకతను వివరించారు. ఇందుకై కృష్ణా జలాల కేటాయింపులో 10 శాతాన్ని వదలుకొనడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమయినదని అన్నారు.

వ్యవసాయదార్లు తమ లాభాలలో కొంతను గృహ పరిశ్రమలపై వినియోగించవలసిందిగా సలహా యిచ్చారు.

తొలిసారిగా అంక్లేశ్వర్ ముడిసూనె ట్రాంబే కర్మాగారానికి చేరవేత

బొంబాయి, సెప్టెంబరు 3—ప్రభుత్వ రంగం క్రింద అంక్లేశ్వర్ నూనెగనుల నుండి ఉత్పత్తిచేసిన ముడిచమురు 100 టన్నులు 5 రైలు టాంకుల నిండుగా మొదటిసారి నిన్న ట్రాంబేలోని బర్మాషెల్‌కంపెనీ నూనె శుద్ధి కర్మాగారం చేరింది.

ఒక కార్మికుడు కొబ్బరికాయ కొట్టిన మీదట కర్మాగారం ప్రధానోద్యోగి శ్రీ ఎ. ఇ. హాకి లాంఛనంగా ముడిచమురును స్వీకరించారు.

తర్వాత టాంకులలోని ముడిచమురును కర్మాగారం టాంకులలోకి గొట్టాలద్వారా పంపించారు. మొత్తం 900 టన్నుల ముడిచమురు నిల్వ చేసేవరకు యీ చమురు అలాగే ఉంటుంది. అనగా వచ్చే ఏడాది ప్రారంభంలో గాని యీ ముడి చమురును శుద్ధి చేయడం ప్రారంభించరు. తర్వాత రోజుకు 900 టన్నులు ముడిచమురు చొప్పున శుద్ధి చేస్తారు.

అంక్లేశ్వర్‌లో నూనె గనుల అన్వేషణ ప్రారంభించిన 15 మాసాల తర్వాత అక్కడ ఉత్పత్తి చేసిన ముడిచమురు తొలిసారిగా ట్రాంబే కర్మాగారానికి చేరింది.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం అంక్లేశ్వర్ గనుల నుండి యిప్పుడు రోజుకు 100 టన్నుల చొప్పున రవానా అవుతున్న ముడి చమురు యీ సంవత్సరాంతానికి క్రమక్రమంగా 1500 టన్నులకు పెరుగుతుంది. అప్పుడు 900 టన్నులు బర్మాషెల్ కంపెనీ నూనె [illegible]

[illegible]

పారిశ్రామిక విస్తరణ కేంద్ర శిక్షణ సంస్థ

హైదరాబాదులో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 2—వివిధ పారిశ్రామికలకు సిబ్బందికి శిక్షణయిచ్చే నిమిత్తం హైదరాబాదులో త్వరలో ఒక పారిశ్రామిక విస్తరణ కేంద్ర శిక్షణ సంస్థను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పుతుంది.

ఈ సంస్థను ఫోర్డు సంస్థ సహాయంతో ఇక్కడకు 5 మైళ్ల దూరంలోని యూసఫ్ గూడాలో నెలకొల్పుతారు. ఆగ్నేయాసియా అంతటిలోకి ఇటువంటి సంస్థను నెలకొల్పడం ఇదే ప్రథమం. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచేకాక ఇరుగు పొరుగు దేశాలనుంచీ అభ్యర్థులకు కూడా ఈ సంస్థలో ప్రవేశం కల్పిస్తారు.

సంస్థకు అవసరమయిన స్థలం, భవన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది.

తృతీయ ప్రణాళికలో సహకారాభివృద్ధి

ప్రణాళికల మంత్రి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 3—ప్రణాళికల మంత్రి శ్రీ [illegible]

[illegible]

(మిగతా 6 వ పేజీలో)

కేంద్ర ప్రభుత్వంపై హైకోర్టుల అధికారం

సహకారబిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణకు లోక్‌సభ ఆమోదం

[illegible]

రైలుస్టేషనులో ఒక స్త్రీ అరెస్టు

సోదాచేయగా 32 సేర్ల దొంగ గంజాయి

అలహాబాద్, సెప్టెంబర్ 1—పెక్కు రాష్ట్రాలలో దొంగతనాలు, దోపిడీలు సాగించే దొంగల ముఠాకు చెందిందని అనుకునే ఒక స్త్రీని నేడు అలహాబాదు రైలు స్టేషన్‌లో అరెస్టు చేశారు.

ఈమె బొంబాయి మెయిలులో బీహార్‌లోని సమస్తిపూర్‌నుంచి బొంబాయికి మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తున్నది. ఈమె పెట్టెను సోదాచేయగా 32 సేర్ల దొంగ గంజాయి దొరికింది.

పోలీసులు చక్కని దుస్తులు వేసుకుని మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణీకుని అరెస్టుచేశారు. ఈయన ట్రంకులో మణుగు దొంగ గంజాయిదొరికింది.

గూడూరులో మంచినీటి సరఫరా

ప్రభుత్వానికి అభ్యర్థన

గూడూరు, సెప్టెంబరు 2—గూడూరు పురపాలక సంఘ సమావేశం ఉపాధ్యక్షుడు శ్రీ శిద్దారెడ్డి వెంకట్రామారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు: పురపాలక వ్యవస్థ పరిధిలో చేరిన 'సైహా నగరం', వాలయానంద పురం, బనిగిసాహెబ్‌పేట మొదలగు ప్రదేశాలకు మంచినీటి సరఫరా విస్తరణ పథకం పూర్తి కాగలందులకై, అందులకగు ఖర్చు రూ. 40 వేలు ఋణంగా మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

గూడూరు పురపాలక వ్యవస్థ ప్రాంతంలో వేలాదిపశువుల కత్యవసర చికిత్సలు జరుపగలందులకై శాశ్వత పశువైద్యుని నియమించాల్సిందిగా ప్రభుత్వంవారిని కోరుతున్నాము. (మ. వి.)

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
స్టాకిష్టులు: మాంగిలాల్ హస్తీమల్, విజయవాడ

టెండరు నోటీసు

విజయవాడ మునిసిపాలిటి

దిగువ పనులకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుకు 11—9—61 సా. 3 గం. లోగా చేరులాగున కోరబడుచున్నవి. సదరు టెండర్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే అదేరోజు మునిసిపల్ ఆఫీసులో సా. 4—30 గం. కు తెరువబడును. టెండరు అంగీకరించుటకు ఏట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు కౌన్సిలుకే అధికారం కలదు. టెండరు ఫారములు 8—9—61 తేదీ సా. 3 గం. వరకు, ఆ యా అయిటముకు యెదుట తెలిపిన ఖరీదు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. కంట్రాక్టు డాక్యుమెంట్లు మునిసిపల్ ఇంజనీరు ఆఫీసులో ఆఫీసు వేళలలో చూచుకొనవచ్చును.

వరుస నం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం రు.	టెండరు డిపాజిట్లు రు.	దరిమిలా డిపాజిట్లు రు.	టెండరు ఫారం ఖరీదు రు.
1.	తే అప్పటు ప్రకారం భాస్కర రావుపేటకు స్లంక్లియరెన్సు స్కీము నిమిత్తం సెలెక్టు చేయబడ్డ స్థలముకు లర్బిష్ రోడ్డు వేయుట.	24,500/—	613/—	613/—	5/—
2.	1961—62 లో ఊర్పు సెక్షనులో రోడ్లకు స్పెషల్ రిపేర్లు.	9,000/—	225/—	225/—	2/—
3.	ముత్యాలంపాడు కాలవలో మెయిన్ రోడ్డుకు మెటలింగు.	14,000/—	350/—	350/—	5/—

(సం) అజిత్ సింగ్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

మీ ఆరోగ్యమునకు అగత్యమయినది—ఇంగువ ఇంగువలలో ప్రశస్తమైనది
L. G.
ఎల్. జి.
మిశ్ర ఇంగువ
ఇది నికరమైన సరకునకు గుర్తు: గమనించి కొనుడు.
లాల్జీగోధూ అండ్ కంపెనీ
షాపుకారుపేట, మదరాసు-1
హెడ్డాఫీసు : బొంబాయి బ్రాంచి : కుంభకోణం

$4\frac{1}{4}$ శాతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి
ఋణం 1972
అమ్మకం వెల: రూ. 99-75 శాతం
1961 సెప్టెంబరు 4 వ తేదీన ప్రారంభం

సుమారుగా రు. 10 కోట్లు వసూలు అయిన వెంటనే ప్రకటన చేయకుండానే ఋణ సేకరణ నిలిపివేయబడుతుంది. ఎట్టి పరిస్థితిలోనూ 1961 సెప్టెంబరు 9 వ తేదీన పనివేళల తరువాత ఋణం స్వీకరింపబడదు

బొంబాయి, కలకత్తా, కొత్త ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరుల లోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలోగానీ, ఆంధ్రప్రదేశ్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు శాఖలలో గానీ, ట్రెజరీ పే ఆఫీసులలోగానీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలోగానీ, ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖగానీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు శాఖ గానీ, ట్రెజరీ [illegible]

[illegible]

శ్రీమదాంధ్ర మహాభాగవతం

రచన
శ్రీయామిజాల పద్మనాభస్వామి..

ఏకాదశ స్కంధము

పరమపావనులు, తపోధనులు అయిన మునులను చూసి అసాధారణ ప్రతిభా సమేతుడయిన పోతుడు పరీక్షిన్నరేంద్రునకు శుక యోగీంద్రుడు చెప్పిన విధంగా ఇలా చెప్తున్నాడు.

ప్రాయోపవిష్టుడై, హరికథా శ్రవణ తత్పరాయణుడై ఉన్న పరీక్షిత్తునుచూసి శ్రీశుకుడు-

రాజా!

భీమబలుడైన బలరామునితో కూడి శ్రీకృష్ణుడు ప్రత్యేకంగా బలశాలురని పేరుపొందిన రాక్షసులను సంహరించాడు. కాని భూభారం అంతతో తీరలేదు. కౌరవులకు, పాండవులకు మాయాజూదం మిషముగా కలహం పాటవరించింది. ఆ జూదంలో కౌరవులు పాండవులను నిండు సభలో అవమానించడం ద్రౌపదిని జుట్టుపట్టి యీడ్చుకుని వచ్చి సభలో పరిభవించడం మొదలైన చెడ్డపనులు చేశారు. దానిని ఆధారంగా చేసుకొని శ్రీకృష్ణుడు కౌరవపాండవులకు కలహం పెరిగేట్టు చేశాడు. దానితో ఉభయపక్షాల వారికీ ఘోరమైన పోరు జరిగింది. వారికీ, వీరికీ కావలసేవారు కూడా యుద్ధానికి వచ్చారు. దానిలో పాండవులను నిమిత్తమాత్రులుగా ఉంచి కృష్ణుడు పద్దెనిమిది అక్షౌహిణుల బలగాన్ని హతమార్చాడు. ఆవిధంగా భూభారం తీర్చి వేశాడు.

దారుణకృత్యాలు చేసే రాక్షసులు, బలదర్పితులైన రాచవారూ మరణించడం మూలాన మునులు, భూజనులు, సురులు ఆనందించారు. కనిపెంచిన వసుదేవనందాదులు కృష్ణుని మహిమను వేనోళ్ళ ప్రస్తుతించారు. ఇక మిగిలినది యాదవబలం.

యాదవులు కృష్ణుని సేవిస్తున్నారే కాని ఒక్కొక్కడు భూలోకాన్ని ముద్దచేసి పిండగల బలశాలి, పౌరుషవంతుడు, గర్విష్టి. కృష్ణుని పెత్తనం మీద యాదవుల పలుకుబడి తిరుగు లేకుండా చెల్లుబడి అవుతూంది. క్రమ క్రమంగా యాదవబలం కూడా భూమికి దుర్భరం అయింది. కాని ఎలా తీరడం. కృష్ణుడు ఆలోచించాడు.

'వీళ్ళు నన్ను ఆశ్రయించి వర్ధిల్లుతూన్న మహాభక్తులు. కనక వీళ్ళ ఔద్ధత్యాన్ని సహించి ఎదిరించేవాడు మూడు లోకాలలోనూ మొనగాడు ఎవడూ లేడు. నేనే ఏదేనా ఉపాయం ఆలోచించి వీళ్ళని హతమార్చాలి. లేకపోతే వీళ్ళు కార్చిచ్చులాగ చెలరేగి నాచాటున ఎంతో పెచ్చురేగి పోతారు.

దట్టంగా పెరిగిన వెదుళ్ళ అడవిలో గాలికి రాపిడి అగ్గిపుట్టి సమూలంగా ఆ అడవిని దగ్ధం చేసినట్టు యీ యాదవులకు పరస్పరం కలహం కల్పించి దానితో అంతం చెయ్యాలి.

అని ఉద్దేశించి మునిశాపం నిమిత్తంగా యదుకులాన్ని నశింప చేశాడు.

అని చెప్పగా పరీక్షిత్తు

'యోగీంద్రా!

శ్రీకృష్ణుణ్ణే కులదైవంగా భావించి సేవిస్తున్న పుణ్యాత్ములు యాదవులు. అలాటివారికి మునిశాపం ఎలా తగిలింది. అది సవిస్తరంగా చెప్పవలసింది. అని అనగా శుకయోగి యిలా చెప్పాడు.

విశ్వామిత్రాది మహర్షులు శ్రీకృష్ణుని దర్శనమునకు వచ్చుట

చక్కని రూపాలు చక్కదనం అంతా ఒక్క రూపంగా మూర్తీభవించినట్టు అఖిలలోక సుందరమైన మేను ధరించి, దుష్టనిగ్రహరూపంగా జగన్మంగళమైన కర్మకాండ అంతాచేసి, గృహస్థై, సర్వకామములూ సంతృప్తిగా అనుభవించి శ్రీకృష్ణుడు వసుదేవుని యింట ద్వారకలో ఉంటూ తాను వచ్చి చెయ్యవలసినది భూభారహరణం. అది యింకా కొంచెం మిగిలి ఉంది. యాదవకులాన్ని నశింపచేస్తే ఆ యింతా తీరిపోతుంది. అని అనుకున్నాడు.

ఆ సమయంలో ద్వారకకి మిక్కిలి సమీపంగా ఉన్న పిండారకం అనే తీర్థానికి విశ్వామిత్రాది మునులు విచ్చేసి కలిదోషహరంగా పుణ్యకర్మలు చేసి, ద్వారకకు వచ్చారు. అలాగున వచ్చిన వారందరూ ఆనాటికీ యీనాటికీ కూడా మన్నింపదగిన మహానుభావులు. వారిపేర్లు విను. విశ్వామిత్రుడు, అసితుడు, దుర్వాసుడు, భృగువు, అంగిరసుడు, కశ్యపుడు, వామదేవుడు, వాలఖిల్యుడు, అత్రి, కణ్వుడు, వసిష్ఠుడు, నారదుడు, ఇంకా మరి కొందరు.. వారు సరాసరి శ్రీకృష్ణుని సౌధానికి వెళ్లి పూజితులై కృష్ణుని కుశల ప్రశ్నలు చేసి తిరిగి వెళ్ళిపోతున్నారు.

రాజవీథిలో ఆ మునులు వస్తుండగా యదుకుమారులు క్రీడాలోలురై సాంబుడు అనే పేరుగల శ్రీకృష్ణుని కుమారునకు స్త్రీవేషం వేసి వారి దగ్గరకు తీసుకువచ్చి మహావినయంతో అడిగినట్టు నటించి యిలా అడిగారు.

మహానుభావులారా!

యీచిన్నది చూలాలు. తాను అడగడానికి సిగ్గుపడుతూంది మిమ్మల్ని. యీమె ప్రశ్న విని మేము అడుగుతున్నాము. యీ చూలాలికి మగపిల్లడు పుట్టుతాడా? ఆడుబిడ్డా — దయచేసి చెప్పండి కొడుకు పుట్టాలని ఎంతో ముచ్చటపడుతూంది మరెలా అవుతుందో —

ఆ ప్రశ్నవిని మునులు ఒకరి నొకరు చూచుకున్నారు. యదు కుమారుల అగడం ఇలాఉందా అని ఆగ్రహంతో మండిపడి

ఓ దుర్మార్గులారా!

యదువంశంలో పుట్టి మీరు కులనాశనానికి కారకులవుతున్నారురా! పెద్దలతో పరిహాసమా! మీకు ఇదే శాస్తి. వినండిరా!

కొడుకూ కాదు, కూతురూ కాదు. దీని వల్ల ముసలం పుట్టుతుంది. తెలిసిందా! ఇక పొండిరా— అని వారి దారిని వారు వెళ్ళిపోయారు.

మునుల మాట యదుకుమారులకు భయంతో పిడుగుపడినట్టు తగిలింది. గజగజ వణుకుతూ వెంటనే ఆదరా బాదరాగా సాంబుని స్త్రీవేషం తీసివేశారు. మునులు అన్నట్టుగానే ఇనపరోకలి ఒకటి సాంబుని బట్టల్లోంచి ఊడి పడింది. దానిని చూడగానే వాళ్ళకి నిలువునిపాదం చెమటలు పోశాయి. కొంత సేపటికి తేరుకొని దానిని పట్టుకొని రాజసభకి వెళ్ళారు. ముఖాలు వాడిపోయాయి. సిగల ముడులు వీడి, శరీరాలనుంచి చెమటలు ఓడి భయంతో అందరూ గడగడ వణుకుతున్నారు. గద్దెపై కూర్చుని రాచకార్యాలు తెలుసుకుంటున్న ఉగ్రసేనుడికి జరిగినదంతా - విన్నవించుకున్నారు.

వయోవృద్ధు ఉగ్రసేనుడు విని, కొలువులో ఉన్న యాదవులను దయగా చూసి 'విప్రశాపం అనగానే ఒళ్ళు జలదరించి నిట్టూర్పు విడిచాడు. కొంతసేపు ఆలోచించి

'సరే! అయిందేదో అయింది. దీనిని తీసుకుని వెళ్ళి సముద్ర జలాలతో అరగతీసి ఆనీళ్ళల్లో కలిపి వేయండి.

అని యదుకుమారులకు ఆజ్ఞాపించాడు. ఎప్పుడు ఏది చెయ్యాలన్నా ఉగ్రసేనుడు కృష్ణునకు చెప్పకుండా చేసేది లేదు. ముసలం విషయం మాత్రం కృష్ణునకు చెప్పకుండా చేశాడు. అది కాల ప్రభావం.

మునుల మాట ప్రకారం ముసలం పుట్టిందని అన్నవార్త ఆనోటా యీనోటా ద్వారక అంతటా వ్యాపించింది. విన్నవారందరూ ఆశ్చర్యం, భయం ఆవేశించి కొంత తడవు నిశ్చేష్టులయారు.

యదుకుమారులు ఇనుపరోకలిని సముద్ర తీరానికి తీసుకుని వెళ్ళి నీళ్ళతో దానిని అరగతీసి సముద్రంలో కలిపారు. అరగ తీయడానికి సాధ్యం కాకుండా చిన్నములికి ఉండి పోయింది. దానిని సముద్రంలోకి విసిరివేసి యిళ్ళకి పారిపోయారు. ఆ ములికిని ఒకచేప మింగింది. ఆనాడు కొందరు జాలరులు వచ్చి సముద్రంలో చేపలు పట్టారు. ములికి మింగిన చేపకూడా వలలోపడి జాలరులకు చిక్కింది. జాలరులు ఆ చేప కడుపు చీల్చి లోపలి ములికి తీసి అక్కడే పారవేసి పోయారు. ఆ దారిన పోతూన్న వేటకాడు దానిని తీసి మృగాలను కొట్టడానికి యిది బాగా ఉపయోగిస్తుంది అని బాణానికి పరిగా కొనని అతికి తీసుకొని పోయాడు.

ఇదంతా భగవానుడికి తెలుసును. దానిని యింకోవిధంగా మార్చడానికి సమర్థుడు కూడా! అయినా మునిశాపం తన సంకల్పానికి అనుగుణమై సంప్రాప్తించిందని సంతోషించి వూరుకున్నాడు.

తరువాత ఒకనాడు నారదుడు ద్వారకకు వచ్చి వసుదేవుని యింట అతిథిగా ఉన్నాడు. ఉదయ సాయంసంధ్యలలో కృష్ణుణ్ణే ఉపాసిస్తూ, కృష్ణనామ సంకీర్తనం చేస్తూ శ్రీకృష్ణ కథలతో కాలంగడుపుతున్నాడు. అలా ఉండగా వసుదేవుడు ఒకనాడు నారద మునిని విధివిధానంగా పూజించి, నమస్కరించి యిలా అడిగాడు:

మునీంద్రా!

హరి పద పద్మాలను సేవించక వ్యర్థంగా కాలం వెళ్ళించే వాణ్ణి మృత్యువు అదును చూసి కృష్ణసర్పం చిలకను మింగినట్టు మింగివేస్తుంది. ఆ ప్రాణి గతి అంతే. నా అదృష్టంవల్ల మహానుభావుడవు నువ్వు నాయింట వుంటున్నావు. నేను కృతార్థుడనయినానని అనుకుంటున్నాను. హరిభక్తి పరులైన మీవంటి సాధువుల సాంగత్యం వల్ల లోకులు పాపముక్తులై మేలు పొందుతారు. మీవంటివారు మావంటి గృహస్థుల యిళ్ళకు రావడం మమ్మల్ని అనుగ్రహించడానికే అనుకోవాలి. దేవతారాధన చేసే వారిని దేవతలు అనుగ్రహిస్తారు. అలాగే సజ్జనులను, దీనవత్సలులనూ ఆరాధిస్తే ఆ ఆరాధన దేవప్రీతికే అవుతుంది. కనక నిన్ను భగవత్కథాఫలకములైన భాగవత ధర్మాలు అడగాలని అనుకుంటున్నాను. యమదండం పొందనీక, శాశ్వతానందం పొందించే భాగవత ధర్మాలు నాకు చెప్పవలసిందని ప్రార్థిస్తున్నాను.

నేను విష్ణుమాయకు లోబడి మునుపు విష్ణువు నాకు కొడుకుగా పుట్టాలని కోరుకుని యీవిధంగా సంసారబంధానికి కట్టుపడిపోయాను మోక్షం కోరుకోలేని వ్యర్థుడనై యిప్పుడు విచారిస్తున్నాను. నాచిత్తం దుఃఖతమస్సుతో నిండిపోయింది. ఇప్పుడు నాకు తెలిసి వస్తూంది. కనక యీ దుఃఖాంధకారాన్ని మటుమాయం చేసే విధంగా హరికథా ప్రబోధములైన ధర్మాలను సెలవీయవలసింది.

అని వసుదేవుడు అడగగా నారదుడు హరిని ధ్యానించి ఒడలు పులకరించి ఆనంద బాష్పాలు రాలుస్తూ

వసుదేవా! బుద్ధిమంతుడవు. చక్కగా అడిగావు. నీకు నేను చెప్పేది విన్నవారికీ, నీకూ, స్మరించే వారికీ, విమర్శించే వారికీ కూడా శుభప్రదమైనది. నీ ప్రశ్నలవల్ల సకల కళ్యాణమూర్తి అయిన హరి నా మనస్సులో దర్శనం ఇచ్చినంత తృప్తి కలిగింది నాకు.

భగవానుడైన వాసుదేవునకు సాష్టాంగ ప్రణామం చేస్తూ యీ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రాచీనమైన యితిహాసం ఒకటి నీకు చెప్తున్నాను విను. అది వేదశాస్త్ర సారం. భువన పావనం.

నారదుడు వసుదేవునకు చెప్పిన విదేహర్షభ సంవాదం

స్వాయంభువుడనే మనువుకి కొడుకు ప్రియవ్రతుడు. ప్రియవ్రతుని కొడుకు ఆగ్నీధ్రుడు. ఆనాటి రాజులలో ఆగ్నీధ్రుడు జ్ఞానవృద్ధుడు. అతని కొడుకు నాభి. నాభి ధైర్య గాంభీర్యాలకు సముద్రుడంతటివాడు. ఆ రాజు చక్రవర్తికి స్నేహితుడై [illegible] వరి తలెత్తనీక నిష్కంటకంగా భూమండలాన్ని పాలించాడు.

ఆనాభికి హరి అంశతో ఒక కుమారుడు కలిగాడు. ఆయన పేరు ఋషభుడు. ఋషభుడు మోక్షప్రాప్తికి అనువైన ధర్మాన్ని భూమిలో ప్రచారం చేసి వెళ్ళిపోయాడు. ఆ మహాత్మునకు బ్రహ్మవిద్యా పారంగతులు నూరుగురు కొడుకులు. వారిలో పెద్దవాడు గుణాలలో దొడ్డవాడు భరతుడు. హరిభక్తికి భరతుని చెప్పి ఇంకొకరిని చెప్పాలి. ఐహిక సుఖాలను గడ్డిపోచలాగ విడిచిపెట్టి, ఘోరతపస్సు చేసి, మూడు జన్మలెత్తి, సంసార బంధాలను తెంచుకుని నిర్వాణపదం పొందాడు భరతుడు అనే యోగీంద్రుని పేరుతోనే ఈ భూమండలం భారతవర్షం అని పేరు పొందింది. అంత గొప్పవాడు భరతుడు.

మిగిలిన వారిలో తొమ్మిది మంది బలపరాక్రమ సంపన్నులై నవఖండాలకు అధిపతులయారు. మిగిలిన వారిలో ఎనభై ఒక్కమంది నిత్య కర్మానుష్ఠానపరులై బ్రాహ్మణు లయారు. మిగిలిన తొమ్మిదిమంది దిగంబరులై ఆత్మవిద్యావిశారదులై ప్రపంచం యావత్తు పరబ్రహ్మ స్వరూపంగా చూస్తూ ఎప్పుడూ ఒకచోట ఉండక ఇష్టవచ్చిన లోకానికి వెళ్తూ అక్కడి వారి పూజలందుకొనుచూ ముక్తసంగులై తిరుగుతూ వుంటారు.

కవి, హరి, అంతరిక్షుడు, ప్రబుద్ధుడు, పిప్పలాయనుడు, ఆవిర్హోత్రుడు, ద్రమీళుడు చమసుడు, కరభాజనుడు అని ఆతొమ్మండుగురి పేర్లు.

ఒకప్పుడు ఆతొమ్మండుగురు యదేష్టసంచారులై భారతవర్షంలో విదేహపతి నిమి చేస్తున్న యజ్ఞం చూడడానికి వచ్చారు. తేజస్సులో సూర్యుణ్ణి పోలి, హరిధ్యానపరాయణులై, నారాయణ మంత్రం జపిస్తూ వచ్చిన ఆమహాత్ములను చూసి నిమి, బ్రాహ్మణులు, అగ్నులూ లేచి ఎదురు వెళ్ళి యజ్ఞశాలలోనికి తోడి తెచ్చారు. విధి విధానంగా వారిని నిమి పూజించి, ఉచితములైన ఆసనాలపై కూర్చోండ బెట్టాడు. తరువాత సనకాదులతో పాటుగా ఆత్మీయ ప్రభతో యజ్ఞశాలను వెలిగిస్తున్న ఆ బ్రాహ్మణులకు తలవంచి మొక్కి వినయంగా నిమి యిలా అడిగాడు:

మహాత్ములారా!

మీరు నారాయణుని వశపరచుకున్న పరమ భాగవతులని మీ ఆకారాలే చెప్తున్నాయి. మీవంటి విష్ణుభక్తులు లోకాలను పునీతములనుచేయ డానికే సంచరిస్తుంటారు.

ప్రాణులకు మానవజన్మ ఎంతో పుణ్యపరిపాకం వల్ల వస్తుంది. అలాటి జన్మ ఎత్తాక విష్ణుభక్తుల దర్శనం పొందడం మరీ అదృష్టం. యీ నాడు నాకు ఆ లా టి అ దృ ష్టం అబ్బింది. నాయందు దయ ఉంచి మీరు భాగవత ధర్మాలు నాకు చెప్పవలసిందని అభ్యర్థిస్తున్నాను.

ఇలా నిమి అనగా వారిలో కవి అనేముని యిలా చెప్పాడు:

రాజా!

నువ్వు లడిగినది చాలా ఉత్తమమైన విషయము.

ఈశ్వరుడు సర్వ భూతాలకూ ఆత్మ. ఆ యీశ్వరుని అనుగ్రహంవల్ల భవభయాలు అన్నీ నశిస్తాయి. అచ్యుత సేవ వల్ల యమదండన భీతి ఉండదు.

మనోవాక్కాయములచేత చేసే కర్మ అంతా యీశ్వర బుద్ధితో యీశ్వరార్పణంగా చేయడం సుజ్ఞానం. అదే భాగవత ధర్మం అని పెద్దలు అంటారు.

జ్ఞానం, అజ్ఞానం అనే ద్వంద్వంలో పడినప్పుడు స్మృతి తారుమారవుతుంది. కనక మానవుడు ఉత్తమ గురువును వాసుదేవునిగా భావించి, గురూపదేశాన్ని భాగవత ధర్మంగా సంభావించి హరిని సర్వేశ్వరుణ్ణిగా తన మనస్సులో ప్రతిష్ఠించుకొని ఆరాధిస్తూ ఉండాలి.

సంబంధం తెంచుకొని లజ్జాసంబంధం విడిచి ఎల్లప్పుడూ విష్ణునామ సంకీర్తనం వీనులారా వింటూ ఉండాలి. విష్ణు జనన కథలనూ గుణాలనూ, లీలలనూ స్వేచ్ఛగా నోరారా పాడుతూ చెప్తూ ఉండాలి. హరి నామమునే మనసారా మననం చేస్తూ ఉండాలి. హరిపై ప్రేమ, హరియందు ఆదరం, హరియందే విశ్వాసం ఉంచుకున్న వాడై నరుడు లోక సంబంధ వర్జితుడై ఆడుతూ, పాడుతూ, హరిపరాయణుడై, మైమరచి, ఆనందిస్తూ, హరిదర్శనం కోసం తపిస్తూ, రోదిస్తూ నాట్యంచేస్తూ, తిరుగుతూన్న హరినే అన్వేషిస్తూ ఉండాలి. దృశ్యమానమైన జగత్తు అంతా హరిమయముగా ఎన్నుకుంటూ చూసి దానిని హరినే చూస్తున్నాననే ఉత్తమ స్థితికి రావాలి. తాను వేరనీ, ప్రపంచం వేరు అనీ భేద బుద్ధి ఉండకూడదు. అలా ఉండేవాడికి ముక్తి సులభ ప్రాప్యం అవుతుంది. అని చెప్పగా విని నిమి

మహాత్మా!

భాగవతుని లక్షణం ఏమిటి? వాడు ఎలా వుంటాడు? ఏచిహ్నాలవల్ల భగవంతుడని తెలుసుకోడం? అది విస్తరించి చెప్పవలసిందన్నాడు. అది విని వారిలో

హరి అనే ముని యిలా చెప్పాడు:

రాజా!

సర్వ భూతాలలో ఇమిడి ఉండే హరి తనలో ఉన్నాడని అనుకుంటూ ప్రవర్తించే భక్తిపరుడే పరమ భాగవతుడు.

ఈశ్వరుని యందు ప్రేమ, భక్తుల యందు మైత్రి, మూర్ఖుల యందు దయ, శత్రువులయందు ఉపేక్ష కలవాడు మధ్యముడు.

ఈశ్వరార్చన మాత్రం శ్రద్ధతో చేస్తూ ఈశ్వర భక్తులను అర్చింపనివాడు సామాన్యుడు.

ఈజగత్తును యీశ్వర మాయగా [illegible] గావించి యింద్రియార్థములను స్వీకరించడం విసర్జించడం అనే చింత లేకుండా నిర్లిప్తుడై ఉండేవాడు భాగవతోత్తముడు.

దేహేంద్రియ ప్రాణ మనో బుద్ధులతో జన్మాది దుఃఖ హేతువులైన సంసార ధర్మాలకు మోహపడక హరిచింతనతో కాలం గడిపేవాడు పరమ భాగవతుడు.

కామ కర్మల ఆర్భాటానికి వశుడు కాక హరి ధ్యాన నిష్ఠుడైన వాడు హరిభక్తులలో అగ్రగణ్యుడు.

తన—పర—భేదం లేనివాడై, అహంకార మమకారాలకు లోబడనివాడై, సర్వ భూత సముడై, శాంతిప్రియుడై ప్రవర్తించేవాడు భాగవతోత్తముడు.

ముల్లోకాలకూ ఆధిపత్యం వచ్చినంత వైభవం సిరీ సంపదా ఉన్నా లోభం, మోహం లేక కుంటుపడని హరిభక్తితో కాలం గడిపేవాడు పరమ భాగవతుడు.

సూర్యుడు తన కిరణ ప్రసారంతో ముల్లోకాలను ఆవరించి ఉన్నచీకట్లను పోగొట్టే వెలుగునిచ్చినట్టు లోకుల హృదయాకాశంలో ఉన్న అజ్ఞానాంధకారాన్ని పోగొట్టే దివ్య ప్రభాభాసమానములు హరిపద నఖ కాంతులు, వాటి వెలుగులతో పవిత్రుడై, సంసారతాపాన్ని చల్లార్చుకున్నవాడై భక్తి పరుడై హరిచరణ ధ్యానామృతానందపరవశుడైనవాడు భాగవత ప్రధానుడు.

అని చెప్పగా విని నిమి

జితేంద్రియులారా!

మాయామయమైన యీ జీవలోకాన్ని నానా వన్నెలూ పెట్టి ఆడించే విష్ణుమాయను తెలుసుకోవాలని అడుగుతున్నాను. సంసార తప్తుడనై మీ నోటంట వచ్చే హరి కథామృతం వీనులార త్రాగి భవతాపం తీర్చుకోవాలని కోరి ప్రార్థిస్తున్నాను. భువన పావనములైన హరి కథల రూపంలో ఉన్న విష్ణుమాయను నాకు విస్తరించి చెప్పండి.

అని అనగా వారిలో అంతరిక్షుడు అనేముని యిలా చెప్పాడు:

హరి అన్నిటికంటె. అదే పరబ్రహ్మ. [illegible] తానే మాయను కల్పించి, దానితో యీవిశ్వాన్ని సృష్టిస్తూ ఉంటాడు.

అవ్యక్తమూ, నిర్గుణమూ అయిన ఆపర తత్త్వమునుంచి తారతమ్యంగా కలిగిన జ్ఞానమే విష్ణుమాయ. అదే ఆ నారాయణుని సంకల్పాన్ని అనుసరించి సృష్టికార్యానికి హేతువయింది.

హరిమాయ బలీయసి. ఇంద్రియార్థాలకు లోబడిన దుర్మతులకు జాగ్రదవస్థ, స్వప్నావస్థ, సుషుప్తి కలుగుతూ ఉంటాయి. వాటికి పైన నాల్గవది ఒకటి ఉంది. అదే ఈశ్వరుణ్ణి పొందలేకపోవడం—అంటే పై మూడింటికీ సంబంధించే ప్రాణి వాటితో భ్రమిస్తూ ఉంటాడేగాని వాటికి సంబంధించని సత్య పదార్థాన్ని పొందలేకపోతాడు.

స్వప్నంలో ఇది గ్రహించదగినది, ఇది గ్రహించేది, ఇది గ్రహణము అనే మూడు అవస్థలు ఉంటాయి. అవిద్య అనే చీకటితో కూడి మనోరథం మూడువిధాలుగా ఉంటుంది. అది స్వప్నావస్థలో పైన చెప్పిన మూడు విధాలుగా ప్రతిఫలిస్తుంది. అలాగే మాయ మూడు విధాలుగా ఉంటూ ఆత్మలో లీనం అవుతుంది.

ఈశ్వరుడు మొదట పృథివ్యాది పంచమహాభూత మయ మయిన సృష్టిని చేశాడు. దానిలో పంచ భూతాత్మకమయిన ఆత్మకి ఏకాదశ ఇంద్రియాలచేత భేదం పుట్టిస్తూ గుణాలతో గుణాలను స్వీకరిస్తూ ఆత్మలో ప్రకాశించే గుణాల వల్ల గుణానుభవం కలిగిస్తూ ఉంటాడు. సృష్టిని తనదిగా భావించే దేహి కర్మమూలముగా నైమిత్తికములైన కర్మలు చేస్తూ అనలం అనుభవిస్తూ ఉంటాడు. వాటివల్ల సుఖం, దుఃఖం అనేవి అనుభవించవలసివస్తాయి. వాటిలో అనుభవించే సుఖం సుఖాభాస గాని సుఖంకాదు. అంతాదుఃఖమే. అలా దుఃఖాలు అనుభవిస్తూ కర్మఫలాన్ని అనుసరించి సృష్టి ముగిసేవరకూ అనేక జన్మలు, మరణాలు చూస్తూ ఉంటాడు.

చివరి కాలం రాగానే ద్రవ్య గుణ స్వరూపమయిన జగత్తును ఆది, అంతం కానికాలం ప్రకృతిలో లీనం చేస్తుంది. ఆపైన నూరు సంవత్సరాలు వర్షాభావం లేక అత్యుగ్ర లోచనుని తేజస్సు లోకాలన్నిటినీ దగ్ధంచేస్తుంది. అంతట అధోలోకంలో ఉన్న సంకర్షణుని ముఖంలోంచి పుట్టిన అగ్ని వూర్ధ్వ శిఖలతో వాయుసహాయం వల్ల చెలరేగి అన్ని దిక్కులకూ వ్యాపిస్తుంది. ఆపైన సంవర్తకాది మేఘ పటలం సంతత ధారాపాతంగా నూరు సంవత్సరాలు వర్షిస్తుంది. ఏనుగు తొండాల్లాంటి నీటి ధారలతో జగత్తు జలమయం అవుతుంది. ఆజలంలో విరాడ్రూపం లీనమవుతుంది.

తరువాత ఈశ్వరుడు ఇంధనాగ్నిలాగ అవ్యక్తమయిన సూక్ష్మ రూపాన్ని పొందుతాడు. అప్పుడు భూమి వాయువు వల్ల గంధం స్వీకరింపబడి జలరూపం ధరిస్తుంది. ఆ జలం హృతరసమై తేజోరూపం పొందుతుంది. అతేజస్సు తమోహృతమై వాయువులో కలిసిపోతుంది. వాయువు హృతస్పర్శయై ఆకాశంలో లీనమవుతుంది. ఆకాశము శబ్ద గుణం లేనిదై ఆత్మలో పడుతుంది.

ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి తమ తమ వికారాలతో పాటు అహంకారంలో చేరిపోతాయి. అహంకారం తన గుణంతో పరమాత్మునిలో లీనమవుతుంది.

సృష్టిస్థితి లయాలను చేస్తూ గుణత్రయంతో ఉండే హరిమాయ యిలాటిది అని హరిమాయా స్వరూప స్వభావాలు అంతరిక్షుడు అనే ఋషిశ్రేష్ఠుడు చెప్పగా విని నిమి

వివేక శూన్యులైన నరులు యిలాటి శక్తి సంపన్నమైన మాయను తరించి హరిపదం ఎలా చేరగలరో చెప్పవలసిందని అన్నాడు.

ఆ ప్రశ్నకు ప్రబుద్ధుడు అనే ముని యిలా చెప్పాడు:

రాజా!

సూర్యోదయాస్తమయాలతో ప్రతిదినమూ ఆయువు తరిగి పోతూ ఉంటుందనేది తెలియక, దేహ గేహములు, భార్యా. పిల్లలు, స్నేహితులు, చుట్టాలు అనే మమకారంతో అహంభావంతో తెగని బంధం చుట్టుకుని, దానిని తెంచుకునే ఉపాయం చూసుకోక ప్రాణులు చెడిపోతుంటారు. సంసార కూపంలోంచి బయటికి రావడం ఎలాగ? అనే చింతలేక, జరిగిపోయిన, రానున్న కాలం గుర్తించక గుడ్ల గూబల్లాగ బతుకుతూ, చావుపుట్టువులు, రోగాలు, ముసలితనం అనే వికారాలు యీ దేహికి ఉంటూనే ఉంటాయి అనే జ్ఞానం లేక యీ శరీరం ఎంతో శ్రేష్ఠం అని అనుకుంటూ దానినే నమ్ముకుంటారు. అనుభవిస్తున్న సుఖం అంతా సుఖమే అనీ, అది స్థిరమే అనీ భ్రమపడుతూ అజ్ఞానులై మదమత్తులై విషయచిత్తులై తామెవరో ఎందుకిక్కడికి వచ్చారో తిరిగి యిక్కడికి రాకుండా శాశ్వతమైన ఆనందధామం ఎలా చేరాలో అనే వివేకం లేనివారై ప్రవర్తిస్తూ ఉంటారు. అలాటి మూఢులున్న చోటికి వెళ్ళకూడదు. వారితో పొత్తు కలపకూడదు. హరిభక్తి ప్రవణుడైన ఉత్తమ గురువును ఆశ్రయించాలి. ప్రతిదినమూ ఆ గురువునే శ్రీహరిగా మన్నిస్తూ ఆత్మబోధ అలవరచుకోవాలి. సత్త్వగుణ ప్రధానంగా భూతదయ, హరికథా శ్రవణం, బ్రహ్మచర్యం, విషయసుఖ విముఖత, సాధుసంగము, సజ్జనమైత్రి, వినయ వివేకతలు, బాహ్యాంతర శుచి, ఓర్పు, మౌన వ్రతము కలిగి ఉండాలి.. వేద శాస్త్రాధ్యయనం చేస్తూ విధి విహితములైన కర్మలను అనుష్ఠిస్తూ ఉండాలి.

అహింస, ద్వంద్వాలను సహించడం, అంతటా ఈశ్వరుణ్ణే దర్శించే ఉత్తమ బుద్ధి, మోక్షేచ్ఛ, జనస్నేహ వర్జనం, వల్కలాది ధారణ, ప్రాప్త లాభంతో సంతుష్టి, వేదాంత శాస్త్రార్థములు తెలుసుకునే కోర్కె, ఇతర దేవతలను నిందించకుండడం, మనోవాక్కాయముల శిక్షణ, సత్యాలాపన, శమదమాది గుణాలు అలవరచుకోవడం, సిరి సంపదలు యీశ్వరార్పణగా వినియోగించటం పరదర్శన విసర్జనం, యివి కలిగి ఉండాలి. యివి ఉత్తమభాగవతుని ధర్మాలు.

హరిభక్తులతో చెలిమి, హరికథాశ్రవణం, కీర్తనం, మననం చేస్తూ తన్ను తాను మరిచి హరితత్పరుడై ఆనందించేవాడు హరిమాయను గెలిచి ఆనందధామాన్ని చేరుకుంటాడు.

అని చెప్పగా నిమి ఆనందించి మహాత్ములారా? మీరందరూ బ్రహ్మవేత్తలలో అగ్రగణ్యులు కనక అడుగుతున్నాను.

నారాయణుడనే పేరుతో ప్రకాశిస్తూ ఉండే ఆపరమాత్ముని స్వరూప ప్రభావాలు తెలుపవలసింది—

అని అనగా వారిలో

పిప్పలాయనుడు ఇలా చెప్పాడు.

పుణ్యాత్ముడా!

పరమాత్ముని స్వరూపాదులు చెప్తున్నాను విను.

సృష్టి స్థితి లయములకు కారణం దేహం, ఇంద్రియాలున్నూ. వీటిని అనుసరించే పరంజ్యోతి స్వరూపం మంటలలో అగ్నిలీనమై ఉన్నట్టు ఉంటుంది. కాని యింద్రియాలు మాత్రం ఆఆత్మని పొందలేవు. శబ్దము ఆత్మరూపం. అది బోధించేది, నిషేధించేది అయి ఉంటుంది. సత్త్వరజస్తమోగుణాల సంకలనంతో మహత్తు అహంకారం కలిసి సత్య పదార్థం ఉంటూ ఉంటుంది. దానికి కదలిక కలిగి జీవుడవుతుంది. సత్తు, అసత్తు అంటే యిలాటిది.

దీనికి పైనుండేది పరమాత్మ అని బ్రహ్మవిదులు నుతిస్తూ ఉంటారు. అలాటి ఆత్మ జంగమ స్థావరములయందుండి పెంపు, నశింపు, లేక ఉంటూ నిమిత్త మాత్రంగా చెట్లు, తీగలు మొదలగు వానియందు జీవంలేక, వాటిలో ఉంటూ వెలుగుతూ ఉంటాడు.

ఇంద్రియాలతో కూడి ఉన్న అకారం నశిస్తే మనస్సును విడిచి శబ్ద శూన్యుడై పోతాడు ఆ పరమాత్మ. ఇదీ పరమాత్మ స్వరూప ప్రభావం.

నిర్మలమైన జ్ఞానదృష్టి కలవాడు సూర్యుని వెలుగును చూడగలిగినట్లు జ్ఞాని హరిభక్తిద్వారా గుణకర్మ ప్రయోజకములైన మనో మాలిన్యములను కడిగివైచి హరిపదానికి వెళ్ళిపోతాడు.

అని చెప్పగా

పురుషుడు ఏయేకర్మలు చేసి పుణ్యాత్ముడవుతాడు. పాపాలను పోగొట్టుకుని హరి సాయుజ్యం పొందాలంటే యేవిధంగా చేస్తే అవుతుంది? అని నిమి అడిగాడు.

ఆ ప్రశ్నకు ఆవిర్హోత్రుడు ఇలా చెప్పాడు:

రాజా!

కర్మ కాండను అనేక విధాలుగా విస్తరించి లౌకిక జీవితానికి రాచబాటవేసినవి వేదాలు. నిజానికి అవి యీశ్వరుని స్వరూపములే. ఆరహస్యం చదువుకున్నవారు కూడా తెలుసుకోలేరు. అవి కర్మ ప్రబోధకములుగానే గణన కెక్కాయి. కనక వేద మార్గాన్ని అనుసరిస్తే కర్మ, కర్మఫలంగా జన్మ తప్పదు.

ఇక మోక్షం పొందాలంటే హరిసేవ ఒక్కటే తత్ప్రాప్తికి ఉత్తమ సాధనం.

వేదాలు చెప్పినది అర్థంచేసుకోవాలి. అలా కాకుండా కేవలం ఫలం కోసం వాటిని చేస్తే పుట్టుతూ, చస్తూ ఉండడమే అప్ప ఉత్తమ ఫలం నాస్తి.

ముముక్షువు విధి విధానమైన పూజను హరి ప్రీత్యర్థం సంకల్పించి హరిపరంగా, హరిసమర్పణ చేస్తూ ఉండాలి. ఆ చేసేవిధం:—

శుచియై, హరిని ఎదురుగా ప్రతిష్ఠించుకుని, శుద్ధ మనస్కుడై షోడశోపచారాలతో హరిని ఆరాధించి గంధ పుష్ప ధూప దీప నైవేద్యాలు చెల్లించాలి. తరువాత సాష్టాంగ నమస్కారాలు చేసి, భక్తి భావంతో హరికీర్తనలు పాడాలి.

ఆవిధంగా చేసేవాడు హరిప్రియుడై, హరిని చేరుకుంటాడు.

అని చెప్పగా విని నిమి

మహర్షులారా!

సర్వకర్త, సర్వేశ్వరుడు అయిన హరి ఏలాటి కర్మలు చేశాడు? ఆయన లీలావతారాల క్రియాకలాపం ఏలాటిది? అవి చెప్పవలసింది? అని అనగా

ద్రమీళుడు ఇలా చెప్పాడు.

రాజా!

హరి అనంత కళ్యాణ గుణాకరుడు. ఆ నారాయణుని కర్మలూ, జన్మలూ చెప్పాలంటే బ్రహ్మరుద్రాదులకు సాధ్యంకాదు. ఇంత యెందుకు? భూరేణువులను, చుక్కలను లెక్కించ వచ్చునేమో గానీ హరి లీలావతార గుణ కర్మలను చెప్పడం ఎవరివల్లనూ అయేదికాదు. ఏదో నా బుద్ధికి అందినంతవరకూ సంగ్రహించి చెప్తాను విను.

ఆది దేవుడైన నారాయణుడు తాను పంచ భూతాలతో సృష్టించిన దేహనగరంలో తన అంశతో ప్రవేశించి పురుషుడై ఉంటున్నాడు. పది ఇంద్రియాలతో ఒప్పుతూన్న దేహాలు ధరించి తాను సృష్టి స్థితి లయములనే వ్యాపారాలకు ఆధారములైన గుణాలు ధరించి సగుణుడవుతూ ఉంటాడు. కానా రజస్సత్త్వ తమోగుణాలు పూతగా బ్రహ్మ, విష్ణు, రుద్ర మూర్తులుగా అయి త్రిగుణాత్మకుడవుతున్నాడు. తానే ఋషులలో నారాయణుడనే పేరుతో ప్రసిద్ధుడయాడు. ఆ నారాయణుని చరిత్ర చెప్తున్నాను విను.

దక్షుని పుత్రిక ఒకతె మూర్తి అనే పేరు గలది. ఆమెను ధర్ముడు ధర్మపత్నిగా పరిగ్రహించాడు. ఆ దంపతులకు హరి నారాయణుడు, నరుడు అని తన అంశలతో పుట్టాడు. ఆయిరువురిలో నారాయణుడు బదరికాశ్రమానికి వెళ్ళి ధర్మసంరక్షణ లక్ష్యంగా తపస్సు చేయనారంభించాడు. ఆ చుట్టుపక్కల ఉండే ఋషులందరూ నారాయణుని అపార నిష్ఠ చూసి ముగ్ధులై - స్నిగ్ధహృదయాలతో వచ్చి ఆయన సేవచేయ నారంభించారు. అలా నారాయణఋషి తపస్సు జగద్వంద్యమయింది. కాని స్వర్గాధిపతి యింద్రుడికి మాత్రం కంగారు కలిగించింది. ఎవరైనా తపస్సు చేస్తున్నారంటే ఇంద్రుడు కంగారు పడుతూ ఉండడం ఆ తపస్సు దేవ వేశ్యల మూలంగా విఘ్నం చెయ్యడం పరిపాటి. లేకపోతే తనపదవి పోతుందేమో అని భయం. కనక నారాయణ ఋషి తపస్సు ఎలాగైనా పాడుచెయ్యాలని అనుకున్నాడు. మన్మథుణ్ణీ, మన్మథ బాణాల్లాంటి దేవ వేశ్యలనూ రావించి

మీ సామర్థ్యం ఉపయోగించి ఎలాగైనా నారాయణఋషి తపస్సు పాడుచేసిరండని పంపించాడు.

ఆర్భాటంగా ఆడంబరంగా కోలకోలమని వారందరూ బదరికాశ్రమానికి వచ్చారు. ఆశ్రమ ప్రాంతం అంతా అప్పటికప్పుడే అభినవ వసంతోద్యానంగా మారిపోయింది. కోకిలల కమ్మని కూతలతో, చిలుకల కిలకిలా రావాలతో, గోరువంకల చక్కని పలుకులతో విరియ పూసిన పువ్వుల తీగలపై జుమ్మని రొదలు చేస్తూన్న తుమ్మెదలతో అరవండిన పనసామ్రాది ఫల వృక్షాల కొమ్మలమీంచి సంతతధారగా స్రవిస్తూన్న రసాల కాలువలతో దట్టములై, చల్లనైన చెట్లనీడలతో సరోవరాలతో తామరాకుల సందులలో దాగుడు మూతలాడుతున్న రాయంచల జంటలతో, జలపక్షుల కూతలతో, మందవాయువులతో, నయనానందంగా, వీనుల విందుగా ఉన్న నారాయణాశ్రమంలో మన్మథుడు అచ్చర మచ్చెకంటులు ముచ్చటలాడుకుంటూ మెల్లమెల్లగా ప్రవేశించారు.

స్వర్గంలో ఎన్నడూ చెమట పట్టడం ఎరగని దేవవేశ్యలు నారాయణాశ్రమంలో ప్రవేశించేసరికి ముఖపద్మాలమీద మంచు చుక్కలాగ చెమట పట్టి నదురుతో, బెదురుతో ఒకరి నొకరు సాపేక్షగా చూసుకున్నారు. చిరుగాలులు వారిని సేద దీరుస్తున్నాయి. కొనగోళ్ళతో వాళ్ళు ముఖాలమీది చెమట మీటుకుంటూ పయ్యెదలతో ఒత్తుకుంటూ మన్మథుని పక్కనే నిల్చున్నారు. మన్మథుడు వారి బెదురు చూపులే బాణాలుగా నారాయణ ఋషి మహిమ తెలియని మూఢుడై తన పరాక్రమం చూపబోయాడు. వాళ్ళ అవివేకానికి మనస్సులోనే నవ్వుకుని నారాయణుడు అల్లన తెల్ల తామరపువ్వుల్లాంటి కన్నులు విప్పి హేళనగా నవ్వి మన్మథుని చూసీ చూడనట్టుగా ఆదేవ సుందరులను చేసంజ్ఞతో దగ్గరకు రమ్మన్నాడు. వాళ్ళు తడబడుతూ తప్పటడుగులు వేస్తూ దగ్గరగా రాలేక అల్లంత దూరంలో వరసగా నిల్చున్నారు. నారాయణుడు ఆలా నవ్వుతూనే వాళ్ళను ఉద్దేశించి

ఔనే! మీరేం చేస్తారు? పాపం! ఆ యింద్రుడు అంత తెలివైనవాడు. వాడి అవివేకానికి నవ్వు వస్తూంది. సంగ విరోధిని నేను. మీ యింద్రుడు సర్వసంగ సంబంధి. మిమ్మల్ని అడ్డుగాపెట్టుకుని తనవైభవం నిలబెట్టు కుంటున్నాడు. ఇప్పుడూ అలాగే మిమ్మల్ని ఉపయోగించి తన స్వర్గం కాపాడుకోవాలని అనుకుని మిమ్మల్ని ఆడవాళ్ళని నామీదికి పంపాడు. మీరు మీచక్కదనంతో నా మనస్సు, తపస్సూ మూడు ముక్కలూ, నాలుగు చెక్కలూ చేదామని అనుకుని అక్కడిమంచి యిక్కడికి దిగి వచ్చారు. కాని వృథా ప్రయాస. మీరు మీపని చూసుకోండి. యిక్కడ మీ విలాసాలూ, విభ్రమాలూ పనిచెయ్యవు—

అని హేళనగా అన్నాడు. ఆ మాటలు వినగానే అచ్చరలకు ముచ్చెమటలు పోశాయి. నిలువునా గాలికి పువ్వుల తీవల్లాగా గజగజా వణికారు. కసింత సేపు అయాక కాళ్ళానుకుని మొగాలు సిగ్గుతో వంచుకుని భయపడుతూ క్షమాపణ చెప్పుకుని

మహానుభావా!

క్షమించు! ఆత్మారాముడవైన నీ మహిమ వర్ణించడానికి ఎవరితరం? అలాటిది మావల్ల అవుతుందా? సంసార సంబంధం ఆశించక లోకక్షేమం కోసం తపస్సు చేస్తూన్న మహాత్ముడవు నీవు. తెలిసింది. బుద్ధి వచ్చింది. మా విలాస విభ్రమాలవల్ల నీ తపస్సు విఘ్నం అవుతుందా? కామ క్రోధాలకు లొంగి ఉండే ముని తపస్సు బురద గుంటలో నీటిలాంటిది అవుతుంది. నీవు దివ్యానుభూతితో తపస్సు చేస్తూన్న ఋషి శిరోమణివి. నిన్ను మేము ఏమి చేయగలం? క్షమించు మా తప్పు మన్నించు.

అని నమస్కారం చేశారు.

నారాయణుడు ప్రసన్నుడయాడు. వాళ్ళని సాదరంగా చూసి తన సామర్థ్యం కాస్త వాళ్ళకి చూపాలని అనుకున్నాడు. అంతలో నారాయణుని శరీరం పులకరించింది. ఒక్కొక్క రోమకూపంలోంచి చక్కని చుక్కల్లాంటి కన్యకలు మూడు కోట్లమంది పుట్టుకొచ్చారు. వాళ్ళందరూ దివ్య సౌందర్యంతో దేదీప్యమానంగా ఉన్నారు. స్త్రీ రూపాలు ధరించిన వెన్నెల తీవెల్లా ఉన్న ఆ కన్నెలను చూసి దేవసుందరులు ఆశ్చర్యం మాటకేం గాని భయంతో అల్లల్లాడిపోయారు. ఆ కన్యకలు లక్ష్మీదేవికి మారు రూపులుగా ఉండి దివ్య పరిమళం వెదజల్లుతున్నారు. దేవకాంతల గర్వం మటుమాయం అయింది. వాళ్ళని చూసి ఆడవాళ్లే అయినా అచ్చరలు ముగ్ధులయారు. నారాయణుడు తేరిపారచూసి అచ్చరలను ఉద్దేశించి

ఓసీ! ఏమిటలా చూస్తున్నారే! యీ కన్యకలలో మీతో సమంగా గాని, ఎక్కువగా గాని ఉన్న దెవతె మీకంటికి నచ్చినదో దానిని మీరు నాయికగా ఎంచుకోండి. అది మీ స్వర్గానికి అలంకారంగా ఉంటుంది. మీతో తీసుకొని పొండి — అన్నాడు.

దేవ వేశ్యలు కళ్ళు నోళ్ళూ ఆలా అప్పళించి చూస్తూ వూరుకున్నారు. నారాయణుడు కాస్త హెచ్చరించి

'భయపడకండి తీసుకుని వెళ్ళండి. ఎంచుకోండి. పూ— అని అన్నాడు. అంతట వాళ్ళు ఆ కన్యకామణులలో ఒకతెను తమ నాయికరాలుగా ఎంచుకొని తమతో స్వర్గానికి తీసుకుని వెళ్ళి నారాయణాశ్రమంలో జరిగిన వింత ఇంద్రుడికి చెప్పి తాము తమ నాయికగా ఎంచుకొని తెచ్చిన సుందరాంగిని చూపించారు. ఆసుందరి అందచందాలకు ఇంద్రుడు ఆశ్చర్యపడి తన పరాభవానికి సిగ్గుపడి తలవంచు కున్నాడు. ఆ సుందరి పేరు ఊర్వశి. వాటినుంచి ఊర్వశి దేవ వేశ్యలకు నాయిక!

రాజా!

హరి అవతార విశేషాల కథలూ, కర్మలూ ఇలాగే అద్భుతానందములై ఉంటాయి. లోక మంగళార్థం విష్ణువు పరమ హంసయై దత్తాత్రేయుడై సనకాది రూపియై ఋషభుడై అంటే నా తండ్రి[illegible] అవతారాలెత్తి ఆత్మ యోగం బోధించి వెళ్ళిపోయాడు.

భూమి నిక్కష్టంతో, దుష్టులతో, అధర్మ ప్రవర్తకులతో కుంగి పోతూవుంటే వారిని హతమార్చి ధర్మోద్ధరణకోసం హరి ఏవేవోరూపాలతో యీ లోకంలో అవతరించాడు. అవతరిస్తూ ఉంటాడు.

మత్స్య కూర్మ వరాహాది అవతారాలు అలాగే జరిగాయి. ఆయా అవతారాలలో చేసిన పనులూ ఆలాగే అద్భుతావహములై ఉంటాయి. ఆలాటి హరి అవతార లీలను చెప్పుకోక, వినక, హరిని సేవింపక విపరీత పద్ధతితో తిరుగుతూ కాలం వృథాగా గడిపే మంద బుద్ధులకు ఉత్తమ గతి రమ్మంటే అబ్బుతుందా రాజా! అని అన్నాడు.

నిమి అదంతా విని

అయితే హరిభక్తి యెరగని మంద బుద్ధుల గతి అంతేనా ? ఆత్మను తెలుసుకోలేక, మనస్సు చెడి, శాంతి లేక, కొట్లాడుతూ ఉండే వాళ్ళు ముక్తి పొందాలంటే ఎలాటి పని చెయ్యాలి ? అని ప్రశ్నించాడు.

(సశేషం)

తృతీయ ప్రణాళికలో సహకారాభివృద్ధి

(4 వ పేజీ తరువాయి)

చేకూర్చే కార్యక్రమం కొంత నడచింది. మూడవ ప్రణాళికలో ఇంకా 52,000 సంఘాలను బాగుచేయాలని సంకల్పించారు. ఈ సంఘాలలో సభ్యుల సంఖ్య పెంచటం, గ్రామాలలో పొదుపు ఉద్యమాన్ని ప్రోత్సహించటం, ఇచ్చే ఋణాలు ఉత్పత్తికి, విక్రయానికి తోడ్పడేటట్లు చూడటం, సరియైన పర్యవేక్షణ మొదలైన కార్యక్రమం నిరాఘాటంగా సాగితేనే నిజమైన అభివృద్ధి కనబడుతుంది.

ప్రభుత్వం ఇచ్చే వాటాలు వదిలేసి, ప్రాథమిక సంఘాల మూలధనం 1959—60లో రూ. 42 కోట్లు ఉండేది. అది మూడవ ప్రణాళిక కొనసాగేటప్పటికి— అంటే 1965—66కి రూ. 85 కోట్ల వరకూ పోవాలి. కేంద్ర సహకార బ్యాంకులలో ఇది రూ. 23 కోట్లనుండి 62 కోట్లకు, ఎపెక్స్ బ్యాంకులలో రూ. 9 కోట్లనుండి రూ. 33 కోట్లకు పెరగాలి. ఇందేకాలంలో ప్రాథమిక సంఘాలలో డిపాజిట్లు రూ. 12 కోట్లనుండి రూ. 42 కోట్లకు, సెంట్రల్ బ్యాంకులలో రూ. 65 నుండి రూ. 212 కోట్లకు, ఎపెక్స్ బ్యాంకులలో రూ. 60 కోట్లనుండి 142 కోట్లకు అభివృద్ధి చెందవలసి ఉంది.

దీర్ఘకాలిక ఋణాలు

దీర్ఘకాల ఋణాలు చాలావరకు భూమి తనఖా బ్యాంకుల వల్ల లభించాలి. రెండవ ప్రణాళిక పూర్తి అయ్యే వరకు ఇంచుమించు రాష్ట్రాలన్నిటిలో అలాంటి బ్యాంకులు కేంద్ర స్థాయిలో గాని, ఎపెక్స్ బ్యాంకులకు శాఖలుగాగాని ఏర్పడ్డవి. 1949—60 లో 407 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకు లున్నవి. ఇవిగాక మూడవ ప్రణాళికలో 265 బ్యాంకులుస్థాపించవలసిఉంది.

సహకార వ్యవస్థను పటిష్ఠం చేయడంలో రిజర్వు బ్యాంకు మొదటి రెండు ప్రణాళికలలో చాలా సహాయం చేసింది. సహకార బ్యాంకులకు అడ్వాన్సులిచ్చే వివిధ ఆర్థిక సంస్థల పనిని పర్యవేక్షిస్తూ, శిక్షణావకాశాలు కలుగజేస్తూ, సహకార బ్యాంకుల మూలధనంలో వాటాలు కొనటానికి రాష్ట్రాలకు అప్పులిస్తూ, అనేకవిధాల రిజర్వు బ్యాంకు తోడ్పడింది. మూడవ ప్రణాళికా కాలంలో దీని పాత్ర ఇంకా విస్తృతం అవుతుంది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా సహకార సంస్థలకు ఇంకా ఎక్కువగా సహాయం చేయగలుగుతుంది.

ఉత్పత్తి అయిన పదార్థాలు సహకార పద్ధతిలో విక్రయించటం, కర్షకులకు కావలసిన పనిముట్లు మొదలైనవి సమకూర్చటం కూడా అదేపద్ధతిలో జరపటం లాభదాయకమని ఇప్పు డందరూ గ్రహించారు. అందువల్ల ప్రాథమిక విక్రయ సంఘాలు కూడా విరివిగా ఏర్పడుతున్నవి. రెండవ ప్రణాళికా కాలంలో అలాంటివి

1869 సంఘాలకు నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంటు అండ్ వేర్ సింగ్ బోర్డు ద్వారా సహాయం లభించింది. మూడవ ప్రణాళిక క్రింద ఇంకా 600 వరకు మార్కెటింగు సంస్థలు నెలకొల్పవలసి వున్నది. అప్పుడు దేశంలో ఉన్న 2500 మార్కెట్లలో ప్రతి దానికి చేరువగా ఒక సహకార సంఘం ఉంటుంది. ఇవిగాక చెరకు సప్లయి సంఘాలు, పాలసరఫరా సంఘాలు మొదలైనవెన్నో ఏర్పడుతున్నవి.

వ్యవసాయదారులకు కావలసిన వస్తువులను సప్లయి చేయటంలో విక్రయ సంఘాలు ఇప్పుడు రూ. 200 కోట్లవరకు వ్యాపారం సాగిస్తున్నట్లు అంచనా వేయబడ్డది. ఉత్పత్తి అయిన సరుకుల అమ్మకం దాదాపు రూ. 400 కోట్లవరకు ఉంటుంది. ఆహార ధాన్యాలు వ్యాపారపు పంటల విషయంలో అమ్మదగిన వాంట్లో ఇంకా ఎక్కువపాలు యీ సహకార సంస్థలద్వారా విక్రయించటానికి మూడవ ప్రణాళికలో ప్రయత్నాలు జరుగతవి. ఎగుమతి వ్యాపారంలో గూడా సహకార సంస్థలకు భాగం ఉండాలి. ధరలను అదుపులో ఉంచే చర్యలవల్ల గూడా సహకార సంఘాల కార్యక్రమానికి తోడ్పాటు కలుగుతుంది. ఇప్పుడు నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంటు అండ్ వేర్ హౌసింగ్ బోర్డువారి ఆధ్వర్యాన పరిశీలనలోవున్న సమస్యలలో కొన్ని పశ్చిమ బెంగాలులోని జనుము, రాజస్థానంలోని గోధుమలు, ఆంధ్రప్రదేశ్‌లోని వడ్లు సహకార మార్గంలో విరివిగా విక్రయించటాన్ని గూర్చి.

గోదాములు కావాలి

రెండవ ప్రణాళిక క్రింద నిర్మింపబడిన 1960 గోదాములుగాక, మూడవ ప్రణాళికా కాలంలో 980 గోదాములు ఏర్పాటు కాగలవు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 4,100 గోదాములుకాక అదనంగా 5,100 ఏర్పాటు చేస్తారు. 1960—61 సంవత్సరానికి దేశంలో సహకార రంగంలో ఏర్పడ్డ 41 పంచదార మిల్లులలో 30 పని ప్రారంభించినవి. మూడవ ప్రణాళికా కాలంలో ఇంకా 25 మిల్లులు స్థాపించవచ్చు. వీటికి ముఖ్యంగా సహాయకారి ఐనది—ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్. ఇదే మాదిరి ఇతర పదార్థాలు తయారు చేసే సహకార సంస్థలు 378 కి రెండవ ప్రణాళిక క్రింద సహాయం లభించింది. వీటిలో బియ్యం మరలు, నూనెమరలు, వేరుశనగ మరలు మొదలైనవి ఉన్నవి. ఇలాంటివి ఇంకా 773 మూడవ ప్రణాళిక క్రింద నెలకొల్పబడతవి.

సహకార వ్యవసాయం విషయమై విపరీతంగా చర్చలు జరిగినప్పటికీ, మనదేశపు పరిస్థితులలో యీ మార్గం ప్రయోజనకరమైనదని నిశ్చయించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్య తీసుకుంటున్నవి. కేంద్రంలో సహకారశాఖవారు ఒక సలహా బోర్డును ఏర్పరిచారు. ఇలాంటివి కొన్ని రాష్ట్రాలలో గూడా ఏర్పడ్డవి. దేశమంతటా పైలట్ పథకాలుగా 3,200 సహకార వ్యవసాయ సంఘాలు స్థాపించాలని సూచింపబడ్డది. ఇందులో మూడవ ప్రణాళిక మొదటి ఏడు ఇలాంటి పథకాలు 65 జిల్లాలలో ప్రారంభింపబడుతున్నవి. ఇవిగాక, సహకార సూత్రంమీద పారిశ్రామిక సంఘాలు, గృహ నిర్మాణ సంఘాలు, కొనుగోలుదార్ల సంఘాలు మొదలయినవి ఏర్పడి పని చేస్తున్నవి. వీటన్నిటినీ ఇతోధికంగా వృద్ధిచేయడానికి మూడవ ప్రణాళికలో అవకాశం ఏర్పరిచారు. సహకారోద్యోగుల శిక్షణకై ఇప్పుడున్న ఒక శిక్షణాలయం 13 ప్రాంతీయ కేంద్రాలు, 60 ఇతర కేంద్రాలు కాక, మూడవ ప్రణాళికలో 3 శిక్షణా కేంద్రాలను నెలకొల్పాలని రాష్ట్రాలు ప్రతిపాదించినవి. ప్రాంతీయ కేంద్రాలు మొదలైనవాటిని గూడా ఇంకా హెచ్చించే సూచనలు కొన్ని కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి.

ఆంధ్రప్రదేశ్ మూడవ ప్రణాళికలో సహకారోద్యమ వ్యాప్తికి రూ. 580 లక్షలు కేటాయించబడ్డవి. దీంట్లో రూ. 100,57 లక్షలు యీ ప్రణాళిక మొదటి ఏడు, అంటే 1961—62 లో ఖర్చవుతవి.

చిన్న పరపతి సంఘాలు

రెండవ ప్రణాళికా కాలంలో 6,000 చిన్న గ్రామీణ పరపతి సంఘాలకు బలం చేకూర్చటానికి ప్రయత్నం జరిగింది. ఈ మూడో ప్రణాళికలో ఇంకా 4,000 సంఘాలకు సహాయం లభిస్తుంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల సంఖ్య 20 లక్షలనుండి 40 లక్షలకు వృద్ధి చేయబడుతుంది. రాష్ట్రంలోవున్న గ్రామీణ కుటుంబాల సంఖ్యలో ఇది మూడింట రెండువంతులు.

ఈ రాష్ట్రంలోని కర్షకులకు -మూడవ ప్రణాళిక ఆఖరయ్యే సమయానికి ప్రతి ఏడూ రూ. 200 కోట్లవరకూ ఋణాలు అవసరమవుతవని అంచనా వేయబడినది. ఇప్పటి ప్రయత్నాన్నిబట్టి సహకార సంఘాల ద్వారా అందులో రూ. 66 కోట్లవరకు ఆ ఋణాలు లభించేట్లు చూడగలము. నాలుగవ ప్రణాళిక అంతానికల్లా కర్షకులకు కావలసిన అప్పులో సగభాగం సహకార మార్గాన లభిస్తుంది. కేంద్ర సహకార బ్యాంకులశాఖలు 50 వరకు విక్రయ సహకార సంఘాల కేంద్రాలలో రెండవ ప్రణాళిక క్రింద స్థాపించబడతవి. మూడవ ప్రణాళికలో ఇంకా 20 స్థాపించబడతవి. క్రొత్త ప్రాథమిక విక్రయ సంఘాలు 40 నెలకొల్పటమేకాక, 70 సంఘాల మూలధనానికి ఒక్కొక్కదానికి రూ. 25,000 చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. కేంద్ర విక్రయ సమాఖ్యకు ఇంకా రూ. 2 లక్షలు గూడా ప్రభుత్వం ఇస్తుంది. సహకార సంఘాలు 65 ముఖ్య గోదాములు 600 గ్రామీణ గోదాములు నిర్మించటానికి సహాయం లభిస్తుంది. విక్రయ సహకార సంఘాలు ఇంకా 50 ఉత్పత్తి కేంద్రాలు గూడా స్థాపించగలుగుతవి. మూడవ ప్రణాళికా కాలంలో రెండు "కోల్డు స్టోరేజ్"లు గూడా ఏర్పడతవి. వీటిలో ఒక్కొక్కదానికి రూ. 4 లక్షలు ఖర్చు కాగలదు. ఒక గ్రేడింగు సంస్థ కూడా ఏర్పడుతుంది.

సహకార వ్యవసాయానికై రాష్ట్ర తృతీయ ప్రణాళికలో రూ. 40 లక్షలు కేటాయించారు. 20 పైలట్ పథకాల క్రింద జిల్లాకు పది సంఘాల చొప్పున 200 సంఘాలు నెలకొల్పుతారు. తక్కినచోట్ల గూడా వీలైనన్ని సహకార సంఘాలు బైలుదేరటానికి సహకార వ్యవసాయంలో శిక్షణా సౌకర్యాలకూ అవకాశం ఉంది. ప్రతి జిల్లాలో అనధికార కార్యకర్తలను తర్ఫీదు చేయటానికి ఒక కేంద్రం స్థాపించబడుతుంది. వీటిలో ఒక లక్షవరకు మానేజింగ్ కమిటీ సభ్యులకు, 20,000 కార్యనిర్వాహకులు శిక్షణ పొందుతారు.

24 తటస్థరాజ్యాల నాయకులు సమావేశమవుతున్న యుగోస్లావియా పార్లమెంటు భవనం

రాష్ట్రంలో హెచ్చుగా కొత్త పరిశ్రమల స్థాపన

బొంబాయి వ్యాపారులతో చర్చలకు ముఖ్యమంత్రి పయనం

హైదరాబాదు, సెప్టెంబరు 3— ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయాలన్న ప్రతిపాదనలకు ప్రజలు, ప్రభుత్వం ఏకాభిప్రాయంతోనే ఉన్నారనీ, మన రాష్ట్రంలో స్థాపించ తలపెట్టిన కొత్త పరిశ్రమల విషయమై చర్చలు జరిపేందుకు తాను త్వరలో బొంబాయి వెళ్ళ నున్నాననీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియజేశారు.

సికింద్రాబాదులోని హింద్ ఆటో ఇంజనీరింగు కంపెనీ యజమాని శ్రీ జయచంద్ లాల్‌చంద్ ముఖ్యమంత్రి గౌరవార్థమై ఏర్పాటుచేసిన విందు సందర్భంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు — మన రాష్ట్రంలో హెచ్చుగా ఖనిజసంపద లభ్యం కానున్నది. పారిశ్రామిక రంగంలో వ్యాపారులను ప్రోత్సహించేందుకు విద్యుచ్ఛక్తి, లమ్మకం పన్ను విషయంలో హెచ్చుగా వసతులు కల్పించాము. ఈ కారణంగా రాష్ట్రంలోని పారిశ్రామికులు, వ్యాపారులు ఈ ఖనిజసంపద నంతటినీ సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

మన రాష్ట్రంలోని ఖనిజ సంపద, ఇతర వనరుల దృష్ట్యా, బొంబాయి వ్యాపారులు పారిశ్రామికులు మన రాష్ట్రంలో కొత్తగా ఏయే పరిశ్రమలు స్థాపింప తలపెట్టే చర్చలు జరిపేందుకై నేను త్వరలో బొంబాయి వెళ్ళుతున్నాను. పారిశ్రామిక రంగంలో మన రాష్ట్రం ఇప్పుడిప్పుడే ముందంజ వేస్తూ ఉంది. శ్రీ లాల్‌చంద్ కొత్తగా కొన్ని పరిశ్రమలను స్థాపిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ లాల్‌చంద్ ఇట్లా అన్నారు:—ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి ప్రకృతి వనరులు చాలా అనుకూలంగా ఉన్నవి. ఇందుకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కొంత చేతోడుగా ఉంటే హెచ్చు పరిశ్రమలను స్థాపించడానికి వీలుంది.

భారతదేశంలో ఆటో మొబైల్ పరిశ్రమ చరితార్థకమైనది. ప్రస్తుతం సాలీనా 20 వేల కార్లు ఉత్పత్తి అవుతున్నవి. విదేశీ కార్ల కన్నా మనదేశంలో ఉత్పత్తి అవుతున్న కార్ల ధర చాలా చౌకగా ఉంది.

గుంటూరు వైద్య కళాశాలలో ప్రవేశం

విద్యార్థుల అప్పీలు ఆమోదం

హైదరాబాద్, సెప్టెంబర్ 2—యస్. ఎస్. యల్. సి. రిజిస్టర్లలో నమోదు అయిన వయస్సు పరిమితిని మించినదని గుంటూరు వైద్య కళాశాలలో ప్రవేశాన్ని తిరస్కరిస్తూ ప్రిన్సిపాల్ జారీచేసిన ఉత్తరువులు చెల్లవని శ్రీ కె. సుబ్బారావు ఇతర అభ్యర్థులు హైకోర్టులో దాఖలు చేసిన అప్పీలును న్యాయమూర్తి శ్రీ శ్రీనివాసాచారి ఆమోదించారు.

సివిల్ న్యాయస్థాన ఆదేశ ప్రకారం వయస్సును విశ్వవిద్యాలయాల రికార్డులలో సరిచేశారని కాబట్టి విశ్వవిద్యాలయ రికార్డులలోని వయస్సునే లెక్కలోకి తీసుకోవాలని దరఖాస్తుదార్లు వాదించారు.

ఆంధ్ర చేనేత కాంగ్రెస్

నిడుబ్రోలు, సెప్టెంబరు 2— ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 8, 9 తేదీలలో గుంతకల్లులో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటిస్తున్నారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

కాంగో కట్టు కథలు

సమితి అధికారుల వ్యాఖ్య

సమితి, సెప్టెంబర్ 2—"కాంగో విషయంలో ప్రపంచం అంతటా ప్రచారం అవుతున్న, ప్రచురితమౌతున్న వార్తలలో చాలా భాగం కట్టు కథలే" అని సమితి అధికారులు గత రాత్రి ఇక్కడ వ్యాఖ్యానించారు.

"కొన్ని సందర్భాలలో అతి విచిత్రపు కథలు కూడా పుట్టించి ప్రచారం చేస్తున్నారు. వీటిలో చాలమటుకు పుకార్లవల్ల బయలుదేరగల అవకాశమున్నా, అంతకన్నా ఎక్కువగా కొన్ని వర్గాలు కావాలని సమితి కృషికి ఆటంకాలు కల్పించే బుద్ధితో అబద్ధాలు, పేలి వార్తలు ప్రచారంచేసి ప్రపంచానికి అపోహలు కల్పించ యత్నిస్తున్నారు.

ముఖ్యంగా ఇలాటి వార్తలన్నీ ఎలిసబెత్‌విలినుంచే ఎక్కువగా బయలుదేరుతూండటం దౌత్య వర్గాలను ఆశ్చర్య చకితులను చేస్తోంది గత వారం అంతా గంట గంట కొక అబద్ధపు వార్త చొప్పున ఇక్కడినుంచి బయలుదేరాయి సమితి అధికారులు బెల్జియన్ దౌత్యాలయం వారికి, వారి శరణు చొచ్చిన బెల్జియన్ జీతగాళ్ళ నందరినీ తమకు అప్పగించవలసిందని శ్రీముఖం ఇచ్చారనీ, దౌత్యాలయాన్ని సమితి సైనికులు చుట్టుముట్టి వేశారనీ ఇలాటి అబద్ధపు వార్తలు ఎన్నో పత్రికలకు వెళ్ళాయి.

అసలు జరిగిన దేమనగా, సమితి ప్రతినిధి ఉద్యోగి శ్రీ కోనార్ ఓబ్రీన్, ఎలిసబెత్‌విలిలోని దౌత్య కార్యాలయా లన్నిటిలో బెల్జియన్ కార్యాలయంతోసహా అన్నిటి అధికారులను కలుసుకొని భద్రతా సంఘ తీర్మానం ప్రకారం సమితి తీసుకోవలసిన చర్యల విషయమూ, కేంద్ర ప్రభుత్వ అధికారసం విషయమూ విపరంగా తెలిపారు. అంతేగాని ఎట్టి వత్తిడులూ, బెదిరిస్తూ శ్రీముఖాలూ ఎవరికీ రాలేదు. ఎవరికీ ఈయలేదు. బెల్జియం దౌత్యాలయానికి అసలే అట్టి దేమీ యీయలేదు. వీలైనంత త్వరలో విదేశీ జీతగాళ్ళను బైటికి పంపించేందుకు ఏర్పాట్లు చేయించండని కోరారు తప్ప, కాంగోనుంచి వస్తున్న వార్తలలో నిజ మేమీలేదు— అని తెల్పారు.

స్టాన్లీవిలిలో గిజెంగా తిరుగుబాటుకు ప్రయత్నిస్తున్నాడన్న వార్తలను కూడా ఖండించి, స్టాన్లీవిలి చాలా ప్రశాంతంగా ఉందని వీరు చెప్పారు.

కాంగో రష్యాల దౌత్యసంబంధం

కృశ్చేవ్‌కు అదూలాలేఖ

లియోపాల్డ్‌విలి, సెప్టెంబర్ 2—రష్యాతో తాము దౌత్య సంబంధాలను స్నేహ సంబంధాలను ఏర్పరచుకొనడానికి తాము సంసిద్ధులమని కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదూలా, రష్యా ప్రధానికి తెలియజేశారు. "విదేశీ ప్రభావాలు జొరకుండా మా దేశంలో జాతీయ ఐకమత్యాన్ని పరిరక్షించడమే మా ఆశ. దీనిని రష్యా అర్థం చేసుకుంటున్నందుకు సంతోషం. పరస్పర స్నేహభావంతో సంబంధాలను నెలకొల్పుకుందాము" అని శ్రీ కృశ్చేవ్‌కు వీరు సమాధానం పంపారు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల

హైదరాబాదు, సెప్టెంబరు 3—రాష్ట్రంలో స్థాపించతలపెట్టిన తృతీయ వ్యవసాయ కళాశాలను తిరుపతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించింది. ఈ కళాశాల త్వరలోనే ప్రారంభం కానున్నది. ప్రథమంలో 90 మంది విద్యార్థులను చేర్చుకుంటారు.

"కటాంగాను సమితి గుర్తించదు"

కోనార్ ఓబ్రీన్ ప్రకటన

ఎలిసబెత్‌విలి, సెప్టెంబరు 2— కటాంగా ప్రభుత్వంతో తను తెగతెంపులు చేసుకున్నట్లు మిత్రరాజ్య సమితి నేడు ప్రకటించింది.

కాంగో సమస్య నుంచి విడిపోయిన కటాంగా రాష్ట్రంలోని సమితి ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కోనార్ ఓబ్రీన్ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, "ప్రజా భద్రత మానవ హక్కుల రక్షణకు అవసరమైన విషయాలలో తప్ప మిగత విషయాలలో కటాంగా అధ్యక్షుడు త్షోంబేతో ఇక సమితి సంప్రదించదని" అన్నాడు.

త్షోంబే, ఎంతో దౌర్జన్యం జరిపి, మిత్రరాజ్య సమితి మానవ స్వత్వాల సూత్రానికే భంగకరంగా ప్రవర్తించి, ప్రపంచ దృష్టిలో నేరస్థుడయిన తన దేశీయ శాఖామంత్రి శ్రీ గోడ్ ఫ్రాయిడ్ మునోంగోను సమర్థించడం వల్ల ఈ సమితి ఈచర్యలు తీసుకొంటుందని అన్నాడు.

బెల్జియం అధికారుల రాక

బ్రస్సెల్స్, సెప్టెంబర్ 2— మిత్రరాజ్య సమితి ఉత్తరువుపై కటాంగానుంచి తొలగించిన బెల్జియం సైనికాధికారుల తొలిజట్టు సకుటుంబంగా నేడిక్కడికి చేరింది. ఇక కొన్ని వారాలలో 1,000 మంది బెల్జియంవారు కటాంగా నుంచి తిరిగి వస్తారని వారు విదేశాంగశాఖయంలో అన్నారు.

మధుర కాంగ్రెసు సభలకు సన్నాహం

మధుర, సెప్టెంబరు 3—మధురలో అక్టోబరు ప్రథమవారంలో జరుగ నున్న భారతకాంగ్రెసు మహాసభలకు భారీఎత్తున సన్నాహాలు జరుగుతున్నవి. 30 వేలమంది ప్రజలు కూర్చోవడానికి వీలుగా రూ. 50 వేల ఖర్చుతో ఒక పెద్ద పందిరి వేయిస్తున్నారు. ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. స్వామినాథన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇట్లా అన్నారు:—400 మంది భారత కాంగ్రెస్ ప్రతినిధులలో కనీసం 3 వందల మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని ఆశిస్తున్నాను. కాంగ్రెసు ప్రతినిధులు, పత్రికా విలేఖరులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరుగుతూ ఉంది. విదేశీ పత్రికా ప్రతినిధులకుకూడా ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాము. ఈ మహాసభలు తిలకించడానికి తమిళనాడుకు సంబంధించిన వివిధ ప్రాంతాలనుండి రానున్న 10 వేలమంది కాంగ్రెసు కార్యకర్తలకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

అక్టోబరు 2న మధురకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి వస్తారు. అక్టోబరు 3న వీరికి, ప్రధాని శ్రీ నెహ్రూ గౌరవార్థం మధుర ప్రజల తరఫున తేనీటి విందు చేయడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ విందులో పాల్గొనేందుకు 15 వందలమంది ప్రముఖులను ఆహ్వానించాము.

రాజాజీ పార్కుకు అంచుగా ఉన్న ప్రాంతంలో అఖిలభారత ఖాదీ, వ్యవసాయ, పశు సంక్షేమ, తంతి తపాలాశాఖల వారు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తారు. ఈ మహాసభలకు రానున్న భారత కాంగ్రెసు ప్రతినిధులు రామేశ్వరం, కన్యాకుమారి, శ్రీరంగం వైగా ఆనకట్ట, పెరియార్ చెరువు చూడడానికి ప్రత్యేక రవాణా వసతులు కూడా ఏర్పాటు చేయటం జరిగింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర ఋణం

ఢిల్లీ, సెప్టెంబర్ 2—నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చులకుగాను 1961—'62 సంవత్సరానికి కేంద్రం రూ. 87 లక్షలు అప్పును ప్రభుత్వానికి మంజూరు చేసినట్లు ప్రకటించారు. 1955—'56 నుంచి కేంద్రం ఇప్పటికి రూ. 3744 లక్షలు అప్పు మంజూరు చేసినది.

చెవిటివారికి శుభవార్త

స్పెక్టకిల్ హియరింగ్ కరెక్టర్ మరియు సైంటిఫిక్ ఫిట్టింగ్‌లు

మూవడ్డ లభ్యమయ్యే వాటిలో అతిచౌక హియరింగ్ ఎయిడ్ వెల రు. 200 ల కన్న తక్కువ.

స్పెక్టకిల్ ఎయిడ్స్‌లో అత్యంత ఆధునికమైన చెవివెనుక పెట్టుకొనే ఉపకరణములు, ఇతర ట్రాన్సిస్టర్ మోడల్సు (Behind the ear aids and other Transistor models) తో మీ శ్రవణ సమస్యను పరిష్కరించుకోండి. మా హియరింగ్ ఎయిడ్ నిపుణుడు శ్రీ కె. ఆర్. రాజగోపాలన్ దిగువ తెల్పిన తేదీలలో ఆయాచోట్ల మకాము చేస్తారు. మీ వినికిడి లోటును పరీక్షించుకొనుటకు వారు ఆడియో మీటరు, చెవుడు యొక్క రకమును, తీవ్రతనుబట్టి వివిధమైన శ్రవణోపకరణములను కలిగియున్నారు.

విజయవాడ:— వెల్కం హోటల్, బోర్డింగ్ లాడ్జింగ్, గాంధీనగరం: 1961 సెప్టెంబరు 5, 6, 7.

మచిలీపట్నం:— ఇంద్రభవన్ బోర్డింగ్—లాడ్జింగ్, బస్సుస్టాండు ఎదురుగా: 1961 సెప్టెంబరు 8, 9, 10.

మాడర్న్ రేడియో కం.,
మద్రాసు—10.

తామర?
కెంప్ కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి
శక్తివంతమైన గుణముతో ఆదినుంచి వాడుకలో ఉన్న తామరమందు.
కాసుర, నడుముగజ్జి, దద్దులు ఇతర చర్మవ్యాధులకు విరుగుడైన ఆయింట్‌మెంట్—అది సులభముగా నయముచేయును.
కెంప్ పంటినొప్పి నివారిణి, చెవిలో వేసు కొనే మందు, కళ్లలో వేసుకొనే మందు కూడా వాడండి.
కెంప్ & కం. లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసు.

మంచి వెలుతురుతో
వంట సదుపాయం



చక్కటి వెలుతురు ఉన్నట్లయితే, వంటింట్లో సంతోషంగా పనిచేసుకోవచ్చు. హెచ్చు వెలుతురు, ఎక్కువకాలం మన్నిక కావాలంటే, ఫిలిప్స్ దీపములమీద ఆధారపడండి — సాటిలేని సాంకేతిక నిపుణులు, తమ విశేషానుభవంతో అతి నాణ్యంగా తయారుచేసినవి. ఏరకపు గదికైనను సరిపోగల ఫిలిప్స్ వారి నాణ్యమైన దీపములు అనేక 'వాటేజీ'లలో కలవు.



నిజం, ఫిలిప్స్ దీపములు— వీటిని మించినవి లేవు!

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

PHILIPS

మంచి పుస్తకాలు

అమ్మక రహస్యాలు వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00
ఉద్యోగదర్శిని మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు అర్హతలు పొందే మార్గాలు రూ 5 00
ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2-50
పోస్టు ఖర్చు వేరు ... క్రింద ఎడ్రసుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి

అది కల్తీలేనిది

ఉత్తమ జీవనా సక్తి

బిర్లా నార కార్పెట్లు



ఆహ్లాదకరమైన నమూనాలు, మనోజ్ఞమైన రంగుల కలయికలు, గృహాలకు, ఆఫీసులకు, హోటళ్లకు, స్కూళ్లకు అనువైనవి. అవసరమైన ఈ అన్ని రకాలూ లభ్యం:— జాకర్డ్, దరి, పెస్లీ, రిప్లర్స్, స్కూల్ మాటింగులు.

ఉత్తమమైన కార్పెట్లు

ELEPHANT BRAND

బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్., మేనేజింగ్ ఏజెంట్సు. బిర్లా బ్రదర్స్ ప్రైవేట్ లి. జూట్ కార్పెట్లు—వెబ్బింగ్స్ డిపార్ట్‌మెంట్ 14. రాధాబజార్ లేన్, కలకత్తా—1. టెలిఫోన్: 22—4465. టెలిగ్రాం: JUTWEAVER.

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళలకు డిస్ట్రిబ్యూటర్లు: మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్ గాంధీనగర్ విజయవాడ. ఫోన్: 457. టెలిగ్రాం: PROMOTERS 42, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు. ఫోన్: 5739 టెలిగ్రాం: JUTEMAT.

ఈనాటి గృహాలయందు, సర్ఫ్...
"మీ గృహమందు నవీనతా దృష్టియా"
అని న్యూ ఢిల్లీ యందున్న సెక్రెటరీ శ్రీమతి చంద్రమోహిని పరీన్ అడుగుచున్నది.

'నేను ఇంట్లో కొత్త వస్తువులను ప్రవేశపెట్టినప్పుడు, వాటిని మీరు పరీక్షించాలి. కొత్తగా అమర్చే పూల గుత్తులు లేక ఈ నాటి బట్టలుతికే పౌడర్ దేని సందర్భంలోనైనా సరే... నేను పూర్తిగా శ్రద్ధ వహించుచున్నాను, అని న్యూ ఢిల్లీలో అమర్ కాలనీ యందున్న శ్రీమతి చంద్రమోహిని పరీన్ అంటున్నది. న్యూ ఢిల్లీయందలి ఒక ఆఫీసులో ప్రైవేట్ సెక్రెటరీగా పనిచేయుచున్న నలుగురు బిడ్డల తల్లి శ్రీమతి పరీన్ సర్ఫ్‌ను బాగా వాడి చూసింది సర్ఫ్ యొక్క అధికమైన ఉతికే శక్తి బట్టలను మెరిసే తెల్లగా ఉతుకుచున్నదని ఆమె తెలుసుకున్నది. 'సర్ఫ్ చాలా అద్భుతమైనది' అన్న దామె.
'ఆహా, ఏమి సురగ! ప్రతి బట్టా పరిశుభ్రంగా వుంటుంది. నా కుటుంబంలో బట్టలన్నిటినీ... దుప్పట్లు, షరాయిలు, షర్టులు, ఫ్రాక్‌లు వుతుకుటకు నేను సర్ఫ్‌ను వాడుచున్నాను.' సర్ఫ్‌ను మీరెందుకు వాడి చూడగూడదు?

సర్ఫ్ మీ బట్టలను అమిత తెల్లగా వుతుకును

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

SU. 20-X118 TL

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి: 24 — సంచిక: 244
6 పేజీలు వెల: 7 నయాపైసలు
చిత్తూరు: మంగళవారం
5-9-1961

అందరకు ఆదాయము కలిగించు
అపూర్వమైన కుట్టుపని గ్రంథములు (తెలుగు)
ఈ గ్రంథములందు అన్ని ఫ్యాషన్లలో, అన్ని కొలతలకు, ఎంతసన్నట్టి ... కొలతల భాగములు, ముక్క ఏమీ వృధాపోకుండా కత్తిరించుట ... అనేక ప్లానులతో కలవు. వెలయింప రు. 3—50. కత్తిరింపులు రు. 1—00. రిజిష్టరుఖర్చు రు. 0—62 సెట్టు 1 కి పోస్టేజితో రు. 6—00. 2 సెట్లు రు. 11—00 ...
ప్రతులకు: జి. పున్నారావు చౌదరి, ... తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

రాయలసీమలో శాశ్వత కరువు నివారణకు ప్రత్యేక పథకాలు

ప్రభుత్వంనుంచి ప్రత్యుత్తరం లేదు

విలేఖరుల గోష్ఠిలో శ్రీ తారాసింగ్ వివరణ

..., సెప్టెంబరు 3— పంజాబీ సుబా సమస్యపై శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను మధ్యవర్తిత్వం వహించవలసిందిగా కోరమని తాను ప్రభుత్వానికి చేసిన సూచనకు ఇంతవరకూ జవాబేమీ రాలేదని నిన్న సాయంత్రం మాస్టర్ తారాసింగ్ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ మాస్టర్ తారాసింగ్ ప్రధాని నెహ్రూ ఉన్నతాధికార పరిశీలక సంఘం నియామకానికి, తను చేసిన మధ్యవర్తి సూచనకూ పోలిక లేదన్నారు. ప్రధాని నెహ్రూ "సిక్కులపట్ల విభేదం చూపుతున్నదీ లేనిదీ చూచేందుకు" సంఘం నియమిస్తూ వుండటం, ముఖ్య సమస్యను తప్పించి త్రోసివేయటానికే ప్రయత్నమని మాస్టర్ తారాసింగ్ ఆరోపించారు.

"ఉద్యోగాలలో సిక్కులపట్ల విభేదం చూపుతున్నారని నే నెన్నడూ ఆరోపణ చేయలేదు. ఏక భాషా రాష్ట్ర సూత్రాన్ని పంజాబుకు కూడా ... చేయకపోవటానికి తగిన కారణమున్నదా లేదా అన్నదే ఇక్కడ ముఖ్య ప్రశ్న" అని తారాసింగ్ అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకొన్నప్పుడు ఆయన మధ్యవర్తిత్వం ... [illegible]

[illegible] 1946 లో సప్రూ సంఘానికి ఇచ్చిన నివేదికలో సిక్కులు ఒకసారి అలా అడిగి ఉన్నారు. అయితే అప్పుడు పాకిస్తాన్‌కు చేరే భాగంలో వీలైనంత పెద్ద భాగం మనకు ఉండాలనే ఉద్దేశంతో కోరాము. ఆ విజ్ఞాపనపై సంతకాలుచేసిన వారిలో సర్దార్ స్వరణ్‌సింగ్, సర్దార్ సురజిత్‌సింగ్, గ్యానీ కర్తార్‌సింగ్ మొదలయిన వారున్నారని అందరికీ తెలిసిన విషయమే. ఈనాడు నేను తప్ప వారంతా

(మిగతా 3 వ పేజీలో)

త్వరలో కేంద్రంతో చర్చ —ముఖ్యమంత్రి ప్రకటన

డిసెంబర్‌లోగా బంజర్ల పంపిణీ

జిల్లాకొక నూలుమిల్లు స్థాపించే సంకల్పం

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 3—

రాయలసీమలోని నాలుగు జిల్లాలలోనూ శాశ్వతంగా క్షామాన్ని అరికట్టేందుకు రాష్ట్రప్రభుత్వం కొన్ని ప్రత్యేక పథకాలను రూపొందించిందనీ, ఈ విషయమై త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య చర్చలు జరుపుతారనీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

కేంద్రం మన రాష్ట్రానికి 250 వేల కదుళ్ళను మంజూరు చేసిందనీ, దీనివల్ల ప్రతిజిల్లాకు అదనంగా ఒక నూలు మిల్లు స్థాపించవచ్చనీ, డిశంబరు మాసంలోగా బంజరు భూముల పంపిణీ పూర్తికాగలదనీ కూడా వీరన్నారు.

రాష్ట్ర సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ డి. సంజీవయ్య ఇట్లా అన్నారు:—రాయలసీమలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాలలో తరచూ క్షామం సంభవిస్తూ వుంది. ఈ కేంద్రంతో ... తప్పుకోవటానికి ఇదివరలో రు. 150 లక్షలు మంజూరు ... [illegible]

బంజర్ల పంపిణీ కార్యక్రమంలో మేము ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాము.

మన రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన కదుళ్ల సంఖ్య చాలదు. నూలు మిల్లులవారి నుంచి కదుళ్ళకైనా పెంచాలని హెచ్చుగా దరఖాస్తులు వస్తున్నవి. ఈ దరఖాస్తులనుబట్టి చూస్తే 7 లక్షల కదుళ్ల వరకూ ఇప్పుడు అవసరం వుంది. మన రాష్ట్రానికి కనీసం 10 లక్షల కదుళ్లైనా మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరనున్నాను.

ఈ కదుళ్లన్నీ కూడా ప్రభుత్వేతర సంస్థలకే కేటాయించనున్నాము. ప్రస్తుతం నూలు మిల్లులు లేని జిల్లాకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఇవ్వనున్నాము. రాయలసీమ జిల్లాలకు హెచ్చు కదుళ్లు కేటాయించాలని ప్రభుత్వం తీర్మానించింది.

బంజర్ల పంపిణీ

[illegible] 6 లక్షల ఎకరాలు మాత్రం పంపిణీ జరిగింది. మిగత భూమినంతటినీ త్వరగా డిశంబరులోగా పంపిణీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఒక వర్తమానం పంపింది. ప్రాజెక్టు ఆయకట్టుగా వున్న అడవి భూములను పంపిణీ జరిపించాలని కొందరు కోరారు. ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ భూములను వేలం వేస్తే తద్వారా వచ్చే ధనాన్ని హరిజన, గిరిజన జాతుల సంక్షేమానికి వినియోగించటానికి వీలుంటుంది.

నలుపును మరచిన గురువింద

లండన్, సెప్టెంబరు 4—తటస్థ రాజ్య నాయక మహాసభలో శ్రీ నెహ్రూ, శ్రీ ఎన్‌క్రుమా చేసిన ప్రసంగాలను మాస్కో రేడియో సంగ్రహంగా ప్రసారం చేసింది—కాని వారు రష్యా అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించడాన్ని గురించి చేసిన విమర్శను మాత్రం ఈ ప్రసారాలలో రానీయలేదని రాయిటర్ వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

తారాసింగ్ ఆరోగ్యం

బలహీనత పెరిగిందని వైద్యుల ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 4—పంజాబీ సుబా విషయమై మాస్టర్ తారాసింగ్ నిరశనవ్రతాన్ని ప్రారంభించి నేడు ఇరువది యొకటవదినం గడుస్తూవుంది. నేడు వీరు మరింత వీరసించినారనీ, పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందనీ వీరిని పరీక్షించిన వైద్యులు ప్రకటించారు.

"అకాలీ నాయకుడు మరింతగా బలహీనపడ్డారు. గత రాత్రి వీరు రెండు గంటల కాలం మాత్రమే నిద్రించారు" అని వైద్యులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

వీరి శరీరంలో రక్తపుపోటు 154184, ఉష్ణోగ్రత 97 డిగ్రీలు, నాడి నిముసం, ఉచ్ఛ్వాసనిశ్వాసాలు నిమిషానికి క్రమంగా 54—23 ప్రకారం ఉన్నాయని తెలియజేశారు.

బెల్‌గ్రేడ్‌లో తటస్థ రాజ్య నాయకుల మహాసభలో — శ్రీ నెహ్రూ, టునీసియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బూర్గిబా

'అణ్వస్త్ర పాటవపరీక్ష ఆపి మృత్యు ధూళినుంచి మానవాళిని రక్షించండి'

రష్యాకు బ్రిటన్, అమెరికాల అభ్యర్థన: 9 లోగా ఒప్పందం చేసుకోవాలని గడువు

వాషింగ్టన్, సెప్టెంబరు 4—

వాతావరణంలో జరిపే అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఈ వారాంతంలోగా ఆపివేసి, వాతావరణాన్ని కలుషితం చేసే మృత్యు ధూళి నుంచి మానవ జాతిని రక్షించాలని బ్రిటన్, అమెరికాలు నిన్న రాత్రి అకస్మాత్తుగా సోవియట్ యూనియన్‌ను సమష్టిగా అభ్యర్థించాయి.

తమ అభ్యర్థనను వెంటనే అంగీకరించినట్లుగా తమకు కేబిల్ ద్వారా తెలుపాలని శ్రీ మాక్మిలన్, శ్రీ కెన్నెడీ శ్రీ కృశ్చేవ్‌ను కోరారు కూడా.

బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ సంయుక్తంగా చేసిన ఈ అభ్యర్థనను వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబారికి అందజేశారు.

జెనీవా అణ్వస్త్ర నిషేధ చర్చలలో ప్రతిష్ఠంభన ఏర్పడడానికి కారణం అదుపు నిబంధనలే గనుక, తాము అలాటి అదనపు అదుపు నిబంధనలేమీ కోరడం లేదని కూడా వారు తెలిపారు. కృశ్చేవ్ అణ్వస్త్ర పాటవ పరీక్షల [illegible]

రోజుల తర్వాత, సోవియట్ యూనియన్ వాతావరణంలో అణ్వస్త్రాలను పరీక్షించిందని అమెరికా అధ్యక్ష భవనం ప్రకటన చేసిన రెండు రోజుల తర్వాత ఈ సమష్టి అభ్యర్థన చేయడం గమనార్హం.

ఈ ఒడంబడిక సెప్టెంబర్ 9 వ తేదీలోగా జెనీవాలో జరగాలని సూచించారు. సోవియట్ యూనియన్ సైతం పేర్కొన్న గడువులోగా తమ అభ్యర్థనకు ఆమోదించగలదని ఆశిస్తున్నామని వారన్నారు.

అభ్యర్థన పూర్తిపాఠం

శ్రీ కెన్నెడీ, శ్రీ మాక్మిలన్ నిన్న రాత్రి సోవియట్ యూనియన్‌కు చేసిన సంయుక్తాభ్యర్థన పూర్తి పాఠమిది:—

"వాతావరణంలో మృత్యుధూళిని కలిగించే అణ్వస్త్ర పాటవ పరీక్షలను జరుపరాదని మూడు ప్రభుత్వాలు వెంటనే ఒడంబడాలని అమెరికా అధ్యక్షుడు, బ్రిటన్ ప్రధాన మంత్రి సోవియట్ రష్యా ప్రధాని కృశ్చేవ్‌కు ప్రతిపాదన చేస్తున్నారు.

"వాతావరణం కలుషితమై కలిగే మహా విపత్తులనుంచి మానవజాతిని రక్షించి, అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడమే ఈ ప్రతిపాదనోద్దేశం.

"కనుక వెంటనే ప్రతిపాదనను అంగీకరించి, ఇకమీదట వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు మానుకోవలసిందని కృశ్చేవ్‌ను వారు కోరుతున్నారు.

"అంతేకాక, వారు సెప్టెంబరు 9వ తేదీ [illegible]

(మిగతా 2 వ పేజీలో)

భక్తులకు భయమేమిటి?

నైనిటాల్, సెప్టెంబర్ 4— భారత—చైనా సరిహద్దు ఆలజడుల వల్ల తమ కేమయినా ముప్పు వాటిల్లు తుందేమో అనే భయం లేకుండా దేశంలో వివిధ ప్రాంతాలనుంచి యాత్రికులు పశ్చిమ టిబెట్‌లోని కైలాసగిరి మానససరోవరాలకు ఈ ఏడు కూడా మామూలుగానే వెళ్ళారు. ఈ ఏటి యాత్రికుల సంఖ్య 150. 32 మంది యాత్రికులతో కూడిన చివరి బృందం స్వామి విద్యానంద నాయకత్వాన కైలాసగిరికెళ్ళి వారం క్రితమే తిరిగి వచ్చారు.

యోగిరాజ్ సూర్యదేవ్

పరిస్థితి ఆందోళనకరం

అమృతసర్, సెప్టెంబర్ 4—పంజాబీ సుబా ప్రతికూలంగా నిరశన దీక్షకు పూనుకున్న యోగిరాజ్ సూర్యదేవ్ పరిస్థితి నేడు చాలా ఆందోళనకరంగా ఉంది. నేటికి ఆయన నిరశనదీక్ష ప్రారంభించి 21 రోజులు.

నేడు ఉదయం ఆయనను పరీక్షించిన వైద్యులు ఆయన పొత్తికడుపులో నొప్పియింకా వున్నదనీ, నీళ్లు కొంచెన్ని పోసినా వాంతి అవుతున్నదనీ, నాలిక తడి ఆరిపోయిందని తెలిపారు. ఆయన రాత్రి రెండు గంటలు మాత్రమే నిద్రపోయారట.

వైద్యులు నేడు ఆయన రక్తపుపోటును, దేహోష్ణాన్ని, ఉచ్ఛ్వాస నిశ్వాసాల లెక్కను [illegible]

ఢిల్లీ, సెప్టెంబరు 4—... [illegible]

ఘర్షణల నివారణకు బెల్‌గ్రేడ్‌లో ప్రయత్నం

మహాసభకు నెహ్రూ హితవు ఫలించే సూచనలు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4—

అంతర్జాతీయ ఉద్రేకాలను నివారింప జేయడానికి తటస్థ రాజ్యాలు అనుసరించదగు వైఖరిని గురించి శ్రీ నెహ్రూ, శ్రీ టిటో, శ్రీ నాసర్, శ్రీ ఎన్‌క్రుమా, శ్రీ ఉను, శ్రీ సుకర్నో గంటకు పైగా చర్చలు జరిపారు; తీర్మానాలను రచించే ఉపసంఘానికి వీరి నిర్ణయాలను తెలియజేస్తారు.

మహాసభను కేవలం ప్రాదేశిక వ్యవహారాల పర్యాలోచనంగా చేయరాదని శ్రీ నెహ్రూ చేసిన విజ్ఞప్తి చాల వరకు ఫలించినదనే చెప్పవచ్చు.

అయితే, ఆఫ్రికా ప్రతినిధులు మాత్రం వలస తత్వాన్ని బాగా దుయ్యబడుతున్నారు.

ఆర్చిబిషప్ మకారియోస్ మాట్లాడుతూ సమితి ఆధ్వర్యం క్రింద జర్మనీలో ఎన్నికలు జరగాలన్నారు. అట్లాచేస్తే, తూర్పు పశ్చిమ జర్మనీలనే ప్రసక్తి ఇక రాదన్నారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విద్వేష విధానానికి ప్రతిగా దక్షిణాఫ్రికాను రాజకీయంగా ఆర్థికంగా వెలివేయాలని ఇండోనేసియా ప్రతిపాదించుతున్నది.

సమితి కార్యదర్శి పదవినీ, సహాయకుల పదవులనూ తటస్థ రాజ్యాల వారే నిర్వహించాలని గూడా ఇండోనేసియా మరొక ప్రతిపాదనచేసింది.

జర్మనీతో శాంతి సంధి చేసుకోవాలనీ, పశ్చిమ బెర్లిన్‌ను తటస్థ స్వేచ్ఛానగరంగా ప్రకటించాలనీ క్యూబా ఒక ప్రతిపాదన పంపింది.

జర్మనీని విభజించి ఉంచరాదని అరబ్ ప్రతినిధుల మతం.

ఉన్న పరిస్థితి ఉన్నట్లే ప్రశాంతంగా ఉండాలని శ్రీ నెహ్రూ, శ్రీ ఉను భావిస్తున్నారు. తక్షణం తూర్పు జర్మనీతో శాంతి ఒడంబడిక చేసుకోవాలని, ఘనా, ఇండోనేసియాల అభి[illegible]

అంగోలా, మొజాంబిక్, పోర్చుగీస్, గినియా, అల్జీరియా ఎన్గైరా దేశాల ప్రజల బాధల పట్ల ఆందోళనను అనేకులు వ్యక్తం చేశారు. లావోస్ గూడా మరొక జర్మనీ లాగా కారాదని గూడా హెచ్చరించారు.

బెల్‌గ్రేడ్ ముచ్చటలు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4—తటస్థ రాజ్యాల నాయకుల మహాసభలో కానవచ్చిన వింతలు కొన్ని—

సైప్రస్ అధ్యక్షుడు క్రైస్తవ మత గురువు ఆర్చిబిషప్ మకారియోస్, మార్షల్ టిటో చెంపలపై ముద్దు పెట్టుకున్నారు. [illegible]

యెమెన్ రాజకుమారుడు తలపాగా చుట్టారు. కాంబోడియా ప్రధాని శ్రీ సిహనౌక్ తెల్లని జాకెట్ లాంటి చొక్కా తొడిగారు.

శ్రీ నెహ్రూ, గాంధీటోపీ, షేర్వాని

(మిగతా 3 వ పేజీలో)

తీస్తానదిపై వంతెన విరిగి దాదాపు 40 మంది మరణం

నూరు గజాల లోతు లోయలో పడిపోయిన దుస్సంఘటన

గాంగ్‌టాక్, సెప్టెంబరు 4—

సిక్కింలోని తీస్తానది ప్రవహిస్తున్న టోంగ్ లోయవద్ద రహదారిని మళ్ళించటానికై నదిపై దాదాపు నూరు గజాల ఎత్తున కనుమపైగా కట్టున్న వంతెన విరిగి కుప్పకూలిపోవటంతో రోడ్డు నిర్మాణంలో పని చేస్తున్న దాదాపు 40 మంది పనివారు, ఇద్దరు భారత సైనికోద్యోగులతో సహా లోయలోకి పడిపోయి మృత్యువు వాతపడ్డారు, ఈ కనుమ గాంగ్‌టాక్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

ఖంపా నుండి వచ్చిన కాందిశీకులు, కొందరు భారతీయ సైనికులు రక్షణ దృష్ట్యా ముఖ్యమైన ఈ నిర్మాణంలో పనిచేస్తున్నారు. ప్రమాదానికి కారణం తెలియదు. పడిపోయినవారికై వెదకటానికి రక్షక దళాలు అక్కడికి వెళ్ళాయి.

బాబూజీ....

అణ్వస్త్ర పరీక్షలు వద్దంటున్నారే— వీరు ఎవరి మనుషులు? — భారత రష్యా మైత్రి సంఘంవారు మాత్రం కారు!

కొలంబియా తీరంలో నౌక మున్క: 100 మంది మృతి

... సెప్టెంబరు 3—కొలంబియా ... [illegible] ... 100 మంది ... [illegible]

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథానికల పోటీ గడువును సెప్టెంబర్ 15 తేదీ వరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు
రెండవ బహుమతి రు. 300 లు
మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

అనోడైజ్డు అండ్ అనోక్సాల్
★ మెటల్ లేబిల్సు
★ పబ్లిసిటీ ఎయిడ్సు
★ కన్వర్షన్ డిస్కులు
అన్ని పరిశ్రమలకు తగినవి
తయారు చేసినవారు:
EXCEL PROCESS P. LTD.,
P.O. Box 265, BOMBAY - 1.

కావలెను

ఒక వార్తాపత్రిక సంస్థలో ఫోటోగ్రాఫరుగా, డార్క్‌రూం అసిస్టెంటుగా పనిచేయడానికి, డెవలప్పింగ్‌లో, బొమ్మల ప్రింటింగులో నిపుణుడైన వ్యక్తి కావలెను. యోగ్యతలు, గత అనుభవం తెలుపుతూ, 1961 సెప్టెంబరు 15 లోగా దరఖాస్తు పంపండి. బాక్సు నెం: 14 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

ఏజెంట్లు కావలెను

1962—ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు—ఆకర్షణీయమైన వివిధ నమూనాలలో—ధరలు సరసం — మంచి కమీషన్. సమర్థులైన ఏజెంట్లు కావాలి.
JOTHI ART CALENDARS, SIVAKASI.

ఎగ్జిమాకు

మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

దీనినే అడగండి

లిటిల్స్ ఓరియంటల్ బాం అం... ఫార్మస్యూటికల్సు లిమిటెడ్, మద్రాసు—2.

నిద్రలో మూత్ర విసర్జన మూత్రాశయపు మంట

ప్లవనామ సంవత్సరం
శ్రావణ బహుళ ఏకాదశి
1961 సెప్టెంబర్ 5, మంగళవారం
బహుళ ఏకాదశి: రా. 11—55 గం. వరకు
పునర్వసు: రా. 4—9 గం. వరకు
వర్జ్యం: 20—14 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 5, మంగళవారం

రెండు జర్మనీలు

జర్మనీ వాస్తవానికి ఒక్కదేశమే. రెండవ ప్రపంచ మహా సంగ్రామానికి పూర్వం ఒక్కదేశంగానే ఉంది. ఎప్పటికీ అది ఒక్కదేశంగా ఉండాలనే ఎల్లరూ వాంఛిస్తున్నారు. కాని, యుద్ధానంతరం దురదృష్టవశాత్తూ యిటు రష్యా, అటు పశ్చిమ రాజ్యాల ఆశ్రమణ క్రిందికి అవి రావడంతో రెండు ముక్కలైంది. ఈనాటికి కూడా ఆ ముక్కలు ముక్కలుగానే ఉన్నాయి.

ఈ పరిస్థితి బాగా లేదని అనుకోనివారు లేరు. రెండు జర్మనీలూ తిరిగి ఏకమైపోవడం చాల అవసరమే. కాని, దానికి మార్గమేమిటనేది మాత్రం యింతవరకు తేలలేదు. రష్యాకూ, పశ్చిమ రాజ్యాలకూ యీ విషయంలో ఏకాభిప్రాయం కుదరక పోవడమే దానికి కారణం. రష్యా చెప్పినది పశ్చిమ రాజ్యాలకు నచ్చదు. పశ్చిమ రాజ్యాలు చెప్పినది రష్యాకు నచ్చదు.

జర్మనీ భవిష్యత్తు యీరీతిగా పరస్పర విభిన్నాభిప్రాయాలు గల పరాయివారి పాలబడి అయోమయమైపోయింది. తత్ఫలితంగా రెండు వేర్వేరు జర్మనీలు కదుడుగట్టుకొని జర్మనీ ఏకీకరణ సమస్యను అత్యంత జటిలం చేసివేశాయి. వాటి నాక్రమించిన పరరాజ్యాల పుణ్యమా అని సాంఘిక రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు రెండింటిలోనూ పొదుకొని నానాటికీ ప్రబలమౌతున్నాయి.

ఈ పరిస్థితిలో ఏకీకరణం ఏదో ఒక వ్యవస్థకు మాత్రమే ప్రాబల్యం సిద్ధించేలాగు సాధించాలంటే అది కుదిరే విషయం కాదనేది సుస్పష్టం. ఏలనంటే ఏకీకృత జర్మనీలో తా మభిమానించే వ్యవస్థ నశించి పోవడం యిటు రష్యాకు గానీ, అటు పశ్చిమ రాజ్యాలకు గానీ గిటదు. ఇరు వర్గాలవారూ ప్రబలులే. ఢీ అంటే ఢీ అని నిలబడగలవారే. ఒకరి కొకరు లొంగిపోవలసిన దౌర్బల్యస్థితి వారికి లేదు. కనుకనే యీ సమస్య పరిష్కారం కాకపోవడం ప్రపంచానికే మహోపద్రవకరంగా దాపురించింది.

తుల్యబలులైన పేతుల పట్టుదల కొద్దీ ఎవరి పంతం వారు నెగ్గించుకోవాలని పెనగులాడేటప్పుడు ఆ సంఘర్షణ ప్రత్యక్ష యుద్ధంగా పరిణమించడం యేమంత మాత్రం అసహజం కానేరదు. ప్రళయ భయంకరమైన అణ్వాస్త్రాలు క్రొత్త క్రొత్తవి ఎప్పటికప్పుడు రూపొందుతున్న నేటి కాలంలో ప్రత్యక్ష యుద్ధ ఫలితం సర్వనాశనమే కదా.

సర్వవినాశమనేది ఇరు వర్గాలవారినీ కూడా భయపెట్టేదే కనుక ఆ భయమే ఏక ప్రపంచానికి అభయదాయకం కావలసి ఉంటుంది. కాని దానిని నమ్ముకుంటే కుక్కతోక పట్టుకొని గోదావ రీదినట్టే అవుతుంది. పీడకుండా పెన్నంట ఉండే భయానికి సైతం మైమరపు కలిగించగల రోషకావేషాలు ప్రకోపించి ఉంచేటప్పుడు అవి ప్రపంచానికి ఎల్లా రక్షకం అవుతుంది?

ఉభయవర్గాలవారూ యెట్లో ఉద్రిక్తతను తగ్గించుకొని, సర్వవినాశహేతువైన మార్గాన్ని వర్జించి యేదో ఒకవిధంగా యీ జర్మనీ సమస్యను గురించి ఒక ఒడంబడికకు రావడం అవసరం. శాంతి సౌఖ్యాల నభిలషించే సకల ప్రపంచ ప్రజానీకం కోరుతూ ఉన్న కోర్కె యిది. దీనిని గుర్తించవలసిన బాధ్యత అగ్రరాజ్యాలకు విధాయకంగా ఉన్నది. నేడు బెల్‌గ్రేడ్‌లో జరుగుతున్న తటస్థ రాజ్య మహాసభ యీ కోర్కెనే ప్రతిబింబిస్తూ ఉన్నది.

ఉద్రేకంలో ఉన్నవారు తమ బాధ్యతను తాము సరిగా గుర్తించలేకపోవచ్చు కాబట్టి, అది వారి హృదయానికి గట్టిగా నాటుకునేటట్టు హెచ్చరికచేసి వారిని కర్తవ్యపరాయణులను చెయ్యడంకోసం బెల్‌గ్రేడ్ మహాసభ ఉద్యుక్తమౌతూ ఉన్నది. ప్రధాని నెహ్రూ యీ ప్రయత్నానికి ఏడుగడ. అగ్రరాజ్యాలవారు వీరి హెచ్చరికను మాత్రం వినిపించుకునేటట్టున్నారా అనేది వేరుమాట. విని పించుకునేటట్టు లేరని ఊరుకుంటే తటస్థ రాజ్యాలవారొక మహా బాధ్యతను విస్మరించడమే కాక, తమ అంతస్తును తాము తగ్గించుకున్నట్టు కూడా అవుతుంది.

అగ్రరాజ్యాలవారు జర్మనీ సమస్యను ఫలాని విధంగా పరిష్కారం చేసుకోవాలని నిర్దేశించడం యిచట కార్యకారి కానేరదు. అది వారు పరస్పరం సంప్రదించుకొని తేల్చుకోవలసినదే. కాని యిప్పటి పరిస్థితిలో రెండు జర్మనీలను గుర్తించి ముందడుగు వెయ్యడం అవసరమని ప్రధాని నెహ్రూ చేసిన సూచన మాత్రం సమస్యా పరిష్కారాని కెంతో సహాయకారి అవుతుందనడానికి సందేహం లేదు. ఈ గుర్తింపును నిరాకరించి జర్మనీ సమస్యను పరిష్కరించబూనడం నేలవిడిచిన సాము చెయ్యడమే.

బ్రెజిల్ రాజకీయు కల్లోలానికి స్వస్తి

గౌలార్ట్ పదవీ స్వీకరణకు సైనికమంత్రుల సమ్మతి

బ్రాసీలియా, సెప్టెంబర్ 4—బ్రెజిల్ కాంగ్రెస్ కార్యాలయంలో సవరణను ఆమోదించడంతో తొమ్మిది రోజుల బ్రెజిల్ రాజకీయ కల్లోలం ఉపశమించింది.

ఈ చర్య ప్రజలను సంతృప్తి పరచింది. ఈ రాజ్యాంగపు మెలికలోని అంతర్యం సామాన్య ప్రజలకు అవసరం లేదు. వారు కోరిందల్లా గౌలార్ట్ క్వాడ్రోస్ తర్వాత అధ్యక్షుడు కావాలనేదే.

తను బ్రెజిలుకు వెళ్లి పరిస్థితులను పూర్తిగా పరిశీలించుకున్న తర్వాతనే అధ్యక్షపదవి స్వీకరిస్తానని గౌలార్ట్ నిన్న ప్రకటించారు. రాజ్యాంగ సవరణ ఫలితాలు తనకు తెలియజేయవలసిందని కూడా ఆయన కోరాడు.

నిన్న పరస్పర విరుద్ధమైన వార్తలవల్ల కలిగిన ఉద్రిక్తత గౌలార్ట్ ప్రకటనవల్ల శాంతించింది.

నిన్న సెనెట్ రాజ్యాంగం సవరణపై చర్చలు జరుగుతుండగా, గౌలార్ట్ జన్మ రాష్ట్రమైన రియోగ్రాండో డోసూల్‌సరిహద్దులో గౌలార్ట్‌కు అనుకూలమైన తృతీయ సైన్యం గౌలార్ట్ ప్రతి సైన్యంపై ప్రవేశించకుండా అడ్డు పెట్టడానికి మోర్చాలు తీర్చి సిద్ధంగా ఉన్నట్టు వార్తలు యిక్కడికి చేరుతున్నాయి.

ముగ్గురు సైన్య శాఖ మంత్రులూ పార్లమెంటరీ పద్ధతి రాజ్యాంగంలో గౌలార్ట్ అధ్యక్షుడు కావటానికి అంగీకరించినట్లు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ రానేరి మజ్జిల్ నిన్న ప్రకటించాడు.

పరస్పర విరుద్ధ ప్రకటనలు

రాజ్యాంగంలో సవరణ జరిగినప్పటికీ గౌలార్ట్ అంగీకరించినప్పటికీ, ఆయన స్వరాష్ట్రమైన రియోగ్రాండేడొసుల్‌లో మాత్రం అంత సంతృప్తి కలిగినట్లు లేదు. రాజ్యాంగం సవరణను గౌలార్ట్ అంగీకరించాడని స్థానిక రేడియో ప్రకటించింది. కాని, రియోడిజెనీరోలో సైనిక రాజకీయ నాయకులు మాత్రం, తాము గౌలార్ట్‌తో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నామని, స్థానిక రేడియో వార్తలు నిజం కావని అంటున్నారు.

రష్యాకు బ్రిటన్ అమెరికాల అభ్యర్థన

(1 వ పేజీ తరువాయి)

వారు కోరుతున్నారు. నిర్దిష్టమైన ఈ సమయంలోగా సోవియట్ యూనియన్ ఈ ప్రతిపాదనను ఆమోదిస్తుందనే వారు హృదయపూర్వకంగా ఆశిస్తున్నారు.

"వాతావరణంలో అణ్వస్త్రపాటవ పరీక్షల విషయంలో ఇప్పటి పరిశీలన పద్ధతులపైనే ఆధారపడడానికి అమెరికా బ్రిటన్‌లు సిద్ధంగా ఉన్నాయనీ అదనపు నియంత్రణ విధానాలేమీ సాధించ నవసరంలేదని వారు తెలుపుతున్నారు.

"కాని వీరు ఇతర విధాలయిన అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయమై కూడా ఒడంబడిక జరుపుకొనడానికి తీవ్రంగా వాంఛిస్తున్నారు. అయితే సోవియట్ యూనియన్ అలాటి ఒడంబడికకు అడ్డుతగులుతున్నందుకు విచారిస్తున్నారు."

బ్రిటిష్ విదేశాంగశాఖ వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 4—నిన్న రాత్రి పాశ్చాత్యరాజ్యాలు ప్రచురించిన నూతన ప్రతిపాదనను సోవియట్ రష్యా అంగీకరించకపోతే తాము చాల జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంటుందని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపాడు. "మేము పరిస్థితిని చక్కపరచ దలచాము. అధ్వాన్నం చేయదలచుకోలేదు" అని ఆయన అన్నాడు.

సెప్టెంబరు 9వ తేదీ గడువు పెట్టడానికి గల కారణం పరిస్థితి మరింత అధ్వాన్నం కాకుండా చూడడమేనని దౌత్యవర్గాల పరిశీలకులన్నారు.

ఈ సంయుక్త ప్రకటన నిన్న రాత్రి బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంనుంచి, అమెరికా అధ్యక్షుని వేసవి భవనం హియానిస్‌పోర్టు నుంచి ఏకకాలంలోనే వెలువడింది. ఈ ప్రకటనలోని ప్రధానాంశం వాతావరణంలో పరీక్షలు మానివేయ మనడం గనుక రష్యా దానికి అంగీకరించ వచ్చునని దౌత్యవర్గాలవారు అన్నారు.

ఇప్పటి పరిస్థితిలో రెండు అంశాలున్నాయి. ఒక్కటి బెర్లిన్, రెండు అణ్వస్త్రపాటవ పరీక్ష. దీనివల్ల ప్రజలకు ఆరోగ్యం చెడిపోతుందనే ఆందోళన బయలుదేరింది.

అమెరికా వైదేశిక వర్గాల ఆశాభావం

వాషింగ్టన్, సెప్టెంబరు 4—నిన్నటి అభ్యర్థనను సోవియట్ యూనియన్ ఆమోదించ వచ్చునని అమెరికా విదేశాంగ వర్గాలు ఆశ ప్రకటించాయి.

ఈ సంయుక్త ప్రకటన నిర్దేశించిన సెప్టెంబరు 9వ తేదీలోగా రష్యా ఈ అభ్యర్థనను అంగీకరిస్తే, ఇక రష్యా తను వరుసగా చేయదలచిన అణ్వస్త్ర పరీక్షలకు పూనుకోదన డానికి సూచన కలదని అమెరికా ప్రభుత్వ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

సెప్టెంబరు 9వ తేదీ అనడం, అంతలోగా అంగీకరించకపోతే, అమెరికా అణ్వస్త్ర... పరీక్షలను మానుకుంటుందనీ అర్థ...ని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

పశ్చిమజర్మనీ సమర్థన

బాన్, సెప్టెంబరు 4—వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపివేయవలసిందని రష్యాను కోరుతూ అమెరికా బ్రిటన్‌లు పంపిన సమష్టి అభ్యర్థనను పశ్చిమజర్మనీ ప్రభుత్వవర్గాలు పూర్తిగా సమర్థించాయి.

పాశ్చాత్యదేశాలు ఈ విషయంలో చొరవ తీసుకోవడం ప్రపంచోద్రిక్త పరిస్థితిని ముఖ్యంగా కొన్ని రోజులుగా తీవ్రతరమైన పరిస్థితిని సులభంగా తొలగించ గలదని వీరు విశ్వసిస్తున్నారు. ఈ ప్రకటనను పశ్చిమ జర్మనీ పూర్తిగా సమర్థిస్తున్నదని కూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

కువాయత్‌కు మొదటి అరబ్ సమాఖ్యా దళం

బేస్తవారం నాడు వెళ్తుందని ప్రకటన

కైరో, సెప్టెంబరు 3—రేపు బేస్తవారంనాడు అరబ్ సమాఖ్యకు చెందిన మొదటి సైనికదళం కువాయత్‌కు చేరుకొంటుందని నేడిక్కడ ప్రకటించారు.

మూడున్నర గంటలకాలం అరబ్ సమాఖ్య శాశ్వతసైనిక మండలి సమావేశమైన అనంతరం అరబ్ సమాఖ్య కార్యదర్శి శ్రీ జనరల్ అబ్దుల్ ఖాలెక్ హసౌనా ఈ ప్రకటనను వెలువరించారు.

కువాయత్‌లో బ్రిటన్ సైన్యాలకు మారుగా అరబ్ సమాఖ్య సైన్యాలను ఏర్పాటు చేయాలని క్రితంలో చేసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఈ ప్రకటన వెలువడింది.

కువాయత్‌కు వెళ్లే అరబ్‌సమాఖ్య సైన్యాలలో అరబ్ రిపబ్లిక్, సౌదీఅరేబియా, జోర్డాన్, సూడాన్, ట్యునీషియా దేశాల సైనికులుంటారు. వివిధ కారణాలవల్ల ఇరాక్, మొరాకో లెబనాన్, ఎమెన్, లిబియా దేశాలు తమ సైనికులను పంపడం లేదు.

ఏడెన్ నుండి బ్రిటన్ తనపై దురాక్రమణ జరుపకుండా కాపాడుకోడానికై తమ సైనికులను నియోగించ వలసి వస్తుంది గనుక... అందువల్ల తాను తన సైనికులను కువాయత్‌కు పంపజాలనని ఎమెన్ తెలియజేసింది. కువాయత్‌కు అరబ్ సమాఖ్య సైన్యాలను పంపాలనే సూత్రానికి లిబియా, మొరాకోలు అంగీకరించాయిగాని, తమ సైన్యాలను పంపడానికి ఏలాటి సన్నాహాలు చేయ లేదు. ఇరాక్‌తోనూ, కువాయత్‌తోనూ సమానమైన స్నేహ సంబంధాలు కలిగి ఉండటం లెబనాన్ అభిమతమని, పైగా తనకు ఉన్నదే కొద్ది సైన్యం గనుక తాను అరబ్ సమాఖ్య సైనిక దళానికి...

ప్రాథమిక వేతనంలో కరువుబత్తెం విలీనం

తిరిగి 15 రోజుల వాయిదా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4—రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక వేతనంతో కరువుబత్తెమును కలిపే నిర్ణయాలు 15 రోజుల పాటు వాయిదా పడినవి. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ అవసరాలలో చేర్చి, తృతీయ ఆర్థిక పరిశీలన మండలికి సమర్పించవలసిందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియజేశారు.

ఈ విషయమై చర్చలు జరిపేందుకు రాష్ట్ర శాసన మండలికి సంబంధించిన ముగ్గురు ఉపాధ్యాయ ప్రతినిధులు ముఖ్యమంత్రికి కలుసుకొన్నారు. శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, కె. వి. నారాయణరెడ్డి, డి. వి. సుబ్బారావు ముఖ్య మంత్రిని కలుసుకొని ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం త్వరపడి ఏలాటి నిర్ణయాలు చేయరాదనీ, ప్రాథమిక వేతనాన్ని కరువుబత్తెంతో కలిపివేయడంవల్ల పూర్తిగా వేతన విధానాలే మారనున్నందున అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి అంతిమ నిర్ణయాలు చేయాలనీ ఒక విజ్ఞప్తి చేశారు. నూతన వేతనాల నిర్ణయాలు జరుగక పూర్వమే ఈ విషయమై వివిధ సంస్థలతో చర్చలు జరుపవలసివుందనీ, ఈ నిర్ణయాల ఫలితంగా అన్ని రకాల ఉద్యోగులకు లాభదాయకంగా వుండేలాగు చూడాలనీ, ప్రభుత్వ సిబ్బందికి సంబంధించిన సమష్టి మధ్యవర్తిత్వ సంఘంతో కూడా చర్చలు జరపాలనీ ఉపాధ్యాయ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు, ఇతర సంస్థలు ప్రాథమిక వేతనంలో పూర్తిగా కరువుబత్తెమును కలిపివేయాలని కోరుతూన్నారనీ, కరువుబత్తెం కొంత భాగం మాత్రమే కలుపరాదనీ, ప్రస్తుత కరువుబత్తెం రాష్ట్ర వేతన నిర్ణయ సంఘం చేసిన సిఫార్సులకు సమానంగా ఉన్నందున, తిరిగి కొంత కరువు బత్తెమును యిప్పించాలనీ వీరు కోరారు.

ప్రస్తుతం అన్ని రకాల సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోయివున్నందున, కొత్తగా యిచ్చు కరువుబత్తెం కనీసం రూ. 10గా వుండాలని వీరన్నారు.

కరువుబత్తెములోను, ప్రాథమిక వేతనంతో కలిపే నిర్ణయాలు రాష్ట్రంలోని అందరి ఉపాధ్యాయ వర్గాలకు వర్తించేలాగు చూడాలని కూడా వీరన్నారు.

ప్రభుత్వేతర పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రవేశపెట్టనున్న సమన్వయ పింఛను, జీవితభీమా, ప్రావిడెంటు ఫండు పథకాన్ని ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని మరొక విజ్ఞప్తి చేశారు.

అమెరికా విదేశ సహాయంలో కోత

తొలగించాలని కాంగ్రెసుకు కెన్నెడీ అభ్యర్థన

హియానిస్‌పోర్ట్, సెప్టెంబరు 3—శ్రీ కెన్నెడీ నేడు కాంగ్రెసుకు పంపిన ప్రత్యేక సందేశంలో విదేశ సహాయం కోసం కేటాయించిన మొత్తంలో లోగడ చేసిన తగ్గింపులను ఈ ఆఖరు ఘడియలలో నిన్న ఖరారు మంజూరుచేసి పూరించాలని అభ్యర్థించారు.

అభివృద్ధికి వస్తున్న ప్రపంచ జాతులు కమ్యూనిజం వైపు మొగ్గితే, వాటి రక్షణ కోసం వెచ్చించిన కోటానుకోటి డాలర్లు కొంచెనే అవుతాయని అన్నాడని కూడా ఈ వారాంతంలో అధ్యక్ష భవనంనుండి వెలువడిన ప్రకటన తెలిపింది.

కాంగ్రెసు ఈ సంవత్సరం విదేశీ సహాయ కార్యక్రమానికి 425 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టడానికి అధికారమివ్వగా, కేటాయింపుల సంఘం 335 కోట్ల డాలర్లు మంజూరు చేసింది. కాని కెన్నెడీ కోరింది 470 కోట్ల డాలర్లు.

సమితిలో శ్రీ కెన్నెడీ ప్రసంగిస్తారా?

వాషింగ్టన్, సెప్టెంబరు 3—సమితి సమావేశం సెప్టెంబరు 19న ప్రారంభమయినప్పుడు అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ అణ్వస్త్ర పరీక్షల పైన అందులో ప్రసంగిస్తారని ఉద్యోగులు భావిస్తున్నారు. భద్రతామండలి చేత గూడా అణ్వస్త్ర పరీక్షలను నిరసింపజేసే ప్రయత్నం జరగవచ్చునంటున్నారు.

ఢిల్లీలో జాతీయ విద్యా సంస్థ

ఢిల్లీ, సెప్టెంబరు 4—విద్యారంగంలో పరిశోధనలు జరపడానికీ, విద్యాసంస్థల ఉద్యోగులకు ఉత్తమస్థాయిలో శిక్షణ ఇవ్వడానికీ కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఒక జాతీయ విద్యా సంస్థను ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆవరణలో నెలకొల్పనది. ప్రపంచం అంతటిలోకి ఇటువంటి సంస్థలు చాలా అరుదు.

కేంద్ర విద్యాసంస్థ, జాతీయ దృశ్య శ్రవ్య బోధనా సంస్థ, జాతీయ బేసిక్ విద్యా సంస్థ, పాఠ్యగ్రంథాల పరిశోధక సంస్థ మొదలైన సంస్థలను ఈ జాతీయ విద్యాసంస్థలో ఏకం చేస్తారు.

ప్రభుత్వం జూలైలో ఏర్పాటు చేసిన స్వతంత్రాధికారాలుగల జాతీయ విద్యా పరిశోధన—శిక్షణ మండలి ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ మండలికి అధ్యక్షుడు కేంద్ర విద్యామంత్రి. సభ్యులలో రాష్ట్ర విద్యామంత్రులు విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘాధ్యక్షుడు ఉన్నారు.

విజయవాడ, సెప్టెంబర్ 4—విజయవాడ పురపాలక సంఘం రద్దు ఉత్తర్వు గడువును మరో ఆరు నెలలపాటు అనగా మార్చి 7, 1962 వరకూ పొడిగిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రత్యేకాధికారి పదవీకాలం కూడా ఈ కారణంగా పొడిగించారు.

జెనీవా అణ్వస్త్ర సమావేశం చర్చలు

ప్రతిష్టంభన తొలగే సూచన

జెనీవా, సెప్టెంబర్ 4—నేడిక్కడ ప్రారంభమయ్యే త్రైరాజ్య అణ్వస్త్ర నిషేధ సభ సమావేశంలో అణ్వస్త్ర పరీక్షా నిషేధ ప్రతిపాదనను అమెరికా బ్రిటన్ ప్రతినిధులు లాంఛనంగా ప్రతిపాదించవచ్చునని దౌత్యవర్గాల పరిశీలకులు నిన్న రాత్రి తెలిపారు.

లండన్, హియానిస్‌పోర్ట్‌లలో ఏకకాలంలోనే నిన్న రాత్రి ప్రకటించబడిన బ్రిటన్ అమెరికా సంయుక్త ప్రతిపాదనపై ఇక్కడ వారు వ్యాఖ్య చేయడం జరిగితే, 34 నెలలుగా జరుగుతున్న ఈ త్రైపాక్షిక సభ తాలూకు నేటి 339వ సమావేశంలో వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలపై మూడు రాజ్యాలు నిషేధం విధించాలనే ప్రతిపాదనను పాశ్చాత్య రాజ్యాలు చేయవచ్చునని అంటున్నారు.

ఈ సంయుక్త ప్రకటనలో అణ్వస్త్ర నిషేధంపై జెనీవాలో జరుగాలనే సూచన ప్రతిష్టంభన ఏర్పడిన చర్చలకు మరల కొంత ప్రాణం పోసిందని పరిశీలకులు అన్నారు.

ఈ ప్రకటన వెలువడే వరకు, త్రైరాజ్య సభ్యులు, సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలు మరల ప్రారంభించడం కారణంగా, ఆగిపోతాయని అందరూ అనుకున్నారు.

రాబడి పన్ను బిల్లు

3 సిఫార్సులతో రాజ్యసభచే లోక్‌సభకు తిరిగి నివేదన

ఢిల్లీ, సెప్టెంబరు 4—

రాబడి పన్ను బిల్లును రాజ్యసభ నేడు మూడు సిఫార్సులతో లోక్‌సభకు తిప్పి పంపింది.

శ్రీ అక్బర్ హుస్సేన్ (కాంగ్రెస్) ప్రతిపాదించిన మొదటి సిఫార్సు 13 (బి) నిబంధనలో "ఏ ఆదాయం కాని" అనే మాటలు పొందుపరచాలని సూచించింది. దీనివల్ల ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత స్థాపించిన ధర్మసంస్థల, ధర్మనిధుల ఆదాయంపై కూడా రాబడి పన్ను వుండునదని ఈ మాటలవల్ల స్పష్టమయింది.

రెండవ సిఫార్సును శ్రీ కె. సంతానం (కాంగ్రెస్) ప్రతిపాదించారు. దేవాలయం, మసీదు, గురుద్వారా, చర్చిల పునరుద్ధరణకు గాని, ప్రభుత్వం గెజెట్ ప్రకటన ద్వారా చారిత్రక, పురాతత్త్వ, కళ, ప్రాధాన్యంగల స్థలమని నిర్ణయించిన స్థలం పునరుద్ధరణకు గాని ఇచ్చిన విరాళాలకు రాబడి పన్ను మినహాయింపు వుండాలని ఈ సిఫార్సు సూచించింది.

మూడవ సిఫార్సును డాక్టర్ హృదయనాథ్ కుంజ్రూ (స్వతంత్ర) ప్రతిపాదించారు. రాబడి పన్ను ప్రాక్టీషనర్ అర్హతలలో కేంద్ర ప్రభుత్వ రెవిన్యూబోర్డు ఆమోదించిన అక్కౌంటు పరీక్షలలో ఉత్తీర్ణత, లేక కేంద్ర ప్రభుత్వ రెవిన్యూబోర్డు ఈ అర్హతకోసం నిర్ణయించిన విద్యాయోగ్యతలు చేర్చాలని ఈ సిఫార్సు సూచించింది.

ఇన్‌కంటాక్స్ ప్రాక్టీషనర్లు చార్టెడ్ అక్కౌంటెంట్లు, న్యాయశాఖ పట్టభద్రులు మాత్రమే వుండాలనే నిర్బంధాన్ని డాక్టర్ కుంజ్రూ నిరాకరించారు.

ఆశాపూతి

మంచినీళ్ళ బావికాడ....

రానురాను దేశ దేశాలమధ్య చుట్టరికాలెక్కువై పోతున్నాయి. కొందరు ఒకరిమీద ఒకరు విరుచుకు పడాలని చూస్తుంటే, కొందరు హఠాత్తుగా, ఆలింగనం చేసుకొని ఆత్మబంధువులుగా మారిపోవాలని చూస్తున్నారు.

ఈ బంధుత్వాలు స్థిరపరుచుకోవడానికి అనేక తంత్రాలూ, మంత్రాలు జరుగుతున్నాయి. 'ఇచ్చి పుచ్చుకోవడాలు' ఎక్కువవుతున్నాయి....

మంచి నీళ్ల బావికాడ.
మామిడితోపు తోటకాడ
జోడుంగరాలే
మరచివచ్చిని గదరా,
చల్ మోహన రంగా
నీకు, నాకూ జోడు కలిసెను గదరా!

—అన్నట్లు ఆ దేశాలవారీ దేశాలకీ, ఈ దేశాలవారా దేశానికీ వరుసగా వెళ్తూ వున్నారు — పాటలు పాడుకొంటున్నారు. ఒకరి సంస్కారాన్ని, సభ్యతని, ఒకరు పంచుకోవాలని చూస్తున్నారు. దానికి ప్రతిపదికలు వేస్తున్నారు... 'భాయీ! భాయీ' అంటూ చేతులు గుంజుకొంటున్నారు... దాంతోనే సగం పుంజుకొంటున్నారు.

ఇటీవల ఢిల్లీలో అమెరికా అధ్యక్షుడు జాన్ కెనెత్ గ్రేబెత్‌గారు — కెనడా బాతుల్ని ఢిల్లీ ప్రదర్శనశాలకు బహూకరిస్తూ ఒక ప్రసంగం చేశారు....

ఎదా ఎకిని ఒక్కటే మాటలన్నారు. 'ఈ బాతులు నిజానికి ప్రపంచ పౌరులు' అని. 'ఒకే ప్రపంచం! ఒకేజాతి, ఒకే ప్రభుత్వం' అని ప్రగంధం వ్రాసిన వెండెల్ విల్కి బ్రతికివుంటే ఈమాట విని ఎంత సంతోషించేవాడో! 'ఇప్పటికైనా నా కలలు పండాయి ... మానవులు కాకపోయినా పక్షులైనా ప్రపంచ పౌరుల పదవి నలంకరించాయి' అని ఉప్పొంగి పోయేవాడు.

రెక్కలున్న వాళ్ళు చెక్కులున్న వాళ్ళు!....

ఆ తర్వాత గ్రేబెత్‌గారు బాతుల్ని గురించి ఇలా అన్నారు. "స్వేచ్ఛా విహారంలో వీటికి అగ్రగాములు మియ్యాలి. వేసవిలో ఇవి దక్షిణ కెనడాలో వుంటాయి... చలికాలం రాగానే దక్షిణ అమెరికాకు గానీ, మెక్సికోకిగాని చేరతాయి... ఈ విహారానికి ఒకరి అనుజ్ఞ అక్కరలేదు.. విదేశాంగ కార్యాలయంనుంచి పాస్‌పోర్టులు అక్కర్లేదు... సరిహద్దులు దాటడంలో వీటికేమీ ప్రతిబంధకాలు లేవు" అన్నారు.

పక్షులకు కాకపోతే విహారంలో స్వేచ్ఛ ఎవరికి వుంటుంది? రెక్కలున్న పక్షులూ, చెక్కులున్న మనుష్యులూ ఒకచోట వుంటారా! పైన చెప్పిన పక్షులు, ఋతువుల ప్రకారం ఎగురుతూ వుంటాయి...చెక్కులున్నవాళ్ళు 'మతుల ప్రకారం' ఎగురుతూ వుంటారు.

'హేమంతంపూట ఈ పక్షులు మాదేశంలో బారులు కట్టుకొని పోతూ వుంటాయి ఆకాశం మీద. మాదేశంలో కవులు వీటి గమనాన్ని తిలకించి, పండుగలు చేస్తూ వుంటారు... ఈ బాతులుచేసే ధ్వని చాలా వినోదకరంగా వుంటుందని కవులు వర్ణించారు. కాని, నేను మాత్రం అది విజయగీత మంటాను... మానవుల్ని అధిగమించే విజయధ్వాన అంటాను నేను' అన్నారు గ్రేబెత్‌గారు.

కాని ఇంతలో జ్ఞాపకం వచ్చింది గావన్ను — 'అయితే మానవుడు కూడా ఇప్పుడు ఆకాశంలో ఎగురుతున్నా డనుకోండి. అయినా, బాతులు వాటి ఆధిక్యత రవంతకూడా వదులుకోలేవు. అది వాటి నడకలోనే వుంది. ఆ తీవి చూడండి' అన్నారు.

పకిల్ని గూర్చి బ్లాంకు వర్సులో

ఇండియాకు రాయబారిగా వచ్చిన గ్రేబెత్‌గారిలో రాజకీయంమీద కంటె, కవిత్వంమీద ఎక్కువ మోజున్నట్టు కనిపిస్తుంది. పక్షుల్ని గూర్చి 'బ్లాంక్‌వర్సు' లో కవిత్వం చెప్పేశారు... పక్షుల్ని ఎందరు వర్ణించలేదు — ఎందరు వాటి స్వేచ్ఛను పేర్కొలేదు — వాటిలాగా వుండాలని ఎందరు ఆశించరు! ...

"పక్షములె యున్న నే
నంతరిక్షమందు
స్వైర సంచార మొనరించ
సాగిపోదు." అన్నాడొక కవి.

నీలి మబ్బుల్లోన
నీవెగిరి పోతుంటె
నీవెంట నేనొస్త బావా! ...
తెల్ల మబ్బులు నరిచి,
పరుపుసేర్చి
చుక్కలన్నిటి పూరేకి
పూలుగా పోస్తా ...

పక్షిపూర్తి చేసుకొన్న వాళ్ళక్కూడా వుండనే వుంటుంది. పక్షులనుచూచి, వాటి స్వేచ్ఛను చూచి అసూయ చెందడం మామూలే! ...

జటాయులాగా మారిపోతాడే హైరోడ్డుమీదా!

కాని ఈరోజుల్లో యథేచ్ఛగాతిరిగే వాళ్ళను చూచి "పక్షిగాడు" 'పక్షీంద్రుడు' అని హేళన చేయడం ఒకటి ఫాషన్‌క్రిందకు వచ్చింది. ఎవర్నిగురించి చెపుతున్నా వెంటనే "పోరా ఆ పక్షిసంగతి మనకెందుకు?" అని ఎగరగొట్టేస్తూ వుంటాడు...

"ఒరేయ్ ఆ పక్షీంద్రుడితో చెప్పు ఎప్పుడో రెక్కలు విరిచేస్తాను ... లేకపోతే జటాయువులాగా మారి పోతాడే హైరోడ్డు మీదో!" అంటూ వుంటారు కొందరు ఆధునిక వీరాగ్రేసరులు.

పిట్టలతో పోల్చుకోవడం సామాన్యంగా జరుగుతూ వుంటుంది సంసారాల్లో...' ఇష్టంలేని బంధు వెవరన్నా వచ్చి ఇంట్లో తిష్ఠవేస్తే ఆ ఇంటి యజమానురాలు కోపం పట్టలేక "ఈ మాలకాకి వచ్చి మా ఇంట్లో వ్రాలింది ... ఒకపట్టాన వెళ్ళేలాగా లేదు — అనడంమామూలు.

వెనుకటి రోజుల్లో లేదుగానీ, ఈ రోజుల్లో పెళ్ళిళ్ళయినప్పుడు మాత్రం అనుకున్నదానికంటె...

ఇంటికిరాగానే జెముడు కాకిముఖం

మా బంధువుల్లో ఒకామె భర్తనుగూర్చి అంటూ వుండేది: "గంపెడు చీకటి నెత్తిన వేసుకుని, లేచిపోతాడు. ... సరిగ్గా భోజనం వేళకు మాత్రం ... పక్షితీర్థంలో పక్షిలాగా వచ్చి వ్రాలుతాడు. దొడ్లోనీళ్ళ తొట్టిలో మునగటం, విస్తరి దగ్గర వలికిల బడటం ... అయితే, అక్కడింకోపక్షి వెంటవస్తుందట. ఆయన పుణ్యమా అని ఇక్కడమాత్రం ఒక్కడే వ్రాలతాడు" అనేది.

మావూళ్లో ఒక రైతు భార్య కొంచెం గయ్యాళిది. గయ్యాళులలోనుంచే ఎక్కువ సామెతలు సారస్వతం బయటకు వస్తుంది. సాత్విక ప్రవృత్తి గలవాళ్ళ దేంవుంది? మాట పెగలదు ఏదైనా అనాలి అనుకున్నా చేతకాక, వాము నమిలినట్లు నములుతారు.

ఆ గయ్యాళి భర్త యింటికి రాగానే అనేది "అప్పుడే వచ్చావేం? వస్తే వచ్చావు, పూర్తోస్తూ తిరిగినంతసేపూ డేగలాగా ఎగురుతావు ... ఆ బలం ఎక్కడినుంచి వస్తుందో తెలియదు. ... ఇంటికి రాగానే జెముడుకాకి ముఖం పెడతావు ... అదంతా నిజ మనుకుంటావనా? నేను నమ్మేసిపోతాననా ?" అనేది. పాపం జవాబు చెప్పలేక అలాగే కూలబడేవాడు.

ఆడవాళ్ళు బలహీనంగా, ఉత్సాహం లేకుండా కూర్చున్నప్పుడు ... "ఇదేం ఖర్మానె ... నీళ్ళలో మునిగిన కోడిలాగా రెక్కలు ముడుచుకుని అలా కూర్చుంటావు ? ... మనువు బాగుచేసుకోవాలి. వళ్ళు వెచ్చచేసుకోవాలిగాని" అని ముసలమ్మలు సాధిస్తూ వుంటారు.

పావురంలాగా పలీలు

పడుచుపిల్లలు చలాకీగా తిరుగుతున్నప్పుడు ఉత్సాహాన్ని ప్రకటిస్తూ నవ్వుడు "పడుచు ...


ఇంటికి రాగానే జెముడు కాకి ముఖం

కొత్తగూడెంలోని బొగ్గు గనుల సంస్థ నిర్వహణ

కేంద్రానికి బదిలీ చేస్తారని శ్రీ సంజీవయ్య వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 4— కొత్తగూడెంలోని సింగరేణి బొగ్గు గనులను నిర్వహిస్తున్న రాష్ట్రప్రభుత్వ సంస్థ -యాజమాన్యం కేంద్రానికి బదిలీ చేసేందుకు ఇదివరకే తమ సమ్మతి తెలియజేశామని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

ఈ సంస్థ యాజమాన్యంలో తమకు హెచ్చు ప్రాతినిధ్యం ఉండేపట్ల తృతీయ ప్రణాళికా కాలంలో గనుల ఉత్పత్తి పెరుగదానికి రూ 20 కోట్లు మంజూరు చేస్తారని కేంద్రం తెలియ జేసిందని కూడా శ్రీ డి. సంజీవయ్య అన్నారు. ఈ విధంగా యాజమాన్యం మారడంలో ఉద్యోగుల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి కొన్నిరక్షణలు కావాలని ప్రభుత్వం కోరిందని కూడా వా రన్నారు.

దక్షిణ ప్రాంతాలన్నిటిపైకీ సింగరేణి బొగ్గు గనులు చాలా ప్రధానమైనవి. ఇక్కడ సాలీనా 23 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతూ ఉంది. ఈ సంవత్సరం 30 లక్షల టన్నుల వరకూ ఉత్పత్తి చేయాలని అంచనా. ఈ గనుల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం 59 శాతం కేంద్రానికి 40 శాతం వాటాలు ఉన్నవి.

ఉత్పత్తి స్థాయి 46½ లక్షల టన్నులకు పెంచేందుకు రూ 12 కోట్లు అవసరంగా ఉంది. ఈ ధనాన్ని త్వరగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడానికి అంగీకరించింది.

ఈ నెలలో 2 లక్షల టన్నుల చక్కెర విడుదల

ఢిల్లీ, సెప్టెంబరు 4—సెప్టెంబరు మాసంతో రెండు లక్షల టన్నుల చక్కెరను విడుదల చేసేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబు ఫ్యాక్టరీల నుండి చిల్లర అమ్మకాల విడుదలకు అనుమతి లేదు. ఫ్యాక్టరీ గేటువద్ద కొద్దిపాటి సరకు మాత్రం చిల్లరగా అమ్మవచ్చును.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

తిరుపతి మునిసిపాలిటీ

12—9—61 వ తేదినుండి జరుగనున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి మొదటి బ్రహ్మోత్సవమునకు వచ్చు ప్రతి యాత్రికుడు కలరా, మశూచికము, అంటువ్యాధుల ప్రమాదనివారణకు గాను ఇంజక్షన్లు, టీకాలు వేయించుకొని అందుకు సంబంధించిన సక్రమమైన సర్టిఫికెట్లు తీసుకొని రావలయును. అట్లు రాని యెడల ఇక్కడ నిర్బంధంగా వేయబడును—అని యాత్రికులందరికి తెలుపడమైనది. ప్రజారోగ్య నిబంధనలను సరిగా పాటించవలెనని కోరడమైనది.

తిరుపతి, డాక్టర్: M.V.V.L. నరసింహము,
17—8—61. మునిసిపల్ హెల్త్ ఆఫీసరు.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగానూ, సిగ్నలర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలో శిక్షణ ఇవ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. పంపవలెను.

A. T. & W. T. COLLEGE,
Pothurivarithota, Guntur-1.

మీ ఇంపోర్టు లైసెన్సుమీద ఆర్డరు బుక్‌చేయగలము
స్పానిష్ ఆరిజిన్
అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు
ఎం. ఓ. పి. అండ్ పటిన్ ఫినిష్
ఇంపోర్టు లైసెన్సు హోల్డర్లు దయచేసి వ్రాయండి.
నోబుల్ ప్లాస్టిక్ వర్క్సు
27, మంగేష్ షెనాయ్ వీధి, ఫోర్టు, బొంబాయి,
ఫోన్: 261172

దేశసమైక్యత రక్షణకు ఉద్యమం

జాతీయ మార్క్సిస్టుల నిర్ణయం

ఢిల్లీ, సెప్టెంబరు 3—విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా 'దేశసమైక్యతా రక్షణ ప్రథమ కర్తవ్యం' అను ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు భారత జాతీయ కమ్యూనిస్టుల సంఘం నిన్న ప్రకటించింది.

కమ్యూనిస్టు పార్టీ - మాజీ సభ్యులతో ఇటీవల యీ సంఘం ఏర్పడింది.

పార్టీలు సిద్ధాంతాలు కులమతాలకన్నా దేశ శ్రేయస్సుకు ప్రాధాన్యం లభించేటట్లు చూడడం ఉద్యమ ప్రాథమిక ఆశయాలలో ఒకటని నిర్వాహకులు తెలియజేశారు.

కరపత్రాలు పుస్తకాల ప్రచురణ బహిరంగ సభలు గోష్ఠుల ద్వారా కమ్యూనిస్టులు మతతత్వవాదుల నిజస్వరూపం ప్రజలకు చూపటం ఈ ఉద్యమ స్వరూపం.

భారత జాతీయ మార్క్సిస్టుల సమావేశం నిన్న ఢిల్లీలో ప్రారంభమైనది. వివిధ రాష్ట్రాలనుండి దాదాపు 75 మంది ప్రతినిధులు హాజరు అయినారు. ఈ సందర్భంలో జాతీయ సమైక్యత, సరిహద్దు రక్షణ అను విషయాలపై గోష్ఠి ఏర్పాటు చేశారు.

మాజీ కమ్యూనిస్టు శ్రీ సౌమేంద్రనాథ్ టాగూర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ అంతర్జాతీయ కమ్యూనిజం పేరిట జాతీయ విద్రోహ విధ్వంస వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీని నిశితంగా విమర్శించారు.

తీర్మానాలు

జాతీయ సమైక్యతపై గోష్ఠి

కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హాఫీజ్ ఇబ్రహీం మహమ్మద్ నిన్న జాతీయ సమైక్యతపై గోష్ఠిని ప్రారంభిస్తూ దేశ సమైక్యతను కాపాడేందుకు జాతీయ సమైక్య సాధనకు అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు.

మాస్కోకు నెహ్రూ ప్రయాణ ప్రాధాన్యం

కృశ్చేవ్‌కు నచ్చచెప్పగలరని తటస్థ నాయకుల ఆశ

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4— తటస్థ రాజ్యాల వైఖరిని శ్రీ కృశ్చేవ్‌కు, శ్రీ నెహ్రూకు వివరంగా చెప్పగలరని పలువురు ఆశిస్తున్నారు. శ్రీ నెహ్రూ బుధవారంనాడు మాస్కోకు వెళ్తున్నారు.

యుద్ధం—శాంతి—విషయమై శ్రీ నెహ్రూ హితవు ప్రకారం అగ్రరాజ్యాలకు అందజేసే ఒక విజ్ఞాపనను తయారు చేయడానికి ప్రత్యేకసంఘం ఏర్పడింది. ఈ సంఘం విజ్ఞాపనలో తగు పటిమను సమకూర్చగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

"నా మాస్కో యాత్రకు యీ అణ్వస్త్ర పరీక్షల సంఘటన క్రొత్త ప్రాధాన్యాన్ని కల్గిస్తున్నప్పటికీ, ఈ పరీక్షల మూలంగా రష్యా పట్ల మా వైఖరి మారదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పశ్చిమ బెర్లిన్ మేయరు శ్రీ విల్లీబ్రాంట్ తరపున ఒక వ్యక్తి ప్రత్యేకంగా వచ్చి శ్రీ నెహ్రూ నిన్న కలుసుకున్నారు.

రాయబారం సాధ్యం

రష్యా అమెరికాల నాయకులకు తటస్థరాజ్యాల విజ్ఞాపనను స్వయంగా అందజేయడానికి మహాసభ తరపున ఒక రాయబార వర్గాన్ని పంపే విషయమై నాయకులు పలువురు చర్చించారు. అయితే ఈ విషయమై తటస్థరాజ్యాధిపతులందరూ ఏమనుకుంటున్నారో యింకా స్పష్టంకాలేదు. అటువంటి రాయబార వర్గంలో శ్రీ నెహ్రూ ఉంటారని అనుకుంటున్నారు.

పైగా శ్రీ నెహ్రూ మాస్కోకు వెళ్లినప్పుడు ఇటువంటి రాయబార వర్గం చేసే ప్రయత్నానికి మార్గం సుగమం చేస్తారనే ఆశకూడా ఉంది.

నాయకులకు టిటో విందు

టిటో దంపతులు నిన్న రాత్రి తటస్థరాజ్యాల నాయకులకూ, వారి పరివారాలకూ మొత్తం 2 వేలమందికి విందు చేశారు. ఇటువంటి విందు ఈ మధ్య కాలంలో బెల్‌గ్రేడ్‌లో జరుగలేదు. స్త్రీలు కూర్చొని భోజనం చేశారు. పురుషులు ఆహారం పళ్లాలలో తెచ్చుకొని తిరుగుతూ కాలక్షేపం చేశారు.

అందరికంటే టునీసియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బూర్గీబా చాలా ఉల్లాసంగా, చేతులు తిప్పుకుంటూ పెద్దగా కబుర్లు చెప్పారు. వారితో అల్జీరియా ప్రధాని శ్రీ యూసుఫ్ బెన్‌ఖెద్దా, శ్రీ నాసర్ మాట్లాడుతూ గడిపారు.

కాంబోడియా ప్రధాని శ్రీ సిహనౌక్, శ్రీ టిటో ఒకచోట చేరారు. ఆర్చిబిషప్ మకారియోస్ ఇద్దరు యుగోస్లావ్ మహిళల మధ్య కూర్చొని భోజనం చేశారు.

శ్రీ నెహ్రూ, శ్రీ ఉను, శ్రీ మొదిబోకీతా (మాలీ అధ్యక్షుడు), షేక్ ఇబ్రహీం సొవాయేల్ (సౌదీ అరేబియా), శ్రీ సైఫుల్ఇస్లాం ఎల్ హసన్ (ఎమన్) వీరందరూ వారి వారి జాతీయ దుస్తులను ధరించారు. శ్రీ బూర్గీబా, శ్రీ సిహనౌక్ నల్లటి దుస్తులను, శ్రీ హసన్, శ్రీ అబ్బౌద్ తెల్లదుస్తులు వేసుకున్నారు. శ్రీ ఎన్‌క్రుమా పీలం సూటు ధరించారు.

మహాసభ ఖర్చులు

మహాసభ ఖర్చులలో 25 శాతం భారతదేశం, 10.58 శాతం యుగోస్లావియా భరిస్తాయి. ఒక్క అల్జీరియా మాత్రం ఏమీ చెల్లించ నక్కరలేదు. కాంబోడియా, సైప్రస్, గినియా, మాలి, నేపాల్, సోమాలియా, ఎమన్ దేశాలు, 1.21 శాతం ఇస్తాయి. అరబ్ రిపబ్లిక్ 9.68 శాతం, ఇండొనీసియా 13.91 శాతం చెల్లిస్తాయి.

మహాసభ మరొకరోజు కూడా సాగుతుందా?

కాంగో నాయకుల ఆగమనం

బెల్‌గ్రేడ్ ముచ్చటలు

(1 వ పేజీ తరువాయి)

కెన్యాలో ఇందిరాగాంధీ

నాకురు సరోవర ప్రాంతానికి పర్యటన

లక్నో విద్యార్థులు నలుగురి అరెస్టు

విద్యార్థినుల భద్రతకై సంఘం ఏర్పాటుకు యోచన

'మా కార్యక్రమంలో మార్పు లేదు'

ఉపవాసపరంపరతో ఉద్యమం సాగుతుందని ఫతేసింగ్ వెల్లడి

అమృతసర్, సెప్టెంబర్ 4— అకాలీదళ్ తాత్కాలికాధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ పంజాబీ సుబా ఉద్యమ కార్యక్రమంలో ఏమీ మార్పులేదని ఉపవాసాల పరంపరతో ఉద్యమం సాగిపోతుందని వెల్లడించారు.

శ్రీ జయప్రకాశ్ మధ్యవర్తిగా ఉండాలని మాస్టర్ తారాసింగ్ చేసిన సూచనపై వీరేమీ వ్యాఖ్యానించ నిరాకరించారు. సమితికి నివేదించాలని మొదట తారాసింగ్ చేసిన సూచనవిషయంలో కూడా ఏమీ చెప్పలేదు. తారాసింగ్ ఉపవాసం చేస్తున్న గుడిసె వెలుపలే సంత్ ఫతేసింగ్ నిన్న విలేఖరుల ప్రశ్నలకు సమాధానం యిచ్చారు.

సుబా సమస్యకు ఇప్పుడేమైనా పరిష్కార మార్గం కంటబడిందా అన్న ప్రశ్నకు "లేదు కాని నాకు భవిష్యత్తులో విశ్వాసముంది" అన్నారు. హిందూ సిక్కు సంఘాలకు ఏనాడూ కలహం రాదన్న నమ్మకం వెలిబుచ్చారు.

శ్రీ ఆనే

మొన్న రాత్రి విదర్భ నుంచి వచ్చిన శ్రీ యం. యస్. ఆనే మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకొని కాసేపు మాట్లాడి బైటికి వచ్చాక విలేఖరుల ప్రశ్నలకు జవాబు చెప్తూ "నేను స్నేహరీత్యా మాస్టర్ తారాసింగ్‌ను చూడవచ్చాను. చర్చలకు ప్రతిపాదనలకు రాలేదు. అయినా పంజాబీ సుబాకోర్కె న్యాయమైనదేనని నాభావం. ప్రభుత్వం అంగీకరించని పక్షంలో ఫలితాలు దారుణంగా ఉండవచ్చును అన్నారు.

నిన్న శ్రీ భిక్షూ చమన్‌లాల్ కూడా తారాసింగ్‌ను కలుసుకొన్నారు. వీరు ఉపాధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణన్‌కు పంజాబీ సుబా విషయంలో ...

రాజేంద్రప్రసాద్ ద. ఆఫ్రికా నిర్బంధ విస్మయం

శ్రీ మున్షీ వ్యాఖ్య

తారాసింగ్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

పంజాబులో అరెస్టులు

శ్రీ సూర్యాదేవ్ స్థితి

ఎం బి టి
పెద్ద సరుకు రవాణాదార్లు
హెడ్ ఆఫీసు:— మద్రాసు
తమ టెలిఫోన్ నంబర్లు 1961 సెప్టెంబరు 2 నుంచీ ఈ రీతిగా మారుతవని ప్రకటిస్తున్నారు:—
అన్ని విభాగాలకూ కనెక్షన్లు:
21134, 21135, 21136.
ఓడలలో రవాణా, చేరవేయడం, అందజేయడం విభాగం:
24406

త్వరపడండి! ఇక కొద్ది రోజులు మాత్రమే
ఆఖరు తేది యిప్పుడు 1961 సెప్టెంబర్ 14
మెనర్స్ గ్రైప్ మిక్స్చర్ అదృష్టంగల పిల్లల పోటీలు
రు. 8000/- అసమాన రొక్కాదాయ బహుమతులు
మీ వర్తకుని వద్దనుండి ప్రవేశపత్రము, నిబంధనలు పొందండి.

నేషనల్ లైబ్రరి, కలకత్తా
తెలుగు ప్రచురణల కొనుగోలు
1954 మే ముందు ప్రచురింపబడిన స్టాండర్డు తెలుగు పుస్తకములు, జర్నల్సు అమ్మడానికి వ్యక్తులనుండి, బుక్‌సెల్లర్సునుండి, ప్రచురణకర్తల నుండి, ఆఫర్లు కలకత్తా, 27, నేషనల్ లైబ్రరీ లైబ్రేరియన్‌చే కోరబడుతున్నవి. లభింపగల ప్రచురణల జాబితాలు, రచయిత, టైటిల్, ప్రచురణ సంవత్సరం, ధరలు వగైరా వివరములతో, పై అడ్రసుకు పరిశీలన నిమిత్తం పంపవలెను. ప్రైవేట్ కలెక్షనుల అమ్మకమునకు ఆఫర్లుకూడా పరిశీలింపబడును.
DA-419(4)|61.

మీరు వెచ్చించే ధనానికి అత్యుత్తమ మోటారు ఆయిలు... NM-4-TEL
ఈ ఆయిలు శక్తి నష్టాన్ని 50% వఱకు తగ్గించి వేస్తుంది
కొత్త మల్టిగ్రేడ్
(ఇది బొగ్గును వదలదు!)
ఈ కొత్త ఆయిలు శక్తినష్టాన్ని సగంవరకు తగ్గించి వేస్తుంది. ఇంజను ల్యూబ్రికేషనులో, ఈదశాబ్దానికి ఇది అతిముఖ్యమైన ముందడుగు అని నిపుణులు అంటున్నారు. సంవత్సరాల పరిశోధన, ప్రయోగశాలలో పరీక్షలు, 12½ లక్షల మైళ్ల రోడ్డుమీద పరిశోధనలు-వీటి మూలంగా సాధ్యపడింది కొత్త షెల్ X-100 మల్టిగ్రేడ్.
మల్టిగ్రేడ్ మూలంగా మీ కారుకు చేకూరే లాభాలు, ఈ కొత్త ఆయిలు మీ ఇంజన్ను శుభ్రంగా వుంచుతుంది అంటే:
★ సత్వర స్టార్టింగ్
★ త్వరగా వేగాన్ని అందుకొనడం
★ లీటరుకు మరికొన్ని కిలోమీటర్లు
★ బేటరీ ఇంకామరికొన్ని రోజులు వస్తుంది
★ ఇంజను జీవితం పెరుగుతుంది
★ ఇంజనును పూర్తిగా ఓవరాలు చేసే గడువు పొడిగించవచ్చు
కొత్త షెల్ X-100 మల్టిగ్రేడ్‌లో బొగ్గులేదు, మీ డబ్బుకు దీనిని మించిన మోటారు ఆయిలు దొరుకదు. ఆదిలో కొంత ఖర్చు హెచ్చినా, ఇంజను జీవితాన్ని బాగా పెంచడంమూలంగా ఆఖరుకు చవుక అనిపిస్తుంది.





అత్యుత్తమ ఫలితాల కోసం ఆయిలు తీసివేసి, శుభ్రంచేసి - కొత్త షెల్ X-100 మల్టిగ్రేడ్ నింపండి —మీ డబ్బుకు దీనిని మించిన మోటారు ఆయిలులేదు. దీనిని మీకు అందజేసేవారు బర్మాషెల్.



మీ నడుపుతాయన్నీ 'ఎవరెడీ' రేడియో బ్యాటరీకి మాత్రమే ఉన్నాయి.
యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు చర్యలు

గ్రామస్థుల అభిజ్ఞాపత్రాల వట్టివేత

సైగాన్, సెప్టెంబరు 3— దక్షిణ వియత్నాంలో, వినేలాంగ్ రాష్ట్రంలో ప్రభుత్వ సైన్యాలు తమను పట్టిపట్టివేయడానికి అవకాశం కల్పించే ఉద్దేశంతో కమ్యూనిస్టు గెరిల్లాలు గ్రామాలలో రైతులు తమ ధాన్యాలను అమ్మరాదని ... [illegible] ... ఈ గ్రామాలు సైగాన్‌కు అగ్నేయంగా 80 మైళ్ళ దూరంలో ఉన్నవి. ... [illegible]

అంతేకాకుండా పెద్ద పెద్ద రహదారులన్నిటా గోతులు త్రవ్వి, కాల్వలకు అడ్డాలు కట్టి, టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగెలను తెంచివేసి రాకపోకలకు, వార్తాసంబంధాలకు అడ్డు తగిలారు. ... [illegible] ... వైన జగాన్ ముఖ్య పట్టణం. గత బుధవారం ఈ పోరాటం జరిగింది.

తృతీయ ప్రణాళికలో మద్యనిషేధ విస్తరణ

దేశం మొత్తానికి ఒకేవిధంగా ఉండాలని తీర్మానం

ఢిల్లీ, సెప్టెంబర్ 4— తృతీయ ప్రణాళికాకాలంలో దేశం మొత్తంపైన మద్యనిషేధ కార్యక్రమాలు ఒకేవిధంగా అమలు జరిగేలాగు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేయాలని కోరుతూ భారత మద్యనిషేధ ప్రచార కార్యకర్తల సంఘంలో తీర్మానించారు.

మద్యనిషేధ కార్యక్రమాల విస్తరణలో ఆర్థిక అంశాలు గీటురాయి కారాదని ... [illegible] ... నాషాబంది సమితి అధ్యక్షుడు డాక్టర్ యుద్ధ్వీర్ సింగ్ అన్నారు.

ఈ సాంఘిక జాడ్యాన్ని నివారించేందుకు ప్రభుత్వశాసనాలకు తోడుగా ప్రజలు, ఇతర సాంఘిక సంస్థల సహకారం హెచ్చుగా అవసరమని మరొక తీర్మానం చేశారు. సామాన్య ప్రజల జీవనాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని ప్రభుత్వేతర సాంఘిక సంస్థలు సమిష్టిగా కృషిచేయాలని కూడా తీర్మానించారు.

విద్యాసంస్థలలోనూ, ప్రభుత్వ కార్యాలయాలలోనూ త్రాగుడును నిషేధిస్తూ మద్యనిషేధాన్ని గురించి ప్రజలలో తీవ్రంగా ప్రచారం చేయించడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని కూడా తీర్మానించడం జరిగింది. ... [illegible] ... ప్రతి ఇంటిక వెళ్ళి మద్యనిషేధ ఆశయాలను ప్రచారం చేయాలని, త్రాగుబోతులను ... [illegible] ... అన్నారు.

ధర్మసంస్థల లాభాలు

రాబడిపన్ను బిల్లును సవరించాలని సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 2— ధర్మ సంస్థలు నిధులు ... [illegible] ... కోరారు.

... [illegible] ... రూపొందించుకోవాలని ... అన్నారు.

చట్టరీత్యా మద్యపానం నిషేధించాలి

రాష్ట్రాలకు శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

నష్టంలో కేంద్రం సగం భరిస్తుందని సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 3— శాసనంద్వారా మద్యపానం నిషేధించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞానభవనంలో అఖిలభారత మద్యపాన నిషేధ కార్యకర్తల తొలి మహాసభను శ్రీ దేశాయ్ నిన్న ప్రారంభిస్తూ, మద్యపాన నిషేధం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కలిగే రాబడినష్టంలో సగభాగాన్ని ఐదు ఏండ్లపాటు భరించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. ... [illegible]

ప్రభుత్వ ధనసహాయం పొందుతున్న పాఠశాలల్లోని ఉపాధ్యాయులు మద్యపానం చేయరాదని నిషేధించాలని కోరారు.

పాఠశాలలు కళాశాలల్లో మద్యపాననిషేధానికి సంబంధించిన పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా ప్రవేశపెట్టాలని సూచించారు.

దొంగసారాయి తయారు చేసేవారికి గరిష్ఠ శిక్ష జుల్మానా విధించాలని మద్యపాన నిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపట్ల కఠిన వైఖరి తీసుకోవాలని శ్రీ భక్తవత్సలం నొక్కిచెప్పారు. త్రాగుడు అలవాటు నిరమించిన వారి పునరుద్ధరణకు సౌకర్యాలు అవసరమని కూడా పేర్కొన్నారు.

... [illegible] ...

సంపూర్ణ మద్యపాన నిషేధం

... [illegible] ...

ప్రధాని వ్యతిరేకి కాదు

... [illegible] ...

మహాసభ సూచనలు

... [illegible] ...

పత్రికా పరిశ్రమలో గుత్త అధికారం

భారత పత్రికా రచయితల సమాఖ్య తీర్మానాలు

... [illegible] ...

రాజస్థాన్ నుండి ఇద్దరు కేంద్ర మంత్రుల పోటీ

కాంగ్రెస్ దరఖాస్తుల వివరాలు

... [illegible] ...

బాగ్దాద్‌లోని జోర్డాన్ అరబ్బ్యాంకు అస్వాధీనం

... [illegible] ...

రేడియో

(బుధవారం, సెప్టెంబర్ 6)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: సువర్ణ స్వామి, ... [illegible] ... 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 ... [illegible] ... 7—45 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 8—00 అం. వా, 8—15 హిం. వా. 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ దుర్గ, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికులకు (విజయవాడనుండి రిలే) 1—00 మహిళాసమాజం, 1—30 ... [illegible] ... 1—45 ... [illegible] ... 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ... [illegible] ... 2—00 ... [illegible] ... 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 ... [illegible] ... 7—00 తె. వా, 7—15 ... [illegible] ... 9—15 ... [illegible] ... 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 ... [illegible] ... 6—35 భక్తిరంజని ... [illegible] ... 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 ... [illegible] ... సుబ్రహ్మణ్యఅయ్యర్, 9—45 నాదస్వరం కె. పి. అరుణాచలం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 వాద్య గోష్ఠి, 8—00 అం. వా, మధ్యాహ్నం: 1—00 కదంబం 1—30 అం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—00 అం. వా, 6—05 మద్రాస్ ఎవళ, 6—20 కదంబం, 7—00 తె. వా, 7—15 బృందగానం, 7—30 సంగీతమాల, 7—45 మన ప్రణాళికలు: సమస్యలు, పెట్టుబడులు సంపాదన ప్రసంగం డి. ఎస్. శాస్త్రి, 8—00 యాత్రికులు నాటిక టాల్‌స్టాయ్ కథకు రేడియో అనుసరణ సమర్పణ: ఉమ, 9—00 అం. వా, 9—25 వాద్య సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

అమెరికా ప్రభుత్వానికి చైనా 169 వ హెచ్చరిక

పెకింగ్, సెప్టెంబర్ 4—ఒక అమెరికా సైనిక విమానం తమ సరిహద్దును ఉల్లంఘించినందుకుగాను చైనా ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి 169 వ "హెచ్చరిక" ... [illegible] ...

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ 4—

పవన్ 8 గ్రాములు	97—00
రాట్నా బంగారు 10 గ్రాములు	126—30
మూసా బంగారం 10 గ్రాములు	124—30
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—00
విల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ మేలురకం వరకు రు.	83—00
మధ్యరకం రూ.	80—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా) రెడీ రు.	196—60
1962 జనవరి రు.	175—00
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరుపత్తూరు వరకు మద్రాసు వద్ద రు.	355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా వస్తువుతో సహా) క్రిలన్ రు.	42/00
రాజా అంబు రు.	41/25
నెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం రు.	31/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 4—

వెండి రెడీ	202/70
వాయిదా	203/00
బంగారం రెడీ	123/80
వాయిదా	123/70
నవరను	95/00
మొగలాయిజరిల్లా మార్చి	596—25

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	168—75
మార్చి	167—00
అవిసె గింజలు (సెప్టెంబరు)	38—62
మార్చి	36—87
వేరుసెనగ జనవరి	211—87
ప్రత్తి గింజలు	91—25
వేరుసెనగ రెడీ	46—50
అవిసెగింజలు రెడీ	38—00
అవిసె నూనె రెడీ	17—45
ఆముదం నూనె	34—12
వేరుసెనగ నూనె రెడీ	20—10

నగరి మార్కెట్

నగరి, సెప్టెంబరు 2:— రాజాసంబావువడ్లు 64 శేర్ల బస్తా ధర రు. 35—00
సంబావు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు. 30—50
ఎరకారు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు. 27/00
తెల్లకారు వడ్లు 64 శేర్ల బస్తా ధర రూ. 26/00
ఒట్టుకిచ్చిలి వడ్లు 64 శేర్ల బస్తా ధర రు. 28/50
చిన్న శైకొండ వడ్లు 64 శేర్ల బస్తా ధర రు. 32/00
పెద్ద శైకొండ వడ్లు 64 శేర్ల బస్తా ధర రూ. 27/00
బుడ్డసంబావు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు. 26—50
రాగులు 64 శేర్ల బస్తా ధర రు. 35/00
సజ్జలు 64 శేర్ల బస్తా ధర రు. 40/00
మాగులు 64 శేర్ల బస్తా ధర రు. 77/00
వేరుశనగపప్పు బారువ ధర రు. 250/00

ఢిల్లీలో బహుమతి పత్రాల కులుపు

ఢిల్లీ, సెప్టెంబరు 3— నేడు ఢిల్లీలోని భారత లలిత కళాశాల మందిరంలో బహుమతి పత్రాలు కులుపు జరిగింది. 1961 ఏప్రిల్‌నుండి జూలై వరకూ అమ్మకం జరిగిన బహుమతి పత్రాలు ఈ కులుపులో బహుమతుల నిర్ణయం జరుగుతుంది. పై నాలుగు మాసాలలోనూ రూ 1 కోటివరకూ బహుమతి పత్రాలు అమ్ముడు పోయినవి. ఈ బహుమతి పత్రాల పథకం 1960 ఏప్రిల్ మాసంలో ప్రారంభించారు. ఇంత వరకూ మొత్తం రూ 16.6 కోట్ల బహుమతి పత్రాలు అమ్మడం జరిగింది. 1960 61లో చిన్నమొత్తాల పొదుపుద్వారా రూ. 103.79 వరకూ వసూలైనవి. ఈ కార్యక్రమం ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమ పరిమితి మొదటి సారిగా ఈ పర్యాయమే రూ. 100 కోట్లను మించింది.

న్యాసాలాండ్ ప్రభుత్వంలో డా॥ బాండాకు మంత్రిపదవి

లండన్, సెప్టెంబర్ 3—న్యాసాలాండ్ ప్రభుత్వంలో మలావి కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ హేస్టింగ్స్ బాండాకు జాతీయ సహజ సంపదల శాఖ మంత్రి పదవిని ఇచ్చారని నేడు లండన్‌లోని వలస ప్రాంతాల శాఖ ప్రకటించింది.

బ్రిటన్ రాణి ఆదేశాలప్రకారం న్యాసాలాండ్ ... [illegible] ...

భారత ప్రభుత్వము

5 సంవత్సరాల - వడ్డీలేని బహుమతి పత్రాలు 1965

PRIZE BONDS: Unclaimed Prizes

Telugu DA-61/320

తీసుకోని బహుమతులు

1961 మార్చినెల 1 వ తేదీన జరిగిన 3 వ 'డ్రా' లో (ఇది మూడునెలల కొకసారి జరుగుతుంది) బహుమతి పొందిన ఈ క్రింది నెంబర్ల బహుమతి పత్రాలు గలవారు 1961 జూలై నెల 31 వ తేదీ వరకూ తమ బహుమతులను తీసుకోలేదు. అలాంటివారు ఏ ప్రధాన తపాలా కార్యాలయం (హెడ్ పోస్టాఫీసు)లో కాని, బహుమతి పత్రాలను విక్రయించే కార్యాలయంలో కాని, తమకు బహుమతి రావలసి వున్నదనే విషయాన్ని వ్రాతమూలకంగా నమోదు చేసుకోవచ్చును.

రూ. 100 విలువగలవి

SERIES A
PRIZE Rs. 5,000
030599
PRIZE Rs. 1,000
006061 025038 028942 036362
PRIZE Rs. 500
000138 024249 046443 079124
[illegible]

SERIES B ... SERIES C ... SERIES D ... SERIES E ... SERIES F ... SERIES G ... SERIES H ... SERIES J ... SERIES K ... SERIES L ... SERIES U [illegible]

రూ. 5 విలువగలవి

SERIES AA ... [illegible]

675160 698117 706302 735792 738935
753343 759491 780832 808623 816921
839861 845312 853874 856342 857240
859795 868849 870527 885376 904608
918037 923287 927139 927221 928850
937620 965234 979344 999472

SERIES AB
PRIZE Rs. 2,500
901467
PRIZE Rs. 1,000
100895 180731 647793 700389
PRIZE Rs. 500
[illegible]

SERIES AC ... SERIES AD ... SERIES AE ... SERIES AF [illegible]

PRIZE Rs. 50
007143 008167 013439 017396 019271
026189 026229 073385 083341 123822
141900 165800 178494 192452 207750
[illegible]

SERIES AG ... SERIES AH ... SERIES AJ ... SERIES AK [illegible]

575373 578361 601396 605493 623013
669474 718922 724303 737916 767269
772241 826866 853430 888745 890626
896604 919539 924300 954612 961513
964939 979034 999203

SERIES AL
PRIZE Rs. 7,500
727117
PRIZE Rs. 1,000
733564
PRIZE Rs. 500
199948 333627 359747 488071 654469
[illegible]

SERIES AM ... SERIES AN ... SERIES AP ... SERIES AQ ... SERIES AR ... SERIES AS ... SERIES AT [illegible]

DA-61 320

సంగ్రహ ప్రకటనలు

వేలంపాట ప్రకటన

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం

గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా, పెదకాకాని గ్రామములో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు భక్తులచే సమర్పింపబడిన చీరెలు, రవికెగుడ్డలు, పంచెలు, కండువాలు, తుండ్లు వగైరాలు 10—9—61 లగాయితు 13—9—61 వరకు ప్రతిదినము రాత్రి 7 గంటల లగాయితు దేవస్థానం ఆఫీసులో బహిరంగ వేలములో అమ్మబడును. కొనదలచువారు పాట మొత్తము ఖాయపర్చిన వెంటనే డబ్బు చెల్లించి వస్త్రములు తీసికొని వెళ్ళు పద్ధతి.

పెదకాకాని, టి. వి. ఎం. వి. ప్రసాదరావు,
31—8—61. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

పుస్తకములు

1962 Five Pandits Notes

పి.యు.సి.అండ్ 7 ఫారం తెలుగు నోట్సు	2—25
పి.యు.సి.అండ్ 7 ఫారం సప్లిమెంట్ నోట్సు	0—75
పి.యు.సి. అండ్ 7 ఫారం ఇంగ్లీషు నోట్సు	1—25
పి.యు.సి. డెటెడ్ కావర్ ఫీల్డు నోట్సు	1—00
ఎస్.ఎస్.ఎల్.సి. హిందీ నోట్సు ఆంధ్ర	1—12
ఎస్.ఎస్.ఎల్.సి. హిందీ నోట్సు వేంకటేశ్వర	1—12
ఎస్.ఎస్.ఎల్.సి. ఇంగ్లీషు నాన్ డీటైల్డు నోట్సు లోర్నాడూన్, గల్లివర్సు ట్రావెల్సు 136 పేజీలు	0—75
పి.యు.సి. బాలవ్యాకరణం నోట్సు	0—75

అన్ని షాపులలో దొరకును. లేదా బి. వి. అండ్ కో., రాజమండ్రికి వ్రాయుడు.

వేలం ప్రకటన

విజయవాడ తాలూకా వెల్వడం గ్రామ పంచాయతీలో లోగడ ఉపయోగించిన వీధి లాంతరు స్తంభములు వాటికి అమర్చిన యితర ...

శ్రీ శేష రామాయణ గ్రంథావిష్కరణ

రాయచోటి, సెప్టెంబరు 3—జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితుడు శ్రీ వి. వి. శేషాచార్యులు వ్రాసిన "శ్రీ శేషరామాయణము" గ్రంథావిష్కరణ సభ శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షుడి, గ్రంథకర్తనూ, గ్రంథాన్నీ మేళతాళాలతో పురవీధుల గుండా ఊరేగించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు డా: ఆర్. శివారెడ్డి స్వాగతం చెప్పారు.

గ్రంథానికి వేదోక్తంగా పూజ చేశారు. శ్రీ అవధానం చంద్రశేఖర శర్మ ఇట్లా ప్రసంగించారు: "ధర్మసందేశం ఇచ్చేవారికి కావ్యాలు అజరామరాలై తర తరాలుగా జాతిని జాగరితం చేస్తూనే ఉన్నాయి. కాలం గడిచిన కొలదీ జనసామాన్యంలో విద్యాభిరుచులు మారిన కొలదీ రచనలు గూడా కాలానుసారముగా ప్రజాభిరుచికి అనుగుణంగా కొనసాగుతునే ఉంటాయి. ఆ మార్పులకు మహాకవులు మార్గదర్శకులవుతూనే ఉంటారు. ఆదికవి వాల్మీకి మహర్షి తొలుత ఉత్తమ పురుష లక్షణాలు ప్రతిపాదించి రామచంద్రుని పురుషోత్తముడైన కథానాయకునిగా నిరూపించాడు. వాల్మీకి రామాయణం జగజ్జేయ మహాకావ్యం - నాటినుండి నేటి వరకూ ప్రపంచంలో అన్ని భాషలలోనికి పరివర్తనం పొందినది. రామకథ బహుజన ప్రీతిపాత్రంకాగా అందు కొన్ని మార్పులు చేసి క్రొత్త కూర్పులతో వినూత్నాలంకారంగా తీర్చిదిద్దిన మహాకవి భాసుడు. తర్వాతి కవుల కావ్యస బజ్జెంబంతి. వారి రచనలు సంస్కృత భాషలో ఎనలేని ప్రాశస్త్యం అందుకొన్నది. అట్టివారిలో రామభద్ర దీక్షిత మహాకవి ఒకడు. ఈ కవి తంజావూరి నాయక రాజుల ఆస్థానంలో 16 వ శతాబ్ది చివరిభాగంలో ఉండినట్లు పరిశీలకులు నిర్ణయించారు. రామభద్ర దీక్షిత ...

... కొనసాగాడు. కాబట్టి స్వతంత్ర రచన అని చెప్పవచ్చును. జానకీపరిణయనాటకంలోని అన్ని పట్టులను కథానుగుణంగా అమర్చి రామభద్ర దీక్షితుని కల్పనలోని సొబగుదనాన్ని తేట తెనుగులో సులభ శయ్యలో సలక్షణంగా ఆచార్యుల వారు వెల్లడించినారు. ఆధునిక విద్యావిధానం ఫలితంగా ప్రబుచన బడిన నేటి రచనలు "ప్రజా సాహిత్య" మనే క్రొత్త పేరుతో వస్తున్నాయి. వాటికి పెన్నిధులైన పూర్వ రచనలు పఠన పాఠన ప్రవచన యోగ్యాలు కావని నేటికాలం వారు తమ అశక్తతను మారుపేర పేర్కొంటున్నారు. ప్రజలకు ధర్మోపదేశం చేసి ప్రజలను ఉత్తమ మార్గాభిముఖులనుగా చేసేది ప్రజా సాహిత్యం కాగలదు—కానీ— నేడు సామాన్య ప్రజలు అర్థం చేసుకోగల రచనలు అని వివరీతార్థం చెప్పడం మిక్కిలి శోచనీయం. ఆ దృష్టితో చూసినా శేషరామాయణం భాషలో ...

దిగువమాఘం సహకారసంఘం

ఆదర్శవంతంగా పని చేస్తున్నందుకు ప్రశంసలు

దిగువమాఘం, సెప్టెంబరు 1—ఇక్కడి విశాల సహకార పరపతి సంఘం ఆదర్శప్రాయంగా పనిచేస్తూండటం హర్షనీయమని జిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ శ్రీనివాసులునాయుడు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధి ఉద్యోగి శ్రీ కె. రహితుల్లాఖాన్ ప్రశంసించారు.

ఈ సంఘాన్ని 42 నవంబరు 7 వ గ్రామీణ పరపతి సంఘంగా స్థాపించారు. 59 మార్చి 27 వ విశాల పరపతి సంఘంగా మారినది. 1956లో ప్రభుత్వ సహాయంతో రూ. 12 వేల విలువగల భవనాన్ని కూడా నిర్మించుకోగలిగినది. ప్రస్తుతం 246 మంది సభ్యులతో రూ. 13938 వాటా ధనంతో రూ. 3 లక్షల మేరకు లావాదేవీలతో పని చేస్తున్నది. ప్రాంతీయ ప్రజలకు ఎరువులు బియ్యం మొదలయిన సరుకులు సరసమయిన ధరలకు సరఫరా చేస్తున్నది.

సమావేశంలో 1960—61 ఆదాయ వ్యయాలను ఆమోదించారు. 1959—60 ఆదాయంనుంచి సభ్యులకు రూ. 4% శాతం డివిడెంటు ఇవ్వడానికి అంగీకరించారు. 1961—62 బడ్జెట్‌ను ప్రతిపాదించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ భాస్కరనాయుడు వందన సమర్పణ చేశారు.

చదువులు పరీక్షలలో నెగ్గేందుకే కాదు

శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి హితవు

ఐరాల, సెప్టెంబర్ 1—ఐరాల జిల్లా ...

ఆర్థికాభివృద్ధివల్ల జనాభా తగ్గుతుంది

తిరుపతి అధ్యాపకుల ప్రసంగాలు

... దేశ ఆర్థికాభివృద్ధి, విద్య, సాంకేతిక విద్య—ఈ రెండింటిపైనే ఆధారపడివున్నదన్నారు. ముఖ్యంగా ప్రజాస్వామ్య పద్ధతిపై నిర్వహించే రాజ్యాలకు అవి అత్యవసరిగా అవసరమన్నారు. "నియంతృత్వ ప్రభుత్వాలు సులభంగా అభివృద్ధి సాధించవచ్చును. కానీ ప్రజాస్వామ్యంలో అభివృద్ధి కొంత నిదానంగానే జరుగుతుంది. మన నాయకులు శీఘ్ర అభివృద్ధికన్నా ప్రజాస్వామ్యానికే ప్రథమ స్థానం ఇస్తున్నారు. అదే మనదేశపు గొప్పతనం. ఈ వ్యవస్థలో ప్రజలందరూ విజ్ఞులై ఉండడం అవసరం. లేకుంటే ప్రణాళికలు సఫలం కావు" అన్నారు.

శ్రీ రాఘవరెడ్డి మూడవ పంచవర్ష ప్రణాళికలో "ఉద్యోగ సమస్యను" గూర్చి వివరించారు. (మ. వి.)

... రామాయణం, భారతం" అన్నారు.

శ్రీ వి. గంగాధరయ్య వందన సమర్పణ చేశారు.

విద్యామంత్రి పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 4—విద్య రవాణా శాఖలమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు సెప్టెంబరు 4 ఉదయం బయలుదేరి మద్రాసు వెళ్లి అక్కడినుంచి కర్నూలు వెళ్తారు. అక్కడ ప్రభుత్వ శిక్షణ కళాశాల నూత్న భవనాలకు ప్రారంభోత్సవం చేసి 12వ తేదీన నగరానికి తిరిగి వస్తారు.

రూయా ఆస్పత్రిలో 2 శస్త్ర చికిత్స శాలలు

వైద్య కళాశాలకై 4 అంతస్థుల భవనం: సలహాసంఘ తీర్మానం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
తిరుపతి, సెప్టెంబర్ 3—

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర రామ నారాయణ్ రూయా ఆస్పత్రిలో 2 శస్త్రచికిత్సశాలలు ఏర్పాటుచేయాలనీ, పడకల సంఖ్య 2 వందలవరకూ పెంచాలనీ, వైద్య కళాశాలకు 4 అంతస్థుల భవనం అవసరమనీ సలహాసంఘ సమావేశంలో తీర్మానించారు.

రూయా ఆసుపత్రి సలహాసంఘ సమావేశం ఇటీవల హైదరాబాదులో జరిగింది. సమావేశానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ యల్. యస్. సుప్త అధ్యక్షత వహించారు. ఆస్పత్రిదాత శ్రీ రామకృష్ణ రూయా, తిరుపతి దేవస్థాన సంఘ సభ్యుడు శ్రీ పి. ఎస్. అప్పారావు, కార్యనిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావు, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఏ. అబ్బాసీ, రాష్ట్ర వైద్యశాఖ డైరక్టర్ డాక్టర్ కె. ఎన్. రావు, పబ్లిక్ వర్క్సుశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ కె. రామస్వామి పాల్గొన్నారు.

1962 జనవరినుంచి రూయా ఆస్పత్రి ప్రారంభించేందుకు ...

విజయవాడకు కొత్త టెలిప్రింటర్ మార్గాలు

హైదరాబాదు, సెప్టెంబరు 2— విజయవాడ—సికిందరాబాదు, విజయవాడ—మద్రాసుల మధ్య వి. ఎఫ్. టి. మార్గాల సంఖ్యను రెట్టింపుచేస్తారని పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ మార్కస్ డెలిమా తెలిపారు.

శ్రీ మార్కస్ ఇట్లా వివరించారు: "ప్రస్తుతం విజయవాడ — సికిందరాబాదుల మధ్య మూడు మార్గాలు, విజయవాడ—మద్రాసులమధ్య ఆరు మార్గాలు ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతంలో వార్తాపత్రికలకూ, ఏజన్సీలకూ వివిధ ప్రభుత్వశాఖల అవసరాలకు కూడా విరివిగా టెలిప్రింటర్ వసతులను విస్తరించుకొంటున్నారు.

"సికిందరాబాదు— మద్రాసుల మధ్య ప్రస్తుతం ఉన్న 12 మార్గాలుకాక మరి ఆరు మార్గాలను ఏర్పాటు చేస్తారు. ముఖ్యమైన వార్తాపత్రికలు మూడు చిత్తూరులో ఉండటంవల్ల మద్రాసు చిత్తూరుల మధ్య మరి మూడు మార్గాలను ఏర్పాటు చేస్తారు.

తృతీయ ప్రణాళికలో అన్ని పట్టణాలకూ

...

సిబ్బందికి గృహవసతి

...

ఉద్యోగులు - ఉద్యోగాలు

...

కర్నూలు ఉద్యోగి డా: పి. యోగరాజన్‌ను హైదరాబాదు ప్రజారోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో పోషకాహార విస్తృత కార్యక్రమానికి ఆరోగ్య ఉద్యోగిగా బదిలీ చేస్తారు.

వివాహం

మద్రాసు, సెప్టెంబరు 2—మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్—మైసూరు ఫర్టిలైజర్సు కంపెనీల మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి. వెంకటముని కుమారుడు చి. జి. ఆర్. ఈశ్వర్‌కూ, కోయంబత్తూరు నగర వ్యాపారి శ్రీ డి. ఎ. సత్యనారాయణ కుమార్తె చి. సౌ. జలజకూ ఇటీవల వివాహం జరిగింది. ఎతిరాజ కళ్యాణ నిలయంలో సత్కారం జరిగింది. పెద్ద లనేకులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. కుమారి పి. లీలా బృందంవారు పాట కచ్చేరీ చేశారు.

ఒంగోలు సమితికి ప్రభుత్వ ఆదేశం

...

నెల్లూరు ప్రెస్ కార్మికుల సంఘం

...

కుప్పంలో సహకార భూమి తనఖాబ్యాంకు

...

టెండరు నోటీసు

టెండరు నోటీసు

జాండ్రపేట పంచాయతీ కార్యాలయము

జాండ్రపేట యేరియాలో యీ క్రింది వివరించిన పనులు పూర్తిచేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకము చేసినవారిచే ది. 11—9—61 వ సాయంత్రం గం. 3—30 ల వరకు తీసికొనబడి ఆదేరోజు సాయంత్రం గం. 4—00 లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. నిర్ణీత కాలములో వచ్చిన టెండర్లు మాత్రమే అంగీకరింపబడును. తరావతువేని టెండర్లు నిరాకరించబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ఎస్టిమేటు.	డిపాజిట్టు.
1.	దోభీఖానాలు కట్టుటకు	రు. 1450 —	రు. 72—50
2.	జి. బి. సి. రోడ్డుమండి చాకలివారి యిండ్ల డొంక వరకు మట్టిరోడ్డు వేయుట	రు. 1500 —	రు. 75—00
3.	పాత చీరాలలో మర్రి అద్దంకిరెడ్డి గారి యింటినుండి పుట్టా సిరారెడ్డిగారి యింటివరకు మట్టిరోడ్డు వేయుట	రు. 2000 —	రు. 100—00

(సం) షేక్ జాన్ అహమ్మద్.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్-సమాజాభివృద్ధి కార్యక్రమం-ప్రోగ్రెస్ అసిస్టెంట్ల నియామకం - దరఖాస్తులు - కోరబడుతున్నాయి.

82 తాత్కాలిక ప్రోగ్రెస్ అసిస్టెంట్ల ఉద్యోగాలకై, యీ క్రింద వివరించిన ప్రకారం ఆయా ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల(పురుషులు) నుంచి 1961 సెప్టెంబరు 30వ తేదీవరకు చేరునట్లు దరఖాస్తులు కోరబడు తున్నాయి.

ప్రాంతం పేరు	వివిధ జాతుల అభ్యర్థుల కొరకు కేటాయించిన ఖాళీల సంఖ్య: బహిరంగ పోటీ	వెనుకబడిన తరగతులు	నిమ్నజాతులు, నిమ్నతెగలు	మొత్తం
శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాలతో కూడిన కోస్తా ప్రాంతం.	7	6	2	15
నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలతో కూడిన కేంద్ర ప్రాంతం.	11	11	4	26
హైదరాబాదు, మెదక్, మహబూబునగరం, నల్గొండ, నిజామాబాదు, ఖమ్మం, వరంగల్, కరీంనగరం, అదిలాబాదు జిల్లాలతో కూడిన తెలంగాణా ప్రాంతం.	13	[illegible]	7	41

తెలంగాణా జిల్లాలలో కనీసం 15 సంవత్సరాలపాటు నివసించిన అభ్యర్థులు మాత్రమే ఆంధ్రప్రదేశ్ తెలంగాణా జిల్లా బ్లాకులలో ప్రోగ్రెస్‌అసిస్టెంట్ల ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టవలెను.

ఎన్నిక అయిన అభ్యర్థులు, హైదరాబాదులోని ఆర్థిక, గణాంకములశాఖ డైరెక్టర్ కార్యాలయంలో 10 వారాలపాటు శిక్షణపొందవలసివుంటుంది. ఈ ఉద్యోగాలు ప్రస్తుతానికి తాత్కాలికం.

విద్యార్హతలు:

దరఖాస్తుదారు దిగువ పేర్కొన్న మెయిన్ సబ్జెక్టులలో దేనిలోనైనా ఏదైనా గుర్తింపబడిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పొంది వుండవలెను.

(అ) ఎకనమిక్స్, (ఆ) కామర్స్, (ఇ) స్టాటిస్టిక్స్, (ఈ) మాథమాటిక్స్.

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ నుంచి కంప్యూటర్సు సర్టిఫికెటు (పార్టు—1), (ఎ. బి. ఒ.) పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

వయస్సు:

అభ్యర్థి వయస్సు 1961 జూలై 1వ తేదీనాటికి 20 సంవత్సరాలు దాటి 30 సంవత్సరాలు దాటకుండా వుండాలి. నిమ్నజాతి, నిమ్న తెగ, ఏజెన్సీ తెగ, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల విషయంలో గరిష్ఠవయః పరిమితి నిబంధన పాటించబడదు.

జీతం:

నెలకు రూ. 90—4—110—5—150. మామూలు భత్యాలు అదనం.

సక్రమ పద్ధతిలో దరఖాస్తులు ఇచ్చిన అభ్యర్థులు, ఎన్నికసంఘం ముందు ఇంటర్వ్యూకు హాజరగుటకు పిలువ బడతారు. ఇంటర్వ్యూ ఏ స్థలంలో లేదా ఏయే స్థలాలలో జరిగేది తరువాత ప్రకటించ బడుతుంది. అభ్యర్థులు ఇంటర్వ్యూకు స్వంత ఖర్చుతోనే హాజరు కావల్సి వుంటుంది.

దరఖాస్తులను, దిగువ పేర్కొన్న నమూనాలో పూర్తి వివరాలను పేర్కొంటూ రెండు ప్రతులుగా వ్రాసి దాఖలు చేయవలెను. అవి అభ్యర్థుల స్వంత దస్తూరితో వుండాలి.

నమూనా

1. పూర్తి పేరు (విడి అక్షరాలలో)
2. తండ్రిపేరు (విడిఅక్షరాలలో)
3. ప్రస్తుత చిరునామా, (విడి అక్షరాలలో)
4. శాశ్వత చిరునామా
5. జన్మస్థానం, జన్మించిన తేదీ
6. 15వ ఏట నుంచి ఎక్కడ ఏ పాఠశాలలో, కళాశాలలో ఏ సంస్థలలో చదివినదీ తెలుపుతూ విద్యార్హతలకు సంబంధించిన వివరాలు

పాఠశాల లేదా కళాశాల పేరు, పూర్తి చిరునామా	ప్రవేశం పొందిన తేదీ	విడిచిపెట్టిన తేదీ	ఉత్తీర్ణతపొందిన పరీక్షలు: శ్రేణి లేక తరగతి
1	2	3	4

7. గత అయిదు సంవత్సరాలలో అభ్యర్థి ఏడాదికంటె ఎక్కువకాలం నివసించిన ప్రదేశాల చిరునామాలు.

తేదీ నుంచి	తేదీ వరకు	గ్రామం, పోలీసు స్టేషన్, జిల్లా లేదా ఇంటి నెంబరూ, లేన్, పేట, రోడ్డు వగైరా వివరాలతో నివాస స్థలం పూర్తి చిరునామా.
1	2	3

8. లోగడ ఏ వైనా ఉద్యోగాలు చేసినట్లయితే అందుకు సంబంధించిన వివరాలు:

ఉద్యోగ హోదా లేక పని వివరణ	తేదీనుంచి	తేదీవరకు	కార్యాలయం, ఫర్ము లేక సంస్థ పూర్తి చిరునామా
1	2	3	4

9. నిమ్నజాతి, నిమ్న తెగ, వెనుకబడిన తరగతులలో అభ్యర్థి దేనికి చెందుతాడు. డిగ్రీ, మస్ట్రిక్ సర్టిఫికెట్సు, వయస్సును ధృవపరచు సర్టిఫికెట్ల ధృవీకృత ప్రతులను దరఖాస్తుతో జతపరచ వలెను.

ఫీజు క్రింద రూ. 10లను, ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో గాని లేదా స్టేట్‌బ్యాంకులో గాని XLVI—మిసలేనియస్—ఎం. మిసలేనియస్" అనే పద్దుకు జమకట్టి చలాను తీసికొని దానిని దరఖాస్తుతో జోడించవలెను.

నిమ్నజాతి, నిమ్నతెగ, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతిఅభ్యర్థి, అతడు నిమ్నజాతి లేక నిమ్న తెగ లేక వెనుకబడిన తరగతికి చెందినట్లు తహశీల్దారు లేదా ఇండిపెండెంటుచార్జిలోనున్న డిప్యూటీ తహశీల్దార్ హోదాకు తక్కువగాని రెవెన్యూ అధికారివద్దనుంచి సర్టిఫికెటు పొంది దానిని దరఖాస్తుతో జోడించవలెను. (సర్టిఫికెటును జారీ చేయు అధికారి పూర్తి హోదా పేర్కొన్నబడి, దానిపై అతని కార్యాలయం ముద్ర వేయబడవలెను.) ఈ వర్గాలకు చెందిన అభ్యర్థులు ఎట్టి ఫీజు చెల్లింప నవసరం లేదు.

దరఖాస్తులను "ప్రభుత్వ" అండర్ సెక్రటరీ, ప్రణాళికా, స్థానిక పరిపాలనాశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—దక్కన్" అనే చిరునామాకు పంపాలి. అభ్యర్థి కవరుపైన తాము దరఖాస్తు చేస్తున్న ఉద్యోగం పేరును పేర్కొన వలెను.

పైన తెలిపిన షరతుల ననుసరించి లేని దరఖాస్తులు త్రోసిపుచ్చ బడతాయి.

సి. నరసింహం.

గరీబ్.... అయినదొక్కటి - అనుకున్నదొక్కటి



డాక్టరుగారు ఉన్నారా? — దయచేయండి — కూర్చోండి! — వైద్య సహాయంకోసం రాలేదు — కిరాయికోసం వచ్చానని చెప్పండి —

మీ అందానికి మంచిదారి

జనతా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

భారత సేనా నాయకుడు జనరల్ థాపర్ గతవారం గాజాకువెళ్ళి అక్కడ సమితి సేనలోని భారతీయ దళాన్ని కలుసుకున్నప్పుడు–జనరల్‌థాపర్, సమితి సేనాని కల్నల్ సి. హెచ్. కుక్. మధ్యన నిలబడినవారు భారతీయ దళ నాయకుడు మేజర్ జనరల్ పి. యస్. గ్యానీ

ప్రభుత్వ రవాణా సిబ్బంది కనీస వేతన నిర్ణయం

5 వర్గాలుగా కార్మికుల విభజన: ఇక సలహామండలి పరిశీలన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 4—

ప్రభుత్వ రవాణాశాఖలో పనిచేస్తున్న కార్మికుల కందరికీ కొత్తగా కనీస వేతనాలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు చేసింది. ఈ వేతనాల పట్టికను పరిశీలనకై రాష్ట్ర కనీస వేతనాల సలహామండలికి పంపారు. పై నిర్ణయాలు రాష్ట్రాని కంతటికీ వర్తించేలాగు త్వరలోనే శాసనం చేస్తారు.

రవాణా సిబ్బందికి సంబంధించినంతవరకూ డ్రైవర్లను 3 వర్గాలుగా విభజించారు. కొన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలమధ్య బస్సులు, లారీలు, టాక్సీలు నడిపే డ్రైవర్లందరినీ మొదటి వర్గంగా నిర్ణయించారు. వీరికి మాసవారీ రూ. 78 కనీస వేతనంగా నిర్ణయించడం జరిగింది.

నగరాలలోనూ, పట్టణాలలోనూ 5 మైళ్ళ దూరంలోపల బస్సులు, లారీలు నడిపే డ్రైవర్లు రెండవ వర్గానికి చెందినవారు. వీరికి రూ. 91 వేరకు కనీస వేతనం ఇస్తారు.

కనుమ మార్గాలలో అయి, ఇటు 10 పర్యాయములు తిరుగవలసిన బస్సులను, లారీలను తోలే డ్రైవర్లు 3 వ వర్గానికి చెందినవారు. వీరికి మాసవారీ కనీస వేతనం రూ. 104 గా నిర్ణయించారు.

వీరుగాక, కండక్టర్లు, ప్రచారకులు, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లకు మాసవారీ కనీసవేతనం రూ. 65. మెకానికల్సుకు రూ. 104. ఫిట్టర్సు, ఎలెక్ట్రీషియన్, టర్నరు, కమ్మరి, వెల్డర్, మౌల్డర్, పెయింటర్లు ద్వితీయ శ్రేణి సాంకేతిక సిబ్బందిగా నిర్ణయించారు. వీరికి మాసవారీ కనీసవేతనం రూ. 97.50గా నిర్ణయించారు.

కార్పెంటర్లు, పెయింటర్, డ్రిల్లర్, షేపర్, గ్రైండర్, టింకర్ తృతీయశ్రేణి సాంకేతిక సిబ్బంది. వీరికి రూ. 91 కనీస వేతనం. పై సాంకేతిక సిబ్బందికి అసిస్టెంట్లుగా పనిచేసే కార్మికులకు రూ. 71.50 ఇస్తారు.

సమ్మెట కొట్టేవారు, గ్రీస్ వేసేవారు, టైర్లు వేసేవారు, క్లీనర్లు, తోటర్లకు రూ. 58.50 కనీస వేతనం ఇస్తారు.

గుమాస్తాలు, టైపిస్టులు, స్టెనోలు, అకౌంటెంటు, కంట్రోలర్లకు వేతనం రూ. 92గా నిర్ణయించారు. ఇతర కూలీలకు రూ. 52 వేతనం ఇస్తారు.

ఈ వేతనాల పట్టికను రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 31న ప్రకటించింది. అప్పటినుండి పై నిర్ణయాలు అమలులోనికి వచ్చినవి. మాసవారీ వేతనాలు పుచ్చుకోకుండా, వారపు శలవులకు అర్హతలేని తాత్కాలిక కూలీలకు సిబ్బంది వేతనాన్ని 26తో భాగించి దినసరి కూలీ నిర్ణయిస్తారు.

పత్రికా ప్రతినిధులలో వాస్తవిక దృక్పథం

మద్రాసు, సెప్టెంబరు 4—పత్రికా ప్రతినిధులు పంపే వార్తలలో వాస్తవిక దృక్పథం హెచ్చుగా అవసరమని కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ తెలియజేశారు. భారతదేశంలోని పత్రికా ప్రతినిధు లందరికీ ఒక జాతీయ సంఘం అవసరమనీ, దేశంలో హెచ్చు వార్తాసంస్థలు వుండేకన్నా ఒకే సంస్థగా విలీనం చేయటం అవసరమనీ డాక్టర్ సుబ్బరాయన్ అన్నారు.

మద్రాసులోని పత్రికా ప్రతినిధుల సంఘ సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. విమాన ప్రయాణాలలో పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకసదుపాయం ఏర్పాటు చేయటం జరుగుతున్నదనీ, విదేశా లన్నింటికన్నా భారతదేశంలో విమాన చార్జీలు చాలా తక్కువగా వున్నవని మంత్రి అన్నారు.

పై సంఘంవారు ప్రచురిస్తున్న వార్షిక సంచిక 'న్యూస్ మెన్'ను మంత్రి ఆవిష్కరించారు. శ్రీ ఆర్. వి. శాలి వార్షిక నివేదిక సమర్పించారు.

అస్సాం గిరిజన నాయకులతో శ్రీ సంజీవరెడ్డి చర్చలు

షిల్లాంగ్, సెప్టెంబర్ 3—అస్సాం రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు సంబంధించిన కాంగ్రెసు నాయకులతో భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికల కార్యక్రమాలను గురించి సెప్టెంబరు ఆఖరు వారంలో చర్చలు జరుపుతారని తెలుస్తూవుంది. వీరు సెప్టెంబరు 23 నుండి 25 వరకూ షిల్లాంగ్‌లో వుంటారు. అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. శర్మ, ముఖ్యమంత్రి శ్రీ చాలిహాతో కూడా సంప్రతించనున్నారని తెలుస్తూవుంది.

పశ్చిమ బెర్లిన్‌లో పాశ్చాత్యుల చర్యలు

చతుర్దేశాల ప్రతిపత్తికి భంగకరమని రష్యా లేఖ

మాస్కో, సెప్టెంబర్ 4 :—

సోవియట్ యూనియన్ నేడు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు పంపిన లేఖలలో పాశ్చాత్యదేశాలు పెక్కు సంవత్సరాలుగా జరుపుతున్న చర్యల మూలంగా బెర్లిన్‌కు గల నాల్గు రాజ్యాల ప్రతిపత్తి ధ్వంసమైందని ఆరోపించింది.

అమెరికాకు పంపిన లేఖలో పాశ్చాత్యదేశాలు పశ్చిమ బెర్లిన్‌ను తూర్పు జర్మనీపైన, తక్కిన కమ్యూనిస్టు రాజ్యాలపైన దౌర్జన్య చర్యలు, గూఢచారి చర్యలు, తదితర సంఘ విద్రోహ చర్యలు జరుపడానికి స్థావరంగా మార్చివేశాయని రష్యా ఆరోపించింది.

ఈ లేఖను రష్యా నిన్న అమెరికాకు అందజేసింది. ఇలాటి లేఖలనే మాస్కోలోని బ్రిటన్, ఫ్రాన్స్ రాయబారి కార్యాలయాలకు అందజేసింది.

పాశ్చాత్య రాజ్యాలు వారం క్రితం సోవియట్ యూనియన్‌ను బెర్లిన్ విమాన మార్గాల హక్కులకు అవరోధం కలిగిస్తే దురాక్రమణే కాగలదని హెచ్చరిస్తూ పంపిన లేఖలకు ఇది జవాబు.

ఈ జవాబు వివరా లివి:—

"బెర్లిన్ ఆకాశమార్గంలో అడ్డులేకుండా వాణిజ్య విమానాల రవాణాకు గాని, జర్మనీవారిని బెర్లిన్‌కు చేరవేయడం విషయమై గాని, పశ్చిమ జర్మనీ రెవాంచిస్టుల, సైనిక తత్వవాదుల విషయం అలా ఉండగా, ఆక్రమణ చేసుకున్న రాజ్యాల కొలువులో లేనివారిని చేరవేయడం విషయమై గాని నాలుగు రాజ్యాల నియంత్రణ సంఘం నిర్ణయాలు చేయలేదు. అలాటి నిర్ణయాలు ప్రస్తుతం అమలులో లేవు.

"బ్రిటన్ ఫ్రాన్సులతో పాటు పశ్చిమ జర్మనీ ఆక్రమణాధికారాలు చెలాయిస్తున్న అమెరికా బెర్లిన్ నగరంలో ఫెడరల్ జర్మనీ రిపబ్లిక్ చట్టవిరుద్ధమైన చర్యలను రెచ్చగొట్టే పనులను ఆపించివేయాలి.

"పశ్చిమ బెర్లిన్ ఫెడరల్ జర్మనీ రిపబ్లిక్‌లో భాగంకాదని పాశ్చాత్య దేశాలు పలుసార్లు అంగీకరించాయి. ఇప్పటికీ కూడా ఈ విషయం నిరాకరించడం లేదనడం అమెరికా లేఖవల్ల స్పష్టం. కనుక పశ్చిమ బెర్లిన్‌ను పశ్చిమ జర్మనీ అధికారులు పరిపాలించడానికి అవకాశం లేదు; అలాటి అధికారాలకు స్థానంగా వుండడానికి కూడా అవకాశం లేదు. అయినప్పుడు పాశ్చాత్య రాజ్యాల అధికార ప్రతిపత్తికీ, పశ్చిమ బెర్లిన్‌లో పశ్చిమ జర్మనీ ప్రభుత్వ శాఖలు స్థాపించడం, ఆక్రమణ చేసిన రాజ్యాల భద్రతృప్తయిన పశ్చిమ జర్మనీ పార్లమెంటు సమావేశాలు జరుపడం, దాని సంఘాలు సమావేశాలు జరుపడం, పశ్చిమ జర్మనీ చట్టాలు పశ్చిమ బెర్లిన్‌కు వర్తింపజేయడం మొదలైనవాటికీ ఎలా పొత్తు కుదురుతుంది? ఇవన్నీ సమర్థనీయమైనవి కావనడం స్పష్టం.

"పశ్చిమ బెర్లిన్‌కు వెలుపలి ప్రపంచానికీ ముఖ్యంగా ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్‌కు గల సంబంధాలను అడ్డుపెట్టాలని సోవియట్ ప్రభుత్వం ఉద్దేశమేమీ కాదు.

"జర్మనీతో శాంతి ఒడంబడిక జరుపుకొన్న తర్వాత పశ్చిమ బెర్లిన్ స్వతంత్ర నగరం ఏ ఖండంలోని ఏ దేశంతోనైనా దౌత్య ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు పెట్టుకొనే అధికారం, అవకాశం కలిగి వుంటుంది. ఈ అధికారం పాశ్చాత్య రాజ్యాల ఆక్రమణవల్ల కాక, ఆయా ప్రాంతాల ద్వారా రహదార్లుగల రాజ్యాలతో తాను ఒడంబడికలు చేసుకోడం ద్వారా లభిస్తుంది.

"కనుక, పశ్చిమ జర్మనీ రిపబ్లిక్ పశ్చిమ బెర్లిన్‌లో కొనసాగించే రెచ్చగొట్టే చర్యల పరిణామాల పూర్తి బాధ్యత పాశ్చాత్య దేశాలదే."

సోవియట్ లేఖ పూర్తి పాఠం బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి నేడు అందింది.

నెహ్రూ ప్రసంగానికి బాన్ నిరసన

బాన్, సెప్టెంబర్ 3—పశ్చిమ జర్మనీ రాజధాని బాన్ నగరంలోని భారత రాయబారి కార్యాలయం గోడకు, "నెహ్రూకు జర్మనీ డబ్బు కావాలి", జర్మనీ సమైక్యం అవసరం లేదు" అని వ్రాసిన పెయింటుతో వ్రాశారు.

రెండు జర్మనీలనే వాస్తవ విషయాన్ని మనం గుర్తించాలని ప్రధాని నెహ్రూ నిన్న బెల్‌గ్రేడ్ మహాసభలో ప్రసంగించినందుకు ఈ నిరసన తెలిపారు. ఈ పెయింటు వ్రాత నేడు మధ్యాహ్నం దాకా అట్లే ఉంది. భారత రాయబారి కార్యాలయానికి పోలీసు కాపలా ఏమీలేదు.

తూర్పు జర్మనీపై దౌర్జన్యం బ్రాండ్ వ్యాఖ్య

బెర్లిన్, సెప్టెంబర్ 3—పశ్చిమ బెర్లిన్ మేయరు హెర్‌విల్లీ బ్రాండ్ నేడు తన నామూలు పక్షం రోజుల రేడియో ప్రసంగంలో తూర్పు జర్మనీలో దౌర్జన్య రాజ్యం నెలకొన్నదని, ఇష్టం లేనివారిని దేశం నుంచి బహిష్కరించడం, బలవంతంగా కార్మిక శిబిరాలు నెలకొల్పడానికి పథకాలు సిద్ధపరుస్తున్నారని విమర్శించారు.

"తూర్పు నుంచి పడమరకు వలసలు ఆపివేసిన తర్వాత దౌర్జన్యం విజృంభించింది. ఇష్టం లేని వారిని దేశం నుంచి బహిష్కరించడం ప్రారంభమైంది. ఇంకా తీవ్రంగా జరుగవచ్చు. కనీసం త్వరలో బలవంతపు కార్మిక శిబిరాలు నెలకొన వచ్చు. తూర్పు జర్మనీ జీవన స్థాయిని, ఇతర కమ్యూనిస్టు దేశాల జీవన స్థాయితో సమానంగా చేయడానికి 'నాటిన్ దౌర్జన్య పద్ధతులు' అనులు పరపడానికి సిద్ధంగా ఉన్నారు" అని హెర్‌బ్రాండ్ అన్నారు.

ఇటలీ ప్రధానికి కృశ్చేవ్ సందేశం

రోమ్, సెప్టెంబర్ 3—అంతర్జాతీయ సమస్యలపై ప్రాచ్య పాశ్చాత్య దేశాలపై చర్చలు పాశ్చాత్య దేశాలు ఎక్కడ ఎప్పుడు ఏర్పాటు జరుపుతామన్నా ఎలాటి దురభిప్రాయములేకుండా పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నటని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న ఇటలీ ప్రధాని శ్రీ ఫన్‌ఫానికి పంపిన సందేశంలో తెలియజేశారని నిన్న రాత్రి యిక్కడ విశ్వసనీయ వర్గాల వారు తెలిపారు.

శ్రీ ఫన్ ఫాన్ తనకు నిన్న ఉదయం ఒండిన సమావేశం వివరాలను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలకు అందజేశారని ఈ వర్గాలు తెలిపాయి.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

సూపర్ ఫాస్ఫేటు

అధిక పంటను
అధిక తరము
అధిక ఆదాయము
అమోఘమైన తృప్తిని యిచ్చునది

సూపర్‌ఫాస్ఫేటు
ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా P.B. No. 12, మద్రాసు–1.

సంతోష వార్త

ఈ రోజున మా పో–శుము, కాన్వెంటు వీధి, విజయవాడ–1 లో ... S.H.P. ...

వివరములకు:
ది యూనివర్సల్ ఇంజనీరింగ్ కంపెనీ
కాన్వెంటు వీధి, విజయవాడ-1.

Press Adds.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!

L. 26 X32 TL
హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఖడ్గమృగముల చర్మము దిట్టమైనవి

వారి టార్పాలిన్సు కిల్‌బర్న్ దిట్టమైనవి

Kilburn Tarpaulin
స్టారీ & కం. లిమిటెడ్

అమూల్ పాల ఆహారములో ఏడు విటమినులు ఉన్నవి

మీ బిడ్డకొక ప్రత్యేకత వుంది...అలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం

టైరులు
900 × 16
Phone: 41592. GRAM: 'SENIORTYRE'
SENIOR
TYRE SERVICE
99/101—న్యూ చించ్ బందర్ రోడ్డు, బొంబాయి–9.

N.V.K.R's

Regd. No. A-3

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	రు. పై.	రు. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 244 ★ విజయవాడ 5-9-1961 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

'ఫోర్ డైమెన్షన్స్' చలన చిత్రం

[illegible]

సింగరేణి గనులను కేంద్రానికి అప్పగించడానికి రాష్ట్రం సంసిద్ధత

ఈ విషయాన్ని కేంద్రానికి తెలియజేసినట్లు విలేఖరుల గోష్ఠిలో శ్రీ సంజీవయ్య ప్రకటన

ఉద్యోగుల నియామకంలో రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక 'రక్షణలు' కోరగలమని వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 4:—

రాష్ట్రప్రభుత్వ యాజమాన్యంలోగల సింగరేణి బొగ్గుగనుల కంపెనీని కేంద్రానికి స్వాధీనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతన సంసిద్ధత తెలియజేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

కంపెనీ వాటాలలో అధికభాగం తనకు స్వాధీనం చేసేటట్లయితే, ఈ గనులలో బొగ్గు ఉత్పత్తిని తృతీయ ప్రణాళిక అంతం నాటికి 30 లక్షల టన్నులనుంచి 60 లక్షల టన్నులకు పెంచడానికి వీలుగా సుమారు 20 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టగలనని కేంద్రం వాగ్దానం చేసిందని కూడా ఆయన తెలియజేశారు.

ఈ గనులలో ముందు ముందు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో రాష్ట్రానికి కొన్ని "రక్షణలు కల్పించాలని కేంద్రాన్ని కోరడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

దక్షిణ భారతదేశం అంతటిలోకి ఈ సింగరేణి బొగ్గుగనులు పెద్దవి. వీటిలో ఏడాదికి 23 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. ప్రస్తుతం ఈ గనులలో నూటికి 59 వాటాలు రాష్ట్ర ప్రభుత్వానికి, 40 వాటాలు కేంద్ర ప్రభుత్వానికి, మిగిలిన 1 శాతం వాటాలు ప్రైవేట్ వ్యక్తులకు వున్నాయి.

ఈ గనులలో ఉత్పత్తిని 46.50 లక్షల టన్నులకు పెంచాలంటే వెంటనే 12 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టవలసివుంటుంది. ఈ మొత్తాన్ని వెంటనే ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా వుంది

ఇప్పటి గనులలో బొగ్గు నిల్వలు కొద్ది కాలానికే అయిపోతాయి గనుక, వాటిలోనే ఇంకా లోతుగా త్రవ్వకం సాగించడానికి మరొక 8 కోట్ల రూపాయలు అవసరమవుతుంది. ఇలా లోతుగా త్రవ్వకం సాగించడంవల్ల అదనంగా 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. లోతుగా త్రవ్వకం సాగించే విషయాన్ని అఖిల భారత విధానంగా నిర్ణయించాలని కేంద్రం సూచించినట్లు తెలుస్తున్నది. నిర్ణయం ఇందుకు అనుకూలంగా జరిగితే ఈ గనులకు 8 కోట్ల రూపాయలు అవసరమవుతుంది.

సింగరేణి గనులవద్ద భారీ విద్యుత్ కేంద్రం

రాష్ట్రంలో అత్యధిక భాగానికి సరఫరా చేయడానికి సరిపడినంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికిగానూ, సింగరేణి గనులవద్ద సుమారు 10 లక్షల కిలోవాట్ల ఉత్పాదకశక్తిగల బ్రహ్మాండమైన విద్యుత్ కేంద్రాన్ని స్థాపించవలసిందని ప్రపంచ బ్యాంకు నిపుణులు సూచించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

120 మెగావాట్ల ఉత్పాదకశక్తితో కొత్తగూడెంవద్ద స్థాపించదలచుకొన్న థర్మల్ విద్యుత్ కేంద్రానికిగానూ 7 కోట్ల రూపాయలు సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరిందనీ, ఈ విషయంలో ప్రపంచ బ్యాంకు అధికారుల నుంచి ప్రభుత్వానికి సమాధానమేమీ రాలేదనీ, ఏమయినా ఈ మొత్తం లభించగలదనే తాను విశ్వసిస్తున్నాననీ శ్రీ సంజీవయ్య అన్నారు.

సింగరేణి గనులనుంచి నెల్లూరు, రామగుండం థర్మల్ కేంద్రాలకు బొగ్గును చేరవేయడం ఖర్చుతోకూడినపని అనీ, అందువల్ల కొత్తగూడెంలోనే ఒక భారీ విద్యుత్ కేంద్రాన్ని స్థాపించేటట్లయితే అది ఆ ప్రాంతాల అవసరాలను తీర్చడమేకాక, రాష్ట్రంలో అత్యధిక ప్రాంతాలకి విద్యుచ్ఛక్తిని చౌకలో అందజేయగలదనీ ప్రపంచ బ్యాంకు నిపుణులు గత జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చలలో విశదం చేశారని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

రాయలసీమ క్షామనివారణకు శాశ్వత పథకాలు

రాయలసీమ జిల్లాలలో ఏటేటా సంభవించే క్షామాలను అరికట్టడానికి భారత ప్రభుత్వం

(మిగతా 2 వ పేజీలో)

ఎన్నికలలో పార్టీల అభ్యర్థుల గుర్తులు

ఎన్నికలకమిషన్ కొత్త ఉత్తర్వు నివ్వగలదట

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 4:—

ప్రభుత్వం గుర్తించిన పార్టీలు ఎన్నికలలో నిలబెట్టే అభ్యర్థుల గుర్తులకు సంబంధించి, ఎన్నికల కమిషన్ త్వరలోనే ఒక సవరించబడిన ఉత్తర్వును జారీచేయనున్నదని కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

అయితే, ఇంతకుముందు అంగీకరించిన అఖిల భారతపార్టీల ప్రతిపత్తిని మార్చే ఉద్దేశంతో ఈ క్రొత్త ఉత్తర్వును జారీచేయబోవడం లేదని కూడా ఆయన వివరించారు.

ఈ క్రొత్త ఉత్తరువువల్ల జరిగే మార్పుల్లా పార్టీలకు చిహ్నాలను మంజూరు చేయడంలో మరింత సౌలభ్యాన్ని చూపడమేనని ఆయన అన్నారు. ఈ సందర్భంలో, ఇటీవల రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో చేయబడిన సూచనలను కూడా ఎన్నికల కమిషన్ పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4:—

ఘానా ప్రధాని శ్రీ ఆకౌలా, ఉప ప్రధాని శ్రీ గిజెంగా, బెల్‌గ్రేడ్ సభకు హాజరయ్యే నిమిత్తం నేడు ఇక్కడికి విమానంలో వచ్చారు.

ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మంత్రుల ప్రకటనలు

చాలా తీవ్రమైన విషయంగా తాను భావిస్తున్నానని శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 4:—

కొందరుమంత్రులు ప్రభుత్వం నిర్ణీత విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని తాను చాలా తీవ్రమైన విషయంగా పరిగణిస్తున్నాననీ, ఈ విషయంలో అవసరమని తోచిన చర్య గైకొనడాన్ని గురించి ఆలోచించగలననీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

ఇరువురు మంత్రులు నిర్ణీత ప్రభుత్వవిధానానికి విరుద్ధంగా మాట్లాడిన సంఘటనలను పత్రికా విలేఖరులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనిరాగా, ఆయన పై విధంగా అన్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘంపై విచారణను గురించి, మెడికల్ కళాశాల సీట్ల రిజర్వేషన్ విషయాన్ని గురించి ఇరువురు మంత్రులు మాట్లాడినదానిని గురించి పత్రికా విలేఖరులు ప్రస్తావించగా ముఖ్యమంత్రి ఈవిధంగా అన్నారు.

మంత్రి చంద్రమౌళి ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 4:—

సెప్టెంబరు 4 వ తేదీగల ఆంధ్రప్రభలో మొదటి పేజీలో ప్రచురింపబడిన "రిజర్వు బ్యాంకుచే ఆంధ్ర చేనేత సంఘం తనిఖీ" అనే వార్తలో శ్రీ ప్రగడ కోటయ్య....., తెలంగాణా చేనేత సహకార సంఘాలపట్ల చేసిన ఆరోపణలు నిజమేనని తాను అభిప్రాయపడుతున్నానని సహకారశాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు అన్నట్లుగా వున్నది. పై సందర్భంలో శ్రీ చంద్రమౌళిగారు ఇలా చెప్పారు: "తెలంగాణా చేనేత సహకార సంఘాలపట్ల చేసిన ఆరోపణలు నిజమేమో నను సందేహముకకు తావొసగ వచ్చును" ఈ సవరణను పాఠకులు గమనించ గోరుతున్నాము. —ఎడిటర్

రాష్ట్రానికి కేంద్రంచే రెండున్నర లక్షల కదుళ్ల కేటాయింపు

హైదరాబాద్, సెప్టెంబరు 4 —

భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రెండున్నర లక్షల కదుళ్ళను అదనంగా కేటాయించినదని ఇవి వెంటనే సరఫరా చేయబడగలవని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు, ఇక్కడ, పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను కనీసం ఒక నూలుమిల్లును స్థాపించే ఉద్దేశంతో, ఈ కదుళ్ళను రాష్ట్రంలోని 20 జిల్లాలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వ సంకల్పించిందని ఆయన అన్నారు.

అవిభక్త బొంబాయి రాష్ట్రంలో 70 లక్షల కదుళ్ళు, మద్రాసు రాష్ట్రంలో 30 లక్షలు కదుళ్ళు వుండగా మన రాష్ట్రంలో కదుళ్ళు 2 లక్షలకు తక్కువగా వున్నాయని, నిజానికి పత్తి పంటకు ఆంధ్రప్రదేశ్ పేరెన్నికగన్నదని ఆయన అన్నారు.

7 లక్షల కదుళ్ళకు లైసెన్సులు కోరుతూ ప్రభుత్వానికి యిప్పటికి దరఖాస్తులు చేరాయనీ, రోజూ ధారాపాతంగా వస్తున్న దరఖాస్తులను బట్టి ఇవి కొన్ని వారాలలో 10 లక్షలకు మించగలవని ఆయన తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో నిర్ణీత ఉత్పత్తిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా 30 లక్షల కదుళ్ళకు వెంటనే లైసెన్సులు యివ్వ నిశ్చయించుకొన్నదని ఆయన అన్నారు.

అదనపు కదుళ్లను నెలకొల్పడంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యమివ్వడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించుకున్నట్లుగా ఆయన తెలియచేశారు.

వెనుకబడిన జిల్లాలకు మొదట ప్రాధాన్యం యిచ్చిన పిమ్మట, నూలు మిల్లులులేని జిల్లాలకు ప్రాధాన్యం యిస్తామని ఆయన అన్నారు.

పత్రికల ధరల, పుటల చట్టం

ఢిల్లీ, సెప్టెంబరు 4:—

పత్రికల ధరను బట్టి పుటలు నిర్ణయించే పద్ధతిన్ని కాల నిర్ణయం లేకుండా పొడిగించడానికి ఉద్దేశింపబడిన బిల్లును లోకసభ ఆమోదించిన రూపంలో రాజ్యసభ యివాళ అంగీకరించింది.

సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ యీ బిల్లును ప్రవేశపెడుతూ బిల్లు ఆశయాలను వివరించారు.

ఆగస్టు 31 వ తేదీన హైదరాబాద్‌లోని నర్సింగ్ కళాశాల ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు

ప్రపంచ పరిస్థితి విషమించకుండా వెంటనే తగుచర్యలు

అగ్రరాజ్యాలవారికి బెల్‌గ్రేడ్‌సభ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించే సూచన

మాస్కో, వాషింగ్టన్‌లకు ప్రతినిధివర్గాని పంపడానికికూడా యోచన

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4:—

ప్రస్తుత ప్రపంచ పరిస్థితి మరింత విషమరూపం ధరించకుండా ఉపశమింప జేయడానికి వెంటనే తగు చర్యలు గైకొనాలని కోరుతూ తటస్థరాజ్యాల శిఖరాగ్రసభ అగ్రరాజ్యాలవారికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేయవచ్చునని నిన్నరాత్రి ఇక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

నానాటికి దిగజారిపోతున్న ప్రపంచ పరిస్థితిని సభవారి దృష్టికి తెస్తూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన హెచ్చరికను పురస్కరించుకొని ఈవిజ్ఞాపన పత్రాన్ని రచించడానికి గాను శిఖరాగ్రసభ మంత్రివర్గ మండలి ఒక ప్రత్యేక ఉప సంఘాన్ని నియమించింది.

ప్రధాని నెహ్రూ నిన్నరాత్రి పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, ఉపసంఘం రూపొందించే విజ్ఞాపన పత్రం ఘాటైన ధోరణిలోనే ఉండగలదని అన్నారు.

బెల్‌గ్రేడ్ సభలో పాల్గొంటున్న దేశాల సమస్యలు ఎటువంటివైనప్పటికీ ప్రస్తుత ప్రపంచ పరిస్థితిలో ఏర్పడిన హఠాత్ పరిణామాలను ఉపేక్షించి చేయడం మట్టుకు ఎట్టి పరిస్థితులలో జరుగరాదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను సోవియట్ యూనియన్ తిరిగి ప్రారంభించడాన్ని గూర్చి ప్రస్తావిస్తూ రష్యా గైకొన్న యీ నిర్ణయం ఆ దేశం యెడల తన వైఖరిలో ఎట్టిమార్పు తీసుకురాబోదని శ్రీ నెహ్రూ అన్నారు.

దీనికి ముందు శ్రీ నెహ్రూ పశ్చిమ బెర్లిన్ మేయర్ శ్రీ విల్లీబ్రాంట్ సంసన ప్రత్యేక దూతతో సంభాషణలుజరిపారు. శ్రీ నెహ్రూను కలుసుకొనడానికై పశ్చిమ బెర్లిన్‌నుండి ఆయన ప్రత్యేకం వచ్చారు.

ఇది ఇలా ఉండగా ప్రస్తుత ప్రపంచ ప్రతిష్టంభనను సడలింప జేయవలసిన అవసరాన్ని ఉభయ అగ్రరాజ్య కూటాల నాయకులకు నచ్చచెప్పడానికి గాను మాస్కో, వాషింగ్టన్లకు తటస్థ రాజ్యాల నాయకులతో ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి కూడా యోచనలు జరుగుతున్నాయి. బెల్‌గ్రేడ్ సభలో పాల్గొంటున్న ఆరు తటస్థ దేశాల అగ్రనాయకులు (శ్రీ నెహ్రూతో సహా) నిన్నటిదినం ఇక్కడ ఒక ప్రత్యేక సమావేశంలో ఈ ప్రతిపాదనపై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గ కమిటీ సమావేశంలో కూడా ఈ ప్రతిపాదనపై తర్వాత చర్చలు జరిగినవి.

[illegible]

బెల్‌గ్రేడ్‌సభ పొడిగింపబడే సూచన

[illegible]

మిగతా 2 వ పేజీలో

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

నేడు ఆయన మరింత బలహీనస్థితిలో ఉన్నట్లు డాక్టర్ల ప్రకటన

అమృత్‌సర్, సెప్టెంబరు 4:—

మాస్టర్ తారాసింగ్ నేడు మరింత బలహీనంగా ఉన్నట్లు, ఆయన పరిస్థితి మరింత ఆందోళన కలగజేస్తున్నట్లు నేటి ఉదయం వెలువడిన డాక్టర్ల ప్రకటన తెలుపుతున్నది.

మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష ప్రారంభించి ఇది 21 వ రోజు. నిన్నరాత్రి ఆయన రెండుగంటలసేపు మాత్రమే నిద్రించారు.

ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణ బిల్లుకు లోకసభ ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబర్ 4:—

సెలక్టు కమిటీ సిఫారసుచేసిన రూపంలో ప్రజా ప్రాతినిధ్యచట్టం సవరణబిల్లును ఇవాళ లోకసభ ఆమోదించింది.

ఒక వర్గానికిగాని, లేక ఒక మతానికిగాని, ఉన్న ప్రత్యేక కష్టాలను గూర్చి చెప్పుకునే సందర్భంలో యీ బిల్లును ప్రభుత్వం దుర్వినియోగం చేయదని, ఇంతకు ముందు న్యాయశాఖ మంత్రి సభలో మాట్లాడుతూ హామీ యిచ్చారు. ఒక భాషకు, ఒక మతానికి ఉన్న గొప్పతనాన్ని ఇతరులకు కష్టం కలుగకుండా ఉండే రీతిలో ఒకడు చర్చించవచ్చు నన్నారు. అయితే కుల, మత, జాతి, భాషా విషయిక సంగతులను ప్రస్తావించి తమకేఓటు యివ్వవలసిందిగా ఓటర్లకు అభ్యర్థులు విజ్ఞాపన చేయడం మంచిది కాదని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఇండియన్ పీనల్ కోడ్ సవరణ బిల్లు సరిగానే యీబిల్లు కూడా దేశ సమైక్యతను పెంపొందించడానికి [illegible]

కొలంబియావద్ద పెద్ద నౌకా ప్రమాదం

100 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:—

కొలంబియాలో బునవెంటురా వద్ద కోస్తాలో ఒక వాణిజ్య నౌక మునిగి 100 మంది వ్యక్తులు సముద్రంలో మునిగిపోయి ఉంటారని ఊహించబడుతున్నది. గత రాత్రి 60 మంది మృతదేహాలు దొరికినవి.

ఈ నౌకపేరు "వనసిడోర్". ఈ నౌకలో 200 లేక 300 మంది ప్రయాణీకు లున్నారు.

ఫ్రెంచివస్తుప్రదర్శనకు క్రుశ్చేవ్ హాజరు

ఫ్రాన్సు, డిగాల్‌ల స్నేహాన్ని కాంక్షిస్తున్నానని ప్రకటన

[illegible]

పంజాబీసుబా సమస్య:

మధ్యవర్తి తీర్పునకు ప్రభుత్వ వైముఖ్యం

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో శ్రీ మొరార్జీ సూచించినట్లు వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:—

పంజాబీ సుబా సమస్యపై ఎట్టి మధ్యవర్తి తీర్పునకు ప్రభుత్వం అంగీకరించడమనే ప్రశ్న లేనే లేదని నేడిచ్చట కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఖండితంగా ప్రకటించినట్లు తెలియవస్తున్నది.

[illegible]

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి

నేడు మరింత ఆందోళనకరంగా ఉన్నట్లు డాక్టర్ల ప్రకటన

[illegible]

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ప్రారంభోత్సవం

[illegible]

బంజరు భూముల పంపిణీ కార్యక్రమం

డిసెంబర్ నెలాఖరుకు పూర్తికాగలదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 4:—

భూమిలేని రైతులకు బంజరు భూములను పంపిణీచేసే కార్యక్రమాన్ని డిసెంబర్ నెలాఖరుకు ప్రభుత్వం పూర్తిచేయగలదని, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

రాష్ట్రంలోని 15 లక్షల ఎకరాల బంజరు భూమిలోను, ఆరులక్షల ఎకరాలను పంపిణీ చేయడం ఇదివరకే పూర్తి అయినదని ఆయన అన్నారు. ఎట్టిపరిస్థితులలోనైనా బంజరు భూముల పంపిణీ కార్యక్రమాన్ని డిసెంబర్ నెలాఖరుకు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకలెక్టర్లను స్పష్టంగా ఆదేశించిందని కూడా ఆయన చెప్పారు

ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రిందికివచ్చే, అటవీ భూముల కేటాయింపును గురించి కొందరు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపారని కూడా ఆయన అన్నారు.

కృష్ణాబ్యారేజి క్రిందఉన్న భూములను వేలం వేయడానికి ప్రభుత్వం గైకొన్న నిర్ణయం అనేక తీవ్రవిమర్శలకు గురిఅయిందనీ, ఇక్కడ ఇతరుల స్వాధీనం చేసుకున్న భూమినిగూర్చి క్రొత్తగా వివరాలు సేకరించడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదనీ ఆయన అన్నారు. కృష్ణా బ్యారేజిక్రింద ఉన్న భూమిని వేలంలో అమ్మడం జరిగితే, దానివల్ల వచ్చేడబ్బుతో హరిజనులకు, గిరిజనులకు ఉపయోగించే పనులేవైనా చేయవచ్చునని ముఖ్యమంత్రి వివరించారు.

బంజరుభూముల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేసే విషయంలో తాను వ్యక్తిగతంగా శ్రద్ధవహిస్తున్నాననీ ఏది ఏమైనా డిసెంబర్ ఆఖరుకు ఈ కార్యక్రమం పూర్తికాగలదని ఆయన అన్నారు.

జనాభాదృష్ట్యానగరాల తరగతి నిర్ణయం

వేతన సంఘం సిఫార్సుకు కేంద్రప్రభుత్వం ఆమోదం

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 4:—

కేంద్ర ప్రభుత్వోద్యోగుల అలవెన్సులను నిర్ణయించేటప్పుడు జనాభాదృష్ట్యా ఆ యా నగరాల తరగతులను నిర్ణయించాలని వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు.

మద్రాసు రాష్ట్రంలోని మదురై నగరాన్ని 'బి' తరగతి నగరంగా స్థాయి హెచ్చించుతారా అని శ్రీ తంగమణి ప్రశ్నించారు. నగరాల తరగతిని పెంచడానికి జనాభా ఒక్కటే లెక్కకు తీసుకుంటారా అని కూడా ఆయన ప్రశ్నించారు.

జనాభా లెక్కల ప్రకారం మదురై జనాభా 5 లక్షలను దాటితే దానితరగతి పెంచబడుతుందని శ్రీ మొరార్జీదేశాయ్ సమాధానం చెప్పారు.

దేశమంతటా మద్యనిషేధం

తృతీయప్రణాళికా కాలంలో

ఢిల్లీ, సెప్టెంబర్ 4:—

1964 ఏప్రిల్ ఒకటవతేదీనాటికి దేశమంతటా మద్య నిషేధం అమలుపరచాలని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ కేంద్ర మద్య నిషేధ సంఘం రెండవ సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

మద్య నిషేధం పూర్తిగా అమలు పరచడానికి ఏదో ఒక తేదీని రాష్ట్రాలు నిర్ణయించుకోవాలని తృతీయ ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలలో దేశమంతటా మద్యనిషేధం ప్రవేశపెడితే, మద్య నిషేధం ఎలా లభిస్తున్నది రెండు తృతీయ ప్రణాళికలోని ఆఖరి రెండు సంవత్సరాలలో తెలుసుకోవచ్చునని వివరించారు.

బాబూజీ....

"ఒకటవతేదీని నాకు జీతం రావడం- శ్రీకృష్ణజయంతి రావడం- వీటితో వాళ్లకి అజీర్ణం పట్టుకుందండి."

ఆంధ్రప్రదేశ్ లాకమిషన్

పని ప్రారంభించినట్టు వార్త

హైదరాబాదు, సెప్టెంబరు 4:— చట్టాలను సవరించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నియమించిన రాష్ట్ర లా కమిషన్ క్రిందటి వారం ఇక్కడ సమావేశమై, తాను నిర్వహించవలసిన కార్యక్రమాన్ని పరిశీలించింది.

కమిషన్ అధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణ రావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

కౌలుదారీ చట్టాన్ని, ఎస్టేట్, రివిన్యూ చట్టాలను అధ్యక్షుడు స్వీకరించారు. పోలీసు చట్టాలను కమిషన్ కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణస్వామి స్వీకరించారు. వారు ఈ చట్టాలపై ప్రత్యేక పరిశీలన జరుపుతారు.

లా కమిషన్‌కు ప్రభుత్వం ఒక కార్యదర్శిని, ఒక అడిషనల్ సెక్రటరీని, ఒక డిప్యూటీ కార్యదర్శిని, ఒక సహాయ కార్యదర్శిని, ఇద్దరు సూపరింటెండెంట్లను, అధ్యక్షుని పర్సనల్ అసిస్టెంటును, ఒక టైపిస్టును, ఆరుగురు స్టెనోగ్రాఫర్లను నియమించిందని న్యాయశాఖ ప్రతినిధి ఒకరు 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు.

కమిషన్ ఇంతవరకు మూడు సమావేశాలు జరిపింది. సెప్టెంబరు 30వ తేదీన తిరిగి సమావేశమవుతుంది. అడిషనల్ సెక్రటరీగా శ్రీ కె. కె. రావు నియామకమయినారు. ఆయన రేపు పదవిని స్వీకరిస్తారు.

న్యాయశాఖకు చెందిన రోజువారీ కార్యక్రమంతోపాటు, చట్టాల పునః పరిశీలన, పునర్విభజన కార్యక్రమాలనుకూడా లా కమిషన్ సాగిస్తుంది. న్యాయశాఖ, లా కమిషన్ ఒకదాని కొకటి అనుబంధంగా పనిచేస్తాయి.

థాయ్‌లాండ్ రాణి హత్య

సింగరేణి గనులు

(1వ పేజీ తరువాయి)

లంచం పడుతున్న డాక్టర్ అరెస్టు

శ్రీ ప్లవ నామ సంవత్సర
శ్రావణ బహుళ ఏకాదశి
1961 సెప్టెంబరు 4. మంగళవారం
బహుళ ఏకాదశి రా. 10—4 వరకు
పున రా. 1—45 వరకు
వర్జ్యం: ప. 12—21 నుండి 2—8 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 5, మంగళవారం

రెండు జర్మనీలు

జర్మనీ వాస్తవానికి ఒక్కదేశమే. రెండవ ప్రపంచ మహాసంగ్రామానికి పూర్వం ఒక్క దేశంగానే ఉంది. ఎప్పటికీ అది ఒక్కదేశంగా ఉండాలనే ఎల్లరూ వాంఛిస్తారు. కాని, యుద్ధానంతరం, దురదృష్టవశాత్తూ, ఇటు రష్యా, అటు పశ్చిమ రాజ్యాల ఆక్రమణ క్రిందికి అది రావడంలో, రెండు ముక్కలయింది. ఈనాటికి కూడా ఆ ముక్కలు ముక్కలుగానే ఉన్నాయి.

ఈ పరిస్థితి బాగా లేదని అనుకోనివారు లేరు. రెండు జర్మనీలూ తిరిగి ఏకమైపోవడం ...

ఒక ఒడంబడికకు రావడం అవసరం. శాంతి సౌభాగ్యాల నభిలషించే సకల ప్రపంచ ప్రజానీకం కోరుతూ వున్న కోర్కె ఇది. దీనిని గుర్తించవలసిన బాధ్యత అగ్ర రాజ్యాలకు విధాయకంగా ఉన్నది. నేడు బెల్గ్రేడులో జరుగుతున్న తటస్థరాజ్యమహాసభ ఈ కోర్కెనే ప్రతిబింబిస్తూ వున్నది.

ఉద్రేకంలో ఉన్నవారు తమ బాధ్యతను తాము సరిగా గుర్తించలేకపోవచ్చు గాబట్టి, అది వారి హృదయానికి గట్టిగా నాటుకునేటట్టు హెచ్చరికచేసి వారిని కర్తవ్య పరాయణులను చెయ్యడంకోసం బెల్గ్రేడు మహాసభ ఉద్యుక్తమౌతూవున్నది. ప్రధాని నెహ్రూ ఈ ప్రయత్నానికి ఏడుగడ. అగ్రరాజ్యాలవారు వీరి హెచ్చరికనుమాత్రం వినిపించుకునేటట్టున్నారా అనేది వేరుమాట. వినిపించుకునేటట్టు లేరని ఊరుకుంటే, తటస్థ రాజ్యాలవారొక మహా బాధ్యతను విస్మరించడమే కాక, తమ అంతస్సును తాము తగ్గించుకున్నటూ అవుతుంది. ...

72 ఏళ్లు నిండిన రాధాకృష్ణ మనీషి

—జన్మదినోత్సవ భక్త్యంజలి

భారతాత్మ స్వరూపాన్ని పాశ్చాత్య ప్రపంచానికి ఎరుకపరచిన మహనీయులలో, డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి ప్రముఖస్థానమున్నది. ప్రాచ్య, పాశ్చాత్య తత్వశాస్త్ర విజ్ఞానాన్నంతటిని ఆపోశనంపట్టిన మహామనీషి ఆయన. సరసమైన సమన్వయదృష్టి, వచోవిలాసం ఆయనసొమ్ము. నేటి అణుశక్తి యుగంలో ప్రపంచానికి ఆధ్యాత్మికసందేశంవినిపించగల అధికారి. ఉపరాష్ట్రపతి పదవి నలంకరించి, రాష్ట్రపతి పదవీ పట్టభద్రుడు కావడానికి సైతం అన్నివిధాలా తగివున్న ఈ జగద్విఖ్యాతుని జన్మదినోత్సవ సందర్భంలో నేడీ వ్యాసం చదువరులకోసం ప్రచురిస్తున్నాము. —ఎడిటర్

ఈ నాడు రాధాకృష్ణ పండితుని 73వ జన్మదినోత్సవం. ఈ శుభసమయాన యావద్భారతం ఆయనకు శుభాభినందనలు అందజేస్తున్నది.

స్వాతంత్ర్య సమరం సాగేరోజుల్లో మన నాయకులు తరచు చెబుతూ వుండేవారు— ...

... గాని "ఫిలాసఫర్లు" లేరు.

ప్రమాణరహితమైన జిజ్ఞాసను మన దార్శనికులు స్వీకరించలేదు. మన తత్వశాస్త్రం మన మతంలో అంతర్భాగమైన విషయంగానే పరిగణించబడింది. రామకృష్ణ, అరవిందాది ...

రచన: వి. వై. ఎల్. నరసింహారావు

ఇది కూడా ఒక అనుభూతి విశేషమే. పరమేశ్వర ప్రసాదితమైన ప్రజ్ఞావిశేషం వుంటేతప్ప యిది సాధ్యంకాదు.

ఆ ప్రజ్ఞాపాటవంతోనే ఆయన ఒక మహారణ్యంవలె కన్పించే భారతీయ వ్రతాలను, దర్శనాలను, భాష్యాలను, పూజావిధానాలను, ఆచార విచారాలను సాకల్యంగా సమీక్షించి వాటిలో అంత ...

... సలిగారు. శంకరుని అద్వైతం వీరికి అత్యంత ప్రీతిపాత్రమైనా, జగత్తును ఈశ్వరుని అవిష్కార విశేషంగా "ప్రోగ్రెసివ్ మానిఫెస్టేషన్ ఆఫ్ ది సుప్రీమ్" అని విపులీకరిస్తూ వీరు ఇటీవల చేసిన ప్రసంగాలు పాశ్చాత్యులకేకాక భారతీయులకుకూడా జ్ఞానాంజన శలాకలని చెప్పవచ్చు.

ఎట్టి జ్ఞానాంశాన్నైనా ఇముడ్చుకోగల విశాలమైన వీరి దీబలానికి, వీరి వాఙ్మాధుర్యం వన్నె తెచ్చింది. "గోరసంవినా కోరస పండితానాం" అన్నారు పెద్దలు. అంతేకాక, పాశ్చాత్య సాహిత్య జ్ఞానం, పాశ్చాత్య తత్వశాస్త్ర పరిచయం కూడా కలవారు కావడంచేత, నవీనులకు— ముఖ్యంగా పాశ్చాత్యులకు, పాశ్చాత్యుల అన్వయ పద్ధతిలో యూరోపియన్ ఫిలాసఫీ పరిభాషలో వ్యాఖ్యానం చేసి చెప్పడం వీరి కొక్కరికే సాధ్యమైంది.

తత్వశాస్త్రమునందు సుశిక్షితులైన పండితులు మనదేశంలో చాలామంది వున్నారు. పాశ్చాత్యులకు గ్రాహ్యమయ్యే రీతిని, ఆధునికచింతా ప్రణాళికను అనుసరించి, బహుముఖములుకల భారత సభ్యతను నిష్పక్షంగా, సమగ్రంగా ప్రదర్శించడం మాత్రం వీరి కొక్కరికే చేతనైంది.

కనకనే స్వతంత్ర భారతం ప్రపంచ పరిషత్తులకు రాధాకృష్ణ పండితుని తన జ్ఞానదూతగా పంపుతున్నది—కనకనే, ఢిల్లీకి తీర్థప్రజగా వచ్చే విదేశ నాయకులకు ఆయన నివాసం యాత్రాస్థలమైంది.

అయితే రాధాకృష్ణన్‌గారి తత్వబోధలు ఒక్క విదేశీయులకు మాత్రమే ఉపకరించేవని భావించడం చాలాపొరబాటు. మతానుష్ఠానంతో పాటు తత్వజిజ్ఞాస కూడా మానవుని అభ్యున్నతికి అవసరమే.

ఆ యా విషయాలలో అంతర్గతంగావున్న ప్రధాన సత్యాన్ని గురించి చేసే జిజ్ఞాసే ఫిలాసఫీ. ఆ సత్యాన్ని మానవుని అంతరాత్మలో ఉద్దీప్తం ...

ఆలోచనా పాళి

కారణం ఆయన కాంతామణి....

సంసారాల్లో 'బంకో'లు

సంసారం వట్టి ఉసుల వాన



ఎన్ని తిప్పలు కుప్పపోసివుంటాయో!....

—రాపూరు

అగ్ర రాజ్యాలకు బెల్గ్రేడ్ సభ విజ్ఞప్తి

[1వ పేజీ తరువాయి]

మంగళవారం నాటికి పూర్తికాని పక్షంలో సభను మరొకరోజు పొడిగించవచ్చునని సమావేశ వర్గాలవారు అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై ప్రతినిధుల చర్చ నిన్నటికి ఇంకా పూర్తి కాలేదు. నేటి ఉదయం సాయంత్రంకూడా ఆవిషయం మీదనే చర్చలు జరుగుతాయి.

వచ్చే బుధవారం నెహ్రూ మాస్కో ప్రయాణం

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తో సంభాషణలకు గాను భారత ప్రధాని శ్రీ నెహ్రూ వచ్చే బుధవారంనాడు మాస్కో వెళ్ళగలరని తెలుస్తున్నది. బెల్గ్రేడ్ సభ పరిశీలకులు ఈపర్యటనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. బెల్గ్రేడ్ సభానంతరం తటస్థ దేశాల తరఫున నెహ్రూ అధికార ప్రతినిధి వర్గానికి శ్రీ నెహ్రూ పర్యటన ఒక మార్గం కల్పించవచ్చునని వారంతా ఆశిస్తున్నారు.

బెల్గ్రేడ్ శిఖరాగ్రసభ ప్రతినిధులకు మార్షల్ టిటో విందు

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4:— తటస్థరాజ్యాల శిఖరాగ్ర సభలో పాల్గొంటున్న ప్రతినిధుల గౌరవార్థం ప్రెసిడెంట్ టిటో ఆయన సతీమణి నిన్నరాత్రి ఇక్కడ ...

శ్రీకాకుళం జిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులు

గుంటూరులో నేరాలు-శిక్షలు

... కొట్టులో దొంగతనానికి యత్నించుతూ వుండగా క్రైమ్ సబ్ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకట్రావు అరెస్టుచేసి కేసు పెట్టారు. సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు ముద్దాయికి ఒక నెల శిక్ష వేశారు.

దార్లపూడి, సెప్టెంబర్ 1:— విశాఖజిల్లా దార్లపూడి గ్రామంలో ఈ ఇటీవల మాధ్యమిక పాఠశాలా ప్రారంభోత్సవము జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజుచే జరుపబడినది.

గుంటూరు తహసిల్దారు మరణం

... హృద్రోగంవల్ల సెప్టెంబరు 2వ తేదీన మరణించారు.

ప్రణాళికా వారోత్సవం

తిరుపతి, సెప్టెంబర్ 1:— శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. ఏ. పురుషోత్తం కళాశాలలో జరిగిన ప్రణాళికా వారోత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

బెర్లిన్ పై సంప్రతింపులకు కృశ్చేవ్ సంసిద్ధత

ఇటలీప్రధానికి తాజాగావ్రాసిన లేఖలో సూచన

రోమ్, సెప్టెంబరు 4:— బెర్లిన్ సమస్యపై పాశ్చాత్య రాజ్యాలవారితో సంప్రతింపులకు తాను సంసిద్ధంగా ఉన్నానని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్. ఇటలీ ప్రధాని శ్రీ అమిన్‌టోర్‌ఫాన్ ఫానీకి తెలియజేసినట్టు ఇటాలియన్ వార్తాసంస్థ 'అన్సా' నిన్న వెల్లడించింది;

శ్రీ ఫాన్‌ఫానీకి తాజాగా వ్రాసిన ఒక లేఖలో సోవియట్ ప్రధాని తన ప్రస్తుత వైఖరిని విశదం చేసినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నదని పై వార్తా సంస్థ వివరించింది.

సంప్రతింపులు ఎక్కడ, ఎప్పుడు ప్రారంభించేదీ ఆవిషయానికి సంబంధించి పాశ్చాత్య రాజ్యాలు సూచించే ప్రతిపాదనలను పరిశీలించడానికి సోవియట్ యూనియన్ సంసిద్ధంగా ఉన్నదని కూడ శ్రీ కృశ్చేవ్ సూచించారట.

సంప్రతింపులకు శ్రీ కృశ్చేవ్ సంసిద్ధతను వెల్లడించారని చెపుతూ ఇటలీ ప్రభుత్వం నిన్నన ఒకఅధికార ప్రకటన వెలువరించింది. కృశ్చేవ్ యొక్క ఈ అభిమతాన్ని, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలకు తెలియజేసినట్టు కూడా ఇటలీ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

రేడియో

బుధవారం, సెప్టెంబర్ 6
శక 1883 భాద్రపద 15

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 7—15 [illegible]. మధ్యాహ్నం: 1—00 మహిళా సమాజం, —30 [illegible]. సాయంత్రం: 8—00 [illegible] నాటిక, —00 [illegible].

హైదరాబాద్ — బి 49.02 మీ

సాయంత్రం: 9—15 సంగీత నాటకాలు, [illegible].

విజయవాడ 857.1 మీ

సాయంత్రం: 7—30 [illegible], 7—45 లలిత సంగీతం: బి. సరోజిని, —00 నాటిక (మద్రాసునుండి రిలే), 8—30 [illegible], 8—45 [illegible] గీత సంప్రదాయాలు, సమర్పణ: ఎస్. కృష్ణ[illegible], 9—15 లలిత సంగీతం: బి. సరోజిని, —50 ఆకెళ్ళ ప్రభాకరమూర్తి.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం: 7—30 [illegible], —00 మధురగీతం. సాయంత్రం: 5—30 జయలక్ష్మి: పీఠ, 8—00 మణి కృష్ణస్వామి, 8—30 ముక్కుపాటి నాగేశ్వరరావు: [illegible], 9—45 నాదస్వరం, కె. పి. అరుణాచలం.

మద్రాస్ — బి 211.3 మీ

సాయంత్రం: 7—15 బృందగానం, —30 సంగీతమాల, 7—45 [illegible] ప్రణాళికల [illegible] మస్యలు, పెట్టుబడుల సంపాదన ప్రసంగం, [illegible]. ఎస్. శాస్త్రి, 8—00 [illegible] టిక, టాల్‌స్టాయ్ కథకు రేడియో అనుసరణ, సమర్పణ: ఉమ, పాల్గొనువారు: కె. రాధారాణి, [illegible]ధకుమారి, పి. జ్యోత్స్నకుమారి, ఎమ్. [illegible]ంగమూర్తి, కె. ఉమాశంకరరావు, బి. [illegible]తారావు, ఎస్. ఎల్. పెరుమాళ్.

ఏజంట్లు కావలెను

జ్యోతి ఆర్టు క్యాలెండర్లు, శివకాశి

1962 ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ఆకర్షణీయమైన వివిధ డిజైనులలో లభ్యమగు వరకు [illegible] కమిషను మీద వహించిన ఏజంట్లు కావలెను.

ఎగ్జిమాకు

మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

దినినే అడగండి

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు—2.

శ్రీ ఈశ్వరరావుకు సన్మానం

(మన విలేఖరి)

కాకినాడ, సెప్టెంబర్ 1:— శ్రీ కోడి రామమూర్తి ఫిజికల్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యాన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ శ్రీ కామినేని ఈశ్వరరావును సన్మానించారు. డాక్టర్ పి. నారాయణరావు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో ఫూరేగింపు జరిపారు. శ్రీ ఆర్. సీతారామయ్య నాయుడు స్వాగతం చెప్పారు. వేదపఠనం, వందేమాతరంతో సన్మానసభ ప్రారంభమైంది. శ్రీయుతులు ఎంయు భాస్కరరావు, బి. వి. ఎస్. హోతుడు, ఎమ్. వి. సోమయాజులు, ఎస్. అప్పారావు మాట్లాడారు.

శ్రీ ఈశ్వరరావును శాలువతోనూ, వివిధ సంస్థలు పూలమాలలతోనూ, సన్మాన పత్రాలతోనూ సత్కరించారు. శ్రీ ఈశ్వరరావు ఆంధ్రులకూ, ఇండియాకు పేరుప్రతిష్ఠలను తేవడానికి నిరంతరం కృషి చేస్తున్నారు.

శ్రీ రత్నాజీరావు, శ్రీ అప్పారావు వెయిట్ లిఫ్టింగ్ ప్రదర్శనలు జరిపారు. శ్రీ అప్పారావు ఇనుపకడ్డీ వంచారు. శ్రీయుతులు వీరభద్రరావు, బాబూరావు, సుబ్బారావు, రంగారావుగారలు ప్రదర్శనాలు జరిపారు. శ్రీ ఈశ్వరరావు కూడా ప్రదర్శనలు జరిపారు.

శ్రీ ఈశ్వరరావుకు వెయ్యినూటపదహార్లకు పైగా సొమ్ము సమర్పించబడింది. శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్సుపోర్ట్ కంపెనీ సేల్సు మేనేజర్ శ్రీ డి. ఎస్. ప్రకాశరావు దాదాపు నాలుగు వందల కిమ్మతు చేసే ఒక పరికరాన్ని బహూకరించారు.

ఉపాధ్యాయ వృత్తి ఉత్తమోత్తమమైనది

వరంగల్, సెప్టెంబర్ 2:— ఉత్తమ పౌరులనూ, నాయకులనూ తయారుచేయుటంలో ఉపాధ్యాయులు ప్రముఖపాత్ర వహించగలరని ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. సత్యనారాయణ వరంగల్ ట్రయినింగ్ కాలేజీ విద్యార్థుల యూనియన్‌ను మొన్న ప్రారంభిస్తూ అన్నారు. శ్రీ ఆర్. శ్రీశైలం అధ్యక్షత వహించారు.

ఒకానొకప్పుడు వైద్యవృత్తి చాలా పవిత్రమైనదని భావించవచ్చు, అయితే ఇరవై ఏళ్ల అనుభవంలో ఉపాధ్యాయవృత్తే పవిత్రమైనదని రుజువైనదని శ్రీ సత్యనారాయణ అన్నారు. ఈనాటి విద్యాప్రమాణ పరిస్థితిని మెరుగుపర్చడానికి అధ్యాపకులు ఎంతైనా కృషిచేయుట అవసరమన్నారు.

శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, జి. ముత్యాలరెడ్డి, శ్రీమతి శారదాబాయి వెంకటస్వామి మాట్లాడారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ జాడ్సన్ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

మార్టేరు విద్యార్థుల శ్రమదానం

మార్టేరు, సెప్టెంబర్ 1:— ఆచంట జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులు సుమారు మూడు వందల రూపాయల విలువగల రోడ్డును హైస్కూలు ప్రాంగణంలో నిర్మించిరి. దీనికి జిల్లా పరిషత్తు డిప్యూటీ సెక్రటరి శ్రీ పి. వెంకట్రామయ్య ప్రారంభోత్సవం చేసిరి. హైస్కూలు ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఉద్యానవనమును జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి ప్రారంభోత్సవం చేసిరి.

తణుకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి రాజమండ్రి బదిలీ అయినందున, ఏలూరు తణుకు జిల్లా విద్యా శాఖాధికారిగా నియమింపబడిన శ్రీ ఎన్. వెంకటస్వామిగారికి, జిల్లా పరిషత్ డిప్యూటీ సెక్రటరీగా నియమింపబడిన శ్రీ పి. వెంకట్రామయ్యగారికి స్వాగతము హైస్కూలు భవనంలో జరుపబడెను. హైస్కూలు ఉపాధ్యాయులు, ఇతర స్కూళ్ల ఉపాధ్యాయులు ఆచంట రేంజి స్కూళ్ల సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. రాజారావు, జూనియర్ ఇన్‌స్పెక్టర్, పలుపురు గ్రామస్థులు సమావేశమునకు హాజరైరి. స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వేమూరి శేషగిరిరావు తణుకు జిల్లా విద్యాధికారి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరిగారు చేసిన సేవను కొనియాడిరి. అనంతరం అల్పాహారవిందు జరుపబడెను.

చర్మకార భవన శంకుస్థాపన

(మన విలేఖరి)

రేపల్లె, సెప్టెంబర్ 1:— అద్దంకివారిపాలెం చర్మకార సహకార గృహపారిశ్రామిక సంఘంకు మోడల్ ట్యానరీ బిల్డింగు నిర్మాణములకు పంచాయితీ అధ్యక్షులు శ్రీ యేమినేని వెంకటేశ్వర్లుగారు శంకుస్థాపనోత్సవం జరిపినారు. సభకు శ్రీ పేటా బాలకోటయ్య అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షులు శ్రీ చింతగుంట అబ్రహాం గారు స్వాగతం చెప్పారు. శ్రీ కేసన వెంకటేశ్వర్లు, శ్రీ సి. కృష్ణమూర్తి (బ్లాక్ పరిశ్రమల ఆఫీసరు) పాల్గొన్నారు సంఘ కార్యదర్శి శ్రీ గార్లపాటి డానియల్ గారు వందన సమర్పణ గావించారు.

అంబ్రరు ఉన్నత పాఠశాల విద్యార్థి సారస్వత సమితి ప్రారంభోత్సవ సభకు శ్రీ నిమ్మగడ్డ రామకోటేశ్వరశాస్త్రి గారు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. రాఘవయ్య, గారు, శ్రీ వేములపల్లి ఉమా మహేశ్వరరావు శ్రీ వేదాల రంగాచార్యులు, శ్రీ ముమ్మనేని లక్ష్మినారాయణ, శ్రీ కె. సుందరరామయ్య ఉపన్యసించారు. కార్యదర్శి వందన సమర్పణ గావించారు.

కదం త్రొక్కిన వృషభరాజు

రాజోలు, ఆగస్టు 31:— మల్కిపురం సంతలో ఈనెల 27వ తేదీన ఒక బండికి కట్టబడివున్న యెద్దు పగ్గం తెంపుకొని వెలరేగివివ్వలవిడిగా రెచ్చిపోయి కలియ త్రొక్కిన ఫలితంగా సుమారు ఇరవైమంది గాయాలకు గురి అయ్యారు. ఇద్దరు మోరి లోకల్ ఫండ్ ఆసుపత్రికి చేర్చబడ్డారు. వీరిలో ఒకరు మరుసటి ఉదయానికే కోలుకొన్నారు. రెండోవ్యక్తి రాజోలు గవర్నమెంటు ఆసుపత్రికి తరలించబడ్డారు. ఇప్పుడు కొంత కులాసాగానే వున్నారు. (మ. వి.)

ఇటీవల విజయవాడలో జరిగిన రజకజన మహాసభలో ప్రఖ్యాత గేయకవి శ్రీ వేదుమూరి గంగాధరంగారిని సన్మానించారు

తెలుగునాడు

విజయవాడ

విజయవాడ రోటరీఆయిల్‌మిల్లర్స్ అసోసియేషన్ అనుపేరున విజయవాడలోని నువ్వుల నూనె మిల్లులవారు ఒక సంఘాన్ని రిజిస్టరు చేయించారు. అధ్యక్షులుగా కొలిపాకుల గురుస్వాములుగారిని, సెక్రటరీ, కోశాధికారిగా గాదం శెట్టి సత్యనారాయణగారిని ఇటీవల ఒక సమావేశంలో యెన్నుకొన్నారు.

• • •

విజయవాడ బిల్డింగ్‌వర్కర్సు యూనియన్ ఆర్గనైజింగ్‌కమిటీ సమావేశం ఉపాధ్యక్షులు శ్రీ దొండపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతను జరిగింది. విజయవాడ బిల్డింగ్ వర్కర్సు యూనియన్ మహాసభ సెప్టెంబరు 10వ తేదీన శ్రీ హనుమంతరాయ గ్రంథాలయంలో జరుపుటకు, నిశ్చయించారు.

• • •

[illegible]

• • •

[illegible] అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ చలపాక తలుపురు, ప్రధాన కార్యదర్శి శ్రీ మునిపల్లి వీరయ్య గార్లకూ, మాజీ అధ్యక్షులు శ్రీ పెనుమాక శ్రీరాములు గారికి పట్టణ రజక సంఘంవారు తమ కార్యాలయంలో తేనేటివిందు చేశారు. ప్రముఖ కార్యకర్తలు చాలామంది హాజరైనారు.

శ్రీయుతులు మల్లపల్లి సుబ్బారావు, ఎస్. వి. నారాయణ, వల్లూరి వెంకటేశ్వర్లు, పెడసనగంటి శ్రీరాములు, ఎం. కోటేశ్వరరావు, వల్లూరు బసవపున్నారావుగార్లు ప్రసంగించారు.

• • •

స్థానిక బుర్రకథల విద్యాలయ ప్రారంభోత్సవం మంగళవారం రోజన సర్దార్ మరుపిళ్ళ చిట్టిగారి అధ్యక్షతన జరిగింది. గౌరవనీయు అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ చెన్నుపాటి రామకోటయ్య జెండా ఎగుర వేశారు. బి. బుర్లెబ్బాయి, సూరిసెద్ది కృష్ణమూర్తి, ముమ్మనేని వెంకట్రామయ్య, గాళ్ల వెంకయ్య, బి. సి. భద్రాద్రిరాజు, వడ్లమూడి నాగేశ్వరరావు, వి. సత్యనారాయణమూర్తి, ఎ. వి. రఘుగార్లు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం

మున్సిపల్ కమిషనర్లయిన శ్రీయుతులు కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, యస్. ఎ. అప్పారావు గార్ల గౌరవార్థం శ్రీ పాలేటి వెంకటస్వామి తేనీటివిందు ఏర్పాటు చేశారు. మొదటివారు బదిలీకాగా రెండవవారు వచ్చారు.

శ్రీకాకుళం

వాణిజ్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎస్. సుదర్శనం విశాఖకు బదిలీ అయిన సందర్భంలో విస్తరణ ఉద్యోగులు తదితరులు వీడ్కోలు యిచ్చారు. శ్రీయుతులు ఎస్. వెంకట్రావు, రాజగోపాల్, బి. వెంకట్రావు, నారాయణ ప్రభృతుల వారిని కొనియాడారు. శ్రీ సుదర్శనం ఉచితరీతిని జవాబు యిచ్చారు.

అవనిగడ్డ

భీమాకేసరి, ధర్మదాత తంగిరాల వీరరాఘవయ్య గారు మరణించిన సందర్భంగా వారి స్వగ్రామమగు అవనిగడ్డలో పండిత దీవి నరసింహాచార్యులు గారు సంతాప సభను యేర్పాటు చేశారు. హిందూ రిలిజియస్ ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనరు శ్రీ నీలంరాజు నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. పురప్రముఖులు పభకు హాజరైనారు. శ్రీ చిట్టి, శ్రీ సుబ్రహ్మణ్యం ఘనపాటి, విష్ణుభొట్ల రామావధానులుగార్లు వేదముమ పఠించారు. శ్రీ ఏడిద వీరభద్రరావు ప్రసంగించారు. ఆమ్మంల మరణ శేషాచలం, ఇంగువ వాసుదేవ శాస్త్రిగారలు తరంగ కాలక్షేపం చేశారు.

నర్సాపురం

నర్సాపురం మున్సిపల్ వాల్యుయేషను ఆఫీసరు శ్రీ యస్. వి. అప్పారావు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కాబడిన సందర్భమున చైర్మన్ శ్రీ కురికేటి రామకృష్ణమూర్తి వారి గౌరవార్థం అల్పాహారవిందు చేశారు.

వరంగల్

వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థుల యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ డి. కె. ఆదికేశవులు అధ్యక్షుడుగా, శ్రీ పి. రామలక్ష్మణస్వామి ఉపాధ్యక్షుడుగా, శ్రీ పి. జనార్దన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

రాజమండ్రి

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశం శ్రీ ఎం. వి. సోమసుందరం అధ్యక్షతన జరిగింది. ఈ సంఘానికి జాతీయ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (ఆంధ్ర) రాజమండ్రి అను పేరుపెట్టాలని నిర్ణయించారు. శ్రీ ఎం. వి. సోమసుందరం అధ్యక్షులుగానూ, శ్రీ ఎం. సాహిరావు, ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీ వై. నాగశర్మ కోశాధికారిగానూ, శ్రీ బి. వి. రత్నం వ్యవస్థాపక కార్యదర్శిగానూ, శ్రీయుతులు ఎం. వి. ఎస్. శాస్త్రి, కలబరిగిరావుం, రావిపాటి ఆంజనేయులుగార్లు ఉపాధ్యక్షులుగానూ ఎన్నికైనారు.

• • •

రాజమండ్రి ట్రయినింగు కాలేజీ సౌధంలో శ్రీ తులసీ రామానుజ కూటంలో శ్రీమాన్ శ్రీమన్నారాయణ రామానుజజీయర్‌స్వామి, తిరునక్షత్రోత్సవం జరిగింది. శ్రీ పరాశర సుదర్శన భట్టర్ అయ్యంవార్లంగారు, శ్రీ గుదిమెళ్ల రామానుజాచార్యులుస్వామి, ప్రభృతులు మాట్లాడారు. కావ్యగోష్ఠి జరిగింది.

రాజమండ్రి పురపాలక అధ్యక్షులు శ్రీ [illegible] మూర్తి వరసింహం శ్రీ త్రిదండి రామానుజ జీయర్‌స్వామివారి జయంతి [illegible] ఉత్సవాలను ప్రారంభించారు. [illegible] బహిరంగసభలో స్వామివారికి [illegible] సమర్పించారు.

విశాఖపట్టణం

భోగాపురం, పద్మనాభం వాన్ బ్లాక్ పరిధిలోని 30 గ్రామాలలో నూటికి నూరుపాళ్ళ పన్నులను వసూలుచేసిన పంచాయితీ అధ్యక్షులకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సాగి సూర్యనారాయణరాజు బహుమతులను ఇచ్చారు. [illegible] ప్రదానోత్సవం భీమిలిపట్నం మున్సిపల్ హైస్కూలులో జరిగింది.

కాకినాడ

ఇక్కడ ఇటీవల కాకినాడ ఇండియన్ క్రైస్తవ సంఘాన్ని ఏర్పాటుచేశారు. డాక్టర్ కె. ఎస్. రవీంద్రనాద్ అధ్యక్షుడు, శ్రీ ఎస్. జ్ఞానదాస్, శ్రీ ఐ. ఎస్. దేవానందం, శ్రీ ఎస్. డానియేల్ ఉపాధ్యక్షులు, శ్రీ డి. కె చక్రయ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

• • •

కాకినాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం శ్రీ పి. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. డాక్టర్ ఎల్. జి. కృష్ణయ్య "పిల్లల నీళ్ల విరేచనాలు" గురించి మాట్లాడారు. డాక్టర్ వి. ఎస్. మూర్తి మరణీయ్యం, కాఫీ తేనీరువల్ల కలిగే అనర్థాలను గురించి చెప్పారు.

• • •

కాకినాడ గుజరాతీ సంఘం అధ్వర్యాన శ్రీ ఆర్. సీతారామయ్యనాయుడు అధ్యక్షతన హిందీ సంగీత కచేరీ నూర్యకళా మందిర్‌లో జరిగింది. సంగీత విద్వాన్ పండిట్ దేవేంద్ర విజయా, మురలీమహారాజ్ (బొంబాయి) పాల్గొన్నారు.

గుంటూరు

బాలానంద సంఘము వార్షికోత్సవం ప్రాంతీయ విద్యాశాఖడైరక్టరు శ్రీ సి. గోపీనాథరావు అధ్యక్షతను జరుగగా, శ్రీ బి. కె. విశ్వేశ్వరరావు తమ నివేదిక చదివారు.

డా: వై. ఆర్. రెడ్డి, శ్రీ ఎం. రామచంద్రరావుగార్లు ప్రసంగించిరి. శ్రీమతి భారతీదేవి గారు బహుమతులు పంచిరి.

అనపర్తి

అనపర్తియువజనకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం శ్రీ యం.వి. రంగాచార్యులుగారి అధ్యక్షతన జరిగింది. క్రొత్త సంవత్సరానికి శ్రీ కర్రిసీరరెడ్డి గారిని కార్యదర్శిగాను, శ్రీ మారెళ్ల సత్యనారాయణశర్మగారిని సహాయకార్యదర్శిగను ఎన్నుకున్నారు.

రైల్వే స్టేషనులో ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలని హైస్కూలుకు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా కేంద్రం యివ్వాలని తీర్మానించారు.

ఈపూరు

ఈపూరు పంచాయితీ సమితి బ్లాకు ఆధ్వర్యమున జయంతి రామాపురం గ్రామములో గ్రామ సహాయక శిక్షణ శిబిరం నిర్వహించారు. పంచాయితీ అధ్యక్షులైన శ్రీ దామా వాసరయ్య పతాకావిష్కరణ జరిపారు. శ్రీ ముప్పాళ్ళ రామయ్య సభకు అధ్యక్షత వహించారు.

నక్రెకల్

పంచాయతీ సమితివారు రవీంద్రుని శతవార్షికోత్సవం జరిపారు. నాటకాలు, బుర్రకథలు వరుసగా మూడురోజులు జరిగాయి.

కెనరా బ్యాంకు అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లోనూ, కేరళలోనూ కెనరా బ్యాంకు క్రొత్తగా శాఖలనునెలకొల్పడం ద్వారాను, కొన్ని బ్యాంకుల పరిపాలనను స్వాధీనం చేసుకోవడం ద్వారాను తన కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నది. హైదరాబాద్‌లోని జి. రఘునాథ్‌మల్ బ్యాంకును త్వరలో కెనరాబ్యాంకు స్వాధీనం చేసుకోబోతున్నది. గత మూడునెలల స్వల్ప కాలంలోనూ కెనరాబ్యాంకు స్వాధీనం చేసుకున్న బ్యాంకులలో ఇది మూడవది. ఈ బ్యాంకును స్వాధీనపరుచుకొనే పని పూర్తిఅయినతర్వాత తిరువనంతపురంలోని తిరువనంతపురం పర్మనెంటు బ్యాంకును స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. మనదేశంలో బ్యాంకింగ్ పరిశ్రమను స్థిరీకరించడంలో కెనరాబ్యాంకు జరుపుతున్న కృషి ఈ కార్యక్రమాలవల్ల స్పష్టం కాగలదు.

త్వరలోనే ఆదోని, హైదరాబాద్ (3 శాఖలు) సికింద్రాబాదు (2 శాఖలు) నిజామాబాద్, కొల్హాపూర్, విజయవాడ, వనపర్తి, వరంగల్ పట్టణాలలో కొత్త శాఖలను కెనరా బ్యాంకు ప్రారంభింపగలదు. ఈ బ్యాంకు బొంబాయిలో శాంతాక్రుజ్‌పరేల్, కుర్లా, కొలాబాలలో కూడా నాలుగు శాఖలను ప్రారంభిస్తున్నది.

కొంతేరు పంచాయతీ భవన ప్రారంభోత్సవం

పాలకొల్లు, ఆగస్టు 31:— నర్సాపురం పంచాయితీసమితిలోని కొంతేరు గ్రామపంచాయతీ భవనమునకు శ్రీ వై. యం. సర్దార్‌ఖాన్ (కలెక్టరు, పశ్చిమ గోదావరిజిల్లా) ఇటీవలం ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీ రామజోగయ్య, అధ్యక్షులు (నర్సాపురం పంచాయతీ సమితి) అధ్యక్షత వహించారు.

పశ్చిమ గోదావరిజిల్లా అసిస్టెంట్ ఇంజనీరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా పౌరసంబంధ ఆఫీసరు నర్సాపురం, ఆర్. డి. ఒ., శ్రీ కె.వి. కృష్ణారావు, శ్రీ పూలిసెడి వెంకటస్వామిగారు, ప్రెసిడెంట్, కొంతేరు పంచాయితీ పాల్గొన్నారు. పేదలకు అన్నదానము, రాత్రికి వినోద కార్యక్రమము నిర్వహింపబడినవి. (మ. వి.)

కొత్త వారపత్రికకు ప్రారంభోత్సవం

రాజమండ్రి, సెప్టెంబరు 1:— శ్రీ వ్యాలి సూర్యప్రకాశరావుచే నడపబడే "రామబాణం" అను కొత్త తెలుగు వారపత్రికకు ఇటీవల యిచ్చట ప్రారంభోత్సవం జరిగింది. సభకు పట్టణ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ జోళ్యల రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అవసరాల రామారావు, ఇళ్లాపు అప్పలస్వామి, మారిసెట్టి నాగేశ్వరరావు, పోతుకూచి సూర్యనారాయణమూర్తి, అద్దంకి వెంకటేశ్వరరావు, [illegible] మాట్లాడారు.

సహకారసంఘం ఎన్నికలు

[illegible], ఆగస్టు 31:— [illegible] సెప్టెంబర్ 19వ [illegible] 26వ తేదీన [illegible] శ్రీ వి. సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు.

1959—60 [illegible] 1960—61 [illegible] కార్యదర్శి శ్రీ [illegible] కృష్ణమూర్తి [illegible] శ్రీ [illegible] శ్రీ కె. వి. ఎస్. [illegible] శ్రీ డి. రాజారావు, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, శ్రీ ఎల్. కృష్ణమూర్తి, శ్రీ [illegible] సాంబశివయ్యగార్లు. [illegible]

చిత్రకళా విశారదకు సన్మానం

తెనాలి, సెప్టెంబర్ 1:— "చిత్రకళా విశారద" శ్రీ గోలి శేషయ్య గారిని గత ఆదివారం సాయంకాలం పురపాలక బాలికోన్నత పాఠశాలా ఆవరణలో తెనాలి పట్టణ ముద్రాపక ప్రచురణ కర్తలు ఘనంగా సన్మానించారు. శ్రీ కాశీనాధుని శివరావు (ఓరియంటల్ ప్రెస్) గారధ్యక్షత వహించారు. ఉప్పలపాటి లక్ష్మీనారాయణ, గుంటుపల్లి రామమూర్తి గారల గానంతో సభ ప్రారంభమయినది. అధ్యక్షులు శ్రీ శివరావు శ్రీ శేషయ్య గారిని కాశ్మీరు శాలువతో సత్కరించారు. శ్రీ చదలవాడ సత్యనారాయణగారు తాము రచించిన పద్యాలు చదివారు. రావాబత్తుల భావనాఋషిగారు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ జాషువాగారు మాట్లాడుతూ శ్రీ శేషయ్యగారికి సనాతన పద్ధతిలో రసజ్ఞుల కింపుగా చిత్రించే ప్రతిభ ఉన్నదనీ, వారి శంకరుని చిత్రము ప్రజాదరణ పొందినదనీ వ్యంగ్య చిత్రాలు, కథా చిత్రాలు, బాధావిషయక చిత్రాల గచనలో కూడా కళాకారులు శ్రద్ధ చూపించాలన్నారు.

శ్రీయుతులు ఆవుల గోపాలకృష్ణమూర్తి, మాధవపెద్ది నాగభూషణం, లక్ష్మణరావు, కాకుమాను సుబ్బారావు, కోటయ్య మాధవరావు, మల్లాది దేవేంద్రుడు గారలు కూడా మాట్లాడారు.

శ్రీ శేషయ్యగారు సముచిత రీతిని సమాధాన మిచ్చారు.

శ్రీ రావాబత్తుని భావనాఋషి గారు వందన సమర్పణ చేశారు.

తెనాలిలో కమ్యూనిస్టుల సభ

తెనాలి, సెప్టెంబరు 1:— గత ఆదివారం రాత్రి రణరంగ చౌకులో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, శ్రీ మోటూరి హనుమంతరావు కాంగ్రెసు పరిపాలనను తీవ్రంగా విమర్శించారు.

పంచవర్ష ప్రణాళికను గురించి ప్రసంగిస్తూ, లెక్కలలోనే అభివృద్ధి కనపడుతుందని రైతులు, కార్మికులు, కూలీలు, మధ్యతరగతి వారి జీవిత ఆదాయాలు పెరగ లేదని అన్నారు.

ప్రపంచంలో సోషలిజం కేవలం కమ్యూనిస్టు రాజ్యాలైన రష్యా, చైనా, తూర్పుజర్మనీ, హంగరి, వియత్నాం, రుమేనియాలలో మాత్రమే వచ్చిందని ఇతరచోట్ల రాలేదని అన్నారు.

పట్టణ కార్యదర్శి శ్రీ సుబ్బారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

కప్పరాళ్లతిప్ప కేసులో శిక్షలు

నెల్లూరు, సెప్టెంబరు 3:— కప్పరాళ్ల తిప్ప సెటిల్‌మెంటు హోమ్మా కేసులో ఆగస్టు 31వ తేదీన ఇక్కడ అడిషనల్ డిస్ట్రిక్టు అండు సెషన్సుజడ్జి శ్రీ జి. గురుమూర్తిరావు, బారెట్లా, తీర్పు చెప్పారు. ఇ. పి. కో., సె. 326 149లు క్రింద శ్రీయుతులు (1) ఆవుల వెంకటసుబ్బయ్య (ము1) (2) ఆవుల వసంతం (ము2) (3) గుర్రం కొండపేరయ్య (ము4) (4) పీతల ప్రకాశం (ము7) కుంజర్ల కృష్ణయ్య (ము10) (6) గొడ్డేటి లక్ష్మయ్య (ము12) (7) కుంజల సుబ్బయ్య (ము14) అనేయేడ్గురకు ఒక్కొక్కరికి 5 సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

ఇ. పి. కో. 326, 147లు క్రింద శ్రీయుతులు (1) గోడేటి పెంటయ్య (ము6) (2) గుర్రం కొండ నాగయ్య (ము5) (3) గుర్రం కొండ చినటయ్య (ము6) (4) పీతల ప్రియానందం (ము8.) (5) కుంజర్ల చినగురవయ్య (ము19) ఆవుల రాఘయ్య (ము13) (7) మేకల సామయేలు (ము15) అనే ఏడుగురకు ఒక్కొక్కనికి మూడు సంవత్సరాలు కఠినశిక్ష విధించారు. శ్రీ ద్రాయి సోమయ్య (ము11) ను పూర్తిగా తప్పించారు.

శ్రీ జి. సారంగపాణి, శ్రీ సి. రామకృష్ణ, ఫిర్యాదీ తరఫున, శ్రీ ఎస్. జానకిరామయ్య, శ్రీ ఎస్. జయపాల్ ముద్దాయిలతరఫున వాదించారు.

మైనరుపిల్లకై పోలీసు దర్యాప్తు

బుచ్చిరెడ్డిపాలెం గ్రామ నివాసులైన శ్రీమతి పసమ్మ శ్రీ రమణయ్య అనేవారు తమ మైనరు కుమార్తెను యెత్తుకు పోయారని, పోలీసు సూపరింటెండెంట్‌కు ఆ గ్రామవాసి శ్రీ దుగ్గిశెట్టి వెంకటసుబ్బన్న ఫిర్యాదుచేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొరిమెర్లలో ఆదర్శ పాఠశాల

ఆత్మకూరు తాలూకా, కొరిమెర్లలో ఈ సంవత్సరమే సాంఘిక సంక్షేమ ఉన్నతపాఠశాల స్థాపనకు ప్రభుత్వం అనుమతించింది. సాంఘిక సంక్షేమ డైరెక్టరు ఆధిపత్యంలో యీ పాఠశాల నడుస్తుంది.

ఏజాతివారైనా యీ స్కూలులో చేరవచ్చును. ఏవిధమైన జీతాలూ ఉండవు. ఉచిత భోజన వసతులు, పుస్తకాలు, బట్టలూ కూడా వుంటవి. ఇంతవరకు రాష్ట్రంలో యిట్టిదిలేదు. కొరిమెర్ల నివాసి రమణయ్యనాయుడుగారు యత్నం యీస్కూలుకు కారణం.

"కావలి కాలువ ఈ ప్రణాళికలో పూర్తికావాలి"

కావలి, సెప్టెంబర్ 2:— కావలి కాలువ రైతు మహాసభ కావలిలో తాలూకా అఖిల రాజకీయపక్ష సంఘం అధ్వర్యాన జరిగింది. శ్రీ పి. హరిశ్చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ టి. రామమూర్తి సంఘ ఆశయాలు వివరించారు. ఎ. రామచంద్రారెడ్డి, అయ్యపరెడ్డి, కె. వెంకట్రామయ్య, ఎ. సుందరరామిరెడ్డి, పి. పి. సుబ్బారావుగారలు మాట్లాడారు.

కావలి కాలువను [illegible] ప్రణాళిక కాలంలోనే పూర్తి చేయాలని [illegible] కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. [illegible] ప్రభుత్వం [illegible] శ్రీ పి. హరిశ్చంద్రారెడ్డి అధ్యక్షులుగా, శ్రీ డి. కోదండరామిరెడ్డి కార్యదర్శిగా ఒక సంఘాన్ని ఏర్పరచారు.

హనుమాన్ జంక్షన్‌లో పాంశీరల కేంద్రం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబర్ 1:— స్థానిక ప్రాంతీయ పాంశీరల కేంద్ర నిర్మాణానికి స్థలనిర్ణాయక కమిటీవారు మొన్న భూమికి సంబంధించిన దస్తావేజు అను పంచాయితీ అధ్యక్షుల ద్వారా పాలపథక ప్రత్యేకాధికారి శ్రీ ప్రభాకరరావునాయుడు అందజేశారు. ఈ సభకు కృష్ణాజిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ ఐ. విజయరామరాజు అధ్యక్షత వహించారు. శ్రీ నూకల శీతారావు స్వామి అధికారులకు స్వాగతం చెప్పారు.

శ్రీ అలపాటి లక్ష్మయ్య విరాళాలను వసూలు చేయుటలో కృషిసల్పినవారిని అభినందించారు.

శ్రీయుతులు వెలువల శీతారామయ్య, పి. సాంబశివరావు, నంబీవరెడ్డి గార్లు ప్రశంసించారు.

రేపల్లెతాలూకా రైసుమిల్లర్ల సంఘం

రేపల్లె, సెప్టెంబర్ 1:— రేపల్లె తాలూకా రైసుమిల్లర్ల సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ మేకా రాధాకృష్ణమూర్తి అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు జరుపుతున్న పన్నుల విధానాన్ని విమర్శించారు.

శ్రీ పోలిశెట్టి గోపాల అప్పలబొట్లు అధ్యక్షులుగానూ, శ్రీ కొత్తమాసు గోపాలకృష్ణయ్య ఉపాధ్యక్షులుగానూ, శ్రీ వెంగపూడి నాగయ్య చౌదరి కార్యదర్శిగానూ, శ్రీ గోగినేని సూర్యనారాయణ సహాయ కార్యదర్శిగానూ, శ్రీ మేకా రాధాకృష్ణమూర్తి కోశాధికారిగానూ, శ్రీయుతులు తుమ్మల చినబసవయ్య, దేవినేని శ్రీ కృష్ణయ్య, మేకా గన్నయ్య, మామేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి గార్లు సభ్యులుగానూ ఎన్నికైనారు.

వెటర్నరీ సర్జన్ల సభ

విజయవాడ, సెప్టెంబరు 1:— ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసిస్టెంటు సర్జనుల సంఘం హైదరాబాదులో ఆగస్టు 26, 27 తేదీలలో సమావేశముంది. వృత్తి సంబంధమగు పలు విషయాలపై చర్చ జరిగింది.

నవంబరు రెండవ వారములో విజయవాడలో జరుగబోవు వెటర్నరీ అసిస్టెంటు సర్జనుల సమావేశానికి ప్రదేశమాత్యులు శ్రీ ఎం. నరసింగరావు ప్రారంభోత్సవము చేయుదురు.

సంఘం తరుపున ఒక పత్రిక ప్రకటించుటకు గ్రంథాలయం స్థాపించుటకూ, ఆంధ్ర ఉస్మానియా కాలేజీలోని వెటరనరీ విద్యార్థులకు విద్యార్థి వేతనములు యిచ్చుటకు తీర్మానించటమయినది.

త్వరపడండి! ఇక కొద్ది రోజులు మాత్రమే

ఆఖరు తేది యిప్పుడు 1961 సెప్టెంబర్ 14

మేసర్స్ గ్రైప్ మిక్శ్చర్ అదృష్టంగల పిల్లల పోటీలు

రు. 8000/- అసమాన రొక్కాదాయ బహుమతులు

మీ వర్తకుని వద్దనుండి ప్రవేశపత్రము, వివరములు పొందండి.



పాత టైర్లకు కొత్త టైర్లు రిట్రెడింగ్ పద్ధతిని

[illegible] "ఫుల్ సర్కిల్" పద్ధతిలో [illegible] క్రొత్త మార్పుతోను చేయబడును.

"ఫుల్ సర్కిల్" రిట్రెడింగ్ పద్ధతిలో నిపుణులు.

TYRE TREADS



కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ

హెడ్ ఆఫీస్:— కాలికట్ బ్రాంచీలు: వాల్తేరు, కడప, మద్రాసు మరియు ఏర్కాడులు.

కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ

TEL. 341 [illegible] TYRETREADS

సూపర్ ఫాస్పేటు

[illegible]

అధిక పంటను

అధిక తరము

అధిక ఆదాయము

అమోఘమైన ఉత్పత్తిని యిచ్చునది



[illegible] — సూపర్ ఫాస్పేటు [illegible]

సదరన్ రీజయనల్ కమిటి

ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా P.B. No. 12, మద్రాసు—1.

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళికథానికలపోటీ గడువును సెప్టెంబరు 15 తేదీవరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ తరువాత కాలమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ కోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు

రెండవ బహుమతి రు. 300 లు

మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

అనొడైజ్డు అండ్ అనొక్సార్

★ మెటల్ లేబిల్సు

★ పబ్లిసిటీ ఎయిడ్సు

★ కన్వర్షన్ డిస్కులు

అన్ని పరిశ్రమలకు తగినవి

తయారు చేసినవారు:

EXCEL PROCESS P. LTD.,
P.O. Box 245, BOMBAY-1.

కావలెను

డార్కు రూం అసిస్టెంటు—కం—ఫొటోగ్రాఫర్—పిక్చర్సు డెవలపింగ్, ప్రింటింగ్‌లో ప్రత్యేక శ్రద్ధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం క్షుణ్ణంగా తెలిసియున్నవారు ఒక న్యూస్‌పేపరు సంస్థకు కావలెను. అర్హతలు, అనుభవము తెలుపుతూ 15—9—61 లోగా దిగువ అడ్రెసుకు వ్రాయండి.

బాక్సు నం. 1103
కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3.

సంతోష వార్త

ఈ రోజున మా షో—రూము, కాన్వెంటు వీధి, విజయవాడ—1 లో ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతసిస్తున్నాము. మాచే తయారు చేయబడుచున్న యూనివర్సల్ S. H. P. కోల్డు—స్టార్టింగ్ క్రూడ్ ఆయిలు ఇంజన్లు, పంపుసెట్లు మరియు అన్ని రకముల మోటార్లు రెడీ—స్టాకునుండి లభించును. అన్ని ముఖ్య పట్టణములలో స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

వివరములకు:

ది యూనివర్సల్ ఇంజనీరింగ్ కంపెనీ
కాన్వెంటు వీధి, విజయవాడ-1.

Press Ads.

ఎం. బి. టి.

హెడ్డాఫీసు: మద్రాసు.

గొప్ప సరుకుల రవాణా కంపెనీ

సెప్టెంబరు 2 నుండి తమ టెలిఫోను నెంబర్లు ఈ దిగువ విధంగా మార్చబడ్డవి.

వివిధ డిపోలకు కనెక్టింగ్ నంబర్లు:

21134, 21135, 21136

షిప్పింగ్, క్లియరింగ్, ఫార్వార్డింగ్‌కు:

24406

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

ప్రొఫ్యూషన్లు, చీరలు, దుప్పట్లు మొదలగు వాటికి ఆర్డర్లు బుక్ చేయుటకు కమీషన్ మీద ఏజంట్లు గావలెను.

PARTHIBAN TEXTILES,
BHAVANI P.O., S.I.

మా క్యాలెండర్లు 1962 సంవత్సరమునకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. వివరములకు:

NATIONAL CALENDAR COMPANY,
SM. Girls School Street,
VIRUDHUNAGAR.

కావలెను

"గణేష్" బ్రాండు ఇంక్ ఏజంట్లు కావలెను. వ్రాయండి: GANESH AGENCIES
5/192 Marudur Trichy Road,
Coimbatore-1. (S.I.)

నాడీ జ్యోతిషం

[illegible]

నోటీసు

[illegible]

వేలం నోటీసు

కర్నూలు మునిసిపాలిటీ

[illegible]

(సం) డి. రామలింగారెడ్డి,
కమిషనరు.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాష్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగానూ, సిగ్నలర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలో శిక్షణ ఇవ్వబడును. ... 50 న. పై. లు పంపవలెను.

A. T. & W. T. COLLEGE
Pothurivarithota, Guntur-1.

ప్రకటన

తిరుపతి మునిసిపాలిటీ

[illegible]

టెండరు నోటీసు

గన్నవరం పంచాయతీ సమితి

[illegible]

రీ - టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్

[illegible]

దివిసీమ బంజరుల సమస్యః ప్రణాళికా మంత్రి హామీ

సమగ్రపరిశీలనకు, పరిష్కారానికి 15 రోజులలో ఉత్తర్వులు ఇస్తానని ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) అవనిగడ్డ, సెప్టెంబర్ 4:—

దివిసీమ బంజరుభూముల సమస్యలను సమగ్రంగా పరిశీలించి వేలంపాట విషయం, పట్టాల విషయం, ఇతర సమస్యలు నిర్ణయించి తేల్చడానికి ప్రయత్నిస్తానని 15 రోజులలో ఉత్తర్వులు వచ్చేందుకు కృషిచేస్తానని, ఆంధ్రప్రదేశ్ ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, నిన్న జరిగిన దివిసీమ రైతుమహాసభను ప్రారంభిస్తూ హామీ ఇచ్చారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ ... కేశవ పెరుమాళ్ళు స్వాగతం చెప్పారు. మంత్రిగారికి సమర్పించిన సన్మాన పత్రంలో బంజరు వేలం వేయరాదనీ, వరద నివారణ పథకాలు వెంటనే అమలు జరపాలని కోరారు.

... 10 ఎకరాల మెట్ట ఇవ్వవలెనందిగా 1949 లో ఉత్తర్వులు ... 195.. లో రాజాజీ ప్రభుత్వము బంజరు భూములు ... ఆగిపోయింది. బంజరు రైతులు ...

మంత్రిగారి ప్రసంగం

[illegible]

అభ్యర్థనపత్రం

[illegible]

వరద బీభత్సం

[illegible]

కోడూరు ఆరోగ్య కేంద్రం

ప్రణాళికా మంత్రిచే ప్రారంభోత్సవం

(... విలేఖరి) ... సెప్టెంబరు 4 —

కోడూరు ఆం... కేంద్రాన్ని ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. ...

[illegible]

పంచాయతీ సమితులు ఆదాయాన్ని పెంచుకోవాలి

అవనిగడ్డ సన్మానసభలో ప్లానింగ్ మంత్రి సలహా

అవనిగడ్డ, సెప్టెంబరు 4 —

ఆంధ్రప్రదేశ్ ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డికి ...

[illegible]

కాంగ్రెస్ ప్రచారానికి సాంస్కృతిక దళాలు

[illegible]

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి సెప్టెంబరు 4 —

టాటా స్టీల్ ఆరి ...	రు 151 25
ఇండియన్ ఐరన్	రు ..5 30
వెండి (భారం)	రు 203 20
బంగారం (భారం)	రు 1..3 60
...	రు ..95 50
... (సెప్టెంబరు)	రు 166 75
...	రు 212 25

విజయవాడ మార్కెట్‌లో ధాన్యం బియ్యం ధరలు

విజయవాడ సెప్టెంబరు 4 —

అక్కుళ్ళ ధాన్యం	రు 28 75
... బియ్యం	70 00
264 ... బియ్యం	65 50
24 ... బియ్యం	74 00
... ధాన్యం	30 00

అపరాల ధరలు

... పెసలు 100 కి ...	40 00
కందులు	30 00
... 100 కి ...	52 00
మెట్ట పెసలు	37 00
... ధరలు	
10 కిలోగ్రాములు	17 50
... 1 కి	210 00

విజయవాడ బులియన్ మార్కెట్

బంగారం ... 10 గ్రాములు	1..2 00
,, ... 8 ,,	97 7..
వెండి 1 కి	202 40
వెండి 10	2 10

ఒంగోలు పంచాయితీ సమితికి, ప్రభుత్వం నోటీసు

ఒంగోలు, సెప్టెంబరు 1:—

[illegible]

జనరల్ ఎన్నికలలో ఆయుర్వేద వైద్యుల కోటి

రాజమండ్రి ...

[illegible]

ప్రాచీన గ్రంథమండలి ...

[illegible]

వారి టార్‌పాలిన్స్ కిల్‌బర్న్ దిట్టమైనవి

వియమితమైన కొన్ని మిల్లుల నుండి కొన్న క్యాన్‌వాస్, పరిశీలించి ఒక ఫార్ములా ప్రకారము వాటర్‌ప్రూఫ్ చేయబడిన మరియు నాణ్యమైన ... కిల్‌బర్న్ టార్‌పాలిన్లు ... కంపెనీచే తయారుచేయబడుచున్నాయి.

కిల్‌బర్న్ టార్‌పాలిన్ క్రింద ఏదైనా సురక్షితముగా ఉంటుంది

Kilburn Tarpaulin

ASP/ABF-21

అమూల్ పాల ఆహారములో ఏడు విటమినులు ఉన్నవి

మీ బిడ్డకొక ప్రత్యేక తప్పుంది... అలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం



అమోఘంగా పనిచేస్తుంది సాటిలేని మేటి

ఎవరెడీ
రేడియో బ్యాటరీ

యీ నదుపాయాలన్నీ 'ఎవరెడీ' రేడియో బ్యాటరీకి మాత్రమే ఉన్నాయి.

"NINE LIVES"
TRADE MARK

యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్

NCR 2394

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి: 24 — సంచిక: 245
8 పేజీలు వెల: 7 నయాపైసలు
చిత్తూరు: బుధవారం
6-9-1961

ఉద్రేకాలు సడలింపుకై కెన్నెడీ కృశ్చేవ్‌లు కలుసుకోవాలని విజ్ఞప్తి

తటస్థ రాజ్యాలసభ నిర్ణయం

మాస్కోకు శ్రీ నెహ్రూ శ్రీ ఎన్‌క్రుమా-వాషింగ్టన్‌కు శ్రీ సుకర్నో శ్రీ కీతా రాయబారం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 5 —

అంతర్జాతీయ ఉద్రేకాలను సడలింపజేయడానికి అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ కలుసుకొని చర్చించాలనే విజ్ఞాపన లేఖలను 25 తటస్థరాజ్యాల మహానభ తరపున ఇక్కడి అమెరికా రష్యా రాయబారులకు అందజేయనున్నారు. ఇదిగాక, తటస్థరాజ్యాల అభిమతాలను రష్యా అమెరికాల అధినేతలకు తెలియజేయడంకోసం, మాస్కోకు భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఘనా అధ్యక్షుడు శ్రీ ఎన్‌క్రుమా-వాషింగ్టన్‌కు ఇండొనీసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, మాలీ అధ్యక్షుడు శ్రీ మొదిబోకీతా రాయబారం వెళ్ళనున్నారు.

శ్రీ నెహ్రూ రేపు మాస్కాకు వెళ్తారు. శ్రీ ఎన్‌క్రుమా ఆ తర్వాత రష్యాలో తన భార్యను చూడడానికి వెళ్తారు. శ్రీ నెహ్రూ, శ్రీ ఎన్‌క్రుమా, శ్రీ కృశ్చేవ్ త్వరలో ఒకచోట కలుసుకుంటారు.

ఈ విజ్ఞాపన లేఖలు మూడు పారాగ్రాఫులకు మాత్రమే పరిమితమై ఉంటాయి.

గత అర్ధరాత్రి వరకూ తటస్థ రాజ్యాధినేతలు చాలావరకు 4 గంటలపేపు చర్చించి, ఈ ప్రకటనను ఖరారు చేశారు.

పూర్తి తీర్మాన పాఠాన్ని తయారు చేయడానికి ప్రతినిధుల సమూహకులు తెల్లవారుజామున 5 గంటల వరకూ సమావేశంలోనే ఉన్నారు. దీనిపై ఇంకా చర్చలు పొగుతున్నవి. నేడు దీనిని ఎజెండాలో చర్చిస్తారు.

పూర్తి ప్రకటన చాలా పెద్దది—రష్యా అమెరికాల వారికి ప్రాసిన లేఖలు చాలా చిన్నవి

గత రాత్రి జరిగిన సమావేశంలో, భాలత సూచనల ప్రకారం ఈ పూర్తి ప్రకటనకు పీఠికమాత్రమే తయారు అయింది. మరి కొన్ని భాగాలు కూడా ఖరారు చేశారు.

ప్రకటనలో చాలభాగం, చలువాదానికి, జాతి విద్వేషాలకు, నిరాయుధీకరణకు సంబంధించిన పరిశ్రమల విరమణకు, ఏపాటేవానికి చెందింది.

ఈస్వయంపరాలపై యుగోస్లావియా తయారు చేసిన 30 పుటల చిత్తును, ఉప సంపుం వారు చాలా తగ్గించివేశారు. మొత్తం ప్రకటన ఆరు లేక ఏడు పుటలకు రావచ్చును.

లుప్లిగ్‌షాపెన్, సెప్టెంబరు 5—తటస్థ రాజ్యాలలో ఏ దేశమైనా తూర్పు జర్మనీని స్వతంత్ర దేశంగా గుర్తించివేసినట్లయితే, ఆ దేశాలతో తాము దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోగలమని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ హీన్‌రిచ్‌సెన్ బ్రెంటానో ప్రకటించారు.

రష్యా మర్యాద చూపుతుంది

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 5 —

శ్రీ నెహ్రూ, శ్రీ ఎన్‌క్రుమా తటస్థరాజ్య నాయకుల మహానభ తరపున రాయబారంవస్తే, రష్యా ప్రధాని వారిని చాలా మర్యాదగాచూస్తారట, విజ్ఞాపనను చాలా జాగ్రత్తగా పరిశీస్తారట.

తూర్పు బెర్లిన్ సరిహద్దున తొలి పోరాటం

అమెరికా సైనికులచే బాష్పవాయు ప్రయోగం

బెర్లిన్, సెప్టెంబరు 5—

తూర్పు బెర్లిన్ పోలీసులపై అమెరికన్ సైనికులు నేడు ఉదయం తొలిసారిగా బాష్పవాయుబాంబులను విసిరివేసినట్లు పశ్చిమ బెర్లిన్ పోలీసులు తెలిపారు. న్యూకోలెన్ వద్ద అమెరికన్ గస్తీ సైనికులిద్దరిపై తూర్పు బెర్లిన్ పోలీసులు అకారణంగా పంపుగొట్టాలతో నీరు చిమ్మారనీ, వెంటనే అమెరికన్ సైనికులు బాష్పవాయు బాంబులు విసిరివేయగా, తూర్పు బెర్లిన్ పోలీసులు వెనుకకు తగ్గి వెళ్ళిపోయారనీ తెలిపారు.

అల్జీరియా జాతీయప్రభుత్వాన్ని గుర్తించడానికి భారత నిర్ణయం

బెన్‌ఖేద్దాకు నెహ్రూ చెప్పారని కైరో పత్రిక వార్త

కైరో, సెప్టెంబరు 5 —

అల్జీరియా జాతీయ ప్రభుత్వాన్ని గుర్తించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఆరబ్ రిపబ్లిక్‌లోని 'ఆల్-అహ్రామ్' అనే వార్తా పత్రిక ప్రకటించింది.

ప్రస్తుత బెల్‌గ్రేడ్‌లో ఉన్న ఈ పత్రిక ముఖ్య సంపాదకుడు పంపిన వార్తల ప్రకారం, గత శనివారంనాడు జరిగిన సమావేశంలో అల్జీరియా జాతీయ ప్రభుత్వ ప్రధాని శ్రీ బెన్ యూసఫ్ బెన్ ఖేద్దాతో భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఈ నిశ్చయాన్ని తెలియజేశారని తెలుస్తోంది.

ఓరాన్‌లో సమ్మె

గత వారం 14 మంది మరణానికి, 80 మంది క్షతగాత్రులు కావడానికి కారణభూతమైన ముస్లిం—యూరోపియన్ల ఘర్షణలకు నిరసనగా ఓరాన్‌లోని ముస్లిం కార్మికులందరూ నేడు మూడు రోజుల సమ్మెను ప్రారంభించారు.

ఆరబ్ జాతీయులున్న ప్రాంతాలలోనూ, లేబులలోనూ, ఫ్రరపాలక పరిజ్ఞరశాలలోనూ, హార్బర్‌లలోనూ, ఈ సమ్మె పూర్తిగా విజయవంతంగా కొనసాగుతూ ఉంది. ఎట్టణంలోని యూరోపియన్లవద్ద ఎని చేస్తున్న ముస్లింలు కూడా ఆదేవిధంగా సమ్మె చేస్తున్నారు.

యూరోపియన్ పిల్లందిలో మాచికి 30—40 బస్సులు మాత్రమే నడుస్తున్నాయి.

అల్జీరియా జాతీయోద్యమానికి చెందిన వారనే నెపంతోనే గత రాత్రి 11 మంది ముస్లింలను అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

ఫ్రెంచి తీవ్రవాద సైన్యాల బెదరింపులు

అల్జీరియాలో అజ్ఞాతంగా ఉంటూవచ్చి ఫ్రెంచి తీవ్రవాద సైన్యాధికారులు వచ్చిన బెదిరింపు ఉత్తరాల మీదాంగా లిబ్రస్ విమిలరలోని ఓ-లిస్సాయిన కోట ఫ్రరపాలక

(మిగతా 2 వ పేజీలో)

బ్రాజిల్‌లో తిరిగి విషమస్థితి

బ్రాసీలియా, సెప్టెంబరు 5—

ఉపాధ్యక్షుడు జోవో గౌలార్ట్‌ను అధ్యక్షునిగా స్థాపించటంలో తిరిగి కొన్ని తిరకాసు లేవో ఏర్పడి విషమ పరిస్థితి ఏర్పడినందున బ్రాజిల్ కాంగ్రెసు నేడుతెల్లవారుయామునే అత్యవసరంగా సమావేశమయినట్లు తెలుస్తోంది.

డా॥ రాధాకృష్ణన్ జన్మదినం

ఢిల్లీ, సెప్టెంబరు 5—ఉపాధ్యక్షుడు డా॥రాధాకృష్ణన్ నేడు 75 వ సంవత్సర ఆరంభ జన్మదినం చేసుకొన్నారు. కేంద్రమంత్రులు ముఖ్య నేపితులు, ప్రముఖులు చాలమంది వారిని సందర్శించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.

బ్రాజిల్ అధ్యక్షునిగా గౌలార్టు నియామకం

రాజ్యాంగాన్ని సవరిస్తూ ప్రకటన

రియోడిజెనైరో, సెప్టెంబరు 5—

బ్రాజిల్ నూతన రాజ్యాంగాన్ని సవరిస్తూ 1966 జనవరి 31 వరకు శ్రీ జోవో గౌలార్ట్‌ను అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు నిన్న ప్రకటించారు.

ఆ తర్వాత జనవాక్య సేకరణ ద్వారా పార్లమెంటు నిర్ణయించిన వ్యక్తిని అధ్యక్షునిగా ఏర్పరచాలో, లేక ప్రజలందరి ఓటింగ్‌నైనా అధ్యక్షుని ఎన్నుకోవాలో నిర్ణయిస్తారు.

సవరణల ప్రకటనలో ఈ కొత్త పద్ధతిలో మార్పు కావాలని కాంగ్రెసు నిర్ణయించే పక్షంలో అధ్యక్షుని పదవీ కాలం పూర్తి అయిపోయే సమయానికి తొమ్మిది నెలల ముందు అయితే జనవాక్య సేకరణ జరిపించవచ్చునని తెలిపారు.

గత శనివారంనాడు బ్రాజిల్ సెనేట్ కొత్త రాజ్యాంగ విధానాన్ని ఆమోదించింది. ఈ సవరణ ప్రకారం అధ్యక్షుని అధికారాలు కొన్ని తగ్గించి, ప్రభుత్వ నిర్వాహక శాఖవారికి ప్రధాని నొకరిని నియమించే పద్ధతి ఏర్పాటుచేశారు.

అధ్యక్షుడు తను నియమించుకొన్న మంత్రిమండలితో కాంగ్రెసు ఆమోదాలకు లోబడి పరిపాలనాధికారం చెలాయిస్తారు. (ప్రధాని మంత్రి మండలి ముఖ్యుడుగా ఉంటూ దైనందిన బాధ్యత వహించవలసి ఉంటుంది.

మంత్రి మండలి యావన్మంది కాంగ్రెసుకు బాధ్యులై వ్యవహరించాలి. కాంగ్రెసు తలుచుకొంటే, ఏ ఒక్క మంత్రినిగానీ, లేక అందరినీ గానీ విశ్వాస రాహిత్యం ప్రకటించి తొలగించవచ్చు.

రసాయనిక పరిశోధనకై ఢిల్లీ అధ్యాపకుని ఆత్మహత్య

ఢిల్లీ, సెప్టెంబర్ 5 :—

ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రయోగశాలలో ఒక జంతుశాస్త్ర పరిశోధనాచార్యుని శవం కనుపించినది. శవం ప్రక్కన ఒక మేజాపై ఉన్న లేఖలో ఇట్లా ఉన్నట్లు తెలుస్తున్నది. "ప్రయోగనిమిత్తం కొద్ది గ్రాముల పొటాషియం సైనైడ్‌ను ఇంజెక్ట్ చేసుకొన్నాను. నేను మరణించడం జరుగుతే నా శవాన్ని దహనంచేసి బూడిదను యమునలో నిమజ్జనం చేయించుతున్నాను.

'పరిశోధనల కొక నమస్కారం. అందరికీ నమస్కారం.'

(మిగతా 2 వ పేజీలో)

మీరు చదవాలి

దేశసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్ర)

ఎరువులు

అన్నిరకములైన ... సూపర్ ఫాస్ఫేట్ ఎముకల పొడి, మిశ్రమ రసాయన ఎరువులు మావద్ద దొరుకును.

కే. ఎస్. పట్నాయక్ అండ్ కో.,

48, ... ఏలూరు—1.

ఫోను: 24804.

జాడ తెలిపినచో మంచి బహుమతి

రెడ్డి అండ్ కో.

గోపాలపురం

మహపాడ

ఆయుర్వేద ఔషధములు లభించును



బ్రెజిల్ అధ్యక్షుడు

(1 వ పేజీ తరువాయి)

పవనామ సంవత్సరం

శ్రావణ బహుళ ద్వాదశి

1961 సెప్టెంబర్ 6, బుధవారం

బహుళ ద్వాదశి: ప. 1—41 గం. వరకు

పుష్యమి: రా. 6—1 గం. వరకు

వర్జ్యం: 15—20 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 6, బుధవారం

ఆంధ్రకు కదుళ్లు

వ్యవసాయం తరువాత ఆంధ్ర ప్రదేశంలో విరివిగా అభివృద్ధి చెందదగిన అర్హత గలిగినది వస్త్ర పరిశ్రమ. కాని దురదృష్ట వశాత్తూ ఆ యోగ్యత యింత వరకూ రావలసినంతిగా వినియోగానికి రాలేదు.

వస్త్రోత్పత్తికి కావలసిన ప్రత్తి యిక్కడ పుష్కలంగా పండుతుంది. వస్త్రాలు నేసే నేతగాళ్ళకుగాని, మగ్గాలకుగాని కొదువలేదు. కొదువల్లా ఒక్కటే. — ఉన్న మగ్గాలకు పూర్తిగా పని కల్పించగల నూలు.

ఇవి అత్యధికభాగం చేమగ్గాలు కాబట్టి, వీటికి కావలసిన నూలు కూడ చేరాట్నాలే సప్లయి చేయాలనుకోడం వాస్తవిక పరిస్థితిని విస్మరించడమే అవుతుంది. చిరకాలంనుంచీ యీ చేమగ్గా లెక్కువగా మిల్లు నూలు మీదనే ఆధారపడి ఉన్నాయి.

మిల్లునూలుకూ మిల్లుమగ్గాలకూ జత మరింత బాగా కుదురుతుంది గనుక, రాష్ట్రంలో బట్టల మిల్లుల స్థాపనకు ప్రాధాన్య మీయాలనుకునే మరియొక వాస్తవికస్థితిని గుర్తించక పోవడమౌతుంది. బట్టలమిల్లుకు ప్రాధాన్యం వస్తే రాష్ట్రంలోని లక్షలాది నేతపనివారి కుటుంబాలు పస్తులు పడుకోవలసిందే.

కనుక, నిరుద్యోగ నిర్మూలనకు ముఖ్యంగా ఉపకరిస్తున్న చేమగ్గాల అభివృద్ధికి ఒకప్రక్క కృషి చేస్తూ, వేరొక ప్రక్క ఆ మగ్గాలకు కావలసిన మిల్లు నూలు కూడ రాష్ట్రంలోనే ఉత్పత్తి అయ్యేటట్టు యేర్పాటు చేసుకోడం అత్యంతావశ్యకం. అప్పుడే యీ పరిశ్రమ రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి గాంచుతున్న దనిపించుకుంటుంది.

కాని, ప్రస్తుతం మన రాష్ట్రంలో రెండులక్షల మరకదుళ్లయినా లేవు. 70 లక్షల మరకదుళ్లు గల ఉమ్మడి బొంబాయి రాష్ట్రంతోనూ, 30 లక్షల మరకదుళ్లు గల మద్రాసు రాష్ట్రంతోనూ పోల్చి చూస్తే యిది యెంత విడ్డూరమైన దనితో ప్రత్యేకించి వివరించవలసిన పనిలేదు.

కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికిప్పుడు క్రొత్తగా రెండున్నర లక్షల మరకదుళ్లను కేటాయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు మొన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడిచేశారు. ఇది బొత్తుగా చాలదనే సంగతి ఎవరూ ఎత్తి చూపనవసరంలేకుండానే విశదమౌతూ ఉన్నది. కేంద్ర ప్రభుత్వానికికూడా యిది విదితం కాక పోవడానికి వీలులేదు గనుక, రాష్ట్ర ప్రభుత్వభ్యర్థనం పునః పరిశీలించి మరకదుళ్ల కేటాయింపు నిండుగా పెంచగలదనే ఆశించుదాం.

ప్రస్తుతం కేటాయించబడ్డ రెండున్నర లక్షల మరకదుళ్లనూ రాష్ట్రంలోని యిరవై జిల్లాలకూ యథోచితంగా పంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించడం ప్రశంసనీయం.. వెనుకబడి ఉన్న రాయలసీమ వంటి ప్రాంతాలకు యీ విషయంలో ప్రాధాన్య మీయడం అన్నివిధాల సమంజసమే.

12 వేల కదుళ్లు గల యంత్రాగారం స్వయంపోషకంగా ఉంటుందని కేంద్రప్రభుత్వం భావించగా నిపుణుల సలహాపై రాష్ట్రప్రభుత్వం 18 వేల కదుళ్లకు ఆ పరిమితిని హెచ్చించి తదనుగుణమైన పంపిణీలు చేయదలచడం కూడ సముచితమే. నూలు యంత్రాగారాలు లేని జిల్లా లన్నింటిలోనూ అవి యెంత త్వరగా వెలయింపజేస్తే రాష్ట్రానికంత శుభదాయకం.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండున్నర లక్షల కదుళ్లను మాత్రమే కేటాయించగా, యిప్పటికే యేడులక్షల కదుళ్ల మేరకు లైసెన్సుల నిమిత్తమే దరఖాస్తులు వచ్చినటు తెలుస్తూ ఉన్నది. అచిరకాలంలో యిది పదిలక్షల ప్రమాణం అందుకునే టట్టున్నదనికూడా ముఖ్యమంత్రి వాక్రుచ్చారు. నూలు యంత్రాలయాల స్థాపనకు రాష్ట్రంలో బయలుదేరిన ఉత్సాహానికిది నిదర్శనం

ఈ పరిసితిలో కేంద్ర ప్రభుత్వం తాను చేసిన కేటాయింపును యేవిధంగానైనా పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించడం అత్యంతావశ్యకం. ఇతోధికంగా కదుళ్లను సంపాదించే ప్రయత్నం రాష్ట్రప్రభుత్వం కూడా విస్మరించడానికి వీలు లేదు.

పంజాబీసుబా కోర్కెపై మధ్యవర్తిత్వం

ప్రభుత్వం ఆమోదించదని శ్రీ మొరార్జీ దేశాయ్ సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 5—పంజాబీ సుబా ప్రశ్నపై మధ్యవర్తిత్వ సూచనలకు ప్రభుత్వం అంగీకరించే ప్రసక్తిలేదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న పార్లమెంటు కాంగ్రెస్ పక్ష సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యపై క్రిందటివారం పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ జరిగిన విషయం పేర్కొంటూ ప్రధాని నెహ్రూ విశదీకరించిన ప్రకారం ప్రభుత్వ విధానానికి తిరుగులేదని శ్రీ మొరార్జీ చెప్పారు.

కేవలం ఆంతరంగికమైన వ్యవహారాన్ని గూర్చి సమితికి నివేదిస్తామని చెప్పడం సబబుకాదని కూడా పేర్కొన్నారు.

పంజాబీ సుబా ఆందోళనవల్ల కలిగే విచ్ఛిన్నకర ధోరణిని గూర్చి చౌదరీ రణవీర్ సింగ్ ప్రస్తావించగా శ్రీ మొరార్జీ పైవిధంగా చెప్పారు.

శాస్త్రితో కైరాన్ చర్చలు, జాతీయ సిక్కుల రాయబారం

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ నిన్న రాత్రి దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని 70 నిముషాలసేపు మాట్లాడారు.

పంజాబీ సుబాకన్నా మాస్టర్ తారాసింగ్ ప్రాణాలను గూర్చి ప్రజలు ఎక్కువగా దిగులు పడుతున్నారని నిరాహారదీక్ష విపరీతమైన ఆందోళన కలిగిస్తున్నదని ఒక విలేఖరి చెప్పగా ఆయన సమాధానమిస్తూ సిక్కుల గౌరవ ప్రతిష్ఠలు ఇమిడి ఉన్న ఒక అంశంకోసం తను మరణించినప్పటికీ సిక్కు జాతి సజీవంగా ఉంటుందని వారు గౌరవప్రదమైన జీవితం గడపాలని కోరుతున్నట్లు వివరించారు.

పంజాబీసుబాను సూత్రప్రాయంగా ఆమోదిస్తూ దానిని అమలు జరుపడం 10 ఏండ్ల వరకు వాయిదా వేసే పక్షంలో నిరాహారదీక్ష విరమిస్తారా అని మరొక విలేఖరి ప్రశ్నించగా సూత్రాన్ని అంగీకరించినపుడు వచ్చే జాతీయ ఎన్నికలలోగా దానిని అమలు జరుపాలని చెప్పారు.

పంజాబీసుబా సమస్యపై ముగ్గురు సభ్యుల సంఘం మధ్యవర్తిత్వం చేయాలనే తన ప్రతిపాదనకు సమాధానం యివ్వవలసింది ప్రభుత్వం అని మాస్టర్ తారాసింగ్ అన్నారు. ఈ సంఘంలో ఒక తటస్థుడు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అకాలీల ప్రతినిధి ఒకరు ఉండాలని తారాసింగ్ సూచించినట్లు తెలుస్తున్నది.

నిన్న మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకున్న వారిలో పార్లమెంటు సభ్యుడు డాక్టర్ ధరంప్రకాశ్ నిరాహారదీక్ష విరమించమని విజ్ఞప్తి చేశారు. పంజాబీసుబాపై హిందువులతో పరిష్కారానికి నిర్దుష్టమైన సూత్రం తయారుచేసి పంపే ఎడల దానిని పరిశీలించగలనని తారాసింగ్ జవాబు యిచ్చినట్లు తెలుస్తున్నది.

మరోవైపు అకాలీదళ్ సలహాదారుడు పంజాబ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన సర్దార్ గుర్నాంసింగ్ పాటియాలా మహారాజును కలుసుకొని మధ్యవర్తి ప్రయత్నాలను పునఃప్రారంభించే అవకాశాలను గూర్చి చర్చించారు. ప్రస్తుతం పాటియాలాలో ఉన్న మహారాజు త్వరలో ఢిల్లీకి వెళ్లగలరని తెలుస్తున్నది.

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తందాస్ టాండన్ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ యన్. సి. ఛటర్జీ నిరాహారదీక్ష విరమించమని కోరుతూ తారాసింగ్‌కు జాబులు వ్రాశారు.

తారాసింగ్‌కు క్షీణస్వరం

సూర్యదేవ్‌కు మగత

అమృతసర్, సెప్టెంబరు 5—21 రోజులుగా ఉపవాసం చేస్తున్న మాస్టర్ తారాసింగ్ నిన్న అమితంగా డస్సిపోయినట్లు కనిపించారని, తగ్గుస్వరంలో మాట్లాడు తున్నారని, ఆయనకు సరిగా వినిపించడం లేదని వైద్య ప్రకటనలో తెలియ జేశారు.

మోకాళ్ళవరకు చలువ క్రమ్ముతున్నదని, ముఖంపై పాదాలపై చల్లటి చెమట కారుతున్నదని కూడా తెలియ జేశారు. మొత్తం 23 పౌనుల బరువు కోల్పోయారు. పరిస్థితి అతి ఆందోళన కరంగా ఉన్నదని వైద్యులు ప్రకటించారు. ఆదివారం రాత్రి 2 గంటలు మాత్రం నిద్రపోయారు.

యోగిరాజ్ సూర్యదేవ్‌కు మగత ఎక్కువగా ఉన్నదని, మూత్రంలో ... నిండుగా ఉన్నవని నిన్నటి వైద్య ప్రకటనలో తెలియ జేశారు. అతి బలహీనంగా ఉన్నందు వల్ల ఆయన బరువు నమోదు చేయలేక పోయారు.

మాస్టర్ తారాసింగ్ యిటీవల చేసిన ప్రకటనల దృష్ట్యా పంజాబీ సుబా సమస్యను గూర్చి శ్రీ కైరాన్ దేశీయాంగ మంత్రితో చర్చించారని తెలుస్తున్నది.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మామూలుగా ఉన్నదని శ్రీ కైరాన్ హామీ యిచ్చారట.

పంజాబీ సుబా సమస్యను గూర్చి నిన్న లోక్‌సభ ఉప సభాపతి సర్దార్ హుకుంసింగ్ పార్లమెంటు సభ్యుడు శ్రీ అజిత్‌సింగ్ సర్హాదీలు కూడా శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

శ్రీ సర్హాది అరగంటసేపు దేశీయాంగ మంత్రితో సంభాషణలు జరిపారు.

అంతకుముందు జాతీయ సిక్కుల ప్రతినిధివర్గం ఒకటి దేశీయాంగ మంత్రిని కలుసుకొని నేటి పంజాబ్, రాష్ట్రాన్ని పంజాబీ సుబాగా, పంజాబీ భాష అధికార భాషగా ప్రకటించాలని కోరారు. ప్రాంతీయ సంఘాలకు యిచ్చిన అధికారాలను మళ్ళీ పరిశీలించాలని కూడా కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

మధ్యవర్తిత్వం సూచనపై తారాసింగ్ వివరణ

అమృతసర్, సెప్టెంబర్ 5—పరువు ప్రతిష్ఠలకోసం ప్రభుత్వం ఏ కోర్కెను ప్రతిఘటిస్తున్నదో దానిని మధ్యవర్తిత్వం ద్వారా ఆమోదించేందుకు ప్రభుత్వానికి మరొక అవకాశం యివ్వడంకోసం పంజాబీ సుబా సమస్యపై మధ్యవర్తిత్వం సూచనచేసినట్లు మాస్టర్ తారాసింగ్ నిన్న పత్రికా ప్రతినిధులతో చెప్పారు. తనకు సంబంధించినంతవరకు తను జాతి (సిక్కులను) ప్రజల నైతిక శక్తిపై దెబ్బతీయడానికి అవకాశం యిచ్చేదిలేదని స్పష్టీకరించారు.

ప్రధాని నెహ్రూ తన సద్దతుల విషయంలో నియంతగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ అంతటి బాధ్యతాయుతమైన పదవిలో అంత మూర్ఖంగా వ్యవహరించే వ్యక్తి మరొకరిని చూడలేనని పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు మాస్టర్ తారాసింగ్ సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ సూచించిన ఉన్నతాధికార సంఘం విచారణ అంశాలలో పంజాబీ సుబా ప్రశ్నను చేర్చినప్పటికీ ఆ సూచన తనకు సూక్ష్మతం కాజాలదని చెప్పారు. పంజాబీ సుబా కోర్కెను ఆమోదించడమా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం మొదట తేల్చుకోవాలని అన్నారు. ఏక భాషాసూత్రాన్ని ఇదివరకే ఆమోదించారని చెప్పారు. కాకపోతే ఇప్పటికైనా ప్రభుత్వం సిక్కులకు న్యాయం చేయదలచుకున్న పక్షంలో శ్రీ నెహ్రూ సూచనవంటి సంఘాలు ప్రభుత్వానికి పరువు నిలుపుకొనే సాధనంగా ఉపయోగపడగలవని వివరించారు. పంజాబీ సుబాను తెచ్చిపెట్టని విచారణ సంఘంవల్ల ఉపయోగం ఏమిటని కూడా ప్రశ్నించారు.

ప్రభుత్వశాఖలలో అవినీతి నిర్మూలన

శ్రీ శాస్త్రి సూచనలు

ఢిల్లీ, సెప్టెంబరు 5—అవినీతి నిరోధక చర్యలను మరింత కట్టుదిట్టం చేయడానికి తగిన పద్ధతులు రూపొందించడంలో దేశీయాంగ శాఖ సలహా సంఘంలోని కొందరు పార్లమెంటు సభ్యులకు ఇతరులు కొందరికి అవకాశం యిచ్చే విషయం ఆలోచనలో ఉన్నట్లు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పారు.

ప్రభుత్వ శాఖల్లో నీతి నియమాలను గూర్చి నిన్న దేశీయాంగ శాఖ సలహా సంప్రదింపుల సంఘం చర్చ సందర్భంగా శ్రీ శాస్త్రి మాట్లాడుతూ తను తలపెట్టిన పనికోసం అవసరమైన పక్షంలో రాజ్యాంగాన్ని కూడా సవరించవలసి ఉంటుందని చెప్పారు.

సభ్యులు కొందరు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనకు ప్రత్యేక పోలీసుశాఖ నిర్మాణంతో బాటు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికీ పద్ధతిలో నియమావళిలో కొన్ని లోపాలు ఉన్నవని పేర్కొన్నారు. నేరం చేసిన ఉన్నతోద్యోగులపై సరాసరి విచారణ జరపాలని మరి కొందరు కోరారు.

శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ అవినీతి నిర్మూలనకు విస్పష్టమైన సలహాలు, వాటిని అమలు జరుపడం, నేటి నియమ నిబంధనలను సరళంగా పరిష్కరించడం అవసరమని చెప్పారు. సభ్యులు తమలో తాము చర్చించుకొని కొన్ని నిర్దుష్ట చర్యలు సూచించే ఎడల ప్రభుత్వానికి ఎంతో సహాయకారిగా ఉంటుందని అన్నారు.

వెయిన్ గంగ వరదల్లో ముగ్గురి మృతి

ఆస్తులకు అపారనష్టం

నాగపూర్, సెప్టెంబర్ 5—వెయిన్ గంగా నదిలో వరదల మూలంగా ముగ్గురు మరణించినట్లు కన్హాన్ నది వరదలవల్ల భాండరా జిల్లాలో కొన్ని లక్షల రూపాయలు విలువగల ఆస్తులు కొట్టుకొని పోయినట్లు కొత్తగా వచ్చిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ప్రాణాలు కోల్పోయిన ముగ్గురిలో ఇద్దరు స్త్రీలు. ఒకరు ఇల్లు కూలిపడడంవల్ల మరణించారు. మిగతా యిద్దరు వెయిన్ గంగ వరదలో కొట్టుకొనిపోయారు.

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో మహారాష్ట్రలోని భాండరా జిల్లాలో మళ్లీ భారీ వర్షాలు కురవడంవల్ల వెయిన్ గంగా నదిలో నీటిమట్టం మరి కొంత పెరిగింది. అందువల చాందా జిల్లాలో అనేక గ్రామాలలోకి వరదనీరు ప్రవేశిస్తున్నది. ముందు జాగ్రత్తకోసం కొన్ని గ్రామాలనుండి ప్రజలను ఖాళీ చేయించారు.

భాండరా జిల్లాలో 200 గ్రామాలకు వరద దెబ్బతగిలింది. రైలు మార్గానికి గండ్లు పడడంవల్ల రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

వరద ప్రాంతాల పరిస్థితి పరిశీలనకు బయలుదేరిన మహారాష్ట్ర మంత్రులు పోలీసు ఉద్యోగి వెయిన్ గంగ ప్రవాహం దాటలేక దోవలో గంగా జరివద్ద నిలబడిపోయారు.

ఖాయిర్‌భంగా చెరువుకు గండ్లు పడడం వల్ల ఝూడుడుముల గ్రామంలో 150 యిండ్లు నీటిలో కొట్టుకొని పోయినవి.

చిత్తూరు కళాశాల తరగతుల ప్రారంభం

చిత్తూరు, సెప్టెంబరు—5 చిత్తూరులోని ప్రభుత్వ ఆర్ట్సు, సైన్సు కళాశాల తరగతులు గత సోమవారంనుండీ ప్రారంభించారు. ప్రసిద్ధ కవి శ్రీ శంకరంబాడి సుందరాచారి "వాన్యాని" 'గీతాంజలి' గానం చేశారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఓ. కె. సుబ్బరాజు ఇట్లా అన్నారు:—కొలది కాలంలో ఈ కళాశాల స్థాపనకు తోడ్పడిన ప్రభుత్వం ప్రజలకు కళాశాల తరఫున ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ కళాశాల పథకాన్ని త్వరగాపూర్తి చేయించేందుకు స్థానిక ప్రజలు ప్రభుత్వం మరికొంత శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. కళాశాలకై ప్రస్తుతం ఏర్పాటు చేసిన తాత్కాలిక భవనాలకు, ఇతర ఖర్చుల క్రింద సాలీనా రూ 60 వేలు ఖర్చు కానున్నది. శాశ్వత భవన నిర్మాణానికై 75 ఎకరాల వైశాల్యం గల ఒక స్థలాన్ని నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను. ఈ దినం 106 మంది విద్యార్థులు హాజరైనారు. మిగతా విద్యార్థులు కూడా త్వరగా కళాశాల తరగతులలో ఈ వారంలోపల చేరుతారని ఆశిస్తున్నాను.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ సిండికేట్ సభ్యుడు శ్రీ కోలా సుబ్బరామయ్య, శ్రీ వి. కె. రాజగోపాల అయ్యంగార్, జిల్లా విద్యాశాఖ ఉద్యోగి శ్రీ ఆర్. రాఘవులు శెట్టి, శర్మన్ షర్సన్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి యస్. డి. శౌరి, బహూశార్థ సాధక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యస్. వెంకట్రామరెడ్డి చిత్తూరు పురపాలక సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ యన్. పి. వీరరాఘవులు నాయుడు పాల్గొన్నారు.

బాలభట శిక్షణశిబిరం

మదనపల్లె వద్దనున్న హార్సిలీ కొండలలో బాలభట అధ్యాపకుల శిక్షణ శిబిరం జరిగింది. శిబిర నిర్వాహకుడు శ్రీ యం. జి. సాంబయ్య, రాష్ట్ర బాలభట సంస్థ అసిస్టెంటు కమీషనర్ శ్రీ వి. కె. రాజగోపాల అయ్యంగారు ఉపన్యసించారు.

మరికొన్ని అరెస్టులు

స్వర్ణదేవాలయంలో లేదా నిర్దేశించిన సిక్కు గురుద్వారాలలో ఉపవాసం ప్రారంభించవద్దని మాస్టర్ తారాసింగ్‌ను కోరుతూ గత మాసం 9 తేది జారీచేసిన తాత్కాలిక నిషేధపుటుత్తర్వును గురుద్వారాల న్యాయ విచారణ సంఘం నిన్న ఖాయపరిచింది.

144 వ సెక్షన్ క్రింద జారీచేసిన నిషేధాజ్ఞను ఉల్లంఘించినందుకు నిన్న జలంధర్‌లో 5 గురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. శాంతికి భంగం కలుగుతుందనే అనుమానం క్రింద భటిండాలో నిన్న 4 గురు కమ్యూనిస్టులను మరో 7 గురు అకాలీలను అరెస్టు చేశారు.

యుద్ధ ఖైదీలపై కువాయత్ దౌష్ట్యం

ఇరాక్ ప్రధాని ఆరోపణ

బాగ్దాద్, సెప్టెంబర్ 4— కువాయత్ ప్రభుత్వం ఇరాక్ యుద్ధ ఖైదీలను చిత్రహింసల పాలు చేస్తున్నదని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశిం నేడు ఆరోపించారు.

కువాయత్ రాజు శ్రీ షేక్ సూచనలపై షేక్ ప్రతినిధులు ఇరాక్ యుద్ధ ఖైదీలను నానా విధాల హింసించారని తనకు వార్తలందినట్లు చెప్పారు. తన వలలో చిక్కుకున్న వారిపై శ్రీ షేక్ మరుగ కాచిన నీటినిపోయించాడని ఆరోపించారు.

ఇద్దరు ఇరాక్ సైనికులు కువాయత్ నుండి తప్పించుకొని రాగలిగారనీ, అందులో ఒకరి భుజాలపై బొబ్బలు లేచివున్నాయనీ అన్నారు. "ఈ నేరానికి ప్రత్యేకంగా శ్రీ షేక్‌కు తగిన శాస్తి" చేయాలని కూడా అన్నారు.

"ఆల్బాహ్రా" అనే వార్తా పత్రిక ప్రతినిధితో ప్రసంగిస్తూ శ్రీ కాశిం, ఇరాక్ ప్రభుత్వం కువాయత్‌పై తనకు గల హక్కులను వదలుకొనదనీ, ఆ ప్రాంతాన్ని పునరార్జించుకోవడానికై శాంతియుతంగా ప్రయత్నిస్తుందనీ అన్నారు. "దీని అర్థం, బానిసలూ, తొత్తులూ వగా ప్రజలనుహింసిస్తూవుంటే మేము చూస్తూ చేతులు కట్టుకొని కూర్చుంటామని భావించడానికి వీలులేదు. ఇరాక్ నుండి బ్రిటన్‌ను వెళ్ల గొట్టడం చరిత్రాత్మకమైన బాధ్యతగా ఇరాక్ భావించింది" అని కూడా అన్నారు.

పురాతన భవనంకూలి ముగ్గురిమృతి

అమృతసర్, సెప్టెంబరు 5—వర్షం మూలంగా అమృతసర్ పట్టణంలోని పురాతన మూడంతస్తుల భవనం కూలిపోవడంవల్ల నిన్న ముగ్గురు మరణించారు. మరో 5 గురికి గాయాలు తగిలినవి. గాయపడినవారిని వెలుపలికి తీసి ఆస్పత్రికి చేర్చారు.

పట్టణంలో మరో రెండుచోట్ల కూడా ఇండ్లు కూలిపోయినవి. ఒక ఇంటిలోని స్త్రీకి గాయాలు తగిలినవి.

వర్షాల మూలంగా సక్కిహుదిరా కసూర్ నలా వాగులు పొంగి పక్కన ఉన్న పంట భూములను ముంచివేసినవి.

కోటగిరి ప్రజలకు మదపుటేనుగు బెడద

ఉదకమండలం, సెప్టెంబరు 5—కోటగిరి ప్రాంతంలో ప్రజలను ఒక మదపుటేనుగు భయభ్రాంతులను చేస్తున్నది. ఇటీవల ఒకరిని చంపివేసినదని వార్తలు వచ్చాయి.

ఏనుగుకు పిచ్చి ఎక్కినదని ప్రకటించి తగు కట్టుదిట్టాలలో ఉంచడానికి ఉద్యోగులు చర్యలు తీసుకొంటున్నారు.

అల్జీరియా గుర్తింపు

(1 వ పేజీ తరువాయి)

సంఘానికి చెందిన ఇద్దరు సభ్యులు తప్ప మిగిలిన వారందరూ తమ సభ్యత్వాలకు రాజీనామా లిచ్చారు.

ఈ పురపాలక సంఘం మేయర్‌ను జులై 19 న హత్య చేశారు. అప్పటినుంచీ క్రొత్త మేయర్‌తో సహా సభ్యులందరికీ ఫ్రెంచి తీవ్రవాద సైన్యాలనుండి బెదిరింపు ఉత్తరాలు వస్తున్నాయి. అందులో సభ్యత్వాలకు సెప్టెంబరు 4 లోపల రాజీనామా నివ్వకుంటే హత్య చేస్తామని బెదిరించారు.

క్రొత్త మేయర్ ఇంటి ఎదుట రెండు ప్లాస్టిక్ బాంబులు ప్రేలిన తరువాత ఈ బెదిరింపు ఉత్తరాలు రావడం ప్రారంభించాయట.

భద్రతా చర్యలు

ఫ్రాన్సులో ఇటీవల పోలీసులపై అల్జీరియా ముస్లిం జాతీయవాదుల దాడులు విజృంభించి నందున, వాటిని ఎదుర్కొనడానికై తాము నూతన భద్రతా చర్యలను తీసుకొన్నామని పారిస్‌లోని పోలీసు కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

ఇకపై ఇటువంటి సంఘటనలు, జరిగిన వెంటనే ముస్లింల "అనుమతి పత్రాలను" పరీక్షించడం జరుగుతుందనీ, నికరమైన ఉద్యోగం, నివాసం లేనట్లు తేలినవారిని వెంటనే అల్జీరియాలోని వారి స్వగ్రామాలకు పంపించి, గృహ నిర్బంధంలో ఉంచుతారనీ తెలియజేశారు.

ఫ్రాన్సులోని అల్జీరియా కార్మికులనుండి నెలసరి విరాళాలను విధిగా వసూలు చేస్తున్న జాతీయ విముక్తి ఉద్యమం సభ్యులను పట్టుకోడానికి ఇట్టి చర్యలు బాగా ఉపకరిస్తాయని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

కాంబోడియా, ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాలు ఈ వరకే అల్జీరియా ప్రభుత్వాన్ని గుర్తించాయి. ఘనా ప్రభుత్వం కూడా గుర్తిస్తున్నదని శ్రీ ఎన్క్రుమా ప్రకటించారు. ఇవ్వాళ మహాసభలో మాట్లాడుతూ కాంగో ప్రధాని శ్రీ సిరిల్ఆదూలా త్వరలో తాము అల్జీరియాను గుర్తించనున్నటు వెల్లడించారు. శ్రీ ఆదూలా నేడు ప్రసంగించ ప్రారంభించగానే ప్రతినిధు లనేకులు వచ్చి వారితో కరచాలనంచేశారు.

అల్జీరియాకు పరిగణన

అల్జీరియా విప్లవ ప్రభుత్వానికి యుగోస్లావియా ఇంతవరకూ లాంఛనంగా మాత్రమే పరిగణన నిచ్చినదనీ, ఇకనుంచీ పూర్తిగా పరిగణను ఇస్తుందనీ శ్రీ టిటో ప్రకటించారు.

భిలాయ్‌కి సోవియట్ ఇంజనీర్లు

మాస్కో, సెప్టెంబర్ 5—భిలాయ్ కర్మాగారంలో లోహపు పనుల విస్తరణకై భారత ఇంజనీర్లకు సహాయం చేసే నిమిత్తం సోవియట్ ఇంజనీర్ల బృందం నిన్న ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇందుకు అవసర మయిన సరంజామాను రష్యా యే సరఫరా చేస్తుంది.

కారణం ఆయన కాంతామణి....

జీవితం అన్న తర్వాత ఎంతవాడికైనా తిప్పలు తప్పవు. ఆ తిప్పల్లో అనేకరకం మళ్ళీ. అనుకొని తిప్పలు వచ్చిపడుతూ వుంటాయి సంసారాల్లో, వ్యక్తులు దానికి బాధ్యు లనుకొంటారు పామాన్యులు. కాని ఆ తిప్పలు కొన్ని మానవులు కల్పించుకొనేవి వుంటాయి. . . కొన్ని భగవంతుడు చెప్పకుండా పైనుంచి విసిరేవివుంటాయి...

మొన్న ఒకరు పుత్తరం వ్రాస్తూ వ్రాశారు "మా సోదరుడి సంసారం చెప్పలేని అధోగతిలో పడింది. కారణం ఆయన కాంతామణి. శాంతమూర్తి అని చేసుకొన్నాడు. మేము అలాగే అనుకొన్నాం. ఆవిడ 'నమ్రత' చూస్తే నారీ లోకానికే కానుక అనిపిస్తుంది. ఇక మావాణ్ని ఆవిడ పెట్టే తిప్పలు ఇన్నీ అన్నీ కాదుట. దాంతో అతడి మతి చలించిపోయింది. . పోనుపోను మనోవ్యాధిగా మారింది— మరింకేవిధంగా మారుతుందో. . . మొత్తానికి పెళ్లి మావాణ్ని అంతులేని కడగళ్లలో పడేసింది' అని—

ఇలా చాలా సంసారాల్లో అనుకోని తిప్పలు—వచ్చిపడుతూనే వుంటాయి. . . కొందరు చెప్పుకోరు. . . అదో తప్పని వారి బాధ. . .

ఎన్ని తిప్పలు కుప్పపోసి వుంటాయో!....

చాలామంది అత్తగార్లు అంటూ వుంటారు "అంతవరకూ మావాడు పాదుశాలాగా వున్నాడు. నవ్వుతూ మాట్లాడేవాడు. రివ్వున నడిచేవాడు. . . ఆవిడ అడుగు పెట్టింది వట్టి పకీరుగా మారిపోయాడు. ఆ ముఖాన నవ్వే లేదు. ఆ నడకలో విసురేలేదు. . . మనస్సు నలిగి నల్లేరుకాడ అయిపోయింది. ఏంచేస్తాడు? పైకి చెప్పుకొంటే ఒక తిప్పలు. . . చెప్పుకోకపోతే మరో తిప్పలు. . .' అని.

ఎవరి జీవితం ఎప్పు డెలా మారుతుందో ఎవరికి తెలుసు! అదంతా భగవంతుడి లీల. . . జీవితానికి వెలుగు కల్పించే నాథుడు దొరికాడని ఆడపిల్లలు అత్తింటికి వెడతారు. గంపెడాశతో వెడతారు. . . సంపెంగ తావులు వెంటబెట్టుకు వెడతారు. ఆ కొంప చివరి కెలాటి దవుతుందో. . . ఎన్ని తిప్పలు అక్కడ కుప్పలు పోసివుంటాయో వారి కేం తెలుసు!. . .

అత్తగారు గడుసు కావచ్చు — ఆడబిడ్డ గయ్యాళి కావచ్చు. . . మగడు కొరకంచు కావచ్చు. . . మామ మూలకాకిలాగా కూర్చోవచ్చు. . . వాళ్ల కోర్కెలు కుక్కగొడుగుల్లాగా మొలవవచ్చు. . . వాళ్లల్లో మంచి అనుకొని నక్కకూతలు బయలుదేరవచ్చు. . . ఇవన్నీ అనుకోని తిప్పలుకాక మరేమిటి చెప్పండి!

ఏవో చల్లని జల్లులు కురుస్తాయని ఆశించినచోట, ఉరుములు మెరుపులు వచ్చిపడటంతో, ఇవతలవాళ్ల ఆశయాలు దూదిపింజల్లాగా ఎగిరిపోలేయి. . . మిగిలేది, ఎక్కడో దూరంగా, ఆధ్యాత్మిక ప్రపంచపు టంచుల్లో... 'సతీధర్మం' అనే మిణుగురు పురుగుల వెలుగు... అదైనా అందరికి కనిపించదు. . .

సంసారాల్లో 'ఐలక్'లు

ఇటీవల పాకిస్తాన్‌లోవున్న ఐలక్ అనే గ్రామంలో— అనుకోకుండా ఆకాశంమీదనుంచి, నల్లటి రాళ్లవాన కురిసిందిట. పైగా కాస్త కూస్తరాళ్ళా!. . . ఒక్కొక్కటి నాలుగుపౌనుల బరువుందిట. . . చిన్నచిన్న రుబ్బుపత్రా లంత వున్నాయన్నమాట. . . ఎలా కురిశాయో తెలియదు. . . శాస్త్రజ్ఞులు పరిశోధన చేసినా వివరాలు తెలియలేదట. . .

ఆ వాన ఇంకా కొంతకాలం కురిసినట్లయితే— అయూబ్‌ఖాన్‌గారు ఏ గోవర్ధనమో, ఎత్తాల్సి వచ్చేదే. . . ఎందుకనో ఆ వర్షం కొంతసేపే కురిసిందిట. 'ఇదేం పాపం ?' అనుకొన్నారట అక్కడివారంతా. పాకిస్తాన్‌లో 'ఐలక్' గ్రామంవున్నది విన్నాం. .. రాళ్లవాన. కురిసిందని పత్రికలద్వారా తెలుసుకొన్నాం సంసారాల్లో ఎన్ని "ఐలక్" లున్నాయో. . . అనుకోకుండా ఆడవాళ్ల నెత్తిన ఎన్ని రాళ్లవానలు కురుస్తూ వుంటాయో ఎవరికితెలుసు!.. ఆ రాళ్లతో తల చిట్లినా, చిల్లులుపడినా — ఆ సతీమణులు అరిచేతో తల నదిమిపట్టుకొని, అత్తెసరు పెట్టవలసిందే. . . ఆయన గారిని సంతృప్తిపరచవలసిందే!. . .

వాటిని గురించి ఎవరన్నా ప్రశ్నిస్తే "ఇవన్నీ తప్పని తిప్పలే!. . . చివరి ఘడియదాకా తప్పవు. . . వారికి నా గుణాలు నచ్చవు. . .' అని గుండెలు రాయి చేసుకొంటారు. . .బండలు తలమీద పడుతున్నా ఒక్క అడుగు అవతలకు వెయ్యరు. . .

'ఆయనగారి మనస్సులో ఎప్పుడూ నల్లమబ్బులు కమ్ముకొనేవుంటాయి. . . కాని, ఎలాటి వర్షం కురుస్తుందో ఆ సమయందాకా తెలియదు' అన్న దొకామె. అందులో పిడుగులూ వుండవచ్చు. . . గుండ్రాళ్లూ వుండొచ్చు.... ఒకప్పుడు తిట్లతోనే పోవచ్చు" అని వ్రాసిందొకామె స్నేహితురాలికి వుత్తరం వ్రాస్తూ....

సంసారం పట్టి ఉసముల వాన

మా వూళ్లో ఒకామె తన సంసారాన్నిగూర్చి చెపుతూ "ఆ! ఏం చెప్పను! సంసారం అనుకోవడమేగానీ వట్టి ఉసములవాన! ఒకప్పుడు ఉసములు ఇల్లంతా చుట్టివేసి, నానా తిప్పలూ పెడతాయి. . . అన్నం తిననియ్యవు. నీళ్ళు త్రాగనియ్యవు. . . ఆయన ఇంట్లో అడుగు పెట్టినా అంతే' అంది— ఇక ఆవిడ చేసే దేం వుంది ? ఎక్కడికిపోతుంది ఎందులో వురుకుతుంది ?

కాని నిజంగా ఉసమలవాన కురిసినప్పుడొకసారి మనుషులు తట్టుకోలేక సముద్రంలో వురికారుట. దాంట్లో తలముంచుకొని కూర్చున్నారుట... ఈ సంఘటన జరిగింది ఇంగ్లాండులో. . . చాలామంది కులాసా జీవులు సముద్రతీరానికి వెళ్ళారట. . అక్కడ వట్ట పగ్గాలు లేకుండా గంతులు వేస్తున్నారట. . ఇంతలో, అనుకోకుండా ఆకాశంమీదనుంచి పది జల్లులు పడ్డాయట. వాటివెంటనే ఉసమల వాన కురిసిందిట. . . రెండుమైళ్ల వైశాల్యం ఉసమలతో నిండిపోయిందిట.

ఇక వాటి కొంటెతనానికి అంతులేదుట. జంటల్ని విడదీసినాయట. . . చెక్కిళ్లమీద కుట్టి మంటలు పుట్టించాయట. . . వెంటపడి తరిమాయట. .. వాటిబాధ భరించలేక, ఆ స్వైర విహారులు 'పాహి మాం, పాహి మాం' అటూ ఇటూ పరుగులు తీశారట. అయినా అవి వదలలేదు. ఇక గత్యంతరంలేక సముద్రంలోకి ఉరికారుట.

అక్కడకూడా ఉసమల దండు ప్రత్యక్షమైంది. ఇక లాభంలేదని తలలు నీళ్లల్లో ముంచి కూర్చున్నారట. ఎంతసేపని అలా వుండగలరు ? మునగనూ తేలనూ ప్రారంభించారట. ఆ ఉసములు వారిచేత అలా ఎంతసేపో ఉప్పునీటిస్నానం చేయించాయట. ఎప్పటికోగాని అవి తొలగిపోలేదట.

మరి పైన చెప్పిన ఇళ్లాలు "మావారు ఇంటికొస్తే ఉసముల వర్షం అనడంలో ఇంతే బాధా అనుభవించి వుంటుంది. . .

కప్పలవాన: పీతలవాన:

కొందరు భర్తలు ఇంటికి వచ్చినప్పటినుంచీ తిట్టిపోస్తూ వుంటారు. . . అందులో కొందరు వాడేది వట్టి ముతకదారం. . . అందులో హాస్యం వుందనీ చమత్కారం వుందనీ వారి భావం. . . అలాటి తిట్లు తిట్టి, వారే పొట్ట పట్టుకొని నవ్వుకొంటూ వుంటారు. . . భార్య సిగ్గుతో తలవంచుకొని, ఏ వంటింట్లోకో పారిపోవడం జరుగుతుంది.

బహుశః ఈ తిట్లవర్షాన్ని పీతలవర్షంతో కప్పల వర్షంతో పోల్చవచ్చేమో! ఈ వానలు కూడా ఇంగ్లాండులోనే కురిసినాయిమరి. 1881 మే 28 వ తేదీన పెద్దగాలివాన తర్వాత అనుకోకుండా పీతలవాన కురిసిందిట వార్సెస్టరులో. ఆ తర్వాత వీధులనిండా ఎక్కడపడితే అక్కడ పీతలేనట.

పోతే 1921 ఆగస్టు 17 వ తేదీన లండనులో కప్పలవాన కురిసిందిట. ఎక్కడ చూచినా చిన్ని చిన్ని కప్పలు. . . ఇళ్లనిండా అవే. . . . తోటలనిండా అవే. . . నీళ్లల్లో అవే. . . గోడల మీదా అవే. . . ఒక్క అడుగువేస్తే పదికప్పలు ఎగిరి గంతులేసేవట. వీటన్నిటినీవట్టి దూరంగా పడెయ్యడానికి ఎంతమందో సిబ్బంది కావలసి వచ్చారుట. ఆ పని పూర్తి అయ్యేవరకూ ఏ కొంపలోనూ ఎవరూ సరిగ్గా అన్నం తినలేదుట— నిద్ర పోలేదు. పక్కమీద ఎంద కప్పలు. . . . కుర్చీల్లో కప్పలు. . . వాటిని ఎగరగొట్టి కూర్చుంటే ఎక్కడనుంచో ఒకటి ఎగిరివచ్చి నెత్తిన పడటం. . . ఆ వ్యక్తి ఉలిక్కిపడి పరుగెత్తడం ... ఆ అవస్థ వాళ్లకే తెలియాలి ..

ప్రతివ్యక్తీ, తన శక్తిననుసరించి, కప్పల తాళాల కనుగుణంగా నాట్యమాడినవాడేగాని వూరుకొన్నవాడు లేడుట లండనులో. ఎన్నాళ్ళో దాకానో ఈ కప్పల విచిత్రం చెప్పుకొని కడుపుబ్బ నవ్వుకొనేవారుట. ఆ ఒక్కసారేకాదు కప్పలవర్షం . . . తిరిగి 1939 లో విల్ట్‌షైరులో చిన్ని చిన్ని కప్పలవర్షం విస్తారంగా కురిసిందిట. . .

అక్కడా ఇక్కడా ఎగిరి చివరికి అవన్నీ నీళ్ల తొట్టెల్లో, పంపులచుట్టూ చేరాయట. . . అందువల్ల సంసారులు చాలా ఇబ్బందిపడ్డారుట. చివరికి, దయతలచి లాభంలేదని ...



ఎన్ని తిప్పలు కుప్పపోసివుంటాయో!....

రష్యాచే రెండవ అణ్వస్త్ర పరీక్ష

అదే ప్రాంతంలో నిన్న తిరిగి ప్రయోగం

వాషింగ్టన్, సెప్టెంబరు 5 — నిన్న తిరిగి మధ్య ఆసియాలో సెమిపలాటినిన్క్ ప్రాంతంలోనే రష్యా రెండవ అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపినట్లు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది. మొదటి పరీక్షగాని, ఈ పరీక్షగాని జరిపినట్లు ఇంతవరకు రష్యా ప్రకటించలేదు.

మునుపటిలాగే ఈ అస్త్రం కూడా తిరిగి గాలిలోనే పేల్చారట. ప్రయోగించిన బాంబు కొద్దిపాటివేలటన్నుల ప్రేలుడు శక్తి కలిగినది మాత్రమేనని అమెరికన్ అణుశక్తి సంఘం అధ్యక్షుడు డా. గ్లెంటన్‌సీబర్గ్ ప్రకటనలో వెల్లడించారు.

జెనీవాలో అణ్వస్త్ర నిషేధ సమావేశం తిరిగి శనివారంనుండి ప్రారంభించడానికి మూడు అగ్రరాజ్యాలు ఒప్పుకొన్నవన్న ప్రకటన జరిగిన కొద్ది గంటలలోనే ఈ రెండవ ప్రేలుడు జరిగిందన్న ప్రకటన వచ్చింది.

కెన్నెడీ—మాక్మిలన్‌లు చేసిన విజ్ఞప్తిపై రష్యాచే పాటవ పరీక్షలు ఆగుతవని రాజకీయ వేత్తలు భావించారు గానీ, ఆ విజ్ఞప్తి అందేలోపలే ఇది జరిగి ఉండవచ్చునని కొందరు సమాధానపడుతున్నారు. అయినా శనివారం నాడు అణ్వస్త్ర నిషేధ సమావేశం జరపాలనే అమెరికా బ్రిటన్‌లు నిశ్చయింతో ఉన్నవట.

ఈ ప్రయోగాలకు దిగటంలో రష్యా రాజనీతి దృష్ట్యానూ, ప్రచార దృష్ట్యానూ కూడా పెద్ద పొరపాటు చేస్తున్నదని అధికారులు విమర్శించారు. అయితే అమెరికా మాత్రం పాటవ పరీక్షల నిషేధ సూత్రానికి కట్టుబడే ఉంటుందన్నారు

రష్యన్ వర్గాల వ్యాఖ్య

బెల్గ్రేడ్‌లోని రష్యన్ వర్గాలలో ఒకరు రష్యా అణ్వస్త్ర పరీక్షా ప్రయోగాలపై వ్యాఖ్యానిస్తూ "ప్రపంచంలో రాజ్యాల బలాబలాల స్థితి తారుమారయింది శక్తి చూపి బెదరిస్తామనుకొన్నవారిని శక్తితోనే ఎదిరించడంలో తొలి ప్రేపకులుగా మమ్మల్ని ప్రపంచం నిందిస్తుందన్న భయం మాకు లేదు!" అని అన్నట్లు తెలుస్తోంది.

ఛోటా నాగపూర్‌లో కాంగ్రెస్ పలుకుబడి

అభివృద్ధికి శ్రీ సంజీవరెడ్డి సూచన

రాంచి (బీహార్) సెప్టెంబరు 5—ఛోటా నాగపూర్‌లాంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధనకు అక్కడి చిన్న చిన్న పార్టీలు కాంగ్రెస్‌తో విలీనం కావడం మేలుగా ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

గిరిజన ప్రాంతమైన ఛోటా నాగపూర్‌లో అఖిల భారత స్థాయి పార్టీలనుండి గొప్ప ప్రతిఘటన లేకపోయినప్పటికీ క్రిందటి రెండు జాతీయ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడం విచారకరమని అన్నారు.

ఎన్నికలతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలు యీ ప్రాంతంలోని ఆదివాసులలో కాంగ్రెస్ కార్యక్రమం ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్‌వాదులు తమ విభేదాలను విస్మరించి సమైక్యంగా వ్యవహరించని పక్షంలో ఇతర పార్టీలు మీటర్ల అభిమానం చూరగొనగలవని హెచ్చరించారు.

ఛోటా నాగపూర్ ప్రాంతంలో దీక్షాబద్ధులైన కాంగ్రెస్ కార్యకర్తలు కనీసం 150 మంది అదే పనిగా కృషి చేయాలని, ఒక్కొక్కరు 50 గ్రామాలలో కాంగ్రెస్ సిద్ధాంతాన్ని కార్యక్రమాన్ని ప్రచారం చేయాలని సూచించారు

విజయానికి పాటుబడాలి

శ్రీ నీలం సంజీవరెడ్డి ధన్‌బాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌వాదులు కులతత్వం, మురాతత్వారి విసర్జించాలని సలహా యిచ్చారు. ధన్‌బాద్ వివిధ జాతులకు నివాసమైన పారిశ్రామిక ప్రాంతం అని, కాబట్టి యిక్కడ కులతత్వం, మురాతత్వాలకు అవకాశం ఉండరాదని చెప్పారు.

వచ్చే ఎన్నికలలో నూటికి నూరుపాళ్ల విజయానికి కాంగ్రెస్‌వాదులు చిత్తశుద్ధితో విశ్వాసపాత్రంగా కృషి చేయాలని ఉద్బోధించారు. కాంగ్రెస్ లక్ష్యాలను ప్రచారం చేసేందుకు ప్రజలతో సంబంధాలు పెట్టుకోవాలని కోరారు

శ్రీ సంజీవరెడ్డి రాక సందర్భంగా ధన్‌బాద్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంపై విభిన్న అభిప్రాయాలు కలిగిన కాంగ్రెస్‌వాదులు కొందరు కొన్ని ఫిర్యాదులు చేశారు.

బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ కయ్యూం అన్సారీ, ప్రధాన కార్యదర్శి శ్రీ కమలనాథ్ తివారీలతో కలసి శ్రీ సంజీవరెడ్డి నిన్న సింద్రీకి వెళ్లారు. అక్కడ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కార్మికులు తమ శక్తిని నిర్మాణాత్మకంగా వినియోగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు సలహా యిచ్చారు.

ఫ్రాన్సు అణ్వస్త్రపరీక్షలు చేయరాదని బ్రిటన్ అమెరికాలు అడగలేదేమి?

ఇప్పుడు రష్యాకు విజ్ఞాపన చేస్తున్నందుకు బెల్ గ్రేడ్ మహాసభలో ఆశ్చర్యం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 5 —

రష్యా తిరిగి ప్రారంభించిన అణ్వస్త్ర పరీక్షలు కూడవనీ, వాటిని విరమించాలనీ బ్రిటన్ అమెరికాలు చేసిన విజ్ఞాపన తటస్థ రాజ్యాల నాయకుల మహాసభ వారికి బాగానే ఉన్నది కానీ, ఇల్లాంటి పరీక్షలను ఫ్రాన్సు చేస్తుండగా, బ్రిటన్ అమెరికాలు ఏ విధమైన విజ్ఞాపననూ చేయలేదేమి అని పలుపురు విచారపడుతున్నారు. సహారాలో అణ్వస్త్ర పరీక్షలు జరపరాదని ఆఫ్రికా రాజ్యాలు ఎంత చెప్పినా ఫ్రాన్సు వినలెదు. పాశ్చాత్య రాజ్యాధినేతలు ఫ్రాన్సుకు విజ్ఞాపనలేవీ చేయలేదు.

నిన్న రాత్రి మహాసభ ఒయిన తర్వాత ప్రతినిధులందరూ 45 మైళ్ల దూరాన డాన్యూబ్ నది తీరాన ఉన్న ఒక పురాతన 'అస్ట్రియూహాంగిరి' కోటలో, శ్రీ టిటో ఏర్పాటుచేసిన విందుకు వెళ్లారు

ఈ సమయంలో రష్యా రెండవ అణ్వస్త్ర పరీక్ష చేసినట్లు వార్త వచ్చింది ఒక ప్రతినిధి "ఇది దారుణం, చాలా దారుణం" అన్నారు.

అయితే రష్యాపట్ల ఏ ప్రతినిధి కూడా ఏవగింపు చూపడం లేదు. దీనికి కారణం, వెంక ఫ్రాన్సు పట్టుదలగా అణ్వస్త్ర పరీక్షలు జరిపి ఉండడమే.

ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్షలు చేసిన వాటికంటే, ప్రస్తుత పరిస్థితులు భిన్నం కావు అని పలువురి అభిప్రాయం.

రష్యా అమెరికాలకే పరిమితం కారాదు

"యుద్ధం—శాంతి"కి సంబంధించిన విజ్ఞాపనను ప్రత్యేకంగా మహాసభ ప్రకటనగా రష్యా అమెరికాలకే పరిమితం చేయటం కూడదని చాలామంది ప్రతినిధుల అభిప్రాయం. ఇల్లా ఒక ప్రత్యేక ప్రకటనను రష్యా అమెరికాలకోసం తయారుచేస్తే, దానివలన ఇతర తీర్మానాలు ప్రాముఖ్యం కోల్పోతాయని శ్రీ టిటో కూడా భావిస్తున్నారు. అగ్రరాజ్యాలకు చేసే ఈ విజ్ఞాపనను మొత్తం ప్రకటనలో చేర్చాలని వీరి ఆశయం.

భారత ప్రతిపాదనను బలపరుస్తున్న దేశాలలో బర్మా, సింహళం, సైప్రెస్ ఉన్నాయి

యుద్ధం—శాంతి' తీర్మానానికి ప్రాధాన్యం యివ్వాలనే భారత వాదానికి, ఇండొనీసియాతో సహా అనేక దేశాలు వ్యతిరేకులు. సామ్రాజ్యవాద వినాశనానికి కూడా అంతే ప్రాధాన్య మివ్వాలని వీరి వాదం. ప్రపంచంలో అనేక దుస్సంఘటనలకు, ఉద్రేకాలకు కారణమని ఇండొనీసియా భావిస్తున్నది.

అయితే ప్రాధాన్యక్రమం నిర్ణయించడంలో మాత్రమే ఈ భేదాలు వస్తున్నాయి. కానీ, ఈ సమస్యల పట్ల ప్రతినిధులలో భేదాభిప్రాయాలు లేవు.

హర్షధ్వానాలలో పాల్గొనని ఇద్దరు

నిన్న సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎన్‌క్రుమా ఇట్లా ప్రసంగించారు:—"ఈ మహాసభలో ముఖ్యమైన అంశం, అల్జీరియా విప్లవ ప్రభుత్వం పాల్గొనడం, అసగా మనం స్వతంత్ర అల్జీరియాను గుర్తిస్తున్నామని విదితమవుతున్నది. అల్జీరియాకు సమితిలో సభ్యత్వం ఇవ్వాలని నా అభిప్రాయం"

ఈ మాటలు విని ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు. శ్రీ నెహ్రూ, శ్రీ సుకర్నో మాత్రం హర్షధ్వానాలు చేయలేదు.

ఫ్రాన్సుతో తాము సంప్రతింపులు ప్రారంభించడానికి సిద్ధంగానే ఉన్నామనీ, రంగుజాతులవారికీ, అల్జీరియా ప్రజలకూ విముక్తి కలిగించే ఉపాయాన్ని మహాసభ ఆలోచించాలనీ, అల్జీరియాను ముక్కలు చేయడానికిగానీ, సహారాను వదలుకొనడానికిగానీ తాము సిద్ధంగా లేమని అల్జీరియా ప్రధాని శ్రీ యూసుఫ్ బెన్ ఖెద్దా ప్రకటించారు.

కేవలం రాజ్యాధిపతులతోనే ఒక ప్రత్యేక రహస్య సమావేశం జరిపి కొన్ని ముఖ్య విషయాలను చర్చించాలని ప్రతినిధులు ఒప్పుకున్నారు. కొందరు ముఖ్యులతో ఒక ఇష్టాగోష్ఠి ఏర్పాటు చేస్తే బాగుంటుందని శ్రీ సుకర్నో ప్రతిపాదించగా, అందరూ సమావేశం కావాలనీ, తాను ఆ సమావేశంలో కొన్ని ప్రతిపాదనలు చేయనున్నానని శ్రీ నాసర్ ప్రతిపాదించారు.

విజ్ఞాపనలు

మాల్టాదీవి బ్రిటన్ సామ్రాజ్యం నుంచి విముక్తి చెందడానికి తటస్థ రాజ్యాలు తోడ్పడాలని మాల్టా లేబర్ పార్టీ నాయకుడు శ్రీ ఆంటన్ మింటాఫ్ ఒక విజ్ఞాపన చేశారు. బ్రిటన్ కొత్త రకం వలసతత్వాన్ని అమలు చేస్తున్నదనీ, సమితి ఆధ్వర్యాన మాల్టాలో ఎన్నికలు జరిపి స్వాతంత్ర్యం ఇప్పించాలనీ విజ్ఞాపనలో వున్నది. అల్జీరియా, బెర్లిన్ - పశ్చిమ ఇరియా ప్రాంతాల ప్రజలకు ఉన్న స్వాతంత్ర్యపు హక్కు మాల్టావారికీ ఉన్నది అని వీరు వాదించారు.

అంతర్జాతీయ నిరాయుధీకరణకై 25 తటస్థ రాజ్యాల నాయకులు అవలంబించిన వైఖరి, వలసవాదం పట్ల వైముఖ్యం ప్రోత్సాహకరంగా ఉన్నవని బ్రిటిష్ గయానా పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు శ్రీ చెడ్డీ జగన్ ఒక సందేశం పంపించారు.

జాతి విద్వేషాన్ని తుదముట్టించడానికి సమితి ద్వారా తటస్థ రాజ్యాలు పూనుకోవాలనీ, నైరుతి ఆఫ్రికా పైన దక్షిణాఫ్రికా ధర్మకర్తృత్వాన్ని తొలగింప చేయాలనీ దక్షిణాఫ్రికా ఐక్య పక్షం ఒక విజ్ఞాపన చేసింది. ఈ పక్షంలో పాన్ ఆఫ్రికనిస్ట్ కాంగ్రెసు, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు, ఇండియన్ కాంగ్రెసు, నైరుతి ఆఫ్రికా నేషనల్ యూనియన్ చేరి ఉన్నాయి.

యుద్ధ సమస్య ప్రధానమనీ, అది లేకుంటే ప్రాచ్యపశ్చిమ విభేదాలనూ ఉద్రేకాలనూ ప్రధానాంశంగా పరిగణించవచ్చుననీ, ప్రపంచాన్ని అణ్వస్త్ర ఉన్మాదం నుంచి రక్షించాలనీ "అణ్వస్త్ర వ్యతిరేక సంఘం" అధ్యక్షుడు శ్రీ బెర్ట్రాండ్‌రసెల్ ఒక సందేశం పంపించారు.

బెల్‌గ్రేడ్ ప్రజల ఆసక్తి

రేడియో వింటూ కాలక్షేపం

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 5—తటస్థరాజ్యాల నాయకుల మహాసభ మూలంగా యుగోస్లావియాలో పలు ప్రాంతాలలో నిత్య జీవన సరళి తారుమారైనది. కొండ పల్లెలలో ప్రజలు అనేకులు గుర్రాలపై పట్టణాలకు వెళ్లి రేడియోల ద్వారా, టెలివిజన్లద్వారా, మహాసభ విశేషాలను తెలుసుకుంటున్నారు. పట్టణాలలో వీధులలో రద్దీ తగ్గిపోయింది. అందరూ రేడియోల ముందు, టెలివిజన్లముందు చేరుకుంటున్నారు గ్రామ చావడులలో టెలివిజన్ చూడవచ్చేవారు బారులు తీర్చి నిలిచి వున్నారు. వార్తాపత్రికలు బజారుకు వచ్చీరావడంతోటే అన్నీ అమ్ముడుపోతున్నాయి. వార్తాపత్రికల అమ్మకాలు పెరిగిపోయినాయి.

బ్రెజిల్ పరిశీలకుని నిష్క్రమణ

మహాసభకు హాజరవుతున్న బ్రెజిల్ పరిశీలకుడు శ్రీ డిమెలో ఫ్రాంకోఫిలియో మహాసభ నుంచి నిరసనగా బయటకు వెళ్లిపోయారు.

బ్రెజిల్‌లో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయి కాబట్టి, ఈ పరిశీలకుని అధికారికంగా పాల్గొననిచ్చే వీలులేదని మహాసభ వారన్నారు. అయితే శ్రీ ఫిలియోను వ్యక్తిక పరిశీలకునిగా ఆమోదించడానికి అభ్యంతరం లేదని మహాసభ వారు చెప్పారు. ఇది వచ్చక శ్రీ ఫిలియో నిష్క్రమించారు. ఈ పరిశీలకుని రానిస్తే తాను బయటకు పోతానని క్యూబా బెదిరించింది.

అయితే నిష్క్రమణానంతరం మహాసభ వారు ఈ సంగతిపైన తిరిగి కొంత ఆలోచన చేసి, శ్రీ ఫిలియోకు తిరిగి పరిశీలకుని హోదా నివ్వాలని నిర్ణయించారు. ఈ సంగతిని బ్రెజిల్ రాయబార కార్యాలయానికి తెలియజేయగా వారు శ్రీ ఫిలియోను పట్టుకొని సమాచారం అందజేశారు.

సభాస్థలి మార్పు

ఈ మార్పు మొదలుకొని యుగోస్లావియా పార్లమెంటు భవనంలో జరుగుతున్న తటస్థ రాజ్య నాయక మహాసభ నిన్న యుగోస్లావ్ కేంద్ర పరిపాలనా మండలి భవనంలో సమావేశమవుతున్నది. పార్లమెంటు భవనంలో రేడియోకూ టెలివిజన్‌కూ ఏర్పాట్లున్నాయి. అప్పుడు మహాసభలో జరిగే చర్చలు పొరపాటున ఈ రేడియో తీగెలకు అంది ప్రసారం అగిపోయే ప్రమాదం ఉన్నది కాబట్టి సభాస్థలిని మార్చారు.

కాంగోతో మొత్తం 25 రాజ్యాలు

తటస్థ రాజ్య నాయకుల మహాసభకు కాంగో ప్రధాని కూడా రావడంతో, మహాసభలో పాల్గొంటున్న దేశాల సంఖ్య 25 అయింది. ప్రధాని శ్రీ సిరిల్ అదౌలాతోపాటు ఉప ప్రధాని శ్రీ అంటోనీ గిజెంగా కూడా వచ్చారు కాబట్టి, కాంగోలో అశాంతి నివారణ త్వరలో కానున్నదనే సంతృప్తి అందరికీ కలిగింది.

స్నేహ వృక్షం

బెల్‌గ్రేడ్ ఉద్యానవనంలో శ్రీ నెహ్రూ ఒక 'స్నేహవృక్షం' నాటారు. ఈ ఉద్యానవనంలో 30 ఎకరాలు భాగాన్ని కొత్తగా ఏర్పాటు చేసి దీనికి 'సర్వజాతీవనం' అని పేరు పెట్టారు. శ్రీ నెహ్రూకు రంగు రంగుల దుస్తులు ధరించిన బాలబాలికలు స్వాగతం చెప్పారు. అక్కడి అభిప్రాయాల గ్రంథంలో శ్రీ నెహ్రూ ఇట్లా వ్రాశారు:—ప్రజలమధ్య స్నేహ సౌహార్ద్రాలకు చిహ్నంగా చెట్లు నాటడం సుభప్రదంగా ఉన్నది.

వివిధ దేశాధిపతులు తమ తమ పట్టణాలకు వస్తారని యుగోస్లావియా పట్టణాలలో వివిధ పతాకాలను ఎత్తి స్వాగత సన్నాహాలు చేస్తున్నారు. బెల్‌గ్రేడ్‌లో టెలిఫోన్‌ల సంస్థకు పని హెచ్చింది. ఎవరో ఒకరు ఫోన్‌లో పిలిచి "నాసర్ వైశాల్యం ఎంత?" అని గానీ, "మొరాకోరాజు హాసన్ వయసు ఎంత?" అని గానీ ఏదో ఒకటి అడగటం టెలిఫోన్‌లవారు సమాధానాలు చెప్పలేక సతమతం కావటం జరుగుతున్నది. ఈ పనికి తట్టుకోలేక కొందరు ఉద్యోగులు సెలవు పెశారు.

మంతనాలలో మనఃక్లేశాలు

బర్మా ప్రధాని శ్రీ ఉను ఆహ్వానంపైన వారిని శ్రీ నెహ్రూ, శ్రీ సుకర్నో, శ్రీ ఎన్‌క్రుమా, శ్రీ టిటో, శ్రీ నాసర్ కలుసుకున్నారు. మాస్కోకు శ్రీ నెహ్రూ ద్వారా బెల్‌గ్రేడ్ ప్రకటనను పంపాలని శ్రీ ఉను అభిమతం.

అయితే దీని తర్వాత శ్రీ నాసర్, శ్రీ సుకర్నో కలసి, క్రిందటి ఏడాది సమితిలో ఇటువంటి సమావేశం జరగాలని ప్రతిపాదించిన రాజ్యాల నాయకులను మాత్రమే పిలిచి, శ్రీ ఎన్‌క్రుమా కూడా మాస్కోకు వెళ్లాలని తేల్చారు. ఈ సమావేశానికి శ్రీ ఉనును పిలవకపోవడం శ్రీ నెహ్రూకు శ్రీ ఉనుకు కూడా చిరాకు కలిగించింది. ఈ మంతనాలలోనే శ్రీ సుకర్నోనూ, శ్రీ మొడిబో కీతా (మాలి అధ్యక్షుడు)నూ వాషింగ్టన్‌కు పంపాలని తేల్చారు.

శ్రీ టిటో నిన్న శ్రీ సిరిల్ అదౌలానూ,

మా ర్పెప్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబరు 5—

నవరస్ 8 గ్రాములు		97—00
పాట్నా బంగారు 10 గ్రాములు		126—00
మూసా బంగారం 10 గ్రాములు		124—25
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము		206—80
చిల్లర ధర 10 గ్రాములు		2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ మేలురకం వరకు	రు.	83—35
మధ్యరకం	రు.	80—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (మురంతోసహా) రెడీ	రు.	194—90
1962 జనవరి	రు.	172—00
ఆముదం (226—80 కిలోగ్రాముల.) తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద	రు.	355
కొబ్బరి నూనె (16—5 కిలోగ్రాముల డబ్బా వన్నుతో సహా) క్విలన్	రు.	42/00
రాజా అందు	రు.	41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం	రు.	31/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 5—

వెండి రెడీ	202/40
వాయిదా	202/80
బంగారం రెడీ	123/65
వాయిదా	123/65
సవరను	95/25

గుజరాత్ కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

ఢిల్లీ, సెప్టెంబరు 5—కాంగ్రెసు నాయకులలో అభిప్రాయభేదాలు కారణంగా పదవిలో ఉన్నవారు ఇక విరమించుకోవాలన్న నిబంధనను పాటించకుండా గుజరాత్ ప్రదేశ కాంగ్రెసు ఎన్నికల సంఘం అభ్యర్థుల జాబితా తుది నిర్ణయానికి ఆధిష్ఠానవర్గానికి సమర్పించినది.

శాసన సభకు 154 పేర్లలో ముఖ్యమంత్రి డా. జీవరాజ్ మెహతా, మంత్రుల పేర్లు ఉన్నాయి. లోకసభకు 22 పేర్లలో కేంద్ర మంత్రులు యు. ఎన్. ఢేబర్, మొరార్జీ దేశాయి, గుల్జారీలాల్ నందా, మనూభాయి షా పేర్లు ఉన్నాయి.

శ్రీ నిజలింగప్ప, శ్రీ బాంబోకో కలుసుకున్నారు. శ్రీ బూర్గిబా శ్రీ నాసర్ ... కొందరు పార్టు మాట్లాడుకున్నారు. మొరాకో రాజు శ్రీ హసన్ కూడా శ్రీ నాసర్‌తో మంతనాలు జరిపారు.

శ్రీ మొడిబో కీతా శ్రీ ఎన్‌క్రుమా కలుసుకుని పరస్పరం సంబంధించిన విషయాలను మాట్లాడుకున్నారు. సూడాన్ అధ్యక్షుడు జనరల్ అబ్బూద్ కొంతసేపు శ్రీ టిటోతో మాట్లాడారు.













ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగుతల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదని, అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగల వన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

దక్షిణ రైల్వే

నోటీసు

వాల్తేరునందు పార్శిలు ట్రాఫిక్‌మీద, విశాఖపట్నము టౌనునందు గూడ్సు, పార్శిలు ట్రాఫిక్‌మీద వార్ఫేజి ఛార్జీల వివరములు

1961 అక్టోబరు 1 వ తేదీనుండి వాల్తేరునందు పార్శిలు ట్రాఫిక్‌మీద, విశాఖపట్నము టౌనునందు గూడ్సు మరియు పార్సెల్సు ట్రాఫిక్‌మీద యీ క్రింద వివరింపబడిన ప్రకారము కొత్త వార్ఫేజి చార్జీలు విధింపబడును.

వరుస నెం.	వివరములు	50 కిలోగ్రాములు లేక అందులోని విభాగమునకు, ఒక దినము లేక అందులోని విభాగమునకు :
(1)	డెలివరీకి పార్శిళ్లు లేక గూడ్సు అందు [illegible] 24 గంటలకు ...	చార్జి లేదు.
(2)	అటు తరువాత 24 గంటలకు లేక అందులోని భాగమునకు ...	19 న. పై.
(3)	అటుపైన 24 గంటలకు లేక అందులోని భాగమునకు ...	27 న. పై.
(4)	ఆ పిమ్మట ప్రతి 24 గంటలకు లేక అందులోని భాగమునకు ...	35 న. పై.

ఆదివారములు, రిపబ్లిక్ దినము, ఇండిపెండెన్సు దినములను ఉచితకాలము గాని లేక వార్ఫేజి చార్జీలు లెఖ్ఖ కట్టుటకుగాని లెఖ్ఖకు తీసికొనరు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

పెషావర్‌లోని ఆఫ్గన్ కాన్సులేట్ మూసివేత

సిబ్బందిని కాబూల్‌కు చేరవేసే సన్నాహాలు

కరాచీ, సెప్టెంబరు 5—

క్రితంలో పాకిస్తాన్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ప్రకారం పెషావర్‌లోని ఆఫ్గనిస్తాన్ దౌత్య సంబంధాల కార్యాలయాన్ని (కాన్సలేట్‌ను) నిన్న మూసివేశారు.

మామూలుగా పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం ఈ నెల 6న ఈ కార్యాలయాన్ని మూసివేయ వలసి ఉంటుంది. అయితే గడువు పూర్తి కాకముందే అంటే నిన్ననే ఈ కార్యాలయాన్ని మూసివేశారు. ఈ కార్యాలయ సిబ్బంది ఈ రోజు ఇక్కడి నుండి కాబూల్‌కు వెళ్తుందని తెలుస్తోంది.

ఇక్కడికి వస్తున్న వార్తల ప్రకారం పెషావర్‌లోనూ, పారాచినార్‌లోనూ ఉన్న ఆఫ్గనిస్తాన్ వాణిజ్య సంబంధాల కార్యాలయాలుకూడా నిన్నటినుండే తమ కార్యక్రమాలను విరమించుకొన్నట్లు తెలుస్తోంది. అయితే క్వెట్టాలో ఉన్న ఆఫ్గనిస్తాన్ రాజకీయ సంబంధాల కార్యాలయానికీ, చమన్ వద్ద నున్న ఆఫ్గన్ వాణిజ్య సంబంధాల కార్యాలయానికీ సంబంధించిన వార్తలేవీ తెలియడం లేదు.

పెషావర్‌లోని ఆఫ్గన్ రాజకీయ సంబంధాల కార్యాలయానికి సంబంధించిన వస్తు సముదాయం ఆరుబండ్లలో ఈరోజు కాబూల్‌కు బయలుదేరుతుందనీ, వాటి వెనుకనే ఈ కార్యాలయ సిబ్బందిని మోసుకొని ఒక బస్సు బయలుదేరుతుందనీ ఆ కార్యాలయ ముఖ్యోద్యోగి తెలియజేశారు.

పాకిస్తాన్ అధికార వర్గాలవారు చెప్పినట్లుగా వినవస్తున్న వార్త ప్రకారం పాకిస్తాన్ సరిహద్దుకు అవతలి వైపున ఉన్న టోర్కాం పట్టణం వద్ద ఆఫ్గనిస్తాన్ శకటాలు వేచిఉన్నాయనీ, పెషావర్‌నుండి వెళ్లే ఆఫ్గన్ ఉద్యోగులనూ, వస్తువులనూ టోర్కాం పట్టణం నుండి ఆ శకటాలలో కాబూల్‌కు తీసుక వెళ్తారనీ, పాకిస్తాన్ శకటాలను టోర్కాం నుండి పెషావర్‌కు తిప్పి పంపుతారనీ తెలుస్తోంది.

పాకిస్తాన్ ప్రభుత్వం పాకిస్తాన్‌లోని ఆఫ్గనిస్తాన్ రాజకీయ, వాణిజ్య సంబంధాల కార్యాలయాలను మూసివేయాలని కోరుతూ జారీచేసిన ఉత్తర్వును సెప్టెంబరు 6 లోపుగా ఉపసంహరించుకొనని ఎడల, తాము పాకిస్తాన్‌తో దౌత్యసంబంధాల నన్నిటినీ తెగతెంపులు చేసుకొంటామనిని ఆఫ్గనిస్తాన్ ప్రభుత్వం హెచ్చరిక చేసింది. ఈ హెచ్చరికకు పాకిస్తాన్ ప్రభుత్వం జవాబిచ్చినదీ లేనిదీ ఈ సాయంత్రంవరకు వెల్లడించమని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయోద్యోగులు తెలియ జేశారు.

పొదుపు విషయంలో ప్రజలకు ఆసక్తి

పెంపొందించటమే బహుమతి పత్రాల ఉద్దేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—ప్రజలు తమ ఆర్జనలో ఆదాచేసే అలవాటు కలిగించి ఆ ఆదాయాల వల్ల వారు పంచవర్ష ప్రణాళికల అమలుకు తోడ్పడేటట్లు ప్రోత్సహించడమే బహుమతి పత్రాలు అమలు పరచటంలో, భారత ప్రభుత్వ ముఖ్యోద్దేశ్యమై ఉన్నదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ బహుమతి పత్రాల అయిదవ త్రైమాసిక డ్రాను ప్రారంభిస్తూ చెప్పారు. ప్రజలు యీ బహుమతి పత్రాలలో వేసిన సొమ్ము ఎప్పటికీ భద్రంగా వుంటుందనీ ప్రతివారూ ఒక బహుమతి పొందటానికి అందు అవకాశ మున్నదనీ ఆయన అన్నారు.

తరువాత ఆర్థిక మంత్రి "యన్" సీరీస్ వందరూపాయల పత్రాల మొదటి బహుమతి నెంబరును తీశారు. రూ. 25000 బహుమతి ఆయన తీసిన (015994) నెంబరు పత్రానికి లభించింది. ఈ లాటరీకి అనేక మంది ప్రజలు హాజరయ్యారు.

మద్రాసులో 5 వ డ్రా ఫలితాలు

మద్రాసు, సెప్టెంబర్ 4—నేడిక్కడ జరిగిన బహుమతి పత్రాల అయిదవ డ్రాలో మొదటి రెండు బహుమతుల ఫలితాలు యీ క్రింది విధంగా ఉన్నాయి.

రూ. 100 పత్రాలు:

"కే" సీరీస్ ప్రథమబహుమతి (065885). రెండవబహుమతి (045778), (060860).

"ఎల్" సీరీస్. ప్రథమ బహుమతి (051834). రెండవబహుమతి (038948). (016338).

"టి" సీరీస్. మొదటిబహుమతి (067154) రెండవబహుమతి (090296), (094025).

"డబ్ల్యూ." సీరీస్: మొదటి బహుమతి (037550), రెండవ బహుమతి (06492) (024946).

రూ. 5 పత్రాలు: "ఏ. పి." సీరీస్ మొదటి బహుమతి (359545.) రెండవ బహుమతి: (261587,) (773891.)

"ఏ. డబ్ల్యూ." సీరీస్: మొదటి బహుమతి: (850887) రెండవబహుమతి (065344) (266790.)

"ఏ. ఎక్స్" సీరీస్: మొదటి బహుమతి: (939993) రెండవబహుమతి (584315), (484620.).

"ఏ. వై" సీరీస్: మొదటి బహుమతి: (282057) రెండవబహుమతి (740326), (678816.).

"ఏ. జడ్" సీరీస్ మొదటి బహుమతి: (526804) 2వ బహుమతి (9240951), (042086.)

పార్లమెంటులో :

వివిధ పక్షాల ఎన్నికల చిహ్నాలు

ఎన్నికల సంఘం త్వరలో ప్రకటిస్తుందని వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 4—1962 వ సంవత్సరంలో పార్లమెంటుకూ, శాసన సభలకూ జరుగనున్న జాతీయ ఎన్నికలలో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల అభ్యర్థులుగా పోటీ చేసే వారికి ఎన్నికల చిహ్నాలకు ప్రత్యేకించే విషయమై ఎన్నికల సంఘం త్వరలో పునఃపరిశీలించిన ఒక ఉత్తర్వును జారీ చేస్తుంది.

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ. కె. సేన్ నేడు లోకసభలో ఈ విషయాన్ని వెల్లడించారు. పాతన లక్ష్యాన్ని ఆధారంగా చేసుకొని ఎన్నికల సంఘం, క్రితంలో గుర్తించిన అఖిల భారత ఎన్నికల చిహ్నాల ఎన్నిటినీ మార్చాలని భావించడంలేదని కూడా శ్రీ సేన్ తెలిపారు.

ఇక ఉండబోయే మార్పు చాలావరకు ఈ ఎన్నికల సిద్ధాంత ప్రదానంలో కొంత సాముదాయికంగా ప్రవర్తించడం మాత్రమే అయి వుంటుందని అన్నారు. ఇటీవల జరిగిన రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశంలో సిఫారసు చేసిన సూచనలను ప్రస్తుతం ఎన్నికల సంఘం పరిశీలిస్తున్నదన్నారు.

విద్యుచ్ఛక్తితో రోగాలు బాగుచేసే వైద్యం

రూ. 9 లక్షల ఖర్చుతో ఢిల్లీలో పరిశోధన

విద్యుత్తరంగాల ప్రసారంతో రోగాలను బాగుచేసే విధానాన్ని గురించి పరిశోధన జరపడానికై ఢిల్లీలో రు. 9 లక్షల ఖర్చుతో ఒక సంస్థను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నదని రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోకసభలో వెల్లడించారు.

ఈ సంస్థలో పరిశోధన శాలలూ, చికిత్సాలయం ఉంటాయనీ, విద్యుదయస్కాంతగుణం గల ఐసోటోపులను సాంకేతికంగా ఉపయోగించి రోగాన్ని నిర్ధారణ చేసే విధానాన్ని అవలంబిస్తారనీ అన్నారు.

విదేశాలకుపంపే చేతి పరిశ్రమోత్పత్తులతనిఖీ

విదేశాలకు ఎగుమతి చేయాలని ఒక పరిశీలక సంఘం సిఫారసు చేసిన కొన్ని చేతి పరిశ్రమ ఉత్పత్తులను తప్పనిసరిగా పరీక్షించడం అవసరమా అనే విషయాన్ని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ చేతి పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి విషయమై శ్రీ లాల్. సి. వెర్మన్ నాయకత్వాన ఏర్పడిన సంఘం చేసిన సిఫారసుల విషయమై ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలను త్వరలోనే సభకు సమర్పిస్తారని కూడా శ్రీ మనూభాయ్ షా తెలిపారు.

ఉ. ప్రదేశ్ — బీహార్ సరిహద్దుల సమస్య

ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించడానికై ఒక మధ్యవర్తిని నియమించే విషయమై ప్రధాని శ్రీ నెహ్రూ ఇంకా ఒక నిశ్చయానికి రాలేదని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు లోక్ సభలో తెలియజేశారు.

ఈ సమస్యను పరిష్కరించడానికై ఎవరినైనా ఒకరిని నియమించవలసిందిగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ప్రధాని శ్రీ నెహ్రూను కోరారనీ, అయితే వారు చేసిన సిఫారసుల వివరాలు తనకు తెలియవనీ అన్నారు.

శ్రీ రఘునాథ్‌సింగ్:—ఈ సమస్య గత 30 సంవత్సరాలనుంచీ తెగకుండా ఉన్నవిషయం నిజమేకదా? దీన్ని పరిష్కరించడానికి ఇంకొక 30 సంవత్సరాలైనా పడుతుందా?

శ్రీ శాస్త్రి:—30 సంవత్సరాలు ఓర్పు పట్టిన సభ్యులు తప్పకుండా ఇంకొక రెండు మూడు నెలలు సహనంతో ఉండగలుగుతారు.

అంతకుమునుపు శ్రీ బిభూతి మిశ్రా అడిగిన ప్రశ్నకు వ్రాతమూలకంగా జవాబిస్తూ దేశీయాంగ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బి. ఎన్. దతార్, ఉత్తరప్రదేశ్—బీహార్‌ల ముఖ్య మంత్రులు తమ రాష్ట్రాల సరిహద్దులను గంగా, గోగ్రా నదీతీర ప్రాంతాలలో పరిష్కరించ వలసిందిగా విజ్ఞప్తి చేశారనీ, మధ్యవర్తి పరిశీలనకు సమర్పించవలసిన అంశాలను కూడా ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలూ నిర్ణయించాయనీ, వీటి పైన త్వరలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ అన్నారు.

ఆవ్రో విమానాలు

ఆవ్రో 748 విమానం రెండు మూడు నెలల్లో మొదటిసారిగా ఆకాశంలోకి ఎగురుతుందని రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ మజిథియా నేడు లోక్ సభలో తెలియజేశారు.

కాన్పూరులో జరుగుతున్న విమానాల ఉత్పత్తిలో గణించదగిన అభివృద్ధిని సాధించారనికూడా శ్రీ మజిథియా శ్రీ ఎస్. ఎం. బానర్జీ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

ఈ విమానం బరువు మొత్తం మూడువేల పౌన్లకు పెరిగిందని అన్నారు.

బరువు పెరగడం వల్ల ఇది మోసే బరువు తగ్గుతుందనీ, అప్పుడు దీన్ని ఎన్నుకోవడంలో ముఖ్యాంశంగా తీసుకున్న ఎక్కువ బరువు మోసే యోగ్యత ఎడిపోతుందనీ శ్రీ ఆర్. ఆర్. మొరార్కా చెప్పగా శ్రీ మజిథియా సమాధానమిస్తూ, అలా భావించవానికి వీలులేదని, దీని బరువు పెరిగినప్పటికీ, ఈ లోపాన్ని భర్తీచేయ గల ఇతర అభివృద్ధులను కూడా సాధించారనీ అన్నారు.

మంగోలియాకు సమితి సభ్యత్వం

శ్రీ దుగర్ సురన్ వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 3—సమితిలో సభ్యత్వం కోరడానికి మంగోలియా ప్రజలకు అన్ని హక్కులు ఉన్నవనీ, ఇదొక నూతన సమస్యకాదనీ ఈ విధంగా కోరటం మంగోలియా ప్రజలకు వాస్తవిక హక్కులకు నిదర్శనమనీ భారతదేశంలోని మంగోలియా రాయబారి శ్రీ దుగర్‌సురన్ అన్నారు.

హైదరాబాదులో వారి గౌరవార్థం ఆసియా ఆఫ్రికా సంఘంవారు విందు చేశారు. శ్రీ దుగర్ సురన్ ఇట్లా అన్నారు:—సమితిలో మంగోలియాకు సభ్యత్వం ఇచ్చే సమస్యను గురించి భారత ప్రజలు, ప్రధాని శ్రీనెహ్రూ హృదయపూర్వకంగా సమర్థిస్తున్నందున, భారత దేశానికి మంగోలియా ప్రజల తరపున నేను కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

మంగోలియాతో దౌత్య సంబంధాలు ఏర్పరచు కోవడానికి ఇతర సామ్యవాద దేశాల కన్నా ప్రథమంగా భారతదేశం ముందుకు వచ్చినది. 1921లో మంగోలియాకు స్వాతంత్ర్యం సంభవించినప్పుడు ఆదేశం చాలా అనాగరికంగా వెనుకబడి ఉండేది. ప్రస్తుతం మాదేశంలో వ్యవసాయం, పరిశ్రమలు హెచ్చుగా అభివృద్ధి చెందినవి. పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు చాలా చురుకుగా సాగుతున్నవి. 1965 కల్లా దేశం మొత్తం పూర్తిగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాను. స్వాతంత్ర్యానికి పూర్వం మంగోలియా నూటికి ఒక్కరు మాత్రమే అక్షరాస్యులుగా ఉండేవారు. ఇప్పుడు నూటికి నూరుపాళ్ళు చదువుకొన్నవారు మాదేశంలో ఉన్నారు. ప్రతి వెయ్యమందికి ఒక వైద్యుడు, హెచ్చు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకోగలిగాము.

బీహారులో భూసంస్కరణలు

పాట్నా, సెప్టెంబరు 5—బీహార్ భూసంస్కరణల బిల్లును బీహారు శాసనసభ 15 రోజుల చర్చానంతరం నిన్న రాత్రి ఆమోదించినది.

మొదటి తరగతి భూమికి 20 ఎకరాలు, రెండవ తరగతి భూమికి 30 ఎకరాలు, మూడవ తరగతి భూమికి 40 ఎకరాలు, నాల్గవ తరగతి భూమికి 50 ఎకరాలు, ఐదవ తరగతి భూమికి 60 ఎకరాలు గరిష్ఠ పరిమితిని నిర్ణయించారు.

భట్టాచార్య తరఫున భారతీయన్యాయవాది

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ అనుమతి

ఢక్కా, సెప్టెంబరు 5—

సైనిక న్యాయస్థానం విచారణలో ఉన్న కల్నల్ భట్టాచార్య తరపున భారతీయ న్యాయవాది వాదించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

గతమాసం 31 తేదీనుండి భట్టాచార్య విచారణ రహస్యంగా జరుగుతున్నది.

భట్టాచార్య తరపున వాదించేందుకు భారతీయ న్యాయవాది ఢక్కాకు వచ్చే విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరిని మార్చి గత ఆదివారం ఢక్కాలోని భారత డిప్యూటీ హైకమీషనర్‌కు ఒక ప్రకటన అందజేసినట్లు పాకిస్తాన్ ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

డిప్యూటీ హైకమీషనర్ న్యాయవాది తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక అభ్యర్థన పంపుతూ కల్నల్ భట్టాచార్యను కలుసుకొని మాట్లాడేందుకు సైనిక న్యాయస్థానంలో ఆయన తరపున వాదించడానికి భారతీయ న్యాయవాది ఒకరు ఢక్కాకు వచ్చేందుకు అనుమతి కోరారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ అభ్యర్థనకు జవాబుగా పై ప్రకటన అందజేసింది.

భారతీయ న్యాయవాది ఢక్కాకు రావడానికి ప్రభుత్వానికి ఆక్షేపణ ఏమీలేదని, ఆయన ప్రయాణానికి అవసరమైన అనుమతి పత్రం అందించి ఇతర సౌకర్యాలు చేయవలసిందిగా కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమీషనర్‌కు ఆదేశాలు యిచ్చినట్లు పాకిస్తాన్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నవి.

కాని భట్టాచార్య తరపున వాదించేందుకు ఆ న్యాయవాది సైనిక న్యాయస్థానానికి అభ్యర్థన చేసుకోవలసి ఉన్నదని—అవగా ముద్దాయి (భట్టాచార్య) అందుకోసం విజ్ఞప్తి చేసుకోవాలని వివరించారు.

ప్రస్తుతం ఢక్కా న్యాయవాది ఒకరు. పాకిస్తాన్ సైనిక న్యాయవాది ఒకరు భట్టాచార్య తరపున వాదిస్తున్నారు.

భారతదేశ ఆదర్శం

శ్రీ సిహనౌక్ ప్రస్తుతి

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4—వలస సమస్యల విషయంలో 'ఓర్పు అవసరం—తొందర కూడదు' అని కాంబోడియా ప్రధాని శ్రీ సిహనౌక్ తటస్థ రాజ్య నాయకుల మహాసభలో అన్నారు. పాశ్చాత్యులను గర్విష్ఠులుగా పరిగణించరాదనీ, తెల్లవారిని ద్వేషించడం వల్ల జాతి ద్వేషం పోయినట్లు కాదనీ శ్రీ సిహనౌక్ అన్నారు. వలస తత్వం మూలానే రెండు జర్మనీలు రెండు కొరియాలు, రెండు వియత్నాంలు, ప్రస్తుతం రెండు లావోస్‌లు ఏర్పడినాయనీ,ఇది ప్రజలకు చాలా దుర్గతి కలిగిస్తున్న విధానమనీ విచారించారు. అయినా తొందరపాటు కూడదంటూ సంప్రదింపుల పద్ధతి ఎంతమంచిదో గోవా విషయంలో భారత ప్రధాని శ్రీ నెహ్రూ నిరూపించారన్నారు. "గోవాను భారతదేశం తేలికగా ఆక్రమించు కోవచ్చు. కాని అట్లా చేయలేదు" అని శ్రీసిహనౌక్ ప్రస్తుతించారు.

స్వతంత్ర కెన్యా ఏకైకదేశం మాత్రమే

చీలకలు ఉండవని కెన్యాటా ప్రకటన

నైరోబీ, సెప్టెంబరు 3—"కెన్యా ఎప్పటికీ ఒకే దేశంగా ఉంటుంది. స్వతంత్ర కెన్యానుండి తీరప్రాంతాన్ని వేరుచేసి అక్కడ ప్రత్యేక స్వయం పరిపాలనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమంటూ ఎన్నటికీ జరుగదు" అని మొంబాసాలోని ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ కెన్యా జాతీయ నాయకుడు శ్రీ జామోకెన్యాటా వెల్లడించారు.

కెన్యాకు స్వాతంత్ర్యం లభించేవరకూ తాను విశ్రాంతి తీసుకోనని కూడా అన్నారు. "నన్ను జైల్లో వేసినా నేనక్కడ స్వాతంత్ర్య వాసనలనే ఆఘ్రాణిస్తాను. బయటికి వచ్చిన వెంటనే దానికోసం పోరాట మారంభిస్తాను. మనహక్కుల కోసం జరిగే పోరాటాన్ని జైల్లో పడతానన్న భయంతో నేనెప్పటికీ విరమించుకోను" అని కూడా అన్నారు.

కెన్యాలో స్థిరనివాస మేర్పరచుకొన్న నిజాతీయులను గురించి ప్రసంగిస్తూ స్వతంత్ర కెన్యాలోవారు సలక్షణంగా జీవించవచ్చునని హామీనిచ్చారు. అయితే వారు ఆఫ్రికా జాతీయులకంటే తాము గొప్పవారమన్న అహంభావాన్ని వదలుకోవాలని చెప్పారు. అలా వదలుకొనలేనివారూ, తీరప్రాంతానికి ప్రత్యేక ప్రభుత్వం కావాలని గోలపెట్టేవారూ కెన్యాలో ఉండడానికి వీలులేదనీ, సముద్రం దగ్గర్లోనే ఉండిగనుక వారంతా అందులో పడి పోవచ్చునని అన్నారు.

కాంగో స్వాతంత్ర్యం పొందినప్పటికీ ఖూనీలు, హత్యలవంటి హింసాత్మక చర్యల మూలంగా ఆర్జించుకున్న స్వాతంత్ర్యాన్ని పోనాడుకున్నదని అన్నారు. కెన్యాలో అట్టి పరిస్థితి ఏర్పడడం తమకు ఏమాత్రం ఇష్టం లేదన్నారు. ఆఫ్రికాజాతీయ పాలనలో కెన్యాలో ఉండ దలచుకున్న జాతీయులందరితోనూ శాంతి సౌహార్దాలు కలిగి ఉండడమే తన అభీష్టమని చెప్పారు.

స్వతంత్ర కెన్యాలో బ్రిటన్ స్థావరాలు

కెన్యాకు స్వాతంత్ర్యం ఇచ్చేవరకూ అక్కడున్న బ్రిటన్ స్థావరాల భవిష్యత్తు విషయమై సంప్రదింపులు జరుపడానికి వీలులేదని లండన్‌లోని వలస ప్రాంతాల శాఖోద్యోగి ఒకరు తెలియజేశారు.

అందువల్ల 1962 వ సంవత్సరం ప్రారంభంలో కెన్యాకు స్వాతంత్ర్యం లభించేవరకూ కెన్యాలోని బ్రిటన్ స్థావరాల భవిష్యత్తును గురించిన చర్చలు ప్రారంభం కావని చెప్పారు.

ఈ స్థావరాల విషయమై బ్రిటన్ వలసల శాఖమంత్రి శ్రీ ఇయాన్ మెక్లోడ్ ఇటీవల బ్రిటన్ ప్రభుత్వ పక్షానికి చెందిన 50 మంది కన్సర్వేటివ్ పార్టీ సభ్యుల సభలో ప్రసంగిస్తూ కెన్యాకు స్వాతంత్ర్యం ఇచ్చిన అనంతరం బ్రిటన్ అక్కడున్న తన రక్షణ స్థావరాలను వదలుకోడానికి సిద్ధంగా ఉండవలసి వస్తుందని చెప్పినట్టుగా లండన్‌లోని ఒక ఆదివారం పత్రిక ప్రకటించింది.

ఆ స్థావరాల విషయమై కెన్యా ప్రభుత్వం బ్రిటన్ సంప్రదింపులు జరుపుతుందనీ, అయినా ఆ స్థావరాలలోని సైనికుల శిక్షణాది కార్యక్రమాలకు ముందుగానే వేరే స్థలాలను చూచుకోవడం ఉత్తమమనీ శ్రీ మెక్లోడ్ చెప్పారు.

కెన్యాలోని బ్రిటన్ రక్షణ స్థావరాల కోసం 75 లక్షల పౌన్లు ఖర్చయ్యాయని లండన్‌లోని రక్షణ శాఖోద్యోగి ఒకరు తెలిపారు. ఇకపై ఆఫ్రికా తూర్పు భాగంలోగానీ, ఉత్తర భాగంలోగానీ, మధ్య ప్రాంతంలోగానీ

ఉత్తర రొడీషియాలో దుర్భర స్థితి

నెహ్రూ జోక్యంకోసం విజ్ఞప్తి

నైరోబీ, సెప్టెంబరు 4—ఉత్తర రొడీషియా విషయంలో భారత ప్రధాని శ్రీ నెహ్రూ జోక్యం కలిగించుకోవాలని కోరుతూ దార్‌ఎస్‌సలాం లోని ఉత్తర రొడీషియా సమైక్య జాతీయ స్వాతంత్ర్య పక్షం ప్రతినిధి శ్రీ రోబర్ట్‌స్ఫేవెల్ మకాసా నేడొక విజ్ఞప్తి పత్రాన్ని శ్రీమతి ఇందిరా గాంధీకి సమర్పించారు.

తూర్పు ఆఫ్రికా దేశాలలో తన పర్యటనా కార్యక్రమాన్ని పరిసమాప్తమొనర్చుకొని స్వదేశానికి ప్రయాణమవుతున్న శ్రీమతి ఇందిరా గాంధీకి శ్రీ రోబర్ సమర్పించిన ఈ విజ్ఞప్తి పత్రంలో, ప్రస్తుతం ఉత్తర రొడీషియా పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నదనీ, భద్రతా దళా లవబడేవారు ప్రజలను నానాహింసల పాలు చేస్తున్నారనీ, గ్రామాలకు గ్రామాలనే నాశనం చేస్తున్నారనీ, కాపాడవలసిన బ్రిటన్ ప్రభుత్వమే ఇట్టి చర్యలకు పూనుకుంటున్నప్పుడు తమకు భారతదేశం వంటి మిత్రదేశాల సహాయాన్ని అర్థించడం మినహా గత్యంతరం గోచరించలేదనీ, అందువల్ల వెంటనే శ్రీ నెహ్రూ ఈ విషయమై జోక్యం కలిగించుకొని ఉత్తర రొడీషియా ప్రజానిష్టాన్ని అరికట్టాలనీ కోరారు.

డా॥ఆవో హత్యదర్యాప్తు

షిల్లాంగ్, సెప్టెంబరు 5—నాగా ప్రాంత తాత్కాలిక పాలక వర్గ అధ్యక్షుడు డా॥ఇంకాంగ్లిబా ఆవో హత్యనుగురించి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపించ వచ్చునని నాగా ప్రతినిధి ఒకరు తెలిపారు.

హత్యజరిగిన మొకోచుంగ్‌కు నాగా ప్రాంత కమీషనర్ గత వారంలో వెళ్లారు. వారు తమ నివేదికను కేంద్రప్రభుత్వానికి త్వరలోనే సమర్పిస్తారని తెలుస్తున్నది. ఈ సంఘటనానంతరం నాగా ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు హెచ్చు చేసినట్లు ప్రతినిధి తెలిపారు.

తాత్కాలిక పాలక వర్గం సెప్టెంబరు 20న కోహిమాలో సమావేశమై కొత్త అధ్యక్షుని ఎన్నుకొంటారు. భద్రతా చర్యలు ఇతర పరిపాలనా కార్యకలాపాలను గురించి చర్చిస్తారు.

ఏదైనా కల్లోలం బయలుదేరితే బ్రిటన్ సైనిక విమానాలు అక్కడికి సరాసరి వెళ్లి వాలడానికి వీలులేకుండా స్వతంత్ర్య దేశాల సంఖ్య ఎక్కువైపోయిందనీ, అయినా ఆధునాతన విమానాల ద్వారా కెనియాపై వెళ్లి పసిఫిక్ సముద్రం మీదుగా ప్రయాణించేసి కల్లోలం ఏర్పడిన ప్రాంతాలకు త్వరగా చేరుకోవడం సాధ్యమేనని కూడా ఉద్యోగి తెలియజేశాడు.

ఏడెన్ వద్దనున్న బ్రిటన్ నౌకా, విమాన దళాలు మూలంగా నాయాజ్ కాలువకు తూర్పు భాగంలోని బ్రిటన్ దళాలు చాలావరకూ స్వయం సమర్థం అవిగా ఉన్నాయనీ, అయినా ఈ సామర్థ్యం కొంత పరిమితమైన కాలానికి మాత్రమే చెల్లుబడి అవుతుందనీ అన్నాడు.

రేడియో

(గురువారం, సెప్టెంబర్ 7)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె. వా., 7-15 విజయవాడ వకే, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం. వా., 8-15 హిం. వా., 8-30 సంగీత వివిధ కార్యక్రమం, మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 వార్మికుల కార్యక్రమం, 1-00 స్త్రీ సంసార్, 1-30 రేడియోపాఠశాల (విజయవాడనుండి రిలే), 1-50 తె. వా., 2-10 ఆం. వా., 2-30 వాతావరణ సూచన, సాయంకాలం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 (ప్రాంతీయ వార్తలు), 7-00 తె. వా., 7-15 కలం—ఎ—పేట్, 7-30 టాగూర్ కవిత్వ ప్రశస్తి: టాగూర్ కవిత్వములో విశ్వ జనీనత ప్రసంగము సి. నారాయణ రెడ్డి, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8-40 నీరామ సంగీతం, 8-45 బాపూరాజ్: ఖయాల్, 9-00 ఆం. వా., 9-15 ఉ. వా. 9-30 జాతీయ రూపక కార్యక్రమం (విజయవాడ నుండిరిలే), 10-00 బాపూరాజ్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12-10 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్, 12-30 హైదరాబాదు ఏ వకే, 1-00 కె. ఎస్. నారాయణ స్వామి: వీణ, 2-00 దేవరాయ తిరుప్పావై: విజయమూర్తి వరదరాజ అయ్యంగార్, 2-30 వాతావరణ సూచన, సాయంకాలం: 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 9-00 ఆం. వా., 9-15 లలిత సంగీత్: వి. వసంత, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం: 6-30 భక్తిరంజని: ఆరాధన, రవీంద్రుని గీతావళి, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె. వా., 7-15 ఆముదాల పల్లి వెంకటపతి: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా., 8-15 హిం. వా., మధ్యాహ్నం: 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వీణ: విలయవిద్యాభూషణ, 12-30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదునుండి రిలే), 1-00 ఆముదాలపల్లి వెంకటపతి: నాదస్వరం, 1-30 రేడియో పాఠశాల కార్యక్రమాలలో మతభోధ చర్చ నిర్వహణ: జి. సత్యనారాయణమూర్తి, పాల్గొనువారు: సి. ఆర్. రెడ్డి, కళాశాల విద్యార్థులు, ఏలూరు, 1-50 తె. వా., 2-00 వాతావరణ సూచన, సాయంకాలం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగము (హైదరాబాదునుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8-40 లలిత సంగీతం, 9-00 ఆం. వా., 9-15 ఫిల్మ్‌సంగీతం, 9-30 జాతీయ రూపక కార్యక్రమం, రవీంద్రుని 'లెట్ మై కంట్రీ అవేక్' కు తెలుగు, 10-0 సంగీత నాటిక గీతాలు (ఓరతరమైన), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6-45 మంగళగానం, 7-30 డి. కె. శాంత: గాత్రం, 8-00 మధురగీతం, మధ్యాహ్నం: 1-00 మహిళామండలి (స్త్రీల కార్యక్రమం, 1-30 గానమంజరి, 1-40 హిం. వా., 1-50 గీతమంజరి, 2-40 వాతావరణ సూచన, సాయంకాలం: 5-30 ఆర్. సుందరంపిళ్లై నాదస్వరం, 8-10 గీతమంజరి, 8-40 వాద్యసంగీతం, 8-45 సంగీతవాణి, 9-00 ఎ. వి. సుబ్రహ్మణ్యం, 10-00 సంగీతాస్వ తం, ఎస్. వి. కల్యాణకృష్ణ భాగవతర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7-00 తె. వా., 7-15 సంగీతమంజరి, 8-00 ఆం వా., మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం (తిరుచ్చినుండి రిలే), 1-00 కదంబం, 1-30 ఆం. వా., 1-40 గానమంజరి, 1-50 తె. వా., 2-00 మధుర గీతం, సాయంకాలం: 5-30 సాధ్యాల్ సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6-00 ఆం. వా., 6-20 ఎస్. జ్ఞానంబాళ్, 7-00 తె. వా., 7-15 వీణ: వేణుపు నిలయవిద్యాంసులు, 7-45 రాగం, తానం, పల్లవి టి. ఎస్. సుందరేశ అయ్యర్: వయొలిన్, కుంభకోణం రాజమాణిక్యం పిళ్లై, మృదంగం, లోకాన చతుర మూర్తి బాలసుబ్రహ్మణ్యం: జీసర (ఆడి), 8-30 శ్రోతలు కోరిన పాటలు, 9-00 ఆం. వా., 9-25 వాద్య సంగీతం, 9-30 విజయవాడ వకే, 10-00 మద్రాసు ఏ వకే, 10-30 ప్రసార సమాప్తి.

జీతాలు లేని ఉపాధ్యాయులు

ఏలూరు, సెప్టెంబరు 5—పిఠాపురం పంచాయతీ సమితిలోని ప్రాథమిక ఉపాధ్యాయులకు గత రెండు మాసాలనుండి జీతాలు లేవు. (ఎ. వి.)

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!

బడుగుదేశాలకు అమెరికా సహాయం

425 కోట్ల డాలర్లు కెన్నెడీచే మంజూరు

మసాచ్యుసెట్స్, సెప్టెంబరు 5— విదేశీ సహాయానికి 425 కోట్లడాలర్ల సహాయం చేయాలన్న చట్టంపై అమెరికన్ అధ్యక్షుడు కెన్నెడీ నిన్న సంతకంచేసి శాసనంగా ప్రకటించారు.

"బడుగు దేశాలలో మన శత్రువులు ప్రభావాన్ని పెంచుకొంటున్నారు. వారి స్నేహాన్ని ఇచ్ఛగించని మిత్ర దేశాలందరూ మన సహాయానికై ఎదురు చూస్తున్నారు. మనంవారి ఆశయాలు నెరవేర్చటం అవసరం" అని కెన్నెడీ అన్నారు.

అసలు కెన్నెడీ సమర్పించిన ముఖ్య ఖర్చుల బిల్లును అమెరికన్ కాంగ్రెస్ ఎడిరించి ఉంది. ఇప్పుడు సంతకం చేసిన మేరకే కాంగ్రెస్ ఆమోదించింది.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

చిత్తూరుజిల్లా గజెటుకు అనుబంధము ఏప్రిల్ 1961 ప్రకటన

సవరింపబడిన మ. జి. ము. చట్టములోని సెక్షనులు 309 మరియు 310 క్రింద: చిత్తూరు మునిసిపలు విస్తీర్ణములోని గృహముల కిరువైపుల, ప్రక్కలనున్న అధికస్థలములపై యిదివరకే అంగీకరింపబడిన రేటుల ప్రకారము వాని సాలుసరి విలువలపై ఖాళీస్థలముల పన్ను 1—4—60 తేదీ లగాయతు యీ క్రింది బైలాల ప్రకారము వసూలు చేయు నిమిత్తము, యావన్మంది ప్రజలకు, తెలియజేయునిమిత్తము ప్రకటించడమైనది. సదరు వసూలుకు యీ ప్రకటన తేదీ లగాయతు ముప్పది దినముల లోగా ఆక్షేపణలను కోరడమైనది. ఆక్షేపణ లేమయిన సకాలములో వచ్చిన ఎడల, చిత్తూరు మునిసిపలు కౌన్సిలువారు విచారించి సదరు బయలుజాగా పన్ను విధింపు ఖాయపరచుదురని తెలియ చేయడమైనది.

చిత్తూరు మునిసిపలు కౌన్సిలు వారు తమ 25—3—60 తేదీనాటి తీర్మానము 160 లో 1—4—61 తేదీలగాయతు అమలు చేయునిమిత్తము ఈ క్రింది మోడలు బైలాలను ఆమోదించిరి:

మ. జి. ము. చట్టములోని సెక్షను 306 (2—ఎ) మేరకు గృహముల కిరువైపుల నున్న నివాసస్థలముల విస్తీర్ణమును నిర్ణయించు విధానమునకు మోడలు బైలాలు:

1. 1,800 చదరపు అడుగులు లేక గృహపు భూవిస్తీర్ణమునకు రెట్టింపు, యేది అధికమో యది పూరియిండ్ల కిరువైపుల నున్న స్థలము.

2. 3,600 చదరపు అడుగులు లేక గృహపు భూవిస్తీర్ణమునకు నాలుగింతలు, యేది అధికమో యది కట్టడముల కిరువైపుల నున్న స్థలము.

3. గృహముల భూవిస్తీర్ణమును మాత్రమే సదరు నివేశన స్థలముల విస్తీర్ణమును నిర్ణయించుటకు తీసుకొన వలయును.

పి. మార్టిన్,
కార్యనిర్వాహకోద్యోగి,
మునిసిపలు ఆఫీసు, చిత్తూరు.
తేది 21—4—61.

ఉబ్బసం మందు

కావలెను

అప్పులు

ఏజెంట్లు కావలెను

కావలెను

బీదలకు ఋణాలకై సహకారచట్టు సవరణ

విద్యుచ్ఛక్తి విస్తరణకు ప్రజల సహాయం కావాలని రంగారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రత్యేకప్రతినిధి) చిత్తూరు, సెప్టెంబరు 5 —

పెద్దగా ఆస్తులున్నవారికి తప్ప, బీద ప్రజలకు సహకార సంఘాలలో ఋణాలు లభ్యంకావటం లేదని చెలరేగిన విమర్శదల ఫలితంగా కొద్దిపాటి ఆస్తి వున్నవారికికూడా ఋణాలు లభ్యమయ్యేటట్లు ప్రస్తుత సహకార విధానాలను పునః పరిశీలనచేసి, అవసరమైతే శాసనాలనుకూడా సవరించనున్నామని రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమాలకు ప్రణాళికా పద్దులు సరిపోయినందున ప్రజలనుండి హెచ్చుగా ధనం స్వీకరించేందుకు పంచాయతీ సమితులు కృషిచేయాలనికూడా వారన్నారు.

బొమ్మ సముద్రంలో ఏర్పాటు చేసిన చిత్తూరు పంచాయతీ సమితి మేళా ఉత్సవాలకు మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మంత్రివెంట రాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ యన్. పి. చంగల్‌రాయ నాయుడు వచ్చారు. ఈ సమావేశానికి శాసన సభ్యుడు శ్రీ పి. చిన్నమరెడ్డి అధ్యక్షత వహించారు.

బొమ్మసముద్రంలో బహుళార్థ సాధక పాఠశాల

సముద్ర గర్భంలో అగ్ని పర్వతం

మాస్కో, సెప్టెంబర్ 5—

కాస్పియన్ సముద్ర గర్భంలో ఉన్న ఒక అగ్ని పర్వతం ఒకశతాబ్దంగా మూగగా పడిఉండి నిన్న అకస్మాత్తుగా ప్రేలటం ప్రారంభించి, పొగ మంటలను సముద్ర తటంపైన 600 అడుగుల ఎత్తు వరకూ చిమ్మినదని టాస్ వార్తా సంస్థ ప్రచురించింది.

బాకూ నూనెగనులకు సూటిగా 25 మైళ్ళ దూరంలో ఈ అగ్ని పర్వతం సముద్ర గర్భంలో ఉన్నదట. ముందు ఉరుముల మోతతో పెద్ద శబ్దాలు చేసి, అగ్ని శిలలు, మట్టిగడ్డలు, పొగమంటలు నీటిపైకి చిమ్మినదట. సముద్ర గర్భంలో నూనెగనులకు ఇది తార్కాణమని రష్యా శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

అణ్వస్త్ర నిషేధంపై అగ్రరాజ్య సమావేశం

ప్రయోగాలపై విజ్ఞప్తికి రష్యా మూకీభావం

జెనీవా, సెప్టెంబర్ 5—

అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయం సంప్రదింపులకై బ్రిటన్, అమెరికా, రష్యా—మూడు రాజ్యాల సమావేశం నిన్న తిరిగి ప్రారంభమయినప్పుడు కూడా రష్యాకు అమెరికా, బ్రిటన్‌ల విజ్ఞప్తిపై రష్యన్ ప్రతినిధి ఏవిధమైన వ్యాఖ్యానం సూటిగా చేయటానికి నిరాకరించి ఊరుకొన్నారు. ముగ్గురూ తిరిగి శనివారం సమావేశం అవుతున్నారు.

రష్యా ప్రతినిధి శ్రీ సెమొయాన్ త్సారాప్కిన్ మూడు ఏళ్ళగా సాగుతున్న సమావేశం రికార్డులలో రష్యా తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభిస్తానని గతవారం చెప్పిందని మాత్రం చేర్చారు. ఈ ఒక్కటి పశ్చిమ వర్గాల ప్రశ్నలన్నిటికీ సమాధానమని త్సారాప్కిన్ [illegible] సర్ మైకేల్ రైట్ సూటిగా అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చారని రైట్ తర్వాత తెలిపారు.

బహుశా ఆయనకు మాస్కోనుండి ఇంకా ఆదేశం రాలేదని పశ్చిమ వర్గాలు భావిస్తున్నారు.

తిరిగి శనివారంనాడు సమావేశం కావాలని ప్రతినిధులు ముగ్గురూ అంగీకరించుకొన్నారు.

సత్యవేడులో వర్షం

'వ్యాపారాల్లో తగాదాలు లేకపోవటం సుగుణం'

ఫ్రెంచి వాణిజ్య ప్రదర్శనలో కృశ్చేవ్ ఛలోక్తి

మాస్కో, సెప్టెంబర్ 5—

"ప్రపంచ రాజకీయ పరిస్థితులు చాలా విషమంగా తయారయాయి. కాని వాణిజ్య వ్యవహారాలలో ఇవి ప్రతిఫలించక పోవటం గొప్ప సుగుణం" అని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న మాస్కోలో ఫ్రెంచి ప్రదర్శనం సందర్శించినప్పుడు అన్నారు.

ప్రధాని కృశ్చేవ్ దాదాపు మూడుగంటల సేపు కులాసాగా కబుర్లు చెపుతూ, ప్రదర్శన శాలలన్నీ సందర్శించారు. ఫ్రాంసు ప్రజల పట్లా, అధ్యక్షుడు డిగాల్ పట్ల సుహృద్భావాన్ని వెల్లడిస్తూ, వారి శ్రేయస్సును కోరుతూ, పానీయాలు సేవించారు.

"హిట్లర్‌ను ఎదిరిస్తూ, వారూ మేమూ కలిసి పోరాడాము. ఈనాడు యుద్ధ ప్రమాదాన్ని ఎదిరిస్తూ కలిసి కృషి చేతాము" అని ఫ్రెంచి ప్రజల నుద్దేశించి అన్నారు. ప్రెసిడియం ఇతర సభ్యులు కూడా ప్రదర్శన శాలలు చూచారు.

శనివారంలోగా వినకుంటే విజ్ఞప్తి ఉపసంహరణ

రష్యాకు కెన్నెడీ, మాక్మిలన్‌ల లేఖపై బ్రిటన్ వ్యాఖ్య

కాంగో జాతీయ సైన్యాధికారి పదవి

లుండులాకు ఇస్తారన్న వార్త నిజంకాదని ప్రకటన

లియోపాల్డ్‌విలీ, సెప్టెంబరు 5 —

ప్రస్తుతం జనరల్ మొబుటూ నిర్వహిస్తున్న కాంగో సర్వసైన్యాధికార పదవిని స్టాన్లీవిలీ సైనిక నాయకుడైన జనరల్ లుండులాకు ఇవ్వనున్నారని కైరో రేడియో ప్రకటించిన వార్త నిజం కాదని నేడు కాంగో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఇటీవల కైరోనుండి ఈవిషయమై వచ్చిన వార్తలు పూర్తి నిజమైనవికావని కూడా కాంగో కేంద్రప్రభుత్వ ప్రకటన తెలియజేసింది.

స్టాన్లీవిలీలో శ్రీ అంటోయినే గిజెంగా, కాంగో కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ సిరిల్ అదౌలా కుదుర్చుకున్న ఒడంబడిక ప్రకారం, జనరల్ విక్టర్ లుండులాకు కాంగో సర్వసైన్యాధికార పదవిని ఇస్తారనీ, కాంగో రక్షణ శాఖను లుముంబా అనుకూల పక్షమైన జాతీయోద్యమ పక్ష ప్రభుత్వానికి ఇస్తారనీ కైరోనుండి [illegible]

కటాంగాలో సమితి వ్యతిరేక ప్రచారాలు

కావినా స్థావరానికి ఓబ్రియెన్ ప్రయాణం

మైకేల్ మృతి





★ ఆంధ్రప్రభ ★

సచిత్రవారపత్రిక

64 పేజీలు 13–9–61 25 న. పై.

నవలలు

పథవిహీన	....	'లత'
అనాథ	....	'కొలకలూరి'

కథలు

చిన్నతమ్ముడు	....	'కుంపట్ల'
ఆడినమాట	....	పాలగిరి వేణు, అక్కిరాజు జయదేవ్
ఎన్నికల పంచతంత్రం	....	'రావూరు'
రాజకీయ బేతాళ పంచవింశతి	....	ముళ్ళపూడి వెంకటరమణ
వినాయక రూపకల్పనం (వ్యాసం)	....	తిరుమల రామచంద్ర

ప్రమదావనం

ఎలర్జీ : జవాబులు

చిత్రప్రభ

హిందీ చిత్రసమీక్ష : చిత్రలోకంలో వగైరా

బాలప్రభ

చదువుసంధ్యలపట్ల శ్రద్ధ, పరిశ్రమ .... 'జయశ్రీ'

వారఫలాలు : మన ఢిల్లీ లేఖ

కెన్యా .... కెన్యాటా .... సంపాదకీయం

మధ్య పేజీల్లో: దయానదన్ కార్నివల్‌లో రాజ్‌కపూర్

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటు వారిచే నిర్వహించబడుచున్న కేటరింగు సంస్థలకు 150 టన్నుల పచ్చిబియ్యము సప్లయి చేయుటకై చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వేవారు సీలువేయబడిన టెండర్లు కోరుతున్నారు.

టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ:	11—9—61 సా. 3 గం. లు.
చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు—3 వారికి ధరావతు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేదీ:	16—9—61 సా. 3 గం. లు.
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ:	21—9—61 సా. 3 గం. లు.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదు) కావలసినవారు, ఫారము ఒకటికి రు. 2/— వంతున స్వయముగా గాని లేక మనియార్డరు ద్వారాగాని చీఫ్ క్యాషియరు, దక్షిణరైల్వే, మద్రాసు—3, వారికి మాత్రమే చెల్లించి పొందిన రశీదు దాఖలుపర్చి, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు—3 వారి ఆఫీసునుండి పొందవచ్చును.

ఇతర వివరములు టెండరు ఫారములలో చూడవచ్చును.

మద్రాసు—3,
30—8—1961.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

టెండరు నోటీసు

ఈ క్రింద కనుబరచిన యీ సమితియొక్క రోడ్డుపనులను చేయుటకు 15—9—61 తేదీ సాయంత్రము 4 గంటల వరకు శాత పద్ధతిమీద (percentage basis) సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ప్రతి యొక్క టెండరును ఆయా పనుల ఎదుట చూపిన మేరకు $2\frac{1}{2}\%$ టెండరు డిపాజిట్టు చిత్తూరు జిల్లా ఖజానాలో "గంగాధర నెల్లూరు సమితి ఫండ్సుకు" కట్టి సదరు చలానాను జతపరచవలయును.

	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం
1. గంగాధర నెల్లూరు—ఆవలకొండ రోడ్డు మైలు 0/0 నుండి 3/0 వరకు రిపేర్లు.	3,6000 —	90/—
2. డిటో డిటో స్పెషల్ రిపేర్లు.	4,500/—	115/—
3. డిటో డిటో 3/0 నుండి 6/4 వరకు రిపేర్లు.	5,300/—	135/—

అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు బి. డి. ఓ. గారివల్ల గాని లేక ఆతనిచే అధికారము పొందినవారిచేతగాని టెండర్లు తెరువబడును.

(సం) సి. సుబ్రమణ్యం.
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, గంగాధరనెల్లూరు.

ముంగారి పంట సమస్యలు

సెప్టెంబరు నెలకు సూచనలు

ఢిల్లీ, సెప్టెంబర్ 5—ఇది ఖరీఫ్ పంట కాలము. దీనినే కోస్తా జిల్లాలలో పునాస అనీ, రాయలసీమలో ముంగారి అనీ అంటారు. ఈ పంట ముఖ్యమైంది. ఈ కాలంలో ప్రధానంగా తిండి పంటలగు వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ పైర్లయందు విశేష కృషి జరుగుతుంది.

వరిపైరు అరిష్టములు

వరిపైరు సాగులో తెగుళ్ళు, అరిష్టముల నివారణ ముఖ్యమైన పని. కోడు ఈగ వరి మొక్క మొవ్వు అడుగున చేరితే కాండము, ఆకు ఏర్పడుటకు బదులు ఉల్లికోడు వంటిది బయలుదేరుతుంది. ఈ కోడువేసిన పిలక ఎదగక క్రమంగా చచ్చిపోతుంది. సామాన్యంగా ఆలస్యంగా నాటిన చేలలోనే ఇలా కోడు వేస్తుంది. ఇందుకు అధిక వర్షాలు కూడా తోడ్పడుతాయి. దీని నశింపుకు ఒక గ్యాలను నీటిలో అరఔన్సు గ్యుసరాలు 550 అను మందు కలిపి చల్లాలి. లేదా గెమెక్సీన్ డి. 025 పొడిచల్లి బలమైన ఎరువు వేయవచ్చు.

పైన పిండి కప్పినట్లుండే కొన్ని వర్ల జాతి పురుగులు ఆకులందలి తొడిమల సందులలో చేరి వృద్ధిజెంది దుబ్బులందలి రసమును పీల్చుకుంటాయి. అప్పుడా దుబ్బు పిరిసిస్తుంది. ఇట్లా చెడిన దుబ్బులకు దుంప తెగులు పట్టిందని గాని లేక దుబ్బులు తుంపు పాడిచి పోయినవనిగాని అంటారు. ఈ పురుగు పట్టి దిగనారుతూవున్న మొక్కలు కన్పిస్తే వాటిని పీకి కాల్చివేయాలి. అలా పీకడం ఇష్టం లేకపోతే ఒక గుడ్డను కిరసనాయిలు సబ్బు మిశ్రణంలో తడిపి దుబ్బులు తొడిమలను విడదీసి వాటిలో వుండే పురుగును ఆ గుడ్డతో రాచి చంపివేయాలి. ఈ పని దుబ్బులు దిగనారక మునుపే కనిపెట్టి చేస్తే దుబ్బులు బాగా ఎదుగుతాయి.

మాగాణి గట్లపై ఈ నెలలో గ్లైరిసీడియా, కానుగ, సుంకేసుల వంటి చెట్లు నాటితే పెరిగిన తరువాత వాటిని నేల సత్తువకు ఉపయోగించవచ్చు.

మెట్టవరి కోతలు

ఈ నెలలో మెట్ట వరికోతలు జరుగుతాయి. చేనిని కోసి పనపై బాగా ఎండనివ్వాలి. పన మీద బాగా ఆరకపోతే గింజలను గడ్డిని మళ్ళీ ఎండబెట్టవలసి వుంటుంది. కోత ఆలస్యం చేస్తే వెన్ను లందలి చివరి గింజలు రాలి పోతాయి. అంతేగాక గింజలలో వుండగానే ఎండవలన బియ్యంలో పగుళ్ళేర్పడి తర్వాత దంచినప్పుడు నూక ఎక్కువగా వస్తుంది. కనుకనే వరిచేలను కర్ర పచ్చిమీద అనగా దంటు ఇంకా బింకం కాకముందే కోయాలి. కోసే సమయానికి మెరక ఈనిన గింజలు పాలు పోసుకొంటువున్నా చేనుకోసి పనమీద ఉండనిస్తే అప్పటికి పాలుపోసుకొనని గింజలు పండా గట్టిపడుతాయి.

పయిరు జొన్న

ఆంధ్ర ప్రాంతంలో పెద్ద లేక పయిరు జొన్న సెప్టెంబర్‌లోనే చల్లుతారు. విత్తులను చల్లకముందు వాటిని మొలక కట్టి చూసుకోవడం మంచిది. ఒక చిన్న గుడ్డలో గింజలు మూటకట్టి నీటిలో బాగా నాననిచ్చి మట్టిలో పాతిపెడితే 3—4 రోజులలో మంచి విత్తులు మొలుస్తాయి. నూటికి 90 మొలవకపోతే ఆ విత్తులు శ్రేష్ఠమైనవి కావు.

జొన్న చేనుకు కాటుక తెగులు పట్టకుండా చేసుకోవాలంటే కాటుక సంపర్కంలేని విత్తనాలు ఉపయోగించాలి. ఒకవేళ అనుమానం వుంటే విత్తులను మైలతుత్తపు నీటిలో కొంతసేపు నాననిస్తే వాటికి అంటుకొనివున్న చీడల బీజములు నశిస్తాయి. ఒక కిరసనాయిలు డబ్బా నీటిలో 24 తులాల మైలతుత్తము కరిగించి అందులో విత్తనాలు పోసి బాగా కలిపి దాదాపు పావుగంటసేపు వుంచి గింజలన్నీ బాగా తడిసిన పిమ్మట ఆరనిచ్చి చల్లాలి. ఒక డబ్బా మైలతుత్తపు నీటిలో 4 కుంచాల విత్తులు తడపవచ్చు. లేదా విత్తులను మెత్తని గంధకపు పొడితో కలిపినా వాటి కంటుకొనివుండే తెగులు బీజములు నశించిపోతాయి.

జొన్న విత్తనాలను గొర్రుతో వరుసల మధ్య 11 అంగుళాల దూరం వుండేట్టు విత్తడం మంచిది. దీనివల్ల గుంటక తోలి కలుపు, సులభంగా తీయవచ్చు. అంతేగాక తేమను పదిలపరచి మంచి పంట పండించడానికి వీలవుతుంది. వర్షాలు తక్కువైన ప్రాంతాలలో ఎకరాకు 5 వీసెలు, ఇతర ప్రాంతాలలో 10 వీసెలు విత్తనం పట్టుతుంది.

వేరుశెనగ తెగుళ్లు

ఎర్రకంబళి పురుగులు పెద్దవై హెచ్చు నష్టం కలిగిస్తూ వుంటే ఎండ్రిన్ ద్రావకమును డబ్బా నీటికి ఒక ఔన్సు చొప్పున కలిపి చల్లాలి.

పేను (దోమ)కు బి. హెచ్. సి. 10 శాతం మందు చల్లాలి.

ఆకుచుట్టు పురుగుకు డి. డి. టి. 5 శాతం పొడి చల్లాలి. ఆకుమచ్చ తెగులుకు 1 శాతం బోర్డో మిశ్రమమును స్ప్రేయర్ ఉపయోగించి పిచికారీ చెయ్యాలి.

చెఱుకు పైరు

ఈ నెలలో చెరకు తోటలలోని కాలవలను ఒకసారి మరికొంత లోతుగా తవ్వి బాగుచేసి ఆ మట్టిని కూడాపెడ్డలపై పోసి సర్దాలి. గాలి హెచ్చుగా వచ్చేచోట్ల దుబ్బులు పడిపోకుండా దానికై రెండేసి వరుసల మధ్య పెడ్డలపై 8 అడుగులకొక లావుపాటి వెదురు చొప్పున పాతి, వాటికెడంగా మరికొన్ని వెదుళ్ళను దండెములుగా కట్టి దుబ్బుల క్రింద ఆకులను కొంతవరకు చుట్టి వాటిని దండెములకు ఆనించి బంకెలు వెయ్యాలి.

చెరకు పైరుకు ఈ నెలారంభంనుంచి కాండము తొలుపు పురుగుపట్టి గడ లోపలి భాగమును ఎర్రబార చేస్తుంది. ఈ పురుగును దీపపు లోనులు పెట్టి చంపవచ్చు. పురుగు తొలిచిన గడలను పీకివేసి తగుల పెట్టాలి. 0.1 శాతం ఎండ్రిన్ మందు చల్లాలి. తెల్ల ఈగ తెగులు కన్పిస్తే 5 శాతం బి. హెచ్. సి. మందు పొడి చల్లి అరికట్టాలి. ఎలుకలు గడలను కొట్టి వేస్తూవుంటే గడలకు బొట్లు పెట్టాలి. ఎలుక కన్నములలో పొగపెట్టాలి. జింక్‌ఫాస్ఫైడ్ అన్నములో కలిపిపెట్టి ఎలుకలను నిర్మూలించాలి.

సజ్జ, కొర్రకోతలు

ముందు వెన్నులు కోసుకొని తరువాత దంటు కొయ్యడం అనుకూలమైన పని. కోసిన వెన్నులను కళ్ళంలో బాగా ఎండపెట్టాలి. విత్తనాల నిమిత్తమై మంచి సజ్జ కంకులను ఏరి ఎండబెట్టి విత్తుటకు ముందు నలపవచ్చు. ఈ కంకులను కుండలలో నిల్వచేయాలి. నలిపిన గింజలను బూడిదతో కలిపి అప్పుడప్పుడు ఎండబోస్తూ ఉండాలి. బాగా ఎండబెట్టి సీసాలలో పోసి గాలి తగలకుండా చేస్తే విత్తులు నాలుగైదు సంవత్సరాల వరకు అంతగా చెడకుండా వుండి మొక్క మొలవగలదు. ఒకానొక పరిశోధనలో ఇట్టి విత్తులు నాల్గవ సంవత్సరం చివరన నూటికి 87 గింజలు మొలచినట్లు తెలియవచ్చింది. కంకులను కోసినవెనుక సాధ్యమైనంత త్వరలోనే దంటును కోసి యెండబెట్టి, జాగ్రత్త చేయడం మంచిది. కోయకుండా ఉంచితే ఆదంటు విలువపోతుంది.

కొర్ర పంటకూడా ఈ నెలలోనే కోతకు వస్తుంది. నూర్చిన తరువాత కొర్రలను బాగా ఎండబోసి నిలువచేస్తే వాటికంతగా పురుగు పట్టదు. ఇతర జాతుల విత్తులను పురుగు పట్టకుండా కాపాడడానికై మూటకట్టి కొర్రల రాసిలో పెట్టి పురచడం మన మెరిగినదే.

పొగనారు పెంపకము

లంక పొగాకు విత్తనాలు సెప్టెంబరు మొదటి వారంలో చల్లాలి. ఆగస్టులో చల్లిన పొగనారు మళ్ళకు నారు మూడువారాలది కాగానే బోర్డో ద్రావకం గాని, లేక పెరినాక్సు గాని చల్లాలి. నూరు చదరపు అడుగుల నారు మడికి ఆరు గ్యాలనుల మందు చాలు. మడిలో మందు పార్లిపోకుండా మడి తీసికోగలిగినంత మందు చల్లవచ్చు. వారానికొక మారు చల్లితే చాలు. కాని ముసురు పట్టి వుంటే నాలుగు రోజుల కొకసారి చల్లాలి.

మడిలో మాగుడు తెగులు కన్పించిన వెంటనే తెగులు తగిలిన మొక్కలు పీకివేసి అతావుల బోర్డో ద్రావకం చల్లాలి. నారు ఒత్తుగా ఉన్న చోట్ల కొన్ని మొక్కలు పీకి పల్చనచెయ్యాలి. నాలుగైదు వారాల మళ్ళకు ఒక వీసె అమోనియం సల్ఫేటు 20 గ్యాలనుల నీటిలో కలిపి నీళ్ల చిమ్ముడబ్బాతో చల్లితే నారు బాగా ఎదిగి వస్తుంది. ఎరువువేసిన తరువాత ఒక మారు మడిలో నీరు చల్లితే ఆకుల మధ్య నిలిచిపోయిన అమోనియం సల్ఫేటు రాలిపోయి ఆకు దెబ్బతినదు.

పొగాకు వేసే పొలంలో పచ్చి ఎరువు కొరకు ఏదైనా పైరు వేసివుంటే ఈ నెల మధ్యలోగా ఆ పైరును పడగొట్టి దున్నాలి. ఆ రొట్ట బాగా కుళ్ళి మట్టిలో కలసి పోవడానికి 1½ నెల వ్యవధి వుంటుంది. అట్టి పైరును పూత పూయక మునుపే పడగొట్టి నేలలో కలయ దున్నడం మంచిది.

కొబ్బరి తోటలు

కొబ్బరి తోటలలో ఎరువు వేయుటకు ఈ నెల అనుకూలమైంది. చెట్టుచుట్టూ 10 అ లోతున గొయ్యి త్రవ్వి అందులో 3 వీసెల అమోనియం సల్ఫేటు, 2 వీసెలు సూపర్ ఫాస్ఫేటు, 2 వీసెలమూరియేట్ఆఫ్ పొటాషు 50 వీసెల కంపోస్టు ఎరువు లేదా పశువుల పెంట వెయ్యాలి.

ఈ నెలాఖరున కొబ్బరితోటలలో దుక్కి మొదలు పెట్టవచ్చు. ఇట్టి దుక్కివల్ల కలుపు, గడ్డిగాదం పోతాయి.

కొబ్బరి చెట్లకు ఆకు తెగులు కన్పిస్తే బోర్డో మిశ్రమం లేదా పెరినాక్సు చల్లాలి ఇలా ఏడాదికి మూడు మార్లు చల్లాలి. దుక్కి దున్ని ఎరువు వేస్తూపోతే తెగులు పడ్డ చెట్లు కూడా కోలుకోగలవు.

తోటలో బొంకరి పిమ్మట కూరగాయల చెట్లు వేసివుంటే ఈ నెలలో కలుపురీసి పశువు పెంట, బూడిద, లొయ్య ఆ పెంట ఎరువుగా వెయ్యాలి.

కొబ్బరి చెట్లు చిన్నగా ఉన్న తోటలలో మిరప మొక్కలునాటే మంచి ప్రతి ఫలం పొందవచ్చు. ఒక్కొక్క చెట్టుకు మధ్య 25—30 అడుగుల స్థలం ఉంటుంది. కాబట్టి ఆ జాగా మిరప మడికి తగ్గివుంటుంది. అంతే గాక మిరప మొక్కల పెరుగుదలకై వేసే ఎరువు, చల్లే నీరు, చేసే త్రవ్వకము నేల సత్తువను హెచ్చించి కొబ్బరి చెట్లకు మేలు కలుగ జేస్తాయి. కొబ్బరిచెట్టు వేళ్ళు 80 అడుగుల దూరం వరకు వ్యాపిస్తాయి గనుక మళ్ళలో లభించే ఆహార పదార్థాలను అవి తీనుకో గలుగుతాయి. 5½ అంగుళాలకు ఒక మిరప మొక్క చొప్పున నాటి ఒక్కొక్క వరుస మధ్య 22 అం. ఆ ఎడము వుంచితే మిరప బాగా పండగలదు. ఇలా కొబ్బరి తోటలో వేసిన మిరప పంటవల్ల ఎకరాకు ఏటా అన్ని ఖర్చులు పోను రూ 100 — లు ఆదాయం పొందవచ్చును.

పశువులకు కింకరోగం

పశువుల కింక రోగం తీవ్రమైన అంటు వ్యాధి. మొదట చలితో జ్వరం మొదలై కండ్లు, ముక్కు ఎర్ర బడుతాయి. చొంగ కారుతుంది. నోటిలో పుండ్లుకూడా పుడతాయి. మొదట మలబద్ధం, తరువాత పేడతో జిగురు రక్తం పారుకుంటాయి. అయితే పశువులు త్వరగా చచ్చిపోవు. దీనికి మలబద్ధకం పొయ్యే దాకా రోజుకు పావుశేరు ఆముదం పట్టాలి. ఇదిగాక తవ్వెడు నూకల జావలో 30 చుక్కలు కార్బాలిక్ ఆసిడ్‌వేసి రోజుకొకసారి ఇస్తూ పోవాలి. నూకల జావ తింటే పచ్చిగడ్డి, కాచిన నీరు, ఇస్తూవుండాలి.



మదనపల్లెలో శ్రీ ఋషి వ్యాలీ తరగతుల సమావర్తనోత్సవ చిత్రం. మధ్యనున్నవారు పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి, డాక్టర్ సత్యనారాయణశర్మ (కళాశాల ప్రిన్సిపాల్)



అనంతపురంలో సేవాసమాజం నిర్వహిస్తున్న శిశు విహార్‌లో అదనపు తరగతులకోసం కట్టనున్న భవనానికి కలెక్టర్ శ్రీ కె. వి. రాఘవరావు ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఎన్నికలలో కాంగ్రెసు సాంస్కృతిక ప్రచారం

హైదరాబాదు, సెప్టెంబరు 3—ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు ఇట్లా ప్రకటిస్తున్నారు.—ఎన్నికలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 300 నియోజక వర్గాలకు 300 సాంస్కృతిక దళాలను తయారుచేసి ప్రచారానికి వినియోగించాలని నిర్ణయించడమైనది. ఆంధ్ర జాతీయ ట్రేడింగ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ వేదుల జగన్నాధరావును ఈ సాంస్కృతిక విభాగానికి నిర్వాహకునిగా నియమించారు.

శ్రీ జగన్నాధరావు ఆంధ్రప్రదేశ్‌లోని పైని వివరించిన సాంస్కృతిక దళాల వివరాలను సెప్టెంబరు 15 లోగా ఆయా ప్రదేశాలకు పర్యటించి, సేకరించి, ప్రదేశ్ కాంగ్రెసుకు నివేదిస్తారు. వారి పర్యటనలో కళాకారులెల్లరూ వారిని కలుసుకొని తమ సంసిద్ధతను ఆర్థిక సంబంధమైన వివరాలను ఆయా కాంగ్రెసు కార్యాలయాలద్వారా వారికి అందజేయవలసినదిగా కోరుతున్నాము.

తమ సంసిద్ధతను తెలియజేసిన కళాకారులకూ, వారి దళాలలోని సభ్యులకూ, కాంగ్రెసు ప్రచార విధానాలు, సిద్ధాంతాలు లక్ష్యాలపైనమూ విశిష్టమైన ప్రముఖ విద్వాంసులచే కథానిర్వహణ, సంవిధానంలోనూ శిక్షణ గరపడానికి ప్రదేశ్ కాంగ్రెసు జిల్లా ముఖ్య పట్టణాలలో శిక్షణ కేంద్రాలు నడుపుతారు. ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన దళాలనూ, కళాకారులనూ ఎన్నికలయ్యే వరకూ వినియోగించుకుంటారు.

అన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలు తాలూకా, పట్టణ, మండల సంఘాలతో సంప్రదించి ఆయా జిల్లాలలో గల సాంస్కృతిక దళాల (బుర్ర కథలు, జంగంకథలు, జముకుల కథలు, హరికథలు, ఇతర గ్రామీణ రంగస్థల రూపాల) వివరాలను సేకరించి ప్రదేశ్‌కాంగ్రెసు సంఘానికి సెప్టెంబరు 15 లోగా పంపాలి. ఈ సమాచారం చేరిన వెంటనే ప్రదేశ్ కాంగ్రెసు సంఘ ప్రతినిధి ఆయా సాంస్కృతిక దళాలను స్వయంగా కలుసుకొననిడాకి పర్యటిస్తారు.

కాకినాడ పురపాలక సంఘాధ్యక్షునిపై దావా

కాకినాడ, సెప్టెంబరు 2—దఫాకు రు. 250 కు పైగా పురపాలకనిధులను కాకినాడ పురపాలక సంఘాధ్యక్షుడు ఖర్చు చేయడాన్ని నివారిస్తూ 1959 డిసెంబరు 30 పురపాలక సంఘం ఆమోదించిన పాత తీర్మానాన్ని రద్దు చేస్తూ 1961 ఆగస్టు 3న ఆమోదించిన తీర్మానం చెల్లరాదని ప్రకటించాలని కోరుతూ శ్రీ శ్రీరామమూర్తి మరి 17 మంది సభ్యులు ప్రిన్సిపల్ జిల్లా మునిసిఫ్‌కోర్టులో దావావేస్తూ తాత్కాలిక ఇంజక్షన్ కూడా మంజూరు చేయాలని కోరారు. ప్రిన్సిపల్ జిల్లా మునసబ్ శ్రీ డి. మధుసూదనరావునాయుడు కాకినాడ పురపాలక సంఘాధ్యక్షుని నివారిస్తూ తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వు జారీ చేశారు. శ్రీ టి. ఎస్. ఎస్. రెడ్డి, శ్రీ ఆర్. జగన్మోహన్ దరఖాస్తుదార్ల తరపున వాదించారు.

కోళ్ళకు ఆహారం

కోళ్లకు ధాన్యం ముఖ్యాహారం. వరితవుడు చాలా బలం చేస్తుంది. వీటికి తోడు కొంత పచ్చిక, చెదపురుగులు, మాంసాహారంకూడా అవసరమే. గుడ్లు పెట్టు కోళ్ళకు నత్తగుల్ల పొడి కొంచెం పెట్టడం అవసరం. అలా పెడితే గుడ్లపై పెంకు యేర్పడడానికి వావలసిన సున్నం కోడికి లభిస్తుంది. కోడిపిల్లలకు అవి ఏరుకు తినే గింజలు, పురుగులుకాక, వరి లేక గోధుమ నూకలు పెట్టవచ్చు.

తెలంగాణాలో మద్యనిషేధం

గౌతు లచ్చన్న విమర్శ

హైదరాబాదు, సెప్టెంబర్ 2—తెలంగాణా జిల్లాలలో మద్యనిషేధ విస్తరణ విషయమై కాంగ్రెసు నాయకులు ఊహాగానాలలో పడకుండా ఎదురయే చిక్కులను అర్థం చేసుకోవాలని ఆంధ్ర గీత పనివారి సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న అన్నారు.

మద్యనిషేధం ఆంధ్ర ప్రాంతంలో పూర్తిగా విఫలమయినది. ఆర్థికంగానూ చాలా నష్టపడినది [illegible] తెలంగాణా ప్రజలు అంగీకరించరని శ్రీ లచ్చన్న స్పష్టం చేశారు.

శ్రీ లచ్చన్న ఇంకా ఇట్లా వివరించారు: తెలంగాణాలో మద్యనిషేధాన్ని అమలు జరుపుతే కలిగే పరిణామాల ఫలితంగా జాతీయ ఎన్నికలను తాము ఎదుర్కొనలేమనే భయం కాంగ్రెసు నాయకులకూ లేకపోలేదని అర్థమవుతున్నది. తెలంగాణాలో మద్యనిషేధం అమలుకు వారు సిద్ధంగానూ లేరు. కానీ ఆ పట్టు అసలుకు వదలనూ లేదు.

విరుద్ధ ప్రకటనలు

మూడవ ఆర్థిక సంఘం రాజధానిలో ఉన్నపుడు తెలంగాణాలో మద్యనిషేధ విస్తరణ తృతీయ ప్రణాళికా కాలంలో జరగదనే విషయం ప్రాతిపదికగానే రాష్ట్ర ప్రభుత్వంతో తాము చర్చించినట్లు ప్రకటించారు. కానీ మద్యనిషేధంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కలిగే నష్టాన్ని ప్రణాళికా సంఘం భరిస్తుందని సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇటువంటి సమాచారం ఏదీ అందలేదని ఆర్థిక మంత్రి అంగీకరించారు. ఇట్లా పరస్పర విరుద్ధమయిన ప్రకటనలు కొన్ని వెలువడినాయి.

"ఎన్నికల దృష్ట్యే ఒరిస్సాలో కొత్త ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆధ్వర్యానే మద్యం దుకాణాలను ప్రారంభించడానికి ఆదేశించగా, ఎన్నికల దృష్ట్యేనే మన ఉప ముఖ్యమంత్రి మద్యనిషేధాన్ని విస్తరించాలని వాదించడం వింతగా కనిపిస్తున్నది.

"మొత్తంమీద మన రాష్ట్రంలో మద్య నిషేధ సమస్యకు సరియైన విధానం లేదు. కేంద్ర మంత్రి శ్రీ దాతార్ స్పష్టం చేసినట్లు మద్యనిషేధం పూర్తిగా అమలుకు ఒక గడువు నిర్ణయించలేము."

రాష్ట్ర శాసన పరిశీలన మండలి కార్యక్రమం

భూ సంస్కరణలు, పోలీసు చట్టాల పరిశీలన

హైదరాబాదు, సెప్టెంబరు 3—రాష్ట్ర శాసన పరిశీలన మండలి తృతీయ సమావేశం ఇటీవల జరిగింది. అధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. వీరు కౌలుదారీ, ఎస్టేటు, రెవిన్యూ శాసనాలను, శాసన శాఖ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణ పోలీసు శాఖ శాసనాలను పరిశీలిస్తున్నారు.

ఒక శాసన సభ ప్రతినిధి ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ క్రింది విధంగా తెలియజేశారు: రాష్ట్ర శాసన పరిశీలన మండలిలో ఒక అదనపు కార్యదర్శి, ఒక డిప్యూటీ కార్యదర్శి, ఒక సహాయ కార్యదర్శి ఉంటారు. ఇద్దరు సూపరింటెండెంట్లు, ఒక పర్సనల్ అసిస్టెంట్, ఒక షైపిస్టు, ఇద్దరు స్టెనోగ్రాఫర్లు ఉంటారు. ఈసంఘం ఇంతవరకూ 3 పర్యాయములు సమావేశమైనది. తిరిగి సెప్టెంబరు 30న సమావేశం కానున్నది. ఈ సంస్థ అదనపు కార్యదర్శిగా నియామకమైన శ్రీ కె. కె. రాజ లేపు పదవిని స్వీకరిస్తారు.

సామర్లకోట పన్ను చెల్లింపుదార్లు

హైకోర్టు అప్పీలు

హైదరాబాదు, సెప్టెంబర్ 2—సామర్లకోట పురపాలక సంఘంలో ఆస్తిపన్నును ఐదేళ్ళు కాకపూర్వమే పునర్వ్యవస్థీకరించడం రాజ్యాంగ విరుద్ధమనీ పన్ను నిర్ణయోద్యోగులకు ప్రభుత్వం కార్యాచరణ అధికారాన్ని కలిగించడానికి వీలులేదనీ సామర్లకోట పన్ను చెల్లింపుదార్ల సంఘ కార్యదర్శి దాఖలుచేసిన దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ [illegible] విచారణ చేయుచున్నారు. దరఖాస్తుదార్ల తరపున శ్రీయుతులు ఇ. వెంకటేశన్, సి. అప్పారావు వాదిస్తున్నారు.

హైదరాబాదులో బహుమతి పత్రాల డ్రా

హైదరాబాద్, సెప్టెంబర్ 4—రూ. 100 5,బహుమతి పత్రాల కులుపు ఈ దినం హైదరాబాదులో జరిగింది. ఈ కులుపు కార్యక్రమానికి శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. రూ. 25 వేల బహుమతి నెం. 024553 పత్రానికి దక్కింది.

శ్రీమతి సంజీవయ్య ఇట్లా అన్నారు:— ఈ బహుమతి పత్రాల విధానం కొత్తదేమీకాదు. ద్వితీయ సంగ్రామం కాలంలో బహుమతి పత్రాల అమ్మకం జరిగింది. కానీ ఆ విధానానికి, ప్రస్తుత బహుమతి పత్రాల విధానానికు భేదం వుంది. ప్రస్తుతం వసూలు చేస్తున్న ధనం అభివృద్ధి కార్యక్రమం క్రింద ఖర్చుచేయుటం జరుగుతూ వుంది. ఈ విధంగా ప్రభుత్వం వసూలుచేస్తున్న చిన్న మొత్తాలు ప్రణాళికా పథకాలకు పెద్ద ఆర్థిక వనరులుగా వున్నవి. బహుమతి పత్రాల ద్వారా చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం చాలా వరకూ సఫలమైనదనే చెప్పాలి. ఇంతవరకూ మన రాష్ట్రంలో రూ. 45 లక్షల వరకూ బహుమతి పత్రాలు అమ్ముడు పోయినవి.

ఈ క్రింది నెంబర్లు గల బహుమతి పత్రాలకు రూ. 10 వేలు, 5 వేలు చొప్పున బహుమతులు వచ్చాయి. రూ. 10 వేలు బహుమతి: 086466, 067749.

రూ. 5 వేలు బహుమతి: నెంబర్లు: 007749, 009578, 035135, 013106.

5 గురు లోక్ సేవా సంఘ కార్యకర్తల అరెస్టు

బెంగుళూరు, సెప్టెంబరు 3—విన్న బెంగుళూరులో 5 గురు లోక్ సేవా సంఘ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. వీరు సత్యాగ్రహం చేయాలని తలపెట్టి నినాదాలుచేస్తూ పార్టీ కార్యాలయం నుండి బయలుదేరగా పోలీసులు అరెస్టు చేశారు. మైసూరు రాష్ట్రం పేరును "కర్నాటక" మార్చాలనీ, పలు పర్యాయాలు విధించే అమ్మకం పన్ను విధానాన్ని రద్దు చేయాలనీ, శాసన సభలలో సాధారణ అంశాలపై చర్చలు జరుగుతున్నప్పుడు కాంగ్రెసు పార్టీవారు 'విప్పు' నిర్ణయాలు ప్రవేశపెట్టరాదనీ వీరు కోరుతున్నారు.

స్వతంత్రపార్టీ

వారణాసి, సెప్టెంబరు 4— స్వతంత్రపార్టీ, నూరు పార్లమెంటు స్థానాలకూ, 500 రాష్ట్ర సభల స్థానాలకూ పోటీ చేయనున్నట్లు శ్రీమస్సీ వెల్లడించారు. తమకు పలుకుబడి కల ప్రదేశాలలోనే అభ్యర్థులను పోటీకి నిలబెడ్తామన్నారు. ఏ పార్టీతోనూ ఎన్నికల పొత్తు స్వతంత్రపార్టీ మొత్తంగా పెట్టుకోదుగాని స్థానికంగా కావలసిన చోట్ల చేసుకోవచ్చునని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణం, నిరంకుశత్వనిర్మూలనమే తమ పార్టీ ధ్యేయమని తెలిపారు.

దీర్ఘ సుఖజీవన సిద్ధాంతం

శ్రీ గంగరాజు సుబ్రహ్మణ్య శాస్త్రి వివరణ

కడప, సెప్టెంబరు 4—అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెసు కేంద్ర ప్రబంధక సమితి సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద వైద్య మహామండలి వైజ్ఞానిక శాఖాధిపతి, పండిత గంగరాజు సుబ్రహ్మణ్య శాస్త్రి శ్రీ రామకృష్ణ సమాజంలో ఆయుర్వేద శాస్త్ర ప్రాముఖ్యాన్నీ దీర్ఘ సుఖ జీవన సిద్ధాంత రహస్యాన్నీ గూర్చి ఉపన్యసించారు. సభకు పట్టణ ప్రముఖులు 500 మందికి పైగా వచ్చారు. శ్రీ షడ్దర్శనం సుబ్బరామశర్మ, శ్రీ శాస్త్రిని పరిచయం చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రసంగిస్తూ ఇట్లా చెప్పారు:— "వేదం అపౌరుషేయం ఎట్లో, ఆయుర్వేదం కూడా అపౌరుషేయం. వేదం అనగా విజ్ఞానమని అర్థం. వేద విజ్ఞానం ఐహిక, ఆముష్మికాలకు సాధనమెట్లో, ఆయుర్వేదం కూడా అట్టిదే. యుక్తాహార విహారాలు ప్రధాన ధ్యేయాలు. జీవనం, జీవం ఈ రెంటికి పరస్పర సంబంధం కలదు. సుఖ జీవనంతోనే జీవుడు కూడా సుఖపడగలడు. మితాహారం దానిమూలాన రక్తవృద్ధి, శుక్ల వృద్ధి జరుగుతాయి. వీటిని సురక్షితం చేసుకుంటే ఆయున్సును పెంపొందించు కొనవచ్చును. అట్లా అయితే అకాలంలో కొందరు దేహయాత్ర ఎందుకు చాలించుచున్నారు అనే ప్రశ్న రాగలదు. ఇందులకు తోడుగా కర్మ అనుష్ఠానం ప్రధానం. దేవుని అభిషేకించిన తీర్థాన్ని తీసుకుంటూ, అకాలమృత్యు హరణం అని అంటున్నాము. దీనితో అకాల మృత్యువు తొలగును. వస్తువులు వున్నవి గదా అని అమితంగా భుజించరాదు. తేనె, నెయ్యి సమపాళ్ళగా భుజించరాదని సిద్ధాంతం. అదే పళని సుబ్రహ్మణ్యస్వామి పంచామృతం తీసుకొన్నప్పుడు, తేనె, నెయ్యి, పాలు, పెరుగు, మిగతా సుగంధ ద్రవ్యాలు కలిసి ఉండడంచేత ప్రమాదం వాటిల్లదు. పనుపు, కరివేపాకు వేయని వంట పదార్థాలుండవు. ఈ రెండు వస్తువులు క్రిములను సంహరిస్తాయి. "పొవు" లేక "తిరుగపోత" పెట్టే టప్పుడు జీలకర్ర, ఇంగువ, మెంతులు తప్పనిసరిగ వాడుతారు. దీనివల్ల పైత్యం, అజీర్ణం మున్నగు రోగాలు శాంతిస్తాయి. ఈ పని ఎందుకు చేయవలె అనడం పనికిరాదు. ప్రతి ఒక్క పనికీ కార్య కారణాలు గొడవను ఎత్తరాదు. పెద్దలు చెప్పినట్లు చేయడం మన విధి. అందుకే వేదం ప్రభుశాసనం వంటిది అన్నారు మన పెద్దలు.

"దిన చర్యలో మన వాడకంలో వుండే వస్తువులు ఎందుకు అనే ప్రశ్న లేకనే వాడుకలో వున్నవి. ఈ విధంగా ఉదయం నిద్ర లేచినది మొదలు మరల నిద్రపోయే వరకూ మన జీవితంలోనే ఆయుర్వేద విజ్ఞానం మిళితమై ఉన్నది. ఎల్లరు శ్రద్ధతో చరకం అష్టాంగ హృదయం మొదలుగా గల గ్రంథాలను చదివి, అనాదిగా మన దేశంలో ఉన్న ఆయుర్వేదాన్ని ప్రోత్సహింతురు గాక."

శ్రీ షడ్దర్శనం సుబ్బరామశర్మ వందనలు సమర్పించారు. (స. వి.)

చిత్తూరుజిల్లాలో చెరకుపై తెల్ల ఈగ బాధ

చిత్తూరు, సెప్టెంబర్ 4—సకాలంలో సస్య రక్షణ చర్యల తీసికొనినందువలన, ప్రతిదినం వర్షాలు పడుతున్నందువలనా ఈ జిల్లాలో చెరకుపై తెల్ల ఈగబాధ చాలామట్టుకు తగ్గినది. కడప మొక్కల రక్షణాధికారి, శ్రీ రామాంజనేయులు నాయుడు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ కృష్ణమూర్తి రావు ఈ పురుగు ఎక్కువగా వున్న అరగొండ, దిగువ మాఘం గ్రామాలలోనిపైర్లను పరీక్షించి పురుగు తగ్గినదని చెప్పినారు. కానీ పురుగు గ్రుడ్లు ఆకులపై ఇంకా ఉన్నవని మరల పురుగు వచ్చే అవకాశమున్నదని, రైతులు ఉద్యోగులు కూడా దీనిని గమనించుతూ పురుగు కనిపించిన వెంటనే నివారణకు తగుచర్యలు తీసుకొనవలయునని హెచ్చరించినారు.

పచ్చయప్ప కళాశాల ఆంధ్ర సాహిత్యసమితి

మద్రాసు, సెప్టెంబరు 2—పచ్చయప్ప కళాశాల ఆంధ్ర సాహిత్య సమితి ప్రారంభోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. జి. రాజేశ్వరన్ అధ్యక్షతన జరిగింది. తెలుగు ఆచార్యుడు శ్రీ ఎన్. రామలింగశాస్త్రి, ప్రారంభోపన్యాసకుడు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిని సభికులకు పరిచయం చేస్తూ స్వాగతం చెప్పారు.

శ్రీ సత్యనారాయణమూర్తి తెలుగు సాహిత్యాన్ని గూర్చి విపులంగా చర్చిస్తూ, తెలుగు విద్యార్థులు తెలుగు సాహిత్యం చక్కగా అభ్యసించవలసినదిగా సలహా ఇచ్చారు. సమితి కార్యదర్శి శ్రీ వి. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ నిధి

రూ. 17 లక్షలు వసూలు: ఇంకా 8లక్షలు వాగ్దానాలు

హైదరాబాదు, సెప్టెంబరు 3—శ్రీ భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ నిధికి ఇంతవరకూ తాము రూ. 17 లక్షల వరకూ వసూలుచేశామనీ, ఇంకా రూ. 8 లక్షలవరకూ విరాళాలు ఇస్తామని భక్తకోటి హామీలు ఇచ్చారు అనీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అన్నారు.

ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ వీరిట్లా అన్నారు:—కళ్యాణమంటప నిర్మాణం మార్చి మాసానికి పూర్తి కాకలదు. రాబోవు శ్రీరామనవమి ఉత్సవాలు నూతన మంటపంలోనే జరుగగలవని ఆశిస్తున్నాను.

చిత్రకూటమి పునర్నిర్మాణ కార్యక్రమం కూడా చాలా చురుకుగా సాగుతూ ఉంది. 150 మంది దక్షిణాది శిల్పులు చాలా భక్తితో కృషి చేస్తున్నారు. శ్రీ రామ మహాత్మునికి చిత్రకూటమి ఒక ప్రధాన కేంద్రంగా వెలయుగలదు. భద్రాచలంలో 4 సత్రాల నిర్మాణం కూడా పూర్తి అయినది. త్వరలోనే భోజన శాలల ఏర్పాటు జరుగనున్నది. సత్రాలలో 4 వందల కుటుంబాలకు వసతి ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీశైల క్షేత్ర నిధి

శ్రీ శైలక్షేత్ర పునరుద్ధరణకై రూ. 50 వేలు వసూలు చేయడం జరిగింది. ఈ దేవాలయ పునరుద్ధరణకు ఒక్క 'ఆంధ్ర పత్రిక పునరుద్ధరణనిధి' తప్ప వేరుగా ఏలాటి నిధులను ఏర్పాటు చేయలేదు. ఎవరు వసూలు చేసినా పై నిధిక్రిందనే జమకట్టడం జరుగుతూంది. ఒక్క భద్రాద్రి రామాలయ విషయంలో మాత్రమే పునరుద్ధరణ సంఘంతో నిమిత్తం లేకుండా 'ఆంధ్రప్రభ' వారు ప్రత్యేకంగా ఒక నిధిని ఏర్పాటు చేసి వసూలు చేశారు.

కర్నూలు జిల్లాలోని త్రిపురాంతకపురం దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖవారు చేపట్టనున్నారు. ఈ క్షేత్రం శ్రీ శైల దేవాలయానికి అనుబంధంగా ఉంది పునరుద్ధరణకు రూ. 2 లక్షలు అవసరమని అంచనా.

ఈ దినం శ్రీ చంద్రమౌళి గుంటూరుకు వెళ్లారు. భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ నిధి సమావేశంలో పాల్గొంటారు.

కప్పరాళ్లతిప్ప దొమ్మి హత్యానేరం

14 మందికి కఠినశిక్ష

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబరు 4—కప్పరాళ్ల తిప్ప దొమ్మి, హత్యానేరంలో ముద్దాయిలు 15 మందిలో 7 గురికి 5 ఏండ్లు కఠినశిక్ష మరి 7 గురికి 3 ఏండ్లు కఠిన శిక్ష విధించి 11వ ముద్దాయిని వదలిపెట్టుతూ జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీ జి. గురుమూర్తిరావు తీర్పు ఇచ్చారు.

ఐదేండ్లు కఠిన శిక్ష పడినవారు:— అవుల వెంకటసుబ్బయ్య (ఎ—1), అవుల వసంతం (ఎ—2), గుర్రంకొండ దేవయ్య (ఎ—4), పీట్ల ప్రకాశం (ఎ—7), కుంచెర్ల కృపయ్య (ఎ—10), గడ్డేటి అక్కయ్య (ఎ—12), కుంచెర్ల సుబ్బయ్య (ఎ—14)

మూడేండ్లు కఠిన శిక్ష పడినవారు:— గడ్డేటి పెంటయ్య (ఎ—3) గుర్రంకొండ నాగయ్య (ఎ—5), గుర్రంకొండ చినఓబయ్య (ఎ—6), పీట్ల ప్రియానందం (ఎ—8), కుంచెర్ల చిన గురవయ్య (ఎ—9), అవుల రాఘవయ్య (ఎ—13), మేకం శామ్యూల్ (ఎ—15).

శ్రీ దిద్దాయి పోమయ్య (ఎ—11) ను వదలిపెట్టారు.

పోలీసుల కథనం: "కుంచెర్ల శ్రీ వీరయ్య దంపతులు ఇతరులు మే 1 వ నాగులవరంనుంచి తిరిగి వస్తుండగా కప్పరాళ్లతిప్పవద్ద ముద్దాయి 15 మంది బరిసెలు గొడ్డళ్ల కర్రలతో వారిపైబడి కొట్టగా శ్రీ వీరయ్య మరణించారు. వారి అనుచరులకు గాయాలు తగిలాయి.

"శ్రీ వీరయ్యను చంపాలని, వారి అనుచరులను గాయపరచాలనే ఉద్దేశం ముద్దాయిలు 15 మందికీ ఉన్నది.

"ఈ సంఘటన జరిగిన సమయంలో తాము మరొక చోట ఉన్నామనీ తాము నిర్దోషులమనీ ముద్దాయిలు సాక్ష్యం తెచ్చుకొన్నారు

న్యాయమూర్తి తీర్పుచెప్పుతూ, భారత శిక్షాస్మృతి 302 వ సెక్షన్ క్రింద ముద్దాయి ఏ నేరం చేయలేదనీ, శిక్షాస్మృతి 326—149—147 క్రింటకు వస్తుందనీ, 11వ ముద్దాయితప్ప మిగత అందరూ దొమ్మి హత్యానేరంలో పాల్గొన్నారనీ అన్నారు.

పోలీసుల తరపున ప్రభుత్వ న్యాయవాది శ్రీ సి. రామకృష్ణ, ముద్దాయిల తరపున శ్రీయుతులు ఎస్. జానకిరామయ్య, ఎస్. జయపాల్ వాదించారు.

తిరుత్తణి తాలూకా పంచాయతీలు

తిరుత్తణి, సెప్టెంబరు 4—తిరుత్తణి తాలూకా గ్రామపంచాయతీ అధ్యక్షుల మహాసభ ఇటీవల జరిగింది. చెంగల్పట్టు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. శివసుబ్రహ్మణ్యం, తిరువళ్ళూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ డి. శ్రీధరన్ రాగల అక్టోబరు మాసారంభంనుంచి చెన్నరాష్ట్రంలో అమలుకు రానున్న పంచాయతీ చట్టాన్ని గూర్చి పంచాయతీ అధ్యక్షుల కర్తవ్యాన్ని గూర్చి ఉపన్యసించారు.

కొత్త పంచాయతీ చట్టం విధుల ననుసరించి తిరుత్తణి తాలూకాలో తిరుత్తణి—తిరువాలంగాడు—రామకృష్ణమరాజుపేట—పళ్లిపట్టులలో నాలుగు బ్లాకులుగా అభివృద్ధి సంఘాలు ఏర్పడాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

విశ్వంభర శాస్త్రిగౌర్ నిరాహారదీక్ష

వారణాసి, సెప్టెంబరు 4—కులం లేదా భాష ఆధారంగా విద్యార్థుల్ని కూడా మళ్లీ విభజించడం జరుగదనీ కేంద్ర ప్రభుత్వం వద్దనుండి హామీ పొందడం కోసం అఖిల భారత సంస్కృత విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ విశ్వంభరశాస్త్రి గౌర్ మూడు రోజులుగా విశ్వనాథ దేవాలయం ప్రక్కన ఉన్న 'జ్ఞానవాపి మండపం'లో నిరవధికమైన నిరాహారదీక్షను సాగిస్తున్నారు.

వేదమంత్ర పఠనం మధ్య దీక్ష ప్రారంభం అయింది.

విద్యార్థి సంఘ సంస్థాపకుడు శ్రీ రాంరంగ శర్మశాస్త్రి మాట్లాడుతూ యీ నిరాహార దీక్ష ఎవ్వరికి వ్యతిరేకంగా ప్రారంభించినది కాదని చెప్పారు.

నదీజలాల వివాదంలో ఆంధ్రప్రదేశ్ భవితవ్యం

హైదరాబాదు, సెప్టెంబరు 3—కృష్ణ గోదావరి నదీజలాల వివాదంపై పొరుగు రాష్ట్రాలు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నందున మన రాష్ట్రీయ ప్రాజెక్టులకు భవిష్యత్తులో పెద్దగా అడ్డంకులు ఉన్నట్లు వ్యక్తమవుతున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ వీరిట్లా అన్నారు:—నదీజలాల వివాదంలో ఆంధ్రప్రదేశ్‌కు ఏవిధంగానూ అన్యాయం జరుగకుండా చూడవలసిన బాధ్యత ప్రజలు, ప్రభుత్వంపై ఉన్నది. ఈ తగాదాలో కేంద్రం మౌనంగా ఉండటం ఆంధ్రులకు అలజడి కల్గించింది.

'గోదావరి నదీజలాలను ఎట్లాగైనా తమ రాష్ట్రం వైపు తరలించుకొని ఎలాగైనా మన రాష్ట్రీయ ప్రాజెక్టులను మట్టిపాలు చేయాలని మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు తీవ్రంగా కుట్రలు చేస్తున్నాయి. 1924 ఒడంబడికకు సంబంధించినంతవరకూ మద్రాసు, మైసూరు రాష్ట్రాల మధ్య కావేరి నదీజలాల తగాదా చెలరేగింది. ఈ వివాదంతోపాటు కృష్ణ, గోదావరి నదీజలాల తగాదాను కూడా దక్షిణ ప్రాంతీయ సమావేశంలో చర్చ జరగాలని మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి శ్రీ కక్కన్ అన్నారు.

పొరుగు రాష్ట్రాలవారు చేస్తున్న ఇటువంటి ప్రకటనలను గురించి ఆంధ్రులలో హెచ్చు అనుమానాలు ఉద్భవించాయి. ఈ అంశాలపై మన రాష్ట్ర మంత్రులు కూడా మౌనంగా ఉండటం చాలా గమనించ తగిన విషయం. గోదావరి నదీ జలాలను కృష్ణలో తరలించే విషయమై ప్రాంతీయ మండలిలో చర్చించేందుకు రాష్ట్ర ఇంజనీర్లు ఒక సాంకేతిక నివేదికను తయారు చేశారు. గోదావరి జలాలను కృష్ణనుండి కావేరిలోనికి తరలించే ప్రసక్తి కూడా ఇందులో ఉంది. కావున పై చర్చలలో రాష్ట్ర మంత్రులు 1951 ఒడంబడికలోని ఏ షరత్తుకు భంగం వాటిల్లకుండా గట్టి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఎగువ సీలేరు సమిష్టి ప్రాజక్టుకు స్థల నిర్ణయం ఒరిస్సా రాష్ట్రానికి అనుకూలంగా ఉంటుందని ఒరిస్సాముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు. దాన్నిబట్టి చూస్తే, పొరుగు రాష్ట్రాలవారు మన పట్ల స్నేహదృష్టితో వ్యవహరించడం లేదని వ్యక్తమవుతున్నది.

స్థానిక సంఘాల సిబ్బంది కనీస వేతనాలు

నిర్ణయిస్తూ ప్రభుత్వ ప్రకటనలు

హైదరాబాదు, సెప్టెంబరు 3—రాష్ట్రంలోని అన్నిరకాల స్థానిక సంఘాలు, ఇతర స్వపరిపాలక సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికంతటికీ కనీస వేతనాలు నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఏ కార్మికుని వేతనంగానీ రు. 55 కు తక్కువకాకుండా వుండాలని పై ప్రకటనలో వుంది. కార్పొరేషన్ (వాణిజ్య సంస్థలు) లలో పనిచేస్తున్న సిబ్బందిని 7 వర్గాలుగా విభజించారు. వీరికి ప్రథమ వర్గానికి రు. 55, ద్వితీయ శ్రేణికి రు. 60, తృతీయ శ్రేణికి రు. 65, నాల్గవ శ్రేణికి రు. 70, 5 వ శ్రేణికి రు. 80, 6 వ శ్రేణికి రు. 95, 7 వ శ్రేణికి రు. 105 గా కనీస వేతనం నిర్ణయించారు.

ఇదేవిధంగా పురపాలక సంఘాల సిబ్బందిని కూడా 6 వర్గాలుగా విభజించటం జరిగింది. ఈ సిబ్బంది వేతనాలు కూడా రు. 45, రు. 51, రు. 60, రు. 70, రు. 80, రు. 95 గా వరుసగా వివిధ వర్గాల ఉద్యోగులకు నిర్ణయించారు. పై వేతనాలు నగర పాలక సంఘాలు, తెలంగాణా పట్టణ పాలక సంఘాలకు వర్తిస్తుంది.

గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలకు సంబంధించినంతవరకూ ఉద్యోగులను 6 వర్గాలుగా విభజించారు. వీరికి రు. 40, రు. 50, రు. 60, రు. 70, రు. 80, రు. 95 గా కనీస వేతనం నిర్ణయించటం జరిగింది.

జిల్లాబోర్డులు, ఇతర స్థానిక సంస్థల సిబ్బందిని 6 వర్గాలుగా విభజిస్తూ, రు. 45 నుండి రు. 95 వరకూ కనీస వేతనం నిర్ణయించారు.

గౌరిబిదనూరులో ఉపాకర్మ పౌర్ణమి

హిందూపురం, సెప్టెంబరు 4— కోలారు జిల్లా గౌరిబిదనూరు దయానందాశ్రమంలో ఉపాకర్మ పౌర్ణమి సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు శ్రీ ఆర్య నారాయణరాజశర్మ హిందూపురం పట్టణ బాపూజీ కళాసమితి అధ్యక్షుడు శ్రీ ఆర్యనారాయణవర్మ, శ్రీ వేంకటప్పల ఆధ్వర్యాన అగ్నిహోత్రం, సామూహిక ప్రార్థన, ఉపన్యాసాలు జరిగాయి.

రష్యా చర్యకు టోక్యో నిరసన

ప్రజల వాంఛలను నిర్దయగా త్రొక్కి వేయడమేనని వ్యాఖ్య

టోక్యో, సెప్టెంబర్ 2—అణ్వస్త్ర పాటవ పరీక్షకు మరల సోవియట్ యూనియన్ ప్రారంభించడం యుద్ధమంటే భయపడుతూ, శాంతి ప్రేమించే సకల మానవాళి ప్రార్థనాయుత వాంఛితాలను నిర్దయగా త్రొక్కివేయడమంటివని జపాన్ సోవియట్ యూనియన్‌ను ఆక్షేపిస్తూ, నేడు లేఖ పంపింది.

మాస్కోలోని జపాన్ రాయబారి శ్రీ హిసనారి యామదా సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ వాసిలీ కుజ్‌నెట్‌సోవ్‌కు అందజేశాడు.

ఆసియాలో ఈ అణ్వస్త్ర పాటవ పరీక్ష నిజంగా జరిగిందా అని కనుక్కొని, అలా జరిగి ఉంటే, వెంటనే తీవ్ర పదజాలంతో నిరసన తెలుపవలసిందని తమ రాయబారి శ్రీ హిసనారి యామదాకు ఉత్తరువు చేశామని కూడా టోక్యో విదేశాంగ శాఖ తెలిపింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షకు ముందు సిద్ధపరచిన ఈ నిరసన లేఖలో జపాన్ ప్రభుత్వమూ, జపాన్ ప్రజలూ, సోవియట్ నిర్ణయాన్ని నిరసిస్తున్నాయని తెలిపింది.

కమ్యూనిస్టు పత్రికలలో అనుకూల వార్తలు

పెకింగ్, సెప్టెంబర్ 2—ఇక్కడి కమ్యూనిస్టు పత్రికలు సోవియట్ నిర్ణయానికి అనుకూలమయిన వార్తలను ప్రకటించాయి. కాని, తటస్థ దేశాల, పాశ్చాత్య దేశాల నిరసనలను ప్రకటించలేదు.

చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ", ఇతర పత్రికలు, రష్యా, తదితర కమ్యూనిస్టు దేశాలలో సోవియట్ నిర్ణయం శాంతికి కొత్త అంగుఅని సమర్థిస్తూ జరిపిన ప్రదర్శనలు, ప్రకటనలు 'న్యూ చైనా వార్తాసంస్థ' పంపిన విధంగా ప్రకటించాయి.

అమెరికా కూడా అణ్వస్త్ర పాటవ పరీక్షలను మరల ప్రారంభించడానికి సన్నాహాలు జరుపుతున్నదనే వార్తను కూడా "పీపుల్స్ డెయిలీ" ప్రకటించింది. కాని, యుద్ధాలవల్ల, అణ్వస్త్రాల పోటీల వల్ల కలిగే హానిని గురించి శ్రీ కెన్నడీ అన్న మాటలనుగాని, భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి తటస్థ నాయకుల భావాలను గాని ప్రచురించలేదు.

చికాగో విమాన ప్రమాద వివరాలు

చికాగో, సెప్టెంబర్ 4— ఇటీవల మిడ్ వే విమానాశ్రయం నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు బయలుదేరిన 'ట్రాన్స్‌వరల్డ్' విమానయాన సంస్థ తాలూకు సూపర్ కాన్‌స్టెల్లేషన్ జెట్ విమానం బయలుదేరిన కొన్ని నిమిషాలకే ప్రేలి కూలి వాలిపోవడం వల్ల మొత్తం 78 మంది ప్రయాణీకులు దుర్మరణం చెందారు

వీరిలో 26 మంది స్త్రీలు, 32 మంది పురుషులు, 20 మంది పిల్లలు ఉన్నారు వీరిలో 73 మంది ప్రయాణీకులు, ఐదుమంది విమాన చోదకులు ఈ విమానం చికాగోకు తూర్పున 12 మైళ్లలోని ఒకచేనిలో కూలి కాలిపోయింది

ఈ సంవత్సరం ఒక ఫ్రెంచి విమానం అల్జీరియాలో కూలి, 69 మంది ప్రయాణీకులు, తొమ్మిదిమంది చోదకులు మరణించడం— సరిగ్గా 78 మందే మరణించడం పాఠకులకు తెలుసు.

కాలిపోతున్న ఆరుగురు ప్రయాణీకుల దేహాలను, కూలిపోతున్న విమానం వెనుక భాగం కిందికి విసిరివేసిందని, విమానం కూలిన చేనుకు దగ్గరగా వున్న ఒక ఇంటిలోని ఒకరు తెలిపారు. విమానం నుంచి ఒక సూట్‌కేసు తన తోటలో పడిందని కూడా ఆయన అన్నాడు.

అమెరికాలో దారుణంగా జరిగిన విమాన ప్రమాదాలలో యిది మూడవది. మొదటి ఘోర ప్రమాదం అమెరికా విమానయాన సంస్థ తాలూకు విమానం నిరుడు డిసెంబర్ 16 న టి. డబ్ల్యు. ఎ. సంస్థ తాలూకు విమానాన్ని ఆకాశంలో గుద్దడం వల్ల 123 మంది ప్రయాణీకులు మరణించారు. విమానం కూలిపోయినప్పుడు ప్రేలుడు వినబడిందని పలువురు చెప్పడం వల్ల విమానంలో బాంబున్నదేమోనని పరిశీలిస్తున్నామని ఫెడరల్ ఇన్‌వెస్టిగేషన్‌బ్యూరో ప్రతినిధి తెలిపాడు.

అరబ్ రిపబ్లిక్ అమెరికా ఒడంబడిక

కైరో, సెప్టెంబర్ 3—అరబ్ రిపబ్లిక్‌తో ఇటీవల అమెరికా ఒక ఒడంబడికపై సంతకం చేసిందనీ, దీనిప్రకారం అమెరికా అరబ్‌రిపబ్లిక్‌కు మొత్తం 640 లక్షల డాలర్ల విలువగల గోధుమలనూ గోధుమ పిండినీ (9 లక్షల టన్నులు) మొక్కజొన్నలనూ (లక్ష టన్నులు) ఎగుమతి చేస్తుందనీ మధ్యప్రాచ్య వార్తా సంస్థ ప్రకటించింది.

ఇలా అమెరికా ఎగుమతి చేసే ఆహార పదార్థాలకు వచ్చే డబ్బులో 80 శాతం అరబ్ రిపబ్లిక్ అభివృద్ధి పథకాలకు గాను ఋణంగా ఇస్తారు. ఈ బాకీని 30 సంవత్సరాలలో తీర్చుకోవలసిందని ఉంటుంది. సంవత్సరానికి నూటికి నాలుగుశాతం వడ్డీని లెక్క చేస్తారు.

అణ్వస్త్ర పరీక్షలపై మాంట్‌గోమెరీ వ్యాఖ్య

కలకత్తా, సెప్టెంబరు, 2—ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ప్రఖ్యాతిగాంచిన బ్రిటిష్ వీరుడు ఫెల్డు మార్షల్ మాంట్‌గోమెరీ నేడు పెకింగ్‌కు వెళ్తూ, డండం విమానాశ్రయంలో విలేఖరుల గోష్ఠిలో, "సోవియట్ ప్రభుత్వం అణ్వస్త్ర పరీక్షలకుపక్రమించటం విషాదకరం కాని ఎవరమూ దానిని ఆపలేము" అని అన్నారు. మూడు వారాల పాటు మావోసేటుంగ్ అతిథిగా చైనాలో పర్యటించడానికి మాంట్‌గోమెరీ విమానంలో వెళ్తున్నారు. "మీరు మరీ కమ్యూనిస్టులై పోతున్నారంటున్నారు" అని ఒకరనగా "అబ్బే! లేదు! లేదు." అని మాంట్‌గోమెరీ ఖండించారు.

కటాంగాలో బాలుబా జాతి శరణాగతులు

క్రమంగా ఎక్కువ అవుతున్నారట

ఎలిసబెత్‌విలే, సెప్టెంబరు 3—కటాంగాలోని సమితి శిబిరాలలో వందలాది బాలుబా తెగ ప్రజలు శరణు పొందుతున్నారు. వీరి సంఖ్యతోపాటు, అంటువ్యాధులు వ్యాపిస్తాయన్న భయం కూడా ఎక్కువవుతూ ఉంది.

వీరిలా భయార్తులై రావడానికి కారణం కటాంగా అంతరంగిక మంత్రి శ్రీ గాడ్‌ఫ్రాయిడ్ మునుంగో వీరిపై అమలుజరుపుతున్న హింసాత్మక చర్యలేనని సమితి అధికారులు ఆరోపిస్తున్నారు. కాసాయ్ జాతీయులైన ఈ బాలుబా తెగ ప్రజలు ఇలా భయపడడానికి కారణం కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని శ్రీ అదౌలా ప్రతినిధులు కొనసాగిస్తున్న ప్రచారాలేనని కటాంగా నాయకుడు శ్రీ త్షోంబే ఆరోపించారు.

ఇక్కడున్న సమితి స్వీడన్ సైనిక శిబిరంలోని శరణాగతులు, నిన్న ఇద్దరు వ్యక్తులను తమ తెగవారినే, కటాంగా పోలీసుల గూఢచారులుగా అనుమానించి, వారిపై దాడి చేశారు. సమితి స్వీడన్ సైనికులు జోక్యం కలిగించుకునే లోపుగానే ఆ ఇద్దరిలో ఒకరిని తీవ్రంగా గాయపరిచారు.

ఈ శరణాగతుల వ్యవహారాలను నిర్వహించడానికై లియోపాల్డ్‌విలినుండి ఒక సమితి ఉద్యోగి ఎలిసబెత్‌విలికి వచ్చాడు. తమ విషయాన్ని కాంగో కేంద్ర ప్రభుత్వానికి నివేదించుకొనే నిమిత్తం ఈ శరణాగతుల ప్రతినిధులు ఇద్దరు సమితి విమానంలో లియోపాల్డ్‌విలికి వెళ్లారు.

ఈ శరణాగతులలో చాలామంది కటాంగాలోని తమ నివాసాలకు తిరిగి వెళ్లడానికి నిరాకరిస్తున్నారు. తమ జన్మస్థానమైన కాసాయ్ రాష్ట్రానికి పంపవలసిందిగా కోరుతున్నారు.

సమితి సేనల రక్షణలో ఒక రైలుపై తమ సొంత రాష్ట్రానికి వెళ్లడానికి కూడా వీరు భయపడుతున్నారు. విమానాలలో చేరవేయాలని కోరుతున్నారు.

నిరాయుధీకరణపై ప్రపంచ సమావేశం

సమయం వచ్చిందని టిటో ప్రకటన

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 3— నిరాయుధీకరణపై ప్రపంచరాజ్యాల మహాసభను జరపవలసిన సమయం ఆసన్నమయినదని యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ జోసిఫ్ బ్రాజ్ టిటో తటస్థ రాజ్యానాయకుల మహాసభలో అన్నారు.

ఈ సభ ప్రారంభంకావడానికి ముందు రోజుననే అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభిస్తున్నట్లు రష్యా ప్రకటించడం ఆశ్చర్యకరమనీ, రష్యా లక్ష్యాలు సర్వవిదితం కాబట్టి వారు మామూలుగా పరీక్షలను తిరిగి ప్రారంభించడంలో ఆశ్చర్య మేమీ లేదనీ శ్రీ టిటో చెప్పారు.

"బెర్లిన్ సమస్యపై తాత్కాలిక పరిష్కారం కోసమైనా సంప్రదింపులు జరగాలి. జర్మనీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పి, జర్మనీ భవిష్యత్తును నిర్ణయించడంలో జర్మనీ ప్రజలకు అవకాశమివ్వాలి" అని శ్రీ టిటో అన్నారు

బర్మా ఇండియాల వాణిజ్య మార్గం

టామూ కనుమ రహదారి ఆపివేతకు కారణం

రంగూన్, సెప్టెంబరు 3—బర్మా—భారత దేశాలమధ్య వాణిజ్యం నేలమార్గాల ద్వారాకన్నా సముద్ర మార్గాన్ని జరగటం మేలని ప్రభుత్వం భావిస్తున్నదని, నేల మార్గంలో దొంగరవాణాలకు ఆస్కారం ఎక్కువైనందువలన 'టామూ' కనుమ మార్గాన్ని మూసివేయవలసి వచ్చిందని బర్మా వాణిజ్యాభివృద్ధి మంత్రి ఊ థిన్ నిన్న బర్మా పార్లమెంటులో వెల్లడించారు.

టామూ కనుమ రోడ్డు మార్గంలో దొంగరవాణాలు ఎక్కువగా సాగుతున్న కారణంతో 1957లో భారత వాణిజ్యానికి ఈ మార్గాన్ని బర్మా ప్రభుత్వం మూసివేసింది. నేలమార్గాల పొరుగుదేశాలతో వాణిజ్యం సాగటం చాలా మేలైనా దొంగరవాణాలు అరికట్టడం కష్టమవుతున్నందున ఈ అపాయం తప్పేదాకా భారత వాణిజ్యానికి సముద్ర మార్గమే అవలంబించాలని మంత్రి తెలిపారు.

బ్రిటన్ రాయబారితో ఇరాక్ ప్రధాని చర్చలు

బాగ్దాద్, సెప్టెంబర్ 3—ఇరాక్‌లోని బ్రిటన్ రాయబారి శ్రీ హంఫ్రే ట్రెవెలియన్‌తో ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశిం నేడొక గంటకాలం సంప్రదింపులు జరిపారు.

శ్రీ హంఫ్రే లండన్‌కు వెళ్లి బ్రిటన్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపి బాగ్దాద్‌కు తిరిగి వచ్చిన తరువాత ఇరాక్ ప్రధానిని కలుసుకోవడం ఇదే మొదటిసారి. పరస్పర ప్రయోజనాలనూ, సద్భావాలనూ ఆధారంగా పెట్టుకొని ఇరు దేశాల ఆర్థిక, రాజకీయ సంబంధాలను పెంపొందింపజేసే విషయమై వీరు చర్చించారని తెలుస్తోంది.

ఇరాక్ నూనె సమస్యపై చర్చలను మూడు వారాలపాటు వాయిదా వేసిన అనంతరం ఈ సమావేశం జరిగింది. ఇరాక్‌లోని విదేశీ నూనె సంస్థల ప్రతినిధులు తమ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపే నిమిత్తం తమ దేశాలకు వెళ్లారు. మూడేండ్లనుంచీ కొనసాగుతున్న ఈ వివాదాన్ని గురించి చర్చలను మళ్లీ కొనసాగించే నిమిత్తం ఈ ప్రతినిధులు లండన్, న్యూయార్కులనుండి ఈ మాసాంతంలో బాగ్దాద్‌కు వస్తారని తెలుస్తోంది.



మద్రాసులో జరిగిన రంజీట్రోఫీ క్రికెట్ పోటీలలో – మద్రాసు జట్టుపైన ఆడడానికి క్రీడాస్థలికి, శ్రీ జై సింహ నాయకత్వాన వెళ్తున్న హైదరాబాదు బృందం

క్రీడాలోకం

హైదరాబాదుకు ఇన్నింగు ఓటమి

రంజీపోటీలో మద్రాసు విజయం

మద్రాసు, సెప్టెంబర్ 4—రంజీ క్రికెట్ మూడు రోజుల పోటీలో మద్రాసు జట్టు హైదరాబాద్ జట్టుపై ఒక ఇన్నింగు 65 పరుగుల తేడాతో గెలుపొందారు. ఆట అంకికి 15 నిమిషాల ముందుగా ముగిసింది.

వెనుకటి రోజున రెండు వికెట్లు నష్టానికి 98 పరుగులు గావించిన హైదరాబాదు జట్టు రెండవ ఇన్నింగులో 151 పరుగులకు అందరూ వెంగిపోయారు. జట్టు నాయకుడు జయసింహ 21 పరుగులు సంపాదించాడు.

ఈ సారికూడా కృపాల్‌సింగ్ 35 పరుగులకు 6 వికెట్లు, కుమార్ 62 పరుగులకు 4వికెట్లు నష్టపరిచారు.

నికర పరుగుల వివరాలు:—మద్రాసు 294. హైదరాబాద్ 78. మళ్లీ 151.

మద్రాసు, సెప్టెంబరు 4— రంజీ క్రికెట్‌పోటీలో మద్రాసు జట్టు 1వ ఇన్నింగ్‌లో గావించిన 294 పరుగులకు మారుగా రెండవ రోజున హైదరాబాదు జట్టు 1వ ఇన్నింగులో 78 పరుగులను మాత్రమే సంపాదించకలిగి రెండవ ఇన్నింగు కూడా ఆడవలసి రాగా సాయంత్రం ఆటముగిసే వేళకు రెండు వికెట్ల నష్టానికి 98 పరుగులు చేశారు.

హైదరాబాదు మొదటి ఇన్నింగులో కృపాల్‌సింగ్ విశేషప్రజ్ఞతో 14 పరుగులకు 6 వికెట్లు, వి. వి. కుమార్ 26 పరుగులకు 4 వికెట్లు పడగొట్టిన ఫలితంగా హైదరాబాదు ఆటగాండ్లు అందరూ కలిసి 78 పరుగులు మాత్రమే చేశారు. అబిదాలీ ఒక్కడే యీ ఇన్నింగులో 37 పరుగులతో సామర్థ్యంతో సాధించ కలిగాడు. ఫాలోఆన్ చేయవలసి వచ్చి హైదరాబాదు జట్టు రెండవ ఇన్నింగును వెంకటేష్, అబిదాలీలు ప్రారంభించారు. వెంకటేష్ 28 పరుగులు సంపాదించినప్పుడు కుమార్ అతనిని అవుట్ చేశాడు. ఈ సారి హైదరాబాదు జట్టు ప్రయత్నం కొంతవరకు సఫలమైంది. అబిదాలి కడు పట్టుదలతో బాగా ఆడుతూ 58 పరుగులు గావించినప్పుడు వెంగిపోయాడు. హైదరాబాదు జట్టు ఇన్నింగు ఓటమి తప్పించుకోటానికి యింకా 118 పరుగులు చేయవలసి ఉంది. 8 మంది ఆటగాండ్లు యింకా ఆడవలసి ఉంది.

నిన్న మద్రాసు మొదటి ఇన్నింగులో హైదరాబాదు ఫస్టు బౌలరు హబీబ్‌ఖాన్ 67 పరుగులకు 5 వికెట్లు నష్టపరచాడు. ఆట రేపు ముగిస్తుంది.

ప్రపంచ విద్యార్థుల క్రీడలు

సోవియెట్‌కు అగ్రస్థానం

సోఫియా, సెప్టెంబరు 3—ఇక్కడ నేడు ముగిసిన ప్రపంచ విద్యార్థుల క్రీడలలో సోవియట్ యూనియన్ అఖండ విజయాలు సాధించింది.

సోవియట్ క్రీడాకారులు మొత్తం మీద 52 పతకాలు గెలుచుకున్నారు. అందులో 21 పతకాలు బంగారివి. విజయాలు సాధించిన దేశాలలో రెండవ స్థానం రుమేనియాకు దక్కింది. వారు 21 పతకాలు గెలిచారు. అందులో 6 బంగారివి. జర్మనీకి 19 పతకాలు లభించాయి. వాటిలో మూడు బంగారువి.

అంతర్విశ్వవిద్యాలయ బాడ్మింటన్

హైదరాబాదులో సెప్టెంబర్ 23 నుండి

హైదరాబాదు, సెప్టెంబరు 2—ఇక్కడ సెప్టెంబరు 23 నుండి ప్రారంభమయ్యే దక్షిణ మండలం అంతర్విశ్వవిద్యాలయ షటిల్ బాడ్మింటన్ పోటీలకు 11 విశ్వవిద్యాలయాలు దరఖాస్తులు పంపి ఉన్నవి.

అవి బొంబాయి, మైసూరు, కర్ణాటక్, ఉత్కళ్, గుజరాత్, నాగపూరు, బరోడా, ఆంధ్ర, ఉస్మానియా, మరాట్వాడా, పూనా. ఏనిమిదిటిలు బొంబాయి, ఉత్కళ్, మరాట్వాడా, బరోడా, ఉస్మానియా, అణ్ణామలై, కర్ణాటక్, పూనా స్త్రీల పోటీలకు దరఖాస్తు పెట్టారు.

పురుషులు, స్త్రీల ఫైనలు అక్టోబరు 1, 2, తేదీలలో జరుగుతాయి.

అణ్వస్త్రాల నిషేధమే చైనా విధానం

అయినా రష్యా అణ్వస్త్ర పరీక్షలను బలపరుస్తుంది

పెకింగ్, సెప్టెంబరు 1—అణ్వస్త్ర పాటవ పరీక్షలను పునరుజ్జ్వలింపజేయడానికి నిశ్చయించుకున్నట్లు రష్యా ప్రకటించినప్పటికీ చైనా ఈ విషయంలో తన విధానాన్ని మార్చుకోదనీ, సంపూర్ణ నిరాయుధీకరణను, అణ్వస్త్రాల నిషేధాన్నీ సాధించాలని మొదటినుండీ కోరుతున్న విధంగానే చైనా ఇకమీదట కూడా కోరుతూ ఉంటుందనీ చైనా ఉపప్రధాని శ్రీ చెన్‌యీ చెప్పారు.

రష్యా అణ్వస్త్రపాటవ పరీక్షలను పునరారంభించడానికి నిశ్చయించుకోవడం వల్ల ప్రపంచ శాంతి సంరక్షణ మరింత పటిష్ఠంగా నెరవేరడానికి అవకాశం కలిగిందనీ అందువల్ల దీన్ని తాము బలపరుస్తామనీ ప్రకటించారు.

ఉత్తర వియత్నాం 16 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పెకింగ్‌లోని ఉత్తర వియత్నాం రాయబారి శ్రీ త్రాన్‌టుటిన్ ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ చైనా ఉపప్రధాని శ్రీ చెన్‌యీ, అమెరికా సామ్రాజ్య వాదాన్ని నిశితంగా విమర్శించారు. మళ్లీ సరికొత్త యుద్ధాన్ని తీసుక రావడానికై మరింత వేగంగా ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

వెనిస్ చలన చిత్ర వారోత్సవాలు

ఫ్రెంచి చిత్రానికి ప్రథమ బహుమతి

వెనిస్, సెప్టెంబర్ 3—ఈరోజులో సమాప్తమైన వెనిస్‌లోని 22 వ అంతర్జాతీయ చలనచిత్ర వారోత్సవంలో శ్రీ అలాయిన్ రెజ్నాయిస్ దర్శకత్వం క్రింద నిర్మితమయిన "లీ" అప్లీ దార్నాయిర్ ఏ మెరియాబాడ్" అనే ఫ్రెంచి చలన చిత్రానికి ప్రథమ బహుమతి నిచ్చారు. బహుమతి రూపంలో బంగారంతో చేసిన ఒక సింహం బొమ్మను ఇచ్చారు.

మానవుల పరిస్థితులను చిత్రించడంలో తమ చిత్రం ఒక వినూత్న విధానాన్ని అవలంబించిందని శ్రీ రెజ్నాయిస్ చెప్పారు.

లియోపాల్డ్‌విల్‌లో శ్రీ గిజెంగా

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 3—కాంగో ఉప ప్రధాని శ్రీ అంటోయిన్ గిజెంగా ఈ ఉదయం స్టాన్లీవిలినుంచి లియోపాల్డ్‌విల్లీకి వచ్చి నరాసరి ప్రధాని శ్రీ సిరిల్ అదూలా ఇంటికి వెళ్లారు. శ్రీ గిజెంగా సంవత్సరం తర్వాత ఇక్కడికి వస్తున్నారు. శ్రీ అదూలా శ్రీ గిజెంగా, విదేశాంగ మంత్రి శ్రీ జస్టిన్ బాంబోకో కలిసి రోం మీదుగా బెల్‌గ్రేడ్‌కు తటస్థ రాజ్య నాయకుల సభలో పాల్గొనడానికి వెళ్తున్నారు.

అతిసూక్ష్మమైన చదరంగం పావులు

మైకల్ బోట్వినిక్‌కు బహూకరణ

లండన్, సెప్టెంబర్ 3—ప్రపంచ చదరంగందిట్ట మైకల్ బోట్వినిక్‌కు సూక్ష్మాతిసూక్ష్మమైన చదరంగం క్రీడాపస్తువుల సంపుటిని బహూకరించినట్లు టాస్ వార్తాసంస్థ నేడు తెలిపింది.

ఊరల్ ప్రాంతంలో అలెగ్జాండర్ సిసోటిన్ అనే శిల్ప కళాకారుడు యీ కానుకను తయారు చేసినట్లు ఆ వార్త తెలుపుతోంది.

ఆ పావులన్నిటిలో అన్నింటికంటే పెద్దది 108 మిల్లిమీటర్ ఎత్తున గల రాజుని. చదరంగం బోర్డు ఒక సెంటిమీటరు వెడల్పు కలిగి ఉన్నదని ఆ వార్త వివరించింది.

ఉత్తర ఐర్లండులో విప్లవ చర్యలు

రైలు ఇంజనుతో పాటు వంతెన ధ్వంసం

బెల్‌ఫాస్టు, సెప్టెంబర్ 3—ఉత్తర ఐర్లండులో గత రాత్రి కొందరు తుపాకులతో వచ్చి, ఒక ప్రయాణీకుల రైలును ఆపివేసి, ఇంజనును విడదీసి, ఒక వంతెనపైకి ఇంజనును పోనిచ్చి, ఇంజనునూ, వంతెననూ కూడా బాంబులు పెట్టి ధ్వంసం చేసేశారు.

వీరు ఐరిష్ రిపబ్లికన్ సైన్యానికి చెందిన వారని వ్యాఖ్యానిస్తున్నారు. (ఐరిష్ ప్రభుత్వం నిషేధించిన విప్లవ సైన్యంఅ తుపాకులతో సిద్ధమయి, వీరు సిగ్నల్ రెక్కను వాలకుండా ఆపి ముందు ప్రయాణీకుల రైలు ఆపివేశారు. ఆ తర్వాత రైలులోని 90 మంది ప్రయాణీకులనూ తుపాకులతో బెదిరించి చివరి పెట్టెలలోకి చేర్చారు. ఇంజను సిబ్బందిని బలవంతంగా కిందికి దింపి, తక్కిన పెట్టెలనుండి ఇంజనును విడదీసి, ఒక్కదానిని, ఎదురుగా ఉన్న వంతెన మధ్యకు పోనిచ్చారు. అంతకుముందే వంతెన క్రింద అమర్చి వున్న టైం బాంబులు ప్రేలి వంతెనా, ఇంజనూ కూడా ధ్వంసమయిపోయాయి.

ఉత్తర ఐర్లండు సరిహద్దున కూడా గత రాత్రి విప్లవ విధ్వంసక చర్యలు మరికొన్ని జరిగాయి. రెండుచోట్ల బ్రిటిష్ కస్టమ్సు స్థావరాలను ప్రేల్చి వేశారు.

పోలీసులు, సైన్యాలు జాగ్రత్తతో గస్తీలు కాస్తున్నారు.

అల్జీరియా సమస్య దుష్పరిణామాలు

దాడులూ - బాంబు ప్రేలుళ్లూ

పారిస్, సెప్టెంబరు 4—పారిస్ పరిసరాలలోని నాంటెర్రీ వద్దగల పోలీసు స్టేషన్‌పై దాడిచేసిన ఆరుగురు అల్జీరియన్లపై పోలీసులు కాల్పులు జరుపగా అల్జీరియా జాతీయుడైన ఒక ముస్లిం మరణించాడనీ ఈ ఘర్షణలో ఒక పోలీసు తీవ్రంగా గాయపడ్డాడనీ తెలుస్తోంది.

మిగిలిన ఒకడు పట్టుబడ్డాడనీ, నలుగురు పారిపోయారనీ ఇక్కడికి చేరిన మొదటి వార్తలు తెలుపుతున్నాయి.

ఈ రోజు ఉదయం సెయింట్ డేనిస్ ప్రాంతంలో అల్జీరియా జాతీయులు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిన 47 సంవత్సరాల వయస్సుగల ఒక పోలీసు ఆసుపత్రిలో మరణించాడు.

అల్జీరియాలో ముఖ్యంగా అల్జీర్స్ పట్టణంలో ఎనిమిది ప్లాస్టిక్ బాంబులు ప్రేలాయి. వీటిమూలంగాగానీ, బోనే, ఓరాన్ పట్టణాలలో జరిగిన వాటిమూలంగాగానీ, ఎవరికీ ఏలాటి హాని కలుగ లేదనీ, యూరోపియన్లకూ ముస్లింలకూ చెందిన కొన్ని భవనాలు, గిడ్డంగులూ కార్లూ పెద్దగా దెబ్బతినడం లేదా నాశనం కావడం మాత్రం జరిగిందనీ తెలుస్తోంది.

అల్జీర్స్‌లో 50 సంవత్సరాల వయస్సుగల ఒక కాఫీహోటల్ యజమాని (ముస్లిం)నూ ఓరాన్‌లో 45 సంవత్సరాల వయస్సు గల ఒక యూరోపియన్‌నూ బాకులతో పొడిచి చంపారు. హంతకులిద్దరూ పారిపోయారు.

"దండం దశగుణంభవేత్"

బ్రిటన్ ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం

అడిలేడ్, సెప్టెంబరు 4—"ప్రపంచంలో నేడు అతిగా పెరిగిపోతున్న నేరాలు, దుష్టబుద్ధులూ అణచాలంటే దేహశుద్ధిచేసే దండన శిక్షలే వాటివిరకు అనుసరించాలని నా అభిప్రాయం. కాని బ్రిటిష్ పార్లమెంటు వ్యతిరేకత వల్ల ఇంగ్లాండులో ఆ శిక్షలు మాన్పించివేశారు.

దుష్ప్రవర్తనాలనూ, దుశ్చర్యలనూ అరికట్టేందుకు ఏకైక మార్గమంటూ ఏదీ లేదు. కాని దండన భయంవల్ల కొందరైనా చెడుమార్గాలు పట్టకుండా ఆగితే అక్కడికి ఎంతో సాధించినట్లే భావించవచ్చును — అని బ్రిటిష్ ప్రధాన న్యాయమూర్తి పార్కర్ ప్రభువు నిన్న ఆస్ట్రేలియా న్యాయవాదుల సమావేశానికి వచ్చినపుడు అన్నారు.

భారత పాదరక్షలకు విదేశాలలో గిరాకీ

ఢిల్లీ, సెప్టెంబరు 4—నేడు రాజ్యసభలో శ్రీ మనూభాయ్ షా శ్రీ జుగల్ కిశోర్ ప్రశ్నకు సమాధానం చెబుతూ, భారత పాదరక్షలకు విదేశాలలో గిరాకీ పెరిగిందన్నారు.

రష్యా లక్షా పదివేల పాదరక్షల జతలకు, తూర్పు జర్మనీ 2,82,000 జతలకు ఆర్డరు పంపిందని అన్నాడు.

కాంగో ప్రభుత్వం సాధించిన ఘనకార్యం

గడచిన ఏడాదిలో ఒక గద్దెను నిర్మించారట

లియోపాల్డ్‌విలి, సెప్టెంబరు 4—స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగో ప్రభుత్వం చేసిన ఘనకార్యం, సైనిక వందనం స్వీకరించడానికిగాను అధ్యక్షునికి నిర్మించి పెట్టిన ఒక గద్దె మాత్రమేనని లియోపాల్డ్‌విలీ పౌరులు హాస్యం చేస్తున్నారు.

ఏది ఎలా ఉన్నా లియోపాల్డ్‌విలీ పరిస్థితి చాలా దిగజారిపోయిందనే చెప్పాలి. కారులోని ఒక చిన్న పరికరం పోయినా ఆ కారును వదిలివేసి ఇంకొక కారుకోసం వెదక వలసిన పరిస్థితి ఏర్పడింది.

జపాన్‌లో అమెరికా నౌకాదళ శిక్షణ

అరికట్టడానికై రైతుల తెగింపు

టోక్యో, సెప్టెంబర్ 3—జపాన్‌లోని ఉత్తర ఫూజి ప్రాంతంలో అమెరికా నౌకాదళం జరిపే తుపాకి కాల్పుల శిక్షణా కార్యక్రమాన్ని అరికట్టే నిమిత్తం, వారు తుపాకి గుళ్లను గురిపెట్టే ప్రాంతంలో వెళ్లి నిలుచోవాలని జపాన్ కృషీవలుర బృందం ఒకటి నిశ్చయించుకుంది. ఈ బృందం "చావుకు తెగించి" అక్కడికి వెళ్తుంది.

లండన్‌కు హారిమన్ రాక

లావోస్ సమస్యపై బ్రిటన్‌తో సంప్రదింపులకు

లండన్, సెప్టెంబర్ 3—లావోస్ సమస్యపై జెనీవా సమావేశంలో ఇకపై అనుసరించవలసిన పద్ధతిని గురించి బ్రిటన్ ప్రభుత్వంతో చర్చించే నిమిత్తం అమెరికా అధ్యక్షుని ప్రత్యేక రాయబారి శ్రీ అవెరెల్ హారిమన్ నేడు వాషింగ్టన్ నుండి లండన్‌కు వెళ్లారు.

తాము తాటస్థ్యం సమస్యను గురించి చర్చిస్తున్నామని శ్రీ హారిమన్ లండన్ విమానాశ్రయంలో తెలియజేశారు. "తాటస్థ్యానికి సంబంధించిన కొన్ని సూత్రాలపై మాకు అంగీకారం కుదిరింది. ఇక్కడినుండి మేము ఇక ఎక్కడికి వెళ్లాలనే విషయమై జెనీవా సమావేశంలోని బ్రిటన్ ప్రతినిధి శ్రీ మాల్కొలం మెక్డోనాల్డ్‌తోనూ, బ్రిటన్ ప్రభుత్వంతోనూ కలిసి పరిశీలించే నిమిత్తం నే నిక్కడ ఆగాను" అని కూడా శ్రీ హారిమన్ తెలిపారు.

మంగళవారంనాడు జెనీవాకు బయలుదేరే వరకూ శ్రీ హారిమన్ లండన్‌లోని అమెరికా రాయబారి శ్రీ డేవిడ్ బ్రూస్ నివాసంలో వసిస్తారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను పునఃప్రారంభించనున్నట్లు రష్యా చేసిన ప్రకటనను గురించీ, దానిపై శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను గురించి అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ హారిమన్ ఇలా అన్నారు: "అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపు చేయాలని మేము ఒక అంగీకారానికి వచ్చాము. మూడేండ్లలోపుగానే అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధాన్ని రష్యా రద్దు చేసుకొన్నది. దీనివల్ల మాకు సంతోషాన్ని దూరం చేసే పరిస్థితులు ఎదురయ్యాయి. రష్యా అభిప్రాయాలకూ అమెరికా అభిప్రాయాలకూ చాలా బేధా లున్నాయి."

"అమెరికా బ్రిటన్లు ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకోవాలని అభిలషిస్తున్నాయి. ప్రజలు అమెరికాను గౌరవించాలనీ, వారికి దానిపై విశ్వాసం ఉండాలనీ మేము కోరుకొంటున్నాము. కమ్యూనిస్టులు ఇలా కాకుండా భయభీతులతో తమ వ్యవహారాలను నడుపుకొంటున్నారు."

"స్వేచ్ఛా ప్రపంచ దేశాలన్నీ ఏకమై నిలబడాలి."

గోయా చిత్రం తస్కరణ విషయమై పరిశోధన

లండన్, సెప్టెంబరు 3— లండన్‌లోని జాతీయ వస్తు ప్రదర్శన శాలలోని 140 వేల పౌన్ల విలువగల గోయా చిత్రం దొంగతనం విషయమై జరుగుతున్న పరిశోధనలో నూతనంగా నాలుగు లేఖలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆగను 21 న దొంగలపాలైన ఈ చిత్రాన్ని 24 అంగుళాల పొడవు,18 అంగుళాల వెడల్పు ఉన్న చెక్కపలకపై చిత్రించారు.

నూతనంగా వచ్చినఈ నాలుగు జాబులూ నిన్న ఉదయం ఫ్లీట్ వీధిలోని రాయిటర్ వార్తాసంస్థ కార్యాలయానికి వచ్చాయి. గత బేస్తవారం నాడు కూడా దొంగలించిన చిత్రానికి కొంత పరిహారం చెల్లించి తీసుకు వెళ్ల వచ్చునని తెలియజేస్తూ ఒక జాబు వచ్చింది.

ఢిల్లీలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

మద్రాసు బొంబాయి కలకత్తా ఉత్సవాల తేదీల మార్పు

ఢిల్లీ, సెప్టెంబరు 4—ఇక్కడ అక్టోబరు 27 నుంచి నవంబరు 2 వరకూ జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో 36 దేశాలు పాల్గొంటాయి. ఇంకా ఐక్యరాజ్యసమితి, సమితి ప్రత్యేక ఏజన్సీలు కూడా పాల్గొంటాయి.

పరిశ్రమకు అనుకూలంగా ఉండే నిమిత్తం కలకత్తా, మద్రాసు, బొంబాయిలలో జరిగే చలనచిత్ర సప్తాహాల తేదీలను మార్చాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించినది. కలకత్తాలో నవంబరు 3 నుంచి నవంబరు 9 వరకూ, మద్రాసులో నవంబరు 7 నుంచి నవంబరు 13 వరకూ, బొంబాయిలో నవంబరు 10 నుంచి నవంబరు 16 వరకూ జరుగుతాయి. ఉత్సవాల నిర్వహణకై మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరమయిన ఏర్పాట్లు చేయవలసినదిగా సమాచార శాఖ ఉత్తరువులు జారీ చేసింది.

మద్రాసులో అయిదవ ఉక్కు కర్మాగారం

పరీక్షలు ఇంకా పూర్తికాలేదు

మద్రాసు ప్రాంతంలో లభించే ముడి పదార్థాలనూ, లిగ్నైట్‌నూ, ముడి ఇనుమునూ ప్రయోగాత్మకమైన పరీక్షలకు పెట్టేవరకూ, మద్రాసులో నిర్మించనున్న అయిదవ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన పథకం నివేదికను వివరంగా తయారుచేయడానికి వీలుపడదని ఉక్కు ఇంధనాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో తెలియజేశారు.

ముందుగా ఆ ప్రాంతంలో లభించే ముడి పదార్థాల నుండి ఉక్కు తయారుచేయడానికి వీలవుతుందా, లేక దుక్కు ఇనుము మాత్రమే తయారుచేయవలసి వస్తుందా అనే విషయాన్నీ, అదైనా ఆర్థికంగా లాభంకలిగించేదిగా ఉంటుందా లేదా అనే విషయాలన్నీ పరిశీలించవలసి ఉంటుందని అన్నారు.

"నైవేలి ప్రాంతంలో ఇంకా భారీ ఎత్తున లిగ్నైట్ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. ఈ సంవత్సరాంతంలో మాత్రమే అది సాధ్య పడుతుందని నైవేలి లిగ్నైట్ సంస్థ నివేదికలు తెలియజేస్తున్నాయి. అందువల్ల వ్యాపార రీత్యా ఉక్కు ఉత్పత్తి లాభదాయకమా, కాదా అనే విషయమై అసలు జరిపే విస్తృతమైన పరీక్షలను అటు పిమ్మటనే ప్రారంభించవలసి ఉంటుంది."

"ముడి ఇనుము విషయంలో సేలంలో లభించే ముడి ఇనుమును ఉక్కు ఉత్పత్తిలో ఉపయోగించడానికి పూర్వం క్షాళితం చేయవలసి ఉంటుందని ఇటీవల పరిశోధనలు సూచిస్తున్నాయి. సేలం వద్ద లభించే దానితోపాటు ఇతర ప్రాంతాలలో లభించే ముడి ఇనుమును కూడా ఉపయోగించుకో వలసి వుంటుంది." అని కూడా శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

బళ్లారి వద్ద లభించే ముడి ఇనుమును ఉపయోగించుకోడానికి వీలవుతుందా? అని శ్రీ టి సుబ్రహ్మణ్యం అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ స్వరణ్‌సింగ్, బళ్లారి వద్ద లభించే ముడి ఇనుము చాలా మంచిదనీ, రవాణా ఖర్చులు ఎక్కువ కాని పక్షంలో ఉపయోగించుకోవచ్చునని అన్నారు.

నూనె దిగుమతులపై విదేశీ మారక వ్యయం

అహ్మదాబాద్, సెప్టెంబరు 3—ప్రస్తుతం మనదేశానికి విదేశాలనుండి దిగుమతి అవుతున్న నూనె వద్దుల క్రింద సాలీనా రూ. 100 కోట్లవరకూ విదేశీ మారక ద్రవ్యం ఖర్చు అవుతూ ఉంది. మన ఉత్పత్తి స్థాయి యిట్లాగే ఉంటే భవిష్యత్తులో మన అవసరాలు హెచ్చుగా పెరుగ నున్నందున 1966 కల్లా మనం రూ 200 కోట్లవరకూ విదేశీమారక ద్రవ్యం ఖర్చు చేయవలసి వస్తుందనీ దృఢంగా తెలుస్తూ ఉంది. 1976 కల్లా మన అవసరాలు రూ 500 కోట్లవరకూ పెరుగ వచ్చు. 1947లో మనదేశానికి 20 లక్షల టన్నుల నూనె మాత్రం అవసరం ఉండేది. కానీ ప్రస్తుతం మన అవసరాలు 80 లక్షల టన్నుల వరకూ పెరిగాయి 1966 కల్లా ఈ అవసరాలు 120 లక్షల టన్నుల వరకూ పెరగ వచ్చు.

ఈ కారణంగా మన దేశీయ అవసరాలకు ఉత్పత్తికి హెచ్చు తేడా ఉంటున్నందువల్ల నూతన తైలాకరాలను పరిశీలించడానికి భారత సహజవాయువుల సంఘం వారు తీవ్రంగా కృషి చేస్తున్నారు. మనదేశంలోని తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, పంజాబు గంగాలోయ, అస్సాం, పశ్చిమబెంగాలు, గుజరాత్, కచ్, రాజస్థాన్ ప్రాంతాలలో 4 లక్షల చదరపుమైళ్ల శైశ్యంలో నూనె పుష్కలంగా దొరుకుతుందని భూగర్భ పరిశీలనవల్ల తేలింది.

ప్రతి నూనె బావిని త్రవ్వించేందుకు సగటు రూ 50 లక్షలు ఖర్చు అవుతూ ఉంది వీటికి గొట్టాలు అమర్చడం లాంటి కార్యక్రమాలకు తిరిగి రూ 50 లక్షలు ఖర్చు చేయవలసి ఉంది.

తృతీయ ప్రణాళికా కాలంలో నూనె త్రవ్వకాల కార్యక్రమం విజయవంతం అయితే మనదేశం ఖనిజ తైలాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి చెందగలదని భావించడం జరుగుతుంది.

సింగపూర్‌లో ఉద్యోగుల జీతాల హెచ్చింపుపై విమర్శ

సింగపూర్, సెప్టెంబర్ 3— సింగపూర్ ప్రభుత్వం ఇటీవల తమ ఉద్యోగుల జీతాలను పెంచి, సంవత్సరానికి 50 లక్షల డాలర్ల అదనపు ఖర్చును భరించడానికి సిద్ధపడడంలోని కీలకం దగ్గిరపడిన జాతీయ ఎన్నికలేనని ప్రతిపక్షాల వారు విమర్శిస్తున్నారు.

"రష్యా యుద్ధం కోరటం లేదు"

శ్రీ కె. పి. యస్. మీనన్ సంపూర్ణ విశ్వాసం

బొంబాయి, సెప్టెంబరు 4—మాస్కోలో ఇటీవల భారత రాయబారిగా వ్యవహరించిన శ్రీ కె. పి. యస్. మీనన్, మాస్కోనుండి లండన్ వచ్చి, అక్కడినుండి ఆర్కేడియా నౌకపై నేడు బొంబాయి చేరుకొన్నారు. "రష్యా యుద్ధం కోరటం లేదని నాకు పూర్తి నమ్మకం ఉన్నది" అని శ్రీ మీనన్ విలేఖరులతో అన్నారు.

"రష్యా అణ్వస్త్రాల పరీక్షలు తిరిగి ప్రారంభించటం విషాదకరమే. కాని అగ్రరాజ్యాలు రెండూ వేసుకుంటూ వచ్చిన ఎత్తుల పర్యవసానంగానే ఈ చర్య సంభవించింది" అని శ్రీ మీనన్ అన్నారు.

"క్రుశ్చేవ్ మొదలు సామాన్య రష్యా పౌరుని వరకూ, ప్రతివారూ అణ్వస్త్ర యుద్ధప్రమాదాన్ని పూర్తిగా గుర్తించి ఉన్నారు. ఇన్నాళ్లుగా తాము కష్టపడి సాధించినదీ నిర్మించినదీ అంతా అట్టే యుద్ధంవస్తే భస్మీపటలం అయి పోతుందని ప్రతివారూ కలతపడుతూనే ఉన్నారు. ఈ సమస్యా పరిష్కారానికి సంప్రదింపులు జరగటం అవసరం అని ఉభయ వర్గాలవారూ ఒప్పుకోటం కొంత మేలు" అని మీనన్ అన్నారు. బెర్లిన్ విషయంలో యుద్ధం రాదని శ్రీ మీనన్ భావించారు. అది పరిష్కారమైతే తక్కినవన్నీ కూడా పరిష్కారం కావచ్చునని కూడా అన్నారు.

చైనా రష్యా సంబంధాలు

చైనాతో రష్యాకు సిద్ధాంత విభేదాలు ఏమైనా ఉన్నా ప్రత్యక్షంగా ఉభయులు చేరిపోతారని లెక్కవేసుకొని ప్రవర్తించటం ప్రమాదకరమన్నారు. భారత చైనా సరిహద్దు తగాదాలో రష్యా తటస్థంగానే నిలుస్తుందన్నారు.

కులమతాలపై ఓటింగు కూడదు

శ్రీ సంజీవరెడ్డి హితవు

జంషెడ్‌పూర్, సెప్టెంబరు 3—రాబోవు జాతీయ ఎన్నికలలో పౌరులు కుల మతాల ప్రాతిపదికగా కాకుండా, అభ్యర్థులకు సంబంధించిన సంస్థల ప్రాతిపదికగా వోటు చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ వీరిట్లా అన్నారు · బీహారులాంటి కొన్ని దేశాలలో కుల మత తత్వాలు హెచ్చుగా చెలరేగినవ్వి ఇటువంటి అభిప్రాయాలవల్ల జాతీయత నశిస్తుంది. కుల, మత, భాషా రాప్రాంతీయ విభాగాలు దేశంలో హెచ్చుగా చెలరేగినందున, చాలా ముఠాలు ప్రత్యేక రాష్ట్రాలు కావాలన్న ఆందోళనకు పూనుకున్నాయి. ఈ చర్యల కారణంగా, అగ్ని ప్రమాదాలు, హత్యలు కూడా సంభవించాయి.

నిన్న ఉదయం శ్రీ రెడ్డి ధన్‌బాద్‌కు వెళ్లారు.

తాతా ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులకు బోనస్

జంషెడ్‌పూర్, సెప్టెంబరు 4—తాతా ఉక్కు కర్మాగార కార్మికులు 40 వేలమందికి ఈ సంవత్సరం మొత్తం రు. 125 లక్షల మేరకు బోనసులు ఇస్తారని తాతా కార్మిక సంఘాధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ మైకేల్ జాన్ ప్రకటించారు. ఈ సంవత్సరం బోనస్ క్రితం సంవత్సరం కంటే 22 లక్షలు ఎక్కువని కూడా శ్రీ జాన్ తెలిపారు.

మామూలు ప్రకారం 25 శాతం బోనసును యజమానులవద్దనే భద్రంగా ఉంచి కార్మికులకు ఉద్యోగ విరమణానంతరం ఇస్తారు

సముద్రస్నానంలో గండం తప్పిన సింహళ మంత్రి

మిత్రుని మృతి

కొలంబో, సెప్టెంబరు 4—సింహళ మంత్రివర్గం తాత్కాలిక నాయకుడు శ్రీ సి. పి. డి సిల్వాను నిన్న సింహళ సముద్రతీరంలోని గస్తీదళంవారు రక్షించి గట్టుకు తీసుకొని రాగలిగారు

అయితే వీరితోపాటు గస్తీదళంవారు రక్షించి తీసుకొని వచ్చిన నీటిపారుదలల శాఖ ఇంజనీర్ శ్రీ ఎన్. అరియదురై మాత్రం ఆసుపత్రిలో చేర్చిన అనంతరం మరణించారు

శ్రీ సిల్వా తన మిత్రునితో కలసి నిన్న మధ్యాహ్నం కొలంబో సమీపంలోని లావినియా పర్వతం వద్ద సముద్రంలో స్నానం చేస్తూ ఉండగా ఉధృతమైన అలలు వచ్చి వీరిని లోనికి లాగాయి. వెంటనే తీరంలోని గస్తీ దళంవారు సముద్రంలో దూకి వీరిద్దరినీ గట్టుకు చేర్చారు.

గట్టుకు చేర్చిన కొద్దిసేపటికి శ్రీ సిల్వాకు స్మృతి వచ్చింది. శ్రీ అరియదురైకి మాత్రం స్మారకం రానందున ఆసుపత్రిలో చేర్చారు. కానీ, వారక్కడ మరణించారు

రాష్ట్రాలలో పంచదార విడుదల

ఢిల్లీ, సెప్టెంబర్ 4—

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మద్రాస్, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, హిమాచల ప్రదేశ్, అస్సాం, మణిపూర్, త్రిపురాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వ్యాపారులకు సరుకు విడుదల చేస్తారు.

పంజాబు, జమ్మూ, కాశ్మీర్‌లకు రాష్ట్ర ప్రభుత్వాలకే సరాసరి అందిస్తారు. 1960 సెప్టెంబరు 15, 1961 జనవరి 2 ప్రకటనల ప్రకారం ధరలు నిర్ణయించి సరకు అందచేస్తారు.

కుల మత భాషా ప్రాతిపదికగా ఎన్నికల ప్రచారంపై నిషేధం

ప్రజా ప్రాతినిధ్యచట్టం సవరణ

ఢిల్లీ, సెప్టెంబరు 5—

కుల, మత, భాషా, ప్రాంతీయ తత్వాలను పౌరులలో రెచ్చగొట్టి ఎన్నికలలో విజయం పొందిన అభ్యర్థుల ఎన్నికను రద్దుచేయడానికి వీలుగా ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరిస్తూ లోక్‌సభ ఆమోదించింది.

పరిశీలక సంఘ సిఫారసులకు అనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టంపై కొన్ని స్వల్ప సవరణలను కేంద్ర శాసన శాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ లోక్‌సభలో ప్రతిపాదించారు. వీ రిట్లా అన్నారు:—ఈ శాసనం వల్ల ప్రతిపక్షాలు ఏ విధంగా గానీ దుర్వినియోగపరచకుండా, అన్ని వర్గాలకు సమాన ప్రతిపత్తి అవకాశం ఉండేలాగు వసతులు కల్పించటం జరుగుతుంది. పౌరులు తమకు సంబంధించిన భాషా, మత సమస్యలను స్వేచ్ఛగా పరిష్కరించుకోవటానికి వీలుంది. కానీ ఎన్నికలలో కుల మత భాషా ప్రాంతీయతత్వాలను రెచ్చగొట్టి ప్రజలను మభ్యపెట్టి గెలువటానికి ప్రయత్నించరాదు.

ఈ శాసనం వల్ల దేశీయ భద్రతకు హెచ్చు రక్షణ కల్పించటం జరిగింది. ఈ సవరణలపై ప్రతిపక్ష సభ్యులు నాలుగు సవరణలను ప్రతిపాదించారు. కానీ పై వసవరణలన్నీ వీగిపోయినవి.

అభ్యర్థులు మత ప్రచార కేంద్రాలను, దేవాలయాలను ఎన్నికల ప్రచారాలుగా వాడితే, అటువంటి చర్యలను నిషేధిస్తూ నిబంధనలు పొందుపరచాలని శ్రీమతి రేణుకా చక్రవర్తి ఒక సవరణ ప్రతిపాదించారు. అభ్యర్థులు మత ప్రచార కేంద్రాలలోనూ, దేవాలయాలలోనూ ఎన్నికల ప్రచారం సాగించటం చట్టవిరుద్ధమనీ, ఇందుకు వేరుగా సవరణలు పొందుపరచవలసిన అవసరం లేదనీ మంత్రి శ్రీ ఏ. కె. సేన్ అన్నారు.

వివిధ మతాలకు సంబంధించిన పుణ్య క్షేత్రాలలో ఎన్నికల సమావేశాలు జరుపుకోవచ్చునని చాలామంది కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, స్వతంత్ర అభ్యర్థులు కోరారు. తమ భాష పేరుతో అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేయరాదని మరొక సవరణ ప్రతిపాదించారు. భాషా సమస్య చాలా ప్రధానమైనదనీ, ఎన్నికలలో భాషా సమస్యలకు హెచ్చు ప్రాధాన్యం ఉంటుందనీ పై సవరణను సమర్థిస్తూ కొందరు సభ్యులు అన్నారు. మంత్రి శ్రీ సేన్ యిట్లా అన్నారు: తమిళ భాషవ్యాప్తికై మనం సంస్కృత, హిందీ గ్రంథాలను కాల్చివేయటానికి సమ్మతించము. ఆయా ప్రాంతాల వారి ... భాషను రక్షించుకోవటానికి సర్వ హ... కానీ ఈ భాషాసమస్యను ఎన్ని ... గాదు— ఇటువంటి చర్యలు ... తో ఇతర భాషల వారి ఆశయాలను కాలదన్నినట్లు కాగలదు.

రాబోవు జాతీయ ఎన్నికలకు 6 మాసాలు పూర్వమే దేశం మొత్తంపైన అధ్యక్షుని పాలన ప్రవేశపెట్టాలనీ, వాణిజ్య సంస్థలనుండి రాజకీయ పక్షాలు ఎన్నికలకై విరాళాలు స్వీకరించకుండా నిషేధించాలనీ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా అన్నారు.

ఆచార్య రంగా చేసిన సూచనలకు, ప్రస్తుత సవరణ చట్టాలకు చాలా సన్నిహిత సంబంధమున్నదనీ, రాబోవు జాతీయ ఎనికలలో ఆచార్య రంగా సూచనలు క్షుణంగా పరిశీలించటం జరుగుతుందనీ, రాబోవు ఎన్నికలలో స్వతంత్ర పార్టీ వారు కూడా వాణిజ్య సంస్థల నుండి విరాళాలు సేకరిస్తారనీ శ్రీ ఏ. కె. సేన్ అన్నారు.

లైబీరియా మాజీ అధ్యక్షుని మృతి

మన్రోవియా, సెప్టెంబరు 5—లైబీరియా వృద్ధ నాయకుడు, మాజీ అధ్యక్షుడు చార్లెస్ డ. బి. కింగ్ నిన్న 86వ ఏట ఇక్కడ చనిపోయారు. వీరి జన్మస్థలం సియర్రా లియోన్. అక్కడే చదువుకొన్నారు. 1920 నుండి 1930 వరకు పది సంవత్సరాలు లైబీరియా అధ్యక్షులుగా వ్యవహరించారు. ఒకప్పుడు అమెరికాలో రాయబారిగా కూడా ఉన్నారు.

బాబూజీ....

మీ ముసలాడిని ఆంధ్రప్రదేశ్‌కు పంపించు—అక్కడ ముసలాళ్లకు పింఛన్లు ఇస్తున్నారని తెలియదా?

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

అనంతపురం జిల్లాలో క్షామం

డబ్బు మంజూర్లలో జాప్యాలు

అనంతపురం, సెప్టెంబరు 5—జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎ. చితంబరరెడ్డి ఇలా ప్రకటిస్తున్నారు:—అనంతపురం జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా సకాల వర్షములు లేనందున ప్రజల పరిస్థితులు దుర్భరమయి పోయినవి. ఈ సంవత్సరము కూడా వర్షము రానందున జిల్లాలో ఎక్కువ భాగము విత్తనములు వేయలేదు. చెదురుగా కొన్నిచోట్ల కొద్దిపాటి వానలు వచ్చినందున వేయబడిన ముంగారి పైరులు పూర్తిగా దెబ్బతినిపోయినవి. ఇప్పుడు వర్షము వచ్చినా ఆ ఎండిపోయిన పంట పండే ఆశలేదు. విత్తనము వేయనిచోట వేరుశనగ విత్తనములు అమ్ముకోవడము కూడా జరిగి పోయినది. బావుల ఆసరాతో బాధలు భరించి తిండిగింజలయినా పండించుకోవడానికి బావులలో నీరు ఎండిపోయినది. పెద్ద రైతుల యిండ్లలోనే తిండిగింజలు లేనప్పుడు చిన్నరైతులు, వ్యవసాయ కూలీలు కడగండ్లు చెప్పనవసరము లేదు. దాదాపు జిల్లా అంతట ఒకటే దురవస్థ ఏర్పడినది.

గడచిన సంవత్సరము కరువును ఎదుర్కొనడానికి ప్రభుత్వము కొంత డబ్బు యిచ్చి కరువు పనులను ప్రారంభింప చేసినది. కాని పనిచేయడం డబ్బు యివ్వడానికి ఉత్తరువు చేయడం డబ్బు యివ్వడం, వీటి అన్నిటిలోను జరిగిన జాప్యము వాటికి విధించిన నిబంధనలు, అవసరమయిన సందర్భంలో కర్చు పెట్టడానికి వీలుపడడమే లేదు. మాట వరసకు కొన్నిలక్షలు యిచ్చినామని చెప్పడమే కానీ ఖర్చు పెట్టడము కష్టముగా యున్నది.

చిన్ననీటి వనరులశాఖ జిల్లా పరిషత్‌కు అప్పజెప్పి యిప్పటికి అయిదు నెలలు కావచ్చినది. ముందు జరిగిన పనులకు గాని యిప్పుడు జరుగుతున్న పనులకుగాని ఖర్చు పెట్టడానికి చేసిన పనులకు డబ్బుయివ్వడానికి జిల్లా పరిషత్తులో ఏలాటి డబ్బు లేదు. కరువు నివారణకొరకు క్రొత్తపనులేవయినా చిన్ననీటి వనరులద్వారా ప్రారంభింప దలచిన యిప్పుడు చేసిన పనులకు యివ్వవలసిన బిల్లుకే దాదాపు నాలుగు, అయిదు లక్షలు అవసరము.

ఈ క్షామ పరిస్థితుల వల్ల ... కార్యక్రమాలకు ... పూర్తిగా ఈగ్గిపోయినది నిస్పృహ, నిరాశ ఎక్కువగా అగుపడుచున్నది.

దాదాపు జిల్లా అంతటా దుర్భర క్షామ పరిస్థితి ఎదుర్కొనుచున్నది. ముఖ్యంగా ధర్మవరం తాలూకా, పెనుగొండ తాలూకాలో రొద్దం, పెనుగొండ, కొత్తచెర్వు ఫిర్కాలు, కళ్యాణదుర్గం తాలూకా, ఉరవకొండ సబ్ తాలూకాలో ఎక్కువ భాగమును, రాయదుర్గం కొంత భాగము, అనంతపురం తాలూకాలో కొంతభాగము పశువులకు మేతలేదు. ప్రజలకు తిండిగింజలు లేవు. పనులుకూడా లేవు. ఈ మధ్యనే హైదరాబాదుకు వెళ్లి జిల్లా క్షామ పరిస్థితులు ముఖ్యమంత్రికీ, ఆర్థిక మంత్రికీ, ప్రణాళిక శాఖామాత్యులకు విన్నవించినాము. మంత్రి మండలివారు కాని లేదా రెవిన్యూ బోర్డు అధికారులుగాని వెంటనే వచ్చి జిల్లాలోని పెద్దలతో ఏదయినా ఒక సమావేశం ఏర్పాటు చేసి యీ క్షామాన్ని తాత్కాలికంగాను, శాశ్వతంగాను ఎదుర్కొనడానికి మార్గాలేమిటో అన్వేషించ వలసినదని కోరుచున్నాము. పరిస్థితులు విషమించక పూర్వమే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోనట్లయితే ఆకలి చావులకు ప్రభుత్వమే బాధ్యత వహించే దుస్థితి తప్పదని హెచ్చరిస్తున్నాము.

సంకుచిత తత్వాల నిషేధ శాసనం

భాషాల్పసంఖ్యాకులకు గొడ్డలిపెట్టు కారాదు

ఢిల్లీ, సెప్టెంబరు 5—కుల, మత జాతీయ తత్వాల నిషేధిస్తూ ఇండియన్ పీనల్‌కోడు సవరణ శాసనంలో 'భాష' అన్న పదాన్ని చేర్పించినందున రాష్ట్రంలోని భాషా అల్పసంఖ్యాకులకు ప్రమాదం వాటిల్లే సూచనలు ఉన్నట్లుగా కమ్యూనిస్టు పార్టీ అనుమానాలను వ్యక్తపరుస్తున్నదని శ్రీ భూపేష్ గుప్తా రాజ్య సభలో అన్నారు. లోక్‌సభ ఆమోదించిన ఇండియన్ పీనల్‌కోడు చట్టంపై రాజ్య సభలో చర్చ జరిగింది. ఈ సూత్రంలో 'భాష' అన్న పదాన్ని చేర్చినందున చాలా ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొనవలసి ఉంటుందని వీరన్నారు.

దేశంలో ఐక్యత కావాలని అన్నిపార్టీలు అభిలషిస్తుండగా, ప్రభుత్వం చేస్తున్న శాసనాలవల్ల పై ఐక్యతాభావం నశించే సూచనలున్నవనీ, ప్రభుత్వ రంగంలో ముస్లింలను పాక్షిక దృష్టితో చూస్తున్నారనీ, భాషాల్ప సంఖ్యాకులు, వెనుకబడిన తరగతుల, సమస్యల పరిష్కారానికై ఒక అధికారసంఘం ఏర్పాటు చేయాలని శ్రీ గుప్తా అన్నారు.

ఈ సవరణల చట్టం వల్ల దేశంలో వివిధ కులాల మధ్య ఐక్యత చేకూరి జాతీయ భద్రతకు దోహదం కాగలదనీ, సాంఘిక విచ్ఛిన్నకరశక్తులను శాసనాల ద్వారా అరికట్టగలమనీ కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ బి. యన్. దాతార్ అన్నారు.

మృత్యుంజయుడు.

నికోసియా, సెప్టెంబరు 5—బ్రిటిష్ వైమానిక సిబ్బందికి చెందిన డెరెక్ క్రిస్టియన్ అనే25 సంవత్సరాల యువకుడు, నిన్న ఒక ఎలెక్ట్రిక్ డ్రిల్లుతో ఎత్తున పనిచేస్తుండగా, ఎలెక్ట్రిక్ కరెంటు తగిలి క్రిందకు పడిపోయాడు. చనిపోయాడని ప్రక్కనున్న వారంతా అనుకొని విచారించసాగారు. ఒక ఉద్యోగి ధైర్యంచేసి అతన్ని ఆస్పత్రికి చేర్చగా, వైద్యులు, రొమ్ము చీల్చి, గుండెలను మాలీసుచేయ ప్రారంభించారు. ఒక గంట 24 నిముషాలు దాటాక తిరిగి గుండె ఆడటం ప్రారంభించి ప్రాణం తిరిగి వచ్చి, బాగా తేరుకున్నాడు.

బొంబాయికి ఇందిరాగాంధీ రాక

తూర్పుఆఫ్రికాదేశాల పర్యటన ముగించుకొని

బొంబాయి, సెప్టెంబరు 5—తూర్పు ఆఫ్రికా దేశాలలో తన పర్యటనను సమాప్తం చేసుకొని శ్రీమతి ఇందిరాగాంధిని నిన్న రాత్రి బొంబాయికి తిరిగి వచ్చారు. ఈ రోజు ఉదయం ఢిల్లీకి వెళ్తానని అన్నారు.

ఈ పర్యటన వల్ల తాను చాలా విషయాలు నేర్చుకున్నానన్నారు. తాను కలుసుకున్న ఆఫ్రికా జాతీయ నాయకులందరూ యోగ్యులనీ తనకు దృఢమైన విశ్వాసం కలిగిందన్నారు.

కుటీర పరిశ్రమలు, చేతి పరిశ్రమల శిక్షణ విషయంలో ఆఫ్రికా దేశాలవారు భారత దేశ సహాయాన్ని అర్థించాలని అన్నారు. తన పర్యటన మూలంగా ఇకపై తూర్పు ఆఫ్రికా దేశాలవారూ, భారతదేశంవారూ పరస్పరం ... అభివృద్ధి చేసుకొడానికి ప్రయత్నించే అవకాశాలు ఏర్పడినాయని అన్నారు.

శ్రీ జామోకెన్యాటా భారతదేశాన్ని చూడాలని అభిలషిస్తున్నాడనీ, అయితే ఇప్పట్లో భారతదేశానికి రావడానికి వీలులేదనీ అన్నారు.

తూర్పు ఆఫ్రికా దేశాలలోని భారతీయుల విషయమై ప్రసంగిస్తూ, గతంలో పలు కష్టనష్టాలను అనుభవించిన వీరు ప్రస్తుత కాలానుగుణంగా ప్రవర్తించి, ఆఫ్రికా జాతీయులుగా ఉండిపోవడం శ్రేయస్కరమని అన్నారు.

సోనేపూర్ కాల్పుల విచారణ

సెప్టెంబరు 14 ప్రారంభం

పాట్నా, సెప్టెంబరు 5—సోనేపూర్‌లో పోలీసు కాల్పుల విచారణకు నియమించిన సంఘ ప్రథమ సమావేశం బీహార్ రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ సి. కె. రామన్ న్యాయస్థానంలో సెప్టెంబరు 14 ఉదయం 10 కి జరుగుతుంది.

దర్యాప్తు ఏ విధంగా సాగాలో తెలిపి, తనిఖీకి, సాక్ష్యాల విచారణకూ తేదీలు నిర్ణయిస్తారు.

సోనేపూర్‌లో ఆగస్టు 15 న పోలీసు కాల్పులను గురించిన నిజానిజాలు తెలిసిన వారందరూ తమ పేర్లను ఎదపులను విరునామాలను బీహారు రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎస్. కె. సిన్హాకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

"రష్యాలో టాగూర్:" సోవియట్ ప్రచురణ

భారత సాంస్కృతిక మండలికి బహుమతి

ఢిల్లీ, సెప్టెంబరు 5—విశ్వకవి రవీంద్రనాథటాగూర్ 30 ఏళ్ల క్రితం రష్యాకు వచ్చినప్పుడు విశేషాలను గురించి రష్యా ప్రచురించిన ఒక గ్రంథాన్ని సోవియట్ టాగూర్ శతవార్షికోత్సవ సంఘ కార్యదర్శి శ్రీ శివ్‌జెనీ పి. చెలిషేవ్ భారత సాంస్కృతిక సంబంధాల మండలికి బహూకరించారు.

ఈ గ్రంథంలో టాగూర్ ఉపన్యాసాలు వ్యాసాలు, లేఖలు, కవిరాకను గురించి ఉభయ దేశాలనుండీ సేకరించిన ఇతర పత్రాలు ఉన్నాయి.

హరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు

కుటుంబ రాబడినిబట్టి త్వరలో ఆంక్ష విధింపు

ఢిల్లీ, సెప్టెంబరు 5—హరిజన విద్యార్థులకు ఉపకార వేతనం మంజూరు చేసేందుకోసం వారికుటుంబ ఆర్థిక పరిస్థితుల పరిశీలించే పద్ధతి త్వరలో ప్రవేశపెట్టుతారని దేశీయాంగ శాఖ సలహా సంప్రదింపుల సంఘ సభ్యులకు నిన్న తెలియచేశారు.

నెలకు రు. 500కు పైగా సంపాదించే తల్లితండ్రుల బిడ్డలను మినహాయించడం ఈ పరిశీలన ఉద్దేశమని గిరిజన విద్యార్థుల విషయంలో మాత్రం అలాంటి ఆంక్ష ఏదీ ఉండదని కూడా సభ్యులకు వివరించారు. ఉపకార వేతనాలకు కేటాయించిన సొమ్ముకన్నా హరిజన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెరిగిపోవడం వల్ల అలాంటి ఆంక్ష విధింపడం అవసరమైనట్లు పేర్కొన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ వెనుకబడిన జాతుల ఆర్థిక సాంఘిక విద్య ప్రమాణాల అభివృద్ధికి రెండో ప్రణాళిక క్రింద గొప్ప ప్రయత్నం జరిగిందని చెప్పారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి కోసం జాతి విస్తరణసేవా పథకాన్ని కొన్ని నిర్ణీత ప్రాంతాలలో మరింత తీవ్రంగా వ్యాపింప చేసినట్లు రెండో ప్రణాళిక క్రింద దేశం మొత్తంమీద అలాంటి బ్లాకులు 43 ప్రారంభించినట్లు చెప్పారు.

దేశంలోని కొండజాతి ప్రజలలో నేటికీ అధిక సంఖ్యాకులు దారిద్ర్యం, అనారోగ్యం, నిరక్షరాస్యతలతో బాధపడుతున్నారనీ నాగరిక ప్రపంచానికి సంబంధంలేకుండా మారుమూలల్లో జీవిస్తున్నారని శ్రీ శాస్త్రి అంగీకరించారు. ఇటీవలి ఏండ్లలో కొంత తగ్గినప్పటికి గిరిజనులలో సంప్రదాయంగా వస్తున్న ఋణబాధ ఇంకా తొలగిపోలేదని పేర్కొన్నారు.

రెండో ప్రణాళిక క్రింద ముఖ్యమైన చర్యలు తీసుకొనినప్పటికీ మానవుల మలాన్ని బుట్టలలో నెత్తిమీద మోసుకొనిపోయే అమానుష పద్ధతి నిర్మూలనకు యింకా ఎంతో కృషి జరుగవలసి ఉన్నదని చెప్పారు.

హరిజనులు వెనుకబడిన ఇతర జాతుల ఆర్థికాభివృద్ధి కృషితోబాటు ప్రజల ఆలోచనలలో విప్లవం తీసుకొని రావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. హరిజనులకు దేవాలయ ప్రవేశ అవకాశాలు, మంచినీటి బావిని ఉపయోగించుకొనే సౌకర్యాలు కలుగచేయడం స్వల్పవిషయం అని సాంఘిక మానసిక విప్లవం అవసరమని శ్రీ శాస్త్రి వివరించారు.

భావ విప్లవం అవసరం

గడచిన 10 ఏండ్లలో బృహత్తర అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం మూలాన పరిశోధనకు శిక్షణకు ఉపయోగపడే సంస్థల అవసరం ప్రాముఖ్యం పెరిగి పోయిందని అన్నారు.

చిత్తూరులో పండ్లరసాలపరిశ్రమ

తగు సౌకర్యాలు కావాలని శ్రీ కృష్ణప్పకు వినతి

చిత్తూరు, సెప్టెంబర్ 5—చిత్తూరు జిల్లాలో పండ్లు హెచ్చుగా పండుతున్నందున, ఈ పండ్లనుండి రసాలు తయారుచేసి నిల్వచేయుటానికి ఒక కోల్డ్‌స్టోరేజ్ యంత్రాన్ని కేంద్ర ప్రభుత్వం తృతీయప్రణాళిక కాలంలో మంజూరు చేయాలని జిల్లా కృషిక్ సమాజ్ వారు కేంద్ర వ్యవసాయ శాఖ ఉప మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్పను కోరారు.

శ్రీ ఎం. వి. కృష్ణప్ప చిత్తూరులోని చక్కెర కర్మాగార నిర్మాణ కార్యక్రమాలను చూచారు. ఈ సందర్భంలో జిల్లా కృషిక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేల్కూరి రఘునాధరెడ్డి ఒక విజ్ఞప్తి పత్రాన్ని మంత్రికి సమర్పించారు. విజ్ఞప్తి పత్రంలో ఈ క్రింది విధంగా వుంది:—రాయలసీమ నీటి పారుదల వసతుల లోనూ, ప్రకృతి సంపదలోనూ చాలా వెనుకబడి వుందని వేరుగా చెప్ప నవసరం లేదు. వర్షాభావం వల్ల తరచుగా క్షామం సంభవిస్తూ వుంది.

ఈ ప్రాంతంలో హెచ్చు భాగం రాతిమయంగా వున్నందున మామిడితోటలు హెచ్చుగా పెంచవలసిన అవసరం ఏర్పడినది. రాయలసీమ మొత్తంపైన మామిడిపంట హెచ్చుగా పండుతూ వుంది. ఈపంటకు చిత్తూరు జిల్లాలో అనుకూలమైన భూసార వసతులు వున్నందున ఉన్నతమైన పండ్లు పండుతున్నవి. చిత్తూరు మామిడి పండ్లకు దేశం మొత్తంలోనూ హెచ్చు గిరాకీ వుంది. ఈ విధంగా జిల్లాలో 60 వేల ఎకరాలలో మామిడి తోటలు పెంచుతున్నారు. ఇవికాకుండా 45 వేల ఎకరాలలో కూరగాయలు, ప్రత్యేకంగా టమాటోపండ్లు పండుతున్నందున పండ్లతోటల పెంపకానికి ఈ జిల్లాలో హెచ్చు వీలు వున్నవిషయంలో ఎలాటి సందేహముూ లేదు.

కావున ఇక్కడి రైతుల ఆర్థికాభివృద్ధికై పండ్లు, కూరగాయలను భద్రపరిచేందుకు తగు పరిశ్రమలను స్థాపించవలసిన అవసరం హెచ్చుగా ఉంది. మామిడి పండ్ల రసాలను కూడా భద్రపరచి ఇతరత్రా వాడుకోవటానికి హెచ్చు సదుపాయములు కల్పించుకొనవలసిన అవసరం ఉన్నది. ఈ విధంగా పండ్ల రసాలు వల్లేలు ఉత్పత్తిచేసి భారీగా వ్యాపారం చేయుటానికి హెచ్చుగా సదుపాయాలు లేకపోలేదు.

కావున కేంద్రప్రభుత్వం తృతీయ ప్రణాళికా కాలంలో రాయలసీమ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించేలాగు ఒకకోల్డ్‌స్టోరేజ్ యంత్రాన్ని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము.



"ఔను-ఇది బిన్నీవారిదే..."

అనలింకో రకం తొడగనుగా. ఇది బిన్నీ హనావా అన్నమాట. రెండు సూట్లకి సరిపడా సంపాదించాను. ఏళ్ల తరబడి చూస్తున్నా—దొరకటంలేదు. కొట్టుమీదికి ఇట్టే వచ్చి అట్టే అయిపోతుందిట—సేల్స్‌మన్ చెప్పాడు. ఇప్పుడు మెరుగే—ఎక్కువగా తయారుచేస్తున్నారని విన్నా. చెయ్యాల్సిందే—నాలాటివాళ్లకోసం..."

బిన్నీవారి హనావా



QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS.
THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS CO. LTD. BANGALORE
BINNY & CO. (MADRAS) LTD.

మీకు కావలసిన బిన్నీగుడ్డలన్నీ అనుమతి పొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తుల వద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ

ఈ ప్రమాదం, ఏక్ మంగళూర్ వద్ద 1960 నవంబరు 22న జరిగింది. ప్రమాద పరిహరించిన నష్టం అంచనా 1960 నవంబరు 26 న ముగిసింది, ఆ క్లెయిముపై రు. 20,000 లు చెల్లించబడింది.

ఎంఎంజిఐ ప్రతినిధి వెంటనేవచ్చి మిమ్మల్ని ఆదుకుంటాడు

ప్రమాదం అనేది సంభవించాక, ఆలస్యంవల్ల మరింత కాకుండా ఉండటం అనేది ఆ వేళకు అక్కడకు వచ్చే భీమా ప్రతినిధిమీద ఆధారపడి ఉంటుంది. యజమాని, బండిని చప్పున మరమ్మతు చేయించి తిరిగి రవాణా కొనసాగించాలని ఆరాటపడుతూ ఉంటాడని చురుకైన భీమా ప్రతినిధి ఇట్టే గ్రహిస్తాడు. అతనికి కాయశక్తులా తోడ్పడి పనిచేస్తాడు.

మీ కష్టసుఖాలూ, మీ సమస్యలూ అర్థంచేసుకు వ్యవహరించగల విధంగా ఎం ఎం జి ఐ ప్రతినిధులు తరిఫీదుఅయి వస్తారు. వాటిల్లిన నష్టం ఏపాటిదో చూచి అంచనాకట్టి త్వరగా పరిహారం గురించి ఒక నిర్ణయం చేస్తారు. ఈ సదుపాయంవల్ల, దరిమిలాను వివాదాలూ లేనిపోని జాప్యాలూ ఒరగకుండా క్లెయిము సొమ్ము వెంటనే చెల్లించబడుతుంది. దక్షిణ భారతంలోని భీమా కంపెనీ లన్నిటికన్నా ఎం ఎం జి ఐ తోనే ఎక్కువ మోటారుబళ్లు భీమా కావటానికి ఇదే కారణం.

అగ్నిప్రమాదాలూ, మెరీన్ ఎగైరా రంగాలలోకూడా ఎంఎంజిఐ భీమా వ్యాపారం చేస్తుంది. దక్షిణ భారతంలోను మోటారు భీమా బహుళ జనాదరణ పొందడానికి దోహదంచేసిన మా సత్వర పరిష్కార దక్షత ఈ రంగాలలో కూడా తప్పక కనిపిసుంది.

TVS

మెడ్రాస్ మోటార్ జనరల్ ఇన్‌ష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(టి వి ఎస్ విభాగం) మద్రాసు
IWT/MMGI.144

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

అధికాదాయముక్కులగు విదేశములకు ప్రత్యేకపు	రూ. ప.	పోస్టుద్వారా రూ. ప.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

భూకంపాన్ని గుర్తించే కొత్త సాధనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

భూకంపాలు గుర్తించే ఒక సూతన సాధనాన్ని రూర్కీ విశ్వ విద్యాలయం తయారుచేస్తున్నది. ఇది ఒక మామూలు లోకం. ఆ లోలకానికి ఒక పెద్దగుదాటి బాది నిర్మాణం చేయబడి వుంటుంది. దానికి ఎగురుగా ఒక మనిషూనీన అద్దం వుంటుంది. భూమి కంపించినప్పుడు ఆ లోలకం కదిలి, దానికిపున్న సూది మనిషూనీన అద్దంపై గుర్తును పెడుతుంది. కనం తీవ్రతనుబట్టి గుర్తుమారుతూ వుంటుంది. కాన్పీరు పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి డాక్టర్ ఎం. ఎం. దాస్ నిన్న లోకసభలో ఈ నిషయాన్ని తెలియజేశారు.

సంపుటి: 26 సంచిక: 245 ★ విజయవాడ 6-9-1961 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

'శాంతిరక్షణపై కెన్నెడీ, కృశ్చెవ్‌ల మధ్య సంప్రతింపులు జరగాలి'

అమెరికా, రష్యాలకు విజ్ఞప్తి చేయడానికి తటస్థ రాజ్యాల శిఖరాగ్ర మహాసభ ఆమోదం

ప్రధాని నెహ్రూ, ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా స్వయంగా సోవియెట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి పత్రాన్ని అందజేయగలరని వార్త

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 5—

ప్రపంచ శాంతిరక్షణ నిమిత్తం వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలని అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ, సోవియట్ ప్రధాని కృశ్చెవ్‌లకు విజ్ఞప్తి చేయడానికి బెల్‌గ్రేడ్‌లో జరుగుతున్న 25 తటస్థరాజ్యాల మహాసభ ఆమోదించిందని సమావేశ పర్యవసానాలు ప్రకటించాయి.

నాలుగు సంబంధపడిన విజ్ఞప్తులు ఇవాళ ఉదయం విడిగా ప్రకటించడం జరిగింది.

సమావేశం జరిగినప్పటికీ, మహాసభ తుది ప్రకటనపై ప్రతినిధులు ఒక అంగీకారానికి రాలేదని నిష్పక్షపాతంగా తెలుస్తున్నది.

నేటి సమావేశం చివరిక్షణంలో అనాంతర పరిస్థితి ఏర్పడితేతప్ప, సమావేశం విజ్ఞప్తిపత్రాన్ని ప్రధాని నెహ్రూ, ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా స్వయంగా మాస్కోలో సోవియట్ ప్రభుత్వానికి అందజేస్తారు. ఇండోనేషియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్ణో, మాలీ రిపబ్లిక్ అధ్యక్షుడు మోదిబోక్వితా హాసింగ్‌టన్‌కు వెళ్ళి ఈ విజ్ఞప్తిపత్రాన్ని అందజేయగలరని తెలుస్తున్నది.

సోవియట్ ప్రభుత్వం ఆహ్వానంపై ప్రధాని నెహ్రూ మాస్కోకు వెడుతున్నందున ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా, భారత ప్రధాని విడిగా ప్రయాణం చేస్తారు.

ఇవాళ సమావేశం తరువాత తుది ప్రకటనను రూపొందించడానికి డ్రాఫ్టింగ్ కమిటీ ప్రతినిధులు సమావేశమై పరిశీలించారు. తుది ప్రకటనను రాజ్యాధినేతల ఇవాళ సమావేశం భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమయింది.

ప్రెసిడెంట్ కెన్నెడీ, క్రుశ్చెవ్‌లు సమావేశం కావాలని కోరుతున్న విజ్ఞప్తి పత్రాలను బెల్‌గ్రేడ్‌లోని అమెరికన్, రష్యన్ రాయబారులకు తటస్థ రాజ్యాల సభ అందజేసే అవకాశం కూడా కలదని మహాసభ వర్గాలద్వారా తెలియవచ్చింది.

బెల్‌గ్రేడ్‌లోని అమెరికా, రష్యా రాయబారులు ఈ విషయాన్ని ధృవపరచడానికి నిరాకరించారు.

(మిగతా 2 వ పేజీలో)

తూర్పు బెర్లిన్ పోలీసులపై బాష్పవాయు ప్రయోగం

అమెరికన్ సైనికులు జరిపినట్లు పశ్చిమ బెర్లిన్ పోలీసుల ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 5:—

తూర్పు బెర్లిన్ పోలీసులపై నేడు ప్రదర్శన చేస్తూ అమెరికన్ సైన్యాలు బాష్పవాయు ప్రయోగం గావించినట్లు పశ్చిమ బెర్లిన్ పోలీసులు తెలియజేశారు.

తూర్పు పశ్చిమ బెర్లిన్ సరిహద్దుపై నియంత్రణ చెక్‌పోస్టు వద్దరు అమెరికన్ సైనికులపైన తూర్పుబెర్లిన్ పోలీసులు దాడి జరిగినట్లు పశ్చిమ బెర్లిన్ పోలీసులు తెలియజేశారని చెప్పారు.

అమెరికన్ సైనికోద్యోగి, అమెరికన్ సైనికుడు బాష్పవాయు బాంబులను ప్రయోగించగా తూర్పు బెర్లిన్ పోలీసులు సమీపంలోని భవనాలలోనికి పారిపోయారని కూడా తెలియజేయబడింది.

వ్యవసాయరంగంలో కనీస వేతనాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 5—

వ్యవసాయ రంగంలో పనిచేసేవారికి కనీస వేతనాలను అమలు పరచే నిమిత్తం రాష్ట్రాన్ని మూడు మండలాలుగా విభజించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

మూడు మండలాలలోను మూడువిధాలయిన కనీసవేతనాలు అమలుకు రాగలవు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసే మొదటి మండలంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలు, నెల్లూరు జిల్లాలోని కొంత, నెల్లూరు, కోస్తూరు తాలూకాలు, విజయవాడ జిల్లాలోని బోడన్, గన్నవరం, నిజామాబాదు తాలూకాలు చేరి ఉంటాయి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు, పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడి తాలూకా, కృష్ణా జిల్లాకు చెందిన తిరువూరు, జగ్గయ్యపేట, గుంటూరు జిల్లాలోని వినుకొండ, నరసరావుపేట తాలూకాలు ఈ మండలంలో చేర్చలేదు.

రెండవ మండలంలో ఈ క్రింది విధంగా వేతనాలను ప్రభుత్వం నిర్ణయించింది.

పెద్దవారికి ఎంపెల్సరానికి 500 రూపాయలు పిల్లలకు 250 రూపాయలు వేతనాలుగా ప్రభుత్వం ఏర్పరచింది.

రోజువారీ చొప్పేవారికి ఎంపెల్సుల్లో ఈ క్రింది విధంగా పుంటాయి.

(1)	అరకలోసూ మనిషికి	రు. 4—50
(2)	అరక లేకుండా మనిషికి	రు. 2—00
(3)	నాట్లు వేయడానికి	రు. 1—25
(4)	కుప్పతీత (స్త్రీలు)	రు. 1—00
	(పురుషులు)	రు. 1—37
(5)	ఏంటకోలకు (పురుషులు)	రు. 1—62
	,, (స్త్రీలు)	రు. 1—25
(6)	ఇతర ఎనిపెట్లకు (పురుషులు)	రు 1—37
	,, (స్త్రీలు)	రు 1—00

(మిగతా 2 వ పేజీలో)

బాబూజీ....

"అణ్వాయుధ పరిశోధనలనిషేధించండి!"

"వాడు ఎవరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నాడో తెలీదు, అయితే వాడు భారత సోవియెట్ మైత్రీ సంఘానికి చెందినవాడు మాత్రం కాడు!"

హైదరాబాద్‌కు కొత్తగా కొన్ని ప్రయోగశాలలు

రక్షణశాఖకు సంబంధించినవి తరలించబడనున్నవని ముఖ్యమంత్రి ప్రకటన

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 5:—

అతిముఖ్యమైన భూగర్భ పదార్థ విజ్ఞానశాస్త్ర ప్రయోగశాలతోసహా రక్షణ మంత్రిత్వశాఖకు అనుబంధించిఉన్న అనేక పరిశోధనాశాలలలో కొన్నిటిని హైదరాబాద్‌కు తరలించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి సాయంకాలం భక్తుడ తీ విషయం చెల్లడిస్తూ, ఈ ప్రయోగశాలల నన్నిటిని హైదరాబాద్‌లో నెలకొల్పి సుందరంచేత కేంద్ర ప్రభుత్వం దెందుల ఎలెక్ట్రానిక్ ఫ్యాక్టరీనికాడ హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయవలసిమ్మందని చెప్పారు.

విశ్వవిద్యాలయ ఆవరణలో ఉస్మానియా సైన్స్ కళాశాల 'ద్వార్ధి సంభాషి ప్రారంభోత్సవం చెస్తూ రక్షణశాఖకు చెందిన కొన్ని ప్రయోగశాలలు హైదరాబాద్‌కు తరలించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించటానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం విజ్ఞానశాస్త్రాల పరిశోధనలో నిలబెట్టిన ఉన్నత ప్రమాణాలే కొంతవరకు కారణమని శ్రీ సంజీవయ్య చెప్పారు.

గత పది సంవత్సరాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విజ్ఞానశాస్త్రాలలో 60 డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చినదని, 300 పత్రాలు ప్రచురించిందని చెప్పి ఉస్మానియాలో ఆకస్మికంగా విజ్ఞాన శాస్త్రాలకు ఇంత ప్రోత్సాహం లభించటానికి కారణం డాక్టర్ సూరి భగవంతం సైన్స్ చాస్‌లర్‌గా ఉన్నప్పుడు తీసుకొన్న శ్రద్ధయే అని అయన ప్రశంసించారు.

హైదరాబాద్‌లో ముఖ్యమైన ప్రయోగశాలలు నెలకొనటంలో ఉస్మానియా విద్యార్థులకు

(మిగతా 8 వ పేజీలో)

మీయుపదవాలి
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు. రూ 3-50
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు. రూ 3-50
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు. రూ 3-50
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

కన్నడ సేవాసంఘ (రిజిష్టర్డు)
విజయవాడ.
8 వ వార్షికోత్సవము
కుమారి
యామినీ కృష్ణమూర్తి
నృత్య ప్రదర్శనం
10-9-61 ఆదివారం సా. 6-30లకు
షా హెన్షా మహలులో
టిక్కెట్లు: రూ. 10, 5, 3 & 2
—: ఈస్థల ప్రదాతలు :—
దుర్గాభవన్ హొటల్
అధినేతలు
ఏలూరురోడ్, విజయవాడ-2.


పెప్సొడెంట్ ... మరియు గుండె బిళ్ళలలో రమ్మని పడిశము ...

శ్రీ ప్లవ నామ సంవత్సర
శ్రావణ బహుళ - ద్వాదశి
1961 సెప్టెంబరు 6, బుధవారం
బహుళ ద్వాదశి రా. 12—49 వరకు
పుష్య తె. 4—50 వరకు
వర్జ్యం: ప. 10—48 నుండి 12—36 వరకు

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 6, బుధవారం

ఆంధ్రకు కదుళ్ళు

వ్యవసాయం తరువాత, ఆంధ్ర ప్రదేశంలో విరివిగా అభివృద్ధి చెందదగిన అర్హత గలిగినది వస్త్రపరిశ్రమ. కాని, దురదృష్టవశాత్తూ, ఆ యోగ్యత ఇంతవరకూ రావలసినంతగా వినియోగానికి రాలేదు.

వస్త్రోత్పత్తికి కావలసిన ప్రత్తి ఇక్కడ పుష్కలంగా పండుతుంది-వస్త్రాలు నేసే నేతగాళ్ళకుగాని, మగ్గాలకుగాని కొదువ లేదు. కొదువల్లా ఒక్కటే, — ఉన్నమగ్గాలకు పూర్తిగా పనికల్పించగలనూలు.

ఇవి అత్యధికభాగం చేమగ్గాలు కొబట్టి, వీటికి కావలసిన నూలు కూడా చేరాట్నాలే సప్లయిచెయ్యాలనుకోవడం వాస్తవిక పరిస్థితిని విస్మరించడమే అవుతుంది. చిరకాలంనుంచీ ఈ చేమగ్గాలెక్కువగా మిల్లు నూలు మీదనే ఆధారపడి వున్నాయి.

మిల్లు నూలుకూ, మిల్లు మగ్గాలకూ జత మరింత బాగా కుదురుతుంది గనుక, రాష్ట్రంలో బట్టల మిల్లుల స్థాపనకు ప్రాధాన్య మీయాలనుకోడం మరియొక వాస్తవికస్థితిని గుర్తించక పోవడమౌతుంది. బట్టల మిల్లులకు ప్రాధాన్యం వస్తే, రాష్ట్రంలోని లక్షలాది నేతపనివారి కుటుంబాలు పస్తులు పడుకోవలసిందే

కనుక, నిరుద్యోగ నిర్మూలనకు ముఖ్యంగా ఉపకరిస్తున్న చేమగ్గాల అభివృద్ధికి ఒకప్రక్క కృషి చేస్తూ, వేరొక ప్రక్క, ఆ మగ్గాలకు కావలసిన మిల్లు నూలు కూడా రాష్ట్రంలోనే ఉత్పత్తి అయ్యేటట్లు ఏర్పాటు చేసుకోవడం అత్యంతావశ్యకం. అప్పుడే ఈ పరిశ్రమ రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి గాంచుతున్నదనిపించుకుంటుంది.

కాని, ప్రస్తుతం మన రాష్ట్రంలో రెండు లక్షల మరకదుళ్ళయినా లేవు. 70 లక్షల మరకదుళ్ళు గల ఉమ్మడి బొంబాయి రాష్ట్రంతోనూ, 30 లక్షల మరకదుళ్ళు గల మద్రాసు రాష్ట్రంతోనూ పోల్చిచూస్తే, ఇది యెంత విడ్డూరమైన దుస్థితో ప్రత్యేకించి వివరించవలసిన పని లేదు.

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికిప్పుడు క్రొత్తగా రెండున్నర లక్షల మరకదుళ్ళను కేటాయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు మొన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడి చేశారు. ఇది బొత్తిగా చాలదనే సంగతి ఎవరూ ఎత్తి చూప నవసరం లేకుండానే విశదమౌతూ వున్నది. కేంద్ర ప్రభుత్వానికి కూడా ఇది విదితం కాకపోవడానికి వీలులేదు గనుక, రాష్ట్ర ప్రభుత్వాభ్యర్థనం పునః పరిశీలించి మరకదుళ్ళ కేటాయింపు నింకనూ పెంచగలదనే ఆశించుదాం.

ప్రస్తుతం కేటాయించబడ్డ రెండున్నరలక్షల మరకదుళ్ళనూ రాష్ట్రంలోని ఇరవై జిల్లాలకూ యథోచితంగా పంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించడం ప్రశంసనీయం. వెనుకబడివున్న రాయలసీమవంటి ప్రాంతాలకు ఈ విషయంలో ప్రాధాన్య మీయడం కూడా అన్నివిధాలా సమంజసమే.

12 వేల కదుళ్ళగల యంత్రాగారం స్వయంపోషకంగా వుంటుందని కేంద్రప్రభుత్వం భావించగా, నిపుణుల సలహాపై రాష్ట్రప్రభుత్వం 18 వేల కదుళ్ళకు ఆ పరిమితిని హెచ్చించి తదనుగుణమైన పంపిణీలుచేయదలచడంకూడా సముచితమే. నూలు యంత్రాగారాలులేని జిల్లాలన్నిటిలోనూ అవి ఎంతత్వరగా వెలయింపజేస్తే రాష్ట్రానికంత శుభదాయకం.

కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి రెండున్నర లక్షల కదుళ్ళను మాత్రమే కేటాయించగా, ఇప్పటికి ఏడులక్షలకదుళ్ళ మేరకు లైసెన్సుల నిమిత్తమై దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తూ వున్నది. అచిరకాలంలో ఇది పది లక్షల ప్రమాణం అందుకునేటట్లున్నదని కూడా ముఖ్యమంత్రి వాక్రుచ్చారు. నూలు యంత్రాలయాల స్థాపనకు రాష్ట్రంలో బయలుదేరిన ఉత్సాహాని కిది నిదర్శనం.

ఈ పరిస్థితిలో, కేంద్ర ప్రభుత్వం తానుచేసిన కేటాయింపును ఏవిధంగానైనా పెంచడానికి ప్రత్యేక శ్రద్ధవహించడం అత్యంతావశ్యకం. ఇతోధికంగా కదుళ్ళను సంపాదించే పర్యంతం రాష్ట్రప్రభుత్వంకూడా విశ్రమించడానికి వీలులేదు.

ఆగ్రావద్ద ఆకాశవాణి రిలే ట్రాన్స్‌మిటర్

వివిధ భారతి కార్యక్రమాల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:— ప్రత్యేకంగా వివిధ భారతి కార్యక్రమాలను మాత్రమే ప్రసారం చేసేందుకుగానూ అధిక శక్తిగల మీడియం వేవ్ రిలే ట్రాన్స్‌మిటర్‌ను స్థాపించడానికి ఆగ్రావద్ద గానీ, ఆగ్రా సమీపంలోగానీ స్థలాన్ని ఎన్నిక చేయనున్నట్లు సమాచార, రేడియోశాఖల మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడు రాజ్యసభలో శ్రీ ఎం. పి. భార్గవ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

కీన్యాకు స్వాతంత్ర్య ప్రదాన సమస్య

ఫిబ్రవరి 1 నాటికి స్వాతంత్ర్యం ఇవ్వడం సాధ్యపడదని కీన్యా గవర్నర్ ప్రకటన

నైరోబి, సెప్టెంబర్ 4— వచ్చే ఫిబ్రవరి 1 వ తేదీ నాటికి కీన్యాకు స్వాతంత్ర్యం ఇవ్వాలని నిర్ణయించిన కార్యక్రమం "అవాస్తవికమైనదని, ఆచరణ సాధ్యమైనది కాదని." కీన్యా గవర్నర్ సర్ పాట్రిక్ రెనిసన్ నేడు, ఇక్కడ, ఆఫ్రికన్ జాతీయపక్షాలు రెండింటికి తెలియజేశారు.

అయితే, ఇందువల్ల కీన్యా స్వాతంత్ర్య సముపార్జన కృషికి అవరోధం కలగబోదని కూడా ఆయన అన్నారు.

కీన్యా శాసనమండలిలోని అన్నివర్గాలతోను, ప్రభుత్వ భవనంలో రాజ్యాంగరీత్యా చర్చలను ప్రారంభం చేస్తూ సర్ పాట్రిక్ రెనిసన్ ...

... విముక్తి కాగలవని ప్రశ్నించగా శ్రీమతి గాంధీయిలా సమాధాన మిచ్చారు.

"ముందు ముందు పరిస్థితులు ఈ దేశాలకు అనుకూలంగా వుండగలవని ఆశిస్తున్నాను."

కీన్యా నాయకుడు కెన్యాటాను ప్రస్తావించి, ఆయన అత్యద్భుతమైన వ్యక్తి అని, శ్రీమతి ...

తూర్పు ఆఫ్రికా ఇండియా సంబంధాలు

తనపర్యటనతో పటిష్ఠమైనవని శ్రీమతి ఇందిరాగాంధీ అభిభాషణ

అమెరికా ఆయుధప్రయోగ విన్యాసాలు: అరికట్టేయత్నం

20 మంది జపాను కర్షకులుగల ఆత్మహత్యాదళంకొనసాగింపు

పంజాబీసుబా సమస్య

శ్రీ శాస్త్రితో కైరాన్ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్, నిన్నరాత్రి హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో 70 నిమిషాలసేపు సుదీర్ఘ సమావేశం జరిపారు.

సర్దార్ కైరాన్ నిన్నరాత్రి చండీఘర్ నుంచి ఇక్కడకు వచ్చారు.

మాస్టర్ తారాసింగ్ ఇటీవల చేసిన ప్రకటనల దృష్ట్యా, ఆయన, పంజాబీసుబా సమస్యను శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో చర్చించినట్లు తెలుస్తున్నది.

పంజాబ్‌లో శాంతిభద్రతల పరిస్థితి మామూలుగానేవున్నదని ఆయన హోంమంత్రికి హామీ ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

అకాలీ వర్గాలలో అసంతృప్తి

(పి. యన్. యస్. విలేఖరి)

అమృత్‌సర్, సెప్టెంబరు 4:— పంజాబీసుబా సమస్యను మధ్యవర్తి తీర్పుకు ...

పాకిస్తాన్ ఇండియాకు అందజేసిన అహ్వానం ఉపసంహరణ

లోకసభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

కర్నల్ భట్టాచార్య విచారణ:

భారత న్యాయవాది వకాల్తాకు పాక్ ప్రభుత్వం అనుమతి

ఢాకా, సెప్టెంబర్ 5:— పాక్ సైనిక న్యాయస్థానంలో విచారింపబడుతున్న కర్నల్ భట్టాచార్య తరఫున ఒక భారతీయ న్యాయవాది వాదించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతినిచ్చింది.

కర్నల్ భట్టాచార్యను గూఢచారి అభియోగాలపై పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం విచారిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

కర్నల్ భట్టాచార్యపై బహిరంగంగాకాక, రహస్యంగా విచారణ జరపడానికి పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం నిర్ణయించింది కూడా.

కర్నల్ భట్టాచార్య తరఫున వకాల్తా తీసుకో ...

శాంతిరక్షణపై ...

(1 వ పేజీ తరువాయి)

దారులకు ఈ విజ్ఞప్తిని లేఖలద్వారా అందజేయగలరట.

రాయబారులకు లేఖలను అందజేసినప్పటికీ ...

ప్రాథమిక విభేదాలు వున్నమాట నిజమే

ఇండోనేసియా వార్తాసంస్థ ప్రకటన

బ్రెజిల్ పరిస్థితులను పరిగణించి మహాసభ ఆమోదం

మహాసభపట్ల యుగోస్లావ్ ప్రజలఆసక్తి

'స్నేహ తరువు'

కనీస వేతనాలు

[1 వ పేజీ తరువాయి]

రెండవమండలంలో కూలి రేట్లు

మూడవమండలంలో కూలీ రేట్లు

హరిజన గృహాలయ శంకుస్థాపన

వెనుకబడిన తరగతులకు ప్రత్యేక విభాగం

ఇండియా పాకిస్తాన్‌ల నూలుబట్టల ఎగుమతులు

ఆటపాటలు

ఏం. వంటిల్లు కడుక్కురానా?



ఏం. వంటిల్లు కడుక్కురానా?

—రావూరు

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్య

తమ సూచన ఆమోదానికి రష్యాకు 9 వ తేదినవరకు బ్రిటన్, అమెరికాల గడువు

లండన్, సెప్టెంబరు 4 :—

రేడియోధార్మికత కిపూరితమైన మృత్యుధూళిని వెలువల్లగల అణ్వస్త్రాలను వాతావరణంలో ప్రేల్చిడాన్ని విచ్చలవిడిగా నిషేధించడానికి అంగీకరించవలసినదని కోరుతూ బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా చేసిన సూచనకు ఈ వారాంతంలోగా సోవియెట్ యూనియన్ అంగీకరించనినపక్షంలో, ఆ సూచన ఉపసంహరింపుకోవలసి వుంటుందని బ్రిటిష్ విదేశాంగకార్యాలయం ఇవాళ హెచ్చరించింది.

అయితే, సంయుక్త సూచనకు సోవియెట్ యూనియన్ ఆమోదిస్తుందని బ్రిటన్ పూర్వపక్షం వ్యక్తంచేస్తున్నదనికూడా ఆయన అన్నారు.

వాతావరణంలో అణ్వస్త్రపరీక్షల విషయంలో కంట్రోలు యంత్రాంగం ఏర్పాటయే వరకు ఆగనవసరం లేకుండా ఆటువంటి పరీక్ష లన్నిటిని శాశ్వతంగా విరమించడానికి తాము సిద్ధంగా వున్నామని, అయితే రష్యాకూడా అలానే చేయవలసి వుంటుందని బ్రిటన్, అమెరికాలు సూచించినవని ఈ ప్రతినిధి ఎత్తిక చెప్పకుండ సమావేశంలో అన్నారు.

ఈ సూచన చేయడంతో ఈ రెండు ప్రభుత్వాలు వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను కని పెట్టే విషయంలో కేవలం జాతీయ సాధన సంపత్తినే ఆధారపడడానికి ఫ్రభుత్వం సిద్ధపడిన వని ఆయన స్పష్టం చెప్పారు.

యుగోస్లావియా గుర్తింపుతో యిప్పటికి ఐరా సమావేశంలో ఆల్జీరియాతో శ్రీ బెవన్ యూనిఫేకూడా ప్రభుత్వాన్ని గుర్తించిన రాజ్యాల సంఖ్య మూడు అయింది.

తాను ఆల్జీరియాను గుర్తిస్తున్నట్లు కంబోడియా కూడా నేటి సమావేశంలో ప్రకటించింది. అధ్యనిస్తాన్ గత శుక్రవారమే యీ విధంగా ప్రకటన చేసింది.

ఆల్జీరియా ప్రభుత్వాన్ని "అతి త్వరలోనే" కాంగో ప్రభుత్వం గుర్తించగలదని కాంగో ప్రధాన మంత్రి శ్రీ సిరిల్ అడౌలా కూడా నేటి సమావేశంలో ప్రకటించారు.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని న్యాయ సమ్మతమైనదిగా తన దేశంకూడా గుర్తిస్తున్నదని ఘనా ఆధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్ క్రుమా కూడా ప్రకటించారు.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం

యుగోస్లావియా, కంబోడియా, అఫ్ఘనిస్తాన్, ఘనాల గుర్తింపు

జెర్సీడ్, సెప్టెంబరు 5:—

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని తన ప్రభుత్వం న్యాయ సమ్మతంగా గుర్తిస్తున్నదని యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో నేడు తటస్థ రాజ్యాల �శిఖరాగ్ర సమావేశంలో ప్రకటించారు.

ఆల్జీరియా ప్రభుత్వాన్ని యుగోస్లావియా వొప్పుకొనికి కొన్ని సంవత్సరాల క్రితమే గుర్తించింది.

యుగోస్లావియా గుర్తింపుతో యిప్పుటికి ఐరా సమావేశంలో ఆల్జీరియాతో శ్రీ బెవన్ యూనిఫేకూడా ప్రభుత్వాన్ని గుర్తించిన రాజ్యాల సంఖ్య మూడు అయింది.

తాను ఆల్జీరియాను గుర్తిస్తున్నట్లు కంబోడియా కూడా నేటి సమావేశంలో ప్రకటించింది. అఫ్ఘనిస్తాన్ గత శుక్రవారమే యీ విధంగా ప్రకటన చేసింది.

ఆల్జీరియా ప్రభుత్వాన్ని "అతి త్వరలోనే" కాంగో ప్రభుత్వం గుర్తించగలదని కాంగో ప్రధాన మంత్రి శ్రీ సిరిల్ అడౌలా కూడా నేటి సమావేశంలో ప్రకటించారు.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని న్యాయ సమ్మతమైనదిగా తన దేశంకూడా గుర్తిస్తున్నదని ఘనా ఆధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్ క్రుమా కూడా ప్రకటించారు.

గుంటూడునుంచి ఆంధ్ర ఇంజనీర్ల పురోగమనం

హైదరాబాద్, సెప్టెంబరు 5:—

ఇంజనీరింగ్ విద్యపట్ల ఉత్పత్తి కొరకై శిక్షణ యిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆనకట్ట నిర్మించిన దశలో గుంటూడు (ఒరిస్సా) ప్రదేశాన్ని పరిశీలించిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వ ఛీనేషన్ సంపోదారుడు శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్, చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఎ. భాదర్, నిన్న సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

ఒరిస్సా ప్రభుత్వం ఆనకట్ట నిర్మించదలచిన జలిమెల ప్రాంతాన్ని కూడా వీరరువురూ సందర్శించి వచ్చారు. గుంటూడువద్ద ఆనకట్ట నిర్మించేందుకు ఆంధ్ర ప్రభుత్వం, జలిమెలవద్ద ఆనకట్ట నిర్మించేందుకు ఒరిస్సా ప్రభుత్వం తయారుచేసిన అంచనాల దుష్ప్రభావం వారు ఈ ప్రాంతాలను సందర్శించినట్టు తెలున్నట్లున్నది.

గుంటూడ వద్ద డామ్ నిర్మాణానికి తక్కువ ఖర్చు కాగలదని ఆంధ్ర ప్రభుత్వం భావిస్తుండగా ఒరిస్సా ప్రభుత్వం డామ్‌ను జలిమెలవద్ద నిర్మించాలని కోరుతున్నది.

ఈ రెండు అంచనాలను త్వరలో భువనేశ్వర్‌లో జరుగనున్న ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పరిశీలిస్తారు.

తిరిగి తయారుచేయబడిన అంచనాల్నై ప్రతిపాదిక సంభాషణలకై ఉభయ రాష్ట్రాల ఇంజనీర్ల సమావేశానికి ఇంకా తేదీ నిర్ణయం కాలేదని నేటి సాయంత్రం అధికార ప్రతినిధి ఒక రవ్వారు.

తారాసింగ్, సూర్యదేవ్ ఆరోగ్యస్థితి

మిక్కిలి ఆందోళనకరంగా వున్నట్లు ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 5:—

కంజాలి సుదా నిర్మాణాన్ని కోరుతూ నిరాహార దీక్ష జూనిచ మాస్టర్ తారాసింగు ఆరోగ్య పరిస్థితి అందుకు ప్రతికూలంగా నిరాహారదీక్ష బూనిన యోగిరాజ్ సూర్యదేవ్‌ల ఆరోగ్య పరిస్థితి మిక్కిలి ఆందోళనకరంగా వున్నట్లు నేడు డాక్టర్లు ప్రకటించారు.

మోటారువ్యాను దొంగిలింపు

ఏడినాళ్ల అమ్మకం

ఏలూరు, సెప్టెంబరు 5:—

ఒక మోటారువ్యానును ఏభాగాని కాళాంగ విడదీసి అమ్ముజూపడంకోసం దానిని దొంగిలించిన ఉదంతం వారం రోజులక్రితం జరిగినట్లు తెలియవస్తున్నది.

ఏలూరు వాస్తవ్యుడైన శ్రీ ప్రతివాదిభయంకర రంగారావు తన మోటారువ్యాను ఈ దిగువ పేర్కొన్న పరిస్థితులలో దొంగిలింపబడినదని ఆగస్టు 27 వ తేదీన పోలీసులకు రిపోర్టు చేసినట్లు తెలియవస్తున్నది.

శ్రీ రంగారావుని ఒక వ్యక్తి కలుసుకొని, వసంతవాడనుంచి ద్వారకా తిరుమలకు పెళ్లివారిని తీసుకువెళ్లడానికై తనకు గతనెల 26 వ తేదీన మోటారువ్యాన్ అద్దెకు కావాలని అడిగాడు. ఆవ్యక్తి కోరినట్లుగా లగస్టు 26 వ తేదీరాత్రి 11 గంటలకు ఒక డ్రైవర్, క్లీనరుతో మోటారువ్యాను పంపబడింది. మోటారువ్యాన్, వూరు బయటకు చేరినతరికి, అద్దెకుపుచ్చుకొన్న వ్యక్తి తోపాటు మరి ఇద్దరు, దానిలో ఆసీను లైనారు.

మోటారువ్యాన్ ఏలూరు దాటి మూడు నాళ్ళు వెళ్లింది. మోటారువ్యాన్ అద్దెకు పుచ్చుకొన్న వ్యక్తి ప్రయాణం సుఖాంగా జరగడానికై రెండు కొబ్బరికాయలు కొట్టవలసినదిగా డ్రైవరును, క్లీనరునూ కోరాడు. డ్రైవర్ క్లీనర్ కొబ్బరికాయలు కొట్టడానికి మోటారు వ్యాన్ ఆపి, క్రిందకు దిగారు. వా రలా దిగగానే వ్యాన్‌లోవున్న వ్యక్తులు దానిని తోలుకుపోయారు.

ఏలూరు నవిన్ స్పెక్టరు నాయకత్వాన పోలీసులు దీనిని వెంటనే దర్యాప్తు చేయసాగారు. కుంటూరు, గుడివాడ, మచిలీపట్నములలో దర్యాప్తు చేయడానికి పోలీసులు పంపబడ్డారు.

ఇన్‌స్పెక్టర్, మరికొందరు పోలీసులు, హైద్రాబాద్ వైపుకు బయలుదేరగా ఒక మోటారువ్యాన్ హైద్రాబాద్ వైపునుకు పోతున్నట్లుగాను, దారిలో వారికి సమాచారం అందింది.

పోలీసులు హైద్రాబాద్‌లో స్వాధీనపర్చుకొనిన వస్తువులను విడిభాగాల అమ్మకపు కొట్లనుండి వెదికి చూచారు. ఇరిగిన దొంగతనం గురించి ప్రకటింపబడింది.

నరసారావుపేట అటవీప్రాంతం చేరువకు నివసిస్తున్న ఒక విద్యార్థి, కొందరు వ్యక్తులు, వ్యానును అడవిలోకితీసుకురావడం, దానిభాగాలను విడదీయడం గమనించి, ఆడవిలో, వ్యానుభాగాలను ఎందుకు వూడదీస్తున్నారని వారిని అడిగాడని, వారిచ్చిన సమాధానం తనకు సంతృప్తికరంగా లేకపోవడంవల్ల, ఈ విషయాన్ని గ్రామ పోలీసులకు ఎరుకపరిచాడని, గ్రామపోలీసు పోలీసులకు ఫిర్యాదుచేయగా, పోలీసులు వ్యానును స్వాధీనం చేసుకున్నారని చెప్పబడుతున్నది. విడదీయబడిన భాగాలు ఏలూరువద్ద మాయమైన వ్యానుకు సంబంధించినవని గుర్తింపబడ్డాయి. దోషులు రెండుచెక్కల, డైనమో, మరికొన్ని భాగాలను నగరంలో అప్పటికే అమ్ముకొన్నారని, దోషులని చెప్పబడుతున్న వ్యక్తుల ఆచూకీని, పోలీసులు కనిపెట్టి గలిగారని తెలియవస్తున్నది.

ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రభోధనరావు, నాగార్జున సాగర్ ప్రాంతంలో ట్రూప్‌పోర్టు బస్సులో పని చేస్తున్న ఒక డ్రైవరును ఈ సందర్భంలో అరెస్టు చేశారు. మిగిలిన ఇద్దరూ పోలీసులకు పట్టుబడలేదు. అమ్మివేయబడిన చెక్కల, ఇతరభాగాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

శ్రీ సీతారామరెడ్డి ఎన్నికపై అపీల్

హైకోర్టుచే త్రోసివేత

హైదరాబాద్, సెప్టెంబరు 5:—

తెలంగాణా పట్టభద్రుల నియోజక వర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన శ్రీ ఎ. సీతారామరెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ శ్రీ ఎన్. వెంకటరామయ్య దాఖలు చేసుకున్న అప్పీలును నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు శ్రీ పి. చంద్రారెడ్డి, శ్రీ చంద్రశేఖరశాస్త్రి త్రోసిపుచ్చారు.

ఇబ్రహింపట్నం మున్సలూరుసభ కృష్ణానది కరకట్ట

నిర్మాణానికై మూలపాడుసభ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 3:—

నిన్న సాయంత్రం మూలపాడు గ్రామంలో శ్రీ కాకాని వెంకటరత్నం, ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన యిబ్రహింపట్నం, కేతనకొండ, జూపూడి, దామూరు వగయిరా గ్రామముల వారు సుమారు రెండువేలమంది సమావేశమై యిబ్రహింపట్నంనుంచి మున్సలూరు గ్రామం వరకు సుమారు 16 మైళ్ళు కృష్ణానదికి ఎడమ వైపున వరదనివారణకు కరకట్టనిర్మించి కృష్ణా వరద బాధనుంచి శాశ్వతనివారణ చేకూర్చ వలసినదిగా ప్రభుత్వమును కోరుచూ ఏకగ్రీవముగా తీర్మానించారు. తీర్మానము అమలుకు ప్రభుత్వము దగ్గరకు డిప్యూటేషను వెళ్ళుటకు సుమారు 20 మందితో ఒక కమిటీని యేర్పాటుచేశారు. అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు యీ సంవత్సరం వరదవల్ల కలిగిన బాధలు, తన్నివారణకు చేయవలసిన కార్యక్రమములను గూర్చి ఉపన్యసించారు. శ్రీయుతులు పేట బాపయ్య, ఎం. ఎల్. ఏ., పెదక్ల వెంకటసుబ్బయ్య (జిల్లా పరిషత్ సభ్యులు), కపిలవాయి లక్ష్మీనారాయణ, సుబ్బెం వడ్డనాథరావు, రావిపాటి జగన్మోహనరావు, మలిసీడు కోటయ్య, అబ్బూరి వీరయ్య, ముప్పగుంటూరు ఉపన్యసించారు. రాయబార కమిటీ ఖర్చులకుగాను శ్రీ నిమ్మగడ్డ వెంకట సుబ్బయ్య గారు వెంటనే రు 100 లు వాగ్దానము చేశారు. వీరు కాక ఇతరులు మూడువందల రూపాయలవరకు వాగ్దానము చేసినారు. ఆ సభలోనే యీ మొత్తము నాల్గువందల రూపాయిల వాగ్దానములో రూ 130 ల వరకు వేకరించబడినది.

రాయబార కమిటీ సభ్యులుగా వరదముంపు గ్రామముల తాలూకు పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లు పదముగ్గురు, శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ పేట బాపయ్య, శ్రీ వెన్నంటి విశ్వేశ్వరరావు, శ్రీ మాగంటి రామయ్య, శ్రీ పెదక్ల వెంకటసుబ్బయ్య (గొల్లపూడి నాన్ బ్రాహ్మణ ప్రెసిడెంటు గారుమ్మా), పీరు గాక స్థానికులు శ్రీయుతులు కపిలవాయి లక్ష్మీనారాయణ, పల్లిడి కోటయ్య, రావిపాటి జగన్మోహనరావు వి. వెంకటేశ్వరరావుగార ను రాయబార కమిటీగా ఎన్నుకొన్నారు. ఈ రాయబారగమిటీకి నిమ్మగడ్డ గోపాలరావుగారిని కన్వీనరుగా ఎన్నుకున్నారు.

నౌకల డీసిల్ ఇంజన్ల ఉత్పత్తి పథకం

తృతీయ ప్రణాళికలో చేర్చబడగలదని శ్రీ మనుభాయ్ షా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:—

వెలికి డీసెల్ ఇంజన్ల ఉత్పత్తి పథకం (నౌకల డీసిల్ ఇంజన్లు) తృతీయ ప్రణాళికలో చేర్చబడగలదని, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడు లోకసభలో ప్రకటించారు.

ఒక జర్మన్ సంస్థ, ఒక డేనిష్ సంస్థ ఈ విషయంలో అసక్తి చూపి సహకరించడానికి అంగీకరించినవని కూడ ఆయన అన్నారు. మూడు నెలలలోపుగా ఈవిషయంలో ఒక నిర్ణయం కైకొనబడగలదని కూడా ఆయన అన్నారు.

రాంచీలో భారీ యంత్రపరికరాల ఫ్యాక్టరీ

రాంచీలోని భారీ యంత్ర పరికరాల కర్మాగారం 1963 లో ఉత్పత్తి ప్రారంభించగలదని పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయ్ షా నేడు లోకసభలో తెలియజేశారు.

తూటాల దిగుమతిపై చర్య

దేశంలో రక్షణశాఖ ఉత్పత్తి బాగా జరుగుతూ ఉండగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా సోవింట్ నుంచి లూటాలను దిగుమతి చేసుకోవలసి రావడం, నేరు లోకసభలో అనేకమంది సభ్యులు ప్రశ్నలకు గురి అయింది.

అవసరమైన మందుగుండు సామగ్రి యూనిట్లూ, రక్షణశాఖ ద్వారానే తయారు చేసేందుకు రక్షణమంత్రి హార్డినం చేశామట్లు శ్రీ మనుభాయ్ షా లోకసభలో పోటి ఎచ్చారు.

మంత్రి శ్రీ కె. సి. రెడ్డి కూడా చర్చలో పాల్గొని చేసుకొని, ఎంతో పెద్ద ఆవసరం ఉండడంవల్ల పాకెంట్ నుంచి 2 లక్షల రూపాయల మందుగుండు సామగ్రి దిగుమతి చేసుకోవలసి వచ్చిందని వివరించారు.

బిజెర్టాలో ఫ్రెంచి సైనికుల కాల్పులు

ఇద్దరి మరణం

ట్యునిస్, సెప్టెంబరు 5 :—

బిజెర్టాలో నేటి ఉదయం ఫ్రెంచి ఫారిన్ లెజియన్ సైనికులు కాల్పుల ఫలితంగా శాశ్వతంగా నిద్రపోయారని ట్యునీషియా వార్తాసంస్థ ప్రకటించింది.

బిజెర్టాలోని ఆరబ్బుల నివాస ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినట్లు పారిస్‌లోని అధికార వర్గాలు ధృవీకరించాయి. కొన్ని సంఘటనలు జరిగినవి కానీ, అవి ఎప్పుడో వారంక్రిందట జరిగినట్లు చెప్పారు.

ట్రైన్‌విద్య దురంధరతమూలంగా, తమ ప్రోత్సాహం లేనందున వెనుకబడుతున్నదని శ్రీమతి రేణు చక్రవర్తి అంతకుముందు అన్నారు.

అకాలీ కార్యకర్తలపై బాంబులు

పోలీసులచే స్వాధీనం

అమృతసర్, సెప్టెంబరు 5:—

ఇక్కడకు 3 మైళ్ళ దూరంలో గల లోపా సాహెబ్ గ్రామంలో ఒక అకాలీ కార్యకర్త ఇంట్లో పోలీసులు నేడు రెండు చేతిబాంబులు మూడు తూటాలను స్వాధీనం చేసికొన్నారు.

మందుగుండు సామగ్రిని చట్టంలోని 3, 4 సెక్షన్‌ల క్రింద పోలీసులు అకాలీ కార్యకర్త బంతాసింగ్‌ను అరెస్టుచేశారు.

మిలిటరీ సంఖ్యలు గల రెండు బాంబులను కూడ పోలీసులు అతని ఇంట్లో పాతిపెట్టినవాటిని స్వాధీనం చేసికొన్నారు.

వ్రస్తుతం వ్యర్థదేవాలయంలో దాక్కొని ఉన్న అకాలీదళ కార్యవర్గ సభ్యుడు జోగేంద్ర మోహన్‌సింగ్ ఈ బాంబులను తనకు ఇచ్చినట్లు, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌ను చంపటానికి వాటిని ఉపయోగించమని చెప్పినట్లు బంతాసింగ్ చెప్పాడని పోలీసులు అంటున్నారు.

పోలీసులు ప్రతేంద్రమోహన్ సింగ్‌ను తమకు అప్పగించమని అడుగగా దేవాలయంనుంచి తాము ఎక్కడినీ బయటికి పంపజాలమని గురుద్వారా ప్రబంధక సంఘము, స్వర్ణదేవాలయం అధికారులు సమాధానమిచ్చారు.

పోలీసులు ఇంకాదర్యాప్తు జరుపుతున్నారు.

ఇక్కడ గురుద్వార తప్లాసాహెబ్ ఎఫ్. పూజాతి మొహ్నాసింగును పోలీసులు నేటి ఉదయం అరెస్టుచేశారు. పంజాబీసుబా ఆందోళనకు సంబంధించి అభ్యంతరకరమైన కొన్ని పోస్టర్లు ఆయనవద్దనుంచి స్వాధీనం చేసికొన్నారు.

స్త్రీవిద్యకుధనం కొరత కలగదు'

లోకసభలో విద్యామంత్రి హామీ

ఢిల్లీ, సెప్టెంబరు 5 :—

స్త్రీవిద్య కార్యక్రమం ధనంకొరత మూలముగా ఏమాత్రం వెబ్బతినదని విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ నేడు లోకసభలోహామీయిచ్చారు. అయితే, బాలికలకు చదువు చెప్పించడానికి అనుకూల వాతావరణం దేశంలో ఏర్పాటు చేసే నిమిత్తం మంచి ఉద్యమం ఆవశరమని ఆయన అన్నారు.

శ్రీమతి రేణు చక్రవర్తి ప్రారంభించిన చర్చకు సమాధానమిస్తూ, తృతీయ ప్రణాళికలో సాధారణ విద్యకు రు. 400 కోట్లు కేటాయింపవలసినవని, దానిలో స్త్రీల విద్యకై ఖర్చు చేసే నిమిత్తం రాష్ట్రాలకు రూ. 175 కోట్లు ప్రత్యేకంచేయవలసినని విద్యామంత్రి తెలియజేశారు. అంతే మొత్తం కేటాయింపులో 43 శాతం స్త్రీల విద్యకే ఖర్చుఅవుతున్నదని ఆయన స్పష్టం చేశారు.

మహిళా విద్య ప్రత్యేక కార్యక్రమంకు రాష్ట్రాలు ఖర్చు చేయుటవలసిన రు 11 కోట్లు కూడ పూర్తిగా ఉపయోగింపబడుతాయని ఆయన చెప్పారు.

ఇది కాక ప్రజాళిక అభివృద్ధిని కనిపెట్టి చూస్తూ అవసరమైనప్పుడు ఇంకా కొన్ని వర్గాల బాట్కుకూడ చేయగలమని స్పీనింగు కమిషన్ తనకు మాట ఇచ్చినదని ఆయన తెలియచేశారు.

తృతీయ ప్రణాళిక ఆంతానికి ఉనిత ప్రాథమిక విద్య ఆందరకు అభియచేయుటం ప్రభుత్వ ఉద్దేశమని, అయితే తమవిధంలో వెట్టుకొన్న ప్రమాణాలు సాధించటానికి ప్రజాభిప్రాయం ప్రభుత్వానికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తేవిద్య దురంధరతమూలంగా, తమ ప్రోత్సాహం లేనందున వెనుకబడుతున్నదని శ్రీమతి రేణు చక్రవర్తి అంతకుముందు అన్నారు.

మాజీ మేయర్ల సమావేశం

ఈ నెల 11 న ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ మేయర్ ప్రకటన

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 5:—

లోగడ మేయర్లుగా చేసిపవారి అనుభవం నుంచి లాభంపొందే దృష్టితో సెప్టెంబరు 11 వ తేదిని మాజీ మేయర్లందరితో ఒక సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు హైదరాబాద్ కొత్త మేయర్ శ్రీరామమూర్తి వాయుడు నేడు చెప్పారు.

పౌర జీవితానికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించటంకోసం అనంతరం మాజీ కవున్సిలర్లతో, ప్రస్తుత కవున్సిలర్లతో మంత్రి సమావేశం కూడ జరపనున్నట్లు ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రజాస్వామిక సంస్థకు ఎన్నికద్వారా అధిపతిగా ఎన్నికయిన మేయర్‌కు కార్పొరేషన్ పరిపాలనలో ఇప్పటికంటె ఎక్కువ అధికారాలు ఇవ్వాలని ఆయన చెప్పారు.

పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల అధ్యక్షులకు పరిపాలన నిర్వహణాధికారాలుండగా నగర మేయర్‌కు ఆ అధికారాలు ఇవ్వకపోవటానికి కారణంలేదనికూడా ఆయన అన్నారు. మేయర్‌కు ఎక్కువ అధికారాలు ఇవ్వాలంటే ప్రస్తుత చట్టాన్ని సవరించాలని శ్రీరామమూర్తి నాయుడు సూచించారు.

దేశంలోని పెద్ద నగరాలలో 5 వదిగా ఉన్న హైదరాబాద్ 'ఏ' తరగతి నగరం అయ్యేటట్లుగా దాని సరిహద్దులను ప్రభుత్వం ప్రతిపాదించిన 6 అనుబంధ సంస్థలకు మించి విస్తరించటానికి చర్యలు శ్రీఘ్రంగా జరుగుతుందని కొత్త మేయర్ చెప్పారు.

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పారిశ్రామికులను, సంఘాలను ప్రోత్సహించే బదులు లభు పరిశ్రమలను స్థాపించే వానిని కార్పొరేషన్‌కే అప్పగించి ప్రోత్సహించవచ్చునని ఆయన సూచించారు. వంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఇస్తున్నట్లు ప్రభుత్వం కార్పొరేషన్‌కు కూడ ధనం ఇవ్వాలని ఆయన అన్నారు.

కార్పొరేషన్‌కోటీలో నిర్మించినట్లు మరికొన్ని దుకాణాలు కట్టి వాటి అద్దెద్వారా ఆదాయాన్ని పెంచగలదని ఆయన తెలియచేశారు.

కార్పొరేషన్ మూడవ ప్రణాళికలో గల అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని మురికివాడల నిర్మూలనకు ప్రయత్నించగలదని కొత్త మేయర్ చెప్పారు.

కార్పొరేషన్ వ్యవహారాలలో క్రమంగా తెలుగు ఎక్కువగా ఉపయోగించబడగలదని, కవున్సిలర్లు కూడ ఈ విషయాన్ని గుర్తిస్తున్నారని ఆయన చెప్పారు.

ఈ ఇంటర్వ్యూ సమయంలో అక్కడే ఉన్న డిప్యూటీ మేయర్ శ్రీ ఎం. వెంకటేశం మేయర్ అభిప్రాయాలను బలపరచారు.

ప్రయోగశాలలు

(1 వ పేజీ తరువాయి)

కొత్త అవకాశాలు లభించగలవన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

ఆయన చిత్తశుద్ధితో, అకుంఠిత దీక్షతో జాతీయ సమైక్యతకోసం కృషిచేయు వలసిందిగా విద్యార్థులకు ఉద్బోధించారు.

ప్రొఫెసర్లుగానీ, విద్యారు లుగానీ, సాధారణ పౌరులుగానీ ప్రతివారు ఈ జాతీయ సమైక్యత కోసం కృషిచేయాలని లేవివక్షంలో ఆదర్శ సంఘాన్ని నిర్మించాలన్న మన లక్ష్యం, అభివృద్ధి పథకాలు నిర్వహం వెచ్చిన్నమైపోగలవని ఆయన వక్కాణించారు.

జాతీయ సమైక్యతా సాధన సమస్యను పరిశీలించటానికి కొడ్డిమంది నైన్ ఛ్యాన్సలర్లతో, ప్రొఫెసర్లతో సెప్టెంబరు 28 వ తేదీని ఢిల్లీలో ఒక సమావేశం జరుగనున్నదని కూడ ఆయన చెప్పారు.

యుద్ధాన్ని నివారించి, టానికి అన్ని చర్యలు గైకొనవలసిందిగా రెండు కూటాలకు విజ్ఞప్తి చేస్తూ బెర్లిగేడ్ తటస్థరాజ్యాల సమావేశం చేసినతీర్మానాన్ని శ్రీ సంజీవయ్య ప్రస్తుతించారు.

శ్రీ కెన్నెడీ, శ్రీ కృష్ణమీనన్ మూడవ యుద్ధం వలన లాగల దుష్పరిణామాలను ఆర్థంచేసుకోవగలరనీ, మానవజాతిని అట్టి ప్రమాదంనుంచి కాపాడగల రనీ తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం కృషిని ప్రశంసిస్తూ దాని ఉన్నత సంప్రదాయాలను నిలబెట్టవలసిందిగా ఆయన విద్యార్థులకు సుబోధించారు. విద్యారు లకు అధ్యాయకులకు మధ్య పరస్పరసహకారం, ఆదరాభావం లేనిక్షణంలో క్రమశిక్షణ సాధ్యంకాదని అధ్యాపకులు ఈవిషయం మరచి పోరాదని ముఖ్యమంత్రి చెప్పారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. వి. సుబ్బారావు అంతకుముందు ముఖ్యనుం త్రికి స్వాగతం చెబుతూ కళాశాలలో వెయ్యిమంది విద్యార్థులు వందసుంది అధ్యాపకులు ఉన్నారని చెప్పారు.

విద్యార్థిసంఘం అధ్యక్షుడు టి. నారాయణ గౌడ్ ముఖ్యనుంత్రికి స్వాగతం చెప్పారు. కార్యదర్శి టి. కాంబిరెడ్డి వందనసమర్పణ గావించారు.

మేజర్ గగారిన్

అక్టోబరు 3,4లలో బొంబాయిరాక

బొంబాయి, సెప్టెంబరు 5:—

భారత దేశ సందర్శనానికై వస్తున్న ప్రథమ వ్యోమ్ యాత్రికుడు శ్రీ యూరీ గగారిన్ అక్టోబరు 3, 4 తేదీలలో బొంబాయి నందర్శిస్తారని నేడు ప్రకటించబడింది.

భారత — సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల సంఘం ఆహ్వానంపై ఆయన భారత దేశానికి వస్తున్నారు.

మహేంద్రరాజుకు 'నిషానిపాకిస్తాన్'బహూకృతి

పాకిస్తాన్ నిర్ణయం

కరాచీ, సెప్టెంబరు 5:—

సెప్టెంబరు 10 నుంచి 6 రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటించేందుకు విచ్చేస్తున్న నేపాలురాజు మహేంద్రకు పాకిస్తాన్ అత్యున్నత సివిల్ అవార్డు "నిషాని పాకిస్తాన్" బహూకరించబడుతుంది.

నేపాలు అభివృద్ధికి మహేంద్ర తీసుకువున్న వ్యనీయమై నవర్యంకొనుగానుపాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, మహేంద్రరాజుకు దీనిని ఆలంకరిస్తారని భావించబడుతున్నది.

నెహ్రూతో బ్రిటిష్ రాయబారి సంభాషణలు

జెర్సీడ్, సెప్టెంబరు 5:—

బ్రిటిష్ రాయబారి సర్ మైకేల్ వ్రాస్సెల్ నేటి ఉదయం శిఖరాగ్ర సమావేశానంతరం ప్రధానమంత్రి నెహ్రూను కలుసుకుని కొంతి సేపు సంభాషణలు జరిపారు.

వారి సంభాషణలు యుగోస్లావియా, పర్షియా మొదలు భవనంలో నిమిషాలపాటు లాబీలలో జరిగాయి.

క్రైస్తవ ప్రచారకుల మతాంతరీకరణ చర్యలు

నిరోధించవలసినదేనని లోకసభలో హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

క్రైస్తవ మతగురువులు, షెడ్యూల్డు జాతుల ప్రజలను తమ మతం లోనికి బలవంతంగా మార్చుకోవడం అవరోధించవలసినదేనని, కాని, సాంఘిక కార్యక్షికి అంటిపెట్టుకొని వున్నంతవరకు వారి కార్యకలాపాలను నిరోధించడం మంచిదికాదని తాను అభిప్రాయ పడుతున్నానని నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వివరించారు.

మధ్యప్రదేశ్‌లో క్రైస్తవ మత గురువులు షెడ్యూల్డు జాతుల ప్రజలకు బలవంతంగా క్రైస్తవ మత మిప్పినమచున్నారని ఒక సభ్యుడు పేర్కొనగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి యిలా అన్నారు: "క్రైస్తవ మత గురువులు ఏవో కొన్ని ఆశలు చూపి షెడ్యూల్డు జాతుల ప్రజలను తమ మతంలోనికి చేర్చుకుంటున్నట్లు యింతేతాత్కాలికలక్షణాలకు ప్రజలలోనుకాయకుండా తగు వాతావరణాన్ని సాంఘిక సేవకులు కలిగించాలి."

అంతకుముందు మంత్రి శ్రీ దాతార్, నరసింగరావ్ మాజీ పరిపాలకుడు శ్రీ అస్సార్ ప్రశ్నకు సమాధానం చెబుతూ యీ విషయమై ప్రభుత్వం తన నాయకత్వాన ప్రత్యేక ప్రతినిధి వర్గాన్ని ఒకదానిని తీసుకుపోబున్నట్లు వెలువడిన వార్తలు నిజం కావని ప్రధానమంత్రి నెహ్రూ ఇవాళ స్పష్టంచేశారు.

ఈ ప్రతినిధి వర్గంలో ఒకరుగా ప్రెసిడెంట్ ఎన్ క్రుమా బూడా వెళ్ళుచున్నట్లు వెలువడిన వార్తలు నిజం కావని ఆయన అన్నారు.

క్రైస్తవ మతంలోనికి బలవంతంగా షెడ్యూల్డ్ జాతుల ప్రజలను చేర్చుతున్నారనే ఆరోపణ వచ్చినదనీ, ఇది బలవంతంగా జరుగుతున్నదా లేక ప్రజలను ప్రలోభపెట్టడంవల్ల జరుగుతున్నదా అనే విషయాన్ని ప్రభుత్వం దర్యాప్తు చేయగలదని మంత్రి వివరించారు.

క్రైస్తవ మతగురువుల కార్యకలాపాలపై ఆరోపణలు విధించవల

గూఢచారులుగా యాత్రికుల వినియోగం

అమెరికాకు రష్యా తీవ్ర నిరసన:

మాస్కో, సెప్టెంబర్ 5:—

రష్యాకు వచ్చే అమెరికన్ యాత్రికులను గూఢచారి కార్యకలాపాలకు అమెరికా వినియోగించుకుంటున్నదని సోవియెట్ ప్రభుత్వం నేడు ఆరోపించింది. వెంటనే ఈ పద్ధతికి స్వస్తిచెప్పాలని మాస్కోలోని అమెరికా రాయబారికి అందజేసిన నిరసన పత్రంలో రష్యా కోరింది.

విలియమ్ మెకిన్లస్ అనే అమెరికన్ యాత్రికుడు యూ-2 కెమెరాతో సర్వేచేస్తూ గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్నందుకు సోవియెట్ రక్షణశాఖ అధికారులు ఆగస్టు 27 న అరెస్టు చేశారు. ఈ సంఘటన తరువాతనే రష్యా ఈ అనుమతిని తొలగించింది.

పశ్చిమ వెర్జీనియా విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా వున్నప్పుడే మెకిన్లస్ అమెరికా రహస్య సమాచార శాఖ క్రింద పనిచేయడం ప్రారంభించాడని ఆ తరువాత సోవియెట్ రష్యాకు 'ప్రత్యేక కార్యక్రమం' క్రింద పంపడం జరిగిందని లూస్ ప్రకటించింది.

సోవియెట్ అధికారులు అరెస్టు చేసినప్పుడు మెకిన్లస్‌వద్ద రహస్యంగా దాచిపెట్టిన ఫిల్ములు దొరికాయని, రష్యా రక్షణ కేంద్రాలకు సంబంధించిన ఫోటోలు వీటిలో వున్నవని మాస్కో కోర్టులో చెప్పడమైంది.

మెకిన్లస్ అనే అమెరికన్ విద్యార్థి విషయంపై తమ కెట్టి ప్రమాదం ఉండబోదని వాషింగ్టన్‌లో అమెరికన్ విదేశాంగశాఖ అధికారులు ప్రకటించారు.

ఏమయినప్పటికీ, గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్న నేరంపై ఒక విద్యార్థి అరెస్టు కావడం ఇదే మొదటిసారి. ఒక సంవత్సరం క్రితం గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్న నేరంపై ఒక అమెరికన్ యాత్రికుని అరెస్టుచేసి, రష్యా నుండి బహిష్కరించిన సంఘటన తెలిసినదే.

సోవియెట్ యూనియన్‌లో పర్యటిస్తున్న వందర్బర్గ్ ప్రయాణికులు ఫోటోలు తీసి వంతుకు అకారణంగా తీసికొని అరెస్టు చేసినట్లు తమ దృష్టివల్ల ఋజువయినపక్షంలో, అమెరికా ప్రభుత్వం సోవియెట్ ఆక్షేపణను తిరస్కరించవచ్చునని తెలుస్తున్నది.

యూ-2 కెమెరాలో పర్యటిస్తున్న సమ

(మిగతా 5 వ కాలంలో)



గుంటూరు, పట్టాభిపురంలోని శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయం: చిత్రంలో ఎడమవైపు



దేవాదాయమంత్రి శ్రీ చంద్రమౌళి అధ్యక్షతను పట

సంస్కృతీ పరిరక్షణలో దేవాలయాల విశిష్ట పాత్ర

గుంటూరు సభలో పలువురి ప్రసంగాలు

గుంటూరు, సెప్టెంబర్ 4—

"భవబంధాలను అధిగమించినపుడే పరాధీనత మానవునికి పూర్తిగా తొలగిపోతుంది. కేవలం రాజకీయమైన స్వాతంత్ర్యం అసంపూర్ణమైనది. ఆధ్యాత్మికమైన స్వతంత్రత ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో మానవజాతికి ఎంతయినా అవసరం" అంటూ నేటి సాయంకాలం ఇక్కడ పట్టాభిపురం సత్యనారాయణస్వామి దేవాలయంలో జరిగిన మహాసభలో ప్రముఖులు ప్రసంగించారు.

సభకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షత వహించారు.

పట్టాభిపురంలో శ్రీ చావలి సూర్యనారాయణగారు తాము నిర్మించిన శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయ నిర్వహణ బాధ్యతలను అన్ని వరం సత్యనారాయణస్వామి దేవస్థానాధికారి శ్రీ రాజా ఇనుగంటి వేంకట గోపాలరావుగారికి అప్పగించిన సందర్భంలో ఈ సభ జరిగింది.

మంత్రి శ్రీ చంద్రమౌళి దాతను, గృహీతను ప్రత్యేకంగా అభినందిస్తూ దేవాలయాల విశిష్ట తను గూర్చి వివరించారు.

దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ వై.డి. లక్ష్మయ్యగారు సభను ప్రారంభిస్తూ దేవాలయాల ఉద్ధరణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని సమీక్షించారు. హిందూమతంలో దేవాలయాలకు గల ఆగ్రస్థానాన్ని వివరంగా చెప్పారు.

తరువాత 'ఆంధ్ర ప్రభ' ఎడిటర్ శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారు ప్రసంగిస్తూ భారత జాతి పురోగతిలో రాజకీయ స్వాతంత్ర్యం ఒక మెట్టుమాత్రమే నన్నారు. భవబంధాలు తొలగినపుడే స్వరాజ్యం స్వారాజ్యం కాగలదని, భారతజాతికి మహాత్ముడు ఆశించిన స్వరాజ్యం ఇదేనని వివరించారు.

"శాశ్వత రాజ్యాంగం అంటే మత భావ్యమైనది కాదు. మన రాజ్యాంగ రచయితలు భావించిన లౌకిక రాజ్యం సర్వ మతాలను సమాన దృష్టితో చూచే వ్యవస్థ. ఇటీవల ఉపరాష్ట్రపతికూడా ఈ విషయం స్పష్టం చేశారు. రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ముందంజ వేసిన గుంటూరు నగరం ఆస్తికతా ప్రబోధకమైన యిటువంటి ఉద్యమాలలో కూడా అగ్రగామి కావడం ముదావహం" అన్నారు.

దేవాలయాల పక్రమ నిర్వహణ దేవాదాయ శాఖ వారి బాధ్యత అయినప్పటికీ, దేవాలయాల ద్వారా ఆస్తిక్యభావాన్ని, భగవద్భక్తిని వ్యాపింపచెయ్యడం ఆశాఖవారి ముఖ్యధర్మమనీ, అందుకు కమిషనర్ శ్రీ వై.డి.లక్ష్మయ్యగారు సర్వవిధాలా లగినవారనీ అన్నారు.

శ్రీ జమ్ములమడక మాధవరామ శర్మగారు ప్రాచీన భారతీయ సంస్కృతీ విజ్ఞానాలకు, సంస్కృత భాషా శాస్త్ర పునరుజ్జీవనానికి దేవాలయాలు నిలయాలు కావాల్సినారు. నిత్య వేద ఘోష, పురాణ కాలక్షేపం, సంగీత సాహిత్యాది కళల ఆదరణ దేవాలయాల ప్రధాన కార్యమని, మిళ్ళితమయిన మన సంస్కృతిని పునరుజ్జీవింపజేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటహనుమంతరావు గారు 'క్లబ్బుల నాగరికత' ప్రబలిన శతాబ్దంలో దేవాలయాలు యువకుల అనాదరానికి గురి కావడం విచారకరమన్నారు.

శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు వ్యాసప్రశస్తమైన శ్రీ వత్సనారాయణవ్రత మహిమను గూర్చి ముచ్చటించారు.

కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు సత్యానికి మానవజీవితానికి గల అవినాభావ సంబంధానికి సత్యదేవుడు సంకేతమన్నారు. సుందరము, శివము అయిన మధుర సత్యమే దైవమని, తుచ్ఛ సత్యం కాదని కవితా ప్రమాణాలు ఉదహరించారు.

శ్రీయుతులు వశ్శె పూర్ణ ప్రజ్ఞాచార్యులు, ఎన్. టి. జి. వరదాచార్యులు.

శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయ సంఘ కార్యదర్శి శ్రీ చావలి సూర్యనారాయణ నివేదిక సమర్పిస్తూ, దేవాలయానికి చలవరాతి ఎత్తుగోపురం నమకూర్చిపెట్టిన శ్రీ తెల్లాకుల వీరయ్య గారిని ప్రశంసించారు.

పట్టాభిపురం గృహనిర్మాణ సంఘాధ్యక్షులు శ్రీ వేల్చూరి వెంకయ్య వందన సమర్పణ చేశారు.

సభా ప్రారంభంలో మంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతమిచ్చారు.

వేద ఘోష, నాదస్వరం వినిపిస్తుండగా నత్యనారాయణ ప్రసాదం అహూతులకు అంద జేశారు. సభకు పురప్రముఖులు, అధికారులు పలువురు విచ్చేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ 73 వ జన్మదినోత్సవం

బంధుమిత్రుల, ప్రముఖుల శుభాకాంక్షలు

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 5:—

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కి నేటితో 72 సంవత్సరాలునిండి 73 వ సంవత్సరంలో అడుగు పెట్టారు.

డాక్టర్ రాధాకృష్ణన్ 73 వ జన్మదినోత్సవ సందర్భంలో, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, బంధుమిత్రులు ఆయనను సందర్శించి తమ అభినందనలు తెలిపారు.

సిక్కింలో బ్రిడ్జికూలిన సంఘటన

37 మంది మరణించారని భావించబడుతున్నట్లు కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:—

గాంగ్‌టక్‌కుతూర్పుగా 14 మైళ్ళదూరంలో తీస్తానదిపై బ్రిడ్జి సెప్టెంబరు 2 వ తేదీన కూలిపోయిన సందర్భంలో మొత్తం 37 మంది నదిలో పడిపోయి మరణించినట్లు భావించబడుతున్నది. వీరిలో ఇద్దరు ఆఫీసర్లు, ఇద్దరు జూనియర్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందికి చెందినవారు 8 మంది, 25 మంది కార్మికులు వున్నారు. వీరి ఆచూకీ తెలియకపోవడంతో వీరంతా ఈ ప్రమాదానికి గురియై వుంటారని భావిస్తున్నారు.

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోకసభలో ఈ సమాచారాన్ని అందజేశారు.

బ్రిడ్జి స్తంభాలు గట్టిగా లేకపోవడంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రమాదాన్ని గురించి ఒక సైనికాధికారిచే దర్యాప్తు జరిపించబడుతుందనీ, మరణించిన వారి కుటుంబాలకు పన్నెండువేలరూపాయల ఇచ్చే విషయాన్ని కూడా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ ఆయన చెప్పారు.

ఈ ప్రమాదాన్ని గురించి చర్చించడానికై శ్రీ ఎన్. ఎం. లౌరీ, తదితరులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని శ్రీ రఘురామయ్య ప్రతికూలిస్తూ సై విషయం తెలియజేశారు

శ్రీ రఘురామయ్య ఈ ప్రకటన చేసిన తర్వాత స్పీకర్ ఈ తీర్మానానికి అనుమతించడానికి నిరాకరించారు. సెప్టెంబరు 8 వ తేదీన లోకసభ వాయిదా పడేలోగా ఈ ప్రమాదాన్ని ఇంకా ఏమైనా సమాచారం అందితే సభ దృష్టికి తీసుకురావలసిందిగా ఆయన మంత్రిగారికి తెలియజేశారు.

(2 వ కాలం తరువాయి)

యంలో అరెస్టయిన అమెరికన్ విద్యార్థి లూరీ పేరు మార్విన్ విలియమ్ మెకిన్లస్. రష్యాలోని సైనిక స్థావరాలకు సంబంధించిన సమాచారాన్ని తాను సేకరిస్తున్ననమాట నిజమేనని మెకిన్లస్ అంగీకరించాడని కూడా మాస్కో రేడియో ప్రకటించింది.

మెకిన్లస్ స్వయంగా ఒక కారులో ఎక్కుతున్న సమయంలో ఈ అరెస్టు జరిగింది.

సోవియెట్ రష్యాచే తిరిగి అణ్వాస్త్ర పరీక్ష

వాతావరణంలో ప్రయోగం జరిగినట్లు అమెరికా అణుశక్తి పరిశీలక సంఘం ప్రకటన

వాషింగ్‌టన్, సెప్టెంబరు 5:—

సోవియట్‌యూనియన్ మరొక ఆటంబాంబును వాతావరణంలో నిన్న పరీక్షించిందని అమెరికా అణుశక్తి పరిశీలక సంఘం నేడు ప్రకటించింది. ఈ ప్రయోగం సుద్య ఆసియా ప్రాంతంలో నిన్న ఉదయం జరిగింది.

రష్యా నిన్న పరీక్షించిన ఆటంబాంబు విస్ఫోటరగతికి చెందినదని అమెరికా అణుశక్తి పరిశీలక సంఘం డైరెక్టర్ డాక్టర్ గ్లెన్ సీబర్గ్ తన ప్రకటనలో తెలియజేశారు.

అణ్వాస్త్ర పరీక్షలను తిరిగి కొనసాగించడానికి నిర్ణయించామని సోవియట్ ప్రభుత్వం గతవారం ప్రకటించిన విషయం తెలిసినదే. ప్రకటన వెలువడిన వెంటనే శుక్రవారంనాడు మొదటి ఆటంబాంబును పరీక్షించింది. నిన్న జరిగిన ప్రయోగం రెండవది.

రష్యా అణ్వాస్త్రపరీక్షపై అమెరికాలో వ్యాఖ్యలు

పాశ్చాత్యరాజ్యాల ప్రతిపాదనను తిరస్కరించినట్లు కాదని పరిశీలకుల భావన

వాషింగ్‌టన్, సెప్టెంబరు 5:—

పాశ్చాత్య రాజ్యాల విజ్ఞప్తిని వెడచెవినిపెట్టి సోవియట్ యూనియన్ రెండవసారి అణ్వాస్త్ర పరీక్షను జరిపినప్పటికీ, అమెరికన్ అధికారులు తొందరపడి ఎలాంటి వ్యాఖ్యానం చేయడంలేదు. వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షలను విరమిస్తూ వెంటనే ఒడంబడికకు రావాలని పాశ్చాత్యరాజ్యాలు పంపిన ప్రతిపాదనను సోవియట్ యూనియన్ రెండవసారి అణ్వాస్త్ర పరీక్ష జరపడం ద్వారా తిరస్కరించినట్లు భావించరాదని వీరు చెప్పుతున్నారు.

కాని అవసరమయితే పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనను ఆమోదించి, రెండవ పరీక్షను నిలుపుదల చేయడానికి కృశ్చేవ్‌కు కావలసినంత వ్యవధి వున్నదని అమెరికన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. బహుశా పాశ్చాత్య రాజ్యాలు గడువు పెట్టిన తొమ్మిదవ తేదీవరకు ఆలోచించి ఒక నిర్ణయానికి రావడానికి రష్యా ప్రయత్నించవచ్చునని వీరు భావిస్తున్నారు.

సోవియట్ యూనియన్ రెండవసారి అణ్వాస్త్ర పరీక్ష జరపడం ఇక్కడ ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. ఇలా జరుగుతుందని అందరు భావించినదే. ఇందులో కొత్త ఏమీలేదు.

అణ్వాస్త్ర పరీక్షలను సాగించడం ద్వారా సోవియట్ ప్రభుత్వం రాజకీయ, ప్రచార రంగాలలో పెద్ద తప్పిదం చేస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షలను పూర్తిగా నిషేధించాలనే తమ ప్రతిపాదనకు అమెరికా కట్టుబడివుండగలదని అధికారులు చెపుతున్నారు.

విజయవాడ, సెప్టెంబర్ 5:—

శాసనమండలి సభ్యులు (శ్రీ వెంకటి పురుషోత్తంగారి అభిమాన పుత్రుడు చి. రావు చంద్రరావుకూ, శ్రీ కానుకొలను వానుగారి కుమార్తె చి. సౌ. అరుణశ్రీకి ఈనెల 2 వ తేదీన గుడివాడ నత్యనారాయణపురంలో వివాహం జరిగింది.

సైనికులకు, నాగవిద్రోహులకు మధ్య సంపూర్ణతులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

1961 మే 1 నుంచి 1961 జూలై 31 వ తేదీ వరకు పాయుధాన్ని నికులకు, నాగా తిరుగుబాటు దారులకు ఘర్షణ 51 సార్లు సంపూర్ణత జరిగినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో శ్రీమతి మహీదా అహ్మద్ ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

ఈ సంపూర్ణతలలో 48 మంది నాగా తిరుగుబాటు దారులు, భద్రత సిబ్బందికి చెందిన ఐదుగురు మరణించినట్లు కూడా ఆయన తెలియజేశారు.

నాగా విద్రోహులచే వధించబడిన 37 మంది ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు పరిహారం చెల్లించడానికై ప్రభుత్వం 27600 రూపాయలు గ్రాంటును మంజూరు చేసిందని కూడా ఆయన చెప్పారు.

నంబూరు కేసులో ముద్దాయికి శిక్ష

(మన విలేఖరి)

మంగళగిరి, సెప్టెంబరు 5:—

గుంటూరుజిల్లా అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ అప్పలనరసయ్య నంబూరు వాస్తవ్యులు ఆరుమళ్ల గంగులు కొమార్తె వెంకటసుబ్బయ్యకు ఐ. పి. సి. 302 సెక్షనుక్రింద శిక్ష భాజాసాహెబును హత్యచేసిన నేరమునకు తుదకు జీవిత కారాగారశిక్ష విధించారు. ఆగస్టు 31 వ తేదీన తీర్పు చెప్పబడింది.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణ ముద్దాయి తరపున ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ప్లీడరు వాదించారు.

సామర్లకోట రేటుపేయర్ల రిట్ పిటిషన్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి

(మన విలేఖరి)

సామర్లకోట, సెప్టెంబరు 5:—

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి సామర్లకోట మున్సిపల్ కమిషనర్‌ను, పెద్దింటిని ఆస్తిపన్నులు వసూలు చేయడాన్ని నిరోధించే తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ సామర్లకోట రేటుపేయర్ల సంఘం తరపున ఆ సంఘం కార్యదర్శి దాఖలు చేసుకున్న రిట్‌పిటిషన్ అనుమతించారు.

పిటిషన్‌దార్లు ప్రభుత్వం నియమించిన వాల్యుయేషన్ ఆఫీసరు అయిదేండ్ల కొకసారి జరిపే ఆస్తిపన్నుల పునరింపు వ్యాయనమ్మత మైనదా కాదా అని తమ పిటిషన్‌లో నవాలు చేశారు.

హైదరాబాద్, సెప్టెంబరు 5:—

చెవిటివారు ఉపయోగించే విద్యుత్ పరికరాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మకంపన్ను చట్టంనుంచి మినహాయించింది.







సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ హిమాలయ మూలిక 24—9—61 పూర్ణిమాడు పాల పాయసముతో (క్షీరము) తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము కఫితం, దగ్గు, పూపిరాడక పోవుట, మొదలైనవి నివారణ యగును. బాబులు ఇంగ్లీసులో వ్రాయండి.

Manager,
Shri Mahatma Sidh Baba Ashram,
P. O. Chitrakot, U.P.

కావలెను

మేకైన మా బవియున్నకు అర్హత్ను సంపాదించడానికి కమిషన్‌మీద ఆంధ్రప్రదేశ్‌అంతటా డిస్ట్రిక్టు ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి రాకెట్ పేటింగ్ కంపెనీ, 40/12 కుమరప్పోడ్డు, తిరువూర్

ఒక పెద్ద రసాయిక సంస్థకు గుంటూరు జిల్లా గురజాల తాలూకాలో వారి ఖనిజాలకు ఒక మెడికల్ ఆఫీసరుగా నియమించబడే నిమిత్తం అర్హుడైన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తుదారులు తమ వయస్సు, అర్హతలు, లోగడ అనుభవం మొదలైన వివరములున్ను, కావలసిన జీతమున్ను తెలియపరచవలెను. కంపెనీ నియమ నిబంధనలకుండ ప్రాక్టీసు ప్రాక్టీసు కూడా చేసుకొనవచ్చును. దరఖాస్తులు 10—9—61 లోగా బాక్సు నం. 1104, కేర్ ఆఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 అడ్రసుకు పంపవలెను.

పెండరు నోటీసు

గన్నవరం పంచాయతీ సమితి

గన్నవరం పంచాయితీ సమితి ఆఫీసు భవన విస్తరణకు రు. 32000 —లు కిమ్మతుగల ఎస్టిమేటు మేరకు పనిచేయించుటకు 15—9—61 తేదీ సాయంత్రము 4 గంటల వరకు గన్నవరం పంచాయితీ సమితి ఆఫీసులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుచేగాని వారిచే అధికారము పొందబడిన యితర వుద్యోగిచేగాని పిలువబడిన పెండరున్ను తీసుకొనబడును. పెండరు షరతులు తదితర వివరములు యీ ఆఫీసు పనివేయు వేళలలో తెలిసికొనవచ్చును. పెండరు పారము రు. 5—10 లు గన్నవరం సబ్‌ట్రెజరీలో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుచేని వారిచే అధికారము పొందబడిన యితర వుద్యోగిచేగాని పేలువేసిన పెండరున్ను తీసుకొనబడును. పెండరు షరతులు, ప్రమరించిన నోటీసు, పెండరు పారములు ప్రతి యొకటికి రూ. 5 —లు (అక్షరములు ఐదు రూపాయలు) చెల్లించి దరఖాస్తు పెట్టి, వెల్లూరు జిల్లాపరిషత్ ఆఫీసు పనివేయు దినములలో తీసికొనవచ్చును.

దరఖాస్తు పారమువేసి వానిని చేయుబడును.

వెల్లూరు, (సం) కె. మల్లికార్జునం,
31—8—61. సెక్రటరీ.

రీ-పెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్

నెల్లూరు జిల్లాపరిషత్ సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సుకు 1961—62 సంవత్సరమునకు కావలసిన "కంటింజంటు దినుసులు" పగ్గెలా వస్తువులు పప్లై చేయుటకు సీల్డ్ పెండరులు 1961 సం. సెప్టెంబరు నెల 14 వ తేదీ సాయంత్రము 5 గంటలవరకు నెల్లూరు జిల్లాపరిషత్ ఆఫీసులో తీసుకొనబడును. పెండరులు. సీల్డ్ కవరులపై "కంటింజెంటు దినుసులకు పెండరు" అని వ్రాసి నెల్లూరు జిల్లాపరిషత్ సెక్రటరిగారికి చిర్నితమైన తేదీలోపల చేరునట్లు పంపవలయును. పెండరు షరతులు, ప్రమరించిన నోటీసు, పెండరు పారములు ప్రతి యొకటికి రూ. 5 —లు (అక్షరములు ఐదు రూపాయలు) చెల్లించి దరఖాస్తు పెట్టి, నెల్లూరు జిల్లాపరిషత్ ఆఫీసు పనివేయు దినములలో తీసికొనవచ్చును.

దరఖాస్తు పారమువేసి వానిని చేయుబడును.

నెల్లూరు, (సం) కె. మల్లికార్జునం,
31—8—61. సెక్రటరీ.

అమ్మకము

నిడదవోలు శ్రీలు స్టేషను ప్రక్కనుష్ 1100 చ. గ. స్థలముతో, ఒక గోవాన్ అమ్మబడును. వివరములకు:
రాంభట్ల రామారావు, నిడదవోలు.

లింకన్ బాయిలర్ 16 హెచ్.పి., ఇంజనుతో కూడిన బాయిలర్, డ్రైవ్ షెల్టర్, కల్యాణి డిక్కీ కేటర్, 6 అడుగుల డోరియా లేకులు 300, ఆంధ్ర ఎక్స్‌ప్లెంర్ (స్టిర్లింగ్‌తో సహా) వివరములకు: చారుగుండ్ల లక్ష్మీకాంతరావు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా.

పింటింగ్ ప్రెస్ అమ్మబడును

మోటారు 2 హెచ్ పి తో క్రాస్ పిలియో ప్రెడిలు, అన్నిరకముల లెటర్సు, యింగ్లీషు ఫెన్సిలు, బుక్ వర్కుకు, జాబ్ వర్కుకు అనుకూలమైన పామగ్రి. వివరములకు —
శ్రీ. యస్. ఆర్. పవర్ ప్రెస్,
పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా.

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము, రు. 6, ఎలక్ట్రికల్ భాగము రు. 6, స్ట్రీం ఇంజన్ డ్రైవింగ్ రు. 5., ఆయిల్ ఇంజను డ్రైవింగ్, రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నియు తెలుగుపుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం. ఇ. చింతగుంటపాళెం, బందరు పోస్టు. (కృష్ణాజిల్లా)

అప్పులు

అడ్వాన్సు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు 2— వంతున తీర్చుకోవండి.
SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

పెండరు నోటీసు

ఈ ముందిపరిపాటికి 1961-62 సంవత్సరానికి పింటింగు అండ్ బైండింగు పనులకు 20—9—61 నం. సా. 4 గంటల వరకు సీలు చేసిన పెండర్లు స్వీకరించబడును. పెండర్లతో రు. 25 — డిపాజిట్టుగా పంపవలెను. ఇతర వివరాలకు మునిసిపల్ ఆఫీసులో యేపని రోజులో నైనా రు. 2 — చెల్లించి పొందవచ్చును.

పెద్దాపురం, (పం.) ఎస్. ఎవ్. వెన్నారెడ్డి,
30—8—61. కమిషనర్.

స్థిరాస్తి వేలం ప్రకటన

యాగిరు ఆస్తిని, సైకోర్టు సైలు ఓ. ఏ. 417/53 నంబరులోని విజయకమర్షియల్ బ్యాంకు లిక్విడేటరుగారు పెట్టిన ఆప్లికేషన్ నం. 43/60 లో ఆంధ్రప్రదేశ్ సైకోర్టువారు 31—3—61 వ పైక్ చేసిన ఆర్డరు ననుసరించి, రిసీవరుగారు రి. 12—9—61 లేదీ, మధ్యాహ్నం 2 గంటలకు, బందరు తాలూకా, ఆర్తమూరు గ్రామం గుడివాడ వల్టిక్‌గా వేలంచేయుదురు. షరతులు, తదితర విషయములు రిసీవరుగారి ఆఫీసులో తెలుసుకోవచ్చును. (1) కృష్ణాజిల్లా, పెడన పబు రి. యిలాక ఆమదాలవల్లి గ్రామంలోని డి. నెం. 224 రు వల్లింది యు. 3—70 ట్లలో యు 3—00 లు, తూ. మూడల నాగయ్య వగైరా. ద. పంటబోది. ప. పై అవర్తి నాగయ్య వగైరా. ఉ. నవగాని సుబ్బమ్మ.

(2) డిటో పబు రి. యిలాక ఆర్తమూరు గ్రామంలోని డి.నెం. 345/3 రు యు 3—22 ట్లు వల్లిం. తూ. పుంత. ద. పోవర్ల కృష్ణమూర్తి, ప. యీ సత్యనారాయ్ణ, ఉ. యీ నరసింహం.

కార్యదర్శి దివ్యయ్య చౌదరి.
రిసీవరు అండ్ అడ్వకేటు.
యూడేవల్లి (బందరు)

శ్రీ-పెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్

నెల్లూరు జిల్లాపరిషత్ సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సుకు 1961—62 సంవత్సరమునకు కావలసిన "కంటింజంటు దినుసులు" పగ్గెలా వస్తువులు పప్లై చేయుటకు సీల్డ్ పెండరులు 1961 సం. సెప్టెంబరు నెల 14 వ తేదీ సాయంత్రము 5 గంటలవరకు నెల్లూరు జిల్లాపరిషత్ ఆఫీసులో తీసుకొనబడును. పెండరులు. సీల్డ్ కవరులపై "కంటింజెంటు దినుసులకు పెండరు" అని వ్రాసి నెల్లూరు జిల్లాపరిషత్ సెక్రటరిగారికి చిర్నితమైన తేదీలోపల చేరునట్లు పంపవలయును. పెండరు షరతులు, ప్రమరించిన నోటీసు, పెండరు పారములు ప్రతి యొకటికి రూ. 5 —లు (అక్షరములు ఐదు రూపాయలు) చెల్లించి దరఖాస్తు పెట్టి, నెల్లూరు జిల్లాపరిషత్ ఆఫీసు పనివేయు దినములలో తీసికొనవచ్చును.

దరఖాస్తు పారమువేసి వానిని చేయుబడును.

నెల్లూరు, (సం) కె. మల్లికార్జునం,
31—8—61. సెక్రటరీ.

ప్రభుత్వంజారీ చేసిన కమ్యూనల్ జి. ఓ.

అమలుకు ప్రయత్నిస్తున్నాను ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, సెప్టెంబరు 4:— ఉద్యోగాలలో ప్రమోషన్ల రిజర్వేషన్‌కు సంబంధించిన కమ్యూనల్ జి. ఓ. ను అమలులో పెట్టడానికి ప్రయత్నిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇవాళ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ గౌతు లచ్చన్న, కార్యదర్శి శ్రీ కె. పట్టాభిరామయ్య, శ్రీ కె. నారాయణరావు, శ్రీ సి. ప్రతాపలింగం గౌడ్, శ్రీ యస్. పి. ముదిరాజ్, శ్రీ ఎ. ఆర్. ముదిరాజ్, ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు. ప్రతినిధివర్గ సభ్యులు ముఖ్యమంత్రిని, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్లంరాజును సందర్శించి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. ప్రభుత్వం జారీచేసిన జి. ఓ. ను వెంటనే అమలులో పెట్టవలసిన అవసరం ఉందని విజ్ఞాపన పత్రంలో ఉదహరించారు.

ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును వెంటనే అమలుపరచాలనీ, తద్వారా షెడ్యూలుకులాలు, జాతులు, వెనుకబడినతరగతులకు చెందినవారికి మాటికి ఎవళ్లైమందికి సాంఘికన్యాయం జరగగలదనీ శ్రీ గౌతు లచ్చన్న వివరించారు.

వృత్తి కళాశాలలు, తదితరవిద్యాసంస్థలలో విద్యార్థులను ప్రవేశపెట్టుకునే సందర్భంలో రిజర్వేషన్లను పాతశాతంప్రకారం ప్రభుత్వం అమలు పరుస్తుందని విద్యామంత్రి శాసనసభలో చేసినప్రకటన వెనుకబడినతరగతుల సంఘానికి విస్మయంకలుగజేసిందన్నారు. ఈ విషయంలో తగినచర్యలు తీసుకోవలసిందిగా నాయకులను కోరారు.

జి. ఓ. జారీచేసిన పద్ధతిలో కొన్ని లోపాలున్నప్పటికి తవళాఖలో దానిని అమలుపరున్నామని పబ్లిక్‌వర్క్సుమంత్రి సమాధానమిచ్చారు.

జనాభాప్రాతిపదికపై రిజర్వేషన్ల శాతం పెంచివేతవరకే అభ్యంతరంలేదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

అయితే ప్రమోషన్లలో రిజర్వేషన్ మాత్రానికి వ్యక్తిగతంగాతాను వ్యతిరేకిన్నారు. అయినా ఉత్తర్వుజారీచేసిన ముఖ్యమంత్రే అమలుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవా అన్నారు.

ఈ విషయంలో పరిస్థితి తెలుసుకుని తాను ఎంతవరకు సహాయంచేయగలిగేది ఆలోచిస్తానని శ్రీ పళ్ళంరాజు చెప్పారు.

గుంటూరు జిల్లాలో 18 సీట్లకు స్వతంత్రపార్టీ పోటీ

బాపట్ల, సెప్టెంబరు 1:— స్వతంత్రపార్టీ ఎన్నికల పరిశీలకులు శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, షన్ముఖ శెట్టి కోటేశ్వరరావు, బి.వి. శివయ్య తేళ్ల కృష్ణమ్మచౌదరి నిన్న సాయంత్రం బాపట్ల నియోజకవర్గములో స్వతంత్రపార్టీ అభ్యర్థి నిర్ణయమును గూర్చి విచారించుటకై వచ్చిరి.

గుంటూరుజిల్లా స్వతంత్రపార్టీలోని ఇరువది అయిదు నియోజక వర్గములకు గాను పందొమ్మిది నియోజక వర్గములలో అభ్యర్థులను పోటీ పెట్ట నిశ్చయించినదనియు, నరసరావుపేట, ఒంగోలు, అమ్మనబ్రోలు, అద్దంకి, పర్చూరు, చీరాల, నియోజక వర్గాలలో ప్రజలు స్వతంత్రపార్టీయందు ఉత్సాహము చూపుచున్నారనియు, రాబోవు ఎన్నికలలో స్వతంత్రపార్టీ జిల్లాలో అధిక సంఖ్యాకమైన సీట్లు గెలువగలదనియు చెప్పిరి.

బాపట్ల నియోజకవర్గంలో వి. యల్. సుందరరావు, పి. కోటేశ్వరరావుగార్లలో ఎవరినైనా నిర్ణయించవలసినదిగా సమావేశమైన సభ్యులు, యువకులు పెక్కుమంది తెల్పిరి.

చెన్నపురి ఆంధ్రమహాసభవారిచే నాటిక పోటీలు

మద్రాసు, సెప్టెంబరు 1— చెన్నపురి ఆంధ్రమహాసభవారు ప్రతి సంవత్సరం జరిపే తమ దసరా ఉత్సవాల సందర్భాన నాటిక పోటీలు జరుప నిశ్చయించారు.

ఈ నాటిక పోటీలలో అన్ని ఔత్సాహిక నటవర్గాలు, అవగాహ్లబ్బులు, సంఘాలు, విద్యానిలయాలు పాల్గొనవచ్చు.

నట, నటీ రచయితలకు, ప్రత్యేకంగాఒకటవ రెండవ బహుమతులు, రజిత పాత్రలు, బహుమానమీయ బడతాయి. దరఖాస్తుల గడువుతేది సెప్టెంబరు 15. వివరాలకు సెక్రటరీ, చెన్నపురి ఆంధ్రమహాసభ, ఎ. పి. హాల్. మద్రాసు-3, అని వ్రాయవలెను. ఒ. వి.

రేపల్లెలో పండిత సన్మానం

(మన విలేఖరి)

రేపల్లె, సెప్టెంబర్ 1:— కోదండరామస్వామివారి ఆలయంలో శ్రీ హయగ్రీవ విద్యాపీఠంవారు యేర్పాటుచేసిన పండిత సన్మానసభకు కవిసామ్రాట్ నోరి నరసింహశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. పీఠాధ్యక్షులు శ్రీ నారాయణంశ్రీరామాచార్యులు గారు స్వాగత వచనాలు పలికారు. అనంతరం తీర్థక్షేత్రం మూర్తి యొక్క మహిమ ప్రత్యేకత అనువదిస్తూ శ్రీ ముత్యపూడి నారాయణశాస్త్రి శ్రీ కాండూరి సీతారామయ్య గార్లు ఉపన్యసించారు. శ్రీ తడవర్తి రామమోహనరావుగారు యీమధ్యనే సంపూర్ణ యాత్రలు సలిపి అందరి అనుభవాలను అనుభూతిని తెలియపరచి ఇద్దరు కాలువలు చందన తాంబూల ఫలాదులతో పండితులను సత్కరించారు. శ్రీ కోగంటి సీతారామాచార్యులు గారు వందన సమర్పణ గావించారు.

పథకాలకు ఋణ సేకరణ

రేపల్లె, 8 సెప్టెంబర్ 1:— ప్రదేశ్ ప్రభుత్వంవారు అభివృద్ధి పథకాలకు ఋణ సేకరణలో యీతాలూకాకు నిర్ణయించిన మొత్తం 4 లక్షలు. జిల్లా జాయింటు కలెక్టరు శ్రీ యన్. నారాయణస్వామి [illegible]

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఋణం

రు 40 లక్షలు పెట్టుబడి పెట్టడానికి ఆంధ్ర యూనివర్‌సిటీ నిర్ణయం

విశాఖపట్నం, సెప్టెంబరు 4:— ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అప్పులో రు 40 లక్షలు పెట్టుబడి పెట్టడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఇప్పుడున్న సెక్యూరిటీలను కొద్దిపాటి నష్టంతో విడిచిపెట్టి ఈ పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించింది. కొత్త వైస్ ఛాన్సెలర్ డాక్టర్ ఎ. యల్. నారాయణ కోరికపై ఈ నిర్ణయం జరిగింది. ఈ వ్యవహారం జరపడానికి రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి ఇప్పుడు హైదరాబాదులో ఉన్నారు.

ద్వారంవారి కుటుంబానికి భారతీ గానసభ సన్మానం

విశాఖపట్నం, సెప్టెంబరు 2:— పై సభ యాజమాన్యమున విశాఖపట్నమును టవును హాలులో ఆగస్టు 27 వ సాయంత్రం లేటు శ్రీ ద్వారం నరసింగరావుగారి కుటుంబ సహాయమునకై వారి శిష్యులు శ్రేయోభిలాషులు, పురజనుల సహాయముతో సేకరించిన ''నిధి'' సమర్పణకై శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతను సభయేర్పాటుచేయడమైనది. ప్రార్థనగీతముతో సభప్రారంభించిరి. పిమ్మట విశ్వనాథంగారు ద్వారంవారి వంశగౌరవమును, సంగీత విశిష్టతను చెప్పుచూ కీ. శే. ద్వారం నరసింగరావుగారి తండ్రి వెంకట కృష్ణయ్య నాయుడుగారు యీనాటి ద్వారంవారి సంగీత కృషికి ఆదిగురువు అని చెప్పిరి.

శ్రీ పూడిపెద్ది బుచ్చిగోపాలరావు లేటు ద్వారం నరసింగరావుగారి కళానైపుణ్యము, శిష్యవాత్సల్యము నిరాడంబరతను గూర్చి మాట్లాడిరి.

నరసింగరావుగారి పిల్లలు చి. రమణకుమారి (గాత్రం) చి. కేశి (వైలను), చి. సాయిబాబా (మృదంగము)లతోసంగీతకచేరి సుమారు3గంటలసేపుచేసి ప్రేక్షకులను ముగ్ధులను చేసిరి. కచేరీ సందర్భములో శ్రీ తెన్నేటి విశ్వనాథం భారతీగానసభ తరుపున రు. 616 లు. చి. రమణకుమారికి అందజేసి పిల్లలను ఆశీర్వదించిరి. వయస్సుకు మించిన కౌశల్యముతో మృదంగము వాయించిన చి. సాయిబాబుకు ప్రత్యేకముగా విశ్వనాథంగారు ఒక సువర్ణ పతకమును బహూకరించిరి. శ్రీ పూడిపెద్ది బుచ్చిగోపాలరావు వందన సమర్పణ చేసిరి.

జగన్నాథ ''ఘనపాఠి''గారికి ఘనసన్మానం

(మనవిలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబర్ 1:— కలకత్తాలో జరిగిన పండిత పరిషత్తులో లోగడ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ గారిచే ''విద్యా వాచస్పతి'' బిరుదు నందిన విశ్వనాథ జగన్నాథ ఘనపాటి గారికి ఇటీవల ఉమా మార్కండేయ ఆలయంలో వేద పండిత పరిషత్ అధ్యక్షులు బులుసు పాపయ్యగారి అధ్యక్షతను సన్మానం జరిగింది. సన్మాన సంఘం తరఫున శ్రీ జిల్లా సుబ్బారావు 2551 రూపాయలలోఖం బహూకరించారు. యిదిగాక అప్పటికప్పుడు సభలోనివారు 1500 రూపాయలు సత్కారంగా యిచ్చారు. శ్రీయుతులు చల్లా గోపాలకృష్ణమూర్తిశాస్త్రి, యరమూరి మల్లికార్జునరావు, రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావు మద్దూరి శివరామకృష్ణయ్య, వేలూరి వెంకట్రామయ్య ఘనపాటిగారి సాంప్రదాయాలను ఉగ్గడిస్తూ ప్రసంగించారు.

శ్రీ విశ్వనాథ జగన్నాథ ఘనపాటి తమకు జరిగిన సత్కారానికి తమ కృతజ్ఞతను ప్రకటించారు.

కాంగ్రెసు పరిశీలకుల రాక

ఒంగోలు, సెప్టెంబరు1 :— రానున్న జనరల్ ఎన్నికలలో, ఒంగోలు అసెంబ్లీ జనరల్ సీటుకు, సంతమాగులపాడు హరిజన రిజర్వుడు సీటుకు కాంగ్రెసుకు అభ్యర్థుల పరిశీలనకై సం ఆగస్టు 31వ శ్రీ యుతులు యన్. పి. వెంగళ్యరావునాయుడు, అనం సంజీవరెడ్డి పరిశీలకులు విచారించిరి.

శ్రీ వెనిగళ్ల సత్యనారాయణగారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు విచారణ సమయములో సమక్షములో నుండిరి.

పి. హెచ్. డి. సింఘ్ దక్షిణరైల్వే, జనరల్ మేనేజరు ఒంగోలు రైల్వేస్టేషను నిన్న తనిఖీ చేసిన సందర్భములో, శ్రీమాధవమీనన్ దక్షిణ రైల్వే, చీఫ్ ఆపరేటింగుసూపరింటెండెంటు పులి రామమూర్తి చీఫ్‌టికెట్ యిన్స్పెక్టర్‌గారిని జనరల్ మేనేజరుగారికి పరిచయముచేస్తూ, టికెట్‌లేని ప్రయాణీకులకు వీరు సింహస్వప్నమనియు, డిపార్టుమెంటుకు చేసిన అపారమైన వారిసేవను వివరించారు.

జనరల్ మేనేజరు, సంతోషముతో, శ్రీరామమూర్తి సేవలను ప్రశంసించారు.

విశాఖజిల్లా స్వతంత్రపార్టీ సమ్మేళన

అనకాపల్లి, సెప్టెంబరు 2:— విశాఖజిల్లా స్వతంత్రపార్టీ, జిల్లా కిసాన్ సమ్మేళన్ కార్యనిర్వాహకులు, సమావేశం శ్రీ జి. బి. అప్పారావు, ఎం. ఎల్. సి. అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు వి. వి. రమణ ఎం. పి. దబ్బీరు సీతారామమూర్తి, వేమావి అప్పల నరసింహమూర్తి, సప్పుల ఛాపునాయుడు, భోజంకి గంగయ్య నాయుడు, ఎం.ఎల్.ఏ, ఎ. లక్ష్మీపతి, బి. ముత్తుస్వామి అయ్యర్, శీశెట్టి అప్పారావు ఎం. ఎల్. ఎ. పాల్గొన్నారు.

కోరుకొండ బుచ్చిరాజుగారి మరణానికి తమ సంతాపం తెలియజేస్తూ సభ తీర్మానించింది.

పంజాబ్ ప్రజాపార్టీ అధ్యక్షుని నిర్బంధము నుండి వెంటనే విడుదల చేయవలసిందిగా తీర్మానించారు. విశాఖజిల్లాలో ఇంచుమించు అన్నిసీట్లకు రానున్న ఎన్నికలలో పోటీచేయుటకు పార్టీ నిర్ణయించడమైనది. అభ్యర్థులను నిర్ణయించే అధికారం జి.బి. అప్పారావు, ఎం.ఎల్.సి. వి. వి. రమణ ఎం. పి. గారకు యిస్తూ తీర్మానించారు. [illegible]

మేలురకం వస్తువుల ఉత్పత్తి

రాష్ట్రాలు ఇతోధికంగా కృషి చేయాలని సప్లయిశాఖ డైరెక్టర్ జనరల్ సలహా

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 5:—

దేశంలో మేలురకం వస్తువులను అందుబాటులోని ధరలకు ఉత్పత్తి చేసేందుకు రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీపడాలని కేంద్ర ప్రభుత్వసప్లయి కొనుగోలుశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్.ఇ.ఎస్. రాఘవాచారి ఇక్కడ తమ గౌరవార్థం జరిగిన ఒక సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య సభ్యులకు సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షులూ, పాలకవర్గ సభ్యులూ డైరెక్టర్ జనరల్‌కూ, ప్రాంతీయ కొనుగోలు సలహాసంఘ సభ్యులకూ నిన్నరాత్రి రిట్జ్ హోటల్‌లో విందు చేశారు.

శ్రీ రాఘవాచారి తమ ప్రసంగంలో 1960.61 సంవత్సరంలో 222 కోట్ల రూపాయల విలువగల సరుకులు ప్రభుత్వ పర్చేజెస్‌శాఖ తరఫున కొన్నామనీ, అందులో 180 కోట్ల రూపాయల విలువగల వస్తువులు భారతదేశంలో ఉత్పత్తి చేసినవనీ అన్నారు. ప్రభుత్వం వ్యాపారం, ప్రణాళికా పథకాలు అభివృద్ధిచెందిన కారణంచేత కొనుగోలు ఎక్కువైందనీ, 5 సంవత్సరాల క్రితం మన కొనుగోళ్ల విలువ 70 కోట్ల రూపాయలు మాత్రమే వుండేదనీ ఆయన అన్నారు.

ఇందులో చిన్నపరిశ్రమదార్ల నుంచి గత ఏడాది 6 కోట్ల రూపాయల విలువైన సరుకులు ఖరీదుచేశారు. మూడుసంవత్సరాల క్రితం ఈ పారిశ్రామికులవద్ద ఖరీదుచేసిన వస్తువుల విలువ $2\frac{1}{2}$ కోట్ల రూపాయలు మాత్రమే వుంది.

ఆయన తమ ప్రసంగంలో తాము ఉత్పత్తిదార్లతో సరాసరిగా వ్యవహరిస్తున్నామని అందువల్ల ఏజెంట్ల కమీషన్ పొదుపుచేయవచ్చునన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు చేసిన ఒక సూచనను ప్రస్తావించి తాము ఏ ఒక్క రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడానికి వీలులేదనీ, అన్ని రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీపడి దావునగల రాష్ట్రాలలో ధరలను తెలుసుకుంటూ గుణాధిక్యతగల వస్తువులను తయారుచేయాలని సలహా ఇచ్చారు. డైరెక్టరు జనరల్ తన ఉపన్యాసంలో దక్షిణాదిన చర్మపరిశ్రమ ప్రధానమైనదనీ, ఆ పరిశ్రమను అభివృద్ధిచేస్తే రక్షణశాఖకు కావలసిన పాదరక్షలు అన్నీ ఉత్పత్తి చేయవచ్చునని అన్నారు.

అసెంబ్లీకి ఐ.ఎన్.టి.యు.సి అభ్యర్థులు

(మనవిలేఖరి)

గుంటూరు, సెప్టెంబరు 4:— భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సంఘం, అఖిలభారత కాంగ్రెసు సంఘానికి ఈ క్రింది సభ్యుల పేర్లను ఆంధ్ర శాసనసభకు అభ్యర్థులుగానిలపాలని సిఫార్సు చేస్తూ పంపించింది.

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిటీకి ఆపేర్లను పరిశీలించవలసిందిగా పంపించింది. ఆపేర్లు, నియోజకవర్గాలు ఇలా వున్నాయి:

గజపతినగరం: శ్రీ వి. జగన్నాథరావు, గుంటూరు (గ్రామీణ): శ్రీ టి. రంగారెడ్డి, కవిటి: శ్రీ పి. ఎం. నాయుడు, అనపర్తి: శ్రీ వి. వి. సుబ్బారావు, రాజమండ్రి: శ్రీ ఎం.వి. సోమసుందరం.

శ్రీ వి. జగన్నాథరావు ఈ అభ్యర్థులకుగల అర్హతలను కేంద్ర ఐ. ఎన్. టి. యు. సి. తో చర్చించేందుకు న్యూఢిల్లీ వెళ్లారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిత్వానికి దరఖాస్తు దాఖలుచేసిన శ్రీమతి ఆర్. మనోహరం అభ్యర్థిత్వం స్త్రీల కోటాక్రిందకు వస్తున్న కారణంగా ఉపసంహరించుకున్నారు.

విజయనగరంలో సబ్‌కోర్టుకై విజ్ఞప్తి

విజయనగరం, సెప్టెంబరు 2:— ప్రదేశ మంత్రి శ్రీ చంద్రమౌళి, దేవాదాయ కమిషనరు శ్రీ లక్ష్మయ్య గార్లకు స్థానిక న్యాయవాదులు తేనీటివిందు చేశారు. స్థానిక దేవాదాయ అసిస్టెంటు కమిషనరు శ్రీ రామదాను యింక చాలమంది విచ్చేశారు. న్యాయవాదుల సంఘాధ్యక్షులు శ్రీ వెదురుమూడి శేషగిరిరావు సన్మాన పత్రం సమర్పించారు. ప్రాంతీయ దేవాలయ పరిస్థితినీ, అర్చకుల దీనస్థితిని గురించీ, స్థానికంగా ఒక సబుకోర్టు అవసరమనీ మంత్రిగారికి విజ్ఞప్తిచేశారు.

విజయనగరం రాజాగారూ, దివానుగారు చూపు సహకారాన్ని మంత్రి కొనియాడారు. రామతీర్థం దేవాలయాది చోట్ల అర్చకుల పరిస్థితులు చక్కచేయువలసి యున్నదనీ, న్యాయవాదుల కృషికి తప్పక తగిన ఫలితం కలుగగలదనీ మంత్రిగారు చెప్పారు. (మ. వి.)

బాపట్లలో రైల్వే అధికారులు

బాపట్ల, సెప్టెంబరు 1 :— సదరన్ రైల్వే జనరల్ మేనేజరు బాపట్లరైల్వే స్టేషను తనిఖీకి గానువచ్చినసందర్భమునబాపట్ల బార్ ఎసోసియేషన్‌బాపట్ల పౌరులుశ్రీ నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి అగ్రికల్చరల్‌కాలేజీ ప్రిన్సిపాల్ డా. వి. అప్పలనాయుడురైళ్ల రాకపోకలలో కలుగుచున్న ఇబ్బందులను గురించియు గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ ఆగకుండుటవలన 1899 సంవత్సరమునుండి ఆగుచున్నమెయిలుప్రస్తుతం ఆగనందువలన బాపట్ల ప్రయాణీకులుతపాలావగైరా సౌకర్యములకు అపరిమితమైన ఇబ్బంది పొందుచున్నారనియు అందువలన ఆ రైళ్లను బాపట్ల యందు కనీసం రెండు నిమిషములైన ఆపవలసినదనియు ఒంగోలు విజయవాడలమధ్య ''షటిల్'' కార్లు నడపవలసినదనియు కోరిరి.

సాళువ్లకోటలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవములు సెప్టెంబరు 14 నుండి 22 వరకు వైభవముగా జరుపబడును. ఈ సందర్భమున 22 వ తేదీన విజయనగరం వాస్తవ్యులు [illegible]

ఉస్మానియా పశువైద్య కళాశాల విద్యార్థి సంఘం

మంత్రి నరసింగరావు ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 5:— తృతీయ ప్రణాళికావసరాలకు కావలసిన అవసరాల దృష్ట్యా పశువైద్య కళాశాలలలో విద్యార్థులను చేర్చుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ మందుముల నరసింగరావు అన్నారు. మంత్రిగారు పశువైద్య కళాశాలలలో ప్రవేశాలు గురించి పరిమితమైన సీట్లు గురించి వివరిస్తూ వైద్య పట్టభద్రులవలె, పశువైద్య పట్టభద్రులు ప్రైవేటుగా ప్రాక్టీసు చేసుకునేందుకు అవకాశముగా, వీలుగాలేదనీ వారి స్థితి చాల భేదమైందనీ అన్నారు. అందుచేత ప్రభుత్వం వారికి తప్పనిసరిగా ఉద్యోగం చూపించవల్సివున్నదన్నారు.

మంత్రి శ్రీ నరసింగరావు ఉస్మానియా విశ్వవిద్యాలయ పశువైద్య కళాశాల విద్యార్థుల సంఘాన్ని ప్రారంభించారు. పశువైద్యులకు ఎక్కువ జీతాలు కావాలనే విషయాన్ని ప్రస్తావించి ప్రభుత్వానికి వారియెడ అభిమానం వున్నదనీ, వారి కోర్కెలు తప్పక ఆలోచించగలదనీ అన్నారు.

అధ్యక్షుడు శ్రీ రాఘవేంద్రరావు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ సురేష్‌రెడ్డి నివేదిక చదివారు.

ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అహ్మద్ హుస్సేన్ మంత్రిగారికి కళాశాలలోని వివిధ భాగాలు చూపించారు.

అరేబియా సముద్రంలో నౌకా విన్యాసాలు

సందర్శించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబరు 4:— అరేబియా సముద్రంలో కొచ్చిన్-బొంబాయి మధ్య సెప్టెంబరు 15 వ తేదీనుంచి 23 వ తేదీవరకు జరుగబోయే నౌకా విన్యాసాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సందర్శిస్తారు.

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీ విన్యాసాలను సందర్శించవలసిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

ముఖ్యమంత్రి సతీమణిచే ప్రైజ్‌బాండ్ల 'డ్రా'

బహుమతుల వివరాలు

హైదరాబాద్, సెప్టెంబరు 4:— నూరురూపాయల, అయిదు రూపాయల బాండ్ల 'డ్రా' నేటి ఉదయం శ్రీమతి డి. కృష్ణవేణి సంజీవయ్యచే జరుపబడింది.

ప్రైజ్ బాండ్లను ద్వితీయ యుద్ధ కాలంలో ప్రవేశపెట్టినారనీ, కానీ అప్పటికీ ఇప్పటికీ చాల భేదం కలదనీ, ఇప్పుడీధనం అభివృద్ధి కార్యాలకు వినియోగపడుతున్నదనీ ''డ్రా''ను ప్రారంభిస్తూ ఆమె అన్నారు.

'డ్రా'లో 'జి' సీరీస్‌గల 024553 వ నెంబరు బాండ్‌కు 25,000 రూపాయలు ప్రథమ బహుమతి లభించింది.

10 వేల రూపాయల ద్వితీయ బహుమతి 'జి' సీరీస్‌లోని 086446 వ నెంబరుకు, 067749 నెంబరుకు వచ్చాయి.

ఈ క్రింది నెంబర్లకు 5 వేల రూపాయల, బహుమతులు లభించాయి.: 089555, 007743, 009578, 035135 013106.

అమ్మకంపన్ను చట్టం సవరణ బిల్లుపై విమర్శ

విజయవాడ, సెప్టెంబర్ 2:— ఆంధ్రప్రదేశ్ జనరల్ అమ్మకంపన్ను చట్టం సవరణ బిల్లులోని బాధించే క్లాజుల విషయం పరిశీలించి, తగుమార్పులు సూచించడానికి నియమించినసంఘం శ్రీ ఎన్. నరసింహారావుఅధ్యక్షతన ఆగస్టు 30 వ సమావేశమైనది. ఈ బిల్లులోని క్లాజులవల్ల వ్యాపార రంగంలోని వారికి తీరని ఇబ్బందులు, నష్టాలు కలుగగలవనీ, అందువల్ల దీనిని ఉపసంహరించుకోవాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల ప్రతినిధుల సమావేశం సెప్టెంబర్10వ జరపడానికినిశ్చయించారు.

గుంటూరు మండల కాంగ్రెసు తీర్మానాలు

గుంటూరు, సెప్టెంబరు 3:— గుంటూరు 5 వ మండల కాంగ్రెసు సమావేశం శ్రీ వేమూరిగురునాథం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటు స్థానానికి శ్రీ మద్ది సుదర్శనం గారినీ, గుంటూరు [illegible]

భారతదేశ ఆధ్యాత్మిక వైభవం

పునరుజ్జీవనకు తోడ్పడవలసిందిగా పండితులకు మంత్రి సలహా

(మన విలేఖరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 4:— సింహాచలంలో ఇటీవల జరిగిన పండిత సభను రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రారంభించారు. ఆయన తమ ప్రసంగంలో భారత దేశానికి ఉత్కృష్టమైన ప్రాచీన చరిత్ర, మతధర్మం, సంప్రదాయాలు వున్నవనీ ఇప్పుడు దేశంలో వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్ర అభివృద్ధి కారణంగా కొంత ఆధ్యాత్మిక జీవనంలో కొన్ని మార్పులు వచ్చినవనీ అన్నారు. పండితులు మనదేశ ఆధ్యాత్మిక సంపదను పునరుజ్జీవింప చేయాలన్నారు.

మంత్రి వ్యాసరచనలో, పద్య రచనలో గెలుపొందినవారికి ధృవపత్రాలు బహూకరించారు.

రామతీర్థంలోని శ్రీరాములవారి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ప్రభుత్వం ధర్మకర్తృత్వం, పుష్కరిణి పునర్నిర్మాణంలో తోడ్పడగలదని అక్కడ ప్రసంగిస్తూ మంత్రిగారు చెప్పారు.

స్వతంత్రపార్టీ సబ్‌కమిటీ పొన్నూరు రాక

పొన్నూరు, సెప్టెంబరు 4 :— పొన్నూరు నియోజక వర్గంలోని స్వతంత్ర పార్టీ సభ్యులు, అభిమానులు ఆగస్టు 31 తేదీ ఇక్కడ సమావేశమయారు. శ్రీ జె. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. పార్లమెంటరీ సబ్ కమిటీ సభ్యులైన శ్రీయుతులు పి. కోటేశ్వరరావు, కె. రోశయ్య, పి.రత్నయ్య, టి. కృష్ణమ్మ రాష్ట్ర కార్యదర్శి గార్లు హాజరయ్యారు. శ్రీయుతులు జె. ఎల్. నారాయణ, బి. ఎల్. వెంకటప్పయ్య, డి. ఎ. కృష్ణయ్య, ఆర్. వి. చౌదరి, వాసిరెడ్డి నరసింహారావు, మొవ్వ రామచంద్రయ్య, మహబూబ్ గార్లు కూడా హాజరయ్యారు.

రానున్న ఎన్నికలకు అభ్యర్థుల విషయాన్ని సమావేశంలో చర్చించారు. సర్దార్ ఉద్ధాంసింగ్ నగోకేను నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమనీ, వెంటనే విడుదలచేయవలెననీ తీర్మానించారు.

తెనాలి నియోజకవర్గంలోనే, ఎన్నికలలో తాను పోటీచేయవలసినదిగా ఆచార్య రంగాగారిని ఈసమావేశంవారు కోరారు. ఎన్నికల ప్రచారార్థం ఒక కమిటీని వేయుటమైంది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు కృతజ్ఞత తెలిపారు.

నెల్లూరులో ప్రతిపక్ష సభ్యుల నిర్గమనం

నెల్లూరు, సెప్టెంబరు 4:— స్థానిక మునిసిపల్ కవున్సిల్ సెప్టెంబరు 3 న ప్రత్యేక సమావేశం జరిపింది. ప్రతిపక్ష సభ్యుడు శ్రీ వి. అనంతరామయ్య ప్రతిపాదించిన ప్రతి తీర్మానం త్రోసివేయబడింది. దానిపై ప్రతిపక్ష సభ్యులు సభ విడిచి వెళ్ళిపోయారు.

మునిసిపాలిటీ 5 యేండ్లకొకసారి ఆస్తిపన్నులు నిర్ధారిస్తూ వుంటుంది. 1—4—61 నుండి [illegible] సన్నులలో మార్పుచేయువలెనని కమిషనరు నిర్ణయించారు. అలా చేయుటానికి వీలులేదనీ, చేయకుండా కమిషనరును నివారించవలసిందనీ, రేటు పేయర్సు అసోసియేషను వారు హైకోర్టులో రిట్ పిటీషను దాఖలు చేశారు. వారితాలూకు నోటీసు కమిషనరుకు అందగానే కౌంటర్ల తమ ప్లీడరు హైదరాబాద్ కోర్టులో వేయువంపిన విషయంపై కవున్సిలుకు నోటీసు వ్రాశారు. దానిపై మీటింగులో చర్చ రేగింది.

ప్రతిపక్ష సభ్యులు నిర్గమించిన తర్వాత, కమిషనరు నోటు పద్దైరా అన్నీ మంజూరు చేయబడ్డాయి.

వివాహ మహోత్సవం

విజయవాడ, సెప్టెంబర్ 2:— పుస్తక ప్రచురణకర్త శ్రీ కాండూరి సుబ్రహ్మణ్యము కుమార్తె చి. సౌ. వెంకట సత్యకనకదుర్గాంబకును, శ్రీ యం. వెంకటరత్నం కుమారుడు చి. సూర్యప్రకాశరావునకును గత నెల 25 తేదీన విజయవాడలో జరిగింది.

రేడియో

గురువారం, సెప్టెంబర్ 7

శక 1883 భాద్రపద 16

హైదరాబాద్ - ఎ 405.4 మీ

మధ్యాహ్నం 1—30 రేడియో కళాశాల. సాయంత్రం 7—30 టాగూర్ కవిత్వప్రశస్తి: టాగూర్ కవిత్వములో విశ్వజనీనత: ప్రసంగము: సి. నారాయణరెడ్డి, 9—30 జాతీయ రూపక కార్యక్రమము రవీంద్రుని 'లిప్ మై సంక్రాంటే అవేక్'కు నువాదు (విజయవాడ నుండి రిలే).

హైదరాబాద్ - బి 49.02 మీ

సాయంత్రం 9—15 లలిత సంగీత వి. వసంత.

విజయవాడ 367.1 మీ

ఉదయం 7—15 అముదాలపల్లి వెంకటపతి: నాదస్వరం. మధ్యాహ్నం 12—10 వీణ: నిలయవిద్వాంసులు, 1—00 అముదాలపల్లి వెంకటపతి: నాదస్వరం, 1—30 రేడియో కళాశాల, పాల్గొనువారు సి. ఆర్. రెడ్డి, కళాశాల విద్యార్థులు, ఏలూరు. సాయంత్రం 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 లలిత సంగీతం, 9—15 ఫిల్మ్ సంగీతం, 9—30 జాతీయ రూపక కార్యక్రమము, రవీంద్రుని 'లైట్ మై సంక్రాంటే అవేక్'కు తెలుగు, 10—00 సంగీత నాటిహ గీతాలు చైత్ర రథము.

మద్రాస్ - ఎ 415.7 మీ

ఉదయం 7—30 డి. శాంత, 8—00 మధురగీతాలు. మధ్యాహ్నం 1—00 మహిళా మండలి స్త్రీల కార్యక్రమము. సాయంత్రం 5—30 ఆర్. సుందరం పిళ్ళై నాదస్వరం.

మద్రాస్ - బి 211.4 మీ

సాయంత్రం 7—15 వీణ, వేణువు నిలయవిద్వాంసులు, 7—45 రాగం, తానం, పల్లవి, టి. ఎన్. సుందరేశ అయ్యర్, 8—30 శ్రోతలు కోరిన పాటలు.

బాలవీర సంఘ వార్షికోత్సవం

భద్రాచలం, సెప్టెంబర్ 1 :— భద్రాచలం మన్య ప్రాంతి బాలవీర—జిల్లా సంఘ వార్షికోత్సవం శ్రీ యు. సత్యనారాయణ చౌదరి అధ్యక్షతన ఇటీవల జరిగింది. జిల్లా కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నివేదిక చదివారు. అధ్యక్షుడుగా శ్రీ ఇ. వేదవ్యాస్, ఉపాధ్యక్షులుగా శ్రీపతి వాణింపురాజరావు, చైర్మన్‌గా, శ్రీ సత్యనారాయణ చౌదరి, వైస్ చైర్మన్‌గా డాక్టర్ (మిసెస్) ఏ. డి. విలింగ్‌స్టన్, కార్యదర్శిగా, శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి, ఉపకార్యదర్శిగా సావిత్రీదేవి ఎన్నికైనారు.

భద్రాచలంలో ఏటా జరిగే శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో రాష్ట్రస్థాయిని స్కౌటు సర్వీసు శిబిరాలను ఏర్పాటు చేయాలని దేవాదాయ కమిషనర్ సూచనపట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర సంఘాన్ని కోరుతూ తీర్మానించారు. నవంబర్‌లో స్కౌట్ వారోత్సవం జరుప నిర్ణయించారు.

దక్షిణ రైల్వే

డిపార్టుమెంటులుగా నిర్వహింపబడు కేటరింగు ఎస్టాబ్లిష్‌మెంట్లకు 150 టన్నుల పప్పుబియ్యం సప్లయిచేయు నిమిత్తము సీలువేసిన టెండర్లు దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుగారిచే కోరబడుచున్నవి.

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటితేదీ 11—9—61 సం. సాయంత్రం 3 గం. మద్రాసు—3 దక్షిణరైల్వే, చీఫ్ క్యాషియరుకు

ధరావత్తు సొమ్ము చెల్లించుటకు కడపటి తేది 16—9—61 సా. 3 గం. లోపు.

టెండర్లు తీసుకొనుటకు కడపటితేది 21—9—61 సాయంత్రం 3 గం. వరకు

టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనుటకు వీలులేదు.) మద్రాస్—3, దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసునుండి పొందవచ్చును. ఇందుకుగాను టెండరుఫారము ఒకటింటికి రు. 2—లు వంతున వ్యయముగా గాని మనియార్డరు ద్వారాగాని, మద్రాసు—3, దక్షిణరైల్వే, చీఫ్ క్యాషియర్‌కు మాత్రమే చెల్లించవలెను.

మిగతా వివరములు టెండరు ఫారములలో చూచుకొనవచ్చును.

మద్రాసు—3,
30—8—61.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.







'కుల,మత, తత్వాలకు స్వస్తి చెప్పాలి'

ధన్‌బాద్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సంజీవరెడ్డి ఉద్ఘాటన

ధన్‌బాద్, సెప్టెంబరు 4:—

కాంగ్రెస్‌వాదులు కుల, వర్గ తత్వాలకు స్వస్తి చెప్పాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు. అన్ని కులాలవారు, మతాలవారు కలుసుకొనే ధన్‌బాద్ వంటి పారిశ్రామిక ప్రాంతంలో కుల, వర్గ తత్వానికి ఆవగింజంతచోటు కూడా ఉండరాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించడానికి కాంగ్రెస్‌వాదులంతా నిజాయితీతో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన ఉద్బోధించారు.

శ్రీమతి ఇందిరా గాంధి

స్వదేశానికి పునరాగమనం

బొంబాయి, సెప్టెంబరు 5:—

శ్రీమతి ఇందిరాగాంధి, తూర్పు ఆఫ్రికా పర్యటనను ముగించుకుని, నిన్నరాత్రి విమానంలో ఇక్కడికి తిరిగివచ్చింది.

ఆఫ్రికా వ్యవహారాల భారతమండలి కార్యదర్శి శ్రీ దినేశ్‌సింగ్ కూడా ఆమెతో కలిసివచ్చారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ బి. యం. యాగ్నిక్ పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కె. షా, ఇతర ప్రముఖులు శ్రీమతి ఇందిరాగాంధికి విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

తూర్పు ఆఫ్రికా పర్యటన ఎంతో ఆసక్తిజనకంగా ఉన్నదని ఆమె విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నది. తూర్పు ఆఫ్రికా పర్యటన సందర్భంలో తాను కలుసుకున్న ఆఫ్రికన్ నాయకులపట్ల తనకెంతో గౌరవభావం ఏర్పడినదని కూడా ఆమె అన్నది.

నేటి ఉదయం ఆమె ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీకి వెళుతుంది.

ఆఫ్రికన్లపై ఆసియావాసులు పెత్తనంచేసి దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి ఇలా అన్నది : "ఆఫ్రికన్లపై ఆసియావాసులు పెత్తనం చలాయించిన సంఘటనలు ఎక్కడో అక్కడక్కడ ఉండవచ్చు. కాని మొత్తంమీద చెప్పాలంటే ఆసియావాసులు ఆఫ్రికన్లపై పెత్తనం చలాయిస్తున్నా రనడం వాస్తవంకాదు."

ఆఫ్రికన్లకు భారత ప్రభుత్వం ఇస్తున్న స్కాలర్‌షిప్పులను గురించి పత్రికా విలేఖరులు ప్రస్తావించగా ఆమె ఇలా అన్నది :

"ఇప్పుడు, ఆఫ్రికన్ విద్యార్థులకు తగినన్ని స్కాలర్‌షిప్పులను భారత ప్రభుత్వం ఇచ్చింది. ఇకముందు వృత్తివిద్యల విషయంలో కూడా ఆఫ్రికన్లకు సహాయం చేయడానికి భారత ప్రభుత్వం యత్నిస్తున్నది", అని శ్రీమతి ఇందిరాగాంధి అన్నది.

తూర్పు ఆఫ్రికాలోని వివిధ జాతుల పరస్పర సంబంధాలను గురించి ఆమె ప్రస్తావించి ఇలా అన్నది :

"తూర్పు ఆఫ్రికాలోని వివిధజాతుల మధ్య సంబంధ బాంధవ్యాలు నేను ఆశించినంత సంతృప్తికరంగా లేవు. అయినప్పటికీ ఈ సంబంధాలు రానురాను అభివృద్ధిచెందగలవని నేను భావిస్తున్నాను."

తిమనిలో దేశభక్తుని మరణం

తిమని, సెప్టెంబరు 4:—

గాదిరాజు కోటేశ్వరశర్మగారు ఆగస్టు 31 తేదీన వారి స్వగృహంలో పరమపదించారు. తెనాలి తాలూకా అనంతవరం వీరి గ్రామం. 1930 ఉప్పు సత్యాగ్రహంలో జైలుకు వెళ్ళారు. గుంటూరుజిల్లా హెూమియోపతి సంఘ అధ్యక్షులుగా వున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. (స్వ. వి.)

డాక్టర్ ఆవో హత్య పరిస్థితులు

భారత ప్రభుత్వం విచారణ జరపవచ్చునట

షిల్లాంగ్, సెప్టెంబరు 4:—

నాగభూమి తాత్కాలిక పరిపాలకమండలి అధ్యక్షుడు డాక్టర్ ఆవో హత్యకు దోవతీసిన పరిస్థితులపై, భారత ప్రభుత్వం విచారణ జరుపవచ్చునని, నాగ పరిపాలక మండలికి చెందిన ఒక ప్రతినిధి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ ఆవో హత్య చేయబడిన మొకొక్‌చుంగ్ ప్రాంతాన్ని నాగభూమి కమిషనర్ గతవారంలో సందర్శించి వచ్చారు. ఆయన, త్వరలోనే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించవచ్చునని తెలుస్తున్నది.

నాగభూమి పరిపాలకమండలికి డాక్టర్ ఆవో స్థానే క్రొత్త అధ్యక్షుని ఎన్నుకునే నిమిత్తం, నాగభూమి పరిపాలకమండలి సెప్టెంబర్ 20 వ తేదీన కోహిమాలో సమావేశం కానున్నది.

ఒరిస్సా కాంగ్రెస్‌పార్టీకి జీపులసరఫరా సమస్య

ప్రతిపక్షాల ఆరోపణలు

శ్రీ రఘురామయ్యచే ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి రక్షణశాఖ జీపులను సరఫరా చేసిందని ప్రజాసోషలిస్ట్ సభ్యుడు శ్రీ ద్వివేది చేసిన ఆరోపణను, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న లోకసభలో గట్టిగా ఖండించారు. ఈ ఆరోపణలో అణుమాత్రం కూడా సత్యం లేదని ఆయన అన్నారు.

లఘు పరిశ్రమలకు స్టేట్ బ్యాంక్ సహాయం

: x :

మొత్తం అప్పులలో నూటికి పదివంతులుపైగా కేటాయించబడగలవని శ్రీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:—

లఘుపరిశ్రమలకు పరపతి సౌకర్యాలను స్టేట్‌బ్యాంకు ఇకమీదట విస్తృతం చెయ్యగలదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న యిక్కడ ప్రకటించారు.

'లఘుపరిశ్రమలకు ఆర్థికసహాయం' అన్న అంశంపై యిక్కడ ఏర్పాటుచేసిన గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ త్వరలోనే స్టేట్ బ్యాంకు యిచ్చే అప్పులలో నూటి! పదివంతులు, అంతకుమించి లఘుపరిశ్రమలకు చెందగలవని ఆశిస్తున్నానని అన్నారు.

లఘుపరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయుటలో స్టేట్‌బ్యాంకును అనుసరించాలని ఇతర బ్యాంకులకు నచ్చచెప్పడం జరుగుతున్నదని, దీనితో మొత్తం మీద లఘుపరిశ్రమలకు ఆర్థికసహాయం సులభతరం కాగలదని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

లఘుపరిశ్రమల సమాచార ప్రదర్శన సందర్భంగా ఈ గోష్ఠి ఏర్పాటు చేయబడింది.

అంతకుముందు భారత వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జి. యల్. భాన్సల్ 'లఘుపరిశ్రమల అభివృద్ధిలో వివిధ ఆర్థిక సహాయక సంస్థలపాత్ర' అనే అంశంపై ప్రసంగించారు. దేశంలో లఘుపరిశ్రమలకు పరపతి సౌకర్యాలను సమకూర్చుటలో ఒక నిర్ణీత విధానాన్ని రూపొందించడానికి జపాన్, అమెరికా దేశాలకు చెందిన బ్యాంకర్ల సహాయాన్ని స్వీకరించాలని శ్రీ భాన్సల్ సూచించారు.

అద్దెకొనుగోలు పద్ధతిపై ప్రతిఏటా అయిదు కోట్ల రూపాయల విలువగల యంత్రపరికరాలను లఘుపరిశ్రమలకు సరఫరా చేయాలని ప్రస్తుతం యంత్రపరికరాల సరఫరా విషయంలోవున్న విధానం లోపభూయిష్టంగా వున్నదని ఆయన పేర్కొన్నారు. సకాలంలో లఘుపరిశ్రమలకు సహాయం చేయాలని, అవసరమైన విదేశమారక ద్రవ్యాన్ని సమకూర్చాలని శ్రీ భాన్సల్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ భాన్సల్ ప్రసంగానికి సమాధానమిస్తూ లఘుపరిశ్రమలకు ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని రిజర్వుబ్యాంకుద్వారా విస్తృతం చేయడానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ వెల్లడిచేశారు. అద్దెకొనుగోలు పద్ధతిపై ప్రతిఏటా అయిదు కోట్ల రూపాయలవిలువగల యంత్రపరికరాలను లఘుపరిశ్రమలకు సరఫరా చేయాలన్న సూచన సమంజసమైనదని శ్రీ మొరార్జీదేశాయ్ అంగీకరించారు.

తత్వవేత్త రస్సెల్‌కు లండన్ కోర్టు సమన్లు

: x :

శాంతి వ్యతిరేక చర్యలకు ప్రజలను ప్రోత్సహించాడని ఆరోపణ

లండన్, సెప్టెంబరు 4 :—

శాంతికి భంగకరమైన చర్యలకు ప్రజలను ప్రోత్సహించాడనే ఆరోపణపై ఇక్కడి కోర్టుకు హాజరుకావలసిందిగా ప్రఖ్యాత తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్‌కు సమన్లు జారీచేయబడ్డాయి.

అణ్వస్త్ర వ్యతిరేక సంఘానికి చెందిన మరి 50 మందికి కూడా సమన్లు జారీచేయబడినవి.

సెప్టెంబర్ 17 వ తేదీన లండన్ పార్లమెంట్ స్క్వేర్‌లో ఒక అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయడానికి ఈ సంఘం నిర్ణయించిన కారణంగా పై సమన్లు జారీచేయబడ్డాయి.

బెర్ట్రాండ్ రస్సెల్ భార్యకు కూడా సమన్లు ఇవ్వబడ్డాయి.

ప్రపంచ శాంతి పరిరక్షణార్థం కోర్టువారి ఆజ్ఞలకు కట్టుబడి ఉండే ఉద్దేశం తనకులేదని, తత్వవేత్త రస్సెల్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. సమన్లను ధిక్కరించితే కోర్టు ఆరు నెలలు కారాగార శిక్ష విధించవచ్చు.

కువాయిట్‌లో ఇరాక్ ఖైదీల హింస

జనరల్ కాశిం ఆరోపణ

బాగ్దాద్, సెప్టెంబరు 5:—

కువాయిట్‌లోవున్న ఇరాక్ ఖైదీలను జైళ్ళలో దారుణ హింసలకు గురిచేస్తున్నట్టు కువాయిట్ పాలకునిపై ఇరాక్ ప్రధాని కాశిం ఆరోపించారు. 'అలత్‌వారా' అనే పత్రికా విలేఖరి కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇరాక్ ఖైదీలపై సలసలకాగే నీటిని గుమ్మరించి హింసించినట్లు తనకు వార్త అందినదని కాశిం వెల్లడిచేశారు.

ఇరాక్ ఖైదీలను హింసించినందుకు కువాయిట్ పాలకుడు తగిన శిక్షను అనుభవించక తప్పదని ఈ సందర్భంలో కాశిం హెచ్చరిక చేశారు. కువాయిట్‌పై ఇరాక్‌కు అధికారం కలదని, మరొకసారి జనరల్ కాశిం అన్నారు. కువాయిట్‌నుండి బ్రిటన్‌ను తొలగించడం తమ చారిత్రక బాధ్యత అని, ఈ విషయంలో శాంతియుత పద్ధతులను తాము అవలంబించగలమని ఆయన అన్నారు.

ఢిల్లీకి రష్యన్ ఇంజినీర్ల ప్రయాణం

మాస్కో, సెప్టెంబరు 4:—

సోవియెట్ ఇంజనీరులు కొంతమంది న్యూఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళ్లారని, కొంతమంది భారతీయ నిపుణులతో కలిసి భిలాయ్ ఉక్కు కర్మాగార విస్తరణ పథకాన్ని వారు పరిశీలిస్తారని సోవియెట్ వార్తాసంస్థ ఇవాళ ప్రకటించింది.

పదిలక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తిచేసే శక్తికల భిలాయ్ కర్మాగారం సోవియెట్ ఆర్థిక సాంకేతిక సహాయంతో నిర్మించబడింది. సాలీనా 25 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలు ఉత్పత్తి చేసేటట్లు, ఈ కర్మాగారపు శక్తిని పెంచేటట్లు 1960 ఫిబ్రవరి 12న సోవియెట్—ఇండియా ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది.

న్యూఢిల్లీలో రేడియో ధార్మిక ఔషధ సంస్థ

9 లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేస్తారని రక్షణశాఖ ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో 9 లక్షల రూపాయల ప్రారంభ వ్యయంతో ఒక రేడియో ధార్మిక ఔషధ సంస్థను స్థాపించనున్నదని నిన్న లోకసభలో రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య పార్లమెంటు సభ్యుడు శ్రీ రామకృష్ణగుప్త అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ వెల్లడించారు. ఈ సంస్థకు అనుబంధంగా రసాయనశాల, పరిశోధనశాలలు కూడా వుంటవి. రేడియో ఐసోటోపుల ద్వారా రోగనిర్ణయం, చికిత్స ఇక్కడ రోగులకు అందుబాటుకాగలదు.

పరాంబికులం-ఆలియార్ ప్రాజెక్టు

అక్టోబర్ 7 వ తేదీన ప్రధానిచే ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, సెప్టెంబరు 4:—

35 కోట్ల రూపాయల ఖర్చులో నిర్మింపబడుతున్న పరాంబికులం—ఆలియార్ జల, విద్యుత్ ప్రాజెక్టుకు అక్టోబర్‌నెల 7 వ తేదీ మధ్యాహ్నం, ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపగలరని, నేడు ఇక్కడ జిల్లాఉద్యోగులు తయారుచేసిన తుది కార్యక్రమాన్నిబట్టి తెలుస్తున్నది. కేరళ, మదరాసు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తదితర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకాగలరు.

మదురైలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయ్యే నిమిత్తం, అక్టోబరు మొదట్లో ప్రధాని నెహ్రూ దక్షిణాదికి రాగలరు.

మైసూరు ట్రేడ్‌యూనియన్ కార్యకర్తల నిరాహారదీక్ష

బెంగుళూరు, సెప్టెంబరు 5:—

అఖిల భారత ట్రేడ్‌యూనియన్‌కు చెందిన కె. పి. టి. యు. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. కృష్ణన్, అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రామారావుగార్లు మైసూరు విధానసభకు ఒక ఫర్లాంగుదూరంలో నిన్న సాయంత్రంనుంచి నిరాహారదీక్ష ప్రారంభించారు.

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 1:—

శ్రీ జి. యస్. రామశాస్త్రి తాడేపల్లిగూడెం మునిసిపల్ ప్రాంతంకు 120 బల్బులు సప్లయి చేయబడినట్లు, వాటిని, ప్రస్తుతం వెలుగని బల్బులస్థానే వేయుచున్నట్లు చెప్పి, పత్రికల సహకారంకు తమ సంతోషం తెలియజేశారు.

తాడేపల్లిగూడెం మార్కెట్ ధరలు

వ్యాగన్ల కొరత: వర్షాలు కారణంగా ఉల్లిపాయల ధరల పెరుగుదల

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 3:—

ఈ వారంలో వేగన్లు సప్లయి లేదు. యింకా 181 యిండెంట్లు నిల్వవున్నవి. వర్షాలవల్ల బెల్లం 2000 బుట్టలు మాత్రమే ఈ వారం మార్కెట్టుకు వచ్చినవి. హైదరాబాదులో వర్షాలవల్ల పెద్ద ఉల్లిపాయలు రేటుమాత్రం గతవారంకన్న పుట్టికి రు. 2—50 పెరిగింది.

ధాన్యం: అక్కుళ్ళు (స్థానికం) రు. 28.50, గరికసన్నం రు. 28, సన్నకృష్ణకాటుకలు (కొత్తవి) రు. 29—50, ఆర్లు రు. 24—75, బంగారుతీగలు రు. 30, పచ్చిబియ్యం (స్థానికం) అక్కుళ్ళు రు. 43, సన్నకృష్ణకాటుకలు — రు. 46—25, (ఎగుమతి) గరిక సన్నము రు. 45—25, అక్కుళ్ళు రు. 46, సన్నకృష్ణకాటుకలు రు. 48—50, బంగారు తీగలు రు. 48—50, ఉప్పుడుబియ్యం : గరికసన్నము రు. 46—75, అక్కుళ్ళు రు. 47, దాళ్వా రు. 41—37.

అపరాలు : కందులు (200 కుంచములు) రు. 270 నుండి 300, పులవలు రు. 280 నుండి 310, కుంకుళ్లు రు. 320 నుండి 330, ధనియాలు రు. 250, శనగలు రు. 410 నుండి 415, జొన్నలు రు. 288, మినుములు (24 కుంచములు) రు. 52 నుండి 54, పెసలు రు. 39 నుండి 40, శనగపప్పు రు. 45 నుండి 45—50, చింతపండు (మణుగు) రు. 6 నుండి 10, మిర్చి రు. 15 నుండి 20, బెల్లం(3మళ్ళు) రు. 13 నుండి 17, ఉల్లిపాయలు (పెద్దవి) రు. 87—50, చిన్నవి రు. 50.

పునాసపువ్వులు రు. 70 నుండి 78, వేరుశనగనూనె (మణుగు) రు. 24—37, వేరుశనగ పిండి (సంచికాక) రు. 26—75, ఆపిల్సు కేసు రు. 15 నుండి 21, పూర్తికేసు రు. 25 నుండి 35, బత్తాయి (మంచిరకం 1000) రు. 60 నుండి 70, రెండవరకం రు. 30 నుండి 50.

చేతిపరిశ్రమల వస్తువుల ఎగుమతులు

రాజ్యసభలో పరిశ్రమల మంత్రి జవాబు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

ఎగుమతిచేసేముందు కొన్ని చేతి పరిశ్రమల వస్తువులను తప్పనిసరిగా పరిశీలించాలనే విషయం గురించి కమిటీవారు చేసిన సిఫార్సులు పరిశీలనలో నున్నట్లుగా నిన్న రాజ్యసభలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా శ్రీమతి సావిత్రీదేవి నిగమ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ అన్నారు.

శ్రీ సి. వెర్మన్ అధ్యక్షతన ఎగుమతుల విషయాలు పరిశీలించేందుకు నియమించిన సంఘంవారు అన్ని విషయాలు పరిశీలించి ఎగుమతులకు ముందుగా వస్తువుల గుణసంపదను పరిశీలించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ప్రభుత్వం ఆ కమిటీవారి సిఫార్సులపై తీసుకునే నిర్ణయాలు సభవారి ముందు వుంచగలనని మంత్రి అన్నారు.

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 5:—

వేరుశనగ బస్తా (సుపీరియర్ రకం)	83.35
వేవి పీవట్సు	80.00
వేరుశనగనూనె (క్వింటాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడీ	194.90
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వీలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోవ్	41.25
వేరుశనగ కేకు	31.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మునా బంగారం రెడీ 10 గ్రాములు	126.00
పిట్నా బంగారం రెడీ 10 గ్రాములు	124.25
బార్‌సిల్వర్ రెడీ కె. జి.	206.80
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 5:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 150.75
ఇండియన్ ఐరన్	రు. 25.20
వెండి (భాద్ర)	రు. 203.00
బంగారం (భాద్ర)	రు. 123.60
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 593.75
ఆముదాలు (సెప్టెంబరు)	రు 163.75
వేరుశనగ (జనవరి)	రు.210.00

విజయవాడ మార్కెట్‌లో ధాన్యం, బియ్యం ధరలు

విజయవాడ, సెప్టెంబరు 5:—

అక్కుళ్ళు ధాన్యం	రు. 28.75
డి.బి. సన్నాలు బియ్యం	70.00
264 చిన్న బస్తా, అక్కుళ్ళు బియ్యం	65.50
24 నెంబరు బియ్యం	74.00
సన్నాలు ధాన్యం	30.00

అపరాల ధరలు

మాగాణి పెసలు 100 కి. గ్రా. బస్తా	40.00
కందులు	30.00
మినుములు 100 కి. గ్రా.	52.00
మెట్ట పెసలు	37.00
ఎండుమిర్చి ధరలు	
10 కిలోగ్రాములు	17.50
పసుపు దుగ్గిరాల పుట్టి 1 కి	210.00

విజయవాడ బులియన్ మార్కెట్

బంగారం మూసా 10 గ్రాములు	122.00
,, సావరిన్ 8 ,,	97.75
వెండి 1 కి గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

18 మూలికలతో తయారుచేయబడిన ప్రప్రథమ



ఆయుర్వేదిక పేస్టు మరియు పౌడరు

మామూలుగా శుభ్రపరచబడిన ఏ పేస్టైనా పౌడరైనా చేయగలదు కాని, చిగుళ్ల వృద్ధి పరచే వస్తువులు వాటిలో ఉన్నవా అని ఆలోచించారా ప్రప్రథమ ఆయుర్వేదిక 'విక్కో వజ్రదంతి' (పేస్టు మరియు పౌడరు) లోగల 18 మూలికలు మీ చిగుళ్లను గుణపరచి, పళ్లను గట్టిగాను తొలిసారి ఉపయోగములోనే సంతృప్తినిచ్చును.

విక్కో వజ్రదంతి పేస్టు మరియు పౌడరు



VICCO LABORATORIES DADAR T.T., BOMBAY 14.



అదుపులోనున్న బ్రహ్మాండమైన శక్తియంత్రం

ఏ 2 డీసెల్ ఇంజన్
20 హార్స్ పవర్ 1500 ఆర్.పి.ఎమ్.
24 హార్స్ పవర్ 1800 ఆర్.పి.ఎమ్.

కిర్లోస్కర్

కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్ లిమిటెడ్
కిర్కీ, పూనా-3 (భారతదేశం)

ప్రమాదం సంభవించినవేళ...

ఎం.ఎం.జి.ఐ ప్రతినిధి వెంటనేవచ్చి మిమ్మల్ని ఆదుకుంటాడు

ప్రమాదం అనేది సంభవించాక, ఆలస్యంవల్ల మరింత కాకుండా ఉండడం అనేది ఆ వేళకు అక్కడకు వచ్చే భీమా ప్రతినిధిమీద ఆధారపడి ఉంటుంది. యజమాని, బండిని చప్పున మరమ్మతు చేయించి తిరిగి రవాణా కొనసాగించాలని ఆరాటపడుతూ ఉంటాడని యుక్తమైన భీమా ప్రతినిధి ఇట్టే గ్రహిస్తాడు. అతనికి శాయశక్తులా తోడ్పడి సహిచేస్తాడు.

మీ కష్టసుఖాలూ, మీ సమస్యలూ అర్థంచేసుకు వ్యవహరించగల విధంగా ఎం ఎం జి ఐ ప్రతినిధులు తరిఫీదుఅయి వస్తారు. వాటిల్లిన నష్టం ఏపాటిదో చూచి అంచనాకట్టి త్వరగా పరిహారం గురించి ఒక నిర్ణయం చేస్తారు. ఈ సదుపాయంవల్ల, దరిమిలాను వివాదాలూ లేనిపోని జాప్యాలూ జరగకుండా క్లెయిము సొమ్ము వెంటనే చెల్లించబడుతుంది. దక్షిణ భారతంలోని భీమా కంపెనీ లన్నిటికన్నా ఎం ఎం జి ఐ తోనే ఎక్కువ మోటారుబళ్ల భీమా కావడానికి ఇదే కారణం.

అగ్నిప్రమాదాలూ, మెరీన్ వగైరా రంగాలలోకూడా ఎం.ఎం.జి.ఐ భీమా వ్యాపారం చేస్తుంది. దక్షిణ భారతంలోను మోటారు భీమా బహుళ జనాదరణ పొందడానికి దోహదంచేసిన మా సత్వర పరిష్కార దక్షత ఈ రంగాలలో కూడా తప్పక కనిపిస్తుంది.

TVS

మెడ్రాస్ మోటార్ జనరల్ ఇన్‌ష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(టి వి ఎస్ విభాగం) మద్రాసు

IWT/MMGI-149

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒకకొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరనిదిది.

మన ఈ అనుంగు తెలుగుతల్లిని గురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరుపెట్టాము

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగుతల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

కె. వోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
వెంట్రుకలను రాలనీయదు

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 246
6 పేజీలు వెల: 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
7-9-1961

అమెరికా కూడా అణ్వస్త్ర పరీక్షలు చేస్తుందని శ్రీ కెన్నెడీ ప్రకటన

ప్రజలకు బెడద లేకుండా భూగర్భంలో సాగిస్తారట

రష్యా జరుపుతున్న తీరు ప్రమాదకరమని భావన

వాషింగ్టన్, సెప్టెంబరు 5 —

సోవియట్ యూనియన్ మూడవసారి కూడా అణ్వస్త్ర పరీక్ష జరిపిందనే వార్త విన్నమీదట అమెరికా కూడా త్వరలో అణ్వస్త్ర పరీక్షకు పూనుకుంటుందని శ్రీ కెన్నెడీ నేడు ప్రకటించాడు.

మూడు సంవత్సరాల తర్వాత తొలిసారిగా ప్రారంభించదలచిన ఈ పరీక్ష ప్రయోగశాలలలోను, భూగర్భంలోను జరగాలని తాను ఉత్తరువు చేసినట్లుగా శ్రీ కెన్నెడీ అన్నాడు. దీనివల్ల మృత్యు ధూళి ప్రమాదం తగ్గుతుంది.

అమెరికా అధ్యక్ష భవన ప్రతినిధి శ్రీ పీర్ సాలింగర్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, రష్యా అయిదు రోజులలో మూడవసారి అణ్వస్త్ర పరీక్ష జరిపిందని అణుశక్తి పరిశోధక సంఘం నేడు ప్రకటించిన వార్తలను విన్నమీదట ఈ ఉత్తరువు చేశారని అన్నాడు. ఈ పరీక్ష ఈ నెలలోనే జరుగుతుందని ఆయన అన్నాడు. ఎక్కడ ఎప్పుడు అనే విషయం చెప్పడానికి నిరాకరించాడు.

సోవియట్ యూనియన్ మృత్యుధూళి బారినుండి రక్షించే ఉద్దేశంతో లేదని దీని అణ్వస్త్ర పరీక్షవల్ల స్పష్టమవుతున్నదని సాలింగర్ ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నాడు. సోవియట్ యూనియన్ వరుసగా పరీక్షలు సాగించడంవల్ల అమెరికాకు ఇక మార్గాంతరంలేదని అధ్యక్షుని ప్రకటన తెలుపుతున్నదని, సోవియట్ అణ్వస్త్ర పరీక్షలు హెచ్చుకావడంవల్లనే శ్రీ కెన్నెడీ ఇలాంటి నిర్ణయం చేయవలసి వచ్చిందని అన్నాడు.

సోవియట్ యూనియన్ మరల అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించడంవల్ల సైతేనేమి, అమెరికా ప్రజలపట్ల అమెరికన్ ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వర్తించడం కోసమైతేనేమి, స్వేచ్ఛా ప్రపంచం భద్రతా విషయమై అమెరికాకు గల బాధ్యతవల్ల సైతేనేమి అమెరికా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని ఈ ప్రకటన స్పష్టపరిచింది.

ప్రయోగశాలలోను, భూగర్భంలోను అణ్వస్త్ర పరీక్షలు సాగించాలనే కెన్నెడీ నిర్ణయాన్ని అమెరికా కాంగ్రెస్‌లోని ఉభయ పక్షాలవారూ సమర్థించారు.

సోవియట్ యూనియన్ భూమి వాతావరణంలో ఈ పరీక్షలకు ముందు మరల పూనుకోవడంవల్లనే కెన్నెడీ ఈ నిర్ణయం చేయవలసి వచ్చిందని డెమోక్రాట్, రిపబ్లికన్‌లు కూడా భావించారు.

రష్యాచే తృతీయ అణ్వస్త్ర పరీక్ష

మొదటి రెండుపరీక్షలు జరిగినచోటనే

వాషింగ్టన్, సెప్టెంబరు 6—సోవియట్ యూనియన్ మూడవ సారి అణ్వస్త్ర పరీక్ష జరిపినట్లు అణుశక్తి పరిశోధక సంఘం నేడు ప్రకటించింది. ఈ పరీక్ష మునుపు రెండు పరీక్షలు జరిగిన ప్రాంతంలో అదే వాతావరణంలో జరిగిందని అణుశక్తి పరిశోధక సంఘం ప్రతినిధి తెలిపాడు. దీని ప్రేలుడు శక్తి కొద్దిపాటి వేల టన్నుల శక్తి మొదలు మధ్యతరగతి వేలటన్నుల శక్తివరకు ఉండిందని అన్నారు.

రష్యా మొదటి పరీక్షను గత శుక్రవారం నాడు, రెండవది నిన్న చేసినట్లు అమెరికా అణు శక్తి పరిశోధన కేంద్ర సంఘం కనుగొన్నది.

మాస్కోలో శ్రీ నెహ్రూ

మాస్కో, సెప్టెంబరు 6—

శ్రీ నెహ్రూ ఈ మధ్యాహ్నం బెల్‌గ్రేడ్‌నుంచి మాస్కో కు చేరుకున్నారు. విమానాశ్రయంలో వారికి శ్రీ కృశ్చేవ్ స్వాగత మిచ్చారు.

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 6—తటస్థ రాజ్యాల మహాసభలో పాల్గొని శ్రీ నెహ్రూ నేడు మాస్కోకు బయలుదేరి వెళ్లారు. యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో, ఇతర యుగోస్లావ్ నాయకులు, భారత రాయబారి శ్రీ జె. ఎన్. ఖోస్లా ప్రభృతులు విమానాశ్రయంలో వీడ్కోలు యిచ్చారు. భారత యుగోస్లావ్ జాతీయ గీతాలాపన జరిగింది. శ్రీ నెహ్రూ సైనికాభివందనం స్వీకరించారు.

ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామె ఎన్‌క్రుమా ఇంతకుముందే బయలుదేరి మాస్కోకు వెళ్లారు.

పోలీసు ఉద్యోగి తాఖీదు

మాస్టర్ తారాసింగ్ సంత్ ఫతేసింగ్ మరో 12 మందిపై నేర విచారణ జరుగవలసి ఉన్నందున వారిని అరెస్టు చేయడంలో తోడ్పడ వలసిందిగా శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘ నిర్వాహకులకు అమృతసర్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు నేడు తాకీదులు పంపారు.

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న పశ్చిమ జర్మనీ యువజన ప్రతినిధివర్గం సెప్టెంబరు 1 వ నాడు ఉప రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

మాస్టర్ తారాసింగ్ కు ఉప రాష్ట్రపతి సందేశం

విచారణసంఘ సభ్యులను గూర్చి హామీ యిచ్చినట్లు చమన్‌లాల్ వెల్లడి

అమృతసర్, సెప్టెంబరు 6—

సిక్కులపట్ల విచక్షణకు సంబంధించిన ఆరోపణలనుగూర్చి విచారణ చేసేందుకు ప్రధాని నెహ్రూ సూచించిన ఉన్నతాధికార సంఘంలో వాస్తవంగా తటస్థులైన స్వతంత్ర వ్యక్తులే సభ్యులుగా ఉంటారని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మాస్టర్ తారాసింగ్‌కు సందేశం పంపినట్లు తెలుస్తున్నది.

గత మూడు రోజుల్లో మూడు దఫాలు ఉపరాష్ట్రపతిని కలుసుకున్న బౌద్ధ భిక్షు శ్రీ చమన్‌లాల్ ద్వారా యీ సందేశం పంపారు. శ్రీ చమన్‌లాల్ మంగళవారం రాత్రి అమృతసర్‌కు వచ్చిన మీదట పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఉన్నతాధికార సంఘ సభ్యులు అత్యున్నత నిజాయితీ గలవారుగా వుండగలరని సిక్కులతో బాటు యావద్భారత జాతికి వారిలో విశ్వాసం ఉంటుందని మాస్టర్ తారాసింగ్‌కు హామీ యివ్వవలసిందిగా ఉపరాష్ట్రపతి తన్ను కోరినట్లు పేర్కొన్నారు. ఆ సభ్యులు ఏ రాజకీయ పార్టీ ప్రతినిధులుగా లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా వుండరని కూడా చెప్పారు.

నిరాహార దీక్ష విరమించవలసి మాస్టర్ తారాసింగ్‌కు ఉప రాష్ట్రపతి విజ్ఞప్తిచేస్తూ, పై విచారణ సంఘం తీర్పు సంతృప్తికలిగించని పక్షంలో ఎప్పుడైనా స్వేచ్ఛగా నిరాహార దీక్ష సాగించవచ్చునని కూడా తెలియజేసినట్లు శ్రీ చమన్‌లాల్ చెప్పారు.

మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష విరమించిన మీదట సుహృద్భావ వాతావరణం తిరిగి ఏర్పడేందుకు అకాలీలు కోరుతున్న ఇతర కోర్కెలను (ప్రభుత్వం) ఆమోదించగలరని శ్రీ చమన్‌లాల్ ద్వారా తెలుస్తున్నది.

తారాసింగ్ నిరాహార దీక్ష విరమణకు అంగీకరించే పక్షంలో ఉపరాష్ట్రపతి హామీలను వ్రాతమూలకంగా తీసుకొని రాగలమని శ్రీ చమన్‌లాల్ చెప్పారు.

ఢిల్లీలో తను రాష్ట్రపతిని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని, దేశీయాంగ శాఖమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకున్నట్లు తెలియజేశారు.

అకాలీదళ్ సందేశం

ఉన్నతాధికార విచారణ సంఘానికి పంజాబీ సుబా కోర్కెను పరిశీలించే అధికారం ఉంటుందా లేదా అనే ప్రశ్నను గూర్చి కొన్ని రోజులుగా

(మిగతా 2 వ పేజీలో)

అనంతపురంజిల్లా గ్రామీణ విద్యుత్పథకాలు

అదనంగా రూ. 5 లక్షలు మంజూరు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 6 —

అనంతపురం జిల్లాలోని 20 గ్రామాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించేందుకై రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 5 లక్షలు మంజూరు చేసిందని విద్యుచ్ఛక్తిశాఖ ప్రధాన ఇంజనీరు తెలియజేశారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాల క్రింద ద్వితీయ ప్రణాళికాకాలంలో పూర్తికాకుండా నిలిచిపోయిన 22 గ్రామాలకు సంబంధించిన కార్యక్రమం క్రింద ఇదివరలో రూ 18 లక్షలు మంజూరు చేయటం జరిగింది.

అనంతపురం జిల్లాలో తరచుగా క్షామం సంభవిస్తూ రైతులు బాధపడుతున్నందున విద్యుచ్ఛక్తి కార్యక్రమాలు అమలుజరుపటంలో కొంత జాప్యం జరిగినా, ఇతర జిల్లాలతో పోల్చి చూచుకొన్నప్పుడు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా హెచ్చు ప్రాధాన్యం వహిస్తున్నట్లు విద్యుచ్ఛక్తి శాఖ ఉన్నతోద్యోగులు అభిప్రాయపడుతున్నారు. ఈ జిల్లాలో 10 శాతం గ్రామాలకు పైగా, విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పాటు చేయటం జరిగింది. రాయలసీమలో ఇతర జిల్లాలకన్నా అనంతపురం జిల్లాలో హెచ్చుగా విద్యుచ్ఛక్తి కార్యక్రమాలు అమలు జరుపటం జరుగుతూ వుంది. విద్యుచ్ఛక్తి పథకాలకు అవసరమైన సామగ్రి సకాలంలో అందనందున కొంత జాప్యం జరుగుతున్నదనీ, సిబ్బంది లోపం ఎంతమాత్రం లేదని అంటున్నారు.

తగ్గుముఖం పట్టిన వెయిన్ గంగా పరదలు

నాగపూర్, సెప్టెంబరు 6—భాండారా గోండియా ప్రాంతాలలో మళ్లీ వానలు కురవనందువల్ల వెయిన్‌గంగా కన్హాన్ నదుల్లో నీటి మట్టం తగ్గిపోతున్నది.

గత శనివారం రాత్రి గంగ జారిపడ్డ కొట్టుకొనిపోయిన 200 అడుగుల రైలు మార్గం మరమ్మతులు పూర్తి కావస్తున్నవి.

ప్రస్తుతానికి బొంబాయి—కలకత్తా మెయిలు బండ్లు మాత్రం నాగపూర్ మీదుగా మామూలు మార్గంలో నడుపుతున్నారు. మిగత రైళ్లను ఇతర మార్గాలపై మళ్లించారు.

రాధాకృష్ణన్ విజ్ఞప్తికి తారాసింగ్ తిరస్కృతి

అమృతసర్, సెప్టెంబర్ 6—ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సందేశంలోని విజ్ఞప్తిని, హామీని మాస్టర్ తారాసింగ్ నేడు తిరస్కరించారు.

ఉపరాష్ట్రపతి సందేశం తీసుకొని వచ్చిన బౌద్ధ భిక్షువు శ్రీ చమన్‌లాల్ నేడు తారాసింగ్‌ను కలుసుకున్న తర్వాత తన ప్రయత్నం విఫలమైనట్లు డాక్టర్ రాధాకృష్ణన్‌కు తంతి వార్త పంపారు.

తటస్థరాజ్యాల తరఫున నెహ్రూ దౌత్యం నెరపరు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 6—తటస్థ రాజ్యాల మహాసభ తరఫున తాను మాస్కోకు రాయబారం నెరపనున్నట్లు వెలువడిన సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు.

తనతో ఈ రాయబారంలో ఘనా ప్రధాని శ్రీ ఎన్‌క్రుమా రానున్నారనే వార్త కూడా సరికాదని శ్రీ నెహ్రూ అన్నారు.

తన మాస్కో ప్రయాణం మూడు నెలల క్రిందటనే ఏర్పాటయినదనీ, శ్రీ ఎన్‌క్రుమా కూడా మాస్కోకు వెళ్తుంటే, అది కేవలం శ్రీ ఎన్‌క్రుమాకు సంబంధించిన విషయమనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూను తీసుకొని వెళ్లే సోవియట్ విమానంలో శ్రీ ఎన్‌క్రుమా వెళ్లడం లేదని తెలుస్తున్నది.

అయితే శ్రీ నెహ్రూ, శ్రీ ఎన్‌క్రుమా కలసి తటస్థ రాజ్య మహాసభ విజ్ఞాపనను శ్రీ కృశ్చేవ్‌కు అందజేయనున్నారని తటస్థ రాజ్యమహాసభ ఏర్పాట్ల ద్వారా విన్న వెల్లడి అయినది.

అక్టోబరు 2 న భారత నౌకాసంస్థ ఏర్పాటు

ఢిల్లీ, సెప్టెంబరు 6—తూర్పు, పశ్చిమ నౌకా సంస్థలను రెండింటినీ విలీనం చేస్తూ అక్టోబరు 2న భారత నావికా సంస్థ నొకదానిని కొత్తగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తూ వుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో 18 నావలు, 2 టాంకులు వుంటవి. ఈ సంస్థ పెట్టుబడుల వాటాలు రు. 27 కోట్లు అనుమతి పొందిన మూలధనం రు. 35 కోట్లు, ఈ సంస్థ తమ నావల సహాయంతో దూరప్రాచ్య దేశాలు, రష్యా, తూర్పు ఆఫ్రికా దేశాలకు సరుకులు రవాణా చేస్తుంది.

రాష్ట్రాల చెరకు సుంకం శాసనాలు

లోకసభలో బిల్లు ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబర్ 6—

ఆంధ్రప్రదేశ్, బీహారు, గుజరాత్, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో చెరకుపై వసూలు చేస్తున్న సుంకాల విధింపు చట్టాలు శాసన సమ్మతమేనన్న ఒక్క బిల్లును లోకసభ ఆమోదించింది.

ఈ చెరకు సుంకం విధింపు శాసనాలను చట్టబద్ధం చేయనిదే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చక్కెర కర్మాగారాలనుండి వసూలు చేసిన పన్నును పూర్తిగా తిరిగి చెల్లించవలసి వస్తున్నదని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ అన్నారు. ఈవిధంగా ఒక ఉత్తరప్రదేశ్‌లోనే రు. 45 కోట్లు వసూలు చేయటం జరిగింది. మిగతా 7 రాష్ట్రాలలో రు. 49 కోట్లవరకూ వసూలు చేశారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర చెరకు సుంకం చట్టం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన ఫలితంగా, లోకసభలో పై బిల్లు ప్రతిపాదించవలసిన అవసరం ఏర్పడినది. ఈ సుంకాన్ని గురించి ఇతర రాష్ట్రాలు చేసిన చట్టాలు కూడా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శాసనంతో పోలిక వున్నందున పై శాసనాలన్నింటినీ లోకసభలో ఆమోదించవలసి వచ్చింది. ఈ బిల్లు ఫలితంగా 1950 జనవరి 26 న ఉత్తరప్రదేశ్‌లో అమలులోనికి వచ్చిన చట్టం కూడా చట్ట రీత్యా అమలులోనికి వచ్చింది.

ఆంధ్రలో డీసెల్ ఇంజన్ కర్మాగారం తగదు

ఆర్థిక పరిశీలకమండలి సలహా

హైదరాబాదు, సెప్టెంబరు 6—

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్యంక్రింద డీసెల్ ఇంజన్ల ఉత్పత్తి కర్మాగారాన్ని స్థాపించటం లాభదాయకం కాదని జాతీయ ఆర్థిక పరిశీలన మండలి రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

రు. 47 లక్షల ఖర్చుతో వెయ్యి ఇంజన్ల ఉత్పత్తి శక్తిగల ఒక డీసెల్ ఇంజన్ కర్మాగారాన్ని స్థాపించాలని ఇదివరలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించుకొన్నది. ఇందుపై సాంకేతిక అంశాలను పరిశీలించేందుకై రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఆర్థిక సంఘ సభ్యులను ఆహ్వానించింది. మన రాష్ట్రంలో ఇప్పుడున్న సంస్థలు నాల్గవ ప్రణాళిక వరకూ సరిపోతవి, అటువంటప్పుడు కొత్త కర్మాగారాలు స్థాపించవలసిన అవసరం లేదనీ నిపుణులు తెలియజేశారు.

మన రాష్ట్రానికి తృతీయ ప్రణాళికా కాలంలో సాలీనా 21 వేల డీసెల్ ఇంజన్లు, నాల్గవ ప్రణాళికా కాలంలో 35 వేల ఇంజన్లు అవసరం ఏర్పడుతుందనీ, హెచ్చు హార్సుపవర్ గల ఇంజన్ల అవసరం తప్ప వేరే గొప్పగా అవసరాలు పెరిగే ప్రమాదం లేదని ఆర్థిక పరిశీలన సంఘంవారు అభిప్రాయపడ్డారు.

బావులనుండి నీరు తోడే యంత్రాలకైనా కూడా డీసెల్ ఇంజన్లు అవసరమవునీ, భవిష్యత్తులో గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలు హెచ్చుగా అమలుజరుగుతున్నందున డీసెల్ ఇంజన్ల అవసరం హెచ్చుగా పెరిగే సూచనలు కన్పించుటం లేదనీ ఆర్థిక పరిశీలన సంఘంవారు అభిప్రాయపడ్డారు.

విశాఖపట్నంలోని నౌకా నిర్మాణ కేంద్రంలో నౌకలకు అవసరమయ్యే డీసెల్ యంత్రాలను తయారుచేసే ఒక కర్మాగారాన్ని కేంద్రం నిర్మించాలని తీర్మానించినందున, ఇతరత్రా కొత్తగా కర్మాగారాలు అనవసరమని అభిప్రాయపడ్డారు.

యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

ఢిల్లీ, సెప్టెంబరు 5—రాంచీలో భారీ యంత్ర పరికరాల కర్మాగారం చిన్న చిన్న అంతర్భాగాల ఉత్పత్తిని 1963 లో ప్రారంభిస్తుందని పారిశ్రామిక మంత్రి శ్రీ మనూభాయ్ షా లోక్ సభలో తెలిపారు.

'పశ్చిమ బెర్లిన్ తూర్పు జర్మనీ భాగం కాదు'

సోవియట్ వాదానికి అమెరికా సైన్యాధిపతి జవాబు

బెర్లిన్, సెప్టెంబర్ 5—

పశ్చిమ బెర్లిన్ తూర్పు జర్మనీ ప్రాంతంలోని భాగమన్న సోవియట్ వాదాన్ని బెర్లిన్‌లోని అమెరికా సైన్యాధిపతి జనరల్ ఆల్బర్ట్ వాట్సన్ నేడు నిరాకరించాడు.

జనరల్ వాట్సన్ సోవియట్ సైన్యాధిపతి మార్షల్ సోలోవ్‌యేవ్‌ను కలుసుకుని మాట్లాడినప్పుడు అమెరికా వాదాన్ని వివరిస్తూ, పైన పేర్కొన్నవిధంగా అన్నాడని అమెరికా ప్రకటన తెలిపింది.

సోవియట్ ఆధీనంలో వున్న బెర్లిన్‌లో జరుగుతున్న దానికంతా సోవియట్ యూనియనే పూర్తిగా బాధ్యత వహిస్తున్నదని అమెరికా అభిప్రాయమని జనరల్ వాట్సన్ తెలుపుతూ, తూర్పు జర్మనీ పోలీసులు తమ ప్రాంతంలోను, సరిహద్దులోను జరుపుతున్న అనుచిత, బాధ్యతారహిత ప్రవర్తనవల్ల ఘోర ప్రమాదం ఏర్పడుతున్నదని కూడా అమెరికా ప్రకటన తెలిపింది.

బెల్‌గ్రేడ్ సూచన: కెన్నెడీ హర్షం

12 న చర్చలు జరగాలని ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 6—అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నిన్న రాత్రి అధ్యక్ష భవనం నుంచి చేసిన ప్రకటనలో ప్రాచ్య పాశ్చాత్య దేశాల మధ్య గల ఉద్రిక్త పరిస్థితిని తగ్గించి ప్రపంచ శాంతి సాధనకు తగు మార్గాలు సూచించడం కోసం ఇండొనేసియా అధ్యక్షుడు సోకర్నో మాలీ అధ్యక్షుడు శ్రీ కీతా తనతో వాషింగ్టన్‌లో ఈ నెల 12 వ తేదీన సంప్రతించాలని కోరారు.

తర్వలో సోవియట్, అమెరికా అధినేతల చర్చలు ఏర్పాటుచేయడానికి వాషింగ్టన్, మాస్కోలకు ఇద్దరు జాతీయ నాయకులను పంపాలని నిన్న బెల్‌గ్రేడ్‌లో తటస్థ రాజ్యాధినాయకుల మహాసభ చేసిన నిర్ణయానికి సమాధానంగా ఈ ప్రకటనను శ్రీ కెన్నెడీ చేశారు.

ఇండొనేసియా, మాలీ అధ్యక్షులను వాషింగ్టన్‌కు, భారత ప్రధాని జవాహర్‌లాల్‌నెహ్రూను, ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమాను మాస్కోకు శ్రీ కృశ్చేవ్ వద్దకు పంపాలని బెల్‌గ్రేడ్ సభ నిర్ణయించింది.

వీరిద్దరి రాకకు కెన్నెడీ హర్షం ప్రకటించి, బెర్లిన్ సమస్య విషయమై ఈ నెల 14 వ తేదీన వాషింగ్టన్‌లో జరుగనున్న నాలుగు అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశానికి రెండు రోజులు ముందు ఈ చర్చలు జరగాలని ఆయన సూచించాడు.

బెల్‌గ్రేడ్‌లోని అమెరికా రాయబారి శ్రీ జార్జ్ కెన్నాన్ అన్ని ఏర్పాట్లు చేస్తాడని అధ్యక్ష భవన ప్రతినిధి అన్నాడు.

బెర్లిన్‌ల తిష్ఠ తప్పదు

జనరల్ డిగాల్ స్పష్టీకరణ

పారిస్, సెప్టెంబరు 5—ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, మిత్రరాజ్యాలు బెర్లిన్‌లో, అవసరమైతే బలప్రయోగంతో సన్నా తిష్ఠ వేయక తప్పదని, నూతన ప్రపంచ సంగ్రామం ఏర్పడితే, రష్యాలోను, కమ్యూనిస్టుల ప్రాబల్యంగల ఇతర దేశాలలోను విప్లవం తప్పదని అన్నాడు.

(మిగతా 2 వ పుటలో)

భారతీయ వస్త్రాలు... ఖాతా పుస్తకం, కత్తీ, తెర ఓడల ద్వారా...

పద్దెనిమిదో శతాబ్దపు తొలి సంవత్సరాలు... కలకల లాడే కలకత్తా రేవు... పోటు తగలగానే ఒక "తూర్పు ఇండియా మనిషి" లంగరెత్తాడు, తనతోకూడా ఎన్నో అమూల్యమయిన సరకులు తీసుకెడుతున్నాడు—జరీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, అపురూపమయిన చేనేత వస్త్రాలు...

భారతీయ వాణిజ్య చరిత్రలో అదొక మహత్తర ఘట్టం. ఖాతా పుస్తకం, కత్తులతో పాలించ అన్నది ఆనాటి రీతి. "తూర్పు ఇండియా మనిషి" వెళ్లని చోటంటూలేదు, అతని సాహసానికి అంతు లేదు—తుపానులు, దారీతెన్నూ లేని సముద్రం, సముద్రపుదొంగలు, పోటీవర్తకులతో పోరాటం వేటికీ ఖాతరు చేసేవాడుకాదు. నిర్భయంగా భారతీయ వస్తువుల్ని పాశ్చాత్య దేశాలకు చేర్చేవాడు.

భారతీయ వస్త్రాలకు ఈ నాటికికూడా ప్రపంచమంతా గిరాకీవుంది. "తూర్పు ఇండియా మనిషి" మరిలేక పోయినా, పాత నేత విధానాలలో అధునాతన యంత్రాలువచ్చినా, మునుపటి సాంప్రదాయం, మునుపటి అనన్య సామాన్య మయిన వనితనం, అవి ఈ నాటికీవున్నాయి. క్రింద ఉదహరించిన మిల్లులో నిత్యం తయారయ్యే 80,000 గజాల బట్టలో ఇది ప్రతిఫలిస్తుంది.

సాయాజీ మిల్సు నెం 2
ఫర్గుసన్ రోడ్డు, బొంబాయి—13

రోహిత్ గ్రూపు ఎంటర్‌ప్రైజ్

కావలెను

ఒక వార్తాపత్రిక సంస్థలో ఫోటోగ్రాఫరుగా, డార్కురూం అసిస్టెంటుగా పనిచేయుడానికి, డెవలప్పింగ్‌లో, బొమ్మల ప్రింటింగులో నిపుణుడైన వ్యక్తి కావలెను. యోగ్యతలు, గత అనుభవం తెలుపుతూ, 1961 సెప్టెంబరు 15 లోగా దరఖాస్తు పంపండి. బాక్సు నెం: 14 కేరాఫ్ ఆంధ్రప్రభ, చిత్తూరు.

సంగ్రహ ప్రకటనలు

LEGAL NOTICE

IN THE COURT OF THE DISTRICT JUDGE, BANGALORE.
O S. No. 13 of 61.

PLAINTIFFS:—
Shantha Pictures, Bangalore.
Vs.

DEFENDANTS:—
1. The firm of Ananda Productions.
3. C. Venkata Reddy, Son of Venkatasubba Reddy, Film Producer, Gadikota, Rayachooti Post, Cuddapah Dist.
4 J. V Subba Rao, Film Producer, C/o. S. Krishnaswamy, Bar-at-Law, No. 90, Thambu Chetty Street, Madras.

The above suit is posted for hearing to 16-9-1961. Defendants 3 and 4 should appear in Court on that day, failing which the suit will be heard exparte against them.
(Sd.) K. VENKATASUBBA SETTY, Adv. for Plaintiffs.

టెండరు నోటీసు

ఈ దిగువ కనబరచిన పనుల కొరకు సీలు వేసిన టెండర్లు 25—9—61 తేదీ సాయంత్రము 4 గంటల వరకు యీ దిగువ సంతకము చేసిన వారిచే గానీ, లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ తీసుకొనబడును. అదే రోజు 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమందు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. గుత్తి ఆర్. ఎస్. నందు 10 స్టాల్సు కట్టుట
   ఎస్టిమేటు విలువ రు. 19,000/—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 950/—
2. గుత్తి సినిమా ఎదుట రోడ్డు మార్జిననందు 10 స్టాల్సు కట్టుట.
   ఎస్టిమేటు విలువ రు. 19,000/—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 950/—

(సం) యం. డి. జఫర్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గుత్తి పంచాయితీ, గుత్తి.

EDUCATIONAL

హెచ్.యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగాను, సిగ్నలర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలో శిక్షణ యివ్వబడును. పోస్టలు వసతులు కలవు. పూర్తి [illegible] 50 న. పై. పంపవలెను.

A. T. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

నోటీసు

రాయచూరు మునసబు కోర్టు
కేసు నెం. 4/2 ఆఫ్ 59—60

ఘంటవేంకటేశ్వరరావు — ఎదిరి — బొల్లగుంట లక్ష్మీనరసయ్య.

బొల్లగుంట లక్ష్మీనరసయ్యకు సన్ ఆఫ్ పెరుమాళ్లనాయుడు, 42 సం. ల్యాండ్‌హోల్డరు, ఆర్ ఓ. కుంకువారిపాలెం, కావలి తాలూకా.

సూటు నెం. 12/1 ఆఫ్ 58—59 రెస్టిట్యూషను పిటీషనరు అప్పీలేషను ఎందుకు మంజూరు చేయకూడదో కారణం తెలుపుటకు స్వయంగాగానీ, ప్లీడరుద్వారాగానీ, ఈ కోర్టులో 15—9—61 ఉ. 10 గం.కు హాజరు కావలసిందని యిందుమూలముగా మీకు తెలియజేయబడినది. మీరు హాజరు కానిచో అప్లికేషను మీ పరోక్షమున విచారింపబడి తీర్మానించబడును. ఈ 1961 ఆగస్టు 29 వ తేదీ అనుమతిని.
హెడ్ మున్షీ.

రీ-టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్

నెల్లూరు జిల్లా పరిషత్ సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సుకు 1961—62 సంవత్సరమునకు కావలసిన "కంటింజెంటు దినుసులు" వగైరా సప్లయిలు సప్లయి చేయుటకు సీల్డు టెండరులు 1961 సం. సెప్టెంబరు నెల 14 తేదీ సాయంత్రము 5 గంటల వరకు నెల్లూరు జిల్లా పరిషత్ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు సీల్డు కవరులపై "కంటింజెంటు దినుసులకు టెండరు" అని వ్రాసి నెల్లూరు జిల్లా పరిషత్ సెక్రటరీగారికి నిర్ణీతమైన తేదీ లోపల చేరునట్లు పంపవలయును. టెండరు షరతులు, ప్రచురించిన నోటీసు, టెండరు ఫారములు ప్రతి యొకటికి రు. 5 — లు (అక్షరముల ఐదు రూపాయలు) చెల్లించి దరఖాస్తు పెట్టి, నెల్లూరు జిల్లాపరిషత్ ఆఫీసు పనిచేయు దినములలో తీసికొనవచ్చును.

దరఖాస్తు ఫారము వెల వాపసు చేయబడదు.

నెల్లూరు, 31—8—61. (సం) పి. మల్లిఖార్జునం, సెక్రటరీ.

ఏజెంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన 1962 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు:

NATIONAL CALENDER COMPANY, S M Girl's School Street, VIRUDHUNAGAR.

కావలెను

సుపీరియర్ "గజరాజ్" బనియనులకు సెల్లింగు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి. GANESH AGENCIES, 5/193, Marudur Trichy Road, Coimbatore-1. (S I.)

ప్లవనామ సంవత్సరం
శ్రావణ బహుళ త్రయోదశి
1961 సెప్టెంబర్ 7, గురువారం
బహుళ త్రయోదశి: ప. 4—11 గం. వరకు
పుష్యమి: రా. 6—35 గం. వరకు
వర్జ్యం: 33—26 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 7, గురువారం

బెల్‌గ్రేడ్ అభ్యర్థన

కెన్నెడీ కృశ్చేవులు కలిసికొని, వివాదాస్పదమైన వివిధ సమస్యలపై యేవిధంగానైనా సమాధానం సాధించి, సర్వవినాశకమైన మహా విపత్తునుంచి ప్రపంచాన్ని రక్షించాలన్న ప్రత్యేక విజ్ఞప్తితో బెల్‌గ్రేడ్ మహాసభ సమాప్తమయింది.

సభలో పాల్గొన్న 24 తటస్థ రాజ్యాలవారూ అంతకన్న చేయగలిగిన దేమున్నది? ప్రపంచోపద్రవ నివారణంద్వారా ప్రపంచ శాంతి సంస్థాపనం వీరి చేతుల్లో ఉన్న పనికాదు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండే రాజ్యాలు యిందుకు సమర్థములై ఉన్నాయి. ఒకటి అమెరికా, రెండవది రష్యా. వీటి ప్రతినిధులే కెన్నెడీ కృశ్చేవులు.

ప్రపంచ వినాశ హేతువులు కాగల మహా భయంకరమైన అణ్వస్త్రాలను ముఖ్యంగా యీ రెండు రాజ్యాలూ తయారుచేసుకొని, అవసరమైతే ఒకదానిపై ఒకటి ప్రయోగించుకోడానికి సిద్ధంగా ఉన్నాయి. ఖర్మం చాలక అవి అలా ప్రయోగించుకోడమే సంభవిస్తే ఫలితం సర్వవినాశమని యిరువురికీ తెలిసే ఉన్నా, అంతకంటే మార్గాంతరం లేనట్టు వారావినాశ పద్ధతినే అవలంబిస్తున్నారు.

ఆయుధ విసర్జనకు సంప్రతింపులు ఒకప్రక్క సాగుతూ ఉండగా, అణ్వస్త్ర పాటవ పరీక్షల విరిపివేత యీమధ్య శాంతి సాధనకు కొంత అనుకూల వాతావరణాన్ని కల్పించింది. కాని, బెర్లిన్ సమస్య మొదలైనవి మరింత విషమరూపం దాల్చడంతో అదంతా మూడునాళ్ళ ముచ్చటై అణ్వస్త్ర పాటవ పరీక్షల పునఃప్రారంభం ప్రళయ ఘంటారావాలను మరల మ్రోగించి సకల జగత్తునూ కల్లోలితం చేసివేసింది.

'న ఖలు సాహసం; న ఖలు సాహసం' అని తటస్థ రాజ్యాలు హెచ్చరిక చెయ్యడంతప్ప యింకేమి చెయ్యగలవు? కాని, యిది ఆ యిరువదినాలుగు రాజ్యాధిపతుల విజ్ఞప్తి మాత్రమే కాదు; అశేష ప్రపంచ ప్రజానీకపు ఆక్రోశం ఎంత ఉద్రిక్తంలో ఉన్నదీ ఆ అగ్రరాజ్యాధినేతల చెవిమూరి తీరవలసినదే. ఉద్రేకం అణచుకొని, లోక కల్యాణం ఆశించి, వివాదాలు సమరసభావంతో పరిష్కరించుకొని, జగద్విలయం నివారించడమే యిప్పట్టున వారి ముఖ్య కర్తవ్యం.

వివాద పరిష్కారానికి మార్గాలు యిన్నేళ్లనుంచీ దొరకకుండా ఉన్నప్పుడు, యికమీద మాత్రం దొరుకుతాయన్న ధైర్యమేమిటని నిరాశ చెందనక్కరలేదు. ఎలాగైనా పరిష్కారం సాధించి తీరాలన్న పట్టుదల ఉంటే, ఎంత అసాధ్యమైనదనుకున్నా యిట్టే సాధ్యమై తీరుతుంది. కెన్నెడీ కృశ్చేవులలో యీ పట్టుదలను ఉద్దీపింపజెయ్యడమే బెల్‌గ్రేడ్ మహాసభ విజ్ఞప్తి పరమాశయం.

కెన్నెడీ కృశ్చేవులపై యీనాడు అపారమైన బాధ్యత ఉన్నది. దీనిని వారు ఒడలు దగ్గరపెట్టుకొని నిర్వర్తించడం మినహాగా, జగద్విలయ నివారణకు వేరొక ఉపాయంలేదు. దీనిని వారు ఆత్మసాక్షికంగా నిర్వర్తించాలన్న ఆశతోనే అఖిల ప్రపంచం ససంభ్రమంగా వారి వెస దృష్టి నిగిడ్చి వీక్షిస్తూ ఉన్నది.

ప్రపంచంలో కొన్నిచోట్ల యింకా చూర్లు పట్టుకొని వ్రేలాడుతున్న వలస రాజ్య విధానం, జాతి విచక్షణ - మున్నగు వాటిని గురించి కూడా బెల్‌గ్రేడ్ మహాసభ తన అభిప్రాయాలు ప్రకటించింది. వలస రాజ్య విధానం, సామ్రాజ్యతత్వం క్రొత్త రూపాలు ధరించి ఊరేగడం కూడా జరుగుతూ ఉన్నది. ఏ రూపంలో ఉన్నదైనప్పటికీ యీ దుష్టతత్వం పూర్తిగా నిర్మూలమైపోయే పర్యంతం ప్రపంచానికి సుస్థిర శాంతి లేదు. కనుకనే మహాసభ అల్జీరియా ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరచింది. అంగోలాలో జరిగే దారుణ హింసాకాండను విరసించింది. ట్యునీసియానుంచి ఫ్రెంచి సేనలు పూర్తిగా వైదొలగిపోవాలని హెచ్చరించింది. క్యూబాలో అమెరికన్ స్థావరం క్యూబా స్వాతంత్ర్య ప్రతిపత్తికి భంగకరమని ప్రకటించింది.

సర్వ సమగ్రమైన ఆయుధ విసర్జనకై అగ్రరాజ్యాలు త్వరితంగా యిక ఒడంబడికకు రావడం అవసరమని ఉద్ఘాటించారు. ఇందు నిమిత్తమై జరిగే సమావేశాల్లో మున్ముందు తటస్థ రాజ్యాలకు కూడా ప్రాతినిధ్యం యివ్వాలని అర్థించారు. మిత్ర రాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా యిందుకొరకు త్వరలో జరగాలని కోరారు.

సమితి భద్రతా సంఘాన్ని, ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘాన్ని విస్తరింపజెయ్యాలన్న ప్రతిపాదన ఒకటి చేయబడింది. వచ్చే సమావేశంలోనైనా సమితి కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వ మీయడం అవసరమని సూచించారు. సమితి కార్యకలాపాలకు సమగ్రత సంపాదించడానికి యీ పను లన్నీ చాల ముఖ్యమైన వనడానికి సందేహం లేదు. కాని, శాంతి సాధనయందు కెన్నెడీ, కృశ్చేవ్‌లు పరమ శ్రద్ధాసక్తులై వివాదాలు పరిష్కరించుకోడానికి కృతనిశ్చయులు కానంతవరకూ యివి కార్యరూపం ధరించడం అసంభవం.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

సప్తమ వార్షికోత్సవం

తిరుపతి, సెప్టెంబర్ 6—శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సప్తమ వార్షికోత్సవం మొన్న జరిగింది. శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాల ఉపాధ్యాయులు వీణ, ఫిడేల్ కచ్చేరీ చేశారు. ఉద్యోగుల సంఘంవారు 'అమర త్యాగి' అనే నాటికను ప్రదర్శించారు. శ్రీ వి. ఎన్. నాగరాజ్, శ్రీ ఎం. సత్యనారాయణ, మంత్రి తిమ్మరసుగాను, శ్రీకృష్ణదేవరాయులుగాను నటించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు, తాత్కాలిక రిజిస్ట్రారు శ్రీ బి. సుబ్బారావు హాజరైనారు.

శ్రీ నరసింహారావు స్వాగతం చెప్పారు. సేలవులో వున్న రిజిస్ట్రారు శ్రీ ఎం. రామానుజ రావు నాయుడు వందనలు సమర్పించారు. (మ. వి.)

గూడూరు వద్ద అజ్ఞాత హత్య

గూడూరు, సెప్టెంబర్ 6— ఆగస్టు 31 వ రాత్రి గూడూరుకు 9 మైళ్ల దూరంలో ఉన్న పెద్దపెరియ గ్రామంవద్ద వున్న రైలు మార్గానికి అంచుగా శ్రీ చింతలబోయిన కృష్ణయ్య భార్య కృష్ణమ్మ (20) శవం కన్పించింది. శవం తలపైన పెద్ద గాయం కన్పించింది. ఈమెను ఎవరో హత్య చేసినట్లు అనుమానింపటం జరుగుతూ వుంది. స్థానిక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె. రంగారావు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

మాస్టర్ తారాసింగ్

(1 వ పేజీ తరువాయి)

అకాలీదళ్ కార్యవర్గంలో వాదోపవాదాలు జరుగుతున్నవి.

సిక్కుల పట్ల విచక్షణకు సంబంధించిన ఆరోపణలను గూర్చి విచారణ జరుపడం యీ సంఘ నియామకంలోని ఉద్దేశం కాబట్టి, పంజాబ్‌కు ఏక భాషా సూత్రం వర్తింపచేయక పోవడమే విచక్షణ అని అకాలీలు భావించడం వల్ల యీ విషయాన్ని గూర్చి విచారణ చేసేందుకు ఉన్నతాధికార సంఘానికి అధికారం ఉన్నదని కొందరి భావం. కాని మాస్టర్ తారాసింగ్ యీ వైఖరిని తిరస్కరించినట్లు తెలుస్తున్నది.

పంజాబీ సుబా కోర్కెపై మధ్యవర్తిత్వం సూచనకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిరాకరించారనే వార్తపై అకాలీదళ్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ప్రభుత్వ మూర్ఖత్వాన్ని మొండి పట్టుదలను ఈ వార్త వెల్లడిస్తున్నట్లు చెప్పారు. స్వతంత్ర ప్రతిపత్తిగల ఏ విచారణ సంఘం ముందు అయినా అకాలీలు తమ వాదాన్ని నెగ్గించుకోగలరని చెప్పారు.

ఏ రాజకీయ పార్టీతో సంబంధంలేని హరియానా ప్రాంతీయ యువకులు కొందరు నిన్న తారాసింగ్‌ను కలుసుకున్నారు.

రెండే మార్గాలు

మాస్టర్ తారాసింగ్ నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తన ముందు ఉన్నవి రెండే మార్గాలు—పంజాబీ సుబా లేదా మరణం—అని తన కోర్కెను ఆమోదించేవరకు ఉపవాసం కొనసాగించగలమని చెప్పారు.

పాటియాలా మహారాజా దూత కల్నల్ గుర్ దయాళ్ సింగ్ ధిల్లాన్ తనతో 30 నిమిషాల సేపు మాట్లాడిన మీదట తారాసింగ్ పై విధంగా నొక్కి చెప్పారు.

పంజాబీ సుబా సమస్య పరిష్కారంకోసం పాటియాలా మహారాజా విజాయితీతో కృషి చేస్తున్నారు. పరిష్కారానికి అకాలీలు కూడా సిదంగా ఉన్నారు. కాని ప్రాథమిక విషయం (పంజాబీ సుబా కోర్కె)లో మార్పుండబోదని తారాసింగ్ స్పష్టీకరించారు.

సిక్కులు హిందువులకు అతి సన్నిహితులు కాబట్టే సిక్కుల నైతిక శక్తిపై దెబ్బతీసినపుడు వారు సులభంగా హిందూ మతంలో చేరిపోగలరని అందువల్లనే తను ప్రభుత్వ ప్రయత్నాన్నుగట్టిగా ప్రతిఘటిస్తున్నట్లు చెప్పారు.

పరిష్కారం విషయమై అకాలీలకు ప్రభుత్వానికి మధ్య ఎన్నో ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఉండవచ్చును కాని పంజాబీ సుబాకు బదులు అనేది లేదని తారాసింగ్ వివరించారు. పంజాబీ సుబాను తప్పకుండా తెచ్చిపెట్టే ప్రతిపాదనను మాత్రమే తను అంగీకరిస్తామని చెప్పారు. కాని పేరును గూర్చి తనకు పట్టుదల లేదనిఅన్నారు.

నిన్న పాటియాలా నుండి వచ్చిన కల్నల్ ధిల్లాన్ తారాసింగ్‌ను కలుసుకొని మధ్యవర్తిత్వం సూచనపై పాటియాలా మహారాజా ఢిల్లీలో కృషి చేస్తారనికాని మధ్యవర్తుల పేర్లను గూర్చి తారాసింగ్ గట్టి పట్టుదల పట్టరాదని చెప్పినట్లు తెలుస్తున్నది.

తర్వాత మాస్టర్ తారాసింగ్ అకాలీదళ్ ఉపాధ్యక్షుడు సర్దార్ హరిచరణసింగ్‌హుధియారాతో సంభాషణలు జరిపారు. ఇదే సమయంలో కల్నల్ ధిల్లాన్ సంత్ ఫతేసింగ్‌తో మాట్లాడారు.

మధ్యవర్తులుగా తను సూచించిన పేరుతప్ప యితరుల పేర్లను ప్రస్తుతంలో తారాసింగ్ ఆమోదించరని తెలుస్తున్నది.

పంజాబ్ కాంగ్రెస్ కార్యవర్గం నిరసన

పంజాబీ సుబా సమస్యను సమితికి నివేదించాలని లేదా విదేశీ మధ్యవర్తుల పరిష్కారానికి వదలిపెట్టాలని మాస్టర్ తారాసింగ్ చేసిన సూచనలు భారత జాతి శీలానికి గౌరవానికి అవమానకరమని పంజాబ్ కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది. ఈ సూచనను తారాసింగ్ ఉపసంహరించుకోవాలని కూడా కోరారు. పంజాబీ సుబా సమస్యపై ప్రధాని నెహ్రూ పార్లమెంటులో వివరించిన వైఖరి ధైర్యంతో కూడుకున్న వాస్తవిక వైఖరి అని పై తీర్మానంలో పేర్కొన్నారు.

ముఖ్య మంత్రి శ్రీ కైరాన్ కూడా కార్యవర్గ సమావేశానికి హాజరు అయినారు. ప్రధాని నెహ్రూ పట్ల అకాలీదల్ కార్యవర్గం ప్రయోగించిన భాషకు ముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చారు.

తారాసింగ్ కుమారుడికి తాఖీదు

ఆయుధాలు మందుగుండు సామగ్రి వ్యాపారానికి మాస్టర్ తారాసింగ్ కుమారుడు సర్దార్ జస్వంత్ సింగ్‌కు యిచ్చిన అనుమతిని తాత్కాలికంగా రద్దు చేసినట్లు అమృతసర్ డిప్యూటీ కమీషనర్ నిన్న తాఖీదు జారీచేశారు. తారాసింగ్ నిరాహార దీక్ష మూలంగా యీ అనుమతిని దుర్వినియోగం చేయవచ్చుననే కారణంతో ప్రభుత్వం పై తాఖీదు జారీచేసినట్లు తెలుస్తున్నది. సర్దార్ జస్వంత్‌సింగ్ వద్ద ఉన్న ఆయుధాలు మందుగుండు సామగ్రిని పోలీసుల వద్ద భద్రపరచమని కూడా ఆ తాఖీదులో కోరారు.

నిన్న అమృతసర్‌లో ఒక సిక్కు మత గురువును జలంధర్‌లో మరో 5 గురు కమ్యూనిస్టులను పటాన్‌కోటలో 6 గురిని అరెస్టు చేశారు.

కైరాన్ హత్యకు కుట్ర: ఇద్దరి అరెస్టు

చోహ్లసాహిబ్ గ్రామంలో సోమవారం రాత్రి అకాలీ కార్యకర్త బంటాసింగ్ యింట్లో పోలీసులు రెండు చేతి బాంబులు 3 రివాల్వర్ తోటాలు స్వాధీనం చేసుకొని అతడిని అరెస్టు చేశారు. భూమిలో పూడ్చిపెట్టిన 2 బాంబులను కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. వాటిపై పైనిక సంఖ్యలు ఉన్నవి. పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌ను హత్య చేయడం కోసం జితేందర్ మోహన్‌సింగ్ యీ బాంబులు తనకు ఇచ్చినట్లు పోలీసులు తెలియచేశారు. ప్రస్తుతం స్వర్ణ దేవాలయంలో తలదాచుకొంటున్న మోహన్‌సింగ్‌ను అప్పగించమని పోలీసులు కోరగా దేవాలయ నిర్వాహకులు నిరాకరించారు.

ముఖ్య మంత్రి హత్య సంబంధించిన కుట్ర సందర్భంగా మోహకంపూరా గ్రామంలో నిన్న మోహన్‌సింగ్ అను వ్యక్తిని అమృతసర్ జిల్లా పోలీసులు అరెస్టు చేసారు. ఎగరు న్యాయాధికారి సింగ్‌ను 15 రోజుల పాటు నిర్బంధములో ఉంచమని ఉత్తర్వు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ హత్యకు కుట్రతో తనకు సంబంధం ఉన్నదనే వార్త అభూత కల్పన అని అకాలీదల్ కార్యవర్గ సభ్యుడు జితేందర్ మోహన్ సింగ్ నిన్న ఒక ప్రకటనలో తెలియ చేసారు. ముఖ్య మంత్రికి తను గట్టి పోటీ అభ్యర్థి కాబట్టి రాజకీయమైన పగ తీర్చుకోనేందుకు అల్లిన అసత్యవార్త అని వివరించారు. ప్రభుత్వ దమన నీతి మూలంగా తను స్వర్ణ దేవాలయంలో కొన్ని నెలలుగా తలదాచుకొంటున్నట్లు ప్రకటించారు.

రాజగోపాలాచారిపై విమర్శ

చండీఘర్, సెప్టెంబర్ 6—పంజాబీసుబాకు మద్దతుగా శ్రీ సి. రాజగోపాలాచారి అప్పుడప్పుడూ చేసిన ప్రకటనలు రాష్ట్రంలో స్వతంత్ర పార్టీ సమైక్యతకు శక్తికి ఎక్కువ హాని కలిగించినట్లు చండీఘర్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ చరణ్ జీవలాల్ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ రాజగోపాలాచారి అభిప్రాయం ప్రస్తుత పరిస్థితులను గూర్చి పూర్తిగా పొరబాటు పడడం వల్ల కలిగిందని కూడా చెప్పారు.

కృష్ణలంకలో గృహాల నిర్మాణ సమస్య

త్వరలో ప్రభుత్వ నిర్బంధాల తొలగింపు

హైదరాబాదు, సెప్టెంబరు 4—విజయవాడ పట్టణంలోని కృష్ణలంక ప్రాంతంలో గృహాలను కట్టుకోరాదని 10 సంవత్సరాల క్రితం ప్రభుత్వం చేసిన ఉత్తర్వులను త్వరలోనే సడలించనున్నట్లు సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ నిర్బంధ శాసనంవల్ల విజయవాడ పురపాలక సంఘంవారు కృష్ణలంక ప్రాంతంలో ఎలాటి వసతులు ఏర్పాటు చేయలేకపోతున్నారనీ, ఈ ప్రాంతంలోని 4 వేల గృహాలలో పురపాలక సంఘంవారు ఆస్తిపన్ను వసూలు చేస్తూనే వున్నారనీ, ప్రభుత్వ నిబంధనలను తొలగిస్తే అన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు వీలుంటుందనీ శ్రీ కాళేశ్వరరావు అన్నారు.

ఈ మాసాంతంలో పై విషయాన్ని గురించి, ప్రభుత్వ ప్రతినిధులు, కృష్ణలంక వాసుల మధ్య సమావేశం జరుగుతుందనీ, కృష్ణలంకకు చుట్టుగా వరద నివారణ కట్టల నిర్మాణాన్ని గురించి కూడా చర్చిస్తారనీ సభాపతి అన్నారు.

కృష్ణలంక చుట్టు వరదకట్ట కట్టడానికి రు. 8.50 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఋణంగా మంజూరు చేయాలని విజయవాడ పురపాలక సంఘం కోరింది. ప్రస్తుతం ఈ వరద కట్ట కార్యక్రమాన్ని పూర్తిగా విజయవాడ పురపాలక సంఘంవారే భరించవలసి వుంది. ఇందులో కనీసం 50 శాతం ఖర్చు ఋణంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే సూచనలు కనిపిస్తున్నవి. ప్రస్తుతం ఈ తీర్మానాలు రెవిన్యూ బోర్డు పరిశీలనలో వున్నవి.

లోక్‌సభ ప్రశ్నోత్తరాలు:

తంతి తపాలాశాఖకు ప్రత్యేక సర్వీస్ కమిషన్

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ సుబ్బరాయన్ వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 6—అఖిలభారత తంతి-తపాలా శాఖకు ప్రత్యేకంగా ఒక సర్వీసెస్ కమిషన్‌ను ఏర్పరచాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రవాణా మంత్రి డా. పి. సుబ్బరాయన్ నేడు లోక్ సభలో శ్రీ ఇలాపాలచౌదరి ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

"ఉద్యోగులను తీసుకొనేందుకు ఏర్పరచనున్న ఈ సంస్థ, తంతి తపాలాశాఖలో కొన్ని నాన్‌గెజెటెడ్ శ్రేణి ఉద్యోగాల ఎన్నికకు మాత్రమే నియోగిస్తారు" అని శ్రీ సుబ్బరాయన్ వివరించారు.

ఈ విషయం పరిశీలనకు ఒక ప్రత్యేక ఉద్యోగిని నియమించారనీ, ఆయన చేసిన సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ తెలిపారు.

"యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పనిచేస్తూ ఉండగా వేరొక కమిషన్ ఏర్పరచటం వాంఛనీయమా? వివిధ శాఖలకు ఉద్యోగుల నియామకంలో విచక్షణ చూపించటం విధానంగా పెట్టుకొని ప్రభుత్వం ప్రవర్తిస్తోందా?" అని శ్రీ మహావీర్ త్యాగి అడుగుతూ "ఇన్నాళ్లూ ఉద్యోగుల ఎన్నిక అంతా యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ చేస్తూండేది. ఇప్పుడు ఏ మంత్రిత్వ శాఖకు ఆ శాఖ తనే ఉద్యోగుల నియామకానికి వేర్వేరు ప్రయత్నాలు చేసుకొంటున్నది" అని ఆరోపించారు.

"నేను మంత్రివర్గాన్ని, పబ్లిక్ సర్వీసెస్ కమిషన్‌ను అడుగకుండా, ఇట్టి పనికి పూనుకోలేదు. ఇప్పటికీ గెజెటెడ్ ఉద్యోగాలన్నీ యూనియన్ సర్వీసెస్ కమిషనే నిర్ణయిస్తుంది" అని డా. సుబ్బరాయన్ జవాబు చెప్పారు.

డా॥ బి. సి. రాయ్ కమిటీ వ్యవహారంపై విమర్శ

మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఆరోగ్య శాఖ పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యావకాశాల పరిశీలనకై డా. బి. సి. రాయ్ అధ్యక్షతను నిర్మించిన సంఘం ఇంతవరకూ తనకు అప్పచెప్పిన పనిని చేయకపోవటంపై నేడు లోక్‌సభలో వచ్చిన విమర్శలకు సమాధానం చెప్తూ ఆరోగ్యమంత్రి డి. పి. కర్మార్కర్ "నిత్యం చేతినిండా పని ఉంటూ తీరుబడిలేని డా. బి. సి. రాయ్‌వంటి వ్యక్తిని తెలిసి ఉండి కూడా సంఘ అధ్యక్షులుగా ఎన్నుకొటం నాదే తప్పు" అని ఒప్పుకొన్నారు.

"ఈ సంఘం ఒక నివేదికను అర్పిస్తారని ప్రభుత్వం ఆశించలేదు. కాని అప్పటికే పశ్చిమ బెంగాల్ ... డా. ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన ప్రభుత్వం మరొక సంఘాన్ని నియమించింది. ఉన్నత వైద్య విద్యావకాశాల పరిస్థితులను కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది. డా రాయ్ సంఘం సేకరించిన అభిప్రాయాలు కూడా ఈ సంఘానికే అందజేశాము" అని శ్రీ కర్మార్కర్ తెలిపారు.

సభాపతి సలహా

ఇలాటి కమిటీలకు సభ్యులను సరిచూసి వారిని ఎన్నుకొనాలని శ్రీ గోరే అన్నారు. సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు ఇట్టి విషయాలన్నీ అతి త్వరగా తేల్చుకొనే అధికారం పార్లమెంటుకున్నదని తెల్పారు. పెద్దల అనుభవం ఉపయోగించుకోక తప్పనిసరి పరిస్థితులలో, అట్టివారిని అధ్యక్షులుగా కాక సంఘ సభ్యులను మాత్రంగానే నియమించి, అధ్యక్షులుగా యువ సభ్యులను ఎన్నుకోటం మంచిదని శ్రీ అయ్యంగారు అన్నారు.

శ్రీ కర్మార్కర్, ఇలాంటి అసందర్భం ఈ ఒక్క కమిటీ విషయంలోనే ఏర్పడిందని, అయినా సభాపతి సలహాను ముందు ముందు ప్రయోజనకరంగా స్వీకరిస్తామనీ అన్నారు.

శ్రీ జైన్ రాజీనామా

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ లోక్‌సభలో తన స్థానానికి ఇచ్చిన రాజీనామా నిన్నటినుండి అమలులోకి వచ్చినట్లు సభాపతి సభలో వెల్లడించారు.

సత్యవేడు తాలూకాలో పశు వైద్యశాలలు

నగరి, సెప్టెంబరు 4— సత్యవేడు తాలూకాలోని నాగలాపురం గ్రామంలోనూ వరదయ్యపాలెం గ్రామంలోనూ పశు వైద్యశాలలు ఏర్పాటు చేశారు. (మ. వి.).

సోవియెట్ వాదానికి జవాబు

(1 వ పేజీ తరువాయి)

రష్యా తన బెదరింపుల విధానం మానుకుని అగ్రరాజ్యత్రయం సమాలోచనలతో శాంతి స్థాపనకు పూనుకోవాలని ఆయన హెచ్చరించాడు. అలాటి పరిస్థితిలో ఫ్రాన్సు ప్రతిపాదనలు చేయగలదన్నాడు.

ఈ పత్రికా ప్రతినిధుల గోష్ఠి అధ్యక్షుని ఎలీస్ భవనంలో జరిగింది.

సోవియట్ యూనియన్ బెర్లిన్ సమస్యను రేకెత్తించడం కృత్రిమంగాను, ఏకపక్షంగాను వుందని, తన ఉద్దేశం దురాశనీ, [illegible] గొప్ప చిక్కులను కప్పిపెట్టుకునే ఆలోచనగా కాపచ్చునని అన్నాడు.

ప్రపంచ యుద్ధమే చెలరేగితే వినాశాత్మకమైన ఆయుధాల ప్రయోగంవల్ల రష్యాలోను, కమ్యూనిస్టుల అధీనంలోని ఇతర దేశాలలోను కల్లోలం ఏర్పడగలదని, పరిణించినవారిని పరిపాలించడంవల్ల ప్రయోజనం లేదని ఆయన అన్నాడు. ఇంకా ఇలా అన్నాడు:

"రష్యా తన దేశంలోని చిక్కులను మూసిపెట్టుకొనడానికి బెర్లిన్ కల్లోలం కృత్రిమంగా తెచ్చిపెడుతోందని నాకు సంశయంగా కనుపిస్తుంది. సోవియట్ యూనియన్ ఏవో కొన్ని చిన్న విజయాలు సాధించినా, లోపలి చిక్కులు అలాగే వున్నాయి. ప్రజలను ఎంతకాలం మసిపూసి మారేడుకాయ చేయడం సాధ్యం? ఎవరివారు బలప్రయోగం చేస్తున్నప్పుడు పాశ్చాత్య మిత్రరాజ్యాలు కూడా అవసరమైతే బలప్రయోగంతో నైనా బెర్లిన్‌లో తాము నిలవరించుకోవాలి. వారు యుద్ధం చేయవలసి వస్తే, సోవియట్ కోరుతున్నది గనుక చేయక అప్పుడే గాని, స్వతహాగా కాదు. సామ్రాజ్యం మెంతటిదైనా దురాక్రమదారులను ప్రోత్సహించి, అతని బలాన్ని పెంచింతలు చేయడం ఎంతటిదే. పాశ్చాత్య దేశాలు ధృతంగా వుండడంకన్నా విశ్వశాంతికి తోడ్పడే మరొక మేలయిన మార్గంలేదు.

"బెర్లిన్ సమస్యపై రష్యాతో సంప్రతింపులు జరపడం చేయడం ఉచితని ఫ్రాన్స్ భావిస్తున్నది, అంగో శాక్సన్ దేశాలు ప్రతిపాదిస్తున్నాయి.

"అణ్వస్త్ర నిషేధ, నిరాయుధీకరణలకు వాస్తవంగా తోడ్పడే ఏ చర్యలోనైనా ఫ్రాన్స్ నిస్సందేహంగా సహకరిస్తుంది.

"పెద్ద ఎత్తున అణ్వస్త్రాలు కలిగిన మూడు అగ్రరాజ్యాలు చాలకాలంనుంచి జెనీవాలో సంప్రతింపులు సాగిస్తున్నవని ఫ్రాన్స్‌కు తెలుసు. ఈ చర్చలు నిరాయుధీకరణ విషయంలో ముఖ్యంగా అణ్వస్త్ర నిషేధం విషయంలో విస్తృతం కావాలి. అలాటి నిరాయుధీకరణకు ఫ్రాన్సు తన శాయశక్తులా తోడ్పడుతుందనడం నిస్సందేహం."

రష్యా ఆశ్చర్యం

మాస్కో, సెప్టెంబరు 5—అణ్వస్త్ర పరీక్ష నిషేధానికి తోడ్పడే అన్ని చర్యలలోనూ పాల్గొనటానికి ఫ్రాన్స్ ఇష్టపడుతున్నదనే జనరల్ డిగాల్ నేడు చేసిన ప్రకటనపట్ల సోవియట్ వార్తా సంస్థ "టాస్" ఆశ్చర్యం ప్రకటించింది.

ఆషాఢభూతి

తెల్లారి గిలకల్లే లేచి తిరుగుతాడు..

"లంకణం పరమౌషధం" — అన్నారు భిషగ్వరులు. ఆయుర్వేదం అమృతజీవనాన్ని బోధించిన శాస్త్రం. అశ్వినీ దేవతలనుంచి ఆ పూరా ఈ పూరా వ్రాసిన మహాశాస్త్రం..

'ఒంట్లో బాగాలేదు... కొంచెం ఒళ్ళ నెప్పులుగా వున్నాయి' అనగానే 'గొంగళి కప్పుకు పడుకోండి ... గొడవ చెయ్యకుండా' అనడం వింటూ వుంటాం చాలా ఇళ్లల్లో..

కొంచెం దయగల ఇల్లాలైతే "కాపిని పాలు కాచి, మిరియాలపొడి వేసి ఇస్తాను .. త్రాగి హాయిగా నిద్రపోండి" అంటుంది.

ఒకప్పుడు పిల్లలు నిద్రవచ్చి అన్నం తినకుండా పడుకొంటే, తండ్రి "అయ్యో! వా డేం తినకుండా పడుకున్నాడే! కొంచెం లేపి కాస్త చల్లా అన్నమన్నా పెట్టవే" అని గొడవచేస్తాడు. తల్లి మాత్రం "పడుకోనివ్వండి... తెల్లారికి గిలకల్లే లేచి తిరుగుతాడు" అంటుంది.

"గిల కేమిటే, సకసకలాడిపోతాడు!.. కడుపు చూడు అప్పుడమల్లే, ఎలా అతుక్కు పోయిందో" అని బాధపడతాడు.

పగలల్లా అవీఇవీ తిన్నాడండీ ప్రభూ

"మీదంతా లేనిపోని సొద్యమండీ! .., ఆకలైతే వాడు తినేవాడు కాదూ! అలా నిద్రపోయే వాడా! పగలల్లా అవీ ఇవీ తిన్నాడు ప్రభూ! అందుకనే పొడుకున్నాడు—" అని సమాధానం చెపుతోంది.

"ఆ! అవీ ఇవీ మనంకూడా తిన్నాంకాదుటే—మనం నిరాహారదీక్ష పూనామా! .. ఇలాగే పడుకొని ఆహారసమస్యలో లోటును కొంతవరకన్నా పూడుస్తామా" అంటా డా భర్త!

"వాడు పడుకొంటే నిద్ర లేవడండి ... బలవంతాన లేపినా కళ్ళు తెరవడు ... ఏడుస్తాడు ... శ్రమ పెట్టడమేగాని, లాభం లేదు."

"పోనీ కాస్త మజ్జిగరసం పిసికి వెండిగిన్నెలో పోసి ఇక్కడ పెట్టవే— మెలుకువవస్తే పడదాం"

"మీకు ఏల్లే వాడు అర్ధరాత్రివేళ లేచి కూర్చుంటా డనుకొన్నారా! మీగుణా లింకా అబ్బలా! ఇప్పు డప్పుడే అబ్బవు ... ఇంకా కొన్ని ఏళ్లు పోవాలి" అంటుందిగాని, సరే వనదు...

ఆయుర్వేదవైద్యులవద్దకు మందుకు వెళ్ళగానే ముందుగా చెప్పేది "అన్నం మానెయ్యండి. పిట్టి ఉడుకు నీళ్ళు గాని, సగ్గుబియ్యం జావ గానీ తీసుకోండి .. ఓపికవుంటే గొంగళి కప్పుకొని అలివి పట్టండి! తెల్లారేసరికి ఒళ్ళు తేలిగ్గా వుంటుంది" అనిచెప్పి రెండుమాత్రలు చేతులో వేస్తారు. నిజమే. ఆకలి కడుపును 'ఓవర్ హాల్' చేస్తుంది... దీన్నే మోటారుల భాషలో అయితే ఆ పాత మోటార్ని "సర్వీసింగ్" కు పంపిన ట్లవుతుంది..

రకరకాల ఉపవాసాలు

మొత్తంమీద నిరాహారదీక్ష చాలా ఆలోచనలతో [illegible] ... అది అవి [illegible] గురించి ప్రతివ్యక్తికీ అర్థమయ్యే ఒక దివ్య బోధన ... అందువల్లనే పెద్దలు నిరాహారదీక్ష పాటించమని నెలలో కొన్నిరోజులు కేటాయించారు.

ఆడవాళ్ళు చాలామంది 'ఆదివారాలు' పస్తుంటారు. వెంకటేశ్వరభక్తులు శనివారం నిరాహార దీక్ష పాటిస్తారు... ఇలా యావజ్జీవం గడిపేవారున్నారు... ఇలాగే సాయిబాబా భక్తులు — గురువారాలు పాటిస్తారు —

ఇందువల్ల భక్తితోపాటు ఆరోగ్యం కూడా బాగుపడే అవకాశా లున్నాయి. పైగా భోజనం దండిగా ఆరగించినవాళ్లకు, కడుపులో అది వుండలుగా మారి, ఒక్కొక్కప్పుడు అవన్నీ కలిసి కొండలాగా ఒకచోట తయారై — చెప్పరాని బాధ కల్పించడంకూడా కద్దు.

పూర్వకాలంలో చాలామంది స్వతంత్రజీవులుండేవారు. సుష్టుగా తిని తాంబూల మారగించి, పెద్ద పట్టెమంచం మీదనో, వెడల్పు అరుగుమీదనో పడి, దొర్లుతూ వుండేవారు ... ఆ దొర్లడంలో తిన్నది అరిగిపోయేది.

ఈ కాలంలో అలా కాదయ్యె ... తినడం పరుగెత్తడం అవసరమవుతోందయ్యె ... ఆహారం కడుపులో పడటం — అది అరగడం — ఈ రెంటికీ మధ్యకాలంలో మెదడు పరిగా పనిచెయ్యదంటారు వైద్యులు. పైగా ఎక్కడలేని మత్తూ వస్తుంది... ఆ వ్యక్తి తిన్న 'చిత్తు' లోనుంచి, అరిగిన 'సత్తు'లోకి మారేలోపల.

అందుకనే తినగానే వెళ్లి కాఫీ త్రాగడం.. సిగరెట్లు ముట్టించడం, బలవంతంగా శరీరాన్ని స్వాధీనపర్చుకోవాలని చూడటం ... మెదడును మందలించాలని ప్రయత్నించడం... జరుగుతూ వుంటుంది — కనుక నిరాహారదీక్షాసమయంలో మెదడు ఎక్కువ శాంతంగా వుంటుం దనడంలో సందేహంలేదు. అంతకుముందు ఎంత ఆలోచించినా తెగని సమస్యలు తేలిగ్గా తెగడానిక్కూడా అవకాశాలు లభిస్తాయి...

అందువల్ల తక్కిన విషయా లెలావున్నా — అప్పుడప్పుడు, ఉపోషి లుండటంవల్ల శరీరానికీ, మస్తిష్కానికీ కూడా మంచిమందు అవుతుంది.

ఏం? వంటిల్లు కడుక్కురానా?

కాకపోతే ఆ 'ఉపోషిలు' ఉత్సాహంతో, దీక్షతో సాగించాలి. కొందరు 'కక్ష' తో ప్రారంభిస్తారు. చాలామంది భర్తలు భార్యమీదకోపంవచ్చినప్పుడల్లా "ఈపూట నే నన్నంతినను..." అని ఒక్క పలికేక పెడతారు. "అయితే గిన్నెలు మూతేసి వంటిల్లు కడుక్కురానా?" అని అడిగేవారు చాలా సకృత్తుగా వుంటారు.. అదీ పతిధర్మం అనిపించుకోదని భయం. అంతేగాని ప్రతిమాలే ఓపిక వుండిగాని, కొట్టుకుపోయే ప్రేమ వుండిగాని కాదు.

అందువల్ల బతిమాలడం ప్రారంభిస్తారు. "అన్నం తినకపోవడ మేమిటి?" అని. "ఏమీటంటె ఏం చెప్పను? ఆకలి కావడంలేదు గనుక.—"

"కాకపోవడ మేమిటి! ఏం తిన్నా రని?"

"ఏం తిన్నాను! నా గడ్డి నేను కరుచుకొంటున్నా ... దాంతో ఆకలి తీరిపోతోంది .."

"ఏం మాట అవి, లేవండి... ఆకలైనంతే తిందురుగాని ..."

"అయినంతే తినక, రోజూ నువ్వు పెట్టినంతా తింటున్నా నేమిటి?—"

"ఇంటికి రాగానే కూర ఏమిటి? అని అడిగారుగా! ..."

"అడిగాను..బుద్ధితక్కువచ్చి అడిగాను... ఇక ఎప్పుడూ అడగను.. సరా ... అయినా ఈ గొడవంతా దేనికి!...నాకు ఆకలి కాలేదంటే, నాకు కూడదా! వెళ్లి తిని రాకూడదా? ..."

"సరే ...నాకే మేమిటే,అంత ఆకలి దహించుకు పోయేది! ..."

"ఏం నీకు దహించకేం, ఎందుకు దహించదు.. నాకు దహిస్తేనే నీకు దహిస్తుం దేమిటి?... వెళ్ళు, వెళ్ళు తినిరా! ..."

"ఏం అక్కర్లేదు ... ఇంతకీ నే చేసిన తప్పేమిటో తెలిస్తే, చెంపలువేసుకొంటాము — అది చాలదంటే కాళ్ళుపట్టుకొంటాము ... నే చేసిన పాపానికి ఉపోషం వుండటం దేనికి! ..."

"నే చేసిన పాపం నే ననుభవించడానికి ..."

— ఇలాటి రగడలు చాలా జరుగుతూ వుంటాయి సంసారాల్లో. కక్షతో వుపోషాలు చేస్తూ వుంటారు. భార్యకు అక్కరలేనిశిక్షలు విధిస్తూ వుంటారు. ఏ అర్ధరాత్రికో జఠరాగ్ని బయలుదేరుతుంది. కడుపులో మంటా కష్టాలు మండటం ప్రారంభిస్తాయి.

అన్నం తినవన్నా గాని - ఏమీ తినవన్నావా!

ఒకాయన ఇలాగే భార్యతో పోట్లాడి, అర్ధరాత్రిదాకా ప్రయత్నించినా నిద్రపట్టక, చివాలున లేచికూర్చుని, విచారంతో చీదుకొంటూ పరున్న భార్యను లేపి "ఏం, అన్నం తినమంటే, ఇక ఏం తిన నను కొన్నావా ఏమిటి? ఆకలితో పడుకొని పోతా ననుకొన్నావా? అన్నం తినను అన్నంతమాత్రాన ఇలా వచ్చి పరుంటావా? కాస్త బతిమాలకూడదా! కోపం పోగొట్టకూడదా!" అనడం ప్రారంభించాడు.

అప్పు డావిడ చప్పున వంటింటి తలుపుతీసి పీటవాల్చగా, ఆయన తలవంచుకొని అప్పుడు బియ్యపు అన్నం తినడం...ఆతర్వాత ఆవిడ మూతి ఎంగిలిచేసుకురావడం జరిగిందట.

మరో ఆయన ఇలాగే కోపమొచ్చివరుండి,ఆకలి బాధసహించలేక,బింకంవదలలేక'అన్నంతినను'అన్న మాట తప్పడం ఇష్టంలేక (సత్య హరిశ్చంద్రుడికోవలోవాడిలాగా) "ఇంత ఉప్మా చేసిపెట్టు" మని అవిడ్నే బతిమాలుకోవడం .. కోపం పోయిందే, అదే పదివేలని ఆవిడ కుంపటి రాజేసి, ఉప్మా తయారుచేసి వడ్డించడం ... అందులోనే ఆపూట చేసి మూతపెట్టిన కూరలు, పచ్చళ్లూ వంచుకొని చివరికింత అన్నం పెట్టుకొని పెరుగు పోసుకోవడం జరిగిందట.

ఆయన కోపశమనం - ఆవిడ దావశయనం

ఇవన్నీ నాలుగు గంటల వ్రతాలు .., అయిదు గంటల వ్రతాలు ... రాత్రి ఏ ఏడుగంటలకో కాఫీ త్రాగి ప్రారంభించడం ... పదకొండూ, పన్నెండు గంటలమధ్య .. అర్ధశేరు బియ్యపు అన్నం, అరటికాయ కూర, ఆవకాయ, అల్లం పచ్చడి, చల్లారిపోయిన చారు కప్పు పెరుగూ పీటతో బ్రేక్‌చేసి వెయ్యడం...

గవర్నమెంటుకి వున్నట్లుగానే ఇంటింటికీ ఒక చిన్న గెజెట్ వుంటే — ఇలాటి తమాషా ఉపోషాలు, వాటి ఉపశమనాలు ... వ్రత సమయంలో ఆయన కోప శయనం ... ఆవిడ చావ శయనం — ఇవన్నీ వీలైతే బొమ్మలతో సహా వెయ్యడానికి వీలుండేది.

దేశంలో ఇప్పుడు రకరకాల నిరశన వ్రతాలు జరుగుతున్నాయి.. వాటిని గా [illegible]!

—రావూరి



ఏం, వంటిల్లు కడుక్కురానా?

బ్రిటిష్ గయానాలో నూతన మంత్రివర్గం

ప్రధానిగా శ్రీ చెడ్డీజగన్

జార్జిటౌన్, సెప్టెంబరు 6— బ్రిటిష్ గయానాలో ప్రజా ప్రగతి పక్షం నాయకుడు శ్రీ చెడ్డీ జగన్ ప్రధానిగా, పది మంది సభ్యులతో గూడిన నూతన మంత్రివర్గం నేడు ప్రమాణస్వీకారం చేసింది.

బ్రిటిష్ గయానా దక్షిణ అమెరికా భూభాగంమీద ఉంది. క్రితంలో బ్రిటన్ వలస ప్రాంతంగా ఉండి ప్రస్తుతం డొమినియన్ (అధినివేశ ప్రతిపత్తిగల) రాజ్యంగా మారింది.

శ్రీ చెడ్డీజగన్ అధ్యక్షుడు గాగల ప్రజా ప్రగతి పక్షానికి ఇటీవల జరిగిన ఎన్నికలలో మాటికి 60 వంతుల శాసన సభస్థానాలు లభించాయి. బ్రిటిష్ గయానా లోని మొత్తం జనాభాలో సగానికి పైగా ఉన్న భారతీయులు ఈ పక్షాన్ని బలపరచారు. కొన్నితరాల క్రితం బ్రిటిష్ వారి మూలంగా, అక్కడికి వెళ్లవలసి వచ్చిన ఈ భారతీయులు ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాలనుండి వెళ్లినవారే. చాలావరకు నేడు అక్కడున్న భారతీయులందరూ విద్యావంతులే. వీరు మాట్లాడే భాష ఇంగ్లీషు. దుస్తులు పాశ్చాత్యుల పోకడలో ఉంటాయి. భారత దేశంపై అభిమానం మిక్కుటం.

శ్రీ చెడ్డిజగన్ చాలా వరకు మార్క్సిస్టు సిద్ధాంతాలను అనుసరిస్తాడు. దీనిమూలంగా అమెరికాకు బ్రిటిష్ గయానా కొంత ఆందోళనను కలిగిస్తుందేమో నన్న సంశయం కలుగుతూ ఉంది.

శ్రీ చెడ్డిజగన్ నూతన మంత్రి వర్గంలో ప్రధాన మంత్రిగా ఉంటూ అభివృద్ధి, ప్రణాళిక శాఖలను నిర్వహిస్తారు.

మిగిలిన మంత్రులు: సహజసంపదల మంత్రి శ్రీ బ్రిండ్లీబెన్. జలవిద్యుత్ కార్యక్రమాల మంత్రి శ్రీ రాం కరణ్. దేశీయాంగ వ్యవహారాల మంత్రి శ్రీ బలరాంసింగ్‌రాయ్. ఆరోగ్యం, కార్మిక, గృహనిర్మాణాల శాఖ మంత్రి శ్రీ రాంజీ చాందిసింగ్. వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ జోస్లిన్ హబ్బార్డ్. ఆర్థిక మంత్రి శ్రీ చార్లెస్ జాకోబ్. విద్య, సాంఘిక అభివృద్ధి కార్యక్రమాల మంత్రి శ్రీ సెడెరిక్‌నూన్స్. అటార్నీ జనరల్ డా: ఫెంటన్‌రాంశాహీ. వార్తా ప్రయాణ మార్గాలమంత్రి శ్రీ గ్లాడ్‌స్టన్ విల్సన్.

బ్రిటిష్ గయానా గవర్నర్ శ్రీ రాల్ఫ్‌గ్రే నియమించిన 13 గ్గురు సభ్యుల సెనెట్‌లో శ్రీ చెడ్డిజగన్ ప్రతినిధులు ఎనిమది మంది ఉన్నారు. వారిపేర్లు, శ్రీయుతులు ఆష్టన్ చాసీ, క్లాడ్‌క్రిస్టియన్, జోస్లిన్‌హబ్బార్డ్, ఘునీర్‌ఖాన్, సెడెరిక్ నూన్స్, పండితశ్యామా ప్రసాద్, శ్రీమతి క్రిస్టినారాం జతన్, హెర్బీ థామస్.

పార్లమెంటులో జలవిద్యుచ్ఛక్తి శాఖల కార్యదర్శిగా శ్రీ లారెన్స్‌మన్‌నూ, సహజ సంపదల శాఖ కార్యదర్శిగా శ్రీ జార్జిబౌమన్ నూ నియమించారు.

జెనీవాకు కృష్ణమీనన్ ప్రయాణం

లావోస్ సమస్య ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 5—లావోస్ సమస్యపై జెనీవాలో జరుగుతున్న 14 దేశాల అంతర్జాతీయ సమావేశంలో భారత ప్రతినిధిగా పాల్గొంటున్న శ్రీ అర్థర్‌లాల్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చి, అక్కడి పరిస్థితులను నివేదించిన అనంతరం, భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తటస్థ రాజ్యాధినేతల సమావేశం ముగిసిన వెంటనే ఇక్కడినుండి జెనీవాకు వెళ్లడానికి నిశ్చయించుకున్నారని తెలుస్తోంది.

14 దేశాల అంతర్జాతీయ సమావేశంలోని బ్రిటన్, అమెరికా ప్రతినిధి వర్గాల నాయకులు శ్రీ మాల్కొలం మెక్డోనాల్డ్, శ్రీ ఆవెరెల్ హారిమన్ నిన్న మధ్యాహ్నం జెనీవాకు చేరుకున్నారు.

అంతకుముందు లండన్ విమానాశ్రయంలో జెనీవాకు బయలుదేరుతూ శ్రీ ఆవెరెల్ హారిమన్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, లావోస్ తటస్థ విధానాన్ని అవలంభించే దేశంగా ఉండాలనే అంశంపై రష్యాతో సహా జెనీవా సమావేశంలో పాల్గొంటున్న అన్ని దేశాలూ అంగీకరించాయన్నారు.

"అయితే, దీన్ని ఎలా సాధించాలన్నదే పెద్ద సమస్యగా ఉంది. మేము కొంచెం గట్టిగా ప్రయత్నిస్తే సత్ఫలితాలను సాధించడం సాధ్యమేనని నేను భావిస్తున్నాను" అని కూడా అన్నారు.

జెనీవాలో తాము ఎంతకాలం ఉండేదీ చెప్పలేననీ అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించ వలసినదిగా అమెరికా బ్రిటన్లు చేసిన విజ్ఞప్తికి, రష్యా మళ్లీ నిన్న జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షను సమాధానంగా భావించవచ్చునా? అని అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, 'అటువంటి వ్యాఖ్యానాన్ని నికరంగా తీసుకోజాలము. నా అంతకు నేను శ్రీ కృశ్చేవ్ మనోభావం ఏమిటో తెలుసుకోలేకుండా ఉన్నాను" అని అన్నారు.

"ఈ విషయంలో నికరమైన సమాధానం చెప్పడం కష్టం" అని కూడా అన్నారు.

నిన్న జరిగిన జెనీవా సమావేశంలో లావోస్ లోని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం కర్తవ్యాల నిర్వహణ విధానాన్ని గురించి చర్చించారు. సమావేశానికి శ్రీ మాల్కొలం మెక్డోనాల్డ్ అధ్యక్షత వహించారు.

రష్యా ప్రతినిధి ప్రసంగిస్తూ, ఈ సంఘం అధిక సంఖ్యాకుల అభిమతాన్నిబట్టి నిర్ణయాలు తీసుకోవడం తమకు ఇష్టంలేదనీ, ఈ సంఘం తీసుకొనే నిర్ణయాలన్నీ అందులోని ముగ్గురు సభ్యుల ఏకగ్రీవామోదాన్ని పొందినవిగా ఉండాలనీ వాదించారు.

ఈ సంఘంలో భారతదేశం అధ్యక్షుడుగానూ, కెనడా, పోలాండ్‌లు సభ్యదేశాలుగానూ ఉన్నాయి.

రష్యా వాదాన్ని పాశ్చాత్య దేశాల ప్రతినిధులు వ్యతిరేకించారు. ఈ సమస్యకు సంబంధించిన మొదటి నాలుగు అంశాలపైనా ప్రాక్పశ్చిమ కూటాల ప్రతినిధులకు అభిప్రాయ భేదాలు విస్తరించాయి.

సమావేశం మళ్లీ రేపు జరుగుతుంది. ఇదే సమస్యపై చర్చలను కొనసాగిస్తారు.

సింహళంలో భారతీయులు

కొందరికి నివాసపుంకం తొలగింపు

ఢిల్లీ, సెప్టెంబర్ 5—1954 అక్టోబరు 10 తరువాత భారతీయ పౌరులుగా నమోదు చేసుకున్న వారిపై తాత్కాలిక నివాస సుంకాన్ని తొలగిస్తూ ఒక చట్టాన్ని అమలు జరుపుతామని సింహళ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలిపినది. కొన్ని ప్రత్యేక తరగతుల వారిపై కూడా ఈ పన్నును తొలగించే విషయమై ఆలోచిస్తున్నట్లు కూడా సింహళ ప్రభుత్వం తెలిపింది.

భారతదేశానికి శ్రీ గగారిన్

బొంబాయి, సెప్టెంబర్ 5—ప్రప్రథమ రోదసీ యాత్రికుడు మేజర్ యూరి గగారిన్ భారత—సోవియట్ సాంస్కృతిక సంఘ ఆహ్వానంపై అక్టోబర్ 3 కు ఇక్కడికి వచ్చి నగరంలో రెండు రోజులు గడుపుతారు.

ప్రజలతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సంఘంలో సభ్యులుగా చేరడానికి రుసుం వ్యక్తులకయితే రూ. 50, సంస్థలకయితే రూ. 100 ఉంటుంది.

పూర్తి నిరాయుధీకరణకు కృశ్చేవ్ విన్నపం

పారిస్ 'రష్యా' ప్రదర్శనంలో సర్వులకూ సందేశం

మాస్కో, సెప్టెంబరు 6—సుమర్థనీయమైన పెత్తనం క్రింద సర్వదేశాలూ సంపూర్ణ నిరాయుధీకరణకై పాటుపడవలసిందిగా సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న పారిస్‌లో జరుగుతున్న రష్యన్ ప్రదర్శన సందర్శనానికి వచ్చిన వారికందరికీ ఒక సందేశం పంపించారు.

"నేటి ప్రపంచానికి అత్యవసరమైన ఈ సమస్యను పరిష్కరించేందుకు మేము సర్వవిధాలా ఓర్పి కృషిచేసి, మానవాళికంగా పరిణమించగల మరో యుద్ధ ప్రమాదంనుండీ, అనవసరంగా, భరింపరాని ఖర్చులతో ఆయుధ సన్నాహాలకై నడుం విరగకొట్టుకొంటూన్న బాధలనుండీ సర్వదేశాలను రక్షించేందుకు మా శాయశక్తులా కృషి చేస్తాము" అని కృశ్చేవ్ సందేశంలో తెలిపినట్లు టాస్ వార్తా సంస్థ ఉటంకించింది. ధర్మము మానుష్యమూ పాటించి సర్వరాజ్యాలు వలస విధానాలను ఏ రూపంలో కూడా లేకుండా బహిష్కరించాలని కృశ్చేవ్ కోరారు.

"ద్వితీయ ప్రపంచ సంగ్రామశేష దుస్థితులను నిర్మూల మొనర్చి, యూరప్‌లో పూర్వ సాధారణ పరిస్థితులు నెలకొల్పే ఏకైక ఉద్దేశంతోనే జర్మనీతో శాంతి ఒడంబడిక కావాలని మేము కోరాము. యూరప్ శాంతికి ప్రమాదభూయిష్టంగా ఉన్న వైషమ్యాలను నిర్మూలించాలని మా కోరిక.

"ఇందులో మాకు విశేష ప్రయోజనాలు గానీ, లాభాలుగానీ ఏమీలేవు. ఎవరినీ హీనపరచాలనిగాని, ఎవరి హక్కులను, ప్రయోజనాలను భంగపరచాలని గాని మాకు కోరిక లేదు.

పశ్చిమ బెర్లిన్ పౌరులే తమ నగరానికి ఏ విధమైన ఆర్థిక, సాంఘిక విధానం కావాలో తమకు తాముగా నిర్ణయించుకోవాలి. ఏ రాజ్యంతోనైనా స్వతంత్ర సంబంధ బాంధవ్యాలు వారే పెట్టుకోగలిగి ఉండాలి" అని కృశ్చేవ్ తన సందేశంలో వెల్లడించారు.

ఫ్రాన్సు, సోవియట్ యూనియన్ ప్రజల మధ్య ఇతోధిక బాంధవ్యాలు ఏర్పడి, పరస్పరం ఎక్కువగా అర్థం చేసుకోగలుగుతారన్న ఆశను వెలిబుచ్చుతూ సందేశం ముగించారు.

'ఎన్నికల సమావేశాలకు ఉద్యోగులు పోరాదు'

అని ఉత్తర్వు లియ్యలేదని రాజ్యసభలో శ్రీ శాస్త్రి జవాబు

ఢిల్లీ, సెప్టెంబరు 6—ఎన్నికల ప్రచార సమావేశాలకు ప్రభుత్వ ఉద్యోగులను వెళ్లరాదని నిషేధిస్తూ సర్క్యులర్ పంపినమాట అబద్ధమని అంతరంగిక మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా ఆరోపణను ఖండించారు.

"ఇతర రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వ తదితర శాఖలూ మమ్మల్ని ఈ విషయంలో ప్రశ్నించిన మీదట ఎన్నికల సభలలో ఎన్నిక పనుల అవసరంపై అధికార తీర్మానం ఉండవలసిన ఉద్యోగులు మినహా, తదితర ఉద్యోగులందరూ వీలైనంతవరకూ అట్టి సమావేశాలకు వెళ్లకుండా ఉండటం మంచిదని మాత్రం సలహా ఇచ్చాము. సాధారణంగా సాధ్యమయినంతవరకూ ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచార సమావేశాలకు దూరంగా ఉండటం మేలనే ప్రభుత్వం సలహా యిస్తుంది" అని శ్రీ శాస్త్రి అన్నారు.

నూనె, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయా శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నకు సమాధానమిస్తూ కొద్ది రోజుల్లో అమెరికన్ వ్యాపార నిర్వాహకుల సంఘం ఒకటి మనదేశం వచ్చినపుడు, నూనె పరిశ్రమలో ప్రైవేటు వ్యాపారుల పెట్టుబడికి అవకాశం ఉండేది లేనిదీ చర్చిస్తారని చెప్పారు. అమెరికా అంతర్జాతీయ వాణిజ్య సంస్థ ఈ సంవత్సరం భారతదేశంలో సర్వపక్ష సభ్య సమావేశాన్ని ఒకదాన్ని ఏర్పరుస్తుంది, అప్పుడు అమెరికన్ వాణిజ్య వేత్తలు కూడా రాగలరనీ శ్రీ మాలవీయా తెలిపారు.

టర్కీలో జాతివిద్రోహుల శిక్షించే నూతన చట్టం

ఎన్నికల సందర్భంలో మాత్రం అమలు చేస్తారట

అంకారా, సెప్టెంబర్ 5—అక్టోబరు 1న ప్రారంభం కానున్న జాతీయ ఎన్నికల కాలంలోను, ఆటు తరువాత రెండు నెలలవరకూ జాతియైక్యతకు భంగకరంగా ప్రవర్తించే వారిని కఠినంగా శిక్షించడానికీ, చివరకు మరణ శిక్షను విధించడానికీ అంగీకరిస్తూ నేడు టర్కీ శాసన సభలో ఒక బిల్లును ఆమోదించారు.

సత్యవేడు-చిత్తూరు బస్సు చెట్టుకు ఢీ

నగరి, సెప్టెంబరు 6—నిన్న ఉదయం సత్యవేడునుండి చిత్తూరు వెళ్ళుతున్న బస్సు ఆరూరువద్ద చెట్టుకు ఢీకొట్టుకొన్నది. బస్సులోని ప్రయాణీకులకు స్వల్ప గాయాలు తగిలినవి. బస్సు ముందుభాగం పూర్తిగ దెబ్బతిన్నది. పోలీసు దర్యాప్తు సాగుతున్నది. (ప. వి.)

ట్యునిస్ కార్మికులపై ఫ్రెంచివారి కాల్పులు

నల్గురి మరణం: 42 మందికి గాయాలు

ట్యునిస్, సెప్టెంబరు 6—

నిన్న మధ్యాహ్నం ఫ్రెంచి పారాట్రూప్ సైనికులు తమ మాట వినని టునిసిస్ మునిసిపల్ కార్మికులపై కాల్పులు సాగించగా నలుగురు మునిసిపల్ కార్మికులు మరణించారని, 42 మంది గాయపడ్డారని టునీసియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

బిజెర్టాతో ఇతర ప్రపంచానికి గల రహదార్లన్నీ భగ్నమయ్యాయని, నగరంలో కొంత ఆక్రమించుకున్న ఫ్రెంచి సైనికులు నిన్న రాత్రి కర్ఫ్యూ విధించారని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

తమ పనిని కొనసాగించడానికి ముళ్ల తీగలను మునిసిపల్ కార్మికులు దాటగా దురాగతం జరిగిందని, ఈ ముళ్లతీగలను ఫ్రెంచి సైనికులు నిన్న రాత్రి ప్రభుత్వ కార్యాలయ భవనాలకు వెళ్లే దార్లకు అడ్డంగా మొన్న రాత్రి వేశారని, టునీసియన్ సమాచార కేంద్రాన్ని ఫ్రెంచి సైనికులు లూటీచేసి, అక్కడి 20 మంది సైనికేతరోద్యోగులను తమ నౌకా స్థావరానికి తీసుకుని వెళ్లారని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

అమ్మన్ తంతి

పారిస్, సెప్టెంబర్ 5—బిజెర్టాలోని ఫ్రెంచి దళాల నాయకుడు అడ్మిరల్ మారిస్ అమ్మన్ బిజెర్టాలో తీవ్రమైన సంఘటన జరిగినట్లు తంతి పంపాడని పారిస్ అధికార వర్గాలవారు తెలిపారు.

టునీసియా నియోదస్తూర్ పార్టీ సభ్యులు కొందరు నిన్న బిజెర్టాలోని తెల్లవారి బస్తీలో ప్రవేశించినందువల్ల ఈ కల్లోలం జరిగినదని విశ్వసనీయ వర్గాలద్వారా వార్తలు పారిస్‌కు చేరాయట.

500 మంది ప్రదర్శకులు ప్రభుత్వ భవనాలతో దాక్కొనివుండి ముసల్మాన్ బస్తీ అయిన మెదీనా అనే ప్రాంతాన్ని పరివేష్టించిన ఫ్రెంచి సైనికులపై మధ్యాహ్నం అకస్మాత్తుగా పడ్డారని, ఈ ప్రదర్శకులలోని యువకులు ఫ్రెంచి సైనికులపై కాల్పులు సాగించారని, అప్పుడు ప్రదర్శకులను కాల్పులతో ఎదిరించడానికి ఉత్తరువులు చేయవలసి వచ్చిందని పారిస్‌కు వార్తలు చేరాయి. ఈ మెదీనా ప్రాంతంలో ఉద్రిక్తత ఏర్పడిన మాట వాస్తవమే కాని, తీవ్రత ఏమీ లేదని పారిస్ అధికారవర్గాల వారు తెలిపారు.

టునీసియా వర్గాల వార్తలు

కాని, టునీసియా వార్తా సంస్థ చెప్పడమేమిటంటే, బిజెర్టాను ఆక్రమించుకున్న ఫ్రెంచి సైనికులు మధ్యాహ్నం 12—15 కు తమ ఉత్తరువులు వినని మునిసిపల్ కార్మికులపై కాల్పులు సాగించారని, ఫ్రెంచి సైనికులు నిన్న ముళ్లతీగలు వేయడంవల్ల వేరయిపోయిన ఆరబ్ బస్తీల్లో పూడ్చునని చేయడానికి ఈ కార్మికులు ప్రయత్నించగా, ఫ్రెంచి సైనికులు మరతుపాకులతో మొదట ఒకనిని కాల్చి, పలువురిని గాయపరచారు. ఈ కాల్పులలో ఇద్దరు మరణించారని, 20 మందికి గాయాలు తగిలాయని తర్వాత టునీసియా వార్తా సంస్థ తెలిపింది.

నలుగురి మరణం

కాని, తర్వాత ప్రకటన వివరాలనుబట్టి ఇద్దరు కార్మికులు, ఇద్దరు దారినిపోయేవారు మరణించారని, 40 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

ముఖ్యమైన రోడ్లకు ప్రభుత్వ భవనాలకు అడ్డంకిగా నిన్న రాత్రి నుంచి ఈ ముళ్లతీగలు వేశారని, మరణించిన నాలుగవ వాడి భౌతికదేహాన్ని ఫ్రెంచి సైనికులు ఒక కాలువలో పారేశారని ఈ వార్తా సంస్థ తెలిపింది.

టునీసియా సమాచార కేంద్రాన్ని ఫ్రెంచి సైనికులు దోచుకుని, అక్కడి ఐదుగురి ఉద్యోగులను అపహరించారటగూడా.

20 మంది టునీసియా పౌరులను గూడ ఫ్రెంచి సైనిక శిబిరాలకు లాక్కుపోయారట. టునీసియా పబ్లిక్ ఏక్స్‌ప్రెస్, నావిగేషన్ కంపెనీని ఆక్రమించుకుని, అక్కడి ఉద్యోగులను అవమానపరిచారు. పట్టణంతో ఇతర ప్రాంతాలకు గల రహదారి సంబంధాలు తెగిపోయాయి.

కాళహస్తి, సెప్టెంబర్ 6—బండి ఇరుసులు చోరీ నేరంలో ముద్దాయిలు పాముల పావయ్య మరి ముగ్గురిని మేజిస్ట్రేటు విచారించి వారిని విడుదలచేశారు.

జీవితావసర వస్తువుల ధరలు

ప్రజాసోషలిస్టు పార్టీ అసమ్మతి ప్రదర్శనం

కలకత్తా, సెప్టెంబరు 6—జీవితావసర వస్తువుల ధరలను రాష్ట్రప్రభుత్వం అదుపులో పెట్టలేక పోయినందుకు అసమ్మతి సూచకంగా పశ్చిమ బెంగాల్ ప్రజాసోషలిస్టు పార్టీ నిన్న రాజభవన్ దక్షిణ ద్వారంవద్ద బ్రహ్మాండమైన ప్రదర్శనం జరిపారు.

నినాదాలు చేస్తూ పార్టీ జండాలు నినాదాలు వ్రాసిన తోరణాలు ధరించి అనేక ప్రజలు సుబోధ్‌మల్లిక్ స్క్వేర్‌నుండి ఉత్సవంగా బయలుదేరి వచ్చారు. శాసన సభ సమీపంలో 144 వ సెక్షన్ క్రింద నిషేధించిన ప్రాంతం సరిహద్దు సమీపించగానే పోలీసులు వారిని రాజభవన్ దక్షిణ ద్వారం వద్ద అడ్డగించారు. తర్వాత ప్రదర్శకుల తరపున శాసనసభ్యులు శ్రీ హరిదాస్ మిత్రా శ్రీ సునీల్‌దాస్‌లు ముఖ్యమంత్రిని కలుసుకొని ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

తర్వాత రహదారిపై అడ్డంగా బైఠాయించిన ప్రదర్శకులను ఉద్దేశించి మరొక శాసన సభ్యుడు శ్రీ పంచానన భట్టాచార్జి ప్రసంగిస్తూ, ధరల విషయమై మరొక రోజున ప్రతినిధులను కలుసుకోగలమని ముఖ్యమంత్రి తెలియచేసినట్లు పేర్కొన్నారు. ఆమీదట ప్రదర్శకులు శాంతియుతంగా ఎవరిదోవన వారు వెళ్లారు.

అనంతపురం ఆస్పత్రిలో ఔషధాల చోరీ

ఒక బాలుని అరెస్టు

అనంతపురం, సెప్టెంబరు 6—అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఔషధాలు చోరీ పోయినవని జిల్లా వైద్యశాఖ ఉద్యోగి చేసిన ఫిర్యాదు ఫలితంగా 150 రూపాయలు విలువగల ఔషధాలను ఒక జరుగుబడి కుటుంబానికి చెందిన రవికుమార్ అనే 13 సంవత్సరాల బాలుని వద్ద అనంతపురం టౌన్ పోలీసులు పట్టుకొన్నారు. పోలీసులు ఈ బాలుని సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరు జామీనుపై బాలుని విడుదల చేస్తూ, బాలుని ప్రవర్తనను గురించి విచారణ జరిపించి మంచిమార్గంలో పెట్టడానికి ప్రయత్నం చేయవలసిందిగా మేజిస్ట్రేటు జిల్లా బాలనేరస్థుల ఉద్యోగిని కోరారు.

ఈ బాలుడు ఆస్పత్రిలోని సిబ్బందితో స్నేహం చేసుకొని, ప్రతిదినము ఆస్పత్రికి వచ్చే వాడనీ, సిబ్బంది ఉద్యోగం చేయటానికి బయటికి వెళ్లినా, బాలుడుమాత్రం వారి గదులలోనే వుండటం చాలాకాలంగా జరుగుతూ వుండేదనీ, ఉద్యోగ వర్గాలవారు అంటున్నారు. ఈవిధంగా వుంటూ వుండటంవల్ల ఔషధాలు దొంగిలించటం బాలునికి ఒకవిధమైన విలాసంగా అలవాటు అయినదనీ, లోగడ ఎన్నో పర్యాయములు ఔషధాలను దొంగిలించాడనీ అంటున్నారు. ఈ బాలునిపై పోలీసులు కేసుపెట్టి దర్యాప్తు సాగిస్తున్నారు. (ప. వి.)

మరణశయ్యపై డా॥ ఆవో కోరిక

హంతకుని శిక్షించవద్దని!

షిల్లాంగ్, సెప్టెంబర్ 4—తనను హత్య చేసిన వ్యక్తిని శిక్షించవద్దని నాగా నాయకుడు డా. ఇంకాన్‌గ్లిబా ఆవో మరణశయ్యపై ఉండగా కోరినట్లు తెలుస్తున్నది. హంతకుని డా. ఆవో పోల్చినారనీ, కాని బతికిఉన్న కొద్ది క్షణాలలో పోలీసులకు కావాలనే తెలియజేయలేదని భావన.

హంతకుని ఇంకా అరెస్టు చేయలేదు. అనుమానంపై 40 మందిని నిర్బంధంలో ఉంచారు.

వ్యవసాయ కూలీలకు వేతనాలు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 5—రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను ప్రకటిస్తూ, వీటి అమలుకొరకు రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించారు.

మొదటి ప్రాంతంలో ఈ ప్రాంతాలుంటాయి:—తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలోని కావలి నెల్లూరు కోవ్వూరు తాలూకాలు, నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్, బన్సువాడ, బోధన్ తాలూకాలు. పై జిల్లాలలో మన్య ప్రాంతాలు, పశ్చిమ గోదావరిలోని చింతలపూడితాలూకా, కృష్ణా జిల్లాలలోని తిరువూరు జగ్గయ్యపేట తాలూకాలు గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి వినుకొండ పల్నాడు తాలూకాలూ దీనిలో చేరవు. పాలేళ్లు (జీతగాళ్లు) పెద్దవారికి సాలుకు 500—చిన్నవారికి రూ. 200. కూలీలలో దున్నడానికి నాగలితో వచ్చే వారికి రోజుకు రూ. 4.50—నాగలి లేకుండా వచ్చే వారికి రూ. 2. విత్తులు చల్లడం, మొక్కలు నాటడం రోజుకు రూ. 1.21. కలుపుతీయడం (పురుషులు), రూ. 1.37—స్త్రీలు రూ. 1.00 కోతలు (పురుషులు) రూ. 1.62—స్త్రీలు రూ. 1.20. ఇతర పనులకు పురుషులకు రూ. 1.37—స్త్రీలకు రూ. 1.00.

రెండవ ప్రాంతం:—కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, ఏజెన్సీ ప్రాంతాలు మినహాయించి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు, పశ్చిమ గోదావరిలోని చింతలపూడి తాలూకా, కృష్ణా జిల్లాలోని తిరువూరు జగ్గయ్యపేట తాలూకాలు, గుంటూరు జిల్లాలోని వినుకొండ పల్నాడు సత్తెనపల్లి తాలూకాలు, నెల్లూరుజిల్లా (మొదటి ప్రాంతం తాలూకాలుపోను) పాలేళ్లు (జీతగాళ్లు) పెద్దలకు సాలుకు రూ. 400—చిన్నవారికి రూ. 200. మడక తెచ్చి దున్నే కూలీకి రోజుకు రూ. 4—మడకలేక దున్నడానికి వచ్చే కూలీకి రూ. 1.75. విత్తనాలు చల్లడం, నాట్లు వేయడం రోజుకు రూ. 1.00 కలుపు (పురుషులు) రూ. 1.20—స్త్రీలు రూ. 0.87. కోతలు (పురుషులు) రూ. 1.37—స్త్రీలు రూ. 1.00. ఇతర పనులకు పురుషులు రూ. 1.20—స్త్రీలు రూ. 0.87.

మూడవ ప్రాంతం తెలంగాణా జిల్లాలు, మిగిలిన ఆంధ్రప్రాంతాలు:—

పాలేళ్లకు సాలుకు రూ. 300—చిన్నవారయితే రూ. 150. నాగలి తెచ్చి దున్నే కూలీలకు రోజుకు రూ. 3.00—నాగలి లేకుంటే రూ. 1.50. విత్తడం, నాటటం రూ. 0.87. కలుపు (పురుషులు) రూ. 1.12—స్త్రీలు రూ. 0.75. కోతలు (పురుషులు) రూ. 1.20—స్త్రీలు రూ. 0.87. ఇతర పనులకు పురుషులకు రూ. 1.12—స్త్రీలకు రూ. 0.75.

తా మొకటి తలిస్తే దైవమొకటి తలుస్తుంది

వినాయకుని దొంగలించ యత్నించినవారికి ముప్పు

మద్రాసు, సెప్టెంబర్ 5—తా మొకటి తలిస్తే దైవమొకటి తలుస్తుందనే వచనం నిరూపణ అయ్యే లాగున అర్ధరాత్రిన ఒక వినాయకుని విగ్రహాన్ని దొంగలింప ప్రయత్నించిన నలుగురు అరెస్టు అయి కోర్టు కెక్కవలసిన గతి పట్టింది.

మంగంబాకం సమీపాన కన్నాపురం వద్ద కూమునది మధ్యన ఉన్నట్టి రెండగులల ఎత్తుగల తెల్లరాయి వినాయకుని విగ్రహాన్ని దొంగిలించాలన్న తలంపుతో తిరువళ్లిక్కేణి ప్రాంతంలోని నలుగురు వ్యక్తులు పదినాళ్ల క్రితం అర్ధరాత్రిపూట అక్కడికి ఒక రిక్షా తీసుకొని వెళ్లారు. ఈ విగ్రహం మీద వారికి మోజు కలగడనే గాక వినాయకుని విగ్రహం దొంగిలిస్తే ఏమ కేగాకుండా ఏ ప్రాంతంలో దానిని నెలకొల్పుతారో ఆ ప్రాంతానికి సహా అదృష్టం కలుగుతుం దనే నమ్మకం వారికి ఉండినందువల్లనూ ప్రయత్నానికి వారు సిద్ధపడ్డారట.

వినాయకుని విగ్రహాన్ని ఆ రాత్రి లేవదీసి రిక్షాలో ఎక్కించి తీసుకొనిపోయే టప్పుడు రిక్షాబండి ఆ స్థలం నుండి కొద్ది దూరంకూడా పోకముందే బండి చక్రాలు విరిగి క్రిందికికూలింది. ఈ శబ్దం విని చుట్టుప్రక్కల వారు మేల్కొని దొంగలను పోలీసులకు అప్పజెప్పారు.

ముద్దాయిలపై ఈ కేసును 7వ రాజధాని మేజిస్ట్రేటు శ్రీ బి. కుప్పుస్వామి నాయుడు విచారణచేసి కేసు సందర్భాలను ఆలోచనచేసి ముద్దాయిలు ప్రథమ నేరస్థులు అవడం వల్ల వారిని మందలింపుతో విడుదలచేస్తూ ఉత్తరువు చేశారు. వారినుండి సత్ప్రవర్తనకు హామీకూడా తీసుకున్నారు.

పాక్-అఫ్గన్ సంబంధాల విచ్ఛిత్తి

కరాచి, సెప్టెంబరు 6—

ఆఫ్గనిస్తాన్ ప్రభుత్వం నేడు పాకిస్తాన్‌తో తనకుగల రాజకీయ సంబంధాలన్నిటినీ తెగ తెంపులు చేసుకుంది.

అంతకు క్రితంలో పాకిస్తాన్‌లోని ఆఫ్గన్ రాజకీయేతర కార్యాలయాలనూ (కాన్సులేట్) వాణిజ్య సంబంధాల కార్యాలయాలనూ సెప్టెంబరు 6 లోపుగా మూసివేయాలని తాను జారీ చేసిన ఉత్తరువును పాకిస్తాన్ ప్రభుత్వం ఉపసంహరించుకొననందున, ఆఫ్గనిస్తాన్ ప్రభుత్వం ముందుగానే హెచ్చరించి ఉన్న విధంగా ఈ ప్రతీకార చర్యను తీసుకుంది. పాకిస్తాన్ ఉత్తరువు ప్రకారం పెషావర్, క్వెట్టాలలో ఉండిన ఆఫ్గన్ రాజకీయేతర సంబంధాల కార్యాలయాలనూ, చమన్, ఆచినార్, పెషావర్‌లలో ఉండిన వాణిజ్య సంబంధాల కార్యాలయాలనూ మూసివేశారు.

బ్రిటిష్ మంత్రివర్గ సమావేశం

లండన్, సెప్టెంబరు 6—బుధవారాల క్రితం బ్రిటిష్ పార్లమెంటు విరామం తీసుకొన్నదాదిగా నిన్న మొదటిసారి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, మంత్రివర్గాన్నందరినీ సమావేశపరచి సోవియట్ అణ్వస్త్ర ప్రయోగాలు తిరిగి ప్రారంభం, ప్రపంచ పరిస్థితుల తీవ్రత, బెర్లిన్ విషయంలో దిగదిన పరిణామాలు ఇత్యాది విషయాలను రెండున్నర గంటలసేపు చర్చించారు. తిరిగి మంత్రులను ఎవరి వేసవి విహారాలకు వారిని వెళ్లనిచ్చినప్పటికీ పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నాయో ఉపస్థితిని మించి అంచనా వేయలేదని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నారు. కెన్నెడీ తనూ కలిపి పంపిన విజ్ఞప్తి, తదితర సంప్రదింపులు సంభాషణలూ అన్నీ మాక్మిలన్ మంత్రులకు వివరించారు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి అది కల్తీలేనిది

ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి
నైలుపేట : : గుంటూరు
బాలికలకొఱకు విశాలములైనవి విడిదిలోను బాలురకొఱకు ప్రకాశగిరివారి విడిదిలోను కలవు.
శ్రీ యూనివర్శిటీ, మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి. 1962 సం. మార్చి పరీక్షలకు 4—9—1961 నుండి క్లాసులు ప్రారంభమగును. ...
చతుర్వేదుల మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City.

వర్షం యిబ్బంది లేదు...

వర్షం, చల్లనిగాలి వలన, మంచు మరియు దుమ్ము వలన కలిగే దగ్గుకు కాస్ప్రో ... దగ్గును ఉపశమింపజేసి గొంతు నొప్పిని పోగొట్టును.
కాస్ప్రో దగ్గును ఉపశమనమునిచ్చే తియ్యని బిళ్లలు
APHALI
KASPRO

మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు...

మీ కుటుంబములోనివారు ఎవరైనా తలనొప్పి, ఒళ్లు నొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉంటే ... సారిడన్ ... ఒక సారిడన్ ...
సారిడన్ వాడండి

ఒకే బిళ్ల చాలును
'రోష్' తయారు

సమితిపై యుద్ధం ప్రకటించాలి

కటాంగా శాసనసభ్యుల ఉద్రేకం

ఎలిసబెత్‌విల్, సెప్టెంబరు 6—కటాంగాను చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని తెలుపుతూ కటాంగా నాయకుడు మోయిస్ షోంబే ఏర్పాటుచేసిన కటాంగా పార్లమెంటు (శాసనసభ) సమావేశం చాలా ఉద్రేకపూరితమైన వాతావరణంలో జరిగింది. సమితిపై యుద్ధం ప్రకటించాలని కొందరు సభ్యులు కేకలు వేశారు.

"జరిగిందేదో జరిగింది. ఇకచాలు. సమితికి కటాంగా ప్రభుత్వం ఇకమీదట చేనికీ ఏలాటి అవకాశాలనూ కల్పించదు" అని కటాంగా విదేశాంగ మంత్రి శ్రీ ఎం. ఎవారిస్ట్ కింబా తెలియజేశారు.

ఒరిస్సాలో మాజీ పాలకుల బంధువులు

భత్యాల ఆపుదల

భువనేశ్వర్, సెప్టెంబరు 5—మాజీ పాలకులకు ఇస్తున్న భత్యాలను అక్టోబరు 1 నుంచీ ఆపుచేయవలసినదిగా ఒరిస్సా ప్రభుత్వం ఆదేశించినట్లు ఆంతరంగిక మంత్రి శ్రీ బీజు పట్నాయక్ శాసనసభలో తెలిపారు.

డా. రాంప్రసాద్ మిశ్రా ప్రశ్నకు జవాబిస్తూ ఈ చర్యవల్ల ప్రభుత్వానికి రు. 319 వేలు మిగులుతుందని మంత్రి తెలిపారు. మాజీ పాలకుల బంధువులు కొందరికి మాత్రం ప్రత్యేక పరిస్థితులలో పునరావాస సౌకర్యాలు చేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా మంత్రి తెలిపారు.

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి

బ్రాడీపేట, గుంటూరు.

ఈ కళాశాలలో పనిచేయుటకు అనుభవము గల సైన్సు బి. ఇడి. కావలెను. వెంటనే దరఖాస్తులు పంపేది.

టెండరు నోటీసు

టెండరు నోటీసు

నాడీ జ్యోతిషం

అల్జీరియాలో జాతీయ ఉద్యమంపై హింసలు

రెండు రోజులలో 80 మందిని వధించారట

అల్జీర్స్, సెప్టెంబరు 6—గత 48 గంటలలోనూ అల్జీరియా జాతీయవాదులను 80 మందిని తాము అరెస్టు చేయడం హతమార్చడం జరిగిందని ఇక్కడున్న ఫ్రెంచి సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఓరాన్ పట్టణంలో నేడు ప్లాస్టిక్ బాంబులు పేలి కొన్ని ఇళ్ళు ధ్వంసమయ్యాయనీ, ఒక శ్వేత జాతీయునికి చెందిన ధాన్యపు కొట్టు కూడా నాశనమయిందనీ తెలుస్తోంది. అయితే ఎవరికీ ఏలాటి హాని కలుగలేదట.

పారిస్ ఉత్తర భాగంలో నేడు ఒక పోలీసు ఉద్యోగి సహాయకుడైన శ్రీ డానియెల్ అనే పేరుగల వ్యక్తిని ఎవరో తుపాకితో కాల్చి చంపారు.

హంతకుడు అల్జీరియా జాతీయుడని అనుమానిస్తున్నారు. శ్రీ డానియెల్ను అతని సహాయకుడైన పోలీసు ఉద్యోగిగా పొరపాటుపడి చంపి ఉంటారని కూడా అనుకొంటున్నారు.

బెర్లిన్‌లో రష్యన్లకు పాశ్చాత్యులంటే అత్యంతకులు

అమెరికన్ సేనాపతికి రష్యన్ సేనాపతి ఆక్షేపణ

ముగ్గురు సియోల్ సైనికులకు శిక్ష

డాక్‌హో స్థావరం కమ్యూనిస్టుల వశం

110 మంది దక్షిణ వియత్నాం సైనికుల మృతి

సైగాన్, సెప్టెంబరు 5—గత శుక్రవారంనాడు దక్షిణ వియత్నాం కమ్యూనిస్టు గెరిల్లా దళాలు ఆక్రమించుకున్న డాక్‌హో స్థావరాన్ని పునః స్వాధీనం చేసుకోడానికి జరిపిన ప్రయత్నంలో దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికులు 110 మంది చావడం, గాయపడడం, తప్పిపోవడం జరిగిందని తెలుస్తోంది.

తప్పిపోయినవారిలో ఒక క్యాథలిక్ మత గురువు కూడా ఉన్నారని తెలుస్తోంది.

సైగాన్‌కు ఉత్తరాన 300 మైళ్ళ దూరంలో కాంటూం రాష్ట్రంలోని అడవులలో ఉన్న ఈ డాక్‌హో స్థావరం పరిసరాలలో ...

విమానాల బందిపోటు దొంగలకు మరణశిక్ష

సకిలి ఫ్యాన్‌పోర్టులతో బ్రిటన్ ప్రయాణం

ఇసోకోగాఁగాం పోర్చుగీసు సైనికుల స్వాధీనం

డాక్టర్ సుబోధ్ మిత్ర మరణం

సుప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త

కలకత్తా, సెప్టెంబరు 6—కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు చిత్తరంజన్ క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టరు అయిన డాక్టర్ సుబోధ్ ...

చైనాచే నేపాల్‌లో ఫ్యాక్టరీల నిర్మాణం

రష్యాలో అమెరికా గూఢచారులు

పర్యటన పేరుతో తిరుగుతున్నట్లు ఆరోపణ

లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం

సమితికి వ్యతిరేకంగా అల్లర్లు

టోకియోలో అమెరికా కాల్పులు

పూజీ పర్వతం వద్ద రైతులను ఖాళీచేయించేందుకు

టోకియో, సెప్టెంబరు 5—ఇక్కడి వ్యవసాయదారులు పూజీపర్వతం మొదటిలో స్థలాన్ని ఖాళీచేయడానికి తిరస్కరించినందుకు అమెరికా సైనిక శకటం హెచ్చరిక కాల్పులు జరిపింది. కానీ ఈ కాల్పులు రైతులను మరింత ప్రకోపితులను చేసినవి. అమెరికా నౌకాదళం కవాతు జరిపే ఆవరణలో ప్రదర్శనలు జరిపారు.

అమెరికా జపాన్ సైనికుల విన్యాసాలకు అడ్డురాకుండా ఉంటే రైతులకు వేరేచోట 600 హెక్టర్లు వరిచేలను ఇస్తామని మంత్రి మండలి సమావేశంలో తీర్మానించారు.

కెన్యా స్వాతంత్ర్యం

1962 ఫిబ్రవరిలో సాధ్యపడదని ప్రకటన

నైరోబీ, సెప్టెంబరు 5—కెన్యాకు 1962 ఫిబ్రవరి 1న స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరడం ...

కువాయత్‌లో భారతీయులు

సైనికులు-నాగామండగుల మధ్య ఘర్షణలు

53 మంది మృతి: లోక్‌సభలో వివరణ

దక్షిణ ఆఫ్రికా భారతీయుల వెట్టుబడి తరలింపు

శ్రీ మొరార్జీ దేశాయ్ సూచన

అంటువ్యాధి రూపంలో ఉబ్బసం ప్రకోపం

ఇద్దరి మృతి, నూరుమంది విపన్నస్థితి

బెర్లిన్‌లో ఫ్రెంచి సైనికుల హత్యారోధక పర్యటలు

కెన్నెత్ కువాండాకు విషప్రయోగం

లండన్‌లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారట

లండన్, సెప్టెంబరు 5—ప్రస్తుతం ఇక్కడున్న ఉత్తర రొడీషియా సమైక్య జాతీయ స్వాతంత్ర్య పక్షం నాయకుడు శ్రీ కెన్నెత్‌కువాండాకు ఎవరో విషప్రయోగం చేశారని తెలుస్తోంది. వారిప్పుడు ఇక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఒక వారంరోజుల క్రితం నుండి శ్రీ కువాండా మలేరియా జ్వరంతో బాధపడుతూ ఉండినారనీ, మూడు రోజుల క్రితం వీరి ఆహారంలో ఎవరో విషాన్ని ప్రయోగించారనీ అందువల్ల డాక్టర్ల సలహాపై వీరు పడక నుండి ప్రక్కకు రావడం లేదనీ ఇక్కడున్న ఒక ఉద్యోగి తెలియజేశారు.

ఉత్తర రొడీషియాకు బ్రిటన్ ప్రతిపాదించిన నూతన రాజ్యాంగానికి వ్యతిరేకంగా అమలు జరుపుతున్న సహాయ నిరాకరణోద్యమ నూతన దశను ప్రారంభించడానికై వెంటనే స్వదేశానికి తిరిగి రావలసిందిగా ఉత్తర రొడీషియాలోని సమైక్య జాతీయ స్వాతంత్ర్యోద్యమ నాయకులు కొందరు శ్రీ కువాండాకు తంతివార్తలు పంపారనీ, దాని ప్రకారం శ్రీ ...

రొడీషియాలో కల్లోల పరిస్థితి

థాయ్‌లాండ్‌లో మాజీరాణి హత్య

పోలీసులు చాలా గట్టిగా పరిశోధిస్తున్నారట

కొలంబియాలో పడవ ప్రమాదం

25 మంది మరణం: 12 మందికి గాయాలు

రేడియో

(శుక్రవారం, సెప్టెంబర్ 8)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: రవీంద్ర సంగీతం, 6—55 కార్యక్రమ వివరణ, 7—0 తె. వా., 7—15 ఐ. చెల్లాయ్: వీణ, 7—40 గాంధీకథ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 స్త్రీ సంసార్ (హిందీ), 1—30 శాస్త్రీయ సంగీత్, 1—50 తె. వా. 2-10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమం, (ఉర్దూ), 7—00 తె. వా., 7—15 గాంధీకథ, 7—30 కర్నాటక సంగీత కచేరీ, (మద్రాసునుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 కర్నకం రంగాచారి, 1—00 కర్నకం రంగాచారి, 2—00 ఐ. చెల్లాయ్: వీణ, 2—30 ...

విజయవాడ

మద్రాసు (ఎ)

మద్రాసు (బి)

పాకిస్తాన్ ఆహారధాన్యాల ఉత్పత్తి

ఢిల్లీలో ఇల్లుకూలి బాలిక మృతి

'అనాసిన్'

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబులు, జ్వరము, పళ్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.

2. అనాసిన్ నరముల పోట్లను శమనపరచును. అనాసిన్ నరముల బిగువును చాలాగుణవంతంగా సడలించి మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.

3. అనాసిన్ నీరసమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అనంతరం తరుచుగా సంభవించు నీరసమును పోగొట్టును.

4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ సూత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరములను తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.

ఆరోగ్యకరంగా సీలుచేయబడినట్టి సిలో ఫేన్ పేకెట్లులో లభించును 2 బిళ్లలు 13 న. పై మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

Z.44-TEL.

ఐరోపా వ్యాపార మండలంలో బ్రిటన్ ప్రవేశ సంకల్పం

రాజ్యసభలో ఆందోళన: ప్రత్యామ్నాయ పద్ధతులపై శ్రీ మొరార్జీ విశ్వాసం

ఢిల్లీ, సెప్టెంబర్ 6—ఐరోపా సమష్టి వ్యాపారమండలంలో బ్రిటన్ చేరిక విషయమై నిన్న రాజ్యసభలో వివిధ రాజకీయ పార్టీల సభ్యులు గొప్ప ఆందోళన వెల్లడించారు.

ఈ విషయమై లోగడ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ చేసిన ప్రకటనపై 2 గంటల సేపు జరిగిన చర్చలో బ్రిటన్ చేరిక గూర్చి సభ్యులు అనేక రకాలుగా అర్థం చెప్పారు!

చర్చను ప్రారంభించిన శ్రీ భూపేశ్ గుప్తా (కమ్యూనిస్టు) తన గుత్త ఆధిపత్య రక్షణకోసం కామన్‌వెల్తు దేశాలకు ద్రోహం చెయ్యడమే బ్రిటన్ సంకల్పమని పేర్కొన్నారు.

శ్రీ హృదయనాథ్ కుంజ్రూ (స్వతంత్రసభ్యుడు) దేశాన్ని క్లిష్ట పరిస్థితి ఎదుర్కొంటున్నదని భారత జాతి తన సర్వశక్తులను ఒడ్డి ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవాలని చెప్పారు.

శ్రీ పి. యన్. సప్రూ (కాంగ్రెస్) ఈ విషయమై ఇంగారు చెందవలసిన అవసరం లేదని భావిస్తున్నట్లు చెప్పారు.

బ్రిటన్ సమష్టి వ్యాపార మండలంలో ప్రవేశించడం మూలాన ఏర్పడేపరి స్థితిని ఎదుర్కొనేందుకు భారత దేశ వ్యాపారాన్ని బహురకాలుగా వృద్ధిచేయాలని ఎగుమతులవిషయంలో ఇతర దేశాలతో పోటీచేసి నెగ్గేందుకు చౌక ధరలకు వస్తువులు ఉత్పత్తి చేయాలని సభ్యులు సూచించారు.

సోషలిస్టు దేశాలలో ఆఫ్రికా, ఆసియా దేశాలలో వ్యాపార విస్తరణకు అవకాశాలు ఉన్నందువల్ల భారత దేశం ఆ దేశాలతో తన వ్యాపారం పెంపొందించుకోవాలని శ్రీ భూపేశ్‌గుప్తా, శ్రీ పి. రామమూర్తి కోరారు. తేయాకులాంటి ముఖ్య వస్తువుల ఎగుమతిని జాతీయం చేయాలని, భారతీయ బ్యాంకుల ద్వారా ఎగుమతులు జరిపించాలని కూడా కోరారు. బ్రిటన్ సమష్టి వ్యాపార మండలంలో ప్రవేశించడంవల్ల భారత దేశ వస్త్రాలు, జనపనార వస్తువులు మరికొన్ని వస్తువుల ఎగుమతికి విఘాతం కలిగి సాలీనా దాదాపు రు. 20 కోట్ల విలువగల ఎగుమతులు తగ్గి పోవచ్చునని శ్రీ గుప్తా అన్నారు.

శ్రీ లోహిత్‌దేవ్ (ప్రజా సోషలిస్టు) బ్రిటన్‌తో సన్నిహితమైన సంభాషణలలో నిమగ్నమై ఉన్న ఆర్థిక మంత్రిని చిక్కుల పాలు చేసే విషయాలు ఏవీ ప్రస్తుతం చెప్పరాదని అన్నారు.

మొరార్జీ సమాధానం

మొరార్జీదేశాయ్ చర్చకు సమాధానమిస్తూ సభ్యులు ఆందోళనతో ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. సమష్టి వ్యాపార మండలంలో ప్రవేశించడం వాస్తవంగానే కష్టమని పేర్కొన్నారు. అట్లా చేయవలసిన అవసరం బ్రిటన్‌కు ఎదురు అయిందని, ఆర్థికంగా బలహీనమైన బ్రిటన్ కామన్‌వెల్తు దేశాలకు సహాయకారిగా ఉండదని వివరించారు. వీలైనంతవరకు కామన్‌వెల్తు దేశాల శ్రేయస్సును రక్షించాలని బ్రిటన్ కోరుతున్నది. కాని ఈ రక్షణల విషయం ఆ వ్యాపార మండలంలోని దేశాలపై ఆధారపడి ఉన్నదని చెప్పారు.

భారతదేశ ఎగుమతులను బహుముఖంగా అభివృద్ధి చేయాలనే సూచనతో శ్రీ మొరార్జీ దేశాయ్ ఏకీభవిస్తూ వాస్తవంలో ఈ విషయమై ఇదివరకే కృషి ప్రారంభించి కొనసాగుతున్నదని పేర్కొన్నారు. బ్రిటన్ సమష్టి వ్యాపార మండలంలో ప్రవేశించినప్పుడు భారతదేశ ఎగుమతి వ్యాపారానికి రక్షణ లభించనప్పుడు ప్రత్యామ్నాయ పద్ధతులు కొన్ని ఉన్నవి. కాని వాటిని గూర్చి ఇప్పుడు చర్చించడం వివేకవంతమైన విషయం కాదు అని వివరించారు.

ప్రధాన వస్తువుల ఎగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలనే సూచనను ప్రస్తావిస్తూ అలాంటి సమస్యలపై ప్రభుత్వానికి వాస్తవిక దృక్పథం కలదని చెప్పారు. రాజ్యాంగ చట్టంక్రింద హామీ ఇచ్చిన స్వాతంత్ర్యాన్నికాపాడుతూ దేశ శ్రేయస్సు దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకొంటారని వివరించారు.

భారతదేశ ఎగుమతుల రక్షణకు బ్రిటన్ శక్తివంచనలేకుండా పాటుపడుతున్నదని ఆర్థిక మంత్రి సభకు హామీ ఇచ్చారు. బ్రిటన్ కృషి విఫలమైనప్పుడు భారతదేశం చిక్కులను ఎదుర్కొన వలసి వచ్చే ఎడల ఆర్థిక పరిస్థితిని తప్పక ఎదుర్కొంటామని, దానిమూలంగా మేలుకూడా కలుగవచ్చునని చెప్పారు.

పత్రికల పుటలను బట్టి ధరలు

నిరవధికంగా వాయిదాకు రాజ్యసభ ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 5—పత్రికల పుటలను బట్టి ధరలను ప్రచురించాలన్న శాసనాన్ని లోక్‌సభవలె రాజ్య సభకూడా నిరవధికంగా వాయిదా వేస్తూ తీర్మానించింది. ఇదివరలో కేంద్రం ప్రకటించిన పత్రికల ధరల నిబంధనల కాలపరిమితి ఈ వారంతో ముగియనున్నది.

ఈ ఉత్తరులు సరికాదని సుప్రీంకోర్టులో న్యాయ విచారణ జరుగుతున్నందున, త్వరపడి ఏలాటి చర్యలు తీసుకొనకుండా నిరవధికంగా వాయిదా వేయటం సముచితమని కేంద్ర సమాచారశాఖమంత్రి డాక్టర్ కేస్కర్ అన్నారు. ఈ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు తీర్పు తర్వాత తామే చర్య తీసుకునేదీ ఇప్పుడే చెప్పజాలనని కూడా వీరన్నారు. పత్రికల ప్రచురణకు అవసరమైన కాగితాల ధరలు ఏవిధంగానూ పెరుగ లేదనీ, సరఫరా కూడా ఇదివరకంటె కొంత మెరుగు పడినదనీ వీరన్నారు.

రాబోవు జాతీయ ఎన్నికలవరకూ ఈ పత్రికల ధరల శాసనం అమలుజరుపకుండా వాయిదా వేయటం మంచిదని శ్రీ ఎ. డి. మణి (మధ్యప్రదేశ్) సూచించారు. శ్రీ మణి పత్రికా మండలిలో సభ్యులుగా ఉన్నారు. పత్రికల ధరల పట్టికను నిర్ణయించడంలో కాగితం ఉత్పత్తిలోటును గుర్తించే చేశామనీ ధరలు విపరీతంగా పెరిగితే చిన్న పత్రికలు దెబ్బ తింటవనీ 10 వేల లోగా అమ్ముడు పోతున్న చిన్న పత్రికలకు ఏదోవిధంగా రక్షణ కల్పించాలని శ్రీ మణి అన్నారు.

తీస్తానది వంతెన ప్రమాదం

37 మంది పత్తా లేదు

ఢిల్లీ, సెప్టెంబరు 5—"తీస్తానదిపై నిర్మాణంలో ఉన్న వంతెన విరిగి లోయలో కుప్ప కూలడం వల్ల ఇద్దరు ఉద్యోగులు ఇద్దరు జూనియర్ కమిషన్డ్ ఉద్యోగులు మరి ఎనిమిది మంది ఇతర ఉద్యోగులు 25 మంది ప్రభుత్వ కార్మికులు— మొత్తం 37 మంది పత్తా తెలియడం లేదు. వీరు మునిగి పోయిఉంటారని భావన—" అని రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య లోక్ సభలో తెలిపారు.

శ్రీ రఘురామయ్య ఇంకా ఇట్లా తెలిపారు: "వంతెనకు పోటీపెట్టిన కాంక్రీటు స్తంభాలు పగులు వారడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనను గురించి ఒక సైనికోద్యోగి దర్యాప్తు చేస్తున్నారు. మరణించినవారి కుటుంబాలకు నష్ట పరిహారం ఇచ్చే విషయమై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది.

ప్రమాదాన్ని గురించి వివరంగా చర్చించే నిమిత్తం సమావేశాన్ని వాయిదా వేయాలని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రభృతులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ రఘురామయ్య పై విషయాలు వివరించారు.

వాయిదా వేయడానికి సభాపతి తిరస్కరించారు. ఇంకా వివరాలు ఉంటే తెలియజేయవలసిందిగా కోరారు.

గుంటూరులో తపాలా బట్వాడా ఏర్పాట్లు

హైదరాబాదు, ఆగస్టు 31—గుంటూరు పట్టణంలో కలెక్టరేట్ సబ్ పోస్టాఫీసును సెప్టెంబరు 1 నుంచీ తపాలా బట్వాడా కార్యాలయంగా మార్చారు. ఇదివరకే, యీ పట్టణంలో మూడు తపాలా బట్వాడా కార్యాలయాలున్నాయి. అవి గుంటూరు హెడ్ పోస్టాఫీసు, అరండల్‌పేట—గుంటూరు, చౌదరీపేట—గుంటూరు పోస్టాఫీసులు.

ఆ తపాలా మండలాల నెంబర్లూ, ఆ కార్యాలయాల వల్ల సౌకర్యం కలిగే ప్రాంతాలపేర్లూ:

గుంటూరు హెడ్ పోస్టాఫీసు, గుంటూరు ఏబర్లీపేట, ఆనందపేట, ఆంధ్రరత్న రోడ్డు: బందరు బజారు, బస్‌స్టాండు, చౌరస్తా, ఏలూరు బజార్, కొత్తపేట, పట్నంబజార్, నెహ్రూనగర్, పాత గుంటూరు, రైలుపేట, సంగడి గుంట, కాలేజి రోడ్డు.

అరండల్‌పేట—గుంటూరు—2:— అమరావతి రోడ్డు, అరండల్‌పేట, భారత్‌పేట, బ్రాడీపేట, చంద్రమౌళి నగర్, కోబాల్డ్‌పేట, కొరిటిపాడు, పండరీపురం, రామన్నపేట, కృష్ణనగర్, బొంగరాలబీడు.

చౌదరీపేట—గుంటూరు —3:— చౌదరీపేట, బృందావనం గార్డెన్సు, గుజ్జనగుండ్ల, ప్రకాశ్ నగర్, స్తంభాల గరువు, సమ్మతీపేట, శ్రీరామపురం,

గుంటూరు కలెక్టరేట్ గుంటూరు—4:— కలెక్టర్ కాంపౌండ్, డి. యస్. పి. కాంపౌండు, కప్పవారితోట, కంగారకుంట, అనంతతీర్థ అగ్రహారం, మహబూబ్ నగర్, పట్టాభిపురం, (పాత, కొత్త) జనపనార మిల్లులు, రామనామ క్షేత్రం, శ్రీనివాసరావు తోట, మస్తాన్ దర్గా, నగరం పాలెం, గుండరావుపేట, చంద్రమౌళీశ్వర అగ్రహారం.

చిరునామాలలో తపాలా బట్వాడా మండల నెంబరును పేర్కొనడం వల్ల తపాలును చిరునామా దార్లకు త్వరితంగా అందచేయ వీలవుతుంది.

కోయంబత్తూరులో నావికుల కొత్త స్థావరం

"ఐ. యన్. యస్. హంస" కేంద్రానికి ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, సెప్టెంబరు 5—ఇక్కడ ఐ. యన్. యస్. హంస నావికుల కొత్త కేంద్రం ప్రారంభోత్సవం కొచ్చి నౌకాధికారి కమోడోర్ ఆర్. యస్. డేవిడ్ అధ్యక్షత క్రింద జరిగింది.

ఢిల్లీ నౌకా ప్రధాన కార్యాలయంనుండి అందిన అధికార ఉత్తరవు కొత్త స్థావరం అధికారియైన కమాండర్ టి. చక్రవర్తి "హంస" పతాకాన్ని జాతీయ పతాకంతోపాటు ఎగురవేస్తూ చదివారు. "ఐ. యన్. యస్. హంస" నావికులు సైనిక వందనం చేశారు. కమోడోర్ డబ్ల్యు. కర్బి, కమోడోర్ శ్రీ ఖండే, కమోడోర్ పి. యన్. పరాశర్ హాజరైనారు.

ఇక్కడికి 15 మైళ్ల దూరంలో ఉంటున్న సూలూరు విమాన కేంద్రం యీ దినంనుండి పై కేంద్రంలోని భాగమవుతుందని కూడా ఒక అధికారి ఉత్తర్వు లె. ఆర్. గ్రెవాల్ చదివారు.

క్రీడా లోకం

ఆస్ట్రేలియనులకు గెలుపు

ఉద్వేగంతో 141 నిమిషాలలో 283 పరుగులు

హేస్టింగ్సు, సెప్టెంబర్ 5—ఆస్ట్రేలియనులు అత్యంత వేగంతో 141 నిమిషాలలో 283 పరుగులు సాధించి ఆర్థర్ గిల్లిగన్ జట్టుపై నేడు 3 వికెట్ల తేడాతో గెలిచారు.

నీల్ హార్వే, బ్రియాన్‌బూత్ అసమాన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ ఉద్వేగంతో విశేష పరుగులను సంపాదించారు. హార్వే 45 నిమిషాలలో 65 పరుగులు, బూత్ 51 నిమిషాలలో 73 పరుగులు గావించారు. ఈ ఉభయులూ ఒక అరగంటలోగా 4 వికెట్లకు 87 పరుగులను మొత్తానికి చేర్చారు.

బాబి సింప్సన్ (30) వాల్ర్‌గేట్ కలిసి మొదటి వికెట్ భాగస్వామ్యంలో 35 నిమిషాలకు 51 పరుగులు గావించి యీ ఉరవడి పెట్టారు. అలెన్ డేవిడ్సన్ అనంతరం 55 నిమిషాలలో 60 పరుగులు సంపాదించి విజయాన్ని సిద్ధింపజేశారు.

పర్యటకుల కడపటి పోటీ

ఆస్ట్రేలియన్ పర్యటకులు రేపు టి. యన్. పియర్సు జట్టుతో తమ పర్యటన కడపటి పోటీని ఆడతారు. రిచీబెనాడ్ యీ పోటీలో ఆస్ట్రేలియన్ జట్టుకు నాయకత్వం వహిస్తారు. జట్టు సభ్యులు:—ఆర్. సింప్సన్, బి. జర్మన్, జి. వీల్, పి. బర్జ్, బి.బూత్, ఆర్. బెనాడ్, కె మాకే, జి. మెకెన్జీ, ఐ. క్విక్, యల్‌క్లిన్, ఆర్. గాంట్, 12వ మనిషి డబ్ల్యు. లారి.

లావర్ క్వార్టర్ ఫైనలుకు చేరిక

అమెరికా టెన్నిస్ పందాలలో మెకెన్లీ ఓటమి

ఫారెస్టుహిల్స్, సెప్టెంబర్ 5—వింబుల్డన్ విజేత రాడ్‌లావర్ (ఆస్ట్రేలియా) నిన్న ఇక్కడ లాండిలాయిడ్ అనే 19 యేండ్లవానిని 6—1, 6—2, 6—2 తో ఓడించి అమెరికా టెన్నిస్ పందాల క్వార్టరు ఫైనలు చేరుకున్నాడు.

వేరొక పోటీలో విడ్బెరిడ్ (అమెరికా) చక్ మెకెన్లీని (అమెరికా) 6—3, 9—7, 3—6, 6—3తో తలవని తలంపుగా ఓడించాడు.

మరి ఇద్దరు సీడెడ్ ఆటగాళ్లు రాయి ఎమర్సన్ (ఆస్ట్రేలియా) రాక్ హెూంబర్స్ (అమెరికా) తమ మూడవ వరుస పోటీలను సులభంగా గెలిచారు.

స్త్రీల సింగిల్సులో ఆంగెలా మార్టిమర్ లిన్ హేన్సు 6—3, 6—0 తో ఓడించింది. మిస్ ఆన్ హేడన్, షీలా మతోషెక్‌ను 6—0, 6—0 తోను ఓడించారు.

మద్రాసు మెడికల్‌కు ట్రోఫీ

మద్రాసు, సెప్టెంబర్ 5—మద్రాసు మెడికల్ కాలేజి పచ్చియప్ప కాలేజిని 2—1 పోటీలతో కళాశాలల టెన్నిస్ పందాలలో ఓడించి యస్. కృష్ణస్వామి ట్రోఫీని వరుసగా మూడో యేడు గెలుచుకుంది.

కళాశాలల హాకీలో లయోలాకు విజయం

మద్రాసు, సెప్టెంబర్ 5—కళాశాలల హాకీ పోటీలలో లయోలా కాలేజి, నిన్న పాలిటెక్నిక్ కాలేజిని 1—0 గోలుతో ఓడించి చాంపియన్‌షిప్ గెలుచుకుంది. పింటో ఏకైక గోలును వేశాడు.

వేరొక పోటీలో లాకాలేజి జట్టు వివేకానందను 7—0 గోలుతో గెలిచింది. లాకాలేజీ జట్టు నాయకుడు ఇర్షాద్ అలి వరుసగా రెండు హాట్ ట్రిక్కులతోసహా అన్ని గోలులు ఆయనే సాధించాడు.

మార్ ఇవానియస్ జట్టుపై లాకాలేజి గెలుపు

బెస్ట్రామ్ వాలీబాల్

మద్రాసు, సెప్టెంబర్ 5—లాకాలేజి జట్టు త్రివేంద్రం మార్ ఇవానియస్ కాలేజి జట్టును నిన్న వాలీబాల్ ఫైనలులో ఓడించి బెస్ట్రామ్ స్మారక ట్రోఫీని గెలుచుకుంది. (15, 15–13, 11—15, 9—15, 17—15).

ఫాదర్ టి. యస్. సెకీరా లా కాలేజి జట్టు నాయకునికి ట్రోఫీని బహూకరించారు.

ఈతపోటీలో సోవియట్ దేశస్థుని విజయం

మాస్కో, సెప్టెంబర్ 5—ఇదివరకు ఆమోదముద్ర పడిన 200 మీటర్ల యీత పోటీ స్వంత యూరోపియన్ రికార్డు స్థాపించిన లియోనిడ్ ఉలెన్ సికోవ్ (రష్యా) నేడు 2 నిమిషాలు 35—6 క్షణాలలో సాధించి 1—7 క్షణాల తక్కువ కాలంలో పోటీని నెగ్గి తన రికార్డును అధిగమించాడు.

గ్రిగరి ప్రొకొపెంకో రెండవస్థానం వహించాడు.

కడపటి పోటీలో ఆంధ్ర పోలీసు గెలుపు

శివకుమార్‌లాల్ ఫుట్‌బాల్

హైదరాబాదు, సెప్టెంబరు 4—ఈ సంవత్సరం లీగ్ ఛాంపియనులు ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు నేడు తిరిగి జరిగిన ఫైనలులో ఇ.యం.ఇ. జట్టును ఏకైక గోలుతో ఓడించి శివకుమార్ లాల్ ఫుట్‌బాల్ కప్‌ను గెలుచుకున్నారు. విజయం చేకూరిన ఏకైక గోలును అబ్దుల్లా ఆట ముగియుటానికి 5 నిమిషాలు ముందుగా వేశాడు.

రాయలసీమ బ్యాంకు ఖాతాదార్లకు చెల్లింపు

ప్రథమంలో 50 శాతం ఇస్తారు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 6—ఇండియన్ బ్యాంకులో కలసిపోయిన రాయలసీమ బ్యాంకుకు సంబంధించిన ఖాతాదార్లకు ప్రథమంలో తమ డిపాజిట్ల మొత్తంలో 50 శాతం చెల్లించటం జరుగుతుందనీ, కొద్ది మాసాలలోగా మిగతా మొత్తాన్ని చెల్లిస్తారనీ మద్రాసులోని ఇండియన్ బ్యాంకు ఉపకార్యదర్శి శ్రీ టి. ఆర్. రావు అన్నారు.

రాయలసీమ బ్యాంకుపై ప్రథమంలో మారిటోరియం ప్రకటించటం జరిగింది. తర్వాత ఆ బ్యాంకును ఇండియన్ బ్యాంకుతో విలీనం చేస్తూ ఉత్తర్వులు జరిగాయి. గత శుక్రవారం ఇండియన్ బ్యాంకు అనుబంధ సంస్థను అనంతపురంలో ప్రారంభించారు. ఈ ఉత్సవానికి మాజీ జిల్లా కలెక్టరు శ్రీ బి. జోగప్ప అధ్యక్షత వహించారు.

1907 నుండి ఇండియన్ బ్యాంకు చేస్తున్న సేవ, సాధించిన అభివృద్ధిని గురించి శ్రీ టి. ఆర్. రావు వివరంగా చెప్పారు. బ్యాంకు వాటా ధనం రు. 1 కోటి వరకూ వున్నదనీ, లాభదాయకంగానే పని చేస్తున్నదనీ, ప్రాంతీయ క్షామనివారణకు, లాభదాయకమైన అన్ని కార్యక్రమాల క్రింద ఇండియన్ బ్యాంకు ఆర్థిక సహాయం చేస్తుందని శ్రీ రావు హామీ ఇచ్చారు.

బ్యాంకు ప్రతినిధి శ్రీ జి. వి. స్వామి స్వాగతం చెప్పారు. రాయలసీమ బ్యాంకు పూర్వ చరిత్రను గురించి శ్రీ ఆర్. తిప్పయ్య గుప్త ఉపన్యసించారు. జిల్లాలోని పారిశ్రామిక కార్యక్రమం క్రింద బ్యాంకువారు హెచ్చుగా ధన సహాయం చేయాలని శాసన సభ్యుడు శ్రీ పి. రామాచార్యులు కోరారు. శ్రీ పి. సుబ్బరామయ్య శాస్త్రి వందన సమర్పణ చేశారు.

హైదరాబాదులో వైమానిక సిబ్బంది ఎన్నికలు

హైదరాబాదు, సెప్టెంబరు 6—సెప్టెంబరు 12 వ హైదరాబాదులోని బేగంపేట విమానాశ్రయంలో వైమానిక ఉద్యోగులుగా ఆర్బీదు చేయటానికి అభ్యర్థుల ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికను ప్రూవాలోని వైమానిక శాఖ రిక్రూటింగ్ ఆఫీసరు నిర్వహిస్తారు. భారత వైమానిక శాఖకు సంబంధించిన విమానాశ్రయాలలో పనిచేయటానికి సిబ్బందికి శిక్షణ యివ్వటం జరుగుతుంది. అభ్యర్థుల వయఃపరిమితి 17—20 మధ్య వుండాలి. శిక్షణలో చేరగోరువారు బేగంపేట విమానాశ్రయానికి దరఖాస్తు చేసుకోవాలి.

పలమనేరు క్రికెట్ క్లబ్‌కు విజయం

పలమనేరు, సెప్టెంబర్ 3—పలమనేరు క్రికెట్‌క్లబ్ జట్టుకున్నూ స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జట్టుకున్నూ జరిగిన క్రికెట్ పోటీలో పలమనేరు క్రికెట్ క్లబ్‌జట్టు 48 పరుగుల తేడాతో గెలిచింది. యం. లోకనాథం, బి. వరదరాజులు అతి నైపుణ్యంతో బ్యాట్‌చేసి పై విజయానికి తోడ్పడినారు.

స్కోరు వివరములు:—పలమనేరు క్రికెట్ క్లబ్ జట్టు:—151 పరుగులు. బి. వరదరాజులు 46 పరుగులు, యం. లోకనాథం 35 పరుగులు, (శల్వరాజు 36 పరుగులకు 4 వికెట్లు), యస్. రత్నయ్య 39 పరుగులకు 4 వికెట్లు). జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జట్టు: 103 పరుగులు. షంషీర్ ఖాన్ 23 పరుగులు, టి. ఆర్. వి. చలపతి 21 పరుగులు, యస్. రత్నయ్య 16 పరుగులు (యం. వేణుగోపాల్ 17 పరుగులకు 7 వికెట్లు).

పాకిస్తాన్‌కు క్రికెట్ జట్టు పయనం

బొంబాయి, సెప్టెంబరు 5—శ్రీ కే. మంత్రి నాయకత్వాన ఏ. సి. సి. క్రికెట్ జట్టు పాకిస్తాన్ ధర్మాల సహాయార్థం పశ్చిమ పాకిస్తాన్‌లో నాలుగు పోటీలు ఆడటానికి యీ దినం విమానంలో యిక్కడ నుండి కరాచి వెళ్లారు.

జట్టులోని 14 సభ్యులలో దిలిప్ సర్దేశి తరువాత వెడతారు. మేనేజరు లె. క. అలీమ్ ఖాన్ యిదివరకే కరాచిలో నున్నారు.

ఈ జట్టు పాకిస్తాన్‌లో 22 రోజులపాటు ఉండి, కరాచి, సుక్కూర్, లాహోర్, రావల్పిండిలలో క్రికెట్ పోటీలు ఆడగలదని శ్రీ మంత్రి చెప్పారు.

తిరుపతిలో క్రికెట్ పోటీ

నరసింహాచారి గొప్ప బౌలింగ్

తిరుపతి, సెప్టెంబర్ 4—నిన్నటి దినము తిరుపతి క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రా పశువైద్య కళాశాల క్రికెట్ జట్టును సులభంగా ఓడగొట్టారు. పట్టణ జట్టుకు నరసింహాచారి గొప్పగా బౌలు చేశారు.

క్రికెట్ అసోసియేషన్ 5 వికెట్లకు 86. (శ్రీరాములు 43, చలపతి 20; జి. కె. వెంకటేశం 36 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిరి).

పశువైద్యకళాశాల 85 (వి. సుబ్బారెడ్డి 36, నరసింహాచారి 5 పరుగు లిచ్చి 5 వికెట్లు తీసిరి.)

చిత్తూరు సహకార చక్కెర కర్మాగారం

శ్రీ ఎం. వి. కృష్ణప్పకు విజ్ఞాపన

చిత్తూరు, సెప్టెంబరు 6—చిత్తూరులో నిర్మిస్తున్న సహకార చక్కెర కర్మాగారాన్ని కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప సందర్శించారు. అధ్యక్షుడు శ్రీ పి. చిన్నమరెడ్డి కర్మాగార విభాగాలను మంత్రికి తెలిపారు. కలకత్తానుండి బాయిలర్లు సకాలంలో రానందున కార్యక్రమం సకాలంలో పూర్తి చేయలేక పోతున్నామని డైరెక్టర్లు మంత్రికి విజ్ఞప్తిచేశారు. మంత్రి వెంట కలెక్టరు శ్రీ బి. కె. రావు వచ్చారు.

శిక్షణశిబిర ప్రారంభం

గంగాధరనెల్లూరు బ్లాకులో ఏర్పాటు చేసిన గ్రామ సహాయ కార్యకర్తల శిక్షణ శిబిరానికి 'ఆంధ్రప్రభ' సహాయ సంపాదకుడు శ్రీ జి. కృష్ణ ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. సుబ్బారెడ్డి పతాకాన్ని ఎగుర వేశారు. శ్రీ కె. నారాయణ స్వామిపిళ్లె స్వాగతం చెప్పారు. జిల్లా పౌర సంబంధాలశాఖ ఉద్యోగి శ్రీ దొరస్వామిరెడ్డి జిల్లా పాడువు ఉద్యమ ప్రచారకుడు శ్రీ వి. రామరెడ్డి 'దేవదత్తం' సంపాదకుడు శ్రీ కె. సభా ఉపన్యసించారు. సమితి అధ్యక్షుడు శ్రీ పట్టాభిరెడ్డి వందన సమర్పణ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వస్తు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

తూర్పుగోదావరి కాంగ్రెసు అభ్యర్థులు

జిల్లాకాంగ్రెసు సిఫార్సులు

కాకినాడ, సెప్టెంబర్ 5—రాబోయే ఎన్నికలకు ప్రదేశ్ కాంగ్రెస్ పర్యవేక్షకులు అభిప్రాయ సేకరణ పూర్తి చేశారు: ఈ దిగువ విధంగా జిల్లా కాంగ్రెసు ఏకగ్రీవంగా సిఫార్సు చేశారు: పార్లమెంటుకు: కాకినాడ: శ్రీ ఎం. తిరుమల రావు, రాజమండ్రి: వల్లారెడ్డి నాయుడు, అమలాపురం: శ్రీ బి. ఎస్. మూర్తి.

శాసన సభకు:—నగరం: శ్రీ నయనాల గజేశ్వరరావు, కొత్తపేట: శ్రీ యం. వి. యస్. సుబ్బరాజు, అమలాపురం: శ్రీ కొడుపూడి సూర్యనారాయణ, చెయ్యేరు: శ్రీ వల్ల వెంకటరావు, అల్లవరం: శ్రీ చికిలాని శెట్టి, పాముర్రు: శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు, అనపర్తి: శ్రీ తేతలి లక్ష్మీనారాయణరెడ్డి, రామచంద్రపురం: శ్రీ వాసిరెడ్డి వెంకటరావు, తాళ్లరేవు: శ్రీ గంటి కామయ్య, కరప: శ్రీ ఆర్. తిరుపతి రావు, కాకినాడ:- శ్రీ దంటు భాస్కరరావు, ప్రత్తిపాడు: శ్రీ పర్వత సుబ్రరాజా, తుని: శ్రీ వి. కృష్ణంరాజా బహద్దూర్, జగ్గంపేట: శ్రీ వడ్డి ముత్యాల రావు, కోరుకొండ: శ్రీ కాండూరు వీరన్న, బూరుగుపూడి: శ్రీ బత్తిన సుబ్బారావు, ఎల్లవరం: శ్రీ చోడి మల్లికార్జునుడు, రాజోలు: శ్రీ గెడ్డం మహాలక్ష్మి.

అగర్‌పారా స్టేషన్ గల్లాపెట్టె చోరీ

బందిపోట్ల కాల్పులవల్ల పలువురికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 4— అగర్‌పారా రైలు స్టేషనుపై బందిపోట్ల ముఠా ఒకటి కాల్పులు జరిపి ప్రయాణీకులు, రైల్వే ఉద్యోగులు చెల్లాచెదరైపోగా గల్లాపెట్టెను దోచుకొని పారిపోయారు. పలువురికి గాయాలు తగిలాం.

గల్లాపెట్టెలో ఎంత డబ్బు ఉన్నదీ దొంగలముఠాలో ఎంతమంది ఉన్నదీ ఇంకా తేలలేదు. డబ్బును కేంద్ర రైల్వేస్టేషనుకు పంపే నిమిత్తం సీల్డా రైలు గార్డుకు ఇవ్వడానికి ఉద్యోగులు ప్రయత్నాలు చేస్తున్న సమయంలో హఠాత్తుగా ఈ దాడి జరిగినది. గాయపడినవారిని ఆసుపత్రికి చేర్చారు.

పోలీసులు తరువాత ఒక వేటకుక్క సహాయంతో స్టేషనుకు రెండు మైళ్లదూరంలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. చోరీజరిగిన చోటు నుంచి ఒక బాకు తొడుగుమా ఒక ఖాళీపెట్టెనూ స్వాధీనం చేసుకొన్నారు.

అసిస్టెంటు స్టేషను మాష్టరుకు మెడపై గుండు దెబ్బ తగులగా ఆసుపత్రికి చేర్చారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు అభ్యర్థులు

ఇప్పుడున్న వారినే ఆయా నియోజక వర్గాలకు సిఫార్సు

మచిలీపట్నం, సెప్టెంబర్ 5—ఇక్కడ కృష్ణాజిల్లా కాంగ్రెస్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతన సమావేశమై యిప్పుడు వున్న శాసన సభ్యులనే వారి వారి నియోజకవర్గాలలో అభ్యర్థులుగా వుంచాలని నిర్ణయించింది. ఈ దిగువ కొత్తవారిని కూడా నిర్ణయించారు: ముదినేపల్లి: శ్రీ బొప్పన హనుమంతరావు, జగ్గయ్యపేట: శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు, నిడుమోలు: శ్రీ కానుమూరు శ్రీనివాసరావు.

పార్లమెంటు అభ్యర్థుల నిర్ణయం ప్రదేశ ఎన్నికల సంఘానికి వదలివేశారు.

ప్రభుత్వం బంగారం కొనే ప్రసక్తి లేదు

శ్రీ మొరార్జీ దేశాయ్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 6—దేశంలోకి అక్రమంగా బంగారం చేరవేయకుండా నిరోధించేందుకు ప్రభుత్వం లేదా రిజర్వు బ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు బంగారం కొనుగోలు చేసేప్రసక్తి లేదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆర్థిక శాఖకు సంబంధించిన సలహా సంప్రదింపుల సంఘ సమావేశంలో నిన్న కొందరు సభ్యులు అలాంటి సూచన చేసిన మీదట శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్ణయించిన ధరకు మాత్రమే ప్రభుత్వం బంగారం కొనుగోలు చేయగలదని, కాని ఆ ధరకు విక్రయించేందుకు ఎవ్వరు సిద్ధంగాలేరని తెలియచేశారు.

సమావేశంలో విదేశీ మారక ద్రవ్య పరిస్థితిని, ఐరోపా సమష్టి వ్యాపార మండలంలో బ్రిటన్ ప్రవేశ సమస్యను గూర్చి కూడా చర్చించారు.

ప్రభుత్వోద్యోగ బృందాలు అధికంగా విదేశాలకు వెళ్లడం మూలాన ఎక్కువగా విదేశీ మారకం ఖర్చు అవుతున్నట్లు భావించటం పొరపాటని, గత ఆరు నెలల్లో విదేశాలకు వెళ్లిన 19 వేల మందిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఖ్య 200 కు తక్కువ అని శ్రీ మొరార్జీ దేశాయ్ వివరించారు.

ఉద్యోగుల బృందాలు విదేశాలకు వెళ్లే విషయంలో వారు తీసుకోదగు విదేశీ మారక ద్రవ్య విషయంలో ప్రభుత్వం ఇప్పుడు మరికొన్ని ఆంక్షలు విధించినట్లు చెప్పారు. విదేశాలలో ఉన్నప్పుడు ఉద్యోగులు తమ జీతంలో సగం కాని లేదా రు. 1000 కాని—ఏది తక్కువ మొత్తం అయితే అది తీసుకోవచ్చునని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ఢిల్లీలో ఫిరోజ్ గాంధీ వర్ధంతి

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ఉపన్యాసాలు

ఢిల్లీ, సెప్టెంబరు 5—ఫిరోజ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఇక్కడ సెప్టెంబర్ 8వ ఒక ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ప్రముఖ పార్లమెంటు సభ్యులు, పత్రికా రచయితలు 'ఫిరోజ్ గాంధీ' జీవిత చరిత్రను వ్రాసిన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. సి. హెడా ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

ఫిరోజ్‌గాంధీ స్మారకార్థం ప్రతిఏటా వారి వర్ధంతి నాడు పార్లమెంటులో ప్రజాస్వామ్యాన్ని గురించి ఉపన్యాసాలు ఏర్పాటు చేసే నిర్ణయం జరిగినది.

ఈ ఏటి ఉపన్యాసాలు విజ్ఞాన భవన్‌లో జరుగుతాయి. బ్రిటన్ హైకమీషనర్ పాల్ గోర్ 'పార్లమెంటు సభ్యులు—ప్రభుత్వోద్యోగులు'ను గురించీ, డా. వి. కె. ఆర్. వి. రావు 'స్మృతుల్లోంచి, డా. వి. కె. ఆర్. వి. రావు 'భారత ప్రజాస్వామ్య భవితవ్యం'ను గురించి ఉపన్యాసాలు యిస్తారు.

దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

లఘుపరిశ్రమలకు హెచ్చు ఋణసౌకర్యాలు

శ్రీ మొరార్జీదేశాయ్ సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 5—స్టేట్ బ్యాంకు వివిధ రంగాలకు యిచ్చే ఋణాల మొత్తంలో లఘు పరిశ్రమలకు ఎక్కువ వాటా యివ్వడం కోసం యీ రకం పరిశ్రమలకు బ్యాంకు యిస్తున్న ఋణ సౌకర్యాలను త్వరలో విస్తృతం చేయవచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సూచించారు.

లఘు పరిశ్రమల సమాచార ప్రదర్శనం సందర్భంగా నిన్న "లఘు పరిశ్రమలకు ద్రవ్య వసతులు' అనే విషయంపై ఉపన్యాసానికి శ్రీ దేశాయ్ అధ్యక్షత వహిస్తూ కొద్ది కాలంలో స్టేట్ బ్యాంకు యిచ్చే ఋణాల మొత్తంలో 10 శాతం లఘు పరిశ్రమలకు కేటాయించడమేగాక యింకా హెచ్చుగా కూడా యివ్వగలదని భావిస్తున్నట్లు చెప్పారు.

లఘు పరిశ్రమలకు సులభంగా ద్రవ్య వసతులు లభ్యమయ్యేందుకు ఇతర బ్యాంకులు కూడా స్టేట్ బ్యాంకులాగే సహాయపడవలసిందిగా నచ్చచెబుతున్నట్లు శ్రీ దేశాయ్ వివరించారు.

అంతకుముందు వాణిజ్య పరిశ్రమ మండలుల భారత సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ బి. యల్. బన్సాల్ ప్రసంగిస్తూ లఘు పరిశ్రమల అభివృద్ధికి ధన సహాయం చేస్తున్న వివిధ సంస్థల పాత్రను వివరించారు. లఘు పరిశ్రమలకు యిస్తున్న ఋణ సౌకర్యాలను సంస్కరించేందుకు జపాన్ అమెరికా బ్యాంకు నిర్వాహకుల సహాయం తీసుకోవాలని అన్నారు. స్టేట్ బ్యాంకు యిచ్చే ఋణాలలో కనీసం 10 శాతం లఘు పరిశ్రమలకు కేటాయించాలని కోరారు.

లఘు పరిశ్రమలకు బాడుగ—కొనుగోలు పద్ధతిలో రు. 5 కోట్లు విలువచేసే యాంత్ర సామగ్రి సరఫరా చేయాలని, సకాలంలో సహాయం అందచేస్తూ విదేశీ మారక అవసరాలను సత్వరంగా తీర్చాలని కోరారు.

శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ అందరు సహకరించే పక్షంలో జపాన్ అమెరికా పద్ధతులు అనుసరించవచ్చునని చెప్పారు. బాడుగ—కొనుగోలు పద్ధతిక్రింద యంత్రాల సరఫరాకు శ్రీ బన్సాల్ నిర్ణయించిన లక్ష్యం న్యాయబద్ధమైనదని సాధించతగినదని పేర్కొన్నారు. ఒక్క విదేశీ మారకద్రవ్యం విషయమై మాత్రం అందరు ఆలోచించవలసి ఉన్నదని చెప్పారు.

వినిమయ సరకుల పరిశ్రమకన్నా ఎగుమతికి పనికివచ్చే సరుకుల పరిశ్రమలపై లఘు పారిశ్రామికవేత్తలు తమ దృష్టిని కేంద్రీకరించి విదేశీ మారక ద్రవ్యం ఆర్జించాలని కోరారు.

ప్రభుత్వ సాయం లేనిచోట్ల ప్రజా సహకారం ఎక్కువ

ఉగ్రాణపల్లె పాఠశాలలో శ్రీ రాఘవులుశెట్టి వివరణ

ఉగ్రాణపల్లె, సెప్టెంబరు 6— ఇక్కడ మామంగా జరుగుతున్న పేద విద్యార్థుల మధ్యాహ్న భోజన వసతి కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖోద్యోగి శ్రీ రాఘవులుశెట్టి దర్శించి, సమితులలో ప్రభుత్వ సాయం ఉన్నచోట్ల కంటె నాన్ సమితిలో ప్రభుత్వ సాయం లేనిచోట్ల ప్రజాసహకారం బాగా ఉన్నదని సంతృప్తి ప్రకటించారు.

పూర్తిగా ప్రభుత్వం కాక, మరే ఇతర సంస్థల సహకారం కాక లేకనే ఈ కేంద్రాన్ని ప్రజల సహకారంతో ఏర్పాటు చేశారు. ప్రాంతీయ ప్రజలలో ధార్మికులు త్యాగమూర్తులుగా ఉన్నవారిచే ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ ఎస్. గోపాలరెడ్డి కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. తమకు తాముగా ప్రతి రైతు ముందుకువచ్చి నేను ఒకపూట, రెండుపూటలు పెడతానని వాగ్దానంచేసే వారి పేర్లను నమోదు చేస్తున్నారు. వారివద్దనుంచి పైకం రూపేణా అయితే రు. 5 — లేక ధాన్యం రూపమున అయితే నాలుగుశేర్ల బియ్యం, మరి వానికి కావలసిన పులుసు సామగ్రి రూపమున వసూలు చేస్తుంటారు. వీటి కన్నిటికీ లెక్కలు వ్రాస్తున్నారు. ఎవరు ధర్మంచే భోజనం ఏర్పాటు చేస్తారో వారిపేరు ఊరులను పాఠశాల బయట రోడ్డుప్రక్క వ్రాసి ఉంచి ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన వారికి తృప్తి కలుగుతూ యుంది. ఇలా జరిగే పోటీలో వడలు, పాయసం తయారు చేయించి పెట్టిన రోజులు కూడా ఉన్నాయి. ఇలా వసూలైన వంట పదార్థములను వండించుటకు పాఠశాల ఉపాధ్యాయుల బాధ్యతతో ఒక వంట మనిషిని ఏర్పాటు చేశారు.

వంటకు కావలసిన కట్టెలు మాత్రం అక్కడ మధ్యాహ్నము భోంచేసే పిల్లల తలిదండ్రులు ప్రతిమాసానికి రెండు మోపులు కట్టెలు ఇవ్వవలసిందని నిర్ణయించారు.

ఒక సంవత్సరంపాటు ఈ ప్రణాళికను నిర్ణయించారు. ప్రతి శని ఆదివారములు మాత్రం భోజనము పెట్టరు. పూర్తి బడి దినములు మాత్రమే ఈ ఏర్పాటు చేశారు. ఇలా ఒక సంవత్సరానికి రెండు వందల దినాలు కావాలి. వందమంది దాతలు సంవత్సరానికి రెండు పూటలు భోజనం పెడితే చాలు. ఇప్పుడు ఈ కేంద్రంలో ముప్పైఏమంది పేద హరిజన విద్యార్థులు ఉన్నారు.

ఇప్పటివరకూ దానం చేసిన వారిలో ముఖ్యులు: శ్రీయుతులు పి. రఘునాథరెడ్డి (పులికల్లు), ఇ. మునిరత్నం శెట్టి (ఉగ్రాణపల్లె) వే. లక్ష్మమ్మ, శ్రీమతులు పొన్నగంటి లక్ష్మమ్మగారు, బండి మునెమ్మ, శ్రీయుతులు జె. శంకరరెడ్డి, నరసింహారెడ్డి, చెంగల్‌రెడ్డి, గంగిరెడ్డి, కృష్ణారెడ్డి, బి. కృష్ణమనాయుడు (కాపూరువారిపల్లె), వెంకటాచార్యులు (ఉగ్రాణపల్లె), కె. రామచంద్రనాయుడు (సామిరెడ్డిపల్లె), ఎస్. గోపాల్‌రెడ్డి (సామిరెడ్డిపల్లె), ఐ. రామచంద్రారెడ్డి (ఉగ్రాణపల్లె). ఇప్పటికి ఈ కేంద్రాన్ని అనేకమంది అధికార అనధికారులూ దర్శించి ఇప్పటి పద్ధతులను మెచ్చారు.

పూనా వరదబాధితుల పునరావాస సంఘం

సిఫారసుల ఆమోదం

పూనా, సెప్టెంబర్ 5—పూనా వరద బాధితులకు పునరావాస కల్పనకై నియమించిన సంఘం చేసిన సిఫారసులు మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినదని ముఖ్య మంత్రి శ్రీ వై. బి. చవన్ తెలిపారు.

వరద బాధితులకు ఉచిత సహాయాలు, ఋణాలు, సబ్సిడీలు, మంచినీటి సరఫరా తదితర పథకాల అమలుకు రూ. 5 కోట్ల వరకూ వ్యయమవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

నావికా సిబ్బంది సైనిక విన్యాసాలు

హైదరాబాదు, సెప్టెంబరు 5—సెప్టెంబరు 15 నుండి 23 వరకూ కొచ్చిన్ బొంబాయి నావికా సిబ్బంది మధ్య జరుగనున్న సైనిక విన్యాసాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తిలకించేందుకు వెళ్ళుతారని తెలుస్తూ ఉంది. ఈ విషయమై భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఒక ఆహ్వానం పంపారట.

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ 6—

సవరన్ 8 గ్రాములు	97—00
పాట్నా బంగారు 10 గ్రాములు	125—75
మూసా బంగారం 10 గ్రాములు	123—75
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	206—00
పిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)	
కొరమాండల్ మేలురకం వరకు	రు. 82—00
	రు. 83—00
మధ్యరకం	రూ. 79—00
	80—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసు వద్ద (సుంకంతోసహా)	
రెడీ	రు. 194—00
సెప్టెంబరు	రు. 191—80
1962 జనవరి	రు. 168—00
ఆముదం (226—80 కిలోగ్రాములు. తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద	రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా పన్నుతో సహా) క్రీలన్	రు. 42/00
రాజా అంబు	రు. 41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెండర్ రకం	రు. 31/00

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 6—

వెండి రెడీ	202/90
వాయిదా	203/25
బంగారం రెడీ	123/50
వాయిదా	123/60
సవరను	95/25

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	165—62
మార్చి	164—62
అవిసె గింజలు (సెప్టెంబరు)	38—37
మార్చి	36—87
వేరుసెనగ జనవరి	210—12
ప్రత్తి గింజలు	90—25
వేరుసెనగ రెడీ	46—00
అవిసెగింజలు రెడీ	37—87
అవిసె నూనె రెడీ	17—35
ఆముదం నూనె	33—75
వేరుసెనగ నూనె రెడీ	20—25
మొగలాయిజరిల్లా మార్చి	597—00

న్యూయార్కు ప్రత్తి ధర

(అక్టోబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ 5—

నేటి ప్రారంభ ధర	34—48
నేటి ముగింపు ధర	34—49

హైటీ అధ్యక్షుని హత్యకు కుట్ర

పోర్టుఅవుప్రిన్స్, సెప్టెంబరు5—హైటీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అధ్యక్షుడు ఫ్రాంకోయిస్‌ను హత్య చేయడానికి ఏర్పడిన ఒక కుట్రను హైటీ ఉద్యోగులు పసిగట్టినట్లు నిన్న తెలిసింది. కొన్ని అరెస్టులు జరిగాయనీ, దర్యాప్తు జరుగుతున్నదనీ కూడా తెలుస్తున్నది.

పరాంబికుళం ప్రాజెక్టు ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, సెప్టెంబర్ 5—రూ. 35 కోట్లతో నిర్మించిన పరాంబికుళం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు ప్రధాని శ్రీ నెహ్రూ అక్టోబరు 7వ ప్రారంభోత్సవం చేస్తారు.

మధురలో జరిగే అఖిల భారత కాంగ్రెసు సమావేశానికి హాజరయే నిమిత్తం అక్టోబరు మాసారంభానికి శ్రీ నెహ్రూ దక్షిణ ప్రాంతానికి వస్తారు.

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథానికల పోటీ గడువును సెప్టెంబర్ 15 తేదీ వరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అంపజేయ గోరుచున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు

రెండవ బహుమతి రు. 300 లు

మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

రష్యా అమెరికాలు అణ్వస్త్ర పరీక్షల పోటీలో పడిన సమయంలో బెల్‌గ్రేడ్ శాంతి ప్రబోధం

యుద్ధంగానీ ప్రచార యుద్ధంగానీ తప్పనిసరి అనుకోనడం సరికాదని హితవు

వలస విధానం అంతం కావాలనీ సమితి సంఘాలలో ప్రాతినిధ్యం పెరగాలనీ-విజ్ఞప్తి

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 6—

రష్యావారు మూడవ అణ్వస్త్ర పరీక్ష చేసిన కొన్ని గంటలతర్వాత— మృత్యుధూళి వ్యాపించకుండా భూగర్భంలోనూ, ప్రయోగ శాలల్లోనూ అమెరికా అణ్వస్త్ర పరీక్షలు జరపాలని అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ ప్రకటించి కొద్దిసేపు అయిన తర్వాత — "అణ్వస్త్ర పరీక్షలను మానుకుంటూ ఒప్పందం చేసుకోనడం అవసరం" అని తటస్థ రాజ్యాల మహాసభవారు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

"ఈ లక్ష్యంతో నిరాయుధీకరణ కృషిలో భాగంగానీ, విడిగాగానీ చర్చలను వెంటనే ప్రారంభించాలి. ఈలోగా అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని దేశాలన్నీ పాటించాలి" అని తీర్మానంలో ఉన్నది.

ముగింపు సమావేశానికి మొరాకో రాజా శ్రీ హసన్ అధ్యక్షత వహించారు. సమావేశం ఈ ఉదయం 7-10కి (భారత కాలమానం ప్రకారం) ముగిసింది.

శ్రీ హసన్ ఇట్లా అన్నారు:—"ఇది శాంతి కోసం చేసిన చరిత్రాత్మక నిర్ణయం. ఇది కేవలం మన సందేశమే కాదు. మానవుల సందేశం. దీనిని వింటారనీ, మన్నిస్తారనీ, ఇది సత్ఫలదాయి అవుతుందనీ మనం గట్టిగా ఆశిస్తున్నాము. మన లక్ష్యాల సాధనకై కృతనిశ్చయులమై మనం మునుపటికంటే ఎక్కువ ఏకీభావంతో ఈ మహాసభను ముగిస్తున్నాము. తటస్థరాజ్యాధినేతల మధ్య వ్యక్తిగతంగానూ, మహాసభ కార్యక్రమాలలోనూ వెల్లివిరిసిన స్నేహ సౌహార్ద భావాలు చాలా గమనార్హమైనవి. రాబోయే మహాసభ మొరాకోలో జరుగుతుందని ఆశిస్తున్నాను."

మహాసభ ప్రతినిధులలోకల్లా శ్రీ హసన్ చిన్నవాడు—వయస్సు 32 ఏళ్లు.

మున్నెన్నడూలేని జటిల పరిస్థితి

మహాసభ ప్రారంభం కాగానే మహాసభ కార్యాలయ ప్రతినిధి ఒకరు "గూఢప్రవాదం— [illegible]" మున్నెప్పుడూ లేని జటిల పరిస్థితి నెలకొన్నందువలన, ప్రపంచ సంఘర్షణకు గల అవకాశాలు పెరిగినందున, ప్రపంచ మానవాళిని నాశనంచేసే విపత్కర పరిస్థితి ఏర్పడినందువలనా, శ్రీ కెన్నెడీకీ, శ్రీ క్రుశ్చేవ్‌కూ ఈ విజ్ఞాపన చేస్తున్నట్లు దీనిలో ఉన్నది. సమితి ప్రణాళిక ప్రకారం వివాదాంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనీ, ఈ మహాసభలో పాల్గొననిదేశాలు కూడా ఇటువంటి విజ్ఞాపనలనే చేయాలనీ విజ్ఞాపనలో కోరారు.

ఆ తర్వాత ప్రకటనను బర్మా ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ బారింగ్‌టన్ చదివారు:—వలసవాదం, సామ్రాజ్యవాదం, నూతన వలసవాదం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతేనే సుస్థిర శాంతి సాధ్యమనీ, సామ్రాజ్యవాదం క్షీణిస్తున్నదనీ, స్వాతంత్ర్యం సమతలకోసం ప్రజలు సాగిస్తున్న ఉద్యమాలు ఫలిస్తున్నవనీ, విదేశీ ఆధిపత్యాలు అంతమవుతున్నట్లు ఇవన్నీ సూచిస్తున్నవనీ ప్రకటనలో చెప్పారు. యుద్ధంగానీ, ప్రచార యుద్ధంగానీ తప్పనిసరి అనడం ఆమోదయోగ్యమైన మాట కాదని ప్రకటన స్పష్టం చేసింది.

ప్రకటనలో యింకా యిట్లా ఉన్నది: శాంతి సాధనకు తగు మార్గాన్ని కనిపెట్టడానికి ప్రజ అందరూ కృషిచేయాలి. ప్రచార యుద్ధానికీ, యుద్ధానికీ ప్రత్యమ్నాయం శాంతియుత సహజీవనమే. అంతర్జాతీయ సంబంధాలు స్వయం నిర్ణయాధికారం ప్రాతిపదికపైననే సాగాలి. తటస్థ రాజ్యాలు వేరే కూటమిని నెలకొల్పవు. ప్రపంచ సమస్యల పరిష్కారానికి పెద్ద రాజ్యాలే సంప్రతింపులు జరపాలి. వలస వాదం, సామ్రాజ్య వాదం అంతం కావాలి. ఆల్జీరియా ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని మహాసభ సమర్థిస్తున్నది.

అంగోలాలో రక్తపాతాన్ని ఆపివేసి, అక్కడి ప్రజలకు స్వతంత్రరాజ్య పరిపాలనను నెలకొల్పుకోనడానికి చేయూత నివ్వాలి. టునీసియానుంచి ఫ్రెంచి సైన్యాలు పూర్తిగా తొలగిపోవాలి. జాతి విద్వేష విధానాలను వెంటనే విరమించుకోవాలి. పాలస్టయిన్‌పై సమితి చేసిన తీర్మానాలను అమలు చేయడం అవసరం. క్యూబా ప్రాదేశిక అధికారానికి, గ్వంటనామోలో అమెరికా స్థావరం ఉండడం విరుద్ధం.

సంపూర్ణమైన అదుపుతో నిరాయుధీకరణ అమలు జరగాలి—ఇది తక్షణావసరం—మానవాళికి చాలా ప్రధానమైనది. రోదసిని శాంతిప్రేరిత కార్యాచరణలకే వినియోగించు [illegible] జరిగే నిరాయుధీకరణ చర్చలలో తటస్థ రాజ్యాలకు ప్రాతినిధ్యం ఉండాలి. నిరాయుధీకరణను గురించి చర్చించడానికి సమితి ప్రత్యేక సమావేశం జరగాలి—లేక—ప్రపంచ నిరాయుధీకరణ మహాసభ జరగాలి.

అభివృద్ధి చెందని దేశాల అభివృద్ధికి సహాయపడే నిమిత్తం ఒక అభివృద్ధి పెట్టుబడి నిధిని ఏర్పాటు చేయడం అవసరం.

సెప్టెంబరు 19 న ప్రారంభమయ్యే సమితి సమావేశాలలో, చైనా సభ్యత్వాన్ని ఆమోదించాలి.

సమితి భద్రతాసంఘంలోనూ, ఆర్థిక సాంఘిక మండలిలోనూ హెచ్చుమందికి ప్రాతినిధ్యం కలిగించాలి.

బెర్లిన్, జర్మనీ సమస్యల పరిష్కారంలో ఇందుకు సంబంధించిన ఏ దేశమూ గూడా దౌర్జన్య ప్రయోగం చేయరాదు.

మహాసభ తీర్మానాలను సమితికీ, ప్రపంచ దేశాలన్నింటికీ అందజేసారు.

హాజరయిన దేశాలు:—ఆఫ్గనిస్తాన్, ఆల్జీరియా, బర్మా, కాంబోడియా, సింహళం, కాంగో, సైప్రస్, ఎథియోపియా, ఘనా, గినియా, భారతదేశం, ఇండొనీసియా, ఇరాక్, ఎమెన్, క్యూబా, లెబనాన్, మాలీ, మొరాకో, నేపాల్, సౌదీఅరేబియా, సోమాలియా, సూడాన్, టునీసియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా.

ఈ తీర్మానాలను చదవడానికి శ్రీ బారింగ్‌టన్‌కు 30 నిముషాలు పట్టింది.

మహాసభ ప్రకటనలో ఈ క్రింది అంశాలు గూడా ఉన్నాయి :— వివిధ వ్యవస్థలు కలిగిననంత మాత్రాన దేశాలకు సహజీవనం నెరపడానికి అభ్యంతరం ఉండరాదు. తమ సిద్ధాంతాలను [illegible] ఇతరుల [illegible]

జేయడమే ధ్యేయంగాని మూడవ కూటమిని స్థాపించడం ధ్యేయంకాదు. శాంతికోసం కృషిచేసే ఏ ప్రభుత్వంతోనైనాసరే సహకరించవచ్చును. ప్రపంచ కూటాలుగా చీలికపోకుండా తటస్థ విధానం అవలంబించడం ముఖ్యం. వలస పాలననుంచి దేశాలు విముక్తం కావాలనే సమితి ప్రణాళికాంశాన్ని మహాసభ ఆమోదిస్తున్నది.

అధ్యక్షత వహించిన శ్రీ హసన్, మహాసభకు ఆతిథేయుడైన మార్షల్ టిటోకు కృతజ్ఞత తెలియజేస్తూ, శ్రీ టిటో తన దేశాన్ని విముక్తం చేయడానికి, అభివృద్ధికి [illegible]

కటాంగా పరిస్థితిపై సమితి జాగరూకత

ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనగలదట

సమితి, సెప్టెంబర్ 6—కొందరు కటాంగా శాసన సభ్యులు సమితిపై యుద్ధాన్ని ప్రకటించాలని కోరడం వల్ల ఏర్పడిన పరిస్థితి యిక్కడ సమితి అధికార వర్గాల వారు చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

అక్కడ ఏర్పడే ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొన గల సామర్థ్యం సమితికి ఉన్నదని విశ్వసనీయ వర్గాల వారు తెలియజేశారు.

అయితే కటాంగాలోని సమితి సైన్యాలకూ, కటాంగా సాయుధ దళాలకూ మధ్య గల సంబంధాలు, చూసేవారికి విచిత్రాన్ని కలిగిస్తూ చాలా స్నేహ సౌహార్దాలతో కూడినవిగా ఉన్నాయని అధికార వర్గాల వారి వల్ల తెలుస్తోంది.

దీనికి ముఖ్యకారణం కటాంగా సాయుధ దళాలపై ఆధిపత్యం వహిస్తున్న కటాంగా జాతీయ సైనికోద్యోగులు తాము ఉన్నత పదవులలోనికి పొందడానికి పరోక్షంగా సమితి సహకారాన్ని పొందవలసి ఉండడమేనని కూడా తెలుస్తోంది.

లియోపాల్డ్‌విలీలో వుండిన కాంగో జాతీయులైన సైనికోద్యోగులు చాలా త్వరగా ఉన్నత పదవులలోనికి వెళ్లారు. కటాంగాలోని జాతి సైనికోద్యోగులు లియోపాల్డ్‌విలీలోని సైనికోద్యోగులతోటి వారే అయి వుండి కూడా, విదేశీ సైనికోద్యోగుల అధికారం క్రింద ఉండినందువల్ల పైకిరాలేక పోయారు అందువల్ల ప్రస్తుతం ఈ విదేశీ సైనికోద్యోగులను తొలగించినందుకుగాను కటాంగా జాతీయ సైనికోద్యోగులు సమితి పట్ల చాలా గౌరవ భావాన్ని కలిగి ఉన్నారు.

అంతేగాకుండా విదేశీ వైమానికులను నిర్బంధించడంలో ఎక్కడివా రక్కడనే అన్న సామెతగా నిలిచిపోయిన చిన్న చిన్న కటాంగా సైనిక దళాలకు సమితి హెలికాప్టర్లను పంపించి సహాయపడింది. ఇది కూడా కటాంగా సాయుధ దళాల సమితి పట్ల స్నేహంగా ఉండడానికి ఒక కారణమని చెప్పవచ్చు.

అందువల్ల ప్రస్తుతం ఏదైనా సంకట పరిస్థితి ఏర్పడితే, అది కటాంగా సైన్యంలోని కొండతెగల వారివల్ల, అదికూడా కటాంగా అంతరంగిక మంత్రి మునుంగో రెచ్చగొట్టడం వల్ల ఏర్పడవలసిందేగాని, శిక్షితులైన సైనికుల వల్ల ఏర్పడదని సమితి వర్గాల వారు అంటున్నారు.

ఏది ఎలాగున్నా కటాంగాలో ఎట్టి క్లిష్ట పరిస్థితి ఏర్పడినా దాన్ని ఎదుర్కొనే సామర్థ్యం సమితికి ఉన్నదని విశ్వసనీయ వర్గాల వారు అంటున్నారు.

ఇరాక్‌లో రాజకీయేతర ఖైదీల విడుదల

బాగ్దాద్, సెప్టెంబరు 5—ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశిం జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం నిన్న రాత్రి 176 మంది రాజకీయేతర నేరస్థులను కారాగారాలనుండి విడుదల చేశారని "ఆల్తవ్రా" వార్తా పత్రిక ప్రకటించింది.

ప్రత్యేక సైనిక సంఘం సిఫారసులపై ఈ రాజకీయేతర నేరస్థుల విషయాన్ని పరిశీలించడం జరిగిందనీ, దాని ప్రకారమే గత వారంలో 104 గురు రాజకీయేతర నేరస్థులను విడుదల చేయడం కూడా జరిగిందనీ "ఆల్తవ్రా" ప్రకటించింది.

తటస్థ రాజ్యాల మహాసభలో-ప్రసంగిస్తున్న సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే

'ప్లాస్మా' ప్రకృతిపై పరిశోధనలు

500 మంది అణ్వస్త్ర శాస్త్రజ్ఞుల సమావేశం

సాల్జ్‌బర్గ్, సెప్టెంబర్ 6—అణ్వస్త్రాల ప్రయోగంలో, ఉత్పన్నమయ్యే విద్యుదుజ్జ్వల స్థితిలో వున్న అత్యుష్ణ వాయువులను, ముఖ్యంగా ఉదజని వాయువును సంపూర్ణ స్వాధీనంలోకి తెచ్చి, అణుశక్తి ప్రేలుడు గొలుకట్టుగా ఏర్పడే చర్యలను సక్రమ మొనర్చుకోటం ఎలాగా అన్న విషయంపై 30 దేశాల నుంచి వచ్చిన 500 మంది అణ్వస్త్ర శాస్త్రజ్ఞులు, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఆధ్వర్యాన నిన్న ఆసియా దేశపు సాల్జ్‌బర్గ్‌లో సమావేశమై రెండవ రోజు చర్చలు ప్రారంభించారు.

స్వీడిష్ శాస్త్రజ్ఞుడు డా. స్టెన్ లేహర్ట్, తమ ప్రయోగానుభవాలను వివరిస్తూ, విద్యుదుజ్జ్వల స్థితిలో ఉన్న ఉదజనిని, (ప్రయోగానికి హైడ్రోజన్ ఒక సెకనులో ఏడువేలోవంతు కాలం (117000 సెకను) మాత్రం ప్రయోగంలో ఆధీనంలోకి తెచ్చుకోగలగటం, అణు సంయోగ వియోగాలలో విముక్తమైన మహాశక్తిని అంతమేరకు ఆధీనంలోనికి తేగల్గుతున్నట్లు వివరించారు. అమెరికాలో, ఒక వెయ్యోవంతు సెకనువరకూ కూడా ఆధీనం [illegible] ఫ్రగోస్ వెలిపారు.

3 కోట్ల డిగ్రీలు ఉష్ణంలో వున్న 'ప్లాస్మా'ను సెకనులో 8 కోట్ల 60 లక్షల విభాగం మాత్రం వరకూ తాము అధీనంలోకి తెచ్చినట్లు వివరించారు.

ప్రయోగ విధానం ఉపకరణాలు, సాంద్రత, ఉష్ణ పరిస్థితులు వేర్వేరు అవటం వల్ల వీటి వన్నిటినీ ఒక సిద్ధాంతంలోకి క్రోడీకరించే అవకాశం లేదని శాస్త్రజ్ఞులు అన్నారు.

చర్చలలో శాస్త్రజ్ఞులు కూడా, వినయశీలంవలననో, లేక విజ్ఞతవల్లనో, తాము సాధించిన ఫలితాలు విప్లవాత్మకాలన్నట్లుగా ఎవరూ చెప్పుకోలేదు. కేవలం అభివృద్ధి సాధనకే సమావేశం జరిగినట్లు, మితభాషిత్వమే వెల్లడించారు.

'ప్లాస్మా' ద్వారా మహాశక్తి ఉత్పన్నం చేయటంలో ఇంతవరకూ చేసిన ప్రయోగాలు గణిత, తార్కిక ఫలితాలు అంతిమ విజయానికి ఆశాజనకంగా ఉన్నది. కాని, చంచలాతి చంచలమైన అస్తిత్వం అతి సూక్ష్మ క్షణికాంశ మాత్రంగా మాత్రమే ఉండే "ప్లాస్మా"ను ఆధీనంలోకి తెచ్చామనేందుకు ఇంతవరకూ సరియైన నిదర్శనలు లేవు" అని అధ్యక్షుడు శ్రీ ఎ. ఐ. రూవార్క్, (సమితి అణుశక్తి సంఘ సభ్యులు) వ్యాఖ్యానంతో నిన్నటి ఉదయం సమావేశం ముగిసింది.

సాయంత్రం సమావేశానికి రష్యన్ శాస్త్రజ్ఞుడు వియోమంటోవిచ్ అధ్యక్షత వహించారు. శుద్ధ అణుశాస్త్ర సిద్ధాంత విభాగంపై నేచర్చ నడిచింది.

బ్రాజిల్ రాజధానికి గౌలార్ట్ ఆగమనం

విమానాశ్రయంలో తాత్కాలిక అధ్యక్షుడు మొదలైనవారి స్వాగతం

బ్రాజిలియా, సెప్టెంబరు 6—

బ్రాజిల్ ఉపాధ్యక్షుడు శ్రీ జావోగౌలార్ట్ స్వరాష్ట్రం రాజధాని అయిన పోర్టోఅలెగ్రేనుంచి మంగళవారం విమానంలో బ్రాజిల్ రాజధాని అయిన బ్రాసిలియా చేరాడు.

బ్రాసిలియా విమానాశ్రయంలో ఆయన దిగగానే తను సెనెట్ కార్యాలయ భవనంలోని తన (అధ్యక్ష) కార్యాలయానికి వెళ్లుతున్నానని ప్రకటించినా, దారిలో తన మనసు మార్చుకొని, బహుశా తనవెంటబడిన పత్రికారచయితలను తప్పించుకొవడానికి రాజధాని శివారులలో వున్న స్వభవనానికి వెళ్లాడు. ఈ భవనానికి పలువురు సైనికులు కాపలా వున్నారు.

శ్రీ గౌలార్ట్‌కు విమానాశ్రయంలో మాజీ [illegible] బయుసవారు స్వాగత మిచ్చారు

మిశ్రమ ప్రభుత్వం

మంగళవారం రాత్రి ఇక్కడికి చేరుకోగానే పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తను అధ్యక్ష పదవి స్వీకరించగానే మిశ్రమ ప్రభుత్వం స్థాపించదలచాన్నాడు. శ్రీ గౌలార్ట్ ఇంకా ఉపాధ్యక్షుడే. అధ్యక్ష పదవి స్వీకరణకోసం ఇక్కడికి వచ్చాడు.

ఆయన విమానంనుంచి దిగగానే సైనిక మర్యాదలు జరిగాయి. తాత్కాలికాధ్యక్షుడు రానేరీ మజ్జిల్ ఆయనకు స్వాగతం చెప్పి, ఆలింగనం చేసుకున్నాడు. ఇతర ఉన్నతాధికారవర్గం కూడా ఆయనకు స్వాగత మిచ్చింది.

ఆయన బ్రాసిలియాకు బయలుదేరక ముందు, ఆయన తన ప్రయాణం మానుకున్నాడని వదంతులు బయలుదేరాయి. విమాన దళ అధికార్లు ఆయన విమానం బ్రాసిలియాకు వెళ్లకుండా అడ్డగించారని, ఆయనను [illegible] రావడానికి బయలు [illegible] దేరిన కాంగ్రెస్ సభ్యుల విమానాన్ని కూడా వారు వెళ్లనివ్వడంలేదని వదంతులు వ్యాపించాయి.

విమానదళాలు ఎదురు తిరిగాయన్నమాట పూర్తిగా కట్టుకథ అని అధ్యక్షుని సమాచార శాఖ కార్యదర్శి తర్వాత వదంతులను ఖండించాడు. ఈ వదంతులు కారణంగా గౌలార్ట్ ప్రయాణం బయలుదేరడం ఆలస్యమయిందని ఈ ప్రకటన తెలిపింది.

అమెరికా విద్యార్థికి యూక్రెయిన్‌లో శిక్ష

గూఢచారిగా ప్రవర్తించాడని సైనిక న్యాయస్థానం ఆరోపణ

మాస్కో, సెప్టెంబర్ 5 —

మార్విన్ విల్లియం మాకినెన్ అనే అమెరికా విద్యార్థికి గూఢచారిగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణపై యూక్రెయిన్‌లోనికీవ్ సైనిక న్యాయస్థానం ఎనిమిది సంవత్సరాల కారాగారశిక్ష విధించింది.

అమెరికా విద్యార్థి ఒక కారులో సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తుండగా జులై 27 న యూక్రెయిన్‌లో అరెస్టు చేశారు. అరెస్టు చేసినట్టు నిన్న రాత్రి మాస్కోలో ప్రకటించారు.

సోవియట్ సాయంకాల వార్తాపత్రిక "ఇజ్వెస్తియా" ఈ అమెరికా విద్యార్థి మాకినెన్ విచారణ వివరాలను, అతని డైరీ, అతడు సోవియట్ యూనియన్ పర్యటించిన చిన్న జర్మన్ కారు ఫోటోలతోసహా ప్రచురించింది.

మాకినెన్ మిషిగన్‌లోపుట్టి, పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోను, ఫిలడెల్ఫియా విశ్వవిద్యాలయంలోను విద్యాభ్యాసం చేశాడట.

సైనిక విచారణ నిన్న ఆరంభమై నేడు ముగిసింది. సైనిక న్యాయస్థానం యూక్రెయిన్ శిక్షాస్మృతి 57 వ సూత్రం ప్రకారం నెక్కు నేరాలపై ఎనిమిది సంవత్సరాల కారాగారవాస శిక్ష విధించింది.

అమెరికా విదేశాంగశాఖ ఆక్షేపణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 6—నేను కీవ్‌లో యూక్రెయిన్ సైనిక న్యాయస్థానం శిక్ష విధించిన అమెరికా విద్యార్థి గూఢచారి అనే ఆరోపణ నిరాధారమనీ అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు తెలిపాడు. మాకినెన్‌ను అరెస్టు చేసి, శిక్షించడాన్ని ఆయన నిరసించాడు. అతడు గూఢచారి కాదని ఆయన అన్నాడు. తాను గూఢచారి అని మాకినెన్ అంగీకరించాడని రష్యా ప్రకటించింది కదా?—అని ఒక విలేఖరి అడగా అలాటి ఒప్పుకోళ్లు ఇదివరకు కూడా విన్నాము—అని ఆయన అన్నాడు.

అణ్వస్త్ర నిషేధంపై ప్రపంచ యువజన సభ

జపాన్ హంగరీ ప్రతినిధులకు అనుమతి పత్రాల నిరాకరణ

లండన్, సెప్టెంబర్ 6—సోమవారం నాడు ఇక్కడ జరుగనున్న అణ్వస్త్ర నిషేధ సంబంధిక ప్రపంచ యువజన విద్యార్థి సమావేశానికి, జపాన్ హంగరీ ప్రతినిధులకు ప్రయాణ అనుమతి పత్రాలను బ్రిటిష్ ప్రభుత్వం నిరాకరించినట్లు సమావేశ నాయకులు తెలిపారు.

బ్రిటిష్, భారత, ఫ్రెంచి యువజన, విద్యార్థి నాయకులు యీ సమావేశం ఏర్పరుస్తున్నారు. తూర్పు జర్మనీ, రష్యన్ ప్రతినిధులకు కూడా ఇలా అనుమతి నిరాకరించిన చో సమావేశమే మానుకోవలసి వస్తుందని సంచాలకులు అభిప్రాయపడుతున్నారు.

1960 ఏప్రిలులో జరిగిన సమావేశానికి తూర్పు జర్మనీ జపాన్ ప్రతినిధుల రాకకు అనుమతి పత్రాల నియ్యు బ్రిటన్ నిరాకరించింది. రష్యన్ ప్రతినిధికి అనుమతి నిచ్చారు.

★ ఆంధ్రప్రభ ★
సచిత్ర వారపత్రిక
64 పేజీలు 13-9-61 25 న.పై.
నవలలు
పతివిహీన .... 'లత'
అనాథ .... 'కొలకలూరి'
కథలు
చిన్నతమ్ముడు .... కుంపట
ఆడినమాట .... పాలగిరి వేణు
.... అక్కిరాజు జయదేవ్
ఎన్నికల పంచతంత్రం .... 'రావూరు'
రాజకీయ బేతాళ పంచవింశతి .... ముళ్లపూడి వెంకటరమణ
వినాయక రూపకరణం (వ్యాసం) .... తిరుమల రామచంద్ర
ప్రమదావనం
ఎల్లీ : జవాబులు
చిత్రప్రభ
హిందీ చిత్రసమీక్ష : చిత్రలోకంలో వగైరా
బాలప్రభ
చదువుసంధ్యలపట్ల శ్రద్ధ, పరిశ్రమ.... 'జయశ్రీ'
వారఫలాలు : మన ఢిల్లీ లేఖ
కెన్యా .... కెన్యాటా .... సంపాదకీయం
మధ్య పేజీల్లో: [illegible] రాజ్‌కపూర్

Printed and Published by S. V. [illegible] B.A. on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju [illegible]nkataseshaiah."

ఆంధ్రా బ్యాంకు
38 ఏళ్లకు మునుపు, మా బ్యాంకును మచిలీపట్నంలో, పెద్ద ఆశయాలతో చిన్నదిగా ప్రారంభించాము. నేడు మేము ప్రధాన బ్యాంకులలో ఒకరమయ్యే భాగ్యం కలిగింది. 74 కార్యాలయాలద్వారా ప్రజలను సేవిస్తున్నాము.
స్థూలంగా బ్యాంకులెక్క
నేడు రిజర్వులు, పెయిడ్ అప్ పెట్టుబడి } రూ. 64,76,340
డిపాజిట్లు రూ. 15,50,00,000 పైగా
మా అనేక సేవాకార్యక్రమాలలో—ఒకటి
రికరింగ్ డిపాజిట్ స్కీము
కొత్తగా మొదలైన పథకం.
ప్రతినెలా రూ. 10 నిలవచేసి-పొందండి:
రూ. 250 24 నెలల్లో
రూ. 520 48 నెలల్లో
రూ. 820 72 నెలల్లో
ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు:— మచిలీపట్నం.
టి. ఆర్. భగవత్—జనరల్ మేనేజరు
ఎస్.ఆర్.వై. శివరామప్రసాద్ బహదూర్ ఎం.ఎల్.ఏ., (చల్లపల్లిరాజా) — అధ్యక్షుడు.
విదేశీద్రవ్యంతోసహా అన్ని రకాల వ్యాపారం చేస్తారు.
CHAI-48/15

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)
ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు
అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, చుండూ, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.
పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.
తయారుచేయువారు: —
ఎస్. వి. ప్రోడక్ట్సు ఇరింజలకూడ-కేరళస్టేట్



ప్రతి పైరుకు
ఏ చీడ పురుగులకైనా
హింద్ కాపర్‌లాక్
యూనివర్సల్ స్ప్రేయర్
[illegible]
Phone: 71746, 72126
Grams: NUINDCORP
సేల్సు ఆఫీసులు : బొంబాయి అండ్ మద్రాసు

ఇండస్ట్రియల్ ఫ్లూయిడ్ పంపింగ్
తేలికగా పొదుపుగా చేసే సాధనాలు




WS/30
Myers or Wasp
చేతి పంపులు
• గట్టిమానె పంపులు
• హైకెపాసిటీ కంట్రాక్టర్స్ పోర్టబుల్ పంపులు
• ఫైర్ ప్రొటెక్షన్ పంపులు
వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
330, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆదివారపు సంచికతో సహా	ఏజెంట్లు ద్వారా	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలకు	7—00	7—90
6 నెలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801744

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 246 ★ విజయవాడ 7-9-1961 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

పన్ను లేని రాజ్యం

న్యూయార్క్, సెప్టెంబరు 4:— టెన్నెస్సీ రాష్ట్రంలో స్నెడ్విల్ ఆనందదాయకమైన ఒక చిన్న గ్రామం. అందులోని 780 మంది ప్రజలు నగరపరిపాలకులకు కెలాంటి పన్నులు చెల్లించరు, చెల్లించే ఉద్దేశంకూడా లేదు. స్థానిక పాలక సంఘాధ్యక్షుడు చెప్పినట్లు ఆనగరంలోని ఉద్యోగుల జీతాల పట్టీలో జెత్త యెత్తిపారవేసే ఒకడిపేరుమాత్రం ఉంది. గ్యాసోలిన్ పన్నులద్వారా వచ్చే డబ్బులోంచి అతనికి జీతం యిస్తారు.

శ్రీ నెహ్రూతో చర్చలు శాంతిసాధనకు తోడ్పడగలవనే ఆశిస్తున్నాను

మాస్కో విమానాశ్రయంలో భారత ప్రధానికి స్వాగతమిస్తూ సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ ప్రకటన

రష్యాలో జరుగుతున్న బ్రహ్మాండమైన మార్పులను చూచే కోర్కెతో వచ్చానని

శ్రీ నెహ్రూ సమాధానం

మాస్కో, సెప్టెంబర్ 6:— భారత ప్రధాని శ్రీ నెహ్రూతో తాను జరపనున్న సంభాషణలు వివిధదేశాలమధ్య శాంతి నెలకొనేవిధంగా అంతర్జాతీయ వాతావరణాన్ని చక్కబరచటంలో తోడ్పడగలవని తాను ఆశిస్తున్నానని రష్యా ప్రధాని శ్రీ కృశ్చెవ్ నేడిక్కడ చెప్పారు.

బెల్‌గ్రేడ్‌నుంచి నేడు ఇక్కడకు వచ్చిన శ్రీ నెహ్రూకు విమానాశ్రయంలో స్వాగతంఇస్తూ ఆయన ఈ ఆశాభావం ప్రకటించారు.

భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు బెల్‌గ్రేడ్‌నుండి మాస్కో చేరారని మాస్కో రేడియో ప్రకటించింది.

విమానాశ్రయంలో సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చెవ్ ఆయనకు స్వాగత మిచ్చారు.

శ్రీ నెహ్రూ విమానాశ్రయములో ఏర్పాటు చేసిన సైనిక వందనం స్వీకరించారు.

బ్యాండువాయిద్యములపై ఇండియా, రష్యాల జాతీయ గీతాలు ఆలాపించ బడినవి.

సోవియెట్ యూనియనులో మంచి గౌరవ ప్రతిష్ఠలు కల భారత ప్రధానికి మాస్కోనగరం బ్రహ్మాండమయిన స్వాగతమిచ్చినదని సోవియెట్ వార్తాసంస్థ టాస్ తెలుపుతున్నది. మాస్కో కాలమానం ప్రకారం శ్రీ నెహ్రూ 2 గంటల తరువాతనే మాస్కో రావలసియున్నప్పటికీ మాస్కో నగర ప్రజలు అంతకు చాలా ముందుమంచే విమానాశ్రయంనుంచి శ్రీ నెహ్రూ నివాసగృహానికి వెళ్లే దారిపొడవునా గుంపులు, గుంపులుగా చేరి నిలిచారు.

స్వాగతం యివ్వడానికి దారివెంట నిలబడిన వారిలో చాలామందివద్ద శ్రీ నెహ్రూఫోటోలు, పుష్పాలు ఉన్నవి. విశాలమయిన లెనిన్ మైదానం ఎర్రని బ్యానరులతో స్వాగత తోరణాలతో అలంకరించారు.

"స్వాగతం" "మిత్రదేశమయిన భారత ప్రధానికి అభినందనలు" "హిందూరూసీభాయ్ భాయ్" అనే నినాదాలు హిందీ, రష్యన్ భాషలలో వ్రాశారు.

సోవియెట్ యూనియనులో ప్రజలను బాగా ఆకర్షించిన "భారతదేశం చరిత్ర గ్రంథం రచించిన శ్రీ నెహ్రూకు మాస్కోనగరం హృదయపూర్వక స్వాగతం యిచ్చినదని టాస్ వర్ణిస్తున్నది.

సోవియెట్ ప్రజలు శ్రీ నెహ్రూకు యిచ్చిన స్వాగతంలో వారి సాంప్రదాయసిద్ధమయిన అతిథి మర్యాదమాత్రమే కాక భారతప్రధానిపట్ల వారికి గల ప్రగాఢగౌరవం ఆయన రాజకీయ కృషిపట్ల, ప్రజాసేవపట్ల గల గౌరవం కూడా దానిలో ప్రతిబింబించినవని టాస్ వర్ణించింది.

విమానాశ్రయాన్ని ఇండియారష్యాలపతాకాలతో అలంకరించారు. మాస్కో ప్రజల ప్రతినిధులు శ్రీ నెహ్రూకు స్వాగత మివ్వడానికి పుష్పగుచ్ఛాలతో హాజరయ్యారు.

శ్రీ నెహ్రూకు స్వాగతమిస్తూ శ్రీ కృశ్చెవ్ క్లుప్తంగా ప్రసంగించారు. శ్రీ నెహ్రూకు స్వాగత మివ్వడానికి చాలా సంతోషిస్తున్నానని చెపుతూ, ఆయన తాను లోగడ ఆయనను కలిసి కొన్ని సందర్భాలను ప్రస్తావించారు.

సోవియెట్ యూనియన్ భారతదేశాల నాయకులమధ్య వ్యక్తిగతసంబంధాలకు శ్రీ నెహ్రూ రాక ఒకనిదర్శనమని శ్రీకృశ్చెవ్ తనప్రసంగంలో అన్నారు.

"మీరు సోవియెట్ యూనియన్ విచ్చేసి ఆరు సంవత్సరాలు అయింది. మన స్నేహం కాలపరీక్షకు నిలబడినదని మేము చాలా సంతృప్తితో గుర్తిస్తున్నాము" అని ఆయన శ్రీ నెహ్రూకు స్వాగతమిస్తూ అన్నారు.

శ్రీ కృశ్చెవ్ తన ప్రసంగంలో ఇలా ఇంకా అన్నారు.

[మిగతా 3 వ పేజీలో]

తారాసింగ్, ఫతేసింగ్‌లను స్వాధీనంచేయాలని నోటీసులు

(మన విలేఖరి)

అమృతసర్, సెప్టెంబర్ 6:— మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్‌లతో సహా 16మంది నేరస్థులుగా ప్రకటించబడినఆకాలీ నాయకులనువెంటనే తమకుస్వాధీనం చేయవలసిందిగాపోలీసు సూపరింటెండెంట్, శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ కార్యదర్శికీ స్వర్ణదేవాలయం మేనేజర్‌కూ నోటీసులు జారీచేశారు.

అనేక నేరాల సందర్భంలో నేరస్థులుగా ప్రకటింపబడినవారందరూ స్వర్ణ దేవాలయ ఆవరణలో తలదాచుకుంటున్నట్లు పేర్కొనబడింది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 42 సెక్షన్ ననుసరించి జారీ చేయబడిన యీ నోటీసులు రిజిష్టరు పోస్టుద్వారా పంపబడ్డాయి.

మాస్టర్ తారాసింగ్‌చే నిరశన దీక్ష విరమింప చేయడానికి ఉప రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ చేసిన ప్రయత్నం కూడా విఫలమైంది.

ప్రధాని నెహ్రూ సూచించిన ఉన్నతాధికార సంఘాలు పూర్తిగా తటస్థ వర్గాల వారే వుండ [illegible] నిరశన దీక్షను విరమింపవలసినదిగా నచ్చచెప్పడానికి డాక్టర్ శ్రీ రాధాకృష్ణన్ పంపిన భిక్కు చమన్‌లాల్ నేడు ఒక గంటసేపు ఆకాలీదళ నాయకునితో సంభాషించిన పిదప తన ప్రయత్నం విఫలమైనదని తంతిద్వారా ఆయనకు తెలియజేశారు.

బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల శిఖరాగ్ర సభలో సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో తదితర సింహళ ప్రతినిధివర్గ సభ్యులు

గుంటూరు జిల్లాలో బస్సు జాతీయకరణపై రిట్ పిటీషన్ల త్రోసివేత

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 6:— గుంటూరు జిల్లాలో బస్సు రవాణా జాతీయకరణ చెల్లనేరదని బస్సు ఆపరేటర్లు పెట్టుకొన్న రిట్ పిటిషన్లను, నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ నరసింహాములు త్రోసివుచ్చారు.

మోటారు వాహనాల చట్టం 44 వ సెక్షను [illegible] ప్రకారం, ప్రాంతీయ రవాణా అధికార సంఘం అనధికార సభ్యులు లేకుండా ఏర్పడడం సరియైన పద్ధతికాదనీ, ఆర్. టి. సి. నియమ నిబంధనావళి దోషభూయిష్టమైనది కనుక, పెర్మిట్లను మంజూరు చేయవలసిందిగా ప్రాంతీయ రవాణా అధికార సంఘానికి పెట్టుకొన్న దరఖాస్తులు చెల్లనేరవనీ, పిటిషన్‌దారులు పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రాంతీయ రవాణాసంఘంలో అనధికార సభ్యుని నియమించవలెననే, నిర్దిష్టమైన సూచన చట్టంలో లేదనీ, ఆర్. టి. సి. పెట్టుకొన్న దరఖాస్తుల మంచిచెడ్డలు, ఆర్. టి. సి. నియమనూత్రావళిపై ఆధారపడి లేవనీ న్యాయమూర్తులు తమ తీర్పులో ప్రకటించారు.

అంతేకాక, అధికార సంఘానికి జిల్లా మేజిస్ట్రేటు అధికారాలుగల అసిస్టెంటు కలెక్టరు అధ్యక్షుడుగా వున్నందున నిబంధనలు పరిపూర్ణంగా వున్నవని, పేర్కొంటూ న్యాయమూర్తులు రిట్ దరఖాస్తులను త్రోసివుచ్చారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:— ప్రధానమంత్రి నెహ్రూ దేశంలో లేనందువ నేడు జరిగిన భారతమంత్రిమండలి సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ అధ్యక్షత వహించినట్లు తెలుస్తున్నది.

ఆరుగురు సభ్యులతో రెవిన్యూబోర్డ్ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 6:— స్థానిక స్వపరిపాలన శాఖనుంచి, పంచాయత్ రాజ్‌ను విడదీయడం వల్ల రెవిన్యూబోర్డుతో ఆరుగురు సభ్యులువుండగలరని నేడిచ్చట అధికార పూర్వకంగా తెలియచేయబడింది.

ఇదివరకటి ఆంధ్రరాష్ట్రంలో, తెలంగాణాలో రెవిన్యూబోర్డుకు సభ్యులు ముగ్గురుచొప్పున వుండేవారు. ఆంధ్ర తెలంగాణాల విలీనీకరణ ఫలితంగా రెవిన్యూబోర్డు సభ్యుల సంఖ్య 5 కు పెరిగింది.

ప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖను పురపాలక, పరిపాలన పంచాయతీరాజ్‌లుగా వేర్పాటు చేయడానికి నిర్ణయించుకొన్నది. పురపాలక పరిపాలనకు ఒక డైరక్టర్‌ను, పంచాయతీరాజ్‌కొక కమిషనర్‌ను నియమించి, వీరిని రెవిన్యూ బోర్డులో సభ్యులుగా వుంచవలెనని ప్రభుత్వం సంకల్పించుకొన్నది.

నేపాల్—చైనా ఆర్థిక సహాయ ఒడంబడికకు అనుబంధంగా ఒక ప్రత్యేక ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాన్ని అనుసరించి నేపాల్‌లో చైనాఫ్యాక్టరీలనునిర్మించుతుంది.

తిరిగి అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరపడానికి అమెరికా నిర్ణయం

రష్యా ప్రయోగం దృష్ట్యా అవసరమైనట్లు ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 6:— రష్యా మూడవసారిగా అణ్వస్త్ర పాటవ పరీక్షజరిపినట్లు వార్తవచ్చిన తోడనే అమెరికా అణ్వస్త్ర పాటవ పరీక్షలను పునః ప్రారంభించ గలదని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న ప్రకటించారు. అయితే మూడు సంవత్సరాలపాటు సాగే ఈ పాటవ పరీక్షలలో మృత్యుధూళి ప్రమాదంబాగా తగ్గడానికి వీలుగా తొలిపరీక్షలు పరిశోధనాగారంలోగాని భూగర్భంలోగాని జరపవలసినదిగా తాను ఉత్తరువు చేశానని ప్రెసిడెంట్ కెన్నెడీ వివరించారు.

రష్యా మూడవసారిగా అణ్వస్త్ర పరీక్ష జరిపినట్లు అణుశక్తి పరిశీలక సంఘం చేసిన ప్రకటనే ప్రెసిడెంట్ కెన్నెడీని అణ్వస్త్ర పాటవ పరీక్షల పునఃప్రారంభ నిర్ణయానికి ప్రోత్సహించిందని వైట్‌హౌస్ పత్రికాశాఖ కార్యదర్శి శ్రీ పియరీ సాలింగర్ అన్నారు.

ఈపరీక్షలు సెప్టెంబర్‌లో జరగవలసివుందని కూడా ఆయన అన్నారు. అయితే ఎప్పుడు ఎక్కడ అవి జరిగేదీ వివరించడానికి నిరాకరించారు.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు జవాబిస్తూ రష్యా యిప్పుడు జరిపిన పరీక్షతో మృత్యుధూళి నుంచి మానవాళిని కాపాడడంపట్ల ఏమంత శ్రద్ధాసక్తులు దానికి లేనట్లే కనిపిస్తున్నదని శ్రీ సాలింగర్ విశదీకరించారు.

సోవియట్ ప్రభుత్వం అదేపనిగా అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించడం దృష్ట్యా భూగర్భంలో గాని, పరిశోధనాగారంలోగాని పాటవ పరీక్షలను పునఃప్రారంభించడం వినా అమెరికాకు మార్గాంతరం లేకపోయింది" అనే ప్రెసిడెంట్ కెన్నెడీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాకు ప్రస్తుతంవున్న అణ్వస్త్రాలు, వాటిరవాణా ఏర్పాట్లు చాలునంటూ ప్రెసిడెంట్ కెన్నెడీ క్రిందటివారంలో చేసిన ప్రకటన సంగతి జ్ఞాపకంచెయ్యగా శ్రీ సాలింగర్ ఇలా అన్నారు:

"కొత్త శాస్త్రీయ పరిశోధనలవల్ల కూడా ఎక్కువ ప్రయోజనం వుండగలదు. సోవియట్ పాటవపరీక్షల దృష్ట్యా అమెరికా కూడా వీటిని కొనసాగించడం వివేకవంతమైన చర్య కాగలదు"

ప్రెసిడెంట్ కెన్నెడీ నిర్ణయం ముందుగానే బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీలకు తెలియజేయబడిందని ఆయన అన్నారు.

వచ్చే శనివారంలోపుగా ఆంగ్లో అమెరికన్ ప్రతిపాదను రష్యా అంగీకరించని పక్షాన అమెరికా "వాతావరణంలో" కూడా పాటవ పరీక్షలను కొనసాగించవలసినదిగా ఉత్తరువు చెయ్యడానికి తనకు యిప్పుడు స్వేచ్ఛ కలిగినట్లు భావించగలరా అని ప్రశ్నించగా ముందు జరగబోయేవాటిని గురించి తాను యిప్పుడు జోస్యం చెప్పజాలనన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పునః ప్రారంభానికి అమెరికా చేసుకొన్న ఈ నిర్ణయాన్ని అత్యవసరంగా రూపొందించిన విధంగా పేర్కొనవచ్చునా అని ప్రశ్నించగా తాను వాటిని ఏవిధంగాను వర్ణించదలచుకోలేదని శ్రీ సాలింగర్ అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

రాజాజీ అస్వస్థత

మద్రాసు, సెప్టెంబరు 6 — రామనాథపురం జిల్లాలో ఒక వారం రోజులపాటు పర్యటించి నిన్న మద్రాసు చేరిన శ్రీ సి రాజగోపాలాచారి విశ్రాంతి తీసుకుంటున్నారు ఆయన శరీర ఉష్ణోగ్రత మామూలుస్థితికి వచ్చినప్పటికీ, ఆయన ఇంకా బలహీనంగా వున్నారు డాక్టర్లు ఆయనను కొలదిరోజులపాటు విశ్రాంతి తీసుకోవలసినదిగా సలహా ఇచ్చారు

పాకిస్తాన్‌తో ఆఫ్ఘన్ దౌత్య సంబంధాలు తెగతెంపులు

కరాచీ, సెప్టెంబరు 6:— పాకిస్తాన్ ప్రభుత్వంతో ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం తన దౌత్య సంబంధాలను నేడు తెగతెంపులు చేసుకోవడంతో కరాచీ—కాబూల్‌ల మధ్య చాలకాలంనుంచి చెడిపోతూవచ్చిన సంబంధాలు పతాకస్థాయికి చేరుకొన్నాయి.

పాకిస్తాన్ ప్రభుత్వం తన దేశంలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయాన్ని, వర్తక సంస్థలను మూసివేయవలసినదిగా లోగడ ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ నిర్ణయాన్ని మార్చుకొనవలసినదిగా ఆఫ్ఘన్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను పదేపదే అభ్యర్థించినది. కాని, ఆ అభ్యర్థనలను [illegible]

ఆఫ్ఘనిస్తాన్‌లోని తన దౌత్య కార్యాలయము వాణిజ్య సంస్థలు పనిచేయడం అసాధ్యమై [illegible]"దని పాకిస్తాన్‌లోని ఆఫ్ఘన్ ఉద్యోగులు తమకు వ్యతిరేకంగా విచ్ఛిన్నకరమైన చర్యలలో పాల్గొంటున్నారనే, సాకులుచూపి, పాకిస్తాన్ ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్‌లోని తన సంస్థల నన్నింటిని ఇదివరకే మూసికొన్నది.

పాకిస్తాన్ తన దౌత్య సంబంధాలను ఆఫ్ఘన్ ప్రభుత్వం తెగతెంపులు చేసుకోవడం, అత్యంత విచారకరమనీ ఇది ఆఫ్ఘన్ ప్రజల క్షేమానికి భంగకరమనీ, వారిపట్ల తమ కెంతో ఆదరాభిమానాలు కలవనీ నేడు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్‌తో ఆఫ్ఘనిస్తాన్ దౌత్య సంబంధాలు తెగతెంపులైనవనే ప్రకటన వెలువడిన ఉత్తరక్షణంలో, పాకిస్తాన్‌లోని ఆఫ్ఘన్ నాణెముల విలువ నూటికి పదకొండు వంతులు పడిపోయింది. దౌత్య సంబంధాల తెగతెంపులవల్ల ఉభయదేశాల మధ్య వాణిజ్యం దెబ్బతిన్నట్లయితే అందుకు ఆఫ్ఘనిస్తాన్‌నే నిందించవలసి వుంటుందని పాకిస్తాన్ ప్రతినిధి వక్కాణించారు.

ఆఫ్ఘన్ ప్రభుత్వం పంపనున్న ప్రత్యేక విమానంలో కరాచీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయోద్యోగులు తమ కుటుంబీకులతోసహా నేడే స్వదేశానికి బయలుదేరగలరని, కరాచీలోని ఆఫ్ఘన్ రాయబారి తెలియచేశారు.

ఆఫ్ఘనిస్తాన్‌లోని పాకిస్తాన్ సిబ్బంది కూడా నేడే తమదేశానికిచేరుకోగలదని తెలియవస్తున్నది.



ప్రజారోగ్యశాఖ డైరెక్టరుగా డా. గులామ్ అహ్మద్ నియామకం

హైదరాబాదు, సెప్టెంబరు 6:— ప్రజారోగ్యశాఖ డైరెక్టరు పదవి విరమిస్తున్న డా. సి. ఆర్. నాయుడుస్థానే హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ డా. గులామ్ అహ్మద్ నియమింపబడ్డారు.

'రిజర్వేషన్లను నేను ఎప్పుడు విమర్శించలేదు

—శ్రీ పి. వి. జి. రాజు ప్రకటన

మన విలేఖరి హైదరాబాద్ సెప్టెంబర్ 6:— ఉద్యోగాలలోగానీ, ప్రమోషన్లలోగానీ రిజర్వేషన్లు ఉండటాన్ని తాను ఎప్పుడూ విమర్శించలేదని ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు ఒక ప్రకటన చేశారు.

నర్సుల శిక్షణ కళాశాలలో ఇటీవల తాను చేసిన ప్రసంగం కొన్ని పత్రికలలో తప్పుగా పడినదనీ, కులం, వర్గంమొదలైనవాటితో నిమిత్తంలేకుండా విద్యా సౌకర్యాలు అందరకూ విస్తరించబడాలని తాను చెప్పాననీ ఆయన ఈ ప్రకటనలో వివరించారు

ఆయన ప్రకటన పాఠం క్రింద యిస్తున్నాము:

"ఆగస్టు 31 వ తేదీని నర్సుల శిక్షణ కళాశాలలో నేను చేసిన ఒక ప్రసంగములోని కొన్ని అంశాలను తాను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు, వాటిపై తగు చర్యలు గైకొనటం గురించి ఆలోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి కొద్దిరోజుల క్రితం విలేఖరులతో చెప్పినట్లు కనిపిస్తున్నది. శ్రీ సంజీవయ్య ఈ అభిప్రాయం వ్యక్తపరచటం నాకు ఆశ్చర్యమూ, బాధ కలిగించింది. మన ప్రభుత్వ విధానానికి భిన్నమయిన అభిప్రాయం నేనువద్ద ప్రకటించానని ముఖ్యమంత్రి ఏందువేత భావిస్తున్నారో నాకు తెలియదు."

ఆరోగ్యమంత్రి 31వతేదీని తాను నర్సుల శిక్షణ కళాశాలలో చేసిన ప్రసంగములోని అంశాలను ఈ ప్రకటనలో వివరించారు.

మద్రాసు, సెప్టెంబర్ 6:— ప్రస్తుతపరిస్థితి యిలాగే కొనసాగినట్లయితే మాస్టర్ తారాసింగ్ నిరశన వ్రతం విషమఫలితాలకు దారితీయవచ్చునని, ఆనాడు గాంధీజీ పూనాలో నిరశన వ్రతం చేసినపుడు బ్రిటిష్ ప్రధాని అయిన ప్రభుత్వమూ అనుసరించిన పద్ధతిని ఇప్పుడు భారత ప్రభుత్వం అనుసరించాలని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భారత విమాన దళంలో అభ్యర్థులను ఎంపు చేసేందుకు బేగంపేటలోని విమానాశ్రయం వద్ద పరీక్షలు నిర్వహించడానికి భారత విమాన దళం రిక్రూటింగ్ ఆధికారి సెప్టెంబరు 12న హైదరాబాద్ వస్తారు.

భారతీయ వస్త్రాలు... ఖాతా పుస్తకం, కత్తి, తెర ఓడల ద్వారా...

పద్దెనిమిద శతాబ్దపు తొలి సంవత్సరాలు... కలకల లాడే కలకత్తా రేవు... పోటు తగలగానే ఒక "తూర్పు ఇండియా మనిషి" లంగరెత్తాడు, తనతోకూడా ఎన్నో అమూల్యమయిన సరకులు తీసుకెళుతున్నాడు—జరీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, అపురూపమయిన చేనేత వస్త్రాలు...

భారతీయ వాణిజ్య చరిత్రలో అదొక మహత్తర ఘట్టం. ఖాతా పుస్తకం, కత్తులతో పాలన అన్నది ఆనాటి రీతి. "తూర్పు ఇండియా మనిషి" వెళ్లని చోటంటూ లేదు, అతని సాహసానికి అంత లేదు—తుఫానులు, దారీతెన్నూ లేని సముద్రం, సముద్రపుదొంగలు, పోటీవర్తకులతో పోరాటం వేటికీ ఖాతరు చేసేవాడుకాదు. నిర్భయంగా భారతీయ వస్తువుల్ని పాశ్చాత్య దేశాలకు చేర్చేవాడు.

భారతీయ వస్త్రాలకు ఈ నాటికికూడా ప్రపంచమంతా గిరాకీవుంది. "తూర్పు ఇండియా మనిషి" మరిలేక పోయినా, పాత నేత విధానాలలో అధునాతన యంత్రాలువచ్చినా, మునుపటి సాంప్రదాయం, మునుపటి అనన్య సామాన్య మయిన పనితనం, అవి ఈ నాటికీవున్నాయి. క్రింద ఉదహరించిన మిల్లులో నిత్యం తయారయ్యే 80,000 గజాల బట్టలో ఇది ప్రతిఫలిస్తుంది.

సాయాజీ మిల్సు నెం 2
ఫర్గుసన్ రోడ్డు, బొంబాయి-13



సంగ్రహ ప్రకటనలు

PERSONAL

నా తండ్రిగారు గాదిరాజు కోటీశ్వరశర్మగారు 31—8—1961 రాత్రి 11 గంటలకు స్వర్గస్థులైనారు. నిత్యకర్మ ప్రారంభించి జరుగుచున్నది. మా నాయనగారి మిత్రులందరికి చిరునామాలు దొరక్క లేనందున వారికి స్వయముగా వ్రాయజాలక యీవిధముగా తెలుపుకొనుచున్నాను. గాదిరాజు వాగ్దేవరశర్మ, అనంతవరం, తెనాలి తాలూకా.

ప్రకటన

గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకా ఆత్మకూరు గ్రామంలో వేంచేసివుండే శ్రీ పట్టాభి రామస్వామి వారి తాల్కా దినె 142 రు (రు. 6—44 సెంట్లు) భూమికి 6 సంవత్సరములకు లీజుమక్తా కౌలుకు సీల్ మొందుకు ద్వారా తీసుకొనవలసినదిగా 15—9—61 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా రు. 20—00 లు డిపాజిట్టు స్వయముగా చెల్లించి దిగువ ఉదహరించిన మేనేజింగు ట్రస్టీగారికి సీలు మొందుకు దాఖలు చేయగోరుచున్నాను.

(సం.) తల్లప్రవేని రామకోటయ్య,
మేనేజింగు ట్రస్టీ శ్రీ పట్టాభి రామస్వామి వారి దేవస్థానం, అవ్వనరం.

పోయినది

ఎన్. ఎన్. ఎల్. సి. 57769 వి. నెంబరుగల రిజిస్టరు, మరికొన్ని సర్టిఫికేట్లలోనున్న సంచి తెనాలి, విజయవాడ మధ్యలో 2—9—61 న పోయినది. దొరికినవారు నాకు సంప్రదించగలరు.

" S. VENKATA SIVALINGAM
S/o SREE RAMULU
Kollur (P.O.), Tenali (Taluq).

అద్దెకు

విజయవాడ, పూర్ణానందంపేట కౌలా సుబ్బారావు రోడ్డుమీద ఆఫీసుకుగాని, వ్యాపారానికిగాని, కాపురానికిగాని ఏనికివచ్చే విశాలమైన బిల్డింగు తగ్గింపుకు యివ్వబడును. వివరములకు: బ్రాంచి ఆఫీసు, కైవ్ ఇన్యూరెన్సు కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా, బిసెంట్ రోడ్డు, విజయవాడ—2

EDUCATIONAL

వి. యు. సి., ఎన్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎన్. సి., ఆండ్ టెక్నికల్ పాస్ (లేక) సైయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు పోస్టును మాకర్పుగాను, టెలిగ్రాఫిస్టులుగాను, సిగ్నలర్సుగాను, టెలిఫోన్ ఆపరేటర్సుగాను ఉద్యోగములు సంపాదింపుకొనుటకు 2 నెలలలో శిక్షణ యివ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి ఫుజుకు 50 న. పై. లు వంపవలెను.

A. T. & W. T. COLLEGE
Pothurivarithota, Guntur-1.

కావలెను

మా ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ వారపత్రికలు, సన్‌డే స్టాండర్డ్, స్క్రీన్ తమ భాద్యతమీద దిగువచోట్ల ఆమ్మటానికి స్థిన్నింగు ఏజెంట్లు కావలెను.

1.	గజపతినగరం	— విశాఖజిల్లా
2.	కాకినాడపుకోట	— ఏ. గో. జిల్లా
3.	మచ్చిపాడు	— గుంటూరుజిల్లా
4.	చెయ్యూరు	— తూ. గో. జిల్లా
5.	గునుపూడు	— ఒరిస్సా స్టేటు
6.	తాడిగడ్	— బీహార్ స్టేటు
7.	శ్రీకాళం	— కర్నూలు జిల్లా
8.	ఆరుగూరు	— హైదరాబాద్‌జిల్లా
9.	పాకకొండ	— శ్రీకాకుళం జిల్లా
10.	అరుకువాలీ	— విశాఖ జిల్లా
11.	ఆతుకూరు,	
12.	ఇందుపల్లి,	— కృష్ణాజిల్లా
13.	ముస్తాబాద,	

సర్క్యులేషన్ మేనేజరు,
విజయవాడ.

తిరిగి అమెరికా అణ్వస్త్ర పరీక్షలు

(1 వ పేజీ తరువాయి)

పరీక్షలు జరిగిన వెంటనే అమెరికన్ ప్రభుత్వం ఆ సంగతి ప్రకటిస్తుందా" అని ప్రశ్నించగా ఆ విషయం పరీక్షల సమయంలో నిర్ణయం కాగలదని శ్రీ సెలింగర్ ఆన్నారు.

ఫ్రాన్సు హర్షం

పారిస్, సెప్టెంబరు 6:—

మృత్యుభూమి రాలని చద్దతిలో అణ్వస్త్ర పేటిక పరీక్షల పునఃప్రారంభానికి అమెరికా చేసుకొన్న నిశ్చయాన్ని ఫ్రెంచి ప్రభుత్వ వర్గాలు వారు హర్షం వెలిబుచ్చారు.

బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రకటన

లండన్, సెప్టెంబరు 5:—

పరిశోధనాగారాలలోను, భూగర్భంలోను అణ్వస్త్ర పాటవ పరీక్షలను జరపడానికి అమెరికా చేసుకొన్న నిర్ణయం బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేయబడిందని బ్రిటిష్ ప్రభుత్వానికి తన మటుకు తాను ఈ పరీక్షలను పునఃప్రారంభించే ఆలోచనలు ఏవీలేవని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి అన్నారు.

సోవియట్ ప్రభుత్వం మూడుసారిగా అణ్వస్త్ర పరీక్ష జరిపిన పిదప అమెరికా ఈ నిర్ణయం చెయ్యడంలో ఆశ్చర్యమేమీలేదని కూడా ఈ ప్రతినిధి వివరించారు. అంటే సోవియట్ పరీక్షల పలె అమెరికన్ పరీక్షలవల్ల ప్రపంచం భూతి ఉత్పన్నం కాబోదని అయన అన్నారు.

వాతావరణంలో పాటన పరీక్షలను నిషేధించడానికి ఉద్దేశించబడిన నూడు రాజ్యాల ఒప్పందంలో చేరవలసిందంటూ బ్రిటన్, అమెరికాలు రష్యాకు చేసిన ప్రతిపాదనను రష్యా ఆమోదించే ఆశలేదని వాషింగ్టన్‌లోని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ భువనాము సంవత్సర
శ్రావణ బహుళ త్రయోదశి
1961 సెప్టెంబరు 7, గురువారం
బహుళ త్రయోదశి ఉ. 5—17 వరకు
ఆశ్లేషపూర్తి
వర్జ్యం: ద.7—20 నుండి 9—8 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 7, గురువారం

బెల్గ్రేడ్ అభ్యర్థన

కెన్నెడీ కృశ్చెవ్‌లు కలుసుకొని, వివాదాస్పదమైన వివిధ సమస్యలపై ఏ విధంగానైనా సమాధానం సాధించి, సర్వవినాశకరమైన మహావివత్తునుంచి ప్రపంచాన్ని రక్షించాలన్న ప్రత్యేక విజ్ఞప్తితో బెల్గ్రేడ్ మహాసభ సమావేశమయింది.

సభలో పాల్గొన్న 24 తటస్థ రాజ్యాలవారూ అంతకన్న చేయగలిగిన దేమున్నది? ప్రపంచాన్ని ఇంకా చూరులుపట్టుకొని వేలాడుతున్న వలసరాజ్య విధానం, జాతివివక్షణ, మున్నగువాటిని గురించికూడా బెల్గ్రేడ్ మహాసభ తన అభిప్రాయాలు ప్రకటించింది. వలసరాజ్య విధానం, సామ్రాజ్యతత్వం క్రొత్త రూపాలుధరించి ఊరేగడంకూడా జరుగుతూ వున్నది. ఏరూపంలో ఉన్నదైనప్పటికీ, ఈ దుష్టతత్వం పూర్తిగా నిర్మూలమైపోయే పర్యంతం ప్రపంచానికి సుస్థిర శాంతిలేదు. కనుకనే మహాసభ అల్జీరియా ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరచింది. అంగోలాలో జరిగే దారుణ హింసాకాండను నిరసించింది, టునీసియా నుంచి ఫ్రెంచి సేనలు పూర్తిగా వైదొలగిపోవాలని హెచ్చరించింది. క్యూబా లో అమెరికన్ స్థావరం క్యూబా స్వాతంత్ర్య ప్రతిజ్ఞకి భంగకరమని ప్రకటించింది.

సర్వసమగ్రమైన ఆయుధ విసర్జనకై అగ్రరాజ్యాలు త్వరితంగా ఒక ఒడంబడికకుకావడం అవసరమని బెల్గ్రేడ్ మహాసభవారు ఉద్ఘాటించారు. ఇందునిమిత్తమై జరిగే సమావేశాల్లో ముస్మొందు తటస్థరాజ్యాలకుకూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని అర్థించారు. మిత్రరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా ఇందుకొరకు త్వరలో జరగాలని కోరారు.

సమితి భద్రతాసంఘాన్ని, ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘాన్ని విస్తరింప జెయ్యాలన్న ప్రతిపాదన యొకటి చేయబడింది. వచ్చే సమావేశంలో సమితి కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వమీయడం అవసరమని మాచించాయ. సమితి కార్యకలాపాలకు సర్వసమగ్రత సంపాదించడానికి ఈ పనులన్నీ చాల ముఖ్యమైన పనడానికి సందేహంలేదు. కాని, శాంతిసాధనయందు కెన్నెడీ, కృశ్చెవ్‌లు పరమ శ్రద్ధాళువులై వివాదాలు పరిష్కరించుకోడానికి కృతనిశ్చయులు కానం తవరకూ, ఇవి కార్యరూపం ధరించడం అసంభవం.

(8 వ కాలం తరువాయి)

"స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగిస్తున్న దేశాల ప్రజలనుసభ బలపరుస్తున్నది. వలస వ్యవస్థ క్రింద బ్రతుకీడుస్తున్న దేశాలకు స్వాతంత్ర్య ప్రదాన వివిధ రాజ్యకూటాలమధ్య విభేదాలు సమసిపోవడానికి దోహదం చేస్తుంది. ఇప్పటికి వలసవిధానం క్రిందవున్న దేశాలకు స్వాతంత్ర్యం యివ్వాలని మిత్రరాజ్యసమితి ప్రకటనను మహాసభ పూర్తిగా బలపరుస్తున్నది."

బర్మా ప్రతినిధి బారింగ్‌టన్ ఈ తీర్మానాలను అవ్వింటిని చదవడానికి 30 నిమిషాలు పట్టింది.

ఈ తీర్మానాలను ఆవ్వింటిని మిత్రరాజ్యసమితికి పంపడానికి నిశ్చయించారు.

భారత కాలమాన ప్రకారం ఉదయం 7—10 గంటలకు మహాసభ సమావేశమయింది. చివరి సమావేశానికి మొరాకోరాజు హస్సన్ అధ్యక్షత వహించారు.

మొరాకోరాజు ప్రసంగిస్తూ, మహాసభ జారీ చేసిన ప్రకటన మొత్తం మానవాళి కోర్కెను ప్రతిబింబిస్తుందని అన్నారు.

మొరాకోరాజు హస్సన్ యింకా యిలా అన్నారు'

"మహాసభ ప్రకటన శాంతిని బలపరుస్తున్నది. ఇది అత్యంత చారిత్రాత్మకమైన ప్రకటన. ఈ ప్రకటన ఒక్క తటస్థరాజ్యాలకు మాత్రమే సంబంధించినదికాదు. సమస్త మానవకోటి వాంఛలకు ఇది ప్రతిబింబం మాత్రమే".

"మహాసభ సందేశం ప్రపంచం సలుమూలలకు ప్రాకగలదని, దీనివలనఫలాలు శుభప్రదంగా వుండగలవని ఆశిస్తున్నాను."

"ఈ మహాసభనుండి మేము పంపిన సన్మైత్రీ భావంతో మా దేశాలకు వెడలిపోతున్నాము. మా ఆశయాలను సాధించడానికి మరింత కృతనిశ్చయుల మయ్యాము."

మహాసభలో వివిధ ప్రతినిధులమధ్య చెల్లిన పరిసిన స్నేహసాధ్యాలు గురించి మొరాకోరాజు ప్రశంసించారు.

భవిష్యత్తులో మరొకపారి తటస్థరాజ్యాల మహాసభ జరిగితే అది మొరాకోలో జరుగగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

విదేశాలకు అమెరికా సైనిక సహాయం

160 కోట్ల డాలర్ల కేటాయింపుకు ప్రతినిధుల సభ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబరు 6 :—

ఈ ఏడాది విదేశాలకు సైనిక సహాయం నిమిత్తం 160 కోట్ల డాలర్లు కేటాయించడానికి అమెరికా కాంగ్రెస్ ప్రతినిధుల సభ నేడు ఆమోదించింది.

అధ్యక్షుడు కెనెడీ సైనిక సహాయంలో ప్రతిపాదించిన 30 కోట్ల డాలర్ల కోతను పునరుద్ధరించడానికి కాంగ్రెస్ ప్రతినిధుల సభ నిర్ణయించింది.

విదేశాలకు 160 కోట్ల డాలర్లమేరకు సహాయం చేయాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా 164 మంది ఓటు చేశారు. 125 మంది వ్యతిరేకించారు.

365.75 కోట్ల డాలర్లమేరకు విదేశాలకు ఆర్థిక సహాయం చేయాలన్న ప్రతిపాదననుకూడా కాంగ్రెస్ ప్రతినిధులసభ ఆమోదించింది. దీనికి అనుకూలంగా 123 మంది వ్యతిరేకంగా 27 మంది ఓటువేశారు. ఈ మొత్తం ప్రెసిడెంట్ కెన్నెడీ సూచించినదానికంటె 111.8 డాలర్లు తక్కువ.

కాంగ్రెస్ ప్రతినిధులసభ ఆమోదించిన ఈ కోట్లబిల్లును సెనెట్‌కు పంపడం జరుగుతుంది.

పంజాబ్ ముఖ్యమంత్రి హత్యకు కుట్ర

తనకు దోక్కంపున్నదని వార్త అబద్ధమని మోహన్‌సింగ్ ప్రకటన

అబ్బుట్‌పర్, సెప్టెంబరు 6:—

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌ను హత్యచేయడానికి జరుగుతున్న కుట్రలో తనకు సంబంధం వున్నదన్న వార్త "కేవలం అసంబద్ధమైనది"ని ఆకాలీ దళం వర్కింగ్‌కమిటీ సభ్యుడు జతేదార్ మోహన్ సింగ్ నిన్న ఒక ప్రకటన ద్వారా ప్రకటన గావించారు. ఆ ప్రకటన ఇలా వున్నది:

"బంతాసింగ్ అనే వ్యక్తినుంచి పోలీసులు అయిదారులమొదలయినవి స్వాధీనంచేసుకున్నట్లు పత్రికలలో చూశాను. ఆ వార్తలో పేర్కొన్నదార్ ప్రతాప్ కైరాన్ హత్యకు కుట్ర జరుగుతున్నదనికూడా ప్రచురించారు.అందులో నాపేరు కూడా కనుపించింది. ఇది కేవలం కల్పన. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో నాకు రాజకీయ ఆధికారం, పలుకుబడి వున్నందువల్ల ఆయనకు మిసహాగా, జగద్విలయ నివారణకు వేరొక ఉపాయం లేదు. దీనిని వారు ఆత్మసాక్షికంగా నిర్వర్తించాలన్న ఆశతోనే అఖిల ప్రపంచం సనంద్రమంగా వారిదెస దృష్టినిగిడ్చి నిరీక్షిస్తూ వున్నది.

ప్రపంచంలో కొన్నిచోట్ల ఇంకా చూరులుపట్టుకొని వేలాడుతున్న వలసరాజ్య విధానం, జాతివివక్షణ, మున్నగువాటిని గురించికూడా బెల్గ్రేడ్‌మహాసభ తన అభిప్రాయాలు ప్రకటించింది. వలసరాజ్య విధానం, సామ్రాజ్యతత్వం క్రొత్త రూపాలుధరించి ఊరేగడంకూడా జరుగుతూ వున్నది. ఏరూపంలో ఉన్నదైనప్పటికీ, ఈ దుష్టతత్వం పూర్తిగా నిర్మూలమైపోయే పర్యంతం ప్రపంచానికి సుస్థిర శాంతిలేదు. కనుకనే మహాసభ అల్జీరియా ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరచింది. అంగోలాలో జరిగే దారుణ హింసాకాండను నిరసించింది, టునీసియా నుంచి ఫ్రెంచి సేనలు పూర్తిగా వైదొలగిపోవాలని హెచ్చరించింది. క్యూబా లో అమెరికన్ స్థావరం క్యూబా స్వాతంత్ర్య ప్రతిజ్ఞకి భంగకరమని ప్రకటించింది.

సర్వసమగ్రమైన ఆయుధ విసర్జనకై అగ్రరాజ్యాలు త్వరితంగా ఒక ఒడంబడికకుకావడం అవసరమని బెల్గ్రేడ్ మహాసభవారు ఉద్ఘాటించారు. ఇందునిమిత్తమై జరిగే సమావేశాల్లో ముస్మొందు తటస్థరాజ్యాలకుకూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని అర్థించారు. మిత్రరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా ఇందుకొరకు త్వరలో జరగాలని కోరారు.

సమితి భద్రతాసంఘాన్ని, ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘాన్ని విస్తరింప జెయ్యాలన్న ప్రతిపాదన యొకటి చేయబడింది. వచ్చే సమావేశంలో సమితి కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వమీయడం అవసరమని మాచించాయ. సమితి కార్యకలాపాలకు సర్వసమగ్రత సంపాదించడానికి ఈ పనులన్నీ చాల ముఖ్యమైన పనడానికి సందేహంలేదు. కాని, శాంతిసాధనయందు కెన్నెడీ, కృశ్చెవ్‌లు పరమ శ్రద్ధాళువులై వివాదాలు పరిష్కరించుకోడానికి కృతనిశ్చయులు కానం తవరకూ, ఇవి కార్యరూపం ధరించడం అసంభవం.

(8 వ కాలం తరువాయి)

"స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగిస్తున్న దేశాల ప్రజలనుసభ బలపరుస్తున్నది. వలస వ్యవస్థ క్రింద బ్రతుకీడుస్తున్న దేశాలకు స్వాతంత్ర్య ప్రదాన వివిధ రాజ్యకూటాలమధ్య విభేదాలు సమసిపోవడానికి దోహదం చేస్తుంది. ఇప్పటికి వలసవిధానం క్రిందవున్న దేశాలకు స్వాతంత్ర్యం యివ్వాలని మిత్రరాజ్యసమితి ప్రకటనను మహాసభ పూర్తిగా బలపరుస్తున్నది."

బర్మా ప్రతినిధి బారింగ్‌టన్ ఈ తీర్మానాలను అవ్వింటిని చదవడానికి 30 నిమిషాలు పట్టింది.

ఈ తీర్మానాలను ఆవ్వింటిని మిత్రరాజ్యసమితికి పంపడానికి నిశ్చయించారు.

భారత కాలమాన ప్రకారం ఉదయం 7—10 గంటలకు మహాసభ సమావేశమయింది. చివరి సమావేశానికి మొరాకోరాజు హస్సన్ అధ్యక్షత వహించారు.

మొరాకోరాజు ప్రసంగిస్తూ, మహాసభ జారీ చేసిన ప్రకటన మొత్తం మానవాళి కోర్కెను ప్రతిబింబిస్తుందని అన్నారు.

మొరాకోరాజు హస్సన్ యింకా యిలా అన్నారు'

"మహాసభ ప్రకటన శాంతిని బలపరుస్తున్నది. ఇది అత్యంత చారిత్రాత్మకమైన ప్రకటన. ఈ ప్రకటన ఒక్క తటస్థరాజ్యాలకు మాత్రమే సంబంధించినదికాదు. సమస్త మానవకోటి వాంఛలకు ఇది ప్రతిబింబం మాత్రమే".

"మహాసభ సందేశం ప్రపంచం సలుమూలలకు ప్రాకగలదని, దీనివలనఫలాలు శుభప్రదంగా వుండగలవని ఆశిస్తున్నాను."

"ఈ మహాసభనుండి మేము పంపిన సన్మైత్రీ భావంతో మా దేశాలకు వెడలిపోతున్నాము. మా ఆశయాలను సాధించడానికి మరింత కృతనిశ్చయుల మయ్యాము."

మహాసభలో వివిధ ప్రతినిధులమధ్య చెల్లిన పరిసిన స్నేహసాధ్యాలు గురించి మొరాకోరాజు ప్రశంసించారు.

భవిష్యత్తులో మరొకపారి తటస్థరాజ్యాల మహాసభ జరిగితే అది మొరాకోలో జరుగగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

మరొక తటస్థ రాజ్యాధి నేతల సభ

న్యూయార్క్‌లో జరిగే సూచన

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 6:—

బెల్‌గ్రేడ్ మహాసభలో పాల్గొన్న 25 తటస్థ రాజ్యాల ప్రతినిధులు ఈ నెలలో ప్రారంభమయ్యే జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరు కాగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ కెన్నెడీ, కృశ్చేవ్‌లు యిరుపురు సమావేశం కావాలని తాము చేసిన విజ్ఞప్తి ఎంత వరకు సత్ఫలితాలను యిచ్చినదీ ఈ సమావేశంలో తటస్థరాజ్యాల నాయకులు సమీక్షించడానికి వీలుండగలదు.

ప్రెసిడెంట్ కెన్నెడీ స్వయంగా జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరుకాగలరని తెలుస్తున్నది. కెన్నెడీ హాజరుకావడంవల్ల ఇతర దేశాల నాయకులు కూడా వచ్చే అవకాశంవుంది.

బెల్‌గ్రేడ్ మహాసభ నేటితో అంతమయింది. ఇకమీదట తిరిగి సమావేశం ఎక్కడ జరిపేలో తటస్థరాజ్యాల నాయకులు ముందొ నిశ్చయించ లేదు. బ్యూరో జనరల్ అసెంబ్లీలో పాల్గొనే తటస్థరాజ్యాల ప్రతినిధులు ఈ విషయమై చర్చిస్తారు.

భవిష్యత్తులో ఉన్నతస్థాయిలోకాని, మంత్రుల స్థాయిలో సమావేశాలు జరగాలని టునీసియా ప్రెసిడెంట్ బపుర్గిబా సూచించారు.

బాజిల్లాకు గౌల్ట్ ఆగమనం

ప్రెసిడెంట్ అధికారాలను స్వీకరించడానికి ఏర్పాట్లు పూర్తి అయినవట

బ్రాజిల్స్, సెప్టెంబరు 6:—

బ్రాజిల్ ఉపాధ్యక్షుడు జోవో గౌల్ట్ నివాసంలో నేడు బ్రాజిల్ ఆటకు వచ్చారు. దీనితో ప్రెసిడెంట్ అధికారాలు స్వీకరించడానికి అంతా సిద్ధమయ్యాయని భావించబడ్డది.

విమానాశ్రయంనుండి కాలులో నేరుగా సెనెట్ భవనానికి వెళ్లాలని నిశ్చయించుకొన్న గౌల్ట్, దారం వెలుపలనున్న తన స్వంత భవనానికి వెళ్ళారు. గౌల్ట్ భవనంవద్ద పెద్ద ఏత్తున కాలలు ఏర్పాటు చేయబడింది.

ప్రెసిడెంట్ క్వాడ్రోస్ రాజీనామా యిచ్చిన కారణంగా ప్రెసిడెంట్ పదవిని ఆధిష్ఠించడానికి గౌల్ట్ యిక్కడకు వచ్చారు.

ఆతివాద భావాలుగల గౌల్ట్ అధికారంలోకి రావడం బ్రాజిల్‌లోని కొన్ని సైనికవర్గాలకు యిష్టంలేదు. కొందరు సైనికాధికారులు మిన్న బ్రాజిల్ విమానాశ్రయాన్ని మూసివేసి గౌల్ట్ రాకుండా చేయడానికి తతమిదాలా ప్రయత్నించారు. దీనితో గౌల్ట్ తన ప్రయాణాన్ని రెండుసార్లు వాయిదా వేసుకోవలసి వచ్చింది.

బ్రాజిల్ తాత్కాలిక అధ్యక్షుడు యుద్ధ శాఖ మంత్రితో సంప్రతింపులు జరిపిన అనంతరం గౌల్ట్‌కు ఎలాంటి ప్రమాదం కలిగించబోమని సైనికాధికారులు వ్రాతపూర్వకంగా హామీ యివ్వడానికి అంగీకరించారు..

గౌల్ట్ అధికారాన్ని స్వీకరించడానికి వున్న సైనికవర్గాల వ్యతిరేకత దాదాపు సడలిపోయింది. ఇటీవలనే ప్రెసిడెంట్ అధికారాలను స్వీకరించిన పార్లమెంటరీ ప్రభుత్వం అమలులోకి రాగలదు. గౌల్ట్ అధికారాలను పరిమితం చేయడానికే ఈ పని జరిగింది.

బిజెర్టాలో అల్లరులు

పారిస్, సెప్టెంబర్ 6:—

బిజెర్టాలో నేడు జరిగిన అల్లరుల సందర్భంగా భద్రదారు టునీసియనులు కాల్చి చంపివేయబడ్డారని, ఒకరు మునిగిపోయారని, ఒకరు తుపాకి కాల్పులలోను, 42 మంది రొళ్ళదెబ్బలవల్లను గాయపడ్డారని తెలుస్తున్నది.

పదిమంది ఫ్రెంచి సైనికులు స్వల్పంగా గాయపడ్డారట.

బిజెర్టాలో యూరోపియనులు నివసించే పేట లోనికి రహస్యంగా నిన్న చొరబడిన నియోదయుర్ (వభుత్వ వక్తానికి చెందిన టునీసియన్ యువకులే ఈ అల్లరులను రెచ్చగొట్టారని యిక్కడి అధికారవర్గాలవారు అన్నారు.

ఆర్. టి. సి. వారి జీతాల స్కేళ్లు

పరిశీలనకై సంఘానికి నివేదించాలని చైర్మన్ శ్రీ ఎమ్. వి. పాయ్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 6:—

రోడ్ రవాణా కార్పొరేషన్ పనివారల జీతాలస్కేళ్లను పెంపుతూ సవరించాలన్న వారి కోరికను డైరెక్టర్‌బోర్డు నియమించిన నలుగురు-సభ్యులుగల సంఘంకు నివేదించబడిందని ఆంధ్రవదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ చైర్మన్ శ్రీఎం. పుదుషోత్తం పాయ్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

పనివారల యూనియన్‌తో జరిగిన ప్రస్తుత ఒప్పందం గడువు నవంబర్‌తో పూర్తికానున్నప్పటికీ, ఈ వ్యవధి పూర్తయేలోగా ఈ సంఘం నివేదిక అందగలదని ఆశిస్తున్నామని శ్రీ పాయ్ చెప్పారు.

ఆఫీసర్ తరగతి మినహా మిగతా అన్ని తరగతుల పనివారల ప్రస్తుత జీతాల స్కేళ్లను పరిశీలించి, సిఫార్సులు చేయాలని కోరడం జరిగిందన్నారు.

ఈసంఘంలో శ్రీ ఎన్. భగవాన్‌దాస్, శ్రీ ఎస్. ఏ. ఖాన్, శ్రీ ఎమ్. ఏ. అబ్బాస్, శ్రీ పెరై ఉన్నారు.

నగర మార్గాలలో బస్సులను వెన్వెంటనే నడపడానికి కార్పొరేషన్ శక్తివంచనలేకుండా పనిచేస్తున్నదని, నిత్య కొరత కారణంగా చాలా బస్సులను వెంటనే కొనే స్థితిలో లేమని, ఏమైనప్పటికీ ప్రతినెలా కొత్త బస్సులను వేస్తూనే ఉంటున్నామని శ్రీ పాయ్ చెప్పారు.

కార్పొరేషన్ ప్రత్యేక సంఘాల ఏర్పాటు

మత సంస్థలతో పొత్తు లేదు: కాంగ్రెసు నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 6:—

కార్పొరేషన్ ప్రత్యేక సంఘాల ఏర్పాటులో మత సంస్థలతో ఎట్టి పొత్తు పెట్టుకునే భేదని హైదరాబాద్ కార్పొరేషన్ మునిసిపల్ కాంగ్రెసుపార్టీ నిర్ణయించింది.

గతరాత్రి గాంధీ భవనంలో జరిగిన పార్టీ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ ప్రత్యేక సంఘాల ఎన్నికల విషయంలో మత, కుల సంస్థలకు ప్రాతినిధ్యం ఇవ్వడంగాని, వాటి సభ్యులను బలపర్చడంగాని జరుగరాదని పేర్కొన్నారు.

ఈసంఘంలో శ్రీ ఎన్. భగవాన్‌దాస్, శ్రీ ఎస్. ఏ. ఖాన్, శ్రీ ఎమ్. ఏ. అబ్బాస్, శ్రీ పెరై ఉన్నారు.

నగర మార్గాలలో బస్సులను వెన్వెంటనే నడపడానికి కార్పొరేషన్ శక్తివంచనలేకుండా పనిచేస్తున్నదని, నిత్య కొరత కారణంగా చాలా బస్సులను వెంటనే కొనే స్థితిలో లేమని, ఏమైనప్పటికీ ప్రతినెలా కొత్త బస్సులను వేస్తూనే ఉంటున్నామని శ్రీ పాయ్ చెప్పారు.

బెల్‌గ్రేడ్‌లో తటస్థ రాజ్యాల ప్రకటన

(వ పేజీ తరువాయి)

టంలో ఘనవిజయాలు సాధించడం జరిగింది. దీన్నిబట్టి చూడగా త్వరలోనే సామ్రాజ్యవాదం అంతరించి పోగల దనడానికి సందేహంలేదు."

"నేటి పరిస్థితులలో ప్రత్యక్ష యుద్ధంకాని పరోక్షయుద్ధంకాని అనివార్యమని మహాసభ భావించడంలేదు. సమస్తదేశాల ప్రజలు శాంతి స్థాపన నిమిత్తం కృషి చేయాలి. నేటి పరిస్థితులలో యుద్ధానికి ప్రత్యామ్నాయం శాంతియుత సహజీవన మొక్కటే. అన్నిదేశాల ప్రజలకుగల పరస్పరవిరుద్ధ భావాలకు సంబంధాలకు ప్రాతిపదిక కావాలి."

"తృతీయకూటమి నిర్మించే ఆలోచనలేదు"

"ప్రపంచంలో మరొక కూటమిని ఏర్పరచాలనే ఆలోచన తటస్థరాజ్యాలకు లేదు."

"అగ్రరాజ్యాలు అన్ని వివాదాలను శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కరించడానికి తగిన వర్యవస్థను తీసుకోవాలి."

"సామ్రాజ్యవాదాన్ని, వలవ్యవస్థను నిర్మూలించాలని మహాసభ కోరుతున్నది. స్వాతంత్ర్యం కోసం అల్జీరియా ప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటం పూర్తిగా వ్యాయమ్మత వైనదేనని మహాసభ భావిస్తున్నది."

"అంగోలాలో రక్తపాతానికి స్వస్తిచెప్పాలి"

"అంగోలాలో సాగుతున్న రక్తపాతానికి వెంటనే స్వస్తి చెప్పాలని మహాసభలో పాల్గొన్న రాజ్యాలు కోరుతున్నాయి."

"టునీసియా భూభాగంనుండి ఫ్రెంచి సేనలు పూర్తిగా వైదొలగాలి."

"జాతి వివక్షణ విధానాన్ని మహాసభ తీవ్రంగా నిరసిస్తున్నది. వెంటనే జాతివివక్షణ విధానాన్ని ఏకీభవించి వున్న వెంటనే అంతమొందించాలని మహాసభ కోరుతున్నది."

"పాలస్తీనాసమస్యకై శాంతవరకు మిత్రరాజ్యసమితి ఆమోదించిన తీర్మానాలను అవశ్యం జరపాలి."

"క్యూబాలో స్థానంకూసోపద్ద అమెరికా వాకాస్థావరంవుండడం ఆ దేశపు ప్రాదేశిక సమగ్రతకు భంగకరమని మహాసభ భావిస్తున్నది."

'నిరాయుధీకరణ తక్షణసమస్య'

"ప్రపంచం ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్లోను నిరాయుధీకరణ ఆత్యవసరసమస్య. సమగ్ర మైన అంతర్జాతీయ అజమాయిషిలో క్రింద సంపూర్ణ నిరాయుధీకరణ కొరకు కృషిచేయాలి.

"సంపూర్ణ నిరాయుధీకరణపై అగ్రరాజ్యాలు ఒడంబడిక కుదుర్చుకోవాలి. భవిష్యత్తులో నిరాయుధీకరణపై జరిగే సంప్రతింపులలో తటస్థ రాజ్యాలకు కూడా ప్రవేశం కల్పించాలి."

"అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలను విరమిస్తూ ఒడంబడికకు రావడం నేడు చాల అవసరం. ఒడంబడికకు ముందు తాత్కాలికంగా అన్ని ఇలాటి చేపలజల్లులు కురుస్తాయి. ఇల్లాలి కంట్లో—ఆ కంట్లో కూడా!

నల్లసిరాజల్లులు.... ఎఱ్ఱసిరాజల్లులు

హైదరాబాద్ నగరంలో 1950 లో సిరా వర్షం కురిసిందట. సోని సేలమోద పడిన తర్వాత ఆ రంగు వచ్చిందేమో మనుకొన్నారు చాలామంది. కాని ఆప్పుడు మోటారు డ్రైవర్లు వచ్చిచెప్పారు. మాకార్లమీద చక్కటి సిరాలాటి వర్షం కురిసింది. విండ్‌స్క్రీన్‌లు కొంచెం సేపటిలో నల్లనడే పోయాయి అని. కుల సంసారాల్లో ఇలాటి సిరా జల్లులే కురుస్తుంటాయి. ఎక్కడ చూచినా సిరా...సిరా.....

ఇంటిలో ఎక్కువగా ఎర్రసిరా లాటి వర్షాలు కురుస్తాయట. 1937లో ఇలాటివర్షం కురిసిందట ఎక్కువగా. కారణం తెలుసుకోలేకపోయారు. కాని, ఆఫ్రికా ఎడారిలో ఎర్రదుమ్ము ఆకాశంలోకి ఎగిరి వానజల్లులతో కలసి ఆలా కురిసివుంటుం దని శాస్త్రజ్ఞులు అంచనావేశారు.

ఎర్రసిరా వానలు డెన్మార్క్‌కు, బెల్జియం, స్విట్జర్లాండులలో ఎక్కువగా కురుస్తాయట. పాతే సై శెల్‌సిరా వాన స్కాండివీయాలో కురుస్తుందట. కారణాలు అనేకం చెప్పుతూ వుంటారు.

ఫికాక అనేకవర్ణాలుంటాయి నిత్యజీవితాల్లో. చాలామంది పుణ్యాత్ముల

హనుమానులపాలెం అధ్యక్షుని హత్య

తెనాలి తాలూకాలో సంఘటన

తెనాలి సెప్టెంబరు 5 —

తెనాలి తాలూకా హనుమానులపాలెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మొవ్వ వెంకటేశ్వర్లు నిన్న అర్ధరాత్రి హత్యచేయబడ్డాడు

హనుమానులపాలెం చేరువను ఒక పొలంలో అనుమతి లేకుండా ప్రవేశించిన వ్యక్తులను తొలగించడానికై ఆయన మరికొందరు వ్యక్తులతో వెళ్లగా ఈ హత్య జరిగినట్లు తెలియవస్తున్నది

పచ్చికబీడు వద్ద జరిగిన ఘర్షణలో 13 గురు గాయపడినట్లు కూడా తెలియవస్తున్నది పోలీసు సూపరింటెండెంటు గ్రామానికి వెళ్లారు -

పోలీసు సూపరింటెండెంటు శ్రీ వీరరాఘవరెడ్డి, పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎరపోలు తాజా దర్యాప్తు చేస్తున్నారు

ఒక రిజర్వు పోలీసుదళం గుంటూరునుంచి ఈ గ్రామానికి వచ్చింది

మంగళూరు, సెప్టెంబరు 6 —

మంగళూరులో నేడు వెయ్యి మంది స్త్రీలు బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వారు ... ఒక సంఘం ఏర్పడింది ఈ సంఘం ఉపదేశాన్ని పురస్కరించుకొని నేడు ఈ పికెటింగు జరిగింది జిల్లాలోని ... ఆగస్టు 1 వ తేదీనుంచి ...



రాష్ట్ర ప్లానింగ్ సలహాసంఘం నాలుగవసమావేశం ఈ నెల 2వ తేదీన సెక్రెటరియెట్‌లో జరిగినపుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

సంపూర్ణ సమగ్ర ఆయుధ విసర్జనకు కృషి చేయాలి

ప్రపంచరాజ్యాలకు కృశ్చేవ్ విజ్ఞప్తి

మాస్కో, సెప్టెంబరు ...

ప్రపంచ దేశాలన్నీ ఏకాభిప్రాయంతో అంతర్జాతీయ పరిశీలన క్రింద సమగ్ర సంపూర్ణ ఆయుధ విసర్జన లక్ష్యాన్ని చేరుకోవడానికి తీవ్రకృషి సాగించాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ విజ్ఞప్తి చేశారు

పారిస్‌లో సోవియట్ పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం సందర్భంలో ఒక సందేశాన్నిసంపుతూ ప్రపంచం నేడెదుర్కొంటున్న అన్ని సమస్యల లోను నిరాయుధీకరణ ముఖ్యమైనదని, ఈ సమస్య పరిష్కారానికి సోవియట్ ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషిచేయగలదని కృశ్చేవ్ హామీ యిచ్చారు

అలవికాని సైనిక వ్యయభారాన్ని ప్రజల నుండి తప్పించి, భయంకర మారణహోమం నుండి ప్రపంచాన్ని రక్షించడానికి రష్యా ప్రయత్నించగలదని సోవియట్ ప్రధాని ఈ సందేశంలో స్పష్టంచేశారు

వలసవిధానం ఏ రూపంలో వున్నప్పటికీ అంతమొందించాలని సోవియట్ యూనియన్‌న్యాయం మానవత పేరిట విజ్ఞప్తి చేస్తున్నదని కృశ్చేవ్ విశదంచేశారు.

జర్మనీతో శాంతిసంధి కుదుర్చుకోవలసిన ఆవశ్యకత గురించి పేర్కొంటూ కృశ్చేవ్ తన సందేశంలో యింకా యీవిధంగా పేర్కొన్నారు :

'జర్మనీతో శాంతిసంధి లక్ష్యం ఒకటే ద్వితీయ ప్రపంచయుద్ధావశేషాలకు స్వస్తిచెప్పి, యూరపులో మామూలు పరిస్థితి ఏర్పరచడం, ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని సడలించడం — ఇది శాంతిసంధి ప్రధానలక్ష్యం''

''శాంతి కుదుర్చుకోవడంవల్ల ప్రత్యేకంగా స్వలాభంకోసం మేము కృషి చేయటంలేదు ఎవరిని అవమానపరచాలనికాని, మరొకరి హక్కులకు భంగం కలిగించాలనే ఉద్దేశ్యం ఆంతకంటే మాకు లేదు ''

''పశ్చిమ బెర్లిన్ ప్రజలు స్వయంగా తమకు నచ్చిన రాజకీయ సాంఘిక వ్యవస్థను ఎన్నుకోడానికి, ఇతర దేశాలతో సంబంధాలు పెట్టుకోడానికి స్వేచ్ఛ వుంటుంది ''

సోవియట్ యూనియన్, ఫ్రాన్సులమధ్య సంబంధాలు బాగుపడగలవని ఆశిస్తున్నానని కృశ్చేవ్ తన సందేశాన్ని పూర్తిచేశారు.

సమితిపై యుద్ధానికి కాటంగా పార్లమెంటు సభ్యుల ఆందోళన

ఎలిజబెత్‌విల్, సెప్టెంబర్ 5 —

కాటంగా పార్లమెంటు ప్రెసిడెంట్ షోంబే నేడు సమావేశ పరచిన సమయంలో పెక్కుమంది సభ్యులు ఐక్యరాజ్యసమితిపై యుద్ధం ప్రకటించవలసిందని ఆందోళన చేశారు

దీనికిముందు సమితి మిలిటరీ ఆసుపత్రిపై ఒక్క విసిరిన ఆఫ్రికన్ యువకుల గుంపును చెదరగొట్టడానికి కాటంగా పోలీసులు గాలిలోకి తుపాకులు ప్రేల్చారు

''మన దేశానికి ఎన్నో హితవైన ప్రమాదాన్ని గురించి చర్చించడం కొరకే'' తాను ఈ సమావేశం ఏర్పాటు చేశానని ప్రెసిడెంట్ షోంబే అన్నారు

కాటంగా విదేశాంగ మంత్రి శ్రీ ఎవరిస్టె కింబా పార్లమెంటు సభ్యుల నుద్దేశించి ''పరిస్థితి పూర్తిగా క్షీణించినది సమితికి కాటంగా ప్రభుత్వం యొక్క ఒక సౌకర్యమైనా కలిగించబోదు'' అన్నారు

అసెంబ్లీ స్పీకర్ మిటకా — వాసిహోండా మాట్లాడుతూ మొత్తం జనాభా తరఫున ప్రభుత్వం నిర్ణయానికి రావడానికి ముందు దిగువసభతో సంప్రతిస్తున్నందున ఓటు తీసుకొనబోము'' అన్నారు

ఇద్దరు సభ్యులు సమితిపై యుద్ధం ప్రకటించ వలసిందని కోరినపుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు వారిలో ఒకరు ఒక రైఫుల్ తూటాను చేబూని తనకు రైఫుల్ యివ్వని పక్షాన ఆ తూటాను సమితి సైనికుని ముఖంపై గిరవాటు వేస్తానని అన్నారు

''కాటంగా యింతవరకు తన సాయుధ బలాలను ఉపయోగించలే''దని విదేశాంగమంత్రి కింబా అన్నప్పుడు ''ఎందుచేత?'' అని సభ్యులు కేకలు వేశారు.

500 మంది ఆఫ్రికన్ యువకులు సమితి ప్రధాన కార్యాలయంపై రాళ్లు రువ్వారు. ఒక జీప్‌కారును సమితి ఆసుపత్రికి ఎదురుగుండా తిరగద్రోశారు సాయంకాలం తమ ఆఫీసులనుంచి తిరిగిపోతున్న యూరోపియనులపై వీరు దాడులు జరపలేదు.

సమితి ప్రధాన కార్యాలయం చుట్టూవున్న వీధులు గాజు పెంకులతోను, రాళ్లతోను నిండి పోయింది

సమితి ప్రధాన కార్యాలయం, పోస్టు ఆఫీసుల చుట్టూ సమితి సైనికులు అల్లరిమూకను వారించ డానికి సమాయత్తమై నిలబడ్డారు వారు సమితిలోని భారతీయ సైనికులకు వ్యతిరేకంగా కూడా నినాదాలు చేశారు అమెరికన్ కాన్సలేటు మూసివేయాలన్నారు

ఇదే సమయంలో కాటంగా సైన్యంలో పని చేసే విదేశీ ఉద్యోగులందరు ఈ వారాంతంలోపుగా వెళ్లిపోవాలని కాటంగాలోని సమితి ప్రతినిధి డాక్టర్ కోనర్ క్రూయిజ్ ఓబ్రియన్ బెల్జియం కాన్సల్ జనరల్ శ్రీ హెన్రీ క్రేనర్‌కు తెలియ చేశారు

విదేశీ ఉద్యోగులు కాటంగా సైన్యంలో ఇంకా 150 మంది వున్నారు

ఈ సూచనకు కాన్సల్ జనరల్ సమ్మతించారు

తంతి, తపాలా శాఖకు ప్రత్యేక సర్వీస్ కమిషన్

ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:—

అఖిలభారత తంతి తపాలాసర్వీసుకు ప్రత్యేక సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న విషయం ప్రభుత్వాలోచనలో వున్నదని రవాణా, కమ్యూనికేషన్లశాఖ ఉపమంత్రి డాక్టర్ పి సుబ్బరాయన్ నేడు లోకసభలో శ్రీమతి ఇళాపాల్ చౌధురి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపికచేయడానికి నియమించదలచిన సంఘం కొన్ని నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలకు, తంతి, తపాలా సర్వీసులలోని ఉద్యోగాలకు అభ్యర్థులను ఎన్నిక చేస్తుందని ఆయన చెప్పారు

ఈ ప్రతిపాదనను ప్రత్యేకంగా నియమించిన ఒక అధికారి పరిశీలించారనీ, ఆయన సిఫార్సులను ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన చెప్పారు

కేంద్ర పబ్లిక్‌సర్వీసు కమిషన్ ఒకటి ఉండగా తిరిగి ప్రత్యేకంగా దీన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమిటని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించారు 'వివిధ మంత్రిత్వశాఖల లోని ఉద్యోగాలకు అభ్యర్థులను చేర్చుకొనే పద్ధతిని వికేంద్రీకరించడమేనా ప్రభుత్వ విధానం?'' అని కూడా ఆయన ప్రశ్నించారు.

మంత్రివర్గం అనుమతించకుంటే ఈ ప్రతిపాదన చేయడానికి తాను సాహసించి వుండేవాణ్ణి కాదనీ, గెజిటెడ్ ఉద్యోగాలకు ఇప్పటికీ పబ్లిక్ సర్వీస్ కమిషనే అభ్యర్థులను చేర్చుకొంటుందనీ డాక్టర్ సుబ్బరాయన్ చెప్పారు

"అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఒడంబడిక జరగాలి"

కెన్నెడీ, కృశ్చేవ్‌లు ముఖాముఖి సంప్రతింపులు సాగించాలని తటస్థరాజ్యాల మహాసభ ప్రకటన

వలస వ్యవస్థ ఏ రూపంలోవున్నా నిర్మూలించినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమని స్పష్టీకరణ

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 6—

ప్రపంచంలో సామ్రాజ్యవాదాన్ని, అన్నిరకాల వలస వ్యవస్థను సంపూర్ణంగా నిర్మూలించినపుడే సుస్థిర శాంతి సాధ్యంకాగలదని 25 తటస్థ రాజ్యాల శిఖరాగ్ర మహాసభ నేడు ప్రకటించింది.

నేటి పరిస్థితులలో యుద్ధం అనివార్యమని తాము విశ్వసించడం లేదని, శాంతియుత సహజీవనం తప్ప ప్రత్యామ్నాయమార్గం మరొకటి లేదని మహాసభ స్పష్టం చేసింది.

అణ్వస్త్ర పాటవపరీక్షలను నిషేధిస్తూ ఒడంబడిక కుదుర్చుకోవాలని, నేటి పరిస్థితులకు ఇది అత్యవసరమని మహాసభ విజ్ఞప్తి చేసింది.

ఆయిదురోజులపాటు జరుగుతున్న తటస్థ రాజ్యాల మహాసభ గత రాత్రితో ముగిసింది సమావేశానంతరం నాలుగుపేజీల మాటలుకల సుదీర్ఘ ప్రకటనను విడుదల చేశారు.

ఇది కాక శాంతిస్థాపన నిమిత్తం అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ, సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ ముఖాముఖి సంప్రతింపులు జరపాలని కోరుతున్న మరొక విజ్ఞప్తి పత్రాన్ని కూడా మహాసభ ప్రకటించింది

అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తూ వెంటనే ఒప్పందం కుదుర్చుకోవడం నేటి పరిస్థితులలో అవసరమని బెల్‌గ్రేడ్ మహాసభ విజ్ఞప్తి చేసింది సోవియెట్ రష్యా మూడవ ఆటం బాంబును ప్రేల్చిన తరువాత, అమెరికా కూడా భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటించిన కొద్ది గంటలలో మహాసభ ఈ సుదీర్ఘ ప్రకటనను జారీ చేసింది

అయిదురోజులపాటు జరిగిన ఈ మహాసభ ప్రపంచ ప్రజలదృష్టిని పూర్తిగా ఆకర్షించింది ప్రపంచ జనాభాలో మూడవవంతుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 25 దేశాల అధినేతలు, ప్రధానులు ఒకే వేదికమీద సమావేశం కావడం ఇదే మొదటి సారి

సంపూర్ణ ఆయుధ విసర్జనతో ఒక భాగంగా అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలని ఈలోగా తాత్కాలికంగా అణ్వస్త్ర పాటవ పరీక్షలను జరుపకుండా తాత్కాలికంగా ఆంక్షలు విధించాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

ప్రపంచ మానవాళిని సమూలంగా తుడిచిపెట్టగల భయంకర యుద్ధానికి దారితీసే 'అపోహల' ...

(1) ప్రపంచంలో సామ్రాజ్య వాదాన్ని, అన్నిరకాల వలస వ్యవస్థను సంపూర్ణంగా నిర్మూలించినప్పుడే సుస్థిర శాంతి సాధ్యం కాగలదు

(2) నేటి పరిస్థితులలో ప్రత్యక్ష యుద్ధం కాని పరోక్షయుద్ధంకాని అనివార్యమని తటస్థ రాజ్యాల మహాసభ విశ్వసించడంలేదు.

(3) యుద్ధానికి శాంతియుత సహజీవనం తప్ప నేడు మరొక ప్రత్యామ్నాయం అంటూ లేదు

(4) ప్రపంచంలో సమస్త జాతులకు, దేశాలకు కల స్వయం నిర్ణయహక్కు ప్రాతిపదికగా అంతర్జాతీయ సంబంధాలు విలసిల్లాలి

"వలసవిధానం అంతరించాలి"

మహాసభ జారీచేసిన ప్రకటన వివరాలివి

''సామ్రాజ్యవాదం, అన్నిరకాల వలసవిధానం అంతరించినప్పుడే ప్రపంచంలో సుస్థిరశాంతి సాధ్యం కాగలదు వలసవిధానం ఏరూపంలో వున్నప్పటికీ సంపూర్ణంగా నిర్మూలించాలి ''

''ప్రపంచ మంతటా సామ్రాజ్యవాదం బలహీనమవుతున్నది స్వాతంత్ర్యం, సమానత్వం కొరకు అనేకదేశాల ప్రజలు సాగిస్తున్న పోరా ...

(మిగతా 2 వ పేజీలో)

మాస్కోలో శ్రీ నెహ్రూ

[1 వ పేజీ తరువాయి]

''అంతర్జాతీయ వాతావరణాన్ని పరిశుభ్రపరిచే నిమిత్తం, దేశదేశాలమధ్య శాంతిని నెలకొల్పే నిమిత్తం సోవియెట్ యూనియన్ భారత దేశాల మధ్యగల సంబంధాలు, సహకారం మరింత బలపడడానికి మీపర్యటన నేటి అంతర్జాతీయ పరిస్థితికి సంబంధించిన అతి ముఖ్యమయిన సమస్యంపై ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకొనటం వాలా తోడ్పడగలవని నేను విశ్వసిస్తున్నాను ''

శ్రీ కృశ్చేవ్ ఉపన్యాసం హిందీలోకి అనువదించబడింది అనంతరం శ్రీ నెహ్రూ హిందీలో సమాధానం యివ్వగా అది రష్యను భాషలోనికి అనువదించబడింది

భారత ప్రధాని తనప్రసంగంలో ఇలాఅన్నారు ''6 సంవత్సరాలక్రితం మనం కలుసుకున్ననాటి సందర్భం నాకు బాగా జ్ఞాపకం ఉన్నది అప్పుడు చాలా ఆనందదాయకమయిన విషయాలు జరిగాయి. వాటిస్మృతులను నేను భద్రం చేసుకున్నాను.

''మిమ్ములను కలుసుకొనటంకోసం ఆతర్వాత, మీ దేశంలో జరిగిన బ్రహ్మాండమయిన మార్పులను చూడటం కోసం, మన చుట్టూ జరుగుతున్న అభివృద్ధిని చూడటంకోసం మరొకసారి మీ దేశం పర్యటించదలిచాను

మీరు నా కిచ్చిన హృదయపూర్వక స్వాగతానికి మీ కందరకు ధన్యవాదాలు చెపుతున్నాను ''

భారత రాయబారి శ్రీ సుబిమల్‌దత్, ఆయన సిబ్బందితో సహా దౌత్యోద్యోగు లందరూ విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికి వచ్చారు.

శ్రీ నెహ్రూ విమానంనుంచి బయటకు రాగానే అక్కడ చేరినవా రందరూ హర్షధ్వానాలతో ఆయనకు సుస్వాగతం యిచ్చారు.

వివిధ దేశాల రాయబారులతో శ్రీ నెహ్రూ కరచాలనం చేశారు మాస్కోలోని వివిధ ఉన్నత విద్యా సంస్థలలో గల భారతీయవిద్యార్థులు కూడ శ్రీ నెహ్రూకు బ్రహ్మాండమయినస్వాగతంఇచ్చారు

శాంతిని కాపాడడానికి,అన్ని వివాదాలను సంప్రతింపులద్వారా పరిష్కరించటానికి భిన్నాభిన్నమైన సాంఘిక ఆర్థిక వ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనం పెంపొందించడానికి శ్రీ నెహ్రూ చేస్తున్న కృషిని సోవియెట్ ప్రజలు ప్రశంసిస్తున్నారని 'టాస్' ప్రకటించింది

తటస్థ విధానం, సైనిక కూటాలలో చేరకుండా ఉండటం, సాధారణ సంపూర్ణ నిరాయుధీకరణకు కృషి, ఈ మొదలైన భారత ప్రభుత్వ విధానాలను ప్రపంచమంతా గుర్తించినదని టాస్ ప్రశంసించింది

ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా కూడా నేడు బెల్‌గ్రేడ్‌నుండి విమానంలో మాస్కోకు వచ్చారు బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం నుంచి శ్రీ నెహ్రూ, శ్రీ ఎన్‌క్రుమాలు శ్రీ కృశ్చేవ్‌కు ఒక సందేశం కొని వచ్చారు

అంతర్జాతీయపరిస్థితి ఉద్రిక్తతను తగ్గించే ...

"విచారణసంఘంలో మధ్యవర్తులే ఉంటారు"

మాస్టర్ తారాసింగ్‌కు డాక్టర్ రాధాకృష్ణన్ హామీ

అమృతసర్, సెప్టెంబరు 5—

సిక్కులపై విచక్షణ చూపుతున్నారన్న ఆరోపణలపై విచారణకు ప్రధానమంత్రి ప్రతిపాదించిన ఉన్నతాధికార కమిషన్‌లో నిజమైన మధ్యవర్తులు, స్వతంత్రులైన వ్యక్తులు మాత్రమే ఉండగలరని హామీ ఇస్తూ వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ శ్రీ తారాసింగ్‌కు ఒక సందేశం పంపినట్లు తెలుస్తున్నది

గత మూడురోజులలోను తనను మూడుసార్లు కలసికొన్న బవుద్ధ భిక్షువు చమన్‌లాల్ ద్వారా డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందేశం పంపించారు.

"రాష్ట్ర సాధనో, మృతియో తప్ప మార్గం లేదు"

తారాసింగ్ ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 5—

పంజాబీసుబా సాధించడమో, లేక మరణించడమో తప్ప తనకు మరొక మార్గం లేదని మాస్టర్ తారాసింగ్ నేటి సాయంకాలం ఇక్కడ చెప్పారు. తన కోరికను ప్రభుత్వంఆమోదించేటంతవరకు నిరసన దీక్షకు కొనసాగిస్తాననికూడా ఆయన చెప్పారు.

పాటియాలా మహారాజు ప్రత్యేక దూత కల్నల్ గురు దయాళ్‌సింగ్ ఢిలాన్ నేడు తనను కలుసుకున్న అనంతరం శ్రీ తారాసింగ్ ఈ స్పష్టీకరణ చేశారు.

మధ్యవర్తిత్వ ప్రతిపాదనను పాటియాలా మహారాజు ఢిల్లీలో ప్రయత్నించగలరనీ, అయితే, మధ్యవర్తులుగా ఉండవలసిన వ్యక్తుల విషయములో అంత పట్టుదల పట్టవలదని కల్నల్ ఢిలాన్ శ్రీ తారాసింగ్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది

మధ్యవర్తులుగా తాను చెప్పినవారు తప్ప ఇతరులు ఉండడానికి శ్రీ తారాసింగ్ అంగీకరించ లేదనికూడా తెలుస్తున్నది.

పంజాబీసుబా పేరు ఉండాలన్న పట్టుదల తనకు లేదనీ,ఏ పేరు పెట్టినా తనకు కావలసింది రాష్ట్రం మాత్రమే నని తారాసింగ్ విలేఖరులతో చెప్పారు

అభివృద్ధి ఋణాల సేకరణ పరిసమాప్తి

బొంబాయి, సెప్టెంబర్ 6 —

పదిమూడురాష్ట్రాల 1972 అభివృద్ధి ఋణాల మొత్తం రు 80 కోట్లు పూర్తిగా వసూలు కావటంలో ఋణసేకరణ ఆపివేయబడింది. గత మూడు రోజులలోనే యీఋణాలు పూర్తిసాగాని, అధికంగాగాని చందాలు సమకూరాయి. సెప్టెంబరు 4 వ తేదీన ఋణ సేకరణను రిజర్వు బ్యాంకు ప్రారంభించి నేడు మూసివేసింది

425 కోటం ఎప్పిన సెకరించేటందుకు ... ఆంధ్రప్రదేశ్ (రు 10 కోట్లు), బీహార్ (రు 3 కోట్లు), గుజరాత్ (రు 6 కోట్లు), కేరళ (రు 4 కోట్లు), మధ్యప్రదేశ్ (రు 5 కోట్లు), మద్రాసు (రు 10 కోట్లు) మహారాష్ట్ర (రు 10 కోట్లు), మైసూరు (రు 7 కోట్లు), ఒరిస్సా (రు 5 కోట్లు), పంజాబు (రు 3 కోట్లు), రాజస్థాన్ (రు. 4 కోట్లు), ఉత్తర ప్రదేశ్ (రు 6 కోట్లు), పశ్చిమ బెంగాల్ (రు 7 ...) ...

రష్యాచే 3 వ అణ్వస్త్రపరీక్ష

వాషింగ్టన్, సెప్టెంబరు 5:—

సోవియెట్ యూనియన్ వాతావరణంలో మూడవసారి అణ్వస్త్రపాటవ పరీక్షను నేటి ఉదయం జరిపినట్లు అమెరికా అణ్వస్త్రసంఘం ఇవాళ ప్రకటించింది

మొదటి రెండు అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిగిన ప్రాంతంలోనే ఈ మూడవపరీక్ష కూడా జరిగిందని అమెరికా అణుశక్తి సంఘ ప్రతినిధి తెలియజేశారు

దానిప్రేలుడుశక్తి ''మధ్యతరగతి అణ్వస్త్రాల ప్రేలుడుశక్తికంటె తక్కువగా వున్న''దని అణుశక్తి సంఘ ప్రకటన తెలియజేస్తున్నది

విజయవాడలో 1941 అగ్నిప్రమాద బాధితులు

సెప్టెంబరు 9న కలెక్టరుచే ఇళ్ళస్థలాలకు పట్టాల ప్రదానం

విజయవాడ, సెప్టెంబరు 5 —

బాప్టిస్టుపాలెం, పెజ్జోనిపేటలలో నివసింపు 100 కుటుంబాల వారికి శాశ్వత గృహనిర్మాణం కోసం సెప్టెంబరు 9 వ తేదీ సాయంత్రం 5 గంటలకు బాప్టిస్టుపాలెం చర్చి సమీపంలో జరిగే సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ రావ్ కె వేపా స్థలాలకు పట్టాలు ఇస్తారు.

1941 లో ఈ ప్రాంతంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 300 గుడిసెలు పరశురామప్రీతి అయాయి. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించడానికిగాను, స్థలాలకు పట్టాలు పొందేందుకుగాను పక్కాగృహాలు నిర్మించాలని రెవిన్యూ డిపార్టుమెంటు షరతు విధించారు. కాగా ఈ రెండు దశాబ్దాలుగాను స్థలాలు కేటాయించబడినప్పటికీ పట్టాలు ఇవ్వటం జరగలేదు ఇది ఇలా వుండగా ఆ ప్రాంతంలో పూరిపాకలు, పక్కాగృహాలు కూడా నిర్మింపబడినాయి

పట్టాలు లభిస్తేగాని మునిసిపాలిటీ వాటికి అనుమతించదని ఒకప్రక్క అంటూవుంటే, పక్కాగృహాలు నిర్మిస్తేగాని పట్టాలు ఇవ్వనని రెవిన్యూ డిపార్టుమెంటు మరొకప్రక్క అంటూవున్నది ఈవిధంగా వింతపరిస్థితి ఏర్పడింది

రెవిన్యూ డిపార్టుమెంటు ఇటీవలనే పక్కాగృహాలు నిర్మిస్తేనే పట్టా ఇస్తారనే షరతును రద్దు చేసింది

విజయవాడ మ్యునిసిపాలిటీ మినిట్సుబుక్, నర్సు రిజిస్టర్

ఈనెల 14 తేదీన తీసుకు రావలసిందిగా కోర్టు ఉత్తర్వు

విజయవాడ, సెప్టెంబరు 5:—

విజయవాడ రేట్ పేయర్సు అసోసియేషన్ తెచ్చిన దావాను పురస్కరించుకొని, సెప్టెంబరు 14 వ తేదీన మినిట్సు పుస్తకాన్ని నర్సుల రిజిస్టరును కోర్టులో దాఖలు చేయవలసినదిగా ...

భూదానోద్యమ ప్రభావం

ప్రజలదృక్పథంలో విప్లవాత్మక పరిణామం తెచ్చినట్లు ఆచార్య వినోబా అభిప్రాయం

బ్రిటిష్ గయానా ప్రధానిగా చెడ్డీ జగన్ ప్రమాణస్వీకారం

జార్జిటవున్, సెప్టెంబరు ...

బ్రిటిషు గయానా తొలి ప్రధానిగా పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు డాక్టర్ చెడ్డిజగన్ నేడు గవర్నరు సర్ రాల్ఫ్ గ్రే సముఖములో ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ జగన్‌తోపాటు మరి తొమ్మండుగురు సభ్యులతో మంత్రివర్గం ఏర్పాటు చెయ్యబడింది ఈ కొత్త మంత్రివర్గంలో శ్రీ బ్రిండ్లీ బెన్ (సహజ సంపదలు) శ్రీ రామ్‌కరన్ (వర్క్సు, హైడ్రాలిక్), శ్రీ బలరామ్‌సింగ్‌రాయ్ (హోమ్ వ్యవహారాలు), శ్రీ జోన్సీన్ హబ్బార్డ్, (వాణిజ్య, పరిశ్రమలు) డాక్టర్ చార్లెస్ జాకబ్ (ఆర్థికశాఖ), శ్రీ సెడిరిక్ న్యాసెన్ (విద్య, సాంఘికాభివృద్ధి శాఖలు) డాక్టర్ ఫెంటన్ రామ్‌సహాయ్ (అటార్నీ జనరల్) శ్రీ గ్లాడ్‌స్టన్ విల్సన్ (రవాణా) లు కలరు.

ప్రధాని పదవితోపాటు శ్రీ జగన్ అభివృద్ధి, ప్లానింగ్ శాఖలను కూడా నిర్వహిస్తారు

ఎవరెస్టు శిఖర వివాదం

ఖాట్మండూ, సెప్టెంబరు 6 —

ఎవరెస్టు శిఖరం గురించి చైనా ప్రతినిధులతో ప్రాథమిక సంభాషణలను ప్రారంభించామని నేపాల్ ప్రతినిధివర్గం నాయకుడు జనరల్ పదమ్‌బహదూర్ ఖత్రి నిన్న యిక్కడ ప్రకటించారు

బీహారులో గంగానది వరదలు

వివిధప్రమాదాలలో 22 మంది మరణించినట్లు వార్త

పాట్నా, సెప్టెంబరు 6:—

గంగానది, దాని ఉపనదులు విపరీతంగా పొంగడంవల్ల, బీహారులోని 8 జిల్లాలలో 11 11 లక్షల ఎకరాల మొక్కజొన్న, వరిపంటలకు వరదముంపు సంభవించిందని ఇక్కడకు చేరిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది పాట్నా, షాహాబాద్, మాంఘీర్, భాగల్పూరు, ముజాఫర్‌పూర్, సరన్,పూర్ణియా, సంతాల్ పరగణాలలో పంటలకు ఈ వరద ప్రమాదం సంభవించింది. ఈ పంట నష్టం 7½ కోట్లనుంచి 10 కోట్లు రూపాయలవరకు వుంటుందని ఈ జిల్లాలలో పర్యటించిన బీహారు రివిన్యూమంత్రి, సమాచార మంత్రి అంచనా వేశారు

సుమారు 2,300 గ్రామాలకు వరద తాకిడి తగిలింది ఈ గ్రామాలలో రెండువేల ఇళ్ళు కూలిపోయాయి. 30 లక్షలమంది ప్రజలు ఇక్కట్లకు గురి అయినారు. పడవ ప్రమాదాల కోనూ, ఇతర ప్రమాదాలలోనూ 22 మంది మరణించినట్లు ఆచూవార్తలవల్ల తెలుస్తున్నది.

80 మంది అల్జీరియన్ విప్లవకారుల మృతి

అల్జీర్స్, సెప్టెంబరు 6:—

అల్జీరియాలో గత 48 గంటలలోను జరిగిన యుద్ధచర్యలలో 80 మంది జాతీయవాదులు హతులు కావడమో, గాయపడడమో జరిగిందని యిక్కడి ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నిన్నరాత్రి ప్రకటించింది

నిన్న ఓరాన్‌లో ప్లాస్టిక్ బాంబులు ప్రేలి కొన్ని ఇళ్లు ధ్వంసమైనాయట.

ప్రకటన

నా తరపున విజయవాడ భాస్కర యింజనీరింగు కంపెనీ యందు, తాడేపల్లి గూడెం భాస్కర యింజనీరింగు వర్కుస్సయందు, మరియు నా స్వంత వ్యవహారములు చూచుచూ నా తరపున పనిచేయుచున్న శ్రీ జాంపాముల సత్యనారాయణమూర్తి (పెంటపాడు, ప గో.జి) ది. 4-8-1961 నుండి మానుకొని వెళ్ళినందున ఆయన జరుపు ఎట్టి లావాదేవీలకు నేను బాధ్యుడను కాను.

మల్లిడి గనిరెడ్డిగారు
తాడేపల్లిగూడెం.

5—9—61

'అనాసిన్'

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన బౌషధ విధ్ధయమువలె వైజ్ఞానికంగా కూర్పబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబులు, జ్వరము, పళ్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.

2. అనాసిన్ నరముల పోట్లను శమనపరచును. అనాసిన్ నరముల బిగువును చాలాగుణవంతంగా సర్దలించి మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.

3. అనాసిన్ నీరసమును పోగొట్టును: అనాసిన్ నొప్పి అనంతరం తరుచుగా సంభవించు నీరసమును పోగొట్టును

4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ మాత్రయందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరములను తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.

ఆరోగ్యకరంగా సీలు చేయబడినట్టి సెల్లోఫేన్ ప్యాకెట్‌లో 2 బిళ్లలు 13 న పై. కు మాత్రమే దొరకు చున్నవి.



Registered User GEOFFREY MANNERS & CO. LIMITED

గరీబ్

మీ సంగతి చూచుకోండి!



పాఠ్యగ్రంథాల ప్రమాణాల అభివృద్ధి

ప్రభుత్వం తీసుకొనదగు చర్యలను చర్చించే నిమిత్తం త్వరలో ఒక సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:—

అన్ని స్థాయిలలోనూ పాఠ్యపుస్తకాల ప్రమాణాలను పెంపొందింప చేయడానికి అనుసరించదగు పద్ధతులను గురించి చర్చించే నిమిత్తం కొద్దినెలలలో ఒక సమావేశాన్ని విద్యాశాఖ ఏర్పాటు చేయదలచిందని విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నిన్న ఇక్కడ తెలియజేశారు.

విద్యావ్యవహారాల పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో ఆయన పై విషయం వెల్లడించారు.

ఇండియాలో విదేశసాహిత్య పుస్తకాలను, ఇతర ప్రామాణిక గ్రంథాలను చౌకగా ప్రచురించే కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికై ప్రభుత్వం ఇంతకుముందే గైకొన్న చర్యలను ఆయన వివరించారు.

పుస్తకాల పునర్ముద్రణలకు ధరలను తగ్గించడానికి కృషి జరుగుతున్నదని ఆయన తెలియజేశారు. పుస్తకం పునర్ముద్రణధర, మూలధరలో మూడవవంతు వుంటున్నదనీ, దీనిని నాల్గవ ...

ప్రణాళికా విషయాల ప్రచారం

హైద్రాబాద్‌లో 'ఫోరం' ఏర్పాటు

(మన విలేఖరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 6:—

కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ యూనిట్‌కు అనుబంధంగా ఒక సమాచార సంస్థను స్థాపించాలని మొన్న ఇక్కడ జరిగిన వివిధ స్వచ్ఛంద ...

విద్యార్థులు స్వశక్తిపై ఆధారపడాలి

ఎన్నికల ప్రచారానికి తెలంగాణాలో కళాకారుల ఎన్నిక

నవయువక్ పచ్చాలయ వార్షికోత్సవం

రాష్ట్ర స్వతంత్రపార్టీ ఎన్నికల సంఘం

బెల్‌గ్రేడ్ మహాసభకు హాజరైన పత్రికా విలేఖరుల ఉపయోగార్థం టెలిప్రింటర్లు

విజయవాడ విశ్వకర్మ యువజన సంఘంవారిచే శ్రీ ఐందరు వెంకటరత్నంగారికి సన్మానం

తారాసింగ్‌ను సమర్థిస్తూ లండన్‌లో నిరశన దీక్షలు

ప్రారంభించడానికి కొందరు సిద్ధంగా వున్నట్టు ప్రకటన

లండన్, సెప్టెంబరు 6:—

మాస్టర్ తారాసింగ్ లక్ష్యం గనుక నెరవేరక పోయినట్లయితే లండన్‌లోని ఇండియా హౌస్ ...

జాతీయ ప్రతిష్ఠకే అవమానకరం

తారాసింగ్ ప్రతిపాదనలపై పంజాబ్ కాంగ్రెస్ విమర్శ

రష్యా ఆహ్వానానికి ఇండోనేసియా మంత్రి తిరస్కృతి

పంజాబీ సుబాపై రాజాజీ ప్రకటన

చండీఘర్ స్వతంత్రపార్టీ అధ్యక్షుని విమర్శ

చండీఘర్, సెప్టెంబరు 6:—

పంజాబీసుబాను సమర్థిస్తూ, శ్రీ రాజగోపాలాచారి చేస్తున్న ప్రకటనలు పంజాబులో స్వతంత్రపార్టీ ఐక్యతకు, బలానికి చాలా హాని కలిగించినవని స్వతంత్రపార్టీ చండీఘర్ యూనిట్ ...

బ్రెజిల్‌లో మిశ్రమప్రభుత్వస్థాపన

తన అత్యున్నత ఉపాధ్యక్షుడు గౌలర్ట్ ప్రకటన

బ్రాజిల్యా, సెప్టెంబరు 6 —

బ్రాజిల్‌లోమిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికితాను కృషిచేయగలనని ఉపాధ్యక్షుడుగౌలర్ట్ నేడు ప్రకటించారు.

ప్రెసిడెంట్‌పదవిని స్వీకరించడానికి బ్రాజిల్యాకు నేడే గౌలర్ట్‌వచ్చారు. పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

బ్రాజిల్‌విమానాశ్రయంలో గౌలర్ట్‌కుసైనిక లాంఛనాలతోసన్మానం జరిగింది

తాత్కాలికఅధ్యక్షుడురానియెరిమాజిని ఇతర ప్రముఖోద్యోగులు గౌలర్ట్‌కు స్వాగతమిచ్చారు

ఎల్. ఎస్. జి. డి. పరీక్షాఫలితాలు

హైద్రాబాద్, సెప్టెంబరు 6:—

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఎల్. ఎస్. జి. డి. పరీక్షలలో ఉత్తీర్ణులైనారు. ఈ పరీక్షలు గత జూన్‌నెలలో అఖిలభారత స్థానిక స్వపరిపాలనా విషయాల సంస్థ నిర్వహించింది.

1, 4, 5, 6, 7, 8, 10, 14, 16, 20, 22, 24, 25, 26.

తడికలపూడి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక దరఖాస్తు

హైద్రాబాద్, సెప్టెంబరు 6:—

పశ్చిమగోదావరిజిల్లా తడికలపూడి వాస్తవ్యులు ...

విశాఖపట్టం కింగ్ జార్జి ఆస్పత్రి పనివారల కోర్కెలు

రాజమండ్రిలో స్థానిక సంస్థల ఉద్యోగుల సభ

వేదశాస్త్ర పరిషత్ రజతోత్సవం

రేణిగుంట తిరుపతి మధ్య బ్రాడ్‌గేజి పడదు

లాజభవన్ వార్తలు

పరువునష్టంకేసు విచారణ వాయిదా

ఖమ్మంలో రవీంద్ర జయంతి

దోర్నకల్ విద్యార్థికి వీడ్కోలు

సంస్కృత విద్యానికేతనం

ముఖ్యమంత్రి పర్యటనకార్యక్రమం

"హైద్రాబాద్ ద్విభాషా నగరం"

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు - ఉరుదు భాషలు సమానంగా అభివృద్ధి చెందాలని శ్రీ కాళేశ్వరరావు అభిభాషణ

హైదరాబాద్, సెప్టెంబరు 6 —

హైద్రాబాద్ నగరం ఉరుదూ, తెలుగుభాషలకు సమాన ప్రాతినిధ్యంగల ద్విభాషా నగరం అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్నరాత్రి జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ మఖ్దూం మొహియుద్దీన్, శ్రీ సులేమాన్ అదీబ్‌గార్లు వ్రాసిన ఉరుదు పద్యసంపుటాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సభ ఉరుదూహాలులో జరిగింది.

ఆ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ కాళేశ్వరరావుగారు "తెలుగు ఉరుదు భాషలకు ఆంధ్రప్రదేశ్‌లో సమానమైన ప్రాముఖ్యత వున్నది. నిజమైన ప్రజాస్వామ్యాన్ని స్థాపించుటకు ఈ భాషలు రెండింటినీ అభివృద్ధి చేయాలి. మన దేశంలో ఉరుదూభాషను గుర్తింపబడిన 14 భాషలలో ఒకటిగా చేర్చారు. అయినా ఎక్కడా ఉరుదూ రాష్ట్రాలు లేవు. ఉరుదూను గుర్తింప చేయాలని ఇతర రాష్ట్రాలు కొన్నింటిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏ ప్రయత్నం లేకుండానే మన రాష్ట్రంలో ఉరుదూభాషకు తెలుగుతో సమాన ప్రాతినిధ్యాన్ని ఇచ్చాం. మన రాష్ట్రంలో హిందువులకు మాతృభాషగా ...

'దేశసౌభాగ్యంకొరకు కష్టించి పనిచేయాలి'

కార్మికులకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 5 —

దేశ సౌభాగ్యం కొరకు కష్టించి పనిచేయాలని లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నిన్న ఉత్తర రైల్వే యూనియన్ ప్రత్యేక కార్మికమహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ విజ్ఞప్తి చేశారు.

తృతీయ ప్రణాళికలోని కార్యక్రమాలు జయప్రదం కావాలంటే ప్రజలంతా — ముఖ్యంగా రైల్వే పనివారలు కష్టించి పనిచేయాలనిఆయన అన్నారు.

ప్రపంచ శాంతి సాధనకు మార్గాలు

మకర్నో, కీటాలు తనతో చర్చించాలని కెన్నెడీ ప్రకటన

అమెరికా విస్తృత శాంతి పథకం

ప్రెసిడెంట్ కెన్నెడీ జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించవచ్చు

పశ్చిమ బెర్లిన్‌కు తాను పోనికారణం

అడెనోవర్ వివరణ

బెర్లిన్ విషమపరిస్థితి

ప్రెసిడెంట్ డిగోల్ చే కారణాల పరిశీలన

వరంగల్‌లో దొంగతనాలు

వరంగల్, సెప్టెంబరు 4.—

ఆగస్టు 26 వ తేదీన వరంగల్ కృష్ణాపుర ప్రాంతంలో ఎవరో ఒక ఇంటితలుపుల్ని పగులగొట్టి 5 వేల రూపాయల విలువగల ఆస్తులను దోచుకుపోయారు. ఇటీవల ఈ పట్టణంలో జరిగిన దొంగతనాలలో ఇది మూడవది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు (మ. వి.)

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా వున్నవారికి అందం చేకూర్చుదు

ఆయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎక్జిమా, చుండ్రు, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు అన్నిటిలోనూ దొరకును.

తయారు చేసేవారు :—

ఎస్. వి. ప్రాడక్ట్సు ఇరింజలకూడ — కేరళ స్టేట్

ఆంధ్ర బ్యాంకు

STRIKING & STEADY PROGRESS

38 ఏండ్ల క్రితం 20 వ శతాబ్దపు తొలి దశలో మా బ్యాంకు చిన్నదైనా ఉన్నతాదర్శముతో మచిలీపట్టణంలో స్థాపింపబడింది. ఇప్పుడు 74 ఆఫీసుల ద్వారా ప్రజలకు సేవ చేస్తూ సుప్రసిద్ధ బ్యాంకులలో ఒకటిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించే భాగ్యం చిక్కింది.

సంగ్రహంగా అంకెలు

చెల్లించిన మూలధనం, ఈ నాటికి రిజర్వులు — రు. 64,76,340

ఇప్పటికి డిపాజిట్లు — రు. 15,50,00,000 పైగా

రికరింగ్ డిపాజిట్ స్కీం మాతనమైనది

ప్రతి నెల రు. 10/- చెల్లిస్తుంటే

24 నెలలు	రు. 250/—
48 నెలలు	రు. 520/—
72 నెలలు	రు. 820/—

లభిస్తుంది.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్.

రిజిష్టర్డు ఆఫీసు : మచిలీపట్టణం

టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజర్

ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్, ఎం.ఎల్.ఎ, (చల్లపల్లి రాజా) — చైర్మన్

విదేశ మారకంసహా అన్నివిధములైన బ్యాంకింగువ్యాపారం చేయబడును.

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళికథానికలపోటీ గడువును సెప్టెంబరు 15 తేదీవరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు

రెండవ బహుమతి రు. 300 లు

మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

రేడియో

శుక్రవారం, సెప్టెంబర్ 8
శక 1883 భాద్రపద 17

హైదరాబాద్ - ఎ 405.4 మీ

సాయంత్రం 7—30 కర్నాటక సంగీత కచేరి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

మధ్యాహ్నం 2—00 జి. చెల్వాయ్ : వీణ, సాయంత్రం 9—15 భక్తిమంజరి : త్యాగరాజ దివ్యనామ సంకీర్తనలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

మధ్యాహ్నం 12—10 క్లారినెట్ : నిలయ విద్వాంసుడు, 1—00 రాజా జగన్నాథదేవ్ వర్మ : వయొలిన్, 1—30 లలిత సంగీతం, సాయంత్రం 7—30 కర్నాటక సంగీత కచేరి, 9—15 త్యాగరాజ కృతిసమారాధనం, నేదునూరి కృష్ణమూర్తి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం 7—30 నాదస్వరం, సాయంత్రం 7—30 నేదునూరి కృష్ణమూర్తి, ఆ. దక్షిణామూర్తి : వయొలిన్, ధండమూడి రామమోహనరావు : మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్‌లో సాహిత్యగోష్ఠి

హైదరాబాద్, సెప్టెంబర్ 1:— శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో "చర్చావేదిక" జరిగింది. సమావేశానికి శ్రీ మొక్కపాటి శివాజీ అధ్యక్షత వహించారు. గోష్ఠిలో శ్రీ బందా చంద్రమౌళి, శంకరరావు, సత్యప్రసాద్ గార్లు పాల్గొన్నారు. గోష్ఠి సమావేశకర్త శ్రీ టి. పి. విఠల్ ఈ చర్చా వేదికయొక్క ఆశయాన్ని వివరించారు.

అధ్యక్షులు శ్రీ మొక్కపాటి శివాజీగారు మాట్లాడుతూ సాహిత్యంలో "వాస్తవికత"కు అధిక ప్రాధాన్యం ఇవ్వరాదన్నారు. అన్నింటికీ "వాస్తవదృక్పథం" అంటూ కూర్చుంటే సాహిత్యంలో పురోగమనం ఉండదన్నారు.

శ్రీ టి. పి. విఠల్ నిలయ పక్షమున వందన సమర్పణ చేశారు.

హైదరాబాదు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు మరియు నెల్లూరు పిలుపు.

రోగులకు
కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని
దిగువచోట్ల
సంప్రదించండి.

1. హైదరాబాదు (ప్రతినెల 10 వ తేదీ) ... ఫోన్: 5591.
2. రాజమండ్రి: (ప్రతినెల 12 వ తేదీ) ... ఫోన్: 22 ఎ.
3. బెజవాడ: (ప్రతి నెల 13 వ తేదీ) ... ఫోన్: 286.
4. గుంటూరు: (ప్రతి నెల 13 వ తేదీ) ... ఫోన్: 181.
5. నెల్లూరు: (ప్రతినెల 14 వ తేదీ) ... ఫోన్: 100.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India)



కావలెను

... బాక్సు నం. 1103 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3.

బీడీ పనివారల వేతనాల అవార్డు

హైకోర్టుచే తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు

వరంగల్, సెప్టెంబరు 6:— బీడీ పరిశ్రమ వేతన నిర్ణాయక బోర్డు నిర్ణయించిన వేతనాలు చెల్లింపు అమలు జరగరాదంటూ వరంగల్ బీడీ ఉత్పత్తిదార్ల సంఘం దాఖలుచేసిన దరఖాస్తుపై, ఆగస్టు 30 వ హైకోర్టు తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వును మంజూరు చేసింది.

వరంగల్ బీడీ కార్మికులు యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. ఎల్. నరసింహారావు ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకోవాలో అనే విషయాన్ని శ్రద్ధగా ఆలోచిస్తున్నామని మా విలేఖరికి తెలియజేశారు.

పంచాయతీసమితి సమావేశం

మహబూబాబాద్, సెప్టెంబరు 3:— పంచాయతీ సమితి ఆగస్టు 30 వ తేదీని శ్రీ రావూరి వీరయ్య అధ్యక్షతను సమావేశమైనది. బి. డి. ఓ. శ్రీ నిరంజనలాల్ కూడా హాజరయ్యారు.

స్థాయీ సంఘాలలో వున్న ఖాళీలకు ఎన్నికలు జరప సమావేశం తీర్మానించింది. 5 గ్రామపంచాయితీలను క్రొత్తగా స్థాపించబోయే ట్రైబల్ బ్లాక్‌కు మార్చవలెనని అనుకూలంగా ఎక్కువ మంది చెప్పారు. కాని శ్రీ సూకల రంగారెడ్డి (ఉప్పేరుగూడెం) వీలులేదని వాదించారు. కాని మార్చాలనే తీర్మానమే నెగ్గింది.

ఎరువుల పంపిణీ

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 1:— శ్రీ యస్. అక్కయ్య (బ్లాక్‌డెవలప్‌మెంట్ అధికారి, పంచాయతీసమితి)గారు రాష్ట్ర ప్రభుత్వ ఋణసేకరణకుగాను ఈ సమితి ప్రాంతానికి రు. 50,000లు కోటా నిర్ణయింపబడిందని, ఆ కోటా పూర్తి చేసేందుకై విరివిగా ప్రచారం చేస్తున్నామని చెప్పారు.

ఆలస్యం కాకుండా మునిసిపల్ ప్రాంతంలోను, సమితి ప్రాంతంలోను, రసాయనిక ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ విస్తరణశాఖాధికారి శ్రీ యస్. మాధవరావు, శ్రీ అక్కయ్యగార్లు మునిసిపల్ ప్రాంతాలను, సమితిప్రాంతాలను తిరిగి ఎరువులు సక్రమంగా పంపిణీకి ఏర్పాట్లుచేసి పంచిపెట్టుతున్నారు.

పొదుపు ఉద్యమ ప్రచారం

బన్స్వాడ, సెప్టెంబరు 4:— బన్స్వాడ సమితిలోని వెర్లాంలో నిజామాబాద్ జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. డి. రావు అధ్యక్షతన ఒక బహిరంగసభ జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ నార్ల లింగయ్యగుప్త మాట్లాడారు. జిల్లా చిన్నమొత్తాల పొదుపు ఆర్గనైజర్ శ్రీ భూమ్ రెడ్డి పొదుపు ఉద్యమ ప్రాధాన్యం వివరించారు. రు.1,540లు పొదుపుఉద్యమానికిఅక్కడక్కడే ...

స్మారకసభలు

భమిడిపాటి కామేశ్వరరావు వర్ధంతి

జంటనగరాలలో హోటళ్ల పనివేళలు

ఉపముఖ్యమంత్రి కార్యక్రమాలు

విజయవాడ పూర్ణానందం పేటలోని ఉషా కుట్టు పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా తీయబడిన చిత్రం. కె. సత్యవతిగారికి వీడ్కోలు.

తెలుగునాడు

నెల్లూరు

నెల్లూరు పట్టణ ప్రెస్ వర్కర్సు యూనియన్ వార్షికోత్సవాన్ని శ్రీ చిప్పకుల నరసింహం ప్రారంభించారు. శ్రీ పి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి మాట్లాడారు. శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సాంస్కృతికసభ జరిగింది. శ్రీ ఎటి రాజు వందనసమర్పణ చేశారు. ప్రెస్‌వర్కర్లకు కనీసవేతనాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. శ్రీ లోకయ్య అధ్య...

ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం క్వారీ వర్కర్స్ యూనియన్ మహాజన సభ శ్రీ దగ్గుమల్లి మధుసూదనరావు అధ్యక్షతన జరుపబడినది. సెప్టెంబరు నెలాఖరున యూనియన్ దశవార్షికోత్సవం జరుపుకొను సందర్భమున ఆంధ్రప్రదేశ్ జాలీయ ట్రేడ్‌యూనియన్ అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రీపతి మనోహరం, గుత్తా రాజారావుగార్లను ఆహ్వానించుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

మాచెర్ల

పిఠాపురం

కొత్తపూర్

విజయవాడ

గన్నవరం

గుడివాడ

మంగళగిరి

జమీదగుమల్లి

ఉయ్యూరు

తక్కెళ్లపాడు

తెనాలి

నల్లగొండ

మహబూబ్‌నగర్

కోర్తాల్లం స్వాముల షష్టిపూర్తి ఉత్సవాలు

కోర్తాల్లం, సెప్టెంబరు - 2:— కోర్తాల్లం, శ్రీసిద్ధేశ్వర పీఠాధిపతులు జగద్గురు శ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వామి వారి షష్టిపూర్తి ఉత్సవాలు కోర్తాల్లంలోని సిద్ధేశ్వర మఠంలో సెప్టెంబరు 10 నుంచి 12 వరకు జరుగుతాయి. మహారుద్రజపం 10, 11 12 తేదీలు. ధారాహోమం, మహాభిషేకము 12 తేదీని జరుగును. (ఎ. పి.)

హరిజనవాడల దుస్థితి

(మన విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 4:— ...

తాడేపల్లిగూడెం విశాల సహకార సంఘం

రేపల్లె

కందుకూరు

బందరు

విజయవాడలో దొంగతనాలు

న్యాయవాదుల సంఘం ఆందోళన

విజయవాడ, సెప్టెంబరు 6:— విజయవాడ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల జరుగుతున్న జేబుదొంగతనాలకు, దొంగతనాలకు స్థానిక న్యాయవాది సంఘ పాలకవర్గంవారు తమ ఆందోళనను వ్యక్తంచేశారు. ఈ దొంగతనాలు కోర్టు ఆవరణలో కూడా జరుగుతున్నాయి. వీటికి కారణం పోలీసులు తమ విధుల నిర్వహణలో చూపుతున్న అలక్ష్యమే అని కమిటీ అభిప్రాయపడింది.

శ్రీ ఆరేకపూడి రామనాథం అధ్యక్షత వహించారు.

రాజమండ్రిలో రౌతుల బాపనయ్య చిత్రపట ఆవిష్కరణ

(మన విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 2— "శాస్త్రీయమైన మందులు, నిరంతరారాధి మానములతో చికిత్స, స్వర్గీయ రాజవైద్య రౌతుల బాపనయ్యగారి వైద్యసేవలో ముఖ్యాంశాలు. రోగిస్వస్థత వారికి ప్రధానంగాని డబ్బు ...

జిల్లా ఆయుర్వేద మండలి సమావేశము

సర్వోదయనాయకుని ఆగమనం

రాజనరేంద్ర వార్షికోత్సవం

మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకోనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారముల నీకు జయము కలుగును, ఏ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్టా మీకు తృప్తిగా నుండని యెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City



తెలుగుసీమ

నిత్య నూతన మార్గాలను త్రొక్కుతున్న నర్తకుడు శ్రీ సంపత్కుమార్

విజయనగరం శ్రీగీత, నృత్యకళాశాల కార్యకలాపాలు

"మధురా నగరిలో" అనే నృత్యంలో బాలనర్తకి బేబీ సుశీల.

మార్పు చెందుతున్న కాలంతోపాటు కళలు కూడా మార్పు చెందుతున్నాయి. ఈ విధంగానే నాట్యకళ కూడా క్రొత్తరీతులను సంతరించుకొంటున్నది.

ఒకనాడు నాట్యకళోపాసకులు తమ కళను కేవలం భగవత్కైంకర్యంగా భావించేవారు. తమ కళా విన్యాసాన్ని ఏ గోపాలకృష్ణునికో, ఏ నటేశ్వరునికో నీరాజన మిచ్చేవారు.

ఆ విధంగా కళా మార్గంద్వారా భగవంతునిలో సంలీనం కావడమే కళా లక్ష్యమని వారి విశ్వాసం.

భారతీయ సాంప్రదాయములో ఈ దృక్పథం తరతరాలుగా సాగుతూ వచ్చింది.

కానీ, ఈనాడు సంఘ జీవితంలో క్రొత్త మార్పులు వచ్చాయి. ప్రజాస్వామ్యం తొంగి చూచింది. భగవంతుని స్థానాన్ని, రాజు స్థానాన్ని ప్రజలూ, ప్రజా ప్రతినిధులూ ఆక్రమించారు. ప్రజలలో నూతనవైతన్యాన్ని మేలుకొల్పడమే ఈ నాటి కళావ్యాసంగానికి ప్రధానలక్ష్యంగా భావింపబడుతున్నది. ఈ నూతన దృక్పథాన్ని పురస్కరించుకుని, నాట్యకళలో కొత్తరీతులు ఉదయించాయి. సంఘజీవితాన్నీ, ప్రజల కథను నాట్యంలో రూపింపచేయడం అవసరమనే విషయాన్ని గుర్తించారు నర్తకులు. నాట్యకళను అధునాతన రీతులకు అన్వయించి, ప్రజలకు చేరువగా తీసుకుని వెళ్ళడానికి యత్నిస్తున్నారు. శివపార్వతీ ప్రణయానికి కళలో ఎంతటి ప్రధానస్థానం ఉన్నదో, హోటలు సర్వరు జీవితానికీ, రిక్షావాలా శ్రమకూ కూడా కళలో అంతటి ప్రాధాన్యత కలదనే లక్ష్యంతో క్రొత్త జీవిత విశేషాలను నాట్యంలో రూపించడానికి యత్నిస్తున్నారు వీరు.

ఇట్టి కొత్తకోవకు చెందిన అభ్యుదయ నర్తకుడు శ్రీ సంపత్కుమార్. విజయనగరంలో ఈనాడు విలసిల్లుతున్న శ్రీ గీత, నృత్య, కళాశాల ఈ యువనర్తకుని స్వప్నం.

నర్తకుడూ, నృత్యదర్శకుడు
శ్రీ డి. వై. సంపత్ కుమార్

శ్రీ సంపత్కుమార్ నృత్యంలో ముఖ్యంగా మన దేశంలోని పాటకజన జీవితం తొంగిచూస్తుంది. ఆయన 'జాలరి నృత్యం' ముఖ్యంగా పేర్కొనదగినది. అభ్యుదయకవి శ్రీ శ్రీ వ్రాసిన "విప్లవ శంఖం" అన్న గేయానికి శ్రీ సంపత్కుమార్ నాట్యరూపం కల్పించారు. ఆయన 'ధాన్య లక్ష్మి' నృత్యం, తెలుగు జానపద సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది.

గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీవారు ఆ కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం ఆంధ్రదేశం తరపున శ్రీ సంపత్కుమార్ బృందాన్ని పంపారు. శ్రీ గీత, నృత్య, కళాశాలకు చెందిన 40 మంది కళాకారులు, సాంకేతికనిపుణులు, శ్రీ సంపత్కుమార్ నాయకత్వాన ఢిల్లీ వెళ్ళి, ప్రాచ్య పాశ్చాత్య ప్రేక్షకుల సమక్షములో శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనాలను ప్రదర్శించి మన్నన లందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ కళాశాల చేస్తున్న అమూల్య కృషికి మెచ్చి కళాశాల నిర్వహణకై, ఒక పెద్ద భవనాన్ని విరాళంగా యిచ్చారు. ఈ కళాశాలలో నృత్య బృందం ఒక శాఖ.

సుమారు 6 సంవత్సరాలనుండి ఈ కళాశాల నిర్వహించబడుతున్నది. 60 మంది బాలికలు నృత్య తరగతులలో శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో భరతనాట్యం, కూచిపూడి రీతులలో కూడా శిక్షణ యివ్వబడుతున్నది. సుశిక్షితులయిన అధ్యాపకులు, నేపథ్య గాయకులు, వాద్య నిపుణులు, రంగాలంకార నిపుణులు అనేకులు ఈ కళాశాలలో కృషిచేస్తున్నారు.

శ్రీ సంపత్కుమార్ సహజంగా నిరాడంబర వ్యక్తి. వ్యక్తిగతమయిన ప్రచారం పట్ల అసక్తి లేకుండా నాట్యకళను సాధారణమైన ప్రజా బాహుళ్యం చేరువకుతీసుకుని వెళ్ళడానికై ఆయన కృషి చేస్తున్నారు.

"మొక్కజొన్న తోటలో" అనే జానపద నృత్యం చేస్తున్న బాల నర్తకి బేబీ రాధాకుమారి. ఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో పలువుర ప్రశంసలు అందుకుంది.

'తెలుగుసీమ'

పై శీర్షికక్రింద తెలుగుజాతి చరిత్రను, సభ్యతను, సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ, తెలుగుదేశం నలుమూలల గల పవిత్ర స్థలాలను, ప్రముఖ వ్యక్తులను, విద్యాసంస్థలను, వాణిజ్య పారిశ్రామిక వ్యవస్థలను పాఠకులకు పరిచయంచేస్తూ యథావకాశంగా సచిత్ర వ్యాస పరంపర వెలువడగలదు.

—ఎడిటర్.

"ధాన్య లక్ష్మి" అనే జానపద నృత్యంలో కుమారి కమల, శ్రీమతి శ్యామల, కుమారి సుమిత్ర



శ్రీ గీతా నృత్యకళాశాల బాల నర్తకి బేబీ సుశీల, భారత ప్రధాని శ్రీ నెహ్రూ



విజయనగరం శ్రీ గీతా నృత్యకళాశాల నృత్యబృందం ఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో నృత్యప్రదర్శనాలు ఇచ్చిన సందర్భంలో భారత ప్రధాని శ్రీ నెహ్రూని సందర్శించారు.

"కోయనృత్యంలో"
శ్రీ సంపత్కుమార్

★ ఆంధ్రప్రభ ★
సచిత్ర వార పత్రిక
64 పేజీలు 13-9-61 25 న. పై.
నవలలు
పథ విహీన .... 'అత
అనాధ .... 'కొలకలూరి'
కథలు
చిన్న తమ్ముడు .... 'సంపల్లి'
ఆడిన మాట .... పాలగిరి వేణు,
అక్కిరాజు జయదేవ్
ఎన్నికల పంచతంత్రం
—రావూరు
రాజకీయ భేతాళ పంచవింశతి
—ముళ్ళపూడి వెంకటరమణ
వినాయక రూపకలనం (వ్యాసం).... తిరుమల రామచంద్ర
ప్రమదావనం
ఎలర్జీ — జవాబులు
చిత్రప్రభ
హిందీ చిత్ర సమీక్ష — చిత్రలోకంలో వగైరా
బాలప్రభ
చదువు సంధ్యల పట్ల శ్రద్ధ .... జయశ్రీ
ఇంకా
వారఫలాలు — మన ఢిల్లీలేఖ
కెన్యా.... కెన్యాటా : .... సంపాదకీయం
మధ్యపేజీలలో : దయానందన్ కార్నివాలో రాజకపూర్

తిరుపతిలో కేంద్ర సంస్కృత విద్యాలయం

వచ్చేనెల డాక్టర్ రాధాకృష్ణన్ చే ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, సెప్టెంబరు 6

తిరుపతిలో కేంద్ర సంస్కృత విద్యాలయం భవనాలకు వచ్చేనెల వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ శంకుస్థాపన చేస్తారని ఆంధ్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ కె చంద్రమౌళి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

భారత ప్రభుత్వం స్వయంగా సంస్కృత విద్యాలయాన్ని స్థాపించడం ఇదే ప్రథమం ప్రస్తుతానికి ఈ విద్యాలయం తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేయబడుతుంది కేంద్ర ప్రభుత్వం త్వరలోనే దీనికి ఒక శాశ్వత భవనాన్ని నిర్మించుతుంది.

మామూలు అధ్యయనంతోపాటు సంస్కృతం పరిశోధనలకు కూడా ఈ విద్యాలయంలో అవకాశం కల్పించబడుతుంది.

శ్రీ చంద్రమౌళి హైదరాబాద్‌నుంచి నేటి ఉదయం ఇక్కడకు చేరారు. ఓరియంటల్ కళాశాలను సందర్శించే నిమిత్తం ఆయన ఇవ్వాళే మదురై జిల్లాలోని పళనికి బయలుదేరివెళ్లారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడవ వ్యవసాయ కళాశాలను తిరుపతిలో స్థాపించడానికి ఆంధ్రప్రభుత్వం మంజూరు చేసిందనికూడా శ్రీ చంద్రమౌళి తెలియజేశారు. ఈ కళాశాలలో సుమారు 100 మందికి ప్రవేశం కల్పించబడుతుందనీ, ఇది త్వరలోనే ప్రారంభం కాగలదనీ, వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఇది అనుబంధ కళాశాలగా వుంటుందనీ ఆయన తెలియజేశారు.

నాటక ప్రదర్శనాలపై వినోదపు పన్ను రద్దు

జరగాలని గుంటూరు సభ విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి) గుంటూరు, సెప్టెంబర్ 6—

నాటక ప్రదర్శనాలపై వినోదపు పన్నును రద్దుచేయాలని ఆంధ్ర నాటక కళాపరిషత్ సభల ఆహ్వానసంఘం, పరిషత్తు కార్యవర్గం సంయుక్త సమావేశంలో ఇక్కడ ప్రభుత్వాన్ని కోరారు

ఈ సంయుక్త సమావేశం శ్రీ సడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన ఈనెల 3 న జరిగింది.

మద్దాలి శేషగిరిరావు, ఖాసా సుబ్బారావు, జంపన చంద్రశేఖరరావు, వారణాసి బలరామయ్య, దొరస్వామి, అనుమకొండ వెంకట్రామయ్య, గబ్బిట బాలసుందర శాస్త్రిగార్ల మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ ఒక తీర్మానంచేశారు.

దాదాపు నూరు సమాజాలు పోటీలకు దరఖాస్తులను పంపినవనీ, అందులో 46 నాటకాలు, 64 నాటికలు, 52 ఏకపాత్రాభినయాలు గలవనీ శ్రీ యర్రోజు మాధవాచార్యులు వివరించారు

పరిషత్‌లో ప్రదర్శించే నాటకాలు, నాటికలు పరిశీలించే సంఘానికి శ్రీ బండ్లమూడి జగన్నాధరావును ఆహ్వానసంఘం తరపున సభ్యునిగా ఎన్నుకున్నారు. పరిషత్‌లో ప్రత్యేకంగా పౌరాణికమైన, లేక చరిత్రాత్మకమైన ఒక నాటక ప్రదర్శనం, భరతనాట్య ప్రదర్శనం ఏర్పాటు చేయాలని ఆహ్వానసంఘాన్ని కోరారు. పరిషత్ సభలను పురస్కరించుకుని ఒక ప్రత్యేక సంచికను ప్రచురించుటకు తీర్మానించారు.

ఈ సంయుక్త సమావేశానికి శ్రీయుతులు త్రిపురనేని శివప్రసాదరావు, కొల్లిపర వెంకట సుబ్బారావు, కొడాలి ఆదిశేషయ్య, మంకర కనకారావు, వడ్లమూడి సీతారామారావు, యర్రోజు మాధవాచార్యులు, ప్రముఖ శ్రీరామమూర్తి, నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రి, బసవరాజు వెంకట సుబ్బారావు, శ్రీమతి పూర్ణిమ హాజరైనారు.

ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి వందనసమర్పణ చేశారు.

విపణివీధి

బొంబాయి గం 2–30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 6 —

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 148.50
ఇండియన్ ఐరన్	రు 24 76
వెండి (భాద్ర)	రు 203.20
బంగారం (భాద్ర)	రు 123 45
ప్రత్తి జరిలా (మార్చి)	రు 596 00
ఆముదాలు (సెప్టెంబరు)	రు 164 25
వేరుశనగ (జనవరి)	రు 209 00

విజయవాడ మార్కెట్‌లో ధాన్యం, బియ్యం ధరలు

విజయవాడ, సెప్టెంబరు 6 —

అక్కుళ్ళు ధాన్యం	రు 28 75
డి బి సన్నాలు బియ్యం	70.00
264 పొన్ని బస్తా, అక్కుళ్ళు బియ్యం	65 50
24 నెంబరు బియ్యం	74.00
సన్నాలు ధాన్యం	30.00

అపరాల ధరలు

వనాగాణి పెసలు 100 కి. గ్రా. బస్తా	40.00
కందులు	30.00
మినుములు 100 కి. గ్రా.	52.00
మెట్ట పెసలు	37.00
ఎండుమిర్చి ధరలు	
10 కిలోగ్రాములు	17.50
పసుపు దుగ్గిరాల పుట్టి 1 కి	218.00

విజయవాడ బులియన్ మార్కెట్

బంగారం మూసా 10 గ్రాములు	122.50
,, సావరిన్ 8 ,,	97.75
వెండి 1 కి గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 6:—

వేరుశనగ బస్తా (సుపీరియర్ రకం)	82,83
వేసవి పినట్లు	79,80
వేరుశనగనూనె (క్విన్‌టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడీ	194.90
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వైలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోస్	41.25
వేరుశనగ కేకు	31.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మూసా బంగారం రెడీ 10 గ్రాములు	125.75
పాట్నా బంగారం రెడీ 10 గ్రాములు	123.75
బార్‌సిల్వర్ రెడీ కె. జి.	206.05
చిల్లర ధర 10 గ్రాములు	2.10

లావోస్ సభకు కృష్ణమీనన్ హాజరు కాగలరట

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 6:—

తటస్థరాజ్యాల సమావేశానంతరం ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ జెనీవాలో జరుగుచున్న లావోస్ సమావేశానికి హాజరుకావడానికి నిశ్చయించారు.

జెనీవా సమావేశంలో పాల్గొంటున్న భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్‌తో బెల్‌గ్రేడ్‌లో సంప్రతించిన అనంతరం కృష్ణమీనన్ ఈ నిర్ణయం తీసికొన్నారు. శ్రీ ఆర్థర్ లాల్ గతరాత్రి జెనీవానుండి యిక్కడకు వచ్చారు.

నాసర్‌తో కాంగో ప్రధాని సమావేశం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 6.—

కాంగో ప్రధాని సిరిల్లీ అదవులా అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్‌ను, కలుసుకొన్నారు. ఈ సమావేశంలో ఉపప్రధాని గిజెంగా కూడా పాల్గొన్నారు.

బెల్‌గ్రేడ్‌కువచ్చిన అనంతరం కాంగో నాయకులు అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌ను కలుసుకొనడం ఇదే మొదటిసారి

దక్షిణ రైల్వే

నోటీసు

వాల్తేరులో పార్సెల్సు ట్రాఫిక్‌కు వార్ఫేజి చార్జీలు, విశాఖపట్టణం టవునులో గుడ్సు, పార్సెల్సు ట్రాఫిక్‌కు వార్ఫేజి చార్జీలు.

1—10—61 నుంచి వాల్తేరులో పార్సెల్సు ట్రాఫిక్‌కు వార్ఫేజి చార్జీలు, విశాఖపట్టణం టవునులో గుడ్సు, పార్సెల్సు ట్రాఫిక్‌కు వార్ఫేజి చార్జీలు దిగువ తెలిపిన ప్రకారం మార్చబడును.

	రోజుకుగాని రోజులో భాగమునకు గాని 50 కిలోగ్రాములకు లేదా దానిలో భాగమునకు వార్ఫేజి చార్జి
1. తెలివరీ నిమిత్తం ఇన్‌వర్డు గుడ్సు లేదా పార్సెల్సు చేరిననాటి అర్ధరాత్రి నుంచి మొదటి 24 గంటలకు	చార్జి లేదు.
2. తరిమిలా 24 గంటలకు లేదా దానిలో భాగమునకు	19 న. పై.
3. తరువాత 24 గం. కు లేదా దానిలో భాగమునకు	27 న. పై.
4. తరువాత ఒక్కొక్క 24 గం. కు లేదా దానిలో భాగమునకు	35 న. పై.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

తారాసింగ్ కుమారునిపై ప్రభుత్వం ఆంక్షలు

ఆయుధాల వ్యాపారానికి లైసెన్సుల సస్పెన్షన్

అమృతసర్, సెప్టెంబరు 6:—

మాస్టర్ తారాసింగ్ కుమారుడు సర్దార్ జస్వంత్‌సింగ్ సాగిస్తున్న ఆయుధాలు, మందుగుండు సామగ్రి వ్యాపారానికి లైసెన్సులను సస్పెండ్‌చేస్తూ అమృతసర్ డిప్యూటీ కమీషనర్ నిన్న ఒక నోటీసును జారీచేశారు. మాస్టర్ తారాసింగ్ నిరశనదీక్ష దృష్ట్యా ఈ ఆయుధాలు దుర్వినియోగం చేయబడే అవకాశం వున్నదని ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నట్లు తెలియజేయబడింది.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ఇండస్ట్రియల్ ఫ్లూయిడ్ పంపింగ్
అది చాల తేలిక, పొదుపుకూడ


Myers or Wasp
మైయర్స్ లేక వాస్ప్
చేతి పంపులు
★ మన్నికైన ఆయిల్ పంపులు
★ హై కెపాసిటి కంట్రాక్టర్స్ పోర్టబుల్ పంపులు
★ అగ్ని రక్షణ పంపులు
వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు ప్రైవేట్ లిమిటెడ్,
నం. 330, ..., మద్రాసు.

మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు...

సారిడన్
వాడండి
ఒకే బిళ్ల వాడుము

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 247
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శుక్రవారం
8-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

తిరుమలపై ఫలాలు ప్రస్ఫాలు

తిరుపతి, సెప్టెంబరు 7:— తిరుమలలో ఫల పరిశోధన అధికారి శ్రీ కె. సాంబమూర్తి. కోకో. మంగిస్తాన్. లిచ్చి. కమల, సర్పగంధం, జాజికాయ, జాపత్రి పండించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. అన్ని రకాల గులాబి పువ్వులు పెంచుతారట. డిసెంబర్ నెలలోగా మొలకలు వేస్తున్నట్లు చెప్పారు. (మ. వి.)

అంతర్జాతీయ వాతావరణాన్ని మన సంభాషణలు శుభ్రం చేస్తాయి

నెహ్రూకు స్వాగతమిస్తూ కృశ్చేవ్ ప్రకటన

ప్రాక్పశ్చిమాల మధ్య సౌహార్ద కల్పనకై భారత ప్రధానికి సూచన

"మీతో సంభాషణలు జరుపుతే ప్రపంచ దేశాల మధ్య శాంతి నెలకొనడానికి అనువుగా, అంతర్జాతీయ వాతావరణాన్ని పరిశుభ్రం చేయడం సాధ్యమవుతుందని ఆశిస్తున్నాను" అని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న శ్రీ నెహ్రూకు స్వాగతమిస్తూ ప్రకటించారు. శ్రీ నెహ్రూను ప్రాక్పశ్చిమాల మధ్య ఒక అనుసంధాన కర్తగా వ్యవహరించాలని (మధ్యవర్తిగా కాదు) శ్రీ కృశ్చేవ్ అడుగుతున్నారని, కొన్ని కొన్ని వ్యవహారాలలో శ్రీ నెహ్రూ సలహాను పాటించడానికి ఇష్టం తెలియజేస్తున్నారని ఈ ప్రకటనకు దౌత్యవర్గాలవారు అర్థం తీశారు.

మాస్కో, సెప్టెంబరు 7—

తటస్థ రాజ్య వాయుకూ మిహాయిల అంతా పోయిన పదారు గంటలలో మాస్కోకు చేరుకున్న శ్రీ నెహ్రూను ఉద్దేశించి శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇట్లా అన్నారుః ప్రస్తుతం మీ రాక, మనం జరిపే పోయే సంప్రతింపులు, ఉభయ రష్యా మధ్య స్నేహసంబంధాలను మెరుగుపరుస్తాయని, ఎంపధేశాల మధ్య శాంతి సంబంధాలను పటిష్ఠపరచడానికి దోహదమిస్తాయని నమ్ముతున్నాను. మీరు మాస్కోకు వచ్చి ఆరు సంవత్సరాలైనది. ఈ లోగా మన స్నేహం కాలగతికి తట్టుకొని నిలిచి ఎందుకు సంతృప్తి చెందినాము."

మన అధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్క్రుమా విమానాశ్రయంలో దిగిన తర్వాత 35 నిముషాల సేపు శ్రీ కృశ్చేవ్ వారితో సంభాషించారు. శ్రీ ఎన్క్రుమా ఒక కారులో విమానాశ్రయం నుంచి బయలుదేరారు—శ్రీ నెహ్రూ విమానం దిగింది. ఈ కాస్త సేపులోనే మన - సోవియట్ అలంకరణలను తీసివేసి, భారత—సోవియట్ అలంకరణలను అమర్చారు.

శ్రీ నెహ్రూకు శ్రీ కృశ్చేవ్ స్వాగతమిస్తూ సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్, ఖ్రుశ్చెవ్‌కూ ఇతర సోవియట్ నాయకులకూ పరిచయం చేశారు. సైనికులు శ్రీ నెహ్రూకు ఆభివందనం చేశారు.

శ్రీ నెహ్రూ అభిమతం

"ఇటీవల జరిగిన అనేక పోర్పులను గురించి తెలుసుకోవడానికి ఎట్లీ ఎవ్వాము. శ్రీ కృశ్చేవ్‌తో

(మిగతా 2 వ పేజీలో)

రష్యాచే చతుర్థ అణ్వస్త్ర పరీక్ష

నిన్న ఉదయం స్టాలిన్‌గ్రాడ్‌కు తూర్పున

వాషింగ్టన్, సెప్టెంబర్ 7—సోవియట్ యూనియన్ నిన్న ఉదయం వాతావరణంలో నాలుగవ పూర అణ్వస్త్ర పేలుడు పరీక్ష జరిపిందని అమెరికా అణుశక్తి పరిశోధక సంఘం ప్రకటించింది.

ఈ పరీక్ష స్టాలిన్‌గ్రాడ్‌కు తూర్పున జరిగిందని, దీని ప్రేలుడుశక్తి కూడా కొద్దిపాటివే లనున్నట్లు శక్తినుంచి మధ్య తరగతి నేల బద్దల వరకు ఉన్నదని ఈ సంఘం అధికారులు తెలిపారు.

జపాన్ వర్షంలో రేడియో ధార్మికశక్తి

టోక్యో, సెప్టెంబర్ 6—జపాన్‌లో గడచిన 24 గంటలలో కురిసిన వర్షంలో రేడియో ధార్మిక శక్తి పరిణామం హెచ్చుతేదని తెలుస్తున్నది.

తజకిస్తాన్‌లో భూకంపం

బొంబాయి, సెప్టెంబరు 7—నిన్న ఉదయం 11—47 గం. లకు ఇక్కడికి 1330 మైళ్ళ దూరాన రష్యాలో తజకిస్తాన్ ప్రాంతానికి తూర్పుగా భూమి మధ్యరేకపు భూకంపం సంభవించిందని, కంపించివట్లు కోలాబా వాతావరణ శాల యంత్రాలు నూచించాయి. (ఎక్కడ నిర్దమైన భూకంపమో, కృత్రిమమో తెలియదట.

'భార హృదయంతో గాఢ విచారంతో అణ్వాస్త్ర పరీక్షలు ప్రారంభించాము'

దీనివలన యుద్ధనివారణ సాధ్యమని శాస్త్రవేత్తలసభకు శ్రీ కృశ్చేవ్ సందేశం

మాస్కో, సెప్టెంబరు 7—

"భారహృదయంతో, గాఢ విచారంతో అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించాము. కానీ ఈ చర్యవలన యుద్ధనివారణ సాధ్యమపుతుందని ఆశిస్తున్నాము" అని పగ్వాష్ (అమెరికా)లో శాస్త్రవేత్తలు జరుపుతున్న అంతర్జాతీయ భద్రత శాస్త్రీయ సహకారం మహాసభకు రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ఒక సందేశం పంపించారు.

శ్రీ కృశ్చేవ్ సందేశంలో ఇట్లా ఉన్నదిః—యూరప్ మధ్యన ప్రేలుడు పదార్థం పేరుకుంటున్నదిది—ఇది ఏ ఎక్సిగింగ్‌లైనా ప్రేలి, ప్రపంచ యుద్ధం రేగవచ్చు. ఇది జరిగికుండా శాంతిపరినిక్కులు తగు కృషి చేయాలి. ఈ వాతావరణంలో తన రక్షణ నిర్మాణాన్ని పటిష్ఠం చేసుకోవాలి, అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించాలి రష్యా నిశ్చయించింది. రష్యా శాంతి ప్రియ విదానం [illegible] అణ్వస్త్ర యుద్ధవల్ల [illegible] సాధనకూ, మిశ్రమ శాంతికోసమూ రష్యా ప్రయత్నిస్తూనే ఉంటుంది. కాని నిరాయుధీకరణకూ, ప్రచారయుద్ధ నిరమణకూ వ్యత్యాసరేకులైనవారు, రష్యా శాంతి ప్రియత్వాన్ని, జర్మనీపై శాంతి సంధి విషయమై చేసిన ప్రతిపాదనలనూ, ఒక బలహీనతగా భావించి, సోవియట్ రష్యాపైనా సోవియట్ దేశాంచైనా యుద్ధ చర్యలు తీసుకొనవారం చించారు. రష్యాచేసిన నిరాయుధీకరణ ప్రతిపాదనలు, ప్రపంచంలో అనేకుల ప్రశంసలు పొందినాయి. ప్రత్యేకించి నిరాయుధీకరణ సంప్రదింపులు చెస్తుతిని ప్రజలు ఆశించారు. జెనీవ్‌లో సమావేశమయ్యే శాస్త్రవేత్తలు యుద్ధం జరిగింపుండుంచి మానవాళిని రక్షించండి."

పదమూడుదేశాలనుండి (రష్యాలో సహా) 70 మంది శాస్త్రవేత్తలు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

కృష్ణ గోదావరి నదీజలాల సమస్య

పార్లమెంటు సలహా సంఘంలో చర్చ

ఢిల్లీ, సెప్టెంబర్ 7—కృష్ణా గోదావరి నదీజలాల పంపిణీ విషయమ్మై సలహా సంఘం నవేదిక అందినంతవరకూ కేంద్రం ఎలాంటి చరలు తీసుకోరాదని పార్లమెంటు సంహాసంఘ సమావేశాలలో తీర్మానించారు. సలహాసంఘం సభ్యులు మాసంలో తమ నివేదికను సమర్పించనున్నది.

హిట్లర్‌తో పోట్లాడినవారందరూ 'జర్మనీ శాంతిసంధి' చేసుకోవాలి

శ్రీ నెహ్రూకు చేసిన విందులో శ్రీ కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, సెప్టెంబర్ 7—

'హిట్లర్ జర్మనీ'తో పోట్లాడిన దేశాలన్నీ కలసి 'జర్మనీ శాంతి ఒడంబడిక'ను చేసుకోవాలని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నిన్న రాత్రి భారత ప్రధాని శ్రీ నెహ్రూకు ఇచ్చిన విందులో అన్నారు.

శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇట్లా అన్నారుః—జర్మనీ శాంతి సంధి ఈ కాలంలో చాలా కీలక సమస్యగా ఉంటుంది. ఏకాకుబెర్లిన్‌లో నెలకొని ఉన్న పరిస్థితిని పరిష్కరించడానికి శాంతిని ఒడంబడిక తోడ్పడుతుంది. ఈ విషయంలో నేను చేస్తున్న ప్రతిపాదనలు పాశ్చాత్యుల పాక్కులకు భంగకరం కావు. ప్రపంచ ప్రజలకు శాంతి కావాలి. శాంతి దానంతట అది రాదు. తటస్థ రాజ్యాలలో సహా అన్నిదేశాలూ కృషిచేస్తేనే శాంతి ఏర్పడుతుంది. 'యుద్ధం శాంతి' సమస్యలపట్ల ఎవ్వరూ నిర్మిప్తులుగా ఉండరాదు. శాంతి కావాలని కోరుకున్నంత మాత్రాన రాదు."

శ్రీ నెహ్రూ ఇట్లా ప్రసంగించారుః—ఈకాలంలో ఒకరిపైన ఒకరు ఘర్షిద్దానికి పూనుకొనడం అనివేం. అభివృద్ధికి గల అవకాశాలను ఇంకా వినియోగం చేసుకొనడం జరగలేదు. యుద్ధానికి పూనుకొనడం నిర్హేతుకం తప్పు, అవాలోచిత చర్య. మేము శాంతిని వాంచిస్తున్నాం. మీరూ అంతే. మీ శాంతి కృషికి కృతజ్ఞులం. నిర్మాణాత్మకమైన శాంతి కృషి అవసరం. ప్రస్తుతం మన మిమ్మల్నులను ఆక్రమించు కున్న ముఖ్య సమస్య 'యుద్ధం—శాంతి'. ఏకాకు చిన్నాటిపింపే నేర్పిన ప్రశాంతత ఫలితం కావచ్చు—ఎహాకా ఇతరుల కంటే శాంతిని ఎక్కువగా అపేక్షారేమో—అందువలన యుద్ధంనేరికి ఏకాకు ఆదాయం హెచ్చు అవుతూతున్నదని మన భరుదేశాలు తున్నాయి. మీరు మా ఆర్థికాభివృద్ధికై చేస్తున్న సహాయాలకు కృతజ్ఞులం. అంతకంటే మీ స్నేహితానికి హెచ్చు కృతజ్ఞులం."

భారతదేశం అవలంబించిన శాంతి విధానాన్ని అంతర్జాతీయం శ్రీ కృశ్చేవ్ ప్రస్తుతించారు. సంపూర్ణనిరాయుధీకరణ, స్వాతంత్ర్యదానం పూర్ణ నిషేధం జరగవిదే ప్రపంచ సమస్యలు పరిష్కారం కావని శ్రీ కృశ్చేవ్ అన్నారు. ఇతరదేశాల పట్ల దౌర్జన్య విధానాలను అవలంబించడం ఈ అణుశక్తి యుగంలో కూడదని ఎవ్వరి అని తెలుసుకున్నవాడు. శాంతి సాధ్యం అని శ్రీ కృశ్చేవ్ చెప్పారు.

శ్రీ కృశ్చేవ్‌కు తటస్థ రాజ్యాల విజ్ఞాపన

శ్రీ నెహ్రూ శ్రీ ఎన్క్రుమాలచే సమర్పణ: స్నేహపూర్వక సంభాషణ

మాస్కో, సెప్టెంబరు 7—

ఇరవై ఐదు తటస్థ రాజ్యాల విజ్ఞాపన లేఖను రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌కు భారత ప్రధాని శ్రీ నెహ్రూ. ఘనా అధ్యక్షుడు శ్రీ ఎన్క్రుమా నిన్న క్రెమ్లిన్‌లో అందజేశారు. ఆ తర్వాత ముగ్గురు నాయకులూ స్నేహపూర్వకంగా అంతర్జాతీయ పరిస్థితిపైన సంభాషించుకున్నారు.

తటస్థరాజ్య నాయక మహాసభలో ఈ లేఖను తమవెంట తీసుకువెళ్లి ఆర్యులంతో వ్యవహరించి దలుచుకోలేదని శ్రీ నెహ్రూ వాదించలు గాని, చివరకు రాజ్యాధినులు లనేకులు ప్రతిమాలగా అంగీకరించారట.

ఈ లేఖను యుగోస్లానియా అధ్యక్షుడు శ్రీ టిటో తమ దేశంలోని రష్యా రాయబారికి, ఘనాలోని రాయబారికి అందజేశారు.

ఎమెరిత అధ్యక్షుడు శ్రీ నెహ్రూకి ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, ఎమిరీ

రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు

హైదరాబాదు, సెప్టెంబరు 7—రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరక్టరు డాక్టర్ పి. ఆర్. నాయుడు ఏపీ కాలపరిమితి ముగియు సున్నం దున పీరిస్తానే హైదరాబాదు సంగంపాలక సంఘంలోని వైద్యశాఖ ఉద్యోగి డాక్టర్ సులాం అహ్మద్‌ను నియమించారు.

ఢిల్లీలో కొత్తగా జోర్డాన్ రాయబారి

అమ్మాన్, సెప్టెంబరు 7—భారతదేశం జోర్డాన్‌ల మధ్య దౌత్య సంబంధాలను "రాయబార కార్యాలయ" స్థాయికి పెంచుతున్నట్లు గతర్వాత ఢిల్లీలోనూ అమ్మాన్‌లోనూ ఏకకాలంలో సంయుక్తంగా ప్రకటించారు. జెరూసలేం మాజీ గవర్నరు ఫషేహాషేమ్‌ను ఢిల్లీలో జోర్డాన్ రాయబారిగా నియమించినట్లు ప్రకటన తెలిపింది.

బాబూజీ....

సరీ—మీరు మద్యం తాగరు—మంచిదే—అది యోగ్యతే—అయితే మీకు మరే యోగ్యతలున్నాయా?

అల్జీరియా సమస్య పరిష్కారానికి ఫ్రెంచి ప్రభుత్వ స్థిర నిశ్చయం

చివరకు అక్కడినుండి ఉపసంహరణకు కూడా సిద్ధమేనట: అమెరికా రాయబారి వెల్లడి

వాషింగ్టన్, సెప్టెంబరు 6—చివరకు అల్జీరియానుండి త్వరగా ఉపసంహరించుకోవలసి వచ్చినా దానికి సిద్ధపడుతూ అల్జీరియా సమస్యకు ఒక పరిష్కారమార్గాన్ని అన్వేషించాలని ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డాల్గోల్, వారి ప్రభుత్వమూ ఒక స్థిర నిశ్చయానికి వచ్చారని ప్యారిస్‌లో అమెరికా రాయబారిగా పనిచేస్తున్న జనరల్ జేమ్స్ గవిన్ నేడిక్కడ తెలియ జేశాడు.

పారిస్‌నుండి నిన్న వాషింగ్టన్‌కు వచ్చి, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీని కలుసుకొనిన అనంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ జనరల్ గవిన్ ఈ విషయాన్ని వెల్లడించారు.



"పెండితెర నహల వెల: 0—75 న. పై. ఎ. హోల్‌సేజి అదనం. ప్రతులకు :— విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2. లేక హిగిన్ బాదమ్స్."

ఎరువులు

అన్నిరకములైన పిట్టులు, సూపర్ ఫాస్ఫేట్ ఎముకల పొడి, మిశ్రమ రసాయన ఎరువులు మావద్ద దొరుకును.

కే. ఎస్. పట్నాయక్ అండ్ కో.,
48, తాతా ముత్తయ్యప్పన్‌వీధి, మద్రాసు—1.
తంతి యెడ్రసు: భూసారం. ఫోను: 24804.

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా తాజాదనము పొందుటకు పట్టువలె మెత్తనిది, మృదువైనది, సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు తేలికైన సువాసనగలదగు కుటికురా టాల్కం పౌడరు వాడుకోండి.

కుటికురా
సౌమ్యమైన ఔషధములుగల
టాల్కం పౌడరు

కిల్లీలకు, తాంబూలములకు

రూచి RUCHI

ప్రత్యేక సుగంధద్రవ్య సముదాయము
పా. రు. 3—25. పోస్టేజ్ అదనం.
నానా కాస్మటిక్సు, విజయవాడ—2.



డాక్టరు కండి

ఇంటిలో కూర్చుని, పోస్టల్ ట్యూషన్‌ద్వారా, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీనుంచి మీరు డిప్లమా పొందవచ్చును. ఫ్రీ ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE, (AP), JULLUNDUR CITY

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

గన్నవరం పంచాయతీ సమితి

గన్నవరం పంచాయతీ సమితి ఆఫీసు భవన విస్తరణకు రు. 32000—లు / లెమ్మతుగల ఎస్టిమేటు మేరకు పనిచేయించుటకు 15—9—61 తేదీ సాయంత్రము 4 గంటల వరకు గన్నవరం పంచాయతీ సమితి ఆఫీసులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుచేగాని వారిచే అధికారము పొందబడిన యితర ఉద్యోగిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు షరతులు తదితర వివరములు యీ ఆఫీసు పని చేయు వేళలలో తెలిసికొనవచ్చును. టెండరు ఫారము రు. 5—10 లు గన్నవరం సబ్ ట్రెజరీలో గన్నవరం పంచాయతీ ఫండుకు జమకట్టి పొందవచ్చును. సీలువేసిన టెండర్లు సదరు తేదీ సాయంత్రం 5 గంటలకు తెరువబడును.

ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రు. 1600/—లు పనిపూర్తిచేయవలసిన గడువు 15—3—1962

(సం) ఇ. వి. ప్రసాదరావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, గన్నవరం.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు హిమాలయ మూలిక 24-9-61 పూర్ణిమనాడు పాల పాయసముతో (క్షీరము) తినుచుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, పూపిరాడక పోవుట మొదలైనవి నివారణ యగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager,
Shri Mahatma Sidh Baba Ashram,
P.O. Chitrakot, U.P.

ప్లవనామ సంవత్సరం
శ్రావణ బహుళ చతుర్దశి
1961 సెప్టెంబర్ 8, శుక్రవారం
బహుళ చతుర్దశి: రా. 5—28 గం. వరకు
ఆశ్లేష: ఉ. 8—56 గం. వరకు
వర్జ్యం: 37—17 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 8, శుక్రవారం

విశ్వవిద్యాలయాలకు అదనపు గ్రాంట్లు

మన రాష్ట్రానికి మూడు విశ్వ విద్యాలయాలు ఉన్నవన్న మాటేగాని, యింకా అవి సమగ్రమైన వికాసం చెందలేదు. ఉన్నత విద్యకు సంబంధించిన వివిధశాఖలను తగు రీతిని విస్తరింప జేయగలిగితేతప్ప వాని కట్టి సమగ్రత సమకూరదు.

కాని యిది అధిక వ్యయంతో కూడిన పని. ప్రభుత్వ సహాయం పుష్కలంగా లభించినప్పుడే యీ వికాస కార్యక్రమం కొనసాగగలదు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం — యీ రెండింటి తోడ్పాటుతోనూ జరగవలసిన అభివృద్ధి యిది.

మూడు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులూ లోగడ పైనాన్సు కమిషనుకు సమర్పించిన విజ్ఞాపనలో, యీ కార్యక్రమం నిమిత్తం రాష్ట్రప్రభుత్వానికి 3 కోట్ల రూపాయలమేరకు అదనంగా డబ్బు సమకూర్చవలసిందిగా కోరారు. అత్యావశ్యకమైన అభివృద్ధి కలాపానికి కనీసం ఒక కోటిన్నర రూపాయలైనా మూడు యూనివర్సిటీలకూ మొత్తంమీద కావలసి ఉంటుందని రాష్ట్రప్రభుత్వాన్ని అర్థించారు. కాని, ధనాభావం కారణం చెప్పి యీ అభివృద్ధి ప్రణాళికను తెగగోసే సూచన స్పష్టంగా కనిపిస్తూ ఉన్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వివిధ శాఖలు స్థాపించడానికి అంచనా వేసిన ఖర్చులో సగానికైనా యిపుడు ప్రభుత్వం మంజూరుచేసిన గ్రాంటు సరిపోదని ఉపాధ్యక్షులు డాక్టర్ ఏ. యల్. నారాయణగారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో విశ్వవిద్యాలయాలు వికాసం చెందడం గాని, తద్ద్వారా రాష్ట్రం పారిశ్రామికంగా కూడా అభివృద్ధిచెందడం గాని ఎలా సాధ్యపడుతుంది?

రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పరిశ్రమల స్థాపన చాలా అవసరమంటున్నాము. అందుకు కావలసినవి పెట్టుబడులు, యంత్రాలు, ముడిపదార్థాలుమాత్రమేకావు. తత్సంబంధమైన సాంకేతిక విజ్ఞానంగల విద్యాధికులుకూడా కావాలి. వారిని తయారు చేయవలసినవి విశ్వవిద్యాలయాలు.

పాలిటెక్నిక్ సంస్థలవల్ల కొన్ని రకాల సాంకేతిక విద్యా నిపుణులు శిక్షితులు కాగా, అంతకంటే ఉన్నతస్థాయిలో ఇంజనీరింగ్ కళాశాలయందు పలు తెరగుల ఇంజనీర్లు శిక్షణపొంది పరిశ్రమల స్థాపనకు ఎలాంటి కొరత లేకుండా అక్కరకు రావలసిన అవసరం ఉన్నది. తగిన అవకాశాలు కల్పించనిదే విశ్వవిద్యాలయాలీ బాధ్యత నిర్వహించడానికి సాధ్యంకాదు.

ఉదాహరణకు, రాష్ట్రంలో పెద్ద ఎరువుల ఫ్యాక్టరి త్వరలో వెలయబోతున్నది. అట్లే మరి కొన్ని రసాయనిక పరిశ్రమలు కూడా స్థాపన కాబోతున్నాయి. వీటి నిర్వహణకు కెమికల్ ఇంజనీర్లు తయారుకావడం అవసరంకాదా? వీరు కొరవడితే, తక్కిన హంగు లెన్ని యేర్పడినా ఆ పరిశ్రమలెలా పనిచేయగలుగుతాయి?

నౌకాయాన శాస్త్రం, లోహ విజ్ఞానశాస్త్రం మొదలైన శాఖల్లో సైతం ఉన్నత విద్యావకాశాలు మన విశ్వవిద్యాలయాల్లో లేవు. ఈ విద్యలు నేర్చుకోగోరే మన విద్యార్థులు యితర ప్రాంతాలకు పోవలసి వస్తున్నది. అయినా వారి కక్కడ ప్రవేశం సులభంగా లభించడం లేదు. మన యువకులకు ఉద్యోగావకాశాలు కూడా యీ మేరకు సంకుచితమైపోతున్నవి. ఈ దుస్థితి తొలగాలంటే, పైన పేర్కొన్న ఇంజనీరింగ్ కళాశాలలు కూడా మన రాష్ట్రంలో స్థాపించడం అవసరం.

కనుక యిప్పుడు మంజూరు చేసిన గ్రాంటే గ్రాంటు; దీనినింకా పెంచడానికి వీలులేదనడానికి వీలులేదు. ఏవిధంగానైనా అదనపు గ్రాంటులు అభివృద్ధి కార్యకలాపాల నిమిత్తం మంజూరయ్యేటట్టు రాష్ట్ర ప్రభుత్వం విశేష శ్రద్ధతో కృషి చేసి తీరాలి. కేంద్రప్రభుత్వం కూడా యీ విషయం ఆసక్తితో పునస్సమీక్షించాలి.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారి ఐ.ఏ.యస్. పరీక్షలకు కూర్చున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులలో ఉత్తీర్ణులైనవారింతవరకు ఒక్కరే యని ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం.పి. పాయ్ మొన్న వ్రాశారు. ఇది చాల విషాదకరమైన సంగతి. ఐ.ఏ.యస్., ఐ.యస్.యస్., ఐ.పి.యస్. వంటి ఆల్ ఇండియా సర్వీసెస్‌లో విజయం సాధించడమందు మద్రాసు యూనివర్సిటీ విద్యార్థులది అగ్రతాంబూలం కాగా ఆ తర్వాతి స్థానాలు క్రమంగా అలహాబాదు, పంజాబు, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులకు దక్కుతూ ఉండడం యీ సందర్భంలో గమనించడం అవసరం.

మన యూనివర్సిటీలలో విద్యాస్థాయి ఇంకా యెంత పెరగవలసి ఉన్నదో, మన విద్యార్థులు చేయవలసిన విద్యా పరిశ్రమ యింకా ఎంతగా ఉన్నదో మనకు హెచ్చరిక చెయ్యడానికి యిది చాలు.

‘ప్రభుత్వ ఉత్తర్వులు పనికి అడ్డంకు లవుతున్నవి’

అధికారాన్ని సద్వినియోగంచేస్తే బెదరరాదని మంత్రి జవాబు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 7—చంద్రగిరి పంచాయతీ సమితి సభ్యుల సమావేశంలో ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మొన్న ఉపన్యసించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి ముందు ఇట్లా ప్రసంగించారు:— “జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల చట్టం వచ్చిన తర్వాత, దానికి అనుగుణంగా నిబంధనలు, ఉత్తర్వులు రావటం లేదు. ఈ చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత, గ్రామ కార్యక్రమాలకోసం ప్రభుత్వం వద్దకు పోనక్కరలేదని మన నాయకులు చెప్తున్నారు. కానీ ప్రతిరోజూ మేము ఎన్నో అడ్డంకులను, సమస్యలను ఎదుర్కొంటున్నాము. కేవలం ఉద్యోగులపై చలాయించడానికని మేము అధికారం కోరుతున్నామనుకోవద్దు. అభివృద్ధికి తోడ్పడాలనే కృషి చేస్తున్నాము. ప్రస్తుతమున్న అడ్డంకులను తొలగించి హెచ్చు అధికారాలివ్వాలి. ప్రభుత్వానికి ఉత్తర్వులకు వ్రాసుకుంటే ‘చెక్‌స్లిప్’ వస్తుందే గానీ ఉత్తర్వులు రావు. మార్చి రెండవవారంలో ఉత్తర్వులు వచ్చి 31 వ తేదీలోపుగా ఖర్చు పెట్టాలని ఉత్తర్వులు వస్తున్నవి. ఖర్చు పెట్టకపోతే డబ్బు లేదంటారు. ఉద్యోగుల విషయమై చూస్తే, వారు ఎవ్వరికి బాధ్యులో తెలియడం లేదు. వారి వారి శాఖల అధికారికి బాధ్యులా లేక పంచాయతీ సమితి అధ్యక్షులకు బాధ్యులా అనేది తెలియడంలేదు. ఈ విషయమై ప్రభుత్వంవారు తగు సలహా యివ్వవలసినదిగా కోరుతున్నాను.”

శ్రీ రంగారెడ్డి ఇట్లా అన్నారు: “చట్టంలో లోపాలుండవచ్చు. ఆలోచన చేసి సర్దుబాటు చేసుకుంటాం. కానీ మీ అధ్యక్షుడు చెప్పిన విషయం నాకు అర్థంకావడం లేదు. స్పష్టంగా విషయాలను తెలియచేస్తే వాటిపై ప్రభుత్వం చేయవలసినది చేస్తాము. ఇంతకుమునుపు ప్రాంతీయ గోష్ఠులు ఏర్పాటు చేశాము. ఇటీవల జిల్లా సమ్మేళనాలు జరిపి చర్చించుకుంటున్నాము. ఇంక ఈనెల కడపటి వారంలో తిరుపతిలో 5 రోజులు రాష్ట్ర సమ్మేళనం ఏర్పాటు చేయమన్నాము. జిల్లా పరిషత్తు అధ్యక్షులు, పంచాయతీ సమితి అధ్యక్షులు కొందరు, శాసన సభ్యులు కొందరు, రెవిన్యూ బోర్డు సభ్యులు, ప్రణాళికాశాఖ అధికారులు మొత్తం [illegible] ప్రతినిధులు పాల్గొంటారు. జిల్లా సమ్మేళనములో చర్చించిన విషయాలు, క్రోడీకరించి మరల తిరుపతిలో చర్చించి మార్పులు చేయవలసి ఉంటే చేసుకుంటాము. ప్రభుత్వానికి ఎప్పుడూ ఉత్తర్వుల ద్వారా ఆటంకాలు కల్పించాలనే ఉద్దేశం లేదు. మీరు పంపే విషయాలు అసంపూర్ణంగా ఉంటే, పూర్తి వివరాలు అడుగుతారు. ఇందులో కొంత ఆలస్యం తప్పదు. అందువల్లనే ప్రభుత్వంవారు ఆటంకాలు పెట్టుతున్నారనడం కూడదు. ఫలానా విషయంలో అనవసరంగా ఆలస్యం కలిగిందని స్పష్టంగా తెలియచెయ్యండి—విచారిస్తాము. నిర్వహణలో ఇబ్బందులు ఏమిటేవని చెప్పను. అనుభవం కొద్దీ మార్పులు చేసుకొంటాం. క్షమించండి. ఆడలేక మద్దెలపై పడి కొట్టుకొన్నట్లుండరాదు”

“ఇంతవరకు మీరు సాధించినదేమిటి? చెప్పండి. అన్ని కార్యక్రమాలూ, మీకున్న అధికారం ప్రకారం పూర్తిగా జరిపి వుంటే అదనంగా సహాయం చేయడానికి అభ్యంతరం లేదు. అడ్డంకులుంటే తొలగించుకుంటాం. మీ అధికారంలో వున్న పనులను పూర్తి చెయ్యండి. ఒక 13 మైళ్ళ పొడవుగల రోడ్డు మూడు పంచాయతీలకు చేరి వున్నవి. దీని మరామతుకు ప్రభుత్వ ఉత్తర్వులకోసం నిరీక్షించ నక్కరలేదు. మూడు పంచాయతీలవారూ కలసి సర్దుబాటు చేసుకోండి. కోస్తా జిల్లాలో ఒక పెద్ద వంతెనను డెబ్బయి ఏనభై వేలు ఖర్చుపెట్టి పంచాయతీలు నిర్మించుకున్న సందర్భాలున్నాయి. మనం చేసే పనులను సక్రమంగా చేసుకొంటూ వస్తుంటే, కావలసిన అధికారాలు తమంతట తామే వస్తాయి. మన కార్యక్రమాలను ఎందరో వెయ్యి కండ్లతో చూస్తున్నారు. మొత్తంమీద కొంత సరిగానే చేస్తున్నాము.”

నెహ్రూకు క్రుశ్చేవ్ స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

మాట్లాడవలసిన సమస్యలు అనేకం ఉన్నాయి” అని శ్రీ నెహ్రూ అన్నారు.

బెర్లిన్, జర్మనీ సమస్యలపైనా, అణ్వస్త్ర పరీక్షలపైనా శ్రీ కృశ్చేవ్‌తో మాట్లాడడం శ్రీ నెహ్రూకు ప్రధాన కార్యక్రమమని పరిశీలకుల భావన.

శ్రీ నెహ్రూకు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చినారని, ప్రజలు చాలా ఆదరం గౌరవం చూపినారని మాస్కో రేడియో ప్రకటించింది. స్వాగత తోరణాలు విమానాశ్రయంలోనూ, దోవ పొడుగునా కట్టారు.

భారత సోవియట్ నాయకుల మధ్యగల వ్యక్తిగత సంబంధాలకు శ్రీ నెహ్రూ రాక చిహ్నమని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

శ్రీ కృశ్చేవ్ ప్రసంగాన్ని హిందీలోకి అనువదించారు. శ్రీ నెహ్రూ హిందీలోనే ప్రసంగించారు. దానిని రష్యన్‌లోకి అనువదించారు.

భారత రాయబారి శ్రీ సుబిమల్‌దత్తు, కార్యాలయ సిబ్బంది, విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ నెహ్రూ వారందరికీ నమస్కరించి, శ్రీ దత్తు నివాసు ఉన్నాడు. వివిధ దేశాల రాయబారులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

శ్రీ నెహ్రూ శ్రీ కృశ్చేవ్‌ని నిన్న రెండు గంటలసేపు సంభాషణలు జరిపారు. శ్రీ నెహ్రూ విడిదిని కృశ్చేవ్ నివాసానికి సమీపంలోనే ఏర్పాటు చేశారు.

సమర్కండ్‌ను శ్రీ నెహ్రూ సందర్శించాలని శ్రీ కృశ్చేవ్ కోరారట. శ్రీ నెహ్రూ సెప్టెంబరు 9 వాడు తాష్కెంట్‌కు వెళ్లి సెప్టెంబరు 10 నాడు భారత దేశానికి చేరవలసి ఉంది. సమర్కండ్‌కు వెళ్తే మరొక రోజు ఆలస్యమవుతుంది.

నేటి ఉదయం శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్‌ను కలుసుకున్నారు. ఆ తర్వాత లెనిన్—స్టాలిన్ సమాధి వద్దకు వెళ్లి పూలగుచ్ఛాలు ఉంచి వచ్చారు.

శ్రీ నెహ్రూ శ్రీ కృశ్చేవ్ తిరిగి నేడు క్రెమ్లిన్‌లో చాలాసేపు మంతనాలు జరిపారు. సోవియట్ ఉపప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్, విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో, ఇతర ఉద్యోగులుకూడా హాజరైనారు.

అమెరికా సైనికశాఖ పెంపుదల

రెండు లక్షల మందికి పైగా పిలుపు

వాషింగ్టన్, సెప్టెంబరు 7— ఒక లక్ష నలభై వేలమంది ‘నేషనల్ గార్డు’ (ప్రాంతీయ సైన్యాలు) రిజర్వు సైనికులను నాల్గు దళాలుగా వెంటనే కొత్తగా చేర్చుకొని సైనిక శిక్షణ ఇవ్వనున్నట్లు అమెరికా సైనికశాఖ ప్రకటించింది. మరొక 146 యూనిట్‌లను కూడా త్వరలో సైనికీకరణ మొదలుపెడ్తారట. చివరికి మరో 329 యూనిట్లను కూడా చేర్చి, ప్రస్తుతానికి శిక్షణ షరతు పెట్టకుండా అవసరమైతే పిలిపించేందుకు పట్టికలు తయారుచేస్తున్నారు.

రెండువారాల క్రితం భూ, జలవాయు, సైన్యాలలో అక్టోబరు 1 వ తేదీకి చేరవలసిందంటూ, 76,500 మందికి తాకీదులు పంపించారు. ఒక్కొక్క ఏడాది సైన్యంలో పని చేసేందుకుగాను 2 లక్షల 50 వేల మందిని ఇలా చేర్చేందుకు అధ్యక్షుడు కెన్నెడీకి కాంగ్రెసు అధికారం ఇచ్చింది.

భట్టాచార్య విచారణ

మరొక కలకత్తా న్యాయవాది సహాయం

ఢక్కా, సెప్టెంబరు 7—ప్రత్యేక సైనిక న్యాయస్థానంలో విచారిస్తున్న కల్నల్ భట్టాచార్య తరఫున వాదించడానికి కలకత్తానుండి మరొక న్యాయవాది శ్రీ జి. ఫటక్ నిన్న విమానంలో ఢక్కాకు వచ్చారు. తర్వాత సైనిక న్యాయస్థానం ప్రక్కగదిలో శ్రీ భట్టాచార్య తరపు న్యాయవాది శ్రీ ఎస్. కె. రాయ్‌తో మాట్లాడిన మీదట న్యాయస్థానంలో ప్రవేశించి శ్రీ భట్టాచార్య తరపు న్యాయవాదులతోబాటు కూర్చొన్నారు.

నిన్నటికి 7 రోజులనుండి విచారణ రహస్యంగా జరుగుతున్నది. సైనిక న్యాయస్థానం సమీపప్రాంతంలో సాయుధ కావలా దార్లను నియమించడంవల్ల ఆ ప్రాంతంలో మనుష్యసంచారం కనుపించలేదు. న్యాయస్థాన ముఖ్యద్వారంవద్ద కూడా సాయుధ కావలా దార్లను నియమించారు.

శ్రీ భట్టాచార్య తరపున వాదించడానికి కలకత్తానుండి రావలసిన బారిస్టర్ శ్రీ ఎస్. ఆర్. దాస్ మస్తీగా ఉన్నందువల్ల కొన్ని రోజుల తర్వాత వస్తారని తెలుస్తున్నది.

కల్నల్ భట్టాచార్య కార్యకలాపాలలో షరీకు అయినట్లు జెస్సోర్ సలహాదారుశాల కం డాక్టరు రఫీయుద్దీన్‌ను కూడా సైనిక న్యాయస్థానం విచారిస్తున్నది.

మరొక భారతీయుడు శ్రీ పి. కె. ఘోష్ చిక్కనందున ఆతని పరోక్షంలో విచారిస్తున్నారు.

భట్టాచార్య కోర్కె మీదనే రహస్య విచారణ

కరాచీ, సెప్టెంబరు 7—ఢక్కా సైనిక న్యాయస్థానం విచారణ రహస్యంగా జరగాలని కల్నల్ భట్టాచార్య [illegible] కోరినట్లు పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యస్. కె. దెహ్లవీ చెప్పారు.

భాషపేరిట ఎన్నికల ప్రచారం

రాజ్యసభ సందేహాలకు శ్రీ ఎ. కె. సేన్ హామీ

ఢిల్లీ, సెప్టెంబరు 7—జాతి కులం, మతం లేదా భాష పేరిట ఓట్లకు విజ్ఞప్తిచేసే అభ్యర్థులపై చర్య తీసుకోడానికి వీలుగా ప్రజా ప్రాతినిధ్య చట్టానికి ప్రతిపాదించిన సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించినవి.

నిన్న రాజ్యసభలో సవరణ బిల్లును ఆమోదించడానికి ముందు న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ మాట్లాడుతూ సాక్షిక దోరణులద్వారా లేదా ప్రజలలో వివిధవర్గాల మధ్య శత్రుభావం విద్వేషం సృష్టించడం ద్వారా ఎన్నికలలో మద్దతు సంపాదించదలచిన ప్రయత్నాలను పార్లమెంటు ఏమాత్రం సహించదని విస్పష్టంగా పేర్కొనాలని అన్నారు. సవరణ బిల్లు ప్రకారం అలాంటి ప్రయత్నాలు “అవినీతికర పద్ధతులు”గా పరిగణించి వాటికి బాధ్యులైన వ్యక్తులను ఎన్నికలకు అనర్హులుగా చేసే అవకాశం ఉంటుంది.

ఈ సవరణబిల్లును సభ్యులు హర్షం ప్రకటించారు. కాని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. యన్. సప్రూతోసహా కొందరు సభ్యులు ఒక ప్రత్యేక భాషకు మద్దతుగా ప్రచారం చేయడంకూడా శిక్షార్హం అవుతుందా అని సందేహం ప్రకటించారు.

ఈ బిల్లు పరిశీలనకోసం నియమించిన సంఘంలో లోక్‌సభ సభ్యులతోటే రాజ్యసభ సభ్యులను కూడా నియమించకపోవడం ద్వారా ప్రభుత్వం రాజ్యసభపట్ల మర్యాదు చూపలేదని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. అందువల్ల యీ బిల్లును రాజ్యసభ సభ్యులతో కూడిన సంఘానికి నివేదించాలని శ్రీ భూపేశ్‌గుప్తా (కమ్యూనిస్టు) ప్రతిపాదనను కాంగ్రెసు సభ్యుడు శ్రీ యం. పి. భర్గావా బలపరిచారు. కాని యీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 53 ఓట్లు అనుకూలంగా 6 ఓట్లుమాత్రం వచ్చినందువల్ల ఓడిపోయింది.

శ్రీ సేన్ సమాధానమిస్తూ కాల వ్యవధి లేకపోవడం మూలాన యీ బిల్లును ఉభయ సభల పరిశీలక సంఘానికి నివేదించే అవకాశం కలుగలేదని అన్నారు. ఈ బిల్లు పరిశీలక సంఘం తీర్చిదిద్దవలసినంత క్లిష్టమైనది కాదని చెప్పారు. తమ శ్రేయస్సుకు గొప్పగా భంగం వాటిల్లని యిలాంటి విషయాలను సభ్యులు పట్టించుకొనకపోవడంవల్ల వారి గౌరవ మర్యాదలు ఇనుమడించగలవని పేర్కొన్నారు.

ప్రత్యేకమైన ఒకభాష, లేదా లిపి హక్కులను గూర్చి ప్రచారంచేసే అభ్యర్థికి పై నేరాలు వర్తించవని శ్రీ సేన్ సభకు హామీ యిచ్చారు. అట్లాగాక ఫలానా అభ్యర్థి ఫలానా భాష మాట్లాడే వ్యక్తి కావడంవల్ల అతనికే ఓట్లు యివ్వాలని ప్రచారం చేయడం నేరం అవుతుందని వివరించారు.

‘పంచాయతీ రాజ్’కు ప్రత్యేకశాఖ

రెవెన్యూ బోర్డులో హెచ్చు సభ్యులు

హైదరాబాద్, సెప్టెంబరు 7—రాష్ట్ర స్థానిక పరిపాలన శాఖనుండి ‘పంచాయతీ రాజ్’ విభాగాన్ని వేరుపరచి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసినందువల్ల రెవిన్యూబోర్డు సభ్యత్వం ఆరు వరకూ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేయనున్నది.

పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలో రెవిన్యూ బోర్డులో సభ్యులు ముగ్గురు ఉండేవారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సభ్యత్వం 5 వరకూ పెరిగింది. స్థానిక పరిపాలన శాఖను పట్టణ పాలకశాఖగానూ, పంచాయతీ రాజ్య శాఖగా విభజించి డైరక్టరు అధ్యక్షతన పట్టణ పాలకశాఖ, కమీషనర్ ఆధ్వర్యాన పంచాయతీ రాజ్య శాఖను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక తీర్మానం చేసింది. ఒక రెవిన్యూ బోర్డు సభ్యుడు పంచాయతీరాజ్యశాఖ కమీషనరుగా నియమింపబడుతున్నందున రెవిన్యూబోర్డు వ్యవహారాలను చూసుకోటానికి ఆ సభ్యునికి తీరిక వుండదు. ఈ కారణంగా రెవిన్యూ బోర్డులో అదనంగా మరొక సభ్యుని నియమించాలని తీర్మానించటం జరిగింది.

‘పంచాయతీరాజ్’ శాఖకు సంబంధించిన నిర్వాహక కార్యక్రమాలన్నీ కమీషనరు చూసుకోవలసివస్తున్నందున రెవిన్యూబోర్డుకు అదనంగా మరొక సభ్యుని అవసరం ఏర్పడినది. పంచాయతీ రాజ్యశాఖ కమీషనరు స్వతంత్రంగా వ్యవహరించవచ్చు. వీరు రెవిన్యూబోర్డు సభ్యుని హోదాలో ప్రభుత్వంతో నేరుగా సంప్రదింపులు జరుపవచ్చు.

ప్రస్తుత ప్రణాళికా సంఘంలోని అదనపు సహాయ కమీషనర్లు పంచాయతీ రాజ్యశాఖ ఉపోద్యోగులుగా పని చేస్తారు. డిప్యూటీ కమీషనర్లు ప్రాంతీయ ఉద్యోగులుగా పని చేస్తారు. వారి కేంద్రాలయాలు భవిష్యత్తులో నిర్ణయించవలసి వుంది. జిల్లా పరిషత్తులు పంచాయతీసమితులపై ఇక పంచాయతీ రాజ్య కమీషనర్ సిబ్బంది పర్యవేక్షణ జరుపుతుంది.

బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా శ్రీ భూపేశ్‌గుప్తా, శ్రీ పి. రామమూర్తి (కమ్యూనిస్టులు) శ్రీ యస్. గురుపాదస్వామి (ప్రజాసోషలిస్టు) పాలకపక్ష నాయకులు ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ సంస్థను వినియోగించరాదనే నిషేధం, రాజకీయ పార్టీల ఎన్నిక ఖర్చులపై పరిమితి మొదలగు అంశాలను కూడా యీ బిల్లులో చేర్చి ఉండవలసిందని వాదించారు.

శ్రీ కె. సంతానం (కాంగ్రెసు) మాట్లాడుతూ ఎన్నికఖర్చులను గూర్చి కచ్చితమైన నివేదిక సమర్పించాలనే నిబంధన ప్రవేశపెట్టాలని, ఎన్నిక నేరాలను—వ్యవహార సరళికి సంబంధించిన చిల్లరమల్లర నేరాలు, అవినీతికర పద్ధతులు—అని రెండు రకాలుగా విభజించాలని కోరారు.

అమెరికాకు తటస్థుల దౌత్యం

బెల్‌గ్రేడ్‌లో సన్నాహాలు

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 7—తటస్థ రాజ్యాల మహాసభ తరఫున అమెరికా అధ్యక్షుని కలుసుకునే నిమిత్తం చేయవలసిన సన్నాహాలకై ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, యుగోస్లావియాలో అమెరికా రాయబారి శ్రీ జార్జి కెనెన్ సంప్రదింపులు జరిపారు. శ్రీ సుకర్నోతో మాలీ అధ్యక్షుడు శ్రీ కీతా కూడా వెళ్తారు.

శ్రీ నెహ్రూతో బ్రిటన్‌రాయబారి మంతనాలు

బ్రిటన్ రాయబారి శ్రీ మైకేల్ క్రెస్వెల్ నిన్న మధ్యాహ్నం శ్రీ నెహ్రూను సందర్శించి కొంతసేపు మాట్లాడారు. యుగోస్లావియా పార్లమెంటు భవనంలో ఈ సమావేశం జరిగింది.

సమీక్షా సమావేశం సమితిలోనే

25 తటస్థ రాజ్యాల నాయకులు తిరిగి సమితి సమావేశ కాలంలో న్యూయార్క్‌లో ఒకచోట చేరి మహాసభ సాధించిన సత్ఫలితాలను సమీక్షించుకొనే అవకాశం [illegible] అంటున్నారు. ఇలాగా మహాసభ తరఫున వారు శ్రీ కెన్నెడీని, శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకుని, ఆ సమాచారాన్ని కూడా ప్రతినిధులకు నివేదిస్తారు. పైగా సమితి సమావేశంలో ప్రసంగించడానికి శ్రీ కెన్నెడీ కూడా సంకల్పించారు కాబట్టి అప్పుడు తటస్థరాజ్య ప్రతినిధులందరూ శ్రీ కెన్నెడీని కలుసుకోవడానికి రావచ్చు ననుకుంటున్నారు.

కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదూలా, ఉప ప్రధాని శ్రీ గిజెంగా నిన్న శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

కాంగో నాయకులను శ్రీ నాసర్ కూడా కలుసుకున్నారు.

ఇక— మహాసభకు ఒక కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన ప్రతినిధుల కెవ్వరికీ నచ్చలేదు. లాంఛనంగా ఒక కార్యాలయాన్ని సమాచారాలను చేరవేసేటందుకై నెలకొల్పాలని ఇండొనేసియా చేసిన ప్రతిపాదనను కూడా తిరస్కరించారు.

వివిధ దేశాలకు తటస్థ రాజ్యాల తరఫున రాయబారాలను జరపాలనే ప్రతిపాదన కూడా పలువురికి నచ్చలేదు.

శ్రీ ఢేబర్ ఆరోగ్యం

ఢిల్లీ, సెప్టెంబర్ 7—గత శనివారం స్వల్పమైన గుండె నొప్పితో బాధపడిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ యిప్పుడు చాలవరకు ఆరోగ్యం కోలుకున్నట్లు ఆయన అంతరంగిక కార్యదర్శి ద్వారా తెలుస్తున్నది. అయినప్పటికీ శ్రీ ఢేబర్ ఆరోగ్యాన్ని వైద్యులుగమనిస్తున్నారు. కార్యక్రమాలు తగ్గించుకోవలసిందిగా వైద్య నిపుణులు ఢేబర్‌కు సలహా యిచ్చారు. వచ్చే వారం నుండి ఆయన మళ్లీ మామూలుగా తన కార్యకలాపాలు ప్రారంభించగలరని తెలుస్తున్నది.

ఆటే లాహిరి

కుంకుడు కాయలు మూట కట్టుకొచ్చాడు....

మనకు అప్పుడప్పుడూ వడగళ్లవాన కురుస్తూ వుంటుంది. పిల్లలందరూ వానలోకి పరుగెత్తి వాటిని ఏరి నోట్లో వేసుకొంటూ వుంటారు. సామాన్యంగా మండువేసవిలో వాన కురిస్తే అలా వడగళ్లవాన కురుస్తుందంటారు మరి. శాస్త్రరీత్యా దానికేం కారణం చెపుతారోగాని— మనవాళ్లు మాత్రం వడగళ్ల వానను ఎంతో శుభసూచకంగా భావిస్తారు. ‘దరిద్రుడి తల కడిగితే ‘వడగళ్ల వాన’ అనే సామెత ఒకటి వుంది మనకు. అంటే — దరిద్రుడికి తలంటిపోస్తే ప్రకృతికూడా సంతోషిస్తుందన్న మాట. ఆ సంతోషంతో చినుకులు వడగళ్లుగా మారిపోతా యన్నమాట.

‘తలంటి పొయ్యడం’ అనేది అతిథి ధర్మాల్లో ఒకటి. ఏ బంధువు వచ్చినా, మిత్రుడు వచ్చినా ముందుగా అతనికి తలంటిపోసేవారు. ఇప్పటి రోజుల్లో ఇంటికి వచ్చిన వాళ్ళు, ఇంటివాళ్లకే మరోవిధంగా తలంటిపోసిగాని అవతలికి పోవడం లేదనుకోండి. ఇప్పటి పరిస్థితులు వేరు....!

పూర్వం తలంటి పొయ్యడం ‘పెద్దమర్యాద’. ‘అభ్యంగన మొనరించి, ఆతిథ్యంబు స్వీకరించి’ అంటూ వ్రాస్తూవుంటారు.

ఇప్పటి రోజుల్లో ఎవరన్నా మిత్రుడు చూచి పోదామని వస్తే “పూరికే రావేదురోయ్! కుంకుడు కాయలు మూటకట్టుకొనే వచ్చివుంటాడు. సమయం చూసి తలరుద్దేస్తాడు. ఉన్నవాళ్ళూ కాకపోయినా — వెళ్లేటప్పుడు రైలు ఖర్చుల పేరుతోనన్నా కుంకుడుకాయ పిప్పి పోసేస్తాడు” అనుకోవడం మామూలు....

కలంటిలేని తలమీద దరిద్రదేవత తాండవం....

కుచేలు డావాడు శ్రీకృష్ణుని చూద్దామని వెడితే ఎంతో సంతోషించాడు. ఎదురుగా వెళ్లి—

“ఎన్నివాళ్లకు కళ్లబడితివి
వెన్నెలాయెను నాదు మనసు”

అని ఎంతో ఉప్పొంగి పోయాడు. వెంటనే రుక్మిణిని పిలిచి మిత్రుణ్ణి పరిచయం చేశాడు. ‘సుమంగళ మజ్జనానికి’ ఏర్పాటు చెయ్యమన్నాడు. పాప మా బీద కుచేలుడు వచ్చిటి ఆలకమాడాడు....పట్టువస్త్రాలు ధరించాడు.... మృష్టాన్నంగా భోంచేశాడు.... అప్పుడు కృష్ణుడు రుక్మిణిని పిలిచి “పాద మొత్తగా దాసుడ నుంటినే నివటు, దాసిని నీవును రమ్ము పెన్చరి” అన్నాడు.

‘రుక్మిణి కాబట్టి అంతవనువు చేసి పిలిచాడు. సత్యభామే అక్కడ వుంటే — మరో రకం ఆతిథ్యం లభించేది కుచేలునికి....’

పోతే, తలంటి పొయ్యడమనేది పూర్వం చాల ఉత్తమమైన సేవగా పరిగణించడమే కాకుండా కుశ్రవడంగా కూడా వుండేది. అందుకనే కొందరిల్లల్లో “ఏమండీ! మాడువట్టున కొంచెం ముగురు పెట్టుకొని వెంబుడునీళ్లు పోసుకోండి. కొంచెం వీడ వదులుతుంది.... తలంటిలేని తలమీదనే దరిద్రదేవత తాండవిస్తుందిట” అంటూ వుంటారు.

తలంటిలో వుండే ప్రాముఖ్యతంతా పోయిందీ రోజుల్లో. భార్యకి తలంటిపోసే తీరుబడి ఎక్కడుంది! మానే మాడుపట్టువ అంటేనే, ఆయాసం వస్తుంది. నువ్విపిండి పెట్టి నలిస్తే చేతులూ, ముఖం కంది, వేసురులాగా తయారవుతాయి. అందుకని మగవాళ్లు ఒక సబ్బు తీసుకొని, మాడుపట్టువేసే, అన్నీ తిట్టి పోస్తూ గబగబా రుద్దేసుకొంటారు.

కర్మ కర్మ అంటూ హమామ్‌తో రుద్దుకోవడం

ఒకవేళ తలంటిమాటా, భార్యమాటా జ్ఞాపకం వస్తే “ఏం చేస్తాం కర్మ! కర్మ అని కోపంతో హమామ్ సబ్బును బుర్రమీద గట్టిగా నొక్కి రుద్దుకొంటారు. వారిని కోసబ్బు అరిగిపోతుందిగాని ఆవిడగారి మనస్సు అలాగే వుంటుంది....

ఇంతకీ చెప్పవచ్చిం దేమంటే “తలంటి స్త్రీలకు మంగళప్రదం, “పురుషుల శుభప్రదం” అందుకనే కాబోలు ఆదిలో బ్రహ్మదేవుడు — “రోజుకు మూడుమాట్లుతలంటి, వారాని కొక సారి భోజనం” అని చాటించమన్నాడు. చాటించేవాడు పొరపాటున ‘వారాని కోసారితలంటి, రోజుకి మూడుపూటలా భోజనం’ అన్నాడుట. వా డా వాడు చాటింపు బ్రహ్మచెప్పినట్లే చేసివుంటే...

“సందించండి కుంకుళ్ల”

కుంకుడుకాయల బస్తా మూడువందల రూపాయలు, శికాయ పొడి ఆరున్నర, సబ్బుబిళ్లలు ఐదు రూపాయలనుంచి పదిరూపాయలవరకూ వుండేవి. ప్రభుత్వం ‘గ్రోమోర్ ఫుడ్’ కార్యక్రమానికి బదులు ‘గ్రోమోర్ సోప్ నట్సు’ అనే కార్యక్రమం ప్రచారంలోకి తెచ్చేవారు. కాని, తలంట్ల విషయంలో అంత బాధ వుండేది. ఒక సబ్బుముక్క జేబులో వేసుకొని ఆఫీసుకు పొయ్యేవాళ్లు. ‘లంచ్ టైం’ ‘బాత్ టైం’ అయ్యేది. ఆహార సమస్యంత దుర్భరంగా వుండేదికాదు ‘అభ్యంగన సమస్య’ —

“నా పెళ్లిలో చేసిన మంగళ స్నానం.... మళ్లీ ఆ పెద్దాడి బారసాలనాడు పోసుకున్నాను” అంటూ వుంటారు చాలామంది. “దరిద్రుల తల కడిగితే” అన్న సామెతలో అర్థం.... దేశంలో దారిద్ర్యాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తే అని చెప్పుకోవాలి. అప్పుడు అంబరలక్ష్మి ఆశీర్వదించి చల్లటివడగళ్ళు కురిపిస్తుం దన్నమాట.

వడగళ్లవాన కురవడమే కాదు — ఆకాశం మీదనుంచి అనేక రకాల వర్షాలు కురుస్తూ వుంటాయి. నిన్న కొన్నిటిమాట వివరించాం. ఒక్కొక్కప్పుడు చేపలవర్షం కురుస్తుందిట. దక్షిణ ఆఫ్రికాలో అడుగుపొడుగు చేపలు కురుస్తాయట ఆకాశం మీద నుంచి. వాటిని వండుకొంటే ఒక కుటుంబానికి కూర సరిపోతుందిట.

అలాగే సెంట్రల్ అమెరికాలో కూడా చేపల వాన కురుస్తుంటుందట. ఎక్కువగా చలికాలంలోనే ఈ వర్షా లక్కడ అధికం. చేపలు అరఅడుగు పొడుగున వుంటాయట. రోడ్లమీదా, ఇళ్లమీదా, ఇవి ఎగిరిగంతులు వేస్తూ వుంటాయి. వీటిని చూచి ప్రజలు గంతులువేస్తూ వచ్చి ఏరుకొని పోతారట.

ఎక్కడ చూసినా ఎగిరే చేపలు

మత్స్య వర్షాలు మనదేశంలోకూడా వున్నాయట. 1893 లో డమ్‌డమ్‌లో బ్రిటిష్ సైన్యాలు వచ్చి దిగాయి. అక్కడ చేపలవాన కురిసింది. కైటవేసివున్న మంచాల దోమతెరలమీద చేపపిల్లలు, వారి గంతులు వేస్తూ మెరుస్తూ కనిపించాయట. ఆ సైనికుల కవి గొప్ప విందు కల్పించాయట.

1824 లో మిరాట్‌లోనూ, రాజకోటలో 1856లోనూ చేపవర్షం కురిసిందట. ఇళ్లనిండా, పొలాలనిండా చేపలు వేలకువేలు కనిపించాయట. నిరెండలో ఎగురుతూ కనువిందు చేశాయట. 1951 లో వాషింగ్టన్‌లో ఇలాటి వానే కురిసింది.

సంసారాల విషయం ఆలోచిస్తే, ఇలాటి చేపల వానలు కొన్ని కురుస్తూ వుంటాయి. ఎలా అంటారా? ... ఇల్లాళ్ళు సంతోషంగా వున్నప్పుడు, సంతృప్తిగా వున్నప్పుడు, విప్పారిన నేత్రాలతో తిరుగుతూ వుంటారు. వారినేత్రాలు ఇంచుమించుగా చేపల్లాగానే మారిపోతాయి. అంతేకాదు. తెల్లటి, చక్కటి చేపలు వారికళ్ళల్లో నుంచి ఉరికిపడుతున్నట్లుకూడా వుంటుంది.

ఒకరీతిగా అవి చేపలజల్లులే! అంటే సంసారాల్లో ఎంతో చల్లదనం, తెల్లదనం దాగుడుమూతలాడుతూ వుంటాయి. దీనికి కారణం భార్యల వానందవర్షాగమ భర్తలే వారిలో హాస్యం, ప్రేమా, అనునయం కొల్లలుగా పండినప్పుడు ఇలాటి చేపలజల్లులు కురుస్తాయి. ఇల్లాలి కంట్లో—ఆ కంట్లో కూడా!

నల్లసిరాజల్లులు....ఎఱ్ఱసిరాజల్లులు

లైపెన్జరు నగరంలో 1950 లో సిరా వర్షం కురిసిందట. పాప నేలమీద పడిన తర్వాత ఆ రంగు వచ్చిందేమో ననుకొన్నారు చాలామంది. కాని అప్పుడు మోటారు డ్రైవర్లు వచ్చిచెప్పారు. మాకార్లమీద చక్కటి సిరాలాటి వర్షం కురిసింది. విండ్‌స్క్రీన్‌లు కొంచెం సేపటిలో నల్లపడిపోయాయి అని. కవుల సంసారాల్లో ఇలాటి సిరాజల్లులే కురుస్తుంటాయి. ఎక్కడ చూచినా సిరా...సిరా.....

ఇటలీలో ఎక్కువగా ఎర్రసిరా లాటి వర్షాలు కురుస్తాయట. 1937లో ఇలాటివర్షం కురిసిందట ఎక్కువగా. కారణం తెలుసుకోలేకపోయారు. కాని, ఆఫ్రికా ఎడారిలో ఎర్రదుమ్ము ఆకాశంలోకి ఎగిరి వానజల్లులతో కలసి అలా కురిసివుంటుందని శాస్త్రజ్ఞులు అంచనావేశారు.

ఎర్రసిరా వానలు డెన్మార్కు, బెల్జియం, స్విట్జర్లాండులో ఎక్కువగా కురుస్తాయట. పోతే నైట్రెట్‌సిరా వాన స్కాండినేవియాలో కురుస్తుందట. కారణాలు అనేకం చెప్తూ వుంటారు.

ఇవికాక అనేకవర్షాలుంటాయి నిత్యజీవితాల్లో. చాలామంది పుణ్యాత్ముంతలపైన పూలవాన కురుస్తూవుంటుంది. ఆదర్శ ప్రేమికుల తలపై ప్రతినిత్యం తలంబ్రాల వాన కురుస్తుంది. ధర్మాత్ముల నెత్తిన — భగవంతుని ఆశీర్వచనం జల్లులుగా కురుస్తుంది. ఎన్నెన్ని రకాల వర్షాలో ఎన్నెన్ని రకాల వర్షధారలో...

అప్పట్ని ఒక జానపద నాయకుడు ప్రియురాలితో అంటాడు:

“పాలము జల్లుల
నీవు తడిసి
“పంపుల జల్లుల
నేను తడిసి
“వాన వల్లప్పలు తిరగాల.
నీ నా అందం చూడాలి.

అవి—గార్హస్థ్య జీవిత గతులు తెలిసినవాడికి ప్రతి పుష్పవిలాసం వారిపైనే పాలజల్లులు చిలకరిస్తుంది. ప్రతి వెన్నెలరేయి పూలజల్లులు కురిపిస్తుంది.

—రాఘవ

రుక్మిణిని పిలిచి మిత్రుణ్ణి పరిచయం చేశాడు

సమయంలో
మిత్రము



స్టాండర్డ్ టార్చి ప్రతిసారి, ప్రతి అత్యవసర సమయంలో స్విచ్ నొక్కినంతనే వెలుగుతుంది. అది నాణ్యమైన ఇత్తడితో చేయబడి, క్రోం ప్లేటింగ్ చేయబడింది. ఖచితమైన స్విచ్, బల్బు హోల్డరు మెకానిజం అమర్చబడింది. చాలా దూరంవరకు ప్రకాశవంతమైన వెలుతురు ఫోకస్ చేయబడుతుంది.

తయారుచేసినవారు :
మోడినగర్ (యు. పి.)

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగ్ ఏజంట్లు :
శ్రీ గోపాలకృష్ణమూర్తి, గుంటూరు.
పద్మా ఏజన్సీస్, గుంటూరు.

దగ్గు మరియు
తుమ్ములు
అను
పచేస్తాయి

సిరప్

అమూల్ పాల ఆహారమును
...పనారంభించింది



అమూల్ పసిపిల్లల పాల ఆహారం

రేడియో

(శనివారం, సెప్టెంబర్ 9)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

అంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 బృందగానం: జాతీయ గీతాలు, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 లలిత సంగీత్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, 3—45 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా.. 7—15 ఘజలే, 7—30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే), 7—50 విరామ సంగీతం, 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8—10 విరామ సంగీతం, 8—15 వాద్య సంగీతం, 8—40 విరామ సంగీతం, 8—45 నేటి ప్రసంగము, 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, మానిక్ వర్మ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ...

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 ...

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 ...

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 ...



ఇండొనీసియాలో స్త్రీ పోలీసు దళం—ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవంనాడు అధ్యక్షుడు శ్రీ సుకర్నోకు అభివందనం చేసినప్పుడు

వచ్చే ఏడాది కడపలో స్త్రీలకు పాలిటెక్నిక్

శ్రీ పిడతల రంగారెడ్డి వెల్లడి

బెల్లంపై అమ్మకంపన్ను రద్దుకోసం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 5 — చంద్రగిరి పంచాయతీ సమితి కార్యాలయ భవనానికి శంకుస్థాపనచేస్తూ ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వచ్చే ఏడాది కడపలో స్త్రీలకొరకు ప్రత్యేకంగా ఒక పాలిటెక్నిక్‌ను ఏర్పాటుచేయ తలపెట్టినట్లు చెప్పారు. శ్రీ ఆర్. నాదముని రెడ్డి నిర్మించిన వసతి గృహానికి శంకుస్థాపన చేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. పట్టాభిరామ రెడ్డి మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

...

గారం ఏర్పడ వున్నది. వీటిలో సంబంధం ఉన్న చిన్న చిన్న పరిశ్రమలు రావున్నవి మూడవ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం మనకు అనుకూలంగా వుండ కదుల్చ ఇవ్వనున్నారు. అందువల్ల కొన్ని సాగు మిల్లులు ఏర్పాటు చేసుకొనే అవకాశం ఉన్నది. ప్రతిజిల్లాకూ ఒక సాగు మిల్లు ఏర్పాటు చేయాలని మన ముఖ్యమంత్రి ...

చంద్రగిరి కావాలంటే చక్కెర కర్మాగారం

పలమనేరు హిందీ ప్రేమికమండలి

నెల్లూరు పురపాలక సంఘంలో పన్నుల పెంపు

ప్రతిపక్షాల నిష్క్రమణ

నెల్లూరు, సెప్టెంబర్ 6—నెల్లూరు పురపాలక సంఘంలో పన్నులు హెచ్చించినందుకు రాష్ట్ర హైకోర్టు జారీచేసిన తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వుపై చర్చ జరిగిన సందర్భంలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ వి. అనంతరామయ్య ప్రతిపాదించిన తీర్మానాలను పురపాలక సంఘం త్రోసివుచ్చినందున నిరసనగా 9 మంది ప్రతిపక్ష సభ్యులు సభనుండి నిష్క్రమించారు.

శ్రీ అనంతరామయ్య 3 తీర్మానాలను ప్రతిపాదించారు. పురపాలక సంఘ సమావేశంలో గత మార్చి 31 న జరిగిన తీర్మానాలను పూర్తిగా అమలు జరిపేందుకై హైకోర్టులో వ్యాజ్యాన్ని నడిపించేందుకు కమీషనర్‌కు తగు అధికారాలు ఇవ్వాలనీ, హైకోర్టు జారీచేసిన తాత్కాలిక ఉత్తర్వు పౌర సంఘ సభ్యులు కాని వారికి కూడా వర్తింపజేయాలనీ, హైకోర్టులోని రిట్ దరఖాస్తు తీర్పు జరిగిన తర్వాత పౌరుల హక్కులను సానుభూతితో పరిష్కరించేందుకు పురపాలక సంఘం హామీ ఇవ్వాలనీ 3 తీర్మానాలను ప్రతిపాదించటం జరిగింది. ఈ తీర్మానాలకు ప్రతికూ...

తిరుపతిలో కేంద్ర సంస్కృత సంస్థ

అనంతపురంలో ఆస్తి పన్నుల పెంపు

పౌరుల దావాను ప్రతికూలంగా తీర్మానం

రవాణామండలి సిబ్బంది నూతన వేతనాలు

శ్రీ ఎం. వి. పాయ్ వివరణ

తృతీయ ప్రణాళికలో స్త్రీ విద్యా కార్యక్రమం

ధనలోపంవల్ల ఆగదు

ఢిల్లీ, సెప్టెంబర్ 6—తృతీయ ప్రణాళికా కాలంలో మహిళా విద్యాభివృద్ధి కార్యక్రమాలు ధనలోపంవల్ల నిలుపుదల చేయమనీ, ఈ ఉద్యమం పట్ల ప్రజలలో అనుకూల అభిప్రాయాలను రేకెత్తించడమే భవిష్యత్ కార్యక్రమమనీ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి లోక్ సభలో అన్నారు.

కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణుకా చక్రవర్తి చేసిన విమర్శలకు సమాధానంగా డాక్టర్ శ్రీమాలి ఇట్లా అన్నారు:—తృతీయ ప్రణాళికలో విద్యా పథకాల క్రింద రూ. 400 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందులో రూ. 175 కోట్ల వరకూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధికై ఖర్చుచేయుటం జరుగుతుంది. అంటే విద్యా సంస్థల క్రింద కేటాయించిన మొత్తంలో 43 శాతం మహిళా విద్యాభివృద్ధికై ఖర్చుచేస్తున్నాము. ఇవి కాకుండా మహిళా విద్యాభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 11 కోట్లు ఖర్చు చేయుచున్నాము. పై కార్యక్రమాలకు ఇంకా హెచ్చుగా అవసరమయ్యేపట్ల వీలుంటే ప్రణాళికా పద్దులను సర్దుబాటు చేస్తామని కేంద్ర ప్రణాళికా మండలి హామీ ఇచ్చింది.

దేశంలోని ప్రజలందరికీ ప్రాథమిక విద్యా వసతులు కల్పించాలని కేంద్రం సంకల్పించింది. ఇందుకు ప్రథమంగా అన్ని రకాల ఆర్థిక వనరులు కూడా ఏర్పాటు చేశాము. ఈ ధనాన్ని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది.

మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇతర ఉత్సాహకరమైన ఏర్పాట్లు చేయుటం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక అదనపుజీతం మంజూరు చేస్తున్నాము.

ఉజ్జయినిలో కాళిదాస ఉత్సవాలు

భోపాల్, సెప్టెంబరు 7—కాళిదాస సమారోహ ఉత్సవాలు ఉజ్జయినిలో నవంబరు 18 నుంచి ...

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

ప్రణాళికా సంఘంలో ప్రత్యేక విభాగం

అరవిఐయార్ ప్రాజెక్టు

కాంగ్రెసులో పెంటయ్య ప్రవేశం

మద్రాసులో పిఠాపురం రాజా ఆస్తి

వేలం చెల్లదని హైకోర్టు తీర్పు

మద్రాసు, సెప్టెంబరు 7—మద్రాసులో పిఠాపురం మహారాజా ఆస్తి వేలం చెల్లదని మద్రాసు హైకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చినది.

పిఠాపురం మహారాజాకు చెందిన చామియర్స్‌రోడ్డులోని 'గులాబీ' అనే ఆస్తి—37 ఎకరాల స్థలంలో రెండు భవనాలు—పై రూ 7 లక్షల మేరకు చాలా తనఖాలు ఉన్నాయి. రాజాకు అప్పుఇచ్చిన శ్రీ హంస్‌రాజ్ చంద్ ఈ ఆస్తినంతనూ ముద్రేకంపెనీద్వారా టి. పి. చట్టం 69వ సెక్షన్ క్రింద 1957 అగస్టు 31న వేలంకు తెచ్చారు. కానీ ఇంతకు ముందే ఇతర అప్పులవారి తరఫున శ్రీ లాల్ చంద్ ఈ ఆస్తిని రూ 436 వేలకు వేలం పాడు కొన్నారు. ఈ ధర చాలా తక్కువ అనీ ఇంకా ఇతర కారణాలవల్ల కూడా ఈ వేలం చెల్లదనీ పిఠాపురం మహారాజా దావా వేశారు.

ఈ దావా ఇట్లా ఉండగా ఆస్తిలో కొంత భాగాన్ని పిఠాపురం మహారాజానుంచి కొనుక్కొన్న శ్రీయుతులు యార్లగడ్డ వెంకన్నచౌదరి, ఎ. వి. రాఘవరావు కూడా మరొక దావా తెచ్చారు. వేలం నమోదు (రిజిష్టరు) కాలేదు కాబట్టి చెల్లదనీ టి. పి. చట్టం 60వ సెక్షన్ క్రింద ఆస్తిని వేలందారు నుంచి విడిపించాలనీ వాదించారు.

న్యాయమూర్తి శ్రీ కుస్‌హమ్మద్ కుట్టీ ఇట్లా తీర్పు ఇచ్చారు: "వేలంను రాదనడానికి వీలులేదు. కానీ ఆస్తిని విడిపించుకొనడానికి తరువాతి కొనుగోలుదార్లు (శ్రీయుతులు వెంకన్నచౌదరి, రాఘవరావు)కు హక్కు ఉన్నది. వేలం నమోదు కాకపోవడం కూడా కొనుగోలుదార్లకే అనుకూలించినది. ఈ దావాకు మద్రాసు హైకోర్టు తీర్పుల ఆధారం దొరకకపోయినా ఇదే రకమయిన దావాను ...

రాష్ట్ర హోమియో వైద్యుల సమావేశం

గందరమాకలపల్లె ప్రాథమిక పాఠశాల

పుంగనూరు తాలూకా అనావృష్టి

ప్రభుత్వానికి భిన్నంగా మంత్రుల ప్రకటనలు

ముఖ్యమంత్రి భావంపట్లు

శ్రీ పి. వి. జి. రాజు విచారం

హైదరాబాదు, సెప్టెంబరు 7—

ప్రభుత్వ విధానాలకు భిన్నంగా ప్రకటనలు చేసిన మంత్రులపై తగు చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేసిన ప్రకటన తనకు ఆశ్చర్యకరంగానూ, విచారకరంగానూ వున్నదనీ, తా నటువంటి ప్రకటనలు చేయలేదనీ రాష్ట్ర వై ద్యశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఒక పత్రికా ప్రకటన చేశారు.

శ్రీ పి. వి. జి. రాజు చేసిన ప్రకటనలో ఇట్లా ఉంది:—"ఆగస్టు 31 నవీదు వర్సుల శ్వేత కళాశాలలో చేసిన ప్రసంగంపై కొన్ని తీవ్రమైన ఆరోపణలు తెలియజేస్తూ ఢిల్లీలో ముఖ్య మంత్రి ఒక పత్రికా ప్రకటన చేశారు. ఈ విషయమై తగు చర్య తీసుకుంటానని కూడా అన్నారు. శ్రీ సంజీవయ్య ఇటువంటి అభిప్రాయాన్ని వ్యక్త పరిచినందుకు నేను ఆశ్చర్య పడడమే కాకుండా విచారిస్తున్నాను. నేను ప్రభుత్వ విధానానికి విరుద్ధంగా మాట్లాడినట్లు ముఖ్యమంత్రి ఎందుకు భావిస్తున్నారో అర్థం కావటంలేదు. విద్యార్థులలో సదభిప్రాయాలు కల్గించాలన్న ఉద్దేశ్యంతోనే నేను సై ప్రకటన చేశాను."

"నేను సై సమావేశంలో ఈ క్రింది విధంగా అన్నాను: విద్యాలయాలలో వర్గాల ప్రాతిపదికగా ఏ వర్గం వారికీ గానీ సమాన హక్కులను భంగ పరచ రాదు. కులాలకు సంబంధించిన హోదా తగ్గుల్ని సై విధంగా పర్యవసానం చేయటానికి వీలు లేదు. భారత సై ద్యమండలి నలభై ఏమేరకు సై ద్య కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి. యం. బి. బి. యస్. తరగతులలో ప్రవేశానికి పి. పి. పి. పరీక్షలు పెట్టాలన్న విధిని తొలగించాలి. విద్యార్థుల స్థానాల కేటాయింపు ప్రథమ ఎం. బి. బి. ఎస్. తరగతులకు మాత్రమే పరిమితం చేస్తూ, పి. పి. పి. తరగతులను ఎత్తి వేస్తే, ప్రస్తుత అవసర ఖర్చులు చాలా వరకు వివారించేందుకు వీలుంటుంది.

విద్యార్థుల ప్రజ్ఞకు, కులాలకు సమాన పాటి వుండరాదు. సై ద్య కళాశాలలో విద్యార్థుల ప్రవేశం విషయంలో మెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ అనవసరమని నేను ఆనలేదు. ఈ కేటాయింపులకు కులాలు గీటురాయిగా వుండ రాదనీ, ఆర్థిక అంశాలే ప్రధానంగా వుండ కోవాలనీ నేను చెప్పాను. కావున ఆర్థికంగా మెనుకబడిన వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు మంజూరు చేయటంలో నా కెలాంటి అభ్యంతరం లేదు. నేను అటువంటి కేటాయింపులకు విముఖుడనని భావించడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్ రిజర్వేషన్‌ల విషయమై ప్రభుత్వం చేసిన ఉత్తర్వులకు, నేను చేసిన ప్రకటనానికి ఏరాటి సంబంధం లేదు. ఒకవేళ నేను చేసిన ప్రసంగం పత్రికలలో మరొక విధంగా ప్రచురించి వుండవచ్చు."

(సై ద్య కళాశాలలో స్థానాల ప్రత్యేకింపు, తదితర విషయాలను గురించి ప్రభుత్వ విధానాలకు ప్రతికూలంగా మంత్రులు చేసిన కొన్ని ప్రకటనలు తన దృష్టిలోకి తెచ్చినప్పుడు అవి చాలా అవాంఛనీయాలని భావించి తగు చర్య తీసుకొనే విషయమై పరిశీలిస్తున్నట్లు శ్రీ సంజీవయ్య తన గోష్ఠిలో తెలిపారు.)

ఆఫ్గనిస్తాన్‌లో పాక్ దౌత్య వ్యవహారాలు

ఇకపై బ్రిటన్ నిర్వహిస్తుందట

లండన్, సెప్టెంబరు 6—ఆఫ్గనిస్తాన్‌లో పాకిస్తాన్ దౌత్య వ్యవహారాల ఆజమాయిషీ వహించడానికి బ్రిటన్ అంగీకరించినదని నేడిక్కడ ప్రకటించారు.

నిన్న ఆఫ్గనిస్తాన్ పాకిస్తాన్‌తో తనకుగల దౌత్య సంబంధాలను రద్దు చేసుకొన్న విషయం పాఠకులకు విదితమే.

దీని ఫలితంగా పాకిస్తాన్‌లో ఆఫ్గన్ ద్రవ్యానికి మాటికి పదకొండు పంతుల విలువ తగ్గిపోయింది. దీనివల్ల పాక్— ఆఫ్గన్ వాణిజ్య వ్యవహారాలకు ఏరాటి దెబ్బతగిలినా దానికి ఆఫ్గన్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని పాక్ విదేశాంగ శాఖాధ్యక్షులు తెలియజేశారు.

ఆఫ్గన్ తీసుకొన్న ఈ చర్య చాలా తీవ్రమైనదని కూడా అన్నారు. దీనికి తాము చాలా విచారిస్తున్నామన్నారు.

పాకిస్తాన్‌లోని ఆఫ్గన్ రాజకీయేతర కార్యాలయాలను వాణిజ్య సంబంధ కార్యాలయాలను సెప్టెంబరు 6 లోపుగా మూసివేయాలని కోరుతూ పాకిస్తాన్ జారీచేసిన ఉత్తర్వులకు ఒక వారం లోపుగా, అంటే సెప్టెంబరు 6 లోపుగా ఉనసంహరించుకొనని పక్షంలో తాము పాకిస్తాన్‌లోగల తమ దౌత్యసంబంధాలను తెగితెంపులు చేసుకుంటామని హెచ్చరిస్తూ ఆగస్టు 30న ఆఫ్గనిస్తాన్ అంబాజీసు బేకు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు సమాధానమిచ్చింది. ఈ సమాధానాన్ని కాబూల్‌లోని పాకిస్తాన్ రాయబారి శ్రీ అబ్దుల్ రహమాన్‌ఖాన్ ఆఫ్గనిస్తాన్ ప్రభుత్వానికి సమర్పించారు.

పాకిస్తాన్‌లోని రాయబార కార్యాలయాన్ని ఆఫ్గనిస్తాన్ మూసివేయడంతో, ఆఫ్గనిస్తాన్‌లోని పాకిస్తాన్ దౌత్యోద్యోగి కూడా తన కార్యాలయాన్ని మూసివేసి, స్వదేశానికి ప్రయాణం కడతాడని తెలుస్తోంది.

అయితే వారానికొకతోజు ప్రకారం కాబూల్ నుండి కరాచికి నడుస్తున్న విమాన యానానికి దినివల్ల ఏరాటి అనర్థం వీర్పడదని కరాచీలోని ఆఫ్గన్ విమానయానాల కార్యాలయం ప్రకటించింది.

గోవాను భారతదేశం ముట్టడిస్తుందట

భద్రతా మండలికి పోర్చుగల్ ఫిర్యాదు

మిత్రరాజ్యసమితి, సెప్టెంబరు 6—భారతదేశం గోవాపై దండయాత్ర చేయబోతుందని పోర్చుగల్ నేటి ఉదయం భద్రతా మండలికి ఫిర్యాదు చేసింది.

పోర్చుగల్ ప్రధాన ప్రతినిధి శ్రీ వాస్కో డిరియాగాడెస్ ఫిర్యాదులో తన ప్రభుత్వం గోవా విషయంలో భారత ప్రభుత్వం చేస్తున్న ఎత్తులను నిరసిస్తున్నదని అన్నాడు. గోవాలో తన సాయుధమైన బోర్డర్స్‌ని పటిష్టం చేసుకోవడానికి పెద్దబలం ప్రజాందోళనను పెంచే చాతుర్యాన్ని ప్రపంచం గుర్తించాలని ఆయన అన్నాడు.

పోర్చుగీసు భారత ప్రాంతంలోకి ప్రవేశ విఖ్యాతిఅయిన ఎవరయినా వెళ్లి అక్కడి పరిస్థితులను గ్రహించ వచ్చునని పోర్చుగీసు ప్రభుత్వం ప్రకటిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ ఫిర్యాదును ఈ నెల భద్రతామండలి అధ్యక్షుడయిన సై టీరియా ప్రతినిధికి పంపించాడు. కాని, ఈ సమస్యపై భద్రతామండలి సమావేశం కావాలని పోర్చుగీసు ప్రతినిధి కోరలేదు.

రాయలసీమ గ్రామోద్యోగుల సభ

గుంతకల్లు, సెప్టెంబరు 7— రాయలసీమ గ్రామోద్యోగుల అత్యవసర సమావేశం ఇక్కడ కౌన్ టాక్‌ల్‌లో సెప్టెంబరు 9 ఉదయం 7—00కి జరుగును శ్రీ కె. ఎం. ఉన్నతన (రెవిన్యూబోర్డు పభ్యుడు) ప్రారంభోత్సవం చేసారు.

పంజాబీసుబా కోర్కెపై ఢిల్లీలో మళ్లీ రాజీ కృషి

విచారణసంఘ సూచన ఆమోదానికి అకాలీల షరతులు

ఢిల్లీ, సెప్టెంబరు 7—పంజాబీ సుబా సమస్యపై పరిష్కారంకోసం పాటియాలా మహారాజు, శ్రీ మౌళిచంద్రశర్మ మంగళవారం నుండి మళ్లీ కృషి ప్రారంభించారు.

వీరు ఉభయులు మంగళవారం రోజియాంగ మంత్రి శ్రీ శాస్త్రితో 40 నిమిషాలపేపు మాట్లాడారు. మళ్లీ నిన్నరాత్రి పొద్దు పోయినమీదట శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

లోగడ ప్రెస్సులో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ హిరదత్‌సింగ్‌మల్లిక్, తారాసింగ్ సన్నిహిత సహచరుడు మాలిక్ ముక్తాయర్ సింగ్‌లను నిన్న మళ్లీ రెండోసారి కలుసుకొని మాట్లాడారు.

శ్రీ మౌళిచంద్రశర్మ తర్వాత పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌ను కలుసుకొని మాట్లాడారు.

పార్లమెంటులో ప్రధాని చేసిన సూచనలకు లోబడి ఒక పరిష్కారమార్గం కనుగొనడానికి పాటియాలా మహారాజు శ్రీ మౌళిచంద్రశర్మలు ప్రయత్నిస్తున్నారు.

నిన్న ఢిల్లీకి వచ్చిన పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొని 30 నిమిషాలపేపు మాట్లాడారు. ఈ సందర్భంలో పంజాబ్ రాజకీయ పరిస్థితిని గూర్చి వివరించినట్లు తెలుస్తున్నది. గడచిన 3 రోజులలో శ్రీ కైరాన్ ఢిల్లీకి రావడం రెండు రెండోసారి. ముఖ్యమంత్రి వెంబడి పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దర్బారా సింగ్ కూడా వచ్చారు. వీరు ఉభయులు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయిని కూడా కలుసుకొని మాట్లాడారు.

దేశీయాంగమంత్రితో తన సంభాషణలను గూర్చి ఏ విషయం చెప్పడానికి శ్రీ కైరాన్ నిరాకరించారు.

"పంజాబీసుబా సమస్య సందర్భంగా సర్దార్ హరిదత్‌సింగ్‌మల్లిక్, శ్రీ రణధీర్‌సింగ్, శ్రీ జె. జె. సింగ్‌లు నిన్న దేశీయాంగమంత్రిని కలుసుకున్నారు.

తనకు పంజాబ్ వ్యవసాయ మంత్రి గియాని కర్తార్‌సింగ్ మధ్య శ్రీ మొరార్జీ దేశాయ్ సంపూర్ణమైన సామరస్యం కొలకొల్పట్లు శ్రీ కైరాన్ నిన్న పత్రికా విలేఖరులతో చెప్పారు. ఇక తనకు కర్తార్‌సింగ్‌కు మధ్య వివాదాలు ఏమీ లేవని కూడా పేర్కొన్నారు.

పంజాబీసుబా సమస్యపై శ్రీ కర్తార్‌సింగ్ రాజీనామా చేస్తారని ప్రెండటివారంలో వార్తలు వ్యాపించి ఉండేవని.

పచ్చి అభివృద్ధి నిరోధకులు

పంజాబ్ కమ్యూనిస్టులు పచ్చి అభివృద్ధి నిరోధకులని ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ పేర్కొన్నారు.

పంజాబ్‌లో కమ్యూనిస్టుల అణెక్టు విషయమై ప్రశ్నించగా, పంజాబీసుబా పేరిట రాష్ట్రంలో కల్లోలం సృష్టించడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నట్లు, వారి అభ్యుదయ వారం అంతా పటాపంచలైనదని వివరించారు. రాష్ట్రాభివృద్ధిని అటకాయించడానికి ప్రజల్లో అసంతృప్తి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. పంజాబ్‌లో కమ్యూనిస్టులు చగుబాట్లపాలు అయినారని కూడా పేర్కొన్నారు.

అంగీకారానికి షరతులు

పంజాబీసుబా సమస్యను సంబంధించిన ఆరోపణలపై విచారణకు ఉన్నతాధికార సంఘ నియామకం సూచనను అకాలీదళ్ నిన్న చివరిసారిగా నిరాకరించినట్లు ఒక ప్రతినిధి చెప్పారు.

కాని మాస్టర్ తారాసింగ్ కార్యదర్శి (శ్రీ దిలీప్‌సింగ్ మాట్లాడుతూ, సిక్కులపట్ల పీక్షణ మూపడంపల్ల పంజాబీసుబాను నిరాకరిస్తున్నారనే ఆరోపణను గూర్చి ఉన్నతాధికార విచారించేపక్షంలో ఆ సూచనకు అకాలీదళ్ అంగీకరిస్తుందని చెప్పారు. ఈ విచారణ సంఘం మధ్యవర్తి సంఘంగా పని చేయాలని, దాని తీర్పుకు ఉభయపక్షాలు కట్టుబడి ఉండాలని కోరారు.

వరదలవల్ల బీహార్‌లో రు. 10 కోట్ల పంటలు నష్టం

పాట్నా, సెప్టెంబర్ 7—గంగానది, దాని ఉపనదుల్లో వరదలవల్ల బీహార్ రాష్ట్రంలో 8 జిల్లాలలో 11 లక్షల ఎకరాల మొక్కజొన్న, వరి పంట భూములు నీట మునిగిపోయినట్లు ప్రభుత్వానికి చేరిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

సై జిల్లాలలో పర్యటించి వచ్చిన బీహార్ రెవిన్యూ మంత్రి శ్రీ జాకీర్ రమణ్ మిశ్రా సమాచార శాఖ మంత్రి శ్రీ దీవ్‌నారాయణ్ సిన్హాలు మాట్లాడుతూ పంటలకు దాదాపు రు. 10 కోట్లు నష్టం కలిగినట్లు అంచనా వేశారు.

2300 గ్రామాలలో 30 లక్షల మంది ప్రజలు వరదల వల్ల కష్ట నష్టాలపాలు అయినారు. దాదాపు 2 వేల ఇండ్లు కూలిపోవడమో లేక ఎక్కువగా దెబ్బతినడమో జరిగింది.

వరద ప్రమాదంలో 22 మంది మరణించారు.

పాట్నా మాంఫీర్ భాగల్పూర్ బీహ్లాలు గంగానది వరదల వల్ల అపారంగా నష్టపడినవి.

భాగల్పూర్ లక్ష్మీనరాయ్ రహదారికి భరుచెల్లుల 64 మైళ్ల దూరం ప్రాంతం యిప్పటికీ నీటితో మునిగిపోయివుందని రెవిన్యూ మంత్రి చెప్పారు.

నూరుగ్రామాలకు రోతక్ వరదబెడద

ఢిల్లీ, సెప్టెంబరు 7—ఢిల్లీ పరిసరాలలో రోతక్ నది వరదనీరు ముసురుగా కాల్వలలోంచి బయటపొర్లడం ఉన్న 89 గ్రామాలలో ప్రవేశించి ముంచెత్తుతూ ప్రజలను అలజడిపాలు చేస్తున్నది. రోజురోజు మరి 20 గ్రామాలకు కూడా ఈ ముంపు ప్రమాదం ఉన్నదని ఢిల్లీజిల్లా మెజిస్ట్రేటు అధికారులు చెప్తున్నారు. కాల్వలో పంటెలు పిండి వరద నీరు నిమ్నప్రదేశాలనుంచి 693అడుగుల ఎత్తున ప్రమాదం గీతకు మూడడుగుల ఎత్తున వున్నది.

గ్రామాలలో ప్రజలను క్షేమంగా భుతలికి చేర్చేందుకు ఢిల్లీ అధికారులు 30 పడవలను వాడుతున్నారు. సబ్‌మర్ వర్డ్ వరదబాధితులకు శిబిరాలు ఏర్పరచి, ధర్మకాలు పాలుకొల్పి వారిని ఓదార్చుతున్నారు.

రుమునానది వరదలు కొంతలేత పట్టణంతో అంతకు ముందు (లంకుల్‌దొడ్డుపై సీరుపడి ముంపులో ఉన్న 49 గ్రామాలకు కొనసాగుతున్నది.

తృతీయ ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతాలు

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు శ్రీ పిడతల రంగారెడ్డి హామీ

తారాసింగ్ నిరాకరణ

శ్రీ చమన్‌లాల్ వివరణ

అమృత్‌సర్, సెప్టెంబరు 7—ఉపరాష్ట్రపతి సందేశాన్ని తీసుకొనివచ్చిన చొద్ద చిక్కవు శ్రీ చమన్‌లాల్ నిన్న మాస్టర్ తారాసింగ్‌లో విపుల సంభాషణలు జరిపిన మీదట ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

ప్రకటనకు ముందు శ్రీ చమన్‌లాల్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ సూచించిన ఉన్నతాధికార విచారణ సంఘం నూటికి ఒక్కపాలు పంజాబీసుబా కోర్కెకు వ్యతిరేకంగా తీర్పు యివ్వవచ్చునని అవకాశాన్ని కూడా అంగీకరించేందుకు తారా సింగ్ నిరాకరించినట్లు చెప్పారు. మాస్టర్ తారాసింగ్ తన మధ్యవర్తిత్వ సూచనను గూర్చి గట్టి పట్టుదలతో ఉన్నారని, ఉన్నతాధికార సంఘం పంజాబీసుబా కోర్కెను నిరాకరించడం తన రాజకీయ మరణంగా తారాసింగ్ భావిస్తున్నారని వివరించారు. ఢిల్లీలో తను ఉపరాష్ట్రపతితో జరిపిన సంభాషణలమబట్టి పదవి విరమణ చేసిన కొందరు ముస్రవిద్ధ న్యాయమూర్తులను విచారణ సంఘ సభ్యులుగా ప్రభుత్వం నియమించదలచినట్లు తెలిసిందని శ్రీ చమన్‌లాల్ చెప్పారు. ఇంతటితో తన మధ్యవర్తిత్వ ప్రయత్నాలు విరమించుకుంటున్నట్లు వివరిస్తూ ఉపరాష్ట్రపతి సూచన సహేతుకమైనదని, దాదాపు గౌరవప్రదమైన పరిష్కార పద్ధతి అని పేర్కొన్నారు.

నిన్న డాక్టర్ సుశీలా నయ్యర్ తారాసింగ్‌ను కలుసుకొన్నారు. అంతకుముందు ఆమె ఫతే సింగ్‌తో, అకాలీదళ్ కార్యవర్గ సభ్యులతో మధ్యవర్తి సంభాషణలు జరిపారు.

నిన్న అంబాలా జిల్లాలో 7 గురు ఆకాలీలు, 4 గురు కమ్యూనిస్టులు, ఇద్దరు జనసంఘీయులు, చెదురుమదగా కలిగిన మరో 7 మందిని అరెస్టు చేశారు. జలంధర్‌లో మరో 6 గురు కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేశారు.

అ. భా. హిందుపుల మహాసభ

ఢిల్లీ, సెప్టెంబరు 7—అఖిల భారత హిందుపుల మహాసభ అక్టోబరు 6,7,8, తేదీల్లో ఢిల్లీలో జరుగుతుంది. కలకత్తా విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. యస్. బెనర్జీ అధ్యక్షత వహిస్తారు.

మహాసభ సమావేశ కర్తలు విస్తృతసమావేశమై సై విధంగా నిర్ణయించారు. అఖిల సంఘం యీనెల 17 నతేదీ సమావేశమై సమావేశ కార్యక్రమాలు తయారు చేస్తారు.

కాంగ్రెస్ కార్యకర్తలలో సంకుచిత భావాలు

పార్టీ ప్రతిష్ఠకు భంగం: శ్రీ సంజీవరెడ్డి హితవు

గద్వాల, సెప్టెంబరు 7—కాంగ్రెసు కార్యకర్తలు సంకుచిత దృష్టితో అనవసర వ్యక్తిగత విభేదాలు పెంచుకోవడం వల్ల కాంగ్రెసు సంస్థ (ప్రతిష్ఠకు దెబ్బ తగులుతుందని అధ్యక్షుడు శ్రీ సీలం సంజీవరెడ్డి అన్నారు. రాజేంద్ర జిల్లా నుంచి జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇట్లా అన్నారు:—ప్రస్తుతం చాలామంది కాంగ్రెసు కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలకు రోసుకోవడం వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం వాటిల్లే ప్రమాద సూచనలు కనిపిస్తున్నవి. ఇటువంటి అభిప్రాయాలను సార్వత్రిక ఎంత త్వరలో అరికట్టడానికి అంటరూ ప్రయత్నించాలి. కాంగ్రెసు సంస్థకు గొప్ప చరిత్ర ఉంది. కాని కార్యకర్తలు (ప్రతిష్ఠను పాడుచేసుకుంటూ (ప్రజాసేవకు దూరమైతే రాబోవు జాతీయ ఎన్నికలలో పార్టీ పెద్దగా దెబ్బ తింటుంది. కాంగ్రెసులో కలతలు పీర్యదీపడే ప్రయత్నాలు విమర్శించేందుకు అస్కారం ఉంటుంది. కావి ఈనాటికీ దేశంలో కాంగ్రెస్ లాంటి బలమైన రాజకీయ పక్షం అంటూ లేదని బృశంగా చెప్పుతున్నాను. కావున పార్టీ (ప్రతిష్ఠ కోసం అందరు కార్యకర్తలు కృషి చేస్తే, పూర్వ వైభవాన్ని ఆర్జించుకోవడానికి వీలుంటుంది.

బీహార్‌లో కలరాచల్ల

4366 మంది మృతి

పాట్నా, సెప్టెంబరు 7—బీహారు రాష్ట్రం లోని పాట్నా, గయ, హాజీపూర్, దర్భాంగా, ముంగేర్, భాగల్పూర్, పూర్ణియా, పలామావ్ జిల్లాలు తొమ్మిదింటిలో, మే నెలనుండి కలరావ్యాధి వల్ల 4366 మంది చనిపోయినట్లు అధికార రీత్యా (ప్రకటించారు. 95 లక్షలపై చిల్లు ఇవానికి కలరా టీకాలు వేశారట. భద్రుడు అంటువ్యాధి తగ్గుముఖంలో ఉన్నది.

సాంస్కృతిక శిక్షణ

శ్రీ జగన్నాధరావు (ప్రకటన

చిత్తూరు, సెప్టెంబరు 7—కాంగ్రెస్ (ప్రచారానికి సాంస్కృతిక ధళాలను తయారు చేయడానికి ఒక సాంస్కృతిక శిక్షణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటు చేయనున్నది. సాంస్కృతిక దళ నిర్వాహకుడు శ్రీ వేదుల జగన్నాధరావు ముద్రాసులోని (ప్రచార పీఠి రవయితలను కలుసుకొని, వారి సహకారాన్ని అభ్యర్థించారు.

శ్రీ ఆంధ్ర శ్రీ కొనరాజు అభివృద్ధి కార్య క్రమాలను గూర్చి గేయాలు, నాటికలు, బుర్రకథలూ (వాయడానికి సంబిద్ధతను తెలియపరచారు.

శ్రీ జగన్నాధరావు విన్నటినుండి చిత్తూరు జిల్లాలో ఆసేకమంది కళాకారులను కలుసుకున్నారు. చిత్తూరుజిల్లానుండి సుమారు 50 మంది కళాకారులు ఈ దళంలో చేర్చారు. దీనికోసం చిత్తూరుజిల్లా కళాకారుల విస్తృత సమావేశం జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో సెప్టెంబరు 17న ఏర్పాటు చేస్తారు. ఆ సమావేశానికి శ్రీ జగన్నాధరావు హాజరవుతారు.

కడపజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో సెప్టెంబరు 9న కళాకారుల సమావేశం జరుగుతుంది. అనంతపురంలో సెప్టెంబరు 10న, కర్నూలులో 11న ఇట్లాగే సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాలలో శిక్షణ కేంద్రానికి కళాకారులను ఎన్నుకుంటారు.

బుర్రకథలూ, జంగం కథలూ, బుర్రకథ కథలు, ఇతర గ్రామీణ రూపకాలు, నాటికలు నాటకాలు, ఈ సాంస్కృతిక కార్యక్రమంలో ఉంటాయి. ముఖ్యంగా లభిద్యుద్ధి కార్యక్రమాలను గూర్చి కాంగ్రెసు అధ్యక్షులు గూర్చి సామ్యవాద సమాజ నిర్మాణ క్రమసిని గూర్చి బని ఉంటాయి. చిత్రమి రచనలను పిలుపునిచ్చి బహుమతులిచ్చేందుకు జరుగుతుంది. రచయితలు తమ తమ రచనలను ప్రదేశ్ కాంగ్రెసుకు ఈ నెలాఖరులోగా పంపాలని శ్రీ జగన్నాధరావు తెలియ జేస్తున్నారు.

బారీయు కార్యక్రమాలను, బారీయు చక్కు లనూ బలపరిచే కళాకారులూ, రచయితలు ఈ కృషిలో (ప్రదేశ్ కాంగ్రెసుకు సహాయ పడాలి అని శ్రీ జగన్నాధరావు విజ్ఞప్తి చేస్తు న్నారు.

ఆహ్వానంపై చైనాకు మాంట్‌గొమరీ రాక

టిబెట్‌కు కూడా వెళ్లవచ్చునట

పెకింగ్, సెప్టెంబరు 6—బ్రిటన్ మాజీ సై న్యాధిపతి ఫీల్డ్‌మార్షల్ మాంట్ గొమరీ నేడు కాన్సన్ నుండి చైనా సైనిక దళానికి చెందిన ప్రధానంపై పెకింగ్‌కు వచ్చారు. వీరింటిలు బ్రిటన్ బాతీయ రక్షణ శాఖ ప్రీపా ఉపాధ్యక్షుడు బారల్ లీతా ఉన్నారు.

వీరు పెకింగ్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో దిగారు. పెకింగ్‌లో పరికల్పనాక్రమం వీరిధంగా ఏరాటే బేపు నిర్ణయిస్తాము. సై నా ప్రధాని శ్రీ చౌఎన్‌లై, మార్షల్‌ను అయిదుగాని ఫీల్డ్ మార్షల్ మాంట్ గొమరీ ఇళ్ళుడికి వచ్చారు. "టిబెట్‌ను స్వయంగావై చూడాలని నేను అభిలషిస్తున్నాను." అని (ప్రకటనలో వీరు చెప్పి ఉన్నందున, ఇళ్ళుడి నుండి వీరు టిబెట్‌కు వెళ్లే అవకాశాలుకూడా ఉండవచ్చునని చెబుతున్నారు.

గెలుపుటకు ఆఖరి తరుణం



మేసర్స్ త్రైవేణి

అదృష్టంగల పిల్లల

ఆఖరు తేది 1961 సెప్

రు. 8,000/-

1వ బహుమతి నెలకు రు. 46/- చొ
2వ బహుమతి నెలకు రు. 29/- చొ
3వ బహుమతి నెలకు రు 22/- చొ
ఇంకా 100 యితర బహుమతు
రు. 5 ం ప్రభుత్వ బహుమతి పత్రాల

మేసర్స్ అదృష్ట పిల్లల పోటీలో పాల్గొ
కొద్ది రోజులు మాత్రమే వ్యవధివుంది
1వ తేది, 1961 ఆగస్టు 1వ తేదీం మధ్య
—త్వరపడండి! ఈ క్రింది ప్రవేశపత్రాన్ని పూ
గ్రెస్ మిక్చర్ పొట్లానికి మూతను ఖర
పరచి, "మేసర్స్ లక్కీ బేబీ ఫుడ్స్
పోస్టు బాక్స్ నెం. 876, బొంబాయి
పంపండి. ప్రవేశపత్రాలు 1961 సెప్టెంబరు
14వ గాని ఆంతకు ముందుగాని అందాలి.

నేడే చేరండి!
మీ పాప అదృష్ట

ప్రవేశ ప
మేసర్స్ గ్రేవ్ మిక్చర్ బొ
(ప్రకాశం స్టేష

మా పాప పేరు ....
19 ... సం.
గ్రామ. ... గుంటూరు
తల్లి, అందుకు కట్టుబడియుండుటకు అంగీకారం
మిక్చర్‌ను ఉత్పత్తిచేస్తాము. ఆంధ్రుల గుర్తు

ASP/GM/FA 6

★ ఆంధ్ర

దీపావళి కథాని

గడువు పొడి

అనేకమంది రచయితల క్రోరికపై ఆం
దీపావళి కథానికల పోటీ గడువును సై ంబర్
పెంచడానికి నిర్ణయించినాము. ఈ అవకా మును ష
కుని పోటీదారులు తమ కథలను సై గడువులోగా
పంపుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 50
రెండవ బహుమతి రు. 3
మూడవ బహుమతి రు. 2

ఆంధ్రప్రభ

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి ముందటి 40% నివారణ!!!
వేలలో 10% నివారణ!!
మంలెపిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథ పరిశీలనము ఉచిత
అమర జ్యోతి పొడక్ట్స్ మద్రాసు కళ్ళకుంట్ల

ఒళ్లు నొప్పులా?
రవ్వంత
అమృతాంజనము
రాయండి
నిమిషంలో నొప్పి తగ్గుతుంది
జలుబు. జ్వరాలు. ఒళ్ల నొప్పులు — వీటన్నిటికీ
అమృతాంజనం ఉపయోగించండి. మీ కుటుంబాని
కది శ్రీరామరక్ష. నొప్పి కలిగినప్పుడు ఒక్క
పనరు రాస్తే చాలు. ఇంట్లో ఒక్క వీసా ఉంటే
వెంట తరువాతి ఆలివస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి-1. కలకత్తా-1. న్యూఢిల్లీ-1

ప్రతివారూ హాయిగా ధరించటానికి
పనామా బనియన్లు
కొరుతూరు పనామా హొసైరీస్ తిరుప్పూరు

పాఠ్యగ్రంథాల అభివృద్ధికి తీసుకోతగిన చర్యలు

చర్చించేందుకు సమావేశం ఏర్పాటు: డా॥ శ్రీమాలి సూచన

ఢిల్లీ, సెప్టెంబర్ 6—అన్ని దేశాల విద్యకు సంబంధించిన పాఠ్య గ్రంథాల అభివృద్ధికోసం తీసుకోదగిన చర్యలను గూర్చి చర్చించేందుకు వచ్చే కొన్ని నెలలలోగా ఒక సమావేశం ఏర్పాటు చేయాలని విద్యాశాఖ సంకల్పించినట్లు కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి చెప్పారు.

విద్యా శాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘంలో నిన్న డాక్టర్ శ్రీమాలి మాట్లాడుతూ విదేశీ పాఠ్య గ్రంథాలను, ఇతర ప్రామాణిక రచనలను స్వల్ప ఖర్చుతో భారత దేశంలో ప్రచురణకు ప్రోత్సాహం యివ్వడానికి విద్యాశాఖ తీసుకున్న చర్యలను స్థూలంగా వివరించారు. పునర్ముద్రణ ప్రతుల ధరను మొదటి ప్రచురణ ధరలో నాలుగో వంతుకు తగ్గించే విషయమై కృషిచేస్తున్నట్లు కూడా చెప్పారు.

మంత్రుల సంఘ సహాయంతో ప్రాథమిక శాస్త్రాలు, లౌకిక విద్యలు, వైద్యం, వ్యవసాయం, పశువైద్య శాస్త్రం, ఇంజనీరింగ్, సాంకేతిక శాస్త్రాలకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాల జాబితాలు తయారు చేసినట్లు చెప్పారు.

భారతదేశంలో ఉన్నత విద్యాభివృద్ధికి అడ్డుగా ఉన్న పుస్తకాల లోటును తీర్చేందుకు విదేశీ సహకారంతో న్యాయమైన ధరలకు సత్వరంగా వివిధ రంగాలకు సంబంధించిన పుస్తక ప్రచురణకు తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించారు.

అమెరికా రాయబారి కార్యాలయంలో సంప్రతింపుల ఫలితంగా ప్రజా ఋణం—480 నిధుల సహాయంతో చౌక ధరలకు అమెరికా పాఠ్య గ్రంథాల ప్రచురణ కార్యక్రమంపై స్థూలంగా ఒప్పందం కుదిరినట్లు తెలియజేశారు. ఈపథకం క్రింద 3 పాఠ్య గ్రంథాల ప్రచురణ పని ప్రారంభమైనది.

కళాశాల స్థాయిలో పాఠ్యగ్రంథాలను చౌక ...

హైదరాబాద్ కార్పొరేషన్ ప్రత్యేక సంఘాలు

మతసంస్థల అభ్యర్థులను బలపరచరాదని తీర్మానం

హైదరాబాదు, సెప్టెంబరు 6—హైదరాబాదు నగరపాలక సంఘానికి సంబంధించిన ప్రత్యేక సంఘాలకు జరగనున్న ఎన్నికలలో మత సంస్థలకు సంబంధించిన అభ్యర్థులను బలపరచరాదని కార్పొరేషన్ కాంగ్రెసుపక్ష సమావేశంలో తీర్మానించారు.

కార్పొరేషన్ కాంగ్రెసుపక్ష సమావేశం ఈదినం గాంధీ భవనంలో జరిగింది. ప్రతిపక్షాల సభ్యులు మత సంస్థలనుండి రాజీనామాలిచ్చి వ్యక్తిగతంగా ఎన్నికలలో పాల్గొనేపట్ల అటువంటి అభ్యర్థులను మాత్రం బలపరచాలని తీర్మానించుకొన్నారు.

ఇదివరలో జరిగిన ఉన్నతాధికార స్థాయి సంఘ ఎన్నికలలో ఇత్తెహాద్—ఉల్—ముసల్మీన్ సంఘ సభ్యుని బలపరచవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసు సంఘం కాంగ్రెసు కౌన్సిలర్లకు ఒక ఆదేశం జారీచేసింది. ఈ ఉత్తర్వుపై కార్పొరేషన్ కాంగ్రెసు పక్ష సమావేశంలో వాదోపవాదాలు జరిగాయి. ఈ విధంగా రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఆదేశాలను జారీచేయటం దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభల తీర్మానాలకు విరుద్ధంగా ఉంటుందనీ, ఇటువంటి చర్యలు కాంగ్రెసు సంఘ విధానాలకు విరుద్ధమనీ కాంగ్రెసు అధ్య ...

అష్టగ్రహ కూటమి

పలమనేరు తాలూకా వడ్డె కార్మికసభ

కుల మత భాషా విభేదాల కల్పనపై నిషేధం

శిక్షాస్మృతి సవరణకు రాజ్యసభ ఆమోదం

చాగలమర్రిలో బాల పక్షవాతం

వెనుకబడిన గ్రామాల్లో అభివృద్ధి పనులు

దాతల సహాయాన్ని పొందండని మంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నగిరి, సెప్టెంబర్ 7—

రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పుత్తూరు పంచాయతీ సమితికి చెందిన రామచంద్రాపురం గ్రామంలో మాతా శిశుసంక్షేమ కేంద్ర భవనానికి శంకుస్థాపనచేస్తూ, మారుమూలల్లోవున్న గ్రామాలలోకూడా ఉదారమైన దాతలు వున్నారని, ఆర్థిక స్తోమతలేని గ్రామ పంచాయతీలు దాతల సహాయాలతో గ్రామాభ్యుదయ కార్యక్రమాలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగారెడ్డి తిరుపతినుంచి కారులో రామచంద్రాపురం గ్రామం వచ్చారు. పుత్తూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. భక్తవత్సలునాయుడు, ఉపాధ్యక్షుడు శ్రీ సి. దొరస్వామిమొదలి, కార్వేటినగరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. హనుమంతనాయుడు, పుత్తూరు బ్లాకు అభివృద్ధి ఉద్యోగి శ్రీ ఎం. మస్తాన్, చుట్టుగుంట రామాపురం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. జయరామరెడ్డి, శ్రీ ఎ. దొరస్వామినాయుడు, శ్రీ కేశవులునాయుడు, శ్రీ చెంచురెడ్డి మంత్రి శ్రీ రంగారెడ్డిగారికి స్వాగతం చెప్పగా శ్రీ కోలా రామచంద్రనాయుడు పుష్పమాలలు వేయగా, శ్రీమతి లక్ష్మమ్మ ...

... చేసిన రు. 72 వేలు శ్రీఘంలో యిప్పించి హరిజన అభ్యుదయానికి దోహద మివ్వాలన్నారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి సన్మాన పత్రాలకు సమాధాన మిస్తూ ఇలా అన్నారు: "రామచంద్రాపురం గ్రామంలో మాతా శిశు సంక్షేమ కేంద్ర భవనానికి శంకుస్థాపన చేయు పని చిన్నదైనా, సామాన్య వ్యక్తి తన స్వయంకృషితో ఆర్జించిన ఆస్తినంతా ప్రజల ఉపయోగార్థం స్థిరస్థాయిగా వుండే పనికి వినియోగించడం విశేషం. దాతలు శ్రీ కోలా రామచంద్రనాయుడు, శ్రీమతి లక్ష్మమ్మలు వందనములకు అర్హులు. ఇటువంటి దాతలను ఆదర్శప్రాయులుగా తీసుకొని ఇతరులు గ్రామాభివృద్ధి కార్యకలాపాలకు సహకరించిన మన దేశం అన్ని రంగాల్లోనూ సస్యశ్యామలం కాగలదన్నారు. శ్రీ రామచంద్రనాయుని ఉదార స్వభావాన్ని మెచ్చుకొన్నారు."

"గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి దానమిచ్చిన దాతల పేర్లను వివరాలతో కూడా సమగ్రంగా ఒక పుస్తకం అచ్చు ఒత్తించి పంచిపెట్టాలన్నారు. ఈ పద్ధతి ప్రతి పంచాయతీ సమితిలోనూ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో వైద్యుల కరువు

"ప్రస్తుతం రాష్ట్రంలో వైద్యుల కరువు వల్ల దాదాపు 50 ప్రాథమిక కేంద్రాలకు వైద్యులు లేకవున్నవి. ఆయా బ్లాకులలో ఎవరైన యోగ్యత గలిగిన వైద్యులు ఆఖరుకు రిటైర్ అయివున్నా ఫరవాలేదు ప్రభుత్వానికి తెలియజేస్తే వారిని ఉద్యోగంలో చేరు కొనుటకు అభ్యంతరంలేదు అన్నారు.

వైద్యశాలలు ఎక్కువచేసి వైద్యులు ...

వృత్తి కేంద్రాల ఆవశ్యకత

మదనపల్లెకు శ్రీ యాగంటి రాక

చౌడేపల్లె సమితిలో యువజన సంఘాలు

వేదళ్ళచెర్వులో హరిజన దినోత్సవం

కేరళ పరిశ్రమల అభివృద్ధి

పశ్చిమ జర్మనీతో శ్రీ శంకర్ మంతనాలు

ధర్మవరం తాలూకాలో క్షామ పరిస్థితులు

కొంగనహళ్ళి ఉపాధ్యాయ శిక్షణాలయం

సంగ్రహ ప్రకటనలు

రీ-టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్

ప్రకటన



ఆగండి! ఆగండి! కొట్టుకోకండి!

వీడు నాకు రెండు రూపాయ లివ్వాలి- ఇవ్వనంటున్నాడు

సరే-రెండు రూపాయల కోసం బుర్రలు పగల గొట్టుకుంటారా!

గాయాలకు కట్లుకట్టడానికి డాక్టరు అంతకు ఎక్కువే తీసుకొంటాడు!

ఇంక్ అనకండి...
క్వింక్ అని అడగండి!


దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటలుగా నిర్వహింపబడు రెఫ్రెష్‌మెంటు రూములకు దిగువ అయిటములు సప్లయిచేసే నిమిత్తం సీలువేసిన టెండర్లు దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు గారిచే కోరబడుచున్నవి.

వ.నెం.	వస్తువుపేరు	దిగువ రెఫ్రెష్‌మెంటు రూముకు	కాంట్రాక్టు కాలము 1సం. తెలియజేసిన తేదీనుండి.
1.	పాలు	వాల్తేరు	25—11—1961
2.	పాలు	చెంగల్పట్టు	28—12—1961
3.	పాలు, వెన్న కాచిన నెయ్యి	గదగ్	15—12—1961
4.	,,	తెనాలి	1—11—1961
5.	,,	రాజమండ్రి	1—11—1961
6.	,,	నిడదవోలు	15—11—1961
7.	వెన్నకాచిన నెయ్యి	ఒంగోలు	15—11—1961
8.	,,	హుబ్లి	15—11—1961
9.	,,	గూటి	15—11—1961
10.	,,	రేణిగుంట	15—11—1961
11.	,,	మిరాజ్	15—11—1961
12.	పాలు	బెంగుళూరు సిటీ	1—11—1961
13.	పాలు	సామర్లకోట	1—11—1961

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేది 25—9—61.
సాయంత్రం 3 గం. ల వరకు.

మద్రాసు—3, దక్షిణ రైల్వే చీఫ్ క్యాషియరుకు ప్రతి టెండరుకు రు. 150/—ధరావతు చెల్లించుటకు కడపటి తేదీ 30—9—1961
సాయంత్రం 3 గం. ల వరకు

టెండర్లు తీసుకొనుటకు కడపటి తేది 5—10—1961.
సాయంత్రం 3 గం. ల వరకు.

టెండర్లు తెరచే తేది 6—10—1961
సాయంత్రం 3 గం. ల వరకు.

మద్రాసు—3,
31—8—1961.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

నిరాయుధీకరణపై రష్యా, అమెరికా చర్చ

మూడవసారి 6 వ తేదీనుంచి మరల జెనీవాలో ప్రారంభం

మిత్రరాజ్యసమితి, సెప్టెంబరు 7—

అమెరికా, రష్యాల మధ్య నిన్న మరల నిరాయుధీకరణ చర్చలు ఆరంభమయ్యాయి. ఉభయపక్షాల నిరాయుధీకరణ నిపుణులు నిన్న సమావేశమై రెండున్నర గంటలసేపు చర్చలు జరిపారు. నేడు మరల చర్చించడానికి అంగీకరించారు. నిన్న జరిగిన సమావేశం "కార్మికుల సమావేశం" లాగా వ్యవహార రీతిగా జరిగింది.

చర్చల తర్వాత జరిగిన ప్రకటనలో "తగిన సభ్యులుగల సంఘంగా ఏర్పాడి నిరాయుధీకరణ విషయమై చర్చలు మరలా ప్రారంభించాలనడం ఈ చర్చల ఉద్దేశం. ఈ సంఘం ఎలా ఏర్పడాలన్న విషయమై అంగీకారం కుదరాలి" అని మాత్రమే ఉంది.

నిన్నటి చర్చలలో సోవియట్ ప్రతినిధి వర్గానికి సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ వలేరియన్ జోరిన్ నాయకత్వం వహించాడు. కెన్నెడీకి నిరాయుధీకరణ విషయంలో ప్రత్యేక సలహాదారు శ్రీ జీన్ మెక్‌లాయ్ అమెరికా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించాడు.

ఈ సమావేశం ఈలాటి సమావేశ పరిష్కారాలలో మూడవది. ఇంతకుముందు ఒకటి గడచిన జూలైలో మాస్కోలోనూ, మరొకటి జెనీవాలోనూ వాషింగ్టన్‌లోను జరిగాయి.

సోవియట్ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ జోరిన్ నిన్న సమావేశ స్థలానికి వెళ్ళుతున్నప్పుడు ప్రత్యేక ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఈ సమస్యలపై ప్రతిష్టంభన ఏర్పడడం మొదట అమెరికా పక్షాన ఆధారపడి ఉందన్నాడు.

"లోగడ మాస్కోలో జూలైలో సమావేశమైనప్పుడు సోవియట్ చేసిన ప్రతిపాదనలకు శ్రీ మెక్‌లాయ్ సమాధానాలు నిరాకరించాను. మేము చేసిన ప్రతిపాదన లేవో ఇప్పుడు తెలుసును" అని జోరిన్ అన్నాడు.

"ఇది మూడవసారి సమావేశం కదా, మీకు విసుగు పుట్టడం లేదా?" అని ప్రశ్నించగా తా మెప్పుడూ సంప్రతింపులకు సిద్ధమేనని ఆయన అన్నాడు.

"నూతన పరిష్కార మార్గం కానవస్తుందా?" అని ప్రశ్నించగా, అదంతా అమెరికాపై ఆధారపడి ఉంది. మా ప్రతిపాదనలు చేశాము. వారి సమాధానం కోసం కాచుకున్నాము" అని అన్నాడు.

"పాశ్చాత్యదేశాల ఆయుధాల హెచ్చింపు, ఉత్తర అట్లాంటిక్ రాజ్య కూటాలవంటి సైనిక వర్గాలు ఏర్పాటు చేయడం నిరాయుధీకరణ ఒడంబడికకు ప్రధానమైన ఆటంకం. అమెరికా చర్యల వల్లనే విధిలేక సోవియట్ అణ్వస్త్ర పరీక్షలకు పూనుకోవలసి వచ్చింది" అని ఆయన తెలిపాడు.

అణ్వస్త్ర పరీక్ష భూగర్భంలో చేస్తున్నామని అమెరికా నిన్న పత్రికలో ప్రకటించడం జెనీవా చర్చలలో అణ్వస్త్రాల నిషేధం విషయమై చాలాకాలంగా అమెరికా వారు ఆశిస్తున్నదే. భూగర్భ పరీక్షలను చట్టరీత్యా రష్యా అనుమతించాలని అమెరికా కోరింది. కాని, రష్యా నిరాకరించింది. ఇప్పుడు అట్టి అనుమతి లేకనే ఆ భూగర్భ పరీక్షలకు పూనుకొనుచున్నది.

అణ్వస్త్రాలు గల రాజ్యాలు శనివారంలోగా వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు ఆపివేయడానికి ఒడంబడాలనే అమెరికా బ్రిటన్‌ల నూతన ప్రతిపాదనపై శ్రీ జోరిన్ వ్యాఖ్య చేయలేదు.

For IDEAL listening ALL the time!



160 MODEL

5 వాల్వులు ఏ. సి. 3 బ్యాండ్లు, వార్నీషు చేసిన చెక్క క్యాబినెట్ ...

BS. 5 MODEL

6 వాల్వులు ఏ. సి. 5 బ్యాండ్లు, వార్నీషు చేసిన, రెండు రంగుల చెక్కపెట్టె. ధర రూ. 370/-

RESA RADIOS

అమ్మకం ధర మోడల్: 5 వాల్వులు ఏ. సి. 3 బ్యాండ్లు ధర రూ. 125/-

రెసా కంపెనీ

3/16 ...

ఆంధ్రదేశమునకు డిస్ట్రిబ్యూటర్లు: ఎస్. ఎస్. రేడియో & ఎలెక్ట్రికల్స్, 1—8—27/11 చిక్కడపల్లి, హైదరాబాదు—20.

ఓరాన్‌లో బాంబు ప్రేలుడు

రేడియో కేంద్రానికి చాలా నష్టం వాటిల్లిందట

ఓరాన్, సెప్టెంబరు 7— గత రెండు రోజులలో ఇక్కడున్న ఫ్రెంచి రేడియో, టెలివిజన్ కేంద్రం, ప్లాస్టిక్ బాంబు పేలుడు వల్ల రెండు మారులు గడ గడ లాడింది.

అల్జీరియా విషయమై పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డిగాల్ చేసిన ప్రసంగాన్ని పునఃప్రారంభించడానికై ప్రయత్నిస్తూ ఉండగా ఈ బాంబు ప్రేలుడు సంభవించింది. ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయకుండా చేసింది.

ఈ బాంబు ప్రేలుడు మూలంగా ఈ రేడియో కేంద్రానికి చాలాపెద్ద నష్టమే సంభవించింది.

లావోస్ పర్యవేక్షణ సంఘ కార్యక్రమాలు

భారత ప్రతిపాదనకు జెనీవా సభ ఆమోదం

జెనీవా, సెప్టెంబర్ 6—లావోస్ తాటస్థ్య సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించే అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం, అవసరమని లోచిన అంశాలను జెనీవా సమావేశం ఉమ్మడి అధ్యక్షులైన రష్యా, బ్రిటన్లకు నివేదిస్తూ ఉండాలని భారత ప్రతినిధి చేసిన ప్రతిపాదనపై నేడు 14 దేశాల అంతర్జాతీయ సమావేశంలో విస్తృతమైన అంగీకారం కుదిరింది.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవసందర్భంలో అభినందనలు తెలియచేస్తున్న శ్రీ మొరార్జీ దేశాయ్

"కృశ్చేవ్‌తో చర్చలకు సర్వదా సంసిద్ధులమే"

అడినోవర్‌కు కెన్నెడీ లేఖ: ఇది దౌర్బల్య చిహ్నంకాదని వివరణ

బాన్, సెప్టెంబర్ 6—అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినోవర్‌కు వ్రాసిన లేఖలో తాను సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో సంప్రతింపులకు సిద్ధంగా వున్నాననీకాని, దీనిని దౌర్బల్య చిహ్నంగామాత్రం వ్యాఖ్యానించరాదని తెలిపినట్లు నేటిరాత్రి ప్రభుత్వ వర్గాల వారు అంటున్నారు. ఈ లేఖ డాక్టర్ అడినోవర్‌కు నేడు అందింది.

అమెరికా పశ్చిమజర్మనీలకు గల ఐకమత్యాన్ని ఈ లేఖ వక్కిచెప్పుతూ, అడినోవర్‌తో కెన్నెడీ ఎప్పటికప్పుడు సన్నిహితంగా సంప్రదింపులు జరుపవలెనని కూడా తెలిపింది.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటం అవసరాన్ని బెర్లిన్ కల్లోలం నిరూపించిందని శ్రీ కెన్నెడీ ఈ లేఖలో వ్రాశాడు.

అడినోవర్ అభ్యర్థన

డాక్టర్ అడినోవర్ నిన్న రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, జర్మనీ, బెర్లిన్ సమస్యలపై నాలుగు అగ్రరాజ్యాలు మరల క్రొత్తగా సంప్రతింపులు జరుపాలని తన ప్రభుత్వం కోరినదన్నాడు.

... ఆరంభం కాక మునుపే, పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించదలచిన అంశాలపై చర్చ జరపడం వివేకంకాదని అన్నాడు.

"పెద్ద ఎత్తున యుద్ధమేమీ జరుగదనేది నా తిరుగులేని అభిప్రాయం. కమ్యూనిస్టేతర రాజనీతిజ్ఞులందరూ కూడా నాభావంతో ఏకీభవిస్తున్నారు. పాశ్చాత్య దేశాల అత్యుత్తమ శక్తి, సంపన్నతవాటి నిశ్చయం, వాటి ఆత్మరక్షణ సంసిద్ధత— ఇవన్నీ శాంతికి నమ్మకమైన హామీలు" అన్నాడు.

"అందువల్ల ఇటీవల అశాంతికరమైన సంఘటనలు జరుగుతున్నా పెద్ద యుద్ధమేమీ జరగదు" అని ఆయన తన దృఢవిశ్వాసం ప్రకటించాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు.

"సంప్రతింపుల ద్వారానే ఉద్రిక్తత తగ్గేటట్లు చూడాలి. కమ్యూనిస్టులు ఆగస్టు 13న బెర్లిన్ సరిహద్దులను మూసివేయడం ద్వారా సంప్రతింపులు జరుగడం క్లిష్టతరం చేశారు. బెర్లిన్‌లోను, తూర్పు జర్మనీలోను చట్టాలు ఉల్లంఘించబడింది. వాస్తవమని వారు అంగీకరిస్తున్నారు గనుక వారు, పాశ్చాత్య దేశాలలో సంప్రతింపులు ప్రారంభించలేదు.

"జర్మనీపై కృశ్చేవ్ ఇటీవలి విధానం, అణ్వస్త్ర పరీక్షలను మరలా ప్రారంభించడం చూడగా, ప్రపంచ మంతా అణ్వస్త్ర యుద్ధానికి భయపడి లొంగిపోయి తన వాంఛితాలను పూరించాలని అనుకుంటున్నట్టు తోస్తోంది.

"ఈ నెల 14 వ తేదీన వాషింగ్టన్‌లో పాశ్చాత్య దేశాల విదేశాంగ మంత్రులు సమావేశం కానుండడం గొప్ప ప్రాముఖ్యం కలది. పశ్చిమ జర్మనీ అణ్వస్త్రాలను తయారు చేయడం మానుకోవడం మున్నగు పెక్కు ముఖ్యమైన విషయాలపై సమ్మతించడం ద్వారా ప్రాచ్యప్రాశ్చాత్య చర్చలకు సౌకర్యం కలిగింది."

"పశ్చిమ జర్మనీ అమెరికా సంప్రతింపులు మునుపెన్నడూ లేనంతగా సన్నిహితంగా, స్నేహపూర్వకంగా ఉన్నాయి. దీనిని నేడు అందిన కెన్నెడీ లేఖ ధ్రువపరచింది.

జనరల్ మాస్సూకు సైనిక గవర్నర్ పదవి

పారిస్, సెప్టెంబరు 7—ఫ్రాన్సు తూర్పు భాగంలో ఉన్న మెట్జ్ నగరం కేంద్రము సైనిక గవర్నర్‌గా పారాచూట్ దళాల జనరల్ జాక్వెస్‌మాస్సూను నియమించడానికి నేడు ఫ్రెంచి మంత్రివర్గం అంగీకరించింది.

1960 జనవరి 22న జనరల్ మాస్సూ అల్జీరియాలో ఒక జర్మనీ పత్రికా ప్రతినిధితో ప్రసంగిస్తూ, ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ చార్లెస్‌డిగాల్ అనుసరించే అల్జీరియా విధానాన్ని విమర్శించాడు. అప్పటినుండి జనరల్ మాస్సూ సైన్యాధిపత్యం కోల్పోయి ఇంతవరకూ ఊరకనే ఉన్నారు.

జనరల్ మాస్సూను తొలగించిన తరువాతనే అల్జీరియాలో సైనిక తిరుగుబాటు జరిగింది.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

త్షోంబేపై కటాంగా శాసనసభ విశ్వాసం

తమ రాష్ట్ర స్వాతంత్ర్యాన్ని సమర్థిస్తూ తీర్మానం

ఎలిసబెత్‌విల్, సెప్టెంబరు 7—కటాంగా స్వతంత్ర సర్వసత్తాక రాజ్యమని తెలియజేస్తూ కటాంగా రాజ్యాంగంలో ఉన్న మొదటి అధికరణాన్ని సవరించకూడదని అధ్యక్షుడు శ్రీ త్షోంబే చేసిన ప్రతిపాదనను ఏకగ్రీవంగా చేతులెత్తి ఆమోదాన్ని తెలియజేసే విధానంలో అంగీకరించి కటాంగా శాసనసభ నిన్న శ్రీ త్షోంబే పట్ల తన అచంచల విశ్వాసాన్ని ప్రకటించింది.

ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల విషయమై కాంగో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపే అధికారాన్ని కూడా కటాంగా జాతీయ శాసనసభ శ్రీ త్షోంబే ప్రభుత్వానికి ఇచ్చింది. అయితే ఈ చర్చల ఫలితంగా ఒనగూడే ఏ ... దాన్ని పొందవలసి ఉంటుందనీ కూడా తెలియజేసింది.

ఈ శాసనసభ సమావేశానికి పూర్వం పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ త్షోంబే, ప్రస్తుతం కటాంగాలో సమితి శిబిరాలకు శరణార్థులై తండోపతండాలుగా వెళ్తున్న బాలుబా జాతీయుల విషయాన్ని ప్రస్తావిస్తూ, దీనికంతటికీ సమితి ప్రవర్తనే కారణమని నిందించారు.

అటు తరువాత ఒక సమితి ఉద్యోగి ప్రసంగిస్తూ ఈ శరణాగతులు సమితి శిబిరాలలో చేరడానికి కారణం కటాంగా ప్రభుత్వపు దుశ్చేష్టలేనని ఆరోపించారు. కటాంగా సమాచార శాఖ సమితికి వ్యతిరేకంగా కరపత్రాలను ప్రచురించి పంచిపెడుతున్నదని కూడానన్నారు.

నిన్న కటాంగా సాయుధ దళాలు జోక్యం కలిగించుకొని, గాలిలోనికి తుపాకులు ప్రేల్చి చెదరగొట్టక పూర్వం, కటాంగా ప్రదర్శకులు రువ్విన రాళ్లవల్ల కొంతమంది సమితి సైనికులు గాయపడ్డారని తెలుస్తోంది.

నిన్న జరిగిన ఈ గందరగోళం మూలంగా సమితి తన సైనిక శిబిరాలను, తదితర కార్యక్రమాల సిబ్బందినీ ఎలిసబెత్‌విల్ పట్టణ బాహ్య ప్రాంతాలకు తరలించాలని నిశ్చయించుకుంది. మార్పిడి కార్యక్రమం కూడా ప్రారంభమయింది.

ప్రస్తుతం ఉన్న ముఖ్య సమస్యలను గురించి చర్చించే నిమిత్తం కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ ఓబ్రియెన్ నేడు మధ్యాహ్నం శ్రీ త్షోంబేను కలుసుకున్నారు.

అదూలా ప్రభుత్వానికి జెకోస్లొవేకియా గుర్తింపు

కీర్తిశేషులైన శ్రీ పాట్రిస్ లుముంబా ప్రభుత్వానికి, ప్రస్తుతం శ్రీ సిరిల్ అదూలా నాయకత్వం క్రింద ఏర్పడిన కాంగో కేంద్ర ప్రభుత్వం వారసత్వం వహిస్తున్నట్లు తాము గుర్తిస్తున్నామని జెకోస్లొవేకియా ప్రభుత్వం నిన్న అధికారపూర్వకంగా ప్రకటించింది.

క్రితంలో శ్రీ లుముంబా హతుడైన అనంతరం శ్రీ అంటోయిన్ గిజెంగా నాయకత్వం క్రింద స్టాన్లీవిల్‌లో ఏర్పడిన ప్రభుత్వాన్ని మాత్రమే జెకోస్లొవేకియా గుర్తిస్తూ ఉండింది.

ప్రస్తుతం లియోపోల్డ్‌విల్‌లో ఏర్పడిన కాంగో నూతన కేంద్ర ప్రభుత్వాన్ని తాము గుర్తిస్తున్నామని జెకోస్లొవేకియా ప్రధాని శ్రీ విల్లాం సిరోకీ కాంగో నూతన ప్రధాని శ్రీ సిరిల్ అదూలాకు వ్రాసిన లేఖలో తెలియజేశారు. ఈ కాంగో నూతన ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు స్థాపించుకోవాలని జెకోస్లొవేకియా ముక్కువపడుతున్నదని కూడా తెలియజేశారు.

శ్రీ అదూలా ప్రభుత్వాన్ని రష్యా ప్రభుత్వం సెప్టెంబరు 1 న గుర్తించింది. చైనా మాత్రం ఇంకా ఈ విషయమై ఏమీ ప్రకటన చేయలేదు.

శ్రీ మొరార్జీ దేశాయ్

ఢిల్లీ, సెప్టెంబరు 7—నిన్న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ విదేశ పర్యటనలో ఉన్నందున ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షత వహించారని తెలుస్తున్నది.

క్రీడా లోకం

ఆస్ట్రేలియనులతో పియర్సు జట్టుపోటీ

మే ఎడ్రిచ్‌లకు సెంచరీలు

స్కార్బరో, సెప్టెంబరు 6—జాన్ ఎడ్రిక్, పీటర్ మే చెరి వందపరుగులు చేసి, ట్రూమాన్ అతివేగంగా సాధించిన 80 పరుగులు ఆస్ట్రేలియనులకు పియర్సు జట్టుకు జరిగిన క్రికెట్ పోటీ ఆకర్షణీయములుగా నుండినవి.

పియర్సుజట్టు 8 వికెట్ల నష్టానికి 375 పరుగులు మూడున్నర గంటలలోగా సాధించగలిగింది. సాయంత్రం ఆట ముగిసేవేళకు ఆస్ట్రేలియనులు ఒక వికెటు నష్టానికి 63 పరుగులు సాధించారు.

పియర్సు జట్టులో ఎడ్రిక్ లంచికి పూర్వం వంద పరుగులు సాధించిన ఘనతను సిద్ధించుకొన్నాడు. ఆయన సంపాదించిన 110 పరుగులలో 3 సిక్సర్లు, 18 బౌండరీలు కొట్టాడు. డెక్స్టర్ కూడా మురుకుగా పరుగులు చేస్తూ 57 వరకు సంపాదించాడు. తరువాత మే ఆస్ట్రేలియనులతో పోటీలో తన మొదటి సెంచరీ సాధించగలిగాడు.

రిచీబెనాడ్ ఆస్ట్రేలియనుల ఇన్నింగు ప్రారంభించి పరుగుల మొత్తం 3 అయినప్పుడు వికెట్‌కీపరు పార్కుహౌస్‌కు క్యాచ్ యిచ్చి వెంగి పోయారు. తరువాత ఆర్. బి. సింప్సన్ అవుటుగాక 26, ఓనీల్ అవుటుగాక 36 చేశారు.

కరాచీలో ఏ. సి. సి. క్రికెట్ జట్టు

4 పోటీల ఏర్పాటు

కరాచీ, సెప్టెంబరు 6— అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ పంపిన 13 మంది సభ్యుల క్రికెట్‌జట్టు బొంబాయి నుంచి యిక్కడికి నిన్న వచ్చింది.

కరాచీ, సుక్కూర్, లాహోరు, రావల్పిండిలలో 4 ప్రదర్శన పోటీలు ఆడుతున్న యీ జట్టుకు శ్రీ మంత్రి నాయకుడై ఉన్నాడు.

భారత్ తరఫున అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్న 6 గురు ఆటగాళ్ళు, బాపు నంద్‌కర్ణి, పాలీ ఉమ్రిగర్, రుసిమోడి, రమాకాంత్ దేశాయ్, సర్వశ్రీ ఇబ్రహీం మాకాయీ జట్టులో ఉన్నారు.

ఈ భారతీయులతో పలు పాకిస్తానీ టెస్టు ఆటగాళ్లు ఆడతారు.

అనువాదాలు చేసే యంత్రాలు

లండన్, సెప్టెంబరు 6—"ఒక భాషనుంచి మరొక భాషకు అనువదించే యంత్రాలు అమెరికాలో ఒక్క సంవత్సరంలో అమ్మకానికి వస్తాయి. కొద్దికాలంలో బ్రిటన్‌లో కూడా అమ్ముతారు. రష్యా భాషను ఇంగ్లీషులోకి గంటకు 3500 పదాల వంతున అనువదించగల యంత్రాన్ని మూడు వాలుగ్గేలలో ఇక్కడి నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ తయారు చేయగలదు. మనుష్యులు అనువదించే ధరకంటే యంత్రాలు అనువదించే ధర చౌక"—డా. ఆండ్రూ.

అజ్ఞాతంలోకి పోయిన కమ్యూనిస్టుల ఆస్తి జప్తు

లూధియానా, సెప్టెంబర్ 7—పోలీసులకు పట్టుపడకుండా అజ్ఞాతంగా దాగికొన్న ఏడుగురు కమ్యూనిస్టుల చరాస్తులను, నిన్న నగర పోలీసులు జప్తుచేశారు. వీరందరిపైనా వారంట్లు ఉన్నవి. వీరిలో లూధియానా కమ్యూనిస్టు పార్టీ బ్రాంచి కార్యదర్శి కూడా ఉన్నారు.

కాపరెసు

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళలలో ప్రధాన పట్టణాలలో ఈ క్రింది వస్తువులకు విక్రేతలు కావలెను.

ఎలెక్ట్రిక్ మోటార్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు, వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.

ఉత్పత్తిదార్లకు వ్రాయండి:— ఠాకర్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ పోర్ట్‌రోడ్డు, కన్ననూర్ (కేరళ)

మీ దుస్తులను చెమటనుండి కాపాడును

పనామా బనియన్లు

పనామా హొజైరీస్, తిరుప్పూరు

గ్రైప్ సిరప్ ఐ.టి.యల్

పిల్లలు దీనినే కోరుతారు

ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు-3



మూడవ వారం

విఠల్ ప్రొడక్షన్స్ వారి...

వరలక్ష్మీవ్రతం

నిర్మాత: దర్శకుడు: బి. విఠలాచార్య

పూర్ణా రిలీజ్

రచన: జి. కృష్ణమూర్తి, సంగీతం: రాజన్-నాగేంద్ర...



2 వ వారం

విశ్వశాంతి వారి

విప్లవస్త్రీ

మాటలు, పాటలు... సముద్రాల (జూనియర్ & సీనియర్)

సంగీతం... పామర్తి * దర్శకుడు... తిరుముగం

నిర్మాత... U. విశ్వేశ్వరరావు

రిలీజ్: ఆంధ్ర: పరమేశ్వరి, సీడెడ్: భాస్కర్, నైజాం: అన్నపూర్ణ

4 వ వారం

వాణీ ఫిలింస్...

కష్టసుఖాలు

నిర్మాత K.V.R. చౌదరి, దర్శకత్వం శ్రీధర్...

త్వరితముగా, నున్నగా గడ్డము చేసుకోగలరు —ఎంతో తక్కువ ధరలో కూడా!

వీటితో సమృద్ధిగా నురుగు వచ్చును

పామోలివ్ షేవ్ స్టిక్

పామోలివ్ షేవింగ్ బ్రష్

పామోలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. బాగా గట్టిగా నుండి ... చక్కగా నురుగు వచ్చును. ఒక స్టిక్‌తో మీరు నెలల తరబడి ... నున్నగా గడ్డము చేసుకోగలరు!

పామోలివ్ "షేవింగ్ బ్రష్" ... నురుగును బాగా పట్టి ఉంచును.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికారనిమ్ముల్లోను ఎకౌంట్ పుస్తకాల ప్రకారంలో		పోస్టల్
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
ఏడాదికి	28—00	31—00

సంపుటి: 26 సంచిక: 247 ★ విజయవాడ 8-9-1961 శుక్రవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

మళ్ళీలో కొత్త సూక్ష్మక్రిములు

మాస్కో, సెప్టెంబరు 7:— ఇంటర్ నెట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సంస్థలో ఇటీవల్ప్పటి ఉత్సాహం అతిస్పోర్ స్థాయిలో ఏర్పడిన కొత్తరకపు సూక్ష్మక్రిములను కనుగొన్నది. ఈ సూక్ష్మక్రిములు మట్టిలో కుళ్ళిన జీవ పదార్థములను చక్కెరలో పులియబెట్టే పిండిగింజలో ఉన్నాయి. అంతేకాకుండా ఈ సూక్ష్మక్రిములు ఉల్లిపాయ, కూరగాయలు తోటలను నుకూరుస్తాయి. మట్టిలోనూ, నీళ్ళులోనూ, బురదనేలలోనూ ఇవి ఏర్పడడానికి కారణం ఏదో సూక్ష్మక్రిమువేయి 1907 లో బ్రిటిష్ ఆస్ట్రేలియన్ శాస్త్రజ్ఞులు ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని ఈ పరిశోధన బలపరుచుకుంది.

'నేటి పరిస్థితులలో యుద్ధానికి దిగడం ఉన్మాదచర్యయే కాగలదు'

క్రెమ్లిన్‌లో రష్యా ప్రధాని చేసిన విందులో ప్రసంగిస్తూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

—: x :—

ప్రపంచపరిస్థితి తమపై ఆధారపడితే యుద్ధ భయం ఎన్నటికీ ఉండదని శ్రీ క్రుశ్చెవ్ ప్రకటన

—: x :—

శ్రీ నెహ్రూ రాకవల్ల సోవియెట్ - భారత సంబంధాలు దృఢతరంకాగలవని అభిభాషణ

మాస్కో, సెప్టెంబర్ 7 :—

నేటి విషమపరిస్థితులలో మరొక యుద్ధాన్ని ఎవరిపై ప్రారంభించి ఎప్పటికీ, అది పూర్తిగా ఉన్మత్తచర్య కాగలదని మాస్కోలో సోవియెట్ ప్రధాని ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ప్రధాని క్రుశ్చెవ్ ప్రసంగిస్తూ ప్రపంచపరిస్థితి రష్యాపైన, ఇతర శాంతికాముక దేశాలపైన ఆధారపడి వున్నపక్షంలో యుద్ధ భయం ఎన్నటికీ ఉండదని స్పష్టం చేశారు.

ప్రపంచ శాంతిరక్షణ నిమిత్తం తటస్థ దేశాలతోపాటు అన్నిదేశాల ప్రజలు, ప్రభుత్వాలు కృషిచేయాలని సోవియట్ ప్రధాని విజ్ఞప్తి చేశారు.

ఇండియా అనుసరిస్తున్న శాంతివిధానాన్ని, అంతర్జాతీయ పరిస్థితిని బాగుపరచడానికిచేస్తున్న కృషిని క్రుశ్చేవ్ ప్రశంసించారు. భారత ప్రధాని రాకవల్ల సోవియట్ భారత సంబంధాలు, సహజీవనం ప్రాతిపదికపై, దృఢతరం కాగలవని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రపంచయుద్ధకాలంలో జర్మనీతో పోరాడిన దేశాలన్ని సమావేశమై శాంతినంధి కుదుర్చుకోవాలని, అప్పుడే పశ్చిమబెర్లిన్‌లో మామూలు పరిస్థితి ఏర్పడగలదని క్రుశ్చేవ్ ప్రకటించారు.

సోవియట్ ప్రధాని క్రుశ్చెవ్ యింకా యిలా అన్నారు :

"ప్రపంచంలో శాంతి దానంతటదే ఏర్పడదు. తటస్థదేశాలతోపాటు అన్నిదేశాల ప్రజలు, ప్రభుత్వాలు సంయుక్తంగా కృషిచేసినప్పుడే శాంతి స్థాపన సాధ్యంకాగలదు."

"జర్మనీ సమస్యా పరిష్కారానికి సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనవల్ల పాశ్చాత్య రాజ్యాల హక్కులకు ఏవిధంగాను భంగం కలుగదు."

"సంపూర్ణ ఆయుధనిరస్త్రీకరణ ఒక్కటే మార్గం"

"బలప్రయోగాన్ని సమూలంగా నిర్మూలించి సంపూర్ణ ఆయుధ నిరస్త్రీకరణ సాధించినప్పుడే ప్రపంచ సమస్యలు పరిష్కారం కాగలవు. నేటి అణుయుగంలో విధ్వంసాలు బలప్రయోగ విధానం ఆచరణ సాధ్యంకాదనే వాస్తవాన్ని గుర్తించి నిరాకరించే శక్తులు ప్రపంచంలో నేడున్నాయి. అందుచేతనే పరిస్థితి ప్రమాదకరంగా తయారయింది. ఈ శక్తులే లేనివక్షంలో ప్రపంచంలో నుస్థిర శాంతి ఏర్పడి వుండేది."

నెహ్రూ సమాధానం

కృశ్చేవ్ ప్రసంగానికి సమాధానమిస్తూ, నేటి పరిస్థితులలో యుద్ధాన్ని ఎవరిపైన ప్రారంభించినప్పటికీ అది ఉన్మత్తచర్య కాగలదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

ప్రపంచంలో ప్రతిదేశం ముందు అభివృద్ధి పొందడానికి అపారవకాశాలున్నవని వీనిని వినియోగంలోకి తెచ్చుకోవడానికి చేయవలసిన కృషి

(మిగతా 2 వ పేజీలో)

పలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు సెప్టెంబర్ 2 వ తేదీన తనగౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రసంగిస్తున్న దృశ్యం.

ప్రపంచ పరిస్థితిపై నెహ్రూ-క్రుశ్చెవ్‌చర్చలు

—: x :—

బెర్లిన్, అణ్వస్త్రపరీక్షలు మొదలైన విషయాలను చర్చించారని భారతప్రతినిధి ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 7 :—

భారత ప్రధాని నెహ్రూ, సోవియెట్ ప్రధాని క్రుశ్చెవ్ నేడు 2½ గంటలసేపు సంభాషణలు జరిపారని, ఈ సంభాషణలలో వారు కేవలంగా అంతర్జాతీయ పరిస్థితిని చర్చించారని, ఒక భారతీయ ప్రతినిధి నేడు ఇక్కడ తెలియజేశారు.

ఉభయ నాయకులు అంతర్జాతీయ పరిస్థితికి సంబంధించిన "వర్యవిషయాలను" చర్చించారని, జర్మనీ, బెర్లిన్, అణ్వస్త్రపరీక్షలు మొదలైన ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపారని ఈ ప్రతినిధి తెలియ జేశారు.

క్రెమ్లిన్ చర్చలకు సంబంధించిన వివరాలను కాని, కెన్నెడీని కలుసుకోవలసిందిగా నెహ్రూ, ఎన్.క్రుమాల ద్వారా సభ.అంద జేసిన విజ్ఞప్తిపై క్రుశ్చేవ్ అభిప్రాయాన్ని కాని, ఈ ప్రతినిధి తెలియ జేయలేక పోయారు

నిన్న రాత్రి నెహ్రూ, ఎన్.క్రుమాలు క్రుశ్చేవ్‌కు అందజేసిన విజ్ఞప్తిపై ముగ్గురునాయకులు చర్చలుజరిపారని మాత్రం ఆయన అన్నారు

నల్లసముద్ర ప్రాంతంలో ఒక నావికాంశాల పాటుమీ శాంతి తీసుకోవలసిందిగాకోరుతూ క్రుశ్చేవ్ పంపిన సూచనను వ్యవధిలేకారణంగా నెహ్రూ నిరాకరించడం జరిగిందని, నేడు వారి సమావేశం ప్రారంభంలో కొద్ది నిమిషాలు మాత్రమే వారు జర్నలిస్టులు అన్నారు.

నిన్నటి, నేడు జరిగిన చర్చలతాలూకువిని ఎంతమేరకు ఫలితం ఇంకా తెలియలేదు.

ఇది ఇలా ఉండగా ఫుర్తా చెపిడెంట్ శ్రీ ఎస్. క్రుమా నేడు వివిధనంలో ఇక్కడినుంచి క్రిమియాకు వెళ్ళారు. ఆయన అక్కడకు సెలవు దినాలుగడిపే నిమిత్తమై వెళ్ళారు.

నెహ్రూ, క్రుశ్చెవ్ సంభాషణల సందర్భంలో దనే ఆకాంక్షవాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో బంగారు గనులు

లోకసభలో మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 7:—

ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిచోట్ల బంగారం లభించే ప్రాంతాలు కనుగొనబడినవని కేంద్ర గనులశాఖామంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో శ్రీ ఎస్. వి. కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వివరం చేశారు.

చిత్తూరు జిల్లాలో బంగారు గనులకై భారత భూగర్భ పరిశోధనశాఖ జరిపిన అన్వేషణ పూర్తి అయినదని, అక్కడ గనుల త్వరకంవల్ల బంగారం పెద్దఎత్తున లాభసాటిగా లభించగల అవకాశం లేదని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

బంగారం లభ్యంకాగల రామగిరి ప్రాంతంలో భారత గనులశాఖ సంస్థ 1960 డిసెంబర్ నుంచి సాకల్యంగా పరిశోధనలు సాగిస్తున్నదని, ఈ పరిశోధనలు తృతీయ ప్రణాళిక కాలంలో కూడా కొనసాగగలవని ఆయన పేర్కొన్నారు.

యోగిరాజ్ పరిస్థితి ప్రమాదకరం

అమృతసర్, సెప్టెంబరు 7:— గత 24 గంటలలో శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్ రక్తపుపోటు ఒక్కసారిగా 16 పాయింట్లు పడి పోవడం చేత, ఆయనపరిస్థితి తీవ్రంగావరిణమించిందని నేటి ఉదయం వైద్య ప్రకటనలో తెలియ చేశారు. ఆయన నిరశన దీక్ష నేడు 24 వ రోజు.

ఇండోర్, సెప్టెంబర్ 7.—

నర్మదాది వీటిమట్టం నేటి మధ్యాహ్నానికి ఎంతో కొండు అడుగులు తగ్గింది.

కేరళ శాసనసభకు శ్రీ కృష్ణఅయ్యర్ ఎన్నిక

ఎలక్షన్ ట్రిబ్యునల్ ప్రకటన

పెళ్ళికెరి, సెప్టెంబరు 7 —

కేరళలో ఇదివరలో కమ్యూనిస్టు మంత్రివర్గంలో సభ్యుడుగావున్న శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ కేరళ శాసనసభకు పెడిట్ట పెజారిటీతో ఎన్నుకోబడినట్టు నేడు ఎలక్షన్ ట్రిబ్యునల్ ప్రకటించింది.

రాష్ట్ర శాసనసభకు శ్రీ కున్హిరామన్ (కాంగ్రెసు) ఎన్నికను రద్దుచేసింది.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యస్థితి

పొత్తికడుపులో నొప్పి

అమృతసర్, సెప్టెంబరు 7 —

తీవ్రంగా వున్నట్లు ప్రకటన

శ్రీ మాస్టర్ తారాసింగ్ నేడు అలి ఎలా హీనంగా వున్నారని, పత్రికలులో వెలువడిన వార్తలు నిరాధారంగా వున్నవని, వైద్యులు తెలిపారు. ఆయన నేటి ఉదయం డాక్టర్లు పరీక్షించారు. ఆయన ఉష్ణోగ్రత 97 డిగ్రీలు, నాడి, 52 శ్వాస 22 అమృతసర్, సెప్టెంబరు 7 —

గోదావరికి తిరిగి వరద

(మన ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 7:— ఈ నెల వాల్గవవేదీన ఆనకట్టపై 7.2 అడుగుల మేరకు తగ్గిన గోదావరి తిరిగిపెరుగు పెంగుతున్నది. నేటి మధ్యాహ్నం 12 గంటలలో ఆంతమ్మైన గత 24 గంటలలో గోదావరి 2 అడుగులు పెరిగింది. నేటి సాయంకాలం 4 గంటలకు ధవళేశ్వరం ఆనకట్టపై నీటి మట్టం 12.2అడుగులు ఉన్నది. కైక్వేబిట్టీ క్రింద 57.2అడుగులు ఉన్నది.

ఆర్యాపురం, తుమ్మలం, గోంగూరుకోట అల్కాట్‌గార్డెన్స్‌లలో వెల్లపు వీధులు ఎడ తెగి లంకలుగా మాకాలు రోతునీటిలో రాజమండ్రినుంచి పోలవరం భద్రాచలానికి ప్రాంతాలకు మోటారు బాంచి చేశారు.

బాటూజీ

పట్టుదల ఒక యోగ్యతే, కాని నీ ఇతర యోగ్యత లేమిటి?

"పెండిలెర నవల వెల: 0—75 న. పై. ఇ. పోస్టేజి ఆదనం. ప్రతులకు:— విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2. లేక హిగిన్ బాదమ్స్."

సంగ్రహ ప్రకటనలు

సవరణ

ఏజంట్లు కావలెను

NATIONAL CALENDAR COMPANY, S.M. Girl's School Street, VIRUDHUNAGAR.

పుస్తకములు

ఉబ్బసం మందు

Manager, Shri Mahatma Sidh Baba Ashram, P. O. Chitrakot. U.P.

కావలెను

PRINCIPAL, National Technical College, Arundalpet, Guntur-2.

బహిరంగ వేలం

అమృతసర్‌లో 18 మంది కమ్యూనిస్టుల అరెస్టు

వరంగల్ జిల్లాలో గవర్నర్ పర్యటన

శ్రీ ప్లవనామ సంవత్సర
1961 సెప్టెంబరు 8, శుక్రవారం

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబరు 8, శుక్రవారం

విశ్వవిద్యాలయాలకు అదనపు గ్రాంట్లు

మన రాష్ట్రానికి మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ, ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి.

ప్రభుత్వ రంగంలో నూనె పరిశ్రమాభివృద్ధి

విదేశ కంపెనీల వాదం సత్యదూరమని బుజువు చేసినట్లు శ్రీ మాలవీయా అభిభాషణ

బ్రెజ్నేవ్‌తో నెహ్రూ సమావేశం

జర్మనీ, బెర్లిన్‌లపై కొత్త రాయబారాలు

శ్రీ దేబర్ ఆరోగ్యం

ఛాతినొప్పి తగ్గిందని ప్రైవేటు కార్యదర్శి ప్రకటన

దక్షిణాన హిందీ యూనివర్సిటీ స్థాపించే ప్రతిపాదన లేదు

లోకసభలో కేంద్ర విద్యామంత్రి ప్రకటన

ముడి ఖనిజాల ఎగుమతి

సమిష్టి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశ సమస్య

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమర్థన

శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

కృశ్చేవ్‌కు బెల్‌గ్రేడ్ సభ విజ్ఞప్తి సమర్పణ

ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకొనడానికి నేడే సుకర్నో వాషింగ్టన్‌కు ప్రయాణం

లావోస్ తాటస్థ్య రక్షణ పద్ధతి

ఇండియా సూచనకు జెనీవా సమావేశం అంగీకారం

రిజర్వు సైనికులకు ప్రత్యేక శిక్షణ

అమెరికన్ సైన్యం నిర్ణయం

విదేశాలలో సంస్థానాధిపతుల బ్యాంకు నిల్వలు

1947 ముందున్న వాటిపై కంట్రోలు లేదని మొరార్జీ వివరణ

ప్రభుత్వోద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

ఆటపాటలు

నవ్వితే ఆగడులేదు....

ఆకలిదాహాలు... తెలియగ తరమా!

కవిత్వ మెందుకు వస్తుంది?

నవాబైరోజుల వరకు వదవారేదు.

—రామరాజు

యుద్ధ నివారణకు మా నిర్ణయం తోడ్పడగలదు

అణ్వస్త్ర పరీక్షల పునఃప్రారంభంపై ప్రధాని కృశ్చెవ్ వివరణ

మాస్కో, సెప్టెంబర్ 7:—

అణ్వస్త్ర పాటవపరీక్షల పునఃప్రారంభానికి రష్యా అత్యంత విచారపూరితమైన, కారమైన హృదయంతోనే నిర్ణయించుకొన్నదని సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చెవ్ నిన్నరాత్రి యిక్కడ పేర్కొన్నారు. అయితే ఈ వర్య మరొక ప్రపంచయుద్ధాన్ని వారింపగలదనే విశ్వాసం రష్యాకు కలదనీ కూడా ఆయన అన్నారు.

ఆయుధ నిర్మాణ, ప్రయోగ శాంతిప్రియులైన, సైద్ధాంతిక విచారసహనశీలురైన ఆమెరికాలో ఆదివారం నాడు జరగనున్న పీపుల్ మ్యాగజీన్ కమ్యూనిస్టు నాయకుడిని ఎందేకంలోనే శ్రీ కృశ్చెవ్ సైన వేర్కొన్నట్లు వివరంగా అన్నారు.

సుపీ విస్తృతమైన అణ్వస్త్ర యుద్ధ నివారణకు, ప్రపంచ నిస్త్రాణీకరణ ఆయుధ సేకరణ పరిమితులకు, సుస్థిర శాంతి స్థాపనకు సోవియట్ యూనియన్ నిర్వహించిన తన కృషిని కొనసాగిస్తూ వుండగలదని కూడా ఆయన అన్నారు.

మధ్యయుగాలలో జరుగుతున్న ప్రాయిశ్చిత్తార్థం కేంద్రీకరణ శాంతిప్రియ రాజ్యాలు తమ చర్యలు తీసుకోనిమిత్తాన కొత్త ప్రపంచ యుద్ధానికి దారితీయగలదని సోవియట్ ప్రధాని ఈ సందేశంలో పొడ్డరించారు.

సోవియట్ యూనియన్ శాంతి ప్రియ విధానం కూలకేదని, ప్రస్తుత పరిస్థితిలో శాంతికోరే రాజ్యాల్ని కొత్త ప్రపంచ యుద్ధం కంఠంచకుండా వారించటానికి గట్టి ప్రయత్నం చేయ్యాలని, తాము తీసుకొన్న చర్య కొత్త ప్రపంచ యుద్ధాన్ని వారించగలదనే తాము విశ్వసిస్తున్నామని కూడా శ్రీ కృశ్చెవ్ అన్నారు.

'టాస్' విమర్శ

అణ్వస్త్ర పరీక్షల పాటి ప్రయోగాన్ని కూర్చిగా నిషేధించడంపై ఒకపంటికి కుదరకుండా అమెరికా అనుసరిస్తూ యత్నించిందని సోవియట్ న్యూస్ ఏజన్సీ టాస్ నేడు అన్నది.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పునఃప్రారంభానికి అమెరికా చేసుకొన్న నిర్ణయాన్ని గురించి వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తలపై అణ్వస్త్ర సాటవ పరీక్షలను పరిమితంగా నైనా నిలిపివేయాలని ఐక్యరాజ్యసమితి సాధారణ సభ యాభైరాజ్యాల ప్రతినిధులు ఒక్కటిగా చేసిన విజ్ఞప్తిని అమెరికా తన యాభయ్యవ్వ పేలుడుతో ఎగతాళి చేసిందని టాస్ విమర్శించింది.

దయుంచే వాళ్లపై అణ్వస్త్ర ప్రయోగం

కాన్బెర్రా, సెప్టెంబరు 7:—

అణ్వస్త్ర విస్ఫోటం తన వాతావరణాన్ని శ్రీశ్రీ ప్రభావించిందని అమెరికా అణుశక్తి పరిశీలక సంఘం ప్రకటించింది. ఈ ప్రయోగం పసిఫిక్ ప్రాంతంలో జరిగిందని, దీనికి సమీపంగా యూసంబాంబు కంటె తక్కువ శక్తి ఉదయి కూడా అణుశక్తి పరిశీలక సంఘం అన్నది.

సైబీరియాకు కృశ్చెవ్ కొత్త ఆహ్వానం

సమర్ఖండ్‌ను సందర్శించాలని

మాస్కో, సెప్టెంబరు 7:—

కమ్యూలో వర్యటన సందర్భంలో సమర్ఖండ్‌ను పర్యటించవలసిందని కృశ్చెవ్ నెహ్రూను ఆహ్వానించారు. కిర్‌గ్రేడ్‌లో శ్రీ నెహ్రూ ఉండగానే కృశ్చెవ్ ఈ ఆహ్వానాన్ని పంపుతూ కేబుల్‌ను పంపారు.

శ్రీ నెహ్రూ ఈ ఆహ్వానాన్ని అంగీకరిస్తే డిల్లీకి ఒకరోజు ఆలస్యంగా వస్తారు.

మేజర్ గగారిన్‌కు ఇండియా ఆహ్వానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:—

ప్రపమ కృత్రిమ కోదలివేగ మేజర్ గగారిన్‌కు భారతదేశాన్ని సందర్శించ వలసినదిగా భారత ప్రభుత్వం ఆహ్వానించినదని, ఈ ఆహ్వాన పత్రాన్ని మేజర్ గగారిన్‌కు అందచేయవలసినదిగా మాస్కోలోని మరదాయబారిని కోరినామని, కేంద్ర ప్రభుత్వ విదేశ వ్యవహారాల ప్రతినిధి ఒకరు నే డిచ్చట తెలియచేశారు.

భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని, మేజర్ గగారిన్ అంగీకరించినట్లు తెలియవచ్చినది.

వేడెక్కుతున్న దక్షిణ ధ్రువం

మాస్కో, సెప్టెంబర్ 7:—

గత శతాబ్దంలో దక్షిణ ధ్రువ మందరంలో ఉష్ణోగ్రత 78 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటె తగ్గలేదని దక్షిణ ధ్రువ మండలంలోని సోవియట్ పరిశోధనా కేంద్రం వారు తెలియజేస్తున్నారు.

ఈ పరిశోధనా కేంద్రం "ఓస్టోక్" సీలం ధ్రువం వద్ద వుంది. 1939 లో యిక్కడ ఉష్ణోగ్రత 88.3 డిగ్రీల సెంటీగ్రేడ్ వున్నది. ఇది ప్రపంచంలో అతి నల్ల ఉష్ణోగ్రత. అప్పుడు 22 నుండి ఈ ప్రదేశంలో ఎండ కాస్తున్నది. క్యాలండర్ ప్రకారం ఆగస్టు 31 న తేదీ శీతాకాలపు ఆఖరి రోజు. ఆప్పటికి యిక్కడ వాతావరణం బాగా చెల్లగా ఆయింది. అంగీ జోలో సెంటీగ్రేడుకు 60 డిగ్రీలు తక్కువగా వుంది. దక్షిణ ధ్రువ మందరంలో వాయు ప్రవాహంలో వచ్చిన మార్పుల మూలంగా ఉష్ణోగ్రత ఎక్కువ్వైందని శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థ

లావోస్‌లో శాంతి, స్వాతంత్ర్యాలకై కృషిచేస్తుందని రస్క్ వివరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 7:—

లావోస్‌లో శాంతి, స్వాతంత్ర్యం, భద్రతలను ప్రతిపత్తులవ్యాప్తి ప్రపరుద్ధరించడానికై ఆగ్నేయ ఆసియా రక్షణసంది రాజ్యాల పేరుతో పెట్టిన మార్షల్‌ప్లేటి ఆవ్యక్తిస్తూ పే పుంటుం మని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ ప్రకటించారు.

ఆ సంస్థ ఏమిన వార్షికోత్సవ సందర్భంగా ఇక్కడ విడుదలచేయబడిన ఒక ప్రకటనలో ఆయన ఈ వివరణ ప్రకటించారు: "ఆగ్నేయ ఆసియాలో శాంతికీమువ్వు దృష్టిణికుంచిగాని, పరిభిక్షకు ఆర్థరిపుంచిగాని గాక తీర్మానించాను" అని రస్క్ అన్నారు.

ఈ సంస్థ 1954లో స్థాపించబడినప్పుడు ఆగ్నేయ ఆసియాకు తీవ్రమైన ముప్పు పరిస్థితి ఉన్నదని కూడా ఆయన తెలియచేశారు.

"కాంగ్రెసు విజయానికి డబ్బు కారణంకాదు"

సామాన్యప్రజాపరణేనని రాజ్యసభలో ప్రతిపక్ష తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఏ. కె. సేన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:—

"ఒక్క రూబుల్లనే ఎన్నికల్లో గెలుపు సాధించలేము. కాంగ్రెస్ ఈనాటి ఎన్నికలలో గెలుస్తున్నదంటే దానికి కారణం, చిన్నరైతులు, మధ్యరకం రైతులు కాంగ్రెస్‌ను బలపరచడమే" అని న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

ఎన్నికలలో ఒక అభ్యర్థికై ఒక రూపాయి పెట్టం పరిమితిని విధించడం అవసరమని ప్రతిపక్షాలవారు ప్రతిపాదించిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ ఎ. కె. సేన్ పై విధంగా వివరించారు.

ఏ పార్టీ కాని ఒక రూపాయిన్న మాత్రమే ఖర్చులలో గెలవదనీ, కాంగ్రెస్ ఈనాటికీ ఎన్నికలలో గెలుస్తున్నదంటే దానికి కారణం, చిన్న రైతులు, మధ్యతరగతి రైతులు కాంగ్రెస్‌ను బలపరచడమేనని, ఏక్షణంలో పీకి పుడ్డతును కాంగ్రెస్ కోల్పోతుందో ఆక్షణంలో కాంగ్రెస్ ఎన్నికలలో గెలవదని వ్యాయమంత్రి పవరించారు.

శ్రీ పణి (వ్యతిరేక) తన సవరణ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రస్తుతపు ఎన్నికల నిబంధనలను అనుసరించి పార్లమెంటరీ నియోజక వర్గంలో పోటీచేసే ఒక అభ్యర్థి ఖర్చు చేయవలసిన మొత్తం గరిష్ఠ పరిమితి 25000 రూపాయలనీ, కేంద్ర పాలిత నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు నిర్ణయించబడిన మొత్తం గరిష్ఠ పరిమితి 10,000 రూపాయలనీ అన్నారు. రెండవపారి జరిగిన జనరల్ ఎన్నికల తరువాత, ఎన్నికల కమిషనర్ శ్రీ సుకుమార్ సేన్ తను సమర్పించిన నివేదికలో ఎన్నికలలో అభ్యర్థులు ఎన్నరించిన డబ్బు ఖర్చు చేయకుండా ఉండేటందుకుగాను ప్రత్యామ్నాయ సవరణలు చేయడం అవసరమని సూచించారని కూడా ఆయన అన్నారు. ఎన్నికల కమిషనర్ ఈవిధంగా సిఫార్సులు చేసినప్పటికీ, ఎన్నికల ఖర్చును పరిమితం చేయడానికి ప్రభుత్వం కాని ప్రత్యామ్నాయచర్య గైకొనకపోవడం శోచనీయమని శ్రీ పణి అన్నారు.

ఎన్నికలలో పోటీచేసే ఒక అభ్యర్థి తను సమర్పించే ఎన్నిక ఖర్చు జాబితాలో తన తరపున రాజకీయపార్టీ ఖరించిన ఖర్చును కూడా తప్పని సరిగా చేర్చడానికి ప్రభుత్వం ఎట్టిపర్యాయ గైకొనకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్ తన సవరణ తీర్మానంపై జరిగిన చర్చలో తోక్కం చేసుకొని ఎన్నికల సమయంలో అనేకమంది కాంగ్రెస్ అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేశారని, అయితే కాంగ్రెస్‌పార్టీ ఈ డబ్బు ఖర్చు చేసినదవడం పరికాదని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

ఎన్నికలసంఘం ఈ నెల 12 నుంచి సిద్ధం చేయగలదని శ్రీ పళ్ళంరాజు ప్రకటన

సున నిశేఖరి హైదరాబాద్, సెప్టెంబర్ 7:—

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఈ నెల 12 నుంచి అభ్యర్థుల జాబితా తయారు చేయడానికి సమాయత్తం అవుతున్నది. లోగడ సిఫారసుచేసిన స్థానాలపైన ఇంకా 25 కి అసెంబ్లీ నియోజక వర్గాలకు, 43 లోకసభ నియోజక వర్గాలకు ప్రదేశ్ ఎన్నికల సంఘం అభ్యర్థుల జాబితాపైన పరిశీలన చేయవలసి ఉన్నది.

గత ఎన్నికలలో కాంగ్రెసు పోటీపోయిన 47 శాసనసభానియోజక వర్గాలకు, 4 లోకసభా నియోజకవర్గాలకు ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం అభ్యర్థుల జాబితాను కాంగ్రెసు కార్యాలయం పత్రికలకు సరఫరా చేయనినియమం మా రద్దుచేసినది.

మిగిలిన నియోజక వర్గాలకు సిఫారసు చేసిన పేర్లు ప్రకటించబడతాయనీ, ఎవరైనా వాటిపై ఆపీలు చేసికొనవలసి దానికి వీలుకలిపించే కారణంపవిటిలేమునీ, అందువల్ల ప్రజాప్రతినిధులు జరుపవలసిన కృషంగా అభిప్రాయపడ్డారు. ...

బ్రాహ్మణీ నదికి ఉధృతంగా వరదలు

పూరీ-హౌరా మధ్య రైళ్లరాకపోకల నిలుపుదల

కటక్, సెప్టెంబరు 7:—

కుంభవృష్టివల్లను. బ్రాహ్మణీనది వరదలవల్లను ఆగ్నేయ రైల్వేలోని కోస్తా ప్రాంతంలో రైళ్ళ రాకపోకలు స్తంభించాయి.

ఈ కోస్తాప్రాంతాలలో హౌరాకు రైళ్ళ రాకపోకలు ఆపుచేశారు. పూరీనుండి హౌరాకు బయలుదేరిన రైలు విష్ణుర్తి కటక్‌కు చేరి, అక్కడ నిలిపివేయబడింది.

మద్రాసు—హౌరా మెయిలు విజయవాడ, రాయపూర్ ద్వారా మళ్ళించబడింది.

బ్రాహ్మణీనది పరీవాహ ప్రాంతములో కుంభవర్షాలు కురుస్తున్నట్లు ఇక్కడికి వేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. బ్రహ్మణీ నది జెసా పూర్ వద్ద ప్రవాహస్థాయి దాటింది. వేటి ఉదయానికి బ్రాహ్మణీనది నీటిమట్టం 71.40 అడుగులు.

ఇది యిలా ఉండగా, కటక్ నగరంలోని పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగిపోయాయి.

రోహతక్ జిల్లాలో వరదలు

రోహతక్ జిల్లాలో శంప్లా, దూర్‌మర్ల నుద్య గరి ప్రాంతమంతా వరదనీటిలో మునిగి పోయింది. పశ్చిమ డిల్లి దాపులోని గ్రామాలకు కూడా ఈ వీరు వ్యాపించినట్లు తెలుస్తున్నది. రోహతక్ జిల్లాలో 1,314 చదరపుమైళ్ళ మేర నీటిలో మునిగినట్లు లోహాటక్ డివ్యూటీ కమిషనర్ శ్రీ చావ్లా పి.టి.ఐ. విలేకరికి తెలిపారు.

గంగానదికి హఠాత్తుగా వరదలు

పాండ్రపి, సెప్టెంబరు 7:—

ఒక పక్షం దివాలంపి ఆటుపోట్లేవీ లేకుండా ఉన్న గంగానది గత 24 గంటలలోను హఠాత్తుగా పొంగింది. ఈ రోజు గంగానది ప్రమాదస్థాయికిన్నా 2.42 అడుగుల ఎత్తున ప్రవహిస్తున్నది. ...

ఇండియా - పాకిస్తాన్ ఆర్థిక వివాదాలు

పరిష్కారం విషయంలో అభివృద్ధి సాధన ఏమీజరగలేదని శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన

డిల్లీ, సెప్టెంబరు 7:—

విభజన పలితంగా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడిన ఆర్థిక వివాదాలలో ఇంకా మిగిలివున్న వాటి పరిష్కారానికి దారితీసేటట్లు అభివృద్ధిసాధన ఏమీ జరగలేదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఇవాళ లోకసభలో ప్రకటించారు.

శ్రీ ఎస్. ఎస్. దాస్-ఆడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, పాకిస్తాన్ ప్రభుత్వంతో వ్యాపారం పులు తిరిగి ప్రారంభించే కార్యక్రమం యింకా నిర్ధారణ కాలేదని అన్నారు.

పాకిస్తాన్ ఏ విధమయిన శత్రు చూపిస్తూ పుండకపోవడం ధృష్ట్యా, కాశ్మీరీ సంధి పరిష్కారం ప్రకారం పాకిస్తాన్‌కు చెల్లించవలసిన మొత్తంలో కొన్ని సర్దుబాటులవ్వారా దానిని పరిష్కరించుకోవలసిందని ఇండియా ప్రభుత్వం సూచించిందా అని శ్రీ హేమ బారువా అడుగగా, 'ఆది సాధ్యంకాదు' అర్థికమంత్రి సమాధానం చెప్పారు.

ఆలా చేయటం ఎందుపల్ల సాధ్యంకాదో తెలుసుకోవాలని శ్రీ హేం బారువా అన్నారు.

కారణమంటివితమయినదేవని, శ్రీ దేశాయ్ అన్నారు. పింఛనుదే జలాల పంపి ప్రపంచాలను కుద్యవర్తిగా జరిగిన ప్రత్యేక బదిలీపని, మరి దేనితో దీనికి సంబంధం లేదని, పాకిస్తాన్ పరిత్యం సాగింది ఆ పరిణామమైనదని ఆయన తెలియజేశారు. ఆటుపంటిదానిని మనం అడగడం తప్పుకాదా అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌నుంచిమొత్తం ఎంతపొయ్యారో అసియున్నదో నిరించడానికి ఆర్థికమంత్రి నిరాకరించారు. రావలసిన మొత్తాలను తెలియజేయటం కష్టమని ఆయన అన్నారు. అంతేకాక, మనం ఒక మొత్తాన్ని ప్రకటిస్తే, ఆది పరిహాదంటూ ప్రతివాదం బయలుదేరవచ్చునని, అందువల్ల సంప్రదింపులు జరుపులూ కష్టం అవుతుందని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియజేశారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ సింగ్ వివరణ

పరంగిడ్, సెప్టెంబరు 7:—

ఆంధ్రప్రదేశ్‌లోత్పత్తియ ప్రదాశాల కాంతో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీనీ, బాయిలర్ స్టీంటూనీ నెలకొనే అవకాశం కలదని స్టీలుమంగు కమిషనర్ ఎభ్యుడు శ్రీ టి. ఎస్. పిళ్ళు నెల్లి శ్రీకుడ మన విశేషికి నెప్పారు. ఈ ప్రాజెక్టులను ఎక్కడ నెలకొల్పాలి అనే విషయం కేంద్రం పరిశీలిస్తున్నది. గ్రామీణ పరిశ్రమల ఏర్పాటులో కూడ ఆంధ్రప్రదేశ్‌కు తగిన చాటూ ఉంటుందని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ఇతర రాష్ట్రాలతో సమానస్థాయికి రావటానికి కొంత కాలంపట్టవచ్చని, ఆలోగా ఆ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకంటే ముందుండగలదని శ్రీ పిళ్ళు అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజసంపద, నీటిసౌకర్యాలు మొదలు చాల అధికంగా ఉన్నవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలోగల ప్రణాళికలతో బాగా అభివృద్ధి చెందటానికి అవకాశాలుగల చాల కొద్ది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అని ఆయన చెప్పారు.

గ్రామీణ పరిశ్రమల నిష్పత్తిని పెంచడం ద్వారా ఉపాధి కల్పించడం, పొదుపుల్ని పెంచడం ద్వారా మూలధన నిర్మాణాన్ని వేగవంతం చేయడం ఆవశ్యకమని ఆయన అన్నారు.

పోలీసుస్టేషన్‌పై దాడికి రష్యాలో మరణశిక్ష

నలుగురికి విధించినట్లు మాస్కో పత్రిక వెల్లడి

మాస్కో, సెప్టెంబర్ 7:—

రష్యాలోని ఆకెన్‌గ్రాడ్ నగరంలో పోలీసు స్టేషనుపై దాడి చేసి దోపిడి సొమ్ములు పొరుగుకు మరణశిక్ష విధించినట్లు 'ఈవినింగ్ మాస్కో' అనే పత్రిక ప్రకటించింది.

ఈ దాడిలో పాల్గొన్న మరొక ఆయిదు మందికి 15 సంపత్సరాల పరకు ఒక్కొక్కరికి శిక్ష విధించారు. వీరిలో ఒక స్త్రీకూడా వున్నది.

ఖనిజసంపద వినియోగం

మార్గాలు కనుగొంటామని ముఖ్యమంత్రి వివరణ

విశాఖపట్నం, సెప్టెంబరు 7:—

కార్మికులోని ఖనిజ సంపద పూర్తిగా అన్వేషించబడినదనీ, దాని వినియోగంలోకి తీసికొని రావటానికి సాధనాలు కూడా కనుగొనబడినవనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేసే ఉపన్యాసం ఇక్కడి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చెప్పారు.

మినరల్ ప్లాస్టిక్, ఫారెస్ట్ ప్రొడక్ట్స్ వంటి వాటిని ఉపయోగించి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించటానికి కేంద్రప్రభుత్వం ఆసక్తిగా ఉన్నదని ఆయన చెప్పారు.

రు 2.93 లక్షల ఖర్చుతో నిర్మించిన జూగార్భ మెట్రాలజీ పరిశోధనాగారం ప్రయోగశాల ప్రపంచ లోక్షంలో ప్రముఖమైన స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు. ఈ పరిశోధనాగారం ఖనిజాలను సరఫరా చేయడానికి ప్రయత్నించకపోతే ఆయన అన్నారు.

డాక్టర్ వి. బాలసుందర రక్షణశాఖకు పరిశోధనా కార్యక్రమ సలహాదారుగా రాష్ట్రంలో పాండిచేరి పరిశోధనకు సహాయం చేయటానికి వాల్తాంచర్ వెళ్ళారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తయారైన ఎంపిక యూరియాలో చేసిన గణనీయమైన కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

పెండుల ఫ్యాక్టరీకి 200 మంది శిక్షణార్థు ఆవసరమని పీకిక్ రష్యాలో శిక్షణపొంద ఆవసరమని, భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణంలో కూడా ఇదేవిధమన్య కలదని శ్రీ సంజీవయ్య చెప్పారు. ఈ విషయాలలో విశ్వవిద్యాలయాలు కోర్సులు ప్రవేశపెట్టి, సిబ్బందికొరత తీరుతుందని ఆయన అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఇన్వెస్టిగేషన్ చేస్తామని ఆయన ప్రభుత్వం తరపున, తన తరపున హామీ ఇచ్చారు.

భూగర్భ పదార్థ విజ్ఞానశాస్త్రం కొరకు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం ఇచ్చే పదిని వేల రూపాయలు ఇచ్చినదని ఆలుతే ఇంక పాల ఇవ్వటంలు ఎదురైనని సైన్—ఇన్‌చార్జ్ డాక్టర్ ఎ. వి. నారాయణ చెప్పారు.

శ్రీ కృష్ణన్ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పగా ప్రొఫెసర్ సుబ్బారావు వందన సమర్పణ కావించారు.

నాగ విద్రోహులపై బర్మాప్రభుత్వ చర్యలు

రాజ్యసభలో శ్రీమతి లక్ష్మీమీనన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:—

బర్మా పరిణామాలలో నాగవిద్రోహుల కార్యకలాపాలు సాగుతుండా బర్మా ప్రభుత్వం తగిన నివారణ చర్యలు గైకొంటున్నదని విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ వేడు రాజ్యసభలో వెల్లడించినది. అరెస్టు చేయబడిన నాగవిద్రోహులు ఇప్పటికే బర్మా ప్రభుత్వం కస్టడీలోనే ఉన్నారని కూడా ఆమె వివరించింది.

నాగవిద్రోహ క్రియల పోరప్రయత్నానికి చేస్తున్న యత్నాన్ని గురించి ప్రస్తావించగా, లండన్‌లోని ఇండియా కమిషన్ కార్యాలయానికి ఈవిషయాన్ని తెలిపినని శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నది.

'రహస్య' విచారణ ఆయనెరుకొన్నాటట!

కర్నల్ భట్టాచార్య ఉదంతంపై పాకిస్తాన్ ప్రతినిధి సమాధానం

కరాచీ, సెప్టెంబరు 6 :—

కర్నల్ భట్టాచార్యా తనకు ఇవాంతర స్థైనిక కోర్టులో విచారణచేసుకునిబడినదిగా తనకు తాను పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఆపిగిల్చిన వేమ పాక్ ప్రభుత్వ విశేషాధికార కార్యదర్శి శ్రీ ఎస్. కె. దెహ్లవీ ప్రకటించారు.

పాకిస్తాన్‌లో జరుగుతున్న ఈ విచారణ కేసులు ఆలుకొనుటకునుదని ఇటీల భారత పార్లమెంటులో న్యాయశాఖామంత్రి శ్రీ జేర్ కాంరిడ ప్రకటన పై వ్యాఖ్యానిస్తూ, ప్రత్యేక ట్రిబ్యునల్‌లో ఖుబడుటే కేసులను విచారణ చేయడం ఆసాధారణవిషయం కాదనే సంగతిని శ్రీ జేర్ బక్షించాలని శ్రీ ఎస్. కె. దెహ్లవీ అన్నారు.

పదిసంవత్సరాల అనంతరం నేరస్థుని అరెస్టు

ఇండోర్, సెప్టెంబరు 7:—

1951 లో బొంబాయిలోని రాయిమ్ బ్యాంకులో జరిగిన కోటి కేసులోని దొంగిలలో ఒకడుగా పోలీసులకావాలసిన బంకేలాల్ చేయించు ఇండోరుకు 110 మైళ్ళ దూరములో ఉండసోర్ జిల్లాలోని నర్దియా గ్రామములో అరెస్టు చేయబడినట్లు నేడు రుద్రుడు పోలీసులు చెప్పి ఉన్నట్లు పూర్తి సమాచారం పలు తెలియవ్వవలసి ఉన్నది.

ఎందితడు నిన్న ఏమాజులోని పబ్లిసిటీ జీపర్స్‌లో పని చేయుచుండగా పోలీసులు చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆదోలా ప్రభుత్వానికి ప్రాగ్ పరిగణన

ప్రాగ్, సెప్టెంబరు 7:—

ప్రకాని సిలో ఆదోలా ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించడానికి ఆవిధానాన్ని నిర్ణయించింది.



ఈ అదృష్ట పాప

అమె తల్లి ఇలా అన్నది: "నా కిష్టమని చెప్పుకున్న పాల ఆహారమును మార్చుకొనని నేను తలంప లేదు. కాని మా డాక్టరుగారు అమూల్ పాల ఆహారమునందున్న అధిక పరిమాణ మరియు పదార్థములగురించి నాతో చెప్పేక, అప్పటి నుండి మా పాపకు అమూల్ ను యివ్వడం ప్రారంభించాను. దాని వలన ఆమెకు ఇష్టం, దానివల్ల ఆమె ఆరోగ్యంగా వుంది."

ఉత్పత్తిదారులు: కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియిటెడ్-ఆనంద్
ఆరుకోలతో ఏర్పడ్డ కేంద్రీయాధీన: VOLTAS వల్లాద లిమిటెడ

మీ బిడ్డకూ ప్రత్యేక తప్పుంది...అలాగే అమూల్ పసిపిల్లల ఆహారమూ

గెలుపుటకు ఆఖరి తరుణము!

ఆఖరు తేది 1961 సెప్టెంబరు 15

రు. 8,000/- ల బహుమతులు

1వ బహుమతి నెలకు రు. 40/- చొప్పున 7 సం. లు
2వ బహుమతి నెలకు రు. 29/- చొప్పున 7 సం. లు
3వ బహుమతి నెలకు రు. 22/- చొప్పున 5 సం. లు
ఇంకా 100 యితర బహుమతులు
రు. 5 లం ప్రభుత్వ బహుమతి పత్రాల రూపంలో

మేనర్స్ అదృష్ట పిల్లల పోటీలో పాల్గొనుటకు యిక కొద్ది రోజులు మాత్రమే వ్యవధివుంది. 1960 జనవరి 1వ తేది, 1961 ఆగస్టు 1వ తేదీల మధ్య మీ పాప పుట్టినదో ఎత్తరపరచండి! ఈ క్రింది ప్రవేశపత్రాన్ని పూర్తిచేసి, మేనర్స్ గ్రైప్ మిక్స్చర్ పెట్టెపై మూతను జత పరచి, "మేనర్స్ లక్కీ బేబీ పెస్టివల్, పోస్టు బాక్స్ నెం. 876, బొంబాయి-1" కు పంపండి. ప్రవేశపత్రాలు 1961 సెప్టెంబరు 14వ తేదీ ఆంతకు ముందుగానే అందాలి.

వేగిర పడండి!

మీ పాప అదృష్ట పాప కావచ్చు!!

ప్రవేశ పత్రము

మేనర్స్ గ్రైప్ మిక్స్చర్ అదృష్ట పిల్లల పోటీలు
(పదాలు స్పష్టంగా వ్రాయండి)

మా పాప పేరు .....
19.....తేదీన.....నెల.....కు/లకు పుట్టింది.
మాది.....గ్రామం.....పంచాయితీ/మున్సిపాలిటీ/కంటోన్మెంట్ బోర్డు/టౌన్ ఏరియా.
తపాలా, జిల్లా వివరాలతో సహా మా చిరునామా ఇందులో వ్రాసియున్నది. మా పాపకు మేనర్స్ గ్రైప్ మిక్స్చర్‌ను యిస్తున్నాము. అందుకు గుర్తుగా పెట్టె పై మూతను పంపుతున్నాము.

(సంతకము లేదా వేలిముద్ర)

పేరు, చిరునామా .....
.....
.....

గరీబ్ — మీ స్వంత ఖర్చుతోనే



హైద్రాబాద్ కార్పొరేషన్ సమావేశం

హైద్రాబాద్, సెప్టెంబరు 7:— హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిన్న ఇక్కడ సమావేశమై ఎజెండాలోని పద్దెనిమిది అంశాలను పరిశీలించింది. వాటిలో పదిహేను అంశాలను విడిచిపుచ్చారు. ఒకదానిని గుర్తించారు. రెండింటిని పరిశీలననిమిత్తం వాయిదావేశారు.

పరిశీలించిన పద్దెనిమిది అంశాలలో, పద మూడు అంశాలు జాన్ నుండి అలాగే ఉన్నాయి.

నాలుగు గంటలసేపు సమావేశమైనారు. ప్రముఖహిందీకవి నాగిన్‌దాస్ నాగేశ్వరణానికి సంతాప తీర్మానం చేసిన తర్వాత, సమావేశం వాయిదా పడింది.

ఆస్తి వార్పిడిపై పన్నును నూటికి మూడు నుండి అయిదుకు పెంచాలన్న స్థాయి సంఘంఛా ప్పును విడిచిపుస్తూ ఒక తీర్మానం చేశారు.

అమ్మకం పన్ను సవరణ బిల్లు అమలు తగదు

హైద్రాబాద్, సెప్టెంబరు 7:— గత శాసనసభా సమావేశంలో ఆమోదించిన అమ్మకం పన్ను సవరణ బిల్లును అమలుపర్చ రాదనీ, అమలుపరిస్తే వ్యాపార రంగానికి తీరని దెబ్బ తగలగలదనీ, వ్యాపారస్థులు అనేక ఇబ్బందు లకు గురికావలసి వస్తుందనీ ఆంధ్రప్రదేశ్ ధాన్యాల, గింజల వ్యాపారుల సంఘం ప్రభుత్వా నికి విజ్ఞప్తిచేసింది. రాష్ట్ర ఆర్థికమంత్రికి సమర్పించిన నివేదికలో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా శాసనంచేశారనిఆరోపించబడింది.

అఖిలభారత యువజన కాంగ్రెసు సభలు

తిరుపతిలో జరపడానికి నిర్ణయం

హైద్రాబాద్, సెప్టెంబరు 7:— రాబోయే అఖిలభారత యువజన కాంగ్రెసు సభలు నవంబర్ ఆఖరు ప్రాంతంలో తిరుపతిలో జరుగుతాయి. వివిధ శాఖలకు చెందిన దాదాపు అయిదువేలమంది ప్రతినిధులు హాజరవుతారు.

తిరుపతిలో ఆ సభలు జరపాలన్న ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెసు ఆహ్వానాన్ని యువజన కాంగ్రెసు జాతీయ మండలి అంగీక రించింది. సభలుజరపడానికిరాష్ట్ర యువజన కాంగ్రెసు ప్రారంభించిన నిధికి విరివిగా విరాళాలు యివ్వాలని వేడు ఆర్థికమంత్రి ఆహ్వానసంఘం సభలో సంఘాధ్యక్షుడు శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మద్రాసు ప్రభుత్వ అభివృద్ధి ఋణం

మద్రాసు, సెప్టెంబరు 6:— మద్రాసు ప్రభుత్వం పదికోట్ల రూపాయ లకు జారీచేసిన 1972 వ సంవత్సరపు 4¼ శాతం అభివృద్ధి ఋణం నేటి ఉదయంతో చందాలు పూర్తి అయినందున ముగించారు.

నల్లగొండ, సెప్టెంబరు 7:— మూసిప్రాజెక్టు కాంపులో సెప్టెంబరు 10 వరకు హరికథా కాలక్షేపములు జరుగునని శ్రీ టి. శ్రీరాములు వ్రాయుచున్నారు.

డీసిల్ ఇంజన్‌ల ఉత్పత్తికి ఫ్యాక్టరీ

క్రొత్తగా నిర్మించ నవసరం లేదట

హైదరాబాద్, సెప్టెంబరు 6 — ప్రభుత్వ రంగములో డీసిల్ ఇంజనులు ఉత్ప త్తికి కర్మాగారాన్ని నెలకొల్పడం తగదని అప్లయిడ్ ఇకనామిక్ రీసెర్చి నేషనల్ కవున్సిలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

మూడునుండి పదివరకూ హార్సుపవర్ గల డీసెల్ ఇంజన్ల ఉత్పత్తికి ఒక కర్మాగారాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన సంగతి పాఠకులకు విదితమే. సాలీనా రు. 47 లక్షల పెట్టుబడితో వెయ్యి ఇంజన్ల ఉత్పత్తి చేసే శక్తి ఈ కర్మాగారానికి ఉండగలదని అంచనా.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరికపై నేషనల్ కౌన్సిల్ రాష్ట్రంలో సర్వే జరిపింది. క్రమేపీ గ్రామీణ విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పెరిగిన కొలదీ, వ్యవసాయ పంపులు విద్యుచ్ఛక్తి సహా యంతోనే పనిచేయగలవనీ, అందువల్ల డీసెల్ ఇంజన్ల అవసరం ముందుముందు అంతగా ఉండక పోవచ్చుని కౌన్సిల్ అభిప్రాయపడింది. అదికాక, విశాఖపట్టణంలో మారిన్ డీసెల్ ఇంజన్ల ఉత్పత్తికి ఒక ఫ్యాక్టరీని ఇండియా ప్రభుత్వం నెలకొల్పడానికి నిర్ణయించిందన్న వార్త కూడా తమ సలహాకు కారణమైనట్లు పేర్కొన్నారు.

ఈఫ్యాక్టరీ విషయంలో ఒక జర్మన్ కంపెనీ, మరొక డేనిష్ కంపెనీ వివరాలను ఇండియా ప్రభుత్వానికి అందజేసినట్లు భావిస్తున్నారు. మరికొన్ని వివరాలను ఇండియా ప్రభుత్వం కోరింది. ఆ వివరాలు లభ్యంకాగానే, ఈ ఫ్యాక్టరీ విషయంలో ఇండియా ప్రభుత్వం నిర్ణయం తీసుకోగలదు.

1961 నాటికి వివిధ సైజులలో యాభై వేల డీసెల్ ఇంజన్లు ఉత్పత్తి చేసే శక్తి ఈనాడు దేశంలో ఉన్నదని ఆశించబడుతున్న దని సర్వే నివేదికలో పేర్కొన్నారు. ఇకపై ఒక్కవేల డీసెల్ ఇంజన్లు సాలీనా అవసరం కావచ్చని ఈ వర్తమాన ప్రణాళికా ప్రారంభంలో అంచనా వేయబడిందని నివేదిక వివరిస్తున్నది.

అనేక కారణాల దృష్ట్యా, ప్రస్తుతం డీసెల్ ఇంజన్లను ఉత్పత్తిచేసే కర్మాగారాలు నాలుగవ ప్రణాళికా కాలం వరకూ కావలసిన ఇంజన్లను ఉత్పత్తిచేసే స్థితిలో ఉన్నవని అభిప్రాయ పడటంవల్ల, కొత్త కర్మాగారం అవసరంలేదనే నిర్ణయానికి రావడం జరిగింది.

హోమియో వైద్యుల రిజిస్ట్రేషన్ అపరాదు

తిరుపతిసభ అభ్యర్థన

తిరుపతి, సెప్టెంబరు 6:— ఆంధ్రప్రదేశ్ హోమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం వార్షిక సమావేశం ఇటీవల తిరుపతిలో డాక్టర్ ఎస్. సయ్యద్‌గారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. టి. కృష్ణయ్య వ్రాస్తున్నారు.

హోమియోపతి వైద్యుల రిజిస్ట్రేషన్‌ను కొనసాగించాలనీ, ఆంధ్ర తెలంగాణా చట్టా లను సమన్వయించాలనీ తీర్మానాలు చేశారు. అక్టోబరు 17 లోగా హోమియోపతి వైద్యులు తమపేర్లు రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు.

శ్రీ గాదిరాజు వెంకటేశ్వరరావు అధ్యక్షుడుగా శ్రీ పి. టి. కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

తిరుపతి హోమియో వైద్యుల సభ సమస్య

మంగళగిరి, సెప్టెంబర్ 6:— తిరుపతిలో ఈనెల మూడున జరిగిన ఆంధ్ర ప్రదేశ్ హోమియోపతిక్ ప్రాక్టీషనర్ల సంఘం సమావేశం చట్టవిరుద్ధమైన దంటూ శ్రీ కె. నాగభూషణరావు వ్రాస్తున్నారు.

అమలాపురంలో హోమియోవైద్య సభ

కాకినాడ, సెప్టెంబరు 4:— అమలాపురంలో తూర్పు గోదావరిజిల్లా హోమియోపతి వైద్యుల సభ శ్రీ ... అధ్యక్షతను జరిగింది. 1964 వరకు రిజిస్ట్రేషను గడువు పొడిగించ వలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైంది. శ్రీయుతులు ... టి. సూర్యారావు ... గించారు.

రు. 20 కోట్ల ఋణానికి జయంతి నౌకాసంస్థ దరఖాస్తు

కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదట

... సెప్టెంబరు 6:— 22.5 కోట్ల రూపాయలు ఖరీదుచేసే 13 సరకు ఓడలు ... జయంతి షిప్పింగ్ కంపెనీ ... ప్రభుత్వం పరిశీలిస్తున్నది ...

లోకసభ సభ్యత్వానికి శ్రీ అజిత్‌ప్రసాద్ రాజీనామా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:— ఉత్తరప్రదేశ్ ... శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ లోకసభ సభ్యత్వానికి రాజీనామా ...

విక్రయ వేలం ప్రకటన

గుంటూరుజిల్లా, గుంటూరు టవును రామచంద్రపుర అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ మల్లీశ్వరస్వామివారి దేవస్థానం తాలూకు ఈ క్రింద కనుపరచిన స్థిరా స్తిని గవర్నమెంటు మెమో నెం. 34642ఇ1/58—7 తి 27—6—59 గల ఉత్తర్వు ప్రకారం 4—10—61 వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం ఆఫీసులో గుంటూరు డివిజన్ హిందూమత దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరుగారి సమక్షములో బహిరంగ వేలములో విక్రయింపబడును. వేలం షరతులు మరి ఇతర విషయ ములు శ్రీ స్వామివారి దేవస్థానం యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఆస్తి వివరము:

Municipal Asst. No.	Extent.	Patta No.	డి.నెం.	New S. No.	W. No.	Block No.
1. 6412, 6413	1000 చ. గ.	1053	లేదు	536	17	18
2. 4315	190 చ. గ.	1053	47	526	17.20	18.47

పి. నాగిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

భారత తంతి తపాలా శాఖ

—:x:—

1. మెట్రిక్యులేషను లేదా దానికి సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషులోనూ, (2) లెక్కల (3) ... (4) ... తపాలా ... రిక్రూటింగు యూనిట్లలో క్లరికల్ మరియు అనుబంధపు కేడర్లకు రిక్రూటు మెంటు జరుపబడును.

2. జీతంస్కేలు రు 110—4—150—5—175—ఇబి—6—205—ఇబి—7—240 లున్నూ మామూలు అలవెన్సులున్నూ.

3. వయస్సు 1—7—61 నాటికి 18 సం. కు లోపుగాను, 21 సం. కు మించి యున్నూ వుండకూడదు. అనగా అభ్యర్థులు 2—7—40 మరియు 1—7—43 మధ్య (రెండురోజులు సహా) జన్మించి వుండవలెను. కొన్ని తరగతుల వ్యక్తులకు, షెడ్యూల్డు కులా లకు, షెడ్యూల్డు తెగలకు గరిష్ఠ వయోపరిమితిలో కొంత సడలింపు చేయబడును.

4. అభ్యర్థులు (స్త్రీలు, పురుషులు) తాము ఉద్యోగము కోరుతున్న రిక్రూటింగ్ యూనిట్ ప్రధానాధికారికి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిద్వారా, నిర్ణీత ఫారములో దరఖాస్తులు పంపుకొనవలెను. దరఖాస్తులు దాఖలు చేయవలసిన విధానము మొదలైన వివరములతో నిర్ణీత దరఖాస్తు ఫారములు రు. 1 — (షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు 25 న. పై) నగదు చెల్లించి హెడ్ పోస్టాఫీసు నుంచిగాని, సబ్ పోస్టా ఫీసునుంచి గాని పొందవచ్చును. మనీఆర్డర్లుగాని, ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాని అంగీక రింపబడవు. దరఖాస్తు రుసుము వాపసు చేయబడదు. నిర్ణీత ఫారములో దరఖాస్తులు, అవసరమైన డాక్యుమెంట్లతో సహా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజికి 30—9—61 లోగా చేరవలెను. పై తేదీ తరువాతచేరు దరఖాస్తులు నిరాకరింపబడును.

List of Recruiting Units	Recognised Regional Language.	No. of vacancies to be filled by: Other Communities	S/C	S/T.
CLERKS — POSTAL				
1. S.P.Os Hyderabad	Telugu/Urdu Marathi Kannada	7	2	1
2. „ Nizamabad	Telugu/Urdu	11	2	1
3. „ Warangal	- do -	6	2	1
4. „ Guntur	- do -	10	3	1
5. „ Krishna Divn. Chilakalapudi	Telugu	20	8	3
6. „ East Godavari Divn. Rajahmundry	Telugu	1	1	0
7. „ West Godavari Divn. Eluru	Telugu	2	2	1
8. „ Srikakulam Divn. at Visakhapatnam.	Telugu	9	2	1
9. „ Cuddapah	Telugu/Urdu	12	1	-
10. „ Chittoor	Telugu	5	3	1
11. „ Kurnool	Telugu/Urdu	18	4	1
12. „ Anantapur Divn. at Kurnool	Telugu/Urdu	9	3	1
CLERKS — (ENGINEERING)				
1. DET Visakhapatnam	Telugu	6	2	1
2. DET Guntur	Telugu/Urdu	2	1	-
3. DET Vijayawada	Telugu	7	2	1
4. DEP Hyderabad	Telugu/Urdu Kannada/Marathi	6	2	1
SORTERS (R.M.S.)				
1. S.R.M. 'Y' Divn. Vijayawada.	Telugu/Tamil/Urdu	10	3	2
2. S.R.M. 'Z' Divn., Hyderabad.	Telugu/Urdu Kannada/Marathi	29	13	5
TELEPHONE OPERATORS				
1. DET Hyderabad	Telugu/Urdu	48	9	3
2. DET Visakhapatnam	Telugu	55	12	4
3. DET Guntur	Telugu/Urdu	6	2	1
4. DET Vijayawada	Telugu	75	14	5
5. DEP Hyderabad	Telugu/Urdu Kannada/Marathi.	26	4	3
TELEGRAPHISTS AND R.L.O. CLERKS				
Postmaster-General, Hyderabad.				
1) Telegraphists	Telugu/Urdu Kannada/Marathi	35	3	4
2) R.L.O. Clerks	Telugu/Urdu Kannada/Marathi Tamil.	4	1	-
CLERKS — A.O.T.R.				
1. A.O.T.R.O. Hyderabad.	Telugu/Urdu Kannada/Marathi	30	6	3

POSTMASTER-GENERAL, HYDERABAD.



తిరుపతి వెంకన్నకు రత్నాల శంఖు చక్రం

(ఆంధ్రప్రభ విలేఖరి)

తిరుపతి, సెప్టెంబర్ 7:— 12 లక్షల ఖర్చుతో తిరుమల తిరుపతి దేవ స్థానం వారు తయారుచేసిన రత్నాల శంఖు చక్రము నేడు ఏడుకొండల వానికి సమర్పింప బడును. వీటిలో 700 తులముల బంగారము రు. పదిన్నర లక్షల ఖరీదుగల రత్నము లున్నవి. శంఖులో మిక్కిలి విలువగల 'నీలం' వున్నది.

ఏడు కొండల వానికి యిప్పటికే కిరీటము, హస్తమున్నది. ఇంకను కటిక హస్తము, పాదము చేయవలసియున్నవి.

ఈనాడు ఆభరణముల ఉద్యోగి శ్రీ ఎస్. గోవిందయ్యనాయుడు నేడు విలేఖరులకు యీ ఆభరణముల విశిష్టతను తెలియజేసిరి. రెండు రోజులు యీ ఆభరణములను వేలకొండి ప్రజలు దర్శించిరి.

దొంగబంగారం రవాణా

అరికట్టడానికి ప్రభుత్వం బంగారం కొనాలన్న సూచనకు శ్రీ మొరార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:— దొంగబంగారం రవాణాలను అరికట్టే నిమిత్తం ప్రభుత్వంగానీ, రిజర్వుబ్యాంకుగానీ, స్టేట్‌బ్యాంకులుగానీ బంగారాన్ని కొనాలని ఆర్థిక వ్యవహారాల పార్లమెంటు సలహా సంఘం సభ్యులు కొందరు చేసిన సూచనను ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ త్రోసిపుచ్చినట్లు తెలు స్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్ణయించిన ధరకు మాత్రమే ప్రభుత్వం బంగారాన్ని కొన వలసివుందనీ, కాగా ఆ ధరకు ఎవరూ అమ్మ డానికి సిద్ధపడడంలేదనీ ఆయన తెలియచేశారు.

విదేశమారకం పరిస్థితిని గురించి, ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని గురించి కూడా సలహా సంఘం చర్చించింది.

విదేశాలకు పంపబడే ప్రభుత్వ ప్రతినిధి వర్గాలకుగాను విదేశ మారక ద్రవ్యం అమి తంగా వెచ్చించబడుతున్నదని భావించడం సరి కాదనీ, నిజానికి క్రితం ఆరునెల్లలోనూ విదేశా లకు వెళ్ళిన 19 వేలమందిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవారు 200 మందికూడా లేరని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియజేశారు.

విదేశాలకు పంపబడే ప్రభుత్వ ప్రతినిధి వర్గాలపైన, వారు ఉపయోగించతగిన విదేశ మారకంపైన ప్రభుత్వం ఇంకా ఎక్కువగా నిర్బంధాలను విధించిందని కూడా ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుల పట్ల పంజాబ్ ముఖ్యమంత్రి గైకొన్న చర్యలు

లోకసభలో హోంమంత్రి శ్రీ శాస్త్రి సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:— పంజాబ్‌లోని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కొందరిపట్ల ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ గైకొన్న చర్యలను హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు సమర్థించారు. అకాలీ ఆందోళనను పరోక్షంగా సమర్థించుతూ కమ్యూనిస్టులు ప్రారంభించిన ఆందోళనవల్ల సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ చాలా "కష్టపరి స్థితి"ని ఎదుర్కొనవలసి వస్తున్నదని ఆయన తెలియజేశారు.

ఇండియన్ పీనల్‌కోడ్ సవరణ బిల్లుకు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రతిపా దించిన సవరణలను శ్రీ శాస్త్రి ప్రతికూలిం చారు.

కమ్యూనిస్టులు ప్రతిపాదించిన సవరణలు అన్నిటిని త్రోసిపుచ్చిన పెద్దల సభ బిల్లును ఆమోదించింది.

జాతి, కుల, మత, భాషా వర్గాలమధ్య ద్వేష భావాలను రెచ్చగొట్టేవారిని కఠినంగా శిక్షించ డానికి ఈబిల్లు ఉద్దేశించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో జనసంఘం కార్యదర్శి పర్యటన

విజయవాడ, సెప్టెంబరు 6:— అఖిలభారత జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి ఈనెల 12 వ తేదీనుంచి 18 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్య టిస్తారు. ...

భద్రతాసంఘానికి పోర్చుగల్ ఆక్షేపణ

తమ భూభాగంపై దురాక్రమణకు ఇండియా బెదిరిస్తున్నదని ఆరోపణ

మిత్రరాజ్యసమితి కార్యాలయం న్యూయార్క్, సెప్టెంబర్ 6:— గోవాపై "దురాక్రమణ" జరపడానికి ఇండియా బెదిరిస్తున్నదని ఆరోపిస్తూ పోర్చుగల్ నేటిరాత్రి భద్రతాసంఘానికి ఆక్షేపణ తెలియజేసింది.

గోవా విషయంలో ఇండియా చేస్తున్న "ఆరోపణలను" తన ప్రభుత్వం నిరసించిందనీ సాయుధ జోక్యాన్ని సమర్థించుకొనడంకోసం బయటనుంచి ఆందోళనను రెచ్చగొట్టడానికి ఇండియా అవలంబిస్తున్న పద్ధతిని ప్రపంచ రాజ్యాలు గమనించాలని పోర్చుగీస్ ప్రతినిధి వర్గనాయకుడు సినార్ వాస్కో విరియా గారిన్ నేడు అన్నారు.

పోర్చుగీస్ ప్రభుత్వం ఇండియాలోని తన రాష్ట్రానికి ప్రపంచ ప్రముఖులు ఎవరైనా వెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలించి రావ డానికి అంగీకరించగలదని సినార్ గారిన్ అన్నారు.

గోవా విమోచన సాధనకు అనుసరించదగు చర్యల సందర్భంగా భారత సైన్యాన్ని వినియో గించే అవకాశాన్ని కూడా పరిశీలించగలమంటూ ఆగస్టు 17 వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను సినార్‌గారిన్ ఉదహరించారు. ఆగస్టు 18, 23 తేదీలలో శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనలనుకూడా ఆయన పేర్కొన్నారు. పోర్చు గీస్ భూభాగాలలో దమననీతి అనుసరించబడు తున్నట్లు తాముచేస్తున్న ప్రకటనలు అసత్యమనే సంగతి భారత ప్రభుత్వానికి తెలుసుననీ ఇండియా తమ భూభాగంపై దురాక్రమణకు సాగిస్తున్న బెదిరింపుల దృష్ట్యానే అంతర్జాతీయశాంతి పరిరక్షణ బాధ్యత వహించే భద్రతా సంఘానికీ, అందులో సభ్యత్వంకల రాజ్యాలకు యీ సంగతి తెలియజేశామని పోర్చుగీస్ ప్రతినిధి అన్నారు.

భద్రతా సంఘానికి యీ నెలలో అధ్యక్షత వహిస్తున్న లైబీరియన్ ప్రతినిధికి వ్రాసిన లేఖలోనే పోర్చుగీస్ ప్రతినిధి యీ ఆరోపణలు చేస్తూ ఇండియాలోని పోర్చుగీస్ భూభాగంలో ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారని వారు పోర్చుగీసు పౌరులుగానే వుండగోరుతున్నారని సాంఘిక, ఆర్థిక రంగాలలో అక్కడ అభివృద్ధి కొనసాగుతున్నదనీ కూడా ఆయన అన్నారు.

కీన్యా రాజకీయపక్షాల నిర్ణయం

శాసనసభలో కీన్యాటా ప్రవేశానికి తీసుకోదగు చర్యల సందర్భంగా

నైరోబీ, సెప్టెంబర్ 6:— కీన్యాలోని రాజకీయ పక్షాలు రాజ్యాంగ సమ స్యలపై జరిపిన సమావేశం కీన్యా శాసనసభలో శ్రీ జోమో కీన్యాటా త్వరలో ప్రవేశించ గలగ టానికి వీలిచ్చే చర్యను తీసుకోవలసినదిగా బ్రిటిష్ కలోనియల్ మంత్రిని కోరడానికి నిర్ణయించింది.

కీన్యా శాసనసభలోని అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ భవనంలో గవర్నర్ సర్ పాట్రిక్— రెనిసన్ అధ్యక్షతను రెండవరోజు చర్చలు ముగించి నప్పుడే ఈ ప్రకటన అధికారరీత్యా జరిగింది.

శాసనసభలో కీన్యాటా ప్రవేశాన్ని నిషేధించే కౌన్సిల్ ఉత్తరువును సాధ్యమైనంత త్వరలో సవరణ చెయ్యవలసినదిగా సమావేశం బ్రిటిష్ కలోనియల్ మంత్రి శ్రీ ఇయాన్ మెక్లియాడ్‌ను కోరగలదట.

పశ్చిమబెర్లిన్ తూర్పుజర్మనీ భూభాగంలో వున్నదా?

సోవియెట్ వాదనకు బెర్లిన్‌లో అమెరికాసేనాని తిరస్కృతి

బెర్లిన్, సెప్టెంబర్ 6:— పశ్చిమ బెర్లిన్ తూర్పు జర్మన్ భూభాగంలో వున్నదంటూ సోవియట్ యూనియన్ చేస్తున్న వాదనను బెర్లిన్‌లోని అమెరికా సేనాని జనరల్ ...

కువాయిట్‌కు సౌదీ అరేబియా సైనికులు

1200 మందిని పంపడానికి నిర్ణయం

కైరో, సెప్టెంబరు 6:— కువాయిట్‌లో ప్రస్తుతం వున్న బ్రిటిష్ సేనలస్థానే 1200మంది సౌదీ అరేబియా సైని కులు శనివారంనాడు ప్రవేశించగలరని కైరోలో గల సౌదీ అరేబియా ప్రతినిధి ప్రకటించారు.

కువాయిట్‌లో అరబ్ సైనికుల ప్రవేశం గురించి నిన్న అరబ్‌లీగు సైనిక వ్యవహారాలకమిటీ సమావేశమై చర్చించింది. కువాయిట్‌తో తమకు సన్నిహిత సంబంధాలు వున్నందున వెంటనే సైన్యాలను పంపడంద్వారా ఇతర అరబ్ దేశాలు కూడా సైన్యాలను పంపడానికి దోహదం చేయ గలమని సౌదీ అరేబియా రాజు భావిస్తున్నారు.

బిజెర్టాలో కొత్త అల్లరులు

భద్రతాసంఘానికి ప్రెసిడెంట్ టిటో ఆక్షేపణ

మి.రా.స.కా. న్యూయార్క్, సెప్టెంబరు 7:— యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో బెల్‌గ్రేడ్ సమావేశంలో పాల్గొన్న తటస్థ రాజ్యాల నాయకుల తరఫున నిన్న బిజెర్టాలో జరిగిన కొత్త సంఘర్షణల విషయమై భద్రతా సంఘానికి ఆక్షేపణ తెలియజేశారు.

జనరల్ అసెంబ్లీ, భద్రతా సంఘం చేసిన తీర్మానాలను పాలించడానికి నిరాకరించడం ఫలితంగానే కొత్త అల్లరులు రేగినవనీ, యిది యుద్ధ విరమణకు భిన్నమనీ ప్రెసిడెంట్ టిటో అన్నారు.

ఇది ప్రపంచ శాంతికి భిన్నమైన పరిస్థితి అని ఆయన అన్నారు.

బిజెర్టాలో మంగళవారం నాడు కొందరు టునీసియన్ కార్మికులపై జరిగిన కాల్పుల ఫలితంగా నలుగురు మరణించారనీ, 20 మంది గాయపడ్డారనీ కూడా ఆయన అన్నారు.

పెకింగ్‌కు మాంట్‌గోమరీ రాక

పెకింగ్, సెప్టెంబర్ 7:— ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీ కాంటన్ నుండి ప్రత్యేక విమానంలో పెకింగ్‌నగరానికి నిన్న వచ్చారు. విమానాశ్రయంలో మేయర్ జనరల్ పాంగ్‌షియా ఆయనకు స్వాగతమిచ్చారు. చైనా కమ్యూనిస్టు నాయకుడు మావో— సే—టుంగ్ ఆహ్వానంపై ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీ పెకింగ్‌కు వచ్చారు.

చైనా ఉపప్రధాని మార్షల్ చెన్‌యీ మాంట్‌గోమరీని నిన్న మధ్యాహ్నం కలుసు కొన్నారు. ఇంతవరకు మాంట్‌గోమరీ చైనా పర్యటన కార్యక్రమం సిద్ధంకాలేదు. ఫీల్డు మార్షల్ మాంట్‌గోమరీ చైనాను దర్శించడం రెండవసారి.

అమెరికన్ బడిలో నీగ్రోవిద్యార్థి చేరిక

డాలాస్, టెక్సాస్, సెప్టెంబర్ 7:— రోగడ ప్రత్యేకంగా శ్వేతజాతి బాలలకోసమే ఏర్పాటు చేయబడిన ఎనిమిది ప్రాథమిక పాఠ ...

రష్యాలో వ్యవసాయోత్పత్తులు

అమెరికాకంటె మూడున్నరరెట్లు వేగంతో ఉత్పత్తి పెరిగిందని ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 7:— గత 1946 నుండి రష్యాలో వ్యవసాయో త్పత్తులు అమెరికాకంటె మూడున్నర రెట్లు వేగంతో ఎక్కువ జరిగినవని టాస్ ప్రకటించింది. సోవియట్ రష్యాలో మొత్తం ధాన్యం ఉత్పత్తి 49½ కోట్ల టన్నులకు పెరిగిందనీ, మాంసం 15 కోట్ల టన్నులవరకు ఎక్కువయిందనీ ఈ ప్రకటనలో 'టాస్' తెలియజేసింది.

విజయవాడ ముఠా మేస్త్రీలసభ

విజయవాడ, సెప్టెంబరు6:— విజయవాడలోని ముఠామేస్త్రీలు శ్రీ ... పిళ్ల సయ్యద్‌అప్పలస్వామి గృహంలో 3న సమా వేశమైనారు. శ్రీయుతులు ... సిరిపురపు కోటేశ్వరరావు, ఎ. ఎల్. ... ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ... చారు.

బాపాలాల్ & కో



గ్రైప్ సిరప్ ఐ.టి.యల్

దీ మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగళూరు 3

త్వరితముగా, నున్నగా గడ్డము చేసుకోగలరు—ఎంతో తక్కువ ధరలో కూడా!

వీటితో సమృద్ధిగా నురుగు వచ్చును



పామాలివ్ షేవ్ స్టిక్

పామాలివ్ షేవింగ్ బ్రష్

అత్యవసర సమయంలో తప్పని మిత్రుడు



మోడి టార్చి వర్క్స్ మోదీనగర్ (యు.పి.)

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

... గుంటూరు.

డాక్టరు కండి

ఇంటిలో కూర్చుని, పోస్టల్ ట్యూషన్ ద్వారా గవర్నమెంటు రిజిష్టర్డు డాక్టరు కావచ్చును. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయుడు.
INDIAN HOMEOPATHIC COLLEGE, (A.P.), Jullundur City.

ప్రతివారు హాయిగా ధరించటానికి
పనామా బనియన్లు
కర్తలు: పనామా హోసైరీస్ తిరుప్పూరు

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును
దేహమంతా, రోజంతా తాజాదనము పొందుటకు పట్టువలె మెత్తనిది, మృదువైనది. సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు తేలికైన సువాసనగలదగు కుటికురా టాల్కం వాడుకోండి.
కుటికురా
సౌమ్యమైన ఔషధములుగల టాల్కం పౌడరు

స్టాకు వద్ద



జయంట్ టైరులు ట్యూబులు
పోలెండులో చేయబడినవి.
స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను (ఇండియా గవర్నమెంటు సంస్థ) టైరు, ట్యూబు, ఫ్లాప్ సెట్లుకు ఎఫ్. ఓ. ఆర్. నిర్ణయింపబడిన ధరలు. అమ్మకంపన్ను అదనం.
750—20—10 రు 398—48 న. పై (15 శాతం తక్కువ)
825—20—10 రు 509.20 న. పై (15 శాతం తక్కువ)
అనుగుణంగా ప్రాపికల్ చేయబడింది.
తయారీలో లోపము లేకుండను, త్వరగా ఏర్పడకుండను గ్యారంటీ ఇవ్వబడును. స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థలు, గవర్నమెంటు డిపార్టుమెంటులు, ప్రైవేట్ కంపెనీలకు ...
జనరల్ ఇండస్ట్రియల్ స్టోర్స్
నల్లయంగ్ కంపెనీ (ప్ర) లిమిటెడ్.
"రెమెడీ మాన్షన్"
43, సిర్ వాల్టర్ ... స్ట్రీట్, ... బాయి.

For IDEAL Listening ALL the time.



I 60 MODEL
5 వాల్వులు ఏ సి 3 బ్యాండ్లు వార్నిషు చేసిన కేసు, టేబిల్ ... సెట్ ధర 220/—
...



85, 5 MODEL
6 వాల్వులు ఏ. సి. 5 బ్యాండ్లు ... ధర రు. 370/—
BESA
ఎక్సైజ్ ధర కొలిమా 5 వాల్వులు ఏ. సి 3 బ్యాండ్లు ధర రూ 125/—
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
... రేడియో & ఎలెక్ట్రికల్స్, 1—8—27/11 చిక్కడపల్లి, హైదరాబాదు—20

రేడియో

శనివారం, సెప్టెంబర్ 9
శక 1883 భాద్రపద 18

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—55 వార్తలు ..., 7—45 సంగీతశిక్షణ, 8—15 హిందీలో వార్తలు, 8—30 బృంద గానం: జాతీయగీతాలు, మధ్యాహ్నం 12—10 ..., 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1—30 లలిత్ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 3—45 బాలానందం: చిన్నపిల్లల కార్యక్రమము, సాయంత్రము 7—15 ఖబరే, 7—50 ... సంగీతం, 7—55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 8—10 ... సంగీతం, 8—15 వాద్యబృందం, 8—40 ... సంగీతం; 8—45 నేటి ప్రసంగము, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ — బి 49.02 మీ

మధ్యాహ్నం 12—10 ... కేశవరావు: వయొలిన్, సాయంత్రం 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—40 ప్రాదేశిక మ్యూజిక్ సంగీత్. 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 857.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: రవీంద్రుని గీతాలు, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 డి. పాండురంగరాజు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 11—30 లలిత సంగీతం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 12—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు, 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 'వనితావాణి': స్త్రీలకు, 1—30 లలిత సంగీత్: జమునారాణి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హిందీ సాహిత్య పరిచయము, 7—40 ఫిల్మ్‌గీతం, 8—00 డి. పాండురంగరాజు, 8—40 లలిత సంగీతం: ఆర్. బాలసరస్వతీదేవి, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 అంబా ... రామదాసు: నాటిక, రచన: పాంచాలి, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము ... (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం 6—45 మంగళగానం, 7—30 ... మహారాజపురం విశ్వనాథ అయ్యర్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, 2—30 ఎస్. రామచంద్రన్, సాయంత్రం 5—30 తంజావూర్ ఆర్. గణేశన్, 7—30 ఎన్. లలిత, 8—00 ఆర్. పద్మా వరదన్ - వీణ, 8—40 వాద్యసంగీతం, 8—45 వాద్యగోష్ఠి, 9—00 చెంబై వైద్యనాథ భాగవతర్, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము ... (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం 7—15 'సుప్రభాతమ్', మధ్యాహ్నం 1—40 గీతమంజరి, 2—00 మధురగీతం, సాయంత్రం 6—20 వెల్లూర్ టి. వి. ఆర్. రాఘవులు - క్లారినెట్, 7—15 సంగీతమాల, 8—30 పి. ఎస్. నారాయణస్వామి, 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

తెలంగాణా ప్రాంతం ప్రత్యేక అవసరాలు

ప్రణాళికను రూపొందించడంలో గుర్తించామని శ్రీ రంగారెడ్డి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 7:—

రాష్ట్ర తృతీయ ప్రణాళికను రూపొందించేటప్పుడు, తెలంగాణా ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం జరిగిందని ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న రాత్రి ఇక్కడ స్పష్టీకరించారు.

అభివృద్ధి కాని ప్రాంతాలైన రాయలసీమ, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల అవసరాలను కూడా పూర్తిగా పరిశీలించడం జరిగిందన్నారు. హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం నుండి ప్రసారమైన ప్రసంగంలో రెండవ ప్రణాళిక అనుభవాల ఆధారంగా ఈ ప్రణాళికను రూపొందించడం జరిగిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు. పారిశ్రామిక పురోభివృద్ధిని మరింతగా సాధించడానికి, సామ్యవాద తరహా సమాజ స్థాపనవైపు పురోగమించడానికి అనువుగా ప్రణాళిక రూపొందించబడిందన్నారు. ప్రణాళిక విజయం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

వేశ తృతీయ ప్రణాళిక ప్రభుత్వరంగంలో చేర్చిన కార్యక్రమాలలో, రాష్ట్రాల ప్రణాళికలకు రు. 3847 కోట్లు కేటాయించబడ్డాయి. ప్రతి రాష్ట్ర ప్రణాళికను నిర్ణయించడంలో ఆ యా రాష్ట్రాల అవసరాలు, సమస్యలు మొదలగు వాటిని జాగ్రత్తగా పరిశీలించడం జరిగిందన్నారు.

ఉత్తర ప్రదేశ్‌కు రు. 497 కోట్లు, మహారాష్ట్రకు రు. 390 కోట్లు, బీహార్‌కు రు. 337 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రు. 305 కోట్లు, మధ్య ప్రదేశ్‌కు రు. 300 కోట్లు ప్రణాళికలు రూపొందించబడ్డాయి. రాష్ట్ర ప్రణాళికా స్వరూపాలను పరిశీలిస్తే, మన రాష్ట్రానికి నాలుగవ స్థానం లభిస్తున్నదన్నారు. మన రాష్ట్రం దక్షిణాదిన "ధాన్యాగారం"గా పేరుపడి ఉన్నందున, మన ప్రణాళికలో నీటి వసతి అభివృద్ధికి పెద్ద మొత్తాన్ని కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్ రంగాలకు రు. 149.31 కోట్లు కేటాయించడం జరిగింది, అంటే ప్రణాళికా మొత్తంలో 48.95 శాతం అయిందన్న మాట అన్నారు. పరిశ్రమాదివృద్ధిని ఇతోధికంగా కొనసాగించడానికిగాను విద్యుచ్ఛక్తి పథకాలను రు. 64.94 కోట్లు కేటాయించారన్నారు.

పంచాయతీసమితి బడ్జెటు

ఒంగోలు పంచాయితీసమితి సమావేశము శ్రీ పి. రామలింగారెడ్డి (అధ్యక్షులు) గారధ్యక్షతన యీ ఉదయం జరిగెను. 1961—62 బడ్జెట్టు సమితి అధ్యక్షుల 'కాస్టింగు' ఓటుతో ఆమోదించబడెను. బడ్జెట్టు ఆమోదమునకు అనుకూలముగా 16, వ్యతిరేకముగా 16 ఓట్లు వచ్చినవి. ఒకసభ్యుడు తటస్థము.

ప్రభుత్వమువారి ఆదేశమునను సరించి యీ సమావేశము జరుపబడెను.

ఇక్కడికి మూడుమైళ్ళ దూరములోనున్న పెళ్ళూరు సమీపమున ఆగస్టు 31వ తేదీనిఒక లారీ 'కల్‌వర్టు'కు గుద్దుకొనినఫలితంగా, డ్రైవరు అక్కడే మరణించాడు. శ్రీ కె. యు. కౌమ్యులుల్ (టంగుటూరు సబ్‌యిన్స్పెక్టరు) గారు విచారణ చేస్తున్నారు.

* * *

ఒంగోలు రోటరీక్లబ్ సమావేశములో డా: బి. వి. యల్. నారాయణ (క్లబ్ అధ్యక్షులు), 'సోషల్ హైజీన్' అనుఅంశముపై ముపన్యసించిరి. శ్రీ యన్. పార్థసారధి (కార్యదర్శి) వందన సమర్పణ గావించిరి.

ఒంగోలు మునిసిపల్ సమావేశం

ఒంగోలు సెప్టెంబర్ 5:— యిటీవల జరిగినమునిసిపల్ కౌన్సిల్ సమావేశములో, ఒంగోలుపన్నుచెల్లింపుదారుల సంఘమువారు హైకోర్టులో దాఖల్ చేసినరిట్ పిటిషన్‌లో వాదించుటకు, మునిసిపల్ వకీలుగా అడ్వొకేటు జనరల్‌ను నియమించుటకున్నూ, యీ సందర్భములో, మునిసిపల్ కమిషనరు, ఛైర్మన్ గారలను హైదరాబాద్ పంపుటకు తీర్మానించిరి.

యీ రివిజన్‌కు ప్రభుత్వమువారే పూర్తి బాధ్యులు గనుక, ప్రభుత్వమువారితో ముందుగా సంప్రదించవలెనని శ్రీ నప్పులూరి శేషగిరిరావు అనిరి.

ఒంగోలు మునిసిపల్‌పన్ను చెల్లింపుదారులు హైకోర్టులో దాఖల్‌చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టువారు తాత్కాలిక యింజంక్షన్ మంజూరు చేశారు.

ఒంగోలు మునిసిపాలిటీ ప్రస్తుత పరిస్థితుల నెదుర్కొనుటకు రు5 లక్షలు అప్పుగా మంజూరు చేయవలెననియు, ప్రభుత్వమువారికి ఒంగోలు మునిసిపాలిటీవారు చెల్లించవలసిన అప్పులు 3 సం వత్సరములు వరకు వసూలు వాయిదా వేయవలసినదిగా మరొక తీర్మానములో కోరబడినది. (మ. ప.)

ఆదాయపుపన్ను కమిషనరు ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 5:—

1962—63 అసెస్మెంటు సంవత్సరమునకు ఇన్‌కంటాక్సు చట్టం 18—ఎ సెక్షను అనుసరించి చెల్లించవలసిన అడ్వాన్సు పన్నురెండవ వాయిదా గడువు సెప్టెంబరు 15వ తేదీతోముగియును. కావున, చట్టంలోని 18—ఎ (1) నిబంధనలనుసరించి అదాయపు పన్ను ఆఫీసరు వారి అంచనానుపట్టి కాని, లేదా 18—ఎ (2) ప్రకారం వారివారి అంచనాలను అనుసరించిగాని, పాత అసెస్సీలందరుతమ అడ్వాన్సుపన్ను రెండవవాయిదాను పై తేదీలోపల కట్టవలసియున్నది. చట్ట నిబంధనల ననుసరించి ఈ తేదీని పొడిగించుటకు వీలులేదు.

ఇదివరలో ఆదాయపుపన్ను చెల్లింపక క్రొత్తగా ఈ పన్నుకు అర్హులగువారు కూడ వర్తమాన సంవత్సరములో ఈ పన్నుచెల్లింపుమేనంతటి ఆదాయము ఆర్జించినట్లయిన, ఇన్‌కంటాక్సు ఆక్టు 18—ఎ (3) సెక్షను ప్రకారము అడ్వాన్సుపన్ను చెల్లించవలెను.

లోకల్ లైబ్రరీ అథారిటీకి జంటనగరాల సభ్యులు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 —

జంటనగరాలలోని గ్రంథాలయాల పౌరవర్గాలసభ్యులనుండి ఈ క్రిందివారిని లోకల్ లైబ్రరీ అథారిటీసభ్యులుగా ఎన్నికైనారని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘం/హైదరాబాద్‌నగర శాఖకార్యదర్శి తెలియజేస్తున్నారు.

శ్రీయుతులు ఆర్ ఎమ్ నారాయణ, కోదాటి నారాయణరావు, ఆర్ ఎస్ శాస్త్రి, పండిట్ నరేన్‌దర్‌జీ, ఎమ్. పి. అనంతబుచ్చన్న, కుమారి సరోజమేల్కోటేగార్లు.

ఛాదర్‌ఘాట్ జిల్లా స్కౌట్ల సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 7 —

ఛాదర్‌ఘాట్ జిల్లా భారత్ స్కౌట్లు, గైడ్ల సంఘాధ్యక్షుడుగా కల్నల్ కె ఎన్ వాగ్రే తిరిగి ఎన్నికైనారు. శ్రీమతి ఎస్ ఎస్ గుప్త, శ్రీమతి ఎమ్. కౌనస్, శ్రీ ఎ ఎమ్ రజా ఉపాధ్యక్షులుగా, రెవరెండ్ బ్రదర్ జాన్ ఛైర్మన్‌గా, శ్రీమతి డి కాటిల్, శ్రీ లూక్, శ్రీ ఎ ఏ ఖాన్ వైస్‌ఛైర్మన్‌లుగా, శ్రీ దీక్షిత్ కార్యదర్శిగా ఎన్నికైనారు.

విజయవాడ సిటీ కన్వేయన్స్ లేబర్ యూనియన్

విజయవాడ, సెప్టెంబరు 6 —

విజయవాడసిటీ కన్వేయన్స్‌లేబర్ యూనియన్ సర్వసభ్యసమావేశం ఇటీవల శ్రీ రాంపిళ్ల సయ్యద్ అప్పలస్వామి అధ్యక్షతనజరిగింది. శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ రాంపిళ్లసయ్యద్ అప్పలస్వామి అధ్యక్షులుగా, శ్రీ సత్యనారాయణఉపాధ్యక్షులుగా శ్రీ వి ఆర్ రాజా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

వాస్తు పండితునికి సన్మానం

బందరు, సెప్టెంబరు 5 —

వాస్తు, సంఖ్య, జ్యోతిశ్శాస్త్ర పండితులు శ్రీ భవాకుల నరసింహారావు (నర్సాపురం) గారికి నిన్న డిక్కడ సన్మానం జరిగింది. సన్మానసభకు శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు అధ్యక్షతవహించారు. శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారు, శ్రీ పూర్ణమల్లికార్జునుడుగారిచే పండితులకు నూత్న వస్త్రాలు అందచేయించారు. శ్రీయుతులు ఎ కోటేశ్వరరావు, నండూరి వెంకటరత్నం, చిట్టూరి రామకృష్ణారావు ప్రభృతులు శ్రీ నరసింహారావుగారి ప్రతిభను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ నరసింహారావు తమ కృతజ్ఞత తెలియజేస్తూ, ప్రస్తుతంటిర్మిన్ విషయమై నాల్గవమాసములక్రిందటే 'ఆంధ్రకేసరి' పత్రికలో వెల్లడించిన అభిప్రాయాలే నేడుధృవపడుచున్నారు. అష్టగ్రహకూటమివల్ల సాధారణ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగగలవా? అనే సందేహం వెల్లడించారు.

పోలీసు రక్షణతో బడ్జెటు ఆమోదం

ఒంగోలు పంచాయితీ సమితి మీటింగు

(మన విలేఖరి)

ఒంగోలు, సెప్టెంబరు 6:—

ఒంగోలు పంచాయితీ సమితి సభ్యురాలుగా పుంటున్న శ్రీమతి వేముల నాగరత్నమ్మ, సెప్టెంబరు 4 వ జరుగనున్న బడ్జెట్ సమావేశమునకు రాగా ఆమె సభ్యత్వము రద్దయినట్లు సమితి అధ్యక్షులు శ్రీ వై. రామలింగారెడ్డి సంతకముతో నోటీసు ఆమెకు యివ్వబడినది. తాను చట్టరీత్యా ఎన్నుకోబడిన సభ్యురాలననియు తన సభ్యత్వము రద్దుచేయుటకు హక్కు ఒక ఎలక్షన్ కమిషనరుకు మాత్రమే కలదనియు ఆమె వెంటనే పిటీషను దాఖలుచేశారు.

శ్రీమతి నాగరత్నం ఒంగోలు మునిసిపాలిటీలో కాపురము, యుళ్ళ ఉద్యోగం కలిగి వున్నది. జిల్లా పరిషత్తులు, పంచాయితీల చట్టం (1959) ప్రకారం ఆమె సభ్యత్వం రద్దయినది. అందుచే సమితి అధ్యక్షునిగా తాను ఆమె సభ్యత్వం రద్దు చేశాను. కావలెనంటే మనసును కోర్టులో పిటీషను దాఖలుచేసుకొని శ్రీమతి నాగరత్నం వాదించుకోవచ్చు అని, అధ్యక్షులు ఆమె పిటీషను త్రోసివేశారు.

బడ్జెట్టు కాస్టింగు వోటుతో ఆమోదింపబడింది. వోటింగులో 16 గురు వ్యతిరేకంగాను 16 గురు అనుకూలంగాను వోట్లు చేశారు.

శ్రీమతి నాగరత్నమునకు బడ్జెటుపై తన వోటు వేయుటకు వీలులేదు కనుకను ఆమె వోటు బడ్జెటుకు వ్యతిరేకం గనుకను ఆమె వోటుతో సహా 17 గురు అయిన కారణంచేత, కాస్టింగు వోటుతో ఆమోదించబడిన బడ్జెట్టు తిరస్కరింపబడినట్లు భావించవలెననియు, సమితి అధ్యక్షుని పై చర్యతీసుకొనవలసినదనియుకోరుతు శ్రీమతి నాగరత్నంతో సహా 17 మంది సభ్యులు ప్లానింగు శాఖ కార్యదర్శికి పిటీషను పెట్టారు. కలెక్టరు వగైరా పైవారికి టెలిగ్రాములిచ్చారు.

బడ్జెట్టు సమావేశం పోలీసు బందోబస్తుతో జరిగింది.

మట్వాడా ఖైదీ ఖూని కేసు

వరంగల్, సెప్టెంబరు 6:—

మట్వాడా పోలీసుల ఆధీనంలో వుండగా బొట్ల చంద్రిగ అనేవాడు చంపబడ్డాడని చెప్పబడే కేసు సెప్టెంబరు 4 వ తేదీని ఇక్కడి ప్రిన్సిపల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు విచారించారు.

వరంగల్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ దేవేంద్రరావు. వీరిని మరొక యిద్దరిని కోర్టు సాక్షులుగా యివాళ విచారించారు. పోలీసు ఆధీనంలో వుండగా చంద్రిగ అనేవాడు ఏప్రిల్ 24 తేదీరాత్రి తప్పించుకుపోయాడనే విషయం కాని, చచ్చిపోయాడన్న విషయంకాని వీరు తనకు తెలియదన్నారు. ఏప్రిల్ 25 వ తేదీని తాను మట్వాడా పోలీసు స్టేషనుకు వెళ్లలేదనీ, చంద్రిగ కేసు విషయాలు తనకు తెలియవనీ చెప్పారు. మునిసిపల్ ఎన్నికల బందోబస్తు డ్యూటీలో తానున్నాననీ, ఫిర్యాదీలలో ఒకడైన ప్రకాశం తనకి కేసుసంగతి చెప్పలేదనీ ఆయన అన్నారు. ఎన్నికల బందోబస్తు డ్యూటీలో వున్నా, ఎన్నికల ... తీసుకోవలసిన ... గత్యాలన్నీ తన తాబేదార్లకు తెలియజెప్పి, తాను నగరంలో వున్న పోలీసు ఠాణాలన్నీ చూచివచ్చానన్నారు. అయితే మట్వాడా పోలీసుస్టేషనుకు తాను వెళ్లి చూచినట్లు ఆ స్టేషనులో ఎక్కడ వ్రాసి వుండలేదన్నారు.

హైదరాబాద్‌లోని సి. ఐ. డి. పోలీసు జిల్లా సూపరింటెండెంటు, శ్రీ అంబాజీరావు, ఏప్రిల్ 29 తేదీన తాను వరంగల్ వచ్చాననీ, యీ కేసు దర్యాప్తు సందర్భంలోను శాంతిభద్రతలు కాపాడే విషయంలోను పోలీసు సూపరింటెండెంటుకు సహాయార్థం పై అధికారులు తన్ను పంపారని చెప్పారు. ఫిర్యాదీ 10 వ సాక్షి చేసిన దర్యాప్తు యావత్తూ అలాయిద్దరగానూ స్వతంత్రంగానూ నడపబడినదే కాని మొదటి తరగతి జాయింటు మేజిస్ట్రేటు సాగించిన దర్యాప్తుతో దానికేమీ సంబంధం లేదని చెప్పారు. ముద్దాయిలపై దాఖలుచేయబడ్డ చార్జిషీటును జిల్లా మేజిస్ట్రేటు ఆమోదించారని యీ సాక్షి అన్నారు.

తర్వాత విచారణ చేయబడ్డ సాక్షి శ్రీ పూర్ణచంద్రరావు. వీరు వరంగల్ తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు. కేసు దర్యాప్తు చేస్తున్న జాయింటు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటుకు సాయం చేయవలసినదిగా తన్ను పోలీసు సూపరింటెండెంటు ఆజ్ఞాపించుటచేత తాను మట్వాడా పోలీసు స్టేషనుకు వచ్చానని చెప్పారు. వాగుదగ్గరకు తన్నుకూడా రమ్మనగా మేజిస్ట్రేటుతో తాను వెళ్లాననీ, హసన్ అల్లీ యే శవాన్ని పాతినచోటూ భావీ చూపించాడనీ యీ సాక్షి చెప్పారు.

కేసు వాయిదా పడింది.

ఏలూరులో ప్రెస్‌వర్కర్ల సభ

బెజవాడ, సెప్టెంబరు 5:—

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యనిర్వాహకవర్గ సమావేశం సెప్టెంబరు 3 వ తేదీని ఏలూరు బ్రాంచి ఆఫీసులో సమావేశమైంది. శ్రీ బలిశెట్టి అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ బూరాడ శీతారామయ్యగారు ప్రత్యేకాహ్వానంపై వచ్చారు.

ప్రెస్ కార్మికులకు కనీసవేతనాలు నిర్ణయించుటకుగాను వేతన నిర్ణాయక కమిటీని వేయవలెననీ, అన్ని ప్రెస్సులలోను ఫ్యాక్టరీ చట్టాన్ని అమలు జరపవలెననీ, ఇన్సూరెన్సు పద్ధతిని ప్రావిడెంటు విధానాన్ని ప్రెస్ కార్మికులకు కలుగజేయాలని కోరుతూ తీర్మానించింది.

రాష్ట్ర యూనియన్ 26 వ సభ గుంటూరులో అక్టోబరు 1, 2 తేదీలలో జరుపుటకు నిర్ణయించడమైంది.

తపాలా గుమాస్తాల సస్పెన్షన్

వరంగల్, సెప్టెంబరు 3:—

గత ఆగస్టు 30 వ తేదీన హనుమకొండ పెద్ద పోస్టాఫీసులో ఇద్దరు గుమాస్తాలు చెడుగా ప్రవర్తించి, ఒకరిని ఒకరు కొట్టుకున్నందుకు పోస్టాఫీసుల సూపరింటెండెంటు వారిని సస్పెండ్ చేశారు. దర్యాప్తు సాగుతున్నది.

రాజోలిబండ మళ్లింపు పథకం

వెంటనే నీరు సప్లయి అయేటట్లు చూడాలని జిల్లాకలెక్టర్‌కు విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 6:—

రాజోలిబండ మళ్లింపు పథకం క్రింద జరిగే లోకలైజేషన్ పని పూర్తి అయిందనీ, సింగూరు గ్రామంలోని లింగన్నచెర్వు భూమినిపరిశీలించి పథకం ప్రారంభించాలని జిల్లాకలెక్టరు శ్రీ సయ్యద్ కె. మహబూబ్ హుస్సేన్ తెలియజేశారు. జిల్లాకలెక్టరు జిల్లా సిటీహారుదల ... కాల అభివృద్ధి సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ హుస్సేన్ రాజోలిబండ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును పైసూపరింటెండెంటు అధికార్లతో ఈ పథకాన్ని త్వరలో పూర్తిచేసి నీరు వదిలేటట్లు చూడవలసిందిగా కోరారు.

ప్రాజెక్టు ప్రాంతాలకు ఎరువులు, విత్తనాలు ... సప్లయిచేయాలని వ్యవసాయశాఖ డైరెక్టరును ఈ సమావేశంలో అర్థించారు.

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబరు 7:—

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఈనెల 9న నిజామాబాద్ వెళతారు. ఆ రాత్రే తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

మున్సిపల్ పరిపాలన మంత్రి శ్రీ ఎస్. నరసింగరావు తలకొండపల్లినుండి తొమ్మిదిన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి పదిన నిజామాబాద్ వెళ్లి, ఆ రాత్రికే హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

స్వంతపనులకు సిమ్మెంటు లేదు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 5:—

జిల్లాకలెక్టరుగారి ఉత్తరువులక్షల్లోనే పంపిణీచేయవలసిన సిమ్మెంటు అభివృద్ధిపనులకు మాత్రమేకాని, స్వంత ప్రయోజనములు నిమిత్తం యిచ్చుటకుకాదు అని తెలుస్తుంది. అంటే ప్రస్తుతము (వర్షాకాలంలో) ఎంతో అందుబాటులో ఉండవలసిన సిమ్మెంటు బస్తాలు 10 లు అయినా మార్కెటులోయింటి యజమానులకు, స్వంతము నుకు వుపయోగించుకునే వాడకందార్లకు కరువైపోయి, దొరకక ఎంతో యిబ్బంది పడుతున్నారు.

ఆరోగ్య పథకాల అమలుకై చర్యలు

హైదరాబాదులో జరిగే కేంద్ర ఆరోగ్యమండలి చర్చించే సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 7:—

సెప్టెంబర్ పదినుండి పన్నెండువరకు హైదరాబాద్‌లో జరగనున్న కేంద్ర ఆరోగ్యమండలి నవమ సమావేశంలో, తృతీయ ప్రణాళికకాలూ వివిధ ఆరోగ్యపథకాలను అమలు పర్చేందుకు తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చిస్తారు.

ఈ సమావేశానికి రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు అందరూ రాగలరని ఆశిస్తున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షత వహిస్తారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సింహావలోకనం చేసి, ఇతోధికంగానూ, మరింత విస్తృతంగానూ యీ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఉద్దేశించబడిన సూచనలను చర్చిస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించే పథకాన్ని పరిశీలిస్తారు. తృతీయ ప్రణాళిక ఆఖరుకు అయిదు వేల ఆరోగ్య కేంద్రాలు మేరకు నెలకొల్ప దలిచారు. అంటే గత ప్రణాళికలో నెలకొల్పినవిగాక, మరో 2400 తెరవవలసి వున్నది.

కుష్ఠు, క్షయ వంటి వ్యాధుల నిరోధానికి సంబంధించిన వివిధ పథకాల ప్రగతిని గురించి చర్చిస్తారు. ఈ కార్యక్రమాల అమలు విషయంలో వివిధ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి పరిశీలిస్తారు.

ప్లానింగుకమిషన్ యొక్క ప్రణాళిక ప్రాజెక్టుల కమిటీ నియమించిన పరిశీలక బృందం రూపొందించిన జాతీయ నీటి సరఫరా పారిశుద్ధ్య పథకాల తాలూకు నివేదికను చర్చిస్తారు. కొత్త కాలేజీల స్థాపనవంటి, ఇంకా అనేక అంశాలను పరిశీలిస్తారు.

గద్వాల సమితి కార్యక్రమాలు

గద్వాల, సెప్టెంబరు 6:—

గద్వాల పంచాయితీ సమితివారి తృతీయ ప్రణాళికా పథకంలో సమాజాభివృద్ధి కార్యక్రమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.

ప్రణాళికా కాలంలో అభివృద్ధి కార్యక్రమాలకు 20,92,025 రూపాయలను కేటాయించారు. ఈ సొమ్ములో 1,12,738 రూపాయలు పశుసంక్షేమానికి, 1,86,998 రూపాయలు చిన్నపరిశ్రమలకు, 4,18,755 రూపాయలు రహదార్లకూ, 4,71,520 రూపాయలు విద్యాభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేయడానికి ప్రతిపాదించారు.

హైదరాబాద్, సెప్టెంబరు 7:—

శ్రీ బషీర్ అహ్మద్ మోటార్ సైకిల్ మొన్న వారి ఇంటినుండి అపహరించబడినట్లు తెలియజేయబడింది.

నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంక్ అనకండి... క్వింక్‌ను అని అడగండి!

క్వింక్ ... పార్కర్ కంపెనీ లిమిటెడ్

దగ్గు మరియు తుమ్ములు రోగములను వ్యాపింపచేస్తాయి

...

గ్రిమాల్ట్స్ సిరప్

ఒళ్లు నొప్పులా?
రవ్వంత అమృతాంజనము రాయండి
నిమిషంలో నొప్పి తగ్గుతుంది
జలుబు, జ్వరాలు, ఒళ్లు నొప్పులు — వీటన్నిటికి అమృతాంజనం ఉపయోగించడం మీ కుటుంబానికి శ్రీరామరక్ష. నొప్పి కలిగినప్పుడు ఒకటి పిసరు రాస్తే చాలు. ఇంట్లో ఒక్క సీసా ఉంటే వెలల తరబడి అవుతుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

శిక్షలకు, తాంబూలములకు

రూచి



ప్రత్యేక సుగంధద్రవ్య సముదాయము
¼ పౌ. రు. 3—25. పోస్టేజి అదనం.
నానా కాస్మటిక్సు, విజయవాడ—2.

సహాయక్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్టుమెంట్ కార్పొరేషన్ లి.,

రిజిష్టర్డు ఆఫీసు:
ఆంధ్ర బ్యాంక్ బిల్డింగ్,
సుల్తాన్ బజార్, హైదరాబాద్.

షేర్ హోల్డర్లకు నోటీసు

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా: దిగువ కార్యక్రమం జరపటానికి — కంపెనీ షేరుహోల్డర్ల అసాధారణ సర్వసభ్య సమావేశం 30—9—61 శనివారము ఉ. 11 గం. లకు, హైదరాబాద్, సుల్తాన్‌బజార్, ఆంధ్ర బ్యాంక్ బిల్డింగులో కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు నందు జరుగును.

1. కంపెనీకి ఆడిటరును లేదా ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట.

2. 1956 కంపెనీస్ ఆక్టు 293 సెక్షన్ ప్రకారం దిగువ తీర్మానమును పరిశీలించి, ఉచితమని తోచినచో ప్యాస్ చేయుట.

కంపెనీ ప్రయోజనం నిమిత్తం, అప్పుడప్పుడు డైరెక్టర్లు తమ అభిప్రాయములో ఉచితమని తోచినంత సొమ్మును అప్పు తెచ్చుటకుగాను కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు కంపెనీ తన అంగీకారమును యివ్వవలెననీ యింతమూలముగా అంగీకారము యివ్వడమైనదనీ తీర్మానించబడినది. ఆవిధంగా అప్పుతెచ్చిన మొత్తములుగాని, లేదా కంపెనీచే యిదివరకే అప్పుతేబడిన మొత్తములతోను, బకాయిపడి నిలవవున్న బాకీలతోనుగాని, (మామూలు వ్యాపార వ్యవహారములో కంపెనీ బ్యాంకర్లనుండి తాత్కాలికంగా తెచ్చిన అప్పులుకాక) చెల్లించిన మూలధనము, (స్పెషల్ రిజర్వులు) పెరవి మొత్తములకు మించినప్పటికిని ... కంపెనీ ... ప్రయోజనములకు కేటాయించబడని రిజర్వులు మొత్తం రు 50,00,000 (యాభై లక్షల రూపాయలు) మించకుండా వుండవలెను.

డైరెక్టర్ల బోర్డు అనుమతిని,
ఆర్. కృష్ణస్వామి,
సెక్రటరీ

హైదరాబాద్, 2—9—61

[illegible]

వివరణ:

1956 కంపెనీస్ ఆక్టు 224 సెక్షన్ క్రింద 22—3—1961 తేదీని కంపెనీ ... [illegible]

2. 1956 కంపెనీస్ ఆక్టు 293 సెక్షన్ ... [illegible]

ఆక్ట్రాయ్ పద్ధతి రద్దుకావాలని ఆంధ్ర వాణిజ్యమండలి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 7:— ఆక్ట్రాయ్‌పద్ధతిని రద్దుచేయాలనీ, "మోడల్ షెడ్యూల్"ను ప్రవేశపెట్టకుండా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను నివారిస్తూ సలహా యివ్వాలనీ ఆంధ్ర వాణిజ్యమండలివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆక్ట్రాయ్‌పన్నురాక, తదితర విధానాలద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని కార్పొరేషన్‌కు సలహా ఇవ్వవచ్చుని సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే ఇతర పన్నులతోపాటు, ఈ ఆక్ట్రాయ్‌పన్నును విధించడంతో జంటనగరాలలో వ్యాపారరంగానికి తీరనిదెబ్బ తగిలిందని ఆంధ్ర వాణిజ్యమండలివారు మునిసిపల్ పరిపాలనామంత్రికి ఒక లేఖ వ్రాశారు.

ఇప్పుడు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయిసంఘం పరిశీలనలోవున్న "ఆక్ట్రాయ్ మోడల్ షెడ్యూల్"లో నూటయాభై తరగతుల వస్తువులు చేర్చారనీ, ఇంతవరకూ దాదాపు శరవై అయిదు తరగతులకే ఈ పన్ను వేస్తున్నారనీ పేర్కొన్నారు.

సెప్టెంబర్ 12 న నిరసన సమ్మె

రాష్ట్ర హైవేస్ పనివారల యూనియన్ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 7 — సెప్టెంబర్ పన్నెండున ఒక్కరోజుమాత్రం నిరసనసమ్మె చేస్తూ, "కోరికలదినం" జరపడానికి ఆంధ్రప్రదేశ్ హైవేస్ పనివారల యూనియన్ నిర్ణయించింది.

వారి కోరికలను ఆమోదించని కారణంవల్ల, సమ్మెనోటీసును ఉపసంహరించరాదని యూనియన్ నిర్ణయించిందని ప్రధాన కార్యదర్శి శ్రీ వి హనుమంతరావు నేడు ఇక్కడ చెప్పారు. హైవేస్ పనివారలందరూ "కోరికలదినం" జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆగస్టు 29న మంజూరు కాగితాలమీద పి. డబ్ల్యు డి మంత్రి సంతకంచేసినప్పటికీ, హైవేస్‌వర్కర్లకు జీతాలస్కేళ్ళు వర్తింపు విషయంలో ఇంతవరకూ ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేయలేదనీ, వర్క్‌షాపులలోని పనివారలుకాని, తదితర పనివారల జీతాల స్కేళ్ళ విషయంలో హైవేస్ చీఫ్ ఇంజనీర్ ఆఫీసు నుండి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగలేదనీ పేర్కొన్నారు. శ్రీ హనుమంతరావు మరికొన్ని "కోరికలను" కూడా వివరించారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, సెప్టెంబర్ 7.— గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ శ్రీమతి లలితా సచార్ నిన్న ఉదయం శ్రీ వేద్‌ప్రకాశ్‌దూసాజ్, శ్రీమతి వేద్‌ప్రకాశ్‌దూసాజ్, శ్రీమతి సుశీలా దేవీను రాజభవనంలో కలుసుకున్నారు.

సాలార్ జంగ్‌మ్యూజియమ్, లైబ్రరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎమ్ ఏ రవూఫ్, గవర్నర్‌ను కలిసారు. శ్రీమతి ఆర్ ఎస్ హల్‌సార్ శ్రీమతి లలితాసచార్‌ను కలుసు కున్నారు.

నాట్యాచార్య శ్రీ కోరాడకు వీడ్కోలుసభ ఏర్పాటు

ఏలూరు, సెప్టెంబరు 6 :— ప్రఖ్యాతఅంతర్జాతీయనర్తకులు, నాట్యాచార్య శ్రీకోరాడ నరసింహారావు శ్రీమతియింద్రాణీ రెహమాన్‌తోకలసి మరొకసారివిదేశయాత్రచేయనున్న సందర్భంగా ఏలూరు శ్రీనృత్యభారతివారు వీడ్కోలు సన్మానసభను ఏర్పాటుచేశారు ... [illegible]

బీహార్‌లో కలరా ఉధృతం

నాలుగువేలమంది మరణించినట్లు ప్రకటన

పాట్నా, సెప్టెంబరు 7:— బీహార్ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలలో ఆగస్టు 26 నాటికి కలరావల్ల 4366 మంది మరణించారని అధికారరీత్యా తెలుస్తున్నది. పాట్నా, గయ, మాంగ్యార్, దర్భాంగ, షాహాబాద్ ముజఫర్‌పూర్, భాగల్పూరు, శరన్, పాలమార్ జిల్లాలలో కలరా వ్యాధి తీవ్రంగా వున్నది.

పాట్నా జిల్లాలోనే కలరా వల్ల ఎక్కువ మంది మృతిజెందారు. యీ జిల్లాలో 1367 మంది మరణించారు. ఆ తరువాత గయ జిల్లాలో 1087 మంది మృత్యువు వాతపడ్డారు. మాంగ్యార్ జిల్లాలో 993 మంది మృతిజెందారు.

కలరా వ్యాధి నిరోధక కార్యక్రమంలో 42 మంది మెడికల్ ఆఫీసర్లు, 150 మంది హెల్తు అసిస్టెంట్లు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇంతవరకు రాష్ట్రంలో 95,25,165 మందికి టీకాలు వేయడం జరిగింది.

మెథక్ జిల్లాలో ప్రజాపార్టీ పోటీ

హైదరాబాద్, సెప్టెంబరు 7:— మెథక్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తమ అభ్యర్థులను నిలబెట్టడానికి ఆంధ్ర ప్రజాపార్టీ నిర్ణయించింది. మెథక్, రామాయపేట, సదాశివపేట, ఆన్‌దోల్, నారాయణఖేడ్, గజ్వేల్, జహీరాబాద్ అసెంబ్లీ సీట్లకూ, మెథక్ పార్లమెంటు సీటుకు పోటీ పెట్ట నిర్ణయించారు.

'అంతఃకలహాలకు ఇకనైనా స్వస్తిచెప్పాలి'

లేకుంటే కాంగ్రెసు సంస్థ పతనం కాగలదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

గయ, సెప్టెంబర్, 7 :— కాంగ్రెసువాదులు అధికారవ్యామోహంతో ఇప్పటివలెనే ఇక ముందుకూడా స్పర్థలలో, తగాదాలలో నిమగ్నులై వుంటే కాంగ్రెసుసంస్థయే పతనంకాగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ఇక్కడి రాజేంద్ర ఆశ్రమంలో కాంగ్రెసువాదుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. అంతఃకలహాలవల్ల కాంగ్రెస్ సంస్థ పూర్వప్రతిష్ఠను కోల్పోయి, నానాటికి బలహీనమైపోతున్నదనీ, సంస్థ శ్రేయస్సు దృష్ట్యా ఈ అంతఃకలహాలను అంతం చేయాలని ఆయన అన్నారు.

కాంగ్రెసుకు ఉజ్వలమైన చరిత్ర వున్నదనీ, ఇప్పటికీ దేశంలో దానికి ప్రబలమైన శక్తి వున్నదనీ, అయితే కాంగ్రెసువాదులు ప్రజలకు సేవ చేయడానికి బదులు, స్వార్థప్రయోజనాల కోసం తగాదాలు పడుతున్నంతకాలం పురోగమనం సాధ్యంకాదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఆయన ఇంకా ఇలా ప్రసంగించారు :

"కాంగ్రెసు సంస్థ ఎంతో ఉన్నతిని సాధించింది—ముఖ్యంగా ప్రజాసేవతో. అంతఃకలహాలు ప్రారంభమైననాటినుంచే, ఈ సంస్థ ఆస్తివర్గాల దూషణలకు గురిఅయింది. ప్రతిపక్షాలు కాంగ్రెసును తీవ్రంగా ఎదుర్కొంటున్నాయంటే అది సమంజసమే. అయితే ఈనాటికీ దేశంలో ఇంత శక్తివంతమైన సంస్థ మరొకటిలేదు. సభ్యులంతా చిత్తశుద్ధితో, సంస్థ అభివృద్ధికి కృషిచేస్తేనే అది పటిష్ఠంగా నిలబడగలుగుతుంది.

"బీహారు స్వాతంత్ర్య సమరంలో ప్రధానపాత్ర వహించింది. బీహారులో కాంగ్రెసుచరిత్ర కూడా ఉజ్వలమైనది. శ్రీకృష్ణుడు డాక్టర్ అనుగ్రహనారాయణసిన్హా, నాయకత్వాన గత జనరల్ ఎన్నికలలో ... కాంగ్రెసు ... 99 పాళ్ళు విజయాన్ని సాధించింది.

"అనుగ్రహబాబు ... తర్వాత ఆయన నియోజకవర్గం ... కాంగ్రెసు ఓడిపోవడం ఎంతో విచారకరం ... కాంగ్రెసులో అనైక్యతే దీనికి కారణం.

"గత ఫిబ్రవరి/జనవరిలో నేను ఛోటా నాగపూరు ప్రాంతంలో పర్యటించాను ఆ ప్రాంతంలో గత రెండు జనరల్ ఎన్నికలలోనూ ప్రతిపక్షాలు మెజారిటీ స్థానాలను గెల్చుకున్నాయి ఛోటా నాగపూరు ప్రాంతంలో ఈసారి కాంగ్రెసు సంస్థకు ఎవరైనాసరె విద్రోహం తలపెట్టినట్లయితే కఠినమైన చర్య గైకొనవలసిందిగా నేను బీహారు నాయకులకు చెప్పాను.

"కాంగ్రెసువాదులంతా ఒక్కటిగా నిలిచి ఐక్యత, భాషాతత్వాలను రూపుమాపాలి"

రాష్ట్రాలమధ్య కదుళ్ళ పంపిణీ వివరాలు

ఆంధ్రకు 2.25 లక్షలు కేటాయించినట్లు కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 — నూలువస్త్రాల మిల్లులకొరకై వివిధరాష్ట్రాలమధ్య 20 లక్షల మరకదుళ్ళ పంపిణీకి సంబంధించిన వివరాలను వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నిన్న పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపులసంఘ సమావేశంలో ప్రకటించారు.

వస్త్రాల మిల్లులు మూసివేయ వలడానికి కారణాలేమిటో ఎప్పటి కప్పుడు కనిపెట్టి వుండేందుకు, బొటాబటీగా ఆర్థిక స్తోమతుగల మిల్లులు తాత్కాలిక ఇబ్బందులవల్ల మూసివేయబడే పరిస్థితులు రాకుండా సకాలంలో తీసుకోవలసిన చర్యలను సూచించేందుకు ఒక చిన్న ప్రతినిధుల సంఘాన్ని ప్రభుత్వం నియమించదలచిందని శ్రీ కె సి రెడ్డి తెలియజేశారు.

మర కదుళ్ళను పంపిణీ చేయడంలో రాష్ట్రాలను 5 తరగతులుగా విభజించినట్లు ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్, బీహారు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు అన్నిటికంటె ఎక్కువ కదుళ్ళ కొరతగల రాష్ట్రాలుగా పరిగణించబడినాయి ... [illegible]

కె సి రెడ్డి పార్లమెంటు సలహా సంఘం సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడిచేశారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసికున్న అనేక చర్యలను శ్రీ కె సి రెడ్డి ఈ సమావేశంలో వివరించారు. 1961 మొదటి ఆరునెలలలోను మొత్తంమీదఎగుమతులు ప్రోత్సాహకరంగా వున్నవని, 323 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు జరిగినవని ఆయన పేర్కొన్నారు. మొదటి ఆరునెలలలో గత సంవత్సరం జరిగిన ఎగుమతుల కంటే ఈ ఏడాది మొదటి ఆరునెలలలో జరిగిన ఎగుమతుల విలువ 26 కోట్ల రూపాయలు ఎక్కువని అన్నారు ... [illegible]

కంపెనీ షేర్లలో స్పెక్యులేషన్

[illegible]

ఎరువులధరల తగ్గింపు

[illegible]

ఎగుమతులను ప్రోత్సహించడానికి శాసనం

[illegible]

గిరిజన సొసైటీ వార్షికోత్సవం

ఒార్గంపాడు సెప్టెంబరు 6 — కోయిదా సహకార సంఘ వార్షికోత్సవం సెప్టెంబరు 1వ తేదీనాడు కోయిదాలో జరిగింది. ఖమ్మంమెట్టు జిల్లా కలెక్టరు శ్రీ కె పి నటరాజన్ అధ్యక్షత వహించిరి. అడిషనలుజిల్లా సోషల్ సర్వీసు ఆఫీసరు జ ముస్తఫాఖన్ మాటాడుచూ ఈ కోయిదా సంఘం కేవలం గిరిజనులచే నడుపబడుచు—వారికిచాల ఉపయోగకారిగా ఉన్నది, అన్నారు.

గతసంవత్సరం(60—61)లో వెదురువ్యాపారం రు 66,679—31లు జరిపిరి అందు ... —12లు ... రు 16,670 అటవీ శాఖవారికి రాయల్టీ క్రింద చెల్లించబడెను గత సంవత్సరంలో యీ వ్యాపారముగాక తిను గింజలు, వస్తువుస్టోర్సు, కూడా చాల చక్కగా నడుపబడినది నికరాదాయం 60—61లో రు. 5,890—82 వచ్చినదనిరి

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 7:—

బంగారం మసా 10 గ్రాములు	122.50
„ సావరిన్ 8 „	97.75
వెండి 1 కి గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 7:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.50—82
వేపపిండి	78.50—79
వేరుశనగనూనె (క్వింటాలుకు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	191.80
తిరుపత్తూరు ఆముదాలు	355.00
స్పెలవ్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోస్	41.25
వేరుశనగా కేకు	31.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మసా బంగారం రెడి 10 గ్రాములు	125.60
హెట్లా బంగారం రెడి 10 గ్రాములు	123.75
బార్‌సిల్వర్ రెడి కె. జి.	206.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

అమలాపురం కాలేజీ ప్రిన్సిపాల్ నియామకసమస్య

అమలాపురం, సెప్టెంబరు 6:— అమలాపురం ఎస్. కె. బి. ఆర్. కాలేజీకి ప్రిన్సిపాల్‌ను నియమించడానికి తిరిగి సమావేశాన్ని ఏర్పాటుచేయాలి కాలేజీపాలకవర్గానికి ఆంధ్రా యూనివర్సిటీసిండికేట్‌ఆదేశించింది అప్రకారం, పాలకవర్గ కార్యదర్శి నిన్నఒక అత్యవసరసమావేశాన్ని ఏర్పాటుచేశారు. ప్రిన్సిపాల్‌నియామకానికితిరిగి సమావేశంతేదీని నిర్ణయించడానికీ, ఈలోగాతాత్కాలిక ఏర్పాటుచేయడానికీఈఅత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు.

ఆయుర్వేద వైద్యసమస్యల నివేదన

విజయవాడ, సెప్టెంబర్ 6 — ఇండియానేషనల్ మెడికల్‌అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్‌శాఖ అధ్యక్షుడు డాక్టర్ కథా వెంకట సుబ్రహ్మణ్యం ఇటీవల ముఖ్యమంత్రిని ఆరోగ్యమంత్రిని కలుసుకున్నారు. ఒకవిజ్ఞాపనను సమర్పిస్తూ అన్నిరాష్ట్రాలలో ఒకేరకమైన వైద్యకళాశాలల స్కేళ్ళు ఆయుర్వేదానికి ఒకేరకమైన పాఠ్యప్రణాళిక, ఆయుర్వేదపరిశోధనపంటి విషయాలను వివరించారు.

ఒకేరకమైన పాఠ్యప్రణాళికలను నిర్ణయించే విషయంలోకేంద్రప్రభుత్వం నియమించిన, కేంద్రసంఘం నివేదికకుఎదురుచూస్తున్నట్లు ఆరోగ్యమంత్రి శ్రీపి వి జి రాజు చెప్పినట్లుతెలుస్తున్నది.

వివాహ మహోత్సవాలు

తాడికొండ, సెప్టెంబరు 6 — శ్రీముక్కామల హనుమంతరావు, తనకుమార్తె చి సత్యవతిని, విజయవాడ వాస్తవ్యులు, శ్రీటి వి సాంబశివరావుగారి కుమారుడు చి సుబ్రహ్మణ్యం కిచ్చి 2 తేదీనవివాహంజరిపించారు.

* * *

శ్రీవెల్లంకి శేషాచలపతిశర్మగారిపుత్రిక చి సౌ వెంకటలక్ష్మిఅనసూయను, దాచేపల్లి వాస్తవ్యులుశ్రీ కోచికంటి వెంకటావధానులుగారి జ్యేష్ఠపుత్రుడు చి సత్యనారాయణమూర్తికి యిచ్చి 3తేదీన వివాహంజరిపారు. (మ ప)

అల్లూరి సీతారామరాజు చరిత్ర

ఆంధ్రవీరుని అద్భుత జీవితము — సచిత్రము —
శ్రీ యర్రమిల్లి నరసింహారావుగారు వ్రాసినది
వెల: రు. 2=75 న. పై.
పోస్టేజి రు. 0=91 న. పై.
దొరుకు: సమాచార పౌరసంబంధములశాఖ, హైదరాబాద్.

మీ దుస్తులను చెమటనుండి కాపాడును
పనామా బనియన్లు
పనామా హొసైరీస్, తిరుప్పూరు



కన్నడ సేవాసంఘం (రిజిష్టర్డు)
విజయవాడ
8 వ వార్షికోత్సవము
కుమారి
యామినీ కృష్ణమూర్తి
నృత్యప్రదర్శనం
10-9-61 ఆదివారం సా. 6-30లకు
షాహిన్షా మహలులో
టిక్కెట్లు: రు. 10, 5, 3 & 2
దొరుకు: మాడరన్ కేఫ్ అధినేతలు, విజయవాడ

పెండరు

పాండిచ్చేరి స్టేట్, ... [illegible]

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 248
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
9-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

మోసెస్ 'అవ్వ' 101 వ జన్మదినం

'భారతదేశం రష్యానుండి ఇంకా ఆర్థికసహాయం అపేక్షిస్తోంది'

సహాయానికి అలవాటుపడి చెడ్డామని భారత ప్రధాని ఛలోక్తి

ప్రపంచ శాంతి కృషిలో నెహ్రూ పాత్రకు కృశ్చేవ్ ప్రశంస

మాస్కో, సెప్టెంబరు 8—

"సోవియట్ యూనియన్‌నుండి ఇంకా ఆర్థిక సహాయానికై భారతదేశం ఎదురుచూస్తున్నది. సోవియట్ సహాయం మమ్మల్ని కొంత చెడగొట్టిందనే అనాల్సి వస్తుంది, ఇతోధిక సహాయానికై ఎదురుచూచే స్థితికి మమ్మల్ని దిగలాగింది" అని ప్రధాని నెహ్రూ నిన్న మాస్కోలోని భారతీయ దౌత్యాలయంలో ప్రధాని కృశ్చేవ్ గౌరవార్థం చేసిన అల్పాహారవిందులో అన్నారు.

"రష్యానుంచి ఎన్నో విలువైన కానుకలను మేము పొందాము. మాకు లభించిన కానుకలలోకల్లా అతి ప్రశస్తమైన కానుక రష్యా మైత్రి. ఈ మైత్రి గాఢంగా అభివృద్ధి పొందగలదని ఆశిస్తున్నాను" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

సోవియట్ యూనియన్‌లో విద్యా శిక్షణ పొందుతున్న పెక్కుర్ల భారతీయ యువతీ యువకులు, భారతదేశంలో భిలాయ్ కర్మాగారంలో కృషి చేస్తున్న ఎందరో రష్యన్ నిపుణుల విషయం ప్రస్తావించి ప్రధాని నెహ్రూ ప్రశంసించారు.

ఈ పరిస్థితులలో, ఆత్మరక్షణ పెంపొందించుకొనటం సోవియట్ యూనియన్‌కు ఆవశ్యకమైంది. యుద్ధంకోసం పాచికలు వేస్తున్న బజారులో ఏమరి ఏక్షణాన్నో యుద్ధ ప్రమాదంలో ప్రపంచాన్ని ముంచెత్తకుండా మేము జాగ్రత్త తీసుకోవటం అవసరమైంది.

"సోవియట్ యూనియన్ ఎప్పటివలెనే శాంతియుత సహకార జీవనంకోసమే పాటుపడుతుంది. ఈ సూత్రంపైనే వివిధ ప్రజల మధ్య స్నేహంకై కృషిచేస్తుంది. మాకుగా మేము ఎప్పుడూ ముందు ఆయుధం వాడము.

(మిగతా 2 వ పేజీలో)

భారత-సోవియట్ మైత్రి: కృశ్చేవ్ విశ్వాసం

శాంతికై సమష్టి కృషి అవసరం

కృశ్చేవ్ సూచన

లండన్, సెప్టెంబరు 8—

ఉభయ జర్మనీలను ఐక్యరాజ్యసమితి సభ్యులుగా ఆహ్వానించే ఎడల అది మంచిదని రష్యా ప్రధాని కృశ్చేవ్ చెప్పినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

కెన్నెడితో భేటీకి కృశ్చేవ్ పరతు

న్యూయార్క్, సెప్టెంబరు 8—

బీహార్ మంత్రివర్గం

ప్రజాసోషలిస్టుల అవిశ్వాస తీర్మానం

పాట్నా, సెప్టెంబరు 8—

...స్వతంత్ర సభ్యులు 31 మందికి పైగా లేచి నిలుచుకున్నారు. అందుమీదట సభాధ్యక్షుడు తీర్మానాన్ని ఆమోదిస్తూ యీ నెల 12, 13 తేదుల్లో దీనిపై చర్చ జరగాలని నిర్ణయించారు.

'తిరిగి యుద్ధ వాయువుల విష ప్రసారం సాగింది'

మాస్కోలో భారతీయ విద్యార్థులకు ప్రధాని హెచ్చరిక

మాస్కో, సెప్టెంబర్ 8 —

"తిరిగి ప్రపంచ యుద్ధపు విషవాయువుల ప్రసారం ప్రారంభమయింది" అని ప్రధాని నెహ్రూ నిన్న మాస్కోలో భారతీయ దౌత్యాలయంలో ఉపన్యసిస్తూ విద్యార్థులను హెచ్చరించారు.

"ఇక ఒకసారి యుద్ధ ప్రమాదం సంభవించినా మానవజాతి జాతి మొత్తంగా నిర్మూలనం అయిపోవడం తప్పదు. మానవాభ్యుదయం సాధించటానికి అపార అవకాశాలు కలిగిఉండీ, ...

స్పుత్నిక్ తదితర విజ్ఞాన పరిశోధనల అభివృద్ధులు, అన్నికూడా ఈ విజ్ఞాన శక్తిని మానవుడెల్లా ఉపయోగిస్తాడా అన్న ప్రశ్ననే రేకెత్తిస్తున్నవన్నారు.

శ్రీ వినోబాభావే చెప్పినట్లు "ఆధ్యాత్మిక దృక్పథముంటే తప్ప ఈ నవీన విజ్ఞానాన్ని జ్ఞాన శక్తినే ఆధునిక యుగంలో మానవుడు సరిగా ఉపయోగించుకోలే దన్నారు.

'అధునిక యుగంలో మతాలకు, రాజకీయాలకు స్థానంలేదు. నేడు వాస్తవికంగా ముఖ్యమైనవి రెండే. శాస్త్ర విజ్ఞానమూ, ఆధ్యాత్మికతత్వమును.

భారతదేశం ఆర్థికంగా సాంకేతికంగా అభివృద్ధి సాధించింది. ఇతరుల విషయం ఏలాఉన్నా భారతదేశం ఈ అభివృద్ధిని శాంత విధానాల ...

భారతీయ శాంతి విధానం

బాబూజీ....

ఈ బహుమతి పత్రం తీసుకుని, కాస్త అప్పు ఇస్తారా?



బెల్‌గ్రేడ్‌నుంచి మాస్కోకు బయలుదేరేటప్పుడు శ్రీ నెహ్రూను, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో వీడ్కోలు

పది లక్షల ప్రజలకు ప్రమాద పరిస్థితి

ఒరిస్సా వరదలపై వివరణ: శాసనసభ సమావేశం వాయిదా

భువనేశ్వర్, సెప్టెంబరు 8— ప్రస్తుత వరదల మూలంగా రాష్ట్రంలో 10 లక్షల మంది ప్రజలకు కష్టనష్టాలు కలిగినవని, ఆస్తులకు, ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందని ముఖ్యమంత్రి శ్రీ విజయానంద్ పట్నాయక్ నేడు ఒరిస్సా శాసనసభలో ప్రకటించారు.

బ్రాహ్మణీనది డెల్టాలో వరదల పరిస్థితి విషమంగా ఉన్నట్లు, కొందరు మరణించినట్లు ధ్రువపడని వార్తలు ప్రభుత్వానికి అందినట్లు తెలియజేశారు.

వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించే కృషి భారీ ఎత్తున సాగుతున్నట్లు, నేటి ఉదయంనుండి వరద దెబ్బతిన్న ప్రాంతాలలో విమానాల ద్వారా జీవితావసర వస్తువులు సరఫరా చేస్తున్నారని శ్రీ పట్నాయక్ వివరించారు.

సభ్యులు తమ నియోజకవర్గాలకు పోవాలని కోరడం వల్ల శాసనసభ సమావేశాలను సోమవారం వరకు వాయిదా వేయవచ్చునని సూచించారు.

ఆ తర్వాత సభాపతి సమావేశాన్ని యీ నెల 18 తేదీవరకు వాయిదా వేశారు.

గంగా ప్రవాహం పెరుగుదల

వారణాశి, సెప్టెంబరు 8—గడచిన 24 గంటలలో గంగానది ప్రవాహం మరో 3 అడుగులు పెరిగింది. అనగా ప్రమాదస్థాయికి దాదాపు 5 అడుగులు హెచ్చుగా ఉన్నది.

పీటీసట్నం ఇంకా పెరుగుతున్నదని...

నర్మదానది వరద తగ్గుదల

ఇండోర్, సెప్టెంబరు 8—

లెబెడెవ్ ఇన్‌స్టిట్యూట్‌లో

కెనడా సైన్యాభివృద్ధి

ఆట్వావా, సెప్టెంబర్ 8—

అకాలీలకు ఆంధ్ర 'మిత్రుడు'

అమృతసర్, సెప్టెంబరు 8—సిక్కుల మిత్రుడుగా తనకు తాను ప్రకటించుకొంటున్న ఆంధ్రదేశం హిందూయోగి ఒకరు నిన్నటి నుండి అమృతసర్‌లో తారాసింగ్ గుడెసె ముందు ఉపవాసం ప్రారంభించారు. మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకుని అడిగిన తర్వాత తన ఉపవాసం కొనసాగించేది లేనిదీ నిర్ణయించుకొంటానని ఆ యోగి చెప్పారు. ఉపవాసం ఎడ్డసి తారాసింగ్ ఎలహాంబచ్చే పక్షంలో తాను హిమాలయ పర్వతాలకు వెళ్లి అకాలీ నాయకుడి దీక్షా విజయంకోసం తపస్సుచేయగలనని చెప్పారు.

తన స్వస్థలం తెలంగాణాలోని నల్లగొండ అని, బట్టల వ్యాపారం చేస్తున్నట్లు పేరు, యస్ నారాయణ అని వివరించారు. పూర్తిగా ఖద్దరు దుస్తులు ధరించిన శ్రీ నారాయణ వయస్సు 40 ఏండ్లు, 9 మంది బిడ్డలు ఉన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఒక్కసారి తన్ను అరెస్టు చేసినట్లు చెప్పారు. పొట్టి శ్రీరాములులాగానే తాను నిరాహార దీక్ష వహించినప్పటికీ అకాలీల కోర్కె న్యాయమైనదని విశ్వసించడం వల్ల మాస్టర్ తారాసింగ్‌తోబాటు ఉపవాసం చేయడానికి నిశ్చయించుకున్నట్లు తెలియజేశారు. ...

సింగరేణి గనులకు కేంద్ర ధనసహాయం

ఢిల్లీ, సెప్టెంబరు 7—

తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌లోని సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని చేకూర్చడం జరుగుతుందని కేంద్ర ఇంధనాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఢిల్లీలో అకాలీదళ్ సలహాదారుడి రాక

పంజాబీసుబా సమస్య పరిష్కారంపై ఢిల్లీలో ఆశలు

ఢిల్లీ, సెప్టెంబరు 8—

(మిగతా 2 వ పేజీలో)

కాలింపాంగ్‌లోని చైనా వ్యాపార కార్యాలయంపై మరికొన్ని ఆంక్షలు

కాలింపాంగ్, సెప్టెంబరు 8—

గౌలార్ట్ చే బ్రాజిల్ అధ్యక్షత స్వీకారం

ప్రధానిగా న్యాయశాఖ మాజీమంత్రి ఎన్నిక

బ్రాసిలియా, సెప్టెంబరు 8 —

బ్రాజిల్ ఉపాధ్యక్షుడు శ్రీ జావో గౌలార్ట్ నిన్న బ్రాజిల్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేశాడు.

గడచిన నెల శ్రీ క్వాడ్రోస్ అకస్మాత్తుగా అధ్యక్ష పదవిని త్యజించడంవల్ల ఏర్పడిన రాజ్యాంగపు మార్పుల ప్రకారం పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వానికి తొలి అధ్యక్షుడు శ్రీ గౌలార్ట్.

శ్రీ గౌలార్ట్ ప్రమాణస్వీకారం బ్రాజిల్ స్వాతంత్ర్య దినోత్సవంనాడు జరిగింది. గౌలార్ట్ వామపక్ష కార్మిక నాయకుడు కావడం వల్ల సైనిక నాయకులు ఆయన అధ్యక్షుడు కావడానికి అవకాశం లేదని ప్రకటించడం కారణంగా, రాజ్యాంగంలో సవరణలు జరపడం పాఠకులకు విదితమే. శ్రీ గౌలార్ట్ వయస్సు 47 సంవత్సరాలు.

గౌలార్ట్ నిన్నంతా కాంగ్రెసుకు సమ్మతమైన మంత్రివర్గాన్ని నెలకొల్పడం కోసం రాజకీయ నాయకులతో చర్చలు జరపడంలోనే మునిగిపోయాడు. ... మంత్రివర్గంలో సైనిక... ఉంటుందని ఇక్కడ అనుకుంటున్నారు.

గౌలార్ట్ అధ్యక్ష పదవీ స్వీకారోత్సవం పార్లమెంటు భవనానికి కొంచెం ముందుగా ... గుమిగూడిన ప్రజలు "జాంగో జిందాబాద్" అనే నినాదాలతో జయజయ ధ్వానాలు చేశారు. గౌలార్ట్ గౌరవార్థం పాటీలు, పదాతి, విమాన దళాలు, పార్లమెంటు హాజరయారు.

గౌలార్ట్ పదవీ స్వీకారోత్సవానంతరం 20 నిమిషాలపాటు ప్రసంగించాడు. క్లిష్ట సమయంలో దేశంలో శాంతి భద్రతలను కాపాడిన, వివిధ ప్రజా వర్గాలకు ఆయన ధన్యవాదాలు అర్పించారు. న్యాయాన్ని కాపాడినందుకు మతాచార్యులకు కూడా ధన్యవాదాలర్పించారు.

"మనకు అధికారమిచ్చి, మన చర్యలను విచారణచేసే ప్రజలు మనలను పాలించే వ్యవస్థలను ప్రజాభిప్రాయం ద్వారా ఆమోదించాలని చెప్పే అవకాశం యివ్వడం ప్రజా ప్రతినిధి బాధ్యత నన్ను రెండుసార్లు ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకున్న ప్రజల అభిప్రాయం ద్వారానే నేను అధికారం ఆమోదిస్తున్నాను. తమ స్వాతంత్ర్య వాంఛను గౌరవించే ... ప్రజలపై మనం ఆధారపడవచ్చు. ఏలాటి నిరాశకు కారణం కనిపించదు." అని ఆయన ప్రసంగిస్తూ అనుకున్నా ప్రజలు హర్షనినాదాలు చేశారు.

గౌలార్ట్ ప్రసంగించిన మీదట పార్లమెంటు సమావేశం పార్లమెంటులోని పెద్దవర్గమైన సోషల్ డెమాక్రటిక్ పార్లమెంటరీ వర్గం ముగ్గురు అభ్యర్థులలో ఒకరిని ప్రధానిగా ...



కనబడుటలేదు

శ్రీ థాకూర్ జె. పటేల్, పార్టనర్, మెసర్స్ జీసెల్సు స్పేర్స్ అండ్ సర్వీసు 8/9, ఎర్రబాలు శెట్టి వీధి, మద్రాసు 1. ఫోను: 22089. తంతి: SAMPADA మద్రాసు, వయస్సు 23, ఎత్తు 5. అ. 4 అం. మంచి రూపం. దువ్వుకున్న తల వెంట్రుకలు, ఎడమకంటివద్ద మచ్చ, తెల్లని పాంట్సు, పూర్తిచేయి క్రీమ్ సిల్కుషర్టు. (కండ్లజోడు లేదు) ఈ గుర్తులుగల పై వ్యక్తి సరైన జాడ తెలిపినవారికి మంచి బహుమతి ఇవ్వబడును.

పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ,
హామాప్ స్ట్రీట్—ఫోర్టు. బొంబాయి 1.
ఫోను: 253417

నా ప్రియపుత్రునకు:— నేరుగా సూరత్ రావలసినది. నీ కోరికలన్నియు సఫలమవుతుంది నీ రాకకై ప్రతియొకరూ ఎదురు చూస్తున్నాము.

నీ ప్రియమైన తండ్రి,
(సం) జగుభాయ్ పటేల్.

సహాయక్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్టుమెంట్ కార్పొరేషన్ లి.,

రిజిస్టర్డు ఆఫీసు
ఆంధ్ర బ్యాంక్ బిల్డింగ్,
సుల్తాన్ బజార్, హైదరాబాద్.

షేర్ హోల్డర్లకు నోటీసు

ఇందుమూలమున తెలియపరచున దేమనగా, దిగువ కార్యక్రమం జరుపటానికి — కంపెనీ షేరు హోల్డర్ల అసాధారణ సర్వసభ్య సమావేశం 30—9—61 శనివారం ఉ. 11 గం. లకు, హైదరాబాదు, సుల్తాన్‌బజార్, ఆంధ్ర బ్యాంక్ బిల్డింగులో కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు నందు జరుగును.

1. కంపెనీకి ఆడిటరును లేదా ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట.

2. 1956 కంపెనీస్ ఆక్టు 293 సెక్షన్ ప్రకారం దిగువ తీర్మానమును పరిశీలించి, ఉచిత మని తోచినచో ప్యాస్ చేయుట.

కంపెనీ ప్రయోజనం నిమిత్తం, అప్పుడప్పుడు, డైరెక్టర్లు తమ అభిప్రాయములో ఉచితమని తోచినంత సొమ్మును అప్పుతెచ్చుటకు గాను కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు కంపెనీ తన అంగీకారమును యివ్వవలెననీ ఇందుమూలముగా— అంగీకారము యివ్వడమైనదనీ తీర్మానించబడినది. ఆ విధంగా అప్పు తెచ్చిన మొత్తములుగాని, లేదా కంపెనీచే యిదివరకే అప్పుతేబడిన మొత్తములతోను, బకాయిపడి నిలవవున్న బాకీలతోనుగాని, (మామూలు వ్యాపార వ్యవహారములో కంపెనీ బ్యాంకర్లనుంచి తాత్కాలికంగా తెచ్చిన అప్పులుగాక) చెల్లించిన మూల ధనమూ, ఫ్రీ రిజర్వులు వెరశి మొత్తమునకు మించవచ్చును. అయితే చెల్లించిన మూల ధనమునకూ, కంపెనీ ఫ్రీ రిజర్వులకూ అనగా ఏదైనా నిర్దిష్ట ప్రయోజనమునకు కేటాయించబడని రిజర్వులకూ పైన రు 50,00,000 (యాభై లక్షల రూపాయలకు) మించకుండా ఉండవలెను.

డైరెక్టర్ల బోర్డు అనుమతిని,
ఆర్. కృష్ణస్వామి,
సెక్రటరీ.
హైదరాబాద్, 2—9—'61.

నోటు: పై సమావేశములో హాజరై ఓటు చేయుటకు అర్హత కలిగివున్న ప్రతి మెంబరు ఒక ప్రాక్సీని నియమించుటకు హక్కు కలిగిఉండును. అట్టి ప్రాక్సీ మెంబరుగా అయివుండ నవసరంలేదు.

వివరణ:

1956 కంపెనీస్ ఆక్టు 224 సెక్షన్ క్రింద 22—3—1961 తేదీన కంపెనీ స్థాపించబడింది. స్థాపించబడిన ఒక నెలలోపల డైరెక్టర్ల బోర్డుచే మొదటి ఆడిటరు నియమింపబడవలసినది. అది జరుగకపోవడం వల్ల సర్వసభ్యసమావేశంలో కంపెనీ ఒక ఆడిటర్‌ను నియమించవలసి ఉన్నది. అందువల్ల కార్యక్రమములో ఈ అంశము సమావేశమున ప్రవేశపెట్టబడింది.

2. 1956 కంపెనీస్ ఆక్టు 293 సెక్షన్ నిబంధనల క్రింద, చెల్లించిన మూల ధనము, ఫ్రీ రిజర్వులకు మించి కంపెనీ డైరెక్టర్ల బోర్డు ధనమును అప్పు తీసుకు రావలసిన పక్షంలో, సర్వసభ్య సమావేశంలో తీర్మానము ద్వారా డైరెక్టర్ల బోర్డు, కంపెనీ శాంక్షను పొందవలసి ఉన్నది కంపెనీ వ్యాపార నిర్వహణలో కంపెనీ కొంత సొమ్మును అప్పు తీసుకు రావడం అవసరం అవుతుందని డైరెక్టర్ల బోర్డు భావించింది. అటువంటి సందర్భంలో ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనుటకుగాను, అవసరమైన సొమ్మును అప్పు తీసుకునే నిమిత్తం కంపెనీ అధికారమును పొందివుండటం బోర్డుకు శ్రేయస్కరమని తలంచబడింది. అందువల్ల రెండవ తీర్మానము సభా వేశంలో ప్రవేశపెట్టబడింది.

విదేశాలకు అమెరికా ఆర్థిక సహాయం

వాషింగ్టన్, సెప్టెంబర్ 6—అమెరికా విదేశాలకు సైనిక సహాయానికై 160 కోట్ల డాలర్ల ఖర్చును అమెరికా కాంగ్రెసు ఆమోదించింది. పరిశీలక సంఘం తగ్గించిన 30 కోట్ల డాలర్ల కోతను కాంగ్రెసు ఉపసంహరించివ మొత్తంగా ఆమోదించింది. విదేశ సహాయానికి మొత్తం 365 కోట్ల 75 లక్షల డాలర్ల ఖర్చును ఆమోదించింది.

ప్లవనామ సంవత్సరం
శ్రావణ బహుళ అమావాస్య
1961 సెప్టెంబర్ 9, శనివారం
బహుళ అమావాస్య ఉ. 7—35 గం. వరకు
మఖ: ఉ. 10—41 గం. వరకు
వర్జ్యం: 31—19 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 9, శనివారం

పోర్చుగల్ ఫిర్యాదు

పరిస్థితులు శ్రుతిమించితే, అవసరాన్నిబట్టి గోవా విముక్తి సాధనకు సైనిక చర్య తీసుకోడం కూడా సంభవించవచ్చునని ప్రధాని నెహ్రూ ఇటీవల పార్లమెంటులో చేసిన సూచనను పురస్కరించుకొని భారతదేశానికి దురాక్రమణ బుద్ధి నారోపిస్తూ పోర్చుగల్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది.

గోవాను సొంతముల్లెగా భావించుకొని ఎవ రేమనుకున్నా తన యిచ్ఛవచ్చినట్లు ప్రవర్తిస్తున్న పోర్చుగల్ ఆ విధంగా ఫిర్యాదు చెయ్యడంలో విడ్డూరం ఏమీలేదు. కాని, పోర్చుగల్ తనదిగా చలామణి చేసుకో జూస్తున్నది దొంగసొమ్మని లోకానికంతకూ యిదివరకే తెలుసు. ఈ పరిస్థితిలో అది చేసిన ఫిర్యాదుకు ఎంతమాత్రం విలువ ఉండజాలదు.

గోవాపై పోర్చుగల్ ఆధిపత్యమే దురాక్రమణ. ఆ ఆధిపత్యాన్ని ఎంతకాలానికీ వదలిపెట్టకుండా పెనగులాడడం దురాక్రమణను యింకా కొనసాగించడం. కనుక, గోవాకిప్పుడు తొలగవలసింది పోర్చుగీస్ దురాక్రమణైఉండగా భారతదేశంవల్ల దానికి దురాక్రమణ భయం ఏర్పడిందనడంలో అర్థంలేదు.

భారతీయులైన గోవాప్రజకు పోర్చుగీస్ దురాక్రమణనుంచి విముక్తి కల్పించడం భారత ప్రభుత్వపు విధ్యుక్త ధర్మం. ఈ ధర్మాన్ని భారత ప్రభుత్వం ఏనాడో గుర్తించింది కాని, శాంతి మార్గాన మాత్రమే దానిని సాధించాలన్న స్వనియమానికి కట్టుబడి కడచిన పదునాల్గు సంవత్సరాలుగా అపారమైన నిగ్రహం చూపిస్తూ వచ్చింది. అయితే, పోర్చుగల్‌పట్ల ఈ సంయమనమంతా బూడిదలో పోసిన పన్నీరు చందానయింది.

సైనిక చర్యకు పూనుకోదలిస్తే భారతప్రభుత్వం గోవా స్వాతంత్ర్య సమస్యను ఏనాడో పరిష్కరించి ఉండేది. ఇన్నాళ్లది అపరిష్కృతంగా ఉన్నదంటే, భారతప్రభుత్వం అవలంబించగోరిన సాత్వికవిధానమే దానికి కారణం. ఇప్పటికీ ఆ పద్ధతి నది వర్జించలేదు. కాని ప్రధాని నెహ్రూ సైనిక చర్య ప్రస్తావన ఈ నాడు చేయవలసి వచ్చిందంటే దానికి పోర్చుగల్ తనను తాను నిందించుకోవాలే గాని, భారతదేశాన్ని నిందించి ప్రయోజనం లేదు.

గోవా ప్రజల స్వాతంత్ర్య వాంఛను, భారతదేశంలో లీనం కావాలన్న అభిలాషను గుర్తించి పోర్చుగల్ తదనుగుణమైన చర్యలు తీసుకోడానికి బదులు గోవా తన కండలో కండ యన్నట్లుగా మిథ్యావాదం చేస్తూ, దానిని బలపరచుకోడానికి ఇటీవల కొన్ని విపరీత విధానాలు కూడా అవలంబించ విశ్చయించింది. పోర్చుగల్‌కూ, గోవాకూ అంతరం ఏమీలేదన్న నెపంతో గోవాకు తమ బిడతకీచులను విశేషంగా వలసపంపి అపట వారి సంఖ్యాబలాన్ని వృద్ధిచెయ్యడం ఆ విధానాలలో ఒకటి.

గోవా గోవనులకు కాకుండా చేసి, క్రమేణా బుడతకీచులతో దానిని నింపివేసి, ఈ విధానాన్ని ప్రతిఘటించే గోవనులను హతమార్చి వేసి, శాశ్వతంగా గోవాను పోర్చుగల్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా మార్చివేసుకోవాలని దాని సంకల్పం. ఈ కార్యక్రమం యథేచ్ఛగా కొనసాగించుకోడానికి తాను ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో ఉండి సంపాదించిన ఆయుధబలాన్ని, ఇక్కడ వినియోగించుకునే సన్నాహాలు చేస్తూ ఉన్నది. గోవాలో పరిస్థితులు శృతిమించి రాగాన పడుతున్నవనడానికి యింతకంటే నిదర్శనం యింకేమి కావాలి?

గోవాప్రజలు యీ విపరీత పరిణామాలను యెంతమాత్రం సహించజాలరు. వారి ప్రతిఘటనోద్యమం తీవ్రరూపం దాల్చడం, పోర్చుగీస్ ప్రభుత్వం రాక్షసంగా దాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం అనివార్యం. ఈ పరిస్థితుల్లో చుట్టుపట్లగల సోదర భారతీయులలో సైతం ఉద్రిక్తత పెరిగిపోవడం సహజం. భారత ప్రభుత్వం ఊరకచూస్తూ కూర్చోవడానికి వీలుపడని సందర్భమిది.

గోవా తన రాజ్యంలో సాక్షాత్తు ఒక మండలమే కావి, వలసరాజ్యం కాదన్న పోర్చుగల్ వాదాన్ని మిత్రరాజ్య సమితి యిదివరకే త్రోసిపుచ్చింది. వలస రాజ్యాలకు సామ్రాజ్య ప్రభుత్వాలు స్వాతంత్ర్యప్రదానం చెయ్యవలసిన అవసరాన్ని గురించి కూడా సమితి గట్టిగా హెచ్చరిక చేసి ఉన్నది. కాని పోర్చుగల్ యింతవరకు యీ ఆదేశాలను యేమీ ఖాతరు చెయ్యలేదు, కాని భద్రతాసంఘం ముందు భారతదేశంపై ఫిర్యాదు చెయ్యడానికి మాత్రం సిద్ధపడింది. ఈ వైపరీత్యాన్ని యేమనాలి?

మిత్రరాజ్యసమితి నియమావళిప్రకారం భారతదేశం సైనికచర్యలకు దిగకుండా సమితిపద్ధతులకే కట్టుబడి ఉండాలట. సమితిపద్ధతులకోసం తానంగలార్చేటప్పుడు శాంతియుతంగానే గోవాకు స్వాతంత్ర్యప్రదానం చేసి, సమితి ఆశయాన్ని యెందుకు పాలించ గూడదు?

కటక్ జిల్లాకు వాన వరదల బెడద

సహాయ కార్యక్రమంపై ముఖ్యమంత్రి వివరణ

భువనేశ్వర్, సెప్టెంబరు 8—భారీవర్షాలు బ్రాహ్మణీ నదిలో వరదలు మూలంగా కటక్ జిల్లాలో అనేక గ్రామాలు జలమయమైపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది

కటక్‌నుండి ఉత్తర ఒరిస్సా కేంద్రాలతో, కలకత్తాలో తంతి టెలిఫోన్ మార్గాలు చెడిపోయినవి

కటక్ జిల్లాలో వరద పీడిత ప్రాంతాలపై శాసన సభ్యులు కొందరు నిన్న విమానంలో తిరిగి చూచి వచ్చారు. ఆ ప్రాంతం అంతా నీటితో నిండిపోయిందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ నిన్న శాసన సభలో ఒక ప్రకటన చేస్తూ, బ్రాహ్మణి నది వరదలు ఆందోళన కలిగిస్తున్నవని చెప్పారు. హీరాకుడ్ జలాశయంనుండి వదిలిపెట్టే నీటి పరిమాణం తగ్గించారని కూడా తెలియ చేశారు.

వరదలు, వర్షాల మూలంగా ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు వరద నిరోధక శాఖ కృషి ప్రారంభమైనదని, వరదల్లో చిక్కుకున్న ప్రజలకు విమానాల ద్వారా ఆహారం సరఫరా జరుగుతుందని వివరించారు

నిన్న ఉదయం వరకు కటక్‌లో 48 గంటల్లో 20 అంగుళాలకు పైగా వర్షం కురిసింది.

జ్ఞాపకం ఉన్నంతవరకు లోగడ ఎన్నడూ యింత ఎక్కువ వర్షం పడలేదని ముఖ్యమంత్రి అన్నారు.

ఢిల్లీకి శ్రీ కృష్ణమీనన్ రాక

ఢిల్లీ, సెప్టెంబరు 8— భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల సమావేశంలో పాల్గొని జెనీవా నుండి ఈ దినం ఢిల్లీ చేరుకున్నారు.

పంజాబీ సుబా సమస్య

(1 వ పేజీ తరువాయి)

నిన్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని మాట్లాడినవారిలో పార్లమెంటు సభ్యులు గియాని గురుముఖ్‌సింగ్ ముసాఫిర్, గియానిజైలుల్‌సింగ్‌లు ఉన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్, పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దర్బారా సింగ్‌లు నిన్నమళ్ళీ దేశీయాంగ మంత్రిని కలుసుకొని మాట్లాడిన మీదట శ్రీ కైరాన్ తిరిగి చండీఘర్‌కు వెళ్ళారు. పంజాబ్ కమ్యూనిస్టుల అరెస్టు, శాంతి భద్రత పరిస్థితి వరద పరిస్థితి గూర్చి ముఖ్యమంత్రి దేశీయాంగమంత్రితో చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ గుర్నాంసింగ్ ఢిల్లీకి రావడం, అకాలీలకుడ్ విశ్వాసపాత్రులైన సేత్‌రాంనా శ్రీ హర్‌చరణ్ సింగ్‌లు ఉపరాష్ట్రపతిని కలుసుకోవడంవల్ల పంజాబీ సుబా సమస్యపై పరిష్కారం సమీపించినట్లు ఢిల్లీలో ఆశాభావం చెలరేగిందని "ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి తెలియచేశారు.

అకాలీల వైఖరి సడలింపు?

ఇక అమృతసర్‌లో అకాలీదళ్ ప్రభుత్వంతో పరిష్కారానికి తమ కనీస షరతులను యీ క్రింది విధంగా వివరించారు.

సిక్కులపట్ల విచక్షణకు సంబంధించిన ఆరోపణలను గూర్చి విచారణ చేసే ఉన్నతాధికార సంఘం పంజాబీ సుబా కోర్కెను ...

వరదవల్ల రైలుమార్గానికి అపాయం

రాయపూరు-విజయనగరం మీదుగా రైళ్ల మళ్లింపు

కలకత్తా, సెప్టెంబరు 8—ఆగ్నేయ రైల్వేలో భద్రక్—ఖుర్దారోడ్డు విభాగంలో అయిదు వంతెనల క్రింద ఎక్కువ వరదనీరు ప్రవహిస్తున్నందువల్ల రైలు మార్గానికి అపాయకరంగా ఉన్నట్లు నేడిక్కడి అధికార ప్రకటన తెలిపింది

దాని ఫలితంగా ఖుర్దారోడ్డు భువనేశ్వర్‌ల మధ్య రైళ్ల రాకపోకలు ఆపివేసి వాటిని రాయపూరు-విజయనగరం వర్గానికి మళ్లించడం జరుగుతోంది. ఈ రోజు పూరీ ఎక్స్‌ప్రెస్ రాకపోకలను రద్దు చేశారు. హౌరా—హైదరాబాద్ జనతా ఎక్స్‌ప్రెస్ ఖుర్దా—హైదరాబాదు స్టేషనుల మధ్య మాత్రమే నడుస్తున్నాయని ప్రకటన తెలుపుతోంది

గత కొద్ది రోజులుగా అమిత వర్షాల వల్ల యీ ప్రాంతంలో గల అయిదు రైలు వంతెనల క్రింది నీటిమట్టం అపాయస్థితిని కలిగిస్తోంది. ఈవాళ హౌరాకు రావలసిన మద్రాసు మెయిల్ నెం 8. దాన్‌పూరీ ప్యాసింజర్ ఖుర్దా—భువనేశ్వర్ స్టేషనులలో ఆగిపోయాయి. వాటిని కలకత్తాకు రాయపూరు—విజయనగరంమీదుగా నడిపి చేరుస్తారు నిన్న కలకత్తానుండి బయలుదేరిన నెం 3 మద్రాసు మెయిల్‌ను భద్రక్‌నుండి ఖరగ్పూరుకు మళ్లీ తీసుకొని వెళ్లి రాయపూరు—విజయనగరం మీదుగా ...

బండ్ల రాకపోకలకు అంతరాయం

వరద ప్రాంతాల నుండి విమానాలలో ప్రజల చేరవేత

పోలీసుల తాకీదు

మొత్తం అరెస్టులు

విశ్వంభరశాస్త్రి ఉపవాసం

సియాల్ కోటలో భారత సైన్యాలు

బోనస్ కమిషన్ స్వరూప స్వభావాలు

భారత కార్మిక సమావేశం నిర్ణయిస్తుందని వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 7—ప్రస్తుతం ప్రతిపాదన దశలో ఉన్న బోనస్ కమిషన్ నిర్మాణ స్వరూపం, కర్తవ్యాలు, నిబంధనలను అక్టోబరు 10—11 తేదీలలో బెంగుళూరులో జరుగనున్న భారత కార్మిక సమావేశంలో ఒక స్థిరరూపానికి తీసుకొనివస్తారని కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలి వెల్లడించారు.

ఈ బోనస్ కమిషన్ కర్తవ్యాంశం నిర్ణయించడానికై ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల సంఘం అప్పుడే సమావేశమవుతుందని కూడా చెప్పారు.

ఈ బోనస్ సంఘాన్ని ఏర్పాటు చేసే విషయంలో జరుగుతున్న జాప్యాన్ని గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తంగమణి ప్రారంభించిన చర్చ ఒక అర్ధగంటకాలం జరిగింది ఈ చర్చలకు కార్మిక సంఘాల ప్రతినిధులు 12 మంది మాత్రమే హాజరయ్యారు.

తొమ్మిది నెలల క్రితమే బోనస్ కమిషన్‌ను నియమించడానికి నిశ్చయించి ఉన్నప్పటికీ ఇంతవరకూ దాని స్వరూప స్వభావాల విషయమై ఏలాటి చర్యా తీసుకొనకుండా ఉన్నందుకుగాను శ్రీ లింగమణి ప్రభృతులు ప్రభుత్వాన్ని విమర్శించారు.

విమర్శలకు సమాధానమిస్తూ శ్రీ అబిద్ అలీ, ఈ బోనస్ కమిషన్ కర్తవ్యాలలో ...

రష్యా నుండి ఇంకా ఆర్థిక సహాయం

(1 వ పేజీ తరువాయి)

యుద్ధ ప్రేరేపక క్రియలతో ప్రపంచాన్ని యుద్ధ మార్గంలోకి మేము ఏనాడూ ముందుగా ఈడ్చము."

"ఎందరు ప్రభుత్వాలకు హెచ్చరికతో జాగ్రత్తగా ఉన్నప్పటికీ సోవియట్ జాతి అణ్వస్త్ర యుద్ధ ప్రళయముఖంగా ముందుకు తోయదలచిన వారినందరినీ, అప్పుడిగ్గొంధన చేసి మూలకూర్చోపెట్ట గలుగుతారు" అని కృశ్చేవ్ అన్నారు.

నెహ్రూ ప్రశంస

కృశ్చేవ్ తన ఉపన్యాస ప్రారంభంలో దేశాల మధ్య స్నేహసహకారాల అభివృద్ధి పరచటంలో ప్రధాని నెహ్రూ కృషి చాలావని చేసినదని ప్రశంసించారు

"ప్రధాని నెహ్రూతో నా సమావేశాలు ఎప్పుడూ ఫలవంతంగానే ఉంటూ వచ్చాయి భారతదేశం శాంతిప్రియుల దేశం. ఈ నాటి సమస్యల కెన్నటికో పరిష్కారం భారత కృషివల్లనే లభించింది ఇదేవిధంగా ప్రపంచ శాంతి సుస్థిరతకు భారతదేశం నిత్యం కృషి చేస్తూనే ఉండగలదని ఆశిస్తున్నాను." అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

లెనిన్—స్టాలిన్‌ల గోరీ సందర్శనం

ప్రధాని నెహ్రూ నిన్న అంతటిపని తొందరలోనూ ఏలాగో తీరిక చేసుకుని మాస్కో రెడ్ స్క్వేర్‌లో, లెనిన్—స్టాలిన్‌ల దేహాలు భద్రపరచిన 'మౌసోలియం' సందర్శించి వీరారాధనగా పుష్పగుచ్ఛాలను అక్కడ సమర్పించారు.

ఇతర సోవియట్ నాయకుల గోరీలను కూడా సందర్శిస్తూ ఆ చుట్టుపట్లనే తిరుగుతూంటే మాస్కో ప్రజలు గుంపులుకట్టి ప్రధాని నెహ్రూకు జేజేలు తెలిపారు.

క్రెమ్లిన్‌లోని పురాతనపు ఫిరంగిని జేగంటను కూడా ప్రధాని నెహ్రూ చూచారు.

క్రెమ్లిన్‌లో సంప్రదింపులు

ప్రధాని నెహ్రూ నిన్న రెండున్నర గంటల సేపు ప్రధాని కృశ్చేవ్‌తోఅంతర్జాతీయ పరిస్థితులపై సంప్రదింపులు జరిపారని భారతీయ ...

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ 8—

సవరన్ 8 గ్రాములు	97—00
వాటా బంగారు 10 గ్రాములు	125—85
మూసా బంగారం 10 గ్రాములు	123—75
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	206—50
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)

కోరమాండల్ మేలురకం నరకు	రు. 81—50
	రు. 82—00
మధ్యరకం	రు. 79—50
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా) రెడీ	రు. 189—60
సెప్టెంబరు	రు. 190—50
1962 జనవరి	రు. 162—00
ఆముదం (226—80 కిలోగ్రాము.) తిరువత్తూరు నరకు మద్రాసు వద్ద	రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా సన్నుతో సహా) క్లీన్	రు. 42/00
రాజా అంబు	రు. 41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం	రు. 31/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 8—

వెండి రెడీ	203/30
వాయిదా	203/60
బంగారం రెడీ	124/05
వాయిదా	124/00
సవరను	95/50

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	159—87
అవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	36—06
వేరుసెనగ జనవరి	203—87
ప్రత్తి గింజలు	90—00
వేరుసెనగ రెడీ	44—00
అవిసెగింజలు రెడీ	37—62
అవిసె నూనె రెడీ	17—30
ఆముదం నూనె	33—25
వేరుసెనగ నూనె రెడీ	19—55
మొగలాయిజరిల్లా మార్చి	603—75

న్యూయార్కు ప్రత్తి ధర

(అక్టోబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ 7—

నేటి ప్రారంభ ధర	34—48
నేటి ముగింపు ధర	34—50

ఆటవిడుపు

... పార్లు అంటూవుండేవారు. "వైభవ్రపానం! దీనికి విలువేం వుంది? ఆ రోజు వానమరొచ్చి, మరచెంబు నీళ్ళు లేకపోతే ఏమయ్యేదో! ... ఒక్క పూటకే జగత్తు కదిలిపోయింది వంటో వున్న కాస్తపట్టు వదలిపోయింది 'తెల్లారినతరువాత పెడతానే, తిన్నంత తిండి' అంటే వూరుకొం ...

యూరోప్‌లోని అమెరికా కెనడా సైన్యాల హెచ్చింపు

ఫ్రెంచి సైనికులకు అమెరికా అణ్వస్త్ర శిక్షణ ఇవ్వడానికికూడా నిర్ణయం

వాషింగ్టన్, సెప్టెంబరు 8 — యూరప్‌లోని తమ బలాల సంఖ్యను హెచ్చించడానికి ఇటు అమెరికా కెనడా ప్రభుత్వాలు నిన్న నిశ్చయం ప్రకటించగా, అటు పశ్చిమ జర్మనీ 36 వేల మంది సైనికులను రద్దుచేయడం వాయిదా వేయాలని ఆలోచిస్తున్నది.

ఇది ఇలా వుండగా నిన్న అధ్యక్షుడు కెన్నెడీ అమెరికా అణ్వస్త్రం ప్రయోగంలో ఫ్రెంచి సైనికులకు శిక్షణ యివ్వడానికి అమెరికా ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాన్ని ఆమోదించ వలసిందిగా కాంగ్రెస్‌ను కోరారు.

వచ్చే నెల 20 వేల మంది రిజర్వులను సైన్యానికి పిలిపించడానికి అమెరికా రక్షణ శాఖ నిన్న ఉత్తరువు చేసింది.

2000 మంది యుద్ధదళం వారు ఈ వారంవాడు కెంటకీ నుంచి టర్కీకి వెళ్ళతారని అక్కడ బ్రిటిష్, టర్కీ, గ్రీక్ ఇటలీ దళాలు కూడా జరిపే ఉత్తర అట్లాంటిక్ రాజ్య కూటం సైనిక విన్యాసాలలో పాల్గొంటారని రక్షణ శాఖ తెలిపింది.

బెర్లిన్ పరిస్థితి మరింత అధ్వాన్నమయ్యే పరిస్థితిలో ఎదుర్కొనడానికి మరి కొంత సన్నాహం కూడా చేస్తామని, అమెరికా రక్షణ శాఖ ఉపమంత్రి తెలిపాడు.

కెనడా సైన్యం హెచ్చింపు

కెనడా సాయుధ దళాల సైనికుల సంఖ్య మరి 15 వేలు హెచ్చించామని, దీనితో మొత్తం పదాతి సైనికుల సంఖ్య 1,35,000 అయిందని పౌరరక్షణకోసం ఆరు వారాల సైనిక శిక్షణ లక్షమంది వాలంటీర్లకు యివ్వదలిచామని కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్ నిన్న ఒట్టావాలో కెనడా పార్లమెంటులో ప్రకటించాడు.

కెనడా విదేశాంగ మంత్రి శ్రీ హావార్ గ్రీన్ పార్లమెంటులో ప్రసంగిస్తూ, ప్రపంచం నేడు అణ్వస్త్రయుద్ధం పొలిమేరల్లో వూగిసలాడుతున్నదని, కెనడా వారు తమ వివేకం కోల్పోక "కెనడా ప్రపంచజ్ఞానాన్ని" ప్రదర్శించాలని అన్నాడు.

అమెరికా, ఫ్రాన్స్ ఒడంబడిక

అమెరికా అణ్వస్త్రాలలో శిక్షణ యివ్వడం విషయమై అమెరికా—ఫ్రాన్సులు జరుపు కొన దలచిన ఒడంబడిక, ఇతర ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలతో చేసుకున్న ఒడంబడిక వంటిదేనని, అణ్వస్త్రాలతో నిర్మాణం వాటి రహస్యం మొదలయినవేవీ దీనివల్ల ఇతరులకు తెలియవని అమెరికా అధ్యక్ష భవన అధికారులు నిన్న తెలిపారు. కాని, ఈ ఒడంబడిక వర్గీకృతమైన సమాచారాన్ని, రక్షణ పథకాల అభివృద్ధికి వినియోగించే పక్షంలో బదిలీచేయడానికి, అణ్వస్త్రాల పద్ధతిలోని 'న్యూక్లియర్' భాగానికి చెందని సమాచారాన్ని ఫ్రాన్సుకు తెలుపడానికి అవకాశమిస్తుందని ఈ అధికారు లన్నారు.

బాన్ ఆలోచనలు

పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినోవర్ బాన్ ఒక పత్రికా ప్రతినిధుల విందులో ప్రసంగిస్తూ ఈ సెప్టెంబరు నెలాఖరులో 36 వేలమంది సైనికులు సైన్యం నుంచి విరమించవలసి వుందని, వీరిని రిజర్వులో వుంచాలనే విషయమై ఆలోచిస్తున్నామని అన్నాడు. ఈయన ఉత్తర అట్లాంటిక్ కూటం సైన్యం జనరల్ లారిన్‌నార్ స్టాడ్‌తో సైనిక పథకాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

పశ్చిమ జర్మనీ పార్లమెంటు దిగువ సభ నేడు సమావేశమై అత్యవసర పరిస్థితులలో 18 సంవత్సరాలు 60 సంవత్సరాల మధ్య వున్న వారిని సైన్యంలో భర్తీ చేయడానికి అవకాశమిచ్చే ప్రతిపాదన విషయమై ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

తూర్పుజర్మనీ బెదరింపు

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ ప్రచారశాఖ ప్రధానాధికారి ప్రొఫెసర్ ఆల్‌బర్ట్‌నోర్డెన్ నిన్న గౌరాలో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, తూర్పు జర్మనీ ఈ సంవత్సరాంతంలోగా రష్యాతో శాంతి ఒడంబడిక జరుపుకొన్న తర్వాత పశ్చిమ బెర్లిన్‌కు విమానయానం అడుగులో పెడుతుందని అన్నారు.

ఆక్రాకు మొరార్జీ ప్రయాణం

ఆస్ట్రియా, హంగరీ, అమెరికా దేశాలలో నెల పర్యటన

ఢిల్లీ, సెప్టెంబరు 8—అక్రాలో జరుగనున్న కామన్వెల్తు దేశాల ఆర్థికమంత్రుల వార్షిక సమావేశానికి హాజరయ్యే నిమిత్తం భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఢిల్లీనుండి బొంబాయికి వెళ్ళి, అక్కడ నుండి అక్రాకు వెళ్లనున్నారు.

అక్రానుండి వీరు వియన్నాకు వెళ్లి అక్కడ జరిగే అంతర్జాతీయ అభివృద్ధి, పునర్నిర్మాణాల బ్యాంకు అనుబంధ సంస్థల (బోర్డుల) సమావేశంలో పాల్గొంటారు.

అటు పిమ్మట భారతప్రభుత్వ ప్రతినిధిగా హంగరీ, అమెరికాలలో పర్యటిస్తారు.

శ్రీ మొరార్జీ చేసే ఈ విదేశాల పర్యటన మొత్తం నాలుగు వారాల కాలాన్ని తీసుకొంటుంది.

అమెరికాలో పర్యటించే సందర్భంలో శ్రీ మొరార్జీదేశాయ్, న్యూయార్కు పట్టణంలో భారత పెట్టుబడి కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ కేంద్రం భారత దేశంలోని పరిశ్రమల అభివృద్ధి, పన్నుల విధానాలను గురించిన సమాచారాన్ని అమెరికా పెట్టుబడిదారులకు అందజేస్తుంది. భారత దేశంలోని వివిధ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పెట్టుబడిదారులు పలువురు అనక్తిని వెలిబుచ్చుతున్నట్లు తెలుస్తోంది. అందువల్ల ఈ భారత పెట్టుబడి కేంద్రం భారత వాణిజ్య సంస్థలకూ, అమెరికా పెట్టుబడిదారులకూ సాన్నిహిత్యం కల్పించి, భారత దేశంలో వీరి సంయుక్త పెట్టుబడులతో నూతన పరిశ్రమలను నెలకొల్పేటట్లు చేయడానికై కృషి చేస్తుంది.

శ్రీ దేశాయ్ వాషింగ్టన్‌లో సెప్టెంబరు 26 నుండి 29 వరకు ఉంటారు. ఈ సందర్భంలో వీరు అమెరికా ప్రభుత్వోద్యోగులనూ, ప్రపంచ బ్యాంకు ఉద్యోగులనూ కలుసుకొని తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో వీరు భారత దేశానికి చేసే సహాయాన్ని గురించి చర్చిస్తారు.

వీరు ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయానికి కూడా వెళ్లి, అక్కడ జరిగే సభలో మహాత్మాగాంధీజీ జీవితాన్నీ, బోధలనూ గురించి ప్రసంగిస్తారు.

తెల్లిచ్చేరి ఎన్నికల వివాదం

ఓడిపోయారనుకొన్న కృష్ణయ్యర్‌కు గెలుపు

తెల్లిచ్చేరి, సెప్టెంబరు 8—కేరళ మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ కేరళ శాసనసభకు తెల్లిచ్చేరి నియోజకవర్గం నుండి పదిఓట్ల ఆధిక్యతతో ఎన్నికయ్యారని ఎన్నికల న్యాయస్థానం నేడు ప్రకటించింది.

క్రితంలో శ్రీ కృష్ణయ్యర్‌కు ప్రత్యర్థిగా నిలిచి గెలిచిన శ్రీ కున్హిరామన్ (కాంగ్రెసు) ఎన్నిక చెల్లదని తెలియచేసింది.

క్రితంలో జరిగిన కేరళ మధ్యంతర ఎన్నికలలో శ్రీ కున్హిరామన్‌కు 28380 ఓట్లూ, శ్రీ కృష్ణయ్యర్‌కు 28357 ఓట్లూ పడడంవల్ల శ్రీ కున్హిరామన్ గెలిచినట్లు ప్రకటించారు.

దానిపై శ్రీ కృష్ణయ్యర్, ఓట్లను పునగణించాలని పిటీషన్ పెట్టుకున్నారు ఫలితంగా శ్రీ కృష్ణయ్యర్‌కు 28,360 ఓట్లూ, శ్రీ కున్హిరామన్‌కు 28,369 ఓట్లూ వచ్చాయి. విచారణ కొన్ని నెలలపాటు జరిగింది. చివరకు వీరికి వచ్చిన ఓట్లలోనుండి ఆక్షేపణీయమైన ఓట్లనూ, డబల్ ఓట్లనూ తీసివేయగా శ్రీ కృష్ణయ్యర్‌కు 28,357 ఓట్లూ, శ్రీ కున్హిరామన్‌కు 28,347 ఓట్లూ వచ్చినట్లు తేలింది. అందువల్ల శ్రీ కృష్ణయ్యర్ గెలిచినట్లు ఎన్నికల న్యాయస్థానం ప్రకటించింది.

ఈ విచారణలో శ్రీ కృష్ణయ్యర్ తరపున 108 మంది సాక్షులనూ, శ్రీ కున్హిరామన్ తరపున 107 మంది సాక్షులనూ విచారించారు.

ఎన్నికలలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు వీరిద్దరూ చేసుకొన్న పరస్పరారోపణలను ఈ న్యాయస్థానం నిరాకరించింది. ఖర్చులు ఎవరివి వారే భరించాలని తెలిపింది.

శ్రీ మీనన్‌తో అమెరికా ప్రతినిధి చర్చలు

రోం, సెప్టెంబరు 8—భారతదేశ ముఖ్య ప్రతినిధిగా గత బుధవారం 14 రాజ్యాల లావోస్ మహాసభలో పాల్గొన్న రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న విమానంలో జెనీవా నుండి రోం నగరానికి వచ్చారు.

శ్రీ మీనన్ బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్యాల సమావేశంనుండి గత బుధవారం జెనీవాకు వెళ్లారు. జెనీవాలో అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ అవెరెల్ హారిమన్ నిన్న ఉదయం ఫలహార సమయంలో శ్రీ కృష్ణమీనన్, భారత ఉప ప్రతినిధి శ్రీ ఆర్థర్‌లాల్‌తో సంభాషణలు జరిపారు.

తర్వాత శ్రీ హారిమన్ జెనీవా విమానాశ్రయానికి వచ్చి శ్రీ కృష్ణమీనన్‌కు వీడ్కోలు చెప్పారు.

లావోస్ మహాసభ భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి చర్చించేందుకు సహాధ్యక్షులు బ్రిటన్, రష్యా ప్రతినిధులు రోంలో కలుసుకుంటారని తెలుస్తున్నది.

శ్రీ మీనన్ నిన్న సాయంకాలం రోం నుండి భారతదేశానికి బయలుదేరారు.

రాబడి పన్నులో రాష్ట్రాల వాటా

తగుదల విషయం పరిశీలనకు హామీ

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 8—కంపెనీల చట్టంలో ఇటీవల చేసిన మార్పుల వల్ల వసూళ్ళకోసం ఏర్పాటుచేసిన రాబడి పన్ను మొత్తం తగ్గిపోయినట్లు, ఆ మేరకు తమకు రావలసిన వాటా కూడా తగ్గిపోయిందని అనేక రాష్ట్రాలు నివేదించినట్లు ఆర్థిక వ్యవహారాల మూడో విచారణ సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. కె. చాందా చెప్పారు.

విచారణ సంఘం తమ నివేదికను తయారుచేయడంలో యీ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటుందని కూడా తెలియచేశారు.

5 గురు సభ్యులుగల విచారణ సంఘం యీ నెల 3 వేదీనుండి యిక్కడ గుజరాత్ ప్రభుత్వంతో, యితర సంస్థలు, ప్రజా ప్రతినిధులతో చర్చలు సాగిస్తున్నారు.

చిత్తూరుజిల్లాలో బంగారు నిధులు

గిట్టుబాటుగా కన్పించలేదట

ఢిల్లీ, సెప్టెంబరు 8—చిత్తూరు జిల్లా కుప్పం తాలూకాలోని బిసానత్తం ప్రాంతంలోని బంగారు నిధులను భూగర్భ శాస్త్రజ్ఞులు పరిశీలించారని, ఏమంత గిట్టుబాటుగా కన్పించలేదని శ్రీ యస్. వి. కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర గనుల శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ లోక్‌సభలో అన్నారు.

అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతంలో బంగారు గనుల త్రవ్వకాల పరిశీలన 1960 నుండి సాగుతున్నదని, తృతీయ ప్రణాళికా కాలంలో కూడా ఈ కార్యక్రమం యథావిధిగా సాగుతుందని మంత్రి అన్నారు.

బ్యాంకు నిల్వల భీమా పథకం

లోక్‌సభలో బిల్లుకు ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 7—

ప్రస్తుతం ప్రతిపాదనలోఉన్న బ్యాంకు నిల్వల భీమా పథకం, వాణిజ్య బ్యాంకులలోని 60 లక్షల పద్దులలో 42 లక్షల పద్దులకూ (అంటే 75 శాతం), పబ్లిక్ — లా 480 క్రిందవచ్చే నిధులను మినహాయించి ఇతర బ్యాంకులలోని డబ్బు నిల్వలలో నూటికి 20 వంతుల పద్దులకూ వర్తిస్తుందని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

బ్యాంకు నిల్వల భీమా సంస్థ బిల్లును సభలో ప్రవేశపెడుతూ శ్రీ భగత్, సహకార బ్యాంకులలోని డబ్బు నిల్వకు యీ పథకం వర్తించదని చెప్పారు. ఈ పథకం అమలులోనికి వచ్చిన కొలదికాలానికే బ్యాంకుల నిల్వలు పెరిగి బ్యాంకులే అభివృద్ధి చెందుతాయని తాము ఆశిస్తున్నా మన్నారు. అమెరికాలో ఈ పథకాన్ని అమలు జరుపడం వల్ల బ్యాంకులు బాగా అభివృద్ధి చెందుతాయని అన్నారు.

ఈ పథకాన్ని అమలు జరుపడానికై ప్రస్తుతం యీ బిల్లు రూపంలో ప్రతిపాదిస్తున్న ఈ సంస్థ, ప్రపంచంలో రెండవది కాగలదని అన్నారు.

ఈ బిల్లును లోక్‌సభ నేడు మూజువాణిగా ఆమోదించింది. శేషు ప్రతిబంధకమూ విడివిడిగా చర్చిస్తారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికై ఈ బిల్లును అందరికీ పంచి పెట్టాలన్న ప్రతిపాదనను నిరాకరించారు.

ప్రస్తుతం ఈ బిల్లు వల్ల రూ 1500 నిల్వలకు కూడా భీమా సౌకర్యం లభిస్తుంది. దీన్ని ఇంకా కొంచెం ఎక్కువ మొత్తానికి పరిమితం చేయాలని సభ్యులు కొందరు కోరారు.

ఈ పథకాన్ని సహకార బ్యాంకులకు కూడా వర్తించేటట్లు చేయాలని కోరారు.

బ్యాంకుల నన్నిటినీ జాతీయం చేయాలని కమ్యూనిస్టు సభ్యులు కోరారు.

ఈ పథకంలో స్టేట్‌బ్యాంకులూ, దాని అనుబంధ బ్యాంకులనూ చేర్చే విషయమై సభలో అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి. డా: కృష్ణస్వామి చేర్చాలని కోరారు. కమ్యూనిస్టు సభ్యులైన శ్రీ వాసుదేవన్ నాయర్ శ్రీ ప్రభాత్‌కర్‌లు వ్యతిరేకించారు.

ఈ భీమా సంస్థ డైరక్టర్ల బోర్డులో ఈ పథకం క్రింద ఉండే బ్యాంకుల ప్రతినిధులు ఒక్కొక్క బ్యాంకుకూ ఇద్దరు చొప్పున ఉండాలని శ్రీ ఎన్. సి. భరూచా వాదించారు.

చర్చలకు సమాధానమిస్తూ శ్రీ భగత్ ప్రస్తుతం ఈ భీమాను వర్తింపజేసే బ్యాంకు నిల్వ పరిమితిని రూ 1500 కంటే ఎక్కువ చేయడానికి వీలుకాదని అన్నారు. ఈ సంస్థ నిధులను దండిగా సేకరించిన అనంతరం ఈ పరిమితిని ఎక్కువ చేయుడానికి సాధ్యపడుతుందని అన్నారు.

బ్యాంకులు ఇచ్చే ప్రీమియం ఖర్చుల క్రిందికి జమ వస్తుందని, అందువల్ల పన్ను విధించడమంటూ జరుగదని అన్నారు.

ఈ సంస్థ క్రిందికి వచ్చే బ్యాంకుల రహస్యాలు ఈ సంస్థ డైరక్టర్లకు తెలుస్తూ ఉంటాయి గనుక, ఈ డైరక్టర్ల బోర్డులో ఆ బ్యాంకుల ప్రతినిధులను నియమించడానికి వీలులేదని అన్నారు.

స్టేట్‌బ్యాంకును, దాని అనుబంధ బ్యాంకులనూ ఈ పథకం క్రిందికి తీసుకొని రావాలనే వాదాన్ని బలపరుస్తూ, ఈ సంస్థను స్నేహపూరితమైన వాతావరణంలో నెలకొల్ప దలచామని చెప్పారు. స్టేట్‌బ్యాంకును వదలిపెడితే ఇతర బ్యాంకుల విధానం ఇంకొక విధంగా ఉంటుందన్నారు. ఈ పథకం విజయవంతం కావడానికే స్టేట్‌బ్యాంకును చేర్చామని చెప్పారు.

ఈ సంస్థ తగు మాత్రం నిధులను సేకరించిన అనంతరం అమెరికాలో వలెనే బ్యాంకుల నిల్వల భీమా పథకాన్ని అమలు జరిపే విషయాన్ని పరిశీలిస్తారని చెప్పారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచే వీలులేదు

లోక్‌సభ సభ్యుల విజ్ఞప్తికి మంత్రి స్వరణ్‌సింగ్ జవాబు

ఢిల్లీ, సెప్టెంబరు 8—తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో నేలబొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 970 లక్షల టన్నుల నుండి 12 కోట్ల టన్నులకు పెంచాలనీ, ఈ రాక్షస బొగ్గును దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేసే రవాణా సదుపాయాలను కూడా పెంచాలనీ నేడు లోక్‌సభలో కొందరు సభ్యులు చేసిన విజ్ఞప్తిని కేంద్ర ఉక్కు, ఇంధనాల శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిరాకరించారు.

దేశంలోని నేలబొగ్గు ఉత్పత్తి, సరఫరాల విషయమై లోక్‌సభలో అర్ధగంట కాలం చర్చించారు. ఈ సందర్భంలో ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న జాతీయ నేలబొగ్గు ఉత్పత్తి అభివృద్ధి సంస్థను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విఠల్‌రావు తీవ్రంగా విమర్శించారు. దక్షిణభారతదేశంలోని నేలబొగ్గు అవసరాలు పూర్తిగా తీరాలంటే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాలలోని నేలబొగ్గు గనులను అభివృద్ధి చేయవలసి ఉంటుందని అన్నారు.

సరఫరా విధానంలో ఎటువంటి లోపాలు లేకుండా చేయాలనీ, ఎక్కువగా శుద్ధిచేసే కేంద్రాలను స్థాపించాలనీ సూచించారు.

ఈ చర్చలను ప్రారంభిస్తూ పంజాబ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ రాంకృష్ణ గుప్త, తృతీయ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచాలనీ, అదేవిధంగా సరఫరా విధానాన్ని కూడా అభివృద్ధి చేయాలనీ, మొగల్ సరాయ్ ప్రాంతానికి ఉత్తరాన గల ప్రాంతాలకు కూడా సరఫరా సౌలభ్యాన్ని కలిగించే నిమిత్తం గరహ్వా—రాబర్ట్స్‌గంజ్‌ల మధ్య నూతన రైలు మార్గాన్ని నిర్మించి బొగ్గు సరఫరాకై కోరే రైలుపెట్టెలను ఇవ్వడంలో కోత విధానాన్ని కొనసాగించకుండా చూడాలనీ కోరారు.

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థను విమర్శిస్తూ శ్రీ విఠల్‌రావు, 1959—60లో దీని ఉత్పత్తి ధర మరీ ఎక్కువగా ఉండిందన్నారు. వెంటనే గిరిధర్ ప్రాంతంలో నూతన బొగ్గు ఉత్పత్తి పథకాలను అమలుజరుపాలని సూచిస్తూ, జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థ ఈ ప్రాంతంలో బొగ్గును ఉత్పత్తి చేయడానికి నిరాకరించడం, టన్నుకు రూ. 4 వంతున కమీషన్ తీసుకొని ఎవరైనా కాంట్రాక్టరు ఈ పనిని నిర్వహించాలని భావించడం చాలా శోచనీయమని అన్నారు.

సింగరేణి బొగ్గు గనుల కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని చేయనందుకుగాను కేంద్ర ప్రభుత్వాన్ని కూడా విమర్శించారు. బొగ్గు గనులలో పనిచేసే కార్మికులకు ఇంకా కొంచెం మెరుగుగా ఉండే ఉద్యోగ నిబంధనలను కల్పించాలని కోరారు.

ఈ చర్చలలో శ్రీ ఎ. సి. గుహ, శ్రీ హెచ్. సి. మధుర్, శ్రీ బ్రజ్‌రాజ్‌సింగ్, శ్రీ సిబ్బన్ లాల్ సాక్సేనా, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ అరబిందో ఘోశాల్ పాల్గొన్నారు.

ఈ చర్చలకు సమాధానమిస్తూ కేంద్ర ఉక్కు, ఇంధనాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తృతీయ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచాలంటే, పరిశ్రమలు, తదితర రంగాల లక్ష్యాలను కూడా మార్చవలసి ఉంటుందనీ, పైగా దానికి అవకాశాలు కూడా తక్కువగా ఉన్నాయనీ, అందువల్ల అది సాధ్యపడేది కాదని చెప్పారు.

బొగ్గు సరఫరా విషయమై ప్రసంగిస్తూ, రవాణా విధానం అభివృద్ధి చెందినప్పటికీ తక్కువ వినియోగదారులకు కొంత నష్టంగానే ఉన్నదనీ, ఈ పరిస్థితులలో కూడా ప్రభుత్వం ముఖ్యంగా కలకత్తా, ఢిల్లీ వంటి పెద్ద నగరాలలో వంటకు బొగ్గును ఉపయోగించుకొనే వారి అవసరాలను తీర్చడానికై ప్రయత్నిస్తూ ఉన్నదని, ప్రభుత్వ రంగంలోని బొగ్గు గనుల అభివృద్ధిని ప్రతిసంవత్సరం పరిశీలిస్తూనే ఉంటారనీ, అందువల్ల ఒకదానిలో ఏదైనా కొంత లోపం జరిగితే, రెండవదానిలో దాని జరుగుతుందనీ అన్నారు. ఈ విధానంలో ఇందులో ఏ రంగానికైనా అసలు మొదట కేటాయించిన దానికంటే ఎక్కువ కేటాయింపుల నివ్వడానికి తా మేమాత్రం సంకోచించనని అన్నారు.

బొగ్గుగనుల సమీపంలో శక్త్యుత్పాదక కేంద్రాలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. దీని ప్రకారం నూతన బొగ్గుగనుల త్రవ్వకానికి వేసే పథకాలలో, వాటిప్రక్కనే శక్త్యుత్పాదక కేంద్రాలను నెలకొల్పే అవకాశాలను కూడ కల్పించడానికై కృషి చేస్తుందన్నారు.

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థలను అది ఉత్పత్తి చేసిన బొగ్గు పరిమాణాన్ని బట్టి విమర్శించడం సమంజసం కాదని తెలుపుతూ, త్వరలోనే ఈ సంస్థ బొగ్గు ఉత్పత్తిని పెంచుతుందనీ, అప్పుడు విమర్శకులు తమ అభిప్రాయాలు సరియైనవి కాదని తెలుసుకోగలరనీ అన్నారు.

జపాన్ సహకారంతో స్థాపించిన కేర్గాలి బొగ్గు శుద్ధి కేంద్రం విషయమై ప్రసంగిస్తూ, అది అనుకున్నంత బొగ్గును శుద్ధి చేయడం లేదనీ, అయినా అభివృద్ధిని సాధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ఈ చర్యలు ఫలించగలవని తాను ఆశిస్తున్నాననీ అన్నారు.

పశ్చిమతీర ప్రాంతాలకూ, దక్షిణ ప్రాంతాలకూ భారత నౌకా సంస్థలు ఈ బొగ్గు రవాణాను కొనసాగించగలవనీ, దీనివల్ల వాటికి కూడా చేతినిండా పని లభించినట్లే అవుతుందనీ తాను ఆశిస్తున్నానన్నారు.

బొగ్గు ఉత్పత్తి విషయంలో ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గురించి మాట్లాడుతూ, ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. అయితే బొగ్గు ఉత్పత్తికి సంబంధించిన ఏ కార్యక్రమమైనా, నిర్ణీతమై ఉన్న లక్ష్యంలోని అంతర్భాగంగా ఉండవలసిందేనని కూడా అన్నారు.

త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ, తదితరులూ కలసి జరిపే సమావేశాలలో బొగ్గు రవాణాకు కేటాయించవలసిన వ్యాగన్ల విషయాన్ని సవిస్తరంగా చర్చిస్తారని తెలిపారు.

ధరల విషయంలో ప్రభుత్వం జాగ్రత్త

శ్రీ భగత్ వివరణ

ఢిల్లీ సెప్టెంబరు 7—దేశంలోని ధరల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ, దేశ ఆర్థిక పరిస్థితి శ్రేయస్సు దృష్ట్యా అవసరమైనప్పుడు తగు గుణ పరివర్తన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హెచ్. సి. మధుర్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ భగత్, 1951—59 సంవత్సరాలలో టోకు వ్యాపారంలోని ధరలలో చాలా వరకు పిలాటి పెరుగుదల లేకపోయినప్పటికీ, వినియోగదారుల కొనుగోలు ధరలు గణించదగిన స్థాయిలో పెరిగాయనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు.

ఈ పరిస్థితికి ముఖ్యంగా కొరియా పరిస్థితివల్ల ముడి సరుకుల ధరలు పెరిగి 1951 లో టోకు వ్యాపారం ధరలు విపరీతంగా పెరిగిపోవడమేనని అన్నారు. 1952 తరువాత టోకుగాగానీ చిల్లరగాగానీ ధరలు ఏమంత హద్దుమీరి పెరగలేదని అన్నారు.

కేంద్రపాలిత ప్రాంతాలలో నూతన పాలన విధానాలు

ఢిల్లీ, సెప్టెంబరు 8—కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రభుత్వం అమలు జరుపనున్న నూతన పాలక విధానాలను గురించి రాబోవు లోక్‌సభ సమావేశంలో ఒక శాసనాన్ని ప్రతిపాదించనున్నట్లు దేశీయాంగశాఖమంత్రి తెలియజేశారు. ఈ విషయమై ఇంకా అంతిమ నిర్ణయాలు జరుగలేదనీ, ప్రభుత్వ తీవ్ర పరిశీలనలో వున్నదనీ మంత్రి అన్నారు.

నాగాప్రాంత ప్రజా ప్రతినిధులకు అన్ని రకాల రక్షణ వసతులు ఏర్పాటు చేయుటం జరిగిందనీ, కీ: శే: డాక్టర్ అవోకు కూడా హెచ్చుగా రక్షణ సిబ్బందిని ఏర్పాటుచేసి వుండెదనీ విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు.


'భారత్' వారి
ప్రఖ్యాత
పేము కుర్చీలు
అన్నిచోట్లా చాలా అవసరం.
అమ్మకానికి తయారు. ఒకసారి సందర్శించండి.
శ్రీ జయభారతం అండ్ కో (రిజిస్టర్డ్)
182, రాయపేట హైరోడ్, మద్రాసు 14.
సచిత్ర ఉచిత క్యాటలాగుకై అడగండి.
JBA/2

అపూర్వ ఆరోగ్యానికి అనందమైన చమత్కారము
స్వస్తిక్ మెడిసినల్ కేస్ట్రాయిలు
స్వస్తిక్

మీ అమ్మకు మీరు-టినోపాల్‌ని గురించి చెప్పాలి!
ప్రతి వారును టినోపాల్ వాడుచున్నారు.
మీ అమ్మాయి తెల్లని దుస్తులు నిజంగా తెల్లగా ఉండాలని ఉందా మీకు! కాని-అప్పుడప్పుడు శుభ్రమైన గుడ్డలు కూడా బూడిదరంగులో వెలవెలలాడుతూ ఉంటాయి!
తెలుపు నూలు గుడ్డలను, రేయాన్ గుడ్డలను ఉతకడంతోటే సరిపోదు. మంచువంటి తెలుపు వచ్చుటకు ఉతికిన తర్వాత వాటికి టినోపాల్ పెట్టండి. అవును, టినోపాల్ ఎంతో ఆశ్చర్యం గొలుపుతుంది. అది ఎంతో పొదుపు చేకూరుస్తుంది కూడా. ఈ రోజే టినోపాల్ కొనండి.
కొంచెము టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును
తయారుచేయువారు:
సుహృద్ గెయిగి లిమిటెడ్
పత్రిక డిస్ట్రిబ్యూటర్లు:
సుహృద్ గెయిగి ట్రేడింగ్ లిమిటెడ్, పి.బి. బాక్స్ 965, బొంబాయి 1.
TEL
SISTA'S-SG-146



మొహంజొదారో కాలంనుండీ భారతీయ వస్త్రాలు...
బౌద్ధకాలం నాటి చిత్రాలలో...
ఆనాటి కాలం నుండి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన భారతీయ వస్త్ర సంప్రదాయం...
ఇప్పుడు మొత్తం 48 దేశాలకు బిన్నీ వస్త్రాలు ఎగుమతి అవుతున్నాయి.
నాణ్యతకు కట్టుదిట్టాలు:
బిన్నీ సాలుకు దాదాపు 9 కోట్ల గజాలబట్ట ఉత్పత్తిచేస్తుంది. అందులో కొన్నిరకాలు: చొక్కాగుడ్డలు • ఖాకీ డ్రిల్లు • రంగు బట్టలు • చలువచేసినవి తువ్వాళ్లు • మడతచెరగని సూటుగుడ్డలు • టస్సూర్లు • యూనియన్ ఫేబ్రిక్స్ • సిల్కుచీరలు వగైరా.
బిన్నీ-బట్టలకు పేరుబడ్డది
WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO LTD MADRAS
THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS CO LTD BANGALORE
Subsidiaries of —
BINNY & CO. (MADRAS) LTD
మీకు కావలసిన బిన్నీ గుడ్డలన్నీ అనుమతిపొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తుల వద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.
బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి గుడ్డ.

అమెరికా నిర్ణయంపై ప్రపంచ విమర్శలు

కెనడా బ్రిటన్ సమర్ధన

ఢిల్లీ, సెప్టెంబర్ 6—రష్యా మూడవసారి అణ్వస్త్ర పాటవ పరీక్షకు పూనుకుంది గనుక, తనుగూడా ఆరంభిస్తానని అమెరికా చేసిన ప్రకటనకు ప్రపంచ దేశాలన్నీ ఆక్షేపించాయి.

అమెరికా భూగర్భంలోనూ, భూమిమీదనూ, వాతావరణంలోనూ అణ్వస్త్ర పరీక్ష జరుపడాన్ని భారత ప్రభుత్వం నిరసిస్తున్నదని భారతప్రభుత్వ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు తెలిపాడు.

బ్రిటన్ ప్రశంస

లండన్, సెప్టెంబర్ 6—అమెరికా, ప్రయోగశాలలలోనూ, భూగర్భంలోనూ అణ్వస్త్ర పరీక్షలకు పూనుకోవడం, రష్యా పాత తృగా వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షకు పూనుకోడాన్నిబట్టి సమర్ధనీయమేనని నేడు బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్య చేశాడు.

బ్రిటన్ ఇప్పట్లో అణ్వస్త్ర పరీక్షలకు పూనుకునే ఉద్దేశ్య మేమీ లేదని ఆయన అన్నాడు.

కెనడా సమర్థన

ఆల్బెర్టా, సెప్టెంబర్ 6—కెనడా విదేశాంగ మంత్రి శ్రీ హొవార్డ్ గ్రీన్ నిన్న రాత్రి ఇక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, రష్యా మరల అణ్వస్త్ర పాటవ పరీక్షలకు పూనుకొనడంవంటి అఘాతం మానవ జాతికి మరెప్పుడూ కలిగి వుండదని అన్నాడు.

"సోవియట్ యూనియన్ మరల అణ్వస్త్ర పరీక్షకు పూనుకొనడానికి నాలుగు కారణాలు వుంటుందనుకుంటాను. ఒకటి రాయబారాలు జరుపగలబలం, రెండు: గృహచ్ఛిద్రాలు, మూడు: భయపెట్టదలచుకోవడం, నాలుగు: దుష్ట నిర్ణయం. వాతావరణంలో మృత్యుధూళి కలిపడంవల్ల మహావిపత్తు ఏర్పడగలదని నా నమ్మకం" అని ఆయన అన్నాడు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలతో అణ్వస్త్ర పరీక్షకు పూనుకోవడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారని ఆయన ప్రశంసించాడు.

న్యూజీలాండ్ ప్రధాని ఆశ్చర్యం

వెల్లింగ్టన్, సెప్టెంబర్ 6—అమెరికా మరల అణ్వస్త్ర పరీక్ష సాగించనున్నందుకు న్యూజీలాండ్ ప్రధాని శ్రీ కీత్ జె. హొలియోక్ ఆశ్చర్యం ప్రకటించాడు.

"సంఘటనలు ఇలాటి పరిణామాలకు దారితీయడం విచారకరమని, ఇది అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని హెచ్చించి, ప్రమాదకరమైన ఘాతక స్థాయికి తీసుకుని వెళ్ళుతుందని ఆయన ఆందోళన ప్రకటించాడు.

"ఈ చివరి గడియలలోగూడ (అమెరికా) బ్రిటన్ అగ్రరాజ్యాలు నిరాశపడిన ప్రపంచమానవాళి అభ్యర్ధనపై మరల సంప్రతింపు లకు పూనుకుంటాయని ఆశిస్తున్నాను" అని ఆయన అన్నాడు.

జపాన్ నిరసన పత్రం

వాషింగ్టన్, సెప్టెంబర్ 7—అమెరికాలోని జపాన్ రాయబారి శ్రీ కోయిచిరో అసాకాయి నిన్న 'అమెరికా ప్రభుత్వానికి అది (అమెరికా) ప్రభుత్వం ప్రారంభించ దలచిన అణ్వస్త్ర పరీక్షకు నిరసనగా జపాన్ ప్రభుత్వం పంపిన లేఖను అందజేశాడు.

మృత్యుధూళి అన్నది పొలికేక - ట్రూమన్

న్యూయార్క్, సెప్టెంబర్ 6—అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ హారీ ట్రూమన్ నేడు న్యూయార్క్‌లో ఉదయం ఫలహారానికి ముందు వాహ్యాళిలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ మృత్యుధూళి అనే మాట వట్టి పొలికేక వంటిదన్నాడు.

అణ్వస్త్ర పరీక్షల పునఃప్రారంభం విషయంలో మీరు కెన్నడీ నిర్ణయాన్ని ఆమోదించారా?—అని ప్రశ్నించగా ఈ పరిస్థితిలో ఆయన అంతకంటే ఏమీచేయలేడని సమాధానమిచ్చాడు.

"మనం మన మనస్సులోని ఉద్దేశ్యాలకోసం అవసరమైతే అన్ని పరీక్షలూ చేయాలి—ఎక్కడబడితే అక్కడ. మృత్యుధూళి అనేదంతా వట్టి పొలికేక. ఒక్కచోట 100 యాటం బాంబులు ప్రేలి నప్పటికన్నా హెచ్చు మృత్యుధూళి రోజూ సూర్యమండలం నుంచి రాలుతూనే వుంది" అని ఆయన అన్నాడు.

బిజెర్టాలో ఫ్రాన్సు దౌర్జన్యం

బెల్‌గ్రేడ్ సభ పక్షాన మార్షల్ టిటో నిరసన

సమితి, సెప్టెంబర్ 7—బిజెర్టాలో జటిలంజరిగిన ఫ్రాన్సు దౌర్జన్యానికి యూగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్యాధినేతల మహాసభ పక్షాన భద్రతా మండలికి నిన్న నిరసన తెలిపాడు.

ఫ్రాన్స్ భద్రతా మండలి, మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాలను అమలు పరచడానికి నిరాకరించడం ఫలితంగా ప్రత్యక్షంగానే యుద్ధ విరమణ సంధిని పరుసగా ఉల్లంఘించిందని, ఇది ప్రపంచ శాంతికే భంగకరమని ఆయన అన్నాడు. ఈ సందర్భంలో ఆయన నిన్న బిజెర్టాలో ఫ్రెంచి సైనికుల కాల్పులకు నలుగురు కార్మికులు మరణించడం, 20 మందికి గాయాలు తగలడం ఉదహరించాడు.

నెహ్రూకు టాంగన్యీకా ప్రతిపక్షం నిరసన

దార్ ఎస్ సలాంలో ఇందిరా గాంధీ చెప్పిన మాటలపై

నైరోబీ, సెప్టెంబర్ 6—గతవారం దార్—ఎస్—సలాంలో తమ పార్టీని గురించి శ్రీమతి ఇందిరా గాంధీ చేసిన ప్రకటనను ఒక పక్షం రోజులలో ఉపసంహరించుకోవాలనీ—లేకుంటే తామేదో చేస్తామని—బెదిరిస్తూ టాంగన్యీకాలోని ప్రతిపక్షమైన ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ భారత ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక లేఖ పంపుతున్నట్లు తెలుస్తోంది.

ఏకైక పక్ష విధానంలోని చెడుగేమిటో తనకు అవగతంకావడం లేదనీ, ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా ఉండాలన్న భావంతో ఒక ప్రతిపక్షాన్ని ఏర్పాటుచేసే విధానాన్ని తాను నిరసిస్తాననీ—శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారనీ, వారిలా చెప్పడం దురదృష్టమేగాక, అనవసరమనీ టాంగన్యీకా ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు పక్షంలోని ప్రచార శాఖ కార్యదర్శి శ్రీ ఫ్రెడెరిక్ ఒమిదో నిన్న ఇక్కడ తెలియజేశారు.

"ఇక్కడున్న మా రాజకీయ సమస్య లన్నింటినీ కూలంకషంగా అవగతం చేసుకున్నట్లుగా ఆమె చెప్పిన యీ మాటలు ప్రత్యక్షంగా మమ్మల్నను ఉద్దేశించి చెప్పినవే. ఆమె ఇలా చెప్పివుండకూడదు. అందువల్ల ఈ దేశంలో, మేము అనుసరించవలసిన రాజకీయ వ్యవస్థను గురించి ఆమె మాకు నిర్దేశించే విధంగా చెప్పే మాటలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాము" అని కూడా శ్రీ ఒమిదో చెప్పారు.

టాంగన్యీకాలోని ప్రతిపక్షం విషయమై శ్రీమతి ఇందిరాగాంధికున్న అభిప్రాయాలు ఎట్టివైనప్పటికీ, భారతదేశంలో తన తండ్రి ప్రభుత్వానికి కూడా ఒక ప్రతిపక్షం ఉన్న దన్న విషయాన్ని ఆమె అంగీకరించక తప్పదు కదా!"

"ప్రస్తుతం శ్రీమతి ఇందిరాగాంధి తన మాటలను ఉపసంహరించుకోని పక్షంలో శ్రీ నెహ్రూ టాంగన్యీకాలో పర్యటించడానికై వచ్చినప్పుడు మేము వారి జీవితం చాల క్లిష్ట పరిస్థితిలో పడేటట్లు చేస్తాము" అని కూడా శ్రీ ఒమిదో చెప్పారు.

"ఆఫ్రికా ఆర్థిక రంగాన్ని నిరంతరం భారతీయులు దోచుకొంటున్నందుకు కూడా మేము తీవ్రంగా నిరసనను తెలియజేశాము. ఇక్కడున్న భారతీయులు ఆఫ్రికా జాతీయులలో కలిసి భారతీయులు ఆఫ్రికా జాతీయులలో కలిసిపోవాలి. స్వాతంత్ర్యం పొందిన తరువాత తమకు పరిహారం చెల్లించాలనీ, లేదా కొన్ని అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరకూడదు. వాటికోసం ఆశించకూడదు" అని కూడా శ్రీ ఒమిదో అన్నారు.

రేడియో

(ఆదివారం, సెప్టెంబర్ 10)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 'అమరవాణి, సంస్కృత కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 7—30 బెంగారీబాయ్: ఖయాల్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8—35 సుబద్ద సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 'బచ్చోం కేలియే', మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి: స్త్రీల కార్యక్రమం, 1—45 విరామ సంగీతం, 1—50 తె. వా., 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం: పిల్లల కార్యక్రమం, 3—00 తరుణభారతి: యువజనుల కార్యక్రమం, 4—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగరవాణి': కార్యక్రమం, 7—00 తె. వా., 7—30 సర్దార్‌పుక్కు, నాటిక (హిందీ), 8—00 చిత్రసీమ, 8—30 బెంగారీబాయ్: ఖయాల్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—45 బెంగారీబాయ్: ఖయాల్, 10—00 జంత్రసమ్మేళనం: ఎ. ఐ. ఆర్. వాద్య బృందం, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో ఉదయం: 7—45 ఎం. ఎల్. వసంతకుమారి: గాత్రం, తిరువళ్ళూర్ సుబ్రహ్మణ్యం: వయొలిన్, తంజావూర్ కృష్ణమూర్తిరావు మృదంగం, టి. ఎస్. విల్వాద్రి అయ్యర్: ఘటం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం, 4—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 డి. కె. పట్టమ్మాళ్, 9—15 సంగీత సాహిత్య సామరస్య ప్రశంస: అలిగితే వదం (హుస్సేని) విప్పె అప్పారావు గారితో పరిచయం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: లక్ష్మీ నృసింహ స్తోత్రం: ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం, 7—30 త్యాగరాజ కృతి సమారాధనం: సుగంధా రామన్, శకుంతలా రామన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి: చిన్నపిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 జె. సుబ్బలక్ష్మి: వీణ, 1—00 బడేగులాం అలీఖాన్, 1—30 లలిత సంగీతం: టి. పూర్ణచంద్రరావు, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—00 తరుణభారతి: యువజనుల కార్యక్రమం, (హైదరాబాదునుండి రిలే), 4—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పలత: శ్రోతలు కోరిన పాటలు, 8—00 వింజమూరి లక్ష్మి: గాత్రం, డి. పాండురంగరాజు: వయొలిన్, డి. రామమోహనరావు: మృదంగం, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: టి. పూర్ణచంద్రరావు, 9—45 అపూర్వకీర్తనలు: ఓలేటి వెంకటేశ్వర్లు, 10—00 జె. సుబ్బలక్ష్మి: వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 పి. ఆర్. మణి: క్లారినెట్, 8—00 మధుర గీతం, 8—15 కడలూర్ ఎస్. సుబ్రహ్మణ్యం గాత్రం, తిరుచ్చి బాలసుబ్బరాయులు: వయొలిన్, శచీంద్ర కృష్ణన్: మృదంగం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం: అతికళా మంజేశ్వర్, 1—30 గాన మంజరి, 1—40 హిం. వా., 1—50 గీత మంజరి, 2—10 గోటువాద్యం, వయొలిన్: నిలయవిద్వాంసులు, 2—30 జానకి స్వామినాథన్ 4—00 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 కోయంబత్తూర్ శకుంతలాదేవి, 7—30 కౌసల్యా రామకృష్ణారెడ్డి: వీణ, 8—00 తంగం అయ్యాదురై, 8—30 తిరుప్పాపులియూర్ రాజం: వయొలిన్, 9—00 మధురై ఎస్. కృష్ణన్, 9—30 భక్తిపాటలు 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., 10—45 ఆటవిడుపు: పిల్లల కార్యక్రమం, నిర్వహణ: పి. ధనలక్ష్మి, మధ్యాహ్నం: 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా., 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 కదంబం, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 రుక్మిణీకల్యాణం: కథా కాలక్షేపం, మన్నార్ గుడి సాంబశివన్, 9—00 ఆం. వా., 9—45 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

కొత్తకోట శ్రీ రంగస్వామి శ్రీ రాఘవేంద్రస్వామి దేవస్థానం వంతెన ప్రారంభోత్సవం కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణశెట్టి ఇటీవల జరిపారు

పశ్చిమ ఇరియన్‌కు హాలెండ్ పాలననుంచి విముక్తి సమస్య

తటస్థ నాయకుల పత్తాసుకై శ్రీ సుకర్నో విఫలయత్నం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 7—పశ్చిమ ఇరియన్ (పశ్చిమ న్యూగినియా)ను డచ్చివారి నుంచి విడిపించుకునేందుకు తటస్థ రాజ్యాధినాయకుల పత్తాసును ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో సంపాదించలేకపోయారని రాజకీయ పరిశీలకులు అన్నారు.

తటస్థనాయక సమావేశ తీర్మానంలో అల్జీరియా, అంగోలా, ట్యునీసియా, కాంగో, దక్షిణాఫ్రికా, పాలస్తీనా, మ్యాచాలోని గుఆంతనామోలలో వలస తత్వాన్ని ఖండించారు. కాని పశ్చిమ ఇరియన్ గురించి అసలు ఏ ప్రస్తావన రాలేదు. బాండుంగ్ సమావేశ పద్ధతిలో మరొకసారి ఆసియా-ఆఫ్రికా సమావేశం జరగాలని శ్రీ సుకర్నో తన ఉపన్యాసంలో చేసిన సూచనను గురించి కూడా తీర్మానంలో ఏమీ లేదు.

వాషింగ్టన్‌కు రాయబారం కొంత ఉపశాంతి

కాని శ్రీ సుకర్నో, మాలీ అధ్యక్షుడు శ్రీ కీతాలను వాషింగ్టన్‌కు రాయబారం పంపిన అప్పచెప్పడంలో బెల్‌గ్రేడ్ సమావేశం వల్ల తమ దేశానికేమీ ప్రత్యేక లాభం చేకూరనప్పటికీ శ్రీ సుకర్నోకు కొంత సంతృప్తి కలిగి ఉండవచ్చుని పరిశీలకుల భావన. అధ్యక్షులిద్దరూ వాషింగ్టన్‌కు వెళ్ళి కృశ్చేవ్ కెన్నెడీ సత్వర సమావేశ ఆవశ్యకతను గురించి అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీతో సంప్రదింపులు జరిపి సత్కార్యాన్ని సఫలవంతం చేసుకు రావలసిన బాధ్యత శ్రీ సుకర్నోపైన ఉన్నది.

పాక్ పశ్చిమ విభేదాలపై అభిప్రాయ భేదాలు

పాక్ పశ్చిమ విభేదాలను గురించి 25 తటస్థనాయకుల అభిప్రాయాలూ రెండు కోవలకు చెంది ఉన్నాయి. ఇందులో ఒక వర్గానికి ప్రతినిధి శ్రీ సుకర్నో. పాక్ పశ్చిమ ఆదర్శాల ఘర్షణ ప్రస్తుతపు ముఖ్య సమస్య కాదనీ వలస తత్వమే ప్రధాన సమస్య అని శ్రీ సుకర్నో అభిప్రాయం. రెండవ వర్గానికి నాయకుడు భారత ప్రధాని శ్రీ నెహ్రూ. పాక్ పశ్చిమ యుద్ధ ప్రమాదాన్ని శ్రీ నెహ్రూ నొక్కి చెప్పారు. మారణ అస్త్రాయుధాలతో యుద్ధం ప్రారంభం అవకాశంటూ జరుగుతే సర్వ ప్రపంచ వినాశం తప్పదు. అప్పుడు వలస తత్వాలు ఎక్కడా కనుపించవు. కాబట్టి పాక్ పశ్చిమ సంఘర్షణ నేటి ప్రధాన సమస్య అని శ్రీ నెహ్రూ భావం. శ్రీ నెహ్రూను సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే, బర్మా ప్రధాని శ్రీ ఉనూ బలపరచారు.

శ్రీ సుకర్నో అనుచరుల ప్రతివాదం: యుద్ధం ప్రారంభం అనే అయింది—అల్జీరియా అంగోలా మొదలయిన సమస్యల రూపంలో. వాటన్నిటి ప్రధాన సమస్యలన్నింటికీ ముఖ్య కారణం వలస తత్వం.

రోమ్‌కు బర్మా ప్రధాని ప్రయాణం

తటస్థరాజ్యాధినాయక సమావేశం ముగిసిన పిదప బర్మా ప్రధాని శ్రీ ఉనూ నిన్న రోంకు రైలులో బయలు దేరారు. అక్కడినుంచి వాక్స్ (స్విట్జర్లాండు)కు వెళ్ళి రెండు రోజుల యిడి రంగూన్‌కు తిరిగి వెళ్లుతారు.

ట్యునీషియా స్వదేశాగమనం

ట్యునీషియా ప్రధాని శ్రీ బూర్గిబా స్వదేశానికి నిన్న బయలు దేరారు. అధ్యక్షుడు శ్రీ టిటో విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

శ్రీ బూర్గిబా స్వదేశానికి బయలుదేరే ముందు మాలీ అధ్యక్షుడు శ్రీ ఎం. మోడిబో కీతాను కలుసుకొన్నారు.

పశ్చిమ బెర్లిన్ మేయర్ హర్షం

బెర్లిన్, సెప్టెంబరు 7—"జర్మనీ, పశ్చిమ బెర్లిన్ సమస్యను గురించి తటస్థ రాజ్యాధినాయకులు జరిపిన చర్చలు నాకు చాలా సంతృప్తి కలిగించినవి. ఈ విషయమై బెల్‌గ్రేడ్ సమావేశం చేసిన తీర్మానం ఉచితంగా ఉన్నది. ముఖ్యంగా భారతప్రధాని శ్రీ నెహ్రూ స్వేచ్ఛ పశ్చిమజర్మనీ ప్రశంసించకుండా ఉండలేను" అని పశ్చిమ బెర్లిన్ మేయర్ శ్రీ విల్లీ బ్రాంట్ అన్నారు.

ఫ్రాన్సు ప్రభుత్వంపై కాంబోడియా ప్రధాని విమర్శ

అల్జీరియా విషయంలో ఫ్రాన్సు ప్రభుత్వం చేయరాని పొరబడ్డు కొలది తప్పులు చేస్తున్నదని కాంబోడియా ప్రధాని శ్రీ నరదోం సిహనౌక్ అన్నారు.

శ్రీ సిహనౌక్ ఇంకా ఇట్లా అన్నారు:—"ఫ్రాన్సు ప్రభుత్వం బలమైనదే. కాదనను. కాని ఫ్రాన్సు నాయకులు చేసిన ఇంకా చేస్తున్న తప్పుల ఫలితాలు పైబడిన తరువాత కూడా ఫ్రాన్సు ప్రభుత్వం ఇంకా మనగలుగుతుందను కోను—అని ఫ్రాన్సులో కొందరికి చాలాసార్లు చెప్పాను. అల్జీరియా విషయంలో ఫ్రాన్సు ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోనిపక్షంలో అల్జీరియాతో సంబంధాలు పూర్తిగా విషమిస్తాయి. దక్షిణ వియత్నాం విషయంలో పట్టినగతే తిరిగి పట్టుతుంది. ఫ్రాన్సుపై అమెరికా ముద్రప్రభావం బాగా పోయింది. ఫలితంగా ఫ్రాన్సుకే ముప్పు."

ఫ్రాన్సు - మొరాకో సంబంధాలు

ఫ్రాన్సు—మొరాకో సంబంధ బాంధవ్యాలలో గణనీయమైన మెరుగు కనుపిస్తున్నదని మొరాకో ప్రభువు హసన్ అన్నారు.

"ఫ్రెంచి సైనికులు మొరాకోనుంచి సెప్టెంబరు 29 న పూర్తిగా వెళ్లిపోవడంతో క్లిష్టమయిన సమస్య పరిష్కారమవుతుంది. ఇక ఇతర సమస్యలపై దృష్టిని కేంద్రీకరించవచ్చును." అని కూడా మొరాకో ప్రభువు అన్నారు.

అల్జీరియన్లకు వారి సరిహద్దులలోనే స్వాతంత్ర్యం ఇవ్వాలని శ్రీ హసన్ అభిప్రాయపడినారు.

శ్రీమతి లావన్ హత్యానేరం

అనుమానంపై ఒకరి అరెస్టు

బాంగ్‌కాక్, సెప్టెంబరు 6—తాయ్‌లాండ్ నటరాణి శ్రీమతి లక్ష్మీలావన్ హత్యానేరం విషయంలో తాయ్‌లాండ్ పోలీసులు నేడొక వ్యక్తిని అరెస్టు చేశారు.

శ్రీమతి లక్ష్మీలావన్ ఇంటిలో పనిమాలిగా పని చేస్తూ ఉండిన ఈ వ్యక్తి తాయ్‌లాండ్ ఈశాన్య దిశపున్న అడవులలో బడి లావోస్‌కు పారిపోతూ ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. ఇతనితో పాటు శ్రీ లక్ష్మీలావన్ గృహంలో పనిమాలిగానే పనిచేస్తూ ఉండిన ఇంకొక వ్యక్తిని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఆ వ్యక్తి ఇంకా పట్టుబడలేదు.

శ్రీమతి లావన్ హత్యకు ప్రతీకార వాంఛయే ముఖ్యకారణమని తాము భావిస్తున్నామనీ, ప్రస్తుతం పట్టుబడిన అనుమానితుని పూర్తిగా ప్రశ్నించిన అనంతరం ఇంకా పలువురి పేర్లు బయటపడగలవని తాము భావిస్తున్నామనీ పోలీసులు తెలిపారు.

కాశిం ప్రకటనపై కువాయత్ ఖండన

కువాయత్, సెప్టెంబరు 6—కువాయత్‌లోని ఇరాక్ యుద్ధఖైదీలను చిత్రహింసల పాలు చేస్తున్నట్లు ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీంకాశిం చేసిన ఆరోపణ నిజంకాదని కువాయత్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

కువాయత్ ఇరాక్‌లోని అంతర్భాగమేనన్న ఇరాక్ ప్రధాని వాదాన్ని ఖండిస్తూ, ఇరాక్ ప్రభుత్వాన్నికూడా, మేజర్ జనరల్ అబ్దుల్ కరీంకాశిం ప్రభుత్వంతో సహా ఇరాక్—కువాయత్‌ల పరిహద్దులను గుర్తించాయనీ, ఈనాడు ఇరాక్‌లో ఉన్న చారిత్రక, భౌగోళిక పాఠ్యగ్రంథాలలోని దేశపటాలలో కూడా ఈ సరిహద్దు స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నదనీ కువాయత్ ప్రభుత్వం తన ప్రకటనలో తెలియజేసింది.

ఇంగ్లాండులో వైద్యుల కొరత

పోర్ట్స్‌మత్, సెప్టెంబరు 7—బ్రిటన్‌లోని ప్రభుత్వ వైద్యశాఖలు, భారతీయ తదితర కామన్వెల్తు దేశాల వైద్యులుకూడా వచ్చి పని చేయటంవల్లనే ఇప్పటి మాత్రపు పుష్టితో ఉన్న, ఇంక కామన్వెల్తు దేశాల వైద్యులు రావటం తగ్గనున్నందువల్ల, వైద్యకళాశాలలలో అర్హులైన ప్రతి విద్యార్థీ, ఎక్కువ సంఖ్యకై చేర్పు కోవాలని డా: ఎలియట్ నిన్న వైద్య సంఘంలో తెలిపారు.

ప్రస్తుతం బ్రిటన్ జనాభాకు 2300 మందికి ఒక వైద్యునికు చొప్పున మాత్రమే ఉన్నారట.

అమెరికా జాతిద్వేష వాదుల దౌష్ట్యం

రాబర్ట్ కెన్నెడీ, హూవర్‌ల బొమ్మల దహనం

అన్నిస్‌టన్, సెప్టెంబరు 6—ఇక్కడున్న జాతి విచక్షణవాదులు నేడు అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెన్నెడీ ఆకారంలో చేసిన బొమ్మనూ, అమెరికా నేర పరిశోధనశాఖ డైరక్టర్ శ్రీ జె. ఎడ్గార్‌హూవర్ ఆకారంలో చేసిన బొమ్మనూ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 25 మంది పాల్గొన్నారు.

ఈ దహనకాండకు పూర్వం జాతీయ హక్కులపార్టీ ఏర్పాటు చేసిన సభలో 200 మంది పాల్గొన్నారు. అయితే వర్షం కురవడం వల్ల చాలామంది ఇండ్లకు వెళ్లిపోయారు. 25 మంది మాత్రమే ఈ బొమ్మలకు జరిగిన దహనకాండను చూడడానికి మిగిలారు.

జాతి విచక్షణను నిర్మూలించాలని కోరుతూ నీగ్రో జాతీయులు ఒక బస్సులో ప్రయాణం చేస్తుండగా, దానికి నిప్పు పెట్టిన 9 మంది విచక్షణ వాదులను అరెస్టు చేయడానికి శ్రీ హూవర్ మనుష్యులే కారణం. శ్రీ రాబర్ట్ కెన్నెడీ శ్రీ హూవర్‌కు ఉన్నతోద్యోగి. అందువల్లనే వారి బొమ్మలను జాతి విచక్షణ వాదులు దహనం చేసి తమకోపాన్ని వెళ్ల బోశారు.

ఉగాండాకు స్వదేశీ ప్రభుత్వం

ప్రసాదించే విషయమై సెప్టెంబరు 18 న చర్చలు

లండన్, సెప్టెంబరు 7—పిదప స్వాతంత్ర్యానికి దారితీసే విధంగా, ప్రస్తుతం ఉగాండాకు స్వయం పరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేసే విషయమై ఈ నెల 18 న లండన్‌లో రాజ్యాంగ చర్చలను ప్రారంభిస్తారు. బ్రిటన్ వలస ప్రాంతాల వ్యవహారాలశాఖ వెలువరించిన ప్రకటన ప్రకారం ఈ సమావేశానికి బ్రిటన్ వలస మంత్రి శ్రీ ఇయాన్ మెక్లోడ్ అధ్యక్షత వహించి, ప్రస్తుతం బ్రిటన్ ధర్మకర్తృత్వాధికారం క్రింద ఉన్న ఉగాండాను స్వయం పరిపాలనా వ్యవస్థగల ప్రాంతంగా రూపొందించడానికి సహాయపడతారని తెలుస్తోంది.

అమెరికాపై క్యూబా ఫిర్యాదు

తనపై దండయాత్ర చేయనున్నట్లు సమితికి లేఖ

మిత్రరాజ్య సమితి, సెప్టెంబర్ 6—అమెరికా క్యూబాపై పోర్టోరికో ద్వీపానికి ఆవలఉన్న కొన్ని స్థావరాలనుంచి, క్యూబాలోని గ్వాంటనామో (అమెరికా స్థావరం) నుంచి, పనామాలోని స్థావరం నుంచి దండయాత్రలు జరుపడానికి సైనికులకు శిక్షణయిచ్చి, ఆర్థికసహాయం చేస్తున్నదని క్యూబా ప్రతినిధి నేడు మిత్రరాజ్య సమితికి పంపిన నివేదికలో ఆరోపించింది. నెల కిందట క్యూబా అమెరికాపై చేసిన ఫిర్యాదు ఈ నెల 19 తేదీన ప్రారంభమయ్యే మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో చేర్చాలని ఆయన యీ నివేదికలో కోరాడు.

డచ్చివారి పడవ ఇండొనీషియా స్వాధీనం

గ్రీకు నౌకకు సహాయంగా వెళ్లిన సందర్భంలో

మకాయిడెన్, సెప్టెంబరు 6—ఒక గ్రీకు నౌకకు సహాయపడే నిమిత్తం ఇండొనీషియా జలాలలో ప్రవేశించిన డచ్చివారి తల్లేరు (టగ్) పడవను ఒకదానిని ఇండొనీషియా నౌకాదళం వారు గత శుక్రవారంనాడు స్వాధీనపరచుకొని ఇండొనీషియా తీరంలోని పులావ్‌సాంబారేవుకు తరలించుకొని వెళ్ళారని నేడిక్కడికి తెలియ వచ్చింది.

654 టన్నుల బరువుగల గ్రీకునౌక సహాయం కోసం అర్థించే సమయానికి డచ్చివారి తల్లేరు పడవ 28 మంది సిబ్బందితో సింగపూర్ రేవు వద్ద ఉండినదని తెలుస్తోంది.

గ్రీకునౌకకు సహాయం కావలసి వచ్చిన ప్రాంతంలో డచ్చివారికి చెందిన ఈ "స్మాట్ హాలెండ్" అనే పేరుగల తల్లేరు పడవ మినహాగా వేరే తల్లేరు పడవలేవీ లభ్యంకావు. అందువల్ల డచ్చివారి తల్లేరుపడవ గ్రీకునౌకకు సహాయపడే నిమిత్తం ఇండొనీషియా జలాల్లో ప్రవేశించవలసి వచ్చిందట.

అమెరికా అణ్వస్త్ర పాటవ పరీక్ష

నెవాడాలో సన్నాహాలు పూర్తి

వాషింగ్టన్, సెప్టెంబర్ 6—నెవాడాలో అణ్వస్త్ర పాటవ పరీక్ష జరుపడానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయాయని అమెరికా ప్రభుత్వాధికారులు తెలిపారు.

కాని, తమ కింకా ఏ తేదీనాడు పరీక్షలు ప్రారంభించవలసినదీ, ప్రభుత్వంనుంచిఉత్తర్వులు రాలేదని అమెరికా అణుశక్తి పరిశోధక సంఘం అధికారులు తెలియజేశారు. అయితే, సెప్టెంబర్ ఆఖరు వారంలో మొదటి పరీక్ష జరుగవచ్చునని ఇక్కడ అందరూ భావిస్తున్నారు.

ఎనివెటోక్ పరీక్షాస్థలం నెవాడాలోని భూగర్భ పరీక్ష స్థలమంత చక్కగాలేదని, పసిఫిక్ సముద్రంలోని ఎనివెటోక్, ఆటోల్‌లలో ఎప్పుడు భూగర్భ పరీక్షలు జరుగలేదని అణుశక్తి పరిశోధక సంఘం అధికారులు తెలుపుతున్నారు.

అణ్వస్త్ర ప్రయోగాలవల్ల అలాస్కాలో మృత్యుధూళి

వాషింగ్టన్, సెప్టెంబర్ 7—రష్యా మొన్న తిరిగి ప్రారంభించిన అణ్వస్త్ర పరీక్షల ఫలితంగా రాలిన మృత్యు ధూళి, అలాస్కా ప్రాంతంలో పరిశోధనలలో కనిపించినదని, అమెరికా ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ అబ్రహాం రిబికోఫ్ నిన్న వర్తమానం అంపారు.

వివిధ ప్రాంతాల గాలినిబట్టి చేసిన పరిశీలనలలో ఘనపు మీటరు వాయువులో ఏడు మైక్రో క్యూరీల రేడియో ఆక్టివిటీ బయల్పడిందనీ, ఆగస్టు 30 వరకూ అంతవరకూ గాలిలో వున్న సాధారణ రేడియో ఆక్టివ్ శక్తికి ఇది 30 రెట్లు ఎక్కువగా ఉన్నదనీ, అయినా ప్రస్తుతంలో ప్రజారోగ్యానికేమీ ప్రమాదం లేదని వైద్యులు చెప్పారని ఈయన తెలిపారు.

పగందరకంటె తక్కువకే
15 రోజుల వరకే
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్వస్ నిర్మాణం. 10 సంవత్సరములకు గ్యారంటీ. సైజు 10½"



జ్యూయెల్ క్రోమ్ రు. 30 38.
15 జ్యూయెల్స్ క్రోమ్ రు. 90 48.
17 జ్యూయెల్స్ క్రోమ్ రు. 100 58.
21 జ్యూయెల్స్ క్రోమ్ రు. 120 68.
వెంటరహించిన ఏ వాచీకైనా రోల్డుగోల్డు కేసు నిమిత్తం రు. 5/- అదనం, తపాలా ఖర్చులు రు. 2/- ఏజెంట్లు కావలెను. కేటలాగ్ కోసం వ్రాయండి.
ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY—1

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

భవాని ఆర్ట్ సిల్క్ అండ్ కాటన్ జమకానాలు, బెడ్‌షీట్లకు మంచి కమీషన్ పద్ధతిపై ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను. వివరాలకు:
PASUPATHI INDUSTRIALS,
46, BHAVANI P.O., S.I.

అద్దెకు

విజయవాడ, పూర్ణానందంపేట కొత్త సుబ్బారావు రోడ్డుమీద ఆఫీసుకుగాని, వ్యాపారానికిగాని, కాపురానికిగాని పనికివచ్చే విశాలమైన బిల్డింగు అద్దెకు యివ్వబడును. వివరములకు: బ్రాంచి ఆఫీసు, లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఆఫ్ ఇండియా, బిసెంట్‌రోడ్డు, విజయవాడ—2.

PERSONAL

నా తండ్రిగారు గాదిరాజు కోటేశ్వరశర్మగారు 31—8—1961 రాత్రి 11 గంటలకు స్వర్గస్థులైనారు. నిత్యకర్మ ప్రారంభించి జరుగుచున్నది. మా నాయనగారి మిత్రులందరి చిరునామాలు నావద్ద లేనందున వారికి స్వయముగా వ్రాయజాలక యీ విధముగా తెలుపు కొనుచున్నాను. గాదిరాజు నాగేశ్వరశర్మ.
అనంతవరం, తెనాలి తాలూకా.

పోయినది

ఎస్. ఎస్. ఎల్. సి. 57769 వి. నెంబరుగల రిజిష్టరు, మరికొన్ని గుడ్డలతోనున్న సంచి తెనాలి, విజయవాడ రైలులో 25—1—61న పోయినది దొరికినవారు నాకు పంపప్రార్థన.
S. VENKATA SIVALINGAM,
S/o SREE RAMULU
Kollur (P.O.), (Tenali Taluq).

ప్రకటన

మావద్ద బంగారు కవరింగు నగలు తయారగుచున్నవి. అందమునకు, మన్నికకు "గణేష్" నగలనే కొనండి. క్యాటలాగుకు నేడే వ్రాయండి.
గణేష్ గోల్డు కవరింగు వర్క్సు,
S. O. పాలవరం, కృష్ణా.

అప్పులు

అడ్వాన్సు రు. 300/— రు.600/—లేదా రు. 1200/—తీసుకొండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు. 2— వంతున తీర్చుకొనండి.
SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

★ ఆంధ్రప్రభ ★
సచిత్రవారపత్రిక
64 పేజీలు 13-9-61 25 న. పై.

నవలలు
పతివిహీన .... 'లత'
అనాథ .... 'కొలకలూరి'

కథలు
చిన్నతమ్ముడు .... 'కుంపట్ల'
ఆడినమాట .... పాలగిరి వేణు, అక్కిరాజు జయదేవ్
ఎన్నికల పంచతంత్రం .... 'రావూరు'
రాజకీయ బేతాళ పంచవింశతి .... ముళ్ళపూడి వెంకటరమణ
వినాయక రూపకలనం (వ్యాసం) .... తిరుమల రామచంద్ర

ప్రమదావనం
ఎలర్జీ : జవాబులు

చిత్రప్రభ
హిందీ చిత్రసమీక్ష : చిత్రలోకంలో వగైరా

బాలప్రభ
చదువుసంధ్యలపట్ల శ్రద్ధ, పరిశ్రమ.... 'జయశ్రీ'
వారఫలాలు : మన ఢిల్లీ లేఖ
కెన్యా .... కెన్యాటా .... సంపాదకీయం
మధ్య పేజీల్లో: దయానదన్ కార్నివల్‌లో రాజ్‌కపూర్

గరీబ్....   వైద్యసేవా నైపుణి



నే నెప్పుడు వచ్చినా డాక్టరుగారు తెపు చేసుకుంటూ ఉంటారు!
డాక్టరుగారు నిపుణులు.
దేనిలో నిపుణులు?
మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో.

లోక్‌సభ:

దక్షిణాదిని హిందీ విశ్వ విద్యాలయం

ప్రస్తుతం అవసరంలేదని నిర్ణయించినట్లు శ్రీమాలి వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 7—దక్షిణ భారత దేశంలో హిందీ విశ్వవిద్యాలయస్థాపన అవసరాన్ని గురించి పరిశీలించిన విశ్వ విద్యాలయాల గ్రాంటుల సంఘం "కొత్తగా హిందీ విశ్వ విద్యాలయం స్థాపించటంకన్నా ప్రస్తుతం ఉన్న విశ్వ విద్యాలయాల్లో హిందీ శాఖలను పెంపొందించుకోవటం శ్రేష్ఠం." అని సూచించినట్లు, నేడు లోక్‌సభలో విద్యామంత్రి డా కె. యల్. శ్రీమాలి శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

"మొదట హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయాన్నే హిందీ విశ్వవిద్యాలయంగా మార్చాలని, భాషా పునర్విభజన సంఘ సూచనపై అనుకొన్నాము. కాని ఆంధ్ర ప్రభుత్వం అందుకు వ్యతిరేకించింది.

యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం, దక్షిణ ప్రాంతాల హిందీ విశ్వవిద్యాలయ స్థాపన విషయం అవసరం వచ్చినప్పుడు తర్వాత చూచు కోవచ్చునని, అంతవరకూ ప్రస్తుతం దాక్షిణాత్య విశ్వవిద్యాలయాల్లోని హిందీ శాఖలకు అవసరమైన సహాయమంతా చేయాలని భావించారు." అని శ్రీ మాలీ వివరించారు.

ఈ విషయంలో అనుబంధ ప్రశ్నలు హిందీ భాషలో సభ్యులు అడిగినమీదట, మంత్రి కూడా హిందీలోనే సమాధానాలు చెప్పటంతో ఇంగ్లీషులోకి అనువాదం కావాలంటూ సభ్యుల నుండి కలోలం బయలుదేరింది.

సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు, "ఇది దక్షిణదేశీయులకు సంబంధించిన విషయం గనుక సమాధానాలు మంత్రి ఇంగ్లీషులోనే చెప్పవచ్చునని సూచించారు.

"ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్వాధీనం చేసుకోకపోతే, వేరే కొత్తగా హిందీ విశ్వ విద్యాలయాన్ని ఆంధ్రలో స్థాపించటానికి ప్రభుత్వానికి వచ్చిన ఆటంకం ఏమిటి"ని ఆచార్య రంగా ప్రశ్నించారు.

"ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తీసు కోటానికిగాని, వేరే హిందీ విశ్వ విద్యాలయాన్ని స్థాపించటానికిగాని ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది అంటూ ఏమీ లేదు. కాని యు. జి. సి. సంఘం సూచించినట్లు దక్షిణ విశ్వ విద్యాలయాలలో హిందీశాఖలను బలపరచటం వల్ల, అనుకొన్న లక్ష్యం నెరవేరుతుందని తోచింది" అని శ్రీ మాలి సమాధానం ఇచ్చారు.

హిందీ విశ్వవిద్యాలయస్థాపనకు ముఖ్యంగా అవసరమైన శాస్త్రీయ, సాంకేతిక గ్రంథాలు హిందీలో ప్రచురించటంలో ఏమాత్రం అభివృద్ధి సాధించారని డా॥ అప్పసూరంబ అడిగారు.

ప్రస్తుతం హిందీ విశ్వవిద్యాలయం స్థాపించే అభిప్రాయంలేదని విద్యామంత్రి బదులు చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల చదువులు

ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు చదువులు చెప్పించే పథకాల వివరణలను, ప్రభుత్వ వివిధ మంత్రిశాఖల వారూ సంప్రదించుకొని తయారు చేస్తున్నారని విద్యామంత్రి డా॥ శ్రీ మాలీ లోక్‌సభలో వెల్లడించారు.

"ఇట్టిపథకంవల్ల, దేశంలో కొత్తగా మరొక ప్రత్యేక సౌకర్యాలకుల వర్గాన్ని ప్రభుత్వం తయారు చేసినది అవుతుంది కదా? ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలొక్కరికి మాత్రమే సౌకర్యాలు కల్పిస్తే, విచక్షణతో కొందరికే లాభాలు కలుగుతవి కదా!" అని ఆచార్య రంగా అడిగారు.

"ఒకచోటనుండి మరొకచోటికి నిత్యం బదిలీలు అయే ఉద్యోగులకు పిల్లల చదువుల విషయంలోకల కష్టాన్ని ఆచార్యరంగా గుర్తించినట్లు లేదు. ప్రాంతీయ భాషలనే విద్యాబోధన భాషలుగా కూడా గుర్తించి ఉండటంవల్లవారి పిల్లలు ఎక్కడికక్కడ కొత్త భాషలు మొదలుపెట్టి నేర్చుకోటం కూడా కష్టం. అందుచేత కొన్ని స్కూళ్ళలో ఇంగ్లీషో, హిందీయో సర్వేసర్వత్రా బోధనా భాషగా ఉండాలని, ఒకే సిలబస్ అనుసరించాలని వేతన సంఘం న్యాయ సమ్మతంగా సూచించింది. అందుచేత వీరిపై ప్రత్యేక హక్కుల ప్రసక్తి ఇక్కడ లేదు" అని శ్రీమాలి సమాధానం ఇచ్చారు.

'రూబీ' భీమా కంపెనీ

"రూబీ ఇన్సూరెన్సుకంపెనీ, లెఖ్ఖలను తనిఖీచేసిన ఆడిటర్ల నివేదికను ప్రభుత్వం పరిశీలించినదా? అయితే ఏమి చర్య తీసుకో దలచింది?" శ్రీరామకృష్ణగుప్తా తదితరులు అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్, న్యాయశాఖ సలహాపై ప్రభుత్వం ఈ కంపెనీపై ఇంకేమీ చర్యలు తీసుకోనక్కరలేదని నిర్ణయించు కొన్నట్లు సమాధానమిచ్చారు.

ఆడిటర్ల నివేదికను ప్రభుత్వం పరిశీలించి కంపెనీకి తెల్పి కంపెనీ ఇచ్చుకొన్న సంజాయిషీ కూడా పరిశీలించిందని, న్యాయశాఖ ఇచ్చిన సలహాపై మరేమీ చర్య అవసరంలేదని ఉద్దేశ్యపడినది శ్రీ భగత్ సమాధానం తయారు చేసుకొనివచ్చి చదివారు.

ఆడిటర్ల నివేదికను సభకు వెల్లడించాలని, ఆడిటర్ల ఆరోపణలు తీవ్రమైనవే అయిన పక్షంలో ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకో లేదని అనేకులు అనుబంధ ప్రశ్నలు అడిగారు.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కల్పించు కొని, "ఆడిటర్ల నివేదికను కూడా న్యాయశాఖ మంత్రిత్వానికి చూపాము. వారు సొలిసిటర్ జనరల్ సలహా అడిగారు. సొలిసిటర్ జనరల్ ఇంకా ఏవిధమైన చర్య తీసుకోటమూ, అర్థముకాదు అని స్పష్టంగా తెలిపారు." అని వివరించారు.

ఆడిటర్ నివేదికను సభకు సమర్పించ వీలులేదనీ, అట్టి నివేదికలు సామాన్యంగా రహస్యపత్రాలుగానే చూచుకోవలసి ఉంటుందనీ, పైగా అది ప్రచురించటం కంపెనీకి నష్ట దాయకం కావచ్చునని, శ్రీ భగత్ నివేదికను బయల్పెట్ట నిరాకరించారు.

అండమాన్ దీవుల అభివృద్ధి

అండమాన్ నికోబార్ దీవుల అభివృద్ధికై రెండవ ప్రణాళికలో కేటాయించిన మొత్తాలను చాలమటుకు సరిగా వినియోగించలేక పోయినందుకు అంచనాల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన సంఘ నివేదికను నేడు లోక్‌సభకు అర్పించారు.

ఆరుకోట్ల రూపాయలధనం ఈ దీవుల అభివృద్ధికి కేటాయించుకొని ప్రభుత్వం 4 కోట్ల రూపాయలు మాత్రమే వినియోగించి నదని విమర్శించారు. ఇలాగే లక్ష దీవులు, మినికాయ్, అమీన్ దీవులలో కూడా ప్రణాళికా లక్ష్యాలు కుంటుపడినందుకు తీవ్రంగా విమర్శించారు.

ఉత్పత్తికి ఆధునిక పద్ధతులు

శ్రీ మనూభాయ్ షా విజ్ఞప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 7—పారిశ్రామిక వేత్తలు ఆధునిక ఉత్పత్తి పద్ధతులు అనుసరించాలని, లేని ఎడల భారత పరిశ్రమలకు భవిష్యత్తులేదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా చెప్పారు.

ఉత్పత్తి పరిశీలనకోసం జాతీయ ఉత్పాదక మండలి ఏర్పాటుచేసిన బృందాల సమావేశంలో శ్రీ షా నిన్న ప్రసంగిస్తూ తక్కువ ఉత్పత్తికి గల కారణాలను అన్వేషించి వాటికి విరుగుడు చర్యలను సూచించడంకోసమే యీ బృందాలను నియమిస్తున్నట్లు చెప్పారు. అలాంటి పరిశీలనకు ఉపక్రమించిన పరిశ్రమలు విదేశీ మారక ద్రవ్యం ఆర్జించడమేగాక దేశాభ్యుదయానికి పునాది లాంటివని పేర్కొన్నారు. విదేశీమారకద్రవ్యం లోటువల్ల దిగుమతులపై తీవ్రమైన ఆంక్షలు విధించడంతో స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం యున్నాన్నారని చెప్పారు.

జాతీయ ఉత్పాదక మండలి ఉత్పత్తి పద్ధతుల అవసరాన్ని గూర్చి చైతన్యం సృష్టించిందని, వివిధ పరిశ్రమలకు కూడా పరిశీలక బృందాలను ఏర్పాటు చేయగలరని ఆశిస్తున్నట్లు శ్రీ షా చెప్పారు.

జాతీయ మండలి అధ్యక్షుడు డాక్టర్ లోక్‌నాథన్ మాట్లాడుతూ ఇంతవరకు ఉత్పత్తి ఖర్చుల విషయానికి ప్రాముఖ్యం యివ్వలేదని అన్నారు.

సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు

కలకత్తాలో ప్రదర్శనం

కలకత్తా, సెప్టెంబరు 7—కలకత్తా, చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందిన సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు దాదాపు 1000 మంది నిన్న శాసనసభ భవనంవద్ద నిషిద్ధ ప్రాంతానికి అవలినైపు ప్రదర్శనం చేశారు.

బెంగాల్ ఉపాధ్యాయ సంఘం ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనలలో కొందరు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ వీరు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా వచ్చారు. వేతనాలు 100 కి 20 పాళ్ళు పెంచాలని, ఉద్యోగ భద్రతా సంఘం నియమించాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

తమ కోర్కెలకు ముందుగా ఈ నెల 11 వ తేదీ నుండి పనిచేయరాదని పశ్చిమ బెంగాల్ సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్ణయించుకొని ఉన్నారు.

ఒక వైపు ఈ ప్రదర్శనం జరుగుతుండగా శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబసు ఉపాధ్యాయులు విద్యా మంత్రిని కలుసుకోడానికి వీలుగా నిషేధాజ్ఞను కొంత సేపు సడలించాలని కోరారు. కాని సభాపతి ఈ విషయంలో తాను ఏమీ చేయజాలనని చెప్పారు.

విద్యామంత్రి శ్రీ రాయ్‌హరీంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ సెకండరీ ఉపాధ్యాయుల వేతనాల సవరణను గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు.

ఉపాధ్యాయుల వినతి పత్రాన్ని శ్రీ జ్యోతిబాసు ముఖ్య మంత్రికి సమర్పించగా, ఉత్తర వారం ఉపాధ్యాయ ప్రతినిధులను కలుసుకోడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

భారతీయ ఆహ్వానానికి గగారిన్ సమ్మతి

ఢిల్లీ, సెప్టెంబర్ 7—రష్యా రోదసీ యాత్రికుడు మేజర్ గగారిన్‌కు, భారత ప్రభుత్వం ఆహ్వానాన్ని అందచేయవలసిందిగా మాస్కోలోని భారత రాయబారికి తెలిపినట్లు విదేశాంగ శాఖ ప్రముఖు లొకరు తెలిపారు. ఆహ్వానం స్వీకరించి వచ్చే తెలుస్తున్నదట.

ఢిల్లీ పశ్చిమ భాగంలో వరదలు

137 గ్రామాలు జలమయం

ఢిల్లీ, సెప్టెంబరు 7—వరదల మూలంగా ఢిల్లీ పశ్చిమ భాగంలోని 137 గ్రామాలు నీటిమయమైపోయా యనీ, మొత్తం 33 వేల ఎకరాలలోని రూ. 15 లక్షల విలువ గల పంటలు నష్టమయ్యాయనీ, 3829 ఇళ్ల కూలిపోయాయనీ తెలుస్తోంది.

ఢిల్లీ, రెవిన్యూ శాఖాధికారి శ్రీ మురారిసింగ్ ఈసమాచారాన్ని తెలియజేస్తూ, పాలం ప్రాంతంలో ఈ వరదలవల్ల ఏర్పడిన నష్టాన్ని చేర్చలేదని అన్నారు. వరద బాధితులకు ఆహారాన్ని, వైద్య సహాయాన్ని, వారి పశువులకు మేతనూ సరఫరా చేస్తున్నట్లు కూడా చెప్పారు.

రోటక్ జిల్లాలోని పశ్చిమ జువాన్ కాలువ పొంగి పొరడంవల్ల, ఆ వీరు అక్కడ ఏడుమైళ్ల ప్రాంతాన్ని జలమయంచేసి, నజఫ్‌గర్ కాలువలో పడి ఢిల్లీ పశ్చిమ భాగంలోని గ్రామాలపై దాడిచేసింది.

రోటక్ జిల్లాలోని సాంప్లా—బహాదూర్‌గర్ ప్రాంతాలలో 314 చదరపు మైళ్ల మేరను, అంటే 33 వేల ఎకరాల భూమి ఈ నీటితో నిండింది. గోహానా, కుండ్లీల ద్వారా ఈ నీటిని జ(య)మునా నదికి తరలించడానికై తగు చర్యలు తీసుకొన్నారు. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయనీ, వైద్యులు గ్రామ గ్రామానికీ పర్యటిస్తున్నారనీ తెలుస్తోంది.

ఈ వరదలలో మనుష ఎవరూ చావలేదని, 58 పశువులు మాత్రం కొట్టుకొని పోయినట్లు తెలుస్తున్నవి ఈ ప్రాంతం డిప్యూటీ కమీషనర్ శ్రీ చౌహాన్ చెప్పారు.

ఢిల్లీ పశ్చిమ ప్రాంతంలో ఈ వరదల బాధ లేకుండా చేయాలంటే చాలా ఇరుకుగా ఉన్న నజఫ్‌గర్ కాలువను వెడల్పుచేసి, ఇంకా లోతుకు త్రవ్వడం ఒకటే మార్గమని చెప్పారు.

రోటక్ నుండి ఢిల్లీకి ఈ నీటి ప్రవాహం ఈనాడు క్రొత్తగా ఏర్పడినది కాదనీ, కొన్ని శతాబ్దాల తరబడిగా ఇలా జరుగుతూనే ఉన్నదని తెలుస్తోంది. నజఫ్‌గర్ కాలువను లోతుగానూ, వెడల్పుగానూ చేసే బాధ్యతను కేంద్రప్రభుత్వం స్వీకరించవలసిందే. కేంద్ర జల విద్యుత్ శాఖల మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఈ ప్రాంతాన్ని దర్శించారు.

ఢిల్లీ పశ్చిమ భాగంలోని గ్రామాలలో ఉన్న వరద నీటిని జీల్ జలాశయానికి తరలిస్తున్నారనీ, అది నిండిన వెంటనే ఆ నీటిని యమునా నదికి తరలిస్తారనీ ఢిల్లీ రెవిన్యూ శాఖాధికారి శ్రీ మురారిసింగ్ తెలియజేశారు.

గనుల త్రవ్వకం నిబంధనలు

సవరణకు శ్రీ మాళవీయ హామీ

ఢిల్లీ, సెప్టెంబరు 7—లోగడ అనుభవం దృష్ట్యా ఖనిజ సౌకర్యాల నిబంధనల సవరణకు ప్రభుత్వం సమ్మతించ వచ్చునని, కాని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన మీదటనే అలాంటి సవరణలు ప్రతిపాదించాలని గనుల మూనె శాఖ మంత్రి శ్రీ కె. డి. మాళవీయ నిన్న లోక్‌సభలో చెప్పారు.

శ్రీ వి. సి. శుక్లా ప్రతిపాదనపై జరిగిన చర్చలో శ్రీ మాళవీయ జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ విదేశాలనుండి తీసుకొన్న ఋణాలను తిరిగి చెల్లించడంలో కొన్ని అభివృద్ధి ప్రణాళికల అమలుకు ముడి ఖనిజాల ఎగుమతి ఎక్కువగా సహాయపడుతుందని ప్రభుత్వం గ్రహించినట్లు తెలియజేశారు కాబట్టే ముడిఖనిజ సంపద అభివృద్ధి ఎగుమతి పట్ల ప్రభుత్వం హెచ్చు శ్రద్ధ చూపుతుందని చెప్పారు.

చర్చలో పాల్గొన్న 4 గురు సభ్యులు గనుల అభివృద్ధిని ప్రోత్సహించే రీతిగా నిబంధనలను రూపొందించాలని కోరారు. ప్రభుత్వం కొన్ని గనులను అభివృద్ధి చేయడమే గాక అనధికార సహకారరంగాలకింద కూడా గనుల అభివృద్ధికి ప్రోత్సాహం యివ్వాలని శ్రీ మహావీర్‌త్యాగి (కాంగ్రెసు) ప్రత్యేకంగా కోరారు.

శ్రీ మాళవీయ తన సమాధానంలో శ్రీ శుక్లా సూచించిన విధంగా నిబంధనలకు కొన్ని సవరణలు చేయడానికి, మరికొన్ని సూచనలను పరిశీలించడానికి అమోదించారు. కాని కొత్తగా గనుల త్రవ్వకం కోసం పెట్టుకున్న దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం 9 నెలల లోగా ఏలాంటి ఉత్తరువు జారీ చేయని ఎడల అనుమతి ఇచ్చినట్లు భావించాలనే సూచనను అమోదించడానికి నిరాకరించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం 9 నెలలుగా లోగా ఏ ఉత్తరువు జారిచేయని ఎడల దరఖాస్తును నిరాకరించినట్లు భావించవలసి ఉన్నది.

అయినప్పటికీ అలాంటి దరఖాస్తులు విషయంలో వీలైనంత త్వరగా చర్య తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ చేయగలమని శ్రీ మాళవీయ హామీ ఇచ్చారు.

మద్రాసులో ఖనిజాల వృద్ధి పథకం

ఢిల్లీ, సెప్టెంబరు 7—మద్రాసులో ఖనిజాల అభివృద్ధి ఎటువంటి కేంద్రం పరిశీలించినదా అన్న ప్రశ్నకు గనుల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ లోక్‌సభలో సమాధానం చెప్తూ "ఈ విషయమై మద్రాసు ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి ఖనిజాల పరిశోధన నిధినుంచి సహాయాన్ని పొండడానికి ప్రయత్నిస్తున్నది. ఈ సహాయం ఒక భారత సంస్థ—భారత భూగర్భ పరిశోధన సంస్థ—భారత మూనె—సహజవాయువుల సంఘం మొదలయినవి—ద్వారానే జరగాలని తెలిపింది. ఈ విషయాన్ని మద్రాసు ప్రభుత్వానికి తెలిపారు.

దేశంలో పాకిస్తానీయుల అక్రమ నివాసం

అంతరంగిక రక్షణకు చర్యలు తీసుకొంటున్నట్లు దాతార్ వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 7—భారతదేశంలో పాకిస్తానీయుల అక్రమ నివాసంవల్ల ఉత్పన్నమైన సమస్యలను ప్రభుత్వం పూర్తిగా గ్రహించిందని, దేశంలో అంతరంగిక భద్రతా రక్షణకు అన్నిచర్యలు తీసుకుంటుందని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి యీ విషయమై ప్రారంభించిన అరగంట చర్చకు శ్రీ దాతార్ సమాధానమిస్తూ ప్రభుత్వం అశ్రద్ధగా లేదని, పరిస్థితి అనుకున్నంత ఆందోళనకరంగా లేదని కూడా చెప్పారు.

1951—61 మధ్య 10 ఏండ్లలో అస్సాం జనాభా విపరీతంగా పెరిగిపోయినందుకు సభ్యులు ఆందోళన చెందుతున్నారని, ఈ విషయమై ప్రభుత్వం విచారణ కొనసాగిస్తున్నదని వివరించారు. పాకిస్తానీయులు అక్రమంగా ప్రవేశించడం వల్లనే జనాభా పెరిగినట్లు చెప్పడానికి వీలులేదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, ఈశాన్య సరిహద్దు పరిశీలన విస్తరణ, చమురు ఉత్పత్తి కార్యక్రమం కూడా కారణాలుగా ఉండవచ్చునని చెప్పారు. అస్సాం ప్రభుత్వం తెలియజేసిన వివరాల ప్రకారం 1960 జూన్ 1961 మార్చి31 మధ్య భారతదేశంలో అక్రమంగా ప్రవేశించినందుకు 2860 మందిని అరెస్టు చేసి నేరం మోపినట్లు చెప్పారు. ఇలాంటి అక్రమ ప్రవేశ నిరోధానికి అనేక చర్యలు తీసుకుంటున్నారని శ్రీ దాతార్ వివరించారు.

గత మే నెలవరకు లభించిన లెక్కల ప్రకారం 7283 మంది పాకిస్తానీయులు అక్రమంగా భారతదేశంలో నివశిస్తున్నట్లు మరో 4583 మంది రహస్యంగా ప్రవేశించారని తెలియ జేశారు. వీరిలో 1936 మందిని తిప్పి పంపివేసినట్లు, 89 మంది శాశ్వతంగా భారతదేశంలో ఉండేందుకు అనుమతి ఇచ్చినట్లు, మరో 34 మంది ఉనికిని క్రమబద్ధం చేసినట్లు చెప్పారు.

మిగత వారిలో 3599 మందిని తిప్పి పంపివేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసిందని, 2763 మంది విషయం రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనలో ఉన్నదని పేర్కొన్నారు. జాతి విద్రోహ చర్యలలో పాల్గొంటున్న పాకిస్తానీయుల సంఖ్య అతిస్వల్పమని వారివల్ల దేశ భద్రతకు ప్రమాదం లేదని చెప్పారు. మొత్తం మీద అలాంటి చర్యలలో 33 మంది పాల్గొంటున్నట్లు తెలిసిందని, వీరిలో 13 మంది—జైలు శిక్ష [illegible] నట్లు 6 గురిని తిప్పి పంపివేసినట్లు 14 మందిపై విచారణ జరుగుతున్నట్లు వివరించారు.

దియోబంద్‌లోని దారుల్—ఉలుం అధికారులపై చేసిన ఆరోపణలను గూర్చి విచారించగలమని శ్రీ దాతార్ హామీ ఇచ్చారు.

అంతకుముందు శ్రీ శాస్త్రి చర్చ ప్రారంభిస్తూ దేశంలో అనుమతిలేని పాకిస్తానీల సంఖ్య పెరిగి పోతున్నదని, ఇందువల్ల దేశ భద్రతకు ప్రమాదమని చెప్పారు.

విదేశాలకు డబ్బు పంపటంలో ఫోర్జరీ

ఆఫ్రికన్ వర్తకుని నేరం

బొంబాయి, సెప్టెంబర్ 7—దక్షిణాఫ్రికా జాతీయుడు, అబ్దుల్‌ఖాదర్ సాలే ముహమ్మద్ అను వర్తకుడు, విదేశాలకు తను పంపగల డబ్బు అనుమతి పత్రంలో ఫోర్జరీచేసి తదనుగుణంగా అక్రమంగా ఇక్కడ దిగుమతి చేసిన నాల్గు కార్లు అమ్మిన పేరట, రు. 77,000 దక్షిణ ఆఫ్రికాలో బ్యాంకుకు ఇక్కడ నుంచి జమకట్టడంలో ఫోర్జరీ చేసినందుకు బొంబాయి సి. ఐ. డి. పోలీసులు నిన్న మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పెట్టారు. డిక్లరేషన్ ఫారంలో 1000 పౌను లున్న చోట 11000 పౌనులు దిద్ది ఆరూపంగా మొత్తం రు. 85,000 లు మోసంగా ఆదా చేసినట్లు ఇతనిపై నేరం మోపారు.

పది రోజులక్రితం 'పాలోహిల్' పై ఉన్న ఇతని నివాసాన్ని, కేంద్ర ప్రభుత్వ ఉత్తరువుపై పోలీసులు సోదాచేసి ఆతని విదేశీ సొమ్ము డిక్లరేషన్ ఫారంను, లక్షరూపాయల విలువ స్వాధీనం చేసుకున్నారు.

మేజిస్ట్రేటు యితని వద్ద నుంచి లక్షా ముప్పయివేల రూపాయలకు జామీను పుచ్చుకొని జామీనుపై వదల వలసిందిగా ఉత్తరువుఇచ్చారు.

కార్మిక అధ్యాపకుల శిక్షణ కేంద్రం

బొంబాయి, సెప్టెంబర్ 7—కార్మికులకు శిక్షణ గరిపే అధ్యాపకులకు ఒక కేంద్ర శిక్షణాలయాన్ని బొంబాయిలో స్థాపించాలని కేంద్ర కార్మిక విద్యా మండలిలో తీర్మానించారు. ఈ శిక్షణాలయంలో కార్మిక విద్యకు సంబంధించిన వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు యిప్పటం జరుగుతుంది. కార్మిక విద్యపై అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రతినిధి ఆచార్య చార్లెస్ ఎ. ఓర్ చేసిన సిఫారసులను కూడా పాటిస్తారు. ఈ సమావేశానికి ఆర్. యల్. మెహతా అధ్యక్షత వహించారు.

జంషెడ్‌పూర్‌లో రేడియో స్టేషను

జంషెడ్‌పూర్, సెప్టెంబర్ 7—జంషెడ్‌పూర్‌లో త్వరలో ఒక రేడియో స్టేషను కొత్తగా నెలకొల్ప నున్నట్లు సింగ్ భూమి డిప్యూటీ కమీషనర్ శ్రీ జె. పి. శ్రీవాత్సవా విలేఖరులకు తెలిపారు ఈ ఉక్కు కర్మాగారాల సరిహద్దు భాగంలోనే అందుకు తగిన స్థలాన్ని కూడా నిర్ణయిస్తున్నా రట.

ఇండియన్ పీనల్‌కోడ్ సవరణ బిల్లు

వర్గ విభేదాలు రెచ్చిపోతవట

కలకత్తా, సెప్టెంబరు 7—మత సంబంధమైన రాజకీయ ప్రచారాలను నిషేధిస్తూ ఇండియన్ పీనల్ కోడ్‌ను సవరించిన ఫలితంగా దేశంలో వర్గవిభేదాలు హెచ్చుగా రెచ్చిపోతవని అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ మహంత్ దిగ్విజయ్‌నాథ్ పత్రికా విలేఖరులతో అన్నారు. ఈ సవరణ చట్టంలో 'జాతీయత, 'కులతత్వం' అన్న పదాలకు సరియైన నిర్వచనాన్ని పొందు పరచి ఉంటే చాలా బాగా ఉండేదని, ఢిల్లీలో జరుగనున్న హిందువుల మహాసభను నిషేధిస్తూ, జాతీయ ఐక్యతను స్థాపించాలని ప్రయత్నించడం ఆశ్చర్యకరంగా ఉందని వీ రన్నారు. హిందువుల మహాసభకు కాంగ్రెసు నాయకు తీవ్రమైన అడ్డంకులు కల్గిస్తున్నారని కూడా వీ రన్నారు.

కాంబోడియా ఎల్లవద్ద కమ్యూనిస్టు గెరిల్లాలు

పోరులో నష్టపడి ద. వియత్నాంలోకి పరారు

ఫ్నాంపెన్, సెప్టెంబర్ 6—కాంబోడియా భూభాగంలోకి చొచ్చుకొని వచ్చి తిష్టవేసిన దక్షిణ వియత్నాం కమ్యూనిస్టు గెరిల్లాలపైని కులను తరిమి వేయడానికై గత వారం జరిపిన ప్రయత్నంలో ఎనిమిది మంది కాంబోడియా ప్రభుత్వ సైనికులు మరణించారని నేడు ప్రకటించారు.

సరిహద్దుల కావలాను కట్టుదిట్టం చేయడానికై చర్యలు తీసుకుంటున్నా కాంబోడియా సైనికులకు దక్షిణ వియత్నాం దిశ వున్న సరిహద్దు ప్రాంతంలో, దాదాపు నూరు మంది కమ్యూనిస్టు గెరిల్లా దళాలు ఒక కిలోమీటరు దూరం కాంబోడియా భూభాగంలోకి చొచ్చుకొని వచ్చి ఉండడం కనిపించింది.

రెండు పక్షాల వారగా ఎదురెదురుగా నిలిచి వెంటనే యీ కమ్యూనిస్టు గెరిల్లాల నాయకుడు కెప్టెన్ లీతాన్‌టంగ్ కాంబోడియా సైనికాధికారులతో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నించి, పట్టుబడ్డాడు. కెప్టెన్ లీతాన్‌ను అరెస్టు చేసిన వెంటనే కమ్యూనిస్టు గెరిల్లాలు కాల్పులు ప్రారంభించి, కాంబోడియా సైనికులు జరిపిన తిరుగు కాల్పులలో తీవ్రమైన నష్టాల పాలయి, చివరకు దక్షిణ వియత్నాంలోనికి పారిపోయారట.

నూనెగనుల అన్వేషణ

భారతదేశ సత్వర విజయంపై శ్రీ మాళవీయ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 7—భారతదేశంలో ప్రభుత్వ రంగం క్రింద నూనె గనుల అన్వేషణలో సత్వర విజయం లభించడంవల్ల అలాంటి అన్వేషణ ముందుకన్నా నేడు తక్కువ ప్రమాదకరమని రుజువు అయినట్లు గనులు, నూనె శాఖమంత్రి శ్రీ కె. డి. మాళవీయ నిన్న పార్లమెంటు సభ్యుల సమావేశంలో చెప్పారు.

అంతేగాక నూనె గనుల అన్వేషణ ప్రమాదకరమైనదని, అధిక ఖర్చుతో కూడుకున్నదని విదేశీ నూనె సంస్థలు చెప్పే సిద్ధాంతం నిజం కాదని కూడా నిరూపించినట్లు పేర్కొన్నారు.

భారతదేశంలో నూనె పరిశ్రమ బహు ముఖవ్యాప్తిని గురించి వివరించేందుకు పార్లమెంటు సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. నూనె సహజవాయువుల సంఘానికి చెందిన ఇద్దరు నిపుణులు గనుల అన్వేషణ, నూనె ఉత్పత్తిని గూర్చి ప్రసంగించారు. విదేశీ నూనె సంస్థల ప్రతినిధులు కొందరు నూనె గనుల అన్వేషణలో తోడ్పడిన రష్యా నిపుణులుకూడా హాజరైనారు.

దేశ స్వాతంత్ర్యానికి ఆర్థిక పునాదుల పటిష్టతకు నూనె పరిశ్రమ అభివృద్ధి అతి ముఖ్యమని, నేడు భారతదేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ రంగం క్రిందనే యీ పరిశ్రమాభివృద్ధి సాధ్యమని శ్రీ మాళవీయ చెప్పారు. పరిస్థితులు మారడంవల్ల విదేశీ నూనె సంస్థలు కూడా తమ వైఖరిని మార్చుకొని ప్రభుత్వంతో సహకరిస్తున్నవని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి అనంతపురం జిల్లా ఋణం

అనంతపురం, సెప్టెంబర్ 7—రాష్ట్ర ప్రభుత్వం ఏమూలా చేస్తున్న రూ. 10 కోట్ల అప్పులో అనంతపురం జిల్లాకు కేటాయించిన రూ. 60 లక్షల సేకరణ కలెక్టరు, రెవిన్యూ సిబ్బంది కృషితో పూర్తి అయినది.

శ్వేతజాతి స్త్రీలకు తుపాకి శిక్షణ

ప్రిటోరియా, సెప్టెంబరు 7—దక్షిణాఫ్రికాలోని ట్రాన్స్‌వాల్ మహిళల వ్యవసాయ సంఘానికి చెందిన శ్వేత మహిళలు, 8000 మంది, ఆత్మరక్షణకై తుపాకులు పేల్చటంలో శిక్షణ పొందాలని తీర్మానించు కొన్నారు.

గౌహతి విద్యార్థుల అరెస్టు

ఆగస్టులో ఛాలిహా వ్యతిరేక ప్రదర్శనంపై పోలీసుల చర్య

గౌహతి, సెప్టెంబర్ 8—క్రిందటి నెల 14వ తేదీ అస్సాం ముఖ్య మంత్రి శ్రీ బి. పి. ఛాలిహాకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థుల ప్రదర్శనం సందర్భంగా గౌహతి పోలీసులు గత 3 రోజుల్లో 19 మందిని అరెస్టు చేశారు. వీరిలో 11 మంది విద్యార్థి నాయకులు.

ప్రమాదకరమైన ఆయుధాలు ధరించి అక్రమంగా సమావేశం కావడం, రాళ్లు రువ్వడం, విధ్యుక్త ధర్మ నిర్వహణలో వున్న ప్రభుత్వోద్యోగిపై దౌర్జన్యం, అల్లరిచేయడం, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన నేరాల క్రింద ఈ అరెస్టులు జరిగినవి.

అరెస్టు చేసిన వారి నందరిని తర్వాత జామీనుపై విడుదల చేశారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి తిరిగి వస్తుండగా కామరూప్ మాజీ పోలీసు సూపరింటెండెంటుపై నేరవిచారణ జరిపించాలని కోరుతూ విద్యార్థులు ప్రదర్శనం జరిపారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రితోబాటు కొందరు ప్రభుత్వోద్యోగులకు, పోలీసు ఉద్యోగులకు కూడా గాయాలు తగిలినవి.

అస్సాం విద్యార్థి సారథ్య సంఘాధ్యక్షుడు శ్రీ ఉకేశ్వర్ కటకి నిన్న ఒక ప్రకటన చేస్తూ, అరెస్టులను ఖండించారు. పోలీసుల చర్యల వల్ల రెచ్చిపోవద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 14 తేది సంఘటనకు గుర్తు తెలియని వ్యక్తులు బాధ్యులని, ఆ సమయంలో పరిస్థితుల సర్దుబాటుకు విద్యార్థి నాయకుల కృషిని డిప్యూటీ కమీషనర్ కూడా ప్రశంసించి ఉన్నారని శ్రీ కటకి వివరించారు.

అఖిల అస్సాం విద్యార్థి సంఘం అత్యవసర సమావేశం జరిపి విద్యార్థుల అరెస్టు పట్ల తీవ్ర ఆందోళన ప్రకటించింది. వారిపై మోపిన నేరాలను నిర్బంధంగా ఉపసంహరించుకోవాలని కూడా కోరారు.

తారాసింగ్ పటుత్వం

వైద్యుల ఆశ్చర్యం

అమృతసర్, సెప్టెంబర్ 7—23 రోజులుగా ఉపవాస దీక్ష సాగిస్తున్న 73 ఏండ్ల వృద్ధుడు మాస్టర్ తారాసింగ్ ప్రదర్శించిన అద్భుత పటుత్వానికి వైద్య నిపుణులు కూడా విస్తుపోతున్నారు.

నిన్న మాస్టర్ తారాసింగ్ ఉల్లాసంగా 2 గంటలసేపు శ్రీ చమన్‌లాల్, డాక్టర్ సుశీల నయ్యర్‌లతో వాదించారు.

ఆరోగ్యం ఎట్లాఉందని పరామర్శించ వచ్చిన ఒకరు ప్రశ్నించగా మామూలు నిన్నటి వలెనే చక్కగా ఉన్నట్లు తారాసింగ్ సమాధానమిచ్చారు.

23 పౌన్లు బరువు కోల్పోయినప్పటికీ ఆయన బుద్ధి బలం తగ్గలేదు. ఇందుకు ఆయన ఆత్మబలం కారణమని వైద్యులు చెప్పగా చూడవచ్చిన ఒక ముదుసలి 'తారాసింగ్ అవతారపురుషుడు' అని పేర్కొన్నది.

ప్రతిరోజు మాస్టర్ తారాసింగ్ ఉపవాసాలను గూర్చిన గ్రంథాలు చదువుతున్నారు.

నిరాహార దీక్ష ప్రారంభానికి ముందు ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ప్రజలు అనుకునే దానికన్నా ఎక్కువకాలం ఉపవాసం సాగించగలనని చెప్పారు.

లండన్ సిక్కుల సంకల్పం

లండన్, సెప్టెంబరు 8—మాస్టర్ తారాసింగ్ ఆశయాలు సిద్ధించని పక్షంలో లండన్‌లోని భారతీయ మందిరం ముందు ఉపవాసవ్రతం సాగించాలని కొందరు ఆలోచిస్తున్నట్లు శ్రీ జె. యస్. సాంధు చెప్పారు. శ్రీ సాంధు యిక్కడ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

ప్రపంచం అంతటా ఉన్న సిక్కులలో నూటికి 95 మంది భావాలకు తారాసింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారనీ, ప్రధాని నెహ్రూ ప్రచారం చేస్తున్న సహజీవన సహన సిద్ధాంతాలను స్వదేశంలో ఆచరణలో పెట్టాలనీ శ్రీ సాంధు కోరారు.

ప్రధాని నెహ్రూ పంజాబీ సుబా కోర్కెను వెంటనే ఆమోదించి తారాసింగ్ ప్రాణాలను రక్షించాలని కూడా కోరారు.

భారతదేశంలో సిక్కుల పరిస్థితిని గూర్చి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు, మానవ హక్కులకోసం కృషిచేస్తున్న అన్ని సంస్థలకు లేఖలు పంపుతున్నట్లు శ్రీ సాంధు పేర్కొన్నారు.

ఓడల డీసెల్ ఇంజన్ల తయారీ

ఢిల్లీ, సెప్టెంబరు 6—ఓడల డీసెల్ ఇంజన్ల తయారీ పథకాన్ని కూడా తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద చేరుస్తారని పారిశ్రామిక మంత్రి శ్రీ మనూభాయ్ షా లోక్‌సభలో తెలిపారు.

జర్మనీ, డెన్మార్క్ కంపెనీలు భారత దేశంతో సహకరించడానికి ఇష్టపడుతున్నాయి. మూడు నెలల్లో నిర్ణయాలు జరుగుతాయి.

అంతర్జాతీయ నిధి సంస్థలో నేపాల్ చేరిక

వాషింగ్టన్, సెప్టెంబర్ 7—అంతర్జాతీయ బ్యాంకు, బడుగు దేశాల అభివృద్ధికి అంతర్జాతీయ నిధి సంస్థలో నేపాల్ కూడా సభ్యత్వం తెచ్చుకొంటూ నిన్న వాషింగ్టన్‌లో సంతకాలు చేసింది.

అంతర్జాతీయ నిధినుండి నేపాల్‌కు ఇచ్చే కోటా 75 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. ఇప్పటికి నిధికి సభ్యులుగా 73 రాజ్యాల వారున్నారు.

బ్యాంకు మూల ధనానికి నేపాల్ ఇచ్చుకోవలసిన పెట్టుబడి మారు వాటాలపై మొత్తం కోటి డాలర్లకు నిర్ణయించారు.

CASTOPHENE
CHOCOLATE LAXATIVE
మీ మలబద్ధ జబ్బులన్నిటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.
కాస్టోఫోన్ మాన్యుఫాక్చరింగ్ కం.
వర్లి, బొంబాయి—18.

డీ ఆయిల్డు వేరుశనగ పిట్టు
- సమృద్ధిగా నైట్రోజన్ కలిగివున్న మంచి పచ్చి ఎరువు.
- దీనిలో 8% నైట్రోజన్ ఉంటుంది. చెరకు, వరి, తదితర పైరులకు శ్రేష్ఠమైనది.
- మాంసకృత్తులు విశేషంగా ఉండటం వల్ల పశువుల ఆహారమునకు గూడ ఉత్తమమైనది.
- ఖరీదు చాల చౌక. * ఈ పిట్టును కొని వెంటనే ఉపయోగించండి.
- డీ ఆయిల్డు పిట్టు పాశ్చాత్య దేశములలో ఎరువుగాను—పశువుల ఆహారముగాను విరివిగా వాడబడుచున్నది.

మిగతా వివరములకు: ఆనరరీ సెక్రటరీ,
సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్,
పోస్టు బాక్సు నెం. 1819, జి. పి. ఓ మద్రాస్.

భారత తంతి తపాలా శాఖ

మెట్రిక్యులేషను లేదా దానికి సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషులోనూ, (2) లెక్కలలోనూ, (3) జాగ్రఫీలోనూ, లేదా సోషల్ స్టడీస్‌లోను, (4) హిందీలోనూ లేదా ఐచ్ఛికమైన కాబడిన ప్రాంతీయభాషలోను లేదా సంస్కృతంలోను తెచ్చుకున్న మార్కులను బట్టి ఈ క్రింది దిగువ రిక్రూటింగు యూనిట్లలో క్లరికల్ మరియు అనుబంధపు కేడర్లకు రిక్రూటుమెంటు జరుపబడును.

2. జీతంస్కేలు రు 110—4—150—5—175—ఇబి—6—205—ఇబి—7—240 లున్నూ మామూలు అలవెన్సులున్నూ.

3. వయస్సు 1—7—61 నాటికి 18 సం. కు లోపుగాను, 21 సం. కు మించియున్నూ వుండకూడదు. అనగా అభ్యర్థులు 2—7—40 మరియు 1—7—43 మధ్య (రెండురోజులు సహా) జన్మించి వుండవలెను. కొన్ని తరగతుల వ్యక్తులకు, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు గరిష్ఠ వయోపరిమితిలో కొంత సడలింపు చేయబడును.

4. అభ్యర్థులు (స్త్రీలు, పురుషులు) తాము ఉద్యోగము కోరుతున్న రిక్రూటింగ్ యూనిట్ ప్రధానాధికారికి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిద్వారా, నిర్ణీత ఫారములో దరఖాస్తులు పంపుకొనవలెను. దరఖాస్తులు దాఖలు చేయవలసిన విధానము మొదలైన వివరములతో నిర్ణీత దరఖాస్తు ఫారములు రు. 1 — (షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు 25 న. పై) నగదు చెల్లించి హెడ్ పోస్టాఫీసు నుంచిగాని, సబ్ పోస్టాఫీసునుంచి గాని పొందవచ్చును. మనీఆర్డర్లుగాని, ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాని అంగీకరింపబడవు. దరఖాస్తు రుసుము వాపసు చేయబడదు. నిర్ణీత ఫారములో దరఖాస్తులు, అవసరమైన డాక్యుమెంట్లతో సహా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజికి 30—9—61 లోగా చేరవలెను. పై తేదీ తరువాతచేరు దరఖాస్తులు నిరాకరింపబడును.

List of Recruiting Units	Recognised Regional Language.	No. of vacancies to be filled by Other Communities	S/C	S/T.
CLERKS — POSTAL				
1. S.P Os Hyderabad	Telugu/Urdu Marathi Kannada	7	2	1
2. „ Nizamabad	Telugu/Urdu	11	2	1
3. „ Warangal	- do -	6	2	1
4. „ Guntur	- do -	10	3	1
5. „ Krishna Divn. Chilakalapudi	Telugu	20	8	3
6. „ East Godavari Divn Rajahmundry	Telugu	1	1	[illegible]
7. „ West Godavari Divn. Eluru	Telugu	2	[illegible]	1
8. „ Srikakulam Divn. at Visakhapatnam	Telugu	9	2	1
9. „ Cuddapah	Telugu/Urdu	12	1	-
10. „ Chittoor	Telugu	5	3	1
11. „ Kurnool	Telugu/Urdu	18	4	1
12. „ Anantapur Divn. at Kurnool	Telugu/Urdu	9	3	1
CLERKS — (ENGINEERING)				
1 DET Visakhapatnam	Telugu	5	2	1
2. DET Guntur	Telugu/Urdu	2	1	-
3. DET Vijayawada	Telugu	7	2	1
4 DEP Hyderabad	Telugu/Urdu Kannada/Marathi	6	2	1
SORTERS (R.M S.)				
1 S R.M. 'Y' Divn Vijayawada	Telugu/Tamil/Urdu	10	2	2
2. S.R.M. 'Z' Divn, Hyderabad.	Telugu/Urdu Kannada/Marathi	29	13	5
TELEPHONE OPERATORS				
1 DET Hyderabad	Telugu/Urdu	48	9	3
2 DET Visakhapatnam	Telugu	55	12	4
3. DET Guntur	Telugu/Urdu	6	3	1
4. DET Vijayawada	Telugu	75	14	5
5 DEP Hyderabad	Telugu/Urdu Kannada/Marathi	26	4	3
TELEGRAPHISTS AND R.L.O. CLERKS				
Postmaster-General, Hyderabad.				
1) Telegraphists	Telugu/Urdu Kannada/Marathi	36	[illegible]	4
2) R.L O Clerks	Telugu/Urdu Kannada/Marathi Tamil.	4	1	-
CLERKS — A.O.T.R.				
1 A O T.R O Hyderabad	Telugu/Urdu Kannada/Marathi	36	6	2

POSTMASTER-GENERAL, HYDERABAD.

క్రీడా లోకం

డెక్స్టర్, స్మిత్‌లకు సెంచరీలు

ఆస్ట్రేలియనులు 392 పరుగులు

స్కార్‌బరో, సెప్టెంబరు 7— టి. యస్. పియర్సు జట్టుతో పోటీలో రెండవ రోజున ఆస్ట్రేలియనులు 392 పరుగులకు అందరూ ఔటైపోయారు. (జార్మన్ అవుటు గాక 80 బూత్ 77).

సాయంత్రం ఆట ముగిసేవేళకు పియర్సు జట్టు 3 వికెట్లనష్టానికి 250 పరుగులు చేశారు. జిస్మిత్ 100 డెక్స్టర్ 110 పరుగులు సంపాదించారు.

టూసన్ 59 పరుగులకు 4 గురిని అవుటు చేశారు.

కన్ననూరుకు హైదరాబాద్ జట్టు పయనం

మద్రాసు, సెప్టెంబరు 6—హైదరాబాద్ క్రికెట్‌జట్టు శ్రీ ఇ. బి. ఏయిచారా మేనేజరుతో సహా కేరళజట్టుతో సెప్టెంబరు 8, 9, 10 తేదీలలో రంజీట్రోఫీ క్రికెట్ పోటీ ఆడటానికి యీ సాయంత్రం మద్రాసు నుండి కన్ననూరు వెళ్లారు.

మద్రాసుతో ఆడే మైసూరుజట్టు

బెంగుళూరు, సెప్టెంబరు 7—సెంట్రల్ కాలేజి గ్రౌండ్సులో సెప్టెంబరు 16,17,18 తేదీలలో మద్రాసుతో రంజీక్రికెట్‌పోటీ ఆడే మైసూరు జట్టులో యీ క్రింది సభ్యులు ఆడతారు.

జి. కస్తూరిరంగన్ (కేప్టెన్), కే. ఆర్. రాజగోపాల్, యస్. కృష్ణమూర్తి, యం. సూర్యనారాయణ, వి. సుబ్రహ్మణ్యం, కే. యస్. విశ్వనాథ్, వై. బి. పటేల్, రాజగురువు, ఏ. వి. జగన్నాథ్, బి. యశ్వంత్‌ఆల్వ, ప్రసన్న, రామకృష్ణప్ప, భాస్కరరావు, హుసేన్, గంగప్ప.

ఆలే అసమాన ప్రజ్ఞ

ఈ సంవత్సరం 3000 పరుగులు సాధించాడు

లండన్, సెప్టెంబరు 7—42 యేండ్ల సోమార్సెట్ ఆస్ట్రేలియన్ క్రికెట్ ఆటకాడు బిల్ ఆలేయూ సంవత్సరం క్రికెట్ పోటీలో అసమానప్రజ్ఞతో ఆడుతూ నిన్న కామన్వెల్తు జట్టు తరఫున ఇంగ్లాండు జట్టుతో జరిగిన ఆటలో 3000 పరుగులు పూర్తిచేయగలిగాడు. ఈ పోటీలో ఆయన వంద నిమిషాలలో 82 పరుగులు గావించాడు. అందులో ఒక సిక్సరు 11 బౌండరీలు కొట్టాడు. వెస్టు ఇండీస్‌కు ఆటగాళ్లు గోబర్సు 54, హీచ్‌కాక్ 55 పరుగులు చేశారు.

కామన్వెల్తు జట్టు 309. ఇంగ్లాండు జట్టు 2 వికెట్లకు 137 (ప్రేర్మాన్ అవుటు గాక 38)

విశ్వవిద్యాలయాల హాకీ

అంతర్జాతీయ పోటీలతో పాటు జరుగుతాయి

అహ్మదాబాదు, సెప్టెంబరు 7—అఖిల భారత విశ్వవిద్యాలయాల హాకీ పందాలు అహ్మదాబాదులో రాబోవు సంవత్సరం అంతర్జాతీయ హాకీ పోటీలతోపాటు జరుగుతాయి.

అంతర్జాతీయ హాకీ పందాల టికెట్ల ఖరీదులో విశ్వ విద్యాలయాల పోటీల టికెట్ల ఖరీదు కూడా యిమిడి ఉన్నదని శ్రీ జె. డి. వగర్వాలా పందాల నిర్వాహకసంఘం ప్రథమ సమావేశంలో వెల్లడించారు.

అంతర్జాతీయ హాకీ టికెట్లలో ఎక్కువ దర టికెట్టు వంద రూపాయలనీ, విద్యార్థులకు రూ. 15 లకు సీజను టికెట్లు, ఇతరులకు 25 రూపాయలకు సీజన్ టికెట్లు అమ్మదలచి ఉన్నట్లు ఆయన చెప్పారు.

మహారాష్ట్రతో ప్రదర్శన పోటీ

మద్రాసుజట్టు జాబితా

మద్రాసు, సెప్టెంబరు 7—ఇక్కడ సెప్టెంబరు 11 మహారాష్ట్ర హాకీ జట్టుకును మద్రాసు జట్టుకును జరిగే హాకీపోటీలో మద్రాసుజట్టు సభ్యులు యీ దిగువ 15 గురి నుండి ఎన్నుకోడం జరుగుతుంది.

యం. సెయిట్, మైకెల్‌నాయర్, కదిరేశన్, నటరాజన్, బోంజార్, నవమణి, రంగదాస్, జె. కార్ (కేప్టెన్) ఎడ్మండ్సు, అల్కే, రహీమ్‌ఖాన్, మురుగేశన్, ఆల్‌స్మిత్, జబ్బార్, తొలసింగం.

క్వార్టరు ఫైనలుకు కుమారి జాన్ చేరిక

మైలాపూరు టేబిల్ టెన్నిస్

మద్రాసు, సెప్టెంబరు 7—మైలాపూరు జింఖానా టేబిల్ టెన్నిస్ పందాలలో కుమారి రావెల్‌జాన్ నేడు సులభంగా కుమారి మీనాక్షి పద్మనాభన్‌ను ఓడించి క్వార్టరు ఫైనలు చేరుకుంది. కొలంబోలో 1957 సం. జాతీయ బిరుదు గెలిచిన కుమారి జాన్ ఈ పోటీలో అసమాన ప్రజ్ఞను ప్రదర్శించింది.

మిస్. జాన్, మిస్ పద్మనాభన్‌ను 21—12, 21—7 తో గెలిచింది. పి. సుబ్బా ఆర్. ఆబ్రహాముకు 21—11,21—13 తో ఓడించింది. స్నేహలత యస్. జానకిని 21—10, 21—8 తో గెలిచింది. యం. ఆబ్రహామ్ మిస్ దులాపిట్‌ను ఓడించింది. 21—19, 21—10. శకుంతల శాస్త్రి పి. ఫెర్నాండోను 21–9, 21—13 తో మర్జోయిన్ ఏూలతి కార్వేను 21—11, 21—8 తో ఓడించింది.

ఐ. ఏ. యఫ్, షీల్డు ఫుట్ బాల్

కలకత్తా, సెప్టెంబరు 7—ఐ. ఏ. యఫ్. షీల్డు ఫుట్‌బాల్ మొదటివరుస పోటీలో తూర్పు రైల్వేజట్టు కలకత్తా జింఖానా జట్టును 6—0 గోలులతో ఓడించింది.

అఖిలభారత ఉత్తర మండల పోలీసు క్రీడలు

సిమ్లా, సెప్టెంబరు 7— 12 వ అఖిల భారత ఉత్తర మండల పోలీసు క్రీడలు హిమాచల్‌ప్రదేశ్ చంబాలో డిసెంబరు 15 నుండి 22 వరకు జరుగుతాయని నేడిక్కడ ఒక అధికార ప్రకటన తెలిపింది.

ఈ క్రీడలో హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, కుస్తీలు, కసరత్తు మొదలైన అంశాలు ఉంటాయి.

ఉత్తర మండలంలోని 6 పోలీసుజట్లు, పంజాబు, జమ్మూ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లనుండి రెండు జట్లు, ఢిల్లీనుండి (ఒకటి సాధారణ పోలీసుజట్టు, రెండవది ప్రత్యేక పోలీసులజట్టు) యీ 8 రోజుల క్రీడోత్సవాలలో పాల్గొంటాయి.

మహారాష్ట్ర హాకీజట్టు ప్రదర్శనపోటీ

సెప్టెంబరు 11 న మద్రాసు జట్టుతో

మద్రాసు, సెప్టెంబరు 6—మహారాష్ట్ర హాకీజట్టు సెప్టెంబరు 11 వ తేదీని రాజేంద్ర సింగ్‌జీ స్టేడియంలో మద్రాసు హాకీ సంఘం జట్టుతో ప్రదర్శన పోటీ ఆడుతుంది.

మహారాష్ట్రజట్టు మద్రాసుకు సెప్టెంబరు 10 సాయంత్రం వచ్చి మద్రాసు జట్టుతో మరునటిరోజు పోటీ ఆడాక సింహళంలో పర్యటనార్థం వెడుతుంది.

మహారాష్ట్రజట్టులో విఖ్యాత జాతీయ ఆటగాళ్లు పలువురు ఉన్నందున పోటీ ఆకర్షణీయంగా ఉండునని ఆశించవచ్చును.

జట్టు సభ్యులు—బందూపటేల్, సత్వంత్, (ఒలంపిక్ ఆటగాళ్లు) గైక్వాడ్, అస్పత్, మూర్తి, కదం, కరీమ్ (మహారాష్ట్ర) అలెగ్జాండర్, నిమల్, సిద్దిక్ (రైల్వేలు), దేశముఖ్, బన్సోడ్ (సర్వీసులు).

దక్షిణమండలం బాడ్మింటన్ పోటీలు

ఆంధ్ర జట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 6—ఇక్కడ సెప్టెంబరు మూడోవారంలో కేరళతో జరిగే అంతర్రాష్ట్రీయ బాడ్మింటన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్లను ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ సంఘ కార్యదర్శి శ్రీ అహ్మద్‌హుసేన్ నిన్న ప్రకటించారు.

రహంతుల్లా కప్‌కుగాను (సీనియర్లు) పోటీ చేసే జట్టులో రషీద్‌ఫరూకీ (కేప్టెన్) బండేఅలీఖాన్, డి. కపాడియా, మహ్మద్ నందాని, కుమారి సరోజాగోపాలన్, కుమారి ఇందిరా గోపాలన్.

నారంగ్‌కప్‌కు (జూనియర్లు) పోటీ చేసే జట్టులో జహూర్‌హుసేన్ మహ్మద్, కుమారి కిర్లోస్కర్‌లు ఉన్నారు.

దక్షిణమండలంలో కేరళ, ఆంధ్రప్రదేశ్ మద్రాసు మైసూరు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కేరళ జట్లలో విజేతలు, మద్రాసు—మైసూరు పోటీలోని విజేతలతో కడపటి పోటీ ఆడతారు.

నింబాల్కర్ కెప్టెన్‌గా రైల్వే జట్టు

ఉత్తరమండలం రంజీ క్రికెట్

ఢిల్లీ, సెప్టెంబరు 6—బి. బి. నింబాల్కర్ ఉత్తర (రైల్వే) 1961—62 సం. ఉత్తర మండల రంజీ క్రికెట్ పోటీలలో రైల్వేల జట్టుకు నాయకత్వం వహిస్తారు.

రైల్వేలజట్టు నవంబరు 6, 7, 8 తేదీలందు తమ మొదటి పోటీలో జమ్మూ కాశ్మీర్‌తో ఆడుతుంది.

రైల్వేల తరఫున ఆడుటకు యీ క్రింది ఆటగాళ్లు ఎన్నికైనారు: బి. బి. నింబాల్కర్ (కెప్టెన్) వై. యం. చౌదరి (వైస్ కెప్టెన్) బదాల్ చంద్ర, డి. యస్. ముఖర్జీ, విజయమెహ్రా, విలియంఘోష్, మదన్‌మోహన్, దీనబంధు, యం. కె. తివారీ, ఏ. యస్. కృష్ణస్వామి, బి. కే. కుందేరా, అవినాశ్, దేశాయ్, సిద్దయ్య, హబీబ్‌అహ్మద్, యస్. పి. గుప్త, దేశముఖ్.

భారత్‌లో విదేశీయ హాకీజట్ల పర్యటన

పూనా, సెప్టెంబరు 5— 1962 జనవరి 6 నుండి 21 వరకు అహ్మదాబాదులో అంతర్జాతీయ హాకీ పోటీలలో పాల్గొనే విదేశీయ హాకీ జట్లు పై పోటీల తరువాత భారతదేశంలో పర్యటించి ముఖ్యకేంద్రాలలో టెస్టులు, ప్రదర్శన పోటీలు ఆడతారు.

రాష్ట్రీయ సంఘాలు తమ కేంద్రాలలో అట్టి పోటీలు యేర్పాటు చేయటానికి టెస్టులకు రూ. 5000, సాధారణ పోటీలకు రూ. 3000 చొప్పున భారత హాకీ సమాఖ్యకు ముందుగా డబ్బు యివ్వటానికి సమ్మతించాలని రాష్ట్ర సంఘాలకు వ్రాసి ఉన్నారు. ఈ సొమ్ముగాక ఆటగాళ్ల ఖర్చులు విడిది యేర్పాటు వ్యయాలు కూడా భరించాలని తెలిపి ఉన్నారు. ఈ షరతులకు లోబడి ప్రతి రాష్ట్ర సంఘానికి రెండు పోటీలు కేటాయిస్తారు. రాష్ట్ర సంఘాలు యీ విషయమై నవంబర్ 15 లోగా తమ సమ్మతాలను తెలుపాలి.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

దిమ్మగుడి దొమ్మీ హత్యాప్రయత్న నేరం

15 మందికి ఖైదు: 10 మంది విడుదల

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 8 — దిమ్మగుడి దొమ్మీ, హత్యా ప్రయత్న నేరంలో ముద్దాయిలు 15 మందికి 4 నెలలనుంచీ ఒక సంవత్సరంవరకూ శిక్షలు ఒకేసారి అనుభవించేట్లు విధిస్తూ సెషన్సు సహాయ న్యాయమూర్తి శ్రీ బి. రామిరెడ్డి తీర్పుఇచ్చారు. పదిమందిని వదిలిపెట్టారు. నల్లపరెడ్డిపై హత్యాప్రయత్న ఆరోపణను తిరస్కరించారు.

పోలీసుల కథనం: "దిమ్మగుడిలో రామన్న, తిరుపాలరెడ్డి మధ్య ఆరు సంవత్సరాలుగా వైరం ఉన్నది. ఫలితంగా చాలా ఘర్షణలు నేరాలు జరిగాయి. ఇటీవలి పంచాయతి ఎన్నికలు వీరిమధ్య వైరంపై ఆజ్యం పోశాయి.

గ్రామం దేవాలయ ఉద్యోగులు ఒక హార్మోనియంను కొని ఒక నాటక బృందానికి శిక్షణకై ఇచ్చారు. ప్రతిపక్షం ఇందుకు అభ్యంతరం పెట్టేవది. ఫలితంగా అపాయకరమైన ఆయుధాలతో దొమ్మీ జరిగింది. పలువురికి గాయాలు తగిలాయి.

దొమ్మీని కళ్లారా చూచినవారు 5 గురితో సహా మొత్తం 13 మంది సాక్ష్యులను విచారించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శ్రీ ఏ. జి. నాగిరెడ్డి పోలీసుల తరఫున వాదించారు. గుత్తి న్యాయవాదులు శ్రీయుతులు కె. హెచ్. కృష్ణమూర్తి, డి. శ్రీనివాసయ్య ముద్దాయిల తరఫున వాదించారు.

గుత్తి వద్ద హత్య: ఆరుగురి అరెస్టు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 8— కొత్తపల్లి కొండన్న అనే ఒక గ్రామస్థుని సెప్టెంబరు 3 న హత్యచేసిన నేరానికి గుత్తి తాలూకా పోలీసులు ఇంతవరకూ ఆరుగురిని అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ సాల్దానా ఇట్లా తెలిపారు: కొండన్న గుత్తి—తాడిపత్రి రోడ్డుపై సెప్టెంబరు 3 రాత్రి తమ గ్రామం కొత్తపల్లికి వెళ్లుతూండగా కొందరు అతనిని ఆపి అపాయకరమైన ఆయుధాలతో గాయపరిచారు. దర్యాప్తు జరుగుతున్నది.

భారత్—అమెరికా డేవిస్‌కప్ పోటీలు

తేదీలలో మళ్ళీ ఆలస్యం

ఢిల్లీ, సెప్టెంబరు 6—ఇక్కడ సెప్టెంబరు 23, 24, 25 తేదీలలో జరుగునని అనుకున్న భారత్—అమెరికాల డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు బహుశా తిరిగి కొంత ఆలస్యం కావచ్చునని నేడు తెలిసింది.

ఈ పోటీలు అమెరికా భారతదేశంలో ఆడడానికి ఒప్పుకొని సెప్టెంబరు 16నుండి 18 వరకు తేదీలు తమకు అనుకూలమని సూచించింది. కానీ భారత్ ఆ పోటీలు ఆడటానికి సెప్టెంబరు 23 నుండి 25 తేదీలను సూచించింది. ఈ తేదీలు గురించి నికర నిర్ణయాన్ని తీసుకోవలసిందిగా ఆస్ట్రేలియా లాన్ టెన్నిస్ సంఘాన్ని అమెరికా కోరినట్లు తెలుస్తున్నది. ఆస్ట్రేలియా నుండి యీ విషయమై ఇంతవరకు ఏవిధమైన సమాచారం అందలేదు. ఈ పోటీలు హార్డు కోర్టులపై జరుగుతవి.

రాష్ట్రంలో ప్రణాళికా ప్రచార కార్యక్రమం

సమాచార చర్చావేదిక ఏర్పాటుచేయాలనితీర్మానం

హైదరాబాదు, సెప్టెంబరు 8—హైదరాబాదులోని పంచవర్ష ప్రణాళికా రాష్ట్ర ప్రచార కేంద్ర విభాగానికి అనుబంధంగా ఒక సమాచార చర్చావేదికను ఏర్పాటు చేయాలని సాంఘిక సంస్థల ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు. ఈ సమాచార చర్చావేదిక సంఘంవారు ప్రణాళికకు సంబంధించిన వివిధ సమాచారాలను హెచ్చుగా ప్రజలలో ప్రచారంచేసి, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలలో సన్నిహిత సహకార భావం ఉద్భవించేలాగు చూస్తారు. ఈ సంఘంవారు ప్రణాళికా లభివృద్ధి పరిశీలనకై కొన్ని ప్రాంతీయ పరిశీలన బృందాలు ఏర్పాటు చేయటం, వ్యాసరచన, ప్రణాళిక గోష్ఠులు ఏర్పాటు చేయటం మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ప్రాంతీయ ప్రణాళికోద్యోగ శ్రీ సి. వి. హెచ్. రావు స్వాగతం చెప్పారు. భారత ఆర్థిక శాస్త్ర సంస్థ డైరెక్టరు ఆచార్య యస్. వి. అయ్యరు అధ్యక్షత వహించారు. రాబోవు 3 మాసాలకు సంబంధించిన ఒక కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఉపసంఘంలో శ్రీయుతులు జావీదాపెర్షాద్, అబిద్ అలీఖాన్, యుద్వీర్, సాంబశివరావు దామోదర, రావు, ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరు కృష్ణారావు శ్రీమతి రోడా మిస్త్రీ, శారద సభ్యులుగా ఉన్నారు.

భారత యువజన కాంగ్రెసు సమావేశం

నవంబరులో తిరుపతిలో జరుపాలని తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 7—నవంబరు మాసాంతంలో అఖిల భారత యువజన కాంగ్రెసు సమావేశం తిరుపతిలో జరుగుతుంది. దేశం మొత్తం నుండి 5 వేలకు మించి ప్రతినిధులు, వివిధ క్రీడా సంస్థలు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారు. రాబోవు యువజన కాంగ్రెసు సమావేశాన్ని తిరుపతిలో జరుపాలని రాష్ట్ర యువజన కాంగ్రెసు సంఘం పంపిన విజ్ఞప్తిని జాతీయ యువజన కాంగ్రెసుసంఘం సమ్మతించింది. ఈ మహా సభల ఆహ్వాన సంఘ అధ్యక్షుడుగా ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమాల క్రింద ఉదారంగా విరాళాలు పంపవలసిందిగా కూడా శ్రీ రెడ్డి ఒక విజ్ఞప్తి చేశారు.

భూదాన ఉద్యమంపై ప్రజల ఆసక్తి

దిగ్బాయ్, సెప్టెంబర్ 7—భూదాన ఉద్యమంలో ప్రజలందరూ చాలా ఆసక్తి చూపుతున్నారనీ, దేశంలో అన్ని ప్రాంతాలకు సంబంధించిన వారు తమ భూములను దానంగా యివ్వటానికి పూనుకుంటారనీ ఆచార్య వినోబాఅన్నారు.

ఆచార్య వినోబా కాలినడకపై పనికోవానుండి యిక్కడికి వచ్చారు. వారికి హెచ్చు మంది స్థానిక ప్రజలు స్వాగతం చెప్పారు. ఇతర రాష్ట్రాల ప్రజలు అస్సాం వారిని మోసపుచ్చటానికి వచ్చినట్లుగా భావించరాదని ఆచార్య బావే హితవు చెప్పారు.

ఆరునెలలకు రూ. 300 నుంచి రూ. 600 రాబడి

వృత్తిపన్ను మినహాయింపుకు ప్రభుత్వ వైముఖ్యం

తిరుపతి, సెప్టెంబరు 8—ఆరునెలలకు 300 నుండి రూ. 600 లోపుగా రాబడివచ్చే వ్యక్తులకు వృత్తిపన్ను పన్నులు చేయకూడదని తిరుపతి పురపాలక సంఘం వారు తీర్మానించి ప్రభుత్వ అనుమతికి వ్రాశారు. కానీ ప్రభుత్వం అనుమతి ఇచ్చేందుకు వీలులేదని తెలియచేశారు. (మ. వి.)

రాఘవేంద్రస్వామి ఆరాధన

నంద్యాల, సెప్టెంబరు 8— శ్రీ రాఘవేంద్రస్వామి దేవస్థానంలో ఆగస్టు 26 నుండి ఆగస్టు 29 వరకూ స్వామివారి ఆరాధన మహోత్సవాలు జరిగినవి.

శ్రీయుతులు ఎం. సేతుమాధవరావు, దేశాయి రామారావు, వై. వాసుదేవరావు రోజు కొకరు ఉత్సవాలు జరిపించారు. వసంతోత్సవం జరిగినది. సంతర్పణ చేశారు. శ్రీ చింతపల్లి రాఘవేంద్రాచార్లు స్వామివారికి రూ. 108తో కనకాభిషేకం జరిపినారు. శ్రీ మల్లిభట్ల హనుమంతావార్లు రెండు ఉపనయనాలు దేవస్థానం తరఫున ఉచితంగా జరిపారు.

రాష్ట్రంలో చేతి వృత్తుల అభివృద్ధి మండలి

త్వరలో స్థాపించనున్నామని మంత్రి శ్రీ బాపూజీ ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబర్ 8 —

రాష్ట్ర స్థాయిలో చేతి వృత్తులకు సంబంధించిన పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకై ఒక ఆర్థిక సహాయ సంఘాన్ని త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు.

అఖిల భారత చేతివృత్తుల మండలి 20 వ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ బాపూజీ ఇట్లా అన్నారు:—రాష్ట్ర చేతి వృత్తుల అభివృద్ధి మండలి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచిస్తూ ఉంది. ఎలాంటి అడ్డంగకులు లేకుండా పరిస్థితులు అనుకూలిస్తే, త్వరలోనే ఏర్పాటుకావచ్చునని ఆశిస్తున్నాను.

హైదరాబాదులో చేతివృత్తులకు సంబంధించిన ఒక పారిశ్రామిక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని అభిలషిస్తున్నాను. ప్లాస్టిక్ ఆటవస్తువుల పరిశ్రమను స్థాపించే విషయమై ఇంకా ఎలాటి నిర్ణయం జరుగలేదు. ఈ విషయాన్ని రాష్ట్ర చేతి వృత్తుల మండలి పరిశీలిస్తుంది. ప్లాస్టిక్ ఆట వస్తువుల పరిశ్రమ స్థాపనకు భారత చేతివృత్తుల మండలి అనుమతి ఎంతవరకు అవసరమో నాకు అర్థం కావటం లేదు. చేతి వృత్తుల పరిశ్రమలలో తయారైన వస్తువులను హెచ్చుగా విదేశాలకు ఎగుమతిచేసి, విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తూ వుంది.

చేతివృత్తుల పరిశ్రమలలో ఉత్పత్తి ధరలు ప్రస్తుతం హెచ్చుగా వున్నవనీ, ఈ ధరలను తగ్గించడానికి ప్రయత్నించాలనీ, భారత చేతి పరిశ్రమల మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కిట్టి శివరావు అన్నారు. అధిక ఉత్పత్తిని సాధించటంలోనే కాకుండా సరకు నాణ్యతపై కూడా హెచ్చు శ్రద్ధ చూపవలసి వుంటుందని కూడా వీ రన్నారు.

సుబాన్‌సిరీ ప్రాంతంలో చైనాచే రోడ్డు నిర్మాణం

శ్రీమతి మీనన్ ఖండన

ఢిల్లీ, సెప్టెంబరు 7—వాయువ్య సరిహద్దు వద్ద సుబాన్‌సిరీ ప్రాంతంలోని భారత భూభాగంలోకి చైనావారు ఒక రోడ్డును నిర్మిస్తున్నారన్న విషయాన్ని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ రాజ్యసభలో ఖండించారు.

శ్రీ మహేశ్వర్‌నాయక్: ఆ ప్రాంతంలో మన రహస్య పోలీసుల కాపు ఉన్నదా?

శ్రీమతి మీనన్: వాయువ్య సరిహద్దు ప్రాంతమంతా కూడా మన పాలన క్రిందనే ఉన్నది. అక్కడికి మన ఉద్యోగులు తరచు వెళ్లుతూనే ఉంటారు. అక్కడ ఏమి జరిగినా మనకు తెలుస్తూనే ఉంటుంది.



ఆంధ్ర: ప్రభాత్ పిక్చర్స్, నైజాం: వాణీ పిక్చర్స్, సీడెడ్: వెంకటేశ్వర.



Regd. No. A4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

801746

'ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	2—40	2—65
3 నెలలు	7—00	7—90
6 నెలలు	14—00	15—60
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 26 సంచిక: 248 ★ విజయవాడ 9-9-1961 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"పాము చెవులు"

రావల్‌పిండి, సెప్టెంబరు 7:— శబ్దగ్రహణ శక్తిలో ... ఇతడు పదార్థం ప్రక్కన నివసించే యాచకుడు. పూర్తిగా అంధుడు. కాని యితడు వచ్చి పోయే బస్సులను మాత్రం ఖచ్చితంగా లెక్కపెట్టడంలో అతి ... పోతున్న బస్సుల శబ్దాన్నిబట్టి అది పిండి—ముర్రీ రవాణా సంఘానికి చెందిన బస్సో, లేక ప్రైవేటు బస్సో సరిగ్గా చెప్పగలడు. ఆ బస్సు రిజిస్ట్రేషన్ నంబరుకూడా ఖచ్చితంగా చెప్పగలడు. 15 ఏండ్లుగా యితడు పిండి—ముర్రీ రస్తాలో 17 వ మైలురాయివద్ద శాశ్వతంగా ఉండిపోయాడు.

త్వరలోనే హైద్రాబాద్‌లో చేతిపరిశ్రమల ఎస్టేటు, కార్పొరేషన్లు

స్థాపన విషయం ప్రభుత్వం గట్టిగా యోచిస్తున్నట్టు లఘుపరిశ్రమల మంత్రి ప్రకటన

తయారైన వస్తువుల ఎగుమతిపట్ల శ్రద్ధ చూపాలని అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 8:— చేతి పరిశ్రమల ఎస్టేటును, చేతిపరిశ్రమల కార్పొరేషన్‌ను త్వరలో నెలకొల్ప వలెనన్న ప్రతిపాదనలు, ప్రభుత్వ పరిశీలనలో కలవని, నేడిక్కడ అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తెలియజేశారు.

చేతిపరిశ్రమల కార్పొరేషన్‌ను ప్రభుత్వం త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తుంది. దీనితోపాటు చేతిపరిశ్రమల ఎస్టేటును హైదరాబాద్‌లో స్థాపించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా లఘుపరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మణ్ తెలియజేశారు.

ప్లాస్టిక్ బొమ్మల నిర్మాణానికి అఖిల భారత చేతిపరిశ్రమలబోర్డు ఇచ్చిన అనుమతిపట్ల ఆయన తన వైముఖ్యాన్ని ప్రకటిస్తూ, తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసినదిగా చేతిపరిశ్రమలబోర్డును కోరారు.

చేతిపరిశ్రమల వస్తువుల ఎగుమతికి అవసరానికి ప్రత్యేకశ్రద్ధ వహించవలసినదిగా చేతిపరిశ్రమలబోర్డును ఆయన అభ్యర్థించారు.

చేతిపరిశ్రమలు ప్రాధాన్యం ఎంతో కలదనీ, లఘుపరిశ్రమలు దేశంలో ఎక్కువమందికి ఉద్యోగాలు చూపించగలవనీ, ఆయన అన్నారు.

అంతకుముందు అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు ఉపాధ్యక్షులు శ్రీమతి శివరావు మాట్లాడుతూ చేతిపరిశ్రమలవల్ల వస్తువుల ఉత్పత్తికి చాలా ధనమవుతున్నదని, ఉత్పత్తికి అయే ఖర్చు తగ్గేటట్టు చూడాలని సూచించారు.

వాటికి కావలసివున్న ముడిపదార్థాలు, పరికరాలు, డిజైన్ల ప్యాకింగులపట్ల శ్రద్ధ వహించాలని ఆమె అన్నారు.

ఉత్పత్తి అయినసరుకు విడుదలకావడానికి పరిశ్రమలబోర్డు తగిన మార్గాలు అన్వేషించాలని, అది జరగనిదే, ఉత్పత్తి పెరగడం కష్టమనీ, ఆమె చెప్పారు.

అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు రెండురోజులు జరుగుతుంది. తృతీయ ప్రణాళికా కాలంలో చేతిపరిశ్రమల అభివృద్ధికి సహకార సంఘాలను స్థాపించడం, ఉత్పత్తి రేటును తగ్గించడం, ఇత్యాది సమస్యలను సమావేశం చర్చిస్తుంది.

ప్రథమ ద్వితీయ ప్రణాళికల కాలంలో ఈ రంగంలో ఎంతో సాధించామనీ, కాని, వస్తువుల నాణ్యత, ధరలు, డిజైనులు విషయంలో ఇంకా సాధించవలసినది చాలకలదని మనదేశంలో విదేశాలలో చేతితో తయారైన వస్తువులకు మార్కెట్టు సృష్టించాలని శ్రీమతి శివరావు అన్నారు.

'పిజోను అప్పగించమని అడుగలేదు'

లోకసభలో వివరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 8:— నాగా తిరుగుబాటు నాయకుడు పిజో ప్రత్యక్షంగా నేరాలు ఏవీ విచారణలో లేందున ఆయనను అప్పగించవలసిందిగా భారత ప్రభుత్వం బ్రిటన్‌ను అడుగలేదని విదేశాంగమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోకసభలో చెప్పగా సభలో వెంటనే గందరగోళం లేచింది.

స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ కూడ సభ్యులతోపాటు కొన్ని ప్రశ్నలు వేశారు. అనేక హత్యలకు కారణమైనట్లు చెప్పబడుతూ తిరుగుబాటును నడుపుతున్న వ్యక్తిపై అరోపణ లేవీ లేవనటం కంటె సమంజసమైన సమాధానాన్ని ప్రభుత్వం యివ్వజాలదా? అని ఆయన ప్రశ్నించారు.

సభా సమావేశం నేటితో పూర్తి కాకుండటం తనే తప్పలేనిపక్షంలో దీనిపై చర్చకు తాను సమ్మతించే వాడనే అనికూడా స్పీకర్ అన్నారు.

చేతి పరిశ్రమల వస్తువుల ఎగుమతి

తృతీయప్రణాళికాకాలంలో రెట్టింపు చేయాలని బోర్డు సమావేశం సిఫారసు

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 8:— తృతీయ ప్రణాళికాకాలంలో చేతిపరిశ్రమల వస్తువుల ఎగుమతి ఇప్పుడు ఉన్నదానికి రెట్టింపు కావాలని అఖిలభారత చేతి పరిశ్రమల బోర్డు సిఫారసు చేసింది.

ఎగుమతులు ఇలా రెట్టింపు చేయుటానికై చేతిపరిశ్రమల కళాకారులకు ముడిసరుకులు తగినంతగా శీఘ్రంగా సప్లయిచేయుటానికి చర్యలు తీసుకోవాలని బోర్డు సూచించింది. చేతి పరిశ్రమల వస్తువుల నాణ్యాన్ని కంట్రోల్ చేయాలని, చేతిపరిశ్రమల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా యీ బోర్డువారు సూచించారు.

బోర్డు 20 వ సమావేశంలో నేడిక్కడ చేతి పరిశ్రమల వస్తువుల ఎగుమతిపై జరిగిన చర్చలో విదేశీ మారకద్రవ్యం సంపాదించగల చేతి పరిశ్రమలు ముడిసరుకుల కొరతమూలంగా దేశానికి సహాయం చేయలేకపోతున్నవని పేర్కొనబడింది.

చేతి పరిశ్రమల ఎగుమతి శక్తిని, విదేశాలలో ...

ఒక రాష్ట్రంలో ఎపెక్స్ సహకార సంఘాన్ని స్థాపించటానికో లేక యిప్పుడున్న ఎపెక్స్ సంస్థలను చేతిపరిశ్రమల అభివృద్ధికి వినియోగించుకొనుటనో గురించి పరిశీలించడం మంచిదని వీరు సూచించారు.

పిల్లకువిూద అద్దకం వేసిన చీరలు, హిమ్రూ జవరీ, చెక్కపని మొదలైన ప్రధాన చేతిపరిశ్రమల నాణ్యాన్ని కంట్రోలు చేయుటానికి సాంకేతిక వివరాలు ప్రారంభించాలని బోర్డు ప్రతిపాదించింది.

నేటి సమావేశానికి హాజరైన వారిలో బోర్డు కార్యదర్శి శ్రీ ఎల్. సి. జైన్ ప్లానింగు కమిషన్ సభ్యుడు డాక్టర్ కె. ఎల్. మల్హోత్రా, జి. వెంకటాచలం, ఎ. వెంకటరాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ...

రాజమండ్రి, సెప్టెంబర్ 8:— గోదావరి వరద నీటిమట్టం నేడు తగ్గుతున్నది. ధవళేశ్వరం వద్ద ఆనకట్టపైన నీటిమట్టం 11.8 అడుగులు. రైల్వే బ్రిడ్జి క్రింద నేటి సాయంత్రం 4 గంటలకు నీటిమట్టం 57 అడుగులు.

బాపూజీ....



"ఈ బహుమతికొందు పుంచుకొని ఏమైనా కొంతిసొమ్ము అప్పు ఇవ్వండి!"

గత బుధవారంనాడు భారత ప్రధానికి మాస్కోలో విమానాశ్రయంలో అఖండస్వాగతం. యిస్తున్నప్పుడు సందర్భంలో నెహ్రూ, సోవియట్ ప్రధాని కృశ్చెవ్

ఉభయ జర్మనీలకు సమితిలో స్థానం కల్పించాలని కృశ్చెవ్ ప్రకటన

యుద్ధనివారణకు అగ్రరాజ్యాలు సమైక్యకృషి చేయాలని క్రెమ్లిన్ బహిరంగ సభలో నెహ్రూ విజ్ఞప్తి

అణ్వస్త్రపాటవ పరీక్షలపై ఉభయ ప్రధానుల చర్చలు

ప్రపంచశాంతి సాధనకు సంప్రతింపులు వెంటనే ప్రారంభించాలని ఉభయనాయకుల విజ్ఞప్తి

మాస్కో, సెప్టెంబర్ 8:— నేడు, మానవజాతి మరొక యుద్ధప్రమాదాన్ని ఎదుర్కొంటున్నదని, ఈ యుద్ధభయాన్ని తొలగించడానికి సర్వవిధాలా కృషిచేయడం అవసరమని సోవియెట్, భారతదేశాల ప్రధానులు నేడు క్రెమ్లిన్‌లో జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో విజ్ఞప్తి చేశారు. యుద్ధప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ప్రపంచపరిస్థితిపట్ల వారు తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు.

ఉభయ జర్మనీలకు సమితిలో సభ్యత్వం కల్పించాలని జర్మనీతో శాంతిసంధి చేసుకొనడం అవసరమని సోవియెట్ ప్రధాని విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ, కృశ్చెవ్‌లు నేడు సమావేశమై అణ్వస్త్రపరీక్షలను గురించి ముఖ్యంగా చర్చించారని అధికారవర్గాలవారు తెలియజేశారు. సోవియెట్ యూనియన్ అణ్వస్త్రపరీక్షలను పునః ప్రారంభించినందుకు భారతప్రధాని తన విచారాన్ని తెలుపగా. పశ్చిమ జర్మనీలో సైనిక సన్నాహాల దృష్ట్యా అణ్వస్త్రపరీక్షలను పునః ప్రారంభించడం తప్పనిసరి అయిందని వివరిస్తూ, సోవియెట్ యూనియన్ తొలిగా యుద్ధాన్ని ప్రారంభంచేయబోదని రష్యా ప్రధాని తిరిగి హామీ ఇచ్చారు.

కెన్నెడీతో చర్చలకు కృశ్చెవ్ సంసిద్ధత

న్యూయార్క్, సెప్టెంబర్ 8:— అత్యవసరమైన అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించేటందుకుగాను ప్రెసిడెంట్ కెన్నెడీతో మరొకసారి కలుసుకొని చర్చించడానికి తాను సంసిద్ధంగా ఉన్నానని సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ నేడు 'న్యూయార్క్ టైమ్స్' ప్రతినిధి శ్రీ సి. యల్. సల్జ్‌బెర్గర్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

"అయితే, ఇట్టి సమావేశం తప్పకుండా ఫలవంతం కావడం ప్రధానమని" శ్రీ కృశ్చెవ్ అన్నారు.

'న్యూయార్క్ టైమ్స్' లో ప్రకటించబడిన ఈ ఇంటర్వ్యూలో శ్రీ కృశ్చెవ్ ఇంకా ఈ క్రింది విషయాలను పేర్కొన్నట్టు, తెలుస్తున్నది.

"కెన్నెడీ, రష్యాకు రావాలి. రష్యాలో పర్యటించవలసిందిగా కెన్నెడీని ఆహ్వానించడానికి కూడా కృశ్చెవ్ సుముఖంగా ఉన్నారు. మాస్కో ప్రకాలిక సూత్రానుసారం జర్మనీ సమస్య పరిష్కరించబడిన తరువాత, రష్యా ప్రధాని ప్రెసిడెంట్ కెన్నెడీని ఆహ్వానిస్తారు.

ఇక, సోవియెట్ ప్రధాని జర్మనీ సమస్యను గురించి ప్రస్తావించి, రెండు జర్మనీలతో వేరువేరుగా శాంతిసంధులు చేసుకోడం అవసరమని, పశ్చిమ బెర్లిన్‌కు స్వేచ్ఛానగర ప్రతిపత్తి ఇవ్వాలని, పశ్చిమబెర్లిన్ దారులపై తూర్పు జర్మనీకి అజమాయిషీ ఉండాలని

... ప్రేల్చడానికి దుష్టశక్తులు యత్నిస్తున్నవి.

"ఉభయ జర్మనీలను సమితిలో సభ్యరాజ్యాలుగా అంగీకరించాలి. ఉభయజర్మనీలను సమితిలో సభ్య రాజ్యాలుగా చేర్చుకోడానికి తరుణం పరిపక్వత చెందిందికూడా" అని విజ్ఞప్తి చేశారు సోవియెట్ ప్రధాని.

'శ్రీ తారాసింగ్ పరిస్థితి అమిత ఆందోళనకరం'

—డాక్టర్ల ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 8:— గత 25 రోజులుగా నిరశనవ్రతం కొనిస్తున్న అకాలీదళ్ నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యపరిస్థితి అమితఆందోళన కరంగావున్నదని, నేటిఉదయము డాక్టర్లు ప్రకటించారు.

ఆయన మరింత నీరసించిపోయినారని, నిన్నరాత్రి గంటన్నరసేపు మాత్రమే కలత నిద్దుర పోయారనీ, ఆయన రక్త ప్రసరణం నిముషానికి 152 84, ఉఛ్ఛ్వాస నిశ్వాసములు 22, నాడీ చలనం 54, ఉష్ణోగ్రత 97 డిగ్రీలువున్నవని డాక్టర్లు తెలియజేశారు.

రష్యాకు పశ్చిమ రాజ్యాల హెచ్చరిక

పశ్చిమ బెర్లిన్‌కు విమాన ప్రయాణాలు అడ్డగించడం "దురాక్రమణ చర్య" కాగలదని ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 8:— పశ్చిమ బెర్లిన్‌కుగల ఆకాశ రహదారులగుండా పశ్చిమ రాజ్యాల విమానాలు జరిపే ప్రయాణాలలో జోక్యం కలిగించుకోవలదని సోవియెట్ యూనియన్‌ను "అతి తీవ్రమైన ధోరణిలో" హెచ్చరిస్తూ పశ్చిమరాజ్యాలు ఇవాళ మాస్కోకు లేఖలు పంపినవి.

ఈ రహదారులగుండా స్వేచ్ఛగా, శాంతియుతంగా వ్యక్తులు, సరుకులు, ప్రయాణం చేసే విషయంలో ఏ మార్పు జరిగినా అది సోవియెట్ యూనియన్ తూర్పు జర్మనీ ప్రభుత్వాల దురాక్రమణచర్యఫలితమని భావించటం జరుగుతుందని ఈ లేఖలు తెలియచేస్తున్నవి.

విదేశాంగశాఖచే పుస్తకప్రచురణ

నాలుగు రాజ్యాలమధ్య జరిగిన కొన్ని ఒప్పందాలవల్లను, గత 15 సంవత్సరాల కాలంగా ఆచరణలో ఉన్న పద్ధతుల కారణంగాను, పశ్చిమ బెర్లినుకు ఆకాశ రహదారులగుండా వాణిజ్య, విమాన ప్రయాణాలు జరుపుకునే విషయంలో న్యాయశాస్త్రరీత్యా ఒక హక్కు ఏర్పడివున్నట్టు అమెరికా విదేశాంగశాఖ యివాళ ప్రకటించింది.

పశ్చిమ రాజ్యాల వాదనను బలపరుస్తూ, అమెరికా విదేశాంగశాఖ వంద పేజీల పుస్తకాన్ని ఒకదానిని ప్రచురించింది. యుద్ధానంతరం జరిగిన ఒప్పందాలు ఇందులో ఉదాహరించబడినవి. వాణిజ్య, విమాన ప్రయాణాలను యథేచ్ఛగా సాగనివ్వాలని నాలుగు రాజ్యాల ఒప్పందాలలో ఎక్కడా లేదంటూ సోవియెట్ యూనియన్ చేస్తున్న వాదనను ఈ పుస్తకం ఖండిస్తున్నది.

లోకసభ, రాజ్యసభ సమావేశాలు నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:— లోకసభ, రాజ్యసభ సమావేశాలు నేడు నిరవధికంగా వాయిదా వేయబడ్డాయి.



1492 లో కొలంబస్ క్యూబాను కోర్ధించుటకు ఇద్దరు నావికులను పంపినప్పుడు ... పొగాకుతో పరిమళ ... సముద్రయాన మందు కొలంబస్ ... దక్షిణ అమెరికా సముద్ర తీరమున ... 1502 లో ...

పొగాకు గాధ...

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

జాడ తెలిపినచో మంచి బహుమతి

ఓబుళం ఓబుళకొండారెడ్డి,
వెముళ్లదిన్నె (జమ్మలమడుగు తాలూకా)

మహారు మూడునెలలనుండి కనిపించుట లేదు. వయస్సు సుమారు 23 సం— ఎత్తు, 5'4"— చామనచ్ఛాయ.

స్వాభిప్రాయమువల్ల వెళ్లిపోయాడు. ఇతడు జబ్బుచేసి పోవుటచేతను, ఇతని తమ్ముడు నారాయణ రెడ్డి చనిపోయినందునను, కుటుంబములో అందరు చాలా బెంగపెట్టుకున్నారు. ఆచూకీ తెల్పినవారికి రు. 200 లు బహుమాన మివ్వబడును.

నరిసెరెడ్డి, వెముళ్లదిన్నె.

కావలెను

విజయవాడ డివిజనులో డ్రైవర్లుగ భాళీలు కలవు. మంచి శరీరపుష్టి కలిగివున్న రిటైర్డు డ్రయివర్లు, షంటర్లు, 1—9—61 తేదీ నాటికి 58 సం. వయస్సు దాటకుండవున్నవారు అవసరమైన కంటిదృష్టి సక్రమంగా ఉన్న పక్షంలో, తిరిగి నియామకమునకుగాను తమ దరఖాస్తులను దిగువ అడ్రసుకు పంపుకొనవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంటు,
(పర్సనల్) సదరన్ రైల్వే, విజయవాడ.

ఎరువులు

అన్ని రకములైన పిట్టులు
సూపర్ ఫాస్ఫేట్
ఎముకల పొడి
మిశ్రమ రసాయన ఎరువులు

మా వద్ద దొరుకును

కే. యస్. పట్నాయక్ & కో

48, రాజా ముత్తయ్య వీధి,
మద్రాసు-1.

తంతి చిరునామా: "క్రాపారం"
ఫోను: 24804.

పగంధరకంటె తక్కువకే
15 రోజుల వరకే
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్టెన్ లెస్ స్టీలు. 10 సంవత్సరముల గ్యారంటీ



జ్యూయల్స్ క్రోమ్ రు. 30 38.
15 జ్యూయల్స్ క్రోమ్ రు. 90 48.
17 జ్యూయల్స్ క్రోమ్ రు. 100 58.
21 జ్యూయల్స్ క్రోమ్ రు. 120 68.

ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY-1

హైదరాబాదు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు మరియు నెల్లూరు పట్టణాలకు వైద్యుడు

కవిరాజ్ పండిట్
దుర్గాదత్తశర్మ,
వైద్యవాచస్పతి



దిగువ చెప్పిన తేదీలలో వచ్చెదరు:

1. హైదరాబాదు: (ప్రతినెల 10 వ తేదీ (ఉ. 10—00 గం. నుండి 1—00, సా. 4—00 గం. నుండి 7—30 వరకు; 11 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి 12—30 వరకు, సా. 4—00 గం. నుండి 6—00 గం. వరకు) తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 5591
2. రాజమండ్రి: ప్రతినెల 12 వ తేదీ (ఉ. 11—00 గం. నుండి సా. 3—30 గం. వరకు) ... ఫోన్: 22 ఎ.
3. బెజవాడ: (ప్రతి నెల 13 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 2 గం. వరకు) వెల్‌కం హోటల్, ... గాంధీనగర్, ఫోన్: 286.
4. గుంటూరు: (ప్రతి నెల 13 వ తేదీ సా. 3 గం. నుండి సా. 6—00 గం. వరకు) ... రోడ్డు, ఫోన్: 181.
5. నెల్లూరు: (ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 గం.నుండి మ. 12—30గం. వరకు) ఆనంద్ హోటల్, ... ఫోన్: 100.

...

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India).

శ్రీ ప్లవనామ సంవత్సర
శ్రావణ బహుళ చతుర్దశి
1961 సెప్టెంబరు 9, శనివారం
బహుళ చతుర్దశి ఉ. 5—54
సంఖ ప. 11—4 వరకు
వర్జ్యం: రా. 8—8 నుండి 9—54 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 9, శనివారం

పోర్చుగల్ ఫిర్యాదు

పరిస్థితులు క్షుతిమించితే, అవసరాన్నిబట్టి గోవా విముక్తి సాధనకు సైనికచర్య తీసుకోడం కూడా సంభవించవచ్చు నని ప్రధాని నెహ్రూ ఇటీవల పార్లమెంటులో చేసిన సూచనను పురస్కరించుకుని, భారతదేశానికి దురాక్రమణబుద్ధి నారోపిస్తూ పోర్చుగల్ భద్రతాసంఘానికి ఫిర్యాదు చేసింది.

గోవాను సొంత ముల్లెగా భావించుకుని, ఎవ రేమనుకున్నా తన ఇచ్చవచ్చినట్లు ప్రవర్తిస్తున్న పోర్చుగల్ ఆ విధంగా ఫిర్యాదు చెయ్యడంలో విడ్డూరం ఏమీ లేదు. కాని, పోర్చుగల్ తనదిగా చలామణి చేసుకో జూస్తున్నది దొంగ సొమ్మని లోకానికంతకూ ఇదివరకే తెలుసు. ఈ పరిస్థితిలో అది చేసిన ఫిర్యాదుకు ఎంతమాత్రం విలువ వుండజాలదు.

గోవాపై పోర్చుగల్ ఆధిపత్యమే దురాక్రమణ. ఆ ఆధిపత్యాన్ని ఎంతకాలానికీ వదలిపెట్టకుండా పెనగులాడడం దురాక్రమణను ఇంకా కొనసాగించడం : కనుక, గోవా కిప్పుడు తొలగవలసింది పోర్చుగీస్ దురాక్రమణై వుండగా, భారతదేశం వల్ల దానికి దురాక్రమణభయం ఏర్పడిందనడంలో అర్థంలేదు.

భారతీయులైన గోవా ప్రజకు పోర్చుగీస్ దురాక్రమణనుంచి విముక్తి కల్పించడం భారత ప్రభుత్వపు విధ్యుక్తధర్మం. ఈ ధర్మాన్ని భారత ప్రభుత్వం ఏనాడో గుర్తించింది. కాని, శాంతిమార్గాన మాత్రమే దానిని సాధించాలన్న స్వనియమానికి కట్టువడి, కడచిన పధ్నాలుగు సంవత్సరాలుగా అపారమైన నిగ్రహం చూపుతూ వచ్చింది. అయితే, పోర్చుగల్‌పట్ల ఈ సంయమమంతా బూడిదలో పోసిన పన్నీరు చందమయింది.

సైనిక చర్యకు పూనుకో దలిస్తే భారతప్రభుత్వం గోవా స్వాతంత్ర్య సమస్యను ఏనాడో పరిష్కరించి వుండేది. ఇన్నాళ్ళది అపరిష్కృతంగా ఉన్న దంటే, భారతప్రభుత్వం అవలంబించగోరిన సాత్విక విధానమే దానికి కారణం. ఇప్పటికీ ఆ పద్ధతి నది వర్జించలేదు. కాని, ప్రధాని నెహ్రూ సైనికచర్య ప్రస్తావన ఈ నాడు చేయవలసి వచ్చిందంటే, దానికి పోర్చుగల్ తనను తాను నిందించుకోవాలే గాని, భారత దేశాన్ని నిందించి ప్రయోజనం లేదు.

గోవా ప్రజల స్వాతంత్ర్య వాంఛను, భారతదేశంలో లీనం కావాలన్న అభిలాషను గుర్తించి పోర్చుగల్ తదనుగుణమైన చర్యలు తీసుకోడానికి బదులు, గోవా తన కండలో కండ యైనట్టు మిథ్యావాదం చేస్తూ, దానిని బలపరచుకోడానికి ఇటీవల కొన్ని విపరీత విధానాలు కూడా అవలంబించ నిశ్చయించింది. పోర్చుగల్ కూ గోవాకూ అంతరం ఏమీ లేదన్న ...

... దానిని విలిపివేసి, ఈ విధానాన్ని ప్రతిఘటించే గోవనులను ఘాత మార్చివేసి శాశ్వతంగా గోవాను పోర్చుగల్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా మార్చివేసుకోవాలని దాని సంకల్పం. ఈ కార్యక్రమం యథేచ్ఛగా కొనసాగించుకోడానికి తాను ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో ఉండి సంపాదించిన ఆయుధ బలాన్ని ఇక్కడ వినియోగించుకొనే సన్నాహాలు చేస్తూ ఉన్నది. గోవాలో పరిస్థితులు క్షుతిమించి రాగాన పడుతున్నాయనడానికి ఇంతకంటె నిదర్శనం ఇంకేమి కావాలి?

గోవా ప్రజ లీ విపరీత పరిణామాలను ఎంత మాత్రం సహించజాలరు. వారి ప్రతిఘటనోద్యమం తీవ్రరూపందాల్చడం, పోర్చుగీస్ ప్రభుత్వం రాక్షసంగా దానిని అణచివేయడానికి ప్రయత్నించడం అనివార్యం. ఈ పరిస్థితుల్లో, చుట్టుపట్లగల సోదర భారతీయులలో సైతం ఉద్రిక్తత పెరిగిపోవడం సహజం. భారత ప్రభుత్వం ఊరక చూస్తూ ఊరుకోడానికి వీలుపడని సందర్భమిది.

గోవా తన రాజ్యంలో సాక్షాత్తూ ఒక మండలమే కాని వలసరాజ్యం కావన్న పోర్చుగల్ వాదాన్ని మిత్రరాజ్యసమితి ఇదివరకే త్రోసిపుచ్చింది. వలస రాజ్యాలకు సామ్రాజ్య ప్రభుత్వాలు స్వాతంత్ర్య ప్రదానం చెయ్యవలసిన అవసరాన్నిగురించి కూడా సమితి గట్టిగా హెచ్చరిక చేసి వున్నది. పోర్చుగల్ ఇంతవరకు ఆ ఆదేశాలను ఏమీ ఖాతరు చెయ్యలేదు. కాని, భద్రతాసంఘంముందు భారతదేశంపై ఫిర్యాదు చెయ్యడానికి మాత్రం సిద్ధపడింది. ఈ వైపరీత్యాన్ని ఏమనాలి?

మిత్రరాజ్యసమితి నియమావళి ప్రకారం భారతదేశం సైనిక చర్యలకు దిగకుండా శాంతిపద్ధతులకే కట్టువడి ఉండాలట: శాంతి పద్ధతులకోసం తానంత అంగలార్చేటప్పుడు, శాంతియుతరక్షణగానే గోవాకు స్వాతంత్ర్య ప్రదానంచేసి, సమితి ఆశయాన్ని ఎందుకు పాలించగూడదు?

'పంజాబ్ పరిస్థితులు అదుపులో వున్నాయి'

గవర్నర్ శ్రీ గాడ్గిల్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 8:— మాస్టర్ తారాసింగ్ నిరసన వ్రతంవల్ల ఉత్పన్నమైన పరిస్థితివల్ల ఆందోళన చెందవలసిన అగత్యం లేదనీ, పరిస్థితులను అదుపులో వుంచడానికి తగిన బందోబస్తు చేయబడినదనీ పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ నేడిచ్చట విమానాశ్రయంలో విలేఖరులకు తెలియజేశారు.

పంజాబీ సుబా అంతరార్థం

ఎక్కువగా మతతత్వంతో కూడుకున్నదని శ్రీ ప్రకాశ ఉద్ఘాటన

నాగపూర్, సెప్టెంబరు 8:— పంజాబీసుబా నిర్మాణ వాంఛ భాషావాదం కన్నా ఎక్కువగా మతప్రాముఖ్యతకలవిగా వున్నదని మహారాష్ట్ర గవర్నరు శ్రీశ్రీప్రకాశ నాగపూర్ మహావిద్యాలయ విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ అన్నారు. శ్రీ శ్రీప్రకాశ ఆసందర్భంలో భాషా రాష్ట్రాల పుట్టుకను గురించి ప్రసంగించారు. మన దేశంలో బ్రిటిష్ వారి పాలన రాజకీయమైన ఐక్యతను సాధించినా మతతత్వ కులతత్వాలనే విష బీజాలను నాటిందని కూడా ఆయన చెప్పారు.

పంజాబ్‌లో మొత్తం 738 మంది అరెస్టు

ఛండీఘర్, సెప్టెంబరు 8:— పంజాబ్‌రాష్ట్రంలో ఇంతవరకు 192గురు కమ్యూనిస్టులు, 410 మంది అకాలీలు, దుష్ప్రవర్తనగలవారని చెప్పబడుతున్న 136 గురు వ్యక్తులు అరెస్టయినట్లు అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది. జలంధర్ దినపత్రిక సంపాదకుడు కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు సర్దార్ సోహన్‌సింగుజోషి, నిన్న యిచ్చట అరెస్టు అయారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల నిధి

నవంబరు 1 నుంచి 7 వరకు వసూళ్ళవారంగా పరిగణన

హైదరాబాద్, సెప్టెంబర్ 8:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నవంబరు 1 నుంచి 7 వరకూ కాంగ్రెసు నిధి వసూళ్ళ వారంగా పరిగణించాలని నిశ్చయించింది.

(గామ గ్రామాన, ఇంటింటికి నిధి వసూళ్ళ ఉద్యమం నవంబరు ఒకటవ తేదీన ప్రారంభించనున్నట్లుగా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి వెల్లడించారు. ఆరోజున ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవంకూడాను. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 300 శాసన సభా నియోజక వర్గాలలో ఖర్చు చేసేందుకు గాను 15 లక్షల రూపాయలు ప్రోగుచేయాలని అనుకుంటున్నది.

దొంగచాటుగా బంగారం చేరవేత

బొంబాయి సెప్టెంబర్ 8:— ...

జర్నలిస్టులకు గ్రాట్యుటీ

వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వ బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:— వార్తాపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు, గ్రాట్యుటీ చెల్లించే అవకాశాలను కలిగిస్తూ వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశ పెట్ట దలుచుకొన్నదని, నేడు లోక్ సభలో కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్‌అలీ తెలియ జేశారు.

15సంవత్సరాలు పనిచేసివార్త సంస్థలను విడిచిపెట్టిన జర్నలిస్టులకు విధిగా గ్రాట్యుటీ చెల్లించవలెనని ప్రభుత్వంత్రైపక్ష సమావేశంలో లోగడ సూచించిందనీ, ఈ కాల పరిమితిని హెచ్చించవలెనదిగా వార్తా సంస్థల అధిపతులు తగ్గించవలసినదిగా పత్రికా రచయితల ప్రతినిధులు కోరినారనీ, సమావేశంలో ఒక ఒప్పందం కుదిరినదనీ, దీని దృష్ట్యా ప్రభుత్వం వచ్చేపార్లమెంటు సమావేశంలో ఒక బిల్లును ప్రవేశపెడుతుందనీ, ఆయన వివరించారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో రహదార్లు

చైనావారు నిర్మిస్తున్నట్లు వెలువడిన వార్తలు నిజంకాదని రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:— ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో భారత భూభాగానికి చెందిన సుభాన్‌సిరి డివిజన్ వరకు చైనావారు ఒక రోడ్డును నిర్మించినట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలు నిజంకాదని రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న ప్రకటించారు.

...

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, సెప్టెంబరు 8:— ...

గౌలర్ట్ చే బ్రెజిల్ ప్రెసిడెంట్ పదవీస్వీకారం

కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి వెంటనే సంప్రతింపులు ప్రారంభం

బ్రెజిల్లా, సెప్టెంబర్ 8— బ్రెజిల్ ప్రెసిడెంట్‌గా ఉపాధ్యక్షుడు జోవోగౌలర్ట్ నిన్న ప్రమాణ స్వీకారం చేశారు. బ్రెజిల్ పార్లమెంటు ఇటీవల ఆమోదించిన నూతన పరిపాలనా వ్యవస్థక్రింద అధికారాన్ని స్వీకరించిన తొలి ప్రెసిడెంట్ ఈయనే.

సెప్టెంబరు 7 బ్రెజిల్ స్వాతంత్ర్యదినోత్సవం. నిన్ననే ఈ ప్రమాణస్వీకారం కూడా జరిగింది.

ప్రెసిడెంట్ అధికారాలను తగ్గించి పార్లమెంటరీ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి వీలుగా రాజ్యాంగాన్ని బ్రెజిల్ పార్లమెంటు సవరించింది. దీన్ని అనుసరించి ప్రెసిడెంట్‌కంటె ప్రధానికి ఎక్కువ అధికారాలు వుంటాయి. ప్రెసిడెంట్ కేవలం రాజ్యాధినేతగా మాత్రమే వ్యవహరిస్తాడు.

అతివాద భావాలుకల జోవోగౌలర్ట్ అధికారంలోకి రావడం కొందరు సైనిక నాయకులకు సుతరామూ యిష్టం లేనందున ప్రెసిడెంట్ అధికారాలను పార్లమెంటు తగ్గించి వేయవలసివచ్చింది. అసలు గౌలర్ట్‌ను బ్రెజిల్లా నగరానికి రాకుండా చేయడానికి కొందరు సైనికాధికారులు చివరివరకు విశ్వప్రయత్నాలు చేశారు. కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు.

గౌలర్ట్ వయస్సు 47 సంవత్సరాలు. బ్రెజిల్‌లో ఆయన కార్మిక నాయకుడు. ఇటీవల ప్రెసిడెంట్ పదవికి రాజీనామా యిచ్చిన క్వాడ్రోస్ అనుచరుడు. గౌలర్ట్ చైనాతోసహా ఆగ్నేయాసియా దేశాలను దర్శించడం సైనిక నాయకులకు కోపకారణమైంది.

ప్రెసిడెంట్ పదవిని స్వీకరించిన అనంతరం పార్లమెంటుకు ఆమోదయోగ్యమైన మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి రాజకీయ నాయకులతో సంప్రతిస్తూ, గౌలర్ట్ నిన్న రోజంతా గడిపారు. ఈ మంత్రివర్గంలో సైన్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులను చేర్చుకొనడం జరుగదు.

ప్రెసిడెంట్ పదవిని గౌలర్ట్ స్వీకరించగానే పార్లమెంటు భవనముందు వేచివున్న వేలాది జనసమూహం 'గౌలర్ట్ వర్థిల్లుగాక' అని నినాదాలు యిచ్చారు.

అతరువాత, పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ క్వాడ్రోస్ రాజీనామా అనంతరం విషమ పరిస్థితి ఏర్పడినప్పుడు దేశమంతటా శాంతి భద్రతలను కాపాడినందుకు ప్రజలను గౌలర్ట్ అభినందించారు. ఈ సందర్భంలో చర్చి నిర్వహించిన పాత్రను కూడా ఆయన ప్రశంసించారు.

ప్రజల కోరికపైనే తాను ప్రెసిడెంట్ పదవిని స్వీకరిస్తున్నానని, గౌలర్ట్ అన్నారు. ప్రజలు తమ నాయకులను ఎన్నుకోగల సామర్థ్యం గలిగివున్నప్పుడు నిరాశచెందడం అనవసరమని ఆయన అన్నారు.

కాటంగాలో సమితి సైనిక దళాలు

ఎట్టి రక్షణ సమస్యనైనా ఎదుర్కొనడానికి చాలునట

ఎలిజబెత్‌విల్లీ, సెప్టెంబర్ 8:— కాటంగాలో మిత్రరాజ్య సమితి భారతీయ సేనల నాయకుడు బ్రిగేడియర్ కె. ఏ. ఎస్. రాజా నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ తనక్రిందవున్న సైనికులపై కాల్పులు జరిగితే బదులు కాల్పులు జరిపే అధికారం కలదని అన్నారు.

భారతీయ ఐరిష్, స్వీడిష్ సైనికులుకల మూడు పటాలాలు ఎలిజబెత్‌విల్లీలో వున్నవనీ ఎట్టి రక్షణ సమస్యనైన ఎదుర్కొనడానికి అవి చాలుననీ ఆయన అన్నారు.

నిన్న ఆఫ్రికన్ యువకులు ప్రదర్శనలు జరిపి రాళ్ళు రువ్విన సందర్భంలో ఒక ఉద్యోగి, నలుగురు సైనికులు గాయపడ్డారనీ, 16 శకటాలు దెబ్బతిన్నవనీ అన్నారు.

కాటంగా పోలీసులు ఒక ఇండియన్ జీపు కారుపై మరతుపాకి ప్రయోగించగా బదులు కాల్పులు జరిగినవనీ, పోలీసులు రక్షణకోసం పరుగెత్తవలసి వచ్చిందనీ శ్రీ/రాజా అన్నారు.

యువకుల గుంపులు నేడు కూడా ఎలిజబెత్‌విల్లీ వీధులలో తిరిగాయి.

కాటంగాలోని సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ కోనర్ ఓబ్రియన్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ కాసైరాష్ట్రం నుంచి 25,000 మంది శరణార్థులు సమితి స్వీడిష్ సైనిక శిబిరంలోవున్నారనీ, ఈ పరిస్థితి చాలాక్లిష్టంగా వున్నదనీ అన్నారు. కాటంగా దేశీయ వ్యవహారాల మంత్రి ఈ బాలుబా తెగవారిపై దౌర్జన్యాలను రెచ్చగొట్టాడని సమితి ఆరోపించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షల సమస్య

జనరల్ అసెంబ్లీలో చర్చకు పెట్టడానికి యోచన

(మి. రా. స. న్యూయార్క్, సెప్టెంబరు 8:— అణ్వస్త్ర పాటవ పరీక్షల సమస్యను మిత్రరాజ్య సమితిజనరల్ అసెంబ్లీ లో త్వరలోనే ...

సింగరేణిగనులలో బొగ్గుఉత్పత్తి

హైదరాబాదు, సెప్టెంబరు 8:— 1961 ఆగస్టు నెలలో సింగరేణి బొగ్గు గనులలో 234114టన్నుల బొగ్గు ఉత్పత్తి ... నెలలో 198213టన్నులబొగ్గు ఉత్పత్తి అయింది.

వింత కోడిపిల్ల

అప్పనపల్లి, సెప్టెంబర్ 8: — అప్పనపల్లిలో ఒక కోడిపిల్లకు నాలుగుకాళ్లు, నాలుగు రెక్కలు ఉన్నవి. అయితే, వెంటనే చనిపోయింది. దానిని చూడగా రెండు కోడిపిల్లలకు ఉండవలసిన అవయవ నిర్మాణం ఉన్నది. కాని, తల ఒక్కటే ఉన్నది. (ఐ. ఏ)

జనరల్ సలాన్ పలాయనం

అల్జీరియాలో విప్లవం రేపిన ఫ్రెంచి సేనాని

అల్జీర్స్, సెప్టెంబర్ 8:— గత ఏప్రిల్‌నెలలో అల్జీరియాలో నాలుగు రోజులపాటు తిరుగుబాటు జరిపిన నేరానికి మరణదండన విధించబడిన మాజీ ఫ్రెంచి సేనాని జనరల్ రావుల్ సలాన్ క్రిందటివారం అల్జీరియాలో ఫ్రెంచి బలాలు పట్టుకోకుండా తప్పించుకొని పారిపోయినట్లు ధ్రువపడని వార్తలు తెలుపుతున్నాయి.

బొధారిన్‌కు దగ్గరగా కొందరు యూరోపియనుల వ్యవసాయ కేంద్రంవద్ద తలదాచు కొంటున్న జనరల్ ఫ్రెంచిబలాలు ఆ కేంద్రాన్ని చుట్టుముట్టకుండానే పారిపోయాడు.

ప్రెసిడెంట్ డీగోల్ అల్జీరియా విధానాన్ని వ్యతిరేకించే రహస్యోద్యమానికి ఈయన నాయకుడని చెక్కుమంది అనుమానం.

90 మంది అల్జీరియనుల నిర్బంధం

పారిస్, సెప్టెంబర్ 8:— ఫ్రెంచి పోలీసులు పారిస్ ప్రాంతంలో గుర్తు కార్డులు పరిశీలించి 90 మంది అల్జీరియనులను నిర్బంధించారు. వీరిని వారు అల్జీరియాలోని వారి గ్రామాలకు పంపివేస్తారు.

...

మైసూర్ శాసనసభనుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

...

రాష్ట్రాభివృద్ధి ఋణ సేకరణ

...

బీహార్ మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదన

పాట్నా, సెప్టెంబరు 8:— బీహార్ మంత్రివర్గంపై ప్రజాసోషలిస్టు సభ్యులు ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకు నేడు బీహార్ శాసనసభ అంగీకరించింది.

దీనిని ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ కర్పూర్ ఠాకూర్, శ్రీ మృత్యుంజయ ప్రసాద్ జైన్, శ్రీ సింగేశ్వరప్రసాద్‌వర్మ, శ్రీ బసవాన్ సింగు, శ్రీ జోగీంద్రప్రసాద్, శ్రీవాత్సవ, శ్రీ లక్ష్మణలాల్‌కపూర్‌లు ప్రతిపాదించారు.

నెల్లూరుజిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులు

జిల్లాకాంగ్రెస్ సిఫార్సులు

(మన విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబర్ 8:— కాంగ్రెసు పరిశీలకులు శ్రీ ఆర్. నాదముని రెడ్డి, శ్రీ పి. వెంకట సుబ్బయ్య నెల్లూరు జిల్లాలో తమ పర్యటనను సోమవారంనాడు ముగించారు. వారివెంట జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి వెళ్లారు.

శ్రీ మహమ్మద్ ఉస్మాన్ ఆలీఖాన్ వాకాడు ... పురం పార్లమెంటరీ సీటుకు, ఉదయగిరి అసెంబ్లీ సీటుకు పోటీ చేయదలచినట్లు ప్రదేశ్ కాంగ్రెసుకు ఇటీవల వ్రాసినారని తెలుస్తున్నది.

శ్రీ వేణుగోపాలరెడ్డి సూళ్ళూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంనుండి శ్రీ పి. సిద్దయ్య నాయుడుకు అనుకూలంగా ఉపసంహరించారు. రాపూర్‌కు దరఖాస్తు చేసిన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, కావలి షెడ్యూలు జాతుల సీటుకు దరఖాస్తు చేసిన శ్రీ డి. హనుమంత ...

...

శ్రీకాకుళం కళాశాల నూతన భవనాలు

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

...

సవరణ

...

గౌహతిలో 19 గురి అరెస్టు

...

ఆశాపాశాలు

...

'మరొక యుద్ధమే వస్తే మానవజాతికి సర్వ నాశనం' —మాస్కోలో నెహ్రూ హెచ్చరిక

మాస్కో, సెప్టెంబర్ 8:—

మరొక యుద్ధం అంటూ ఒకసారి ప్రారంభమయిన పక్షంలో ప్రపంచంలో మానవజాతి సమూలంగా తుడిచిపెట్టుకొని పోగల ప్రమాదం గలదని మాస్కోలో గతరాత్రి జరిగిన భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ హెచ్చరిక చేశారు.

ప్రపంచమంతటా అన్ని రంగాలలోను బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించడానికి అవసరమైన సర్వశక్తి పంపడంను సొంతము తనవద్ద కేంద్రీకరించుకొన్న నేటి తరుణంలో, యుద్ధ ప్రమాదం అందరిని ఆందోళనపరుస్తున్నదని, శ్రీ నెహ్రూ అన్నారు. యుద్ధాన్ని మానవుడు ఎందుకు కోరుకుంటున్నాడో తనకు అర్థం కాలేదని, ఆత్మవినాశనాన్ని ఎవరు వాంఛించగలరా అన్న అనుమానం కలుగుతున్నదని పేర్కొన్నారు.

మాస్కోలోని భారత రాయబారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీ నెహ్రూ 25 నిమిషాలపాటు ప్రసంగించారు. ఈ సమావేశానికి సోవియట్ సాంకేతిక సంస్థలలో విద్య నభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు చాలమంది హాజరయ్యారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో జరిపిన సంప్రతింపుల గురించి ప్రస్తావించారు.

ఇతరదేశాలు ఎలాంటి విధానాలను అనుసరించినప్పటికీ, భారతదేశం అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలనే యింతవరకు కోరుతూ వస్తున్నదని, ఇదే ఇండియా విధానమని ఆయన స్పష్టం చేశారు.

వైజ్ఞానికరంగంలో ప్రపంచం సాధించిన అభివృద్ధిని, రోదసిలో స్పుత్నిక్ ప్రయోగాలను ప్రస్తావించి, మానవుడు స్వశక్తితో సముపార్జించిన ఈ శక్తిని ఏవిధంగా వినియోగించాలా అన్న ప్రశ్న ఉదయించిందని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆధునిక వైజ్ఞానికయుగంలో మానవుడు ఆధ్యాత్మిక ప్రాభవాన్ని సంపాదించుకున్నప్పుడే, తనవద్ద కేంద్రీకృతమైన శక్తిని వినియోగించుకోగలడని ఆచార్య వినోబాభావే చెప్పిన మాటలను ప్రస్తావించారు.

ఆధునిక యుగంలో మతానికి, రాజకీయాలకు ముడిపెట్టడం తగదని, కాని విజ్ఞానశాస్త్రం, ఆధ్యాత్మికభావం అవసరమని విశదంచేశారు.

ఆర్థిక, సాంకేతికరంగాలలో ఇండియా సాధించిన అభివృద్ధిని ప్రస్తావించి, ఇతరదేశాలు ఎట్టి విధానాన్ని అనుసరించినప్పటికీ, ఇండియా శాంతియుత పద్ధతులద్వారానే అభివృద్ధిని సాధించవలసి వుంటుందని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

సమావేశానికి హాజరయిన భారతీయ బాలబాలికలు నెహ్రూకు పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

"సోవియట్ ప్రజలు యుద్ధాన్ని కోరడంలేదు"

భారత ప్రధానమంత్రి నెహ్రూ నిన్న జరిపిన విందులో సోవియట్ ప్రధాని కృశ్చేవ్, నెహ్రూ స్వాగతానికి సమాధానమిస్తూ ఇలా అన్నారు:

శాంతిప్రియదేశమైన ఇండియా, అనేక చిరకాలీన సమస్యలను పరిష్కరించే విషయంలో అత్యంత ప్రధానమైన పాత్రవహిస్తున్నదని అన్నారు. ఈసారి ప్రధాని నెహ్రూ రష్యా పర్యటన ఫలితంగా కూడా, భారత సోవియట్ స్నేహ సంబంధం మరింత దృఢపడగలదనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో, ప్రపంచ ప్రజలంతా తమ శక్తిని సమీకరించి శాంతి సాధనకై, శాంతి స్థాపనకై పోరాటం జరపడం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

సోవియట్ ప్రజలు యుద్ధాన్ని కోరడంలేదని ప్రధాని కృశ్చేవ్ ప్రకటించారు. కాని, తాము శాంతిప్రియప్రతిపాదనలను చేస్తున్నప్పటికీ, పాశ్చాత్యరాజ్యాలు ఒక యుద్ధమనస్తత్వాన్ని ప్రపంచంలో ప్రోత్సహిస్తూ ఉంటే చూస్తూ వూరుకోమని కూడా ఆయన హెచ్చరించారు.

"ఈ పరిస్థితులలో, ప్రపంచ రాజకీయాలతో ఆడుమాడేవారు ఒక క్రొత్తయుద్ధాన్ని తీసుకొనిరావడానికి చేసే యత్నాలను అణిచేటందుకై సోవియట్ యూనియన్ తన రక్షణను పటిష్ఠం చేసుకోవడం తప్పనిసరి అయింది", అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సోవియట్ యూనియన్ ఇంతకు పూర్వం వలెనే ఇకముందుకూడా శాంతియుత సహజీవన సూత్రంపై ఆధారపడిన శాంతి స్నేహయుతమైన మార్గాన్ని అనుసరించగలదని, ఆమార్గం

నుండి వైదొలగబోదని, రష్యా ఏ ఆయుధాలను మొదటగా ఉపయోగించి, యుద్ధాన్ని ప్రారంభించడమన్నది ఎన్నటికీ జరుగబోదని కృశ్చేవ్ అన్నారు.

ప్రపంచప్రజలందరూ ఈ పరిస్థితులను గమనించి జాగరూకులై ఉండాలి, అణ్వస్త్ర, నాశక యుద్ధంలో మానవజాతిని నాశనం చేయడానికి యత్నించే ఎవరికైనాగాని గుణపాఠం నేర్పగలరని కూడా సోవియట్ ప్రధాని అన్నారు.

నెహ్రూకు కృశ్చేవ్ జోహార్లు

శ్రీ కృశ్చేవ్ తన ఉపన్యాసాన్ని ప్రారంభించడానికిముందు, 'భారత — సోవియట్ స్నేహబంధం దృఢతరం కావడానికి గొప్ప కృషిచేస్తున్న రాజనీతివేత్త నెహ్రూ' అని జోహార్లు సమర్పించారు.

"నెహ్రూతో నా సమావేశాలు ఎల్లప్పుడూ ఫలప్రదమే అయినవి" అని ఆయన అన్నారు.

లెనిన్, స్టాలిన్ల సమాధులవద్ద నెహ్రూ శ్రద్ధాంజలి

మాస్కో, సెప్టెంబర్ 7:—

ప్రధాని నెహ్రూ నేడు మాస్కోలో అనేక కార్యక్రమాలలో నిమగ్నులై ఉన్నప్పటికీ, కొంచెం తీరిక కల్పించుకొని, రెడ్‌స్క్వేర్‌లోని లెనిన్, స్టాలిన్ల భౌతిక కాయాలను భద్రపరిచిన ప్రదేశాన్ని సందర్శించారు. ఆయన వారి స్మృత్యర్థం పుష్పమాలలను సమర్పించారు.

అంతకుముందు, కొందరు మాస్కోవాసులు క్రెమ్లిన్ ద్వారంలో ప్రధానికి, హర్షపూర్వకంగా స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ క్రెమ్లిన్‌లోని 200 టన్నుల బరువుగల గంటను, 400 సంవత్సరాలనాటి పిరంగిని కూడా తిలకించారు.

వినాయక చతుర్థికి సెప్టెంబరు 14న సెలవు

హైదరాబాద్, సెప్టెంబరు 8:—

ఇదివరలో ప్రకటించబడినవిధంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో హిందువులైనవారికి వినాయకచతుర్థి సెలవు సెప్టెంబరు 13నగాక సెప్టెంబరు 14న ఇవ్వబడుతుందని రాష్ట్రప్రభుత్వం నేడు సవరణను ప్రకటించింది.

నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటు చట్టం ప్రకారం సెప్టెంబరు 14 సెలవు దినంగాకూడా ప్రకటించబడింది.

సుప్రసిద్ధ ఫ్రెంచి వైద్యుడు లూయీ పాశ్చర్ వద్ద పిచ్చికుక్క కాటుకు చికిత్స పొందిన రెండవ రోగి జూపిల్, తనను కరచిన పిచ్చికుక్క బారినుంచి విడిపించుకోడానికి దానితో కుస్తీపడుతున్నట్లు రూపొందించబడిన విగ్రహాన్ని, ఇటీవల గుంటూరు వైద్యకళాశాలలో ఆంధ్రవైద్యశాఖ డైరెక్టర్ మేజరు కె. ఎన్. రావు ఆవిష్కరించినప్పటి చిత్రం

శ్రీకాకుళం జిల్లాలో వస్త్ర పరిశ్రమ ఏర్పాటు

—: x :—

ఈ వారంలో తుది నిర్ణయం జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

(మన విలేఖరి) శ్రీకాకుళం, సెప్టెంబర్ 8:—

శ్రీకాకుళంజిల్లాలో 1,200 కదుళ్లతో వస్త్రపరిశ్రమను ప్రారంభించే విషయంలో ఈ వారంలో తుదినిర్ణయం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ఇక్కడ ప్రకటించారు.

శ్రీకాకుళం ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల నూతన భవనాలకు లాంఛనప్రాయంగా నేడు ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షత వహించారు.

కాలేజీ స్థాపనకు అవిరళకృషి చేసిన బి. వాగీశ్వరశాస్త్రి, సి. నరసింహంగార్లను కొనియాడుతూ బొబ్బిలిలో ఒక కాలేజ్, శ్రీకాకుళంలో బి. ఇడి. కాలేజీ తెరవాలని శ్రీ రాజగోపాలరావు అన్నారు. కాలేజీ నివేదిక చదువబడింది. కాలేజీ విద్యార్థుల యూనియన్ తరఫున శ్రీ పి. రావూరావు హాస్టల్ భవన నిర్మాణావశ్యకతను వివరిస్తూ స్వాగతపత్రాన్ని, పూర్వవిద్యార్థుల తరఫున శ్రీ బి. అప్పారావు ఒక స్వాగతపత్రం సమర్పించారు. విద్వాన్ ఏ. నరసింహం పద్యాలు చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులలో క్రమశిక్షణ అవసరమన్నారు. రాబోయే విద్యాసంవత్సరంలో హాస్టల్ పూర్తయి, ప్రారంభించబడగలదని ఆశిస్తున్నామన్నారు.

ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కాలేజీ ఎన్. సి. సి. వారి గౌరవవందనాన్ని స్వీకరించారు. వైస్—ప్రిన్సిపాల్ శ్రీ వి. కె. రావు కృతజ్ఞతా వందనసమర్పణ చేశారు.

విశ్రాంతికి తీరిక లేని నెహ్రూ

మాస్కో, సెప్టెంబరు 8:—

తీరికలేకుండా పనిచేస్తున్న శ్రీ నెహ్రూ, కాస్త విశ్రాంతి తీసుకొని తిరిగి పుంజుకోవడానికి నల్లసముద్రపు తీరాన వున్న సోచి ఆరోగ్య కేంద్రంలో ఒక వారంరోజులపాటుంటే, బాగుంటుందని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న ఇక్కడ సూచించగా" అబ్బే! అదృష్టవశాత్తు నాకు వైద్యచికిత్స అవసరంలేదు. అంతేకాక, అక్కడ వుందామన్నా నాకు తీరిక లేదు" అన్నారు శ్రీ నెహ్రూ నవ్వుతూ.

ఆఫ్ఘనిస్తాన్‌లోని పాకిస్తాన్ వ్యవహారాలు

బ్రిటన్ చూడడానికి కాబూల్ నిరాకరణ

రావల్పిండి, సెప్టెంబరు 7:—

దౌత్య సంబంధాలు తెగత్రెంపులు అయిపోయిన పిమ్మట ఆఫ్ఘనిస్తాన్‌లోని పాకిస్తాన్ వ్యవహారాలను తాము చూస్తామని బ్రిటన్ చేసిన సూచనను ఆఫ్ఘనిస్తాన్ నిరాకరించిందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మన్‌జూర్‌కదిర్ నేడిక్కడ తెలియజేశారు.

కాబూల్‌లోని బ్రిటిష్‌ఎంబసీ ద్వారా కబురుపంపిన ఈ సమాచారాన్ని పాకిస్తాన్ ప్రభుత్వానికి అందజేశారు.

పాకిస్తాన్‌కు కొత్తబెడద

ఆఫ్ఘనిస్తాన్‌వల్ల ఏర్పడే భయం ఉన్నదని పెషావర్ కమిషనర్ ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 7:—

పాక్ — ఆఫ్ఘన్ దౌత్య సంబంధాలకు విచ్ఛిత్తి కలిగిన కారణంగా డ్యూరండ్ రేఖ ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌నుంచి పాకిస్తాన్‌కు క్రొత్త బెడద ఏర్పడే భయం ఉన్నదని పెషావర్ డివిజన్ కమిషనర్ "షేర్ అఫ్‌జల్ ఖాన్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. డ్యూరండ్‌రేఖవద్ద పాకిస్తాన్ వైపున ఆఫ్ఘన్ సేనల సమీకరణ జాస్తిఅవుతున్న సొగసున్నదని కూడా ఆయన అన్నారు.

ఉభయదేశాల ఆందోళన

కరాచీ, సెప్టెంబరు 7:—

పాకిస్తాన్ — ఆఫ్ఘనిస్తాన్ దౌత్య సంబంధాలు తెగత్రెంపులైనందుకు పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడు తీవ్రమయిన విచారాన్ని ప్రకటించారు. ఆఫ్ఘనిస్తాన్ ప్రజలపట్ల పాకిస్తాన్‌కు ప్రేమానురాగాలు ఉన్నవనీ, అయితే, ఉభయ దేశాల దౌత్య సంబంధాలకు విచ్ఛిత్తి కలగడానికి ఆఫ్ఘన్ ప్రభుత్వమే కారణమనీ ఆయన విమర్శించారు.

కాబూలు రేడియో నిన్న రాత్రి ఈ విషయమై ఒక ప్రకటన చేస్తూ, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ దౌత్య సంబంధాలకు విచ్ఛిత్తి కలుగడంవల్ల తరతరాలుగా సంబంధంకల పాక్ ప్రజలపై ఆఫ్ఘన్ ప్రభుత్వం వైరం కలిగి యున్నట్లు అర్థం చేసుకోరాదని పేర్కొన్నది.

విజయవాడమున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు వాయిదా

—: x :—

ప్రభుత్వ ప్రతినిధిచే కారణాల వివరణ

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 8:—

విజయవాడ మునిసిపల్ పరిపాలన ఇంకా మామూలు ప్రమాణానికి రాలేదని ప్రభుత్వం భావించినదని, అందుచేతనే మునిసిపాలిటీ ఏర్పాటు మరొక 6 మాసాలు వాయిదా వేయబడినదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

మున్సిపాలిటీ రెండు సంవత్సరాల పాటు రద్దు చేయడం, ఆ గడువు సెప్టెంబరు 6వ తేదీతో పూర్తి కావటం మా పాఠకులకు తెలిసినదే. ఈ రద్దు కాలాన్ని ప్రభుత్వం యిటీవల మరొక 6 మాసాలవరకు పొడిగించింది.

ఈ గడువు పొడిగింపుకు కారణాలను వివరిస్తూ, తేల్చి వేయవలసిన ఆక్రమణల కేసులు యింకా చాలా వున్నవని, అదిగాక ముఖ్యమైన పనులు చాలా అమలు జరుగుతున్నట్లు తెలిసినదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. యీ కారణాలచేత మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటును 6 మాసాలు వాయిదా వేయటం అవసరమని ప్రభుత్వం భావించినదని ఈయన అన్నారు.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం కూడా యిదే కారణాలచేత మరొక ఆరుమాసాలు పొడిగించబడింది.

కేంద్ర ఆరోగ్య సమితి సమావేశం

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిచే ఈ నెల 10న ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 8:—

కేంద్ర ఆరోగ్య సమితి తొమ్మిదవ సమావేశాన్ని ముఖ్యమంత్రి ఇక్కడ సెప్టెంబరు 10న ప్రారంభిస్తారు. ఈ సమావేశాలు 12 వరకు జరుగును. ఈ సమావేశాలకు వివిధరాష్ట్రాలకు చెందిన మంత్రులు, కార్యదర్శులు, ఆరోగ్య, వైద్యశాఖ అధికార్లు, దాదాపు 200మందిపైగా ప్రతినిధులు హాజరు కాగలరు.

అమెరికన్ అణ్వస్త్రాలు ఉపయోగించేటందుకు ఫ్రెంచి సేనలకు శిక్షణ

ఇచ్చేటందుకు ఒప్పందం జరిగినట్లు కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 7:—

అమెరికన్ అణ్వస్త్రాలను ఉపయోగించే విషయంలో ఫ్రెంచి సైన్యాలకు శిక్షణ నిచ్చేటందుకు ఒక ఒప్పందం జరిగిందని ప్రెసిడెంట్ కెన్నెడీ ఇవాళ ప్రకటించారు. అయితే ఈ ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెసు ఆమోదించవలసి వున్నది.

బొగ్గు సరఫరా పరిస్థితి

—: x :—

బొగ్గు, సున్నపురాయి సప్లయిలు మరికొంతకాలం కష్టంగానే ఉండగలవని కేంద్రమంత్రి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబర్ 7:—

నేలబొగ్గు సప్లయి పరిస్థితి మెరుగు అయినదని, అయితే ఉక్కు-కర్మాగారాలకు కావలసిన మంచిరకం సున్నపురాయి, బొగ్గు సప్లయి పరిస్థితిమాత్రం మరి కొంతకాలం కష్టంగానే ఉంటుందని ఉక్కు, గనులు, ఇంధనాలశాఖల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో తెలియచేశారు.

ఏమయితేనేమి బొగ్గు, సున్నపురాయి అవసరమైనంత ఉన్నదని, ఉక్కు కర్మాగారాలు పరిమితంగా ఉన్న ఈ నిల్వలు సమంగా పంచుకోవాలని ఆయన చెప్పారు.

ప్రైవేటు రంగంలోని ఉక్కు కర్మాగారాలకు బొగ్గును, సున్నపు రాయిని సప్లయి చేసే విషయం ప్రస్తావించి, అనేకమయిన యిబ్బందుల మూలంగా ఈ రెండు ముడి సరుకుల సప్లయి కొంతవరకు కుంటుపడిందనీ, అయితే, దీనివలన ఉత్పత్తిలో ఎలాంటి ప్రతిబంధకాలు కలుగలేదని మంత్రి చెప్పారు.

బొగ్గు పరిస్థితిమీద, ప్రైవేటు రంగంలోని కర్మాగారాలకు బొగ్గు, సున్నపురాయి సప్లయి చేయుటంమీద మంత్రి నేడు సభలో రెండు ప్రకటనలు చేశారు.

గత కొద్ది సంవత్సరాలలో ఉక్కు పరిశ్రమ శీఘ్రగతిని అభివృద్ధి చెందడంచేత పరిమితంగా ఉన్న మంచిరకం బొగ్గును, సున్నపురాయిని అదిసమంగాపంచుకోవడం అవసరమయిందనీ, ఈ కారణంచేత ప్రైవేటు రంగంలోని ఉక్కు కర్మాగారాలు అంతకుముందు వాటికి లభిస్తున్నదానికంటె తక్కువరకం బొగ్గును, సున్నపురాయిని వాడుకోవలసిన అవసరం ఏర్పడినదని సర్దార్ స్వరణ్‌సింగ్ చెప్పారు.

మంచిరకం బొగ్గు ఉత్పత్తికి తీసుకున్న చర్యలను వివరిస్తూ, వీటి ఫలితంగా ఉత్పత్తి ఈ సంవత్సరాంతానికి లభించగలదని ఆయన చెప్పారు.

మంచిరకం సున్నపురాయి విషయం ప్రస్తావించి, యిది మరీ కష్టమయిన సమస్యగా ఉన్నదని, దానికోసం తీవ్రమైన పరిశోధనలు జరుగుతున్నవని, కొత్త ఆధారాలు కనుగొనబడగలవన్న ఆశ కలదని ఈ లోగా ప్రస్తుతం ఉన్న ఆధారాలతోనే సరిపెట్టుకొనవలసి వుంటుందని మంత్రి వివరించారు.

ఉక్కు కర్మాగారాలకు ముడి సరుకులను చేరవేయడం చాలా కష్టమయిన పని అని వర్ణిస్తూ, బొగ్గు, సున్నపురాయి లభించే ఆధారాలు పరిమితం కావడంచేత, ఇది మరింత కష్టంగా ఉన్నదని ఆయన చెప్పారు. ప్రతిఒక్క పదిలక్షల టన్నుల ఉక్కుకు 50 లక్షల టన్నుల ముడిసరుకులు అవసరమని మంత్రి చెప్పారు. ఉక్కు కర్మాగారాన్ని దేశంలో ఒక ప్రాంతంలోనే ఏర్పాటుచేయడం చేత రవాణా సమస్య కూడా ఏర్పడినదని ఆయన అన్నారు.

ఈ ముడి సరుకులను త్వరగా రవాణా చేయడానికి ప్రవేశపెట్టిన ప్రత్యేకమయిన వ్యాగన్లు, రైల్వేలను విద్యుదీకరణ కావించడం మొదలైన చర్యలను శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు. అయితే ఈ కొత్త పద్ధతులకు, పరికరాలకు, అలవాటు పడటానికి బొగ్గు గనులకు, రైల్వేలకు, ఉక్కు కర్మాగారాలకు కొంత వ్యవధి పట్టేటట్లు ఆయన అన్నారు.

బొగ్గు సప్లయి పరిస్థితిని ప్రస్తావించి 1960లో కంటె పెరిగిన రవాణా అయిన బొగ్గు వ్యాగన్ల సంఖ్య పెరిగినదని మంత్రి అంకెలను ఉదాహరించి వివరించారు.

బొగ్గు రవాణా పరిస్థితిని అభివృద్ధి చేయడానికై 20 లక్షల టన్నుల బొగ్గు దక్షిణ రాష్ట్రాలకు పశ్చిమరాష్ట్రాలకు నౌకలద్వారా రవాణా అవుతున్నదని ఆయన చెప్పారు.

అన్ని రాష్ట్రాలు బెంగాలు, బీహార్ బొగ్గు గనులమీద ఆధారపడకుండా మధ్య భారతంలో బొగ్గు గనులను అభివృద్ధిచేసి చుట్టుపట్ల రాష్ట్రాలకు అక్కడనుంచి బొగ్గుసప్లయి చేసే దీర్ఘకాలిక చర్య ఉన్నదని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతున్నదని కూడా ఆయన చెప్పారు.

తృతీయ ప్రణాళికలో అదనంగా ఉత్పత్తి చేయనున్న 3.7 కోట్ల టన్నుల బొగ్గులో 2 కోట్ల టన్నులు ప్రభుత్వరంగంలోను, మిగిలినది ప్రైవేటు రంగంలోను ఉత్పత్తి అవుతుందని మంత్రి తెలియచేశారు.

కాలింపాంగ్‌లో చైనా వాణిజ్య కార్యాలయానికి ఇండియా ఉత్తర్వు

కాలింపాంగ్, సెప్టెంబరు 7:—

కాలింపాంగ్‌లోని భారత విదేశాంగ వ్యవహారాలశాఖ ఏజెంటు పూర్వానుమతి లేకుండా బయటినుంచి ఎవ్వరినీ రానివ్వరాదని కాలింపాంగ్‌లోని చైనీస్ వాణిజ్య కార్యాలయాన్ని భారతప్రభుత్వం కోరినట్లు అధికార పూర్వకంగా ఇవాళ తెలియవచ్చింది.

కాలింపాంగ్‌లో భారతీయుని ఎవరినైనా కలుసుకోవాలంటే ఈ వాణిజ్య కార్యాలయంవారు పూర్వానుమతిని పొందవలసి వుంటుందనీ, ఈ వాణిజ్య కార్యాలయానికి వెళ్లదల్చిన భారతీయులకు చెప్పడం కూడా జరుగుతుందని [illegible] వారు తెలియజేశారు.

చైనీస్ కార్యాలయాధికారుల సమ్మేళనంపై

పంజాబీసుబా సమస్య పరిష్కారానికి ప్రయత్నం

హోంమంత్రితో పాటియాలా మహారాజా సంభాషణలు

ఢిల్లీ, సెప్టెంబరు 7:—

పాటియాలా మహారాజా శ్రీ యాదవీంద్ర శర్మ నేడు రెండుపర్యాయాలు హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకొని పంజాబీసుబా సమస్య పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలు చర్చలు జరిపారు.

నేటి ఉదయం హోంమంత్రితో సంభాషణలు జరిపిన తరువాత పాటియాలా మహారాజా టెలిఫోను ద్వారా మాస్టర్జీ శ్రీ గుర్నాంసింగును ఢిల్లీ పిలిపించారు. ఆలోచించిన మీదట సలహా, ఆయనద్వారా విన్నతరువాత పాటియాలా మహారాజా శ్రీ శర్మ, నేటి సాయంకాలం తిరిగి హోం మంత్రిని కలుసుకుని చర్చలు జరిపారు.

పార్లమెంటులో ప్రధానమంత్రి చేసిన ప్రకటనకు లోబడి ప్రాంతీయ సంఘాలకు విస్తృత అధికారాలు ఇవ్వడం చిక్కులవల్ల విడిపోవాలన్న ఆరోపణలను కమిషనుద్వారా విచారింపచేయడం, ప్రతిపదికగా పీరు ఒక ఫార్ములా రూపొందించడానికి యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రయోగి నిరాహారదీక్ష

అమృతసర్, సెప్టెంబర్ 7:—

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్షకు పోటీగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఒక హిందూ యోగి నేడు, ఇక్కడ నిరశనవ్రతం ప్రారంభించారు. ఈ యోగి తను సిక్కులకు మిత్రుడనని చెప్పుకుంటున్నాడు. ఈయన తన నిరాహారవ్రతాన్ని, మాస్టర్ తారాసింగ్ కుటీరం పక్కనే కూర్చుని సాగిస్తున్నాడు.

రేపు తాను మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకొని, తన నిరాహారవ్రతాన్ని సాగించేదీ, లేనిదీ నిశ్చయించగలనని, ఈ యోగి పత్రికా విలేఖరులతో అన్నారు. మాస్టర్ తారాసింగ్ కనుక తనను నిరాహారదీక్ష కొనసాగించడానికి అనుమతిస్తే, దీక్షను కొనసాగించగలనని, లేకపోతే, హిమాలయాలకు వెళ్లి తారాసింగ్ ఆరోగ్యం కోసం తపస్సు చేయగలనని ఆయన అన్నారు.

1960లో విదేశపెట్రోలు కంపెనీల నికర ఆదాయం

ఢిల్లీ, సెప్టెంబరు 7:—

ఇండియాలోని విదేశీ పెట్రోలు కంపెనీలు 1960 లో 10.14 కోట్ల నికర ఆదాయం (పన్నులుపోను) సంపాదించినాయని ఒక లోక్‌సభ ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం నిర్బంధాలకు విధించింది. టిబెట్‌కోసం భారత ప్రతినిధివర్గాలపైన ఇటువంటి నిర్బంధాలు విధించిన కారణంగా ఈచర్య తీసుకోవడం జరిగినట్లు.



రేడియో

ఆదివారం, సెప్టెంబర్ 10
శక 1883 భాద్రపద 19

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి కేవీ), 7—00 వె. వా., 7—15 'ఆమరవాణి' సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండి కేవీ), 7—30 బెంగాలీబాయ్: ఖయాల్, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా., 8—30 ఇండియన్ మార్చ్ ట్యూన్స్, 8—35 సుబ్బ సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 'ఇచ్చోకెలదే'. మధ్యాహ్నం: 12—30 చిత్రమంజరి, 1—00 రంగస్థల స్త్రీల కార్యక్రమము, 1—45 దినము సంగీతం, 1—50 వె. వా., 2—00 ప్రాచ్యపాశ్చాత్య సుగమ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం, పిల్లల కార్యక్రమము, 3—00 తరుణభారతి యువజనుల కార్యక్రమం. సాయంత్రం: 6—15 'నగరవాణి' లయతప్పిన మనుషులు వాటిక, రచన: త్రివురనేని గోపీచంద్, 7—00 వె. వా., 8—00 చిత్రవీణ, 8—30 బెంగాలీబాయ్: ఖయాల్, 9—15 ఉ! వా., 9—45 బెంగాలీబాయ్: ఖయాల్, 10—00 జంత్ర సమ్మేళనం: ఎ. బి. ఆర్. వాద్యబృందం.

హైదరాబాద్ – బి 49.02 మీ

ఉదయం: 7—45 ఎస్. ఎల్. వసంత కుమారి, తిరువళ్ళూర్ సుబ్రహ్మణ్యం: వయొలిన్, తంజావూరు కృష్ణమూర్తిరావు, మృదంగం, టి. ఎస్. విశ్వనాథ అయ్యర్: ఘటం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వత్తి, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 డి. కె. పట్టమ్మాళ్, 9—15 సంగీత సాహిత్య సామరస్య సదస్సు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 336.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 ఆమరవాణి, 7—30 త్యాగరాజకృతి సమూహగానం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 పిం. వా., 8—30 పాపెళ్లి, చిన్నపిల్లల కార్యక్రమము. మధ్యాహ్నం: 12—30 కె. సుబ్బలక్ష్మి: వీణ, 1—00 బడేగులాం ఆలీఖాన్, 1—30 లలిత సంగీతం: టి.వి.కృష్ణచంద్రరావు, 1—50 కె. వా., 3—00 తరుణభారతి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 కె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 కల్పలత శ్రోతలు కోరినపాటలు, 8—00 వింజమూరి లక్ష్మి: డి. పాండురంగరాజు: వయొలిన్, డి. రామమోహనరావు: మృదంగం, 9—15 చిత్ర సంగీతం: [illegible] భాగవతులు, 10—00 కె. సుబ్బలక్ష్మి: వీణ, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఏ. ఆర్. మణి: క్లారినెట్, 8—00 మధురగీతం, 8—15 కడలూర్ ఎమ్. సుబ్రహ్మణ్యం. మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—10 గోటువాద్యం: వయొలిన్, 2—30 జాజకీ స్వామినాథన్. సాయంత్రం: 5—30 కోయంబత్తూర్ శకుంతలాదేవి, 7—30 కౌసల్య రామకృష్ణారెడ్డి: వీణ, 8—30 తిరుపాపులియూర్ రాజం: వయొలిన్, 9—00 మధురై ఎన్. కృష్ణన్, 9—30 భక్తి పాటలు, 10—00 సంగీత మృతం, టి. చౌడయ్య: వయొలిన్.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 7—00 వె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు, 1—00 వాద్యగోష్ఠి, 2—00 మధురగీతం, సాయంత్రం: 6—20 కదంబం, 7—15 వాద్యగోష్ఠి, 7—30 రుక్మిణి కళ్యాణం. 8—30 మద్రాస్ ఎ, వత్తి 9—45 పాశ్చాత్య సంగీతం.

విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

నిజాం కళాశాల విద్యార్థులసభలో ఆరోగ్యమంత్రి ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 8:—

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న నిజాం కళాశాల విద్యార్థులసంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలోని విద్యావంతులు దేశ విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని ఉద్బోధించారు. దేశమంతా ఏకమనే సమైక్య భావాన్ని కలిగించాల్సిన బాధ్యత విద్యాధికులపై కలదని ఈ భావం కుంచిత తదితర అవరోధాలన్నింటికీ అతీతమైనదని ఆయన ఉద్ఘాటించారు. స్వాతంత్ర్యానంతరం దేశం సాధించిన సమస్యలకు అక్షరాలెందరో జాతులు, గ్రూపులు ముస్తుగు సమస్యలు దేశాన్ని ఎదుర్కొంటున్నవని నిజానికి ప్రతీ వ్యక్తీ మధ్య కుంచుమని, మతమనే బేధాలు లేవని ఈ భేదాలన్నీకృతకమైనవని ఆయన అభిభాషించారు. దేశంలోని సోదరులు సూర్య దర్శనములుగా పనిచేయాలని శ్రీ రాజు అన్నారు.

దేశం పెరిగాభివృద్ధిగానూ, ఆర్థికంగానూ అభివృద్ధి చెందాలని చెప్తూ ఆరోగ్యమంత్రి ప్రతి రాష్ట్రమూ, ప్రజాశక్తులను జిల్లా, పట్టణ, గ్రామస్థాయిలో అనుబంధపరిచి ప్రణాళికా ఫలితాలను అందజేయాలని అప్పుడే ఆర్థిక ప్రణాళిక విజయం కాగలదని అన్నారు.

అంతకుముందు మాట్లాడుతూ ఆయన కాలేజీలో చదువుకునే విద్యార్థులకు భౌతిక, మానసిక పరిధులు లేవని తనపట్టుకు తనకు భౌతిక పరిధులనూటా ఎలా వున్న మానసిక పరిధులు చాలా ఇరకాటమైనవని అన్నారు.

భవిష్యత్ విద్యార్థులు భారత స్వాతంత్ర్య పోరాటానికి మనుమలుగా వున్నారని వారితంత్రులు వ్యంతవిషయాలకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి

ఎగుమతుల ప్రోత్సాహానికి అతి ముఖ్యమైన చర్యలు

వచ్చే వారంలో జరిగే సలహా మండలి సమావేశంలో పరిశీలించే సూచన

ఆంధ్రప్రభకు ప్రత్యేకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:—

దిగుమతులను కనీస పరిమితికి తగ్గించి ఎగుమతులను సాధ్యమయినంత వరకు ఎక్కువ చేయడానికి గల అవకాశాలు గురించి వచ్చే వారంలో జరుగనున్న ఎగుమతి, దిగుమతుల సలహామండలి సమావేశాలలో పరిశీలిస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్లానింగ్ కమిషన్‌తో సంప్రతించిన పిమ్మట తృతీయ ప్రణాళికా కాలంలో విడివిడిగా ఆయా సరకుల ఎగుమతులను పెంచే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది.

తృతీయ ప్రణాళికాకాలంలో మొత్తంమీద 3700 కోట్ల రూపాయలకు ఎగుమతులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ద్వితీయ ప్రణాళికా కాలంలో జరిగిన ఎగుమతుల విలువ 3053 కోట్ల రూపాయలు మాత్రమే.

సెప్టెంబరు 11 వ తేదీన దిగుమతుల సలహా సంఘం సమావేశం జరుగుతుంది. మరుచటి రోజున ఎగుమతుల సంబంధమండలి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ రెండు సమావేశాలకు వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె.సి. రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

యూరప్ సమష్టి మార్కెట్టు కూటమిలో బ్రిటన్ ప్రవేశించడానికి నిర్ణయించడంవల్ల ముందు ముందే కలిగే పరిణామాలను గురించి శ్రీ కె.సి. రెడ్డి తన ప్రసంగంలో ప్రస్తావిస్తారు.

ఎగుమతుల సలహా మండలి సమావేశంలో ఇండియా నుండి సాంప్రదాయబద్ధంగా ఎక్కువగా ఎగుమతి అయ్యే వస్త్రాలు, మాంగనీసు, కొబ్బరిపీచు వస్తువులు గురించి ప్రధానంగా చర్చిస్తారు. తేయాకు, ముడి ఖనిజము, పాతి గ్రామిక వస్తువుల ఎగుమతికి కూడా చర్చలలో ప్రాధాన్యమిస్తారు.

1959 లో 81.46 కోట్ల గజాల వస్త్రాల ఎగుమతి జరుగగా 1960 లో 12 కోట్ల గజాల మేరకు ఎగుమతులు తగ్గిపోయాయి. 1961 సంవత్సరం మొదటి ఆరువేలలో వస్త్రాల ఎగుమతులు మరింత తక్కువయ్యాయి. మిల్లు వస్త్రాలేకాకుండా చేనేత వస్త్రాల ఎగుమతులు కూడా తగ్గిపోయాయి. 1959 లో 3.55 కోట్ల గజాల చేనేత వస్త్రాలు ఎగుమతి కాగా, 1960 లో 2.88 కోట్ల గజాలకు ఎగుమతులు పడిపోయాయి.

ఇండియాలోకంటె విదేశాలలో వస్త్రాల ధరలు తక్కువగా ఉండడమే మన ఎగుమతులు పడిపోవడానికి ప్రధాన కారణమని తెలుస్తున్నది.

మరుచటి రోజున ఎగుమతుల సంబంధమండలి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ రెండు సమావేశాలకు వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె.సి. రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఎగుమతుల సలహా మండలి సమావేశంలో ఇండియా నుండి సాంప్రదాయబద్ధంగా ఎక్కువగా ఎగుమతి అయ్యే వస్త్రాలు, మాంగనీసు, కొబ్బరిపీచు వస్తువులు గురించి ప్రధానంగా చర్చిస్తారు. తేయాకు, ముడి ఖనిజము, పాతి గ్రామిక వస్తువుల ఎగుమతికి కూడా చర్చలలో ప్రాధాన్యమిస్తారు.

1959 లో 81.46 కోట్ల గజాల వస్త్రాల ఎగుమతి జరుగగా 1960 లో 12 కోట్ల గజాల మేరకు ఎగుమతులు తగ్గిపోయాయి. 1961 సంవత్సరం మొదటి ఆరువేలలో వస్త్రాల ఎగుమతులు మరింత తక్కువయ్యాయి. మిల్లు వస్త్రాలేకాకుండా చేనేత వస్త్రాల ఎగుమతులు కూడా తగ్గిపోయాయి. 1959 లో 3.55 కోట్ల గజాల చేనేత వస్త్రాలు ఎగుమతి కాగా, 1960 లో 2.88 కోట్ల గజాలకు ఎగుమతులు పడిపోయాయి.

ఇండియాలోకంటె విదేశాలలో వస్త్రాల ధరలు తక్కువగా ఉండడమే మన ఎగుమతులు పడిపోవడానికి ప్రధాన కారణమని తెలుస్తున్నది.

ఇండియా కాఫీపై అమెరికా మోజు

వాషింగ్టన్, సెప్టెంబరు 8:—

అమెరికా, గత జూలైలో భారతదేశం నుంచి 445132 డాలర్ల ఖరీదుగల కాఫీ గింజలను జూన్ నెలలో 200364 డాలర్ల విలువగల కాఫీ గింజలను దిగుమతి చేసుకొన్నట్లు, నేడిచ్చట ప్రకటింప బడింది.

టిటాన్ రాకెట్ ప్రయోగం

కొద్ది వారాలలో పెద్ద ఎత్తున ఉత్పత్తి ప్రారంభం

కేప్ కెనవెరాల్, సెప్టెంబరు 8:—

కేప్ కెనవెరాల్ స్థావరంనుండి గతరాత్రి అమెరికా విమానవేళం రెండవ టిటాన్ రాకెట్‌ను ప్రయోగించింది.

టిటాన్ రాకెట్‌ను అమెరికా పరీక్షించడం 39 వ సారి. కొద్దివారాలలో టిటాన్ రాకెట్లను పెద్దఎత్తున ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుంది. ఇంతవరకు జరిగిన ప్రయోగాలన్నీ సఫలంకావడంవల్ల అమెరికా ఈనిర్ణయానికివచ్చింది

రాష్ట్రాల బుణసేకరణ

అనుకున్న మొత్తం మించి వసూలయినట్లు ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 8:—

పదిరాష్ట్రాలు కోరిన 80 కోట్ల రూపాయల బుణాన్ని మించి ఢుబ్బు ముక్తాదీందని రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది. 80 కోట్ల రూపాయల బదులు 91.84 కోట్ల రూపాయలమేరకు బుణసేకరణ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన 10 కోట్ల రూపాయల బుణం బదులు 12.13 కోట్ల రూపాయల బుణం వసూలయింది.

తిరుపతిలో వాణిజ్యపంటల పరిశోధన

రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల సంయుక్త కార్యక్రమం

తిరుపతి, సెప్టెంబరు 8:—

కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ సంయుక్తంగా వివిధ రకాలైన పంట్లపై, వాణిజ్యపంటలపై పైదానాలలో పండించడానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఒక పరిశోధన పథకాన్ని ప్రారంభించ బోతున్నారు.

ఈ పథకాన్ని దేవస్థానం వారిచ్చిన భూములలో ప్రయోగాత్మకంగా అమలు జరుపుతారు.

రాష్ట్రప్రభుత్వం తిరుమలకొండలమీద పుష్ప-వృక్ష ఉద్యానవనాన్ని పెంచాలనే ఆలోచనను పరిశీలిస్తున్నది. ఈ ప్రాజెక్టుకు తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఆర్థికసహాయం చేస్తారు. (ఐ.ఎన్.ఎస్.)

యూరప్‌లో అమెరికా, కెనడాల సైన్యాలు

మరింతగా బలపరచడానికి వాషింగ్టన్, అట్టావాలలో నిర్ణయాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 8:—

అమెరికా, కెనడాలు యూరప్‌లోని తమ బలగాలను మరింత పటిష్టం కావించడానికి అవసరమైన చర్యలు నిన్న ప్రకటించాయి. ఇదే సమయంలో ఈ నెలలో సైన్యం నుంచి 86 వేలమందిని విడుదల చెయ్యడాన్ని ఇంకా వించించ చెయ్యడానికి పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ ఆలోచిస్తున్నారు.

అమెరికన్ అణ్వస్త్రాల ఉపయోగంలో ఫ్రెంచి సైనికులకు అమెరికా శిక్షణ ఇవ్వడానికి నిర్దేశించబడిన ఒక ఒడంబడికను ఆమోదించవలసిందిగా ప్రెసిడెంట్ కెన్నెడీ కాంగ్రెస్‌ను కోరారు.

అమెరికన్ ప్రభుత్వ రక్షణశాఖ వచ్చేనెలకు సైన్యంలో 'డ్యూటీ'కి 20,000 మందిని పిలిపించవలసినదిగా ఉత్తరువు చేసింది.

శనివారం నుంచి కెంటకీలోవున్న అమెరికన్ సైనికులు సుమారు 2000 మంది ట్రక్కిక్ వెళ్లి ఉత్తర అట్లాంటిక్ రక్షణ బలాల వ్యాసంలో పాల్గొంటారు. ఈ విన్యాసాలలో ఇటలీ, గ్రీస్, టర్కీల బలాలు కూడా పాల్గొంటాయి.

బెర్లిన్ పరిస్థితి ఒకవేళ ఇంకా విషమించినట్లయితే ఆ పరిస్థితి నెదుర్కొనగలగడానికి వీలుగా అమెరికా మరికొన్ని చర్యలను గైకొనగలదని అమెరికన్ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ పాల్ నిజ్ నిన్న జోస్యం చెప్పారు.

పరిస్థితి క్లిష్టం కాబోదనే అడెనోవర్ విశ్వాసం

బాన్, సెప్టెంబర్ 8:—

తనకు తెలిసినంతవరకు బెర్లిన్ పరిస్థితిని రష్యా మరింత క్లిష్టం చెయ్యకపోవచ్చుననే చెప్పగలనని వర్షిను ఆర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో జరిపిన వింరు సమావేశంలో అన్నారు.

రష్యాతో రాయబారాలుగాని యిటువైన జరపవలసివుంటే, ఆ రాయబారాలలో అన్ని సంగతులు క్షుణ్ణంగా చర్చించవలసి వుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

యుద్ధమే సంభవిస్తే దాని పర్యవసాన పరిణామాల విషయం ప్రొఫెసర్లను ప్రపంచరాజ్యాలకు బాగా తెలుసునని అడెనోవర్ అన్నారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జర్మనీని వ్యతిరేకించిన రాజ్యాలన్ని కొంతిసమావేశంలో పాల్గొనాలన్న సూచనను తాను వ్యతిరేకిస్తానని కూడా డాక్టర్ అడెనోవర్ అన్నారు.

అడెనోవర్‌తో చర్చలకు జనరల్ నార్‌స్టడ్ రాక

ఉత్తర అట్లాంటిక్ బలాల సర్వసేనాని జనరల్ లారిస్ నార్‌స్టడ్ నేడు పారిస్‌నుంచి వర్షిను జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్‌తో చర్చల నిమిత్తం నిన్న యిక్కడకు వచ్చారు.

వర్షిను జర్మనీలో సైనిక నమీకరణ 12 నుంచి 18 మాసాలకు పొడిగించవచ్చనీ, ఈ మాసాంతా సైన్యంనుంచి విడుదలకావలసిన పుష్ప 36,000 మంది ఇంకా అట్టిపెట్టవలసి వచ్చునని పత్రికలు వూహాగానం చేస్తున్న సమయంలోనే జనరల్ నార్‌స్టడ్ వచ్చారు.

ఈ విషయంలో ఏ వ్యాఖ్యానమ్మైనా చెయ్యడానికిపశ్చిమజర్మనీ రక్షణమంత్రిత్వశాఖ నిరాకరించింది.నిష్పిమజర్మనీసైన్యబలాలన్ని ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థక్రిందనే వున్నవి.

డాక్టర్ అడెనోవర్‌తో జనరల్ నార్‌స్టడ్ జరిపిన సంభాషణంలో పశ్చిమజర్మనీ రక్షణ మంత్రి ఫ్రాంజ్ జోసెఫ్ స్ట్రాస్ కూడా పాల్గొన్నారు. బెర్లిన్‌విషయంలో విషమస్థితి ఏర్పడివున్నప్పటికీ ఉత్తర అట్లాంటిక్ రక్షణబలాలు వచ్చేనెల 2 వ తేదీన ప్రారంభించే కార్యక్రమంలో మార్పేదీ లేదని ఒక ప్రభుత్వ ప్రతినిధి ఆ తర్వాత అన్నారు.

అమెరికా రాయబారి వాషింగ్టన్ ప్రయాణం

మ్యూడెల్ఫీ, సెప్టెంబరు 8:—

ఇండియాలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రైత్ నేటి సాయంత్రం వాషింగ్టన్‌కు బయలు దేరి వెళ్తున్నారు.

హైదరాబాద్ నగరంలో వీధులపేర్ల సమస్య

హైదరాబాద్, సెప్టెంబర్ 7:—

నగరంలోని ప్రతిరోడ్డుకూ, వీధికీ,నందుకూ పేరుపెట్టే సమస్యతో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వర్క్సుకమిటీ సతమతమవుతున్నది. ప్రస్తుతం, ఏలోక్ని ప్రధానమైన రోడ్లకు మినహాయిస్తే, నగరంలో వీధులకు పేర్లున్నలేనేలేవు.

గుంటూరుజిల్లా శాఖ సెక్రటిమ్మపార్టీ కార్యవర్గం సెప్టెంబర్ 9 వ సాయంత్రం 5 గంటలకు గుంటూరులోని బ్రాడీపేట నందుగల పవోదయ హైమియో హైద్యశాల భవనంలో సమావేశమవుతుందని ప్రధానకార్యదర్శి ప్రకాష్ తెల్పారు.

పాత గుంటూరులో యాదవ హన్మల్లో ప్రారంభోత్సవం ఈనెల 10 సాయంత్రం మూడు గంటలకు జరుగుతుంది.

కర్నల్ బట్టా వ్యవహారంపై న్యాయ విచారణ

లోక్‌సభలో ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:—

కర్నల్ భట్టావ్యవహారంపై సైనిక న్యాయస్థానంలో విచారణ చేసే అధికారం పాకిస్తాన్ ప్రభుత్వానికి లేదు. కనుక, ఈ విషయాన్ని, అంతర్జాతీయ న్యాయస్థానానికి భారత ప్రభుత్వం వెళ్లదలుచుకొన్నదా అని నేడు లోక్‌సభలో స్వామి ప్రశ్నించగా "లేదు" అదేశ వ్యవహారాల ఉపమంత్రిచే శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియ జేశారు.

తనను రహస్యంగా విచారణ చేయవలెనని శ్రీ భట్టాచార్య, పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అడిగినట్లు వెలువడిన పత్రికావార్తలలో వీటమేమైనా కలలో లేవో చెప్పి గలవా అని శ్రీ యు. ఎం. కామత్ సవాల్ ప్రశ్నించగా, తాను ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే స్థితిలోలేనని, డక్కాలోవున్న మన డిప్యూటీ కమిషనర్‌కి, శ్రీభట్టాచార్యకు ఏకాంతంగా కలుసుకోవానికి పాక్ ప్రభుత్వం అనుమతించిన లేదని, కాగా, విచారణకు సంబంధించి శ్రీ భట్టాచార్యతో సంప్రతించవానికి మన డిప్యూటీకమిషనర్‌కు అవకాశంచిక్కలేదని, వ్యాయ శాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, వివరించారు.

భారత ఇంజనీరింగ్ సంస్థ శిక్షణ తరగతులు

హైదరాబాద్‌లో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 8:—

భారతీయఇంజనీరింగ్ సంస్థ అసోసియేట్‌సభ్యులుగా విద్యార్థులకుశిక్షణగరిపేటందుకునారాయణగూడాలోని న్యూసైన్సు కాలేజీలో హైదరాబాద్ పాలిటెక్నిక్ సంస్థ ఆధ్వర్యం క్రింద తరగతులను నిర్వహించడానికి నిర్ణయించారు. ఈ న్యాయస్థానం హైదరాబాద్ ఇంజనీరింగ్ ఛాస్టిట్యూట్ అని వ్యవహరిస్తారు. రిటైర్డు పబ్లిక్‌వర్క్సుశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. ఎస్. సీతారామారావు దీనికి అధినేతగా వ్యవహరిస్తారు.

హైదరాబాద్ పాలిటెక్నిక్, న్యూసైన్సు కాలేజీలు తమ లాబరేటరీలు, వర్క్‌షాపులు ఉపయోగించుకోవేందుకు వీలు కలిగించాయి. తమ సిబ్బందిని తరగతులు నిర్వహించేందుకు అనుమతిచ్చి సహాయం చేస్తున్నాయి.

స్టాక్‌హోమ్, సెప్టెంబరు 8:—

156 మంది ట్రాంచి తోటకు ఉద్యోగులు నిన్న తమ ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేయబడ్డారు. ఈ తొలగింపు నిన్న ప్రారంభమైంది.

భూశీస్థలము

అమ్మకము

ఏలూరు పవరుపేటలోని 750 చదరపు గజములు వి స్తీర్ణము గల చక్కని భూశీస్థలము తగు బిబ్బనకు అమ్మదలచినాము. పలయువారు తమ ఆఫర్లను (Offers) మా ఏలూరు బ్రాంచి ఏజెంటునకుగాని, మాకుగాని 25-9-61 తేదీలోగా వ్రాయగలరు.

జనరల్ మేనేజరు,
ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్,
మచిలీపట్నం.

డీ ఆయిల్డు వేరుశనగ పిట్టు

* నమ్మకమైన నైట్రోజన్ కలిగివున్నందుచే పచ్చి ఎరువు.
* దీనిలో 8% నైట్రోజన్ వుంటుంది. చెరకు, వరి, తమిళ సైరులకు శ్రేష్ఠమైనది.
* మాంస కృత్తులు విశేషంగా వుండుట వల్ల పశువులు ఆహారముగాను గూడ ఉత్తమమైనది.
* ఖరీదు చాల చౌక. * ఈ పిట్టును కొని వెంటనే శుభలాగంచండి.
* డీ ఆయిల్డు పిట్టు పొల్యూక్ష్య లేకుండా ఎరువుగాను—పశువుల ఆహారముగాను వినియోగించవచ్చును.

మిగిలా వివరములకు: అధికారి సెక్రటరీ
సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్
పోస్టు బాక్సు నం. 1819 జి. పి. ఓ. మద్రాసు.

ఆహార్య ఆరోగ్యానికి అనందమైన ఎమెక్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టర్ ఆయిలు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

అందంగా
పొడుగుగా
మొత్తుగా
జుట్టు పెరగటానికి

పామోలివ్

పర్ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్

మొదటిసారి ఆయిల్ వాడేవారికి!

అదాయకరమైన పెద్ద సీసా మీకు ఆటే వచ్చి డబ్బు లాదా అవుతుంది! మరుబుగొలిపే మూపు రూల వాసనయున్న సీసాలున్నవి: లవెండర్, మల్లె, గులాబీ!

త్వరితమైన, నిరపాయమైన, నిశ్చయమైన

గృహస్థ దగ్గు నివారిణి



Alembic
గ్లైకోడిన్
టెర్ప్-వసాకా

ఎండు, కోరింత, వదలని దగ్గులకు
నిశ్చయమైన రక్షకమైన గృహ వైద్యము

A 60.278 Tel



పశ్చిమ గోదావరిలో ప్యాకేజీ పథక ప్రయోగ వివరాలు

శ్రీ వి. వి. ఎస్. శర్మ

ప్రారంభమైన జనాభా సర్వే ... 25 శాతం పెరుగుదలకు ... సుమారు 42 కోట్ల జనాభా ... దేశంలోగల ... ఆహార పదార్థములను ... భారత దేశము ... వ్యవసాయ పద్ధతులలో మార్పులు తెచ్చి శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఎరువుల వాడకం ద్వారా హెచ్చుపంటను పండించుటకు బంగీ పథకము ఏర్పాటు చేయుచున్నది.

ఈ పథకముద్వారా ఏడు రాష్ట్రాలలో ఏడు జిల్లాలను ఎంచుకొని 5 సంవత్సరముల కాలంలో ఆ జిల్లా అంతటా సాంద్ర వ్యవసాయ పథకము వ్యాప్తి కాగలదు. ఆంధ్ర ప్రదేశ్‌లో పశ్చిమ గోదావరి జిల్లాను ఈ పథకమునకు వీలు కలిగినదిగా ఎంపికయైనది. ఈ జిల్లాలో గత 3 సంవత్సరములుగా రసాయనిక ఎరువుల వాడకం హెచ్చుతున్నప్పటికీ గోదావరి నీటి ...

90 సంవత్సరాల ...

బంగి పథకంలోని ప్రభుత్వ ప్లాటులో వరికోత దృశ్యం



ప్యాకేజీ పథకం క్రింద ఆధునిక పద్ధతి వ్యవసాయం ద్వారా హెచ్చుపంట పండిన దృశ్యం

చేపలలో పోషక పదార్థాలు

పైరుల తెగుళ్ల నివారణకు మందులు

పైరులకు వచ్చే చీడలు, తెగుళ్ల నివారణకై ఈనాడు పలురకాల మందులను, క్రిమిసంహారక ద్రవ్యములను రైతులు వాడుచున్నారు. వీటిని ఇంగ్లీషులో పెస్టిసైడ్సు, ఫంగిసైడ్సు, ఇన్‌సెక్టిసైడ్సు అంటారు. వీటిలో డి. డి. టి., బి. హెచ్. సి., ఎండ్రిన్, బోర్డోమిశ్రమం, గెమెక్సిన్, పారిడాల్, పెరాతియాన్, హెచ్. ఇ. టి. పి. ద్రావకం, ఆల్డ్రిన్, డీల్డ్రిన్, డితేన్ ముఖ్యమైనవి. ...

1. ఈ మందులను పిల్లలకు అందకుండా ఒక ప్రత్యేకస్థలంలో భద్రపరచాలి. ...
2. మూతలు బాగా బిగించి వుంచాలి.
3. ఈ మందులడబ్బాలపై, సీసాలపై ...

(ఎం. సి. ఎ. ఆర్.)

ఓషధీ విజ్ఞానము:

తంగేడు

Natural Order: LEGUMINOSEAE

దీనిని సంస్కృతములో "తలపోటక" అని, తెలుగున తంగేడు అని అంటారు. ఇది గుల్మ జాతికి చెందినది. దీని అన్నిభాగాలు మందుకు పనికివస్తాయి. ...

CASSIA AURICULATA

రచన: డాక్టర్ కోట సత్యానందశాస్త్రి

సామాన్య గుణములు:

సులభ ప్రయోగములు:

టెండరు ప్రకటన

అనంతపురంలోని ఆయిల్ టెక్నలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లోగల ఒక బాయిలర్ కొనుగోలుకుగాను యీ క్రింద సంతకం చేసినవారు 1961 అక్టోబరు 10 వ తేదీన సాయంత్రం 5 గంటలవరకు సీలువేసిన టెండర్లు స్వీకరిస్తారు. బాయిలర్‌వున్నచోటునే, యథాస్థితిలో విక్రయించబడుతుంది. బాయిలర్ వివరాలు దిగువ ఇవ్వబడినాయి. కొనదలచినవారు ఈ పని రోజులలో, ఆఫీసువేళలలో ఎప్పుడైనా బాయిలరును తనిఖీ చేసుకొనవచ్చును.

వివరాలు

"లోకోమోటివ్ బాయిలర్, చక్రాలపైకి ఎక్కించబడిన రెండు 13 ఎ. హెచ్. పి. సిలిండర్లుగల ఆవిరి యంత్రం ఒకచోటినుంచి మరొకచోటికి సులభంగా తీసుకొని పోకలిగినది. గంటకు 750 పౌనుల నీటిని ఆవిరిగా మార్చేశక్తి కలది.

బ్రిటానియా బాయిలర్

1.	వరుస నెం. ఎం. పి. డబ్ల్యు. ఎస్.	710.
2.	ఫైర్ బార్ల వెడల్పు	2 అ.—6 అం.
3.	ఫైర్‌బార్ల పొడవు	4 అ.—0 అం.
4.	బాయిలర్ షెల్ పొడవు	11 అ.—0 అం.
5.	బాయిలర్ షెల్ వ్యాసం	5 అ.—0 అం.
6.	గొట్టాల వ్యాసం	0 అ.—2 అం.
7.	గొట్టాల పొడవు	6 అ.—0 అం.
8.	గొట్టాల సంఖ్య	58

ఇంజను వివరాలు

1.	ఫ్లయివీల్ వ్యాసం	5 అ.—6 అం.
2.	పిస్టన్ వ్యాసం	8 అం.
3.	సిలిండర్ల సంఖ్య	2
4.	స్ట్రోక్ పొడవు	1 అ.—0 అం.
5.	ఒక నిమిషానికి రెవల్యూషన్ల సంఖ్య	76
	యంత్రం ఎ. హెచ్. పి.	13

ఈ బాయిలర్ గంటకు సుమారు 75 గ్యాలన్ల నీటిని ఆవిరిగా మార్చగలదు.

డైరెక్టరు,
ఆయిల్ టెక్నలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, అనంతపురం.

సంగ్రహ ప్రకటనలు

NOTICE

IN THE COURT OF THE DISTRICT JUDGE, BANGALORE.

O.S. No. 13 of 61.

PLAINTIFFS: Shantha Pictures, Bangalore.

Vs

DEFENDANTS
1. The firm of Ananda Productions.
3. C. Venkata Reddy, son of Venkatasubba Reddy, Film Producer, Gadikota, Rayachooti Post, Cuddapah Dist.
4. J. V. Subba Rao, Film Producer, C/o. S. Krishnaswamy, Bar-at-law, No. 90, Thambu Chetty Street, Madras.

THE above suit is posted for hearing to 16-9-1961. Defendants 3 and 4 should appear in court on that day, failing which the suit will be heard exparte against them.

K. VENKATASUBBA SETTY,
Adv. for Plaintiffs.

అప్పులు

అడ్వాన్సు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు 2— వంతున తీర్చుకోనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

కావలెను

మా పాఠశాలకు శిక్షణ పొందియుండు ఒక సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడు, ఒక హైయర్ గ్రేడ్ ఉపాధ్యాయుడు కావలెను. జీతము వరుసగా రూ 100 మరియు రూ 75 ఇవ్వబడును. వివరములకు ప్రెసిడెంటు, పంచాయతీబోర్డు, కోట ఉలిమంగలం, డెంకణీకోట పోస్టు, సేలం జిల్లా.

కావలి పంచాయతీ

నెల్లూరుజిల్లా, కావలి పంచాయతీ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీకి మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం నిమిత్తం దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—9—61 లోగా చేరునట్లు కోరబడుతున్నవి. అభ్యర్థులు 2—4—52 తేదీ ఎల్. ఏ. 677 నంబరు జి. ఓ. లోను, 10—4—53 తేదీ ఎల్. ఏ. 839 నంబరు జి. ఓ. లోను, 12—10—54 తేదీ ఎల్. ఏ. 928 నంబరు జి. ఓ. లోను నిర్ణయించిన అర్హతలు కలిగి వుండవలెను. జీతం స్కేలు రు 90—4—110—5—150—7½—180 యున్న గవర్నమెంటు రేట్ల ప్రకారం డియర్‌నెస్ అలవెన్సున్ను యివ్వబడును.

(సం) ఏ. వెంకటసుబ్బయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

టెండరు నోటీసు

గుత్తి పంచాయతీ

ఈ దిగువ కనబరచిన పనులకొరకు సీలువేసిన టెండర్లు 25—9—61 తేదీ సాయంత్రము 4 గంటల వరకు యీ దిగువ సంతకము చేసిన వారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ తీసుకొనబడును. అదే రోజు 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సముక్షమందు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసుపనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. గుత్తి ఆర్. ఎస్ నందు 10 స్టాల్సు కట్టుట
   ఎస్టిమేటు విలువ రు. 19,000/—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 950/—
2. గుత్తి సినిమా ఎదుట రోడ్డు మార్జినునందు 10 స్టాల్సు కట్టుట.
   ఎస్టిమేటు విలువ రు. 19,000/—
   కట్టవలసిన డిపాజిట్టు రు. 950/—

(సం.) యం. డి. ఇఫార్ హుస్సేన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గుత్తి పంచాయితీ, గుత్తి.

కావలెను

అంతర్వేదిపాలెం పంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా, అంతర్వేదిపాలెం పంచాయితీలో, బిల్లుకలెక్టరుగా రూ. 30—1—45 స్కేలుపై పనిచేయుటకు ఈ దిగువ సంతకముచేసిన వారిచే 30—9—61 వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులలో పూర్తి పేరు, తండ్రి పేరు, చిరునామా, విద్యార్హతలు జన్మించిన తేదీ పూర్వానుభవము, మొదలగు వివరములు వ్రాసి పంపవలయును. సెలక్టు అయిన దరఖాస్తుదారుడు రూ. 200— లు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలయును.

(సం.) జి. వెంకటరెడ్డి, బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నోటీసు

ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో
చిత్తూరు
(డిస్ట్రిక్టు జడ్జి: చిత్తూర్సు)
ఓ. పి. నం. 204 ఆఫ్ 1961.
కే. శ్రీరాములు — పిటీషనరు

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచునదేమనగా, చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి/... గిరి తాలూకా, కరకంబాడి ఎస్టేటు జమకు డిపాజిట్టు చేయబడిన రు 76,488/—ల అడ్వాన్సు కంపెన్సేషను యావత్తు సొమ్ముకు తనకు మాత్రమే హక్కు కలదని పై పిటీషనరు దాఖలుచేసిన అప్లికేషను విచారణకు 5—10—61 తేదీకి వాయిదా వేయబడింది. ఆక్షేపణలు కలవారు సదరు ట్రిబ్యునల్ యెదుట ఆరోజున హాజరై చెప్పుకొనవచ్చును.

వి. వి. కృష్ణయ్య,
పిటీషనరు అడ్వకేటు, మచిలీపట్నం.

ప్రకటన

చిత్తూరుజిల్లా గెజటుకు అనుబంధము

ఏప్రిల్ 1961

సవరింపబడిన మ. జ. ము చట్టములోని సెక్షనులు 309 మరియు 310 క్రింద చిత్తూరు మునిసిపలు విస్తీర్ణములోని గృహముల కిరువైపుల, ప్రక్కలనున్న అధిక స్థలములపై, యిది వరకే అంగీకరింపబడిన రేటుల ప్రకారము, వాని సాలుసరి విలువలపై ఖాళీస్థలములపన్ను తే 1—4—60 ది లగాయతు యీ క్రింది బైలాల ప్రకారము వసూలుచేయు నిమిత్తము యావన్మంది ప్రజలకు, తెలియజేయు నిమిత్తము ప్రకటించడమైనది. సదరు వసూలుకు యీ ప్రకటన తేది లగాయతు ముప్పది దినముల లోగా ఆక్షేపణలను కోరడమైనది. ఆక్షేపణ లేమియును సకాలములో వచ్చినయెడల, చిత్తూరు మునిసిపలు కవున్సిలువారు విచారించి సదరు బయలుజాగా పన్నువిధింపు ఖాయపరచుదురని తెలియచేయుడమైనది.

చిత్తూరు మునిసిపలు కవున్సిలువారు తమ తే 25—3—60 ది నాటి తీర్మానము 160లో తే 1—4—61 ది లగాయతు అమలుచేయు నిమిత్తము ఈ క్రింది నోడలు బైలాలను ఆమోదించిరి.

మ. జ. ము. చట్టములోని సెక్షను 306 (2—ఎ) మేరకు గృహముల కిరువైపుల నున్న నివేశన స్థలముల విస్తీర్ణమును నిర్ణయించు విధానమునకు నోడలు బైలాలు.

1. 1,800 చదరపు అడుగులు లేక గృహపు భూవిస్తీర్ణమునకు రెట్టింపు, యేది అధికమో యది పూరించుండ్ల కిరువైపులనున్న స్థలము.
2. 3,600 చదరపు అడుగులు లేక గృహపు భూవిస్తీర్ణమునకు నాలుగింతలు, యేది అధికమో యది కట్టడముల కిరువైపులనున్న స్థలము.
3. గృహముల భూవిస్తీర్ణమును మాత్రమే సదరు నివేశనస్థలముల విస్తీర్ణమును నిర్ణయించుటకు తీసుకొనవలయును.

పి. పార్తిన్, కార్యనిర్వాహకోద్యోగి.
మునిసిపల్ ఆఫీసు, చిత్తూరు.

టెండరు నోటీసు
పేటపాలెం పంచాయతీ

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, పేటపాలెం పంచాయితీ యొక్క క్రింద ఉదహరించిన రోడ్ల పనులకుగాను 15—9—61 తేదీన సాయంత్రం 4 గంటలలోగా సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అధికారము పొందినవారిచేగాని, స్వీకరించబడును. టెండరుదారు దిగువ యివ్వబడిన ప్రకారము ధరావత్తు చెల్లించవలయును. ధరావత్తు లేని టెండరుగాని, నిర్ణేశించిన కాలము తరువాత వచ్చు టెండర్లుగాని స్వీకరించబడవు. టెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు టెండరుదార్ల ఎదుట తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనివేయుకాలములో తెలుసుకొనవచ్చును.

పనుల నెంబరు	పనియొక్క వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
1.	కోడిగవారివీధిలో చెరువుమెంటు పెట్టుట.	రు. 5700/—	రు. 285/—
2.	సముద్రపు రోడ్డుపై కల్వర్టు వేయుట.	రు. 2700/—	రు. 135/—
3.	రైల్వేస్టేషనునుండి గొల్లప్రాడివారి వీధిరోడ్డు కలియువరకు రోడ్డుకు యిరుప్రక్కల గ్రావెల్ తో మార్జిను వేయుట.	రు. 800/—	రు. 40/—

పేటపాలెం,
5—9—61.

కె. సోమయ్య,
కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు
గంగాధర నెల్లూరు పంచాయతి సమితి

ఈ క్రింద కనుపరచిన ఈ సమితి యొక్క రోడ్ల పనులను చేయుటకు 15—9—61 తేదీ సాయంత్రము 4 గం. వరకు శాతపద్ధతిమీద సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. ప్రతియొక్క టెండరును అయాపనుల ఎదుట చూపించిన మేరకు 2½ శాతం టెండరు డిపాజిట్టు చిత్తూరుజిల్లా ఖజానాలో "గంగాధర నెల్లూరు సమితి ఫండ్సుకు" కట్టి, చెదరు చలానును జతపరచవలెను.

		ఎస్టిమేటుమొత్తం	డిపాజిట్టు మొత్తం
1.	గంగాధర నెల్లూరు ఆవలకొండరోడ్డు మైలు 0/0 నుండి 3/0 వరకు రిపేర్లు	రు. 3,600	రు. 90
2.	డిటో డిటో డిటో స్పెషల్ రిపేర్లు	4,500	115
3.	డిటో డిటో 3/0 నుండి 6/4 వరకు రిపేర్లు	5,300	135

అదేరోజు సాయంకాలం 4—30 గం. లకు బి. డి. ఓ. గారిచేగాని, లేక వారిచే అధికారము పొందినవారిచేగాని, టెండర్లు తెరువబడును.

(సం) సి. సుబ్రహ్మణ్యం,
బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్.

టెండరు నోటీసు
పిట్టలవేమవరం పంచాయతి

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, పిట్టల వేమవరం పంచాయితీ యేరియాలోని యీ క్రింద చూపబడిన పనులను నిర్వహించుటకు గాను సీల్డు టెండరులు ఆయా పనులకు ఎదురుగా చూపిన డిపాజిట్టు చెల్లిస్తూ, ది. 30—9—61 వ తేదీ లోగా పంచాయితీ ప్రెసిడెంటు గారి పేర పంపుకోవలెను. టెండర్లు 7—10—61 వ తేదీన పుదయము 10—00 గంటలకు పంచాయితీ ఆఫీసులో తెరువబడి ఖాయము చేయబడును. ఇతరవివరములు పంచాయితీ ఆఫీసులో తెలుసుకొన వచ్చును.

వ. నెం.	రోడ్డు వివరము	ఎస్టిమేటు రేటు	కట్టవలసిన డిపాజిట్టు
1.	ఆవంటి కాల్వమీద వంతెనకు అప్రోచీలు పోయుట, మట్టిపని	రు. 1400—	రు. 70—
2.	నల్లాడి వీరన్న వీధికి క్వారీ రబ్బిష్ చేయుట	రు. 900—	రు. 45—
3.	పేక్కేరు ఫుంత రోడ్డుకు క్వారీ రబ్బిష్ వేయుట	రు. 1700—	రు. 85—
4.	శివాలయమునుండి వంగూరి రాజారావుగారింటి వరకు క్వారీ రబ్బిషు చేయుట	రు. 500—	రు. 25—
5.	చాకలివీధికి క్వారీ రబ్బిష్ చేయుట	రు. 480—	రు. 25—
6.	స్వామి... యింటినుండి మందబయలుపోవు రోడ్డు క్వారీ రబ్బిష్ చేయుట	రు. 650—	రు. 35—
7.	రామాలయము వద్దనుండి పెద్ద చెర్వు వరకు క్వారీ రబ్బిష్ చేయుట	రు. 1070—	రు. 55—
8.	వడలి—ముక్కామల రోడ్డు (మెయిన్ వీధి) రిపేరు	రు. 1700—	రు. 85—
9.	దేవుడు చెరువుకు దూడలరేవు రిపేరు చేయుట	రు. 1500—	రు. 75—
10.	లంక మాలపల్లిలోని నూతికి మరమ్మత్తు	రు. 625—	రు. 30—

మేడపాటి రామిరెడ్డి,
ప్రెసిడెంట్.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

డిపార్టుమెంటలుగా నిర్వహింపబడు శాకాహార, ఫలహార, శాలలకు దిగువ అయిటములు సప్లయిచేసే నిమిత్తము సీలువేసిన టెండర్లు దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు గారిచే కోరబడుచున్నవి.

వ. నెం.	సరుకుపేరు	దిగువ రిఫ్రెష్మెంటు రూములకు	దిగువ తేదీనుండి ఒక సం. కాంట్రాక్టు
1.	పాలు	వాల్తేరు	25—11—61
2.	పాలు	చెంగల్పట్టు	28—12—61
3.	పాలు, వెన్నకాచిన నెయ్యి	గదగ్	15—12—61
4.	డిటో	తెనాలి	1—11—61
5.	డిటో	రాజమండ్రి	1—11—61
6.	డిటో	నిడదవోలు	15—11—61
7.	వెన్న కాచిన నెయ్యి	ఒంగోలు	15—11—61
8.	డిటో	హుబ్లీ	15—11—61
9.	డిటో	గుత్తి	15—11—61
10	డిటో	రేణిగుంట	15—11—61
11.	డిటో	మిరాజ	15—11—61
12.	పాలు	బెంగుళూరు సిటీ	1—11—61
13.	పాలు	సామర్లకోట	1—11—61

టెండరుఫారములు జారీ చేయుటకు కడపటితేదీ 25—9—61 నం. సాయంత్రం 3 గం. లోపు మద్రాసు — 3 దక్షిణ రైల్వే, చీఫ్ క్యాషియరుకు ధరావతుసొమ్ము రు. 150 — చెల్లించుటకు

కడపటి తేదీ	30—9—61	సాయంత్రం 3 గం. లోపు
టెండర్లు తీసుకొనుటకు కడపటి తేదీ	5—10—61	సాయంత్రం 3 గం. లోపు
టెండర్లు తెరచుతేదీ	6—10—61	సాయంత్రం 3 గం. కు.

టెండరు ఫారములు (ఒకటి మరొకరు మార్చుకొనుటకు వీలులేదు.) మద్రాసు—3 దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఆఫీసునుండి పొందవచ్చును. ఇందుకు గాను టెండరు ఫారము ఒకటింటికి రు. 5—లు వంతున స్వయముగాగాని, మనియార్డరు ద్వారాగాని మద్రాసు — 3 దక్షిణ రైల్వే చీఫ్ క్యాషియరుకు మాత్రమే చెల్లించవలెను.

మిగతా వివరములు టెండరుఫారములలో చూచుకొన వచ్చును.

సరా:— ఈ ఫలహారశాలలకు సప్లయి చేయబడే వెన్నకాచిన నేతికి, పాలకు సొమ్ము ప్రతిరోజు అప్పటికప్పుడే చెల్లించబడును. అయితే, ఈ నియమం మార్పుచేయబడవచ్చును.

మద్రాసు—3,
31—8—61.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

బ్యాంకు డిపాజిట్లలో 60 వంతులకు భీమా పథకం

వర్తించగలదని లోకసభలో ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భగత్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:— దేశంలోని బ్యాంకులలో వున్న 60 లక్షల అకౌంట్ల క్రిందవున్న డిపాజిట్లలో నూటికి 60 వంతుల వరకు భీమాపథకం వర్తించ గలదని లోక్ సభలో నిన్న ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రకటించారు.

బ్యాంకు డిపాజిట్ల భీమా కార్పొరేషన్ బిల్లును లోక్‌సభ ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తూ, సహకార బ్యాంకులలో వున్న డిపాజిట్లను ఈ బిల్లు వర్తింపదని శ్రీ భగత్ స్పష్టం చేశారు. బ్యాంకులలోని 60 లక్షల అకౌంట్ల క్రింద డిపాజిట్లలోను, పి. యల్. 480 నిబంధనక్రింది అమెరికా సహాయంవల్ల లభించిన నిధులలోను నూటికి 60 వంతులవరకు భీమా పథకం వర్తింపగలదని ఆయన పేర్కొన్నారు.

భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంవల్ల దేశంలోని బ్యాంకుల డిపాజిట్లు పెరుగగలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. అమెరికాలో డిపాజిట్ల భీమా పథకం అమలులోకి వచ్చిన తరువాత ఆ దేశంలో బ్యాంకుల నిల్వలు బాగా పెరిగిపోయినవని శ్రీ భగత్ వివరించారు.

అమెరికా తరువాత డిపాజిట్ల భీమా కార్పొరేషన్‌ను నెలకొల్పుతున్న దేశం ఇండియా ఒక్కటే.

డిపాజిట్ల భీమా కార్పొరేషన్ బిల్లును లోక్‌సభ సూత్రంగా ఆమోదించింది. రేపటి నుండి క్లాజువారీగా చర్చ జరుగుతుంది.

ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం బిల్లును నివేదించాలన్న సూచనను లోక్‌సభ తిరస్కరించింది.

1500 రూపాయల పరిమితి వరకు గల డిపాజిట్లకి ప్రస్తుతం ఈ భీమా పథకం వర్తిస్తుంది. ఈ పరిమితిని పెంచాలని నిన్న చర్చలో పాల్గొన్న సభ్యులలో పలువురు సూచించారు. సహకార బ్యాంకుల డిపాజిట్లకు గూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని చాల మంది సభ్యులు విజ్ఞప్తి చేశారు.

చర్చలో పాల్గొన్న కమ్యూనిస్టు సభ్యులు బ్యాంకులను జాతీయంచేయాలని సూచన చేశారు.

స్టేట్ బ్యాంకు దానిశాఖలకు చెందిన డిపాజిట్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయడం ఎంతవరకు సమంజసమని కొందరు సభ్యులు ప్రశ్నించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ప్రభాకర్ కార్ ప్రసంగిస్తూ భీమా పథకాన్ని దుర్వినియోగ పరచకుండా బ్యాంకులపై గట్టి నిఘా అవసరమని విజ్ఞప్తి చేశారు.

శ్రీ యన్. సి. బరూచా (స్వతంత్ర) ప్రసంగిస్తూ డిపాజిట్ల భీమా కార్పొరేషన్‌లో ఇద్దరు డైరెక్టర్లు భీమా చేయబడిన బ్యాంకులకు చెందినవారు వుండాలని సూచించారు.

డిప్యూటీ ఆర్థిక మంత్రి శ్రీ భగత్ మాట్లాడుతూ ప్రారంభదశలో 1500 రూపాయలు మించని డిపాజిట్లకు భీమా పథకాన్ని వర్తింపచేయడం సాధ్యంకాదని వివరించారు. డిపాజిట్ల పరిమితిని పెంచినపక్షంలో ప్రస్తుతం ఏటా నూరురూపాయలకు చెల్లించవలసిన అయిదు నయాపైసల ప్రీమియం రేటును పెంచవలసివస్తుందని అన్నారు.

స్టేటుబ్యాంకు డిపాజిట్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయడాన్ని సమర్థిస్తూ, స్నేహపూర్వక వాతావరణంలో ఈ పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, ఈ పథకం నుండి స్టేట్‌బ్యాంకును వదలిపెట్టినపక్షంలో, ఇతర బ్యాంకులు తమకు అన్యాయం జరిగినట్లు భావించగలవని శ్రీ భగత్ వివరించారు.

దేశంలో బ్యాంకింగు వ్యవస్థను పటిష్ఠం చేయడానికి తగిన చర్యలను ప్రభుత్వం తీసికొనగలదని ఇకమీదట బ్యాంకులు దివాళా తీయకుండా చూడగలమని శ్రీ భగత్ హామీ యిచ్చారు.

హోం మంత్రితో శ్రీ కైరాన్ చర్చలు

ఢిల్లీ, సెప్టెంబరు 7:— పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ నేడు యిక్కడ హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకుని చర్చలు జరిపారు. ఆయనవెంట ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దర్బారాసింగ్ కూడా ఉన్నారు.

పెరు కమ్యూనిస్టుల అరెస్టు, అద్యక్షు..., పంజాబ్‌లోని శాంతిభద్రతల పరిస్థితిని ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ సంభాషణల అనంతరం శ్రీ కైరాన్ చండీఘర్ బయలుదేరి వెళ్ళారు.

పశ్చిమ గోదావరిలో మరి 3 సహకార సేద్య సంఘాలు

ఏలూరు, సెప్టెంబరు8:— ఉప్పుటేరు, లోసరిగుట్లపాడు ప్రాజెక్టు, కేతవరం ప్రాంతాలలో మరో మూడు సహకార సేద్య సంఘాలు ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగు తున్నాయని రెండవ జిల్లా సహకార విస్తరణ శాఖ అధికారులగోష్ఠినిమొన్న ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ వై. ఎస్. సర్దార్‌ఖాన్ అన్నారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ కె. రంగారావు అధ్యక్షత వహించారు. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. పి. కుమారస్వామి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు డాక్టరు డి. రాజశేఖరరావు, ఎస్. రామకృష్ణరావు మాట్లాడారు.

కటక్ జిల్లాలో పెక్కు గ్రామాలు నీటముంపు

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

భువనేశ్వర్, సెప్టెంబరు 8:— ఒరిస్సాలోని బ్రాహ్మణినది నీటి పెరుగుదల ఆందోళన కలిగిస్తున్నదని జెనాపూర్‌వద్ద నది నీటిమట్టం 72 అడుగులు కలదని, ఇది ప్రమాద స్థాయికి 7 అడుగులు ఎక్కువ అని ముఖ్యమంత్రి పట్నాయక్ నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

బ్రాహ్మణి డెల్టా ప్రాంతంలో గండ్లు మాత్రం పడలేదు. హిరాకుడ్ డాంవద్ద రిజర్వాయర్ లక్ష క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది.

మొన్న నిన్న కటక్‌లో 24 అంగుళాలవర్షం పడిందనీ, యింత విపరీతమైన వాన ఇదివరకెన్నడూ కురియలేదనీ, ముఖ్యమంత్రి అన్నారు.

కటక్ జిల్లాలో నీటిముంపు

కటక్ జిల్లాలో పెక్కు గ్రామాలు వానలు వరదలవల్ల నీట మునిగిపోయాయి.

కటక్‌నుంచి ఒరిస్సా ఉత్తర ప్రాంతాలకు తంతితపాలా సౌకర్యాలు చెడిపోయాయి. ఖోర్‌ధా డివిజన్‌లో వరద ప్రవేశించింది.

ఒరిస్సాలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు

అభివృద్ధి నిమిత్తం కేంద్రం రు. 250 కోట్లు ఖర్చు పెట్టగలదని ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబరు 8:— ఒరిస్సా రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల అభివృద్ధికి, విస్తరణకు కేంద్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళికా కాలంలో 250 కోట్ల రూపాయలను ఖర్చుచేయగలదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ శాసన సభలో నిన్న వెల్లడిచేశారు.

రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణకు, 5,80,000 టన్నుల నైట్రోలైమ్‌స్టోన్ ఉత్పత్తి చేయగల ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు ముడి ఇనుము ఉత్పత్తికి ఈ డబ్బును ఖర్చు పెడతారు.

ముడి ఇనుము ద్రవ్యాలకు సంబంధించిన పథకం తప్ప మిగిలిన పరిశ్రమలన్నీ కూడా తృతీయ ప్రణాళికాకాలంలో ప్రారంభించినవే.

కుమారి రేవతి విశ్వేశ్వరరావు

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 8:— హైదరాబాద్ సాయంత్రం కళాశాలలో ఉపన్యాసకురాలు కుమారి రేవతి విశ్వేశ్వరరావు వీడ్సు విశ్వవిద్యాలయంలో ఒకసంవత్సరం చదువుకునేందుకు బ్రిటిష్ కవున్సిలు ఒక స్కాలర్‌షిప్పును ఇచ్చింది. ఆమె సెప్టెంబరు 11 న ఇంగ్లాండ్ వెళ్తారు.

విపణి వీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 8:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 149.50
ఇండియన్ ఐరన్	రు. 24.15
వెండి భాద్ర	రు. 203.60
బంగారం (భాద్ర)	రు. 124.50
ఆముదాలు (సెప్టెంబరు)	రు 159.25
వేరుశనగ (జనవరి)	రు. 204.00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 8:—

బంగారం ముసా 10 గ్రాములు	122.50
,, సావరిన్ 8 ,,	97.75
వెండి 1 కి గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 8:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.50—82
వేసవి పిండు	79—50
వేరుశనగనూనె (క్వింటాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	189.60
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్విలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోక్	41.25
వేరుశనగా కేకు	31.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
ముసా బంగారం రెడి 10 గ్రాములు	125.85
పాట్నా బంగారం రెడి 10 గ్రాములు	125.85
బార్‌సిల్వర్ రెడి కె. జి.	206.50
చిల్లర ధర 10 గ్రాములు	2.15

ఒరిస్సా గవర్నరు హైదరాబాదుకు రాక

హైదరాబాదు, సెప్టెంబరు8:— ఒరిస్సా గవర్నరు శ్రీ సుక్తాంకర్, ఆయన సతీమణి ఈ నెల 23న ఇక్కడకు వస్తారు.

విడుదల అమ్మకం

కాశ్మీర్ శాలువలు

అందమైన రంగులలో ఒక్కొక్కటి రు. 6/— రెండు శాలువలు కొంటే ఒక ఎలెక్ట్రిక్ హీటరు ఉచితము. పోస్టేజి రు. 1—50 స్టాకు మితముగా ఉన్నది. నేడే ఆర్డరివ్వండి.

ANGORA FABRICS (DAPV)
Kirti Nagar, N. Delhi-15.

'భారత్' వారి ప్రఖ్యాత పేము కుర్చీలు

అన్నిచోట్లా చాలా అవసరం. అమ్మకానికి తయారు. ఒకసారిసందర్శించండి.
శ్రీ జయభారతం అండ్ కో (రిజిస్టర్డ్)
182, రాయపేట హైరోడ్, మద్రాసు 14.
సచిత్ర ఉచిత క్యాటలాగుకై అడగండి.

JBA/2

ఎలెక్ట్రిక్ మోటార్లు
సెంట్రిఫ్యూగల్ పంపులు
వెల్డింగ్ ట్రాన్సుఫార్మర్లు
అమ్మడానికి మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళలలోని ముఖ్య నగరములందు డీలర్లు కావలెను.
మాన్యుఫాక్చరర్లకు వ్రాయండి:
తాకర్ యింజనీరింగ్ కార్పొరేషన్
ఫోర్టు రోడ్డు, కన్ననూరు (కేరళ)





ఆంధ్ర: ప్రభాత్ పిక్చర్సు. నైజాం: వాణీ ఫిలింస్. సీడెడ్: వెంకటేశ్వర.





THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి: 24 — సంచిక: 249
10 పేజీలు వెల: 13 నయాపైసలు
చిత్తూరు: ఆదివారం
10-9-1961



గరిష్ఠ పరిమితులను ముందు తెల్పటంవల్ల లక్ష్యం దెబ్బతిన్నది

హైదరాబాదు భూసంస్కరణలపై విద్యావేత్తల నివేదిక

బినామీ మారకాలవల్ల ఆస్తి యాజమాన్యంలో మార్పులేదు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 9—

పాత హైదరాబాదు రాష్ట్రానికి సంబంధించిన గరిష్ఠ భూ పరిమితుల చట్టాన్ని అమలు జరుపకముందే ప్రచురించినందున ఈ శాసన ఆశయాలు పూర్తిగా విఫలమయ్యేందుకు ఆస్కారం కల్గిందని ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశీలక సంఘం తెలియ జేసింది.

ఈ శాసనాలనుండి తప్పించుకోవటానికి హెచ్చుగా బినామీ మారకాలు జరిగాయనీ, వాటివల్ల భూముల యాజమాన్యంలో ఏలాటి మార్పులు రాలేదని కూడా పరిశీలక సంఘం వివేచించింది.

పాత హైదరాబాదు రాష్ట్రానికి సంబంధించిన భూ సంస్కరణ చట్టాలను, వాటివల్ల సంభవించనున్న సాంఘిక, ఆర్థిక పరిణామాలను పరిశీలించేందుకై డా: ఎ. ఎం. ఖుస్రో అధ్యక్షతన కొందరు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశీలకోద్యోగులను నియమించడం జరిగింది. ఈ పరిశీలన కేంద్ర ప్రణాళికా మండలికి సంబంధించిన కార్యక్రమ పరిశీలన సంఘం ఏర్పాటు చేసింది.

1951లో పాత హైదరాబాదు రాష్ట్రంలో అమలుజరిపిన హైదరాబాదు కౌలుదారీ రక్షణ శాసనాలు, భూ పరిమితుల చట్టాలపై పరిశీలనచేసి ఒక నివేదికను కేంద్ర ప్రణాళికా సంఘానికి సమర్పించడం జరిగింది. ఈ పరిశీలన నివేదికను ప్రణాళికామండలి ప్రచురించింది.

అప్పట్లో అమలు జరిగిన కౌలుదారీ శాసనాల రీత్యా 45 శాతం కౌలుదార్లకు హెచ్చు రక్షణ కల్గిందనీ, 12 శాతం రక్షిత కౌలుదార్లు భూమిదారులు అయ్యారనీ, 2 1/2 శాతం కౌలుదార్లను భూములనుండి చట్టరీత్యా తరిమివేయటం జరిగిందనీ, 22 శాతం చట్ట విరుద్ధంగా భూములనుండి తరిమి వేయటం

(మిగతా 3 వ పుటలో)

కృశ్చేవ్‌తో చర్చలు ఎంతో ప్రయోజనకరం

మాస్కోనుంచి బయలుదేరుతూ ప్రధాని నెహ్రూ అభిభాషణ

మాస్కో, సెప్టెంబరు 9—భారత ప్రధాని నెహ్రూ మాస్కోలో మూడు రోజులపాటు చర్చలు జరిపిన తర్వాత నేడు విమానంలో స్వదేశానికి బయలుదేరాడని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

మాస్కో విమానాశ్రయంలో ఆయనకు సోవియట్ ప్రధాని, ఇతర సోవియట్ ఉన్నత అధికారులు [illegible]

రాజ్యాధినేతల మహాసభ జరిగిన తర్వాత గడచిన బుధవారం మాస్కోకు వచ్చారు. ఆయన, ఆయనవెంట బెల్‌గ్రేడ్‌నుంచివచ్చిన

(మిగతా 3 వ పేజీలో)

ఏడుకొండలవానికి రత్న శంఖ చక్రాలు

రు. 12 లక్షలతో చేసినవి

తిరుపతి, సెప్టెంబరు 9—శ్రీవేంకటేశ్వర స్వామి వారికి దేవస్థానంవారు రూ. 12 లక్షలతో చేయించిన రత్న శంఖ, చక్రాలు నిన్న తిరుమంజనం అయిన పిమ్మట సమర్పించారు. వాటిలో 700 తులాల బంగారు రు. 1050వేల విలువగల రత్నాలున్నవి. శంఖులో పీలం ఎక్కువ విలువగలదని చెప్తున్నారు.

ఈ ఆభరణాలతో ప్రస్తుతం ఏడుకొండలవానికి రత్నాల కిరీటం, కర్ణపత్రాలు, వైకుంఠ హస్తాలు ఉన్నవి. ఇంకా ఉండవలసినవి కటిక హస్తం, దివ్యపాదాలు. వాటికి కూడా రత్న కవచాలు ఏర్పాటు చేస్తే బాగుండు ననుకొంటున్నారు.

ఆభరణాలకు ప్రత్యేకోద్యోగి శ్రీ ఎన్. గోవిందయ్య నాయుడు పర్యవేక్షణ క్రింద ఈ శంఖు, చక్రాలు చేశారు.

గత మూడుదినాలుగా తిరుపతిలో ప్రజల కోసం వీటిని ప్రదర్శించారు. వేలకొలది వచ్చి సందర్శించారు.

సెప్టెంబరు 14 న ఐచ్ఛిక శలవు

హైదరాబాదు, సెప్టెంబరు 9—

వినాయకచవితి సందర్భంగా ఇదివరలో ప్రకటించిన సెప్టెంబరు 13-వ కాకుండా, సెప్టెంబరు 14 న హిందూ ఉద్యోగులందరికీ ఐచ్ఛికశలవుగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.



శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామికి అర్పించిన రత్నఖచిత సువర్ణ శంఖచక్రాలు

విశ్వ సమస్యల పరిష్కారానికి వెనువెంటనే సంప్రతింపులు

మాస్కో సభలో నెహ్రూ, కృశ్చేవ్‌ల సూచన: ప్రపంచం యుద్ధపుటంచుల్లో ఉందని హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 8—

"ప్రపంచం నేడు సంగ్రామరంగం ముంగిట వుంది. ప్రపంచ సమస్యల పరిష్కారానికి వెంటనే సంప్రతింపులు ప్రారంభం కావాలి." అని భారత ప్రధాని శ్రీ నెహ్రూ, సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడు సుప్రీం సోవియట్ హాలులో జరిగిన బ్రహ్మాండమైన భారత - సోవియట్ మైత్రీ సమావేశంలో కోరారు.

"మానవజాతి మరొక సైనిక విషాదాంత నాటకరంగ పరిసరాలలో వుంది. దురాక్రమణ పరశక్తులు ప్రపంచాన్ని మరొక మహారణంలోకి తోయాలని చూస్తున్నాయి." అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సభాస్థలం ప్రేక్షకులతో కిటకిటలాడిపోయింది. ఈ ఉభయ ప్రధానుల ఉపన్యాసాలను టెలివిషన్ రేడియో ప్రసారం చేశారు.

ప్రారంభోపన్యాసం, భారత, సోవియట్ జాతీయ గీతాల ఆలాపం అయిన తర్వాత, ఒక విద్యాంసుడు, కార్మికుడు, విద్యార్థిని మొదలయినవారు ప్రసంగించినమీదట ప్రధాని నెహ్రూ ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగం ప్రారంభం కాగానే, శ్రోతలు సుదీర్ఘంగా హర్ష నినాదాలు చేశారు. ఆయన ఆంగ్లంలో ప్రసంగించగా, రష్యన్‌లోకి వెంట వెంటనే అనువదించారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, మాస్కోలో తన పరిసరాలు ఇంతగా స్నేహపూరితమయినందుకు సంతోషం ప్రకటించారు. ఆయన సోవియట్ సాధించిన విజయాలను, మాస్కో నగర సౌందర్యాన్ని ప్రశంసించారు. సోవియట్ వ్యాపారం దినదినాభివృద్ధి నందుతుండడం ప్రస్తావించారు. సోవియట్ ఇంజనీర్లు భారత దేశంలో పనిచేయడం, భారతీయ విద్యార్థులు సోవియట్ యూనియన్‌లో చదువడం మొదలయినవి ప్రస్తావించి అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేవాలని కోరుతూ ఇలా ప్రసంగించారు:

"సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీని త్వరలో కలుసుకోవాలని బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థ రాజ్యాధినేతల అభ్యర్థనను ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రుమా శ్రీ కృశ్చేవ్‌కు అందజేశాడు.

కాని ప్రపంచ పరిస్థితి నేడింతగా అధ్వాన్నమై పోవడం చూడగా ఇప్పటినుంచే యుద్ధభీతి హెచ్చుతున్నదని నా అభిప్రాయం. భయంకరమైన అణ్వస్త్రాలు నేడు తయారుకావడం వల్ల యుద్ధం తలపుకు రాగానే గుండె చెదరిపోతున్నది. ఇతర దేశాలకంటే సోవియట్ యూనియన్ శాంతికి ప్రాధాన్యం హెచ్చుగా ఇస్తున్నదని భావిస్తున్నాను.

"యుద్ధంవల్ల ఎవరి ప్రతిష్ఠ పెరుగదు. హిరోషిమా, నాగసాకిలపై వడవేసిన బాంబులు నిరాయుధీకరణ అవసరం స్పష్టపరిచాయి.

వాతావరణ కాలుష్యం

"అణ్వస్త్రాలు వాతావరణాన్ని కలుషితం చేసి, కోటానుకోట్ల ప్రజల ఆరోగ్యం ధ్వంసం చేస్తాయి. అణ్వస్త్రాల పాటవ పరీక్షలు సైనిక దృష్టిలో ఎలాటి సంజాయిషీ వున్నా, వాటివల్ల మానవజాతికి మహావినాశం సంభవించడం తథ్యం గనుక, మానవజాతి సంక్షేమానికి హెచ్చు ప్రాధాన్య మివ్వాలి. ఉద్రిక్తత తగ్గి, యుద్ధభయం తొలగిన తర్వాత నిరాయుధీకరణ సమస్యను పరిశీలించవచ్చు. నిరాయుధీకరణ సాధ్యం కాకపోతే శాంతి సాధనే సాధ్యంకాదు. మన మిప్పుడు అంతిమ ప్రయత్నంలో వున్నాము. ఒక్క తప్పటడుగు

(మిగతా 3 వ పేజీలో)

మౌనవ్రత నిష్ఠలో నాల్క కోసుకున్న సాధువు

వారణాసి, సెప్టెంబరు 9—గత పన్నెండు సంవత్సరాలుగా నిష్ఠుర మౌన వ్రతం అవలంబించిన ఒక సాధువు మొన్న రాత్రి మొహల్లా కబీర్ చౌరాలోని శివాలయంలో, స్వామిముందు నిలచి కత్తితో తన నాల్కను కోసుకొని శివునకు కానుకగా అర్పించాడు.

కొన్ని దినాలుగా కొందరు వెంటాడి, ఈయన మౌనం భంగపరచ ప్రయత్నిస్తుండటంతో నిష్ఠ చెడుతుందనే భయంతో ఈ సాధువు ఈ సాహసం చేశాడు. తర్వాత వైద్యులను కూడా అతడు దరికి రానీయులేదట.

పంజాబ్‌లో కల్లోలానికి పాక్ ముఠా ప్రేరేపణ

అమృతసర్‌లో పట్టుపడిన పాకిస్తానీ కథనం

అమృతసర్, సెప్టెంబరు 9—

"పంజాబులో రాజకీయ అశాంతిని మరుగుగా చేసుకొని, వంతెనలను, రైలుమార్గాలను, భవనాలను పడగొట్టి, అల్లరులు రేపుగొట్టమని, ఒక ప్రత్యేక పాకిస్తానీ ముఠా సరిహద్దు పాక్ పోలీసుల లాలూచీతో నన్ను భారతదేశంలోనికి పంపినది."

అని నిన్న వాఘా సరిహద్దున పట్టుబడ్డ ఆలీముహమ్మద్ అనే పాకిస్తాన్ దేశీయుడు భారత పోలీసులకు వెల్లడించినట్లు తెలుస్తోంది:

పాకిస్తాన్ సరిహద్దు పోలీసులే తనను భారతదేశంలోకి పంపడానికి సహాయం చేసినట్లు వెల్లడించాడని పోలీసు ఉద్యోగులు తెలిపారు.

నిన్న ఉభయ ప్రాంతాలమధ్య ముళ్లకంచెను దాటుతూ బోర్లపడి పట్టుబడ్డ, ఆలీ ముహమ్మద్ చేతిలో ఉన్నపెట్టె క్రింద పడటంతో తెరుచుకొని పెట్టెలో ప్రేలుడు పదార్థాలు బైట పడ్డాయి.

తర్వాత తన నొక పాము కరచిందని ఆలీ ముహమ్మద్ చెప్పగానే పోలీసులు అతనిని ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. వైద్య పరీక్ష చేయగా జబ్బుఏమీలేక క్షేమంగానే ఉన్నాడని బైట పడింది.

ఆలీముహమ్మద్‌ను మేజిస్ట్రేటు ముందర హాజరు పరచారు. ఇంకా దర్యాప్తు చేయవలసిందని మేజిస్ట్రేటు ఉత్తర్వు ఇచ్చారు.

పాకిస్తాన్ గూఢచారికి 18 నెలలు కఠినశిక్ష

అమృతసర్, సెప్టెంబరు 9—భారతదేశ రక్షణ పరిస్థితులను గూర్చి పాకిస్తాన్ ప్రభుత్వానికి సమాచారం అందచేయుడం కోసం తన్ను భారతదేశానికి పంపినట్లు న్యాయస్థానంలో అంగీకరించిన పాకిస్తాన్ పౌరుడికి నగర న్యాయాధికారి నేడు 18 నెలలు కఠిన శిక్ష విధించారు.

తనపేరు ముస్తాక్ అహమ్మద్ అని అతడు తెలియజేశాడు. ఒక హోటలులో ఉండగా పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

బా బూ జీ....

"అసలు నాకు ఏ పరీక్షలూ నచ్చవనుకో: అణ్వస్త్ర పరీక్షలూ, ఉద్యోగాలకోసం పరీక్షలూ, ఇవన్నీ నాకు చిరాకే:"

పంజాబీసుబా వల్ల జనాభా మార్పిడి

ఉండదని తారాసింగ్ హామీ

అమృతసర్, సెప్టెంబరు 9—పంజాబీ సుబాను ఏర్పాటుచేసే ఎడల కొందరు ప్రజలు వెళ్లిపోవడం కొందరు ఇతర స్థలాలనుండి రావడం జరుగుతుందనే భయాందోళనలను పోగొట్టేందుకు గాను మాస్టర్ తారాసింగ్ నిన్న స్వదస్తూరితో ఒక ప్రకటన చేశారు.

ప్రధాని నెహ్రూ పార్లమెంటులో ప్రసంగిస్తూ అలాంటి పరిస్థితి ఏర్పడవచ్చునని సూచించిన విషయం ప్రస్తావిస్తూ, బాధ్యతాయుతుడైన ప్రజా నాయకుడు అలాంటి పూహాతీతమైన సందర్భాన్ని పేర్కొనడం తనకు చాల బాధకలిగించినట్లు తారాసింగ్ చెప్పారు.

అలాంటి పరిస్థితి ఉత్పన్నం కాదని తాను హామీ యివ్వగలమని, ఈ విషయమై తాను ఆకాలీ నాయకులు పూర్తి బాధ్యత వహించి పూచీగా ఉంటామని వివరించారు. బాధ్యత కలిగిన ప్రజా నాయకులు అలాంటి ఆలోచనలు విడిచిపెట్టాలని కూడా మాస్టర్ తారాసింగ్ విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రకటన ఊహాజనితమైనదని రాజకీయ పరిశీలకులు పేర్కొన్నారు.

పాటియాల మహారాజా మళ్లీ మధ్యవర్తి ప్రయత్నాలను ప్రారంభించడం మూలాన అకాలీదళ సలహాదారుడు శ్రీ గుర్నాంసింగ్ ఢిల్లీలో ఉండడంవల్ల అందరి దృష్టి ఢిల్లీపై కేంద్రీకృతమై ఉన్నది.

మాస్టర్ తారాసింగ్ సన్నిహిత సహచరుడు మాలిక్ ముక్తియార్ సింగ్ నిన్న అమృతసర్‌కు వస్తారని ఆశించారు. కాని ఢిల్లీ మంతనాల దృష్ట్యా రాలేకపోయినట్లు వర్తమానం పంపారు.

ఇక స్వర్ణదేవాలయ వాతావరణంలో ఆశలు మొలకెత్తించాయి. ఢిల్లీనుండి పరిష్కార సూచనల కోసం ఎదురు చూస్తున్నారు.

అకాలీదళ్ ప్రతినిధి ఒకరు నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆకాలీలు తమ ప్రాథమిక కోర్కెను గూర్చి పట్టుదలతో ఉన్నప్పటికీ దాని సాధనకు పద్ధతులను గూర్చి పట్టుదలలేదని వివరించారు. ఇప్పుడు ప్రభుత్వమే ఏదైనా ప్రత్యామ్నాయ సూచన చేయుమవలసి ఉందని పేర్కొన్నారు.

ఢిల్లీలో నిన్నటి రోజుల్లా శ్రీ గుర్నాంసింగ్‌కు పాటియాలా మహారాజా శ్రీ యాదవేంద్ర

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, విశేషాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

ఉద్యోగులు పార్లమెంట్ మధ్య సత్సంబంధాలు

అవసరమని ఫిరోజ్ గాంధి స్మారక ఉపన్యాసాల్లో వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 9—ఫిరోజ్‌గాంధి స్మారక సమితి నిన్న ఏర్పాటుచేసిన తొలి స్మారక ఉపన్యాసాలలో పాల్గొన్న వ్యక్తులు పౌర సరిపాలనకు సంబంధించిన ఉద్యోగులు పార్లమెంటు మధ్య సత్సంబంధాల అవసరాన్ని గూర్చి, పార్లమెంటు ప్రతిష్ఠను, పవిత్రతను కాపాడవలసిన ప్రాముఖ్యాన్ని గూర్చి నొక్కి చెప్పారు.

ఈ సందర్భంలో అధ్యక్షత వహించిన దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహాదూర్‌శాస్త్రి అధ్యక్షత వహించారు.

అమెరికా లోగడ ఎన్నుకొన్న పార్లమెంటరీ సంఘాలను నియమించే పద్ధతిని భారత పార్లమెంటు అనుసరించాలని డాక్టర్ వి. కె. ఆర్. రావు చేసిన సూచనను శ్రీ శాస్త్రి బలపరిచారు.

ఢిల్లీలోని బ్రిటిష్ హై కమీషనర్ పాల్ గోర్—బూత్ "పార్లమెంటు సభ్యులు—ప్రభుత్వోద్యోగులు" అనే విషయంపై మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సఫీనా ఎదుర్కొనే సమస్యలను వివరించారు. ప్రభుత్వోద్యోగులు, రాజకీయ వాదుల మధ్య అధికార పూర్వకంగా, వ్యక్తిగతంగా సముచిత సంబంధాలు అత్యవసరమని పేర్కొన్నారు.

విజ్ఞాన భవనంలో జరిగిన ఈ సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధీ కూడా వచ్చారు. వేదిక వెనుకభాగంలో ఫిరోజ్‌గాంధీ చిత్రపటాన్ని అమర్చి పూలదండలతో అలంకరించారు.

స్వర్గీయ ఫిరోజ్‌గాంధీ అనుసరించిన గట్టి పార్లమెంటరీ సంప్రదాయాలను వక్తలు ప్రశంసించారు.

డాక్టర్ వి. ఆర్. కె. వి. రావు "భారత దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం—దాని సమస్యలు, అవకాశాలు" అనే విషయంపై ప్రసంగిస్తూ ప్రాంతీయ మత భాషా ధోరణులను గట్టిగా ఖండించారు. మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి పార్టీ రాజకీయాలపై దోరణులు అంతంగా ఉండాలని చెప్పారు. అయినప్పటికీ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నవని భావిస్తున్నట్లు వివరించారు.

దేశం అంతటా ఆధిపత్యం వహిస్తున్న రాజకీయపార్టీ ఉన్నదని చెప్పవలసిన క్రియాత్మక ప్రతిపక్షంలేదనే విమర్శలను డాక్టర్ రావు ప్రస్తావిస్తూ మన దేశంలో ప్రజాస్వామ్య ప్రయోగం ఇంకా కొత్తగానే ఉన్నదని చెప్పారు. ఒకే పార్టీ ఎల్లకాలం అధికారంలో ఉండుననీ ఎవ్వరూ కచ్చితంగా భావించలేరని పేర్కొంటూ, వారుగానే జాతియ ఎన్నికల తర్వాత మార్పు రావచ్చునని అన్నారు.

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి

రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!

ఎందుకంటే, ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85 % వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్వాసనను వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయమును అరికట్టిందని దంత చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియచేయనంతలా గొప్ప పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది.

ఊరికే నోటిలో పిప్పి పోను కాదు పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లుతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది.

పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుట ఇష్టపడతారు ఎందుకంటే చాల సేపు ఉండే పిప్పర్‌మెంట్ వంటి రుచి వారికి ప్రీతి.



నోరు ఎక్కువ శుభ్రంగా, తాజాగా ఉంచుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు!

OCB.32GT-TEL.

బెంగాల్ కెమికల్స్ కాంథరిడైన్ హెయిర్ ఆయిల్ వాడండి

బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు, మద్రాసు
59 బందరురోడ్డు, మద్రాసు.

రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు) స్థాపితం 1920
గోపాలపురం
కృష్ణా బొల్లి మేహపాడు
ఆయుర్వేద ఔషధములు లభించును

చెవిటివారికి శుభవార్త

2-9-61 వ తేదీ నుండి మా టెలిఫోను నెంబరు
51486
Original Shunmugam Snuff (Estd. 1839) Co.,
Post Box No. 149, MADRAS-1.

సినిమా ప్రొజక్టర్లు
ఆర్.సి.ఏ. సింప్లెక్స్ (R.C.A. Simplex)
U. V. S. మూర్తి,
56, బాలాజీనగర్ రోడ్, మైలాపూరు, మద్రాసు-4.

కావేరి నుండి దక్షిణ పెన్నకు కాలువ

కేంద్రం ప్రతిపాదనకు మద్రాసు వ్యతిరేకం

ఢిల్లీ, సెప్టెంబరు 7—...

ప్లవనామ సంవత్సరం
శ్రావణ బహుళ అమావాస్య
1961 సెప్టెంబర్ 10, ఆదివారం
బహుళ అమావాస్య: ఉ. 7—35 గం. వరకు
పుబ్బ: మ. 1—23 గం. వరకు
వర్జ్యం: 36—26 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 10, ఆదివారం

చేతి పరిశ్రమలు

చేతి పరిశ్రమలలో ఒకానొక సుకుమారమైన పవిత్రత తొణికిసలాడుతూ ఉంటుంది. ఆత్మీయతను వెలార్చుకునే హస్తకౌశలాలే కవి ఆశ్రయ స్థానాలు. నిర్మాత సిద్ధహస్తుడైనప్పుడు అతని చేతిలో తయారైన వస్తువులు చైతన్య విస్ఫూర్తితో పలకరిస్తున్నట్టే ఉంటాయి. కనుకనే వాటి కొక విధమైన విశిష్టత.

నేటి యాంత్రిక యుగంలో కూడా చేతిపరిశ్రమలకు ఆ విశిష్టత ఉండనే ఉన్నది. అయితే, యాంత్రిక వస్తువులు వాటికంటే చౌకగా దేశంమీద వచ్చి పడుతూ ఉండడంచేత, వాటి నాదరించే వారు కరువై పోతున్నారు. ఈ ప్రమాదం నివారించి చేతి పరిశ్రమల్లో తయారైన వస్తువుల వైశిష్ట్యాన్ని ప్రస్ఫుటంచేస్తూ, వాటియందు ఆదరాభిమానాలు సర్వత్రా పెంపొందేటట్లు చేయవలసిన అవసరం ఈనాడు ఎంతైనా ఉన్నది.

పుణ్యం, పురుషార్థంగా రెండూ కలిసివచ్చే కార్య మిది. నశించిపోదగని కళను ఒక ప్రక్క పోషణచేస్తూ, వేరొక ప్రక్క లక్షలాది కుటుంబాలకు జీవనాధారం కల్పిస్తుంది ఈ మహోద్యమం. పీసైనంత వరకు దీనిని దృష్టిలో ఉంచుకొన్నందువల్లనే మన పంచవర్ష ప్రణాళికలలో చేతిపరిశ్రమల అభివృద్ధికి కూడా కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు చెయ్యడం జరిగింది.

దేశంలో ఏమూల ఎటువంటి చేతి పరిశ్రమలు అభిమానించదగినవి ఉన్నాయో యిదివరకంతగా తెలిసేది కాదు. ఇప్పుడు దేశంలోని కొన్ని ముఖ్యనగరాలలో నెలకొల్పబడిన వస్తు విక్రయశాలల ద్వారా ఈ లోపం కొంతవరకు తీరింది. ఈ వస్తువులను విదేశాలలో అమ్మకం చేయించడానికి తగు ప్రయత్నాలు కొన్ని జరిగాయి. విదేశ వ్యాపారంలో మనకు అత్యావశ్యకమైన విదేశీ మారకద్రవ్య సంపాదనకు ఈ ఎగుమతుల ఉపయోగం ఎంతగానో ఉన్నది.

అయితే, ఈ జరిగినదంతా ఆవగింజలో అర్ధ భాగం మాత్రమే. జరగవలసిన దింకా ఎంతో ఉన్నది. విదేశాలకు ఎగుమతులు ఇంకా వృద్ధిచేయాలి. దేశంలో శ్రీమంతులకు అందుబాటులో ఉండే వస్తువుల నిర్మాణానికి మాత్రమే ప్రస్తుతం ప్రోత్సాహం లభిస్తూ ఉన్నది. మధ్య తరగతుల ప్రజకు, కొద్దిపాటి ఆదాయాలు కలవారికీ, గ్రామీణులకు నైతం అందుబాటులో ఉండే విధంగా ఈ వస్తూత్పాదనను విస్తరింపజేస్తే తప్ప ఈ ఉద్యమం పూర్ణ ఫలప్రదం కానేరదు.

హైదరాబాదులో సమావేశమైన అఖిలభారత చేతి పరిశ్రమల బోర్డు 20 వ సాధారణ సమావేశ సందర్భంలో తయారుచేయబడిన నివేదిక ఈ విషయాన్ని విపులంగా ప్రస్తావించింది. అయితే, ఈ లక్ష్యాను సారంగా చేతి పరిశ్రమలను వృద్ధిచెయ్యాలంటే విస్తృతమైన ప్రణాళికను రూపొందించి అమలుజరపవలసి ఉంటుంది.

తృతీయ ప్రణాళికలో చేతి పరిశ్రమాభివృద్ధికి రూ. 27 కోట్లు ఖర్చుకాగల పథకాలను చేతిపరిశ్రమల బోర్డు తయారు చెయ్యగా, ప్రణాళికా సంఘం రూ. 8 కోట్లు మాత్రమే కేటాయించడం చాల ఆశాభంగం కలిగించే విషయమే. ఎక్కడ 27 కోట్లు ఎక్కడ రూ. 8 కోట్లు! పెద్ద ఎత్తున చేతిపరిశ్రమల అభివృద్ధి సాధించడానికి యీ కొద్దిమొత్తం యేమిచాలుతుంది?

అయితే, చేతి పరిశ్రమలకు పెట్టుబడులూ వగైరా సహాయ కార్యక్రమానికి తోడ్పడే నిమిత్తం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను స్థాపించి, హైదరాబాదులో చేతి పరిశ్రమల ఎస్టేట్ నొకదానిని నెలకొల్పడానికి మన ఆంధ్రప్రభుత్వం సన్నాహాలు చేస్తూ ఉండడం ముదావహం. చేతి పరిశ్రమల అభివృద్ధికి యీరెండు సంస్థలూ ముఖ్యంగా కావలసినవే.

ముడిసరకుల కొరత చేతి పరిశ్రమల అభివృద్ధికి యిప్పుడొక పెద్ద ప్రతిబంధకంగా ఉన్నది. ముడిసరకులు జాప్యం లేకుండా అందుబాటయ్యేటట్లు జాగ్రత్త వహిస్తే విదేశాలకు ఎగుమతులు యిప్పటికంటే యిబ్బడిగా జరిగే అవకాశం ఉన్నదనడానికి సందేహం లేదు. ప్రభుత్వం స్థాపించబోయే కార్పొరేషన్ యీ విషయమై తగిన యేర్పాట్లు చేయవలసి ఉంటుంది.

తయారయ్యే వస్తువుల నాణ్యంలో ఏమీ లోపం రాకుండేటట్టు జాగ్రత్త వహించడం మరొక ముఖ్యాంశం. వస్తువుల నాణ్యమే యీ పరిశ్రమాభివృద్ధికి జీవగర్ర. నాణ్యంలేని వస్తువులను చేతి పరిశ్రమలు తయారుచేయడం తమ విశిష్టతను చేజేతులాభగ్నంచేసుకోడమే.

హైదరాబాదు భూసంస్కరణలు

(1 వ పేజీ తరువాయి)

జరిగిందనీ, మిగత 17 శాతం కౌలుదార్లు ఐచ్ఛికంగానే భూములను వదలుకొన్నారనీ పై పరిశీలన నివేదికలో తెలియ చేయటం జరిగింది.

పై విధంగా ఐచ్ఛికంగా భూములను వదలివేసినవారిలో చాలాభాగం అప్పుడప్పుడూ చట్టవిరుద్ధమైన చర్యలకు ఆహుతి అవుతున్నారనీ, కొంతభాగం మాత్రమే ఉద్దేశపూర్వకంగా భూములను వదలుకొన్నారనీ కూడా పై నివేదికలో ఉంది.

కౌలుదారీ రక్షణ చట్టాలను అమలు జరుపడం వల్ల హెచ్చుగా మేలు చేకూరకపోయినా, కౌలుదార్లలో నూతనచైతన్యం ఉద్భవించిందో ఈ శాసనాలు జమీందారీ ప్రాంతాలలనీ మాత్రమే హెచ్చుగా సఫలీకృతం అయినవనీ తెలియచేశారు. ఎట్లాగైనా కేరళ, మరట్వాడా ప్రాంతాలకు పోల్చుకుంటే తెలంగాణాలోనే కొంత సంతృప్తికరంగా అమలు జరిగాయని చెప్పాలి.

పెద్ద పెద్ద కౌలుదార్లే భూములను హెచ్చుగా కొనగలిగారనీ, చిన్నకౌలుదార్లను సులభంగా భూములనుండి తరిమి వేయటం జరిగిందనీ కూడా తెలియ చేశారు.

గరిష్ఠ భూ పరిమితుల చట్టాన్ని తప్పుకోవడానికి హెచ్చుగా బినామీ విక్రయాలు జరిగాయటు. ఈ విధంగా భూమిపై ఆస్తి హక్కులలో వాస్తవానికి 1 శాతం మాత్రమే భూ మారకాలు జరిగాయటు. కానీ భూమిపై హక్కుదార్లలో $3\frac{1}{2}$ శాతం వరకూ బినామీ మారకాలు జరిగాయనీ, ఈ విధంగా శాసనం అమలు జరిపిన 5 సంవత్సరాలవరకూ బినామీ మారకాలు జరిగాయనీ, ఇటువంటి బినామీ మారకాల వల్ల భూమి యాజమాన్యంలో ఏలాటి మార్పులు రాలేదనీ తెలియజేయటం జరిగింది.

వ్యవసాయంలో అధికోత్పత్తిని సాధించిన అధిక సాగుబడి పెట్టుబడులను విధించాలన్న ఆశయంతోనే భూ సంస్కరణలు అమలు జరపాలనీ, ఈ ఆశయాలు ఏ కొద్దిగామాత్రమే ఫలించినవనీ కూడా తెలియ చేశారు.

ఈ శాసనాలను అమలు జరిపిన తర్వాత సన్నకారు రైతులు భూమిసాగులో హెచ్చు శ్రద్ధ చూపుతూ వచ్చారనీ, కౌలుదార్లు కూడా భూమిపై పెట్టుబడి పెట్టడానికి హెచ్చుగా ముందుకు వచ్చారనీ పరిశీలకులు అన్నారు. ఈ విధంగా కొన్ని సందర్భాలలో చూస్తే కామందుల కన్నా కౌలుదార్లే హెచ్చుగా భూమిపై పెట్టుబడి పెట్టుతున్నారనీ పరిశీలకులు అభిప్రాయ పడ్డారు.

ఈ విధంగా కౌలుదార్లు హెచ్చుగా భూమిపై పెట్టుబడి పెట్టి కష్టించి పండించడానికి ప్రయత్నిస్తున్నందున సన్నకారు రైతులలో పరపతి హెచ్చిందనీ కౌలుదార్ల పరిస్థితి చూస్తే భూ కామందులకన్నా చాలా సంతృప్తికరంగా ఉన్నదనీ పై నివేదికలో పేర్కొన్నారు.

డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారి గౌరవార్థం సెప్టెంబరు 2 వ తేదీన కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రసంగిస్తున్న దృశ్యం

సాహిత్యం ద్వారా జాతీయ సమైక్యత

కలకత్తా ఆంధ్రసభలో డాక్టర్ బూర్గుల హితవు

కలకత్తా, సెప్టెంబరు 8—"అనాదిగా భారతదేశం విభిన్నభాషా సాహిత్యాలకు, సంస్కృతులకూ నిలయమై ఉంది. ఈ భిన్నత్వంలో కూడా ఏకత్వానికెప్పుడూ ముప్పు కలుగలేదు. ఒకే జెండా నీడలో నేడు అభ్యుదయపథంవైపు పయనిస్తున్న మనందరి మధ్యా ఈ సమైక్యత మరింత సుస్థిరం కావడం ఆనందదాయకం. ఈ స్థితిని ముమ్ముందుకూడా మనం పరిరక్షించుకోవాలి. అందుకు సాహిత్యం సాధనం కావాలి. ఒండొరుల సాహిత్యాలను చదువుకొనడం ద్వారా భావసమైక్యతను, జాతీయభద్రతను పరిరక్షించుకోగలం" అంటూ తమ గౌరవార్థం కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పాటు చేసినసభలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు అన్నారు.

సభకు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. యాజులు అధ్యక్షత వహించారు.

పరిషత్తు కార్యదర్శి శ్రీ ముక్కామల వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

స్వాగత పత్రాన్ని శ్రీ పి. లక్ష్మణరావు చదివారు. తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషలలోనికి — ముఖ్యంగా వంగభాషలోనికి తర్జుమా చేయడానికి పరిషత్తు కృషిచేస్తున్నది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ బొమ్మన విశ్వనాథం తమ అనువాదాలను డాక్టరు రామకృష్ణారావుకు బహూకరించారు. ...

తెలుగు రచయితలకు విశ్వమానవ దృష్టి

గవర్నరు బూర్గుల హితవు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 7—మానవుడు గ్రహాంతర ప్రయాణం చేయగలుగుతున్న ఈ ఆధునిక ప్రపంచంలో తెలుగు రచయితలందరూ విశ్వమానవ దృష్టిని అలవరచుకొనవలసిన అవసరం హెచ్చుగా ఉన్నదని ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు అన్నారు. శ్రీ కృష్ణదేవరాయ భాషానిలయంలో జరిగిన సాహిత్య సభలో ఉపన్యసిస్తూ డాక్టర్ రామకృష్ణరావు ఇట్లా అన్నారు:— ప్రపంచ సాహితీ రంగంలో ఒక ఔన్నత్యాన్ని అందుకొనింది. వివిధ భాషలలోని మాధుర్యాన్ని ఇతర భాషల వారికి ఎరుక పరిచేందుకు అనువాదాలలో శాస్త్రీయ విధానాలను అనుసరించవలసి ఉంది. అనువాదాలలో శాస్త్రీయ వాస్తవిక దృక్పథం లోపిస్తే, మూలంలోని మాధుర్యం నశిస్తుంది. గత 10 శతాబ్దాలుగా సాహిత్య రంగంలో గొప్పకృషి, సేవ జరిగింది. ఈ సాహిత్య సంపదను అందరు ప్రజలకు అందుబాటులోనికి తీసుకు రావటానికి కేరళలోవలె సహకార సంఘాల ద్వారా పుస్తకాల ప్రచురణ జరుగాలి.

ఈ సమావేశానికి ఆచార్య వి. కె. గోకక్ అధ్యక్షత వహించారు. శ్రీ పోతుకూచి సాంబశివరావు కూడా ఉపన్యసించారు. శ్రీ అల్లూరి రామకృష్ణరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. రఘురామరావు వందన సమర్పణ చేశారు.

మద్రాసులో బొమ్మల పరిశ్రమ

మద్రాసు, సెప్టెంబరు 7—బొమ్మలు ఆటవస్తువులు తయారీయందు ఉన్నత శిక్షణ మిచ్చే కేంద్రాన్ని మద్రాసులో స్థాపించుటకు మద్రాసు ప్రభుత్వం రూ. 48200 మంజూరు చేసింది.

జపానువంటి పురోభివృద్ధి చెందిన దేశాలలో తయారౌతున్న బొమ్మలను ఆట వస్తువులను తయారుచేసే నేర్పరులకు శిక్షణమొసగి బరిశ్రమలు అభివృద్ధి పరవాలని యీ పథకం తలపెట్టి ఉన్నారు. జపాను నిపుణుల వద్ద 50 మంది గల మొదటిబట్టుకు ఆరు నెలల కాలం తర్ఫీదు యిప్పిస్తారు. ఈ అభ్యర్థులకు నెలకు రూ. 60 చొప్పున ఉపకార వేతనం యివ్వడం జరుగుతుంది. ఆరు నెలలో ఫలితాలుబట్టి యీ కేంద్రాన్ని తరువాత జరపటమా లేదా అన్న విషయం అప్పుడు నిర్ణయిస్తారు.

బొంబాయిలో భవనాల సరంజామా ప్రదర్శన

బొంబాయి, సెప్టెంబరు 8— అమెరికాలో తయారైన భవనాల సరంజామా సరఫరాల ప్రదర్శన సంతను ఇక్కడ సెప్టెంబరు 13 నుంచి సెప్టెంబరు 22 వరకూ ఏర్పాటు చేస్తారు. సంతలో రంగులు, వార్నీసులు సమసీతోష్ణల సరంజామా, ఇటుకల తయారీ యంత్రాలు మొదలైనవాటి నమూనాలు ఫోటోలు, చార్టులు కేటలాగులు ఉంటాయి. ఈ సంతను ఆలిండియా, బీరట్, కరాచీలలో కూడా ఏర్పాటు చేశారు.

పాండిచ్చేరిలో భారత వ్యతిరేక ప్రచారం

గాబరాపడవలసిన అవసరం లేదని శ్రీమతి లక్ష్మీమీనన్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 8— పాండిచ్చేరిలో చాల కొద్ది మందిమాత్రం భారతదేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి పూనుకున్నారనీ, ఇందుపై మనం అంతగా పట్టించుకోవలసిన అవసరంలేదనీ విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోక్‌సభలో అన్నారు.

... విదేశీయు లెవ్వరుగాని ప్రోత్సహించినట్లుగా కన్పించదు. ఫ్రెంచి పాలన క్రింద కొందరు దొంగ వ్యాపారులు హెచ్చుగా అక్రమ లాభాలను సంపాదించుకొంటూ వచ్చారు. వారు మాత్రమే అటువంటి వ్యతిరేక ప్రచారానికి పూనుకున్నారు. తిరిగి పాండిచ్చేరిలో ఫ్రెంచి పాలన ఏర్పాటైతే తమ అక్రమ చర్యలను యథావిధంగా జరుపుకోవచ్చునని వారి ఉద్దేశం. ఈ విధంగా ప్రచారం చేస్తున్న వారి సంఖ్య లెక్కకు రానిది. వారు తిరిగి ఫ్రెంచికు వెళ్ళతామని బెదరింపులు తప్ప వేరే ఏలాటి వ్యతిరేక ప్రచారాలూ చేయటం లేదు.

గోవా ప్రాంతాలలో పోర్చుగీసు అకృత్యాలు

గోవా, డయ్యూ, డామన్‌లలో పోర్చుగీసు వారు గనులు త్రవ్వుతున్నారనీ, అక్కడ సాయుధ సామగ్రిని చేకూర్చుకొంటున్నారనీ వెల్లడి అయిన వార్తలు కొంతవరకు వాస్తవమే కావచ్చునీ అటువంటి చర్యల నంతటినీ భారత ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి ఉందనీ విదేశ వ్యవహారాల శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జె. ఎన్. హజారికా అన్నారు. పోర్చుగీసు వారు ఇటువంటి అక్రమ చర్యలకు పూనుకోవటం భారతదేశానికి విచారకరంగా ఉన్నదనీ, ఇటువంటి చర్యలను ఎదుర్కొనడానికి భారత ప్రభుత్వం సంసిద్ధంగానే ఉన్నదనీ కూడా వీరన్నారు.

వేంకటేశ్వర కళాశాల

తెలుగు అధ్యాపకునిగా పి. లక్ష్మీకాంతంకు ఆహ్వానం

తిరుపతి, సెప్టెంబరు 9—శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయ కళాశాల తెలుగు అధ్యాపకుడుగా పనిచేయడానికి శ్రీ పింగళి లక్ష్మీకాంతంను ఆహ్వానించాలని విశ్వవిద్యాలయంవారు నిశ్చయించినట్లు తెలుస్తున్నది. (మ. వి.)

అఖిలభారత ప్రాక్ సంస్కృతి సమావేశం

తిరుపతి, సెప్టెంబరు 9—అఖిలభారత ప్రాక్ సంస్కృతి సమావేశం శ్రీనగర్‌లో 1961 అక్టోబరు 12, 13, 14 తేదీలలో జరుగుతుంది. (మ. వి)

హనుమాన్లపాలెంలో గ్రామ కలతలు

ఒకరి హత్య: 20 మందికి గాయాలు

హైదరాబాదు, సెప్టెంబరు 8—... పంచాయతి అధ్యక్షుని ఈటెతో కొట్టి చంపారట. ఈ కారణంగా ఉభయ ముఠాలమధ్య కలత చెలరేగింది. గాయాలు తగిలిన వారందరినీ తెనాలి ఆస్పత్రిలో చేర్పించారనీ, ఇందులో ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయనీ తెలుస్తూ వుంది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

జిల్లా కార్యవర్గ సిఫార్సులు

మచిలీపట్నం, సెప్టెంబరు 8—కృష్ణా జిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయతలపెట్టిన అభ్యర్థులను రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సులు చేసేందుకై జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. అధ్యక్షుడు శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. 17 రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాలలో 13 నియోజకవర్గాలకు మాత్రం తమ సిఫార్సులు పంపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెసు పరిశీలకులు శ్రీయుతులు ఏ. నరసింగరావు, డి. పాండురంగారెడ్డి వచ్చారు. ఆగస్టు 28 నుండి రాష్ట్ర సంఘ పరిశీలకులు జిల్లాలో పర్యటించి, వివిధ వర్గాల అభిప్రాయాలను స్వీకరించారు. కాంగ్రెసేతర నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల సిఫార్సులు ఇదివరకే జరిగాయి. మిగతా నియోజకవర్గాలకు ఈ క్రింది వారి పేర్లను సిఫార్సుచేశారు. ఈ సిఫార్సులకు అనుకూలంగా 13 ఓట్లు, ప్రతికూలంగా 4 ఓట్లు వచ్చాయి.

అభ్యర్థులపేర్లు:—శ్రీ మూర్తి హనుమంతరావు, (మదనపల్లి), జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట), కె. సోమేశ్వరరావు (నిడుమోలు), పై ముగ్గురు కొత్తవారు. మిగతవారు ప్రస్తుతం శాసన సభ్యులు: శ్రీ యం. చిట్టి (విజయవాడ ఉత్తరం), ఏ. కాశేశ్వరరావు (విజయవాడ దక్షిణం), పి. బాపయ్య (తిరువూరు), యం. ఆర్. అప్పారావు (నూజివీడు), కె. వెంకటరత్నం (ఉయ్యూరు), కె. అప్పారావు (కైకలూరు), వి. కూర్మయ్య (గుడివాడ రిజర్వుడు), వి. కూర్మయ్య (మల్లేశ్వరం), డాక్టర్ ఆర్. అచ్యుతరామయ్య (బందరు), యస్. ఆర్. వై. శర్మ ప్రసాద్ (అవనిగడ్డ).

గుర్తులు పెట్టే ఓటింగ్ పద్ధతి

రాష్ట్రం మొత్తం పైన అమలుకు సన్నాహం

హైదరాబాదు, సెప్టెంబరు 8—రాబోవు జాతీయ ఎన్నికలలో రాష్ట్రం మొత్తంపైన గుర్తులు పెట్టే ఓటింగ్ పద్ధతిని అమలు జరిపేందుకు ప్రత్యేక సన్నాహాలు జరుగుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమీషనరు శ్రీ కె. సుబ్బారావు తెలియజేశారు. ఈ విధానాన్ని రాష్ట్రంలోని 8 వెనుకబడిన గిరిజనుల నియోజకవర్గాలలోనూ కూడా అమలు జరుపతలపెట్టామని వీరన్నారు. వివిధ జిల్లా కలెక్టర్ల నివేదికలను బట్టి చూస్తే రాష్ట్రం మొత్తంపైన ఒక్క చింతలపల్లి నియోజకవర్గం మినహా మిగత అన్ని ప్రాంతాలలోనూ గుర్తుపెట్టే ఓటింగు పద్ధతిని ప్రవేశపెట్టడానికి వీలున్నట్లు తెలుస్తున్నది.

రాబోవు జాతీయ ఎన్నికల కార్యక్రమాలను నిర్వహించేందుకై నవంబరు మాసాంతంలో ...

విశాఖపట్నం జిల్లా కాంగ్రెస్ అభ్యర్థులు

జిల్లా కార్యవర్గసంఘ సిఫార్సులు

... కాంగ్రెసు కార్యవర్గ సంఘం రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది:

లోక్‌సభ స్థానాలు:—శ్రీ విజయానంద్ (విశాఖపట్నం), శ్రీ వి.ఆర్. చిత్ర (అనకాపల్లి), శ్రీ మాచిరాజు-మాచిరాజు (గూడెం రిజర్వుడు)

శాసనసభ స్థానాలు:— శ్రీ పి. వి.జి. రాజా (బిమిలిపట్నం), శ్రీ ఏ.వి. భానోజీరావు (విశాఖపట్నం పట్టణప్రాంతం), శ్రీ కంచెర్ల రావు మూర్తి (కణితి), శ్రీ ఇలపకుర్తి సత్యనారాయణ (చోడవరం), శ్రీ దొండ శీరామమూర్తి (మదుగోలు), శ్రీ వి. సన్యాసయ్యనాయుడు (ఎలమంచిలి), శ్రీ ఎం. పోతురాజు (పాయకరావుపేట), శ్రీ సాగి సూర్యనారాయణరాజు (నరసన్నపేట), శ్రీ వి. ఎస్. పద్మనాభరాజు (రేవిడి), శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం), శ్రీ చెరువూరి సింహాద్రి అప్పలనాయుడు (గజపతినగరం), శ్రీ కొమ్మూరి అప్పలనాయుడు (భోగాపురం), శ్రీ గంటాన సూర్యనారాయణ (రామతీర్థాలు), శ్రీ ధర్మారాం వాయుడు (శృంగవరపుకోట రిజర్వుడు).

సంకుచిత భావాల వల్ల దేశీయ ఐక్యతకు భంగం

విద్యావంతులు శ్రద్ధ చూపాలని శ్రీ పి. వి. జి. రాజు విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 8—ప్రజలలో చెలరేగిన సంకుచిత భావాలవల్ల జాతీయ ఐక్యత నశించకుండా విద్యావంతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ, కుల, మత, వర్గ రహిత విభేదాలను సమాజంనుండి వేరు చేయడానికి కంకణం కట్టుకోవాలనీ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ శ్రీ పి. వి. జి. రాజా కోరారు.

నిజాం కళాశాల విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ రాజా ఇట్లా అన్నారు:— జాతీయ అభివృద్ధి పట్ల ప్రజల భూములను కేంద్రీకరింపచేయుడానికి దేశంలో ఒక సంఘటితశక్తి లేకపోవడం విచారకరంగా ఉంది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించినందువల్ల హెచ్చు జాతీయత పెంపొందిందని భావించరాదు. స్వాతంత్ర్యం తరువాత దేశంలో కుల, మత భావాలు చెలరేగి జాతీయత దెబ్బ తిన్నది.

కుల, మతాలకు సంబంధించినంతవరకూ వ్యక్తుల మధ్య పెద్దగా విభేదాలు ఉండరాదు కావున జాతీయ ఉన్నత ఆశయాలను ప్రజలలో పెంపొందించేందుకు విద్యావంతు లందరూ కంకణం కట్టుకోవాలని కోరుతున్నాను.

గరీబ్....   అచ్చిరాని అంకెలు -



"అబ్బ! ఈ టెలిఫోన్ పుణ్యమా అని రాత్రంతా కంటి మీద కునుకు లేకుండా పోయింది."

"డాక్టరుగారి మంచం ప్రక్కనే పెట్టుకోమని చెప్పరాదూ"

"ప్రతిక్షణం నిద్రాభంగం అవటం ఆయనకు ఇష్టం ఉండదు."

"తప్పుడు నెంబరు పిలుపులన్నిటికీ నిత్యం జవాబు చెప్పాలి కదా మరి."

సమితికి లండన్ సిక్కుల లేఖ

కృశ్చేవ్‌కు కెన్యా సిక్కుల అభ్యర్థన

లండన్, సెప్టెంబరు 9—భారతదేశంలో సిక్కులపట్ల వివక్షత చూపుతున్నారని అసమ్మతి తెలియచేస్తూ, లండన్‌లోని సిక్కులు ఐక్యరాజ్యసమితికి, ఒకలేఖ పంపినట్లు తెలిసింది.

పంజాబీసుబా కార్యాచరణ సంఘం నిన్న ఆలేఖ పాఠాన్ని ప్రచురించారు. అల్ప సంఖ్యాకులు అయిన భారతదేశంలోని సిక్కులపట్ల వివక్షత నిరోధించి వారిని కాపాడేందుకు చర్య తీసుకోవాలని ఆ లేఖలో కోరారు.

భారతదేశంలో జాతి - విచక్షణ- అధిక సంఖ్యాకులు అయిన హిందువుల ఆధిపత్యంపై ఆధారపడి ఉందని, అధిక సంఖ్యాకులు కాబట్టి, పాలకపక్షంలో చాలవరకు హిందువుల ఆధిపత్యం ఏర్పడుతున్నదని కూడా పేర్కొన్నారు.

లండన్‌లోని సమితి సమాచార కార్యాలయం ద్వారా యీ లేఖ పంపారు.

నైరోబీ, సెప్టెంబరు 9—కెన్యా సిక్కు మండలి నిన్న కృశ్చేవ్‌కు ఒక తంతివార్త పంపుతూ, పంజాబ్‌లో మళ్ళీ శాంతి నెలకొల్పి పంజాబీ సుబా కోర్కెను ఆమోదిస్తూ తారాసింగ్ ప్రాణాలు కాపాడవలసిందిగా 'శాంతికర్త' అయిన శ్రీ నెహ్రూకు సలహా యివ్వమని రష్యా ప్రధానిని కోరారు.

సాకు వద్దు



జయంట్ టైరులు ట్యూబులు

హాలెండులో చేయబడినవి.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌చే (ఇండియా గవర్నమెంటు సంస్థ) టైరు, ట్యూబు, ఫ్లాప్ సెట్టుకు, ఎఫ్. ఓ. ఆర్. గమ్యస్థానమునకు నిర్ణయింపబడిన ధరలు. అమ్మకంపన్ను అదనం.

750—20—10 రు. 398—48న.పై (15 శాతం తక్కువ)

825—20—10 రు. 509.20 న.పై. (15 శాతం తక్కువ)

ఇండియన్ శీతోష్ణస్థితికి అనుగుణంగా ట్రాపికలైజ్ చేయబడింది.

తయారీలో లోపము లేకుండాను, త్వరగా చెడిపోకుండాను గ్యారంటీ యివ్వబడును. స్టేట్ ట్రాన్సుపోర్టు సంస్థలు, గవర్నమెంటు డిపార్టుమెంటులు, హెచ్చు బండ్ల యజమానులు, అప్రూవు కాబడిన డీలర్లు, ఏజంట్లు మొదలైన వారికి పై డిస్కౌంటు యివ్వబడును. ఇతరులకు ధరల జాబితామీద 5 శాతం డిస్కౌంటు.

జనరల్ ఇండస్ట్రియల్ స్టోర్స్ సప్లయింగ్ కంపెనీ (ప్రై) లిమిటెడ్,

"రెడీ మనీ మాన్షన్స్"

43, వీర్ నారిమన్‌రోడ్డు, బొంబాయి.

నెహ్రూ కృశ్చేవ్‌ల సూచన

(1 వ పేజీ తరువాయి)

మానవజాతినే నిర్మూలించగలదు. కనుక సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేయాలి. ఇప్పటి ప్రపంచ పరిస్థితి అందరికీ ఆందోళన కలిగిస్తున్నది. ఈమహా అశుభ సమయంలో మనం చేయదగింది కొంచెమే. కాని మనం చేయదగింది కొంచమైనా దానినే చేయాలి. యుద్ధ శాంతుల కీలకం చేతుల్లో వున్న పెద్ద రాజ్యాలు—వాటిలో రష్యా ముఖ్యమైనది—ఈ ఉద్రిక్తతను తగ్గించాలని కోరుతున్నాను. కృశ్చేవ్, కెన్నెడీలకు అందజేసిన బెల్‌గ్రేడ్ సమావేశ సందేశం ఫలప్రదం కాగలదని ఆశిస్తున్నాను. నిరాయుధీకరణ పూర్తిగా సాధించనిదే శాంతి వుండదు. శాంతి లేకపోతే భయం ముంచుకొని వస్తుంది. భయం ద్వేష హింసా వినాశాలకు కారణమవుతుంది గనుక దాని సాహచర్యం మంచిది కాదు.

తథాగతుని సందేశం

"ఎవరు పరాజితులు కాకుండా, విజయంలో అందరికీ భాగం వుండేదే మహా విజయమని తథాగతుడన్నాడు. కనుక అగ్రరాజ్యాలు కొత్త శాంతి సంప్రతింపులతో ప్రపంచ సమస్యలను పరిష్కరించాలి."

కృశ్చేవ్ ప్రకటన

తర్వాత సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఎంతో సంయమంతో, ఉద్రేకరహిత స్వరంతో 45 నిమిషాలపాటు ప్రసంగించాడు. ఆయన ఇలా అన్నాడు:

"మానవజాతి నేడు మరొక సైనిక విషాదాంత నాటక రంగం పరిసరాలలో వుంది. దురాక్రమణ పరాశక్తులు ప్రపంచాన్ని మరొక రణంలోకి త్రోయజూస్తున్నారు. దీనికి పీఠికగా దురాక్రమణవరులు జర్మనీ శాంతి ఒడంబడిక అనే సమస్యను సాకుచేసుకుంటున్నారు. జర్మనీతో శాంతి ఒడంబడిక చేసుకుని, మిగిలిన యుద్ధావశేషాలన్నీ ఆర్పివేయడం మా లక్ష్యం.

"నేను సంప్రతింపులకు సిద్ధంగా వున్నాను. అమెరికా రష్యాలు ఒక ఒడంబడికకు వస్తే, అంతర్జాతీయ సంఘర్షణావకాశాలు తగ్గవచ్చు. నేను సత్సంబంధాల మార్గావరోధాలన్నీ తొలగించదలచాను.

"తూర్పు, పశ్చిమ జర్మనీలతో శాంతి ఒడంబడిక జరుపుకొనడానికి అంతర్జాతీయ మహాసభను ఏర్పాటు చేస్తున్నాను. పాశ్చాత్య దేశాలు ఈ మహాసభలో పాల్గొనకపోయినా, ఇతర దేశాలు పాల్గొంటాయనే ఆశిస్తున్నాను. శాంతి ఒడంబడికకు దోహదం చేసే వ్యవహార రీత్యా చర్చలకు సిద్ధంగా వుంది. ఈ శాంతి ఒడంబడికవల్ల తూర్పు జర్మనీని అన్నివిధాల పరిగణించినట్టు కాగలదు. అలా చేయడం కేవలం వాస్తవ విషయాలను అంగీకరించడమే.

సమితిలో రెండు జర్మనీలు

"శాంతి ఒడంబడిక తర్వాత రెండు జర్మనీలకు మిత్రరాజ్య సమితిలో స్థానం వుంటుంది. సోవియట్ యూనియన్ జర్మనీ శాంతి ఒడంబడికను ప్రస్తావించగా, పాశ్చాత్య దేశాలు యుద్ధ సన్నాహం ఆరంభించాయి. నాకు వాటిని గురించి భయమేమీలేదు. ఎందుకంటే సోవియట్ యూనియన్ ఎలాటి ముట్టడినైనా ఎదుర్కొనగలదు.

ఫిజోపై ప్రభుత్వ చర్యల వివరణ

లోక్ సభలో ప్రసక్తి

ఢిల్లీ, సెప్టెంబరు 8—ప్రస్తుతం లండన్‌లో వుంటున్న నాగావిద్రోహుల నాయకుడు ఫిజోన్పై భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఏలాటి సంజాయిషీని కోరలేదనీ, లరని పై ప్రస్తుతానికి విచారించవలసిన నేరాలు ఏవిగానీ లేవనీ విదేశీ వ్యవహారాలశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ లోక్‌సభలో అన్నారు.

శ్రీ ఖాన్ అగమ్యంగా సమాధానం చెప్పేకన్నా, సబబైన సమాధానం చెప్పటం చాలా ఉచితమనీ, భారతదేశంలో చాలా హత్యలక్కు కారకుడై, ప్రస్తుతం దేశంపై విప్లవాన్ని రేకెత్తించటానికి ప్రయత్నిస్తున్నవారిపై ఏలాటి ఆరోపణలు, నేరాలు లేవనేకన్నా వాస్తవిక చర్యలను వివరించటం ఉచితంగా వుంటుందని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు అన్నారు.

ఈ సమస్యపై సభలో కొంతసేపు చర్చ జరిగివుంటే బాగా వుండేదనీ, త్వరలో సభ ముగియనున్నందున చర్చకు వీలు లేకుండా పోయిందనీ శ్రీ అయ్యంగారు అన్నారు.

శ్రీ ఫిజోపై హత్యానేరాలు కొన్ని వున్నట్లు సభలో ప్రధాని శ్రీ నెహ్రూ ఎరుకపరచారని శ్రీ హేం. బారువా అన్నారు.

ఫిజో ఏ పరిస్థితులలో నేరాలకు పూనుకొన్నదీ, నేరాలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తిగా సాక్ష్యం సేకరించనిదే న్యాయస్థానంలో ఫిర్యాదు చేయరాదని కేంద్ర శాసనశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ అన్నారు.

పార్లమెంటు సమావేశం సమాప్తం

తిరిగి నవంబరు 20 నుండి ప్రారంభం

ఢిల్లీ, సెప్టెంబరు 9—నిన్నటితో పార్లమెంటు సమావేశాలు ముగిసినవి. తిరిగి రాబోవు లోక్‌సభ సమావేశాలు నవంబరు 20 నుండి ప్రారంభమౌతుందనీ, ఆ తర్వాత ఒక వారానికి రాజ్యసభ సమావేశాలు ప్రారంభం కాగలవనీ, రాబోవు జాతీయ ఎన్నికలలో పోటీచేసేవారికి కూడా తమతమ నియోజక వర్గాలలో ప్రచారం చేసుకోవటానికి అవసరమైన కాలవ్యవధిని కల్గిస్తూ ప్రభుత్వం తీర్మానించనున్నట్లు తెలుస్తూవుంది.

లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ జరుగవలసిన ప్రధాన కార్యక్రమాలన్నీ ఈ సమావేశాలలోనే ముగిశాయని చెప్పాలి. రాబోవు సమావేశాలు కొద్దికాలంమాత్రమే జరుగుతవి. ఈ నవంబరు సమావేశం తర్వాత పాత, కొత్త పార్లమెంటు సమావేశాల మధ్యకాలిక కార్యక్రమాలను ఆమోదించటానికి జనవరి మాసంలో ఒక అవసర సమావేశం ఏర్పాటు కావచ్చునని తెలుస్తూవుంది.

నేతాజీ అస్థికల నిమజ్జనం

లోక్‌సభ సమావేశాలు ముగియకముందు నేతాజీ సుభాస్‌చంద్రబోస్, రాష్‌బహారీబోస్ అస్థికలను జపాన్‌నుండి సైనిక లాంఛనాలతో తెప్పించి, ఢిల్లీలో వారి స్మారక మందిరాలు నిర్మించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఇక్బాల్ సింగ్ ఒక అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

నేతాజీ ఇంకా బ్రతికేవున్నాడని ఒక విధమైన నమ్మకం చాలా మందిలో వున్నందున అతని అస్థికలను గురించి చర్చ జరగటం సరికాదని ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు సూచించారు. జపాన్‌లో నేతాజీ అస్థికలని నమ్మకం వున వాటిని భారతదేశానికి తెప్పించటంలో ఏలాటి అపచారంలేదనీ, నేతాజీ సజీవంగా తిరిగి మన దేశానికివస్తే సభలోని అందరూ సంతోషిస్తారనీ సభాపతి అన్నారు.

ప్రభుత్వ సహాయ ఆరోగ్య పథకాలను దేశంలోని చాలా ప్రాంతాలకు విస్తరింపజేయాలని డాక్టర్ కె. బి. మీనన్ అన్నారు. ప్రస్తుతానికి ఈ కార్యక్రమం బొంబాయి, కలకత్తా నగరాలకు మాత్రం విస్తరింపబేయ తలపెట్టినట్లు కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అన్నారు.

ఉరిశిక్ష నిషేధంపై చర్చ

దేశంలో ఉరిశిక్షను చట్టరీత్యా నిషేధిస్తూ ఒక శాసనం చేయాలని చాలామంది కాంగ్రెసు సభ్యులు కోరారు. ఇందుకు సమాధానంగా దేశీయాంగశాఖమంత్రి శ్రీమతి వైలెట్ ఆల్వా ఇట్లా అన్నారు:—ఉరిశిక్షను పూర్తిగా నిషేధించేందుకు దేశంలో అనుకూల వాతావరణం కన్పించలేదు. ఉరిశిక్షను చాలావరకూ శాసనరీత్యా సంపుతం చేయటానికి హెచ్చు చర్యలు తీసుకోవటం జరిగింది. చులకనగానూ, అనవసరంగానూ పెద్ద నేరాలకు ఉరిశిక్షను విధిస్తే అటువంటి శిక్షలను మన్నించి రద్దు చేయటానికి హెచ్చుమార్గాలు శాసనరీత్యా కల్పించాము. కొరడాతో కొట్టే శిక్షలను ఇదివరకె నిషేధిస్తూ, చాల నేరస్థులను సన్మార్గంలో పెట్టేందుకు ఒక విధమైన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని అమలు జరిపాము.

ఈ తీర్మానంపై 2 గంటల పాటు చర్చ జరిగింది. ఈ తీర్మానాన్ని సంవిధానపై న్యాయశాస్త్రవేత్తల సంఘానికి పంపాలని వ్యతంత్ర సభ్యుడు శ్రీ ఎ. ఓ. మని అన్నారు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ స్వరూప్ ఇట్లా అన్నారు. ఉరిశిక్ష విధించే విషయంలో న్యాయాన్యాయాలు చాలా ఉదారంగానూ, ప్రేమ, కరుణ స్వభావాలన్న నియమం వున్నా ఉరిశిక్షలను నిషేధించే విషయమై దేశంలోని ప్రజలలో అనుకూల అభిప్రాయం వెలసేగనుక ఈ తీర్మానాన్ని అభిజ్ఞులైనవారు పరిశీలించవలసి వుంటుంది.

ఉరిశిక్షలు నాగరికతకు దూరమనీ, ఎంత త్వరగా నిషేధిస్తే అంతమంచిదనీ శ్రీ కాకా ఖలేల్‌కర్ అన్నారు. ఉరిశిక్షను నిషేధించాలన్న తీర్మానం పరిశీలనకు సమయం లేదని చెప్పటంతో సభ ముగిసింది.

కృశ్చేవ్ చర్చలతో కొన్ని ఫలితాలు

మాస్కో టెలివిషన్‌లో నెహ్రూ ప్రసంగం

మాస్కో, సెప్టెంబరు 8—ప్రధాని నెహ్రూ నేడు రాత్రి మాస్కోలో టెలివిషన్‌లో ప్రసంగిస్తూ, సోవియట్ ప్రధానితో తాను జరిపిన చర్చలవల్ల కొన్ని ఫలితాలు ఏర్పడ్డాయని, అవి కొన్ని సమస్యల పరిష్కారానికి కారణమవుతాయని ఆశిస్తున్నానని అన్నారు. ప్రధాని హిందీలో ఆశువుగా ప్రసంగించారు.

అతి ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావాలని అన్నారు. ఆయన సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞుల కృషిని ప్రశంసిస్తూ, విజ్ఞానశాస్త్ర ఫలితాలను మంచికి వినియోగించాలే గాని, చెడుకుకాదని అన్నాడు.

కృశ్చేవ్‌తో తాను జరిపిన చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయని, తనకు చాలా ప్రయోజనమయాయని, అవి కొన్ని ప్రధాన ప్రపంచ సమస్యల పరిష్కారానికి తోడ్పడగలవని భావిస్తున్నానని అన్నారు.

"రష్యా పెక్కు సంవత్సరాలుగా శాంతిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఇప్పుడు నూతన యుద్ధ ప్రమాదం ఏర్పడింది. మనం యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి పూర్తిగా కృషి చేయాలి. దానివల్ల మరొకమారు భూమండలంపై శాంతి పవనాలు వీస్తాయి" అని ఆయన అంటూ, ఇంకా యిలా అన్నారు:

"సోవియట్ యూనియన్‌కు వచ్చి, ఇక్కడ జరుగుతున్న మార్పులను, అభివృద్ధిని పరిశీలించడం నా కెప్పుడూ ఎంతో సంతోషదాయకం. ఈసారి నేను కృశ్చేవ్‌తో ప్రధాన ప్రపంచ సమస్యను చర్చించడానికి వచ్చాను.

"మనకాలంలో ఏర్పడే అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. సోవియట్ ప్రజలు నూతన సమాజాన్ని విజయవంతంగా నిర్మించుకొనడం ద్వారా ఇతర దేశాల ప్రజలకు ఆదర్శం ఏర్పరచారు. సోవియట్ ప్రజల శాంతియుత నిర్మాణాత్మక కృషికి విజయంకోరుతున్నాను. ఈ విజయాలు మీకే కాక, ప్రపంచ మానవాళికంతా తోడ్పడుతాయి. మన ఉభయ దేశాలమైత్రి విశ్వశాంతి కోసం నానాటికీ అభివృద్ధి చెందుగాక!"

మాస్కోనుంచి శ్రీ నెహ్రూ తిరుగు ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

ఘనా అధ్యక్షుడు క్వామేఎన్‌క్రుమా కెన్నెడీ కృశ్చేవ్‌ల సంప్రదింపులు ఏర్పాటు చేయాలనే బెల్‌గ్రేడ్ మహాసభ అప్పగించిన సందేశంలో కృశ్చేవ్‌తో చర్చలు జరిపారు.

మాస్కో రేడియో ప్రధాని నెహ్రూ తిరుగు ప్రయాణాన్ని న్యుకోవ్ విమానాశ్రయంనుంచి అతి రహస్యంగా ప్రసారం చేసింది. భారత ప్రధానికి వీడ్కోలు ఇవ్వడానికి మాస్కో పౌరులు వీధులలో బారులుతీరి నిలబడ్డారని అన్నది.

వీడ్కోలు సందర్భంలో కృశ్చేవ్ ప్రసంగిస్తూ, భారత సోవియట్‌లు శాంతిని ఆకాంక్షించడంలోను, శాంతికోసం పాటుపడటంలోను సమానపాలు కలిగి ఉందని ఉభయులు అరమరిక లేకుండా పరస్పర భావాలు ప్రకటించుకొనడంవల్ల ప్రస్తుత కాలపు పెక్కు సమస్యల విషయంలో మన చిత్తశుద్ధిని స్పష్టమైందని అన్నాడు.

"రాకెట్, అణ్వస్త్రాల యుద్ధం చెలరేగకుండా పాటుపడడమనేది మన ఉభయ పక్షాలలోను కనిపిస్తున్న సామాన్య లక్షణం. ప్రధాని నెహ్రూ! మీరు ఇప్పుడు ఇక్కడికి రావడం మన రెండు దేశాల మైత్రీబంధాన్ని మరింత బలపరచింది. సోవియట్ ప్రజల హృదయపూర్వకమైన శుభాకాంక్షలను భారత మహాప్రజానీకానికి అందజేయండి" అన్నాడు.

ప్రధాని నెహ్రూ ధన్యవాదాలు

భారతప్రధాని నెహ్రూ కృశ్చేవ్‌కు ధన్యవాదం చెప్తూ ఇలా అన్నారు:

"సోవియట్ యూనియన్‌లో నేను పొందిన హృదయపూర్వకమైన స్వాగత సత్కారాలు యావద్భారత జాతికి జరిగిన స్వాగత సత్కారాలుగా భావిస్తున్నాను.

"మన ఈ మైత్రీ సంబంధాలు ఇక మీదట కూడా కొనసాగుతాయని విశ్వసిస్తున్నాను. మనం ఇరువురు పరస్పరం భావాలు ప్రకటించుకొనడం నాకేగాక కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి కూడా ఉపయోగం.

"కృశ్చేవ్‌ను భారత దేశానికి ఆహ్వానిస్తున్నాను. ఆయనకు హృదయ పూర్వకమైన స్వాగతం ఇస్తాము"

తాష్కెంట్‌లో విశ్రాంతి

నేడు మాస్కోనుంచి బయలుదేరిన ప్రధాని నెహ్రూ ఢిల్లీకి వెళ్ళేముందు ఒక్కరోజు తాష్కెంట్‌లో విశ్రమిస్తారని తెలుస్తున్నది.

పంజాబీసుబా...

(1 వ పేజీ తరువాయి)

చంద్ర శర్మకు మధ్య మంతనాలు జరిగినవి. ఈ సమయంలో సర్దార్ హుకుం సింగ్ మాలిక్, శ్రీ ముక్బాయన్ సింగ్, శ్రీ సర్దార్ సింగ్ కూడా హాజరైనారు.

మరికొన్ని అరెస్టులు

నిన్న మొన్నటి రోజుల్లో అమృతసర్ జిల్లా మొత్తంమీద 16 గురు అకాలీలను 25 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. చెడు ప్రవర్తన కలవారనే కారణంతో మరో 216 మందిని కూడా అరెస్టు చేశారు. అకాలీలు కమ్యూనిస్టుల ఇండ్లను పోలీసులు సోదాచేసి అభ్యంతరకరమైన సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.

కొన్ని రోజుల క్రిందట కమ్యూనిస్టులను అరెస్టు చేయడం ప్రారంభించడంతో అజ్ఞాతవాసంలోకి వెళ్ళిన తర్న్ తారన్ పురపాలక సంఘాధ్యక్షుడు అమృతసర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అయిన శ్రీ సత్యపాల్ డాంగ్‌ను నిన్న అరెస్టు చేశారు.

రేడియో

(సోమవారం, సెప్టెంబర్ 11

తెలుగులో వార్తలు:

ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:

ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: రామదాసు కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 పన్నాలాల్ ఘోష్: వేణువు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 ఘజల్: నిలయ విద్వాంసుడు, 7—30 జయలక్ష్మి సంతానం: గాత్రం, నేతి శ్రీరామశర్మ: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, 9—00 ఆం.వా., 9—15 ఉ. వా., 9—30 సుబద్ధ సంగీత్, 9—45 రసమయి: సారస్వత కార్యక్రమం, ఏది మంచి రచన— దానిలోని మంచి ఏమిటి? ప్రసంగము: కొడవటిగంటి కుటుంబరావు, 10—00 విజయవాడ రిలే 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం:12—10 పి. విశ్వనాథం: వీణ, 2—00 టి. వి. సుబ్రహ్మణ్య శాస్త్రి, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 లలిత సంగీత్: పి. సావిత్రీదేవి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 హైదరాబాదు రిలే, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే) 12—10 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 తిరుపతి నారాయణస్వామి కృతులు: డి. కె. పట్టమ్మాళ్ 1—50 తె.వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ, (హైదరాబాదునుండి రిలే), 9—00 ఆం. వా., 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9—45 రసమయి సారస్వత కార్యక్రమం, (హైదరాబాదునుండి రిలే), 10—00 భక్తిరంజని: వి. శ్రీనివాసన్, బృందం, తోట కాప్పకం: ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వీణ, గోటువాద్యం: నిలయవిద్వాంసులు, 7—30 టి. పి. చైత్రనాదన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 ఎమ్. పటాపతి: వీణ, 7—50 వాద్య సంగీతం టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం, 8—00 ఎ. సుందరేశన్, 8—30 బి. వైదేహి, 9—00 పఠనం, 9—20 టి. వి. రత్నం: గాత్రం, ఎ. పి. వేదగిరి: వయొలిన్, మధురై శ్రీనివాసన్ మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—35 మీనా కృష్ణమూర్తి, 7—00 తె. వా., 7—15 సంగీతసభాల, 7—30 తాళవాద్యకచేరి, మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం, డి. టి. ఎస్. విశ్వనాధ అయ్యర్: ఘటం, 7—50 శ్రోతల పరిచయం, 8—00 శ్రోతలు కోరినపాటలు, 9—15 పెద్దమనుషులు సీరియల్ నాటిక రచన: ఎస్. ఎమ్. వై. శాస్త్రి, నిర్వహణ: శుభ, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (విజయవాడనుండి రిలే), 10—00 భారతి ఉత్సవం: మద్రాసులో జరుగు భారతి ఉత్సవం నుండి కొన్ని ఘట్టాలు, 10—30 ప్రసార సమాప్తి.

రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 7—పశువులు, వస్తువులు, తదితరాల రవాణా విషయంలో రైల్వేశాఖ బాధ్యతను పూర్వ విధానంనుండి, మామూలు మేరకు తగ్గించే ఒక రైల్వే (సవరణ) బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

లోక్‌సభ ఈ బిల్లును క్రితంలోనే ఆమోదించింది.

శ్రీ అంబికా బ్రాండ్ శ్రేష్ఠమైన బ్లూవేబిల్ కాఫీపొడరునే వాడండి. ఫోన్‌ 715

శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు

గవర్నరుపేట, బీసెంటురోడ్డు, విజయవాడ-2

దక్షిణ రైల్వే

మూడవ తరగతి స్లీపర్ కోచస్ ప్రవేశపెట్టడం

మూడవ తరగతి ప్రయాణీకులకు క్రిందించు సౌకర్యము దిగువ పేర్కొన్న బండ్లలో వాటికి ఎదురుగా చూపించిన తేదీలనుండి ప్రవేశపెట్టబడును—

వరుస నెం.	బండ్లు	కోచ్‌లు	ప్రవేశపెట్టబడు తేది.
1.	నెం. 111/112 మద్రాసు ఎగ్మోర్ చెంగోట్టై ఎక్స్‌ప్రెస్.	3 టయర్ కోచ్	1961 సం. సెప్టెంబరు 10 వ తేది.
2.	నెం. 201/202 బెంగుళూరు పూనా మెయిల్స్.	2 టయర్ సిట్టింగ్ కమ్ స్లీపింగ్ కోచ్.	1961 సం. సెప్టెంబరు 14 వ తేది.
3.	నెం. 19/20 మద్రాసు కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్.	3 టయర్ కోచ్	1961 సం. సెప్టెంబరు 15 వ తేది.
4.	నెం. 15/16 మద్రాసు న్యూఢిల్లీ జి. టి. ఎక్స్‌ప్రెస్.	2 టయర్ సిట్టింగ్ కమ్ స్లీపింగ్ కోచ్.	1961 సెప్టెంబరు 21 వ తేది మద్రాసు నుండి 1961 సం. సెప్టెంబరు 23 వ తేది న్యూఢిల్లీ నుండి.

స్లీపర్: ఈ బండ్లలో ఇదివరకటి నుంచి ఏర్పాటుచేసిన 3 టయర్ కోచ్ కాక అదనంగా 2 టయర్ కోచ్ ప్రవేశపెట్టడం జరుగుతుంది.

800 కిలోమీటర్లకు మించిన దూరం ప్రయాణం చేయడానికి టిక్కెట్లు ఉన్నవారు 3 టయర్ కోచ్‌లోవున్న స్లీపింగ్ వసతికి ఏవిధమైన సర్‌చార్జీలు చెల్లించనవసరంలేదు. ప్రయాణీకులవద్దవుండే టిక్కెట్లునుబట్టి 800 కిలోమీటర్ల దూరాన్ని నిర్ణయించడం జరుగుతుంది. గాని ఒక ప్రత్యేక రైలులో ప్రయాణించేసే సందర్భంలో ప్రయాణదూరాన్ని బట్టిమాత్రం కాదు. 800 కిలోమీటర్లకన్న తక్కువ దూరం ప్రయాణం చేయడానికి టిక్కెట్లు వున్నవారు ఒకరాత్రికి బెర్తు ఒకటికి రు. 3.45 న. పై. అదనంగా చెల్లించవలసి ఉంటుంది. 2 టయర్ సిట్టింగ్ కమ్—స్లీపింగ్ కోచ్‌లో అదనంగా సర్‌చార్జి యీ దిగువ రీతిగా చెల్లించువారికి మాత్రమే స్లీపింగు బెర్తులు ఏర్పాటు చేయబడునుగు. 805 కిలోమీటర్లదూరం ప్రయాణం చేయడానికి టిక్కెట్లున్నవారివద్దనుంచి ఒకరాత్రికి బెర్తు ఒకటికి రు. 3.45 న. పై.

805 కిలోమీటర్లకు మించిన దూరం ప్రయాణంచేయడానికి టిక్కెట్లున్నవారివద్దనుంచి ఒకరాత్రికి బెర్తు ఒకటికి రు. 3.30 న. పై.

ప్రయాణం ప్రారంభించే తేదీకి 10 రోజులు ముందుగా ఈ బెర్తులో నిద్రపోవుటకు రిజర్వు చేయించుకోవచ్చు. ముందుగా రిజర్వు చేసుకొనేవారివద్దనుంచి బెర్తు ఒకటికి మామూలుగా చెల్లించే 25 న. పై. రుసుము వసూలు చేయబడుతుంది.

2 టయర్, 3 టయర్ స్లీపర్ కోచస్‌లో నిద్రపోవటానికి వసతుల నియమాలు రైల్వే టైంటేబిల్ 159—161 పుటలలో ప్రకటించబడి ఉన్నవి.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.



మెసర్స్ ఏజెంట్సు అండ్ డిస్ట్రిబ్యూటర్సు (ప్రై) లి. 120, ఆర్మేనియన్‌వీధి, మద్రాసు—1.

'అల్లూరి సీతారామరాజు చరిత్ర'

ఆంధ్రవీరుని అద్భుత జీవితము-సచిత్రము—

శ్రీ యర్రమిల్లి నరసింహారావుగారు వ్రాసినది

వెల రూ. 2-75 న. పై.

పోస్టేజి రూ. 0-91 న. పై.

ప్రతులకు:

సమాచార పౌరసంబంధములశాఖ, హైదరాబాదు.

క్షేమము సుఖమూయగు మోటారు ప్రయాణానికి జై స్ప్రింగులను వాడండి



విక్రయ వేలం ప్రకటన

గుంటూరు జిల్లా, గుంటూరు టవును రామచంద్రపుర అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామివారి దేవస్థానం తాలూకు ఈ క్రింద వివరించిన స్థిరాస్తి గవర్నమెంటు మెమో నెం. 34042 ఇ 1/58—7 ది 27—6—59 గల ఉత్తర్వు ప్రకారం 4—10—61 వ తేది ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం ఆఫీసులో గుంటూరు డివిజన్ హిందూమత దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరుగారి సమక్షమున బహిరంగ వేలములో విక్రయింపబడును. వేలం షరతులు మరి యితర వివరములు శ్రీ స్వామివారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఆస్తి వివరము:

Municipal Asst. No.	Extent.	Patta No.	డి.నెం.	New S. No.	W. No.	Block No.
1. 6412 / 6413	1000 చ.గ.	1053	తేదు	536	17	18
2. 4315	190 చ.గ.	1063	47	526	17.20	18.47

పి. నాగిరెడ్డి,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

లిటిల్స్ ఓరియంటల్ బామ్



లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్,



అచ్చమైన ప్రశస్తపు ఇన్‌స్టెంట్ కాఫీ

Stanes Sixty Spoons = Sixty Cups

PURE INSTANT COFFEE

available everywhere

THE UNITED COFFEE SUPPLY CO. LTD., COIMBATORE.

తెలుగుసీమ

నిత్య నూతన మార్గాలను త్రొక్కుతున్న నర్తకుడు శ్రీ సంపత్కుమార్

విజయనగరం శ్రీగీత, నృత్యకళాశాల కార్యకలాపాలు

"మధురా నగరిలో" అనే నృత్యంలో బాలనర్తకి బేబీ సుశీల.

మార్పు చెందుతున్న కాలంతోపాటు కళలు కూడా మార్పు చెందుతున్నాయి. ఈ విధంగానే నాట్యకళ కూడా క్రొత్తరీతులను సంతరించుకొంటున్నది.

ఒకనాడు నాట్యకళోపాసకులు తమ కళను కేవలం భగవత్కైంకర్యంగా భావించేవారు. తమ కళా విన్యాసాన్ని ఏ గోపాలకృష్ణునికో, ఏ నటేశ్వరునికో నీరాజన మిచ్చేవారు.

ఆ విధంగా కళా మార్గం ద్వారా భగవంతునిలో సంలీనం కావడమే కళా లక్ష్యమని వారి విశ్వాసం.

భారతీయ సాంప్రదాయములో ఈ దృక్పథం తరతరాలుగా సాగుతూ వచ్చింది.

కానీ, ఈ నాడు సంఘ జీవితంలో క్రొత్త మార్పులు వచ్చాయి. ప్రజాస్వామ్యం తొంగి చూచింది. భగవంతుని స్థానాన్నీ, రాజా స్థానాన్నీ ప్రజలూ, ప్రజా ప్రతినిధులూ ఆక్రమించారు.

ప్రజలలో నూతనచైతన్యాన్ని మేలుకొల్పడమే ఈ నాటి కళావ్యాసంగానికి ప్రధానలక్ష్యంగా భావింపబడుతున్నది. ఈ నూతన దృక్పథాన్ని పురస్కరించుకుని, నాట్యకళలో కొత్తరీతులు ఉదయించాయి. సంఘజీవితాన్నీ, ప్రజల కథను నాట్యంలో రూపింపచేయడం అవసరమనే విషయాన్ని గుర్తించారు నర్తకులు. నాట్యకళను అధునాతన రీతులకు అన్వయించి, ప్రజలకు చేరువగా తీసుకుని వెళ్ళడానికి యత్నిస్తున్నారు. శివపార్వతీ ప్రణయానికి కళలో ఎంతటి ప్రధానస్థానం ఉన్నదో, హోటలు సర్వరు జీవితానికీ, రిక్షావాలా శ్రమకూ కూడా కళలో అంతటి ప్రాధాన్యత కలదనే లక్ష్యంతో క్రొత్త జీవిత విశేషాలను నాట్యంలో రూపించడానికి యత్నిస్తున్నారు వీరు.

ఇట్టి కొత్తకోవకు చెందిన అభ్యుదయ నర్తకుడు శ్రీ సంపత్కుమార్. విజయనగరంలో ఈనాడు విలసిల్లుతున్న శ్రీ గీత, నృత్య, కళాశాల కీ యువనర్తకుని స్వప్నం.

నర్తకుడూ, నృత్యదర్శకుడు శ్రీ డి. వై. సంపత్‌కుమార్

శ్రీ సంపత్కుమార్ నృత్యంలో ముఖ్యంగా మన దేశంలోని పాటకజన జీవితం తొంగిచూస్తుంది. ఆయన 'జాలరి నృత్యం' ముఖ్యంగా పేర్కొనదగినది. అభ్యుదయకవి శ్రీ శ్రీ వ్రాసిన "విప్లవ శంఖం" అన్న గేయానికి శ్రీ సంపత్కుమార్ నాట్యరూపం కల్పించారు. ఆయన 'ధాన్యలక్ష్మి' నృత్యం, తెలుగు జానపద సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది.

గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీవారు ఆ కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం ఆంధ్ర దేశం తరఫున శ్రీ సంపత్కుమార్ బృందాన్ని పంపారు. శ్రీ గీత, నృత్య, కళాశాలకు చెందిన 40 మంది కళాకారులు, సాంకేతికనిపుణులు, శ్రీ సంపత్కుమార్ నాయకత్వాన ఢిల్లీ వెళ్ళి, ప్రాచ్య పాశ్చాత్య ప్రేక్షకుల సమక్షములో శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనాలను ప్రదర్శించి మన్నన లందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ కళాశాల చేస్తున్న అమూల్య కృషికి మెచ్చి కళాశాల నిర్వహణకై, ఒక పెద్ద భవనాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ కళాశాలలో నృత్య బృందం ఒక శాఖ.

సుమారు 6 సంవత్సరాలనుండి ఈ కళాశాల నిర్వహింపబడుతున్నది. 60 మంది బాలికలు నృత్య తరగతులలో శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో భరతనాట్యం, కూచిపూడి రీతులలో కూడా శిక్షణ యివ్వబడుతున్నది. సుశిక్షితులయిన అధ్యాపకులు, నేపథ్య గాయకులు, వాద్య నిపుణులు, రంగాలంకార నిపుణులు అనేకులు ఈ కళాశాలలో కృషిచేస్తున్నారు.

శ్రీ సంపత్కుమార్ సహజంగా నిరాడంబర వ్యక్తి. వ్యక్తిగతమయిన ప్రచారం పట్ల ఆసక్తి లేకుండా నాట్యకళను సాధారణమైన ప్రజాబాహుళ్యం చేరువకుతీసుకుని వెళ్ళడానికై ఆయన కృషి చేస్తున్నారు.

"మొక్కజొన్న తోటలో" అనే జానపద నృత్యం చేస్తున్న బాలనర్తకి బేబీ రాధాకుమారి. ఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో పలువుర ప్రశంసలు అందుకుంది.

'తెలుగుసీమ'

పై శీర్షికక్రింద తెలుగుజాతి చరిత్రను, సభ్యతను, సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ, తెలుగుదేశం నలుమూలల గల పవిత్ర స్థలాలను, ప్రముఖ వ్యక్తులను, విద్యాసంస్థలను, వాణిజ్య పారిశ్రామిక వ్యవస్థలను పాఠకులకు పరిచయంచేస్తూ యథావకాశంగా సచిత్ర వ్యాస పరంపర వెలువడగలదు.

—ఎడిటర్.

"ధాన్యలక్ష్మి" అనే జానపద నృత్యంలో కుమారి కమల, శ్రీమతి శ్యామల, కుమారి సుమిత్ర



శ్రీ గీతా నృత్యకళాశాల బాల నర్తకి బేబీ సుశీల, భారత ప్రధాని శ్రీ నెహ్రూ



విజయనగరం శ్రీ గీతా నృత్యకళాశాల నృత్యబృందం ఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో నృత్యప్రదర్శనాలు ఇచ్చిన సందర్భంలో భారత ప్రధాని శ్రీ నెహ్రూను సందర్శించారు.

"కోయనృత్యంలో" శ్రీ సంపత్కుమార్

టెండరు

పాండిచ్చేరి స్టేట్ ... [illegible] ... ఇన్వెస్ట్‌మెంటు ఖరీదు రు. 1,07,080— ... రు. 2,677— ... 26—9—61 ... 23—9—61 ... 12 ... 5 గం. ... పటము రు. 1/— కు (వాపసు చేయబడదు) పొందవచ్చును.

పై విధంగా ధరావత్తు సొమ్ము డిపాజిటు చేయని కంట్రాక్టర్ల టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

డైరెక్టరు

పాకిస్తాన్ ఎల్లల్లో ఆఫ్ఘన్ సైన్యాలు

డ్యూరెండ్ శ్రేణికి ఆవల పోరు చెలరేగవచ్చని కరాచీ భయం

కరాచీ, సెప్టెంబరు 8— పెషావర్ డివిజన్ కమీషనర్ షేర్ అఫజల్‌ఖాన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పాక్—ఆఫ్ఘన్‌ల దౌత్యసంబంధాలు భగ్నం కావడం వల్ల డ్యూరెండ్ శ్రేణికి ఆవల కొత్తగా ఘర్షణ ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు.

డ్యూరెండ్ శ్రేణికి ఇవతల పాకిస్తాన్ వైపున ఉన్న బిజౌర్‌కు అటు ప్రక్కన ఉన్న కునార్‌లోయలో ఆఫ్ఘన్ సైనిక దళాలు మకాం చేసి ఉన్నాయని ఆయన అన్నారు.

పాక్—ఆఫ్ఘన్ సరిహద్దులు మూసివేసి సరకుల రవాణా ఆపివేయాలని కాబూల్ నిర్ణయించడం వల్ల చెక్కుమంది ఆఫ్ఘన్ కార్మికులు, ఆఫ్ఘన్ వ్యాపారస్థులు దెబ్బ తిన్నారని అన్నారు.

లండన్, సెప్టెంబరు 8—పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య దౌత్యసంబంధాలు ప్రవిచ్ఛిన్నమైన తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌లో పాకిస్తాన్ ప్రయోజనాలను బ్రిటన్ రక్షిస్తుందనే ప్రతిపాదనను ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం తోసిపుచ్చడానికి కారణమేమిటో తనకు తెలియదని బ్రిటన్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు తెలిపారు.

కరాచీపై కాబూల్ ఆరోపణ

కాబూల్, సెప్టెంబరు 8— పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య దౌత్యసంబంధాలు విచ్ఛిత్తికి పాకిస్తాన్ కారణమని ఆఫ్ఘన్ ప్రభుత్వం నిన్న ఆరోపించింది. కరాచీలోని ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయోద్యోగులు త్వరలో కాబూల్ చేరుతారని అధికార రీత్యా ఒక ప్రకటన వెలువడింది.

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వంతో తెగతెంపులు చేసుకొనడం వల్ల పాకిస్తాన్ ప్రజలతో తెగతెంపులు చేసుకొనడం లేదని పాకిస్తాన్ ప్రజలతో ఆఫ్ఘన్ ప్రజలకు శతాబ్దాలుగా అసంఖ్యాకమైన స్నేహసంబంధాలు, సానుభూతి ఉన్నవని ఈ ప్రకటన తెలిపింది.

మాస్కో రేడియో వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 8— [illegible]

న్యూయార్కులో శ్రీ హెచ్. వి. అయ్యంగార్

న్యూయార్కు, సెప్టెంబరు 8—పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటన్‌లతో కేంద్ర బ్యాంకు ఉద్యోగులతో సమావేశాలు జరుపుతూ ఇక్కడకు వచ్చిన భారత రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ హెచ్. వి. అయ్యంగార్ ఇక్కడి కేంద్ర బ్యాంకు ఉద్యోగులతో మాట్లాడుతూ, భారతదేశంలో ప్రయాణీకుల వ్యవహార స్వభావాలు, లక్ష్యాలను విదేశబ్యాంకులవారందరూ ప్రశంసించారని అన్నారు.

శ్రీ అయ్యంగార్ ఇక్కడి నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు వెళ్లి అర్థికాభివృద్ధి చర్చలలో పాల్గొంటారు.

పత్రికా రచయితలకు గ్రాట్యుయిటీ చట్టం

రాబోవు లోక్‌సభ సమావేశంలో ప్రతిపాదన: శ్రీ అబీద్ అలీ వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబర్ 8—

రాబోవు లోక్‌సభ సమావేశాలలో పత్రికా రచయితలకు గ్రాట్యుయిటీ చెల్లించే ఒక శాసనాన్ని ప్రతిపాదించనున్నట్లు కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబీద్ అలీ లోక్‌సభలో అన్నారు.

[illegible]

బ్రాండ్ అరెస్టుకు 10 వేల మార్కులు

తూర్పు జర్మనీ ప్రకటన

బెర్లిన్, సెప్టెంబర్ 7—పశ్చిమ బెర్లిన్ మేయరు విల్లీ బ్రాండ్‌ను అరెస్టు చేసిన వారికి 10 వేల మార్కులు (దాదాపు 15 వేల రూపాయలు) బహుమానం యిస్తారని తూర్పు జర్మనీ ... [illegible]

సమితిలో బిజెర్టాపై చర్చ

సోవియట్ ప్రతినిధుల పై ఐరిక్ బుర్గీబా హర్షం

[illegible]

ట్యునిస్‌లో భారతీయుని విడుదల

[illegible]

ఎరిక్కార్లో నికోలార్‌సన్‌కు 101 ఏళ్ల శిక్ష

[illegible]

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

గుంటూరు జిల్లా ... తాలూకా ... శ్రీ పట్టాభి ... డి.నెం. 142 ... 6—44 ... 15—9—61 ... 12 ... రు. 20—00 ... [illegible]

విద్యుచ్ఛక్తి పూజావిధానము

[illegible] ... 9/8, ...

కావలెను

PRINCIPAL, National Technical College, Arundalpet, Guntur-2.

బహిరంగ వేలం

ఖాళీస్థలం - విక్రయం

గుంటూరు జిల్లా ... డి.నెం. 108/2, ... 133—22 ... 15—9—61 ... 11 గంటల ... రు. 100—లు ... ఎ. టి.బి.ఎల్. ... 1958. ... 29—8—61.

సవరణ

... 9—61 ... "S. H. P." ... [illegible]

అమ్మకము

... 1100 ... [illegible]

పాలసీ పోయినది

... నెం. 48864 ... 7—9—1961. ... డివిజనల్ మేనేజర్.

కావలెను

మా అందమైన ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు వివిధరకాల డయిరీలకు ఆర్డర్లు సంపాదించడానికి మంచి కమీషన్‌మీద ఏజంట్లు కావలెను ఫ్రీ ఏజన్సీ వివరాలకు వ్రాయండి.

RELIABLE CALENDAR CO., 170, Mahatma Gandhi Road, CALCUTTA-7.

ఏజెంట్లు కావలెను

మా మేలురకం బనియన్లకు ఆంధ్రప్రదేశ్‌లో కమిషన్ పద్ధతిపై ఆర్డర్లు బుక్‌చేయుటకు పెద్దస్టాకు యేజెంట్లు కావలెను. వివరాలకు: రాధికా నిట్టింగ్ కంపెని, 40/12 కుమరన్‌రోడ్డు, తిరుప్పూర్.

ఆకర్షణీయమైన డిజైనులతో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్. వివరాలకు వ్రాయండి.

AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 255 MADRAS-1

మా ఆకర్షణీయమైన 1962 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు :

NATIONAL CALENDER COMPANY, S.M. Girl's School Street, VIRUDHUNAGAR.

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ట్రైకలర్ క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించుటకు అనుభవంగల యేజెంట్లునుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co, Tiruchirapalli-8.

అప్పులు

అప్పులు రు. 300/— రు. 600/—లేదా రు. 1200/—తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు. 2— చొప్పున తిర్చుకొనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాష్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగాను, సిగ్నలర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలలో శిక్షణ యివ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. పంపవలెను.

A. T. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

ఉబ్బసం మందు

... 24-9-61 ... Manager, Shri Mahatma Sidh Baba Ashram, P.O. Chitrakot, U.P.

విత్తనాలు, మొక్కలు

12 రకాల ... మొక్కలు రు. 15 ... రు. 18— ... 12 ... రు. 12— ... 12 ... రు. 15 ... 12 ... రు. 6— ... 12 ... రు. 6— ... 12 ... రు. 12— ... 12 ... రు. 6— ... 12 ... రు. 3— ... 12 ... రు. 3— ... [illegible]

నా వ్యాపారాన్ని నిర్వహించటం అంటే శ్రమతో కూడినది. నేను చాలా అలసి, సొలసిపోయినట్లుండుట మొదలెట్టాను. వ్యాపారం మందగించింది, ఐక్కుమ్మడిగా లాభాలు తగ్గ మొదలెట్టాయి. మరల నాపూర్వపు స్థాయికి వస్తానన్న ఆశ నశించింది. అప్పుడు ఒక స్నేహితుని సలహాపై సింకారా తీసుకోవటం మొదలెట్టాను. మరి యిప్పుడు—

నా వ్యాపారం ఉచ్ఛస్థితిలో నుంది

నా వుప్పొంగే సత్తువ వల్ల, ప్రక్క పట్టణంలో మరొక బ్రాంచి తెరువగలిగాను. నేను ఎప్పుడూ సింకారాను సేవించడం మానలేదు. నిజం చెప్పాలంటే నేను, నా వ్యాపారం దాని ధర్మమా అని పెంపొంద గలిగాము.

సింకారాతో కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, సత్వర ఆరోగ్యము నిచ్చునని భారతీయ వైద్యులందరికి తెలిసిన, ... ఉపధులు కలవు.



సింకారా హమ్‌దర్ద్

ఢిల్లీ • ... • ...

HDC. 483 TEL

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

శ్రీనాథుని జన్మస్థానం నెల్లూరే అనడానికి ఆధారాలు

రచన: శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ

ఇటీవల కాకినాడలో జరిగిన ఒక సాహిత్య సభకు అధ్యక్షుడుగా ఉపన్యాసం చేస్తూ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శ్రీనాథుని జన్మస్థలమేదో యింతవరకు నిర్ణయం కాలేదన్నారు. ఈ విషయాన్ని గురించి కొంత పరిశీలన చేసి ఒక గ్రంథానికి సరిపడే సామగ్రి సేకరించిన నేను అక్కడ ఉన్నప్పటికీ అది వారి ముందు ఉంచే అవకాశం లేకపోయింది. అందుచేత యీ వ్యాసం —ఇది సత్యాన్వేష జిజ్ఞాస మాత్రమే. మరొకటి కాదు. ఏ కలవటమో లేక కాళీపట్టణమో అన్న ఒక్క అంశాన్ని మాత్రమే ఆధారం చేసుకుని కాకుండా ఆనాటి యావత్తు భౌగోళిక, చారిత్రిక స్థితిగతులను చర్వణంచేసి విషయ నిర్ణయం చేయడానికి ప్రయత్నించాను. గాలంవేసి పట్టుకోకుండా వలవేసి పట్టుకునే పద్ధతి అవలంబించ బడింది. నా అభిప్రాయాలు, సిద్ధాంతాలు కావని కూడా మనవి.

శ్రీనాథుడు "నిజము నాది కర్ణాట భాష" అని రాజమహేంద్రవర పండితులను ఎదుర్కొన్నప్పుడూ, "తల్లి కన్నడ రాజ్యలక్ష్మి" అని విలపించినప్పుడూ ఆయన తన ప్రాంతాన్ని గురించి వూహించడానికి అవకాశం యిచ్చాడు. ఈ రెండు వాక్యాలు, కొందర్ని శ్రీనాథుడు కర్ణాటుడు (అంటే తెలుగువాడు కాడు) అని భ్రమింపచేటట్లు చేశాయి. అయితే యీ సంగతి సవ్యంగా అర్థం చేసుకోడానికి ఆనాటి చారిత్రక స్థితులు బాగా అవగతం చేసుకోవాలి. 1336 సం.లో కర్ణాటరాజులు తెలుగుదేశాన్ని తూర్పున సాక్షి సముద్రం వరకు, ఉత్తరాన కొండవీటి ప్రాంతం వరకు జయించారు. 1475 సం.లో వారు దాన్ని కోల్పోయినా, కృష్ణదేవరాయలు 1509 సం.లో మళ్లీ స్వాధీనం చేసుకున్నాడు. అప్పటినుంచి 1614 సం.లో వెంకటపతిరాజు మరణించే వరకూ అది కర్ణాట రాజ్య భాగంగానే వుంటూ వచ్చింది. కర్ణాట రాజ్యంలోని తెలుగు భాగంలో వున్న వెల్లూరుసీమ, కనిగిరిసీమ, కందుకూరు సీమ యిత్యాది సీమల్లోని ఉదయగిరిసీమ మొత్తం రాజ్యంలో రాజధానికి తరువాత రాజకీయంగా ప్రధాన పాత్ర వహిస్తూ యువరాజ పీఠంగా ఉండేది. ఈ విధంగా దాదాపు400 ఏండ్లు రాజకీయ సంబంధం ఉన్నప్పుడు తెనుగుదేశం కర్ణాటదేశం అనిపించు కోవడంలో ఆశ్చర్యమేమిటి. పైగా ఆరోజుల్లో దేశాల పేర్లు రాజుల్ని బట్టి ఏర్పడేవి, యిప్పటిలాగా భాషను బట్టికాదు. చాళుక్యరాజ్యము, చోళరాజ్యం, కళింగ రాజ్యం, కర్ణాట రాజ్యం యిట్లా—భాష సాహిత్య దృష్ట్యా ఆ రోజుల్లో పెంపొందినా రాజకీయ దృష్ట్యా అప్రధానంగా ఉంటూ ప్రజల అన్యోన్యతకు అడ్డువచ్చేదికాదు. అదే మంచిదేమో— అందుచేత శ్రీనాథుడు కర్ణాట దేశస్థుడంటే కర్ణాట జాతీయుడని కానీ భాషీయుడని కానీ కాదు. కర్ణాట దేశంలోని తెలుగువాడు. ఇంతకంటే ముఖ్యమయింది మరొకటి ఉంది.

14 వ శతాబ్దంలో రాజకీయ సంబంధం ప్రారంభిస్తే అంతకు పూర్వమే మరింత ముఖ్యమయిన సంబంధాలు తెలుగు వారికీ, కన్నడులకూ మధ్య ఏర్పడ్డాయి. తెలుగు వారికి సాహిత్యం కన్నడ దేశంనుంచి వచ్చింది. లిపి అక్కడ నుంచి వచ్చింది, ఛందస్సు అక్కడ నుంచి వచ్చింది, చివరకు తెలుగువారికి మొదటిసారిగా కుదిరిన సొంత మతం వీరశైవం కూడా అక్కడ నుంచే వచ్చింది. వీరశైవానికి పూర్వం ఉన్న ఆర్యమతం వింధ్యోత్తరాగతులైన శాతవాహనాది ఆర్య రాజులు తెచ్చినది; బౌద్ధం కూడా అంతే. ఈ రెండు మతాలు యిక్కడ ఎంతఉచ్చస్థాయిని అందుకున్నా ఆ మతాధికారులకూ—ప్రజలకూ మధ్య పెద్ద అంతరము ఉంటూ చివరకు ప్రజల మతం అయిన వీరశైవం విప్లవోద్యమంగా వచ్చింది. హిందూ బౌద్ధ మతాలు మంచివి కావని కానీ వీరశైవం గొప్పదని కానీ నా అభిప్రాయం కాదు. వైజ్ఞానికంగా పురోగమించిన ఆర్యమతాలే గొప్పవి కావచ్చు. కాని ఇది ఆనాటి చరిత్ర—ఈ విధంగా లిపి, సాహిత్యం, మతం అంటే ఒక్క ముక్కలో శైవజాతికి కావలసిన జీవక్షీరమే తెలుగుజాతి కన్నడ జాతి నుంచి పుచ్చుకున్నదన్నమాట. ఇక శ్రీనాథుడు "తల్లి కన్నడ రాజ్యలక్ష్మి" అని సంబోధించడంలో ఆశ్చర్యమేముంది. 10, 11 శతాబ్దాలనుంచి 17 వ శతాబ్దం వరకూ అంటే దాదాపు 600, 700 ఏండ్లు ఉన్న యీ సాంస్కృతిక రాజకీయ బంధాలు తెలుగు కన్నడ జాతులను మిళితంచేసి అవినాభావం కల్పించక పోతాయా ? నందా, నందా పాతికఏండ్ల ఇంగ్లీషువారి సంబంధానికే మనవారు ఆబాలగోపాలమూ జాట్లు విడిచి క్రాఫింగు పెట్టుకున్నారే, ఇక 600, 700 ఏండ్లు కర్ణాటుల తోటి మాతా శిశుసంబంధం ఉన్నప్పుడు వారే వీరు వీరే వారు అవడంలో ఆశ్చర్య మేమిటి? తెలుగు వారికీ, అరవ వారికి ఏవో పెద్ద సంబంధాలు ఉన్నట్లు అనుకోవడం పరిపాటి. కాని అంతకంటే మనం గుర్తించ వలసింది తెలుగు వారికి ఏ యితరులతోకంటే కన్నడులతో ఓ అతి ప్రధాన సంబంధాలున్నాయన్న సత్యము.

మరొకటి— కృష్ణోత్తరాన శ్రీనాథుని కాలంలో గాని అంతకుపూర్వంగానీ తెలుగుకవులు ఉన్నారా? 15వ శతాబ్దానికి పూర్వం పరిస్థితులు చూస్తే కృష్ణోత్తరదేశం అంతా సాంద్రారణ్యమయంగానూ, కృష్ణా దక్షిణ ప్రాంతమే జనవాసితంగానూ, రాజకీయ పీఠాలకూ తద్వారా సాహిత్య పీఠాలకూ ఆలవాలంగానూ కనుపిస్తుంది. కొండవీడు, గుంటూరు ప్రాంతాలకు దక్షిణంగా ఉన్న నెల్లూరూ ప్రస్తుత రాయలసీమజిల్లాలూ, ప్రాచీనాంధ్రదేశంగా కనుపిస్తుంది. ఉత్తరాన కూడా జననివాసాలు మామూలుగా ఉండి ఉంటే కన్నడులనుంచి వారి సంస్కృతి మనకు వచ్చినట్లు కళింగ సంస్కృతి కూడా మనకు వచ్చి ఉండేది. అట్లా రాక పోవడానికి బహుశా విస్తార నైసర్గిక అవరోధంగా ఆ ప్రజలకూ ఈ ప్రజలకూ మధ్య అరణ్యాలుండటమే కారణం కావచ్చు: పైగా అనుల్లంఘనీయమైనగోదావరికూడాకారణంకావచ్చు. జన పదాలున్న కళింగసమీప ప్రాంతాలన్నీ కళింగ దేశంగానే వ్యవహరింపబడ్డాయి. పాండురంగ మాహాత్మ్యంలో "కళింగదేశాభరణంబయిన పీఠికాపురంబు"అన్నాడుకవి. "స్కాందాబ్ధి మధ్యంబునన్" అంటున్నాడుగనుక పాండురంగ మాహాత్మ్యము స్కాందపురాణాంతర్గతమేఅయితే స్కాందపురాణకాలమెప్పుడో ఆనాటికి కూడా(అంటే తెనాలి రామకృష్ణుని కాలానికి గాక) పిఠాపుర ప్రాంతం కళింగదేశమన్నమాట. పిఠాపురదక్షిణ ప్రాంతాలు అంటే గోదావరీ దక్షిణ ప్రాంతాలు ఎప్పుడూ కళింగదేశంగా వ్యవహరింపబడలేదు.

గజపతులు దక్షిణాన ఉదయగిరి వరకూ స్వాధీన పరచుకున్నా అది తాత్కాలికంగానే. బహుశా ప్రజలకూ గజపతులకూ(కళింగరాజులకూ)మధ్య ఉన్న విశేష సాంస్కృతిక భేదమే కారణమై గజపతుల మీద ప్రజాసానుభూతి లేకపోవచ్చు.కాని కన్నడులయిన విజయనగరరాజుల మీద సాంస్కృతిక సాన్నిహిత్యం మూలాన సానుభూతి ఉండి వారి పాలన ప్రజాభిమానాన్ని చూరగొని ఉండవచ్చును. కళింగరాజులే ఒడ్డెరాజులు. వారికి యీ సాహిత్యం యీ ప్రాంతీయ సంస్కృతి దూరమవడంచేతనే శ్రీనాథుని మహిమ ఎరుగక పన్ను చెల్లించలేదని ఆ మహాకవిని శిక్షించి అవమానపరచారు. తెలుగు రాజులో లేక కర్ణాట రాజులో అయితే ఆ పని చేసేవారా? ఆస్థాన కవిని చేసుకొని కనకాభిషేకాలు కురిపించారు కదా— అందుచేత కృష్ణానదీ దక్షిణాననే ఆనాటి తెలుగుదేశం ఉండేది.

ఉత్తరాన చాళుక్యులు రాజధాని ఏర్పరచుకున్నారు. వారవాంధ్రులుగదా. అందుచేతనేఅసలు దేశం వదలి ఉత్తరాన రాజధాని పెట్టుకొన్నరెడ్డి రాజులు(2) బెండపూడి అన్నయామాత్యాదులను పాకనాటి సీమనుంచి పిలిపించుకున్నట్లు చాళుక్యులున్నూ,నన్నయాదులను పిలిపించుకునిఉంటారు. అది దక్షిణం నుంచి ఖాళీగాఉన్న కృష్ణోత్తర ప్రాంతాలకు ఆంధ్రులు విస్తరించుకుంటున్న కాలం. అనేక కుటుంబాలు కవులుగా పండితులుగా, ప్రధానులుగా, దండనాథులుగా నెల్లూరు ప్రాంతాలనుంచి రెడ్డిరాజుల కాలములో ఉత్తరం వెళ్లారు. అందుచేతనే కందుకూరి వారు మొదలయిన ఇంటిపేర్లు గోదావరి ఉత్తర ప్రాంతాన ఉన్నాయి; పాకనాటివారు, వెలనాటివారు అనవలసిన ప్రసక్తి వచ్చింది. (చోళుల కాలంలో ద్రావిడ కుటుంబాలు ఉత్తరం వెళ్లటం చేతనే ఈనాడు ఉత్తరానకోనసీమ వగైరా ద్రావిడులు ఉన్నారు.) ఇట్లా దక్షిణం నుంచి ఉత్తరానికి ఎగుమతి అవడం ఆ కాలంలో చాలావరకు జరిగింది. బెండపూడి అన్నయ సంగతి చెప్పాను. నెల్లూరు వాడయిన ఎఱ్ఱన తాత వేంగిలో(ఏలూరు ప్రాంతం) కరావర్తి పదవి నిర్వహించినట్లు నృసింహ పురాణంలో ఉంది. బహుశా మల్లికార్జున పండితారాధ్యుడుకూడా అవిధంగానే గోదావరీ మండలం వెళ్లినవాడు కావచ్చును. అసలు నన్నయ సంగతి కూడ ఆలోచిస్తే ఆయన ప్రస్తుత నైనూరు సమీప తెలుగు ప్రాంతీయుడుగా కనిపిస్తాడు. ఆయనకు కన్నడ విద్వాంసుడయిన నారాయణ భట్టు "సహాధ్యాయు"డట. అంటే అది బాల్య స్నేహితమే కదా. అంధ్రకర్ణాట బాలకులు సహజంగా రాజమహేంద్రవరంలోఎట్లాకలుస్తారు— అట్లాకాదు సాహిత్యంలేని తెలుగువారు,సాహిత్య ప్రౌఢిమను అందుకున్న కన్నడుల ప్రాంతాలకు సమీపంగా నివసిస్తున్నవారు, కన్నడ విద్యనేర్చుకోవడం, అందులో కవిత్వం చెప్పడం, పాండిత్యం గడించడం సంప్రదాయంగా ఏర్పడి చివరకు వారి భాషలోనే ఆ ప్రయత్నాలు చేయడం మొదలు పెట్టి ఉంటారు. ఆ ప్రయత్నాలే కవిజనాశ్రయంగా ఆంధ్ర శబ్దచింతామణిగా రూపులెత్తి, చివరకు 11వ శతాబ్దంలో నన్నయభట్టు మూలాన భారతమనే బృహద్రూపాన్ని ధరించి ఉండవచ్చు. లిపి, చందస్సు ఇత్యాది సాహిత్యమర్యాదలన్నీ కన్నడ భాషవే. నారాయణభట్టు సహాధ్యాయుడుగా ఉండడం తదితరపరిస్థితులూ వితర్కిస్తే ఆంధ్రసాహిత్య జన్మస్థానం కన్నడతెలుగు దేశ సరిహద్దు ప్రాంతా లనుకోవచ్చు. నన్నయ కూడా అట్లాగే బళ్లారి, అనంతపురం ప్రాంతాలవాడు కావచ్చు. రాజరాజనరేంద్రుని ఆహ్వానం పుచ్చుకొని సహాధ్యాయుడితో సహా భారతరచనా నిర్వహణకు బయలుదేరిపోయి ఉండవచ్చును— పైగా ప్రాచీనాంధ్రకవులంతా కన్నడ సాహిత్య వేత్తలు కావడం గుర్తించాలి; పాల్కురికి సోమనాథుడు, యథావాక్కుల అన్నమయ్య ఇత్యాదులు. అందుచేత నన్నయ నుంచి అన్నయ(బెండపూడి) వరకు దక్షిణ నుంచి ఉత్తరానికి వెళ్లడమే తెలుగుదేశంలో జరుగుతూ వచ్చిన చారిత్రిక పరిణామము. ఈయావత్తు సామగ్రిని మన విశాల దృక్పథ వలయంలోకి తెచ్చుకుంటే శ్రీనాథుడు కృష్ణామండలంలో బందరు ప్రాంతీయుడుకానీ, కొండవీడువాడు కానీ కాజాలడనీ, కేవలం కర్ణాట దేశస్థుడు అనీ, మాత్రమే విదితం అవుతుంది.

కర్ణాట దేశస్థుడయిన శ్రీనాథుడు నెల్లూరి మండలము వా డనడానికి చాలా సామగ్రి ఉంది. ముఖ్యమయినవి శ్రీనాథుని బాల్యసఖుడు అవచితిప్పడు నెల్లూరివాడు అనడానికి "సింహవిక్రమ పట్టణ శ్రేష్ఠుడయిన, శెట్టిజగజెట్టి సాహిణిశెట్టి." (హంసవిలాసం) మనుమడు కావడం ప్రబల కారణం. హంసవిలాస ప్రతిపాదిత విషయాలు తిప్పడు నెల్లూరి వాడని సూచిస్తాయి గానీ కాంచీపురీయుడని గానీ, కొండవీటి వాడని గానీ కాదు. కంచిలో సత్రాలు, తటాకాలు కట్టించినంత మాత్రాన ఆ వూరి వా డనడం సమంజసం కాదు. సింహాచలంలో కృష్ణదేవరాయలు నెలకొల్పిన జయస్తంభం ఉందని ఆయన శ్రీకాకుళం వాడంటామా ? వేమభూపాలుడు శ్రీశైలానికి మెట్లు కట్టించాడని ఆయన జన్మస్థల మదే నంటామా ? అట్లాగే ఇదీ కూడా. ఆనాడు తూర్పు ప్రాంతంలో ఉదయగిరి కంటే కంచి, కొండవీడులే సుప్రశస్త నగరాలు. కంచి ద్రావిడ రాజ్యపీఠమై శైవ, వైష్ణవ మతకూటమై అశేష జగజ్జన ప్రవాహ సంగమంగా విలసిల్లితే కొండవీడుదేవేంద్ర భోగాలతో అఖండ సాహిత్య కల్పవల్లిగా విరాజిల్లేది. అందుచేత ద్వీపాంతరాలతోవిస్తారంగా సుగంధద్రవ్య వ్యాపారం చేస్తూ ఉండిన సింహవిక్రమ పట్టణ శెట్టి కుల రత్నము తిప్పయకూ,ఆయన పూర్వులకూ యీ రెండూ,వ్యాపార శాఖా నిలయాలుగా ఉండవచ్చు. కొండవీటికి శ్రీనాథ అవచి తిప్పయులు నెల్లూరునుంచే వృత్తిరీత్యా వచ్చారనటమే సమంజసం. అసలు కొండవీటి రెడ్డిరాజులే నెల్లూరి వారు అనుట నిర్వివాదము గదా! ("దువ్వూరు గండవరాలి" భీమఖండం)ఆరాజులే నెల్లూరునుంచి కొండవీటికి వచ్చిన వారు కాగా శ్రీనాథుని సంగతి చెప్పనక్కరలేదు.

తరువాత శ్రీనాథ పోతనల బాంధవ్యం కథాప్రాయంగా కొందరు తీసివేశారు. ప్రస్తుత పరిశోధనా ధోరణిలో ఇది పరిపాటి అయింది. కాని తరువాత ఆ కథలే నిజమని మళ్లీ ఒప్పుకుంటున్నారు. మొదట తెనాలి రామకృష్ణుడు రాయల కాలంవాడు కాడని తరువాత ఆ కాలం వాడేనని ఒప్పుకున్నారు. నెల్లూరు, కడప మండలాలకు వివాహ సంబంధాలు ఈనాటికీ ఉన్నాయి. ఇది అట్లావుంచి భాగవత కృత్యాది పద్యాలు నిశితంగా పరిశీలించడం అవసరం. అందులో ఏవో తీవ్రమయిన కడుపుమంట వెళ్ళగక్కినట్లుగా పోతన ప్రభునింద చేశాడు. "హాలికులైనను" అన్న పద్యంలో తనకూ. తన ప్రభువులకూ ఉన్న ఘర్షణ సూచితమయింది గదా. పైగా ఆట్టే కిరాటులకూ, కావ్య కన్యకలను విక్రయించే కీచకులకూ అమ్మనన్నాడు భారతిని. "కర్ణాట కిరాట కీచకుల కమ్మ త్రిశుద్ధిగా నమ్ము భారతి" అన్న వాక్యం ఎంతో ముఖ్యమయిందిగా భావిస్తాను. పోతన కర్ణాట దేశస్థుడై యుండి ఆ దేశపు కవులంతా ఆ ప్రభువులకే తమకావ్యాలు అంకితం చేసి మన్ననలందుకొంటూ ఉండగా పోతన ఏవో కారణాలవల్ల ఆ పరిస్థితులను గర్హిస్తూ ఎదుర్కొంటున్నట్లుగా చెప్పిన మాటలే గదా యివి—అంటే పోతన కూడా శ్రీనాథుడి లాగా కర్ణాట దేశస్థుడని విదితమవుతూ వుంది. ఓరుగల్లు సమీపాన బమ్మెర అనే గ్రామం ఉన్నంత మాత్రాన, పోతన తెలంగాణావాసి కాలేడు. అసలు గ్రామం వదిలిన తరువాతనే ఆ గ్రామనామం ఇంటిపేరు అవడం లోక పరిపాటిగా చూస్తున్నాము. పైగా ఓరుగల్లు అన్న పేర్లు తెలుగు దేశంలో అనేక ప్రాంతాల ఉన్నాయి. కడప మండలంలోనే కాదు,నెల్లూరు

(మిగతా 7వ పేజీలో)

'మధురానుభూతి'—పెన్సిల్ స్కెచ్

—చిత్రకారుడు : శ్రీ శివరామ్. జి.

రవీంద్ర కవీంద్రుని ఊర్వశి

[ఆంగ్ల వంగ మాతృకల భావసరళి]

శ్రీ తల్లావజ్ఝల కృత్తివాసతీర్థులు

జననివి కావే, దుహితవు కావే, కావు నవోఢవు
సుందరరూపిణీ, నందనవాసినీ, ఓహో ఊర్వశీ!
అవతరించును సంధ్య హరిత శాద్వలమ్ముల.
స్వర్ణాంచలమును సవరించుకొని యే మందిరము
వెలిగింపవు సంధ్యాదీపము.

చిరునవ్వు లొలయు యే ప్రియుని విరిసెజ్జ కడ
సిగ్గులును సందియముతో తొట్రుపడు నడల,
కంపితోరస్కవై, నతనేత్రపాతవై, నడిలేని నడి
రేయి బడిపోవు!

ఉద్యన్నమ్మగు ఉషస్సదృశమువు! అనవగుంఠితా
ఓ అకుంఠితా!

వృంతహీనసుమముభాతి భవదంతరమునసుమించి
పుష్పప్రసూనమవైతివి, ఎప్పుడోహో ఊర్వశీ!
తొలియామనిలో మహాజలధి మథనోద్భవవైతివి
దక్షిణహస్తన్యస్తామృత కలశముతో,
వామకర స్థిత హాలభాండముతో!
తరంగితమహోర్మి మంత్రశాంత భుజంగిపోల్కి
లక్షశతోన్ముసిత ఫణావళితో అవనతయైనది
తావక పాదాంతికమున!
కుందశుభ్ర కాంతీ! సురేంద్రవందితా! సుందర
రూపిణీ!

అనావృతా ఓ నిరవద్యా!
కోరకమ్మవు కావు, కావే బాలవు, ఓ అనంత
యౌవనా! ఊర్వశీ!
తిమిరాకార వితానముక్రింద ఏకాకినివై అసీనవై
రత్నావళితో ముక్తామణులతో బాల్యక్రీడ నెరపుం
గుడువే?
సెగ తరోర్మికలు దోలలు పాడగ,
గుబాళించెడి యొసరియంకమున
ఏ మణిదీపోద్దీపితమందిరాంతః ప్రవాళశయ్యా
శయనాననైతివి, అకలంకోజ్వలహాసినివై!
జగమున నీకుజాగృతి కలిగిన క్షణమున ప్రస్ఫుటి
తోజ్జ్వల
పూర్ణ యౌవనవు! యుగయుగాల [illegible]
యువీ! ఊర్వశీ
ఓ అపూర్వ శోభనా!
ధ్యానభంగ మునివర తపోధనులు, తమ తపః
ఫలమ్ముల
త్యాగమ్ముల ప్రోల నర్పింతురు.
త్రిభువనములు
సంచలమ్ములు తావకీన తారుణ్యముచే, చూపు
గముల తాకిడిచే.
నీ మదిర గంధమును మత్తానిలములు విరివిరి
నలుదెసలకు గొనిపోవును.
సాకటంద రసహీన మత్తమధుపము పోల్, అతి
మోహిత
మతిని, అతిరేక సంగీతానందమును
మోపాదించెదవు!
చకిత చలిత నూపురమున చరణ రణిత
మణి నూపురముల తళుకులు నడచుచు
చ్చే లాంచలవై

సురసభా దేశమున ఆనందపులకంబులు పుట్టగ
పులకోల్లసితవై నీవు నటింతువు, హేచలదుత్తా
లోర్మిక ఊర్వశీ!
నట్వనటీ సంద్రాన తరంగములు తాళగతి
పెల్లుబికి పొవ
ఊర్వశీ, కంపించునే పుడమి!
కంపితములు పృథివీశ్యామల సస్యాగ్రచేలాంచల
ములు.
యుష్మదీయస్తనభరచ్యుతహారగళితమ్ముల
గగనమ్మున
తరళ తారకలు!
ఆకస్మికముగ మానసమ్ము విస్మృతమై పోవగ,
మానవరక్తము నటించును. దిగంతమున నీ
కాంచీదామము విశృంఖలమ్ముగ విడివడిపోవును!
ఓ అసంవృతా!
స్వర్లోకోదయపర్వతాంచలమున మూర్తిమయియా
ఓ ఉషసీ! భువన మోహినీ! ఓహో ఊర్వశీ!
నీదు తనువు ధౌతము విశ్వపు కన్నీటి జడుల!
భువనత్రయ హృదయరక్త శోభిత పదయుగళా!
విగళితవేణి! వివసిత వసనా!
వికసిత భువనాశా కల్హారముపై లలితలలిత
చరణమ్ములను
మోపి మరుగైతివేఁకో?
మహా స్వప్నమయీ! అఖిల మానస
స్వర్గమమ్మున
నీ భవ్నమ్ముల కంతులేదు. ఓ అనంతరాగిణీ!
ఓ నిష్ఠురా! ఓ బధిరా! ఊర్వశీ! నీకై యెల్లెడల
సంగులెత్తు విలాపమ్ము నాలించితివే? చెప్పవటే,
పురా యౌవన మత్స్యము రుచి మరల పుడమికి
వచ్చునటే?
లబ్ధమునకో అలకలతో అపారసింధుర మహోద్ధి
నుండి
మరలఉద్భవించవటే తొలియుషస్సునయంకృతి
ప్రథమముగాచూపవటే?
సకలవిశ్వదగదాలోకమున నీదు తనువు శోభించెడు
అంగమ్ముల మురలు పరిప్లావిజలముచే,
ఆకస్మికముగ మహోర్ణవమ్మున ఛందఃపూర్వముగ
అలాప గీతికా తరంగితము!
అయ్యో ఊర్వశిరాదయ్యో, మరల అమరాదయ్యో
అస్తమించెనా చంద్ర శ్రీ సౌభాగ్యము
అస్తాచల శిఖరాంచలవాసినీ ఊర్వశీ
కావున నేడీ ధారుణి చిరవిరహిణియై నిట్టూర్పు
లలో
వాసంతానందోచ్ఛ్వాసను లీనము చేయుచు.
సింధు పూర్ణిమరేయి జగదానందపూర్ణమున
[illegible] స్మృతి ప్రమోదింపగ
వేణువు,
అశాంత కుంగ అశ్రుమురులు కురియును!
ఆ వ్యాకుల యాక్రందనతో ఆశ మేలుకొని
బ్రదుకునో హెహా ఓ అబంధనా!

జంఘాలశాస్త్రి క్ష్మాలోక యాత్ర: సినిమా ప్రభావం

రచన : 'అనంతం'

కొండలపై వానలు మెండుగా కురిసినవి. కొండలపై నీరు నిలువదు. గోపికాతరాయని చేత కాసు నిలువదు. కురిసిన వెంటనే గోదావరిలో కలిసినది. కలిసినతోడనే గోదావరి పొంగినది. కొంపలు నిలువునానిలో కొందరే కలియుదురు. కాని కొంపలు ముంచువారితో అందరును కలియుదురు. ఉన్న కర్మము చాలక ఉపకర్మమొకటి యున్నట్లు ఒక్క గోదావరి చాలదని యువనదులు కొన్ని. గోదావరి మరింత పొంగినది. పొంగి పరవళ్లు త్రొక్కినది. భద్రాచలమును పరికించి చూచినది. పోలవరమును ఖాళీ చేయించినది. రాజమండిరంలోనికి రాజాలు మన్నది. ఇంతగా పొంగినది పొంగి పొంగి పొరలి యేవేళ పైబడునోయని పట్టణమెల్ల అట్టుడికినట్లుడికి పోవుచున్నది. కొంపలు మునుగనున్నవని కొంప కొంపను కోలాహలము పెరుగుచున్నది. అట తెగునో, ఇట తెగునో అని ఎచ్చట చూచినను గట్టుపై కన్నులు పెట్టుకొని కాలము గడుపుచున్నారు, గట్టి గుండెలేని వారు. పల్లపుపేటలవారు మెరకపేటల కెక్కుచున్నారు. మెరకపేటల యిండ్ల యద్దెలు మేడలెక్కుచున్నవి. అంత పైనున్న యద్దెల నందుకోలేనివారు అందందున్న బంధుమిత్రులయాదరాభిమానములమీద పడుచున్నారు. అంతేకాను దీర్ఘదర్శులు ఆలుబిడ్డల నత్తవారిండ్లకో పుట్టినిండ్లకో పంపివైచి పూటకూటి పాటల ప్రొద్దు పుచ్చుచున్నారు.

రాజమండిర మిట్లుండగా రాజమండిరమున నున్న యీ జంఘాలశాస్త్రి క్ష్మాలోక యాత్రా విశేషములు మీ వ్రత కెట్లు తెరగలవు? జంఘాలుడు తానున్న సంఘము నవ్వినపుడు నవ్వి, యేడ్చినపుడు ఏడ్చువాడే గాని తదన్యుడు కాడుగదా!

ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినది. దేవుడు మేలుచేసినచో ప్రస్తుత మీ యాపద గడచినట్లే. కావున కొంత స్వస్థమనస్కతతో ఉభయకూలంకషిఖండ గౌతమీప్రవాహవేగ సౌందర్యదిదృక్షతో నిన్న సాయంతనము నేనును, అనంతమును బయలుదేర వచ్చుటకి బయట కా రాగినది. అందుండి యిద్దరు పిన్న వయస్సు కల పెద్దమనుష్యులు దిగి మా కెదురు వచ్చి "అయ్యా! ఇక్కడ జంఘాలశాస్త్రిగారున్నారా?" అనిరి. నేను "జంఘాలశాస్త్రి యెవరు నున్నట్లు లేదే!నామెడలో జందెమున్నది, నేను శాస్త్రినే, నాకొరకు కాదుకదా!" అంటిని. అనంతము "జంఘాల శాస్త్రిగారా?" అనెను. వారు వెంటనే "అవునవును. జంఘాలశాస్త్రిగారే" అనిరి. అనంతము నన్ను జూపెను. వారు— "మీకు నమస్తే అండీ! క్షమించుడు మీ రని తెలియలేదు" అనిరి. నేను "నాయనా! నేను పరిశుభ్రమైన శిష్యు జంఘాలశాస్త్రిని. జంగాలతో వదలినారు. సరే ఇంతకు నాతో తమ కేమి పని?" అంటిని. వారిలో నొకడు రెండవ వానిని చూపి వీరు సినిమా ప్రేక్షక మరియు తారాభిమానసంఘాధ్యక్షులు. సర్వసమర్థులు. అని 'హి హి హి' అని అతనివంక జూచెను. అతనిని చూపుచు భుజము లెగురవైచి "వీరు మదరు సంఘమునకు శాశ్వత సంస్థాపక కార్యదర్శిగారు, ఉత్సాహవంతులు." అని తన లాల్చీ చేతులు మడచుకొనసాగెను. నేను వెంటనే "ఇంతకును నేను నిన్న సినిమాటికెట్టు కొను నప్పుడు నగమూడిన వాడా చెప్పుకాలితో త్రొక్కినది—మీలో ఎవరి...." అని నావాక్యముపూర్తి కాకుండానే అధ్యక్షుడు "అబ్బెబ్బే! ప్రస్తుతము మే మట్టి గొడవకు రాలేదు. నేడొక ప్రముఖ నటకునిచే మా సంఘమున నుపన్యాస మిప్పించుచున్నాము. ఈయేడు మేము జరిపిన 'బాలెట్'లో అత డుత్తమనటుడుగా నెన్నుకొనబడినాడు. అటు లుత్తములుగా నెన్నుకొనబడిన తదితర నటీనటకాములు కూడా వచ్చియున్నారు. వీరి కెల్లరకు బహుమతు లిచ్చుటకును నేటిసినిమా సమస్యలపై యీ నటునిచే ఉపన్యాస మిప్పించుటకును యీ సభ ఏర్పాటుచేయబడినది. దీనికి అధ్యక్షులుగా నుండుటకు కలెక్టరుగారు ఉత్సాహముతో అంగీకరించిరి. కాని సమయమునకు వారు గోదావరిగట్టు గట్టిచేయుపనులు చూచుటకు పోయి తీరవలసి వచ్చినది. ఆ సంగతి వారు మాకు 'ఫోన్' చేసి చెప్పుచు వారు మీయాత్రా విశేషములు ప్రభలో చదువుచున్నారట. మీ విలాస మిచ్చి మీకు అధ్యక్షత వీయవలసినదిగా చెప్పిరి. మీరు రావలయును" అని ఆగెను. నేను "సరి" యంటిని. సభకు పోయితిమి.

తిన్నగా నొక సినిమాహాలునకు పోయినది కారు. అల్లంత దూరమునుండియేవినిపించినవి పెహారు. గోదావరి పొంగుతున్నా పొరలుట లేదు గదా అని సాగినదికంగారు.'అబ్బ!ఏమి జనము వచ్చినారు!' అన్నారు కార్యదర్శిగారు. సినిమాలవరకున వచ్చి [illegible] పోవుచున్నది కారులకారు. పది చలనచిత్ర ప్రదర్శన మందిరములు పట్టి జనము బయట మూగిరి. పట్టణమునందలి రక్షక భటులెల్లరు వచ్చి జనమునువెనుకకునెట్టుచుండిరి.రక్షకభటు లెల్లరుబూటకిరుప్రక్కలను మాత్రమే యుండిరి. "మనలనుచూడనీయకుండ వీరొకరు" అనియు "ఇదంతయు జనసౌకర్యము కొరకే? తారల చూచుటకు వారేముందు చేరిరి" అనియు కొంటెవారను మాటలు స్పష్టా స్పష్టములుగ వినవచ్చుచుండెను. వర హాలులో ఆహూతులైన ప్రవేశపత్రాలంకృత హస్తుల విందులకే ప్రవేశము. బయట గూడ దూరశ్రవణ యంత్రము లేర్పరుపబడినవి.

సభను చేరితిమి. సరే, సభా ప్రారంభ సమయ సర్వాలంకరణపరిసమాప్తియై నవిమ్మటనేసవ్యక్తిని [illegible] అతని యుపన్యాస విశేషములు నా యుపన్యాసముతో గతార్థములగుటను గావున వ్రాయుటలేదు. కాని అతడు సుర్రద్రూపి. ఆంధ్రాంగ్లములు చదివినవాడు. గంభీర కంఠుడు. తాను నమ్మిన భావములను, తనకు నచ్చిన విషయములను తు.చ. దాచక చెప్పు స్వభావము గలవాడు. అతని వెనుక ప్రసంగకులు అనేకు లుపన్యసించిరి. బహుమతులీయబడినవి. పురస్కృతులు కృతజ్ఞత చెప్పి కళాసేవ యే తమజీవిత పరమావధియనియు తత్సాధనకు మరింతగా పనిచేయుదుమనియు పలికిరి.

పుంస్త్రీ(ప్రౌఢ్యులైన)త్తారాగణ ప్రసంగానంతరము నాయుపన్యాసము కొంకు మిగులునా యుండరను కొంటిని గాని మాటాడిన ప్రతివక్తయు నా ప్రసంగపాటవమును గూర్చి మరి మరి పొగడుటచే జనులు చివరవరకు నుండిరని యనంతమునను గాని మరికొంతసేపు తారాసందర్శన మహాభాగ్యము నందవచ్చునని యున్నారని నాతలంపు.

నేనిట్లు పలికితిని.

"మహాజనులారా! కలెక్టరు గారధ్యక్షత వహించవలసిన సభకు నేనధ్యక్షత వహింపగలుగుటకు కడుంగడు సమీపమునందుండి అఖిలాంధ్ర ప్రేక్షక ప్రీతిపాత్రులైన ఈ నటీనట దర్శకులను కాంచగలుగు మహద్భాగ్యము నా జాతకములో నుండుటతప్ప వేరు కారణము లేదని మీరందరును తలచు చున్నదియే. కలెక్టరుగారు కూర్చుండవలసిన యీ కుర్చీలో కూర్చుండుటచే కలెక్టరు కుర్చీలో కూర్చుండినట్లే యున్నది. పట్టణములో పడవలసిన గోదావరి కట్టుకట్ట బలము చేయించుటకు కలెక్టరు గారేగి ప్రజలకు సంతోషము కలిగింపగా మీపాపులలో బడవలసిన ప్రశంసకుల ప్రసంగ ప్రవాహముల కట్టుకట్టలు వైచినసేను మీకేమి కలిగింప గలిగితినో సందేహమే. (సందేహమెందులకు? సంతోషమే. అని సభలో కేక) నాకీ యవకాశము గలిగించినవారా కలెక్టరుగారే. లేనిచో నాపేరైనను తిన్నగా తెలియని ఈ అధ్యక్ష, కార్యదర్శులు తెలిసియే యుండినచో పిలుచు ముందు మరి కొంచెమాలోచించి మరియు పిలిచియుండెడి. ఈ యధ్యక్ష కార్యదర్శులు నన్నీ సభకు పిలిచెడివారు కారు. ఐనను పిలిచిరి కావున వీరికిని, పిలిపించిరి రాబట్టి వారికిని, కలెక్టరుగారు రాకున్నను, కలెక్టరుగారు పిలిపించిన అనధికారి వచ్చినను, పెండ్లికొడుకు రాకున్న చోడ పెండ్లి కొడుకుచే ముడివేయించుకొనిన ముద్దరాలగు పెండ్లి కూతురు వలె నాతో సరిపెట్టుకొనుటయేకాక 'అనవాయితి' లేని అధ్యక్షాంతోపన్యాస శ్రవణ పరాయణ బుద్ధితో విరిచియున్న మీకెల్లరకును నా కృతజ్ఞత తెలిపికొనుచున్నాను. గ్రంథకర్త వచ్చుచున్నాడనుమాట గదితలుపును వైచుకొనుమని తలుపుసందునుండి చూచు సంపాటుగల తలిరుబోడికి తనయు సౌఖ్యము కాపాడవలసిన అత్త చేయు హెచ్చరికకు పర్యాయమైనట్లే అధ్యక్షుడను పదవునకు ఉపన్యాసక గణ సర్వాభిప్రాయ ఖండనోద్దండ దండ పరశు వను సర్థము స్థిరపడి పోయినదని తెలియక పోలేదు కాని, మరియు మాటాడక యూరకయున్నచో 'మౌన మర్ధాంగీకార సూచకం' అని బుద్ధిమంతులనుకొందురో యేమో అని మన నటవతంసుని యుపన్యాసాంశములందలి కొన్ని యభిప్రాయములపై నాకు తోచిన తీరు వెల్లడింపవలయునని యున్నది. కాని వేళమించి పోవుటచే, (వేళమించినను సరే, చెప్పుడు అని సభ్యులు) మానవలసిన యక్కరలేదని మీరనుట బాగుగనే యున్నది, కాని బహుమతి యిప్పించుటమని పిలిచి భావ ఖండనము గావించి రని నటులు (No objection, opinions may differ) భావములు భేదింప వచ్చును బాధలేదని నటుడు) భావింపవచ్చునన్నారు కావున నెల్లడింతును.

సామాన్యముగా నేటి నటులలో—నేటి అనియు నటులనియు అనవేల ? ఒక వృత్తి యందు ప్రావీణ్యము గడించినవారిలో—తదితర వృత్తుల యందు ప్రావీణ్యముండదు. 'ప్రాక్టీసు' శక్తిగా నున్న న్యాయవాదికి భారత కవిత్వ వివరణమునకు శక్తి యుండదు. దినదినము తన చికిత్సాలయమునకు సప్రాణులయి వచ్చురోగులకు తనచేతిమాత్ర లిచ్చునోర్పుగల వైద్యునకు భగవద్గీతపై నుపన్యసించు నేర్పుండదు. కాని, అనునంవత్సరానేక చలన చిత్ర వివిధ వైఖరీ సమేత పాత్రాభినయ పటిష్ఠనటావతంసునకు సభా రంజక వచోరారణి గరిష్ఠతయుండుట విశేషము. ఇరు దరులొరసికొని పరవళ్లు త్రొక్కుకొనుచు పరుగులిడు వరద గోదావరిలో కర్ర, తుక్కు, బొగ్గు, నురుగు లటనట నుండునని నాకును తెలియును గాని. యీ యుపన్యాసము సర్వము లోకావనారక విషభావనిబిడీకృతముగా నాకు తోచుట దురదృష్టము.

నేటి చలనచిత్రములందు కలత వరచు సమస్యలలో అవినీతి ప్రధానమని వారు తొలుత నుడివిరి. నిత్యనీతులను వివరించి సినిమారంగాన అన్నిరూపాల రంగమునందును గల యవినీతిని చెప్పి అన్నిరూపాల సాధనములను సూచించి తత్కార్యకరణమున ప్రజలు చేయవలసిన పని మనవేశింతురని యొకలేని అనుకొనుటకవకాశమేర్పడినది.

కాని, ఇది యంతయు గగన కుసుమము, మరుమరీచిక, వంధ్యాపుత్రోదయము, శశవిషాణ ప్రరోహము బరిపోయినది. వారు మొదలు నీతి యేమి, అవినీతియేమి? అంతయు మిథ్య. ఉప్పు దొక్కటియే. కావున ఇది నీతి ఇది కాదు అని గిరి గీయుటేమి గనుక ఆమాట అనవేవద్దనినారు.

చలన చిత్రములు కామోద్రేకము రెచ్చగొట్టునా? కొట్టిన దోషమా? వెన్నెల, పువ్వులు కొట్టుట లేవా? అన్నారు. నీతి యనలేమ, కామోద్రేకము రెచ్చగొట్టుట దోషము కాదు అన్యవాక్యముల కిదేజమలో సమాధానము. ఎవని కొంపలో వారే యుండవలెను అను నిజమునకు అవసరము, పైవాడుండుటకు ఇంటివాడు సమ్మతించవలెను అని వానికి సమాధానముండునుగాని, ఎల్లరియందున్నారి వారికెల్లరకు వింతే. ఎల్లరు ఇచ్చవచ్చినట్లు రావచ్చు పోవచ్చు అను వానికి సమాధానమేమున్నది? చందామామకు సినిమా సత్వరమే నిషేధపుట్టణము పంపుట తప్ప? సినిమాలు రెచ్చగొట్టుచున్నవి వెన్నెల గొట్టునదియు సమానమే? వెన్నెల, దూరావేశకారిపై, అందమై, పువ్వుకొని వచ్చినంతకన్న ఎక్కువయై [illegible] చున్నదా? సర్వేంద్రియములు ఉద్రేకపరచు చున్నవా? పువ్వులు సంతే? ఇంకో టక్కట్టు పెట్టి సినిమాలో పువ్వులు చూపింపరాదా? మిగిలిన దెంటులకు?

"సెన్సారు" నా రధికార దుర్వినియోగమును చేయుచున్నారట. 'అతిసర్వత్రవర్జయేత్'. అధికార దుర్వినియోగమువలనము ఖండింపదగినదే. పేరునకు పెట్టనమిచ్చిన తలయ్య తల గొరుగుకును. దుర్వినియోగమయిన పెట్టుల సర్వులు నిషేధపలసినదే! కాని, ఇట్టి యభిప్రాయములు గలవా రిమాయిక ప్రజల అసంతృప్తాంగీభవ సామ్ముచేసుకొనుట కరిగాపకాశ మీయలేదు, పైబడుటను దాటుకొనవలసిన వానిని బయట వేయనియు లేదు. అనునది మాత్రము హాస్యాస్పదము. అనుటచేసిగలవారు, అమ్మలక్కలబిడ్డలు, అన్నివేళల నట్టుల బయట పైకొని తిరుగుట చూచుట కలవాటు పడినవారు, పడుటతో అనేక బాధలున్నవని నమ్మువారు, అంగీకరింపలేనిది, అంగీకరింపరానిది.

"హాస్టల్ లేడీస్"కలిసిమెలిసి తిరుగు తరుణులు, రాయబారుల భార్యలు తిరుగుట లేదా? వారివేషముల మాట యేమి? అనిరి. వారివిల్లర్లు మెచ్చుచున్నారా? చూచుచున్నారా? వారు సినిమాల వలె నూరూరు తిరిగి తమ్ము చూపుచున్నారా? జనులు వారి ననుకరించుచున్నారా?

ఎవరికి తోచినట్లు వారు దుస్తులు ధరింతురు. దీనిపై ఒకరి యదు పేమి? సినిమాలలో పాత్రానురూపమైన దుస్తులు ధరింపబడుచున్నవి. అనిరి. వ్యక్తిగతాభిరుచికి నను ఆ వ్యక్తి సంఘములో నున్నంతవరకు మితి యున్నది. అటులనే పాత్రానురూపమనుటయు. దానికిని హద్దున్నదే! కథలో స్త్రీవివస్త్రయై స్నానమాడు చున్నదని యున్నదను కొందము. చూపవలసినదేనా? చూపనిచ్చినచో చూస్తుడదేమో! శాంతం, పాపం. ఈ మాత్రము తెలియకయే, సంస్కృతనాట్య శాస్త్రకారులు రంగస్థలమున యుద్ధాదులు చూపగూడదనుట! ఇంతకు నామాటచెప్పుటకు మార్గాంతరములు లేవా?

ఇంతకంటె ఎక్కువగా ఆ ఉద్రేకమును పెంచు విదేశీయ చిత్రములను సాహిత్యమును నిషేధించుట లేదట ప్రభుత్వము. కావున దీనికిని నిషేధముండరాదట! ఇదెక్కడి వాదము! ఇంతకంటె పెద్ద తప్పుచేయుచున్నారు గావున ఈ చిన్నతప్పును చేయుడునుట యేమి? ఐదు రూపాయలు దొంగిలించువానిని ఏమియు చేయకుంటివి కావున రూపాయిదొంగిలింపనిమ్మను దొంగకుంటడా? ఎల్లని తిట్టిన వానిని తన్నవలెను కావున వెల్లిలివి తిట్ట నిమ్మనుట యొప్పుగునదేనా? నాయనా! నటవతంసా! నీవు సుప్రసిద్ధుడవు. నీవంటి వారెందరో నీకు మిత్రులుగా నుండి యుందురు. నాకు తెలియదు మరి. నిజముగా నీతిబాహ్య గ్రంథములు, చిత్రములు విదేశములని వచ్చుచున్నచో మీరెల్లరు కలిసి ప్రజలకు తెలియ జెప్పుడు. చూడవద్దనుడు. చదువ వద్దనుడు. ప్రభుత్వమునకు చెప్పి, చెప్పించి, రాకుండ జేయుంపుడు. కాని నేను విన్నంతవరకు ఆచిత్రములు ఆ యా దేశముల సంప్రదాయములకు తగినవనియు, వానిని వివరించునవియు, అందు ఆలింగన చుంబనాదుల ప్రదర్శనము మించిన కళానైపుణ్యము కలదనియు తెలియుచున్నది. ఇది నిజమగుచో వారిని జూచి నేర్వవలసిన మనము మన సంప్రదాయ సంస్కృతుల కనుగుణమగు వానినే నిర్మించుకొనవలదా? మంచివానితోపాటు తుక్కుచికాకు నమ్ముచున్నా? అట్టివి రాకుండా చేయుట కాయా విషయములు అధికముగా తెలిసిన నీవంటివారు అప్పక క్రమించవలదా?

మన నటావతంసుని విమర్శలో ప్రధానభాగము సర్వోదయ వాదులపై నున్నది. సర్వోదయవాదులు అనవసర చిత్రములు నెందులకు కుంటింపరాదు, బాటు కాదులలో మంచదానిని ప్రచారము చేయుచుండిరి. అది తప్పని నీవు పూర్వపక్షము చేసితి. అ పూర్వపక్షము యుక్తి చుట్టు [illegible]

(మిగతా 7 వ పేజీలో)

శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును


గౌరి కాఫీ బిళ్లలు
నూర్తహన్టే ఎఫయింగ్ కంపెనీ, ట్యుటకోరిన్.

సీరియల్ నవల

ప్రతిధ్వని

హిందీ మూలం: శ్రీ ఆరిగెపూడి రమేశ్ చౌదరి

తెనుగు: శ్రీ ఏ. పిచ్చేశ్వరరావు

(గత ఆదివారంసంచిక తరువాయి)

"చౌ చరిగాడి దగ్గరనుంచి పుత్తరాలేవీ రాలే దా?"అనడిగింది రమాదేవి,అయ్యర్‌ని.

"లేదండి."

"వెళ్ళి వారంరోజులు కాలా ?"

"అయ్యిం దండి."

"డబ్బు పంపితా ? అదీ లేదా ?"

"లేదండి. ఇవ్వాళ పోస్టులో వస్తుంది సార్ లేదండి."

"చెల్లగాం యివ్వు."

"ఎలాగేనండి ... ఉత్తరా లున్నయ్యండి."

"ఏడనుంది ?"

"ఒకటి వెస్టర్న్ స్టార్స్‌దండి. డబ్బుకోసం రాశారు. మనం అక్కడ చీరలూ అవీ కొని నాలు గైదు నెల్లొస్తుందండి, బిల్లు రెండు వేలైం దండి..."

"ఉఁ... గుర్తుంది లే ..."

"నగల కొట్టునుంచికూడా జొ బొచ్చిందండి. అద్‌క పదినే లుంటుందండి. వీడది నుంచి ఇమే వెయ్యకేదండి మనం."

"ఉఁహూఁ!"

"కొత్త సంవత్సరం వచ్చింది, పాతబాకీ మస్తావేస్తే మంచిదని వ్రాశారండి వాళ్ళు."

"ఫరే."

"మనం బొంబాయికి అర్జంటిచ్చిన వి. పీ. వచ్చి పోస్టాఫీసులో వుండటండి. దగ్గర దగ్గర మూడువంద లుంటుందండి అది."

"ఫరే. వెళ్లించి తీసుకొచ్చేయండి."

"చేతిలో డబ్బు..."

"ఏవిటయ్యగారూ, ఎంత చదివిచ్చినా ఎప్పుడూ డబ్బెపోయిందనేఅంటావు ?"

"లేదండి . దమ్మిడీతోసహా లెక్కగా శట్టి పెట్టానండి. తమరు చెప్పిందే ఎర్రని ఏగానీ ఖర్చు పెట్ట లేదండి."

"ఉఁ ఫరేలే. ఇంతకూ యిప్పుడు డెంతుంది నీ దగ్గర ?"

"యాభై వుంటుందండి."

"అంతే.?"

"అంతేనండి. "

"ఊఁ ఫరే. పై గదిలో ఎరతివాసీ లేదూ ? అది చెట్టయ్యార్ దగ్గరకు తీసుకెళ్ళు. ఎంత లేదన్నా రెండువేలు రావాలి దానికి. పాయంకాలాని కల్లా ఆ పనిపూర్తయ్యేట్టు చూడ . "

"ఆలాగేనండి ... మనం కిందటి నెలమ్మిన ఇల్లు దస్తావేజులు పరిగా లేవటండి, వకీలుగారొచ్చి రేపు తమతో మాట్లాడతారటండి."

"ముదలియార్‌గారు డబ్బు పంపలేద ?"

ఆక్కడికెళ్ళి రావడం మాలాన్నే నాకింత ఆలస్యమ్మైందండి. ఖర్చుదంత మొత్తం లేదన్నా రండి. ఎట్నాగూ ఒంటిగంట కొస్తున్నాగదా అప్పుడు మాట్లాడ్డాన్లే అన్నారండి. ఫోన్ చేశారు గూడానండి."

ఊఁ, చేశార్లే. అంతమొత్తం లేదన్నారన్న మాట!..... ఇవేవ పుత్తరాలు, యింకేవైనా వున్నాయా ?"

బెంగుళూరునుంచి యీ రెండు జాబులూ ఒచ్చాయండి; అవి నేను తెరచి చూశ్లేదండి. ఐదారు అప్పాలా లొచ్చాయండి. గవర్నరుగారి భార్య యీ పొద్దాటిని చూడ్డానికి వచ్చేనోల్లి గాని వీలుండదని వ్రాశారండి. వాల్తోపాటు కవి మనర్‌గారు గూడా వస్తారటండి."

"ఫరే. ఆ పుత్తరాల్నీ లోపల బజ్జమోద పెట్టు. ఇవ్వాళ గుర్రపుందిలున్నై గాని,వీలుంటే వెట్టియ్యార్‌గారి దగ్గరకెప్పుడే వెళ్ళి డబ్బుతెచ్చే పద్ధతి చూడాలి. తర్వాత, చౌదరిగారికి పెలిగ్రా మివ్వడం మర్చిపోకే."

అయ్యరు వెళ్ళిపోయాడు. సమస్యల్నీ ఏదిక్కిరం బహిష్కరించి, రమాదేవి ఆవరణంగా ముక్కల్ని వేర్లుపెట్టి పిలుస్తూ వాటిలో ఆడుకుంటూ కూర్చుంది.

రమాదేవి జీవితంలో డబ్బుకున్న విలువ మరిదేనికీలేదు. డబ్బుకూ ఆదికూ పుట్టు అంకె లతుంటిది. డబ్బులేని దాన్నిలా బ్రజుకుతారూ అప్పుడి అవిడ పుపింసము గాడ లేని విషయం డబ్బు చేతిలో వుంటే, కొండంతవాది కోతి గానాడా దిగి వస్తుందని అవిడ జనుభవం ద్వారా తెలుసు కు) రమ పత్తం. ఆలాంటి కోతుల్నెన్నిటినో చూచి, ఆలాంట్ కోర్కెల్నోతీర్చుకున్న అభ్యస్థి శాలి. అవిడ.

అవిడ డబ్బుకోసం ఈమధ్యేప్పుడూ యిబ్బంది పడలేదు. తోటలో రూపాయల చెట్టు న్నట్టూ, కావలసినప్పుడు కావలసిన్ని తెప్పుకు ఖర్చు పెట్టుకుంటున్నట్టూగడపిందవిడ జీవితం; వివాహమ్మైంతర్వాత లూ పది పదిహేనేళ్లూ అలాగే గడపిన్నై.

కాకపోతే, ప్రకింద చెబినుంచి ఏర్పిన్తులు కొంత మారినై. డబ్బులో చబ్బరం గడుపుకోవడం అంత మామూలు విషయమేమీ కాదని కొద్ది కొద్దిగా, అప్పుడప్పుడూ అనుకోక తప్పలేదు. ఎందుకనరం లేదు అవిడ మనలే సంఘం అలాంటిది. ఆ సంఘంలో ప్రతక్కులు వ్యక్తులుకారు. వాళ్ల పేర ఏయే షేర్లున్నాయి, ఆ షేర్లవిలువ యింతెంత వుంటుంది అప్పటప్పిమాది ఆ ఊరా వ్యక్తుల గౌరవాభిమానాలు ఆధారపడివుంటాయి. నిన్న మొన్నటిదాకా అవిడ ఆ సంఘ శిఖరమొడ నిలబడుంది. ఇప్పుడిప్పుడు కొట్టుజారి, ప్రకింది పడిపోతున్నానా అని అనుమానించడానికి ఆస్కారం కనిపిస్తోంది.

అలా అని అవిడ డబ్బులేని జీవితం ఎరగదని కాదు. అదంతా వరచి పోదామనుకున్నగతం. కాని, గత ఏడాదినుంచి ఆ జీవితం అప్పుడప్పుడూ, ఎంత ఓద్దనుకున్నా, జ్ఞప్తికొస్తూనే వుంది.

అప్పుడు రమకాలేజ్‌లో చదువు కుంటోంది సెలవులిచ్చారు. సెలవులకి, యింటికి—కెంగ. ళూరు ఎమండు. ఇక నెలంపు తుడే నప్పట్నుమండి రూపాయలు కొట్టేశాడ్.''

లియారు, ముందున్న జనాన్ని చీల్చుకుంటూ ముందుకు పరుగెత్తాడు.

మూస్తూండగానే 'గొల్డెన్‌రే' కూడా వెనక బడిపోయింది.'విన్సమ్' వున్నకొద్దీ ముందు కెళ్తోంది. రమాదేవి ముఖం విప్పారింది.

'రేసే' ఐపోయింది.'విన్సమ్' గెలిచింది. 'గొల్డెన్‌రే' నాలుగోది.

రమాదేవి కేసి ముదలియార్ దగ్గరకెళ్లింది. ఆయన చేతులు నలుపుకుంటూ నుంచున్నారు. ''ఏందుకూ అంత విచారం? వేకిన్‌జీ! వేకిన్‌జీ! ఇట్స్‌జస్ట్ జెంటిల్మన్ గేమ్స్!'' అంటూ ఓదార్చింది రమ.

''విన్సమ్ కేదో చెప్పారంటున్నారు అందరూ'' అన్నాడు ముదలియారు.

''మై గుడ్‌హెవన్స్! ఏ గుర్రం గెలిచినా ఓడిపోయినవాళ్లిలాగే అంటారు. బిగా ఒకటి మాత్రం నిజం, 'విన్సమ్' ప్లూకీ.నరే, ఆత్మారాముడి కింత చేద్దాం, పదండి.'' అంటూ దారి తీశింది రమ.

''పాపం, అబ్రహాం కెంత పోయింది....''

''ఆయన గారిని గురించి మనవేసీ విచారించ క్కర్లేదులే. ఈ గుర్రప్పందాల్లోనే ఆయన తల మోద జుత్తే లేదుగా! జుత్తంతా రాలిపోయిం దనాలనుకుంటా!!'' అంటూ బిగబడి నవ్వింది రమ, ''ఆయనకేం ముహారాజ. ఒకే రేసులో నాలుగ్గుర్రాలమోద పందెం కడతాడు.ఒకదాని మోదొక వెయ్యిపోతే, యింకోదానిమోద నాలుగు వేలొస్తాయ్.''

''నీకు మాత్రమేం ? ఒక్కడెబ్బన వెయ్యి రూపాయలు పోతే ఎన్నట్టుండదు?''

''యేం ?కన్ను కుట్టిందా?!.....''

ఇలాగేమాట్లాడుకుంటూ యిద్దరూ కేసేళ్ళ క్లబ్ దగ్గర కెళ్లారు క్లబ్బులోపల ఖాళీలేదు. చాలామంది బయటే నిలబడ్డారు.

''ఇక్కడే వీ డ్రింక్ దొరకదూ?'' అనడిగింది రమ.

''కూల్ డ్రింక్సుంటాయి మనక్కావలశింది దొరకదు. నీకు తెలియదూ, ఆ జిర్మానా పడిం దగ్గర్నుంచీ అమ్మడం మాదేకాదిక్కడ.''

''పీస్ సర్వాలేదు., నా దగ్గర పర్మిట్టుంది.''

''పర్మిట్టుంటే హోటల్లో దొరుకుతుంది...''

''వీడికెనక్టేపుంది. ఈ స్వతంత్రం అంటూ ఒకటొచ్చింది; అప్పిటికి కరువే. కొల్లాయి గాళ్ళంతా గద్దెలెక్కితే ఆంతేమరి.జెల్లుల్లోనగ్గిన వాళ్లకి జీవితం ఎట్నాఅనుభవించాలో యేం తెలు స్తుంది! ఇవ్వాళ తాగుడు మానమన్నారు; రేపు పందాలే ఎందు చేస్తార్రు. ఈపిచ్చి పాడ్డెక్కడ''.

''పిచ్చి గాకపోతే... లక్షల కొద్దీ నన్ను చెల్లించే తాగుడెందుకు నిస్తేడిస్తారూ?''

''పిచ్చోడ్డి చేసినా అంతే: తలా తోకలేనిపనులు చేస్తారు..... ఆ జమిందారిలు రద్దు చేశాకు; వట్టిన్యాపారస్థుల్నట్లాగే వుంచారు.యిదేం న్యాయం వాళ్లే ఆ దేవుడికే తెలియాలి''.

ముదలియార్ మాట్లాడలేదు. ఎలా మాట్లా డ్తాడు? అతనికీ వట్టి వ్యాపారంవుంది.''ఇక్క డైరా నిలబడితే టీ గూడా దొరకదు; లేదిక కెళ్లి నే వట్టుకొస్తానాగు''అంటూ మాటవార్చి క్లబ్బు లోపలి కెళ్లాడు.

(నశేషం)



'లావణ్యరామ'

—చిత్రకారిణీ : ఉదయగిరి

తిరిక వేళల్లో...

ఎ. మాణిక్యాంబ

వదినా!పాఠం చెప్పటం ప్రారంభించు.సిరాలో వాడే వస్తువులు గురించి ఆలోచిస్తూనేవున్నాను. మాచికాయ రంగు సహజమ్మైనది. అంటే నామ రజీ కలకన్న మాట. అది కాగితముమీద శాశ్వ తంగా నిల్చిపోతుంది. పోతే నీలపురంగు కొంచెం వేసు మాత్రమే వుండి, వ్రత ఆరిపోకొండి క్రమక్రమంగా అదృశ్యమ్మైపోయి నలుపురంగు మాత్రమే మిగుల్తుంది. అవిధంగా అదృశ్యమ్మై పోయే నీలపు రంగును ఆనలు సిరాలో కేటాయిం చవసరమేగదా? మనవెన్నలు కలక్కాయ సిరాలో దీనిని వాడారంటావా?

మొద టికాలాల్లో వాడకపోయి నా, తర్వాత నీలమందును వాడినట్లుగా వెన్నలు చెప్తుతూవుండేవారు. ఆనిలపురంగు వాడినసిరా వ్రాసేటప్పుడు కంటికి ఇంపుగా వుండటంవలన దానిని వాడుతున్నారు. ఈరోజుల్లో బ్లూబ్లాక్ సిరా వాడకం తగ్గించి అచ్చంగా నీలపురంగు సిరానే వాడుతున్నారు. కాని ఈనీలపు సిరా పరిగానెంతుగా వుండదు. కొంతకాలమ్మైన తర్వాత వ్రాత దానంతటే అదృశ్య మవుతుంది. లేదా కెమికల్సు ప్రయోగంతో వ్రాతను తుడిచివేయవచ్చు. కాని మాచికాయలు, లేదా కరక్కాయలతోచేసినసిరాతో వ్రాసిన నల్లని అక్షరాలనుమాత్రం అంత తేలి గ్గా చెరపలేరు. నీలపు సిరాకు తడి తగిల్తే అక్ష రాలు అల్లుకొని పోయి స్పష్టంగా కన్పించవు. నీలపు రంగు సిరాకు ఆ ప్రమాదం లేదు. అందుచేత శాశ్వతంగా వుండవలసిన వ్రాతాలు, రికార్డులకు మాచికాయంతో చేసిన సిరానే వాడు తారు.

సరే మాచికాయల్తో సిరా తయారుచేయడం ఎట్లాగని?

ముందుగా మాచికాయలను పుచ్చులేకుండా ఏరి వేయాలి. వాటిని పగలగొట్టి, బాగా ఎండించి, తర్వాత మెత్తగా పొడుముచేసి, తర్వాత 25 తులాలు తూచి దానిని నీరు వెడల్పుగల ఒకకుండలో వేసి వుంచాలి. ఇంకొక కుండలో 25 పొన్లు ఫిట్కిల్డ్ వాటరును కొలిచి పోసి, ఆ నీటిలో ముండి కొద్దిగా నీటిని తీసి, వానిలో మాచికాయపొడుమును ముద్దగా కలిపి ఒకే ముద్దగా చేసి ఒకవారంరోజులపాటు భూమి పెట్టకుండా గాలి బాగా తగిలే ప్రదేశంలో నీడలో వుంచాలి.

అలావుంచినందువల్ల ఉపయోగ మేమి టంటారా?

మాచికాయ పొడిలో వున్న జిగుట బయట్నుము గలించి పోతుంది.ఆ జిగురుపదార్థం ఉండుటవల్ల సిరా తయారై నీసిలో పోసినపిదప సిరాపై భాగ మున ఫిలింలాగున ఏర్పడి వుంటుంది.

తర్వాత లమద్దను ఏం చెయ్యాలి?

మాచికాయలపొడుమును తడుపడానికి తీసు కున్న నీళ్ళనుగాక మిగిలిన నీటిలోనుంచి 3పొన్లు నీళ్ళు కలిపి చేపెంచి తర్వాత మిగిలిన నీటిసంతా చేంతాక గన్నెలోగాని కుండలో గాని పోసి పొంగు వచ్చేవరకు కాచాలి.

ఆగు, ఆగు. తనిళ్ళు కొలతల్ని ఒక్కసారాటు బాగా ఆలోచింపకోసి. ముందుగా 25 పొన్లు డిస్టిల్డ్ వాటరు పర్యవేక్షణ ప్రక్రియ. అందు డ్వైమ, సాధకుడు చెప్పేరనెడు ద్వైత భావన యున్నది.కాని జ్ఞానియొక్కదృక్ అద్వైత భావజనితము. అతని భజనము అనుభవరూప భజనము. అది ప్రార్థనాపూర్వభజనము కాదు. ప్రార్థనారూప భజనమున ప్రార్థకుడు, ప్రార్థి తునికంటె వేరయినవాడు. ఆర్తుడు, ఆర్థార్థి, జిజ్ఞాసువులు ప్రార్థనా ఈ రెండవతరగతికి చేరినవి.

ఇక దేవుని దెనిక్తి, ఏవస్తువులనిమిత్తము ప్రార్థించుట? ప్రపంచమునసున్న అనుభవ యోగ్యములగు వస్తువులన్నిటిని మనము సేకరించ వచ్చును. కానీ మనుష్యుని కొంత తేకపోయిను, ఈ వస్తుసంచయము ఎట్టి తృప్తియును సొగసుజూటు.అందుచే భాగ్యవం తులను విషయములనుండి కళిగెడు దుఃఖనివా రణకై మనము దేవుని ప్రార్థించియే తీరవలెను. కాని మనశ్శాంతిలేనిచో దుఃఖములు మనలనుపద్రవి పెట్టక మనశ్శాంతినిచ్చే కావురనుచేయును. భగవత్సా క్షాత్కారము మనకు ప్రార్థనావిధానమును, ప్రార్థ్యులో ఉర్థించవలసిన విషయములను చెప్పి యున్నారు. వారు (వానినిచే శుశ్రీంది మత్పుత్రీ స్తోత్రము:

అనియ మనునయ విష్ణో
రమయా మనుజాయరుయ విషయవ్యుత్పుస్తిం
భూతదయాం విస్తారయ
తారయ సంసార సాగరతః.

దివ్యధునీ మకరందే
పరిమళపరిభోగ సచ్చిదానందే
శ్రీపతి పదారవిందే
భవభయభేదచ్ఛిదే వందే.

పత్యపి భేదాగమే
నాథ తవాహం న మామకీన్యస్త్వం.
సామ్రుద్రో హి తరంగ
క్వచన సమ్రుద్రో న తారంగ:.

ఉన్నతనగ మనితరుజు
దనుజకులా మిత్ర మిత్ర శకిదృష్టే
దృష్ట్వా భవతి ప్రభవతి
న భవతి కిం భవతిరస్కార:.

మత్పాదిధి రవతారై
రవతారవతావతా పద మనుధావ్
పరమేశ్వర పరిపూర్ణో
భవతా భవతాపశీలోపాం.

దామోదర గుణమంది
సుందర వదనారవింద గోవింద

భవజలధి మథనమంధర
ధరమంధర మవనరయ త్వం మే.

నారాయణ కరుణాపారు
శరణం కరవాణి తావకీచరణౌ
ఇతిషట్పది పఠితో
వదనసరోజే సదా వసతు.

(పథమశ్లోకమును ఆచార్యులు 'అనిశరదు వనరు పిష్టో' యని ప్రార్థించిరి. అనగా మన మును అట్లు ప్రార్థించవలెనని యర్థము. ప్రతి యొక్కరికిని మనుష్యుగా నుండవలసిన గుణము వినయము. వినయ మను ఒక పదము అణకువ, ఓర్పు, మార్దవము,తిన్నదనము—దీనిన్నిటిని కూచించును. వినయము నాగరకతాచిహ్నము. ప్రజలలో వినయమును పెంపొందించుటి మన ఆచార(పకారము, రాజయొక్క ధర్మము. దీనిన బహిరాజనుగూర్చి కాళిదాసు 'ప్రజానాం వినయాధానాత్ రక్షణాత్ భరణా దపీ'అని చెప్పెను. రక్షణతోబాటు— అనగా అంతఃకలహాము, విదేశీ యుల దండయా(తనుండి రక్షించుటయేకాక, ప్రజలచెూగాక్షేమములను భగంబుజేయుటి ప్రజ లను వినయుమార్గ(పవర్తకులుగా చేయుట రాజవిధియై యున్నది. ఆటులనే భక్తుని యందు వినయమును చెంపొందింపుట గురుపు యొక్క వి ధి. భక్తుని 'విభదు' యనియు అందురు. అనగా వినయమునొజ్జ కావలసినవాడని అర్థము. గురువును 'వినేత' యని అందురు. ఈ వినయభావము మనశ్శాస్త్రములెంత పురాతన మునుండి మొలచి ఆరుశ్లోకాము లోక ఘట్టిది. కడపటి శ్లోకమునందు మరియొక విన్న ఘట్టిది. ఇందు మరియొక పిశేషము. ఘట్టిది యునగా తేనె టీగ. తేనెటీగ ఇష్టపు ఆస్టపు తిరిగి — కట్టు కడపటి గోవిందుని ముఖారవిందమునను, నయనారవిందమునను, చరణారవిందమునను (వాలి అందరి మధుపును (గోలును. గోవిందు డును వదనారవిందుడే.

ఆరుశ్లోకమునందలి గుణమందిర శబ్దము నకు — భగవానుడు సర్వగుణపరిపూర్ణు డని యర్థము. అద్వైతులు(బహ్మమును నిర్గుణమని యందురు. వేదాంతులో కొందరు (బహ్మ మును సగుణమని యందురు. మగటివాట సూర్యకాంతి వెల్లగ నుండును. తెలుపు ఒక రంగుకాదు. అది అన్నిరంగులమిశ్రమము.ఆటులనే అన్నిగుణములు (బహ్మమందు కలియును. సగుణ (బహ్మము నిర్గుణమునను. కావున శాస్త్రజ్ఞులు మనగా గుణపరిపూర్ణతయే నిర్గుణ మనుటని తెలియుమన్నది. అంతిమమున (బహ్మము యొక్క సగుణనిర్గుణాభావములకు విరోధము లేదు.

'భవజలధి మథన మంధర' యనుటలో మన మందరమును జీవితమాలోని కష్టదుఃఖముల నెదుర్కొనియే మోక్షమను నొందవలెనని అర్థము. వృక్షమునకు బెరడును, లెక్కలేనన్ని ఆకులను నుండును. బెరడు వృక్షములోని జీవమును రక్షించును. ఆకులరాల్చే పూలను, పూలనుండి పుట్టు తీయనిపండ్లను మనకు అభించుచున్నవి. జీవితవృక్షమునగల చేదు—మోక్షమనెటు తీపికి, దారితీయు సోపానములు. ఇందు మరువకూడని విషయమొక్కటియే.అది దైవభక్తి. ఆయనయే మందరము అనగా కవ్వము. ఈ మంథనమును (ప్రయత్నము చేయుటకోయిన్నదికి. ఈ అరుశ్లోకమునే కాదు. కడపటి శ్లోకమునందలిపార్థాన్ని మనమన్ను నారా యణ కరుణాపారు శరణం కరవాణి తావకీ పదజౌ—అను మూర్ధన్యశబ్దాగతి మంత్రమును దుచ్చరింపవలె నని భావము. ఘట్టు ఈ స్తోత్ర మునందు మొదటి ఆరుశ్లోకము లోక ఘట్టిది. కడపటి శ్లోకమునందు మరియొక విన్న ఘట్టిది. ఇందు మరియొక విశేషము. ఘట్టిది యునగా తేనె టీగ. తేనెటీగ ఇష్టపు ఆస్టపు తిరిగి — కట్టు కడపటి గోవిందుని ముఖారవిందమునను, నయనారవిందమునను, చరణారవిందమునను (వాలి అందరి మధుపును (గోలును. గోవిందు డును వదనారవిందుడే.

ఆరుశ్లోకమునందలి గుణమందిర శబ్దము నకు — భగవానుడు సర్వగుణపరిపూర్ణు డని యర్థము. అద్వైతులు(బహ్మమును నిర్గుణమని యందురు. వేదాంతులో కొందరు (బహ్మ మును సగుణమని యందురు. మగటివాట సూర్యకాంతి వెల్లగ నుండును. తెలుపు ఒక రంగుకాదు. అది అన్నిరంగులమిశ్రమము.ఆటులనే అన్నిగుణములు (బహ్మమందు కలియును. సగుణ (బహ్మము నిర్గుణమును. కావున శాస్త్రజ్ఞులు మనగా గుణపరిపూర్ణతయే నిర్గుణ మనుటని తెలియుమన్నది. అంతిమమున (బహ్మము యొక్క సగుణనిర్గుణాభావములకు విరోధము లేదు.

ఆరుశ్లోకమునందలి గుణమందిర శబ్దము నకు — భగవానుడు సర్వగుణపరిపూర్ణు డని యర్థము. అద్వైతులు(బహ్మమును నిర్గుణమని యందురు. వేదాంతులో కొందరు (బహ్మ మును సగుణమని యందురు. మగటివాట సూర్యకాంతి వెల్లగ నుండును. తెలుపు ఒక రంగుకాదు. అది అన్నిరంగులమిశ్రమము.ఆటులనే అన్నిగుణములు (బహ్మమందు కలియును. సగుణ (బహ్మము నిర్గుణమును. కావున శాస్త్రజ్ఞులు మనగా గుణపరిపూర్ణతయే నిర్గుణ మనుటని తెలియుమన్నది. అంతిమమున (బహ్మము యొక్క సగుణనిర్గుణాభావములకు విరోధము లేదు.

ఎట్లు, ఎందులకు ప్రార్థించవలెను?

శ్రీ జగద్గురు కంచికామకోటి చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



భగవంతుని మన మెట్లు (ప్రార్థించవలెను? ఏమన్నపుడు నాయనను మనము అడుగవలెను? ఈ విషయమున మనకు సంపూ ర్ణావగాహన వున్నవో, వారు పుణ్యశీలురును, ఆధ్యాత్మికశిఖరమున సంచరిస్తున్నారును ఆను మహాపురుషులే,వారిచేతనే మన మునుదేశితులము కావలెను. చికిత్సార్థము మనము వైద్యునికడకు, జీవనము జరుగుటకై (శీమంతులుకడకు యాచనకును, ఆస్తితగాదాలకు న్యాయస్థాన ములకును వెళ్ళునట్లే, ఆధ్యాత్మికవిషయ వివరణకు ముహాపురుషసంశ్రయ మవసరము. ఇట్లు ఒక్కొక్కకార్యార్థము ఒక్కొక్కరిరగ్గ రకు వెళ్ళుదుము.కాని మానవజన్మయున కోరిన దంతయు మనకు లభ్యమగుటలేదు. అందుచే మొట్టమొదట మన చిక్కులు, తగాదాలన్నియు భగవంతుని ముందుంచి, అటుపై మానవుల కడకు సహాయార్థము వెళ్ళవలెను. ఇది యొక దృష్టి. మరికొందరు, భగవంతుని (ప్రపంచిక విషయములకై ఏందుకు ప్రార్థించుట? మోక్షార్థమే ఆయనను ఆశ్రయించుటగును అని చెప్పుదురు.కాని మనకందరికిని బంధెడుసంసారం. దుఃఖపై ఆధారపడిన బంధుపులు అనేకులు. వారిని అనాశ్రయముగ వదలి మనవిధులను సరిగా నిర్వర్తించుక స్వార్థపరులపై మోక్షకాముకులు కాలేము. అందునే మన విధులను మనము నిర్వ ర్తించవలెను. ఏవరయినను మనకు సాయము చేసెడివా రున్నచో వారిసాయమున మనకష్ట ముల తొలగించుకోవలెను. కానీ ఇతరులకడకు వెళ్ళుటకు ముందు మన చిక్కులన్నియు, మన కష్టములన్నియు భగవన్నివేదితములచేసి, ఆయన అనుగ్రహానుకై (ప్రార్థించవలెను. అవి చిన్న కష్టములైనసరే, పెద్దవిలయించనసరే,కర్మలు ఫలపరిణతములగుటకు మూడు అంగములు అవస రము:ఈశ్వరానుగ్రహము, పురుష(పయత్నము, ఆదృష్టము. ఈ మూడునులేనిచో మన తపిత్రీత ములు సిద్ధించవు.

శ్రీకృష్ణపరమాత్మ తనభక్తులను వాలుగు తరగతులుగ విభజించెను.

''చతుర్విధా భజంతే మాం జనా స్సుకృతినోర్జున ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ!''

అర్జునా! పుణ్యాత్ములగు వ్యక్తులు వాలుగు రకములవారు నన్ను భజించుచున్నారు. అందు ఒకరకము ఆర్తులు.రెండవరకము జిజ్ఞాసువులు. మూడవరకము అర్థార్థులు. నాలుగవరకము జ్ఞానులు.

ఆర్తుడు కుటుంబభారముచే (క్రుంగిపోయిన వాడు. అతని మానసిక దైహిక బాధలు ఇంతింత కాదు. జిజ్ఞాసువు తత్త్వజ్ఞానార్థి. అతడు సత్య మును అన్వేషించును. వస్తుగుణములను తెలుసు కొనగోరును. శా(స్తములు, కళలు మొదలగ్నిని దివ్యజ్ఞానము, మోక్షసత్యమును పరగు ఆతడు అర్థముచేసికొన వెచ్చించును. అర్థార్థి అర్థుడు కాకపోయినను సౌఖ్యంలభ్యము,సౌభాగ్యమునకల్గించు పుణ్యకార్యవస్తువులను సంగ్రహించుటకై ఎంతయు శ్రమ పడుతూవుండును. కొంతకాలమ్మైన తర్వాత (వాత దానంతటే అదృశ్య మవుతుంది. లేదా కెమికల్సు ప్రయోగంతో (వాతను తుడిచివేయవచ్చు. కాని మాచికాయలు, లేదా కరక్కాయలతోచేసినసిరాతో (వాసిన నల్లని అక్షరాలనుమాత్రం అంత తేలి గ్గా చెరపలేరు. నీలపు సిరాకు తడి తగిల్తే అక్ష రాలు అల్లుకొని పోయి స్పష్టంగా కన్పించవు. నీలపు రంగు సిరాకు ఆ ప్రమాదం లేదు. అందుచేత శాశ్వతంగా వుండవలసిన వ్రాతాలు, రికార్డులకు మాచికాయంతో చేసిన సిరానే వాడు తారు.

సరే మాచికాయల్తో సిరా తయారుచేయడం ఎట్లాగని?

ముందుగా మాచికాయలను పుచ్చులేకుండా ఏరి వేయాలి. వాటిని పగలగొట్టి, బాగా ఎండించి, తర్వాత మెత్తగా పొడుముచేసి, తర్వాత 25 తులాలు తూచి దానిని నీరు వెడల్పుగల ఒకకుండలో వేసి వుంచాలి. ఇంకొక కుండలో 25 పొన్లు ఫిట్కిల్డ్ వాటరును కొలిచి పోసి, ఆ నీటిలో ముండి కొద్దిగా నీటిని తీసి, వానిలో మాచికాయపొడుమును ముద్దగా కలిపి ఒకే ముద్దగా చేసి ఒకవారంరోజులపాటు భూమి పెట్టకుండా గాలి బాగా తగిలే ప్రదేశంలో నీడలో వుంచాలి.

అలావుంచినందువల్ల ఉపయోగ మేమి టంటారా?

మాచికాయ పొడిలో వున్న జిగుట బయట్నుము గలించి పోతుంది.ఆ జిగురుపదార్థం ఉండుటవల్ల సిరా తయారై నీసిలో పోసినపిదప సిరాపై భాగ మున ఫిలింలాగున ఏర్పడి వుంటుంది.

తర్వాత లమద్దను ఏం చెయ్యాలి?

మాచికాయలపొడుమును తడుపడానికి తీసు కున్న నీళ్ళనుగాక మిగిలిన నీటిలోనుంచి 3పొన్లు నీళ్ళు కలిపి చేపెంచి తర్వాత మిగిలిన నీటిసంతా చేంతాక గన్నెలోగాని కుండలో గాని పోసి పొంగు వచ్చేవరకు కాచాలి.

ఆగు, ఆగు. తనిళ్ళు కొలతల్ని ఒక్కసారాటు బాగా ఆలోచింపకోసి. ముందుగా 25 పొన్లు డిస్టిల్డ్ వాటరు పర్యవేక్షణ ప్రక్రియ. అందు డ్వైమ, సాధకుడు చెప్పేరనెడు ద్వైత భావన యున్నది.కాని జ్ఞానియొక్కదృక్ అద్వైత భావజనితము. అతని భజనము అనుభవరూప భజనము. అది ప్రార్థనాపూర్వభజనము కాదు. ప్రార్థనారూప భజనమున ప్రార్థకుడు, ప్రార్థి తునికంటె వేరయినవాడు. ఆర్తుడు, ఆర్థార్థి, జిజ్ఞాసువులు ప్రార్థనా ఈ రెండవతరగతికి చేరినవి.

ఇక దేవుని దెనిక్తి, ఏవస్తువులనిమిత్తము ప్రార్థించుట? ప్రపంచమునసున్న అనుభవ యోగ్యములగు వస్తువులన్నిటిని మనము సేకరించ వచ్చును. కానీ మనుష్యుని కొంత తేకపోయిను, ఈ వస్తుసంచయము ఎట్టి తృప్తియును సొగసుజూటు.అందుచే భాగ్యవం తులను విషయములనుండి కళిగెడు దుఃఖనివా రణకై మనము దేవుని ప్రార్థించియే తీరవలెను. కాని మనశ్శాంతిలేనిచో దుఃఖములు మనలనుపద్రవి పెట్టక మనశ్శాంతినిచ్చే కావురనుచేయును. భగవత్సా క్షాత్కారము మనకు ప్రార్థనావిధానమును, (ప్రార్థ్యులో ఉర్థించవలసిన విషయములను చెప్పి యున్నారు. వారు (వానినిచే శుశ్రీంది మత్పుత్రీ స్తోత్రము:

అనియ మనునయ విష్ణో
రమయా మనుజాయరుయ విషయవ్యుత్పుస్తిం
భూతదయాం విస్తారయ
తారయ సంసార సాగరతః.

దివ్యధునీ మకరందే
పరిమళపరిభోగ సచ్చిదానందే
శ్రీపతి పదారవిందే
భవభయభేదచ్ఛిదే వందే.

పత్యపి భేదాగమే
నాథ తవాహం న మామకీన్యస్త్వం.
సామ్రుద్రో హి తరంగ
క్వచన సమ్రుద్రో న తారంగ:.

ఉన్నతనగ మనితరుజు
దనుజకులా మిత్ర మిత్ర శకిదృష్టే
దృష్ట్వా భవతి ప్రభవతి
న భవతి కిం భవతిరస్కార:.

మత్పాదిధి రవతారై
రవతారవతావతా పద మనుధావ్
పరమేశ్వర పరిపూర్ణో
భవతా భవతాపశీలోపాం.

దామోదర గుణమంది
సుందర వదనారవింద గోవింద

భవజలధి మథనమంధర
ధరమంధర మవనరయ త్వం మే.

నారాయణ కరుణాపారు
శరణం కరవాణి తావకీచరణౌ
ఇతిషట్పది పఠితో
వదనసరోజే సదా వసతు.

(పథమశ్లోకమును ఆచార్యులు 'అనిశరదు వనరు పిష్టో' యని ప్రార్థించిరి. అనగా మన మును అట్లు ప్రార్థించవలెనని యర్థము. ప్రతి యొక్కరికిని మనుష్యుగా నుండవలసిన గుణము వినయము. వినయ మను ఒక పదము అణకువ, ఓర్పు, మార్దవము,తిన్నదనము—దీనిన్నిటిని కూచించును. వినయము నాగరకతాచిహ్నము. (ప్రజలలో వినయమును పెంపొందించుటి మన ఆచార(పకారము, రాజయొక్క ధర్మము. దీనిన బహిరాజనుగూర్చి కాళిదాసు 'ప్రజానాం వినయాధానాత్ రక్షణాత్ భరణా దపీ'అని చెప్పెను. రక్షణతోబాటు— అనగా అంతఃకలహాము, విదేశీ యుల దండయా(తనుండి రక్షించుటయేకాక, ప్రజలచెూగాక్షేమములను భగంబుజేయుటి ప్రజ లను వినయుమార్గ(పవర్తకులుగా చేయుట రాజవిధియై యున్నది. ఆటులనే భక్తుని యందు వినయమును పెంపొందింపుట గురువు యొక్క వి ధి. భక్తుని 'విభదు' యనియు అందురు. అనగా వినయమునొజ్జ కావలసినవాడని అర్థము. గురువును 'వినేత' యని అందురు. ఈ వినయభావము మనశ్శాస్త్రములెంత పురాతన మునుండి మొలచి ఆరుశ్లోకాము లోక ఘట్టిది. కడపటి శ్లోకమునందు మరియొక విన్న ఘట్టిది. ఇందు మరియొక విశేషము. ఘట్టిది యునగా తేనె టీగ. తేనెటీగ ఇష్టపు ఆస్టపు తిరిగి — కట్టు కడపటి గోవిందుని ముఖారవిందమునను, నయనారవిందమునను, చరణారవిందమునను (వాలి అందరి మధుపును (గోలును. గోవిందు డును వదనారవిందుడే.

ఆరుశ్లోకమునందలి గుణమందిర శబ్దము నకు — భగవానుడు సర్వగుణపరిపూర్ణు డని యర్థము. అద్వైతులు(బహ్మమును నిర్గుణమని యందురు. వేదాంతులో కొందరు (బహ్మ మును సగుణమని యందురు. మగటివాట సూర్యకాంతి వెల్లగ నుండును. తెలుపు ఒక రంగుకాదు. అది అన్నిరంగులమిశ్రమము.ఆటులనే అన్నిగుణములు (బహ్మమ

వ్యాసపీఠం:

వికాస భారతము

[ఆదిపర్వము]

రచయిత: శ్రీ గొట్టిపాటి సుబ్బరాయలు, మూల్యం: మూడు రూపాయలు, ప్రతులకు: కృష్ణా బుక్ స్టాల్, అనంతపురం.

దృశ్యమాన ప్రపంచం ఏమిటి? ఇది ఎలా వచ్చింది? దీని ప్రయోజనమేమిటి? అసలు ఇది మరొకవిధంగా లేక ఇలాగే ఎందుకున్నట్లు? దీనిలో మానవుని కర్తవ్యమేమిటి? ఇవన్నీ ప్రశ్నలే ..... చిరకాలంగా అనేకులను కదలించి, కవ్వించిన ప్రశ్నలు. శక్తి ఉంటే సమాధానంచెప్ప కోమని మానవ మస్తిష్కంమీద సవాలు చేసిన, చేస్తున్న ప్రశ్నలు. నేనెవరో - కనిపించనివెవరో — నీకు తెలుసా అని నిలదీసి అడుగుతున్న ప్రశ్నలు. ఈ సవాల్‌ను స్వీకరించి సమాధానాలు చెప్పటానికి మానవుడు ఏనాడో సంసిద్ధుడయ్యాడు. కాని పోరాటం మాత్రం ఈ నాటికీ తేలలేదు. బహుశా ఇది తేలితే జీవితం జడప్రాయమవుతుందేమో! యుగయుగాలుగా ప్రశ్నలకు సమాధానాలు, సమాధానాలకు తిరిగి ప్రశ్నలు— వాటికి మళ్లీ సమాధానాలు, ఈ సమాధానాలకు తిరిగి .... ఇలా ఈ సమరం శాశ్వతంగా కొనసాగటంలోనే జగత్స్వరూపం దాక్కొని ఉన్నదేమో! ఈ ప్రశ్నలకు సమాధానం ఇదేనేమో! లేకపోతే, ఈసమరంలోనే ఏవో అనిర్వచనీయానందానుభూతులు సిద్ధిస్తూ ఉండకపోతే ఇది ఇలా చిరజీవి ఎలా కాగల్గుతుంది? ఏమో! ఎలా చెప్పటం? చెప్పటానికి ఏటో ఒకటు తేలిపోతే ఇంతగా చెప్పకోవటందేనికి? పోనీ, ఈసృష్టికి పరమార్థమేమిటో అలా వదిలేసి దీని పరిణామమైన తేలిందంటామా? దీనికిమాత్రం తక్కువ వాదాలున్నాయా? ఎన్నెన్నో మతాలు, ఎన్నెన్నో పురాణాలు, ఎందరెందరో శాస్త్రజ్ఞులు, ఎన్నెన్నో సృష్టి పరిణామ క్రమాలను చెప్పారు, ఒకరు ఔనన్నది మరొకరు కాదన్నారు, ఒకరు నిలబెట్టిన రూపాన్ని మరొకరు ఉప్పున వూది వేశారు. ఒకరు చూపిన మార్గంలో మరొకరు అతుకులు గతుకులు చూపెట్టారు. ప్రస్తుత గ్రంథ రచయిత శ్రీ గొట్టిపాటి సుబ్బరాయలు గారికి ఇదంతా ఒక్కసారి మనోవీధిలో మెరుపు మెరిసినట్లు జిగేలు మనిపించినట్లున్నది. తత్త్వచింత క్రమ్మినట్లున్నది. ఆలోచన ప్రారంభమైంది. అనుభవం తోడైంది, ఆత్మవిశ్వాసం అండగా నిలిచింది, ఈప్రయాణం త్రాడుతెగిన గాలిపటం కాకుండా పరిణామవాదం ఆలంబనమైంది. సాహితీతృష్ణ నెట్టుకొని వచ్చింది. 'వికాసభారతం' ఆరంభమై 'ఆదిమపర్వం' పద్యాకృతిగా ఆవిర్భవించింది.

"గ్రహ తారకలు, తరులు గిరులు, అరణ్యాలు, నదీనదములు, పశుపక్ష్యాదులు అన్నిటికీ న(గ)గామిగా, అధిష్ఠాతగా ప్రవర్తకుడు, ప్రచోదకుడుగానున్న మానవుడు తరతరాల చరిత్ర బరువు క్రింద నడగిన తన అద్భుతావహ గాథను, చెవులున్న వినుమని, కనులున్న కనుమని, హృదయపుటలను విప్పి నాటినుండి . టివరకు గల తన యాత్రా పరిక్రాంతిని పూసగ్రుచ్చినట్లు" చెప్ప నారంభించాడు, 'సామాన్య మానవుని స్థాయిలో'.

"ఉక్కు శనగల వంటి మాటల నుపయోగించి ఉక్కిరిబిక్కిరైన పాఠకుని నుండి ఉద్భ్రాంత భావాలతో కూడిన ప్రశంసా వాక్యాలను కానుకగా తీసుకోవాలనే మోజు" తనకు లేదన్నాడు కవి. "తెలుగు ప్రజానీకంతో తెగని తీరని సంబంధాన్ని ఏర్పరచుకొన్న మాటలను పరాయివాటిగా పాటించడం భావ్యంకాదు" అన్నాడు. "వ్యాకరణ సంబంధమైన కట్టుబాట్లను పాటించక పోవడంలోను జంకులే" దన్నాడు. "అభిప్రాయాలకు అరలు తెరలు గట్టి అగుపడకుండా చేసే అలవాటు" తనకు లేదన్నాడు. ఇంతెందుకు "తెలుగు ప్రజ వాడు మాట నా వెలుగుబాట" అని బాకావేసి "నమ్మకమ్మున్న భావాల నా పొలానబండు ధాన్యమ్ముగా నెంచి ప్రజలముందు" ఉంచుతున్నానని ముందుకు వచ్చాడు.

రచయిత తన రచనా విధానాన్ని గురించి చెప్పుకొనటం అవసరమైంది కనుకనే ఇంతగా వివరించాడు. ఈరచనా ప్రణాళికను గ్రహించి గ్రంథం తెరిస్తే ఇది మరింత ఆస్వాదనీయమవుతుందని చెప్పటానికే ఇదంతా ఇక్కడ అవసరమైంది. కవి ప్రణాళిక చాల పెద్దది. మొత్తం 16 పర్వాలతో 'వికాసభారతం' పూర్తి అవుతుందట. ప్రస్తుత గ్రంథం అందులో ఆదిమ పర్వం మాత్రమే . ఒక్కమాటలో చెప్పాలంటే ఇది మానవ సంస్కృతి వికాస చరిత్ర, సమీక్ష. పద్యకావ్యానికిఅంతతేలికగాలొంగే ఇతివృత్తంకాదు. ఈయన పండితుడుకాడు. పట్ట భద్రుడుకాడు. ప్రకృతి పరిశీలకుడు. కావ్యరచన తానై శ్రమించి స్వశక్తితో నేర్చుకొన్నాడు. 'విశ్వమే పాఠశాల', విషయ సేకరణ గావించాడు. 'గుడిగ గ్రంథాలయమ్ము నెంచి పదిమైళ్ళు ప్రతిదినమ్మేగి' గ్రంథాలు చదువుకొన్నాడు. "గాంధీజీ బోధనలు కర్ణపుటములందు జొరబడ విద్యయనమ్ము గట్టిపెట్టి యుద్యమ వీధులబట్టి" నడిచాడు ఫలితంగా "పెరిగిపోయిన అప్పులపేరనాస్తి కరిగిపోవ కాలమును మల్లుకొను శక్తి చాలక గోసె నెగజెక్కి వ్యవసాయ కూలి యుపుచు సేరు గింజల కితరుల చేలవెంట దిరిగి"చెమటోడ్చాడు. గ్రంథరచనకు తనకున్న అర్హతలను గురించి ఎవరైనా ప్రశ్నిస్తారేమోనని అనుకున్నాడు గాబోలు. "తెలుగు ప్రజవాడు మాట నా వెలుగుబాట" అంటూ చాల గడుసరి సమాధానమిచ్చి తొలగిపోయాడు. ఈదృష్టితో పరిశీలించినప్పుడు వికాస భారత రచనలో రచయిత సఫలీకృతుడయ్యాడని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కవి తీసుకున్న ఇతివృత్తం పరిణామవాదం. అందులోనూ 'డార్విన్' సిద్ధాంతంవైపుకే మొగ్గు చూపించారు. ఈ దృక్పథంతో అంగీకరించ జాలని వారు చాలామంది ఉంటే ఉండవచ్చు. మానవసంస్కృతి వికాస వివరణకు యింతకంటే మార్గం లేదనేవారూ వుండవచ్చు. కవిగా శ్రీ గొట్టిపాటి కృషిని ప్రశంసించడంలో మాత్రం ఎవరికీ సంకోచం ఉండదు. కవి తనను గురించి చెప్పుకొన్న మాటలన్నీ అక్షరాలా సత్యమని నిరూపించాడు ఈ కృతిలో. ఉదాహరణకు 'తెలుగుప్రజవాడు మాట నా వెలుగుబాట' అన్నది కవిచేసిన ప్రతిజ్ఞ అని అనుకొన్నాం దానిని ఎంత చక్కగా రుజువు చేసికొన్నారో చూడండి:

"ఇల్లు చిక్కదిద్ది ఒంటి పేర్చి బెత్తె
'తీర చిక్కి కింత పెట్టి పోసి
''కందువ కనుబొమ్మ పెట్టి ఇడ్చి ..డ.ఏ.

ప్రబదుకుచుండిరి గౌరవ ప్రదముగాను'
'బెత్తపుం దెబ్బలోకవ్వూట బత్తెమయ్యో'
'శీడుబడెతోట మాబువ్వ బెల్లమయ్యో'
'పేరు పెంపుల గనుచుండె నూరునాట'

విశ్వమనే పాఠశాలలో తప్ప మరొకచోట నేర్చుకొనే ప్రయోగాలా ఇవి? ఇలాంటి చవులూరించే నానుడులు, జాతీయాలు సామెతలు లేని పుట యీపుస్తకంలో లేదని చెప్పవచ్చు. ఇవి సామెతల పుస్తకాలలో ఏరుకొని ఎన్నుకొని ప్రయోగించినవి కావనటానికి అవి ఏసందర్భంలో ఎంత పొందికగా కవి వాడాడో గమనిస్తే చాలు. నానుడులు, సామెతలు రచనకు అందమిచ్చి పటిమను లోగొనగలవే అయినా వాటిని బలవంతాన ఈడ్చి తెచ్చి కట్టివేస్తే అసొంపులేక పోగా వెక్కిరించినట్లు కనిపిస్తుంటవి. వీటిని ఏసందర్భంలో వాడుకోవాలో 'బాక్ గ్రౌండుగా' ఎలాంటి శబ్దజాలం ఉంటే ఇవి రక్తికడతాయో రచయిత గ్రహించ గలగాలి. ఇందులో 'గొట్టిపాటి' దిట్ట.

శబ్దాల రవళితో చక్కిలిగింతలు పెట్టటం కూడా ఈకవికి తెలుసు.

ప్రకృతి పురుషులు ఘర్షణ పడినవేళ
దొరలి యురలిన శక్తులు పొరలి తరలి
మాయజీవిత లీలల తేయు గలిపినవట.

పదాల పొహళింపు అంటే ఇదికాదా!

పద జాలంలో ఎంత తెలుగుతనం చూపించగలడో అలంకారం నిర్మించటంలో అంత రైతుతనం చూపగల శక్తి ఈ రచయితకున్నదనటానికి ఈక్రింది ఉదాహరణ చాలునను కొంటాను.

'నమ్మకమ్మున్న భావాల నా పొలాన
బండు ధాన్యమ్ముగా నెంచి ప్రజలముందు
నుంచితిని స్వీకరించ ఏ దంచునెడల
నూకలగునంచు మానవిగాకొండె'

ఈభావాలు అయన పొలంలో పండిన ధాన్యమట. తాలుకానీయండి—తప్పకానీయండి లేక దంచితే నూకలైపోయే నాసిరకం కానీయండి, తనకు నిమిత్తం లేదట. సొంత చేనిలో పండిన ధాన్యంమీద రైతుకుండే మమకారం అలాంటిది !

శబ్ద చిత్ర రచనలో ఈయనిది అందెవేసిన చేయి. ఏ శబ్దం వెంట ఏ శబ్దం రావాలో, వీరికి మరొకరు చెప్పనవసరం లేదు.

"ఉన్నయుట్టులుండి యుస్సని బుస్సని
మూల్గి నీల్గి ముక్కి మూలకొదిగి
డొక్కలందు తలను దూరిచి యొకప్రక్క
కొరగిల్లి మరల బొరగిల్లి
పొర్లుకొని లేచి కూర్చొని బొమలు ముడిచి
కన్ను లరవిచ్చి ప్రక్కల గలయజూచి
కాళ్ళు జాడించి యొకవరి ఒళ్ళు విరిచి
చేతులం దూర్చె గడ్డపు చిక్కులోన."

ఇందులో నిత్యం మన చెవులకు వినపడని శబ్దం ఒక్కటైనా లేదు. అర్థంకోసం ఆలోచించవలసినమాటకూడ లేదు. అన్నీ సాధారణమైన మాటలే. కవిచేయి తగలగానే వాటి కొక కొత్తకళ వచ్చింది. వింత కాంతి కలిగింది. ఝురీవేగంతో ఝుడిలిస్ఫూర్తితోపరుగులుదీసిన ఇలాంటిపద్యాలు పుట్టాలు 'వికాసభారతం'లో ప్రతిచోటా పాఠకుణ్ణి తమతోపాటు తీసికొనిపోతుంటాయి. ఎంత పెద్ద భావాన్నయినా చిన్న చిన్న మాటలతో సూటిగా సహజంగా చెప్పగల్గడం ఈకవి ప్రత్యేకత. చెప్పదలచుకొన్న భావానికి తగిన ఛందస్సు, దానికి తగిన భాష ఈయనకు కరతలామలకాలు. ఏదీ అసహజమనిపించదు. భావంగానీ, భాషగానీ ఎరువు తెచ్చుకొన్నట్లు అనుమానంకూడా రాదు. అసలు ఇలాంటి అనుమానాలు ఉత్పన్నం కావటానికి ఎడమీయని ముగ్ధమోహనత్వంలో పాఠకుణ్ణి ముంచివేస్తాడు.

ఆదిమ మానవుడికి భాష రాదు. అంతమాత్రాన అతని వ్యాపారాలకు అడ్డంకు ఏర్పడిందా? శరీరంలోని కరచరణాద్యంగాలన్నీ ఎంతో చక్కగా మాటాడగలిగినప్పుడు ఒక్క నోరు మాటాడకపోతే లోటు అవుతుందా?

"చూపులో వూపులో నిల్చు మోవులోను
తావులో కాలుసేతుల చావులోను
బొమలముడిలోను భావము ల్వెలికికొనుచు
నెదుటివారల హృదయాల నెరుగుచుండె."

కవిత్వవిషయకంగా కవి చూపిన ఈ రసవద్రచన ఎంత శ్లాఘ్యమో కవి ప్రదర్శించిన దృక్పథం అంత ప్రశంసనీయంగా ఉన్నది. తనకు నచ్చిన వాదాన్ని చెప్పే సందర్భంలో ఇతరులను నొప్పించకుండా వినయంగా నడచిపోతాడు రచయిత. ఇంతకు మించి మార్గంలేదని అనడు; తన వాదం తప్ప మిగిలినవి కూపస్థమండూకా లని నిందించడు. సృష్టిపరిణామం గురించి మతాలు చెప్పిన వివరణలతో రచయితకు అంగీకారం లేనట్లున్నా ఉదాత్తతకు భంగం వాటిల్లని మార్గంలోనే నడుస్తుంటాడు కాని, కయ్యానికి కాలుదువ్వినట్లు కవ్వించడు. భాష, కవిత్వాల విషయంలో కూడా కవిదృక్పథం ఇంత విశాలంగా ఉన్నది. వ్యాకరణాల సంకెళ్ళతో భాషను బంధించటం తన కిష్టం లేకపోయినా శబ్దాడంబరంలో అర్థహీనమైన రచనచేయడం తనకు సమ్మతంకాకపోయినా ఇంచుమించు అన్ని రకాల రచయితల పోకడలను ఆస్వాదించి అభినందించగల సంస్కారం ఈకవి కున్నది. కవిస్తుతిలో ప్రస్తావించబడిన పేరులే ఈవిషయం స్పష్టం చేస్తున్నవి. సాహితీసంస్కారసంపన్నులకు ఇంతకంటె అభినందించదగిన దేముంటుంది? కవి చూపించిన వినయంచేతగానీ, వాడిన భాషవలన గానీ, గడుసరితనంచేతగానీ కవిలోని లోతుపాతులు వెంటనే తెలియక పోయినా ఆలోచించుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. సిద్ధాంతికంగా ఈ రచయితకు గల లోతుపాతులు గ్రహించటానికి ఈ క్రిందిపద్యం తరచి చూచుకొంటే చాలు:

"రాజకీయమ్ముగా 'గాంధి' 'రాయ్' వాకు
నొక్క రొకమారు మరియొక రొక్కసారి
మీదిచేయిగా కనిపించి గౌరవము చూరగొన్నా
రని రచయిత చెప్పుకొన్నాడు. 20వ శతాబ్దంలో భారతదేశం ప్రపంచానికి అందించిన స్వతంత్ర విచారధారగలవ్యక్తులు వీరిరువురే.రాజకీయాలలో, ఇంక ఇతరరంగాలలో వీరికంటే ప్రజలదృష్టిని ఆకర్షించినవారు ఎందరున్నా విశిష్టమైన సిద్ధాంతాన్ని నిర్మించిన భారతీయులు ఈ శతాబ్దంలో గాంధీ, రాయ్ మాత్రమే. వారి మార్గాలు మనకు అనుసరణీయాలైనా కాకపోయినా ఇది కాదనలేని సత్యం. వికాసభారత రచయిత ఈ సూక్ష్మార్థాన్ని గ్రహించారు కనుకనే పై పద్యం చెప్పుకోగలిగారు.

వ్యాకరణాన్ని ప్రమాణంగా ఎంచి విమర్శించబూనితే దీనిలో ఎన్నైనా తప్పులు చూపించవచ్చు. ఈతప్పులు కావాలని చేస్తున్నానని రచయిత చెప్పుకొంటుండగా అలాంటి విమర్శ చేయబూనటం సమంజసం కాదుగదా! కవిహృదయాన్ని, ఆశయాన్ని గమనించకుండా మన మన దృక్పథాలతో విమర్శించబూనటం సాహిత్య విమర్శకులకు ఉచితంకాదేమో!

త్వరలోనే శ్రీ గొట్టిపాటి మిగిలిన పర్వాలు కూడా వెలువరించి ఆంధ్రసరస్వతిని నూతనాలంకారాలతో శోభింపచేయగలరని ఆశిద్దాం.

—జాస్తి జగన్నాథం

★చదరంగం★

ఆల్బిన్ చటార్డ్ దాడి

ఫ్రెంచి రక్షణలోని క్లాసికల్ పద్ధతిలో ఆల్బిన్—చటార్డ్‌దాడి ఒకఉపశాఖమాత్రమే. క్లాసికల్ పద్ధతి ఆడదల్చుకొన్నవారు ఈదాడిని తెలుసుకొనుట మంచిది. లేనిచో బంటువచ్చిన దను భ్రమతో దానిని పుచ్చుకొని చిక్కులలో పడవచ్చు.

1. బ—రా 4	బ—రా 3
2. బ—మ 4	బ—మ 4
3. గు—మశ 3	గు—రాశ 3
4. శ—రాగు 5	శ—రా 2
5. బ—రా 5 (రా)	గు—మ 2
6. బ—ఏరా 4	

ఇచ్చట బంటు చంపుడు ఇచ్చి, తెల్లబలము అవలంబించు క్రమమునే ఆల్బిన్—చటార్డ్ దాడి అందురు.

.....	6. శ×శ
7. బ×శ	మ×బ
8. గు—ఏ 3	మ—రా 2
9. గు—శ 4	బ—మఏ 3

లేనిచో 10. శ—గు 5 ఆడబడును. కావున ఇది ముఖ్యం.

10. మ—గు 4	రా—శ 1

ఇచ్చట 10..... బ—రాగు 3 కన్న ఇది మెరుగు, దానివల్ల వచ్చుక్రమం:—10.... బ—రాగు 3 11. 0—0—0, బ—మశ 4 12. మ—గు 3, గు—గు 3 13. బ×బ, మ×బ 14. శ మ 3, మ×శ 1.

11. 0—0—0	బ—మశ 4
12. శ—మ 3	బ—బ

ఈ పై చెప్పబడిన రక్షణ పద్ధతి బాగా తెలిసికొని ఉన్న, నల్లబలము 7 వ ఎత్తులో బంటును పుచ్చుకొన వచ్చును.

ఈ దాడినందు బంటు పుచ్చుకొనకుండ ఆడుటకు పీలగుక్రమము.

మొదటి అయిదు ఎత్తులు పైన చెప్పబడినవే.

6. 7. బ—ఏరా 4	బ—మఏ 3
7. 2. మ—గు 4	రా—శ 1
8. బ—శ 4	బ—మశ 4

ఇచ్చట ఆటలో జిగిబిగి పరిస్థితి కల్పించ దలచిన నల్లబలము 8...బ—ఏరా 4 ఆడవచ్చు అప్పుడు 9. మ—ఏ 3, బ—రాశ 3 10.బ×బ బ×బ 11. మ×రాబ, గు గు 3 12. రా—రా 3, బ×శ 12. (ఏ) బ×బ.....

9. గు—శ 3	గు—మశ 3
10. 0—0—0	బ—మగు 4
11. శ×శ (షా)	గు×శ
12. బ—ఏ 5	బ—ఏ 3

ఈ క్రింద ఇవ్వబడిన ఆటలో పైదాడి పద్ధతి అవలంబించబడింది. ఇందువల్లబలము బంటు పుచ్చుకొన కుండ సరియగు రక్షణపద్ధతి ఏర్పరచుకొనెను. కాని తెల్లబలము దానిని బేధించుటకు ఉత్తమ మార్గం చూపెట్టెను.

గేము నెంబరు 8.

1. బ—రా 4	బ—రా 3
2. బ—మ 4	బ—మ 4
3. గు—మశ 3	గు—రాశ 3
4. శ—రాగు 5	శ—రా 2
5. బ—రా 5 (రా)	గు—మ 2
6. బ—ఏరా 4	బ—మశ 4
7. శ×శ	రా×శ (అ)
8. బ—శ 4 (ఆ)	మ—గు 3 !
9. గు—శ 3 (ఇ)	గు—మశ 3 (ఈ)
10. గు—ఏ 4	మ—ఏ 4 షా
11. బ—శ 3	బ×బ
12. బ—మగు 4	మ—శ 2 (ఉ)
13. గు×బ	బ—మ ఏ 3
14. ఏ—ఏ 3	గు—గు 3
15. గు—మశ 5	శ—మ 2
16. బ—ఏ 4 (మ)	ఏ—రాగు 1
17. బ—మఏ 5	గు—శ 1
18. ఏ—రా 3	గు (శ 1)—ఏ 2
19. గు—శ 3	బ—రాగు 3
20. మ—మ 2	శ—శ 1
21. మ—రాశ 2	బ—ఏ 4
22. మ—గు 3	రా—రా 1
23. రా—శ 2	గు—రా 2
24. శ—మ 3 (ఊ)	శ—మ 2
25. రా—గు 1	శ—గు 4 (క)
26. శ×శ షా	గు×శ
27. ఏ—మ 3	గు—ఏ 2
28. ఏ (1)—మ 1	గు (ఏ 2)—శ 3
29. మ—శ 2	రా—శ 1
30. గు—గు 5	మ—శ 1
31. బ—శ 4!!	రా—గు 2 (గ)
32 బ×బ	గు×(మ)బ
33 ఏ—శ 5 (గు)	బ×బ
34. ఏ×గు	బ×ఏ
35. బ—రా 6	బ—శ 3
36 గు—శ 7	గు—రా 2
37. మ—మ 4	గు—శ 3
38. మ×(మ) బ	ఏ—మ 1
39. గు—మ 7	రా—గు 3
40. ఏ—రాశ 1	గు—రా 2
41. మ—మ 4!	ఓటమి అంగీకరించెను.

నోట్సు

(అ) మ×శ కన్న ఇదేమెరుగు. అట్లయిన 8. గు—గు 5 బాధించును.

(ఆ) ఇచ్చట 8. మ—గు 4 మెరుగు. అప్పుడు—8. రా—శ1,9 బ×బ!,గు×(రా) బ 10. మ—గు 3, గు(4)—మ 2, 11. 0—0—0, గు—మశ 3 12. బ—శ 4, గు—రా 2, 13. బ—ఏ 5

(ఇ) ఇప్పుట గు—ఏ 4 వేయవలయును. లేనిచో బంటుపోవును.

(ఈ) నల్లబలము మ×(గు)బ ఆడవచ్చు. అప్పుడు 10. స. ఏ 4, మ—గు 5 షా, 11. బ—శ 3, మ—ఏ 4 వేసి బంటును నిలపెట్టుకోవచ్చు.

(ఉ) ఇచ్చట 12...... గు×గుబ ఆడవచ్చు. అప్పుడు 13.బ×గు, మ×బ షా 14. రా—శ 2, బ—మగు 4 !

(ఊ) గు—శ 4 వేసిన ఆ గుర్రమును చంపుటకు. బలియమైన తెల్లశకటును చంపుడు ఇచ్చినను, ఇచ్చట నష్టంలేదు. తెల్లగుర్రమునకు స్వేచ్ఛకల్గును. నల్లమీద నల్లగడులలో వీటికి పిలగు స్థానము ఏర్పరచి, నల్లబలము ఆటను బాధించవచ్చు.

(క) తతశకటును చంపుడు ఇచ్చుట మంచిది కాదు. రక్షణయందు దీని ఉపయోగం ఎక్కువ.

(గ) ఇచ్చట బ×బ ఆడిన 32. ఏ—మ 7... గు×బ 32. ఏ—గు 3, గు(2)—శ 3, 33. బ×బ, బ×బ 34. బ—రా 6!

— పి. ఆర్. శాస్త్రి

తారాబలం-చంద్రబలం

10—9—1961 మొదలు 16—9—1961 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో శుక్రుడు. సింహంలో రవి రాహువులు. కన్యలో బుధ కుజులు. మకరంలో గురు శనులు. కుంభంలో కేతువు. సింహ కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు :—

బంగారం నిలుకడ, వెండి స్వల్పతేజీ, నూలు వస్త్రములు మందం, నూనె విత్తనములు మందము, పసుపు నిలుకడగా ఉండి తేజీకి పోగల సూచన.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఎవరు ఎన్ని విధాల చిక్కులు కల్పిస్తున్నా, మీ అదృష్టాన్ని తొలగింపలేరు. కాకున్న కార్యభారం కొంచెం అధికం. దేహసౌఖ్యం తక్కువ. ఆర్థిక స్థితియు మీ శక్తిని పరీక్షిస్తుంటుంది. ధైర్యం విడువవద్దు. క్రమంగా మీ ఆలోచనలు కలసివచ్చి, యత్నకార్యములు సమకూరుతాయి. అప్పోసొప్పో ఆసమయానికి అందుచు అవసరములు తీరుచుంటాయి. వ్యావహారిక రంగంలో మీదే పై చేయిగా ఉంటుంది. అధికారుల ఆదరాభిమానాలను సంపాదించకలుగుతారు. ఉద్యోగాలలో జాగ్రత అవసరం. నౌకరులను నమ్మరాదు. వేతనాభివృద్ధితో స్థానచలనం కాగల అవకాశాలున్నాయి. పెట్టుబడులగూర్చి కొంచెం శ్రమపడ్డా లాభదాయకం మీవ్యాపారం కలసివస్తుంది. ఖర్చులు పెరిగే సమయం. సమర్థించుకో గలుగుతారు. సామాన్య యిబ్బందులు పొడసూపుచు కుటుంబవిషయాలు కొంచెం చీకాకు పరుస్తాయి. బంధుమిత్రులతో విరోధం ఏర్పడింది. ప్రయాణాలు పాద్యమైనంతవరకు విరమించాలి.

వృషభం

(కృత్తి.2, 3, 4 పా., రోహి, మృగ. 1,2 పా.)

ముందుగనే అవును కాదన్న ఆలోచనలు మానాలి. దృఢచిత్తంతో కార్యోన్ముఖులుకండి. ప్రయత్నం వృథాపోదు. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సాహిత్య రంగంలో ముందడుగు వేస్తారు. మీవాదనలు నెగ్గుతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. అనుకూలమార్పులతో మీ ఉద్యోగ, వ్యాపారములు ముందుకు నడుస్తాయి.అభివృద్ధికార్యక్రమాలు కొంతవరకు అనుకూలంగా కలిసివస్తాయి. మిత్రుల సలహాలు నమ్మతగ్గవి కావు. కష్టమో, సుఖమో ప్రతి విషయాన్ని స్వయంగా సమర్థించుకోవడం మంచిది. స్పెక్యులేషన్‌ఫలించదు. ఇంతకుముందు కన్నా ఆర్థికస్థితి కొంత మెరుగ్గా ఉంటుంది. విలువగల వస్తువులుకొంటారు. డబ్బు సహాయం కోరే బంధుమిత్రుల వత్తిడి అధికమవుతుంది. ఇచ్చినా ఇవ్వకపోయినా నిష్ఠురములు తప్పవు. స్నేహరూపంలో తొందరపడి నూతన వ్యక్తులతో చేతులు కలపడం అంత మంచిది కాదు. వేషభాషలు జూచి మోసపోవద్దు. సుఖప్రదంగా గృహస్థజీవితం గడిచిపోతుంది.

మిథునం

(మృగ. 3,4 పా.,ఆరుద్ర,పున.1, 2, 3 పా.)

ఏదోవిధంగా సరిపుచ్చుకొని పోవడం,సంతృప్తి చెందడం తప్ప ఆలోచనలు అందిరావడం, సుఖపడటం అనేది కనిపించదు. నిరుత్సాహపడకుండా ప్రయత్నం మానకుండా మంచితనంతో యత్నకార్యముల సమకూర్పు కొనుచు ముందుకు నడుస్తారు. ధన విషయంగా బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు రాకుండా చూచుకోవాలి. ఇతరుల పై ఆధారపడినపనులలోనిదానంతప్పదు. ఎదుట ముఖస్తుతి చేయువారు చేతలకు దూరంగా ఉంటారు. అట్టివారిని నమ్మి భారాన్ని పెంచుకోవద్దు. వ్యవహారిక సమస్యలు ఎటూ తేలక వేధిస్తుంటాయి. ఉద్యోగ, వ్యాపారములలో వ్యతిరేక వాతావరణమే ఎక్కువగా కనిపిస్తుంది. కష్టనష్టాలు కల్గకుండా మీబుద్ధిబలంతో సమర్థించుకోగలుగుతారు. అనుకున్నంతగా ఆదాయం కలసిరాకపోయినా అవసరములకు లోటులేకుండా జరిగిపోతుంది. కుటుంబ సమస్యలు ఒకదారికివచ్చి సుఖ సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

మీ పనులు మీరు చక్కబెట్టుకోవడమే కాకుండా సాటివారి చిక్కులను కూడా పై బెట్టుకొనిసమర్థించవలసి వస్తుంది. వ్యావహారిక, రాజకీయ రంగాలలో పేచీలు అధికంగా కనిపిస్తాయి. ఏసందర్భములోనైనా కలహప్రసంగాలురావచ్చు. మీఉద్రేకం అదుపులో పెట్టుకొని కార్యాన్ని సాధిస్తారు. అవసరాన్నిబట్టి విరోధులు కూడా నిన్నుమ్మల అనుసరించవలసిన అగత్యం కలుగుతుంది. రహస్యం కాపాడుకోవాలి. ఉద్యోగ, వ్యాపారాలలో కార్యభారం అధికమవుతుంది. ఎంతటి శ్రమనైనా భరిస్తూ మీకర్తవ్యాన్ని జయప్రదంగానిర్వహిస్తారు.దక్షులనిపించు కుంటారు. ఇతరుల సలహా సంప్రదింపులు ఏమాత్రం పనికిరావు. మీకు న్యాయమని తోచిన ఏదంగా ముందుకు పొండి. సర్వ శుభములు సమకూరుతాయి. ఆర్థిక యిబ్బందులను ఏదోవిధంగా సమర్థించుకోలుగుతారు. ఆరోగ్యం కాపాడుకొనుట అన్నిటికంటె ముఖ్యం. కుటుంబ విషయాలలో స్వల్ప చీకాకులు తప్పవు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1పా.)

బంధుమిత్రులు బహురీతుల మీసహాయ సంపదలను అర్థిస్తూ వత్తిడి కలిగిస్తుంటారు. స్వవిషయంలో చిక్కులు కనిపిస్తున్నా పరోపకారానికి వెనకాడరు. ముందు వెనుకలు చూడకుండా పుణ్యకార్యాలకు ధారాళంగా ఖర్చు చేస్తారు. వ్యావహారికంగా కొన్ని యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. వాదనవొద్దు. సాధనయే ప్రధానంగా చూచుకోవాలి. మంచితనంతో చిక్కులను సమర్థించుకోలుగుతారు. పేచీలు తొలగి రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆగిపోయిన మీ అభివృద్ధి కార్యక్రమాలు అనుకూలంగా ముందుకు సాగుతాయి. ఉద్యోగ, వ్యాపారాలలో అనుకొన్నంతగా ఆదాయం పెరుగకపోయినా గౌరవంమాత్రం పెరుగుతుంది. మూఢవిశ్వాసాలు, మించిన యోచనలు ఇప్పటికైనా తగ్గించాలి. శుభముల గూర్చి ప్రయాణాలు జరుగుతాయి. సుఖ సంతోషాలతో కుటుంబ విషయాలు జరిగిపోచుంటాయి. స్థలమార్పుకు చేయు యోచనలలో నిదానం అవసరం.

కన్య

(ఉత్తర2,3,4 పా., హస్త,,చిత్త 1,2 పా.)

పరిస్థితులు మిగుల అస్పష్టంగా కనిపిస్తాయి. తొందరపడి ఏవిషయంలోనూ కర్తవ్యం నిర్ణయించుకోకూడదు. మార్పునుబట్టి ఎప్పటికప్పుడు ఆలోచించుకొని కార్యరంగంలోకి దిగవలసి వస్తుంది. వృత్తి ఉద్యమాలలో మిమ్ము లను ముందుకు రానీయకూడదనే అసహనపరుల సంఖ్య అధికమవుతుంది. అట్టివారు మీ ఆలోచనలు సాగనీయక నిరుత్సాహ పరుస్తుంటారు. తప్పుడు సలహాలిచ్చి మార్గాన్ని తప్పింపజూస్తారు. ఎవరి సలహా సంప్రదింపులకు ఎదురు చూడక స్వబుద్ధితో సాగిపోవడం మంచిది. వ్యావహారిక రాజకీయ రంగాలలో మీ ప్రయత్నములు అనుకూలంగా కలిసివస్తాయి. ఉద్యోగ వ్యాపారములు అభివృద్ధికరమార్పులతో ముందుకు నడుస్తాయి. మీశ్రేయోభివృద్ధికి గొప్పవారి ప్రోత్సాహం అభిస్తుంది. డబ్బుకొరకు చేయు ప్రయత్నం కలసివచ్చి యిబ్బందులు తీరుతాయి. ముందుముందు లాభించగల కార్యక్రమాలకై అధికంగా ధనవ్యయమవుతుంది. కుటుంబవిషయాలలో సామాన్య యిబ్బందులు పొడసూపుచు మనశ్శాంతికి భంగం కలిగిస్తుంటాయి.

తుల

(చిత్త3, 4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఆలోచనలన్నీ అందివచ్చినట్లే అగుపిస్తూ ఆఖరు క్షణాన అశాభంగం కలిగిస్తుంటాయి. మాటలతో మురిపించేవారు చేతలకు చాలా దూరంగా వుంటారనే విషయం అనుభవంతో తెలిసికోగలుగుతారు. వ్యావహారికసమస్యలు ఎటూ తేలక వేధిస్తుంటాయి. ఎప్పటి కప్పుడు నూతన విధానాలను ఆలోచించవలసివస్తుంది. బాహ్య విషయాలుమాత్రం గౌరవప్రదంగా సాగిపోచుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఉద్యోగవ్యాపారములలో కొంత అనుకూలత, శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక స్థితి యింకను ఇంతవరకుండునట్లు గొప్పగా ఉండును. ఊరణలేని ఖర్చులు మీ అవసరములగూర్చి యిబ్బందిపడవలసివస్తుంది. అనారోగ్యములు అభిప్రాయభేదాలు తొలగి కుటుంబంలో మనశ్శాంతి లభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

గ్రహస్థితి మీకు అనుకూలంగా ఉంది. నవ్యమార్గాలలో మీ ఆలోచనలు కొనసాగి సత్ఫలితాలన్ని యిస్తాయి. సమర్థతకు తగిన అవకాశములు లభిస్తాయి. మిత్రుల సలహాలు పనికిరావు. స్వబుద్ధితో సాగిపోవడం మంచిది. మీ అభివృద్ధి కార్యక్రమాలు ఉత్సాహంగా ముందుకు జరుగుతాయి. గొప్పవారి ప్రోత్సాహాహాకారములు లభిస్తాయి. ఉద్యోగములో అభివృద్ధికర మార్పులు వస్తాయి. అధికారం పెరిగే యోగ్యత ఉంది. ప్రయత్నించండి మీ శ్రమ వృథాపోదు. వ్యాపారములు లాభదాయకంగా ముందుకు నడుస్తాయి. ఆదాయం పెరుగుతుంది. నూతన నిర్మాణాది శుభకార్యాలోచన లనుకూలంగా కలసివస్తాయి. సాధ్యమైనంతవరకు ప్రయాణాలు తగ్గించి ఆరోగ్యం శ్రద్ధగా కాపాడుకోవాలి. కుటుంబవిషయాలలో అన్యోన్యతా సంతృప్తి, సుఖము, శాంతి లభిస్తాయి. శుభములుగూర్చి ఖర్చులు పెరుగుతాయి. స్నేహాలు, మూఢవిశ్వాసాలు, గాఢానురాగాలు పనికిరావు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

క్రమంగా మీ పరిస్థితులలో అనుకూలములు, అభివృద్ధికర సూచనలు కనిపిస్తాయి. ఎదర్కొనే ఆటంకాలు మనశ్శాంతిని భంగం కలిగిస్తాయి. శక్తి సామర్థ్యాలను గుర్తించుకొని ఆలోచిస్తాం. విధానా ముందుకు పోగలుగుతారు. వ్యావహారిక రాజకీయ రంగాలలో మీ ప్రయత్నము అనుకూలంగా కలిసి వచ్చి మనశ్శాంతిలభిస్తుంది మాట పట్టింపులు మాత్రం తగవు. ఓర్పుతో మీకార్యాలను చక్కబెట్టుకోవాలి.మీ శ్రేయోభివృద్ధికిగొప్పవారిప్రోత్సాహ-సహకారాలులభిస్తాయి. సామాజికంగా ఏదో రూపంలో కలహప్రసంగాలు వస్తాయి. ఉద్రేకం పొందే సమయం కాదు. ఉద్యోగములో మీ సమర్థత స్ఫుటపడుటసాటివారిలో గౌరవం లభిస్తుంది. హోదా పెరిగే అవకాశములుగపిస్తాయి.ప్రయత్నం ఫలిస్తుంది. వ్యాపారంలో పెట్టుబడులు చాలని లోపం కనిపిస్తుంది. అయినప్పటికీ మీ బుద్ధిబలంతో స్వల్ప లాభాలను సమకూర్చుకో గలుగుతారు. ఆదాయానికి మించిన ఖర్చులు. ఏదోవిధంగా యిబ్బందికి గురి కాకుండా సమర్థించుకోలుగుతారు. కుటుంబంలో మనశ్శాంతి లభిస్తుంది.

మకరం

(ఉత్త. 2,3,4 పా.,శ్రవణం, ధనిష్ఠ 1,2పా.)

కార్యభారం అధికం. సంబంధంలేని కార్యక్రమాలు పైబడుచు భారాన్ని పెంచుతాయి. విశ్రాంతిలేక ఆరోగ్యం లోపిస్తుంది. ధైర్యము, పట్టుదల మిమ్ములను ముందుకు నడుపిస్తుంది. యత్నకార్యములు అనుకూలంగా కలిసివస్తాయి. సమాజంలో మీ మాటకు ప్రాధాన్యత హెచ్చుతుంది. ఇంతకుముందు మీపై కలిగినదురభిప్రాయాలను తొలగించుకొని సాటి ఉద్యోగులు ఆదరాభిమానాలను చూపుతారు. ఉద్యోగములలో అనుకూల మార్పులు, అధికారుల ఆదరణ లభిస్తుంది. మీ ఆలోచనలకు అందుబాటుగా వ్యాపారములు కొనసాగి స్వల్పలాభములను సమకూర్చుస్తాయి. భూ, గృహ వసతుల మార్పిడం కొనడం, అమ్మడంవంటి పనులు అనుకూలంగా కలసి వస్తాయి. సమర్థతకు తగిన నూతన ఉద్యోగములు ప్రాప్తిస్తాయి. స్థలచలనం కాగల సూచన లున్నవి. ఖర్చులు పెరిగే సమయం. ఏదో విధంగా సమర్థించుకో కలుగుతారు. కుటుంబ సమస్యలు ఒకదారికి వచ్చి సుఖసంతోషాలు లభిస్తాయి.

కుంభం

(ధని. 3,4 పా., శత. పూ. భా. 1,2,3 పా.)

మీ మనోనిబ్బరమే అన్ని విధాలా తోడ్పడుచు కార్య సిద్ధికి దోహదమిస్తుంది. ఎన్ని అంతరాయాలొస్తున్నా మీ బుద్ధిబలంతో తొలగించుకొనుచు ముందుకు పోతారు. ప్రతి పని ఆరంభంలో కొంతశ్రమకరంగా తోచినా తుదకు సంతృప్తిఫలితాన్ని యిస్తుంది. వృత్తి ఉద్యమాభివృద్ధిని గూర్చి కొందరికి దూరపు ప్రయాణాలు సంభవిస్తాయి. కొంతకాలం యితరప్రదేశంలో ఆగిపోవడం సంభవిస్తుంది. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. ఎన్ని చిక్కులొస్తున్నా ఆగిపోకుండా మీ అభివృద్ధికార్యక్రమాలు ముందుకు జరుగుచునే ఉంటాయి. ఉద్యోగ వ్యాపారములలో పోటీ తీవ్రంగా కనిపిస్తుంది. అధికారుల అభ్యంతరాలు నౌకరుల పేచీలు ఎక్కువగా కనిపిస్తాయి. కార్యభారం అధికమైనా కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వహించి గౌరవం కాపాడుకొంటారు. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. కుటుంబములోని వారి ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు.

మీనం

(పూ. భా. 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)

మీ వృత్తి ఉద్యమాలలో ఇంతకుముందు కనిపిస్తున్నజడత్వం వదలి, చైతన్యంకనిపిస్తుంది. ధన సముపార్జనకై చేయు ప్రయత్నములు కలిసివచ్చి, అవసరములు తీరుతాయి. ఆగిపోయిన అభివృద్ధి కార్యకలాపములు తిరిగి ఉత్సాహంగా పురోగమిస్తాయి. మీ బుద్ధిబలంతో వ్యావహారిక సమస్యలను అనుకూలంగా పరిష్కరించుకోగలుగుతారు. ఉద్యోగ, వ్యాపారములలో కార్యభారం అధికంగాకనిపిస్తున్నా, ఫలితంమాత్రంబాగుంటుంది. క్రమంగా అభివృద్ధికి పోగల అవకాశములు లభిస్తాయి. నూతన కార్యక్రమాలు అనుకూలించవు. స్పెక్యులేషన్ ఫలించదు. తొందరపడి నూతనవ్యక్తులతో ఏ విధమైన ఎగ్రిమెంట్లకు బద్ధులు కావద్దు. కుటుంబంలోనివారి ఆరోగ్యం సంతృప్తి కరంగా ఉండదు.

సినిమా ప్రభావం

(5 వ పేజీ తరువాయి)

దేవాలయాలమీది బూతుబొమ్మలమాట ఏమి? కుడ్యచిత్రాలో? అని. కుడ్యచిత్రాలను గోడగోడకు తెచ్చి అంటించిరా ? వీనిలో నీ కళావైపుణి కన్నా తడితరమువే కంటి నాకర్షించుచున్నవా ? అలోచింపుడు. ఇక దేవాలయములపై బూతు బొమ్మలుంచుటలో మనవారి అభిప్రాయమేమో వివరించుటకది పెద్ద గ్రంథము. నిజమున కది ప్రస్తుత వాదమున కంత ప్రధానము కాదు. వలయుననిన వింకొకమారు చెప్పుదునుకానీ, ఆ బూతుబొమ్మ లీ బొమ్మలవలే దారినపోవువారి నాకర్షించుచున్నవా? లేదు. పరీక్షించి చూడవలెనని చూచినకానీ కానరావు. కావున బాధలేదు. వానికిని ఈ బొమ్మలకు వలే రంగులు పైచి నాలుగు దారుల నడుమ పెట్టి ఇట్టిబొమ్మలు గుడులపై కలవుగాన, దేవాలయాలకు దండోరా యని చాటించినవాడు వానిని తడుమవచ్చును. నాలుగవ యుక్తి : జనములుపాడగునను భయముకన్నవీరికి— సర్వోదయ వాదులకు—తమ్ముగూర్చి భయమే కలదేమో ! అని. ఇదియు యుక్తియే అనుకుందము. జన నష్టము ? ఎక్కువ దేశహితబుద్ధి కలదను అట్టివారికే భయము కలుగగా సామాన్యుల గతి యేమి ?

వాంఛల నడుముట తప్పట. ఓహో! యేమి? వాంఛల నడుమరాదు గాని, వాని యుచ్చుకు ఎదిరివేయవలెనా ? దీని నీ నాడు వాదింపనేల ? సాధ్యమయినంతవరకు అదుమవలెననునారే భారతదేశమున నెక్కువగా నున్నారు. బాటసాని నడుము పడుమును కౌగిలించుకొను మనసైనదొకని కనుకొనుము. ఊరి కారిమ్మనుము. సంద్దేమైనవి ప్రక్క మెముక లేమైనవి? ప్రాణము లేమియునవి? ప్రత్యక్ష ప్రమాణమే బలీయముకదా ? నరోక్షములు వదలియే నేయుదము.

"అయ్యో! ఇదేమి ? విద్యుత్ప్రసార మాగినది? కావలయును. కామిమ్ము, దీపమే లేకున్న ప్రాతయొట్లు ? కామకార్యము గంధర్వులే తీర్చిరి ?

"యావత్తైలం తావద్వ్యాఖ్యానమ్.
ఓమ్ శాంతి శాంతి శ్శాంతిః.

తీరిక వేళల్లో....

[6 వ పేజీ తరువాయి]

పొడుముమీద పోసి బాగా కలిపి తిరిగి కలపకుండా నాల్గురోజులు నిలవవుంచి పిదప ఒక గుడ్డను 4 మడతలుగా మడిచి దానిపైన ఈ కషాయమునుపోసి వడగట్టాలి. తర్వాత ఆ నీటిని పొయ్యిమీద వుంచి పొంగువచ్చే వరకూ కాచి దింపాలి.

వడగట్టిన తర్వాత గుడ్డమీదవున్న పదార్థం పారవెయ్యటమేగా?

ఇంక దానితో మనకు ఉపయోగం ఏమీ లేదు.

తర్వాత ఏం చెయ్యాలి?

తర్వాత 6 తులాలు పలుకులుగా వున్న అన్నభేదిని తూచి మెత్తగా పొడుము చేసి దానిని విడిగా వుంచిన 3 పౌన్లు నీటిలోనుండి ఒకటిన్నర పౌన్లు నీళ్ళు కొలిచి ఒక చిన్నకుండలో గాని, గిన్నెలో గానీ పోసి ఆనీటిలో ఈ అన్నభేదిపొడుమును వేసి బాగా కరిగిపోయేవరకూ కలిపి తర్వాత ఆ నీటిలో పావుతులము అక్సాలిక్ ఆసిడు, ఒకతులము గేలిసిలిక్ ఆసిడు, పావుతులము హైడ్రోక్లోరిక్ ఆసిడు,ఒకతులము కార్బాలిక్ ఆసిడు తూచి కలిపి ఈ అన్న భేది నీటిని మొత్తము కషాయపు నీటిలో పోసి కర్రతో బాగా కలిపి మూతబెట్టాలి.

వదినా! ఏమేమిటో బోలెడు ఆసిడ్లు వాడా లంటున్నావు. ఇవి అన్నీ మనకు బజారులో దొరుకుతాయంటావా?

మెడికల్ స్టోర్సులో అన్నీ దొరుకుతాయి కాని వాటిని తెచ్చి జాగ్రత్తగా దాచాలి. పిల్లలకి అందేటట్లుగా వుంచకూడదు. ఆక్జాలిక్ ఆసిడు పలుకులుగా కొంచెం ఇంచుమించుగా ఉప్పుకు మల్లే వుంటుంది. దానిని నోటికి తగలనీయకూడదు. ప్రాణాపాయం కలుగుతుంది. కొన్ని శరీరానికి తగిలితే ఆప్రదేశంలో పుండు పడుతుంది. అందువల్ల వాటిని జాగ్రత్తగా పెట్టెలో గాని బీరువాలోగాని వుంచి తాళం వెయ్యాలి. అవి వాడవలసివచ్చినప్పుడు అపని మనం స్వయముగా జాగ్రత్తగా చెయ్యాలి గాని, ఇంకొకరికి పురమాయించకూడదు. ఈ పని చేసేటప్పుడు పిల్లలను ఆప్రాంతాలకు రానివ్వకూడదు. ఈ విషయము బాగా జ్ఞాపకం వుంచుకో.

అన్నభేది, ఈ ఆసిడులు కలిపిన నీటిని మాచికాయల కషాయంలో కలిపి మూతపెట్టి ఎన్ని రోజు లుంచాలి?

ఒకవారం రోజులవరకు కుండమీద మూతతీసి కర్రతో ప్రతిరోజూ కలుపుతూ వుండాలి. తర్వాత కుండమీద గట్టిమూతఉంచి మూత తీయటంగాని, కలపటంగాని చెయ్యకుండా 8 వారములు నిల్వవుంచాలి.

ఎనిమిది వారాలే. అంటే పూర్తిగా 2 నెలలన్న మాట. ఈలోగా ఏంజరుగుతుంది?

8 వారాల తర్వాత మూత తీసిచూస్తే సిరా పల్చగా నిర్మలంగా కన్పిస్తూ వుంటుంది. అందులో వున్న మడ్డి అంత కుండ అడుగు భాగానికి కొద్ది కొద్దిగా ప్రతిరోజూచేరి పేరుకొని వుంటుంది.

వదినా! మాచికాయ పొడుము పిప్పిరూపంలో మొదటనే వడగట్టి తీసివేసి ఆ వచ్చిన కషాయం కాగబెట్టి దానిలో అన్నభేదిని వగైరాలు కలిపాం గదా! తిరిగి కుండ అడుగు భాగానికి మడ్డి ఎక్కడ నుండి చేరుతుంది?

మొదట మనం ఎంతవడగట్టినా కషాయంలో ఇంకా కొంత మడ్డి కలిసే వుంటుంది. అన్నభేది కలిపిన తర్వాత అందులోవున్న మడ్డి కూడ క్రమంగా కుండ అడుగుకు చేరుతుంది. అందుకోసమే కుండమీద గట్టిమూత వుంచి కదపకుండా 8 వారా లుంచమన్నాను.

తర్వాత ఏం చెయ్యాలి?

కుండమీద వున్న మూతతీసి సిరాను క్రిందకు పైకి కలపకుండా పైనున్న సిరాను జాగ్రత్తగా తేర్చి, వేరే ఒకకుండను బాగా కడిగి దానిలో పొయ్యాలి. పోసేముందు కడిగిన కుండమీద ఒకపల్చని గుడ్డను 2 లేక 3 మడతలు వేసి వుంచి దానిపైన సిరాను పోస్తే స్వచ్ఛమైన సిరా రెండవకుండలోకి చేరుతుంది.

మొదటి కుండలో అడుగున మడ్డి వుంటుందన్నావుగదా! అమడ్డిని గూడ పూర్తిగా తీసి గుడ్డలోవేసి గట్టిగాపిండి పిప్పిని అవతల పారేస్తే మంచిదికదూ?

అమడ్డితో కలిసి మహాపోతే ఒక అరపౌను లోపుగా సిరా పోతుంది. ఆకాస్త సిరాకోసం మళ్లీ మడ్డిని కూడా సిరాలోకి పిండటం మంచిది కాదు. ఏమంటావు?

అవూట నిజమే. తర్వాత ఏం చెయ్యాలి?

సిరాను పూర్తిగా తీసి రెండవకుండలో పోసిన తర్వాత మొదటికుండను బాగా కడిగి తుడిచి సిరానంతా తిరిగి దానిలో పొయ్యాలి. ఇప్పటికి పూర్తిగా నల్లసిరా తయారైనదన్నమాట.

అమ్మయ్యా! రెండుమాసముల తర్వాత నైనా ఆమాట సెలవిచ్చావు.

ఆగు! తొందరపడతావేం? ఇంకో నెలరోజులు ఆగవద్దూ.

ఎందుకు ఆగవద్దూ? ముందే సెలవిచ్చావుగా మూడు నెలలు అని. తర్వాత ఏమిటో చెప్పు.

ఒకచిన్న కుండలో మొత్తం నీటిలోవాడుకోగా మిగిలిన ఒకటిన్నరపౌన్ల నీటిని కొలిచిపోసి, పొంగు వచ్చేవరకూ కాచి, కుండను పొయ్యిమీదనుంచి దింపి, దానిలో 3 తులాలు నీలపురంగు తూచి కలపాలి.

నీలపురంగు అంటే బజారులో అమ్మే నీలి మందు గాని, లేక పిల్లలు "సిరామందని కొనే "మెథిలిన్ బ్లూ" రంగు గాని కలపవచ్చా ?

పనికిరాదు. పైరంగులు గాని, చాకలివాళ్ళు బట్టలకు వాడే "అల్ట్రామెరైను బ్లూ" గాని వాడకూడదు. అవి సిరాలో కలిపితే కొద్ది నిమిషాలలోనే కుండ అడుగుభాగానికి చేరుతాయి.

"తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం" అన్న సామెతగా అంతేనా? సిరాలో ఎందుకని ఈరంగులు కలిసిపోవు?

మాచికాయ కషాయం తనలో ఇంకొకరంగుని పూర్తిగా కలపనివ్వదు. కాని "ఆసిడు" రంగుల (ఆసిడ్ కలర్స్) ను మాత్రం పూర్తిగా కరిగిపోనిస్తుంది. లేకపోతే నీలిమందును"న్యూట్రల్ జ్" చేసి కలిపితే కరుగుతుంది. బజారులో "ఆసిడ్ బ్లూ"రంగని అడిగితే ఇస్తారు. దానిని తెచ్చి కలపాలి.

ఒకటిన్నర పౌన్ల నీటిని పొంగువచ్చే వరకూ కాచి దానిలో 3తులాలనీలపురంగుకలిపి ఆనీటిని తయారైన సిద్ధంగావున్న మొదటి కుండలోని నల్లని సిరాలో పొయ్యాలిగదా?

అవును.నీలపురంగు నీరు చేర్చిన తర్వాత ఒక కర్రతో బాగా కలిపి, పిదప దానిలో 1 3/4 తులాలు "గ్లిజరిన్" కూడా తూచి పోసి బాగా కలపాలి.

గ్లిజరిన్ కలిపినందువల్ల ఉపయోగం ఏమిటి?

సిరా అంతా కలిసి ఒకేవిధంగా వుండి ధారాళంగా కలాల్లో ప్రవహించేటందుకు ఉపయోగిస్తుంది. కొంతమంది తుమ్మజిగురు గాని పంచదారగాని మెత్తగా పొడుంచేసి గ్లిజరిన్‌కు మారుగా కలపుతారు. అందువల్లగాలి తగలగానే సిరాచిక్కబడే స్వభావం కలుగుతుంది. గ్లిజరిన్‌కు ఆదుర్గుణం లేదు. "బైండింగు ఏజంటు"గా పనిచేస్తుంది. గ్లిజరిన్ కూడా పోసి, బాగా కలిపి గట్టిగా మూతబెట్టి కదపకుండా వుంచాలి.

మళ్ళీ ఎన్నాళ్ళుంచాలి?

తిరిగి నాల్గువారాలుంచాలి. ఈలోగా సిరాలో మిగిలివున్న మడ్డి ఏమాత్రంవున్నాకుండ అడుగున చేరుతుంది. నాల్గువారాల తర్వాత పల్చనిగుడ్డను 4 మడతలుగా మడిచి సిరాను ఇంకొక కడిగి తుడిచిన కుండలోకి జాగ్రత్తగా గుడ్డమీద పోసి వడగట్టాలి. సిరాను ముంచి తీసేటప్పుడు ఒకచిన్న గ్లాసుతో జాగ్రత్తగా ముంచి గుడ్డమీద పొయ్యాలి. అడుగుకు ఏమాత్రం కలపకూడదు. ఒకరబ్బరు గొట్టంతో జాగ్రత్తగా తీసి ఇంకొక కుండలోకి చేర్చటం ఎంతో మంచిది.

ఇప్పటికయినాపూర్తిఅయినట్లేనా?మూడు నెలల చరిత్రని గంటలోచెప్పినా మూడు మాసాల నుండి చెప్పినట్లుగా వుంది.

నిజమే మరి. నిర్దుష్టమైన సిరా తయారు చేయటానికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరమని ముందే చెప్పాను. ప్రతి చిన్నవిషయంలోనూ ఎంతో శ్రద్ధతీసుకుంటేనేగాని మన శ్రమకు తగిన ఫలితం కన్పించదు. సిరా తయారైన తర్వాత సీసాలను బాగా కడిగి ఒకగరాటు మీద శుభ్రమైన పల్చని గుడ్డను గాని హోస్పటలు దూదిని గాని వేసి దానిమీద తయారైన సిరాను కొల్చి పొయ్యాలి. తర్వాత ప్రతిసీసాలోనూ 3 లేక 4 చుక్కలు స్పిరిటు కూడా వేసి గట్టిమూత లుంచాలి.

స్పిరిటు వెయ్యడం దేనికి?

వ్రాత త్వరగా ఆరడానికి ఉపయోగిస్తుంది.

కరక్కాయ సిరాకు దీనికి భేదం లేదంటావు ఇంతకీ?....

ఏమీలేదు. రెండూఒకటే! భేదం తయారు చెయడంలోనే.

శ్రీనాథుని జన్మస్థానం

[5 వ పేజీ తరువాయి]

జిల్లా గూడూరు సమీపాన కూడా వరగలి అని ఒక గ్రామం ఉంది. దానికే మంటారు. ఇదంతా చూస్తే శ్రీనాథ పోతనలు నెల్లూరు, కడపల వారని వారికి బాంధవ్యం ఉందని అనడమే సమంజసంగా కనిపిస్తుంది.

తన నాచికేతూపాఖ్యానాన్ని కనిగిరిసీమ నేలిన కర్ణాటరాజ ప్రతినిధికి మంత్రియైన గంగనామాత్యుడికి అంకితం చేసిన నెల్లూరు ప్రాంతీయుడు దుగ్గన శ్రీనాథుని బావమరిది. పోతే శ్రీనాథుని సమకాలికుడని, శిష్యుడని తన శృంగార శాకుంతలాన్ని శ్రీనాథునికి చదివి వినిపించాడని పండితులు చెప్పే పిల్లలమర్రి పినవీరభద్రుడు నెల్లూరిజిల్లా బిట్రగుంట నివాసి (స్టేషను కాదు). అక్కడికి మూడూ, నాలుగుమైళ్ళ దూరంలో ఉన్న సోమరాజుపల్లి ప్రభువుకు తన కావ్యం అంకితం చేశాడు. ఆ కావ్య పీఠికలోనే యీ రెండు గ్రామాలను విస్తారంగా ప్రస్తావించాడు. పూర్తిగా శ్రీనాథుడి పద్యాలను వాడుకున్నాడు. "ఖనిపిరిన్" అన్న హరవిలాస పద్యంలోని "వక్రీయావనరోదంచిత పౌర సౌరభరసవ్యాలోల రోలంబముల్" అన్న సమాసాన్ని ప్రముచ్చిరించాడు. "నెట్టుకొని కొల్తు" అన్న భీమఖండంలోని కందపద్యాన్ని "ఇట్టలమగు" అనే పద్యంగా కొద్ది సవరణలతో అదే సందర్భంలో అదే పనికోసం వాడుకున్నాడు. ఇట్లా పెందలాడి ఉదాహరణలు చూపించవచ్చు. శృంగార నైషధాన్ని చూసి, శృంగార శాకుంతలం అన్నాడు. శ్రీనాథుని శిష్యుడే అనిపించాడు. ఈ సంబంధాలన్నీ శ్రీనాథుడు నెల్లూరి వాడనడానికి బలవత్తరంగా ఉన్నాయి.

తరువాత క్రీడాభిరామంలో వల్లభామాత్యుని వాగ్వ్యాఖరులను వర్ణిస్తూ "నెల్లూరు తూము కాలువ, హల్లకముల కమ్మతావిసపలపించుచున్" అన్నాడు. వల్లభామాత్యుడు నెల్లూరువాడు కాడు. "పెన్నూరు పాలించే ముక్కినాట" "ముదమున ముక్కినాటి పురమోహన రత్న...." ఆయన కడప వాడు. మరి శ్రీనాథుడు నెల్లూరి వాడు కాక వల్లభామాత్యుడూ నెల్లూరు వాడూ కాకపోతే యీ నెల్లూరి తూము కాలువ ప్రసక్తి ఎందుకు వచ్చింది. ఏలూరు తూము కాలువ నాలికమ కమ్మతావి అని గూడదూ? శ్రీనాథుడు నెల్లూరివాడు కావడం చేతనే ఆ ప్రస్తావన వచ్చింది అనడమే సమంజసంగా ఉంటుంది.

మరొకటి — హరవిలాసంలో "పెన్నకు విన్నదనంబు దోప" అన్నాడు. పెన్న ప్రశంస పూర్వగ్రంథాల్లో ఎక్కడా వచ్చినట్లు గోచరించ లేదు. అతి స్వల్పమయిన నది అవడంచేత కృష్ణ, గోదావరీ, తుంగభద్రలకే పురాణప్రశస్తి లభించింది. ఒక్క అరణ్య పర్వంలో మాత్రం పెన్న ప్రశంస వచ్చింది. ఇంత అప్రశస్తమయిన పెన్నను గ్రంథస్థం చేయడం ఆ ప్రాంతం వాడవడంచేత అభిమానం చేతనే అనుకోవచ్చు. నెల్లూరు మండలగుడ్లూరు గ్రామ వాసియయిన వెన్నెలగంటి సూరన తన విష్ణుపురాణంలో యింకా ప్రశస్తమయిన మన్నేరునుకీర్తించాడు.

తరువాత శ్రీనాథుని కావ్యాల్లో భాషను చూస్తే ఆప్రాంతపు మాండలికాలు చాలా కనిపిస్తాయి. మచ్చుకు ఒకటి — శనగపిడలు అని వాడాడు. బేడలు ఆప్రాంతంలోనే పప్పు అన్న పదానికి బదులుగా వాడుతారు (బేడలు కన్నడపదం).

ఇన్నీ విశాల దృష్టితో చూస్తే శ్రీనాథుని జన్మస్థలం నెల్లూరు అనడమే సమంజసంగా తోస్తుంది. అయితే మహాకవులు ఏ వూరి వారయితేనేమి వారు విశ్వజనీనులు వారి ప్రతిభకు దేశం, భాష, కులం ఇత్యాది అవధులు లేవు. పైగా శ్రీనాథుడు అందరు కవులవంటివాడు కాడు. పుట్టిందెక్కడయినా యావదాంధ్ర దేశాన్ని సంచరించి, జయించి, జీర్ణించుకున్న విశాలాంధ్రమూర్తి. జీవితమే సాహిత్యం అన్న మాట సత్యమయితే అది యీ మహాకవి విషయంలో నూటికి నూరుపాళ్ళు సత్యమవుతుంది. అట్లాంటి మహాకవులను ప్రాంతీయాది సంకుచిత దృష్టితో పరిమితం చేయడం అపచారం.



రూపవాణి

'కలసివుంటే కలదుసుఖం' చిత్రంలో రామారావు

సమీక్ష :

సారథీ స్టూడియోస్ వారి

కలసివుంటే కలదు సుఖం

సారథీ స్టూడియోస్ యింతకుముందు నిర్మించిన చిత్రాల స్థాయికి ఏమాత్రం తీసిపోకుండా—ఒకవిధంగావాటికంటె ఒకమెట్టు ఉన్నత స్థాయిలో వున్నది "కలసివుంటే కలదు సుఖం." చిత్రం. ఆ చిత్రాలమాదిరిగానే యిదికూడా 'సాంఘిక ప్రయోజనం' పేరుతో నిర్మించబడింది. సారథీ స్టూడియోస్ యింతకుముందు నిర్మించిన చిత్రాలన్నీ వినాద ప్రధాన చిత్రాలు. ఈ చిత్రంలో వినాదం పేరులో తప్ప వేరే ఎక్కడా వినిపించదు. ఇది వినోద ప్రధానచిత్రం. ఆర్థిక విజయానికి కావలసిన బాక్సాఫీసు హంగులన్నింటినీ ఏర్చి కూర్చారు యీ చిత్రంలో. అందుకే కథ 17,800 అడుగులు పొడుగు సాగింది.

దర్శకత్వం : తాపీ చాణక్య
మాటలు : ఆచార్య ఆత్రేయ
పాటలు : కొసరాజు, ఆరుద్ర, శ్రీశ్రీ
సంగీతం : మాస్టర్ వేణు
ఛాయాగ్రహణం : యూసుఫ్ మూల్జీ
తారాగణం: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, రంగారావు, హరనాథ్, గిరిజ, సూర్యకాంతం, పేరుమాళ్లు, హేమలత, అల్లు రామలింగయ్య, వగైరా....
నిడివి : 17,800 అడుగులు.

ఈ చిత్రం విశేషమంతా పేరులోనే వుంది. మూడు గంటల కథ ఆ పేరులో యిమిడిపోయింది. ఇది ఉమ్మడి కుటుంబ వ్యవస్థను గురించిన చిత్రమని పేరును చూసి యిట్టే గ్రహించవచ్చు. ఆనంద నిలయంగా వున్న ఉమ్మడి కుటుంబంలోనికి ఒక విలన్ ప్రవేశిస్తాడనీ, అతనివల్ల కుటుంబం చీలిపోయి నానా కష్టాలపాలు అవుతుందనీ, చివరికి విలన్ కుట్ర బైటపడి అంతా కలుస్తారనీ యీ చిత్రం పేరు సూచిస్తుంది. టూకీగా కథ యింతే.

ఆమెకూడా ఆ యింట్లో ఒకతెగా కలిసిమెలిసి వుంటుంది. రంగూన్ రాజా సౌభాగ్యమ్మకు విషం నూరిపోసి ఇంట్లో కలహాలు పుట్టిస్తాడు. అతనివల్ల ఆయిల్లు రెండు చెక్కలవుతుంది. ఆస్తి పంపకాలు జరుగుతాయి. సుందరరామయ్య రెండవ కొడుకు రఘును తన వైపుకు త్రిప్పుకొని రంగూన్ రాజా తన చెల్లెలిని యిచ్చి పెళ్లి చేస్తాడు. తర్వాత సౌభాగ్యమ్మకు మంచిమాటలు

'కలసివుంటే కలదుసుఖం'చిత్రంలో సావిత్రి

బంతిపూలు జెట్టే" అనే పాటకు కూర్చిన వరస—అనుకరణే అయినా—చక్కగా వుంది. ఆ పాట చిత్రీకరణకూడా బాగా వుంది. ఈ చిత్రానికి సర్కస్ ఒక ఆకర్షణ.

ఈ చిత్రాన్ని నవయుగ వారు మొన్న 8 వ తేదీన ఆంధ్రదేశమంతటా విడుదల చేశారు. మంగళవారం నాడు స్థానిక అలంకార్ థియేటర్ లో పత్రికలవారికి ప్రత్యేకంగా ప్రదర్శించారు.

విప్లవ స్త్రీ

ఇది స్టంటు చిత్రమని పేరు చూస్తేనే తెలిసిపోతుంది. అంత చక్కగా అతికేటట్లు పెట్టారు పేరు. ఈ చిత్రంలో ఇంకా స్టంటు చిత్రానికి కావలసిన సర్వలక్షణాలు వున్నాయి. స్టంటుకు అంతరాయం కల్పించని కథ, కథకు తగ్గ భాష అన్నీ చక్కగా అమరాయి. రీళ్ళ తరబడి కత్తియుద్ధాలు, గుర్రపు స్వారీలు చేసి నటీనటులు అలసిపోగానే వారికి విశ్రాంతి కల్పించడంకోసం మధ్య మధ్య కథ వచ్చిపోతూ వుంటుంది. ఈ కథలో మరొక విశేషంకూడా

నిర్మాత : యు. విశ్వేశ్వరరావు
దర్శకుడు : ఎం. ఎ. ఆరుముగం
మాటలు,పాటలు : సముద్రాల ద్వయం
సంగీతం : పామర్తి
తారాగణం : పుష్పలత, ఆనందన్, ఎం. ఆర్. రాధ, పండరీబాయి,తాంబరం లలిత, రాజగోపాలన్ వగైరా.....

వుంది. అది అవసరమైనప్పుడు జానపద చిత్ర వాతావరణంలోనికి, అక్కర్లేదనుకున్నప్పుడు సాంఘిక చిత్ర వాతావరణంలోనికి అంగలు వేస్తుంది. అయా సందర్భాలననుసరించి కత్తులు, గుర్రాలు, పిస్తోళ్ళు, జీప్‌కార్లు కథలో ప్రవేశిస్తూ వుంటాయి. నట్టులుకూడా కాసేపు జానపద వీరుల దుస్తులు, కాసేపు పాంట్లు, షర్ట్‌లు ధరిస్తారు.

'టాక్సీరాముడు' చిత్రంలో ఎన్. టి. రామారావు

'మోహినీరుక్మాంగద' చిత్రంలో కృష్ణకుమారి

—సారథి

డి. బి. ఎన్. (పొలిటన్)



'కన్యకాపరమేశ్వరి మహాత్మ్యం' చిత్రంలో టి. ఆర్. రాజకుమారి

ఈనెల విడుదల కానున్న చిత్రాలు

ఈనెల ఇంతవరకు మూడు చిత్రాలు విడుదల అయినాయి. 1 వ తేదీన 'విప్లవ స్త్రీ' 8 వ తేదీన 'కలసి వుంటే కలదు సుఖం' 9 వ తేదీన 'కొరడా వీరుడు' విడుదల అయినాయి.

* * *

భాను ఫిలింస్‌వారి 'జెబుదొంగ' డబ్బింగు చిత్రం ఈనెల 13 వ తేదీన విడుదల అవుతున్నది. అందులో ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, ఎం. ఎన్. రాజం, నంబియార్ ప్రధాన పాత్రలు ధరించారు. ఈస్టిండియా వారు ఈ చిత్రాన్ని విడుదలచేస్తున్నారు.

* * *

జూపిటర్ పిక్చర్సువారి తెలుగు డబ్బింగు చిత్రం 'కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం' ఈనెల 14 వ తేదీన విడుదల అవుతున్నది. శివాజీ గణేశన్, పద్మిని, టి. ఆర్. రాజకుమారి, నంబియార్ ముస్నగువారు ఇందులో నటించారు. శ్రీ ఫిలింస్ వారు దీనిని విడుదల చేస్తున్నారు.

* * *

ఈనెల 14 వ తేదీన బాలాజీ ఫిలింస్‌వారి 'యోధాన యోధులు' డబ్బింగు చిత్రం విడుదల అవుతున్నది. ఇందులో ఎస్. ఎస్. రాజేం

'హాంకాంగ్' హిందీచిత్రంలో బి. సరోజాదేవి

ప్రసాద్ ఆర్ట్స్‌వారి కొత్త చిత్రం

చిన్నకథ

సహృదయుడు

పూర్వకాలం వంగరాజ్యంలో ఒకానొక రాకుమారుడు వుండేవాడు. అతడు కురూపిఅయినప్పటికీ ఎంతో దయార్ద్ర హృదయుడు. ధైర్యవంతుడు. పాపం! దైవసంకల్పమువలన కలిగిన అంద వికారానికి అతనేమి చేయగలడు. కొన్నాళ్ళకు ఆ రాకుమారుడు పెరిగిపెద్ద వాడైనాడు. పెళ్ళి చేసుకోవలెననెడు భ్రాంతి అతనికి కలిగింది. "అయ్యో! నాలాంటి అంద వికారుణ్ణి ఎవరు పెండ్లి చేసుకుంటారు." అని ఎంతో విచారపడ్డాడు. ఆ రాకుమారుని వాంఛ, అంటే పెండ్లిచేసుకోవాలనే కాంక్ష దేశంలో నాలుగు ప్రక్కలకూ ప్రాకింది. కాని ఏం లాభం? ఏ ఒక్కరు కూడా కురూపియైన ఆ రాకుమారునకు పెళ్ళి సంబంధము ఏర్పరచడానికి ముందడుగువేయలేదు. దీనికి అతడెంతో బాధ పడ్డాడు.

ఈ బాధను భరించలేక ఒకరోజున ఎవ్వరితో చెప్పకుండా తన రాజసౌధాన్ని వదలి పెట్టి వెళ్లిపోయాడు. గమ్యంలేని ప్రయాణమది.

ఇలా వెళ్ళిపోతున్న అతనికి అలసట కలిగింది. చుట్టూ కలియ చూశాడు. అది క్రూరమృ...

—కుమారి పెండా సేమత్యాతి, కాకినాడ.

వింత ప్రశ్నలకు జవాబులు

(1) ...

(2) ...

బాలవిహారం

మన పండుగలు: వాటి సందేశాలు

నిరంతరం నిత్యకృత్యాలలో మునిగి వుండే మానవులదృష్టి ఆధ్యాత్మికపథంవైపుమళ్ళించటానికి, లోకోత్తర పురుషుల పుణ్యగాథలను పునరాలోచించి, భగవధ్యానముతో గడపటానికీ, నిరాశా నిస్పృహల చీకటులలో మునిగిన మనస్సులలో వెలుగు వెన్నెల కిరణాలకాంతిని నింపి,ఉత్సాహపు వెల్లువ నందించి, కర్తవ్యపథంవైపు దృష్టి మళ్లించడానికి పండుగ లనేవి సృషించబడ్డాయి. మానవునిలోని దాతృత్వానికి మెరుగులుదిద్ది, జడత్వానికి భరతవాక్యం పలికి, చైతన్యప్రవంతికి నాందీగీతం పాడి, రకరకాల సందేశాల నందిస్తూ మధురాను భూతులను చిలికిస్తూ సాగిపోతాయి పండుగలు!

వివిధ మతాలకు చెందిన వారు వారివారి మత గ్రంథాల్లోని పురాణగాథల ననుసరించి కొన్ని పండుగలు జరుపుకొంటారు. సాధారణంగా పండుగలంటే క్రొత్తబట్టలు ధరించటమూ, పిండివంటలుభుజించడమే జ్ఞప్తికివస్తుందికానీ,

రచన:

కుమారి మూర్తి మణి

ఆ పండుగ లందించే అమూల్యసందేశాల నెవ్వరూ గ్రహించరు.వికసించే పుష్పాలలాంటి సుతిమెత్తని పసిహృదయాల్లో ఉత్సాహతరంగాల్ని ఉరకలెత్తించి దీపాల తోరణాలతో కాంతి పువ్వులను కురిపిస్తూ చీకటిని పారద్రోలి, వెన్నెలబాటల నేర్పరుస్తూ, కన్నులపండువగా అందర్నీ మురిపించే దీపావళి అందించే సందేశం ఏమిటి? మనలో నిత్యమూ నివసించే కామ క్రోధ దుష్ట గుణాల నరకాసురుని మంచి భావనలు, భగవన్నామస్మరణ అనే శ్రీకృష్ణధర్మచక్రంద్వారా హతమార్చాలి! అనాడే మనలో నిజమైన ఆధ్యాత్మికదీపావళి వెల్లివిరుస్తుంది. అప్పుడే మన జీవనపుష్పానికి ...

ఉత్తరాదివారు జరుపుకునే పండుగలలో నన్నాకర్షించినది "రక్షాబంధనము" జీవిత రంగంలో ప్రవేశించే యువతీ యువకుల, బాలబాలికలలో సోదర, సోదరీ భావాన్ని పెంపొందింపజేసి, వారిమనస్సులు నిర్మలంగా, నిశ్చలంగా ప్రకాశించడానికి సహాయపడి ఆవేశపూరితాలయిన వారిమనస్సులను ఒక పవిత్ర బంధంతో బంధించే ఈ పండుగ నిజంగా ఎంత మనోహరమైనది. ఆవేళ ఎవరైనా సరే సోదరునిగా భావించేవారికి రక్షాబంధనం చేతికి కడుతూ వారిహృదయాలనుకూడా పవిత్ర అనురాగ బంధంతో బంధిస్తారు, సోదరీమణులు! అపుడా సోదరుడు ఆ చెల్లెలి చిన్నారికోరికను అడిగి తెలిసికొని తీర్చటానికి ప్రయత్నిస్తాడు. బహుమతితోపాటు సోదరీప్రేమపాంగే తన బంగారు హృదయపాత్ర నందిస్తాడు. అలెగ్జాండరు సతి పురుసోత్తమునికి రక్షాబంధనంకట్టి యుద్ధరంగంలో తనపతి ప్రాణాలను కాపాడవలెనని కోరి అలా మాట తీసుకోవడం అందరికీ తెలిసిందే!

పుట్టినరోజుపండుగ వ్యక్తిగతమైనది. మన జీవితాధ్యాయంలో ఒక అమూల్య పుట జరిగిపోయిందని జ్ఞప్తిచేసి, మనలను కార్యోన్ముఖులుగాచేస్తుం దీ పండుగ. ఈనాడు క్రొత్త బట్టలు ధరించటమూ, విందులు జరుపుకోవటమేకాక, "మనం ఎంత అభివృద్ధిని సాధించాం? మన భవిష్యత్తు ఉజ్వలంగా ప్రకాశించటానికి, జీవితమార్గం నిష్కంటకంగా సాగిపోవటానికి ఎంత కృషి సల్పాం?" అని పునరాలోచించుకోవాలి. ఇలాంటి ఆత్మవిమర్శనే అభివృద్ధికి దారితీస్తుంది. నూతనసంవత్సరంలో అడుగిడుతున్న మనం ఆరోజున ఉన్నతాశయాలతో, ఉత్తమభావాలతో ముందుకు సాగిపోవడానికి కొన్ని శపథాలు తీసుకోవాలి. భావిజీవితం సక్రమంగా, కమ్మని గీతంగా మారటానికి తగినకృషి చేయటానికి గాను కొన్ని ప్రణాళిక లేర్పరుచుకోవాలి. నూతనోత్సాహంతో, నవనవోన్మేషమైన ...

తొందరపాటు



—యం. సుధీర్ బాబు

చిట్టికథ :

ఏంచేసినా మారరు

—ఎ. శారదావాణి

ఆడను మాట

కలంస్నేహితులు

క్రొత్త సభ్యుల పేర్లు

436. బాదుగున్నల భాస్కరరావు కేరాఫ్ శ్రీ బాదుగున్నల గవరయ్య అరండల్‌పేట, నరసరావుపేట, పోస్టు, గుంటూరు జిల్లా. సరదాలు, కథారచన, చిత్రలేఖనం, ఆటపాటలు, పుస్తకాలు చదువుట విజ్ఞాన విషయాలు తెలుసుకోవడం బ్రదర్! వయస్సు చెప్పలేదు. సారీ.

437. కె. ఇందిరాదేవి, కేరాఫ్ శ్రీ కె. కృష్ణమూర్తి బి. ఎ., రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ సూర్యారావుపేట, కాకినాడ — హాబీలు, రేడియో వినుట, హిందీ సినిమాలు చూచుట పిక్‌నిక్‌లకు పోవుట, మాలతక్కయ్య జవాబులు, వ్యాసాలు చదువుట సాక్ష్యం. సోదరులతో మాత్రమే కలం స్నేహం చెయ్యగోరుతున్నాను. వయస్సు, చదువు కూడా చెప్పేవుంటే సుమారుగా ఆ వయస్సువారే అంత చదువు చదివిన వారే స్నేహం చెయ్యడానికి వీలిచ్చి వుండేదికదా!

438. మిస్ పి. సుమతి కేరాఫ్ పి. పద్మనాభరావుగారు, సర్కిల్ పేట, మచిలీపట్నం,— వయస్సు 19 సం. మంచి మంచి నవలలు, డిటెక్టివులు, చదువుతాను. తోటపని అంటే చాలా యిష్టం. నాకు కుమారి ఎ. శారదావాణి (విజయవాడ)తో స్నేహం చెయ్యాలని కోరిక. ఆడపిల్లల స్నేహమే కావాలి. బి. ఎస్. సి. అయ్యాక ఎం. ఎస్. సి. కూడా చదువుతాను. తోటపని అంటే ఇష్టం "నువ్వు శారదావాణి విషయంలో వ్రాసినవి అన్నీ వివరిస్తూ చెల్లికి ఉత్తరం రాశాను. అవన్నీ తనకు తెలుసు నంది. ఏతో స్నేహం ...

439. ...

440. ...

441. ...

442. ...

443. ...

444. ...

445. ...

446. ...

వింత ప్రశ్నలు

(జవాబులకు వచ్చేవారం చూడండి)

కూర్పు : ఇబ్రహీం బేగం, విజయవాడ.

శ్రీమదాంధ్ర మహాభాగవతం

రచన
శ్రీ యామిజాల పద్మనాభస్వామి...

ఏకాదశ స్కంధము

(గత ఆదివారం సంచికి తరువాయి)

శ్రీ ప్రశ్నకి చమసుడు అనే ఋషభనందనుడు ఇలా చెప్పాడు:

పురాణ పురుషుడైన ఈశ్వరుని ముఖంనుంచి సత్వ గుణ ప్రధానులైన విప్రులు, సత్వరజో గుణప్రధానులైన క్షత్రియులు బాహువులనుంచీ రజస్తమోగుణసంయోగంతో వైశ్యులు ఊరువులనుంచీ, కేవలం తమోగుణబలంతో శూద్రులు పాదాలనుంచీ జన్మించారు. ఇది చాతుర్వర్ణ్యం గుణవిభాగంతో ఏర్పడినవిధం. అలాగే వారికి కర్మలుకూడా విధించబడ్డాయి.

వీరిలో సర్వ ప్రాణులకూ ఆత్మ అయిన యీశ్వరుణ్ణి ఎవరు సేవించరో, కీర్తించరో, యీశ్వర కథలు వినరో వారు ఏ వైదిక కర్మలు చేసినా ముక్తులుకారు సరేకదా పతితులై పోతారు.

స్త్రీలు, శూద్రులుమాత్రం హరికథలను వింటూ, హరిని సేవిస్తూ ముక్తి పొందడానికి యోగ్యులౌతారు.

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు హరి పాదసన్నిధిని పొందడానికి తగిన అధ్యయనాదికమైన అర్హత కలిగికూడా మూఢులై చెడిపోతారు.

మేమే పండితులమనీ, మేము చెప్పునదే వేదం అనీ, అన్నీ మాకు తెలుసుననీ విద్యచేతనూ సంపద చేతనూ, రూపబల కర్మలచేతనూ గర్వితులై ఆత్మజ్ఞానం లేక పై ముగ్గురూ అధః పతితులై పోతారు.

హరి భక్తులను ఆక్షేపిస్తూ, వేదార్థాలు తలకిందులుచేస్తూ, డాంబిక వేషభాషలతో, కపటాచారాలతో లోకాన్ని వంచిస్తూ, పశుహింస హింస కాదని వాదిస్తూ, మద్యపానం, మాంస భక్షణం, కామతృప్తి ప్రధానంగా అహంకార మమకారాలు ఆవరించి జ్ఞానశూన్యులై — స్త్రీలోలురై చెడిపోతారు.

ఇల్లు, తోట, దొడ్డి, పిల్లలు, స్త్రీలు ధనం, సంపద ఇదే పరమార్థంగా బంధంలోంచి బయట పడడానికి ఉపాయం చూసుకోక సంసారంలోచుట్టుకొని కొట్టు కుంటూ ఉండేవారు బుద్ధులు కాక బుద్ధిమంతు లౌతారా ? అలాటి వారికి చర్వి చర్వణంగా జన్మపరంపరముకు తాడులాగా తగులుకొని వస్తూనే వుంటుంది.

ఒకరు చెప్పితే వినక, తాము ఊహించుకోక అంతా తెలిసినట్టు మిడిసిపడుతూ అరచేతిలో స్వర్గం అనుభవిస్తున్నట్టు మాటాడుతూ, ముక్తి మార్గాన్ని నిందిస్తూ హరిభక్తి లేక పశువులలాగా ప్రవర్తించే వాడు దుర్గతిపోతాడు.

యీ బంధం పుటుక్కున తెంపుకుని శాశ్వతానందకందమైన ముక్తి ధామం చేరుకోవాలంటే హరి భక్తి ఒక్కటే ప్రధానమైన ఆలంబనం.

అని చెప్పగా విని విమి

మహాత్ములారా:

మీరు చెప్పిన దంతా హృదయంగమంగా ఉంది. సరే కాని పరాత్పరుడైన యీశ్వరుడు ఏ కాలంలో, ఏ రూపంతో, ఏ పద్ధతిగా అర్చితుడైనాడు? ఆపేరేమిటి? ఉనికి ఎలాటిది? అది సెలవీయండి. అని అడిగాడు. అప్పుడు వారితో కరభాజనుడు అనే ముని యిలా చెప్పాడు:

రాజా!

కృతత్రేతాద్వాపర కలి నామాలతో కాలం నాలుగు యుగాలుగా ప్రవర్తించింది.

కృత యుగంలో హరి తెల్లని మైచాయ, నాలుగు చేతులు కలవాడై ఉంటాడు. జటా వల్కలాలు, కృష్ణాజినం, జపమాల, దండకమండలాలు ధరించి ఉంటాడు. కేవలం తపస్సు, ధ్యానం, అనుష్ఠానం కలిగి శుద్ధమనస్కులైన వారు ఆ దేవుణ్ణి హంసుడు, సువర్ణుడు, వైకుంఠుడు, ధర్ముడు, యోగేశ్వరుడు, అమలుడు, ఈశ్వరుడు, పురుషుడు, అవ్యక్తుడు, పరమాత్ముడు అని దివ్యనామాలతో కీర్తిస్తారు.

త్రేతా యుగంలో రక్త వర్ణుడు, చతుర్బాహుడు, [illegible] దీర్ఘాంగ[illegible] ములైన మెలనాలు[illegible]ధరించిఉంటాడు. హిరణ్యకేశుడు, వేదత్రయమూర్తి, స్రుక్స్రువం మొదలైన [illegible] కలిగి ఉంటాడు. ఆ దేవుణ్ణి ధర్మిష్ఠులైన బ్రహ్మవాదులు విష్ణువు యజ్ఞుడు, పృశ్నిగర్భుడు, సర్వదేవుడు, ఉరుక్రముడు, వృషాకపి, జయంతుడు, ఉరుగాయుడు అనే దివ్య నామాలతో యజ్ఞాలు చేస్తూ వేదోక్త పద్ధతితో ఆరాధిస్తారు.

ద్వాపరయుగంలో హరి శ్యామలగాత్రుడు. పీతాంబరుడు, చక్రాద్యాయుధధారి, శ్రీవత్స కౌస్తుభవనమాలికా భరణుడు, ద్విభుజుడు, సార్వభౌమ లక్షణ శోభితుడై ఉంటాడు ఆ దివ్య పురుషుణ్ణి రాజాధి రాజులూ, ఆత్మవేత్తలు కూడా

వాసుదేవా! సంకర్షణ! ప్రద్యుమ్న! అనిరుద్ధ! భగవానుడా! నమస్కారం!

నారాయణ! ఋషివరా! మహాపురుషా! విశ్వేశ్వరా! విశ్వమయా! సర్వ భూతాత్మా! నమోవాకం!

అని స్తుతిస్తారు.

కలియుగంలో పరాత్పరుడు కృష్ణవర్ణుడై కృష్ణుడనే పేరుతో అవతరించి ఉంటాడు. ఆ మహాత్ముడు యీ లోకంలో అవతరించగానే వైకుంఠంలో ఉండే ఆదిదేవుని ఆయుధాలూ, సిరిసంపదలూ, అలంకారాలూ, అనుచరులూ ఎప్పుడూ అనుసరించే ఉంటారు.

ఆ దేవదేవుణ్ణి శ్రీకృష్ణుణ్ణి వివేకంకల సాధువులందరూ వివిధములైన అర్చనలలో, నామ సంకీర్తనలతో, స్తోత్రాలతో సేవిస్తారు.

ఆశ్రితుల అభీష్టం ప్రసాదించి, సమస్త విఘ్నాలూ చెదరగొట్టి, అవమానాలను అణచివేసి, తీర్థభూతుడవై ఉండే శ్రీకృష్ణా! నమస్కారం.

ఆర్తులై భృత్యులైనవారి బాధలను పోగొట్టేవాడు, భవకమలసంభవుల స్తోత్రాలకు పాత్రుడు, శరణ్యుడు, ప్రణతపాలకుడు, సంసార సముద్రనౌక, అయిన మహాపురుషా! నీపాదారవిందాలకు అభివందనాలు.

దేవతలకు కూడా విడువడానికి మనసురాని విశాలసామ్రాజ్యాన్ని పితృవాక్యపరిపాలనకై గడ్డిపోచలాగా విడిచిపెట్టి అడవికి వెళ్ళిన ధర్మపాలకా!

ఇల్లాలు కోరిన బంగరు లేడిని వట్టేమిషతో రాక్షస వంశనాశన మహా నాటకానికి నాంది చదివిన విశ్వనాటక సూత్రధారీ! నీపాదారవిందాలకు అభివందనాలు.

అని కలియుగంలో భక్తిపరాయణులై శ్రీహరిని ప్రజలు కీర్తిస్తారు. హరి ఆయా యుగధర్మాలను అనుసరించి రూపాలు, నామాలూ కలవాడై అవతరిస్తూ ఉంటాడు. అలాగే తన భక్తులకు సకలశ్రేయస్సులూ సమకూరుస్తాడు.

అయితే ఒక విశేషం ఉంది. నాలుగు యుగాలలో కలియుగాన్ని ఆర్యులు చాలా మెచ్చుకుంటారు. మిగిలిన యుగాలలోకంటె కలియుగంలో పుట్టినవాళ్ళు హరినామ సంకీర్తనం మాత్రమే సాధనంగా ముక్తిని పొందడానికి అవకాశం ఉంది.

రాజా!

అంతం లేని యీ సంసార సముద్రంలోపడి మునిగి తేలుతూ గట్టుకి చేరలేక గుక్కిళ్ళు మింగుతూ భ్రాంతితో కొట్టుకుంటున్న వాడికి కేవలం హరినామ సంకీర్తనంతో ముక్తి సులభ సాధ్యం అవుతూందంటే అంతకంటె కావలసేదీ, రావలసేది మహాలాభం యింకేముంది ? ఏమంటావు ? కనకనే ప్రజలు కలియుగంలో పుట్టడం అంటే ఎక్కువ యిష్టపడతారు. యజ్ఞాలూ, యాగాలూ, దానాలూ, ధర్మాలూ, జపాలూ, తపాలూ, ఉపవాసాలూ యేలాంటి బాధలు ఏవీ పడనక్కరలేదుకదా మరి. సులభసాధనం భక్తి, అది ఉంటే ముక్తియిట్టే లభిస్తుంది. అందరూ నారాయణపరాయణులై వరసామ్రాజ్యాన్ని చేరుకోవచ్చు.

కలియుగంలో కొన్ని కొన్ని ప్రదేశాలు పరిపావనములు. చెప్తున్నాను విను.

ద్రవిడ దేశంలో తామ్రపర్ణి, కావేరి, కృతమాల మొదలైన మహానదులున్నాయి. ఆ నదులలో స్నానం చేసేవారు పవిత్రభావాలు కలవారవుతారు. అంతేకాక అక్కడ యథావిధిగా పితృతర్పణాదికం చేస్తే పవిత్ర పితృగణ విముక్తులవుతారు. విష్ణుభక్తులై విష్ణుపదము పొందుతారు. వారు తోకికంగా [illegible] లేక భేదబుద్ధి లేక సమదర్శనులై, హరి సేవాధురీణులై, హరిప్రీతులై హరిసాయుజ్యం పొందుతారు. అని కరభాజనుడు చెప్పాడు.

ఆ ఋషభనందనుల చెప్పిన భాగవత ధర్మాలూ, భగవానుని అవతార విశేషాలూ సంతృప్తిగా విని నిమి ఆనందభరితచిత్తుడై వారియందు భగవత్ప్రతిబింబాల్ని భావిస్తున్న ఆమునులను పూజించాడు. వారు నిమి భక్తితాత్పర్యాలకు సంతృప్తులై భద్రమస్తు అని దీవించి అంతర్ధానం పొందారు.

తరువాత విదేహుడు నిమి ఋషభనందనులు ఉపదేశించిన భాగవత ధర్మాలు మననంచేస్తూ జ్ఞానయోగియై ముక్తసంగుడైన, పారిప్లుతుడై కైవల్యం పొందాడు.

అని నరదుడు చెప్పి

వసుదేవా!

నీవుకూడా యీ ధర్మాలను అనుసరించి ప్రవర్తించు. ముక్తసంగుడవై వాసుదేవ భక్తిపరుడవై శ్రద్ధాయుక్తుడవై హరిని ఆరాధిస్తే పరమపదం పొందగలవు. మీ దంపతులకు లోకంలో వారికంటె ప్రత్యేకత ఉంది.

భగవానుడు ఈశ్వరుడు హరిమీకు కొడుకు అవడం మీ అదృష్టం ఏమని పర్శించేదయ్యా విక్కీర్తి భువనమంతటా పున్నమివెన్నెలలా వ్యాపించిందికదా! యీశ్వరుడు కొడుకు అనే ప్రేమలో, లాలిస్తూ, పోషిస్తూ, కలిసి భుజిస్తూ, మాటాడుతూ, స్పృశిస్తూ, తనివితీరా చూస్తూ, కప్పగించుకుంటూ ఆ దేవదేవుని నిత్యసంబంధంతో ఆనందించే మహాభాగ్యం మీయిద్దరికే కలిగింది.

దుష్టులను శిక్షించడానికీ, శిష్టులను రక్షించడానికీ, ధర్మస్థాపనకూ పర్వేశ్వరుడు హరి మీ కొడుకై పుట్టాడు. ఆ యీశ్వరుణ్ణి పగబట్టి ఎదిరించి శిశుపాల జరాసంధాదులు ముక్తి పొందారు. మీరు కన్నతల్లిదండ్రులు కైవల్యం పొందడానికి ఆశ్చర్యం ఏముంది ? కనక ఇక కృష్ణుడు 'కొడుకు అనేభావం విడిచి 'సర్వేశ్వరుడు అనేభావంతో సేవించు. మీయిద్దరూ సులభంగా ముక్తులవుతారు.

అనిచెప్పగా దేవకీవసుదేవులు ముగ్ధులై, స్నిగ్ధమైనభక్తి భావంతో పరమాత్మని ధ్యానించి నమస్కరించారు అప్పటినుంచి కృష్ణునిపై పుత్రమోహం విడిచి సర్వేశ్వర భావం కలవారయారు.

అని శుకుడు పరీక్షిత్తుకు చెప్పి

యీ యితిహాసాన్ని భక్తి శ్రద్ధలతో చదివేవారూ వినేవారూ వ్రాసేవారున్నూ సర్వపాప విముక్తులై అజ్ఞాన పరిత్యక్తులై ఆత్మత్వం పొందుతారు. అని చెప్పగా విని పరీక్షిత్తు

శుక యోగీంద్రా!

తరువాత శ్రీకృష్ణుడు చేసిన పనులేమిటి? బల గర్వాంధులైన తన వారిని శ్రీకృష్ణుడు సంహరించిన విధమేమిటి? అది వినిపించవలసిందని —అన్నాడు. ఆమాటకు శ్రీ శుకుడు తరువాతి వృత్తాంతం యీవిధంగా చెప్పాడు

బ్రహ్మాదిదేవతలు ద్వారకకు వచ్చుట

యాదవులు బలోద్ధతులై గట్టు [illegible] సర్వస్వము లాగా ప్రవర్తిస్తున్నారు. వీళ్ళ వృద్ధి ఇంత ఎలా కట్టుబడుందా అని కృష్ణుడు అనుకుంటున్నాడు. అంతలో ముసలం పుట్టడం దాని ఉగ్రసేనుడు [illegible] సముద్ర జలాలలో కలపించడం [illegible].

'ఆ — దారి ఏర్పడింది'—అని అనుకున్నాడు కృష్ణుడు.

అంతలో బ్రహ్మాదులు దేవతలు శ్రీకృష్ణుణ్ణి వైకుంఠానికి దయచేయ వలసిందని ఆహ్వానించడానికి ఆలోకాలనుంచి బయలుదేరారు.

సనకసనందనాదులతో బ్రహ్మ భూత గణాలతో శివుడు మరుద్గణంతో స్వర్గాధిపతి యింద్రుడు బయలుదేరారు. వారితో ఆదిత్యులు వసువులు మరు [illegible] విశ్వేదేవతలు [illegible] గంధర్వులు కోలాహలంగా హరినామ సంకీర్తన చేస్తూ వచ్చారు.

ఎంతకాలమో అయింది. వైకుంఠం వదిలి హరి సిరి [illegible] యీ లోకానికి వచ్చి దేవకీ గర్భంలో యదువంశ ముక్తామణిలా అవతరించాడు. వైకుంఠం పట్టిపోయింది. బ్రహ్మాదులకు హరి దర్శనం ఆకాశకుసుమం అయింది. అయినా పర్వేశ్వరుడు భూలోకానికి వచ్చిన పని అయిపోయింది. ఇంకా యిక్కడ ఎందుకని మన ప్రభువును తోడ్కొని పోదాం! అని అనుకున్నారు బ్రహ్మాదులు స్వర్గపరులు!

వస్తున్నప్పుడే నందన వనంలో అప్పుడే పూసిన మందార పుష్పాలు పారిజాత ప్రసూనాలూ సంతాన కుసుమాలు కల్పక ప్రసవాలు హరిచందన పల్లవాలూ ఎంచి కట్టిన పువ్వులదండలు యింద్రుడు పసిడి పళ్ళెరాలలో ఉంచి రంభాదులు హస్తపద్మాలలో భద్రంగా పట్టించుకుని వచ్చాడు.

అందరూ అనుక్రమంగా ద్వారక ప్రవేశించారు. పారిజాత ప్రసవ పరిమళాలకూ కల్ప కుసుమ సుగంధాలకు మందార పుష్ప మకరందాలకూ ఆశపడి స్వర్గంలో ఉన్న గండుతుమ్మెదలు కూడా బారులుతీరి ఝంకారిస్తూ రంభాముఖ సరోజంమీద ముసురుతూ దేవతలతోపాటు అవికూడా శ్రీకృష్ణుణ్ణి ఆహ్వానించడానికి వచ్చాయా అన్నట్టున్నాయి.

ద్వారకను చూడగానే బ్రహ్మాది దేవతలు ముగ్ధులై పోయారు. ద్వారక యావత్తూ శ్రీకృష్ణుని ప్రభావ ప్రాభవాల ముద్రనతో అపర వైకుంఠంగా ఉంది. సహవాసగుణం యిలాగే ఉంటుంది సుమా అన్నాడు శివుడు బ్రహ్మతో. ఆనందధామంగా ఉన్న ద్వారక వీధులు పరసగా దాటి బ్రహ్మాదులు కృష్ణ సౌధాన్ని చేరుకున్నారు.

మందస్మిత వదనార విందంతో శ్రీకృష్ణుడు దర్శనం అనుగ్రహించాడు. శ్రీకృష్ణుడు కూర్చున్న బంగారు గద్దెఅంతా నీలగిరి వన్నెతో నిగనిగలాడుతూంది.

బ్రహ్మాదులు స్వర్గంలోంచి తెచ్చిన పువ్వుల దండలతో శ్రీకృష్ణుణ్ణి అలంకరించి ఆ జగన్మోహనునికి తలలువంచి అభివాదాలు పలికారు.

ఆనంద చంద్రికలు వెల్లివిరిసే తెల్లనికన్నుల కలువలతో శ్రీకృష్ణుడు వారికి స్వాగతంచెప్పి ఆసనాలు వేయించాడు. కాని ఒక్కరూ కూర్చో లేదు. అందరూ కృష్ణునకు ఎదురుగా రెండు వరుసలుగా నిల్చున్నారు. వారిలో బ్రహ్మ ముకుళిత హస్తుడై ముందు నిల్చుండి వాసుదేవుణ్ణి ఇలా స్తుతించాడు.



(బ్రహ్మ ముకుళితహస్తుడై ముందు నిల్చుండి వాసుదేవుని స్తుతించాడు

ప్రభూ!

నీ పాదపద్మాలకు విధేయులమై ఉన్న మా అభివందనాలు స్వీకరించు.

కర్మమయమైన సంసార పాశంనుంచి తప్పించుకోవాలన్న వివేకంతో బుద్ధీంద్రియ ప్రాణ మనో వాక్కులలో ముముక్షువులు నిన్ను పరమపురుషుడుగా నమ్ముకొని హృదయ పీఠం మీద నిన్ను ప్రతిష్ఠించుకుని ధ్యానిస్తూ ఉంటారు. కాని వారి భావన తప్ప నీదర్శనం లభించదు. మేము నిన్ను యీనాడు దర్శించ గలిగాము. ఎంత అదృష్టవంతులం! ఈశా!

గుణత్రయ సంజాతమైన మాయతో నీవు వ్యక్తమైనయీజగత్తును సృష్టిస్తూ పోషిస్తూ హరిస్తూ ఉంటావు. కాని నీవు అప్పుడు ఆ సృష్ట్యాదికార్యం చెయ్యాలనే యిచ్ఛ కలిగినప్పుడు ఆగుణాలలో లీనమవుతావు. నీకర్తృత్వం ఎవరు తెలుసుకోగలరు దేవా!

ఇంత చేస్తున్నా నీకు భవ సంబంధమయిన బాధలు దగ్గరగా నైనా చేరవు. ఎప్పుడూ నువ్వు నీలో సుఖియై ఉంటావు. నీలీలలు ఎవరికి గోచరమవుతాయి సర్వేశా.

పరమ పురుషా!

ఎంత చదివినా ఏమి విన్నా నీపై భక్తి లేనప్పుడు ప్రయోజనం శూన్యం. నీ అనుగ్రహం పొందడానికి నీపై అచంచలమైన భక్తి విశ్వాసం శ్రద్ధ ఉంటేనే గాని జప తపాలవల్ల చదువు సందెలవల్ల సాధించేది ఏమి ఉండదు.

ఈశ్వరా!

మునులు ప్రేమార్ద్రమైన పవిత్ర భావంతో మనసా నీపాద పద్మాలు స్మరిస్తూ నమస్కరిస్తూ సేవిస్తూ ఉంటారు. భక్తులు భక్తి భావంతో ఆరాధిస్తూ ఉంటారు. అలాటి నీపాద పద్మాలు మాదుఃఖాలను పోగొట్టి క్షేమం కలిగించవలసిందని ప్రార్థిస్తున్నాము.

యజ్ఞ పురుషా!

అగ్నిహోత్రాదికమైన అగ్ని కార్యాలలో పవిత్రహస్తులైన ఆరాధకులు నీ అనుగ్రహంకోసం నిన్ను యజ్ఞపురుషుడుగా భావించి సంకల్పించి నీపాదలకు అభివందనం సమర్పించుకుంటూఉంటారు.

పరమ భాగవతులు వేసిన నీకంఠంలో ఉన్న వనమాల లక్ష్మీదేవికంటే నీకు ఎంతో యిష్టం. అలాటి యజ్ఞపురుషుడవు భక్తులకు నచ్చిన యిట్టి సిరూ అయిన నీపాద పద్మాలు మా అశుభాలను పోగొట్టి క్షేమం కలిగించు గాక.

త్రివిక్రమా!

బలిబంధన కాలంలో సత్యలోకం వరకూ వ్యాపించి విజయ పతాక రూపంగా గంగను ముల్లోకాలకు ప్రవహింప చేసిన నీపాద పద్మం రాక్షసులకు భయంకరమూ దేవతలకు అభయంకరమూ భక్తులకు ఆనందపర్యవసాయీ అయి ప్రకాశించింది. అలాటి పాదపద్మం యీనాడు అనలుమయిన మాపాపాలు నశింప చేసి మమ్మల్ని పునీతులను చేయుగాక అని నమస్కరిస్తున్నాము.

పురుషోత్తమా!

మహాంటివారిని కూడా ముకుతాళ్ళలో బలిసిన ఎద్దులను వశంచేసుకుని యీడ్చుకొని పోతున్న కర్షకుడులాగా అదుపులో వుంచుకొని కాలరూపంగా ప్రకృతిపురుషులను మించి పైగా వుండి ఆడిస్తున్న నీ పాదపద్మాలు మాకు మేలు కలిగించుగాక !

పురాణపురుషా !

ఈ దృశ్యమానమైన జగత్తు ఉదయానికి, ఉనికికి, సంహారానికి నీవే హేతువు. ప్రకృతి పురుష మహత్తత్వాలను నడిపించే కాలం నీవు. సంవత్సరాత్మకమై చాతుర్మాస్య సంజ్ఞకమై ఉండే కాలం నీవే కనుక ఉత్తమపురుషుడ వవుతున్నావు.

విరాట్పురుషా !

నీవల్లనే పురుషుడు వీర్యమును పొంది మాయాగుణవిశిష్టుడై హిరణ్మయమయమైన అండకోశమును సృష్టించుకొన్నాడు.

హృషికేశా !

మాయాపరిణామమైన యీ జగత్తుకి నీవే అధిపతివి. దీనిలో వచ్చే సుఖదుఃఖరూపములైన అర్థములను అనుభవిస్తున్నా వాటికి మూలమైన మాయను అంటక దూరంగా, చిదానందంగా ఈశ్వరుడవై నీవు వుంటావు. మిగిలిన జీవులు వాటిలో చిక్కుకొని పరిభ్రమిస్తూ వుంటారు. నీవు ఇంద్రియాధిపతివి కనక తప్పించుకోగలవు గాని ఆ శక్తి అన్యులకు ఎక్కడిది?

విశ్వేశా !

చిరునవ్వులతో పంచబాణుని బాణాలను పోలే చెలువుచూపులతో హావభావాలతో విలాసవిభ్రమాలతో పదారువేలమంది భామలు అందరూ ఏకమై కూడా నీ మనస్సును కరగింప లేకపోయారు. మరి జితేంద్రియత్వం నీకే అలవడిం దనడానికి సందేహ మేముంటుంది?

పరమాత్మా !

అమృతప్రవాహాన్ని దొర్లించే నీకథలు నీ పాదపద్మమకరందధార అయిన గంగాజలం ఆర్ద్రభూతములై ముల్లోకాలనూ పునీతములను చేస్తూవుంటాయి (నీకథలు శ్రవణరంధ్రముల ద్వారా ప్రవేశించి నీ పాద తీర్థములైన గంగాజలాలు బాహ్యశరీరాన్ని స్పృశించి ప్రాణకోటికి బాహ్యాంతర్యం, శుద్ధి కలిగిస్తూన్నాయి).

ఈ విధంగా దేవతలందరితో స్తుతించి పరమపురుషుణ్ణి శ్రీకృష్ణుణ్ణి బ్రహ్మ యిలా ప్రార్థించాడు:

ఈశా !

యిదివరకు మా ప్రార్థన మన్నించి జగన్మోహనమూ, ఉపాసనాసనమూ అయిన రూపం ధరించి, యదువంశంలో నాయకమణివై అవతరించావు పరాక్రమబద్ధములైన విలాసములు చూపి, దుష్టులను హతమార్చి, శిష్టులను రక్షించావు. నీ కీర్తి పదిదిక్కులా పండువెన్నెలలాగ వ్యాపించింది ధర్మోద్ధరణ అయింది. కలియుగంలో ప్రజలు నీ అవతారకథలను విన్నా కీర్తించినా సర్వపాపవిముక్తులై తరించేవారు అవుతున్నారు. ఇక యిక్కడ వుండవలసిన ఆవశ్యకత లేదు దేవకార్యం సాధించడం అయింది ఆ లోకంనుంచి యిక్కడ అవతరించి నూట ఇరవై అయిదు సంవత్సరాలు కాలం వెళ్ళిపోయింది. యాదవవంశం మునిశాపానికి గురియై నశించబోతుంది. కనుక స్వస్థానానికి దయచేయవలసిందని మనవిచేయడానికి వచ్చాము. మా మనవిని దయతో మన్నించి నీ దాసులం మమ్మల్ని కటాక్షించవలసింది.

బ్రహ్మాదుల ప్రార్థన విని శ్రీకృష్ణుడు ఆదరంగా వారిని చూసి మన్ననగా అభినందించి—

కమలసంభవా !

విన్నాను. మీమాటల పరమార్థం గ్రహించాను. నిజమే. నేను మానవరూపంతో అవతరించి చేయవలసిన పనులు అయిపోయాయి. భూభారం తీరింది. ఇదిగో! యీ యాదవులు వీర్య శౌర్య సంపత్తుతో మత్తులై లోక క్షేమానికి గొడ్డళ్ళలాగా అయిపోయారు. గట్టు తెగిన సముద్రంలాగా పెచ్చురేగి పోతున్నారు. ఈ గరిష్ఠుల కండకావరం కడికండలుగా చేసి శాస్తి చేయడం నాపనే అవాలి. నా సంకల్పానికి ప్రోద్బలంగా విప్రశాపం వచ్చిపడింది. యాదవ వంశదాహనాటకానికి సాధుశాపం నాంది. వీళ్ళందరూ కళ్ళుమూయగానే నేను అక్కడికి వస్తాను.

అని అనగా బ్రహ్మ శ్రీకృష్ణుణ్ణి నమస్కరించి, దేవగణాలతోసహా సెలవుతీసుకుని వెళ్లిపోయాడు.

తరువాత అచిరకాలంలోనే ద్వారకలో ఉత్పాతాలు సంభవించాయి. పట్టపగలు కాకులు గుడ్లగూబలు, మూకమూకలుగా మేడలమీద వాలి ఏడుస్తున్నట్టు, వికారంగా కర్ణకఠోరంగా అరవ నారంభించాయి. గుర్రాలశాలలలో నిప్పులేకుండానే గుర్రాలతోకలు భగభగమని మంటలతో కాలిపోయాయి. పొయ్యిలమీద ఉడుకుతూన్న అన్నం పొంగి నిప్పులలో పడి హుళం అయిపోయేది, లేదా దానంతటదే పలురంగుల అన్నంగా మారిపోయేది. మధుర మధురంగా పలికే చిలుకలూ, శారికలూ అప్రలాపాలతో ఏడిచేవి. ఒక జంతువు కడుపున ఇంకొకజాతి జంతువు పుట్టేది. ఇళ్ళల్లో అక్కడికక్కడ నట్టింట నాచూ, కలవలూ పుట్టుకొని వచ్చేవి. సూర్యబింబంపైన ఆకస్మికంగా కావిరి కప్పుతూ వుండేది. ఎవరి ముఖాన చూసినా జీవకళ నశించి వెలవెలలాడేది. కృష్ణునకు యీ ఉత్పాతాల సమాచారం చెప్పాలని యదువృద్ధులు వచ్చారు. శ్రీ కృష్ణునకు తెలియదా, వారందరూ ఎందుకు వచ్చారో? సబహుమానంగా లేచి వారికి తగిన ఆసనాలు వేయించి కూర్చోండి అని చిరునవ్వుతో అన్నాడు. యాదవులు పెద్దలు కూర్చున్నారు. కృష్ణుని చిరునవ్వుతో చల్లదనం లేదు. పైగా అదేదో నిస్సారంగానూ, నిరాశాసూచకంగానూ వుంది. ఒకరి మొగం ఒకరు చూసుకున్నారు. నోట వగాట లేదు. కృష్ణుడు వారిస్థితి గ్రహించి తానే అన్నాడు.

యదువృద్ధులారా!

మీ రెందుకు వచ్చారో తెలుసుకున్నాను. భయపడి ప్రయోజనంలేదు. చూశారా మన ద్వారకలో ఏలాటి దుర్నిమిత్తాలు కలుగుతున్నాయో ? బ్రతుక తల్చుకున్నవాళ్ళు యిక యిక్కడ కసింత కాలమేనా ఉండడానికి ఆస్కారం నాకు కనిపించలేదు. ప్రభాసతీర్థం వినే ఉంటారు. మనం క్షణం ఆలస్యం చెయ్యకుండా అందరమూ అక్కడికి వెళ్లడం ఇప్పుడు చెయ్యవలసే పని. ఉన్న విషయం కూడా చెప్తున్నాను వినండి. యాదవవంశం విప్రశాపానికి గురి అయింది. దానికి యిక చెయ్యవలసేది ఆ తీర్థానికి వెళ్లి యథాశక్తిగా దేవపితృదేవ భూదేవులను యథావిధిగా అర్చించి దాన ధర్మాలు చెయ్యడమే. వారు సంతోషిస్తే యీ గుండంలోంచి పడవతో సముద్రాన్ని తరించేట్లు దాటగలం. ప్రభాసతీర్థంలో స్నానంచేసి దేవతా సమారాధన చేస్తే పాపక్షయం అవుతుంది. దక్షుని శాపంవల్ల కళాహీనుడైన చంద్రుడు పూర్వం ప్రభాసతీర్థంలో స్నానంచేసి దేవతానుగ్రహం పొంది పాపవిముక్తుడై కళానమృద్ధితో కలకలలాడాడు. కనక అందరూ అక్కడికి బయలుదేరండి.

అని ఆజ్ఞాపించాడు.

యాదవులు పెద్దలు కృష్ణాజ్ఞను విని సంతోషించి యిళ్లకు వెళ్లి సకుటుంబ బంధు మిత్రంగా రథాలతో కదిలారు.

వారి ప్రయాణం సందడి చూసి యదు వృద్ధు ఉద్ధవుడు బిరబిరవచ్చి ఏకాంతంగా కూర్చున్న శ్రీకృష్ణుణ్ణి దర్శించి నొసటిపై అంజలి ఘటించి నమస్కరించి,

పుణ్యపురుషా! పురుషోత్తమా! యదునత్తమా! మనవి అవధరించు. విప్రశాపాన్ని తప్పించడానికి సమర్థుడవే అయినా ఉపేక్షిస్తున్నావు. నీ ఉద్దేశం నాకూ అర్థమైంది. యదువంశాన్ని విప్రశాపం నెపంతో సంహరించి స్వస్థానానికి పోదామని అనుకుంటూ యీ ఉపేక్ష అవలంబించావు. అంతేనా మహాప్రభూ! అని అన్నాడు.

శ్రీకృష్ణుడు చిరునవ్వుతో తలఎత్తి ఉద్ధవుణ్ణి చూసి పూరకున్నాడు. ఉద్ధవుడు వెంటనే తన మాటలు కొనసాగించాడు.

ప్రభూ!

నన్ను, నిన్నే ప్రాణనాథునిగా, పురుషోత్తమునిగా, సహచునిగా, సఖునిగా, సర్వాధికారిగా సంభావించి, భావించి, పూజించి, గౌరవించి, కలసి, మెలసి సంతోషంతో యింతకాలం వెళ్లించాను. సంసారబాధ ఎలాటిదో తెలియకుండా గడిపాను. నీ చిరునవ్వుల వెన్నెలతీవలలో, నీ మధురాలాపాల లేనెలవాకలో, నీ చల్లని చూపుల పరిపాలనలో దివ్యానందానుభూతితో రేయింబవళ్ళు క్షణకాలంగా వెళ్లించాను. నీ నీడ నా జీవితానికి తోడుగా, నీ కరస్పర్శ నా సంసారతాపాన్ని జ్వాలకి తొలకరివానగా నీ పాదాలు భవయోధి నావలుగా ఇంతకాలం పరమానందంగా జీవించాను. విప్పు పద్మపత్రాలలాటి విశాల నయనాలు విప్పి నన్ను చూస్తే ఆ చూపులతో స్వర్గసుఖాల సంపద అందుకున్నాను. నవరత్నాలొలికేట్టుగా దొండపండులాటి పెదవి విప్పి నువ్వు మాటాడితే ఆ మాటల తేనెల తేటలలో తనివితీరా మునిగి తేలి జీవితదాహం తీర్చుకున్నాను. నా భుజంమీద నీ మృదు హస్తం ఉంచి నువ్వు మెల్లమెల్లగా గున్నఏనుగులాగా నడచి నా ప్రక్కనే వస్తూఉంటే ఆనంద బ్రహ్మ నాతో ఉంటున్నట్టు ఉప్పొంగిపోయాను. ఉద్ధవా! అని నువ్వు ప్రణయ స్వరంగా పిలిస్తే వైకుంఠవాసులైన నీ సహచరు లందరూ కోటికంఠాలు ఏకంచేసి ఆహ్వానిస్తున్నట్టు మైమరచి ఆనందం, అనుభవించే వాణ్ణి, ప్రభూ!

నన్ను ఆప్యాయంగా చేస్తూతో దగ్గరగా రమ్మని నీ పేఠానికి ప్రక్కనే నన్ను కూర్చోపెట్టుకుని అంతఃపుర కాంతలతో వచ్చిన తగవులు నాతో గుసగుసపెట్టి చెప్పి

'ఏమంటావు ? తీర్పు చెప్పు. చూస్తాను నీ ప్రతిభ' అని నువ్వు అడిగిన వెన్నెల రాత్రులు ఎన్ని ఉన్నాయో లెక్కించి చెప్పలేను.

కోటకి ప్రక్కనున్న ప్రమదావనంలో చలువరాతి తిన్నెమీద పారిజాతపుచెట్టు ప్రక్కన సత్య భామ ఏమన్నది ? అని నువ్వు నన్ను అడిగిన మాటలు యీనాడు తల్చుకుంటే

'నా కృష్ణుడికి నా దగ్గర రహస్యం అనేది లేదుకదా, యిన్నివేలమంది యాదవులలో నా బంగారు కృష్ణుడికి నా మీద ఎంత ప్రేమ' —అని నేను అనుకుంటూ మైమరచిపోతాను కృష్ణా!

మంగళాకారా!

జగన్మంగళమైన నీ క్రీడ. యాదవవంశాన్ని తరింపచేసింది. నీ చరిత్ర సుధను మించిన తీయదనం కలది. లోకులు తృప్తిగా అనుభవించి తరించారు, తరిస్తారు.

విశ్వమోహనా!

నిన్ను విడిచి ఎలా ఉండమన్నావు ? స్నేహితునిగా, ప్రియబంధువునిగా, ముఖ్యమంత్రిగా సహచరునిగా నన్ను చేరదీసి యింతకాలం పాలించి యిప్పుడు యీ పాపిష్ఠి లోకంలో దిగవిడిచి నీ దారిని నువ్వు వెళ్లిపోదామని అనుకుంటున్నావా ? నేను నీ విరహంతో నిస్సారంగా దారి కట్టుమొరడులాగా యీ మొండి కళేబరాన్ని ఎంతకాలం యీడవడం ? నీ దాసుని బ్రతుకు ఇలా అయిపోవడం నీకు ఇష్టమేనా ? ఇక మా గతి యింతేనా ? మా కేదో దిక్కు చూపవద్దా ? — అని కన్నీటిపరదలతో గద్గద కంఠంతో ఉద్ధవుడు అనగా కృష్ణుడు ఉద్ధవుని దగ్గరగా తీసుకుని ప్రేమగా కన్నీళ్ళు తుడిచి

ఉద్ధవగీత

ఉద్ధవా!

విచారించకు, నా మాట వివరంగా విను. భూభారం తీర్చి, సాధుసంరక్షణ చేసి, ధర్మాన్ని ఉద్ధరించి [illegible] (బ్రహ్మ ప్రార్థించగా నేను యీలోకానికి అవతరించాను. దేవతలు కోరిన కోరిక నెరవేర్చడం అయింది. ఇక యిక్కడ నేను ఉండి చెయ్యవలసింది లేదు. యీ యాదవవంశం శాపకారణంగా [illegible] ఉంది. [illegible] సముద్రం నేటికి ఏడవనాడు [illegible] తనలో కలుపుకుంటుంది. [illegible] ఉండడం తగదు. నేను వెళ్ళిపోయిన రోజే యీలోకం కలి [illegible] కాకతప్పదు. లోకులు అధర్మపరులవుతారు. నువ్వు చుట్టాలూ, స్నేహితులూ, ఇళ్ళూ, వాకిళ్ళూ అనే పంజరం యావత్తూ [illegible] భూసంచారం చెయ్యి. [illegible] మంతా [illegible] అదే. [illegible] వినిపించే [illegible] దాలతో [illegible] మయం [illegible]

(సశేషం)



బుక్ క్లబ్ చేరగోరువారు వెంటనే రూ 3/- లు ప్రెసిడెంటుగారికి పంపి చేరండి. ఈ నెల మెక్సికో అవసరములైన శ్రేష్ఠములైన రెండు [illegible] బుక్ క్లబ్ ద్వారా పంపుదుము. అవేవనగా — (1) క్రీస్తును [illegible] (2) [illegible] యను పుస్తకము. మరియు వీటితోపాటు మరిమూడు, మొత్తము నాలుగు పుస్తకములు రూ 3/- లకు పంపబడును.

రూ. 3 కట్టండి. 4 పుస్తకాలు తెప్పించుకోండి.

రామాయపట్నం ఎల్. ఎఫ్. నోల్
ఆగస్టు, 61 ప్రెసిడెంట్.

కాఫీ డీలర్లు!

సన్ బ్రాండ్ 100% శుద్ధమైన చికోరి



(ఇండియా ప్రొడక్టు)

మాత్రమే కొని వాడండి.

సన్ బ్రాండ్ చికోరిని మాత్రమే ఎందుకు ఏరి కోరి కొనాలో ఆరు ముఖ్యమైన కారణాలు.

1. అది ఇండియన్ చికోరి [illegible] ప్రొడక్షను 1000 మంది [illegible]
2. [illegible]
3. సన్ బ్రాండ్ చికోరి [illegible]
4. ఇది 28 అంద్ 56 Lbs. లో ఎయిర్ టైట్ డబ్బాలలోను, [illegible]
5. [illegible]
6. [illegible]

తయారు చేసేవారు:
రత్నం ఫుడ్ స్టఫ్ సప్లయి కంపెనీ
(రిజిస్టర్డు)
పో. బా. నం 103, ట్యుటికోరిన్.
Phone: 481. Grams: SUNCHICORY.
మా బ్రాంచీలో ఏజంటు:
ఉప్పలూరివారి సందు, విజయవాడ-1.
[illegible]
బెంగుళూరు - త్రిచీ - సేలం.



బ్యాంకింగ్ దేశీయ ఆదాయాన్ని వృద్ధిచేస్తుంది

పి. ఎన్. బి. దేశంలోని పరిశ్రమలకు, వ్యవసాయ, వాణిజ్యాలకు సేవచేస్తున్నది.

అన్నిరకాల బ్యాంకింగ్ సర్వీసులు అందుబాటులో వుండగలవు.

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1895
హెడ్ ఆఫీసు: న్యూఢిల్లీ

బుధవారంనాడు వునుకోవో విమానాశ్రయంవద్ద ప్రధాని కృశ్చేవ్, ప్రధాని నెహ్రూలు పూలమాలలు స్వీకరిస్తూ, పరస్పరం చిరునవ్వులతో స్వాగత సుస్వాగతాలు చెప్పుకొంటున్నారు

తృతీయ ప్రణాళికలో చేతిపరిశ్రమ ఎగుమతులు

2 రెట్లు పెంచాలని తీర్మానం: త్వరగా ముడిసరకుల సరఫరా

హైదరాబాదు, సెప్టెంబర్ 9—

తృతీయ ప్రణాళికా కాలంలో చేతివృత్తులకు సంబంధించిన సరకుల ఎగుమతులను రెండింతలు పెంచాలనీ ఇందుకు సకాలంలో ముడి సరకులు సరఫరా జరిగేలాగు మాడాలనీ అఖిలభారత చేతి పరిశ్రమల మండలి సమావేశంలో తీర్మానించారు

చేతి పరిశ్రమలలో తయారైన సరకులను ఎగుమతిచేసి, హెచ్చుగా విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించేందుకు వీలున్నదనీ, సకాలంలో ముడిసరకులు సరఫరా కానందున ఈ అవకాశాన్ని వినియోగించుకోలేకపోతున్నామనీ చాలా మంది సభ్యులు సూచించారు

హైదరాబాదులో అఖిల భారత చేతి పరిశ్రమల అభివృద్ధి మండలి 20 వ సమావేశం జరుగుతూ వుంది చేతి పరిశ్రమలలో తయారయ్యే సరకులను విదేశాలకు ఎగుమతి చేసే పిల్లను పరిశీలించేందుకు చేతివృత్తుల అభివృద్ధి మండలి తగు చర్యలు తీసుకోవాలని కూడా తీర్మానించుకొన్నారు

ఈ సమావేశానికి రాష్ట్ర లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవం చేశారు భారత చేతి పరిశ్రమల మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కిట్టీ శివరావు అధ్యక్షత వహించారు చేతి పరిశ్రమ సరకుల వాడకాన్ని హెచ్చుగా అభివృద్ధి చేసేందుకై దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలనీ, ఈ పరిశ్రమలకు ఆర్థిక రక్షణ కల్పించాలనీ కూడా తీర్మానించారు

ప్రతి రాష్ట్రంలోనూ కొన్ని నియమిత పరిశ్రమలను ఎన్నుకొని అభివృద్ధి చేయాలని కూడా సిఫారసు చేశారు సరకుల అమ్మకం లోనూ, ఉత్పత్తి రంగంలోనూ హెచ్చుగా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవటంలోనూ ప్రత్యేక ఏర్పాట్లు జరుగాలని మరొక తీర్మానం చేశారు చేతి పరిశ్రమల సరకులకు దేశంలో హెచ్చుగా గిరాకీ కల్పించట్లు, మధ్యతరగతి, అల్ప ఆదాయ వర్గాల ఆర్థికాభివృద్ధికి శ్రేయోదాయకంగా వుంటుందని [illegible] సూచన చేశారు

గ్రామీణ ప్రాంతంలో హెచ్చుగా పని కల్పించి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకై చేతి పరిశ్రమల అభివృద్ధికి తృతీయ [illegible] ఒక పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ [illegible] మధ్య, ఈ పరిశ్రమాభివృద్ధికి రు 27 కోట్లు అవసరం కాగా, రు 8 కోట్లు మాత్రమే మంజూరు చేయుటంవల్ల సత్వరంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపలేమనీ మరొక తీర్మానం చేశారు

తూర్పు టిబెట్‌లో విదేశీయుల ప్రవేశం

ఆగ్గురి కాల్చివేత: ముగ్గురి అదృశ్యం

కాలింపాంగ్, సెప్టెంబరు 8—ఇటీవల గాలి గుమ్మటాలద్వారా టిబెట్‌లో ప్రవేశించిన ముగ్గురు విదేశీయులను పట్టియిచ్చిన వారికి రు 30 వేలు రొక్కం బహుమతి ఇస్తారని టిబెట్‌లోని చైనా ప్రభుత్వోద్యోగులు ప్రకటించినట్లు అతి విశ్వసనీయమైన టిబెట్ లామా ద్వారా తెలుస్తున్నది

ఈ వారంలో ఆయన టిబెట్ నుంచి తప్పించుకొని భారతదేశానికి వచ్చారు.

ఇటీవల తూర్పు టిబెట్‌లో టయాస్ గ్రామానికి సమీపంలో 9 మంది విదేశీయులు గాలి గుమ్మటాలద్వారా దిగడం గ్రామస్థులు చూచినట్లు, వీరిలో 6 గురిని చైనా అధికారులు కాల్చి చంపివేశారనీ మిగతా ముగ్గురు మాత్రం వెంబడించిన వారిని తప్పించుకొని అదృశ్యమైనట్లు ఆయన వివరించారు

వచ్చే మంగళవారం భద్రతామండలి సమావేశం

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 9—భద్రతామండలి [illegible] సమావేశం [illegible] తన వార్షిక నివేదిక [illegible] ప్రారంభించారు

నెహ్రూ కృశ్చేవ్ చర్చల వివరాలు

సోమవారం అధికార ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 9—ప్రధాని నెహ్రూ నిన్న రెమ్లిన్‌లో కృశ్చేవ్‌తో జరిపిన చర్చలలో అణ్వస్త్ర పాటవ పరీక్ష ప్రధాన విషయమని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

ఈ పరీక్షలు ఉద్రిక్తతను హెచ్చుచేసి నిరాయుధీకరణ చర్చలకు [illegible] అని ప్రధాని నెహ్రూ విచారం ప్రకటించారట

జర్మనీ విషయంలో ఆయుధపోటీ పెరగడం, పాశ్చాత్యదేశాలు యుద్ధ సన్నాహాలు జరపడం వలనే సోవియట్ ఆయుధ శస్త్రాలు సిద్ధం చేశామని, కాని, తామెప్పుడూ యుద్ధం మొదట ప్రారంభించబోమని కృశ్చేవ్ అన్నాడట

నిన్నటి చర్చలు ఉదయం 11—30కు ప్రారంభమయ్యాయి భారతప్రభుత్వం విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూ మాస్కోలో భారతరాయబారి శ్రీ సుబిమాలదత్ ఈ చర్చలలో ప్రధానికి తోడ్పడ్డారు

సోవియట్ ప్రధానికి ప్రథమ ఉపప్రధాని అలెక్సీ కోసిగిన్, విదేశాంగమంత్రి ఆంద్రే గ్రోమికో తోడ్పడ్డారు

భారత ప్రధాని నేటిఉదయం తమ వీడ్కోలు పుచ్చుకోవడానికి ముందు కృశ్చేవ్‌తో తుదిసారిగా చర్చలు ప్రారంభించారు

సోమవారం ఉభయ ప్రధానులు చర్చలపై అధికార ప్రకటన వెలువడుతుంది ఆరోజే ప్రధాని నెహ్రూ సోవియట్ ప్రాంతంనుంచి తరలి వెళ్తారు ప్రధాని నేడు కృశ్చేవ్‌తో చర్చలు జరిపిన తరువాత మధ్యాహ్నం 2 గంటలకు మాస్కోనుంచి బయలుదేరి ఉజ్బెకిస్తాన్ రాజధానియైన తాష్కెంట్ చేరుతారు ఒక్కరోజు తాష్కెంట్‌లో గడిపిన తర్వాత ఢిల్లీకి విమానంలో బయలు దేరుతారు

సోవియట్‌తో అమెరికా చర్చలు

శ్రీ డీన్‌రస్క్ వివరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 9—అమెరికా విదేశాంగశాఖ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్నరాత్రి ఒకచోట ప్రసంగిస్తూ, బెర్లిన్ సమస్యపై సోవియట్ యూనియన్‌తో అమెరికా సంప్రదింపులు గంభీరమైన నిర్మాణాత్మకమైన సంప్రదింపులు వెంటనే జరుగగలవని అన్నారు.

సోవియట్ యూనియన్ బెర్లిన్ స్వేచ్ఛా [illegible] ప్రయోజనాలకు విరుద్ధంగా [illegible] వినాశం [illegible]

వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం

బ్రిటన్, అమెరికాల సూచనకు సోవియట్ ప్రధాని తిరస్కృతి

మాస్కో, సెప్టెంబరు 9 —

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడ జరిగిన సోవియట్ భారత మైత్రీ సమావేశంలో ప్రసంగిస్తూ, వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధించాలని బ్రిటన్, అమెరికాలు ఇటీవల చేసిన సూచన, కేవలం ప్రచారవుటెత్తని తోసివేశాడు అమెరికా బ్రిటన్‌లు చేసిన సూచన గడువు శనివారంతో ఆఖరవుతుంది.

ఈ సమావేశంలోనే భారత ప్రధాని కూడా ప్రసంగించారు సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్ష జరిపిందని ఆయన తొలిసారిగా సమావేశంలో ప్రకటించాడు ఆయన ఇంకా ఇలా అన్నారు

"సోవియట్ యూనియన్‌ను ప్రత్యక్షంగానే బెదరించడంవల్ల మరింక గత్యంతరం లేకుండా అణ్వస్త్రాల పరీక్ష జరుపవలసి వచ్చింది

"ఒకవైపు ఫ్రాన్స్ ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటం ప్రయోజనం కొరకు అణ్వస్త్ర పరీక్షలు జరుపుతూనే వుంది అమెరికా, బ్రిటన్ అణ్వస్త్ర పరీక్షలకు పూర్తిగా విరోధంతో ప్రవర్తించేవారివలె ప్రవర్తిస్తున్నాయి వాతావరణంలో అలాటి పరీక్షలు మానవజాతి ఆరోగ్యానికి భంగకరం గనుక అలాటి పరీక్షలు జరుపరాదని గూడ అంటున్నాయి కాని, ఈ ప్రతిపాదన ఆదరణీయమైనా కాదు, తీవ్రంగా పరిశీలించగలదీ కాదు ప్రజాభిప్రాయాన్ని పెడదారిపట్టించడానికి వేసిన ఎత్తు మాత్రమే ఇది అమెరికా అధ్యక్షుడు ఈ ప్రతిపాదనకు సోవియట్ జవాబును ఎదురుచూస్తూనే, మరొకవైపు అణ్వస్త్ర పరీక్షకు నిర్ణయం చేయడం గమనించవలసిన విషయం బ్రిటన్, అమెరికా ప్రతిపాదన తాత్పర్య మేమిటంటే, సోవియట్ యూనియన్‌పై సైనిక తంత్రరీత్యా పైచేయి సంపాదించడమే ఇంతకూ ఈ ప్రతిపాదనలో భూగర్భ పరీక్షల ప్రసక్తే లేదు అంతేకాక ఫ్రాన్స్, ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటం ప్రయోజనంకోసం అణ్వస్త్ర పరీక్షలు సాగిస్తూనే వుంది దానికి ఈ పరిమితి వర్తించదు"

క్రెమ్లిన్ ప్రాసాదంలో నెహ్రూకు విందు

మాస్కో, సెప్టెంబరు 8—భారత ప్రధాని శ్రీ నెహ్రూ గౌరవార్థం నేడు సోవియట్ ప్రభుత్వం క్రెమ్లిన్ ప్రాసాదంలో విందుచేసింది. ప్రధాని కృశ్చేవ్, అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ పాల్గొన్నారు.

సోవియట్ ప్రధాని భారత సోవియట్ మైత్రికి, విశ్వశాంతికి, విశ్వమానవాళి మైత్రికి శుభం కోరాడు.

ప్రధాని నెహ్రూ ఫలరసాన్ని స్వీకరిస్తూ, సోవియట్ సద్భావానికి కృతజ్ఞత తెలుపుతూ, శాంతితో జీవించాలనే మానవాళి వాంఛితం అచిరకాలంలోనే సిద్ధించగలదన్నారు.

శ్రీమతి కృశ్చేవ్, సోవియట్ రోదసి యాత్రికులు గగారిన్, తితోవ్, సోవియట్ ప్రభుత్వ ప్రధానాధికారులు, మాస్కోలోని అన్ని దేశాల రాయబారులు—దాదాపు వేయిమంది అతిథులు విందులో పాల్గొన్నారు.

ఎరువులు

అన్నిరకములైన పిట్టులు, సూపర్ ఫాస్ఫేట్ ఎముకల పొడి, మిశ్రమ రసాయన ఎరువులు మావద్ద దొరుకును.

కే. ఎస్. పట్నాయక్ అండ్ కో.,

48, తాతా ముత్తయ్యప్పవీధి, మద్రాసు—1.

తంతి యెడ్రసు: భూసారం.

ఫోను: 24804.

పశ్చిమ బెర్లిన్ విమాన మార్గాలు

జోక్యం తగదని రష్యాకు అగ్రరాజ్యత్రయం హెచ్చరిక

లండన్, సెప్టెంబరు 8—పశ్చిమ బెర్లిన్‌ను పశ్చిమ జర్మనీతో కలిపే విమానయాన మార్గాలలో జోక్యం చేసుకోవద్దని సోవియట్ యూనియన్‌కు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు నేడు మరొక తీవ్రమైన హెచ్చరిక చేశాయి

ఈ హెచ్చరికను మూడు దేశాలు విడివిడిగా శుక్రవారం క్రెమ్లిన్‌కు తమ రాయబారుల ద్వారా అందజేశాయి

పాశ్చాత్య రాజ్యాలు విమానయానమార్గాలను కసితీర్చుకొనే దౌర్జన్య చర్యలకోసం వాడుతున్నాయని సెప్టెంబర్ 2 వ తేదీన సోవియట్ యూనియన్ చేసిన ఆరోపణకు నేడు చేసిన హెచ్చరిక సమాధానం

పశ్చిమ బెర్లిన్ విమానయాన మార్గాల హక్కులకు భంగకరంగా ఏ చర్య తీసుకున్నా ప్రమాదకరమని మూడు రాజ్యాలు సోవియట్ యూనియన్‌ను గట్టిగా హెచ్చరించాయి

ఈ మార్గాలలో శాంతియుతంగాను, స్వేచ్ఛగాను జరుగుతున్న సరకుల రవాణాలోను, మనుష్యుల ప్రయాణంలోను ఎలాటి మార్పులు జరిగినా, సోవియట్ యూనియన్, తూర్పు జర్మనీలు దురాక్రమణ జరిపినట్లుగా పరిగణిస్తామని ఈ హెచ్చరిక తెలిపింది

అన్ని రాజ్యాలు—ముఖ్యంగా ఉద్రిక్తతను హెచ్చుతూ, అంతర్జాతీయ శాంతికి భంగకరంగా పరిణమించే ఈ పరిస్థితిలో అమలులో వున్న ఒడంబడికలను, సంప్రదాయాలను తమకు తామై మార్చకుండా వుండడం కర్తవ్యమని అమెరికా ప్రభుత్వం తాను పంపిన లేఖలో తెలిపింది.

బెల్‌గ్రేడ్ సభ శాంతికై ప్రదర్శన

కాంగో ప్రధాని వివరణ

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 8—శాంతి స్థాపనకై యుద్ధ ప్రతికూలుర ప్రదర్శన ఇక్కడి తటస్థ రాజ్యాధినాయక సమావేశమని కాంగో ప్రధాని శ్రీ అదౌలా అన్నారు.

ప్రధానివెంట ఉపప్రధాని శ్రీ అంటోని గిజెంగా కూడా వున్నారు. కాంగో [illegible] ఈ సమావేశానికి హాజరవడంలో [illegible] కాంగో [illegible] శ్రీ అదౌలా [illegible] చేశారు.

[illegible] శ్రీ అదౌలా [illegible] ప్రకటించారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

కాపలెసు
మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళలలో ప్రధాన పట్టణాలలో ఈ క్రింది పరికరాలకు విక్రేతలు కావలెను
ఎలెక్ట్రిక్ మోటార్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు, వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.
ఉత్పత్తిదార్లకు వ్రాయండి —
థాకర్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
పోర్టరోడ్డు, కన్ననూర్ (కేరళ)





Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 249 ★ విజయవాడ 10-9-1961 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు



మౌనవ్రతమును దీక్షా విరతి

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి రష్యా వైముఖ్యం

బ్రిటన్, అమెరికాల సంయుక్త ప్రతిపాదనను తిరస్కరిస్తూ సోవియెట్ యూనియన్ సమాధానం

సమగ్ర, సంపూర్ణ ఆయుధవిసర్జన సాధనకు సమైక్యంగా కృషి చేయవలసిందని లండన్, వాషింగ్టన్‌లకు కృశ్చేవ్ విజ్ఞప్తి

రష్యా తిరస్కారానికి బ్రిటన్ ప్రగాఢ విచారం

మాస్కో, సెప్టెంబర్ 9:— వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం విషయమై బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రతిపాదనను సోవియెట్ యూనియన్ ఇవాళ అధికారపూర్వకంగా తిరస్కరించింది.

రష్యా విదేశాంగ కార్యాలయంలో ఉప విదేశాంగ మంత్రి ఈ తిరస్కార పత్రాన్ని బ్రిటిష్, అమెరికా రాయబారులకు ఇవాళ అందజేశారు.

ఈ పత్రపు పూర్తిపాఠాల ప్రచురణ త్వరలోనే జరుగుతుంది.

వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను తక్షణం నిషేధించాలని ప్రెసిడెంట్ కెన్నెడీ, శ్రీ మాక్మిలన్‌లు గత ఆదివారంనాడు రష్యాకు ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనను ఆమోదించబడమో, ఆమోదించక పోవటమో ఇవాళ లోపల తేల్చి చెప్పాలని వారు గడువుపెట్టారు.

కృశ్చేవ్ సమాధానం

సమగ్ర సంపూర్ణ ఆయుధ విసర్జన నేటి కాలపు ప్రధాన సమస్య అనీ, దీని సాధనకై సంయుక్తంగా కృషిచేయవలసిందనీ బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలను శ్రీ కృశ్చేవ్ కోరినట్లు సోవియెట్ వార్తాసంస్థ టాస్ ఇవాళ ప్రకటించింది.

బ్రిటన్ వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 9:— వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించాలంటూ బ్రిటన్, అమెరికాలు చేసిన విజ్ఞప్తిని సోవియెట్ యూనియన్ తిరస్కరించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో విచారిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఇవాళ తెలియజేశారు.

సోవియెట్ లేఖలోని వివరాలను పరిశీలించడం జరుగుతుంది కాని ఇంకా వ్యాఖ్యానించడం సాధ్యపడదని కూడా ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ, శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌లు సంతకాలతో సంయుక్త ప్రకటన ఒకటి ఇవాళ వెలువడుతుందని భావిస్తున్నారు.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

— డాక్టర్ల ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 9:— మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యపరిస్థితి అమిత ఆందోళనకరంగా ఉన్నదని నేటి ఉదయం ఆయనను పరీక్షించిన వైద్యులు ప్రకటించారు.

అకాలీదళ నాయకుడు పూర్తిగా నిస్సత్తువగా ఉన్నారనీ, ఆయన కాళ్ళ చల్లబడినవనీ, ప్రేగులు ఎక్కువైనవనీ, ... మెదడు మాంద్యం ఏర్పడినదనీ, ... ప్రకటనలో వివరించారు.

శ్రీ తారాసింగ్ రక్తప్రసరణం, ఉష్ణోగ్రత ఉచ్ఛ్వాసనిశ్వాసములు, నాడీచలనం, 106—82, 97, 23, 52, ఉన్నవని డాక్టర్లు పేర్కొన్నారు.

శ్రీ యోగిరాజ్ ఆరోగ్యస్థితి

అమృతసర్, సెప్టెంబర్ 9:— గత 26 రోజులనుంచి నిరశన దీక్ష చేస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదనీ, ఆయన బొత్తిగా కృశించిపోయినా కూడా హృదయచలనం ఎక్కువైనదనీ, ఔషధం స్వీకరించడానికి ఆయన అంగీకరించలేదనీ, డాక్టర్ నేడు ప్రకటించారు. ఆయన రక్తప్రసరణం 118—86, ఉష్ణోగ్రత 98.2, ఉచ్ఛ్వాస నిశ్వాసములు 22, నాడీచలనం 83 ఉన్నట్లు డాక్టర్లు ప్రకటించారు.


కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ రాం. కే. వేపా శనివారం సాయంత్రం విజయవాడ బాప్టిస్టుపాలెము, పెజ్జోనిపేటలలో 1961 లో సంభవించిన అగ్నిప్రమాద బాధితులకు ఇళ్ళస్థలాలకు పట్టాలు ప్రదానంచేస్తున్న దృశ్యం

రాజకీయపక్షాలకు ప్రవర్తనా నిబంధనలు

రూపొందించటానికి స్థూలంగా జాతీయ సమైక్యతా సాధక సంఘం ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 9:— మతప్రసక్తిలేని విధానాలలో విశ్వాసంగల రాజకీయ పక్షాలన్నిటికి ఒక సాధారణ ప్రవర్తనా నిబంధనావళిని రూపొందించాలని నేడిక్కడ మూడు గంటలసేపు సమావేశమైన జాతీయ సమైక్యతాసంఘం స్థూలంగా ఆమోదించింది.

దీనికి సంబంధించి తను తను సూచనలను పంపవలసిందిగా దీనిలో పాల్గొంటున్న సభ్యులకు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ లేఖలు వ్రాయాలని కూడా ఈ సమావేశంలో అంగీకరించారు.

నేటి సమావేశానికి హాజరైనవారిలో పి. ఎస్. పి. నాయకుడు శ్రీ అశోకమెహతా, కమ్యూనిస్టు పార్లమెంటుసభ్యుడు డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్, శ్రీ ఫ్రాంక్ ఆంథొనీ ఉన్నారు.

కుల, మత తత్వాల ప్రమాదాన్ని, విచ్ఛిన్నకర ధోరణుల ప్రమాదాన్ని పార్టీ రాజకీయాలతో ప్రమేయంలేకుండా జాతీయదృష్టితో ఎదుర్కోవాలని, సాధారణప్రవర్తనా నిబంధనావళికి ఇదే ఆధారం కావాలని ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు అంగీకరించారు.

ప్రాదేశిక సమైక్యత, కులమత తత్వాలు, భాషాతత్వాలు, అంతర్ రాష్ట్ర విభేదాలు మొదలైన ...

... నట్లు తెలుస్తున్నది.

కులం, మతం, వర్గం, భాషల పేరుతో చెలరేగే విధ్వంసకర కార్యకలాపాలను నిరోధించటానికి ఇటీవల పీనల్ కోడ్‌కు, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి ఆమోదించిన సవరణ బిల్లులకు ఈ సమావేశంలో సభ్యులు సార్వం ప్రకటించారు.

అఖిల భారత సర్వీసులను విస్తరింప చేయుటా ...

... పరిపాలనా స్థాయిలో, అనధికారుల స్థాయిలో ఈ ప్రయత్నాలను కొనసాగించటం ఆవశ్యకమనీ వీరు నొక్కిచెప్పారు.

సెప్టెంబరు 28, 29 తేదీలలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న అఖిలపక్ష సమావేశం జరిగే సందర్భంలోనే సమైక్యతా సంఘం తిరిగి సమావేశమవుతుంది.

యూరప్‌కు అమెరికా సేన

రక్షణమంత్రి ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 9:— 40,000 మంది సైనికులను త్వరలో యూరప్‌కు పంపగలమని అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మాక్నమారా నేడు ప్రకటించారు.

శాంతి చర్చలకు కృశ్చేవ్ సంసిద్ధత

తగు ప్రాతిపదిక ఏర్పడినట్టు నెహ్రూ భావిస్తున్నారని అభిజ్ఞవర్గాల ప్రకటన

స్వదేశానికి భారత ప్రధాని పయనం

మాస్కో, సెప్టెంబర్ 9:— భారత ప్రధాని నెహ్రూ కృశ్చేవ్‌తో జరిపిన సుదీర్ఘ చర్చల ఫలితంగా, పాశ్చాత్యరాజ్యాల నాయకులతో చర్చలకు అవసరమైన ప్రాతిపదిక ఏర్పడినట్టు భావిస్తున్నారని మాస్కో అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు. ఈ చర్చలకు కృశ్చేవ్ త్రికరణశుద్ధిగా సంసిద్ధంగా ఉన్నట్టుగా నెహ్రూ భావిస్తున్నారని వీరు అన్నారు.

సోవియెట్ యూనియన్ ఇంతలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించే సూచనలేమీ కనుపించడం లేదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు నేడు పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షలపై కృశ్చేవ్‌తో చర్చలు జరిపిన ప్రధాని నెహ్రూకు కూడా ఇదే అభిప్రాయం కలిగినట్టు ఈ వర్గాలవారు తెలియజేశారు.

అభిజ్ఞవర్గాల ద్వారా ఇంకా ఈ క్రింది విషయాలు తెలుస్తున్నవి:

సోవియెట్ యూనియన్ భద్రతకు భంగకరమైన సైనిక బెదిరింపులు నానాటికీ హెచ్చుతున్నవని కృశ్చేవ్ భావిస్తున్నారని, జాతీయ భద్రతను పరిరక్షించడానికి అవసరమైన ప్రతిచర్యను గైకొని తీరాలని కూడా ఆయన అభిప్రాయపడుతున్నారని ఈ వర్గాలవారు తెలుపుతున్నారు.

పశ్చిమ రాజ్యాలు సోవియెట్ యూనియన్‌కు వ్యతిరేకంగా, సైనిక సన్నాహాలు చేస్తున్నట్లు వచ్చిన వార్తలు ఇక్కడ కొంత ఉద్రిక్తత కలిగడానికి కారణభూతమైనాయి.

ప్రపంచ యుద్ధ నివారణకు, సైనికరీత్యా సోవియెట్ యూనియన్ ఆధిక్యాన్ని ప్రదర్శించడం ఒక్కటే మార్గమని సోవియెట్ నాయకులు భావిస్తున్నట్టు కూడా కనుపిస్తున్నది. సోవియెట్ యూనియన్ సైనికరీత్యా తన ఆధిక్యాన్ని ప్రదర్శించినట్లయితే, జర్మనీ సమస్యపైకాని, మరే సమస్యపైకాని సోవియెట్ యూనియన్‌పై దాడిచేయడానికి పశ్చిమరాజ్యాలు సాహసించలేవు.

ప్రధాని నెహ్రూ సోవియెట్ నాయకుల ఉద్రేక స్వభావం బాగా గుర్తెరిగిన వ్యక్తి కావడం వల్ల, మాస్కో పౌరులకు టెలివిజన్‌లో ...

(మిగతా 8 వ పేజీలో)

ఇండియాలో ద్రోహచర్యలకు పాక్ పన్నుగడ

పోలీసులకు పట్టుబడ్డ పాక్ పౌరుని వెల్లడి

అమృతసర్, సెప్టెంబరు 9:— పంజాబ్ రాజకీయ పరిస్థితులను ఆసరాగా తీసుకుని భారతదేశంలోని రైలుమార్గాలను, వంతెనలను, భవనాలను ధ్వంసంచేయుటానికి పాకిస్తాన్‌కు చెందిన విచ్ఛిన్నకారుల దళం ఒకటి వ్యూహం పన్నినట్లుగా నిన్న మన సరిహద్దు వద్ద పోలీసులకు పట్టుబడిన అలీ అహమ్మద్ తెలియజేశారు.

తాను భారతదేశం సరిహద్దు ప్రాంతములోనికి చొచ్చుకు రావడానికి పాకిస్తాన్ సరిహద్దు పోలీసుల అధికారులు సహాయపడినారనికూడా అతడు వెరుక పరిచాడు.

వాగహెవద్ద భారత సరిహద్దులవద్ద కంచె వేసియున్న వార్పడు తీగలను దాటుతూ వుండగా అలీ అహమ్మద్ క్రింద పడిపోయాడు. కాగా, అతడు తనవెంట తెచ్చుకున్న మందుగుండు సామాను బయట పడింది.

ఆటుపిమ్మట తన నోక పాము కరచినదని అతను పోలీసులకు చెప్పాడు. అతనిని వెంటనే ఆస్పత్రికి చేర్చారు. ఇప్పుడతడు సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు తెలియజేశారు.

నేడు పోలీసులు అలీఅహమ్మదును మేజిస్ట్రేటు ఎదుట హాజరుకు పరిచారు. అతనిని ప్రశ్నించటంకోసం కస్టడీలో ఉండవలసిందిగా మేజిస్ట్రేటు పోలీసులకు ఉత్తర్వు చేశారు.

పాకిస్తానీ గూఢచారికి 18 నెలల శిక్ష

అమృతసర్, సెప్టెంబరు 9:— స్థానిక మేజిస్ట్రేటు నేడు ఒక పాకిస్తానీయునికి ఒకటిన్నర సంవత్సరాల శిక్ష విధించారు. భారత రక్షణ వ్యవస్థను గురించి పాకిస్తాన్ ప్రభుత్వానికి సమాచారం అందజేయడానికే తాను ఇండియాకు పంపబడినట్లు అతను కోర్టులో అంగీకరించాడు.

తనపేరు ముష్తాఖ్ అహమ్మద్ అని ఆతను తెలియజేశాడు. అతనిని యిక్కడ హోటల్లో అరెస్టు చేశారు.

ఎలిజబెత్ వీల్లికి గూర్ఖాదళంరాక

ప్రెసిడెంట్ డిగోల్‌పై హత్యాప్రయత్నం

పారిస్, సెప్టెంబర్ 9:— ప్రెసిడెంట్ డిగోల్ నిన్నరాత్రి తనపై జరిగిన ఒక హత్యాయత్నం నుంచి కొద్దిలో తప్పించుకున్నారు. పారిస్‌కు ఆగ్నేయ దిశలో ఉన్న రహదారిలో ఆయన కారును పేల్చివేయడానికి ఒక ప్లాస్టిక్ బాంబును ఉంచడం జరిగింది.

ప్రెసిడెంట్ డిగోల్ కారు శరవేగంతో రోడ్డుపై వెళుతూ ఉండగా ప్లాస్టిక్ బాంబు పేలి కారు హెడ్‌లైట్లలో ఒకటి దెబ్బతిన్నది. కాని అదృష్టవశాత్తు బాంబులో ముఖ్యమైన భాగం పేలకుండానే ఉండిపోయింది.

హత్యాయత్నం జరిగిన ప్రదేశానికి డిగోల్ కారు వస్తూ ఉండగా, రోడ్డుపై నాపాల్మ్ కూడా నిప్పు అంటించారు. కారు మంటల్లో అంతా వెళ్ళవలసి రావడంవల్ల కొద్దిగా కాలింది.

ప్రెసిడెంట్ డిగోల్ వారాంతను సెలవు గ్రామంలో తన స్వగృహానికి వెళుతూ ఉండగా ఈ దుస్సంఘటన జరిగింది.

ఫ్రెంచి మితవాదపక్షానికి చెందిన తీవ్రవాదులు ఎవరినైనా తుదముట్టించాలని తలపెట్టినప్పుడు సాధారణంగా ఉపయోగించే ఆయుధం ప్లాస్టిక్ బాంబు. పోలీసులు ఈ హత్యాయత్నానికి సంబంధించిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు కూడా తెలుస్తున్నది. ఈ సంఘటన జరిగిన కొద్ది నిమిషాలకే రహదారి గస్తీదళం వారు ఈ వ్యక్తిని అరెస్టు చేసినట్లు కూడా తెలుస్తున్నది.

(మిగతా 8 వ పేజీలో)

ఆరోగ్య పథకాల సిబ్బంది

వేతనాల వ్యత్యాసాలు తగ్గించాలని కేంద్రం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:— ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొనే సంఘసేవా కార్యకర్తల వేతనాలను, తగిన శిక్షణ పొందినవారిని ఆకర్షించే విధంగా సవరించవలసిందిగా భారతప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది.

కేంద్ర ప్రభుత్వం క్రింద, రాష్ట్ర ప్రభుత్వాలక్రింద ఒకేవిధమైన పనిచేసేవారి వేతనాలలో ఇప్పుడు వున్న వ్యత్యాసాలను తగ్గించటం ద్వారా శిక్షణ పొందిన కార్యకర్తలు లేని కారణంగా కుటుంబ నియంత్రణ, తదితర ఆరోగ్య పథకాల అమలు కుంటుబడకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం కోరింది.

లోకసభ వర్షాకాలపు సమావేశం సమీక్ష

ఢిల్లీ, సెప్టెంబరు 9:— నిన్నటితో సమాప్తమైన లోకసభ వర్షాకాలపు సమావేశంలో పంజాబీసుభా, జాతీయసమైక్యత బెర్లిన్, గోవా మొదలైన ముఖ్య సమస్యలపట్ల ప్రభుత్వ విధానాలు స్పష్టంగా ప్రకటించబడినవి; కొన్ని ముఖ్యమైన బిల్లులు కూడ ఈ సమావేశంలో ఆమోదించబడినవి.

భారత పార్లమెంటు చరిత్రలో మొట్టమొదటిసారిగా పార్లమెంటు హైకోర్టుగా కూడ వ్యవహరించి సభాహక్కులను ఉల్లంఘించిన ...

... త్మతో భారతదేశంలో విలీనంచేయటానికి ఇది సూచనప్రాయమైన చర్య అని ప్రధానమంత్రి దీనిని వర్ణించారు. గోవాపట్ల భారతప్రభుత్వ ...

(మిగతా 8 వ పేజీలో)



"అవి అణ్వస్త్రపాటవపరీక్షలుగాని, కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలుగాని—నాకు అసలు ఈ పరీక్ష లేవీ గిట్టవు!"

కొల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి

రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!

సంగ్రహ ప్రకటనలు

PERSONAL

పెనుగొండ వెంకటేశ్వర్లుగారికి

మీరు ఇల్లు విడిచి వెళ్ళిన దగ్గరనుంచి మీ పిల్లలు నేను చాలా బాధపడుతున్నాము. మీరు ఎక్కడున్నా వెంటనే వచ్చి మమ్మల్ని సంతోష పెట్ట మని ప్రార్థన. మీ భార్య పెనుగొండ అమ్మణ్ణమ్మ.

ఏజెంట్లు కావలెను

మా అందమైన ఆఫ్‌సెట్ క్యాలెండర్ల కు వివిధరకాల డయిరీలకు ఆర్డర్లు సంపాదించడానికి మంచి కమీషన్ మీద ఏజంట్లు కావలెను. ఫ్రీ ఏజన్సీ వివరాలకు వ్రాయండి.

RELIABLE CALENDAR CO., 170, Mahatma Gandhi Road, CALCUTTA-7.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను, వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG CO Post Box No. 255, MADRAS-1

మా భవాని జంపకానాలు, గట్టిచాయ దుప్పట్లకు, ఏజంట్లు, డీలర్లు కావలెను. ధారాళమయిన షరతులు, నిబంధనలు

వివరములకు:

KANAGAM & CO. Bhavani. (S. India).

కావలెను

వేలకొలది మా బనియన్లకు ఆర్డర్లు సంపాదించడానికి కమీషన్ మీద ఆంధ్రప్రదేశ్ అంతటా ఉద్యోగస్థులు, ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి. రాధికా నిటింగు కంపెనీ, 40/12 ...రోడ్డు, తిరుప్పూర్.

అమ్మకము

అప్పు

EDUCATIONAL

A. T. & W. T. COLLEGE ...

ఉబ్బసం మందు

Manager, Shri Mahatma Sidh Baba Ashram, P. O. Chitrakut, U.P.

టెండరు నోటీసు

... 14250 ... 715

(Sd.) M. D. GANAPATHI RAO, Executive Officer.

వివాహాలు, మొక్కలు

12 రకాల ... మొక్కలు రు 15

శ్రీ ప్లవనామ సంవత్సర శ్రావణ బహుళ అమావాస్య
1961 సెప్టెంబరు 10, ఆదివారం
బహుళ అమావాస్య ఉ. 8—19
పుబ్బ ప. 2—1 వరకు
వర్జ్యం: రా. 10—3 నుండి 11—49 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 10, ఆదివారం

చేతి పరిశ్రమలు

చేతి పరిశ్రమలలో ఒకానొక సుకుమారమైన పవిత్రత తొణికిసలాడుతూ వుంటుంది. ఆత్మీయతను వెలార్చుకునే హస్త కౌశలాని కవి ఆశ్రయస్థానాలు. నిర్మాత సిద్ధహస్తుడైనప్పుడు, అతనిచేతిలో తయారైన వస్తువులు చైతన్య విస్ఫూర్తితో పలకరిస్తున్నట్లే ఉంటాయి. కనుకనే వాటికొక విధమైన విశిష్టత.

నేటి యాంత్రికయుగంలో కూడా చేతి పరిశ్రమలకు ఆ విశిష్టత ఉండనే ఉన్నది. అయితే, యాంత్రిక వస్తువులు వాటికంటె చౌకగా దేశంమీద వచ్చిపడుతూ వుండడంచేత, వాటి నాదరించేవారు కరవైపోతున్నారు. ఈ ప్రమాదం నివారించి, చేతి పరిశ్రమల్లో తయారైన వస్తువుల వైశిష్ట్యాన్ని ప్రస్ఫుటంచేస్తూ, వాటియందు ఆదరాభిమానాలు సర్వత్రా పెంపొందేటట్లు చేయవలసిన అవసరం ఈనాడు ఎంతైనా ఉన్నది.

పుణ్యం, పురుషార్థం—రెండూ కలిసివచ్చే కార్యమిది. నశించిపోదగని కళలను ఒకప్రక్క పోషణచేస్తూ, వేరొకప్రక్క లక్షలాది కుటుంబాలకు జీవనాధారం కల్పిస్తుంది ఈ మహోద్యమం. ఇది కొంతవరకు దృష్టిలో ఉంచుకున్నందువల్లనే, మన పంచవర్ష ప్రణాళికలలో చేతిపరిశ్రమల అభివృద్ధికికూడా కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగింది.

దేశంలో ఏమూల ఎటువంటి చేతిపరిశ్రమలు అభిమానించ దగినవి ఉన్నాయో ఇదివరకంతగా తెలిసేదికాదు. ఇప్పుడు, దేశంలోని కొన్ని ముఖ్య నగరాలలో నెలకొల్పబడిన వస్తు విక్రయశాలలద్వారా ఈ లోపం కొంతవరకు తీరింది. ఈ వస్తువులను విదేశాలలో అమ్మకం చేయించడానికి తగు ప్రయత్నాలు కొన్ని జరిగాయి. విదేశ వ్యాపారంలో మనకు ఆత్యావశ్యకమైన విదేశీ మారకద్రవ్య సంపాదనకు ఈ ఎగుమతుల ఉపయోగం ఎంతగానో ఉన్నది.

అయితే, ఈ జరిగినదంతా అవగింజలో అరభాగం మాత్రమే. జరగవలసినదింకా ఎంతో వున్నది. విదేశాలకు ఎగుమతుల నింకా వృద్ధిచేయాలి. దేశంలో శ్రీమంతులకు అందుబాటులో ఉండే వస్తువుల నిర్మాణానికి మాత్రమే ప్రస్తుతం ప్రోత్సాహం లభిస్తూవున్నది. మధ్యతరగతుల ప్రజకు, కొద్దిపాటి ఆదాయాలు కలవారికి, గ్రామీణులకు సైతం అందుబాటులో ఉండేవిధంగా ఈ వస్తూత్పాదనను విస్తరింపజేస్తేతప్ప, ఈ ఉద్యమం పూర్ణ ఫలప్రదం కానేరదు.

హైదరాబాదులో సమావేశమైన అఖిల భారత చేతిపరిశ్రమల బోర్డు 20 వ సాధారణ సమావేశ సందర్భంలో తయారు చేయబడిన నివేదిక ఈ విషయాన్నే విపులంగా ప్రస్తావించింది. అయితే, ఈ లక్ష్యసారంగా చేతి పరిశ్రమలను వృద్ధిచెయ్యాలంటే విస్తృతమైన ప్రణాళికను రూపొందించి అమలుజరపవలసి వుంటుంది.

తృతీయ ప్రణాళికలో చేతి పరిశ్రమాభివృద్ధికి రు 27 కోట్లు ఖర్చుగాగల పథకాలను చేతి పరిశ్రమల బోర్డు తయారు చెయ్యగా, ప్రణాళికాసంఘం రు 8 కోట్లు మాత్రమే కేటాయించడం చాల ఆశాభంగం కలిగించే విషయమే. ఎక్కడ రు 27 కోట్లు, ఎక్కడ రు 8 కోట్లు! పెద్దఎత్తున చేతిపరిశ్రమల అభివృద్ధి సాధించడానికి ఈ కొద్ది మొత్తం ఏమి చాలుతుంది?

అయితే, చేతిపరిశ్రమలకు పెట్టుబడులు వగైరా సహాయ కార్యక్రమానికి తోడ్పడేనిమిత్తం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను స్థాపించి, హైదరాబాదులో చేతి పరిశ్రమల ఎస్టేటు నొకదానిని నెలకొల్పడానికి మన ఆంధ్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తూ వుండడం ముదావహం. చేతి పరిశ్రమల అభివృద్ధికి ఈ రెండు సంస్థలూ ముఖ్యంగా కావలసినవే.

ముడిసరకుల కొరత చేతి పరిశ్రమల అభివృద్ధికి ఇప్పుడొక పెద్ద ప్రతిబంధకంగా ఉన్నది. ముడిసరకులు జాప్యం లేకుండా అందుబాటయ్యేటట్టు జాగ్రత్తవహిస్తే, విదేశాలకు ఎగుమతులు ఇప్పటికంటె ఇబ్బడిగా జరిగే అవకాశం ఉన్నదనడానికి సందేహం లేదు. ప్రభుత్వం స్థాపించబోయే కార్పొరేషన్ ఈ విషయమై తగిన ఏర్పాట్లు చేయవలసి వుంటుంది.

తయారయ్యే వస్తువుల నాణ్యంలో ఏమీ లోపం రాకుండేటట్టు జాగ్రత్తవహించడం మరొక ముఖ్యాంశం. వస్తువుల నాణ్యమే ఈ పరిశ్రమాభివృద్ధికి జీవగర్ర. నాణ్యంలేని వస్తువులను చేతి పరిశ్రమలు తయారుచేయడం తమ విశిష్టతను తాము చేజేతులా భగ్నం చేసుకోడమే.

"శుభస్య శీఘ్రం"

ఇదివరకెన్నడో జరగవలసింది విజయవాడ కృష్ణలంకలో గృహనిర్మాణ నిషేధపు ఉత్తరువు రద్దు కావడం. ఇంతటనైనా రాష్ట్రప్రభుత్వం తన కర్తవ్యాన్ని గుర్తించడమేమి, తదనుగుణంగా ఉత్తరువులు జారీ చెయ్యడానికి సంకల్పించడమేమి ముదావహం.

ప్రధాన పట్టణంగా రూపొందడానికి ప్రకృతి విజయవాడకు ప్రసాదించిన సౌకర్యాలు అనేకం. కాగా, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం చేసిన సహాయంగానీ, ఇతరత్రా జరిగిన పురుష ప్రయత్నంగానీ అత్యల్పం.

కృష్ణలంకలో గృహనిర్మాణం చట్టవిరుద్ధమన్నప్పుడు, ప్రభుత్వం నిషేధపుటుత్తరువులను పట్టుదలతో అమలుజరిపి, తొలిఘట్టంలోనే గృహనిర్మాణాన్ని వారించి వుండవలసింది.

కాని, దాదాపు నాలుగు వేల మందిచే గృహనిర్మాణాన్ని నిరాటంకంగా కొనసాగనిచ్చారు అధికారులు. పది సంవత్సరాల పాటు శాసనోల్లంఘనాన్ని సహించి వూరుకొన్నారు. ఇప్పుడిక నిషేధాజ్ఞలను నెమరు వేసుకొనడంవల్ల ప్రయోజనం శూన్యం.

కృష్ణలంకకు ప్రమాదం సంభవించకుండా కృష్ణానదికి వరదకట్టను నిర్మించే విషయంలో ఉత్పన్నంకాగల ఆర్థిక సమస్యలు అలా వుండగా, సాంకేతిక ప్రతిబంధకాలుకూడా కొన్ని వున్నాయనీ, అందునుగురించి ప్రభుత్వం ఇంతవరకు ఏమీ పట్టించుకొనలేదని మాకు తెలుసు.

గృహనిర్మాణంపై నిషేధపుటుత్తరువులను ఉపసంహరించడానికి ప్రభుత్వం నిశ్చయించిందనడమే చాలదు. కృష్ణలంకలో ఇళ్లు కట్టుకుని స్థిరపడిపోయిన ప్రజలకు వరదభయం లేకుండగా తగిన ఏర్పాట్లుచెయ్యడం ప్రభుత్వ కర్తవ్యం.

వరదకట్ట నిర్మాణానికి సాంకేతికమైన ఆటంకా లేవైనా ఇప్పటికీ మిగిలివున్నట్లయితే, వాటిని పరిష్కరించడానికి ప్రసిద్ధులైన ఇంజనీరింగ్ ప్రవీణుల సలహాలను పొందవచ్చు. మన దేశంలో అట్టి సలహా లభ్యం కాని పక్షంలో, విదేశీ నిపుణులను రప్పించి వారి సలహాలను పొందవచ్చు.

ఇంతటనైనా ప్రభుత్వమీ సమస్యను పరిష్కరించడానికి తలపెట్టినందుకే సంతోషిస్తున్నాము. ఆర్థిక సమస్యలుగానీ, సాంకేతిక ప్రతిబంధకాలుగానీ వరదకట్ట నిర్మాణానికి అడ్డు రాకూడదని ఆశిస్తున్నాము. పట్టణంలో ఇతర ప్రాంతాలతోపాటు కృష్ణలంక పౌరులకుకూడా సమస్త పౌర సౌకర్యాలు త్వరలో అమరగలవని విశ్వసిస్తున్నాము.

ఉద్యోగుల భార్యలకు కాంగ్రెసు టిక్కెట్లు

శ్రీ పళ్లంరాజు అభిప్రాయం

హైదరాబాద్, సెప్టెంబరు 9 :— ప్రభుత్వ అధికారులుగా వుంటున్నవారి భార్యలకు కాంగ్రెస్ టిక్కట్లు ఇవ్వడానికి తాను సుముఖుడనుకానని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. పళ్లంరాజు మొన్న ఇక్కడ జరిగిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఆయన తన ప్రసంగంలో వారు శాసనసభకు ఎన్నుకోబడిన తర్వాత తప్పనిసరిగా ...

బ్రెజిల్ ప్రథమ ప్రధాని

జర్మనీతో శాంతి ఒడంబడిక

శ్రీ నెహ్రూ హెచ్చరికపై క్రుశ్చేవ్ సూచన

...

హైదరాబాద్ లేఖ

కాంగ్రెస్ టికెట్లకై దరఖాస్తుల వర్షం ★★★ అభ్యర్థుల ఎన్నికలో అనుసరించే విధానం ★★★ ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం విశేషాలు ★★★ పరిశీలకులపై ఆరోపణలు ★★★ అమాత్యుల టీ-కప్పులలో ఉదయించి, అస్తమించిన తుఫాను ★★★ కార్పొరేషన్ స్థాయీ సంఘంలో మజ్లిస్ సభ్యుల ఎన్నికపై రభస

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశాలు సెప్టెంబరు 12 నుండి వరుసగా హైదరాబాద్‌లో నాలుగురోజులపాటు జరుగుతాయి. ఈ సమావేశాలకు ఢిల్లీనుండి కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులు హాజరవుతున్నారు. ఆదివారంనాడే శ్రీ యమ్. వి. కృష్ణప్ప రానున్నారు. శ్రీ ఎ. యమ్. థామస్ రానందున ఆయన స్థానంలో మరొక పరిశీలకుణ్ణి ఎ. ఐ. సి. సి. నిర్ణయించి పంపే అవకాశం వుంది. ...

టీ కార్యాలయానికి వచ్చి పడుతూనే ఉన్నాయి. వీటిలో చాలామంది నిశానీదారులు కూడా ఉన్నారు. సుమారు వేయి టెలిగ్రాములు ప్త్యేకంగా ఇంతవరకు వచ్చాయి. వీటన్నిటినీ ప్రదేశ్ ఎన్నికల సంఘం కొంతవరకు పరిశీలించవలసి వుంటుంది. ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి రోజూ వచ్చిపోయేవారి సంఖ్యకైతే మితం లేదు. మొత్తం మీద ఎన్నికల ...

1. శ్రీ ఎన్. వి. పి. పట్టాభి రామారావు (హిమ్మత్‌నగర్), 2. శ్రీ కల్వారి చంద్రమౌళి (వేమూరు), 3. శ్రీ పిడతల రంగారెడ్డి (గిద్దలూరు), 4. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఫిరంగిపురం).

పోటీపుష్టి మంత్రుల పేర్లివి: 1. పి. వి. జి. రాజు, (భీమునిపట్నం), శ్రీ కె. వి. రంగారెడ్డి ...

ఆషామాషీ

...

కీ. శే. దేవరకొండ వెంకట సుబ్బయ్యగారు

...

— రాఘవ

'దేశ స్వాతంత్ర్య యోధుల చరిత్రను సేకరించాలి'

—: x :—

స్వచ్ఛంద సేవకుల సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి విజ్ఞప్తి

స్వాతంత్ర్య పోరాటంలో కష్టాలపాలైన వ్యక్తుల పరిపూర్ణ చరిత్రను తయారుచేయడానికి పూనుకొనవలసినదిగా, నిన్న ఇక్కడ అఖిలభారత స్వాతంత్ర్యయోధుల సంఘ ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, దేశంలోని వివిధ సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం, రాజకీయ బాధితులకు సహాయమందడానికై రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి, ఒక ప్రణాళికను రూపొందించినదనీ, కాని స్వాతంత్ర్య యోధులకు సంబంధించి పరిపూర్ణ సమాచారం అధించవలసిన సహాయక కార్యక్రమానికి ఇప్పుడిది ప్రారంభించలేదని, ఆయన అన్నారు.

జీవిత కథిన అవసరాలకు దెబ్బకుతలొడవలసిన అవసరంలేకుండా, స్వేచ్ఛాయుత సహిన సాంఘిక వ్యవస్థను నిర్మించుకోవలసిన బాధ్యత, ప్రస్తుత తరంపై ఆధారపడివున్నదనీ, ఇట్టి సామాజిక వ్యవస్థను రూపొందించుకోవడానికే, స్వరాజ్యం కొరకు తాము పోరాడిన లక్ష్యం పూర్తిగా నెరవేరినట్లు కాదనీ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉద్ఘాటించారు.

కేంద్రప్రభుత్వం కృషిచేసే రెచ్చుపార్టీలకు దేశంలో కలవనీ, ప్రతిపార్టీలోను స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులుకలరనీ, ఎట్టి స్వప్రయోజనాన్ని ఆశించక, వారు తమ విద్యుక్తధర్మాన్ని నిష్పక్షపాతంగా నిర్వర్తించడానికి ఎట్టి సందేహం లేదనీ, స్వాతంత్ర్యయోధులకు ఎన్ని బహుమతులు ఇచ్చినప్పటికీ, అవి, వారు కాంక్షించిన త్యాగానికి ముందు దిగదుడుపు అవి, శ్రీ శాస్త్రి అభిప్రాయపడ్డారు.

సభాధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్, ప్రపంచం గుర్తించి భారత స్వాతంత్ర్యమునే మహోన్నతానికి అనేకమంది యోధులు, ఆత్మార్పణ కావించి, పువ్వులు వోలారనీ, గాంధీజీ ఆశించిన వ్యక్తి స్వాతంత్ర్యం, సర్వులకు లభింపచేయడమే, స్వాతంత్ర్య యోధులకు సరియైన నృత్యతిచ్చినా కాగలదని నేర్కొన్నారు.

ఒకరిని ఒకరు పీడింపకు తినడమనేవద్దతి తొలగిపోయినప్పుడు, వ్యక్తిస్వాతంత్ర్యం లభించినట్లు వాస్తవార్థంలో చెప్పుకొనవచ్చునని, ప్రభుత్వం మీదనే కేవలం బాధ్యతను వదలి పెట్టక, గమ్యస్థానం చేరుకోడానికి ప్రజలు తమ బాధ్యతలను గుర్తించాలని, వ్యక్తిస్వముద్ధరణ జరిగినప్పుడే సంఘం పురోగమించగలదని ఆయన ఉద్ఘాటించారు.

సమావేశానికి దేశం నలుమూలలనుంచి సుమారు 200 మంది ప్రతినిధులు విచ్చేశారు. మహిళల కోసమే ప్రత్యేకంగా ఒక సమావేశం కూడా జరుగుతుంది.

బి. సి. ఐ. ఆఫీసర్ల జీతాల సమస్య

కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వివరణ

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 9:—1947 ఆగస్టు 14 వ తేదీ ఆపరంతరం వృష్టించబడిన ఇ. సి. శ. ఆఫీసర్ పదవుల జీతాల విషయమై ఆడిటర్ జనరల్, కంట్రోలరు వెలిబుచ్చిన అభిప్రాయాలను, ప్రభుత్వం వివరంగా పరిశీలిస్తున్నదనీ, పిటిపూర్తిగా పరిశీలించిన పిమ్మట ఒక నిర్ణయం చేయగలమనీ కేంద్ర హోంమంత్రి శ్రీలాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న లోకసభలో వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

సమీక్ష

(1 వ పేజీ తరువాయి)

కొంతమందని, ఆరూపంగా బ్యాంకింగ్ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడగలదని భావిస్తున్నారు.

ఈ సమావేశంలో ఆదాయపుపన్ను శాఖాధికారి ఒకరు సరళం చేశారు. మామూలుగా కింద లభించని ప్రైవేటు రంగంలోని ఉద్యోగులకు వచ్చే గ్రాట్యుటీవాద పన్ను మినహాయింపు ఇచ్చారు. ఈ మినహాయింపు రు 24 వేలుగానీ, తక్కు 15 మాసాల వేతనానికిగాని పిటిలో ఏమొత్తం తక్కువైతే దానికి వర్తిస్తుంది.

చిత్రకళ, సంగీతాల అభివృద్ధికై కళాకారులకు, సంగీత విద్వాంసులకు కొన్ని సౌకర్యాలు కలిగించబడినవి.

జాతీయ పన్నెకృత చర్యగా ప్రవేశపెట్టబడిన పీనల్‌కోడ్ సవరణ బిల్లుమీద, ప్రజాప్రతినిధ్య చట్టం సవరణ బిల్లుమీద ఈ సమావేశంలో తీవ్ర వాదోపవాదాలతో చర్చసాగింది. ఈ సవరణబిల్లులను రానున్న జనరల్ ఎన్నికలలో వ్యతిరేకంగా దుర్వినియోగం జరగవటం జరగదని హోంమంత్రి, న్యాయశాఖ మంత్రి హామీలు ఇచ్చారు.

బ్రిటన్ యూరోపియన్ ఉమ్మడిమార్కెట్‌లో చేరమండటంపై ఉభయసభలలో జరిగిన చర్చలో ఎగుమతులను అభివృద్ధిచేయవలసిన ఆవశ్యకతను గురించి, ఇందుకై ప్రభుత్వము వివిధపరిశ్రమలు తీసికొనవలసిన చర్యలను గురించి సభ్యులుమాట్లాడి ప్రశ్నించారు.

మధ్యప్రదేశ్‌లో నదుల పొంగు

ఎడతెరపిలేని వర్షాలమూలంగా పలుగ్రామాలు జలమయం

భోపాల్, సెప్టెంబరు 9:—గత కొద్దిరోజులనుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలమూలంగా మధ్యప్రదేశ్‌లో చాలా నదులు పొంగి రాష్ట్రంలో రోడ్డురవాణాకు ఆటంకం కలిగించినవని నేడిక్కడికి వచ్చిన అనంతరం వార్తలు తెలుపుతున్నవి.

కొన్ని జిల్లాలలో అన్నులకు కూడా నష్టం కలిగినట్లు వార్తలు వచ్చినవి.

బాలాఘాట్ జిల్లాలో గత కొలది రోజులలో 160 దుక్కుల వాన కురిసినట్లు వార్తలువచ్చినవి. బతూల్ తహసీల్‌లో 40 గ్రామాలు వీటమునిగినవి.

ఈ వరదకు గురి అయిన గ్రామాలలో కొన్నిటికి వెళ్లటానికే వీలులేకుండా ఉన్నట్లు తమకు వార్తలు వచ్చినవని రాష్ట్ర ఎక్సిక్యూటివ్ మంత్రి చెప్పారు.

ఈ గ్రామాలలో కొన్నిటిలో సగటున 24 గంటలలో 40 దుక్కుల వర్షం కురిసినదని, ఒక గ్రామంలో ఇంతవరకు 210 దుక్కుల వర్షం కురిసినట్లు తెలుస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ గ్రామాలలో సహాయక కార్యక్రమాల కోసం మధ్య ప్రదేశ్ ప్రభుత్వం రు 15 వేలు మంజూరు చేసింది. గవర్నర్ సహాయనిధినుంచి మరో రు 8 వేలు మంజూరు చేశారు.

ఈ వర్షాల మూలంగా మధ్య ప్రదేశ్ ప్రభుత్వ బస్సుసర్వీస్ ఇంచుమించు అన్నిరూటుల మీద కూడ రద్దుచేయబడింది.

రాష్ట్ర రాజధాని అయిన భోపాల్‌లోకూడ నిన్నటినుంచి కుండపోతగా వర్షం కురుస్తున్నది. నేటి ఉదయం 8.30 గంటలలో అంతవరకు గత 24 గంటలలో భోపాల్‌లో 2.31 అంగుళాల వర్షం కురిసింది.

గోవా సమస్య:

'ఎట్టిపరిస్థితులువచ్చినా ఎదుర్కొని తీరుతాము'

—: x :—

లోకసభలో విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ హజారికా విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:—**పోర్చుగీసు ప్రభుత్వం, గోవా, డయ్యూ, డామన్‌లలో ఆయుధాలను భారీ ఎత్తున పదింపరచుకొంటున్నదనే వార్త నిజం కావచ్చుననీ, భారత ప్రభుత్వం, పరిస్థితిని కడు జాగరూకతతో పరిశీలిస్తున్నదని, ఎట్టి సంఘటన పొడచూపినప్పటికి ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వున్నదని, నిన్న లోకసభలో విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి ఒక నక్షత్ర ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియచేశారు.**

గోవాసుండి, విశ్వసనీయ పరిస్థితి ఉత్పన్నమైనట్లయితే, పన ప్రభుత్వం ఏమి చేయదలుచుకొన్నదని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించగా, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ హజారికా ఇలా ప్రత్యుత్తర మిచ్చారు: ''ఎట్టి పరిస్థితి ఉత్పన్నమైనప్పటికీ, ఎదుర్కొనడానికి మనం సంసిద్ధంగా వున్నాము.'' కొన్నాళ్లక్రితం ప్రధాని నెహ్రూ పార్లమెంటులో కావించిన ప్రకటనను సభవారికి జ్ఞాపకంచేస్తూ, ఆయన ఇలా వివరించారు: ''గోవాలో సైనికబలాలను ఉపయోగించగల అవకాశం లేదని నేను చెప్పలేను.''

గోవాలోని బుడతకీమ ప్రభుత్వ ప్రతినిధి కావించిన ప్రకటనను భారత ప్రభుత్వం గమనించినదనీ, అవసరమైతే గోవాకు మన సైన్యాలను తరలించగలమని ప్రధాని నెహ్రూ కావించిన ప్రకటన పుండనే వున్నదనీ, ఎట్టిపరిస్థితి ఉత్పన్నమైనా దానిని ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వున్నామనీ, శ్రీ గోరే ప్రశ్నకు పార్లమెంటరీ కార్యదర్శి సమాధానమిచ్చారు.

భద్రతాసమితికి పోర్చుగీసు ప్రతినిధి వ్రాసిన లేఖ ''కుటిలమైనదనీ'' ''భారతదేశంలోని పోర్చుగీసు పలుప్రాంతాలపరిస్థితులు దుర్భరంగా వున్నవనీ, భారతదేశ శాంతి భద్రతలకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నవనీ, పరిస్థితులు తక్కువరుచడానికి ఆవసరమైన చర్యలు తీసుకొనడానికి భారత ప్రభుత్వానికి అధికారం కలదని'', నేడు విదేశ వ్యవహారాలమంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ స్పష్టీకరించారు.

భారతదేశంలోని పోర్చుగీసు కాలనీలలో స్వాతంత్ర్యోద్యమాన్ని అణచిపెట్టడానికి పోర్చుగీసు ప్రభుత్వం బలప్రయోగానికి ప్రయత్నించినట్లయితే, భారత ప్రభుత్వం చూస్తూ పూరుకోజాలదని ఆయన స్పష్టంగా ప్రకటించారు.

గోవా జాతీయసమాఖ్య ప్రకటన

పోర్చుగీసు ప్రభుత్వం భారత దేశంలోని తమ పలుప్రాంతాలను సీడిపెట్టినాలనీ, లేదా మెడపట్టి గెంటించబడే పరిస్థితులను అవి తెచ్చిపెట్టుకొన్నది కాబందనీ చిన్న బొందాయిలోని గోవా జాతీయ సమాఖ్య ప్రకటించింది.

గోవాపై భారత ప్రభుత్వం యుద్ధాన్ని ప్రకటిస్తున్నదని గోవా ప్రతినిధి భద్రతా సమితికి వ్రాసిన లేఖను సమితి ప్రాసిక కార్యదర్శికి ఒక లేఖ వ్రాసింది.

గోవా విముక్తికై భారత ప్రభుత్వం చొక్కం కలిగించుకోవడం, ఆక్రమణచర్యకాదనీ, భారత దేశంలోని తమ పలు ప్రాంతాలను పోర్చుగీసు ప్రభుత్వం సమీపిస్తాలనుకు కాల్పునివిరమ్ ప్రాబల్యానికి వావిస్తుందని, జాలయ సమాఖ్య తమ లేఖలో ప్రకటించింది

రాష్ట్రంలో బంజరు భూముల పంపిణీ

—: x :—

ఇంతవరకు 11.81 లక్షల ఎకరాలు జరిగినట్లు రెవిన్యూ బోర్డు ప్రతినిధి ప్రకటన

(ఆంధ్రపత్ర ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 9:—

రాష్ట్రంలో ఇంతవరకు 11.81 లక్షల ఎకరాలబంజరుభూమిపంపిణీ చేయబడిందని రెవిన్యూబోర్డు ప్రతినిధి నేడొక ఇంటర్వ్యూలో ప్రకటించారు.

ఇప్పటికే పంపిణీ చేయబడిన బంజరుభూమి రాష్ట్రంలో 12.31 లక్షల ఎకరాలున్నదని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో 6.13 లక్షల ఎకరాలు, తెలంగాణాలో 5.68 లక్షల ఎకరాలు బంజరు భూమి పంపకం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో పంపకానికి పనికివచ్చే బంజరుభూమి మొత్తం 7.71 లక్షల ఎకరాలున్నది. తెలంగాణా ప్రాంతములోవున్న బంజరుభూమి 4.16 లక్షల ఎకరాలు మాత్రమే.

ఆంధ్రప్రాంతంలో రాజకీయ బాధితులకు పంచిపెట్టిన భూమి 2,28,800 ఎకరాలు. తెలంగాణాలో 800 ఎకరాల బంజరుభూమిని మాత్రమే రాజకీయ బాధితులకు పంచిపెట్టారు. ఇందులోకూడా ఎక్కువ భాగం ఖమ్మం జిల్లాలోనే పంచిపెట్టడం జరిగింది. గత సంవత్సరం మేనెల ప్రారంభంనుండి ఎక్కువగా బంజరు భూమి పంపకం జరిగింది.

రాజేంద్రనగర్ విస్తృతికై బృహత్ప్రణాళిక, సర్వే

—: x :—

పూర్తి అయినట్లు నగర ప్లానింగ్ శాఖ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 9:—**బృహత్ప్రణాళిక ననుసరించి హైదరాబాదుకు ఉపనగరంగా అభివృద్ధి చేయడానికి రాజేంద్రనగర్ సర్వే కార్యక్రమం పూర్తి అయినది: దానితోపాటు రాజేంద్రనగర్ అభివృద్ధికై బృహత్ప్రణాళిక కూడా రూపొందింపబడింది.**

హైదరాబాదు మున్సిపల్ పరిధిని పెంపొందించడానికి, ఔటర్ రింగురోడ్, ఉప్పల్, ఘట్‌కేసర్, హయత్‌నగర్‌ల అభివృద్ధికై సర్వే బృహత్ప్రణాళికారచనకర్తలనే ప్రారంభం కాగలదని హైదరాబాద్ నగర ప్రణాళికాశాఖ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో తెలియజేశారు. ఈ ప్రయత్నాలవల్ల ఆవసరమయిన చర్యలను తీసుకోవలసిందిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అధ్యక్షుడని శ్రీనివాసులు ఆయన ఎత్తుకు పరిచారు.

నగరంలో మార్కెట్లు, పెట్రోలియం స్థలాలు, గ్రంథాలయాలు మున్నగునవాటి నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ఆస్థుతి పటాలను రేపు పత్రికలను పందకు హైదరాబాదు ప్లానింగ్ శాఖ తయారు చేసి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు అందచేసినదని ఆయన వివరించారు.

మిగ్ ఆలావద్ద ఇంకు ప్రజోపయోగాల నిర్మాణ పథక రచన, నగర ప్లానింగు శాఖకు అప్పగించినారని ప్రదర్శనశాలల సిబ్బందాలు తదితర ప్రదేశ మార్గాలకు తెలిసిన నూరు డిజైన్లు తయారయినవనీ, మిగిలిన పని కొనసాగుతున్నదనీ, కూడా ఆయన తెలియజేశారు.

నెహ్రూ పయనం

(1 వ పేజీ తరువాయి)

సందర్భంలోకూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. అయితే, అంతర్జాతీయంగా సోవియెట్ యూనియన్ ఇకముందు ఏ విధానాన్ని అనుసరించగలదన్న విషయం, ప్రపంచ పరిణామాలపై ఆధారపడి ఉండగలదని కూడా ఇక్కడి వారు భావిస్తున్నారు.

తమ భద్రతను పటిష్ఠం చేసుకొనడానికి, ఇతరులు తమపై దురాక్రమణ చేయకుండా తగుచర్యలు సైకొనడానికి సోవియెట్ యూనియన్ కృతనిశ్చయమై ఉన్నది కూడా.

పశ్చిమరాజ్యాలు సంపూర్ణనిరాయుధీకరణకు కోరవన్న భావం సోవియెట్ ప్రధానిలో నానాటికి దృఢతరం కావడం అణ్వస్త్రపాటవ పరీక్షలను పునఃప్రారంభించడానికి, యుద్ధ సన్నద్ధం కావాలనే ధోరణికి దారితీసింది.

ఈ సంక్లిష్ట వాతావరణంలో భారత్‌ప్రధాని సోవియెట్ ప్రధానిని కలుసుకొని ప్రపంచ సమస్యలను చర్చించారు.

ఈ చర్చలు ఎంతో ప్రయోజనకరంగా మూత్రమేకాక, ప్రపంచశ్రేయస్సుకు ఎంతో ఉపయోగకరంగా కూడా పరిణమించాయి.

ప్రపంచ ఉద్రిక్తత ఉపశమనానికై పశ్చిమ రాజ్యాలతో చర్చలకు క్రుశ్చెవ్ త్రికరణశుద్ధిగా సంసిద్ధంగా ఉన్నాడని నెహ్రూ అభిప్రాయ పడుతున్నారు కూడా.

ప్రధాని నెహ్రూ వచ్చే నవంబర్ నెలలో ప్రెసిడెంట్ కెన్నెడీ, ప్రధాని మాక్మిలన్‌లను కూడా కలుసుకొని ప్రపంచ సమస్యలను చర్చించనున్నారు.

ప్రధాని నెహ్రూ, మాస్కో పర్యటన ముగించుకొని నేటి ఉదయం మాస్కోనుంచి తాష్కెంట్ బయలుదేరారు.

సోవియెట్ ప్రధాని క్రుశ్చెవ్, ఉప ప్రధాని శ్రీ కోసిగిన్, విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, ఇతర సోవియెట్ అధికారులు నెహ్రూకు మాస్కో విమానాశ్రయంలో వీడ్కోలు నిచ్చారు.

శ్రీ నెహ్రూ, సోవియెట్ పర్యటన భారత — సోవియెట్ స్నేహబంధానికి చిన్నాని ఆయన అన్నారు.

ఆ పిమ్మట ఉభయ నాయకులు కరచుల్కనుకొని, నవ్వుతూ ఆప్యాయంగా కబుర్లాడారు. మాస్కోలోని ఒక భారతీయ బాలిక నెహ్రూకు అభివాదనలు తెలుపుతూ, ముద్దిమురిపిస్తూ మాటలతో చదివిన ఒక చిన్న పందేళ్ళాన్ని వారు విన్నారు.

ఆతరువాత నెహ్రూ మరొకసారి క్రుశ్చెవ్‌తో కరచుల్కనుచూ తన నివాసంవైపుకు నడిచి వెళ్లారు.

తాష్కెంట్‌కు నెహ్రూ ఆగమనం

మాస్కో, సెప్టెంబర్ 9:—ప్రధాని నెహ్రూ తాష్కెంట్‌కు చేరినట్లు టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది. తాష్కెంట్ ప్రధాని ఆరిఫ్ ఆలిమొహ్ నెహ్రూకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

రాజమండ్రి, సెప్టెంబర్ 9:—అఖిలభారత జమీందార్ల అసోసియేషన్ శ్రీ అవసరాల రామారావు జమీందారు పుష్యమాసానికి తమ పార్టీ వ్యతిరేకమని యిక్కడ చెప్పారు. ఆం పార్టీ వచ్చేనెల ఏకారీ, నవంబరు 20 తేదీ జైపూర్‌లో జరుగబోవు పార్టీ సభలో తుదిరూపం దాల్చగలదన్నారు. (ఎ. పి.)

జనరల్ డిగోల్‌పై హత్యా ప్రయత్నం

(1 వ పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ డిగోల్ గ్రామసివాసం పారిస్‌కు తూర్పున 150 మైళ్ల దూరంలో ఉన్నట్లుండి కే—కా—ఫి ఎలిసెస్ వద్ది ఉన్నది.

నోజెంట్ పారిస్‌కు 60 మైళ్ల దూరంలోను, రోబిల్లి 75 మైళ్ల దూరంలోను ఉన్నవి. ఈ రెండు ప్రదేశాల మధ్య హత్యాయత్నం జరిగింది.

హత్యాయత్నం జరిగిన వెంటనే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. భద్రతా శాఖ ఉద్యోగులు వెనువెంటనే హత్యాయత్నం జరిగిన స్థలానికి వచ్చారు.

ప్రెసిడెంట్ డిగోల్ విష్ణు రాత్రి ఈ హత్యాయత్నాన్ని గురించి పారిస్‌లోని అధికారులకు ఫోను చేసిన సందర్భంలో ఇలా అన్నారట: ''ఇదంతా ఒక గమ్మత్తు. నిజానికి దీన్నిగురించి చెప్పడం కూడా అనవసరం'', అని.

ఒక అనుమానుని అరెస్టు

నిన్నరాత్రి ప్రెసిడెంట్ డిగోల్‌పై జరిగిన హత్యాయత్నానికి సంబంధించి పోలీసులు ఒక అనుమానితుణ్ణి అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ డిగోల్ కారును వేటుతూ ఫైరింగ్ జరిపిన ప్లాస్టిక్ బాంబులో నాలుగు కిలోగ్రాములు ప్రేలుడు పదార్థాన్ని ఉంచారు. ఈ ప్రేలుడు పదార్థాన్ని ప్రాంచి మిలటరీ సంస్థకు చెందిన దౌర్జన్య వాదులు సాధారణంగా ఉపయోగిస్తారని చెప్పబడుతున్నది.

దేశీయాంగమంత్రి ప్రకటన

ప్రెసిడెంట్ డిగోల్‌పై జరిగిన హత్యాయత్నానికి సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు, ఫ్రాంచి దేశీయాంగ మంత్రి శ్రీ ఫ్రాం. రోజర్ ఫ్రెంచి వార్తాసంస్థ ప్రతినిధులకు తెలిపారు. ఈ వ్యక్తిపై పోలీసులుమాత్రం నిజాన్ని పూర్తిగా ఒప్పుకున్నాడని ఆయనవన్నారు.

సెప్టెంబరు 18 న కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 9:—సెప్టెంబరు 18 వ తేదీన జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశం, పంజాబీసుబా సమస్యపై పూర్తిగా తారుమార్ సిద్ధాంత దీక్షలను ఉత్పన్నమైనట్లు పరిస్థితులు చిక్కుబడ్డాయి.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరిగే లోపు సంజాబీ సుబాను పరిష్కారం కావవ్యవసరమని కాంగ్రెసు అధిష్ఠానవర్గ ప్రతినిధి ఒక రన్నారు.

ఈ కార్యవర్గ సమావేశం, మదురైలో జరుగనున్న ఏ. ఐ. సి. సి. సమావేశంలో ఆమోదింపవలసి యున్న కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను చర్చించేందుకు ఏర్పాటు చేయబడింది.

ఒక బాలుని మృతి

రాయపూర్, సెప్టెంబరు 9:—బిలాస్‌పూర్‌లో నిన్న ఒక గృహం కూలిన ఫలితంగా 14 సంవత్సరాల వయస్సుగల ఒక బాలుడు మరణించాడు. ఖైదాపూర్‌లో 200 గృహాలు కూలిపోయాయి. వెయ్యిమందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఈ రెండు ప్రదేశాలలోనూ, జిల్లాలోని ఇతర ప్రాంతాలలో నూ గత కొద్దిరోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నవి.

జర్మనీ శాంతిసందికి అంతర్జాతీయ సభ

తాను ఏర్పాటుచేయనున్నట్లు క్రుశ్చెవ్ ప్రకటన

మాస్కో, సెప్టెంబర్ 8:—తూర్పు, పశ్చిమ జర్మనీలతో శాంతిసంధి కుదుర్చుకోవడంకోసం తాను ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటుచేయబోవుచున్నానని సోవియెట్ ప్రధాని క్రుశ్చెవ్ నేడు క్రెమ్లిన్‌లో ప్రవాస నెహ్రూ గౌరవార్థం ఏర్పాటుచేయబడిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రకటించారు. ''ఈ సమావేశంలో పశ్చిమరాజ్యాలు పాల్గొనకపోయినప్పటికీ, ఇతర రాజ్యాలైనా పాల్గొనేలని నేను ఆశిస్తున్నాను'' అని శ్రీ క్రుశ్చెవ్ అన్నారు. అయితే పెర్లిన్ సమస్యపై పశ్చిమ రాజ్యాలతో నిర్మాణాత్మకమైన చోంబేలో చర్చలు సాగించడానికి రష్యా సిద్ధమైనట్లుగా ఉన్నదని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగుల సంఘాల పరిగణింపు

ఢిల్లీ, సెప్టెంబరు 8:—గత సంవత్సరంలో జనరల్ ఎన్నిక లాంతరం పరిగణన ఉపసంహరించబడిన ప్రభుత్వోద్యోగుల సంఘాలను తిరిగి పరిగణించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ప్రభుత్వ నిర్ణయం త్వరలో ప్రకటించబడుతుందని హోంమంత్రి శ్రీనంద లోకసభలో ఒక లిఖితపూర్వక ప్రకటన ఒకదానిలో తెలియజేశారు.

ఈవిషయమై శ్రీ ఇంద్రజిత్‌గుప్త తదితరులకు సమాధానంగా ఆయన ఈవిధంగా తెలియజేశారు.

ప్రభుత్వం ఉద్యోగులపై వర్య తీసుకున్న పందర్భాలు చాలా స్వల్పమని సంఖ్యా వివరాలతో ఆయన నిరూపించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు క్రమశిక్షణను ఉల్లంఘించడమేగాక, వుల్లప్రకారం శిక్షార్హులు అయారనీ, ఈ పరిస్థితులలో వారిందరిప్రవర్తనను క్షమించడం తగదనీ హోంమంత్రి ప్రకటించారు. ఆయితే, ఎవరికి వారుగా అప్పీళ్లను, విజ్ఞప్తులను పంపుకోనవచ్చు ననీ, ప్రతిదానినీ దాని పంచిపెడ్డఅనుబట్టి విచారించడం జరుగుతుందనీ ఆయన తెలియజేశారు.

ప్రభుత్వం ఉద్యోగులపై వర్య తీసుకున్న పందర్భాలు చాలా స్వల్పమని సంఖ్యా వివరాలతో ఆయన నిరూపించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు క్రమశిక్షణను ఉల్లంఘించడమేగాక, వుల్లప్రకారం శిక్షార్హులు అయారనీ, ఈ పరిస్థితులలో వారిందరిప్రవర్తనను క్షమించడం తగదనీ హోంమంత్రి ప్రకటించారు. ఆయితే, ఎవరికి వారుగా అప్పీళ్లను, విజ్ఞప్తులను పంపుకోనవచ్చు ననీ, ప్రతిదానినీ దాని పంచిపెడ్డఅనుబట్టి విచారించడం జరుగుతుందనీ ఆయన తెలియజేశారు.

లాల్‌గూడా వర్క్‌షాప్‌లో రైల్వే వాగన్ల ఉత్పత్తి

—: x :—

డిశెంబర్‌కు 40 మీటర్‌గేజ్ వాగన్ల తయారీకి యత్నం

హైదరాబాద్, సెప్టెంబరు 9:—**దశాబ్దాల తరబడిగా రైల్వేపెట్టెలు, వాగన్లు, ఇంజన్లు మరమ్మతు మాత్రమే చేస్తూన్న సికింద్రాబాద్ సమీపానగల లాల్‌గూడా సెంట్రల్ రైల్వేవర్క్‌షాప్‌లో ఇప్పుడు రైల్వే వాగన్ల ఉత్పత్తికి పూనుకోవడం జరుగుతున్నది.**

500 ''బాక్సు'' సమానా వాగన్ల ఉత్పత్తికి ఉద్దేశించబడిన ఒక ఆంచలవారీ కార్యక్రమం సిద్ధంగా ఉన్నది. మీటర్‌గేజి టాంక్ వాగన్ల ఉత్పత్తికి మరొక కార్యక్రమానికి తుది మెరుగులు దిద్దారు.

డిపార్టుమెంటల్ పాత వాగనుల తునకలతో, కొత్తరకం బోగీ వాగన్లు అభివృద్ధికి కూడా వర్క్‌షాపు పూనుకుంటున్నది.

''బాక్సు'' వాగనులకు ఒక్కొక్కదానికి దాదాపు 55 టన్నుల సరుకు తీసుకుపోయే శక్తి ఉంటుంది. లాల్‌గూడా వర్క్‌షాపులో ''బాక్సు'' వ్యాగన్ల ఉత్పత్తికి పథకాలను ఈ సంవత్సర ప్రారంభములో పూర్తి చేశారు.

ప్రస్తావన చేయలేదు కాని, ''మా చర్చలు ఒక్కానకు మాత్రమేకాక కొన్ని ప్రపంచసమస్యలను పరిష్కరించే విషయంలో కూడా అత్యంత ప్రధానమైనవి'' అని అన్నారు. క్రుశ్చెవ్ ఇండియాలో పర్యటించగలడని తాను ఆశిస్తున్నానని కూడా నెహ్రూ అన్నారు. భారతీయులు సోవియెట్ ప్రధానికి ఆదరాసురాగాలతో స్వాగతమిప్పగలరని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చెవ్‌కు వీడ్కోలు విస్తూ, నెహ్రూను మరొకసారి కలుసుకోగలిగినందుకు, అంధ్రులోను సోవియెట్ యూనియన్‌లోను పందర్శించడానికి వచ్చిన పందర్భంలో కలుసుకోగలినందుకు సంతృప్తిని సంతోషాన్ని వెల్లడించారు. నెహ్రూ మాస్కో పర్యటన భారత — సోవియెట్ స్నేహబంధానికి చిన్నాని ఆయన అన్నారు.

ఆ పిమ్మట ఉభయ నాయకులు కరచుల్కనుకొని, నవ్వుతూ ఆప్యాయంగా కబుర్లాడారు. మాస్కోలోని ఒక భారతీయ బాలిక నెహ్రూకు అభివాదనలు తెలుపుతూ, ముద్దిమురిపిస్తూ మాటలతో చదివిన ఒక చిన్న పందేళ్ళాన్ని వారు విన్నారు.

ఆతరువాత నెహ్రూ మరొకసారి క్రుశ్చెవ్‌తో కరచుల్కనుచూ తన నివాసంవైపుకు నడిచి వెళ్లారు.

పాటియాలా మహారాజుతో అకాలీ నాయకుల చర్చ

ఢిల్లీ, సెప్టెంబరు 8:—పంజాబీ సుబా సమస్యను పరిష్కరించే నిమిత్తం పాటియాలా ప్రముఖ నేతలు పాటియాలా మహారాజు, శ్రీ మాస్టర్ తారాసింగ్, ఆకాలీ నాయకులు శ్రీ సుర్జాం సింగ్‌లు మధ్య నిరంతరం చర్చలు జరిగినవి.

మెదక్ జిల్లా కాంగ్రెసుపై పిర్యాదు

హైదరాబాద్, సెప్టెంబరు 9:—మెదక్ జిల్లాకు చెందిన ముగ్గురు కాంగ్రెసు నాయకులు, ముగ్గురుపంచాయితీసమితులఅధ్యక్షులకు వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయంవిషయములో జిల్లాకాంగ్రెసు కమిటీ అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రాంతీయ సంఘానికి ఒక విజ్ఞప్తిని పంపినట్లు నిన్న విలేకరులకు తెలియజేశారు.

భారత తంతి తపాలాశాఖ

—: x :—

పెట్టిక్యులేసు లేవా దానికి సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషులోగాని, (2) ఉర్దూలోగాని, (3) జానపదిలోగాని, లేదా సెకండ్ ఫ్లుయెన్సీలోను, (4) హిందీలోను లేదా తెలుగొన్నై ఉత్తీర్ణులైన ప్రాంతీయభాషలోను లేదా సంస్కృతంలోను తెలుగులను వ్రాయుటను బట్టి ఈ పరీక్షలు మొదట ప్రాంతీయ భాషలకు, పెన్యాల్లు తెలుగు నిసి, ఏయేభాషలతో కొంత సమీపం వేరుయుండు.

2. జీతంస్కేలు రు 110—4—150—5—175—ఖ—6—205—ఖి—7—240 లుమ్మొ మామూలు అలవెన్సులుండు.

3. వయస్సు 1—7—61 నాటి 18 సం. కు తోవుగాను, 21 సం. కు మించి యుండ్రాదు. అదన అభ్యర్థులు 2—7—40 మరియు 1—7—43 మధ్య (రెండంతలు సహా) జన్మించి వుండవలెను. కొన్ని తరగతుల వ్యక్తులకు, మెప్యాల్లు తెలుగు నిసి, ఏయేభాషలతో కొంత సమీపం వేరుయుండు.

4. అభ్యర్థులు (గీసులు, పురుషులు) తాము ఉద్యోగం కోరుతున్న సర్కిల్‌లోగాని, యూనిట్ (ప్రధానాధికారి పంపేయింటు ఎక్సే

PUBLIC APPOINTMENTS

RAILWAY SERVICE COMMISSION, MADRAS

Employment Notice No. 10|61|107.

APPLICATIONS are invited for the following posts on the Secunderabad Division of the Central Railway:-

CATEGORY: I—STENOGRAPHER IN SCALE Rs. 130-300: 6 Posts. **Age:** Between 18 and 28 years on 1-10-1961. **Qualifications:** Passed Matriculation or its equivalent examination and must hold certificates from recognised Government Institutions in Shorthand and Typewriting. Must have a speed of 100 words per minute in Shorthand and 40 words per minute in Typewriting. Candidates with previous experience as Stenographers preferred. **Women candidates are also eligible.**

CATEGORY: II — TYPIST IN SCALE Rs. 110-180: 12 Posts. (One Post reserved for SCHEDULED CASTES). **Age:** Between 18 and 24 years. on 1-10-1961. **Qualifications:** Passed Matriculation or its equivalent examination and should possess a certificate of proficiency in typewriting granted by recognised Government Institutions and should have a minimum speed of 40 words per minute. **Women candidates are also eligible.**

CATEGORY: III — APPRENTICE MECHANIC, STIPEND IN SCALE Rs. 55-67, subject to revision (plus usual dearness allowance only during training period of 5 years). 5 Posts. (One Post reserved for SCHEDULED CASTES). Age: Between 15 and 19 years on 1-10-1961. **Qualifications:** Passed Matriculation or its equivalent examination with Mathematics as one of the subjects. Preference will be given to those who have passed Intermediate Science Examination. Selected candidates should furnish a cash security deposit of Rs. 50|-. (Rs. 25|- only in the case of Scheduled Tribe candidates). No guarantee of employment can be given but, on successful completion of training, the apprentices are likely to be appointed as 'C' Class Chargemen in scale Rs. 205-280 to the extent vacancies are available.

2. The number of vacancies in each category is provisional and may vary according to exigencies.

3. The upper age limit is relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes for all categories. For Categories I and II, it is also relaxable upto 40 years for Reservists and bonafide displaced persons and, in the case of War Service candidates, upto the extent of War Service and subsequent Military Service in continuation of War Service rendered, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates. For Category III, the relaxation in age limit is upto 30 years only.

4. Applications should be on the prescribed form obtainable in person on payment of Rupee One (25 naye Paise for Scheduled Castes, Scheduled Tribes and Displaced Persons) from important Railway Stations and should reach the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, 16|31, ELDAMS ROAD, TEYNAMPET, MADRAS-18, before 5 p.m. on 7-10-1961. Candidates can apply on Application Forms of any of the four Railway Service Commissions (and NOT on Application Forms of Railway Administrations). **Application Forms are NOT stocked and sold in the Commission's Office.** Candidates must attach to their applications (i) one untouched passport size copy of their recent photograph, duly signed by them, failing which the applications are liable to be rejected; (ii) statement showing details of previous service and experience, if the ap[illegible] I and II; [illegible] stamped [illegible] and (iv) [illegible] stamped en[illegible] 4 inches). [illegible] number of this Employment Notice and the particular category for which the application is being [illegible] should be superscribed on the [illegible] containing the Applications.

ANY FORM OF CANVASSING [illegible] DISQUALIFY A CANDIDATE.

సినిమా ప్రొజక్టర్లు

ఆర్. సి. ఏ. సింప్లెక్స్ ప్రొజెక్టర్లు (R.C.A. Simplex)

డబుల్, లేక సింగిల్ కలవు. వివరములకు:

మ్యానేజర్ యం. వి. ఎస్. మూర్తి, ... రోడ్, మైలాపూర్, మద్రాసు—4

అప్పులు

...600 ల వరకు స్వంత బాధ్యతలపై 16వ ... వ్రాయండి.

ALORA & CO.

Machhliwalan, (A.P.), Delhi-6.

రేడియో

సోమవారం, సెప్టెంబర్ 11

శక 1883 భాద్రపద 20

హైదరాబాద్ — ఏ 405.4 మీ

ఉదయం 6—30 ... 7—15 ... 7—30 ... 9—15 ... 9—30 ... 10—30 ...

హైదరాబాద్ — బి 49.02 మీ

మధ్యాహ్నం 12—10 ... 2—00 ... 6—15 ... 7—00 ... 9—15 ... 10—30 ...

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 ... 6—35 ... 6—55 ... 7—00 ... 7—45 ... 8—00 ... 8—15 ... 11—30 ... 12—10 ... 12—30 ... 1—00 ... 1—50 ... 6—00 ... 6—05 ... 6—15 ... 7—00 ... 7—15 ... 9—00 ... 9—30 ... 10—00 ... 10—30 ...

మద్రాస్ — ఏ 416.7 మీ

ఉదయం 6—45 ... 7—00 ... 7—10 ... 7—30 ... 8—00 ... 12—30 ... 1—30 ... 1—40 ... 1—50 ... 5—30 ... 7—50 ... 8—30 ... 10—30 ...

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం 7—15 ... 1—40 ... 2—00 ... 6—20 ... 6—35 ... 7—15 ... 7—30 ... 9—15 ... 9—30 ... 9—45 ... 10—00 ... 10—30 ...

స్థాపితం 1920 రెడ్డి అండ్ కో. కుష్టు మహావ్యాధి ... బొల్లి ... (ఫోన్: 3560, ...)

చెవిటివారికి శుభవార్త

... ఎలక్ట్రికల్ హియరింగ్ ... (Behind the ear aids and other Transistor models) ...

మద్రాస్ రేడియో కంపెనీ, మద్రాసు—10.

అఖిలభారత తేయాకు పరిశ్రమలబోర్డు 20 వ సమావేశం శుక్రవారంనాడు హైదరాబాద్‌లో బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ కిట్టి శివరావు అధ్యక్షతను జరిగినప్పటి చిత్రం

బాలికను సంస్కరించిన మేజిస్ట్రేటు సలహా

హైదరాబాద్, సెప్టెంబరు 9:— ...

పంజాబీ సుబా నిర్మాణ వాంఛ

మతతత్వంతో కూడినది — శ్రీ గాడ్గిల్ ఉద్ఘాటన

బొంబాయి, సెప్టెంబరు 9:— ...

1960 నాటి తంతి తపాలా ఉద్యోగుల సమ్మె

మిగిలివున్న కేసులపై శ్రీ నందా వివరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 8:— ...

17,700 ...

రాజకీయబాధితుల మనుమలకు విద్యాసౌకర్యాల విస్తరణ

హైదరాబాద్, సెప్టెంబరు 9:— ...

'మరొక యుద్ధప్రమాద నివారణే నేటి కర్తవ్యం'

—: x :—

ప్రధాని కృశ్చేవ్‌తో తన సంభాషణలు ఫలప్రదంగా సాగినట్లు వివరణ

మాస్కో, సెప్టెంబరు 9:—

అంతర్జాతీయ వ్యవహారాలపై సోవియట్ ప్రధానితో తాను సామరస్య పూర్వకమైన వాతావరణంలో సాగించిన సంభాషణలు మిక్కిలి ఫలప్రదమైనవని భారతప్రధాని శ్రీ నెహ్రూ నిన్న రాత్రి మాస్కో ప్రజలకు తెలియజేశారు.

మాస్కో ప్రజలకు వీడ్కోలు చెప్పడానికి శ్రీ నెహ్రూ నిన్నరాత్రి టెలివిజన్ ప్రసంగం చేస్తూ తాను శ్రీ కృశ్చేవ్‌తో జరిపిన సంభాషణలు తనకు ప్రయోజనకరమైనవనీ, అవి మరికొందరికి కూడా ప్రయోజనకరం కాగలవనే తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

రష్యా లోగడ శాంతిస్థాపనకే కృషిచేస్తూ వచ్చిందనీ, అయితే యిప్పుడు ప్రపంచంపై వీస్తున్న ప్రతికూల వాయువులు శాంతికి ముప్పు తెచ్చిపెడుతున్నవనీ అన్నారు.

కోపంతోవున్న ఒక వ్యక్తిపై కేకలు వేసి మరింతగా రెచ్చగొడితే, ఆ వ్యక్తికి మరింత ఎక్కువ ఆగ్రహం కలగగలదనీ, కనకనే అందరూ శాంతంగా వుండాలని ప్రధాని శ్రీ నెహ్రూ సలహా యిచ్చారు.

...

అమృతసర్ జిల్లాలో తీవ్రమైన వరదలు

500 గ్రామాలు దెబ్బతిన్నట్లు ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 9:— ... 500 ... 1500 ... 23 ...

శ్రీ డి. పి. కర్మార్కర్

హైదరాబాద్, సెప్టెంబరు 9: ... 13 ...

కాశీలో వేదపారాయణం

విజయవాడ, సెప్టెంబరు 9: ...

శ్రీ మొరార్జీ దేశాయ్ అక్రా ప్రయాణం

కామన్వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు

బొంబాయి, సెప్టెంబరు 9:— కేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న రాత్రి యిక్కడకు వచ్చారు. ఆయన కామన్వెల్త్ దేశాల ఆర్థిక శాఖ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి గాను ఆయన నేటిరాత్రి అక్రా(ఘనా)కు బయలుదేరుతారు. శ్రీ దేశాయ్ విదేశాలలో నాలుగు వారాలపాటు పర్యటిస్తారు. ...

హౌరా-మద్రాసు రైళ్లు సరాసరి రాకపోకలు

తిరిగి ప్రారంభించబడినట్లు ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 9:— ... 8—15 ... 11—30 ...

ప్రజాసేవకు అవకాశాలు

గవర్నర్ హితవు

వరంగల్, సెప్టెంబరు 9:— ...

గంగానది నీటిమట్టం

ప్రమాదస్థాయికిమించి 7 అడుగులు పెరుగుదల

వారణాసి, సెప్టెంబరు 9:— గంగానది నీటిమట్టం ... 1.75 ... 240.8 ... 7 ...

నిప్పు కోడికి కాళ్లు యూడు!

ప్రభుత్వ వైద్యులచే తారాసింగ్‌కు చికిత్స

పంజాబ్ ప్రభుత్వం సమ్మతి

చండీఘర్, సెప్టెంబరు 9:— ...

మా టెలిఫోను నెంబరు తే 2-9-61 నుండి

51486

ORIGINAL SHUNMUGAM SNUFF (Estd. 1839) CO., Post Box No. 140, MADRAS-1.

మీ వెంట్రుకలను నిగనిగ, అందము చేకూర్చుకొనండి.

బెంగాల్ కెమికల్స్ కాంతరిడెన్ హేరాయిల్ వాడండి

బెంగాల్ కెమికల్ కలకత్తా, బొంబాయి, కాన్పూరు, మద్రాసు ...

ఆర్. ఎస్. గౌరర్ అండ్ కంపెనీ 59 ... మద్రాసు.

సర్వనారాయణ ఫార్మసీ, ... విజయవాడ—1.

ఈ రోజే కొని ఆదా! చెయ్యండి

వేసవియందు ఓ ప్రత్యేక ఆకర్షణ

అదనపు ఖర్చు లేకుండానే శీతల వాయిదాలు.

దావా ... ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.



'నా వ్యాపారం ఉన్నట్లుండి నుండి

సింకారాలో ... కలవు.

సింకారా హమ్‌దర్ద్

ఆంధ్రపత్రిక వివిధవ్యాసానుబంధం

శ్రీనాథుని జన్మస్థానం నెల్లూరే అనడానికి ఆధారాలు

రచన:
శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ

ఇటీవల కావలిలో జరిగిన ఒక సాహిత్య సభకు అధ్యక్షుడుగా ఉపన్యాసం చేస్తూ, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శ్రీనాథుని జన్మస్థల మేదో యింతవరకు నిర్ణయం కాలేదన్నారు. ఈ విషయాన్ని గురించి కొంత పరిశీలన చేసి ఒక గ్రంథానికి సరిపడే సామగ్రి సేకరించిన నేను అక్కడ ఉన్నప్పటికీ అది వారి ముందు ఉంచే అవకాశం లేకపోయింది. అందుచేత యీ వ్యాసం —ఇది సత్యాన్వేషణ జిజ్ఞాస మాత్రమే. మరొకటి కాదు. ఏ కలపటమో లేక కాళీపట్టణమో అన్న ఒక్క అంశాన్ని మాత్రమే ఆధారం చేసుకుని కాకుండా ఆనాటి యావత్తు భౌగోళిక, చారిత్రిక స్థితిగతులను చర్వణంచేసి విషయ నిర్ణయం చేయడానికి ప్రయత్నించాను. గాలంవేసి పట్టుకోకుండా వలవేసి పట్టుకునే పద్ధతి అవలంబింప బడింది. నా అభిప్రాయాలు, సిద్ధాంతాలు కావని కూడా మనవి.

శ్రీనాథుడు "నిజము నాది కర్ణాట భాష" అని రాజమహేంద్రవర పండితులను ఎదుర్కొన్నప్పుడూ, "తల్లీ కన్నడ రాజ్యలక్ష్మి" అని విలపించినప్పుడూ ఆయన తన ప్రాంతాన్ని గురించి వూహించడానికి అవకాశం యిచ్చాడు. ఈ రెండు వాక్యాలు, కొందర్ని శ్రీనాథుడు కర్ణాటుడు (అంటే తెలుగువాడు కాడు) అని భ్రమింపచేటట్లు చేశాయి. అయితే యీ సంగతి సవ్యంగా అర్థం చేసుకోడానికి ఆనాటి చారిత్రక స్థితులు బాగా అవగతం చేసుకోవాలి. 1336 సం.లో కర్ణాటరాజులు తెలుగుదేశాన్ని తూర్పున ప్రాక్సముద్రం వరకు, ఉత్తరాన కొండవీటి ప్రాంతం వరకు జయించారు. 1475 సం.లో వారు దాన్ని కోల్పోయినా, కృష్ణదేవరాయలు 1509 సం.లో మళ్లీ స్వాధీనం చేసుకున్నాడు. అప్పటినుంచి 1614 సం.లో వెంకటపతిరాజు మరణించే వరకూ అది కర్ణాట రాజ్య భాగంగానే వుంటూ వచ్చింది. కర్ణాట రాజ్యంలోని తెలుగు భాగంలో వున్న నెల్లూరుసీమ, కనిగిరిసీమ, కందుకూరు సీమ యిత్యాది సీమల్లోని ఉదయగిరిసీమ మొత్తం రాజ్యంలో రాజధానికి తరువాత రాజకీయంగా ప్రధాన పాత్ర వహిస్తూ యువరాజ పీఠంగా ఉండేది. ఈ విధంగా దాదాపు400 ఏండ్లు రాజకీయ సంబంధం ఉన్నప్పుడు తెనుగుదేశం కర్ణాట దేశం అనిపించుకోవడంలో ఆశ్చర్యమేమిటి. పైగా ఆరోజుల్లో దేశాల పేర్లు రాజుల్ని బట్టి ఏర్పడేవి, యిప్పటిలాగా భాషను బట్టికాదు. చాళుక్యరాజ్యము, చోళరాజ్యం, కళింగ రాజ్యం, కర్ణాట రాజ్యం యిట్లా—భాష సాహిత్యదృష్ట్యా ఆ రోజుల్లో పెంపొందినా రాజకీయ దృష్ట్యా అప్రధానంగా ఉంటూ ప్రజల అన్యోన్యతకు అడ్డువచ్చేదికాదు. అదే మంచిదేమో— అందుచేత శ్రీనాథుడు కర్ణాట దేశస్థుడంటే కర్ణాట జాతీయుడని కానీ భాషీయుడని కానీ కాదు. కర్ణాట దేశంలోని తెలుగువాడు. ఇంతకంటే ముఖ్యమయింది మరొకటి ఉంది.

14 వ శతాబ్దంలో రాజకీయ సంబంధం ప్రారంభిస్తే అంతకు పూర్వమే మరింత ముఖ్యమయిన సంబంధాలు తెలుగు వారికీ, కన్నడులకూ మధ్య ఏర్పడ్డాయి. తెలుగు వారికి సాహిత్యం కన్నడ దేశంనుంచి వచ్చింది. లిపి అక్కడ నుంచి వచ్చింది, ఛందస్సు అక్కడ నుంచి వచ్చింది, చివరకు తెలుగువారికి మొదటిసారిగా కుదిరిన సొంత మతం వీరశైవం కూడా అక్కడ నుంచే వచ్చింది. వీరశైవానికి పూర్వం ఉన్న ఆర్యమతం వింధ్యోత్తరాగతులైన శాతవాహనాది ఆర్య రాజులు తెచ్చినది; బౌద్ధం కూడా అంతే. ఈ రెండు మతాలు యిక్కడ ఎంతఉచ్చస్థాయిని అందుకున్నా ఆ మతాధికారులకూ—ప్రజలకూ మధ్య పెద్ద అంతరము ఉంటూ చివరకు ప్రజల మతం అయిన వీరశైవం విస్ఫోటనంగా వచ్చింది. హిందూ బౌద్ధ మతాలు మంచివి కావని కానీ వీరశైవం గొప్పదని కానీ నా అభిప్రాయం కాదు. వైజ్ఞానికంగా పురోగమించిన ఆర్యమతాలే గొప్పవి కావచ్చు. కానీ ఇది అనాటి చరిత్ర—ఈ విధంగా లిపి, సాహిత్యం, మతం అంటే ఒక్క ముక్కలో శైవజాతికి కావలసిన జీవక్షీరమే తెలుగుజాతి కన్నడ జాతి నుంచి పుచ్చుకున్నదన్నమాట. ఇక శ్రీనాథుడు "తల్లీ కన్నడ రాజ్యలక్ష్మి" అని సంబోధించడంలో ఆశ్చర్యమేముంది. 10, 11 శతాబ్దాలనుంచి 17 వ శతాబ్దం వరకూ అంటే దాదాపు 600, 700 ఏండ్లు ఉన్న యీ సాంస్కృతిక రాజకీయ బంధాలు తెలుగు కన్నడ జాతులను మిళితంచేసి అవినాభావం కల్పించక పోతాయా ? వందా, వందా పాతికఏండ్ల ఇంగ్లీషువారి సంబంధానికే మన వారు ఆభాలగోపాలమూ జుట్టు విడిచి క్రాఫింగు పెట్టుకున్నారే, ఇక 600, 700 ఏండ్లు కర్ణాటుల తోటి మాతా శిశుసంబంధం ఉన్నప్పుడు వారే వీరు వీరే వారు అవడంలో ఆశ్చర్య మేమిటి? తెలుగు వారికీ, అరవ వారికీ ఏవో పెద్ద సంబంధాలు ఉన్నట్లు అనుకోవడం పరిపాటి. కాని అంతకంటే మనం గుర్తించ వలసింది తెలుగు వారికి ఏ యితరులతోకంటే కన్నడులతోటే అతి ప్రధాన సంబంధాలున్నాయన్న సత్యము.

మరొకటి— కృష్ణోత్తరాన శ్రీనాథుని కాలంలో గానీ అంతకుపూర్వంగానీ తెలుగుకవులు ఉన్నారా? 15వ శతాబ్దానికి పూర్వం పరిస్థితులు చూస్తే కృష్ణోత్తరదేశం అంతా సాంద్రారణ్యమయంగానూ, కృష్ణా దక్షిణ ప్రాంతమే జనవాసితంగానూ, రాజకీయ పీఠాలకూ తద్వారా సాహిత్య పీఠాలకూ ఆలవాలంగానూ కనుపిస్తుంది.

కొండవీడు, గుంటూరు ప్రాంతాలకు దక్షిణంగా ఉన్న నెల్లూరు ప్రస్తుత రాయలసీమజిల్లాలు, (పాకనాడు)దేశంగా కనుపిస్తుంది. ఉత్తరాన కన్నడులనుంచి వారి సంస్కృతి మనకు వచ్చినట్లు, కళింగ సంస్కృతి కూడా మనకు వచ్చి ఉండేది. అట్లా రాక పోవడానికి బహుశా విస్తార నైసర్గిక అవరోధంగా ఆ ప్రజలకూ ఈ ప్రజలకూ మధ్య అరణ్యాలుండటమే కారణం కావచ్చు: పైగా అనుల్లంఘనీయమైన గోదావరికూడాకారణంకావచ్చు. జన పదాలున్న కళింగసమీప ప్రాంతాలన్నీ కళింగ దేశంగానే వ్యవహరింపబడ్డాయి. పాండురంగ మాహాత్మ్యంలో "కళింగదేశాభరణంబయిన పీఠికాపురంబు"అన్నాడుకవి. "స్కాందాబ్ధిమధ్యం బునన్" అంటున్నాడుగనుక పాండురంగ మాహాత్మ్యము స్కాందపురాణాంతర్గతమేఅయితే స్కాందపురాణకాలమెప్పుడో ఆనాటికి కూడా(అంటే తెనాలి రామకృష్ణుని కాలానికే గాక) పిఠాపుర ప్రాంతం కళింగదేశమన్నమాట. పిఠాపురదక్షిణ ప్రాంతాలు అంటే గోదావరి దక్షిణ ప్రాంతాలు ఎప్పుడూ కళింగదేశంగా వ్యవహరింపబడలేదు.

గజపతులు దక్షిణాన ఉదయగిరి వరకూ స్వాధీన పరచుకున్నా అది తాత్కాలికంగానే. బహుశా ప్రజలకూ గజపతులకూ(కళింగరాజులకూ)మధ్య ఉన్న విశేష సాంస్కృతిక భేదమే కారణమై గజపతుల మీద ప్రజాసానుభూతి లేకపోవచ్చు.కానీ కన్నడులయిన విజయనగరరాజుల మీద సాంస్కృతిక సాన్నిహిత్యం మూలాన సానుభూతి ఉండి వారి పాలన ప్రజాభిమానాన్ని చూరగొని ఉండవచ్చును. కళింగరాజులే ఒడ్డెరాజులు. వారికి యీ సాహిత్యం యీ ప్రాంతీయ సంస్కృతి దూరమవడంచేతనే శ్రీనాథుని మహిమ ఎరుగక పన్ను చెల్లించలేదని ఆ మహాకవిని శిక్షించి అవమాన పరచారు. తెలుగు రాజులో లేక కర్ణాట రాజులో అయితే ఆ పని చేసేవారా? ఆస్థాన కవిని చేసుకొని కనకాభిషేకాలు కురిపించారు కదా— అందుచేత కృష్ణానదీ దక్షిణాననే ఆనాటి తెలుగుదేశం ఉండేది.

ఉత్తరాన చాళుక్యులు రాజధాని ఏర్పరచుకున్నారు. వారవాంధ్రులుగదా. అందుచేతనేఅనలు దేశం వదలి ఉత్తరాన రాజధాని పెట్టుకొన్నరెడ్డి రాజులు(2) బెండపూడి అన్నయామాత్యాదులను పాకనాటి సీమనుంచి పిలిపించుకున్నట్లు చాళుక్యులున్నూ,నన్నయాదులను పిలిపించుకునిఉంటారు. అది దక్షిణం నుంచి ఖాళీగాఉన్న కృష్ణోత్తర ప్రాంతాలకు ఆంధ్రులు విస్తరించుకుంటున్న కాలం. అనేక కుటుంబాలు కవులుగా పండితులుగా, ప్రధానులుగా, దండనాథులుగా నెల్లూరు ప్రాంతాలనుంచి రెడ్డి రాజుల కాలములో ఉత్తరం వెళ్లారు. అందుచేతనే కందుకూరి వారు మొదలయిన ఇంటిపేర్లు గోదావరీ ఉత్తర ప్రాంతాన ఉన్నాయి; పాకనాటివారు, వెలనాటివారు అనవలసిన ప్రసక్తి వచ్చింది. (చోళుల కాలంలో ద్రావిడ కుటుంబాలు ఉత్తరం వెళ్లటం చేతనే ఈనాడు ఉత్తరానకోనసీమ వగైరా ద్రావిడులు ఉన్నారు.) ఇట్లా దక్షిణం నుంచి ఉత్తరానికి ఎగుమతి అవడం ఆ కాలంలో చాలావరకు జరిగింది. బెండపూడి అన్నయ సంగతి చెప్పాను. నెల్లూరు వాడయిన ఎఱ్ఱన తాత వేంగిలో(ఏలూరు ప్రాంతం) కరావర్తి పదవి నిర్వహించినట్లు నృసింహ పురాణంలో ఉంది. బహుశా మల్లికార్జున పండితారాధ్యుడుకూడా ఆవిధంగానే గోదావరీ మండలం వెళ్లినవాడు కావచ్చును. అసలు నన్నయ సంగతి కూడ ఆలోచిస్తే ఆయన ప్రస్తుత మైసూర్లు సమీప తెలుగు ప్రాంతీయుడుగా కనిపిస్తాడు. ఆయనకు కన్నడ విద్వాంసుడయిన నారాయణ భట్టు "సహాధ్యాయు"డట. అంటే అది బాల్య స్నేహితమే కదా. ఆంధ్రకర్ణాట బాలకులు సహజంగా రాజమహేంద్రవరంలోఎట్లా కలుస్తారు— అట్లా కాదు సాహిత్యంలేని తెలుగువారు,సాహిత్య ప్రౌఢిమను అందుకున్న కన్నడుల ప్రాంతాలకు సమీపంగా నివసిస్తున్నవారు, కన్నడ విద్యనేర్చుకోవడం, అందులో కవిత్వం చెప్పడం, పాండిత్యం గడించడం సంప్రదాయంగా ఏర్పడి చివరకు వారి భాషలోనే ఆ ప్రయత్నాలు చేయడం మొదలు బెట్టి ఉంటారు. ఆ ప్రయత్నాలే కవిజనాశ్రయంగా ఆంధ్ర శబ్దచింతామణిగా రూపులెత్తి, చివరకు 11వ శతాబ్దంలో నన్నయభట్టు మూలాన భారతమనే బృహద్రూపాన్ని ధరించి ఉండవచ్చు. లిపి, చందస్సు ఇత్యాది సాహిత్యమర్యాదలన్నీ కన్నడ భాషవే. నారాయణభట్టు సహాధ్యాయుడుగా ఉండడం తదితరపరిస్థితులూ వితర్కిస్తే ఆంధ్రసాహిత్య జన్మస్థానం కన్నడతెలుగు దేశ సరిహద్దుప్రాంతా లనుకోవచ్చు. నన్నయ కూడా అట్లాగే బళ్లారి, అనంతపురం ప్రాంతాల వాడు కావచ్చు. రాజరాజనరేంద్రుని ఆహ్వానం పుచ్చుకొని సహాధ్యాయుడితో సహా భారతరచనా నిర్వహణకు బయలుదేరిపోయి ఉండవచ్చును— పైగా ప్రాచీనాంధ్రకవులంతా కన్నడ సాహిత్యవేత్తలు కావడం గుర్తించాలి; పాల్కురికి సోమనాథుడు,యథావాక్కుల అన్నమయ్య ఇత్యాదులు. అందుచేత నన్నయ నుంచి అన్నయ(బెండపూడి) వరకు దక్షిణంనుంచి ఉత్తరానికి వెళ్లడమే తెలుగుదేశంలో జరుగుతూ వచ్చిన చారిత్రిక పరిణామము. ఈయావత్తు సామగ్రిని మన విశాల దృక్పథ వలయంలోకి తెచ్చుకుంటే శ్రీనాథుడు కృష్ణామండలంలో బందరు ప్రాంతీయుడుకానీ, కొండవీడువాడు కానీ కాజాలడనీ, కేవలం కర్ణాట దేశస్థుడు అనీ, మాత్రమే విదితం అవుతుంది.

కర్ణాట దేశస్థుడయిన శ్రీనాథుడు నెల్లూరి మండలము వాడనడానికి [illegible] ముఖ్యమం[illegible] అవచితిప్ప[illegible] విక్రమ [illegible] పావాణిశెట్[illegible] ప్రబల కా[illegible] యాలు [illegible] గానీ కాంచి[illegible] గానీ కాద[illegible] కట్టించినంత మాత్రాన ఆ వూరి వాడనడం సమంజసం కాదు. సింహాచలంలో కృష్ణదేవరాయలు వెలకొల్పిన జయస్తంభం ఉందని ఆయన శ్రీకాకుళం వాడంటావా ? వేమభూపాలుడు శ్రీశైలానికి మెట్లు కట్టించాడని ఆయన జన్మస్థల మదే నంటావా ? అట్లాగే ఇదీ కూడా. ఆనాడు తూర్పు ప్రాంతంలో ఉదయగిరి కంటె కంచి, కొండవీడులే సుప్రశస్త నగరాలు. కంచి ద్రావిడ రాజ్యపీఠమై శైవ, వైష్ణవ మతకూటమై అశేష జగజ్జన ప్రవాహ సంగమంగా విలసిల్లితే కొండవీడుదేవేంద్ర భోగాలతో అఖండ సాహిత్య కల్పవల్లిగా విరాజిల్లేది. అందుచేత ద్వీపాంతరాలతోవిస్తారంగా సుగంధద్రవ్య వ్యాపారం చేస్తూ ఉండిన సింహవిక్రమ పట్టణ శెట్టి కుల రత్నము తిప్పయకూ,ఆయన పూర్వులకూ యీ రెండూ,వ్యాపార శాఖా నిలయాలుగా ఉండవచ్చు. కొండవీటికి శ్రీనాథ అవచి తిప్పయలు నెల్లూరునుంచే వృత్తిరీత్యా వచ్చారనటమే సమంజసం. అసలు కొండవీటిరెడ్డిరాజులే నెల్లూరి వారు అనుట నిర్వివాదము గదా! ("దువ్వూరు గండవరాళి" భీమఖండం)ఆరాజులే నెల్లూరునుంచి కొండవీటికి వచ్చిన వారు కాగా శ్రీనాథుని సంగతి చెప్పనక్కరలేదు.

తరువాత శ్రీనాథ పోతనల బాంధవ్యం కథాప్రాయంగా కొందరు తీసివేశారు. ప్రస్తుత పరిశోధనా ధోరణిలో ఇది పరిపాటి అయింది. కానీ తరువాత ఆ కథలే నిజమని మళ్లీ ఒప్పుకుంటున్నారు. మొదట తెనాలి రామకృష్ణుడు రాయల కాలంవాడు కాడని తరువాత ఆ కాలం వాడేనని ఒప్పుకున్నారు. నెల్లూరు, కడప మండలాలకు వివాహ సంబంధాలు ఈనాటికీ ఉన్నాయి. ఇది ఆట్లావుంచి భాగవత కృత్యాది పద్యాలు సవిమర్శగా పరిశీలించడం అవసరం. అందులో ఏదో తీవ్రమయిన కడుపుమంట వెళ్ళగక్కినట్లుగా పోతన ప్రభునింద చేశాడు. "హాలికులయిన నేమి" అన్న పద్యంలో తనకూ, తన ప్రభువులకూ ఉన్న ఘర్షణ సూచితమయింది గదా. పైగా ఆట్టి కిరాటులకూ, కావ్య కన్యకలను బలాత్కరించే కీచకులకూ అమ్మనన్నాడు భారతిని. "కర్ణాట కిరాట కీచకుల కమ్మ త్రిశుద్ధిగా నమ్ము భారతీ" అన్న వాక్యం ఎంతో ముఖ్యమయిందిగా భావిస్తాను. పోతన కర్ణాట దేశస్థుడై యుండి ఆ దేశపు కవులంతా ఆ ప్రభువుకే తమకావ్యాలు అంకితం చేసి మన్ననలందుకొంటూ ఉండగా పోతన ఏవో కారణాలవల్ల ఆ పరిస్థితులను గర్హిస్తూ ఎదుర్కొంటున్నట్లుగా చెప్పిన మాటలే గదా యివి—అంటే పోతన కూడా శ్రీనాథుడిలాగా కర్ణాట దేశస్థుడని విదితమవుతూ వుంది. ఓరుగల్లు సమీపాన బమ్మెర అనే గ్రామం ఉన్నంత మాత్రాన, పోతన తెలంగాణావాడు కాలేడు. అసలు గ్రామం వదలిన తరువాతనే ఆ గ్రామనామం ఇంటి పేరు అవడం లోక పరిపాటిగా చూస్తున్నాము. పైగా ఓరుగల్లు అన్న పేర్లు తెలుగు దేశంలో అనేక ప్రాంతాల్లో ఉన్నాయి. కడప మండలంలోనే కాదు,నెల్లూరు

(మిగతా 7 వ పేజీలో)

'మధురానుభూతి'— పెన్సిల్ స్కెచ్
—చిత్రకారుడు: శ్రీ శివరామ్. జి.

రవీంద్ర కవీంద్రుని ఊర్వశి

[ఆంగ్ల వంగ మాతృకల భావసరణి]

శ్రీ తల్లావజ్ఝల కృత్తివాసతీర్థులు

జననివి కావే, దుహితవు కావే, కావు వహోధవు
సుందరరూపిణీ, నందనవాసినీ, ఓహో ఊర్వశీ!
అవతరించును సంధ్య హరిత శాద్వలమ్ముల.
స్వర్ణాంచలమును సవరించుకొని యే మందిరమున
వెలిగింపవు సంధ్యాదీపము.

చిరునవ్వు లొలయ యే ప్రియుని విరిసెజ్జకడ
సిగ్గిలుచు సందియముతో త్రొట్రువడు నడల,
కంపితో రక్షమై, నతనేత్రపాతమై, వడిలేని నడి
రేయి బడిపోవు!

ఉద్యన్నమ్మగు ఉషస్సదృశమవు! అనవగుంఠితా
ఓ అకుంఠితా!

వృంతహీనసుమముభాతి భవదంతరమునసుమించి
పుల్లప్రసూనమవైతివి, ఎప్పుడోహో ఊర్వశీ!
తొలియామునిలో మహాజలధి మథనోద్భవవైతివి
దక్షిణహస్తన్యస్తామృత కలశముతో,
వామకర స్థిత హాలభాండముతో!
తరంగితమహాబ్ధి మంత్రశాంత భుజంగిపోల్కి
లక్షశతోచ్ఛ్వసిత ఫణావళితో అవనతయైనది
తావక పాదాంతికమున!
కుందశుభ్ర కాంతీ! సురేంద్రవందితా! సుందర
రూపిణీ!

అనావృతా ఓ నిరవద్యా!
కోరకమ్మవు కావు, కావే బాలవు, ఓ అనంత
యౌవనా! ఊర్వశీ!
తిమిరాకాశ వితానమ్ముక్రింద ఏకాకినివై ఆసీనమవై
రత్నావళితో ముక్తామణులతో బాల్యక్రీడ నెరుం
గుదువే?

సాగ రోర్మికలు జోలలు పాడగ,
గుబాళించెడి యెవరి యంకమున
ఏ మణిదీపోద్దీపితమందిరాంతః ప్రవాళశయ్యా
శయానవైతివి, అకలంకోజ్జ్వలహాసినివై!
జగమున నీకుజాగృతి కలిగిన క్షణమున ప్రస్ఫుట
తోజ్జ్వల
పూర్ణయౌవనవు! యుగయుగాల విశ్వప్రణ
యినీ! ఊర్వశీ

ఓ అపూర్వ శోభనా!
ధ్యానభంగ మొదవ తపోధనులు, తమ తపః
ఫలమ్ములు
త్వత్పాదమ్ముల ప్రేమ నర్పింతురు.
త్రిభువనములు
చంచలములు తావకీన తారుణ్యముచే, చూపు
గముల తాకిడిచే.
నీ మదిర గంధమును మత్తానిలములు విసరివిసరి
నలుదెసలకు గొనిపోవును.
మకరంద రసపాన మత్తమధుపము వోలె. అతి
మోహిత
మతిని, అతిరేక సంగీతానందమున
మోహపరచెదవు!
చకిత చలిత సౌదామనివలె చరణ రణిత
మణి నూపురముల హొయల నటించల
శ్చే తాంచలమై
సురసభా దేశమున ఆనందపుటంచులు ముట్టగ
పులకోల్లసితవై నీవు నటింతువు, హేచలదుత్తా
లోర్మిక ఊర్వశీ!
నట్టనడి సంద్రాన తరంగములు తాళగతి
పెల్లుబికి పోవ
ఊర్వశీ, కంపించునే పుడమి!
కంపితములు పృథివీశ్యామల సస్యాగ్రచేలాంచల
ములు.
యుష్మదీయస్తనభరచ్ఛిన్నహారగళితమ్ములు
గగనమ్మున
తరళ తారకలు!
ఆకస్మికముగ మానవమ్ము విస్మృతమై పోవగ,
మానవరక్తము నటియించును. దిగంతమున నీ
కాంచీదామము విశృంఖలమ్ముగ విడివడిపోవును!
ఓ అసంవృతా!

స్వర్గోదయపర్వతాంచలమున మూర్తిమంయా
ఓ ఉషసీ! భువన మోహినీ-ఓహో ఊర్వశీ!
నీదు తనువు ధౌతము విశ్వపు కన్నీటి జడుల!
భువనత్రయ హృదయరక్త శోణిత పదయుగళా!
విగళితవేణీ! విరహిత వసనా!
వికసిత భువనాశా కల్హారముపై లలితలలిత
చరణమ్ములను
మోపి పరుగెత్తెదవెటకో?
ఓహో స్వప్నమయీ! అఖిల మానస
స్వర్గమమ్మున
నీ ఛద్మమ్ముల కంతులేదు. ఓ అనంతరాగిణీ!
ఓ నిష్ఠురా! ఓ బధిరా! ఊర్వశీ! నీకై యెల్లెడల
పొంగులెత్తు విలాపమ్ము నాలించితివే? చెప్పవటే,
పురా యౌవన సుశ్యామల రుచి మరల పుడమికి
వచ్చునటే?

ఆర్ద్రముతో అలకలతో అపారగంభీర మహాబ్ధి
నుండి
మరలఉద్భవింపవటే తొలియుషస్సునవీయంకృతి
ప్రథమముగాచూపవటే?
చకచ్చకితజగదాలోకమున నీదు తనువు శోకించెడు
అంగమ్ముల నురలు పరీవాహజలముచే,
ఆకస్మికముగ మహార్ణవమ్మని దంపూర్వముగ
ఆలాప గీతికా తరంగితము!
అయ్యో కీర్వశిరాదయ్యో, మరల ఆమెరాదయ్యో
అస్తమించెనా చంద్ర శ్రీ సౌభాగ్యము
అస్తాచల శిఖరాంచలవాసినీ ఊర్వశీ
కావున నేడీ ధారుణి చిరవిరహిణియైనిట్టూర్పు
లలో
వాసంతానందోచ్ఛ్వాసను లీనము చేయును.
నిండు పున్నమిరేయి జగదానందపూర్ణముగ
దూరదూరాల ఎచటనో స్మృతి మ్రోయింపగ
వేణువు,
ఆశాంతి కలుగ అశ్రుఝరులు కురియు!
ఆ హృదయాక్రందనలో ఆశ మేలుకొని
బ్రదుకునో హా ఓ అబంధనా!

జంఘాలశాస్త్రి
క్ష్మాలోకయాత్ర:

సినిమా ప్రభావం

రచన: 'అనంతం'

కొండలపై వానలు మెండుగా కురిసినవి. కొండలపై నీరు నిలువదు. గోచిపాతరాయని చేత కాసు నిలువదు. కురిసిన వెంటనే గోదావరిలో కలిసినది. కలిసినతోడనే గోదావరి పొంగినది. కొంపలు నిలుపువానితో కొందరే కలియుదురు. కాని కొంపలు ముంచువారితో అందరును కలియుదురు. ఉన్న కర్మము చాలక ఉపకర్మ మొకటి యున్నట్లు ఒక్క గోదావరి చాలదని యుపనదులు కొన్ని. గోదావరి మరింత పొంగినది. పొంగి పరవళ్లు త్రొక్కినది. భద్రాచలమును పరికించి చూచినది. పోలవరమును ఖాళీ చేయించినది. రాజమందిరంలోనికి రాజాచున్నది. ఇంతగా పొంగినది పొంగి పొంగి పొరలి యేవేళ పైబడునోయని పట్టణమెల్ల అట్టుడికినట్లుడికి పోవుచున్నది. కొంపలు మునుగనున్నవని కొంప కొంపను కోలాహలము పెరుగుచున్నది. అట తెగునో, ఇట తెగునో అని ఎచ్చట చూచినను గట్లపై కన్నులు పెట్టుకొని కాలము గడుపుచున్నారు, గట్టి గుండెలేని వారు. వల్లపుపేటల వారు మెరకపేటల కెక్కుచున్నారు. మెరకపేటల యిండ్ల యద్దెలు మేడలెక్కుచున్నవి. అంత పైనున్న యద్దెల నందుకోలేనివారు అందిందునున్న బంధుమిత్రులయాదరాభిమానములమీద పడుచున్నారు. అంతకును దీర్ఘదర్శులు ఆలుబిడ్డల నత్తవారిండ్లకో పుట్టినిండ్లకో పంపివైచి పూటకూటి సాపాటుల ప్రొద్దు పుచ్చుచున్నారు.

రాజమందిర మిట్లుండగా రాజమందిరమున నున్న యీ జంఘాలశాస్త్రి క్ష్మాలోక యాత్రా విశేషములు మీ ప్రభ కెట్లు చేరగలవు? జంఘాలుడు తానున్న సంఘము నవ్వినపుడు నవ్వి, యేడ్చినపుడు ఏడ్చువాడే గాని తదన్యుడు కాడుగదా!

ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినది. దేవుడు మేలుచేసినచో ప్రస్తుత మీ యాపద గడచినట్లే. కావున కొంత స్వస్థమనస్కతతో ఉభయకూలంకషాఖండ గౌతమీప్రవాహవేగ సౌందర్యదిదృక్షతో నిన్న సాయంతనము నేనును, అనంతమును బయలుదేర నప్పటికి బయట కా రాగినది. అందుండి యిద్దరు పిన్న వయస్సు కల పెద్దమనుష్యులు దిగి మా కెదురు వచ్చి "అయ్యా! ఇక్కడ జంజాలశాస్త్రిగారున్నారా?" అనిరి. నేను జంజాలశాస్త్రి యెవరు నున్నట్లే లేదే!నామెడలో జందెమున్నది, నేను శాస్త్రినే, నాకొరకు కాదుకదా!" అంటిని. అనంతము "జంఘాల శాస్త్రిగారా?" అనెను. వారు వెంటనే "అవునవును. జంగాలశాస్త్రి గారే" అనిరి. అనంతము నన్ను జూపెను. వారు— "మీకు నమస్తే అండి! క్షమింపుడు మీ రని తెలియలేదు" అనిరి. నేను "నాయనా! నేను పరిశుభ్రమైన శిష్ట జంఘాలశాస్త్రిని. జంగాలతో వదలినారు. సరే ఇంతకు నాతో తమ కేమి పని?" అంటిని. వారిలో నొకడు రెండవ వానిని చూపి వీరు సినిమా ప్రేక్షక మరియు తారాభిమానసంఘాధ్యక్షులు. సర్వసమర్థులు. అని 'హి హి హి' అని అతనివంక జూచెను. అతడితనిని చూపుచు భుజము లెగురవైచి "వీరు సదరు సంఘమునకు శాశ్వత సంస్థాపక కార్యదర్శిగారు, ఉత్సాహవంతులు." అని తన లాల్చీ చేతులు మడచుకొనసాగెను. నేను వెంటనే "ఇంతకును నేను నిన్న సినిమాటికెట్టు కొను నప్పుడు నగమూడిన నాడా చెప్పుకాలితో త్రొక్కి నది—మీలో ఎవరి...." అని నావాక్యము పూర్తి కాకుండానే అధ్యక్షుడు "అబ్బెబ్బే! ప్రస్తుతము మే మట్టి గొడవకు రాలేదు. నేడొక ప్రముఖ నటకునిచే మా సంఘమున నుపన్యాస మిప్పించుచున్నాము. ఈమేడు మేము జరిపిన 'బాలెట్'లో అత డుత్తమనటుడుగా నెన్నుకొనబడినాడు. అటు లుత్తములుగా నెన్నుకొనబడిన తదితర నటీదర్శకాదులు కూడా వచ్చియున్నారు. వీరి కెల్లరకు బహుమతు లిచ్చుటకును నేటిసినిమా సమస్యలపై యీ నటునిచే ఉపన్యాస మిప్పించుటకును యీ సభ ఏర్పాటుచేయబడినది. దీనికి అధ్యక్షులుగా నుండుటకు కలెక్టరుగా రుత్సాహముతో అంగీకరించిరి. కాని సమయమునకు వారు గోదావరిగట్టు గట్టిచేయుపనులు చూచుటకు పోయి తీరవలసి వచ్చినది. ఆ సంగతి వారు మాకు 'ఫోన్' చేసి చెప్పుచు వారు మీయాత్రా విశేషములు ప్రభలో చదువుచున్నారట. మీ విలాస మిచ్చి మీకు అధ్యక్షత నీయవలసినదిగా చెప్పిరి. మీరు రావలయును" అని ఆగెను. నేను "సరి" యంటిని. సభకు పోయితిమి.

తిన్నగా నొక సినిమాహాలునకు పోయినది కారు. అల్లంత దూరమునుండి యేవినిపించినది హెహారు. గోదావరి హఠాత్తుగా పొరలుట లేదు గదా అని పెరిగినదికంగారు. 'అబ్బ!ఏమి జనము వచ్చినారు!' అన్నారు కార్యదర్శిగారు. చీమలవరుస వలె దొరలి పోవుచున్నది కారులబారు. పది చలనచిత్ర ప్రదర్శన మందిరములు పట్టుజనము బయట మూగిరి. పట్టణమునందలి రక్షక భటులెల్లరు వచ్చి జనమునువెనుకకునెట్టుచుండిరి.రక్షకభటు లెల్లరు బాటకిరుప్రక్కలను మాత్రమే యుండిరి. "మనలనుచూడనీయకుండ వీరొకరు" అనియు "ఇదంతయు జనసౌకర్యము కొరకే? తారల చూచుటకు తామేముందు చేరి" అనియు కొంతెవారను మాటలు స్పష్టాస్పష్టములుగ వినవచ్చుచుండెను. సభ హాలులో ఆహూతులైన ప్రవేశపత్రాలంకృత హాస్తార విందులకే ప్రవేశము. బయట గూడ దూరశ్రవణ యంత్రము లేర్పరుపబడినవి.

సభను జేరితిమి. సరే, సభా ప్రారంభ సమయ సర్వలాంచనపరిసమాప్తియై నపిమ్మటనేనధ్యక్షుని తొలిపలుకులు తొలగించినటునుపన్యసింపుమంటిని అతని యుపన్యాస విశేషములు నా యుపన్యాసముతో గతార్థములగును గావున వ్రాయుటలేదు. కాని అతడు స్ఫురద్రూపి. ఆంధ్రాంగ్లములు చదివినవాడు. గంభీర కంఠుడు. తాను నమ్మిన భావములను, తనకు నచ్చిన విషయములను తు. చ. దాపక చెప్పు స్వభావము గలవాడు. అతని వెనుక ప్రశంసకు లనేకు లుపన్యసించిరి. బహుమతులీయబడినవి. పురస్కృతులు కృతజ్ఞత తెల్పి కళాసేవ యే తమజీవిత పరమావధియనియు తత్సాధనకు మరింతగా పనిసాగింతుమనియు పలికిరి,

పుంస్త్రీప్రౌఢ్యలత్తారగణ ప్రసంగానంతరము నాయుపన్యాసము కొరకు మిగులువారుండరను కొంటిని గాని మాటాడిన ప్రతిపక్షయున్నా ప్రసంగపాటవమును గూర్చి మరి మరి పొగడుటచే జనులు చివరవరకు నుండిరని యనంతమునును గాని మరికొంతసేపు తారాసందర్శన మహాభాగ్యము నందవచ్చునని యున్నారని నాతలంపు.

నేనిట్లు పలికితిని.

"మహాజనులారా! కలెక్టరు గారధ్యక్షత వహించవలసిన సభకు నేనధ్యక్షత వహింపగలుగుటకు కడుంగడు సమీపమునందుడి అఖిలాంధ్ర ప్రేక్షక ప్రీతి పాత్రులైన ఈ నటీనట దర్శకులను కాంచగలుగు మహాదృష్టము నా జాతకములో నుండుటతప్ప వేరు కారణము లేదని మీరందరును తలచుచున్నదియే. కలెక్టరుగారు కూర్చుండవలసిన యీ కుర్చీలో కూర్చుండుటచే కలెక్టరు కుర్చీలో కూర్చుండినట్లే యున్నది. పట్టణములో పడవలసిన గోదావరి కడ్డుకట్టు బలము చేయించుటకు కలెక్టరు గారేగి ప్రజలకు సంతోషము కలిగింపగా మీచెవులలో బడవలసిన ప్రశంసకుల ప్రసంగ ప్రవాహముల కడ్డుకట్టులు వైచిననేను మీకేమి కలిగింప గలిగితినో సందేహమే. (సందేహమెందులకు? సంతోషమే. అని సభలో కేక) నాకీ యవకాశము గలిగించినవారా కలెక్టరు గారే. లేనిచో నాపేరైనను తిన్నగా తెలియని ఈ అధ్యక్ష, కార్యదర్శులు తెలిసియే యుండినచో పిలుచు ముందు మరి కొంచెమాలోచించి మరియు పిలిచియుండెడి ఈ యధ్యక్ష కార్యదర్శులు నన్నీ సభకు పిలిచెడివారు కారు. ఐనను పిలిచిరి కావున పిరికిని, పిలిపించిరి కాబట్టే వారికిని, కలెక్టరు గారు రాకున్నను, కలెక్టరుగారు పిలిపించిన అనధికారి వచ్చినను, పెండ్లికొడుకు రాకున్న తోడి పెండ్లికొడుకుచే ముడివేయించుకొనిన ముద్దరాలగు పెండ్లికూతురు వలె నాతో సరిపెట్టుకొనుటయేకాక 'అనవాయితీ' లేని ఆధ్యక్షాంతోపన్యాస శ్రవణ పరాయణ బుద్ధితో నిలిచియున్న మీకెల్లరకును నా కృతజ్ఞత తెలిపికొనుచున్నాను.

గ్రంథకర్త వచ్చుచున్నాడనుమాట గది తలుపులు మూసుకొనుమని తలుపులసందునుండి చూచు నలవాటుగల తలిరుబోడికి తనయు సౌఖ్యము కాపాడవలసిన అత్త చేయు హెచ్చరికకు పర్యాయమైనట్లే అధ్యక్షుడను పదమునకు ఉపన్యాసక గణ సర్వాభిప్రాయ ఖండనోద్దండ చండ పరశు వను నర్థము స్థిరపడి పోయినదని తెలియక పోలేదు కాని, మరియు మాటాడక యూరకయున్నచో 'మౌన మర్ధాంగీకార సూచకం' అని బుద్ధిమంతులనుకొందురో యేమో అని మన నటవతంసుని యుపన్యాస రాజమునందలి కొన్ని యభిప్రాయములపై నాకు తోచిన తీరు వెల్లడింపవలయునని యున్నది. కాని వేళమించి పోవుటచే, (వేళమించినను సరే, చెప్పుడు అని సభ్యులు) మానవలసిన యక్కరలేదని మీరనుట బాగుగనే యున్నది, కాని బహుమతి యిప్పింతునని పిలిచి భావ ఖండనము గావింపించిరని నటులు (No objection, opinions may differ) భావములు భేదించవచ్చును బాధలేదని నటుడు) భావించవచ్చునున్నారు కావున వెల్లడింతును.

సామాన్యముగా నేటి నటులలో—నేటి అనియు నటులనియు అననేల ? ఒక వృత్తి యందు ప్రావీణ్యము గడించినవారిలో—తదితర వృత్తుల యందు ప్రావీణ్యముండదు. 'ప్రాక్టీసు' రక్తిగా నున్న న్యాయవాదికి భారత కవిత్వ విమర్శనమున శక్తి యుండదు. దినదినము తన చికిత్సాలయమునకు నప్రాణులయి వచ్చురోగులకు తనచేతిమాత్ర లిచ్చునేర్పుగల వైద్యునకు భగవద్గీతపై నుపన్యసించు నేర్పుండదు. కాని, అనునంవత్సరానేక చలన చిత్ర వివిధ వైఖరీ సమేత పాత్రాభినయ పటిష్ఠనటావతంసునకు సభారంజక వచోధోరణీ గరిష్ఠత యుండుట విశేషము. ఇరుదరులొరసికొని పరవళ్ళు ద్రొక్కుకొనుచు పరుగులిడు వరద గోదావరిలో కర్ర, తుక్కు, బొగ్గు, నురుగు లటనట నుండునని నాకును తెలియును గాని. యీ యుపన్యాసము సర్వము లోకాపకారక విషభావనిబిడీకృతముగా నాకు తోచుట దురదృష్టము.

నేటి చలనచిత్రములను కలత పరచు సమస్యలలో అవినీతిప్రధానమని వారు తొలుతనుడివిరి. నిత్యనీతులను వివరించి సినిమాలలోను తన్నిర్మాణ రంగములోను గల యవినీతిని చెప్పి తన్నిర్మూలన సాధనములను సూచించి తత్కార్యక్రమమున ప్రజలు చేయవలసిన పని నుపదేశింతురని యొన లేని అనుకొనుటకవకాశమేర్పడినది.

కాని, ఇది యంతయు గగన కుసుమము, మరు మరీచిక, వంధ్యాపుత్రోదయము, శశవిషాణ ప్రరోహము ఐపోయినది. వారు మొదలు నీతి యేమి, అవినీతియేమి? అంతయు మిథ్య. ఉన్న దొక్కటియే. కావున ఇది నీతి ఇది కాదు అని గిరి గీయలేము గనుక ఆమాటఅనవద్దనినారు.

చలన చిత్రములు కామోద్రేకము రెచ్చగొట్టునా? కొట్టిన దోషమా? వెన్నెల, పువ్వులు కొట్టుట లేదా? అన్నారు. నీతి యని రేను, కామోద్రేకము రెచ్చగొట్టుట దోషము కాదు అన్నవాక్యముల కిదేశములో నమస్కారమే సమాధానము. ఎవని కొంపలో వాడే యుండవలెను. అను నియమము అవసరము, పైవాడుండుటకు ఇంటివాడునమ్మతించవలెను అను వానికి సమాధానమెయుండునుగాని, ఎల్లరయుండ్రూరి వారికెల్లరకు నిండ్లే. ఎల్లరు ఇష్టవచ్చినట్లు రావచ్చు పోవచ్చు అను వానికి సమాధానమేమున్నది; చందావేసికొనియైన సత్యరమే విశాఖపట్టణము పంపుట తప్పు? సినిమాలు రెచ్చగొట్టునదియు వెన్నెల గొట్టునదియు సమానమే? వెన్నెల, రూపమై వెకిలిపోవై, అందమై, విప్పుకొని వచ్చినంతకన్న ఎక్కువయై గంతులు వేయుచున్నదా? సర్వేంద్రియములు మద్రేకపరచు చున్నదా? పుష్పలు నంతే? ఐనచో టిక్కెట్టు పెట్టి సినిమాలో పుష్పలు చూపింపరాదా? మిగిలిన వెందులకు?

"సెన్సారు" వా రధికార దుర్వినియోగము చేయుచున్నారట. 'అతిసర్వత్రవర్జయేత్'. అధికార దుర్వినియమయమవశ్యము ఖండింపదగినదే. పేసునకు పెత్తనమిచ్చిన తలయెల్ల తెగ గొరుకును. దుర్వినియమయింన పట్టాల సర్వులు ఏకవలసినదే! కాని, ఇట్టి యభిప్రాయములు గలవా రమాయిక ప్రజల అసందర్భవాంఛల సొమ్ముజేసుకొనుట కధికావకాశ మీయలేదు, పైటచాటున దాచుకొనవలసిన వానిని బయట వేయనీయ లేదు. అనునది మాత్రము హాస్యాస్పదము. ఆడుతోడుగలవారు, అమ్మగన్నబిడ్డలు, అన్ని వేళల నట్లు బయట పైచుకొని తిరుగుట చూచుట కలవాటు పడనివారు, పడుటలో అనేక బాధలున్నవని నమ్మువారు, అంగీకరింపలేనిది, అంగీకరింపరానిది.

"సొసైటీ లేడీస్"కలిసిమెలసి తిరుగు ఆరుణులు, రాయబారుల భార్యలు తిరుగుట లేదా? వారివేషముల మాటయేమి? అనిరి. వారెల్లరు మెచ్చుచున్నారా? చూచుచున్నారా? వారు సినిమాల వలె నూరారు తిరిగి తమ్ము చూపుచున్నారా? జనులు వారి ననుకరించుచున్నారా?

ఎవరికి తోచినట్లు వారు దుస్తులు ధరింతురు. దీనిపై ఒకరి యదుపేమి? సినిమాలలో పాత్రానురూపమైన దుస్తులు ధరింపబడుచున్నవి. అనిరి. వ్యక్తిగతాభిరుచికైనను ఆ వ్యక్తి సంఘములో నున్నంతవరకు మితి యున్నది. అటులే పాత్రానురూపమనుటయు. దానికిని హద్దున్నదే! కథలో స్త్రీవివస్త్రయైస్నానమాడు చున్నదని యున్నదను కొందము. చూపవలసినదేనా? చూపనిచ్చినచో చూపుదురేమో! శాంతం, పాపం. ఈ మాత్రము తెలియకయే, సంస్కృతనాట్య శాస్త్రకారులు రంగస్థలమున యుద్ధాదులు చూపగూడదనుట! ఇంతకు నాటకాచేపుటకు మార్గాంతరములు లేవా?

ఇంతకంటె ఎక్కువగా ఆ ఉద్రేకమును పెంచు విదేశీయ చిత్రములను సాహిత్యమును నిషేధించుట లేదట ప్రభుత్వము. కావున దీనికిని నిషేధముండరాదట! ఇదెక్కడి వాదము! ఇంత కంటె పెద్ద తప్పుచేయుచున్నారు గావున ఈ చిన్నతప్పును చేయుడనుట యేమి? ఐదు రూపాయలు దొంగిలించువానిని ఏమియు చేయకుంటిని కావున రూపాయిదొంగిలింపనిమ్మను దొంగకుండా? తల్లిని తిట్టిన వానిని తన్నలేకుంటిని కావున చెల్లిలిని తిట్ట నిమ్మనుట యొప్పదగినదేనా? నాయనా! నటనతంసా! శ్రీష్మ మ్మ ప్రసిద్ధుడవు. నీవంటి వారెందరో నీకు మిత్రులుగా నుండి యుందురు. నాకు తెలియదు మరి. నిజముగా నీతిబాహ్య గ్రంథములు, చిత్రములు విదేశములని వచ్చుచున్నచో మీరెల్లరు కలిసి ప్రజలకు తెలియ జెప్పుడు. చూడవద్దనుడు. చదువ వద్దనుడు. ప్రభుత్వమునకు చెప్పి, చెప్పించి, రాకుండ జేయింపుడు. కాని నేను విన్నంతవరకు అచిత్రములు ఆ యా దేశీయుల సంప్రదాయములకు తగినవనియు, వానిని వివరించునవనియు, అందు ఆలింగన చుంబనాదుల ప్రదర్శనమును మించిన కళాపుణ్యము కలదనియు తెలియుచున్నది. ఇది నిజమగుచో వారిని జూచి నేర్వవలసిన మనము మన సంప్రదాయ సంస్కృతుల కునుగుణముగ వానినే నిర్మించుకొనవలదా? మంచివానితోపాటు తుక్కువికాడ వచ్చుచున్నవా? అట్టివి రాకుండా చేయుట కాయా విషయములు అధికముగా తెలిసిన నీవంటివారు తప్పక శ్రమింపవలదా? మన నటాగ్రేసరుని వివర్శతో ప్రధానభాగము సర్వోదయ వాదులపై నున్నది. సర్వోదయ వాదులు అసభ్య చిత్రములు గోడలపై నంటింప రాదు, బాటల కూడలిలో నుంచరాదని ప్రచారము చేయుచుండిరి. అది తప్పని వీరు పూర్వపక్షము చేసిరి. ఆ పూర్వపక్షము యుక్తి చతుష్టయ విశిష్టము. ఒకటి ఆ బొమ్మలను నీ రేల చూడవలెనునది. ఎంత గడుసువాడవోయి ? అందమయిన పిల్ల బొమ్మ ఆర్భాటస్ప మయినది ఖరువది గజముల ఎత్తుది ఒక గుడ్డి [illegible] వానినే క[illegible] మనుచున్న[illegible] ఎవరిని ? [illegible] పాదు[illegible] రెండవ [illegible] ఇది యే [illegible] పనికిరాని [illegible] ప్రమాద[illegible] అవియు [illegible] నాడు, నీ [illegible] చాటునన[illegible] నేమి?

(మిగతా 7 వ పేజీలో)

శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును
GOWRI
COFFEE TABLETS
గౌరి కాఫీ బిళ్లలు
నూర్జహాన్ టీ నఫ్లయింగ్ కంపెనీ, ట్యుటకోరిన్.

సీరియల్ నవల

ప్రతిధ్వని

హిందీ మూలం : శ్రీ తరిగెపూడి రమేశ్ చౌదరి

తెనుగు : శ్రీ ఏ. విశ్వేశ్వరరావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

"చౌదరిగారి దగ్గరనుంచి వుత్తరాలేవీ రాలేదా?" అనిఅడిగింది రమాదేవి, అయ్యర్‌ని.

"లేదండి."

"వెళ్ళి వారంరోజులు కాలా ?"

"అయ్యిం దండి."

"డబ్బు పంపారా ? అదీ లేదా ?"

"లేదండి. ఇవ్వాళ పోస్టులో మనీఆర్డర్ లేదండి."

"టెలిగ్రాం యివ్వు."

"అలాగేనండి ... ఉత్తరా లున్నయ్యండి."

"ఏవిటవి ?"

"ఒకటి వెస్టర్న్ స్టోర్సుదండి. డబ్బుకోసం రాశారు. మనం అక్కడ చీరలూ అవీ కొని నాలుగైదు నెల్లౌతుందండి, బిల్లు రెండు వేలైందండి..."

"ఉఁ... గుర్తుందిలే ..."

"నగల కొట్టునుంచికూడా జాబొచ్చిందండి. అదొక పదివే లుంటుందండి. ఏడాది నుంచి జమే వెయ్యలేదండి మనం."

"ఊహూఁ!"

"కొత్త సంవత్సరం వచ్చింది, పాతబాకీ చెల్లుచేస్తే మంచిదని వ్రాశారండి వాళ్ళు."

"సరే."

"మనం బొంబాయికి ఆర్డరిచ్చిన వి. పి. వచ్చి పోస్టాఫీసులో వుందటండి. దగ్గర దగ్గర మూడువంద లుంటుందండి అది."

"సరే. చెల్లించి తీసుకొచ్చేయండి."

"చేతిలో డబ్బు ..."

"ఏవిటయ్యరూ, ఎంత డబ్బిచ్చినా ఎప్పుడూ డబ్బైపోయిందనే అంటావు ?"

"లేదండి . దమ్మిడీతోసహా లెక్కరా శట్టే పెట్టానండి. తమరు చెప్పందే ఎర్రని ఏగానీ ఖర్చుపెట్ట లేదండి."

"ఊఁ సరేలే. ఇంతకూ యిప్పు డెంతుందీ నీ దగ్గర ?"

"యాభై వుంటుందండి."

"అంతే ?"

"అంతేనండి."

"ఊఁ సరే. పై గదిలో ఎర్రటివాసే లేదూ ? అది చెట్టియార్ దగ్గరకు తీసుకెళ్ళు. ఎంత లేదన్నా రెండువేలు రావాలి దానికి. సాయంకాలాని కల్లా ఆ పని పూర్తయ్యేట్టు చూడు."

'అలాగేనండి

దస్తావేజులు

మనవి—'

"ముదలియార్‌గారు డబ్బు పంపలేదా ?"

అక్కడికెళ్ళి రావడం మూలాన్నే నాకింత ఆలస్యమైందండి. ఇప్పుడంత మొత్తం లేదన్నారండి. ఎట్లాగూ ఒంటిగంట కొస్తున్నాగదా అప్పుడు మాట్లాడ్తాన్లే అన్నారండి. ఫోన్ చేశారు గూడానండి."

ఉఁ, చేశార్లే. అంతమొత్తం లేదన్నారన్న మాట!..... ఇవేనా వుత్తరాలు, యింకేమైనా వున్నాయా ?"

బెంగుళూరునుంచి యీ రెండు జాబులూ వచ్చాయండి; అవి నేను తెరచి చూళ్ళేదండి. ఐదారు అప్పీనా లొచ్చాయండి. గవర్నరుగారి భార్య యీ పెస్తపేటని చూడ్డానికి వచ్చేవెళ్ళే గాని వీలుండదని వ్రాశారండి. వారితోపాటు కమిషనర్‌గారు గూడా వస్తారటండి."

"సరే. ఆ వుత్తరాలన్నీ లోపల బల్లమీద పెట్టు. ఇవ్వాళ గుర్రప్పందాలున్నై గాని,వీలుంటే చెట్టియార్‌గారి దగ్గరకిప్పుడే వెళ్ళి డబ్బుతెచ్చే పద్ధతి చూడు. తర్వాత, చౌదరిగారికి టెలిగ్రా మివ్వడం మరచిపోకు."

అయ్యరు వెళ్ళిపోయాడు. సమస్యలన్నీ పరిష్కారం ఐపోయినట్టు, రమాదేవి ఆనందంగా కుక్కల్ని పేర్లుపెట్టి పిలుస్తూ వాటితో ఆడుకుంటూ కూర్చుంది.

రమాదేవి జీవితంలో డబ్బుకున్న విలువ మరిదేనికీలేదు. డబ్బుకూ ఆవిడకూ వున్న అంకె అలాంటిది. డబ్బులేని వాళ్ళెలా బ్రతుకుతారూ అన్నది ఆవిడ వూహించను గూడా లేని విశేషం. డబ్బు చేతిలో వుంటే, కొండమీది కోతి గూడా దిగి వస్తుందని ఆవిడ అనుభవం ద్వారా తెలుసుకు న్న పరమ సత్యం. అలాంటి కోతులెన్నిటినో చూచి, అలాంటి కోర్కెలెన్నో తీర్చుకున్న అదృష్టశాలి. ఆవిడ.

ఆవిడ డబ్బుకోసం ఈమధ్యెప్పుడూ యిబ్బంది పడలేదు. తోటలో రూపాయల చెట్టున్నట్టూ, కావలసినప్పుడు కావలసినవన్నీ తెచ్చుకు ఖర్చు పెట్టుకుంటున్నట్టూ గడచిందావిడ జీవితం; వివాహమైంతర్వాత యీ పది పదిహేనేళ్ళూ అలాగే గడచినై.

కాకపోతే, క్రింద సేటునుంచి పరిస్థితులు కొంత మారినై. డబ్బులో పబ్బం గడుపుకోవడం అంత మామూలు విషయమేమీ కాదని కొద్దికొద్దిగా, అప్పుడప్పుడూ అనుకోక తప్పటంలేదు. ఎందుకనంటే ఆవిడ మనసే సంఘం అలాంటిది. ఆ సంఘంలో వ్యక్తులు వ్యక్తులుకాదు. వాళ్ళ పేర ఏయే పేర్లున్నాయి, ఆ పేర్ల విలువ యెంతెంత వుంటుందీ అన్నదానిమీద ఆ యా వ్యక్తుల గౌరవాభిమానాలు ఆధారపడివుంటాయి. నిన్న మొన్నటిదాకా ఆవిడ ఆ సంఘ శిఖరంమీద నిలబడుంది. ఇప్పుడిప్పుడు కాళ్ళుజారి, క్రిందికి పడిపోతున్నానా అని అనుమానించడానికి ఆస్కారం కనిపిస్తోంది.

అలా అని ఆవిడ డబ్బులేని జీవితం ఎరగదని కాదు. అదంతా మరచి పోదామనుకున్నగతం. కాని, గత ఏడాదినుంచి ఆ జీవితం అప్పుడప్పుడూ, ఎంత ఒద్దనుకున్నా, జ్ఞప్తికొస్తూనే వుంది.

అప్పుడు రమ కాలేజీలో చదువు కుంటోంది [illegible], యింటికి—బెంగళూరు—వెళ్లింది. ఆ యిల్లు యీ యిల్లు లాంటిది కాదు. ఇల్లన్నపేరే కాని ఇల్లూ కాదు. రెండు చిన్నగదులు. ఆ గదుల్లో ఎందుకూ పనికి రాని ఫర్నిచరు. ఫర్నిచరేవుంది, మూడు నాలుగు విరిగిపోయిన కుర్చీలూ, బల్లలూనూ.

ఆ రెండు గదుల్లోనూ వుండవలసింది ఆరుగురు. తమ్ముళ్ళిద్దరూ, ఒక చెల్లెలూ, పిన్నీ, తల్లీ, తండ్రీ..... పెద్దకుటుంబమే. పెద్ద కుటుంబం. రాబడి తక్కువ. ఖర్చులెక్కువ. అప్పులంతకంటే ఎక్కువ.

ఒకనాడు తండ్రి తప్పతాగొచ్చాడు యింటికి. వచ్చిరావడంతోనే యింటి కప్పెగిరి పొయ్యేట్టు "శరీన్! శరీన్!"అని పిలిచాడు. "ఇదంతా నీ మూలాన్నే వచ్చింది" అంటూ ఎగిరెగిరి పడ్డాడు. "ఇవ్వాళ నౌకరీని గంగలో కలిపొచ్చాను. పోతే పోయిందిలే వెధవుద్యోగం! లేకపోతే అందరి లాగానే నేనూ కాలికింద చెప్పులా పడుంటా నను కున్నారు కావన్ను! వీడిపేరు పాల్!!.....ఫో! నువ్వు నాయెదట్నుం చవతలికి ఫో!" అంటూ కసురుకున్నాడు.

మళ్ళీ, మరు నిమిషంలోనే చల్లబడి పోయాడు ఏడువు మొహంపెట్టి, "అమ్మా, శరీన్! మళ్ళీ నువ్వు మద్రాసెళ్తావామ్మా ? వొద్దు తల్లీ, ఒద్దు ..... నువ్వు కాలేజీ కెళ్ళకపోతే, యీ సారా సీసా నాచేతిలో వుండేది కాదు..... నీకు డబ్బు కావాలి, కొత్తకొత్త చీరలు కావాలి, కాదూ ?.. ఇకవి దొరక వమ్మా నీకు. నౌకరీ వూడింది..... దొంగరికం ఎంతకాలం సాగుతుంది ?..... పోనీ, పోతే పోయిందిలే; పీడా ఒదిలింది....." అంటూ రెండుచేతుల్తోనూ తల పట్టుకుని ఎక్కెక్కి యేడవడం మొదలెట్టాడు.

రమాదేవి తండ్రి, పాల్‌కు మిలటరీ స్టోర్సులో వుద్యోగం. ఆ జీతం డబ్బుల్తో కుటుంబం గడవడమే గగనం; ప్రతినెలా యాభై అరవై రూపాయలు కూతురు కని మద్రాసు పంపటం ఎలాసాధ్యం ? మొదట్లో అప్పుచేశాడు, అదీ కరువయ్యేప్పటికి తప్పుడు సంపాదన ప్రారంభించాడు. స్టోర్సులో వస్తువులు దొంగతనంగా అమ్మడం మొదలెట్టాడు. ఒకనాడు పట్టుకున్నారు; డిస్మిస్ చేశారు.

పోను పోను రోజులు గడవడం మరీ కష్టమై పోయింది. ఒకపూట తింటే, యింకో పూట పస్తు.

ఐనా, రమాదేవి మద్రాసు వెళ్ళడం మాన లేదు. ఆడది, అందమైనది, అందునా వయసున్నది; ఎవరైనా సాయంచేస్తారు, అడిగితే. ఒక్కోసారి అడక్కుండానే జోలినిండా ముత్యాల వర్షం కురుస్తుంది.

ఐపోయిన సిగరెట్టుపెట్టెల పారేసింది రమాదేవి. కష్టాల రోజుల్ని నెమరు వేసుకుంటూ కూర్చోవడం ఎవరికి మాత్రం ఎందుకిష్టం వుంటుంది ? "కుక్కలికి మాంసం పెట్టారా?" అనడిగింది.

"తెస్తున్నా నమ్మగారూ" అంటూ వచ్చింది పనిమనిషి.

"మళ్ళీ యెందుకొచ్చావ్ నువ్వు ? కుక్కల నోటి దగ్గర తిండి దొంగిలించే దానివి యిక్కడెందుకు ? నిన్ను తీసేశానని చెప్పలేదూ నిన్న? మళ్ళీ ఎందుకొచ్చావ్ ? సిగ్గులేదూనీకు ?" అంటూ కుర్చీలోంచి లేచి నిలబడింది రమాదేవి.

పనిమనిషి గడగడ వణికి పోయింది. "లేదమ్మగారూ, నాలుగు రోజుల్నుంచి పస్తులు, అందుకని యింతంటే యింత మాంసం పట్టికెళ్ళాను. ఇకెప్పుడూ అట్టాంటిపని చెయ్య నమ్మగారూ!" అని కళ్ళనీళ్ళు బెట్టుకుంది.

"చేసేవి దొంగ పనులు, అదేమంటే కళ్ళ నీళ్ళు. ఎవర్ని మోసం చేద్దామనీ ? ఫో ఫో. ఆ పళ్ళెం అక్కడబెట్టి వెళ్ళిపో! మళ్ళీ మా గుమ్మం తొక్కావంటే జాగ్రత్త." అని కళ్ళెరి వింది రమాదేవి.

పనిమనిషి బెదురు చూపులు చూస్తూ వెనక్కు వెళ్ళిపోయింది.

సిగరెట్‌డబ్బా తీసుకుని రమాదేవి చరచరా యింట్లో కెళ్ళిపోయింది. అప్పటికే పదకొండయ్యింది. ఒంటిగంటకు గుర్రప్పందేలు. స్నానం చేసి సిద్ధం అయ్యేప్పటికి, ఎంతలేదన్నా యింకో రెండుగంటలు పడుతుంది. ఈలోపుగా ముదలియారూ వచ్చేస్తాడు.

గుర్రప్పందాలకీ, జూదానికీ పెద్ద తేడా ఏమీ లేదు. అదృష్టమంటే నమ్మకం వున్నవాళ్ళూ, అదృష్టం ఎలా వుందో చూచుకోవాలనుకునే వాళ్ళూ అందరూ గుర్రప్పందాలకి వెళ్తారు. డబ్బున్నవాళ్ళూ, లేనివాళ్ళూ గూడా వెళ్తారు. డబ్బున్నవాళ్ళకు డబ్బు వచ్చినా పోయినా పెద్ద పట్టింపేమీ వుండదు. కాస్సేపు మనస్సుకు ఆహ్లాదంగా కాలం గడిపాంగదా అని సంతృప్తిపడతారు. లేనివాళ్ళలాకాదు;వున్నకాస్తా పందేల్లో వోడిపోయి దిగులు మొహాలతో యింటిదారి పడతారు.

ఒకసారి అలవాటైంతర్వాత ఆ అలవాటుని పోగొట్టుకోడం బహుకష్టం. రమాదేవి కీమధ్య పందేల్లో డబ్బు బోలెడు పోయింది. ఎప్పటికప్పుడు 'యిక వెళ్ళటం మానుకోవాలి' అని అనుకుంటూనే వుంది. ఐనా, తీరా ఆ సమయానికి అలవాటుకొద్దీ అలంకరించుకుని బయల్దేరుతూనే వుంది. ఆ నిషా అలాంటిది కనుకనే డబ్బుకిబ్బంది పడుతున్నా వూరుకోలేక ఇవ్వాళా పందాలకి బయల్దేరింది.

పెళ్ళి ధనవంతులు కూర్చునే బాల్కనీలో కూర్చుంది: కళ్ళకు నల్లద్దాలు, ఖరీదైన గులాబీ రంగుచీరె, ఒకచేతిలో చేతిసంచీ, రెండోచేతులో నోటుబుక్కూ, పెన్సిలూ, యూడికలోన్ పరిమళం...హుషారుగా కూర్చునుంది. ప్రక్కనేముదలియార్ కూర్చున్నాడు.

బాల్కనీ అంతా నిండిపోయింది. ఎవరికి వాళ్ళు ఇవ్వాళ పరుగెత్తే గుర్రాల్ని గురించి ఓ మాట్లాడేస్తున్నారు. అంతా గొడవగా వుంది. పందాలు ప్రారంభం అయ్యేందుకు యింకొంత ఆలస్యం వుంది.

"ఇవ్వాళేగుర్రం మీద కాస్తున్నారు?" అనడిగింది రమాదేవి, ముదలియార్ వైపుకు వాలుతూ.

"ఇంతవరకేమీ అనుకోలేదు. దేనిమీద కాస్తే మంచిదో అబ్రహాం వచ్చి చెబుతానన్నాడు, అందుకనే చూస్తున్నా. ఇవ్వాళ అబ్రహాం గుర్రం గూడా పరుగెత్తుతోంది, నీకు తెలుసుగా?" అన్నాడు ముదలియారు.

"అది సరే, మీకు దేనిమీద పెట్టాలనుందీ లని?"

"చెబుతున్నాగా, యింకా యేమీ అనుకోలేదని"

"డబ్బివ్వకుండా నా తరఫున గూడా కాయమని అనన్లేండి, గాభరా పడకండి".

"ఎందుకూ వూరికే అలా దెప్పుతావ్? ప్రొద్దున మీ క్లర్క్, అయ్యర్ వచ్చాడు. నిజంగానే నా దగ్గర డబ్బులేదు. పేరుకేవో డబ్బున్న వాళ్ళం, ఒక్కోనాడు యిల్లంతా గాలించి చూచినా వెయ్యిరూపాయలుండవు. లేవన్నానేగా యీ దెప్పులు?"

"నేనెందుకు దెప్పుతాను? నాకు తెలియదా యేమిటి యింట్లో యినప్పెట్టె తాళం చేతులెవరి దగ్గరుండేదీనీ!"

"అదుగో, మళ్ళీ ఎత్తిపొడుపులు. ప్రొద్దున్న మా ఆవిడ ....." అని ముదలియార్ వాక్యం పూర్తిచెయ్యకముందే, "మీరు మీ పైనుంతా ఎవరితో గడుపుతున్నారో ఆవిడకీ తెలుసులెండి" అనేసింది రమ.

"అడకత్తెరలో పోకచెక్కలా వుంది నా పని!"

"అదంతా పోనిండిగాని, యే గుర్రంమీద కాస్తే మంచిదో చెప్పండి" అంటూ నోటిలో సిగరెట్టు పారేసి, నోటుబుక్కు తెరిచి పెన్సిల్ చేతబట్టు కుంది రమ.

"అబ్రహాం యేమంటాడో ..... అబ్రహాం రాకపోతే, నేను 'స్పార్క్' మీద పెట్టేద్దాం అనుకుంటున్నా"

"స్పార్క్' మీదనా? ఆ గుర్రం మూలాన్నే నెంత పోగొట్టుకున్నానో లెక్కలేదు. మొదటి ఫర్లాంగుదాకావూ మెరుపులా పరుగెత్తుతుంది, తర్వాత నీళ్ళు గారిపోతుంది. నేను 'విస్సన్' మీద కాద్దామనుకుంటున్నా. గుర్రమూ మంచిదే, జాకీ మంచివాడే".

"నాకేం నమ్మకం లేదు దానిమీద"

"పోనీ పదండి. అబ్రహాం వచ్చాడేమో, చూచినుక్కుందాం" అంటూ లేచింది రమ, ముదలియారూ లేచాడు.

ఇద్దరూ కలిసి లాన్‌లోకెళ్ళారు. అంతా గుంపులు గుంపులుగా కూడి, మాట్లాడుకుంటున్నారు, మాట్లాడుకునే వాళ్ళంతముందున్నారు. కాని, మాట్లాడుకునే దొక్కటే విషయం: గుర్రప్పందేల్ని గురించి.

రమా, ముదలియారూ చాలా సేపటూ ఇటూ చూచారు, అబ్రహాం యెక్కడైనా కనిపించుతాడేమోనని. లాభం లేకపోయింది.

"ఇలాంటప్పుడు యీ గుర్రాల యజమానుల్ని పట్టుకోవడం మహాకష్టం" అన్నాడు ముదలియారు.

'కాదు మరి? అసలు రహస్యాలు వాళ్ళకు తెలుస్తాయని అందరూ వాళ్ళవెనకే పడతారాయె' అంది రమ.

ఇంతలో రమకు క్రిందటి రాత్రి అబ్రహాంతో వున్న యువతి, మళ్ళీ కనిపించింది. "నావెంట రండి", అంటూ ఆ యువతి వైపుకు బాణంలా దూసుకుపోయింది రమ. అబ్రహాం ఆ పరిసరాల్లో తప్పకుండా వుంటాడని రమ వుద్దేశం.

రమ అనుకున్నది నిజమే అయ్యింది. అబ్రహాం దగ్గర్లోనే చెట్టుచాటున ఒక జాకీతో మాట్లాడుతున్నాడు. రమాదేవిని చూచి చిరునవ్వు నవ్వాడు.

"మీ కోసం రేస్ కోర్సంతా గాలించేశాం" అన్నాడు ముదలియార్.

"ఇవ్వాళ రేస్‌లో మన గుర్రం వుంది కదూ, అందుకని జాకీతో మాట్లాడుతున్నా" అన్నాడు అబ్రహాం.

"ఔన్లెండి, మాట్లాడుకోకపోతే యెట్లా" అన్నారు రమా, ముదలియారూ ఇద్దరూనూ.

తర్వాత ముగ్గురూ కలిసి బయల్దేరారు. అబ్రహాం, రమ భుజంమీద చెయ్యేసి, "ఈ సారికి 'గోల్డెన్ రే' మీద కట్టడం మంచిదనుకుంటా ముదలియారూ. నేనూ దానిమీదే కడుతున్నా. పైన భగవంతుడున్నాడు" అన్నాడు. ముదలియార్ అప్పటికప్పుడే పర్స్ తీశాడు. ఇంతలో సుశీలవచ్చి వాళ్ళనులుసుకుంది. అబ్రహాం ఆవిడతో కలిసిపోయాడు.

"నాకు 'విస్సన్' పేర పదిటిక్కెట్లు కొనండి" అంటూ డబ్బుతీసింది రమ. "అదెందుకూ?!" అంటూనే చేయిచాచి, యిచ్చిన డబ్బు తీసుకున్నాడు ముదలియారు.

"నాకేం వంత నమ్మకం లేదుగానీ, ఐనా అబ్రహాం చెప్పాడుగా 'గోల్డెన్‌రే' క్కూడా నాకొక టిక్కెట్టు తీసుకోండి, ఎట్లా పోయేట్లా వస్తుందో" అన్నది రమ.

"యేమైనాసరే, నేను దానిమీదే ఐదు వందలు పెట్టబోతున్నా" అంటూ టిక్కెట్లు కొనేందుకు హడావిడిగా వెళ్ళిపోయాడు ముదలియారు.

రమాదేవి బాల్కనీలో కెళ్ళి కుర్చీలో కూర్చుని దుర్బిణీతీసింది. ముదలియారు టిక్కెట్లు తీసుకొచ్చి కూర్చుని కూర్చోకముందే 'రేస్' ప్రారంభమైంది. ముందు 'స్పార్క్' వుంది. దానివెనుక "గోల్డెన్‌రే" ముదలియార్ మంచుని 'రారా!! కమాన్!!!' అంటూ కేకలేయడం మొదలెట్టాడు. రమాదేవి నిమ్మకునీరెత్తినట్టు కూర్చునే వుంది. గుర్రాలు మలుపుతిరిగినాయి. ఇప్పటిదాకా ముందు పరుగెత్తుతూన్న 'స్పార్క్' రెప్పపాటు కాలంలో హోలుగై పోయింది. 'గోల్డెన్‌రే' అన్నింటి కంటే ముందు. ఇక గెలుపు తనదే నన్నట్టు ముదలియారు, ముందున్న జనాన్ని తోసుకుంటూ ముందుకు పరుగెత్తాడు.

చూస్తూండగానే 'గోల్డెన్‌రే' కూడ వెనకబడిపోయింది.'విస్సన్' వున్నకొద్దీ ముందు కెళ్తోంది. రమాదేవి మొహం విప్పారింది.

'రేస్' ఐపోయింది.'విస్సన్' గెలిచింది. 'గోల్డెన్‌రే' నాలుగోది.

రమాదేవి లేచి ముదలియార్ దగ్గరకెళ్ళింది. ఆయన చేతులు నలుపుకుంటూ నుంచున్నాడు. "ఎందుకూ అంత విచారం?,టేకిటీజీ! టేకిటీజీ! ఇట్స్ బెస్ట్ స్పోర్ట్స్!" అంటూ ఓదార్చింది రమ.

"విస్సన్ కేదో పెట్టారంటున్నారు అందరూ" అన్నాడు ముదలియారు.

"మై గుడ్‌హెవెన్స్! ఏ గుర్రం గెలిచినా ఓడిపోయినవాళ్ళిలాగే అంటారు. ఐనా ఒకటి మాత్రం నిజం, 'విస్సన్' ఫ్లూకే.సరే, ఆత్మారాముడి కింత వేద్దాం, పదండి." అంటూ దారి తీసింది రమ.

"పాపం, అబ్రహాం కెంత పోయిందో...."

"ఆయన గారిని గురించి మనమేమీ విచారించనక్కర్లేదులే. ఈ గుర్రప్పందాల్లోనే ఆయన తల నెరిసింది. అన్నట్టు, మర్చేపోయాను.,ఆయన తల మీద జుత్తే లేదుగా! జుత్తంతా రాలిపోయిందనాలనుకుంటూ!!" అంటూ పగలబడి నవ్వింది రమ, "ఆయనకేం మహారాజు. ఒకే రేస్‌లో నాలుగ్గుర్రాలమీద పందెం కడతాడు.ఒకదానిమీదొక వెయ్యిపోతే, యింకోదానిమీద నాలుగు నేలొస్తాయ్."

"నీకు మాత్రమేం ? ఒక్కదెబ్బన వెయ్యి రూపాయలు కొట్టేశావ్."

"యేం ? కన్ను కుట్టిందా?!......"

ఇలాగే మాట్లాడుకుంటూ యిద్దరూ రేస్‌లో క్లబ్ దగ్గర కెళ్ళారు క్లబ్బులోపలం ఖాళీలేదు. చాలామంది బయటే నిలబడ్డారు.

"ఇక్కడే నీ డ్రింక్ దొరకదూ?" అనడిగింది రమ.

"కూల్ డ్రింక్సుంటాయి మనక్కావలసింది దొరకదు. నీకు తెలియదూ, ఆ జార్కాని పడింది దగ్గర్నుంచీ అమ్మడం మానేశారిక్కడ."

"ఏం పర్వాలేదు,, నా దగ్గర పర్మిట్టుంది."

"పర్మిట్టుంటే హోటళ్ళ దొరుకుతుంది..."

"ఏడిచినట్టుంది. ఈ స్వతంత్రం అంటూ ఒకటొచ్చింది; అన్నిటికీ కరువే. కొల్లాయి నాళ్ళంతా గద్దెలెక్కితే అంతేమరి.జైళ్ళల్లో మగ్గిన వాళ్ళకి జీవితం ఎట్లా అనుభవించాలో యేం తెలుస్తుంది! ఇవ్వాళ తాగుడు మానమన్నారు; రేపు పందాలే బందు చేస్తారు. ఈ పిచ్చికి హద్దెక్కడ".

"పిచ్చి గాకపోతే,... లక్షల కొద్దీ పన్ను చెల్లించే తాగుడెందుకు నిషేధిస్తారూ?"

"వీళ్ళేది చేసినా అంతే: తలా తోకాలేనిపనులు చేస్తారు...... ఆ జమీందారీలు రద్దు చేశారు; వడ్డీ వ్యాపారస్థుల్నట్లాగే వుంచారు.యిదేం న్యాయమో! ఆ దేవుడికే తెలియాలి".

ముదలియార్ మాట్లాడలేదు. ఎలా మాట్లాడ్తాడు? అతనికీ వడ్డీ వ్యాపారంవుంది."ఇక్కడిలా నిలబడితే టీ గూడా దొరకదు; లోపలికెళ్ళి నే పట్టుకొస్తానాగు"అంటూ మాటమార్చి క్లబ్బు లోపలి కెళ్ళాడు.

(సశేషం)



'లావణ్యారామ'

—చిత్రకారిణి : ఉదయగిరి

తీరిక వేళల్లో...

ఎ. మాణిక్యాంబ

వదినా!సిరాచెప్పటం ప్రారంభించు.సిరాలోవాడే వస్తువులను గురించి ఆలోచిస్తూవేస్తున్నాను. మాచికాయ రంగు సహజమైనది. అంటే నాకు రబ్ కలరన్న మాట. అది కాగితముమీద శాశ్వతంగా నిల్చిపోతుంది. పోతే నీలపురంగు కొంచెం సేపు మాత్రమే వుండి, వ్రాత ఆరినకొద్దీ క్రమక్రమంగా అదృశ్యమైపోయి నలుపురంగు మాత్రమే మిగుల్తుంది. ఈవిధంగా అదృశ్యమైపోయే నీలపు రంగును అసలు సిరాలో చేర్చటం అనవసరమేగదా? మనపెద్దలు కరక్కాయ సిరాలో దీనిని వాడారంటావా?

మొదటికాలాల్లో వాడకపోయినా, తర్వాత నీలిమందును వాడినట్లుగా పెద్దలు చెప్పుతూవుండేవారు. ఆనీలపురంగు వాడినసిరా వ్రాసేటప్పుడు కంటికి ఇంపుగా వుండటంవలన దానిని వాడుతున్నారు. ఈరోజుల్లో బ్లూబ్లాక్ సిరా వాడకం తగ్గించి అచ్చంగా నీలపురంగు సిరానే వాడుతున్నారు. కాని ఈనీలపు సిరా పర్మినెంటుగా వుండదు. కొంతకాలమైన తర్వాత వ్రాత దానంటదే అదృశ్య మవుతుంది. లేదా కెమికల్సు సహాయంతో వ్రాతను తుడిచివేయవచ్చు. కాని మాచికాయలు, లేదా కరక్కాయలతోచేసినసిరాతో వ్రాసిన నల్లని అక్షరాలనుమాత్రం అంత తేలికగా చెరపలేము. నీలపు సిరాకు తడి తగిలితే అక్షరాలు అల్లుకొని పోయి స్పష్టంగా కన్పించవు. కాని నలుపురంగు సిరాకు ఆప్రమాదం లేదు. అందుచేత శాశ్వతంగా ఉండవలసిన పత్రాలు, రికార్డులకు మాచికాయలతో చేసిన సిరానే వాడుతారు.

సరే మాచికాయతో సిరా తయారు చేయడం ఎట్లాగు?

ముందుగా కావలసిన వస్తువులు ఏవేవి ఎంత కావాలో వ్రాసుకో.

మాచికాయ పొడి	25	తులాలు.
అన్నభేది	6	తులాలు
టార్టారిక్ ఆసిడు	$\frac{1}{4}$	తులం
గాలిసిలిక్ ఆసిడు	1	తులం
కార్బోలిక్ ఆసిడు	1	తులం
హైడ్రోక్లోరికు ఆసిడ్	$\frac{1}{4}$	తులం
నీలపురంగు	3	తులాలు
గ్లిజరిన్	1	తు
డిస్టిల్డువాటరు	25	పౌనులు

వదినా! అన్నభేది అంటే "ఫెరస్ సల్ఫేట్" అని అన్నారు నిజమేనా? రెండూ ఒకటేనా లేక వేరేవుందా?

రెండూ ఒకటే. కాని మనకు బజారులో అమ్మే అన్నభేది కొంత పొడుంగానూ, కొంత గడ్డలు గానూ దొరుకుతుంది. పొడుము అంత మంచిదికాదు. పలుకులుగా వున్నదే చూచితేవాలి. ఫెరస్ సల్ఫేట్‌లో పొడుము వుండదు. అంతా గడ్డలుగానే వుంటుంది. అన్నభేదినే శుద్ధిచేస్తే ఫెరస్ సల్ఫేట్ అవుతుంది.

ఈవస్తువులు తెచ్చి ఏం చెయ్యాలి?

ముందుగా మాచికాయలను పుచ్చులేకుండా చూచి తేవాలి. వాటిని పగలగొట్టి, బాగా ఎండించి, తర్వాత మెత్తగా పొడుమువేసి, తర్వాత 25 తులాలు తూచి దానిని నోరు వెడల్పుగల ఒకకుండలో వేసి వుంచాలి. ఇంకొక కుండలో 25 పౌన్లు డిస్టిల్డు వాటరును కొలిచి పోసి, ఆ నీటిలో నుండి కొద్దిగా నీటిని తీసి, వానితో మాచికాయపొడుమును ముద్దగా కలిపి ఒకే ముద్దగా చేసి ఒకవారంరోజులపాటు మూతపెట్టకుండా గాలి బాగా తగిలే ప్రదేశంలో నీడలో వుంచాలి.

అలావుంచినందువల్ల ఉపయోగ మేమిటంటావు?

మాచికాయ పొడిలో వున్న జిగురు పదార్థము నశించి పోతుంది.ఆ జిగురుపదార్థం ఉండుటవల్ల సిరా తయారై సీసాలో పోసినపిదప సిరాపైభాగమున పీలంలాగున ఏర్పడి వుంటుంది.

తర్వాత ఆముద్దను ఏం చెయ్యాలి?

మాచికాయలపొడుమును తడపడానికి తీసుకున్న నీళ్ళుగాక మిగిలిన నీటిలోనుంచి 3పౌన్లు నీళ్ళు కొలిచి వేరేవుంచి తర్వాత మిగిలిన నీటినంతా వేరొక గిన్నెలోగాని కుండలో గాని పోసి పొంగు వచ్చేవరకు కాచాలి.

ఆగు, ఆగు. ఈనీళ్ళ కొలతల్ని ఒక్కమాటు బాగా ఆలోచించుకోని. ముందుగా 25 పౌన్లు డిస్టిల్డు వాటరు కొలిచి ఒకచోట వుంచి, దానిలో నుండి మాచికాయ పొడుమును గట్టి ముద్దగా కలుపుటకు అవసరమైన నీళ్ళు అంటే షుమారు ఒక పౌను తీసి వాడాలి. తర్వాత 3 పౌన్లు నీళ్ళు వేరే ఒకగిన్నెలో పోసి దాచాన్నావు. అంటే షుమారు 4 లేక 4న్నర పౌన్లు నీళ్ళు పోను మిగిలిన 21 లేక 20 న్నర పౌన్లు నీటిని గిన్నెలో పోసి పొంగువచ్చేవరకు కాచాలన్నమాట. అంతే కదూ?

అంతే. మొత్తం నీళ్ళను కొలిచి వాటిలో నుండి అవసరమైన నీటిని కొలిచి తీసుకోవలసినదే కాని ఏపరిస్థితులలోను మొత్తం నీరు 25 పౌన్లకు మించటంగాని, తగ్గటంగాని పనికి రాదు. ఈవిషయం చాల ముఖ్యమైనది.

అట్లాగే. తర్వాత ఏం చెయ్యాలి?

వేరే తీసివుంచగా మిగిలిన నీటిని పొంగువచ్చే వరకు కాచిన తర్వాత ఆనీటిని మాచికాయ

(మిగతా 7 వ పేజీలో)

ఎట్లు, ఎందులకు ప్రార్థించవలెను?

శ్రీ జగద్గురు కంచికామకోటి చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



భగవంతుని మన మెట్లు ప్రార్థించవలెను? ఏవస్తువుల నాయనను మనము అడుగవలెను?

ఈ విషయమున మనకు సలహా నొసగగల్గినవా రెవరయిన నున్నచో, వారు పుణ్యశీలురును, ఆధ్యాత్మికశిఖరముల నందికొన్నవారును అగు మహాపురుషులే.వారిచేతనే మన ముపదేశితులము కావలెను. చికిత్సార్థము మనము వైద్యునికడకును, జీవనము జరుగుటకై శ్రీమంతులకడకు యాచనకును, ఆస్తితగాదాలకు న్యాయస్థానములకును వెళ్ళునట్లే, ఆధ్యాత్మిక విషయ వివరణకు మహాపురుషసంశ్రయ మవసరము. ఇట్లు ఒక్కొక్కకార్యార్థము ఒక్కొక్కరిదగ్గరకు వెళ్ళుదుము. కానీ మానవసహాయమున కోరినదంతయు మనకు లభ్యముగుటలేదు. అందుచే మొట్టమొదట మన చిక్కులు, తగాదాలన్నియు భగవంతుని ముందుంచి, ఆటుపై మానవుల కడకు సహాయార్థము వెళ్ళవలెను. ఇది యొకదృష్టి. మరికొందరు, భగవంతుని ప్రాపంచిక విషయములకై ఎందులకు ప్రార్థించుట? మోక్షార్థమే ఆయనను ఆశ్రయించదగును అని చెప్పుదురు.కానీ మనకందరికిని బండెడుసంసారం. మనపై ఆధారపడిన బంధువులు అనేకులు. వారిని అనాశ్రయముగ వదలి మనవిధులను సరిగా నిర్వర్తించక స్వార్థపరులమై మోక్షకాములము కాలేము. అందుచే మన విధులను మనము నిర్వర్తించవలెను. ఎవరయినను మనకు సాయము చేసెడువా రున్నచో వారిసాయమున మనకష్టముల తొలగించుకొనవలెను. కానీ ఇతరులకడకు వెళ్ళుటకు ముందు మన చిక్కులన్నియు, మన కష్టములన్నియు భగవన్నివేదితములుచేసి, ఆయన అనుగ్రహమునకై ప్రార్థించవలెను. అవి చిన్న కష్టములైననుసరే,పెద్దవిఅయిననుసరే.కర్మలు ఫలవంతములగుటకు మూడు అంగములు అవసరము:ఈశ్వరానుగ్రహము, పురుషప్రయత్నము, అదృష్టము. ఈ మూడునులేనిచో మన ఈప్సితములు సిద్ధింపవు.

శ్రీకృష్ణపరమాత్మ తనభక్తులను నాలుగు తరగతులుగ విభజించెను.

"చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోర్జున ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ!"

అర్జునా! పుణ్యాత్ములగు వ్యక్తులు నాలుగు రకములవారు నన్ను భజించుచున్నారు. అందు ఒకరకము ఆర్తులు.రెండవరకము జిజ్ఞాసువులు. మూడవరకము అర్థార్థులు. నాలుగవరకము జ్ఞానులు.

ఆర్తుడు కుటుంబభారముచే క్రుంగిపోయిన వాడు. అతని మానసిక దైహిక బాధలు ఇంతింత కాదు. జిజ్ఞాసువు తత్త్వజ్ఞానార్థి. అతడు సత్యమును అన్వేషించును. వస్తుగుణములను తెలుసుకొనగోరును. శాస్త్రములు, కళలు మొదలుకొని దివ్యజ్ఞానము, మోక్షసత్యము వరకు అతడు అర్థముచేసికొన నిచ్చించును. అర్థార్థి ఆర్తుడు కాకపోయినను సౌమంగల్యము,సౌభాగ్యముకల్గించు మంగళవస్తువులను దేవతానుగ్రహమున బొందగోరును. దానధర్మములను చేయునిమిత్తము అతడు ఈశ్వరుని ఐశ్వర్య మడుగును. జ్ఞానమును పొందిన తర్వాత కూడ జ్ఞాని దేవుని భజించును. జ్ఞాననిష్ఠుడై ప్రపంచములోని సమస్తవస్తువులలో నాతడు భగవంతుని దర్శించును, ప్రపంచమే భగవత్స్వరూపముగా భావించును. దేవుడు తక్క ప్రపంచమున వేరేదియులేదని అతని భావన. అందుచే అతడు ప్రాపంచికవిషయములనుగూర్చి తలచినను, అదియును భగవద్విషయమే,భగవదారాధనయే.'వాసుదేవ స్సర్వ మితి భజతేజ్ఞానీ'అతని భక్తిని,సాధనను ఆతనిజ్ఞానమే సూచించును. సమస్తము వాసుదేవమయమని అతని అనుభవము.'స మహాత్మా సుదుర్లభః' అట్టిమహాత్ముడు సాధారణముగా దుర్లభము.

"వాసుదేవ స్సర్వ మితి' యను జ్ఞానోదయము కల్గునంతవరకు సాధకుని వర్తన ద్వైతము. అందు దైవము, సాధకుడు వెవ్వేరనెడు ద్వైతభావన యున్నది.కానీ జ్ఞానియొక్కభక్తి అద్వైతభావజనితము. అతని భజనము అనుభవరూపభజనము. అది ప్రార్థనారూపభజనము కాదు. ప్రార్థనారూప భజనమున ప్రార్థకుడు, ప్రార్థితునికంటె వేరయినవాడు. ఆర్తుడు, అర్థార్థి, జిజ్ఞాసువుల ప్రార్థన ఈ రెండవతరగతికి చేరినది.

ఇక దేవుని దేనికై, ఏవస్తువులనిమిత్తము ప్రార్థించుట? ప్రపంచమునసున్న అనుభవయోగ్యములగు వస్తువులన్నిటిని మనము సేకరించ వచ్చును. కానీ మనస్సున శాంతి లేకపోయిన, ఈ వస్తుసంచయము ఎట్టి తృప్తియును నొసగజాలదు.అందుచే బాహ్యములగు విషయములనుండి కలిగెడు దుఃఖనివారణకై మనము దేవుని ప్రార్థించియే తీరవలెను. కానీ మనశ్శాంతిలేనిచో దుఃఖములు మనలనువదలిపెట్టక మనతోడనే కాపురముచేయును. భగవత్పాదులు మనకుప్రార్థనావిధానమును, ప్రార్థనలో అర్థించవలసిన విషయములను చెప్పియున్నారు. వారు వ్రాసినదే ఈక్రింది షట్పదీస్తోత్రము:

అవినయ మపనయ విష్ణో
దమయ మనః శమయ విషయమృగతృష్ణాం
భూతదయాం విస్తారయ
తారయ సంసార సాగరతః.

దివ్యధునీ మకరందే
పరిమళపరిభోగ సచ్చిదానందే
శ్రీపతి పదారవిందే
భవభయఖేదచ్ఛిదే వందే.

సత్యపి భేదాపగమే
నాథ తవాహం న మామకీనస్త్వమ్.
సాముద్రో హి తరంగః
క్వచన సముద్రో న తారంగః.

ఉద్ధృతనగ నగభిదనుజ
దనుజకులామిత్ర మిత్ర శశిదృష్టే
దృష్టే భవతి ప్రభవతి
న భవతి కిం భవతిరస్కారః.

మత్స్యాదిభి రవతారై
రవతారవతావతా సదా వసుధామ్
పరమేశ్వర పరిపాల్యో
భవతా భవతాపభీతోహం.

దామోదర గుణమందిర
సుందర వదనారవింద గోవింద
భవజలధి మథనమందర
పరమందర మపనయ త్వం మే.

నారాయణ కరుణామయ
శరణం కరవాణి తావకౌ చరణౌ
ఇతిషట్పదీ మదీయే
వదనసరోజే సదా వసతు.

ప్రథమశ్లోకమున ఆచార్యులు 'అవినయ మపనయ విష్ణో' యని ప్రార్థించిరి. అనగా మనము అట్లు ప్రార్థించవలెనని యర్థము. ప్రతియొక్కరికిని ముఖ్యముగా నుండవలసిన గుణము వినయము. వినయ మను ఒక పదము అణకువ, మర్యాద, మార్దవము,తిన్నదనము—వీనినన్నిటిని సూచించును. వినయము నాగరకతాచిహ్నము. ప్రజలలో వినయమును పెంపొందించువిధి మన ఆచారప్రకారము, రాజుయొక్క ధర్మము. దిలీప మహారాజునుగూర్చి కాళిదాసు 'ప్రజానాం వినయాధానాత్ రక్షణాత్ భరణా దపి'అని చెప్పెను. రక్షణతోబాటు— అనగా అంతఃకలహము, విదేశీయుల దండయాత్రనుండి రక్షించుట యేకాక, ప్రజలయోగక్షేమములను భరించడమేకాక ప్రజలను వినయమార్గప్రవర్తకులుగా చేయుట రాజవిధియై యున్నది. అటులనే శిష్యుని యందు వినయమును పెంపొందించుట గురువు యొక్క విధి. శిష్యుని 'వినయ' యనియు అందురు. అనగా వినయమునశిక్ష కావలసినవాడని అర్థము. గురువును 'వినేత' యని అందురు. ఈ వినయభావము మనశాస్త్రములెంత పురాతనములో అంత పురాతనమైనది.గీతయందు కృష్ణపరమాత్మ 'విద్యావినయసంపన్నే' అని యనును. శిష్యు డనగా వినయమున సుశిక్షితు డగువాడని యర్థము.

శిష్యపదమునుండియే, 'శిక్కు'లనెడు మాటయు పుట్టినది. శిక్కులు వారిగురువును పూజింతురు. వారి మతప్రవక్తలు గురునానక్, గురు గోవిందుడు. తమిళమునను, మళయాళమునను గల 'శిత్తగన్' అను పదము, 'వినీత' అనుపదము నుండి వచ్చెను.

మొట్టమొదట ఆచార్యులు 'అవినయ మపనయ' 'నా అవినయమును దొలగింపుము'అని ప్రార్థించిరి, వినయము సౌగుణ్యమునకు పునాది. అవినయము దానికి విరోధి. తరువాతది 'శమయ మనః' నా అహంభావమును పోగొట్టుము. 'దమయ విషయమృగతృష్ణాం' విషయవాసనలు ఎండమావుల వంటివి. మనస్సును వికల్పము చేయును. మరీచికలలో ఎంతనీరు త్రావినను దాహముతీరదు. 'భూతదయాం విస్తారయ' సమస్తభూతములందును నాకు విస్తారమగు దయ కల్గునట్లు చేయుము. (దీని ఫలముచే) 'తారయ సంసారసాగరతః'— ఈ సంసారసాగరమును తరించుటకు సాయపడుము.

రెండవశ్లోకమున ఆచార్యులు శ్రీపతి, భగవన్నారాయణుని పాదపద్మములకు ప్రణమిల్లిరి. మనమును అట్లే చేయవలెనని సూచన.మొదటి శ్లోకమున చెప్పబడినగుణము శ్రీపతి యనుగ్రహమున కానీ కలుగదు. ఆయనదయచే గానీ ఇవి మనకు లభ్యము కాదను దృఢవిశ్వాస ముండవలెను.

మూడవశ్లోకమున భగవంతునిపై మనము ఎట్లు ఆధారపడియున్నామో అను విషయము సూచింపబడినది. భక్తునకును భగవంతునికిని భేదభావముతొలగి, అద్వైతానుభవము కల్గినపుడు ఆచార్యులు 'నే నేనే నీవాడిని కానీ, నీవు మాత్రము నావాడివి కావు' తరంగము సముద్రమునకు చెందునుగానీ సముద్రము తరంగమునకు చెందదుకదా? తరంగమునకును, సముద్రమునకును అభేదము నిజమేకానీ, తరంగము సముద్రమున పుట్టినది. సముద్రము తరంగమున పుట్టలేదు అని అనును.

నాలుగవశ్లోకమున ముక్తనిత్యగస్త అలంకారము కానగును. "ఉద్ధృతనగ నగభిదనుజ, దనుజకులామిత్ర, మిత్రశశిదృష్టే,దృష్టే భవతి ప్రభవతి, నభవతి కిం భవతిరస్కారః"

ఉద్ధృతనగః అనగా గోవర్ధనగిరిని పైకెత్తినవాడా!

నగభిదనుజః పర్వతములకు విరోధి యగు ఇంద్రుని తమ్ముడివి, ఉపేంద్రుడివి.

దనుజకులామిత్రః రాక్షసగణములకు విరోధివి.

మిత్రశశిదృష్టేః సూర్యచంద్రులను కన్నులుగా గలవాడివి.

భవతి దృష్టే(ప్రభవతి(పతి) నీదృష్టిపడునప్పుడు నాపై ప్రసరించునో భవతిరస్కారః న భవతి అపుడు ఈ సంసారసాగరము దాటుట కష్టమా ఏమి?

ఈ శ్లోకము ఈక్రింది ఉపనిషద్వాక్యమును జ్ఞప్తికి దెచ్చును.

"భిద్యతేహృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః క్షీయంతే చాస్య కర్మాణితస్మిన్‌దృష్టే పరావరే."

హృదయగ్రంథులన్నియు భేదింపబడును సంశయములన్నియుచేదింపబడును. సర్వకర్మను క్షీయమానమగుటను(నశించును). ఎప్పుడు? కడుపెద్దదియు, కడుచిన్నదియు అగు వస్తువును ఎపుడు దర్శింతుమో అపుడు ఇవి అన్నియు సరంపరగా జరిగిపోవును.

ఐదు,ఆరవ శ్లోకములలో మత్స్యకూర్మావతారవముల గూర్చి ప్రార్థన. ఆచార్యులు దామోదర గుణమందిర సుందరవదనారవింద గోవింద భవజలధి మథనమందర—అని ఈ అవతారములను ప్రార్థించును. తనలోని పెద్దతనమును దొలగింపుమని ఇందరి ప్రార్థన.

కడపటి శ్లోకమున ఈషట్పదిస్తోత్రము వదనసరోజమున సదా వసించవలెనను ప్రార్థన చేయబడియున్నది. ఈ ఆరుశ్లోకములే కాదు. కడపటి శ్లోకమునందలిపూర్వార్ధమునయున్న నారాయణ కరుణామయ శరణం కరవాణి తావకౌ చరణౌ—అను సూక్ష్మశరణాగతి మంత్రమును యుచ్చరింపవలెనని భావము. ఇట్లు ఈ స్తోత్రమునందు మొదటి ఆరుశ్లోకము లొక షట్పది. కడపటి శ్లోకమునందు మరియొక చిన్న షట్పది. ఇందు మరియొక విశేషము. షట్పది యనగా తేనెటీగ. తేనెటీగ ఇచ్చట అచ్చట తిరిగి — కట్ట కడపట గోవిందుని ముఖారవిందమునను, నయనారవిందమునను, చరణారవిందమునను వ్రాలి అందలి మధువును గ్రోలును. గోవిందుడును వదనారవిందుడే.

ఆరవశ్లోకమునందలి గుణమందిర శబ్దమునకు — భగవానుడు సర్వగుణపరిపూర్ణు డని యర్థము. అద్వైతులుబ్రహ్మమును నిర్గుణమని యందురు. వేదాంతులలో కొందరు బ్రహ్మమును సగుణమని యందురు. పగటిపూట సూర్యకాంతి తెల్లగ నుండును. తెలుపు ఒక రంగుకాదు. అది అన్నిరంగులమిశ్రమము.అటులనే అన్నిగుణములు బ్రహ్మమందు కలియును. సగుణబ్రహ్మము నిర్గుణమగును. కావున శాస్త్రయుక్తముగా గుణపరిపూర్ణతయే నిర్గుణ మగునని తెలియుచున్నది. అంతిమమున బ్రహ్మముయొక్క సగుణనిర్గుణభావములకు విరోధము ఏదియును లేదు.

'భవజలధి మథన మందర' యనుటలో మన మందరమును జీవితములోని కష్టదుఃఖముల నెదుర్కొనియే మోక్షము నొందవలెనని అర్థము. వృక్షమునకు బెరడును, లెక్కలేనన్ని ఆకులును నుండును. బెరడు వృక్షములోని జీవమును రక్షించును. ఆకులవల్లనే పూలును, పూలనుండి పుట్టు తీయనిపండ్లును మనకు లభించుచున్నవి. జీవితవృక్షమునగల చేదు—మోక్షమనెడు తీపికి దారితీయు సోపానములు. ఇవుదు మరువకూడని నియమమొక్కటియే.అది దైవభక్తి. ఆయనయే మందరము అనగా కవ్వము. ఈ సంసారమును ద్రవమును మధించి అమృతమును పొందవలెయు నన్ను మనము కవ్వమును మరువరాదు.

భగవద్గీతవలెనే, షట్పదియు ఒకేపదముతో ప్రారంభించి అదే పదముతో ముగింపబడుచున్నది. అర్జునునికి ఉపదేశము "అశోచ్యా నన్వశోచ స్త్వం" అని ప్రారంభింపబడి "మాశుచః"అను పదముతో ముగింపబడును. షట్పదియందు ఆచార్యులును,"అవినయ మపనయ"యని ప్రారంభించి, "అపనయ త్వం మే"యని ముగించిరి.

పరమాచార్యులగు శంకరాచార్యులచే పునీతమైన ఈ స్తోత్రము సదా మనవదనసరోజమున యుండు నిలుపుకొని శ్రీమన్నారాయణమూర్తిని మనము సదా ధ్యానింతుముగాక!

(వికాశతే అనుకృతి)

గ్రంథ స్వీకారాలు

(శీశపరావాయణము (జానకీ పరిణయ కాండము): రచయిత: వంగిపురం వెంకటశేషకవి, మూల్యము: 5 రూప్యములు, ప్రాప్తిస్థానము మేనేజర్, వైజయంతి గ్రంథమాల, నెం 4/8, బ్రాహ్మణవీధి, రాయచోటి, కడపజిల్లా,

దక్షిణానిలము (గేయకావ్యము): రచన: ఏనుగు నూరు చిన్న వెంకటరెడ్డి, వెల: రూపాయి, ప్రాప్తిస్థానము: వెంకట్రామా అండ్‌కో, కడప, మరి అన్ని ప్రాంచీలయందు దొరకును.

మహాత్ముడు: రచన: డాక్టరు శంకర శ్రీరామారావు, ఏలూరు, వెల: రు. 1—00.

తప్పుతెలిసింది (స్త్రీపాత్రలేని సాంఘిక నాటిక): రచయిత: చిలుకూరి కోదండరామయ్య చౌదరి, ముట్లూరు, గుంటూరుజిల్లా వెల: 75 న. పై.

ఆనంద మందిరం: (పిల్లల కథల సంపుటి) రచన: తంగెళ్ల పాండురంగశర్మ, వెల రు. 1—25, న. పై. ప్రచురణ: ఆదర్శ గ్రంథమండలి విజయవాడ.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా వున్నవారికి అందం చేకూర్చేది

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, దుండ్లూ, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును తుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు అన్నిటిలోనూ దొరకును

తయారు చేసినవారు :—

ఎస్. వి. ప్రాడక్ట్సు ఇరింజలకూడ —

వ్యాసపీఠం:

వికాస భారతము

[ఆదిపర్వము]

రచయిత: శ్రీ గొట్టిపాటి సుబ్బరాయుడు, వెల: మూడు రూపాయిలు, ప్రతులకు: కృష్ణా బుక్ స్టాల్, అనంతపురం.

దృశ్యమాన ప్రపంచం ఏమిటి? ఇది ఎలా వచ్చింది? దీని ప్రయోజనమేమిటి? అసలు ఇది మరొకవిధంగా లేక ఇలాగే ఎందుకున్నట్లు? దీనిలో మానవుని కర్తవ్యమేమిటి? ఇవన్నీ ప్రశ్నలే ..... చిరకాలంగా ఆనేకులను కదలించి, కవ్వించిన ప్రశ్నలు.శక్తి ఉంటే సమాధానంచెప్పుకో మని మానవ మస్తిష్కంమీద సవాలు చేసిన, చేస్తున్న ప్రశ్నలు.నేనెవరో— కనిపించనివెవరో—నీకు తెలుసా అని నిలదీసి అడుగుతున్న ప్రశ్నలు. ఈ సవాల్‌ను స్వీకరించి సమాధానాలు చెప్పటానికి మానవుడు ఏనాడో పంసిద్ధుడయ్యాడు. కాని పోరాటం మాత్రం ఈ నాటికీ తేలలేదు. బహుశా ఇది తేలితే జీవితం జడప్రాయమవుతుందేమో! యుగయుగాలుగా ప్రశ్నలకు సమాధానాలు, సమాధానాలకు తిరిగి ప్రశ్నలు—వాటికి మళ్ళీ సమాధానాలు, ఈ సమాధానాలకు తిరిగి .... ఇలా ఈ సమరం శాశ్వతంగా కొనసాగటంలోనే జగత్స్వరూపం దాక్కొని ఉన్నదేమో! ఈ ప్రశ్నలకు సమాధానం ఇదేనేమో! లేకపోతే, ఈసమరంలోనే ఏవో అనిర్వచనీయానందానుభూతులు సిద్ధిస్తూ ఉండకపోతే ఇది ఇలా చిరజీవి ఎలా కాగల్గుతుంది? ఏమో!ఎలా చెప్పటం? చెప్పటానికిఏటో ఒకటు తేలి పోతే ఇంతగా చెప్పుకోవటందేనికి? పోనీ, ఈసృష్టికి పరమార్థమేమిటో అలా వదిలేసి దీని పరిణామమైన తేలిందంటామా? దీనికిమాత్రం తక్కువ వాదాలున్నాయా? ఎన్నెన్నో మతాలు, ఎన్నెన్నో పురాణాలు, ఎందరెందరో శాస్త్రజ్ఞులు, ఎన్నెన్నో సృష్టి పరిణామ క్రమాలను చెప్పారు, ఒకరు ఔనన్నది మరొకరు కాదన్నారు, ఒకరు నిలబెట్టిన రూపాన్ని మరొకరు ఉప్పున పూది ...

ప్రబదుకుచుండిరి గౌరవ ప్రదముగాను'
'బెత్తపుం దెబ్బలొకపూట బత్తెమయ్యె'
'వీడుబడెతోట మాబువ్వ బెల్లమయ్యె'
'పేరు పెంపుల గనుచుండె నూరునాట'

విశ్వమనే పాఠశాలలో తప్ప మరొకచోట నేర్చుకొనే ప్రయోగాలా ఇవి? ఇలాంటి చవులూరించే వానుడులు, జాతీయాలు సామెతలు లేని పుట యీపుస్తకంలో లేదని చెప్పవచ్చు. ఇవి సామెతల పుస్తకాలలో ఏరుకొని ఎన్నుకొని ప్రయోగించినవి కావనటానికి అవి ఏసందర్భంలో ఎంత పొందికగా కవి వాడాడో గమనిస్తే చాలు. వానుడులు, సామెతలు రచనకు అందమిచ్చి పఠితను లోగొనగలవే అయినా వాటిని బలవంతాన ఈడ్చి తెచ్చి కట్టి వేస్తే అసాగుసులేక పోగా వెక్కిరించినట్లు కనిపిస్తుంటవి. వీటిని ఏసందర్భంలో వాడుకోవాలో 'దాక్రౌండుగా' ఎలాంటి శబ్దజాలం ఉంటే ఇవి రక్తి గడతాయో రచయిత గ్రహించ గలగాలి. ఇందులో 'గొట్టిపాటి' దిట్ట.

శబ్దాల రవళితో చక్కిలిగింతలు పెట్టటం కూడా ఈకవికి తెలుసు.

ప్రకృతి పురుషులు ఘర్షణ పడినవేళ
-దొరలి యురలిన శక్తులు పొరలి తరలి
మాయజీవిత లీలల జేయు గలిపినవట.

పదాల పోహళింపు అంటే ఇదికాదా!

పద జాలంలో ఎంత తెలుగుతనం చూపించ గలడో అలంకారం నిర్మించటంలో అంత రైతుతనం చూపగల శక్తి ఈ రచయితకున్నదన టానికి ఈక్రింది ఉదాహరణ చాలునను కొంటాను.

'నమ్మకమ్మున్న భావాల నా పొలాన
బండు ధాన్యమ్ముగా నెంచి ప్రజలముందు
నుంచితిని స్వీకరించ నీ దంచునేతల ...

... వచ్చింది. వింత కాంతి కలిగింది. ఝరీవేగంతో ఝుడిలిస్ఫూర్తితోసరుగులుదీసిన ఇలాంటిపద్యాలు పుట్టాలు 'వికాసభారతం'లో ప్రతిచోటా పాఠకుణ్ణి తమతోపాటు తీసికొనిపోతుంటాయి. ఎంత పెద్ద భావాన్నయినా చిన్న చిన్న మాటలతో సూటిగా సహజంగా చెప్పగల్గడం ఈకవి ప్రత్యేకత. చెప్పదలచుకొన్న భావానికి ...

... యాన్ని, ఆశయాన్ని గమనించకుండా కేవలం దృక్పథంతో విమర్శించబూనటం సాహిత్య విమర్శకులకు ఉచితంకాదేమో!

త్వరలోనే శ్రీ గొట్టిపాటి మిగిలిన పర్వాలు కూడా వెలువరించి ఆంధ్రసరస్వతిని నూతనా లంకారాలతో శోభింపచేయగలరని ఆశిద్దాం.

—జాస్తి జగన్నాథం

★ చదరంగం ★

ఆల్బిన్ చటార్డ్ దాడి

ఫ్రెంచి రక్షణలోని క్లాసికల్ పద్ధతిలో ఆల్బిన్—చటార్డ్ దాడి ఒకఉపశాఖమాత్రమే. క్లాసికల్ పద్ధతి ఆడదల్చుకొన్నవారు ఈదాడిని తెలుసుకొనుట మంచిది. లేనిచో బంటువచ్చిన దను భ్రమతో దానిని పుచ్చుకొని చిక్కులలో పడవచ్చు.

1. బ—రా 4	బ—రా 3
2. బ—మ 4	బ—మ 4
3. గు—మశ 3	గు—రాశ 3
4. శ—రాగు 5	శ—రా 2
5. బ—రా 5 (రా)	గు—మ 2
6. బ—ఏరా 4	

ఇచ్చట బంటు చంపుడు ఇచ్చి, తెల్లబలము అవలంబించు క్రమమునే ఆల్బిన్—చటార్డ్ దాడి అందురు.

.....	6. శ × శ,
7. బ × శ	మ × బ
8. గు—ఏ 3	మ—రా 2
9. గు—శ 4	బ—మఏ 3

లేనిచో 10. శ—గు 5 ఆడబడును. కావున ఇది ముఖ్యం.

10. మ—గు 4	రా—శ 1

ఇచ్చట 10..... బ—రాగు 3 కన్న ఇది మెరుగు, దానివల్ల వచ్చుక్రమం:—10..., బ—రాగు 3 11. 0—0—0, బ—మశ 4 12. మ—గు 3, గు—గు 3 13. బ × బ, మ × బ 14. శ మ 3, మ × శ 1.

11. 0—0—0	బ—మశ 4
12. శ—మ 3	బ—బ

ఈ పై చెప్పబడిన రక్షణ పద్ధతి బాగా తెలిసికొని ఉన్న, నల్లబలము 7 వ ఎత్తులో బంటును పుచ్చుకొన వచ్చును.

9. గు—శ 3	గు—మశ 3
10. 0—0—0	బ—మగు 4
11. శ × శ (షా)	గు × శ
12. బ—ఏ 5	బ—ఏ 3

ఈ క్రింద ఇవ్వబడిన ఆటలో పై దాడి పద్ధతి అవలంబించబడింది. ఇందువల్లబలము బంటు పుచ్చుకొన కుండ సరియగు రక్షణపద్ధతి ఏర్పరచుకొనెను. కాని తెల్లబలము దానిని భేదించుటకు ఉత్తమ మార్గం చూపెట్టెను.

గేము నెంబరు 8.

1. బ—రా 4	బ—రా 3
2. బ—మ 4	బ—మ 4
3. గు—మశ 3	గు—రాశ 3
4. శ—రాగు 5	శ—రా 2
5. బ—రా 5 (రా)	గు—మ 2
6. బ—ఏరా 4	బ—మశ 4
7. శ × శ	రా × శ (అ)
8. బ—శ 4 (ఆ)	మ—గు 3 !
9. గు—శ 3 (ఇ)	గు—మశ 3 (ఈ)
10. గు—ఏ 4	మ—ఏ 4 షా
11. బ—శ 3	బ × బ
12. బ—మగు 4	మ—శ 2 (ఉ)
13. గు × బ	బ—మఏ 3
14. ఏ—ఏ 3	గు—గు 3
15. గు—మశ 5	శ—మ 2
16. బ—ఏ 4 (మ)	ఏ—రాగు 1
17. బ—మఏ 5	గు—శ 1
18. ఏ—రా 3	గు (శ 1)—ఏ 2
19. గు—శ 3	బ—రాగు 3
20. మ—మ 2	శ—శ 1
21. మ—రాశ 2	బ—ఏ 4
22. మ—గు 3	రా—రా 1
23. రా—శ 2	గు—రా 2
24. శ—మ 3 (ఊ)	శ—మ 2
25. రా—గు 1	శ—గు 4 (క)
26. శ × శ షా	గు × శ
27. ఏ—మ 3	గు—ఏ 2
28. ఏ (1)—మ 1	గు (ఏ 2)—శ 3
29. మ—శ 2	రా—శ 1
30. గు—గు 5	మ—శ 1
31. బ—శ 4!!	రా—గు 2 (గ)
32. బ × బ	గు × (మ) బ
33. బ—శ 5 (గు)	బ × బ
34. ఏ × గు	బ × ఏ
35. బ—...	
36. గు—...	
37. మ...	
38. మ...	
39. గు—...	
40. ఏ—...	
41. మ...	

తారాబలం-చంద్రబలం

10—9—1961 మొదలు 16—9—1961 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో శుక్రుడు. సింహంలో రవి రాహువులు. కన్యలో బుధ కుజులు. మకరంలో గురు శనులు. కుంభంలో కేతువు. సింహ కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:—

బంగారం నిలుకడ, వెండి స్వల్పతేజి, నూలు వస్త్రములు మందం, నూనె విత్తనములు మందము, ఇనుము నిలుకడగా ఉండి తేజీకి పోగల సూచన.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఎవరు ఎన్ని విధాల చిక్కులు కల్పిస్తున్నా, మీ అదృష్టాన్ని తొలగించలేరు. కాకున్న కార్యభారం కొంచెం అధికం. దేహసౌఖ్యం తక్కువ. ఆర్థిక స్థితియు మీ శక్తిని పరీక్షిస్తుంటుంది. ధైర్యం విడువవద్దు. క్రమంగా మీ ఆలోచనలు కలిసివచ్చి, యత్నకార్యములు సమకూరుతాయి. అప్పోసొప్పో ఆసమయానికి అందుచు అవసరములు తీరు చుంటాయి. వ్యావహారిక రంగంలో మీదే పై చేయిగా ఉంటుంది. అధికారుల ఆదరాభిమానాలను సంపాదించకలుగుతారు. ఉద్యోగాలలో జాగ్రత అవసరం. నౌకరులను నమ్మరాదు. వేతనాభివృద్ధితో స్థానచలనం కాగల అవకాశా లున్నాయి. పెట్టుబడులగూర్చి కొంచెం శ్రమపడ్డా లాభదాయకం మీవ్యాపారం కలసివస్తుంది. ఖర్చులు పెరిగే సమయం, సమర్థించుకో గలుగుతారు. సామాన్య యిబ్బందులు పొడసూపుచు కుటుంబవిషయాలు కొంచెం చీకాకు పరుస్తాయి. బంధుమిత్రులతో విరోధం ఏర్పడుతుంది. ...

వృషభం

(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగ. 1,2 పా.)

మిథునం

(మృగ. 3,4 పా.,ఆరుద్ర,పున.1,2,3 పా.)

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

మీ ... చిక్కులెన్ని ... వాకుండా సాటివారి చిక్కులను కూడా పైబెట్టుకొని సమర్థించవలసి వస్తుంది. వ్యావహారిక, రాజకీయ రంగాలలో పేచీలు అధికంగా కనిపిస్తాయి. ఏసందర్భములోనైనా కలహప్రసంగాలురావచ్చు. మీఉద్దేశం అదుపులో పెట్టుకొని కార్యాన్ని సాధిస్తారు. అపవాదాల్నిబట్టి విరోధులు కూడా ... ఆత్మ్యం ... రహస్యం కాపాడుకోవాలి. ఉద్యోగ, వ్యాపారాలలో కార్యభారం అధికమవుతుంది. ఎంతటి శ్రమనైనా భరిస్తూ మీకర్తవ్యాన్ని జయప్రదంగానిర్వహిస్తారు.దక్షులనిపించు కుంటారు. ఇతరుల సలహా సంప్రదింపులు ఏమాత్రం ఎనికిరావు. మీకు న్యాయమని తోచిన విధంగా ముందుకు పోండి. సర్వ శుభములు సమకూరుతాయి. ఆర్థిక యిబ్బందులను ఏదోవిధంగా సమర్థించుకోగలుగుతారు. ఆరోగ్యం కాపాడుకొనుట అన్నిటికంటె ముఖ్యం. కుటుంబ విషయాలలో స్వల్ప చీకాకులు తప్పవు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1పా.)

బంధుమిత్రులు బహురీతుల మీసహాయ సంపదలను ఆర్జిస్తూ వత్తిడి కల్గిస్తుంటారు. స్వవిషయంలో చిక్కులు కనిపిస్తున్నా పరోపకారానికి వెనకాడరు. ముందు వెనుకలు చూడకుండా పుణ్యకార్యాలకు ధారాళంగా ఖర్చు చేస్తారు. వ్యావహారికంగా కొన్ని యిబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. ...

కన్య

(ఉత్తర2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

తుల

(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మకరం

(ఉ.షా. 2,3,4 పా.,శ్రవణం, ధనిష్ఠ 1,2పా.)

కుంభం

(ధని. 3,4 పా., శత. పూ. భా. 1,2,3 పా.)

మీనం

(పూ. భా. 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి.)

—ఏ. ఆర్. శాస్త్రి

సినిమా ప్రభావం

(5 వ పేజీ తరువాయి)

దేవాలయాలమీది బూతుబొమ్మలమాట ఏమి? కుడ్యచిత్రాలో? అని. కుడ్యచిత్రాలను గోడ గోడకు తెచ్చి అంటించిరా? సినిమాలోని కళాఖండాలకన్నా అధికతరముగ కంటి నాకర్షించుచున్నవా? ఆలోచింపుడు. ఇక దేవాలయములపై బూతుబొమ్మలుంచుటలో మనవారి అభిప్రాయమేమో వివరించుటకొక పెద్ద గ్రంథము. ...

తీరిక వేళల్లో....

[6 వ పేజీ తరువాయి]

పొడుముమీద పోసి బాగా కలిపి తిరిగి కలపకుండా నాల్గురోజులు నిలవవుంచి పిదప ఒక గుడ్డను 4 మడతలుగా మడిచి దానిపైన ఈ కషాయము పోసి వడగట్టాలి. తర్వాత ఆ నీటిని పొయ్యి మీద వుంచి పొంగువచ్చే వరకూ కాచి దింపాలి.

వడగట్టిన తర్వాత గుడ్డమీదవున్న పదార్థం పారవెయ్యటమేనా?

ఇంక దానితో మనకు ఉపయోగం ఏమీ లేదు.

తర్వాత ఏం చెయ్యాలి?

తర్వాత 6 తులాలు పలుకులుగా వున్న అన్నభేదిని తూచి మెత్తగా పొడుము చేసి దానిని ఏదినా పుంచిన 3 సోల్ల నీటిలోనుండి ఒకటిన్నర సోల్ల నీళ్ళు కొలిచి ఒక చిన్నకుండలో గాని, గిన్నెలో గాని పోసి ఆనీటిలో ఈ అన్నభేదిపొడుము వేసి బాగా కరిగిపోయేవరకూ కలిపి తర్వాత ఆ నీటిలో పావుతులము అక్సాలిక్ ఆసిడు, ఒకతులము గాలిక్ ఆసిడు, పావుతులము హైడ్రోక్లోరిక్ ఆసిడు, ఒకతులము కార్బాలిక్ ఆసిడు తూచి కలిపి ఈ అన్నభేదినీటిని మొత్తము కషాయము ...

తులాలు "గ్లిజరిన్" కూడా తూచి పోసి బాగా కలపాలి.

గ్లిజరిన్ కలిపినందువల్ల ఉపయోగం ఏమిటి?

సిరా అంతా కలిసి ఒకేవిధంగా వుండి ధారాళంగా కలంలో ప్రవహించేటందుకు ఉపయోగిస్తుంది. కొంతమంది తుమ్మజిగురు గాని పంచదారగాని మెత్తగా పొడుంచేసి గ్లిజరిన్‌కు బదులుగా కలుపుతారు. అందువల్లగాలి తగలగానే పేరుచిక్కబడే స్వభావం కలుగుతుంది. గ్లిజరిన్‌కు ఆవిధ్గుణం లేదు. "ఫౌండింగు పెయింటు"గా పనిచేస్తుంది. గ్లిజరిన్ కూడా పోసి, బాగా కలిపి గట్టిగా మూతపెట్టి కదపకుండా వుంచాలి.

మళ్ళీ ఎన్నాళ్ళుంచాలి?

తిరిగి నాల్గువారాలుంచాలి. ఈలోగా సిరాలో మిగిలివున్న మడ్డి ఏమాత్రంవున్నాకుండ అడుగున చేరుతుంది. నాల్గువారాల తర్వాత పల్చనిగుడ్డను 4 మడతలుగా మడిచి సిరాను ఇంకొక కడిగి తుడిచిన కుండలోకి జాగ్రత్తగా గుడ్డమీద పోసి వడ గట్టాలి. సిరాను ఎంచి తీసేటప్పుడు ఒకచిన్న గ్లాసుతో జాగ్రత్తగా ముంచి గుడ్డమీద పొయ్యాలి. అడుగుకు ఏమాత్రం కలపగూడదు. ...

శ్రీనాథుని జన్మస్థానం

[5 వ పేజీ తరువాయి]



రూపవాణి

'కలసివుంటే కలదుసుఖం' చిత్రంలో రామారావు

సమీక్ష :

సారథీ స్టూడియోస్ వారి
కలసివుంటే కలదు సుఖం

సారథీ స్టూడియోస్ యింతకుముందు నిర్మించిన చిత్రాల స్థాయికి ఏమాత్రం తీసిపోకుండా—ఒకవిధంగావాటికం టెఒకమెట్టు ఉన్నత స్థాయిలో వున్నది "కలసివుంటే కలదు సుఖం." చిత్రం. ఆ చిత్రాలమాదిరిగానే యిదికూడా 'సాంఘిక ప్రయోజనం' పేరుతో నిర్మించబడింది. సారథీ స్టూడియోస్ యింతకుముందు నిర్మించిన చిత్రాలన్నీ నినాద ప్రధాన చిత్రాలు. ఈ చిత్రంలో నినాదం పేరులో తప్ప వేరే ఎక్కడా వినిపించదు. ఇది వినోద ప్రధానచిత్రం. ఆర్థిక విజయానికి కావలసిన బాక్సాఫీసు హంగులన్నింటినీ ఏర్చి కూర్చారు యీ చిత్రంలో. అందుకే కథ 17,800 అడుగులు పొడుగు సాగింది.

ఈ చిత్రం విశేషమంతా పేరులోనే వుంది. మూడు గంటల కథ ఆ పేరులో యిమిడిపోయింది. ఇది ఉమ్మడి కుటుంబ వ్యవస్థను గురించిన చిత్రమని పేరును చూసి యిట్టే గ్రహించవచ్చు. ఆనంద నిలయంగా వున్న ఉమ్మడి కుటుంబంలోనికి ఒక విలన్ ప్రవేశిస్తాడనీ, అతనివల్ల కుటుంబం చీలిపోయి నానా కష్టాలపాలు అవుతుందనీ, చివరికి విలన్ కుట్ర బైటపడి అంతా కలుస్తారనీ యీ చిత్రం పేరు సూచిస్తుంది. టూకీగా కథ యింతే.

దర్శకత్వం : తాపీ చాణక్య
మాటలు : ఆచార్య ఆత్రేయ
పాటలు : కొసరాజు, ఆరుద్ర, శ్రీశ్రీ
సంగీతం : మాస్టర్ వేణు
ఛాయాగ్రహణం : యూసుఫ్ మూర్తి
తారాగణం: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, రంగారావు, హరనాధ్, గిరిజ, సూర్యకాంతం, పెరుమాళ్ళు, హేమలత, అల్లు రామలింగయ్య, వగైరా....
నిడివి : 17,800 అడుగులు.

పట్టాభిరామయ్య (రంగారావు) సుందరరామయ్య (పెరుమాళ్ళు) అన్నదమ్ములు. వారిది ఉమ్మడి కుటుంబం. ఎలాంటి పొరపొచ్చాలు లేక హాయిగా సంతృప్తితో జీవిస్తున్నారు. కలిమికి లోటులేదు. పట్టాభిరామయ్యకు సూర్యకాంతం మార్కు భార్య (సూర్యకాంతం) వుంది. ఆవిడపేరు సౌభాగ్యమ్మ. సంతానం లేదు. సుందరరామయ్య భార్య రమణమ్మ గుణవతి (హేమలత). వారికి యిద్దరు పిల్లలు. పెద్దవాడు కిష్టయ్య (రామారావు) ఒట్టి అమాయకుడు. చిన్నతనంలో కరెంట్ షాక్ తగిలి ఒక చెయ్యి,కాలు అవిటి అయినాయి. రెండవ వాడు రఘు. (హరనాథ్) పట్నంలో పెద్ద చదువు చదివాడు. ఈ కుటుంబంలోనికి రంగూన్ రాజా (రేలంగి) రూపంలో శని ప్రవేశిస్తుంది. అతను సౌభాగ్యమ్మకు మేనల్లుడి వరస అవుతాడు. ఆ చుట్టరికం కలిపి తిష్ట వేశాడు. ఒక్కడే రాకుండా చెల్లెలుజానకి(గిరిజ)ని కూడా తీసుకు వచ్చాడు. రమణమ్మ రాధ అనే అనాధ యువతి(సావిత్రి)ని చేరదీసి ఆదరిస్తుంది. ఆమెకూడా ఆ యింట్లో ఒకతెగా కలిసిమెలిసి వుంటుంది. రంగూన్ రాజా సౌభాగ్యమ్మకు విషం నూరిపోసి ఇంట్లో కలహాలు పుట్టిస్తాడు. అతనివల్ల ఆయిల్లు రెండు చెక్కలవుతుంది. ఆస్థి పంపకాలు జరుగుతాయి. సుందరరామయ్య రెండవ కొడుకు రఘును తన వైపుకు తిప్పుకొని రంగూన్ రాజా తన చెల్లెలిని యిచ్చి పెళ్లి చేస్తాడు. తర్వాత సౌభాగ్యమ్మకు మంచిమాటలు చెప్పి యిల్లు తాకట్టు పెట్టించి వేలకు వేలు గుంజతాడు. పట్నం వెళ్లి సర్కస్ కంపెనీ పెడతాడు. కుటుంబాన్ని సర్వవిధాలా ధ్వంసం చేస్తాడు. ఈలోగా కిష్టయ్యకు, రాధకు పెళ్లి అవుతుంది. చివరికి క్లయిమాక్సులో కిష్టయ్యకు కరెంట్ షాక్ తగిలి కాలు, చెయ్యి మామూలుగా వచ్చేస్తాయి. అన్నదమ్మ లిద్దరూ కలసి రంగూన్ రాజాకు బుద్ధి చెప్తారు. మళ్లీ అంతా కలుసుకుంటారు.

ఆత్రేయ రచన, రేలంగి అభినయం యీ చిత్రానికి పెద్ద రకములు. తెరవెనుక సాముగిలో నటన డామినేట్ చేశాయి. రచనల సధాటియే చిత్రానికి వేగం, జవం చేకూర్చి పెట్టింది. ముఖ్యంగా రేలంగి కనుపించే ప్రతి సన్నివేశం చాలా ఉత్తేజకరంగా వుంది. మిగతా నటీనటులంతా కథోచితంగా నటించారు. ఎన్. టి. రామారావుకు యీ చిత్రంలో కొత్తరకం పాత్ర లభించింది. ఆయన నటనకు బహు జనాదరణ లభించగలదనడంలో సందేహం లేదు.

'కలసివుంటే కలదుసుఖం' చిత్రంలో సావిత్రి

ఇందులో 8 పాటలు వున్నాయి. వీటిలో చాలా పాటలు హిట్ కాగల అవకాశం వుంది. "ముద్దబంతిపూలు పెట్టి" అనే పాటకు కూర్చిన వరస—అనుకరణే అయినా—చక్కగా వుంది. ఆ పాట చిత్రీకరణకూడా బాగా వుంది. ఈ చిత్రానికి సర్కస్ ఒక ఆకర్షణ.

ఈ చిత్రాన్ని నవయుగ వారు మొన్న 8 వ తేదీన ఆంధ్రదేశమంతటా విడుదల చేశారు. మంగళవారం నాడు స్థానిక అలంకార్ థియేటర్ లో పత్రికలవారికి ప్రత్యేకంగా ప్రదర్శించారు.



'టాక్సీరాముడు' చిత్రంలో ఎన్. టి. రామారావు

విప్లవ స్త్రీ

ఇది స్టంటు చిత్రమని పేరు చూస్తేనే తెలిసిపోతుంది. అంత చక్కగా అతికేటట్లు పెట్టారు పేరు. ఈ చిత్రంలో ఇంకా స్టంటు చిత్రానికి కావలసిన సర్వలక్షణాలు వున్నాయి. స్టంటుకు అంతరాయం కల్పించని కథ, కథకు తగ్గ భాష అన్నీ చక్కగా అమరాయి. రీళ్ళ తరబడి కత్తియుద్ధాలు, గుర్రపు స్వారీలు చేసి నటీనటులు అలసిపోగానే వారికి విశ్రాంతి కల్పించడంకోసం మధ్య మధ్య కథ వచ్చిపోతూ వుంటుంది. ఈ కథలో మరొక విశేషంకూడా

నిర్మాత : యు. విశ్వేశ్వరరావు
దర్శకుడు : ఎం. ఎ. ఆరుముగం
మాటలు,పాటలు : సముద్రాల ద్వయం
సంగీతం : పామర్తి
తారాగణం : పుష్పలత, ఆనందన్, ఎం. ఆర్. రాధ, పండరీబాయి,తాంబరం లలిత, రాజగోపాలన్ వగైరా.....

వుంది. అది అవసరమైనప్పుడు జానపద చిత్ర వాతావరణంలోనికి, అక్కర్లేదనుకున్నప్పుడు సాంఘిక చిత్ర వాతావరణంలోనికి అంగలు వేస్తుంది. ఆయా సందర్భాలననుసరించి కత్తులు, గుర్రాలు, పిస్తోళ్ళు, జీప్‌కార్లు కథలో ప్రవేశిస్తూ వుంటాయి. నటులుకూడా కాసేపు జానపద వీరుల దుస్తులు, కాసేపు పాంట్లూ, బుష్కోట్లు ధరిస్తారు.

ఈ రకం [illegible] ప్రేక్షకుల వర్గంకోసం ఈ చిత్రా [illegible] వర్గం వారికి ఈ చిత్రం పరిపూర్ణమైన తృప్తినీ, ఆనందాన్ని ఇస్తుంది. నిర్మాతల లక్ష్యం పూర్తిగా నెరవేరింది. ఒక జమీందారుగారు ఒక వన్నెల విసనకర్ర చేతిలో చిక్కి, ఆమె మాయలోపడి, భార్యను అనుమానించి తరిమేశాడు. జమీందారిణి పసిపిల్లతో సహా అడవులకు వెళ్ళి అజ్ఞాతవాసం చేస్తుంది. జమీందారుకు విశ్వాసపాత్రుడైన ఒక వ్యక్తి ఆమెను కాపాడుతూ వుంటాడు. ఇది 20 సంవత్సరాల పూర్వకథ. అంటే ఇది సినిమా ప్రారంభానికి ముందు జరిగిన కథ. తర్వాత కథ — పిల్ల పెరిగి పెద్దదై కత్తియుద్ధం వగైరాలు నేర్చుకుని విప్లవ స్త్రీ అవుతుంది. ఆమె ముసుగు వేషం వేసుకుని కొండవీటి సింహం అనే పేరుతో ఆడపాతడపా జమీందారు దగ్గరకు వెళ్ళి మాయలాడి వలలో పడవద్దనీ, జమీందారిణిని స్వీకరించమనీ హెచ్చరికలు చేస్తుంది. ఇంతలో ఆమెకు ఒక నాయకుడు తటస్థపడతాడు. ఇద్దరూ ప్రేమించుకుంటారు. ఉమ్మడిగా సాహసాలు ప్రారంభిస్తారు. చివరకు జమీందారు కళ్ళు తెరిపించి, మాయలాడి కుట్రలను, జమీందారిణి పాతివ్రత్యాన్ని బుజువు చేస్తారు. అందరూ కులాసాగా వుంటారు.

ఈ చిత్రంలో ఛాయాగ్రహణం నేత్రపర్వంగా వుంది. విప్లవస్త్రీ చక్కగావుంది. తగుమాత్రంగా నటించింది. గుర్రాలు బాగా స్వారీచేశాయి. కుక్క చక్కగా నటించింది. కాలక్షేపానికి ఎవరైనా ఒకసారి చూడతగిన చిత్రం 'విప్లవ స్త్రీ'. ఈ చిత్రాన్ని పరమేశ్వరీ వారు విడుదల చేశారు.

—సారథి

'మోహినీరుక్మాంగద' చిత్రంలో కృష్ణకుమారి

డి. బి. ఎన్. ప్రొడక్షన్స్

'పెండ్లి పిలుపు' చిత్రాన్ని సమర్పించిన డి. బి. ఎన్. ప్రొడక్షన్స్‌వారు హాస్య ప్రధాన సాంఘిక చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ముళ్ళపూడి వెంకటరమణ ఈ చిత్రానికి కథ వ్రాశారు.

'హాంకాంగ్' హిందీచిత్రంలో బి. సరోజాదేవి

ఈనెల విడుదల కానున్న చిత్రాలు

ఈనెల ఇంతవరకు మూడు చిత్రాలు విడుదల అయినాయి. 1 వ తేదీన 'విప్లవ స్త్రీ' 8 వ తేదీన 'కలసి వుంటే కలదు సుఖం' 9 వ తేదీన 'కొరడా వీరుడు' విడుదల అయినాయి.

* * *

భాను ఫిలింస్‌వారి 'జేబుదొంగ' డబ్బింగు చిత్రం ఈనెల 13 వ తేదీన విడుదల అవుతున్నది. అందులో ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, ఎం. ఎన్. రాజం, నంబియార్ ప్రధాన పాత్రలు ధరించారు. ఈస్టిండియా వారు ఈ చిత్రాన్ని విడుదలచేస్తున్నారు.

* * *

జూపిటర్ పిక్చర్సువారి తెలుగు డబ్బింగు చిత్రం 'కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం' ఈనెల 14 వ తేదీన విడుదల అవుతున్నది. శివాజీ గణేశన్, పద్మిని, టి. ఆర్. రాజకుమారి, నంబియార్ మున్నగువారు ఇందులో నటించారు. శ్రీ ఫిలింస్ వారు దీనిని విడుదల చేస్తున్నారు.

* * *

ఈనెల 14 వ తేదీన బాలాజీ ఫిలింస్‌వారి 'యోధాన యోధులు' డబ్బింగు చిత్రం విడుదల అవుతున్నది. ఇందులో ఎస్. ఎస్. రాజేంద్రన్, ఎస్. వరలక్ష్మి, కమలా లక్ష్మణ్, రాగిణి, ఎం. ఎన్. రాజం మున్నగువారు నటించారు. భారత పిక్చర్స్‌వారు దీనిని విడుదల చేస్తున్నారు.



'కన్యకాపరమేశ్వరి మహాత్మ్యం' చిత్రంలో టి. ఆర్. రాజకుమారి

* * *

పద్మిని పిక్చర్స్‌వారి 'రాణి చెన్నమ్మ' డబ్బింగు చిత్రం ఈనెల 22 వ తేదీన విడుదల అవుతున్నది. ఇందులో సరోజాదేవి, ఎం. వి. రాజమ్మ, రాజ్‌కుమార్ నటించారు. డిస్ట్రిబ్యూటర్లు విజయా వారు.

* * *

కవితా చిత్రావారి 'హజ్ఞానం' చిత్రం ఈనెలలోనే — బహుశ 29 వ తేదీన — విడుదల కావచ్చునని తెలుస్తున్నది. ఆత్రేయ రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ మున్నగువారు నటించారు. డిస్ట్రిబ్యూటర్లు శ్రీఫిలింస్ వారు.

ప్రసాద్ ఆర్ట్సువారి కొత్త చిత్రం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారు త్వరలో ఒక సాంఘిక చిత్రాన్ని ప్రారంభించబోతున్నారు. ప్రస్తుతం స్క్రిప్టు పని జరుగుతున్నది. 'భార్యాభర్తలు' చిత్రానికి దర్శకత్వం వహించిన ప్రత్యగాత్మ ఈ చిత్రానికి కూడా దర్శకుడుగా పనిచేస్తారు. నిర్మాత: అనుమోలు వెంకటసుబ్బారావు. ఈచిత్రం నవంబరులో సెట్స్ మీదకు వెళ్ళవచ్చునని తెలుస్తున్నది.

చిన్నకథ

సహృదయుడు

పూర్వకాలం వంగరాజ్యంలో ఒకానొక రాకుమారుడు వుండేవాడు. అతడు కురూపిఅయినప్పటికీ ఎంతో దయార్ద్ర హృదయుడు. ధైర్యవంతుడు. పాపం! దైవసంకల్పమువలన కలిగిన అంద వికారానికి అతనేమి చేయగలడు. కొన్నాళ్ళకు ఆ రాకుమారుడు పెరిగిపెద్ద వాడైనాడు. పెళ్లి చేసుకోవలెననెడు భ్రాంతి అతనికి కలిగింది. "అయ్యో! నాలాంటి అంద వికారుణ్ణి ఎవరు పెండ్లి చేసుకుంటారు." అని ఎంతో విచారపడ్డాడు. ఆ రాకుమారుని వాంఛ, అంటే పెండ్లిచేసుకోవాలనే కాంక్ష దేశంలో నాలుగు ప్రక్కలకూ ప్రాకింది. కాని ఏం లాభం? ఏ ఒక్కరు కూడా కురూపియైన ఆ రాకుమారునకు పెళ్ళి సంబంధము ఏర్పరచడానికి ముందడుగువేయలేదు. దీనికి అతడెంతో బాధ పడ్డాడు.

ఈ బాధను భరించలేక ఒకరోజున ఎవ్వరితో చెప్పకుండా తన రాజసౌధాన్ని వదలి పెట్టి వెళ్లిపోయాడు. గమ్యంలేని ప్రయాణమది.

ఇలా వెళ్ళిపోతున్న అతనికి అలసట కలిగింది. చుట్టూ కలియ చూశాడు. అది క్రూరమృగాలు సంచరించే పెద్ద అడవి. అతడు ఎంతో ధైర్యవంతుడని చెప్పానుగా. అందుచేత ఆ అడవి మధ్యలో విశ్రాంతి తీసుకోడానికి ఏమాత్రం జంకలేదు. తానెక్కి వచ్చిన గుర్రం మీదనుంచి దిగి ఒక చెట్టు క్రింద విశ్రాంతి తీసుకోసాగాడు.

కొన్ని గంటలు గడిచిపోయాయి. ఇంతలో అతనికి ఒక అమ్మాయి ఆర్తనాదం వినిపించింది. వెంటనే లేచి ముందుకు పోయి పొడవుగా యెదిగిన చెట్లనుంచి పరీక్షించి చూసేసరికి ఇంకేముంది. ఒక అందమైన అమ్మాయిని మింగేయడానికి ఒక పెద్దపులి సిద్ధంగా వుంది. అప్పుడు రాజకుమారుడు ఏం చేశాడో తెలుసా! నిశ్శబ్దంగా ఆ పులి వెనుకకు చేరి తన చేతిలో వున్న కత్తితో ఒక్క పోటు పొడిచి చంపేశాడు. ఆ తరువాత ఆ అమ్మాయితో "ఇంటికి తొందరగా వెళ్ళిపో. మళ్ళీ యెప్పుడూ ఇలాంటితావులకురావద్దని" చెప్పాడు. ఆ అమ్మాయి "నేనెక్కడికిపోవాలి" అంది. "మరి యెక్కడనుంచి వచ్చావు" అన్నాడు రాకుమారుడు. "ఏమో నాకు జ్ఞప్తికి రావడంలేదు" అని దీనముగా ఆఅమ్మాయి సమాధానం ఇచ్చింది.

రాకుమారుడు అమ్మాయిని జాలిగా చూచి "పాపం! పెద్దపులినిచూచి భయపడడంవల్ల జ్ఞాపకశక్తి కోల్పోయివుంటుందని" ఊహించి, కొంత తడవు వేచియుండి, "ఎక్కడనుంచి వచ్చావో మరొక్కసారి ఆలోచించుకో" అని అన్నాడు. కాని లాభము లేకపోయింది. ఇక ఆరాకుమారుడు ఏం చేయగలడు? ఆ పరిస్థితిలో ఆ అమ్మాయిని అక్కడవదిలిపెట్టుటకన్నా తన సౌధానికి తీసికొనిపోవడం మంచిదనుకున్నాడు. సరే! అమ్మాయితోపాటు తన రాజమందిరాన్ని చేరుకున్నాడు. అక్కడ ఎందరోవైద్యులచే ఆమెకు మందులు ఇప్పించాడు. కాని ఏ ఒక్కరు కూడా ఆ అమ్మాయికి జ్ఞాపక శక్తిని ప్రసాదించలేక పోయినారు.

రోజులు గడిచిపోయినవి. నెలలు మించిపోయినవి. సంవత్సరములు తరలి పోతున్నాయి. కాని ఆ అమ్మాయికి పూర్వస్మృతి కలుగలేదు. ఆ అమ్మాయిని చూస్తూ ఆ రాకుమారుడు ఎంతో విచారించ సాగాడు. ఆ విచారంలోనే ఆమెపై యెంతో జాలికలిగింది. ఆ అమ్మాయిని తనకు తాను మనస్సులో ఎంతగానో ప్రేమింపసాగాడు. సౌందర్యవంతుడైనవానికి భార్య కాదగిన ఆ చక్కని చుక్కకుసౌందర్యహీనుడైన తన ప్రేమను తెలియజేసి ఆమెను బాధించడానికి అతనికి మనసొప్పలేదు. కాని నెమ్మది మీద ఏకొద్దో ఆఅమ్మాయికూడా తనని ప్రేమిస్తున్నదని గ్రహించుకోగలిగాడు.

పిల్లలకు, పెద్దలకు, అందరికి కూడా ఆనందము చేకూర్చే దీపావళి పండుగ దినం వచ్చింది. ఆ అమ్మాయికూడా ఆ పండుగ కోలాహలాన్ని చూడడానికి ఉత్సాహపడి వీధిలోకిచూసింది. పిల్లలు కాలుస్తున్న కాకరపూవొత్తుల నక్షత్రపుకాంతులు ఆ అమ్మాయి కళ్ళలో తళుక్కుమని మెరిసాయి. ఆ మెరుపులో లీనమై ఆ అమ్మాయి పేరు కూడా తళుక్కుమన్నది. ఇన్నాళ్ళు గా పూర్వస్మృతి లేని ఆ అమ్మాయి, తన పేరు "రాణి" అని జ్ఞప్తి చేసుకో కలిగింది. అంతేనా.....తనతండ్రి ఎవరో కూడా జ్ఞాపకం చేసుకో కలిగింది.

ఆ రాకుమారుడు ఆ తరువాత ఏంచేశాడో తెలుసా! ఆ అమ్మాయిని ఆమెతండ్రి దగ్గరకు తీసికొని వెళ్లాడు. ఆ అందాల భరిణ అప్పుడే ఆ రాకుమారుణ్ణి తనను పెళ్ళిచేసికోమని ప్రార్థించింది. నల్లని మబ్బులతో క్రమ్ముకొన్న రాకుమారుని వివాహం యోగకాలం, ఆ అమ్మాయి పలుకులనే మెరుపులతో కాంతులను ప్రసరింపజేసింది. అతని ఆశ ఫలించింది. ఆ మరుక్షణంలోనే ఎంతో అందగాడుగా ఆ రాకుమారుడు ఆ అమ్మాయిముందు చూపట్టాడు.

ఒక శుభముహూర్తమున వాళ్ళిద్దరి వివాహం వైభవంగా జరిగిపోయింది. వారిద్దరూ అన్యోన్యంగా జీవించసాగారు.

చూశారా ఆ రాకుమారుడు ఎంత అందవికారుడైతేనేమి, తన సహృదయంతో ఆ అమ్మాయిని మోహింప చేయగలిగాడు. కాబట్టి అందం కన్నా సౌహార్దం గొప్పది కదూ.

(మేర్విన్ బ్రవున్స్ కథ ఆధారం)

—కుమారి పైండా ప్రేమజ్యోతి, కాకినాడ.

388. ఎస్. రామచంద్రరావు, బి. ఇ. ఫోర్త్ ఇయర్ మెకానికల్ ఇంజినీరింగు. కొత్త అడ్రసు 2/78 ఇంజినీరింగు హాస్టల్, వాల్తేర్.

* * *

వై. శేషతల్పశాయి, పి. యు. సి. న్యూ సైన్సు కాలేజి నారాయణగూడ, హైదరాబాద్ (ఇది తమ్ముడి కొత్త చిరునామా.)

వింత ప్రశ్నలకు జవాబులు

(1) మహా బలి పురము.
(2) దువ్వెన.

బాలవినోదం

మన పండుగలు: వాటి సందేశాలు

రచన :
కుమారి మార్ని మణి

నిరంతరం నిత్యకృత్యాలలో మునిగి వుండే మానవులదృష్టి ఆధ్యాత్మికపథంవైపు మళ్ళించటానికి, లోకోత్తర పురుషుల పుణ్యగాధలను పునరాలోచించి, భగవద్ధ్యానముతో గడపటానికి, నిరాశా నిస్పృహల చీకటులలో మునిగిన మనస్సులలో వెలుగు వెన్నెల కిరణాలకాంతిని నింపి,ఉత్సాహపు వెల్లువ నందించి, కర్తవ్యపథంవైపు దృష్టి మళ్లించడానికి పండుగ లనేవి సృష్టించబడ్డాయి. మానవునిలోని దాతృత్వానికి మెరుగులుదిద్ది, జడత్వానికి భరతవాక్యం పలికి, చైతన్యప్రవంతికి నాందీగీతం పాడి, రకరకాల సందేశాల నందిస్తూ మధురానుభూతులను చిలికిస్తూ సాగిపోతాయి పండుగలు!

వివిధ మతాలకు చెందిన వారు వారివారి మతగ్రంథాల్లోని పురాణగాధల ననుసరించి కొన్ని పండుగలు జరుపుకొంటారు. సాధారణంగా పండుగలంటే క్రొత్తబట్టలు ధరించటమూ, పిండివంటలుభుజించడమే జ్ఞప్తికివస్తుందికానీ, ఆ పండుగ లందించే అమూల్యసందేశాల నెవ్వరూ గ్రహించరు. వికసించే పుష్పాలలాంటి సుతిమెత్తని పసిహృదయాల్లో ఉత్సాహతరంగాల్నిఉరకలెత్తించి దీపాల తోరణాలతో కాంతి పువ్వులను కురిపిస్తూ చీకటిని పారద్రోలి, వెన్నెలబాటల నేర్పరుస్తూ, కన్నులపండువగా అందర్నీ మురిపించే దీపావళి అందించే సందేశం ఏమిటి? మనలో నిత్యమూ నివసించే కామ క్రోధ దుష్ట గుణాల నరకాసురుని మంచి భావనలు, భగవన్నామస్మరణ అనే శ్రీకృష్ణధర్మచక్రంద్వారా హతమార్చాలి! ఆనాడే మనలో నిజమైన ఆధ్యాత్మికదీపావళి వెల్లివిరుస్తుంది. అప్పుడే మన జీవనపుష్పానికి వింత సౌరభం, క్రొత్తకాంతి అలముకొంటాయి. మనలోని దాతృత్వగుణాన్ని ప్రోత్సహించి, కళాతృష్ణకు మెరుగులు దిద్ది అందర్నీ ఆనందపరచేదే సంక్రాంతి. అందంగా రంగవల్లికలను అమర్చటంలోనూ, బొమ్మల కొలువు తీర్చిదిద్దటంలోనూ, వివిధ రీతులలో గొబ్బెమ్మల నలంకరించుటలోనూ తమతమ కళాకౌశలాన్ని ప్రదర్శించి, ఏదో మాటలకందని మధురానుభూతికి లోనవుతుంటారు. స్త్రీలు అవహేళన అనర్థాలకుదారి తీస్తుందనే సత్యాన్ని విడమర్చి చెబుతోంది, వినాయక చవితినాడు మనం చెప్పుకునే చంద్రుడి గాథ! తీపి చేదుల విచిత్ర సమ్మేళనం చెందిన ఉగాది పచ్చడి జీవితమంటే సుఖదుఃఖాలమిశ్రమమేననే నగ్నసత్యాన్ని మన కందిస్తోంది. ఇలాగే అన్ని పండుగలునూ!

ఉత్తరాదివారు జరుపుకునే పండుగలలో నన్నాకర్షించినది "రక్షాబంధనము" జీవితరంగంలో ప్రవేశించే యువతీ యువకుల, బాలబాలికలలో సోదర, సోదరీ భావాన్ని పెంపొందింపజేసి, వారిమనస్సులు నిర్మలంగా, నిశ్చలంగా ప్రకాశించడానికి సహాయపడి ఆవేశపూరితాలయిన వారిమనస్సులను ఒక పవిత్ర బంధంతో బంధించే ఈ పండుగ నిజంగా ఎంత మనోహరమైనది. ఆవేళ ఎవరైనా సరే సోదరునిగా భావించేవారికి రక్షాబంధనం చేతికి కడుతూ వారిహృదయాలనుకూడా పవిత్ర అనురాగ బంధంతో బంధిస్తారు, సోదరీమణులు! అపుడా సోదరుడు ఆ చెల్లెలి చిన్నారికోరికను అడిగి తెలిసికొని తీర్చటానికి ప్రయత్నిస్తాడు. బహుమతితోపాటు సోదరీప్రేమపొంగే తన బంగారు హృదయపాత్ర నందిస్తాడు. ఆలెగ్జాండరు సతి పురుసోత్తమునికి రక్షాబంధనకట్టి యుద్ధరంగంలో తనపతి ప్రాణాలను కాపాడవలెనని కోరి అలా మాట తీసుకోవడం అందరికీ తెలిసిందే!

పుట్టినరోజుపండుగ వ్యక్తిగతమైనది. మన జీవితాధ్యాయంలో ఒక అమూల్య పుట జరిగిపోయిందని జ్ఞప్తిచేసి, మనలను కార్యోన్ముఖులుగాచేస్తుంది ఈ పండుగ. ఈనాడు క్రొత్తబట్టలు ధరించటమూ, విందులు జరుపుకోవటమేకాక, "మనం ఎంత అభివృద్ధిని సాధించాం? మన భవిష్యత్తు ఉజ్వలంగా ప్రకాశించటానికి, జీవితమార్గం నిష్కంటకంగా సాగిపోవటానికి ఎంత కృషి సల్పాం?" అని పునరాలోచించుకోవాలి. ఇలాంటి ఆత్మవిమర్శనే అభివృద్ధికి దారితీస్తుంది. నూతనసంవత్సరంలో అడుగిడుతున్న మనం ఆరోజున ఉన్నతాశయాలతో, ఉత్తమభావాలతో ముందుకు సాగిపోవడానికి కొన్ని శపథాలు తీసుకోవాలి. భావిజీవితం నక్షత్రమంగా, కమ్మని గీతంగా మారటానికి తగినకృషి చేయుటానికి గాను కొన్ని ప్రణాళిక లేర్పరుచుకోవాలి. నూతనోత్సాహంతో, నవనవోన్మేషమైన పట్టుదలతో అకుంఠిత దీక్షతో ముందుకు సాగిపోవటానికి నిర్ణయాలు చేసుకోవాలి. ఇలాంటి నిర్ణీతశపథకాలునేర్పరచుకొని, ఆలాగే సాగిపోవడానికి ప్రయత్నించినపుడే వారి భవిష్యత్తు దేదీప్యమానంగా ప్రకాశిస్తుంది. ఇలాగ పుట్టినరోజు పండుగలను జరుపుకున్నపుడే మన జీవితం ఒక నందనవనంగా, సుఖశాంతులు వెల్లివిరిసే వెన్నెల బాటగా వెలుగొందుతుందంటాను. అపుడే కలలోని కమ్మని భవిష్యత్తు, అందరూ అభిలషించే ఆనందమయజీవితం చేతికి అందుతుందంటాను. అపుడే మనజీవితం అనురాగప్రవంతులను చిమ్మే మధురగేయంగా మారిపోతుం దంటాను. మరి అవునంటారా... మీరే మంటారు............?

తొందరపాటు

ఒకప్పుడు కృష్ణాపురంలో ఒక జమిందారు వుండేవాడు. అతనిభార్య సీతమ్మ. ఆ దంపతులిద్దరు కూడ చాల మంచివారు. వాళ్ళింట్లో నమ్మకమైన ఒక నౌకరు ఉంటుండేవాడు. అతని పేరు రామయ్య. అతని కూతురు లచ్చి కూడ జమిందారు గారింట్లోనే దాసిగా పనిచేస్తుండేది.

కొంతకాలానికి ఆ దంపతులకు లేక లేక ఒక చిన్నారి పాప పుట్టింది. ఆ దంపతుల ఆనందానికి అంతేలేదు. ఎంతో గారాబముగ పెంచబడుతున్న ఆ పాపను లచ్చే ఆడిస్తుండేది.

ఒకనాడు జమిందారుగారు దగ్గరలో ఉన్న పట్నానికి పనిమీద వెళ్ళారు. లచ్చి పాపను



సావిట్లో ఆడిస్తుండగా సీతమ్మగారు వచ్చి పాపను చూసి ఆతర్వాత గాభరాగా లచ్చివైపు "ఏమే లచ్చీ! అమ్మాయి మెళ్ళో హారమేదే?" అని అడిగింది. లచ్చికూడా వెంటనే పాప వైపు చూసింది. మెడ బోసిగా ఉంది హారం ఏమైపోయిందో అనే భయంతో బిక్క మొహం వేసింది. దాంతో సీతమ్మ గారు లచ్చిని దోషిగా యెంచి "ఓసీ నీ దుంపతెగ! యింత అఘాయిత్యము చేస్తావుటే? ఏడీ? మీనాన్న ఏడీ?" అని రామయ్యను పిలిపించి "చూశావా?రామయ్యా! నీ కూతురెంతకు తెగించిందో? అది మాపాప మెడలోని హారాన్ని దొంగిలించింది", అనింది.

దాంతో రామయ్య సీతమ్మగారితో "అమ్మా! నా కూతురు అటువంటిది కాదు. మీరు తొందరపడుతున్నారేమో!" అని అన్నాడు. కాని సీతమ్మగారు వినిపించుకోకుండా లచ్చి వైపు తిరిగి "తప్పకుండ నీవే తీసుంటావు. మాఉప్పుతిని మాకే ద్రోహం తల పెడ్తావా? ఛీ! కృతఘ్నురాలా! నీ మొహము చూడకూడదు, ఫో" అంటు ఇంట్లోకి వెళ్ళి పోయింది.

ఈ మాటలు లచ్చి గుండెల్లో బాకుల్లై గుచ్చుకొన్నవి. తండ్రి కూతుళ్ళిద్దరు బాధతో ఇంటిముఖం పట్టారు.

మరుసటి దినము ఉదయము జమీందారుగారు ఇంటికి తిరిగి వచ్చారు. రాగానే భార్యను పిలిచి "ఇదుగోనే, నిన్న అమ్మాయి మెడలోని హారాన్ని తీసుకెళ్ళి, అందులో పోయిన రెండు రాళ్ళను వేయించాను. నువ్వు మొన్నెప్పుడో వేయించమన్నావుగా. నువ్వు పనిలో ఉన్నావని చెప్పకుండానే తీసుకు వెళ్ళాను." అంటూ హారాన్ని ఆమెకిచ్చాడు. దాంతో సీతమ్మగారు తాను చేసిన పొరపాటును గ్రహించింది. తరువాత జరిగిన విషయమంతా తన భర్తతో చెప్పింది. జమీందారు గారు చాలా బాధ పడ్డారు.

వెంటనే ఇద్దరు రామయ్య ఇంటికి వెళ్ళారు. అక్కడ, నిందావమానములను భరించలేక, బావిలో పడి చనిపోయిన లచ్చిశవముమీద పడి ఏడుస్తున్న రామయ్యను చూచారు.

రామయ్య జమీందారు దంపతులను చూసి "చూశారా బాబు? మీ తొందరపాటుకు నా లచ్చి బలై పోయింది", అన్నాడుదీనంగా.

—యం. సుధీర్ బాబు.

చిట్టికథ :

ఏంచేసినా మారరు

ఓ చిన్న మేకకి, వాళ్లకి ఆజన్మ విరోధయిన తోడేలు దర్శన మిచ్చింది. ఓరోజున దాన్ని చూడంగానే మేకకి కాళ్ళూ, చేతులూ చల్లబడ్డా పైకి మాత్రం గంభీరంగా "తోడేలు మామా? నువ్వి మధ్య ఫ్లూటునేర్చుకున్నావటగా? ఏదీ కాసేపు వాయించుదూ? హాయిగా విన్నాకే చస్తాను నీచేతిలో" అంది. సరేనని తోడేలు ఫ్లూటు వాయించిపారేస్తుంటే మేక డాన్సు ప్రారంభించింది మహదానందంగా. ఈ హంగామాకి ఆ అడవిలోని కుక్కలన్నీ పరిగెత్తుకుంటూ వచ్చాయి అర్జెంట్‌గా. కానీ తోడేల్ని చూసి హడిలిపోయి ఆ మేకదార్ని మేక నక్కడే ఉండనిచ్చి వకటే పరుగు పుచ్చుకున్నాయి. తన ఫ్లూటు గానానికి ఫుల్‌స్టాప్ పెట్టి తోడేలు మేకవంక నువ్వు మొదట చెప్పినట్టు నాచేతిలో చావు మన్నట్టు చూస్తూ "ఇప్పుడు నేను గనుక కసాయితనంగా ప్రవర్తించకపోతే ఫ్లూట్ వాయిద్యంలో పేరు తెచ్చుకోలేను సుమా!" అంటూ మేకని పట్టుకుంది.

దుర్మార్గులముందు ఏం చెప్పినా, ఏం చేసినా మారరుగదా!

— ఏ. శారదారాణి

అడ్రసు మార్పు

నెం. 408 మిస్ ఎస్. శశి, కేరాఫ్ శ్రీ ఎస్. ఆర్. మోహనరావు. 22—227.బుట్టాయి మచిలీపట్నం—ఇది చెల్లి కొత్త అడ్రసు. ఇక్కడికే వ్రాయండి.

కలం స్నేహితులు

కొత్త సభ్యుల పేర్లు

436. బాదుగున్నల భాస్కరరావు కేరాఫ్ శ్రీ బాదుగున్నల గవరయ్య ఆరండల్‌పేట, నరసరావుపేట, పోస్టు, గుంటూరు జిల్లా. సరదాలు, కథారచన, చిత్రలేఖనం, ఆటపాటలు, పుస్తకాలు చదువుట విజ్ఞాన విషయాలు తెలుసుకోవడం (బదర్! వయస్సు చెప్పలేదు. సారీ.

437. కె. ఇందిరాదేవి, కేరాఫ్ శ్రీ కె. కృష్ణమూర్తి బి. ఎ., రిటైర్డ్ సబ్ రిజిష్ట్రార్ సూర్యారావుపేట, కాకినాడ — హాబీలు, రేడియో వినుట, హిందీ సినిమాలు చూచుట పిక్‌నిక్‌లకు పోవుట, మాలతక్కయ్య జవాబులు, వ్యాసాలు చదువుట నాకిష్టం. సోదరులతో మాత్రమే కలం స్నేహం చెయ్యగోరుతున్నాను. వయస్సు, చదువు కూడా చెప్పివుంటే సుమారుగా ఆ వయస్సు వారే అంత చదువు చదివిన వారేస్నేహం చెయ్యడానికి వీలిచ్చి వుండేదికదా!

438. మిస్ పి. సుమతి కేరాఫ్ పి. పద్మనాభరావుగారు, సర్కిల్ పేట, మచిలీపట్నం,— వయస్సు 19 సం. మంచి మంచి నవలలు, డిటెక్టివులు, చదువుతాను. తోటపని అంటే చాలా యిష్టం. నాకుకుమారి ఎ. శారదారాణి (విజయవాడ)తో స్నేహం చెయ్యాలని కోరిక. ఆడపిల్లల స్నేహమే కావాలి. బి. ఎస్. సి. అయ్యాక ఎం. ఎస్. సి. కూడా చదువుతాను. తోటపని అంటే ఇష్టం "నువ్వు శారదారాణి విషయంలో వ్రాసినవి అన్నీ వివరిస్తూ చెల్లికి ఉత్తరం రాశాను. అవన్నీ తనకు తెలుసు నంది. నీతో స్నేహం చెయ్యమని కూడావ్రాశాను.అయితే మువ్వు నానవలలు విపరీతంగాచదువుతా వన్నమాట. సంతోషం."

439. కె. వి. వి. కె. దుర్గాప్రసాద్,కేరాఫ్ శ్రీ జి. నరసింహమూర్తిగారు ఇన్‌కంటాక్సు ఆడిటర్, రెడ్లంవారి వీధి కాకినాడ, ఎల్. ఇ. ఇ సెకెండ్ ఇయర్ ఆంధ్ర పాలిటెక్నిక్‌లో చదువుతున్నాను. హాబీలు క్రికెట్ ఆడుట, రేడియో వినుట, ఇంగ్లీషు నవలలు చదువుట, సినిమాలు చూచుట మొదలగునవి. నా వయస్సు 17 సం. అక్కయ్యలు, చెల్లెళ్ళు ఎవరైనా ఉత్తరాలు వ్రాస్తే సంతోషిస్తాను.

440. ఇందుకూరి శారద, కేరాఫ్ శ్రీ ఇందుకూరి సూర్యనారాయణ రాజుగారు,జిన్నూరు నర్సాపురం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా మెట్రిక్ ప్యాసైనాను. కలం స్నేహం, నవలా పఠనం, కథారచన, హిందీ తెలుగు సినిమాలు చూచుట, రేడియో వినుట, ఎంబ్రాయిడరీ ఇవి నా ముఖ్యమైన సరదాలు. స్నేహితుర్లా ఉత్తరాలు వ్రాసే వారందరికీ జవాబులిస్తాను "పర్సనల్‌గా నాకు ఉత్తరాలు వ్రాయాలని వుందా? సందేహంవేం? వ్రాయుము."

441. పేరూరి సుబ్రహ్మణ్యమూర్తి, పాయకరావుపేట, విశాఖ జిల్లా, వయస్సు 17 సం. పత్రికలకు రచనలు పంపుట, సినిమాలు చూచుట, బొమ్మలు వేయుట, నా సరదాలు.

442. భావరాజు సూర్యకుమారి, కేరాఫ్ శ్రీ భావరాజు రామచంద్రరావుగారు. ఎ. బి. బి. ఎస్. "శ్యామల" దానవాయిపేట, రాజమండ్రి. వయస్సు 13 సం. ఒకరిని ఏడిపించడం, చాలా యిష్టం. వీణ నేర్చుకొనుట యిష్టం. సినిమా అన్నా, సినిమాపాటలన్నా బాలా ఇష్టం సంగీతమంటే మరీ యిష్టం. "నాకు ఒకరిని నవ్వించడమంటే చాలా యిష్టం సుమా"

443. ఎ. ఆంజనేయులు, కేరాఫ్ శ్రీ ఎ. శ్రీనివాసరావు ఎం.ఎ.బి.ఇడి., హెడ్ ఆఫ్ ఇంగ్లీష్ డిపార్టుమెంటు, గవర్నమెంటు ట్రైనింగు కాలేజి, ప్రకాష్‌నగర్ రాజమండ్రి, వయస్సు 21 సం. ఇక్కడి గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీలో బి. ఎస్. సి. ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. గ్రూపు ఎం. పి. సి. పార్టు వన్ ప్యాసైనాను. గ్రూపుకు 1962 మార్చిలో వెడతాను. బిల్డింగు డ్రాయింగు, కార్పెంటర్లు బిల్డింగు మాడలింగులో చాలా పరిజ్ఞానం వుంది. బి. ఎస్. సి. తర్వాత ఆర్కిటెక్చరల్ ఇంజినీరింగు చదవాలని వుంది. ముఖ్యంగా కాలేజి విద్యార్థులతో స్నేహం చెయ్యాలని కోరిక.

444. టి. సీతాదేవి, డాక్టర్ టి. సుబ్బారావు గారింటికి దగ్గరగా, పార్కు రోడ్డు, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, వయస్సు 16 సం. ఈఏడు మెట్రిక్యులేషన్ పరీక్షకు వెడుతున్నాను. చిత్రలేఖనం, ఎంబ్రాయిడరీ, శరత్ నవలలు అంటే యిష్టం, ఆదివారం ఫిలిం రికార్డుల కొరకు ఎదురు చూస్తాను. హిందీ పాటలు వింటూంటే అన్నం కూడా అక్కరలేదనిపిస్తుంది. నేను సోదరీమణులతో మాత్రమే స్నేహం చేస్తాను. కలం స్నేహితులతో ఉత్తరాలు వ్రాసి వారి జవాబులు చూసి మురియటం యిష్టం.

44 . ఏ. అంజనరావు, సెకెండ్ ఇయర్ బి. ఇ. రీజినల్ ఇంజినీరింగు కాలేజి హాస్టల్, వరంగల్, పాటలు వినుట, కలం స్నేహం, బాతాఖానీ, సినిమాలు నా సరదాలు.

446. ఎం. కమలాదేవి, కేరాఫ్ శ్రీ ఎన్. గణపతిరావుగారు కొల్లూరు, తెనాలి తాలూకా గుంటూరు జిల్లా, వయస్సు 14 సం. పత్రికలు నవలలు చదవటం,రాజకీయాలు తెలుసుకొనటం, నా సరదాలు. ఆడపిల్లలతోనే స్నేహం కోరుతున్నాను. ఆడపిల్లలు ఇంజినీరింగు చదువవచ్చు.

వింత ప్రశ్నలు

(1) నేను 7 అక్షరములవారునై యున్నాను.
నా 1వ అక్షరము వసుమతిలో వున్నది భువిలో లేదు.
నా 2వ........హారములో...దండలో ......
నా 3 వ.,.....తమలో.....మద్దెలలో........
నా 4వ.....లింగములో...శివునిలో ....
నా5వ....పురుషునిలో...మగవానిలో........
నా6వ .....కరములో.......చేతిలో ....
నా7వ....జగడములో.......తగవులో.......
నా నామమేమి.?

(2) ఒంట సారములేదు. ఒడలెల్లనిండెః
పండ్లు వేరెడేసి దంతముల బోలు..
తనకు ప్రాణములేదు తగిన జీవుజంపు:
దీని భావ మేమి చిట్టి చెల్లీ?

(జవాబులకు 5 వ కాలం చూడండి)

కూర్పు : ఇబ్రహీం బేగం, నిడుబ్రోలు.



ఏకాదశ స్కంధము

(గత ఆదివారం సంచిక తరువాయి)

ఆ ప్రశ్నకి చమసుడు అనే ఋషభనందనుడు ఇలా చెప్పాడు:

పురాణ పురుషుడైన ఈశ్వరుని ముఖంనుంచి సత్వ గుణ ప్రధానులైన విప్రులు, సత్వరజో గుణప్రధానులైన క్షత్రియులు బాహువులనుంచి రజస్తమోగుణసంయోగంతో వైశ్యులు ఊరువులనుంచీ, కేవలం తమోగుణబలంతో శూద్రులు పాదాలనుంచీ జన్మించారు. ఇది చాతుర్వర్ణ్యం గుణవిభాగంతో ఏర్పడినవిధం. అలాగే వారికి కర్మలుకూడా విధించబడ్డాయి.

వీరిలో సర్వ ప్రాణులకూ ఆత్మ అయిన యీశ్వరుణ్ణి ఎవరు సేవించరో, కీర్తించరో, యీశ్వర కథలు వినరో వారు ఏ వైదిక కర్మలు చేసినా ముక్తులుకారు సరేకదా పతితులై పోతారు.

స్త్రీలు, శూద్రులుమాత్రం హరికథలను వింటూ, హరిని సేవిస్తూ ముక్తి పొందడానికి యోగ్యులవుతారు.

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు హరి పాదసన్నిధిని పొందడానికి తగిన అధ్యయనాదికమైన అర్హత కలిగికూడా మూఢులై చెడిపోతారు.

మేమే పండితులమనీ, మేము చెప్పునదే వేదం అనీ, అన్నీ మాకు తెలుసుననీ విద్యచేతనూ సంపద చేతనూ, రూపబల కర్మలచేతనూ గర్విష్ఠులై ఆత్మజ్ఞానం లేక పై మెట్టురూ అధః పతితులై పోతారు.

హరి భక్తులను ఆక్షేపిస్తూ, వేదార్థాలు తలక్రిందులుచేస్తూ, డాంభిక వేషభాషలతో, కపటాచారాలతో లోకాన్ని వంచిస్తూ, పశుహింస హింస కాదని వాదిస్తూ, మద్యపానం, మాంస భక్షణం, కామతృప్తి ప్రధానంగా అహంకార మమకారాలు ఆవరించి జ్ఞానశూన్యులై— స్త్రీలోలురై చెడిపోతారు.

ఇల్లు, తోట, దొడ్డి, పిల్లలు, స్త్రీలు ధనం, సంపద ఇదే పరమార్థంగా బంధంలోంచి బయట బడడానికి ఉపాయం చూసుకోక సంసారంలోచుట్టుకొని కొట్టు కుంటూ ఉండేవారు జడులు కాక బుద్ధిమంతు లౌతారా? అలాటి వారికి చర్వి చర్వణంగా జన్మపరంపరమునకు తాడులాగా తగులుకొని వస్తూనే వుంటుంది.

ఒకరు చెప్పితే వినక, తాము ఊహించుకోక అంతా తెలిసినట్టు మిడిసిపడుతూ అరచేతిలో స్వర్గం అనుభవిస్తున్నట్టు మాటాడుతూ, ముక్తి మార్గాన్ని నిందిస్తూ, హరిభక్తిలేక పశువులాగా ప్రవర్తించే వాడు దుర్గతికిపోతాడు.

యీ బంధం పుటుక్కున తెంపుకుని శాశ్వతానందకందమైన ముక్తి ధామం చేరుకోవాలంటే హరి భక్తి ఒక్కటే ప్రధానమైన ఆలంబనం.

అని చెప్పగా విని నిమి

మహాత్ములారా:

మీరు చెప్పిన దంతా హృదయంగమంగా ఉంది. సరే కాని పరాత్పరుడైన యీశ్వరుడు ఏ కాలంలో, ఏ రూపంలో, ఏ పద్ధతిగా అర్చితుడైనాడు? ఆపేరేమిటి? ఉనికి ఎలాటిది? అది సెలవీయండి. అని అడిగాడు. అప్పుడు వారిలో కరభాజనుడు అనే ముని యిలా చెప్పాడు:

రాజా!

కృతత్రేతాద్వాపర కలి నామాలతో కాలం నాలుగు యుగాలుగా ప్రవర్తించింది.

కృత యుగంలో హరి తెల్లని మైచాయ, నాలుగు చేతులు కలవాడై ఉంటాడు. జటా వల్కలాలు, కృష్ణాజినం, జపమాల, దండకమండలాలు ధరించి ఉంటాడు. కేవలం తపస్సు, ధ్యానం, అనుష్ఠానం కలిగి శుద్ధమనస్కులైన వారు ఆ దేవుణ్ణి హంసుడు, సుపర్ణుడు, వైకుంఠుడు, ధర్ముడు, యోగీశ్వరుడు, అమలుడు, ఈశ్వరుడు, పురుషుడు, అవ్యక్తుడు, పరమాత్ముడు అని దివ్యనామాలతో కీర్తిస్తారు.

త్రేతాయుగంలో రక్త వర్ణుడు, చతుర్బాహుడు, అయి మూడు గుణాలూ దీక్షాంగభూతములైన మేఖలనామాలుగాధరించిఉంటాడు. హిరణ్యకేశుడు, వేదత్రయమూర్తి, స్రుక్స్రువం మొదలైన హోమసాధనాలు కలిగి ఉంటాడు. ఆ దేవుణ్ణి ధర్మిష్ఠులైన బ్రహ్మనాదులు విష్ణువు యజ్ఞుడు, పృశ్నిగర్భుడు, సర్వదేవుడు, ఉరుక్రముడు, వృషాకపి, జయంతుడు, ఉరుగాయుడు అనే దివ్య నామాలతో యజ్ఞాలు చేస్తూ వేదోక్త పద్ధతిలో ఆరాధిస్తారు.

ద్వాపరయుగంలో హరి శ్యామలగాత్రుడు, పీతాంబరుడు, చక్రాద్యాయుధధారి, శ్రీవత్స కౌస్తుభవనమాలికా భరణుడు, ద్విభుజుడు, పార్థివోపలక్షణశోభితుడై ఉంటాడు. ఆ దివ్య పురుషుణ్ణి రాజాధి రాజులూ, ఆత్మవేత్తలు కూడా

వాసుదేవ! సంకర్షణ! ప్రద్యుమ్న! అనిరుద్ధ! భగవానుడా! నమస్కారం!

నారాయణ! ఋషభావతార! మహాపురుషా! విశ్వేశ్వరా! విశ్వమయా! సర్వ భూతాత్మా! నమోవాకం!

అని స్తుతిస్తారు.

కలియుగంలో విరాట్పురుషుడు కృష్ణవర్ణుడై కృష్ణుడనే పేరుతో అవతరించి ఉంటాడు. ఆ మహాత్ముడు యీ లోకంలో అవతరించగానే వైకుంఠంలో ఉండే ఆదేవదేవుని ఆయుధాలూ సిరిసంపదలూ, అలంకారాలూ, అనుచరులూ ఎప్పుడూ అనుసరించే ఉంటారు.

ఆ దేవదేవుణ్ణి శ్రీకృష్ణుణ్ణి వివేకంకల సాధువులందరూ వివిధములైన అర్చనలతో, నామసంకీర్తనలతో, స్తోత్రాలతో సేవిస్తారు.

ఆశ్రితుల అభీష్టం ప్రసాదించి, సమస్త విఘ్నాలూ చెదరగొట్టి, అవమానాలను అణచివేసి, తీర్థభూతుడవై ఉండే శ్రీకృష్ణ! నమస్కారం.

ఆర్తులై భృత్యులైనవారి బాధలను పోగొట్టేవాడు, భవకమలసంభవుల స్తోత్రాలకు పాత్రుడు, శరణ్యుడు, ప్రణతపాలకుడు, సంసార సముద్రనౌక, అయిన మహాపురుషా! నీపాదారవిందాలకు అభివందనాలు.

దేవతలకు కూడా విడువడానికి మనసురాని విశాలసామ్రాజ్యాన్ని పితృవాక్యపరిపాలనకై గడ్డిపోచలాగా విడిచిపెట్టి అడవికి వెళ్ళిన ధర్మపాలకా!

ఇల్లాలు కోరిన బంగరు లేడిని పట్టేమిషతో రాక్షస వంశనాశన మహా నాటకానికి నాంది చదివిన విశ్వనాటక సూత్రధారీ! నీపాదారవిందాలకు అభివందనాలు.

అని కలియుగంలో భక్తిపరాయణులై శ్రీహరిని ప్రజలు కీర్తిస్తారు. హరి ఆయా యుగధర్మాలను అనుసరించి రూపాలు, నామాలూ కలవాడై అవతరిస్తూ ఉంటాడు. అలాగే తన భక్తులకు సకలశ్రేయస్సులూ సమకూరుస్తాడు.

అయితే ఒక విశేషం ఉంది. నాలుగు యుగాలలో కలియుగాన్ని అర్యులు చాలా మెచ్చుకుంటారు. మిగిలిన యుగాలలోకంటె కలియుగంలో పుట్టినవాళ్ళు హరినామ సంకీర్తనం మాత్రమే సాధనంగా ముక్తిని పొందడానికి అవకాశం ఉంది.

రాజా!

అంతం లేని యీ సంసార సముద్రంలోపడి మునిగి తేలుతూ గట్టుకి చేరలేక గుక్కిళ్ళు మింగుతూ భ్రాంతితో కొట్టుకుంటూన్న వాడికి కేవలం హరినామ సంకీర్తనంతో ముక్తి సులభసాధ్యం అవుతూందంటే అంతకంటె కావలసేదీ, రావలసేదీ మహాలాభం యింకేముంది? ఏమంటావు? కనకనే ప్రజలు కలియుగంలో పుట్టడం అంటే ఎక్కువ యిష్టపడతారు. యజ్ఞాలూ, యాగాలూ, దానాలూ, ధర్మాలూ, జపాలూ, తపాలూ, ఉపవాసాలూ లాంటి బాధలు ఏవీ పడనక్కర లేదుకదామరి. సులభసాధనం భక్తి, అది ఉంటే ముక్తియిట్టే లభిస్తుంది. అందరూ నారాయణపరాయణులై పరసామ్రాజ్యాన్ని చేరుకోవచ్చు.

కలియుగంలో కొన్ని కొన్ని ప్రదేశాలు మరీ పావనములు. చెప్తున్నాను విను.

ద్రవిడ దేశంలో తామ్రపర్ణి, కావేరి, కృతమాల మొదలైన మహానదులున్నాయి. ఆ నదులలో స్నానం చేసినవారు పవిత్రభావాలు కలవారవుతారు. అంతేకాక అక్కడ యథావిధిగా పితృతర్పణాదికం చేస్తే దేవర్షి పితౄణ విముక్తులవుతారు. విష్ణుభక్తులై విష్ణువునకు ఆప్తులౌతారు. వారు లౌకికంగా ఏలాటితృష్ణా లేక భేదబుద్ధి లేక సమదర్శనులై, హరి సేవాధురీణులై, హరిప్రీతులై హరిసాయుజ్యం పొందుతారు. అని కరభాజనుడు చెప్పాడు.

ఆ ఋషభనందనులు చెప్పిన భాగవత ధర్మాలూ, భగవానుని అవతార విశేషాలూ సంతృప్తిగా విని నిమి ఆనందభరితచిత్తుడై పరమభక్తితో భగవత్ప్రతిబింబాల్లా భాసిస్తూన్న ఆమునులను పూజించాడు. వారు నిమి భక్తితాత్పర్యాలకు సంతృప్తులై 'భద్రమస్తు' అని దీవించి అంతర్ధానం పొందారు.

తరువాత విదేహుడు నిమి ఋషభనందనులు ఉపదేశించిన భాగవత ధర్మాలను నవంచేస్తూ జ్ఞానయోగియై ముక్తసంగుడైన, హరిభక్తుడై కైవల్యం పొందాడు.

అని నారదుడు చెప్పి

వసుదేవా!

నీవుకూడా యీ ధర్మాలను అనుసరించి ప్రవర్తించు. ముక్తసంగుడవై వాసుదేవ భక్తిపరుడవై శ్రద్ధాయుక్తుడవై హరిని ఆరాధిస్తే పరమపదం పొందగలవు. మీ దంపతులకు లోకంలో వారికంటె ప్రత్యేకత ఉంది.

భగవానుడు ఈశ్వరుడు హరిమీకు కొడుక అవడం మీ అదృష్టం ఏమని వర్ణించేదయ్యా మీకీర్తి భువనమంతటా పున్నమవెన్నెలలా వ్యాపించిందికదా! యీశ్వరుడు కొడుకు అనే ప్రేమతో, లాలిస్తూ, పోషిస్తూ, కలిసి భుజిస్తూ, మాటాడుతూ, స్పృశిస్తూ, తనవితీరా చూస్తూ, కవుగలించుకుంటూ ఆ దేవదేవుని నిత్యసంబంధంతో ఆనందంచే మహాభాగ్యం మీయిద్దరికే కలిగింది.

దుష్టులను శిక్షించడానికీ, శిష్టులను రక్షించడానికీ, ధర్మస్థాపనకూ సర్వేశ్వరుడు హరి మీ కొడుకై పుట్టాడు. ఆ యీశ్వరుణ్ణి పగబట్టి ఎదిరించి శిశుపాల జరాసంధాదులు ముక్తిపొందారు. మీరు కన్నతల్లిదండ్రులు కైవల్యం పొందడానికి ఆశ్చర్యం ఏముంది? కనక ఇక కృష్ణుడు 'కొడుకు అనేభావం విడిచి 'సర్వేశ్వరుడు అనేభావంతో సేవించు. మీయిద్దరూ సులభంగా ముక్తులవుతారు.

అనిచెప్పగా దేవకీవసుదేవులు ముగ్ధులై, స్నిగ్ధమైనభక్తి భావంతో మనసాకృష్ణుణ్ణి ధ్యానించి నమస్కరించారు. అప్పటినుంచి కృష్ణుని పై పుత్రమోహం విడిచి సర్వేశ్వర భావం కలవారయారు.

అని శుకుడు పరిక్షిత్తుకు చెప్పి

యీ యితిహాసాన్ని భక్తి శ్రద్ధలతో చదివేవారూ వినేవారూ వ్రాసేవారున్నూ సర్వ పాప విముక్తులై అజ్ఞాన పరిత్యక్తులై ఆత్మత్వం పొందుతారు. అని చెప్పగా విని పరిక్షిత్తు

శుక యోగీంద్రా!

తరువాత శ్రీకృష్ణుడు చేసిన పనులేమిటి? బల గర్వాంధులైన తన వారిని శ్రీకృష్ణుడు సంహరించిన విధమేమి? అది వినిపించవలసిందని —అన్నాడు. అనగానే శ్రీ శుకుడు తరువాతి వృత్తాంతం యీవిధంగా చెప్పాడు.

బ్రహ్మాది దేవతలు ద్వారకకు వచ్చుట

యాదవులు బలోద్ధతులై గట్టు తెగిన సరస్సులు లాగా ప్రవర్తిస్తున్నారు. పిల్ల పుల్లింత ఎలా కట్టుతుందా అని కృష్ణుడు అనుకుంటున్నాడు. అంతలో ముసలం పుట్టడం దానిని ఉగ్రసేనుడు అరగతీయించి సముద్ర జలాలలో కలిపించడం తెలిసింది.

'ఆఁ — దారి ఏర్పడ్డాది'—అని అనుకున్నాడు కృష్ణుడు.

అంతలో బ్రహ్మాదులు దేవతలు శ్రీకృష్ణుణ్ణి వైకుంఠానికి దయచేయ వలసిందని ఆహ్వానించడానికి ఆలోకాలనుంచి బయలుదేరారు.

సనకసనందనాదులతో బ్రహ్మ భూత గణాలతో శివుడు మరుద్గణంతో స్వర్గాధిపతి యింద్రుడు బయలుదేరారు. వారితో ఆదిత్యులు వసువులు సుర వైద్యులు ఋభువులు విశ్వేదేవతలు పితృదేవతలు రుద్రులు అనుసరించారు. వారితో సురలు కిన్నరులు కింపురుషులు గరుడులు సిద్ధులు సాధ్యులు చారణులు గుహ్యకులు అప్సరలు గంధర్వులు కోలాహలంగా హరినామ సంకీర్తనం చేస్తూ వచ్చారు.

ఎంతకాలమో అయింది. వైకుంఠం వదిలి హరి సిరి సంపదలతో యీ లోకానికి వచ్చి దేవకీ వసుదేవుల తపఃఫలంగా యదువంశ ముక్తామణియై అవతరించాడు. వైకుంఠం వట్టిదై పోయింది. బ్రహ్మాదులకు హరి దర్శనం ఆకాశ కుసుమం అయింది. అయినా సర్వేశ్వరుడు భూలోకానికి వచ్చిన పని అయిపోయింది. ఇంకా యిక్కడ ఎందుకూ? మన ప్రభువును తోడ్చుకొని పోదాం! అని అనుకున్నారు బ్రహ్మాదులు. స్వార్థపరులు!

వచ్చేప్పుడే నందన వనంలో అప్పుడే పూసిన మందార పుష్పాలు పారిజాత ప్రసూనాలూ సంతాన కుసుమాలు కల్పక ప్రసవాలు హరిచందన పల్లవాలూ ఏంచి కట్టిన పువ్వులదండలు యింద్రుడు పసిడి పళ్ళెరాలలో ఉంచి రంభాదులు హస్తపద్మాలలో భద్రంగా పట్టించుకుని వచ్చాడు.

అందరూ అనుక్రమంగా ద్వారక ప్రవేశించారు. పారిజాత ప్రసవ పరిమళాలకూ కల్పకుసుమ సుగంధాలకూ మందార పుష్ప మకరందాలకూ ఆశపడి స్వర్గంలో ఉన్న గండుతుమ్మెదలు కూడా బారులుతీరి ఝూంకరిస్తూ రంభాముఖ సరోజంమీద ముసురుతూ దేవతలతో పాటు ఆవికూడా శ్రీకృష్ణుణ్ణి ఆహ్వానించడానికి వచ్చాయా అన్నట్టున్నాయి.

ద్వారకను చూడగానే బ్రహ్మాది దేవతలు ముగ్ధులై పోయారు. ద్వారక యావత్తూ శ్రీకృష్ణుని ప్రభావ ప్రాభవాల ముద్రనతో అపర వైకుంఠంగా ఉంది. సహవాసగుణం యిలాగే ఉంటుంది సుమా అన్నాడు శివుడు బ్రహ్మతో. ఆనందధామంగా ఉన్న ద్వారక వీథులు పరుసగా దాటి బ్రహ్మాదులు కృష్ణసౌధాన్ని చేరుకున్నారు.

మందస్మిత వదనార విందంతో శ్రీకృష్ణుడు దర్శనం అనుగ్రహించాడు. శ్రీకృష్ణుడు కూర్చున్న బంగారు గద్దెఅంతా సింగిరి వన్నెలతో నిగనిగలాడుతూంది.

బ్రహ్మాదులు స్వర్గంలోంచి తెచ్చిన పువ్వుల దండలతో శ్రీకృష్ణుణ్ణి అలంకరించి ఆ జగన్మోహనునికి తలలువంచి అభివాదాలు పలికారు.

ఆనంద చంద్రికలు వెల్లివిరిసే తెల్లనికన్నుల కలువలతో శ్రీకృష్ణుడు వారికి స్వాగతంచెప్పి ఆసనాలు వేయించాడు. కాని ఒక్కరూ కూర్చోలేదు. అందరూ కృష్ణునకు ఎదురుగా రెండు వరుసలుగా నిల్చున్నారు. వారిలో బ్రహ్మ ముకులిత హస్తుడై ముందు నిల్చొండి వాసుదేవుణ్ని ఇలా స్తుతించాడు.

బ్రహ్మ ముకుళితహస్తుడై ముందు నిల్చొండి వాసుదేవుని స్తుతించాడు

ప్రభూ!

నీ పాదపద్మాలకు వినయంయిమ్మై ఉన్న మా అభివందనాలు స్వీకరించు.

కర్మమయమైన సంసార పాశంనుంచి తప్పించుకోవాలనే వివేకంతో బుద్ధేంద్రియ ప్రాణ మనోవాక్కులతో ముముక్షువులు నిన్ను పరమపురుషుడుగా నమ్ముకుని మనః పీఠం మీద నిన్ను ప్రతిష్ఠించుకుని ధ్యానిస్తూ ఉంటారు. కాని వారికి భావన తప్ప నీదర్శనం లభించదు. మేము నిన్ను యీనాడు దర్శించ గలిగాము. ఎంత అదృష్టవంతులం! ఈశా!

గుణత్రయ సంజాతమైన మాయతో నీవు వ్యక్తమైన యీజగత్తునుసృష్టిస్తూ పోషిస్తూ హరిస్తూ ఉంటావు. కాని నీవు అవ్యక్తుడవు సృష్ట్యాదికార్యం చెయ్యాలనే యిచ్ఛ కలిగినపుడు ఆగుణాలతో లీనమవుతావు. నీశక్తిని ఎవరు

ఆరాధిస్తూ ఉంటారు. అలాటి నీపాద పద్మాలు మాదుఃఖాలను పోగొట్టి క్షేమం కలిగించవలసిందని ప్రొక్కుతున్నాము.

యజ్ఞ పురుషా!

ఆహవనీయాదికమైన అగ్ని కార్యాలలో పవిత్రహస్తులైన ఆరాధకులు నీ అనుగ్రహంకోసం నిన్ను యజ్ఞ పురుషుడుగా భావించి సంకల్పించి నీపాదాలకు అభివందనం సమర్పించుకుంటారు.

పరమ భాగవతులు వేసిన నీకంఠంలో ఉన్న వనమాల లక్ష్మీదేవికంటే నీకు ఎంతో యిష్టం. అలాటి యజ్ఞపురుషుడవు భక్తులకు నచ్చిన పుట్టనుమూ అయిన నీపాద పద్మాలు మా అశుభాలను పోగొట్టి క్షేమం కలిగించు గాక.

త్రివిక్రమా!

బలిబంధన కాలంలో సత్యలోకం వరకూ వ్యాపించి విజయ పతాక రూపంగా గంగను ముల్లోకాలకు ప్రవహింప చేసిన నీపాద పద్మం రాక్షసులకు భయంకరమూ దేవతలకు అభయంకరమూ భక్తులకు అనంతవర్ధనమూ అయి ప్రకాశించింది. అలాటి పాదపద్మం యీనాడు ఆనతుల మంయిన మహాపాపాలు నశింప చేసి మమ్మల్ని పునీతులను చేయుగాక అని నమస్కరిస్తున్నాము.

పురుషోత్తమా!

మావంటివారిని కూడా ముకుతాళ్ళతో బలిసిన ఎద్దులను వశంచేసుకుని యీడ్చుకొని పోతున్న కర్షకుడులాగా అదుపులో వుంచుకొని కాలరూపంగా ప్రకృతిపురుషులను మించి పైగా వుండి ఆడిస్తూన్న నీ పాదపద్మాలు మాకు మేలు కలిగించుగాక!

పురాణపురుషా!

ఈ దృశ్యమానమైన జగత్తు ఉదయానికి, ఉనికికి, సంహారానికి నీవే హేతువు. ప్రకృతి పురుషమహత్తత్వాలను నడిపించే కాలం నీవు. సంవత్సరాత్మకమై చాతుర్మాస్య సంజ్ఞకమై ఉండే కాలం నీవే కనుక ఉత్తమపురుషుడ వవుతున్నావు.

విరాట్పురుషా!

నీవల్లనే పురుషుడు వీర్యమును పొంది మాయాగుణవిశిష్టుడై హిరణ్మయమైన అండకోశమును సృష్టించుకొన్నాడు.

హృషీకేశా!

మాయావరణమైన యీ జగత్తుకి నీవే అధిపతివి. దీనిలో వచ్చే సుఖదుఃఖరూపములైన అర్థములను అనుభవిస్తున్నా వాటికి మూలమైన మాయను అంటక దూరంగా, చిదానందంగా ఈశ్వరుడవై నీవు వుంటావు. మిగిలిన జీవులు వాటిలో చిక్కుకొని పరిభ్రమిస్తూ వుంటారు. నీవు ఇంద్రియాధిపతివి కనక తప్పించుకోగలవు గాని ఆ శక్తి అన్యులకు ఎక్కడిది?

విశ్వేశా!

చిరునవ్వులతో పంచబాణుని బాణాలను పోలే చెలువుచూపులతో హావభావాలతో విలాసవిభ్రమాలతో పదారువేలమంది భామలు అందరూ ఏకమై కూడా నీ మనస్సును కరగింప లేకపోయారు. మని జితేంద్రియత్వం నీకే అలవడిం దనడానికి సందేహ మేముంటుంది?

పరమాత్మా!

అమృతప్రవాహాన్ని చిల్కించే నీకథలు నీ పాదపద్మమరందధార అయిన గంగాజలం తీర్థభూతములై ముల్లోకాలనూ పునీతములను చేస్తూ వుంటాయి (నీకథలు శ్రవణానందములై లోపల ప్రవేశించి నీ పాద తీర్థములైన గంగా జలాలు బాహ్యశరీరాన్ని స్పృశించి ప్రాణికోటికి అమృతత్వం, శుద్ధి కలిగిస్తూన్నాయి).

ఈ విధంగా దేవతలందరితో స్తుతించి పరమపురుషుణ్ణి శ్రీకృష్ణుణ్ణి బ్రహ్మ యిలా ప్రార్థించాడు:

ఈశా!

మునుపు మా ప్రార్థన మన్నించి జగన్మోహనమూ, భువనపావనమూ అయిన రూపం ధరించి, యదువంశంలో నాయకమణివై అవతరించావు.పరాక్రమబద్ధములై నవిలాసములు

బ్రహ్మాదుల ప్రార్థన విని శ్రీకృష్ణుడు ఆదరంగా వారిని చూసి మందహాసంగా అభినందించి—

కమలసంభవా!

విన్నాను. మీమాటలు సంపూర్ణంగా గ్రహించాను. నిజమే. నేను మానవరూపంతో అవతరించి చేయవలసిన పనులు అయిపోయాయి. భూభారం తీరింది. ఇదిగో! యీ యాదవులు వీర్య శౌర్య సంపత్తులతో మత్తులై లోకక్షేమానికి గొడ్డళ్ళలాగా అయిపోయారు. గట్టు తెగిన సముద్రంలాగా పెచ్చురేగి పోతున్నారు. ఈ గరిష్ఠుల్ని కండకావరం కడికండలుగా చేసి శాస్తి చేయడం నావల్లనే అవాలి. నా సంకల్పానికి ప్రోద్బలంగా విప్రశాపం వచ్చిపడింది. యాదవ వంశదాహనాటకానికి సాధుశాపం నాంది. వీళ్ళందరూ కళ్ళమూయగానే నేను అక్కడికి వస్తాను.

అని అనగా బ్రహ్మ శ్రీకృష్ణుణ్ణి నమస్కరించి, దేవగణాలతోసహా సెలవుతీసుకుని వెళ్లిపోయాడు.

తరువాత అచిరకాలంలోనే ద్వారకలో ఉత్పాతాలు సంభవించాయి. పట్టపగలు కాకులు గుడ్లగూబలు, మహాకమోకలుగా మేడలమీద వాలి ఏడుస్తూన్నట్టు, వికారంగా కర్ణకఠోరంగా అరవ నారంభించాయి. గుర్రాలశాలలలో నిప్పు లేకుండానే గుర్రాలతోకలు భగభగమని మంటలతో కాలిపోయాయి. పొయ్యిలమీద ఉడుకుతూన్న అన్నం పొంగి నిప్పులలో పడి హుతం అయిపోయేది, లేదా దానంతటఅదే పలు రంగుల అన్నంగా మారిపోయేది. మధురమధురంగా పలికే చిలుకలూ, శారికలూ అపప్రలాపాలతో ఏడిచేవి. ఒక జంతువు కడుపున ఇంకోజాతి జంతువు పుట్టేది. ఇళ్లల్లో అక్కడికక్కడ నట్టింట నాచూ, కలువలూ పుట్టుకొని వచ్చేవి. సూర్యబింబంపైన ఆకస్మికంగా కావిరి కప్పుతూ వుండేది. ఎవరి ముఖాన చూసినా జీవకళ నశించి వెలవెలలాడేది. కృష్ణునకు యీ ఉత్పాతాల సమాచారం చెప్పాలని యదువృద్ధులు వచ్చారు. శ్రీ కృష్ణునకు తెలియదా, వారందరూ ఎందుకు వచ్చారో? సబహుమానంగా లేచి వారికి తగిన ఆసనాలు వేయించి కూర్చోండి అని చిరునవ్వుతో అన్నాడు. యాదవులు పెద్దలు కూర్చున్నారు. కృష్ణుని చిరునవ్వులో చల్లదనం లేదు. పైగా ఆదేదో నిస్సారంగానూ, నిరాశాసూచకంగానూ వుంది. ఒకరి మొగం ఒకరు చూసుకున్నారు. నోట మాట లేదు. కృష్ణుడు వారిస్థితి గ్రహించి తానే అన్నాడు.

యదువృద్ధులారా!

మీ రెందుకు వచ్చారో తెలుసుకున్నాను. భయపడి ప్రయోజనంలేదు. చూశారా మన ద్వారకలో ఏలాటి దుర్నిమిత్తాలు కలుగుతున్నాయో? బ్రతక తల్చుకున్నవాళ్ళు యిక యిక్కడ కసింత కాలమేనా ఉండడానికి ఆస్కారం నాకు కనిపించలేదు. ప్రభాసతీర్థం వినే ఉంటారు. మనం క్షణం ఆలస్యం చెయ్యకుండా అందరమూ అక్కడికి వెళ్లడం ఇప్పుడు చెయ్యవలసే పని. ఉన్న విషయం కూడా చెప్తున్నాను వినండి. యాదవవంశం విప్రశాపానికి గురి అయింది. దానికి యిక చెయ్యవలసేది ఆ తీర్థానికి వెళ్లి యథాశక్తిగా దేవపితృదేవ భూదేవులను యథావిధిగా అర్చించి దాన ధర్మాలు చెయ్యడమే. వారు సంతోషిస్తే యీ గుండంలోంచి పడవలో సముద్రాన్ని తరించేట్లు దాటగలం. ప్రభాసతీర్థంలో స్నానంచేసి దేవతా సమారాధన చేస్తే పాపక్షయం అవుతుంది.

(సశేషం)

ఆంధ్ర క్రైస్తవ బుక్ క్లబ్

బుక్ క్లబ్ చేరగోరువారు వెంటనే రూ 3/- లను ప్రెసిడెంటుగారికి పంపి చేరండి.

రూ. 3 కట్టండి. 4 పుస్తకాలు తెప్పించుకోండి.

ఎల్. ఎఫ్. నోల్ ప్రెసిడెంట్.

కాఫీ డీలర్లు!

సన్ బ్రాండ్ 100% శుద్ధమైన చికోరి (ఇండియా ప్రొడక్టు) మాత్రమే కొని వాడండి.

సన్ బ్రాండ్ చికోరిని మాత్రమే ఎందుకు ఏరి కోరు కొనాలో ఆరు ముఖ్యమైన కారణాలు.

రత్నం ఫుడ్ స్టఫ్ సప్లయి కంపెనీ (రిజిస్టర్డు)

పో. బా. నం. 103, ట్యుటికోరిన్.

Phone: 481. Grams: SUNCHICORY.

మా బ్రాంచి ఆఫీసు: ఉప్పులూరివారి సందు, విజయవాడ-1.

ఇతర డిపోలు: బెంగుళూరు - ట్రిచీ - సేలం.



బ్యాంకింగ్ దేశపు ఆదాయాన్ని వృద్ధిచేస్తుంది

పి. ఎన్. బి. దేశంలోని పరిశ్రమలకు, వ్యవసాయ, వాణిజ్యాలకు సేవచేస్తున్నది.

అన్నిరకాల బ్యాంకింగ్ సర్వీసులు అందుబాటులో వుండగలవు.

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1895 హెడ్ ఆఫీసు: న్యూఢిల్లీ

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశ సమస్య

ఇండియా ఎగుమతులపై లోకసభలో సభ్యులసూచనలు

ఢిల్లీ, సెప్టెంబర్ 8:—

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం వల్ల ఏర్పడే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు గాను ఇప్పటివరకువరకే బ్రిటన్ మార్కెట్‌లోనే గాక పశ్చిమ యూరోపియన్ రాజ్యాల మార్కెట్లలో కూడా ఇండియా సరుకులకు ప్రత్యేక సదుపాయాలు కొంతకాలంపాటు పొందేటందుకు జరగనున్న ఏర్పాటులను యిహ లోకసభలో సభ్యులు సూచించారు. ఈ కాలంలో తమ ఎగుమతులను అప్పటి ప్రయోజనం వాటిల్లకుండా ఇండియా ప్రత్యామ్నాయపు మార్కెట్‌లను వెతుక్కుంటుంది.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం వల్ల ఇండియా తన ఎగుమతులకు పెద్ద దెబ్బ తగులుతుందని రెండు గంటల చర్చ సందర్భంగా సభ్యులందరూ అంగీకరించారు. సభ్యులు, ఆర్థిక మంత్రి వెలిబుచ్చిన అభిప్రాయాలు యీ సమస్య పైన కొద్దిరోజుల్రికిందట రాజ్యసభలో చర్చ జరిగినప్పటివాటిలాగే చాలవరకు వున్నాయి.

శ్రీ నాగిరెడ్డి (కమ్యూనిస్టు) మాట్లాడుతూ తేయాకు, జనపనారతో తయారు చేసిన ఎగుమతులు పెరైరా ఎగుమతి జాతీయం చేయాలని వీటి ఎగుమతి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా జరగాలనీ అన్నారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ యీ సూచనను త్రోసిపుచ్చారు. ప్రస్తుత పరిస్థితిలో జాతీయకరణ వల్ల మంచికంటే చెడుగు ఎక్కువగా జరుగుతుందని అయన అన్నారు. జాతీయకరణవల్ల మేలు జరిగేటట్లయితే ఆ పనిని ప్రభుత్వం చాలాకాలం క్రిందటే చేసి వుండేదని కూడా ఆయన అన్నారు.

అంబాలా మేజస్ట్రేటు తీర్పు

అంబాలా, సెప్టెంబరు 8:—

రెండువేల క్రితం అంబాలా సెంట్రల్ జైలులో ఇద్దరు ఖైదుల్లను మరణించడానికి జైలు అధికారులే బాధ్యులని ఫస్ట్‌క్లాసు మేజస్ట్రేటు శ్రీ వి. కె. చిబ్ తీర్పు చెప్పారు.

రష్యన్ కీటోపిన్ మరియు డీసెల్ ఆయిల్

భారత ప్రభుత్వపు సంస్థ వారి యాజమాన్యమున నడుపబడుచున్న సంస్థ)

తలయెన్నిన ధరలకు రెడీస్టాకునుండి లభింపము.

(ఢుమ్ములు, డబ్బాలు తెచ్చుకోవలెను.

వివరములకు:—

లక్ష్మీ ఆయిల్ కంపెనీ,

కోర్ఫ్ ఆబంకార్ సినిమాహాలు, విజయవాడ—3.

(లేక) :—స్టాకు డిపో,

మొగల్రాజపురం క్వారీరోడ్డు,

మాచవరం (పోస్టు) విజయవాడ—2.

Press Ads.

విదేశాలకు అమెరికా సహాయక విధానం

మారబోదని రాయబారి గాల్‌బ్రెయిత్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 8:—

"కమ్యూనిస్టు రాజ్యాలకు సహాయం చెయ్యడం విషయంలో తాను లనుగా రించే విధానాన్ని మార్చే యోచన ఏదీ అమెరికాకు లేదనే తాను చెప్పగలనని, అట్టి విధానాలను తాము చిటికి మాటికి మారుస్తూ వుండమనీ ఇండియాలోని అమెరికన్ రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రెయిత్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నాయ.

ప్రెసిడెంట్ కెన్నెడీతో చర్చలు నిమిత్తం వాషింగ్టన్ వెడుతున్న అమెరికన్ రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రెయిత్, నేడు భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌తో కలుసుకుని యాత్రే విమానంలో వెళ్ళిపోయారు.

శ్రీ గాల్‌బ్రెయిత్ ఎల్చేరాంలో తిరిగివస్తారు.

ఇల్‌గేజీలోని తటస్థ రాజ్యాల సమావేశానికి పిమ్మట తటస్థరాజ్యాలు లమెరికా సుయోగానికి విజ్ఞప్తిన చేసిన ఎందర్నాంలో అమెరికా ఇటు సైన్య అవి అనుసరిస్తూ ఎచ్చిన వైఖరులను నిశితంగా పరిశీలిస్తూ ఉండగలరంటూ న్యూయార్క్ సైన్ముయిటల్ ప్రకటించినవార్తపై పేర్కొని విదేశాలకు అమెరికా సహాయ విధానం మారగలదా అని ఒక పత్రికా విలేకరి ప్రశ్నించగా శ్రీ గాల్‌బ్రెయిత్ ఇలా అన్నారు:

"విదేశాలకు సహాయంచేయడం విషయములో అమెరికా అనుసరించే విధానాన్ని మార్చే ఆలోచన ఏదీ లేదనే చెప్పగలను. సహాయపు విధానాలను మేము చిటికి మాటికి మార్చుతూ వుండము. పెక్కు సంవత్సరాలుగా మేము ఒకే విధానాన్ని ఈ విషయములో అనుసరిస్తున్నాము. ఇంకా పెక్కు సంవత్సరాలపాటు దానినేఅనుసరించగలమనే నమ్మకాన్నాం."

శ్రీ గాల్‌బ్రెయిత్ వాషింగ్టన్‌లో మూడు రోజులు వుండి తిరిగి గురువారం నాటికి ఢిల్లీకి వస్తారు.

విశాఖపట్నం హిందుస్థాన్ షిప్‌యార్డు ప్రాంతం

భారత అధికార రహస్య చట్టం క్రింద నిషేధ స్థలంగా ప్రకటన

(మునివేశారి)

హైదరాబాద్, సెప్టెంబరు 9:

భారత అధికారరహస్యాచట్టాన్ని అనుసరించి విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డు ప్రాంతాన్ని 'నిషిద్ధ ప్రాంతం'గా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

ఈ ఉత్తర్వుననుసరించి షిప్‌యార్డులో ఢిల్లీలో జరిగిన అఖిలభారతమద్యనిషేధ కార్యకర్తలసమావేశంవారు కోరినట్లు, ప్రణాళికానంతం మద్యనిషేధాన్ని అమలుజరిపినందువల్ల వచ్చే నష్టంలోనగంతను భరించడానికి ఒప్పుకున్నట్లుకూడా ఆయన తన ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన ప్రాంతంలో నిషేధంఅమలు జరుపుతూ తెలంగాణాలో ఇంకా అమలు జరుపకపోవడం శోచనీయమని నుద్రణ ప్రాహిబిషన్ చట్టానికి చిన్నసవరణను తీసుకురావడంద్వారా ఈమద్యనిషేధాన్ని తెలంగాణాప్రాంతానికి విస్తరింపవేయవచ్చుననీ, తెలంగాణాప్రాంతంలో మద్యనిషేధం ప్రవేశపెట్టారాదనే వ్యతిరేకత పుట్టినప్పటికీ అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం తన పంథాను మార్చుకోరాదన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం

దుర్వినియోగపరచే ప్రమాదం కలదని ఢిల్లీలో సభలో వివిధ రాజకీయపక్షాల నాయకుల విమర్శ

ఢిల్లీ, సెప్టెంబర్ 9:

ఆమెరికా సైనిక సహాయంక్రింద సరఫరా చేస్తున్న ఆయుధాలను పాకిస్తాన్ ఇండియా పైన ఉపయోగించే అవకాశం కలదని ఢిల్లీలో నిన్న జరిగిన బహిరంగసభలో ప్రసంగించిన వివిధ రాజకీయపక్షాల నాయకులు విమర్శించారు.

ఈ సమావేశానికి సయ్యద్ అలీ జహీర్ అధ్యక్షతవహించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీ, రివల్యూషనరీపార్టీ ప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని శ్రీమతి అరుణాఆసఫలీ ప్రారంభం చేశారు. కాంగ్రెసు సభ్యులు శ్రీ బ్రహ్మప్రకాష్, శ్రీ అన్వర్ హాసనీ, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా, డాక్టర్ ఎ.డి. అమ్మెద్, ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హేమ్‌దారువా రివల్యూషనరీపార్టీ సభ్యుడు శ్రీ శివరామ్ సమావేశంలో ప్రసంగించారు.

తెలంగాణాలో మద్యనిషేధం

వెంటనే విస్తరింపచేయాలని స్వామీ రామానందతీర్థ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

తెలంగాణా ప్రాంతానికికూడా మద్యనిషేధాన్ని విస్తరింపచేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి పార్లమెంటుసభ్యులు స్వామీ రామానందతీర్థ నిన్న ఒకవిజ్ఞప్తిచేశారు.

మద్యనిషేధం దేశమంతటా అమలుజరపాలని ఢిల్లీలో జరిగిన అఖిలభారతమద్యనిషేధ కార్యకర్తలసమావేశంవారు కోరినట్లు, ప్రణాళికానంతం మద్యనిషేధాన్ని అమలుజరిపినందువల్ల వచ్చే నష్టంలోనగంతను భరించడానికి ఒప్పుకున్నట్లుకూడా ఆయన తన ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన ప్రాంతంలో నిషేధంఅమలు జరుపుతూ తెలంగాణాలో ఇంకా అమలు జరుపకపోవడం శోచనీయమని నుద్రణ ప్రాహిబిషన్ చట్టానికి చిన్నసవరణను తీసుకురావడంద్వారా మద్యనిషేధాన్ని తెలంగాణాప్రాంతానికి విస్తరింపవేయవచ్చుననీ, తెలంగాణాప్రాంతంలో మద్యనిషేధం ప్రవేశపెట్టారాదనే వ్యతిరేకత పుట్టినప్పటికీ అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం తన పంథాను మార్చుకోరాదన్నారు.

విజయవాడ తిరుపతి బస్సులు

నేటినుంచి తిరిగి ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 9:—

విజయవాడ—తిరుపతిమార్గంలో తిరిగి నేటినుంచి ఆర్. టి. సి. బస్సులనడక ప్రారంభమైందని డివిజనల్ కంట్రోలర్ తెలియజేస్తున్నారు.

ఆర్. టి. సి. హెడ్ క్వార్టర్సునుంచివచ్చిన ఉత్తర్వులు కారణంగా బస్సులను ఇటీవలనిలిపి వేశారు.

ఈ బస్సులు రోజూ ఉదయం 6 గంటలకు బయలుదేరి సాయంత్రం 4గంటలకు ఆ ప్రదేశాలు చేరుకుంటాయి.

మహానది వరదలు

హీరాకుడ్ రిజర్వాయర్ నీటిమట్టం పెరుగుదల

సంబల్‌పూర్, సెప్టెంబరు 8:—

మహానది ఎగువను తీవ్రంగా వర్షాలు పడటం వలన హీరాకుడ్ రిజర్వాయర్‌లో నీటిమట్టం నేటి రాత్రి గం. 9 లకు 2.2 అడుగులు పెరిగింది. హీరాకుడ్ రిజర్వాయర్‌నుంచి విడుదల అయే నీటివలన డెల్టాప్రాంతంలో నది దిగువను వరదమయ్యే ప్రమాదం వుంది.

బొంబాయిలో ద్వితీయ సేవాదళ్ ప్రదర్శన

అక్టోబర్ 24 న ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ ద్వితీయ ప్రదర్శనోత్సవాలు అక్టోబరు 24నుంచి 26వరకు బొంబాయిలో జరుగుతాయి. ప్రధానమంత్రిగా ఈ ప్రదర్శనలు ప్రారంభిస్తారు. 10వేలమంది సేవాదళ సభ్యులు పాల్గొంటారు.

విజయనగరంలో ప్రణాళికాప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

హైదరాబాద్ పబ్లిసిటీబ్యూరో వారు అక్టోబరు నెలలో విజయనగరంలో సెప్టెంబరు 12 నుండి 21 వరకూ ప్రణాళికా ప్రదర్శనము ఏర్పాటు చేస్తున్నారు.

'అకారణంగా ఎవరిని అరెస్టు చేయలేదు'

పంజాబ్ పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 9:—

పంజాబ్‌లో రాజకీయ కార్యకర్తలను విచారణలో అరెస్టు చేయడమన్నది అకారణంగా జరుగలేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకమెచ్చే పరిస్థితులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్నదనీ, దీన్ని సమర్థిస్తూ హోంమంత్రి బి. యస్. దాహ్యాల్, ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అరాజకీయవాదాలపేర పాకిస్తాన్‌ప్రోద్బలంతో, జూన్ 6వ తేదీ నుండి జరుగుతున్న మేజర్ స్ట్రేటు ఆందోళన పొందగా, దాని పోలీసులు తీసుకు పోయి 10 రోజులదాకా అక్కడేవుంచి సంగతి శాంతికి తెలియదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ విషయమై ప్రశ్నించగా, డిప్యూటీ అక్కడ్ సింగ్ ఈ విషయమై ఆందోళనచేస్తున్న వారిని అరెస్టుచేసి నిర్బంధించడం తప్పనిసరి అయిందని, ఆ చర్యలు ఎవరినీ అకారణంగా అరెస్టు చేయలేదని, ఆ చర్యలు సమర్థనీయమేనని, వాటిని ప్రభుత్వం కొనసాగిస్తుందని శ్రీ శాస్త్రి సమాధానమిచ్చారు.

పంజాబీసుబా ఏర్పడితే...

ఎలాంటి వలసలూ ఉండబోవని తారాసింగ్ హామీ

అమృతసర్, సెప్టెంబర్ 9:—

పంజాబీ సుబా ఏర్పడితే ఆ రాష్ట్రం నుంచి వలస వెళ్ళేవారు, ఆ రాష్ట్రానికి వలస వచ్చేవారు చాలా మంది పుంటారన్న భయానికి ఆధారం లేదని అంటూ మాస్టర్ తారాసింగ్ నిన్న ప్రాతఃపూర్వకంగా ఒక ప్రకటన చేశారు.

ఇలాంటి వలసలకు అవకాశం కలగనివ్వనని మాటిస్తూ ప్రధానమంత్రి పార్లమెంటులో చేసిన ప్రకటనాన్ని ప్రస్తావించి బాధ్యత కలిగిన ఒక నాయకుడు పూచీకు అందని ఇలాంటి ఆందోళనచేయటం తనకు చాల బాధ కలిగించిన దని శ్రీ తారాసింగ్ అన్నారు.

ఆఖరి పరిస్థితి ఏదీ రాదని తాను పోమీయుగ్యగలనని కూడా ఆయన ప్రకటించారు. ఈ విధమైన ఆలోచనలను విరమించవలసిందిగా ఆయన బాధ్యతగల నాయకులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ తారాసింగ్ ప్రతిపాదనలకు కమ్యూనిస్టుల వ్యతిరేకత

జలంధర్, సెప్టెంబరు 9:—

పంజాబీసుబా సమస్యను మధ్యవర్తి తీర్పుకు వదలిపెట్టవలెనని, విత్తరాజ్య నమితికి నిర్దేశించవలెనని తారాసింగ్ కలించిన ప్రతిపాదనలను తీవ్రంగా విమర్శిస్తూ పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కమిటీ, నిన్న ఒక ప్రకటన విడుదల చేసింది.

పెడ్యాల్లు తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

రు. 6,000 పైబడి ఆదాయం కలవారికి ఇక లభింపవని శ్రీమతి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 9:—

ఏటా ఆరువేల రూపాయలమించి ఆదాయం కల పెడ్యాల్డ్ తరగతులకు చెందిన తల్లిదండ్రుల పిల్లలకు మెట్రిక్‌పరీక్షలుపైన ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్‌షిప్పులు ఇకమీదట లభించవని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమతి సోకవభలో నిన్న ప్రకటించారు.

శ్రీ బి. కె. గయక్వాడ్ అడిగిన అల్పసూచన పోటీకు సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ ముందు ముందు ఆర్థికంగా వెనుకబడిన వారికి మాత్రమే, కుల మత వివక్షత లేకుండా ఆర్థిక సహాయం ప్రభుత్వంనుండి లభించగలదని స్పష్టం చేశారు.

ఆరువేల రూపాయలుమించి ఆదాయంకల పెడ్యాల్డ్ తరగతుల విద్యార్థులు నాటికి ఒక శాతంమించి ఉండదని ఆయన అన్నారు.

ఎమ్. కామ్. డిగ్రీ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, సెప్టెంబర్ 9:—

1961 జూన్‌లో ఆంధ్రయూనివర్సిటీ జరిపిన ఎమ్. కామ్. డిగ్రీపరీక్షలో క్రింది నెంబర్ల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

మొదటితరగతి: 1210, 1253.

రెండవతరగతి: 1208, 1211, 1212, 1213, 1215, 1217, 1221, 1222 1226, 1230, 1231, 1233, 1235, 1236, 1238, 1242, 1244, 1246, 1247, 1248, 1250, 1251, 1252, 1257.

మూడవతరగతి: 1209, 1218, 1225, 1227, 1228, 1229, 1237, 1240, 1241, 1245.

ఈక్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు: 1223, 1232, 1243.

గుల్‌బాగ్ నియోజకవర్గంలో పోలింగ్

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

హైదరాబాద్ కార్పొరేషన్‌కు గుల్‌బాగ్ నియోజకవర్గంలో జరిగేఉపన్నికకో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడ్తున్నారు.

సెప్టెంబరు 17న ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 4 గంటలవరకు పోలింగ్ జరుగుతుంది. అభ్యర్థుల పేర్లు: శ్రీమతి గులాబ్‌చంద్, శ్రీ అయ్యంగారి, శ్రీ పంకరేశ్వరరావుగార్లు.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 9:—

బంగారం ముసా 10 గ్రాములు	122.40
,, పారిస్ 8 ,,	98.00
వండే 1 కి.గ్రా.	202.40
వండే 10 గ్రా.	2.10

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 9:—

పేపరుబంగారుబిస్కట్ (సుబిరులర్)	81.50
వేసవి పిండ్లు	79—50
వేరుశనగనూనె (క్రిస్‌లాళీకు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడీ	187.40
తిరువత్తూరు ఆయిలులు	355.00
క్రీలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆర్‌ోల్	41.25
వేరుశనగ రేకు	30.50

మద్రాసు బులియన్ మార్కెట్

పారిస్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
ముసా బంగారం రెడీ 10 గ్రాములు	126.25
పాట్నా బంగారం రెడీ 10 గ్రాములు	124.50
బాంబేసిల్వర్ రెడీ కి. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

నరసింహస్వామి గుట్ట పునరుద్ధరణ

భద్రాచల సీతారామాలయ ఉద్ధరణ సంఘ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

రేతనడిపద్ధతిలో పరసింహస్వామి గుట్టమీదపుర రుద్ధరించాలని శ్రీ భద్రాచల సీతారామాలయ ఉద్ధరణసంఘకార్యవర్గ సమావేశం గుంటూరులో ఈ వెల 4వలేదీన సమావేశమై నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయమంత్రి శ్రీ కె. చంద్రమౌళి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సైదీ లక్ష్మయ్య, ఎస్.టి.జి. వరదాచారి, బి. నారాయణ, ఐ. వి. గోపాలరావు, ఎస్. వి. శేషయ్య గార్లు హాజరైనారు. తాత్కాల్య వర్గ సమావేశం తిరిగి సెప్టెంబరు 16న భద్రాచలంలో జరుగుతుంది. అంతకుముందు జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఆడిట్‌నివేదికను ఆమోదించారు.

ధూల్‌పేటలో దొంగసారా బట్టీలు

పోలీసుల దాడి

హైదరాబాద్, సెప్టెంబరు9 :—

హైదరాబాదునగరంమధ్యనున్న ధూల్‌పేటలో దొంగసారా బట్టీలనిండా పోలీసులూ, అబ్కారీ శాఖాధికారులు సంయుక్తంగానున్న ఉదయం దాడి జరిపి 200 గాలన్ల దొంగసారాను, 5000 గాలన్ల బెల్లంనీరు ఇతర పరికరాలను స్వాధీనంచేసుకున్నారు. పోలీసులురాక తెలియగానే బట్టీలు ఆన్ని నిర్వాహాలించివేసినందున ఆరెస్టులు జరుగలేదు.







హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్సు లి

గవర్నమెంటు ఫ్యాక్టరీ - బెల్లంపల్లి

వరి, చెరకు, పసుపు, పుగాకు, వగైరా పైరులకు సక్రమమైన పాళ్లతో గవర్నమెంటువారిచే తయారుచేయబడిన మిక్చరు ఎరువులకు

డిస్ట్రిబ్యూటర్సు:

బొంతు వెంకటరెడ్డి అండ్ కో

నూజివీడు - పొన్నూరు (మెయిన్ రోడ్)



* ఆంధ్రప్రభ *

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళికథానికలపోటీ గడువును సెప్టెంబరు 15 తేదీవరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు
రెండవ బహుమతి రు. 300 లు
మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

File
Dept. of Information and Public Relations, Hyd. A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 250
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
11-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

శిఖరం అందుకున్న ప్రధాని ప్రఖ్యాతి

ఢిల్లీ, సెప్టెంబర్ 9—

సోవియట్ మధ్య ఆసియాలోని టీన్‌షాన్ పర్వతశ్రేణిలో కొత్తగా అధిరోహించిన 23 వేల అడుగుల ఒక శిఖరానికి భారత ప్రధాని శ్రీ నెహ్రూ పేరు పెడుతామని సోవియట్ యూనియన్ నేడు ప్రకటించింది. ఈ ప్రకటన తాష్కెంట్ నుండి జరిగినట్టు టాస్ వార్తాసంస్థ తెలిపింది.

ఆహారపదార్థాల కల్తీ నివారణ చట్టాలను తీవ్రంగా అమలుపరచాలి

రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ కర్మార్కర్ హెచ్చరిక

హైదరాబాద్‌లో ఆరోగ్య కేంద్రసంఘ నవమ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 10—

"ఆహార పదార్థాల కల్తీ నానాటికి ఎక్కువగా పెరిగిపోయి నూటికి 33 పాళ్ళకుమించి పోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ చట్టాలను తీవ్రమొనర్చుకోనైనా, వెంటనే కల్తీ నివారణకు చట్టం పూర్తిగా అమలులోకి వచ్చేట్లు చేయటం అత్యవసరం" అని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు హైదరాబాదులో ఆరోగ్య కేంద్ర సంఘ నవమ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ హెచ్చరించారు.

చట్టం నేరస్థులను ఇంకా తీవ్రంగా భయపెట్టేదిగా ఉండవలెననీ, చట్టం అమలు పరచటంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా తీవ్రత చూపాలనీ కల్తీ నేరాలను పట్టుకొనగలందుకు అవసరమైన ప్రయోగశాలలు స్థానిక శాఖల ఆహారోద్యోగులకు అందుబాటులో ఉండేట్లు రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత పడాలని శ్రీ కర్మార్కర్ హెచ్చరించారు.

ఆహార పదార్థాలలో కల్తీ చేయడం జాతి ఆరోగ్యాన్ని పాడుచేసే పెద్ద నేరం అని ప్రభోధించారు.

ఆహార పదార్థాల కల్తీని నివారించటానికి తగినన్ని పరిశోధన శాలలు, సుశిక్షితులైన ఉద్యోగులూ లేకపోవడం గొప్పలోపమని శ్రీ కర్మార్కర్ వివరించారు.

నాగా విద్రోహుల లొంగుబాటు

షిల్లాంగ్, సెప్టెంబర్ 10—నాగ విద్రోహ దళాలకు చెందిన ఇద్దరు ముఖ్య నాయకులు నాగరాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడు శ్రీ జోసెకియావద్ద లొంగిపోయినట్లు అధికారపూర్వకమైన వివేదిక ద్వారా తెలుస్తున్నది.

కొన్ని రోజుల క్రిందట కోహిమా పట్టణ పరిసరాల్లో ఇద్దరు నాగ విద్రోహులను, ... అరెస్టు చేశారు.

అస్సాం ప్రభుత్వం నిన్న ఒక పత్రికా ప్రకటన జారీచేస్తూ నాగజాతి ప్రజల మహాసభ అధ్యక్షుడు డాక్టర్ ఇంకోన్‌గ్లిబా అవో హత్యమీదట నాగ విద్రోహుల కార్యకలాపాలను గూర్చి, నాగజాతి ప్రజల మహాసభ పలుకుబడిని గూర్చి కొన్ని పత్రికలలో ప్రచురించిన వార్తలు అపోహ కలుగచేయవచ్చునని, అందువల్ల స్పష్టీకరణ అవసరమని పేర్కొన్నారు.

ప్రత్యేక - నాగరాష్ట్ర స్థాపనకు ప్రభుత్వంతో మహాసభ చేసుకున్న ఒప్పందమేగాక మహాసభ అధ్యక్షుడు డాక్టర్ హత్యపట్ల నాగ ప్రజల శోక విచారం, వివిధ గ్రామాల ప్రజలు తమ నాయకుడి అంత్యక్రియల సందర్భంగా ప్రదర్శించిన శ్రద్ధాభక్తులు మహాసభ పలుకుబడికి నిదర్శనమని ఆ ప్రకటనలో వివరించారు.

ఇక రెండోవైపు నాగ విద్రోహుల కల్లోలం యింకా ముగియలేదని, కొత్త ఏర్పాటును భగ్నం చేసేందుకు వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కాబట్టి నాగ ప్రజల మహాసభ నాయకులు ధైర్యంగా తమ తమ ప్రాంతాలలో పర్యటించి శాంతి సందేశం ప్రచారం చేయవలసి ఉందని వివరించారు. గ్రామాలకు అదనంగా రక్షణ ఏర్పాట్లు చేయడంవల్ల విద్రోహులకు ఎక్కువగా చిక్కులు ఎదురు అవుతున్నవని, గ్రామస్థులలో కూడా విద్రోహులపట్ల చిరాకు పెరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంలో నాగ రాష్ట్రంలో శాంతి స్థాపనకు కొత్త కార్యనిర్వాహక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కోరుతున్నట్లు వివరించారు.

తారాసింగ్ ఆరోగ్యం

వైద్య నిపుణుల పరీక్ష

అమృతసర్, సెప్టెంబర్ 10—అమృతసర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ సంతోఖ్‌సింగ్ నాయకత్వం క్రింద వైద్య నిపుణుల బృందం నేడు 90 నిముషాలసేపు మాస్టర్ తారాసింగ్‌ను పరీక్ష చేశారు. పరీక్షకోసం ఆయన నెత్తురు మాత్రం తీసుకొని హృదయచలన విశేషాలు నమోదు చేసుకున్నారు. ఈ సమయంలో మామూలుగా పరీక్షచేసే వైద్యులు కూడా హాజరైనారు.

అకాలీదళ్ అభ్యర్థనపై వైద్యనిపుణుల జట్టు తారాసింగ్‌ను పరీక్ష చేసేందుకు పంజాబ్ ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

మాస్టర్ తారాసింగ్ ముఖంపై ఎక్కువ ముడతలు కనుపించినట్లు, కండ్ల క్రిందిభాగం ఉబ్బినట్లు నిన్న వైద్యులు తెలియజేశారు.

సూర్యాదేవ్ దినోత్సవం

నేడు పఠాన్‌కోటలో యోగిరాజ్ సూర్యాదేవ్ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంలో సూర్యాదేవ్ ఆయురారోగ్యాల కోసం, దీక్షా విజయంకోసం . ఆర్యసమాజ మందిరంలో ప్రార్థనలు చేశారు. తర్వాత జరిగిన సభలో సూర్యాదేవ్ ప్రాణరక్షకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

డీసరప్కాతో ప్రిక్కర్ సమావేశం

వాషింగ్టన్, సెప్టెంబరు 10—అట్లాంటిక్ కూటమి ... అమెరికా ... ప్రతినిధి ... సమావేశం ... అట్లాంటిక్ ... విషయం ... తెలుస్తున్నది.



18 వ అమెరికన్ పదాతిదళం, బెర్లిన్ రక్షణ సైన్యాలను ఇనుమడింప చేసేందుకు పశ్చిమ బెర్లిన్‌లో ప్రవేశిస్తూ బెర్లిన్ పౌరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు

పంజాబీసుబా సమస్య:

పరిష్కారంపై కాంగ్రెసు ప్రతినిధి ఆశాభావం

శ్రీ నెహ్రూ రాకకై నిరీక్షణ: పాకిస్తాన్ పత్రికల ఆర్భాటం

ఢిల్లీ, సెప్టెంబరు 10—

సోమవారం ప్రధాని నెహ్రూ ఢిల్లీకి తిరిగి వచ్చేవరకు పంజాబీ సుబా సమస్య పరిష్కార ప్రయత్నాలలో కొత్త పరిణామాలు ఉండవని భావిస్తున్నారు.

ఈ నెల 18 తేది ఢిల్లీలో సమావేశం అవుతున్న కాంగ్రెస్ కార్యవర్గం పంజాబీసుబా సమస్యపై మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష మూలంగా పంజాబ్‌లో ఏర్పడిన పరిస్థితిని గూర్చి చర్చిస్తారని తెలుస్తున్నది.

పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు కార్యవర్గ ప్రతినిధి ఒకరు సమాధానమిస్తూ కార్యవర్గ సమావేశం తేదీనాటికి పంజాబీసుబా సమస్య పరిష్కారం కావచ్చుననే ఆశాభావం ప్రకటించారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై చర్చ నిమిత్తం ప్రధానంగా యీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.

పాటియాల మహారాజా, శ్రీ మౌళి చంద్ర శర్మ నిన్న దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రితో 75 నిముషాలసేపు మాట్లాడారు. అంతకు ముందు వీరు ఇద్దరు అకాలీదళ్ సలహాదారుడు శ్రీ గుర్నాంసింగ్‌తో చర్చలు జరిపారు.

2 రోజులుగా ఢిల్లీలో మకాంచేసిన శ్రీ గుర్నాంసింగ్ నిన్న పాటియాలమీదుగా అమృతసర్‌కు బయలుదేరి వెళ్ళారు. అమృతసర్‌లో అకాలీదళ్ అధిష్ఠానవర్గానికి ఢిల్లీ సంభాషణలను గూర్చి వివరిస్తారు. ఈ సంభాషణల్లో పాల్గొన్న మాలిక్ ముక్బాయన్ సింగ్ (మాస్టర్ తారాసింగ్ సన్నిహిత సహచరులు) కూడా అమృతసర్‌కు పోతారని తెలుస్తున్నది.

మధ్యవర్తి కృషి కొనసాగించేందుకు యీ నెల 5 తేదీ ఢిల్లీకి వచ్చిన పాటియాల మహారాజు తిరిగి పాటియాలకు పోతారు.

పంజాబ్ వ్యవహారాలలో ఆసక్తి చూపుతున్న శ్రీ జె. జె. సింగ్ నిన్న ఒక ప్రకటనచేస్తూ భాషాప్రయుక్త సూత్రాన్ని పంజాబ్‌కు వర్తింపచేయకపోవడం విషయాన్ని ఉన్నతాధికార విచారణ సంఘ పరిశీలనకు నివేదించేవరకు మాస్టర్ తారాసింగ్ ఉపవాస వ్రతం విరమించబోరని స్పష్టీకరించవలసిందిగా ఢిల్లీనుండి తిరిగి పోయేముందు శ్రీ గుర్నాంసింగ్ తనకు అధికారం యిచ్చినట్లు వెల్లడించారు. మాస్టర్ తారాసింగ్ వైఖరిని గూర్చి మళ్ళీ ఒకసారి గట్టిగా నొక్కి చెప్పేందుకోసమే తను ఢిల్లీకి వచ్చినట్లు, పాటియాల మహారాజా, ఇతర మధ్యవర్తులు అపోహపడరాదని తను కోరుతున్నట్లు, మాస్టర్ తారాసింగ్ వీరైనంత ఉదారత్వం చూపారని ఇక ఏమి చేసినప్పటికీ యీ విషయం ప్రభుత్వం చేతుల్లో ఉన్నదని కూడా వివరించమని శ్రీ గుర్నాంసింగ్ కోరినట్లు ఆ ప్రకటనలో తెలియచేశారు.

అకాలీ వర్గాలలో స్తబ్దత

అమృతసర్, సెప్టెంబర్ 10—ఢిల్లీలో మధ్యవర్తుల సంభాషణలు నత్తగుల్ల నడకలాగ సాగుతున్నందువల్ల, మాస్టర్ తారాసింగ్ ఏమి జరుగుతుందో వేచి చూద్దామనే ధోరణి వహించడంవల్ల ఇక్కడ అకాలీ వర్గాలలో స్తబ్దత వ్యాపించింది.

పాటియాల మహారాజు నిన్న ఢిల్లీనుండి 2 సార్లు టెలిఫోన్‌ద్వారా అకాలీదళ్ నాయకులతో మాట్లాడిన సందర్భంలో ఏలాంటి ప్రకటనలు చేయవద్దని మౌనం వహించమని సలహా యిచ్చారు. అందువల్ల అకాలీదళ్ ఏలాంటి ప్రకటన జారీ చేయలేదు. కార్యాలయ ప్రతినిధిని పత్రికా విలేఖరులు కలుసుకోగా రంగం ఢిల్లీకి మారింది కాబట్టి విశ్రాంతి తీసుకుంటున్నామని చెప్పారు.

ఉన్నతాధికార విచారణ సంఘానికి పంజాబీ సుబా సమస్యను నివేదించాలని అకాలీలు గట్టి పట్టుదలతో ఉన్నప్పటికీ, విచారణ సంఘ నిర్ణయం విషయంలో ఒకవర్గం అకాలీలు కొంత సడలింపుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది. అనగా, యీ నిర్ణయానికి ఉభయ పక్షాలు తు. చ. తప్పకుండా కట్టుబడి ఉండాలనే ముందు కోర్కెకు బదులు, ఆ నిర్ణయంపై తగు చర్య తీసుకోగలమని ప్రభుత్వం పెద్ద మనిషి తరహా వాగ్దానం యిస్తే సరిపోయిందని ఇప్పుడు కొందరు భావిస్తున్నారు.

నిన్న అమృతసర్‌లో ఎడతెగని కుంభవృష్టి కురిసింది. మాస్టర్ తారాసింగ్ ఉపవాసం సాగిస్తున్న గుడిసె చుట్టూ నీళ్ళు చేరినవి. వైద్యుల సలహాపై నిన్న పత్రికా విలేఖరులతో సహా ఎవ్వరిని తారాసింగ్‌వద్దకు వెళ్ళనివ్వలేదు.

పత్రికా వార్తపై అకాలీల ఆగ్రహం

మాస్టర్ తారాసింగ్ గ్లూకోజ్ కలిపిన నీరు సేవిస్తుండవచ్చునని ఒక బ్రిటిష్ వార్తా పత్రిక సూచించినట్లు అమృతసర్ దినపత్రిక ప్రకటించినందుకు అకాలీలకు ఆగ్రహం కలిగింది. ఈ వార్త పోకిరితనం, ద్వేషంతో కూడినదని అకాలీ అగ్రనాయకుడు ఒకరు పేర్కొన్నారు. వైద్యులు సలహా యిచ్చినప్పటికీ కూడా తారాసింగ్ మామూలు క్షీరజలంతో పొటాసియం ఉప్పు తీసుకోడానికి నిరాకరించినట్లు చెబుతున్నారు.

పాకిస్తాన్ పత్రికల ఆర్భాటం

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్షకు పాకిస్తాన్ వార్తాపత్రికలు అత్యంత ప్రాముఖ్యం

(మిగతా 3 వ పుటలో)

తృతీయ ప్రణాళికలో ఆరోగ్య పథకాలు

ధనాభావంవల్ల ఆగవని శ్రీ కర్మార్కర్ వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 10—

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కావలసిన డబ్బు లేదనే కారణంచేత ఆరోగ్యపథకాలకు సంబంధించిన ఏ ప్రయత్నం కూడా ఆగి పోవడం జరగదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు కేంద్ర ఆరోగ్యమండలి సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

నేడిక్కడ ప్రారంభమైన కేంద్ర ఆరోగ్య మండలి నవమ సమావేశంలో ప్రారంభోపన్యాసమిస్తూ శ్రీ కర్మార్కర్, ఆరోగ్య పథకాల భవిష్యత్తునూ, అభివృద్ధిని గురించి తన అంచనాల ఆశాభావాన్ని ప్రకటించారు.

"ఆరోగ్యపథకాల అవసరాల అంచనాల కన్ననూ, వచ్చేఆదాయాలు తక్కువగా ఉన్నమాట వాస్తవమే. అయితే అనవసరంగా ఈ విషయంలో నిరుత్సాహ పడకూడదు. డబ్బుకొరత వల్ల ఘన కార్యాలు సాధించలేక పోయామే అనే నిరుత్సాహానికి లోనవడంకన్నా, ఉన్న కొద్దిపాటి నిధులనే సక్రమంగా సంపూర్ణంగా ఉపయోగించుకోవడం ప్రస్తుతం ముఖ్య కర్తవ్యం. ఏదిఏలా ఉన్నప్పటికీ తృతీయప్రణాళికా లక్ష్యాలను నిరీత కాలానికంటే ముందుగానే మనంసాధించగలిగితే మనకు నిధులు కావాలన్న కొరత ఉండదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను.", అనికూడా శ్రీ కర్మార్కర్ చెప్పారు.

కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాల మార్పు

"కొన్ని పథకాల విషయంలో గతంలో వలెగాక, తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక సంబంధాలు కొన్ని మార్పులను పొందాయి".

"ఆరోగ్యపథకాలకు తృతీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తం రూ. 341 కోట్లలో చాలాభాగం అంటే రూ. 296 కోట్లు రాష్ట్ర పథకాలకై కేటాయించారు. అలాగని రాష్ట్ర ప్రభుత్వాల పథకాలలో ఎక్కువభాగం పథకాలకు కేంద్ర ఆర్థిక సహాయం లభించకుండా చేశారని భావించరాదు. అయితే కేంద్రం చేసే సహాయం ప్రణాళికలో రాష్ట్రాల పథకాలకు కేటాయించిన నిధినుండి మాత్రమే తీసి ఇస్తారు".

ఆరోగ్యం విషయంలో కేంద్రం నిర్వహించే పథకాలు మూడు మాత్రమే ఉంటాయనీ, అందులో వైద్యవిద్యలో పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణను ఏర్పాటు చేయడం, కుటుంబ నియంత్రణ కార్యక్రమం, దేశీయవిధానంలో ఔషధోత్పత్తి పరిశోధనను ఏర్పాటు చేయడం ఉంటాయని శ్రీ కర్మార్కర్ చెప్పారు.

ఈ మూడు పథకాల విషయంలోనూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థికంగా సహాయపడుతుందనీ, ఈ సహాయాన్ని రాష్ట్ర పథకాలకు కేటాయించిన మొత్తంలోనుండి కాకుండా అదనంగా అందజేస్తుందనీ అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

పారిశ్రామిక కార్మికులచే ఇండ్ల కొనుగోలు

నిబంధనల సడలింపుకు కేంద్రప్రభుత్వ ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 10— ప్రభుత్వ ఉచిత ధన సహాయంతో పారిశ్రామిక గృహవసతుల పథకం క్రింద నిర్మించిన ఇండ్లపై కార్మికులు అద్దె—కొనుగోలు పద్ధతిలో యజమానిత్వం పొందడానికి గల షరతులను సడలించాలనే సిఫారస్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

క్రిందటి డిసంబరులో ఉదయపూర్‌లో జరిగిన గృహ వసతుల మంత్రుల సమావేశం యీ సిఫారస్ చేసింది.

ఇకనుండి కార్మికుల ఉద్యోగకాలం, అలాంటి ఇంటిలో వారు నివసించిన కాలం, ఆ ఇల్లు కట్టి ఎంతకాలం అయింది అనే అంశాలతో నిమిత్తం లేకుండా ఇంటి ధరను అద్దె—కొనుగోలు పద్ధతిలో చెల్లించి పారిశ్రామిక కార్మికులు ఆ యిండ్లపై యజమానిత్వం పొందవచ్చునని నిన్న ఒక అధికార ప్రకటన చేశారు. కాని వీరు ముందుగా అనుమతి పొందనిదే తమ యిండ్లపై యజమానిత్వాన్ని ఇండ్లకు సంబంధించిన సహకార సంఘానికి లేదా ప్రభుత్వానికి తప్ప ఇతరులకు బదిలీ చేయడం తమ యిండ్లను ఇతర పారిశ్రామిక కార్మికులకు బాడుగకు యివ్వడం కూడదు.

కొత్తపద్ధతి ప్రకారం అర్హతకలిగిన కార్మికులలో ...

మ. ప్ర. గ్రామంలో ఇల్లుకూలి ముగ్గురు బిడ్డల మృతి

ఉత్తరదేశంలో కుంభవృష్టి వరదలవల్ల బీభత్సం

జబల్‌పూర్, సెప్టెంబర్ 10—బాలఘాట్ జిల్లా ఖోస్మి గ్రామంలో ఒక ఇల్లు కూలి పడడంవల్ల ముగ్గురు బిడ్డలు మరణించారు.

ఇటీవల రెండు మూడు రోజులుగా బాలఘాట్ జిల్లాలో భారీ వర్షాలు కురవడంవల్ల 40 గ్రామాలలో ఇండ్లకు నష్టం కలిగింది. జిల్లాలోని 4 నదులు పొంగి పొర్లుతున్నవి. సుమారు 40 గ్రామాల చుట్టు వరద నీరు అలుముకున్నది. వరద బాధితులకోసం రాష్ట్ర ప్రభుత్వం రు. 10 వేలు మంజూరు చేసారు.

తల్లి, ముగ్గురు బిడ్డల మృతి

వారణాసి, సెప్టెంబర్ 10—గత శుక్రవారం భవానిపూర్ తటాకంలో ప్రమాదవశాత్తు కాలు జారిపడిన తన బిడ్డను రక్షించబోయి ఒక స్త్రీ, ఆమె బిడ్డలు ఇద్దరు తటాకంలో మునిగిపోయారు.

మధ్యప్రదేశ్‌లో కుంభవృష్టి

భోపాల్, సెప్టెంబర్ 10—గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలవల్ల మధ్యప్రదేశ్‌లోని అనేక నదులలో వరదలు వచ్చినందున రహదారి రాకపోకలు నాలాచోట్ల నిలిచిపోయినవి. కొన్ని జిల్లాలలో ఆస్తినష్టం కలిగినట్లు తెలుస్తున్నది.

గంగానది నీటిమట్టం పెరుగుదల

వారణాసి, సెప్టెంబర్ 10—నిన్న 8 గంటలలో గంగానది నీటిమట్టం మరో 3 అంగుళాలు పెరిగింది. అనగా ప్రమాదస్థాయికి 7.25 అడుగులు ఎక్కువగా ఉన్నది.

వెయిన్ గంగా, బాగ్ నదుల వరదలు

నాగపూర్, సెప్టెంబర్ 10—భండారా జిల్లా ప్రాంతంలో వెయిన్ గంగానది ప్రవాహం ప్రమాద స్థాయికి ఒక అడుగు ఎక్కువగా ఉన్నందువల్ల వరద దెబ్బ తగిలిన ప్రాంతంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించవలసిందిగా జిల్లా అధికారులకు ఉత్తర్వు చేశారు.

ఒరిస్సా వరద పరిస్థితి

కటక్, సెప్టెంబర్ 10—3 రోజులుగా అపార నష్టం కలిగించిన బ్రాహ్మణినది వరదలు అన్నిముఖం పట్టినట్లు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద్ పట్నాయక్ నిన్న భువనేశ్వర్‌లో చెప్పారు.

వరద పీడిత ప్రాంతాలలో విమానాలద్వారా సరుకులు ఇతర సహాయ రక్షణ కార్యక్రమాలు భారీ ఎత్తున కొనసాగుతున్నట్లు తెలియ...

4 గ్రామాలు సర్వనాశనం

అంబాలా, సెప్టెంబర్ 10—క్రిందటి నెల కుంభవృష్టి యమునా నదివరదలు మూలంగా జగధారి తహసీలులో జలమయమైపోయిన 15 గ్రామాలలో 4 గ్రామాలు పూర్తిగా కొట్టుకొనిపోయినవి. ఆ గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. ప్రాణనష్టం లేదు.

పసిఫిక్ సముద్రంలో రష్యా రాకెట్ పరీక్షలు

అనేక దశలలో ప్రేలేవాటిని బుధవారంనుండి వదులుతారట

మాస్కో, సెప్టెంబరు 10—

బహుదశాస్థాయిలలో అనేక రకాలుగా ప్రేలే రాకెట్లను, పసిఫిక్ మహాసముద్రంలో హవాయ్ దీవికి 1000 మైళ్ళ నైరుతి దిశగా, వచ్చే బుధవారం నుండి అక్టోబరు 15 వరకు రష్యా పేల్చి ప్రయోగ పరీక్షలు సాగించనున్నట్లు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది. రాకెట్లలో చివరిదశ ప్రేలుళ్ళు మాత్రం ఉండవట.

తమ ప్రయోగ పరీక్షల కాలంలో ఆ ప్రాంత సముద్రంలో గాని ఆకాశంలో గాని నౌకలూ విమానాలూ ఏవిరీ సంచరించకూడదని, రష్యన్ ప్రభుత్వం ఆ ప్రాంతాల వారినారి నౌకలూ, విమానాలూ తిరిగే ఇతర ప్రభుత్వాలన్నిటికీ తెలిపినట్లు కూడా టాస్‌వార్తా సంస్థ ప్రకటించింది.

"రోదసీ బహిః ప్రాంగణంలో పరిశోధనలు జరిపేనిమిత్తం, సోవియట్ రాకెట్ నిర్మాతలూ శాస్త్రజ్ఞులూ అతిశక్తివంతమైన బహుదశాయుతమైన ఏపీని రాకెట్లను ఇక్కడ ప్రేల్చ సిద్ధపరిచారు.

"ఈ రాకెట్ల చివరిదశ ప్రేలుళ్ళను మాత్రం అమర్చకుండా ఈ ప్రయోగాలను సాగిస్తున్నాము" అని ప్రకటిస్తూ ప్రయోగాలు జరిగే ప్రాంతాన్ని నిర్దేశించే అక్షాంశరేఖా విశదాలను తెలిపారు.

'షాన్నాన్' విమాన ప్రమాదం: 82 మంది మృతి

పొగమంచువల్ల అకస్మాత్తుగా సంభవించిన విపత్తు

షాన్నాన్ (ఐర్లండు) సెప్టెంబరు 10—

నేడు, ఐరిష్ రిపబ్లిక్‌లోని షాన్నాన్ విమానాశ్రయంలో, డస్సెల్ డార్ఫ్‌నుండి, చికాగో వెళ్తున్న డి. సి-6 విమానం ఒకటి పెట్రోలుకు ఆగి తిరిగి బయలుదేరిన వెంటనే పొగ మంచులో త్రోవ తెలియక కూలిపోయి విమానంలో మొత్తం 86 మంది నిశ్శేషంగా చనిపోయినట్లు తొలివార్తల వల్ల తెలిసింది.

విమానంలో చాలవరకు జర్మనీలో ఉంటున్న అమెరికన్ సైనికులు వారి కుటుంబాలే ఉన్నారు. మరణించిన వారిలో స్త్రీలు శిశువులు కూడా ఉన్నారని తెలిసింది. వీరి సహాయానికై బయలుదేరి వెళ్ళిన దళాలు ఉన్నారు కూడా ప్రమాదంలో బ్రతికేదని చెప్పున్నారు.

విమాన సైన్యంనుండి రక్షకదళాలు విమానం కూలిపోయిన ప్రదేశానికి బయలుదేరారు. కాని ఆ పొగమంచులో విమానం ఏకాశం కూడా ఎక్కడా వారికి కనుబడలేదట.

నేడు ఉదయం 8—20 గంటలకు (భారత కాలమానం) ఈ ప్రమాదం సంభవించినది షాన్నాన్ పోలీసులు తెలిపారు. విమానంలో 82 మంది ఉన్నట్లు కూడా వారే తెలిపారు.

ఇక్కడ షాన్నాన్ విదీప్రాంత విమానాశ్రయంలో విమానం పెట్రోలుకై ఆగినపుడు, సైనికులు తమతమ కుటుంబాలతో హెంటల్‌కి వచ్చి, తేనీరు, ఐరిష్ విస్కీలు తాగి, బజారులలో పిల్లలకు ఐరిష్ బొమ్మలూ అవీ కావలసినవి కొనుక్కొని తిరిగి విమానం ఎక్కారట. పిల్లలు బొమ్మలు చేతపట్టుకునే షాన్నాన్ విమానాశ్రయానికి తల్లిదండ్రుల వెంట వెళ్తుంటే ఊరి ప్రజలు ముచ్చటగాచూశారట.

బా బూ జీ....

"ఫిల్ము సెన్సార్ వాళ్ళు ఈ సినిమా అందరూ చూడవచ్చునని అనుమతి యిచ్చినా. అసలు పిల్లలు మీరుచూస్తే చెడిపోతారో లేదో, నేనూ, మీనాన్నగారూ, ముందుచూసి నిర్ణయించాలి తెలిసిందా!"

రెడీసాక్

హంగేరియన్ కార్డాటిక్ జయంట్ టైర్లు

825×20×12 PLY

750×20×10 PLY

ఎస్. టి. సి. నిర్ణయించిన ధరలు.

భారతదేశంలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

రాంప్రషన్ కుల్వంత్ రాయ్

33, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1.

ఫోన్: 22625, 22626.

మీరు చదవాలి
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:— రూ. 3-50
యువతి:— స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు— రూ. 3-50
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు— రూ. 3-50
పోస్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంప బడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

కావలెను

విజయవాడ డివిజనులో డ్రైవర్లకు ఖాళీలు కలవు. మంచి శరీరపుష్టి కలిగివున్న రిటైర్డు డ్రయివర్లు, షంటర్సు 1—9—61 తేదీ నాటికి 58 సం. వయస్సు దాటకుండ వున్నవారు అవసరమైన కంటిదృష్టి సక్రమంగా ఉన్న పక్షంలో, తిరిగి నియామకమునకు గాను తమ దరఖాస్తులను దిగువ అడ్రెసుకు పంపుకొన వచ్చును.

డివిజనల్ సూపరింటెండెంటు,
(పర్సనల్) సదరన్ రైల్వే, విజయవాడ.

నోటీసు

ఎస్టేట్స్ అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో, చిత్తూరు
(డిస్ట్రిక్టు జడ్జి: చిత్తూరు)
ఓ. పి. నం. 204 ఆఫ్ 1961.
కె. శ్రీరాములు — పిటీషనరు

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియ పరచుట దేమనగా, చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, కరకంబాడీ ఎస్టేటు జమకు డిపాజిట్టు చేయబడిన రు. 76,488—ల అడ్వాన్సు కాంపెన్సేషను యావత్తు సొమ్ముకు తనకు మాత్రమే హక్కు కలదని పై పిటీషనరు దాఖలుచేసిన అప్లికేషను విచారణకు 5—10—61 తేదీకి వాయిదా వేయుబడింది. ఆక్షేపణలు కల వారు సదరు ట్రిబ్యునల్ యెదుట ఆ రోజున హాజరై చెప్పుకొనవచ్చును.

వి. వి. కృష్ణయ్య,
పిటీషనరు అడ్వకేటు, మచిలీపట్టణం.

కావలెను

కావలి పంచాయతీ

నెల్లూరుజిల్లా, కావలి పంచాయతీ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీకి మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం నిమిత్తం దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—9—61 లోగా చేరునట్లు కోరబడుతున్నవి. అభ్యర్థులు 2—4—52 తేదీ ఎల్. ఏ. 677 నంబరు జి. ఓ. లోను, 10—4—53 తేదీ ఎల్. ఏ. 839 నంబరు జి. ఓ. లోను, 12—10—54 తేదీ ఎల్. ఏ. 928 నంబరు జి. ఓ. లోను నిర్ణయించిన అర్హతలు కలిగి వుండవలెను. జీతం స్కేలు రు. 90—4—110—5—150—7½—180 లున్ను గవర్నమెంటు రేట్ల ప్రకారం డియర్‌నెస్ అలవెన్సున్ను ఇవ్వబడును.

(సం) ఏ. వెంకటసుబ్బయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కావలెను

అంతర్వేదిపాలెం పంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా, అంతర్వేదిపాలెం పంచాయతీలో బిల్లు కలెక్టరుగా రు. 30—1—45 స్కేలుపై పని చేయుటకు ఈ దిగువ సంతకముచేసిన వారిచే 30—9—61 వ తేదీవరకు దరఖాస్తులు కోర బడుచున్నవి. దరఖాస్తులలో పూర్తి పేరు, తండ్రి పేరు, చిరునామా, విద్యార్హతలు, జన్మించిన తేదీ, పూర్వానుభవము మొదలగు వివరములు వ్రాసి పంపవలయును. సెలక్టు అయిన దరఖాస్తుదారుడు రూ. 200—లు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలయును.

(సం) జి. వెంకటరెడ్డి, బి.ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

బహిరంగ వేలం

ఏ. పి. టి. 172, ఫోర్డు లారీని 18—9—1961 తేదీ ఉ. 10—30 గంటలకు రింగ్ రోడ్డు, గుంటూరు 2 నందు బహిరంగ వేలములో అమ్మబడును—ముద్రేస్.

శ్రీ నెహ్రూకు మొరాకో ఆహ్వానం

రబట్, సెప్టెంబరు 9—తటస్థ రాజ్యాధినాయక సమావేశానికి వచ్చిన మొరాకో రాజు శ్రీ హసాన్ భారత ప్రధాని శ్రీ నెహ్రూను మొరాకోకు రావలసినదిగా ఆహ్వానించినట్లు ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ మొరాకో ప్రయాణానికి ఇంకా తేదీల నిర్ణయం కాలేదు. సంయుక్త అరబ్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను కూడా మొరాకోకు రావలసినదిగా శ్రీ హసాన్ ఆహ్వానించినట్లు, శ్రీ నాసర్ వచ్చే నవంబరులో మొరాకోను సందర్శించనున్నట్లు కూడా తెలుస్తున్నది.

మద్రాసు అడ్వకేటుపై చర్య

మద్రాసు, సెప్టెంబరు 8— మద్రాసు హైకోర్టు, సుప్రీంకోర్టు అడ్వకేటు శ్రీ యం. జి. భీమసేనరావు తన కక్షిదారుని డబ్బు రు. 250 లను స్వంతంగా వాడుకొన్న నేరానికి సుప్రీంకోర్టువారు ఆయనను 1961 మార్చి 27 నుండి మూడేండ్లవరకు న్యాయవాద వృత్తి నుండి తొలగిస్తూ ఉత్తరవు చేశారు. అదే ప్రకారం మద్రాసు హైకోర్టు కూడా ఆయనను 1964 మార్చి 26 దాకా మూడేండ్ల కాలం వృత్తినుండి తొలగింపజేస్తూ ఉత్తరవు జేసింది.

తాడిపత్రిలో శిశు పక్షవాతం

తాడిపత్రి, సెప్టెంబరు 7—పట్టణంలో గత రెండు మూడు రోజులనుంచీ ముగ్గురు బాలలకు శిశు పక్షవాతం సోకినట్లు వైద్య ఉద్యోగి శ్రీ రాజరత్నం పురపాలకోద్యోగులకు వర్తమానం పంపిరి. వెంటనే జిల్లా ఆరోగ్య శాఖోద్యోగి శ్రీ ఎస్. కృష్ణమూర్తి, పురపాలక కమీషనరు శ్రీ ఎస్. వి. సుబ్బారావు, ఉద్యోగులు ముఖ్యకేంద్రాలలో 1 నుండి 5 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలు 1250 మందికి శిశు పక్షవాత నిరోధకానికి సూదిమందు వేశారు. మరల ఆ వ్యాధి ఇంతవరకూ ఇతరులకు సోకినట్లు వార్తలు రాలేదు. (మ. వి.)

ప్రజాసోషలిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక

సారనాథ్ సమావేశంలో తుది పరిశీలన

ఢిల్లీ, సెప్టెంబరు 8—ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మండలి అక్టోబరు 7, 8 తేదులల్లో సారనాథ్‌లో సమావేశం అవుతుంది. ఈ సందర్భంలో పార్టీ ఎన్నికల ప్రణాళికను సరిదిద్ది ఖరారు చేస్తారని, వచ్చే జాతీయ ఎన్నికల సందర్భంగా వివిధ రాష్ట్రాలలో ప్రజా సోషలిస్టు పార్టీ సన్నాహాలను సమీక్షిస్తారని పార్టీ కేంద్ర కార్యాలయం నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఎన్నికల ప్రణాళిక విషయమై వచ్చిన సూచనలను పరిశీలించేందుకు పార్టీ జాతీయ కార్యవర్గం అక్టోబరు 5, 6 తేదులలో సమావేశం అవుతుంది.

గుంటూరుజిల్లా అధికార రవాణామండలి

హైకోర్టులో 'రిట్' త్రోసివేత

హైదరాబాదు, సెప్టెంబరు 8—గుంటూరు జిల్లాలో ప్రభుత్వ బస్సుల జాతీయకరణ విధానం సరికాదనీ, జిల్లా అధికార రవాణా మండలిలో అనధికార సభ్యుని నియామకం పట్ల సమ్మతంగా లేదని కొందరు బస్సు యజమానులు హైకోర్టులో దాఖలుచేసిన రిట్ దరఖాస్తులను త్రోసిపుచ్చి ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ నరసింహం మొన్నతీర్పు ఇచ్చారు.

జిల్లా అధికార రవాణా మండలిలో అనధికార సభ్యుని నియామకం మోటారు బండ్ల చట్టంలోని 44 (2) సూత్రానికి అనుగుణంగా లేదనీ, బస్సు పరిమిట్లు మంజూర్ల రీజనల్ ట్రాన్స్‌పోర్టు కమిషన్ కాకుండా రీజనల్ ట్రాన్సుపోర్టు అథారిటీ (జిల్లా అధికార సంఘం)కి బదిలీ చేయడం సరికాదనీ, జిల్లా సంఘం లోపభూయిష్టంగా ఉన్నందున వారికి అధికారాలు ఇవ్వటం చట్ట సమ్మతంగా లేదనీ అర్జీదార్లు వాదించారు.

న్యాయమూర్తులు ఈ క్రిందివిధంగా తీర్పు చెప్పారు:—"జిల్లా సంఘంలో అనధికార సభ్యుని విధిగా చేర్చుకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు. కానీ జిల్లా సంఘాలు చేసే తీర్మానాలు కేవలం సిఫార్సులుగానే ఉంటున్నందున, జిల్లా సంఘాల నియామకం గురించి అంతగా పట్టించుకోవలసిన అవసరం లేదు. ఇవికాకుండా ఈ సంఘాలకు జిల్లా కలెక్టర్ అయిన జిల్లా మేజిస్ట్రేటు అధ్యక్షత వహిస్తున్నందున, ఏలాటి అన్యాయాలు జరుగకుండా రక్షణ కల్పించడం జరిగింది."

కుంటిమద్ది ఉన్నతపాఠశాల

కుంటిమద్ది, సెప్టెంబర్ 9—కుంటిమద్ది ఉన్నత పాఠశాల సారస్వత సభ జిల్లా పరిషత్తు ఉపకార్యదర్శి శ్రీ జి. రామకృష్ణయ్య అధ్యక్షతన ఇటీవలజరిగింది. శ్రీ కుంటిమద్ది శేషశర్మను శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తినీ, ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. నారాయణస్వామినీ పరిచయం చేశారు.

శ్రీ శేషశర్మ పన్నయ మొదలుకొని అష్టదిగ్గజాలవరకూ కవితలో పరిణామాలను తెలిపారు. శ్రీ బెళ్లూరి వారి "తపోవన" కావ్యం నుంచి శ్రీ ఆర్. లక్ష్మణరాజు కొన్ని ఘట్టాలు మనోహరంగా గానం చేశారు.

రవీంద్రవాణిని గురించి శ్రీ బెళ్ళూరి మాట్లాడారు.

పూజారినాయుని పాలెంలో శిక్షణ శిబిరం

మడకశిర, సెప్టెంబరు 6—సమితి అధ్యక్షులు పూజారినాయుని పాలెంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరానికి శ్రీ నై. సి. తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. వనమహోత్సవానికి శ్రీ ఎం. సుబ్బారాయుడు ప్రారంభోత్సవం చేశారు. కంపోస్టు తయారీ పథకానికి కూడా శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ చన్నమల్లేగౌడు అధ్యక్షత వహించారు. సమాజ విద్య సంచాలకుడు శ్రీ ఎం. ఎస్. సిద్ధేశ్వరరావు, విస్తరణోద్యోగులు శ్రీ ఎం. సి. సుబ్బారాయుడు ప్రభృతులు ఉపన్యసించారు. ప్రాథమిక పాఠశాలకు శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎం. ఎ. సుభాన్ వందన సమర్పణ చేశారు.

కాళహస్తితాలూకా యాదవసంఘం

కాళహస్తి, సెప్టెంబర్ 6— తాలూకా యాదవ సంఘ సభ శ్రీ ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం కంచపట్టులో శ్రీ కల్లు బత్తెయ్య అధ్యక్షత జరిగింది. అధ్యక్షుడు సంఘం యొక్క ఉద్యమాలను గురించి మాట్లాడారు. అధ్యక్షునితో సభ్యుల ఎన్నికకు గాను సెప్టెంబర్ 20న సమావేశం జరుప తీర్మానించారు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి చిన్న చిన్న పథకాలు

హైదరాబాదు, సెప్టెంబరు —8 విద్యుచ్ఛక్తి అభివృద్ధిని గురించి ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇట్లా వివరిస్తున్నారు: శీఘ్రగతిని దేశం పారిశ్రామికాభివృద్ధి పొందాలంటే విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం. ఒక విధంగా ఈ శతాబ్దాన్ని విద్యుచ్ఛక్తి యుగం అనవచ్చు. ఇంటా బయటా కూడా ఈ 'శక్తి' మనకు అనేకవిధాల ఉపయోగపడుతున్నది.

బొగ్గు, లిగ్నైట్, జలపాతాలు, యురేనియం, ధోరియం, నూనె, సహజవాయువులు మొదలైన మూల వసతుల నుండి విద్యుచ్ఛక్తినితయారుచేయవచ్చును. రిఫైనరీగ్యాసులు, సముద్ర తరంగాల శక్తి, వాయుశక్తి, భూమి ఉష్ణశక్తి, సూర్యరశ్మి ద్వారా కూడా విద్యుచ్ఛక్తిని సాధించవచ్చును. ఈ అన్నిటినీ ఉపయోగించుకునే సామర్థ్యం మరికొన్ని ప్రణాళికలు అమలుపరచుకొన్న తరువాత మనం సాధించగలము.

జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి మామూలుగా చౌక. ఎందుకంటే, ఇంధనంతో అవసరంలేదు. అయితే జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పడానికి చాలాకాలం పట్టుతుంది. విదేశీ మారక ద్రవ్యంతో ఎక్కువ అవసరం లేకపోయినా వ్యయం మట్టుకు ఎక్కువగానే ఉంటుంది. రైల్వేలకు, పరిశ్రమలకు పనికిరాని తక్కువ రకం బొగ్గు, గనులవద్ద బొగ్గు వాషరీస్ వద్ద విస్తారంగా లభిస్తుంది. ఈ ప్రాంతాలు బొగ్గు విద్యుచ్ఛక్తి కేంద్రాల స్థాపనకు పనికి వస్తాయి. నూనెద్వారా (డీసెల్ నూనెగాని లేక కొలిమినూనె గాని) విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటం బొగ్గు విద్యుచ్ఛక్తి కన్నా, జలవిద్యుచ్ఛక్తికన్నా చాలా ఖర్చుతో కూడుకొన్నట్టిది. అసలు డీసెల్ నూనె కూడా తగినంత లభించడం లేదు. దిగుమతి చేసుకొనవలసి వస్తోంది. కాబట్టి ఈ రకం ఉత్పత్తిని ముఖ్యంగా మారుమూల ప్రదేశాలకు గాని లేక చిన్న ప్రయోగాత్మక పథకాలకుగాని పరిమితం చేయవలసి ఉంటుంది. ఇటీవల అణుశక్తికి ప్రత్యేక ప్రాముఖ్యం హెచ్చింది. దేశంలో కొత్తగా యురేనియం దొరికేచోట్లు కనుగొన్నారు. ఈ యురేనియం నిలవలు ప్రపంచంలోకెల్లా ఉత్తమంగా పరిగణించే ధోరియం నిలవలు కలిసి అణుశక్తిని విస్తారంగా సమకూర్చగలవు. బొగ్గుగనులకు దూరంగా ఉండి చౌక అయిన జలవిద్యుచ్ఛక్తికి లభించనట్టి ప్రాంతాల్లో అణుశక్తి కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చు.

జలవిద్యుచ్ఛక్తి, బొగ్గు విద్యుచ్ఛక్తి, డీసెల్ విద్యుచ్ఛక్తి కేంద్రాల్లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికయ్యే సగటు ఉత్పత్తి ఖర్చు వరుసగా కిలోవాట్—గంటకు ఈ విధంగా ఉంటుంది. 1,2 నయాపైసా, 3 న. పై. 25 న. పై. మొదటి ప్రణాళిక ఆరంభం నాటికి దేశంలో మొత్తంవిద్యుత్పాదనశక్తి 23 లక్షలు కిలోవాట్లు. ఇందులో 1710 వేల కిలోవాట్లు ప్రభుత్వ వర్తక రంగాల్లోని విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలకు చెందినట్టివి. 590 వేల కిలోవాట్లు పారిశ్రామిక సంస్థలు స్వయంగా తయారుచేసుకొన్నవి. మొదటి ప్రణాళిక చివరకు మొత్తం ఉత్పత్తి నలభై తొమ్మిది శాతం పెరిగింది. అంటే 3420 వేల కిలోవాట్లు అయింది.

రెండవ ప్రణాళిక లక్ష్యం సత్వర పారిశ్రామికాభివృద్ధి ముఖ్యంగా ప్రాతిపదిక పరిశ్రమల, భారీ పరిశ్రమల అభివృద్ధి. కాబట్టి విద్యుచ్ఛక్తి అభివృద్ధికి తదనుగుణంగా ప్రాధాన్యం ఇవ్వబడినది. దేశంలో ఇంచుమించు అన్ని ప్రాంతాల్లోనూ విద్యుచ్ఛక్తికి గిరాకీ చాలా హెచ్చింది. అవసరానికి తగినంతగా విద్యుచ్ఛక్తి లేదు. అంటే అవసరం కన్నా ఉత్పత్తి వెనుకబడిందన్న మాట. రెండవ ప్రణాళిక ప్రారంభం నాటికి మొత్తం ఉత్పాదన శక్తి 3.4 మిలియన్ కిలోవాట్లు ఉన్నది. ఇందులో 2.7 మిలియన్ కిలోవాట్లు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లోని విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలకు చెందినట్టివి. 0.7 మిలియన్ కిలోవాట్లు పారిశ్రామిక సంస్థలు స్వయంగా ఉత్పత్తి చేసుకొన్నవి. రెండవ ప్రణాళిక ముగిసేటప్పటికి మొత్తం ఉత్పత్తి అరవయ్యేడు శాతం పెరిగింది. అనగా 5.70 మిలియన్ కిలోవాట్లకు పెరిగింది. రెండవ ప్రణాళిక తొలిలక్ష్యం అదనంగా 3.48 మిలియన్ కిలోవాట్లు ఉత్పత్తి అయితే అదనంగా చివరకు ఉత్పత్తి చేయకలిగింది. 2.28 మిలియన్ కిలోవాట్లు ఇందుకు ముఖ్య కారణాలు. రెండవ ప్రణాళిక తొలిసంవత్సరాల్లో తలెత్తిన విదేశీ ద్రవ్య మారకపు ఇబ్బందులు, భాక్రానంగల్, కొయినా, రిహాండ్, హీరాకుడ్ వంటి భారీ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు కొన్ని పూర్తి అవటానికి కొంతవరకు ఆలస్యం జరగటం. మూడవ ప్రణాళిక తొలి సంవత్సరాల్లో విద్యుచ్ఛక్తి తరుగుగా ఉండకుండా చూసేందుకై విదేశీ ద్రవ్య మారకాన్ని సమకూర్చటానికి తగిన చర్యలు తీసుకొనబడినాయి.

మొదటి ప్రణాళికలో విద్యుచ్ఛక్తిపై వ్యయం ప్రభుత్వ రంగంలో రు. 290 కోట్లు ఉంది. ప్రైవేటు రంగంలో రు. 32 కోట్లు ఉంది. స్వంతంగా విద్యుచ్ఛక్తిని తయారు చేసుకొంటున్న పారిశ్రామిక సంస్థలు మొదటి ప్రణాళికాకాలంలో అదనంగా సుమారు 10 కోట్లు వ్యయం చేసినై. రెండవ ప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తిపై వ్యయం ప్రభుత్వ రంగంలో రూ 525 కోట్లు. ప్రైవేటు రంగంలో రు 460 కోట్లు. రెండవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిపై మొత్తం వ్యయం రూ. 1017 కోట్లు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యక్ష సంబంధం ఉన్నదని మనకు తెలుసును. వినియోగమయ్యే విద్యుచ్ఛక్తిలో 75 శాతంకన్న ఎక్కువ భాగం పారిశ్రామికోత్పత్తికి తదితర ఉపయోగాలకు వినియోగమవుతోంది. ప్రాతిపదిక భారీపరిశ్రమలకు మూడవ ప్రణాళికలోనూ ప్రాముఖ్యం చూపబడుతుంది. అంటే విద్యుచ్ఛక్తి విషయంలోనూ ముందు చూపుతో 'ప్లాన్' వేసుకోవలసి ఉంటుంది. తృతీయ ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి ఉత్పాదన శక్తి 13.40 మిలియన్ కిలోవాట్లకు పెంచడమవుతుంది. అంటే ఉత్పత్తి రెండో ప్రణాళికతో పోల్చి చూస్తే 123 శాతం పెరుగుతుంది.

మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి వ్యయం రు. 1089 కోట్లు ఉంటుంది. (రూ. 1039 కోట్లు ప్రభుత్వం రంగంలోను, 50 కోట్లు ప్రైవేటు రంగంలోనూ) ప్రభుత్వ రంగంలో జలవిద్యుచ్ఛక్తి, థర్మల్ ఉత్పాదక పథకాలకు సుమారు రు 991 కోట్లు, అణుశక్తికి రూ. 51 కోట్లు, ప్రసారానికీ, పంపిణీకి గ్రామీణ విద్యుచ్ఛక్తికి రు. 327 కోట్లు కేటాయించబడినవి. మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి కార్యక్రమానికి విదేశీమారక ద్రవ్యం రు. 320 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేయబడింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరిగితే కుటీర పరిశ్రమలూ, చిన్న పరిశ్రమలూ కూడా అభివృద్ధి పొందడానికి అవకాశం ఎక్కువ. గ్రామ ప్రాంతాలకు ఇతోధికంగా విద్యుచ్ఛక్తి అందజేయడానికి మూడవ ప్రణాళికలో ఏర్పాట్లు చేశారు. మొదటి ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి భారతదేశంలో 7400 గ్రామాలకు పట్టణాలకూ విద్యుచ్ఛక్తి లభ్యమవుతూ ఉండేది. రెండో ప్రణాళిక ముగిసేటప్పటికి ఈ సంఖ్య 23 వేలకు పెరిగింది. మూడవ ప్రణాళిక లక్ష్యం మరొక 20 వేల గ్రామాలకు పట్టణాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం దీని అంచనా ఖర్చు రూ 105 కోట్లు.

మారుమూల ప్రాంతాలు దేశంలో అనేకం ఉన్నాయి. వీటిలో ఒకమాదిరి ఖర్చుతో జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను 10 నుంచి 100 కిలోవాట్ల శక్తిగల వాటిని ఏర్పాటు చేయవచ్చును. 100 కిలోవాట్ల వరకు శక్తిఉన్న చిన్న జలవిద్యుచ్ఛక్తి యంత్రాలు దేశంలోనే ఇప్పుడు తయారవుతూ ఉన్నాయి. కాలక్రమేణ డీసెల్ ఆల్టర్నేటర్ సెట్లకన్న తక్కువ ఖర్చుతో నడుపుకోవచ్చు. నిర్వహణ కూడా వాటికన్న సులభం. యంత్ర సామగ్రికిగాని, నడపటానికి గాని విదేశీద్రవ్య మారకం అవసరం ఉండదు. పరిశీలనలు జరుపడానికి అట్టి కేంద్రాల స్థాపనకు పూనుకొని తోడ్పడడానికై కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థలో ఒక ప్రత్యేక విభాగం ఉంది. ఈ రకం విద్యుదుత్పత్తిపట్ల ప్రత్యేక శ్రద్ధను చూపాలని తగిన కార్యక్రమాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో తలసరి వినియోగం 15 యూనిట్లు మాత్రమే. మొత్తం దేశానికి ఈ సంఖ్య 35 యూనిట్లు. మన రాష్ట్రంలో 30 లక్షల కిలోవాట్ల జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవకాశం ఉంది. బొగ్గు 400 కోట్ల టన్నుల వరకూ ఇక్కడ దొరుకుతుందని అంచనా.

ఆంధ్రప్రాంతంలో మొదటి ప్రణాళికా కాలంలో 476 గ్రామాలూ, పట్నాలూ అదనంగా విద్యుచ్ఛక్తి సదుపాయం పొందాయి. తలసరి వినియోగం కూడా 2.5 యూనిట్ల నుండి 7 యూనిట్లకు పెరిగింది. అయితే యీ కాలంలో తెలంగాణాలో 16 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి లభించింది. రెండో ప్రణాళిక కాలంలో మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తికి రూ. 328576 వేలు కేటాయించారు. రెండో ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్య పథకాలు, మాచ్‌ఖండ్, తుంగభద్ర, ఎగువసీలేరు జలవిద్యుత్ పథకాలు. తెలంగాణాలో థర్మల్ పథకాలు కొన్ని చేపట్టారు. ఈ పథకాలు అమలు చేయడం వల్ల మొత్తం ఉత్పత్తి 128820 కిలోవాట్లకు పెరిగింది. తలసరి వినియోగం 15 యూనిట్లకు పెరిగింది.

మూడో ప్రణాళికా కాలంలో రు. 6994 లక్షల ఖర్చుతో పద్దెనిమిది పథకాలు అమలు జరుపటానికి నిశ్చయించడమైనది. అదనంగా 925 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది. మూడో ప్రణాళిక తొలి సంవత్సరంలో రు 10 కోట్లు ఖర్చు చేస్తారు.

1960—61 సంవత్సరంలో ద్వితీయ ప్రణాళికలోని విద్యుత్పథకాలకు రూ. 35984 వేల ఖర్చు కేటాయించారు. వీటిలో ప్రధానమైనది ఒకటే ఎగువ సీలేరు పథకం. ప్రథమ దశలో ఒక్కొక్కటి 60 వేల కిలోవాట్ల శక్తిగల ఉత్పాదక యంత్రాలు రెండింటిని నది ఎగువ భాగంలో ఏర్పాటు చేయాలని సంకల్పం. ఈ పథకం సమగ్ర పరిశీలన పూర్తి అయింది. రాకపోకల సౌకర్యాలు, వసతి సౌకర్యాలకు సంబంధించిన ప్రాథమిక కార్యకలాపాలు జరుగుతున్నవి. శ్రీశైలం జలవిద్యుత్పథకం మరొక ముఖ్యమైన పథకం.

అభ్యుదయ కాంతి పథంలో రాష్ట్రాన్ని వేశాన్ని నడపడానికి ఉపయోగపడే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ముందు ముందు సంవత్సరాల్లో ఇంకా పెరుగుతుంది.

తిరుత్తణి పాఠశాల ఆంధ్రసంఘం

తిరుత్తణి, సెప్టెంబరు 7—తిరుత్తణి బోర్డు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభోత్సవం పల్లిపట్టు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సి. చిరంజీవులునాయుడు యాజమాన్యాన ఇటీవలజరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. సుందరరాజన్ స్వాగతం చెప్పారు.

అత్తిమాంజేరిపేట బోర్డు హైస్కూలు పండితులు శ్రీ ఎస్. కృష్ణమనాయుడు, శ్రీయుతులు బూదూరు రామానుజులురెడ్డి, వేలమూరు వెంకటసుబ్రహ్మణ్యం అధునాతన ఆంధ్ర సారస్వత వైలక్షణ్యాలను గూర్చి ఉత్తమ గ్రంథ పఠనావసరాలను గూర్చి ఉపన్యసించారు. శ్రీ చిరంజీవులు నాయుడు విద్యార్థులలో భాషాద్వేషాలు, దురభిమానాలు కలుగరాదని అందరూ ప్రాంతీయాలైన ఇతర భాషలను కూడా నేర్చుకోవాలనీ ప్రబోధించారు. పాఠశాల పండితులు శ్రీ కె. రామకృష్ణయ్యశెట్టి వందనలు సమర్పించారు.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు అభ్యర్థులు

నెల్లూరు, సెప్టెంబరు 8—జిల్లా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశమై జిల్లానుంచి పార్లమెంటు స్థానాలు మూడింటికి కాంగ్రెసు అభ్యర్థులను ఏకగ్రీవంగా సిఫారసు చేశారు. వారు వీరు:నెల్లూరు (రిజర్వుడు): శ్రీ బి. అంజనప్ప, కావలి: డా: బి. గోపాలరెడ్డి, (కేంద్ర వర్కు మంత్రి). మార్కాపురం: శ్రీ మహమద్ ఉస్మాన్‌ఆలీఖాన్.

16 శాసన సభ స్థానాలకు ఏకగ్రీవంగా సిఫారసుచేసిన పేర్లు—దర్శి: శ్రీ డి. వి. రమణారెడ్డి, కొండపల్లి: శ్రీ చాగంటి రోశయ్య నాయుడు, ఉదయగిరి: శ్రీ పులి వెంకటరెడ్డి, నందిపాడు: శ్రీ కోవి రామయ్య చౌదరి, కావలి: (గిరిజనులు) శ్రీ వేలంపల్లి పెంచలయ్య, కోవూరు: శ్రీ బొమ్మా శేషురెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం (రిజర్వుడు). శ్రీ ఏ. శాయప్ప, లేక కోరాబత్తిన చిన్నయ్య, ఆత్మకూరు:శ్రీ ఆనం సంజీవరెడ్డి, నెల్లూరు: శ్రీ పెనుబోలు సుబ్బయ్య, సర్వేపల్లి: శ్రీ హెచ్. హరిశ్చంద్రారెడ్డి, రాపూరు: శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, వెంకటగిరి: (రిజర్వుడు): శ్రీ అల్లం కృష్ణయ్య, సూళ్ళూరుపేట: శ్రీ పసుపులేటి సిద్ధయ్య నాయుడు, కనిగిరి: షేక్‌మౌలాసాహెబ్, పొదిలి: శ్రీ కాటూరు నారాయణస్వామి.

గూడూరు (రిజర్వుడు) నియోజకవర్గం అభ్యర్థిగా శ్రీయుతులు ఎం. మునుస్వామి, పరి ఆదిశేషయ్యలలో ఒకరిని ఎన్నుకొనే అధికారం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి వదలివేశారు.

మరొక వింత విషయం:—సూళ్ళూరుపేట, కనిగిరి తాలూకా నియోజకవర్గాల నుంచి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎన్. మాలకొండారెడ్డిలను స్వతంత్ర, కమ్యూనిస్టు పార్టీల సభ్యులయిన పంచాయతీ అధ్యక్షులు కొందరు బలపరిచారు.

తిరుపతి విశ్వవిద్యాలయ ముద్రాక్షరశాల

విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయసంఘ ఆమోదం

తిరుపతి, సెప్టెంబరు 9—శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రూ. 173900 పెట్టుబడితో ముద్రాక్షర శాలను ప్రారంభించడానికి విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం ఆమోదించింది.

పెట్టుబడిలో రూ. 67900 ను యంత్రాలకూ, రూ. 30 వేలు టైపులకూ, రూ. 6 వేలు ఫర్నిచర్‌కూ, రూ. 10 వేలు ఇతర సరంజామాకూ, రూ 60 వేలు భవనాలకూ వ్యయం చేస్తారు. విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం 33 1/3 శాతం ఖర్చు భరిస్తే మిగతా ఖర్చును విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం భరిస్తుంది. సంఘం వాటా ఆమోదిత వ్యయంలో 66 2/3 శాతం అంటే రూ. 115932. (మ.వి)

బీద విద్యార్థులకు ఉచితంగా పాలు పంపిణీ

అనంతపురం సెప్టెంబరు 9—అనంతపురంలోని హెచ్చు ప్రాథమిక పాఠశాలలో బీద విద్యార్థులకు పాలు ఉచితంగా పంచిపెట్టే కార్యక్రమాన్ని స్థానిక సేవా సంఘంవారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంపట్ల ఉపాధ్యాయులందరూ పై సంఘ కార్యక్రమంలో సహకరించాలని కార్యదర్శి శ్రీమతి వసుంధరా శ్రీనివాసన్ కోరారు. ఈ కార్యక్రమం సఫలీకృతం కావటానికి శ్రీ ఆర్. కృష్ణశాస్త్రి ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటున్నారు.

సంపాదకునకు లేఖలు:

ఉరవకొండతాలూకాలో క్షామం

ఆర్యా,

ఇప్పటికి నాలుగు సంవత్సరాలనుంచీ మా సబ్‌తాలూకా వరుసగా క్షామానికి గురియై ప్రజలు నానాబాధలకు లోనయి పడరానిపాట్లు పడినారు.

ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు వచ్చి విత్తనం వేయడం పైర్లు పచ్చగా కోమలంగా కనపడటం వల్లనే మిక్కిలి సంతోషంగా ఉంటిమి. అయితే దురదృష్టవశాత్తు ఆటు తర్వాత బొత్తిగా వర్షాలు రానందున పైర్లు నిట్టనిలువున ఎండిపోవడము జరిగినది. ఎర్రనేలపంట, ముంగారి పంట అనగా వేరుశనగ, పచ్చజొన్న, సజ్జ, కొర్ర, మొదలుగు పంటలు క్షాముడు వర్షం వచ్చినప్పటికీ పంట శూన్యం. పశువులకు మేత కొంతవరకు దొరకవచ్చును.

ఇక వర్షాలు వచ్చిన రేగడి భూములలో తెల్లజొన్న, ప్రత్తి, మాత్రము విత్తనం వేయుటకు అవకాశమున్నది. మధ్య తరగతి రైతులు రైతు కూలీలు పనిలేక తినుటకు ఇండ్లలో ధాన్యం లేక ఇబ్బంది పడుతున్నారు. కాన ప్రభుత్వం వెంటనే కరువు పనులు ప్రారంభించాలి.

నిర్బంధవిధానంతో రోడ్లు వేయుటకు కావలసినంత భూములను నష్ట పరిహారమిస్తూ రైతులనుంచీ తీసుకొని సరిపిగా కొత్త రోడ్లను వేయాలి. నీళ్లులేని గ్రామాలలో నుండు వక్క రేణులను లోతు వెడల్పు చేస్తూ ఆ వక్క రేణులలో పడు వర్షపునీరు ఒక్క సంవత్సరానికి సరిపడులాగున చేయాలి.

పాతబావులను లోతు చేయుటకు నిరివిగా తక్కావి అప్పులు యివ్వాలి. వెంటనే తుంగభద్ర ఎగువ కాలువపని ప్రారంభించి తాత్కాలికంగా కూలీలకు పని కల్పిస్తూ శాశ్వత కరువు నివారణకు తోడ్పడాలి. కొత్తగా బావులను త్రవ్వుటకు సబ్‌సిడీలు వెంటనే ఇవ్వాలి.

1961—1962 సంవత్సరానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు మంజూరు అయిన పెంచలపాడు గడేకల్లు దొనేకల్లు కడవరబెంచి రామాపురం కొట్టాల వెట్టమడుగు. కొట్టాలపల్లి, కరుకుముక్కల హోవళిగి, రాయంపల్లి, నెరిమెట్ల, ముండబండ, బూదగవి, తోపుడి ఆమిదాల రాకట్ల కొకుంట్ల ఎర్రిస్వామి రాముపురము పాట్వారు గ్రామాలకు వెంటనే విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలి.

—గుర్రం చిన్నవెంకన్న, సమితి అధ్యక్షుడు.

గుంతకల్లు స్టేషన్‌లో రైళ్ల వేళల ప్రకటన

ఆర్యా!

గుంతకల్లు పట్టణం దక్షిణ భారత దేశంలో ఒక ప్రముఖ రైల్వేకూడలిగా విరాజిల్లుటయేగాక రైల్వే విభాగాన్ని ఏర్పరచుకొని కొన్ని వేల మందికి ఉద్యోగాల ద్వారా జీవనోపాధిని కల్పించింది, గుంతకల్లు రైల్వేస్టేషనుకు ఉదయమూ సాయంత్రమూ ఇంచు మించు ఒకే సమయాన ఐదు రైళ్ళు (బొంబాయి, మద్రాసు, హుబ్లి విజయవాడ మరియు మైసూరు నగరాలనుండి) రావటం, పోవటం జరుగుతోంది. ఇదే కూడలిలోని ప్రత్యేకత. కొంతకాలంనుండి రైల్వేస్టేషన్‌లోని బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి రెంటియందును ఉప ప్రసార యంత్రాలను అమర్చి తద్వారా ప్రయాణీకుల సౌకర్యార్థం, రైళ్ళ రాకపోకల సమయాలను ప్రసారం చేస్తున్నారు. ఏ బండి ఎంత ఆలస్యం వచ్చేది, ఏ నెంబరుగల ప్లాట్‌ఫారం మీదికి వచ్చేదీ, ఏది వెడుతున్నదీ, ఏనంబరుగల ప్లాట్‌ఫారం నుంచి వెడుతున్నదీ, ఆదిగాగల వివరాలను ఎప్పటికప్పుడు ప్రకటించటం వల్ల, దూరప్రాంతాలనుండి వచ్చి బండ్లు మారాల్సినవారు తమకు కావలసిన బండి ఏ ప్లాట్‌ఫారం మీద ఉండేదీ తదితర విషయాలను తెలిసి కోగలుగుతున్నారు. ఈ ప్రసార పద్ధతి వల్ల ప్లాట్‌ఫారాల నెంబర్లు వివరాలు ఏమీ తెలియని ప్రయాణీకులు "వర్షంలో తడిసేవారికి గొడుగులు దొరికినంతగా" ఆనందిస్తారనటంలో అతిశయోక్తి ఏమీ లేదు. ఐతే ఈ ప్రసారము చేసేపురుషులు (తరచుగా స్త్రీలు కూడా) గద్గదికంగా చెప్పటం, పదాలు మింగి మింగి చెప్పటం, వినబడనట్లు అస్పష్టంగా చెప్పటం జరుగుతోంది. ఒక్కమారు తెలుగులో చెప్పకుండా ఇతర భాషలలోను, ఇతర భాషను ఒకటిరెండు విస్మరించి తెలుగుకోను మరొకరెండు భాషలలోను ప్రసారం చేయటం జరుగుతోంది. పైపెచ్చు మధ్య మధ్య అసలు ప్రసారము చేయుటయే ఆపివేయబడుతోంది.

ఇది కూడలి గనుక పలు భాషలకు చెందిన ప్రయాణికులు ఇక్కడ కలియటం, విడిపోవటం పరిపాటి. సహజమూను. అటువంటప్పుడు ఏరెండో, మూడు భాషల్లోనో రాకపోకల వివరాలను ప్రసారం చేయుటం వల్ల అన్యభాషలకు వారు కొన్ని కొన్ని ఇబ్బందులకు గురికావల్సొస్తుంది. పైగా ఈ ఏర్పాటు ప్రయాణీకుల సౌకర్యార్థం చేయుబడ్డది గనుక ఆ ప్రసారాలను స్పష్టంగా అవసరమైన భాష అన్నిటిలోను (తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళము, కన్నడము) వినిపిస్తేనే ఆ ప్రయోజనం కాస్త నెరవేరుతుంది. మధ్య మధ్య ప్రసారం ఆపుజేయకుండా జాగ్రత వహించటం కూడా చాలా అవసరం.

రైల్వే అధికారులు ఈ విషయాలను పరిశీలించి ఆచరణలో పెడతారనే నాఆశ!

ఇట్లు
సరిశేపల్లి లక్ష్మీనారాయణ,
గుంతకల్లు.

కుప్పంతాలూకాలో

ఆర్యా,

కుప్పం తాలూకాలో ఈఏడు ప్రారంభం నుంచీ వర్షాలు సరిగా పడలేదు. ఈ ఫసలీలో నజ్జపంట బొత్తిగా లేదు. రాగి, జొన్న, వేరుశనగ, పైర్లు వర్షం లేక చైత్ర వైశాఖ మాసాలలో వలె ఎండవేడిమి విపరీతంగా ఉండుట వలన ఎండిపోతున్నవి. పంట ఆగు సూచన కనపడుట లేదు. వాగునీళ్లు, బావులలో బొత్తిగా లేదు. పశువులకు మేత అనుమాటయే లేదు. జనుల ఆహారం కొరతచే వాడిపోతున్నారు. పైర్లకు గొంగళిపురుగు బెడద జాస్తిగా ఉన్నది. ప్రభుత్వం తగు సహాయం చేయాలని కోరుతున్నాను.

—పి. ఎం. రామచంద్రయ్య.

తిరుపతి - హిందూపురం బస్సులు

ఆర్యా!

ఇటీవలివరకు దేవస్థానంవారిచే (తిరుపతి) నిర్వహింపబడిన తిరుపతి—హిందూపురము బస్సు మా తిరుపతి ప్రయాణీకులకు చాలా సౌకర్యంగా నుండినది. అందరము ఏడు కొండలవాని దర్శనము సంకల్పమాత్రముననే చేసుకొందుమనునట్లుండెను. కాని అది పట్టుమని పదిదినములుకూడా నడచినదోలేదో, ఇంతలో బస్సు నడచుట ఆగిపోయినది. ఇప్పటికి దాదాపు 20 రోజులు కావస్తున్నది. అయినను యింతవరకు ఆ బస్సును గూర్చిన సమాచారము మాకు తెలియటంలేదు.

ఈ బస్సు సౌకర్యముచూచి మా ప్రాంతపు ప్రజలెల్లరు దైవదర్శనార్థము యాత్ర చేయాలను ఉత్సాహముతో నున్నారు. ఒక్క బస్సుమాత్రమే చాలదు. కనీసము రెండు బస్సులైనా వుంచుట అవసరమని మా ప్రయాణీకుల సంఖ్య, అభిలాషనుబట్టి చెప్ప వలసి వచ్చుచున్నది. మా యీ వాంఛ, ఏడుకొండలవాని దర్శనభాగ్యము పొందగలిగే అవకాశమును కలుగజేయుటలో తోడ్పడ ప్రార్థించుచున్నాము.

కే. జె. కృష్ణమూర్తి ప్రభృతులు,
కుంటిమద్ది.

ఖద్దరు అమ్మకానికి తగిన ప్రచారం లేదు

ఆర్యా,

దీపావళి, దసరా, గాంధిజయంతి తదితర సందర్భాలలో ఖద్దరు వస్త్రాలను ప్రత్యేక రిబేటుతో అమ్ముతున్నారు కానీ ఈ ఉద్యమ లక్ష్యం నేటాది బీద కుటుంబాలకు జీవనోపాధి. దేశ ఆర్థికాభివృద్ధి అని ప్రచారం జరుగడం లేదు. ఫలితంగా అమ్మకం ఎక్కువగా జరగడం లేదు. కాబట్టి ప్రభుత్వం శ్రద్ధ వహించి ఖద్దరుకు తగు రీతిన ప్రచారం చేయాలని కోరుతున్నాను.

—పి.బాలసుబ్బయ్య, గుంతకల్లు.

దామరపాకం గ్రామానికి విద్యుచ్ఛక్తి

ఆర్యా!

పుత్తూరు తాలూకాలోని దామరపాకం, ఆయనంబాకం, గోవిందప్పనాయుడు కండ్రిగ గ్రామాల వ్యవసాయదారులు విద్యుచ్ఛక్తి సప్లయికీగాను సుమారు 4 సంవత్సరములకు మునుపు ప్రభుత్వమునకు అర్జీలు పంపుకొని, స్థానిక శాసన సభ్యుడు శ్రీ వసల గోపాలరెడ్డి, కాంగ్రెసు కార్యకర్త శ్రీ నింద్ర సుబ్బారావులద్వారా తీవ్రకృషి చేసిన ఫలితంగా యిప్పటికి ప్రభుత్వం యీ గ్రామ విద్యుచ్ఛక్తి పథకాన్ని ఆమోదించారు. అధికారులు రైతుల వద్దనుండి అగ్రిమెంట్లను పొందుచున్నారు. పథకం మంజూరునకు యిప్పటి వ్యవసాయదారులు ప్రభుత్వమునట్ల తమ సంతృప్తిని కనబరచుచూ, పనులను వెంటనే ప్రారంభించుటకు అధికారులను కోరుచున్నారు.

ఇట్లు,
వి. వి. సుబ్రహ్మణ్యం

గాండ్లపెంటకు బస్సుల వసతి

ఆర్యా,

కదిరినుంచి కడప రోడులో 8వ మైలున గాండ్లపెంట గ్రామం ఉన్నది. ఇది 15 పల్లెలకు కేంద్రం. రోజూ పది హేను ఇరవై మంది ప్రయాణీకులు ఉంటారు. ఇక్కడినుంచి కదిరికి ఉదయం 11కు కాని బస్సులేదు. దానిలోనూ ఖాళీ ఉండదు. తిరిగి సాయంత్రం 6—30కు మరో బస్సు.

కాబట్టి గాండ్లపెంట గ్రామానికి బస్సు వసతులను విస్తరింపాలని కోరుతున్నాను.

—పి. రామిరెడ్డి, గాండ్లపెంట.

పిచ్చాటూరు పంచాయతీల సభ్యుల ఎన్నికలు

నగరి, సెప్టెంబరు 5—పిచ్చాటూరు పంచాయతి సమితిలోని పంచాయతీల సభ్యుల ఉపఎన్నికల ఫలితాలు:—పిచ్చాటూరు పంచాయతీ శ్రీ భీమా. కన్నప్పరెడ్డి, వేలూరు పంచాయతీ—శ్రీ కొనిగల మునసామి నాయుడు, పులిగొండ్ర పంచాయతీ—శ్రీ కోనేరి వెంకట్రాజు, ఎలకట్టూరు పంచాయతీ—శ్రీమతి కీళగరం నరసమ్మ, వెంగళత్తూరు పంచాయతీ శ్రీ పెనుబాకం శంకరాచార్యులు,

పిచ్చాటూరు పంచాయతీ విస్తరణ అధికారి శ్రీ టి. ఆంజనేయులు ఈ ఎన్నికలు నిర్వహించారు. (మ. వి.)

[illegible]

పకపకలాడే నవ్వు

ప్రార్థనకంటె బలం....

"నవ్వు దివ్యౌషధం" అన్నారుపెద్దలు.

"నవ్వు జీవితానికి దివ్వెవంటి" దన్నారు కవులు.

"నవ్వు నా జీవితానికి వెన్నెల" అంటాడు ప్రేమికుడు ...

"నవ్వు హృదయానికి దర్పం" అంటారు మానసిక తత్త్వవేత్త. ...

"నవ్వు పరమయోగ మంటాడు" యోగాభిలాషి ...

'కొందరు చాకిరీచేసి, అలిసి "ఇస్సో" అనుకుంటూ వుంటారు. వెయ్యి యిస్సోలకంటె ఒక నవ్వు గొప్ప' అన్నా డొక రచయిత. 'పకపకలాడేనవ్వు ప్రార్థనకంటె ఎక్కువగా మనస్సును బాగు చేస్తుంది —' అని వ్రాశా డొకాయన.

నవ్వులవల్ల ఆరోగ్యం చక్కబడుతుంది. మూపులు చిక్కబడతాయి. ముఖంతేటపడుతుంది. జీవితంలో క్రమ్ముకున్న కారుచీకట్లను చెరిపివేయగల శక్తి నవ్వులోనే వుంది. అందుకనే అంటారు : "బువ్వలేకపోయినా బ్రతకొచ్చు, నవ్వు లేకపోతే బ్రతుకలేం" అని. నవ్వుతుంటే ఆకలి, దప్పికలే మరిచిపోవడం జరుగుతుంది.

"నవ్వి అలసినప్పుడు ముఖంలో తెల్లని మల్లెలు విచ్చుకుంటాయి. ... ఆ జల్లులు ఈ జీవితానికి కొల్లలుగా కావాలి. ప్రేయసీ" అని వ్రాశా డొక కవీశ్వరుడు.

"నను చూసి నవ్వింది మందారా
నాకే స్వాగతమంది మందారా!
పొద్దుపొడు పున కెదురు మందారా
పొగరు కోయిల పాట మందారా ..."

—ఇలా తన ప్రేయసికి "మందార" అని మనస్సులో నామకరణం చేసుకుని పాట వ్రాసుకున్నా డొక ప్రేమికుడు. —

వెన్నెల్లో నందివర్ధనం పగ్గె రా....

ఇక కవుల విషయంలోకి పోతే వారు నవ్వుల్ని గూర్చి ఎంతెంత దూరమో వెళ్ళారు. "ఆవిడ నవ్వితే వెన్నెలలో విచ్చిన నందివర్ధనం పూగిన ట్లున్నదనీ, బంగారపు వంటచేలపయిన బంగారు పిచ్చుక లాడిన ట్లున్నదనీ ... కోటి మతాబాల వెలుగు కుమ్మరించిన ట్లున్నదనీ, ఎన్నెన్నో రకాలుగానే వ్రాశారు. ఆ నవ్వులు వారి కలా అనిపించవచ్చు. ... ఇతరులకు కొడికట్టిన దీపపు కాంతికన్నా కనాకష్టంగా ఉండవచ్చు" — దాని కేవరేం చేస్తారు ? ...

ఒకప్పుడు యితరులు అనుకుంటారు — "ఆవిడ నవ్వుని చూచి ఆర్ధు నలా పొంగిపోతా డేమిటి ? ఏమంత బాగుంటుం దా నవ్వు ?" అని. సామాన్యంగా దీనికి చెప్పేజవాబు "ఆ కళ్ళు పెట్టుకుని చూస్తే కనుపిస్తుంది నీకు " అని. ఆ మాటా నిజమే ... కొందరినవ్వులు కొందరికి ఎందుకో అందంగా ఉంటాయి. ... అది పూర్వ జన్మ పుణ్యసంస్కారమే. ... ఈ జన్మలో ప్రారంభమయిన వికారమె ! ...

కాని, ఇక్కడొక విచిత్రంమాత్రం వుంది. కొందరికి వారు కోరిన ముఖం, ఆరాధించిన రూపం, ప్రత్యక్షమయినప్పుడేసహజమయిన నవ్వు బైటికి వస్తుంది. ... ఆనవ్వులపెట్టె తాళం చెవి ఆ ఒక్క వ్యక్తి దగ్గరే వుంటుంది. — తక్కిన వాళ్ళ కా సెరి ఎలా అర్థమవుతుంది ? తక్కినవాళ్ళను చూచినప్పుడు పైపైన వచ్చే హిహిహి లు మాత్రం ... అదే కొంచెం గడుసు రక మయితే, హ హ్హ హ్హే లే వస్తాయి. —

హెచ్చునవ్వులు పుచ్చునవ్వులు....

అసలు నవ్వడమనేది హృదయపు లోతులనుంచి వచ్చే ఒక అద్భుత శక్తి. .. అది ఒకప్పుడు పెకలించుకుని, పెల్లుబికి వస్తుంది...ఒకప్పుడుపైపైన ఏదో పెచ్చు వలచినట్లుగా మచ్చు చూపినట్లుగా మాత్రమే వస్తుంది. కొన్ని పువ్వుపువ్వులాంటి నవ్వు లుంటాయి. పోష్టాఫీసులోలాగా నవ్వులను సార్టు చేసుకో గలిగేవారుంటే—ఆ వివరాలు తెలుస్తాయి. ఆ విభాగాలు అర్థమవుతాయి.

"ఇదుగో! ఇంటి కొచ్చేవేళకు కొంచెం నవ్వుతూనా కెదురు వస్తూ, నీ కెంతైనా పుణ్య ముంటుంది" అని కొందరుమొగవాళ్ళు మొత్తుకుంటూ వుంటారు. పాప మావిడ ఎక్కడనుండి తెస్తుం దలాంటి నవ్వు ? — దానికి బదు లే కృత్రిమపునవ్వో ... బదులు తెచ్చుకుని, భర్త కోర్కె తీర్చాలి ... కళ్ళుప్పావాడైనా — ఆ నవ్వులో వున్న నటన కనుపిస్తుంది. లేకపోతే ఆదే నవ్వుని ఆయన నవ్వుకుంటాడు. లేగిదెబ్బ క్రింద గుడ్డివాడు లాగా .... భార్య నవ్వులు ఏరుకుని, మెళ్లో వేసుకున్న హీరో ననుకుంటాడు.

నవ్వడం తేలికేగానీ, — నవ్వించటం కష్టం. "ఒకటి.... రెండు... మూడు" అంటూ గుంజీలు తీయించినట్లు "నవ్వుతావా లేదా ! ఊ నవ్వు, నవ్వకపోతేనా" అని బెదిరించి నవ్వించటం సాధ్యం కాదు. ... ఒకవేళ నవ్వినా అది నవ్వు కాదు. వట్టి ఇకిలింపు.

ఆ నవ్వే లేకపోతే నువ్వెవరివో?....

అసలు నవ్వు ఎదుటివారిని పరవశం చేస్తుంది... బ్రతుకు పండువుగా మారుస్తుంది. అందుకనే ఒక కవి అన్నాడు:

"నవ్విన నవ్వులో హృదయ
నాదెము లన్నియు పొంగులాడగా
పువ్వులు గుప్పురించుకుని
పోయెడివేళల లేతగుండెలో
కవ్వపుమోత మోగిన వి
కస్వరనాదము లీయసోనలై
దవ్వుల ప్రాకి ప్రాకి కవి
తా సతితో గిలిగింత లాడెడున్."

—అని. అలాంటి పరవశత్వం కనిపిస్తుంది కొందరినవ్వుల్లో. ఒక నాయకుడు ప్రేయసితో అంటాడు: "ఆ నవ్వు నీలో లేకపోతే — నువ్వెవరివో, నే నెవ్వరో" అని. ఇందులో నవ్వుకు గల ప్రాధాన్యత ఎంతో వ్యక్తమవుతూంది.

నవ్వుల్లో అనేకరకాలని చెప్పావు ... కొందరు నవ్వితే పెంకుటిళ్ళయితే, అట్టేకాలం వుండవు. ఏటా తిరగవేయించేవాళ్ళు ఆరునెలల కొకసారి తిరగేయించాల్సి వస్తుంది. ... అంత నవ్వు ... కొందరు నవ్వు వచ్చినప్పుడు పూరికే మెలికలు తిరిగి పోతారు. "అయ్యో, అమ్మో" అంటూ ఆపసోపాలు పడతారు. కొందరు మోకాళ్ళమీద చేతులు పెట్టుకొని వంగిపోతారు. ఏదో ఊబిలోనే దిగిపోతున్నట్లు. —

ఈ సంసారమేమిటి

నే చెయ్యడమేమిటి ?

ఒకప్పుడు కొందరు వ్యక్తులకు వారిలో వారికే నవ్వు వస్తుంది. ఒక్కళ్లే కూర్చుని గుక్కపెట్టేట్లు నవ్వుతుంటారు. ఒకావిడ అలాగే నవ్వుతుంటే "ఎందుకమ్మా ఆలా నవ్వుతున్నావు? వంటరిగా కూర్చుని " అని ప్రశ్నిస్తే—

"లేకపోతే యీ సంసార మేమిటి ? నే చెయ్యడ మేమిటి ? మొన్న పొద్దున మావారు నన్ను పిలిచి 'సు వ్వట్టి మొద్దువు ... నీ కేం తెలియదు" అన్నాడు అని పకపకా నవ్వింది.

"అంటే అంత నవ్వు దేనికి ?" అన్నాను. ఆవిడ నవ్వాపుకుని "నా బొంద, నే మొద్దు నేమిటి ? ఆయన స్కూలుఫైనలు మూడుమాట్లు తప్పారుట ! ఎఫ్. ఏ. లో నాలుగు సెప్టెంబర్లు చూశారు. పెద్దాడి బారసాలదాకా బి. య్యే చదువుతూనేఉన్నారు.పైగానేమొద్దునట!"అంది.

ఒక గుమాస్తాగా రిలాగే రాత్రిపూట పడుకుని ఆయనలో ఆయన తెగ నవ్వుకుంటూ వుండేవాడు. "ఏమిటి సార్ ! అంత నవ్వొస్తుంది" అంటే, "అది కాదండీ ! డ్రాఫ్టులంతా నే వ్రాస్తా .... ఆయన డొట్‌ఆన్నీ నే తీరుస్తా ..., టైపు నే చేస్తా .... ఆయన సంతకం మాత్రం చేసి, పూరికే ఆయనలో అయనే కులుకుతాడు. అది జ్ఞాపకం వచ్చి నవ్వుతున్నా" న్నాడు.

ఏడా....? నాకు పుస్తెకట్టిన పురుషుడు ?

ఇలా ఒక్కొక్కప్పుడు యితరుల తెలివితక్కువతనాలు జ్ఞాపకం రావడంవల్ల అనుకోని నవ్వు వస్తుంది. అదే చాలాసార్లు జ్ఞాపకం వచ్చి నవ్వొస్తుంది. అంటే యింకొకళ్ళతెలివితక్కువతనాన్ని, తెలివి తక్కువ ప్రవర్తనల్నీ, మాటల్నీ మనం బ్యాంకులలో వేసుకు దాచుకుంటే దానినుంచి "వడ్డీ నవ్వులు" మనకు అందుతూ వుంటాయి.

వాటిని ఎంతకాలమయినా అనుభవించవచ్చు, అనుభవాల బ్యాంకు దివాలా అంటూ తియ్యదు కనుక, ఆ వడ్డీ గ్యారంటీ వడ్డీయే ...

ఒక యింట్లో యజమాని ఉన్నాడు. ఆయన పసివానికంటె అమాయకుడు. ప్రపంచజ్ఞానమే లేదు. అయినా బడాయికీ లోటు లేదు. "అది కాదు" అంటే బడాయికీ లోటులేదు. "మీరు చేసింది తప్పండీ" అని భార్య ఎప్పుడయినా అంటే "నీ బొంద ! నే చేసింది తప్పేమిటి ? 33 కోట్ల భారతీయులూ ఇల్లాగే చేస్తారు. ఇంకా మాట్లాడితే మానవకోటి అంతా ఇంతే — " అని వైరానికి దిగుతాడట.

అలాటప్పుడు ఆమె మాట్లాడకుండా పూరుకుని కొబ్బరినూనెసీసా, దువ్వెనా, అద్దం దగ్గర పెట్టుకుని, తీరిగ్గా తల దువ్వుకోబోతుండగా ఆయన అన్నమాటలు జ్ఞాపకంవచ్చి తెగ నవ్వు కుంటుంది. "ఒకప్పుడు ఏడా నాకు పుస్తె కట్టిన పురుషుడు ?" అని దిగులుపడి అద్దంలో వీపు చూసుకుంటుంది.

—రాఘవ

శ్రీ వెంకటేశ్వరస్వామివారి
అకర్షణయమైన చిత్రము...

...విస్పష్టముగా మెరుగు రంగులతో చిత్రింపబడినది.
ఈ బొమ్మగల బహుమతి పెట్టె శ్రీ ఏడుకొండలవానుని
లక్షలాదిభక్తబృందమునకు తప్పక సంతృప్తినివ్వగలదు.

Nutrine న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్,
చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.

NC-71

తెలుగు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు,
పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల
దేహముమీద గాయములకు వాడినచో అవి
తప్పక నయమగును
స్టాకిస్టులు మాంగిలాల్ హస్తిమల్ విజయవాడ

కావలెను
ఆంధ్ర, తమిళనాడులో 'మాల్టాస్' సైకిల్ కేరియర్లు అండ్ లాంప్‌బ్రాకెట్
కేరియర్లకు (రాగి నిక్కల్ పోతలు నాలుగు-పొరలు పోసి ఆ పైన
బాగా క్రోమియం పోత పోసినవి)
స్టాకిస్టులు—డిస్ట్రిబ్యూటర్లు కావలెను :
మాలంకార ట్రేడర్స్ అండ్ యేజన్సీస్-
పి. బి. నెం. 154. ఎం జి. రోడ్డు, ఎర్నాకుళం—1. తంతి: 'MALTAS'

పాశ్చాత్యులతో కృశ్చేవ్ చర్చలకు సవప్రాతిపదిక

మాస్కోలో నెహ్రూ సంభాషణలతో ఏర్పడిందని అభిజ్ఞుల అభిప్రాయం

మాస్కో, సెప్టెంబరు 9 —

భారత ప్రధాని నెహ్రూతోను, కృశ్చేవ్‌తోను, ఇతర సోవియట్ నాయకులతోను జరిపిన సుదీర్ఘ సంభాషణల ఫలితంగా సోవియట్ నాయకులు పాశ్చాత్యనాయకులతో సంప్రదించడానికి తగిన ప్రాతిపదిక ఏర్పడినట్లు భావిస్తున్నారని తెలుస్తున్నది.

ఈ నెల 19 వ తేదీన న్యూయార్కులో ప్రారంభమయ్యే మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొనబున్న సోవియట్ ప్రతినిధి వర్గానికి కృశ్చేవ్ నాయకత్వం వహిస్తే బెర్లిన్ విషయమై కొత్తగా సంప్రదింపులు జరుపడానికి అవకాశం ఉంటుందని ప్రధాని నెహ్రూ సలహా యిచ్చినట్లు కూడా మాస్కోలో వదంతిగా వుంది.

కాని, ఈ వదంతి మిత్రరాజ్య సమితిలో పాల్గొనే రష్యా ప్రతినిధివర్గానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరయిన శ్రీ కొజ్లొవ్ నాయకత్వం వహిస్తాడని ఇదివరకు వెలువడిన వార్తలకు విరుద్ధంగా ఉన్నది. కొజ్లొవ్ చాలా త్వరలో సోవియట్ అగ్రనాయకుల స్థాయికి వచ్చాడు. కృశ్చేవ్ తర్వాత ఇతడే అధికారానికి వస్తాడని కూడా పాశ్చాత్యరాయబార వర్గాలవారు భావిస్తున్నారు.

రామాయణ ప్రదర్శనం

ప్రధాని నెహ్రూ నిన్న మాస్కోలో లెనిన్ కొండలమీద ప్రధాని కృశ్చేవ్‌తో గంటసేపు తుదిసారిగా చర్చలు జరిపారు. ఈ చర్చలు క్రెమ్లిన్‌లోనే జరుగాలని మొదట ఏర్పాటయింది. కాని కృశ్చేవ్ ప్రధాని నెహ్రూను ఇబ్బందిపెట్ట దలచుకోలేదు. గనుక చర్చస్థలం మార్చవలసి వచ్చింది. వారి చర్చల సరళి ఏమిటో తెలియలేదు.

ప్రధాని నెహ్రూ శుక్రవారం రాత్రి నగరంలో సోవియట్ బహిరంగస్థలంలో రామాయణనాటక ప్రదర్శనం చూశారు. నిన్న క్రెమ్లిన్‌లో జరిగిన విందులో ఒక రష్యా వనిత చేసిన భారతీయ నృత్యంకూడా చూచారు. ఈమె భారతదేశానికి వచ్చి వివిధ భారతీయ నృత్యాలు నేర్చిందట.

ప్రధాని సోవియట్ ద్వితీయ రోదసీ యాత్రికుడు మేజర్ కిటోవ్‌ను కూడా భారతదేశానికి ఆహ్వానించాడని తెలుస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షమానదని నెహ్రూ భావం

సోవియట్ యూనియన్ ఆసన్నభవిష్యత్తులో అణ్వస్త్ర పరీక్షలు మానదని విశ్వసనీయ వర్గాలవారు తెలుపుతున్నారు.

మూడురోజులపాటు కృశ్చేవ్‌తో సంప్రదించినప్పుడు కృశ్చేవ్ ఈ పరీక్షల విషయం తెలియజేశాడని, దానినిబట్టి ప్రధాని నెహ్రూ అణ్వస్త్ర పరీక్షలను సోవియట్ త్వరలో మానేట్టు లేదని గ్రహించాలని తెలుస్తున్నది.

సోవియట్ యూనియన్‌కు అన్ని వైపులా యుద్ధభయం వుందనీ, కనుక, జాతిక్షేమం కోసం అన్నివిధాల చర్యలు తీసుకోవడం అవసరమని సోవియట్ ప్రధాని అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది.

సోవియట్ యూనియన్‌కు మైత్రి మూలంగా పాశ్చాత్యదేశాలు సేనాబలాన్ని పెంచుకొంటున్నారనే వార్తలకు సోవియట్ యూనియన్‌లో ఆగ్రహావేశాలు రేకెత్తడం వల్ల, యుద్ధ నివారణకు ఏకైకమార్గం సోవియట్ బలాధిక్యం ప్రదర్శించడమేనని, దానివల్ల పాశ్చాత్యదేశాలు జర్మన్ సమస్యపై గాని ఇతర సమస్యపై గాని సోవియట్‌ను ముట్టడించడానికి జంకుతాయని సోవియట్ నాయకుల అభిప్రాయమైనట్లు తెలుస్తున్నది.

వారి ఉద్వేగోద్రేకాలు తెలిసిన నెహ్రూ (తన టెలివిజన్ వీడ్కోలు ప్రసంగంలో) వారిని శాంతంగా వుండమని, దూషణ తిరస్కారాలకు పూనుకోవద్దని సలహా యిచ్చారు. ఈ దూషణ తిరస్కారాలవల్ల ఎదిరి కూడా మరింత కోపోద్దీపితు డవుతాడని, ఆయన అన్నారు.

భారత ప్రధాని కృశ్చేవ్‌తో జరిపిన సంభాషణలనుబట్టి సోవియట్ నాయకులు పాశ్చాత్య నాయకులతో సంప్రదింపులు జరుపడానికి తగు ప్రాతిపదిక ఏర్పడిందని అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది. దీనికి కారణం కృశ్చేవ్ అంతర్జాతీయ సమస్యల పరిష్కారం శాంతియుతంగా పరిష్కారం అవుతాయని తాను ఆశిస్తున్నట్లు బహిరంగ ప్రకటనలు చేయడమే కాక, ప్రధాని నెహ్రూతో జరిపిన సంభాషణల లోనూ వ్యక్తపరచడమే.

కాని, మాస్కోలో ప్రజల చిత్తస్థైర్యం మాత్రం బలంగా వుంది. ఇతరదేశాలు తమను చుట్టుముట్టి నొక్కకూడదని కూడా వారు భావిస్తున్నారు.

ఈ అణ్వస్త్ర పాటవ పరీక్షలు, సైన్య సన్నాహం పాశ్చాత్య దేశాలు పూర్తిగా నిరాయుధీకరణకు అంగీకరించడంలేదని కృశ్చేవ్‌కు కలిగిన భావాలేనని అంటున్నారు. ఈ ఉద్రిక్త పరిస్థితిలో నెహ్రూ చర్చలు ప్రయోజనకరమేకాక లాభకరం కూడ. కృశ్చేవ్ హృదయపూర్వకంగా పాశ్చాత్య నాయకులతో సంప్రదింపులకు సిద్ధంగా వున్నాడనే భావం నెహ్రూకు కలిగినందున, ఇక్కడ తను చర్చించిన విషయాలను పాశ్చాత్య నాయకులతో చర్చించి, అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి తోడ్పడే సంప్రదింపులకు అనువైన వాతావరణం సమకూర్చగలరని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ నవంబరులో శ్రీ మాక్మిలన్ శ్రీ కెన్నెడీలతో చర్చలకు వాషింగ్టన్‌లకు వెళ్లనున్నారు.

మాస్కో చర్చలపై ప్రకటన నేడే

భారత ప్రధాని శ్రీ నెహ్రూ నాలుగు రోజులపాటు సోవియట్ యూనియన్‌లో జరిపిన పర్యటన, చర్చలపై ప్రకటన సిద్ధంగా ఉన్నదని, సోమవారం ఆయన తాష్కెంట్ నుంచి ఢిల్లీకి వెళ్ళిన వెంటనే దానిని బహిరంగ పరుస్తారని తెలుస్తున్నది.

ప్రధాను లిద్దరూ నాలుగుమార్లు మొత్తం ఏడుగంటలపాటు బెర్లిన్, నిరాయుధీకరణ, అణ్వస్త్రపాటవ పరీక్ష పునఃప్రారంభం, ముఖ్యమగు అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించారు. ఈ చర్చల వివరాలేమీ తెలియవు. కాని, భారతీయవర్గాలు అనడమేమిటంటే, అణ్వస్త్రపాటవ పరీక్ష విషయంలో కృశ్చేవ్ చాలా మొండిపట్టుదలతో వున్నాడని. పాశ్చాత్య దేశాలు బెర్లిన్‌లో సైనిక బలం వృద్ధిపరుచుకోవడం వల్ల సోవియట్ రక్షణ కోసం అణ్వస్త్ర పరీక్ష అవసరమని ఆయన విశ్వాసం.

సంపూర్ణ నిరాయుధీకరణకు అలాంటి పెక్కు సూచనలు చేశాడని, కాని, అలాటి సంపూర్ణ నిరాయుధీకరణకు పాశ్చాత్య దేశాలు నిన్నటికీ ఒప్పుకోలేదని. దానికిగల పెద్ద కారణాలలో ఒక్కటి, తమ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం కలుగగలదనే భావం కూడానని అన్నాడట.

యుద్ధాన్ని తెచ్చిపెట్టే ఏలాటి చర్యను తను తానై తీసుకోవద్దని కృశ్చేవ్‌కు భారత ప్రధాని అభ్యర్థించినట్లు భారతీయ వర్గాలవారు తెలుపుతున్నారు.

తృతీయ ప్రణాళికలో ఆరోగ్య పథకాలు

(1 వ పేజీ తరువాయి)

తృతీయ ప్రణాళికా కాలంలో వ్యాధినిరోధక విధానానికీ, ప్రజారోగ్య సంరక్షణమూ యథా ప్రకారం ప్రాముఖ్యం ఉంటుందని చెప్పారు. అందువల్లనే మొత్తం కేటాయింపులో సగానికి పైగా పిటిసరఫరా, పరిశుభ్రత, అంటువ్యాధులను నిరోధించే అంశాలకు ప్రత్యేకించడం జరిగిందని తెలిపారు.

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో సాధించిన విజయాలను ఏవిధంగానూ తక్కువ చూపు చూడడానికి వీలులేదని అన్నారు. ఈ కాలంలో మలేరియాను చాలావరకు అదుపులోనికి తీసుకరావడం జరిగిందనీ, ప్రస్తుతం ఆ వ్యాధిని పూర్తిగా దేశంలోని ఏ ప్రాంతంలోనూ లేకుండా నాశనమై పోయే స్థితికి తీసుకరాగలిగారని అన్నారు.

నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ జాతీయోద్యమానికి, ఇకముందు వచ్చే కొంచెం గడ్డు రోజులుగా ఉంటాయనీ, మలేరియాను సంపూర్ణంగా నిర్మూలించడంలో ఏలాటి తాత్సారం చేయకుండా గట్టిగా ప్రయత్నించవలసి ఉంటుందని అన్నారు.

పంజాబ్ సంక్షోభం

(1 వ పేజీ తరువాయి)

[illegible] ఈ [illegible] ప్రధాన వార్తగా ప్రచురిస్తున్నాయి.

అమృతసర్‌కు చెందిన అలాంటి కొన్ని పత్రికలు మొదటి పేజీలో తారాసింగ్ చిత్రం ప్రచురించి ఉన్నవి. "అమృతసర్‌లో సిక్కుల సర్వస్వతంత్ర ప్రభుత్వ స్థాపన" "పాకిస్తాన్‌కు వెళ్ళకుండా సిక్కు యాత్రీకుల నిరోధం" అను సంభ్రమాశ్చర్యాలు కలిగించే శీర్షికలు పెట్టారు.

సుదూర ప్రాంతాలు అయిన లయాల్‌పూర్, రావల్పిండి వార్తా పత్రికల సంపాదకులు ప్రతి రోజూ రాత్రి అకాలీదళ్ కార్యాలయంలో టెలిఫోన్ ద్వారా మాట్లాడి కొత్త విషయాలు చెప్పమని కోరుతున్నారు.

ముల్తాన్, రావల్పిండి, లాహోర్ నగరాల నుండి ఒకే సమయంలో ప్రచురిస్తున్న "కోహిస్తాన్" దిన పత్రిక నిన్నటి సంచికలో "స్వర్ణ దేవాలయంలో అకాలీదళ్ స్వచ్ఛంద సైనికులు ఖడ్గాలు, చేతి బాంబులు, తుపాకులు రివాల్వర్లతో కూడిన స్వతంత్ర ప్రభుత్వం ఉన్నది" అని వ్రాశారు.

మరొక అభ్యర్థనకు సూర్యదేవ్ నిరాకరణ

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ప్రకటన దృష్ట్యా నిరాహారదీక్ష విరమించవలసిందిగా అమృతసర్ నగర పాలక సంఘాధ్యక్షుడు నాయకత్వం క్రింద నిన్న పౌర ప్రతినిధివర్గం యోగిరాజ్ సూర్యాదేవ్‌ను అర్థించారు. కాని ఆయన ఆ కోర్కెను నిరాకరిస్తూ తారాసింగ్ తన దీక్ష విరమించనంతకాలం తాను కూడా విరమించబోమని చెప్పారు.

పంజాబ్ పేరిట, పంజాబీల పేరిట మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష విరమించాలని పంజాబీ ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ అజ్మీర్‌సింగ్ విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికార సంఘ సూచనకు తారాసింగ్ ఆమోదించవచ్చునని కూడా పేర్కొన్నారు.

పంజాబ్ హిందీ రక్షా సమితి కార్యదర్శి శ్రీ వీరేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రికి ఒక తంతివార్త పంపుతూ సిక్కులపట్ల వివక్షణకు సంబంధించిన ఆరోపణలపై విచారణ కోసం సంఘాన్ని నియమించే ఎడల హిందువులు ఆ సంఘానికి తమ వాదం తెలియచేయడానికి అవకాశం యివ్వాలని కోరారు.

నిన్న జలంధర్‌లో మరో 6 గురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. కపూర్తలా నవీపంలో మరో 4 గురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారని తెలుస్తున్నది. జలంధర్‌లో నిన్న పోలీసులు అనామి ముద్రాక్షరశాలపై దాడిచేసి దాని నిర్వాహకుడిని అరెస్టు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి నగరిసమితి అప్పు

నగరి, సెప్టెంబరు 8—సమితి ఆధ్వర్యాన రాష్ట్ర ప్రభుత్వానికి అప్పు రూ. 125 వేలు సేకరించారు. (మ. వి.)

'ఆస్ప్రో' వేసుకోండి
రొంప నుండి స్వస్థత పొందండి
రొంప లేక జ్వరముతో కలిగెడుపు చికాకు చిహ్నములు కనపడగానే 'ఆస్ప్రో' వేసుకోండి మీకు రొంప జ్వర లక్షణములు పోయి సల్లు చూస్తారు. మీకు అద్భుతముగా ఉపశమనము కలుగును కాని తరువాత కలిగే మందకొడితనము లేక నిస్సార ఉండదు.
'ఆస్ప్రో' నొప్పిని, తలనొప్పిని రొంప మరియు ఫ్లూను మరియు ఒప్పు నొప్పులను పోగొట్టుతుంది.





వెంటనే గుణము కలిగించే మందును వెనకాముందు చూడక వేసుకోండి!
ఆస్ప్రో చేకూర్చే ఆరోగ్యము పొందండి
హాయిగా-తాజాగా-హుషారుగా ఉండండి
నికోలస్‌వారి తయారు
AG.111 TEL

జీవితంలో మరింత ఆనందానికి



క్యాడ్‌బరీస్ చాక్‌లెట్...
మిఠాయిని మించినది — ఆహారము!
క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠమైనది

ఎలక్ట్రిక్ మోటార్లలో ఏరకం కావాలన్నా
క్రాంప్టన్స్‌ను కనుక్కోండి

ఫ్రాక్షనల్ హార్స్‌పవర్ నుండి 250 హెచ్. పి. వరకూ — 40 రకాల సైజులలో — ఆయా అవసరాలనుబట్టి వాటికి తగిన రూపాలలో వసతులతో — మీరు ఏ పనికి ఎలాటి యంత్రం కావాలనుకుంటే అకరాలా అలాటిది క్రాంప్టన్స్‌లో దొరుకుతుంది. మీకు కావలసింది నిర్ణయించి ఎన్నుకోవడంలో మేము అన్నివిధాలా తోడ్పడగలము. కొత్తతరహా పనులకు వినియోగించే ప్రత్యేక యంత్రాల విషయంలో, నిపుణులైన మా ఇంజనీర్ల సలహా, సహాయ సహకారాలూ మీరు కోరినప్పుడల్లా లభిస్తాయి.

విద్యుచ్ఛక్తి రంగంలో ఎనభై ఏళ్ల అనుభవం వలనగల్గి ఆయా సమస్యల సాధక బాధకాలూ వాటికి ఉపాయాలూ కనిపెట్టారు క్రాంప్టన్‌పార్కిన్‌సన్‌వారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసేవారిలో వీరే అగ్రగణ్యులు —

మీకు ఏమికావాలన్నా ఈక్రింద చిరునామాకు వ్రాయండి :

మీరు క్రాంప్టన్ మోటార్లే కొనాలనడానికి ఎన్ని చెప్పతగ్గ 4 ముఖ్య కారణాలు ;
1. 80 ఏళ్ల అనుభవాన్ని కాచి వడబోసి గడించిన పనివాడితనంతో తయారైన యంత్రాలు కావడం.
2. అత్యంత శ్రేష్ఠమైన వస్తువులనే వాడడం; నిర్మాణంలో ప్రతి మెట్టంలోనూ పరీక్షించేసి కట్టుదిట్టంగా రూపొందించడం—
3. ఒక్కొక్కవిధమైన కార్యానికి ప్రత్యేక విధానంలో మోటారు నిర్మించడం — అంటే బరువులు ఎత్తే క్రేన్ వంటి యంత్రాలకు 'కెలర్‌వన్;' హై స్టార్టింగ్ టార్క్ యంత్రాలకు 'టార్క్' మోటార్లు; వస్త్ర పరిశ్రమలో యంత్రాలకోసం 'లూమ్', 'టెక్స్‌టార్క్' మోటార్లు ఉన్నాయి.
4. మీరు కొన్న మోటారు ఏళ్లతరబడి నిరాఘాటంగా పనిచేసేట్టు చూడడానికి సర్వీసింగ్ వసతులు ఉండడం.



ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
హెడ్ ఆఫీసు : సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు - 1
బ్రాంచిలు : బెంగుళూరు — కోయంబత్తూరు — మధుర — సికిందరాబాద్ — విజయవాడ
IWTC 1435

తెండరు ప్రకటన

అనంతపురంలోని ఆయిల్ సీడ్స్‌లాబరేటరీ రిసెర్చ్ ఫెస్టిట్యూట్‌లో గీ చ బాయిలర్ కొనుగోలుకుగాను యీ క్రింద పంతకం చేసినవారు 1961 అక్టోబరు 10 వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు సీలుచేసిన కొండ్లు స్వీకరిస్తారు. బాయిలర్ ఫస్టుచోటనే, యుఫాస్థితిలో విక్రయించబడుతుంది. బాయిలర్ వివరాలు దిగువ ఇవ్వబడినాయి. కొనదలచినవారు ఈ పరిశోధనా సంస్థ పనిచేసే రోజుల్లో ఆఫీసువేళలలో వచ్చి వారి దాయిలరును అరిథి చేసుకొనవచ్చు.

వి వ రా లు

"లాంకై బాయిలర్, ఛ్రకారమైన 3 స్క్రింటుడు రెండు 10 ఐ. హెచ్. పి. పీలింగున్నగల ఆవిరి యంత్రం ఒకచోటినుంచి మరొక చోటికి సులభంగా తీసుకొని పోతగినది. గంటకు 750 పౌండు ఓటిని ఆవిరిగా మార్చేశక్తి కలది.

బిటూనియా బాయిలర్

1. పరుసు కెం. ఏం. పి. డబ్ల్యు. ఎస్.	710
2. ఫ్లైర్ బాల్ల వెడల్పు	2 అ.—6 అం.
3. ఫ్లైర్‌బాల్ల పొడవు	4 అ.—0 అం.
4. బాయిలర్ షెల్ పొడవు	11 అ.—0 అం.
5. బాయిలర్ షెల్ వ్యాసం	5 అ.—0 అం.
6. గొట్టాల వ్యాసం	0 అ.—2 అం.
7. గొట్టాల పొడవు	6 అ.—0 అం.
8. గొట్టాల సంఖ్య	58

ఇంజను వివరాలు

1. స్టయిపిల్ వ్యాసం	5 అ.—6 అం.
2. పిస్టన్ వ్యాసం	8 అం.
3. సిలిండర్ల సంఖ్య	2
4. స్ట్రోక్ పొడవు	1 అ.—0 అం.
5. ఒక నిమిషానికి చెయ్యబ్యాష్లు సంఖ్య	76
యుంత్రం ఐ. హెచ్. పి.	13

ఈ బాయిలర్ గంటకు సుమారు 75 గ్యాలన్ల పీటిని ఆవిరిగా మార్చగలదు.

డైరెక్టర్,
ఆయిల్ టెక్నలాజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, అనంతపురం.

పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, మీ పరిధిలోని చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనే గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిధిలోని చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగ విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధి నిర్జీవములు, ఖాతరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మానవారికి వ్రాసి రు. 1—4—0 ఆకు మూల్యము వి. పీ. గా పంపగలము. వి. పీ. ఖర్చీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవంటివానా పుష్పదోషాల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూరిపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరిక్షించి చూడుడు. మీ అదృష్ట ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-8) Jullundur City.

భారత తంతి తపాలాశాఖ

—: x :—

పెళ్ళిక్యుకేషను లేదా దానికి సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషులోనూ, (2) లెక్కల (3) జాగ్రఫీలోనూ, లేదా సైన్స్ స్టడీస్‌లోను, (4) హిందీలోను లేదా రికగ్నైజ్ చేసిన ప్రాంతీయభాషలోను లేదా సంస్కృతంలోను తెలుగుకున్న మార్కులను బట్టి ఈ పర్యాలు మెరిట్ ఆర్డరింగు యూనిట్లో క్లర్కిక్ మరియు అనుబంధపు కేడర్లకు రిక్రూట్ మెంటు జరుపబడును.

2. జీతంస్కేలు రు 110—4—150—5—175—ఇబి—6—205—ఇబి—7—240 అన్నా మామూలు అలవెన్సులున్నూ.

3. వయస్సు 1—7—61 వాటి 18 సం. కు తో్కువగాను, 21 సం. కు మించి యున్నా వుండకూడదు. అనగా అభ్యర్థులు 2—7—40 మరియు 1—7—43 మధ్య (రెండురోజులు సహా) జన్మించి వుండవలెను. కొన్ని తరగతుల వ్యక్తులకు, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు గరిష్ట వయోపరిమితిలో కొంత సడలింపు చేయబడును.

4. అభ్యర్థులు ((స్త్రీలు, పురుషులు) తాము ఉద్యోగము కోరుతున్న రిక్రూటింగ్ యూనిట్ ప్రధానాధికారికి ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజ్‌ద్వారా, విక్లీత పారమ్‌లో దరఖాస్తులను పంపవలసినది. దరఖాస్తులు చాలు చేయవలసిన విధానము మొదలైన వివరములతో విక్లీత దరఖాస్తు పారములు రు. 1 — (షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు 25 న. పై) నిడు చెల్లించి హెడ్ పోస్టాఫీసు నుంచిగాని, సబ్ పోస్టాఫీసునుంచి గాని పొందవచ్చును. మణిఆర్డర్లుగాని, ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాని ఆఫీసు రింపబడ్డు. దరఖాస్తు రుసుము వాపసు చేయబడదు. విక్లీత పారమ్‌లో దరఖాస్తులు, అవసరమైన డాక్యుమెంట్లతో సహా ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి 30—9—61 లోగా చేరవలెను. పై లేదీ తరువాతచేరు దరఖాస్తులు నిరాకరింపబడును.

List of Recruiting Units	Recognised Regional Language.	No. of vacancies to be filled by Other Communities	S/C	S/T.
CLERKS — POSTAL				
1 S.P.Os Hyderabad	Telugu/Urdu Marathi Kannada	7	2	1
2. „ Nizamabad	Telugu/Urdu	11	2	1
3. „ Warangal	- do -	6	2	1
4. „ Guntur	- do -	14	3	1
5. „ Krishna Divn. Chillakalapadi	Telugu	26	5	3
6. „ East Godavari Divn. Rajahmundry	Telugu	1	1	0
7. „ West Godavari Divn. Eluru	Telugu	3	2	1
8. „ Srikakulam Divn. at Visakhapatnam.	Telugu	3	2	1
9. „ Cuddapah	Telugu/Urdu	12	1	-
10. „ Chittoor	Telugu	5	3	1
11. „ Kurnool	Telugu/Urdu	18	4	1
12. „ Anantapur Divn. at Kurnool	Telugu/Urdu	9	3	1
CLERKS — (ENGINEERING)				
1. DET Visakhapatnam	Telugu	6	2	1
2. DET Guntur	Telugu/Urdu	2	1	-
3. DET Vijayawada	Telugu	7	2	1
4. DEP Hyderabad	Telugu/Urdu Kannada/Marathi	6	2	1
SORTERS (R.M.S.)				
1. S.R.M. 'Y' Divn. Vijayawada.	Telugu/Tamil/Urdu	18	2	2
2. S.R.M. 'Z' Divn., Hyderabad.	Telugu/Urdu Kannada/Marathi	29	16	5
TELEPHONE OPERATORS				
1. DET Hyderabad	Telugu/Urdu	45	9	3
2. DET Visakhapatnam	Telugu	55	12	4
3. DET Guntur	Telugu/Urdu	6	2	1
4. DET Vijayawada	Telugu	75	14	6
5. DEP Hyderabad	Telugu/Urdu Kannada/Marathi.	26	4	3
TELEGRAPHISTS AND R.L.O. CLERKS				
Postmaster-General, Hyderabad.				
1) Telegraphists	Telugu/Urdu Kannada/Marathi	36	5	4
2) R.L.O. Clerks	Telugu/Urdu Kannada/Marathi Tamil.	4	1	-
CLERKS — A.O.T.R.				
1. A.O.T.R.O. Hyderabad.	Telugu/Urdu Kannada/Marathi	30	6	2

POSTMASTER-GENERAL, HYDERABAD.

కొంకన్ నిధి

ఎక్స్‌ప్రెస్ సంస్థ సేవకు బొంబాయి ముఖ్యమంత్రి ప్రశంస

CHIEF MINISTER
MAHARASHTRA

Sachivalaya, Bombay-32.
6th September 1961

My dear Krishnan;

I thank you for your letter of 1st September and the cheque for Rs.39,643-29 nP. This brings the total collection that I have received from the Indian Express Newspapers to Rs. 79,643-29 nP.

I have to offer all the appreciation and thanks for the magnificent effort and the drive launched by Indian Express Newspapers for the Konkan Relief Fund.

I would also like to take this opportunity to thank all those who have contributed big and small amounts for the relief of the people of Konkan.

Yours sincerely,
(Y.B. Chavan)

Shri T.S.Krishnan,
General Manager,
Indian Express Newspapers
(Bombay) Ltd.,
Bombay 1.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి కొంకన్ వరద బాధితుల నిధికి, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "లోకమత్" పత్రికలు వసూలు చేసిన మొత్తం రు. 79,643—29 న. పై. లు మహారాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేశాయి. ఈ పత్రికలలో నిధికి వరద బాధితుల సహాయార్థం తోడ్పడిన దాతృత్వానికి కృతజ్ఞత తెల్పుతూ ఎక్స్‌ప్రెస్ సంస్థ ప్రభాసేవలో చేసిన కృషిని అభినందిస్తూ జనరల్ మేనేజర్ శ్రీ టి. ఎస్. కృష్ణన్‌కు ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ ఈ లేఖను పంపారు.

కాల్పులకు ప్రతి కాల్పులు జరపండి

సైనికులకు బ్రిగేడియర్ రాజా ఆదేశం

ఎలిసబెత్‌విల్, సెప్టెంబరు 9—కటాంగా సాయుధదళాలు కాల్పులు జరిపిన పక్షంలో వారిపై తిరిగి కాల్పులు జరుపవలసిందిగా తన సైన్యాలకు ఆదేశించినట్లు కటాంగా లోని సమితి భారత సైనిక వాయకుడు బ్రిగేడియర్ కె. ఎ. ఎస్. రాజా తెలియజేశారు.

ఎలిసబెత్‌విల్‌లో ఐర్లాండ్, స్వీడన్, భారత దేశాల సైనికులలో మొత్తం మూడు సైనిక బటాలాలు తన ఆధీనం క్రింద ఉన్నాయనీ, వీటిని భద్రత నమస్యను ఎదుర్కొనడానికై వినియోగిస్తానని చెప్పారు.

కటాంగా ప్రదర్శకులు బస్సిన రాళ్లవల్ల నలుగురు భారత సైనికులు గాయపడ్డారనీ 16 సమితి బటాలాలు దెబ్బతిన్నాయనీ అన్నారు.

భారత సైనికుల జీపుపై కటాంగా పోలీసు పహరుపొలి ప్రయోగించి, ప్రైవేటును కొద్దిగా గాయపరిచాడనీ, ప్రతిదాడిలో అరిథి చేసుకొనవచ్చు. ఖాతరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మానవారికి వ్రాసి రు. 1—4—0 ఆకు మూల్యము వి. పీ. గా పంపగలము. వి. పీ. ఖర్చీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవంటివానా పుష్పదోషాల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూరిపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరిక్షించి చూడుడు. మీ అదృష్ట ఇంగ్లీషులో వ్రాయండి.

సంతాననిరోధచర్యలు చట్టసమ్మతం కారాదు

సమితిలో రానున్న చర్చకు అర్జెంటీనా అభ్యంతరం

సమితి, సెప్టెంబరు 9— రానున్న జక్య రాజ్య సమితి సర్వ సభ్య సమావేశంలో, సంతాన నిరోధక కృషిని శాస్త్ర సమ్మతం చేయటానికి స్వీడన్ నాల్గేల ప్రయత్నానికి అర్జెంటీనా ప్రభుత్వం శ మధ్య తన అభ్యంతరాలు తెలిపింది.

"సంతాన నిరోధక చర్యలను అంతర్జాతీయంగా శాస్త్రీయమూ శాసన సమ్మతంగా చేసే పక్షంలో ఇప్పటికే అనేక విరుద్ధ సమస్యలలో సతమతమౌతున్న ప్రపంచానికి మరొక తీవ్రవిషమసమస్యను కల్పించటం అవుతుంది" అని ప్రభుత్వం తన ప్రకటనలో తెల్పింది.

కృత్రిమ సాధనాలద్వారా గర్భనిరోధక చర్యల పట్ల తన పూర్వనిరసనను ప్రభుత్వం తిరిగి ప్రకటనలో టటుంపించింది. "స్వీడన్ డెలిగేట్ల ప్రతిపాదనను సమితి అంగీకరిస్తే, కృత్రిమ సాధనాలద్వారా సంతాన నిరోధకానికి ప్రచుల్పిస్తే, ప్రజల నైతిక స్థాయి పడిపోగలదన్న కారణంచే ఇంయను వ్యతిరేకించే లెక్క లకు అపవరపు క్రిస్టతనోదనిని కల్పించటం అవుతుంది." అని అర్జెంటీనా ప్రభుత్వం ప్రకటించింది.

(ప్రపంచజనాభా ఏటా 5 కోట్లు చొప్పున పెరిగితంగా పెరిగిపోతూ జనుగుదేశాల అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉండటం వలన, జనుగు దేశాల జీవన ప్రమాణాల అభివృద్ధికి సంతాన నిరోధం సర్వత్రా అవసరంమంటూ స్వీడన్ డెలిగేట్లు ప్రతిపాదించ వున్నది.

పార్లమెంటు సభ్యులకు "ప్రసంగం ప్రధానం"

భూపేశ్ గుప్త కొత్త సూక్తి

పార్లమెంటు సభ్యుల విషయంలో "మౌనం ఉత్తమ లక్షణం" అనే సూక్తిని మారుస్తూ, "ప్రసంగం ప్రధానం" అనే సూక్తికి అమ పట్టం కట్టవలసినదిగా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేశ్‌గుప్త నిన్న రాజ్యసభలో చెప్పారు.

చాలు మంది విధంపుల చప్పుడు విన్న యుడ్పై తాము మౌనం పహించడంలేదని అంటూ ఉన్నట్లు తెలియచేయటమేగాని ఒక కార్యాచరణ సభ్యుడు చెప్పిన మాటను సమాధానంగా శ్రీ భూపేశ్ గుప్త పై విధంగా తెలియజేశారు.

కృశ్చేవ్ "రెండు జర్మనీల" సిద్ధాంతం

బ్రిటన్ ఆమోదించదు

లండన్, సెప్టెంబరు 9—బ్రిటన్ ప్రభుత్వం సోవియట్ యూనియన్‌లో జర్మనీ యొక్క భవితవ్యాన్ని గురించి చర్చించడానికి సిద్ధంగా ఉందని గాని, రెండు జర్మనీలనే సోవియట్ సిద్ధాంతాన్ని అంగీకరించడానికి సిద్ధంగాలేదని విశ్వసనీయవర్గాల బ్రిటిష్ ప్రధానులు నెహ్రూతో తెలిపారు.

బెర్లిన్‌తో శాంతి ఒడంబడిక జరిగిన తర్వాత రెండు జర్మనీలకు మిత్రరాజ్యములతో ప్రవేశం ఉంటుందని కృశ్చేవ్ నేడు మాస్కోతో చేసిన ప్రయోగాన్ని ఈ పర్యాలు ఈ సందర్భంలో ప్రస్తావించారు.

బ్రిటన్, అమెరికాలు అణ్వాయుధ పరీక్షలు వాతావరణంలో జరుపరాదనే ఒడంబడిక చేసుకోవాలని సోవియట్‌కు చేసిన ప్రతిపాదన ప్రచారపు పెత్తు కాదని మృత్యు భూతినుంచి మానవాళిని రక్షిద్దామనే హృదయ పూర్వక మైన వాంఛలో చేసింది ఈ వర్గాలవారు అన్నారు.

(ఫాన్సు ప్రారంభించింది గనుక తమ ప్రారంభించరని కృశ్చేవ్ అణ్వాయుధాల పరీక్షారంభానికి చెప్పారది. సాకేకాగా హాస్యాస్పదమని కూడా ఈ వర్గాలవారు అన్నారు. (ఫాన్సు తన ఆరు పరీక్ష తరువాత ఇక వాతావరణంలో పరీక్షలు జరుపవని తెలియజేసిందనీ, ఇంకకూ ఈ పరీక్షలలో ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల కూటానికి ఎంతమాత్రం సంబంధం లేదనీ, బ్రిటన్ అమెరికాల పక్షాలు ఇని అసలే జరుగలేదని ఈ వర్గాలు అంటున్నాయి.

వీటన్నిటి మొత్తం మీద కృశ్చేవ్ ప్రసంగం చెప్పుకొన్నదిగాను, అతని చూకుడుతనాన్ని, అంతులేని ఆత్మవిశ్వాసాన్ని తెలుపుతున్నదని వీరు అంటున్నారు.

యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్‌చేరిక

లోక్‌సభలో శ్రీ దేశాయ్‌చే భారతచర్యల వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 9—ట్రబుల్ బబుల్ యూరప్ సమష్టి విపణిలో చేరేక్రమంలో సిద్ధంగా ఉండేందుకై భారత్రప్రభుత్వం ఏయే చర్యలను, జాగ్రత్తలు తీసుకొంటుం దన్న విషయంలో విన్న కూడా రెండుసారి లోక్‌సభలో జరిగిన చర్చలో, సభ్యులకు మూడో సమాధానం అంటలేదని రెండుగంటలసేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ సెప్టెంబరు 5వ తేదినాడు సభలో వేసిన వివరణలనే దాదాపు పునరుక్తం చేశారు.

అయితే కామనీస రక్షణలను ఛయ్యవలసిందిగా బ్రిటన్‌ను కోరటమే గాక సమష్టి విపణిదేశాలలో కూడా సరసరి సంబంధాలను భారత ప్రభుత్వం వీర్పరుచుకొంటున్నదనీ, తద్వారా మన ఎగుమతులకు వీలైనమై నవిరోధమునాని దెబ్బగాని రాకుండా చూసుకునేందుకు ప్రయత్నిస్తున్నదనీ కొత్త అంశం ఒకటి వెల్లడించారు.

గోగువార, తేయాలు ఎగుమతులను బాతీయం చేయవలసిందిపై కమ్యూనిస్టు సూచనను నిరాకరిస్తూ, అలా చేయటం ఎగుమతులకు దెబ్బగా పరిణమిస్తుందని అన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నాగిరెడ్డి "పశ్చిమ జర్మనీ యూరప్ విపణిని గుత్తగా కాని, భారతదేశంమండి ఎగుమతులను తగ్గించి దేశంలోకి దిగుమతులను ఎక్కువ చేయ చూస్తున్నదని ఆరోపించారు.

(శీ అశోక్‌మెహతా (పి. యస్. పి) "యూరప్ సమష్టి విపణి—అందులో బ్రిటన్ చేరిక అన్న సమస్యను, సమగ్రంగా వాస్తవి దృష్టితో పరిశీలించాలని సూచించారు.

శ్రీ మెహతా వాదం

సమిష్టి విపణి ఏర్పడి అందులో బ్రిటన్ చేరి బలం చేకూర్చటం మంచిదే అన్న శ్రీ అశోక్‌మెహతా వాదానికి ఎక్కువ మంది అనుకూలురు కన్పించ లేదు. దీనివల్ల భారత దేశపు సరకు, బ్రిటన్‌కు సమష్టి విపణి దేశాలకూ కూడా ఎక్కువగా ఎగుమతి అయ్యే అవకాశం ఉండదని బ్రిటన్ అందులో చేరడం వల్ల తాత్కాలికంగా కలిగే ఇబ్బందులను చూచి కంగారుపడి సంకుచిత దృక్పథంతో కూడరాదని శ్రీ మెహతా వాదించారు.

బడుగు దేశాలతో సమష్టి విపణి వాణిజ్యం ఎక్కువ చేయాలనీ, పిరి తయారీ సరుకు కొన్నిటిని ముఖ్యంగా యూరప్‌దేశాలు కొన్ని ఇనులపాటున్ను, ప్రత్యేకంగా చూపించాలని శ్రీ మెహతా కోరారు.

భారతదేశం ఎగుమతులలో కూడా తక్కువ పెట్టుబడితో ఎక్కువ నైపుణ్యంతో తయారు కాగల పారిశ్రామిక వస్తువుల ఎగుమతిని ఎక్కువ ప్రోత్సహించ వన్నారు.

వ్యాపారాయిక మ్మ వస్తువుల ఎగుమతికి అవకాశాలు అతివరివిమితమై నవనీ, ఖనిజాలు మొదలైన ముడిసరుకు ఎగుమతిలో కూడా నల్గా అయిదు పంవత్సరాలలో ఆఫ్రికన్ దేశాల పోటీలో నిలవడం కష్టం కావచ్చుననీ శ్రీ మెహతా అంచనా వేసి చెప్పారు.

సమిష్టి విపణి పరిగ్గా రూపొందకుండానే అటు రష్యా, ఇటు అమెరికా, బ్రిటన్ చక్రం అను రెండింటిని పొందు తమ్మలు పొట్టకుండా అకట్టి ఉంచగల మరొక బ్రహ్మశక్తి తయారూ కావచ్చునని శ్రీ మెహతా ఆశ వెల్లడించారు.

డా: ఏ. కృష్ణస్వామి కూడా అమెరికాగా ఖంగారు పడటం మంచిది కాదనే చెప్పు రించారు. మన ఎగుమతుల వస్తుతీనే ఆ స్థాయిత్తగా మార్చి చేసుకుంటే సర్దుబాటుకు దీర్ఘకాలం పట్టుచుచుచ

మైసూరు రాష్ట్రంలోని కార్మికుల కోర్కెలు

20 మంది కార్యకర్తల నిరాహార దీక్ష

బెంగుళూరు, సెప్టెంబరు 9—మైసూరు రాష్ట్రంలోని కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను చూపుతున్నందున నిరసనగా 20 మంది కర్నాటక రాష్ట్ర కార్మిక సంఘ కార్యకర్తలు నిరాహారదీక్ష చేస్తున్నారు. రాష్ట్రంలోని కార్మికులకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలన్న సంకల్పంతో నిరాహార దీక్ష సాగిస్తున్నామని శాసన సభ్యుడు, రాష్ట్ర కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సి. నరసింహం తెలియజేశారు.

కార్మికుల పట్ల అభివృద్ధికర విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించటంలేదనీ, కార్మికులకు యజమానులకు మధ్యగల తగాదాలు సంప్రతింపుల ద్వారా పరిష్కరించటానికి పూనుకోవటం లేదనీ, రాష్ట్ర కార్మిక శాఖ సిబ్బంది చైతన్యం లేదనీ కార్మికులు ఆరోపిస్తున్నారు.

పంటభూముల మీదుగా నూనె గొట్టాలు

భూఖామందుల ఆక్షేపణ

బరోడా, సెప్టెంబరు 8—అంక్లేశ్వర్ నూనె గని వద్దనుండి సమీపంలోని రైలు స్టేషన్ వరకు 6 మైళ్ళ పొడవున అమర్చిన గొట్టాల ద్వారా నూనె రవాణా యింకా ప్రారంభించలేదు.

ఈ గొట్టాలు కొందరి భూములమీదుగా వేసినందుకు భూ ఖామందులు ఆక్షేపణలు తెలియపరచడం ఆలస్యానికి కారణమని నూనె సహజ వాయువుల మండలి ద్వారా తెలిసింది.

భూ ఖామందుల ఆక్షేపణలను గూర్చి మండలి వారు అంక్లేశ్వర్‌నుండి వివరాలు కోరారు.

ప్రస్తుతం అంక్లేశ్వర్ గనులనుండి రోజుకు 100 టన్నుల చొప్పున ముడి చమురును బొంబాయికి రవాణా చేస్తున్నారు. గనుల వద్దనుండి లారీ టాంకులలో ముడి చమురును రైలు స్టేషన్‌కు చేరవేస్తున్నారు. సెప్టెంబరు 1 వ తేదీనుండి ప్రారంభించిన ముడి చమురు రవాణా యథావిధిగా సాగిపోతున్నది.

మద్రాసు ఆంధ్ర ముదిరాజుల కోర్కెలు

మద్రాసు, సెప్టెంబరు 9— చెన్నపురి ఆంధ్ర ముదిరాజ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కోపు సుబ్బయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఉపన్యాసకులు శ్రీ ఆత్కూరి దానయ్య ముదిరాజ్ సంఘ అభివృద్ధి పనులను గురించీ ముదిరాజ్ పేద బాలబాలికలకు ఉచిత వేతనములు ఇవ్వాలనీ మాట్లాడారు. శ్రీ అనుముల శేషగిరిరాజ్ అఖిల భారత ముదిరాజ్ సంఘం వారి నివేదికను వివరంగా చదివారు.

తీర్మానములు:—ముదిరాజ్ పేద విద్యార్థులకు ఉచిత వేతనములు ఇవ్వాలి. ముదిరాజ్ కులంవారికి బంజరు భూములు కేటాయించాలి.

కార్యవర్గం:— అధ్యక్షుడు : శ్రీ చెరుకూరి వెంకయ్య; ఉపాధ్యక్షుడు: శ్రీ గోదావరి భాస్కరరావు; కార్యదర్శి: శ్రీ మామిడి అంజయ్య; సహాయ కార్యదర్శి : శ్రీ ఆత్కూరి దానయ్య, కోశాధిపతి: శ్రీ జంగుంటి రాఘవులు; సభ్యులు: శ్రీయుతులు కొంగితల రాములు, బోడినందయ్య, బుడిగి వెంకటేశ్వర్లు, బోడి కేశవులు, బెజవాడ రత్తయ్య, పిట్లా వెంకటేశ్వరులు. కార్యదర్శి శ్రీ గుబ్బరభనేని నారాయణ వందన సమర్పణ చేశారు.

కదం త్రొక్కిన వృషభరాజు: 20 మందికి గాయాలు

రాజోలు, సెప్టెంబరు 9—మల్కిపురం సంతలో ఇటీవల ఒక బండికి కట్టివున్న ఎద్దు పగ్గం తెంపుకొని చెలరేగి విచ్చలవిడిగా రెచ్చిపోయి కలియ త్రొక్కిన ఫలితంగా సుమారు 20 మందికి గాయాలు తగిలాయి. ఇద్దరిని మోరి లోకల్ ఫండ్ ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో ఒకరు మరుచటి ఉదయానికే కోలుకొన్నారు. రెండో వ్యక్తిని రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇప్పుడు కొంత కులాసాగానే వున్నారు. (మ. వి.)

అణ్ణామలై విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

చిదంబరం, సెప్టెంబరు 8—అణ్ణామలై విశ్వవిద్యాలయం 32 వ వార్షిక పట్ట ప్రదానోత్సవం అక్టోబరు 12 వ తేది అణ్ణామలై నగరులో జరుగుతుంది. మద్రాసు గవర్నరు శ్రీ బిష్ణురాంమేధీ అధ్యక్షత వహిస్తారు.

పాక్ సరిహద్దులో దొంగరవాణాలు

1961 లో 21 మంది హతం

చండీఘర్, సెప్టెంబరు 9—భారత—పాకిస్తాన్ సరిహద్దులో 1961 సంవత్సరంలో మొత్తం 21 మంది దొంగ రవాణా దార్లను చంపినట్లు, రు. 30 లక్షల దొంగసరుకును స్వాధీనం చేసుకొన్నట్లు పంజాబ్ పోలీసులు ప్రకటించారు. పోలీసులు 1961 లో మొత్తం 20 సార్లు సాయుధ సంఘర్షణలు జరిపినట్లు కూడా పంజాబ్ పోలీసు శాఖ ప్రకటించినది.

పాకిస్తాన్ బందిపోటు అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 9—భారత—పాకిస్తాన్ సరిహద్దులో ఒక ఇంటిలో దాగుకొన్న పాకిస్తాన్ బందిపోటు దొంగ నిత్యగోపాల్ అధికారితో అరగంటసేపు కాల్పుల అనంతరం పోలీసులు అరెస్టు చేశారు.

తనవద్ద తుపాకి గుళ్ళు అయిపోయిన తరువాత దొంగ పోలీసులకు స్వాధీనమయినాడు. ఇతడు పాకిస్తాన్ జైలునుండి తప్పించుకొని వచ్చాడు. పెక్కు నేరాలకు బాధ్యుడు.

మానవుని వయస్సు 10 లక్షల సంవత్సరాలు

డా॥ కెన్నెత్ ఓక్లే వివరణ

నార్విచ్, ఇంగ్లాండు, సెప్టెంబరు 8—మానవుని వయస్సు పూర్వం విజ్ఞాన వేత్తలు తెలిపినదానికంటే రెట్టింపు ఎక్కువ—అంటే 10 లక్షల సంవత్సరాలు— అని బ్రిటన్ ప్రదర్శనశాల ప్రకృతిశాస్త్ర విభాగాధిపతి డా: కెన్నెత్ ఓక్లే బ్రిటన్ విజ్ఞాన వేత్తలకు తెలిపారు.

శ్రీ ఓక్లే ఇట్లా వివరించారు: రేడియో ధార్మికశక్తి సహాయంతో మానవుని వయస్సును గురించి కొత్త సిద్ధాంతాలను నూతన దృక్పథంతో రూపొందించడం సాధ్యమయింది. ముఖ్యంగా పొటాషియం ఐసోటోపు ధార్మిక శక్తిని కోల్పోవడం తీరు ఆధారంగా ఈ పద్ధతిలో ఇప్పటితరహా మనిషి 40 వేల సంవత్సరాల క్రితం ఉద్భవించినట్లు తేలినది.

మానవుడుగా పరిణమించిన "మూవన్ కోతికి" ఆఫ్రికా జన్మస్థలమనీ దార్విడ సిద్ధాంతం మానవునికి ముత్తాతలయిన గొరిల్లా చింపాజీల జన్మస్థలం ఆఫ్రికాయే. 'మానవుడు' అంటే నిర్వచనంపై మానవుని వయస్సు నిర్ణయం ఆధారపడి ఉంటుంది. మానవుని వంటి ప్రాణి ఎప్పుడు అయితే పని ముట్లను చేసుకొనడం ప్రారంభించిందో అప్పుడే అది మనిషి అయినట్లు—అని శ్రీ ఓక్లే అన్నారు.

"మధ్యాఫ్రికాలోని పళ్ళున్న కొండ కోతులు ఈ నిర్వచనానికి సరిపోతాయి. ఇవి 10 లక్షల సంవత్సరాల క్రితమే ఉద్భవించాయి" అని కూడా శ్రీ ఓక్లే అన్నారు.

రోదసిలోకి జీవపదార్థ పేటిక ప్రయోగం

తిరిగి అట్లాంటిక్‌లో సేకరణ

కేప్‌కానెవెరాల్, ఫ్లారిడా, సెప్టెంబరు 8—ఫల కీటకా, చర్మపదార్థం, ఇతర జీవ పదార్థాలు ఉంచిన ఒక పేటికను అమెరికా వైమానిక దళం నిన్న రాత్రి రోదసిలోకి రాకెట్‌తో సఫలవంతంగా ప్రయోగించి తిరిగి అట్లాంటిక్ సముద్రం పైకి దింపినది.

కేప్‌కానెవెరాల్ నుంచి అట్లాంటిక్ సముద్రంపై క్రిందివైపు 6100 మైళ్ళ ప్రాంతంలో ఈ పేటిక పడేవిధంగా ఏర్పాటు చేశారు. పేటిక సముద్రంపై పడగానే ఒక ఓడ అరగంటలో దానిని వెదికి తీసుకొనివచ్చినది.

స్ఫూపాకారంలో 30 అంగుళాలుగల ఈ పేటికలోని జీవపదార్థాలు రోదసిలో ఏవిధమైన పరిణామాలు చెందినదీ వైజ్ఞానికి వేత్తలు పరిశీలిస్తున్నారు.

శ్రీ ఎం. ఎస్. సుబ్రహ్మణ్య అయ్యర్ మృతి

మద్రాసు, సెప్టెంబరు 9—ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త శ్రీ ఎం. ఎస్. సుబ్రహ్మణ్య అయ్యర్ (వయస్సు 76) ఇక్కడ తన స్వగృహంలో నిన్న మరణించారని తెలియజేయడానికి విచారిస్తున్నాము.

శ్రీ అయ్యర్ స్వాతంత్ర్య సమరకాలంలో పెక్కుసార్లు శాసనోల్లంఘనోద్యమాలలో పాల్గొని అరెస్టు అయినారు. పెక్కు సంవత్సరాలపాటు మద్రాసు నగర పాలక సంఘం సభ్యుడుగా ఉన్నారు.

టెండరు నోటీసు

వేటపాలెం పంచాయతీ

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, వేటపాలెం పంచాయతికి యీ క్రింద ఉదహరించిన రోడ్ల పనులకుగాను 15—9—61 తేదిన సాయంత్రం 4 గంటలులోగా సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే గాని, వారి అధికారము పొందినవారిచే గాని, స్వీకరించబడును. టెండరుదారు దిగువ యివ్వబడిన ప్రకారము ధరావత్తు చెల్లించవలయును. ధరావత్తు లేని టెండరుగాని, నిర్దేశించిన కాలము తదుపరి వచ్చు టెండర్లుకాని స్వీకరించబడవు. టెండర్లు అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు టెండరుదార్ల ఎదుట తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	పనియొక్క వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
1.	కోడిగవారివీధిలో రివెటుమెంటు కట్టుట	రు. 5700/—	రు. 285/—
2.	సముద్రపు రోడ్డుపై కల్వర్టు కట్టుట	రు. 2700/—	రు. 135/—
3.	రైల్వే స్టేషనునుండి గొల్లప్రూడివారి వీధి రోడ్డు కలియువరకు రోడ్డునకు యిరుపైపుల గ్రావెల్‌తో మార్జిను వేయుట	రు. 800/—	రు. 40/—

వేటపాలెం, 5—9—61.

కె. సోమయ్య, కార్యనిర్వహణాధికారి.

స్వాతంత్ర్య యోధుల యథార్థ చరిత్ర తయారు చేయాలని మొదటి అ. భా. మహాసభలో విజ్ఞప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 9—స్వాతంత్ర్య సమరంలో కష్టనష్టాలపాలైన వ్యక్తులను గూర్చి వాస్తవిక చరిత్ర తయారుచేసే పనిని వివిధ సంస్థలు చేపట్టాలని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ శాస్త్రి నిన్న యిక్కడ అఖిల భారత స్వాతంత్ర్య సమరయోధుల తొలి మహాసభను ప్రారంభిస్తూ, రాజకీయ బాధితులకు సహాయం చేసేందుకు దేశీయాంగ శాఖ రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ఒక కార్యక్రమం రూపొందించినట్లు చెప్పారు. కాని రాజకీయ బాధితులను గూర్చి సమగ్రమైన వాస్తవిక చరిత్ర లభించకపోవడం పెద్ద చిక్కుగా ఉన్నదని పేర్కొన్నారు.

ప్రాథమిక జీవితావసరాలకు లోటులేని నవసమాజ నిర్మాణం నేటితరంవారి బాధ్యత అని వివరించారు. అలాంటి సమాజం నిర్మించనిదే స్వరాజ్య పోరాటం అసంపూర్ణంగా ఉండిపోతుందని చెప్పారు.

'2 రోజులపాటు జరిగే ఈ మహాసభకు దేశం నలుమూలలనుండి దాదాపు 200 మంది ప్రతినిధులు వచ్చారు. రైల్వేల మంత్రి శ్రీ జగ్జీవనరాం అధ్యక్షత వహించారు.

దేశంలో అనేక రాజకీయ పక్షాలు ప్రజాభ్యున్నతికోసం పాటుబడుతున్నవని శ్రీ శాస్త్రి పేర్కొంటూ, కాని యీ విషయంలో కాంగ్రెస్ విధానం కార్యక్రమాలు సక్రమమైనవని కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలు కూడా అంగీకరించినట్లు చెప్పారు. ప్రతి పార్టీలో స్వాతంత్ర్య సమరయోధులు కనుపిస్తారని అన్నారు. వారి త్యాగాలకు ఏ బహుమతి కూడా సరిపోదని అన్నారు.

వ్యక్తి స్వాతంత్ర్యం

శ్రీ జగ్జీవనరాం అధ్యక్షోపన్యాసం చేస్తూ, గాంధీజీ కలలుగన్న నవభారత నిర్మాణమే దేశ స్వాతంత్ర్యానికి పునాదులుగా ఉపయోగపడిన అసంఖ్యాక దేశభక్తులకు స్మారక చిహ్నమని చెప్పారు. గాంధీజీ ఆశించిన వ్యక్తి స్వాతంత్ర్యానికి మనం చాల దూరంలో ఉన్నాము. పరస్పరమైన దోపిడీ విరమించనిదే వాస్తవికమైన భావలలో వ్యక్తి స్వాతంత్ర్యం నెలకొల్పడం సాధ్యంకాదు. వ్యక్తిగత అభ్యున్నతి లేనిదే సంఘం పురోగమించజాలదు—అని వివరించారు.

ప్రభుత్వ సహాయంకోసం రాజకీయ బాధితులు పెట్టుకునే దరఖాస్తులకు జిల్లా కలెక్టర్లవద్దనుండి సర్టిఫికెట్లు తీసుకొనే పద్ధతి తనకు బాధ కలిగించిందని చెప్పారు. అందువల్ల వివిధ రాష్ట్రాలలోని రాజకీయ బాధితులను గూర్చి వాస్తవిక చరిత్ర తయారచేసేందుకు మహాసభ పూనుకోవాలని కోరారు.

స్వాతంత్ర్య సమరంలో కొంపలతో సహా సర్వస్వమూ పోగొట్టుకొని నేడు జీవనోపాధి కూడా లేనివారికోసం ప్రభుత్వం అనధికార సంస్థలు, విశ్రాంతి మందిరాలు ప్రారంభించాలని సూచించారు.

భారత స్వాతంత్ర్య సమరయోధుల సంఘం ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అయిన డాక్టర్ యస్. సి. సామంత సినా మాట్లాడుతూ, స్వాతంత్ర్య యోధులలో అవసరమైన వారికి సహాయం చేయడం, సమరయోధుల చరిత్రను తయారుచేసి ప్రచురించడం, వారికి స్మారక చిహ్నాలు నిర్మించడం మహాసభ ఆశయాలని చెప్పారు.

రాజా మహేంద్ర ప్రతాప్ ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, స్వాతంత్ర్య సిద్ధి తర్వాత దేశం పురోగమిస్తున్నప్పటికీ దేశ ప్రజలు ప్రత్యేకంగా జాతీయ ప్రభుత్వం స్వాతంత్ర్య యోధులను గూర్చి తగు శ్రద్ధ చూపకపోవడం విచారకరమని అన్నారు.

ప్రభుత్వం ప్రస్తుతానికి తలపెట్టిన పథకాన్ని స్వాతంత్ర్య యోధుల సంఖ్య అవసరాలతో పోల్చి చూచినపుడు బహుస్వల్పమైనదని పేర్కొన్నారు.

కాశ్మీర్ శాసన సభలో గందరగోళం

5 గురు సభ్యుల బహిష్కరణ

శ్రీనగర్, సెప్టెంబరు 8—గత బుధవారం కాశ్మీర్ శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రజాస్వామ్య జాతీయ కాంగ్రెస్ పక్షనాయకుడు శ్రీ సరాఫ్ అడిగిన ఉప ప్రశ్నకు సభాపతి నిరాకరించడం వల్ల సభలో గందరగోళం చెలరేగింది.

తన ఆదేశాలను శ్రీ సరాఫ్ ఉల్లంఘించినందువల్ల సభాపతి రక్షకోద్యోగిని పిలిచారు. ఈ లోగా జాతీయ కాంగ్రెస్ సభ్యులు 4 గురు సభనుండి నిష్క్రమించారు.

కొంతసేపు తర్వాత వారిలో ఒకరు— శ్రీ బైరాగా మళ్ళీ సభలో ప్రవేశించగా సభాపతి అభ్యంతరం చెబుతూ ఆ రోజు పూర్తిగా సభ్యులు సభలో ఉండరాదని, కాబట్టి వెళ్ళిపొమ్మని కోరారు. తర్వాత మిగతా ముగ్గురు సభ్యులు కూడా సభలోనికి వచ్చి కూర్చున్నారు.

అంతట విద్యామంత్రి శ్రీ జి. యం. సాధిక్ సూచనపై సభాపతి సభను వాయిదా వేశారు. తర్వాత సభ్యులు శాసనసభా మందిరం వరండాలోఉండగా పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ వచ్చి జాతీయ కాంగ్రెస్ పక్ష సభ్యులు నలుగురిని సభాప్రాంగణం వెలుపలికి తీసుకొనివెళ్ళారు.

అదేరోజున శ్రీ మహర్‌సింగ్‌ను సభనుండి బహిష్కరిస్తూ సభాపతి ప్రవేశపెట్టిన ప్రతిపాదనను శాసనసభ ఆమోదించింది.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు

స్త్రీ, పురుషులకు ఒకేవిధంగా వేతనాలు కావాలని విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 9—రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించటంలో దూరదృష్టి లోపించిందని, స్త్రీ, పురుషులకు సమానమైన పనివుండి కూడా వేతనాలు సమానంగా నిర్ణయించకపోవటం అన్యాయమనీ . కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోవున్న రాష్ట్ర వ్యవసాయ కూలిసంఘం విమర్శించింది.

రాష్ట్రంలో వ్యవసాయ కూలీల కనీస వేతనాలను ఇదివరకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. స్త్రీ, పురుషులకు సంబంధించిన వివిధరకాల కార్యక్రమాలకు వివిధ రీతులుగా వేతనాలు నిర్ణయించారు. పురుషులకు నిర్ణయించిన వేతనాలకు పోల్చిచూస్తే, స్త్రీలకు సమానమైన పనికి 23 శాతం వేతనాలు తక్కువగా నిర్ణయింపటం జరిగిందని కార్యదర్శులు శ్రీ యస్. ప్రసాదరావు, శ్రీ టి. గోవిందయ్య విమర్శించారు. పురుషులు చేసే అన్ని పనులు స్త్రీలు కూడా చేస్తున్నారనీ, పురుషులతో సమానంగా స్త్రీలు పనిచేస్తున్నప్పుడు వారికి పురుషులతోటి సమానంగా వేతనాలు నిర్ణయించకపోవటం అన్యాయమని కూడా వీ రన్నారు.

కనీసవేతనాల నిర్ణయాలు అమలు జరిపేందుకు రాష్ట్రాన్ని 3 ప్రాంతాలుగా విభజించటం కూడా న్యాయసమ్మతంగా లేదనీ, ఈ వేతన సంఘ నిర్ణయాలను ఏ శాఖవారు అమలు జరిపేదీ, చట్టాన్ని వ్యతిరేకించిన వారిపై ఎవరు చర్య తీసుకొనేదీ తెలుపక పోవటం చాలా ఆశ్చర్యంగా వున్నదనీ కూడా విమర్శించడం జరిగింది. రాష్ట్రం మొత్తాన్ని రెండు భాగాలుగా మాత్రమే విభజించి, ఒకటవ ప్రాంతంలో సాలీనా వేతనం రూ. 800 గానూ, రెండవ ప్రాంతంలో రూ. 450 గానూ నిర్ణయించాలనీ, స్వల్ప పనులకు దినకూలి రూ. 1, భారీ పనులకు రూ. 1—50. గా నిర్ణయించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం

నిషేధప్రాంతంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, సెప్టెంబరు 9—ప్రభుత్వ రహస్యాల చట్టం క్రింద విశాఖపట్నంలోని హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రాన్ని నిషేధ ప్రాంతం'గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఈ ప్రకటన రీత్యా అనుమతిలేనిదే ఎవరు గానీ నౌకా నిర్మాణ కేంద్ర ప్రాంతంలో ప్రవేశించటానికి వీలులేదు. యజమానులు అనుమతిని నిరాకరిస్తే, కారణాలను గురించి అడిగే హక్కు ప్రజలకు వుండదు. ఈ ఉత్తర్వులు భారత రక్షణ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు అంతగా వర్తించదు. ఈ నౌకా నిర్మాణ కేంద్రాలలో ఉద్యోగులుగా వున్నవారికి కూడా వర్తించదని ప్రభుత్వ ప్రకటనలో వుంది.

టెక్సాస్ రాష్ట్రంలో జాతి సామరస్యం

డాలాస్, టెక్సాస్, సెప్టెంబరు 10—జాతి విచక్షణా రహితమైన తరగతులను ప్రారంభించడంతో, ఇక్కడున్న ఎనిమిది పాఠశాలల్లో మొత్తం 18 మంది నీగ్రోజాతి బాలబాలికలు వచ్చి చేరారు. ఈ పాఠశాలల్లో ఇంతకు ముందు శ్వేత జాతీయులను మాత్రమే చేర్చుకొనేవారు.

సైకిల్ లారీకి ఢీకొని బాలుని మృతి

కర్నూలు, సెప్టెంబరు 9—ఇక్కడి ఆస్పత్రి కాంపౌండర్ శ్రీ బాబాసాహెబ్ తన కుమారుడు అబ్దుల్ సుభాన్‌ను సైకిల్‌పై ఎక్కించుకొని కర్నూలు—కడప కాలువ వంతెనపై వస్తూండగా ఎదురుగా వస్తున్న లారీ గుద్దుకొన్నది. కొడుకు సుభాన్ దూరంగా పడిపోయినాడు. లారీ తిరిగి ఆ పిల్లవానిపై గుద్దుకొన్నది. పిల్లవాడు మరణించాడు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ వెంకట్రావు లారీడ్రైవరు ఇస్మాయిల్ సాబ్‌ను అరెస్టు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

కలకత్తా నారమిల్లు కార్మికుల ప్రదర్శన

కలకత్తా, సెప్టెంబరు 8—జనపనార మిల్లుల కార్మికులు ఉత్పత్తిదార్లు తమ కోర్కెలను తీర్చవలసిందిగా నిన్న రాజ్‌భవన్ ముందు సంయుక్తంగా ప్రదర్శనలు జరిపారు.

కార్మికుల కోర్కెలు: మగ్గాలకు పరిమితి ఉండకూడదు. వారానికి 48 గంటలకంటే ఎక్కువ పని ఉండకూడదు. అప్పుడే పనిలేని కార్మికులకు కూడా పని లభిస్తుంది.

ఉత్పత్తిదార్ల కోర్కెలు: ముడినార కనిష్ఠ ధర ఈ సంవత్సరానికి రూ. 45 గా నిర్ణయించాలి.

మొదట మైదానాలలో పోస్టర్లలో ఊరేగింపు జరిపారు. రాజ్‌భవన్ దక్షిణద్వారంవద్ద వీరిని పోలీసులు ఆపుచేశారు.

మిఠాయి మరిగిన ఎలుగుబంటి

న్యూబ్రైటన్, సెప్టెంబరు 8—

ఇంగ్లండు, చెషైర్ జిల్లా, న్యూ బ్రైటన్ బస్తీలో విలియన్ మాక్‌ముల్లెన్ అనే మిఠాయి దుకాణాదారుడు, మొన్న సాయంత్రం అంగడిలో పరధ్యానంగా కూర్చుని ఉండగా ఎవరో పంట్లాంపట్టి లాగినటు కాగా క్రిందకు చూచాడు. నాలుగు అడుగుల ఎలుగుబంటి అతని ఫంక చూస్తూ కూర్చుంది. ముందు అదిరిపోయినా ఎలుగుబంటి 'స్నేహపాత్రంగా' కనబడే టప్పటికి నెమ్మదిగా మిఠాయి అందిస్తూ ప్రక్కనున్న గది లోకి చేర్చి తలుపు గడెవేసి, పోలీసులను పిలిచాడు.

లండన్ జూనుంచి, టెలివిజన్ ప్రోగ్రాంకై తీసుకొని వెళ్తున్న బ్రూనో అనే హిమాలయా ఎలుగుబంటి, ఎవరూ చూడకుండా బండిలోనుంచి తప్పించుకొని దుకాణంలో ప్రవేశించినదట. తర్వాత కాపరులువచ్చి బ్రూనోను తీసుకొని వెళ్ళారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మె సంఘాలు

తిరిగి గుర్తింపు మంజూరు: కేంద్రం పరిశీలన

ఢిల్లీ, సెప్టెంబరు 9—ఇదివరలో జరిగిన కేంద్ర ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న కార్మిక సంఘాలు, ఇతర ఉద్యోగుల గుర్తింపును గురించి కేంద్రం శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ, త్వరలోనే ఒక ప్రకటన చేయనున్నదనీ కేంద్ర దేశీయాంగశాఖ మంత్రి తెలియజేశారు.

లోక్‌సభలో శ్రీ ఇంద్రజిత్ గుప్త ప్రతిపాదించిన అత్యవసర తీర్మానానికి సమాధానంగా దేశీయాంగశాఖ మంత్రి ఈ క్రిందివిధంగా వ్రాతమూలకమైన సమాధానాన్ని పంపారు:

మంత్రి పంపిన సమాధానంలో ఇలా ఉంది:—కేంద్ర ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న వారిలో 107 మంది ఉద్యోగులను బర్తరఫ్ చేస్తూ ఉత్తర్వులు జరిగాయి. 102 మంది ఉద్యోగులను బలవంతంగా ఉద్యోగంనుండి విరమింపజేశారు. 46 వేల మంది ఉద్యోగులపై ఆయాశాఖలలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరిగింది. ఇందులో 2079 మందిని బర్తరఫ్ చేశారు. 2137 మందిని బలవంతంగా ఉద్యోగంనుండి విరమింపజేశారు.

సమ్మెలో పాల్గొన్న, నిర్దోషులుగా వున్న వారిపై ప్రభుత్వం కొంత ఉదారంగానే తీర్పు చెప్పిందనటానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. కొందరు సమ్మెలోమాత్రం పాల్గొని, క్రమశిక్షణకు భంగం వాటిల్లకుండా ప్రవర్తించిన వారిని సజా శ్రేయస్సు దృష్ట్యా క్షమిస్తూ మన్నించాలని ప్రభుత్వం అభిప్రాయపడింది.

నిర్బంధ ఎగుమతులు

శ్రీ కె. సి. రెడ్డి సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 10—నిర్బంధంగా వస్తువుల ఎగుమతి, ఎగుమతి వస్తువులు ఉత్పత్తిచేసే పరిశ్రమలకు పన్ను మినహాయింపు ఇవ్వడంకోసం శాసనం ఒకటి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి తనశాఖకు సంబంధించిన పార్లమెంటు సలహాసంఘం సమావేశంలో ఇటీవల తెలిపారు. ఎగుమతుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ ఈ ఏడాది మొదటి 6 నెలల్లో రు. 323 కోట్ల విలువగల వస్తువులు ఎగుమతి చేశారని అనగా క్రిందటి ఏడాది మొదటి అర్థ సంవత్సరంలో కన్నా రు. 26 కోట్లు ఎక్కువ అని తెలియచేశారు. ఎగుమతి దార్లకు ఋణ సౌకర్యాల విషయమై విచారణ సంఘం నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు. ఓడల రవాణా రుసుం మొదలగు సమస్యలను గూర్చి దర్యాప్తు చేసేందుకు ఒక సంఘం నెలకొల్పుతారని పేర్కొన్నారు.

కొచ్చిన్‌లో ఎగుమతుల అభివృద్ధి వ్యవహారాలపై సలహాదారుడుగా శ్రీ సి. ఏ. కరుణాకర మీనన్‌ను నియమించినటు చెప్పారు.

షెడ్యూలు జాతులకు ఉపకార వేతనాలు

ఢిల్లీ, సెప్టెంబరు 9—సంవత్సరానికి రూ. 6 వేలకు పైగా ఆదాయం వచ్చే షెడ్యూలు కులాలవారికి, మెట్రిక్యులేషన్ వరకూ మాత్రమే ఉపకార వేతనాలు మంజూరు చేస్తారనీ, అంతకు పై చదువులకు ఉపకార వేతనాలు మంజూరు చేయరని కేంద్ర విద్యాశాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి అన్నారు.

భవిష్యత్తులో కులాల ప్రాతిపదికగా ఉపకార వేతనాలు మంజూరుచేసే విధానంకు స్వస్తిచెప్పి ఆర్థికంగా వెనుకబడినవారందరికీ మంజూరు చేయడం జరుగుతుందనీ, చదువులకై అన్ని రకాల ఆర్థిక సహాయంలోనూ షెడ్యూలు జాతులలో 1 శాతం కూడా వుండదని మంత్రి అన్నారు.

క్రీడా లోకం

ఢిల్లీలో ప్రపంచ హాకీ మహాసభ

అహ్మదాబాదు, సెప్టెంబరు 8—అంతర్జాతీయ హాకీ పందాల అనంతరం రాబోవు సంవత్సరం జనవరిలో ప్రపంచ హాకీ మహాసభ ఢిల్లీలో జరుగగలదని భారత హాకీ సెలెక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ జే. డి. నగర్వాలా నిన్న రాత్రి పందాల కమిటీ ప్రథమ సమావేశంలో చెప్పారు.

భారతదేశంలో అంతర్జాతీయ హాకీ మహాసభ జరగడం ఇదే ప్రథమమనీ వివిధ దేశాలనుండి దాదాపు 24 ప్రతినిధులు అందులో పాల్గొనగలరనీ ఆయన వివరించారు.

పారిస్‌లో సెప్టెంబరు 17 న జరిగే అంతర్జాతీయ హాకీ సమాఖ్య సభకు భారత ప్రతినిధిని పంపడం కూడా జరుగుతుందని శ్రీ నగర్వాలా అన్నారు.

అంతర్జాతీయ హాకీ పందాలు రాబోవు జనవరి 6 నుండి 21 వ తేదీవరకు 14 వ తేదీ మినహా జరుగుతాయని, పోటీలు మొదట లీగ్ పద్ధతిలో సాగి తరువాత ఓడిపోయే జట్లను తొలగించివేసే పోటీల పద్ధతి అనుసరిస్తారనీ ఆయన తెలియజేశారు.

అంతర్విశ్వ విద్యాలయ టేబిల్ టెన్నిస్

మద్రాసునందు అక్టోబరులో సాగుతాయి

మద్రాసు, సెప్టెంబరు 10—దక్షిణమండల అంతర్విశ్వ విద్యాలయ టేబిల్ టెన్నిస్ పోటీలను మద్రాసు విశ్వవిద్యాలయం జరుపుతుంది. సెప్టెంబరు 18 లోగా దరఖాస్తులు అందచేయాలి. పోటీల కార్యక్రమ నిర్ణయం సెప్టెంబరు 20వ తేదీ జరుగగలదు. అక్టోబరు మొదటి పక్షంలో పోటీలు ప్రారంభం అవుతాయి.

యం. సి. సి. జట్టుతో పూనాలో రాబోవు శీతకాలంలో పోటీచేసే విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టు ఆయాసన్ల నిర్ణయించడానికి పూనాయందు అక్టోబరు 24, 25, 26 తేదీలలో జరిగే క్రికెట్ ట్రయల్ పోటీ దక్షిణ మండలం నుండి 12 గురిని పంపడానికి అక్టోబరు 17, 18 తేదీలలో కార్పొరేషన్ స్టేడియంలో రోజూ మధ్యాహ్నం 2 గం. నుండి ట్రయల్సు జరుగుతాయి.

ఐ. ఏ. యఫ్. షీల్డు ఫుట్‌బాల్ పందాలు

మైసూరు జట్టు

బెంగుళూరు, సెప్టెంబరు 10—కలకత్తాలో ఐ. ఏ. యఫ్. షీల్డు ఫుట్‌బాల్ పందాలలో పోటీ చేసేందుకు మైసూరు జట్టు యిక్కడనుండి మొన్న వెళ్ళింది.

జట్టులో యీ సభ్యులు ఉన్నారు: వరదరాజ్, అనంతరావు, తిమ్మయ్య, ముత్తుఖాసిమ్, పుట్టప్ప, జేవియర్‌ప్రసాద్, జయరామ్, గోవిందరాజ్, నరసుల్‌ఖాన్, హాజీఖ్, ఫ్రాన్సిస్, వరదన్, ఆరోగ్యదాస్.

శ్రీ బి. జయరాం జట్టు మేనేజరుగా వెంట వెళ్ళారు.

క్వార్టరు ఫైనలుకు లావర్ చేరిక

అమెరికా టెన్నిస్ పందాలు

ఫారెస్టుహిల్సు, సెప్టెంబరు 9—మేటి ఆటగాడు రాడ్ లావర్ (ఆస్ట్రేలియా) డాల్టన్ హోల్డ్ గురువారంనాడు అమెరికా టెన్నిస్ పందాలలో విశేష ప్రతిఘటన లేక విజయము సాధించి క్వార్టర్ ఫైనలు పట్టం చేరుకున్నారు.

వింబుల్డన్ విజేత లావర్ క్రిస్ క్రాఫర్డును 6—3, 6—4, 6—3 తో ఓడించాడు. ఆయన క్వార్టర్ ఫైనలులో ఆడవలసి ఉంది. డిల్, షార్టును 7—9, 6—3, 6—2, 8—6 తో ఓడించాడు.

మిస్ హోర్ట్ సులభంగా యోలారామిరెజ్‌ను 6—3, 6—1తో ఓడించాడు. ఆమె సెమీఫైనలులో మార్గరెట్ స్మిత్ (ఆస్ట్రేలియా) ఎదుర్కొనవలసి ఉంది. మిస్ స్మిత్ క్రిస్టిన్ ట్రూమన్‌ను 8—10, 6—4, 6—3తో గెలిచింది.

రాఫెల్ఒసునా బాబ్‌మార్క్‌ను 6—3, 6—4, 8—6తో గెలిచాడు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సహాయం

వివిధ పక్షాలవారి నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8—నేడిక్కడ బహిరంగసభలో వివిధ పక్షాలకుచెందిన ఉపన్యాసకులు పాకిస్తాన్‌కు అమెరికా యిస్తున్న ఆయుధాల సహాయాన్ని ఖండించి, పాకిస్తాన్ ఆ ఆయుధాలను భారతదేశంపట్ల అక్రమంగా ఉపయోగించే అవకాశం కలుగుతుందేమోనని ఆదుర్దా ప్రదర్శించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం గూర్చి నిరసించటానికి తలపెట్టిన ఉద్యమం సందర్భంలో జరిగిన యీ ప్రారంభ బహిరంగ సభకు సయ్యద్ అలీజహీర్ అధ్యక్షత వహించారు.

ఈ సభలో ఉపన్యసించినవారిలో ఆరుణ అసఫలి (సమావేశకర్త) పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు యిద్దరు శ్రీ బ్రహ్మప్రకాష్, శ్రీ అన్సర్‌హార్వాని, యిద్దరు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా, డా: ఐ. ఏ. అహ్మద్, శ్రీ ఫెజ్ బాబు, శ్రీ యస్. శివరా (రిపబ్లికన్) ఉన్నారు.

చిరకాలం మన్నికకు

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

కలకత్తా • బొంబాయి • మద్రాసు • న్యూ ఢిల్లీ

మలబద్ధము - మూలవ్యాధి

నిత్య మలబద్ధము మూలవ్యాధిని లేక రక్తమూలమును కలుగజేయును. దీనివలన మూలములోపల, దానిచుట్టూ ఉండే శిరలు వాచిపోవును. నొప్పిగా ఉండుటచే మల విసర్జనము, ఎక్కువ ప్రయాసము కష్టముతో కూడియుండును. మలబద్ధము మరింత ఎక్కువవుతుంది. దాంతో పాటు మూలవ్యాధి మరిది భరింపరాని నొప్పితో పగుళ్ళు ఏర్పడుతాయి. కాబట్టి మూలవ్యాధి వల్ల కల్గే తీవ్రమైన బాధ, కష్టము నివర్తి అయితే మలవిసర్జనం సునాయాసం ఔతుంది. హెడంజా చేసే పనే ఇది. ఇది వెంటనే నొప్పిని, దురదను నివారించును. విడవకుండా వాడితే మూలము పూర్తిగా ముడుచుకొనిపోయి శంక కుదిరిపోవును. ప్రసిద్ధి చెందిన జర్మన్ తయారీ మూలవ్యాధి నివారిణి, హెడంజాలో తిమ్మి రెక్కునట్లు చేయగల మందులేవీ లేవు. మరియు వస్త్రములను ఖరాబు చేయదు. ఉపయోగము అతి సులభము. ప్రతి ప్యాకెట్‌లోను ఉపయోగవిధాను సూచనలు ఒక ప్లాస్టిక్ గొట్టంతో సహా సప్లయి చేయబడును. మీ మూలవ్యాధి సమస్యకు ఉత్తరము హెడంజా. నేడే హెడంజాను వాడండి. ఇప్పుడు హెడంజా ఇండియాలో తయారవుతుంది.

DZ 952

టెండరు నోటీసు

పిట్టల వేమవరం పంచాయతీ

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, పిట్టల వేమవరం పంచాయతీ ఏరియాలోని యీ క్రింద చూపబడిన పనులను నిర్వహించుటకు గాను సీల్డు టెండరులు ఆయా పనులకు ఎదురుగా చూపిన డిపాజిట్లు చెల్లిస్తూ, ది 30—9—61 వ తేదీలోగా పంచాయతీ ప్రెసిడెంటుగారి పేర పంపుకోవలెను. టెండర్లు 7—10—61 వ తేదీన వుదయము 10—00 గంటలకు పంచాయతీ ఆఫీసులో తెరువబడి ఖాయము చేయబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	రోడ్డు వివరము	ఎస్టిమేటు రేటు	కట్టవలసిన డిపాజిట్టు
1.	ఆచంట కాల్వమీద వంతెనకు అప్రోచిలు పోయుట, మట్టిపని	రు. 1400—	రు. 70—
2.	సలాది వీరన్న వీధికి క్వారీ రబ్బిష్ వేయుట	రు. 900—	రు. 45—
3.	పేకేరు పుంత రోడ్డుకు క్వారీ రబ్బిష్ వేయుట	రు. 1700—	రు. 85—
4.	శివాలయంనుంచి వంగూరి రాజారావుగారింటి వరకు క్వారీ రబ్బిష్ వేయుట	రు. 500—	రు. 25—
5.	చాకళ్ళవీధికి క్వారీ రబ్బిష్ వేయుట	రు. 480—	రు. 25—
6.	అంజూరి మునలయ్య యిల్లు లగాయితు మందబయలు పోవు రోడ్డు క్వారీ రబ్బిష్ వేయుట	రు. 650—	రు. 35—
7.	రామాలయము వద్దనుండి పెద్ద చెర్వువరకు క్వారీ రబ్బిష్ వేయుట	రు. 1070—	రు. 55—
8.	వడలి—ముక్కామల రోడ్డు (మెయిన్ వీధి) రిపేరు	రు. 1700—	రు. 85—
9.	దేవుడు చెరువుకు దూడలరేవు రిపేరు చేయుట	రు. 1500—	రు. 75—
10.	లంక మాలపల్లిలోని నూతికి మరమ్మత్తు	రు. 625—	రు. 30—

మేడపాటి రామిరెడ్డి, ప్రెసిడెంట్.

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథానికల పోటీ గడువును సెప్టెంబర్ 15 తేదీ వరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు

రెండవ బహుమతి రు. 300 లు

మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

"జర్మనీ శాంతిసంధే అన్నిటికీ పరిష్కారం"

బ్రిటన్, అమెరికా సూచనకు క్రుశ్చేవ్ తాజా జవాబు

మాస్కో, సెప్టెంబర్ 10—

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు వెంటనే మానివేయవలసిందని బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రతిపాదనను సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నిన్న త్రోసివేస్తూ, పాశ్చాత్యదేశాలు సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ సమస్యను పరిష్కరించాలని కోరారు.

జర్మనీతో శాంతిసంధి ఏర్పరుచుకోవడంవల్ల సర్వ సమస్యలూ పరిష్కారం కాగలవని తెలిపారు.

క్రుశ్చేవ్ సమాధానానికి బ్రిటన్, అమెరికాలు విచారం ప్రకటిస్తూ లండన్ నుండి సంయుక్త ప్రకటన చేశాయి.

సోవియట్ యూనియన్ ఎంతో హృదయావేదనతో అణ్వస్త్రపాటవ పరీక్షలను మరల ప్రారంభించవలసి వచ్చిందని క్రుశ్చేవ్ తెలిపారు.

సోవియట్ యూనియన్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకంటె చాలా తక్కువ అణ్వస్త్ర పరీక్షలే జరిపిందని, "నైతిక దృష్టితోను, మా రాజ్యం ప్రయోజనాలను రక్షించుకొనే దృష్టితోను పాశ్చాత్య రాజ్యాలు జరిపిన సన్న అణ్వస్త్రపాటవ పరీక్షలు జరుపడానికి మాకు హక్కు వుంది" అని కూడా ఆయన అన్నాడు. (తాజా వార్తల ప్రకారం, అమెరికా 165 అణ్వస్త్ర పరీక్షలు, రష్యా 68, బ్రిటన్ 21, ఫ్రాన్సు 4 జరిపినట్లు తెలుస్తున్నది.)

"అమెరికా ఎంతోకాలం క్రితమే భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు జరుపడానికి పథకాలు సిద్ధపరచడం రహస్య మేమీ కాదు. అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ వాతావరణంలో అణ్వస్త్ర పరీక్ష ఆపివేయమని సోవియట్ యూనియన్‌ను కోరిన వెంటనే, అమెరికా కూడా అణ్వస్త్ర పరీక్ష పునరారంభానికి నిర్ణయించింది. అమెరికా ప్రభుత్వానికి మొదటినుంచీ కూడా సోవియట్ ప్రభుత్వం సమాధానాలకు అనుగుణంగా ప్రవర్తించే ఉద్దేశం లేదు" అని క్రుశ్చేవ్ విమర్శించాడు.

ఈ నిరాకరణగల లేఖ మాస్కోలోని బ్రిటన్, అమెరికా రాయబారులకు సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి విదేశాంగ కార్యాలయంలో అందజేశాడు.

ఈ లేఖ పూర్తి పాఠం త్వరలో ప్రకటిస్తారు. ఈ లేఖ నిన్న క్రుశ్చేవ్ సోవియట్ భారత మైత్రీ సమావేశంలో ప్రసంగించినప్పుడు, కెన్నెడీ మాక్మిలన్‌ల ప్రతిపాదన కేవలం ప్రచారపు చెత్తని, ప్రజాభిప్రాయాన్ని పెడదారి పట్టించడానికి ఉద్దేశించిందని అన్న మాటలకు అనుగుణంగానే ఉందట.

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్ష వెంటనే నిషేధించాలని, శనివారంలోగా ఒడంబడికకు రావాలని క్రుశ్చేవ్‌కు అమెరికా బ్రిటన్‌లు ప్రతిపాదన చేయడం, ఆగడువు నేటితో పూర్తి కావడం పాఠకులకు విదితమే.

ఈ లేఖలో క్రుశ్చేవ్ కింద పేర్కొన్నట్లు తెలిపాడని "టాస్" వార్తాసంస్థ అంటున్నది.

"సోవియట్ ప్రభుత్వం అలాటి ప్రతిపాదనకు అంగీకరించజాలదు, అంగీకరించదు—అనడం స్పష్టం. ఈ బ్రిటన్, అమెరికా ప్రతిపాదన అమెరికాకు భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు జరిపే అవకాశ మివ్వడంవల్ల కమ్యూనిస్టు ప్రపంచం భద్రతకు భంగం కలుగగలదు.

"వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్య సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ సమస్యలో పాటే చర్చించాలి. ఈలాటి సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ ఏర్పడడానికి సోవియట్‌తో సహకరించాలని బ్రిటన్ అమెరికాలను కోరుతున్నాము.

"ప్రపంచ రాజ్యాలు రాకెట్, అణ్వస్త్ర యుద్ధపు మహా నరకంలో పడిపోకుండా తరుణంలో రక్షించడానికి జర్మనీ శాంతి ఒడంబడిక సమస్యను తీవ్రంగాను, చిత్తశుద్ధితోను పరిష్కరించుకుందాము. అప్పుడు అన్నీ సక్రమంగా జరుగుతాయి. అణ్వస్త్ర పరీక్షలే రావు, అణ్వస్త్ర యుద్ధ భయమూ వుండదు.

బ్రిటన్, అమెరికాల విచారం

లండన్, సెప్టెంబర్ 9—వాతావరణంలో అణ్వస్త్ర పరీక్ష మానివేయాలని కోరుతూ తాము చేసిన ప్రతిపాదను క్రుశ్చేవ్ నిరాకరించినందుకు అమెరికా బ్రిటన్‌లు విచారం ప్రకటించాయి. బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నుండి నేటి రాత్రి సంయుక్త ప్రకటన వెలువడింది. దాని వివరాలివి:

"పృథ్వీ ధూళిని వ్యాపింపజేసేవి గనుక వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను వెంటనే మానివేయాలని సెప్టెంబర్ 3 వ తేదీన తాము చేసిన ప్రతిపాదను సోవియట్ యూనియన్ అంగీకరించనందుకు బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ చాల విచారం ప్రకటిస్తున్నారు.

"ఇలాటి పరీక్షలవల్ల మానవాళి ఆరోగ్యం నష్టమవుతుందని సోవియట్ యూనియన్ పలువిధాల్ల ఆందోళనతో చేసిన ప్రకటనలకే ఈ చర్య విరుద్ధం.

"ప్రధాని మాక్మిలన్, అధ్యక్షుడు కెన్నెడీలు సాధ్యమైనంత హెచ్చు అవకాశాలుగల నియంత్రిత అణ్వస్త్ర పరీక్షనిషేధపు ఒడం

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

బడిక విషయమై సంప్రదించడానికి సిద్ధంగా వున్నామని పునరుద్ఘాటిస్తున్నారు."

మరొక సందేశం పంపడానికి ఆలోచన

మాక్మిలన్, కెన్నెడీ అణ్వస్త్ర పరీక్షల విషయమై క్రుశ్చేవ్‌కు మరొక సందేశం జరూరుగా పంపడానికి ఆలోచిస్తున్నారని, ఈవారు ఈ ప్రతిపాదనతోపాటు బెర్లిన్ సమస్యా పరిష్కారానికీ, ప్రాచ్య పాశ్చాత్య అగ్ర నాయక సమావేశానికీ కూడా సూచనలు చేస్తారని "డెయిలీ ఎక్స్‌ప్రెస్" నేడు తెలిపింది.

తమ సేనానులకు వార్సా రాజ్యాల ఉత్తరువు

సైన్యాలను బలపరచే చర్యలు తీసుకోవాలని

మాస్కో, సెప్టెంబర్ 9—పాశ్చాత్య రాజ్యాలు తలపెట్టే దాడిని ఎదుర్కొనడానికి తమ బలాలను శక్తివంతం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, రష్యా, వార్సా ఒడంబడికలో చేరిన తక్కిన రాజ్యాలు నిన్న నేడు ఇక్కడ జరిగిన సమావేశంలో తమ సైన్యాధికారులకు హెచ్చరిక చేశాయని "టాస్" వార్తా సంస్థ నేటి రాత్రి తెలిపింది.

ఎనిమిది వార్సా ఒడంబడిక రాజ్యాల రక్షణ మంత్రులు, సైన్యాధ్యక్షులు నిన్న నేడు ఇక్కడ వార్సా ఒడంబడిక రాజ్యాల సైన్యాధ్యక్షుడు మార్షల్ ఆంద్రేయి గ్రెచ్కో అధ్యక్షతన సమావేశమయ్యారు.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల కూటం ఇటీవల సైనిక సన్నాహాలు చేస్తూ, జర్మనీ శాంతి సంధి చేసుకోవాలని సోవియట్ దేశాలు చేసిన ప్రతిపాదనకు సమాధానంగా ఆయుధాల పోటీని హెచ్చుచేసి, తమ ఆయుధ బలాన్ని పెంపొందించుకోడం ఈ సమావేశం గుర్తించింది. అంతేకాక పాశ్చాత్య దేశాలు నూతన యుద్ధాన్ని ప్రారంభించడానికి కూడా బెదిరిస్తున్నాయని ఈ సమావేశం గ్రహించింది.

అట్లాంటిక్ కూటమి సభలో గోవా సమస్య

భారతదేశంపై పోర్చుగల్ నీలాపనిందలు

లిస్బన్, సెప్టెంబరు 9—ఈ వారం పారిస్‌లో జరిగిన అట్లాంటిక్ కూటమి శాశ్వత సభ్యమండలి సమావేశంలో పోర్చుగల్ ప్రతినిధి అంగోలా, గోవా, సమస్యలను గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

లిస్బన్‌లోని విదేశ వార్తా సంస్థల సంఘం సభ్యులకు తాను ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, పోర్చుగల్ విదేశాంగ మంత్రి డా: ఆల్బర్టో ఫ్రాంకో నొగూయిరా చేసిన ప్రకటనను బట్టి పై విధంగా భావించవలసి వస్తోంది.

అట్లాంటిక్ కూటమి శాశ్వత సభ్య మండలి సమావేశంలో జరిగిన చర్చలను తాను వెల్లడించ కూడదని చెబుతూ, అయినా ఆ సమావేశంలో ప్రస్తుతం పోర్చుగల్‌కు ఎదురవుతున్న ముఖ్య సమస్యలను గురించికూడా చర్చించామని శ్రీ నొగూయిరా చెప్పారు. దీన్నిబట్టి ఈ చర్చలు ఏ సమస్యలపై జరిగి ఉంటాయో ఊహించడం పత్రికా విలేఖరులకు సులభమేనని కూడా అన్నారు.

గోవాలోని పరిస్థితి భారతదేశపు శాంతి భద్రతలకు భంగం కలిగించేదిగా ఉన్నదని భారతదేశం చేసిన ఆరోపణ విషయమై ప్రసంగిస్తూ, "యథార్థ పరిస్థితులను గమనిస్తే, ఈ ఆరోపణ హాస్యాస్పదమైనదిగా ఉన్న"దని అన్నారు. 45 కోట్ల జనాభాగల దేశానికి 750 వేల జనాభాగల ప్రాంతం హానిచేయగలదని ఎవరూ ఊహించసాధ్యంకాదని అన్నారు.

గోవాలోని ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా, భారత శాంతి భద్రతలకు రక్షణకై అవసరమైన చర్యలు వన్నిటినీ తీసుకొనే హక్కు భారతదేశానికి ఉంటుందని నిన్న భారత విదేశాంగ శాఖోద్యోగి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ నొగూయిరా ఇంకా ఇలా అన్నారు.

"ఏది ఏలాగున్నా, ఆ ప్రకటనపై, బహుశా దానికున్న ఉద్దేశాలనుబట్టి చూస్తే, హాస్యాస్పదమైనదేంకాదు. గోవాలోని ప్రజలను కల్లోల కారకులుగా మార్చడానికై తాను చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనందున, భారతదేశం ఇక తన నిరుద్యోగులను కొందరిని గోవా సరిహద్దుకు తరలించి, వారిని జాతీయవాదులనే పేరు పెట్టి, కల్లోలం లేవదీసేటట్లు చేయడానికై ప్రయత్నించవచ్చు. అప్పుడు పోర్చుగల్ రక్షణ చర్యలు తీసుకొనవలసి వస్తుంది. దానితో జనవేదో ప్రమాదం రానున్నదని శబ్దబొబ్బ వాదాలు కల్పించి, దురాక్రమణ దారులకు సాధారణమైన పద్ధతిలో భారతదేశం బలప్రయోగానికి సాహసించవచ్చు."

జర్మన్ సరిహద్దుకు అల్జీరియాలోని ఫ్రెంచి దళాలు

మన్హానిచే (ఫ్రాంసు) సెప్టెంబరు 9—అల్జీరియాలోని తన పదాతి సైన్యాలలో 1200 మంది ఉద్యోగులను సైనికులను, జర్మన్ సరిహద్దులకు ఫ్రాంసు నేడు మార్చింది.

డీగాల్ పై హత్యాప్రయత్నం

ఫ్రెంచి తీవ్రవాద సేనా నాయకుల అరెస్టు

పారిస్, సెప్టెంబరు 9—

పారిస్‌కు ఆగ్నేయమూలన 100 మైళ్ల దూరంలో ఫ్రాన్సులోని ఒక ముఖ్య రహదారిపై ప్రయాణం చేస్తున్న ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డీగాల్ కారు క్రింద నిన్నరాత్రి నాలుగు కిలోగ్రాముల ప్లాస్టిక్ (పేలుడు పదార్థాన్ని) పేల్చడానికి ప్రయత్నం జరిగిందనీ, శ్రీ డీగాల్ ఈ ప్రమాదం నుండి కొద్దిలో తప్పించుకున్నారనీ ప్రకటించారు.

ఈ హత్యాప్రయత్నానికి ఒడిగట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారనీ, ఆ వ్యక్తి ఈ ప్రయత్నానికి సంబంధించిన అన్ని వివరాలనూ బయట పెట్టాడనీ ఫ్రెంచి దేశీయాంగ మంత్రి శ్రీ రోగర్ ఫ్రే తెలియజేశారు.

చాలా పన్నుగడతో కూడిన ఈ ప్రయత్నానికి ఫ్రెంచి తీవ్రవాదులైన, డీగాల్ వ్యతిరేకుల అజ్ఞాత సైన్యమే కారణమని చెప్పడానికి ఏలాటి సందేహంలేదని అన్నారు.

ఫ్రెంచి తీవ్రవాదుల అజ్ఞాత సైన్యానికి నాయకులుగా భావింపబడుతున్న జనరల్ పాల్ వానుక్సెం, జీన్ క్రేపెవోర్‌లను నేటి ఉదయం పారిస్‌లో అరెస్టు చేశారని కూడా చెప్పారు.

ప్రస్తుతం శ్రీ డీగాల్ రక్షణకు చాలా కట్టుదిట్టం చేశారు.

శ్రీ డీగాల్‌ను హత్యచేయడానికై జరిగిన ప్రయత్నం విషయమై ప్రసంగిస్తూ శ్రీ రోగర్, రోడ్డుపై కుడివైపున కారు డ్రైవరు కూర్చునే వైపున ఈ ప్లాస్టిక్ పేలుడు పదార్థాన్ని, కొన్ని ఇతర ప్రేరక పదార్థాలతో కలిపి పెట్టి ఉండినారని అన్నారు. శ్రీ డీగాల్ ఉండినకారు ఈ ప్రదేశాన్ని దాటిన తక్షణమే పేలుడు సంభవించినదని అన్నారు.

ఈ పేలుడువల్ల శ్రీ డీగాల్ కారుకుడివైపున ఉన్న హెడ్‌లైట్ (ముందుఉన్న దీపం) దెబ్బతినిందనీ, ప్లాస్టిక్ పేలుడు పదార్థం పేలలేదనీ, ప్రేరక పదార్థంమాత్రమే పేలి కారులోని పెట్రోలు టాంకుకు నిప్పుఅంటుకొని, అది పేలిపోవడం జరిగిందని తెలుస్తోంది.

బోనే పట్టణంలో ఘర్షణ

అల్జీరియా ఫ్రాన్సులో అంతర్భాగంగానే ఉండాలనీ, సలాన్ (ఫ్రెంచి మాజీ సైనికోద్యోగి— ప్రస్తుతం అజ్ఞాత వాసంలోఉన్న వ్యక్తి) అధికారంలోకి రావాలనీ నినాదాలు చేస్తూ, పందలాది యూరోపియన్ యువకులు నేడు అల్జీరియా తూర్పుభాగంలోని బోనే పట్టణంలో పోలీసులతో ఘర్షణ పడ్డారు.

ఈ ప్రదర్శకులను పోలీసులు చెదరగొట్టక పూర్వం, సిరివల్ల ముస్లిం జాతీయుల యాజమాన్యంలోని రెండు దుకాణాలు కాలి పోయాయి.

పారిస్‌లో 630 మంది అల్జీరియన్ల అరెస్టు

పారిస్‌లో నిన్న రాత్రి 630 మంది అల్జీరియా జాతీయవాదుల సానుభూతి పరులను (అల్జీరియన్లను) పోలీసులు అరెస్టు చేశారని తెలుస్తోంది.

పరీక్షకోసం వీరినందరినీ పారిస్ పట్టణ బహిః ప్రాంతంలోని కోటకు తీసుకొనివెళ్లారట. నికరమైన ఉద్యోగాలు లేకుండా పారిస్‌లో ఉంటున్న అల్జీరియా జాతీయులే పారిస్‌లోని అల్జీరియా జాతీయోద్యమదాడులకు కారకులని వారిని వెంటనే పారిస్‌నుండి అల్జీరియాకు పంపివేసి, గృహనిర్బంధంలో ఉంచాలని ఫ్రెంచి ప్రభుత్వం ఇటీవల నిశ్చయించుకొనింది.

బ్రిటన్‌రాణి అభినందనలు

ప్లాస్టిక్ పేలుడు ప్రమాదంనుండి తప్పించుకొని బయటపడగలిగినందుకు గాను శ్రీ డీగాల్‌కు బ్రిటన్ రాణి తన అభినందనలు తెలియజేశారు. బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్ కూడా తన సానుభూతిని, శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీ డీగాల్ ఈ ప్రమాదాన్ని తప్పించుకొనడం తనకు చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల సమస్య

జెనీవాలోని 3 రాజ్యాల సంప్రదింపులు వాయిదా

జెనీవా, సెప్టెంబర్ 9—అమెరికా, రష్యా, బ్రిటన్ల ప్రతినిధులు 1958 అక్టోబర్ 31న ప్రారంభించిన అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ సమావేశం నేడు 340వ సారిగా జరిగింది. ఈ రోజు సమావేశంలో దీన్ని సమితి సర్వసభ సమావేశం దృష్ట్యా వాయిదావేయాలని తీర్మానించారు.

ఈ వాయిదా తీర్మానాన్ని బ్రిటన్, అమెరికాల తరఫున అమెరికా ప్రతినిధి ప్రతిపాదించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రష్యా ప్రతినిధి శ్రీ సెమ్యోన్ త్సారాప్కిన్ ఈ ప్రతిపాదనను అంగీకరిస్తూ, చిన్నదిగా ఉన్న అధ్యక్షదండాన్ని జేబులో పెట్టుకొని సమావేశ భవనం నుండి బయటికి వచ్చారు.

ఈ సమావేశం మొదటి 45 నిమిషాలూ, రష్యా పునఃప్రారంభించిన అణ్వస్త్రపాటవ పరీక్షలను విరమించాలని కోరుతూ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌లు చేసిన విజ్ఞప్తికి రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఇచ్చిన సమాధానాన్ని రష్యా ప్రతినిధి శ్రీ త్సారాప్కిన్ చదవడంతో సరిపోయాయి.

రష్యా ప్రధాని తరఫున ప్రసంగిస్తూ శ్రీ త్సారాప్కిన్, పాశ్చాత్యుల ప్రతిపాదన తమకు అంగీకారయోగ్యంగాలేదని ప్రకటించారు.

వాతావరణంలో అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం విషయమై నేటి సమావేశంలో అంగీకారం సాధ్యపడుతుందని అమెరికా, బ్రిటన్ల నాయకులు ఆశపెట్టుకొని ఉండినారని అమెరికా ప్రతినిధి శ్రీ చార్లెస్‌స్టెల్లీ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఇచ్చిన సమాధానాన్నిబట్టి చూస్తే, రష్యా "ప్రపంచాన్ని భయపెట్టాలనే" విధానాన్ని అనుసరిస్తున్నట్లు ద్యోతకమవుతున్నదని విమర్శించారు.

హరిజనులకు బాప్టిస్టుపాలెంలో పోరంబోకు స్థలాలు దత్తం

45 ఏండ్లుగా ఇళ్లుకట్టుకొని ఉన్నవారికి పట్టాలు మంజూరు

విజయవాడ, సెప్టెంబర్ 10—విజయవాడ బాప్టిస్టుపాలెం ప్రాంతంలో 45 సంవత్సరాలుగా వారి వారి భుక్తంలో ఉన్న ప్రభుత్వపు పోరంబోకు భూములపై హరిజనులకు, తదితర నిమ్న జాతులకు నిన్న ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వేపా కె. రావ్ 106 మంది వ్యక్తుల స్థలాలకు నిన్న పట్టాలు ఇచ్చారు.

వీ రందరూ స్థలాలలో ఇళ్ళు వేసుకొని పురపాలక సంఘానికి పన్నులు కట్టుకొంటూ ఉన్నవారే. ఒక్కొక్కరికి దాదాపు రెండు సెంట్ల స్థలం చొప్పున నిన్నటి నుండి వారికి హక్కులేర్పడ్డాయి.

నిన్న ప్రత్యేక ఉత్సవం జరిపి కలెక్టర్ ఈ పట్టాలు పంచిపెట్టారు.

ఎన్నికలకు స్వతంత్ర పక్ష సన్నాహాలు

స్వతంత్ర పార్టీ-స్వతంత్రుల సంయుక్త సంఘం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 10—స్వతంత్ర పార్టీ సభ్యులు 7 విడిగా స్వతంత్రంగా నిలిచే వ్యక్తులు విలీనమైన నిన్న ఎన్నికల సన్నాహాలకై ఏర్పరుచుకొన్న సంయుక్త ఎన్నికల సంఘం ఎన్నికల ప్రచారంలో ఎలా వ్యవహరించవలసిందీ, అభ్యర్థులుగా ఎవరిని నిలబెట్టవలసిందీ సలహా ఇచ్చేందుకు, తెలంగాణా అంతటా పర్యటించ బయలుదేరుతున్నారని, ఆంధ్ర స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న నిన్న ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం సెప్టెంబర్ 5న చేసిన తీర్మానానుగుణ్యంగా, ఇట్టి మిశ్రమ ఎన్నికల సంఘాన్ని ఏర్పరచామనీ, తెలంగాణాలో కాంగ్రెస్‌ను ఎక్కువగా ఎదిరించి నిలువగలిగేందుకు కాంగ్రెస్‌కు వ్యతిరేకులైన ప్రజాస్వామ్య పక్షాలన్నిటినీ సాధ్యమైనంత ఎక్కువ సామరస్యంతో కూడగట్టుకొని కృషి చేయాలని ఆంధ్ర స్వతంత్ర పార్టీ తీర్మానించిందని శ్రీ లచ్చన్న వెల్లడించారు.

నెర్విటాల్
నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ. సీసా 5-75 పోస్టేజి 1-75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

విడుదల అమ్మకం
కాశ్మీర్ శాలువలు

అందమైన రంగులలో ఒక్కొక్కటి రూ. 6/— రెండు శాలువలు కొంటే ఒక ఎలెక్ట్రిక్ హీటరు ఉచితము. పోస్టేజి రు. 1—50 స్టాకు మితముగా ఉన్నది. నేడే ఆర్డరివ్వండి.
ANGORA FABRICS (DAPV)
Kirti Nagar, N. Delhi-15.

ఖాళీస్థలము
అమ్మకము
ఏలూరు పవరుపేటలోని 750 చదరపు గజముల విస్తీర్ణము గల చక్కని ఖాళీస్థలము తగు విలువకు అమ్మదలచినాము. వలయువారు తమ ఆఫర్లను (Offers) మా ఏలూరు బ్రాంచి ఏజెంటునకుగాని, మాకుగాని 25-9-61 తేదీలోగా వ్రాయగలరు.
జనరల్ మేనేజరు.
ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్,
మచిలీపట్నం.

రస్టన్ సకాల సహాయము!
స్టాకువద్ద లభించును రస్టన్ హోరిజాంటల్, ఆయిల్ ఇంజనులు


మానవుడు పరిస్థితులకు దాసుడు. ప్రకృతిశక్తిని తోడుకొని ఆటవిక జీవన విధానము నుండి నాగరికతకు ఎదగగలిగెను. యంత్ర శక్తి తగిన యెడల, అతని పారిశ్రామిక ఉత్పత్తి కొనసాగును. అందుచేత ఆతని కష్టకాలములో, ఒడుదుడుకులు లేక యంత్ర శక్తినిచ్చే రస్టన్‌పై ఆధారపడుటకు నేర్చుకొనెను. నమ్మకమైన రస్టన్ హోరిజాంటల్ ఆయిల్ ఇంజనులు, 11 బి.హెచ్.పి నుండి 18 బి.హెచ్.పి వరకు గలవు. ఇవి దిట్టంగా పనిచేయునవి. పోటువుగలవి, ఖర్చు తక్కువ గలవి, వ్యవసాయమునకు, పరిశ్రమలకు అనేక విధములు వాడబడుచున్నవి. గ్రీవ్స్ వారి అమ్మకం తరువాత సర్వీసు ఏర్పాటుతో మీకు రస్టన్ ... లభించును.
గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్
19, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు.
ఇండియా హౌస్ తిరిసి రోడ్డు, కోయంబత్తూరు.
GC/60-8 TEL



ఈ సుందరి జై సబ్బే వాడుతుంది...
మీరున్నూ ఎందుకు వాడకూడదు?
జై సబ్బువల్ల సొగసు మీ సొమ్మే...ఎంతో మృదువైనది; కోమలదాయకమైనది మనోజ్ఞకరమైన పరిమళంగలది. సర్వదా జై...ఎల్లప్పుడు వాడండి.
టాటా ఉత్పత్తి. TJY-5

Regd. No. A.4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 250 ★ విజయవాడ 11-9-1961 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

ఈగల బాధనుంచి విముక్తి

హానొలులు, సెప్టెంబరు 10:— రేడియో ధార్మిక కిరణ ప్రసరణంద్వారా దోమలు, ఈగలు, బొద్దెంకలు మొదలైన వాటి బాధనుండి ప్రపంచానికి పూర్తిగా విమోచనం కలిగించే అవకాశం కలదని పసిఫిక్ ప్రాంతపు విజ్ఞానశాస్త్రవేత్తల పదవ వార్షిక సమావేశంలో అమెరికన్ శాస్త్రజ్ఞుడు డబ్ల్యు. హెచ్. లారిమర్ ప్రకటించారు. ఈ జాతుల ఆడకీటకాలు రేడియో ధార్మిక కిరణాలవల్ల గర్భధారణశక్తిని కోల్పోగలవని ఆయన అన్నారు.

ఆహార పదార్థాలలో కల్తీని నిరోధించడానికి కఠినతర చర్యలు

చట్టాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుజరపాలని రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ కర్మార్కర్ విజ్ఞప్తి

మలేరియావ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించే దశను చేరుకుంటున్నట్లు కేంద్రమంత్రి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 10:— ఇటీవల ఆహారపదార్థాల కల్తీనేరాలు హెచ్చుపెరిగినందున, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కట్టుదిట్టంగా ఆహారపదార్థాల కల్తీనిరోధక చట్టాన్ని అమలు జరపాలని కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ యిక్కడ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పరిశీలన పట్టి చూడగా ఆహారపదార్థాలలో మూడవ వంతు మేరకు కల్తీ జరుగుచున్నట్టు తేలిందని ఆయన ప్రకటించారు.

కేంద్ర ఆరోగ్య మండలి తొమ్మిదవ సమావేశంలో ప్రసంగిస్తూ ఆహారపదార్థాలలో కల్తీ చేసేవారిపట్ల కఠినచర్యలను తీసికోడానికి అనువుగా ఈ చట్టాన్ని రూపొందించాలని, కల్తీ అయిన పదార్థాలను పరీక్షించడానికి అవసరమైన అవకాశాలు కల్పించాలని ప్లానింగ్ కమిషన్ సూచించిందని శ్రీ కర్మార్కర్ వెల్లడిచేశారు.

ఆహారపదార్థాల కల్తీవల్ల ప్రజల ఆరోగ్యానికి భంగంకలుగు చున్నదని, అందుచేత కల్తీ చేయబడిన పదార్థాలను పరీక్షించడానికి అవసరమైన రసాయనిక పరిశోధన శాలలను ఏర్పరచాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆరోగ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం మునిసిపాలిటీలలోను, స్థానిక సంస్థల క్రింద పనిచేస్తున్న ఆహారశాఖ ఇన్స్పెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వాలు తమ క్రిందకు తీసికోవాలని కూడా ఆయన అన్నారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం గురించి ప్రస్తావించి, ఈ పథకాన్ని ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అయినదని, త్వరలోనే మలేరియాను దేశంలో పూర్తిగా నిర్మూలించే దశకు అందుకోగలమని ఆశిస్తున్నామని శ్రీ కర్మార్కర్ అన్నారు.

శ్రీ కర్మార్కర్ యింకా యిలా అన్నారు: "మలేరియా వ్యాధిని అప్పుడే నిర్మూలించామని, లేదా నిర్మూలించే దశకు చేరుకొన్నామని నేను చెప్పడంలేదు. ఈ విషయంలో ఇంకా చేయవలసినది ఎంతో ఉంది. మలేరియాను సంపూర్ణంగా నిర్మూలించడానికి చేయవలసిన కృషి యిప్పుడే పూర్తికాలేదు"

"1953 నుండి దేశంలో మలేరియావ్యాధి నూటికి 88 వంతులు తగ్గిపోయింది. అయినప్పటికీ మనం అలసత్వంతో ప్రవర్తించడం తగదు. మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని తుదివరకు కొనసాగించడానికి ప్రయత్నించాలి."

నీటిసరఫరా పారిశుధ్య పథకాలు

దేశంలో అమలు జరుపవలసిన నీటిసరఫరా, పారిశుద్ధ్యపు పథకాలను ప్రస్తావించి, తృతీయ ప్రణాళికా కాలంలో పట్టణ ప్రాంతాలలో ఈ పథకాలను అమలుజరిపే నిమిత్తం 89 కోట్ల రూపాయలను, గ్రామీణ ప్రాంతాలకు 10 కోట్ల రూపాయలను ప్లానింగ్ కమిషన్ కేటాయించిందని ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ పేర్కొన్నారు. ఇదికాక గ్రామీణ ప్రాంతాలలో నీటిసరఫరా పథకాలను అమలు జరిపేనిమిత్తం అదనంగా 30 నుండి 40 కోట్ల రూపాయలను కేటాయించే అవకాశం కలదని ఆయన అన్నారు.

దేశంలో నీటిసరఫరా, పారిశుద్ధ్యపు పథకాలకు ఇంతకంటె ఎక్కువ మొత్తాన్ని కేటాయించవలసిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేటాయించిన మొత్తాన్ని పూర్తిగా వినియోగించే పక్షంలో ఎంతో అభివృద్ధి జరగగలదని అన్నారు.

పట్టణ ప్రాంతాలలో అమలుజరిపే నీటిసరఫరా పారిశుద్ధ్యపు పథకాలకు కావలసినడబ్బును ప్రజలనుండి సేకరించాలని, కేంద్ర ఆరోగ్యమంత్రి మరొక సూచన చేశారు. ప్రాంతీయ నీటిసరఫరా, పారిశుద్ధ్యపు బోర్డులను నెలకొల్పి ఈ పథకాలకు అవసరమైన డబ్బు సేకరించవచ్చునని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో నీటిసరఫరా పథకాలను అమలుజరుపుటలో అభివృద్ధిని సాధించినప్పటికీ, పారిశుద్ధ్యపు పథకాలు వెనుకబడినవని శ్రీ కర్మార్కర్ అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యపు పథకాలను అమలు జరుపవలసిన ఆవశ్యకత గలదని పారిశుద్ధ్యపు పథకాలపైనే ప్రజారోగ్య పరిస్థితులను అభివృద్ధి పరచడానికి అవసరమైన పరిస్థితులు ఏర్పడగలవని కేంద్ర ఆరోగ్య మంత్రి వివరించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నీటి సరఫరా పారిశుద్ధ్యపు పథకాలను పెద్ద ఎత్తున అమలు జరపడానికి ప్రజారోగ్య శాఖ ఇంజనీరింగు సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు ఏర్పరచాలని పేర్కొన్నారు. శిక్షణ సౌకర్యాల నిమిత్తం కొంత మొత్తాన్ని కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పుడున్న శిక్షణ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వినియోగించుకోవాలని శ్రీ కర్మార్కర్ విజ్ఞప్తి చేశారు.

మశూచి నివారణ

ఆరోగ్య పథకాలన్నిటిలోను మశూచి నిర్మూలన కార్యక్రమానికి తాను అధిక ప్రాధాన్యాన్ని యిస్తున్నానని ఆరోగ్య మంత్రి చెప్పారు. మశూచి నిర్మూలన కార్యక్రమానికి అంతర్జాతీయంగా అధిక ప్రాధాన్యం కలదని దేశంలో మశూచి వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కృషి చేయాలని శ్రీ కర్మార్కర్ అన్నారు.

మశూచి నిర్మూలన కార్యక్రమంతోపాటు నేడు ఉద్యోగులకు అధికారులు ప్రజలు తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్షయ వ్యాధి నిర్మూలనకై జరుగుతున్న కృషిని ప్రస్తావించి బి. సి. జి. టీకాల కార్యక్రమం దాదాపు అమలు జరిగినప్పటికీ, యిప్పటికీ ఆ వ్యాధిని నిర్మూలించుటలో అభివృద్ధిని సాధించలేదని శ్రీ కర్మార్కర్ విచారం వెలిబుచ్చారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు ఇప్పటికంటె కృషి ఎక్కువగా జరుగవలసిన అవసరంకలదని, ఆయన సూచించారు. తృతీయ ప్రణాళికా కాలంలో 15 సంవత్సరాలు వయసులో బడిన వారికి బి. సి. జి. టీకాలు యివ్వడం జరుగుతుందని అన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో చికిత్సా కేంద్రాల స్థాపన టీకాల తరువాత ముఖ్య

(మిగతా 3 వ పేజీలో)

ఈరాలో విమాన ప్రమాదం

83 మంది ప్రయాణీకుల దుర్మరణం

షానన్ విమానాశ్రయం, ఐర్లండ్, సెప్టెంబరు 9:— ప్రెసిడెంట్ ఎయిర్‌లైన్స్ విమానం నేడు యిక్కడ దట్టమయిన మంచులో కూలిపోయిన సందర్భాన విమానంలోని 83 మంది ప్రయాణీకులు మరణించారు.

పశ్చిమ జర్మనీనుండి అమెరికాకు తిరిగి వస్తున్న సైనికోద్యోగుల కుటుంబాలు ఈ విమానంలో ప్రయాణం చేస్తున్నట్లు తొలివార్తలు సూచించాయికాని వీరంతా పశ్చిమ జర్మన్ యాత్రీకులని ఎయిర్ లైన్సు కంపెనీ అధికారులు వివరించారు.

డ్యూసెల్‌డార్ఫ్ నుండి చికాగోకు వెడుతున్న ఈ విమానం పెట్రోలు నింపుకొనడం కోసం షానన్ విమానాశ్రయం లోదిగి తిరిగి పైకివెళ్ళి పంచుమూలంగా విమానానికి ప్రక్కనేవున్న షానన్‌నదిలో కూలిపోయింది.

ప్రాతఃకాలంలో ఈ ప్రమాదం సంభవించగానే విమానాశ్రయానికి చెందిన మోటారు లాంచీలలో ఉద్యోగులు త్వరితంగా వెళ్ళారు. ఒక స్త్రీ మాత్రం సజీవంగా కనుపించింది. కానీ, ఆమెకూడా ఆ తరువాత విమానాశ్రయం ఆసుపత్రిలో మరణించింది.

ప్రయాణీకులు టీ త్రాగి తొందరగా దుకాణంలో తమ బిడ్డలకు బొమ్మలు, సావనీర్లు కొన్నారు. ఆ బిడ్డలు చేతులలో బొమ్మలుపట్టుకుని వుండగనే ఈ దారుణ ప్రమాదం జరిగింది.

'ఆరోగ్య సర్వీసులను సంఘటితపరచాలి'

కేంద్ర ఆరోగ్యమండలి సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెంబరు 10:— ఆరోగ్య రక్షణ, వ్యాధి నిరోధం, వ్యాధి నివారణ లక్ష్యాలను సాధించాలంటే ఆరోగ్య సర్వీసులను సంఘటిత పరచవలసిన అవసరం వుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ జూబిలీ హాలులో కేంద్ర ఆరోగ్యమండలి 9 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

పారిశ్రామిక ప్రాంతాలలో వెంటనే వైద్య సర్వీసులను ప్రారంభించవలసిన అవసరం వుందనీ, పరిశ్రమలు పెరుగుతున్నకొద్దీ పారిశ్రామిక ఆరోగ్యకరదుష్ఫలితాల సమస్యలు కూడా పెరుగుతున్నవనీ ఆయన అన్నారు. ఈసమస్య ఒక్కకార్మికులకు మాత్రమే పరిమితమైనది కాదనీ, ఆ పరిసరాలలో నివసించేవారికికూడా సంబంధించినదనీ ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యను పరిష్కరించడానికై వైద్యశాఖ డైరెక్టరేట్ క్రింద ఒకప్రత్యేక మెడికల్ ఇన్‌స్పెక్టరేట్ ఫ్యాక్టరీకొరకు సృష్టింపబడిందని ఆయన వెల్లడించారు.

శ్రీ సంజీవయ్యఇంకా ఇలా ప్రసంగించారు: "మందుల పరిశ్రమ ప్రభుత్వరంగంలోనూ, ప్రైవేటురంగంలోనూ అభివృద్ధి చెందాలంటే దానికి తగు ప్రోత్సాహం అవసరం.

"పంచవర్ష ప్రణాళికలలో ఆరోగ్యానికి తగినంత ప్రాముఖ్యం లభించకపోవడం ఎంతో విచారకరం. అంటువ్యాధులను నిర్మూలించడంలోను, బలవర్ధకాహారపు కొరతను తీర్చడంలోనూ ఇతరదేశాలు విజయాన్ని సాధించాయి. ఇండియాలో ఇంకా ఈ సమస్యపై తగుశ్రద్ధ తీసుకోలేకపోతున్నది.

"ఆస్పత్రుల అభివృద్ధిలో జిల్లాఆస్పత్రులకు అత్యధిక ప్రాధాన్యంఇవ్వాలి.

"జిల్లా ఆస్పత్రులన్నిటిలోనుసిబ్బందిని, గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చడానికిగాను ప్రత్యేకవైద్య నిపుణులను నియోగించాలి. రాష్ట్రంలోఇప్పుడు 8 ప్రాంతీయ ఆస్పత్రులు వున్నాయి.

"తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రతిపాదించబడిన ఆరుపోస్టు—గ్రాడ్యుయేట్ వైద్య కేంద్రాలలోను ఒకదాన్ని ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించవలసిన అవసరం వున్న

"అఖిలభారత వైద్య ఇంజనీరింగ్, అనుబంధ సర్వీసులను ఏర్పాటుచెయ్యాలని ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది.

"ఆరోగ్యసమస్యల పరిష్కారానికి అందరూ హాయంపట్టుగా కృషిచేయాలి"

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్య మంత్రులను, ఇతర ప్రతినిధులను స్వాగతం చెబుతూ, ప్రజారోగ్యంఅనేది అనేక సాంఘిక, విషయాలపై ఆధారపడి వుంటుందనీ వ్యక్తిగతమైన అదుపుకు అతీతంగా వుంటుందనీ అన్నారు. ప్రజారోగ్యాన్ని గురించి మరింత విస్తృతంగా, నిశితంగా అధ్యయనం చేయవలసిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు.

ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలంటే సమాజంలో వ్యక్తి పరిస్థితిని, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను ఒకదానితో ఒకటి సమన్వయించి పరిశీలించవలసిన అవసరం వుందని ఆయన ఉద్ఘాటించారు. విద్యద్వారా, ప్రచారంద్వారా ప్రజలలో ఆరోగ్య సూత్రాలపట్ల ఆసక్తిని రేకెత్తించగలిగినప్పుడే ఇది సాధ్యమవుతుందని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

"పేదరికం, నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాలు ఎక్కువగా వున్న ఈదేశంలో, మరణాల సంఖ్య ఎక్కువగా వున్న ఈ దేశంలో ప్రజారోగ్యాన్ని అభివృద్ధిచేయడానికి తీవ్రమైన కృషి జరపవలసిన అవసరం ఎంతైనా వున్నదని ఆయన పేర్కొన్నారు.

ఆయన ఇంకా ప్రసంగించారు: "గత 13 సంవత్సరాలలోనూ రాష్ట్రంలో వైద్య కళాశాలల సంఖ్య 2 నుంచి 8 కి పెరిగింది. వైద్య విద్యార్థుల సంఖ్య 150 నుంచి 850 కి పెరిగింది. అనేక వైద్య విషయాలలో హెచ్చు—

[మిగతా 3 వ పేజీలో]



పాకిస్తాన్‌లో ప్రత్యేక సైనికస్థానంలో గూఢచారిచర్యల ఆరోపణపై విచారింపబడుతున్న భారత సైనికోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ (శ్రీ భట్టాచార్య) న్యాయస్థానంలో ప్రవేశిస్తున్న దృశ్యం

సూరంపల్లిలో కాల్పులు

ముగ్గురి మరణం; ఏడుగురికి గాయాలు

విజయవాడ, సెప్టెంబర్ 10:— ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో గల గన్నవరంతాలూకా సూరంపల్లి గ్రామంలో నేటి ఉదయం గం. 10 లకు జరిగిన సంఘటనలో కాల్పులవలన ముగ్గురు మరణించారు. అక్కడ మొఖాసాదారుకు, రైతులకు మధ్య సంభవించిన కొట్లాట సందర్భంలో కాల్పులు జరిగినట్లు తెలియజేయబడింది.

మరణించిన ముగ్గురు ఆత్కూరు పంచాయితీ బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ అన్నే రామారావు, శ్రీ బొడ్డపాటి లక్ష్మయ్య, శ్రీ బొడ్డపాటి చిన అంజయ్య. మరొక ఏడుగురు గాయపడ్డారు. వీరు స్థానిక ఆసుపత్రిలో చికిత్సకై చేరారు.

ఈ సంఘటన విషయమై గాయపడిన వారిలో ఒకరు తెలియజేసిన కథనం ఇలావున్నది: సాగులోవున్న ఒక భూమి విషయమై గల వివాదం విషయంలో మధ్యవర్తిత్వం నెరపేందుకు వచ్చిన మొఖాసాదారు, రైతుల తరఫు పెద్దలు రెండు ఈ విషయం చర్చించేందుకు సమావేశమయారు. ఇప్పుడు వివాదంలో వున్న ఆరు ఎకరాలకు పైగాగల ఈ భూమి శ్రీ ...... ఇంకొక జమిందారు కుటుంబాల స్వాధీనంలో ఉభయాలుంటుంది వుంటున్నది. మొఖాసాదారు పక్షంవారి ప్రోద్బలంతో చెరువుకు గండ్లుపెట్టి పొలాన్ని నీటితో ముంచి వేసేందుకు పూనుకుంటున్నారని పోలీసు, రివెన్యూ శాఖలకు ఫిర్యాదు చేయబడింది. మొఖాసాదారు, తన పొలాన్ని ఆనుకొనివున్న ఈ ఆరు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోదలచాడని కూడా ఆరోపించబడింది.

శ్రీ బి. విజయరామరాజు నాయకత్వాన వచ్చిన ఈ దళంలో 30 మంది వరకు వున్నారని తెలియజేయబడింది. ఇర్వుల సందర్భంలో ఆవేశాలు పెరగగా రైతులపై కాల్పులు జరుపబడినవని పేర్కొనబడింది.

హైదరాబాదులో కేంద్ర పోలీసు కార్యాలయానికి చేరిన సమాచారాన్ననుసరించి కొట్లాట సందర్భంలో కర్రలు, బల్లాలు, తుపాకి ప్రయోగించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర పోలీసుశాఖ ప్రధాన ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. సుందరయ్య నేటి సాయంత్రం సూరంపల్లి వెళ్ళేందుకు విజయవాడకు రైలులో బయలుదేరి వెళ్ళారు. సూరంపల్లి గ్రామం శ్రీ సుందరయ్య నియోజకవర్గంలోనిది.

మరణించినవారు ముగ్గురు కమ్యూనిస్టు పార్టీకి చెందినవారేనని కమ్యూనిస్టు కేంద్ర కార్యాలయం పేర్కొన్నది.

జలంధర్, సెప్టెంబరు 10:— సభలనిషేధ, ఊరేగింపులనిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు నేడు ఇక్కడ ఆర్గురు కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టుచేశారు.

బాబూజీ....



"ఫిలిమ్ పోస్టర్ల సెన్సార్ అధికార్ల ఆమోదం పొందినప్పటికీ, అవి మీకు ఎలాంటి హాని కలుగజేయవని నిర్ధారణ చేసుకొనేందుకు తల్లి, తండ్రి వాటిని ముందు చూడాలి!"

'యుద్ధ నివారణకు రష్యా కృషి చేస్తూంది'

అయితే, సామ్రాజ్యవాదుల కుట్రలను సహించబోదని క్రుశ్చేవ్ పునరుద్ఘాటన

లండన్, సెప్టెంబరు 10:— తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని నివారించడానికి సోవియెట్ యూనియన్ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నదనీ, అయితే సామ్రాజ్యవాదులు కనక తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని ప్రారంభించడం జరిగితే అది వారికి సర్వనాశనమే కాగలదని, క్రుశ్చేవ్ నేడు మరొకసారి ప్రకటించినట్టు మాస్కో రేడియో తెలియజేస్తున్నది.

స్టాలిన్‌గ్రాడ్ వద్ద ప్రపంచమంతటిలోకి పెద్దదైన ఒక కొత్త జల విద్యుత్కేంద్రానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రధాని పైవిధంగా ప్రకటించారు.

సోవియెట్ ప్రధాని ఇంకా ఇలా అన్నారు: "సోవియెట్ నాయకులు వాస్తవ దృష్టి కలిగిన వారు. అందుచేత ప్రపంచ యుద్ధమే కనక వస్తే వారి దేశానికి ఎంత పెద్ద నష్టం కలుగుతుందో వారికి తెలుసు. కాని సోవియెట్ యూనియన్ చాలా పెద్ద దేశం కనుక ప్రపంచయుద్ధం వచ్చినా బ్రతికి బయట పడగలుగుతుంది. కాని థెర్మో—అణు యుద్ధం కనకవస్తే పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటన్‌ల వంటి చిన్న దేశాల మాట ఏమిటి?"

సోవియెట్ ప్రధాని రష్యా విద్యుచ్ఛక్తి కార్యక్రమాన్ని గురించి ప్రస్తావించి, రష్యా విద్యుచ్ఛక్తి విషయంలో అనేక ఘన విజయాలు సాధించినప్పటికీ ఇంకా కొన్ని లోటుపాట్లు ఉన్నవని అన్నారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి బెదరింపులను ఎదుర్కొనడానికి సోవియెట్ ప్రభుత్వం గైకొన్న చర్యలను రష్యన్ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించారని కూడా శ్రీ క్రుశ్చేవ్ ప్రకటించారు.

సామ్రాజ్యవాదుల ఉద్యమాలను సోవియెట్ యూనియన్ ఎలాతుదముట్టిస్తున్నదో వేరుగా చెప్పనవసరం లేదని శ్రీ క్రుశ్చేవ్ అన్నారు.

నేటికంటె ఎంతో బలహీనంగా ఉన్ననాడే సోవియెట్ యూనియన్ సామ్రాజ్య వాదులను ఓడించ గలిగిందని, ఇక ఇప్పుడు సామ్రాజ్యవాదులు కనక సోవియెట్ యూనియన్‌పై దురాక్రమణ జరిపితే వారికి ఏగతి పడుతుందో వేరుగా వివరించ నవసరం లేదని సోవియెట్ ప్రధాని అన్నారు.

సోవియెట్ ప్రజలు తమ భావాలను ఇతరులపై రుద్దరనీ, ప్రపంచంలో ప్రతివారు తమకు ఇష్టమైన రీతిగా తాము నివసించవచ్చుననీ క్రుశ్చేవ్ చెప్పారు.

అయితే కొందరు ప్రపంచాన్ని యుద్ధ ప్రమాదాంచలాలకు తీసుకొని వెళ్ళడాన్ని రష్యా అంగీకరించదని కూడా ఆయన అన్నారు.

తూర్పు జర్మనీతో శాంతిసంధి చేసుకొన్న పక్షంలో యుద్ధం తీసుకొని వస్తామని సామ్రాజ్యవాదులు బెదిరిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ బెదిరింపులకు సమాధానం చెప్పాలంటె రష్యా తన రక్షణను పటిష్ఠం చేసుకోవడం అవసరమని కూడా ఆయన అన్నారు.

"సోవియెట్ విరోధులు మనల్ని పూడ్చి పెట్టడానికి స్టాలిన్‌గ్రాడ్‌లో ఒక గొయ్యి త్రవ్వారు. కాని, ఈ విరోధులనే మనం ఈ గొయ్యిలో పూడ్చి పెట్టాము", అన్నారు క్రుశ్చేవ్.

రష్యాచే రాకెట్ పరీక్షలు

త్వరలో పసిఫిక్‌లో జరపగలదట

మాస్కో, సెప్టెంబరు 10:— హవాయ్‌కి నైరుతిదిశలో వెయ్యిమైళ్ళ దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో రష్యా పెక్కు అంచెలలో అస్త్రాలను ప్రయోగించే రాకెట్లను పరీక్షించి చూడగలదని సోవియెట్ న్యూస్ ఏజన్సీ 'టాస్' నేడు ప్రకటించింది. ఈ పరీక్షలు వచ్చే బుధవారంనుంచి అక్టోబర్ 15 వ తేదీలోపుగా జరగగలవు. అస్త్రాలకు అమర్చబడే అగ్రభాగాలులేకుండానేవీటిని ప్రయోగిస్తారు.

ఈ ప్రయోగాలు జరిగే సమయంలో తమ విమానాలను ఆ ప్రాంతానికి పంపవలదని రష్యా ఆ ప్రాంతంలోని దేశాల ప్రభుత్వాలను కోరిందని టాస్ అన్నది.

రోదసి రహస్యాలు ఇంకా తెలుసుకొనే ప్రయత్నాల సందర్భంగా ఈ రాకెట్లను పరీక్షించే ఏర్పాటు చేశారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

క్రుశ్చేవ్‌కు కెన్నెడీ, మాక్మిలన్‌ల జవాబు

త్వరలోనే పంపబడగలదని వైట్ హౌస్ ప్రతినిధి సూచన

హయానిస్‌పోర్టు, మెసాచుసెట్స్, సెప్టెంబర్ 9:— వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధానికి బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా చేసిన ప్రతిపాదనను తిరస్కరించిన సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు ప్రెసిడెంట్ కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌లు సమాధానమిస్తారని వైట్‌హౌస్ పత్రికాశాఖ కార్యదర్శి శ్రీ పియరీ సాలింగర్ నేడు అన్నారు.

వాషింగ్టన్‌లోని అమెరికన్, బ్రిటిష్ రాయబారులకు అందజేయబడిన సోవియెట్ సమాధానం యిప్పుడు వాషింగ్టన్‌కు పంపబడుతున్నదనీ, యిది హైయానిస్ పోర్టులోని ప్రెసిడెంట్ కెన్నెడీ కార్యాలయానికి అందజేయబడ గలదని శ్రీ సాలింగర్ అన్నారు.

రష్యా సమాధానం పూర్తి పాఠాన్ని ప్రెసిడెంట్ కెన్నెడీ చదివేవరకు సోవియెట్ తిరస్కృతిపై వ్యాఖ్యానించడానికి ఈయన నిరాకరించారు.

రష్యాకు యివ్వదగిన సమాధానాన్ని ప్రకటించడానికి ముందు ప్రెసిడెంట్ కెన్నెడీ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో సంప్రతించ గోరుతున్నారని కూడా శ్రీ సాలింగర్ అన్నారు.

నిర్బంధంగా హిందీభాషా బోధనను వ్యతిరేకిస్తూ, తంజావూరు విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలతో ఊరేగింపు ప్రదర్శనలు జరిపారు.

తాష్కెంట్‌లో నెహ్రూకు ఘనస్వాగతం

ప్రపంచశాంతికి తీవ్రకృషిచెయ్యాలని భారత ప్రధాని ఉద్బోధ

తాష్కెంట్, సెప్టెంబర్ 10:— మాస్కోలో సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో నాలుగు రోజులపాటు సంభాషించి స్వదేశానికి తిరిగి వెడుతూ నేడు మధ్య ఆసియాలో ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌కు వచ్చినపుడు రెండు లక్షల మంది పౌరులు స్వాగతమిచ్చారు. అనేకమంది పిల్లలుకూడా వీరిలో వున్నారు.

విదేశంలో తనకు లభించిన యింతటి బ్రహ్మాండమైన స్వాగతానికి ముగ్ధుడైనభారత ప్రధాని ప్రపంచ శాంతి స్థాపనావశ్యకతనుగురించి ప్రసంగించారు.

పట్టణ వీధులలో నావులేని కారులో ఆయన వెడుతూన్నప్పుడు పౌరులు స్వాగత నినాదాలు పలికారు. పిల్లలు పూలు గిరవాటువేశారు.

సుస్థిర శాంతి పరిరక్షణ

ప్రథమ కర్తవ్యమని నెహ్రూ-క్రుశ్చేవ్ సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:— అంతర్జాతీయ సంబంధాలలో ప్రమాదకరమైన పరిణామం ఏర్పడిన కారణంగా, సుస్థిర శాంతి స్థాపనకు మార్గాలను ఆలోచించడం తమ ప్రథమ కర్తవ్యంగా భారత, సోవియెట్ యూనియన్లు భావించా లని, ప్రధాని నెహ్రూ, క్రుశ్చేవ్ మూడు రోజుల చర్చల పిదప విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

కాటంగాలో ప్రశాంతత

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబరు 10: కటాంగ ప్రభుత్వం, తన ప్రభుత్వాన్ని అరెస్టుచేసి కటాంగను స్వాధీనం చేసుకోనున్నట్టు తనకు సమాచార మందినట్టు పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ షోంబే ప్రకటించిన అనంతరం నిన్న ఎలిజబెత్‌విల్లి అంతటా ఏర్పడిన ఆందోళన పరిస్థితినుంచి నేడు తిరిగి ప్రశాంతత కలిగింది.

తెల్లవారుజామువరకు నగరంలోని ప్రధాన వీధులలో కాటంగా సైనికుల గస్తీ ఏర్పాటు చేయబడింది. సైనికులు కీలక ప్రాంతాలన్నిటినీ కాపలా కాశారు. మిత్రరాజ్య సమితి సేనలుకూడా గతరాత్రి అంతా గట్టి రక్షణ చర్యలను తీసుకున్నది.

నగరంనుంచి విమానాశ్రయం వరకుగల పదిమైళ్ళ మార్గాన్ని సమితి భారత సైనికులు మూసివేశారు. అదనపు సేనలను సమితి కాంది శిక శిబిరంలో చేర్చారు.

గత ఇరువది నాలుగుగంటలలోను కాంది శిక శిబిరాన్ని కాపలా కాస్తున్న సమితి స్వీడిష్ సైనికులు అనేకసార్లు బాష్పవాయువు ప్రయోగించవలసివచ్చింది.

సమితి వాహనాలు వుంచబడిన గారేజికి నిప్పుపెట్టిన అనేక వాహనాలు తగలబడిపోయినవని కాటంగాలోని సమితి ప్రధాన ప్రతినిధి శ్రీ కానర్ క్రూయిజ్ ఓబ్రీన్ నేటి ఉదయం తెలియజేశారు.

రాజధానిలో విచ్చలవిడిగా తిరుగుతున్న యువకులు ఈపనిచేసి వుంటారని భావించబడుతున్నది.

కొందరు యువకులు నగరంలోని ఒక సినిమాహాలుకు పూర్వం ప్రదర్శనలు జరిపి అల్లరిచేస్తున్న సందర్భంలో సమితి భారత సైనికులు ఆందోళన చెందవలసివచ్చింది. కాగా గుంపులను చెదరగొట్టేందుకు సైనికులు గాలిలోకి కాల్పులు జరపవలసివచ్చింది.

కాటంగాలోని సమితి ఉప ప్రతినిధి శ్రీ మైకేల్ టొంబెలేను కాటంగా పోలీసులు నేడు అరెస్టుచేసి కొంతసేపు స్వాధీనంలో వుంచుకున్నారు.

సమితి ప్రధాన ప్రతినిధి, ప్రెసిడెంట్ షోంబే అధికారి ఒకరు జోక్యం చేసుకున్నమీదట ఆయనను విడిచిపెట్టారు.

కాటంగా పోలీసులు శ్రీ టోంబెలైన్ షాపింగ్‌లోని తన భార్యకు టెలిఫోన్ చేసేందుకు పోస్టాఫీసుకు వెళ్ళినా అరెస్టుచేశారు.

సోమవారంనాడు కాంగోలీస్ ప్రభుత్వం కాటంగాపై దాడి జరుపుతుందని ప్రజలలోవున్న వదంతులు యథార్థంకావని సమితి ప్రతినిధి డా. ఓబ్రీన్ కాటంగా అధ్యక్షుడు శ్రీ షోంబేకి తెలియజేశారు.

రెడీ స్టాకు

హంగేరియన్ కార్డటిక్ జయంట్ టైరులు

825 × 20 × 12 ప్లై
750 × 20 × 10 ప్లై

ఎస్. టి. సి. చే నిర్ణయించిన ధరలకు దొరకును.

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

రాంక్రిషన్ కుల్వంత్ రాయ్

30, రంబుదాస్ వీధి, మద్రాసు-1.

Phone: 22625 & 22626

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ప్రకటనలు

టెండరు నోటీసులు

కావలి మునిసిపాలిటీ

రాజమహేంద్రవరం మునిసిపాలిటీ

భారతీయజన జీవనాన్ని అపూర్వ శిఖరాలకు చేరుస్తున్న

వినోబా భావే

రచన: శ్రీమతి హేమలతా లవణం

గ్రామోద్యోగుల సర్వీసు నిబంధనలు

విచారణకమిటీ పని ప్రారంభం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10:—

విచ్ఛిన్నకర శక్తులపై తగినచర్యలు తీసుకోవాలి

శ్రీమతి ఆళ్వా సూచన

నెహ్రూ శిఖరం

లండన్, సెప్టెంబర్ 9:—

'దేశోద్ధారకులు' నాటక ప్రదర్శన

నాటక ప్రయోజనంపై విజయవాడలో ప్రముఖుల ప్రసంగాలు

విజయవాడ, సెప్టెంబర్ 10:—

1951 నదీజలాల ఒప్పందం మార్చు తగదు

1951 నదీజలాల ఒప్పందంలో మార్పు చేయరాదని ...

శ్రీ తెన్నేటి విశ్వనాథం

పశ్చిమ బెర్లిన్ తూర్పు జర్మనీలో ప్రత్యేక భాగం

:x:

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ పునరుద్ఘాటన

బెర్లిన్, సెప్టెంబర్ 10:—

పశ్చిమ బెర్లిన్ తూర్పుజర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌లోని ప్రత్యేక భాగమేనని తూర్పుజర్మన్ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నేడు పేర్కొన్నారు.

రాజకీయ పక్షాలకు కంపెనీల నిధులు

లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:—

పౌరుల రాకపోకలపై కంట్రోల్

బెర్లిన్, సెప్టెంబర్ 9:—

స్పెక్యులేషన్ వ్యాపారాన్ని అరికట్టడానికి చర్యలు

స్టాక్ ఎక్స్ఛేంజీ అధ్యక్షులతో కమిటీ ఏర్పాటు

బొంబాయి, సెప్టెంబర్ 10:—

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌పై దావా కొట్టివేత

విజయవాడ, సెప్టెంబర్ 10:—

పంజాబీసుబా సిద్ధాంతం

మతప్రాతిపదికపై వున్నదని శ్రీ గాడ్గిల్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 10:—

శ్రీ ప్లవనామ సంవత్సర

భాద్రపద శుద్ధ పాడ్యమి

1961 సెప్టెంబరు 11, సోమవారం

ఢిల్లీమంతనాలపై అకాలీల దోరణి

కొంత పట్టు సడలింపుకూడా సిద్ధంగా వున్నారట

(ఆంధ్రప్రభ విలేఖరి)

అమృతసర్, సెప్టెంబర్ 10:—

రష్యన్ ఎంబసీని తగులబెట్టే యత్నం

సోవియట్ ఉద్యోగి ఆరోపణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 10:—

తారాసింగ్ కథ

పాకిస్తాన్ పత్రికలలో బహుళ ప్రచారం

కరాచీ, సెప్టెంబర్ 10:—

రష్యా పరీక్షలవల్ల విస్ఫోటన మృత్యుధూళి వేపం

ఇప్పటికే ఆకాశంలో కలదని అమెరికా వాతావరణసంస్థ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 10 —

అమెరికన్ విమానాలపై సెర్చిలైట్ల ప్రసారం

తూర్పుజర్మన్ పోలీసులదర్శ

బెర్లిన్, సెప్టెంబర్ 9:—

లేఖలు

పంజాబీసుబాను అంగీకరించి తారాసింగ్ ప్రాణాన్ని కాపాడాలి

అయ్యా!

కనుపర్తి వి. వెంకటరావు,

కృష్ణాజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి

13 వ తేదీనే వినాయక చవితి

అయ్యా,

బుడమేరు ముంపు నివారణ పథకం

అయ్యా,

ఆంధ్రకేసరి సమగ్ర చరిత్ర

అయ్యా,

నాన్-డీటెయిల్డ్ పుస్తకాల కొరత

అయ్యా,

క్లబ్ మాస్టర్ల అలవెన్సు సమస్య

అయ్యా,

అణువిద్యుత్ కేంద్రం

అయ్యా,

రాష్ట్రంలో ఆరోగ్య భీమా పథకాలు

అమలుకు ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి పి. వి. జి. రాజు వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 10:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు ఆరోగ్య భీమా పథకాలను ప్రయోగాత్మకంగా అమలు జరపడానికి సంకల్పించిందనీ, వీటిలో ఒకటి గ్రామీణ ప్రాంతాలలోను, రెండవది పట్టణ ప్రాంతాలలోను ప్రారంభించబడగలవనీ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ వెల్లడించారు.

కేంద్రఆరోగ్యమండలి తొమ్మిదవ సమావేశంలో ప్రసంగిస్తూ, ఆరోగ్యానికి సంబంధించిన అనేక సమస్యలు ఆరోగ్యభీమాపథకాన్ని ప్రవేశపెట్టడంలో పరిష్కారం కాగలవని తోస్తున్నదని ఆయన వివరించారు.

ఇద్దరు పాకిస్తానీల అరెస్టు

ప్రయాణ నియమాలను ఉల్లంఘించిన సందర్భంలో

అంబాలా, సెప్టెంబరు 9:— షమీమ్ మహమూద్, నవాజిష్ ఆలీ అనే ఇద్దరు పాకిస్తానీయులను ఢిల్లీకి వెడుతున్న రైలులో ఇండియా ప్రభుత్వపు రైల్వే పోలీసులు నిన్న నిక్కడ అరెస్టు చేశారు. ప్రయాణ నియమాలను ఉల్లంఘించినందుకుగాను విదేశీయుల చట్టంక్రింద వీరిని అరెస్టు చేశారు.

వారివద్దనుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులలో ఒక కెమేరాకూడా వున్నది.

వారివెంటవున్న గుర్మన్‌సింగ్, గురుదేవ్‌సింగ్, జిత్‌సింగ్ అనే ముగ్గురు భారతీయులను కూడా అరెస్టు చేశారు.

దొంగ ప్యాసుపోర్టుల వ్యాపారం సాగిస్తున్న ఒక ముఠాలో ఈ అరెస్టు అయినవారు సభ్యులని రైల్వే పోలీసులు ఆరోపించారు. లూథియానా, ఆగ్రా, బొంబాయిలకు రావడానికి పనికివచ్చే వీసాలతో షమీమ్‌మహమూద్ గత ఆగస్టు 30న ఇండియాలో ప్రవేశించాడు. ఏవిధమైన అనుమతి లేకుండా జలంధర్‌లో ఐదురోజులపాటు వుండి, దొంగప్యాస్‌పోర్టు వ్యాపారులతో సంబంధాలు పెట్టుకున్నాడని ఆరోపించబడింది.

గంగానదికి వరద

నీటిలో పెక్కు గ్రామాల ముంపు

పాట్నా, సెప్టెంబరు10:— గంగానదిలోవరద గతమూడురోజులుగా పరవళ్ళుత్రొక్కుతూ పెరుగుతున్నది. ఈవరద నీటిలో పాట్నా, మాంఘిర్ జిల్లాలలో పెక్కు గ్రామాలు మునిగినట్లు తాజావార్తలు తెలుపుతున్నవి.



ప్రధాని నెహ్రూ క్రిందటి గురువారం నాడు మాస్కోలో సోవియెట్ ప్రెసిడెంట్ శ్రీ బ్రెజ్నేవ్‌ను కలుసుకొన్నప్పటి చిత్రం

జనరల్ అసెంబ్లీకి క్రుశ్చేవ్ హాజరు కాగలరా?

: x :

మాస్కోలో ప్రధాని నెహ్రూ సూచించినట్లు వార్త

ఆంధ్రప్రభ విలేఖరి)   లండన్, సెప్టెంబర్ 10,— జనరల్ అసెంబ్లీ సమావేశానికి సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ స్వయంగా హాజరుకావాలని ప్రధాని నెహ్రూ మాస్కోలో జరిగిన సంప్రదింపుల సందర్భంలో సూచించారని తెలుస్తున్నది సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ స్వయంగా జనరల్ అసెంబ్లీకి హాజరయ్యేపక్షంలో బెర్లిన్ సమస్యపై క్రొత్తగా సంభాషణలు ప్రారంభమయ్యే అవకాశాలు కలవని శ్రీ నెహ్రూ సూచించారట కూడా.

సెప్టెంబర్ 19 న ప్రారంభమయ్యే జనరల్ అసెంబ్లీ సమావేశానికి సోవియెట్ ఉపప్రధాని కొజ్లోవ్ స్వయంగా హాజరయ్యే అవకాశాలున్నాయి. ఈ వదంతిని పరిశీలించి చూడగా ప్రధాని నెహ్రూచేసిన సూచన రష్యా వైఖరికి విరుద్ధం కాకపోవచ్చు. సోవియట్ ప్రభుత్వంలో కొజ్లోవ్ స్థానం ప్రముఖమైనది. బహుశా క్రుశ్చేవ్ తరువాత ఆయనే వారసుడు కావచ్చని పాశ్చాత్య రాజధానులలో వదంతులు వినిపిస్తున్నది.

స్త్రీ బ్రిటన్, కూడా అమెరికాకు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానం యింతవరకు వెలువడ లండన్‌లో ముఖ్యమైన మంత్రులు ఎవరూ లేనందున యిదంతా చూడగా ఆకురాలు కాలంనాటికి ఏదో ఒక విధమైన శిఖరాగ్ర సభ జరగడం ఖాయమని అందరుభావిస్తున్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అమెరికా, రష్యా, బ్రిటన్‌లమధ్య జనీవాలో జరుగుతున్న సంప్రదింపులు జనరల్ అసెంబ్లీ సమావేశం వరకు వాయిదా పడినట్లు యిక్కడ అధికారరీత్యా ప్రకటించారు. జెనీవాలో ఈ సంప్రదింపులు రెండున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి.

సోవియట్ యూనియన్ తిరిగి అణ్వస్త్రపరీక్షలను ప్రారంభించడంతో జెనీవా చర్చలు ప్రయోజనరహితమనే భావం కలిగింది. అమెరికా కూడా రష్యాను అనుసరించి అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించడానికి నిశ్చయించింది.

అమెరికా, బ్రిటన్ ప్రతినిధుల సూచనపైనే సమావేశం వాయిదా పడింది. కానీ యిదే కడసారి సమావేశం కావచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

సమావేశం వాయిదా వేయాలన్న ప్రతిపాదనను వెంటనే ఆమోదించటం జరిగింది.

1958 అక్టోబరు 31 వ తేదీన అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. అప్పటినుండి ఇంతవరకు వందలకొలది సమావేశాలు జరిగినప్పటికీ ఎలాంటి ఒడంబడిక కుదురలేదు.

బొంబాయి, సెప్టెంబర్ 10:— మహారాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసే టైపిస్టులకు, సంక్షిప్త లేఖకులకు యిప్పుడు మరాటీ భాషలో టైప్‌రైటింగు, షార్టు హాండ్‌కోర్సులలో శిక్షణ యిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా కార్యక్రమాన్ని ఇకముందు ఇంగ్లీషు నుంచి మరాటీలో జరపడానికి నిర్ణయించినందువల్ల యీ శిక్షణ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నది.

శ్రీ కర్మార్కర్ విజ్ఞప్తి

(1 వ పేజి తరువాయి)

మైనదని ద్వితీయ ప్రణాళికా కాలంలో దేశమంతటా 180 కేంద్రాలను స్థాపించడం జరిగిందని ఆరోగ్య మంత్రి ప్రకటించారు. మొత్తంమీద క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం సంతృప్తికరంగా లేదని ఆయన స్పష్టంచేశారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు తృతీయ ప్రణాళికలో మొత్తం 424.40 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నాగపూరులోని వైద్య కళాశాలలో అఖిల భారత కుష్టు వ్యాధి నిర్మూలక శిక్షణ కేంద్రాన్ని స్థాపించమని పేర్కొన్నారు.

దేశంలో జాతీయ ప్రాధాన్యంగల ఆరోగ్య పథకాలంలో ఏదైనప్పటికీ డబ్బు కొరతవల్ల అమలు జరగడానికి వీలులేని పరిస్థితిని రానివ్వమని శ్రీ కర్మార్కర్ హామీ యిచ్చారు. తృతీయ ప్రణాళికలో ఆరోగ్య పథకాలకు అవసరమైన డబ్బును కేటాయించలేదని ఆందోళన చెందడం మంచిది కాదని సలహా యిచ్చారు.

ప్రస్తుతం కేటాయించిన డబ్బును పూర్తిగా వినియోగించడానికి ప్రయత్నించాలని కావలసినంత డబ్బును కేటాయించలేదని నిరుత్సాహం చెందరాదని ఆయన అన్నారు.

ప్రథమ ద్వితీయ ప్రణాళికల కాలంలో సాధించిన విజయాలు తక్కువేమీ కాదని శ్రీ కర్మార్కర్ అన్నారు.

కొన్ని ఆరోగ్య పథకాలను అమలు జరిపించే విషయంలో రాష్ట్రాలకు ప్రధాన బాధ్యత అని కేంద్రం నుండి సహాయం చెప్పడం లేదని శ్రీ కర్మార్కర్ అన్నారు.

ఈకార్యక్రమాన్ని యావత్తూ సమీక్షించి పరిశీలించి సిఫారసులుచేయడానికై 1960వ సంవత్సరంలో భారతీయవైద్య పరిశోధనమండలి క్రింద ఏర్పాటుచేయబడిన కమిటీ సమర్పించిన నివేదిక ప్రభుత్వపరిశీలనలో ఉన్నదని శ్రీ కర్మార్కర్ అన్నారు.

శ్రీ కర్మార్కర్ దేశంలోనే వైద్యవిద్యను గురించి ప్రస్తావించి ఇలా అన్నారు.

"మన దేశంలో వైద్యవిద్యకొరత ఇంకాఉన్నది. ముఖ్యంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యవిషయంలో ఈ కొరతఉన్నది. అయినప్పటికీవైద్యవిషయంలో ఇటీవల సంవత్సరాలలో ఎంతో అభివృద్ధిని సాధించామని మనం అంగీకరించితీరాలి. 1947వ సంవత్సరంలో 25 వైద్యకళాశాలలు మాత్రమే ఉండేవి. 1960లో 61 వైద్య కళాశాలలు ఏర్పడ్డాయి.

వైద్య కళాశాలలలో చేరే విద్యార్థుల సంఖ్య కూడా మూడువంతులకంటె ఎక్కువగా పెరిగింది. ప్రస్తుతం ప్రతిఏడాది 6000మందివైద్య విద్యార్థులువైద్యకళాశాలలలో చదువుతున్నారు."

తృతీయ ప్రణాళికాకాలంలో 15 వైద్యకళాశాలలు అదనంగా స్థాపించబడగలవనే ఆశాభావాన్ని కేంద్రఆరోగ్య మంత్రి ప్రకటించారు.

పోస్ట్ గ్రాడ్యుయేటు వైద్యవిద్యా ఆవశ్యకతను ఏవిధంగాకూడా విస్మరించరాని దశకుదేశం వచ్చిందనికూడా ఆయన అన్నారు.

పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యవిద్య ప్రాధాన్యాన్ని విస్మరిస్తే మొత్తంవైద్యవిద్య భవిష్యత్తుకే ప్రమాదమనికూడా కేంద్ర ఆరోగ్యమంత్రి హెచ్చరించారు.

దేశంలో ఆరోగ్య అవసరాలను తీర్చగల ప్రత్యేక నిపుణుల కొరత ఉన్నదన్న విషయం అందరూ

అంగీకరించినదేనని కూడా ఆయన అన్నారు.

ఇంతేకాక, పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్య విద్యవిషయంలో నిర్దిష్టమైన అర్హతలు గల అధ్యాపకులు, ప్రత్యేక నిపుణులు తగినంత మందిలేరన్న విషయం అందరికీ తెలిసినదేనని ఆయన అన్నారు.

పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్య విషయంలో రిటైరైన అధ్యాపకులలో ప్రజ్ఞావంతులైన వారిని వినియోగించుకో వచ్చునని కూడా కేంద్ర ఆరోగ్యమంత్రి సూచించారు.

పోస్టు గ్రాడ్యుయేట్ విద్యావిషయంలో ఢిల్లీలో అమలు చేయబడిన స్కాలర్ షిప్పుల పథకం ఎంతో ప్రశంసనీయమైనదని ఈపథకాన్ని విస్తృత ప్రాతిపదికపై వర్తింప చేయవచ్చునీ ఆయన అన్నారు.

నర్సులు, మంత్రసానులు, మొదలైన వైద్య సిబ్బందికి శిక్షణ నివ్వవలసిన ఆవశ్యకతను కూడా కేంద్ర ఆరోగ్య మంత్రి ఉద్ఘాటించారు.

ప్రజారోగ్యశాఖ ఇంజనీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, లేబరేటరీ నిపుణులు, తదితరులకు శిక్షణ నివ్వడానికి ప్రభుత్వం తగు సౌకర్యాలన్నిటిని కల్పించినదని రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ సౌకర్యాలను విస్తృతంచేసి వినియోగించుకోవాలని శ్రీ కర్మార్కర్ అన్నారు.

శ్రీ కర్మార్కర్ కుటుంబ నియంత్రణను గురించి ప్రస్తావించి, కుటుంబ నియంత్రణ లక్ష్యాన్ని రెండు మార్గాలద్వారా సాధించవచ్చునని వివరించారు. 1. సంతాన నిరోధక సౌకర్యాలను, సదుపాయాలను ఎక్కువగా కల్పించడం, 2. కుటుంబ నియంత్రణను గురించిన ప్రబోధం ఎక్కువగా చేయడం.

దేశీయ వైద్య అభివృద్ధికి తృతీయ ప్రణాళికలో 10 కోట్ల రూపాయలు కేటాయించ బడినవని ఆయన అన్నారు. దేశీయ వైద్యాన్నిఅభివృద్ధి చేయడానికి, రాష్ట్రాల ప్రభుత్వాల సలహాతో, వివిధ కమిటీల సలహాతో పథకం రూపొందించ బడుతున్నదని కూడ ఆయన అన్నారు.

దేశీయవైద్య శిక్షణకు సంబంధించి ఒక ప్రామాణికతను నిర్ణయించే సమస్య ఇటీవల అనేకసార్లు పరిశీలనకు వచ్చిందనీ, ఈవిషయంలో భారత ప్రభుత్వంచే నియోగించబడిన సంఘాలన్నీ ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చినవని ఆయన అన్నారు. ఆయుర్వేద పరిశోధన మండలి ఆయుర్వేద విద్యకు సంబంధించిన ఒకపథకానికి ఇటీవల తుదిరూపం ఇచ్చినదని, ఈపథకం వల్ల ఆయుర్వేద వైద్యుల సామర్థ్యం హెచ్చగలదని ఆయన అన్నారు.

దక్షిణాది రాష్ట్రాల ఆరోగ్యమంత్రులు అప్పుడప్పుడు సమావేశమవుతూ, ఆరోగ్య సమస్యలను చర్చించే పద్ధతిని ప్రశంసించి, ఇతర ప్రాంతాలవారు కూడా ఈపద్ధతిని అనుసరించడం మంచిదని కేంద్ర ఆరోగ్యమంత్రి అన్నారు.

భారతీయ వైద్య మండలి ఈ ఏడాదిలో ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించినదని ఆయన అన్నారు. ద్వితీయ ప్రణాళికాకాలంలో ప్రారంభించిన అనేక పథకాలను విజయవంతంగా పూర్తి చేయగలిగిందని కూడా ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో ఆరోగ్యానికి కేటాయింపులను గురించి ప్రస్తావించి కేంద్రఆరోగ్య మంత్రి ఇలా అన్నారు: "ఆరోగ్యానికి కేటాయింపులు మనం అంచనా వేసుకున్న అవసరాలకు తగినంతగా లేవని మనం నిరుత్సాహ పడవలసిన అవసరమేమీ లేదు. ఉన్న కేటాయింపులను సక్రమంగా వినియోగించుకొనడం ద్వారా మనం అనేక ఘన విజయములను సాధించగలం".

ఆరోగ్యనివారణ కార్యక్రమములకు ఎప్పటివలెనే అధిక ప్రాధాన్యం ఇవ్వబడగలదని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ఆరోగ్య సర్వీసులు

కేంద్ర ఆరోగ్య సర్వీసులను ఏర్పాటుచేసే విషయాన్ని భారత ప్రభుత్వం శ్రద్ధగా యోచిస్తున్నదని, రాష్ట్రాల ప్రభుత్వాలఅభిప్రాయాలు సేకరించేటందుకై దానికి సంబంధించిన ప్రతిపాదనలు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపబడగలవని రెండునెలలలో ఈ ప్రతిపాదనకు తుదిరూపం ఇవ్వబడగలదని కేంద్ర ఆరోగ్య మంత్రి అన్నారు. భారత వైద్య గ్రాడ్యుయేట్లు, విదేశాల వైద్య గ్రాడ్యుయేట్లకు తీసిపోయినవారేమీ కారనీ, విదేశ వైద్య డిగ్రీలపై మోజును విడిచి పెట్టాలనీ ఆయన అన్నారు.

వైద్య విద్య పూర్తి అయిన తరువాత, డాక్టర్లను ఒకసంవత్సరంపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తి జీతంతో నియమించే విషయాన్ని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

ఆరోగ్యసర్వీసులు

(1 వ పేజీ తరువాయి)

గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రవేశ పెట్టబడినాయి. వైద్య విజ్ఞానరంగంలో ఇటీవల జరిగిన అభివృద్ధిని గురించి వృత్తిలో నిమగ్నులైవున్న వైద్యులకు పరిచయం కల్పించడంకోసం హైదరాబాదులో ఈ సంవత్సరం ఒక కళాశాల స్థాపించబడింది, ఒక దంత వైద్యకళాశాల, ఒక నర్సింగు కళాశాలకూడా రాష్ట్రంలో స్థాపించ

కేంద్రాలు స్థాపించబడ్డాయి. ఈ కేంద్రాల కొరకు భవనాలను నిర్మించడానికి, వాటి నిర్వహణకుగానూ 65.54 లక్షల రూపాయలు కేటాయించబడింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 247 గ్రామీణ డిస్పెన్సరీలు, 104 లోకల్ ఫండ్ డిస్పెన్సరీలు, 59 ప్రైవేటు వైద్య సంస్థలు రాష్ట్రంలోవున్నాయి. గ్రామీణ ప్రజలకు వైద్యచికిత్సకొరకై 15 సంచారక వైద్య బృందాలు వున్నాయి.

"రాష్ట్రంలోని అతి మారుమూల ప్రాంతాలకు కూడా వైద్య సహాయం లభించడానికి వీలుగా, 80 నుంచి 100 రూపాయలవరకు ఖరీదుచేసే మందులుగల పెట్టెలను 26 వేల గ్రామాలకు ఒక్కొక్కదానికి ఒక్కొక్క పెట్టె చొప్పున సరఫరా చేసే ఒక పథకాన్ని ప్రభుత్వం అమలు జరపదలచింది.

"ఇటీవల దేశంలో పోలియో వ్యాధి వ్యాపించడంవల్ల భారీ ఎత్తున పోలియో మందును ఉత్పత్తి చేయవలసిన అవసరం వచ్చింది. శిశు సంక్షేమం కొరకు ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించే పథకం జయప్రదమయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు స్వచ్ఛంద సంఘాల సహాయంతో శిశు సంక్షేమానికి యావద్భారత స్థాయిన ఒక కార్యక్రమాన్ని నిర్వహించవచ్చును."

ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త వందన సమర్పణం చేశారు.

ఈ సమావేశం రేపు ఎల్లుండి కూడా జరుగుతుంది. ప్రతినిధులంతా సెప్టెంబరు 13 వ తేదీన నగరంలో చూడతగిన ప్రదేశాలను, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను, పట్టంచేరులోని గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తారు. వివిధ రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ఉపమంత్రులు, ఆరోగ్యశాఖల డైరెక్టర్లు, కేంద్ర ప్రతినిధులు, ఫోర్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్, సమితి శిశు సంక్షేమనిధి, ప్రపంచ ఆరోగ్య సమితుల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

బాప్టిస్ట్ పాలెం వాసులకు ఇండ్లస్థలాలకు పట్టాలు

విజయవాడ, సెప్టెంబరు 9:— విజయవాడ బాప్టిస్ట్‌పాలెంలోను, పెజ్జోని పేటలోను వంద కుటుంబాలకుపైగా, ఇండ్లస్థలాలకు పట్టాలు ఇవ్వబడినవని, జిల్లా కలెక్టరు శ్రీ రావ్‌కె. వేపా నేటి సాయంత్రం ఒక బహిరంగ సభలో తెలియజేశారు.

పట్టాలు పంచిపెట్టటంకోసం ఏర్పాటుచేయబడిన సభకు కలెక్టరు అధ్యక్షత వహించారు. మరి 200 పట్టాలు క్రమేపి ఇవ్వబడగలవని కూడా కలెక్టర్ అన్నారు. పట్టాలు పొందిన వారు తమ ఇండ్లను, ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ రావ్‌కె. వేపా సలహాఇచ్చారు.

శాసనసభ్యుడు శ్రీ పేట బాపయ్యగారు సభలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రిత్వం బంజర్ల పంపిణి విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని కూడా ఆయన వివరించారు.

శ్రీ అప్పికట్ల జోసెఫ్, శ్రీ బి. ఆర్. మోసెస్, శ్రీ యస్. డి. ఆనందరావ్ సామ్యూల్, శ్రీ సౌరి సభలో ప్రసంగించారు. శ్రీ పి. సామ్యూల్ వందన సమర్పణం చేశారు.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం

మరీ ఆందోళనకరంగావుందని ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 10:— మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి ఇవాళ మరీ ఆందోళన కరంగా ఉందని వైద్యులు ప్రకటించారు. నిరాహారదీక్ష వీరు ప్రారంభించి నేటికి 27 రోజు అయింది.

అమృతసర్‌లోని ప్రభుత్వవైద్యకళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ సంతోష‌సింగ్‌నాయకత్వాన వైద్యనిపుణుల బృందం మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం ఎలా ఉన్నదీ నేటి ఉదయం పరీక్షించారు. పరీక్ష గంటన్నర సేపు జరిగింది. నేత్రాలు, మూత్రం, గుండె, పరీక్షించారు. దీక్ష ప్రారంభించినప్పటి నుంచీ వీరి బరువు 27 పౌన్లు తగ్గింది.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యపరిస్థితి

మరింత బలహీనమయినట్లు ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 10 :— యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి క్రమక్రమంగా క్షీణిస్తున్నదని ఆయనను పరిశీలించిన డాక్టర్ రాజకుమార్ ఉప్పల్ నేడుప్రకటించారు. శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్ 27 రోజులుగా నిరశనదీక్ష సాగిస్తున్నారు.

శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్ చేతులు కొద్దిగా వణుకుతున్నవనీ, ఆయన కాలివ్రేళ్ళు తిమ్మిరులు ఎక్కువయినవనీ, ఈ ప్రకటనలో ఉంది. గుండె మామూలుగాకొట్టుకుంటున్నప్పటికీ బలహీనంగా వుందని, మొత్తంమీద ఆయన పరిస్థితి క్రమముగాదిగజారుతున్నదనీ, ఈప్రకటనలో స్పష్టం చేయబడింది.

డిగోల్ రక్షణకు బందోబస్తు చర్యలు

పారిస్, సెప్టెంబరు 10:— ప్రెసిడెంట్ డిగోల్‌పై నిన్న హత్యాప్రయత్నం జరిగిన పిదప ఆయన బసవద్ద రక్షణకు నియుక్తమైన సిబ్బంది ఇంకా హెచ్చించబడింది.

ఎలైసీ ప్రాసాదాన్ని ఆనుకొనివున్న కాలిబాటలపైన ప్రజల రాకపోకలు నిషేధించబడ్డాయి. ప్రాసాదం ప్రక్కవీధిలోనూ, దగ్గరలోనేవున్న బస్‌స్టాప్ దగ్గర పోలీసు అధికారులు నిలబడి ఆ దారినిపోయే కార్లను తనిఖీ చేస్తున్నారు.





గరీబ్   మంచి సంఖ్యకాదు-



అబ్బబ్బ - ఈ టెలిఫోను మూలంగా ఒక్క క్షణంకూడా నిద్ర కునుకుదావటలేదు.

ఆయన పడకగదిలో ఈ ఫోను పెట్టుకోమని డాక్టరు గారికి చెప్పు

తడవ తడవకీ ఆయనకు బాగ కలగకూడదు.

తప్పు నెంబర్లకు సమాధానం చెప్పడానికి

బ్రాజిల్ నూతన పార్లమెంటుకే విధానం

తాను పదవిలో ఉండగలనని ప్రెసిడెంట్ గౌలార్ట్ ప్రకటన

బ్రాసిల్డా, సెప్టెంబర్ 10:—

బ్రాజిల్ అధ్యక్ష పదవిని వీడి అధికార రీత్యా స్వీకరించిన సీవాకెట్ గౌలార్ట్ మంత్రుల కవున్సిల్ అధికారమిచ్చే కొత్త పార్లమెంటరీ విధానాన్ని తాము ఏమార్చిస్తామని అన్నారు.

ఆకస్మికోద్భవ ప్రమాదాన్ని నివారించగలిగి నందువల్ల తాను పంతొమ్మిదన్నర్నాళ్ళ పదవిని వీడినట్లు ఆయన ఆమ్నాడు.

బ్రాజిల్ కాంగ్రెస్ నిన్నటివారి ప్రధానిగా శ్రీ ఆంక్రెడో నెవెసినిఫ్రానాకాన్ని ఆమోదించింది. 11మంది మంత్రుల కవున్సిల్‌ప్రిపాటును కూడా ఆమోదించింది.

వైలెట్‌లేకుండా విమానం ప్రదక్షిణాలు

బర్మింగ్‌హమ్, సెప్టెంబరు 9:—

విశ్వ ఖ్యాతి ఒకవిమానం వైలెట్ని కుడు లేకుండా భూమికి 1,200 అడుగుల ఎత్తున ప్రదక్షిణాలు చేయడం ప్రారంభించగా నగరంలో ప్రజలంతా పరుగుప్రారంభించారు.

విమానం రెండుగంటలు ప్రదక్షిణాలు చేసి ఖ్లిగ్‌నాయిన్ రాష్ట్రంలోని అలెడో సమీపంలో ఒక పొలంలో కూలి పోయింది. ఆ తరువాత కాల్పుకుగాయాలు తగిలిన పైలాసినికుడికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స చేశారు. విమానాన్ని బయలుదేర తీయబోతూవుండగా మోటారు దానం తలు ఆదే తిరగడం మొదలుపెట్టి, విమా నం పై కెగిరిపోయిందని ఆతడు చెప్పాడు.

అద్దె-కొనుగోలు పద్ధతిలో కార్మికులకు గృహాలుకొనే అవకాశం

—పథకానికి కేంద్రం ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబర్ 10:—

అద్దె-కొనుగోలు పద్ధతిలో సొమ్ము చెల్లించి కార్మికులు గృహాలు కొనుక్కునే అవకాశం, పారిశ్రామిక గృహనిర్మాణ పథకం క్రింద, కలుగజేయాలని క్రిందటి డిసెంబరునెలలో ఉదయపురంలో జరిగిన గృహనిర్మాణమంత్రుల సమావేశం చేసిన సూచనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

సహకార సంఘం, లేక రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన గృహాన్ని పరిశ్రమలోని ఒకకార్మికుడు అద్దె కొనుగోలు పద్ధతిలో గృహాని కైవశం చెల్లించి కొనుక్కోవచ్చునని ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఆయితే ఆయింటొకై పాక్కును సహకార సంఘానికి లేక ప్రభుత్వానికి మాత్రమే (ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. ఇతరులకు (ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలుండదు. అదికాక ముందుగా అనుమతి పొందనిదే మరొక కార్మికునకు అద్దెకు యివ్వడానికి కూడా వీలుండదు.

ఈ పద్ధతి వనుసరించి చాలామంది కార్మికులు యిళ్లు కొనుక్కోడానికి ఇప్పుడు ఎక్కువ అవకాశంవుంటుంది.

ఉష్ణానియా పనివారల వేతనాలు

పెంచవలసిందిగా శ్రీ మహదేవ్‌సింగ్ విచారం

హైదరాబాద్, సెప్టెంబరు 10:—

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనివారల వేతనాలు పెంచటం జరుగలేదనీ, అవి మామూలుగానే వుండిపోయాయనీ, అఖిలభారత మజ్‌దూర్‌సభ ధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ విశ్వవిద్యాయం ఆవరణలిప్పున్న ధృక్పథంపట్ల విచారం వెలిబుచ్చారు.

వనవ్నను బలవరచుకుని ఆరిదోళన వ్రకారం ధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ విశ్వవిద్యాయం ఆవరణలిప్పున్న ధృక్పథంపట్ల విచారం వెలిబుచ్చారు.

నవ్నను బలవరచుకుని ఆరిదోళన వ్రకారం ధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ విశ్వవిద్యాయం ఆవరణలిప్పున్న ధృక్పథంపట్ల విచారం వెలిబుచ్చారు.

ఉస్మానియావిశ్వవిద్యాలయ మజ్‌దూర్‌సంఘం ఆరవ వార్షిక సమావేశానికి శ్రీ మహదేవ్‌సింగ్ అధ్యక్షత వహించారు. అంతకు ముందు శ్రీ ఎం. గోవిందాచారి నళ విశ్వవిద్యాలయ కార్యక్రమాలను వివరించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ జి. బల్లయ్య శ్రీ వసిబుద్దీన్ నభలో మాట్లాడారు.

మూతన సంవత్సరానికి యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. గోవిందాచారి తిరిగి ఎన్నుకో బడ్డారు. శ్రీ బల్లయ్య, శ్రీ సత్యుడ్‌గాన్, ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శ్రీ అహమ్మద్ ఆలిఖాన్‌ను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

జూలై నెలలో కలరావ్యాధి మరణాలు 144

రాష్ట్ర అంటువ్యాధుల విపేదిక వివరాలు

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

ఆంధ్రప్రదేశ్‌లో జూలై నెలలో కలరావ్యాధి వల్ల 144 మంది వ్యక్తులు మరణించారని నిన్న విడుదలయిన రాష్ట్రంలోని అంటువ్యాధుల నిదేదిక ద్వారా తెలుస్తున్నది. శ్రీకాకుళం,విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమగోదావరి, నిజామాబాద్ జిల్లాలలోనూ, హైదరాబాద్ నగరంలోనూ ఈవ్యాధి తగిలింది. ఈవ్యాధి మొత్తం 364 మందికి సోకగా 144 మంది మరణించారు. గత జూలైలో 244 మందికి సోకింది. 83 మంది మరణించారు. వ్యాధి వచ్చిన ప్రాంతాలలో 42,671 కలకా విరోధక ఇంజక్షన్‌లు ఇచ్చారు.

గత నెలలో మశూచి కొంచెం తక్కువగా వున్నది. 368 మందికి ఈవ్యాధి సోకింది. 87 మంది మరణించారు. డిఫ్తీరియా వ్యాధితో 52 మంది హైదరాబాద్ ఆస్పత్రిలో చేరారు. ఒకరు మరణించారు.

టైరియోవ్యాధి గతనెలలో 77 మందికి సోకగా ముగ్గురు మరణించారు.

వ్యవసాయ కార్మికుల వేతనాల నిర్ణయం

కార్మిక నాయకుల విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

వ్యవసాయకార్మికులకు ప్రభుత్వం ఇటీవల (ప్రకటించిన కనీసవేతనాలనిర్ణయానికి హర్షిస్తూ ఈ నిర్ణయాలు కనీసవేతనసిర్ణయ సంఘం సూచించిన వేతనరేట్లకన్నా చాలా తక్కువగావున్నవని ప్రదేశ్ వ్యవసాయకార్మిక వాయకులు శ్రీ తురి వెల్ల గోవిందయ్య, స్వర్ణ వేప య్య, వందూరి (ప్రసాదరావుగార్లోక ప్రకటన చేశారు. వీరు ప్రభుత్వ నిర్ణయాలను పునరాలోచించుకోవా లవికోరారు.

స్త్రీ, పురుష — కార్మికులందరికీ సమాన వేతనం ఇవ్వాలన్న రాజ్యాంగసూత్రం శనినిర్ణయంలో వెనకకు నెట్టారని వారు విమర్శించారు.

కుమ్మరకుంట్లకు శిశు సంరక్షణ కేంద్రం

మహబూబాబాద్, సెప్టెంబరు 10:—

కుమ్మరి కుంట్ల గ్రామానికి అభ్యుదయపౌరు మంచాయతీసమితివారు ఒక మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంజూరు చేసినట్లు తితెయవచ్చింది.

సమితి స్థాయిలో సంఘాలన్నీ ఇక్కడ మొన్న సమితి అధ్యక్షులు శ్రీ సురేందర్‌రెడ్డి అధ్యక్షతను సమావేశ మయినాయి.

స్వచ్ఛంద జంతుబలి నిషేధం

కురప్పాలెం, సెప్టెంబర్ 9:—

కేవల్ల తాలూకా కురప్పాలెం (గామములో (శీ బీరయ్య స్వామికి (శావణ మాసంలో జాతర చేయడం, జంతువులను బలి ఇవ్వడం ఆచారంగా ఉండేది. ఈసారి జంతుబలిని నిషేధించడానికి గ్రామస్థులు తీర్మానించుకుని కృతకృత్యులైనారు.

హిందూ సమావేశాన్ని నిషేధిస్తే...

తాము ఉల్లంఘించగలమని కన్వీనర్ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 9:—

ఢిల్లీలో ఏంగనున్న హిందూ సమావేశంపై ప్రభుత్వం నిషేధం విధిస్తే, దాని ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులను ధిక్కరించవలసి వస్తుందని సమావేశం కన్వీనర్ శ్రీ వి. జి. దేశపాండే నెహ్రూకు చెప్పారు.

ఈ సమావేశం జరపటంపై చర్చలుకొన్ని బడవప్పుడని హోంమంత్రి పార్లమెంటులో సూచించారని, పౌరస్వేచ్ఛలను ఖూ ఆంచివేయటానికి అయన అలోచిస్తే తాము ఆ సవాల్‌ను స్వీకరించగలమని, అయితే దాని పరిణామా లకు పూర్తిగా (ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

శివకాశిలో బాంబుసంచా పేలుడు

ఒకరిమరణం: పలుగురికి గాయాలు

శివకాశి, సెప్టెంబరు 10:—

శివకాశిలో గత శుక్రవారంనాడు జరిగిన ఒక బాణసంచా (పేలుడు (నమాదంలో ఒకరు వెంటనే మరణించారు. పలుగురికి గాయాలు తగిలినయి. ఫ్యాక్టరీ షెడ్డుముక్కలు ముక్కలు అయింది.

ఒరిస్సాలో వరద ప్రాంతాలు

విమానాలద్వారా ఆహార పదార్థాల చేరవేత

కలకత్తా, సెప్టెంబరు 10:—

ఒడిస్సాలో వరదదుంగుతున్న ప్రాంతాలలో గత రెండు రోజులనుంచి భారత విమాను దళాలకి చెందిన రెండు విమానాలు దాదాపు ఒక లక్ష పొట్ల ఆహారం లతితర ఆవసర వస్తువులు క్రిందికి చేరవేశాయని విశ్వ ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఆహార పదార్థాలు విమానాలద్వారా క్రిందికి చేరవేయడం యిందా జరుగుతూనే పుట్టుదని ఇనిగాక యిందా కొన్ని కొత్త ప్రాంతాలకుకూడా ఇదే పద్ధతిలో ఆహార పదార్థాలు చేరవేస్తున్నా లని ప్రకటించారు.

నర్మదానదికి వరదలు

కొన్నిమార్గాలలో బస్సుల నిలిపివేత

ఇండోర్, సెప్టెంబరు 10:—

ఖక్కడకు అందిన సమాచారాన్నిబట్టి నర్మదా నది వరదనీరు నదికి ఇరువైపుల గల 12 గ్రామాలను ముంచివేసినట్లుగా తెలుస్తున్నది. గతరాత్రి ఆ గ్రామాలలోని (పజలు సురక్షిత ప్రాంతాలకు తరలింపబడ్డారు.

ఇండోర్—హండ్వారోడ్డు మీదగల నరోక సంతెన క్రింద నీరు 16 అడుగుల ఎత్తున నేటి ఉదయం (పవహిస్తున్నది. గత రెండురోజులుగా విపరీతంగా కురిసిన వర్షాలవల్ల నర్మదానదికి ఈ వర్షా ఋతువులో నాలుగవసారిగా వరదలు వచ్చినాయి.

బస్సుల సర్వీసుల నిలుపుదల

రాష్ట్రప్రభుత్వం నిర్వహించే మధ్యభారత్ రోడ్‌వేస్‌వారి బస్సులను నేటి ఉదయంనుంచి నిలిపివేశారు. బొంబాయి—ఆగ్రా రోడ్‌మీద బస్సుల నడకను నిన్నటినుంచి నిలిపివేశారు.

నేటి ఉదయం నర్మదా వరదనీరు హాల్తాట్ పట్టణానికి పురా ఉధృతంగా పరవళ్ళు (తొక్కుతూ పారుతున్నట్లుగా అధికార పూర్వకంగా తెలిసింది.

ఎగుమతి దిగుమతుల విధానం

పరిశ్రమలు అభివృద్ధిపొందేటట్లు రూపొందించాలని విజ్ఞాపన

మద్రాసు, సెప్టెంబరు 10:—

దేశంలో ఉత్పత్తి చేయని యంత్రాలు దిగుమతి చేసుకునేందుకు వీలుగా దిగుమతి విధానాన్ని రూపొందించుకో వాలని ఎగుమతి, దిగుమతి విధాన నిర్ణాయకసమితి అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్‌కు ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ విన్న ఒక విజ్ఞాపన పంపించింది.

దేశంలో క్షయవ్యాధి పెరుగుగ

హైదరాబాద్, సెప్టెంబర్ 10:—

తృతీయ (ప్రణాళిక కాలంలో అయేనాటికి దేశంలో క్షయరోగులసంఖ్య ద్వితీయ (ప్రణాళికాంతం నాటికంటే చాలా పెరగగలదనీ, తగిన చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణమనీ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ యిహాళ యిక్కడ కేంద్ర ఆరోగ్య మండలి సమావేశంలో (పసంగించారు.

దరపరిస్థితి పరిశీలన శ్రద్ధగా జరుగుతున్నది

కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 8:—

ఆర్థికశాఖ ఉపమంత్రి (శ్రీ బి. ఆర్. భగత్ నిన్న లోకసభలో మాట్లాడుతూ, ధరల పరిస్థితి ఎల్లప్పుడూ గమనించడం జరుగుతున్నదనీ, దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరిరక్షించడం దృష్ట్యా అవసరమని భావించినప్పుడు ఈ ధరలను పరిరక్షించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

తోకుదరలలో 1951 నుంచి 1959 వరకు దాదాపు పెరుగుదల ఏమీ లేకపోయినప్పటికీ వాడకందారులు తెల్లించవలసిన ధరలు మాత్రం బాగా పెరిగినాయన్న విషయాన్ని (ప్రభుత్వం గుర్తించిందా అని (శీ హెచ్.సి.వాజపేయితో ఆయుధ అన్నారు.

కేరళ బాలలకు అమెరికా పాలపొడి

రాష్ట్ర ప్రతినిధిచే స్వీకారం

కొచ్చిన్, సెప్టెంబరు 9:—

అమెరికా (పజలు కేరళ (ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాల పిల్లలకు మధ్యాన్న భోజన పథకానికిగాను పంపడంచిన అహారపదార్థాలలో మొదటిభాగంగా పంపిన 2 మిలియన్ల పౌన్ల పాపాడని రాష్ట్ర (ప్రభుత్వ (ప్రతినిధి 'నార్తు విస్కొంటిల' ఓడమీద జరిగిన ఒక (ప్రత్యేక ఉత్స వంలో స్వీకరించారు.

మహబూబాబాద్ జిల్లాలో ఎరువుల కొరత

మహబూబాబాద్, సెప్టెంబరు 10:—

సమయానికి తగినంతగా ఎరువులు రైతులకు సరఫరా కానందున మహబూబాబాద్‌జిల్లా రైతులు ముఖ్యముగా దేవర కదర పంచాయత్ సమితిలో ఆందోళన చెందుతున్నారు.

మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి ఈ విషయాన్ని తెలియజేస్తూ, బ్యాంకు స్టాయిలో బ్యాంకుకు కావలసినంత ఎరువుల కోటాను ఇవ్వడానికి (ప్రయత్నాలు జరుగుతున్న వన్నారు. గ్రామస్థాయిన ఎరువులు పంపకం సక్రమంగా రావడంలేదనీ, సకాలంలో ఎరువుల పంపిణీ కోయిల్ సాగర్ (ప్రాజెక్టు క్రిందగల భూములకు ఆవస్యం జరుగాలనీ, ఆయనఅన్నారు.

నాగప్రజా ప్రతినిధుల సభ పలుకుబడి

తగ్గినమాట నిజంకాదని అస్సాంగవర్నర్ సలహాదారుని ప్రకటన

షిలాంగ్, సెప్టెంబర్ 10:—

ఇటీవల నాగ (ప్రజా (ప్రతినిధుల సభ లక్ష్యపెట్టదు డాక్టర్ ఆఫ్ హత్య ఒకరంతరం నాగ (ప్రాంతంలో (ప్రజాప్రతినిధుల సభ శూన్యపలుకుబడి తక్కువ లనే భావం బట్టబయలు చేసిందని వార్తలు వ్రకటనలో వడినప్పటికీ, (ప్రజలలో యీ వార్తల దురభిప్రాయాన్ని కల్పించినందుకు అస్సాం గవర్నర్ సలహాదారుడు విశ్వ ప్రకటించారు.

నాగ (ప్రాంతాన్ని (ప్రత్యేకంగా నెలకొల్పా లన్న సూచనపై మూడుపార్టీ (ప్రజా (ప్రతినిధుల సభ సమావేశమైన తరువాత నిర్ణయం జరిగిందని ఇటీవల డాక్టర్ ఆఫ్ హత్య పట్ల మొత్తం నాగ (ప్రాంతంలో (ప్రజలు గాఢ సంతాపాన్ని తెలియజేశారని, దిబ్బిబొట్టి (ప్రతినిధుల సభ పట్ల (ప్రజలకున్న పలుకుబడి ఎంతవరకు వున్నదో ఋజువు చేసిందని లా (ప్రకటనలో తెలియజేయబడింది.

నాగార్జునసాగర్ యాత్రికులు

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

అగస్టునెలలో 35,319 మంది యాత్రి కులు నాగార్జునసాగర్ (పాజెక్టు (ప్రాంతాన్ని సం దర్శించారు.

ఎరువులు

అన్ని రకములైన పిట్టలు
సూపర్ ఫాస్ఫేట్
ఎముకల పొడి
మిశ్రమ రసాయన ఎరువులు
మా వద్ద దొరుకును

కే. యస్. పట్నాయక్ & కో

48, అశోక్ వుత్తవప్పన్ వీధి,
మద్రాసు-1.

లంబి డ్రాఫ్ట్ : "మూసారం"
ఫోన్ : 24804.

సెర్వి టూల్

నరములు బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

సిల్వర్ ఎక్సైడ్

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్సుకు మెయిన్ ఏజంట్లు
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్.
మద్రాసు—2.

(బాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.

ఇంటింటా సర్వోదయ సాహిత్యం పిలసిల్లాలి

సర్వోదయమండలి వారోత్సవసందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(మన విలేకరి) హైదరాబాద్, సెప్టెంబరు 10:—

ప్రజలు, పబ్లిక్ గ్రంథాలయాలు, పురపాలక సంఘాలు, పంచాయతీలు తమశక్తికొలదీ సర్వోదయసాహిత్యాన్ని విరివిగా కోనాలని, ఆ విధంగా సర్వోదయ సిద్ధాంతాలను వ్యాప్తిచేసేందుకు తోడ్పడాలని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబరు 11 వ తేదీనుంచి సర్వోదయ సాహిత్యాన్ని ఇంటింటికి తిరిగి అమ్మడానికి ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం గాంధీజీ జన్మదినోత్సవం అయిన అక్టోబరు 2 దాకా జరుగుతుంది. రేపు వినోబా జయంతి. ముఖ్య మంత్రి ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చేసిన విజ్ఞప్తిలో ఇంకా ఇలా అన్నారు:

"ఇతర రాజకీయ సిద్ధాంతాలవలె గాక సర్వోదయ సిద్ధాంతానికి ఒక ప్రత్యేకమైన స్థానంఉన్నది. ఇతర రాజకీయ సిద్ధాంతాలు ఏదో కొద్దికాలం మాత్రం ప్రచారంలో వుంటవి. ఆతరువాత సర్వోదయ సిద్ధాంతాలు విశ్వజనీన మైనవని నా విశ్వాసం. ఈ సాహిత్యం కొని దాచి వుంచడం అంతే ముందుతరాల వారికి విలువైన సొమ్మును దాచి వుంచినట్లే కాగలదు.

ఈ సాహిత్యం అమ్మకాలను ఏర్పాటుచేసిన కాలం గురుశిష్యులైన మహర్షి, మహాత్ముల జన్మదినోత్సవాలతో కలసి రావడం అదృష్టమేనని నెప్పారి.

మహర్షి వినోబాభావే (బహ్మండమైన భూదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అది (పపంచ చరిత్రలో గొప్పవిషయం. మహాత్మ గాంధి అహింసా సిద్ధాంత (పయోక్త. వీరిరు వురులోనూ మహాత్ముడు సర్వోదయమునే జ్యోతి వెలిగించగా రెండవవారు దాన్ని గ్రామ గ్రామాన (పచారంచేసి (ప్రజలను ఆ జ్యోతి దగ్గరకు చేరుస్తున్నారు.

ఆంధ్ర వాణిజ్యమండలి నికింద్రాబాద్ శాఖ

సంయుక్తసంఘం సభ్యుల ఎన్నిక

మన విలేకరి

హైదరాబాద్, సెప్టెంబరు9:—

ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్సు సికింద్రాబాద్ శాఖ సలహాసంఘం అధ్యక్షులుగా కొనన సభ్యులు శ్రీ ఎం. హనుమంత్రి (పసాద్ ఎన్నికైనారు.

ఈ క్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీయుతులు కె.ఆర్.నందగోపాల్, అంజద్‌దిన్నా ఫటాలియా, దండు బాలకృష్ణమూర్తి, కె. సత్యనారాయణ అగర్వాల్, బి. సుందరరావు, పర్సా సత్యనారాయణ గుప్తా, డాక్టర్ రమేష్ గాంధీ, తోకర్నిలాల్‌జీ కపాడియా, సురేష్‌చంద్, కె. సీతయ్య గుప్త, (ఎం. ఎల్. ఏ). కె. మోహన రెడ్డి, పి. వీరభద్రరావుగార్లు.

రాజకీయబాధితుల మనుమలకు విద్యాసౌకర్యాల ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

భారతస్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నరాజకీయ బాధితులపిల్లలు ఇప్పుడు అనుభవిస్తున్న విద్యా విషయక సౌకర్యాలను ఇకముందు వారి మనుమలు, మనుమ పిల్లలుకూడా పొందగలరని (ప్రభుత్వం (ప్రకటించింది.

మెహక్ ఆసుపత్రితో మంచాలసంఖ్య పెంచాలని విజ్ఞప్తి

మెహక్, సెప్టెంబర్ 7:—

మెదక్‌పట్టణంలోని పదిమంచాలుగల ఆసుపత్రి (ప్రజల అవసరాలకు సరిపోదని మంచాల సంఖ్య పెంచడానికి లగు చర్యలు తీసుకోవాలని మెహక్ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. వర్ధింగరావు నేడు ఖక్కడ అన్నారు.

పరోక్ష సుంకాలద్వారా రు. 1,100 కోట్లు

తృతీయ ప్రణాళికా కాలంలో అదాయం రాగలదని శ్రీ బి. ఆర్. భగత్ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 10:—

ప్రత్యక్ష సుంకాలను పెంచే అవకాశం లేనందున తృతీయ ప్రణాళికా కాలంలో పరోక్ష సుంకాలద్వారా 1100 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం రాగలదని అంచనా వేశారని కేంద్ర ఆర్థిక ఉప మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వక్కాణించారు.

కన్వెన్షన్ సెంటర్‌లో ఎక్సైజుజు సలహా మండలి అయిదవ సమావేశం నిన్న ఢిల్లీలో జరిగింది. ఆ సమావేశంలో శ్రీ భగత్ యీ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ (ప్రవేశపెట్టారు. దేశంలో ఏ వక్క ఒక్కంపైనా వున్నుల భారం అధికంగా వడని పద్ధతిలో బడ్జెట్ రూపొందించవలసిన అవసరం ఏర్పడిందన్నారు.

ఈ విధానం దృష్ట్యా కేంద్ర మంత్రాలయం నిన్నటి వరకు జరిగిందని దాదాపు నెలరోజుల్లో కొత్త వస్తువులను జాబితాలో చేర్చడం అవసరమైందనే వివరించారు.

ఎగుమతులను గురించి మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ఎగుమతులను గరిష్ట (ప్రమాణంలో జరపడానికి తగిన (వయత్నాలు చేయాలని సూచించారు.

ఎగుమతిచేసే కొన్ని వస్తువులపై వున్న ముదరా ఇవ్వు న్నారని యీవస్తువుల జాబితా నానాటికి పెరిగి పోతున్నదని శ్రీ భగత్ చెప్పారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగుతల్లి'

తెలుగు దేశంలో అసేకమైన దివ్యక్షేత్రాలు, బొన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని (పరిర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. ఆలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసు కొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో (పతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం (పచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగల వన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, విశాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. మాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి', ఆంధ్ర ప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. (పచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచిత మైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

సెప్టెంబరు

మ్యూజియములో, కళా ఖండములు అనగా, సెయింటింగులు, శిల్పములు, గ్రాఫిక్సు, ఇతర చిరుకళా ఖండములు 1857 సం. నాటివి నుంచి, సెకెక్టు చేసికొనే నిమిత్తం, సమావేశమువకానున్నది.

ఆట్టి కళాఖండములు అమ్మదలచినవారు వాటి పూర్తి జాబితాలు, వంపువుతూ వాటి ధరలు, మొదలైన వివరములతో 18—9—61 తేదీ మించకుండ చేరునట్లు న్యూడిల్లీ, క్వెస్టూర్ హౌస్‌లోని చీఫ్‌డరెక్టర్ ఆర్ట్, మేనల్ గ్యాలరీ క్యురేటరుకు (వాయవలెను.

అమ్మదలచిన కళా ఖండములను వారి వారి భాధ్యతమీదను ఖర్చుమీదను పోస్టులో మూపరింటెండెంట్, గవర్నమెంటు మ్యూజియం, ఎగ్మూరు, మద్రాసు— 8 ఆడ్రెసుకు 27—9—61 తేదీ మించకుండ చేరునట్లు పంపవలెను. వేడా ఆయనకు ఆ తేదీలోగా స్వయంగా అందజేయవచ్చును. సదరు తేదీ తరువాత ఎట్టి కళా ఖండ ములు స్వీకరింప బడవు.

DA 61/3333

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగుతల్లి'

తెలుగు దేశంలో అసేకమైన దివ్యక్షేత్రాలు, బొన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని (పరిర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. ఆలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసు కొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో (పతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం (పచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగల వన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, విశాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. మాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి', ఆంధ్ర ప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. (పచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచిత మైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

రేడియో

మంగళవారం, సెప్టెంబర్ 12
శక 1883 భాద్రపద 21

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 7—45 సంగీత శిక్షణ, 8—30 సులాం మహమ్మద్‌ఖాన్ సారంగి, 8—45 ప్రసారసమాప్తి. మధ్యాహ్నము: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 సుగమ సంగీత్, 1—15 శాస్త్రీయ సంగీత్, 1—30 వాద్య గోష్ఠి, 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—30 సురవాణి, 7—15 మరాఠీ శ్రోతలకు, 7—30 ఆటల డైరీ (ఉర్దూ), 7—45 రేడియో వార్తావాహిని, 7—55 విరామ సంగీతం, 8—00 ప్రసంగము (ఉర్దూ) 8—10 విరామ సంగీతం, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—25 విరామ సంగీతం 8—30 ఎం. ఎ. సుందరం: వేణువు 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 చెప్పండి రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 49.02 మీ

విజయవాడ 357.1 మీ

మద్రాస్ – ఎ 416.7 మీ

మద్రాస్ – బి 211.3 మీ

కావలెను

డివిజనల్ మేనేజర్...



JAPANESE AGENCY
Ashwani House, Cawasji Patel St., Bombay-1.

యజమానిని చంపిన సౌలేరుకు జీవితఖైదు

గుంటూరు, సెప్టెంబరు 4:— కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ యం. ఎ. జబ్బార్, లింగాలపాడు ఖూనీ కేసులో నిందితుడు మాచులగుంట వెంకటేశ్వర్లుకు ఐ. పి. సి. 302 క్రింద జీవిత ఖైదుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు. పెద్ద సెప్టెంబరు 25న చెప్పబడ్డది సెక్షన్ 201, 404 ల క్రింద చెరిరెండు సం.లు కఠిన శిక్షలు కూడ విధిస్తూ, ఆన్ని శిక్షలు ఒకేకాలంగా ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్దాయి పాలేరు. యజమాని చనుమోలని పేరయ్య.

శ్రీ కె. పి. మల్లికార్జునుడు ప్రాసిక్యూషన్ నడిపారు. శ్రీ కనుమోలు లక్ష్మీనారాయణ, స్టేటుచీఫ్ నిందితుని పక్షాన హాజరైనారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశం

ఢిల్లీ, సెప్టెంబర్ 10:— కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశం ఇక్కడ సెప్టెంబరు 11 నుంచి వారం రోజులపాటు జరుగుతుంది. రానున్న జనరల్ ఎన్నికలకు పార్టీ ప్రణాళిక ముసాయిదా యీ సమావేశంలో పరిశీలిస్తారు. ఎన్నికల సందర్భంలో లవలంబించబోయే విధానంకూడా యీ సమావేశంలో రూపొందిస్తారు.

ఈ సమావేశం జరిగిన వెంటనే పార్టీ విధాన...

భద్రాచలంలో ఆటో టెలిఫోను

భట్లముగుటూరు ఖూనీ కేసు

ఒక ముద్దాయికి యావజ్జీవ శిక్ష: మరి ఇద్దరికి కఠిన శిక్షలు

మట్వాడా ఖైదీ ఖూనీ కేసు

తెలుగువారి సాహిత్య సంస్కృతుల వ్యాప్తి

రాష్ట్రేతరాంధ్ర సంస్థలు శ్రద్ధవహించాలని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు సలహా

కలకత్తా, సెప్టెంబరు 8:— తెలుగు సాహిత్యం సంస్కృతీ అనాదినుంచీ భారతచరిత్రలో ప్రముఖ పాత్రవహించాయి. అయితే ఆ ఆంధ్రులచేసే ఎఱిహాసమునకు మాత్రమే విస్మృతమై వున్నాయి. మన సాహిత్య సంస్కృతులను పర రాష్ట్రాలలోనూ, పర దేశాల్లోనూ విదితం చేయడానికి రాష్ట్రేతర ఆంధ్రసంస్థలన్నీ పనిచేయాలంటూ కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు స్థానిక నేషనల్ హైస్కూలు హాలులో గత 2 వ తేదీన తమకిచ్చిన స్వాగతానికి సమాధానం చెబుతూ డాక్టరు బూర్గుల రామకృష్ణారావు సలహా ఇచ్చారు.

స్వాగత సభకు డాక్టరు రామకృష్ణారావు గారి సతీమణి శ్రీమతి అనంతలక్ష్మి దేవిగారలు విచ్చేశారు. పరిషదధ్యక్షులు శ్రీ ఎస్. ఏ. యాజులు అధ్యక్షత వహించారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ ముక్కామల వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

డాక్టరు రామకృష్ణారావు గారు భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలోనూ వహించిన పాత్రలను గుర్తుతెస్తూ, వివిధ భాషా సాహిత్యాలను కూలంకషంగా మధించి భాషాతత్వ శాస్త్రవేత్తగా, నిమర్శకునిగా సుప్రసిద్ధ రచయితగా ఆంధ్రభారతికి చేసిన అమూల్య...

...మనవారికి అవమానం కలుగక మానదు. అందుచేత విశిష్టమైన సంస్కృతి, సాంప్రదాయాలకూ, ఆచార వ్యవహారాలకూ ప్రసిద్ధి చెందిన మనం తెలుగు వారలమని విస్మరించరాదని ప్రతి ఒక్కరూ జ్ఞప్తియందుంచుకోవా' లన్నారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ రావినూతల సత్యనారాయణ వందన సమర్పణ గావించారు. శ్రీమతి డి. మీనాక్షి గారి జాతీయ గీతా గానంతో సభ ముగిసింది.

"మహాభ్భారతస్ఫూర్తితో హిందీని అభ్యసించాలి"

విజయవాడలో విద్యార్థులకు హిందీప్రమాణ పత్రాలనుఅందజేస్తూ ఆంధ్రపత్రిక సంపాదకుని హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 9:— "హిందీ భాషను ప్రతివారూ మహాభ్భారత దృష్టితో దేశ సమైక్యతకొరకు నేర్చుకోవలసిందిగా" ఆంధ్రపత్రిక సంపాదకులు...

విద్యార్థుల బాధ్యతలు

ప్రభుత్వ కళాశాలలో శ్రీ అజిత్‌సింగ్ ప్రసంగం

"స్టే" ఉత్తర్వు రద్దు

రాంపేరుభూములకు ముంపు ప్రమాదం

భద్రాచలంవద్దగిరిజన యువతి హత్య

దేవరకొండ వరుసు

తాడేపల్లిలో నిరసన సభ

ఇంటిలో గాని బయట గాని...



SANYO
ALL TRANSISTOR RADIOS
...నమ్మకమైన మీ మిత్రములు



Manufacturers: WACO RADIO ELECTRONIC INDUSTRIES
Factory: Ulhasnagar-4, Dist. Thana, (Maharashtra State) Phone: 140
Office: 421, Lamington Rd., BOMBAY 4.
Available at all leading dealers throughout the Country.

లిటిల్స్ ఓరియంటల్ బామ్

లిటిల్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్సు లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2

రస్టన్ సకాల సహాయము!

స్టాక్ వద్ద లభించును రస్టన్ హారిజాంటల్ ఆయిల్ ఇంజనులు



గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్
13, పెరంబూర్ లైన్ రోడ్, మద్రాసు.



చిరకాలం మన్నికకు

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా • బొంబాయి • మద్రాసు • న్యూఢిల్లీ

శ్రీ వేంకటేశ్వర స్వామివారి అందమైన చిత్రము

ఉజ్వలమైన రంగులలో అన్ని అంశములతో చక్కగా ముద్రింపబడినవి. ఈ బహుమతి పెట్టె ఏడుకొండల వెంకటేశ్వరస్వామి భక్తకోటికి అత్యంత ప్రియతమమై ఉండగలదు.

Nutrine

న్యూట్రైన్ కన్‌ఫెక్షనరి కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

చిత్తూరు, ఆంధ్రప్రదేశ్

NC-71

ఎలెక్ట్రిక్ మోటార్లు
సెంట్రిఫ్యూగల్ పంపులు
వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు

అమ్మడానికి మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళలోని ముఖ్య నగరములందు డీలర్లు కావలెను.

మాన్యుఫాక్చరర్లకు వ్రాయండి:

తాకర్ యింజనీరింగ్ కార్పొరేషన్

పోర్టు రోడ్డు, కన్ననూరు (కేరళ)

సర్దార్ కార్బొనిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్

గుణదల (విజయవాడ)

(సోడాగ్యాస్ మాన్యుఫాక్చరర్లు)

సోడాగ్యాస్ డీలర్లకు వారి స్వంత కంపెనియర్లలో పూర్తి ప్రమాణంలో సోడాగ్యాస్ సప్లయిచేయగలిగి ఉన్నామని తెలుప సంతోషిస్తున్నారు.

దక్షిణ రైల్వే

మూడవ తరగతి స్లీపర్ కోచీల ఏర్పాట్లు

మూడవ తరగతి ప్రయాణీకులకు ఎండుకునే వసతి ఆయా అయిలుములకు యెదుట తెలిపిన తేదీలనుంచి దిగువ బండ్లలో ఏర్పాటు చేయబడును.

వరుస నం.	బండ్లు	కోచిస్థలు	ప్రారంభింపబడుతేది.
1.	నం. 111/112 మద్రాసు ఎగ్మూరు చెంకొట్టై ప్యాసెంజరు	3 భాగాల కోచి	10—9—61
2.	నం. 201/202 బెంగుళూరు పూనా మెయిల్సు	2 భాగాల సిటింగ్ కం స్లీపింగ్ కోచి*	14—9—61
3.	నం. 19/20 మద్రాసు — కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్సులు	3 భాగాల కోచి	15—9—61
4.	నం. 15/61 మద్రాసు — న్యూఢిల్లీ జి. టి. ఎక్స్‌ప్రెస్సులు.	2 భాగాల సిటింగ్ కం స్లీపింగ్ కోచి*	మద్రాసునుంచి 21—9—61 లగాయితు న్యూఢిల్లీ నుంచి 23—9—61 లగాయితు

* రెండుభాగాల స్లీపర్ కోచి—అనా బండ్లకు అటాచిచేయబడిన 3 భాగాల స్లీపర్ కోచీలు కాక అదనంగా తగిలించబడును.

800 కిలోమీటర్ల అంతకు మించిన దూరములకు టిక్కెట్లు కలిగియున్న ప్రయాణీకులకు 3 భాగాల స్లీపర్ కోచీలో పడుకోయే వసతి ఉచితంగా కల్పింపబడును. 800 కిలోమీటర్ల దూరము, కలిగియున్న టిక్కెట్లను బట్టి యుండును గాని ఆ బండిలో ప్రయాణం చేసే దూరాన్నిబట్టి కాదు. 800 కిలోమీటర్లకు తక్కువ దూరంకు టిక్కెట్లు కలిగివున్న ప్రయాణీకులు మాత్రం, నిద్రపోయే వసతికి ఒక రాత్రికి బర్తుకు రు. 3—45 న. పై. చొప్పున చెల్లించవలసి వున్నది.

2 భాగాల సిటింగ్ కం స్లీపింగ్ కోచిలో దిగువ తెలిపిన ప్రకారం చార్జీలు చెల్లించిన మీదట నిద్రపోయే వసతి యివ్వబడును.

805 కిలోమీటర్ల వరకు టిక్కెట్లు కలిగివున్న ప్రయాణీకులు	ఒక రాత్రికి బర్తుకు రు. 3/45 న. పై.
805 కిలోమీటర్లకు మించిన దూరములకు టిక్కెట్లు కలిగివున్న ప్రయాణీకులు	ఒక రాత్రికి బర్తుకు రు. 3/30 న. పై.

పండుకొను వసతికి రిజర్వేషను ప్రయాణం తేదీకి పది రోజులముందు నుంచి ప్రారంభమగును.

బర్తు రిజర్వేషను నిమిత్తం బర్తుకు మామూలు ప్రకారం 25 న. పై. రిజర్వేషన్ రుసుము వసూలు చేయబడును.

2 భాగాల, 3 భాగాల స్లీపర్ కోచీలలో పండుకొను వసతి ఏర్పాటు సంబంధించిన వివరములు ఈ రైల్వే యిప్పటి ఛైంపేబిల్లులో 159—161 పేజీలయందు తెలుపబడివున్నవి.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

బాలికలకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య

—: x :—

ప్రత్యక కార్యక్రమాలు అవసరమని విద్యావేత్తలు, పార్లమెంటు సభ్యుల తీర్మానం

ఢిల్లీ, సెప్టెంబర్ 10:—

బాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్య అవసరమని విద్యావేత్తలు, సాంఘిక కార్యకర్తలు, పార్లమెంటు సభ్యులు నిన్న ఇక్కడ ఒక సమావేశంలో సూచించారు.

లింగంలో బాలికా విద్యను సంపూర్ణంచేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు వెంటనే ఏర్పాటుచేయాలని యీ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆసియా జరుపబోయే ప్రత్యేక కార్యక్రమాలకుఎక్కువ మొత్తం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

బాలికలకు విద్యార్థి వేతనాలు యివ్వడానికి, ప్రత్యేక కార్యక్రమాలు అమలుపరచడానికి తృతీయ ప్రణాళికలో రు. 36 కోట్లు మొదలు రు. 41 కోట్ల వరకు కేటాయించవలసిందిగా సూచించారు.

శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీమతి లీలాసోల్ చౌధరి, శ్రీ హెచ్. ఏ. మాథుర్, శ్రీరాధారమణ్ శ్రీ అర్జున్, మొదలగు పార్లమెంటు సభ్యులు స్త్రీ విద్య ప్రాముఖ్యతను గూర్చి వొక్కవక్కాణించారు.

పరిపాలనా సంస్కరణ పద్ధతి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 9:—

ప్రభుత్వం అమలు పరుస్తున్న పరిపాలనా సంస్కరణంపద్ధతిని శ్రీవావిలాలగోపాలకృష్ణయ్య విమర్శించారు. పంచాయితీ రాజ్‌కు ఫక్తు ఒక డైరెక్టొరేట్ ఏర్పాటు చేయడం మంచిదన్నారు.

రెవిన్యూబోర్డు డైరెక్టొరేట్ కాదూ, సెక్రెటేరియట్ కాదూ, పర్యవేక్షక సంస్థగా ఉంది. దానికికొందోషం వట్టింది. దానినిరద్దుచేయవలసి ఉన్నదని వేర్కొన్నారు.

పంచాయితీరాజ్ డైరెక్టొరేట్‌కు రెవినూ బోర్డుకు చేర్చడం శోచనీయంగా ఉన్నది. స్వతంత్ర డైరెక్టొరేట్‌గానైనా ఉంచాలి లేదా సెక్రెటేరియట్‌లో ఒక భాగంగానైనా చేయాలన్నారు.

హైదరాబాద్ మేయర్ శ్రీరామమూర్తి నాయుడు కార్పొరేషన్ వ్యవహారాలలో తెలుగు భాషకు ప్రోత్సాహం ఇవ్వాలని ప్రకటించడంపట్ల శ్రీ గోపాలకృష్ణయ్య కృతజ్ఞత తెలిపారు. రాష్ట్రంలో అందరూ అలానే ప్రోత్సాహం ఇస్తారని ఆశిస్తున్నామన్నారు.

బి. డి. ఓ. పై కోర్టులో పిటిషను

మహబూబాబాద్, సెప్టెంబరు 7:—

మరేడ పంచాయితీ అధ్యక్షులు శ్రీ డి. శంకరరావు సెప్టెంబరు 2 వ తేదీని దాఖలు చేసిన 'ఇంజెంక్షన్ దరఖాస్తు మొన్న, డిస్ట్రిక్ట్ మునసబు శ్రీ రామకృష్ణారావు విచారణకువచ్చి, మరొకపారి ఆభ్యాయిపొలెం సమితి అధ్యక్షునికి నోటీసు పంపవలసినదనీ, ఆ నోటీసు సెప్టెంబరు 11 వ తేదీలోపల అమలు జరపవలెనని పిటీషను విచారణ వాయిదావేశారు.

ఒకే పారి ఎక్సైజు సుంకం

విధించాలని ఆంధ్ర వాణిజ్య మండలి సూచన

ఎడ్రాసు, సెప్టెంబర్ 10:—

ఉత్పత్తి అయిన వస్తువుపై ఒకేపారి పన్ను విధించాలని ఆసేకచోట్ల ఆ వస్తువుపై పన్ను విధించకూడదని కేంద్ర ఎక్సయిజు పన్నుల పునర్వ్యవస్థీకరణ కమిటీ జారీచేసిన ప్రశ్నావళికి ఆంధ్ర వాణిజ్యమండలి సమాధానం యిచ్చింది.

ప్రతి కేంద్ర కలెక్టరేట్ కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్సు ఆఫీసు ఏర్పాటు చేయాలని మండలి సూచించింది.

ఢిల్లీబ్యాంకి ఉద్యోగుల సమావేశం

కరువుభత్యం పెంచాలని తీర్మానం

ఢిల్లీ, సెప్టెంబరు 10:—

భారతీయ మజ్దూర్‌సంఘం యాజమాన్యముతో నిన్న యిక్కడ బ్యాంకి ఉద్యోగుల సమావేశం జరిగింది.

ఢిల్లీ "ఏ" క్లాసు నగరంగా ప్రకటింపబడిన పిమ్మట ప్రభుత్వఉద్యోగుల కరువుభత్యం ఇంటిఅద్దె పెంచారని, అదేవిధంగా ఢిల్లీలోని బ్యాంకి ఉద్యోగులకు ఇవ్వాలనీ, సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ బి.డి. తెంగడి అధ్యక్షత వహించారు. డాక్టర్ అంక సుందరం ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ట్రేడ్ యూనియనులపై రాజకీయ పక్షాల ప్రభావం పడకుండా చూడవలసిందిగా సలహా యిచ్చారు.

చెరుకు రైతులకు రావలసిన బాకీలు

ఫ్యాక్టరీలు చెల్లించడంలేదని కేంద్ర మంత్రికి విజ్ఞాపన

హైదరాబాద్, సెప్టెంబర్ 10:—

ఎన్నిసారులు ఆందోళన చేసినా, ఎన్నిసారులు పై అధికారులకు విజ్ఞాపన చేసినా చెరుకు పండించే రైతులకు యివ్వవలసిన బాకీలు రాష్ట్రంలో పంచదార ఫ్యాక్టరీలు చెల్లించడంలేదని కేంద్ర లఘోర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎన్. కె. పాటిల్‌కు ఆంధ్రప్రదేశ్‌లో చెరుకు పండించే రైతులు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి నివేదించడానికి యీనెల మూడవ వారంలో ఆంధ్రప్రదేశ్ పంచదార సంఘం ప్రతినిధి వర్గం ఢిల్లీకి వెళ్లనున్నదని శ్రీ భానాచారి తెలియజేశారు.

మలబద్ధము - మూలవ్యాధి

నిత్య మలబద్ధము మూలవ్యాధిని తేక రక్తమూలమును కలుగజేయును. దీనివలన మూలము లోపల దానియుట్టూ ఉండే శిరలు వాచిపోవును. వొప్పుగా వుండుటచే మల విసర్జనము ఎక్కువ ప్రయాసము కష్టముల్ కూడియుండును. మలబద్ధము మరింత ఎక్కువౌతుంది. దాంతోపాటు మూలవ్యాధి ముదిరి భరింపరాని వొప్పితో మగళ్ళు వీర్యడతాయి. కాబట్టి మూలవ్యాధి వల్ల కష్టే శ్రీవమైన బాధ, కష్టము నివారి ఆయితే మలవిసర్జనం సుఖాయాసం కౌతుంది. హెదంజా చేసే వనేది. ఇది వెంటనే వొప్పిని, పురదను నివారించును. విడువకుండా వాడితే మూలము ప్రశ్నార్థిగా ముడుచుకొనిపోయి శంకుకుదిరి పోవును. ప్రపంచ్ది చెందిన జర్మన్ తయారీ మూలవ్యాధి నివారిణి. హెదంజాలో తిమ్మి రెక్కలను చేయగల నుండుటలేదు లేదు. మరియు వ్యర్థములను బయిబు చేయును. ఉపయోగము అతి సులభము. ప్రతి ప్యాకెట్‌లోను ఉపయోగ విధానపు సూచనలు ఒకప్లాస్టిక్ గొట్టంతోసహా సన్నలు చేయబడును. మీ మూలవ్యాధి సమస్యకు ఉత్తరము హెదంజా చేజే హెదంజాను వాడండి. భద్రము హెదంజా ఇండియాలో తయారవుతుంది.

DZ-952.

పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నది, మీ కళత్రానికి సంతాన సౌఖ్యము గురించిన్నీ మీరు తెలుసుకోవాలనుకుంటే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్ట మగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుటకే, మీ వివరములున్నూ, కుటుంబానికి సంబంధించిన విషయాలన్నీ వ్రాసి పంపుము.

ప్రతిశ్రీ శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీరు గుణించి మీరు కార్డు వ్రాసిన లేదా లగాయతు 12 మాసములలో మీ ఆరోగ్యము, లాభము, జీవితమార్గము, ఏ వ్యవహారము మీకు జయము కలుగుట, ఏ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, వార్తలు, ఆరోగ్య విషయము, గర్భదోష గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మీవారితో వ్రాసి రు 1—25 లకు న్యూతము వి. పి. గా పంపగలము. వి. పి. ఛార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములకు మా పూర్తి పైన పంపబడును. మేము పంపిన బోగట్టా మీకు తృప్తిగా నుండని మొదట పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ ఆడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City

ఎలక్ట్రిక్ మోటార్లలో ఏరకం కావాలన్నా క్రాంప్టన్స్‌ను కనుక్కోండి



ఫ్రాక్షనల్ హార్స్‌పవర్ నుండి 250 హెచ్. పి. వరకూ — 40 రకాల సైజులలో — అయా, అవసరాలనుబట్టి వాటికి తగిన రూపాలలో పనతులతో — మీరు ఏ పనికి ఎలాటి యంత్రం కావాలనుకుంటే అక్కరాల అలాటిది క్రాంప్టన్స్‌లో దొరకుతుంది. మీకు కావలసింది నిర్ణయించి ఎన్నుకోవడంలో మేము అన్నివిధాలా తోడ్పడగలము. కొత్తతరహా పనులకు వినియోగించే ప్రత్యేక యంత్రాల విషయంలో, నిపుణులైన మా ఇంజనీర్ల సలహా, సహాయ సహకారాలూ మీరు కోరినపుడల్లా లభిస్తాయి.

విద్యుచ్ఛక్తి రంగంలో ఎనభై ఏళ్ల అనుభవం పడగట్టి ఆయా సమస్యల సాధక బాధకాలూ వాటికి ఉపాయాలూ కనిపెట్టారు క్రాంప్టన్‌పార్కిన్‌సన్‌వారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసేవారిలో వీరే అగ్రగణ్యులు —

మీరు ఏమికొనవలసినా ఈక్రింది చిరునామాకు వ్రాయండి:

ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

హెడ్ ఆఫీసు: సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు — 1

బ్రాంచిలు: బెంగుళూరు — కోయంబత్తూరు — మధుర — నిజామాబాద్ — విజయవాడ

మీరు క్రాంప్టన్ మోటార్లే కొనాలనడానికి ఎన్ని చెప్పతగ్గ 4 ముఖ్య కారణాలు:

1. 80 ఏళ్ల అనుభవాన్ని కాచి వడబోసి గడించిన పనివాడితనంతో తయారైన యంత్రాలు కావడం.
2. అత్యంత శ్రేష్ఠమైన వస్తువులనే వాడడం; నిర్మాణంలో ప్రతి ఘట్టంలోనూ పరీక్షించేసి కట్టుదిట్టంగా రూపొందించడం —
3. ఒక్కొక్క విధమైన కార్యానికి ప్రత్యేక విధానంలో మోటారు నిర్మించడం — అంటే వరుసలు ఎత్తే క్రేన్ వంటి యంత్రాలకు 'కెఆర్ఎన్;' మైదా స్టార్టింగ్ టార్క్ యంత్రాలకు 'టార్క్' మోటార్లు; వస్త్ర పరిశ్రమలో యంత్రాలకోసం 'లూమ్', 'బెస్ట్‌టార్క్' మోటార్లు ఉన్నాయి.
4. మీరు కొన్న మోటారు ఎల్లకరబడి నిరాటంకంగా పనిచేసేట్టు చూడడానికి సర్వీసింగ్ వసతులు ఉండడం.

IWT/CEM/1455

ఈ సుందరి జై సబ్బే వాడుతుంది...
మీరున్నూ ఎందుకు వాడకూడదు?

జై సబ్బువల్ల సొగసు మీ సొమ్మే.... ఎంతో మృదు మైనది: కోమలదాయకమైనది. మనోల్లాసకర మైన పరిమళంగలది, ఇంకా, శరీర సౌందర్యంకోసం బాలామేలైనది. సర్వదా జై.... సబ్బు వాడండి.

టూటా ఉత్పత్తి. TJY-5

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd No A 342
ANDHRA PRABHA, CHITTOOR
సంపుటి 24 — సంచిక : 251
6 పేజీలు వెల 7 నయాపైసలు
చిత్తూరు : మంగళవారం
12-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

విదేశాలలో భారతీయుల తుది కోర్కె

అలహాబాద్, సెప్టెంబర్ 11—ప్రాణావసానసమయాన్లో విదేశాలలో ఉండిన భారతీయులు తమ తుది కోర్కెగా, తమ అస్థికలను త్రివేణీ సంగమంలో కలపవలసిందని చెప్తూ ఉన్నవారికి చెప్పి ప్రాణాలు వదులుతూండటం పరిపాటిగా జరుగుతున్నదట. అలహాబాద్ మానవ సేవక సమాజం వారు ఈ సంవత్సరారంభం నుండి ఇప్పటివరకు పదునాల్గురు ప్రవాసీ భారతీయుల అస్థి శేషాలను త్రివేణీ సంగమంలో కలిపారట.

'బెర్లిన్ సమస్యపై ప్రాక్పశ్చిమ నాయకుల సమావేశం సంభవమే!'

బెల్‌గ్రేడ్ రష్యా పర్యటన ముగించుకొని ఢిల్లీ చేరిన నెహ్రూ భావం

బెర్లిన్ సమస్యకోసం యుద్ధం, అర్థంలేనిపని అని వ్యాఖ్య

ఢిల్లీ, సెప్టెంబర్ 11—

"బెర్లిన్ సమస్యపై ప్రాక్పశ్చిమ నాయకులు ఉభయులూ తప్పక సమావేశమై సంప్రదింపులు జరుపగలరనే నేను గాఢంగా విశ్వసిస్తున్నాను" అని భారత ప్రధాని నెహ్రూ బెల్‌గ్రేడ్, రష్యా పర్యటనల కార్యక్రమాలను ముగించుకొని టాష్కెంటునుండి విమానంలో ఈ ఉదయం ఢిల్లీ చేరుకోగానే, పాలం విమానాశ్రయంలో విలేఖరులతో అన్నారు

ప్రధాని నెహ్రూ విలేఖరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఈ కొన్ని విషయంలో అభిప్రాయ భేదాలపై ప్రపంచ యుద్ధం సంభవించటం తనకు చాలా అభూత విషయంగా స్ఫురిస్తుంది అని అన్నారు

'ప్రపంచ పరిస్థితులపై స్థూలంగా వ్యాఖ్యానిస్తూ, బెల్‌గ్రేడ్ సమావేశానికి పూర్వం ప్రపంచపరిస్థితులు అతి విషమంగా ప్రమాదభూయిష్ఠంగా కనబడ్డాయనీ అప్పటికన్నా ఇప్పుడు కొంచెం నయమే అయినా ... ఇంకా క్లిష్ట మొనర్చేది ఏంజరుగుతుందో చెప్పలేమనీ ప్రధాని నెహ్రూ అన్నారు

'పరిస్థితి చాలా కష్టంగా సంఘర్షణా వేష్టితంగా ఉన్నదని చెప్పటయే నిజానికి చేరువ అనుకుంటాను' అని శ్రీ నెహ్రూ అన్నారు

మాస్కో ప్రజల భావనా వైఖరి

మాస్కోలో జర్మనీ సమస్యను బెర్లిన్ సమస్యనూ సంప్రదింపులద్వారా పరిష్కారం చేసుకొందామన్న భావం వాతావరణంలో ఎక్కువగా ద్యోతక మవుతున్నదా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు —"ఏభావానికి అక్కడి ప్రజలలో ఎక్కువ ప్రాముఖ్యం వస్తున్నదో అనే భావ వైఖరిని కనిపెట్టడం చాలా కష్టం. అట్టి కళాకళలు లన్నీ ప్రజలలో వస్తూ పోతూ వుంటాయి స్థిరంగా నిలిచేవి, యథార్థంగా జరిగే విషయాలు మాత్రమే. వాటటుకు నాకు అక్కడివారు పెద్ద ఉద్రేక సంరంభాలలో ఉన్నట్లేమీ కనపడ లేదు అని శ్రీ నెహ్రూ అన్నారు. "బెల్‌గ్రేడ్ సమావేశానంతరం, బెర్లిన్ సమస్య విషయం మాస్కోకు వెళ్లాక చూస్తే, అక్కడ ఏదృక్పథంలో మీకు కనిపించింది" అని ఒక విలేఖరి అడిగారు

'అక్కడనుండి చూచినా విషమపరిస్థితి ...

... విషమం కాక తప్పదు. కాని సమస్య పరిష్కారమే అని నా భావం.

జర్మనీ సమస్య పరిష్కారానికి అగ్రరాజ్యాల నాయకులు కలుసుకోవాలనే సూచన జరిగింది. ఇంత వరకూ సమావేశం ఏర్పాటు ఏమీ జరుగలేదు. కాని కలుసుకొంటారనే నేను భావిస్తున్నాను." అని నెహ్రూ అన్నారు.

"బెర్లిన్ సమస్యపై సమాధానంపడేందుకు మార్గం మీకు ఏదైనా కనపడిందా" అని ఒక విలేఖరి అడిగారు.

"ఆమార్గంవారే (అగ్రరాజ్య నాయకులే చూచుకోవాలి,) ఈ కాస్త విషయానికిగాని విషయంలో భేదాభిప్రాయంగాని యుద్ధం చేస్తారంటే అతి విపరీతంగా—అనిపిస్తుంది". అని ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రశ్న: సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పాటవ పరీక్షలు విరమించే అవకాశం ఉన్నదా.

నెహ్రూ: ఈ ప్రయోగాలు తనకే బాధాకరంగా ఉన్నట్లు కృశ్చేవ్ తన భావాన్ని బహిరంగంగా వెలిబుచ్చారు. పరిస్థితులు అనుకూలిస్తే విరమించుకోవాలనే ఆయన భావిస్తున్నారు.

ప్రధాని కృశ్చేవ్ అనుకుంటూ, లేక రష్యన్ ప్రభుత్వమూ, కొంత కాలంక్రితం అణ్వస్త్ర పాటవ పరీక్షలపై ఒక సుదీర్ఘ విజ్ఞాపనను చేస్తూ, ఒక ప్రకటన చేసింది. జెనీవా సమావేశంలో ఈ విజ్ఞప్తిని చదివి, సమావేశం రికార్డులలో చేర్చవలసిందని కోరారు. ఇది సోవియట్ రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలు ప్రారంభించిన రెండు రోజుల తర్వాత గాబోలు జరిగింది.

ప్రశ్న: బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్య సమావేశ ప్రభావం కృశ్చేవ్‌పై ఎల్లాపని చేసిందంటారు?

(మిగత 2 వ పేజీలో)

తాష్కెంట్ నుండి ఢిల్లీకి పయనం

తాష్కెంట్, సెప్టెంబర్ 11—భారత ప్రధాని నెహ్రూ నేడు ఉదయం తాష్కెంట్ నుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. తాష్కెంట్ విమానాశ్రయంలో ఆయనకు ఉజ్బెక్ ప్రజలు ఘనంగా వీడ్కో లిచ్చారు.

ఉజ్బెక్, భారతదేశాల శతాబ్దాల సంబంధాని ఆయనకు జ్ఞాపకంచేసిన ఉజ్బెక్ నాయకులు ఆయనను పూలమాలతో గౌరవించారు. పుష్పగుచ్ఛాలు సమర్పించారు. పుష్ప వర్షం కురిపించారు.

విమానాశ్రయంలో ఉజ్బెక్ ప్రధాని ప్రధాని నెహ్రూకు వీడ్కోలు చెబుతూ, ఆయన సోవియట్ దేశానికి వచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ, ఆయన రాక సోవియట్, భారత ప్రజల పరస్పర భావాలు ఇతోధికంగా గ్రహించడానికి, శాంతికి తోడ్పడ గలదని అన్నాడు.

... నాకు సంతోషమైంది అని అన్నాడు.

భారత, సోవియట్ ప్రజలమధ్య ఏర్పడిన సత్సంబంధాలకు తను చాల సంతోషించుతున్నానని, అవి అభివృద్ధి కావాలని కోరుతున్నానని అన్నారు.

అంతకు ముందు ఉజ్బెక్ పత్రికా రచయితల గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచ పరిస్థితి క్లిష్టంగాను, ప్రమాదభరితంగాను అయిందన్నారు. శాంతి చెక్కుచెదరదని, యుద్ధం రాదని అందరూ ఆశిస్తున్నారని అన్నారు.

తన సోవియట్ పర్యటన విశేషాలను గురించి ప్రశ్నించగా, సోవియట్‌లో తాను ముందు వచ్చినప్పటికన్నా చాల అభివృద్ధి కనిపిస్తున్నదని, పెరిగే వాతావరణమే వుందని సమాధానం చెప్పారు.

తాష్కెంట్‌నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఆయన టి. యు—104 విమానం హిమాలయ పర్వతశ్రేణిమీదుగా వెళ్ళుతుండగా, సూర్యకాంతికి మిరుమిట్లు గొలిపే మంచు కప్పిన హిమగిరి శిఖరాలు ఎంతో మెప్పుబడ గొల్పాయి.

ఢక్కాలోని పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం కర్నల్ భట్టాచార్యను వేగుల నేరంపై విచారణ జరుపుతున్నది. శ్రీ భట్టాచార్య (తెల్ల చొక్కా) న్యాయస్థాన భవనంలో ప్రవేశిస్తున్నారు

కాంగ్రెసులోని మాజీ సోషలిస్టు సభ్యులు

హెచ్చుగా కాంగ్రెసు టికెట్లు మంజూరు చేయాలని శ్రీ సంజీవరెడ్డికి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 11—

కొత్తగా కాంగ్రెసులో చేరిన సోషలిస్టుపార్టీ సభ్యులు సామ్యవాద వ్యవస్థ స్థాపనకు హెచ్చుగా సహకరించినందున జిల్లా, మండల కాంగ్రెసు సంఘాలు, సమితుల సిఫార్సులతో నిమిత్తం లేకుండా హెచ్చుగా కాంగ్రెసు టికెట్లు మంజూరు చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

మాజీ సోషలిస్టులు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో ఇట్లా వుంది: సోషలిస్టువర్గాలు కొత్తగా కాంగ్రెసులో చేరినందున జిల్లా తాలూకా, మండల కాంగ్రెసు సంఘాలలో హెచ్చు పలుకుబడిలేదు. కాని సోషలిస్టు సభ్యులు చాలావరకూ నాయకులుగా వున్నందున రాజకీయంగా వారు హెచ్చుగానే కృషి చేశారు. సామ్యవాద వ్యవస్థ స్థాపనకు కాంగ్రెసు సంస్థద్వారా సేవ చేయాలనే సంకల్పంతో ...

(మిగతా 2 వ పుటలో)

ఖైరాఘర్‌లో 200 గృహాలు విచ్ఛిన్నం

రాయపూరు, సెప్టెంబర్ 11—అధిక వర్షాల ఫలితంగా ఖైరాఘర్‌లో 200 గృహాలు కూలిపోయినవి. వెయ్యిమంది నిర్వాసితులైనారు. బిలాస్‌పూరులో నిన్న ఒక గృహం కూలి 14 సంవత్సరాల బాలుడు చని పోయాడు. గత కొద్ది రోజులుగా జిల్లా ...

చీనాబ్ నదిలో 17 మంది మృతి

పంజాబీసుబా సమస్య:

"విదేశీయుల మధ్యవర్తిత్వం కావాలనడం వెకిలితనం"

తారాసింగ్ సూచనపై ఢిల్లీకి రాగానే, ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

ఢిల్లీ, సెప్టెంబరు 11—

"పంజాబీసుబా సమస్యపై విదేశీయులెవ్వరో మధ్యవర్తిత్వం వహించాలని మాస్టర్ తారాసింగ్ చేసిన సూచన వెకిలితనంగా కన్పిస్తోంది" అని ప్రధాని నెహ్రూ నేడు పాలం విమానాశ్రయంలో దిగగానే విలేఖరుల ప్రశ్నకు సమాధానమిచ్చారు.

... తెలిసినవిగాదట "భారత ప్రభుత్వ వ్యవహారాలలో విదేశీయ మధ్యవర్తిత్వాలను మేము పెట్టుకోము. అది చాలా హాస్యాస్పదం" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

మొగలుల కాలపు స్థితి మళ్ళీ వచ్చింది

సిక్కులకు తారాసింగ్ ప్రబోధం

నిన్న అమృతసర్‌లో "అమావాస్య" సర్వదిన సందేశంలో సిక్కుజాతికి మొగలుల కాలంనాటి పరిస్థితులు తిరిగి సంభవించాయని, ...

(మిగతా 2 వ పుటలో)

బాబూజీ....

"ఆ వినోబాబావే మూటావాళ్ళు వచ్చి మన క్యాలెండరు కాస్తా పట్టుకుపోయారు దాంట్లో ఈ నెల పాల లెక్క అంతా వ్రాసి ఉంచాను!"

"సుస్థిర శాంతి సాధనే భారత రష్యాల తొలి కర్తవ్యం"

నెహ్రూ కృశ్చేవ్‌ల సంయుక్త ప్రకటన: నిరాయుధీకరణ తప్పదని పునఃకథనం

ఢిల్లీ, సెప్టెంబరు 11—

భారత, సోవియట్ ప్రభుత్వాలు సుస్థిర శాంతిసాధనే తొలి కర్తవ్యమని భావిస్తున్నాయని ఉభయదేశాల ప్రధానులు శ్రీ నెహ్రూ, శ్రీ కృశ్చేవ్ నేడు పునరుద్ఘాటన చేస్తూ, సంయుక్త ప్రకటన చేశారు.

అంతర్జాతీయ సంబంధాలలో ప్రమాదకరమైన మార్పు రావడాన్నిబట్టి ప్రస్తుతం ఈకర్తవ్యం అన్నిటికన్నా ముఖ్యమని ఈ సంయుక్త ప్రకటన స్పష్ట పరచింది.

ఉభయదేశ ప్రధానులు మాస్కోలో చర్చలు జరిపిన తర్వాత ఈ సంయుక్త ప్రకటన నేడు వెలువడింది.

1600 పదాల ఈ సంయుక్త ప్రకటన, మాస్కో, ఢిల్లీ నగరాలనుంచి ఏకకాలంలోనే వెలువడింది. దీనిలో ఇలా ఉంది:

"ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితిలో శాంతిరక్షణకు ముఖ్యమైన హామీ వివిధ దేశాల మధ్య ఉద్రిక్తత కలిగించే అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి దృఢనిశ్చయంతో చేసే ప్రయత్నాలే. జర్మనీ సమస్య, నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షలు వంటి ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను ఉభయ ప్రధానులూ చర్చించారు. ఆ సందర్భంలో త్వరలో జరుగబోయే మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిరాయుధీకరణ విషయమై స్పష్టమైన, అందరూ ఆమోదించగలిగిన తీర్మానాన్ని ఆమోదించగలదని సోవియట్ ప్రధాని ఆశాభావం ప్రకటించాడు.

"సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణను అమలుపరచడం ప్రస్తుతం అత్యవసరమని ...

"సోవియట్ ప్రభుత్వం గత్యంతరంలేక అణ్వస్త్ర పాటవ పరీక్షకు పూనుకోవలసి వచ్చిందని, అణ్వస్త్రాల నిషేధానికి ఒడంబడిక కుదుర్చుకోడానికి ప్రస్తుతం ఇదే సాధ్యమైన మార్గమని సోవియట్ ప్రధాని తెలిపారు.

"నిశ్చితమైన అంతర్జాతీయ నియంత్రణ కింద సంపూర్ణ నిరాయుధీకరణ నేడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య అని ప్రధాని నెహ్రూ ఏకీభవించాడు. ఈ విషయమై మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఇదివరకే తదనుగుణమైన తీర్మానాలు ఆమోదించిన సంగతి కూడా ప్రధాని నెహ్రూ కృశ్చేవ్ దృష్టికి తెచ్చాడు.

"భారత ప్రభుత్వమూ, భారత ప్రజా అణ్వస్త్ర పరీక్షలను ఎల్లప్పుడూ ప్రతిఘటించారని ఆయన తెలిపాడు.

"అంతట సోవియట్ ప్రధాని ఏ పరిస్థితిలో అణ్వస్త్ర పరీక్షను తాము పునః ప్రారంభించవలసి వచ్చిందో వివరిస్తూ, సోవియట్ యూనియన్ పాశ్చాత్య దేశాలు ఆయుధాల పోటీ చేస్తూ, అంతర్జాతీయ పరిస్థితిని ఉద్రిక్తపరచటం మూలంగా ఆత్మరక్షణకోసం విధిలేక ఈ చర్య తీసుకోవలసి వచ్చిందని అన్నారు. జర్మనీ శాంతి ఒడంబడికను త్వరలో ముగింపడంకోసం పాశ్చాత్య దేశాలతో సంప్రతింపులకు సోవియట్ యూనియన్ సిద్ధంగా వుందని కూడా ఆయన ...

... చేయాలనే భారత ప్రజల వాంఛను కృశ్చేవ్ ప్రశంసించాడు. వలసతత్వం ఏ రూపంలో వున్నా ముఖ్యంగా—అంగోలాలోను, ఇతర రత్రాను పోర్చుగీస్ వలస పరిపాలకుల చర్యలను దృఢనిశ్చయంతో ఖండించాలని కృశ్చేవ్ అన్నారు.

"ఉభయ ప్రధానులూ తమ స్వయం నిర్ణయాధికారానికి, ప్రాదేశికాధికారాలకూ పోరాడుతున్న అల్జీరియా ప్రజల పట్ల సానుభూతి ప్రకటించారు.

(మిగతా 2 వ పేజీలో)

పోర్చుగల్ వలసతత్వం

భారీ అణ్వస్త్రాల ప్రయోగ పరీక్షలు

నేడు రష్యాచే రెండు సూపర్ బాంబుల ప్రేలుడు

వాషింగ్టన్, సెప్టెంబరు 11—

రష్యా నేడు ఉదయం కొన్ని కోట్ల టన్నుల డైనమైట్ ప్రేలుడు శక్తిగల భారీ అణ్వస్త్రాలను రెండింటిని ఉత్తర ధ్రువ సముద్రంలో గాలిలో పేల్చింది.

నిన్న ఉదయంకూడా మెగాటన్ శ్రేణికి చెందిన ఒక భారీ అణ్వస్త్రాన్ని ధ్రువ సముద్ర ప్రాంతంలోనే రష్యా పేల్చి ప్రయోగ పరీక్ష సాగించింది. ఇప్పటికి మొత్తం ఏడు పరీక్షలు జరిగాయి.

రష్యా ఐదవ అణ్వస్త్రపాటవ పరీక్షను సమీప ధ్రువ సముద్ర ప్రాంతంలో నోవాయా జెమ్లాపద్ద నిన ఉదయం గాలిలో ప్రేల్చినట్లు గత రాత్రి అమెరికా అణుశక్తి సంఘం వెల్లడించింది.

నిన్న పేల్చిన అణ్వస్త్రం మునుపటి వాటి అన్నిటికన్నా పెద్దదట. కొన్ని కోట్ల టన్నుల డైనమైట్‌తో సమమైన ప్రేలుడు శక్తి శ్రేణిలోదని తెలుస్తున్నది. నూరు మెగాటన్నుల (పదికోట్ల టన్నుల) డైనమైట్ ప్రేలుడు శక్తిగల మహోత్తర అణ్వస్త్రాల పరీక్షల సాగిస్తానని రష్యా వెల్లడించి ఉంది.

జపాన్ వాతావరణంలో మార్పు

నిన్న ఉదయం ధ్రువ ప్రాంతంలో ప్రేల్చిన పెద్ద అణ్వస్త్రాల తాకిడి, నిన్న జపాన్ వాతావరణంలో పీడన శక్తిలో మార్పులను తెచ్చినట్లు, జపాన్ అంతటా వాతావరణంలో ఈ మార్పు కన్పించినట్లు టోకియో వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాతావరణంలో ఈ మార్పులు 50 నిముషాలవరకూ ఉన్నవట. రష్యా కొత్తగా ప్రయోగ పరీక్షలు ప్రారంభించాక వాతావరణంలో ఇంత ఉద్ధృతం కనబడింది ఇదే మొదటిసారట.

దిగుమతి నిబంధనల సడలింపు సాధ్యంకాదు

సలహా మండలి సమావేశంలో శ్రీ కె. సి. రెడ్డి వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 11—

ఇకముందు రానున్న దిగుమతి లైసెన్సుల కాలంలో, నిబంధనలను ఇప్పుడున్న వాటిని సడలించే అవకాశం ఏమాత్రం లేదని నేడు దిగుమతుల సలహా మండలి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి తెలియజేశారు.

అంతర్జాతీయ ఆర్థిక నిధి ఇటీవల కొన్ని సదుపాయాలను చేకూర్చినప్పటికీ మన ...

(మిగతా 2 వ పేజీలో)

తిరుపతి పురపాలక సంఘం పెంచిన పన్నుల నిలుపుదల

తిరుపతి, సెప్టెంబరు 11 —

తిరుపతి పన్ను చెల్లింపుదార్ల సంఘంవారు పురపాలక సంఘం అధికం చేసిన ఆస్తిపన్ను వసూలు కూడదని హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేశారు. అధికంచేసిన పన్ను వసూలు నిలుపుచేయవలసినదని హైకోర్టువారు తాత్కాలిక ఉత్తర్వు చేసినట్లు ఇక్కడికి సమాచారం అందినది. (మ. వి.)

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథానికల పోటీ గడువును సెప్టెంబర్ 15 తేదీ వరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు
రెండవ బహుమతి రు. 300 లు
మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

5-10-61 రాజమండ్రీనుండి
సంపూర్ణ
రామేశ్వరయాత్ర
30-10-61 పంచద్వారకలతో
సంపూర్ణ కాశీయాత్ర
వివరములకు :
శ్రీ సీతారాంయాత్రా స్పెషల్
తిరుపతి, చిత్తూరుజిల్లా,

రష్యన్ కిరోసిన్ మరియు
డీసెల్ ఆయిల్
(భారత ప్రభుత్వపు సంస్థవారి యాజమాన్యమున నడుపబడుచున్న సంస్థ)
సరసమైన ధరలకు రెడీ స్టాకునుండి లభించును.
డ్రమ్ములు, డబ్బాలు తెచ్చుకోవలెను.
వివరములకు:—
లక్ష్మీ ఆయిల్ కంపెనీ,
కేరాఫ్ అలంకార్ సినిమాహాలు, విజయవాడ—3
(లేక) :—స్టాకు డిపో,
మొగల్రాజపురం క్వారీ రోడ్డు,
మాచవరం (పోస్టు) విజయవాడ—2.

Press Ads.

అప్పులు
రు. 9,600 ల వరకు స్వంత బాధ్యతలపై అప్పులు పొందండి. వెలసరి వాయిదాలమీద సులభంగా చెల్లించవచ్చును. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
ALORA & CO.,
Machhliwalan, (A.P.) Delhi-6.

మూత్రాశయపు జబ్బు దౌర్బల్యము కలిగించును
35 సం. పై బడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో వీర్యశక్తి దౌర్బల్యముతో నుందురు. వెన్నుపోటు, కీళ్ళనొప్పులు, బాధతో కూడిన మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడుట, కాళ్ళ వాపులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. తలి. జ్వరము కూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుంచి యీ మూత్రాశయపు వ్యాధులకు తెలకొంది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణము నిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా స్వస్థత చేకూరనిచో సైమ్యని సంప్రదించండి.

PUBLIC APPOINTMENTS

RAILWAY SERVICE COMMISSION, MADRAS

Employment Notice No. 10|61|107.

APPLICATIONS are invited for the following posts on the Secunderabad Division of the Central Railway:-

CATEGORY: I—STENOGRAPHER IN SCALE Rs. 130-300: 6 Posts. Age: Between 18 and 28 years on 1-10-1961. Qualifications: Passed Matriculation or its equivalent examination and must hold certificates from recognised Government Institutions in Shorthand and Typewriting. Must have a speed of 100 words per minute in Shorthand and 40 words per minute in Typewriting. Candidates with previous experience as Stenographers preferred. Women candidates are also eligible.

CATEGORY: II — TYPIST IN SCALE Rs. 110-180: 12 Posts. (One Post reserved for SCHEDULED CASTES). Age: Between 18 and 24 years. on 1-10-1961. Qualifications: Passed Matriculation or its equivalent examination and should possess a certificate of proficiency in typewriting granted by recognised Government Institutions and should have a minimum speed of 40 words per minute. Women candidates are also eligible.

CATEGORY: III — APPRENTICE MECHANIC, STIPEND IN SCALE Rs. 55-67, subject to revision (plus usual dearness allowance only during training period of 5 years). 5 Posts. (One Post reserved for SCHEDULED CASTES). Age: Between 15 and 19 years on 1-10-1961. Qualifications: Passed Matriculation or its equivalent examination with Mathematics as one of the subjects. Preference will be given to those who have passed Intermediate Science Examination. Selected candidates should furnish a cash security deposit of Rs. 50|-. (Rs. 25|- only in the case of Scheduled Tribe candidates). No guarantee of employment can be given but, on successful completion of training, the apprentices are likely to be appointed as 'C' Class Chargemen in scale Rs. 205-280 to the extent vacancies are available.

2. The number of vacancies in each category is provisional and may vary according to exigencies.

3. The upper age limit is relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes for all categories. For Categories I and II, it is also relaxable upto 40 years for Reservists and bonafide displaced persons and, in the case of War Service candidates, upto the extent of War Service and subsequent Military Service in continuation of War Service rendered, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates. For Category III, the relaxation in age limit is upto 30 years only.

4. Applications should be on the prescribed form obtainable in person on payment of Rupee One (25 naye Paise for Scheduled Castes, Scheduled Tribes and Displaced Persons) from important Railway Stations and should reach the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, 16|31, ELDAMS ROAD, TEYNAMPET, MADRAS-18, before 5 p.m. on 7-10-1961. Candidates can apply on Application Forms of any of the four Railway Service Commissions (and NOT on Application Forms of Railway Administrations). Application Forms are NOT stocked and sold in the Commission's Office. Candidates must attach to their applications (i) one untouched passport size copy of their recent photograph, duly signed by them, failing which the applications are liable to be rejected; (ii) a statement showing details of previous service and experience, if the applications are for Categories I and II; (iii) a self-addressed and stamped (15 naye Paise) envelope; and (iv) another self-addressed unstamped envelope of oblong size (9 x 4 inches).

5. The number of this Employment Notice and the particular category for which the application is being made should be superscribed on the covers containing the Applications.

6. ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ విదియ
1961 సెప్టెంబర్ 12, మంగళవారం
శుద్ధ విదియ: ఉ. 10-23 గం. వరకు
హస్త సా. 5-44 గం. వరకు
వర్జ్యం: 49-18 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 12, మంగళవారం

శుభస్య శీఘ్రం

ఇదివర కెన్నడో జరగవల సింది విజయవాడ కృష్ణలంకలో గృహనిర్మాణ నిషేధపు టుత్తరువు రద్దుకావడం. ఇంతటనైనా రాష్ట్ర ప్రభుత్వం తన కర్తవ్యాన్ని గుర్తించడమేమి, తదనుగుణంగా సంకల్పించడ మేమి ముదావహం.

ప్రధాన పట్టణంగా రూపొంద డానికి ప్రకృతి విజయవాడకు ప్రసాదించిన సౌకర్యాలు అనేకం. కాగా, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం చేసిన సహాయం గానీ, యితరత్రా జరిగిన పురుష ప్రయత్నంగానీ అత్యల్పం.

కృష్ణలంకలో గృహనిర్మాణం చట్టవిరుద్ధ మన్నప్పుడు ప్రభుత్వం నిషేధపు టుత్తరువులను పట్టుదలతో అమలుజరిపి తొలి ఘట్టంలోనే గృహనిర్మాణాన్ని వారించి ఉండవలసింది.

కాని, దాదాపు నాలుగువేల మందిచే గృహనిర్మాణాన్ని నిరాటంకంగా కొనసాగనిచ్చారు అధికారులు. పది సంవత్సరాల పాటు శాసనోల్లంఘనాన్ని సహించి ఊరుకున్నారు. ఇప్పుడు యిక నిషేధాజ్ఞలను నెమరు వేసుకొనడంవల్ల ప్రయోజనం ఏమాత్రం లేదు.

కృష్ణలంకకు ప్రమాదం సంభవించకుండా కృష్ణానదికి వరద కట్టను నిర్మించే విషయంలో ఉత్పన్నంకాగల ఆర్థిక సమస్యలు అలా ఉండగా, సాంకేతిక ప్రతిబంధకాలు కూడా కొన్ని ఉన్నాయనీ, అందును గురించి ప్రభుత్వం యింత వరకూ యేమీ పట్టించుకొనలేదనీ మాకు తెలుసు.

గృహనిర్మాణంపై నిషేధపు టుత్తరువులను ఉపసంహరించడానికి ప్రభుత్వం నిశ్చయించిందనడమే చాలదు. కృష్ణలంకలో యిళ్లు కట్టుకుని స్థిరపడిపోయిన ప్రజలకు వరదభయం లేకుండా తగిన యేర్పాట్లు చెయ్యడం ప్రభుత్వ కర్తవ్యం.

వరదకట్ట నిర్మాణానికి సాంకేతికమైన ఆటంకాలేవైనా యిప్పటికీ మిగిలి ఉన్నట్లయితే, వాటిని పరిష్కరించడానికి ప్రసిద్ధులైన ఇంజనీరింగు ప్రవీణుల సలహాలను పొందవచ్చు. మనదేశంలో అటిసలహా లభ్యంకాని పక్షంలో, విదేశీనిపుణులను రప్పించి వారి సలహాలను పొందవచ్చు.

ఇంతటనైనా ప్రభుత్వ మీ సమస్యను పరిష్కరించడానికి తలపెట్టినందుకే సంతోషిస్తున్నాము. ఆర్థిక సమస్యలుగానీ, సాంకేతిక ప్రతిబంధకాలుగానీ వరదకట్ట నిర్మాణానికి అడ్డు రాకూడదని ఆశిస్తున్నాము. పట్టణంలో యితర ప్రాంతాలతో పాటు కృష్ణలంక పౌరులకు కూడా సమస్త పౌర సౌకర్యాలు త్వరలో అమరగలవని విశ్వసిస్తున్నాము.

నెహ్రూ - కృశ్చేవ్ సంప్రతింపులు

బెల్‌గ్రేడ్ మహాసభానంతరం ప్రధాని నెహ్రూ మాస్కో వెళ్ళనది ప్రత్యేకించి ఆ సభానిర్ణయాలను పురస్కరించుకుని కాదు. అతని మాస్కో ప్రయాణం అంతకుముందే నిర్ణీతమైనందువల్ల. కృశ్చేవ్ తోడి ప్రసంగాల్లో బెల్‌గ్రేడ్ నిర్ణయాలు కూడా చర్చకు వచ్చినా అవి వారి స్వతంత్రమైన చర్చలలో ఒక భాగం మాత్రమే.

ఇరువురు ఒకరియందొకరికి విశేష గౌరవమున్న రాజ్యాధినేతలు. ప్రపంచం తిరిగి ఒక మహా ప్రళయంలో చిక్కుకొనరాదని మనసారా వాంఛిస్తున్నవారు. కాని, దురదృష్టవశాత్తూ యిటీవల ఆ భయాన్ని యినుమడింపజేసే పరిణామాలు సంప్రాప్తించాయి. భయం నివారించి శాంతి భద్రతలు కల్పించవలసిన ఆవశ్యకత అందుకే యీనాడు మరింత ఎక్కువైంది.

ప్రపంచానికి ప్రళయం తెచ్చిపెట్టినా, శాంతి ఘటింప జేసినా అందుకు కావలసిన శక్తి సామర్థ్యాలు ఉన్నవారు ముఖ్యంగా యిద్దరే—రష్యా ప్రధాని కృశ్చేవ్, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ. భేదాభిప్రాయాలు సమయింపజేసుకొని యిరువురూ రాజీపడనంత కాలం ప్రపంచం రాజుకుంటున్న అగ్నిపర్వతం మీద ఉన్నట్టే. ఏక్షణంలోనైనా అది ఒక్కుమ్మడిగా ప్రేలి సర్వవినాశం కల్పించవచ్చు.

బెల్‌గ్రేడ్ మహాసభ అందుకోసమే 'మహానుభావులారా, మీ రిరువురూ ఎలాగైనా పరస్పరం సంప్రతించుకొని రాజీపడం' డని అర్థించింది. అచట ఆ అభ్యర్థన ఆవిధంగా చేయించినవాడు మన భారత ప్రధానియే కనుక మహాసభ పక్షననే కాక స్వయంగా కూడ అతడు మొన్నటి మాస్కో సంప్రతింపుల సందర్భంలో శ్రీ కృశ్చేవును తదనుగుణంగా అర్థించి ఉండడం సహజమే.

మరి, ఫలితం యేమైందని అడిగితే, అది అంత తేలిగ్గా సమాధానం చెప్పడానికి వీలైంది కాదు. ఇకముందు జరుగగల పరిణామాలను బట్టి అది నిర్ణయించవలసి ఉంటుంది. ముఖ్యంగా బెర్లిన్ సమస్య మీదనే యిటీవలి సంఘర్షణ చెలరేగింది కనుక, ఆ సమస్యా పరిష్కారానికి కృశ్చేవ్ కెన్నెడీలు యేవిధంగా రాజీ పడతారనేదే యిప్పుడు తేలవలసిన విషయం.

నెహ్రూ ప్రధాని యీ సూచన అయినా ఎందుకు చేయవలసి వచ్చిందని ప్రశ్న రావచ్చు. కృశ్చేవ్, కెన్నెడీల మధ్య బయలుదేరిన సంఘర్షణ యీనాడు తెంపులేని ఒక విషచక్రంగా తయారయిందని ఎల్లరికీ తెలిసిందే. ఈ విషచక్రాన్ని భేదించడానికి నెహ్రూ సూచనను అనుసరించడం తప్పితే వేరొక ఉపాయం కనిపించడం లేదు. పశ్చిమ రాజ్యాలకు కొంచెం అప్రియంగా ఉండేదైనా అందుచేతనే నెహ్రూ యీ చిన్న సూచన చేయవలసి వచ్చింది. వ్యావహారికంగా ప్రస్తుతం రెండు జర్మనీలను గుర్తించడం ద్వారానే క్రమేణా ముందు ముందు జర్మనీ ఏకీకరణకు సాధన విధానాలు ఆలోచించి నిర్ణయించడం అవసరం.

అయితే, యింతమాత్రాన నెహ్రూ రెండు జర్మనీల ప్రాతిపదికపై కృశ్చేవ్ కోరుతున్నదంతా సమర్థిస్తున్నట్టు కానేరదు. రెండు జర్మనీలకూ అన్ని రాజ్యాల నుంచి వేర్వేరుగా రాయబారులను పంపే యేర్పాటు జరగాలనీ, మిత్రరాజ్య సమితిలో రెండింటికీ విడివిడిగా సభ్యత్వా లుండాలనీ శ్రీ కృశ్చేవ్ కోరుతున్నాడు. ఇది ముందుముందు జర్మనీ ఏకీకరణకు అనుకూలమైన పద్ధతి కాదు.

రాజీపడే మార్గాన్ని బెల్‌గ్రేడ్ మహాసభ యేమీ సూచించలేదు. కృశ్చేవ్, కెన్నెడీలకే ఆ నిర్ణయాన్ని వదలివేసింది. ఎలాగైనా రాజీ పడాలన్న దృఢనిశ్చయం ఉంటే, ఏదో ఒకదారి దొరక్కపోదు. కాని, ప్రధాని నెహ్రూ వ్యక్తిగతంగా ఒక చిన్న సూచన చెయ్యడం మాత్రం జరిగింది — రెండు జర్మనీలు ఉన్నవనే వాస్తవిక పరిస్థితిని గుర్తించి ముందుకు సాగడం ప్రయోజనకారిగా ఉంటుందని. ఇది రష్యాకు కొంత అనుకూలంగానూ, పశ్చిమ రాజ్యాలకు అననుకూలంగానూ ఉండేమాట.

జర్మనీని శాశ్వతంగా విడగొట్టే పద్ధతిలో శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదనలున్నా, యిప్పటి వాస్తవిక పరిస్థితిని యేమాత్రం గమనించని ధోరణిలో శ్రీ కెన్నెడీ ప్రతిపాదనలున్నా, యీ విషచక్రం భేదించబడదు. సంఘర్షణ అంతకంతకు తీవ్రతరమై ప్రపంచోపద్రవ భయం యినుమడించి తీరుతుంది. అయితే, నెహ్రూ కృశ్చేవులు యీ విషయాలన్నీ అరమరిక లేకుండా కూలంకషంగా చర్చించుకున్నారు గనుక, నెహ్రూ అభిప్రాయాల ప్రభావం కృశ్చేవ్ కెన్నెడీల రాజీ సంప్రతింపులపై ప్రసారించి రాజీ కుదుర్చుకోడానికి సహాయకారి కావచ్చు.

నెహ్రూ, కృశ్చేవుల సంప్రతింపుల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటన ఉభయుల శాంతి కాముకత్వాన్నే ఉద్ఘాటిస్తూ ఉన్నది. సుస్థిర శాంతి సంస్థాపన యీనాటి ముఖ్య కర్తవ్యంగా యిరువురూ భావిస్తున్నారు. సరియైన కట్టుదిట్టాలతో సమగ్రమైన ఆయుధవిసర్జనం సాధించాలన్న ఆశయం యిరువురికీ సమానం. అయితే, అణ్వస్త్ర పాటవ పరీక్షలను నెహ్రూ హర్షించలేదు. దక్షిణాఫ్రికా, అంగోలా, అల్జీరియా, గోవా మున్నగు సమస్యలపై నెహ్రూ, కృశ్చేవులు ఏకాభిప్రాయం ప్రకటించారు. రష్యా భారతదేశాల దృఢమైత్రి ప్రత్యేకంగా చాటబడింది. కాని, యింతమాత్రాన యేమి ప్రయోజనం? రాజీ కెన్నెడీ, కృశ్చేవులకు కుదిరిందన్న శుభదినం రావాలి. అప్పుడది ప్రపంచానికంతకూ పండుగ.

ఢిల్లీకి నెహ్రూ ఆగమనం

(1 వ పేజీ తరువాయి)

నెహ్రూ: అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆయన ఆపివేయటం విషయం ఆయన ఏమీ చెప్పలేదు. ఇక సమావేశం కృశ్చేవ్ మనస్సుపై ఎలా పనిచేసిందో నేను నిర్ణయించలేను.

"నేనూ, ఘనా అధ్యక్షుడూ, బెల్‌గ్రేడ్ సమావేశ విజ్ఞప్తిని ప్రధాని కృశ్చేవ్‌కు అర్పించాం. స్వీకరించమని గాని తిరస్కరించమని గాని మేము కోరలేదు. ఉత్తరం అందించాము. కృతజ్ఞుడఅంటూ ఆయన పుచ్చుకొన్నారు." అని ప్రధాని నెహ్రూ మరొక ప్రశ్నకు కూడా సమాధానం తెలిపారు.

ప్రశ్న: ఇప్పుడు వాషింగ్టన్ ప్రయాణం ఏమైనా కొంచెం ముందుకు జరుపుకొంటారా?

నెహ్రూ: అందుకు ప్రత్యేకంగా నాకు ఏమీ కారణం కనబడటం లేదు.

విలేఖరి: బెల్‌గ్రేడ్ సమావేశం కొన్ని కొన్ని వర్గాలకు ఆశాభంగం కల్గించింది.

నెహ్రూ: ఏ రకం వర్గాలకు ఆశాభంగం కల్గించిందో నాకు తెలియదు. అల్లాంటి సమావేశంలో ఏవో అద్భుత ఫలితాలు కల్గుతాయని ఆశించరాదు. కాని సమావేశాన్నిసమావేశం దృష్ట్యా చూస్తే, విజయవంతమైనదనే నాభావం".

మాస్కోలో చైనా నాయకుడు మావోసే టుంగ్ కూడా ఉన్నారన్న వార్త పూర్తిపొరపాటు అని అనుకొంటానని ప్రధాని నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కృశ్చేవ్ - కెన్నెడీ సమావేశం

పంజాబీ సుబా...

(1 వ పేజీ తరువాయి)

వైనవారని ఆయన భావిస్తున్నట్లు విదితమౌతున్నది. సిఖ్ఖులకు బలం చేకూరకుండా చూడాలని, ముందు ఎప్పుడో బలం చేకూర్చుకొని వారు పోరాడితే ఎదిరించటం కాకుండా ముందే వారి వెన్ను విరగగొట్టి అణచివేయాలని నెహ్రూ చూస్తున్నట్లున్నారు.

"ఆత్మ గౌరవంకోసం పోరాడవలసిన దుస్థితి సిఖ్ఖుల కేర్పడింది. ఇంకా మనలో ప్రాణం ఉండగానే ఆత్మ గౌరవం ఉండగానే ఇప్పుడే ఎందుకు పోరాడరాదు" అని తారాసింగ్ సందేశంలో తెలిపారు.

మొగలు సామ్రాజ్య కాలంనాటి పరిస్థితులే ఈనాడు తిరిగి సిఖ్ఖులను ఎదుర్కొంటున్నాయి. లేచి నడుములు కట్టండి. దీర్ఘకాలం శాంతియుతంగా పోరాడేందుకు సిద్ధం కండి" అని తారాసింగ్ ప్రబోధించారు.

"ధర్మం మనపక్షాన ఉన్నది. సర్వ ప్రపంచమూ పెక్కుమంది హిందువులూ, భారతీయులూ కూడా మనపక్షాననే ఉన్నారు" అని తారాసింగ్ హెచ్చరించారు.

వైద్యుల ప్రకటన

మాస్టర్ తారాసింగ్ నిన్న నల్గురు వైదులు పరీక్షచేసి చేసిన ప్రకటనలో "ఇటీవల బరువు తగ్గటం కొంత పాలిపోవటమూ చేతులూ కాళ్ళూ వేళ్ళ తిమ్మిరిలు మినహా మామూలు ఆరోగ్యం అంతా బాగానే ఉన్న" దని ప్రకటించారు. బరువు 145.5 పౌనులు నాడి నిముషానికి 54 సార్లు, రక్తపుపోటు 154—40, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు నిముషానికి 22 ఉన్నవని వైద్యులు ప్రకటించారు.

సూర్య దేవ్

శ్రీ సూర్యదేవ్ పరిస్థితి చాలా ఆందోళనకరంగానే ఉన్నట్లు వైద్యులు ప్రకటిస్తున్నారు. పంజాబీసుబా ఇస్తే తిరిగి ఉపవాసం ప్రారంభిస్తానని స్వామి రామేశ్వరానంద నిన్న ప్రకటించారు.

దిగుమతి నిబంధనలు

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యాభివృద్ధి

శ్రీ డి. పి. కర్మార్కర్ హర్షం

నెహ్రూ కృశ్చేవ్‌ల సంయుక్త ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కువాయత్‌లో అరబ్ సమాఖ్య సైన్యం

చేనేత పరిశ్రమ అభివృద్ధిమార్గం

చీరలు, ధోవతులు ప్రత్యేకించాలని విజ్ఞప్తి

యోగిరాజ్ సూర్యాదేవ్

ఆకాశవాణి

కటాంగా సైన్యం యుద్ధ సన్నద్ధత

త్షోంబే ప్రకటన

ఎలిసబెత్‌విలీ, సెప్టెంబరు 10— సోమవారంలోపుగా కటాంగాను కాంగోలో విలీనం చేయాలని కాంగో కేంద్రప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు లియోపాల్డ్‌విలీ నుండి వచ్చిన అధికార వార్తల దృష్ట్యా, కటాంగా సైన్యాన్ని యుద్ధ సన్నద్ధం చేసి ఉంచామని కటాంగా నాయకుడు మోయిస్‌త్షోంబే చెప్పారు.

కటాంగాపై దాడి జరిగిందంటే, అది సంవత్సరాల తరబడి కొనసాగే యుద్ధంగా మారుతుందనీ, దాని వల్ల ఇరుగున ఉన్న రొడీషియా రాజ్యం ఇరుకున పడుతుందనీ త్షోంబే తెలిపారు.

గతవారం రొడీషియా సమాఖ్య ప్రధాని శ్రీ రాయ్ వెలెన్‌స్కీ కటాంగాలోని సమితి కార్యక్రమాలను విమర్శిస్తూ, త్షోంబేను బలపరుస్తూ ఒక ప్రకటన చేశారు. అది పాఠకులకు విదితమే.

ఈ విషయమై తాను త్వరలోనే ఎలిసబెత్‌విలీలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ ఓ'బ్రియెన్‌ను కలుసుకొన గోరుతున్నానని కూడా త్షోంబే తెలియజేశారు. ఈ రోజు ఉదయం త్షోంబే కాంగో కేంద్ర ప్రభుత్వానికి అందజేసే నిమిత్తం ఒక సందేశాన్ని శ్రీ ఓ'బ్రియెన్‌కు ఇచ్చారు. ఈ సందేశంలోని సమాచారం ఇంకా బహిర్గతం కాలేదు.

ఎలిసబెత్‌విలీకి భారత గూర్ఖాదళాలు

కాంగోలోని ఇతర ప్రాంతాలనుండి సమితి భారత గూర్ఖా దళాలను విమానంలో ఎలిసబెత్‌విలీకి చేరవేశారు.

ప్రస్తుతం ఎలిసబెత్ విలీలోని సమితి శిబిరాలలో 35 వేలమంది కాసాయ్ శరణాగతులు ఉన్నారని శ్రీ ఓ'బ్రియెన్ చెప్పారు.

కటాంగా సమస్య విషయమై అన్నివారూ శాంతియుతమైన పరిష్కారమార్గాన్ని అవలంబించడానికి వీలుగా, కాంగోతో ఆరువేల శాంతి ఒడంబడికను కుదుర్చుకోవడం అవసరమని "ఎస్సార్—డీ—కటాంగా" అనే పత్రిక తన సంపాదకీయంలో వ్రాసింది.

నగరి, సెప్టెంబర్ 8—పుత్తూరు తాలూకాలో ఆగస్టు మాసంలో 11 అంగుళాల వర్షం కురిసింది.

నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, అనంతపురం, కడప మరియు మదనపల్లి

పిలుపు.

మీ వ్యాధులకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని దిగువచోట్ల సంప్రదించండి:

1. హైదరాబాదు:—ప్రతినెల 10వ తేది (ఉ. 10—00 గం. నుండి మ. 1—00 వరకు మరల సా. 4—00 గం. నుండి 7—30 గం. వరకు) 11వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు మరల సా. 4—00 గం. నుండి 6.00గం. వరకు) తాజ్‌మహల్‌హోటల్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 5591.
2. నెల్లూరు:—ప్రతినెల 14వ తేదీ (ఉ.7.30 గం. నుండి మ. 12—30 గం. వరకు) హోటల్ అజంతా, ట్రంకురోడ్డు, ఫోన్ నెం: 100.
3. మద్రాసు:—ప్రతి నెల 14 వ తేది (సా. 4—00 గం. నుండి రా.7—30 గం వరకు) 15వ తేది (ఉ. 7—30 గం. నుండి ఉ. 10—00 గం వరకు) 28 వ తేది (సా. 4—30 గం. నుండి రా. 7—30 గం. వరకు) మరియు 29 వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: నెం.86461.
4. బెంగుళూరు:—ప్రతినెల 16వ తేది (ఉ. 7—30గం. నుండి మ. 12—30గం. వరకు మరల (సా.4—00గం.నుండి రా. 7—30గం. వరకు) మరియు 28వ తేది (ఉ.7—30 గం. నుండి మ. 12—30 గం.వరకు) మద్రాస్ ఉడ్‌లాండ్స్‌హోటల్ 5 సంపంగి ట్యాంక్‌రోడ్, ఫోన్:2161
5. అనంతపూర్:—ప్రతినెల 17 వ తేది (ఉ.10 గం. నుండి సా. 5—00 గం. వరకు) రాయల్ రిప్రైరింగ్ రూమ్స్ బ్రిడి బిల్డింగ్స్, బళ్ళారిరోడ్.
6. కడప:—ప్రతినెల 18 వ తేది(ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు మరియు సా. 3—00 గం. నుండి సా. 5—00 గం. వరకు) మసీన్ హోటల్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.
7. మదనపల్లి:—ప్రతినెల 19వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—00 గం. వరకు) అశోకా హోటల్.

వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు. పై తేదీలను గమనించి ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి. గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణసంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, హిస్టీరియా, బొల్లి, అతిమూత్రవ్యాధి, బోదవ్యాధి, ఫిష్టులా, ఉబ్బసము, మూలవ్యాధి, సైనస్, కంఠసెగ్గె మొదలగు అన్ని వ్యాధులకు.

NAVARATNA KALPA PHARMACY
Jullundur City (India)

ప్రతి జిల్లా ఆస్పత్రికి 250 పడకలు మంజూరు

గ్రామానికి ఒక మందులపెట్టె: తిరుపతి ఆస్పత్రికి 500 పడకలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11— రాష్ట్రంలోని ప్రతిజిల్లా ఆస్పత్రిలోనూ పడకల సంఖ్య 250 కి పెంచాలనీ, ప్రతి గ్రామానికి రూ. 100 విలువగల ఒక మందుల పెట్టెను మంజూరు చేయాలనీ, శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలకు అనుబంధంగావున్న ఆస్పత్రిలో 500 పడకలు ఏర్పాటు చేయాలనీ రాష్ట్రప్రభుత్వం తీర్మానించినట్లు దృఢంగా తెలుస్తూవుంది.

అధికార వార్తలనుబట్టి చూస్తే ప్రస్తుతం భవన వసతి వున్న ప్రతి జిల్లా ఆస్పత్రిలోనూ పడకల సంఖ్య 250 కి పెంచుతారు. ఇదే విధంగా తాలూకా ఆస్పత్రులలో కూడా పడకల సంఖ్య పెంచటం జరుగుతుంది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలకు అనుబంధంగా వున్న కొత్త ఆస్పత్రిలో 500 పడకలు ఏర్పాటు చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 వేల గ్రామాలు వున్నవి. ప్రతి గ్రామానికి రు.100 విలువగల ఒక మందుల పెట్టెను సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినట్లుగా రాష్ట్ర వైద్యశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియజేశారు.

250 పడకలుగల ఒక నూతన ఆస్పత్రిని విజయవాడలో ఏర్పాటు చేయుటం జరుగుతుంది. గుంటూరు జనరల్ ఆస్పత్రిలో అదనంగా 200 పడకలు, కర్నూలు జనరల్ ఆస్పత్రిలో అదనంగా 100 పడకలు, కాకినాడ జనరల్ ఆస్పత్రిలో అదనంగా 150 పడకలు ఏర్పాటు చేస్తారు. నెల్లూరు, రాజమండ్రి, శ్రీకాకుళం ప్రాంతాలలో కొత్తగా ఆస్పత్రుల నిర్మాణం జరుగుతుంది.

తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులలోనూ అంటురోగాలు గల వారికి చికిత్స చేయుటానికి 2 వేలు పడకలు ఏర్పాటు చేస్తారు. హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేసేందుకు ఒక ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. విశాఖపట్నంలో ఒక ఐసోటోపుల ప్రయోగ, చికిత్సశాలను కూడా ఏర్పాటు చేస్తారు.

భారత దేశంలో కోట్లకొద్ది ప్రజానీకానికి ప్రత్యక్ష సేవ చేస్తున్న ఆయుర్వేద, యునానీ వైద్యశాస్త్ర అభివృద్ధికి కేంద్ర ఆరోగ్య విద్యామండలి ప్రత్యేక శ్రద్ధ చూపాలని హైదరాబాదులోని దేశీయ వైద్య విద్యార్థులు ఒక విజ్ఞప్తి చేశారు.

దేశీయ వైద్యంపై ప్రభుత్వ ఆదరణ తగ్గినా, ప్రాచీన ఔన్నత్యం పోలేదనీ, దేశీయ వైద్యాభివృద్ధికై ప్రతి రాష్ట్రంలోనూ ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలనీ, పౌకగా వైద్య చికిత్స జరిగేందుకు సమన్వయ ఆస్పత్రులు ఔషధశాలలు ఏర్పాటు చేయాలనీ విద్యార్థులు కోరారు.

దుర్గాపూర్ ఉక్కు కార్ఖానా నమూనా

లండన్, సెప్టెంబర్ 11—భారతదేశం పశ్చిమ బెంగాలులోని దుర్గాపూర్‌లో కొత్త ఉక్కు కార్ఖానా నమూనాను ఇక్కడ ప్రదర్శించారు. ఢిల్లీలో జరిగే భారత పరిశ్రమల సంతకు దీనిని పంపుతారు. భారతదేశంలో ప్రభుత్వం తరపున మూడు ఉక్కు పరిశ్రమలను నిర్వహిస్తున్న హిందుస్తాన్ ఉక్కు కర్మాగారం ఆధ్వర్యాన ఈ నమూనాను ప్రదర్శిస్తారు. ప్రదర్శన నవంబర్ 15 నుంచి ఎనిమిది పది వారాలపాటు ఉంటుంది.

ప్రదర్శనానంతరం నమూనాను దుర్గాపూర్‌కు పంపి ఇంకా అభివృద్ధి పీర్లను గురించి యోచిస్తారు.

ఆంధ్ర ఋణపత్రాలలో మిగిలినవాటి బట్వాడా

మద్రాసు, సెప్టెంబరు 9—ఇక్కడి రిజర్వు బ్యాంకు ద్వారా ఆంధ్రప్రభుత్వం అప్పు స్వీకరిస్తున్నవారినుంచీ పూర్తి ధనాన్ని అప్పుగా స్వీకరించే అవకాశం లేదు. రు. 10 వేలు ఆపైన అప్పు ఇవ్వడానికై ఇక్కడి రిజర్వు బ్యాంకులో డబ్బు చెల్లించిన, చెక్కులు ఇచ్చిన దరఖాస్తుదార్లు కొంత డబ్బును తిరిగి తీసుకొనే నిమిత్తం ఉత్తర్వులను ప్రభుత్వ, ఋణ కార్యాలయంనుంచి పొందవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

అణుశక్తి పరిశోధనలో విద్యార్థులకు వేతనాలు

బొంబాయి, సెప్టెంబరు 8—అణుశాస్త్రం, విశ్వకిరణాలను గురించి పరిశోధన జరిపే నిమిత్తం జూనియర్ (నెలకు రూ. 250), సీనియర్ (నెలకు రూ. 450) విద్యార్థులు దేశంలోని నమోదు అయిన విశ్వవిద్యాలయాలు, పరిశోధక సంస్థలనుంచి కావాలని కేంద్ర అణుశక్తి శాఖ ప్రకటించింది. అవసరమైన సరంజామా కొనుక్కోడానికి వీరికి ధనసహాయం చేస్తారు. రెండేళ్ళపాటు వీరికి పరిశోధన అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక పరిస్థితులలో మాత్రం మరొక సంవత్సరంపాటు కూడా పరిశోధనకు అవకాశం ఇస్తారు.

అఖిలభారతరాజకీయ బాధితుల సమావేశం

తమపట్ల నిరాదరణను నిరసిస్తూ తీర్మానం

ఢిల్లీ, సెప్టెంబరు 10— అఖిలభారత రాజకీయ బాధితుల సమావేశం నిన్న అంతిమ సమావేశంలో, రాజకీయ బాధితుల బాధానివారణకు పునరావాస సౌకర్యాలకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని తీర్మానించింది.

సమావేశానికి దేశమంతటినుండి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన 14 సంవత్సరాల తర్వాత కూడా రాజకీయ బాధితుల పట్ల అపారమైన నిర్లక్ష్యం చూపిస్తున్నందుకు విచారిస్తూ ఒక తీర్మానం చేశారు.

దేశ ఆంతరంగికశాఖ ఆధ్వర్యాన రాజకీయ బాధితుల నుండి ఎన్నుకొన్నవారితో ఒక సంఘాన్ని ఏర్పరచి, వారి కష్టనష్టాలను సకాలంలో విని, నివారించే కృషి అప్పజెప్పవలెనని మరొక తీర్మానంలో కోరారు.

జాతి అభివృద్ధి ప్రణాళికలన్నిటిలోనూ రాజకీయ బాధితులు చైతన్యయుతంగా పాల్గొని, అవసర పరిస్థితులలో దేశ రక్షణకై సర్వత్యాగమొనర్చు ప్రమాణం స్వీకరించాలని కోరారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ ప్రణాళికలలో సాధ్యమైనచోట్లల్లా రాజకీయ బాధితులను నియమించుకొని వారి అనుభవాన్ని సద్వినియోగ మొనర్చుకోవాలని కోరారు.

స్వాతంత్ర్య సమరకాలంలో, బ్రిటిష్ ప్రభుత్వం జప్తుచేసిన ఆస్తిపాస్తులు రాజకీయ బాధితులకు ఇయ్యటమో అట్టి అవకాశం లేకుంటే తగిన నష్టపరిహారం ఇప్పించటమో వెంటనే జరపవలెనని కోరారు.

రాజకీయ బాధితులైన మహిళల విషయంలో ఆర్థికంగా కోలుకొనేందుకు వృత్తులూ, జీవనాలూ కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ బాధితుల జాబితా తయారుచేయాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలంనుంచి వస్తున్న అవాంఛిత వ్యక్తుల పేర్ల జాబితాలనుండి రాజకీయ బాధితుల పేర్లను తొలగించాలని తీర్మానంలో తెలిపారు.

భారత స్వాతంత్ర్య వీరుల చరిత్రను తొందరగా తయారుచేయాలని, కాబూల్, సింగపూర్‌లలో నేతాజీబోస్, రాజా మహేంద్ర ప్రతాప్‌లు జాతీయ ప్రభుత్వాలు ఏర్పరచిన చోట వీరస్మృతి స్తంభాలు నిర్మించాలని కోరారు. అండమాన్ జైలును జాతీయ స్వాతంత్ర్య స్మృతిచిహ్నంగా భద్రపరచాలన్నారు.

ఖాన్‌అబ్దుల్ గఫర్‌ఖానూ, వారి కుటుంబమూ స్వాతంత్ర్యసమరంలో వహించిన పాత్రను అభినందిస్తూ ఈ నాడు పాకిస్తాన్‌లో ఆయన దుర్భరస్థితికి విచారం వెలిబుచ్చి, త్వరలో ఆయన కారాగారం నుండి విముక్తులు కాగలరన్న ఆశ వెల్లడించారు.

భారత స్వాతంత్ర్యంకోసం పోరాడి, దేశ బహిష్కృతులైన వారందరినీ దేశంలోనికి రానిచ్చి వారిని కూడా రాజకీయ బాధితులుగానే చూడాలన్నారు.

రాష్ట్రవ్యాప్తమైన నిరాహార సమ్మె విరమణ

బెంగుళూరు, సెప్టెంబరు 9—మైసూరు ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానానికి ఆక్షేపణగా కర్నాటక ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా జరిపిన నిరాహార సమ్మెను విరమించినట్లు యిక్కడ అందిన వార్త తెలుపుతోంది.

కర్నాటక్ ట్రేడ్ యూనియన్ నాయకులు నిన్న కార్మికమంత్రి శ్రీ బి. వైకుంఠబాళిగను కలుసుకొని, తాము గత ఆగస్టు 24న ప్రభుత్వానికి అందజేసిన విజ్ఞప్తిలోని వివిధ అంశాలను చర్చించారు.

శ్రీ మొరార్జీ

బొంబాయి, సెప్టెంబరు 10—కామన్వెల్తు దేశాల ఆర్థిక మంత్రుల సమావేశానికి హాజరయే నిమిత్తం అక్రా (ఘనా) వెళ్ళుతూ ఇక్కడికి వచ్చిన, శ్రీ మొరార్జీ నిన్నఇక్కడినుంచి అక్రాకు బయలుదేరి వెళ్ళారు. అక్టోబరు 9 నాటికి ఇక్కడికితిరిగి చేరు కొంటారు.

ఆస్పరిలో ఉద్యోగికి వీడ్కోలు

ఆస్పరి, సెప్టెంబరు 7—సమితి నుంచి రామకుప్పం సమితికి బదిలీ అయిన శ్రీ కె. మునిరత్నంరెడ్డి గౌరవార్థం స్నేహబృందం (శ్రీయుతులు టి. కళ్యాణరావు, సంగీతరావు, టి. తిమ్మారెడ్డి, సి. రామశేషారెడ్డి, ఎం. సోమప్ప, కె. లక్ష్మీకాంత్, దస్తగిరి, రంగన్న, బ్రహ్మయ్య, బి. నాగప్ప ప్రభృతులు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

'సామోస్' ప్రయోగ వైఫల్యం

అల్బుకర్క్, సెప్టెంబరు 10— "సామోస్" అనే ఉపగ్రహాన్ని భూ పరిభ్రమణ కక్ష్యలోకి పంపవలసిన అట్లాస్ ఏజీనా అనే ఒక రాకెట్ శనివారం పేము నేలపైనే పేలిపోయి ప్రయోగం విఫలమయింది. అమెరికన్ వైమానిక శాఖ సామోస్‌తో రహస్య యంత్రాల అమర్చి పంపదలచారట.

దేశానికి సాధువుల సహాయం

కేంద్ర సలహా సంఘంలో ప్రముఖుల సూచనలు

ఢిల్లీ, సెప్టెంబరు 10—పునర్నిర్మాణం చేసిన భారత సాధు సమాజ్ కేంద్ర సలహా సంఘానికి కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నిన్న అధ్యక్షత వహిస్తూ భారతజాతి సుఖసంపదలతో జీవించడానికి ముఖ్యమైన నైతిక సాంఘిక చరిత్రను పునరుజ్జీవింపచేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సాధువులు అతి ప్రధానమైన పాత్ర నిర్వహించగలరని అన్నారు.

క్రమశిక్షణ జీవితంలో ముఖ్యభాగమని నైతిక మత సూత్రాల ప్రబోధం ద్వారా దేశంలో క్రమశిక్షణ మళ్ళీ నెలకొల్పాలని చెప్పారు.

శ్రీ కె. యం. మున్షీ మాట్లాడుతూ సాధువులు గృహస్థులు సమష్టిగా కృషిచేసి మతాన్ని సంఘాన్ని రక్షించడంలో సత్ఫలితాలు సాధించాలని చెప్పారు.

కొత్త తరంవారు సలక్షణంగా వర్థిల్లడానికి మన విద్యావిధానంలో నైతిక ఆధ్యాత్మిక విద్య ప్రవేశపెట్టాలని భారతదేశ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా అన్నారు.

ప్రజల నైతికస్థాయి అభివృద్ధికి సాధువులకు ప్రచారకులకు సముచిత శిక్షణ ఇవ్వాలని లోకసభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు సూచించారు.

దేశంలో సదాచార ఉద్యమం ప్రారంభించాలని సలహా సంఘం నిర్ణయించింది.

సాధువులు ప్రచారకులకు శిక్షణ యిచ్చేందుకు, విద్యా సంస్థలలో నైతిక మత విషయాల బోధనకు కార్యక్రమం నిర్ణయించేందుకు 11 మంది సభ్యులతో సారధ్య సంఘం నెలకొల్పడానికి సలహా సంఘ అధ్యక్షుడు అధికారం ఇచ్చారు.

'స్వానుభవం'

హైదరాబాదు, సెప్టెంబరు 9— ప్రభుత్వఉద్యోగుల భార్యలు శాసన సభ్యులుగా ఉంటే, వారి భర్తల ప్రమోషన్‌లు తప్ప వేరేగోడవ అంటూ వారికి వుండదని తనకు అనుభవంపై తేలిందనీ, ఈ కారణంగా ప్రభుత్వ ఉద్యోగుల భార్యలకు కాంగ్రెసు టికెట్లు మంజూరు చేయటానికి రాష్ట్రకాంగ్రెసు అంత సుముఖంగాలేదనీ ఆధ్యక్షుడు శ్రీ వల్లంరాజు అన్నారు.

గోవా విముక్తికి సైనిక చర్యలు

నెహ్రూ ప్రకటనపై గోవా నేషనల్ యూనియన్ హర్షం

బొంబాయి, సెప్టెంబరు 9—గోవా విముక్తి అవసరమయితే సైనిక చర్య తీసుకోడానికి వెనుదీయమని భారత ప్రధాని నెహ్రూ స్పష్టంగా ప్రకటించినందుకు గోవా నేషనల్ యూనియన్ సంతోషాన్ని ప్రకటించింది. "మా విజ్ఞప్తిని మా ప్రధాని అందుకొనడం హర్షణీయం" అని పార్టీవారు అన్నారు.

పోర్చుగల్‌కు హెచ్చరిక

"పోర్చుగల్ ప్రభుత్వం గోవా సమస్యను వెంటనే పరిష్కరించనన్నా పరిష్కరించాలి, లేని పక్షంలో మేమే వారిని తరిమివేస్తాం" అని గోవా నేషనల్ యూనియన్ ప్రకటించినది.

గోవాతో భారతదేశం ఐక్యం కల్పించుకొనడం దురాక్రమణ అని ఆరోపిస్తూ, పోర్చుగల్ ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘానికి పంపిన లేఖను నేషనల్ యూనియన్ ఖండించింది.

సమితికి గోవా ఫిర్యాదు ఖండన

గోవా భారతదేశ భూభాగం అయివుండగా దానిని పోర్చుగల్‌తో కలుపుకో చూడటం, గోవాలో తాము ఏవిధమయిన దౌర్జన్య చర్యలు జరుపలేదనీ, కావాలంటే సమితి ప్రతినిధుల సంఘం వచ్చినా జరుపుకోవచ్చునని పోర్చుగల్ ప్రకటించడంలో అర్థం లేదనీ, ఇందులో నిజానిజాలు ప్రపంచానికంతకూ తేటతెల్లమే నని భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ విభజనకు ఎత్తు

"ఇజ్వెస్తియా" ఆరోపణ

మాస్కో, సెప్టెంబర్ 9—నిన్న సోవియట్ పత్రిక "ఇజ్వెస్తియా"లో ప్రకటిత మైన ఒక వ్యాసంలో మధ్య ఆసియా రాజ్యాల కూటం ఆఫ్ఘనిస్తాన్‌ను, పాకిస్తాన్, ఇరాన్‌ల మధ్య పంచిపెట్టడానికి ఎత్తులు వేస్తున్నదని ఆరోపించిందని "టాస్" వార్తాసంస్థ తెలిపింది.

ఇలాటి పాశవికమైన పథకాన్ని అమలుపరచడానికి ఆ కూటం తలపెడితే, సైనిక సంఘర్షణ అనివార్యమనే విషయం స్పష్టమని ఈ వ్యాసం తెలిపింది. ఆ వ్యాసంలో ఇంకా ఇలా వుంది:

"ఈ పథకాన్ని సిద్ధపరచినవారు సోవియట్ యూనియన్ దక్షిణపు సరిహద్దుల అతి సమీపంలో తాము సంఘర్షణ ప్రారంభించవలసి వుంటుందన్న విషయం మరచినట్లున్నారు. అలాటి పరిణామం ఏర్పడినప్పుడు సోవియట్ యూనియన్ నిర్లక్ష్యంగా వుంటుందని వారు అనుకోటం పెద్ద పొరపాటు."

పారిశ్రామిక ప్రాంతాలలో ప్రత్యేక వైద్య సహాయం

ఆరోగ్యరక్షణకు ఔషధాల ఉత్పత్తి: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య హితవు

హైదరాబాదు, సెప్టెంబరు 11— దేశంలో పారిశ్రామిక ప్రాంతాల వైశాల్యం పెరుగుతున్నందున వైద్య వసతులకై ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలనీ, రోగ నివారణకు, ఆరోగ్య రక్షణకు, ఔషధాల ఉత్పత్తికి హెచ్చు ప్రోత్సాహం కల్పించాలనీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

కేంద్ర ఆరోగ్య మండలి 9 వ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ డి. సంజీవయ్య ఇట్లా అన్నారు: తృతీయ ప్రణాళికలోని ఆరోగ్య పథకాల అంచనాలు సఫలం కావడానికి వివిధ ఆరోగ్యశాఖలమధ్య సమన్వయం, సహకారం పెంపొందాలి. పారిశ్రామిక ప్రాంతాలలో ప్రత్యేక వైద్య వసతులను ఏర్పాటు చేయాలి. దేశంలో పరిశ్రమలు విపరీతంగా పెరిగిపోతున్నందున వైద్య అవసరాలు కూడా సమానాంతరంగా పెరుగుతున్నది. పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల శ్రేయస్సే కాకుండా, పరిసరాలలో నివసించే ప్రజల ఆరోగ్యాన్ని కూడా రక్షించవలసి వుంటుంది. ఇందుకు రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు కార్యాలయానికి అనుబంధంగా కర్మాగారాల వైద్య ఇన్‌స్పెక్టర్ల విభాగాన్ని ఇదివరకే ఏర్పాటు చేసుకున్నారు.

ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలలో ఔషధ ఉత్పత్తిని హెచ్చుగా ప్రోత్సహించవలసివుంది. ఆరోగ్య కార్యక్రమ నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోవున్నా, దేశాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే, ఈ కార్యక్రమాల ప్రాధాన్యం హెచ్చుగా కన్పిస్తున్నది.

తృతీయ ప్రణాళికలో ఆరోగ్య పథకాలకు హెచ్చుగా ధనం లభ్యం కాకపోవటం కొంత విచారకరంగానే వుంది. సాధారణ వ్యాధులను, అసంపూర్ణ ఆహారంవల్ల కల్గే వ్యాధులను విదేశాలవారు చాలావరకూ నివారించగలిగారు. కానీ మనదేశంలో ఈ కార్యక్రమాల క్రింద హెచ్చు శ్రద్ధ చూపలేకపోతున్నారు.

అన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రులను హెచ్చుగా అభివృద్ధిచేసి, వైద్య నిపుణులను కూడా నియమించనిదే దేశంలో ఆరోగ్య పథకాలు హెచ్చుగా సఫలం కాలేవు. ఇంతే కాకుండా ప్రాంతీయంగా కూడా కొన్ని ప్రధాన కేంద్ర ఆస్పత్రులను ఏర్పాటు చేసుకోవాలి.

తృతీయ ప్రణాళికలో 6 పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య కేంద్రాలను స్థాపించాలని కేంద్రం తీర్మానించింది. ఇందులో ఒకదానిని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

అఖిల భారత ఆరోగ్య, ఇంజనీరు, అటవీ శాఖలను ఏర్పాటు చేసుకోవాలని ఇదివరలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో తీర్మానించాము. ఈ కార్యక్రమం చాలా చురుకుగా సాగుతుందనటంలో ఏలాటి సందేహమూ లేదు.

రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఇట్లా అన్నారు: దేశంలో రోగ నివారణ కార్యక్రమం ఒక్క ప్రభుత్వానికి సంబంధించిన విషయమే కాకుండా, దేశీయ సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి వుంది. కావున ఆరోగ్యశాఖల మధ్య సమన్వయ సహకారం అవసరమని కోరుతున్నాను. ప్రజలలో కూడా ఆరోగ్య నియమాలను హెచ్చుగా ప్రచారం లోనికి తీసుక వచ్చేందుకు కృషి చేయాలి.

మనరాష్ట్రంలో వైద్య కళాశాలలను 8 వరకూ పెంచాము. ఈ కళాశాలలలో 850 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. వివిధ అంశాలకు సంబంధించిన పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించుకోగలిగాము. దంత వైద్య కళాశాల, నర్సుల కళాశాలను ఏర్పాటు చేసుకోగలిగాము. తృతీయ ప్రణాళికలో ఈ శిక్షణ కార్యక్రమాలన్నీ రెండింతలు పెరుగటానికి వీలుంది.

ఇంతవరకూ రాష్ట్రం మొత్తంమీద 193 ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసుకోగలిగాము. ఈ కేంద్రాల భవన నిర్మాణానికి, నిర్వహణకు రూ. 6554 వేలు మంజూరు చేయటం జరిగింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే కాకుండా 247 గ్రామీణ ఆస్పత్రులు, 104 స్థానిక సంస్థల ఆస్పత్రులు పని చేస్తున్నవి.

మలేరియా వ్యాధి నివారణ

శ్రీ కర్మార్కర్ తన అధ్యక్ష ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

గత శతాబ్దంలో నిర్వహించిన బి. సి. జి. టీకాల కార్యక్రమాన్ని, సీటి సరఫరా, పరిశుభ్రత, తదితర ఆరోగ్య పథకాలనూ గురించి ప్రసంగించారు. గత అనుభవాలు, సాధించిన అభివృద్ధి, విజ్ఞానాల దృష్ట్యా, తృతీయ ప్రణాళికలో ఆరోగ్యానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ మంచి విజయాన్ని ఆశించవచ్చునని అన్నారు.

1953—60 సంవత్సరాల మధ్య కాలంలో మనం నూటికి 83 వంతుల మలేరియా వ్యాధిని అరికట్ట గలిగామని అన్నారు. అదే కాలంలో శిశువులకు వచ్చే బిల్ల వ్యాధిని, పక్షవాతాన్ని నూటికి 93 నుండి 97 వంతులు అరికట్టటం జరిగిందని అన్నారు.

ముందు జాగ్రత్తకు సంబంధించిన చర్యలను ఇంకా స్థిరంగా చేయడం జరుగలేదనీ, పశ్చిమ బెంగాల్‌లో దీన్ని ప్రారంభించ ఏమన్నదనీ చెప్పారు.

కుష్ఠు వ్యాధిని అదుపులో పెట్టే కార్యక్రమం విషయమై ప్రసంగిస్తూ, ఈ విషయమై కుష్ఠు వ్యాధి నిర్మూలన సలహా సంఘం ప్రభుత్వానికి కొన్ని సిఫారసులను చేసి ఈ వ్యాధిని అదుపులో పెట్టడానికై 50 వైద్య కేంద్రాలను నెలకొల్పాలనీ, 10 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ, ఒక వేయిమంది పారా—వైద్య సిబ్బందిని నియమించాలనీ, 15 మంది కుష్ఠు నిరోధక సహాయోద్యోగులను నియమించాలనీ, ఈ వ్యాధిని అరికట్టే విధానాలను కనుగొనడానికై పరిశోధన ఏర్పాటు చేయించాలనీ, ఐచ్ఛిక సంస్థలకు సహాయం చేయాలనీ, ఈ వ్యాధి పీడితులకు వేరే నివాసాలు కల్పించాలనీ, అందరికీ ఆరోగ్య సూత్రాలను బోధించాలనీ, రాష్ట్రాలలో ఈ వ్యాధికి సంబంధించిన ఫిగర్లను సేకరణకు కొంతమంది ఉద్యోగుల బృందాలను నియమించాలని తెలియచేసిందనీ, అయితే నిధుల కొరతవల్ల ఈ కార్యక్రమాల నన్నిటినీ అమలు జరపడానికి వీలుపడక పోవచ్చునని శ్రీ కర్మార్కర్ చెప్పారు.

బోదకాలు వ్యాధి విషయమై ప్రసంగిస్తూ, ఇది ఎక్కువ కావడానికి కారణం పట్టణాలూ, పరిశ్రమలూ త్వరగా అభివృద్ధి చెందుతూ ఉండడమేనని అన్నారు. ఈ వ్యాధి విషయమై పరిశీలన జరపడానికిగాను 1960లో నియమించిన సంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందనీ, దాన్ని ప్రభుత్వం పరిశీలించిందనీ అన్నారు. దీన్ని నిరోధించుడానికై ముందు తీసుకోవలసిన చర్య, రాష్ట్రస్థాయిలో ఈ వ్యాధి నిదానం (చికిత్స)లో శిక్షణపొందిన కొందరు ఉద్యోగులనూ పూర్తికాలం ఉద్యోగులుగా నియమించడమేనని ద్యోతకమవుతున్న దన్నారు.

బి. సి. జి. టీకాల కార్యక్రమం తృతీయ ప్రణాళికా కాలంలో కూడా కొనసాగుతుందనీ, అయితే ఆ కాలంలో ముఖ్యంగా 15 సంవత్సరాలలోపు వయసులో ఉన్నవారిపై దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమం మరీ అసంతృప్తికరంగా ఉన్న ప్రాంతాలలో బి. సి. జి. వైద్య కేంద్రాలను స్థాపించాలనే ప్రతిపాదన కూడా ఉన్నదన్నారు.

మశూచి నిర్మూలన విషయమై ప్రసంగిస్తూ, ఇది తృతీయ ప్రణాళిక అంతానికి సాధించవచ్చునని అన్నారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో స్థాపించిన 33 కుష్ఠు వ్యాధి కేంద్రాలేగాక, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 100 కుష్ఠు వ్యాధి కేంద్రాలను స్థాపించాలని నిర్ణయించుకోవడం జరిగిందనీ, అయితే వివిధ రాష్ట్రాలలో కలిసి ద్వితీయ ప్రణాళికా కాలంలో మొత్తం 104 కేంద్రాలను స్థాపించడం జరిగిందనీ అన్నారు.

కేంద్రప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నాగపూర్ వైద్య విద్యాలయంలో ఒక కుష్ఠువ్యాధి (చికిత్స) శిక్షణ కేంద్రాన్ని స్థాపించిందనీ, 1961 మార్చి నెలవరకూ ఈ కేంద్రంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 56 మంది ఉద్యోగులు శిక్షణ పొందారనీ, అయితే రాష్ట్రాలు ఈ కేంద్రాన్ని సక్రమంగా వినియోగించుకోవడం లేదనీ అన్నారు. కుష్ఠువ్యాధి కేంద్రాలలో కార్యక్రమాలు మరింత యోగ్యమైన విధంగా కొనసాగే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్షయ రోగాన్ని గురించి ప్రసంగిస్తూ, బి. సి. జి. టీకాల కార్యక్రమం ముందు నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించినప్పటికీ, అభివృద్ధికి ఇంకా అవకాశ మున్న దన్నారు.

తృతీయ ప్రణాళికలో 15 నూతన వైద్యకళాశాలలు

వైద్య విద్య విషయంలో మనం ఇంకా చాలా వెనుకబడి ఉన్నప్పటికీ, సాధించిన అభివృద్ధి చాలా వేగంగానే జరిగిందని అన్నారు. 1947 లో ఉండిన 25 వైద్య కళాశాలలకు గాను, 1960 లో 61 కళాశాలలు ఏర్పడినాయనీ, 1947 లో ఉండిన దానికంటే 1960 లో మూడింతల మంది — అంటే ఆరువేలమంది వైద్య కళాశాలల్లో ప్రవేశించారనీ అన్నారు. ఈ సంఖ్య పెరగటమేగాక, విద్యాస్థాయి, ప్రస్తుత వసతులకు అనుగుణంగా దాన్ని మార్చుకొనే విషయమై కూడా ఇటీవలి కొన్ని సంవత్సరాలలో వివిధ ప్రాంతాలలో జరిపిన సమావేశాలలో శ్రద్ధ చూపడం జరిగిందని అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో ముందు నిర్ణయించిన లక్ష్యానికంటే వైద్య విద్యాభివృద్ధి విషయంలో ఎక్కువ డబ్బునే ఖర్చు పెట్టడం జరిగిం దన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో, వైద్య విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతికోసం ప్రత్యేకించిన రూ. 350 లక్షలు మినహాగా మిగిలిన పథకాల నన్నిటినీ రాష్ట్రాల పథకాలలోనే చేర్చారనీ, వీటికి కేంద్రం క్రితంలో వలెనే సహాయం చేస్తుందని అన్నారు. తృతీయ ప్రణాళికా కాలంలో మొత్తం 15 నూతన వైద్య కళాశాలలను స్థాపించడం సాధ్యపడుతుందని తాను ఆశిస్తున్నా నన్నారు.

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రథమ ప్రణాళికాకాలంలో ప్రారంభించినప్పటికీ, ముఖ్యంగా ద్వితీయ ప్రణాళికా కాలంలోనే ఈ కార్యక్రమాన్ని బాగా అభివృద్ధి చేయడం జరిగిందనీ, నేడు దేశంలో ఈ విషయమై మొత్తం నాలుగువేల కేంద్రాలలో సలహాల నిస్తున్నారనీ, దాదాపు ఒక లక్ష మందికి ఈ కార్యక్రమానికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయడం జరిగిందనీ, ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణలో మొత్తం నాలుగువేల మంది సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు.

కుటుంబ నియంత్రణ సంస్థలనూ, దీనికి సంబంధించిన ఆఫీసర్లనూ కేంద్రంలోనూ, చాలావరకు అన్ని రాష్ట్రాలలోనూ నియమించడం జరిగిం దన్నారు.

ఈ కార్యక్రమంవల్ల చెడుగు జరుగకుండా చూచే పరిశోధనను బొంబాయిలోని పరిశోధన కేంద్రంలోనే గాక, ఇతర ప్రాంతాలలో కూడా చాలాచోట్ల నిర్వహించడం జరిగిం దన్నారు.

ఈ కుటుంబ నియంత్రణ విధానం కొంత క్లిష్టమైనదే నన్నారు. ఈ కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడానికై ఉపయోగించే విధానాలు సలహా లివ్వడం మొదలుకొని, చలన చిత్రాల ద్వారా దీని మంచిని బోధించే పద్ధతి వరకూ వివిధ భంగిమలలో కొనసాగుతున్నా యన్నారు. ఇందులో కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పాటుచేసే పద్ధతి కొంత ప్రోత్సాహకరంగా కనిపిస్తున్నదని అన్నారు.

ఈ పథకంలో ముఖ్యంగా రెండు విధానాలకు ప్రాధాన్య మివ్వడం జరుగుతుందన్నారు. ఉచితంగా దీనికి కావలసిన సరఫరాలను అందజేయడం, అందరికీ ఈ కుటుంబ నియంత్రణ సదుపాయాలు అందుబాటులో ఉండేటట్లు చూడడం ఇందులో మొదటి దన్నారు.

దేశమంతటా అన్ని స్థాయిలలోనూ ఐచ్ఛిక సిబ్బందిలో ఈ కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పాటుచేయడం రెండవదని అన్నారు. ఈ పథకం తప్పకుండా నెరవేరుతుందని తాను దృఢంగా విశ్వసిస్తున్నానని కూడా చెప్పారు.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు.

దిగువ వాటికి [illegible] సెల్డు టెండర్లు సి. పి. డబ్ల్యు. డి. ఎం. ఇ. ఎస్. రైల్వే, స్టేట్ పి. డబ్ల్యు. డి. అర్హతగల అప్రూవ్డు కంట్రాక్టర్లనుండి ఇండియా ప్రెసిడెంటు తరఫున మద్రాసు 10, సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే కోరబడుతున్నవి.

1. విశాఖపట్టణంలో ఇన్‌కంటాక్సు, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్సు డిపార్టుమెంటుకు 2 (బి) టైపు 16 క్వార్టర్సు నిర్మాణం. ఎస్టిమేటు ఖరీదు రు. 1,63,608 —ధరావతు సొమ్ము రు. 4,091 —

2. విశాఖపట్టణంలో ఇన్‌కంటాక్సు, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్సు డిపార్టుమెంటుకు 2 (ఏ) టైపు 12 క్వార్టర్సు నిర్మాణం: ఎస్టిమేటు ఖరీదు రు. 98,018 — ధరావతు సొమ్ము రు. 2,451 —

టెండర్లు అదే రోజు సా. 3—15 గం.కు తెరువబడును. ధరావతు సొమ్ము ట్రెజరీ/లేదా రిజర్వు/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి సదరు చలాను టెండరుతో జతపరచి పంపవలెను. షరతులు, ఇతర ఫారములు పని రోజులలో 19—9—61 సా. 5 గం. వరకు 1 వ అయిటముకు రు. 10 —, 2 వ అయిటముకు రు. 5 — (వాపసు చేయబడదు) చెల్లించి పొందవచ్చును. పై విధంగా ధరావతు సొమ్ము డిపాజిట్టు చేయకుండా పంపే టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

డి పి—925 (25) 61

శిశువులకు అమూల్ పాల ఆహారమును

డాక్టర్లు ఆమోదించారు

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్సు లి.

గవర్నమెంటు ఫ్యాక్టరీ-బెల్లంపల్లి

వరి, చెరకు, పసుపు, పొగాకు వగైరా పైరులకు సక్రమమైన పాళ్లతో గవర్నమెంటువారిచే తయారుచేయబడిన మిశ్రమ ఎరువులకు

డిస్ట్రిబ్యూటర్సు:

బొంతు వెంకటరెడ్డి అండ్ కో.

బాపట్ల-పొన్నూరు (మెయిన్ రోడ్డు)

ప్రజల విశ్వాసము

1961 సెప్టెంబరు 11 నుంచి కెనరా బ్యాంకు త్రివేంద్రం పర్మనెంట్ బ్యాంక్ లిమిటెడ్ వారి సెలెక్టివ్ అసెటను తీసుకొని సదరు బ్యాంకుకు దాని డిపాజిటర్ల యెడల గల పూర్తి బాధ్యతను స్వీకరించివున్నది.

దీనికిముందు దిగువ బ్యాంకులు, అనగా బ్యాంక్ ఆఫ్ కేరళ లిమిటెడ్ తిరువేంద్రం సీసియా మిడ్‌లాండ్ బ్యాంక్ లిమిటెడ్, అల్లెప్పె జి. రఘునాథ్ మల్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్.

ఈ మూడు బ్యాంకింగ్ కంపెనీస్ ఆక్టు 45 వ సెక్షన్ క్రింద కెనరా బ్యాంక్ లిమిటెడ్‌లో విలీనమైనవి.

స్వల్ప విషయమైనప్పటికీ, మన దేశంలో బ్యాంకింగ్ పరిశ్రమను సుస్థిరపరచుటలో ఈ పాత్ర వహించుటకు కెనరా బ్యాంకు సంతోషిస్తున్నది. కెనరా బ్యాంకు ఈ మహత్తర కార్యమునంతను సాధించుటకు దానియందు ప్రజలకుగల విశ్వాసము, వారు చేస్తున్న నిరంతర సహాయ, సహకారములే కారణము.

ఈ విశ్వాసమునకు, నిరంతర సహాయ, సహకారములకు కెనరా బ్యాంకు తన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఈ సమయమున తన కృతజ్ఞతను తెలియజేస్తున్నది. విలీనమైన బ్యాంకుల కొత్త డిపాజిటర్లకు, ఖాతాదారులకు, సిబ్బందికి కెనరా బ్యాంకు సంతోషపూర్వకంగా స్వాగతం చెబుతున్నది.

గొప్ప ఆస్తులతోను, నిర్దుష్టమైన సత్సంప్రదాయంతోను, అనుభవ సంపదతోను కెనరాబ్యాంకు తన నూతన ఖాతాదారులకు, దేశంలోను, విదేశాలలోను సర్వతోముఖమైన బ్యాంకింగ్ సర్వీసును ఇస్తున్నది.

కెనరా బ్యాంక్ లిమిటెడ్.,
CANARA BANK LTD.,
(స్థాపితము: 1906)
—ఇపుడు సర్వవ్యాపితమైన 115 బ్రాంచీలు:—

తాష్కెంట్‌లో నెహ్రూకు ఘనస్వాగతం

తాష్కెంట్, సెప్టెంబర్ 10—"ప్రస్తుతం ప్రపంచానికి కావలసిన ముఖ్య విషయం శాంతి" అని ప్రధాని నెహ్రూ మాస్కోనుంచి భారత రాజధానికి తిరిగి వెళ్ళుతూ తాష్కెంట్‌లో దిగినప్పుడు అన్నారు.

"యుద్ధం చెలరేగితే, శాంతి ఉండదు. అప్పుడు మనం ఆశిస్తున్న లక్ష్యాలు, కృషి, నిరర్థకమౌతాయి. మనం ఉమ్మడిగా శాంతి కోసం పోరాడుదాం" అని ఆయన విమానాశ్రయంలో అన్నారు.

తాష్కెంట్‌లో వేలకొలది ప్రజలు ఆయనకు స్వాగత మివ్వడానికి వచ్చారు. తాష్కెంట్ పురవీధులు స్వాగత వినాదాలతో, తోరణాలతో అలంకృతమయాయి.

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

అనంతపురం డిస్ట్రిక్టు మునిసిఫ్‌గారి కోర్టులో

O. S. 62/61 I.A. 324/61

Between :
1. S. Venkatesam
2. H. Lakshminarayana Rao .. Petitioners (Plaintiffs).
Representing the rate payers of Anantapur (wards 1 to 5)
Versus
Municipality of Anantapur by its Executive Authority - Commissioner .. Respondent. (Defendant)

పై దావాలో అర్జీదారులు అనంతపురం 1 నుండి 5 వార్డులలోని rate-payers కు గాను representative capacity తో పై దావాను Sue చేయుటకు permission కు గాను పై అర్జీ దాఖలు చేసినారనియూ సదరు విషయములో ...

PERSONAL

ఏజంట్లు కావలెను

KANAGAM & CO. Bhavani, (S. India).

ఏజంట్లు కావలెను

NATHAN & Co. Tiruchirapalli-8.

EDUCATIONAL

A. T. & W. T. COLLEGE, Pothuravarithota, Guntur-1.

ఉబ్బసం మందు

Manager, Shri Mahatma Sidh Baba Ashram, P.O. Chitrakot, U.P.

ప్రకటన

రేడియో

(బుధవారం, సెప్టెంబర్ 13)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 వి. లక్ష్మి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ్‌దుర్గ, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమం, 1—30 అబ్దుల్ కరీంఖాన్ ఖయాల్, ఠుమ్రీ, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమం, (ఉర్దూ), 7—00 తె. వా., 7—15 అదాన్ ప్రదాన్ ఆంధ్ర భాగవత్ కే ప్రసంగ్: హిరణ్యకశ్యప్ కా హాల్ ప్రసంగం (హిందీ), కె. బి. భీమసేన్, 7—30 శ్రోతలు కోరినపాటలు, 8—00 నాటిక (విజయవాడనుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 రాగ కదంబం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—50 సుగమ్ సంగీత్, 10—00 మాళవికా కానడ్: ఖయాల్ నాయకీకానడా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

విజయవాడ:

మద్రాసు (ఎ)

మద్రాసు (బి)

తటస్థరాజ్యాల సమావేశం కృషి

పెకింగ్, మాస్కోల పత్రికల ప్రశంసలు

వార్సాలో ఆహార వస్తువుల కొరత

దుకాణాలముందు పెద్దగా ప్రజలబారులు

తృతీయ ప్రణాళికలో చేపల పరిశ్రమవృద్ధి

రూ 30 కోట్లు మంజూరు

పంజాబీ సుబా మత ప్రాతిపదికం

శ్రీ గాడ్గిల్ వివరణ

క్రీడాలోకం:

హైదరాబాదు కేరళ జట్టుతో డ్రా-

రంజీ క్రికెట్ పోటీ

కన్ననూరు, సెప్టెంబర్ 10—హైదరాబాద్—కేరళ జట్ల మధ్య ఇక్కడ జరిగిన దక్షిణ మండలం రంజీ క్రికెట్ మూడు రోజుల పోటీ నేడు డ్రా అయింది.

వర్షంపడ్డ కారణంగా యీ మూడు రోజుల లోనూ మొత్తంమీద 280 నిమిషాల ఆట మాత్రమే సాగింది. ఆ కాలంలో హైదరాబాద్ 1 వ ఇన్నింగులో 7 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసి ఇన్నింగు మానుకున్నారు. కేరళ జట్టు ఆట ముగిసేవేళకు 9 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేయగలిగింది. దానిబట్టి ఉభయ పక్షాలూ చెరి 2 పాయింట్లు పొందాయి.

నేడు కడపటి రోజున ఉదయం 11—45 గంటలకు ఆట ప్రారంభమైంది. నిన్న సాయంత్రం 5 పరుగులతో అవుటు కాకుండిన జయసింహ ఈ రోజు మరి రెండు పరుగులు చేయటంతో వెంగిపోయారు.

లంచికి పూర్వం 5 గురు హైదరాబాద్ ఆటగాళ్లు 32 పరుగులకే పెవిలియన్ చేరుకున్నారు. తరువాత లంచి, టీ వేళ మధ్యకాలంలో హైదరాబాద్ ఆటగాడు వహీద్‌యార్ ఖాన్ విశేష సామర్థ్యంతో ఆడుతూ స్వంతగా 34 పరుగులు గావించి మొత్తాన్ని 7 వికెట్లకు 107 దాకా తీసుకవెళ్లారు. ఆయనకు మొహిదర్ 14 పరుగులు, ఇప్తికారుద్దీన్ అవుటుగాకు 20 పరుగులుచేసి సహాయపడ్డారు.

కేరళ జట్టులో సి. కె. భాస్కర్, టి. కె. మహాదేవన్ చక్కగా బౌలుచేసి చెరీ ముగ్గురిని అవుటు చేశారు. టీ వేళ అనంతరం మిగిలిన 90 నిమిషాలలో కేరళ జట్టు 9 వికెట్ల నష్టానికి 88 పరుగులు ...

(మద్రాసు) జెమిసన్ (బొంబాయి)

సెలెక్షన్ కమిటీ: జె. డి. వసర్వాలా (గుజరాత్) పి. జేన్సన్ (బెంగాల్) ఏ. సి. చటర్జీ (యు.పి.) వదం శ్రీ బల్బీర్ సింగ్ (పంజాబ్) విక్టర్ సైమన్ (మద్రాసు) ఐ. యం. మహాజన్ (ఢిల్లీ).

పారిస్‌లో జరిగే అంతర్జాతీయ హాకీ సమాఖ్య సమావేశానికి శ్రీ జే. డి. వసర్వాలను ప్రతినిధిగాను సాంకేతిక విభాగానికి శ్రీ బి. యల్. గుప్తాను ప్రతినిధిగాను పంపటానికి కూడా సభలో తీర్మానించారు.

బొంబాయి సైనిక జట్టుపై సికిందరాబాదు గెలుపు

దక్షిణ ప్రాంతం సైనిక ఫుట్‌బాల్ పోటీలు

భోపాల్‌లో జాతీయ హాకీ పందాలు

భారత హాకీ సమాఖ్య నిర్ణయాలు

క్రుశ్చేవ్-నెహ్రూ చర్చల ఫలితం

సమితి సమావేశానికి క్రుశ్చేవ్ రావచ్చు!

లండన్, సెప్టెంబరు 9—తటస్థరాజ్యాలు బెల్‌గ్రేడ్ సమావేశంద్వారా ప్రాచ్య పాశ్చాత్య అధినాయక సమావేశం జరుగాలని సూచించాయి గనుక క్రుశ్చేవ్ తన మనసు మార్చుకొని న్యూయార్కుకు సమితిలో పాల్గొనడానికి వెళ్లవచ్చునని మాస్కోలోని పాశ్చాత్య రాజ్యాల రాయబారి కార్యాలయాలనుండి వచ్చిన వార్తలు ఆధారంగా అమెరికా అధ్యక్ష భవనముండి వెలువడిన వార్తలు తెలుపుతున్నాయి. ...

హిందువుల మహాసభ

శ్రీ దేశపాండే హెచ్చరిక

మలయాలో సింగపూర్ విలీనీకరణ

12 వ రాష్ట్రంగా వుంటుందని ఉపప్రధాని వివరణ

1960 లో విదేశీ సూనెసంస్థల లాభాలు

రూ. 1014 లక్షలు

విశ్వవిద్యాలయాల మహిళల సమావేశం

మూడో ప్రణాళికలో అదనపు పన్నులు

ఎక్కువ పరోక్షపువేనని శ్రీ భగత్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 10—మూడో ప్రణాళిక క్రింద తలపెట్టిన రూ. 1,100 కోట్ల అదనపు పన్నులలో చాలభాగం పరోక్షపు పన్నులద్వారా రావలసి ఉంటుని, ప్రత్యక్ష పన్నుల ద్వారా మరికొంత ఎక్కువ రాబడికి అవకాశాలు పరిమితం కావడమే అందుకు కారణమని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చెప్పారు.

శ్రీ భగత్ నిన్న రేపు సుంకాలు, కేంద్ర ఎక్సైజు వ్యవహారాలకు చెందిన సలహా మండలి 5—వ సమావేశంలో మాట్లాడుతూ యిట్లా చెప్పారు:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి యీ అదనపు పన్నులభారం అమితంగా ఏ ఒక్క వర్గంపై పడకుండా ఉండేందుకు వాటిని విశాల ప్రాతిపదికపై విధించడం అవసరమని పేర్కొన్నారు.

అ ప్రకారమే కేంద్ర ఎక్సైజు సుంకాల రంగాన్ని విస్తృతంచేసి కొత్తగా 18 వస్తువులను ...

క్రుశ్చేవ్-నెహ్రూ

సేలం రోడ్డులో కారు ప్రమాదం

ఇద్దరి మృతి, మద్రాసు శాసన సభ్యునికి గాయాలు

దిగే విమానాలపై కాంతి ప్రసారం

తూర్పు బెర్లిన్ నిరోధక చర్య

రష్యా రాయబారి కార్యాలయానికి అగ్నిప్రమాదం

షానాన్ విమాన ప్రమాదం

నదిలో 62 దేహాలు లభ్యం

డబ్లిన్, సెప్టెంబర్ 11—నిన్న విమాన షానాన్ (ఐర్లండు) వద్ద ప్రమాదంలో ... మంలో దాప లెలియక నదిలో కూలిన విమానంలోనుంచి నిన్న రాత్రికి మొత్తం 62 కళేబరాలను పైకి తీయగలిగారు.

విమానం వెనుకభాగం బురదలో కూరుకొని పోయి ఉన్నందున అందులో ఉన్న మరికొన్ని దేహాలను ఇంకా తీయటం పడలేదు. నదిలో ఆటు పోటుల అడ్డంకివల్ల అప్పటికి ఇంకా దేహాలకై వెతుకులాట ఆపివేయవలసి వచ్చింది.

ఇంతవరకూ తీసిన కళేబరాలలో ఎనిమిది స్త్రీల దేహాలు వున్నవి. ఈ ప్రాంతాలలో ఇంతటి దుస్సంఘటన ఇంతకుముందెప్పుడూ జరుగలేదు. విమానంలో మొత్తం 83 మంది ప్రాణాలు గోల్పోయారు.

విమానంలో ఎక్కువమంది జర్మను ఆస్ట్రియన్ రైతులు, వ్యవసాయిక విశాల పరిశీలన కోసం అమెరికా వెళ్తున్నవారే ఉన్నారు. విమాన సిబ్బంది మాత్రం అమెరికన్లే గుబు.

నిన్న విమానంనుంచి వెల్లాగో బైటికి వీటిలో పడి కొన ప్రాణంతో కొట్టుకొంటున్న ఒక స్త్రీ కూడా దేహంకి వెతుకుతున్న లాంచిలోకి రక్షించి ...

"రష్యాకు తెలిసింది మన అణ్వస్త్రాల ప్రభావమే"

బ్రిటిష్ రక్షణ శాఖ మంత్రి ప్రసంగం

డినాల్ షరతులకు బూర్గిబా ఆమోదం

క్రిమినల్ పోలీసు సంస్థ

స్టాలిన్‌గ్రాడ్‌కు క్రుశ్చేవ్ రాక

ప్రపంచంలోనే పెద్ద జల విద్యుత్కేంద్రానికి ప్రారంభోత్సవం

స్టాలిన్‌గ్రాడ్, సెప్టెంబర్ 10—సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ఇక్కడ నెలకొల్పిన ప్రపంచంలోకెల్లా పెద్ద జల విద్యుత్కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపడానికి నిన్న ఇక్కడికి వచ్చారు. శ్రీ క్రుశ్చేవ్ ఈ సందర్భంలో అంతర్జాతీయ సమస్యలను గురించి కూడా ప్రసంగిస్తారని తెలుస్తున్నది.

ఆయన నిన్న మాస్కోనుంచి విమానంలో స్టాలిన్‌గ్రాడ్‌కు ఎగువన కొన్ని మైళ్ళదూరంలో వోల్గా నదీతీరంలోని విమానాశ్రయానికి వచ్చి, అక్కడినుంచి పడవలో స్టాలిన్‌గ్రాడ్‌కు వచ్చారు. ఆయన మూడు "ఆర్డర్ ఆఫ్ లెనిన్" పతకాలు ధరించారు. ఆయన "డ్రోబిన్స్కా నికి ఓడ్" పడవనుంచి ఒడ్డుకి దిగడానికి ఉత్సాహంతో ఎదురుచూస్తున్నాని దాదాపు 5000 మంది స్టాలిన్‌గ్రాడ్ పౌరులు, 1000 మంది పైని ఉల్లు స్వాగతం చెప్పారు. విమానాశ్రయంలో ఆయనకు పాత సంప్రదాయం ప్రకారం రొట్టి, ఉప్పు బహూకరించారు. తర్వాత ...

40 వేల మంది అమెరికన్ సైనికులు

త్వరలో యూరప్‌కు తరలింపు

మరో 5 గ్రామాలలోకి రోటక్ వరదప్రవేశం

గుజరాత్‌లో ట్రాక్టర్ల తయారీ

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు వివాదం

సంపాదకునకు లేఖలు:

చిప్పగిరిఫిర్కాలో 19 గ్రామాలకు మంచినీటి కొరత

ఆర్యా!

ఈనాటికీ ఆలూరు తాలూకాలో 19 గ్రామముల ప్రజలు ఎండ కాలములో త్రాగుటకు మంచినీరు దొరకక కొన్ని మైళ్ళు నడచి పోయి మంచినీరు తెచ్చుకొనెదరు. వీరు ఎన్నియో విన్నపములు పంపుకొని యున్నారు. చిప్పగిరి ఫిర్కాలోని ఈ గ్రామముల ప్రజలు, చింత...

పెండ్లిమర్రి సమితి అధ్యక్షుని ఎన్నిక

కడప, సెప్టెంబర్ 11—కడప తాలూకా పెండ్లిమర్రి పంచాయతీ సమితికి అధ్యక్షుని ఎన్నుకొనడానికి కడప రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ నరసింగరావు అధ్యక్షతన పంచాయతీ సమితి సభ్యులు సమావేశమై ఏకగ్రీవంగా పైడికాల్వ గ్రామం శ్రీ కే. రామసుబ్బారెడ్డిని అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

అనంతరం నూతన అధ్యక్షుని అధ్యక్షతన సమితి సభ్యులు సమావేశమై ఉపాధ్యక్షునిగా అంబవరం గ్రామానికి చెందిన శ్రీ యల్. గంగిరెడ్డిని ఎన్నుకొన్నారు.

సూరంపల్లెలో గ్రామ కలతలు

ముగ్గురికి మృతి: ఇద్దరికి గాయాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 11—విజయవాడకు 10 మైళ్ళ దూరంలోవున్న గన్నవరం తాలూకా సూరంపల్లెలోని రెండు ముఠాల మధ్య పీటి హక్కులను గురించి చెలరేగిన కొట్లాటలో ముగ్గురు చనిపోయారు. ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈ కొట్లాటలో ఉభయ ముఠాలవారు కత్తెలు...

అమ్మకం పన్ను సవరణ బిల్లు

ప్రభుత్వం తొందరపడిందని ఆంధ్ర వాణిజ్య మండలి విమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 10—ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టానికి సవరణలను ఆదరాబాదరాగా ప్రవేశపెట్టడంలో ఆంధ్రప్రభుత్వం తొందరపాటు చూపిందని, ఆంధ్ర వాణిజ్య పారిశ్రామిక మండలి నిన్న ఇచ్చట జరిగిన సమావేశంలో తీవ్రమైన...

తెలంగాణాలో భూమిశిస్తు వసూళ్లు

హైదరాబాదు, సెప్టెంబరు 11—తెలంగాణాలోని గ్రామోద్యోగులు భూమి శిస్తు వసూలు చేయుటంలో చాలా లాభదాయకమైన విధానాలు అనుసరిస్తున్నట్లు తెలియవచ్చింది. తాజా భూమి శిస్తు బకాయిలను బట్టి చూస్తే ఆంధ్రలో రూ. 476 లక్షల వరకూ వసూళ్ళు నిలిచిపోయినవి. తెలంగాణాలో మాత్రం రూ 92 లక్షలు మాత్రం వసూలు కావలసి ఉంది.

ఋణాల బకాయిలు ఆంధ్రలో రూ. 240 లక్షలు, తెలంగాణాలో 171 లక్షలు...

బ్రహ్మోత్సవానికి పాదచారుల సంఖ్య

తిరుపతి, సెప్టెంబరు 9—ప్రభుత్వ సమాచారశాఖ, బ్రాడ్‌కాస్టింగ్‌వారు, తిరుమలలో ఈ నెల 13 వ తేదినుండి జరుగనున్న బ్రహ్మోత్సవమునకు కాలి నడకగా పోవు యాత్రీకుల సంఖ్యను ఒక విద్యుచ్ఛక్తి యంత్రసహాయంతో లెక్కపెట్టనున్నారు.

సహాయ రేడియో ఇంజనీర్ శ్రీ జి. వి. శర్మ, ప్రాంతీయ యాత్రా సమాచార శాఖోద్యోగి శ్రీ పి. యస్. వెంకటరావు, జిల్లా పౌర సంబంధాల శాఖోద్యోగి శ్రీ యస్. దొరస్వామిరెడ్డి యేర్పాట్లు చేయుచున్నారు.

కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్ మహాసభలు

ఆహ్వానసంఘం విజ్ఞప్తి

పులివెందుల, సెప్టెంబరు 8—కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్ మహాసభలు యీనెల 16,17 తేదీల్లో పులివెందులలో జరుగగలవని ఆహ్వాన సంఘాధ్యక్ష, కార్యదర్శులు శ్రీ జి. కృష్ణమూర్తిరావు, శ్రీ బి. వీరారెడ్డి, ప్రకటిస్తున్నారు.

రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు, శాసన మండలి సభ్యులు శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రి, శ్రీ డి. వి. ...

గ్రంథాలయ సంస్థలకు ప్రతినిధుల ఎన్నికలు

ప్రభుత్వ బస్సులు

సత్యవేడు తాలూకా అభివృద్ధి సంఘం

శ్రీ వెంకటేశ్వర కళాశాల నాటక సంఘం

వివాహాలు

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విమర్శ

కడప గ్రంథాలయ వ్యవస్థకు ఎన్నికలు

బనిగాండ్లలో పంచాయతీ శిబిరం

హైదరాబాదులో రక్షణమంత్రి కార్యక్రమం

అనంతపురం కళాశాల విద్యార్థుల సంఘం

కడపజిల్లా ఉపాధ్యాయ మహాసభ

బొమ్మరాజుపురం ప్రాథమిక పాఠశాల

బేతంచెర్లలో కృష్ణజయంతి

1857 రాజకీయబాధితుల కుటుంబీకులకు సహాయం

ఎగుమతి, దిగుమతి విధానాల సంఘానికి విన్నపం

తిరుపతి—విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సులు

రోడ్డు నిర్మాణం

పంచాయతీరాజ్య నిర్వహణ సమ్మేళనం

లాలాగూడా కర్మాగారంలో రైలువాగన్ల తయారీ

సోమగట్టులో శిక్షణశిబిరం

వరంగల్లులో 116 బంగారు నాణెములు స్వాధీనం

కార్మిక న్యాయస్థానాల వ్యాజ్యపు ఖర్చుల నిర్ణయం

పాకాల ఉన్నతపాఠశాల

వెంగళత్తూరు సమితి శిబిరం

అరగొండ విద్యార్థి విధానసభ

గూడూరు ప్రాంతంలో కలరావ్యాధి

తిరుపతి విశ్వవిద్యాలయ పశువైద్య విద్యామండలి

తిరుపతి సమీప హరిజనుల కోర్కె

తిరుపతి, సెప్టెంబరు 8—తిరుపతి సమీపంలోఉన్న హరిజనవాడలలోని హరిజనులు చాలా ఇబ్బంది పడుతున్నట్లు, ప్రభుత్వం సహకార సంఘాలు ఏర్పరచి చెప్పుల ఉత్పత్తి పని కలుగ చేయడం అవశ్యమని ప్రభుత్వానికి విన్నవించుకొన్నారు. (మ. వి.)

బొంబాయిలో కాంగ్రెసు సేవాదళ ఉత్సవాలు

మదనపల్లెలో మహమ్మద్ జన్మదినం

మదనపల్లెలో సర్వోదయ ప్రచారం

... ప్రచారం— ఈనాటి పరిస్థితులు" అనే అంశం పై ఉపన్యాసాలు ఇచ్చారు.

సభకు శ్రీయుతులు ఎన్. రాధాకృష్ణయ్య, అధ్యక్షత వహించారు, శ్రీ బసవరాజు ప్రార్థన చేశారు. శ్రీ ఓలేటి వెంకటకృష్ణయ్య అభినందనలు తెలిపారు.

శ్రీ రామచంద్రజీ దివ్యజ్ఞానోన్నతపాఠశాలలో "మానవకల్యాణం"ను గూర్చి ఉపన్యసించారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

"అణ్వాస్త్ర యుద్ధ నివారణకు 'శాయశక్తులా' ప్రయత్నం"

యుద్ధంవస్తే యూరోప్ నామరూపా లుండవని కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 10—

"సోవియట్ యూనియన్ తృతీయ సంగ్రామ నివారణకు తను చేయదగినదంతా చేస్తున్నది. కాని సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని ప్రారంభిస్తేమాత్రం అది వారి అంతానికే కాగలదు" అని సోవియట్ ప్రధాని నేడు హెచ్చరిక చేశాడు.

స్టాలిన్‌గ్రాడ్ శివార్లలో వోల్గానది ఆనకట్టమీద కొత్తగా నిర్మించిన ప్రపంచంలోకల్లా గొప్ప జలవిద్యుత్కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ఆయన పైన పేర్కొన్న విధంగా అన్నాడు.

"అలాటి యుద్ధమే సంభవిస్తే తమ దేశానికి అపార నష్టం కలుగుతుందని వాస్తవ విషయాలు తెలిసిన సోవియట్ నాయకులకు తెలుసు. కాని, దైవవశాత్తు సోవియట్ దేశం అతి విస్తృతం గనుక మనగలుగుతుంది. కాని, అణ్వస్త్ర యుద్ధమే సంభవిస్తే పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటన్ల గతి ఏమవుతుంది?" అని కృశ్చేవ్ ప్రశ్నించాడు.

కృశ్చేవ్ రష్యా విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమం గురించి ప్రస్తావించి, సోవియట్ ప్రజలు మహా విజయాలు సాధించినా, విద్యుచ్ఛక్తి పరిశ్రమ ఇంకా లోపభూయిష్ఠంగానే వుంది. కొన్ని నూతన విద్యుదుత్పత్తి కేంద్రాలలో కార్యక్రమానుసారంగా సమయానికి పనికావడం లేదు. ఇప్పటి యంత్ర సామగ్రిని, సాధన సంపదను సవ్యంగా వినియోగించడం జరగడం లేదు" అని ఆయన అన్నాడు.

కృశ్చేవ్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని యంత్రాలు స్థాపించిన హాలుకు అడ్డంగా కట్టిన ఎర్రటి రబ్బరును కత్తిరించి ప్రారంభోత్సవం జరిపాడు. ఈ నూతన యంత్రానికి "సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 22 వ కాంగ్రెస్ హైడ్రో-ఎలెక్ట్రిక్ పవర్ స్టేషన్" అని పేరుపెట్టారు.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటం బెదరింపులకు జవాబుగా సోవియట్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను సోవియట్ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించారని ఆయన అన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

పాశ్చాత్యదేశాల బెదరింపు

"సోవియట్ యూనియన్‌పై సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రచారం ఏవిధంగా అంతమైందో మీకు చెప్పనక్కరలేదు. స్టాలిన్‌గ్రాడ్ పౌరులకే ఆ విషయాలు ఎక్కువగా తెలుసు.

"సోవియట్ యూనియన్ నేటికంటే ఎంతో దుర్బలంగా వున్నప్పుడే సామ్రాజ్యవాదులు [illegible] ఓడించివున్నాడు, నేడు ఏ సామ్రాజ్యవాది దేశమైనా సోవియట్ యూనియన్‌పై కత్తిగట్టితే, దాని పర్యవసానమేమిటి?

"సోవియట్ ప్రజలు తమ అభిప్రాయాలను ఎవరిమీద బలవంతంగా రుద్దరు. ప్రతివారూ తమ వాంఛితం ప్రకారమే మనుగడ సాగించాలి. కాని, ఏవో కొందరు ప్రపంచాన్ని యుద్ధరంగపు అంచులకు లాగడం రష్యా ఇష్టపడదు.

"జర్మనీతో శాంతిఒడంబడిక జరుపుకుంటే యుద్ధం తప్పదని సామ్రాజ్యవాదుల ముఠా బెదిరిస్తున్నది. వారి సన్నాహాలకు సోవియట్ యూనియన్ ఆత్మ రక్షణ చర్యలు తీసుకోడం ద్వారా తగు సమాధానం చెప్పాలి. అనాహూత మేదైనా జరిగితే దేశాన్ని రక్షించడానికి తీసుకోదలచిన చర్యలను సోవియట్ ప్రజలు సమర్థిస్తున్నారు.

"సోవియట్ వ్యవస్థ శత్రువులు, కమ్యూనిజం శత్రువులు మనకు వెనుక స్టాలిన్‌గ్రాడ్‌లో సమాధులు తవ్వపెట్టారు. కాని మనం ఆ సమాధులలో వారినే పూడ్చిపెట్టి సంతృప్తి చెందాము.

"సోవియట్ సాధించిన విజయాలు చాల గొప్పవి. విదేశాలలో వున్న సోవియట్ ప్రజలు గూడ గర్వపడుతూ, తాము రష్యాను వదలి వలస వచ్చినందుకు విచారిస్తున్నారు.

యుద్ధ నివారణకు చర్య

"సోవియట్ యూనియన్ తృతీయ యుద్ధ నివారణకు చేయదగినదంతా చేస్తున్నది. సోవియట్ యూనియన్ నేడిక్కడ జరుపుతున్నట్టి శాంతియుత విజయాలను కోరుతున్నది.

"ప్రపంచంలోకల్లా గొప్పదైన ఈ జల విద్యుత్కేంద్రం కమ్యూనిస్టు నిర్మాణ వీర చరిత్రలో గొప్ప పుట.

"19 వ శతాబ్దపు రష్యా కవి నెక్రసోవ్ వోల్గాను రష్యా కష్టం నది అని అన్నాడు. పడవలు నడిపే వారి మూల్గులు ప్రతిధ్వనిస్తున్నందున అలా వర్ణించాడు. నేడు వోల్గానదిపై జల విద్యుత్కేంద్ర నిర్మాణం కమ్యూనిస్టు సాంఘిక వ్యవస్థకు అపార విద్యుచ్ఛక్తి అత్యవసరమైన పునాది అనే లెనిన్ స్వప్నాన్ని సార్థకం చేయడానికి తోడ్పడింది. స్టాలిన్‌గ్రాడ్ జల విద్యుచ్ఛక్తి కేంద్రం సోవియట్ ప్రజల శాంతియుత వాంఛలకు చిహ్నం.

"సోవియట్ యూనియన్ శాంతిపేర నెలకొన్నది. శాంతియుతమైన భవితవ్యం మీదనే విశ్వాసం ఉంచింది. ఈ వివేకమే అంతర్జాతీయ సమస్యలలో విజయమిస్తుంది.

"నేటి అంతర్జాతీయోద్రిక్త పరిస్థితికి సోవియట్ ప్రజలెంతో ఆందోళన చెందుతున్నారు. నేను ఏమి చెబుతానో అని ఉత్కంఠతో వేచివున్నారు. నేను చెప్పవలసిన దానిలో చాలావరకు మాస్కోలో జరిగిన సోవియట్—భారత మైత్రి సమావేశంలో చెప్పాను. వాటినే మరలా చెప్పి శ్రోతలను విసిగించను.

ఆయుధాల పోటీ

"పాశ్చాత్య దేశాలు ఆయుధాల కోసం పోటీపడి యుద్ధ సన్నాహాలు చేస్తున్నారు. జర్మనీతో శాంతి సంధిని శాంతికి భంగకరమని భావిస్తున్నారు. 16 సంవత్సరాలపాటు సోవియట్ యూనియన్ బెర్లిన్ పరిస్థితికి అంగీకరించింది. నేటి క్లిష్టదశకు అదే కారణమని డిగాల్ అంటున్నాడు. కాని, ఇప్పటి జర్మనీలోని నేటి పరిస్థితి యుద్ధానంతరం వున్న పరిస్థితి వంటిదికాదు. అప్పుడెవరూ జర్మనీలో మరల సైనిక తత్త్వం, కసితీర్చుకోడం చెలరేగుతుందనుకోలేదు. నేను సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీతో శాంతి ఒడంబడిక చేసుకుంటానని అనగానే పాశ్చాత్య దేశాలన్నీ సోవియట్ యుద్ధానికి కాలు దువ్వుతున్నదని ఆరోపించసాగాయి.

"పాశ్చాత్య దేశ నాయకులు తాము చాలా కరుకైన వారమని చెప్పుకుంటున్నారు. ఆ కరుకుదనం వారిచర్యలలో కనిపించాలి. గాజు గట్టిదే. కాని, అది త్వరగా విరిగిపోదగినది కూడా.

"సోవియట్ ప్రభుత్వం శాంతియుత విధానాన్నే అనుసరిస్తున్నది. ఎందుకంటే అలాటి విధానం సోవియట్ వ్యవస్థలోనే గర్భితమైంది గనుక. అయితే, సామ్రాజ్యవాదులు యుద్ధం ప్రారంభిస్తే, దానితో వారి అంతంసరి. అలాటి యుద్ధం తమ దేశానికి అపారనష్టం కలిగిస్తుందని సోవియట్ నాయకులకు తెలుసు. అయితే సోవియట్ యూనియన్ అదృష్టవశాత్తు విస్తృతం గనుక మనగలదు. జనరల్ డిగాల్ అణ్వస్త్ర యుద్ధం గురించి ఎన్ని గొప్పలు పలికినా, సాంద్ర జనసంఖ్య, కొద్దిపాటి విస్తీర్ణంగల ఫ్రాన్సు మననే మనదు. డిగాల్‌వంటి సైనికుడు అలాటి మాటలు అనగూడదు.

"అధ్యక్షుడు కెన్నెడీ సంప్రతింపులు జరుపదలచాడని, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కూడా ఆ అభిప్రాయంతోనే వున్నాడని నాకు తెలిసింది. జనరల్ డిగాల్ కూడా వారితో చేరుతాడనే ఆశిస్తున్నాను.

"సోవియట్ యూనియన్‌కు యుద్ధం అక్కరలేదు. కాని, గత మహాసంగ్రామ శేషాలకు స్వస్తి చెప్పడంకోసం జర్మనీతో శాంతిసంధి కావాలి.

విషమ పరిస్థితి

"ప్రపంచ పరిస్థితి విషమంగా పరిణమించిందని శుక్రవారంనాడు భారత సోవియట్ మైత్రి సమావేశంలో చెప్పినదానికంటే హెచ్చుగా నేనేమీ చెప్పను. ఆగ్ర సామ్రాజ్యవాద దేశాలు తమ ఆయుధాల పోటీని తీవ్రతరం చేస్తున్నాయి. బహిరంగంగా మనల్ని బెదరిస్తూ, ఎన్ని వాస్తవ విషయాలు వున్నా, అంతర్జాతీయ తీవ్ర పరిస్థితికి ప్రధాన కారణమైన అపరాధులను మనమే నిరూపించడానికి కూడా ప్రయత్నిస్తున్నాయి. యుద్ధ నివారణకు ప్రయత్నించడం ఉచితంగాని, ఎవరు మిగులుతారనే శశభిషలతో అవసరంలేదు. సంప్రతింపుల విషయంలో పాశ్చాత్య దేశాలలో ఆశాజనకమైన సూచనలు కనిపించడం సంతోషకరం.

"మంచి పనిని ప్రారంభించడానికి ఆలస్యమంటూ లేదు. రష్యా అమెరికా ప్రజలతోను, ఫ్రెంచి ప్రజలతోను, ఇంగ్లీషువారితోను హిట్లరు ఏమిచేసినా జర్మనీ ప్రజలందరితోను మైత్రినే కోరుతున్నది."

శ్రీ కృశ్చేవ్ అంతర్జాతీయ పరిస్థితిపై చేసిన ఈ ప్రసంగం చాల ఆశాజనకంగా వుందని మాస్కోలోని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఎలిసబెత్‌విలీలో ఉద్రేక పరిస్థితి

కటాంగా, సమితి సైన్యాల జాగ్రత్తలు

ఎలిసబెత్‌విలీ, సెప్టెంబరు 11—

నిన్న రాత్రి పూర్తిగా తీవ్రతతో కూడిన వాతావరణంతో గడచిపోయిన అనంతరం, నేటి ఉదయం ఎలిసబెత్‌విలీలో ఒక విధమైన బిగుకుతో కూడిన ప్రశాంతత ఏర్పడింది.

ఉదయం వరకూ పట్టణంలోని కొంత ప్రాంతాల నప్పటినీ తమ స్వాధీనంలో ఉంచుకొని కటాంగా సైనిక దళాలు ముఖ్య వీధులన్నింటిలోనూ పహరా తిరిగారు.

గత రాత్రి సమితి సైన్యాలుకూడా నూతనంగా మరికొన్ని భద్రతా చర్యలను తీసుకున్నాయి.

పట్టణంనుండి విమానాశ్రయం వరకూ గల 10 మైళ్ళ రోడ్డుపై సమితి భారత సైన్యాలు రెండు స్థలాల్లో ప్రతిబంధకాలను ఏర్పాటు చేశాయి. శరణాగతులున్న సమితి శిబిరాలలో భద్రతను పటిష్ఠం చేసేనిమిత్తం అదనపు సైన్యాలను కొన్నింటిని కాపలా ఉంచారు.

దాదాపు 35 వేల మంది శరణాగతులున్న సమితి శిబిరాలలో గత 24 గంటలలోనూ చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఉండినాయి. ఉద్రేకపూరితమైన శరణాగతులను అదుపులో ఉంచడానికై సమితి స్వీడన్ సైనిక దళాలు పలుమార్లు బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది.

బజార్లలో పడి తిరుగుతున్న కటాంగా యువకులు సమితి శకటాలను నిలిపిన శిబిరానికి నిప్పుపెట్టడంవల్ల నిన్న రాత్రి సమితికి చెందిన కొన్ని శకటాలు కాలిపోయాయి.

ఈ యువకుల బృందం ఒకటి నిన్న ఎలిసబెత్‌విలీలోని ఒక స్నానాలఘట్టంవద్ద కొంత ప్రమాదకారిగా కనిపించినందున, సమితి భారత సైనికులు గాలిలోనికి తుపాకులను పేల్చి, వారిని బెదరగొట్ట వలసివచ్చింది.

కటాంగాలోని సమితి సహాయ ప్రతినిధి శ్రీ మైకేల్ టాంబిర్‌లైన్‌ను నేడు కటాంగా పోలీసులు అరెస్టుచేసి కొద్దికాలం తమ నిర్బంధంలో ఉంచుకున్నారు. అయితే సమితి ముఖ్యోద్యోగి శ్రీ ఓబ్రియెన్ జోక్యం కలిగించుకొన్నందున విడుదల చేశారు.

సోమవారం లోపల కటాంగాను కాంగోలో విలీనం చేయాలని కాంగో కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు వినవచ్చే వార్తలు నిరాధారమైనవని, నిజం కావని శ్రీ ఓబ్రియెన్ నిన్న రాత్రి కటాంగా నాయకుడు త్షోంబేకు తెలియజేశారు.

ఎలిసబెత్‌విలీకి ఉత్తరాన 50 మైళ్ళ దూరంలో జోదత్‌విలీవద్ద ఉన్న సమితి సైన్యాలను కటాంగా సైన్యాలు చుట్టుముట్టాయి. ఇక్కడున్న ప్రయాణీకుల విమానాశ్రయాన్ని కూడా కటాంగా ప్రభుత్వం నేడు ఉదయం మూడు గంటలపాటు మూసివేసింది. ఈ విమానాశ్రయంలోని విమానాల రాకపోకల అదుపు కేంద్రాన్ని కటాంగా ప్రభుత్వోద్యోగులే నడుపుతున్నారు.

బెల్‌గ్రేడ్ సమావేశం నుండి కాంగో నాయకులు గత శనివారంనాడు లియోపాల్డ్‌విలీకి తిరిగి వచ్చినప్పటినుండి లియోపాల్డ్‌విలీ, స్టాన్లీవిలీ వర్గాలకు సంపూర్ణసామరస్యం కుదిరినట్లే ద్యోతకమవుతూవుంది.

స్టాన్లీవిలీ నాయకుడు శ్రీ అంటోయినే గిజెంగా ఇక లియోపాల్డ్‌విలీలోనే ఉంటారని, స్టాన్లీవిలీకి తిరిగివెళ్ళటం లేదని కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదోలా కార్యాలయంలోని ఒక ముఖ్యోద్యోగి వెల్లడించారు.

అంటే శ్రీ గిజెంగా కాంగో కేంద్ర ప్రభుత్వంలో ఉపప్రధాని పదవిని స్వీకరించడానికి అంగీకరించినట్లేనని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదోలా, విదేశాంగ మంత్రి శ్రీ జస్టిన్ బాంబొకో, ఉపప్రధాని శ్రీ గిజెంగా గతశనివారంనాడు రోం నగరాన్నుండి సమితి విమానంలో లియోపాల్డ్ విలీకి తిరిగి వచ్చారు.

బెల్‌గ్రేడ్‌కు వెళ్ళడానికి పూర్వం, నిన్న ఆదివారంనాడు కాక అంతకుముందు ఆదివారంనాడు, మొదటిసారిగా లియోపాల్డ్‌విలీకివచ్చినప్పటికంటే శ్రీ గిజెంగా ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నారు.

ప్రాక్పశ్చిమ బెర్లిన్ల సరిహద్దులో గోడ

చూడవచ్చిన వారిపై బాష్పవాయువు బాంబులు

బెర్లిన్, సెప్టెంబరు 11— తూర్పు బెర్లిన్, పశ్చిమ బెర్లిన్ సరిహద్దులో తూర్పు జర్మనీవారు నిర్మిస్తున్న కాంక్రీటు గోడకు అతి సన్నిహితంగా వచ్చిన కొంతమంది పశ్చిమ బెర్లిన్ యువకులపై తూర్పు జర్మనీ పోలీసులు నేడు ముందుగా పిటెనిచిమ్మి అటు పిమ్మట బాష్పవాయువు బాంబులను ప్రయోగించారు.

ఈ పశ్చిమ బెర్లిన్ యువకులు ఈ సరిహద్దు గోడను దగ్గరగా నిలిచిచూడాలన్న ఉద్దేశంతో వచ్చారని తెలుస్తోంది.

ఇది ఇలా ఉండగా తూర్పు జర్మనీ నుండి పశ్చిమ బెర్లిన్‌లోనికి పారివచ్చే పౌరులకు సదుపాయంగా ఉండే నిమిత్తం పశ్చిమ బెర్లిన్ పోలీసులు టెల్టో కాలువ ఒడ్డున ఒక పరిశీలక నివేదికను నిర్మించ నారంభించారు.

విద్యార్థులకు ఉచిత వేతనాలు

ఢిల్లీ, సెప్టెంబరు 5—తెలివిగల విద్యార్థులకు ఉచిత వేతనాలు ఇవ్వడానికి కేంద్ర విద్యాశాఖ పథకాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించినది. ఈ పథకం క్రింద ఏటా 1800 పోస్ట్—మెట్రిక్, 400 పోస్ట్—ఇంటర్‌మీడియేట్, 200 పోస్ట్—గ్రాడ్యుయేట్ యోగ్యతా వేతనాలు ఐదేండ్లకి ఇస్తారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah.

రాజంపేట తాలూకాకు హామీలు

అమలుకై ప్రణాళికామంత్రి విజ్ఞప్తి

కడప, సెప్టెంబర్ 11—పుల్లంపేట పౌర ప్రతినిధుల విజ్ఞప్తుల నన్నింటినీ ప్రణాళిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఈ విజ్ఞప్తుల నన్నింటినీ వాటికి సంబంధించిన మంత్రులకు తెలియజేస్తానని చెప్పారు.

మంత్రికి పుల్లంపేటలో శాసనసభ్యుడు శ్రీ పి. పార్థసారథి, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బయ్య, జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. వి. సుబ్బయ్య, డా. ఎం. సుబ్బరామరాజు, శ్రీ ఎ. ఆర్. పిచ్చయ్య, శ్రీ బాసల శివరామయ్య, శ్రీ ఎస్. వి. నారాయణ, శ్రీ ఎస్. ఆర్. రామచంద్రయ్య, శ్రీ నూకల చిన్నయ్య, శ్రీ బి. సుబ్బరాయుడు ప్రభృతులు స్వాగతమిచ్చి పూలమాలలువేసి, మేళతాళాలతో ఊరేగించారు. సభకు శ్రీ పార్థసారధి అధ్యక్షత వహించారు.

పుల్లంపేట ఉన్నత పాఠశాల తరఫున శ్రీ ఇ. ఎ. కె. శర్మ స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ ఎ. వి. సుబ్బయ్య ఇట్లా విజ్ఞాపన చేశారు: జనవరి 31 నాడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు రాజంపేటకు వచ్చి, ఒక పెద్ద సభలో తొగురుపేట ప్రాజెక్టుకు ఏప్రిల్ 1961 లో శంకుస్థాపన వేయిస్తామని హామీ ఇచ్చారు. కాని ఇంత వరకూ శంకుస్థాపన వేయలేదు. రాజంపేట తాలూకా క్షామ ప్రాంతం. ఈ తొగురుపేట ప్రాజెక్టు తప్ప మరే ప్రాజెక్టునూ నిర్మించే వీలులేదు. త్రాగడానికి నీరు లేదు—పళ్ళతోటలు ఎండిపోతున్నాయి. గాంధీ జయంతి నాడైనా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన వేస్తే సంతోషిస్తాము. పుల్లంపేటలో ఒక 50 పడకలు గల ప్రసూతి ఆసుపత్రి నిర్మించడానికి ఒప్పుకుంటూ జూలై 10 నాడు ప్రభుత్వం నుంచి ఉత్తరువు వచ్చింది. ప్రభుత్వ ఉత్తరువు మేరకు రూ. 10 వేల నాదువు పత్రాలను ప్రజలు కొన్నారు. కాని ఇంతవరకూ పని ఏదీ ప్రారంభం కాలేదు. ఇక, పుల్లంపేటలో ఒక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయ శిక్షణాలయం ఉండడం అవసరం. ఈ తాలూకాలో 9 ఉన్నత పాఠశాలలున్నాయి. ఉపాధ్యాయ శిక్షణ కావాలనుకున్నవారు 60 మైళ్ళ దూరంలో ఉన్న రాయచోటికి వెళ్ళాలి. రాయచోటి శిక్షణాలయంలో హెచ్చుమందిని చేర్చుకోరు. ఈ ఏడాది రాజంపేట తాలూకా విద్యార్థులు 250 మంది దరఖాస్తులు పెట్టుకోగా 17 మందికి ప్రవేశం లభించింది. పుల్లంపేట సభ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణకు ఏర్పాట్లు చేయగలమని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసుకొనడం జరిగింది. ఏమీ జరగలేదు. పుల్లంపేటలో ఉపాధ్యాయ శిక్షణాలయం అత్యవసరం. కోడూరు కడప పుల్లంపేట చిట్వేలులమధ్య బస్సులు లారీలు నిరంతరం తిరుగుతున్నాయి. నందలూరువద్ద బాహుదా నదిపైనా, చిట్వేలు పుల్లంపేటల మధ్య పుల్లంగేరు నదిపైనా రోడ్డు వంతెనలు లేవు. పైగా రోడ్ల మరామతులు కూడా జరగడం లేదు. వానాకాలంలో చాలా వారాలపాటు రవాణాలు నిల్చిపోతున్నాయి. మంత్రి ఈ విషయమై ఆసక్తి వహించాలని కోరుతున్నాను."

శ్రీ రంగారెడ్డి ఇట్లా సమాధానం చెప్పారు: హామీలను అమలుచేయడానికి వీలైన ప్రయత్నాలన్నీ చేస్తాము. కాని అనేక కారణాల వలన ఒక్కొక్కప్పుడు పనులు సాగవు. డబ్బు సంగతి పెద్ద కారణం. అన్నీ అమలు చేయాలనే ఉంటుంది. ఈ హామీల విషయం, మీ కోర్కెల విషయం ఇందుకు సంబంధించిన మంత్రులకు చెప్తాను. వీలయినంతవరకూ పని జరిగేటట్లు చూస్తాను."

శ్రీ సోము రామయ్య వందనలు సమర్పించారు. (మా. వి.)

నగిరి, సెప్టెంబర్, 8— సర్వసభ్య సమావేశం ఈ నెల 11 మధ్యాహ్నం 3 కు సమితి కార్యాలయంలో జరుగుతుంది. మూడు, ఐదు స్థాయీ సంఘాలలో ముగ్గురు సభ్యులకు ఉప ఎన్నికలు జరుగుతాయి.

డిగాల్‌పై హత్యా ప్రయత్నం

మరికొందరిని అరెస్టు చేసినట్లు ప్రకటన

పారిస్, సెప్టెంబర్ 10—ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాల్‌ను హత్య చేసే ఉద్దేశంతో మొన్న రాత్రి జరిపిన బాంబు ప్రేలుడు కుట్రకు సంబంధించిన మరికొందరు నూతన వ్యక్తులనూ పోలీసులు అరెస్టు చేశారని నేడిక్కడ ప్రకటించారు.

నిర్బంధితులైన వారందరూ ఫ్రెంచి తీవ్రవాదుల అజ్ఞాత సైనిక సంస్థలో ఉన్నత స్థానానికి చెందినవారేనని కూడా తెలియజేశారు. అందులో ఒకరు (మాజీ సైనికాధికారి జనరల్ పాల్ వాన్యూక్సెం క్రింది ఉద్యోగిగా ఉండిన) కమాండర్ హెర్వీలీ బార్బియెర్ డీ బ్లిగ్నీరెన్ అని కూడా ఫ్రెంచి అంతరంగికశాఖ మంత్రి శ్రీ రోగర్ ఫ్రే చెప్పారు.

శ్రీ డిగాల్‌ను హత్య చేయాలన్న ఉద్దేశంతో ఉపయోగించిన ప్రేలుడు పదార్థం బరువు మొత్తం 10 కిలోగ్రాములు (22 పౌన్లు) ఉండిందని కూడా తెలిపారు. నిన్న వచ్చిన వార్తల ప్రకారం ఇందులో నాలుగు కిలోగ్రాములు (9 పౌన్లు) ప్లాస్టిక్ ప్రేలుడు పదార్థం ఉండిందని తెలుస్తోంది.

ఈ ప్రేలుడు పదార్థంలో నేపాలం ఉపయోగించినట్లు తెలిసిందని కూడా శ్రీ రోగర్ ఫ్రే తెలియజేశారు. ఈ ప్రేలుడు పదార్థం ప్రేలిఉంటే చాలా విదారకమైన సంఘటనలు ఏర్పడి ఉండేవి. ఇది ప్రేలినట్లయితే అందులోనుండి అత్యధికమైన వేడిమి, ఎగజిమ్మినట్లు పెలువడే అగ్నిశిఖలూ పుట్టిఉండేవి.

ఈ కుట్ర విషయమై ముందుగా పోలీసులు బంధించిన వ్యక్తి పేరు మార్షల్ డీ విల్మాండ్, అని నేడు వెల్లడించారు. ఇతనితోపాటు బాంబు పేలుడును ఏర్పాటుచేసిన ప్రాంతంలో డొమినిక్ కాబన్నీ డీలా ప్రేడ్ అనే ఇంకొక వ్యక్తి కూడా ఉండినాడని, ఆ వ్యక్తి ఇంకా పోలీసులకు పట్టుబడలేదని శ్రీ రోగర్ ఫ్రే వెల్లడించారు.

శ్రీ డిగాల్ స్వగ్రామానికి వెళ్ళే రోడ్డుపై బాంబు ప్రేలుడు ద్వారా హత్యాకాండను నెరవేర్చాలని కుట్ర పన్నిన ఈ కుట్రదారులు ఆగస్టు 30 న బుధవారంనాడే, బాంబు ప్రేలుడును ఏర్పాటు చేయదలచిన ప్రాంతానికి చేరుకున్నారని శ్రీ ఫ్రే చెప్పారు.

గత శుక్రవారంనాడు రాత్రి ఈ బాంబు ప్రేలుడు జరిగిన కాలంలో నలుగు రయిదుగురు వ్యక్తులు ఆ పరిసరాలలో ఉండినట్లు పోలీసులు విశ్వసిస్తున్నారని కూడా శ్రీ ఫ్రే తెలిపాడు.

ఒకప్పుడు ఆల్జీర్స్‌లో ఉండిన వార్తాపత్రిక "లా డిస్పాచీ కోటి డియెన్నీ" సంపాదకుడు ఎం. జీన్ బ్రూనీ, కెప్టెన్ సర్జెంట్‌లపై అరెస్టు వారెంట్లను జారీ చేశారు.

శుక్రవారంనాడు రాత్రి బాంబు ప్రేలుడ ప్రమాదంనుండి తప్పించుకోగలిగిన ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాల్ ఈ రోజు (ఆదివారం) ఉదయం తన స్వగ్రామమైన కొలంబే—లెక్స్—డ్యూక్స్—ఎగ్లిసెస్‌లోని చర్చికి సకుటుంబంగా హాజరయ్యారని తెలుస్తోంది.

ఈ వారాంతంలో పారిస్ ప్రాంతంలో ఆల్జీరియా జాతీయవాదుల దాడులమూలంగా సెలవుపై వెళ్ళిన ఒక సైనికుడూ, ముగ్గురు పోలీసులూ మరణించారు.

ఈరోజు మధ్యాహ్నం పారిస్ సెంట్రల్ స్క్వేర్‌లో ఎనిమిదిమంది ముస్లిం గస్తీ పోలీసులపై జరిగిన దాడి చాలా సంక్షోభకరమైంది. దాడిచేసిన జాతీయవాదులు వెంటనే పోలీసులపై మరతుపాకిని ప్రేల్చ సాగారు. ఫలితంగా ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. అయితే ఈ దాడి జరిపినవారిలో ఇద్దరు పోలీసులకు పట్టుబడ్డారు. మిగిలినవారు తప్పించుకొని పారిపోయారు. వీరిలో ఒకరు చేతి బాంబును తీసుకొని పోలీసులను బెదిరించి కట్టుకదలకుండా చేయగా మిగిలినవారు పారిపోగలిగారట.

ఓరాన్ పట్టణంలో నేడు ఒక కాఫీ హోటలులో బాంబు ప్రేలుడు సంభవించి ఒక యూరోపియన్ మరణించిన అనంతరం కోపోద్రేకపూరితులైన శ్వేత జాతీయులు ముస్లిం దుకాణాలకు రెంటికి నిప్పు పెట్టారు.

క్యూబాతో కోస్టారికా సంబంధాల రద్దు

క్యూబా విప్లవ న్యాయస్థానం వేసే మరణ శిక్షలకు నిరసనగా

శాన్‌జోస్, సెప్టెంబర్ 10—క్యూబా విప్లవ న్యాయస్థానం మళ్ళీ కొందరికి మరణ శిక్షలను విధించిన కారణంగా తాము క్యూబాతో గల దౌత్య సంబంధాలను రద్దు చేసుకోడానికి నిశ్చయించుకున్నామని కోస్టారికా ప్రభుత్వం ప్రకటించింది.

ఈ విషయమై తాము క్రితంలో క్యూబా ప్రభుత్వానికి హెచ్చరించినా ఫలితం లేకపోయిందనీ, ఇకపై క్యూబాలో తమ కార్యక్రమాలను వాహనాలోని పనామా రాయబారి చూస్తుంటాడనీ ప్రకటించారు.

అస్సాంలో బస్సు దొర్లి 9 మంది మృతి

షిల్లాంగ్, సెప్టెంబరు 11—మొన్న శుక్రవారంనాడు సిల్చార్‌కుపోయే ఒక స్టేషన్ వాగన్, కొండ చరియలపైగా 2 వేల అడుగుల ఎత్తు క్రిందకు దొర్లి 9 మంది చనిపోయినారనీ, ఐదుగురికి తీవ్రంగా గాయాలైనాయనీ వార్త వచ్చింది.

ప. జర్మనీపై ఫ్రాన్సు గెలుపు

యూరోపియన్ రింక్ హాకీ

టురిన్, సెప్టెంబర్ 10— యూరోపియన్ రింక్ హాకీ పందాలలో నేడిక్కడ ఫ్రాన్సు పశ్చిమ జర్మనీని 5—1 గోలులతోను, ఇటలీ బెల్జియంను 5—2 గోలులతో ఓడించాయి.

అమెరికా టెన్నిస్ ఫైనలు

ఫారెస్టుహిల్స్, సెప్టెంబర్ 10—అమెరికా టెన్నిస్ పందాల కడపటి పోటీకి ఉభయులు ఆస్ట్రేలియన్ ఆటగాళ్ళు చేరుకున్నారు. రాడ్‌లావర్ సెమీఫైనలులో మైక్‌సాంగ్‌స్టరను (బ్రిటన్) 13—11, 7—5, 6—4 తో ఓడించాడు. ఎమర్సన్‌తో మరొక సెమీఫైనల్సులో రాఫిల్ ఒసూనా తీవ్రంగా ప్రతిఘటించగా ఎమర్సన్, 6—3, 3—6, 5—7, 9—7 తో యుదకు గెలిచాడు.

రాజకీయ పక్షాల ప్రవర్తన

సమష్టి నిబంధనావళికై స్థూలంగా ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 10—నిన్న 3 గంటలసేపు జరిగిన జాతీయ సమైక్యతా సంఘ సమావేశంలో మతాతీత విధానంలో విశ్వాసం కలిగిన అన్ని రాజకీయ పక్షాలకు వర్తించే ప్రవర్తన నిబంధనావళిని రూపొందించాలనే ప్రతిపాదనను స్థూలంగా ఆమోదించారు.

ఈ సందర్భంలో సలహాలకోసం సంఘాధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ సమావేశానికి వచ్చిన సభ్యులకు లేఖలు వ్రాయాలని నిశ్చయించారు. నిన్నటి సమావేశానికి వచ్చిన వారిలో ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా, పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్, శ్రీ ఫ్రాంక్ ఆంథోనీలు ఉన్నారు.

మతత్వం విచ్ఛిన్నకర పోకడల ప్రమాదాలను పార్టీలకు అతీతమైన విషయంగా జాతీయ స్థాయిలో ప్రతిఘటించాలనే సూత్రానికి ప్రవర్తన నిబంధనావళిలో యిది ఒక షరతుగా ఉండాలని సభ్యులు అంగీకరించారు.

దేశ సమైక్యత, మతతత్వం, కులతత్వం, భాషా వాదాలను రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య ఏర్పడే తగాదాలను పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉంచాలనీ, పార్టీ భాషలకోసం వాటిని ఉపయోగించుకోడానికి ప్రయత్నించరాదని సభ్యులు నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటులో ఇటీవల ఆమోదించిన ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణకు భారత శిక్షాస్మృతి సవరణకు సభ్యులు హర్షం ప్రకటించారు.

అఖిల భారత ఉద్యోగశాఖల విస్తరణకు వాటిని దృఢతరం చేయడానికి తీసుకొన్న చర్యలను ప్రశంసించారు.

జాతీయ సమైక్యతా సంఘం పనిచేయడం ప్రారంభించిన మీదట, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్య మంత్రులు యీ విషయాన్ని చేపట్టినమీదట దేశంలో మంచి మార్పు వచ్చినట్లు భావించారు. అయినప్పటికీ జాతీయ సమైక్యతా కృషిని ప్రభుత్వ స్థాయిలో, అనధికారస్థాయిలో కొనసాగించాలని నొక్కి చెప్పారు.

ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం తలపెట్టిన అఖిలపక్ష మహాసభకు ముందు జాతీయ సమైక్యతా సంఘం మళ్ళీ సమావేశం అవుతోంది.

మహాసభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు.

శిక్షాస్మృతి సవరణ చెల్లదు

ద్రవిడ మున్నేట్ర కళగం దావా వేసే ఆలోచన

మద్రాసు, సెప్టెంబర్ 10—భాష, కులం వంటి విభేద మనస్తత్వాల ప్రచారం శిక్షార్హముగాచేస్తూ శిక్షాస్మృతిని సవరించిన చట్టం చెల్లదగింది కాదని తాము సుప్రీం కోర్టులో దావా వేయనున్నట్లు ద్రవిడ మున్నేట్ర కళగం నాయకుడు శ్రీ సి. యన్. అన్నాదురై యిక్కడ వెల్లడించారు.

సర్వ స్వతంత్రత కలిగిన దక్షిణరాష్ట్ర స్థాపన డి. యం. కే. ఆశయమనీ, ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళతో ద్రవిడనాడు సిద్ధింపజేసుకొనేందుకు తాము పోరాటం విరమింపబోయేది లేదని కూడా ఆయన చెప్పారు.

గౌలార్టు అధ్యక్షతకు కాంగ్రెస్ అంతిమ ఆమోదం

బ్రాసిలియా, సెప్టెంబరు 9—గత రాత్రి బ్రాజిల్ కాంగ్రెసులొంచన ప్రయోగం కూడా బ్రాజిల్ అధ్యక్షపదవి గౌలార్టు స్థాపించటంతో గౌలార్టు అధ్యక్షపదవి రూఢమయింది.

క్రెడో నెవిస్ ప్రధానిగా తన మంత్రివర్గం చేత నిన్న అధికార స్వీకార పత్రాలు సంతకం చేయటంతో సరికొత్త పూతన మంత్రివర్గాన్ని అధ్యక్షుడు స్వీకరించారు. కాంగ్రెస్ సభికులంతా అధ్యక్షునీ, మంత్రి వర్గాన్నీ అభినందనలతో స్వీకరించారు.

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను
ఎక్కువ శక్తివంతముగా
శుభ్రపరుచునట్లుగా
తయారైనది!

శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగమును, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టిపరచును: కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా నుంచండి.

4 సైజులు ★ పెద్దలకు ★ చిన్న వారికి ★ పిల్లలకు ★ నడిపి లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి

అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడ లభించును!

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!





T9/G/127

ఇంటిలోగాని
బయటగాని...

ఆల్‌వేవ్ 9 ట్రాన్సిస్టర్ పోర్టబుల్ మోడల్ 9 ఎస్—పి 2—మీ రెక్కడికి తీసుకువెళ్ళినా విస్పష్టమైన శబ్దగ్రహణ కలిగివుంటుంది...

పోర్టబుల్ రేడియోలో ఇంత స్పష్టంగా వినవచ్చేది ఇదివర కెప్పుడూ చేయబడి వుండలేదు. ఇంటిలో గాని—బయట గాని 9 ఎస్—పి 2 లోని అల్ట్రా హై సెన్సిటివిటీవల్ల అన్ని స్టేషన్లు పెద్దగాను స్పష్టంగాను వినబడతాయి. 6 నుంచి 18 ఎంసీవరకు షార్టు వేవులోను 540—1, 600 కె. సి. స్టాండర్డు బ్రాడ్‌కాస్టులలోను వాడవచ్చును.



Model 9S-P2 All wave 9 Transistor Portable

SANYO
ALL TRANSISTOR RADIOS
...నమ్మకమైన మీ మిత్రములు

ఇంకను 8 యు—280 శక్తివంతమైన 8 ట్రాన్సిస్టర్ 3—బ్యాండ్ ఆల్‌వేవ్ టేబిల్ మోడలు.
ట్రాన్సిస్టర్ రేడియో ప్రపంచ మంతటా వాడుతున్నారు. అందువల్ల సాన్‌యోఇంజనీర్లు శక్తివంతమైన 8 ట్రాన్సిస్టర్ రేడియోను అందమైన కొయ్యపెట్టెలో తయారు చేస్తున్నారు. దీనిలోని హై సెన్సిటివిటీవల్ల ప్రపంచం అంతటినుంచి వినవచ్చును. 5"×7" ఓవల్ స్పీకర్ ఫ్రీక్వెన్సీరేంజి యావత్తు ఉన్నది ఉన్నట్లు వినిపించును.



Model SU-280 All wave 8 Transistor Table Model

రెంటికీవిడివిడిగా రు375. అదనంగాఎక్సైజుడ్యూటీ రు30. స్థానికపన్నులు అదనం

Manufacturers: WESTCO RADIO ELECTRONIC INDUSTRIES
Factory: Ulhasnagar-4, Dist. Thana. (Maharashtra State) Phone: 140
Office: 421, Lamington Rd., BOMBAY 4. Phone: 71051 Grams: "WESTCOY"
Available at all leading dealers throughout the Country.

టైర్లు సులభంగా దొరకటంలేదు...



ఉన్నవే బాగా మన్ని
ఆటిరావాలంటే
టివిఎస్ వారిచే
రీట్రెడ్ చేయించండి

టివిఎస్‌వారు రీట్రెడ్‌చేసిన టైర్లు, కొత్తవి పనిచేసినన్ని మైళ్ళు పనికొస్తాయి. అందుకు కారణాలు:

బాగా పత్తుగా దళసరిగా ఉండే మేలు రకం 'కామెల్ బాక్' ట్రెడ్ రబ్బరునే టివిఎస్ వారు ఉపయోగిస్తారు.

కామెల్‌బాక్ రబ్బరుమీద కవచం గాలికి చెడిపోకుండా టివిఎస్ వారు దానిని ఎయిర్‌కండీషన్ గదులలో పదిలపరుస్తారు.





రీట్రెడింగ్ అనేది నిపుణులు చెయ్యవలసిన పని. ఫ్యాక్టరీలో అత్యంతాధునికమైన యంత్రాలను ఉపయోగించడం నేర్చుకొని తరిఫీదైన పనివారే టివిఎస్‌లో అరిగిన టైర్లను రీట్రెడ్ చేస్తారు. టివిఎస్‌లోని స్పెషల్ బాండింగ్ ప్రాసెస్ ప్రకారం రీట్రెడ్‌చేస్తే పాతటైర్లు మరి నాలుగు కాలాలపాటు విశేషంలా పనిచేస్తాయి. సరికొత్త టైర్లలాగే ఉంటాయి; నడుస్తాయి.

సకాలంలో జాగ్రత్తపడేపక్షంలో మీ ట్రక్కు టైర్లను మూడు సార్లవరకూ రీట్రెడ్ చేయించి వాడుకోవచ్చును.

రీట్రెడింగ్‌లో ఇండియా మొత్తంమీద సుందరం ఇండస్ట్రీస్ వారి కర్మాగారమే పెద్దది.



అత్యుత్తమమైన పద్ధతిలో రీట్రెడింగ్ కు

TVS
సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివిఎస్ విభాగం) పుదుక్కోట్టై - మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు

BNT.151 SD.1448

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 251 ★ విజయవాడ 12-9-1961 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆఫీసువారియొక్కయు ఏజెంట్లయొక్కయు ప్రదేశాలలో	రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

801749

బ్రిటన్‌కు రంగుజాతి పోలీసులు

లండన్, సెప్టెంబరు 11:— బ్రిటన్‌లో మొట్టమొదటి సారిగా రంగుజాతివారు పోలీసు ఉద్యోగాలు చేయడం త్వరలో జరగవచ్చు. బర్మింగ్‌హాం నగరం పోలీసు సిబ్బందిలో చేరుటకుగాను యిద్దరు ఆరుగురు దరఖాస్తులు పెట్టి పరీక్షలలో నెగ్గి, శిక్షణ పొందుతున్నారని నిన్న నిక్కడ ఒక ప్రతినిధి తెలియజేశారు. కాని, లండన్‌లో మాత్రం రంగుజాతి వారిని పోలీసు ఉద్యోగాలలో నియమించడం కొంతకాలం వరకు జరుగకపోవచ్చు. అయితే, లండన్‌లో పోలీసు ఉద్యోగాలకు కొందరు రంగుజాతివారు దరఖాస్తులు పెట్టారని ఆయన చెప్పిండారు.

బెర్లిన్ సమస్యపై ఉభయ కూటాల నాయకులమధ్య సమావేశం

తప్పక జరగగలదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన: సమస్యాపరిష్కారం సాధ్యమే నని వివరణ

స్వదేశానికి తిరిగివచ్చిన భారత ప్రధానికి ఢిల్లీ విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఢిల్లీ, సెప్టెంబర్ 11:— బెర్లిన్ విషమ స్థితిని పరిష్కరించే అవకాశం ఉన్నదని, ఈ సమస్యపై రెండు కూటాల నాయకుల మధ్య సమావేశం తప్పక జరుగుతుందని భారత ప్రధాని శ్రీ నెహ్రూ బెల్‌గ్రేడ్, సోవియట్ యూనియన్‌లలో పర్యటన ముగించుకొని నేడిక్కడకు తిరిగి రాగానే పాలం విమానాశ్రయంలో చెప్పారు.

శ్రీ నెహ్రూ చాల ఉత్సాహంగా కనిపించారు. విమానాశ్రయంలో వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, కాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్యోద్యోగులు, శ్రీమతి ఇందిరాగాంధి, ఇంకా పెక్కురు ప్రధానికి ఘనమైన స్వాగతం ఇచ్చారు.

సోవియట్ విమానం టి. యు 104 నుంచి శ్రీ నెహ్రూ బయటకు రాగానే విమానాశ్రయంలో చేరిన జనసమూహం హర్షధ్వానాలతో స్వాగతం ఇచ్చింది.

స్వాగతం ఇవ్వటానికి వచ్చిన వారు శ్రీ నెహ్రూను పుష్పమాలలతో ముంచి వేశారు. వారి అందరితోను కరచాలనం చేసిన పిదప ప్రధాని కొంతసేపు విలేఖరులతో గడిపారు.

బెర్లిన్ సమస్యమీద గాని, లేక దానికి సంబంధించిన విభేదాలమూలంగా గాని యుద్ధం చేయటం ఒకవిధంగా అది వైపరీత్యమే అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రపంచ పరిస్థితి: బెల్‌గ్రేడ్ సమావేశానికి ... జర్మన్, బెర్లిన్ సమస్యలను పరిష్కరించుకోవాలన్న ధోరణి మాస్కోలో ప్రబలంగా కనిపించిందా? అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఈ విధంగా సమాధాన మిచ్చారు: "ప్రబలంగా ఉన్న ధోరణిని నిర్ణయించటం కష్టం. ధోరణులు మున్నూ ఉంటవి, పోలినా ఉంటవి; వాస్తవ విషయాలు ఏమాత్రం ఇందుమించు అలాగే నిలిచి ఉంటవి. తీవ్ర ఆవేశపూరితమైన ధోరణి అక్కడలేదని నాకు అభిప్రాయం కలిగింది."

ఒక విలేఖరి: బెల్‌గ్రేడ్ సమావేశం అనంతరం మాస్కోలో బెర్లిన్ విషమస్థితి ఎలా కనిపించింది?

శ్రీ నెహ్రూ: అక్కడకూడా (మాస్కోలో) అది విషమ పరిస్థితిగానే కనిపించింది. ఈ విషమ పరిస్థితి ఎంత పెద్దదో చెప్పటం కష్టం. ఏదైనప్పటికీ అది విషమ పరిస్థితే. పరస్పర విరుద్ధమైన దృక్పథాలు, ప్రయోజనాలు సంఘర్షణ పడుతున్నవి కనుక అది విషమపరిస్థితి.

(మిగతా 2 వ పేజీలో)

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం

ఎక్కువ ఆందోళన కలుగజేస్తున్నదని ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 11:— మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం ఎక్కువ ఆందోళన కలుగజేస్తున్నదని నేటి ఉదయం వైద్యులు ప్రకటించారు. వీరు నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి ఇరవై ఎనిమిదిరోజు లయింది.

కాళ్ళు, పాదాల చల్లదనం, వేళ్ళు, ఛాతుల తిమ్మిర్లు ఎక్కువ లయాయని, శరీర పరిస్థితి దుర్బలంగా ఉందని వైద్యులు ప్రకటించారు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం

మరీ క్షీణిస్తున్నదని వైద్యులప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 11:— యోగిరాజ్ సూర్యదేవ్ దగ్గు ఎక్కువ అయి ...



ముఖ్యమంత్రి ఇటీవల వాల్తేరులో ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల యూనియన్ భవనాన్ని సందర్శించినప్పటి చిత్రం

కాంగో మంత్రివర్గ ఆంతరంగికసమావేశం

కాటంగాపై తీవ్ర చర్యలను చర్చించడానికై

లియోపాల్డ్‌విల్లి, సెప్టెంబర్ 11:— కాటంగాపై తీసుకోవలసిన కఠిన తర చర్యలను గురించి చర్చించేటందుకు గాను, కాంగో ప్రధాని శ్రీ అదౌలా, తనమంత్రివర్గంలోని అంతరంగికుల సమావేశాన్ని నేడు ఏర్పాటు చేశారు.

గత శుక్ర, శనివారాలలో జరిగిన పార్లమెంటు రహస్య సమావేశంలో కాటంగా పై గైకొనవలసిన కొన్ని చర్యలను ఆమోదించడం జరిగింది. కాటంగా పార్లమెంటును రద్దుచేసి, సాయుధ పోలీసులను నిరాయుధం కావించి, షోంబీని అరెస్టు చేసి, కాటంగాను జాతీయ దళాలు ఆక్రమించాలనే ఒక తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించింది.

నేటి మంత్రివర్గ సమావేశానికి జనరల్ మొబుటూ, ప్రథమ ఉపప్రధాని శ్రీ గిజెంగా, ద్వితీయ ఉపప్రధాని శ్రీ సెండ్వేలు కూడా హాజరైనారు.

ప్రధాని శ్రీ అదౌలా నిన్నటిదినం తన ఉపమంత్రులతోను, విదేశాంగమంత్రి బోంబాకోతోను సహా, ప్రెసిడెంట్ కసావుబూను కలుసుకొని కాటంగా సమస్యను చర్చించారు. ముఖ్యంగా పార్లమెంటు తీర్మానాలను వారు చర్చించారు.

పార్లమెంటు తీర్మానంలో సూచించబడిన తీవ్రతర చర్యలను తాను ఎంతవరకు బలపరచగలనన్నది ఇప్పటికీ తేలకుండా ఉన్న ప్రశ్నే అయినప్పటికీ, కాంగో కేంద్ర ప్రభుత్వం కాటంగాపై సాయుధ చర్య తీసుకొంటే తను వ్యతిరేకించబోనని లోగడ సమితి ప్రకటించింది.

లియోపాల్డ్‌విల్లి వెళ్ళమని షోంబీకి సమితి ఆదేశం

తాను నిరాకరించినట్టు కాటంగా ప్రెసిడెంటు ప్రకటన

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబరు 11:— ఈ రోజున లియోపాల్డ్‌విల్లికి వెళ్ళాలని, వెళ్ళకపోతే "తీవ్ర ఫలితాలను" ఎదుర్కొనవలసి ఉంటుందని, మిత్రరాజ్యసమితి ఇచ్చిన ఒక 'అల్టిమేటం' ను తాను నిరాకరించానని కాటంగా ప్రెసిడెంట్ శ్రీ షోంబీ నేడు ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

కాంగో జాతీయ పార్లమెంటుకు పంపబడిన నలుగురు కాటంగా ప్రతినిధులకు సమితి వాగ్దానం చేసినప్రకారం స్వేచ్ఛ ఇవ్వబడలేదని కూడా షోంబీఅన్నారు. ఈ నలుగురు ప్రతినిధులలోను ఇరువురు సెప్టెంబరు 8 వ తేదీన బ్రెజ్‌విల్లికి పారిపోయారని, మరి ఇరువురి సమాచారం అసలే తెలియడంలేదని, వీరు లియోపాల్డ్‌విల్లిలో రహస్యంగా దాగి ఉన్నట్లు ఊహించబడుతూ ఉన్నదనీ ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా, మిత్రరాజ్య సమితి ప్రతినిధి శ్రీ ఓబ్రీన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, సమితి షోంబీకి అల్టిమేటం ఇవ్వలేదని, కేంద్ర ప్రభుత్వంతో సంప్రతింపులకు లియోపాల్డ్‌విల్లికి వెళ్ళడం మంచిదని సూచించడం మాత్రం జరిగిందనీ అన్నారు.

ఎలిజబెత్‌విల్లికి 50మైళ్ళ దూరంలో ఉన్న జాడోవిల్లివద్ద ఒక ఐరిష్ పటాలాన్ని తన సేన చుట్టుముట్టిందనికూడా షోంబీ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ ఓబ్రీన్ ఈ విషయం నిజమేనని ధ్రువీకరించారు. అయితే ఈ దిగ్బంధం నుంచి ఐరిష్ సేనను తప్పించడానికి సమితి ఏమి చేయనున్నదో ఆయన చెప్పలేదు.

"వినోబాభావే అనుయాయులు మన కాలెండరు తీసుకొనిపోయారు? పాలవాడకం అక్కౌంటు దానిమీద వుంది ?"

ప్రధాని నెహ్రూకు శ్రీ జయప్రకాశ్ లేఖ

తారాసింగ్ దీక్షను విరమింప చేయడానికి పరిష్కారం కనుగొనవలసిందని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:— మాస్టర్ తారాసింగ్‌చే నిరశన దీక్షను విరమింపచేయడానికి వీలుగా ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనవలసిందని విజ్ఞప్తి చేస్తూ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రధాని నెహ్రూకు ఒక సుదీర్ఘమైన లేఖను పంపినట్లు తెలుస్తున్నది. ఆయన విదర్భపై జరిగే అనధికార మహాసభకు హాజరయే నిమిత్తం నేటిరాత్రి ఢిల్లీనుంచి లండన్‌కు బయలుదేరి వెళ్ళబోయేముందు శ్రీ జయప్రకాశ్ ఈ లేఖను పంపినట్లు తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ మరణించినట్లయితే, సంత్‌ఫతేసింగ్ తిరిగి నిరశనదీక్షను ప్రారంభించడంతో దాని ఫలితం ఎంత తీవ్రంగా వుంటుందో అంచనా వేయజాలమని ఆయన తన లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

నేడే ఎన్నికల సంఘం సమావేశం

చర్చలు ఇష్టాగోష్ఠి ధోరణిలో మాత్రమే జరుగుతాయని పి.సి.సి. కార్యదర్శి ప్రకటన

ఆంధ్ర రాజధానిలో కోలాహలం

హైదరాబాద్, సెప్టెంబరు 11:— కాంగ్రెస్ పరిశీలకులు తమ నివేదికలను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయానికి ఇంకా అందజేయలేదు కనుక, రేపు ఏర్పాటు చేయబడిన ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం లాంఛన ప్రాయంగా మాత్రమే తన కార్యక్రమం నిర్వహిస్తుంది.

ఎ. ఐ. సి. సి. పరిశీలకులు రేపటి సమావేశానికి హాజరుకాబోవడంలేదని కూడా, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పి. వెంకటరావుగారు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ టికెట్లను ఆశిస్తున్న వారు తమ అనుచరులతో సహా హైదరాబాద్‌కు ధారావాహికంగా వస్తున్నారు. శాసనసభ్యుల వసతిగృహాలు, కొత్తవి, పాతవి కూడా ఎన్నికల కోలాహలంతో నిండిపోయాయి.

ప్రస్తుతం నగరంలో ఉన్న పి. సి. సి. పరిశీలకులపై న్యఎన్నికల సంఘం సభ్యులపైన కాంగ్రెస్ ...

... ఒత్తిడి చేసినప్పటికీ, నిజాయితీపరులుగా ఉండి సంస్థకు సేవచేసిన ప్రస్తుత కాంగ్రెస్ శాసన సభ్యుల విషయంలో జోక్యం చేసుకోడం జరగబోదని నాయకులు కొందరు అభ్యర్థులు కాదలచినవారికి తెలిపారు కూడా.

ముఖ్యంగా అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని కోరుతున్నవారి విషయంలో పరిశీలకులు సేకరించిన ప్రజాభిప్రాయాన్ని తాము పరిశీలించడం జరుగుతుందని, లోకసభకు అభ్యర్థిత్వాన్ని కోరేవారి విషయంలో ఆ వ్యక్తి గుణగణాలు అతడు సంస్థకు చేసిన సేవను పరిశీలించగలమని, ఎన్నికలసంఘానికి చెందిన కొందరు సభ్యులు తెలియజేశారు.

"దిగుమతులు సడలించేది లేదు"

వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:— అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి సొమ్ము తీసుకున్నప్పటికీ మనకుండే స్టెర్లింగు నిల్వలు రు. 136 కోట్లు మాత్రమేనని ...

... లేదని ఆయన అన్నారు. వచ్చే కొలది ఎగుమతులను అభివృద్ధి పరచుకుని దిగుమతులను తగ్గించుకోవటం ద్వారా ఈ స్టెర్లింగు నిల్వలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

వివిధ పరిశ్రమలలో ఉత్పత్తులకయే ఖర్చులను తగ్గించుకొని ఉత్పత్తుల పెంపుదలకై సామర్థ్యాన్ని పెంచుకోవాలని, తాను వాణిజ్య పరిశ్రమల మంత్రి అయిన తరువాత ప్రప్రథమంగా ఈ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కె. సి. రెడ్డి అన్నారు. అనేక పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో వాటికయే ఖర్చులు విపరీతంగా వున్నాయని ఆయన అన్నారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం

ప్రాథమిక సమస్యలను కొన్నింటిని పరిష్కరించడానికై ప్రదేశ్ ఎన్నికల సంఘం రేపు ఇక్కడ ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజుగారి గృహంలో సమావేశం కానున్నది. ఈ సమావేశంలో చర్చలు కేవలంగా ఇష్టాగోష్ఠి రీత్యా మాత్రమే జరుగుతాయి కనుక, ఈ సమావేశానికి ఎ. ఐ. సి. సి. పరిశీలకులను పంపవలసిన అవసరం లేదని కూడా కోరడం జరిగింది.

ప్రదేశ్ ఎన్నికల సంఘం ఒక వారంరోజుల తరువాత బహుశా మరొకసారి సమావేశమవుతుంది.

అన్నిజిల్లాల నుంచి పి. సి. సి. పరిశీలకులు పంపవలసిన నివేదికలు ఇంకా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయానికి అందలేదు.

అభ్యర్థులపేర్లను సూచిస్తూ పి. సి. సి. కార్యాలయానికి ఇంకా తంతివార్తలు ధారావాహికంగా వస్తూనే ఉన్నాయి.

ఎన్నికల కోలాహలం ఇలా ఉండగా, ఏమీ తొణకకుండా అతి గంభీరంగా ఉన్నారు అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి. ఎప్పుడో సకృత్తుగా ఒక్కమాట విడిచిపెట్టడం తప్ప, చాలావరకు వారు వీరు చెప్పేవి ఆయన వింటూ పూరుకొంటున్నారు.

ఇక ఎన్నికల సంఘంలో మరొక సభ్యుడైన శ్రీ పి. వి. నరసింహారావు ఊపిరాడని పడలేక తన గది తాళం పెట్టివెళ్ళి మరొకచోట ఉంటున్నారు.

కార్మిక నియోజక వర్గాలలో అభ్యర్థిత్వం విషయంలో ట్రేడ్‌యూనియన్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరేనిమిత్తం, హైదరాబాద్ ఆంధ్ర ఐ. యన్. టి. యు. సి. నాయకులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకుంటూ ఉన్నారు. కేంద్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం అభ్యర్థిత్వానికి సూచించినపేర్లు: శ్రీయుతులు వెంకటస్వామి, (హైదరాబాద్ ఐ. ఎన్. టి. యు. సి. ప్రెసిడెంట్) ఎం. ఎ. రషీద్, (వర్కింగ్ ప్రెసిడెంట్) టి. అంజయ్య (వైస్ ప్రెసిడెంట్) అక్బర్ ... (ఐ. ఎన్. టి. యు. సి. వర్కింగు కమిటీ సభ్యుడు), డాక్టరు ... కార్యదర్శి శ్రీ జి. సంజీవరెడ్డి పేర్లను సిఫారసు చేయుకపోవటం ...

పెద్దరేవుల అభివృద్ధి కార్యక్రమం

నేషనల్ హార్బర్ బోర్డు సమావేశం పరిశీలించే అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:— సెప్టెంబర్ 22 వ తేదీనుంచి కొచ్చిన్‌లో సమావేశం ప్రారంభించనున్న నేషనల్ హార్బర్ బోర్డు తృతీయ ప్రణాళికా కాలంలో పెద్ద రేవులను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని పరిశీలించవచ్చునని తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికా కాలంలో పెద్ద రేవుల అభివృద్ధి కార్యక్రమానికి 80 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హార్బర్ బోర్డు పరిశీలనార్థం అనేక సూచనలు పంపింది. ఆంధ్రప్రదేశ్ చిన్న రేవుల ట్రస్టును ఏర్పాటు చేయాలని కాకినాడ, బందరు, కృష్ణపట్నం రేవులలోను బొగ్గు దిగుమతికి వినియోగించాలని, కాకినాడనుంచి పిఠాపురానికి, నెల్లూరునుంచి కృష్ణపట్నానికి రైలుమార్గం నిర్మించాలని, గుంటూరు — బందరు రైలుమార్గాన్ని బ్రాడ్‌గేజికి మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది.

పోర్ బందర్ రేవును అన్నిరకాల వాతావరణాలకు తట్టుకోగల రేవుగా అభివృద్ధి చేయాలని గుజరాత్ ప్రభుత్వం చేసిన సూచన కూడా ఈ సమావేశంలో పరిశీలించబడే అవకాశం ఉన్నది.

రక్షణసాధనసామగ్రిలో స్వయం సమృద్ధి

సాధించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నట్టు రక్షణమంత్రి శ్రీ మీనన్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 11:— అత్యంత ఆధునికమైన విమానాలు మొదలుకొని అతిసూక్ష్మమైన సాధనాల వరకు రక్షణవ్యవస్థకు అవసరమయే అన్నిరకాల సాధన సామగ్రిలోనూ స్వయం సమృద్ధిని సాధించడానికి భారత రక్షణశాఖ కృషి చేస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు యిక్కడ తెలియజేశారు.

సికింద్రాబాద్‌లోని పదాతి — వైమానిక శిక్షణ పాఠశాలలో శిక్షణపొందుతున్నవారిని, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలియజేశారు.

ఈ పాఠశాలలో శిక్షణ అవకాశాలను, శిక్షణ ప్రమాణాలను పెంపొందింపజేసిన పాఠశాల కమాండెంట్ ఎయిర్ కమోడోర్ రత్నగర్‌ను, ఆయనకు ముందు ఆ పద వినిర్వహించిన ఎయిర్ వైస్—మార్షల్ కె. ఎల్. సొంధీని, ఎయిర్ వైస్—మార్షల్ ఎస్. ఎస్. గోయల్‌ను శ్రీ మీనన్ ప్రశంసించారు.

రక్షణమంత్రి ఈ శిక్షణాలయంలో దాదాపు అరగంటసేపు గడిపారు. శిక్షణాలయంలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు.

శ్రీ మీనన్ నేటి ఉదయం కాన్పూరునుంచి ఇక్కడకు ప్రత్యేక ఐ. ఎ. ఎఫ్. విమానంలో వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, సాయుధ దళాల వైద్యసర్వీసుల డైరెక్టర్—జనరల్, తదితర రక్షణశాఖాధికారులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

తర్వాత శ్రీ మీనన్ మిలిటరీ ఆస్పత్రిని సందర్శించారు. మెడికల్, నర్సింగ్ సిబ్బందిని ఆయన అక్కడ కలుసుకున్నారు. రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్యకూడా ఆయన వెంట వున్నారు.

ఇక్కడ జూబిలీహాలులో జరుగుతున్న కేంద్ర ఆరోగ్యమండలి సమావేశంలో కూడా ఆయన కొద్దిసేపు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ... పూర్ణమైన శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా దృక్పథాన్ని అలవరచుకోవలసిన ... అని ఉద్బోధించారు.

గాంధీ భవనం ఆవరణలో జరిగిన ఒక బహిరంగ సమావేశంలో కూడా ఆయన ప్రసంగించారు. తర్వాత ఆయన నేటిరాత్రి విమానంలో ఢిల్లీకి తిరిగి వెళ్ళారు.

వివిధ రాష్ట్ర ప్రభుత్వశాఖలు, ఇంజనీరింగు, సాంకేతిక సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇండియాలో పరిశ్రమలు విపరీతంగా పెరిగి పోతున్నందు వల్లను, ఇతర జాతీయాభివృద్ధి కార్యక్రమాలు అనేకం అమలు జరుగు తున్నందువల్లను ఈనాడు ఎందరో ఇంజనీర్లు దేశానికి అవసరమని ఆయన అన్నారు. ఇటీవం రక్షణశాఖ ప్రారంభించిన సాంకేతిక విద్యాపథకం విజయం—ప్రొఫెసర్లు, ఇంజనీర్లు, సాంకేతికప్రవీణులవ్వచ్చుండ సహాయంపైనే ఆధారపడి వుందని శ్రీ మీనన్ అన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన సహాయం తప్పక అందజేయగలదని ఆయన అన్నారు.

నేడే కాంగోకు హామర్‌షెల్డ్ పయనం

అదౌలా ఆహ్వానంపై

మిత్రరాజ్యసమితి, సెప్టెంబర్, 11:— కాంగోకు ... సమితి చేయవలసిన సహాయాన్ని గురించి చర్చించే నిమిత్తం, శ్రీ హామర్‌షెల్డ్ రేపు న్యూయార్కునుంచి కాంగోకు ... కాంగో ప్రధాని శ్రీ అదౌలా శ్రీ హామర్‌షెల్డ్‌ను ఆహ్వానించారు.

సూరంపల్లి సంఘటన:

పోలీసుల దర్యాప్తు కొనసాగింపు

ఇంతవరకు అరెస్టులేమీ జరగలేదు: విజయవాడలో మృతదేహాల ఊరేగింపు

విజయవాడ, సెప్టెంబర్ 11:— గన్నవరం తాలూకా సూరంపల్లి గ్రామంలో నిన్న ఉదయం జరిగిన కాల్పుల విషయమై పోలీసు దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

ఈ సంఘటనలో ఇరుపక్షాల వారిలోను గాయపడి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరినవారిసంఖ్య పదిహేడుకు పెరిగింది. ఈ సంఘటన వెంటనే దారితీసిన కారణం చెరువుగట్టు ఎత్తు పెంచటం విషయంలోనేగాని భూమి యాజమాన్యం విషయమై కాదని తెలియజేయబడింది. ముందు జాగ్రత్త కొరకు శుక్రవారంనాడు గ్రామస్థులు పంపిన సమాచారాన్ననుసరించి పోలీసువారు ఇరుపక్షాల వారిలోను 40 మందిని బాండ్ పోవరచేసి నిన్న ఉదయం 10 గంటలకు గన్నవరం స్టేషన్ హౌస్ ఆఫీసరు వద్ద హాజరుకావలెనిగా ఉత్తర్వుచేశారు. సరిగా ఆదే సమయానికి ఆ గ్రామంలో కాల్పుల సంఘటన జరిగింది.

... ఇ. రెడ్డి కూడా నిన్న కాల్పులు జరిగిన ప్రదేశానికి వెళ్ళారు.

శవపరీక్ష అనంతరం నగర ... పార్టీకి అప్పగించబడిన కాల్పులకు గురి అయిన వారి ముగ్గురి శవాలను నగరంలోని ప్రధాన వీధులవెంట ఊరేగించారు. ఆ తరువాత మృతులైనవారి దేహాలను వారి వారి స్వగ్రామమైన అత్కూరు, సూరంపల్లి, ముస్తాబాదా అంత్యక్రియలకై తీసుకుని వెళ్ళారు.

శ్రీ ... రావు డబుల్ బేరల్ తుపాకితో ... తెలియజేయబడింది.

... కాల్పులు జరుపు ... తెలియజేయబడింది.

... ఆత్మసంరక్షణకోసం తాము కాల్పులు జరిపి ...

గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి బ్లాకులు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:— తృతీయ ప్రణాళికా కాలంలో గిరిజన ప్రాంతాలలో, 25 కోట్ల రూపాయలఖర్చుతో 450 ప్రత్యేక బ్లాకులను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ బ్లాకులను ఏర్పాటు చేయడంవల్ల, 2.5 కోట్ల జనసంఖ్యగల గిరిజను లందరికీ బ్లాకులను ఏర్పాటుచేసినట్లవుతుంది. విద్య, గృహనిర్మాణము, కుటీర పరిశ్రమలు తదితర రంగాలలో అభివృద్ధికై వ్యవసాయం, ఆరోగ్యం వార్తాసంబంధాలు మొదలైన కార్యక్రమాలకై ఈ బ్లాకులు ఏర్పాటు చేయబడనున్నాయి.

సాధారణ బ్లాకులను ప్రత్యేక బ్లాకులుగా మార్చాలనే ఈ సిఫార్సు చేసింది ఎల్విన్ కమిటీ. ప్రత్యేకంగా వెనుకబడిఉన్న కొన్ని గిరిజన ప్రాంతాలను ఎంచుకుని ఈ బ్లాకులను ఏర్పాటు చేయాలని ఈ కమిటీ సూచించింది.

పంజాబీసుబా సమస్య

విదేశీయుడు పరిష్కరించాలనే సూచన హాస్యాస్పదమని శ్రీ నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 11:— పంజాబీసుబా సమస్య విషయంలో ఒక విదేశ వ్యక్తి మధ్యవర్తిగా ఉండి పరిష్కరించాలని మాస్టర్ తారాసింగ్ చేసిన సూచన హాస్యాస్పదంగా ఉందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ అభివర్ణించారు.

విభజనకు పూర్వం పంజాబు గవర్నరుగా వ్యవహరించిన సర్ ఇవాన్ జెంకిన్స్, లేక మరొక బ్రిటిషు పౌరుడు మధ్యవర్తిగా ఉండాలని మాస్టర్ తారాసింగ్ సూచించారని ప్రధాని నెహ్రూ పాలం విమానాశ్రయంలో ... ప్రధాని దృష్టికి తీసుకురాగా ఈ సమాధానమిచ్చారు.

నేడే హైదరాబాద్‌కు యం. వి. కృష్ణప్ప రాక

హైదరాబాద్, సెప్టెంబర్ 11— కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప రేపు ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు విమానంలో రానున్నారు. ఆయన రెండు రోజులపాటు హైదరాబాద్‌లో ఉంటారు.

5-10-61 రాజమండ్రి నుండి
సంపూర్ణ
రామేశ్వరయాత్ర
30-10-61 పంచద్వారకలతో
సంపూర్ణ కాశీయాత్ర
వివరములకు:
శ్రీ సీతారాం యాత్రా స్పెషల్
తిరుపతి, చిత్తూరు జిల్లా.

కనబడుటలేదు

శ్రీ ఠాకూర్ జె. పటేల్, పార్ట్నర్, మెసర్స్ డీసెల్సు స్పేర్స్ అండ్ సర్వీసు 8/9, ఎర్రబాలు శెట్టి వీధి, మద్రాసు 1. ఫోను: 22089. తంతి: SAMPADA మద్రాసు, వయస్సు 23, ఎత్తు 5. అ. 4 అం. మంచి రూపం. దువ్వుకున్న తల వెంట్రుకలు, ఎడమకంటివద్ద మచ్చ, తెల్లని పెంట్లు, పూర్తిచేయి క్రీమ్ సిల్కుషర్టు. (కండ్లజోడు లేదు) ఈ గుర్తులుగల పై వ్యక్తి సరియైన జాడ తెలిపినవారికి మంచి బహుమతి ఇవ్వబడును.

పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ,
హమామ్ స్ట్రీట్—ఫోర్టు. బొంబాయి 1.
ఫోను: 253417

నా ప్రియపుత్రునకు:— నేరుగా సూరత్ రావలసినది. నీ కోరికలన్నియు సఫలమవుతుంది. నీ రాకకై ప్రతియొకరూ ఎదురు చూస్తున్నాము.

నీ ప్రియమైన తండ్రి,
(సం) జగుభాయ్ పటేల్.

అమెరికాలో 250000 మంది పలాయనం

తుపానుభయం కారణంగా

న్యూ ఆర్లియన్స్, (లూసియానా) సెప్టెంబర్ 11:— మెక్సికో సింధుశాఖ నుంచి గంటకు పన్నెండు వేల మైళ్ళ వేగంతో "కార్లా" తుఫాను వస్తున్నందున భయ విహ్వలులై లూసియానా, టెక్సాస్ లలోని కోస్తా ప్రాంతపు 2 లక్షల 50 వేలమంది ప్రజలు నిన్నను పారిపోయారు.

శాంతికాలంలో ఇంతమంది భయభ్రాంతులై అమెరికాలో ఇంతకుపూర్వం ఎన్నడూ పారిపోలేదని అమెరికన్ రెడ్ క్రాస్ సంస్థ అధికారి అన్నారు.

విజయవాడ గృహనిర్మాణ కార్మికుల సభ

కార్మిక వివాదాలచట్టం అమలు జరపాలని విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 11:— విజయవాడ బిల్డింగ్ వర్కర్సు యూనియన్ మహాసభ నిన్నఉదయం శ్రీ వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో జరిగింది. శ్రీ డి. వెంకటేశ్వరరావు యూనియన్ పతాకం ఎగురవేశారు. శ్రీ బూరాడ సీతారామయ్య అధ్యక్షత వహించారు.

విశాలాంధ్రసంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ కార్మికునిజీవిత ప్రమాణం పెరగాలన్నారు. మనపట్టణంలోని కార్మికుల కూలిరేట్లు తగ్గిపోతున్నవనీ కనీసవేతనాలు సాధించడానికి గృహనిర్మాణకార్మికులు సంఘటితపడాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్సు యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. ఆర్. దేవరాజ్ ప్రారంభోపన్యాసంచేస్తూ పారిశ్రామిక వివాదాలచట్టాన్ని గృహనిర్మాణకార్మికులకు అనువర్తింపచేయాలన్నారు.

డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి ప్రసంగిస్తూ రాజకీయపక్షాలతో సంబంధం పెట్టుకోకుండా తాపీపనివారుకృషి చేయాలన్నారు.

సభజయప్రదంకావాలని కోరుతూ పబ్లిక్ వర్క్సుమంత్రి, ముఖ్యమంత్రిప్రభృతులు సందేశాలు పంపారు.

తృతీయ ప్రణాళికలో ఎలెక్ట్రిక్ రైళ్లు

గుంటూరు, సెప్టెంబర్ 9— తృతీయ ప్రణాళిక ముగిసేలోగా మన దేశంలో మాటికి డబ్బై అయిదు వంతులు ఎలక్ట్రిక్ రైళ్ళు రాగలవని అందుకు త్వర త్వరగా ప్రభుత్వం చర్య తీసుకుంటున్నదని రాష్ట్ర టెలిగ్రాఫ్స్ డైరెక్టర్ శ్రీ ఎస్. జి. కె. రెడ్డి నేడిక్కడ చెప్పారు. ఇప్పటి మామూలు రైలు యింజన్ల మూలంగా దేశంలో ఉత్పత్తి అవుతున్న నేలబొగ్గు చాలా ఖర్చయిపోయి అవసరమైన పరిశ్రమలకు అక్కరకు రావడంలేదనీ, ఈ దుస్థితి తప్పడానికి ఇదొక్కటే మార్గమనీ డైరెక్టరువివరించారు.

14 న హైకోర్టుకు శలవు

హైదరాబాద్, సెప్టెంబర్ 11:— వినాయకచవితి సందర్భంగా ఈనెల 14 న హైకోర్టుకు సెలవనీ, 13 న కోర్టు మామూలుగా పనిచేస్తుందనీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

షిల్లాంగ్, సెప్టెంబరు 11:— సిల్చార్ — షిల్లాంగ్ రోడ్డుమీద ఇక్కడకు 23 మైళ్ల దూరంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక స్టేషన్ వాగన్ లో ప్రయాణం చేసే 9 మంది ప్రయాణికులు మరణించారు.

శ్రీ ప్లవనామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ
1961 సెప్టెంబరు 12, మంగళవారం
శుద్ధవిదియ ఉ: 12—19
హస్త సా. 6—57 వరకు
వర్జ్యం: తె. 3—38 నుండి 5—31వరకు

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 12, మంగళవారం

నెహ్రూ - కృశ్చేవ్ సంప్రతింపులు

బెల్గ్రేడ్ మహాసభా సంతరం ప్రధాని నెహ్రూ మాస్కో వెళ్ళినది ప్రత్యేకించి ఆ సభానిర్ణయాలను పురస్కరించుకుని కాదు. అతని మాస్కో ప్రయాణం అంతకుముందే నిర్ణీతమైనందు వల్ల, కృశ్చేవ్ తోడి ప్రసంగాల్లో బెల్గ్రేడ్ నిర్ణయాలు కూడా చర్చకు వచ్చినా, అవి వారి స్వతంత్రమైన చర్చలలో ఒక భాగం మాత్రమే.

ఇరువురూ ఒకరియందొకరికి విశేషగౌరవమున్న రాజ్యాధినేతలు - ప్రపంచం తిరిగి ఒక మహాప్రళయంలో చిక్కుకొనరాదని మనసారా వాంఛిస్తున్నవారు. కాని, దురదృష్టవశాత్తూ ఇటీవల ఆ భయాన్ని ఇనుమడింపజేసే పరిణామాలు సంప్రాప్తించాయి. భయం నివారించి శాంతి భద్రతలు కల్పించవలసిన ఆవశ్యకత అందుచే ఈనాడు మరింత ఎక్కువయింది.

ప్రపంచానికి ప్రళయం తెచ్చిపెట్టినా శాంతి ఘటింపజేసినా అందుకు కావలసిన శక్తిసామర్థ్యాలు ఉన్నవారు ముఖ్యంగా ఇద్దరే—రష్యాప్రధాని కృశ్చేవ్, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ. భేదాభిప్రాయాలు సమయింపజేసుకుని ఇరువురూ రాజీపడనంతకాలం, ప్రపంచం రాజుకుంటున్న అగ్నిపర్వతంమీద ఉన్నట్టే. ఏ క్షణంలోనైనా అది ఒక్కుమ్మడిగా ప్రేలి సర్వవినాశం కల్పించవచ్చు.

బెల్గ్రేడ్ మహాసభ అందుకోసమే, 'మహానుభావులారా, మీ ఇరువురూ ఎలాగైనా పరస్పరం సంప్రతించుకొని రాజీపడండ'ని అర్థించింది. అచట ఆ అభ్యర్థన ఆ విధంగా చేయించినవాడు మన భారతప్రధానియే కనుక, మహాసభ పక్షాననే కాక స్వయంగా కూడా అతడు మొన్నటి మాస్కో సంప్రతింపుల సందర్భంలో శ్రీ కృశ్చేవ్ ను తదనుగుణంగా అర్థించి వుండడం సహజమే.

మరి, ఫలితం ఏమయిందని అడిగితే, అది అంత తేలిగ్గా సమాధానం చెప్పడానికి వీలయిందికాదు. ఇకముందు జరుగగల పరిణామాలను బట్టి అది నిర్ణయించవలసి వుంటుంది. ముఖ్యంగా బెర్లిన్ సమస్య మీదనే ఇటీవలి సంఘర్షణ అంతా చెలరేగిందిగనుక, ఆ సమస్యా పరిష్కారానికి కృశ్చేవ్ కెన్నెడీలు ఏ విధంగా రాజీపడతారనేదే ఇప్పుడు తేలవలసిన విషయం.

రాజీపడే మార్గాన్ని బెల్గ్రేడ్ మహాసభ ఏమీ సూచించలేదు. కృశ్చేవ్ కెన్నడీలకే ఆ నిర్ణయాన్ని వదలివేసింది. ఎలాగైనా రాజీపడాలన్న దృఢనిశ్చయం వుంటే, ఏదో ఒక దారి దొరక్కపోదు. కాని, ప్రధాని నెహ్రూ వ్యక్తిగతంగా ఒక చిన్న సూచన చెయ్యడం మాత్రం జరిగింది—రెండు జర్మనీలు ఉన్నవనే వాస్తవిక పరిస్థితిని గుర్తించి ముందుకు సాగడం ప్రయోజనకారిగా వుంటుందని. ఇది రష్యాకు కొంత అనుకూలంగానూ, పశ్చిమ రాజ్యాలకు అనుకూలం గానూ వుండేమాట.

నెహ్రూ ప్రధాని ఈ సూచన అయినా ఎందుకు చేయవలసి వచ్చిందని ప్రశ్న రావచ్చు. కృశ్చేవ్ కెన్నెడీల మధ్య బయలుదేరిన సంఘర్షణ ఈనాడు తెంపులేని ఒక విషచక్రంగా తయారయిందని ఎల్లరికీ తెలిసిందే. ఈ విషచక్రాన్ని భేదించడానికి నెహ్రూ సూచనను అనుసరించడం తప్పితే వేరొక వుపాయం కనుపించడం లేదు. పశ్చిమ రాజ్యాలకు కొంచెం అప్రియంగా వుండేదైనా అందుచేతనే నెహ్రూ ఈ చిన్న సూచన చేయవలసి వచ్చింది. వ్యావహారికంగా ప్రస్తుతం రెండు జర్మనీలను గుర్తించడం ద్వారానే క్రమేణా ముందుముందు జర్మనీ ఏకీకరణకు సాధన విధానాలు ఆలోచించి నిర్ణయించడం అవసరం.

అయితే, ఇంత మాత్రాన నెహ్రూ రెండుజర్మనీల ప్రాతిపదికపై కృశ్చేవ్ కోరుతున్నదంతా సమర్థిస్తున్నట్టు కానేరదు. రెండు జర్మనీలకూ అన్ని రాజ్యాలనుంచీ వేర్వేరుగా రాయబారులను పంపే ఏర్పాటు జరగాలనీ, మిత్రరాజ్య సమితిలో రెండింటికీ విడివిడిగా సభ్యత్వాలుండాలనీ శ్రీ కృశ్చేవ్ కోరుతున్నాడు. ఇది ముందుముందు జర్మనీ ఏకీకరణకు అనుకూలమైన పద్ధతికాదు.

జర్మనీని శాశ్వతంగా విడగొట్టే పద్ధతిలో శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదనలున్నాయి. ఇప్పటి వాస్తవిక పరిస్థితిని ఏమాత్రం గమనించని ధోరణిలో శ్రీ కెన్నెడీ ప్రతిపాదనలున్నాయి. ఈ విషచక్రం భేదించబడదు. సంఘర్షణ అంతకంతకు తీవ్రతరమై, ప్రపంచోపద్రవభయం ఇనుమడించి తీరుతుంది. అయితే, నెహ్రూ కృశ్చేవ్ లు ఈ విషయాలన్నీ అరమరిక లేకుండా కూలంకషంగా చర్చించుకున్నారు గనుక, నెహ్రూ అభిప్రాయాల ప్రభావం కృశ్చేవ్ కెన్నెడీల రాజీ సంప్రతింపులపై ప్రసరించి రాజీ కుదుర్చుకోడానికి సహాయకారి కావచ్చు.

నెహ్రూ కృశ్చేవ్ ల సంప్రతింపుల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటన ఉభయుల శాంతి కాముకత్వాన్నీ ఉద్ఘాటిస్తూ ఉన్నది. సుస్థిరశాంతి సంస్థాపన ఈ నాటి ముఖ్యకర్తవ్యంగా ఇరువురూ భావిస్తున్నారు. సరియైన కట్టుదిట్టాలతో సమగ్రమైన ఆయుధ విసర్జనం సాధించాలన్న ఆశయం ఇద్దరికీ సమానం. అయితే అణ్వస్త్ర పాటవ పరీక్షలు పునఃప్రారంభం కావడం నెహ్రూ హర్షించలేదు. దక్షిణాఫ్రికా, అంగోలా, అల్జీరియా, గోవా మున్నగు సమస్యలపై నెహ్రూ కృశ్చేవులు ఏకాభిప్రాయం ప్రకటించారు. రష్యా భారతదేశాల దృఢమైత్రి ప్రత్యేకంగా చాటబడింది. కాని, ఇంతమాత్రాన ఏమి ప్రయోజనం? రాజీ కెన్నెడీ కృశ్చేవ్ లకు కుదిరిందన్న శుభదినం రావాలి. అప్పుడది ప్రపంచానికంతకూ పండుగ.

సైనికుల మార్పిడి

ఫ్రాన్సు, టునీసియాలచే ప్రారంభం

టునిస్, సెప్టెంబరు 11:— గత జులైలో బిజెర్టా పోరాటం సందర్భాన పట్టుబడిన ఖైదీలను వెయ్యిమంది ఖైదీలను ఫ్రాన్సు, టునీసియాలు మార్పిడి చేసుకొనడం ప్రారంభించాయి.

సాస్ లోని టునీసియన్ శిబిరం మొదటిసారిగా ఒక లారీనిండా ఫ్రెంచి సైనికులు బయలుదేరి మెంజెల్ జెమిల్ వద్దగల మార్పిడి కేంద్రానికి వెళ్లారు. ఫ్రెంచి వారికి పట్టుబడివున్న టునీసియన్ సైనికులకు బదులుగా వారిని ఫ్రెంచి అధికారులకు అక్కడ అప్పగిస్తారు.

తాష్కెంట్ లో శ్రీ నెహ్రూ

సమష్టి వ్యవసాయక్షేత్రం సందర్శన

తాష్కెంట్, సెప్టెంబరు 11:— ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ 4 వేల హెక్టార్ల విస్తీర్ణంగల ఒక సమష్టి వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళి అక్కడ జరుగుతున్న వ్యవసాయ పనులను తిలకించారు. ఈ సమష్టి క్షేత్రంలో ప్రత్తి పండిస్తున్నారు.

ప్రత్తిని యంత్రాలతో శుభ్రం చేసి లోడ్ చేయటాన్ని కూడ ఆయన చూశారు. అనంతరం ఆయన వ్యవసాయ క్షేత్రానికి చెందిన పాఠశాలను దర్శించారు.

చిన్న చిన్న భూఖండాలను కలిపి సమష్టి క్షేత్రాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఉత్పత్తి ఎంత పెరిగినది? అని శ్రీ నెహ్రూ అడిగి తెలిసికొన్నారు. అక్కడగల పశుశాలనుకూడ ప్రధాని చూశారు.

శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ ఉజ్బెక్ మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ అలిమోవ్ తో స్థానిక భాషా సమస్యను పరిష్కరించిన పద్ధతిని గురించి చర్చించారు.

రష్యన్ సాంకేతిక పదజాలాన్ని సాధారణ రైతులుకూడ అర్థం చేసికొనగల విధంగా ఉజ్బెక్ భాషతో మిళితంచేసిన పద్ధతిపై శ్రీ నెహ్రూ చాల ఆసక్తి కనబరచారు.

భారతదేశంలో కూడ ఇలాంటి భాషాసమస్యే ఉన్నదని శ్రీ నెహ్రూ శ్రీ అలిమోవ్ కు చెప్పారు. అంతకుముందు భారత ప్రధాని ఉజ్బెక్ రిపబ్లిక్ అధ్యక్షురాలిని సందర్శించారు.

టోకియో, సెప్టెంబరు 11: టోకియోలోనూ, పరిసరాలలోనూ నిన్న సాయంత్రంవేళ కొద్దిగా భూమి కంపించింది.

కాంగ్రెసులో చేరిన సోషలిస్టులు

శాసనసభా అభ్యర్థిత్వాలను కోరుతూ కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞాపన

హైదరాబాద్, సెప్టెంబర్ 11:— సోషలిస్టులు చేసిన ప్రజాసేవను పరిగణించి కాంగ్రెస్ టికెట్లు ఇవ్వాలనీ, జిల్లా కాంగ్రెస్ కమిటీలు, మండల, సమితి సంస్థలు చేసిన సిఫారసులపై కేవలం ఆధారపడి టికెట్లు జారీ చేయకూడదనీ కొత్తగా కాంగ్రెస్ లో చేరిన వ్యక్తులు, ప్రత్యేకించి సోషలిస్టులు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

జిల్లా, తాలూకా, గ్రామస్థాయిలలో సోషలిస్టు సభ్యులకు, రాజకీయంగా ఎంతప్రాధాన్యంఉన్నా, అంతగా పలుకుబడి ఉండనందున ఇలా విజ్ఞాపన చేయవలసి వచ్చిందని సోషలిస్టులు తెలియజేస్తున్నారు.

సోషలిస్టు నవసమాజ స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం గనుకను, ఈ లక్ష్యమే సోషలిస్టుపార్టీ లక్ష్యం గనుకను, కాంగ్రెస్ సంస్థలో చేరి సోషలిస్టులు ప్రజాసేవ చేయాలని వాంఛిస్తున్నారని సోషలిస్టులు వివరిస్తున్నారు. ఈ కారణంగా సోషలిస్టులు చేసిన ప్రజాసేవను ఆలోచించి కాంగ్రెస్ టికెట్లు జారీచేయాలని విజ్ఞాపన పత్రంలో తెలియజేశారు.

ఇప్పుడు సభ్యులుగా ఉన్న సోషలిస్టు లందరికీ వారు మంచి సేవచేసి ఉండి, ఆయా నియోజకవర్గాలలో పలుకుబడి ఉండిన పక్షంలో, కాంగ్రెస్ టికెట్టు ఇవ్వబడుతుందని రాజకీయవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

మండల కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ, తదితర కాంగ్రెస్ అనుబంధ సంస్థల సిఫారసు పొందలేని సోషలిస్టుల విషయం కొంత ఆలోచనలో పడుతుంది.

ఒకే నియోజకవర్గంలో ఇరువురు అభ్యర్థులు ఉండి, సోషలిస్టు అభ్యర్థికున్న యోగ్యతలతోపాటు కాంగ్రెస్ అభ్యర్థికి ఆ నియోజకవర్గంలో పలుకుబడికూడా ఉండే పక్షంలో సోషలిస్టు సభ్యునకు ఎక్కువ అవకాశం ఉండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

కువాయిట్ కు అరబ్ లీగ్ సేనరాక

కువాయిట్, సెప్టెంబర్ 11:— బ్రిటిష్ సేనల స్థానంలో పనిచేయవలసివున్న అరబ్ లీగ్ సైన్యపు మొదటి దళం నిన్న ఇక్కడకు చేరింది.

ఈ సైనికులందరూ సౌదీ అరేబియావారు. మిగిలిన అరబ్ దేశాల వారు రేపటిలోపల వస్తారనుకుంటున్నారు.

చైనా నిర్బంధంనుంచి ఇద్దరు విడుదల

లోకసభలో విదేశ వ్యవహారాల కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:— టిబెట్టులో చైనావారి నిర్బంధంలోవున్న ఒక భారతీయుడు భారతీయుల రక్షణలోవున్న ఒక వ్యక్తి భారత ప్రభుత్వ ప్రయత్నాలవల్ల విడుదల చేయబడినారని నిన్న లోక్ సభలో విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ హజారికా తెలియచేశారు. వీరిద్దరూ ఇండియాకు వచ్చినారనీ ఎట్టికారణం లేకుండా చైనావారు అరెస్టు చేసిన 5 గురు కాశ్మీర్ ముస్లిములు ఒకలామా ఇంకా నిర్బంధంలోనే వున్నారనీ, ఇద్దరు కాశ్మీరు ముస్లిములకు 15, 12 ఏళ్ళు కఠినశిక్ష విధించారనీ, మిగిలిన వారికి ఎంతకాలం శిక్ష విధించారో తెలియదనీ ఆయన వివరించారు.

పాకిస్థాన్ కు అమెరికా ఆయుధ సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: పాకిస్తాన్ కు అమెరికా యిస్తున్న ఆయుధ సహాయాన్ని నిరసిస్తూ, నిన్నరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో వివిధపక్షాలకు చెందిన పలువురు నాయకులు ప్రసంగించారు.

శ్రీ సయ్యద్ అలీజహీర్ అధ్యక్షతవహించారు. శ్రీమతి అరుణా అసఫాలీ ప్రభృతులు ప్రసంగించారు.

సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 23 వరకూ దేశకళ్యాణార్థం శ్రీ గండికోట సత్యనారాయణ రాజమండ్రిలో జపదీక్ష ఏర్పాటు చేయనున్నారు.

విజయవాడలో స్త్రీల కళాశాల

ఫ్రాన్సిస్కన్ మిషనరీలచే వచ్చే జూన్ లో ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 11:— విజయవాడలో వచ్చే విద్యా సంవత్సరంలో స్త్రీల కళాశాలను ప్రారంభించడానికి ఉత్తర భారత ప్రాంత(బొంబాయి)నికి చెందిన ఫ్రాన్సిస్కన్ మిషనరీస్ ఆఫ్ మేరీ సంస్థ వారు ఆమోదించారు. సరియైన స్థల సేకరణకై వీరు నేడిక్కడకు సోదరి గెవర్ లాస్ నాయకత్వమున వచ్చారు. యీ బృందములో మరి ముగ్గురు కూడా వున్నారు. వీరి వెంట ఫాదర్ బ్రెన్నికూడా వున్నారు.

స్థానికంగా ఏర్పాటైన స్త్రీల కళాశాల కమిటీ కన్వీనర్ శ్రీ జి. ఎస్. రాజాగారు వారింట్లో నేటి సాయంత్రం ఒక సమావేశం ఏర్పాటుచేసి యీ మిషనరీ బృందానికి అల్పాహార విందు చేశారు. విజయవాడ పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ అజిత్ సింగ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ చింతా సర్వారావు, ఛేంబర్ ఆఫ్ కామర్సు కార్యదర్శి శ్రీ ఆంజనేయ పంతులు, డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, శ్రీ పి. జి. షాన్ బాగ్ ప్రభృతులు పాల్గొన్న సమావేశంలో సోదరిగెవర్ లాస్ మాట్లాడుతూ తమమిషన్ వారు ప్రపంచంలోని పలు దేశాలలో విద్యాసంస్థలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజయవాడలో తాము అయిదు ప్రాంతాలను కళాశాల నెలకొల్పేందుకు చూశామనీ, వచ్చేవిద్యాసంవత్సరంనుంచి ప్రీ—యూనివర్సిటీ, ప్రీ—బి.ఎ., కోర్సులతో కళాశాల నెలకొల్పడానికి నిశ్చయించామని అన్నారు.

స్థానిక కమిటీ కన్వీనర్ శ్రీ జి. ఎస్. రాజా మాట్లాడుతూ 15 నుంచి 20 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని మిషనరీ వారికి మూడు నెలల కాలంలో అప్పజెప్పడానికి తాము అంగీకరించామన్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, కన్వీనరుగా శ్రీ జి. ఎస్. రాజా వుంటారు. శ్రీయుతులు అజిత్ సింగ్, రఘురామయ్య, ఖుద్దూస్, శ్రీ ఆంజనేయులు పంతులు, శ్రీ సర్వారావు, శ్రీ పి. బెనర్జీ ప్రభృతులు కమిటీలో సభ్యులుగా వుంటారు.

రష్యా జరుపనున్న రాకెట్ పరీక్షలు

(మన విలేఖరి)

మాస్కో, సెప్టెంబర్ 11:— సోవియట్ యూనియన్ త్వరలో ప్రారంభించనున్న రాకెట్ పరీక్షలు మానవునిచేత చంద్రగ్రహ ప్రదక్షిణాలు చేయడానికై తీసుకొంటున్న ఒక చర్య అని విదేశ నిపుణులు నిన్నను తెలియజేశారు.

బెర్లిన్ సమస్యపై శ్రీ నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అది పరిష్కరింప సాధ్యమని నేను అనుకొంటున్నాను. బెర్లిన్ సమస్యను పరిశీలించటానికి అగ్రరాజ్యాల నాయకులమధ్య సమావేశం జరగాలని సూచించుడింది.

ఇంతవరకు ఎలాంటి సమావేశము నిర్ణయింపబడలేదు. వారు కలసికొంటారనే నేను అనుకుంటాను".

బెర్లిన్ విషయ స్థితిపై సంప్రతింపులకు మీకు అవకాశం ఏమైనా కనిపించిందా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా ప్రధాని యిలా చెప్పారు. "అది నేను ఎలా కనుగొనగలను? యీ విషయం మీద గాని, దీనికి సంబంధించిన వివాదంతోగానీ, యుద్ధం జరపడం పూర్తిగా వైపరీత్యమని నేను అనుకొంటున్నాను.

సోవియట్ యూనియన్ అణ్వాయుధపరీక్షలను విరమించే సూచన ఏదైనా వున్నదా? అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ యిలా చెప్పారు.

"ఇది తనకుకూడా బాధాకరంగానే వున్నదని శ్రీ కృశ్చేవ్ వైఖరి. ఆ విషయాన్ని ఆయన బహిరంగంగానే చెప్పారు. పరిస్థితులు అనుకూలంగా వుంటే వీటిని విరమించడమే ఆయన అభిమతం. ఆయన అలాలోచిస్తున్నారు.

"శ్రీ కృశ్చేవ్ లేక సోవియట్ ప్రభుత్వమో కొంతకాలం క్రితం అణ్వాయుధ పరీక్షల మీద ఒక సుదీర్ఘమైన మెమోరాండం జారీచేసినట్లు నాకు గుర్తు. అదీ మీరు చూశారో లేదో నాకు తెలియదు. జెనీవా సమావేశంలో రికార్డు చేయవలసిందిగా దాన్ని చదవటం జరిగింది. సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించిన తర్వాత యిది జరిగింది."

బెల్గ్రేడ్ సమావేశం విజ్ఞప్తి శ్రీ కృశ్చేవ్ పై ఎలాంటి అభిప్రాయం కలిగించింది? అని అడుగగా ప్రధాని యిలా వివరించారు:

"అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించడం గురించి ఆయన ఏమీ చెప్పలేదు. ఈ విజ్ఞప్తి ఫలితం శ్రీ కృశ్చేవ్ మనస్సుమీద ఎలా వున్నదో నేను నిర్ణయించజాలను"

మరొక ప్రశ్నకు జవాబు యిస్తూ తాను మనా ప్రెసిడెంట్ బెల్గ్రేడ్ సమావేశం విజ్ఞప్తిని రష్యా ప్రధానికి అందజేశామని శ్రీ నెహ్రూ చెప్పారు. "దానిని ఆమోదించమనిగానీ లేక తిరస్కరించమనిగానీ మేము అడగలేదు. ఆయనకు మేము ఆ లేఖ అందించాము; దానికి ఆయన మాకు కృతజ్ఞత చెప్పారు." అని కూడా ప్రధాని అన్నారు.

వాషింగ్టన్ వెళ్లదలచిన ప్రయాణాన్ని మరికొంత ముందుకు మార్చుకొనగలరా? అని అడుగగా అలామార్చుకొనటానికి ప్రత్యేకమైన కారణమేదీ తనకు కనిపించడం లేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

బెల్గ్రేడ్ సమావేశం కొన్ని వర్గాలలో నిరాశ కలిగించినదని ఒక విలేఖరి పేర్కొనగా శ్రీ నెహ్రూ యిలా అన్నారు. "ఏ వర్గాలు నిరాశ చెందినవో నాకు తెలియదు. అలాంటి సమావేశంలో ఆశ్చర్యకరమైన ఫలితాలు వస్తాయని మీరు ఆశించడానికే వీలులేదు. ఆ సమావేశానికి సంబంధించినంతవరకు అది విజయవంతమైన సమావేశం అనే నేను అనుకొంటున్నాను.

చైనా నాయకుడు శ్రీ మావ్ సే టుంగ్ యిప్పుడు మాస్కోలో వున్నట్లు వచ్చిన ఒక వార్తను గురించి అడుగగా అది పూర్తిగా తప్పు వార్త అనుకొంటాను అని శ్రీ నెహ్రూ చెప్పారు.

జర్మనీ సమస్యపై అద్యతనభావిలో కెన్నడీ కృశ్చేవ్ ల సమావేశం జరగగలదని మాస్కోలో మీకు అనిపించిందా? అని ప్రశ్నించగా భారత ప్రధాని యిలా చెప్పారు.

"శ్రీ కృశ్చేవ్ సంభాషణను బట్టి నాకు ఎలాంటి భావమూ కలగలేదు. అయితే వారిమధ్య ఒక సమావేశం తప్పక జరుగుతుందనే నా నమ్మకం."

ఇలాంటి సమావేశానికి శ్రీ కృశ్చేవ్ గాని, శ్రీ కెన్నెడీగాని, శ్రీ మాక్మిలన్ గాని ఎవరూ వ్యతిరేకులు కాదని శ్రీ నెహ్రూ చెప్పారు. అయితే ప్రెసిడెంట్ డిగోల్ విషయం మాత్రం నేను చెప్పలేను. ఇతరులు మాత్రం సమావేశానికి అనుకూలంగానే ఉన్నారు. సమావేశం జరుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

మిత్రరాజ్య సమితి జనరల్ ఆసెంబ్లీ సమావేశం సందర్భంలో ప్రెసిడెంట్ కెన్నెడీ శ్రీ కృశ్చేవ్ ల మధ్య సమావేశం జరుగగల అవకాశం గురించి అడుగగా పార్టీ కాంగ్రెస్ సమావేశం దృష్ట్యా శ్రీ కృశ్చేవ్ మాస్కో వదలి వెళ్లకలేరని పార్టీ కాంగ్రెస్ ఆయనకు చాల ముఖ్యమైనదని శ్రీ నెహ్రూ చెప్పారు.

బెల్గ్రేడ్ లో మీరు (శ్రీ నెహ్రూ) చేసిన కృషి ప్రపంచ విషమ స్థితిని వెనుకకు నెట్టివేయటానికి తోడ్పడిందా? అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

శ్రీ నెహ్రూ: బెల్గ్రేడ్ సమావేశంలో జరిపిన ప్రయత్నాలు కొన్ని మంచి ఫలితాలను యిచ్చినవని అనుకొంటాను.

మిత్ర రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో మీరు పాల్గొనే అవకాశం కలదా? అని ప్రశ్నించగా ఆయన యిలా చెప్పారు: "ఆ సమావేశానికి నేను హాజరు కావచ్చు అయితే నేను ప్రెసిడెంట్ కెన్నెడీని చూడడానికి అప్పుడు అక్కడ వుంటాను కనుక ఒకటి రెండు రోజులు జనరల్ అసెంబ్లీ సమావేశానికి వెళ్ళితే వెళ్ళవచ్చు. అంతేకాని దానికోసమే అక్కడకు వెళ్లి వుండబోవడం లేదు.

సోవియట్ రోదసీ యాత్రికులు గగారిన్ టిటోవ్ లు భారత దేశానికి ఎప్పుడు వస్తారు? అని అడుగగా వారిని ఆహ్వానించామని వారు ఎప్పుడు వచ్చేదీ తెలియదని ప్రధాని చెప్పారు.

తృతీయ కూటమి ఒకటి ఏర్పాటుచేయాలని బెల్గ్రేడ్ సమావేశంలో శ్రీ నెహ్రూ కోరినట్లు ఇరాక్ విదేశాంగ మంత్రి చెప్పాడని చైనా పత్రికలలో ఒక వార్త పడినదని ఒక విలేఖరి పేర్కొన్నాడు.

దానికి శ్రీ నెహ్రూ నవ్వుతూ తాను చెప్పింది యీ వార్తకు పూర్తిగా తద్విరుద్ధముగా వున్నదని చెప్పారు.

"తృతీయ కూటమి ఏర్పాటును నేను ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే వున్నాను. బెల్గ్రేడ్ సమావేశంలో దానిని ఎవరూ కోరనూ లేదు. ప్రస్తావించనూ లేదు." అని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

ఆషామాషీ

బెల్గ్రేడ్ లో పస్తుగ్రేడు నాయకులు..

స్పెయిను రాజధాని బెల్గ్రేడులో హేమాహేమీలంతా చేరారు... తటస్థ రాజ్యాల ప్రతినిధులు వీరంతా ... దేనికి? ...

అటు అమెరికా, ఇటు రష్యా ... కసిపసరగిన మారులలాగా ప్రపంచంమీదకు అణ్వస్త్రాలను ప్రయోగించాలనిచూస్తున్న తరుణ మిది. 'శాంతి శాంతి' అంటూనే రష్యా మారణాస్త్రాలను వదులుతోంది...

బెల్గ్రేడులో చేరిన 'పస్తుగ్రేడ్' నాయకు లందరూ అలాటి ప్రయోగాల్ని నిషేధించాలని ఎంతో పట్టుపట్టారు. అవిధంగా తీర్మానించేశారు... అదేం విచిత్రమో చేసినరోజునే, చెప్పకుండా రష్యా ఒక అస్త్రాన్ని ప్రయోగించింది. అక్కడితో నాయకులగుండెలు బల్బుల్లాగా పగిలి, ముక్కలు ఎగిరి తలోమూలా పడ్డాయి.

ఇదేమిటి? ఇంతమంది సిక్కడ చేరి "వద్దు" అంటూంటే, 'కోన్ కిస్కో' అన్నట్టుగా కృశ్చేవ్ పేల్చాల్సిన టపాకాయ పేల్చి పూరుకొన్నాడు. తేల్చవలసిన సారాంశ మేమిటో తెలియక.. సభ్యులందరు కుర్చీలలోనే ఎగిరిపడ్డారు.

ఆలస్యమైనా అదే త్రోవన....

పైగా 'మేం నీళ్లల్లోకి పేల్చాం ... దీనివల్ల ఎవరికీ నష్టం వుండదు' పొమ్మంటాడు కృశ్చేవ్ గారు.

'పేల్చడమంటూ వస్తే మేం మాత్రం ఆరుకొంటామా? మాదగ్గిర సరుకు లేకనా అంటించి వదిలే సాహసం లేకనా వాళ్ళు నీళ్లల్లో వదిలితే మేం భూమిలో వదులుతాం' అంటున్నాడు కెన్నెడీ మహాశయుడు. మొత్తానికి రష్యా ఏదిచేస్తే అది కొంచెం వెనకా ముందుగా చెయ్యడమనే అలవాటొకటి అమెరికాకు వుంది.

వాళ్లు ఆకాశంలోకి కుక్కని ఎంపితే... కొంచెం ఆలస్యంగా పిల్లి కోతిని పంపారు... వాళ్ళు రెండో కుక్కని పంపితే పిల్లు ఇంకో కోతిని పంపారు. అది తిరిగివచ్చి పరమపదించిందల్లే వుంది... ఇలా ఏదో కొంచెం వెనకా ముందు గా రష్యాతో పోటీకి లొట్టలువేస్తూనే వున్నారు.

వాళ్లు గగారిన్ని ఆకాశంలోకి పంపారని తెలిసింది... ఇక -మనం వూరుకొని లాభంలేదని, అమెరికను లోకాయన్ని 'కాస్త పైకి వెళ్లిరావయ్యా! మా పరువు కాపాడవయ్యా' అని బతిమాలి పంపారు. ఇతగాడు గగారిన్ అంత ఎత్తు ఎగరలేదనుకొండి... అయినా ఎగరడం ప్రోదాన్యం గదా ... ఎత్తు మాటతర్వాత చూచుకోవచ్చు...

మొత్తానికి అమెరికా కూడా 'ఎగిరిన జాబితాలో పడింది.' పరిస్థితి ప్రధానంగాని పరిణామం ప్రధానంకాదుగదా! పరుగెత్తి పాలు త్రాగడంకంటె, నడిచివెళ్లి నీళ్లుత్రాగడం మంచి దనుకొనేవా రుండకూడదా! ... అలాగే అమెరికా కూడా ... ఎంతో అంత ఎగిరింది...

ఎంత పున్నా నత్తి నత్తే!

'మేము ఎగరగల మనిపించుకొంది' అంతకన్న ఏం కావాలి! ఉదాహరణకు చెపుతాడు ... కొంచెం నత్తివున్నవాణ్ణి నత్తివాడే నంటారు... ఎక్కువ వున్నవాణ్ణి నత్తివాడే నంటారు.. పుట్టెడు నత్తి వస్తేనేనా నత్తి అని 'కితాబు' వచ్చేది. మోతాదు లెవడిక్కావాలి ... మోహం అదే వ్యామోహం... ప్రదర్శిస్తే చాలదా!

మరి ఇప్పుడు రష్యా అణ్వస్త్ర ప్రయోగం చేస్తే... అమెరికా వూరుకొంటుందా? రేపో, మాపో, భూమిలోకి పేలుస్తా నంటోంది. లేక పోతే ఈపాటికి పేల్చేవుండొచ్చు ... భూమిలోకి పేలిస్తే నష్టం వుండదని కెన్నెడీ భావమై వుంటుంది. భూసారం నాశనమైతే జీవనధారాలు పడసారం పోతాయ్! అసలు సంపదంతా భూమిలోనే వుందిగదా ... అక్కడే విషం గుమ్మరిస్తా నంటాడే కెన్నెడీ సుపుత్రుడు.

ఇక్కడొక విషయం చెప్పాలి... జాన్ బ్రాండెట్ అనే అమెరికన్ శాస్త్రజ్ఞుడే చెపుతున్నాడు... "భూమిలోపున్న చెమ్మ ఆరిపోతోంది. లోపలి 'టంక్సి పోతే కొన్నికోట్ల సంవత్సరాలకి భూమి ఎడారి అయ్యే సూచన లున్నాయంటున్నాడాయన. ఎంతో వడిగా భూమిలో నీరు ఆవిరిగా మారి ఆకాశంలోకి ఎగురుతున్నదట.

ఆక్సిజన్ హైడ్రోజన్ వైరం....

కాని మామూలుగా ఆ ఆవిరి తిరిగి వర్షంగా కురిసేది. అంటే ఆకాశంలో 'ఆక్సిజన్' 'హైడ్రోజన్' లు నిరుగా మారి వర్షంగా కురిసేవి. కాని ఇప్పు డెందుకనో ... ఆ రెండు పదార్థాలు కృశ్చేవ్, కెన్నడీలలాగానే ఒకదానితో ఒకటి కలవడానికి నిరాకరిస్తున్నాయట.., ఇంకా వర్షం ఎక్కడనుంచి కురుస్తుంది. 'ఆక్సిజన్'ను పలకరించకుండా 'హైడ్రోజను' దాని త్రోవన అది ఇంకా పైకి పోతోందట.

ఇలా కొన్నాళ్లు భూమిలో చెమ్మ అంతా ఆకాశానికి చేరుకొంటే భూమి నిస్సారం, నిరుపయోగం అయిపోతుందిట. ఇది తెలిసిన అమెరికావారే భూమిలోకి అణ్వస్త్రాలను ప్రయోగిస్తున్నారంటే ఎంత ఆశ్చర్యం?...

ఏది ఏమైనా అణ్వస్త్రాలను ప్రయోగించడమనే సాహసం రష్యాతో ప్రారంభ మైంది. పైగా ఒక్క వారంలో మూడుసార్లు అలాటి ప్రయోగాలు చేసింది రష్యా. మరి అమెరికా ఒక్కసారి అయినా, తన శక్తి చూపించకుండా వూరుకొంటుందా!

అక్కడికి అమెరికా ఇవ్వాళ ఆ మూకొని ఎల్లుండి చేసే రకంగనుక 'సెప్టెంబరులో ఈ ప్రయోగంచేసేతీర్తాం' అన్నది. తారీఖుకూడా చెప్పలేదు. అందువల్లనే సోకర్నో వగైరాలు పరుగెత్తారు అమెరికాకు కొంచెం నచ్చచెప్పదామని. మరి కెన్నెడీ వింటాడో వినడో చూడాలి.

ఇదే సమయంలో నెహ్రూ, నుక్రుమాలు రష్యాకు పరుగెత్తారు... కృశ్చేవ్ తో మాట్లాడి ఇక అలాటి ప్రయోగాలు చెయ్యవద్దని చెపుదామని. మరి ఆయ నేమంటాడో తెలియదు. బెల్గ్రేడు సమావేశంలో ఎంతమందో ఇలాటి అగ్నిపరీక్షలు జరగకుండా చూడాలని విజ్ఞప్తులు చేశారు... మానవకోటికే ఇది మహోపద్రవం అన్నారు... చివరికి వారి కేకలు గాలిలో కలిసిపోయినట్లయింది. అయినా, కృశ్చేవ్ కెన్నెడీలచేత ఆ అస్త్రాలను అవతల పారేయించాలని పట్టుదల తటస్థ రాజ్యాలవారికి కలిగింది. అందుకే తాప త్రయ పడుతున్నారు.

బావా: కోపము సంహరింపుము....

నెహ్రూజీ కృశ్చేవ్ తో సంప్రదింపులు ప్రారంభించారు. 'శాంతి ప్రియుడ'ని పించుకొంటున్న కృశ్చేవ్ ఏం జవాబు చెపుతాడో చూడాలి. అక్కడ సోకర్నో కెన్నెడీని కలుసుకొని "బావా! కోపము సంహరింపుము..." అనే ధోరణిలో మాట్లాడుతూ వుంటాడు.

రష్యా ప్రయోగించిన అస్త్రాల తాలూకు రజను ఆట్టే గాలిలో కలవలేదని — అందువల్ల మానవజాతికి ఆట్టే ప్రమాదం వుండదని — ఒక శాస్త్రజ్ఞుడు ప్రకటించాడు... వాటాలు మేం, మా అస్త్రాలయాలను, మా, పరిశోధనాలయాల్లోనో, లేక భూగర్భంలోనో ప్రయోగిస్తాం— మరేం ఫర్వాలేదు" అంటున్నారు వారు.

ఈ ఇరువురు నాయకులు కొంచెం తగ్గి, శాంతివైపు మొగ్గితే తప్ప — ప్రపంచానికి ముప్పు తప్పదు... అసలు గొడవంతా "జర్మనీ తొక్కముక్క" దగ్గిర వచ్చింది. చచ్చిన హిట్లరు చావగా — వీళ్ళిద్దరిమధ్య ఈ చిచ్చు ఒకటిపెట్టి పోయాడు... అప్పటినుంచీ ఇక్కడ ఇంధనాలు ప్రజ్వరిల్లుతూనే వున్నాయి... చిన్న ఒత్తిడి, పెద్ద తోటా పెలిగించినట్లు — ఈ జర్మనును తగాదా ఒత్తిడి అణ్వస్త్రాలను ముట్టించి విసురుతున్నాడు కృశ్చేవ్.

ఇప్పుడు మానవజాతి చెయ్యవలసిం దేమిటి అంటే దైవాన్ని ప్రార్థించడమే నంటున్నారు పెద్దలు... ముందుకాలాన్నిగూర్చి చెప్పడానికి అందరికీ సందేహంగానే వుంది... ఆ ఇద్దరు దేహధారులు ... కృశ్చేవ్, కెన్నెడీ నామధేయులు ఏమిచేస్తే అది అయ్యేలాగా వుంది భవిష్యత్తు....

అప్పుడే చాలామంది అనుకొంటారు — మళ్లీ గాలిలో విషవాయువులు బయలుదేరు తున్నాయని ప్రజలు అనేక రకాలుగా భీతి చెందుతున్నారు. అశేషమానవకోటిని విశ్లేషం చెయ్యాలనేకోర్కె మానవమాత్రులైన కృశ్చేవ్ కెన్నెడీలకు వుంటుందా?

ఆవలింతలు: ఆశ్చర్యార్థకులు

బెల్గ్రేడులో సమావేశమైనప్పుడే చాలా మంది సభ్యులకు, ఈ చర్యలవల్ల లాభం ఆట్టే లేదు — ఆ ఇద్దరు రెటూ మొగ్గితే అడేనని తోచిందల్లేవుంది. కొందరు భుజాలు తట్టుకొంటూ, కొందరు ముద్దులాడుతూ కాలం గడిపారుట.

అవును — ఆర్చిబిషప్ మకారోస్ టిటో చెక్కిలి ముద్దాడాడుట. నసీర్, ట్యునిసియా అధ్యక్షుడు బోర్గిబాను భుజాలు తట్టి పూరుకొన్నాడట. మొరాకోరాజు హుస్సేన్, సోకర్నో సిగరెట్టు చెల్లగా సిగరెట్టు ముట్టించి, ఆపొగ మెట్టులు చుట్టలుగా పోతుంటే చూస్తూ కూర్చున్నారట.

నేపాల్ రాజు కుర్చీలో కూర్చున్నాడన్న మాటేగాని మాటిమాటికీ ఉలిక్కిపడుతూనేవున్నాడుట. బర్మా ప్రధాని 'ఉ—ను' సాక్షాత్తూ కళ్ళు మూసుకుని తపస్సు ప్రారంభించాడట. నెహ్రూజీ గాంధీటోపీ ధరించి కోటు గుండీలవద్ద గులాబి పువ్వు దట్టించి ధాటీగా కూర్చున్నారట.

క్యూబా ప్రెసిడెంటు డోర్టికో, నెక్ టైని వ్రేళ్లకు చుట్టుకోను, వదలను ప్రారంభించాడుట. అబిసీనియారాజు సభలో పుస్తకంసేపూ ముక్కుమీద వ్రేలువేసుకునే కూర్చున్నాడట ఎందుచేతనో ఆయన వుద్దేశం 'తప్పు తప్పు' అని కావచ్చు. అయినా ఎవరు వింటారు? బోర్గిబా పెన్నులు తిరగేసి బల్లమీద కొడుతూ కాలక్షేపం చేశాడు — కథ అడ్డం తిరుగుతుందా అన్నట్లు. వి. కె. మీనన్ గారు నెహ్రూగారి వెనుక ఒక కుర్చీలో కూర్చుని "ఆయ నున్నాడు నాకేం భయం అన్నట్లు హాయిగా నిద్రపోయాడు.

ఇలా సభంతా ఆవలింతలతోనూ, ఆశ్చర్యార్థకాలతోనూ గడిచిపోయిందిట. ఏం చేస్తారు మరి? తెగని సమస్య వచ్చిందయ్యె...

—రావూరు



"కాస్త పైకి వెళ్ళిరావయ్యా...."

సిక్కులపై విచక్షణ విధానం

అకాలీల ఆరోపణలు సమ్మజాలనని అశోక్ మెహతా

బికనీరు, సెప్టెంబరు 11:— సిక్కులపై విచక్షణ ఉపయోగిస్తున్నారని అకాలీదళం చేసిన ఆరోపణలతో తాను అంగీకరించనని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

ఆయన తన ప్రసంగంలో పంజాబీభాషను రాజ్యాంగం గుర్తించినప్పుడు ఆ భాషతోకూడిన పంజాబీరాష్ట్రం ఏర్పాటు చేయకపోవడానికిగల కారణం ఏదీ తనకు కానరావడంలే దన్నారు.

బెర్లిన్ సమస్యను పరిష్కరించేందుకు నెహ్రూ ప్రభృతులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

పంచవర్ష ప్రణాళికను గురించి మాట్లాడుతూ ప్రణాళిక పటిష్ఠమైనదేనని, పరిపాలనలో అసమర్థత వుందని ఆయన అన్నారు.

16 దేశాలలో అణ్వాస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు

సెప్టెంబరు 17 ప్రాంతంలో జరపడానికి సన్నాహాలు

లండన్, సెప్టెంబర్ 11:—

అణ్వాస్త్రవిపాటన పరీక్షలకు వ్యతిరేకంగా 16 దేశాలలో సెప్టెంబరు 17 నగాని, ఆ ప్రాంతంలో గాని ప్రదర్శనలు జరుపడానికి సన్నాహాలు పూర్తి అయినాయని అణ్వాస్త్ర వ్యతిరేక సంఘం నిన్న ప్రకటించింది.

ప్రఖ్యాత బ్రిటిష్ తత్వవేత్త లార్డ్ (బెర్ట్రాండ్) రసెల్ ఈ సంఘ వ్యవస్థాపకుడు. ఈ సంఘ కార్యదర్శి అయిన శ్రీ రాల్ఫ్‌షూమన్ విలేకరులతో మాట్లాడుతూ, "అణ్వాస్త్ర యుద్ధ వ్యతిరేక అంతర్జాతీయోద్యమం" అనే పేరుతో సమన్వయ సంఘం ఒకదానిని ఏర్పాటు చేయాలని వారు సూచించారని తెలియజేశారు.

లండన్ పార్లమెంటు స్క్వేర్‌లో సెప్టెంబరు 17 న మూకుమ్మడి బైఠాయింపు సమ్మెలు ఏర్పాటుచేయాలని కూడా అణ్వాస్త్ర వ్యతిరేక సంఘం నిన్నాసోలు జరుపుతున్నదని శ్రీ షూమన్ అన్నారు.

పశ్చిమజర్మన్ రాయబార కార్యాలయంవద ప్రదర్శన

ఎనిమిదివందల మంది లండన్ పౌరులు నిన్న లండన్‌లోని పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయంవద్దకు వూరేగింపుగా వెళ్లి బ్రిటన్‌లో జర్మన్ సైనికులు శిక్షణ పొందడానికి వ్యతిరేకంగా నినాదాలు ప్రకటించారు. నాలుగు స్థానిక కమ్యూనిస్టు పార్టీలు ఈ వూరేగింపును బయలుదేర దీసినవి.

రాయబార కార్యాలయంవద్ద రాయబారికి లండన్ శాంతి ఉద్యమ సంఘం ఒక ప్రకటనను అందజేసింది.

పశ్చిమ జర్మనీ అవలంబిస్తున్న సైనికవిధానం ప్రపంచ శాంతికి ముప్పుతెచ్చి పెడుతున్నదని ఈ ప్రకటనలో వున్నది.

తరువాత ఈ ప్రదర్శకులు నైట్ హాల్‌కు వెళ్లి రెండు ప్రపంచ యుద్ధాలలోను మరణించిన బ్రిటిష్ యుద్ధవీరుల స్మారక చిహ్నంవద్ద పువ్వు గుచ్చాన్ని వుంచారు. ఆ తరువాత బ్రిటిష్ ప్రధాన మంత్రి కార్యాలయంలో రెండవ నివాస వద్ద అందజేశారు.

తృతీయ ప్రణాళికలో ఆధునిక వైద్యానికి రు. 712.40 లక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న రాజకీయ ఖైదీలు పిల్లలు ఇప్పుడు అనుభవిస్తున్న విద్యావిషయక సౌకర్యాలను ఇకముందు కూడా మనుమలూ, మనవి పిల్లలుకూడా పొందగలరని ప్రభుత్వం ప్రకటించింది.

భవనం వసతిగల ప్రతిజిల్లా ఆస్పత్రిలోనూ పడకల సంఖ్యను 250 కి పెంచడానికి ప్రతిపాదించబడింది. ముఖ్యమైన తాలూకా ఆస్పత్రులలోకూడా పడకల సంఖ్య పెంచింపబడుతుంది. శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలకు బోధనానంతరంగాకూడా వుపయోగపడేందుకు వీలుగా 500 పడకలతో ఒక కొత్త ఆస్పత్రితో తిరుపతిలో స్థాపించబడుతుంది.

250 పడకలతో ఒక ఆధునిక ఆస్పత్రి విజయవాడలో స్థాపించబడుతుంది. గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రితో పడకల సంఖ్య 600 నుంచి 800 కు, కర్నూలులోని ప్రభుత్వ ఆస్పత్రితో పడకల సంఖ్య 500 నుంచి600కు, కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రితో పడకల సంఖ్య 450 నుంచి 600 కు పెంచబడుతాయి. శ్రీకాకుళం, రాజమండ్రి, నెల్లూరులలో కొత్త ఆస్పత్రులు నిర్మింపబడుతాయి. వరంగల్‌లోని ఎం. జి. యం. ఆస్పత్రితో పడకల సంఖ్య 600 కు పెంచబడుతుంది. హైదరాబాద్‌లో ఉస్మానియా జనరల్ ఆస్పత్రితోని పడకల సంఖ్య 850 నుంచి 1000కి, గాంధీ(కె.ఇ.ఎం.) ఆస్పత్రితో పడకల సంఖ్య 400 నుంచి 500కు, నరోజినీదేవి ఆస్పత్రితోని పడకల సంఖ్య 200 నుంచి 250 కి పెంచబడుతాయి.

తృతీయ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో అంటువ్యాధుల రోగుల కొరకై ప్రత్యేకంగా సుమారు 2 వేల పడకలు ఏర్పాటు చేయబడుతాయి. విశాఖపట్టణంలో క్లినికల్ ఇసోటోప్ లేబరేటరీ స్థాపించబడుతుంది.

నదీప్రవాహంలో బస్సు మునక

14 మంది మరణించినట్టు వార్త

ఇండోర్, సెప్టెంబరు 10:—

ఆదివారం సాయంత్రం రాజఘర్ సమీపంలో నర్మదా, ధూడీ నదుల సంగమ ప్రదేశంలో వరద బలాల ఉరవడికి ఒక ప్రయాణికులబస్సు కొట్టుకు పోయిందని, ఈ ప్రమాదంలో 14 మంది మరణించివుంటారని భావించబడుతున్నదని నేడుఇక్కడకు వార్త చేరింది.

ఈబస్సులో మొత్తం 16 మంది ప్రయాణికులు వున్నట్టు విశ్వసించబడుతున్నది. వీరిలో ఇద్దరు ప్రయాణీకులు బస్సులోనుంచి దుముకి ప్రాణాలు కాపాడుకున్నారు.

తీవ్రమైన వర్షాల కారణంగా మధ్యప్రదేశ్‌లోనూ, మహారాష్ట్రంలో విదర్భ ప్రాంతంలోనూ పర్నద, వైన్‌గంగ, బాప్, పూర్ణ, తపతి వంటి నదులు వరదలలో వున్నాయి.

వెంకట్రామరెడ్డి స్త్రీల కళాశాల విద్యార్థి సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

రాజాబహదూర్ వెంకట్రామరెడ్డి స్త్రీల కళాశాలా విద్యార్థి సంఘానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి సుమూమా బేగం ప్రారంభోత్సవం చేశారు. కుమారి సారసజీర్ స్వాగతం చెప్పారు. కుమారి టి. ఎన్. లక్ష్మి కార్యదర్శి నివేదికను చదివారు. మంత్రిగారు మాత్ర వంగా విద్యార్థిసంఘ అధ్యక్షులుగా ఎన్నికైన కుమారి ఆలియా-ఖ్‌ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యదర్శి కుమారి బి. వాణమ్మ అభినందనలు తెలిపారు.

రష్యాచే మరిరెండు అణ్వాస్త్ర పరీక్షలు

వాతావరణంలో జరిపినట్టు వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 11:—

రష్యా నిన్నను వాతావరణంలో రెండు అణ్వాస్త్ర పాటవ పరీక్షలు జరిపిందని, ఆ దేశం వరుసగా జరుపుతున్న పరీక్షలలో ఇవి ఐదు, ఆరవ పరీక్ష లని నిన్నరాత్రి యిక్కడ అమెరికా అణ్వాస్త్ర సంఘం ప్రకటించింది.

ఇవన అస్త్రం వెదజల్లే మృత్యుధూళి చాలా మెగా టన్నుల వరకు వుంటుందని అణుశక్తి సంఘం ఇంతకుపూర్వం ప్రకటించింది.

అంశే, శత అణ్వాస్త్రం అనేక లక్షల టి. ఎన్ టి. కి తుల్యమైన ప్రేలుడుశక్తి కలది అన్న మాట. ప్రస్తుతం సోవియట్ యూనియన్ చరుపనగా పరీక్షలు జరుపుతున్న అణ్వాస్త్రాలలో కల్లా యిది ప్రబలమైనది.

ఈ పరీక్ష సోవియట్ యూనియన్‌లోని ఉత్తర ధ్రువప్రాంతంలో జరిగిందని కూడా అణుశక్తిసంఘం తెలియజేసింది.

నోవాయా వెమ్లా నమిపాన యీ పరీక్ష జరిగింది.

వాతావరణ పీడనశక్తిలో అసాధారణమైన మార్పు

సోవియట్ అణ్వాస్త్ర పరీక్షలవల్ల ఏర్పడినట్లు జపాన్ శాస్త్రజ్ఞుల అనుమానం

టోకియో, సెప్టెంబర్ 11:—

వాతావరణ పీడనశక్తిలో అసాధారణమైన మార్పు వచ్చినట్టు జపాన్ అంతటా నిన్న ఉదయం యంత్రసాధనాలు నూచించాయి. సోవియట్ యూనియన్ ఇటీవల వరుసగా జరుపుతున్న అణ్వాస్త్ర పరీక్షల కారణంగా యీ మార్పు జరిగినట్టు భావిస్తున్నారు.

ఈ మార్పు భూవ్రపాంతర ప్రారంభమై సుమారు 50 నిమిషాల సేపు వున్నదని వాతావరణ శాఖ నిన్న యిక్కడ ప్రకటించింది.

సోవియట్ యూనియన్ ఐటీవల జరుపుతున్న అణ్వాస్త్ర పరీక్షల వల్ల ఏవిధమైన మార్పు అయినా జరిగినట్టు జపాన్‌లో గుర్తించడం యిదే మొట్టమొదటి సారి.

డాట్లగ్రామంలో స్త్రీ హత్య

మహబూబాబాద్, సెప్టెంబరు 11:—

సెప్టెంబర్ 7 వ తేదీ సాయంత్రం, డాట్ల గ్రామంలోని ఒక వేరుశనగ పొలంలో మల్లమ్మ అనే ఒక 50 ఏండ్ల స్త్రీ శవం గుర్తించరాని స్థితిలో కనిపించినదని ఇక్కడికి చేరిన ఒకవార్త తెలుపుతున్నది. డాట్ల గ్రామాధికారి కథనాన్ని బట్టి ఈ స్త్రీహత్య చేయబడినట్టుతెలుస్తున్నది. సెప్టెంబర్ 5 వ తేదీనే, ఈమె ఎవరో బంధువు లను చూడడానికి వెళ్ళి తన గ్రామానికితిరిగివస్తూ ఉండగా ఈహత్య జరిగి ఉండవచ్చని సెప్టెంబర్ 7 వ తేదీన ఈమె శవం కనుపించినప్పుడు గుర్తించరాని స్థితిలో ఉన్నదని వార్తలవల్ల తెలుస్తున్నది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెథిక్‌లారెన్స్ మృతి

లండన్, సెప్టెంబర్ 11:—

బ్రిటన్‌లో, ఇండియా బర్మా వ్యవహారాల మాజీ మంత్రి లార్డ్ పెథిక్ లారెన్స్ నిన్నరాత్రి ఇక్కడ ఆస్పత్రిలో మరణించినట్టు నేడు ప్రకటింపబడింది.

స్వతంత్రులతో స్వతంత్ర పార్టీ సమన్వయసంఘం

తెలంగాణాలో వర్యటించనున్నట్లు శ్రీ లచ్చన్న ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 9:—

స్వతంత్ర పార్టీకి, స్వతంత్ర వభ్యులకు మధ్య ఇక్కడ ఎన్నికల సమన్వయ సంఘం ఒకటి ఏర్పాటు అయింది. రానున్న జనరల్ ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయం మొదలైన విషయాలలో స్వతంత్రపార్టీకి సలహాలు ఇవ్వటంకోసం ఈ సంఘం ఆయా స్థానిక పరిస్థితులను పరిశీలించటానికై తెలంగాణా జిల్లాలలో పర్యటించబోతున్నది.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బి. లచ్చన్న నేడిక్కడ ఈవిషయం ప్రకటిస్తూ ఈనెల 5 వ తేదీని హైదరాబాద్‌లో సమావేశమైన రాష్ట్రపార్టీ కార్యవర్గం తీర్మానం ప్రకారం ఈ సమన్వయ సంఘం ఏర్పాటైనదని చెప్పారు. తెలంగాణాలో కాంగ్రెసుకు వ్యతిరేకమైన ప్రజాస్వామిక శక్తుల మధ్య సాధ్యమైనంత ఎక్కువ సర్దుబాటు సాధించటానికి ఈ సంఘం ఏర్పాటైనదని కూడ శ్రీ లచ్చన్న చెప్పారు.

ఆగ్రా, సెప్టెంబరు 10:—

భారతీయ యువకులు యువతులు జాతీయ విద్యార్థి సైనిక దళంలో చేరవలసిందిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ విజ్ఞప్తి చేశారు. ఆయన రాష్ట్రంలోని మూడవ బెటాలియన్‌కు చెందిన ఎన్. సి. సి. ఆఫీసర్ల సభ్యుల సమావేశంలో ప్రసంగించారు.

దేశభద్రతకు కావలసిన సుశిక్షితులైన యువతీ యువకులను మిలిటరీ శిక్షణ ఇచ్చి తయారు చేయడమే ఎన్. సి. సి. ఉద్దేశ్యం అన్నారు.

దేశంలో బేసిక్ విద్యా విస్తరణ ఆవశ్యకత

—శ్రీ శ్రీమన్నారాయణ్ ఉద్ఘాటన

పద్మపురి, సెప్టెంబర్ 11:—

బేసిక్ పాఠశాలలను పట్టణ ప్రాంతాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ అత్యధికంగా విస్తృతం చేయవలసిన ఆవశ్యకతను ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

పటిష్టమైన సాంకేతిక ప్రాతిపదికపై దేశంలో త్వరితగతిని ఆర్థికాభివృద్ధి జరగాలంటే ఈ బేసిక్ పాఠశాలను విస్తృతం చేయడం అత్యవసరమని ఆయన అన్నారు.

ప్రస్తుత విద్యావిధానం ఇంచుమించుగా గ్రంథస్థ విజ్ఞానానికే పరిమితమై వున్నదనీ, శరీరకం విద్యవల్ల అసలే తీవ్రంగావున్న నిరుద్యోగం ఇంకా ఎక్కువవుతుందనీ, సమాజంలో ఎందుకూ కొరగాని యువపౌరులు అధికం కాగలరనీ ఆయన అన్నారు.

14 వ అఖిల భారత బేసిక్‌విద్యా మహాసభ చివరిరోజు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ పైవిధంగా అన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధికి అత్యవసరమైన సాంకేతిక పునాదులను బేసిక్ పాఠశాలలు వేయగలవనీ, అందుచేతనే బేసిక్ విద్యావిస్తరణకు ప్రణాళికా సంఘం అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చిందనీ ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో బేసిక్‌విద్యకు ప్రముఖ స్థానం కల్పించబడిందనీ, వచ్చే రెండు సంవత్సరాలలోగా పాత, కొత్త ప్రాథమిక పాఠశాలన్నింటినీ బేసిక్‌పద్ధతికి మార్చడానికి నిర్ణయమైందనీ ఆయన తెలియజేశారు.

ప్రాథమిక పాఠశాలఉపాధ్యాయుల ట్రైనింగ్ స్కూళ్ళుకూడా బేసిక్ పద్ధతిలోనే నిర్వహించబడేందుకు, తృతీయ ప్రణాళికలో అవకాశం కల్పించబడిందని ఆయన చేర్చాన్నారు. ఈ ఏర్పాట్లుకాక వచ్చే ఐదుసంవత్సరాలలోగానుమారు 58,000 ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా బేసిక్ పాఠశాలలుగా మారుచేయబడుతాయని ఆయన తెలియజేశారు.

గ్రామాలలోనూ, పట్టణాలలోనూ కూడా ప్రాథమిక పాఠశాలలలో ఒకే పాఠ్యక్రమాన్ని ప్రవేశపెట్టడానికి నిర్ణయమైందని ఆయన చెప్పారు.

కేంద్ర విద్యామంత్రి అధ్యక్షతన, అధికారులతోనూ, అధికారేతరులతోనూ కూడిన ఒక జాతీయ బేసిక్ విద్యామండలిని స్థాపించవలసిందని మహాసభ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేసింది. ఈ మండలిలో సభ్యులు ఎన్నిక ఆవశ్యం వినోభాభావే పంచ్రతినిధులతో జరగాలని తీర్మానం చేర్చాన్నది.

మహాసభ కార్యకలాపాలను నిర్వహించడానికి, ప్రభుత్వంతోనూ, బేసిక్ విద్యా కార్యకర్తలతోనూ, ఆవశ్య వినోభాభావేతోనూ సమయసమయాలలో సంప్రతింపులు జరుపుతూ వుండడానికి ఒక కార్యనిర్వాహకవర్గం నియమించబడింది. ఒక్కొక్క రాష్ట్రంనుంచి ఒక్కొక్క ప్రాంతీయ చొప్పున ఇందులో సభ్యులను వుంటారు. వీరికి అధ్యక్షునిగా శ్రీ జి.రామచంద్రన్ ఎన్నికైనారు.

బాబు గోయంకర్ మరణం

పోర్చుగీసు పోలీసుల హింసాకాండకు బలి

బొంబాయి, సెప్టెంబరు 11:—

గోవాలో బాబు గోయంకర్‌ను పోర్చుగీసు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల ఈయనను హింసించారు. ఈహింసాకాండలో తగిలిన గాయాలకు బాబు గోయంకర్ మరణించాడని రహస్య మార్గాల్లద్వారా కార్వార్‌కు వార్త అందిందని శ్రీ యం. కె. కామత్ తెలియజేశారు.

పంజాబీసుబా ఆందోళన

ఇంతవరకు మొత్తం వెయ్యిమందికిపైగా అరెస్టు

చండిఘర్, సెప్టెంబరు 11:—

పంజాబీసుబా ఆందోళన ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 436 మంది ఆకాలీలు, 427 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగు కైరాన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులసమ్మేళనంలో తెలియజేశారు.

ఆక్రమంగా ప్రవర్తించిన నేరానికై 165 మంది అరెస్టు చేయబడినట్టు కూడా ఆయన తెలియజేశారు. పుకారులను ప్రచారం చేసిన నేరానికై ఆరుగురిని పట్టుకున్నారు.

లండన్‌కు శ్రీ జయప్రకాశ్ ప్రయాణం

మ్యూనిచ్, సెప్టెంబర్ 11:—

ఆయుధ విసర్జన మహాసభకు హాజరయే నిమిత్తం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటిరాత్రి ఇక్కడనుంచి లండన్‌కు బయలుదేరి వెళ్ళారు. ఈమహాసభను నిర్వహిస్తున్నవారిలో ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్ కూడా ఒకరు. శ్రీ జయప్రకాశ్ 15 రోజులతర్వాత ఇండియాకు తిరిగివస్తారు. వచ్చేటప్పుడు దారిలోఆయన జెనీవాలోనూ, బెర్ల్గ్రేడ్‌లోనూ ఆగుతారని తెలుస్తున్నది.

అన్ని పరిశ్రమలను ప్రభుత్వం నడపదు

మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

(మన విలేఖరి)

కర్నూలు, సెప్టెంబర్ 11:—

అన్ని పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం నడపాలని ఆశ్రీత వెందటంలేదనీ, అది సాధ్యమయ్యేపని కాదనీ ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ శ్రీనివాస బట్టలమార్కెట్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణచెట్టి అధ్యక్షత వహించారు. కర్నూలు పీపుల్స్ కోఆపరేటివ్ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వెంకట రామయ్యచెట్టి స్వాగతం చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా ఉన్నదనీ, అందువల్ల శ్రీశైలం ప్రాజెక్టు ప్రాజెక్టు వచ్చే తిరుపతిలోని శ్రీ రంగారెడ్డి చెప్పారు. ఆలస్యం జరిగేపక్షంలో అదనంగా దాదా ఖర్చు కాగలదుకనుక, ఈ ప్రాజెక్టును వెంటనే కేంద్రం మంజూరు చేయగలదని ఆశిస్తున్నా మన్నారు.

కర్నూలులోని స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు చేయాలన్న కోరికను గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కదుల్చను పంపిణీ చేస్తున్నదనీ, ప్రతి యూనిట్‌కు పన్నెండునుండి పద్దెనిమిదివేల కదుళ్ళ వరకూ రావచ్చనీ, ఉత్సాహంగల పారిశ్రామికవేత్తలు కావలసిన ఆర్థిక సౌకర్యంతో ప్రభుత్వాన్ని కలవవచ్చని అన్నారు. అదనపు కదుళ్ళ కోటాకు అవసరమన్న తీసుకోవడం ఇదుగురి గలదన్నారు.

సంధ్యా పారిశ్రామిక నగరంలో పని సంతృప్తికరంగా ఉన్నదన్నారు. ఆదోనిలో పని ప్రారంభదశలో ఉన్నదన్నారు. కర్నూలు జిల్లాకేంద్రం కావడంవల్ల, ఇక్కడ అన్ని హంగులుగల పారిశ్రామిక నగరం అవసరమేననీ, అందుకు ప్రయత్నించాలనీ సూచించారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం సహాయ, సహకారాలు ఇస్తుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

సమైక్యతాసాధనకై కృషి

విద్యార్థులకు గవర్నర్ సలహా

వరంగల్, సెప్టెంబర్ 11:—

ఉత్సుకులైన, సరైన ప్రతినిధులను ఎన్నుకోవాలని పాత్మకొండ మల్టీ పర్పస్ హైస్కూల్‌లో 8 వ గవర్నర్ శ్రీ భీమసేన్ నచార్ ఒక బహిరంగ సభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సెంట్ గాబ్రియల్స్ హైస్కూల్‌లో విద్యార్థుల సంరక్షకుల దినోత్సవంలో మాట్లాడుతూ ప్రముఖపౌరులుగా విద్యార్థులు తయారు కావాలని గవర్నర్ సలహా యిచ్చారు.

పతిమా బాలికల కాలేజీలో మాట్లాడుతూ నిర్బంధ ప్రాథమిక విద్య జయప్రదం కావడానికి అందరూ కృషి చేయాలని గవర్నర్ అన్నారు.

పాత్మకొండ మల్టీపర్పస్ హైస్కూల్‌లో జాతీయ పురోభివృద్ధికి స్వయం కృషి, స్వయం సహాయం ఆత్మనిగ్రహం అత్యవసరమన్నారు. కులమతాలకు తావివ్వకుండా సమైక్యతా సౌభ్రాతృత్వ భావాలను ప్రజలలో ప్రచారం చేయడానికియువకులు నడుం కట్టాలన్నారు.

కళాశాలలలో ఆటస్థలాల కొరత

శ్రీ గ్వీన్ విమర్శ

(మనవిలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 9:—

హైదరాబాద్‌లోని చాలా కళాశాలంకు నిశాలమైన ఆటస్థలాలు లేకపోవడం విచారకరమని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జె. పి. ఎల్. గ్వీన్ విన్న న్యూసైన్సు కళాశాల విద్యార్థిసంఘ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు. ఇంటి బయటఆడేఆటలకు ప్రాముఖ్యత ఇవ్వాలనీ విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపుచేయడానికి బాహ్య క్రీడలు ఎంతో తోడ్పడగలవనీ అన్నారు. న్యాయశాస్త్ర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. పి. వి సుబ్బారావు సంఘాన్ని ప్రారంభిస్తూ ఉన్నత ప్రమాణాలను సాధించడానికివిద్యార్థి సంఘం కృషి ఉపయోగిస్తుందన్నారు. పార్యక్రమంతో పాటుగా ఆటలు మొదలైన విషయాలు విద్యార్థి జీవితానికి ఎంతో సహాయికారి కాగలవన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ పి. సుదర్శన్ నివేదిక చదివారు. విద్యార్థి సంఘం నాయుడు శ్రీ ఎం. వి. సురేష్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి టి.సురేష్ బాబు అభినందనలు తెల్పారు.

ఇటాలియన్‌గ్రాండ్ ప్రిక్స్‌లో పలువురు ప్రేక్షకుల మృతి

మోంజా(ఇటలీ), సెప్టెంబరు 10:—

ఇటాలియన్ గ్రాండ్‌ప్రిక్స్‌లో ఛ్వాల ఒక బ్రిటిష్ రేసింగ్‌కారు ప్రేక్షకులలోనికి దూసుకువి పోయిన ఫలితంగా పలువురు మరణించారు. జర్మన్‌సినిమా నటుడు వాంట్రిప్ కారుకూడా ప్రమాదానికి గురియై అతడు చనిపోయినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ డైరెక్టరుగా కొత్తగా నియమింపబడిన డా. గులాంఅహ్మద్.ప్రస్తుతం పదవిలోవున్న వారు పదవీ విరమణ చేయగానే కొత్త డైరెక్టరు పదవీ స్వీకారం చేస్తారు.

ఫ్రాన్సులో మరి కొందరి అరెస్టు

ప్రెసిడెంట్ డీగోల్‌పై హత్యాయత్నం సందర్భంగా

పారిస్, సెప్టెంబర్ 10:—

ప్రెసిడెంట్ డిగోల్‌పై జరిగిన హత్యాయత్న సందర్భంగా మితవాద 'రహస్య సైనికసంస్థ' కు సంబంధించిన కొందరు ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులను అరెస్టు చేసినట్టు నేటిరాత్రి ప్రెంచి దేశీయాంగమంత్రి ప్రకటించారు. ఈ సందర్భంలో హెర్వెరీ బార్బర్ డిబ్లిగ్నిరెస్ అనే ఒక సేనానినిఅరెస్టు చేశినట్టుకూడా ఆయన ప్రకటించారు.

నేపాల్ రాజుకు పాకిస్తాన్ సన్మానం

కరాచీ, సెప్టెంబరు 10:—

నేపాల్‌రాజు మహేంద్రకు వేటి రాత్రి ఇక్కడ పాకిస్తాన్‌అత్యున్నతఅవార్డు—కైదీ పాకిస్తాన్—ప్రదానంచేయడం జరిగింది. ఈసందర్భంలో ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్(పసంగిస్తూ, నేపాల్ ప్రజలపట్ల పాకిస్తాన్ ప్రజలకు ఎంతో స్నేహభావం వున్నదనీ, తమ దేశ పురోభివృద్ధికై నేపాల్ ప్రజలు చూపే చిత్తశుద్ధిని, త్యాగాన్ని పాకిస్తాన్ ప్రజలు ఎప్పుడూ అభినందిస్తున్నారనీ అన్నారు.

"సుస్థిర శాంతి సాధనే మా ప్రథమ కర్తవ్యం"

నెహ్రూ—కృశ్చెవ్ సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:—

ప్రపంచంలో సుస్థిరశాంతి సాధనకు కృషిచేయడం తమ ప్రథమ కర్తవ్యంగా భారత—సోవియెట్ ప్రభుత్వాలు భావిస్తున్నవని నెహ్రూ, కృశ్చెవ్ నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాడు.

అంతర్జాతీయ సంబంధాలు విషమించిన దృష్ట్యా ఇది మరింత అవసరమని కూడా ప్రధానులు తమ సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటించారు.

మాస్కోతో ఉభయ నాయకులమధ్య మూడు రోజుల చర్చల అనంతరం ఈ సంయుక్త ప్రకటన విడుదల చేయబడింది.

1600 వదాలు కలిగిన ఈ సంయుక్త ప్రకటన మాస్కోనుంచి, ఢిల్లీనుంచి ఒకే పర్యాయం విడుదల చేయబడింది.

ఈ సంయుక్త ప్రకటన ఇంకా ఈ క్రింది విషయాలను తెలుపుతున్నది: నిష్కర్ష అయిన సమర్థవంతమైన అంతర్జాతీయ కంట్రోలు క్రింద సాధారణ, సమగ్ర నిరాయుధీకరణాన్ని సాధించడమే ఈనాడు ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన సమస్య అనే విషయాన్ని, నెహ్రూ కృశ్చెవ్ తమ సంభాషణలలో అంగీకరించారు. మిత్రరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ఈ విషయంలో కొన్ని నిర్మాణాత్మకమైన తీర్మానాలు చేసిన విషయాన్ని నెహ్రూ, కృశ్చెవ్ దృష్టికి తీసుకొని వచ్చారుకూడా.

భారత ప్రభుత్వం, భారత ప్రజలు ఎల్లప్పుడు అణ్వాస్త్ర పరీక్షలను వ్యతిరేకించారని కూడా శ్రీ నెహ్రూ కృశ్చెవ్‌కు చెప్పారు.

సోవియెట్ యూనియన్ అణ్వాస్త్ర పరీక్షలను పునఃప్రారంభించవలసి రావడానికి గల కారణాలను కృశ్చెవ్ నెహ్రూకు వివరిస్తూ, ఆత్మరక్షణార్థం అణ్వాస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించడం తప్పనిసరి అయిందనీ, పాశ్చాత్య రాజ్యాలు ఆయుధాల పోటీని తీవ్రతరం చేయడంద్వారా, అంతర్జాతీయ పరిస్థితిని రెచ్చగొట్టినవని అన్నారు.

జర్మనీ శాంతి సంధిని త్వరలో పూర్తిచేసుకోవడం కొరకు, పాశ్చాత్య రాజ్యాలతో సంప్రతింపులు సాగించడానికి సోవియెట్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని కృశ్చెవ్ నెహ్రూకు తెలియజేశారు. సోవియెట్ యూనియన్ తరఫునుంచి, ఉపప్రధాని శ్రీ కొసిగిన్, విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో కూడా చర్చలలో పాల్గొన్నారు. ఇండియా తరపున, మాస్కోలో భారత రాయబారి శ్రీ సుబిమలదత్, భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ, నెహ్రూకు చర్చలలో తోడ్పడ్డారు.

కృశ్చెవ్‌నెహ్రూతోచర్చలుజరిపినానంతరంతో జర్మనీ శాంతిసంధిపై సోవియెట్ ప్రభుత్వ వైఖరిని వివరించారు. రెండవ ప్రపంచ సంగ్రామం పరిసమాప్తమై 16 సంవత్సరాలు గడిచినప్పటికీ, యుద్ధావశేషాలు మధ్య యూరప్‌లో ఇంకా మిగిలి ఉన్నవనీ, వాటిని జర్మనీలో సైనిక నిన్నాహాల దృష్ట్యా ఈ అవశేషాలు పునఃప్రజ్వలించే ప్రమాదం ఉన్నదని కృశ్చెవ్ విశదీకరించారు. శాంతిసంధి ప్రాతిపదికపై వాస్తవ పశ్చిమ బెర్లిన్ విషమస్థితిని యథాస్థితికి తీసుకురావడంపై తన అభిప్రాయాలను కృశ్చెవ్ నెహ్రూకు తేలియజేశారు. జర్మనీ ప్రజల శాంతి ప్రయత్నాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు సంబంధించిన అన్నివిషయాలు ఆమోదంతో ఈ సమస్యను పరిష్కరించడానికి సోవియెట్ యూనియన్ ఆతురపడుతున్నదని కృశ్చెవ్ అన్నారు. పాశ్చాత్య రాజ్యాలతో సంప్రతింపులకు సోవియట్ యూనియన్ సంసిద్ధంగా ఉన్నదనికూడా ఆయన నెహ్రూకు తెలిపారు. అంతర్జాతీయ హోమగం నిస్సైన్యీకృత స్వేచ్ఛానగర ప్రతిపత్తిని పశ్చిమ బెర్లిన్‌కు కల్పించడంపై తన వైఖరిని కూడా కృశ్చెవ్ విశదీకరించారు.

ప్రధాని నెహ్రూ బెల్గ్రేడ్ సభ ఫలితాలను కృశ్చెవ్‌కు తెలియ జేశారు.

గోవా సమస్య

గోవా, డయ్యూ, డామన్‌లను పోర్చుగల్ వలసాధిపత్యంనుంచి విముక్తి కల్పించాలనే భారతీయుల ఆకాంక్షవట్ల కృశ్చెవ్ తన ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు.

వలసవిధానంఎక్కడ ఏరూపంలో ఉన్నా నిర్మూలించాలని, ముఖ్యంగా అంగోలా తదితర ప్రాంతాలలో పోర్చుగల్ అధికారుల చర్యలను ఖండించాలని నెహ్రూ చెప్పినదానిని కృశ్చెవ్ ఆమోదించారు.

ఉభయదేశాల సంబంధాలవల్ల సంతృప్తి

ఉభయదేశాల ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఇండో—సోవియెట్ సంబంధాలు నానాటికీ అభివృద్ధి చెందుతున్నందుకు ప్రధాను లిరువురూ సంతృప్తి ప్రకటించారు. ఆర్థిక, సాంకేతిక సహకార విషయంలోకూడా ఉభయదేశాలు ఎంతో అభివృద్ధిని సాధించినవని వారు ఆన్నారు.

సంయుక్త

సుదీర్ఘ పోరాటానికి సిక్కులు సిద్ధపడాలి

—అకాలీలకు తారాసింగ్ హెచ్చరిక

అమృతసర్, సెప్టెంబరు 11:—

మొఘల్ సామ్రాజ్యంలో సిక్కులు ఎదుర్కొన్న పరిస్థితి, నేడు సిక్కులు ఎదుర్కొన్న పరిస్థితి ఒకటిగా నున్నదనీ, గౌరవ ప్రతిష్ఠలు కాపాడుకునేందుకు శాంతియుత పద్ధతిలో చాలా రోజుల పాటు పోరాటం సాగించడానికి సిక్కులు సిద్ధంగా ఉండాలనీ మాస్టర్ తారాసింగ్ నిన్న తెలియజేశారు.

అమావాస్య సందర్భంగా మాస్టర్ తారాసింగు సిక్కులకు ఒక సందేశం ఇస్తూ ఈ సంగతి తెలియజేశారు.

సందేశం చాలా ఘాటైన పదాలతో కూడి ఉందిగనుక సంప్రదింపులు జరపడం మరీ కష్టం కావచ్చునని అభిజ్ఞవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

సిక్కులను ఓడించి, అవినీతికి పాల్పడేటటుల చేయాలని ప్రధానమంత్రి నెహ్రూ ప్రయత్నిస్తున్నారని అకాలీ నాయకుడు ఆరోపణచేశారు.

సిక్కులు ప్రమాదకరమని శ్రీ నెహ్రూ భావించినటుల ఆయన ఉపన్యాసాలనుబట్టి స్పష్టపడుతుందన్నారు. సిక్కులను బలపడకుండా ఇప్పుడే వారి వెన్నెముక విరగగొట్టాలని శ్రీ నెహ్రూ అనుకుంటున్నారని మాస్టర్ తారాసింగ్ ఆరోపించారు. గౌరవ ప్రతిష్ఠలను కాపాడుకునేందుకు సిక్కులు పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు.

హిందువులపై ఆరోపణ

పంజాబులోని హిందూనాయకులు కూడా సిక్కులను నాశనం చేయాలని లేక హిందువులలో వారిని కలుపుకోవాలని ప్రయత్నిస్తున్నారని మాస్టర్ తారాసింగ్ ఆరోపణ చేశారు.

జాతీయతకు సిక్కులు అంతరాయమని శ్రీ నెహ్రూ భావిస్తున్నారని యీ ఒత్తిడికి సిక్కులు లొంగితే వారి అంతం తథ్యమనీ మాస్టర్ తారాసింగు పేర్కొన్నారు.

సత్యం తమ పక్షాన ఉందిగనుకను, ప్రపంచ సానుభూతి చాలా మంది భారతీయుల సానుభూతి తమకు ఉందిగనుకనూ యిప్పుడే పోరాటం సాగించాలని మాస్టర్ తారాసింగ్ సందేశంలో వివరించారు.

ప్రధాన కార్యాలయం

ఈ సందేశమే కాకుండా అకాలీదళ ప్రధాన కార్యాలయం ఒక ప్రకటన జారీచేసింది. ఈ ప్రకటనలో కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించింది. కైరాన్ మంత్రి వర్గాన్ని తొలగించాలని కోరింది.

ఉత్తర అంగోలాలో సైనిక చర్యలు

వందలాది విప్లవకారులు అరెస్టయినట్లు లిస్బన్ ప్రకటన

లండన్, సెప్టెంబరు 10:—

ఉత్తర అంగోలాలోని పోర్చుగీసు బలాలు జరిపిన చర్యల ఫలితంగా ముఖ్యంగా లువాండాకు తూర్పుగావున్న వాకుసో, ఫాంగో, అలుక్వెమ్ ప్రాంతాలలోని విప్లవకారులు అనేకమంది మిలిటరీ పోలీసులచే అరెస్టు కావడం, చెదిరి పోవడం జరిగిందని అంగోలానుంచి నేడు లండన్ చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

అరెస్టయిన విప్లవకారులు పెక్కుమంది గ్రామాలలో తలదాచుకొంటున్నారని, అయితే ఇంకా కొన్నివేలమంది విప్లవకారులు కాఫీ తోటల పై దాడులు జరిపి తోటలను విధ్వంసం చేసి, ఆర్థికపరిస్థితిని చిన్నాభిన్నం చెయ్యడానికే యత్నిస్తున్నారనీ యీవార్తలు సూచిస్తున్నవి.

అంగోలాలో అత్యవసర పరిస్థితి గడిచిన పిదప సైనికులకు అవసరమైన యంత్రాలు భూమి సమకూర్చి వారిని స్థిరపరచడానికే ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ కూడా విశ్వసనీయంగా తెలియ వచ్చింది.

పోర్చుగీసు సైనికులు ఉత్తర అంగోలాలోని లోగే లోయనుంచి విప్లవకారులను తరిమివేశారని పోర్చుగీసు న్యూస్ ఏజన్సీ లుసిటానియా అన్నది.

ఎన్నికలలో స్వాతంత్ర్య యోధులకు స్థానం

రాజకీయబాధితుల సమావేశం విజ్ఞప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 10:—

రానున్న జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను నిలబెట్టటంలో అన్ని పార్టీలు కూడ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న రాజకీయ బాధితులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని స్వాతంత్ర్య యోధుల అఖిలభారత సమావేశం నిన్న సూచించింది.

స్వాతంత్ర్య యోధుల రెండురోజుల సమావేశం నేడిక్కడ సమాప్తమైంది.

రాజకీయ బాధితుల ఆర్థిక పునరావాసానికీ, వారికి సౌకర్యాలు కలిగించటానికి ఎలాంటి ఆలస్యం లేకుండా సమగ్రమైన ఒక శాసనం చేయాలని ఈ సమావేశం కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

దేశమంతటినుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన 14 సంవత్సరాల తర్వాత కూడ స్వాతంత్ర్య యోధులపట్ల నిర్లక్ష్యం, నిరాదరణ చూపుతూనే ఉన్నారని ఈ సమావేశం ఒక తీర్మానంలో విచారం ప్రకటించింది.

ప్రతి రాష్ట్రంలోను హోం మంత్రిత్వ శాఖలో స్వాతంత్ర్య యోధుల బోర్డు ఒకదానిని ఏర్పాటు చేయవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

నౌకాలో ... అభివృద్ధి ప్రాజెక్టులలో పాల్గొనవలసిందిగాను, అత్యవసర పరిస్థితి వస్తే దేశరక్షణకు సర్వం త్యాగం చేయటానికి దీక్ష గైకొనవలసింది ఈ సమావేశం స్వాతంత్ర్యయోధులకు విజ్ఞప్తి చేసింది.

స్వాతంత్ర్య పోరాటంలో చేరినందుకుగాను లోగడ బ్రిటిష్ ప్రభుత్వం స్వాధీనం చేసికొన్న ఆస్తులను, డబ్బును తిరిగి వారికి ఇచ్చివేయ వలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్యయోధుల జాబితా ఒకటి తయారు చేయాలని, దాని ప్రకారం వారికి సహాయం చేయాలని ఈ సమావేశం సూచించింది.

రాష్ట్ర భూ కమతాల బిల్లు

మద్రాసు రైతాంగసభ విమర్శ

మద్రాసు, సెప్టెంబరు 11:—

మద్రాసు రాష్ట్ర భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు వ్యవసాయదారునికి గొడ్డలిపెట్టని నాలుగవ మద్రాసు రాష్ట్ర రైతువారీ యజమానుల సమావేశం తీర్మానించింది. ఈ బిల్లు వ్యవసాయదారుల అభివృద్ధి, ఆర్థిక ఉత్పత్తి, సాంఘిక సంక్షేమం, ఆలోచించిగాక, నిజస్థితికి వ్యతిరేకంగా రూపొందించివేసిందని అధికోత్పత్తికి తోడ్పడదనీ ఆ సభవారు విమర్శించారు.

ఈ సమావేశానికి ఆచార్య ఎం.రత్నస్వామి అధ్యక్షతవహించారు.

పాకిస్థాన్‌లో ట్రాక్టర్ల ఫ్యాక్టరీ

జర్మన్ సంస్థతో ఒడంబడిక

కరాచీ, సెప్టెంబరు 11:—

పాకిస్థాన్‌లో ట్రాక్టర్‌లు నిర్మించేందుకై ఒక జర్మన్ సంస్థతో పాకిస్థాన్ ప్రభుత్వం ఒడంబడిక కుదుర్చుకున్నదని పాకిస్థాన్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీలబోర్డు అధ్యక్షుడు మేజర్ జనరల్ ఉమ్రోఖాన్ తెలియజేశారు. ఇటీవలనే ఆయన యూరప్‌లో పర్యటించారు. ప్రథమంలో ఈ ఫ్యాక్టరీలో 150 ట్రాక్టర్‌లు తయారుచేస్తారు. ఉత్పత్తి వచ్చేసంవత్సరం ప్రారంభం కాగలదు. జర్మన్ నిపుణులు ప్రాజెక్టు పథకమును ఖరారు చేసుకునేందుకు పాకిస్థాన్ వచ్చారని కూడా శ్రీ ఖాన్ తెలియజేశారు.

తపాలాశాఖ సిబ్బంది కోర్కెలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:—

అఖిలభారత తపాలశాఖఎక్స్ట్రాడిపార్టుమెంటల్ ఎంప్లాయీస్ యూనియన్ తరఫున ఆ సంఘంఅధ్యక్షులు శ్రీ ఎ.వైరవాణ,(ఎం.పి)నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం కమ్యూనికేషన్లమంత్రి శ్రీ పి. సుబ్బరాయన్‌గారిని కలసికొని ఒక విజ్ఞప్తిని సమర్పించారు. ఆ విజ్ఞప్తిలో తమ సంఘాన్ని గుర్తించాలనీ, ఎక్స్ట్రాడిపార్టుమెంటల్ సిబ్బందిని డిపార్టుమెంటులోకి కలుపుకోవాలనీ, ఇ. డి. ఎంక్వైరీ కమిటీవారి నివేదికలమలు చేసి, ప్రత్యేక గ్రాట్యుయిటీ, సైకిల్‌అలవెన్సుమొదలైనవిఇప్పించాలనికోరారు. ఈ రాయబారవర్గం కార్మికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎల్. ఎన్.మిశ్రాను, తపాలాశాఖ డైరెక్టర్ జనరల్‌ను కలుసుకొని ఇలాంటి విజ్ఞప్తిని అందజేశారు.

"అవసరమైతే తిరిగి నిరాహార దీక్ష"

స్వామీ రామేశ్వరానంద్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:—

అకాలీల వత్తిడికి లోనై పంజాబీసుబా విషయంలో ప్రభుత్వం తన వెనుకటి నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రవర్తించే పక్షంలో తాను తిరిగి నిరాహారదీక్ష ప్రారంభించ గలనని స్వామీ రామేశ్వరానంద్ నిన్న ప్రకటించారు.

హిందువులు, సిక్కుల ఇబ్బందుల విచారణ నిమిత్తం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించాలనే సూచనతో తాను ఏకీభవిస్తున్నానని స్వామీ రామేశ్వరానంద్ విశదం చేశారు.

పంజాబీసుబా నిర్మాణానికి వ్యతిరేకంగా స్వామీ రామేశ్వరానంద్ ఇటీవలవరకూ నిరాహారదీక్ష సాగించిన విషయం చదువరులకు తెలిసిందే.

తారాసింగ్ ఆరోగ్యంపై ప్రభుత్వ వైద్యుల ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 11:—

తారాసింగ్‌ను పరీక్షచేసిన ప్రభుత్వ డాక్టర్ల బోర్డువారుఆయనదేహస్థితి బాగున్నదని నిన్న ప్రకటించారు. అమృతసర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోషింగ్ నాయకత్వాన నలుగురు వైద్యుల బృందం తారాసింగు కుమార్తె కోరికపై అకాలీ నాయకుని పరీక్షించారు.

ఈ బృందం తమ ప్రకటనలో తారాసింగ్ పెద్ద వయస్సు దృష్ట్యానూ, ఆయన నిరాహార దీక్ష సాగిస్తున్న రోజుల దృష్ట్యానూ, రక్తము, మూత్రము పరీక్షలవల్ల తలవని తలంపుగా వచ్చే అవాంతరాలను ముందుగా నూహించడం కష్టమని పేర్కొన్నారు. డాక్టర్లు ఈ క్రింది సలహా ఇచ్చారు. ఆహారం తీసుకోవాలి. నోటిద్వారా ఆహారం తీసుకునేందుకు నిరాకరిస్తే, ఇంజక్షన్ల ద్వారా బలవర్ధకాలు నివ్వాలి. విటమినులు బాగా ఇవ్వాలి. ఆస్పత్రిలో వుంచాలి. శరీరశ్రమ తగ్గించాలి. ఈ బోర్డులో డాక్టర్ ఆర్. పి. మల్హోత్రా, డాక్టర్ చుట్టాని, డాక్టర్ హరచరణ్‌సింగ్ గార్లు వున్నారు.

శ్రీ విశ్వంభరశాస్త్రి నీరసస్థితి

వారణాసి, సెప్టెంబరు 11:—

రాష్ట్రాలను భాష, కుల తత్వాలపై ఇక పునర్విభజించ కూడదంటూ గత పదిరోజులుగా నిరాహారదీక్ష వహించిన సంస్కృత విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ విశ్వంభరశాస్త్రి గారు నిన్న చాలా నీరసస్థితిలో వుండి డోకులు, కడుపునొప్పితో బాధ పడ్డారని హిందూ సేవాసదన్ ఆస్పత్రి వైద్యులు జారీచేసిన బులిటెన్ పేర్కొన్నది. శ్రీ శాస్త్రి తూకంలో 21 పౌన్లు బరువు కోల్పోయారు.

ఘనాలో పరిమితంగా అత్యవసర పరిస్థితి ప్రకటన

కార్మికుల సమ్మె ఫలితంగా

అక్రా, సెప్టెంబర్ 11:—

టాకొరాడీ, సెకొండీ రేవుపట్టణాలలోకార్మికులు సమ్మె చేస్తున్నందున అక్కడ పరిమితంగా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు నిన్నను ప్రకటన జరిగింది. పోలీసులు ప్రభుత్వ భవనాలన్నిటినీ జాగ్రత్తగా కాపాడుతున్నారు.

జంట నగరాలలో అంతా ప్రశాంతంగా వున్నదని, కార్మికుల సమావేశాలు జరగకుండా పోలీసులు చూస్తున్నారని, ఇంతవరకు ఏ విధమైన ఘర్షణ జరిగినట్లు వార్తలు రాలేదని పోలీసు కార్యాలయం ప్రకటించింది.

ఈ సమ్మెవల్ల రైళ్ల రాకపోకలు స్తంభించిపోయినాయి. ఘనాలోకల్లా పెద్ద రేవు అయిన టాకొరాడీ వద్ద పనికి పూర్తిగా అంతరాయం కలిగింది. అక్రా రేవులో పనికికూడా పెద్ద దెబ్బ తగిలింది.

సెప్టెంబరు 16, 17 తేదీలలో ఆంధ్ర ప్రావిన్షియల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ అత్యవసరసమావేశం శ్రీ కె. ఎల్.నరసింహంగారి అధ్యక్షతన విజయవాడలో జరుగుతుంది.

"420 సంఖ్య మంచిదికాదు"

(మన విలేఖరి)

శ్రీకాకుళం, సెప్టెంబరు 11:—

శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల కొత్త భవనాల ప్రారంభోత్సవ సమయంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చలోక్తిగా ఇలా అన్నారు:

మీ కాలేజీలో విద్యార్థుల సంఖ్య ఎంత అని ప్రిన్సిపాల్‌గారిని అడిగారు. వారు 420 అన్నారు. 420 మంచి సంఖ్య కాదు. 419 యైనా, లేక 421 యైనా ఉండాలి. అయితే 419 ఉండాలంటే ఒక్కరు తగ్గాలి. కాని, ప్రిన్సిపాల్‌గారు, కాలేజి ఆదర్శవంతమైనదని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో జాగ్రత్తగా సంచరిస్తున్నారనీ చెప్పారు. కాబట్టి తగ్గించడానికి నేను ఒప్పుకోను. ఎవరైనా ఒక విద్యార్థినో, విద్యార్థినినో తీసికొని వచ్చి చేర్చాలన్నారు.

కొలంబోకు సిరిమావో పునరాగమనం

కొలంబో, సెప్టెంబర్ 11:—

లంక ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే, బెల్‌గ్రేడ్‌లో తటస్థ రాజ్యాల నాయకుల సమావేశంలో పాల్గొని నేడిక్కడకు తిరిగి వచ్చారు.

ఆమె స్వదేశాన్ని విడిచివెళ్లి 13 రోజులైంది. కొలంబోకు తిరిగి వచ్చేటప్పుడు శ్రీమతి సిరిమావో దారిలో నేటి ఉదయం మద్రాసు విమానాశ్రయంలో కొంచెంసేపు ఆగారు.

కొత్తగూడెం వద్ద కార్బనైజేషన్ ప్లాంటు

స్థాపనకు ప్రైవేటు వ్యక్తులు కొందరు ముందుకు వచ్చినట్లు ప్రభుత్వప్రతినిధి ప్రకటన

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 11:—

కొత్తగూడెంవద్ద కార్బనైజేషన్ ప్లాంటును ప్రైవేట్ రంగంలో నెలకొల్పటానికి కొందరు ముందుకు వచ్చారని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ కర్మాగారం రోజుకు 800 టన్నులు ఉత్పత్తి చేయగలదని, దీనికి మొదట్లో రు 3 కోట్లు పెట్టుబడి అవసర మవుతుందని ఈయన చెప్పారు.

ఈ ప్లాంటును కేంద్రప్రభుత్వ రంగంలో నెలకొల్ప వలసిందిగా రాష్ట్రప్రభుత్వం కోరినదని అయితే కేంద్రం ఈ ప్రాజెక్టు విషయంలో ఆపక్తి చూపలేదని సింగరేణి గనుల కంపెనీ కూడ దీనిని స్థాపించటానికి శ్రద్ధచూపుతున్నట్లు కనిపించ లేదని ఈ ప్రతినిధి చెప్పారు.

రాష్ట్రప్రభుత్వం గాని లేక ప్రైవేటు వ్యక్తులుగాని దీనిని నెలకొల్పేపక్షంలో లైసెన్సు మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రం కోరినదని కూడ ఈయన చెప్పారు.

కొత్తగూడెం వద్ద ఈ ప్లాంటు నెలకొల్పటంతో జంటనగరాలలో వంటచెరకు సమస్య చాలవరకు పరిష్కారమవుతుందని ఈయన చెప్పారు.

భారీ విద్యుత్పరికరాల కర్మాగారం నెలకొల్పే స్థలం విషయం గురించి కేంద్రంనుంచి రాష్ట్రానికి ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదని, అయితే ఇక్కడికి సమీపంలో గల రామచంద్రపురంలో దీనిప్రాథమిక ఏర్పాట్లన్నీ జరుగుతున్నవని ఈయన చెప్పారు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పడంతో ఉద్యోగావకాశాలు అధికమవుతాయని, ఒక లక్ష జనాభాగల కొత్త పట్టణం ఒకటి తయారవుతుందని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

కాలేజీల అజ్మాయిషీకి కమిషన్ ఏర్పాటు

ఆంధ్రా యూనివర్సిటీ సిండికేట్ ఆమోదం

విశాఖపట్టణం, డిసెంబర్ 11—

కళాశాలల అజమాయిషీకి ఒక యూనివర్సిటీ కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని ఆంధ్రా యూనివర్సిటీ సిండికేట్ అంగీకరించింది.

సిండికేట్ 8, 9 తేదీలలో ఇక్కడ సమావేశమైంది.

ఈ కమిషన్ త్వరలో పట్టణ ప్రాంతాలలోని అన్ని కళాశాలలను తనిఖీచేసి, వాటి ఆర్థిక విద్యా స్థాయిలపై నివేదికను సమర్పించవలసి ఉంటుంది. ప్రతి అయిదేళ్లకు ఒకసారి అటువంటి కమిషన్ నియమించడానికి ఆంధ్రా యూనివర్సిటీ చట్టంలో అవకాశం ఉన్నప్పటికీ, సుమారు 22 ఏళ్ల క్రితం డాక్టర్ రాధాకృష్ణన్ నాయకత్వాన ఒక్క కమిషన్ మాత్రమే పని చేసింది.

నర్సాపురం కళాశాలలోని పరిస్థితులను సిండికేట్‌వారు చర్చించి, కళాశాల మూతపడే పరిస్థితి తలెత్తకముందే, ఆ కళాశాల పరిపాలనను ప్రభుత్వం స్వాధీన పర్చుకోవాలని ఒక తీర్మానంలో అభ్యర్థించారు.

యూనివర్సిటీ విద్య పునర్వ్యవస్థీకరణ కమిషన్ ఇటీవల చేసిన సిఫార్సులకు అనుగుణంగా విద్యా పద్ధతిని మార్చడానికి సిండికేట్ నిర్ణయించింది. భవిష్యత్‌లో అన్ని ఆనర్సు కోర్సులు రద్దుచేస్తారు.

తృతీయ ప్రణాళిక పథకాలను చర్చిస్తూ, పదేళ్లలో రెండువందల ఎకరాల భూమిని సంపాదించటానికి సిండికేట్ సంకల్పించింది.

ఇంజనీరింగ్ పరిశోధక కోర్సులలో ప్రవేశాలను వచ్చే సంవత్సరం నుండి రెట్టింపు చేయడానికి సిండికేట్ అంగీకరించింది.

డిప్లొమా కోర్సులకు పాఠ్యప్రణాళికలు రూపొందించడానికి "బోర్డు ఆఫ్ స్టడీస్" ఒకటి ఏర్పాటుచేస్తూ ఉన్నారు. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు, డిప్లొమాలు యూనివర్సిటీవారి పూర్తి ఆదుపులో ఉంటాయి.

ఢిల్లీ, సెప్టెంబరు 9:—

బ్యాంకు డిపాజిట్ల భీమాకార్పొరేషన్‌బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది. ఈ బిల్లుననుసరించి 1500 రూపాయల పరిమితివరకుగల డిపాజిట్లకు భీమాసౌకర్యం ఏర్పాటు చేస్తారు.

ఉత్తరాది రాష్ట్రాలలో వరదల తగ్గుముఖం

ఇండోర్, సెప్టెంబర్ 11:—

ఉత్తరాదిని గత నాలుగురోజుల నుంచి పొంగి ప్రవహిస్తు చాల నష్టంకలిగించిన నర్మద, తాపి, గంగా నదుల వరదలు తగ్గుముఖం పడుతున్నవని నేడు పలుప్రాంతాలనుంచి వార్తలు వస్తున్నవి.

గత గురువారం నుంచి నాలుగుసార్లు పొంగిన నర్మదానది వరద తగ్గుతున్నదని నేటి ఉదయం ఇక్కడకు చేరిన అధికారపూర్వక వార్తలు తెలుపుతున్నవి.

బొంబాయి—ఆగ్రా జాతీయ రహదారిపై ఇండోర్‌కు 60 మైళ్ల దూరంలో నర్మదానదిపై గల ఖాల్‌ఘట్ వంతెన నేటి ఉదయం 9—30 గంటలకు కూడ 20 అడుగుల లోతు నీటిలో ఉన్నదని ఈ వార్తలు తెలుపుతున్నవి. నిన్న ఉదయం ఈ వంతెన మీద నీటిమట్టం 55 అడుగులు ఉన్నది.

సోనేనది వరద తగ్గటంచేత ఇండోర్, భోపాల్ మధ్య నేటి ఉదయం నుంచి రాకపోకలు ప్రారంభమైనవి.

ఇండోర్—ఖాండా రోడ్డుపై నర్మదానదిపై మరొక వంతెన ఇప్పటికీ చాల అడుగుల లోతు నీటిలో ఉన్నదని తెలిసింది. ఈ వంతెనకు సమీపంలో మోర్తక గ్రామంలో 40 ఇళ్లు చాల దెబ్బతిన్నవని తెలుస్తున్నది.

ఖాల్‌ఘట్, మోర్తక గ్రామాలలో సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు.

గత 5 రోజులనుంచి ఎడతెరపిలేని వర్షాలు కురిసిన తర్వాత ఇండోర్ నగరంలో నేటి ఉదయం సూర్యుడు కొద్దిగా కనిపించాడు.

గత 48 గంటలలో ఇండోర్‌లో 14 దుక్కుల వర్షం కురిసింది.

గంగానది తగ్గుముఖం

వారణాసి, సెప్టెంబరు 11:—

నిన్నటినుంచి పెరగకుండా నిలబడి ఉన్న గంగానది నీటిమట్టం గతరాత్రి రెండు అంగుళాలు తగ్గింది. నేటి ఉదయం నీటిమట్టం 241.05 అడుగులు ఉన్నది.

వారణాసి పట్టణంలో కొన్ని వీధులలోకి ప్రవేశించిన వరదనీరు ఇప్పుడు తీస్తున్నది.

తాపినది వరద

సూరత్, సెప్టెంబరు 11:—

తాపినది వరద నేటి ఉదయం 6 గంటల నుంచి తరుగుపెరుగు లేకుండా నిలబడి ఉన్నది. ఇప్పుడు తాపినది 92 అడుగులు ఉన్నది.

గత 24 గంటలలో ఈనది 16 అడుగులు పెరిగి పట్టణానికి చుట్టుపట్ల గ్రామాలలో రాకపోకలను బంద్ చేసింది.

తాపినది వరదకు గురిఅయిన కటోర్ పట్టణంలోను, గ్రామాలలోను అధికారులు సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు.

అహమ్మదాబాద్‌నుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన గుజరాత్ విద్యామంత్రి శ్రీ హెచ్. కె. దేశాయ్ నగరంలో తిరిగి పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తున్నారు.

ఉత్తరాదిని పలు రాష్ట్రాలకు వరద దెబ్బ

ఇండోర్, సెప్టెంబర్ 11:—

ఉత్తరాదిని మధ్యప్రదేశ్, బీహార్, అస్సాం రాష్ట్రాలలో అనేక నదులుపొంగి ఇళ్ళకు, పొలాలకు ఎనలేని నష్టం కలిగిస్తున్నవని పలుప్రాంతాల నుంచి నిన్నటివరకు వచ్చినవార్తలు తెలుపుతున్నవి.

మధ్య ప్రదేశ్‌లోని నర్మద, వైనగంగ, పూర్ణ, తపతి నదులన్నీ పొంగి ప్రవహిస్తున్నవి.

నర్మదానది ప్రమాద స్థాయిని 5 అడుగుల మించి 40 అడుగులకు చేరుకున్నది. ఇండోర్‌కు 60 మైళ్ల దూరంలో గల కాలీఘట్ వంతెన 5 అడుగుల లోతున నీటిలో మునిగి వున్నదని ఒక అనధికార వార్త చెపుతున్నది.

నర్మదానది యీ వంతెన ప్రాంతంలో కట్టలు పొంగి ఒక డజను గ్రామాలలోకి నీరు ప్రవహించినదని ప్రజలు అదరాబాదరా సురక్షిత ప్రాంతాలకు చేరుతున్నారని మరొక వార్త తెలుపుతున్నది.

చాందా నుంచి నిన్న సాయంకాలం నాగపూర్ వచ్చిన వార్త ప్రకారం వైనగంగానది తిరిగి పొంగుతున్నది.

జిల్లా అధికారులు ఆ నది కట్టల వెంట గల గ్రామాలకు యిప్పటికే హెచ్చరిక చేశారు.

బలార్‌పూరుపట్టణం గుండా ప్రవహించే వార్దానది కూడా పొంగుతున్నదని వార్తలు వస్తున్నవి. ఈ నది ఒడ్డునగల సాస్టి బొగ్గుగని మూసివేశారు. బలార్‌పూర్ బొగ్గుగనినికూడా మూసివేయాలని పాలకవర్గం నిర్ణయించింది.

నర్మదా నది వరదలో హోలీఘట్ వద్ద వరద కట్టలపై గల డజను ఇండ్లు కొట్టుకొని పోయినవని ఇండోర్ డివిజన్ కమిషనర్ చెప్పారు.

తాజా సమాచారం ప్రకారం నర్మదా నది వరద క్రమంగా తగ్గుతున్నదని ఆయనచెప్పారు.

శుక్రవారంనాడు, శనివారంనాడు కురిసిన ఎడతెరిపిలేని వర్షం మూలంగా భోపాల్ పట్టణంలో దాదాపు వంద టీ దుకాణాలు కూలి పోవటమో దెబ్బ తినటమో జరిగింది. శుక్ర, శనివారాలలో భోపాల్‌లో మొత్తం 10 దుక్కుల వర్షం కురిసింది.

నర్మదా నది తగ్గుముఖం పట్టినదని, ఇప్పటికి 3 లేక 4 అడుగులు తగ్గినదని హోషంగాబాద్ పట్టణం నేడు వరదనుంచి బయట పడవచ్చునని యిక్కడకు వస్తున్న వార్తలు తెలుపుతున్నవి.

బీహార్‌లో తిరిగి గంగానదికి వరద

పాట్నా, సెప్టెంబర్ 11:—

గంగానది గత నాలుగు రోజులుగా తిరిగిపొంగి పాట్నా, మాంఘీర్‌జిల్లాలలో అనేక గ్రామాలను ముంచి వేసినది.

గత 24 గంటలలో గంగానది నీటిమట్టం ఇక్కడ 11 అంగుళాలు పెరిగింది. పశ్చిమ పాట్నాలో గంగానది ప్రమాదస్థాయిని మించి 3 అడుగులు ఎక్కువగా వున్నది.

పాట్నానుంచి జెఠీదిగ్ వరకుగల మొత్తం ప్రాంతం అంతా జలమయమై ఒక పెద్ద సరస్సువలె కనిపిస్తున్నదని యీ ప్రాంతంలో చెట్లపై కొమ్మలు ఇళ్ల కప్పులు మాత్రం అక్కడక్కడ కనిపిస్తున్నవని ఆ ప్రాంతాన్ని చూచిన ఒక విలేఖరి అన్నాడు.

వరదలో మునిగిన యీ గ్రామాలలోరోడ్లన్నీ మెడలోతు నీటిలో ఉన్నవని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ గ్రామాలలో బోట్లుమాత్రమే తిరుగుతున్నవి.

బగల్‌పూర్, మాంఘీర్ జిల్లాల సరిహద్దులో గాగ్రి మరాణీపూర్ కట్టకు పడిన గండిమూలంగా గంగానది దాదాపు 50 గ్రామాలను ముంచి వేసినదని మాంఘీర్ నుంచి నిన్న వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

వరదలమూలంగా పంటలు తగ్గవు

—శ్రీ పాటిల్ వివరణ

కోయంబత్తూరు, సెప్టెంబర్ 11:—

దేశంలో ఇటీవల సంభవించిన వరదలమూలంగా మొత్తంమీద ఆహారోత్పత్తి దెబ్బతినలేదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

కూనూరు వెళుతూ ఢిల్లీనుంచి నిన్న సాయంద్వారా, స్థానిక ఉత్పత్తి ద్వారా తీర్చడంకోసం కేంద్ర ప్రభుత్వం గట్టి ఏర్పాట్లుచేసినదని శ్రీ పాటిల్ చెప్పారు.

... కాలం ఆయన యిక్కడకు వచ్చారు. వరదలు పూర్తిగా చెడ్డవేనని అనటానికి వీలులేదనీ, వరదల అనంతరం వేసిన పంట మంచి ఫలితాలను యిస్తుందని ఆయన విలేఖరులతో అన్నారు.

గత సంవత్సరం భారతదేశం మునుపు ఎన్నడులేనంతగా 8 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండించినదని అయితే ప్రకృతి విభయాల దృష్ట్యా యీ సంవత్సరం యీ ప్రమాణాన్ని మనం అధిగమించడం కష్టమేమోనని తాను అనుమానిస్తున్నానని ఆహార మంత్రి అన్నారు.

దేశంలో చక్కెర ఉత్పత్తి చాల అధికమైనది కనుక అతి త్వరలోనే చక్కెరపై కంట్రోలు తొలగిపోయే అవకాశం కన్పిస్తున్నదని ఆయన చెప్పారు.

చక్కెరధర తగ్గించడానికి అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. చెరకు ఉత్పత్తిదారులు తమ చెరకుకు ఎక్కువ విలువ పొందాలని కూడా ఆయన చెప్పారు. చక్కెర ధరను తగ్గించడానికి గల ఒకే ఒక మార్గం ఎకరాకు సగటు పంటను అధికం చేయటమేనని ఆహార మంత్రి చెప్పారు.

దక్షిణ మండలంలో చక్కెర తేలికగా లభిస్తున్నందున చక్కెరకు దక్షిణమండలాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని శ్రీ పాటిల్ చెప్పారు.

చెరకు పండించే భూమిపై ఒక గరిష్ఠ పరిమితి విధించే విషయం గురించి ప్రస్తావించి అలా చేయటం ప్రమాదకరమని ఆయన అన్నారు. చెరకు పండించే భూమిపై పరిమితి విధించడం కాక కొత్తగా లైసెన్సులు మంజూరు చేయబడిన చక్కెర ఫ్యాక్టరీలకు చెరకు సప్లయి చేయడంకోసం చక్కెర పండించే భూమిని అధికం చేసే విషయం ఆలోచించవలసి వున్నదని కేంద్ర ఆహార మంత్రి చెప్పారు.

ఎరువుల సప్లయి విషయం ప్రస్తావించి అన్ని రాష్ట్రాల అవసరాలను కూడా దిగుమతుల

సింహళ భారతీయుల సమస్య

లంక ప్రభుత్వం భారత ప్రభుత్వంతో ఆలోచించే సూచన

మదురై, సెప్టెంబరు 11:—

సింహళంలోని భారతీయుల సమస్యనుత్వరలో సింహళప్రభుత్వం భారతప్రభుత్వంతో సంప్రదిస్తుందని సింహళంలోని ఇండియన్ హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ ఇవాళ పి. టి. ఐ. విలేఖరితోతెలియజేశారు. ఇటీవల సింహళ ప్రభుత్వం ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చిందని చెప్పారు.

శ్రీ బి. కె. నెహ్రూకు ఘన స్వాగతం

న్యూయార్క్, సెప్టెంబరు 11:—

అమెరికాలో ఇండియా రాయబారిగా నియమించబడిన శ్రీ బి. కె. నెహ్రూకు న్యూయార్క్‌లోని ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ ఎ. రాయ్ న్యూయార్క్‌లోని భారతీయులు చాలామంది, అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న సాయంత్రం హృదయపూర్వక స్వాగత మిచ్చారు. శ్రీ నెహ్రూ తన నూతన పదవిని స్వీకరించడానికిగాను లండన్ నుంచి న్యూయార్క్‌కు వచ్చారు. ఇవాళ ఆయన వాషింగ్టన్‌కు బయలుదేరి వెడతారు. ఆయన ఇంతవరకు ఇండియా ఆర్థిక వ్యవహారాల కమీషనర్ జనరల్‌గా పని చేశారు. ఈ కమీషనర్ జనరల్ ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో వున్నది.

ఐడిల్ వైల్డ్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ, ఇండియా, అమెరికాల మధ్య సద్భావం ఇంతవరకంటే పెరుగుతూ వచ్చిందనీ, అది ఇంకా పెరుగుతుందని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా, అమెరికాలమధ్య పరిష్కారం కావలసిన పెద్ద సమస్యలేవీ లేవనికూడా ఆయన తెలియజేశారు.

కరాచీలో అధిక వర్షాలు

నగరమంత అంధకారబంధురమైన సంఘటన

కరాచీ, సెప్టెంబర్ 11:—

కరాచీ నగరంలో ఇటీవల కొన్ని సంవత్సరాలలో ఎప్పుడూ లేనంత అధిక వర్షాలు కురవటంచేత విద్యుచ్ఛక్తి విఫలమై గతరాత్రి మొత్తం నగరం అనేక గంటలసేపు అంధకార బంధురమైంది.

నగరంలో యింత ఎక్కువసేపు విద్యుచ్ఛక్తి విఫలమై చీకటి ఆవరించి అన్ని కార్యకలాపాలు స్తంభించి పోయిన సంఘటన తమజ్ఞాపకంలో మరొకటిలేదని కరాచీలోని వృద్ధులు అన్నారు.

నగరంలోని పల్లపు ప్రాంతాలు మోకాలి లోతు నీటిలో వున్నవి.

పశ్చిమ పాకిస్థాన్‌లో అనేకచోట్ల వర్షాలు తీవ్రంగా మెరుస్తున్నట్లు నిన్న యిక్కడికి వార్తలు చేరినవి.

నిన్న సాయంకాలం 6 గంటలతో అంతమైన 24 గంటలలో కరాచీ నగరంలో 8 దుక్కులకు పైగా వర్షం కురిసింది.

రావి, సింధు నదులు పొంగుతున్నవి.

చీనాబ్ నదిలో పడవమునిగి 17 మంది మరణం

పశ్చిమ పాకిస్థాన్‌లో దుర్ఘటన

సియాల్‌కోట (పశ్చిమ పాకిస్థాన్), సెప్టెంబర్ 11:—

ఇక్కడకు సమీపంలో చీనాబ్‌నది వరదలో నిన్న ఒక పడవ బోల్తా పడగా 17 మంది మరణించినటు అనుమానిస్తున్నారు.

వినాయకుని తలను పోలిన కొబ్బరికాయ

(మన విలేఖరి)

రాజోలు, సెప్టెంబర్ 11:—

వినాయకుని తలనుపోలిన కొబ్బరికాయ ఒకటి అమలాపురం తాలూకా బండార్లంకలో శ్రీ కాశిన శివయ్య చెట్టున కాసింది. ఆకారంలోచెవులు మాత్రం లేవు. ముచికవుండగా చూస్తే తొండం లోవున్నట్లు కనిపిస్తున్నది. రెండువైపులా కోరలు కలిగిన ఆకొబ్బరికాయ గుండ్రంగా మనిషితలను పోలివున్నది. విఘ్నేశ్వరునకు అభిరుచిగల కొబ్బరికాయపే వినాయకతలరూపం కనిపించడం, వినాయకచవితి సమయంలో యిది కనిపించడంఅందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. దూరదూరాన్నుంచి కూడా యెందరో వచ్చికోరలుగల ఆకొబ్బరికాయనుదర్శించి పోతున్నారు.

ఆక్రాకు శ్రీ మొరార్జీ దేశాయ్ పయనం

బొంబాయి, సెప్టెంబరు 11:—

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ మొరార్జీదేశాయ్ అక్రాలో జరిగే కామన్వెల్తు దేశాల ఆర్థికమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకై నిన్న రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు.

టెక్సాస్‌తీరంలో పెద్ద తుఫానుగాలి

గాల్‌వెస్టన్ టెక్సాస్, సెప్టెంబర్ 11:—

గంటకు 90మైళ్ళ వేగంతో టెక్సాస్‌తీరంలో తుఫాను గాలి నిన్నరాత్రి వీచింది. పెద్ద పెద్ద అలలు బయలుదేరి తీరం ఒడ్డున ఉన్న పట్టణాలను, ఇళ్లను ముంచి వేశాయి. ఇంత తీవ్ర రూపంలో తుఫాను ఇంతవరకు రాలేదని తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికలో పింప్రి కర్మాగారం అభివృద్ధి

మేనేజింగ్ డైరెక్టరు వివరణ

పూనా, సెప్టెంబరు 11:—

పింప్రిలోనిహిందుస్థాన్ యాంటిబయాటిక్సు ఫ్యాక్టరీని మరొక37 లక్షల రూపాయలఖర్చుతో తృతీయ ప్రణాళికలో అభివృద్ధి చేస్తారని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. టి.రాజా రెసిడెన్షియల్ కాలనీలో ఏర్పాటు చేసిన బాడ్మింటన్ హాలు ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు. ఈ హాలుకు ఇదివరకు క్రికెట్ టెస్టుకెప్టెన్‌గా పనిచేసిన విజయా మర్చెంట్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీరాజా తన ప్రసంగంలో ఈ ఫ్యాక్టరీ అభివృద్ధి పథకంలో 27 లక్షల ఖర్చుతో స్ట్రెప్టోమైసిన్ ప్లాంటు నిర్మాణం, 10 లక్షలఖర్చుతో టెట్రాసైక్లిన్స్ నిర్మాణం మొదలైన పథకాలు ఉన్నవన్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

మావద్ద బంగారు కవరింగు నగలు తయారు అగుచున్నవి. అందమునకు, మన్నికకు "గణేష్" నగలనే కొనండి. క్యాటలాగుకు నేడే వ్రాయండి.

గణేష్ గోల్డు కవరింగు వర్క్సు, ఎస్. ఒ. పోలవరం, కృష్ణా.

ఏజంట్లు కావలెను

భవాని ఆర్టుసిల్కు అండ్ కాటన్ జమకానాలు, బెడ్‌షీట్లకు మంచి కమీషన్ పద్ధతిపై ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను. వివరాలకు:

PASUPATHI INDUSTRIALS, 48, BHAVANI P.O., S.I.

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ట్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co., Tiruchirapalli-3.

మా మ్యూచువల్ బెనిఫిట్ ఫండ్సుకు మెంబర్లను చేర్పించుటకు, అన్ని గ్రామముల లోను, నెల 1 కి రు. 90—లు జీతముపైన, సమర్థులైన ఏజంట్లు కావలెను. దరఖాస్తులు మ్యూచువల్ బెనిఫిట్ ఫండ్సు, రిజిస్టర్డు, పాశర్లపూడి (పి. ఒ.) రాజోలు తా.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫైయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగానూ, సిస్నల్లర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలలో శిక్షణ యివ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. లు పంపవలెను.

A. T. & W. T. COLLEGE Pothurivarithota, Guntur-1.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు హిమాలయమూలిక 24—9—61 పూర్ణిమనాడు పాల పాయసముతో (క్షీరము) తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, పూపిరాడక పోవుట, మొదలైనవి నివారణ యగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Sidh Baba Ashram, P. O. Chitrakot, U.P.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ఫస్టు బార్ కౌన్సిల్ కాన్‌స్టిట్యూషనుకు ఎన్నికలు 1961 అడ్వకేట్సు ఆక్టు క్రింద హైకోర్టు ఆవరణలో 19—11—61 తేదీన జరుగును.

అడ్వకేట్లు యిదివరకు అడ్వకేట్సు రోలులో యిచ్చిన తమ అడ్రసులలో ఏదైనా మార్పు వున్నచో దిగువ సంతకందారుకు 20—9—61 లోగా తెలియపరచవలసిందిగా కోరబడుతున్నారు.

REGISTRAR, HIGH COURT OF ANDHRA PRADESH and Secretary for the conduct of Elections for the First Bar Council under Rule 35(2) of the 'Bar Council (First Constitution) Rules 1961.'

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

బాలికల హాస్టలులో వంటవారి రూముకు అనుకుని స్నానముల గది, మరుగు దొడ్డి నిర్మించడానికి (2) న్యూ గరల్సు హాస్టలులో లేడీవార్డను వంటవారు వున్న భాగాలకు శానిటరీ ఫిట్టింగులు, వాటర్ లైనులు, డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేయడానికి, సీల్డు టెండర్లు, 25—9—61 సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుచే కోరబడుతున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 4—చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం, అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు).

టెండరు నోటీసు

యలమర్రు పంచాయితీ

కృష్ణాజిల్లా, యలమర్రు పంచాయితీ ఏరియాలోగల 12 క్వారీ రబ్బిష్ రోడ్లకుగాను ఎస్టిమేట్లు మొత్తం రు. 9,217— లకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు 25—9—1961 తేదీ సోమవారం సాయంత్రం 4—00 గంటలవరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే స్వీకరించబడి, ఆ దినమే సాయంత్రం 4—00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. రు. 100 కు రు. 5 చొప్పున ధరావత్తు చెల్లించవలెను. ఎస్టిమేటు వివరములు టెండరు కండిషనులు వగైరా యీ ఆఫీసు పనివేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) బి. వరదరాజులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

పాలసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవిత భీమా కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపించబడింది)

మచిలీపట్టణం—డివిజనల్ ఆఫీసు

ఐ. హెచ్. ఓ. యూనిట్, ఆంధ్ర

మచిలీపట్నం ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌చే శ్రీ షేక్ మొహిద్దీన్ సాహెబ్ జీవితంపై జారీచేయబడిన 48864 నంబరు పాలసీ పోయినదని తెలుపబడినందున యీ తేదీ లగాయతు నెలలోగా మాకెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

(సం) ఆర్. శేషన్న, డివిజనల్ మేనేజర్, మచిలీపట్టణం.

వేలం నోటీసు

పాత మోటార్ బండ్లు, సైకిల్సు, టైర్ ట్యూబ్సు, 25-9-61 సోమవారం సాయంత్రం 3 గం.లకు, అనకాపల్లి కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ తుమ్మపాల ఆవరణలో వేలం వేయబడును. పాట పెట్టదలచిన వారు రు. 1,000 — డిపాజిటుచేసి వేలం సమయంలో తెలుపబడు నియమ నిబంధనలకు లోబడి వుండవలెను.

వి. వి. రమణ, సెక్రటరీ, అనకాపల్లి కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, తుమ్మపాల.

బహిరంగ వేలం

కొత్తవి, సెకండ్ హాండ్‌వి ఆయిల్ ఇంజన్లు, నాటర్ పంపులు, ఇంజను ట్రాలీలు, ట్రాలీ బేసులు, పైపులు, పైపు ఫిట్టింగులు, హోస్ పైపులు, 2 పాత ట్రాక్టర్లు (టి. డి. 6 అండ్ ఫెర్గూసన్ హావ్రేటాకు) 5 మోటార్ సైకిల్సు (పాత మిలిటరీ మోడల్ నార్టన్) (2) నార్టన్ (2) డేవ్స్ (1) పాత ఆటో రిక్షాలు (2) బుష్ డ్రేకర్లు, డిస్క్ నాగళ్లు, డిస్క్ హారోసీ, యం. బి. నాగళ్లు, ఎద్దులు లాగే నాగళ్లు షియర్ పాయింట్లు, కల్టివేటర్లు, పవర్ ఫెర్గూసన్ పొటాటో డిగ్గరు, రపిక్ కట్టర్ సబ్బాయ్లైజరు సీడ్‌డ్రిల్సు, స్టీల్‌చక్రములు, కొత్తవి పాతవి టైరులు, ట్యూబులు, ట్రాక్టర్లకు ట్రెయిలర్లు, మోటార్ సైకిల్సు, పాత జింకు షీట్లువగైరా బహిరంగవేలములో 17—9—61 ఉ. 11 గం.లకు హైదరాబాద్ ఏ. పి. పబ్లిక్ గార్డెన్స్ ఎదుట పోకా ఆవరణలో అమ్మబడును.

సదరు సామగ్రిని ఆఫీసు రోజులలో పోకా ఆవరణలో ఉ. 11 గం. నుంచి సా. 5 గం.వరకు తనిఖీ చేసుకొనవచ్చును.

సామగ్రి పూర్తి వివరములు, నియమ నిబంధనలు స్వయంగా దిగువ సంతకందారునుంచి ఉచితంగా పొందవచ్చును.

హెచ్చుపాటను అంగీకరించడానికిగాని, నిరాకరించడానికిగాని స్పెషల్ ఆఫీసరుకు హక్కు కలదు. సామగ్రి ఎవరి పేరున కొట్టివేయబడునో సదరు పాటదారులు నగదు చెల్లించవలెను.

స్పెషల్ ఆఫీసర్, హైదరాబాద్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ అసోసియేషన్, లిమిటెడ్.

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- ......రూ. 3-50
యువతి:- స్త్రీలను గుర్తించి అనేక కుతూహల విషయాలు......రూ. 3-50
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు......రూ. 3-50
ఉద్యోగ రహస్యాలు:- వ్యాపారంలో లక్ష్యలు సంపాదించే అనేక కొత్తదారులు రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ.5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ. 2-50.
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి.పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర.

టెండరు నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ డైరీ ప్రింటింగు

1961 కు బొమ్మల డైరీ అచ్చువేసే నిమిత్తం "1962— ఆంధ్రప్రదేశ్ డైరీకి టెండరు" అని సూపర్ స్క్రైబ్ చేయబడిన సీల్డు టెండర్లు డూప్లికేటులో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు డైరెక్టరుకు, 25—9—61 సా. 3 గం. లోగా చేరులాగున కోరబడుచున్నవి. టెండరుతో రు. 500—(ఐదువందల రూపాయలు) మాత్రం ధరావతు సొమ్ము చెల్లించవలెను.

టెండరు ఫిల్లర్లు, స్పెసిఫికేషనులు, షరతులు వగైరా ఆఫీసు వేళలలో 23—9—61 వరకు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు డైరెక్టరు ఆఫీసునుంచి పొందవచ్చును.

టెండర్లు 25—9—61 తేదీ సోమవారము సా. 4 గం. కు హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు డైరెక్టరుచే ఆయన రూములో అచట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

డైరెక్టరు,
ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు,
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
హైదరాబాద్, 8—9—61

దక్షిణ రైల్వే టెండరు నోటీసు

[illegible]

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు—3, 4—9—61.



కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని దిగువచోట్ల చూడవచ్చును.

[illegible]

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India).

రేడియో

బుధవారం, సెప్టెంబర్ 13
శక 1883 భాద్రపద 22

హైదరాబాద్ - ఎ 405.4 మి

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—15 వి. లక్ష్మి, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ రాగదుర్గ, 8—45 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 1—00 మహిళా ...జం స్త్రీల కార్యక్రమం, 1—30 అబ్దుల్ కరీంఖాన్: ఖయాల్, తుమ్రి, 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమం (ఉర్దూ), 7—15 అదాన్ ప్రదాన్ ఆంధ్ర భాగవత్ కే ప్రసంగ్: హిరణ్య కశ్యప్ కా హట్ ప్రసంగము (హిందీ) జె. బి. భీమసేన్, 7—30 శ్రోతలుకోరిన పాటలు, 8—40 వినాను సంగీతం, 8—45 రాగ కదంబం, 9—15 ఉ. వా., 9—50 సుగమ్ సంగీత్, 10—00 మాళవికా కానన్: ఖయాల్ నాయకీ కానడా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 2—00 వి. లక్ష్మి, ప్రసార సమాప్తి, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—15 సంగీత నాటక గీతాలు 'ఏదారి పాడుగునా', 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

[illegible]

మద్రాస్ - ఎ 416.7 మీ

[illegible]

మద్రాస్ - బి 211.3 మీ

[illegible]

మహబూబాబాద్ మునిసిపల్ ఎన్నికలు

వివిధ పక్షాల సన్నాహాలు

(మన విలేఖరి)

మహబూబాబాద్, సెప్టెంబరు 8:— అక్టోబరు మొదట్లో జరుగ నున్న మహబూబాబాద్ మునిసిపల్ ఎన్నికలకు అన్ని రాజకీయ పక్షాలు, వర్గాలు ఆయత్త మవుతున్నాయి.

ప్రస్తుత వాతావరణాన్ని బట్టి చూస్తే, కాంగ్రెసు మెజారిటీ సీట్లను సంపాదించగలదని ఆశిస్తున్నారు. కమ్యూనిస్టులకు అవకాశాలు ఏమంతగా కనిపించడంలేదు. కమ్యూనిస్టు కర్పొరేటర్ శ్రీ ఎ. పీరయ్య శ్రీ ముత్యాల పీరయ్య పార్టీనుండి వైదొలగారని తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్టీ సెప్టెంబరు 3న సమావేశమై అభ్యర్థుల నిర్ణయానికి, ఎన్నికల కార్యక్రమ నిర్వహణకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. అభ్యర్థుల జాబితాను సెప్టెంబరు 20 లోగా ఖరారు చేస్తారు.

నామినేషన్‌లకు ఆఖరుతేదీ సెప్టెంబరు23.

ఆ సెప్టెంబరు 3 నే శ్రీ జె. మన్‌మోహన్ రెడ్డి అధ్వర్యాన వేరే మరో సమావేశంజరిపి, ఒక ఉపసంఘాన్ని ఒక వర్గం వారు ఏర్పాటు చేశారు. కొందరు ఈ సమావేశంలో పాల్గొని, తర్వాత టి. సి. సి. ఆఫీసులో జరిగిన సమావేశానికి హాజరయారు. శ్రీ బి. ఎస్. గుప్త ఈ ప్రసక్తి తేగానే కొంత చర్చ జరిగింది. తర్వాత సర్దు కొన్నారు.

టి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ జె. జితేందర్ రెడ్డి తాలూకా స్థాయిలో కాంగ్రెసు పార్టీకి [illegible]

తిరుపతిలో రాష్ట్రస్థాయిన పంచాయితీ సమ్మేళనం

[illegible]

భీమవరం ప్రాంత బస్సు ప్రయాణికుల ఇబ్బందులు

[illegible]

భీమవరం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

[illegible]

బట్టల చోరీ నేరం కేసు

[illegible]

డాక్టరు వి. సుబ్బన్న అమెరికా ప్రయాణం

[illegible]

హైదరాబాద్ జిల్లాపరిషత్ సమావేశం

[illegible]

తెలుగునాడు

విజయవాడ

విజయవాడ నాలుగవ మండల యువజన కాంగ్రెస్ శ్రీ పి. సింహాచలం అధ్యక్షతన సమావేశమై ఉత్తర విజయవాడ అసెంబ్లీ నియోజక వర్గానికి శ్రీ సురుపిళ్ళ చిట్టిని, దక్షిణ విజయవాడ అసెంబ్లీ నియోజక వర్గానికి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావును కాంగ్రెస్‌అభ్యర్థులుగా నిర్ణయించాలని ప్రదేశ్ కాంగ్రెస్‌ను కోరుతూ తీర్మానించారు.

* * *

విజయవాడలోజరిగిన తాగూరుశతజయంతి ఉత్సవాలలో సత్యనారాయణపురంలోని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం మునిసిపల్ హైస్కూలు నాటకసంఘంవారు ప్రదర్శించిన 'ఆశ్రితుడు' అనునాటికను ప్రదర్శించారు. ఈనాటికను ఉత్తమనాటికగా నిర్ణయించి నాటకవర్గానికి ఒక రజిత షీల్డును శ్రీమతిలలితసింగ్ బహూకరించారు.

బంటుమిల్లి

బంటుమిల్లిసమితి ఆధ్వర్యాన సాతులూరులో గ్రామసహాయక శిక్షణాశిబిరంజరిగింది.బి .డి.ఓ. శ్రీ మాటూరి రాజారావు ప్రారంభోత్సవం జరిపారు.

* * *

విశాఖపట్నంజిల్లా భీమునిపట్నం తాలూకా బంటుపల్లి గ్రామములో, బొండా నారాయణ స్వామిదొరగారి అధిపత్యముక్రింద సువారు [illegible]

విశాఖపట్టణం

విశాఖగాంధీతత్త్వ ప్రచార కేంద్రములో శ్రీ విజ్ఞాపురపు అనంతరావు అధ్యక్షతను సర్వోదయ సమావేశము జరిగెను. శ్రీరాం కుమార్ కపూర్, శ్రీ హీరాలాల్ జైన్, శ్రీ కొంగలి బైరాగి, శ్రీ కర్రి రామమూర్తి సర్వోదయ సంఘాల స్థాపనావశ్యక తనుగూర్చి ఉద్ఘాటించారు.

ఆంధ్ర యూనివర్సిటీలో ఇటీవల జరిగిన సర్వోదయసభకు యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ డా. సి. మహాదేవన్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. పాలవెల్లిగారు వందన సమర్పణ చేశారు.

విశాఖగాంధీతత్త్వ ప్రచారకేంద్రములో జరిగిన మద్యపాననిషేధము— మహాత్మగాంధీ దృక్పథమనే విషయముపై జరిగిన సభలకు శ్రీలిగంం సోమసుందరం, శ్రీ కొంగ సుంచిలి శ్రీ కృష్ణగార్ల అధ్యక్షత వహించారు. శ్రీయుతులు హీరాలాల్‌జైన్, సాతి నారాయణరావు, ఎం. వి. సాంబశివమూర్తి, కె. నటరాజన్ కొల్లూరు అప్పమూర్తి, రాంనివాస్, ఆర్. రామచంద్రరావు, లక్కరాజు వెంకటేశ్వరరావు, కర్రి రామమూర్తి గార్లు సర్వోదయ కార్యకర్తలు గ్రామములలోమద్యనిషేధము కొరకు ప్రచారము చేయవలెననియు,, అన్ని రాజకీయ పక్షములు కలసి పనిచేయ వలెననియు వక్కాణించారు

[illegible]

అమ్మకం పన్ను సవరణ బిల్లు

సలహాసంఘ సభ్యుల సమ్మతి పొందలేదని విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 7:— అమ్మకంపన్ను సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి అమ్మకంపన్ను సలహా సంఘంలోని సభ్యుల్లు తమ సమ్మతిని తెలియజేయ లేదని సభ్యులు శ్రీ ఎస్. వి. బ్రహ్మం, శ్రీ చెరుకూరి లంజయ్య వ్రాస్తున్నారు. సలహా సంఘం సభ్యులు సమ్మతిని తెలియజేశారని బిల్లు ఉద్దేశాలలో వివరించబడిన విషయం యదార్థం కాదని వివరించారు. బిల్లును తొందరపడి ఆమోదించారని ఆరోపించారు.

గుంటూరు విజయవాడలకు ఆటో టెలిఫోన్

తృతీయ ప్రణాళికలో ఏర్పాటు కాగలదని డైరెక్టర్ ఆశాభావం.

గుంటూరు, సెప్టెంబరు 7:— "తృతీయ ప్రణాళిక ముగిసేలోగా గుంటూరు విజయవాడ నగరాలను మరింత సన్నిహితం చేయుగల "ఆటోమాటిక్ సబ్‌స్క్రైబర్ డైలింగు" విధానం అమలు కాగలదు. నిర్ణిత గుంటూరు విజయవాడ నగరాలలో వ్యాపారస్థులు, ఉద్యోగులు ఇతరులు సరాసరి ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చును. అయితే అంతకుముందు [illegible]

[illegible]

శ్రీ కున్హిమహ్మద్ సస్పెన్షన్

కేరళ కాంగ్రెసు అధ్యక్షుని చర్య

త్రివేండ్రం, సెప్టెంబరు 8:— కేరళలోని కుట్టిప్పురం ఉప ఎన్నికలో నామినేషన్ దాఖలు చేసిన శ్రీ కె. కున్హిమహ్మద్‌ను కేరళ కాంగ్రెసు అధ్యక్షులు కాంగ్రెసునుండి సస్పెండు చేశారు.

శ్రీ కున్హిమహ్మద్ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడుగా ఉన్నారు. సెప్టెంబరు 20తేదీలోగా సంజాయిషీ చెప్పుకోవలసిందిగా ఆయనను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు కోరారు.

నిడదవోలు శ్రీఆర్యవైశ్యసంఘం అండ్‌వర్తక సంఘం వారి ఆధ్వర్యమున సంతమార్కెట్టులో బస్సుష్లాండుపద్దనున్న ఆలయంపద్ద ఈనెల 14నుండి22వరకుగణపతి నవరాత్రులు జరుపుటకు నిశ్చయించబడినది.

మూత్రాశయపు జబ్బు దౌర్బల్యము కలిగించును

35 సం. పై బడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో నిర్వీర్యులై దౌర్బల్యముతోనుందురు. వెన్నుపోటు, కీళ్ళనొప్పులు, తరచుగా మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడచుట, కాళ్ళ నొప్పులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. చలిజ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుంచి యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొలది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణము నిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా స్వస్థత చేకూరదిచో వైద్యుని సంప్రదించవలెను.

ఫార్వర్డు కంట్రాక్టుల రెగ్యులేషను, కంట్రోలు అసోసియేషనుల రిజిస్ట్రేషను

1952 ఫార్వర్డు కంట్రాక్ట్సు (రెగ్యులేషన్) ఆక్టు 14 ఏ సెక్షన్ క్రింద, 1960 ఫార్వర్డు కంట్రాక్ట్సు (రెగ్యులేషన్) (అమెండ్‌మెంటు) ఆక్టు అమలులోనికివచ్చిన తేదీ నాటికి అనగా 28—12—60 తేదీనాటికి వున్న ఫార్వర్డు కంట్రాక్ట్సుల గురించిన వ్యాపారం రెగ్యులేషన్, కంట్రోలుతో సంబంధమున్న ప్రతి అసోసియేషను సదరు తేదీ నుంచి ఆరునెలలలోపుగాను, 28—12—60 తేదీనాటికి వ్యాపారంలో లేనివారు అట్టి వ్యాపారం మొదలుపెట్టేముందున్ను, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నిమిత్తం ఫార్వర్డు మార్కెట్సు కమిషన్‌కు దరఖాస్తు పెట్టుకొనవలెను.

దరఖాస్తులు పంపుకొను తేదీ 27—9—61 వరకు కమీషనుచే పొడిగించబడింది.

సదరు తేదీ తరువాత చేరు దరఖాస్తులు అంగీకరించబడవు. ఫార్వర్డు కంట్రాక్టుల గురించి వ్యాపారం రెగ్యులేషన్, కంట్రోలుతో సంబంధమున్న అసోసియేషనులు సదరు తేదీ లోపుగా రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తులు పంపుకొననియెడల వారు సదరు ఆక్టు 14 ఏ సెక్షన్ నిబంధనలను ఉల్లంఘించిన వారగుదురు. దానిఫలితముగా అట్టి అసోసియేషనుల సభ్యులు ఆక్టు 20 (బి) సెక్షన్ నిబంధనలకు లోనగుదురు. సదరు సెక్షన్ ప్రకారం, రికగ్నైజు కాబడిన అసోసియేషను కాకుండ, ఆక్టు 14 బి సెక్షన్ క్రింద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు యివ్వబడని ఏ యితర అసోసియేషను తాలూకు ఏ వ్యక్తి [illegible]

ఫార్వర్డు మార్కెట్సు కమిషనుచే ప్రకటింపబడినది

DA-45(1)/61.

ప్రజారోగ్యంపైవిచారణ సంఘం

సూచనకు కేంద్ర ఆరోగ్యమంత్రి తిరస్కృతి

ఢిల్లీ, సెప్టెంబరు 9 :— దేశంలో ప్రజారోగ్యంపై ఒక విచారణ సంఘాన్ని నియమించాలని రాజ్యసభలో ఒకకాంగ్రెసు సభ్యుడు చేసిన సూచనను ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు వ్యతిరేకించారు.

డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన వైద్యసహాయం, ప్రజారోగ్యంపై నియమించబడిన సంఘం నివేదిక ఒకటి రెండు మాసాలలో అందనున్న ఈ సమయంలో అదే పనికోసం మరొకసంఘాన్ని వేయటం వలన ప్రయోజనం ఏమీ ఉండదని మంత్రి చెప్పారు.

ప్రజారోగ్యవిధులను ప్రజలలో విస్తరింప చేసే చర్యలను సూచించడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించాలని కోరిన శ్రీ జుగుల్ కిశోర్ (కాంగ్రెసు) ఆ తరువాత తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ఈ తీర్మానంపై చర్చ సందర్భంలో శ్రీ కర్మార్కర్ కలుగజేసుకుని స్వాతంత్ర్యానంతరం ప్రజారోగ్యం విషయంలో దేశం చాలా అభివృద్ధిని సాధించినదని చెప్పారు. మలేరియాను నిరోధించటంలో ఇంచుమించు విజయం సాధించామని కొద్ది సంవత్సరాలక్రితం దేశంలో ఏటా 10 కోట్లమంది ఆ వ్యాధితో బాధపడుతుండే వారనీ, ఈనాడు ఆ వ్యాధితో బాధపడేవారు ఒకటి న్నర కోటి మంది కూడా లేరని ఆయన చెప్పారు. కుష్ఠువ్యాధికి సంబంధించి, దేశంలో 121 ఉప కేంద్రాలు ఉన్నవనీ, క్షయవ్యాధి చికిత్సకు వివిధ ఆసుపత్రులలో 25 వేల మంచాలు ఉన్నవనీ కూడా మంత్రి చెప్పారు.

దేశంలో ఈ నాడు ఏటా 6,000 మంది వైద్య పట్టభద్రులు తయారవుతున్నారనీ, 1947 లో దేశంలో 17 వైద్య కళాశాలలు ఉండగా, ఈనాడు 47 కళాశాలలు ఉన్నవనీ, శ్రీ కర్మార్కర్ చెప్పారు.

గత కొలది సంవత్సరాలలో వివిధ గ్రామాలలో 3,000 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా స్థాపించబడినవని ఆయన చెప్పారు.

అండమాన్ నికోబార్‌లకు కేటాయించిన మొత్తం

పూర్తిగా వినియోగించుకోలేదని లోక్‌సభ అంచనాల సంఘం విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:— అండమాన్, నికోబార్ ద్వీపాల అభివృద్ధి నిమిత్తం ద్వితీయ ప్రణాళిక్రింద కేటాయించిన నిధులలో ఎక్కువభాగం మిగిలినందుకు లోక్‌సభ అంచనాల సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ రెండు ద్వీపాల అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో మొత్తం ఆరుకోట్ల రూపాయలు కేటాయించగా, నాలుగుకోట్లను మాత్రమే వినియోగించుకోవడం జరిగింది.

పట్టణాలలో బేసిక్ విద్యావ్యాప్తి జరగాలి

నయీ తాలీమ్ సభ ప్రారంభిస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ప్రసంగం

పచిమరి, సెప్టెంబర్ 11 :— బేసిక్ విద్యను గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయడం పొరబాటనీ దానిని పట్టణాలకు కూడా విస్తరింప చేయాలనీ కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నిన్న ఇక్కడ జరిగిన 14 వ నయీతాలీమ్ (బేసిక్ విద్యా మహాసభ) సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

డాక్టర్ శ్రీమాలి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "దేశంలో విద్యాబోధన పద్ధతులు సంఘ అవసరాలకు అనుగుణంగా వుండాలి. ఈ సమావేశంవారు ఇంతవరకూ బేసిక్‌విద్యా వ్యాప్తికి జరిగిన కృషిని సింహావలోకనం చేసుకోవాలి.

మధ్యప్రదేశ్‌లోని కళాశాలలు, శిక్షణ పాఠశాలలు, తృతీయ ప్రణాళికా సమయంలో బేసిక్ కళాశాలలుగానూ, శిక్షణ పాఠశాలలుగాను మార్చనున్నారు. ఇతర రాష్ట్రాలలోని శిక్షణ కేంద్రాలను కూడా బేసిక్ శిక్షణా పాఠశాలలుగా మార్చడానికి, క్రొత్తగా బేసిక్ కళాశాలలు స్థాపించడానికి ప్రతిపాదనలు వున్నాయి." సర్వసేవా సంఘంవారు బేసిక్‌విద్యావ్యాప్తికి చేస్తున్న కృషిని అభినందించారు. మధ్యప్రదేశ్ విద్యామంత్రి డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ వెయ్యిమందికి పైగా వచ్చిన ప్రతినిధులకూ, కేంద్ర విద్యామంత్రికీ స్వాగతం చెప్తూ దేశంలో బేసిక్‌విద్యకు అయిదేండ్లవరకూ ఏడాదికి ఒక కోటిరూపాయల చొప్పున ఇవ్వవలసిందిగా కోరారు.

అధ్యక్షత వహించిన శ్రీ జి. రామచంద్రన్ మాట్లాడుతూ అధికార అనధికార ప్రతినిధులతో కూడిన అఖిలభారత బేసిక్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. ఆ కౌన్సిల్ సర్వాధికారాలతో ఏర్పాటు కావాలన్నారు. ఆ కౌన్సిల్ సభ్యులను డాక్టర్ శ్రీమాలి, ఆచార్య వినోబాభావే గార్లు సంయుక్తంగా ఎన్నుకోవాలనీ వారి నిర్ణయాలను అన్ని రాష్ట్రాలు పాటించాలనీ అన్నారు.

హిందీ - ఇంగ్లీషు పాఠశాలలు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకు వివిధ రాష్ట్రాలలో ఏర్పాటు

పచిమరి, సెప్టెంబరు 11:— కేంద్రప్రభుత్వంలో పనిచేస్తున్న బదిలీలకు ఎక్కువ అవకాశాలుగల ఉద్యోగుల పిల్లల సౌకర్యార్థం హిందీ—ఇంగ్లీషు బోధనాభాషలతో విద్య చేసే పాఠశాలను ప్రారంభించే పథకాన్ని ఒక దానిని ప్రభుత్వ అంతర్‌శాఖా సంఘం పరిశీలిస్తున్నదని కేంద్రవిద్యాశాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

ఈ పాఠశాలలు ఎక్కడెక్కడ ఏర్పాటుచేసేది వచ్చేనెలలోగా నిర్ణయం అవుతుందనీ, రాష్ట్రానికి రెండేసి పాఠశాలలు ప్రారంభించనున్నామనీ ఆయన చెప్పారు. ఈ సంఖ్యను క్రమంగా పెంచుతారు.

కేంద్రప్రభుత్వం ఇట్టిపాఠశాలలు ఏర్పాటు చేయడానికి వీలులేనిచోట్ల రాష్ట్రప్రభుత్వపాఠశాలలు గనుక కేంద్రప్రభుత్వ ఉద్యోగులపిల్లలకు హిందీ—ఇంగ్లీషు బోధనా భాషలుగా విద్య గరపినట్లయితే కేంద్రం ఆర్థిక సహాయం ఇస్తుందని కూడా ఆయన అన్నారు.

విపణి వీధి

బొంబాయి. గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 11:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 143.75
ఇండియన్ ఐరన్	రు. 24.40
వెండి భాద్ర	రు. 204.40
బంగారం (భాద్ర)	రు. 125.30
ఆముదాలు (మార్చి)	రు. 163.12
వేరుశనగ (జనవరి)	రు. 208.37
ప్రతిజరిల్లా మార్చి	రు. 604.25

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 11:—

బంగారం మూసా 10 గ్రాములు	122.40
,, సావరిన్ 8 ,,	98.00
వెండి 1 కి. గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

ఆంధ్ర మార్కెట్ల ధరల వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 11:— విజయవాడ వ్యవసాయ మార్కెటింగు ఆఫీసరు నేడు అందచేసిన టోకు ధరలు.

ధాన్యం : (ఒక క్వింటాల్ ధరలు) (ఒక క్వింటాల్) అనగా 100 కిలోగ్రాములు లేదా 220 శ్రీ పౌన్లు).

	రూ. న.పై.
మొదటి రకం :	
విజయవాడలో సంబర్లు	42—10
గుంటూరులో సన్నాలు	45—33
తెనాలిలో సన్నాలు	39—17
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణ కాటుకలు	42—41
సామర్లకోటలో సీరం అక్కుళ్ళు	39—84
పార్వతీపురంలో సన్నాలు	39—52
నెల్లూరులో మొలగొలుకులు రు	44—66
రెండవ రకం :	
విజయవాడలో అక్కుళ్ళు	36—84
గుంటూరులో కుసుమ	41—33
తెనాలిలో కుసుమ	38—18
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	37—11
సామర్లకోటలో అక్కుళ్ళు	38—50
పార్వతీపురంలో అక్కుళ్ళు	38—18
నెల్లూరులో ఎర్ర కేసర్లు రు	35—50
కాకినాడలో అక్కుళ్ళు రు	39—54
మిల్లు బియ్యం : (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటి రకం :	
విజయవాడలో సంబర్లు	70—00
గుంటూరులో సన్నాలు	66—98
తెనాలిలో సన్నాలు	62—29
తాడేపల్లిగూడెం సన్న క్రిష్ణ కాటుకలు	67—07
సామర్లకోటలో సీరం అక్కుళ్ళు	63—63
పార్వతీపురంలో సన్నాలు	61—00
నెల్లూరులో మొలగొలుకులు రు	70—00
కాకినాడలో సెంబర్లు	69—66
రెండవ రకం :	
విజయవాడలో అక్కుళ్ళు	60—00
గుంటూరులో కుసుమ	62—96
తెనాలిలో కుసుమ	60—95
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	64—39
సామర్లకోటలో అక్కుళ్ళు	60—95
పార్వతీపురంలో అక్కుళ్ళు	59—00
నెల్లూరులో ఎర్రకేసర్లు రు	57—50
కాకినాడలో అక్కుళ్ళు రు	64—39
వేరుశనగ : (ఒక క్వింటాల్ ధరలు).	
పప్పు :	
విజయవాడలో	107—50
గుంటూరులో	105—88
నూనె :	
విజయవాడలో	214—00
గుంటూరులో	212—96
అపరాలు : (ఒక క్వింటాల్ ధరలు).	
కందులు :	
విజయవాడలో	36—00
గుంటూరులో	34—00
రాజమండ్రిలో గుడివాడ రకం	32—18
పార్వతీపురంలో	37—53
మినుములు :	
విజయవాడలో	52—00
గుంటూరులో	50—50
రాజమండ్రిలో దేశవాళి రకం	50—93
పార్వతీపురంలో	44—54
పెసలు :	
విజయవాడలో	37—00
గుంటూరులో	38—00
రాజమండ్రిలో	46—92
పార్వతీపురంలో	46—28
శనగలు :	
విజయవాడలో	40—00
గుంటూరులో	42—87
రాజమండ్రిలో పంజాబు రకం	45—68
పార్వతీపురంలో	44—54
జీడిపప్పు : (ఒక క్వింటాల్ ధరలు).	
గుండ్లు :	
అమెరికన్ రకం వేటపాలెంలో	477—27
ఇండియన్ రకం వేటపాలెంలో	445—45
బద్దలు :	
వేటపాలెంలో	400—00
ముక్కలు :	
వేటపాలెంలో	318—18
పొగాకు : (ఒక క్వింటాల్ ధరలు).	
నాటు :	
విజయవాడలో	242—00
దూది : (ఒక క్వింటాల్ ధరలు).	
కాకినాడ రకం: గుంటూరులో	232—00
ఉల్లిపాయలు : (ఒక క్వింటాల్ ధరలు).	
బళ్ళారి రకం: తాడేపల్లిగూడెంలో	38—50
నాటురకం : తాడేపల్లిగూడెంలో	22—00
నెయ్యి : (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	471—81
మిర్చి : (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	175—00
కొబ్బరికాయలు : (వెయ్యికి ధరలు).	
రాజమండ్రిలో	185—00

భూమిశిస్తు వసూళ్లలో తెలంగాణాదే పైచేయి

ఆంధ్రలోకంటె అక్కడ బకాయిలు తక్కువని వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 10:— కమీషను పత్రంపై తెలంగాణాలోని గ్రామోద్యోగులు, భూమిశిస్తు వసూళ్ళు సాగిస్తున్నందున అక్కడ ఆంధ్రప్రాంతములోకంటే బకాయిలు తక్కువని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతములో 4.76 కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉండగా, తెలంగాణాలో వసూలుకాని బకాయిలతో సహా మొత్తం బకాయిలు 92 లక్షల రూపాయలు మాత్రమే అని తేలింది.

ఆంధ్రప్రాంతములో ప్రభుత్వానికి ఋణ్య వలసిన అప్పులు 240 లక్షల రూపాయలు ఉండగా, తెలంగాణాలో 171 లక్షలు మాత్రమే అని తెలుస్తున్నది. ఎక్సైజు పన్నుల బకాయిలు తెలంగాణాలో ఎక్కువ. తెలంగాణాలో 302.60 లక్షలరూపాయలవరకుఎక్సైజు పన్నుల బకాయిలు ఉండగా, ఆంధ్రలో 34 వేల రూపాయలు మాత్రమే బకాయీ లున్నవి. వాణిజ్యపు పన్నుల వసూళ్ళలో మొత్తం రాష్ట్రమంతటా 1.85 కోట్ల రూపాయలు వసూలు కావలసి వుంది. సివిల్ సరఫరా బకాయిలు కూడా రాష్ట్రమంతట 95లక్షలవరకు మాత్రమే బకాయిలు ఉన్నాయి.

టి. ఎస్. ఎల్. సి. పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 11:— 1961 జూన్‌లో జరిగిన ఆంధ్రప్రాంత టి. ఎస్. ఎల్. సి. సెకండరీగ్రేడ్ ఒక సంవత్సర కోర్సు పరీక్షలో క్రింది రిజిస్టర్ నెంబర్ల విద్యార్థులు పూర్తిగా పరీక్ష ప్యాసైనట్లు ప్రకటించబడింది:

1 to 17 19 to 21 23 to 34 37 39 44 47 49 50 52 59 64 72 75 76 81 83 86 88 89 91 92 97 99 105 106 110 112 118 119 122 123 125 132 133 137 140 141 146 to 148 151 152 154 155 157 158 160 161 163 to 165 168 171 173 176 178 179 182 190 197 201 to 203 215 217 221 223 226 to 236 238 242 to 244 246 249 250 254 to 256 260 261 263 266 to 269 271 275 to 278 281 284 to 286 293 294 301 302 305 to 307 310 314 316 319 327 328 330 to 332 340 341 350 358 359 363 371 to 379 384 387 389 392 395 397 398 400 404 406 to 408 410 412 to 414 416 419 421 422 424 429 433 435 438 444 to 449 451 454 455 461 465 469 470 474 476 479 480 482 484 486 490 to 492 494 502 509 510 512 513 514 516 517 519 521 to 524 526 528 to 531 533 534 537 to 542 545 547 to 551 553 to 555 559 563 565 to 569 574 576 577 580 to 583 585 587 588 590 592 595 596 598 to 600 603 604 608 609 616 617 620 623 624 627 629 to 631 633 635 to 641 644 to 650 652 654 655 657 659 to 663 665 670 671 673 676 680 683 685 688 692 695 696 699 to 705 713 714 716 721 722 728 to 731 733 737 739 to 741 751 to 758 763 765 767 769 770 771 773 774 and 777.

ఆంధ్రా యూనివర్సిటీ ఎమ్. ఎ. ఫలితాలు

WALTAIR, Sept. The following is the provisional list of register numbers of successful candidates at the M.A. degree examination in Social Work held in April last by Andhra University:

FIRST CLASS : Nil.

SECOND CLASS : 1089 1092 1094 1096 1103 1104 1105 1109 1110 1114 1115 1117 1118.

THIRD CLASS : 1093 1097 1098 1099 1100 1101 1102 1106 1108 1112 1113 1116.

PASSED IN GROUP I : 1090 1091 1119 1120 1121.

PASSED IN GROUP II : 1091 1119 1120 1124.

PASSED IN SPECIAL SUBJECT : 1119 1123.

PASSED IN VIVA VOCE EXAMINATION WITH PROJECT REPORT: 1091.

PASSED IN FIELD WORK : 1090 1091 1111.

The result of the candidate with Reg. No. 1107 will be announced later.

బుద్ధ విగ్రహం గల బంగారు నాణాలు

వరంగల్, సెప్టెంబరు 11: బుద్ధుని విగ్రహం చెక్కిన 116 బంగారు నాణాలను ఈనెల 8 న అబ్దుల్ ఖాదర్‌నుండి పోలీసులు స్వాధీన పర్చుకున్నారు.

పర్కాల్ తాలూకా కటక్‌షాపూర్ గ్రామంలో నాల్గు మాసాలక్రితం ఖాదర్ నాణాలను కనుగొన్నట్లు పోలీసుల సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. కొన్ని నాణాలను ఆభరణాలు చేయడానికి అబ్దుల్ ఖాదర్ వాడినట్లు చెబుతున్నారు.

అమ్మకంపన్ను చట్టం సవరణ బిల్లు

ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య వ్యతిరేకత

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 9:— ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను చట్టానికి సవరణ బిల్లును ప్రతిపాదించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసికొన్న చర్యపట్ల ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య నిన్న తన తీవ్ర అందోళన ప్రకటించింది.

సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జూలూరి వీరేశలింగం నిన్న జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వవద్దని గవర్నర్‌కు విజ్ఞప్తి చేయుటానికి, ఈ సమస్యపై ఆందోళనను కొనసాగించటానికి ఈ సమావేశం ఒక తీర్మానం ద్వారా కార్యవర్గానికి అధికారం ఇచ్చింది.

ఈ బిల్లులో తమకు నష్టం కలిగించే క్లాజులపట్ల గట్టిగా నిరసన తెలుపవలసిందిగా ఈ సమావేశం తన అనుబంధ సంఘాలకు విజ్ఞప్తి చేసింది.

ఆక్ట్రాయ్ పన్ను తొలగింపు విషయంలో హైదరాబాద్ కార్పొరేషన్‌తోను, ప్రభుత్వంతోను చర్చించటానికి ఈ సమావేశం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ ఉపసంఘంలో శ్రీయుతులు జూలూరి వీరేశలింగం, సత్యనారాయణ అగర్వాల్, మహమ్మద్ ఆలీ సధాని, సత్యనారాయణ గుప్త, ఎర్రం సత్యనారాయణ, రహ్మత్ ఆలీ, తారాచంద్ అగర్వాల్, తొకార్సి కపాడియా ఉన్నారు.

బస్సు - జీపు ఢీకొన్న సంఘటన

ఒకరికి బలమైన గాయాలు

బాపట్ల, సెప్టెంబర్ 11:— నిడుబ్రోలువెళ్లేబస్సు ఒకటి బాపట్ల అప్పికట్లమధ్య మొన్న జి. బి. సి. రోడ్డుమీద ఎదురుగా వస్తున్న ఒక జీపుకు ఢీకొన్న సంఘటన తెలియ వచ్చింది.

జీపు డ్రైవర్‌కు బలమైనదెబ్బలు తగిలాయనీ, జీపులోఉన్న మరొకవ్యక్తికి కొద్దిగాదెబ్బ తగిలిందనీ తెలియజేయబడింది.

దెబ్బతగిలిన వ్యక్తులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. (మ.వి)

కయిరో, సెప్టెంబరు11:— నైలునది పొంగి, కయిరోలో ఇళ్లనువాదుల వద్దకునీరు చొచ్చుకు వస్తున్నది. ఈ సందర్భంగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వంనిన్నను అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

పెద్దనష్టమేమీ వాటిల్లినట్లు ఇంతవరకు వార్తలు రాలేదు.

★ ఆంధ్రప్రభ ★

దీపావళి కథానికల పోటీ

గడువు పొడిగింపు

అనేకమంది రచయితల కోరికపై ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళికథానికలపోటి గడువును సెప్టెంబరు 15 తేదీవరకు పెంచడానికి నిశ్చయించినాము. ఈ అవకాశమును పురస్కరించుకుని పోటీదారులు తమ కథలను పై గడువులోగా అందజేయ గోరుతున్నాము.

ప్రథమ బహుమతి రు. 500 లు

రెండవ బహుమతి రు. 300 లు

మూడవ బహుమతి రు. 200 లు

ఎడిటర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి అది కల్తీలేనిది

ప్రజల విశ్వాసము

1961 సెప్టెంబరు 11 నుంచి కెనరా బ్యాంకు

త్రివేండ్రం పర్మనెంట్ బ్యాంక్ లిమిటెడ్

వారి సెలెక్టెడ్ ఆస్తులను తీసుకొని సదరు బ్యాంకుకు దాని డిపాజిటర్ల యెడంగల పూర్తి బాధ్యతను స్వీకరించియున్నది.

దీనికిముందు దిగువ బ్యాంకులు, అనగా

బ్యాంక్ ఆఫ్ కేరళ లిమిటెడ్, తిరువేంద్రం.

సీసియా మిడ్‌లండ్ బ్యాంక్ లిమిటెడ్, అల్లెప్పె.

జి. రఘునాధ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్, హైద్రాబాద్.

ఈ మూడు, బ్యాంకింగ్ కంపెనీస్ ఆక్టు 45 వ సెక్షన్ క్రింద కెనరా బ్యాంక్ లిమిటెడ్‌లో విలీనమైనవి.

స్వల్పవిషయమైనప్పటికీ, మన దేశంలో బ్యాంకింగ్ పరిశ్రమను సుస్థిరపరచుటలో ఈ పాత్ర వహించుటకు కెనరాబ్యాంకు సంతోషిస్తున్నది. కెనరా బ్యాంకు ఈ మహత్తర కార్యమునంతను సాధించుటకు దానియందు ప్రజలకుగల విశ్వాసము, వారుచేస్తున్న నిరంతర సహాయ, సహకారములే కారణము.

ఈ విశ్వాసమునకు, నిరంతర సహాయ సహకారములకు కెనరాబ్యాంకు తన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఈసమయమున తనకృతజ్ఞతను తెలియజేస్తున్నది. విలీనమైన బ్యాంకులకొత్తడిపాజిటర్లకు, ఖాతాదారులకు, సిబ్బందికి కెనరా బ్యాంకు సంతోషపూర్వకంగా స్వాగతం చెబుతున్నది.

గొప్ప ఆస్తులతోను, నిర్దుష్టమైన సత్సాంప్రదాయంతోను, అనుభవ సంపదతోను, కెనరాబ్యాంకు తన నూతన ఖాతాదారులకు, దేశంలోను, విదేశాలలోను సర్వతోముఖమైన బ్యాంకింగ్ సర్వీసును ఇస్తుంది.

కెనరా బ్యాంక్ లిమిటెడ్

CANARA BANK LIMITED

(స్థాపితము : 1906)

-: ఇపుడు సర్వవ్యాపితమైన 115 బ్రాంచీలు :-

టైర్లు సులభంగా దొరకటంలేదు...



ఉన్నవే బాగా మన్ని ఆటిరావాలంటే టివిఎస్ వారిచే రీట్రెడ్ చేయించండి

సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

కుటుంబ శ్రేయస్సుకు తల్లివాడేది డాల్డా!

డాల్డా వనస్పతి-రుచికరమైన పంటకాలకు పెట్టింది పేరు

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

File Copy
... and Public ... Hyd A. P.

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 252
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : బుధవారం
13-9-1961

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

స్వాతంత్ర్యంకై సాహసం

బెర్లిన్, సెప్టెంబర్ 11— తూర్పు జర్మనీనుండి ఒక యువదంపతులు నేడు సాహసించి ఒక లారీ సహాయంతో సరిహద్దులోని కాంక్రీటు గోడను బ్రద్దలు కొట్టుకొని పశ్చిమ బెర్లిన్ లోనికివచ్చి చేరుకున్నారని పశ్చిమ బెర్లిన్ పోలీసులు తెలిపారు.

ఎగుమతి వ్యాపారంలో లాభం తగ్గిపోతున్నదని మంత్రి హెచ్చరిక

తగు ధరలకు సరుకు తయారీ అవసరం

ఎగుమతి లక్ష్యాలను నిర్ణయిస్తూ శాసనం చేసే సంకల్పం

ఢిల్లీ, సెప్టెంబరు 12— ఎగుమతి వ్యాపారంలో దేశానికి లాభం తగ్గిపోతున్నదనీ, 1959-60 మొదటి అర్ధ సం॥రంలో లాభం లోటు రూ. 32101 లక్షలుండగా, 1960—61 మొదటి అర్ధ సంవత్సరంలో రూ. 42737 లక్షలవరకూ లోటు పెరిగినదనీ వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఎగుమతుల అభివృద్ధి సలహా సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఎగుమతులు గత ఆరునెలలలో రూ. 31 కోట్లు పెరిగి కూడా విదేశీద్రవ్యం లోటు పెరుగుతున్నదని మంత్రి అన్నారు.

ఎగుమతుల అభివృద్ధికి మూడు మార్గాల ఆలోచనలో ఉన్నవని శ్రీ రెడ్డి వివరించారు.— తృతీయ ప్రణాళికలో ఎగుమతులు రూ 3700కు పెంచాలి. ప్రణాళికలో లక్ష్యించిన మొత్తం ఉత్పత్తి విధిగా జరిగితేనే ఇది సాధ్యం. తగుధరలకు, పోటీకి నిలిచే ధరలకు సరుకు తయారు చేయించి, ఎగుమతులకు ఆయత్తం చేయాలి. ఎగుమతి వ్యాపారాన్ని గురించి ...

ఇండొనీషియాకు రష్యా ఆయుధాలు

ఒక సైనిక పటాలానికి ఉచితంగా సరఫరా

జకార్తా, సెప్టెంబరు 11—ఇండొనీషియా సైన్యంలోని ఒక పదాతిదళ పటాలానికి కావలసిన సంపూర్ణ ఆయుధ సామగ్రిని ఉచితంగా ఇవ్వడానికి రష్యా వాగ్దానం చేసిందని ఇండొనీషియా రక్షణమంత్రి జనరల్ అబ్దుల్ హరిస్ నాసూషన్ నేడు ఇక్కడ వెల్లడించారు.

మామూలుగా ఇండొనీషియా సైన్యానికి కావలసిన ...

ఒక అణాకు 6.25 న. పైసలు

అలహాబాద్ హైకోర్టు నిర్ణయం

అలహాబాద్, సెప్టెంబరు 12— ఒక అణా 6.25 నయాపైసలకు సమానమని అలహాబాద్ హైకోర్టు నిర్ణయిస్తూ, నిన్న కాన్పూర్ వ్యాపారి దాఖలు చేసుకున్న "రిట్" అర్జీని కొట్టివేశారు.

దరఖాస్తుదారుడు తన అర్జీలో రూపాయకు అణాసంఖ్య విధించే అమ్మకం పన్నును 6.25 నయాపైసలకు సమానంగా ప్రకటిస్తూ 1958 లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన అమ్మకం పన్నుచట్టం సవరణ చెల్లదని ఆక్షేపించారు.

రూపాయకు 6.25 నయాపైసల చొప్పున అమ్మకం పన్ను చెల్లించమని వ్యాపారికి తాకీదు ఇచ్చారు. తనవద్ద అణాకు బదులు 6 నయాపైసలు చొప్పున మాత్రమే అమ్మకం పన్ను వసూలు చేయాలి కాని 6.25 న. పైసలు ... 800 ...

ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గోమరీ మూడువారాలపాటు కమ్యూనిస్టు చైనాలో పర్యటించడానికి వెళ్లారు. బ్రిటన్ పాలిస్తున్న ప్రాంతంనుంచి కమ్యూనిస్టు పాలిత ప్రాంతంలోకి వారు వెళ్తున్నప్పుడు బ్రిటిష్ సైనిక పోలీసు ఉద్యోగులు వారితో రక్షణకు వెళ్తున్నారు.

నర్మదానది వరదల్లో 37 మంది మృతి

బ్రోచ్ పట్టణంలో పడవల వాడకం: సూరత్‌లో నీటి సరఫరాకు దెబ్బ

బ్రోచ్, సెప్టెంబరు 12— వరదలలో ఉన్న నర్మదా నదిలో గోమలి దీవివద్ద ప్రాణ రక్షణ కార్యక్రమాలలో పాల్గొన్న నాటుపడవ నిన్న బోల్తా పడడం మూలాన కనీసం 30 మంది మరణించి ఉంటారని భావిస్తున్నారు.

వరదలు చుట్టుముట్టిన దీవినుండి 60 మందిని తీసుకొని వస్తుండిన ఆ పడవ ప్రవాహంలో కొట్టుకొని వచ్చిన ఒక చెట్టు మొద్దుతో ఢీకొనడంవల్ల బోల్తాపడినట్లు తెలుస్తున్నది. పడవలోని కొందరు చెట్టు మొద్దును పట్టుకొని కొంతసేపు నీటిలో తేలియాడ కలిగినందువల్ల మరి కొన్ని పడవల ద్వారా వారిని రక్షించగలిగారు.

మిగతా వివరాలు ఇంకా తెలియలేదు.

హోషంగాబాద్‌వద్ద 5 గురి మృతి

భోపాల్, సెప్టెంబరు 12—హోషంగాబాద్‌వద్ద నర్మదా తావా నదుల సంగమ ...

నర్మద వరదల్లో ఇద్దరిమృతి

... బర్మాని వద్ద నర్మదా నదిలో వరదలను చూడ ...

(మిగతా 2 వ పుటలో)

గిరిజనులకు ప్రత్యేక బ్లాకులు

రు. 25 కోట్ల ఖర్చుతో కేంద్రప్రభుత్వ ఆలోచన

ఢిల్లీ, సెప్టెంబరు 12—మూడో ప్రణాళిక క్రింద రు. 25 కోట్ల ఖర్చుతో గిరిజనులకోసం ప్రత్యేకంగా 450 బ్లాకులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

దేశంలోని మొత్తం గిరిజన జనాభా 250 లక్షలు యీ బ్లాకుల క్రిందికి వస్తారు. విద్య, గృహ వసతులు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పథకాలు కార్యక్రమాలను వేగంగా అమలు జరిపేందుకు యీ బ్లాకులు తలపెట్టారు. వ్యవసాయం, ఆరోగ్య వసతులు, రాకపోకల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇస్తారు.

... గ్రంథాల తయారీకి ఒక సంస్థ నెలకొల్పాలని సంకల్పించారు. ఇందు నిమిత్తం మూడో ప్రణాళికలో రు. 5 లక్షలు కేటాయించవచ్చు.

రోపెల్ స్మృతిచిహ్నం

... సెప్టెంబరు 12 ...

పోర్చుగల్ పోలీసు ముష్కరుల చేతుల్లో మరొక జాతీయవాది మృతి

బొంబాయి, సెప్టెంబరు 12— గత సైగాను తో పాటు అరెస్టుచేసిన మరొక గోవా జాతీయవాది బాబు గావోంకర్‌ను 5 రోజుల క్రిందట పోర్చుగల్ ప్రభుత్వ పోలీసులు చిత్రహింస పాలుచేసినందువల్ల ఆ గాయాలతో అతడు మరణించినట్లు కార్వార్‌లోని గోవా విముక్తి సహాయకపక్షం అధ్యక్షుడు శ్రీ యం. కె. కామత్ అందిన తంతివార్తల ద్వారా తెలుస్తున్నది. ... కామత్ చెప్పారు.

స్వర్గీయ గావోంకర్ అంకోలెంకు చెందిన జాతీయవాది.

మొజాంబిక్‌లో త్వరలో స్వాతంత్ర్య పోరాటం

... సెప్టెంబరు 10— ...

పంజాబీసుబా కోర్కె నిరాకరణపై విచారణ

ప్రభుత్వం సమ్మతించే అవకాశం లేదని ఢిల్లీ వర్గాల భావం

ఢిల్లీ, సెప్టెంబరు 12— పంజాబీ సుబా కోర్కెపై ప్రభుత్వం తీసుకున్న గట్టి వైఖరిలో సడలింపు ఉండబోదని విషయజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

...

(మిగతా 2 వ పేజీలో)

ప్రధాని నెహ్రూతో కాంగ్రెసు అధ్యక్షుని భేటీ

ఢిల్లీ, సెప్టెంబరు 12— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. ...

బాబూ జీ....



మన సహకార ఆరోగ్య పథకం కింద ఉచితంగా చికిత్స చేయించు దానికి మా అత్తగారిని తీసుకొచ్చాను. కానీ ఆమె పాశ్చాత్య ఔషధాలను ససేమిరా ముట్టనంటోంది!

జునాగఢ్ తుపానులో ఏడుగురి మృతి

అంధులో అయిదుగురు వరదలలో పోయారట

రాజ్‌కోట, సెప్టెంబరు 12— ...

2 రకాల ఆరోగ్య బీమా ప్రయోగ పథకాలు

హైదరాబాదు, సెప్టెంబరు 11— ...

100 ఉద్యోగాలకు 1500 మంది అభ్యర్థులు

అనంతపురం జిల్లాలో

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 12— జిల్లాలో చదువుకొన్నవారిలో కూడా నిరుద్యోగుల సంఖ్య మరీ ఎక్కువగా ఉన్నది. జిల్లా పరిషత్తులో గుమాస్తాలు, గ్రామ ద్యోగులు, చేతివృత్తుల పోడవున ఉద్యోగాలు 100 కి వచ్చిన దరఖాస్తులలో మొత్తం 1500 మంది దరఖాస్తుదార్లను మౌఖిక పరీక్షకు పిలిచారు.

ఆజాద్ కాశ్మీర్‌లో సైనిక సమీకరణ-వెట్టిచాకిరి

... సెప్టెంబరు 12— పాకిస్తాన్ ఆక్రమణ క్రింది కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తాన్ సైనిక దళాలను కేంద్రీకరిస్తున్నట్లు, విమానాశ్రయాల నిర్మాణానికి వెట్టి చాకిరి పద్ధతి ప్రవేశపెట్టినట్లు తెలుస్తున్నది.

...

యూరోప్ సమష్టి విపణిలో బ్రిటన్

చేరకుండా చేయడానికై కామన్వెల్తు దేశాల కృషి

అక్రా, సెప్టెంబరు 11— ...

కెన్నెడీ పర్యటన

... సెప్టెంబరు 11— ...

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగుతల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు తెలుగుదేశం కళలకు కాణాచి శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

కొండపల్లి సుబ్బరాయుడు(బద్వేలు)
జాడ కనబడుటలేదు

సుబ్బరాయుడూ!
నీవు ఇంటినుండి వెళ్ళిపోయినప్పటి నుండి మేము, నీ భార్య పిల్లలు నిద్రాహారములు వదలి ఏడుస్తున్నాము. నీ కొరకై బహుధా ప్రయత్నించినాము. నీవు వెంటనే ఇంటికి రావలసినది. నీ కోరిక నెరవేర్చుటకు మేము సిద్ధముగానున్నాము.
అమ్మానాన్నలు
సుబ్బమ్మ, రాజమ్మ.



మేము తయారు చేస్తున్నాము
* పి. ఎ. డొమెస్టిక్ హాట్‌వాటర్ బాయిలర్లు
* పి. ఎ. పేపర్ ఫ్లెక్సింగ్ మెషిన్లు
* పి. ఎ. పేపర్ డిస్ట్రిబ్యూటరు
* పి. ఎ. టయర్స్
* పి. ఎ. లాంగ్ కవర్లు
జె. బి. నార్టన్ అండ్ సన్స్ లిమిటెడ్
కలకత్తా—1. ఫోన్: 23—5101.

కావలెను
విజయవాడ డివిజనులో క్లాసు ఖాళీలు కలవు. ... 1—9—61 తేది నాటికి 58 సం. ... దరఖాస్తులను డివిజనల్ సూపరింటెండెంట్ పంపుకొనవచ్చును.
డివిజనల్ సూపరింటెండెంట్,
(సదరన్) రైల్వే, విజయవాడ.







16" ఎ. సి.
ఓరియంట్
ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్,
26 ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు — 1.
టెలిఫోన్: 4744 — 5415
టెలిగ్రాం: ORDIST

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో., గోపాలపురం
కుష్ఠు బొల్లి మేహము
ప్రత్యేక చికిత్స
బ్రాంచి: హైదరాబాదు — 3560

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ తదియ
1961 సెప్టెంబర్ 13, బుధవారం
శుద్ధ తదియ: ఉ. 11—46 గం. వరకు
హస్త సా. 7—19 గం. వరకు
వర్జ్యం: 49—18 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 13, బుధవారం

తారాసింగ్ హఠం

మంచి చెడ్డలతో నిమిత్తం లేకుండా తాను కోరే పంజాబీ సుబాను కేవలం హఠం చేసి సంపాదించడమే మాస్టర్ తారాసింగ్ పనిగా పెట్టుకున్నట్టు ఇటీవలి సంఘటనలు స్పష్టంగా ఋజువుచేశాయి.

అతడు కోరే పంజాబీసుబా పంజాబుకు, భారతదేశానికి, శిక్కులకు సైతం అరిష్టదాయకంగనుక అట్టిదాని నిర్మాణానికి తానంగీకరించలేనని ప్రధాని నెహ్రూ లోగడ పార్లమెంటులో ఉద్ఘాటించే ఉన్నారు. శిక్కులయెడ అపనమ్మకంతో తానీ నిర్ణయానికి వచ్చి ఉండలేదని స్పష్టంచేశారు. తమపట్ల విభేదబుద్ధి పాటించబడినట్టు శిక్కులు చేసే ఆరోపణలను విచారించడానికి అవసరమైతే ఒక కమిషన్‌ను నియోగించగలనన్నారు. ఇంతకంటే చేయగల దేమున్నది?

ప్రధాని నెహ్రూ బెల్‌గ్రేడ్ సభకు వెళ్లిన సమయంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ కమిషన్ నియామకాన్ని గురించి కొన్ని వివరాలు సూచిస్తూ నిష్పాక్షికతకు శిక్కులు సహితంగా దేశమంతటా ఆమోదించగల వారినే కమిషన్ సభ్యులుగా నియమించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బౌద్ధ భిక్షువు శ్రీ చమన్‌లాల్ ఈ విషయమై మాస్టర్ తారాసింగ్‌తో రాయబారాలుజరిపారు. తారాసింగ్ వెలువరించిన కొన్ని సమస్యలను సైతం తీర్చారు. కాని, ఇంత చేసినప్పటికీ ఆ కమిషన్ నియామకానికి ఆమోదించగల తెగువ మాస్టర్ తారాసింగ్‌కు లేకపోయింది.

కమిషన్ నియామకానికి అతడంగీకరించి ఉంటే, నిష్పాక్షికతకు పేరు మ్రోగిన యే రిటైర్డు హైకోర్టు జడ్జీలతోనో అది యేర్పాటై అకాలీల ఆరోపణలను న్యాయ సమ్మతంగా విచారించడానికి పూనుకొని ఉండేది. ఆ విచారణ ఫలితం అకాలీల వాదానికి అనుకూలంగా తేలవచ్చు, ప్రతికూలంగా తేలవచ్చు. మాస్టర్ తారాసింగ్ కోరేది అదికాదు. నూటికి నూరుపాళ్లూ తన కనుకూలంగా ఉండగల పరిష్కారమే అతనికి కావాలి. ఇది ఎలా పొసగుతుంది?

సవ్యమైన ఉపరాష్ట్రపతి ప్రతిపాదనను ఈ విధంగా త్రోసిపుచ్చి, మాస్టర్ తారాసింగ్ యేవేవో అసందర్భపు సూచనలు చేయడం మొదలు పెట్టారు. ఏ బ్రిటన్‌వంటి రాజ్యమో మిత్ర రాజ్య సమితిలో తమ సమస్య లేవనెత్తాలని ఒకసారి, ఈ వివాదాన్ని విచారించే మధ్యవర్తులలో రాజాజీ, జయప్రకాశ్, అశోక్‌మెహతా, అజయ్‌ఘోష్ లలో ఎవరో ఒక రుండాలని ఇంకొకసారి, అవిభక్త పంజాబుకు గవర్నరుగా ఉండిన సర్ జెంకిన్సునో లేక బ్రిటిష్ సివిలియన్ మూర్ అనే అతడో మధ్యవర్తిత్వం నెరపాలని వేరొకసారి. ఇవి ఎట్టి అసందర్భ ప్రతిపాదనలో వివరించడానికి వేరే వ్యాఖ్యానం అనవసరం.

పంజాబీ సుబా ప్రతిపాదనను సుతరామూ ఒప్పుకోడానికి వీలులేదన్న వాదాన్ని బలపరచడానికే యీ అవకతవక సూచనలు పనికివస్తాయి గాని మరెందుకూ ఉపకరించవు. ముప్పది రోజులనుంచీ నిరాహార దీక్షలో ఉండడమనే బలంతప్ప ఇంకే బలమూ ఇప్పుడతని వాదానికి లేదు. అయితే, ఆ బలంకూడా అతనికి ప్రతిగా అతనితోపాటు యోగిరాజ్ సూర్యదేవ్ పూనిన ఉపవాస దీక్షవల్ల రద్దయిపోతున్నది. ఇక ఎందుకు వృధాగా యీ దీక్ష సాగించడం?

ఏ దుర్వార్తలూ చెవినిబడకుండా యిప్పటికి నెలరోజులు గడిచాయి. మాస్టర్ తారాసింగ్ ఈ హఠమే యింకా కొనసాగిస్తే యిలాంటి పరిస్థితే ఉండదు. ప్రాణాలతో చెలగాటం మహానర్థదాయకం. మొండిపట్టుదల కొద్దీ యిప్పుడు ప్రాణాలు విడువ బూనడం ముందుముందు అనేకవిషమపరిణామాలకు దారితీస్తుంది. ఎదటివాదంలోని సహేతుకతనుగూడా గమనింప నేర్చి, మాస్టర్ తారాసింగ్ యిప్పటికైనా యీ ప్రాణాంతకమైన దీక్ష విరమిస్తే లోకం సంతోషిస్తుంది; శిక్కులకూ, భారతదేశానికీ మేలు కలుగుతుంది. ఆవేశపరుడైన మాస్టర్ తారాసింగ్ స్వతంత్రించి యీ పని చెయ్యలేడు గనుక, అతనిచుట్టూ ఉన్న అనుయాయుల్లో యీ వివేకోదయం కలగడం అవసరం.

ఉడుకుబోతుతనం కొద్దీ మాస్టర్ తారాసింగ్ రానురాను అనుచితప్రసంగాలు చాల చెయ్యడం జరుగుతూ ఉన్నది. మొగలాయిల కాలంనాటి శిక్కుల పోరాటాలను జ్ఞప్తికి తెస్తూ శిక్కులను దీర్ఘసమరానికి ప్రోత్సహిస్తున్నాడు. ప్రక్కన ఉన్న పాకిస్తాన్ యీ పరిస్థితిని తన దుష్ప్రచారానికి బాగా వినియోగించుకుంటున్నది. కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులు, స్వతంత్రపక్షీయులు మున్నగువారు సరేసరి, తమ స్వార్థానికి దీని నెంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకు ఉపయోగించుకోడానికి సిద్ధమౌతున్నారు. ఈ పరిస్థితిలో ముందు జరగవలసిన దేమిటి?

అకాలీశిక్కుల సమస్యలను పోగొట్టడానికి ప్రభుత్వం మరల హృదయపూర్వకంగా ఒక గట్టి ప్రయత్నం చెయ్యడం అవసరం. అట్లే అకాలీశిక్కులు కూడా తమ మొండివాదాన్ని విరమించి యితరవిధాల తమశ్రేయస్సుకు బాటలు దిద్దుకోడం ఆవశ్యకం. అందుకొరకే ఉభయత్రా యిప్పుడొక విశేషకృషి జరుగగలదని ఆశిస్తున్నాము.

దక్షిణాఫ్రికాకు గడ్డురోజులు వచ్చాయి

సమితి చర్చల విషయమై ఎరిక్‌లో ఆందోళన

పారిస్, సెప్టెంబరు 11—గతంలో ఎన్నడూ లేనంతటి పటుతర పద్ధతిలో ఆసియా ఆఫ్రికా దేశాలు, ఈ నెలలో ప్రారంభం కానున్న సమితి సర్వసభ్య సమావేశంలో దక్షిణాఫ్రికాపై తమ దాడిని కేంద్రీకరిస్తాయని దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి శ్రీ ఎరిక్‌లో నేడిక్కడ తెలియజేశారు.

న్యూయార్కుకు వెళ్లడానికై శ్రీ ఎరిక్‌లో నేడు లండన్ నుండి పారిస్‌కు వచ్చారు.

సమితిలో దక్షిణాఫ్రికా ప్రతినిధిగా తాను ఏడవసారి పాల్గొన బోతున్నానని చెబుతూ, ఈ సారి తాను చాలా తీవ్రతరమైన దాడిని ఎదుర్కొనవలసి ఉంటుందని అన్నారు.

"మా విధానాలను చాలా కటువుగా విమర్శించే ఆసియా ఆఫ్రికాదేశాల సంఖ్య చాలాఎక్కువగా పెరిగినందున మాపరిస్థితి నిజానికి చాలా క్లిష్టంగానే ఉంది. ఈ దేశాలు, కమ్యూనిస్టు దేశాలతోనూ, వారితో చేతులు కలిపే కొన్ని మధ్య అమెరికా దేశాలతోనూ కలిసి మూడింట రెండువంతుల సంఖ్యా బలంతో సమితిని చాలావరకు తమ అదుపులో ఉంచుకోగలవు". అని కూడా శ్రీ ఎరిక్‌లో తన భీతిని వెల్లడించారు.

ఈ పరిస్థితిని చాలా "దురదృష్టకరమైనదిగా" వర్ణిస్తూ, ఇప్పటికే తాము పాశ్చాత్యుల పక్షంలోనే ఉన్నప్పటికీ, కొన్ని పాశ్చాత్యదేశాలు కూడా ఆసియా ఆఫ్రికాదేశాలతో ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన 26 ఆఫ్రికా దేశాలతో తాను వాణిజ్య సంబంధాలను నిలబెట్టుకోడానికై దక్షిణాఫ్రికా విధానాలను బలపరచడానికి తటపటాయిస్తున్నాయని అన్నారు.

"అయితే పాశ్చాత్య విధానాలకు సంబంధించిన చర్చలు వచ్చినప్పుడు మా ఒక్క ఓటు ఎంత ఉపయోగకరమైనదో ఈ పాశ్చాత్య దేశాలు తెలుసుకోగలవు". అని కూడా అన్నారు.

ఉపాధ్యాయుల స్వల్ప కాలిక శిక్షణ ఏర్పాట్లు

రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు విద్యామంత్రి విజ్ఞప్తి

కర్నూలు, సెప్టెంబరు 12— స్వల్ప కాలంలో హెచ్చుమంది ఉపాధ్యాయులకు శిక్షణ గరిపేందుకై స్వల్పకాలిక ఉపాధ్యాయ శిక్షణ వసతులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్రంలోని 3 విశ్వవిద్యాలయాలు త్వరగా ఒక కార్యక్రమాన్ని అమలుజరపాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అన్నారు.

కర్నూలులో నిర్మించిన ప్రభుత్వ శిక్షణ కళాశాల భవనాలకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ పట్టాభిరామారావు ఇట్లా అన్నారు:— భవిష్యత్తులో ఉపాధ్యాయుల అవసరాలను తీర్చటానికి అవసరమైనన్ని శిక్షణ కళాశాలలు లేవు. కావున భవిష్యత్తు అవసరాలు తీరే విధంగా విశ్వవిద్యాలయాలు స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. శిక్షణ కళాశాలల 50 శాతం సీట్లను మహిళలకు ప్రత్యేకించటం న్యాయంగానే వుంది. ఈ వసతికి తగ్గట్లుగా మహిళలు హెచ్చుగా దరఖాస్తుచేస్తారా? లేదా? అన్న విషయం అనుమానంగా వుంది. తృతీయ ప్రణాళికాకాలంలో ఉపాధ్యాయులకు హెచ్చు వేతనాలు, అదనపు సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇంతేకాకుండా యోగ్యమైన విద్యార్థులకు యస్. యస్. యల్. సి. వరకు ఉచితంగానే బోధనవసతులు కల్పించటం జరుగగలదు.

ముగ్గురు ప్రధాన నాయకులు

కర్నూలులో నిర్మించిన ప్రభుత్వ శిక్షణ కళాశాల భవనాలకు రూ. 8½ లక్షలు ఖర్చు అయినవి. నియమితకాలంలోనే పని పూర్తిచేశారు. ఈ భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య శంకుస్థాపన చేశారు.

మంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇంకా ఇట్లా అన్నారు:—నేను బెంగుళూరు కాంగ్రెసు మహాసభలకు వెళ్లినపుడు ఇద్దరు విదేశీ మిత్రులతో కలుసుకోవటం తటస్థించింది. భారతదేశంలో ప్రధాన నాయకులైన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూలను తాము కలుసుకోవటం జరిగిందనీ, మూడవ నాయకుడైన ప్రథమ హరిజన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను కలుసుకోవాలని అభిలషిస్తున్నామనీ వారు కోరారు. జాతీయ ప్రధాన నాయకులలో ఒకరైన శ్రీ సంజీవయ్య ఈ ప్రాంతానికి చెందినవారుగా వున్నందున మీరందరూ గర్వించదగినవిషయం.

రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ బుల్లెయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. ప్రస్తుతం ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులందరికీ అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయనున్నామనీ, ఉస్మానియా కళాశాలకు అనుబంధంగా రూ. 2 లక్షల 80 వేల ఖర్చుతో ఒక విద్యార్థి వసతి గృహాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం సమ్మతించిందనీ, ఈ వసతి గృహంలో 120 మంది విద్యార్థులకు వసతి కల్పించటం జరుగుతుందనీ అన్నారు. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ బి. బి. రావు వందన సమర్పణ చేశారు.

విశ్వంభర శాస్త్రి గౌర్ నిరాహార దీక్ష

హిందూమహాసభ నాయకుని విజ్ఞప్తి

వారణాసి, సెప్టెంబరు 13—అఖిల భారత హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ బిషెన్ చంద్‌సేత్ నిన్న కలకత్తానుండి యిక్కడికి వచ్చి నిరాహారదీక్ష సాగిస్తున్న అఖిల భారత సంస్కృత విద్యార్థుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ విశ్వంభర్‌శాస్త్రిగౌర్‌ను కలుసుకున్నారు.

శ్రీ గౌర్ కోర్కెను సమర్థిస్తూ, విద్యార్థి నాయకుడు 12 రోజులనుండి నిరాహారదీక్ష సాగిస్తున్నప్పటికీ ప్రధాని నెహ్రూకాని విదేశాంగమంత్రికాని ఆ కోర్కెను గూర్చి పట్టించుకోనందుకు శ్రీ సేత్ విచారం ప్రకటించారు.

ఏ రాష్ట్రాన్నికూడా భాష లేదా మతం ఆధారంగా మళ్ళీ విభజించరని హామీ యిచ్చి శ్రీ గౌర్ ప్రాణాలు కాపాడవలసిందిగా దేశీయాంగమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ములుగువిద్యార్థులసమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 12—వరంగల్లు జిల్లాలోని ములుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా ప్రధానోపాధ్యాయుని నియమించిన ఫలితంగా విద్యార్థులు గత శుక్రవారంనుండీ సమ్మె చేస్తున్నారు. ఈ నూతన ప్రధానోపాధ్యాయుని నియామక ఉత్తర్వులు రద్దుకానిదే తరగతులకు హాజరుకామని విద్యార్థులు చెబుతున్నారు.

సోవియట్ దౌత్యాలయంలో మంటలపై దర్యాప్తు

వాషింగ్టన్, సెప్టెంబరు 11—ఇక్కడి సోవియట్ దౌత్య కార్యాలయంలో మొన్న రాత్రి మంటలు బయలుదేరినందుకు ఎవరో దొంగలు ఈ చర్యకు పూనుకొన్నట్లు సోవియట్ దౌత్యోద్యోగి మైకేల్ స్మిర్నోవ్‌స్కీ చేసిన ఆరోపణపై ప్రభుత్వ కార్యదర్శి డీన్‌రస్క్ నిన్న దర్యాప్తు చేయవలసిందిగా పోలీసులకు ఉత్తరువు చేశారు.

ఈ కార్యాలయం మేడపై మూడవ అంతస్థులో ఉన్నది. అమెరికాలో సోవియట్ రాయబారి మైకేల్ మెన్షికోవ్ ప్రస్తుతం రష్యాలో విశ్రాంతి తీసుకొంటూవున్నారు. ఆయన అధీనంలో కార్యాలయంలో ఉండే కొన్ని పత్రాలు కాలిపోవటమో, నాశనమవటమో జరిగిందని అనధికార వార్తలు సూచిస్తున్నవి.

మినగలూరు స్త్రీ హత్యానేరం

ముద్దాయిలకు కఠిన శిక్ష

నెల్లూరు, సెప్టెంబరు 12—మినగలూరు స్త్రీ హత్యానేరంలో ముద్దాయిలు కొండ్లపూడి కృష్ణారెడ్డి, అతని సోదరుడు రామచంద్రారెడ్డిలకు సెషన్సు న్యాయమూర్తి శ్రీ సామి ఉద్దీన్ మహమద్ తీర్పు యిచ్చారు.

పోలీసుల కథనం: కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి తమ చెల్లెలు మంగలూరి సుబ్బమ్మ భర్తను వదిలిపెట్టి అవినీతిగా జీవిస్తున్నదని జూన్ 9 న కర్రలతో మోది ఇంటిలోపల మెడకు ఉరిపోసి చంపినారు.

ముద్దాయిలు హత్య చేసినట్లు ఋజువు కాలేదని న్యాయమూర్తి వారికి మూడేసి నెలలు కఠిన శిక్షమాత్రం విధించారు.

పోలీసుల తరపున ప్రభుత్వ న్యాయవాది శ్రీ జి. సారంగపాణి, ముద్దాయిల తరపున శ్రీ సి. శ్రీనివాసులు వాదించారు.

గయానా పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో భారత వనిత

జార్జిటౌన్, సెప్టెంబరు 12—నూతన రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు చేసిన బ్రిటిష్ గయానా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోని ముగ్గురు సభ్యులలో భారత జాతీయురాలైన శ్రీమతి ఎవెలిన్ రేమన్ కూడా ఉన్నదని తెలుస్తోంది.

శ్రీమతి రేమన్ జార్జిటౌన్ నగర మండలిలో సభ్యురాలు.

చైనాకు జపాన్ ప్రతినిధి వర్గం

పెకింగ్, సెప్టెంబరు 11—శ్రీ తాయ్ చి ఉజాకి నాయకత్వం క్రింద వచ్చిన జపాన్ స్థానికసంస్థల ప్రతినిధి వర్గానికి నేడు పెకింగ్‌లో చైనా ఉప ప్రధాని శ్రీ చెన్‌యీ స్వాగత మిచ్చారు.

3 వ ప్రణాళికలో నూనె విత్తుల అభివృద్ధి పథకాలు

హైదరాబాదు, సెప్టెంబరు 11—తృతీయ ప్రణాళికలో నూనె విత్తుల అభివృద్ధి పథకాలను గురించి కేంద్ర నూనె విత్తుల అభివృద్ధి మండలిలో చర్చలు జరుగనున్నవి. ఈ సమావేశ చర్చనీయాంశాలలో వేరుశనగ ప్రాథమిక కార్యక్రమం కూడా చర్చించారు. రాబోవు కేంద్ర సంఘ సమావేశం సెప్టెంబరు 12 నుండి 15 వరకు జరుగుతుంది. ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. యం. గాంధీ అధ్యక్షత వహిస్తారు.

చర్చనీయాంశాలలో 100 కార్యక్రమాలు వున్నవి. ఈ అంశాలన్నింటిపై క్షుణ్ణంగా పరిశీలించేందుకు కొన్ని ఉపసంఘాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు.

పెతిక్ లారెన్స్ మరణం

భారతదేశంపై మాజీ మంత్రి

లండన్, సెప్టెంబరు 12—పూర్వం బ్రిటన్ ప్రభుత్వంలో భారత—బర్మా వ్యవహారాల మంత్రిగా పనిచేసిన లార్డ్ పెతిక్ లారెన్స్ నిన్న రాత్రి ఆసుపత్రిలో మరణించారు. శ్రీ పెతిక్ లారెన్స్ మంత్రిగా ఉండగా 1946 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ప్రస్తుతం వారి వయస్సు 89 ఏళ్ళు.

భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే విషయమై సంప్రదించడానికి బ్రిటన్ ప్రభుత్వం నియమించిన బృందానికి శ్రీ పెతిక్ లారెన్స్ నాయకుడుగా వ్యవహరించారు. బ్రిటన్ లేబర్ పార్టీలో శ్రీ లారెన్స్ చాలా పురాతన సభ్యుడు.

దక్షిణాఫ్రికా యుద్ధాలలో బ్రిటన్ పాల్గొనడం పట్ల నిరసన తెలియజేస్తూ శ్రీ లారెన్స్ 1900 సంవత్సరంలో పార్లమెంటుకు అభ్యర్థిత్వాన్ని వదులుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం భారత వ్యవహారాల మంత్రిగా నియుక్తులై, 1947 వరకూ ఆ పదవిని నిర్వహించారు.

1945 లో భారత కార్మిక ప్రతినిధులకు లేబర్ పార్టీ మహాసభలో స్వాగతమిస్తూ, భారతదేశానికి స్వాతంత్ర్యం లేకపోతే, ప్రపంచానికి స్వాతంత్ర్యం లేదు అని శ్రీ లారెన్స్ ప్రకటించారు.

స్త్రీల హక్కులకై శ్రీ లారెన్స్ చేసిన కృషి అద్వితీయమైనది. శ్రీమతి లారెన్స్ పేరు 'పెతిక్'—ఆ పేరును శ్రీ లారెన్స్ ధరించారు. వారి వివాహం 1901 లో జరిగింది. ఆమె 1954 లో మరణించినది. అయితే 1957 లో శ్రీమతి డన్‌కన్ మెక్కాంబీని పెళ్లి చేసుకున్నారు.

బస్తర్‌నుండి విశాఖకు కొత్త రైలుమార్గం

జపాన్ ఇనుము ఎగుమతికై వేస్తారని కట్జూ వెల్లడి

భోపాల్, సెప్టెంబరు 12—భారతదేశంలో కల్లా ప్రశస్తమైన ఇనుపరాయి (ఖనిజం) మధ్య ప్రదేశ్‌లో అటవిక ప్రాంతమైన బస్తర్ జిల్లాలో లభిస్తుందని జపాన్ ఖనిజవేత్తలు నిర్ణయించారనీ, ఈ ఇనుపరాయిని జపాన్‌కు ఎగుమతి చేయగలందుకై మధ్యప్రదేశ్‌నుండి విశాఖపట్టణం రేవు వరకు 400 మైళ్ల రైలు మార్గం త్వరలో నిర్మించనున్నారని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి డా: కట్జూ ప్రభుత్వ హమీదియా ఉన్నత కళాశాల ప్రణాళిక వారోత్సవ ప్రారంభంలో వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లో జలవిద్యుత్ సౌకర్యాలు ఏర్పడితే పరిశ్రమలకు గొప్ప ఆస్కారం ఉంటుదన్నారు.

సూర్యదేవ్‌కు దగ్గు ఆరాటం

కొద్దిగా మతి విభ్రమం

అమృతసర్, సెప్టెంబరు 12—29 రోజులుగా పోటీ ఉపవాస వ్రతం సాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ క్రిందటి రాత్రి అంతా ఆరాటంలో గడిపినట్లు, దగ్గువల్ల కన్ను మూయలేక పోయారని నేటి వైద్య ప్రకటనలో వివరించారు. గుండెలో పొత్తికడుపులో నొప్పి అలాగే ఉందని, మోకాళ్ల వరకు దేహం మొద్దుబారిపోతున్నదని కూడా పేర్కొన్నారు.

మొత్తంమీద ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలియచేశారు.

నిన్న సూర్యదేవ్‌ను పరీక్షించిన ప్రభుత్వ వైద్యుల జట్టు ఒక ప్రకటనలో ఆయన నాలుకపై తెల్లటి కప్పు, వణకడం, కొద్దిగా మతివిభ్రమం, నాడివేగంలో కొంత పెరుగుదల మినహా యితరంగా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నట్లు వివరించారు.

ఆరోగ్యం కోలుకోవడానికి సలహాలు కూడా ఇచ్చారు.

నిన్న మాస్టర్ తారాసింగ్‌ను పరీక్షించిన వైద్యులు ఒక ప్రకటనచేస్తూ ఆయన నిరాహారదీక్షను ఉపక్రమించి గడిచినప్పటికీ ఏ క్షణంలోనైనా హఠాత్తుగా విషమ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

తిరుపతిలో ఆకాశవాణి కేంద్రం

రేడియోవారి సమాధానం

తిరుపతి, సెప్టెంబరు 12—ఆకాశవాణి సదుపాయాల విస్తరణ పథకం క్రింద ప్రస్తుతం పున: ప్రసార కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నారని ఆలిండియా రేడియో తిరుపతి పురపాలక సంఘానికి తెలిపినది.

సాంస్కృతికంగా, విద్యావిషయికంగా పట్టణ ప్రాముఖ్యాన్నిబట్టి ఇక్కడ ఆకాశవాణి కేంద్రాన్ని నెలకొల్పాలని పురపాలక సంఘం చేసిన విజ్ఞప్తికి సమాధానం చెప్తుతూ సాంస్కృతిక, తదితర కారణాలవల్ల కాక సాంకేతిక సౌకర్యాలు, అవసరాలు ప్రాతిపదికగా ఆకాశవాణి కేంద్రాల స్థాపన జరుగుతుందని కూడా ఆలిండియా రేడియోవారు తెలిపారు.

సెప్టెంబరు 13 న పించన్ బట్వాడా

హైదరాబాదు, సెప్టెంబరు 12—పింఛనులు సెప్టెంబరు 14 న బట్వాడా కావలసి వుండేది. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు 14 ఐచ్ఛిక సెలవుగా ప్రకటించివున్నందున సెప్టెంబరు 13 న పింఛను బట్వాడా చేస్తారని తెలుస్తూవుంది.

నర్మదానది వరద

(1 వ పేజీ తరువాయి)

పోయిన ఇద్దరు ప్రమాదవశాత్తు ప్రవాహంలో కొట్టుకొనిపోయినట్లు అధికారుల నివేదిక ద్వారా తెలుస్తున్నది.

బర్మాని సమీపంలో నర్మదా నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన యింకా వరదలో మునిగిపోయి ఉన్నది.

గత శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో 2 నదుల సంగమంలోకి ఒక బస్సు దొర్లడంవల్ల కొట్టుకొనిపోయిన 14 గురు ప్రయాణీకులలో ఒక్కరిశవం కూడా కనుపించలేదు. వీరితో బస్సు యజమాని కూడా ఉన్నారు.

బొంబాయి—ఆగ్రా జాతీయ రహదారిపై ఉన్న నర్మదా నది వంతెనమీద యింకా వరదనీరు ప్రవహిస్తున్నది. ఈ వంతెనకు సమీపంలో 12 యిండ్లు కొట్టుకొనిపోయినవి.

తపతినది వరద తగ్గుదల

సూరత్, సెప్టెంబరు 12—నిన్న ఉదయం వరకు 24 గంటలలో 16 అడుగులు పెరిగిన తపతి నది వరదమట్టం నిన్న రాత్రికి 3 అడుగులు తగ్గింది.

బ్రోచ్‌వద్ద నర్మదానది వరదల మూలంగా 20 గ్రామాలకు అపారమైన నష్టం కలిగినట్లు బ్రోచ్ జిల్లా కలెక్టరు చెప్పారు. బ్రోచ్ పట్టణంలోని పల్లపు ప్రాంతాలు జలమయమైనట్లు, పట్టణంలో ఒకచోటి నుండి మరొకచోటికి వెళ్లేందుకు పడవలు ఉపయోగిస్తున్నారని కూడా తెలియచేశారు.

వరదల మూలంగా సూరత్‌లో నీటి సరఫరాకు, కూరగాయలు, పాలు సరఫరాకు విఘాతం కలిగింది. గుజరాత్ విద్యామంత్రి పట్టణంలో నష్టపడిన ప్రాంతాలను చూచి పోయారు.

నర్మదానది వరదలవల్ల ప్రమాదం సంభవించగల ప్రాంతాలనుండి ప్రజలను ఖాళీ చేయిస్తున్నట్లు అహమ్మదాబాద్ వార్త.

తిరుపతి యాత్రికులకు వైద్య వసతులు

బ్రహ్మోత్సవాలలో

తిరుపతి, సెప్టెంబరు 12—సెప్టెంబర 12 నుంచి సెప్టెంబరు 22 వరకు ఇక్కడ బ్రహ్మోత్సవాలు జరిగే రోజులలో యాత్రికులకు అదనపు వైద్యవసతులు కల్పించే నిమిత్తం తిరుమల సమాచార కార్యాలయం వద్ద ఒక తాత్కాలిక వైద్యాలయాన్ని నెలకొల్పుతారు. ఆయుర్వేద వైద్యులు డా: బి. డి. శర్మ, డా: (కుమారి) అంజనీదేవి ఆ వైద్యాలయంలో వైద్యులుగాను ఆస్థానం ప్రత్యేకోద్యోగి శ్రీ రాయ్ రామచందర్ నియమించారు. అని దేవస్థాన కార్యాచరణోద్యోగి శ్రీ పి. అన్నారావు ప్రకటించారు.

ఆంధ్ర ప్రభుత్వం ఇక్కడి పెద్దపేర్ల చావడి వీధిలో పురపాలక కార్యాలయంవద్ద ఒక ఆయుర్వేద వైద్యాలయాన్ని నిర్వహిస్తున్నది. (మ.వి)

ఆహా ఓహో

బెల్‌గ్రేడ్‌లో ఫస్టుగ్రేడు నాయకులు..

బెల్‌గ్రేడులో "హేమా హేమీ"లంతా చేరారు... తటస్థ రాజ్యాల ప్రతినిధులు వీరంతా ... దేనికి? ...

అటు అమెరికా, ఇటు రష్యా ... తపిసునంగిన మారులలాగా ప్రపంచంమీదకు అణ్వాస్త్రాలను ప్రయోగించాలనిచూస్తున్న తరుణ మిది. 'శాంతి శాంతి' అంటూనే రష్యా మారణాస్త్రాలను వదులుతోంది...

బెల్‌గ్రేడులో చేరిన 'ఫస్టుగ్రేడ్' నాయకులందరూ అలాటి ప్రయోగాల్ని నిషేధించాలని ఎంతో పట్టుపట్టారు. అవిధంగా తీర్మానించేశారు... అదేం విచిత్రమో చేసినరోజునే, చెప్పకుండా రష్యా ఒక అస్త్రాన్ని ప్రయోగించింది. అక్కడితో నాయకులుగుండెలు బల్బుల్లాగా పగిలి, ముక్కలు ఎగిరి తలోమూలా పడ్డాయి.

ఇదేమిటి? ఇంతమంది యిక్కడ చేరి "వద్దు" అంటూంటే 'కోన్‌కిస్కా' అన్నట్టుగా కృశ్చెవ్ పేల్చాల్సిన టపాకాయ పేల్చి వూరుకొన్నాడు. తేల్చవలసిన సారాంశ మేమిటో తెలియక.. సభ్యులందరు కుర్చీలలోనే విగిరిపడ్డారు.

అలస్యమైనా అదే త్రోవన....

పైగా 'మేం నీళ్లల్లోకి పేల్చాం ... దీనివల్ల ఎవరికీ నష్టం వుండదు' పొమ్మంటాడు కృశ్చెవ్ గారు.

'పేల్చడమంటూ వస్తే మేం మాత్రం గారుకొంటామా? మాదగ్గిర సరుకు లేకనా అంటించి వదిలే సాహసం లేకనా వాళ్లు నీళ్లల్లో వదిలితే మేం భూమిలో వదులుతాం' అంటున్నాడు కెన్నెడీ మహాశయుడు. మొత్తానికి రష్యా ఏదిచేస్తే అది కొంచెం వెనకా ముందుగా చెయ్యడమనే అలవాటొకటి అమెరికాకు వుంది.

వాళ్లు ఆకాశంలోకి కుక్కని పంపితే... కొంచెం ఆలస్యంగా వీళ్లు కోతిని పంపారు... వాళ్లు రెండో కుక్కని పంపితే వీళ్లు ఇంకో కోతిని పంపారు. అది తిరిగివచ్చి పరమపదించిందల్లే వుంది... ఇలా ఏదో కొంచెం వెనకాముందుగా రష్యాతో పోటీకి లొట్టలువేస్తూనే వున్నారు.

వాళ్లు గగారిన్‌ని ఆకాశంలోకి పంపారని తెలిసింది... ఇక పంతం పూరుకొని లాభంలేదని, అమెరికను లోకాయన్ని 'కాస్త పైకి వెళ్లిరావయ్యా! మా పరువు కాపాడవయ్యా' అని బ్రతిమాలి పంపారు. ఇతగాడు గగారిన్ అంత ఎత్తు వెళ్లలేదనుకొండి... అయినా ఎగరడం ప్రాధాన్యం గదా ... ఎత్తుమాటతర్వాత చూసుకోవచ్చు...

మొత్తానికి అమెరికా కూడా 'ఎగిరిన జాబితాలో పడింది.' పరిస్థితి ప్రధానంగాని పరిణామం ప్రధానంకాదుగదా! ...

ఎంత వున్నా నత్తి నత్తే:

'మేము ఎగరగల మనిపించుకొంది' అంత ... ఏం కావాలి! ఉదాహరణకు చెప్తాడు ... కొంచెం నత్తివున్నవాణ్ని నత్తివాడే అంటారు...

... రజను ఆట్టే గాలిలో కలవలేదని — అందువల్ల మానవజాతికి అట్టే ప్రమాదం వుండదని ఒక శాస్త్రజ్ఞుడు ప్రకటించాడు. "అసలు మేం మా అస్త్రాలయాలను, మా పరిశోధనాలయాల్లోనో, లేక భూగర్భంలోనో ప్రయోగిస్తాం—మరేం ఫర్వాలేదు" అంటున్నారు వారు.

ఈ ఇరువురు నాయకులు కొంచెం తగ్గి ...

అవగాహన : ఆశ్చర్యకరమైన ...

—రావూరు



"కాస్త పైకి వెళ్లిరావయ్యా...."

కాంగ్రెసు పరిశీలకుల నివేదికలలో జాప్యం

సేవచేసిన శాసనసభ్యులకు ఆటంకం ఉండదట

హైదరాబాదు, సెప్టెంబరు 12—కాంగ్రెసు అభ్యర్థులకు టికెట్లు మంజూరుచేసే విషయమై జిల్లా పరిశీలకులు ఇంతవరకూ తమ నివేదికలు రాష్ట్ర సంఘానికి పంపనందున రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సమావేశాలు నామమాత్రమేననీ, తమ నియోజక వర్గాలలో హెచ్చుగా సేవ చేసిన శాసనసభ్యులకు ఏవిధమైన అడ్డంకులు వుండవనీ తెలుస్తూ వుంది.

జిల్లా కాంగ్రెసు పరిశీలకుల నివేదికలు ఇంతవరకూ రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి అందనందున రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ సమావేశం నామమాత్రంగానే వుంటుందని అంటున్నారు. ఈ నామమాత్రపు సమావేశంలో భారత కాంగ్రెసు ప్రతినిధులు కూడా పాల్గొనటంలేదని రాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు తెలియజేశారు.

కాంగ్రెసు టికెట్లకై దరఖాస్తులు చేసుకున్న వారందరూ చాలామంది తమ అనుయాయులతో హైదరాబాదులో త్రిష్ట వేసుకొనివున్నారు. కాంగ్రెసు అభ్యర్థులతో శాసన సభ్యుల నివాస భవనాలు క్రిక్కిరిసి పోయినవి. చాలామంది అభ్యర్థులు రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ సభ్యుల నివాస గృహాలముందు గుమిగూడుతున్నారు.

ఇదివరకు శాసనసభ్యులుగా వుంటూ తమ తమ నియోజక వర్గాలలో హెచ్చుగా ప్రజా సేవ చేసినవారికి తిరిగి కాంగ్రెసు టికెట్లు మంజూరుచేయటంలో ఏలాటి ఆటంకం వుండదని నాయకులు చెబుతున్నట్లు తెలుస్తూవుంది. శాసనసభకు పోటీ చేస్తున్న అభ్యర్థుల విషయంలో ప్రజాభిప్రాయాన్ని హెచ్చుగా పాటిస్తారనీ, లోక్‌సభ స్థానాలకు పోటీ చేయనున్న అభ్యర్థుల విషయంలో అభ్యర్థి అర్హతలు, వారి యోగ్యతలు, కృషి ప్రధానంగా తీసుకుంటారనీ తెలుస్తూవుంది.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం 3 లోక్‌సభ స్థానాలకు, 47 శాసనసభ నియోజక వర్గాలకు ఇదివరకూ తమ నిర్ణయాలను కేంద్ర సంఘానికి పంపటం జరిగింది. ఇంకా 43 లోక్‌సభ నియోజక వర్గాలకు, 253 శాసనసభ స్థానాలకు తమ సిఫార్సులు తెలియజేయవలసి వుంది.

అమెరికా విద్యార్థిపై గూఢచార నేరం

రష్యా ఆరోపణ నిజం కాదని అమెరికా వాదం

వాషింగ్టన్, సెప్టెంబరు 11—గూఢచార నేరానికిగాను రష్యాలో ఎనిమిది సంవత్సరాల కారాగారవాసశిక్షను పొందిన అమెరికా విద్యార్థి, 22 సంవత్సరాల వయస్సుగల మార్విన్ విలియం మెకినెన్, తాను రష్యాలోని ఫోటోగ్రాపులకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించి ప్రవర్తించినమాట వాస్తవమేనని మాస్కోలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగులకు తెలియజేశాడు.

ఈ వార్తను నేడు వాషింగ్టన్‌లో ప్రకటించారు. మాస్కోలోని అమెరికా కాన్సులర్ విభాగం ముఖ్యోద్యోగి శ్రీ జోసెఫ్‌నోర్‌బరీ రష్యా ఉద్యోగుల సమక్షంలో మార్విన్ విలియం మెకినెన్‌ను కలుసుకున్నారనీ, ఆ సందర్భంలో మెకినెన్ తాను తెలియక ఈ నేరాన్ని చేశాననీ, ఈ నిబంధనలను గురించి తనకు ఎవరూ చెప్పలేదని అన్నాడనీ వాషింగ్టన్‌లోని అమెరికా రాజకీయ సంబంధాల శాఖోద్యోగి శ్రీ జోసెఫ్‌రీప్ తెలియజేశారు.

మెకినెన్‌ను జూలై 27 న అరెస్టు చేసిన రష్యా ఉద్యోగులు, ఈ విషయాన్ని చాలా ఆలస్యంగా అమెరికా రాయబార కార్యాలయానికి తెలియజేశారనీ, ఈ విషయమై అమెరికా రష్యాకు తన నిరసనను తెలియజేస్తుందనీ శ్రీ రీప్ అన్నారు.

మాకినెన్‌తాను నిర్దోషినని చేసుకున్న అప్పీలును త్వరగా విచారించాలని కూడా అమెరికా ప్రభుత్వం రష్యాను కోరుతుందని అన్నారు.

కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశం

అక్రా, సెప్టెంబరు 12—నేడిక్కడ ప్రారంభం కానున్న కామన్వెల్తు దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో వీరికి ఘనా ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. డి. గోకా, భారత రాయబారి శ్రీ ఖూబ్‌చంద్ స్వాగత మిచ్చారు.

యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్ చేరే విషయమై క్రితంలో జరిగిన కామన్వెల్తు దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో చర్చించడం జరిగిందనీ, ఆ సమస్యను ఈ సమావేశంలో పూర్తిగా పరిష్కరించడం జరిగిందనీ శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియ జేశారు.

ప్రస్తుతం జరుగనున్న సమావేశంలో చర్చకు తీసుకురావడానికై భారతదేశానికి ఏలాటి ప్రత్యేకమైన ప్రతిపాదన లేదని అన్నారు.

కామన్వెల్తులోని ఆఫ్రికా దేశాలకు కామన్వెల్తు పథకం క్రిందచేసే సహాయాన్ని గురించి ప్రసంగిస్తూ, ఇకముందు చేయవలసిన కార్యక్రమాన్ని గురించి చర్చించడానికి పూర్వం, ఇంతవరకూ చేసిందేమిటో పరిశీలించడం ముఖ్యమని అన్నారు.

సమితిలో మంగోలియా సభ్యత్వం సమస్య

కొమింటాంగ్ చైనా వీటో ప్రయోగిస్తుందట

తాయ్‌పే, సెప్టెంబరు 12—మంగోలియా సమితిలో సభ్యత్వం లభించకుండా చేయడానికై తమ దేశం యథాశక్తిని కృషి చేస్తుందనీ, చివరకు వీటో అధికారాన్ని ఉపయోగించడానికి కూడా వెనుదీయదనీ కొమింటాంగ్ చైనా విదేశాంగ మంత్రి శ్రీ షెన్‌చాంగ్ హువాన్ నే డిక్కడ ప్రకటించారు.

సమితిలో మారిటేనియా సభ్యత్వం సమస్యను మంగోలియా సభ్యత్వం సమస్యతో ముడి పెట్టడానికై రష్యా ప్రయత్నిస్తున్నదనీ, అట్టి ప్రయత్నాన్ని తాము కొనసాగ నివ్వమనీ, ఈ రెండుదేశాల సమస్యలనూ విడివిడిగా చేసి పరిశీలించవలసిందనీ అన్నారు.

సమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వం విషయమై ప్రసంగిస్తూ, ఈ విషయంలో స్వేచ్ఛా ప్రపంచదేశాలు తమను బలపరుస్తాయనీ, తమకే విజయం చేకూరుతుందనీ తాము ఆశిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్ర స్థాయిలో కాంగ్రెసు అభ్యర్థుల పరిశీలన

ప్రాథమిక పరిశీలన తర్వాత ఎన్నికల సంఘానికి సమర్పణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11—రాబోవు జాతీయ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఒక్కొక్క నియోజకవర్గానికి హెచ్చుమంది అభ్యర్థులు టికెట్లకై దరఖాస్తు చేసి వున్నందున, ప్రథమంలో ఉభయ వర్గాల నాయకులైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అభ్యర్థుల జాబితాను పరిశీలించి యోగ్యతగల అభ్యర్థుల జాబితా నొకదానిని రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి సమర్పించాలని తీర్మానించుకున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సమావేశాలు సెప్టెంబరు 12 నుండి 4 రోజులపాటు వరుసగా జరుగుతవి. కాంగ్రెసు టికెట్లకై చాలామంది అభ్యర్థులు దరఖాస్తు చేసి వున్నందున ప్రథమంలో మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అభ్యర్థుల జాబితాను పరిశీలించి పలుకుబడిలేని అభ్యర్థులను తీసివేసి, ఎన్నికలలో గెలవటానికి అన్ని శక్తి సామర్థ్యాలు వుండి, యోగ్యతగల ఒక అభ్యర్థుల జాబితాను తయారుచేయనున్నారు. ఈ ప్రాథమిక పరిశీలనలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వల్లం రాజుతోపాటు మరి ఇద్దరు రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ సభ్యులు కూడా పాల్గొంటారు. ఈ తీర్మానానికి రాష్ట్ర కాంగ్రెసులోని అని వర్గాలవారు సమ్మతించారు. ఈ విధంగా అనవసరమైన అభ్యర్థులను త్రోసివుచ్చి కొందరు అభ్యర్థుల పేర్లను మాత్రం రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ పరిశీలనకు పంపుతారు.

ఈవిధంగా హెచ్చుగా టికెట్లకై దరఖాస్తులు రావటం ఇదే ప్రథమం. రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి ఇదొక ప్రధాన సమస్యగా పరిణమించింది. కాంగ్రెసు టికెట్టు సంపాదించటమే, ఎన్నికల యుద్ధం సగం ముగిసినట్లు కన్పిస్తూవుంది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలలోనూ కాంగ్రెసు సంఘం చాలా బలమైనది.

అధికార వికేంద్రీకరణ ఫలితంగా జిల్లా పరిషత్తులు, సమితులు ఏర్పాటైనందున రాష్ట్ర కాంగ్రెసు యాజమాన్యంలోనికి ఒకవిధమైన అధికారబలం హెచ్చుగా సంపాదించుకొన్నది. ఈ నూతన గ్రామీణ నాయకత్వానికి రాబోవు జాతీయ ఎన్నికలలో ప్రజలపై హెచ్చు పలుకుబడి ప్రభావం వుంటుందని భావించటం జరుగుతూవుంది.

అభ్యర్థుల నిర్ణయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా పరిశీలకులు, జిల్లా కాంగ్రెసు సంఘాలు, ప్రాంతీయ సంఘాల సిఫార్సులను పరిశీలించవలసి వుంది. ప్రాంతీయ ప్రజలు ఏదో ఒక అభ్యర్థిని గురించి బలపరుస్తూ చాలా దరఖాస్తులు వచ్చాయి. ఇదే విధంగా అభ్యర్థుల బలాబలాలను గురించి రాష్ట్ర కాంగ్రెసుకు 1000 తంతివార్తలు కూడా చేరినవి. ఇదేవిధంగా వివిధ నియోజక వర్గాలనుండీ అభ్యర్థులను బలపరుస్తూ కట్టలు కట్టలుగా దరఖాస్తులు వస్తున్నవి.

జిల్లా పరిశీలకులు అభ్యర్థుల సిఫార్సులలో హెచ్చుగా ముఠాతత్వాలను పాటిస్తున్నట్లు ఎక్కడబట్టినా విమర్శలు బయలు దేరినవి. చాలామంది పరిశీలకులు నియమిత కాలంలో ఆయా జిల్లాలలో పర్యటించలేదని కూడా తెలుస్తూ వుంది. చాలామంది పరిశీలకులు పలుకుబడిగల ప్రస్తుత శాసన సభ్యుల సూచనల మేరకు వర్తిస్తున్నారని కూడా ఆరోపించటం జరుగుతూ వుంది.

జిల్లా పరిశీలకులకు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు కొన్ని పుస్తకాలను రాష్ట్ర కాంగ్రెసు సంఘం పంపింది. ఈ పుస్తకాలలో తాము జిల్లా మొత్తంమీద సేకరించే సమాచారాన్ని గురించి నమోదుచేసి తమ సిఫార్సులకు తోడుగా పంపవలసి వుంటుంది.

కాంగ్రెసేతర నియోజక వర్గాలలో కొన్నింటికి ఇంకా ఏలాటి నిర్ణయాలు జరుగకుండా వాయిదా పడివున్నవి. అటువంటి నియోజక వర్గాల విషయంలో కూడా ఇప్పుడు తమ నిర్ణయాలు చేస్తారు. వాయిదా పడిన నియోజక వర్గాలు: తెనాలి లోక్‌సభ నియోజకవర్గం; శాసనసభ నియోజకవర్గాలు: పెదకాకాని, అద్దంకి (గుంటూరు జిల్లా) పొదిలి, కనిగిరి (నెల్లూరు జిల్లా) తంబళ్లపల్లె, పీలేరు (చిత్తూరు జిల్లా) నర్సరావుపేట్, ఆలేర్, భువనగిరి, కుహుజూర్‌నగర్, రామన్నపేట, నల్లగొండ, మిర్యాలగూడా (నల్లగొండ జిల్లా)

రాష్ట్ర మంత్రులు కొందరు దరఖాస్తు చేసిన నియోజక వర్గాలలో ఇతరు లెవ్వరు గానీ దరఖాస్తు చేయలేదు. ఈవిధంగా యస్. బి. పి. పట్టాభి రామారావు (పామర్రు) శ్రీ కల్లూరు చంద్రమౌళి (వేమూరు) శ్రీ పిడతల రంగారెడ్డి (గిద్దలూరు) శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఫిరంగిపురం) ఇందు కెవరున్నాగానీ దరఖాస్తులు చేయలేదు.

సింగతా మంత్రులందరికీ, ఆయా నియోజక వర్గాలలో ఇతర అభ్యర్థులు కూడా కాంగ్రెసు టికెట్లు కావాలని దరఖాస్తులు చేసికొన్నారు. రాష్ట్ర మంత్రులందరిని ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాలు, మండల కాంగ్రెసు సంఘాలు సిఫార్సులు చేసినవి. కానీ శ్రీమతి మసూమా బేగం (జూబిలీకొండలు) కు తీవ్రంగా శ్రీ రోడా మిస్త్రీ అడ్డు తగులుతూ వుంది. ఇదేవిధంగా ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నియోజకవర్గంలో కూడా మరొక సభ్యుడు కాంగ్రెసు టికెట్టుకై దరఖాస్తు చేశాడు. రాష్ట్ర ఎన్నికల సంఘ సభ్యుడుగా వున్న శ్రీ వి. వి. నరసింగరావు పేరును కరీంనగర్ జిల్లా కాంగ్రెసు త్రోసిపుచ్చింది.

సమితి విధానాలకు త్షోంబే విరుద్ధ వైఖరి

తనను బెదిరిస్తున్నారని ఆరోపణ

ఎలిసబెత్‌విలి, సెప్టెంబరు 11—కటాంగానుండి విదేశీ సైనికోద్యోగులందరూ 43 గంటల కాలంలో వెళ్లిపోవాలని కోరుతూ సమితి చేసిన విజ్ఞప్తిని తాను నిరాకరిస్తానని కటాంగా నాయకుడు త్షోంబే నే డిక్కడ తెలియజేశారు.

లియోపాల్డ్‌విలీకి వెళ్లి కాంగో ప్రధాని శ్రీ సిరిల్‌అదోలా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపవలసిందిగా కూడా సమితి తనకు ఒక "అల్టిమేటం" జారీచేసిందనీ, అయితే తాను దాన్ని నిరాకరించాననీ చెప్పారు.

తాను లియోపాల్డ్‌విలీకి వెళ్లని పక్షంలో చాలా తీవ్రపరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని కూడా సమితి తనను బెదిరించిందని వెల్లడించారు.

అయితే కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ [illegible] ప్రసంగిస్తూ, తాను త్షోంబేకు ఏలాంటి "అల్టిమేటం" ఇవ్వలేదనీ, ప్రస్తుత పరిస్థితులలో లియోపాల్డ్‌విలీకి వెళ్లడం శ్రేయస్కరంగా ఉంటుందని మాత్రమే చెప్పాననీ అన్నారు.

కటాంగా సైనికదళాల [illegible] నిరాయుధం చేయాలని [illegible] కాంగో పార్లమెంటు చేసిన విజ్ఞప్తిని పరిశీలించే నిమిత్తం ప్రధాని శ్రీ సిరిల్ అదోలా నాయకత్వాన కాంగో మంత్రివర్గం నేడు సమావేశమయింది. ఇందులో జనరల్ మొబుటూ కూడా పాల్గొన్నారు.

అయితే సమితి సహాయం లేనిదే ఈ కార్యక్రమాన్ని నెరవేర్చుకోవడం కష్టం గనుక, ఈ విషయమై కాంగో మంత్రివర్గం ఏలాటి దృఢనిశ్చయానికీ రాలేదని ఒక కాంగో ప్రభుత్వోద్యోగి తెలియజేశారు.

భవిష్యత్తులో కాంగోకు సమితి చేసే సహాయాన్ని గురించి చర్చించే నిమిత్తం కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదోలా ఆహ్వానంపై సమితి కార్యదర్శి శ్రీ డాగ్‌హామర్షోల్డ్ రేపు కాంగోకు వెళ్తున్నట్లు ప్రకటించారు.

దాట్లగ్రామంలో ఒక స్త్రీ హత్య

మహబూబాబాద్, సెప్టెంబరు 12—సెప్టెంబరు 7న దాట్ల గ్రామంలో ఒక చేను ఎనగ పొలంలో కుళ్ళిపడివున్న శవం కన్పించింది. మల్లమ్మ (50) ను ఎవరో చంపి పడవేశారనీ, దిబ్బలలోని తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగివస్తుండగా ఈ నేరం జరిగి వుంటుందనీ శవ పంచాయితీలో తీర్మానించారు. ఈ నేరం సెప్టెంబరు 6 వ జరిగివుంటుందని ప్రథమ సమాచార నివేదిక వల్ల తెలుస్తూవుంది.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నాటక కళకు ప్రోత్సాహం

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు శ్రీ గోవిందరాజులు నాయుడు హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 12—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల నాటక సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు అకాడమీ సంగీత నాటకాభివృద్ధికి చేస్తున్న కృషిని గూర్చి వివరించారు. సభకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు అధ్యక్షత వహించారు.

నాటక సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రశేఖర్ స్వాగతం చెప్పారు.

శ్రీ రామకృష్ణరాజు ఇట్లా ప్రసంగించారు: "నాటకం ఒక కళ. దాన్ని కళగానే అలవరుచుకోవాలి. ప్రజలకు కళ అబ్బేటట్లు ప్రదర్శించాలి. మన ప్రాచీన సంప్రదాయం ప్రకారం నాటక కళ ఒక శాస్త్రం. మనకున్న అన్ని శాస్త్రాలవలె ఈ శాస్త్రానికి గూడా దైవానుగ్రహం కారణం. మానవులు బాధలను మరచి కొంత సంతోషంగా ఉండడానికి, బ్రహ్మ భరతమునికి ఈ నాటక శాస్త్రాన్ని రచించి ప్రదర్శించమని ఆజ్ఞాపించారు. భరతముని ఋగ్వేదం, సామవేదం, అధర్వణ వేదంనుంచి కొంత కథావస్తువును సేకరించి 'సర్వశాస్త్ర సంపన్నం'గా ఈ నాటక శాస్త్రాన్ని ప్రసాదించారు. శాస్త్రం మాత్రం ఉండి ప్రయోజన మేమిటి? దాన్ని ప్రదర్శించే వారెవరు? భరతమునికి గల నూరుగురు కుమారులు నాటక ప్రదర్శనకు ఆయత్తులైనారు. కొన్ని ప్రదర్శనలు చేసిన పిమ్మట రక్తి కట్టలేదని తెలిసింది. కారణం—నాటకంలో స్త్రీలు వేషం వేయకపోవడంట. వెంటనే అప్సరసలు వేషం వెయ్యాలని దేవతలు ఆజ్ఞాపించారు. అప్పటినుంచీ నాటక కళ సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందిందట."

నాటక కళ ప్రథమ లక్ష్యం కేవలం వినోద కల్పన. నాటక కళ సంఘ సంస్కారానికి ప్రచార సాధనం కూడా. చంద్రమతి, హరిశ్చంద్రులు శ్మశానంలో పాటపాడినా మనకు ఒక విధమైన ఆనందానుభూతి కలుగుతునే ఉన్నది. ఏడ్పులవల ఆనందమేమిటని అడగవచ్చును. అదే కళ. ఉన్నది ఉన్నట్లు ప్రదర్శించడంలో గొప్ప ఏమీలేదు. విషాద ఘట్టంలో పాట ఏమిటి అని కొందరు ప్రశ్నించవచ్చు. కానీ ఏడ్చుతూ పాట పాడటం ఒక కళ. అది సులభ సాధ్యమైన పని కాదు.

ఒక్కొక్క ఘట్టాన్ని ఒక నిర్ణీత రీతిలోనే జరపాలని షరతు ఏమీలేదు. రసికుల మనస్సును ఆకర్షించి వారికి కొంత 'హాయి'ని కలుగ చేయుడం ముఖ్యం. నాటకం ఒక క్రమశిక్షణపై ఆధారపడి ఉన్నది. క్రమశిక్షణలేనివారి నాటకం జయప్రదం కాదు."

"చిత్తూరులో 'రామవిలాస' సభను ఎంతో చక్కగా నడిపించాము. స్త్రీ పాత్రలు పురుషులే వేసేవారు. అంతవరకూ నాటకాలను జయప్రదంగా సాగించాము. స్త్రీ పాత్రలు స్త్రీలే వేయాలని ప్రారంభించినపుడు మా సభ కార్యక్రమాలు కుంటుపడసాగినాయి. కీ. శే. బళ్లారి రాఘవ స్త్రీ పాత్ర స్త్రీలే వేయాలన్నారు. మన నాటక సంఘాలకు ప్రస్తుతం ఉన్న అడ్డంకులు 'స్త్రీలు' లేకపోవడం. నాటికలు చక్కగా ఉన్నా, వాటిలో అన్ని కళలకూ అవకాశం లేదు. అందువల్లనే నాటకాలు వేయడం మంచిది. నాటకాలలో ఇతరుల మనస్సులను నొప్పించే ఘట్టాలు ఉండరాదు. ఇతరులను హేళన చేసే ఘట్టాలుండరాదు. నాటకాలలోని నాయికా నాయకుల చర్యలవల్ల నీతి ప్రబోధం జరగాలి. రామాయణం, మహాభారతాలలోని నాయికా నాయకులు ఇందువలననే నేటికి కూడా మనకు ఆదర్శంగా ఉంటున్నారు. అరవదేశంలో 'కీమాయణం' ప్రదర్శించి హేళనగా కొందరు ప్రవర్తిస్తున్నా రామాయణంపై గౌరవం పోలేదు. ప్రతి నాటకంలోను సంగీతానికీ, నృత్యానికీ కొంత అవకాశం ఉండాలి. ఆంధ్రలో కూచిపూడి నాట్యం ప్రాచీనమైనది. ఆ సంప్రదాయాన్ని నిలబెట్టడానికి అకాడమీవారు కృషి చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో ప్రదర్శన జరిగినప్పుడు అందరూ ఆశ్చర్యపడ్డారు. కూచిపూడి నాట్యకళకు పాఠశాల ఒకటి ప్రారంభం చేశాము. మేము 'విశ్వామిత్ర' నాటకాన్ని రాష్ట్రమంతటా ప్రదర్శించ తలపెట్టాము. ఆ ప్రదర్శనంవల్ల అకాడమీకి కొంత డబ్బు సేకరించవచ్చునని అనుకొంటున్నాము. 'మేనక' పాత్రకు తగిన స్త్రీకోసం వెతుకుతున్నాము. ఆ పాత్రకు తగిన స్త్రీ కావాలి. నిజంగా 'మేనక' మాదిరి స్త్రీ కావాలి. రూపంలో, సంగీతంలో నృత్యంలో నటనలో సంపూర్ణత ఉన్న యువతి కావాలి. 'విశ్వామిత్ర' నాటకంలోనే అన్ని కళలకూ సంపూర్ణ అవకాశం ఉన్నది. అది నీతిని ప్రబోధించే నాటకం. విశ్వామిత్రుని ఆధ్యాత్మికబలమే గాంధి మహాత్ముడు కూడా మనకు ప్రబోధం చేశారు. 'బ్రహ్మ తేజోబలం బలం' అన్నాడు విశ్వామిత్రుడు. అటువంటి ప్రబోధం ప్రస్తుతం అవసరం."

"సంప్రదాయకీర్తన సంగీతాన్ని సేర్పించాలని అభిప్రాయపడి అకాడమీ తరఫున రెండు పాఠశాలలు ఏర్పాటు చేశాము. నాదస్వర పాఠశాల కూడా చిలకలూరిపేటలో ఏర్పాటు చేశాము. గురు—శిష్య సంప్రదాయం పాటిస్తూ ఈ కళలను అభివృద్ధి చేయాలి. కళాశాలలో అభ్యసించటం కంటే, ఇట్లా అభ్యసించడంవల్ల సంప్రదాయ విద్య కొంత అలవడుతుంది. వయోవృద్ధులైన కొందరు కళాకారులకు వేతనాలు ఇస్తున్నాము. తిరుపతి నాటకకళలో ప్రసిద్ధి చెంది వున్నది. ఈ కళాభివృద్ధికి నావల్ల కావలసిన సహాయం చేస్తాను"

శ్రీ గోవిందరాజులు నాయుడు ఇట్లా ప్రసంగించారు: "కళాశాలలలో ఈ నాటక కళ ఉన్నత స్థాయిలో ఉండాలి. సినిమావారిని చూసి వారివలె నటించకూడదు. విద్యార్థులు స్వాభావికంగా తమకు ఉన్న నాటక ప్రజ్ఞను ప్రదర్శించాలి. కొంత కృషి అవసరం. కొంత కృషిచేసి ప్రదర్శించే నాటకంవల్ల కొంత డబ్బు కూడా సంపాదించవచ్చు. తప్పులేదు. ఉచితంగా ప్రదర్శన చేయవద్దు. ఉచిత ప్రదర్శనలవల్ల ఈ కళకు కొంత దెబ్బ కలుగుతున్నది. ఉచితం కదా అని అనేక రుచులుగల వారు వచ్చి క్రమ శిక్షణలేక ప్రవర్తిస్తారు. ఇటువంటి ప్రవర్తనవల్ల నటీనటులకు నిరుత్సాహం కలుగుతుంది. కళాభివృద్ధికి దోహదం ఉండదు. డబ్బు చెల్లించి నాటకం చూసేవాడు ప్రక్క ఉన్నవాడు అల్లరిచేస్తే ఊరకోడు. కళాశాలలలో ప్రదర్శించే నాటకాలు చూసేవారి ప్రవర్తన ఉన్నతస్థాయిలో ఉండాలి. ఈ కళ ఇట్లా అభివృద్ధి చెందడానికి విశ్వవిద్యాలయం తప్పక తోడ్పడగలదు. త్వరలోనే రంగమందిరం నిర్మించబోతున్నాము. విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయమండలివారు, తిరుమల తిరుపతి దేవస్థానంవారు ద్రవ్య సహాయంచేశారు. మన నాటక సంఘాభివృద్ధిలో శ్రీ రాజుగారి సహాయం అవసరం."

కార్యదర్శి శ్రీ ఎ. రామసుబ్బయ్య వందనలు సమర్పించారు.

పంజాబీసుబా కోర్కె

(1 వ పేజీ తరువాయి)

ఏదైనా సలహా యిచ్చే ఎడల ప్రభుత్వం దానిని పరిశీలించగలదని పై వర్గాలు చెబుతున్నవి.

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష కొనసాగుతున్నందుకు ఢిల్లీలో ఆందోళన చెందుతున్నారు. కాని తారాసింగ్ స్వర్ణదేవాలయ ఆవరణంలో అకాలీ నాయకులతో కొందరి సలహాపై నిరాహారదీక్ష సాగించడం మూలాన ఆ విషయంలో కొంత నిస్సహాయభావం కూడా కనుపిస్తున్నది. కాబట్టి దురదృష్టకరమైన ఫలితం కలిగే ఎడల అందుకు అకాలీదళ్ సంపూర్ణంగా బాధ్యులని ఇక్కడ వాదిస్తున్నారు.

నిన్న ఢిల్లీలో ప్రధాని నెహ్రూ సంభాషణలు తప్ప పంజాబీ సుబా సమస్యపై ఇంతరులు ఎవ్వరూ సంభాషణలు జరుపలేదు.

ప్రధానికి జైప్రకాశ్ లేఖ

శ్రీ జైప్రకాశ్ నారాయణ్ నిన్న లండన్‌కు బయలుదేరడానికి ముందు శ్రీ నెహ్రూకు సుదీర్ఘమైన ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది. నిరాహారదీక్ష విరమణకు మాస్టర్ తారాసింగ్‌ను ప్రోత్సహించేందుకు వీలుగా ఒక పరిష్కారం అన్వేషించమని ఆ లేఖలో కోరినట్లు తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ మరణించడం, ఆ తర్వాత సంత్‌ఫతేసింగ్ మళ్లీ నిరాహారదీక్ష పూనడం జరిగే ఎడల ఘోరవిపత్తు సంభవిస్తుందని కూడా పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

2 రోజుల క్రిందట పంజాబ్‌కు వెళ్లిన పాటియాలా మహారాజా ఢిల్లీకి తిరిగి వచ్చారు. నిన్న మహారాజా, శ్రీ మౌళి చంద్రశర్మలు ప్రధానికి ఒక లేఖ పంపుతూ పంజాబీసుబా సమస్య పరిష్కారానికి కొన్ని కొత్త సూచనలు చేశారని తెలుస్తున్నది.

తారాసింగ్ సందేశం

అమృతసర్, సెప్టెంబరు 12—మాస్టర్ తారాసింగ్ నిన్న చెప్పిన విషయాలు ముందు ముందు పరిణామాలను సూచించే పక్షంలో తన కోర్కెను కనీసం స్థూలంగా అయినా ఆమోదించేవరకు ఆయన నిరాహార దీక్షను విరమించే ధోరణిలో లేరు.

నిన్న తన గుడిసెనుండి వ్రాతమూలకంగా సిక్కులకు అందజేసిన సందేశంలో, పంజాబీ సుబా కోర్కెను ప్రభుత్వం ఆమోదించకుండా తను నిరాహారదీక్ష విరమించే ఎడల సిక్కుల చరిత్ర గౌరవం సంప్రదాయాలకు మాయని మచ్చ ఏర్పడుతుందని తారాసింగ్ పేర్కొన్నారు. అంతేగాక సిక్కుజాతికి ద్రోహం చేసిన వ్యక్తి అవుతానని కూడా తెలియచేశారు.

తన ప్రతిజ్ఞ సాధనలో సింహంలాగ ధైర్య సాహసాలతో తను మరణించాలని ప్రార్థించవలసిందిగా మాత్రమే మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా వివరించారు. తన మృతి తర్వాత సిక్కు జాతి విచ్ఛిన్నమై పోతుందనే అభిప్రాయంతో తారాసింగ్ ఏకీభవించలేదు.

సిక్కుజాతి శ్రేయస్సును కాపాడేందుకు తనలాంటి వ్యక్తులు అనేకులు ఉంటారని చెప్పారు. సిక్కు యోధాగ్రేసరుల జీవితాలనవలోకించిన ఎడల తన ప్రాణాహాయ అవకాశాలకు సంతోషిస్తారే కాని దుఃఖించరని పేర్కొన్నారు. జీవితం తాత్కాలికమైనదని తను ఎల్లప్పుడూ భావించినట్లు పేర్కొంటూ అలాంటి జీవితాన్ని ఒక లక్ష్యంకోసం అంకితం చేసే ఎడల జీవితం సార్థకమైనట్లు భావించవచ్చునని మాస్టర్ తారాసింగ్ వివరించారు.

ఈ ప్రకటనకు అర్థం ఏమిటని ప్రశ్నించగా తారాసింగ్ వైఖరిలో ఏమాత్రం సడలింపు ఉండదని అకాలీదళ్ ప్రతినిధి చెప్పారు. పరిష్కార అవకాశాలను గూర్చి అడిగిన మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ అటంతా ప్రధానిపై ఆధారపడి ఉన్నదని చెప్పారు.

నిన్నటి అకాలీదళ్ కార్యవర్గ సమావేశంలో కూడా సభ్యులు స్థూలంగా తమ ప్రాథమిక కోర్కెపై గట్టి వైఖరి తీసుకోవాలని కోరినట్లు తెలియపరిచారు.

కార్యవర్గ సమావేశంలో శ్రీ గుర్నాంసింగ్ తన ఢిల్లీ సంభాషణలను గూర్చి వివరించారు. తర్వాత 30 నిముషాలసేపు తారాసింగ్‌తో మాట్లాడారు.

ఒకవైపు మాస్టర్ తారాసింగ్ గట్టి పట్టుదలతో ఉండగా, రెండోవైపు అకాలీలలో అత్యధికులు గౌరవప్రదమైన పరిష్కారం చేసుకొని తమ నాయకుడి ప్రాణాలు రక్షించాలనే ఆసక్తితో ఉన్నారు. అయితే పంజాబీసుబా కోర్కె పరిశీలన బాధ్యతను ప్రత్యేకంగా ఉన్నతాధికార సంఘానికి అప్పగించనిదే దీక్షా విరమణకు తారాసింగ్‌ను ఒప్పించడం కష్టమని చెబుతున్నారు.

నిన్న పాటియాల మహారాజా టెలిఫోను ద్వారా శ్రీ గుర్నాంసింగ్‌తో మాట్లాడినపుడు అకాలీల అభిప్రాయాన్ని ఆయనకు వివరించారు.

నిన్నటి వ్యవహారాలనుబట్టి అకాలీల వైఖరి కరుడుకట్టినట్లు కనుపిస్తున్నది. దీనికి ప్రభుత్వ ధోరణివల్ల కలిగిన నిస్పృహకారణమో లేక బెదిరింపుల ద్వారా పనిసాధించుకునే యుక్తి కారణమో తెలియడం లేదు.

కైరాన్ విజ్ఞప్తి

ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నిరాహారదీక్షను తమ దురుద్దేశాల సాధనకు వినియోగించుకోడానికి ప్రయత్నిస్తున్నవారి చేతుల్లో చిక్కకుండా దీక్ష విరమించమని మాస్టర్ తారాసింగ్‌కు విజ్ఞప్తి చేశారు.

ఒక ప్రశ్నకు శ్రీ కైరాన్ సమాధానమిస్తూ ప్రధాని ప్రకటనలోని ప్రతి ఒక్క పదానికి తను కట్టుబడి ఉన్నట్లు ఆ ప్రకటన సిక్కుల ఇబ్బందులు అన్నిటిని తీర్చగలదని చెప్పారు.

కమ్యూనిస్టుల జాతి విద్రోహ అభివృద్ధి నిరోధక విధానాలను విమర్శిస్తూ ప్రజాసేవకు అవకాశం దొరికినపుడు దానిని విధ్వంసం చేయుడానికే ప్రయత్నించారని పేర్కొన్నారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ యస్. సి. చటర్జీ లేఖకు మాస్టర్ తారాసింగ్ సమాధానంగా వ్రాసిన లేఖలో అనిశ్చిత పాత్రమైన జీవితానికన్నా తను గౌరవప్రదమైన మరణం వాంఛిస్తానని తెలియచేశారు. తను మరణించే ఎడల అంతరాత్మ కలిగిన ప్రజలకు వ్యధకలుగుతుందని అందువల్ల సిక్కుల పట్ల వివక్షతను గుర్తించగలరని పేర్కొన్నారు.

అప్పగింతకు నిరాకరణ

పంజాబ్ ముఖ్యమంత్రి హత్యకు జరిగిన కుట్రలో భాగం ఉన్నదనే కారణంతో, స్వర్ణదేవాలయంలో తలదాచుకుంటున్న జతేదార్ మోహన్‌సింగ్‌తూర్‌ను అప్పగించవలసిందిగా పోలీసు సూపరింటెండెంట్ కోరిన కోర్కెను శిరోమణి గురుద్వార ప్రబంధక్ సంఘం నిరాకరించింది.

పాకిస్తాన్, నేపాల్ నాయకుల చర్చలు

అంతర్జాతీయ సమస్యలను పరిశీలించినట్లు వినికిడి

కరాచీ, సెప్టెంబరు 11—ఈ రోజు ఉదయం నేపాల్ రాజా శ్రీ మహేంద్ర, పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ అయూబ్ కలసి 90 నిమిషాల కాలం సంప్రదింపులు జరిపారు.

ఈ సంప్రదింపులలో ఉభయదేశాల విదేశాంగ మంత్రులు కూడా పాల్గొన్నారు. ఏ అంశాలను పరిశీలించినదీ వెల్లడించలేదు. సంప్రదింపులు సౌహార్దపూరిత వాతావరణంలో జరిగాయనిమాత్రం వెల్లడించారు.

బెల్గ్రేడ్ సమావేశ సమాచారాన్ని తెలుసుకోవాలని చాలా ఉత్సాహపడుతున్న పాకిస్తాన్ నాయకమ్మన్యులకు ఆ సమావేశంలో పాల్గొని వచ్చిన నేపాల్ రాజా శ్రీ మహేంద్ర ఆ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని వివరించి ఉంటారని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా—నేపాల్ సరిహద్దుల సమస్యతో సహా, అంతర్జాతీయ పరిస్థితినంతటినీ గురించి వీరు తమ సమావేశంలో చర్చించి ఉంటారని తెలుస్తోంది.

నేపాల్ అభివృద్ధి ప్రణాళికకు పాకిస్తాన్ ఏదైనా ఆర్థిక సహాయాన్ని చేస్తానని చెప్పిందో లేదో తెలియడంలేదు.

అయితే నిన్న శ్రీ మహేంద్రకు స్వాగతమిస్తూ ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్, నేపాల్ ప్రస్తుతం తన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోడానికై యావచ్ఛక్తినీ వినియోగించి కృషి చేస్తున్నదనీ, ఈ సందర్భంలో అవసరమైతే తగిన సహాయం చేయడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నదనీ చేసిన ప్రసంగం దృష్ట్యా పాకిస్తాన్ నేపాల్‌కు ఏదైనా ఆర్థిక సహాయాన్ని వాగ్దానం చేయవచ్చునని తెలుస్తోంది.

కరాచికి నేపాల్ రాజదంపతుల రాక

ఆరురోజుల పర్యటన కార్యక్రమం

కరాచి, సెప్టెంబరు 10—నేపాల్ రాజదంపతులు శ్రీ మహేంద్ర, శ్రీమతి రత్నా నేడు మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. వీరు పాకిస్తాన్‌లో ఆరు రోజులు ఉంటారు.

వర్షం కురుస్తున్నందున వీరి విమానం నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చింది. వాతావరణ దోషంవల్ల పైనిక వందనాది కార్యక్రమాలను రద్దు చేశారు.

పాక్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్, విదేశాంగ మంత్రి శ్రీ మన్సూర్ ఖాదిర్, మంత్రి శ్రీ భుట్టోలు నేపాల్ రాజ దంపతులకు స్వాగత మిచ్చారు.

రాత్రి జరిగిన విందులో ప్రసంగిస్తూ ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్, ప్రస్తుతం నేపాల్ తన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోడానికై యావచ్ఛక్తినీ వినియోగించి కృషి చేస్తున్నదనీ, ఈ సందర్భంలో నేపాల్‌కు పాకిస్తాన్ చేయగల సహాయం ఏదైనా ఉండేటట్లయితే, దానికి తాము తయారుగా ఉన్నామనీ అన్నారు.

నేపాల్ రాజా శ్రీ మహేంద్ర సమాధానమిస్తూ, తమ ఈ పర్యటన నేపాల్—పాకిస్తాన్‌ల సంబంధాలను మరింత అభివృద్ధి చేస్తుందని తాము విశ్వసిస్తున్నామన్నారు.

అంతకుపూర్వం పాక్ అధ్యక్షుడూ, నేపాల్ రాజా పరస్పరం బిరుదులను సమర్పించుకున్నారు.





నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్టు కళాఖండముల కొనుగోలు కమిటీ

నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్సు కళా ఖండముల కొనుగోలు కమిటీ 29, 30 సెప్టెంబరు 1961 లో ఉ. 11 గం. కు మద్రాసు—8, ఎగ్మూరు, గవర్నమెంటు, మ్యూజియములో [illegible] కళా ఖండములు [illegible] [illegible] [illegible] (గ్రాఫిక్సు), ఇతర [illegible] కళా ఖండములు 1857 [illegible] [illegible] [illegible] చేసికొనే నిమిత్తం సమావేశము కానున్నది.

అట్టి కళాఖండములు అమ్మదలచినవారు వాటి పూర్తి జాబితాలు పంపుతూ వాటి ధరలు మొదలైన వివరములతో 18—9—61 తేదీ లోపుగా డైరెక్టర్, న్యూఢిల్లీ, జైపూర్ హౌస్‌లోని మోడరన్ ఆర్ట్సు, నేషనల్ గ్యాలరీ క్యూరేటరుకు వ్రాయవలెను.

అమ్మదలచిన కళా ఖండములను, వారి వారి బాధ్యతమీదను ఖర్చుమీదను పోస్టులో సూపరింటెండెంటు, గవర్నమెంటు మ్యూజియం, ఎగ్మూరు, మద్రాసు—8 అడ్రెసుకు 27—9—61 తేది లోపుగా చేరునట్లు పంపవలెను. లేదా ఆయనకు ఆ తేదీలోగా స్వయంగా అందజేయవచ్చును. సదరు తేదీ తరువాత వచ్చే కళా ఖండములు స్వీకరింపబడవు.

DA 61/353

సిల్వర్ ఎక్సైడ్
Silver Exide
మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రై. లి., మద్రాసు—2.
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు అబ్‌స్ట్రాక్టు

ధర్మాదాయము—చిత్తూరుజిల్లా—చంద్రగిరి తాలూకా— తిరుపతి టవున్ — శ్రీ పి. చల్లన్న మేస్త్రీ అండ్ కంపెనీ ధర్మసత్రం—అవికతపక మేనేజిమెంటు—...

పై యదార్థ పరిస్థితులను బట్టి ఆక్షేపణదారు తెలిపిన ఆక్షేపణలు నిరాధారమైనవనీ, సదరు డాక్యుమెంటులలో ధర్మాదాయ చిహ్నములన్నీ గోచరిస్తున్నవనీ గవర్నమెంటు భావిస్తున్నది.

జి. వి. జబ్, గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీ.

ఆపెండిక్సు

నోటిఫికేషను

జి. వి. జబ్, గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీ.

రేడియో

(గురువారం, సెప్టెంబర్ 14)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం.వా, 8—30 సంగీత పరిచయ కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1—30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—30 ఆంధ్రలోని ప్రాచీన నాటములు ప్రసంగం డా: పి. శ్రీనివాసాచారి, 7—40 వీణా సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40 ...

హైదరాబాద్ (బి)

విజయవాడ:

మద్రాసు (ఎ)

మద్రాసు (బి)

క్రీడా లోకం

ఆస్ట్రేలియాతో మైనర్ కౌంటీల పోటీ డ్రా

న్యూకాజిల్, సెప్టెంబరు 11—ఆస్ట్రేలియన్ జట్టుకు మైనర్ కౌంటీలకు జరిగిన క్రికెట్ పోటీ నేడు డ్రా అయింది. సాయంత్రం ఆట ముగిసేవేళకు ఆస్ట్రేలియనులు తమ 2 వ ఇన్నింగులో 6 వికెట్ల నష్టానికి 240 పరుగులు సంపాదించారు.

అంతకుముందు ఆస్ట్రేలియనులు ఆనివారం గావించిన 5 వికెట్లకు 263 పరుగుల మొత్తానికి 1 వ ఇన్నింగు ముగించగా మైనర్ కౌంటీలు మొదటి ఇన్నింగులో 262 పరుగులు గావించి రెండవ ఇన్నింగులో 6 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేశారు. తరువాత ఆస్ట్రేలియనులు విజయ సాధనకు 259 పరుగులు చేయాల్సి ఉండి ఆట ముగిసేవేళకు 6 వికెట్ల నష్టానికి 240 మాత్రమే చేయగల్గినందున పోటీ డ్రా అయింది.

మైనర్ కౌంటీలలో హెచ్. జి. సిర్లె అవుటుగాక 78, పీట్ 72 పరుగులు చేశారు.

ఆస్ట్రేలియనుల 2 వ ఇన్నింగులో వనాకె అందరికన్నా ఎక్కువగా అవుటుగాక 71 పరుగులు సాధించారు.

అయాలాపై సంతాన గెలుపు

ఎమర్సన్‌కు సింగిల్సు బిరుదు

అమెరికా టెన్నిస్ ఫైనల్లో లావర్ ఓటమి

ప్రొఫెషనల్‌గా అయాలా మొదటి పోటీ

ఆర్యన్ జట్టుపై మైసూరు గెలుపు

ఐ. ఏ. యఫ్. షీల్డు ఫుట్ బాల్

ఇటలీ మోటారు పందాలలో ప్రమాదం

మేటి జర్మన్ పోటీదారునితో 12 గురి మరణం

పారిశ్రామికులకు గృహాల కొనుగోలు వసతి

హైదరాబాద్ లేఖ

కాంగ్రెస్ టికెట్లకై దరఖాస్తుల వర్షం ★★★ అభ్యర్థుల ఎన్నికలో అనుసరించే విధానం ★★★ ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం విశేషాలు ★★★ పరిశీలకులపై ఆరోపణలు ★★★ అమాత్యుల టీ కప్పులలో ఉదయించి, అస్తమించిన తుపాను ★★★ కార్పొరేషన్ స్థాయీ సంఘంలో మజ్లిస్ సభ్యుల ఎన్నికపై రభస

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశాలు సెప్టెంబరు 12 నుండి వరుసగా హైదరాబాదులో నాలుగురోజులపాటు జరుగుతాయి. ఈ సమావేశాలకు ఢిల్లీనుండి కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులు హాజరవుతున్నారు. ఆదివారంనాడే శ్రీ యమ్. వి. కృష్ణప్ప రానున్నారు. శ్రీ ఎ. ...

టీ కార్యాలయానికి వచ్చి పడుతూనే ఉన్నాయి. వీరిలో చాలామంది నిశాసీదారులు కూడా ఉన్నారు. సుమారు వేయి పైలిగ్రాములుపైగా ఇంతవరకు వచ్చాయి. వీటినికూడా ప్రదేశ్ ఎన్నికల సంఘం కొంతవరకు పరిశీలించవలసి వుంటుంది. ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి రోజూ వచ్చిపోయేవారి సంఖ్యకిక మితం లేదు. మొత్తం మీద ఎన్నికల ...

1. శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు (హిమ్మరు), 2. శ్రీ కల్లూరి చంద్రమౌళి (వేమూరు), 3. శ్రీ పిడతల రంగారెడ్డి (గిద్దలూరు), 4. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఫిరంగిపురం).

పోటీవున్న మంత్రుల పేర్లివి: 1. పి. వి. జి. రాజు, (భీమునిపట్టణం), శ్రీ కె. వి. రంగారెడ్డి ...

శ్రీ బి. శేషారెడ్డి (కొవ్వూరు), శ్రీ బి. ఎం. రామస్వామి నాయుడు (కుప్పం), శ్రీ ఎ. చిదంబర రెడ్డి, (పెనుకొండ), శ్రీ ఎస్. శివశంకర్ (పుత్తూరు), శ్రీ మీర్ అహమ్మద్‌అలీఖాన్ (మలక్‌పేట), డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య (ఇబ్రహీం పట్నం).

అసంఖ్యాకంగా వచ్చిన దరఖాస్తు ఫారాలను పరిశీలించి అభ్యర్థులను ఎన్నిక చేయడములో ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం అనుసరించే విధానం గురించి రాజకీయ వర్గాలలో ఆసక్తి కనబరుస్తున్నారు. శ్రీ వల్లంరాజాతోపాటు, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు—వీరు ముగ్గురు అభ్యర్థుల దరఖాస్తులను ముందుగా పరిశీలించి నివేదికను సమర్పిస్తారని ఆ తరువాత కమిటీ సమావేశములో చర్చ జరుగగలదని, తెలుస్తున్నది. ఎన్నికల సంఘంలోని యితర సభ్యులు కూడా ఈ విధానాన్ని అనుసరించడానికి అంగీకరించారు.

ఈ పద్ధతి అనుసరించటంవల్ల ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశములో అనవసరపు వాగ్వివాదాలకు తావుండదని అందరూ అంగీకరిస్తున్నారు. దీనితో తమకు నచ్చిన ప్రతినిధులపట్ల ఆసక్తిని చూపే అవకాశం ఉండదు. ప్రదేశ్ ఎన్నికలసంఘం నిర్ణయించినవారే అభ్యర్థులుగా ఉండవలసిందని ఆన తే అభ్యర్థి విషయములోనూ ఆసక్తి లేదనీ, గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పవలసిందని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇటీవల తన ...

సైన్యం జట్టు గెలుపు

పూర్వ ప్రాంతం సైనిక ఫుట్ బాల్

కరీంనగర్ జిల్లాలో స్వతంత్రపార్టీ పోటీ

తాండూరు తాలూకా స్వతంత్రపార్టీ కార్యవర్గం

ప్యారిస్ టేబిల్ టెన్నిస్ పందాలు

మేటి ఆటగాళ్ల పోటీ

ఎల్లేన్‌రాయ్ హత్యా విచారణ

ఆచార్య వినోబా భావే 66 వ జన్మదినోత్సవం

ఆదోని గుమస్తాల సంఘ తీర్మానం

శాసనసభలలో క్రైస్తవులకు సమాన ప్రాధాన్యం

మా ర్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —12

నగదు 8 గ్రాములు	97—00
వాట్సా బంగారు 10 గ్రాములు	127—35
మూసా బంగారం 10 గ్రాములు	125—25
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—50
విక్కర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)

కొచ్చిమాండల్ మేలురకం నగదు	రు. 81—50
మధ్యరకం	రూ. 78—00
వేరుసెనగ మూవె, 100 కిలో గ్రాముల	

మద్రాసు వద్ద (మంకంతోసహా)

రెడీ	రు. 191—40
సెప్టెంబరు	రు. 191—40
1962 జనవరి	రు. 168—00

ఆముదం (226—80 కిలోగ్రాములు)

తిరువత్తూరు నగదు	రు. 355
కొబ్బరి మూవె (16—5 కిలో గ్రాముల డబ్బా)	
మిల్లుతో మిల్లు) ప్లీవ్	రు. 42/00
కొబ్బరి ఆయిల్	రు. 41/25
వెన్నపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 30/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 12—

వెండి రెడీ	203/80
వాయిదా	204/10
బంగారం రెడీ	125/15
వాయిదా	125/15
వవరమ	95/50

మూవె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	163—00
ఆవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	36—31
వేరుసెనగ జనవరి	207—12
వత్తి గింజలు	91—00
వేరుసెనగ రెడీ	44—50
ఆవిసెగింజలు రెడీ	39—25
ఆవిసె మూవె రెడీ	17—65
ఆముదం మూవె	33—50
వేరుసెనగ మూవె రెడీ	19—85
మొగలాయిజరిల్లా మార్చి	605—75

నగరి మార్కెట్

నగరి, సెప్టెంబరు 11—రాజానంబాపువడ్డు

64 శేర్ల బస్తా ధర	రు. 35—00
నంబావు వడ్డు 64 శేర్ల బస్తా ధర	రు. 31—00
ఎరకారు వడ్డు 64 శేర్ల బస్తా ధర	రు. 26—00
శెల్కకారు వడ్డు 64 శేర్ల బస్తా ధర	రూ. 27/00
ఒట్టుపిప్పిలి వడ్డు 64 శేర్ల బస్తా ధర	రు. 28/00
చిన్న కైకొండ వడ్డు 64 శేర్ల బస్తా ధర	రు. 32/00
పెద్ద కైకొండ వడ్డు 64 శేర్ల బస్తా ధర	రూ. 27/00
బుడ్డసంబావు వడ్డు 64 శేర్ల బస్తా ధర	రు. 26—00
రాగులు 64 శేర్ల బస్తా ధర	రు. 34/00
నజ్జలు 64 శేర్ల బస్తా ధర	రు. 34/00
మూగుబు 64 శేర్ల బస్తా ధర	రు. 77/00
వేరుశనగపప్పు బారువ ధర	రు. 250/00

న్యూయార్క్ ప్రత్తి ధర

(అక్టోబరు)

న్యూయార్క్, సెప్టెంబర్ —11

నేటి ప్రారంభ ధర	34—64
నేటి ముగింపు ధర	34—78

కుశస్థలీలో నీరు

నగరి, సెప్టెంబరు 11—కుశస్థలీ నదిలో వరదలు వస్తున్నవి. ప్రస్తుతం 3 అడుగుల నీరు ప్రవహిస్తున్నది.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

మా మేలురకం బనియన్లకు ఆంధ్రప్రదేశ్‌లో కమిషన్ పద్ధతిపై ఆర్డర్లు బుక్‌చేయుటకు డిస్ట్రిక్టు ఏజెంట్లను కావలెను. వివరాలకు:
రాధికా నిట్టింగ్ కంపెని,
40/12 కుమరన్‌రోడ్డు, తిరుప్పూర్.

అప్పులు

అప్పుల రు. 300/— రు.600/—లేదా రు.1200/—తీసుకోండి. రెండు సంవత్సరాలలోపు 50 వ. పై. రు. 1— రు. 2— వంతున తీర్చుకొనండి.
SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

అణ్వాస్త్ర పరీక్షల విరమణకై బ్రిటన్ అమెరికాలు కృషి సాగిస్తాయి

బెర్లిన్‌పై సార్థకమైన సంప్రదింపులు అవసరమని వాషింగ్టన్ అభిప్రాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 12—అణ్వాస్త్ర పరీక్షల విరమణకై బ్రిటన్ అమెరికాలుచేసిన విజ్ఞప్తిని రష్యా తిరస్కరించినప్పటికీ, బ్రిటన్ అమెరికాలు ఈ సమస్యపైన రష్యాతో ఒప్పందం కుదర్చు కొనడానికి ప్రయత్నం సాగించుతవనీ, బెర్లిన్ సమస్యపై సార్థక సంభాషణలు జరగాలని తాము వాంఛిస్తున్నామనీ అమెరికా ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

అధ్యక్షుడు శ్రీ కెన్నెడి, ఫలవంతమైన సంభాషణలు జరుగుతవని ఆశిస్తున్నారనీ, రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ మొన్న సంభాషణలకు కొంచెం ఆశ కనపడుతున్నదంటూ సాల్‌స్బర్గ్‌లో చేసిన ప్రసంగం పూర్తి పాఠం ఇంకా తమకు లభ్యంకాలేదనీ ఈ ప్రతినిధి చెప్పారు. ఈ ప్రసంగ పాఠం పూర్తిగా లభ్యంకానీ అమెరికా ప్రభుత్వం దీనిని పరిశీలిస్తుంది. ప్రాథమికాలు న్యూఢంగా సంప్రదింపులకు దిగాలని శ్రీ కృశ్చేవ్ చేసిన సూచనపై అమెరికా ప్రతినిధి 'సార్థకంగా సంప్రదింపులు జరగాలి' అని చెప్పారు.

సమితి సమావేశ కాలంలో చర్చలు?

పారిస్ (పశ్చిమ జర్మనీ) సెప్టెంబరు 12—రాబోయే సమితి సమావేశకాలంలో ప్రాథమిక సంభాషణలకోసం పశ్చిమరాజ్యాల వారు రష్యాతో మంతనాలు సాగించే అవకాశం ఉన్నదని పశ్చిమ జర్మనీ ప్రధాని డా. కాన్‌రాడ్ అడెనావర్ అన్నారు.

వాషింగ్టన్‌లో గురువారంనుంచి ప్రారంభం కానున్న పాశ్చాత్య రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశాలు కొన్నివారాలపాటు సాగుతవని కూడా డా. అడెనావర్ చెప్పారు. బెర్లిన్ సమస్యపై పెద్ద యుద్ధం జరగదనీ, సంప్రదింపులు జరుగుతాయనీ కూడా అన్నారు.

పాశ్చాత్యులు శీఘ్ర చర్యలకు దిగాలి

బ్రసెల్స్, సెప్టెంబరు 12—పశ్చిమ బెర్లిన్‌లోని 20 లక్షలమంది పౌరులను కమ్యూనిస్టులకు వదలివేయడం ఘోర చర్య అవుతుందనీ, పాశ్చాత్యరాజ్యాలు ఏకసుత్యంతో ఒక నిర్దుష్టమైన విధానంతో రష్యాతో సంప్రదింపులు శీఘ్రంగా జరపడం అవసరమనీ బెల్జియం విదేశాంగ మంత్రి శ్రీ పాల్ హెన్రీ స్పాక్ హెచ్చరిస్తున్నారు.

"అక్టోబరు 10 లోపల బెర్లిన్ సమస్యా పరిష్కారానికి కృషి జరగాలి. లేకుంటే, రష్యా కమ్యూనిస్టుపార్టీవారు తూర్పు జర్మనీలో రష్యా శాంతి సంధి చేసుకోవాలని నిర్ణయించవచ్చును. అప్పుడు పాశ్చాత్యులకు ప్రతిష్ఠ కాపాడుకొనడానికి బలప్రదర్శనం తప్ప గత్యంతరం ఉండదు—తీరా బలప్రదర్శనం అవినేక చర్య అవుతుంది" అని శ్రీ స్పాక్ హెచ్చరించారు.

బెర్లిన్‌ను అంతర్జాతీయ నగరం చేయాలి

ఒటావా, సెప్టెంబరు 12—బెర్లిన్ నగరాన్ని అంతర్జాతీయ నగరం చేయాలని కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫన్ బేకర్ అన్నారు. అక్కడ సమితి స్థానం కూడా ఉంచే నగర అంతర్జాతీయ ప్రతిపత్తు భద్రంగా నిలుస్తుందనీ, ఈ ప్రతిపాదనకు శ్రీ కృశ్చేవ్ ఒప్పుకోకపోయినా, సమితి అనక్ష దీనివల్ల శేంద్రీకృతం అయ్యే అవకాశం లభిస్తుందనీ, నాలుగు అగ్రరాజ్యాల కోరేటట్లయితే, సమితి దీనికై ప్రయత్నిస్తుందనీ శ్రీ డీఫన్ బేకర్ అన్నారు.

తూర్పు బెర్లిన్‌లో బాష్పవాయుగోళాల ప్రయోగం

బెర్లిన్, సెప్టెంబరు 12—మూడుపదుల వుంది తూర్పు బెర్లిన్ పౌరులు సరిహద్దు దాటి పశ్చిమ బెర్లిన్‌లో ప్రవేశించడానికి ఉద్యమిస్తూ ఉండగా మొట్టమొదటిసారి తూర్పు బెర్లిన్ పోలీసులు వారిపైన బాష్పవాయుగోళాలు ప్రయోగించారు. ఈలోగా ఇది చూసి 80 మంది పశ్చిమ బెర్లిన్ పౌరులు సరిహద్దు వద్దకు పోలోపమ, వారిని పశ్చిమ బెర్లిన్ పోలీసులు అడ్డగించారు. మరొక సంఘటనలో తూర్పు బెర్లిన్ పోలీసులు పశ్చిమ బెర్లిన్ ప్రాంతంలో 30 గజాలలోపలికి బాష్ప వాయుగోళాలు విసిరారు. ఒక లారీ దెబ్బ తిన్నది.

రష్యా రాయబారి ప్రకటన

తూర్పు బెర్లిన్‌లో రష్యా రాయబారి శ్రీ మిఖైల్ పెరూవ్‌ఖిన్, సరిహద్దు రక్షణ కేవలం తూర్పు బెర్లిన్ బాధ్యత అన్నారు.

బాన్‌లో ఉన్న మూడు పాశ్చాత్య రాజ్యాల రాయబారులకూ, అలాగే 26 వ సోవియట్ రష్యా బెర్లిన్ సరిహద్దులను మూయడం సరిహద్దులను ఉల్లంఘించడమేనన్న ఆరోపణకు సమాధానమిస్తూ, సైనిధంగా శ్రీ పెరూవ్‌ఖిన్ వ్రాశారు.

శ్రీ పెరూవ్‌ఖిన్ లేఖలో ఇట్లా ఉన్నది:—ఫాసిస్టులు కసితీర్చుకోవాలనుకునేవారు సరిహద్దు ఘర్షణలను రేకొట్టాలని ప్రయత్నిస్తున్నారు. అందువలన మీకు, ప్రత్యేకంగా అమెరికా సేనలకు, ఘటనలో ఘర్షణలు దారుణ ఫలితాలను కలిగిస్తాయని హెచ్చరిస్తున్నాము. ఆగస్టు 18, వ 23 వ, సెప్టెంబరు 2 వ, ఘటనలో సమన్వయము మీ దృష్టి కి తెచ్చాము. మీరు చెప్పవ్న విషయాలు తూర్పు జర్మనీ పరిపాలకుల బాధ్యతలకు సంబంధించినవి. తమ పరిహద్దులలో శాంతి భద్రతలను కాపాడుకోవడం తూర్పు జర్మనీ బాధ్యత. తమ ప్రాంతంలోకి రాకపోకలను క్రమబద్ధం చేసుకోవటం తూర్పు జర్మనీ బాధ్యత. విదేశీయులు ఎవరైనా ఏదైనా ఫిర్యాదు చేసుకోవలసి ఉంటే, వారు తూర్పు జర్మనీ ప్రభుత్వానికి చెప్పుకోవాలి. ఈ నిబంధనలను రష్యా పౌరులు పాటిస్తున్నారు. బెర్లిన్‌పై నాలుగు రాజ్యాలు చేసుకున్న ఒడంబడికకు భిన్నంగా పాశ్చాత్య రాజ్యాలే కొన్ని చర్యలు తీసుకున్నాయి. అందువలన ఆ ఒడంబడిక అంతవరకూ రద్దు అయినట్లే. పశ్చిమ బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల పరిపాలన పని చేయడంలేదు. ఇదిగాక పాశ్చాత్య రాజ్యాల సేనలు పశ్చిమ బెర్లిన్‌కు వచ్చి తూర్పు బెర్లిన్ సరిహద్దులలో మోహరించుకున్నాయి. పీటిపలన ఘర్షణాలకు, ఫాసిస్టులకు అల్లరిచేసే అవకాశం కలుగుతున్నది. ఇది ప్రమాదకరమని హెచ్చరిస్తున్నాను.

జాతీయనౌకాశ్రయమండలి

ఢిల్లీ, సెప్టెంబరు 12—సెప్టెంబరు 22, 23 న కొచ్చిన్‌లో జాతీయ నౌకాశ్రయ అభివృద్ధి మండలి సమావేశాలు జరుగుతవి. చిన్న రేవుల అభివృద్ధి, గుజరాత్‌లోని పోర్‌బందర్ రేవును సర్వకాలాలలోనూ ఓడలు రావటానికి అనువుగా అభివృద్ధిచేసే పథకం మొదలైన అంశాలపై ప్రధాన చర్చలు జరుగుతవి.

ద్వితీయ ప్రణాళికలో పెద్ద రేవుల అభివృద్ధి, తృతీయ ప్రణాళికా కార్యక్రమం మొదలైన అంశాలపై కేంద్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ సమీక్ష చేస్తారు. ఒరిస్సాలోని వరదీప్ రేవును కూడా పోర్‌బందర్ రేవులాగ అభివృద్ధి చేసే తీర్మానం చర్చనీయాంశాలలో పొందువరిచారు.

కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం రేవులలో బొగ్గు దిగుమతి, నెల్లూరునుండి కృష్ణపట్నానికి, కాకినాడనుండి వీశాఖపురంకు రైలుమార్గాల నిర్మాణం మొదలగు ప్రతిపాదనలపై కూడా చర్చలు జరుగుతవి. ఇదే విధంగా మంగళూరు ఓడరేవు అభివృద్ధి, మంగళూరునుండి హాసన్‌కు రైలుమార్గం మొదలగు అంశాలపై కూడా చర్చలు జరుగుతవి.

పాట్నా, సెప్టెంబరు 12— మొగల్‌సరాయ్ నుండి కలకత్తా వరకూ ఎలక్ట్రిక్ రైళ్ళు వేయించే పథకాన్ని ఒకదానికి వీపారు ప్రభుత్వం సలహాపై కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు వీపారు బలివిద్యాశాఖ మంత్రి విష్ణు శాహనవహళా వెల్లడించారు. దామోదరలోయ కేంద్రాన్నుంచి రైళ్ళు నడిపేందుకు కావలసిన విద్యుచ్ఛక్తిని తీసుకొంటారట.

యుద్ధం సంభవిస్తే మన కలలన్నీ కల్ల

తాష్‌కెంట్‌లో నెహ్రూ ప్రసంగం

మాస్కో, సెప్టెంబరు 12—భారత ప్రధాని శ్రీ నెహ్రూ తాష్‌కెంట్‌లో ఉజ్బెక్ రిపబ్లిక్ అధ్యక్షురాలు యూర్గర్‌వ్రసిద్ధిచోతో ముచ్చటిస్తూ, భారత ప్రజల పట్ల సోవియట్ ప్రజలకు హృదయపూర్వకమైన మైత్రి కలదని తనకు విశ్వాసం కలిగిందని అన్నారు.

ప్రధాని నెహ్రూ తాష్‌కెంట్ నగరదృశ్యాలు చూడడానికి వెళ్లారు. ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని కూడా చూచారు.

యుద్ధం వెలిగేనే, మన సస్యాలు, మన కృషి అంతా బూడిదలో పోసిన పన్నీరవు లుందన్నారు. "మన మిద్దుడు పరమాణు యుగంలో ప్రవేశించాము. ఈ యుగం ప్రజల జీవితాన్ని పల్లవింప జేయగలదు, ధ్వంసం చేయగలదు కూడా. కనుకనే మనం నిరాయుధీకరణను, అణ్వాస్త్రాల నిషేధాన్ని కోరుతున్నాము" అన్నారు.

ఉజ్బెక్ ప్రధాని అలిమోవ్ ప్రధాని నెహ్రూకు వీడుపచేశాడు. తర్వాత అయన ఉజ్బెకిస్తాన్ విజ్ఞాన శాస్త్ర పరిశత్తును, ప్రాచ్య విద్యాసంస్థను దర్శించి, ప్రముఖ శాస్త్రవేత్తలను కలుసుకున్నారు.

తర్వాత ప్రధాని శ్రీ అలిమోవ్‌తో స్నేహిక భాష సమస్యల పరిష్కారం విషయమై చర్చించారు. రష్యా సాంకేతిక, పారిభాషిక శబ్దాలు ఉజ్బెక్ భాషలో ఎలా ప్రయోగిస్తున్నదీ చాలా కుతూహలంతో తెలుసుకున్నారు. ఈ పారిభాషిక పదాలు మామూలు రైతులు గూడ తెలుసుకోవడానికి వీలుగా వాడుతున్నారు. భారత దేశంలోను ఇలాటి భాషా సమస్యే వుందని ప్రధాని నెహ్రూ అలిమోవ్‌తో అన్నారు.

ప్రధాని నెహ్రూ అంతకుముందు ఇక్కడి నాలుగువేల హెక్టార్ల గల సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని చూచివప్పుడు, మధ్యరకం పింజ పత్తి వంట పూచులను పరిశీలించారు. యంత్రాలు పత్తిని పరిశుభ్రపరచి, లోడు చేయడం చూచారు. వ్యవసాయ క్షేత్ర పాఠశాలను గూడా చూచారు. అక్కడి కమ్యూనిస్టు పార్టీ యువజన శాఖవారు ఆయన మెడ కొక ఎర్రటి గుడ్డ కట్టారు.

తర్వాత నెహ్రూ ఆ వ్యవసాయ క్షేత్రం దైనందిన కార్యక్రమాన్ని, సమిష్టి క్షేత్ర మయిన తర్వాత ఉత్పత్తి పెచ్చుదల ప్రమాణాన్ని గురించి ప్రశ్నించారు.

క్షేత్రంలో పనిచేస్తున్న కార్మికులు నెహ్రూ తమవద్దకు వచ్చినప్పుటు స్వాగతం చెప్పి, ఆయనకు పువ్వులు సమర్పించారు. నెహ్రూ సమిష్టి క్షేత్రంలోని పశుశాలను కూడా చూచారు. ఈ పశుశాలలో ఆ క్షేత్రంలోని కార్మికులకు వెలువల అమ్మకానికి తగినంత పాడి తయారవుతుంది.

విమానాశ్రయంలో ఉజ్బెక్ సోవియట్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి శ్రీ అరిఫ్ అలిమోవ్, తదితర ప్రభుత్వాధికారులు స్వాగత మిచ్చారు.

దీర్ఘకాల రాజకీయ ఖైదీలు

కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ నిర్ణయం

ఢిల్లీ, సెప్టెంబరు 13—దీర్ఘకాల రాజకీయ ఖైదీలను విడుదల చేయమని విజ్ఞప్తి చేసేందుకు గాను ప్రధాని వర్దకు రాయబారం పంపాలని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది. దేశం మొత్తంమీద అలాంటి దీర్ఘ ఖైదీలు 70 మంది ఉన్నారు.

నిష్టటినుండి ప్రారంభమైన యీ కార్యవర్గ సమావేశం వారం రోజులపాటు జరుగుతుంది. సమావేశ చర్చనీయాంశాల జాబితాను కూడా కార్యవర్గం వర్చించి తుదిరూపం యిచ్చింది. ఈ జాబితాలో అంతర్జాతీయ పరిస్థితి, ఎన్నికల ప్రణాళిక, పంజాబీసుబా కోర్కె, జాతీయ సమైక్యత, అంశాలున్నవి.

కార్యవర్గ సమావేశం ముగిసిన మీదట యీ నెల 18 తేదినుండి పార్టీ జాతీయ ప్రతినిధుల మండలి సమావేశం జరుగుతుంది.

కుర్లా రబ్బరు ఫ్యాక్టరీ గిడ్డంగిలో అగ్నిప్రమాదం

బొంబాయి, సెప్టెంబరు 11—బొంబాయిలోని కుర్లా ప్రాంతంలో ఉన్న రబ్బరు ఫ్యాక్టరీ గిడ్డంగిలో అగ్నిప్రమాదం సంభవించి 14 గురు గాయపడ్డారని తెలుస్తోంది.

ఈ అగ్నిని చల్లార్చడానికై పది అగ్నిమాపక యంత్రాలు మీదు గంటలకాలం హోరాహోరీ పోరాడవలసి వచ్చింది.

అనంతపురంజిల్లాలో కరువు పనులు

శ్రీ ఎం. వి. రాజు హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 12—

గుత్తి తాలూకాలోని కొద్ది ఫిర్కాల విషయంలోతప్ప జిల్లా అంతలో క్షామ పరిస్థితినిగురించి అభిప్రాయ భేదాలేమీ లేవు. వరుసగా ఐదవ సంవత్సరం వచ్చిన ఈ క్షామంపల్ల ప్రజలు - ముఖ్యంగా రైతులు, పశువులు బాధల పాలుకొకుండా ప్రభుత్వం తగు సహాయం చేస్తుంది అని రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎం. వి. రాజు హామీ ఇచ్చారు.

మొటట వర్షాలు కురిసి తరువాత అనలు కురియపుండుని ఎర్రనేలలపై వాణిజ్యం స్థైర్యం వాడిపోతున్న విషయం, అదునుకు వర్షాలు లేక చల్లలేగెడి భూములపై అనలు విత్తనాలేదన్న విషయం నిజమేనని శ్రీ రాజు అంగీకరించారు.

జిల్లా ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడానికి అన్ని శాఖలవారు తగు సూచనలు చేస్తే అవసరమైన డబ్బును మంజూరు చేయిస్తానని శ్రీ రాజు మాట ఇచ్చారు.

జిల్లా వ్యవసాయోద్యోగి శ్రీ కె. కొండారెడ్డి: భూసారం కొట్టుకుపోకుండా కాలువలీరు వృధాపోకుండా పాలాల్లో సుళ్ళుంగా ఎర్రనేలలో గట్లు నిర్మించుకునే పథకాన్ని అమలు జరపాలి.

మధ్య పెన్న ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామకృష్ణారావు: తుంగభద్ర ఎగువ కాలువ క్రింద పంటకాలువలను తవ్వించాలి. ఈ పథకంక్రింద రాయదుర్గం, ఉరవకొండ గుత్తి, అనంతపురం, తాడిపత్రి తాలూకాలలో పని కల్పించవచ్చును.

ప్రాంతీయ రహదార్ల ఇంజనీరు శ్రీ పాపిరెడ్డి: బళ్ళారి—రాయదుర్గం (48 మైళ్ళు) రోడ్డును నిర్మించాలి.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సుబ్బారాయుడు: కొత్త పథకాలను ప్రారంభించడానికి విధులు అడవను నిధులను కేటాయించాలి.

శాసన సభ్యుడు శ్రీ టి. రామచంద్రారెడ్డి: వీటివసర్ల సదుపాయాలను, విస్తరించాలి. కాలువలలో బురద చెత్త తొలిగించడం, మరామతుల వంటి పనులను చేయించాలి. వీరు తోడడానికై విద్యుచ్ఛక్తి వసతిని కల్పించాలి.

శాసన సభ్యులు శ్రీయుతులు పి. ఓబుల్ చార్యులు, సి. సుబ్బారాయుడు, ఐ. సదాశివన్, జిల్లా కిసాన్ సంఘ కార్యదర్శి శ్రీ బి. గోపాలకృష్ణ: భూమిశిస్తు బకాయిలన్నీ మాఫీచేయాలి. ఇంకా వాణిజ్య పంటలపైన పన్నులు కూడా మాఫీచేయాలి. అప్పులు వసూళ్ళు వాయిదా వేయాలి. 5 వేల బావులను లోతుచేయడానికై రైతులకు 3 వేలు వంతున రూ. 750 సబ్సిడీగాను మిగతాది అప్పుగానూ మంజూరు చేయాలి. వత్తుగాను సరఫరా చేయాలి. ముసలి వారు, అవిటివారు, వీదలకు భుపాద్యం సహాయం చేయాలి.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబరరెడ్డి: వీటా బదువేల బావులకు బదిలేపాటు సబ్సిడీలు ఇవ్వాలి. శాశ్వత క్షామ నివారణ పథకం క్రింద మూడేళ్లలోవల ప్రతి గ్రామంలోనూ వీటిపినర్లకు విద్యుచ్ఛక్తి సదుపాయాలు చేయాలి.

ఉరవకొండ నమితి అధ్యక్షుడు శ్రీ జి. సి. వెంకన్న: వీరుపక్షపట్టని గ్రామాలకు తారీలతో సరఫరా చేయాలి.

శ్రీ రాజు సావధానంగా అందరి విజ్ఞప్తులనూ విని ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు.

రాయదుర్గంలో

రాయదుర్గం, సెప్టెంబరు 12—శ్రీ ఎం. వి. రాజుకు ధర్మపరిరక్షణ డిప్యూటీ కలెక్టరు శ్రీ తిరుపతిరావు తమ పరిశీలనా విశేషాలను తెలియజేశారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎ. వీరభూపాలుడు కల్యాణదుర్గం తాలూకా వైర సముద్రానికి బి. టి. పి. ప్రాజెక్టు వీళ్ళు లక్ష్యణం వదల పకపోవని అభ్యర్థించారు. స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ముత్తలూరు బోజ్జన్న కరువు పనులు ప్రారంభించాలని విజ్ఞప్తిచేశారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర కాంతనాయుడు కూలీ ధర రూ. 1—4—0 వాలా తక్కువగా ఉన్నదనీ ఎక్కువ చేయాలనీ విజ్ఞప్తి చేశారు. తాటిచర్ల రైతు శ్రీ వీరభద్రగౌడు వరి పంటకు తెగుళ్లు ఎక్కువ ఉన్నవనీ నివారణోపాయాలు సూచించవలసిందిగా వేడారు. రాయదుర్గం పంచాయితీ మాజీ అధ్యక్షుడు శ్రీ బసవనగౌడు రోడ్డువనులకంటే బావుల ఎక్కువ గా త్రవ్వించడంవల్ల శాశ్వతమైన మేలు చేకూర్చవచ్చని సూచించారు (డ్రిల్లింగ్ విషయంతో బోరింగ్ చేయడం అవసర మన్నారు.

శ్రీ నిప్పాణి రాయదుర్గం చేనేతవారికి త్వరగా కృత్రిమ సిల్కు సరఫరా చేయడం ముఖ్యమన్నారు. ముంగారి పంటలు వూర్తిగా నాశనమైనవనీ, హింగార్ పంటలు. విత్తనాలు కూడా పడలేదని చెలిపారు.

లండన్‌కు శ్రీ జైప్రకాశ్ ప్రయాణం

ఢిల్లీ, సెప్టెంబరు 12—ప్రఖ్యాత బ్రిటిష్ లబ్ధప్రతిష్ఠ బెర్ట్రాండ్‌ర్సెల్ శాంతియత్నాలు విస్తృతం చేసిన నిరాయుధీకరణ మహోద్యమంలో పాల్గొనేందుకు సర్వోదయ నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ నిన్న రాత్రి లండన్‌కు బయలుదేరి వెళ్ళారు.

15 లోబడిపాట్ల విశేషంలో గడిపిన నెలరోజులు శ్రీ నారాయ ణ్ స్వదేశానికి తిరిగి వచ్చాక జీవిత చరిత్రకు తుదిమెరుగులు దిద్దుతారు.



పోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెని, 86, నైనియప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు 3.





ఏదో ఒక రేడియో కొనకండి!



బుష్
ఇ ఎమ్ ఎక్స్ 82
రేడియో కొంటే
పెట్టుబిడి
పెడుతున్నా
రన్నమాట

ఎక్సైజ్ డ్యూటీతో కూడా
మాత్రమే
రు. 250.00
హైదరాబాదులు అదనము

ప్రపంచ ప్రసిద్ధ ఫిలిప్స్ సాంకేతిక నిపుణతతో తయారైన క్రొత్త బుష్ ఇఎమ్ఎక్స్ 82 మోడలులో ధ్వనిని ఆకర్షించే ఆకారము మరియు మనోహరమైన నమ్మకము మరియు మూడుమార్పులైన ఆకారము అను బుష్ యొక్క అంశములన్నీ ఉన్నాయి. దానికి మెరిసే క్రోమినెట్ తలుపు మరియు బుష్ అనే పేరే దానికి గల గ్యారంటీ.

భారతదేశములో తయారుచేయువారు:
మూల్‌చందని ఎలెక్ట్రికల్ & రేడియో ఇండస్ట్రీస్ లిమిటెడ్
బొంబాయి-7
కేంక్ ఆర్గనైజేషన్ లిమిటెడ్‌తో కలిసి పనిచేస్తున్న కంపెనీ

Advertisement, 192 Feb.

సర్దార్ కార్బనిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్

గుణదల (విజయవాడ)

(సోడాగ్యాస్ మాన్యుఫాక్చరర్లు)

సోడాగ్యాస్ డీలర్లకు వారి స్వంత కంటెయినర్లలో పూర్తి ప్రమాణంలో సోడాగ్యాస్ సప్లయి చేయగలిగి ఉన్నామని తెలుప సంతోషిస్తున్నారు.

నిరంకుశత్వ నివారణ

సామ్యవాద వ్యవస్థ స్థాపన తప్ప వేరే మార్గం లేదని శ్రీ కృష్ణమీనన్ వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 12— **దేశంలో నియంతృత్వ, నిరంకుశత్వాల నివారణకు సమాజంలో సామ్యవాద వ్యవస్థ స్థాపన తప్ప వేరే గత్యంతరం లేదని భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.**

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇట్లా అన్నారు: దేశంలో సామ్యవాద వ్యవస్థను సాధించక పోతే త్వరగా నియంతృత్వం, లేక నిరంకుశత్వపాలన ఏర్పడగలదు. సామ్యవాదమంటే అందరికీ అగమ్యమైన ఒక ఆర్థిక సిద్ధాంతంగా భావించ వలసిన అవసరం లేదు. సామ్యవాదమే మన రాజకీయ, సాంఘిక ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం సిద్ధించకపోతే, దేశ రాజకీయ, సాంఘిక వ్యవస్థలలో పెద్ద మార్పులు చెల రేగగలవు. కావున మన జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ తీవ్రంగా కృషి చేయవలసి వుంటుంది.

భారతదేశానికి సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యం సంక్రమించింది. ఇక ప్రజా స్వామ్య సామ్యవాద వ్యవస్థను స్థాపించటమే మన విధి. దేశంలోని అన్నివర్గాల ప్రజలకు సమాన రాజకీయ హక్కులను ప్రసాదిస్తూ భారత రాజ్యాంగ చట్టాన్ని రూపొందించటం జరిగింది. ఇందులో ఏ వర్గంపట్ల గానీ తార తమ్యం, నిష్పక్షికమైన దృష్టి చూపలేదు. దేశంలో ఉద్భవించిన ఈ రాజకీయ విప్లవానికి తోడుగా పారిశ్రామిక, ఆర్థిక విప్లవం చేకూరి వుంటే ప్రజల పరిస్థితి హెచ్చుగా బాగుపడ టానికి అవకాశం వుండేది.

పూజ్య గాంధీజీ నాయకత్వాన మనం రాజకీయ స్వాతంత్ర్యం సాధించుకోగలిగాము. ప్రస్తుతం మన భవిష్యత్తు, అభివృద్ధి మన చేతులలోనే వుంది. దేశీయ అవసరాలను గురించి ప్రజలకు హెచ్చుగా చెప్పనవసరం లేదు. మన సాంఘిక వ్యవస్థ మారుతున్నదన్న విషయం కూడా అందరూ గుర్తించారు. ఈ మారుతున్న సాంఘిక వ్యవస్థకు లోడుగా మనం అభివృద్ధి పథంలో పయనించకపోతే కొన్ని తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది.

ప్రతిపక్షాల పాత్ర

ప్రతిపక్షాలుగావున్న ప్రజా సోషలిస్టు పార్టీ, స్వతంత్ర, జనసంఘ పార్టీలు ఎన్నికలపొత్తు కుదుర్చుకోవటంలో ఈ మూడు పార్టీలకు ఏలాటి రాజకీయ సిద్ధాంత సంబంధాలు లేవు. కాంగ్రెసు సంస్థను ఎన్నికలలో ఎదిరించాలన్న ఆశయం తప్ప వేరే ఇతర ఉద్దేశంతో ఈ రాజకీయ పొత్తు కుదరలేదు ఈ విధమైన ఎన్నికల పొత్తులు దేశానికి అరిష్టదాయకం.

సహకార ఉద్యమం

మన దేశంలో పేదరికం మూర్తీభవించి వుంది. పేద ప్రజలు హెచ్చుగా వున్నారు. ప్రజల అవసరాలు తీరటానికి హెచ్చుగా ఆర్థిక వనరులు లేనందున, తమకుగల స్వల్ప వసతులతోటి సహకార సంఘాల ద్వారా పరస్పర సహకారంతో ఒకరి నొకరు సహాయం చేసుకొనవలసిన అవసరం హెచ్చుగా వుంది. దేశీయ సమస్యల పరిష్కారానికి ప్రజలలో హెచ్చుగా సహకార సంబంధాలు ఏర్పడటం ఎంతైనా ముఖ్యం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇటువంటి సహకార విధానాలు చాలా అవసరం.

కాంగ్రెసు సంస్థను కేవలం ఒక రాజకీయ సంస్థగా కాకుండా, ఒక జాతీయ ఉద్యమంగా భావించాలి. ఈ జాతీయ ఉద్యమ ఫలితమే భారత స్వాతంత్ర్యం. కాంగ్రెసు చరిత్రలో భారత స్వాతంత్ర్యం తల్లివేరు వంటిది. దేశంలో వివిధ రకాల జాతులవారు నివసిస్తూ వున్నా, మన జాతీయత మాత్రం ఒక్కటన్న విషయం మరువరాదు. ఈ జాతీయ నినాదమే భారత ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించింది.

మన స్వాతంత్ర్య సాధన ప్రస్తుతం ప్రాథమిక దశలోనే వుంది. ఈ కృషికి ఒక అంత్యం అంటూ వుండదు. ఇదేవిధంగా అభివృద్ధికి కూడా ఒక అంత్యం అంటూ లేదు. 1947 ఆగస్టు 15 భారత దేశానికి స్వాతంత్ర్యం సంక్రమించింది అనేకన్నా స్వాతంత్ర్య సాధ నలో అడ్డుగావున్న వ్యతిరేక శక్తులు తొల గాయని భావించాలి. స్వాతంత్ర్యం అంటే ప్రజలకు అవసరమైన కూడు, గుడ్డ, తల దాచుకోవటానికి గృహం, ఇతర ఆరోగ్య వసతులు పుష్కలంగా లభ్యంకావటమేనని అందరూ భావిస్తున్నారు. ఈ ఆశయసిద్ధికి మన కృషి యథావిధిగా సాగిస్తూనే వుండాలి.

ప్రపంచంలో ఏ దేశంకావీ వెనుకబడిన ప్రాంతంగా వుండటానికి వీలులేదు. దేశీయ స్వాతంత్ర్యాన్ని సాంఘిక, ఆర్థిక, సంస్కృతుల దృష్టితో చూడవలసి వుంటుంది. కావున మన దేశంలోని 40 కోట్ల ప్రజానీకం అన్ని విషయాలలోనూ సంతృప్తి చెందనిదే నాస్తిక స్వాతంత్ర్యం సాధించామనటానికి వీలులేదు.

పూర్వం మన దేశంపై విదేశాల దండ యాత్రలు హెచ్చుగా వుండేవి. భవిష్యత్తులో కూడా విదేశీ శక్తులు మనదేశంలో దండ యాత్రలు చేయవచ్చు. కావున భారత ప్రజల సౌభాగ్యానికి జాతీయ భద్రత చాలా అవసరం. కావున మన భవిష్యత్తు, స్వాతంత్ర్యం జాతీయ భద్రతపై ఆధారపడి వుంది.

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ హైదరా

"Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

బాదుకు రాగానే రక్షణ శాఖకు సంబంధించిన వివిధ కార్యాలయాలను దర్శించారు. అక్కడ జరుగుతున్న కృషిని పరిశీలించారు. భవిష్యత్తులో పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా మనకు హెచ్చుమంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు అవసరమని శ్రీ మీనన్ అన్నారు.

అల్జీరియా విప్లవ నేరస్థుల విచారణ

ఫ్రాన్సుకు ద్రోహం తలపెట్టారన్న నేరంపై

పారిస్, సెప్టెంబరు 11—గత ఏప్రిల్ నెలలో అల్జీరియాలో సైనిక తిరుగుబాటు జరిగిన సందర్భంలో, ఫ్రాన్సులో కూడా ప్రభుత్వ వ్యతిరేక విప్లవాన్ని లేవదీయుడానికై ప్రయత్నించినారన్న నేరంపై అరెస్టుచేసిన మాజీ సైనికోద్యోగి జనరల్ జాక్వెస్ ఫారే, కర్నల్ రోనాల్డ్ వాడ్రే, కెప్టెన్ ఫిలిప్సిడి సెయింట్ రెమీ, కర్నల్ యేల్ గోదార్డ్‌లపై నేడు పారిస్ సైనిక న్యాయస్థానంలో విచారణ ప్రారంభించారు.

అల్జీరియాలో తిరుగుబాటు లేవదీసిన నేరానికి వీరికి గతంలో మరణశిక్ష విధించడం జరిగింది. అయితే వీరిలో ఎవరూ ఇంకా పట్టుబడలేదు.

అల్జీరియాలో దుస్సంఘటనలు

యూదు జాతివారికి సంవత్సరాది (ఉగాది) దినమైన నేడు, ఓరాన్‌పట్టణంలోని యూదు లకూ, ముస్లిములకూ నాలుగు గంటలకాలం తీవ్రమైన ఘర్షణలు జరిగాయి. పలువురు గాయపడ్డారు.

ఒక యూదు జాతిమంగలిని ఒక ముస్లిం జాతీయుడు కత్తితో తీవ్రంగా గాయపరచడం వల్ల ఈ దుస్సంఘటనలు ప్రారంభమయ్యాయి. యూదు జాతీయయువకులు గుంపుకట్టి ముస్లిం జాతీయులపై దాడిచేసి పలువురిని గాయపరచి, యూదు ముస్లిం జాతీయుల దుకాణాలను కొల్లగొట్టి, యూదుజాతీయుని కత్తితో గాయ పరచిన ముస్లిం జాతీయుడు తలదాచుకున్న నాలుగవ దుకాణానికి నిప్పు పెట్టారు.

ఇది జరిగిన వెంటనే ముస్లింలు కత్తులూ, తుపాకులూ ధరించి యూదు జాతీయులపై పడ్డారు. కాల్పులు జరిగాయి.

ఈ ఘర్షణలను అరికట్టి, యూదు జాతీయుని గాయపరచిన ముస్లిం జాతీయుని అరెస్టుచేసి పోలీసులు తీసుకుపోతుండగా యూదు జాతీయులు, యూరోపియన్లు "సమిపూడి" "చంపండి" అని కేకలు వేశారు.

కొత్తగూడెంలో కార్బొనైజేషన్ కర్మాగారం

హైదరాబాదు, సెప్టెంబరు 12— కొత్తగూడెంలో ఒక కార్బొనైజేషన్ కర్మా గారాన్ని స్థాపించేందుకు చాలామంది వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నారని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు. రూ. 3 కోట్ల ఖర్చుతో దినసరి 800 టన్నుల ఉత్పత్తి శక్తిగల కర్మాగారాన్ని స్థాపించాలని ప్రభుత్వం తీర్మానించింది. ప్రథమంలో ఈ కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వమే స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కానీ కేంద్రం ఇందుకు సమ్మతించలేదు. రాష్ట్ర ప్రభుత్వంకానీ, లేక వ్యాపారులుకానీ ఇందుకు పూనుకుంటే అవసరమైన సహాయం చేస్తామని కేంద్రం హామీ యిచ్చింది. ఈ కర్మాగార స్థాపనకు సింగరేణి బొగ్గుగనుల సంస్థ కూడా ముందుకు రాలేదు.

కొత్తగూడెంలో కార్బొనైజేషన్ కర్మా గారాన్ని స్థాపిస్తే, జంటనగరాలలో వంట చెరుకు సమస్య పూర్తిగా తగ్గిపోగలదని చాలా మంది భావిస్తున్నారు. భారీ విద్యుత్ పరికరాల కర్మాగార స్థాపన విషయంలో కేంద్రం ఇంతవరకూ తమ అభిప్రాయాన్ని వివరంగా తెలియజేయలేదు. కానీ ఈ కర్మాగార స్థాపనకు రామచంద్రాపురంలో ప్రాథమిక సన్నాహాలు జరుగుతున్నవి. ఈ కర్మాగారం స్థాపనవల్ల 20 వేల మందికి అదనంగా ఉద్యోగాలు లభ్యమౌతవి. ఈ కర్మాగార స్థాపనకు స్థల నిర్ణయంచేసే విషయమై కేంద్ర నిపుణుడు శ్రీ కో హైదరాబాదుకు రానున్నారు.

భువనగిరిలో 100 టన్నుల ఉత్పత్తి శక్తిగల ఒక కాగితపు కర్మాగారాన్ని స్థాపించేందుకు చాలామంది వ్యాపారులు దరఖాస్తులు చేసుకున్నారు. సింగరేణి బొగ్గుగనుల సంస్థలో కేంద్రం రూ. 20 కోట్లు పెట్టుబడి పెట్టే విషయమై ఇంకా కేంద్రం ఏ నిర్ణయానికి రాలేదు. సింగరేణి బొగ్గు గనులలోగానీ, మిశ్రమ లోహధాతు కర్మాగారంలో కానీ ఇతర ప్రాంతాలవారికి హెచ్చుగా ఉద్యోగ వసతులు కల్పించబడటం లేదు. ఆయా ప్రాంతాలవారికే హెచ్చు ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతూవుంది.

రబ్బరు ఫ్యాక్టరీ తగులబడి రూ. 3 లక్షల 20 వేలు నష్టం

బొంబాయి, సెప్టెంబరు 12—బొంబాయి పరిసరాలలో కుర్లావద్ద నిన్న ఉదయం నిప్పంటుకొన్న రబ్బర్ ఫ్యాక్టరీ మంటలను 10 అగ్ని మాపక దళాల ఇంజన్లు మూడు గంటల తర్వాత ఆర్పివేయ గలిగాయి. 26 మంది గాయ పడ్డారు. నిన్న ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం వెలుపలకి వచ్చారు.

దాదాపు 3 లక్షల 20 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని అగ్ని మాపకదళ ఉద్యోగి తెలిపారు. ప్రమాద కారణం ఇంకా దర్యాప్తు చేస్తున్నారు.

కాశిం ఆజ్ఞలపట్ల సైన్యం ప్రాతికూల్యం

కువాయత్‌పై దాడి చేయడానికి నిరాకరణ

కువాయత్, సెప్టెంబరు 11—గత శని వారంనాడు కువాయత్‌పై దాడిచేయవల సిందిగా ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీంకాశిం ఆజ్ఞలను జారీచేసిన సందర్భంలో ఇరాక్ సైన్యం తిరుగు బాటు చేసిందని నేడు కువాయత్ రేడియో ప్రకటించింది.

విశ్వసనీయ వర్గాల ద్వారా తనకు తెలిసిన వార్తల ప్రకారం, బాస్రావద్దఉండిన సైనిక పటాలాలను సమీకరించాలనీ, వాటిని శనివారం నాడు దక్షిణంగా నడిపించాలనీ ఇరాక్ సైనికాధికారి ఆజ్ఞాపించాడని కువాయత్ రేడియో ప్రకటించింది.

ఈ ఆజ్ఞలను నిర్వర్తించే నిమిత్తం బ్రిగే డియర్‌హాంజా అనే పేరుగల సైనికోద్యోగి ప్రత్యేకమైన ఉత్తర్వులపై 18 లారీల సైనికులతో, 106 గన్నులతో ఫావాయిబా సైనిక కేంద్రానికి పంపించారనీ, అయితే బాస్రా వద్ద ఉండిన సైనికోద్యోగి తమవద్దనున్న టాంకులలోచాలాభాగం ఉపయోగానికి అర్హం కాని విధంగా ఉన్నాయని బాగ్దాద్‌కు తెలియ జేశాడనీ, అటు పిమ్మట సోమవారంనాడు బాస్రా వద్దనున్న సైనికులు ఈ దాడిని వ్యతి రేకించారనీ ఈ విషయమై ఇరాక్ ప్రభుత్వం విచారణను కూడా ప్రారంభించిందనీ కువాయత్ రేడియో ఆరోపించింది.

అరబ్ సైన్యాలు కువాయత్‌కు చేరు కొనక పూర్వమే ఈ దాడిని ప్రారంభించాలని మేజర్ జనరల్ కాశిం ఒక పథకాన్ని వేసుకొని ఉండినారని కూడా ఆరోపించింది.

రాజా మేఘసింగ్ అరెస్టు

పాకిస్తాన్‌నుండి బందిపోటు ముఠాను నడుపుతున్న నాయకుడు

బికనీర్, సెప్టెంబరు 12—జగత్మల్‌సింగ్ బందిపోటు ముఠా నాయకుడు, పాకిస్తాన్‌లో తలదాచుకొని భారతదేశంలో బందిపోటు దొంగతనాలు సాగిస్తున్న గజదొంగ, వీర్ యానేశ్వర్ గ్రామస్థుడు, రాజామేఘసింగ్‌ను ఇక్కడ ఆదివారంనాడు అరెస్టుచేసి మేజిస్ట్రేటు ముందర హాజరుపెట్టారు.

సెప్టెంబరు 22 వరకు పోలీసుకస్టడీలో ఇతన్ని ఉంచమని న్యాయమూర్తి ఉత్తరువిచ్చారు. జైసల్మేర్, నాగపూర్, జోధ్‌పూర్ పోలీసుశాఖలను ఇతనిపై మన్న నేరాల పట్టికలను తమకు అందించవలసిందిగా బికనీర్ పోలీసులు కోరారు.

ఆఫ్రికన్ జబ్బుతో 200 గుర్రాల చావు

సిమ్లా, సెప్టెంబరు 12— హిమాచల్ ప్రదేశ్, ఎగువ మహాసూ ప్రాంతపు చోపాల్ తహసీలులో గత 5 వారాలలో 200 గుర్రాలు, ఎక్కువగా కంచరగాడిదలు, ఆఫ్రికన్ గుర్రాలు జబ్బువల్ల చనిపోయినట్లూ, ఇవి ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌నుండి వచ్చిన కంచరగాడిదలే ఎక్కువకున్నవని తెలుస్తోంది. మహాసూ, సిర్మూర్ జిల్లాలలో ఈ వ్యాధి ప్రబలంగా ఉన్నట్లు హిమాచల్‌ప్రదేశ్ అధికారులు ప్రకటించారు. చికిత్సావిధానాలకై ప్రజలను హెచ్చరించారు.

ఇండోచైనా రాజ్యత్రయ శాంతిసంఘాల కృషి

సమష్టిగా ఉండాలని జెనీవాలో నిర్ణయం

జెనీవా, సెప్టెంబరు 11— **ఇండోచైనా రాజ్యత్రయం లోని కాంబోడియా, వియత్నాం లలో ఉన్న అంతర్జాతీయ శాంతి సంఘాలతో కలిసి లావోస్‌లోని అంతర్జాతీయ శాంతి సంఘం తన పర్యవేక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండాలని నేడు జెనీవాలో జరిగిన 14 దేశాల అంతర్జాతీయ సమావేశంలో ఆమోదించారు.**

భారతదేశం ప్రతిపాదించిన ఈ అధికర ణానికి సమావేశంలోని రెండు కూటాల ప్రతినిధులలో ఎవరూ ఏమంత పెద్ద ఆక్షేపణలను చేయలేదు.

కాంబోడియాను గానీ, వియత్నాంనుగానీ, లావోస్‌పై దురాక్రమణ జరపడానికిగాను ఎవరూ ఉపయోగించుకోకుండా జాగ్రత్త వహించే నిమిత్తం లావోస్‌లోని అంతర్జాతీయ శాంతి సంఘం, కాంబోడియా, వియత్నాంలలో ఉన్న అంతర్జాతీయ సంఘాలతో కలిసి కట్టుగా పనిచేయడం చాలా ముఖ్యమేనని అమెరికా ప్రతినిధి తెలియజేశారు.

ఇండోచైనా రాజ్యత్రయానికేగాక, ఆగ్నేయాసియా మండలానికంతటికీ ప్రమాదమైన విధంగా లావోస్ తన దేశంలో విధ్వంసక చర్యలను పోషిస్తూవచ్చిందని దక్షిణవియత్నాం ప్రతినిధి శ్రీ త్రాణ్‌చణ్ చెప్పారు.

ఇండోచైనా రాజ్యత్రయంలోని అంతర్జాతీయ శాంతి సంఘాలన్నీ కలిసికట్టుగా పని చేయడం అవసరమన్నారు. ప్రస్తుతం లావోస్‌లో ఉన్న విదేశీ సైన్యాలను ఉపసంహరించు కొనేటట్లు చేయడానికీ, ఇకముందు కాంబోడియా నుండి గానీ, విదేశీ దురాక్రమణ దారులూ, వారి ఆయుధాల సరఫరాలూ లావోస్‌లో ప్రవేశించకుండా చేయడానికి ఇట్టి పద్ధతి చాలా అవసరమన్నారు.

ఈ రోజు జరిగిన జెనీవా సమావేశంలో లావోస్‌లోని అంతర్జాతీయ శాంతి సంఘానికి చేకూర్చవలసిన సాధన సంపత్తిని గురించి కూడా చర్చించారు. మొదట లావోస్ ప్రభుత్వమే ఈ సంఘానికి కావలసిన సాధన సంపత్తిని సరఫరా చేయాలని రష్యా ప్రతినిధి శ్రీ జార్జిపుష్కిన్‌తన అభిప్రాయాన్ని ప్రకటించారు.

తన సాధన సంపత్తిపై ఈ సంఘానికి పూర్తి అజమాయిషీ, అదుపులు ఉండాలని కెనడా ప్రతినిధి శ్రీ చెస్టర్‌రోనింగ్, ఫ్రాన్సు ప్రతినిధి శ్రీ జాక్వెస్‌రూక్స్ తెలియజేశారు.

థాయిలాండ్‌లోని బాంగ్‌కాక్ పట్టణాన్ని లావోస్ అంతర్జాతీయ శాంతి సంఘం సమావేశాలకూ విశ్రాంతిపొందడానికి ఉపయోగించు కొనవలసిందనీ, దీనికి అనుమతించవలసిందనీ లావోస్‌లోని అంతర్జాతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ సమర్‌సేన్ చేసిన విజ్ఞప్తిని తాము ఆమోదించామని థాయిలాండ్ ప్రధాని శ్రీ సరిత్‌థానారాత్ తెలియజేశారు.

అన్ని పరిశ్రమలనూ ప్రభుత్వమే నడపదు

కర్నూలుసభలో మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 12— **రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలనూ ప్రభుత్వమే నిర్వహించాలని భావించడం లేదు. ఇది అసాధ్యం కూడాను—అని ప్రణాళిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.**

బుధవారంపేటవద్ద గుడ్డల మార్కెట్టుకు శంకుస్థాపన చేస్తూ శ్రీ రంగారెడ్డి పై హామీని ఇచ్చారు. కలెక్టరు శ్రీ జి. నారాయణ శెట్టి అధ్యక్షత వహించారు.

రు. 4½ లక్షల వ్యయంతో నిర్మించే ఈ గుడ్డల మార్కెట్‌లో దుకాణాలకూ, నివాసానికి కూడా అనువైన భవనాలు 37 ఉంటాయి.

శ్రీశైలం ప్రాజెక్టు: మంత్రి ఆశాభావం

నాగార్జున సాగర్ ప్రాజెక్టు పని చురుకుగా సాగుతున్నందువల్ల శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రత్యేకించిన సిబ్బంది ఇబ్బందులు కలుగ కుండా ఉండే నిమిత్తం శ్రీశైలం ప్రాజెక్టును కేంద్రం త్వరలో మంజూరు చేస్తుందని మంత్రి ఆశాభావాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ రాయబారాల పట్ల కేంద్ర వైఖరి సానుకూలంగానే ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు.

"శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు అయితే దక్షిణ రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి వాడకం విభేదాలు తొలగవచ్చు. ద్వితీయ ప్రణాళికా కాలంలో మద్రాసు రాష్ట్రంలో తలసరి విద్యుచ్ఛక్తి వాడకం 40 యూనిట్లు అయితే ఆంధ్రలో 150 యూనిట్లు మాత్రమే అని శ్రీ రంగారెడ్డి అన్నారు.

కర్నూలుకు మహలుమిల్లు విషయమై ప్రస్తావిస్తూ, వివిధ పరిశ్రమలకు ప్రత్యేకించిన మురకదుళ్ళను మాత్రమే ఇప్పుడు పంపిణీ చేస్తున్నారనీ, ఇక్కడి పారిశ్రామికులు తగిన పెట్టుబడిని సేకరించి రాష్ట్ర ప్రభుత్వాన్ని సమీపిస్తే అదనపు మురకదుళ్ళకై రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించి మంజూరు చేయిస్తుందనీ మంత్రి హామీ యిచ్చారు.

వ్యవసాయోత్పత్తి కంటే పారిశ్రామికోత్పత్తి చాలా వెనుకబడివుదనీ, పారిశ్రామికుల ప్రత్యేక కృషి అత్యవసరమనీ మంత్రి విజ్ఞప్తి చేశారు.

నంద్యాల పారిశ్రామికవాడ: మంత్రి అసంతృప్తి

"నంద్యాలలో పారిశ్రామిక వాడ అభివృద్ధి ఏమంత సంతృప్తికరంగా లేకపోవడం విచా రించవలసిన విషయం. ఆదోని పారిశ్రామిక వాడ ఇంకా ప్రారంభదశలోనే ఉన్నది. జిల్లా కేంద్రమైనందున కర్నూలులో సర్వసమగ్ర మైనట్టి ఒక పారిశ్రామికవాడ అవసరం. ఇందుకై కూడా పట్టణ పారిశ్రామికులు తగు కృషి చేయడం అవసరం" అని మంత్రి విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి శ్రీ జి. ఎల్. వందా వందన సమర్పణ చేశారు.

ఫ్రెంచి-ట్యునీషియా యుద్ధఖైదీల మార్పిడి

పరిస్థితులలో తీవ్రత సడలిన సూచనలు

ట్యునిస్, సెప్టెంబరు 10—ట్యునీషియా, ఫ్రెంచి ప్రభుత్వాలు నేడు పరస్పరం బిజెర్టా—దేసల్ ప్రాంతంలో పరస్పరం యుద్ధఖైదీలను మార్పిడి చేసుకున్నారు.

ఫలితంగా ఫ్రెంచివారు 740 మంది ట్యునీషియా సైనికులను విడిచిపెట్టారు. ట్యునీషియా 220 మంది ఫ్రెంచి సైనికులను విడుదల చేసింది. దీనివల్ల పరిస్థితుల తీవ్రత సడలిందని పరిశీలకులు భావి స్తున్నారు.

కెన్యాలో ఏకపక్ష రాజకీయ వ్యవస్థ

కాడూపక్షం విముఖత

నైరోబీ, సెప్టెంబరు 12—కెన్యాలోని కాడూ, కాను పక్షాలు రెండూ విలీనమై ఒకే పార్టీగా ఏర్పడాలని కెన్యాజాతీయ నాయకుడు శ్రీ జోమో కెన్యాటా చేసిన విజ్ఞప్తిని కాడూ పక్షం నిరాకరించింది. కాను మాత్రం అంగీకరించింది.

తన విజ్ఞప్తిలో శ్రీ కెన్యాటా, నేడు కెన్యా అభివృద్ధి చెందడానికై కృషిని కేంద్రీకరించ వలసి ఉన్నదనీ, అందువల్ల రాజకీయమైన విభేదాలతో కాలాన్ని వృథాచేయకూడదని కోరారు.

కొరియా రష్యా రక్షణ ఒడంబడిక

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 10—పరస్పర సైనిక దాడుల సందర్భంలో పరస్పరం సహాయం చేసుకోడానికి ప్రతిన పూనుతూ గత జూలై నెలలో మాస్కోలో కుదుర్చుకున్న ఒడంబడికను నేడు ఉత్తర కొరియా ప్రభుత్వాలు స్థిరపరిచాయని "నవ చైనా" వార్తాసంస్థ ప్రకటించింది.

ఉబ్బసము రొమ్ముపడిశము జలుబు అరికట్టు విధము

ఊపిరి తిరగడయుట, దగ్గు, శ్లేష్మము, గొంతు నొప్పి, ఉబ్బసము, రొమ్ము పడిశము, జలుబు మరియు జ్వరము మొదలగు వ్యాధులతో బాధ పడు వేలకొలది రోగులు ఇక ఏ మాత్రము భయపడనవసరము లేదు. అమెరికా దేశపు ఆధునిక నూతన ముఖ్య శాస్త్రీయముగా తయారైన మందు, గుండె, ముక్కు మొదలగు భాగములను రక్తము ద్వారా వ్యాపించి శ్లేష్మమును హరించును. మీకు వెంటనే ఊపిరి బాగుగానడచును, దగ్గు శ్లేష్మము తగ్గి సుఖనిద్ర కలుగును. పూర్తిగా తృప్తి నిశ్చయము గ్యారంటి చేయబడిన "మెండకో" (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.)

గణేశ చతుర్థినాడు
మా ఖాతాదారులకు, మిత్రులకు, అభిమానులకు మా హార్దిక శుభాకాంక్షలు.

మంచి సువాసనగల
గణేశ దర్బార్ బత్తి
పుష్పలలా రోస్ దర్బార్ బత్తి
హరినాథ్ దర్బార్ బత్తి
పుష్పలలా అగర్ బత్తి

బ్రాంచ్. పి.బి.నం. 641. బెంగళూరు-2
ది న్యాషనల్ ఫ్లాగ్ పర్‌ఫ్యూమరి వర్క్స్ పి.బి.నం. 4, చింతామణి (మైసూరు స్టేట్)





ఆటలో మగ్నమైన పిల్లలు, ప్రియమైన తల్లికి ముదము చేకూర్చి ఇంటిని ఆనందమయ మొనరించు .... ఆమె ఏమిచేసినా సురక్షితమైన జాగ్రత్త వహించుటకు, సర్వదా శ్రేష్ఠమైనదే ఎన్నుకొనుటలో అత్యంత శ్రద్ధకు ఫలితం ఆదే.... వారు ఆత్యాప్యాయంగా మెచ్చుకొనే అమోఘమైన రుచిగలకూరలు, ఫలహారాలు, డాల్డా వంటకాలు - ఆమె తెలివిగా ఎన్నుకున్న వంటసాధన! ఉత్తమ వనస్పతి నూనెలతో తయారైన డాల్డా శుద్ధమైనది. ఎదిగే పిల్లల శ్రేయస్సు కోసం దీనిలో విటమినులు చేరియున్నవి, వంటకాలను ఎంతో యోగ్యమొనరించే డాల్డా ... సర్వదా మనదే!

ఈ రుచికరమైన డాల్డా ఫలహారమును రుచి చూడండి.

డాల్డా వనస్పతి-రుచికరమైన వంటకాలకు పెట్టింది పేరు

DL. 70A-X75 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 252 ★ విజయవాడ 13-9-1961 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

డాక్టర్ పి. మజుందార్స్
ఆంటిబాక్ట్రిన్
Antibactrin
[illegible] కేవలం తినిని రాచినంతనే నయమగును.
రాచపుండ్లు, బొబ్బలు, పెప్టిక్స్, సైనస్, కురుపులు, పక్కలా ఆపరేషన్‌గాని, [illegible] అవసరం లేకుండా నయమగును.
LYTTON & CO., Calcutta-13.

టెలిఫోన్ ద్వారా పెళ్ళిళ్ళు

డెమోయిన్స్, (అయోవా) సెప్టెంబరు 11:—టెలిఫోన్‌ద్వారా పెళ్ళిళ్ళు చేయించి పెళ్ళికొంటిజడ్జి సి. ఎడ్విన్ ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి సంపాదించుకుంటున్నారు. పశ్చిమ వర్జీనియాలోని రీటా ఎమ్. విడిమోయిన్‌కి శ్రీమూర్ సంగతితెలిసి ఆయనతో మాట్లాడగా ఆమెకు, మనీలాలో అమెరికా విదేశాంగ శాఖలో కమ్యూనికేషన్స్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డేనియల్ ఓడనెల్ (24)కు టెలిఫోన్ ద్వారా ఆయన వివాహం జరిపించారు. తాను మనీలా చేరినతరువాత తాము, తన భర్త [illegible] రోమన్ కేథలిక్ [illegible] వివాహం జరుగుతుందని విడిమోయిన్ తెలియజేసింది. విదేశాంగశాఖ ఉద్యోగుల భార్యలు పొందే ఆర్థికసహాయాన్ని తానుకూడా పొందడానికి ఈ టెలిఫోన్ వివాహం అవసరమయిందని ఆమె అన్నది. (య. పి.)

తృతీయ ప్రణాళికలో ఎగుమతుల లక్ష్యాన్ని అందుకోడానికి కృషి

ప్రభుత్వం సర్వవిధాలా తోడ్పడగలదని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి హామీ

—: x :—

ఎగుమతుల సలహాసంఘం సమావేశంలో ప్రస్తుతం తీసికొంటున్న చర్యల వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 12:—

తృతీయ ప్రణాళిక కాలంలో 3,700 కోట్ల రూపాయల విలువ మేరకు ఎగుమతులు జరగాలన్న లక్ష్యాన్ని చేరుకోడానికి ప్రభుత్వం అన్నివిధాలా తోడ్పడగలదని వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు హామీయిచ్చారు.

ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని, ఇందుకు తగిన ప్రయత్నాలను చేయగలదని ఎగుమతుల సలహాసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన విశదం చేశారు.

ఎగుమతుల వ్యాపారంలో ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొనడానికి పరిశ్రమల యజమానులు, వ్యాపారులు తోడ్పడగలరన్న ఆశాభావాన్ని శ్రీ కె. సి. రెడ్డి వెలిబుచ్చారు.

శ్రీ కె. సి. రెడ్డి తన ప్రసంగంలో ఎగుమతుల వ్యాపారాన్ని సమీక్షిస్తూ, ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించడానికి ఇంతవరకు తీసికొన్న చర్యలను వివరించారు. తృతీయ ప్రణాళికా కాలంలో 3,700 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు జరగాలన్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక రంగాలలో తగిన చర్యలు అవసరమన్నారు.

ఆయా సరకుల ఎగుమతిని ప్రోత్సహించడానికి విడివిడిగా పథకాలను రూపొందించడం అవసరమని వాణిజ్య పరిశ్రమల మంత్రి సూచించారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికి ముఖ్యంగా ఉత్పత్తి అయిన వస్తువులను కొన్నింటిని వాడకానికి కాకుండా మిగల్చడం, సరసమైన ధరలు నిర్ణయించడం అవసరమని చెపుతూ శ్రీ కె. సి. రెడ్డి యింకా యిలా అన్నారు:

"ఎగుమతుల నిమిత్తం ఉత్పత్తి అయ్యే వస్తువులలో ఎంతవరకు కేటాయించాలో నిర్ణయిస్తూ శాసనాన్ని రూపొందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది."

"ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూట్ డైరక్టర్ డాక్టర్ వర్మన్ అధ్యక్షతన ఏర్పరచిన కమిటీ ఎగుమతి వస్తువుల నాణ్యాన్ని పెంచడానికి కొన్ని సూచనలు చేసింది. ఈ సూచనలను అన్నింటినీ ప్రభుత్వం ఆమోదించింది కూడా. ప్రభుత్వం ఈ సూచనలను అమలుపరచడానికి ప్రయత్నిస్తున్నది."

"దృఢ దీక్షతో, పట్టుదలతో కృషిచేసినప్పుడే ఎగుమతులను పెనం అత్యున్నతస్థాయికి తీసికొనిపోగలము. లేనిపక్షంలో ఎగుమతులను పెంచడం అసాధ్యం."

"ధరలు సరసంగా వుండాలి"

"విదేశాలకు ఎగుమతి అయ్యే మన వస్తువుల ధరలు పోటీకి తట్టుకొనే విధంగా సరసంగా వుండాలి. మన వస్తువులు నాణ్యమైనవనే కీర్తి విదేశాలలో వ్యాపించాలి. వస్తువుల ధరలు అధికం కాకుండా నిలకడగా వుండవలసినఅవసరం వున్నా, నాణ్యంకూడా చాల ముఖ్యమైనదనే విషయాన్ని విస్మరించరాదు.

ఎగుమతులను ప్రోత్సహించడానికి అవసరమైన వరపతి సౌకర్యాలను గురించి ప్రస్తావించి, ఎగుమతుల భీమా కార్పొరేషన్ డైరక్టర్ శ్రీ టి. సి. కపూర్ అధ్యక్షతన ఏర్పరచిన కమిటీ దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతికి వరపతి సౌకర్యాలను ఏర్పాటుచేయాలని సూచించినట్లు వాణిజ్య పరిశ్రమల మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ కమిటీ చేసిన సూచనలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు శ్రీ కె. సి. రెడ్డి వెల్లడి చేశారు.

ఎగుమతుల ప్రాధాన్యత

తృతీయ ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడానికి, దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచేందుకు, ఎగుమతులు పెంచడం అవసరమని, ఆర్థిక వ్యవస్థలో ఎగుమతులు కీలకస్థానమాక్రమిస్తున్నవని శ్రీ కె. సి. రెడ్డి విశదం చేశారు.

1959—60 లో దిగుమతుల విలువ 960.77 కోట్ల రూపాయలు కాగా, ఎగుమతులు 647.71 కోట్ల రూపాయలు మాత్రమేనని, 1960—61 లో ఈ ఎగుమతి దిగుమతుల వ్యత్యాసం 423.37 కోట్ల రూపాయలకు హెచ్చిందని అన్నారు.

తేయాకు తోటలలో పాతమొక్కల స్థానే కొత్త మొక్కలు నాటడానికి, ఇతర పునరుద్ధరణ కార్యక్రమాలను అమలు జరపడానికై దీర్ఘకాలిక ఋణాలను మంజూరు చేయుటకు ఒక పథకాన్ని త్వరలోనే అమలు జరుపగలమని శ్రీ కె. సి. రెడ్డి ప్రకటించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో తేయాకుఉత్పత్తి 90 కోట్ల పౌనులకు పెంచాలని, 61 కోట్ల పౌనుల వరకుఎగుమతి చేయాలని నిర్ణయించడం జరిగిందని ఈ రెండు లక్ష్యాలు శక్తికి మించినవి కావని ఆయన అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

యోగిరాజ్ సూర్యదేవ్ పరిస్థితి

నేడు మరింత బలహీనత: దగ్గువల్ల రాత్రి నిద్రలేనివైనం

అమృతసర్, సెప్టెంబరు 12:—

యోగిరాజ్ సూర్యదేవ్ నిన్న రాత్రి దగ్గు మూలంగా విశ్రాంతి లేకుండా గడిపారు. ఆయన పరిస్థితి ఆందోళనగా వుంది. రాత్రి నిద్రపోలేదు. నేటికి ఆయన నిరశనవ్రతం మొదలుపెట్టి 29 రోజులు అయింది.

పొత్తికడుపులోనూ, గుండెల్లోను నొప్పి యింకా ఉంటూనే వుంది. వేళ్ళు కొంకర్లు పోవడం, తిమ్మెరలు పోవటం, వణుకు, ఇప్పుడు మోకాలు, మోచేయి వరకు వ్యాపించింది. నీరసం ఎక్కువవయినందున తూకం తీసుకోవడానికి వీలు లేకపోయింది. రక్తపుపోటు 120—88 ఉంది. శరీర ఉష్ణోగ్రత 98.4 డిగ్రీలు ఉంది.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

(ఆంధ్రప్రభ విలేఖరి)

మద్రాసు, సెప్టెంబరు 12:—

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక సెప్టెంబరు 18 నాటికి పూర్తికాగలదని తెలుస్తున్నది. ప్రస్తుతం ప్రణాళిక రచన పూర్తిఅయినది. ఇక తుది మెరుగులు మాత్రమే యివ్వవలసి వుంది.

సెప్టెంబరు 18 వ తేదీన కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ సమావేశంకానున్నది. ఈ సమావేశంలో ఎన్నికల ప్రణాళికను పరిశీలించి తుదినిర్ణయం చేసిన అనంతరం మధురైలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి సమర్పిస్తారు.

ఎన్నికల ప్రణాళిక రచనా సంఘంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, ప్రధాని నెహ్రూ, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీ వై. బి. చావన్ వున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం:

ఏకగ్రీవంగా అభ్యర్థుల నిర్ణయానికి ఆమోదం

—: x :—

సెప్టెంబరు 25 వ తేదీన మళ్ళీ సమావేశం

—: x :—

17 వ తేదీలోగా పరిశీలకులు తమ నివేదికలు అందజేయాలని కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 12:—

ప్రస్తుతం కాంగ్రెసేతర శాసనసభ్యులున్న నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఎట్టిభేదాభిప్రాయాలు లేకుండా నియమించిన విధంగానే, ఇతర అభ్యర్థులను కూడా ఏకగ్రీవంగా నియమించాలని, నేటి సాయంత్రం, ఇక్కడ, సమావేశమైన ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం తీర్మానించింది.

కాంగ్రెస్ హైకమాండ్‌కు సూచించే అభ్యర్థుల పేర్ల విషయంలో భేదాభిప్రాయాలు రాకుండా చూచే నిమిత్తం, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజా, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ యం. పళ్ళంరాజు గార్లతో ఏర్పాటు చేయబడిన ఒక త్రిసభ్య సంఘం అభ్యర్థుల దరఖాస్తుల తొలివడపోత కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ త్రిసభ్య సంఘం గతసారి ఎన్నికల సంఘాన్ని సమావేశమైనప్పుడు ఏర్పాటు చేశారు.

ఈ త్రిసభ్య సంఘానికి "అధికారాలు ఇస్తున్నాము" అన్న మాటను ఉపయోగించరాదని శ్రీ వి. బి. రాజుగారు అభ్యంతరం చెప్పారు. ఈ సంఘానికి 'అధికారాలు ఇస్తే' ఇక ఎన్నికలసంఘంలోని ఇతర సభ్యులు చేసే పని ఏమిటని ఆయన అన్నారు. అందుచేత ఈముగ్గురికి సభ్యులకు అధికారాలను దత్తం చేయకుండా వీరిచేత తొలివడపోత కార్యక్రమాన్ని నిర్వహింపజేయడానికి ఎన్నికల సంఘం అంగీకరించింది.

ఏడు జిల్లాలలో కాంగ్రెసు పరిశీలకులు మాత్రమే తమ నివేదికలను సమర్పించిన కారణంగా, సెప్టెంబరు 25 వ తేదీకి సమావేశం వాయిదా వేయబడినది.

మిగతా 13 జిల్లాలలో కాంగ్రెస్ పరిశీలకులు తమ నివేదికలను సెప్టెంబరు 17 వ తేదీలోగా సమర్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది కూడా. సెప్టెంబరు 17 వ తేదీ తరువాత వచ్చిన నివేదికలను పరిశీలించడం జరగదని పి. సి. సి. కార్యదర్శి శ్రీ పి. వెంకటరావుగారు అన్నారు.

అసెంబ్లీ లోక్‌సభ నియోజక వర్గాలకు ఇంతకు మునుపుసూచించబడిన అభ్యర్థులనియామకం విషయంలో ఎట్టి ఐక్యతాభావం ప్రదర్శించబడిందో ఇకముందుకూడాఅట్టి ఐక్యతాభావమే ప్రదర్శించబడగలదని కాంగ్రెస్ అభ్యర్థులను భేదాభిప్రాయాలు లేకుండా ఏకగ్రీవంగా నియమించడం జరుగుతుందనీ, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజా గారు పత్రికా విలేఖరులకు తెలిపారు.

కాంగ్రెస్ నిర్దిష్ట లక్ష్యమైన సహకార జీవన పద్ధతిని, సోషలిజాన్ని ఎవరు విశ్వసిస్తారో వారు కాంగ్రెస్ అభ్యర్థులుగా నియమించబడగలరని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు గారు అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఫలానా అర్హతలుగల కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని హైకమాండ్ తమ కేమీ ఆదేశాలను పంపలేదని కూడా ఆయన వివరించారు.

తన నివాసంలో జరిగిన ఎన్నికల సంఘం సమావేశానికి శ్రీ పళ్ళంరాజుగారు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ బసిరెడ్డిగార్లు సమావేశానికి హాజరైనారు.

ఇది ఇలా ఉండగా, ఉద్యోగుల భార్యలకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వరాదని శ్రీ పళ్ళంరాజుగారు అనలేదని ఆయన సన్నిహితులు అంటున్నారు.

సూరంపల్లి కాల్పుల సందర్భంగా 9 మంది అరెస్టు

(మన విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 12:—

ఆదివారం ఉదయం జరిగిన సూరంపల్లి కాల్పుల సందర్భంగా మొఖాసాదారు శ్రీ జి. వెంకటశివ సూర్యనారాయణలోసహా తొమ్మిది మంది నేడు అరెస్టు చెయ్యబడ్డారు.

హైదరాబాద్‌లోని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌నుంచి ప్రత్యేకమైన ఆదేశంపై నిన్న యిక్కడకు వచ్చిన సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. రామచంద్రన్ విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె. ఆర్. ఎన్. రామారావుగారితోపాటు దర్యాప్తు చేస్తున్నారు.

మొఖాసాదారు తరఫున పార్టీనాయకత్వం వహించినట్లు చెప్పబడుతున్న శ్రీ జోగి విజయ రామారావు కనిపించడంలేదు. మూడు రిజర్వు పోలీసు దళాలు సూరంపూడి గ్రామంలో ఆప్టే పెట్టబడ్డాయి. పరిస్థితి ప్రశాంతంగావుంది.

గాయపడినవారు స్థానిక ఆసుపత్రిలో కోలుకొంటున్నారు.

కాల్పులు జరిపిన తుపాకిని, తూటాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తును పర్యవేక్షించడానికి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యం. ఇ. రెడ్డి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ప్రహ్లాద్‌సింగ్‌లు యిక్కడ క్యాంపు వేసుకొని వున్నారు.

ఆక్రమణ ఖాళీ చేస్తేనే సంప్రతింపులు

—రక్షణ మంత్రి శ్రీ మీనన్ ఉద్ఘాటన

శ్రీనగర్, సెప్టెంబరు 12:—

ఇండియా భూభాగాలను ఆక్రమించి ఉన్నవారు తాము ఆ భూభాగాల నుంచి ఖాళీచేస్తేనే, వారితో సంప్రతింపులు కాని సంభాషణలుకాని జరుపడం సాధ్యపడుతుందని, భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు, ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇండియా భూభాగాలను ఆక్రమించినవారు వాటిని ఖాళీచేయనంతకాలం వారితో సంప్రతింపులకు కాని, స్నేహ సంభాషణలకు కాని, పరస్పర అవగాహన యత్నాలకుకాని అవకాశం ఉండబోదని కూడా ఆయన స్పష్టీకరించారు.

నేటి ఉదయం, ఇక్కడకు వచ్చిన శ్రీ మీనన్ బక్షీ స్టేడియంలో కాశ్మీర్ ఉత్సవానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఇండియా శాంతిని కోరుతున్నదనీ, అయితే శాంతికోసం తన ప్రాంతీయ సమైక్యతను ఇండియా పణంపెట్టటానికి సిద్ధంగా లేదనీ ఆయన అన్నారు.

సమితిపై ఫ్రెంచి ఉద్యోగులకుట్ర

కటంగాలో సమితి ప్రతినిధి ఓబ్రీన్ ప్రకటన

ఎలిజబెత్‌విల్లీ, సెప్టెంబర్ 12:—

కటంగాలో సమితిపై 12 గురు ఫ్రెంచి ఉద్యోగులు కుట్రపన్నారని, సమితి ప్రతినిధి డాక్టర్ క్రూయిజ్ ఓబ్రీన్ నేడు ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

కటంగాలో సమితి చర్యలను నిరోధించే కార్యక్రమాన్ని ఈ ఫ్రెంచి ఉద్యోగులు వేసిం చారని ఆయన అన్నారు.

నిన్నటి సాయంత్రం ఎలిజబెత్‌విల్లీకి వచ్చిన మిత్రరాజ్య సమితి సమాచారశాఖలో నార్వేజియన్ అధికారి కర్నల్ ఎగే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ ఫ్రెంచి ఉద్యోగుల ముఠాకు కటంగాలో విదేశసేనల మాజీ ఉద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ ఫాల్క్స్, కలోంజీ అనుచరుడైన లాసిమూర్ నాయకులుగా ఉన్నారని అన్నారు.

కెప్టెన్ లాసిమూర్ స్నేహితుడైన ఒక వ్యక్తి వద్దనుంచి సమాచారం అందగానే ఈ కుట్ర బయటపడిందని ఆయన అన్నారు.

కటంగాలో సమితిసేనల కమాండర్ బ్రిగేడియర్ రాజా నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, కటంగా సాయుధదళంలోని 459 మంది యూరోపియన్ ఉద్యోగులలోను, 243 మంది బయటకు పంపించబడినారని, వీరిలో చాలామందిని యూరప్‌కు పంపడం జరిగిందని అన్నారు.

మరి 100 మందిని త్వరలోనే కటంగా నుంచి పంపివేయగలమని కూడా ఆయన అన్నారు.

కాంగోలో భారత సేనలు

మొదటి జట్టు స్వదేశానికి పునరాగమనం

బొంబాయి, సెప్టెంబర్ 12:—

కాంగోలో సమితి సేనలో ఒక సంవత్సరంపాటు పనిచేసిన 700 మంది భారతీయ సైనికుల తొలిజట్టు నేడు బొంబాయికి తిరిగి వచ్చింది.

బెల్‌గ్రేడ్‌సభ విజ్ఞప్తిపై కెన్నెడీ వైఖరి

—: x :—

క్రిందిస్థాయిలో సంప్రతింపులు ఫలప్రదంగా వున్నప్పుడే కృశ్చేవ్‌ను కలుసుకోగలరట

వాషింగ్టన్, సెప్టెంబర్ 12:—

క్రిందిస్థాయిలో సంప్రతింపులద్వారా పశ్చిమబెర్లిన్ స్వాతంత్ర్యానికి హామీ లభించగల ఒడంబడిక తొలుత కుదిరిననే గాని సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో ముఖాముఖి సంప్రతింపులకు సమ్మతించజాలనని ప్రెసిడెంట్ కెన్నెడీ తటస్థరాజ్యాధిపతులకు నేడు స్పష్టంచేయగలరట.

తటస్థ రాజ్యాల మహాసభ విజ్ఞప్తిని ప్రెసిడెంట్ కెన్నెడీకి స్వయంగా అందజేసే నిమిత్తం ఇండొనీషియా ప్రెసిడెంట్ సుకర్నో, మాలీ రిపబ్లిక్ ప్రెసిడెంట్ మాడిబోకైతా నేడే వాషింగ్టన్‌కు రానున్నారు. సోవియెట్ ప్రధాని కృశ్చేవ్, ప్రెసిడెంట్ కెన్నెడీలు ఇరువురు బెర్లిన్ సమస్యపై యుద్ధనివారణకు వెంటనే ముఖాముఖి సంభాషణలు జరపాలని బెల్‌గ్రేడ్ మహాసభ చేసిన విజ్ఞప్తిని వీరిద్దరూ వెంట తీసికొని వస్తున్నారు.

కెన్నెడీని కలుసుకొన్న పిమ్మట ప్రెసిడెంట్ సుకర్నో, మాడిబోకైతాలు ఇరువురు జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరయే ప్రతినిధులను కలుసుకొంటారు. కాని జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభమయ్యేవరకు వీరిరువురు న్యూయార్కులో వుండే అవకాశంలేదని తెలుస్తున్నది. సెప్టెంబరు 19 న జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానున్నది.

సుకర్నో, మాడిబోకైతాలు ఇరువురు చెప్పు విషయాలను ప్రెసిడెంట్ కెన్నెడీ సాకల్యంగా ఆలకించిన అనంతరం, బెర్లిన్‌సమస్యా పరిష్కారానికి సోవియెట్ ప్రధాని సూచించిన పథకాన్ని ఆయన పూర్తిగా తిరస్కరించగలరని అమెరికన్ అధికారులు నేడు అన్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ ఈ సందర్భంలో ఈ క్రింది అంశాలను కూడా స్పష్టం చేయగలరట.

(1) కృశ్చేవ్ సూచించిన ప్రాతిపదికపై జయప్రదంగా సంప్రతింపులుజరపడం అసాధ్యం.

(2) కృశ్చేవ్ సూచనలను అంగీకరిస్తే, బెర్లిన్‌లో పాశ్చాత్య రాజ్యాలకు గల హక్కులకు తిలోదకాలను యివ్వవలసివస్తుంది.

(3) సోవియట్ రష్యా 'అణ్వస్త్రాలను' బెదిరిస్తున్న ఈ సమయంలో పాశ్చాత్యరాజ్యాలు తమ పట్టుదలను సడలించుకొన్నంతమాత్రాన శాంతి ఏర్పడదు.

ప్రెసిడెంట్ సుకర్నో ప్రెస్ ఆఫీసర్ శ్రీ సుమార్నో యిక్కడ మాట్లాడుతూ ప్రాక్ పశ్చిమ కూటాలను సన్నిహితం చేయడానికి తటస్థ రాజ్యాలు చేస్తున్న కృషిని పాశ్చాత్య రాజ్యాలు అపార్థం చేసుకుంటున్నావని విమర్శించారు. తటస్థ రాజ్యాలు రెండు రాజ్యకూటాలలో దేనినిబలపరచడంలేదని, అట్టేతమ అభిప్రాయాలను ఇతరులపై బలవంతంగా రుద్దడంలేదని ఆయన స్పష్టం చేశారు.

ప్రాక్ పశ్చిమ రాజ్యాల మధ్య నిర్మొగమాటంగా అన్ని సమస్యలపైన చర్చలు అవసరమని స్టాలిన్‌గ్రాడ్‌వద్ద జరిగిన బహిరంగసభలో సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ చేసిన సూచనను ప్రస్తావించి 'ప్రయోజనకరమైన' సంప్రతింపులను మాత్రమే అమెరికా అభిలషిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి జోసెఫ్ రీప్ ప్రకటించారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ప్రాక్ పశ్చిమ రాజ్యాల మధ్య సంప్రతింపులు జరగాలన్న కృశ్చేవ్ సూచనను, ఆయన ప్రసంగాన్ని విదేశాంగ శాఖ పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. స్టాలిన్‌గ్రాడ్‌లో కృశ్చేవ్ చేసిన ప్రసంగం వివరాలు పూర్తిగా వాషింగ్టన్‌కు అందలేదని ఆయన అన్నారు.

రెండు రాజ్యకూటాల మధ్య ప్రయోజనకరమైన సంప్రతింపులకు అవకాశం కలదనే ఆశాభావాన్ని ప్రెసిడెంట్ కెన్నెడీ, విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ఇదివరకే వ్యక్తంచేసినవిషయాన్ని జోసెఫ్ రీప్ వెల్లడిచేశారు.

సెప్టెంబరు 19 న ప్రారంభమయ్యే జనరల్ అసెంబ్లీ సమావేశంలో అణ్వస్త్ర పరీక్షల విర

(మిగతా 2 వ పేజీలో)

ఆక్రాలో కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశం ప్రారంభం

—యూరప్ సమష్టి మార్కెట్‌పై చర్చ

అక్రా, సెప్టెంబర్ 12—

కామన్వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశం నేడు ఇక్కడ ప్రారంభమైంది.

ఆఫ్రికా భూభాగంపై ఇట్టి సమావేశం జరగడం ఇదే తొలిసారి.

కామన్వెల్త్ దేశాల ఆర్థికమంత్రుల సమావేశ ప్రారంభంలోనే సమష్టిమార్కెట్ వివాదంపై చర్చ మొదలుపెట్టారు.

మూడురోజులపాటు జరగనున్న కామన్వెల్త్ ఆర్థిక సలహాసంఘ సమావేశంలో ప్రధానంగా ఈ సమస్యనే చర్చించే అవకాశం ఉన్నది.

[illegible]

ధ్వేత్త రస్సెల్‌కు కారాగార శిక్ష

—: x :—

కోర్టు ఆజ్ఞలను ధిక్కరించాడని ఆరోపణ

లండన్, సెప్టెంబరు 12:—

89 సంవత్సరాల వృద్ధుడైన బ్రిటిష్ తత్వవేత్త బెర్‌ట్రాండ్ రస్సెల్ కోర్టు ఆజ్ఞలను ధిక్కరించినందుకుగాను, ఆయనకు రెండునెలలు కారాగారశిక్ష విధించారు. ఆతరువాత ఒకరు రస్సెల్ ఆరోగ్యానికి సంబంధించిన మెడికల్ సర్టిఫికెట్‌ను చూపగా మాజిస్ట్రేటు ఈ శిక్షను ఏడురోజులకు తగ్గించారు.

అణ్వస్త్రపరీక్షలకు వ్యతిరేకంగానిరసనతెలుపడానికి ప్రదర్శనలు చేయమని ప్రజల్ని ప్రోత్సహించి శాంతికి భంగం కలిగించడనే అభియోగంపై రస్సెల్‌పై సమన్సు జారీచేయబడిన విషయం మా పాఠకులకు విదితమే.

రస్సెల్ ఈసమన్సును ధిక్కరించగా 'బౌ స్ట్రీట్' మాజిస్ట్రేటు ఆయనకు జైలుశిక్ష విధించారు.

రస్సెల్‌కు జైలుశిక్ష విధించినట్లు మాజిస్ట్రేటు ప్రకటించగానేకోర్టులో విచారణ చూడ వచ్చినవారు 'సిగ్గు సిగ్గు', 'ఇది ఫాసిజం', అని కేకలు వేశారు.

'పాపం ముసలివాడు!', అని [illegible]

కడపలో బాలికల పాలిటెక్నిక్

స్థాపించడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 12—

కడపలో బాలికల పాలిటెక్నిక్ సంస్థను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరులో ఇటువంటి పాలిటెక్నిక్‌ను స్థాపించడానికి ప్రభుత్వం ఇంతకుముందే నిర్ణయం తీసుకొన్నది. హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ సొసైటీ వారు బాలికల పాలిటెక్నిక్ స్థాపించారు. కడపలో పాలిటెక్నిక్ ప్రస్తుత విద్యాసంవత్సరంలోనే ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

శీతాకాలం పార్లమెంటు సమావేశం తేదీలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:—

రాజ్యసభ నవంబరు 27 న సమావేశమవు [illegible] లోక్‌సభ అంతకుముందే నవంబరు 20 న సమావేశమవుతుంది.

దాట్లగ్రామంలో కాల్పులు

ఐదుగురికి గాయాలు

హైదరాబాద్, సెప్టెంబరు 12:—

వరంగల్ జిల్లాలోని దాట్ల గ్రామంలో గత శనివారంనాడు కొందరు దేశముఖ్‌లు తుపాకులతోనూ, కర్రలతోనూ కొందరు రైతులపై దాడిచేసిన సందర్భంలో ఐదుగురు గాయపడినట్లు నేడు ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

వీరిలో ఇద్దరికి తుపాకికాల్పులవల్ల, ముగ్గురికి కర్రలవల్ల గాయాలు తగిలాయి.

ఇద్దరు వ్యక్తులు ఒక పొలంలో పనిచేస్తుంటూవుండగా, ఐదుగురుదేశముఖ్‌లు సుమారు పాతికమందిని వెంటబెట్టుకుని అక్కడకు వచ్చి వారిపై కాల్పులు జరిపారు. ఇద్దరూ గాయపడ్డారు. దేశముఖ్‌లవెంట వచ్చిన పాతికమందీ కర్రలు ప్రయోగించగా మరొక ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటనలో కొన్ని ఆవులు కూడా గాయపడ్డాయి.

దేశముఖ్‌లు ఆ రైతుల నాగళ్ళు, విత్తనాలు తీసుకొని వెళ్ళిపోయినట్లు కూడా ఆరోపించబడింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నర్మదానది వరదలు:

బ్రోచ్ జిల్లాలో మరొక 87 మంది గల్లంతు

సూరత్, సెప్టెంబర్ 12:—

కనీసం 30 మందిఅయినా నిన్న నర్మదానదిలో సంభవించిన పడవ ప్రమాదంలో మరణించి వుంటారని అధికారికంగా తెలియజేయబడిన 24 గంటలలోను మరొక 87 మంది వీరిలో అధికభాగం స్త్రీలు, పిల్లలు జాడ తెలియకుండా గల్లంతు అయినట్లు తెలియజేయబడింది.

ఇంతవరకు 30 మంది కాపాడబడినారని, [illegible] కలెక్టర్ [illegible] పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

హోషంగాబాద్ వద్ద ఐదుగురి మృతి

జబల్‌పూర్, సెప్టెంబర్ 12:—

నర్మదానది వరదలవలన హోషంగాబాద్‌వద్ద ఇంతవరకు ఐదుగురు మరణించినట్లు జబల్‌పూర్ కలెక్టర్ శ్రీ ఆర్. యస్. నాయుడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

నర్మదానది వరదలు తగ్గుముఖం పట్టాయని వరదబాధితుల సహాయ కార్యక్రమం చురుకుగా సాగుతున్నదని ఆయన అన్నారు.

గోదావరికి వరద

రాజమండ్రి, సెప్టెంబర్ 12:—

ధవళేశ్వరం ఆనకట్టపైన సెప్టెంబరు10వ తేదీన ఏడు అడుగులకు తగ్గిన గోదావరి నీటిమట్టం మళ్ళీ వరదలమూలంగా ఈ సంవత్సరంలో ఆరవ పర్యాయం నేడు మరల పెరుగుతున్నది. నేటిసాయంత్రం గం. 4 లకు ఆనకట్టపైన నీటిమట్టం 9 అడుగులువుంది. రైల్వే బ్రిడ్జి క్రింద 54.5 అడుగులు వుంది.

భద్రాచలం, దుమ్ముగూడెం, కూనవరంల వద్ద నది నీటిమట్టం ఇంకా పెరుగుతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

అల్జీర్స్, సెప్టెంబరు 12:—

పశ్చిమ అల్జీరియాలోని ఓరాన్‌లో యూదులకు, ముస్లిములకు నిన్నను నాలుగుగంటలపాటు జరిగిన ఘర్షణలో చాలామంది గాయపడ్డారు. [illegible]

బాబూజీ....



[illegible]

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు, సాదా బొమ్మలకు ఆర్డర్లు బుక్‌చేయుటానికి మంచి కమీషనుమీద ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

INDUSTRIAL PRINTING WORKS,
P.B. No. 7. SIVAKASI.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

అడ్వాన్సు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు సంవత్సరాలు లోజుకు 50 న. పై. రు. 1— రు 2— వంతున తీర్చుకొవండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

కావలెను

మేలైన మా బనియన్లకు ఆర్డర్లు సంపాదించడానికి కమీషన్‌మీద ఆంధ్రప్రదేశ్ అంతటా ఓర్పిక్కు ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి. రాధికా నిటింగు కంపెనీ, 40/12 కుమరన్‌రోడ్డు, తిరుప్పూర్.

మోరిసన్ వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే విచిత్రం ఒక్కొక్క గడియారానికి ఉచితంగా ఒక స్ట్రైక్‌బాండు రు. 17— రొక్కం కమిషన్‌మీద ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను. పెట్టుబడిలేదు. నష్టంలేదు. ఫ్రీ కేటలాగుకు వ్రాయండి.

MORISON WATCH Co.
232, D. Naoroji Road, Fort,
BOMBAY-1.

టెండరు

శీతానగరం పంచాయతీ

రాజమండ్రి తాలూకా—తూర్పుగోదావరిజిల్లా

స్పెసిఫికేషన్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరింపబడిన పని సామాగ్రి కాకుసు ఫెసిలిటీ సెంటరు, కార్పెంటర్సు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం. వస్తువు పేరు.

1. సర్‌ఫేస్ ప్లేనర్ 12" రిబేటింగుతో 5/8" వరకు
2. సర్క్యులరు రంపము 2"
3. బెండు 'సా' 20"
4. బెంచీ మోర్‌టైజర్
5. బెంచ్ గ్రైండర్
6. లాతె 4½'
7. డ్రిల్లింగు మెషిన్ పిల్లర్ టైప్ ¾" కెపాసిటి
8. పవర్ హాక్ — రంపము
9. జెర్నటబుల్ ఎలక్ట్రిక్ డ్రిల్
10. గ్యాస్ వెల్డింగ్ అండ్ కటింగ్ ఎక్విప్‌మెంటు
11. పర్కు బెంచెస్ వైస్‌తో 3 నెంబర్లు
12. మోటార్ అండ్ బ్లోయర్ పర్ మేసనరీ పైపులతో కూడిన పొయ్యిలు, లెగ్ వైసెస్ ఒకటి—ఏన్‌విల్స్ 2 నెంబర్లు, స్విచ్ బ్లాక్ — 1 నెం. కూలింగు ట్రోప్ 2 నెంబర్లు లివర్ షియర్స్ 1 నెం.
13. హేండ్ టూల్స్ పర్ కార్పెంటరీ
14. హేండ్ టూల్స్ పర్ బ్లాక్‌స్మిత్ అండ్ టిన్‌స్మిత్

3—10—61 తేదీ పగలు 11 గంటల వరకు శీతానగరం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నము 3 గం. లకు అందరి సమక్షమున సమితి ఆఫీసులో టెండర్లు తెరువబడును. అందునిమిత్తము రు. 100—లు డిపాజిట్టు కట్టవలెను.

శీతానగరం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు ఏ టెండర్లుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుకొనుటకును, పంచాయతీ సమితికి అనుకూలమని తోచిన ఎక్కువ టెండరును ఏ కారణము తెలుపక అంగీకరించుటకు హక్కు కలిగి యున్నారు. ఆర్డరు ఇచ్చిన ఒక నెలరోజులలో పై పేర్కొనిన వస్తువులు సరఫరా చేయనిచో ఆర్డరు రద్దుచేయబడును. పైన పేర్కొనిన సామాన్లు గోదావరి స్టేషనుకు 16 మైళ్లలో నున్న శీతానగరం సమితి ఆఫీసులో డెలివరీ ఇవ్వవలెను.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
శీతానగరం.

మినగల్లు కేసులో మేజస్ట్రేట్ తీర్పు

నెల్లూరు, సెప్టెంబర్ 12:— 34 సెక్షన్‌తో కలిపి 325 సెక్షన్ క్రింద మినగల్లు వాస్తవ్యులు కె. కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డిలకు ఒక్కొక్కరికి మూడెళ్ల కఠిన శిక్షలనూ, వందరూపాయల జుల్మానాను విధిస్తూ నెల్లూరు సెషన్సు జడ్జి శ్రీ సమీ ఉద్దీన్ మహమ్మద్ 7 న తీర్పు ఇచ్చారు. జుల్మానా చెల్లింపని పక్షంలో మూడు నెలల కఠిన శిక్ష అనుభవించవలసి ఉంటుంది.

34 సెక్షన్‌తో కలిపి 302 సెక్షన్ క్రింద ఆరోపణ క్రింద ముద్దాయిలు నేరస్థులు కాదని జడ్జి పేర్కొన్నారు.

సోదరులు కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డిలు తమ సోదరి సుబ్బమ్మను జూన్ 9 న మినగల్లులో కర్రలతో కొట్టినారని, ఆమె ఇంటిలో ఆమెను వ్రేలాడగట్టి మరణానికి కారకు లైనారని ఆరోపించబడింది.

ఆమెను వ్రేలాడగట్టి హత్య చేశారన్న నేరారోపణను ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని జడ్జి పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ జి. సారంగపాణి, ముద్దాయిల తరపున శ్రీ జె. శ్రీనివాసులు వాదించారు. (మ. వి.)

శ్రీ ప్లవనామ సంవత్సర

భాద్రపద శుద్ధ తదియ

1961 సెప్టెంబరు 13, బుధవారం

శుద్ధతదియ ఘ: 1—44

చిత్త సా. 8—51 వరకు

వర్జ్యం: రా. 2—40 నుండి 4—31వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 13, బుధవారం

తారాసింగ్ హఠం

మంచి చెడ్డలతో నిమిత్తం లేకుండా తాను కోరే పంజాబీ సుబాను కేవలం హఠం చేసి సంపాదించడమే మాస్టర్ తారాసింగ్ పనిగా పెట్టుకున్నట్లు ఇటీవలి సంఘటనలు స్పష్టంగా రుజువుచేశాయి.

అతడు కోరే పంజాబీసుబా పంజాబుకు, భారతదేశానికి, శిక్కులకు సయితం అరిష్ట దాయకం గనుక అట్టిదాని నిర్మాణానికి తా సంగీకరించలేనని ప్రధాని నెహ్రూ లోగడ పార్లమెంటులో ఉద్ఘాటించే వున్నారు. శిక్కులయెడ అపనమ్మకంతో తా నీ నిర్ణయానికి వచ్చియుండలేదని స్పష్టంచేశారు. తమపట్ల విభేదబుద్ధి పాటించబడినట్లు శిక్కులు చేసే ఆరోపణలు విచారించడానికి అవసరమైతే ఒక కమిషన్‌ను నియోగించగలనన్నారు. ఇంతకంటె చేయగలిగిన దేమున్నది?

ప్రధాని నెహ్రూ బెల్గ్రేడ్ మహాసభకు వెళ్ళిన సమయంలో ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ఈ కమిషన్ నియామకాన్ని గురించి కొన్ని వివరాలు సూచిస్తూ, నిష్పాక్షికతకు శిక్కులు సహితంగా దేశమంతా ఆమోదించగలవారినే కమిషన్ సభ్యులుగా నియమించడం జరుగుతుందని హామీఇచ్చారు. బౌద్ధ భిక్షువు శ్రీ చమన్‌లాల్ ఈ విషయమై మాస్టర్ తారాసింగ్‌తో రాయబారం జరిపారు. తారాసింగ్ వెలుబుచ్చిన కొన్ని సంశయాలనుసైతం తీర్చారు. కాని, ఇంత చేసినప్పటికీ, ఆ కమిషన్ నియామకానికి ఆమోదించగల తెగువ మాస్టర్ తారాసింగుకు లేకపోయింది.

కమిషన్ నియామకానికి అతడంగీకరించివుంటే, నిష్పాక్షికతకు పేరుమోగిన ఏ రిటైరు హైకోర్టు జడ్జీలతోనో అది ఏర్పాటై, అకాలీల ఆరోపణలను న్యాయసమ్మతంగా విచారించడానికి పూనుకొనివుండేది. ఆ విచారణఫలితం అకాలీల వాదానికి అనుకూలంగా తేలవచ్చు, ప్రతికూలంగా తేలవచ్చు. మాస్టర్ తారాసింగ్ కోరేది అది కాదు. నూటికి నూరుపాళ్లూ తన కనుకూలంగా వుండగల పరిష్కారమే అతనికి కావాలి. ఇది ఎలాపొసగుతుంది?

సవ్యమైన ఉపరాష్ట్రపతి ప్రతిపాదనను ఈ విధంగా త్రోసిపుచ్చి, మాస్టర్ తారాసింగ్ ఏవేవో అసందర్భపు సూచనలు చేయడం మొదలుపెట్టారు – ఏ బ్రిటన్‌వంటి రాజ్యమో మిత్ర రాజ్యసమితిలో తమ సమస్య లేవనెత్తాలని ఒకసారి; ఈ వివాదాన్ని విచారించే మధ్యవర్తులలో రాజాజీ, జయప్రకాశ్, అశోక్ మెహతా, అజయ్‌ఘోష్ లలో ఎవరో ఒక రుండాలని ఇంకొకసారి; అవిభక్తపంజాబు గవర్నరుగా వుండిన సర్ జెంకిన్సనో, లేక బ్రిటిష్ సివిలియన్ మూర్ అనే అతడో మధ్యవర్తిత్వం నెరపాలని వేరొక్కసారి. ఇవి ఎట్టి అసందర్భ ప్రతిపాదనలో వివరించడానికి వేరే వ్యాఖ్యానం అనవసరం.

పంజాబీసుబా ప్రతిపాదనను సుతరామూ ఒప్పుకోడానికి వీలు లేదన్న వాదాన్ని బలపరచ డానికే ఈ అపకతపక సూచనలు పనికివస్తాయిగాని మరెందుకూ ఉపకరించవు. ముప్పది రోజులనుంచి నిరాహారదీక్షలో ఉండడమనే బలం తప్ప బంకే బలమూ ఇప్పు డితని వాదానికి లేదు. అయితే, ఆ బలం కూడా అతనికి ప్రతిగా అతనితోపాటు యోగిరాజ్ సూర్యదేవ్ పూనిన ఉపవాసదీక్షవల్ల రద్దయిపోతున్నది. ఇక ఎందుకు వృథాగా ఈ దీక్ష సాగించడం?

ఏదుర్వార్తలూ చెవిని బడకుండా ఇప్పటికి నెలరోజులు గడిచాయి. మాస్టర్ తారాసింగ్ ఈ హఠమే ఇంకా కొనసాగిస్తే ఇలాంటి పరిస్థితే ఉండదు. ప్రాణాలతో చెలగాటం మహా నర్థదాయకం. మొండి పట్టుదలకొద్దీ ఇప్పుడు ప్రాణాలు విడువబూనడం ముందుముందు అనేక విషమపరిణామాలకు దారి తీస్తుంది. ఎదుటి వాదంలోని సహేతుకతనుగూడా గమనింప నేర్చి, మాస్టర్ తారాసింగ్ ఇప్పటికైనా ఈ ప్రాణాంతకమైన దీక్ష విరమిస్తే, లోకం సంతోషిస్తుంది. శిక్కులకూ, భారతదేశానికీ మేలు కలుగుతుంది. ఆవేశపరుడైన మాస్టర్ తారాసింగ్ స్వతంత్రించి ఈ పని చెయ్యలేడు గనుక, అతనిచుట్టూ ఉన్న అనుయాయుల్లో ఈ వివేకోదయం కలగడం అవసరం.

ఉడుకుబోతుతనంకొద్దీ తారాసింగ్ రానురాను అనుచిత ప్రసంగాలు చాలా చెయ్యడం జరుగుతూ వున్నది. మొగలాయిలకాలంనాటి శిక్కులపోరాటాలను జ్ఞప్తికితెస్తూ ప్రోత్సహిస్తున్నాడు. ప్రక్కన ఉన్న పాకిస్థాన్ ఈ పరిస్థితిని తన దుష్ప్రచారానికి బాగా వినియోగించుకుంటున్నది. కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులు, స్వతంత్రపక్షీయులు మున్నగువారు సరేసరి – తమ స్వార్థానికి దీని నెంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకూ ఉపయోగించుకోడానికి సిద్ధమౌతున్నారు. ఈ పరిస్థితిలో ముందు జరగవలసిన దేమిటి?

అకాలీశిక్కుల సంశయాలను పోగొట్టడానికి ప్రభుత్వం మరల హృదయపూర్వకంగా ఒక గట్టి ప్రయత్నం చెయ్యడం అవసరం. అట్లే అకాలీ శిక్కులుకూడా తమ మొండివాదాన్ని విరమించి ఇతర విధాల తమ శ్రేయస్సుకు బాటలు దిద్దుకోడం ఆవశ్యకం. అందుకొరకే ఉభయత్రా ఇప్పుడొక విశేషకృషి జరగగలదని ఆశిస్తున్నాము.

తృతీయ ప్రణాళికా కాలంలో ఎగుమతులు

(1 వ పేజీ తరువాయి)

తృతీయ ప్రణాళికలో నిర్ణయించిన ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకోడానికి ఈ క్రింది మూడు చర్యలు అవసరమని వాణిజ్య పరిశ్రమల మంత్రి సూచించారు.

(1) ప్రణాళికా ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేయడం.

(2) ఎగుమతులకు అవసరమైన వస్తువులను మిగల్చడం.

(3) విదేశాలలో సరకుల అమ్మకాన్ని ప్రోత్సహించడం.

1959 లో ఇంకా 1960—61 లో [illegible]

[illegible]

తాష్కెంట్ సమితి అధ్యక్షుని ఎన్నిక

[illegible]

ధర్మచింతగల సమాజస్థాపన

గాంధీజీ మార్గం ఒక్కటే శరణ్యమని శ్రీ కాళేశ్వరరావు ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెంబరు 12:— సమానావకాశాలు సమకూరే ఆధ్యాత్మిక దృక్పథం. ధర్మచింత గల సమాజ లక్ష్యాన్ని సాధించడానికి గాంధీజీ సూచించిన మార్గం ఒక్కటే శరణ్యమని అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గత రాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి ఆధ్వర్యాన ఆచార్య వినోబాభావే 67 వ జన్మదినోత్సవం సందర్భంగా గాంధీ భవనంలోని గాంధీ జ్ఞాన మందిర్‌లో ఒక ప్రార్థన సమావేశం జరిగింది. శ్రీ కాళేశ్వరరావు మాట్లాడుతూ గాంధీజీ సందేశాన్ని అమలు పరచటం ద్వారా నేటి స్వార్థచింతతో కూడిన వాతావరణాన్ని సంస్కరించ పిలుపుతున్నారు.

సర్వోదయ ఆశయాలను దేశమంతటా ప్రచారం చేయాలనీ, ఆ తర్వాత విదేశాలలో ప్రచారం చేయాలనీ, మండలిని కోరారు.

ఆచార్య వినోబాభావే శ్రీ నవకృష్ణ చౌధరి పంపిన రెండు సందేశాలను ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి సి. వి. చారి చదివారు. స్వాగతం చెప్పారు.

లోకవాణి సంపాదకునిపై కేసు

జరిమానాను రద్దుచేస్తూ సెషన్స్‌జడ్జి తీర్పు

జైపూర్, సెప్టెంబర్ 11:— ఒక ఉద్యోగి తన విధులను నిర్లక్ష్యం చేసినప్పుడు, అతని గౌరవానికి లోపం కలుగుతున్నప్పటికీ దానికి సంబంధించిన వాస్తవిక విషయాలను ప్రచురించి ప్రజల కెరుక పరచడానికి వార్తాపత్రికలకు పూర్తి హక్కుకలదని నిన్న జైపూర్ సెషన్సుజడ్జి శ్రీ యస్. జె. వార్ధ్నియా, ఒక కేసు సందర్భంలో తీర్పు చెప్పారు.

లోకవాణి పత్రికా సంపాదకుడు శ్రీ సుధాకర్ శాస్త్రి తమకు కళంకమాపాదిస్తూ తన పత్రికలో కొన్ని వార్తలను ప్రచురించినారని, కరవులీ గ్రామ సేవామండలి అధ్యక్షుడు కార్యదర్శి అయిన పై ఒకకేసు పెట్టగా క్రిందికోర్టు, సంపాదకునికి 500 రూపాయలు జరిమానా విధించింది. దానిపై సంపాదకుడు అపీల్‌చేయగా సెషన్స్ జడ్జి జరిమానాను రద్దుచేస్తూ, దానిని ఆయనకు వాపసు చేయవలసినదిగా ఉత్తర్వు చేసారు.

లోకవాణి సంపాదకుడు తన పత్రికలో ప్రచు[illegible]

నర్మదానది వరదలు

సూరత్, ఇండోర్‌లలో తాజా పరిస్థితి వివరాలు

సూరత్, సెప్టెంబరు 12:— నేటి సమాచారాన్ని బట్టి బ్రోచ్‌వద్ద నర్మదానది నీటిమట్టం నిన్న అర్ధరాత్రినుండే తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తున్నది. నేను ఉదయం ఇక్కడ 30.5 అడుగులు వున్నది.

గోవాలివద్ద జరిగిన పోటు ప్రమాదం వివరాలేవీ అధికారపూర్వకంగా తెలియలేదు. ఈ ప్రమాదంలో 30 మంది మునిగిపోయి వుంటారు. సాజాద్ గ్రామం వద్దగల వంతెన మీద నీరు ప్రవహిస్తున్న కారణంగా అంకాలేశ్వర్, హాస్పట్‌లమధ్య రాకపోకలకు అంతరాయం కల్గింది. నర్మదానది వరద ఇండోర్‌లో కూడా తగ్గుతున్నదని సమాచారం అందింది. ఇండోర్‌లో గత 5 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతర్వాత నేడు మొదటిసారి సూర్యుడు ప్రకాశవంతంగా కనిపించాడు.

బొంబాయి—ఆగ్రా జాతీయ రహదారి నేడు కూడా మూసివేశారు.

క్రుశ్చేవ్‌తో చర్చకు కెన్నెడీ షరతు

(1 వ పేజీ తరువాయి)

మణపై చర్చ తిరిగి జరుగగలదని, విదేశాంగ మంత్రి డీన్ రస్క్ స్వయంగా ఈ సమావేశానికి హాజరుకాగలరని జోసెఫ్ రీప్ ప్రకటించారు. కాని ఇంతవరకు డీన్ రస్క్ జనరల్‌అసెంబ్లీకి ఎప్పుడు ప్రయాణమై వెళ్లనున్నదీ నిర్ణయం కాలేదన్నారు.

బెర్లిన్‌పై పాశ్చాత్య రాజ్యాల వైఖరి

బ్రసెల్స్, సెప్టెంబరు 12:— బెర్లిన్ సమస్యపై అక్టోబరు 10 తేదీనాటికి పాశ్చాత్య రాజ్యాలు ఒక నిర్దిష్ట విధానాన్ని రూపొందించుకోవలసివుందని అట్లాంటిక్ రక్షణ కూటమి మాజీ కార్యదర్శి పాల్ హెన్రీ స్పాక్ నిన్న ఇక్కడ అన్నారు.

అక్టోబరులో సోవియట్ కమ్యూనిస్టు మహాసభ ప్రారంభం కాగలదని అప్పటికి రష్యాతో బెర్లిన్ సమస్యపై సంప్రతింపులు ప్రారంభించటానికి పాశ్చాత్యరాజ్యాలు సంసిద్ధంగా వుండాలని హెన్రీ స్పాక్ విశదంచేశారు. బెర్లిన్ సమస్యపై పాశ్చాత్యరాజ్యాలు స్పష్టమైన ఒక విధానాన్ని రూపొందించుకొననిపక్షంలో తూర్పుజర్మనీతో సోవియట్ యూనియన్ ప్రత్యేకశాంతిసంధిని కుదుర్చుకొనగలదని ఆయన అన్నారు.

శాంతిసంధి తరువాత బెర్లిన్ నగరంలో రష్యాకు గల ఆక్రమణహక్కులు తూర్పుజర్మనీకి సంక్రమించగలవని, అప్పుడు పాశ్చాత్యరాజ్యాల పరిస్థితి బాగుండదని విశదం చేశారు.

డిగాల్‌పై హత్యాయత్నం జరిపిన వ్యక్తి ఆచూకీ

దొరికిందని అధికారవర్గాల ప్రకటన

పారిస్, సెప్టెంబరు 12:— ప్రెసిడెంట్ డిగాల్‌ను హత్యచేయాలనే విఫలయత్నం సాగించిన వ్యక్తి ఎవరో గుర్తించటం జరిగిందనీ, అతడు ప్రస్తుతం పలాయనం సాగిస్తున్నాడనీ ఫ్రెంచి అధికార వర్గాలవారు నిన్నరాత్రి ప్రకటించారు.

ఈ హత్యాయత్నం సాగించిన వ్యక్తి హెన్రీ మనోరీ. ఇతడు భీమాకంపెనీఏజంటు. ఇతను ఇప్పటికీ ఫ్రాన్సు సరిహద్దులోపలనే వున్నాడని భావిస్తున్నారు.

24 మంది విచారణ

24 మంది పైన నిన్న ఇక్కడ విచారణ జరిగింది. వీరిలో తొమ్మిదిమంది ఉన్నతాధికారులు. అల్జీరియాలో ఏప్రిలులో జరిగిన సైనిక తిరుగుబాటు సందర్భమున ఫ్రాన్సు, నడిగడ్డపైనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రపన్నారని వీరిపైన ఆరోపణ జరిగింది.

లేఖలు

వినాయకచవితి నిర్ణయం

ఆర్యా,

ఈ సంవత్సరమున పూర్వపద్ధతి పంచాంగ ప్రకారము 13 వ తేదీ బుధవారము తదియ ఘ 12—41 ఉన్నది. అరోజు అహః ప్రమాణము 30—24 ఘ. ఉన్నది. సంగవాంతకాలము ఘ 12—10. మధ్యాహ్నాంతకాలము ఘ 18.15 కావున బుధవారమున చవితి మధ్యాహ్న కాలవ్యాప్తి ఘ 5—34 గురువారమున మధ్యాహ్న కాలవ్యాప్తి ఘ 4—0 ఉండుటచే బుధవారము (పూర్వపద్ధతి), దృక్సిద్ధాంతరీత్యా 13 వ తేదీ బుధవారము తదియ ఘ 19—30, 14 వ తేదీ గురువారము చవితి ఘ 21—55 ఉండుటచే బుధవారమున మధ్యాహ్న కాలవ్యాప్తి లేకుండుటచే గురువారమని, (దృక్సిద్ధాంత రీత్యా) వాదాలున్నవి.

తమ తమ మతానుసారముగ బుధ, గురు వారములందు శ్రీ సిద్ధివినాయకవ్రతమును ఆచరింపవలయునేగాని, కేవలము 13 వ తేదీనే వినాయక చవితి నిర్ణయము తగదు.

సిద్ధాంతి, లావేటి నారాయణరావు,
నిడమానూరు.

కళకే గొడ్డలిపెట్టు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో నాటకాలవినోద వినోదపన్ను బెడదమళ్లీవచ్చిపడినట్లున్నది. ఎప్పుడో 1949లో అనగా 12 సంవత్సరాలక్రిందట, ఆంధ్రనాటక కళాపరిషత్తు చేసిన నిర్విరామ ప్రయత్నము వల్ల సంయుక్త మద్రాసు ప్రభుత్వం నాటకాలమీద వినోదపన్ను తీసివేసింది. అప్పటినుంచీ నాటకసమాజములవారు చాలా ప్రోత్సాహంపొంది నాటకోద్యమాన్నిముందుకుతీసికొని వెడుతున్నారు.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక ఏకాడమీ స్థాపింపబడి, నాటకరంగ స్థితిని ఉద్ధరించవలెనని ప్రయత్నం అవిరళంగా సాగుతున్నది. ఈనాడు, మన ప్రభుత్వం నాటకాలమీద పన్ను వేయదగినంత ఆర్థికాభివృద్ధి మన సమాజాలకు కల్గిన నిదర్శనాలులేవు. రిజిష్టరు చేయించు కునేస్తోమతుకూడా నిజానికి వీటికిలేదు.

ఆంధ్రప్రదేశ్‌లోని నాటకసమాజాలవారు నటులూ, కళాభిమానులూ ఈ విషయంలో తగిన ఆందోళనచేసిదీనిని తొలగించుటకు ప్రయత్నాలు చేయాలి. ఆంధ్రనాటక కళా పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఏకాడమీ, ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘము మొదలైన సంస్థలీవిషయంలో తమ తమ పలుకుబడి, పెద్దరికము వినియోగించి, సమాజాల పరిస్థితులు ప్రభుత్వపు దృష్టికితెచ్చి, ఈవినోదపుపన్ను బెడద తప్పించు ప్రయత్నములు చేయగలవని ఆశిస్తున్నాను.

యర్రోజు మాధవాచార్యులు.

ఆర్యా,

పూర్వం మహారాజులు నాటకము లాడిస్తూ నాటకకళను పోషించేవారు. ఇప్పుడు కొత్త నటులు కళాభిమానులై, కేవలం ఉత్తమనాటక ప్రదర్శనాభిలాషులై నాటకాలాడుతున్నారు.. తామునష్టపడైనా నిర్దుష్టమైన కళను పోషింపగలుగుతున్నామనే తృప్తిని పొందుతున్నారు.

''ఇదిగోమానాటకకళోద్ధరణ, ఇల్లదే మన ఆంధ్ర సంగీతనాటకఅకాడమీ'' అంటూనేమళ్లీ 'వినోదపుపన్ను' ప్రభుత్వం తగిలించటం కొత్త సీకనటులకు, నాటకమండలులకు, నాటకకళకు 'ఆశీర్వచనం' అనిపించుకోదు. అందుచేత ప్రభుత్వం ఈపన్ను రద్దు చేయునుగాక అని మారఠింపత నాట్యమండలి తరపున కోరుచున్నాను.

జి. సంజీవరావు.

ఆర్యా,

ఆగస్టు 20వతేదీ 'ఆంధ్రప్రభ'లోని సంపాదకీయం చూచిచాల ఆందోళన, సంతోషముకల్గింది. 'కళకుగొడ్డలి పెట్టు' శీర్షికక్రింద ''ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం''... శాశ్వతంగా కాకపోయినా కొంత కాలం వరకైనా నాటక ప్రదర్శనాలు, నాట్యప్రదర్శనాలు మొదలైనవానిని వినోదపుపన్నునుంచి మినహాయించడం మిక్కిలి వాంఛనీయం' అన్నవిమానాటలు నిజం. అంతంత మాత్రంగావున్న ప్రస్తుత తెలుగునాటకకళపై పన్నుపేరున ప్రభుత్వం 'అభివృద్ధి'ని కోరుతున్నట్లు చెప్పడం మిక్కిలి విచారకరం.

'మనూనా'

ఆర్యా,

రిజిస్టర్ కాని నాటక సంఘాలు వినోదపు పన్ను చెల్లించాలని నిర్ణయించడం సరికాలేదు. నాటకకళ మీద ఆధారపడి జీవించే వారికి ఈ నిర్ణయంవల్ల చాలా దెబ్బతగులుతుంది. అందువల్ల ఈ పన్ను వసూలు రద్దుచేయాలి.

పులిపాటి వెంకటేశ్వర్లు, తెనాలి.

ఆర్యా,

నాటక సమాజాలు తమ కాళ్లపై నిల దొక్కుకునేంత వరకూ, నాటకాలపై వినోదపు పన్ను వేయడం భావ్యం కాదు.

ఎస్. రఘురామ్,
శ్రీ శ్యామల నాట్యమండలి, గుడివాడ.

గూడూరులో కార్మికుల పరిస్థితులు

[illegible]

గుంటూరు గాంధీపార్కు స్థితి

[illegible]

పిల్లలకోసం ప్రత్యేక చలనచిత్రాలు

అత్యంతావశ్యకమని కేంద్రమంత్రి డాక్టర్ శ్రీ బి. వి. కేస్కర్ ప్రకటన

కలకత్తా, సెప్టెంబర్ 11:— పిల్లలకోసం ప్రత్యేక చిత్రాల నిర్మాణం సర్వవిధాలా అవసరమని భారత ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డాక్టర్ శ్రీ బి. వి. కేస్కర్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

పిల్లలకు ప్రత్యేకసాహిత్యగ్రంథాలు, కథల పుస్తకాలు వున్నట్లే, వారికి ప్రత్యేక చలనచిత్రాలు కూడాఅవసరం అని శ్రీ కేస్కర్ వక్కాణించారు.

చిల్డ్రన్స్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్ అధ్వర్యాన ఏర్పాటయిన తృతీయ అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనోత్సవాన్ని ప్రారంభిస్తూ, పిల్లల [illegible]

పిల్లలకు సంబంధించిన చిత్రాలు నిర్మించటం అంత సులభసాధ్యం కాదని శ్రీ కేస్కర్ అన్నారు. శిశుమనస్తత్వాన్ని గ్రహించటం కష్టమనీ, పిల్లల కథలు వ్రాయడంలోను, పిల్లలకు తగిన చిత్రాలు తయారు చెయ్యడంలోను నిపుణులైనవారు మాత్రమే యిందుకు పూనుకోవాలనీ, పిల్లలకు అవసరమయిన చిత్రాలను నిర్మించగల [illegible]

ఆశాపాశం

నేను నాటకాలాడటం నేర్చుకొన్నాను....

[illegible]

నటనలో నందిని పందిని....

[illegible]

నాగుల్ని పట్టు...
నాటక మెమ్మకటాడి
నాథుణ్ణి పట్టు...
పాటతో నాగుల్ని
బంధించవచ్చు...
మాటతో నాథుణ్ణి
సాధించవచ్చు...

ఇదే చాలామంది ఇల్లాళ్ళు అనుకొంటూ వుంటారు... ''పూట కో నాటకమాడితేగాని పొద్దు గడవడంలేదు... పూట కో మాటు పెడితేగాని మనసు కుదురడంలేదు'' అని. ఒక ఇంగ్లీషు నవలలో చదివాను భర్తను సేవించలేక, ప్రియుణ్ణి విస్మరించలేక బాధపడే ఒక వడుచు కత్తెకు, ఒక అనుభవజ్ఞురాలు సలహా చెపుతుంది: ''నటనతో నాథుణ్ణి బులిపించు... నమ్మించి ప్రియుణ్ణి మురిపించు'' అని. దీనికి టీకా తాత్పర్యమెంతో చెప్పవచ్చు— చాలామందికి చెప్పక్కర్లేదు కూడా—.

'ఏదో కాసేపు గంగిరెద్దులాగా తలవూపితే పోయే... కవంతసేపు నవ్వితే పోయే... ఆనవ్వు నాబిడ్డ్గరే నుంచి వచ్చేదైతేగా!... మనస్సును దాచుకోవడంలో నా అంత లోభి వుండడు' అన్నా డొకాయన—

చాలామంది పాపం, సినిమాతారల్లాగా భార్యలు కూడా నటించాలని ఆసక్తిచెందుతూ వుంటారు. ఎందువల్లనంటే— నటనలోవుండే చైతన్యం— నార్మల్ జీవితంలో వుండదు. సహజమైన సౌందర్యానికి విలువ లేకపోలేదు... కాని నటన దానికి 'నగిషీలు' దిద్దుతుంది... తమాషా అందం అల్లుతుంది... ఎదుటి హృదయాన్ని వలవేసి పట్టుకొంటుంది...

కాని ఎంత చెప్పినా, నటన నటనే. జీవితం జీవితమే... హృదయాన్ని నెమలిపించంగా విప్పడం నేర్చుకొన్నప్పుడు... కళ్లలో కలువలూ, చెక్కిళ్లలో లేత గులాబులు పూయించడం సాధ్యమైనప్పుడు—నటనతో పనిలేదు నారీమణులకు..

అందుకనే అంటూ డొక కథానాయకుడు...

చిటికవేసి నిన్నుపిలుతు
నటనమాపి నన్ను జూడు...
కన్నుల కలయికలో
కలపు కలపు నేలు....
బ్రతుకే నాటకమట

[illegible]



మీటింగులకూ నా యాసన……

మసూచి నిర్మూలనకు పథకాలకు పూర్తి సబ్సిడీ

హైదరాబాద్‌లో జరుగుతున్న కేంద్ర ఆరోగ్యమండలి సిఫార్సులు

హైదరాబాద్, సెప్టెంబర్ 12:—

జిల్లా స్థాయిలో మసూచి వ్యాధి నిర్మూలనకు, కుటుంబ నియంత్రణం అధికారుల నియామకానికి నూటికి నూరుపాళ్ళు సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ఆరోగ్యమండలి సిఫార్సు చేసింది.

ఆరోగ్యమండలి 9 వ సమావేశం నేడిక్కడ ముగిసింది.

కుటుంబ నియంత్రణం విషయంలో—'పరివార కళ్యాణ సహాయకులు' అనే పేరిట స్వచ్ఛంద సేవకుల దళాలను ప్రతిరాష్ట్రంలో ఏర్పాటు చేయాలనీ, గర్భ నిరోధకసాధనాలను—ముఖ్యంగా గ్రామాలలో—ఎప్పటికప్పుడు సరఫరా చేయాలనీ ఏడాదికి ప్రతి 80 వేలమంది జనాభాలోనూ 400మందికి సంతాననిరోధక ఆపరేషన్లు చేయాలన్న లక్ష్యంతో కార్యక్రమాన్ని పటిష్టం చేయాలనీ ఆరోగ్యమండలి సిఫార్సు చేసింది.

స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకొరకై రాష్ట్రాలకు కేటాయించబడిన నిధులనుంచి ఆత్యధిక మొత్తాన్ని గ్రామీణులో నీటి సరఫరా పథకాలకు వినియోగించడానికి,ఈమొత్తం పూర్తిగా వద్దిని యోగం అయేటట్లు చూడడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వత్తరవత్తరవ్యలు గైకొనాలి మండలి సిఫార్సు చేసింది.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో నమగ్ర, విస్తృత గ్రామీణ పారిశుద్ధ్యకార్యక్రమాన్ని అమలు జరపడానికి విశిష్ట వాతావరణాన్ని కల్పించడం కొరకై ప్రతిరాష్ట్రంలోనూకనీసం ఒకజిల్లాలో నైనా గ్రామీణపారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించాలనీ కూడా మండలి సూచించింది.

భవనాల నిర్మాణానికిగానూ అరులక్షల రూపాయలుకూడా ప్రభుత్వ మంజూరు చేసింది. ఈ కళాశాల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధించి వుంటుంది.

ఈ కళాశాలలో ప్రీ—ప్రొఫెషనల్ కోర్సులోనికి చేర్చుకోవడనికి 96 మంది విద్యార్థులను బొట్టను వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ ఎన్నికచేస్తారు. ప్రీ—ప్రొఫెషనల్‌కోర్సు నిర్వహణకు తిరుమల—తిరుపతి దేవస్థానంవిద్యాలుచేస్తుంది

తిరుపతిలో వ్యవసాయ కళాశాలస్థాపనకు రాష్ట్ర తృతీయ ప్రణాళికలో 25 లక్షల రూపాయలు కేటాయించబడింది. తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రానికి అవసరమయే 1435 మంది వ్యవసాయ పట్టభద్రులలోనూ 1080 మందిని రాష్ట్రంలోని మూడు వ్యవసాయ కళాశాలలూ అందించగలవు. కాగా 355 మంది పట్టభద్రులు తక్కువ అవుతారు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల

ప్రభుత్వం రు. 29.50 లక్షల మంజూరు

హైదరాబాద్, సెప్టెంబరు 12:—

రాష్ట్రంలో మూడవ వ్యవసాయ కళాశాలను తిరుపతిలో స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం 29.50 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ మొత్తంలో 21 లక్షల రూపాయలు కళాశాల స్థాపనకుగాను ఖర్చులవుతుంది. మిగిలిన 8.50లక్షలరూపాయలు 5 సంవత్సరాల వరకు సాలీనా ఖర్చులవుతుంది.

96 మంది విద్యార్థులతో ప్రీ—ప్రొఫెషనల్ కోర్సునుప్రారంభించడానికి, నియామకమైన తేదీనుంచి 1962 మార్చినెల చివరివరకు ప్రిన్సిపాల్‌ను, ఇతర సిబ్బందిని నియమించడానికి, భవనాలనిర్మాణ వ్యవహారాలను చూడడానికి, సాధన సామగ్రి కొనడానికి ఈ మొత్తం మంజూరు చేయబడింది.

భవనాల నిర్మాణానికిగానూ అరులక్షల రూపాయలుకూడా ప్రభుత్వ మంజూరు చేసింది. ఈ కళాశాల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధించి వుంటుంది.

ఈ కళాశాలలో ప్రీ—ప్రొఫెషనల్ కోర్సులోనికి చేర్చుకోవడనికి 96 మంది విద్యార్థులను బొట్టను వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ ఎన్నికచేస్తారు. ప్రీ—ప్రొఫెషనల్‌కోర్సు నిర్వహణకు తిరుమల—తిరుపతి దేవస్థానంవిద్యాలుచేస్తుంది

తిరుపతిలో వ్యవసాయ కళాశాలస్థాపనకు రాష్ట్ర తృతీయ ప్రణాళికలో 25 లక్షల రూపాయలు కేటాయించబడింది. తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రానికి అవసరమయే 1435 మంది వ్యవసాయ పట్టభద్రులలోనూ 1080 మందిని రాష్ట్రంలోని మూడు వ్యవసాయ కళాశాలలూ అందించగలవు. కాగా 355 మంది పట్టభద్రులు తక్కువ అవుతారు.

కేంద్ర ఆరోగ్య సంఘం రెండవ సమావేశం హైదరాబాద్‌లో ఈ నెల 10 వ తేదీని జరిగినప్పటి చిత్రం. చిత్రంలో (ఎడమవైపునుంచి) ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్, రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు గార్లను చూడవచ్చు.

పంజాబ్ పరిస్థితిపై ఉన్నతస్థాయి చర్చలు

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ శాస్త్రి, గవర్నర్ గాడ్గిల్ నేటి మధ్యాహ్నం సమావేశమై పంజాబ్ పరిస్థితిపై చర్చలు జరిపారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:—

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, గవర్నర్ శ్రీ గాడ్గిల్ నేటి మధ్యాహ్నం కలుసుకొని పంజాబ్ పరిస్థితిపై చర్చలు జరిపారు. నెహ్రూ విదేశ పర్యటనలో ఉన్న సమయంలో జరిగిన మధ్యవర్తిత్వ యత్నాలను గురించి కూడా వీరు చర్చించారు.

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష ఫలితాలు ఏమైనప్పటికీ పంజాబీసుబా కోర్కెపట్ల ప్రభుత్వ నైఖరిలో మార్పు ఏమీ ఉండబోదని తెలుస్తున్నది. పంజాబీ సుబా సమస్యపై ప్రధాని పార్లమెంటులో చేసిన ప్రకటనే కడపటి మాటగా అంగీకరించబడినట్టు కూడా తెలుస్తున్నది.

సిక్కులవట్ల విశిష్ట చూపబడుతున్నదనే అకాలీ ఫిర్యాదును ఉన్నతస్థాయి సంఘం ద్వారా విచారించడానికి, ప్రాంతీయ కమిటీలకు విస్తృత అధికారం ఇచ్చేవిషయాన్నిపరిశీలించడానికి ప్రధాని తన ప్రకటనలో అంగీకరించారు, అయితే, పూర్వాపరాలన్నిటినీ యోచించిన తరువాత పంజాబీ సుబా కోర్కెను ప్రభుత్వం నిరాకరించింది. ఈ సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి అప్పగించరాదని కూడా ప్రభుత్వం గట్టిగా నిశ్చయించింది.

ఏమైనా పాటియాలా మహారాజు, మౌలి చంద్రశర్మ వేపు ప్రధాని నెహ్రూను కలుసుకుని ఈ సమస్యను చర్చిస్తారు.

ఇది ఇలా ఉండగా అనేకమంది అకాలీలు ఇక్కడికివచ్చి ఒక గురుద్వారంలో బసచేసినట్టు కూడా తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్‌కు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ ఒక విజ్ఞప్తిచేశారు.

ఉన్నతాధికార సంఘం విషయం ప్రస్తావిస్తూ శ్రీ కైరాన్ పార్లమెంటులో శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనలోనూ, అభిప్రాయాలలోనూ తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని అన్నారు.

"రాజాజీ" అభిప్రాయం

మద్రాస్, సెప్టెంబరు 12:—

తారాసింగ్ కోరే పంజాబీసుబాను ఇస్తే భారతదేశం బలహీనం అవుతుందని వాదించే వారి ప్రసంగాలు అవివేకమైనవని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి నేడు వెలువడిన స్వరాజ్య పత్రికలో 'పంజాబీసుబా' పై వ్రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు. పంజాబ్‌ను విభజించకుండా వుండడంవల్ల నష్టమెప్పుడుద్వారా జరిగే పనినిబలవంతాన జరిగే పనికాదని కూడా ఆయన తన వ్యాసంలో అన్నారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రచారం

శ్రీ నెహ్రూ ఒకనెలరోజులు పర్యటిస్తారట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:—

వచ్చే జనరల్ ఎన్నికల దృష్ట్యా, కాంగ్రెసు పార్టీ ప్రచారానికిగాను దేశంలో ఒక నెలరోజుల పాటు పర్యటించడానికి ప్రధాని నెహ్రూ అంగీకరించారు.ఆయన పర్యటనక్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రచార సంఘం రూపొందిస్తుంది. (ఈ సంఘానికి అధ్యక్షుడు శ్రీ యు. ఎన్ దేబర్). డిసెంబరు నెల మధ్యనుంచి జనవరి నెలమధ్యవరకు శ్రీ నెహ్రూ దేశంలో పర్యటించగలరని ఆశించబడుతున్నది.

సాంకేతికశిక్షణ సప్తాహం

హైదరాబాద్, సెప్టెంబరు 11:—

రాష్ట్రంలో సాంకేతిక శిక్షణ సప్తాహ మహోత్సవాలు ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

వంచవర్ష ప్రణాళికల దృష్ట్యా సాంకేతిక శిక్షణకు ఎంతప్రాధాన్యం ఉన్నదీ ప్రజలకు తెలియజేయడానికి ఈ ఉత్సవాలు ఏర్పాటు చేస్తున్నారు. సాంకేతిక, తదితర వృత్తి విద్యలు అభ్యసించడానికి ఈ ఉత్సవాలు ప్రజలను ప్రోత్సహిస్తాయని కేంద్రప్రభుత్వం భావిస్తున్నది.

హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలు ఈనెల 17 వ తేదీనుంచి ప్రారంభిస్తారు. రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచర్ మజ్లేన్లిల్లోని పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఈ ఉత్సవాలు ప్రారంభిస్తారు.

వినోబా జన్మదినోత్సవం

అల్మాబాద్, సెప్టెంబరు 12:—

అల్మాబాద్‌లో భూదాన ఉద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే జన్మదినోత్సవం నిన్న ఇక్కడ జరిగింది. ప్రభాత ఫేరీలు, సూత్రయజ్ఞం, బహిరంగసభ జరిగినాయి.

'లక్ష్యాన్ని విస్మరించి దీక్ష విరమించబోను'

సిక్కులకు మాస్టర్ తారాసింగ్ సందేశం

అమృతసర్, సెప్టెంబరు 11:—

మాస్టర్ తారాసింగ్ ఈ రోజున సిక్కులకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సందేశాన్నిబట్టి చూస్తే ఆయన తన లక్ష్యాన్ని సాధించేవరకు దీక్ష విరమించకుండా వుండడానికే కృతనిశ్చయుడై వున్నాడని స్పష్టంగా తెలుస్తున్నది. తాను తన లక్ష్యాన్ని సాధించకుండా దీక్షను విరమిస్తే సిక్కుల గౌరవానికి, సంప్రదాయానికి, చరిత్రకు తెరెగిపోని మచ్చ తెచ్చిపెట్టిన వాడవుతానని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. తను దీక్షా విరమణ చేయడం జరిగితే అది సిక్కుజాతికి ద్రోహం చేసినట్లేనని కూడా ఆయన పేర్కొన్నారు.

లక్ష్యసాధనలో నిర్భయంగా సిపాంవలె తాను మరణించాలని ప్రార్థించవలసిందిగా తన మిత్రులందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు. కొందరు మిత్రులు, ప్రభుత్వపక్షం నుంచి మరికొందరు దీక్షావిరమణ చేయవలసిందిగా కోరుతూ తనకు లేఖలు వ్రాశారనీ, వారి సలహాను తాను పాటించివున్నట్లయితే అవమానభారంతో కృంగి కృశించి మరణించడం తప్ప గత్యంతర లేదని తారాసింగ్ అన్నారు. స్వార్థదృష్టితో చూస్తే నప్పటికీ పగారవంగా చనిపోవడం, కళంకంతో చనిపోవడంకంటె మంచిదనీ, నిస్వార్థదృష్టితో చూసినప్పటికీ తనజాతి గౌరవంకోసం ప్రాణాలు విడవడం మంచిదని ఆకాలీనాయకుడు తన సందేశంలో పేర్కొన్నారు.

జన్మించిన ప్రతిజీవి మరణించకతప్పదనీ,తాను తన జాతి గౌరవార్థం మరణిస్తే అది కేవలం శారీరకమైన మృతిమాత్రమే కాగలదనీ, ఆ విధంగా కాక దీక్షను మధ్యలో విరమిస్తే, అది శారీరకంగానూ, ఆధ్యాత్మికంగానూ కూడా మరణమేనని తారాసింగ్ వివరించారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. సి. చటర్జీకి వ్రాసిన ఒక లేఖలో, నత్యనిదూరమైన జీవితంకంటే, సగౌరవమైన మరణాన్నే తాను ఎంచుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఆయన నైఖరిని, తన దృక్పథాన్ని పునరుద్ఘాటించారు.

తన మృతి సచేతనులయిన పౌరులందరినీ స్వంతంభీభూతులను చేయగలదనీ, సహోదర వర్ణంపై ప్రదర్శింపబడుతున్న విచక్షణను వారి దృష్టికి తీసుకునివచ్చి వారిలో నిర్మాణాత్మక శక్తిని మేల్కొల్పగలదనీ తారాసింగ్ అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ చటర్జీ దీక్షా విరమణ చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ మాస్టర్ తారాసింగ్‌కు ఒక లేఖ వ్రాశారు.

"యుద్ధం రాబోదు"

శాంతి రక్షించబడగలదని సోవియెట్ జర్నలిస్టులతో నెహ్రూ అభిభాషణ

మాస్కో, సెప్టెంబర్ 11:—

ప్రపంచ పరిస్థితి ఇటీవల విషమరూపం ధరించినప్పటికి, శాంతి పరిరక్షింప బడగలదని, యుద్ధం రాబోదని, ప్రధాని నెహ్రూ నేడు తాష్కెంట్‌నుంచి ఇండియాకు బయలుదేరడానికిముందు సోవియెట్ జర్నలిస్టులతో మాట్లాడుతూ వక్కాణించారు.

వలస విధానాన్ని గురించి ప్రస్తావించి నెహ్రూ ఇలా అన్నారు:

"ఇటీవల వలసలలో కొన్ని ప్రధానమైన నూర్పులు వచ్చాయి. ఉదాహరణకు ఆల్జీరియాలో అనేక వలసలు స్వాతంత్ర్యం పొందాయి. రెండు మూడు నెలల్లో టాంగన్యీకా కూడా స్వాతంత్ర్యం పొందనున్నది".

పోర్చుగల్ వలస విధానాన్ని నెహ్రూ శీఘ్రంగా ఖండించారు. సమితి పోర్చుగల్ పై నిర్దిష్ట చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

ఇరాన్‌కు సోవియెట్ యూనియన్ హెచ్చరిక

సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్‌లో సభ్యత్వం చాలించవలసిందని

టెహరాన్ (ఇరాన్), సెప్టెంబర్ 11:—

సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ (ఇరాక్ మినహా బాగ్దాద్ రాజ్యాల రక్షణ వ్యవస్థ)లో సభ్యత్వాన్ని చాలించుకొనకపోతే అణ్వస్త్రాలతో నాశనమయ్యే పరిస్థితి ఎదుర్కొనవలసి రావడానికి "అల్టిమేటం పట్టబో"దని ఇరాన్‌ను సోవియట్ యూనియన్ హెచ్చరించింది.

అయితే ఇరాన్ బెదిరింపులకు తల ఒగ్గబోదని ఇరాన్ ప్రధాని ఆల్ అమీనీ అన్నారు. మిత్ర రాజ్యాలనుంచి ఇరాన్‌ను చీదివేసి తటస్థవాదాన్ని కానీ కమ్యూనిజాన్ని కాని అది చేపట్టేట్లు చేయాలనే ఉద్దేశంతో రష్యా సాగిస్తున్న ఒక బెదిరింపు తప్ప ఇది మరి ఏమీ కాదని కూడా ఆయన అన్నారు.

విజయవాడ, సెప్టెంబర్ 12:—

విజయవాడ సహకార శిక్షణ సంస్థ పాలకవర్గ సంఘ అధ్యక్షుడుగా వీరవాసరం వాస్తవ్యులు శ్రీ ఎన్. శ్రీరంగనాయకులను రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నియమించారు.

"ఆధునికీకరణవల్ల నిరుద్యోగం పెరగదు"

శ్రీ ఆర్. పి. బిల్లిమోరియా వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12:—

ఉత్పత్తి అభివృద్ధి చేయాలనే ఉద్యమంగాని, ఆధునికీకరణంగాని నిరుద్యోగానికి లేక పనివారలను తగ్గించడానికి దారితీయవని టి. ఐ. యస్. సి ఓ. చీఫ్ వర్సనల్ మేనేజరు శ్రీ ఆర్. పి. బిల్లిమోరియా ఇవాళ ఇక్కడ వక్కాణించారు.

ఆధునికీకరణం అంటే కార్మికులను నిర్దాక్షిణ్యంగా వినియోగించు కోవడమని అర్థమిస్తుందన్నారు. అంతేగాని చాలామంది భావిస్తున్నట్టుల కార్మికులను తగ్గించవలసిన అవసరం ఏర్పడదన్నారు.

ఆసియా ఉత్పత్తి సంస్థ నిర్వాహణచేసిన పరిశీలన బృందానికి శ్రీ బిల్లిమోరియా నాయకత్వం వహిస్తూ ప్రస్తుతం ఆసియాదేశాలలో పర్యటిస్తున్నారు. మేనేజిమెంటు శిక్షణ, ఉత్పత్తి అభివృద్ధి అంశాలను ఈ బృందం పరిశీలిస్తుంది.

దురదృష్టవశాత్తు భారతదేశంలో ఆధునికీకరణం అంటే సరిగా అర్థం చేసుకోలేదనీ, ఫ్యాక్టరీలో పనిచేసే వారిని తగ్గించడమనే భావిస్తున్నారనీ శ్రీ బిల్లిమోరియా తెలియజేశారు.

వస్త్ర పరిశ్రమలో మరమగ్గాలు, యంత్రాలు మొదలగునవి ప్రవేశ పెట్టడంతో కొన్ని సంఘటనలు సంప్రాప్తమయాయనీ, కొంతమంది పనివారలను తగ్గించడం జరిగిందని శ్రీ బిల్లిమోరియా వివరించారు. కాని ఆధునికీకరణంలో మనిషిని సాధ్యమైనంత తగ్గించడాని ప్రయత్నిస్తామనీ ఆయన అన్నారు.

కార్యనిర్వహణ సిబ్బందిని తరిఫీదుచేసే సంస్థలు చాలా ఉన్నాయిగాని ఏ పరిశ్రమలో నైనా జనరల్ మేనేజరును సంపాదించడం ఒక పెద్ద సమస్యగా ఉందన్నారు.

వివిధ సంస్థల సహకారంతో దేశంలో వివిధ ప్రాంతాలలో కార్యనిర్వహణ సిబ్బందిని తరిఫీదు చేసే కేంద్రాలు నెలకొల్పడం సాధ్యమే వన్నారు. విశ్వవిద్యాలయాలు ఈవిషయాలలో గ్రాడ్యుయేట్ కోర్సులను ఏర్పాటుచేయాలని సూచించారు.

ఢిల్లీ, బొంబాయి ఈ బృందం ఇంతవరకు సందర్శించింది. ఇక్కడినుంచి ఈ బృందం మద్రాసు వెడుతుంది. తరువాత పాకిస్తాన్ సందర్శిస్తుంది.

హాంగకాంగ్, తాయ్‌లాండు, తదితర స్థలాలకు వెళ్లి ఈ బృందం టోకియో చేరుతుంది. అక్కడ నివేదిక ముసాయిదా తయారుచేస్తుంది

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యస్థితి

"మరింత ఆందోళనకరంగా" వున్నట్లు వైద్యుల ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 12:—

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి మరింత ఆందోళనకరంగా పరిణమించిందనీ, ఆయన బలహీనత ఇంకా ఎక్కువకాలంవుండని నేటి సాయంత్రం వెలువడిన ప్రకటన తెలియజేసింది. ఆయన నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 29 రోజులు అయింది.

ఆయన కుడి వూపిరితిత్తి పరిస్థితి ఇంకా మెరుగుపడలేదు. చేతుల తిమ్మిర్లు, కళ్ళకైత్యం ఇంకా ఎక్కువకైనాయి.

మరీ నీరసంగా వుండటంవల్ల ఆయన బరువు తూచడానికి వీలుకాకపోయింది. రక్తపుపోటు 154/80 వుంది. శరీర ఉష్ణోగ్రత 97.6 డిగ్రీలు వుంది. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు: 23. నాడి: 54.

బందిపోటు నాయకుడు మేఘ్‌సింగ్ అరెస్టు

బికనీర్, సెప్టెంబరు 11:—

పాకిస్తాన్‌లో వుంటూ ఒక బందిపోటుదొంగకు నాయకత్వం వహిస్తున్న రాజా మేఘ్‌సింగును నిన్న ఇక్కడ అరెస్టుచేసి, సబ్—డివిజనల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. సెప్టెంబరు 22 వరకు అతనిని పోలీసు కస్టడీలో వుంచవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తర్వులిచ్చారు.

ఏ ఏ కేసులతో మేఘ్‌సింగుకు సంబంధం వున్నదో జాబితాలను పంపవలసిందిగా జైసాల్మేర్, జోద్‌పూర్, నాగపూర్ పోలీసు సూపరింటెండెంట్లకు ఆదేశించడం జరిగింది.

పాట్నా, సెప్టెంబరు 12:—

బీహార్ గవర్నరు ఎంప్లాయిమెంట్ స్టేటు ఇన్సూరెన్సు పథకం కేసుల ఆప్పీళ్లకు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక వైద్య సంఘాన్ని నియమించారు. ఈ బోర్డు అధ్యక్షులుగా వైద్యశాఖ డైరెక్టరు వుంటారు.

అణ్వస్త్ర పరీక్షల విరమణ సమస్య

రష్యాలో చర్చలకు బ్రిటన్, అమెరికాల సంసిద్ధత

వాషింగ్టన్, సెప్టెంబరు 11:—

వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు నిలువుదల చేయవలసిందిగా అమెరికా, బ్రిటన్‌లు, రష్యకు చేసిన విజ్ఞప్తిని నిరాకరింపబడినప్పటికీ, అమెరికా, బ్రిటన్‌లు అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై రష్యాతో ఒప్పందం చేసుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయనీ అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

జెర్మన్ సమస్యపై ఆర్థవంతమైన రీతిగా ప్రాక్పశ్చిమ రాజ్యాల సంభాషణలు జరగాలని అమెరికా భావిస్తున్నదని ఆయన అన్నారు.

బ్రెజిల్ విదేశాంగ విధానం

తటస్థ దేశాలకు చేరువకానున్న సూచన

రియోడిజెనీరో, సెప్టెంబరు 12:—

బ్రెజిల్ నూతన విదేశాంగ మంత్రి సీనార్ పాంటియాగో డాంటాస్ నిన్నను పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నూతనప్రభుత్వం మాజీ ప్రెసిడెంట్ జానియో క్వాడ్రోస్ ప్రభుత్వం అంతర్జాతీయ విధానాన్నే అమలుపరిస్తుందని అన్నారు.

నూతన ప్రభుత్వం "కొన్ని తీవ్ర ధోరణులకు దిగకుండా ఈ చైతన్య పూరిత విధానాన్ని" ఆవలంబిస్తుందని కూడా ఆయన అన్నారు.

ప్రపంచ దేశాలకు బ్రెజిల్ ప్రభుత్వం ఇంకా సన్నిహితం కానున్నట్లు, తన చిరకాల మిత్ర దేశాలను బలహీనపరచకుండా వుండే పద్ధతి అవలంబిస్తుందని కూడా ఆయన అన్నారు.

సమైక్యం కాడంటూ కొత్త కీన్యా పార్టీల నిరాకరణ

కీన్యాటా విజ్ఞప్తి వైఫల్యం

నైరోబి, సెప్టెంబరు 12:—

కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్‌తో కలసి పనిచేయడంలో కీన్యా వాయిదాకు జోమోకీన్యాటా చేసిన విజ్ఞప్తిని కీన్యా ఆఫ్రికన్ డెమోక్రాటిక్ యూనియన్ తిరస్కరించింది.

ఇటువంటి సూచనలను గతంలో తిరస్కరించిందనీ, తమపార్టీ ఎన్నటికీ రద్దు కాదనీ కీన్యా ఆఫ్రికన్ డెమోక్రాటిక్‌పార్టీ నాయకుడైన శ్రీ రోన్జాంగాలా ప్రకటించారు.

కాని, కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ అధ్యక్షుడు మాత్రం శ్రీ కీన్యాటా విజ్ఞప్తిని తాను సుముఖంగా వున్నట్లు ప్రకటించారు.

టంగనీయకాకు శీకీన్యాటాయాత్ర

టంగనీయకాలో శ్రీ జోమోకీన్యాటా అక్టోబరు మధ్యలో పర్యటించనున్నట్లు ఆయన పంపునేటు కార్యదర్శి నిన్న ప్రకటించారు.

కాశ్మీరు పరిసరాలలో పాకిస్తాన్ సేనలు

జమ్ము, సెప్టెంబరు 11:—

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులోని పరిస్థితి ప్రాంతానికి పాకిస్తాన్ సైనికులు విశేషంగా చేరవేయబడుతున్నారనీ, నిర్బంధంగా కార్మికులను పేకరించి ఆ ప్రాంతంలో విమానాశ్రయాలు నిర్మిస్తున్నారని ఆ ప్రాంతంనుంచి వచ్చి వేడు పోలీసులకు లొంగిపోయిన ఒక గ్రామస్థుడు తెలియజేశాడు.

పరిపాలనలో నిజాయితీ అభివృద్ధికి కృషి

నిపుణుల సూచనలు హోంశాఖచే పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:—

పరిపాలనలో నిజాయితీని అభివృద్ధి చేయడంపై నిపుణుల నివేదికలను, పార్లమెంటులో వివిధ సభ్యులు చేసిన సూచనలను ఒక క్రమబద్ధతతో పరిశీలించడానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ సంకల్పించింది.

పరిపాలనా వ్యవహారాలను ఒకకంట కనిపెట్టి ఉండేందుకై హోంశాఖలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన జాగరూక విభాగం పబ్లిక్ అక్కౌంట్ల సంఘం, అంచనాల సంఘం నివేదికలపై పరిశీలనమ అప్పుడే ప్రారంభించినదని ఒక అధికార ప్రకటన తెలుపుతున్నది.

అవినీతిని ఎదుర్కొనడానికి వివిధ రాష్ట్రాలు అమలుపరిస్తున్న చట్టాలు, నిబంధనలను గురించిన సమాచారాన్ని కూడా హోంశాఖ సేకరిస్తున్నది.

"ఉన్నత ప్రమాణాలతో విజయ సాధన"

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం క్రొత్త నినాదం

భాట్మండూ, సెప్టెంబరు 12:—

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడానికి "విలువలనువిడనాడకుండా విజయం సాధించా" లనే ఒక క్రొత్తనినాదాన్ని అనుసరించాలని కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం (కాంగ్రెస్‌లో తీవ్రవాదవర్గం) హైకమాండ్‌ను కోరనున్నది.

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం ప్రతినిధి,(శ్రీ యస్. యస్. మిశ్ర శనివారంనాడిక్కడ వార్తా పత్రికావిలేకరులకు వివరిస్తూ, ఎన్నికల ఎత్తుగడలలో ఉన్నత ప్రమాణాలనువిడనాడరాదనీ,నులమత వర్గ తత్వాలకుతావు ఇవ్వరాదని హైకమాండ్‌కు పంపే నివేదికే శనినాడం ఉద్దేశమని అన్నారు.

'నెలకు రూపాయి పొదుపు ఉద్యమం'

జంబనగరంలోని ప్రభుత్వోద్యోగులచే రు. 4650 స్టాంపుల కొనుగోలు

హైదరాబాద్, సెప్టెంబర్ 12 :—

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని ప్రభుత్వోద్యోగులు—ముఖ్యంగా నాన్‌గెజిటెడ్ వర్గానికి చెందిన ప్రభుత్వోద్యోగులు 4650 మంది ఈనెల 1, 2 తేదీలలో 4650 రూపాయల విలువగల జాతీయపొదుపు స్టాంపులు కొన్నారు.

"నెలకు రూపాయి పొదుపు" ఉద్యమంలో, ఇది రెండవ నెల. క్రిందటినెల ఈ ఉద్యమం క్రింద 5065 రూపాయలు వసూలు అయింది. ప్రతి బేసినెలలకు ఒకసారి ఈ పొదుపు స్టాంపులు 5 రూపాయల జాతీయ పొదుపు పత్రాలుగా మార్పబడుతాయి.

నేపాల్‌లో బట్టల మార్కెట్

ఇండియాపై చైనా పోటీ

భాట్మండూ, సెప్టెంబర్ 12:—

నేపాల్ మార్కెట్‌లో ఇండియా వస్త్రాల అమ్మకం చైనానుంచి నవాలును ఎదుర్కోగల సూచనలున్నవి. రెండుకోట్లరూపాయలు ఖరీదు చేశే వస్త్రాలను చైనా నేపాల్ ప్రభుత్వానికి సరఫరా చేయనున్నది.

అయిదునంవత్సరాల కాలంలో చైనా నేపాల్‌కు సరఫరా చేయగల రెండున్నరకోట్ల రూపాయల వస్త్రాలలో వస్త్రాలు ముఖ్యమైనవి.

ప్రస్తుతం ఆరుకోట్ల రూపాయలవస్త్రాలను ప్రతి వీడాది ఇండియా నేపాల్‌కు ఎగుమతి చేస్తున్నది.

ఆక్రా, సెప్టెంబరు 11:—

భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరయేందుకు నేటిరాత్రి ఇక్కడకు వచ్చారు.

ప్రపంచ ప్రజలు



గరీబ్

అనుభవంలేని పని

డాక్టరుగారు ఆయన ఇంటిలో ఉండేందుకు నాకు అనుమతిచ్చారా

యజమానితో కలిసి నివసించటం తెలివైనపని కాదు

త్వరలో ఇకనువ్వు ఆయనకు వంటపని ఫలవలేదు-నాకు ఉచితంగా భోజనం, వసతి లభిస్తాయి.





స్వతంత్ర, ప్రజా సోషలిస్టు పార్టీల కలయిక

—: x :—

వింతగా కనిపిస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 12:—

స్వతంత్ర, ప్రజాసోషలిస్టు, జనసంఘ ఈమూడు పార్టీలు కలవడం చూస్తే వాటికి ఒక ఆదర్శం గాని, చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలనే ఇచ్ఛగాని ఉన్నటుల కనుపించదనీ, కాంగ్రెస్ పార్టీని ప్రతిఘటించాలని మాత్రమే అవి కోరుతున్నాయని స్పష్టపడుతుందనీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గాంధీ భవన్ గ్రౌండ్సులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో నిన్న రాత్రి మాట్లాడుతూ వక్కాణించారు.

హైదరాబాద్ సిటీ కాంగ్రెస్ కమిటీ ఈ సమావేశం ఏర్పాటుచేసింది.

కాంగ్రెస్ సంస్థ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే వ్యవహరించలేదనీ, ఒక జాతీయ మహోద్యమంగా పనిచేసిందనీ, ఈ ఉద్యమం ఒక జాతిని ఉద్భవింప జేసిందనీ, స్వాతంత్ర్యం రాకపూర్వం భారత జాతీయత అంటూ లేదనీ ...

చేనేతకు చీరలు, ధోవతులు కేటాయింపు

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ...

విశాఖపట్నం పురమందిరంలో 'భారతీగానసభ'వారు చేసిన సన్మాన సందర్భంగా కీ. శే. ద్వారం నరసింహారావుగారి పిల్లలు గానకచేరిచేశారు: రమణకుమారి (గాత్రం), బేబీ (వైలెన్), సాయిబాబా (మృదంగం).

రాష్ట్రంలో ప్రధాన నగరాల అభివృద్ధికి బృహత్ప్రణాళికలు

—: x :—

అమలు జరుపగలమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, సెప్టెంబరు 12:—

క్రమబద్ధంగా పట్టణాలను నిర్మించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అనేక నగరాల అభివృద్ధినిమిత్తం బృహత్ప్రణాళికలను అమలు జరుపగలమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిన్నసాయంకాలం ఇక్కడ ప్రకటించారు.

ఇప్పటికే హైదరాబాదు, సికింద్రాబాదు, గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల అభివృద్ధి నిమిత్తం బృహత్ప్రణాళికలు సిద్ధమయినట్లు ముఖ్యమంత్రి వెల్లడిచేశారు.

...

"ఒక్కొక్క సమయంలో నగరాలలోని పారిశ్రామిక ప్రాంతాలకు, నివాసప్రదేశాలకుమధ్య పొత్తుకుదిరే అవకాశాలు ఉండవు. ప్రజలు నివసించే ప్రాంతాలలో ఫ్యాక్టరీలు స్థాపించాలని కొందరు ప్రయత్నిస్తారు. దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి"

"నగరాలలోని మురికిపేటల నిర్మూలనకు అధిక ప్రాధాన్యం యివ్వాలి. మురికిపేటల నిర్మూలన అంటే, మురికిపేటలలో నివసించే ప్రజలను అక్కడనుండి బలవంతంగా గెంటివేయడం కాదు. ప్రజలకు ఆరోగ్య, గృహవసతి కల్పించుటే మురికిపేటల నిర్మూలన కార్యక్రమం ప్రధాలక్ష్యం. మురికిపేటలలో నివసించే ప్రజలను బలవంతంగా గెంటివేస్తే తిరిగి వారు మరొక ప్రాంతంలో మురికిపేటలను సృష్టిస్తారు".

కొద్దిరోజుల క్రిందట హైదరాబాదునగరంలో కార్పొరేషన్ కమీషనర్‌తోసహా పర్యటించానని, నగరంలో పారిశుద్ధ్యాన్ని పెంపొందించడానికి కార్పొరేషన్ శక్తికొలది ప్రయత్నిస్తున్నప్పటికీ, నీటిసరఫరాచేసే పబ్లిక్‌వర్క్సుశాఖ నుండి యిబ్బందులు ఏర్పడడం ఆశ్చర్యంగా ...

... విశాఖపట్టణం, గుంటూరు, విజయవాడ, హైదరాబాదునగరాలకు బృహత్ప్రణాళికలను తయూరు చేశామని ఇక ఆరునెలలలో మరొక ఆరునగరాలకు బృహత్ప్రణాళికలను తయారుచేయగలమని ప్రకటించారు.

ఫార్మోజాలో పెను తుపాను

వార్తా సంబంధాలు పూర్తిగా తెగిపోయినట్లు వార్త

హాంకాంగ్, సెప్టెంబరు 12:—

ఫార్మోజా ద్వీపంలో నేడు పెనుతుపాను వీచిన ...

బీహార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

పి. ఎస్. పి. సభ్యునిచే శాసనసభలో ప్రతిపాదన

పాట్నా, సెప్టెంబరు 12:—

గత శుక్రవారంనాడు బీహార్‌మంత్రివర్గంపై ప్రజాసోషలిస్టు సభ్యులు 7 గురు ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానం నేడు శాసనసభలో చర్చకు వచ్చింది. ఈ తీర్మానాన్ని శ్రీ కార్ పురిటాకూర్ ప్రతిపాదించారు.

ఇండోనీసియాకు రష్యా ఆయుధసహాయం

జకార్తా, సెప్టెంబరు 12:—

ఒక ఇండోనీసియన్ పదాతి దళానికి కావలసిన ఆయుధాలను బహుమతిగా సరఫరా చేస్తానని సోవియెట్ యూనియన్ వాగ్దానం చేసిందని ఇండోనీసియా రక్షణమంత్రి జనరల్ అబ్దుల్ హారిస్ నసూషన్ నిన్నను తెలియజేశారు.

ఇండోనీసియా సైన్యానికి కావలసిన ఆయుధాలలో అధికభాగాన్ని అమెరికా మామూలుగా సరఫరా చేస్తూవున్నది.

సోవియెట్ యూనియన్ నుంచి చాలా లక్షల డాలర్ల ఖరీదుచేసే ఆయుధాలు లభించే ఒక ఒప్పందాన్ని ఆ దేశంతో ఇండోనీసియా జరుపుకొన్నదని విశ్వసిస్తున్నారు.

జెనీవా, సెప్టెంబరు 12:—

50 దేశాలలోని 176 చర్చిలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచ చర్చిల సమాఖ్య నాయకులు, సోవియెట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలను తిరిగి సాగిస్తున్నందుకు "తీవ్ర ఆందోళన, అసమ్మతి" ప్రకటించారు.

రష్యా రాకెట్ పరీక్షలకు జపాన్ నిరసన

టోకియో, సెప్టెంబరు 12:—

పసిఫిక్ ప్రాంతంలో శక్తివంతమైన రాకెట్టును ప్రయోగించడానికి రష్యా చేసిన నిర్ణయంపట్ల జపాను నేడు నిరసన తెలియజేసింది. సోవియట్ రాయబారి కార్యాలయ ప్రతినిధిని పిలిపించి జపాన్ విదేశాంగశాఖ నిరసన తెలియజేసినట్లు ప్రకటన వెలువడింది.

రాకెట్ పరీక్షలవల్ల మత్స్య సంపదకు తమ నౌకలకు కలిగేనష్టానికి పరిహారమివ్వాలని జపాను కోరింది.

వారణాసికి హిందూ మహాసభ కార్యదర్శి రాక

ఉపవాసదీక్ష పూనిన శ్రీ విశ్వంభర్ శాస్త్రి పరామర్శకు

వారణాసి, సెప్టెంబరు 12:—

ఇక్కడ నిరాహారదీక్ష కొనసాగిస్తున్న అఖిల భారత సంస్కృత విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ విశ్వంభర్‌శాస్త్రి గారిని అఖిలభారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ బిసెన్‌చంద్‌సేట్ కలుసుకొన్నారు.

ఆయన శ్రీ గౌర్ ఉపవాసదీక్ష న్యాయమైనదని చెపుతూ ప్రధాని నెహ్రూ గాని, హోంమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రిగాని శ్రీ గౌర్ కోర్కెలను గురించి పట్టించుకొనక పోవడానికి విచారం వ్యక్తం చేశారు.

సెప్టెంబరు 1 వ తేదీనుంచి భాషా సిద్ధాంతం పైన, కుల ప్రాతిపదికపైనా రాష్ట్రాల విభజన ఇక జరగరాదని శ్రీ విశ్వంభర్‌శాస్త్రి ఉపవాసవ్రతం చేస్తున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:—

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రధాని నెహ్రూను నేటి సాయంత్రం కలుసుకొని పంజాబు పరిస్థితిని గురించి చర్చించారు.

రానున్న ఎన్నికల దృష్ట్యా దేశంలో కాంగ్రెస పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంగురించి కూడా చర్చించారని తెలుస్తున్నది.

నేపాల్ స్వాతంత్ర్య రక్షణకు పాకిస్తాన్ సాయపడుతుందట!

—: x :—

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 12:—

తన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్న నేపాల్ దేశానికి పాకిస్తాన్ సర్వవిధాలా తోడ్పడగలదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ నిన్నరాత్రి రాజు మహేంద్ర, రాణీ రత్నావతిగార్ల గౌరవార్థం జరిగిన విందుసందర్భంలో మాట్లాడుతూ వాగ్దానంచేశారు.

...

పంజాబ్ రాష్ట్రంలో వృత్తివిద్య, సాంకేతిక విద్యాపథకాలు

...

మహేంద్ర-అయూబ్ సమావేశం

...

శ్రీ ఎస్. కె. పాటిల్

...

అమెరికాలో తుపాను వలన బీభత్సం

—: x :—

చెట్లు, టెలిగ్రాఫ్ స్తంభాలు గాలిలో గడ్డిపోచలవలె ఎగిరిపోయినవట

గాల్వెస్టన్, టెక్సాస్ సెప్టెంబర్ 12:—

టెక్సాస్ రాష్ట్రంలోని కార్పస్ క్రిస్టీ, తదితర పట్టణాలలో నిన్న భయంకరమైన "కార్లా" తుపాను చేలరేగగా చెట్లు, టెలిగ్రాఫ్ స్తంభాలు గాలిలో గడ్డిపోచలు లాగా ఎగరడం ప్రారంభించాయి.

...

వింత బాలిక ఉదంతం

రాహోరు, సెప్టెంబరు 11:—

... స్నానంచేసి వస్తున్నది. ... దేవకన్యలు ... తీసికొనివెళ్లి స్నానంచేయించి పంపుతున్నారని ఆబాలిక చెబుతున్నది.

నిజస్థితిని తెలిసికొనేందుకు కొందరో విశ్వప్రయత్నంచేస్తున్నారు. అంతు మాత్రం యింతవరకు తెలియ రాలేదు. దేవకన్యలు రాగలదన్న వేళవరకు కళ్ళు కాయులుకాసేటట్టు జాగరంచేసి ఆ బాలిక చుట్టూ కూర్చొని కొందరు సంగతి తెలిసికొందామని ప్రయత్నించారు. ఎంతదీక్షవూనినా ఆ బాలిక వెళ్లే సమయానికి మత్తుమందు చల్లినట్టు నిద్రాదేవత ఆవరించడంతోపడి గావులుపడివున్నవారు గాఢనిద్రలో మునిగి వుండిపోవడం తటస్థిస్తున్నదంటున్నారు. స్నానంచేసి తడి జుట్టుతో ఆమె వచ్చిన తర్వాతగాని కావలాదార్లకు మెలకువరావ రావడంలేదట.

ధృవపడగలకొన్ని జ్యోస్యాలనుకూడా ఆ బాలిక వెల్లడిస్తున్నది. ఫలానారోజున తనతల్లి త్రాచుపాముకాటువల్ల మరణించగలదని అమె చెప్పిన నాలుగవరోజు ననే యింట్లో పనిచేసుకొంటున్న తల్లిని అటకమీదనుండి పాముపడి కరచింది. వెంటనే చనిపోయిందని తెలిసింది. ఇలాంటి సందర్భాలనే ఆమె తరచూ చెబుతూండడం విపరీతంగా కనిపిస్తున్నది.

'మహాశక్తుల రక్షణకు సంసిద్ధంగావున్నాం'

బ్రిటిష్ రక్షణమంత్రి ప్రకటన

... సెప్టెంబరు 11:—

... "మేము సిద్ధంగా వున్నాం" అని అన్నారు.

...

సోవియట్ యూనియన్ తన అణ్వస్త్ర బలాన్నిగురించి, రాకెట్ బలాన్ని గురించి చేస్తున్న ప్రకటనలను ప్రస్తావించి, అమెరికా నౌకాశాఖకు, వైమానిక శాఖకు గల అణ్వస్త్రశక్తిని, బ్రిటిష్ బాంబరుదళాల శక్తిని రష్యావారు పూర్తిగా గ్రహించే వుంటారని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

బెర్లిన్ విషమపరిస్థితి పశ్చిమరాజ్యాలు సృష్టించినది కాదని, శ్రీ క్రుశ్చేవ్, ఆయన ప్రభుత్వం సృష్టించినది మాత్రమేననీ ఆయన ఆరోపించారు.

సోవియట్ ప్రభుత్వం యుద్ధపు బెదిరింపులు సాగిస్తున్నదనీ, సైనిక ఉద్రిక్తతను హెచ్చించిందనీ, వాతావరణంలో అణ్వస్త్రపరీక్షలను సోవియెట్ యూనియన్ ఇటీవల సాగించడం ఇందుకు ఒకనిదర్శనమనీ వాట్కిన్సన్ ప్రకటించారు.

పశ్చిమ ఇరియన్ విమోచన సాధన

ఇండోనీసియన్ విమానదళాల సన్నద్ధతకు ఆదేశం

జకార్తా, సెప్టెంబర్ 11:—

డచ్‌వారి ఆధిపత్యంలో వున్న పశ్చిమ ఇరియన్ (న్యూగినీ) విమోచన సాధనకు అవసరమైన సన్నాహాలు చేయవలసినదిగా ఇండోనీషి...

విద్యార్థులకు శ్రీ మీనన్ సూచన

ఆగ్రా, సెప్టెంబరు 10:—

భారతీయ యువకులు యువతులు జాతీయ విద్యార్థి సైనిక దళంలో చేరవలసిందిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ...

మొజాంబిక్‌కు లిస్బన్ పోలీసులు

...

ఏజంట్లు కావలెను

జ్యోతి ఆర్టు క్యాలెండర్లు, శివకాశి 1962 ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ...

రెడ్డి అండ్ కో. ... కుష్ఠు బొల్లి మేహపాడ ...

ఉబ్బసము రొమ్ముపడిశము జలుబు అరికట్టు విధము



పెప్స్ గొంతు మరియు గుండె బిళ్లలను ...





హెచ్చు ఇంజినీరింగు జ్ఞానమువల్ల హెచ్చురకము పంకాలు చేయబడుచున్నవి ఆదే ఓరియంట్ విధాను

ఓరియంట్

హిందుస్తాన్ డీలర్సు లిమిటెడ్, ...

Tele: 70272 Gram: DEALHIND

ఏదో ఒక రేడియో కొనకండి



బుష్ రేడియో కొంటే పెట్టుబడి పెడుతున్నా రన్నమాట

Advert 8, 192 TEL



Arvind QUALITY FABRICS

SANFORIZED

REGISTERED USER OF THE TRADE MARK 'SANFORIZED'

రేడియో

గురువారం, సెప్టెంబర్ 14
శక 1883 భాద్రపద 23

హైదరాబాద్ - ఎ 405.4 మి

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా., 8—30 సంగీత పరిచయ కార్యక్రమము, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 మరాఠీ శ్రోతలకు, 7—15 ఉద్యాన్ లో కార్యక్రమము, 7—30 ఆంధ్రభోని ప్రాచీన నాటకములు ప్రసంగిం... శ్రీనివాసాచారి, 7—40 విరామ సంగీతం 8—40 విరామ సంగీతం, 8—45 సితార్ వదన్, 9—15 ఉ. వా., 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మి

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 1—00 వి. బి. కనకదుర్గ, 2—00 వి. బి. కనకదుర్గ, 2—30 ప్రసార సమాప్తి, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 ఇ. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—15 లలిత సంగీత: ఆకాశవాణి రికార్డులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మి

మద్రాస్ - ఎ 416.7 మి

మద్రాస్ - బి 211.3 మి

దేశంలో ఉపాధ్యాయుల కొరత

ట్రెయినింగ్ కోర్సు కాలాన్ని తగ్గించాలని విద్యామంత్రి సూచన

కర్నూలు, సెప్టెంబరు 12:— ప్రస్తుతమున్న ఆధారాలతోనే ఎక్కువ మంది ఉపాధ్యాయులను తయారు చేసేందుకు ట్రెయినింగు కోర్సు కాలాన్ని తగ్గించి శిక్షణ ఇచ్చే సమస్యను ఆలోచించవలసిందిగా మద్రాసు విశ్వవిద్యాలయ అధికార వర్గాలను విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు కోరారు.

కొత్తగా నిర్మించబడిన ప్రభుత్వ ట్రెయినింగ్ కళాశాల భవనానికి నిన్న విద్యామంత్రి ప్రారంభోత్సవం జరిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉన్నదనీ, ట్రెయినింగు కళాశాలల సంఖ్య పెంచినంతమాత్రంతో ఈ కొరత తీరదనీ, కోర్సుల కాలాన్ని తగ్గించి విశ్వవిద్యాలయాలు ఈ సందర్భంలో సహాయపడాలని విద్యామంత్రి సూచించారు.

ట్రెయినింగు కళాశాలలలో యాభై శాతం స్థానాలు స్త్రీలకు కేటాయించడం సమంజసంగా ఉంటుందనే అభిప్రాయాన్ని విద్యామంత్రి వెలిబుచ్చారు. అయితే ఇంతమంది స్త్రీలు శిక్షణ పొందడానికి వస్తారా అనే సందేహం ప్రకటించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఉపాధ్యాయులకు ఎక్కువ ఆర్థిక సౌకర్యాలు, ఇతర సౌకర్యాలు కలుగజేయాలనే ప్రతిపాదన కలదన్నారు.

నూజివీడులో బంజరు సాగుదార్ల సభ

ఆకివీడు హైస్కూలు కొత్త భవనానికి ప్రారంభోత్సవం

నరసింగపల్లి క్రాసింగ్ స్టేషన్

పంచాయతీ అధ్యక్షులపై విశ్వాసరాహిత్య తీర్మానం

కొవ్వూరు పంచాయతీ సమితి కార్యక్రమం

ప్రదేశ్ కాంగ్రెసుకు గుంటూరు మున్సిపల్ అభ్యర్థన

జాతీయాభివృద్ధి ఋణం

నల్లగొండ జిల్లాలో రు. 15.64 లక్షలు వసూలు

ఒంగోలు సమితి బడ్జెట్ సమావేశ వ్యవహారం

మచ్చా ఖైదీ ఖూనీ కేసు

పచ్చల తాడిపర్రు ప్రాథమికోపాధ్యాయ సభ

ప్రభుత్వ ఉద్యోగులకు ... (heading partly illegible)

నందిగామలో ఆటోమాటిక్ టెలిఫోను ఎక్స్ఛేంజి ప్రారంభోత్సవం స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిచే జరుపబడింది

తెలుగునాడు

గుంటూరు

కాకినాడ

ఏలూరు

కొవ్వూరు

పెంటపాడు

జగ్గయ్యపేట

గన్నవరం

సరదా : సమావేశాలు

పాలకొల్లు

మునగాల

రెడ్డిపాలెం

జమ్మికుంట

అమ్మనబ్రోలు

స్థానిక వార్తలు

దొంగతన నేరారోపణపై ఆరుగురి అరెస్టు

విజయవాడ, సెప్టెంబరు 7:— వణుకవారు వాస్తవ్యులు శ్రీమతి జి. సంపూర్ణ సౌభాగ్యం ఇంటిలో ఆగస్టు 24న జరిగిన చిన్న దొంగతనం నేరారోపణ కేసు సందర్భంగా ...ంటిపాడులో జి. వెంకటేశ్వర్లు, ... పారిటలుందు ... నుగురిని అరెస్టు చేశారు.

స్థానిక క్రైమ్ బ్రాంచి పోలీసువారు ... రావు, శ్రీహరి అను ఇద్దరిని నిన్న అరెస్టు చేశారు. గాంధీనగరంలోని శ్రీ కాళ్ళకూరి శ్రీకృష్ణ కుమార్ ఇంటిలో ఆగస్టు 30న జరిగిన దొంగతనం సందర్భంగా ఈ అరెస్టు జరిగింది.

విజయవాడ అగ్నికుల క్షత్రియ సభ

విజయవాడ, సెప్టెంబర్ 7:— శ్రీ పీతా బసవయ్యగారి అధ్యక్షతన విజయవాడ అగ్నికుల క్షత్రియ సంఘం సెప్టెంబరు 3 న సమావేశమై, కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తంమీద వెనుకబడిన తరగతుల జాబితాను తయారుచేసే విషయములో వ్యక్తుల కులాలను గాక, ఆర్థిక దుస్థితిని దృష్టిలో వుంచుకోవటం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి సలహా యిచ్చింది. అయితే ప్రస్తుతం వున్న షెడ్యూలు కులాలు షెడ్యూలు తరగతులు అనే విభజన యథాతథంగా వుంటుందని ఆగస్టు 24 వ తేదీన కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు ఈ సభవారు తమ తీవ్ర అసమ్మతిని తెలుపుతూ షెడ్యూలు కులాలు షెడ్యూలు తరగతులు అనే విభజన యథాతథంగా వుంచి ప్రత్యేక రక్షణ కలుగజేయటం అవసరమని తీర్మానించారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల సాధకబాధకాలు

విజయవాడ, సెప్టెంబరు 6:— రాష్ట్ర, కేంద్ర విద్యామంత్రులకు, ఇతర మంత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘము విజయవాడవారు అనేక ...

చిత్తరంజన్ లైబ్రరీ జిల్లాలైబ్రరీకి అప్పగింత

ట్రైన్ మర్చంట్సు సమావేశం

విజయవాడలో గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు

వాగుల వరదవల్ల పైరు నష్టం

దొంగతన నేరారోపణపై చిలకలూరిపేటలో అరెస్టులు

కలెక్టరు ఆఫీసులో 'వాచ్‌మన్' అరెస్టు

పేపరు దొంగిలించాడనే ఆరోపణపై

హైదరాబాద్, సెప్టెంబరు 12:— హైదరాబాద్‌లోని జిల్లా కలెక్టరు కార్యాలయంలో కాపలా మనిషిని సెయిఫాబాద్ పోలీసులు నిన్న అరెస్టు చేశారు. కార్యాలయంలోని స్టోర్సు సెక్షన్‌లో వ్యాసపోర్డ్ పేపరు దొంగిలించాడనే నేరం ఇతనిపై మోపబడింది.

కలెక్టరు కార్యాలయంలో యస్. సింగ్ అనే రాత్రిపూట కాపలా మనిషిని ఈ సందర్భంలో పోలీసులు అనుమానించారు. గత రెండునెలల నుంచి ఈ కాగితాలు దొంగిలించి నగరంలో వెనక్కి రికి అమ్ముతున్నాడని పోలీసులు అనుమానించారు.

ఒక వేయి రూపాయలకుపైగా ఖరీదుచేసే 240 ప్యాకెట్లు పేపరు దొంగిలింపబడిందని తెలిసింది. పోలీసులు ఇంతవరకు కొన్నవారి వద్దనుంచి 97 ప్యాకెట్లను స్వాధీనపరుచుకున్నామని పోలీసులు చెప్పుతున్నారు.

గుంటూరు డివిజన్ ప్రైవేట్ కార్మికుల సమావేశం

గుంటూరు, సెప్టెంబరు 11: గుంటూరు డివిజన్ ప్రైవేట్ కార్మికులు శ్రీ వి. హనుమంతరావు అధ్యక్షతన నిన్న సమావేశమైనారు. సమ్మె నోటీసులో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యూనియన్ పేర్కొన్న డిమాండ్లను బలపరుస్తూ తీర్మానించారు. వేతన నిర్ణాయక సంఘం రెండవ భాగపు సిఫార్సులను వర్క్‌షాప్ వర్కర్లు కాక మిగిలినవారికి అందరికీ కూడా వర్తింపచేయాలని కోరారు. గుంటూరు డివిజన్ బ్రాంచి మహాసభను అక్టోబర్ 15 న జరపడానికి కమిటీ ఏర్పాటుచేశారు.

తిరుపతికి యాత్రికుల రాక

లెక్కించడానికి యంత్రం

తిరుపతి, సెప్టెంబరు 11:— కాలినడకను తిరుమల కొండమీదకు వెళ్ళే యాత్రికుల సంఖ్యను లెక్కించడానికి ఒక ఆటోమాటిక్ ఎలెక్ట్రానిక్ యంత్రాన్ని దేవస్థాన సమాచారశాఖ ఏర్పాటుచేస్తారు. అలిపిరివద్ద ఈ యంత్రాన్ని స్థాపిస్తారు. బుధవారంనుండి ప్రారంభమయే బ్రహ్మోత్సవం జరిగేరోజులలో మాత్రమే ఈ ఏర్పాటు ఉంటుంది.

ముసునూరు సమితి రైతుల విజ్ఞప్తి

హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 11:— ముసునూరు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ దాసరి వెంకట సుబ్బయ్య అధ్యక్షతమున ముసునూరు పంచాయతీ సమితి ఏరియాలోని 30 గ్రామాలనుండి 70మందిరైతులు పంచాయతీసమితి సభ్యులు కలిసి ఈరోజు ఉదయం కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఆర్. కె. నేహకు ముసునూరుపంచాయతీ సమితి ఏరియా ఎనిమిదవభాగం మెట్ట ప్రాంతమని, ప్రత్యేకంగా ఈ సమితి ఏరియాలో 3600 ఎకరాలలో పుగాకు పండించబడుచున్నదని, కనుక మెట్ట ప్రాంతాలకు అధికంగా ఆహారిమ్యాన్స్ మంజూరు చేయవలసినదిగా ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. వివిధ గ్రామాలనుండి వినతి పత్రాలు కలెక్టరుకు సమర్పించారు.

డాక్టర్ శ్రీ ఆర్. కె. నేహ ముసునూరుసమితి యాకు తను వీలైనంత అధికమొత్తం అలాట్‌మెంటు చేయించగలనని హామీ యిచ్చారు. ఈ విషయం నూజివీడుతాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అక్కినేని అచ్యుతరామయ్య యీరోజు పత్రికా విలేఖరులతో చెప్పారు. కలెక్టరువద్దకువెళ్ళిన ప్రతినిధివర్గంలో కృష్ణాజిల్లా మార్కెట్ కమిటీ సభ్యులు శ్రీ పెదర్ల వెంకట సుబ్బయ్య, శ్రీ వల్లూరి శేషరావు గారలు కూడా గలరు.

నా తండ్రిగారయిన
శ్రీ డా. గాదం అప్పలనరశింహారావుగారు
(కోరుకొండ)
ది 6-9-1961 తేదీ రాత్రి 7 గంటలకు స్వర్గస్థులైనారు.
ది 18-9-1961 తేదీ ఉదయము పెద్దకర్మము విశాఖపట్టణము ద్వారకా నగరు కో-ఆపరేటివ్ కాలని 47-7-12 గృహము నందు జరుపబడును. కనుక తెలియపర్చటమయినది.
గాదం వెంకటరామారావు.

మచిలీపట్నం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీలో యీ దిగువ నమోదుచేసిన పనులకు సీలువేసిన టెండర్లు ది. 26—9—61 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలవరకు కమీషనరుగారిచేగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని స్వీకరింపబడును. తదుపరి హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున అదే తేదీ 3—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు ది. 25—9—61 వ తేదీ 5 గంటలలోపల మునిసిపల్ ఆఫీసులో రు. 2—04 న. పై. కట్టి మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవలెను. సదరు టెండర్లను పురపాలక సంఘమువారి ఆమోదమునకొరకు వారిమూలకు దుంచబడును. ఎట్టి కారణములు ఉదహరించకయే, ఏ ఒక్క టెండరునుగాని లేక మొత్తము టెండర్లనుగాని నిరాకరించుటకు పురపాలక సంఘమువారికి అధికారము గలదు.

వ. నెం.	పనియొక్క వివరము.	అంచనా మొత్తము.	టెండరు ధరావతు.
	తారు రోడ్లు — పోష ణ.	రు.	రు.
1.	కంటోన్‌మెంటు రోడ్డునుండి ఉలిపల్లికూడలివరకు గల శివాలయం రోడ్డును తారుచేయుట	4,280	214
2.	మచిలీపట్నం — హైదరాబాద్ రోడ్డునుండి జిల్లా కోర్టు కూడలివరకు గల ఉలిపల్లిరోడ్డును తారు చేయుట	15,220	761
3.	సిమెంటు రోడ్డు చివరవరకు గల సౌత్ రోడ్డును తారుచేయుట	8,448	423
4.	ఇన్సూరెన్సు కంపెనీ కూడలినుండి రైల్వే రోడ్డు వరకుగల రామమోహన రోడ్డును తారుచేయుట	13,380	669
5.	సౌత్ రోడ్డునుండి జవ్వారుపేట కూడలి వరకుగల జవ్వారుపేట రోడ్డును తారుచేయుట	3,302	165
6.	కంటోన్‌మెంటు రోడ్డునుండి హాస్పటల్ వరకుగల రోడ్డును తారుచేయుట	8,702	435
7.	శక్తిగుడి వంతెనవరకు గల రైల్వేస్టేషను రోడ్డును తారుచేయుట	3,800	190
	తారు రోడ్లు — క్యాపిటల్.		
8.	ఇంగ్లీషుపాలెం రోడ్డునుండి సివిల్ ఇంజనీరింగుకాలేజి వరకు గల కలెక్టర్ ఆఫీసు రోడ్డును తారుచేయుట	4,436	221
9.	సివిల్ ఇంజనీరింగు కాలేజి నుండి పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు కూడలివరకు గల రోడ్డును తారుచేయుట	6,342	317
10.	పోర్టు రోడ్డునుండి కంటోన్‌మెంటు రోడ్డువరకుగల మార్కెట్టు రోడ్డును తారుచేయుట	2,316	116
11.	బ్రాహ్మణ అగ్రహారమునుండి జిల్లాకోర్టువరకు గల రోడ్డును తారుచేయుట	3,140	157
	కంకర తరగతి రోడ్లు.		
12.	రైల్వే ఫీడర్ రోడ్డు నుండి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు కూడలి వరకు గల హోబుల్ రోడ్డును తిరిగి కంకరు చేయుట	10,200	510
13.	పోర్టు రోడ్డునుండి రైల్వే ఫీడర్ రోడ్డువరకుగల హాస్పటల్ రోడ్డును తిరిగి కంకరుచేయుట	6,900	345
14.	ఇనగుదురు పోలీసు స్టేషను నుండి మునిసిపల్ పరిహద్దువరకు గల మెయిన్ రోడ్డును తిరిగి కంకరు చేయుట	27,200	1,360
15.	రామమోహన రోడ్డు కూడలినుండి ఇనగుదురు పోలీసు స్టేషనువరకు గల మెయిన్‌రోడ్డును తిరిగి కంకరు చేయుట	16,800	840
16.	ఉలిపల్లి రోడ్డు నుండి బొమ్మల మేడ రోడ్డు కూడలి వరకుగల ఆర్చిస్ ఓవా రోడ్డును మెరక చేసి కంకరు చేయుట	2,300	115
17.	జవ్వారుపురము పశువులదొడ్డి ఆవరణలో ప్రాథమిక పాఠశాలా భవనమును నిర్మించుట	2,560	128
18.	క్రొత్త మసీదునుండి పల్లెపాలెం వంతెనవరకుగల రోడ్డును మెరకచేసి, కంకరు చేయుట	2,770	140
19.	ఉలిపల్లి రోడ్డునుండి బొమ్మలమేడ రోడ్డువరకు గల బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడివీధిని మెరకచేసి, కంకరు చేయుట	2,400	120

(సం) యస్. యమ్. ముస్తఫా.
మునిసిపల్ కమీషనరు.

డాక్టర్ సుబోధమిత్ర మృతదేహం

జ్యూరిచ్‌నించి కలకత్తా చేరిక

కలకత్తా, సెప్టెంబరు 12:— కలకత్తా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులూ, కేన్సర్‌వ్యాధి చికిత్సలో నిపుణులూ అయిన డాక్టర్ సుబోధమిత్రగారి మృతదేహాన్ని జ్యూరిచ్ నించి నేడు ఇక్కడకు విమానంలో తీసుకువచ్చారు. శ్రీ మిత్రా వియన్నాలో గత నాలుగవ తేదీన మరణించారు. కలకత్తా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ అయిన పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ గారలు డాక్టర్ సుబోధ మిత్ర మృతదేహం ఉన్న పేటికనుంచి తీసి ఒక మంచంమీద పడుకోబెట్టినప్పుడు పూలదండలు వేశారు.

ఎరువులు

అన్ని రకములైన పిట్టులు
సూపర్ ఫాస్ఫేట్
ఎముకల పొడి
మిశ్రమ రసాయన ఎరువులు

మావద్ద దొరుకును

కే. యస్. పట్నాయక్ & కో

48, తాతా ముత్తయ్యప్పన్ వీధి,
మద్రాసు-1.

తంతి యడ్రసు: "భూసారం"
ఫోను: 24804.



మేము ఈయూరు చేయుటకు.
[illegible]

జె. బి. నార్టన్ అండ్ సన్స్ లిమిటెడ్
కలకత్తా-1.

ప. పి. డబ్ల్యు. డి. మద్రాసు

ఈ క్రింద తెలుపబడిన టెండర్లు తెరువబడు గడువు ది 16—9—61 వ తేదీ 3 గం ల వరకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్, పి. పి. డబ్ల్యు. డి మద్రాసు—10 వారిచే పొడిగించబడినది. సి పి. డబ్ల్యు. డి. యొక్క శోవరుక్లాసు కంట్రాక్టర్లు, వారితో సమానమగు యమ్. ఇ. యస్. రైల్వే, స్టేటు పి.డబ్ల్యు. డి వారు కూడ టెండరుకు అర్హులు.

కిల్పాకు పద్ద మెడికల్ స్టాఫ్‌కు క్వార్టర్లు కట్టుట.

1. టైపు 1—5 నెంబర్లు
ఎస్టిమేటెడుకాస్టు రు. 25,698.
ధరావతుసొమ్ము రు. 642.
2. టైపు II (ఎ)—2 నెంబర్లు
ఎస్టిమేటెడ్‌కాస్టు రు. 24,727.
ధరావతుసొమ్ము రు. 618.
3. టైపు III—1 నెంబరు
ఎస్టిమేటెడ్‌కాస్టు రు. 18,134.
ధరావతుసొమ్ము రు. 453.

టెండరు ఫారములు రు 5 (తిరిగి యివ్వబడదు) పైన తెల్పినవారి ఆఫీసునుండి ది 15—9—61 వ తేదీవరకు పొందవచ్చును. ఇతర షరతులలో మార్పులేదు.

డిప 925 (26) 61.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం. 17/సిపి 1/61—62

దిగువ పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ యింజనీర్, మెటీరియల్సు డివిజన్, నాగార్జునసాగర్ డాం, విజయపురి నార్తు, మిరియాలగూడతాలూకా, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 21—10—61 సా. 4 గం. వరకు ఆంధ్ర ప్రదేశ్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎ అండ్ బి క్లాసు రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి, సెంట్రల్ గవర్నమెంటు, లేదా ఏయితర స్టేట్ కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదే రోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, యితర డాక్యుమెంట్సు ఆయన ఆఫీసునుండి ఆఫీసు వేళలలో 21—9—61 నుండి 20—10—61 వరకు ఒక్కొక్క సెట్టుకు రు 10—20 న.పై. చెల్లించి పొందవచ్చును.

బండ్ల కర్మచారీ కాంపులో 'ఇ' టైపు క్వార్టర్సు నిర్మాణం (ఒక్కొక్కటి 4 క్వార్టర్సు వంతున 100 బ్లాకులు).

ధరావతు సొమ్ము డిపాజిట్టు
బ్లాకుకు రు. 33/—

పూర్తి చేయవలసిన కాలము 1962 జనవరి ఆఖరులోగా.

(సం) టాకు సుబ్బారావు — కె. ఎ.

విపణి వీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 12:—

తాతా స్టీల్ ఆర్డినరీ —	రు. 144.00
ఇండియన్ ఐరన్	రు. 24.20
వెండి ఖాద్ర	రు. 204.05
బంగారం (ఖాద్ర)	రు. 125.05
ఆముదాలు (మార్చి)	రు 168.87
వేరుశనగ (జనవరి)	రు. 207.12
ప్రతిజరిల్లా మార్చి	రు. 606.25

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 12:—

బంగారం మాసిలి 10 గ్రాములు	122.40
,, సావరిన్ 8 ,,	98.50
వెండి 1 కి గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

ఆంధ్ర మార్కెట్ల ధరల వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 12:—

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందచేసిన టోకు ధరలు.

ధాన్యం: (ఒక క్వింటాల్ ధరలు) (ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220¼ పౌన్లు).

	రు. న.పై.
మొదటి రకం:	
విజయవాడలో సంబర్లు	42—10
గుంటూరులో సన్నాలు	45—33
తెనాలిలో సన్నాలు	38—66
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణ కాటుకలు	42—41
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	41—45
పార్వతీపురంలో సన్నాలు	39—52
నెల్లూరులో మొలకొలుకులు	44—75
రెండవ రకం:	
విజయవాడలో అకుళ్ళు	36—84
గుంటూరులో కుసుమ	41—33
తెనాలిలో కుసుమ	37—83
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	37—11
సామర్లకోటలో అక్కుళ్ళు	40—11
పార్వతీపురంలో అక్కుళ్ళు	38—18
నెల్లూరులో ఎర్రకేసర్లు	35—50
కాకినాడలో అక్కుళ్ళు	
మిల్లు బియ్యం: (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటి రకం:	
విజయవాడలో సంబర్లు	70—00
గుంటూరులో సన్నాలు	66—98
తెనాలిలో సన్నాలు	61—94
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణ కాటుకలు	67—07
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	63—63
పార్వతీపురంలో సన్నాలు	61—00
నెల్లూరులో మొలకొలుకులు	70—00
కాకినాడలో సెంబర్లు	
రెండవ రకం:	
విజయవాడలో అక్కుళ్ళు	60—00
గుంటూరులో కుసుమ	62—96
తెనాలిలో కుసుమ	60—95
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	64—39
సామర్లకోటలో అక్కుళ్ళు	61—62
పార్వతీపురంలో అక్కుళ్ళు	59—75
నెల్లూరులో ఎర్రకేసర్లు	57—50
కాకినాడలో అక్కుళ్ళు	
వేరుశనగ: (ఒక క్వింటాల్ ధరలు).	
కాయలు: ఆదోనిలో	63—12
పప్పు:	
విజయవాడలో	107—50
గుంటూరులో	106—81
విజయనగరంలో	100—51
నూనె:	
విజయవాడలో	212—05
గుంటూరులో	212—96
విజయనగరంలో	209—00
అపరాలు: (ఒక క్వింటాల్ ధరలు).	
కందులు:	
విజయవాడలో	36—00
గుంటూరులో	34—00
రాజమండ్రిలో గుడివాడ రకం	
పార్వతీపురంలో	37—53
మినుములు:	
విజయవాడలో	52—00
గుంటూరులో	52—00
రాజమండ్రిలో దేశవాళి రకం	50—93
పార్వతీపురంలో	44—54
విజయనగరంలో దేశవాళిరకం	46—28
పెసలు:	
విజయవాడలో	37—00
గుంటూరులో	37—00
రాజమండ్రిలో	46—92
పార్వతీపురంలో	46—68
విజయనగరంలో	49—49
శనగలు:	
విజయవాడలో	40—00
గుంటూరులో	42—87
రాజమండ్రిలో పంజాబు రకం	
పార్వతీపురంలో	44—54
విజయనగరంలో పంజాబురకం	46—20
జీడిపప్పు: (ఒక క్వింటాల్ ధరలు).	
గుండ్లు:	
అమెరికన్ రకం వేటపాలెంలో	477—27
ఇండియన్ రకం వేటపాలెంలో	445—45
బద్దలు: వేటపాలెంలో	400—00
ముక్కలు: వేటపాలెంలో	327—27
పొగాకు: (ఒక క్వింటాల్ ధరలు).	
నాటు: విజయవాడలో	242—00
పసుపు: (ఒక క్వింటాల్ ధరలు).	
కాకినాడ రకం: గుంటూరులో	232—00
ఉల్లిపాయలు: (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటిరకం: తాడేపల్లిగూడెంలో	38—50
రెండవరకం: తాడేపల్లిగూడెంలో	23—00
నెయ్యి: (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	471—81
మిర్చి: (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	174—00
కొబ్బరికాయలు: (వెయ్యింటి ధరలు).	
రాజమండ్రిలో	
ఎనుము: (ఒక క్వింటాల్ ధరలు)	
కొమ్ములు: దుగ్గిరాలలో	99—00
కాయ్పురు: దుగ్గిరాలలో	102—00
బెల్లం: (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటిరకం: అనకాపల్లిలో	43—10
రెండవరకం: అనకాపల్లిలో	33—10
మూడవరకం: అనకాపల్లిలో	28—70



శ్రీకాకుళంలో కొత్తగా కట్టిన ప్రభుత్వ కళాశాల భవనము 8 తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు

సంఘజీవితాన్ని కలుషితం చేస్తున్న చెడుగుణాలు

రాష్ట్రగవర్నరు శ్రీ సచార్ ఆందోళన

కరీంనగర్, సెప్టెంబర్ 12:— భాష, మత విషయిక వివాదాలు, అవినీతి, అబద్ధాలు, ఆహార పదార్థాల కల్తీ మొదలగు చెడుగుణాలు నానాటి విస్తరించి సాంఘికజీవనం కలుషితం చేస్తున్నాయనీ, ఈ చెడుగుణాలను త్వరలో నిర్మూలించడానికి ఉద్యోగులు ప్రయత్నించాలనీ రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నిన్న ఇక్కడ ప్రబోధించారు.

ఉద్యోగులు, వ్యాపారస్థుల సమావేశంలో శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగించారు. చెడుగుణాలు సంఘ జీవితాన్ని కలుషితంచేస్తున్నందుకు రాష్ట్ర గవర్నరు ఆందోళన వ్యక్తపరిచారు.

తరువాత శ్రీ సచార్ ఒక బహిరంగసభలో మాట్లాడారు. రానున్న జనరల్ ఎన్నికలను గూర్చి ప్రస్తావించారు.

చిత్తశుద్ధి, సానుభూతితో ప్రజాసేవ చేయగల అభ్యర్థులనే ప్రజలు ఎన్నుకోవాలని విజ్ఞాపన చేశారు.

రాత్రి జరిగిన ఒక కవి సమ్మేళనానికి గవర్నరు అధ్యక్షత వహించారు.

ఎవరు 'అవివాహిత?'

మైసూరు అసెంబ్లీలో తర్జనభర్జనలు

బెంగుళూరు, సెప్టెంబరు 10:— 'అవివాహిత'కు నిర్వచనం ఏమిటి అనే విషయమై మైసూరు అసెంబ్లీలో నిన్న దాదాపు అరగంటసేపు చర్చ జరిగింది. భూసంస్కరణ అను సభ పరిశీలిస్తున్న సమయంలో ఈ చర్చ తల ఎత్తింది. 'అవివాహిత'ను గురించి పలువురు పలువిధాలుగా నిర్వచించారు.

పెండ్లికాని స్త్రీ 'అవివాహిత' అని రివిన్యూ మంత్రి శ్రీ మంజప్ప అన్నారు.

పెళ్ళిచేసుకొనే ఉద్దేశంలేని స్త్రీలు కూడా ఈ నిర్వచనం క్రిందకు వస్తారా అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మల్లారాధ్య అడిగారు.

ఈ నిర్వచనం మహారాజునాన్ని మీహవరుస్తున్నదని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ రామప్ప అన్నారు.

'అవివాహిత' అంటే వితంతు స్త్రీ కూడా కావచ్చునని స్పీకర్ అనగానే సభలో హాస్యధ్వానాలు చెలరేగాయి.

వివాహంకాని స్త్రీ అవివాహిత తాను చెప్పిన నిర్వచనమే చాలా సులభంగా, సూక్ష్మంగావుందని శ్రీ మంజప్ప అన్నారు.

స్త్రీలు, పురుషులు వివాహం చేసుకోకుండానే ఆలుమగలు లాగా కలిసి జీవిస్తున్న సందర్భాలు అనేక గ్రామాలలో వున్నాయని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మల్లారాధ్య తెలియజేశారు. శ్రీ మంజప్పగారి నిర్వచనాన్ని వర్తింపచేస్తే వీరిసంగతి ఏటుతేల్చాలని ఆయన ప్రశ్నించారు.

ఒకప్పుడు వైవాహిక జీవితాన్ని అనుభవించి వున్నప్పటికీ, ప్రస్తుతం వైవాహికజీవితాన్ని అనుభవిస్తూ వుండనిది 'అవివాహిత' అనీ, అందుచేత వితంతువు కూడా అవివాహితయేననీ న్యాయశాస్త్ర నిఘంటువు పేర్కొంటున్నదని స్పీకర్ తెలియజేశారు.

అది పాశ్చాత్య దేశాలకు వర్తిస్తుందికానీ భారతదేశానికి కాదని శ్రీ రామప్ప అభ్యంతరం చెప్పారు.

''ఇది న్యాయశాస్త్ర నిఘంటువు. ఇది అన్నింటికీ వర్తిస్తుంది'' అని స్పీకర్ అన్నారు.

చట్టబద్ధంగా వివాహం చేసుకొనప్పటికీ సంతానంగల స్త్రీలను అవివాహితలనే అనాలా అని శ్రీ శ్రీనివాసశెట్టి ప్రశ్నించారు.

'అవివాహిత స్త్రీ' అనేదానికి పట్టంలో అర్థం వున్నదనీ, దాన్ని నిర్బంధం చేయడానికే మంత్రిగారు సవరణను ప్రతిపాదించారనీ స్పీకర్ చెప్పారు.

పిడాకులు పుట్టుకున్న 'శివంతి' కుమారి'గా మారుతుందనీ, అందుచేత ఆమె అవివాహితగానే లెక్కకు వస్తుందనీ శ్రీమతి కె. నాగరత్నమ్మ నిర్వచించగానే సభలో తిరిగి హాస్యధ్వానాలు చెలరేగాయి.

మంత్రిగారు చివరికి ప్రతిపక్ష నాయకుని సవరణను అంగీకరించడంతో వివాదం ముగిసింది.

చివరికి సభ ఆమోదించిన నిర్వచనం ఇది: 'అవివాహిత' అనగా ఎన్నడూ వివాహితకాని వుండని స్త్రీ.

మైసూరు కార్మికనాయకుల నిరాహారదీక్ష విరమణ

బెంగుళూరు, సెప్టెంబర్ 9:— మైసూరు రాష్ట్ర ప్రభుత్వ కార్మిక విధానానికి నిరసనగా కర్నాటక ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తున్న నిరాహారవ్రతాన్ని మానివేసినట్టుగా ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. నిన్న కె. పి. టి. యు. సి. నాయకులు రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వైటుంత బాళిగాను కలిసి [illegible]

రెండు అంతస్తులుండే రెండుగదులభవనాలు

రాష్ట్ర ప్రభుత్వ పథకం

హైదరాబాద్, సెప్టెంబరు 12:— పారిశ్రామిక గృహ నిర్మాణ పథకం క్రింద చిక్కడపల్లి దగ్గర రెండేసి అంతస్థులు, రెండు గదులు ఉండే భవనాలు మూడువందలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుంది.

ఈ నిర్మాణ కార్యక్రమానికి రు 13.20 లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చుక్రింద రు 2.50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

దేశ భద్రతకు జాగరూకత అవసరం

శ్రీ పాటిల్ ప్రసంగం

మైసూర్, సెప్టెంబరు 11:— ప్రజాస్వామిక వ్యవస్థతో కొన్ని కన్‌సెషన్‌లు, సౌకర్యాలు కలిగించటం అనివార్యమే అయినప్పటికీ అలాంటివాటికి ఎప్పుడూ ఒక పరిమితి ఉంటుందని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ నిన్న ఇక్కడ దక్షిణ భారత తోటల యజమానులకు చెప్పారు.

దక్షిణభారత తోటయజమానుల సంఘం 68 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ మన చుట్టూ ఉన్న దేశాలు తమ ఉద్దేశాలను దాచుకొనకుండా వ్యవహరిస్తున్నప్పుడు దేశ భద్రత విషయంలో మనం చాల జాగరూకులమై ఉండవలసిన ఆవశ్యకత కలదని శ్రీ పాటిల్ వక్కాణించారు. భద్రత విషయంలో అశ్రద్ధ చేయటానికి దేశంలోని పరిస్థితి కూడ అనుమతించదని కష్టపడి సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. దేశంలోని అనేకమైన విచ్ఛిన్నకర ధోరణులను అరికట్టటమే కాక వాటిని గట్టి చర్యలతో ఎదుర్కోవాలని శ్రీ పాటిల్ వక్కాణించారు. ఇలాంటి పరిస్థితులలో కన్‌సెషన్‌లకు, సౌకర్యాలకు ఒక పరిమితి అంటూ ఉంటుందని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో ప్రైవేటు రంగం ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసి ఉన్నదని క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు రంగానికి ఎంతవరకు స్వేచ్ఛగా అవకాశం ఇవ్వవీలున్నదో అంతవరకు దానిని ఇవ్వటానికి తాను ప్రయత్నిస్తున్నానని ఆహారమంత్రి చెప్పారు.

ప్రైవేటురంగం పరిస్థితికి తగినట్లు వ్యవహరించి తృతీయ ప్రణాళికలో అవసరమైన ప్రయత్నాలను అదివేయగలదనే తాను ఆశిస్తున్నానని కూడ ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో ఉత్పత్తులకు, కాఫీ, టీల ఎగుమతులకు నిర్ణయించిన ప్రమాణాలు అధికంగా ఉన్నవన్న ఫిర్యాదుల విషయం ప్రస్తావించి ఉత్పత్తిదారులు తమకు లభించే ఆధునిక శాస్త్రీయ పద్ధతుల సహాయాన్ని వినియోగించుకొంటే ఈ ప్రమాణాలను సాధించటంలో నిరాశపడవలసిన అవసరం లేదని శ్రీ పాటిల్ ఉద్బోధించారు.

విజయవాడలో 93 వ గాంధీజీ జయంతి ఉత్సవాలు

విజయవాడ, సెప్టెంబరు 12:— పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్వర్యాన గాంధీజీ 93 వ జయంతి ఉత్సవాలు నిర్వహించడానికిగాను పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మిరుపెల్లి చిట్టి బాబ్జీసంఘ అధ్యక్షులుగా ఒక కమిటీ ఏర్పడింది. ఈ ఉత్సవాల సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శన ఆటలపోటీలు, వ్యాయామ ప్రదర్శనములు భరిపించుటకు భారీయెత్తున జరుగుచున్నాయి. ఈ సంఘానికి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, శ్రీ కుందేరు సత్యనారాయణ, శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు, చింతా సర్వారావు, శ్రీ దుక్కా కనకయ్యగార్లు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శిగాను, శ్రీయుతులు శ్రీకాకోళ్లి వెంకటేశ్వర్లు, సర్వసిద్ధి సూర్యనారాయణగార్లు సహాయకార్యదర్శులుగాను, శ్రీ పురాణం విశ్వనాథశాస్త్రి [illegible]

నర్మదానది వరదల ఉధృతం

బర్వాణివద్ద ఇరువురు కొట్టుకుపోయిన వైనం

ఇండోర్, సెప్టెంబరు 12:— నిన్న బర్వాణివద్ద నర్మదానది వరదలను తిలకించడానికి వెళ్ళిన ఇరువురు వ్యక్తులు ఉధృతంగా పెరుగుతున్న వరదలలో కొట్టుకుపోయారు. బర్వాణి ఇక్కడకు నూరుమైళ్ళదూరంలో వుంది. వారు ఇరువురూ కాలుజారి ఒక కాల్వ దాటుతుండగా ఒక కందకంలో పడ్డారనీ, ఉధృతంగావస్తున్న వరదలలో కొట్టుకుపోయారనీ అధికారరీత్యా తెలిసింది. వారి శవాలు ఇంతవరకూ దొరకలేదు.

బర్వాణికి మూడుమైళ్ళదూరంలోగల రాజఘాట్ వంతెన ఇంకా నీటిలో మునిగి ఉంది.

ఇక్కడకు అందిన తాజావార్తలనుబట్టి రాజగర్‌వద్ద గతశనివారంనాడు మునిగిపోయా రను కుంటున్న పద్నాలుగురిశవాలు దొరకలేదు. ఈ ప్రయాణీకులు ఒక బస్సులో వెళ్తుండగా నేవ్‌జ, ధూదినదీ సంగమంలో ఈ ఘోరప్రమాదం జరిగింది.

ఈ బస్సు యజమానికూడా అందులోనే ప్రయాణంచేస్తూ వరదకు కొట్టుకుపోయాడు. వారి శవాలకోసం గాలిస్తున్నారు.

తపతినదివరదలు సూరత్‌లో పరిస్థితి

గత 24 గంటలలోనూ తపతీనది నీటిమట్టం 8 అడుగులు పెరిగింది. నిన్నరాత్రి 8 గంటలకు 89 అడుగులవద్ద నిలిచింది. నర్మదానది నీటిమట్టం బ్రోచ్‌వద్ద 32.5 అడుగులు వున్నది.

బ్రోచ్ జిల్లాకలెక్టరు పి.టి.ఐ. వార్తాసంస్థకు నిన్నరాత్రి అందజేసిన సమాచారంలో 20 గ్రామాలు నీటమునిగి వున్నాయి. ఆ గ్రామాల ప్రజలను సురక్షితప్రాంతాలకు చేరుస్తున్నారు అని తెలిపారు.

సూరత్ మున్సిపాల్టీలో మంచినీటి సరఫరా తపతి నది వరదలవల్ల దెబ్బతిన్నది. కూరగాయలు దొరకడంలేదు. మిల్లులు పనిచేయడం లేదు. గుజరాత్ విద్యామంత్రి శ్రీ హెచ్. కె. దేశాయ్ సూరత్‌లోని వరదలప్రాంతాలు పర్యటించి అహ్మదాబాద్ వెళ్లారు. గత రాత్రి హోంమంత్రి శ్రీ ఆర్. యు. పరిక్ ఇక్కడకు వచ్చారు.

గంగానది వరదలు

800 గ్రామాలు జలమయం

పాట్నా, సెప్టెంబర్ 11:— గంగానదిలో వరదనీరు గత నాలుగు రోజుల నుంచీ ఆకస్మికంగా పెరగడం ప్రారంభించిన కారణంగా షహాబాద్, పాట్నా, మాంఘీర్ జిల్లాలలో దాదాపు ఎనిమిది వందల గ్రామాలు తిరిగి జలమయమయాయని ఇక్కడికివచ్చిన వార్తలవల్ల తెలిసింది.

పాట్నా, ఆగ్రా రోడ్డు పైన చాలాచోట్ల నీరు ప్రవహిస్తున్నది.

మాంఘీర్ జిల్లాలో ఒకగ్రామంలో క్రిందటి శుక్రవారం నలుగురు స్త్రీలు గంగ వరదలకు నీటిలో కొట్టుకు పోయారని తెలిసింది.

వారణాసిలో గంగానది నీటిమట్టం

వారణాసి, సెప్టెంబరు 12:— గంగానది నీటిమట్టం వారణాసివద్ద తగ్గుముఖం పట్టింది. నిన్న ఉదయం ఈ నీటిమట్టం 241.05 అడుగులు వున్నది. మొన్నసాయంత్రం ఈ మట్టం 241.22 అడుగులు వుంది.

బీహార్ సమాచార మంత్రిప్రకటన

పాట్నా, సెప్టెంబరు 12:— ముజఫర్‌పూర్ జిల్లాలోని రాగోర్‌పూర్ దియారాలో ఏడువేలమంది ప్రజలు వరదలవల్ల నిర్వాసితులైనారని బీహార్ సమాచార శాఖ మంత్రి శ్రీ దీప్‌నారాయణ్‌సిన్హా ఆ ప్రాంతంలో పర్యటించి వచ్చిన తర్వాత తెలియజేశారు.

మహానది, బ్రాహ్మణినది వరదలు

కటక్‌జిల్లా పరిస్థితి

కటక్, సెప్టెంబర్ 12:— నిన్న ప్రమాద సూచనకు వచ్చిన మహానది నీటిమట్టం 73 అడుగులనుంచి నిన్న సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది. నిన్నసాయంత్రం నీటిమట్టం ప్రమాద సూచనకు 0—2 అడుగులు తక్కువగా వుంది. ఉధృతంగా వరదవల్ల పొంగిపొర్లుతూ ప్రవహిస్తున్న బ్రాహ్మణి నది నీటిమట్టంకూడా మరి కొంత తగ్గింది. జనార్పూర్‌వద్ద నిన్న బ్రాహ్మణి నది నీటిమట్టం 63 అడుగులు వుంది.

సివిల్ అధికార్లు, మిలిటరీ వారి సహాయంతో వరద బాధితులకు పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమం అమలు జరుపుతున్నారు. నిన్న కూడా ఆహార ప్యాకెట్లు, మందులు విమానాల ద్వారా అందచేశారు.

ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి మిలిటరీ బోట్లు వారు కటక్‌జిల్లాలోని పట్‌కురా ప్రాంతంలో వరదనీటిలో మునిగిపోయిన నూరు గ్రామాలలోనూ 70 గ్రామాలతో సంబంధం ఏర్పాటు చేసుకున్నారు. మిగిలిన 30 గ్రామాలతో నేడు సంబంధం ఏర్పాటు చేయవచ్చును.

వార్తాపత్రికలకు కాగితం కొరత

న్యూస్ ప్రింట్ దిగుమతికి ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనాలని శ్రీ ఎ. బి. నాయర్ సూచన

బొంబాయి, సెప్టెంబర్ 11:— వార్తాపత్రికలకు కావలసిన కాగితం సరఫరా పరిస్థితి ఆరోజుకారోజు మరింతగా క్షీణిస్తూ వుండడం దృష్ట్యా అమెరికానుంచి నరాసరిగా కాగితం దిగుమతి చేసుకొనడానికి అనుమతించాలని భారతీయ ప్రాచ్య వార్తాపత్రికల సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. బి. నాయర్ నేడు పేర్కొన్నారు.

అమెరికానుండి 5,000 టన్నులన్యూస్‌ప్రింట్ ఓడలో తొలిసారిగా వచ్చిన సందర్భమున ఏర్పాటు చెయ్యబడిన సమావేశంలో ప్రసంగిస్తూ, న్యూస్‌ప్రింటు దిగుమతికి స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ తీవ్రమయిన కృషి చేస్తున్నప్పటికీ, సరఫరా పద్ధతి క్లిష్టంగానేవున్నదని శ్రీ నాయర్ అన్నారు.

సోవియెట్ యూనియన్ నుండి వచ్చిన 12,500 టన్నుల కాగితం తప్పితే యింతవరకు ఒక్క టొన్ను కాగితంకూడా రాలేదని, వచ్చే కొంది మాసాలలోను అందే కాగితం పత్రికలసాధారణ అవసరాలనుమాత్రం తీర్చగలదనీ, రానున్న ఎన్నికలకు అదనంగా కాగితం అవసరం కాగలదనీ ఆయన అన్నారు.

అమెరికా పంపిన 5,000 టన్నుల కాగితం వరప్రసాదంలా అందిందనీ, కొలంబో ప్రణాళిక క్రింద ఇండియాకు 12,500 టన్నుల కాగితం సరఫరా చెయ్యడానికి కెనడియన్ ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ నాయర్ అన్నారు.

ఇండియా న్యూస్‌ప్రింటు వాడకం ఏడాదికి లక్షలక్ష ఇరవైవేలటన్నులవరకు వుంటున్నది. యీ వాడకం యింకా హెచ్చే అవకాశం కలదనీ, దేశంలో ఏడాదికి 20 నుండి 25 వేల టన్నుల వరకు మాత్రమే న్యూస్‌ప్రింటు తయారవుతున్నదనీ, దీనివల్లనే దేశం విదేశాలదిగుమతులపై విశేషంగా ఆధారపడవలసివస్తున్నదనీ కూడా శ్రీ నాయర్ అన్నారు.

వేర్వేరు దేశాలనుండి న్యూస్‌ప్రింటు రవాణాలో ప్రభుత్వం విలంబన చెయ్యడమే ప్రస్తుత క్లిష్టపరిస్థితికి కారణమనీ, త్వరితంగా వేర్వేరు దేశాలనుంచి న్యూస్‌ప్రింటు సరఫరాకు తగు ఏర్పాట్లుచెయ్యటంవల్లనే ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితిని చక్కబరచగలదనీ కూడా శ్రీ నాయర్ అన్నారు.

రైల్వే గార్డుపై కేసు

వదలివేస్తూ మేజస్ట్రేట్ తీర్పు

తెనాలి, సెప్టెంబరు 12:— 409, 465, 475 ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ క్రింద నేరస్తుడు కాదంటూ రైల్వే గార్డు శ్రీ ఎస్. ఓ. ఎస్. రోజారియోను వదిలివేస్తూ తెనాలి అడిషనల్ జిల్లా మున్సిప్ మేజస్ట్రేట్ శ్రీ పి. బుచ్చిరాజి ఇటీవల తీర్పు ఇచ్చారు. (మ. ఏ.)

సున్నపుబట్టీలకు బొగ్గుసరఫరా సమస్య

మంగళగిరి, సెప్టెంబరు 12:— శ్రీ శైలబోయిన బాలకోటయ్య ఇలా వ్రాస్తున్నారు: గుంటూరు జిల్లాలో 300 సున్నపు బట్టీలు ఉన్నవి. సింగరేణి రొండు బొగ్గు బట్టీకి నెలకు వాగనువంతునా, అదనంగా బెంగాల్, బీహార్ బొగ్గు సంవత్సరానికి నాలుగు బ్లాక్ రేక్సు (ఒక బ్లాక్‌రేక్ అరవై వాగన్లు) గుంటూరు జిల్లా సున్నపుబట్టీ యజమానుల సంఘంకు వచ్చే ఏర్పాటు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నాను.

వృద్ధులకు పించను సౌకర్యాలు

అంధులకుకూడా వర్తింపచేయాలని మద్రాసు నేత్రవైద్యుల తీర్మానం

మదురై, సెప్టెంబరు 10:— గత రెండురోజులుగా ఇక్కడ సమావేశమైన మద్రాసు రాష్ట్ర నేత్రవైద్యుల సమావేశంవారు మద్రాసు ప్రభుత్వంవారు అమలుజరిపే ఏ సాంఘికవృత్తి పరిష్కారసమూహంలేని వృద్ధాప్యంలో ఇచ్చే పింఛను పథకాన్ని అంధులైన వయస్కులకు కూడా వర్తింపు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు. వచ్చే సమావేశం కుంభకోణంలో జరపాలని తీర్మానించారు.

లయోలా కళాశాల ప్లానింగ్ ఫోరం

విజయవాడ, సెప్టెంబరు 11:— విజయవాడసబ్‌కలక్టరు శ్రీ జి. ఎస్. ఎస్. మూర్తి ఆంధ్రలయోలా కళాశాల ప్లానింగ్‌ఫోరం కుఈనెల 6వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఆయన విద్యార్థులు దేశాభ్యుదయకార్యక్రమాలలోనూ, ప్రణాళిక కార్యక్రమాలలోనూ విశేష ఆసక్తి చూపి పాల్గొనాలన్నారు.

ప్రిన్సిపాలు ఫాదర్ గార్డన్ అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ జె. కొరియకోస్ ఈ సంవత్సరం తలపెట్టిన కార్యక్రమాలు వివరించారు.

కార్యదర్శి శ్రీ ఎ. చంద్రశేఖరరావు అభినందనలు తెల్పారు.

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్ బనియన్‌లు



మెరోలిన్
దుర్వాసనను పోగొట్టు ఔషధీకృతమైన క్రొత్త టాయిలెట్ సబ్బు
వెజిటబుల్ సోప్ వర్క్సు, కలకత్తా.



Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
పుటలు : 24 — సంచిక : 253
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
14-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ప్రధాని నెహ్రూతో డాక్టర్ లోహియా భేటీ?

అహ్మదాబాద్, సెప్టెంబర్ 13— వచ్చే ఎన్నికలలో అహ్మదాబాద్ జిల్లాలోని ఫుల్‌పూర్ నియోజకవర్గంనుండి సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ప్రధాని నెహ్రూతో పోటీ చేయగలరని తెలియ వస్తున్నది. లోగడ సోషలిస్టుపార్టీ కార్యవర్గం సిఫారసు చేసిన శ్రీ రజనీకాంత వెర్మకు బదులు ఇప్పుడు డాక్టర్ లోహియా పోటీచేస్తారు. (ఇండియన్ న్యూస్ సర్వీస్)

కటంగనుకంగో ప్రభుత్వవగం చేస్తున్నట్లు సమితి సేన నిప్రకటన

శోంబే పలాయనం: ఇద్దరు మంత్రుల అరెస్టు

ఘర్షణలో భారతీయ సైనికుని మృతి

ఎలిసబెత్‌విలీ, సెప్టెంబరు 13— కటంగ నిష్క్రమణం ఎలిసబెత్‌విలీ పట్టణ వీధులలో సమితి భారత గూర్ఖా సైనికులకూ, కటాంగా సైనికులకూ ప్రారంభమైన ఘర్షణ ఇంకా కొనసాగుతూనే ఉంది. వచ్చుపురు పరిణించారని తెలుస్తోంది. ఓ భారతీయ సైనికుడు మరణించాడు.

నేటితో కటాంగా, కాంగో కేంద్రప్రభుత్వంలో లీనమై పోయిందని కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ టబ్రిమెన్ ప్రకటించారు.

కటాంగా అధ్యక్షుడు మోయిజ్ [redacted] ఎలిసబెత్‌విలీ బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట [redacted] పారిపోయారు. అప్పుడ్ రాయిటర్ వార్తా సంస్థ ప్రతినిధితో ఫోనులో మాట్లాడుతూ ఈ విషయాన్ని ధృవపరిచాడు. సమితి ఉద్యోగులే తనకు ఈ విషయం చెప్పినట్లు అన్నాడు.

"ఈ రోజు ఉదయం సమితి అధికారులు కటాంగా ఏర్పాటుచేసిన సమ్మేళనం మంత్రులను అరెస్టు చేయబోతున్నామని, అప్పుడు హెలికాప్టర్‌లో తీసుకు వెళ్లనున్నామని చెప్పారు. మిగతా మంత్రులు ఎక్కడ ఉన్నారో తమకు తెలియదని చెప్పారు. ఈ నిర్ణయం అంతా ప్రభుత్వాధిపతులకు తెలియకుండా తీసుకున్నారని, అందువల్ల ఈ నిర్ణయం చెల్లదని వారు అభిప్రాయపడ్డారు" అని రాయిటర్ ప్రతినిధి తెలియజేశాడు.

కటాంగా సైనికులు అంతా ఈ పరిణామాలకు ఆగ్రహోదగ్రులై ఉన్నారు. వారి దృష్టికి వచ్చిన ఉద్యోగులు, సమితి సైనికులు కటాంగాలోని అన్ని కీలకప్రాంతాలనూ ఆక్రమించుకొన్నారని, అందువల్ల ఈ రోజు కటాంగా సైన్యాలను నిరాయుధం చేశాక మిగతా పనులు చేపట్టవచ్చునని సమితి అధికారులు భావించారని రాయిటర్ ప్రతినిధి తెలియజేశాడు.

కాంగో కేంద్ర ప్రభుత్వం తమపై కటాంగా వ్యవహారాలను నిర్వహించడానికై లియోపోల్డ్‌విలీ నుండి త్వరలోనే "కటాంగా సైకిమాసినర్" ఎలిసబెత్‌విలీకి రానున్నారని కూడా శ్రీ టబ్రిమెన్ చెప్పారు.

కాంగో—కటాంగా సైన్యాలకు అంతర్యుద్ధం జరుగకుండా అరికట్టడానికే సమితి ఈ సైనికచర్య తీసుకున్నదని చెప్పారు.

ఉత్తర కటాంగాపై దాడి చేయాలని కాంగో జాతీయ సైన్యాలు ఒక పథకాన్ని తయారు చేసుకొని ఉండినాయని కూడా అన్నారు.

కటాంగా సైన్యాలు అంతా కూడా కటాంగా సాయుధదళాల కార్యాలయాలు ఆక్రమించాయి.

నెలనాటి సమితి భారత గూర్ఖా సైనికులు ఈ పోస్టాఫీసు భవనాన్ని చుట్టుముట్టారు.

రెండు గంటలకాలం భీకరమైన ఘర్షణ జరిగింది. ఫిరంగులతో కాల్పులు జరిపారు.

ఈ సంఘటనకు ముందు ఈ రోజు ఉదయం సు. 4-00 కు ప్రారంభమైన ఈ పోరు కటాంగా సైనికులపై మందుపాతర పేల్చి అంబుషేడ్ చేసినప్పటినుండి ఆగింది. సమితి భారత గూర్ఖా సైనికులు స్వాధీనం చేసుకున్నారు.

కటాంగా వాయుసేన ట్రాన్సిస్టర్ రేడియో ద్వారా సమితి సైనికులపై దాడి చేస్తూ ఉండగా వారి వద్దకు వెళ్లి లొంగిపోయిన కటాంగా ఉద్యోగులు, సమితి సైనికులు కటాంగాలోని అన్ని కీలకప్రాంతాలనూ ఆక్రమించుకొన్నారని, అందువల్ల ఈ పోరాటం వల్ల ఎలిసబెత్‌విలీకి పరిమితమైనదిగా అవశ్యమనుకుంటే తెలియజేశారు.

కాంగో కేంద్ర ప్రభుత్వం తమపై కటాంగా వ్యవహారాలను నిర్వహించడానికై లియోపోల్డ్‌విలీ నుండి త్వరలోనే "కటాంగా సైకిమాసినర్" ఎలిసబెత్‌విలీకి రానున్నారని కూడా శ్రీ టబ్రిమెన్ చెప్పారు.

కాంగో—కటాంగా సైన్యాలకు అంతర్యుద్ధం జరుగకుండా అరికట్టడానికే సమితి ఈ సైనికచర్య తీసుకున్నదని చెప్పారు.

ఉత్తర కటాంగాపై దాడి చేయాలని కాంగో జాతీయ సైన్యాలు ఒక పథకాన్ని తయారు చేసుకొని ఉండినాయని కూడా అన్నారు.

ఈ రోజు ఉదయం సుమారు నిరాయుధులై లొంగిపోయిన ఉద్యోగులు ఒక జీపులో ఎక్కి పోతూండగా ఎలిసబెత్‌విలీ పోస్టల్ ఫీసులో నుండి కటాంగా సైనికులు ఆ జీప్‌పై కాల్పులు జరిపి అందులోని ఒక ఉద్యోగిని ఎంపారు. ఇద్దరిని గాయపరిచారు.

గాయపడిన ఉద్యోగులను తీసుకు వెళ్లడానికై ఎచ్చిన అంబ్యులెన్స్ కారుపైన

రష్యాచే మరొక అణ్వస్త్ర పరీక్ష

దీనితో ఏడు ప్రయోగాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 12—సోవియట్ యూనియన్ నేడు ఉదయం వాతావరణంలో మరొక అణ్వస్త్ర పరీక్ష జరిపిందని అమెరికా పరమాణుశక్తి ఏజెన్సీ సంస్థ నేడు తెలిపింది.

దీని ప్రేలుడుశక్తి మెగా టన్నులని ఇది ఉత్తర భూఖండంలో సోవియట్ రెష్యా సమీపంలో జరిగిందని ఈ పరిశోధక సంస్థ తెలిపింది. సోవియట్ యూనియన్ సెప్టెంబరు 1 వ తేదీన ప్రారంభించిన అణ్వస్త్ర పేలుడు పరీక్షలలో ఇది ఏడవది.

మెగా టన్నుల ప్రేలుడు శక్తి చూపిన పరీక్షలలో ఇది రెండవది. మొదటి మెగా టన్నుల ప్రేలుడు శక్తి గల అణ్వస్త్ర పరీక్షకూడా సోవియట్ రెష్యా సమీపంలోనే జరిపిన ఆదివారం జరిగింది.

బాబూజీ....

రష్యావారు పసిఫిక్ మహా సముద్రంలో హవాయి పద్ద, ఒక అంచెల రాకెట్‌ను ప్రయోగించనున్నారటకూ: బ్రతికాం పో: పసిఫిక్ సముద్రానికి షుట్టుపట్టలో ఎక్కడా లేము



గణతంత్రపతులు

రాబట్ పద్ద విమాన ప్రమాదం: 77 గురి మృతి

రాబట్, సెప్టెంబరు 13— గురువారం రాత్రి 9-12 గంటలకు మొరాక్కోలో రాబట్ నగరానికి మూడు మైళ్ళ దూరంలో ప్రాన్సు కాసాబ్లాంకా విమానం ఒకటి చిటపు పొగ మంచులో కూలిపోయి, కాలిపోయింది. విమానంలో 71 మంది ప్రయాణీకులు, ఆరుగురుసిబ్బంది—మొత్తం 77 మందిలోనూ ఒక్కరూ బ్రతకలేదని పారిస్ కేంద్రంనుంచి వార్త వెలువడింది. చనిపోయిన వారిలో ఏడుగురు పిల్ల లున్నారట.

ప్రమాదం సంభవించిన ఉదయం వరకూ విమానంలో ఏమి కుదుపులే కలిగాయని, ఉదయం 7 గంటలకే రక్షక దళాలు విమానంలోని వారి 77 మృతదేహాలనూ వెలికితీయడం ప్రారంభించాయని రాబట్ నుండి వార్తలు వచ్చాయి.

విమానంలో గ్రుయినూ చేస్తున్న వారిలో కైరోలో ఆర్మీ అటాచీగా ఉన్న కల్నల్ మహమ్మద్ ఖాదర్ కూడా ఉన్నారు. ఈయన భార్య, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.

రక్షక దళాలు ఏమీ అర్థంకాని పరిస్థితిలో ఉన్నాయి. విమానం పేలుతూనే ఉంది.

సెలవు

వినాయకచవితి పండుగ నిమిత్తం సెప్టెంబరు 14 గురువారం నాటి, సంచిక సెలవు. కాబట్టి సెప్టెంబరు 15 శుక్రవారం తేదీగల 'ఆంధ్రప్రభ' వెలువడదు. —మేనేజరు

పరకట్న నిషేధ చట్టం అమలుపరచు ఉద్యోగులు

ఢిల్లీ, సెప్టెంబరు 13—పరకట్న నిషేధ చట్టం అమలుపరచడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉద్యోగులు ఇంతవరకూ ఈ చట్టాన్ని ఉల్లంఘించిన ఒక్కరిపైనా కేసు పెట్టలేదని తెలియవచ్చింది.

ఈ చట్టం అమలుకు ప్రభుత్వం ప్రత్యేక ఉద్యోగులను నియమించింది. వీరిలో కొందరు ఇంతవరకూ ఒక్క కేసుకూడా పెట్టలేదు. ఈ చట్టం అమలులోకి వచ్చి ఏడాది దాటింది. ఈ ఏడాదిలో ఈ చట్టం క్రింద 2 కేసులు మాత్రమే నమోదయ్యాయి. ఈ రెండు కేసులూ ఈ చట్టం అమలులోకి రాకముందు నమోదైనవే.

వేతనంలో కనువుబత్తెం విలీనం సమస్య

స్థానిక సంస్థలకుకూడా పర్తింపు: ఈ మాసంలోగా ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 13— ప్రభుత్వ ఉద్యోగుల వేతనంలో కనువుబత్తెం విలీనం చేసే విధానాన్ని స్థానిక సంస్థల నిబ్బందికి కూడా వర్తింపజేయనున్నట్లయిన కొంత ఆలస్యం జరుగుతున్నదని, ఈ మాసాంతంలో ప్రభుత్వం ఒక ప్రకటన చేయనున్నదని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఏకీకృత ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ అన్నారు :— రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుబత్తెంలో కొంత వేతనం కలిపేసిన విషయం తెలిసిందే. ఆతరువాత ఈ విషయాన్ని ఈ మాసాంతంలోనే ప్రభుత్వం ప్రకటిస్తుంది.

ఈ ప్రభుత్వ ప్రకటనలు స్థానిక సంస్థల నిబ్బందికి కూడా వర్తింపజేయబడుతుందని పేర్కొంటూ ఇప్పటికే ప్రభుత్వం పేరిచ్చిన 2 రోజుల్లో ఈ మేర ప్రకటనలు అందించాలని ఆదేశించాం. అనేక తాలూకా బోర్డుల నిధులలో ఈ విషయం ఏమాత్రమూ ప్రస్తావించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని అమలుపరచడానికి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం కోరింది. ఈ విషయంలో ఒక ప్రకటన చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, రైల్వేలు, ఎయిరిండియా రాష్ట్రాలు అనుసరించిన విధానానే ఎన మరికొన్ని రాష్ట్రాలలో కూడా అనులరించబడినట్లున్నారు. కానీ ఈ విధానాలు గురించి నిశితమైన నిర్ణయాలు ఇంత వరకూ జరుగలేదు.

పంజాబీసుబా సమస్య పరిష్కారానికి ఆర్డు

అమృతసర్, సెప్టెంబరు 13—అన్నదాతా కార్ సంఘం నిరాహార దీక్ష ఆరవరోజుకు చేరింది. పంజాబీసుబా ఆందోళనకు సంబంధించిన అన్ని అంశాలపై ఉన్నతాధికార సంఘం ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నెహ్రూకు టెలిగ్రాం చేసినట్లు సంఘం నాయకులు తెలియజేశారు.

పంజాబ్ ప్రతిష్టంభనకు సంబంధించిన అన్ని అంశాలపై ఉన్నతాధికార సంఘం ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నెహ్రూకు టెలిగ్రాం చేసినట్లు సంఘం నాయకులు తెలియజేశారు. పంజాబీసుబా సమస్యను పరిష్కరించడానికి ఈ సంఘం ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరినట్లు సంఘం నాయకులు తెలియజేశారు.

ఢిల్లీ మంత్రాలు

ఢిల్లీలో నిన్న పాటియాల మహారాజ శ్రీ యాదవేంద్రసింగ్‌లు 2 వజాలు దొంగిలించిన కేసులో మంత్రి శ్రీ కృష్ణన్ కుమారుడు క్రొత్త సమాచారం సేకరించినట్లు తెలియవచ్చింది.

మిసెస్ ఉమెన్ రాష్ట్రం శ్రీమతి శ్రీ నివాసు కలుసుకోలేదు. కానీ వీరిద్దరు వర్తులు ఇద్దరిలో మొదటిసారి సమావేశం శ్రీ శాస్త్రి నివాసం కలుసుకొన్నారు.

ఖరీదైన దేశం బూటులు లభ్యం కావడంలేదని ఎర్ఫార్ ఎల్జబాయ్ పటేల్ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేకమైన స్టాంపు ప్రభుత్వం ఆవిష్కరించినట్లు తెలియవచ్చింది.

ఢిల్లీలో పటేల్ విగ్రహం

ఢిల్లీ, సెప్టెంబరు 13—ఢిల్లీలో ఫ్రెంచి ఎర్ఫార్ ఎల్జబాయ్ పటేల్ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేకమైన స్టాంపు ప్రభుత్వం ఆవిష్కరించింది.



టెండరు నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ డైరీ ప్రింటింగు

1961 కు బొమ్మల డైరీ అచ్చువేసే నిమిత్తం "1962—ఆంధ్రప్రదేశ్ డైరీకి టెండరు" అని సూపర్ స్క్రైబ్ చేయబడిన సీల్డు టెండర్లు డూప్లికేటులో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు డైరెక్టరుకు 25—9—61 సా. 3 గం. లోగా చేరులాగున కోరబడుతున్నవి. టెండరుతో రు. 500— (అయిదువందల రూపాయలు) మాత్రం ధరావతు సొమ్ము చెల్లించవలెను.

టెండరు డిటైల్డు స్పెసిఫికేషనులు షరతులు వగైరా ఆఫీసు వేళలలో 23—9—61 వరకు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు డైరెక్టరు ఆఫీసునుంచి పొందవచ్చును.

టెండర్లు 25—9—61 తేదీ సోమవారము సా. 4 గం. కు హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు డైరెక్టరుచే ఆయన రూములో అచట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

డైరెక్టరు,
ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు,
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు,
హైదరాబాద్, 8—9—61

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్

ప్రాథమిక విద్యావిభాగం

నెలకు రు. 70 జీతం. 'కార్పొరేషన్‌వారు అప్పుడప్పుడూ చేసే నిర్ణయాల ప్రకారం ఇచ్చే కరువుభత్యంతో మునిసిపల్ తెలుగు పాఠశాలలలో ప్రైమరీ ఉపాధ్యాయులుగా తాత్కాలికంగా పనిచేయడానికి, నిర్ణీత ఫారాలలో దరఖాస్తులను 27 సెప్టెంబరు 1961 లోగా ఈ ఆఫీసుకు చేరేటట్లు పంపాలని ఈ క్రింద సంతకం చేసినవారు కోరుతున్నారు. 25 నయాపైసలు స్వయంగా చెల్లించి గానీ, లేక 25 నయాపైసల స్టాంపుతో సొంత చిరునామా వ్రాసుకున్న కవరుతో పోస్టుద్వారా పంపుకున్న దరఖాస్తుపై గానీ, మామూలు రోజులలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల లోగానూ, శనివారంనాడు ఉదయం 11 నుంచి ఒంటిగంటలోగానూ దరఖాస్తు ఫారాలను మునిసిపల్ ఆఫీసుల (సెకండ్ ఫ్లోర్, వెస్ట్ వింగ్, క్రూక్‌షాంక్ రోడ్డు, బొంబాయి—1) నుంచి పొందవచ్చును. సెలెక్టు అయిన అభ్యర్థులను అవసరమైనప్పుడల్లా ఒక సంవత్సరంపాటు ప్రొబేషన్‌పై నియమిస్తారు—అవసరమైతే ఈ గడువును పెంచనూ వచ్చును—అప్పుడు దీనికి మునిసిపల్ సర్వీస్ రెగ్యులేషన్‌లూ, పింఛను నిబంధనలూ వర్తింపజేయవచ్చును.

ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు ప్రొబేషన్ కాలంలో రు. 70 జీతం ఇస్తారు—గడువు తీరిన తర్వాత వారికి రు. 70—5—100—7—170—ఇబి—10—210 గ్రేడులో నియమిస్తారు. అభ్యర్థులు తెలుగులో చదువుకున్నవారై ఉండాలి. ఈ క్రింది యోగ్యతలుండాలి:—

మెట్రిక్/ఎస్. ఎస్. సి. టి. డి. లేక సెకండరీ గ్రేడ్ ట్రెయిండ్—ట్రెయినింగ్ పరీక్షలో 40%

మెట్రిక్/ఎస్. ఎస్. సి., పి.టి.సి. లేక హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ట్రెయిండ్ లేక సమానమైన ట్రెయినింగ్ సర్టిఫికెట్—ట్రెయినింగ్ పరీక్షలో 40%

ఎలిమెంటరీ గ్రేడ్ ట్రెయిండ్ లేక అటువంటి ట్రెయినింగ్ యోగ్యత—మహారాష్ట్ర పి. టి. సి. కి. సమానమైనది.—45%

ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి మూడు తడవలకు మించి ప్రయత్నం చేసిన అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకో నక్కరలేదు.

ఇతర సంస్థలలో పనిచేస్తున్న వారు తమ యజమానుల ద్వారా దరఖాస్తు పంపాలి.

వయస్సు పరిమితి: 1—9—1961 నాటికి 18 ఏళ్లకూ 35 ఏళ్లకూ మధ్యన ఉండాలి.

ఉద్యోగాలలో 22 శాతం షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ జాతులకు, వెనుకబడిన జాతులకు ప్రత్యేకించారు.

తగు ఫీజు పంపనివారికి దరఖాస్తు పత్రాలు పంపరు. పై షరతులకు కట్టుబడని దరఖాస్తులను పరిశీలించరు.

ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆఫీసు, మునిసిపల్ ఆఫీసులు, ఫోర్టు, బొంబాయి—1. — మాధురి షా, ఎడ్యుకేషన్ ఆఫీసర్.



దొంగలనుండి అడవి జంతువులనుండి మిమ్ము కాపాడుకొనండి. విందులకు, ప్రయాణములకు, డ్రామాలకు ఉపయోగకరమైనది. ఆటోమాటిక్ ఆరుతోటాలు. తేలికబరువు. కండ్లు మిరుమిట్లు కొలిపే రవ్వలు అపాయమునుండి కాపాడును.

ధర	నం	777	888
	రు.	8/—	10/—

50 తోటాలు ఆటోమాటిక్ రివాల్వరు. నం. 999 రు. 15/—

25 తోటాలు ఉచితం. అదనంగా 100 తోటాలు రు. 5/— లోయిందు రు. 6/— కోటాలు రు. 2/—.

JAPANESE AGENCY,
Ashwant House, Cawasji Patel St.,
Bombay-1.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ చవితి
1961 సెప్టెంబర్ 14, గురువారం
శుద్ధ చవితి: మ. 12—6 గం. వరకు
స్వాతి రా. 8—8 గం. వరకు
వర్జ్యం: 49—18 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 14, గురువారం

అణుశక్తి విజృంభణ

అణుగర్భ విచ్ఛేదన రహస్యం యే ముహూర్తాన ప్రకృతి శాస్త్రజ్ఞులకు విడివడిందో, అప్పటి నుంచే ప్రపంచపు స్థితిగతులు పూర్తిగా మారిపోయాయి. ఆవిరిశక్తిని కనుగొనడంతో పారిశ్రామికవిప్లవం ప్రారంభమైతే, అణుశక్తి అవిర్భావంతో ఉపక్రమమైన విప్లవాన్ని ఏ పేరుతో పిలవాలో!

అణువు అత్యల్పమైనదే అయినా తద్విచ్ఛేద పూర్వకమైన శక్తిమాత్రం మహత్తరమే అయింది. 'అణోరణీయాన్ మహతో మహీయాన్' అయినట్లుగా సాక్షాత్కరించి సకల ప్రపంచాన్నీ దిగ్భ్రమ మొనర్చింది. ఈ శక్తి రహస్యాన్ని కనుగొన్న ప్రకృతితత్త్వాన్వేషణ పరులహృదయాలలో ఆ క్షణాన ఎట్టి మహనీయానందం స్ఫురించిందో చెప్పలేము గాని, ఆ తర్వాత ప్రపంచవాసులకు ప్రాప్తించినది మాత్రం అరపామైన దిగులు. గుబులు తప్ప మరేమీ లేదు.

ప్రకృతిశాస్త్రజ్ఞులు కనుగొన్న అణుశక్తి రాజకీయ తంత్రజ్ఞుల పాలిట బడటంవల్ల వచ్చిన ముప్పది. 'రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా' అని ప్రకృతిశాస్త్రజ్ఞులు తమ అణుశక్తి విజ్ఞానాన్ని రాజతంత్రజ్ఞుల పరం చేయక తప్పలేదు. ఘోరాతిఘోరమైన అణ్వస్త్రాలను వారు నిర్మించి యివ్వడం రాక్షసత్వం నిర్మూలించే పేరట మానవుడు రాక్షసుడై వాటిని ప్రయోగించి విజయగర్వపర్వతాధిరూఢుడై గంతులువేయడం సంభవించింది.

ఆ మొదటి ప్రయోగమే అణ్వస్త్రాలకు అంతటితో స్వస్తి చెప్పినా బాగానే ఉండేది. దురదృష్టవశాత్తూ ప్రపంచంలో రెండు ప్రచ్ఛన్నయుద్ధకూటాలేర్పడి, రెండింటికీ కూడా యీ అణ్వస్త్ర నిర్మాణ రహస్యం తెలిసిపోవడంతో; తెంపులేకుండా పెరిగిపోతున్న వాటి వైరంతో పాటు, ప్రపంచానికి అణ్వస్త్ర భయంకూడా పెరిగిపోతున్నది. ఈ వైర రసాచల అంతా ప్రపంచ శాంతి పేరట జరుగుతూ ఉండడం మరింత విచిత్రం.

తృతీయ మహా సంగ్రామం దాపురించి అణ్వస్త్రాల ప్రయోగాల ద్వారా జగత్తు సర్వనాశనం కావడంకూడా పోనక్కరలేదు. మన పాలిటికి యీ మధ్య కాలంలో జరిగే అణ్వస్త్రపాటవ పరీక్షలే చాలు. వాతావరణాన్ని విషపూరితం చేస్తూ యీ పరీక్షలు మున్ముందు జీవకోటులకు తీరని అపకారం చెయ్యగలవని విజ్ఞులైన ప్రకృతిశాస్త్రజ్ఞులంతా ఘోషపెడుతున్నారు. కాని విని పించుకునే విశ్వాసం అగ్రరాజ్యాధినేతలకేదీ?

అణ్వస్త్రాలను ఒక ప్రక్క తయారుచేసే అగ్రరాజ్యాలకు అందిస్తున్న దీప్రకృతిశాస్త్రజ్ఞులే. వేరొకప్రక్క యిది కూడదని గోలపెడుతూ, ప్రతిఘటించడానికి పూనుకుంటున్న దీప్రకృతిశాస్త్రజ్ఞులే. ఈ ద్వైదీభావం వీరిలో ఉన్న కారణంచేత, అటు అణ్వస్త్రనిర్మాణమూ యిటు తత్ ప్రతిఘటనమూ రెండు వేర్వేరు పట్టాలమీద సమాన తరంగా సాగిపోతున్నాయి. ప్రతిఘటన నిర్మాణానికి అవరోధం కావడం యింతవరకు సాధ్యపడలేదు.

ప్రతిఘటించిన వాళ్లంతా రాజ్యాధినేతల కంటికి పిచ్చివాళ్లుగా కనిపిస్తున్నారు. అణ్వస్త్ర నిర్మాణం పేరోతకు అధికారాని కెదురుతిరుగ సాహసించిన వారిని పట్టి బందీఖానాలకు పంపుతున్నారు. ఈ ఎదురు తిరిగిన వారి దెంత కొమ్ములు తిరిగినవారైనా సరే లెక్కలేదు. ఇంగ్లాండులో గొప్పతత్త్వవేత్తగా జగద్విఖ్యాతి నొందిన బెర్ట్రాండ్‌రస్సెల్‌కు, ఆయన సతీమణికీ మొన్న ఇటువంటి సత్కారమే జరిగింది. లండన్ మేజిస్ట్రేటు వారికి ఒక నెలరోజులో ఏడు రోజుల జైలు శిక్ష విధించాడు.

89 ఏండ్ల మహావృద్ధు బెర్ట్రాండ్ రస్సెల్. దేవుడవేవాడున్నాడని విశ్వసించేవాడు కాకపోయినా జగత్కళ్యాణం కోసం అటమటించే మహామనిషి. ప్రళయభీకరమైన అణుశక్తితో అగ్రరాజ్యాధినేతలు చెలగాటలాడుతూ ఉండడం గమనించిన కొద్దీ, అతని అంతరంగంలో కలుగుతున్న వేదన ఇంతంత కాదు. కాని, ఇది తగదని ఎలుగెత్తి చాటడం తప్పితే అంతకంటే అతడు చేయగలిగినదేమున్నది? చాటినా వినిపించుకునే దెవరు?

అయినా తన ధర్మం తాను నిర్వర్తించక తీరదనుకున్నాడతడు. దుర్బలులకు సాత్త్విక నిరోధ మొక్కటే శరణ్యం గనుక, అణ్వస్త్ర పరీక్షలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరప ప్రజలను ప్రోత్సహించాడు. ఆ నేరానికే మరికొందరితోపాటు లండన్ మేజిస్ట్రేటువలన జైదు శిక్ష పొందాడు. అతని అనారోగ్య పరిస్థితినిబట్టి, శిక్షను మేజిస్ట్రేటు రెండు నెలలనుంచి వారం రోజులకు తగ్గించడం మాత్రం జరిగింది.

సుడులు తిరుగుతూ ప్రవహించే మహా ప్రవాహాల లాగా అగ్రరాజ్యాధినేతల చిత్తప్రవృత్తులు సాగిపోతూ ఉంటే, యీ సాత్త్విక నిరోధాలవల్ల ప్రయోజనం శూన్యమనే స్థూలదృష్టికి అనిపించడం సహజం. ఈ అలతి ప్రతిఘటనల వెనుక సాధుజనాక్రోశం, విశ్వమానవ ఘోష స్పందిస్తూ ఉన్నవి. అవి కేవలం నిరర్థకములై పోతాయనుకోడానికి వీలులేదు. అగ్రరాజ్యాధినేతల మానసిక విక్షేపాలు నేడు కాకపోతే రేపటికైనా శమించి దారికి వచ్చితీరుతాయి. ప్రపంచానికి విలయమే వ్రాసిపెట్టి ఉన్నదనుకోము. సకల విపత్కరమైన దైవం ఉండనే ఉన్నది.

బడుగుదేశాల అభివృద్ధి సమస్యల పరిష్కారం

ఆర్థిక సహాయంకన్నా వాణిజ్యమే మార్గమని అక్రాలో మొరార్జీ సూచన

అక్రా, సెప్టెంబరు 12—

నేడిక్కడ ప్రారంభమైన 13 కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల మహాసభలో భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి ప్రసంగిస్తూ, అభివృద్ధి సమస్యలు ఇతోధికమైన వాణిజ్య వ్యాపారాలతో పరిష్కరించాలి గాని ఇతోధికమైన సహాయంతో కాదని అన్నారు.

ఆఫ్రికాలో ఇలాటి మహాసభ జరుగడం ఇదే తొలిసారి. మహాసభ ఘనా ప్రభుత్వం నూతన న్యాయపాఠశాల భవనంలో ప్రారంభమైంది. ప్రతినిధులు తమ తమ జాతీయమైన దుస్తులు ధరించి వచ్చారు. వీరు 60 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తారు.

మహాసభ ప్రారంభం కాగానే, యూరప్ సమష్టి విపణి వివాదంపై చర్చకు పూనుకుంది.

ఆస్ట్రేలియా ఖజానామంత్రి శ్రీ హెరాల్డ్ హోల్ట్ ప్రారంభంలో ప్రసంగిస్తూ, బ్రిటన్ యూరప్ సమష్టి వివాదంలో చేరితే కామన్వెల్తు బలం సన్నగిల్లి పోగలదని ఆస్ట్రేలియా భయపడుతున్నదన్నారు. ఈ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంతోషం ప్రకటించాడు.

కెనడా ఆర్థిక శాఖామంత్రి శ్రీ డోనాల్డ్ ఫ్లెమింగ్ ప్రసంగిస్తూ సమష్టి విపణి సభ్యత్వానికి సంప్రదింపులు జరుప బ్రిటన్ నిర్ణయించడం పెక్కు దేశాలకు తీవ్ర నిరాశోందోళనలు కలిగిస్తున్నదన్నాడు. ఈయన ప్రసంగం సమష్టి విపణి వివాదాన్ని స్పష్టంగా తెలిపింది.

"బ్రిటన్ తన ప్రయోజనాల దృష్ట్యా సమష్టి విపణిలో చేరాలనే నిర్ణయం చేసి కామన్వెల్తు ఆర్థిక పరిస్థితులను ... అమెరికా ఇటువంటి ... కోలుకొంటుంది."

ఇటీవల 12 నెలలుగా జరిగిన సంప్రదింపులను బట్టి, ఆఫ్రికా ప్రాంతానికి కేంద్రీకృతమైన ఈ సంఘటనలకు కామన్వెల్తు ఒక ... చేసింది. కామన్వెల్తు ఐదారు ఖండాలకు విస్తరించిన ఒక కుటుంబం వంటి దనే పెద్ద అండగా ఉన్నది."

బ్రిటిష్ కోశాగారమంత్రి సెల్విన్‌లాయిడ్ ప్రసంగిస్తూ, కామన్వెల్తు దేశాలలో ఆఫ్రికా ఖండం ... హెచ్చుతున్నదని గుర్తించి తెలిపారు. ఆంతలో మహాసభ తొలిసారిగా ఆఫ్రికాలో జరుగుతున్నదన్నారు.

మహాసభ కార్యాలు, వేదిక, నైజీరియా, సియెర్రాలోన్, సైప్రస్, రామన్వెల్త్‌లో చేరడం వల్ల ... ఘనా ఆర్థికమంత్రి శ్రీ ఎఫ్. కె. డి. గోకా ఈ మహాసభకు అధ్యక్షత వహించాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను భారతప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీ గోకా అధ్యక్షత వహించడం చాలా ఉచితంగా ఉండగలదని సమర్థించాడు.

తర్వాత శ్రీ గోకా ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నుకో బడ్డారు.

శ్రీ మొరార్జీ ప్రసంగిస్తూ, ఈ మహాసభలో ఘనా ప్రధాన పాత్ర నిర్వహిస్తుందన్నారు. ఆక్రాలో మహోత్సాహం వెల్లివిరుస్తున్నదని, అది ఘనా అభివృద్ధికి ఆశాచిహ్నమని అన్నాడు.

తర్వాత ఆయన సమష్టి విపణి విషయమై ప్రసంగిస్తూ, అభివృద్ధి సమస్యలు ప్రధానంగా ఆర్థిక ధన సహాయంతోకన్నా ఆర్థిక వాణిజ్య వ్యాపారాలతో పరిష్కారం కావాలన్నారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు బడుగు దేశాలనుంచి ముడిసరుకులు మాత్రమే గాక, పరిశ్రమలకు ఉపయోగించే నాణెమైన సరకులను కూడ దిగుమతి చేసుకోవాలనీ, బడుగుదేశాలు త్వరగా అమ్మకమయ్యే వస్తువులనే తయారు చేయాలనీ అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు బడుగు దేశాలనుంచి హెచ్చు సరకులను దిగుమతి చేసుకొనడానికి అడ్డు తగిలే వాణిజ్య నిబంధనలను సడలించాలని కోరాడు.

తర్వాత ఘనా అధ్యక్షుడు పంపిన సందేశం వినిపించారు.

నర్మదానది పడవ ప్రమాదం

87 మంది అదృశ్యం

సూరత్, సెప్టెంబరు 13—

నర్మదానదిలో గోమాలి దీవి వద్ద గత సోమవారం జరిగిన పడవ ప్రమాదంలో 87 మంది కనుపించడం లేదని బ్రోచ్ జిల్లా కలెక్టరు తెలియజేశారు.

వీరిలో చాలమంది స్త్రీలు, బిడ్డలు. ఒక్క శవంకూడా దొరకలేదు. పడవలోని వారిలో 32 మంది మాత్రం సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తున్నదని కూడా కలెక్టరు తెలియజేశారు.

తోలి వర్షాల ప్రవాహం గోమాలి దీవినుండి 60 మందిని తీసుకొని పోతూండగా పడవ బోల్తా పడి కనీసం 30 మంది మునిగిపోయి ఉంటారని తెలిసింది.

ప్రవాహంలో కొట్టుకొని వచ్చిన ఒక చెట్టుకు పడవ తగిలి ... వారు ... పెట్టడానికి ... చిక్కు ... వల్ల పడవ ... సమాచారం ...



అణ్వస్త్ర పరీక్షల పొగల నీడలో

బెర్లిన్ సమస్య పరిష్కారం అసాధ్యంకాదు

పరిస్థితి ప్రమాదకరమే అయినా యుద్ధంరాదని నెహ్రూ విశ్వాసం

ఢిల్లీ, సెప్టెంబరు 13—

బెర్లిన్ సమస్య పరిష్కారం అసాధ్యంకాదని తనకు నమ్మకం కలిగినదనీ, ప్రస్తుత పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నప్పటికీ, యుద్ధం రాదనే అనుకోవచ్చునని, ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటు కాంగ్రెసు సభ్యుల సమావేశంలో అన్నట్లు తెలియవచ్చింది.

ఈ సమావేశానికి మంత్రులు కూడా హాజరైనారు. బెల్‌గ్రేడ్ మహాసభ విషయమై, రష్యా సందర్శన గురించి శ్రీ నెహ్రూ ఇచ్చిన వివరణను వారు వినిపించారు.

బెర్లిన్ నగరం తూర్పు జర్మనీలో ఉన్నది. తూర్పు జర్మనీతో దౌత్యసంబంధాలు లేకున్నా, తూర్పు జర్మనీ ఉనికిని పరిగణిస్తూ ప్రవర్తించడం తప్పనిసరి.

తూర్పు పశ్చిమ జర్మనీల మధ్య తగు వాణిజ్యం జరుగుతున్నది. పశ్చిమ జర్మనీకి తూర్పు జర్మనీనుంచి వెళ్లడం అసాధ్యమయిన పనికాదు. నిరాయుధీకరణ సమస్య పరిష్కారం అవుతే అన్ని సమస్యలూ తేలిపోతాయి.

జర్మనీలు కలిసిపోవడం జర్మనీలో అనేకులకు ఇష్టమే అయినా, ఐక్య జర్మనీలో ఎటువంటి వ్యవస్థ నెలకొనాలనే విషయమై జర్మన్ ప్రజలకు ఏకాభిప్రాయంలేదు. ఇది గాక ఐక్యజర్మనీ ఏర్పడి అది శక్తివంతమయినది అవుతుందనే భయం అనేకులకు ఉన్నది. తూర్పు జర్మనీ అంటూ ఒకటి ఉన్నదని గుర్తించడమే కొన్ని చిక్కులను నివారించే పద్ధతి.

అణ్వస్త్ర పరీక్షలు

ఎవ్వరూ అణ్వస్త్ర పరీక్షలు చేయకపోతే, తామూ పరీక్షలు చేయమని రష్యా మాట ఇచ్చింది. కానీ ఫ్రాన్సు కొన్ని పరీక్షా ప్రయోగాలు జరిపింది. అమెరికా కూడా పరీక్షలు చేయడానికి ఆయత్తమైనది. అందువలన రష్యా కూడా పరీక్షలను ప్రారంభించింది. అణ్వస్త్ర యుద్ధమే వస్తే అమెరికా రష్యా లాంటి పెద్ద దేశాలలో కొందరు మిగలవచ్చు కానీ, చిన్న దేశాలు పూర్తిగా నాశనం అయిపోతాయి.

బెల్‌గ్రేడ్ మహాసభ చక్కగా జరిగింది. వివాదాంశాలను గురించి పత్రికలలో అతిశయోక్తులు ప్రకటించారు. మహాసభ నిర్ణయాలను ఉపసంఘాలలో దీర్ఘంగా చర్చించి తయారు చేశారు. ప్రతిదేశపు ప్రతినిధి వర్గమూ సామ్రాజ్యవాదాన్ని గురించి హెచ్చు ఆందోళనను వ్యక్తం చేశాయి. యుద్ధం—శాంతి, నిరాయుధీకరణలకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వవలసినది.

ఘనా అధ్యక్షునితో కలసి వెళ్లి రష్యా ప్రధానికి, బెల్‌గ్రేడ్ మహాసభ విజ్ఞాపనను అందజేయడానికి నాకు ఏవో అభిప్రాయ భేదాలు వచ్చినవన్న వార్త సరికాదు. నేను పూర్వ నిర్ణయం ప్రకారమే మాస్కోకు వెళ్తున్నానని బెల్‌గ్రేడ్‌లో పత్రికా ప్రతినిధులకు చెప్పాను. ఘనా అధ్యక్షుడు నేను దాదాపు ఒకే సమయంలో మాస్కో చేరుకున్నాము. ఇద్దరం రష్యా ప్రధానిని కలుసుకున్నాము. ఆ తర్వాత ఘనా అధ్యక్షుడు మాల్టాకు వెళ్లారు.

ట్యునీసియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బర్గిబాతో మాట్లాడాను. వారు బెల్‌గ్రేడ్ మహాసభలో ఆరబ్ ప్రతినిధులు ... ఫ్రెంచి ... మనం ... మాట్లాడాలని ... కాంగ్రెస్ ... చర్చించిన ... నాయకులు ఉభయ ... నేను ...

బెల్‌గ్రేడ్ మహాసభకు యుగోస్లావియా ప్రభుత్వం మంచి ఏర్పాట్లు చేసింది. మొత్తం 50 లక్షల పౌన్లు ఖర్చు అయినాయి.

తాష్కెంట్‌లో పిల్లలు కూడా హిందీ ఉర్దూ నేర్చుకుంటున్నారు. నేను భారతదేశానికి తిరిగి వస్తూ అక్సాయ్‌చిన్, దెంచోక్ (లడక్)ల మీదుగా విమానంలో వచ్చాను.

జీవకారుణ్య అన్నదాన సమాజ నూతన భవనాలు

శ్రీ భగవాన్‌దాస్‌గో[redacted]చే ప్రారంభోత్సవం

చిత్తూరు, సెప్టెంబరు 12—చిత్తూరులోని జీవకారుణ్య అన్నదాన సమాజ నూతన భవనాలకు "ఆంధ్రప్రభ" సంస్థ డైరెక్టర్ల మండలి అధ్యక్షుడు శ్రీ భగవాన్‌దాస్ గోయెంకా సెప్టెంబరు 15 న ఉదయం 9 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ఉత్సవాలకు ప్రముఖ న్యాయవాది శ్రీ సి. వెంకటసుబ్బయ్యర్ అధ్యక్షత వహిస్తారు. సెప్టెంబరు 15 న శుక్రవారం ఉదయం 4 గంటలకు వాస్తుశాంతి, కలశపూజ, [redacted] జరుగుతుంది. 9 గంటలకు నూతన [redacted] సమర్పణ. 10 నుండి 12 వరకు 'పార్వతీ కళ్యాణం' ప్రసంగ జ్ఞానభాను శ్రీ రాజారాం పిళ్లె. మధ్యాహ్నం 12—30 నుండి 3 గంటల వరకు బీదలకు అన్నదానం. సాయంకాలం 3 నుండి 4 గంటలవరకు శ్రీ ఎ. ట్. ... గోవిందరాజులచే నామ సంకీర్తన. 4 గంటలకు సభా కార్యక్రమం ... శ్రీ వి. వెంకట సుబ్రహ్మణ్యం ... 'పాండవ విజయం' ... తిరుపతి శ్రీ ... ప్రదర్శన ... 8—30 గంటలకు శ్రీ ... హరికథ కాలక్షేపం.

రోదసిలో మరొక అమెరికా ఉపగ్రహం

వాండెన్‌బర్గ్ బేస్, సెప్టెంబరు 12—అమెరికా నేడు ఒక కృత్రిమగ్రహం వున్న రాకెట్‌ను రోదసీ కుహరంలోకి పంపింది. కృత్రిమ ఉపగ్రహంలో తిరిగి భూమికి రప్పించగల ఒక పేటిక కూడా వుంది.

ఆఫ్రికా మలగాసీ సంఘ నిర్మాణం

ఫ్రెంచి భాషా ప్రాంతాలైన 12 ఆఫ్రికాదేశాల తీర్మానం

తనానారివే, సెప్టెంబరు 12—

ఫ్రెంచి భాషా ప్రాంతాలైన ఆఫ్రికా రాజ్యాలూ, మలగాసీ కలిసి "ఆఫ్రికా మలగాసీ సంఘం"గా ఏర్పడుతూ ఒక ఒడంబడికను కుదుర్చుకున్నాయి.

తనానారివేలో సమావేశమైన ఈ 12 దేశాల ప్రతినిధులూ గత సోమవారంనాడు ఈ ఒడంబడికను కుదుర్చుకున్నారు. ఇందులో మలగాసీ, ఐవరీకోస్ట్, దహోమే, అప్పర్‌వోల్టా, నైగేర్, పశ్చిమ కాంగో, చాడ్, గబన్, సెంట్రల్ ఆఫ్రికా, సెనెగాల్, మారిటేనియా, కేమరూన్ దేశాలున్నాయి. ఇందులో మలగాసీ (లేక మడగాస్కర్) తప్ప మిగిలిన దేశాలను మధ్య ఆఫ్రికా దేశాలని పిలుస్తారు.

ఈ ఒడంబడిక లక్ష్యాలు "ఇందులోని సభ్య దేశాల సాన్నిహిత్యాన్ని దృఢతరం చేయడం, సంఘీభావంతో పరస్పర భద్రతను సురక్షితం చేసుకొనడం, ఆఫ్రికాలో శాంతి సంరక్షణకు కృషి చేయడం, పరస్పర అభివృద్ధి కార్యక్రమాలకు చేదోడుగా ఉండడం" అని తెలుస్తోంది.

ఈ ఒడంబడిక ప్రకారం "ఆఫ్రికా—మలగాసీ సంఘానికి" ఏర్పడిన సభ్య ... ఒక కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తారు.

అంతేకాకుండా ఈ 12 దేశాల ఆర్థిక, న్యాయ, విదేశాంగ విషయాలు, సాంస్కృతిక, ఆర్థిక, ... మూడు ముఖ్య తీర్మానాలు కూడా ఈ సమావేశంలో చేసినట్లు ...

దౌత్య సంబంధాలకు సంబంధించినంత వరకూ, ఈ దేశాలన్నీ పరస్పరం శాశ్వత ప్రతినిధులను మార్పిడి చేసుకోడానికి అంగీకరించాయి. విదేశాల సంబంధాల విషయంలో పొదుపుకోసం అందరి తరపున గానీ, కొందరి తరపున గానీ సంఘటిత రాయబారులను ఏర్పాటు చేసుకోవచ్చునని కూడా అంగీకరించాయి.

అటుతరువాత మళ్లీ జరిగిన సమావేశంలో ఈ సమావేశ వర్గాలవారు ఆర్థిక రంగానికి సంబంధించిన పలు తీర్మానాలను ఆమోదించారని సమావేశం అధ్యక్షుడు, శ్రీ లియోపాల్డ్ సెన్‌ఘోర్ (సెనెగాల్ అధ్యక్షుడు) ప్రకటించారు.

తనానారివే సమావేశ తీర్మానాల నన్నిటినీ రేపు ఒక ప్రకటన రూపంలో బహిర్గతం చేస్తారు.

ఈ సమావేశం చేసిన తీర్మానాలలో ఈ క్రింది అంశాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

ఆఫ్రికా—మలగాసీ సంఘంలోని దేశాల ఆర్థిక సహకారాన్ని అభివృద్ధిచేసే నిమిత్తం, మలగాసీ జాతీయుడైన శ్రీ రాజాఫింబాహినీ ప్రధాన కార్యదర్శిగా ఒక సంస్థను నెలకొల్పాలి.

సాంఘిక, ఆర్థిక అభివృద్ధులకోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. విదేశీ వాణిజ్య వ్యవహారాల నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. ఆర్థిక సమస్యల పరిశీలనకు ఇంకొక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. పోస్టల్ టెలిఫోన్, టెలిగ్రాఫ్ అభివృద్ధికై ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

యూరోప్ సమష్టి విపణితో ఈ 12 దేశాల సంబంధాలను గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు.

లూయిసియానాలో 'సుడిగాలి'

అధమం 13 మంది మృతి

జోన్స్‌బరో, సెప్టెంబర్ 13—

లూయిసియానా రాష్ట్రంలో నిన్నటి సుడిగాలి రాష్ట్రం వదలి వెళ్ళేలోపల అధమం 13 మందిని హతమార్చుకొని రాష్ట్రమంతా బీభత్సంచేసి పోయిందని తెలుస్తున్నది.

జోన్స్‌బరోలో కాస్త సుడిగాలి తగ్గినదనుకొని జనం ఇళ్లు వదిలి బైటికి వచ్చేటప్పటికి తిరిగి ప్రచండంగా సుళ్లు తిరుగుతూ, నూరు ఇళ్లను నాశనంచేసి ఆర్గురు మనుష్యులను ఎగరగొట్టి చంపివేసింది.

అంతకు కొన్ని గంటలముందే టెక్సాస్ రాష్ట్రంలో గాల్వెస్టన్‌లో కూడా ఇలాగే సుడిగాలి వెళ్ళిపోయిందనుకొని జనం బైటికి రాగానే కాచుకొని ఉన్నట్లుగా అకస్మాత్తుగా హోరెత్తుకుంటూ సుడులు తిరిగి జనాన్ని చంపుతూ ధ్వంసపటలం చేసివేసింది. చాల మంది పత్తా తెలియలేదు.

సుడిగాలి ఆపైన కొంత బలంతగ్గి ఒకలా హోమారాష్ట్రంమీదుగా వెళ్లిందన్నారు. ముందు 'కార్లా' పేరిట సుడిగాలి ఇలా దాటివెళ్లగానే, వెనుకనే ఇతర ఝంఝామారుతాలు ఆ ప్రదేశాలను ధ్వంసంచేస్తూ అనుసరించాయట.

బీచుపల్లి క్షేత్రంలో రామకోటి యజ్ఞం

బీచుపల్లి, సెప్టెంబరు 13—అన్నగ్రహ కూటమి ఉపశాంతికై మహబూబ్‌నగర్ జిల్లా బీచుపల్లి క్షేత్రంలో ఆగస్టు 12 నుంచి శ్రీ రామకోటిమహాయజ్ఞం జరుగుతున్నది.

ప్రముఖ తత్త్వవేత్త రస్సెల్‌కు జైదుశిక్ష

అణ్వస్త్రనిషేధం కోరుతూ ప్రదర్శనలు జరిపిన ఆయన భార్యకూ నిర్బంధం

లండన్, సెప్టెంబరు 13—ఎనభై తొమ్మిది సంవత్సరాల వృద్ధు, సుప్రసిద్ధ తత్త్వవేత్త ఎర్ల్ రస్సెల్ (బెర్ట్రాండ్ రస్సెల్‌కు) శాంతి భద్రతలకు భంగకరంగా ప్రవర్తించనని హామీ యివ్వడానికి నిరాకరించినందుకు నేడు లండన్ మేజిస్ట్రేటు ఏడు రోజుల కారాగారవాస శిక్ష విధించాడు.

మేజిస్ట్రేటు శిక్ష విధించినట్లు తీర్పు చెప్పినప్పుడు న్యాయస్థానంలోని వారంతా "సిగ్గు, సిగ్గు", "ఫాసిస్టులు", "అయ్యో పాపం వృద్ధుడు" అని నినాదాలు చేశారు.

మేజిస్ట్రేటు శిక్ష విధించినట్టు తీర్పు చెప్పినప్పుడు న్యాయస్థానంలో ... రస్సెల్ భార్య ... శిక్ష విధించారు. తర్వాత ఎర్ల్ రస్సెల్ వద్దకు ... మెడికల్ సర్టిఫికెట్ చూపించడం వల్ల ... ఏడు రోజులకు తగ్గించాడు.

60 సంవత్సరాల వృద్ధురాలయిన రస్సెల్ సతీమణికి కూడా శిక్ష విధించారు.

రస్సెల్ అధ్యక్షతన ఏర్పడిన అణ్వస్త్ర నిషేధ సంఘం మొన్న లండన్‌లో ప్రదర్శనాలు జరుపడం పాఠకులకు విదితమే. వందమంది సభ్యులుగల ఈ సంఘం తాలూకు మరికొందరు సభ్యులకు కూడా మేజిస్ట్రేటు శిక్ష విధించాడు. వారిలో రెవరెండ్ మైకేల్ స్కాట్‌కు ఒకనెల, సుప్రసిద్ధ రచయిత డాక్టర్ అలెక్స్ కంఫర్ట్‌కు ఒక నెల శిక్ష పడింది.

"శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తించనని హామీ యివ్వరా?" అని మేజిస్ట్రేటు ప్రశ్నించగా, "ఇవ్వను" అని ఆయన సమాధానం ... చెప్పారు.

అణ్వస్త్ర నిషేధం కోరుతూ జైలుకు పోవడానికి ... సిద్ధపడిన ... ప్రదర్శకులు ... గొప్పవారని ... ఆరోపణపై 100 మంది సభ్యులు ... 37 మందికి మేజిస్ట్రేటు శిక్ష విధించాడు.

ఫార్మోజాలో 'టైఫూన్' దెబ్బకు 98 మంది మృతి

తైపే, సెప్టెంబరు 13—

ఫార్మోజా దీవులలో టైఫూన్ విజృంభణలో నిన్నటివరకూ మృతులసంఖ్య 98 వరకూ పెరిగింది. 27 మంది పత్తాలేరు. 964 మందికి తీవ్రంగా గాయాలైనవని పోలీసులు తెలిపారు. వీరిలో సగం మంది ప్రమాద స్థితిలో ఉన్నారట.

ఈ ఝంఝామారుతం దాక ... తీరమంతటా పరపించుకొంది. కీలుంగ్, హ్సించూ, తావూయాన్‌లనుండి వచ్చిన వార్తలవల్ల ఆ ప్రాంతాల నష్టం ఇంకా విపరీతంగానే ఉన్నదని ఇప్పటికి తేలిన అంచనాలు ఇవి అనే తెలుస్తుంది. ఉప్పెన దెబ్బకు నిర్వాసితులైన వేలాది జనాభాకు ... సహాయం ... హాంకాంగ్ ... 5992 ఇళ్లు ... 12965 దెబ్బతిన్నాయి.

పశ్చిమజర్మనీ సైనిక విధానం

లండన్‌లో నిరసన ప్రదర్శనాలు

లండన్, సెప్టెంబరు 10—సుమారు 800 మంది పౌరులు పూర్తిగింపుగా వెళ్లి లండన్‌లోని పశ్చిమ జర్మనీ రాయబారి కార్యాలయంముందు జర్మనీ టాంకు దళాల సైనికులు బ్రిటన్‌లో శిక్షణ పొందడానికి నిరసన తెలుపుతూ ప్రదర్శనాలు జరిపారు. వీరిలో నాలుగు స్నానిక కమ్యూనిస్టు పార్టీలవారు పూర్తిగింపులోవున్నారు. ఈ ప్రదర్శనాలను లండన్ శాంతి ప్రచార సంఘం ఏర్పాటు చేశారు.

పశ్చిమ జర్మనీ రాయబారి కార్యాలయంలో "ప్రపంచశాంతికి ముప్పుతెచ్చిపెడుతున్న పశ్చిమ జర్మనీ సైనిక విధానానికి" నిరసన తెలిపే ప్రకటనను అందజేశారు.

తర్వాత వారు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి, ద్విపక్షీయ ప్రపంచ సంగ్రామంలో మరణించినవారి జ్ఞాపకార్థం కట్టిన సమాధిపై పుష్పగుచ్ఛాలు పెట్టి, పిదప ప్రధాని శ్రీ మాక్మిలన్ కార్యాలయానికి పోయి రెండవ నిరసన ప్రకటన అందజేశారు.

ఈ నెల 17 వ తేదీ ప్రాంతాన 16 దేశాలలో అణ్వస్త్ర ప్రతికూల ప్రదర్శనలు జరుపుతున్నామని అణ్వస్త్ర ప్రతికూల సంఘం వారు నేడు తెలియజేశారు.

ఈ సంఘ స్థాపకుడయిన ప్రముఖ ఆంగ్ల తత్వవేత్త 89 సంవత్సరాల వృద్ధుడు అయిన బెర్ట్రాండ్ రస్సెల్ కార్యదర్శి రాల్ఫ్ షాన్‌మెన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ "అంతర్జాతీయ అణ్వస్త్ర యుద్ధ ప్రతిఘటనోద్యమానికి" సమన్వయ సంఘం ఏర్పాటు చేయదలచామన్నారు.

తమ సంఘం ఈ నెల 17 వ తేదిన పార్లమెంటు చౌకులో పెద్ద ఎత్తున బైఠాయింపు ప్రదర్శనం ఏర్పాటు చేయుమన్నదని అన్నాడు.

టాంకుల నిర్మాణంలో బ్రిటిష్ కంపెనీ సహాయం

లండన్, సెప్టెంబరు 13—'వికర్స్ ఆరం స్ట్రాంగ్' ఇంజనీర్ల కంపెనీ భారత సైనిక దళాలకోసం టాంకులు నిర్మిస్తారని వార్త వెల్లడించారు.

భారతదేశంలో టాంకుల కర్మాగార స్థాపనకు వీలుగా ఆవసరమైన సాంకేతిక సహాయం ఇవ్వాలని కూడా 'తలోచెన్స్టీన్'ట్లు కంపెనీ వారు ప్రకటించారు.

రాజ్యసభ 36-వ సమావేశం

ఢిల్లీ, సెప్టెంబరు 13—రాజ్యసభ 36వ సమావేశం సవంబరు 27 తేదీనుండి ప్రారంభం కావాలని ఉత్తర్వు చేసినట్లు అధికారపూర్వకంగా వెల్లడించారు.

లోక్‌సభ సమావేశం సవంబరు 20 తేదీ నుండి ప్రారంభం అవుతుంది.

నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, అనంతపురం, కడప మరియు మదనపల్లి పిలుపు.

మీ వ్యాధులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని దిగువచోట్ల సంప్రదించండి:

1. హైదరాబాదు:—ప్రతినెల 10వ తేది (ఉ. 10—00 గం. నుండి మ. 1—00 వరకు మరల సా. 4—00 గం. నుండి 7—30 గం. వరకు) 11వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు మరల సా. 4—00 గం. నుండి 6.00గం. వరకు) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 5591.
2. నెల్లూరు:—ప్రతినెల 14వ తేదీ (ఉ.7.30 గం. నుండి మ. 12—30 గం. వరకు) హోటల్ ఆజంతా, ట్రంకురోడ్డు, ఫోన్ నెం: 100.
3. మద్రాసు:—ప్రతి నెల 14 వ తేది (సా. 4—00 గం. నుండి రా.7—30 గం వరకు) 15వ తేది (ఉ. 7—30 గం. నుండి ఉ. 10—00 గం వరకు) 28 వ తేది (సా. 4—30 గం. నుండి రా. 7—30 గం. వరకు) మరియు 29 వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎవ్వర్ను ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: నెం.86461.
4. బెంగళూరు:—ప్రతినెల 16వ తేది (ఉ. 7—30గం. నుండి మ. 12—30గం. వరకు మరల (సా.4—00గం.నుండి రా. 7—30గం. వరకు) మరియు 28వ తేది (ఉ.7—30 గం. నుండి మ. 12—30 గం.వరకు) ముద్రాస్ ఐడియల్ హోటల్ 5 సంపంగి ట్యాంకరోడ్, ఫోన్:2161
5. అనంతపూర్:—ప్రతినెల 17 వ తేది (ఉ.10 గం. నుండి సా. 5—00 గం. వరకు) రాయల్ రిక్రియేటింగ్ రూమ్స్ బడ్డి బిల్డింగ్స్, బళ్ళారిరోడ్.
6. కడప:—ప్రతినెల 18 వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు మరియు సా. 3—00 గం. నుండి సా. 5—00 గం. వరకు) మునిస్ హోటల్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.
7. మదనపల్లి:—ప్రతినెల 19వ తేది (ఉ. 7—30 గం. నుండి మ. 12—00 గం. వరకు) ఆరోకా హోటల్.

మీరు వేలకు వరిగా బాధపడేందుకు మీరా సంతో ప్రయాణం చేస్తారు. సై పెడ్యూలు గమనించి ఈ దిగువ జబ్బులకు లలితేవన వీరి గబబో పొందండి. గుండెజబ్బు, శరములు బలహీనత, బీర్ణసంబంధమైన వ్యాధులు, రక్తం విషమెమ్మగ్గడ, ఉన్మాదము, హిసీరియా, బొల్లి, అతిమూత్రవ్యాధి, బోద్యాధి, పిచ్చిలా, ఉబ్బసము, మూలవ్యాధి, సైనస్, కలలపెర్చే మిగత అన్ని వ్యాధులకు.

NAVARATNA KALPA PHARMACY
Jullundur City (India)

రేడియో

(శుక్రవారం, సెప్టెంబర్ 15)

తెలుగులో వార్తలు:

ఉదయం 7; మధ్యాహ్నం 1—59
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:

ఉదయం 8; మధ్యాహ్నం 1—30;
పాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 7—40 గాంధీ కథ (విజయవాడనుండి రిలే), 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ,మధ్యాహ్నం 11—40 మాధ్యమిక పాఠశాలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 స్త్రీలకు(హిందీ), 1—30 ప్రభావతి ముఖ్‌షిఫ్: ఖయాల్ శుద్ధసారంగ్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నాటిక (ఉర్దూ), 7—00 తె. వా., 7—15 గాంధీకథ (హిందీ),7—30 కర్నాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 నాటిక (విజయవాడనుండి రిలే), 9—45 సుగమ్: సంగీత్, 10—00 ప్రభాతి ముఖ్‌షిఫ్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ఎమ్. వెంకట్రావు: వీణ, 1—00 ఎమ్. వెంకట్రావు: వీణ, 2—00 టి. ఎస్. చంద్ర శేఖరన్: వేణువు, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 ఆం. వా., 9—15 వెంకట్రాది కీర్తనలు: బృందగానం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 హైదరాబాదు వలె, 7—40 గాంధీకథ గాంధీ జీవితగాథలు, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలకు, 12—10 క్వారిటెట్: నిలయవిద్వాంసులు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వయొలిన్, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజకృతి సమారాధనం: శకుంతలా రావున్, సుగంధా రావున్, 9—30 పూటా రూపాయే: నాటిక: రచన: పి. రామమోహనరావు, 9—45 వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 నాదస్వరం (తిరుచ్చినుండి రిలే), 8—00 సుధురగీతం, మధ్యాహ్నం: 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, 3—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 క్రీడారంగం సూర్యనారాయణరావు, 7—40 ఫిల్మ్‌సంగీతం, 8—00 పి. సూర్యారావు, 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా., 9—15 పల్లకీ బోయీలు సంగీత రూపకం (హైదరాబాదునుండి రిలే), 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, టి. కె. జయరాము అయ్యర్: వయొలిన్, (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె.వా., 7—15 గీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గాత్ర సంగీతం, 1—50 తె. వా., 2—00 మధురగీతం, పిదుంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 పయ్యూర్ కె. వెంకట్రామన్, 7—00 తె. వా., 7—15 సంగీతమూల, 9—00 ఆం. వా., 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

(శనివారం, సెప్టెంబర్ 16)

హైదరాబాదు ఎ

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హి. వా., 8—30 బృందగానం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం. 1—00 పవితాణి (నిజయవాడనుండి రిలే), 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, 3—45 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—15 నయీకాపీ, (ఉర్దూ), 7—30 ప్రసంగము (విజయవాడనుండి రిలే), 7—40 ప్రసంగం (ఉర్దూ), 7—50 విరామ సంగీతం, 7—55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—15 రాగహంసధ్వని—ఆంథోని మూత్యూస్: వయొలిన్, శంకరరావు: వేణువు, 8—40 విరామ సంగీతం, 8—45 నేటి ప్రసంగము, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 ఆలిలభారత సంగీత కార్యక్రమం, టి. కె. జయరామ అయ్యర్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 2—00 గాన లహరి, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—40 ప్రాదేశిక సుగమ్: సంగీత్, 9—15 పల్లకీ బోయీలు సంగీత రూపకం (హైదరాబాదునుండి రిలే), 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, టి. కె. జయరాము అయ్యర్: వయొలిన్, (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీటర్లలో ఉదయం: 6—40 సుంగళగానం, 7—00 వాద్య గోష్ఠి, 7—30 ఆర్. కె. శ్రీ కంఠన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—10 వేణుపు, పదేపు లక్: నిలయవిద్వాంసులు, 2—30 టి. కె. స్వామినాథన్: గాత్రం, 3—00 వాతావరణ సూచన, పిదుంకాలం: 5—30 కె. గోపాల స్వామిచెట్టి, 7—30 పి. ఎస్. సరస్వతీదేవి: గాత్రం, 8—00 ఎమ్. సీతా: వీణ, 8—40 వాద్య సంగీతం, 8—45 వాద్యగోష్ఠి, 9—00 మయూరం ఎమ్. రాజు, 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, టి. కె. జయరాము అయ్యర్: వయొలిన్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీటర్లలోఉదయం 7-00 తె.వా., 7—15 'సుప్రభాతమ్' సంస్కృత కార్యక్రమం, 8-00 ఆ. వా., మధ్యాహ్నం: 1-30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, పిదుంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (అంగ్లము) 6—00 ఆం. వా., 6—20 ఆర్. ఎస్. లోకయ్య: వయొలిన్, 7—00 తె. వా., 7—15 సంగీతమూల, 8—30 కుప్పుస్వామి కె. వెంకట్రామన్ అయ్యర్, 9—00 ఆం. వా., 9—45 వాద్య సంగీతము, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయాలలో ఇరుపర్టాలమధ్య రాజీ సూచనలు

కొందరు పరిశీలకుల వ్యక్తిగత నివేదికలు: ఉపసంఘసమావేశం సెప్టెంబరు 25 కు వాయిదా

(ఆంధ్రపత్ర ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 13—రాబోవు జాతీయ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయంలో ఉభయపర్టాలమధ్య ఏలాటి విభేదాలు లేకుండా సాఫీగా జరిగిపోయే సూచనలు హెచ్చుగా కన్పిస్తున్నవి. ఇంతవరకూ 7 గురు జిల్లా కాంగ్రెసు పరిశీలకులుమాత్రం తమ నివేదికలను సమర్పించారు. ఈ కారణంగా ఎన్నికల ఉపసంఘ సమావేశం సెప్టెంబరు 25 కు వాయిదా పడింది.

ఇదివరలో కాంగ్రెసేతర నియోజక వర్గాలకు అభ్యర్థుల నిర్ణయంలో ఉభయ వర్గాల మధ్య వివిధంగా రాజీ కుదిరిందో, అదేవిధంగా ఈ పర్యాయంకూడా ఉభయ వర్గాలకు ఆమోదయోగ్యమైన ఒక అభ్యర్థుల జాబితాను అధిష్ఠాన వర్గానికి సమర్పించాలని తీర్మానించుకొన్నారు. ఇదివరలో అభ్యర్థుల నిర్ణయం విషయంలో మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ యం. వల్లంరాజు ప్రాథమిక పరిశీలనలు చేశారు.

ఈవిధంగా ముగ్గురు సభ్యులుగల ప్రాథమిక పరిశీలక సంఘానికి అధికారం అప్పజెప్పడంవల్ల రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని ఇతర సభ్యులకు ఏలాటి పని ఉండదని, ఈ సంప్రదాయం నవి కాదనీ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు తమ వ్యతిరేకతను వ్యక్తపరచినట్లుగా తెలుస్తూ ఉంది. ఈ కారణంగా ముగ్గురు సభ్యులుగల ప్రాథమిక పరిశీలనసంఘానికి ఏకాటి ప్రత్యేక అధికారాలు యివ్వకుండా, ప్రాథమిక పరిశీలనకు మాత్రం సమ్మతిస్తూ, రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం తీర్మానించింది.

ఇంతవరకూ 7 జిల్లాలకు సంబంధించిన కాంగ్రెసు పరిశీలకులు మాత్రమే తమ నివేదికలను సంపారు. ఇందులో కొందరు సహచరులతో నిమిత్తం లేకుండానే, వ్యక్తిగతంగా తమ సిఫార్సులను పంపినట్లు తెలుస్తూ ఉంది. ఇంకా 13 జిల్లాలనుండి నివేదికలు అందవలసి ఉంది. ఈ నివేదికలను పంపే గడువు సెప్టెంబరు 17 వరకూ పొడిగిస్తూ రాష్ట్ర కాంగ్రెసు ప్రచార కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు ఒక ప్రకటన చేశారు. సెప్టెంబరు 17 తరువాత వచ్చే నివేదికలను స్వీకరించరని కూడా ఆ ప్రకటనలో ఉంది. జిల్లా కాంగ్రెసు పరిశీలకుల నివేదికలలో ఆలస్యం జరిగిన కారణంగా ప్రాథమిక పరిశీలన సంఘ సమావేశం సెప్టెంబరు 25 కు వాయిదా పడింది.

అభ్యర్థుల నిర్ణయాలలో ఉభయ వర్గాల మధ్య ఎలాటి విభేదాలు చెలరేగలేదనీ, మిగత నియోజక వర్గాలకు అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమం కూడా సాఫీగా జరిగిపోయే సూచనలున్నవని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అన్నారు.

సహకారం, సామ్యవాదమే కాంగ్రెసు సంస్థ ప్రధాన లక్ష్యమని, ఈ ఆశయాలపై నమ్మకం ఉన్నవారిదే కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించడం జరుగుతుందనీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యం. వల్లంరాజు అన్నారు.

విప్ల శ్రీ వల్లంరాజు నివాసగృహంలో ఒక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ పి. సంజీవయ్య, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి.జి. రాజు, ఎ. సి. సుబ్బారెడ్డి, ఎ. బి. రాజు, జి. వి. నరసింగరావు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ పి. బసిరెడ్డి హాజరైనారు.

ప్రభుత్వ ఉద్యోగుల భార్యలకు కాంగ్రెసు టిక్కెట్లను మంజూరు చేయరాదని శ్రీ వల్లంరాజు ఏకాటి ప్రకటనలు చేయలేదని వారి సన్నిహిత వర్గాలవల్ల తెలుస్తూ ఉంది. గత పెద్దవారం జరిగిన జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల సమావేశంలో ఈ అంశం చర్చకు రాలేదనీ, కానీ భవిష్యత్తులో ఏకాటి నిర్ణయాలు జరుగబోవనీ సన్నిహిత వర్గాలు అంటున్నాయి.

జిల్లా కాంగ్రెసు పరిశీలకులు కొత్తగా కాంగ్రెసులో చేరినవారి ప్రవర్తన పట్టిని గురించి పాత కాంగ్రెసు వాదులలో పంచాయితీ లేదనీ, కొందరు పరిశీలకులు తమ కర్తవ్య నిర్వహణలో పొరపాటు చేశారనీ తెలియజేసినట్లు చెప్పగా మిగతవారు ఏకీభవించారు.

ఖద్దరు ధరించే అలవాట్లేలే చేనేతకి కాంగ్రెసు టిక్కెట్లు మంజూరు చేయరాదని రాష్ట్ర కాంగ్రెసు సంస్థ సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. ఇలా ఎంతో మంది కొత్త అభ్యర్థులు తమకు ఖద్దరు ధరించడం ఆలవాటు లేదని పరిశీలకులుమొదలు ఒప్పుకున్నారట.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని భువనగిరి వాసులంతా పంచాయితీ అధ్యక్షులు బలపరుస్తున్నట్లుగా తెలుస్తూ ఉంది. తోడ 60 మంది అభ్యర్థులలో నల్గురు తప్ప మిగత వారందరూ ప్రతిపత్తు టించారు. ముఖ్యమంత్రి లోక్‌సభకు పోటీ చేస్తారన్న అభిప్రాయంతో వీరు ప్రస్తుతం బలపరుస్తున్నట్లుగా తెలుస్తూ ఉంది.

అసంతపురం జిల్లా భూమి తనఖా బ్యాంకు

అనంతపురం, సెప్టెంబరు 12—అనంతపురం భూమి తనఖా బ్యాంకు భూ సారాభివృద్ధి పనులకై 42 రైతు కుటుంబాలకు రూ. 2,00,200 వేలకు అప్పులు మంజూరు చేసినది.

బ్యాంకు డైరెక్టర్ల సమావేశం అధ్యక్షుడు శ్రీ ఎం. మల్లికార్జి అధ్యక్షతన సమావేశమయి ఈ సంవత్సరానికి అందచేసిన ప్రకారం రూ. 5 లక్షల అప్పులు ఇవ్వడం పూర్తి అయినదనీ, ఇంకా అంతవడబ్బుకు కేటాయించాలి కార్యదర్శి తెలిపారు. భూమి తనభావార్ధ దరఖాస్తులు పరిశీలనకు త్వరలో పూర్తి చేయుటకిగాను డైరెక్టర్లు పర్యటించి ప్రకటించారు.

ఎక్సిన్ విషయమై రష్యా బాధ్యతలు

పూర్తిజర్మనీ ప్రభుత్వానికి మూర్ఖ వీలులేదని అమెరికా

వాషింగ్టన్, సెప్టెంబరు 13—సోవియట్ కూటమిలో చొచ్చిన విషయమై తమకుగల బాధ్యతను ధనంతట తాను పూర్తిజర్మనీ ప్రభుత్వానికి అప్పగించడం అమెరికా ఎంత మాత్రమూ ఇష్టపడదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు తెలిపాడు.

పూర్తి జర్మనీ ప్రాంతంలోనే, పూర్తి బెర్లిన్‌లోనే ప్రవేశించి దండిన విదేశీయు లందరూ పూర్తి జర్మనీ ప్రభుత్వంనుంచి అనుమతి పొందాలి పూర్తి జర్మనీలోని సోవియట్ రాయబారి వెర్నెకెల్ పెర్ట్సుఖిన్ పాశ్చాత్య మిత్రరాజ్యాలకు అందజేసిన లేఖపై వ్యాఖ్యానిస్తూ, అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి పైవ పేర్కొన్న విధంగా వ్యాఖ్య చేశాడు.

సోవియట్ ప్రభుత్వం లేఖ స్వరూప స్వభావాలు ఆశ్చర్యమేమీ కలిగించడం లేదు. ఇది సోవియట్ ప్రభుత్వం బెర్లిన్‌లో తన బాధ్యత లను నిర్వహించమని చెప్పడానికి మూర్ఖ ఉదాహరణ అని అంటూ ఆయన శంకా భూతాన్నారు.

పూర్తి జర్మనీ కీలుబొమ్మ ప్రభుత్వానికి సోవియట్ తన బాధ్యతను తనకు రాసై అప్పగించడం మనం సులభమూ ఆంగీకరింపదగుము. నాలుగు రాజ్యాల బెర్లిన్ ప్రతికి భంగకరంగా పూర్తి జర్మనీ ప్రభుత్వం తీసుకొనే చర్యకూ, బెర్లిన్‌ను విడగొట్టడానికి సోవియట్ ఉద్దేశించిన చర్యలతో ఇదివరకే తీవ్రమైన పరిస్థితిని ఉద్రేక పరిచే చర్యకు సోవియట్ బాధ్యత వహించవలసి ఉంటుంది.

పూర్తి బెర్లిన్‌కు పెద్దదలచిన పాశ్చాత్య దేశ పౌరులు పూర్తి జర్మనీ ప్రభుత్వంతోనే సంప్రదింపులు జరుపవలసి ఉంటుందని కాదా?—అని ప్రశ్నించగా, పూర్తి, పశ్చిమ బెర్లిన్‌ల మధ్య రాకపోకలకంతా బప్యరుగలే బాధ్యులని తమ అభిప్రాయమని ఆయన సమాధానం చెప్పాడు

పారిశ్రామిక వివాదాలలో మధ్యవర్తుల జాప్యం

పోలీసు శాఖను ఇబ్బందులలో పెడుతున్నదని వ్యాఖ్య

బొంబాయి, సెప్టెంబరు 13—పారిశ్రామిక రంగంలో వివాదాలలో యజమానులకు కార్మికులకు మధ్య సమాధానం సాధించటానికై ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పరచిన ఉద్యోగ వర్గం అట్టి తగాదాలు తీర్చటంలో చేస్తున్న అతిజాప్యాల వల్ల పోలీసు శాఖకు ఇబ్బందులు కాకూడదని నిన్న బొంబాయి పోలీసు కమిషనర్ శ్రీ వి. బి. కపిల్‌దేవ్ అన్నారు.

నగరంలో ట్రాఫిక్ సైన్ బోర్డులు సరిగా ఉంచుట బాధ్యత పోలీసులే అప్పజెప్పాలని కోరుతూ, జుం చర్చని నిర్వహించుకు మున్సిపాలిటీవ ట్రాఫిక్ పోలీసు నిబ్బందిని పెంచాల్సిందిగా కోరారు.

ఈయ సంఘాలంగా ఏర్పరచిన సమావేశంలో నివేదికలు సూచనలు, పని నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించుకొనుటకు ఇలాంటి సమావేశం ఒకటి ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. ఈ దినంలో సుమారు, అన్ని ప్రకటనలు ఎదుర్కొనుటకై సిద్ధపడుతున్నారు.

ఆంధ్రా బ్యాంకు

38 ఏళ్ళకు మునుపు, మా బ్యాంకును మచిలీపట్నంలో, పెద్ద ఆశయాలతో గొప్పదిగా ప్రారంభించాను. నేడు మేము ప్రధాన బ్యాంకులలో ఒకరమయ్యే భాగ్యం కలిగింది. 74 కార్యాలయాలద్వారా ప్రజలను సేవిస్తున్నాము.

స్థాలంగా బ్యాంకులెక్క

నేడు రిజర్వులు, సెయిడ్ అప్ పెట్టుబడి } రూ. 64,76,340
డిపాజిట్లు రూ. 15,50,00,000 పైగా.

మా లనేక సేనాకార్యక్రమాలలో—ఒకటి

రికరింగ్ డిపాజిట్ స్కీము

కొత్తగా మొదలైన పథకం.

ప్రతినెలా రూ. 10 నిలపచేసి—పొందండిః

రూ. 250	24	నెలల్లో
రూ. 520	48	నెలల్లో
రూ. 820	72	నెలల్లో

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసుః— మచిలీపట్నం.
టి. ఆర్. భగవత్—జనరల్ మేనేజరు
ఎస్.ఆర్.వై. శివరామప్రసాద్ బహదూర్ ఎం.ఎల్.ఏ., (చున్నపన్నరాజా) — అధ్యక్షుడు.

• విదేశీవ్యవహారాలతో సహా అన్ని రకాల వ్యాపారం చేస్తారు.

ENAN-AS/35

గ్రీన్ కోలినోస్ టూత్‌పేస్ట్ ఘంటలి మెత్తని సుదుగు సృష్టి యొక్క ఆకుపచ్చని చమత్కారమైన క్లోరోఫిల్‌ను మీ పళ్లమధ్య గల అతి సన్నటి సందులలోకి గొనిపోయి దంత క్షయము గలిగించే క్రిములను నాశనమొనర్చి నోటి దుర్గంధమును పోగొట్టును. మీ వసుచిగుర్ల కందరమలను గట్టివరచి మీ పళ్లను పరి శుభ్రముగాను, అతి తెల్లగాను, ఆహ్లాదోగ్యవంతముగాను, వుంచును. మీరు గ్రీన్ కోలినోస్ టూత్‌పేస్టును వాడినతరువాత మీ నాలుక కొనతో పళ్లను తడిమి చూచుకోండి. అవి ఎంత సుపుగును, పరిశుభ్రంగాను వుంటాయో మీ కాళ్ళర్యమగును !



Registered User : GEOFFREY MANNERS & CO. LIMITED



ఢిల్లీకి తొలి జోర్డాన్ రాయబారి నియామకం

ఢిల్లీ, సెప్టెంబరు 13—జోర్డాన్ ప్రభుత్వం ఢిల్లీలో తమ రాయబారి కార్యాలయం ప్రారంభించదలచినట్లు, శ్రీ ఇనిస్ హషంను తొలి రాయబారిగా నియమించినట్లు నిన్న ఒక ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ హషం 1908 లో జన్మించారు. జోర్డాన్ విదేశాంగ శాఖలో శాశ్వత ఉపకార్యదర్శిగా పని చేస్తూ వచ్చారు. తర్వాత పారిస్, లండన్‌లలో జోర్డాన్ రాయబారిగా పనిచేశారు.

గజ్జి దురద

మీ చర్మములోగల కోట్లకొలది సూక్ష్మరంధ్రము లలో అనేక విధములగు క్రిమి కీటకములు దాగి యుండి చర్మమునకు దురద, పగుళ్ళు, కలిగిం చుటేకాక గజ్జి, చర్మము రాలుట, చర్మము మంట, చీడ, తామర, పొక్కులు, పొడలు, పాదము లలో దురద, తదితర లక్షణములను పుట్టించును. సాధారణ చికిత్సల ద్వారా క్రిములు నశించవు. అవి తాత్కాలిక ఉపశాంతి మాత్రమే కలుగును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో వెంటనే క్రిములు నశించుట యేగాక మీ చర్మము మృదువుగాను, శుభ్రముగాను ఉండుటకు యీ మందు తోడ్పడగలదు. చర్మ వ్యాధులకు కారకమైన క్రిములను విశ్వసనీయముగా సంహరించు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.

మశూచి నివారణ కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

పూర్తి ఖర్చులు కేంద్రం భరించాలి: ఆరోగ్యమండలి తీర్మానాలు

హైదరాబాదు, సెప్టెంబరు 13—వివిధ రాష్ట్రాలలో అమలు జరుపుతున్న మశూచి నివారణ, జిల్లా స్థాయిలో కుటుంబ నియంత్రణ నిపుణుల నియామకం క్రింద అయ్యే ఖర్చులన్నీ కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కేంద్ర ఆరోగ్య మండలి సమావేశంలో తీర్మానించారు.

కేంద్ర ఆరోగ్యమండలి 9 వ సమావేశం నిన్నటితో ముగిసినది. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న భవన నిర్మాణ కార్యక్రమాల క్రింద కేంద్ర ప్రభుత్వం తక్కువ వడ్డీతో 30 సంవత్సరాలలో తిరిగి చెల్లించే విధంగా ఋణాలు మంజూరు చేయాలని కూడా తీర్మానించారు. ఈ విషయమై కేంద్రం కొన్ని నిర్దిష్టమైన తీర్మానాలు ...

కావలెను

ఆంధ్ర, తమిళనాడులలో 'మాల్టాస్' సైకిల్ కేరియర్లు అండ్ లాంప్రెకెట్లు కేరియర్లకు (రాగి నిక్కల్ పోతలు నాలుగు పొరలు పోసి ఆ పైన బాగా క్రోమియం పోత పోసినవి)

స్టాకిస్టులు—డిస్ట్రిబ్యూటర్లు కావలెను :

మాలంకార ట్రేడర్స్ అండ్ యేజన్సీస్

పి. బి. నెం. 154. ఎం.జి. రోడ్డు, ఎర్నాకుళం—1. తంతి: 'MALTAS'

రాంతీర్థ బ్రాహ్మీ నూనె



(స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు

చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్రపట్టించును.

రాంతీర్థ హెయిరాయిల్ పెద్ద సీసా: రు. 4/50, చిన్నసీసా: 2/25.

యోగాసన చార్టు: పవిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసము వల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి. పోస్టేజితో ధర రు. 3/—లు మాత్రమే.

శ్రీ రాంతీర్థ యోగాశ్రం

దాదర్, బొంబాయి—14.

'అనాసిన్'

అందలి నాలుగు మందులతో

నొప్పిని నివారించును | నరములను శమనపరచును | నీరసమును పోగొట్టును | జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన ఔషధ విజ్ఞానముచే వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో నొప్పిని అతి వేగముగాను, పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తల నొప్పి, జలుబు, జ్వరము, పన్ను నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగా నివారించును (2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును. (3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మేలైనది. 'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి



ఆరోగ్యకరంగా సీలువేయబడినట్టి సెలో పేన్ పేకెట్లలో లభించును 2 బిళ్లలు 13 న. పై. మాత్రమే.

'అనాసిన్' చాలా మంచిది

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED TEL-Z.43

తక్కువ ఖర్చుతో, రమ్యంగా వేగంగా, ముద్రిస్తుంది.



భారత్ ప్రింటింగ్ మెషిన్

దీని విశిష్టగుణం దీని పనితనం ద్వారా నిరూపణ మవుతున్నది. ప్రపంచమంతటా భారత్ ప్రింటింగ్ మెషిన్లు కొన్ని వేలకొలది పనిచేస్తున్నవి. వివరణ సాహిత్యం కోసం, ఇతర వివరాలకు వ్రాయండి.

"డెమ్మీ–క్వార్టర్ డబుల్ డెమ్మీ, క్రౌన్ డబుల్ ఫుల్ స్కాప్ సైజులలో లభించును.

ది ఇండియా మెషినరీ కంపెనీ లిమిటెడ్

దాసనగర్ – హౌరా.

IM-18

జెనీవా సమావేశ ప్రథమాధ్యాయం సమాప్తి

శేషించిన అంశాలపై గురువారంనుండి చర్చలు

జెనీవా, సెప్టెంబరు 12—లావోస్ సమస్యా పరిష్కారానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాల విషయంలో ప్రాచ్య, పాశ్చాత్య దేశాలకు ఇంకా భేదాభిప్రాయాలు నెలకొని ఉన్నప్పటికీ, లావోస్ సమస్యపై జెనీవాలో జరుగుతున్న 14 దేశాల అంతర్జాతీయ సమావేశం నేటితో తన రెండవదశ కార్యక్రమాలను ముగించుకొని, చివరిదైన తృతీయ దశలో ప్రవేశించడానికి సన్నద్ధమయింది.

ఈ సమావేశ ముఖ్యోద్దేశం, లావోసును తటస్థ దేశంగా చేయడానికి తగు విధానాలను అన్వేషించి లావోస్‌లోని వివిధ విరోధపక్షాల మూలంగా ప్రపంచ అగ్రకూటాల జోక్యంతో ముందుగా అంతర్యుద్ధం, తదుపరి అంతర్జాతీయ (ప్రపంచ) యుద్ధం సంభవించకుండా నిరోధించడమే.

ఈ సమావేశం ప్రథమాధ్యాయంలో, ఇందులో పాల్గొంటున్న వివిధ దేశాల ప్రతినిధులు, ఈ సమస్యపై తమ తమ అభిప్రాయాలను ప్రకటించారు. కొన్ని ప్రతిపాదనలు చేశారు.

... అంశాలపై అంగీకారం కుదరక వాయిదా వేశారు.

ఇక ప్రారంభం కానున్న తృతీయాధ్యాయంలోని పర్యాలోచనాంశాల జాబితాను ఈ సమావేశం ఉమ్మడి అధ్యక్షులైన బ్రిటన్ రష్యాల ప్రతినిధులు ఉభయులూ కలసి సంప్రదింపులు జరిపి, ఒక నిర్ణయానికి వచ్చి తదనంతరం సమావేశ ప్రతినిధుల ఆమోదం కోసం సమర్పిస్తారు.

ఈ సమావేశ తృతీయాధ్యాయం రేపు గురువారంనాటినుండీ ప్రారంభిస్తారు. ఈ సమావేశం వారానికి ఒకటి రెండు పర్యాయాలు మాత్రమే జరుపుతారనీ, ఇందులో గత అధ్యాయంలో అంగీకారం కుదరక శేషించిన అంశాలపై చర్చలను కొనసాగిస్తారనీ కొందరు సమావేశ ప్రతినిధుల విశ్వాసం.

లావోస్ సమస్యా పరిష్కారానికై జెనీవాలో జరిగే 14 దేశాల అంతర్జాతీయ సమావేశమేగాక, లావోస్‌లోని బాన్‌నామోన్ ప్రాంతంలోకూడా యథాశక్తిని కృషి జరుగుతూ ...

లావోస్‌ను "నిజమైన తటస్థ స్వతంత్ర రాజ్యంగా" రూపొందించగల ఒక పరిష్కార మార్గాన్ని అన్వేషించే నిమిత్తం జెనీవా సమావేశంలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి శ్రీ ఆవెరెల్ హారిమన్ రేపు ఇక్కడినుండి ఇండో చైనా (లావోస్, కాంబోడియా, వియత్నాం) దేశాలలో పర్యటించి, లావోస్ నాయకులతో సంప్రదింపులు జరిపే నిమిత్తం బయలుదేరుతున్నారని ప్రకటించారు.

వీరు వియంటైన్‌కు వెళ్లి లావోస్‌లోని పాశ్చాత్యానుకూల పక్షం నాయకుడు శ్రీ బూన్‌ఊంతో సంప్రదింపులు జరుపడానికి పూర్వమే, రంగూన్‌లో లావోస్ తటస్థపక్షం నాయకుడు శ్రీ సోవన్నా పౌమాను కలుసుకొని సంప్రదింపులు జరుపుతారట.

జెనీవా సమావేశం, ఒడంబడికల తయారీ సంఘానికి అంతర్జాతీయ శాంతిసంఘం సిబ్బందికీ, ఖర్చులకూ, దాని కర్తవ్యాల కాలవ్యవధికీ, దాని పరిశీలనాంశాలకూ సంబంధించిన అంశాలను సిఫారసు చేసింది.

ఈ సంఘానికి చేకూర్చవలసిన రవాణా తదితర సాధన సంపత్తికి సంబంధించిన అంశాన్ని వాయిదా వేశారు. ఈ సాధక సంపత్తిపై ఈ సంఘానికి సంపూర్ణమైన అదుపాజ్ఞలు ఉండాలని కెనడా కోరడమే దీనికి కారణం.

కెన్నెడీతో కీతా సుకర్నో చర్చలు

అమెరికా పశ్చిమ బెర్లిన్‌కు హామీ కోరనున్నదట

వాషింగ్టన్, సెప్టెంబరు 12—ప్రపంచ సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావాలనే బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్యాధినాయక సమావేశం అభిప్రాయంతో అమెరికా ఏకీభవిస్తున్నదని అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ బెల్‌గ్రేడ్ సమావేశం ప్రతినిధులతో నేడు అన్నాడు.

బెల్‌గ్రేడ్ సమావేశం సందేశాన్ని శ్రీ కెన్నెడీకి అందజేసి, ఒప్పించడానికి ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో, మాలి అధ్యక్షుడు మోడిబోకీటా అమెరికాకు రావడం పాఠకులకు విదితమే. వారికి ఎడ్వర్డ్స్ విమానాశ్రయంలో శ్రీ కెన్నెడీ ప్రభుత్వ మర్యాదలతో స్వాగత మిచ్చాడు.

విమానాశ్రయంలో స్వాగత మిచ్చిన సందర్భంలో శ్రీ కెన్నెడీ ప్రసంగిస్తూ, అమెరికా ప్రజలు శాంతిని గాఢంగా కోరుతున్నారన్నాడు. శ్రీ సుకర్నో అమెరికాకు రావడం నాలుగవ మారని, ఆయనా మాలి అధ్యక్షుడు శ్రీ కీతా అమెరికాకు రావడంవల్ల ఇతోధికంగా అమెరికాను, అమెరికా ప్రజలను తెలుసుకొనడానికి అవకాశ మిస్తుంటని అన్నాడు. వీరిద్దరు తటస్థ రాజ్యాల సమావేశానికి ప్రతినిధులుగా వచ్చినందున వారికి స్వాగత మివ్వడానికి చాల సంతోషిస్తున్నానన్నాడు.

వీరిద్దరితో శ్రీ కెన్నెడీ మొదటి చర్చ 50 నిమిషాలపాటు జరిగింది. అధికార ప్రకటనేమీ జరుగలేదు. తర్వాత ముగ్గురు అధ్యక్షులూ రేపు రాత్రి అధ్యక్ష భవనంలో విందులో కలుసుకుంటారు.

ఈ ఇద్దరు అధ్యక్షులూ నేడు అధ్యక్ష భవనంనుంచి ఎవరికీ తెలియకుండా వెళ్లిపోదలచే అతిథులు మామూలుగా వాడే పక్కదారి ...

... ఫిలిప్ టాల్‌బోట్ పాల్గొన్నారు.

సుకర్నో, కీతా ఈ నెల 19 వ తేదీన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చకు వచ్చే విషయాలను గురించి సమితి ప్రతినిధులతో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

శ్రీ కెన్నెడీ బెల్‌గ్రేడ్ ప్రతినిధులు చెప్పిన విషయాలను మర్యాదగా విని, కృశ్చేవ్ బెర్లిన్ పథకానికి పాశ్చాత్య రాజ్యాలు ఎందుకు ప్రతిఘటిస్తున్నదీ కచ్చితంగా చెబుతారని అమెరికా అధికారులు అంటున్నారు.

(1) కృశ్చేవ్ చెప్పిన షరతుల ప్రకారం సంప్రతింపులు సఫలం కావడానికి ఆధారమేమీలేదని, (2) కృశ్చేవ్ షరతులు పాశ్చాత్య రాజ్యాలకు బెర్లిన్‌పై గల అధికారాన్ని, తర్వాత పశ్చిమ బెర్లిన్ స్వాతంత్ర్యానికి గల హామీని కూడా వదలుకోడం సంభవిస్తుందని, (3) సోవియట్ అణ్వస్త్రాలతో బెదరిస్తుండగా, పాశ్చాత్య దేశాల ఒప్పుదలతో శాంతి చాలా కాలం వుండదని కెన్నెడీ వీరిద్దరికీ తెలియజేయగలడని తెలుస్తున్నది.

అంతేకాక, పశ్చిమ బెర్లిన్ స్వాతంత్ర్యం విషయమై హామీలను గురించి సంప్రతించడానికి కింది స్థాయిలో అవకాశం కలిగేవరకు, రష్యాతో అగ్రనాయక సమావేశం జరుపడానికి తాను ఇష్టపడనని కూడా తెలియజేస్తాడట.

ఎగుమతుల ఆదాయాలపై పన్ను మాఫీ చేస్తారా?

ప్రభుత్వ ఆలోచన: ఎగుమతుల నిర్బంధంపట్ల కొందరి వైముఖ్యం

ఢిల్లీ, సెప్టెంబరు 13—ఎగుమతుల ద్వారా లభించే ఆదాయంపై రాబడిపన్నును మినహాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, ఇటువంటి పథకం జపాన్ వగైరా దేశాలలో అమలులో ఉన్నదనీ, దీనిని గురించి ఆర్థికశాఖ ఉద్యోగి శ్రీ కె. ఎస్. సుందరరాజన్ నాయకత్వాన ఒక సంఘం పరిశీలనలు జరుపుతున్నదనీ కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి, ఎగుమతుల అభివృద్ధి సలహా మండలిలో చెప్పారు. అయితే ఎగుమతులను నిర్బంధంగా చేయించడానికి ఒక శాసనం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి చేసిన ప్రకటన వ్యాపారులకు కొందరికి ఆందోళన కలిగించింది.

నిర్బంధం చేయడం సమంజసంకాదని భారత వాణిజ్య పరిశ్రమల మండలి సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ శ్రేయాన్స్ ప్రసాద్ జైన్, శ్రీ బి. పి. సింగ్‌రాయ్ వాదించారు. శ్రీ రాంనాథ్ పొద్దార్, శ్రీ ...

శ్రీ నెవిల్‌వాడియా:—ప్రస్తుతం వస్త్ర ఉత్పత్తి విలువలో 66 2/3 శాతంవరకూ విదేశోత్పత్తి దిగుమతి చేసుకొంటున్నారు. ఈ దిగుమతి మొత్తాన్ని పెంచి, మిల్లులు ఆ మేరకు వృద్ధి చేసుకొనడానికి లైసెన్సులు ఇస్తే, దాదాపు 6 కోట్ల విదేశద్రవ్యం లభించే ఆవకాశం ఏర్పడుతుంది. బిల్ మార్కెటింగ్ పథకం ప్రకారం పని జరిపేబ్యాంకులకు రిజర్వుబ్యాంకు వారు తమ మువరాలిచ్చి, బ్యాంకుల పరపతిని పెంచాలి. మనదేశంలో వస్తువులను కొనే విదేశీయులకు ఎక్సైజు సుంకం అమ్మకంపన్ను మినహాయింపు చేయాలి.

శ్రీ వెంగుపూడి రామకృష్ణ:—ఎగుమతులకు ఉపకరించే చిన్న పరిశ్రమలను హెచ్చుగా స్థాపింపజేయాలి. చిన్నచిన్న ఉక్కు కర్మాగారాలను నెలకొల్పవీయవచ్చు. ఉక్కుకు ఎగుమతి అవకాశాలు బాగా ఉన్నాయి. ...

... ప్రభుత్వం పరిశీలిస్తోంది. ... బాగా ఎగుమతి చేయాలనే అంశాన్ని కూడా, స్థానికధరలు విపరీతంగా మారిపోకుండా ఉండేటట్లు సాగించాలి" ఈ విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.'

శ్రీ ఆర్. జి. సరాయా, శ్రీ జహంగీర్ పటేల్, ఈ ఏడాది బెంగాల్ దేశవాళీ బాగా పండిందికాబట్టి 150 వేల బేళ్ళు ఎగుమతికి అనుమతించాలని సూచించారు కానీ, దీనికి ప్రభుత్వ ప్రతినిధులు ఎవ్వరూ సమాధానం చెప్పలేదు.

డిసెంబర్‌లో ఆసియా ఆఫ్రికా ఆర్థిక మహాసభను భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యవారు జరుపుతున్నారనీ, ఈ ప్రాంతాలకు ఎగుమతులను పెంచే విషయం అప్పుడు బాగా ఆలోచించుకోవచ్చునని శ్రీ జైన్ అన్నారు.

శ్రీ సి. హెచ్. కాంబెల్ (కలకత్తా) ఇట్లా ప్రసంగించారు:—యూరప్ సమష్టి విపణి ప్రాంతంలో ఆర్థికాభివృద్ధి బాగా జరుగుతున్నది. అక్కడికి ఎగుమతి చేయడం లాభకరం. సమష్టి విపణి ప్రాంత జనాభా 18 కోట్లు—కాని ఇక్కడినుంచి 380 లక్షల పౌనుల టీ మాత్రమే ఎగుమతి అవుతున్నది. బ్రిటన్ జనాభా 520 లక్షలైనా అక్కడికి 52 కోట్ల పౌనుల టీని ఎగుమతి చేస్తున్నాము. సమష్టి విపణితో చేరుతున్న బ్రిటన్, ఈ దేశానికి నష్టం వాటిల్లకుండా కొన్ని హామీలు సౌకర్యాలు ఇవ్వాలి. హాంకాంగ్ వగైరా బ్రిటన్ స్థావరాలు వస్త్రాలలో, టీలో భారతదేశంతో పోటీ పడి హెచ్చు సౌకర్యాలనుపొంది, భారతదేశంపైన దెబ్బ తీయకుండా చూసుకోవాలి. ప్రభుత్వ ఆర్థిక కార్మిక విధానాలు సహాయకారులుగా ఉంటే, ధరలను తగ్గించవచ్చు. టీపైన ఎగుమతి సుంకం తగ్గించాలి. వేరుశనగపిండి ఎగుమతులు క్రమంగా సాగడంలేదు. పైగా వేరుశనగ ఎగుమతికి కోటా పద్ధతి అనవసరం. వేరుశనగపిండికి కోటా లేకుండా చేయాలి— లేక పెంచిన కోటాలను ప్రకటించాలి.

... కల్పిస్తున్నది. భారతప్రభుత్వం కూడా తగు సౌకర్యాలు కల్పించాలి.

శ్రీ ఏ. ఆర్. భట్:—బాక్సైట్ ఖనిజాన్ని అన్ని రేవులనుంచి ఎగుమతి చేయనీయాలి. కొలాబా జిల్లాలోని బాక్సైట్ ఖనిజం నిలవ ఉండిపోతున్నది. ఒక్క సౌరాష్ట్ర రేవులనుంచి మాత్రమే ఎగుమతి చేయాలనడం కూడదు.

శ్రీ ఏ. కె. భట్టాచార్య:—ఇంజనీరింగ్ పరిశ్రమలకు సరిగా ఉక్కు ఇనుము సరఫరా కాక, ఎగుమతికి కావలసినంత ఉత్పత్తి జరగడంలేదు. దుక్క ఇనుము, ఉక్కు ధరలను తగ్గించాలి. వీలైతే ఎక్సైజు సుంకం, అమ్మకపు పన్ను తగ్గించాలి.

శ్రీ ఎం. ఎస్. పి. రాజా:—అమెరికాకు కాఫీ ఎగుమతిని హెచ్చు చేయవచ్చు. అంతర్జాతీయ కాఫీ ఒడంబడికలో భారత ప్రభుత్వం కూడా చేరాలి— ప్రస్తుతం ఈ ఒడంబడిక క్రిందనే కాఫీ ధరలు అదుపు అవుతున్నాయి.

శ్రీయుతులు ఆర్. ఎం. గాంధీ, వై. ఎ. ఫజల్‌భాయ్, పి. కె. ఎస్. ముదలియార్, జి. ఎల్. బన్సల్, ఇ. ఎస్. కృష్ణమూర్తి, పి. టి. తామసీకే, జి. అహమద్, ఎం. జి. రూంగ్టా, ఎస్. ఎల్. కారా, యు. పి. పటేల్, జైదేవ్, శ్రీమతి సుమతి మొరార్జీ కూడా మాట్లాడారు.

పట్టణాల అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

హైదరాబాదు, సెప్టెంబరు 13—రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలను నిర్ణీత విధానంలో అభివృద్ధి చేయటానికి ఒక బృహత్తర ప్రణాళికను అమలు జరపడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియజేశారు.

హైదరాబాద్‌లోని చీఫ్ టౌన్ ప్లానింగ్ ఉద్యోగి కార్యాలయ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇట్లా అన్నారు:—పట్టణ అభివృద్ధి ప్రణాళికలు ఇదివరకు హైదరాబాదు, సికింద్రాబాదు, గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ పట్టణాలకు రూపొందించటం జరిగింది. పై పట్టణాలలో కొత్తగా నిర్మించబోయే భవనాల విషయం చాలా శ్రద్ధతో పరిశీలించి అనుమతించటం జరుగుతుంది. ఇవికాకుండా రాజధాని నగరంలో అక్రమంగా రోడ్లను, ఇతర బహిరంగ స్థలాలను ఆక్రమించుకోకుండా ప్రతి పౌరుడు చాలా శ్రద్ధ తీసుకోవాలి.

భవిష్యత్తులో పట్టణాల అభివృద్ధి విషయమై చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. నివాస ప్రాంతాలకు, పారిశ్రామిక ప్రాంతాలకు హెచ్చు తేడా వుంది. కొన్ని సందర్భాలలో నివాస ప్రాంతాలలో పరిశ్రమల స్థాపన జరగటం తటస్థించింది.

ఇవికాకుండా మురికిపేటల అభివృద్ధికి ...

హిందువుల మహాసభ: జనసంఘ వైముఖ్యం

ఇతర పక్షాలతో పొత్తులేదట: జగన్నాథరావు జోషి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 13—ఢిల్లీలో ఏర్పాటుచేయ తల పెట్టిన హిందువుల మహాసభకు జనసంఘం వ్యతిరేకిస్తున్నదనీ, ఇతర రాజకీయ పక్షాలతో ఎన్నికల పొత్తు కుదుర్చుకో దలచలేదనీ భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి అన్నారు.

ఒక్క ఉత్తరప్రదేశ్‌లో మాత్రం ఇతర రాజకీయ పక్షాలవారు, తమ పార్టీ టికెట్లు ...

పురపాలక సంఘాలకు ఆల్డర్‌మన్‌లు

మాంత్రికుని చావు మర్మం

మద్రాసు, సెప్టెంబరు 10—ఇక్కడ జనహౌస్‌కు సమీపాన నీలంబాక దర్గా ప్రాంతానికి చెందిన చోటీ సాహెబు (40 యేండ్లు) నిన్న రాత్రి అతి రహస్యమైన పరిస్థితుల్లో చనిపోయినట్లు తెలుస్తోంది. మాంత్రికుడైన యీ చోటీ సాహెబు యింకా కొందరితో కలిసి దుష్టగ్రహాలను ఆరాధించి అనుగ్రహాన్ని సంపాదించే నిమిత్తం నిన్న రాత్రి 10 గంటల తర్వాత సముద్ర తీరానికి వెళ్లారట. ఆ శవాన్ని పోలీసులు యీ ఉదయం జనరల్ ఆసుపత్రి శవగృహానికి పంపి, దర్యాప్తు చేస్తున్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపాలిటీలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను, బాపట్ల మునిసిపలు కమీషనరుగారిచే గాని వారిచే అధికారము పొందిన వారిచేగాని బాపట్ల మునిసిపలు ఆఫీసు వద్ద ది. 19—9—61 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు సీలువేసిన టెండరులు తీసుకొనబడును. మిగతా వివరములు మునిసిపలు ఆఫీసుకు వ్రాసిగాని లేదా ఆఫీసు పనిచేయు కాలమందు స్వయముగా వచ్చిగాని తెలుసుకొనవచ్చును.

1. తక్కువ జీతమువచ్చు ఉద్యోగుల గృహవసతి స్కీముక్రింద 1 వ బ్లాకు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు. 12,000
ముందుగా చెల్లించవలసిన డిపాజిటు రు. 300
2. డిటో— 2 వ బ్లాకు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు. 12,000
ముందుగా చెల్లించవలసిన డిపాజిటు రు. 300
3. డిటో —3 వ బ్లాకు కట్టుట
ఎస్టిమేటు మొత్తం రు. 12,000
ముందుగా చెల్లించవలసిన డిపాజిటు రు. 300
4. డిటో —4 వ బ్లాకు కట్టుట
ఎస్టిమేటు మొత్తం రు. 12,000
ముందుగా చెల్లించవలసిన డిపాజిటు రు. 300

ఎస్. శీతారామయ్య, కమీషనరు.

టెండరు నోటీసు

ఒకసారి వాడిన పంచదార గోనె సంచులు (ఏట్సేల్స్)32,000 కొనుటకు సీల్డు టెండర్లు ప్యారీ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్నము వారికి 16—9—1961 తేదీ లోగా చేరవలయును. ...

వేలం నోటీసు

పాత మోటార్ బండ్లు, సైకిల్సు, టైప్ రైటర్లు, 25—9—61 సోమవారం సాయంత్రం 3 గం. లకు, అనకాపల్లి కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ తుమ్మపాల ఆవరణలో వేలం వేయబడును. పాట పెట్టదలచినవారు రు. 1,000— డిపాజిటు చేసి వేలం సమయంలో తెలుపబడు నియమ నిబంధనలకు లోబడి వుండవలెను.

వి. వి. రమణ, సెక్రటరీ,
అనకాపల్లి కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్,
తుమ్మపాల.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

బాలికల హాస్టలులో వంటవారి రూముకు ఆనుకుని స్నానపుల గది, మరుగుదొడ్డి నిర్మించడానికి (2) న్యూ గరల్సు హాస్టలులో లేడీవార్డను వంటవారు వున్న భాగాలకు శానిటరీ ఫిట్టింగులు, వాటర్ లైనులు, డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేయడానికి, సీల్డు టెండర్లు, 25—9—61 సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుచే కోరబడుతున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 4— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)

నోటిఫికేషన్

REGISTRAR, HIGH COURT OF ANDHRA PRADESH and Secretary for the conduct of Elections for the First Bar Council under Rule 35(2) of the Bar Council (First Constitution) Rules 1961.

టెండరు

రామచంద్రపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

యలమర్రు పంచాయతీ

బహిరంగ వేలం

ప్రకటన

ఏజెంట్లు కావలెను

ఉబ్బసం మందు

Manager,
Shri Mahatma Sidh Baba Ashram,
P.O. Chitrakot, U.P.

ఏజంట్లు కావలెను

NATHAN & Co. Tiruchirapalli-8.

EDUCATIONAL

A. T. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —13

సవరన్ 8 గ్రాములు	97—00
పాట్నా బంగారు 10 గ్రామ. లు	127—00
మూసా బంగారం 10 గ్రామ. లు	125—00
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—00
విల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కొరమాండల్ మేలురకం నరకు రు.	81–50
మధ్యరకం రూ.	78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (మంకంతోసహా) రెడీ రు.	191—40
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు నరకు మద్రాసు వద్ద రు.	355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా వస్తుతో సహా) క్వీలన్ రు.	42/00
రాజా అంబు రు.	41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్పెలర్ రకం రు.	30/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 13—

వెండి రెడీ	203/20
వాయిదా	203/50
బంగారం రెడీ	124/75
వాయిదా	124/85
సవరను	95/50

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు మార్చి	162—37
అవిసె గింజలు (సెప్టెంబరు) మార్చి	36—12
వేరుసెనగ జనవరి	204—50
ప్రత్తి గింజలు	90—25
వేరుసెనగ రెడీ	43—50
అవిసెగింజలు రెడీ	39—25
అవిసె నూనె రెడీ	17—90
ఆముదం నూనె	33—37
వేరుసెనగ నూనె రెడీ	19—75
తగరం సెప్టెంబర్	170—25
మొగలాయిజరిల్లా మార్చి	607—00

న్యూయార్కు ప్రత్తి ధర

(అక్టోబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ —12

నేటి ప్రారంభ ధర	34—77
నేటి ముగింపు ధర	34—73

బిట్రగుంట స్టేషన్‌లో ఉద్యోగుల తనిఖీ

బిట్రగుంట, సెప్టెంబరు 12— దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు తదితర ఉద్యోగవర్గం బిట్రగుంట లోకో షెడ్ ప్లాటుఫారాల వగైరాలను తనిఖీ చేయడానికై ప్రత్యేక రైలులో విచ్చేశారు.

ప్లాటుఫారంలో రైల్వేశాఖ శాకాహార భోజన ఫలహారశాలలనూ, కంట్రాక్టరు శ్రీ బాలాజీ సింగ్ నడుపుతున్న ఫలహారశాలనూ డిప్యూటీ కమర్షియల్ సూపరింటెండెంటు, డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు పరిశీలించారు. శ్రీ బాలాజీసింగ్ శాఖాహారశాలను ఆదర్శప్రాయంగా ఆరోగ్య పద్ధతులతో నడుపుతున్నందుకు ప్రశంసించారు.

కాణిపాకంలో వినాయకోత్సవాలు

... వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. సెప్టెంబరు 25 వరకూ జరుగుతాయి. ఆలయంలో ధ్వజస్తంభ స్థాపనకు చిత్తూరు భక్తులు వాగ్దానం చేసినారని తెలిసింది.

సెప్టెంబరు 20న రథోత్సవం, సెప్టెంబరు 23 న పుష్పపల్లకి ఉత్సవం, సెప్టెంబరు 24 న తెప్పోత్సవం జరుగుతాయి.

పారిశ్రామిక రంగంలో యాంత్రీకరణ విధానాలు

నిరుద్యోగానికి దారితీయవని శ్రీ బిలిమోరియా వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12—

పారిశ్రామిక రంగంలో ప్రవేశపెడుతున్న యాంత్రీకరణ విధానాల ఉత్పత్తి ఉద్యమాలవల్ల నిరుద్యోగం ఏర్పడగలదని, కార్మిక శక్తిని పూర్తిగా వినియోగించుకోటమే ఈ విధానాల లక్ష్యమని 'టస్కో' ప్రతినిధి శ్రీ ఆర్. పి. బిలిమోరియా అన్నారు.

శ్రీ బిలిమోరియా 'టస్కో' సంస్థ ప్రధాన కార్మిక సంక్షేమ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. పరిశ్రమల నిర్వహణ విధానాలను పరిశీలించేందుకై వారు ప్రస్తుతం ఆసియా దేశాలలో పర్యటిస్తున్నారు. భారతదేశంలో ...

పోచంపాడు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ హామీ

రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని శ్రీ వావిలాల విజ్ఞప్తి

... గులాటీ సంఘ నివేదిక అందినంతవరకూ కృష్ణా, గోదావరీ నదీజలాల సమస్యను పరిష్కరించకుండా అట్లాగే వుంచుతామని ఇటీవల కేంద్రమంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తెలియజేశారనీ, ఈ ప్రాజెక్టుకు 1951 ఒడంబడిక తగాదాకు ఏలాటి సంబంధం లేదనీ వారన్నారు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల స్థాపన

రూ. 2950 వేలు మంజూరు

బస్సు సర్వీసుల్లో ప్రావిడెంటుఫండు

హైకోర్టు రిట్ దాఖలు

పశువుల భీమాకు ఆంధ్రలో ప్రయత్నం

మద్రాసు, సెప్టెంబరు 12—పశువుల భీమా విధానానికి ఆంధ్ర, మద్రాసు, పంజాబు రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పథకాన్ని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భీమా ప్రకారం పశువు చనిపోతే మాత్రమే భీమా మొత్తం ఇయ్యగలరని తెలుస్తోంది.

త్రాగు నీటి బావుల స్థల నిర్ణయాలు

ఆరోగ్య శాఖకు అధికారం

హైదరాబాదు, సెప్టెంబరు 13—రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్యక్రమాల క్రింద బావులు త్రవ్వటానికి ఇకనుంచీ రాష్ట్ర ఆరోగ్యశాఖకు స్థల నిర్ణయించేసే అధికారాలు బదిలీ చేశారు. ఇతర సాంఘికాభివృద్ధి కార్యక్రమాలన్నీ సంక్షేమ శాఖవారే చూచుకొంటారు. గిరిజన ప్రాంతాలలో శిక్షణ పొందని ఉపాధ్యాయులను ఉద్యోగంనుండి తీసివేయరాదని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఆంధ్రప్రాంతంవలె రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలన్నీ తెలంగాణాలో కూడా సంక్షేమ శాఖ డైరెక్టరు ఆధ్వర్యంలో జరుగుతవి.

హిందీ 'రాష్ట్రభాష' 'ప్రవీణ' పరీక్షలు

మద్రాసు, సెప్టెంబరు 12—హిందీ 'రాష్ట్రభాష', 'ప్రవీణ' పరీక్షలు 1961 నవంబరు 25, 26, 27 తేదీలలో ఈ క్రింది కేంద్రాలలో జరుగుతాయి. ...

చేనేత పరిశ్రమకు నీరెలు ధోవతుల ప్రత్యేకింపు

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని శ్రీ కోటయ్య విజ్ఞప్తి

రాష్ట్రంలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషనులు

... రిజిస్టరు చేశారు. శ్రీ యన్. ఎం. నిజాం ఆలీ అధ్యక్షుడు, శ్రీ కె. మహబూబ్ సాహెబ్ కార్యదర్శి.

అనంతపురం జిల్లా లారీడ్రైవర్లు, క్లీనర్ల సంఘాన్ని కార్మిక చట్టం క్రింద రిజిస్టరు చేశారు. డాక్టర్ ఎ. శ్రీనివాసులు అధ్యక్షులు శ్రీ టి. అబ్దుల్‌ఖాదర్ కార్యదర్శి.

గరీబ్....

పాలలో పాళ్లు సరిగా ఉండాలంటే—



ఇది మంచిపాలు కాదు— దీనిలో చాలా భాగం నీరు
ప్రతి పాలవాడూ కొంచెం నీరు కలుపుతాడు
ఖరీదు ఎట్లాఉన్నా— కల్తీలేని పాలు కావాలి
కల్తీలేని పాలు కావాలంటే ఇదొక్కటే మార్గం



SOLVENT EXTRACTION PLANTS

తవుడు, వేరుశనగపిండి, 10, 25, 50 టన్నుల పరిమితి గల సాల్వెంటు ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్సును రైస్ అండ్ ఆయిలు మిల్లులకు వీలుగా తయారుచేయుదుము. మరియు సీలు టాంకులు, షెడ్లకు, గొడౌన్లకు, ట్రస్సులు; అందమయిన గేట్లు, గ్రిల్సు తయారుచేయుదుము.

వివరములకు : ఫోన్ 1158

STANDARD STEEL PRODUCTS
Engineers & Contractors,
Governorpet, VIJAYAWADA - 2.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City.

ఫార్వర్డు కంట్రాక్టుల రెగ్యులేషను, కంట్రోలు అసోసియేషనుల రిజిస్ట్రేషను

... 1952 ఫార్వర్డు కంట్రాక్ట్సు (రెగ్యులేషన్) యాక్టు 14 వ సెక్షన్ క్రింద 1960 ...

ఫార్వర్డు మార్కెట్సు కమిషనుచే ప్రకటింపబడినది

DA-45(1)/61.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే

కేమిల్ బ్రాండ్ వాడండి

అదికల్తీలేనిది

చంద్రికా సబ్బు

(ఔషధికృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అందుకే ఒళ్ళాన్ని మురుగుగుంటి నానా రంగులు, ఎన్నిమా, చుంటూ, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులుండే కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికవలెనే చర్మమునకింది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేయువారు: —

ఎస్. వి. బ్రోదర్స్ జరింజలకూత-కేరళస్టేట్

ఇండియాకు విదేశాల సహాయం

ఉదార వాణిజ్య విధానాలద్వారా పెంచాలని శ్రీ అయ్యంగార్ విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 13— "అభివృద్ధి పొందిఉన్న పాశ్చాత్య దేశాలు భారతదేశానికి నిజంగా సహాయం చేయాలంటే తాము ఇయ్యదలచిన ఆర్థిక సహాయాలకు తోడుగా భారతీయ పక్షుత్రయంలో ఉదార వాణిజ్య విధానాలను కూడా అవలంబించటం వాంఛనీయం" అని రిజర్వ్ బ్యాంకు గవర్నర్- శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఇచట అంతర్జాతీయ పారిశ్రామిక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

స్టాన్‌ఫర్డ్ పరిశోధక సంస్థ, అమెరికా జాతీయ పారిశ్రామిక సంస్థలు ఏర్పరచిన ఈ సమావేశంలో శ్రీ అయ్యంగారు నేను ప్రసంగించారు. రిజర్వ్ బ్యాంకు గవర్నరు ఇంకా ఇలా అన్నారు:

"ఈ నాడు విదేశాల బజారులలో, పరిశ్రమ, భూమి, ధరల చొకవటం వల్ల మాత్రమే దేశాల ఎగుమతులు వెల్లగలవని భారతదేశం గ్రహించే ఉన్నది. తదనుగుణంగా తమ ఎగుమతుల విధానంలోనూ కావలసిన మార్పులు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నది. కాని అంతరిదన్నా తర్వాత ఈ ప్రపంచ వ్యాపారంలో ప్రవేశించిన దేశం గనుక, వివిధ రకాల తయారీ సరుకులను నాణ్యం నిలుపుకొంటూ ఎగుమతి వ్యాపారం పెంచుకోవటం భారతదేశానికి కొంత కష్టసాధ్యం కావచ్చు. అందుచేత పారిశ్రామికంగా అభివృద్ధి పొందిఉన్న దేశాలు భారతీయ వాణిజ్యానికి దోహదంగా కొంత తమ విధానాలను ఉదార మొనర్చుకోవలసి ఉంటుంది" అన్నారు.

తృతీయ ప్రణాళిక

భారతదేశం తలపెట్టిన తృతీయ పంచ వర్ష ప్రణాళిక విజయవంతం కావాలంటే విదేశాలనుండి మిత్రరాజ్యంవల్ల, అంతర్జాతీయ నిధులనుండి, ప్రైవేటు ఎగుమతి సంస్థల ద్వారానూ మొత్తం 3200 కోట్ల డాలర్ల సహాయం ఆవశ్యకమవుతుందని శ్రీ అయ్యంగార్ వివరించారు. విదేశీ ప్రైవేటు పెట్టుబడుల పెట్టుబడి కూడా ఇంటుకు తోడ్పడేందుకు భారతదేశంలో అపార అవకాశం ఉంటుందని, ప్రభుత్వం వీరి ప్రోత్సాహానికై మన్నుతలో ఎన్నో సౌకర్యాలు చూపుతున్నదనీ శ్రీ అయ్యంగార్ తెలిపారు.

ఈనాడు ఎక్కువ అప్పుల భారంతో నలుగిన ఉన్నట్లు కనపడ్డా, ఉత్పత్తి అవకాశం ఉపయోగంగా ఉండటం వల్ల భారతదేశం కొద్ది కాలంలోనే పూర్తిగా తేరుకో గలదనీ, అందుకనే కొద్ది సహాయంతో దీర్ఘకాల బుణాలు దేశానికి సమకూడితే కాగలవనీ, అవసరమనీ అన్నారు.

భారతదేశంలో అతి వేదరికంలోవారిని కూడా సదాశిక లక్ష్యంతో పెట్టుబడిభారం తగ్గుల్లానే ఉన్నదనీ, అంతరంగికంగా ప్రణాళిక నిజయానికి పాధ్యమైనంత ఎక్కువగానూ అర్థబలం, అంగబలం సేకరించడం జరుగుతున్నదనీ తెల్పారు.

భారత ప్రభుత్వం మిశ్రమ ఆర్థిక విధానం ఎన్నుకోవటంలో సాంఘికాభివృద్ధికి కావలసిన పారిశ్రామిక రంగంలో పెట్టుబడి అంతా ప్రైవేటు వ్యక్తిరంగంనుండి కూడ లభిస్తున్నా, ప్రభుత్వ రంగం, ప్రైవేటు రంగం ఒకదాని కొకటి దోహదకారులు కాగల విధానంలో పథకాలు ఏర్పరచు కొన్నట్లు వివరించారు. ప్రభుత్వ రంగం ఎక్కువ పెట్టుబడి పెడుతున్నా, చేతి అర్థిక నైపుణ్యం పుంజుకొని నిర్వహించే వ్యవహారంలో ప్రభుత్వ ఉద్యోగుల అధికారం చాలవరకు తగ్గించుకొని ఉంటామన్నారు. దేశంలో కావలసిన ఉత్పత్తిపై ప్రభుత్వ అధికారం ఇటీవలి పదకొండు సాళ్ళకు మించలేదన్నారు. మూడవ ప్రణాళిక అంతానికి చూచుకొన్నా, ప్రభుత్వ నిర్వహణ ఇటీవలి పాతిక సాళ్ళకు మించదని వివరించారు.

నూనె పరిశోధనలకు రు. 4 కోట్లు అప్పు

ఫ్రాన్సుతో భారత ప్రభుత్వ ఒడంబడిక

ఢిల్లీ, సెప్టెంబరు 13—రాజస్థాన్ జైసల్మేర్ ప్రాంతంలో నూనె పరిశోధనలు సాగించడానికి ప్రభుత్వ నూనె సంస్థ ఫ్రాన్సుతో ఒడంబడికపై నేడు సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం ఫ్రెంచి ప్రభుత్వం వారికు కోట్ల రూపాయలు నూనె గనుల పరిశోధన ఖర్చుంతకై అప్పుగా విదేశీమారకం సమకూర్చ చేస్తుంది. ప్రస్తుతంలోని కష్ణజిష్ణాలా అన్ని భారత ప్రభుత్వ నూనె సంస్థయే భరించాలి. పారిస్‌పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్‌లో భారతీయులకు కూడా ఈ ఒడంబడిక ప్రకారం అంతచేస్తారు.

సమగ్రమైన పార్శిల్ సర్వీసు

శ్రీ గోవిందన్ ఇలా అంటారు: సదరన్ రోడ్‌వేస్ కేవలం పార్శిళ్లను చేరవేయడమే, వారు సమగ్రమైన ట్రాన్స్‌పోర్ట్ ఎర్పాటును నిర్వహిస్తున్నారనీ నాకు తెలుసు. వారిస్టాన్ యేపి, వారు చేసే పనియేమి శ్రద్ధగా వుండుంది అందుచేతనే రేడియో సెట్లనుకూడా వారిచారానే నేను రవాణా చేస్తాను."



సమగ్రమైన సర్వీసు అంటే:

- సదుపాయం ఎత్తి, దించడంలో పూర్తిగా శిక్షణపొందిన సిబ్బంది
- స్టేషన్ నుంచి బయలుదేరేముందు ప్రతి లారీకి తాళాలు వేయడం
- ప్రతి లారీని సురక్షితమైన మార్గాన, ఒకే స్పీడులో నడపడం
- ప్రైమ్ ప్రకారం ప్రతిలారీ నడిచేటట్లు చూడడం
- మీ సరుకులు భద్రంగా అయ్యేవరకు సురక్షితంగా వుంచడానికి 348 కేంద్రాలలో ఎర్తిగా అన్నాదం కలిగివున్న గిడ్డంగులు
- మీకు కావలసినపుడు ఒక లారీని పూర్తిగా వినియోగించుకొనే సౌకర్యం

ఏనజిడ్డను తెలుసుకొనివెళ్లడంత క్షాగ్రత్త మీ పార్శిల్‌ను రవాణా చేయగలము.

మా సరుకును రోడ్డు మార్గాన రవాణా చేయండి

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

మధుర

PDS-SA / TE



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

Regd. No. A-4

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 253 ★ విజయవాడ 14-9-1961 గురువారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు

అధ్యాపక యంత్రం

లండన్, సెప్టెంబర్ 13:—బ్రిటిష్ శాస్త్రజ్ఞులు ఒక విచిత్ర యంత్రాన్ని తయారుచేశారు. విద్యార్థి అడుగుజాడల్లో నడుస్తూ ఈ యంత్రంలో ఒకదానిపై ఒక మీటు నొక్కితే సరిగ్గా సమాధానమూ, అది ఎందువల్ల సరిగ్గాను సమాధానమో ఈ యంత్రాన్నుంచి వివరంగా వస్తాయి. మామూలు తెలివితేటలుగల విద్యార్థులకు బోధించేటందుకు ఈ యంత్రం ఉపయోగపడుతుందని దీనిని కనిపెట్టిన వారన్నారు.

కటంగ రాజధానినుంచి ప్రెసిడెంట్ మోయిసే షోంబీ పలాయనం

నగరం వీధులలో సమితి సైనికులకు, కాటంగా బలాలకు మధ్య తీవ్ర పోరాటం

కాటంగా ప్రత్యేక ప్రతిపత్తి ముగిసినట్టేనని సమితి ప్రధానప్రతినిధి డాక్టర్ ఓబ్రియన్ ప్రకటన

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబర్ 13:—కాటంగా రాజధాని ఎలిజబెత్‌విల్లి నగర వీధులలో కాటంగా బలాలకు సమితి సైన్యాలకు మధ్య నేటి ఉదయంనుంచి తీవ్ర పోరాటం జరుగుతోంది.

రాజధాని నుంచి ప్రెసిడెంట్ షోంబీ పారిపోయారు. సమితి సైన్యాలు కాటంగా ఆరిక, విదేశాంగ మంత్రులను అరెస్టు చేశాయి. "ఇక కాటంగా ఎత్యేక ప్రతిపత్తి ముగిసినట్లే. ఇప్పుడు అది కేంద్ర ప్రభుత్వం లియోపాల్డ్‌విల్లి నుంచే పరిపాలించ గల రాష్ట్రం" అని సమితి ప్రతినిధి డాక్టర్ ఓబ్రియన్ ప్రకటించారు.

"ఆదినుంచి సమితి వాతో అబద్దాలు చెబుతూనే వుంది" అని శ్రీ షోంబీ రాయబార వికేంద్రీకరణ ఏ పద్ధతులపై జరిగినదీ మూడవపక్షానికి తెలియజేసేందుకు తిరస్కరించారు.

భారతీయ సైన్యానికి చెందిన గూర్కా పటాలాలు వచ్చి పోస్టు ఆఫీసును ఆక్రమించుకున్నాయి.

అత్యాధునిక పోరాయుధ కవచ శకటాలు, జీప్ కార్లు గూర్కాలకు అదనపు సహాయం గాని వచ్చాయి.

స్థానికంగా వార్తా సౌకర్యాలు నిలిచిపోయాయి. అంతర్జాతీయ టెలిఫోన్ సౌకర్యాలుకూడా విచ్ఛిన్నమైనాయి.

రెండుగంటలపేపు సాగించిన పోరాటంలో భారతీయ సైనికులు పోస్ట్ ఆఫీసును ముట్టడించినపుడు ఉభయపక్షాలవారు అధికంగా నష్టపడ్డారు.

నగరం పశ్చిమ భాగంలో యిప్పటికీ పోరు సాగుతూ వుంది.

ఆర్థిక విదేశాంగమంత్రుల అరెస్టులు

సమితి సైన్యాలు కాటంగా ఆర్థిక మంత్రిని, విదేశాంగ మంత్రిని అరెస్టు చేశారు.

"తాము నా మంత్రులలో ముగ్గురిని అరెస్టు చేస్తున్నామనీ, నన్ను లియోపాల్డ్‌విల్లికి గొనిపోగోరుతున్నామనీ సమితి అధికారులు నాతో నేటి ఉదయం చెప్పారు. నిన్న రాత్రే కాటంగా సైన్యాలను నిరస్త్రం చెయ్యడం కోసమని ప్రభుత్వానికి

(మిగతా 2 వ పేజీలో)

సెలవు

వినాయకచవితి కారణంగా సెప్టెంబర్ 14 గురువారం మా కార్యాలయానికి సెలవు. సెప్టెంబర్ 15 వ తేదీ 'ఆంధ్ర ప్రభ' వెలువడదు. పునర్దర్శనం సెప్టెంబర్ 16 వ తేదీ శనివారం.

—మేనేజరు.

కరువుభత్యం లీనీకరణ:

సెప్టెంబరులోనే ప్రభుత్వ ప్రకటన

—శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(మన విలేకరి) హైదరాబాద్, సెప్టెంబరు 13:—కరువు భత్యాన్ని బేసిక్ వేతనంతో కలిపివేసినా తత్ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల సద్ధతిని సవరిస్తూ ప్రభుత్వం సెప్టెంబరు మాసాంతంలోగా ఒక ప్రకటన చేయగలదని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వం చేసే నిర్ణయం స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడ వర్తిస్తుందని ఆయన విలేకరులతో అన్నారు.

దీనికి సంబంధించిన వివరాలను అధికారులు తయారు చేస్తున్నారని, దీనిపై త్వరగా నిర్ణయం తీసికోవాలని ప్రభుత్వం కూడ చాలా ఆతురతతో ఉన్నదని ఆర్థికమంత్రి చెప్పారు.

కరువుభత్యం లీనీకరణ ఏ పద్ధతులపై జరిగేదీ మూడవపక్షానికి ఆయన నిరాకరించారు. కేంద్రప్రభుత్వం అనుసరించిన పద్ధతి, పొరుగు రాష్ట్రాలైన మైసూరు, మద్రాసు రాష్ట్రాలు అనుసరించిన పద్ధతి ఈ నిర్ణయం చేయటంలో పరిశీలనలోకి తీసికొనబడగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు.

★ వినాయక చతుర్థి విశేషాలు: 5 పేజీలో ★

లియోపాల్డ్‌విల్లికి హామర్‌షెల్డ్ రాక

లియోపాల్డ్‌విల్లి, సెప్టెంబర్ 13:—మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ నేడిక్కడకు విమానంలో వచ్చారు. ఆయనకు కాంగో ప్రధాని శ్రీ అదౌలా, ఉప ప్రధాని గిజెంగా స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంలో వీలిధినైన ప్రకటన చేయడానికికూడా శ్రీ హామర్‌షెల్డ్ నిరాకరించారు.

రోదసినుంచి క్షేమంగా అమెరికన్ యాంత్రిక మానవుని ఆగమనం

కేప్‌కెనవెరాల్, సెప్టెంబరు 13:—యాంత్రికోదసీ యాత్రికుడున్న మెర్క్యురీ గోళాన్ని అమెరికా నేడు ప్రయోగించింది. ఈ మెర్క్యురీగోళంభూమిచుట్టూ ఒకసారిప్రదక్షిణ

(మిగతా 8 వ పేజీలో)

రాబాట్‌వద్ద ఘోర విమాన ప్రమాదం

సిబ్బంది, ప్రయాణీకులు 77 మంది మృతి

రాబాట్, మొరాకో, సెప్టెంబరు 12:—77 మంది ప్రయాణీకులతో ప్రయాణం చేస్తున్న ఒక ఎయిర్ ఫ్రాన్సుకార్ వెలి జెట్ విమానంనేడు రాబాట్‌కు వెలుపల మూడు మైళ్ళ దూరంలో దట్టమైన పంచురో చిక్కుకొని కూలి దగ్ధమై పోయింది.

దోరోదోమ్ గ్రామంవద్ద జరిగిన ఈ ప్రమాదంలో ప్రయాణీకులందరూ మరణించారని పారిస్‌లోని ఎయిర్ ఫ్రాన్సు ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ప్రయాణీకులలో ఏడుగురు పిల్లలు కూడా వున్నారట.

ప్రమాదం సంభవించినానేపథ్యం చెయ్యడానికివెళ్ళినవారు విమానం కూలిపోయినచోటుకు 200 గజాల దూరంలోపుగా చెదిరిపోయి పడివున్న సెక్కు మృతదేహాలను చూచారు.

మరణించిన వారిలో అంగోలా స్థానిక పైలటులకులు కూడా వున్నారు.

విమానంలో 71 మంది ప్రయాణీకులు, ఆరుగురు విమానం సిబ్బందికి చెందిన వారు సహ విమానాశ్రయంవద్ద ఆ తర్వాత ప్రకటించ బడింది.

నెహ్రూపై లోహియా పోటి

వచ్చే ఎన్నికలలో

అలహాబాద్, సెప్టెంబరు 13:—వచ్చే ఎన్నికలలో అలహాబాద్ ఉప్లాలోని ఫుల్‌పూర్ నియోజకవర్గములో ప్రధాని నెహ్రూపై సోషలిస్టునాయకుడాక్టర్ లోహియా పోటీ చేస్తారని తెలుస్తున్నది.

వరద ప్రమాదంలో 40 మంది మరణం

ఉత్తర థాయ్‌లెండ్‌లో

బాంకాక్, సెప్టెంబర్ 13:—ఉత్తర థాయ్‌లెండ్‌లోని చియాంగురై రాష్ట్రానికి నిన్న హఠాత్తుగా వరద తాకిడి సంభవించిన ఫలితంగా 40 మంది మరణించినట్టు తెలుస్తున్నది. వరదవల్ల 850 గృహాలు కూలిపోయాయి.

బాబూజీ....



"ఏమిటీ రష్యన్‌లు హైడ్రోజన్ అనేక అంచెల రాకెట్‌లను ప్రయోగించి పరీక్షించ బోతున్నారా! మన దేశం పసిఫిక్ సమీప ప్రాంతంలో లేకపోవడం ఎంతగానో అదృష్టమే!"

నదీలోయ ప్రాజెక్టులకు అమెరికా సహాయం

నాగార్జునసాగర్‌కు రు. 20.5 కోట్ల కెటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

చంబల్, నాగార్జునసాగర్, కోసి, భద్ర, తుంగభద్ర నదీలోయ ప్రాజెక్టులు వివిధ తమకై 45 కోట్ల రూపాయల ఋణ సహాయానికి అంగీకరిస్తూ అమెరికా, భారత ప్రభుత్వాలమధ్య ఒక ఒప్పందం పూర్తిఅయింది.

అమెరికా సహాయక చట్టం (480) క్రింద భారత ప్రభుత్వానికి అందజేయ బడగలదని ఒక అధికార ప్రకటన ద్వారా తెలియ వస్తున్నది.

అండియాకు సహకార చేయుబడే వ్యవసాయక అవసర వస్తువుల అమ్మకాల నుంచి ఈ మొత్తం

(మిగతా 8 వ పేజీలో)

ప్రతివారహాయిగా ధరించటానికి
పనామా బనియన్లు
కొరుతారు
పనామా హొసైరీస్
తిరుప్పూరు

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

తెలుగు పుస్తకాలు అమ్ముటకు ఆంధ్రప్రదేశ్ అంతటా ఏజంట్లు కావలెను. తగిన కమీషను, ఉత్తర అలవెన్సు యివ్వబడును. వివరములకు: బాక్సు నం. 1105, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ట్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల ఏజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co., Tiruchirapalli-3.

మా ప్రఖ్యాత జంపకానాలు, దుప్పట్లు టోకుగాను, చిల్లరగాను అమ్ముటకు ఏజెంట్లు కావలెను. వివరములకు:

SRI VENKATESWAR INDUSTRIES
BHAVANI P.O. (TAMILNAD)

బహిరంగ వేలం

ఫోర్డు లారీ ఏ. పి. టి 172, గుంటూరు 2. రింగురోడ్డువద్ద ది 18—9—1961 వ తేదీ 10—30 గం. లకు వేలములో అమ్మబడును—మద్రాస్, మద్రాసు—1.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు హిమాలయమూలిక 24—9—61 పూర్ణిమనాడు పాల పాయసముతో (క్షీరము) తినుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, పూపిరాడక పోవుట, మొదలైనవి నివారణ యగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager,
Shri Mahatma Sidh Baba Ashram,
P. O. Chitrakot, U.P.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫైయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగానూ, సిగ్నల్ లర్సుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలలో శిక్షణ ఇవ్వబడును. పోస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. లు పంపవలెను.

A. T. & W. T. COLLEGE
Pothurivarithota, Guntur-1.

జ్యోతిషము

పండిత, యం. ఏ./ విద్యానాథశాస్త్రి, జ్యోతిషరత్న, జ్యోతిషాచార్యతో జాతక—ప్రశ్న—వాస్తు — ముహూర్తాదులకు, గ్రహశాంతి, చికిత్సలకు సంప్రదించండి. అష్టగ్రహకూటమి శుభాశుభఫలి నిర్ణయ శాంతులతో మాసవారీ సం.ర ఫలములు రు. 4 — మూడుప్రశ్నలకు ఫలితములు రు. 2 — పోస్టేజీ అదనము. జన్మతేదీ—సమయము, లేకున్నచో పూర్తిపేరుతో ఒక పుష్పము పేరును పంపండి.

శ్రీ శారదా విద్యాపీఠం—ఏలూరు.

నోటీసు

అనంతపురం డిస్ట్రిక్టు మునిసిఫ్‌గారి కోర్టులో

O. S. 62|61 I.A. 324|61

Between:
1. S. Venkatesam
2. H. Lakshminarayana Rao .. Petitioners (Plaintiffs).
Representing the rate payers of Anantapur (wards 1 to 5)
Versus
Municipality of Anantapur by its Executive Authority-Commissioner .. Respondent (Defendant)

పై దావాలో అర్జీదార్లు అనంతపురం 1 నుండి 5 వార్డులలోని rate-payers కు గాను representative capacity లో పై దావా Sue చేయుటకు permission కు గాను పై అర్జీ దాఖలు చేసినారనియూ సదరు విషయములో ఎవరికైననూ ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో 16—9—61 తేదీన ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనవలసినదనియూ ఇందుమూలముగా తెలుపడమైనది.

శ్రీ పి. వెంకటరమణశాస్త్రి,
శ్రీ పి. కోనప్ప శాస్త్రి,
వాదుల వకీళ్ళు.

పెకింగ్‌కు సమితి సభ్యత్వ సమస్య

వచ్చే జనరల్ అసెంబ్లీ సభలో క్లిష్టఘట్టాన పడే సూచన

మిత్రరాజ్య సమితి, సెప్టెంబరు 13:— మిత్రరాజ్య సమితిలో పెకింగ్ ప్రభుత్వ ప్రాతినిధ్య సమస్య రాబోయే మంగళవారంనాడు ప్రారంభం కానున్న సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఒక విషమఘట్టాన పడబోతున్నది.

జనరల్ అసెంబ్లి చర్చలకాలంలో అధికభాగం అణ్వస్త్ర పరీక్షలపునరుద్ధరణ, బెర్లిను సమస్యల విచారణకు వినియోగించబడుతుంది.

శ్రీ ప్లవ నామ సంవత్సర
భాద్రపద శుద్ధ చవితి
1961 సెప్టెంబరు 14, గురువారం
శుద్ధచవితి ప. 2—42 వరకు
స్వాతి రా. 10—17 వరకు
వర్జ్యం: రా. 4—9 నుండి 5—49వరకు

ఆంధ్రపత్రిక

1961 సెప్టెంబర్ 14, గురువారం

అణుశక్తి విజృంభణ

అణుగర్భ విచ్ఛేదన రహస్యం ఏ ముహూర్తాన ప్రకృతిశాస్త్రజ్ఞులకు విడివడిందో, అప్పటి నుంచీ ప్రపంచపు స్థితిగతులు పూర్తిగామారిపోయాయి. ఆవిరి శక్తిని కనుగొనడంతో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైతే, అణుశక్తి ఆవిర్భావంతో ఉపక్రాంతమైన విప్లవాన్ని ఏ పేరుతో పిలవాలో! మహత్వంలో ఇది మొదటిదానికంటె వేయిరెట్లు, లక్షరెట్లు విస్తృతమైనదనిమాత్రం అంగీకరించకతప్పదు.

అణువు అత్యల్పమైనదే అయినా, తద్విచ్ఛేద పూర్వకమైన శక్తిమాత్రం మహత్తరమే అయింది. 'అణోరణీయా'నే 'మహతో మహీయా' నైనట్లుగా సాక్షాత్కరించి సకల ప్రపంచాన్ని దిగ్భ్రాంత మొనర్చింది. ఈ శక్తి రహస్యాన్ని కనుగొన్న ప్రకృతితత్వాన్వేషణపరుల హృదయాలలో ఆ క్షణాన ఎట్టి మహానీయానందం స్ఫురించిందో చెప్పలేముగాని, ఆ తర్వాత ప్రపంచవాసులకు ప్రాప్తించినది మాత్రం అపారమైన దిగులు తప్ప మరేమీ లేదు.

ప్రకృతిశాస్త్రజ్ఞులకను గొన్న అణుశక్తి రాజకీయ తంత్రజ్ఞులపాలిట బడడంవల్ల వచ్చిన ముప్పిది. 'రాజు తలచుకొంటే దెబ్బలకు కొదువా' అని, ప్రకృతి శాస్త్రజ్ఞులు తమ అణుశక్తి విజ్ఞానాన్ని రాజ తంత్రజ్ఞుల పరంచేయక తప్పలేదు. ఘోరాతి ఘోరమైన అణ్వాస్త్రాలను వారు నిర్మించి ఇవ్వడం, రాక్షసత్వం నిర్మూలించేపేరట మానవుడు రాక్షసుడై వాటిని ప్రయోగించి విజయగర్వ పర్వతాధిరూఢుడై గంతులు వేయడం సంభవించింది.

ఆ మొదటి ప్రయోగమే చివరి ప్రయోగమై అణ్వాస్త్రాలకు అంతటితో స్వస్తిచెప్పినా బాగానే ఉండేది. దురదృష్టవశాత్తూ ప్రపంచంలో రెండు ప్రచ్ఛన్నయుద్ధ కూటాలేర్పడి, రెండింటికీ కూడా ఈ అణ్వస్త్ర నిర్మాణ రహస్యం తెలిసిపోవడంతో, తెంపులేకుండా పెరిగిపోతున్న వాటి వైరంతో పాటు ప్రపంచానికి అణ్వస్త్ర భయంకూడా పెరిగిపోతున్నది. ఈ వైరసాధన అంతా ప్రపంచ శాంతిపేరట జరుగుతూ ఉండడం మరింత విచిత్రం.

తృతీయ మహాసంగ్రామం దాపురించి అణ్వస్త్ర ప్రయోగాల ద్వారా జగత్తు సర్వనాశనం కావడందాకా పోనక్కరలేదు; మనపాలిటికి ఈ మధ్యకాలంలో జరిగే అణ్వస్త్ర పాటవపరీక్షలే చాలు: వాతావరణాన్ని విషపూరితం చేస్తూ ఈ పరీక్షలు ముందుముందు జీవకోటులకు తీరని అపకారం చెయ్యగలవని విజ్ఞులైన ప్రకృతిశాస్త్రజ్ఞులంతా ఘోష పెడుతున్నారు. కాని, వినిపించుకునే చిత్తస్వాస్థ్యం అగ్ర రాజ్యాధినేతల కేదీ?

అణ్వస్త్రాలను ఒక ప్రక్క తయారు చేసి అగ్రరాజ్యాలకు అందిస్తున్నదీ ప్రకృతి శాస్త్రజ్ఞులే; వేరొకప్రక్క, ఇది కూడదని గోలపెట్టుతూ, ప్రతిఘటించడానికి పూనుకొంటున్నదీ ప్రకృతిశాస్త్రజ్ఞులే. ఈ ద్వైధీభావం వీరిలో ఉన్న కారణం చేత, ఒటు అణ్వస్త్ర నిర్మాణాలూ ఇటు తత్ప్రతిఘటనలూ, రెండూ వేర్వేరు పట్టాలమీద సమానాంతరంగా సాగిపోతున్నాయి. ప్రతిఘటన నిర్మాణానికి అవరోధం కావడం ఇంతవరకు సాధ్యపడలేదు.

ప్రతిఘటించిన వాళ్ళంతా రాజ్యాధినేతల కంటికి పిచ్చివాళ్ళుగా కనిపిస్తున్నారు. అణ్వస్త్ర నిర్మాణం చేసే తమ అధికారాని కెదురుతిరగ సాహసించినవారిని పట్టి బందిఖానాలకు పంపుతున్నారు. ఈ ఎదురు తిరిగినవా రెంత కొమ్ములు తిరిగినవారైనాసరే లెక్కలేదు. ఇంగ్లాండులోగొప్పతత్వవేత్తగా జగద్విఖ్యాతి నొందిన బెర్ట్రాండు రసెల్‌కూ, ఆయన సతీమణికీ మొన్న ఇటువంటి సత్కారమే జరిగింది. లండన్ మేజస్ట్రేటు వారికి ఒక సందర్భంలో ఏడురోజుల ఖైదుశిక్ష విధించాడు.

89 ఏండ్ల మహావృద్ధు బెర్ట్రాండు రసెల్, దేవుడనేవా డున్నాడని విశ్వసించేవాడు కాకపోయినా జగత్కల్యాణంకోసం అటమటించే మహామనీషి. ప్రళయ భీకరమైన అణుశక్తితో అగ్రరాజ్యాధినేతలు చెలగాటలాడుతూ వుండడం గమనించిన కొద్దీ, అతని అంతరంగంలో కలుగుతున్న వేదన ఇంతంత కాదు. కాని, ఇది తగదని ఎలుగెత్తి చాటడం తప్పితే, అంతకంటె అతడు చేయగలిగినదే మున్నది? చాటినా వినిపించుకునే దెవరు?

అయినా తనధర్మం తాను నిర్వర్తించక తీర దనుకున్నాడతడు. దుర్బలులకు సాత్వికనిరోధమొక్కటే శరణ్యంగనుక అణ్వస్త్రపరీక్షలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరప ప్రజలను ప్రోత్సహించాడు. ఆ నేరానికి మరికొందరితోపాటు లండన్ మేజస్ట్రేటువలన ఖైదుశిక్ష పొందాడు. అతని అనారోగ్య పరిస్థితినిబట్టి, శిక్షను మేజస్ట్రేటు రెండు నెలలనుండి వారంరోజులకు తగ్గించడంమాత్రం జరిగింది.

సుడులుతిరుగుతూ ప్రవహించే మహాప్రవాహాలలాగా అగ్రరాజ్యాధినేతల చిత్తప్రవృత్తులు సాగిపోతూవుంటే, ఈ సాత్విక నిరోధాలవల్ల ప్రయోజనం శూన్యమనే స్థూలదృష్టికి అనిపించడం సహజం. ఈ అలతిప్రతిఘటనల వెనుక సాధుజనాక్రోశం, విశ్వమానవ ఘోష స్పందిస్తూఉన్నవి. అవి కేవలం నిరర్థకములైపోతాయనుకోడానికి వీలులేదు. అగ్రరాజ్యాధినేతల మానసిక విక్షేపాలు నేడుకాకపోతే రేపటికైనా శమించి దారికి వచ్చితీరుతాయి. ప్రపంచానికి విలయమే వ్రాసిపెట్టి ఉన్నదనుకోము. సకలవిపత్తారకమైన దైవం ఉండనే ఉన్నది.

షోంబీ పలాయనం

(1 వ పేజీ తరువాయి)

వ్యతిరేకంగా వ్యవహరించవని కూడా చెప్పారు" అని ప్రెసిడెంట్ షోంబీ అన్నారు.

కాంగోనుంచి కాటంగా విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా వుండే పరిస్థితి "నేటితో ముగిసినట్లే" అని కాటంగాలోని సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ కోనార్ ఓబ్రియాన్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

నిరాయుధులైన నలుగురు సమితి ఉద్యోగులు ఒక జీపుకారులో వెడుతూ వుండగా పోస్టు ఆఫీసులో వున్న కాటంగా సైనికులు వారిపై కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో ఒకరు వెంటనే మృతి నొందారు. ఒకరు గాయపడ్డారు.

అంబ్యులెన్సు శకటంలో వారిని గొనిపోవడానికి సమితి సైనికులు ప్రయత్నించగా కాటంగా సైనికులు తిరిగి కాల్పులు జరిపారు. వారు తమవద్దవున్న మందుగుండు సామగ్రి అయిపోయే వరకు పోస్టు ఆఫీసులో వున్నారు.

"కాటంగా యిప్పుడు కాంగోలీస్ రాష్ట్రం. లియోపాల్డ్‌విల్లోలోని కాంగోలీస్ కేంద్ర ప్రభుత్వమే దీనిని యిక పాలిస్తుంది" అని కూడా ఆయన అన్నారు.

కాటంగాకు లియోపాల్డ్‌విల్లినుంచి ఒక హై కమిషనర్ నేడే విమానంలో రానున్నారని కూడా డాక్టర్ ఓబ్రియాన్ అన్నారు.

(మిగతా 8 వ కాలంలో)



ఇదిగో, ఇదే మా శాంతి దూత!

విద్యార్థులందరకు ఎన్. సి. సి. శిక్షణ

విస్తరింపచేయుటం ప్రభుత్వ విధానమని రక్షణమంత్రి ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబర్ 13:— ఎన్. సి. సి. ఉద్యమం దేశంలోని విద్యార్థులకందరకు వర్తించేటట్లు చేయటం ప్రభుత్వ విధానమని భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈవిషయం స్పష్టంచేస్తూ ప్రధానమంత్రి త్వరలోనే ఒక ప్రకటన చేయగలరని కూడ ఆయన తెలియచేశారు.

నేటి ఉదయం ఇక్కడకు విచ్చేసిన శ్రీ కృష్ణమీనన్ ఎన్. సి. సి. యూనిట్లలో ప్రసంగిస్తూ ఈవిషయం చెప్పారు.

గత సంవత్సరం ఎన్. సి. సి. లో రెండున్నర లక్షలమందిని చేరాలని లక్ష్యం పెట్టగా, అంతమందిని రిక్రూట్ చేయటం సాధ్యం కాదని చాలమంది అనుమానాలు వ్యక్తంచేశారని, కాని వాస్తవానికి ఆలక్ష్యాన్ని అధిగమించటం జరిగినదని ఆయన చెప్పారు. గత సంవత్సరం నాలుగున్నర లక్షలమంది ఎన్. సి. సి. లో ఉన్నారనికూడ ఆయన వివరించారు.

మన దేశంమీదకి యుద్ధమే వస్తే ఆత్మగౌరవంగల ప్రజలందరూ తమను తాము ఎలా కాపాడుకొంటారో మనంకూడ అలాగే కాపాడుకొనగలమని శ్రీ కృష్ణమీనన్ పర్యాలోచించారు. ఈదేశంలో ప్రాణం ఉంటూ ఉన్నంతవరకు దురాక్రమణను విరోధించితీరగలమని రక్షణ మంత్రి ఉద్ఘాటించారు.

అల్జీర్స్‌లో కొత్త సంఘర్షణలు

ఏడుగురు ముస్లిముల మృతి: ఏడుగురికి గాయాలు

అల్జీర్స్, సెప్టెంబరు 12:— యూరోపియనులకు, ముస్లిములకు మధ్య నేడు యిక్కడ జరిగిన సంఘర్షణంలో ఏడుగురు నిహతులైనారు. నిన్న అల్జీరియన్ విప్లవకారులు కాల్చి చంపివేసిన ఒక యూరోపియన్ యువకుని అంత్యక్రియలకు వెంబడినే ఈ సంఘర్షణలు జరిగాయి.

మరణించినవారు గాయపడినవారు కూడా ముస్లిములే. నగర శివార్లలోని బద్—ఎల్—ఉవాద్ వీధులలో యూరోపియనులు ముస్లిములపై బాహాటంగా దాడులు జరుపుతున్నారు. అల్జీరియాను ఫ్రెంచి దేశంగానే వుండాలి అనే నినాదాలు చేశారు.

ఒక బస్సును ధ్వంసంచేసి, అందులోని ముస్లిం కండక్టర్‌పై దాడి జరిపారు. ప్రదర్శకులను చెదరగొట్టడానికి ఫ్రెంచి పోలీసులు బాష్పవాయు పుస ప్రయోగించారు. కాల్పులకు గురియైన యూరోపియన్ యువకుడు జీన్ బోటెల్లో.

ఆకాశవాణి

ఉత్తమ ఇల్లాలితో ఇంటర్ వ్యూ....

ఒకావిడ "ఉత్తమగృహిణి" అనే పేరు సంపాదించింది. ఆవిణ్ణి చూచి అందరూ మెచ్చుకోవడం మొదలుపెట్టారు.

"ఆడది అంటే అలా వుండాలి" అన్న దొకామె.

"దానికి పూర్వజన్మ సుకృతం వుండాలి..... అందరివల్లా అవుతుందా" అన్నది మరోఆవిడ.

"మొత్తంమీద భార్య 'ఉత్తమ ఇల్లాలు' అనిపించుకోవాలంటే భర్తతో కూడా కొంచెం 'మంచితనం' వుండాలి" అంది, ఒక నవనాగరిక లక్షణాలుగల యువతి.

"ఆ! అసలది పూర్వజన్మ సుకృతంవల్ల రావలసిందేగాని, ఈ రోజుల్లో ఎంత చేసినా ఈ మగాళ్ళు మెచ్చుకోవడం అబద్ధం— ఆనిక్కో ఏహో దేవతాలక్షణాలు వుండివుండాలంది—భర్తకు సేవచేసిచేసి నరాలబలహీనతతో నానా అవస్థా పడుతున్న ఒక నడివయస్సు నారీమణి.

"ఏమీ అక్కర్లేదు. . . అదంతా పట్టి ప్రచారంమూలంగా వచ్చింది. పనిమనిషిచేతిలో ఒక పావలా...పాలమనిషి చేతిలో ఒక రూపాయి... బిచ్చగాళ్ళకో పదినయాపైసలబిళ్ళాపారేస్తుంటే సరి— ఇల్లాలు, మహాఇల్లాలు, ఉత్తమఇల్లాలు అని వాళ్ళే ప్రచారం చేస్తారు" అంది ఎదుటివాళ్ళకు పేరురావడం ఎంతమాత్రం ఇష్టంలేని ఒక 'రెస్టులెస్' ఇల్లాలు.

ఇలా అంతా తలోరకంగా భావించడం దేనికి? అసలు రహస్యమేమిటో ఆవిణ్ణే అడుగుదాం. అని నిశ్చయించారుట అందరూ. ఏకావికిని వెళ్ళి ఆ ఉత్తమ ఇల్లాలితో ఇంటర్‌వ్యూ చేసేందుకు ఆవిడకు 'ఫుల్‌పవర్సు' ఇచ్చి పంపారట.

ఈవిడ వెళ్ళేసరికి, ఆ ఉత్తమ ఇల్లాలు సావిట్లో ఒక మొత్తని ఆనుకొని కూర్చుందిట. ఈ వెళ్ళిన రాయబారి "ఉత్తమ ఇల్లాలుగారు మీరేనా" అని ప్రశ్నించిందిట. ఆవిడ గోడకు అలాగే జార్లగిలబడి "అవునమ్మా నేనే" నందిట.

"మీరేనా! అయితే అలా మొత్తని ఆనుకొని కూర్చున్నారేం ?" అందిట.

"ఏం చెయ్యనమ్మా! లేవలేక" అందిట.

"లేవలేరా! అయ్యో పాపం ఎందువల్ల ?" అని ఆ రాయబారి ఆశ్చర్యంగా అడిగిందిట.

"నడుం నొప్పి ?" అని సమాధానం.

"అయ్యో, అలాగా! నే లేవదీసి మంచం మీద కూర్చోబెడతాను" అందిట, ఇంటర్‌వ్యూ కోసం వచ్చిన ఇందీవరాక్షి.

ఏం చెప్పను?

అది ఆయన పాదమహిమ....

ఆ ఉత్తమ ఇల్లాలు నవ్విందిట. నవ్వి "ఈ రోజు లేవదీస్తే సరా అమ్మా! రోజూ ఎవరు లేవదీస్తారు. . .?" అందిట.

"అయితే నడుంనొప్పి రోజూ వస్తుందా!" అని వచ్చినావిడ అచ్చంగా ఆవలిస్తూనే ప్రశ్నించిందిట!

"ఎలా చెప్పగలం. . . అది ఆయనగారి "పాద మహిమ" అన్న దా ఇల్లాలు.

"అంటే! సరిగ్గా చెప్పండి, నా కర్థం కావడం లేదు"

"ఏం లేదమ్మా! వారికి కోపం వచ్చినప్పుడల్లా నడుంమీద ఒక్కతన్ను తన్నుతూవుంటారు. ఆయనలోనూ సుగుణా లున్నాయి. లేకపోలేదు. . . తన్నగానేమాత్రం నన్నూ, ఇంటినీ విడిచి ఎక్కడికో వెళ్ళిపోతారు."

"అందువల్ల కొంచెం విశ్రాంతి చిక్కుతుంది గనక వచ్చి ఈ మొత్త నానుకొని కూర్చుంటా... ఈ మొత్తే, కన్నతల్లిలాగా, నా నడుమును కొంచెం ఒత్తపడుతుంది. . . మీరు వచ్చేముందే మావారు పాదతాడనంచేసి బైటికి వెళ్ళారు" అని చెప్పిందిట.

ఆ వచ్చిన ఆవిడ ఎంతో ఆశ్చర్యపడిందిట. "మీకు ఊరంతా ఉత్తమఇల్లాలనే బిరుదువుంది. మహిళాలోకం మిమ్మల్ని, ఎంతో గొప్పగా మెచ్చుకొంటూ వుంటుంది. ఇంట్లో ఇంకెంత గౌరవంగా వున్నారోనని మే మనుకొంటూవుంటాం. అసలు మీ కలాటి మంచిపేరు ఎలా వచ్చిందో కనుక్కురమ్మని అందరి తరఫునా నన్ను పంపారివ్వాళ" అందిట ఆ ప్రతినిధి.

"ఇంకా తెలియలేదా అమ్మా! ఉత్తమ ఇల్లాలు అనిపించుకోవడానికి కారణం, ఇలాతన్నులు తిని ఒత్తిగిలి కూర్చోవడమే. . . నడుములో బొమిక నున్నిపిండిక్రింద మారినా— ఎన్నడూ పన్నెత్తి ఆయ న్నొక్కమాట అనలేదు. . . కన్నీ రాయనకు కనిపించనియ్యలేదు—

"బతుకు కొక్క గీత గీసుకొన్నాను. అది దాటిరావాలనేఆశ నాకులేదు. తెలియక ఎప్పుడైన ఒక అడుగు ముందుకు వేస్తే, అయన వెంటనే గ్రహించి తన్నుతో నన్ను మళ్లీ యథాస్థానంలో పడగొడతారు. . . అందుకని ఆయన్ని అభినందిస్తూ, ఇలా జీవిస్తున్నాను.

ఎవరుచెప్పిందీ స్త్రీలు చెప్పరు

"నెల కో పాతికసార్లయినా ఇలా మొత్త నాను కొని కూర్చోవడమనేది వుంటుంది. ఇప్పుడు మీరువచ్చినట్లే అప్పుడప్పుడు కొందరువచ్చి చూచిపోతూవుంటారు. నా చరిత్ర విని ' భర్తకు ఎదురుతిరక్కపోవడం' గమనించి 'ఉత్తమఇల్లాలు' అనుకొంటూ వెడుతూ వుంటారు. అదేనూరంతా ప్రాకింది కానన్ను'.

"అక్కడికీ, ఇక్కడికి వచ్చినవా రందరితో, ఈ విషయం ఎక్కడా చెప్పవద్దని బతిమాలే పంపుతూవుంటా. . . వారు నా మాట వినరు" అన్నదిట ఆ ఇల్లాలు.

ఆ వచ్చినావిడ అందిట "ఇందులో ఒక్కటే రహస్యం వుంది. స్త్రీలు రహస్యాలు బైటపెడతారని ఒకఅపవాదు వుంది. అ దెంతవరకు నిజమో చెప్పలేనుగాని, ఒక్క సత్యంమాత్రం వుంది. వాళ్ళకు తెలిసిన విషయం ఒకవేళ బైటపెడితే పెట్టొచ్చుగాని— అది ఎవరు చెప్పిందీమాత్రం ఎంత గింజుకున్నా చెప్పరు. . . లక్షరూపాయల చెక్కు చేతికిచ్చినా చెప్పరు. చెప్పినవాళ్ళ పరువు కాపాడాలంటే ఆడవాళ్ళే కాపాడాలి. . .

"మొగవాళ్ళలా కాదు. విన్నసంగతి సరిగ్గా చెప్పరు. చెప్పినవాడిపేరు ముందే చెప్పేస్తారు— అసలు విషయం వెళ్ళి వాణ్నే అడిగి పూర్తిగా తెలుసు కొమ్మంటారు. . . అంతగొప్పగా నటించడం ఎంతకష్టం ?. . . 'మూల కారణాలు' దాచడంలోనే స్త్రీలు ఎంతో ప్రతిభ చూపుతారు. మూలాన్నే బైటపెట్టి, మొదలంటూ సరికించాలని చూస్తారు పురుషులు. మీ విషయంలో స్త్రీలు 'ఉత్తమఇల్లాలు' అని మాత్రమే ప్రచారంచేశారుగాని— దానికి మూలకారణం ఎక్కడన్నా బైటపెట్టారేమో గూకారా! అలా చేసినట్లుంటే 'కారణం కనుక్కురమ్మని నన్నెందుకు పంపుతారూ'— అందిట ఆ వచ్చినావిడ.

భర్త పాదమహిమ అనే చెపుతా

"దయచేసి ఇదేం చెప్పకండి. . . నామాట ఎలావున్నా 'ఆయన చులకనైపోతారు" అని ఆ ఇల్లాలు బ్రతిమాలిందిట.

"మరి నా రాయబార మేమవుతుందా? అని ఆలోచిస్తున్నా" నందిట వచ్చిన ఆవిడ...

"భర్తఆజ్ఞ పాటించడంవల్ల—అని చెప్పండి" అందిట ఇల్లాలు.

"అదంతా చెప్పను.... 'భర్త పాదమహిమ' అని మాత్రం చెపుతాను" అని ఆమె వెళ్ళిపోయిందిట.

మరి 'ఉత్తమ ఇల్లాలు' బిరుదు సంపాదించిన ఆ గృహిణి ఎంత క్లిష్టమైన పాత్రను నిర్వహిస్తోందో గమనించాలి. ఆవిడకు లోపల బాధ లేకుండా వుండదు. భర్తమీద ఈర్ష్య, రోషం రేకెత్తకుండా వుండవు. కాని పైకి గంభీరమైన పాత్రను నిర్వహించకతప్పలేదు— దానిఫలితమే ఆ బిరుదు. అవును మరి! ఈ సంఘంలో పేరు రావాలంటే నటించాలి. . . క్లిష్టమైనపాత్రలే నటించాలి. . . చుట్టూ గీతగీసుకొని, ఆ రంగం లోనే నటించాలి. . . ప్రేక్షకులకు యిష్టమైన హావభావాల్నే ప్రకటించాలి. . . 'నటన తపస్సు' అనేదానికి నారీజీవితాల్లోనుంచి చాలా ఉదాహరణలు దొరకొచ్చు. . .

ఒకసారి ఒకావిడ రైల్లో ప్రయాణంచేస్తున్నదిట. నలభైదాటిన వయస్సు. గలభాలెన్నో భరించిన ఘటం. . . మరోస్టేషను రాగానే ఇంకో ఆవిడవచ్చి ఆవిడ ప్రక్కనే కూర్చున్నదట. ఇద్దరూ కొంచెంసేపు ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకొన్నారుట.

చివరికి ఒకావిడ అడిగిందట "అదంతా సరేగాని, దాంపత్యజీవితాన్నిగూర్చి మీ అభిప్రాయం ఏమిటి ?" అని.

రెండో ఆవిడ ఆశ్చర్యపోతూ "ఏం, మీకింకా వివాహం కాలేదా ?" అని ప్రశ్నించిందిట.

"కాకేం, అయింది. . అయింది గనకే అడుగుతున్నా" అందిట.

ఎన్ని రిహార్సల్సు చేసినా రిజల్టు రాదు—

"అయితే ఇంకా ప్రశ్న లేదు. . . అందరి భూమికలూ ఒకటే. . . రంగాలు వేరు కావచ్చు.... రాగాలు వేరు కావచ్చు. . . అంతా మగవాడి చేతులో కీలుబొమ్మలే. . . వాడిసొగరు అణిగిన తర్వాత "అంతా తోలుబొమ్మలే" ఇందులో ఇంకా అభిప్రాయ మేంవుంది?"— అందిట.

"అంతేనంటారా! అంతేనంటారా!" అందిట రెండో ఆవిడ.

"కాకపోతే ఏం వుందమ్మా....అంతా నాటకం.. కాని స్వంతంగా ఆడే నాటకంకాదు. . . ఆడించినట్లు ఆడే నాటకం. . . స్వతంత్రంలేని భూమికలు. . . సినిమానటనలాటిదే—జీవితంలో నటన కూడా" అందిట.

అసలు జీవితాన్ని అణిచివేసుకొని, అవసర జీవితాన్ని అలవరుచుకోవాలనే ఆసక్తితో— కావలసినన్ని రిహార్సల్సుచేసి— 'రిజల్టు' కోసం జీవితమంతా తాపత్రయపడే భూమికలు—స్త్రీ జీవితాలు.

—రామా...



ఉత్తమ ఇల్లాలితో ఇంటర్ వ్యూ...

బెర్లిన్ సమస్యాపరిష్కారం అసాధ్యం కాదు

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశంలో తన పర్యటనపై ప్రధాని నెహ్రూ సమీక్ష

ఢిల్లీ, సెప్టెంబర్ 13:— ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తన యూరప్ పర్యటనపై నిన్న ఇక్కడ కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ "బెర్లిన్ సమస్య పరిష్కారంలో గల ఇబ్బందులు అధిగమించటానికి వీలు కానివి కావు"అని చెప్పినట్లు తెలుస్తున్నది.

మొత్తంమీద పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నప్పటికీ, యుద్ధాన్ని నివారించ వీలున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

బెల్‌గ్రేడ్ సమావేశం మీద శ్రీ కృశ్చేవ్‌తో తాను జరిపిన సంభాషణలమీద శ్రీ నెహ్రూ ఈ సమావేశంలో గంటసేపు సమీక్ష చేశారు. కేంద్ర మంత్రులు కూడ ఈ సమావేశంలో ఉన్నారు.

బెర్లిన్ తూర్పు జర్మనీకి మధ్యలో ఉన్నదనీ, తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు నెలకొల్పకొనక పోయినప్పటికీ దాని భౌగోళిక వాస్తవికతను గుర్తించవలసియున్నదని ప్రధాని పేర్కొన్నట్లు తెలిసింది.

తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్యగల సంబంధాల విషయం వాటిమధ్యగల పేర్కొనదగు వ్యాపారం విషయం ప్రస్తావించి, పశ్చిమ బెర్లినుదారి సమస్య పరిష్కారానికి అసాధ్యమయినది కాదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ సమస్యల కన్నింటికీ తుది పరిష్కారం నిరాయుధీకరణ యే అయినప్పటికీ, దానిని మాత్రంపరిష్కరించవీలున్నదనికూడ ఆయన చెప్పారు.

జర్మనీ ఏకీకరణ విషయం ప్రస్తావించి, చాలామంది జర్మనులు దానిని కోరగలిగినప్పటికీ ఏకీకృతమయిన జర్మనీ ఏ పద్ధతిపై ఉండాలి అనే విషయంలో వారికి ఏకాభిప్రాయం లేదని శ్రీ నెహ్రూ చెప్పారట. యూరప్ నడిబొడ్డున బలపత్తరమయిన ప్రాబల్యం కల జర్మనీ ఏర్పడితే అది తీవ్రప్రమాదాలకు కారణం కావచ్చునన్న భయంకూడా కొందరిక ఉన్నదని ప్రధాని అన్నారు.

తూర్పు జర్మనీ అస్తిత్వాన్ని గుర్తిస్తే, బెర్లిన్‌లో యింకా యితరత్రాగల అనేకమయిన యిబ్బందులు తొలగిపోవడానికి అది తోడ్పడవచ్చు నని శ్రీ నెహ్రూ అన్నారు.

రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించిన విషయంపై శ్రీ నెహ్రూ శ్రీ కృశ్చేవ్‌తో చర్చించి వచ్చారు. ఆ విషయం ప్రస్తావించి, మరెవ్వైనా ఒక దేశం అణ్వస్త్ర పరీక్షలు సాగిస్తే తప్ప లాము వాటిని జరుపబోమని రష్యా మొదట్లో ప్రకటించినప్పటికీ, ఇప్పుడు తాను ఆ పరీక్షలను తిరిగి ప్రారంభించటంపై సోవియట్ ప్రభుత్వం సుదీర్ఘమయిన వివరణ యిచ్చినదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఫ్రాన్సు సహారాలో అణ్వస్త్రపరీక్షలు జరిపినదని, అమెరికా కూడా వాటిని ప్రారంభించబోతున్నదని రష్యావారు అన్నారని భారతప్రధాని వివరించారు.

బెల్‌గ్రేడు సమావేశం చాలా మంచిసమావేశమని వర్ణిస్తూ, అక్కడ వచ్చిన వాదోపవాదాలు పత్రికలలో అతిశయంగా వచ్చినవని ఆయన అన్నారు. ఆ సమావేశంలో జరిగిన చర్చలు చాల వరకు కమిటీ సమావేశాలలోనే జరిగినవని, ఈ సమావేశాలు చాలాసేపు జరిగినవని ఆయన చెప్పారు. ఆ సమావేశంలో పాల్గొన్న దేశాలకు ప్రధానసమస్యగా ఉన్న వలససమస్యను గురించి ఇంచుమించు ప్రతిదేశ ప్రతినిధివర్గమూ పేర్కొన్నదని, అయితే, తానుమాత్రం యుద్ధం, శాంతి నిరాయుధీకరణ, మొదలైన ప్రపంచ సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వవలసినదని భావిస్తున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ సమావేశం విజ్ఞప్తిని శ్రీ కృశ్చేవ్‌కు అందజేయడానికై తాను, ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా కలిసి మాస్కోకు వెళ్ళే విషయంపై భేదాభిప్రాయాలుగానీ, వాదోపవాదాలుగానీరాలేదని శ్రీ నెహ్రూ చెప్పారు. బెల్‌గ్రేడులో విలేఖరులు తనను ప్రశ్నించగా, లోగడ ఎప్పుడో నిర్ణయించుయినకార్యక్రమంప్రకారం మాస్కో వెడుతున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు. డాక్టర్ ఎన్‌క్రుమాతో కలిసి మాస్కో వెళ్ళడానికి తాను ఎప్పుడూ నిరాకరించలేదని, డాక్టర్ ఎన్‌క్రుమా శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకునేటప్పుడు తనతో కలిసారనీ, అనంతరం ఆయన యాల్టా వెళ్ళారనీ శ్రీ నెహ్రూ వివరించారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన ఓడర్‌నీస్సీ సరిహద్దును ఒక యుద్ధంలో గెలుపుద్వారాతప్ప మార్చటానికి వీలుకాదని, యుద్ధం పరిష్కారమార్గం కాదని, శ్రీ నెహ్రూ నొక్కి వక్కాణించారు. అందుచేత ఈ సరిహద్దు సమస్యను ఒక సంధిద్వారా పరిష్కరించుకోవాలని, సరిహద్దులను మార్చవలసివస్తే వాటివద్ద స్థిరపడిన లక్షలాది ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని కూడా ఆయన వివరించారు.

బెర్లిను సమస్యను గానీ, జర్మనీ—సమస్యను గానీ, మరే యితర సమస్యను గానీ పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగవలసినదేనని చెపుతూ, ప్రపంచంలోని సమస్యల కన్నింటికీ పరిష్కారమార్గం పెద్దఎత్తున నిరాయుధీకరణ జరుపటం ఒక్కటే అని ఆయన వక్కాణించారు.

బెల్‌గ్రేడ్‌లో తాను టునీసియా ప్రసిడెంటుతో జరిపిన సంభాషణలను కూడా ప్రధాని ప్రస్తావించారు. శ్రీ బోర్గిబా అరబ్‌దేశాలకు సన్నిహితంగావున్నారని, ఆయన తనతో స్నేహపూర్వక సంభాషణలు జరిపారని భారతప్రధాని చెప్పారు. బెల్‌గ్రేడ్ సమావేశంలోనే మూడుదేశాలు అల్జీరియా తాత్కాలికప్రభుత్వాన్ని గుర్తించినవనీ, అయితే, భారతదేశంమాత్రం అక్కడ ఆవేశములో ఏదో చర్య తీసుకొనదలచలేదనీ, దానికి సంబంధించిన ఏ నిర్ణయమయినా ఢిల్లీలోనే జరగాలని కూడా ఆయన చెప్పారు.

కాంగో విషయం ప్రస్తావించి, కాంగోలీస్ పార్లమెంటును సమావేశపరచాలని భారతదేశం తీసుకున్న దృక్పథం సమంజసమయినదని ఆ దేశంలో యిటీవలజరిగిన సంఘటనలు రుజువుచేసినవని ప్రధాని అన్నారు. మిత్రరాజ్యసమితి యిప్పుడు అక్కడ క్రమపద్ధతిలో వ్యవహరించగలుగుతున్నదనీ, శ్రీ అదౌలాపార్లమెంటుచే ప్రధానిగా ఎన్నుకోబడటం, శ్రీ గిజెంగా బెల్‌గ్రేడ్ రావడం, వారిరువురు కలిసిపనిచేయటం సంతోషించవలసిన పరిణామాలని శ్రీ నెహ్రూ చెప్పారు. ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ కాంగో యిప్పుడు సరైన మార్గంలో ఉన్నదని కూడా ఆయన అన్నారు.

బెల్‌గ్రేడ్ సమావేశానికి ఏర్పాట్లు చేసినందుకు ఆయన యుగోస్లావియా ప్రభుత్వాన్ని అభినందించారు. ఈసమావేశం ఏర్పాటుకు వారు 50 లక్షల పౌండ్లు ఖర్చుపెట్టారని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

ఉజ్బెకిస్తాన్‌లోనితాష్కెంటులో పిల్లలుహిందీ, ఉరుదు, నేర్చుకుంటున్నారని చెపుతూ, ఆయన తాష్కెంట్‌లో తన అనుభవాములను వివరించారు.

తాష్కెంట్ నుండి తాను రష్యా విమానంలో తిరిగి వస్తూ, లడక్‌లోని డెంచాక్, అక్సాయ్, చిన్ ల మీదుగా ఎగిరి వచ్చానని శ్రీ నెహ్రూ చెప్పారు.

(3 వ కాలం తరువాయి)

కాటంగా సైన్యాలకు కేంద్ర కాంగోలీస్ ప్రభుత్వ సైన్యాలకు మధ్య అంతర్యుద్ధం సంభవించకుండా వారించడం కోసమే మిత్రరాజ్య సమితి నేడు ఈ చర్య తీసుకున్నదని కూడా ఆయన అన్నారు.

కాంగోలీస్ సైన్యం ఉత్తర కాటంగాపై దండయాత్రకు సన్నద్ధమవుతున్నదనీ ఆయన వివరించారు.

కాటంగా సైన్యాలు నేటి వేకువఝామున నాలుగు గంటలకు సమితి సేనలపై ఫిరంగి కాల్పులు జరపడంతో నగరంలోని ప్రజలు మేల్కొన్నారు.

పరిస్థితి అగమ్యంగా ఉందని కాటంగా ఉద్యోగులు అన్నారు. ఎలిజబెత్‌విల్లోలో రేడియో స్టేషన్‌వద్ద, విదేశాంగ మంత్రి శ్రీ ఎవరిస్టే కింబా ఇంటివద్ద కూడా పోరుజరిగింది. ఆయనను అరెస్టు చెయ్యడానికి రాగా ఇంటివద్ద కాటంగా సైనికులు సమితి సైనికులను ప్రతిఘటించారు.

కాటంగా రాజధానిలోనే గాక రాష్ట్రం అంతటా కీలకస్థానాలను సమితిదళాలుఆక్రమించుకొంటున్నట్లు ప్రెసిడెంట్ షోంబీకి అధికారులు తెలియజేశారు.

అంతర్జాతీయ సమావేశం:

లావోస్ చర్చలలో తుదిఘట్టం ప్రారంభం

అయితే, ఇప్పటికీ, ప్రధానసమస్యలపై అంగీకారం కుదరనే లేదట

జనీవా, సెప్టెంబర్ 13:—

లావోస్ అంతర్జాతీయ సభ నిన్నటి దినం తన కార్యక్రమంలోని ద్వితీయ ఘట్టాన్ని పూర్తి చేసుకున్నది. చర్చలు నేడు తుదిమెట్టాన్ని చేరుకున్నవి.

అయితే, ఖన్నటికీ కూడా లావోస్ సమస్యకు సంబంధించిన కీలక విషయాలపై పాశ్చాత్య కమ్యూనిస్టు కూటాలమధ్య భేదాభిప్రాయాలు అపరిష్కృతంగానే ఉన్నని.

లావోస్‌లో అంతర్యుద్ధాన్ని విరామించి, తాటస్థ్య ప్రభుత్వాన్ని నెలకొల్పడం ఈ చర్చల ముఖ్యోద్దేశం.

ఒకవైపున జెనీవాలో తుది జరుగుతూ ఉండే, మరొకవైపున లావోస్‌లోని యూఎస్ ప్రధాన పక్షాల నాయకులు ఎవరికి వారు మంతనాలు సాగిస్తూ, విస్తృత ప్రాతిపదికపై ఒక మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి కృషి చేస్తున్నారు.

ఫార్మోజాలో తీవ్రమైన తుపాను

98 మంది మరణం

తైపే, సెప్టెంబర్ 13:—

నిన్నటివిసం ఫార్మోజాలో వీచిన తుపానులో మృతులు 98 మంది, కనుపించకుండా ఉన్నవారు 27 మంది, గాయపడినవారు 964 మంది అని పోలీసులు నేడు తెలియజేశారు. తుపానుతో 5992 ఇండ్లు కూలిపోయినవని 12995 ఇండ్లకు నష్టం కలిగిందని వారు అన్నారు.

కామన్వెల్త్ ఆర్థికమంత్రులసభ:

బహుగుదేశాల అభివృద్ధి

అధికసహాయంవల్లకంటె అధిక వ్యాపారంవల్ల జరగాలని మొరార్జీదేశాయి ప్రకటన

అక్రా, సెప్టెంబరు 13:—

కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో ఇండియా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నిన్నను మాట్లాడుతూ, బహుగుదేశాల అభివృద్ధికి సంబంధించిన సమస్యను అధిక సుంకం వల్ల కంటె అధిక వ్యాపారం ద్వారా ప్రధానంగా పరిష్కరించవలసి వుంటుందని అన్నారు. జనాంతిక సమావేశాలు ప్రారంభించడానికి పూర్వం మాట్లాడుతూ ఆయన ఈ విధంగా అన్నారు:

ముడిసరుకుబదే నాన్ తయారైన సరుకులను కూడా బహుగుదేశాలనుంచి పారిశ్రామిక దేశాలు ఇంకా ఎక్కువగా దిగుమతి చేసుకోవాలని కూడా ఆయన అన్నారు. బహుగుదేశాలు, తేలికగా అమ్ముడుపోయే వస్తువులను ఇంకా ఎక్కువగా ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు.

బహుగుదేశాలనుంచి ఇంకా ఎక్కువగా సరుకులు దిగుమతి చేసుకోవడానికి అవకాశంగా పుట్టు వ్యాపార నిర్బంధాలను పారిశ్రామిక దేశాలు తగ్గించుకోవాలని కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

కెనడా ఆర్థిక మంత్రి ప్రసంగం

ఉమ్మడి మార్కెట్టులో చేరే విషయమై సంప్రదింపులు జరుపాలని బ్రిటన్ నిర్ణయించుకొనటం చాలా దేశాలకు నిరాశ, ఖేద అందోళన కలిగించిందని కెనడా ఆర్థికమంత్రి శ్రీ డొనాల్ ఫ్లెమింగ్ అన్నారు.

ఘనా ఆర్థికమంత్రి శ్రీ కొఫ్మెనాండ్ గోకు సమావేశానికి అధ్యక్షత వహించాలని బ్రిటిష్ ఆర్థికమంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ ప్రతిపాదించగా అధ్యక్షవదవికి ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

ఘనా ప్రసిడెంటు శ్రీ క్వామే ఎన్‌క్రుమా పంపిన సందేశాన్ని సమావేశంలో చదివారు. కామన్వెల్త్ శక్తిమంతమయిన ఉత్పత్తిశక్తి అని ఘనా ప్రజలు విశ్వసిస్తున్నారని, దాని ఆదర్శములను సజీవంగా ఉంచడానికై యథోచిత పాత్రను నిర్వహించడానికి వారు సిద్ధంగా ఉన్నారని ఆయన తన సందేశములో తెలియజేశారు.

ఈ సమావేశాన్ని తాను స్వయంగా ప్రారంభించలేకపోయినందుకు ఆయన విచారాన్ని వెలిబుచ్చారు.

బెల్‌గ్రేడ్‌సభ బూవాల్లపై అగ్రరాజ్యాలుశ్రద్ధవహించాలి

సింహళ ప్రధాని విజ్ఞప్తి

కొలంబో, సెప్టెంబరు 13:—

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నిన్నను సింహళం సెనెట్ ఎగువ సభలో మాట్లాడుతూ, గతవారం బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్యాల సమావేశం ప్రకటించిన అభిప్రాయాలు కోట్లకొద్దీ ప్రజలనైరాశ్యాన్ని వ్యక్తం చేస్తున్నవనీ, ఈ అభిప్రాయాలపట్ల అగ్రరాజ్యాలు శ్రద్ధ వహిస్తాయనీ, మనసారా ఆశిస్తున్నానని, అలా శ్రద్ధవహించవలసిందని కోరుతున్నానని అన్నారు.

బెల్‌గ్రేడ్ సమావేశంనుండి శ్రీమతి బండారునాయకే మొన్ననే తిరిగి వచ్చారు. అక్కడ తాను చేసిన ప్రసంగాన్ని, అక్కడి ప్రతినిధివర్గాల నాయకుల సంయుక్త ప్రకటనను, శాంతి విజ్ఞప్తిని ఆమె సభవారికి అందజేశారు.

ఇండియాకు కీన్యా నాయకుని ఆగమనం

సెప్టెంబర్ 15 వ తేదీన

బొంబాయి, సెప్టెంబరు 13:—

కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ కార్యదర్శి డాక్టర్ టామ్ ఎంబోయా, కీన్యా శాసనసభలో ప్రభుత్వేతర సభ్యుడు శ్రీ ఎం. పి. బోక్సే ఇండియాలో పర్యటించే నిమిత్తం సెప్టెంబరు 15 వ తేదీన బొంబాయికి రానున్నారని గోవా ఆశ్రమం కార్యదర్శి ప్రాఫెసర్ లాసియో రోడ్రిక్స్ నేడు తెలియజేశారు. గోవా ఆశ్రమం అభ్యర్థనపై వారు ఇండియాకు వస్తున్నారని సెప్టెంబరు 18 వ తేదీన ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రిని కలుసుకోగలరని, ఆయన అన్నారు.

లార్డ్ పెథిక్ లారెన్స్ కుటుంబానికి నెహ్రూ సానుభూతి సందేశం

ఢిల్లీ, సెప్టెంబరు 13:—

లార్డ్ పెథిక్‌లారెన్స్ మరణానికి సంతాపం తెలుపుతూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఆయన కుటుంబానికి సానుభూతి సందేశం పంపించారు.

లండన్‌లోని ఇండియా హైకమిషనర్ ద్వారా పంపిన ఈ సందేశంలో ఇలా ఉన్నది:

"లార్డ్ పెథిక్‌లారెన్స్ కుటుంబానికి నా సంతాపం సానుభూతి తెలియచేయండి. ఆయన మేము కేవలం భారతదేశమిత్రుడుగానే కాక భారతదేశంలోని మామంటి అనేకులకు స్నేహితుడుగా చూచుకుంటూ, గౌరవిస్తూ వచ్చాము."

లార్డ్ పెథిక్ లారెన్స్

పలువురు ప్రముఖుల జోహార్లు

లండన్, సెప్టెంబరు 12:—

లార్డ్ పెథిక్‌లారెన్స్ సంతాపాలను ప్రకటిస్తూ నేటిరాత్రి పలువురు ప్రకటనలు చేశారు.

లండన్‌లో ఇండియా తాత్కాలిక హైకమిషనర్ శ్రీ టి. ఎన్. కౌల్ ఇలా అన్నారు:

"ఇండియా మిత్రుడని ఆయనపట్ల అందరికీ ఎంతో గౌరవభావం ముండేది. ఇండియా స్వాతంత్ర్యానికి ఆయన చేసిన కృషిని ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా గురుంచు కుంటారు"

లార్డ్ పెథిక్‌లారెన్స్ మరణం "తీరనితోట" అని మాజీ బ్రిటిష్ లేబర్ ప్రధానమంత్రి లార్డ్ అట్లీ ప్రకటించారు.

ప్రముఖ బ్రిటిష్ లేబర్ రాజకీయవేత్త లార్డ్ మోరిసన్ ఇలా అన్నారు: "ఆయన తన విశ్వాసాల కారణంగా ఇబ్బందులపాలు కావలసి వచ్చింది. అయినప్పటికీ ఆయన నిరాశ నిస్పృహలకు లోనుకాలేదు. ఆయన సజ్జనుడు"

లార్డ్ పెథిక్ లారెన్స్

జీవిత సంగ్రహం

ఇండియాకు 1946 లో స్వాతంత్ర్యం ప్రసాదించిన సమయాన లార్డ్-పెథిక్‌లారెన్స్ (89) ఇండియా వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.

బ్రిటన్‌నుంచి స్వతంత్ర భారత ప్రభుత్వానికి అధికారాన్ని బదిలీచేసే విషయమై సంప్రతింపులు జరిపిన బ్రిటిష్ ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహించారు.

బ్రిటిష్ లేబర్‌పార్టీలోని పెద్ద రాజకీయ నేతలలో ఆయన ఒకరు.

ఆయనను మెచ్చుకునేవారు, విమర్శించే వారు కూడా అసేకమంది వుండేవారు. దక్షిణ ఆఫ్రికా యుద్ధంలో బ్రిటిష్ పార్లమెంటరీ నాయకత్వాన్ని నిర్వహించి ఆయన 1900 లో తన పార్లమెంటరీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఆయన ఇండియా వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. 1947 వరకు ఆయన ఆ పదవిలో వున్నారు.

"ఇండియాకు స్వాతంత్ర్యం రావిడి ప్రపంచం స్వతంత్రంగా వుండజాలదు"అని అంటూ 1945 లో జరిగిన ఒక లేబర్ సమావేశంలో అఖిల భారత క్రీడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులకు ఆయన స్వాగతమిచ్చారు.

"బెర్లిన్‌పై యుద్ధానికి అవకాశం లేదు"

ప్రపంచ పరిస్థితి పరిశీలన అనంతరం తాను అభిప్రాయ పడుతున్నట్టు నెహ్రూ వివరణ

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 13:—

అంతర్జాతీయ పరిస్థితి పరిశీలించినతరువాత, సోవియెట్ ప్రధాని క్రుశ్చెవ్‌తో ఇటీవల చర్చలు జరిపిన అనంతరం, బెర్లిన్ సమస్యపై ఏవిధంగా చూచినప్పటికీ పెంటనే యుద్ధం వచ్చే అవకాశం లేదని తా నభిప్రాయపడుతున్నట్లు కేంద్రమంత్రివర్గ సమావేశంలో ప్రధాని నెహ్రూ చెప్పారని తెలుస్తున్నది.

మాస్కోనుండి ప్రధాని నెహ్రూ వచ్చిన తరువాత కేంద్ర మంత్రివర్గ సమావేశం జరగడం ఇదే మొదటిసారి. బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల శిఖరాగ్ర మహానభలో పాల్గొని, అక్కడనుండి మాస్కోను పర్యటించి శ్రీ నెహ్రూ రెండురోజుల క్రిందటనే తిరిగివచ్చారు.

సోవియట్ రాజ్య కూటాలమధ్య ఉద్రిక్త పరిస్థితి కొంతవరకు సడలిందని, శ్రీ నెహ్రూ నేటి సమావేశంలో చెప్పారట. అయితే రెండు రాజ్యకూటాల నాయకులు ఎప్పుడు కలుసుకొనగలిగేది తాను ఇప్పుడే చెప్పలేనని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

బెర్లిన్ సమస్యపై యుద్ధనివారణకు ప్రెసిడెంట్ కెన్నెడీ, కృశ్చేవ్‌లు ఇరువురు ముఖాముఖి సంప్రతింపులు జరపాలని బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్యాల సమసభ విజ్ఞప్తి చేసినవిషయం తెలిసినదే.

కాటంగాలో అత్యవసరపరిస్థితి

కొంగో ప్రధాని అదొలా ప్రకటన

లియోపోల్డ్‌విల్లి, సెప్టెంబర్ 13:—

కాటంగాలో అత్యవసర పరిస్థితి విధించినట్టు కొంగో ప్రధాని సిరిల్ అదొలా ప్రకటించారు. లిజిబెత్‌విల్లిలో సమితి సైన్యానికి కాటంగా సాయుధ బలాలకు మధ్య పోరాటం చెలరేగిన ఆనంతరం అదొలా ఈ ప్రకటన చేశారు.

కొంగో ప్రభుత్వంపై సాగిస్తున్న విద్వేష ప్రచారాన్ని అరికట్టడానికై తమ కోరికకై లిజిబెత్‌విల్లి శాఖియో శాంద్రాన్ని సమితికై నియమించినట్టు అదొలా ప్రకటనలో తెలియజేశారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రెసిడెంట్ షోంబే రక్షణకు సమితి హామీ ఇవ్వించిందని ఇప్పటికీ తనతో సంప్రతింపులు నిమిత్తం షోంబే రాగలరని ఆశిస్తున్నానని అదొలా అన్నారు.

నదీలోయ ప్రాజెక్టులు

(1 వ పేజీ తరువాయి)

ఇంతకుపూర్వం, అమెరికా ప్రభుత్వానికి భారత ప్రభుత్వానికి జరిగిన ఒప్పందాల సమసరించి, ఈ అయిదు ప్రాజెక్టులకు అమెరికా ప్రభుత్వం 85.1 కోట్ల రూపాయలను కేటాయించింది. ఫరీకాక, హీరాకుడ్, దామోదర్‌వాలీ, మాహి, కక్రపార్, మహానది, కుంద, కొన్యా ప్రాజెక్టులకు ఈ నిధినుంచి 3.9 కోట్ల రూపాయలను అమెరికా కేటాయించింది.

మై మొత్తం, ఇప్పుడు కొత్తగా ఇస్తున్న 45 కోట్ల రూపాయల మొత్తం కలిసి ప్రాజెక్టులకు ఈ క్రింది విధంగా సంపిణీచేయబడుతుంది:

చంబల్: 14.1 కోట్లు
నాగార్జునసాగర్: 20.5 కోట్లు
కోసి: 9.2 కోట్లు
భద్ర: 1.5 కోట్లు.
తుంగభద్ర: 3.6 కోట్లు.

కాటంగాలో 40 మంది మృతి

లండన్, సెప్టెంబరు 13:—

కాటంగా బలాలకు సమితిసేనలకు జరిగిన పోరాటంలో నేటివరకు 40మందివరకు మరణించారు. మరణించినవారిలో ఒక భారతీయ కూర్మాసైనికుడు ఉన్నాడు.

ప్రెసిడెంట్ ప్రసాద్

వచ్చేనెల నుండి అధికార బాధ్యతలను స్వీకరిస్తారట

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ సెప్టెంబర్ 13:—

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ వచ్చేనెల ప్రారంభం నుండి తన అధికార బాధ్యతలను స్వీకరిస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇటీవల ఆగా జబ్బు పడినందువల్ల రెండునెలల నుండి ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసినదే.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి మామూలు స్థాయికి వచ్చింది. మూడు వారాల నుండి ఆయన ఏమామూలు ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం రాష్ట్రపతి భవనం చుట్టూ పువ్వు తోటలో విహరిస్తున్నారు.

జబ్బు పడినప్పుడు దేశంలో జరిగిన సంఘటనలు అన్నింటిని ప్రెసిడెంట్ ప్రసాద్ తెలుసుకున్నారు. ఆప్పటి పత్రికలను ఆయన చదివారు కూడా.

ప్రెసిడెంట్ ప్రసాద్ కోలుకుంటున్నప్పటికీ రాష్ట్రపతి భవనంలో యిప్పటికీ ఎప్పుల వున్నారు. జూలై 19 వ తేదీన ఆకస్మాత్తుగా ప్రెసిడెంట్ జబ్బుకు గురి అయ్యారు. ఆప్పటి నుండి ఏక్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ ప్రెసిడెంట్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

షోంబేకి హామర్‌షెల్డ్ ఆహ్వానం

కాంగోవివాదం తుది పరిష్కారానికై చర్చలకోసం

లిజిబెత్‌విల్లి, కాటంగా, సెప్టెంబర్ 13:—

కాటంగా కాంగో వివాదం తుది పరిశీలకు తుదుతంగా పరిష్కరించడంకోసం లియోపోల్డ్‌విల్లికి వచ్చి ముఖాముఖి చర్చలలో పాల్గొనవలసిందిగా కాటంగా ప్రెసిడెంట్ శ్రీమోయిసే షోంబేని మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ ఆహ్వానించినట్లు సమితి నేడు ప్రకటించింది.

షోంబేకి హామర్‌షెల్డ్ ఆహ్వానం

కాంగోవివాదం తుది పరిష్కారానికై చర్చలకోసం

ఎలిజబెత్‌విల్లి, కాటంగా, సెప్టెంబర్ 13:—

కాటంగా కాంగో వివాదం తుది పరిశీలకు తుదుతంగా పరిష్కరించడంకోసం లియోపోల్డ్‌విల్లికి వచ్చి ముఖాముఖి చర్చలలో పాల్గొనవలసిందిగా కాటంగా ప్రెసిడెంట్ శ్రీమోయిసే షోంబేని మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ ఆహ్వానించినట్లు సమితి నేడు ప్రకటించింది.

రష్యాచే మరొక అణ్వాస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, సెప్టెంబర్ 12:

సోవియట్ యూనియన్ నేడు వాతావరణంలో మరొక అణ్వస్త్ర పాటవ పరీక్షను జరిపిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

దీనినుంచి వెలువడే మృత్యుధూళి చాలా మెగా టన్నుల వరకు వుంటుందనీ, దాని ప్రేలుడుశక్తి చాలా లక్షలటన్నుల టి.ఎన్.టి. కి తుల్యమనీ అణుశక్తి కమిషన్ వివరించింది.

ఈ పరీక్ష ఉత్తరధ్రువమండలంలో నోవాయా జెమ్లాలవద్ద జరిగింది. సెప్టెంబరు మొదటి తేదీన అణ్వస్త్రపరీక్షలను తిరిగి ప్రారంభించి నప్పటినుంచీ ఇప్పటివరకు జరిగిన పరీక్షలలో ఇది ఏడవది.

నర్మదానది వరదలు:

బ్రోచ్ జిల్లాలో మరొక 87 మంది గల్లంతు

కనీసం 80 మందియినా నిన్న నర్మదానదిలో సంభవించిన పడవ ప్రమాదంలో మరణించి వుంటారని అధికారికంగా తెలియజేయబడిన 24 గంటలలోను మరొక 87 మంది వీరిలో అధికభాగం స్త్రీలు, పిల్లలు కూడ తెలియకుండా గల్లంతు అయినట్లు తెలియజేయబడింది.

సూరత్, సెప్టెంబర్ 12:—

ఇంతవరకు 32 మంది కాసాడబడినారనీ, నరణించినవారి శవాలేవీ ఇంతవరకు దొరకలేదనీ అధికారులు ప్రకటించారు. మరణించినవారిలో ఒక భారతీయ సైనికుడు ఉన్నాడు.

లేదని బోట్ వల్సాకలక్టరు కుమారి రషీదాబేన్ విలేఖరులకు తెలియజేశారు.

రస్సెల్ దంపతులకు కారాగార శిక్ష

అణ్వాస్త్ర వ్యతిరేక ప్రదర్శన జరపమనటమె బ్రిటన్‌లో నేరమైన ఉదంతం

లండన్, సెప్టెంబర్ 12:—

న్యాయస్థానం ఆజ్ఞలకు బద్ధులుకానందుకుగాను బ్రిటిష్ తత్వవేత్త రస్సెల్‌కు ఆయన భార్యకు ఒక లండన్ మాజిస్ట్రేటు ఏడు రోజులు జైలుశిక్ష విధించారు.

మాజిస్ట్రేటు రస్సెల్‌కు ముందు రెండు నెలలు జైలుశిక్ష విధించారు. ఆ తరువాత,రస్సెల్ ఆరోగ్యానికి సంబంధించిన ఒక మెడికల్ సర్టిఫికెట్టు చూపగా, మాజిస్ట్రేటు శిక్షను ఏడు రోజులకు తగ్గించారు.

లండన్‌లోని బో స్ట్రీట్ మాజిస్ట్రేట్ రస్సెల్ దంపతులపై శిక్ష ప్రకటించగా, వివరణ చూడవచ్చినవారు, 'ఇది సిగ్గుచేటు పని' 'ఫాసిజం' అని కేకలు వేశారు.

అణ్వాస్త్రపరీక్షలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపమని ప్రజలను ప్రోత్సహించి, శాంతికి భంగం తెచ్చినందే అభియోగంపై రస్సెల్ దంపతులకు, మరి 100 మందికి సమన్లు జారీ చేయబడిన విషయం మా పాఠకులకు విదితమే. రస్సెల్ దంపతులకు కాక మరి 100 మందికి కూడా జైలుశిక్ష విధింపబడింది. వీరిలో మైకేల్‌స్కాట్, డాక్టర్ అకెర్ కంఫర్ట్ కూడా ఉన్నారు. వీరికి ఒకనెల జైలుశిక్ష వేశారు.

'మీరు న్యాయస్థానం ఆజ్ఞలకు బద్ధులు కాలేరా?' అని మాజిస్ట్రేట్ ప్రశ్నించగా 'కాదు', అని శ్రీ రస్సెల్ స్పష్టంగా జవాబిచ్చారు.

హామర్‌షెల్డ్‌కు షోంబే ఆహ్వానం

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబరు 12:—

కాంగోకు వచ్చిన మెమొరెండంకై కాటంగాకు రావలసిందిగా కోరుతూ మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ హామర్‌షెల్డ్‌కులఆహ్వానాన్ని పంపానని, ప్రెసిడెంట్ షోంబే నేడు, ఇక్కడ ప్రకటించారు.

కాంగో ప్రధాని ఆహ్వానం కలుసుకొనడానికి తాను లియోపోల్డ్‌విల్లికి వెళ్ళనని, మరొక్కడైనా ఆయనను కలుసుకొనడానికి సిద్ధంగా ఉన్నానని కూడా శ్రీ షోంబే తెలియజేశారు.

హామర్‌షెల్డ్‌ను లియోపోల్డ్‌విల్లితో కలుసుకోవలసిందిగా సమితి తనకు ఆహ్వానం పంపినదనే వార్తను షోంబే ఖండించారు.

రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య గురింపు సమస్య

నిరాహారదీక్ష ప్రారంభించడానికి కార్యదర్శుల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:—

రక్షణశాఖ ఉద్యోగుల సంఘాలను గుర్తించవేయాన్ని ప్రభుత్వంఇప్పటికీవాయిదావేస్తున్నందుకు నిరసనగా సెప్టెంబరు 15వ తేదీనుంచి అఖిల భారత రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి అయిన శ్రీయస్.యం.జోషి, శ్రీ కె.జి.శ్రీవాల్సవనార్లునిరవధికంగానిరాహారదీక్ష ప్రారంభించనున్నారని ఈ సమాఖ్యఉపాధ్యక్షుడు శ్రీ యస్. యస్. బెనర్జీ నేడుయిక్కడ పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

భాట్మండూలో సినిమాథియేటర్ అగ్ని దగ్ధం

భాట్మండు, సెప్టెంబరు 12:—

భాట్మండులోని ప్రబ్రాండమైన సినిమా థియేటర్ "జనసేవ" నేటిరాత్రి దారుణాగ్ని ప్రమాదానికి ఆహుతి అయిపోయింది. ఇంతకు పూర్వం ఈభవనం టవున్‌హాలుగా వుండేది. చరిత్రాత్మకమైన ఈసుందర భవనం కొద్ది గంటలకాలంలో భస్మీభూతం అయింది.

కేంద్రప్రభుత్వపు ఆదాయం వసూళ్లు

క్రిందటిసంవత్సరంకంటె పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:—

కేంద్రప్రభుత్వ ఆదాయాలు పెరుగుదలను సూచిస్తున్నట్లు ఒక అధికారప్రకటనవల్ల తెలుస్తున్నది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం మొదటి నాలుగు నెలలలోను ఆదాయం వసూళ్ళు 269.60 కోట్లుకాగా క్రిందటి ఆర్థికసంవత్సరం మొదటి నాలుగునెలలలోనూ ఆదాయం వసూళ్ళు 231.48 కోట్లరూపాయలు మాత్రమే. 1960 జులై నెలలో వసూళ్ళు 58. 36 కోట్ల రూపాయలుకాగా 1961 జులై నెల వసూళ్ళు 67.29 కోట్లరూపాయలు.

తూర్పుజర్మనికి బెర్లిన్‌లో బాధ్యతల అప్పగింత

రష్యా చర్యను ఆమెరికా ఆమోదింపజాలదట

వాషింగ్టన్, సెప్టెంబరు 12:—

ఏకపక్ష నిర్ణయం ద్వారా సోవియట్‌యూనియన్ బెర్లిన్‌లో తన బాధ్యతను తూర్పు జర్మనీ ప్రభుత్వానికి బదిలీ చేయటాన్ని అమెరికా అంగీకరించజాలదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

తూర్పు జర్మనీతోకే గాని, తూర్పు బెర్లిన్‌తోకే గాని వేరేశాచదలచిన విదేశీయులందరూ అందుకు తూర్పు జర్మనీ అధికారుల అనుమతి పొందాలని పేర్కొంటూ తూర్పు జర్మనీతోనె రష్యన్‌రాయబారి శ్రీ వెసైలేవ్ పెర్యుషిన్ ఇటీవల పాశ్చాత్య రాజ్యాలకు అందజేసిన లేఖపై వ్యాఖ్యానిస్తూ అమెరికన్ ప్రతినిధి పైవిధంగా అన్నారు.

టైపే తుపానులో మృతులు

టైపే, (ఫార్మోజా), సెప్టెంబరు 12:—

ఫార్మోజాలో సంభవించిన "వేమేరా" తుపాను వలన మరణించిన వారి సంఖ్య 39 కి పెరిగింది.

కుష్ఠు సమస్త మహావ్యాధులకు మొదటి నెలలలో 40% నివారణ 10% నివారణ
మలెపిసన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర ఔషధ పెడర్స్ హైదరాబాదు

VENUS
TRADE MARK
BANIANS

ఒ బొజ్జగణపయ్యా నీబంధు నేనయ్యా
2 వ వారం
కోరిన వరములిచ్చి కాపాడిన ప్రత్యక్ష దేవుడు
శ్రీ సారథి స్టూడియోస్ చిత్రం
కలసివుంటే కలదుసుఖం
దర్శకత్వం పాపి చాణిక్య
NVKR

Rabil TOOTH POWDER
రబిల్ పండ్ల పొడి
10nP. 20 nP.

మీ దుస్తులను చెమటనుండి కాపాడును
పనామా బనియన్లు
పనామా హోసైరీస్, తిరుప్పూరు

తామర?

కెంప్ కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి
కెంప్ & కం. లిమిటెడ్
KC-R/7TEL

ప్రకటన

విషయం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1961-62 కంపౌండర్ల శిక్షణ

1961 అక్టోబరు 1 వ తేదీనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో 1961—62 సం. కంపౌండర్ల శిక్షణ ప్రారంభించబడుతుందని ప్రకటించడమైనది. క్రింద తెల్పిన శిక్షణ కేంద్రాల సూపరింటెండెంట్లకు, దరఖాస్తు ఫారములు 1961 సెప్టెంబరు 21 వ తేదీ లోపుగా పంపుకోవచ్చును.

ఆంధ్ర ప్రాంతం

50 వ. ప్రైవేట్లు సంపూర్ణమైన ఆసుపత్రి ... అనంతపురం
2. „ చిత్తూరు
3. „ కడప
4. „ నెల్లూరు
5. „ రాజమండ్రి
6. „ ఏలూరు
7. „ మచిలీపట్నం
8. „ గుంటూరు
9. „ కర్నూలు
10. „ శ్రీకాకుళం
11. సూపరింటెండెంటు కింగ్‌జార్జి ఆసుపత్రి విశాఖపట్నం
12. „ విక్టోరియా స్త్రీల, పిల్లల ఆసుపత్రి, విశాఖపట్నం

తెలంగాణా ప్రాంతం

II. శిక్షణ కేంద్రం:—
1. సూపరింటెండెంటు, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, హైదరాబాదు
2. „ గాంధి ఆసుపత్రి సికింద్రాబాదు
3. „ యం.జి.యం. ఆసుపత్రి వరంగల్లు
4. ప్రభుత్వ హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రి నిజామాబాదు
5. „ మహబూబునగరం
6. „ కరీంనగరం
7. „ నల్లగొండ
8. „ ఆదిలాబాదు

III. ప్రైవేటు సంస్థలు—ఆంధ్రప్రాంతం—
1. కుగ్లర్ ఆసుపత్రి గుంటూరు
2. సెంటుజోసెఫ్ ఆసుపత్రి గుంటూరు
4. ప్రైవేటు సంస్థలు — తెలంగాణా ప్రాంతం:
1. మారుతి ప్రసూతి నర్సింగుహోం ... కాచిగూడ, హైదరాబాద్

వయస్సు, విద్యార్హతలు:

1. 1961 సెప్టెంబరు 1 వ తేదీ నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరములకు లోపు గాని 27 సంవత్సరములకు మించిగాని ఉండరాదు.

2. ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర, మద్రాసు విశ్వ విద్యాలయాలు నిర్వహించిన మెట్రిక్యులేషనులో ఉత్తీర్ణులై యూనివర్సిటీ విద్యా కోర్సులో ప్రవేశ అర్హత కలిగి కనీస విద్యార్హత ఉండవలెను. సూపరింటెండెంటు ఉస్మానియా జనరల్ ఆసుపత్రి హైదరాబాద్, గాంధి ఆసుపత్రి సికింద్రాబాద్, యం. జి. యం ఆసుపత్రి వరంగల్లు, కరీంనగరం, మహబూబు నగరం, నిజామాబాదు జిల్లా వైద్య శాఖాధికారుల నుండి తెలంగాణా ప్రాంతం అభ్యర్థులు దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టసులు పొందవచ్చును. తమస్వంత అడ్రసుగల కవర్లు పంపవలెను.

ఆంధ్రప్రాంతం అభ్యర్థులు, దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టసులు పై తెల్పిన శిక్షణ కేంద్ర సూపరింటెండెంట్స్‌వద్ద పొందవచ్చును. తమస్వంత అడ్రసుగల అతికించిన కవర్లను పంపవలెను.

(సం) ఎ.టి యం. అబ్దుల్ ఖాదర్, డిప్యూటీ డైరెక్టరు, వైద్యశాఖ, హైదరాబాదు.

బెల్‌గ్రేడ్‌సభ విజ్ఞప్తి

కీటా, సుకర్నోలు కెన్నెడీకి అందజేసిన వైనం

వాషింగ్టన్, సెప్టెంబరు 13:— బెర్లిన్ విషమ పరిస్థితి పరిష్కారానికై శిఖరాగ్ర సమావేశం జరగాలంటూ బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల సమావేశం చేసిన విజ్ఞప్తిని అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీకి ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్నో, మాలీ ప్రెసిడెంట్ కీటా నిన్నఅందజేశారు. వైట్‌హౌస్‌లో ఈ ముగ్గురి సమావేశం 50 నిమిషాలసేపు జరిగింది.

బెల్‌గ్రేడ్ సమావేశంలో పాల్గొన్న 25దేశాల తరఫున దూతలుగా వచ్చిన ప్రెసిడెంట్ సుకర్నో, ప్రెసిడెంట్ కీటా పత్రికావిలేఖరులను కలుసుకోకుండా ప్రయివేటు ద్వారం గుండా వైట్‌హౌస్‌లో ప్రవేశించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీనికలుసుకున్న అనంతరం సిరు పక్క ద్వారంగుండా వెళ్లిపోయారు. తమ నెవ్వరూ గుర్తించకుండా వుండాలనుకునేవారు ఈ ద్వారంగుండా వెడుతూవుంటారు.

ప్రెసిడెంట్ కెన్నెడీతో వీరి సమావేశానంతరం ప్రకటన ఏమీ వెలువడలేదు.

ఈ ముగ్గురు ప్రెసిడెంట్‌లు నేటి ఉదయం ఎనిమిది గంటలకు (ఇండియాకాలం) మళ్లీ కలుసుకుంటారు. వైట్‌హౌస్‌లో విందార గిస్తారు.

ఈ రెండవసారి జరిగే సమావేశం తుది సమావేశం. ఈ సమావేశానంతరం ఒక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు.

అయూబ్‌తో సంభాషణలు

చాలా 'చక్కగా' సాగినవని నేపాల్‌రాజు ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 13:— ప్రెసిడెంట్ అయూబ్‌తో తన సంభాషణలు ఎంతో చక్కగా సాగినవనీ, పాకిస్తాన్ పర్యటన తనకు ఎంతో అహ్లాదాన్ని కలిగించినదనీ, నేపాల్‌రాజు మహేంద్ర, నేటిరాత్రి, ఇక్కడ, పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్ఠి చేస్తూ అన్నారు.

కరాచీలో నేపాల్ రాయబారి నేటిరాత్రి, శ్రీ మహేంద్ర గౌరవార్థం విందుచేశారు.

విజయవాడలో 600 మంచాల ఆస్పత్రి: వైద్య కళాశాల ఆవశ్యకత

శ్రీ కాళేశ్వరరావు ఉద్ఘాటన

హైదరాబాదు, సెప్టెంబరు 13:— ఆంధ్రదేశానికి నడిగడ్డఅయిన విజయవాడలో 600 మంచాలు కలిగిన ఆస్పత్రిని, ఒక వైద్యకళాశాలను, ఏర్పాటుచేయడం అత్యంతఅవసరమని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు, ఇక్కడ, పత్రికా విలేఖరులకిచ్చిన ఒక ఇంటర్వ్యూలో గట్టిగా విజ్ఞప్తిచేశారు.

స్థానిక ప్రజల విరాళాలపై ఆధారపడకుండా నగరాల ప్రాధాన్యాన్నిబట్టి ఆస్పత్రులు, పాఠశాలలు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం సంకల్పించడం చాలా ముదావహమని ఆయన అన్నారు.

స్థానిక ప్రజల విరాళాలను పురస్కరించుకుని, ఈ సౌకర్యాలను ఏర్పాటుచేసే విధానాన్ని సంజీవరెడ్డి మంత్రివర్గం అనుసరించేదనీ, కాని, ఇప్పటి మంత్రివర్గం అలాకాక నగరాల ప్రాధాన్యాన్నే దృష్టిలో ఉంచుకుని ఈ సౌకర్యాలను ఏర్పాటు చేయాలనే విధానాన్ని అనుసరిస్తూ ఉన్నదనీ స్పీకర్ వివరించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో, ఆంధ్రదేశంలోని కొన్ని ముఖ్యపట్టణాలలో ఆస్పత్రులలో మంచాల సంఖ్యను హెచ్చించడానికి ప్రస్తుత ప్రభుత్వం సంకల్పించినదని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రంలో హైదరాబాదు తరువాత, అత్యధిక జనసంఖ్య కలిగి ఉండడం మాత్రమే కాక, అనేక విధాలుగా అధికమైన ప్రాధాన్యం కలిగిన విజయవాడ పట్టణంలో పెద్ద ఆస్పత్రి, వైద్యకళాశాల లేకపోవడం శోచనీయమని స్పీకర్ అన్నారు.

విజయవాడకు 250 మంచాలుగల ఆస్పత్రి సరిపోదనీ, కనీసం 600 మంచాలుగల ఆస్పత్రినైనా విజయవాడలో నిర్మించడం అవసరమనీ ఆయన ఉద్ఘాటించారు.

కర్నల్ భట్టాచార్య విచారణ

పశ్చిమబెంగాల్ శాసనమండలిలో ప్రస్తావన

కలకత్తా, సెప్టెంబర్ 13:— గూఢచారి అభియోగాలపై పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం విచారణ జరుపుతున్న కర్నల్ భట్టాచార్యను గురించిన ప్రస్తావనను, శ్రీ యస్. యస్. సన్యాల్ (స్వతంత్ర) నేటి ఉదయం పశ్చిమ బెంగాల్ శాసనమండలిలో తీసుకొనివచ్చారు. ఈ విచారణకు సంబంధించిన పత్రాలను శాసన మండలికి సమర్పించాలని కోరుతూ ఆయన ఒక తీర్మానం ప్రవేశ పెట్టారు.

కర్నల్‌భట్టాచార్యరక్షణకు హామీకల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలను చర్చించడానికి ఈ పత్రాలు అవసరమని శ్రీ సన్యాల్ తన తీర్మానంలో పేర్కొన్నారు.

''పత్రాలను కోరుతూ'', తీర్మానం ప్రవేశపెట్టడమనేది శాసన మండలికి క్రొత్త విషయమని, ఇతరులతో సంప్రదించిన పిదప, ఈ తీర్మానంపై చర్చ ప్రవేశ పెట్టడానికి అనుసరించవలసిన పద్ధతిని తాను యోచించగలనని శాసన మండలి అధ్యక్షుడు అన్నారు.

కర్నల్ భట్టాచార్యను హఠాత్తుగా ఎత్తుకొని పోయి పాకిస్తాన్ సైనిక న్యాయస్థానంలో విచారణ జరుపుతున్నందుకు, పశ్చిమబెంగాల్ ప్రజలు తీవ్ర నిరసనను తెలుపుతూ, రాష్ట్ర శాసనసభలో ఒక తీర్మానం చేయాలనీ, భట్టాచార్య విడుదలకు ఒక నిర్దిష్ట పద్ధతిలో యత్నించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలనీ, శ్రీ సన్యాల్ తన తీర్మానంలో అభ్యర్థించారుకూడా.

శ్రీ సన్యాల్ తన తీర్మానంలో ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

''కర్నల్ భట్టాచార్యను తిరిగి అప్పగించడానికి పాకిస్తాన్‌పై ఒత్తిడి చేయమని కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి చేయాలి. పాకిస్తాన్ కర్నల్ భట్టాచార్యను తిరిగి అప్పగించడం జరగకపోతే, కామన్వెల్త్ ఆధ్వర్యంక్రింద కాని, మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంక్రింద కాని ఏర్పాటైన ఒక న్యాయస్థానంలో ఆయన్ను విచారించాలని ఒత్తిడి తీసుకురావాలి.''

యుద్ధం వస్తే బెర్లిన్ రక్షణ సాధ్యమే

ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థ సెక్రెటరీ జనరల్ ప్రకటన

అట్టావా, సెప్టెంబరు 13:— ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సెక్రెటరీ జనరల్ శ్రీ డర్క్‌స్టికర్ మొన్నరాత్రి ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, సైనికదృష్ట్యా చూస్తే బెర్లిన్ విషమ పరిస్థితి యుద్ధంగా పరిణమించేపక్షంలో ఆ నగరాన్ని రక్షించడం సాధ్యమనీ, అలా రక్షించడం జరుగుతుందనీ అన్నారు.

అణ్వస్త్రాలను ఇప్పటిలాగాగాక ఇంకా ఎక్కువ ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాలకు ఇవ్వాలనీ, వాటిపైశ కంట్రోలు మొత్తంమీద ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు వుండాలనీ తాను భావిస్తున్నట్లు కూడా శ్రీ స్టికర్ తెలియజేశారు.

కెనడా ప్రధాన మంత్రి శ్రీ జాన్ డీఫెన్‌బేకర్, శ్రీ స్టికర్‌లు అనేక విషయాలపై చర్చలు సాగిస్తున్నారు.

సర్దార్ సంత్‌సింగ్ మరణం

ఇథియోపియాలో మాజీ భారత రాయబారి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:— ఇంతకుపూర్వం, ఇథియోపియాలో భారత రాయబారిగా పనిచేసిన సర్దార్ సంత్‌సింగ్ నేడు ఇక్కడ స్వర్గీయులైనారు. ఆయన వయస్సు 79 సంవత్సరాలు.

పంజాబీ సుబా ఆందోళన

అకాలి, కమ్యూనిస్టుల అరెస్టులు

అమృత్‌సర్, సెప్టెంబరు 12:— పంజాబీసుబా ఆందోళనకు నిన్న ఇక్కడ పోలీసులు నలుగురు అకాలీలను ఎనిమిదిమంది కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. ఇప్పటి వరకూ ఈ కారణంగా అరెస్టయిన వారి సంఖ్య 349. అరెస్టయినవారిని మేజిస్ట్రేటు ఎదుట హాజరుపర్చగా వారు సంవత్సరం కాలంపాటు శాంతిభద్రతల పూచీకత్తులు ఇమ్మని ఉత్తర్వులు జారీచేశారు.

పోలీసులు గాలిస్తున్న కొందరు కమ్యూనిస్టులు అజ్ఞాతవాసంలోకి వెళ్లగా అకాలీలు గురుద్వారాలలో ఆశ్రయం పొందుతున్నారు.

భటిండా జిల్లాలో ఇప్పటికి అరెస్టయినవారి సంఖ్య 160.

ఇండోనేసియాలో కరువు పరిస్థితి

జకార్తా, సెప్టెంబరు 13:— ఇండోనేషియాలో దేశ వ్యాప్తంగా ఉన్న కరువు స్థితి ఫలితంగా కనీసం అయిదుగురు అన్నార్తులు మరణించిఉంటారని వార్తలవల్ల తెలుస్తున్నది.

ఢిల్లీకి 'గోరా' ప్రస్థానం

అక్టోబర్ 8 వ తేదీన ప్రారంభం

నాగపూర్, సెప్టెంబరు 13:— పార్లమెంటులో పార్టీ కూటాలను విప్పాలను నెనువెంటనే రద్దు చేయాలని ఆడంబరాన్ని, అధిక వ్యయాన్ని త్యజించాలనీ, ప్రభుత్వాన్ని కోరేటందుకుగాను అక్టోబరు 8 వ తేదీన సేవాగ్రామం నుండి ఢిల్లీకి 15 మంది వాలంటీర్లతోసహా పాదచారిగా ప్రజాయాత్ర ప్రారంభించనున్నానని అఖిలభారత సత్యాగ్రహ సమాజం స్థాపకుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు నిన్న ఇక్కడ ఒక పత్రికావిలేఖరుల సమావేశములో ప్రకటించారు.

అఖిలభారత సత్యాగ్రహ సమాజం లక్ష్యాలను తను ప్రారంభించనున్న ప్రస్థానం ఉద్దేశ్యాలను వివరిస్తూ, ప్రధాని నెహ్రూకు తా నొక లేఖ వ్రాశానని కూడా శ్రీ గోపరాజు రామచంద్రరావు గారు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ప్రధాని వద్దనుండి సమాధానం కొరకు ఈ నెలాఖరు వరకు వేచివుంటానని ఆ పిదప ఈ లేఖలోని వివరాలను పత్రికలలో విడుదల చేయగలననీ శ్రీ గోరా అన్నారు.

1962 జనవరినాటికి తను వాలంటీర్లతో సహా ఢిల్లీకి చేరుకోగలనని త్రోవలో వివిధ పట్టణాలగుండా ప్రయాణం చేస్తూ ఉన్నప్పుడు ప్రజాభిప్రాయాన్ని తాము సమీకరించగలమని, శ్రీ గోరా అన్నారు.

ఢిల్లీకి చేరిన తరువాత నెహ్రూను కలుసుకుని దేశంలో పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని స్థాపించవలనే విషయములో ఆయన సహకారాన్ని కోరగలమని ఆయన అన్నారు.

గంటకు 3,645 మైళ్ల వేగాన జెట్ విమాన ప్రయాణం

అమెరికా ఘన విజయం

ఎడ్వర్డ్స్ విమానబలస్థావరం (కాలిఫోర్నియా), సెప్టెంబరు 13:— ఎక్స్ 15 అనే ప్రయోగాత్మకమయిన రాకెట్ విమానం గంటకు 3,645 మైళ్ళ వేగాన ఇవాళ ప్రయాణం చేసింది. గత జూన్‌లో ఇదే విమానం పయనించినదానికంటే ఈ వేగం గంటకు 42 మైళ్ళు ఎక్కువ.

ఈ రెండు ప్రయాణాల సందర్భాన ఈ విమానాన్ని జోవాకర్ అనే వైమానికుడు నడిపారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నిర్బంధితులు

గత జూన్ నెల అంతానికి 87 మంది వున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:— ఈ సంవత్సరం జూన్ నెల అంతంనాటికి 87 మంది ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నిర్బంధంలో వున్నారు. అంతకుముందు ఆరు నెలల క్రింద ఈచట్టం క్రింద నిర్బంధంలోవున్నవారి సంఖ్య 95.

మధ్యభారత్ పరీక్షలకు ఫీజు

హైదరాబాద్, సెప్టెంబరు 13:— మధ్యభారత ఇంటర్ మీడియట్, మెట్రిక్యులేషను పరీక్షలకు చెల్లించే రుసుములు రొఖ్ఖరూపములో చెల్లించాలని చాదర్‌ఘట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకటించారు.

పశ్చిమ బెర్లిన్‌లో సమితి సంస్థలు

ఒకటి, రెండిటి ఏర్పాటు విషయమై సమితిలో పరిశీలన జరుగుతున్నదట

మిత్రరాజ్యసమితి, (న్యూయార్క్) సెప్టెంబర్ 12:— మిత్రరాజ్యసమితికి చెందిన ఒకటి రెండు సంస్థలను పశ్చిమ బెర్లిన్‌కు తరలించేటందుకు గల అవకాశాలను ఇక్కడ జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

అయితే మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను సమితిలోని పశ్చిమ జర్మన్ ప్రభుత్వపు పరిశీలకుడు హెర్ హెన్రిచ్ కాఫ్‌స్టీన్ నిన్నను కలుసుకున్నప్పుడు ఈవిషయంపైన చర్చ జరగలేదని అభిజ్ఞవర్గాలవా రన్నారు.

కాని, పశ్చిమబెర్లిన్‌కు సమితి సంస్థలు కొన్నిటి తరలింపు విషయమై పశ్చిమజర్మన్‌లకు, ఇక్కడి వారి మిత్రదేశాలప్రతినిధివర్గాలకు మధ్య కొంత చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా, ''రెండు జర్మనీల ఆలోచనకు'' ప్రపంచంలో బలం ఏర్పడుతున్నందుకు తాము చాలా కలత చెందుతున్నామని పశ్చిమజర్మన్ లాబీలలో ప్రకటిస్తున్నారు. ప్రపంచంలోని కొందరు ప్రముఖ రాజకీయవేత్తలు 'రెండు జర్మనీలవిషయమై బహిరంగప్రకటనలకారణంగా పశ్చిమ బెర్లిన్ పౌరులధైర్య స్థైర్యాలు దెబ్బతింటున్నాయని వారన్నారు. ''వారు నిరాశా నిస్పృహలకు లోనుగాకుండా వుండాలంటే, సమైక్య జర్మనీకి భవిష్యత్తులో బెర్లిన్‌రాజధానిగా వుంటుందనే భావం వారికి కలగాలి. అలా జరిగేలోపల ప్రజాస్వామ్య సరిహద్దుస్థావరం ఒకదానిలో నివశిస్తున్నవారివలె వారు జరుపుతున్న కృషిని సోవియెట్‌కూటానికి వెలుపలి దేశాల ప్రజలు హర్షించాలి.''

తటస్థదేశ కృషిపట్ల పశ్చిమ లాబీవర్గాల విమర్శ

అమెరికా ప్రెసిడెంట్ జాన్. ఎఫ్. కెన్నెడీ, సోవియెట్ ప్రధాన మంత్రి శ్రీ నికితా కృశ్చేవ్‌ల ''శిఖరాగ్ర'' సమావేశం ఏర్పాటయేటట్లు చేయడానికై తటస్థదేశాలు జరుపుతున్న కృషిని పశ్చిమ లాబీవర్గాలవారు ఇప్పటికే విమర్శిస్తూనే వున్నారు.

మరణశిక్ష రద్దుప్రతిపాదన

రాజ్యసభలో ప్రభుత్వంచే త్రోసివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:— మరణశిక్షను రద్దుచేయవలెనన్న కాంగ్రెస్ సభ్యుల అనధికార ప్రతిపాదనను నిన్న రాజ్యసభలో ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

మరణశిక్షను రద్దుచేయడానికి అవసరమైన పరిపక్వపరిస్థితులు యిప్పటికింకా దేశంలో నెలకొనలేదని హోంశాఖ ఉపమంత్రిణి శ్రీమతి ఆల్వా పేర్కొనగా, తీర్మానాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సావిత్రిదేవి నిగమ్, దానిని ఉపసంహరించుకొన్నారు.

అంతకుముందు సభలో రెండు గంటలసేపు చర్చజరిగింది. పెక్కుమంది సభ్యులు విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు. కాంగ్రెస్ సభ్యులు శ్రీ పి.యస్.నస్రూ శ్రీఅర్జున అరోరా,స్వతంత్ర సభ్యుడు శ్రీ మణి ప్రభృతులు తీర్మానాన్ని బలపరచగా శ్రీమతి కిద్వాయ్, శాంతవాసిష్ఠ, శ్రీ శీలభద్రయాజీ, శ్రీ దయాల్దాస్ కుర్రే మున్నగువారు వ్యతిరేకించారు.

శ్రీ బి. కె. నెహ్రూ

వాషింగ్టన్, సెప్టెంబరు 13:— అమెరికాలో ఇండియా నూతన రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ తన అధికార పత్రాల ప్రతిని ఒకదానిని అమెరికా రాయబారి శ్రీ డీన్ రస్క్‌కు నిన్నను అందజేశారు.

రాబోయే కొద్ది రోజులలోను శ్రీ నెహ్రూ వైట్‌హౌస్‌తో ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకుంటారు.

నేపాల్ రాజదంపతులు

కరాచీనుంచి లాహోర్‌కు పయనం

కరాచీ, సెప్టెంబరు 13:— పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న నేపాల్ రాజదంపతులు నేడు ఇక్కడినుంచి లాహోర్‌కు బయలుదేరి వెళ్లారు.

ఇక్కడ ఉన్న మూడు రోజులలో నేపాల్ రాజు పాక్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్‌తో చర్చలు జరిపారు. నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ తులసిగిరి కూడా చర్చలకు హాజరైనారు.

ఈ చర్చావివరాలను ఇంతవరకు బయట పెట్టలేదు.

పశ్చిమ బెంగాల్‌లో మాంసం వర్తకుల సమ్మె

కలకత్తా, సెప్టెంబర్ 12:— పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మాంసానికి నిర్ణయించిన ధరలపట్ల నిరసనగా, మాంసం వర్తకులందరూ రాష్ట్రవ్యాప్తంగా నేటినుంచి నిరవధికమైన సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేవరకు మాంసం వర్తకులు తమ సమ్మెను విరమించబోరట.

విజయవాడ సహకార శిక్షణ సంస్థ పాలకవర్గ సంఘ అధ్యక్షుడుగా వీరవాసరం వాస్తవ్యులు శ్రీ ఎస్. శ్రీరంగనాయకులను రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నియమించారు.

గంగానది వరదవల్ల విపరీతమైన నష్టాలు

బీహారులో 1,700 గ్రామాల ముంపు

పాట్నా, సెప్టెంబరు 13:— గంగానది వరదల ఫలితంగా, బీహారులో 1700 గ్రామాలకు, 15 లక్షల మంది జనులకు, తీవ్రనష్టం కలిగినట్లు తెలుస్తున్నది.

బీహార్‌లోని 17 జిల్లాలలోను 9 జిల్లాలు ముఖ్యంగా ఈ నష్టానికి గురి అయినవి.

గత 24 గంటలలోను పశ్చిమ పాట్నా ప్రాంతంలోని దిఘావద్ద గంగానది వరద నీటిమట్టం సుమారు 7 అంగుళాలు తగ్గింది. అయితే, ఇప్పటికీ ప్రమాద స్థాయికిపైన రెండు అడుగుల ఎక్కువ గంగానది ప్రవహిస్తున్నది.

ఇప్పటికీ అనేక ప్రాంతాలు ఇంకా వరద నీటిలో మునిగిపోయిన పరిస్థితిలోనే ఉన్నాయి.

గత 13 సంవత్సరాలలోను గంగానదికి ఇంత పెద్దవరద మరెప్పుడూ రాలేదని అనుకుంటున్నారు.

పాట్నా, షహాబాద్, మాంఘీర్, భాగల్పూర్, సరాన్ మొదలైన జిల్లాలు వరదలవల్ల బాగా దెబ్బతిన్నవి.

నర్మదానది తగ్గుముఖం

సూరత్, సెప్టెంబరు 13:— నర్మదానది బ్రోచ్ పట్టణం వద్ద నేటి ఉదయం 9 గంటలకు 26 అడుగులకు తగ్గిపోయింది. బ్రోచ్ పట్టణంనుంచి వరదనీరు బయటికి పోతున్నది. నదికట్టలపై వరదకు గురిఅయిన గ్రామాలలోకి ప్రజలను తిరిగి వెళ్లనీయాలని జిల్లా అధికారులు నిర్ణయించారు. వారికి రెండురోజులకు అన్నపానాలకు వసతి కల్పించటానికికూడ అధికారులు నిర్ణయించారు.

గోవా విధ్వంసం వద్ద జరిగిన బోటు ప్రమాదం గురించి ఇంక వివరాలేమీ తెలియటంలేదు. ఈ ప్రమాద సందర్భంగా 87 మంది కనిపించటం లేదని అధికారులు చెపుతున్నారు. అనధికారులు ఈ సంఖ్యను 97 గా చెపుతున్నారు.

గంగానది వరద

తగ్గుతున్నట్లు వారణాసి వార్త

వారణాసి, సెప్టెంబరు 13:— గంగానది నీటిమట్టం ఇక్కడ గత 24 గంటలలో 3 అడుగులు తగ్గింది.

నేటి ఉదయం 6 గంటలకు గంగానది నీటిమట్టం 235.38 అడుగులు ఉన్నది. నిన్న ఉదయం నీటిమట్టం 238.30 అడుగులు. గంగానది ఇప్పటికే ప్రమాదస్థాయికి 1.58 అడుగులు ఎక్కువ ఉన్నది.

గరీబ్ — గోవును కొనుక్కోవడం ఉత్తమం



"ఇవి మంచి పాలు కావు. వీటిలో చాలా భాగం నీళ్ళే"
"ప్రతి పాలవాడూ కూడా కొంచెం నీళ్లు కలుపుతాడండి మరి"
"డబ్బు ఎంతైనా సరే, నాకు మాత్రం కల్తీ లేని పాలు కావాలి"
"కల్తీ లేని పాలు కావాలంటే ఇది ఒక్కటే మార్గమండీ!"

మా బాగారం... ఆవిష్కారము...
గణేశ దర్బార్ బత్తి
పుష్పలతా రోస్ దర్బార్ బత్తి
హరినాద్ దర్బార్ బత్తి
పుష్పలతా అగర్ బత్తి
బ్రాంచ్, పి.బి.నం. 641, బెంగళూరు-2
ది నేషనల్ ఫ్లాగ్ పర్‌ప్యూమరి వర్క్స్, పి.బి.నం. 4, చింతామణి (మైసూరు స్టేట్)

వైద్యరత్నం పి. యస్. వారియర్
ఆర్య వైద్యశాల, కొట్టాకల్.
(కేరళస్టేట్) స్థాపితము: 1902
హెడ్డాఫీసు: కొట్టాకల్—రైల్వేస్టేషను, తిరూర్, ఫోన్: 44 (తిరూర్)

బ్రాంచీలు:

1.	కోజికోడ్	ఫోన్ నెం. 2155	కల్లయిరోడ్
2.	తిరూర్	ఫోన్ నెం. 31	స్టేషన్‌రోడ్
3.	పాలఘాట్	ఫోన్ నెం. 104	వడకాంతారా
4.	పాలఘాట్	సెల్సుడిపో	జి. బి. రోడ్
5.	ఎర్నాకులం	ఫోన్ నెం. 674	మహాత్మాగాంధి రోడ్
6.	త్రివేండ్రం	ఫోన్ నెం. 3924	స్టాచూరోడ్
7.	ఈరోడ్	ఫోన్ నెం. 172	మునిసిపల్ బస్‌స్టాండు

ప్రమాణీకరణమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములు, వైద్య నిపుణుల సలహా, కొట్టాకల్‌లోని మా హెడ్డాఫీసునందును, బ్రాంచీలయందును, లభించును. కొట్టాకల్‌లోని మా చీఫ్ ఫిజిషియన్‌చే జాబులద్వారా వైద్య సలహా యివ్వబడును. ప్రత్యేక తైల చికిత్స మొదలైనవి మా చీఫ్ ఫిజిషియన్ ఆజమాయిషీక్రింద దిగువచోట చేయబడును.
గోల్డెన్ జ్యూబిలీ నర్సింగు హోం, కట్టాకల్.
మేనేజింగ్ ట్రస్టీ.


ఆంధ్ర బ్యాంకు
38 ఏండ్ల క్రితం 20 వ శతాబ్దపు తొలి దశలో మాబ్యాంకు చిన్నయెత్తున ఉన్నతాదర్శములతో మచిలీపట్టణంలో స్థాపింపబడింది. ఇప్పుడు 74 ఆఫీసుల ద్వారా ప్రజలకు సేవ చేస్తూ సుప్రసిద్ధ బ్యాంకులలో ఒకటిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించే భాగ్యం చిక్కింది.
సంగ్రహంగా అంకెలు
చెల్లించిన మూలధనం, ఈ నాటికి రిజర్వులు — రు. 64,76,340
ఇప్పటికి డిపాజిట్లు: రు. 15,50,00,000 పైగా
మేము చేసే వివిధ సేవలలో దిగువ తెలిపినవి కొన్ని
రికరింగ్ డిపాజిట్ స్కీం నూతనమైనది
ప్రతి నెల రు. 10/- చెల్లిస్తుంటే
24 నెలలకు రు. 250/-
48 నెలలకు రు. 520/-
72 నెలలకు రు. 820/-
లభిస్తుంది.
ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం
టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజర్
ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్, ఎం.ఎల్.ఎ., (చల్లపల్లి రాజా) — చైర్మన్
విదేశ మారకంసహా అన్నివిధములైన బ్యాంకింగువ్యాపారం చేయబడును.
CHARI-AB/25

ఓటమి... కాని ఎవరిది? అవి అన్నీ సురక్షితమైనవే
మఫత్‌లాల్ గ్రూప్ పాప్లిన్‌లు


విఘ్నేశ్వరుని విగ్రహ కల్పన: సిద్ధివినాయక వ్రతము; దానిఫలము

“యం బ్రహ్మ వేదాంత విదోవదంతి
పరేప్రధానం పురుషం తథాన్యే
విశ్వోద్గతేః కారణ మీశ్వరంవా
తస్మైనమో విఘ్నవినాయకాయ”
అని స్తుతించుచున్నాము.

బ్రహ్మచర్యము వలన సత్వగుణము ప్రధానముగా లభించును. సత్వగుణమునకు తెలుపు రంగు తెలుపు. భీష్ములవారు తెల్లటి వస్త్రములు ధరించినట్లు గలదు. బ్రహ్మచారి యగు విఘ్నేశ్వరుడు శుక్లాంబరధరుడు, శశివర్ణుడు. మరియు సత్వసంపన్నునికి ప్రసన్నత సహజ గుణము. అందువల్లనే

“శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే”

అని ధ్యానశ్లోకము చెప్పబడినది.

ఇంక ‘విఘ్నవినాయకాయ’ విఘ్నేశ్వర, విఘ్నరాజ, విఘ్నహంత యను నామము లేల కలిగిన వని పరిశీలింతము. “ఆవౌ పూజ్యో గణాధిపః” యని ప్రతి కార్యమునకు ముందు విఘ్నేశ్వరపూజ చేయుచున్నాము. “విద్యారంభే, వివాహేచ ప్రవేశే, నిర్గమే తథా, సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే” యనుట కూడ నీవిషయమునే స్పష్టపరచుచున్నది. ఏ కార్యము తలపెట్టినను మంచిరోజున విఘ్నేశ్వరునికి మీదు కట్టుట, కార్యము పూర్తికాగానే పండుగ జేసికొని విఘ్నేశ్వరుని కుండ్రాళ్లుపోసి మీదును విప్పుట పెద్దల యాచారము. వివాహాది కార్యములకు దీక్ష, శక్తి, పదుగురి సహాయము అవసరము. నేటి నాగరకులయందీ యాచారము కనిపించుటలేదుగాని 30, 40 సంవత్సరముల క్రిందట ఈ యాచారము సర్వత్ర పాటింపబడుచుండెను. కార్యదీక్ష పూనుటకు, తగిన శక్తి సంపన్నత కలుగుటకు ఇంటిలోని వారందరు పూనుకొనవలెను. అందులకై సాంసారిక నిత్య వ్యవహారాదులకు మీదుకట్టవలెను. బ్రహ్మచర్యదీక్ష పూనవలెను. తలపెట్టిన కార్యమందే ఇంటివారందరు నిమగ్నులై రాత్రింబవళ్లు కష్టించి పనిచేసినచో నిర్విఘ్నముగా కార్యము కొనసాగును. వివాహ కార్యానంతరం పదునారు రోజుల పండుగను జరుపుకొని విఘ్నేశ్వరుని కుండ్రాళ్లుపోసి మీదు తీసివేయుదురు—సాధారణ జీవితమును యథాప్రకారము నడుపుకొందురు. మీదుకట్టుట యనగా, కట్టిపెట్టుట, ఉపయోగము లేకుండ నుంచుట. “చేయి మీదు కట్టితివా ?” అనుట కలదు. సాధారణముగ ఉపయోగించుదాని నుపయోగింపకుండుట తటస్థించినప్పు డిట్టి ప్రశ్న పుట్టుచుండును. సంసార క్రియా కలాపము కట్టిపెట్టి కార్యదీక్ష పూనుట చేతనే మీదుకట్టుట యను నాచారము కలిగినది. బ్రహ్మచర్యమువలన నిర్విఘ్నముగా కార్యసిద్ధి కలుగునని దీని సారాంశము. మరియు విద్యాభ్యాసమును చేయువారు బ్రహ్మచారులై యుండవలెను. సంగ్రామమునకు బోవువారు అట్టి దీక్ష పూనవలయునని వేరే చెప్పనవసరము లేదు.

విఘ్నేశ్వరపూజ వేదకాలమునుండియు జరుగుచున్నది.

“గణానాంత్వా గణపతిగ్ం హవామహే
కవింకవీనా ముపమశ్రవస్తమమ్
జ్యేష్ఠరాజమ్ బ్రహ్మణామ్ బ్రహ్మణస్పత
ఆనః శృణ్వన్నూతిభిః సీదసాదనమ్.”
(ఋగ్వేదము)

“ఈ సమస్తమైన దేవతాగణములకు నీవే ప్రభుడవు, నాయకుడవు; బుద్ధిమంతులలో బుద్ధిమంతుడవు; ప్రఖ్యాతపురుషులలో అగ్రగణ్యుడవు. మే మొనర్చు సమస్త కర్మలకు నీవే రాజవు. ఓ బ్రహ్మణస్పతీ! యజ్ఞస్థానము నధిష్ఠింపుము” అని దీని తాత్పర్యము.

విఘ్నేశ్వరుడు గణాధిపతి. ప్రథమగణములకు, యక్షగణములకు—దేవతలయొక్క సర్వ కార్యములు ఎవరిద్వారా నడుచునో ఆగణముల కందరకు—ఈత డధిపతి. అనగా సర్వశక్తులు ఈతని యాధీనములో పనిచేయును. బ్రహ్మచర్యావలంబకునికి సర్వశక్తి సామర్థ్యములు ఉండునని దీనినిబట్టి మనము గ్రహింపవలెను. అట్లు శక్తిమంతుడుకాని దుర్బలునకు నిరుత్సాహము, భయము, పిరికితనము మొదలగు దుష్టశక్తులు భూత, ప్రేత పిశాచములవలె కార్యమందు అడ్డుతగిలి విఘ్నమొనరించును. సత్వసంపన్నుడగువాని కట్టి భయముండదు. ఇదే “గణాధిపతి” యొక్క అంతరార్థము.

“తుండము నేకదంతమును
తోరపుబొజ్జను వామహస్తమున్
మెండుగ మ్రోయుగజ్జలును
మెల్లనిచూపులు మందహాసమున్
కొండొక గుజ్జురూపమున
కోరినవిద్యలకెల్ల నొజ్జవై
యుండెడి పార్వతీతనయ
యోయి గణాధిప నీకు మ్రొక్కెదన్”.

అను పద్యము సాధారణముగారానివారుండరు. ఇందు కోరిన విద్యలనెల్ల వినాయకుడు ప్రసాదించునని చెప్పియున్నది. బ్రహ్మచర్య ధర్మము నవలంబించిన వానికి కోరినవిద్య లెల్లను సులభముగా నలవడునని ఇదివరలో చెప్పిన విషయమునే తిరిగి ఇది స్ఫుట మొనరించుచున్నది. అట్టి వానికిచురుకైన బుద్ధిగొప్పమేధ ఉండును గదా. వీనికి గురుతుగా ఏనుగ తలకాయ (పెద్ద తలకాయ) విఘ్నేశ్వరుని కమర్చబడినది. గజానను డగుటచేత తుండముండుట స్వభావమే. ఈ తుండము “ప్రణవస్వరూప వక్రతుండం” అని వర్ణింపబడినది. నాగరలిపిలో ఓం అను అక్షరమును అడ్డముగా త్రిప్పి చూచినచో కుంభస్థలములుగల ఏనుగు తలనుండి, వ్రేలాడు వక్రతుండము గోచరించును. ఓంకారమునుండి సర్వశబ్దములు, అక్షరములు పుట్టెనని నాదోత్పత్తి క్రమములో చెప్పబడి యున్నది. అందుచేత విఘ్నేశ్వరు డక్షరస్వరూపుడు, వాగధిపతి, “పరాది చత్వారి వాగాత్మకం” అని వర్ణింపబడినాడు. పర, పశ్యన్తి, మధ్యమ, వైఖరి యనునవి వాక్కుయొక్క స్వరూపభాగములు.

విఘ్నేశ్వరు డతిమేధావి యను విషయమును వెల్లడించుటకై పురాణములయందు కథలు చెప్పబడినవి. వ్యాసుడు మహాభారత రచన కుపక్రమించుటకు ముందు తాను చెప్పునది అర్థము చేసుకొని చురుకుగా వ్రాయగల లేఖకుడు కావలెననగా ఆ పనికి విఘ్నేశ్వరుడు నియమితుడైనాడట. చెప్పుదాని కంటె తొందరగా వ్రాయుము వినాయకుడు వ్యాసుని తొందర పెట్టి సాగెనట. దానిమీదట కొంత యాలోచన పైనగాని యర్థము కానట్టి క్లిష్టమైన శ్లోకములను వ్యాసుడు మధ్య మధ్య చెప్పి ఆ తొందరను తొలగించుకున్నాడట. ఇవే భారత మందలి వ్యాస ఘట్టములు.

విఘ్నేశ్వరుడు శుద్ధ బ్రహ్మచారి. కనుకనే “విఘ్నేశ్వరుని పెండ్లికి వేయి విఘ్నములు,”ను నానుడి పుట్టినది. అతని పెండ్లి కన్నియ విఘ్నములే కనుక ఎన్నటికీ వివాహము పొసగదు. వివాహమైనచో బ్రహ్మచర్యమునకు విఘాత మేర్పడును గదా. అయినను విఘ్నేశ్వరుని పెండ్లి గురించి ఒక చమత్కారమగు కథయున్నది. దానిలో గణపతి దేవుని బుద్ధి సూక్ష్మత సూచింప బడినది.

ఒకనాడు తన తనయులగు విఘ్నేశ్వరుని కుమారస్వామిని పార్వతీదేవి పిలిచి “నావద్ద “సిద్ధి”, “బుద్ధి” యను చక్కని కన్యలున్నారు.

రచన:
ఆచార్య విస్సా అప్పారావు

ఏడుసార్లు భూప్రదక్షిణంచేసి మీలో ఎవరు ముందుగా వత్తురో వారి కాపిల్లలనిచ్చి పెండ్లి చేసెదను” అనెను. అంతట వా రిద్దరు వారి వాహనములగు మూషకమును, నెమలిని ఎక్కి బైలుదేరిరి. ఎలుకనెక్కి తానీ కార్యమును మయూర వాహనునితో పోటీచేసి గెలుచుట యసంభవమని ఆలోచించి విఘ్నేశ్వరుడు తిరిగి వచ్చి మాతృదేవత యగు పార్వతి కేడుసార్లు ప్రదక్షిణ మొనర్చి నమస్కరించి “అమ్మా భూదేవత కంటె మహత్తరయగు మాతృదేవతవు నీవు. నిన్ను చుట్టి ఏడుసార్లు ప్రదక్షిణ మొనర్చితిని. భూప్రదక్షిణ ఫలము తప్పక నాకు లభించినది. నాకు కన్యలనిచ్చి వివాహము చేయుము” అనెను. ఆమె అతని బుద్ధి సూక్ష్మతను మెచ్చి, సిద్ధి, బుద్ధుల నిచ్చి వివాహ మొనర్చెనట. దీనిభావ మిట్లుండ యుంత వచ్చును. బ్రహ్మచారికి కార్యసిద్ధి, సూక్ష్మ బుద్ధి భార్యలవంటివి. వాని కతడు భర్త. అవి అతని అనువర్తనలో నుండును అని సూచన. ఈ కథ యింకను పొడిగింపబడినది. ఆ యిద్దరు భార్యల వలన క్షేముడు, లాభుడు యనుకుమాళ్లు కలిగిరట. అనగా కార్యసిద్ధి వలన క్షేమము, సూక్ష్మ బుద్ధివలన లాభము ప్రాప్తించునని తాత్పర్యము.

స్థూలకాయుడగు ‘బొజ్జ గణపయ్య’ చిన్న ఎలుకపైని స్వారిచేయుట—చిత్రముగా తోపక మానదు. విఘ్నేశ్వరుని ఆకారమంతయును నవ్వు పుట్టించు నట్టిదే. ఏనుగుతల, చేటల కర్ణములు, తుండము, గుజ్జురూపు, కాళ్లకు గజ్జెలు, లంబోదరము హాస్యరసస్ఫురణకములు. బాగుగ భోజనము చేయుగల స్థూలకాయులు చిదానందముతో హాస్యరసప్రియులై యుండుట లోకములో తరచు చూచుచుందుము. అందుచేత వినాయకుని కారూపకల్పన సమంజసముగానే యున్నది. హాస్యరస ప్రియుడగు విఘ్నేశ్వరునికి చిన్ననాటినుండియు కొంటె చేష్టలుండెనను భావమును కవులు వర్ణించి యున్నారు.

“తనుగని యెక్కుయెత్తునవె
దక్షజయుం నిటలాక్షుడు న్ముదం
బున నిరువెక్కుల న్గదిసి
ముద్దుగొనంగ నొకింత వెమ్మొగం
బనువుగ నెక్కకు న్గ్రిచి
యత్నవిహీన పరస్పరాస్య చుం
బనములు తల్లిదండ్రులకు
బన్నుగగూర్చు గజాస్యు గొల్చెదన్”

విఘ్నేశ్వరుని రూపకల్పనకు గల కారణము లేమై యుండగలవని ఆలోచింతము. ఎలుక వాహనము—ఎట్టి గట్టి నేలనైనను సునాయాసముగా వాడియైన దంతములతో బొరియలు చేసి భేదించుకొని ఎలుక ఎట్లు దూరిపోగలుగునో అట్లే నిశితమగు బుద్ధితో ఎట్టి క్లిష్ట విషయములైనను బ్రహ్మచారి యవగాహన చేసికొనగలడు. మరియు నీ సందర్భంలో నొక వైదికసంప్రదాయమును చెప్పవగును. అగ్ని దేవుడు శాపవశమున కొన్నాళ్లు ఎలుకరూపమై నేలలో దాగియుండెనని వేదములో కలదు. అందువలన ఎలుకకొక పవిత్రత అపాదింప బడినది. ఎలుకలు భూమి లోతుల నుండి మన్నును పైకితెచ్చి కుప్పగా చేర్చును. యీ మన్ను యే సంపర్కములేక శుద్ధమైనది. దీనితో యజ్ఞవేదిక నలుకుట వైదిక సంప్రదాయము. అట్టి యజ్ఞవేదికపై విఘ్నేశ్వరుని ప్రతిష్ఠించుట గురించిన “గణానాంత్వా” యను ఋగ్వేద వాక్యము పై నుదహరింపబడినది. ఈలాగున మూషికమునకును గణపతికిని ఏదో సంబంధములు చెప్పబడినవి.

‘తోరపు బొజ్జను వామ హస్తము’—బ్రహ్మచారికి జఠరాగ్ని ప్రజ్వరిల్లియుండును. పుష్కలముగా భోజనము చేయగలడు. భోజనానంతరం తోరపు బొజ్జను వామ హస్తముతో నిమురుకొని ఆనందించును. అతని భోజనప్రియత్వమును తెలుపుటకై కుడిచేతియందు ఒక కుడుము ంచబడియుండును. పొట్టివానికి పుట్టెడు బుద్ధులన్నట్లు స్థూల శరీరమునకు తోడు గుజ్జురూపముకూడా ఏర్పరుపబడినది. ఇవి చాలక కాళ్లకు “మెండుగ మ్రోయు గజ్జలు” ఉన్నవి. దేహదార్ఢ్యము జీవ చైతన్యము సమృద్ధిగా గల బ్రహ్మచారి ఆనంద తాండవ మాడగలడని దీని సూచన. యీ యానంద తాండవము చేయు స్వరూపమునే శ్రీ త్యాగరాజస్వామి గానము చేసియున్నారు.

శ్రీ గణపతిని సేవింపరారే శ్రితమానవులారా! శ్రీ
వాగధిపతి సుపూజల జేకొని బాగ నటింపుచు
వెడలిన ! శ్రీ
పనస నారికేళాది జంబూఫలము లారగించి
ఘనతరంబునను మహిపై పదములు
ఘల్లుఘల్లున నుంచి
అనయము శివుని చరణయుగముల హృదయంబున నుంచి

(మిగతా 6 వ పేజీలో)

వినాయకా!

—:x:—

చివురాకు జొంపాల
చెలువొందు విఘ్నేశ!
పాలవల్లుల క్రింద
పవళించు దేవ!

ఎలుక వాహన మెక్కి
కులుకుతూ మా స్వామి!
కరుణించగా మమ్ము
తరుణ మిదె రమ్మా! ....

పానకము, వడపప్పు
పచ్చి ఉండ్రాళ్ళు
కొబ్బరీ-బెలాలు
కుంభరటిపళ్లు

పసుపు బొమ్మను బెట్టి
పట్టు వస్త్రము గట్టి
ప్రణతి జేతుము నీకు
పట్టి హారతులు: ....

ఇచ్ఛతో కోరినవి
తెచ్చి యిచ్చేము
విందు లందగరార
విఘ్నేశ! నీవు.

చివురాకు జొంపాల
చెలువొందు విఘ్నేశ!
పాలవల్లుల క్రింద
పవళించు దేవ!! ....

తంగేడు-మారేడు
తామరా-కలువల్లు
ఘౌలుపారు మాలతుల
పూజింతుమయ్య! ....

ఎలుక వాహన మెక్కి
కులుకుతూ దేవ!
మము బ్రోవగా రమ్మ
పార్వతీతనయ ....॥చి॥

—కోపల్లె శివరావు

“ఓ బొజ్జగణపయ్యా! నీ బంటు నే నయ్యా!”
—చిత్రకారుడు: మారేమండ శ్రీనివాసరావు



వినాయక చవితికి చిత్రకారులకు చేతినిండా పని

విదేశాలలో విఘ్నేశ్వరుడు

ప్రాచీనకాలంలో భారతీయ వర్తకులు వ్యాపారానికై సముద్రాలమీద ప్రయాణం చేసే వారు. వారు తమ ఓడలమీద గణపతి మూర్తిని ఉంచి పూజించి ప్రయాణాలను చేస్తూండేవారు. ఆకాలం సముద్రయానం చేయడం కఠినతర కార్యంగా ఉండేది. ఇల్లాంటి సందర్భాలలో మంగళమూర్తియైన గణపతి సహాయం వారికి ఆశాదాయకంగా వుండేది. ఈవిధంగా ఓడల రక్షకుడై గణపతి బర్మా, ఇండోచీనా, సయాం దేశాల్లో ప్రవేశాన్ని పొందగలిగాడు.

గణపతికి వెళ్ళిన చోట్లల్లా పూజలు, స్వాగతాలు లభించాయి. ఓడల రక్షకుడుగా వెళ్ళిన వినాయకుడు దాంతోపాటు బౌద్ధ ధర్మం, వైదిక ధర్మం ప్రచారం చేయడంలో భాగం వహించాడు. గణపతి తన ఈధర్మ ప్రచారక పాత్రను చాలా బుద్ధి కుశలతతో నిర్వహించాడనడంలో సందేహం లేదు. ఏదేశం లోకి వెళ్ళాడో ఆ దేశంయొక్క ప్రజల వేష భాషలను, ఆచార వ్యవహారాలను అనుసరించి నడుచుకొనినట్లు గనబడుతుంది. దాంతో గణపతికి ప్రజా జీవితంలో ప్రవేశం కలుగడమే కాకుండా గౌరవము ప్రాప్తించింది.

గణపతి ప్రథమ విజయం బౌద్ధ ధర్మంలో అతడు ప్రవేశించడంతో ప్రారంభమైంది. ఆ ధర్మంలో “సిద్ధిదాతా” అని గణపతి మహత్యాన్ని వర్ణించబడింది. గౌతమ బుద్ధుడు ‘గణపతి హృదయం’ అనే మంత్రాన్ని తన ముఖ్య శిష్యుడైన ఆనందునకు చెప్పినాడట, అన్ని మనో వాంఛలను ఆ మంత్రం నెరవేరుస్తుందట. ఆ మంత్రం ‘నమో గణపతే ఆర్యగణపతి హృదయాయ’ అని ప్రారంభమవుతుంది. సారనాథలో బుద్ధ నిర్వాణ దృశ్యంలో ఎలుకమీద కూర్చున్న గణపతి చిత్రం ఉంది. బౌద్ధ ధర్మంలో స్థానం లభించాక గణనాథుని కీర్తి ఆసియా ఖండమంతట వెంటనే వ్యాపించినట్లు కనబడుతుంది.

వినాయకుడు క్రమంగా చీనా, తుర్కిస్తాన్, సయాం, కాంబోడియా, నేపాల్, జావా, జపాన్, చైనా దేశాలల్లో తన దిగ్విజయ యాత్రను సాగించినట్లు ఉదాహరణలు కనబడుతున్నాయి. ఆయాదేశాలల్లో నేటికిని లభించే వినాయకుని విగ్రహాలను బట్టి గణపతి తాను వెళ్ళినచోటెల్లా ఆయాదేశాలలోని ప్రజల వేష భాషలను ధరించి ప్రజల జీవితాలల్లో భాగం వహించి, వారి ఆరాధ్య దేవుడుగా పరిగణింపబడి పూజలను, పొందినట్లు వూహించవలసి ఉంటుంది. తుర్కిస్తాన్‌లో గణపతికి ‘పైజమా’ ను ధరింపజేశారు. నేపాల్‌లో గణపతిని ‘రాక్షసావతారం’గా ప్రతిష్ఠించారు. సయాంలో వినాయకుడు తనకు ప్రీతిపాత్రమైన మూషిక వాహనాన్ని విడనాడవలసి వచ్చింది. కాంబోడియాలో సంపూర్ణంగా బౌద్ధ దీక్షను గైకొన్నాడు. జపాన్‌లో ఈ ఆజీవ బ్రహ్మచారి మోహపరవశుడై వివాహం జేసుకొంటే, చైనాలో ఆధ్యాత్మ వాదిగా ప్రతిష్ఠింప బడ్డాడు.

తుర్కిస్తాన్‌లో ఒక ప్రాచీన చిత్రంలో గణపతి నడుముకు పులి చర్మాన్ని చుట్టుకొని కాపీ కలరు పైజమాను తొడుక్కున్నాడు. అక్కడి ‘బార్ఖూ కలిక్’ గుహలలో గణపతి ‘వరాహముఖు’డై చేతిలో సూర్య—చంద్ర ధారియై యున్నాడు. ఇక్కడ గణపతిని గుర్తించడం కాస్త కష్టం. అయితే ఇదే చిత్రంలో ఈశ్వరుని కార్తికేయుని, చిత్రాలు ఉండడంచేత గణపతిని గుర్తించడానికి వీలుపడుతోంది.

సయాంలో లభించిన ఒక ప్రాచీన గ్రంథం ప్రకారం, అక్కడ వినాయకుడు తన వాహనమైన ఎలుకను వదిలివేసి, తాబేలును, ఏనుగును వాహనం క్రింద చేసుకోవలసి వచ్చింది. ఆదేశంలోనే ఒకే మకుటంతో నాలుగు మూర్తులు వెన్నులు కలిసికొని ఉన్న గణపతి విగ్రహం దొరుకుతుంది. బహుశా ఇక్కడ గణపతి దిక్పాలకుడై ఉండవచ్చు.

కాంబోడియాలో వినాయకుడు సంపూర్ణంగా బౌద్ధుడయ్యాడు. బుద్ధ భగవానుని వేషంతో, పద్మాసనం దాల్చి, కుడితొడమీద ధర్మచక్రంతో, భూస్పర్శ జేసినమూర్తి ఒకటి లభించింది.

నేపాల్‌లో గణపతికి పంచముఖాలున్నాయి. అయిదు ముఖాలకు వేరే వేరే రంగులు వేయబడ్డాయి. బహుశా పంచమహాభూతాలకివి సంకేతాలై ఉండవచ్చునేమో! అయితే ఇక్కడ లభించే మరొక విగ్రహంలో గణపతి స్థితి విచిత్రంగా ఉంది. బౌద్ధ దేవతలైన భద్రకాల, మంజ్రశీల కాళ్ళక్రింద త్రొక్కబడుతున్నట్లుంది. ఇది బహుశా గణపతి రాక్షస స్వరూపమై ఉండవచ్చు. అయితే ముఖంలో అభయం ఉంది. తన భక్తులకు ఇల్లా చెప్పుతోందేమో మరి “ఆగండి, నేను యీవిధంగా త్రొక్కబడినా, నాకు నాశనంలేదు. చివరకు అంతా నన్ను పూజించియే తీరాలి” అని.

జావాలో వినాయకుడు ద్విరూపధారియై ఉన్నాడు. కారణం అతనికక్కడ “యక్షు”నితో స్నేహం లభించింది. విగ్రహం ముందటి భాగంలో గణపతి వెనుకభాగం యక్షుని ఘోరాకృతి యున్నాయి. జావా బోర్నియో, బాలి ద్వీపాలలో ‘యక్షుడు’ కూడా గణపతివలె విఘ్ననాశక దేవత యని ప్రతీతి ఉంది. ప్రజలు యీ క్రొత్త దేవతకు కూడా స్వాగతమిచ్చి సమానగుణాలున్న యీ ఇరువురు దేవతలను ఒక విగ్రహంలో చెక్కించుకొన్నారు. ఈవిగ్రహాలు పన్నెండు ద్వీపాల నదీతీర అపాయ స్థలాలల్లో ప్రతిష్ఠింపించు కొన్నారు.

జపాన్ దేశానికి గణపతి వెళ్ళినప్పుడు బ్రహ్మచర్యాన్ని త్యాగంచేసి గృహస్తాశ్రమాన్ని పొందాడు. ఇతడు పెళ్ళి చేసుకొన్నది మరి ఎవ్వరినో కాదు, బోధిసత్వనే. ఇక్కడ గణపతి విగ్రహానికి ఒక్క ప్రత్యేకత ఉంది, ఒక గణపతియేకాకుండా, దంపతులైన “గణేశ గణేశి”లను కలపి చేసిన విగ్రహం. ఈదంపతుల పూజను చాల గుప్తంగా చేసుకొంటారు. ఇంతే కాకుండా మూర్తి సదా ఆచ్ఛాదితంగా ఉండి, కేవలం పూజా సమయంలోనే ఆవరణ తీస్తారు.

వినాయకుని వివాహాన్ని గురించి స్వారస్యమయమైనకథ, బౌద్ధవినాయకస్తోత్రంలో చెప్పబడింది. శివునికి మొత్తం మీద మూడువేలమంది పిల్లలట. అందులో ఒక వెయ్యిమంది పరోపకారులు, సాత్వికులుగా ఉండేవారట. మిగిలినవారు రాక్షసులుగా వుండేవారట. వారికి నాయకుడు వినాయకుడట. ఈవినాయకుడు అతని పరివారం వల్ల ప్రజలు సంత్రస్తులై బోధిసత్వనితో మొరపెట్టకొగా అతడు ప్రజలకు వినాయకుని ఉపద్రవాలను నాశనం చేస్తానని అభయమిచ్చి, తానొక సుందర మణిరూపం ధరించి వినాయకుడి వద్దకు వెళ్ళాడు. ఈసుందరీమణిని చూసి వినాయకుడు మోహించి పెండ్లియాడ దలిచిందని కొరాడు. అందుకు ఆ రూపధారియైన బోధిసత్వ అంగీకరించింది. అయితే ఆమె ఒకషరతు కోరింది. ఆషరతు ప్రకారం వినాయకుడు బౌద్ధధర్మాన్ని స్వీకరించడమే కాకుండా సాత్విక మార్గాన్ని అనుసరించవలసి వచ్చింది. ఆనాటినుంచి ఈ గణేశ—గణేశిలు ఆదర్శప్రాయులయ్యారు.

చైనాదేశంలో కూడా ‘గణేశ గణేశిల విగ్రహాలున్నాయి. అయితే ఈ దాంపత్యానికి ఒక ఆధ్యాత్మిక అర్థం ఉంది. ‘గణేశ’ అంటే ‘బ్రహ్మ’, గణేశి అంటే ‘మాయ’. వాళ్ళిరువురూ నవ్వుతూ పరస్పరం ఆలింగనంలో ఉన్నారు. ఇల్లాంటి సమ్మేళనం తమ తమ సంసారాల్లో కనబడాలనేది మానవుని నిజమైన ఆధ్యాత్మిక రహస్యం.

ఈదంపతుల విగ్రహాన్ని చూస్తే “గణేశి” నోరుతెరచుకొని ఉంది. తద్విరుద్ధంగా ‘గణేశు’ని నోరు మూసుకొని ఉంది. ‘అహం’—ఈ శబ్ద ఉచ్చారణను మాయ, బ్రహ్మలు కలపి చేస్తున్నట్లు కనబడుతుంది ఈ ప్రతిమలో. ‘అహం’లో ‘అ’ అక్షరాన్ని ఉచ్చరించేటప్పుడు నోరుతెరువవలసి ఉంటుంది. ఆ కారణంచేత గణేశిని నోరు తెరచియుంది. అయితే గణేశుడు ‘హం’ అని ఉచ్చారణ చేశాడు—అంచేత వాని నోరు ‘హం’అని మూసుకొని ఉంది. ఎంత గొప్ప ఆధ్యాత్మిక తత్వాన్ని యీ విగ్రహం ప్రదర్శిస్తోందో చూడండి! ‘అహం’—తానొక్కడే అనే అధికారం కేవలం బ్రహ్మకు లేదు. అతనికి మాయామిళిత ఆవశ్యకత అనివార్యం. నిజమైన విశ్వ పరిపూర్ణతకు ఈఇరువుర సమ్మేళనమే ఆధారమై ఉంది.

ఈ విగ్రహాన్ని సృష్టించిన శ్రేయస్సు జపాను దేశపు శ్రేష్ఠ బౌద్ధ భిక్షుకుడైన “కోబాయా” కు చెల్లుతుంది. అతడు చైనా “హూయికచ్” అనే గురువువల్ల భారత దేశంలోని నిగూఢ ధర్మ గ్రంథంయొక్క అర్థం మరియు మంత్ర విద్యను నేర్చుకొన్నాడు. మొత్తంమీద అతనికి పైన చెప్పబడిన ‘— మాయాబ్రహ్మసమ్మేళనతత్వం విశద పడింది.

భారతీయ సాంస్కృతిక మరియు ధార్మిక జీవితంలో గణపతి స్థానం వైశిష్ట్య పూర్ణమనడంలో సందేహంలేదు. అతని స్వరూపంలో ఒక అద్భుతముంటే అతని కర్తృత్వ శక్తి అఖండంగా ఉంది. అతని కృప విలక్షణం. సామర్థ్యశాలి. అంచేత ఉన్న దేవతలందరికంటే అతనికి అత్యధిక అంతరరాష్ట్ర ఖ్యాతి లభించింది.

(వివిధ మూలముల నుంచి)

— శ్రీ తాళ్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు



జయంత్ టైరులు
(పోలెండు నుండి దిగుమతి చేయబడినవి)
బొంబాయిలో స్టాకువద్ద
స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ యిండియా లిమిటెడ్
నిర్ణయించిన ధరలకు లభించును.
750 × 20 × 10 ప్లై_ 5% నుంచి 15% డిస్కౌంటుతో రు. 398.48 న.పై.
825 × 20 × 12 ప్లై_ 5% నుంచి 15% డిస్కౌంటుతో రు. 509.20 న.పై.
(ఇది ఒక టైరు, ఒక ట్యూబు, ఒక ఫ్లాప్ చేరియున్నవి)
* ఇండియన్ శీతోష్ణస్థితి కనుగుణంగా ట్రాపికలైజు చేయబడినవి.
* తయారీ లోపములు లేకుండాను, అకాలంలో చెడిపోకుండాను, గ్యారంటీ యివ్వబడును.
* కంట్రోలు స్టీరింగుకు ఎమర్జెన్సీ బ్రేకింగుకు, తగినట్లు నాన్‌స్కిడ్ డిజైనులో చేయబడినవి.
* గరిష్ట ప్రమాణం బరువు మోయుడానికీ, ఇబ్బందిలేకుండా అనేకమైళ్ళు సర్వీసు చేయుడానికి దృఢంగా నిర్మించబడినవి.
వివరములకు:
జనరల్ ఇండష్ట్రియల్ స్టోర్స్ సప్లయింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
రెడీమనీ మాన్షన్, వీర్ నారిమన్ రోడ్డు, బొంబాయి-1
ఫోన్: 254543

పామాలివ్‌తో
నున్నగా ఉండేలా
ఎంతో సౌఖ్యముగా
గడ్డము
చేసుకోవచ్చును

మీరు సబ్బు నురుగు లేక బ్రష్‌లెస్ షేవింగ్ క్రీమ్ వీటిలో ఏది కావాలన్నా మాపాలివ్ తయారులతో నున్నగా ఉండేలా, ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోవచ్చును, రోజంతా హాయిగా ఉండగలరు!

పామాలివ్ - సర్వత్ర విజయము
పొందుచున్న వారు ఎన్నుకొనేది



బ్రష్ అక్కరలేదు వేగముగా, మృదువుగా గడ్డము చేసుకోవచ్చును!
గడ్డము మృదువుగా ఉండి, సుకుమారమైన చర్మమునకు ఎక్కువ తేమ...
PLBS.G.4.TEL.



మీ టార్చిలో
ఎవెరెడీ
వేయండి...
మరియు
రాత్రి
సూర్య
కాంతిని
పొందండి

ఎవెరెడీ
ఫ్లాష్ లైట్ బ్యాటరీలు
టార్చిలు మరియు బల్బులు
ED.O.9.TEL

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు, సాదా బొమ్మలకు ఆర్డర్లు బుక్‌చేయడానికి మంచి కమీషనుమీద ఏజంట్లు కావలెను. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

INDUSTRIAL PRINTING WORKS, P.B. No. 7. SIVAKASI.

డాక్టరు కండి

ఇంటిలో కూర్చుని, పోస్టల్ ట్యూషన్‌ద్వారా గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీనుంచి మీరు డిప్లమా పొందవచ్చును. ఫ్రీ ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE, (A.P.), Jullundur City.

కిళ్ళీలకు, తాంబూలములకు

రూచి

RUCHI

ప్రత్యేక సుగంధద్రవ్య సముదాయము ¼ పా. రు. 3—25. పోస్టేజి అదనం. నానా కాస్మటిక్సు, విజయవాడ—2.

శూలహారిణి

పరిణామ శూలకులేక బడుపు నొప్పులకు. ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచి యున్ననూ, యెంత సోడాపుప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.

15 రోజుల మందుఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపాలి.

హెడ్ ఆఫీసు: నెల్లూరు.

అనుభవ వైద్యశాల, 177, గోవిందప్పనాయకన్‌వీధి, మద్రాసు-1

గజ్జి దురద

మీ చర్మములోగల కోట్లకొలది సూక్ష్మరంధ్రములలో అనేక విధములగు క్రిమి జాలములు దాగియుండి చర్మమునకు దురద, పగుళ్ళు, కలిగించుటయేకాక గజ్జి, చర్మము రాలుట, చర్మము మంట, పీక, తామర, పొక్కు, మొటిమలు, పాదములలో దురద, తదితర లక్షణములను పుట్టించును. సాధారణ చికిత్సల ద్వారా క్రిములు నశించకుండుటచే తాత్కాలిక ఉపశాంతి మాత్రమే కలుగును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో వెంటనే క్రిములు నశించుటయేగాక మీ చర్మము మృదువుగాను, శుభ్రముగాను ఉండుటకు యీ మందు తోడ్పడగలదు. చర్మవ్యాధులకు కారకమైన క్రిములను విశ్వయముగా సంహరించు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా శీతలమును పొందుటకు పట్టువలె మెత్తనిది, మృదువైనది సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు తేలికైన సువాసనగలదగు, కుటికురా టాల్కం పౌడరు రాసుకోండి.

కుటికురా

సౌమ్యమైన ఔషధములుగల టాల్కం పౌడరు

ఆనాటికానాడు పసిడి పంటలీను ప్రభాతం

పిల్లకాలువరీతి చిరత హస్తాంగుళి
వరవడి లిఖియించు-సెలయేటి ఉరవడిని వంశపారంపర్యా
వెల్లివిరియుచు నుండు జ్ఞానానుభవం. పశిపాప
పెరుగును...అల్లదే గృహము.
ఇంటిలో జన్మించె మానవుడు వర్ధిల్లు రేపు, రవంత ఎంత
నిలిచిన, పరిణత మోదం నిండిన రేపు.

నేడూ,రేపూ, హిందుస్థాన్ లీవర్ గృహములకు సేవచేయుచున్నది,సబ్బులను, ఆహారాలను,సౌందర్యసాధనలను సమకూర్చుచున్నది.

HL. 23-X52 TL

విఘ్నేశ్వరుని విగ్రహ కల్పన

(5 వ పేజీ తరువాయి)

వినయమునను త్యాగరాజ వినుతుని వివిధగతుల ధళంగుమని వెడలిన శ్రీ పరమేశ్వరునిపై భక్తి పారవశ్యముతో కాలి గజ్జలు ఘల్లు ఘల్లుమని మ్రోగుచుండగా వివిధనాట్యగతులతో ధళంగు, థిత్తళంగుమని ఆనంద తాండవ నృత్యమును చేయుచు వచ్చుచున్నాడట.

ఇట్లు వినాయకుని రూపకల్పనా విశేషములన్నియును - తేట తెల్లముగా 'తుండమునేకదంతమును' అను నొక చిన్న పద్యములో వివరింపబడినవి. పిల్లలకు పెద్దలకుకూడా ఆనందజనకమై సుబోధకమగునట్లు నిగూఢముగు భావములతో యీ పద్యము వ్రాయబడినది. ఉన్నతములైన అధ్యాత్మిక భావములను సమన్వయించి చెప్పుట, చూపుటయే పద్యమందలి, ప్రతిమాశిల్పమందలి నేర్పు. ఇట్లే హైందవ శిల్పమంతటను నిగూఢత్వము సౌలభ్యముకూడా గోచరించును. దర్శన మాత్రముననే సామాన్యుల నాకర్షింపుచు భావించిన కొలది గూఢములగు విషయములను బోధించునట్టి స్వరూపములతో శిల్పకళ నిండియుండును.

మరియు గణపతివంటి దేవతలకందరకు ప్రతిమా శిల్ప కల్పనయే కాక యంత్ర, మంత్ర రూపములుకూడా కల్పింప బడినవి. యంత్రము శుద్ధ రేఖాకారము. దీని కవయము లుండవు. మంత్రము శబ్దమే రూపముగా గలది. ఆయా దేవతలకు తగిన బీజాక్షరముల సంపుటియే మంత్రము. యీ మంత్రమును దానిని నిజవర్ణ స్వరములతో ఉచ్చరించినచో కలుగు శబ్దవిభూతి ఆ యధిష్ఠాన దేవతను నిరూపించును.

దీక్షితుల వారు హంసధ్వని రాగములో ప్రసిద్ధమగు "వాతాపి గణపతిం భజేహం" అనుకృతిలో వినాయకుని వర్ణించుచు "త్రికోణ మధ్యగతం" అని చెప్పియున్నారు. అది కారణముగు పరబ్రహ్మయొక్క ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తుల మూడింటిని సమ త్రిభుజాకారమగు త్రికోణ యంత్రము సూచించును. ఇట్లే గణపతి దేవునకు మంత్రకల్పన చేయబడినది. మంత్ర జపము సిద్ధి పొందినచో సర్వాగ్రియములు కలుగునని మంత్రశాస్త్ర సంప్రదాయము.

ఇట్లు అనేకరీతుల మన పూర్వులు విఘ్నేశ్వరు నారాధించిరి.

ఇక వినాయక వ్రతమును గురించి కొంత యాలోచింతము. ఆ వ్రతమును భాద్రపద శుద్ధ చతుర్థి నాడేల చేయవలయుననునది మొదటి యంశము. పురాణములయందలి దేవతలకు సంబంధించిన గాథలకు ఖగోళ దృశ్యములకు పరస్పర సంబంధములను కల్పించుట అనాదిగా వచ్చుచున్నది. సూర్యభగవానుడే సూర్యగోళము కూడ. రాత్రులయందు మిక్కిలి కాంతివంతముగ గోచరించు గురుగ్రహమే నక్షత్రములకు దేవతలకు గురువు, దేవగురువు. ఇట్లే అనేకోదాహరణముల జూపవచ్చును.

"ప్రాతర్య వాణా ప్రథమాయజధ్వమ్
నోరనసామయస్తి దేవాయా అజుష్టమ్"
అని ఋగ్వేదము

సూర్యోదయాత్పూర్వమునతూర్పున ఏ నక్షత్రముదయించునో ఆ నక్షత్రమునకు సంబంధించిన దేవతను ఆనాడు ముందుగా పూజింపవలెను. లేక సూర్యాస్తమయ సమయమందు తూర్పున ఉదయించు నక్షత్ర దేవతనైనను పూజింపవలెను అని దీని తాత్పర్యము. నక్షత్రములకు సరియైన దేవతా స్వరూపము లున్నవని దీనివలన స్పష్టమగు చున్నది. సప్తఋషి మండలము సప్తఋషులు, ధృవనక్షత్రము—ధృవుడు మొదలగునవిట్టివే. ఇట్లే విఘ్నేశ్వరునికి సంబంధించిన నక్షత్రముల గుంపు ఒకటి కల్పింప బడినది. చిన్న ఎలుక ఆకారముగల నక్షత్రముల గుంపు, దానిమీదనే విఘ్నేశ్వర రూపముగా భావింపతగిన ఇంకొక నక్షత్రముల గుంపు కలవు. ఈ విఘ్నేశ్వర నక్షత్రములు సూర్యోదయమునకు పూర్వము తూర్పున భాద్రపద శుద్ధ చవితి నాడుదయించును. అందువలన నాడు సిద్ధి వినాయక వ్రతముచేయు నాచారము పుట్టియుండును. ఆ మరునాడే సప్తఋషి మండలమందలి పడమటి భాగము సూర్యోదయాత్పూర్వ ముదయించును. ఆ నాడుఋషి పంచమి వ్రతమును జేయుదురు.

మరియు భాద్రపద శుద్ధ చవితినాడు సాధారణముగా హస్త నక్షత్రమగుచుండును. అనగా నాటి చంద్రుడు హస్త నక్షత్రమందుండును. 12 చాంద్ర మాసములు పదమూడు నక్షత్ర మాసములకు సమానము. ($12 \times 29.5 = 354$ దినములు; $13 \times 27.3 = 354.9$ దినములు) హస్త నక్షత్రము ముంజేతి యాకారము కలదై యుండును. అందుచేత నాటి చంద్రునికి హస్త సంబంధంచేత హస్తిత్వము కలదన వచ్చును. నాడు సూర్యోదయాత్పూర్వమున వినాయక నక్షత్రోదయమగును. గనుక వినాయకుని హస్తిత్వము ప్రత్యేకముగ ప్రకటన చేయబడుచున్నది. ఇట్లు చంద్రునకు విఘ్నేశ్వరునకు భాద్రపద శు. 4 నాడు వేరు కారణములచేత హస్తిత్వము సంభవించుచున్నది. మరియు నాటి చంద్రుని పరికించి చూచినచో బోసినోరు* తెరచి నవ్వుచున్నట్లు కనిపించును.

చంద్రుని గోళమంతయు భూమిమీదనుండి ప్రతిఫలించిన సూర్యకాంతిచేత గుండ్రముగా కనబడును. అట్టి చంద్రముఖము క్రింది భాగమున చవితినాటి చంద్రవంకతో కూడి నవ్వుచున్నట్లు ఉండును. దీనినిబట్టి విఘ్నేశ్వరుని చూచి చంద్రుడు నవ్వినట్లు కథయున్నది. దానివలన ఒక శాపము. దాని నివృత్తిగాథ, శ్యమంతకమణి వృత్తాంతము మొదలైనవి కలవు. ఈ కథలోని సింహము, (సింహరాశిలో సూర్యుడుండు కాలమది) శమంతకమణి (సూర్యుడు) జాంబవంతుడు(సప్తఋషిమండలము)—పెద్ద వెలుగుబంటి—ఖగోళ దృశ్యములై యున్నవి. వీటిని గూర్చి ఏవో కొన్ని కల్పనలు కూడా కథగా చెప్పుచున్నారు. ఇవంత పొందికగలవిగా లేవు.

భాద్రపద శుద్ధ చతుర్థికి ఆరు మాసముల తరువాత ఫాల్గుణ శుద్ధ చతుర్థినాడు విఘ్నేశ్వర నక్షత్రము సూర్యాస్తమయ సమయమున తూర్పున ఉదయించును. ఆ నాడు "పుత్ర గణపతి వ్రతము"ని పంచాంగములలో వ్రాయుదురు. ఇట్లు ఖగోళదృశ్యములను పురాణ గాథలకు ముడిపెట్టుట పురాణ గాథలనే కొన్నింటిని ఆ దృశ్యములను బట్టి కల్పించుట కనిపించుచున్నది. యీ సందర్భములో విఘ్నేశ్వరుడు గజాననుడైనట్టి గాథను గురించి కొంత తెలిసికొందము.

చంద్రుడు ఖగోళచక్రములో ఒకసారి తిరిగి వచ్చుటకు 27 దినములు పట్టును. అందుచేత ఆ చక్రమును ఇరువది ఏడు భాగములు చేసి అశ్విని, భరణి యను ఇరువదియేడు నక్షత్రములను పేర్కొనుచున్నాము. యీ మార్గమందే సూర్యుడు కూడా ఒక సంవత్సరంలో తిరిగి వచ్చును. అందుచేత యీ నక్షత్రములను పదిరెండు రాశులుగా రూపకల్పనచేసిరి. ($12 \times 2\frac{1}{4} = 27$). ఒక్కొక్కరాశిలో రెండు నక్షత్రములు మూడవదానిలో పాల్గవ వంతగు నక్షత్ర పాదము, కలసియుండును. అశ్విని, భరణి, కృత్తికలో పాల్గవ వంతుచేరి మేషరాశి యగును. నేటివలె ఆదికాలములో యీ రాసుల నిర్ణయము అంత నిశ్చితముగా ఏర్పడియుండలేదు. పరిశీలన చేయుచు, నూతనముగా కనిపెట్టిన విషయములను చేర్చుచు ఖగోళ జ్ఞానమును పెంచుకొనుచు వచ్చిరనుట సమంజసమేగదా. అందుచేత ఆరంభమందు ఆర్ద్ర నక్షత్రమును వృషభరాశిలో (అశ్విని, భరణి, కృత్తిక, మేషమని, రోహిణి, మృగశీర్ష, ఆర్ద్ర, వృషభమని,) చేర్చియుందురు. అది సరికాదని తెలియగానే దాని తరువాతి రాశియగు మిథునములో ఆర్ద్రను చేర్చియుందురు. యీ విషయమునే ఒక కథగా యిట్లు కల్పించి యుందురు.

రోహిణి, మృగశీర్ష, ఆర్ద్రలు ఆకాశమందు గజవీథియను దానియందుండును. యీ గజవీథికి పై భాగము—తల — యైన ఆర్ద్ర నక్షత్రమును గజ వీథినుండి తీసి మిథునరాశిలో చేర్చుట గజాసురుని తలతీయుట. ఆర్ద్ర, పునర్వసుతో చేర్చినగాని మిథునరాశి ఏర్పడదు. మిథునమనగా పురాణదంపతులగు పార్వతీ పరమేశ్వరులు. ఆర్ద్ర చేరక పూర్వము పార్వతి (పునర్వసు) ఒంటరిగా నుండెను. భర్తజాడ తెలియక బాధ పడినట్లు—తన భర్త గజవీథిలో దాగియున్నట్లు—అనగా గజాసురుని గర్భస్థుడై శివుడున్నట్లు తెలిసికొని విష్ణువును వేడగా (సూర్యుని వేడగా—సూర్యుడు సంచరించురాసులే గనుక—అతడు వానిని సరిదిద్దగలడని) ఆర్ద్రను పునర్వసుతో చేర్చి మిథునమునకు సరియగు రూపకల్పన జరిగినట్లు కథ. ఆర్ద్ర రుద్ర దేవతాకమైన నక్షత్రము. అది వృషభరాశికి పైనసూర్యాస్తమయసమయమునగోచరించును. అందుచేత శివుడు వృషభవాహనుడని చెప్పుచున్నాము. శివుని వాహనమగు వృషభము—నందీశ్వరుడు—గజాసురుని సంహరించి పార్వతీదేవితో శివుని జేర్చుట జరిగినది. ఇట్లు తన్ను జేరరానున్న భర్త విషయమును విన్న పరాశక్తి ముదమొంది అభ్యంజన స్నానము జేయబోయి గుమ్మము వద్ద విఘ్నేశ్వరుని ప్రతిష్ఠచేసి కావలియుంచెనట. అంతలో పరమేశ్వరుడు వచ్చి లోపలికి పోబోవ విఘ్నేశ్వరు డడ్డగించెను. కోపావేశుడై విఘ్నేశ్వరుని తలద్రుంచి శివుడు లోనికి జనెను. (బ్రహ్మచారియగు విఘ్నేశ్వరుడు అనగా బ్రహ్మచర్యము—పార్వతిని చేరుటకు శివునికడ్డముగా నిలిచినదని—బ్రహ్మచర్యమును సంహరించి తల ద్రుంచిన తరువాతగాని, మిథునమేర్పడలేదని—పార్వతిని శివుడు కలియజాలడయ్యెనని అనుకొనవచ్చును) లోనికి జనిన తర్వాత పార్వతి వలన విషయమును తెలిసికొని ఆ బాలుని బ్రతికించి త్రుంపబడియున్న ఒక ఏనుగ తలను అతికించెనని కథ.

వినాయక వ్రతము హిందూదేశమంతటను ముఖ్యముగా వింధ్యకు దక్షిణ భాగమునందు ఆబాలగోపాల మాచరింతురు. హైందవ విజ్ఞానము ప్రాకిన తూర్పు ఆసియా భాగములయందు చైనా జపాను మొదలగు దేశములందు విఘ్నేశ్వరుడు దేవతగా ఏర్పడినాడు.

బ్రహ్మచర్య దీక్ష సర్వజనులకు సర్వదేశములయందు సర్వకాలములయందు సర్వ కార్య సిద్ధి కొరకు ప్రజానీకముయొక్క క్షేమ లాభములకై అత్యంతావలంబనీయమగు పరమ ధర్మము.

('వ్యాసావళి' నుంచి)

* దక్షయజ్ఞధ్వంస సమయమున వీరభద్రుడు చంద్రుని పండ్లూడునట్లు తన్నెనని కథ కలదు. "వీరభద్ర పదాహతి దుర్బిన బోసినోరు"

నెహ్రూ, మీనన్‌లతో జనసంఘం పోటీ

శ్రీ జగన్నాథరావు జోషి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12:— అఖిలభారత జనసంఘం ప్రధాని నెహ్రూకు, రక్షణమంత్రి కృష్ణమీనన్‌కు వారు ఎక్కడనుంచి పోటీచేసినా వారిని ఎదిరించడానికి నిశ్చయించింది. ఈ విషయాన్ని జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి నేడు పత్రికలవారితో చెప్తు శ్రీ మీనన్‌పై తమకు వ్యక్తిగతంగా ఏమీ వ్యతిరేకతలేదనీ ఆయన విధానాలతో తమకు సరిపోదనీ అన్నారు.

కేరళలో కాంగ్రెసువారు ముస్లింలీగుతో పొత్తు కలుపుకుని వుండగా జన సంఘాన్ని విమర్శిస్తూ ఉపన్యాసాలు చేయడానికి శ్రీ మీనన్‌కు హక్కు ఏమివుందని ఆయన ప్రశ్నించారు.

అధికార వాంఛతో (ఒరిస్సాలో గణతంత్ర పరిషత్తుతో కాంగ్రెసు కుదుర్చుకున్న ఒడంబడికనుకూడా ఆయన జ్ఞాపకం చేస్తూ) శ్రీ మీనన్‌కు ఇతర పార్టీలను విమర్శించేందుకు హక్కులేదనీ శ్రీ మీనన్‌కు దేశంలో ఒక నియోజక వర్గం అనేది లేదనీ కూడా ఆయన అన్నారు. (ఐ. ఎన్. ఎస్.)

శ్రీ అవసరాల రామారావు

లోకసభకు పోటీ

హైదరాబాద్, సెప్టెంబరు 13: — అఖిలభారత జనసంఘం అధ్యక్షులు శ్రీ అవసరాల రామారావు రాజమండ్రి పట్టణ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేయగలరని తెలుస్తున్నది.

శ్రీ రామారావు ఇప్పుడు ఆంధ్ర శాసన మండలిలో పట్టభద్రుల నియోజకవర్గంనుంచి సభ్యులుగా వున్నారు.

శ్రీమతి సుశీలాదేవి జనసంఘంలో ప్రవేశం

హైదరాబాద్, సెప్టెంబరు 13:— ప్రఖ్యాత కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి సుశీలాదేవి జన సంఘంలో చేరినట్లు నిన్న మొండాలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ప్రకటించారు. ఆమె తన ప్రసంగంలో కాంగ్రెసు విధానాలను విమర్శించారు.

'అనాసిన్'

అందలి నాలుగు మందులతో

నొప్పిని నివారించును
నరములను శమనపరచును
నీరసమును పోగొట్టును
జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని మరచితమైన కొలది విశ్వసనీయమైన వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో నొప్పిని అతి వేగముగాను, పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తల నొప్పి, జలుబు, జ్వరము, పన్ను నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగా నివారించును. (2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును. (3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మేలైనది. 'అనాసిన్' ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి.

ఆరోగ్యకరంగా సీలుచేయబడిన సెల్లోఫేన్ ప్యాకెట్‌లో 2 బిళ్లలు 13 న.పై.కు మాత్రమే దొరకుచున్నవి.



'అనాసిన్' చాలా మంచిది

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

TEL: Z.43

అందంగాను, శీఘ్రంగాను తక్కువ ఖర్చుతో ముద్రిస్తుంది...

భారతి ప్రింటింగ్ మెషిన్



దాని నాణ్యత, సర్వీసుద్వారా ఋజువుచేయబడింది. భారతి ప్రింటింగ్ మెషిన్లు దేశమంతటా దశాబ్దాల పర్యంతం పనిచేస్తున్నవి. పూర్తి వివరాలకు వ్రాయండి.

డెమ్మీప్లాట్, హాఫ్‌డెమ్మీ, క్రౌన్, పుల్సుక్రాపు, పోలియోలలో లభించును.

ఇండియా మెషినరీ కంపెనీ లిమిటెడ్
DASSNAGAR, HOWRAH

IM-18

సమగ్రమైన పార్శిల్ సర్వీసు

శ్రీ గోవిందన్ ఇలా అంటారు: సదరన్ రోడ్‌వేస్ కేవలం పార్శిళ్లను చేరవేయడనీ, వారు సమగ్రమైన ట్రాన్స్‌పోర్ట్ సర్వీసును నిర్వహిస్తున్నారనీ నాకు తెలుసు. వారిప్లాన్ యేమి, వారు చేసే పనియేమి ఖచ్చితంగా వుంటుంది. అందుచేతనే రేడియో సెట్లనుకూ వారిద్వారానే నేను రవాణా చేస్తాను."



సమగ్రమైన సర్వీసు అంటే:

- సరుకులు ఎత్తి, దించడంలో పూర్తిగా శిక్షణపొందిన సిబ్బంది
- స్టేషన్‌నుంచి బయలుదేరేముందు ప్రతి లారీకి తాళాలు వేయడం
- ప్రతి లారీని సురక్షితమైన మార్గాన, ఒకే స్పీడులో నడపడం
- టైము ప్రకారం ప్రతిలారీ నడిచేటట్టు చూడడం
- మీ సరుకులు బట్వాడా అయ్యేవరకు సురక్షితంగా వుంచడానికి 348 కేంద్రాలలో పూర్తిగా అచ్చాదం. కలిగివున్న గిడ్డంగులు
- మీకు కావలసినపుడు ఒక లారీని పూర్తిగా వినియోగించుకొనే సౌకర్యం

పనినిష్ఠను లేనుకొనినకొలదీ జాగ్రత్త మీ పార్శిల్‌ను రవాణా చేయగలము.



మీ సరుకును రోడ్డు మార్గాన రవాణా చేయండి

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

మదురై

FDS-SR 1 TE



MEI

ఏ. సి. మోటార్ స్టార్టర్స్

ఇండియాలో మైసూర్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బెంగుళూరు వారిచే తయారు చేయబడినవి.

Sales & Service

I.A.E.C.

(HYDERABAD) LIMITED

Gunfoundry, Hyderabad-A.P.

Branch at: 5.1.38, Rashtrapathi Road, Secunderabad.
Associated Offices at: Bombay · Calcutta · Madras · Bangalore & New Delhi.

అంగోలానుంచి శరణార్థులు

కాంగో ప్రభుత్వం ప్రకటన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, సెప్టెంబర్ 12: పోర్చుగల్ ఆధిపత్యంలోని అంగోలానుంచి 1,31,000 మంది శరణార్ధులు తమ భూభాగం లోనికి పారిపోయి వచ్చారని లియోపాల్డ్విల్లోని కాంగోలీస్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

వీరిలో చాలామంది స్త్రీలు, పిల్లలు. పురుషులు మాత్రం అంగోలాలో పనిపాటుల నిమిత్తం వుండిపోయారు.

రీ-టెండరు నోటీసు

ప్రభుత్వ పశువుల డైరీఫారం పెదవేగి-ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లా, పెదవేగి, క్యాటిల్ కమ్ డైరీఫారం సూపరింటెండెంట్ గారిచే 30—9—61 నుంచి 31—3—62 వరకు కావలసిన పశు గ్రాసములకు (అనగా వేరుశనగ చెక్క, వరి, తవుడు, శనగనూక, శనగపొట్టు, గోధుమతవుడు, ఉలవలు, జొన్నలు, రాగులు, సజ్జలు) రీ టెండర్లు కోరబడుచున్నవి. సీలు వేసిన టెండర్లు ది. 30—9—61 సాయంత్రం 2—30 వరకు మాత్రమే తీసుకొనబడును. టెండర్లు ఏలూరు ఆఫీసుకు పంపవలెను.

రీటెండరు ఫారములు, ఇతర షరతులు గల సెట్టు 1 కి రూ. 5—10 చొ. న. ఆఫీసు పనిచేయు కాలములో అమ్మబడును.

ఆఫీసు అడ్రసు :

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండెంట్,
క్యాటిల్ కమ్ డైరీ ఫారం,
చలసాని అంజయ్యగారి సత్రములో,
జి. ఎన్. టి. రోడ్, ఏలూరు,
పశ్చిమ గోదావరి జిల్లా.

రేడియో

శుక్రవారం, సెప్టెంబర్ 15
శక 1883 భాద్రపద 24

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 1—00 స్త్రీలకు, 1—30 ప్రభావతి ముష్రిఫ్: ఖయాల్ శుద్ధ సారంగ్, 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నాటిక: (ఉర్దూ), 7—00 తె. వా. 7—15 గాంధీకథ(హిందీ),9—00 ఆం. వా., 9—15 ఉ.వా., 9—45 సుగమ్ సంగీత్, 10—00 ప్రభావతి ముష్రిఫ్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 ఎస్. వెంకట్రావు: వీణ, 1—00 ఎస్. వెంకట్రావు: వీణ, 2—00 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—15 వెంకటాద్రి కీర్తనలు: బృందగానం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం: 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—40 గాంధీకథ గాంధీజీ జీవిత గాథలు భజన్, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వయొలిన్, 1—30 లలిత సంగీతం: 1—50 తె. వా., 2—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజకృతి సమావ్యాయం శకుంతల రామన్, సుగంధా రామన్, 9—30 పూలా రూపాయే నాటిక, రచన: సి.రామమోహనరావు, 9—45 వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మి

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 8—00 మధురగీతం, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—00 హిందూస్థానీ సంగీతం; 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, 3—40 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 ముఖవీణ: నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—30 ఎస్. బాలమురళీకృష్ణ, ఎస్. చంద్రశేఖరన్: వయొలిన్, సి. ఎస్. మురుగభూపతి: మృదంగం, ఆలంగుడి రామచంద్రన్: ఘటం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం 9—30 మలిశ్రీ మెట్టుగళ్ లలిత వాద్య సంగీతం, 9—45 సంగీతామృతం ఎస్. ఎల్. వసంతకుమారి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మి

ఉదయం: 7—15 సంగీత మంజరి, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—40 గాత్ర సంగీతం, 2—00 మధురగీతం, 2—40 ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—20 పల యూర్ కె. వెంకట్రామన్, 7—15 సంగీత మాల, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

ప్రణాళిక విజయానికి విదేశీ సహాయం

—: x :—

అత్యవసరమని అంతర్జాతీయ పారిశ్రామిక సభలో హెచ్. వి. ఆర్. అయ్యంగార్ వివరణ

శాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్ 12 :—

అభివృద్ధి చెందిన దేశాలు ఉదారమైన వ్యాపార విధానాలద్వారా భారత దేశానికి సహాయం చేయవచ్చునని, దీనితో వ్యాపారం పెరిగి అది విదేశీసహాయానికి తోడుగా ఉండగల దని ఇండియా రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నేడిక్కడ చెప్పారు.

స్టాన్‌ఫర్డ్ పరిశోధనా సంస్థ, జాతీయ పారిశ్రామిక సంస్థ బోర్డు కలిసి ఏర్పాటు చేసిన అంతర్జాతీయ పారిశ్రామిక సమావేశంలో ప్రసంగిస్తూ తన ఎగుమతులు పెరగవలెనంటే భారతీయ ఎగుమతి వ్యాపారం మారాలనీ, వస్తువుల నాణ్యతలో ధర విషయంలో ప్రపంచ మార్కెట్‌లో పోటీచేయగలగాలని భారతదేశానికి తెలుసునని శ్రీ అయ్యంగార్ చెప్పారు. అయితే ఎగుమతి వ్యాపారంలో భారతదేశం ఆలస్యంగా ప్రవేశించినది కనుక పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలు దానికి ఉదారమైన వ్యాపార విధానాల ద్వారా తోడ్పడాలని ఆయన వివరించారు.

భారతదేశ తృతీయ ప్రణాళికను గురించి ప్రసంగిస్తూ దానిలోని ఆర్థికవిధానాలవిజయం ప్రణాళికకు కావలసిన విదేశీసహాయంపై ఆధారపడి ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సహాయంలో చాలా భాగం మిత్రదేశాల ద్వారా, అంతర్జాతీయ ద్రవ్యసంస్థల ద్వారా లభించాలని, విదేశీ ప్రైవేటు పెట్టుబడి కూడ చాల ఉపయోగకరమైన పాత్ర వహించగలదని రిజర్వు బ్యాంకు గవర్నర్ చెప్పారు.

భారతదేశంలో విదేశీ ప్రైవేటు పెట్టుబడికి గల అవకాశాలు వాస్తవిక దృష్టితో చూస్తే చాల ఉదారమైనవని, భారతదేశంలో విస్తృతమవుతున్న పెద్ద మార్కెట్ కలదనీ, దానికితోడు సుస్థిరమైన ఆర్థిక రాజకీయ వాతావరణం కూడ ఉన్నదని ఆయన వివరించారు. కొత్త పెట్టుబడులకు పన్నులలో రాయితీ, కొంతకాలం వరకు పన్నుల మినహాయింపు మొదలైన సౌకర్యాలు విదేశీ ప్రైవేటు పెట్టుబడికి కూడ సమంగా వర్తిస్తాయని ఆయన చెప్పారు. భారత దేశపు అప్పులు కొన్ని సంవత్సరాల వరకు చాల భారంగానే కనిపించగలవని, అయితే ఆర్థిక వ్యవస్థ పెంపొందిన కొలదీ ఈ అప్పులను తీర్చగల శక్తి భారతదేశానికి లభించగలదని శ్రీ అయ్యంగార్ చెప్పారు. భారతదేశానికి ఇప్పుడు ముఖ్యంగా చౌకవడ్డీతో దీర కాలిక ఋణాలు కావాలని ఆయన చెప్పారు.

ప్రణాళికకోసం పన్నులద్వారా దేశంలో లభించే సాధన సంపదల విషయం ప్రస్తావించి నిరుపేదలుసైతం భారతదేశ అభివృద్ధికోసం పన్నులు చెల్లిస్తున్నారని ఆయన చెప్పారు. వయోజనవోటింగుపై ఆధారపడిన పరిపాలనలో ఇలాంటి చర్య గైకొనటానికి ఎంతో ధైర్యసాహసాలు కావాలని ఆయన వ్యాఖ్యానించారు.

కొత్త పెట్టుబడులలో ప్రభుత్వ రంగం ఎక్కువ శ్రద్ధ తీసికొనటం భారతదేశ ఆర్థిక పరిస్థితులలో మంచి ఫలితాలను ఇవ్వగలదని భావించటం జరిగినదని శ్రీ అయ్యంగార్ చెప్పారు. ప్రైవేటు పెట్టుబడికి కూడ అనేక విధాల సహాయంచేయబడుతున్నదని, ప్రణాళికలలో ప్రభుత్వరంగంవాటా ఎక్కువే అయినప్పటికీ దేశంలోని మొత్తం ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వరంగం పాత్ర చాల స్వల్పమేనని ఆయన వివరించారు. దేశంలో ఈనాడు జరుగుతున్న ఉత్పత్తిలో ప్రభుత్వం వాటా 10 శాతమో లేక 11 శాతమో మాత్రమేనని, పది సంవత్సరాల క్రితం 7 లేక 8 శాతం మాత్రమే ఉండేదని ఆయన వివరించారు. సంఘటిత పరిశ్రమలలో ప్రభుత్వపరిశ్రమల ఉత్పత్తి మొత్తం ఉత్పత్తిలో ఆరింట ఒకవంతు మాత్రమేనని, తృతీయ ప్రణాళిక అంతానికి కూడ ఇది నాల్గింట ఒక వంతుకు మించదని శ్రీ అయ్యంగార్ తెలియజేశారు.

సంతాన నిరోధం

డాక్టర్ చంద్రశేఖర్ ప్రసంగం

భారత జనాభా అధ్యయన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ నేడు ఈ సమావేశంలో ప్రసంగిస్తూ సంప్రదాయక సంతాన నిరోధక పద్ధతులు మొత్తంమీద ఆసియాలో విఫలమైనవని చెప్పారు.

చౌకగా, సమర్ధవంతంగా, ఆమోదయోగ్యంగా, ప్రమాదరహితంగా ఉండగల సంతాన నిరోధక మాత్రలు ఇప్పుడు అవసరమని ఆయన వివరించారు. అలాంటి మాత్రలు తయారు చేయుటానికి అమెరికా విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్రం సహాయం కావాలని కూడ ఆయన కోరారు.

అభివృద్ధి చెందని దేశాలకు పెద్ద ఎత్తున విదేశీ ఆర్థిక సహాయంతోపాటు సంతాననిరోధం కూడ ఉంటేతప్ప ఆదేశాల సమస్యలకు నిజమైన పరిష్కారం లభించదని కూడ డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 13:—

టాటాస్టీల్ ఆర్డినరీ —	రు. 143.50
ఇండియన్ ఐరన్	రు. 24.20
వెండి భాద్ర	రు. 203.70
బంగారం (భాద్ర)	రు. 124.80
ఆముదాలు (మార్చి)	రు 162.50
వేరుశనగ (జనవరి)	రు. 203.70
ప్రతిజరీల్లా మార్చి	రు. 606.75

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్13:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.50
వేసవి పినట్సు	78—00
వేరుశనగనూనె (క్వీన్ టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	191.40
తరువత్తూరు ఆముదాలు	355.00
క్వీలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోస్	41.25
వేరుశనగ కేకు	30.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
ప్యూర్ బంగారం రెడి 10 గ్రాములు	127.00
పాట్నా బంగారం రెడి 10 గ్రాములు	125.00
బార్‌సిల్వర్ రెడి కె. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

ములుగు విద్యార్థుల సమ్మె విరమణ

హైదరాబాద్, సెప్టెంబర్ 13:— గత శనివారంనాడు ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయుని బదిలీచేయవలసిందిగా కోరుతూ హఠాత్తుగా సాగించిన సమ్మెను విరమించినట్లు గవర్నమెంటు అధికారవర్గాలనుండి తెలిసింది.

కావలెను

'మాల్టాస్' సైకిల్ కారియర్లకు, లంబ్రెట్టా కారియర్లకు (నాలుగు కోటింగులు పైగా కాపర్, నికెల్‌తో మంచి క్రోమియం ప్లేటెడ్) ఆంధ్ర, తమిళనాడులో స్టాకిస్టులు - డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

వివరములకు :

M/s. MALANKARA TRADERS & AGENCIES,
M.G. ROAD, ERNAKULAM-1.
P. B. No. 154 Grams: 'MALTAS'

రేసా రేడియో

రూ. 125/—
5 వాల్వులు, ఎ. సి. 3 బ్యాండ్లు
ఆకర్షణీయమైన ఉడెన్ కాబినెట్
ఒక సంవత్సరం గ్యారంటీ.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఎస్. ఎస్. రేడియో అండ్ ఎలక్ట్రికల్స్
చిక్కడపల్లి, హైదరాబాద్-20.
Grams: RESA Phone: 35414

(Excellent)

పూవు మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరుగుతున్నదిన్నీ, మీ సరియైన ద్రవ్యము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపై న మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

... జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ మొదలుకొని 12 మాసములలో మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్య లాభము మొదలగువానిని గురించి వివరంగా మాసవారీగా వ్రాసి రు 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు రూ ప్రామిసరీ పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండని యెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City



మోడల్ 0724 6 వాల్వు ఆల్—వేవ్
8 బ్యాండ్, ఫుల్లీ బ్యాండ్‌స్ప్రెడ్
ఏసి లేదా ఏసి/డిసి (రెండు మోడల్సు)

murphy radio

మర్ఫీ రేడియో

ఇంటిని ఉల్లాసపరచును!

MR.6.181

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

వాడి స్నానానంతరపు తాజాదనము మరియు సువాసనతో రోజంతా ఉండండి



నవోత్సాహము చేకూర్చే మరియు సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కంతో పౌడరు రోహిణీకార్తి ఎండవంటి ఎండగల రోజునైనా, చల్లదనమును మరియు తాజాదనమును రోజంతా యిస్తుంది. ఈ మెత్తని పౌడరును ఒళ్లంతా జల్లుకోండి. అది ఎంతో త్వరగా చెమటను పీల్చినట్లు చూస్తారు. అది మిమ్మల్ని ప్రొద్దున్న ఉండే తాజాదనముతో మరియు సువాసనతో రోజంతా ఉంచుతుంది. చాలసేపు ఉండే తాజాదనమునకు ఎల్లప్పుడూ పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరును వాడండి.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము ఆండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా వున్నవారికి అందం చేకూర్చదు

ఆయితే చర్మాన్ని మృదువుగానుంచి వాడితేగులు, ఎగ్జిమా, దుద్దుర్లు, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుచుండే, టాయిలెట్ సబ్బుగాను, దొడ్డిదారి సబ్బుగాను, చర్చించుకొనే ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు అన్నిటిలోనూ దొరకును.

తయారు చేసినవారు :—

ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ — కేరళ స్టేట్

SOLVENT EXTRACTION PLANTS

తవుడు, వేరుశనగపప్పు, 10, 25, 50 టన్నుల పరిమితి గల సాల్వెంటు ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్సును రైస్ అండ్ ఆయిలు మిల్లులకు వీలుగా తయారుచేయుదుము. మరియు స్టీలు టాంకులు, షెడ్లకు, గొడౌన్లకు, ట్రస్సులు; అంద మయిన గేట్లు, గ్రిల్సు తయారుచేయుదుము.

విచారణలకు : ఫోన్ 1158

STANDARD STEEL PRODUCTS

Engineers & Contractors,
Governorpet, VIJAYAWADA-2.

లిటిల్స్

స్ప్రింక్లర్

ఇంటిముందు ఎగదిడ్డలు తరచువేసే అవస్థలు పోగొట్టి క్షణ ఉదరవ్యాధులనివారించును. ఉదరమును చల్లబరచి పెట్టుటలో పిల్లలు ముఖము ఎరుపెందుకు విసిగించుటలు

తయారుచేయువారు

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్.

మద్రాసు - 2.

రాంతీర్థ బ్రాహ్మీ నూనె

(స్పెషల్ నెం. 1) రిజిస్టర్డ్

చుండ్రు, వెంట్రుకలు రాలుట మాన్చి, వెంట్రుకలను పట్టువరి నృదువుగాను, కాంతిగాను వర్ధిల్లగను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి కండ్ల, వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్ర పట్టించును.

రాంతీర్థ హెయిరాయిల్ పెద్ద సీసా: రూ. 4/50, చిన్న సీసా: 2/25.

యోగాసన చార్టు — సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసము వల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.

పోస్టేజితో ధర రూ. 3/— లు మాత్రమే.

శ్రీ రాంతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి - 14.

గ్రీన్ కోలినోస్ టూత్ పేస్టు

టూత్ పేస్టు

నోటిదుర్గంధమును నిరోధించును

పనుచిగుళ్ల కండరములను

గట్టిపరచును

గ్రీన్ కోలినోస్ టూత్‌పేస్టు యందలి మెత్తని మరుగు స్పష్టి యొక్క ఆకుపచ్చని చమత్కారమైన క్లోరోఫిల్‌ను మీ వల్లమధ్య గల అతి సన్నటి సందులలోకి గొనిపోయి దంత మీయము గలిగించే క్రిములను నాశనమొనర్చి నోటి దుర్గంధమును పోగొట్టును. మీ వనుచిగుళ్ల కండరములను గట్టిపరచి మీ వల్లను పరిశుభ్రముగాను, అతి తెల్లగాను, ఆత్యారోగ్యవంతముగాను, వుంచును. మీరు గ్రీన్ కోలినోస్ టూత్‌పేస్టును వాడినతరువాత మీ నాలుక కొనలో వల్లను తడిమి చూచుకోండి. అవి ఎంత నునుపుగాను, పరిశుభ్రంగాను వుంటాయో మీ కాశ్చర్యమగును !



Registered User: GEOFFREY MANNERS & Co. Ltd. వారి బొగ్గాడ

T-29



పుష్ప

మెషన్‌ప్రింటెడ్ చీటీలు

ది పుష్ప ప్రింటింగ్ మిల్సు,
159, ఈశ్వరన్ కోయిల్‌వీధి, ఈరోడు.

ఫోన్:
మిల్సు-384
ఆఫీసు-294

MKS GRAMS: PUSHPA. P.B.No 81. BSS

వస్తోంది...

కష్ట సుఖాలు

దర్శకత: K.V.R. చౌదరి సంభాషణలు: శ్రీధర్

వాణి రిలీజ్

వస్తోంది...

కన్యకాపరమేశ్వరి మహాత్మ్యం

పాడుతూనటిస్తూ: స్వర్గీయ M. సోమసుందరం

దర్శకత్వం: A.S.A స్వామి

తయారవుతున్నది!

ఏనాటికైనగాని
ఏలాటివాడుగాని
వీడీడకాదు దూరం!

అన్నదమ్ముల
అనుబంధాన్ని
వేనోళ్లచాటే
పెండిలేరా గాధ....

రాజశ్రీ వారి

శభాష్ రాజా

నాగేశ్వరరావు • రాజసులోచన • దేవిక
గిరిజ • రేలంగి • కాంతారావు •
లింగమూర్తి నాగభూషణం
నటించినది

సంగీతం • ఘంటసాల
రచన • సముద్రాల (జూ.)
కెమెరా • కమల్ ఘోష్

డైరెక్షన్
పి. ఎస్. రామకృష్ణ

పూర్ణా రిలీజ్

4 వ వారం

విరక్ ప్రొడక్షన్స్ వారి

పరిష్వక్తం

రచన. జి. కృష్ణమూర్తి, సంగీతం. రాజన్-నాగేంద్ర

నిర్మాత దర్శకుడు: బి. విఠలాచార్య

NAVIN

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 254
8 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
16-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ప్రభుత్వ 'ఆలోచన'కు అర్థం

హైదరాబాద్, సెప్టెంబరు 15:— "ఏ విషయంలోనైనా "ప్రభుత్వం ఆలోచిస్తున్నది" అని జవాబువస్తే, దాని అర్థం, ఏదైనా కావచ్చు, ఏమైనా కావచ్చు ఏదీ కాకపోవచ్చును. ఔననటానికి, కాదనటానికి కూడా సమానావకాశాలున్న అధికారభాష మాట అది." అని ఆంధ్రప్రభుత్వ వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. జె. నాయుడు, నిన్న మార్కెటు సంఘాల, డిపార్టుమెంటు ఉద్యోగుల సంయుక్త సమావేశ అధ్యక్ష ప్రసంగంలో నుడివారు.

సమితి సైనికపటాలానికి కటాంగ సేనల దిగ్బంధంవల్ల విపత్తు

బాంబులు వేస్తున్నట్లు కూడా ప్రకటన

త్షోంబే రాజధానిలో తిరిగి తిష్ఠవేసుకున్నట్లు వార్తలు

ఎలిసబెత్‌విలీ, సెప్టెంబరు 15—

ఇక్కడికి వాయవ్యదిశన 70 మైళ్ల దూరంలో ఉన్న జోదత్‌విలీ పట్టణంవద్ద 500 మందితో కూడిన సమితి ఐర్లాండ్ సైనిక పటాలాన్ని కటాంగా సైనిక దళాలు చుట్టుముట్టి శతఘ్నివర్షం కురిపిస్తున్నాయనీ, [illegible]లాది కటాంగా కొండజాతి యుద్ధవీరులను కూడా ఈ దాడిలో పాల్గొనవలసిందిగా ఆదేశిస్తూ ఉత్తరువులు వెళ్ళాయనీ తెలుస్తోంది.

ఇంతవరకూ అయిదుగురు ఐర్లాండ్ సైనికులు మరణించారని ఆ ప్రాంతంలోని ఒక ఖన్యోత్పత్తుల సంస్థ ప్రతినిధి తెలియజేశారు. అయితే ఇంకా ఎక్కువమంది మరణించి ఉంటారని ఎలిసబెత్‌విలీలో అనుకొంటున్నారు.

జోదత్‌విలీలోని సమితి ఐర్లాండ్ సైనికులకు కోపవంటి దేదీ లేదు. అందులోనూ సైనికులందరూ 24 సంవత్సరాల లోపు వయస్సువారు. ఇంతకుముందెప్పుడూ యుద్ధం ఏమిటో ఎరుగనివారు.

(మిగతా 2 వ పుటలో)

(మిగతా 2 వ పుటలో)

శ్రీ విశ్వేశ్వరయ్యకు అభినందనలు

101 వ జన్మదినం

బెంగుళూరు, సెప్టెంబరు 15—నేడు 101 వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న డాక్టర్ విశ్వేశ్వరయ్య ...

సనత్ నగరంలో యంత్రాల తయారీ

హైదరాబాదు సెప్టెంబరు 15—బెంచ్ డ్రిల్లింగ్ మిషన్లు, కాండిట్ పైపుల తయారీ మిషన్లు, పైప్—టన్— ఎవర్ ప్రెస్సు హెవీడ్యూటీ షీట్ రోలింగ్ మిషను మొదలయిన వివిధ రకాల మిషన్లను ఇక్కడకు 5 మైళ్ళ దూరంలోని సనత్ నగర్ పారిశ్రామిక విస్తరణ కేంద్రంలో విరివిగా తయారు చేస్తున్నారు. ఈ కేంద్రంలో ఆధునికమయిన మిషన్ల దుకాణం ఒకటి ఉన్నది.

బెల్‌గ్రేడ్‌లో నెహ్రూ కృషికి కెన్నెడీ అభినందన

సమావేశానికై నిరీక్షిస్తున్నట్లు గాల్‌బ్రెత్ వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 15—

"బెల్‌గ్రేడ్ తటస్థ రాజ్య నాయకుల సమావేశంలో భారత ప్రధాని శ్రీ నెహ్రూ కృషిని అమెరికన్ అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ స్వయంగా చాలా అభినందించారు. నవంబరులో అమెరికాకు ప్రధాని నెహ్రూ రాకకై ఆయన ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు" అని గాల్‌బ్రెత్ అన్నారు.

భారతదేశంలో అమెరికన్ రాయబారి ఆచార్య జె. కె. గాల్‌బ్రెత్ [illegible] వెళ్లి అధ్యక్షుడు కెన్నెడీతో అవసర చర్చలు కొన్ని ముగించుకొని తిరిగి నేడు ఉదయం విమానంలో ఢిల్లీ చేరుకోగానే, విలేఖరులతో గోష్ఠిలో పై విధంగా తెలిపారు.

ఆఫ్రికన్లపై పోలీసు కుక్కల ప్రయోగం

దక్షిణ రొడీషియాలో కిరాతక చర్య

శాలిస్‌బరీ, సెప్టెంబరు 15—యూరోపియన్ జాతీయులు దక్షిణ రొడీషియా ఆక్రమణ వార్షికోత్సవాన్ని జరుపుకొంటూ ఉండగా, ఇక్కడున్న ఆఫ్రికా జాతీయులు నల్లటి తలపాగాలను ధరించి నిరసన ప్రదర్శన జరపడానికి ప్రయత్నించారు. అయితే పోలీసులు తమ కుక్కలను ఉసికొల్పి ఈ ప్రదర్శనను చెదరగొట్టారు.

బెదిరి పారిపోయే ఆఫ్రికా జాతీయుల వలువలు, వీరు దాటబోయిన ముళ్లతంతెలకు తగిలి చినిగిపోయాయని కూడా తెలుస్తోంది.

బయర్, మెండెరీస్‌లకు మరణశిక్ష

టర్కీ మాజీ అధ్యక్ష ప్రధానులపై తీర్పు

ఇస్తాంబుల్, సెప్టెంబరు 15—

టర్కీ మాజీ అధ్యక్షుడు సిలాల్‌బయర్, మాజీ ప్రధాని ఆదనాన్ మెండెరీస్‌లను, ప్రత్యేక న్యాయస్థానం విచారించి నేడు మరణశిక్ష విధించింది.

పూర్వపు ప్రభుత్వ ఉద్యోగులలో మరి ఎనమండుగురికి కూడా మరణశిక్ష విధించారు.

గ్రోమికోతో సంప్రతింపులకు ఫ్రెంచి మంత్రి నిరాకరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 15—వచ్చే వారం న్యూయార్క్‌లో బ్రిటన్, అమెరికన్ విదేశాంగ మంత్రులతోపాటు రష్యన్ విదేశాంగ మంత్రి గ్రోమికోను కలుసుకొని సంప్రదింపులు జరిపేందుకు, ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ కౌవ్ మ్యుర్విలీ నిన్న తన నిరాకరణ తెలిపారు.

దీనివల్ల ఈ విషయంలో అమెరికా బ్రిటన్‌లతో ఫ్రాన్స్‌కు కల విభేదం మరింత బయల్పడ్డది.

... మంత్రులు వాషింగ్టన్‌లో తమలో తాము జరుపుతున్న సంప్రదింపులలో బ్రిటన్ కూడా కలుస్తున్నారు.

గ్రోమికోతో జరిగే సంప్రదింపుల విశేషాలను ఎప్పటికప్పుడు తమకు తెలుపవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వం, రష్యా, హెచ్చాం ప్రభువులను కోరినదట.

రష్యా పెకింగ్ రాజకీయ సైనిక సమాలోచనలు

మాస్కోలో జరుగుతున్నాయని విదేశీ పరిశీలకుల భావన

పెకింగ్, సెప్టెంబరు 14—

చైనా, రష్యాల మధ్య మాస్కో పట్టణంలో రాజకీయ సైనిక సమాలోచనలు కొనసాగుతున్నాయని ఇక్కడి విదేశీ పరిశీలకులు చెబుతున్నారు.

రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్, చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ మావో సే—టుంగ్‌లు సమావేశం కానున్నారనే ప్రవాదాల మాట ఎలా ఉన్నా చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ల సమావేశం సమీప భవిష్యత్తులో జరిగే సూచనలున్నాయనీ, అలాగే చైనా రష్యాల సైనికాధిపతుల సమాలోచనలు కూడా త్వరలో సాధ్యపడే అవకాశాలున్నాయనీ తెలుస్తోంది.

శ్రీ చౌ ఎన్—లై ఇటీవల తాను స్వయంగా ఆహ్వానించిన బ్రిటన్ సైనికోద్యోగి ఫీల్డ్ మార్షల్ లార్డ్ మాంట్ గోమరీ, పెకింగ్‌కు వచ్చినా వెళ్లి కలుసుకోలేదనే విషయం గమనించ...

లోని శ్రీ మావో సే—టుంగ్ జన్మస్థలమైన హాంగ్‌చౌలో తమ ప్రథమ విడిదిని ఏర్పాటు చేసుకొనే సంప్రదాయం ఉంది. కానీ లార్డ్ మాంట్ గోమరీ ఆ ప్రాంతానికి వెళ్లలేదు.

ప్రస్తుతం ప్రాక్పశ్చిమ కూటాల మధ్య ఏర్పడిన తీవ్ర వైషమ్యాల మూలంగా, మాస్కో రష్యా—చైనాల మధ్య ఉన్నత స్థాయీ సమాలోచనలు జరుగుతూ ఉండడం తథ్యమేనని ఇక్కడున్న పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల మూలంగా ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం ఉంది. యుద్ధమే గనుక వస్తే, పసిఫిక్ సముద్ర తీర ప్రాంతాలలోనే ఎక్కువగా కేంద్రీకృతమౌతుంది. ఇట్టి పరిస్థితిలో తాము 1950లో చేసుకున్న పరస్పర రక్షణ ఒడంబడికను [illegible] జరిపే విధానాన్ని గురించి చైనా సైనికాధికారులు తమ సహచరులైన రష్యా సైనికాధికారులతో సమాలోచనలు జరపడం అబ్బురమేమీ కాదు.

వైమానిక శిక్షణ కళాశాల హైదరాబాదు వద్ద

హైదరాబాదు, సెప్టెంబరు 15—...

పాకిస్తాన్ ఉద్యోగులతో అకాలీనాయకుల లాలూచీ

పంజాబ్ ముఖ్యమంత్రి ఆరోపణ

చండీఘర్, సెప్టెంబరు 15—పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ ...

న్యాయమైన కోర్కె—కాని పద్ధతి తప్పు

అకాలీదళ్ కార్యాలయంలో ప్రశాంతత

ఆఫ్రికాదేశాలకు భారత సహాయం

ఆర్థికమంత్రుల సమావేశంలో శ్రీ దేశాయ్ వివరణ

రష్యాతో సంప్రదింపులకు గ్రోమికో సంసిద్ధత

సోవియట్ ప్రభుత్వ ప్రకటన

కెన్నెడీ-కృశ్చేవ్‌ల ప్రకటనలు

నర్మదానదిలో పడవ మునిగి 39 మంది మృతి

ఇండోర్, సెప్టెంబరు 15—హోషంగాబాద్ జిల్లా నమవార్ గ్రామానికి 40 మైళ్లు ఎగువ నర్మదా నదిలో ప్రయాణీకులను దాటిస్తుండిన పడవ బోల్తా పడినందువల్ల నేటిసాయంత్రం 39 మంది నీట మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు.

నేను ఇండోర్‌కు అందిన సమాచారాన్నిబట్టి ఆ పడవలో మొత్తం 40 మంది ప్రయాణీకులు ఉంటినట్లు తెలుస్తున్నది.

(మిగత 2 వ పేజీలో)

రాయలసీమలో బావుల సబ్సిడీలకు రూ. 31 లక్షలు

ఎన్నికలవరకూ రివిన్యూ బోర్డులో మార్పులు ఉండవు

హైదరాబాదు, సెప్టెంబరు 15—

రాయలసీమలోని క్షామబాధిత ప్రాంతాలలో బావులు త్రవ్వుకోవడానికి సబ్సిడీలు యిచ్చేందుకై రూ. 31 లక్షలు మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రి మండలి తీర్మానించింది. జాతీయ ఎన్నికలవరకూ రివిన్యూ బోర్డును పునర్వ్యవస్థీకరించరాదని కూడా తీర్మానించారు.

బాబూజీ....



ఆఫీసునుంచి కాగితాలు పట్టుకెళ్తున్నారా! ఇదిగో — ఈ ఏగుమతి అభివృద్ధి సూత్రం చాలా దూరం పోయింది.

పొగాకు గాధ...2

మంచి పుస్తకాలు

[illegible]

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

స్వా ల హో రి జి

[illegible]

అనుభవ వైద్యశాల

177, గోవిందప్పనాయకన్‌వీధి, మద్రాసు1

కుష్టు సమస్త మహా వ్యాధులకు

[illegible]

అమరజ్యోతి ఔషధాలయం

కీళ్లకు, దాంపాలమునకు

రూచి

[illegible]

డాక్టరు కండి

INDIAN HOMEOPATHIC COLLEGE, (AP), JULLUNDUR CITY

[illegible]

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని

[illegible]

NAVARATNA KALPA PHARMACY
Jullundur City (India)



ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ షష్ఠి
1961 సెప్టెంబర్ 16, శనివారం
శుద్ధ షష్ఠి: ఉ. 11–19 గం. వరకు
అనూరాధ రా. 9—18 గం. వరకు
వర్జ్యం: 52—12 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 16, శనివారం

త్షోంబే పలాయనం

కటాంగా ప్రెసిడెంట్ త్షోంబే పలాయనం చిత్తగించాడు. 'చేసుకున్నవారికి చేసుకున్నంత' అని, ఇది కేవలం అతని స్వయం కృతాపరాధ ఫలితం.

గత సంవత్సరం బెల్జియన్ సామ్రాజ్య ప్రభుత్వం కాంగోను రిపబ్లిక్‌గా రూపొందించి స్వాతంత్ర్య ప్రదానం చేసినప్పుడు, కటాంగా ఆ రిపబ్లిక్‌లో అంతర్భాగమైన ఒక రాష్ట్రం. మిత్ర రాజ్య సమితిలో సభ్యత్వం సంపాదించి కాంగో రిపబ్లిక్ స్వతంత్ర రాజ్యంగా మన నారంభించిన తర్వాత కూడా కటాంగా దానికి లొంగిఉన్న రాష్ట్రమే.

కాంగో పార్లమెంటులో కటాంగాకు సముచిత స్థానముంది. దానిని చక్కగా సద్వినియోగం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వంలో సైతం సముచిత ప్రాబల్యం వహించి వ్యవహరించడానికి ఆ రాష్ట్రానికి ఎంతో అవకాశం ఉంది. ఏలనంటే, కాంగో రిపబ్లిక్‌లోని రాష్ట్రాలన్నింటిలోకీ సుసంపన్నమైన రాష్ట్రం. కటాంగా రిపబ్లిక్ ఆదాయంలో నూటికి 60 వంతులు కటాంగా నుంచే వస్తుంది.

కాని, చిత్తశుద్ధితో స్వాతంత్ర్య ప్రదానం చెయ్యని బెల్జియన్ల దుర్బోధలవల్ల, కటాంగా ప్రెసిడెంట్ పెడమార్గం త్రొక్కి రిపబ్లిక్‌తో సంబంధంలేని స్వతంత్ర రాజ్యంగా తన రాష్ట్రాన్ని రూపొందించడానికి నానా శ్రమలు పడుతూ రిపబ్లిక్‌కు చిక్కులు తెచ్చిపెట్టి తన రాష్ట్రాన్నికూడా చిక్కులపాలు గావించుకున్నాడు.

కాంగో రిపబ్లిక్ ప్రభుత్వం అంతఃకలహాలచే కల్లోలితమై తన అధికారాన్ని తాను ప్రకటించుకోగల స్థితిలో లేనంత వరకూ త్షోంబే ఆటలు యథేచ్ఛగానే సాగిపోయాయి. పార్లమెంటును సమావేశపరచి తదిచ్ఛానుసారంగా కేంద్రప్రభుత్వాన్ని పునర్వ్యవస్థితం చేయడం అప్పట్లోనే జరిగిఉంటే గ్రంథం ఇంత పెరిగేది కాదు. దురదృష్టవశాత్తూ అందుకు ప్రతికూలమైన పరిస్థితులే కాంగోలో రాజ్యమేలి, ఆ దేశాన్ని నానా బీభత్సం చేసి వదిలిపెట్టాయి.

కాంగో తొలిప్రధాని పాట్రిస్ లుముంబా ఈ మహాకల్లోలానికి బలియైపోవలసి వచ్చింది. అయితే ఆ బలి సమర్పణతో కల్లోలం మరింత పెరిగిపోయింది గాని తగ్గలేదు. ఘోరమైన అంతర్యుద్ధాన్ని దేశం ఎదుర్కోవలసి వచ్చే పరిస్థితులు దాపురించాయి. కష్టకాలంలో కాంగోకు తోడ్పడబోయిన మిత్రరాజ్యసమితి ప్రతినిధులు ఈ దుస్థితినంతనూ మొదట్లో కేవలం చూస్తూ ఉండకుండవలసినవారైనారు.

భద్రతా సంఘం సమితి ప్రతినిధులకు తొలుత సరియైన ఆదేశాలివ్వకపోవడంవల్ల ఏర్పడిన చిక్కిది. లుముంబా హత్యానంతరం కాని ఈ లోపం సద్దుబాటు కాలేదు. పార్లమెంటును సమావేశం చేయించడమే కాంగో సమస్యకంతటికీ పరిష్కారోపాయమని భారతదేశం మొదటినుంచే వక్కాణిస్తూ వచ్చింది. కాంగోలో సమితి ప్రయత్నం విఫలం కావడం సర్వానర్థదాయకం కాగలదనే ఉద్దేశ్యంతో, చొరవగా తన సైన్యాలను పంపి సమితి ప్రయత్నానికి క్రియాత్మకంగాకూడా దోహదం చేసింది. ఎట్టకేలకు ఆ ఆశలన్నీ ఇపుడు ఫలించాయి.

సమితి సైన్యాల అభయచ్ఛాయ క్రింద కాంగో పార్లమెంటు సమావేశమై నూతన కాంగో రిపబ్లిక్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది. శ్రీ సిరిల్ అదోలా నాయకత్వాన ఏర్పడిన యీ నూతన ప్రభుత్వపు ప్రధాన కర్తవ్యం కటాంగా సహితంగా దేశాన్నంతటినీ ఒక అధికారం క్రిందికి తీసుకురావడం. కానీ బెల్జియన్ల చెప్పుచేతల్లో ఉన్న త్షోంబే యిందు కేమాత్రం కలసి రాలేదు. సైనిక శక్తితో ప్రతిఘటించియైనా తన రాష్ట్రపు సర్వస్వతంత్రతను చాటుకోవాలని అతని ఆశయం.

కటాంగా సహితంగా కాంగో సమస్యను కాపాడే ప్రయత్నానికి తోడ్పడవలసిన బాధ్యత సమితి ప్రతినిధులకు కూడా ఉన్నది. కనుక ప్రధాని అదోలా అభ్యర్థన ననుసరించి సమితి సైన్యాలు కటాంగాలో ఈ కర్తవ్య నిర్వహణకు పూనుకున్నాయి. బెల్జియన్ల ఆధిపత్యాన త్షోంబే సైన్యాలు సమితి సైన్యాలను కవ్వించ తలపడి చావుదెబ్బ తిన్నాయి. ఈ సందర్భంలోనే త్షోంబే మహాశయుడు పలాయనం చిత్తగించవలసి వచ్చింది.

కటాంగాలో ప్రఖ్యాతమైన రాగి గనులపై పెత్తనం చలాయిస్తున్నది బెల్జియన్లు. వారితో లాలూచీయై త్షోంబే స్వతంత్రత పేరిట తన రాష్ట్రాన్ని వారికి కుదువబెట్టడానికి సిద్ధపడ్డాడు. నూతన కాంగో రిపబ్లిక్‌కు యిది అపారమైన నష్టం కలిగించే పని అని వేరుగా వివరించవలసిన పనిలేదు. కాంగోను సుప్రతిష్ఠితం చెయ్యవలసిన బాధ్యతకై సమితి తన ధర్మాన్ని యిప్పటికి సక్రమంగా నిర్వర్తించగలుగుతూ ఉన్నదనే చెప్పాలి.

అకాలీల లాలూచీ

(1 వ పేజీ తరువాయి)

కొద్దిగా హెచ్చుగా ఉండడంవల్ల హిందువులకు లేదా భారతదేశానికి ప్రమాదం వాటిల్లుతుందనే భీతి కలుగచేసే విషయం సిక్కుల చరిత్రలో తనకు ఒక్కటి కూడా కనుపించడంలేదని అన్నారు. పైగా క్రిందటి కాలంలో సిక్కులు హిందూమత రక్షకులని కూడా చెప్పారు.

సిక్కులు పంజాబ్‌లోని ఇతర ప్రజలతో సంప్రదించి వారిని తమవైపు త్రిప్పుకోడానికి బదులు, సిక్కు మత రక్షణకు హిందువులతో సిక్కుల విలీనం నివారించేందుకు పంజాబీసుబా కావాలని ప్రకటనలు చేయడంతో న్యాయమైన వారి కోర్కె మతతత్వంతో కూడినదిగా మారిందని వివరించారు.

నిన్న ఢిల్లీలో పాటియాలా మహారాజా శ్రీ యాదవీంద్రసింగ్ దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకుని చర్చించారు. అంతకు ముందు అమృతసర్‌నుండి తిరిగి వచ్చిన మాలిక్ ముక్బాయిన్ సింగ్, చౌదరి కర్తార్ సింగ్, కల్నల్ గురుదయాళ్‌సింగ్ ధిల్లాన్‌లతో పంజాబీ సుబా కోర్కెను గూర్చి ఆమూలాగ్రంగా చర్చించారు.

వారణాసి జిల్లాలో వరదలవల్ల నష్టం

వారణాసి, సెప్టెంబరు 13—గంగ, గోమతి, వరుణా నదుల్లో వరదల మూలంగా వారణాసి జిల్లాలోని 3 తాలూకాలలో 30,263 ఎకరాలలోని పైర్లకు నష్టం కలిగినట్లు జిల్లా కేంద్రానికి అందిన అధికార నివేదికలవల్ల తెలుస్తున్నది.

చాందౌలీ తాలూకాలో ఇప్పటికీ 18 గ్రామాలను వరదనీరు చుట్టిముట్టి ఉన్నది. మొత్తం మూడు తాలూకాలలో 36 వేల మంది ప్రజలు వరదలవల్ల ఇబ్బందులపాలు అయినారని భావిస్తున్నారు.

[illegible]

విక్రయ సదుపాయాలకు ప్రత్యేకశాఖ ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన

('ఆంధ్రప్రభ' విలేఖరి)

హైదరాబాదు, సెప్టెంబరు 15—

రాష్ట్రంలో విక్రయ సదుపాయాలకోసం ఒక డైరక్టరు అధికారం క్రింద ప్రత్యేకశాఖను నెలకొల్పే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో అలాంటి ప్రత్యేక శాఖ ఒకటి ఉంటూ వచ్చింది. కాని అంధ్రప్రదేశ్ అవతరణ మీదట ఆశాఖను వ్యవసాయ శాఖతో విలీనం చేశారు.

ధరల వ్యవసాయాలను గూర్చి 1957లో విచారణ జరిపిన శ్రీ అశోక్ మెహతా సంఘం విక్రయ సదుపాయాలను గూర్చి 1959 లో మైసూరులో జరిగిన అఖిల భారత గోష్ఠి, ధరలపై విచారణకు 1959 లో నియమించిన థాపర్ సంఘం— మూడు సందర్భాలలో అలాంటి ప్రత్యేకశాఖ నెలకొల్పాలని సిఫారస్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై అనుకూలంగా నిర్ణయించే ఎడల దేశంలోకల్లా అలాంటి ప్రత్యేక శాఖలను మొట్టమొదట ఆంధ్ర ప్రదేశ్‌లో నెలకొల్పుతారు.

1928 లో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం వ్యవసాయ వ్యవహారాల విచారణకు నియమించిన సంఘం చేసిన సిఫారసు మేరకు దేశం మొత్తం మీద తొలిసారిగా మాజీ హైదరాబాదు రాష్ట్రంలో 1930 లో వ్యవసాయ పంటల విక్రయ వ్యవహారాలను క్రమబద్ధం చేస్తూ ఒక శాసనం చేశారు.

రష్యాకు ఇండొనీషియా అధ్యక్షుని ప్రతినిధి

శాంతి సముద్ధరణకై కృశ్చేవ్‌తో సంప్రదింపులకు

న్యూయార్కు, సెప్టెంబరు 15— సర్వమానవ శ్రేయోదాయకమైన శాంతి స్థాపన విషయమై రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌తో సంప్రదింపులు జరిపే నిమిత్తం మాస్కోకు తన విదేశాంగ మంత్రిని పంపించనున్నానని ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో ఇక్కడ తెలియజేశారు.

సమితి లోని అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్‌తో 75 నిమిషాల కాలం సంప్రదింపులు జరిపిన అనంతరం శ్రీ సుకర్నో ఈ ప్రకటన చేశారు.

తన విదేశాంగ మంత్రి శ్రీ సుబాండ్రియోను మాస్కోకు ఇండొనీషియా ప్రభుత్వ ప్రతినిధిగా కాకుండా, ఇండొనీషియా అధ్యక్షుని ప్రతినిధిగా పంపిస్తున్నాననీ, శ్రీ సుబాండ్రియో ఈ రోజు రాత్రికో, రేపో మాస్కోకు బయలు దేరుతారని శ్రీ సుకర్నో వెల్లడించారు.

శ్రీ స్టీవెన్‌సన్‌తో శ్రీ సుకర్నో ప్రాచ్య పాశ్చాత్య కూటాల విభేదాలకు సంబంధించిన అన్ని సమస్యలను గురించి ప్రసంగించారు. ఇందులో అణ్వస్త్ర పాటవ పరీక్షలు, బెర్లిన్, నిరాయుధీకరణ, పశ్చిమ ఇరియన్ సమస్యలుకూడా ఉన్నాయి.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నడీ, ప్రధాన కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్‌లతో తాను జరిపిన సంప్రదింపులు తనకు చాలా సంతోషాన్ని కలిగించాయని కూడా శ్రీ సుకర్నో చెప్పారు.

ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఇండొనీషియా, మాలి దేశాల అధ్యక్షుల పట్ల అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నడీ చూపుతున్న గౌరవం, ఏదో సాంప్రదాయకమైన తప్పని సరి గౌరవమేననీ, అంతకు మించి అందులో ఇతర [illegible]

చిత్తూరు జీవకారుణ్య సమాజం

చిత్తూరు, సెప్టెంబరు 15—జీవకారుణ్య సమాజంలో కార్యక్రమం: సెప్టెంబరు 16 వ శనివారం ఉదయం 6 గం. కు 'గీతాపారాయణం'. 7 గంటలకు నామ సంకీర్తనం (శ్రీ స్వామినాథ [illegible]

[illegible]

డిస్కవరర్ ఉపగ్రహం గుళిక సేకరణ

[illegible]

వివాహం

[illegible]

రాజ్యసభ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

[illegible]

తుంగభద్ర, తదితర ప్రాజెక్టులకై ఋణం

అమెరికానుండి రు. 45 కోట్లకు ఒడంబడిక

ఢిల్లీ, సెప్టెంబరు 13— తుంగభద్ర, చంబల్, నగర్, ఉకాసాగర్ ప్రాజెక్టుల పూర్తికై భారతప్రభుత్వం అమెరికానుండి రూ. 45 కోట్ల రూపాయల ఋణ సేకరణకు నేడొక ఒడంబడిక వ్రాసుకొంది.

అమెరికా పి. యల్. 480 చట్టం క్రింద భారతదేశం తీసుకొన్న ఆహార ధాన్యాల పంపిణీలు అమ్మకాలలో లభించిన మొత్తాలను ఈ ఋణం క్రింద జమకట్టుకోవచ్చునట. రూపాయి మారకంలోనే చెల్లింపు జరుపుతుంది. ఇందులో తుంగభద్ర ప్రాజెక్టుకు 3 కోట్ల 60 లక్షల రూపాయలు లభిస్తవి.

ఈ నెలాఖరుకు తమిళనాడు అభ్యర్థుల జాబితా

మద్రాసు, సెప్టెంబర్ 14—రాబోయే ఎన్నికలకు తమిళనాడు నుండి కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసేవారి ప్రిలిమినరి జాబితా ఈ నెలాఖరుకు వెలువడుతుందని తెలుస్తున్నది.

కార్మిక నాయకుల నిరశనదీక్షకు స్వస్తి

ఉద్యోగుల సంఘాల పరిగణనకు ప్రభుత్వం హామీ

ఢిల్లీ, సెప్టెంబరు 15—కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలను తిరిగి పరిగణిస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కారణంగా నేడు ఇక్కడ పూనాలోనూ ప్రారంభం కావలసిన నలుగురు వామపక్ష ట్రేడ్ యూనియన్ నాయకుల నిరవధిక నిరశనదీక్ష ఆగిపోయింది.

యూనియన్‌ల పరిగణన రద్దు చేయటం కారణంగా ఉపవాసదీక్ష చేయదలచిన నాయకుల పేరు: శ్రీయుతులు ఎస్. ఎం. జోషి, కె. జి. శ్రీ వాత్సవ (అఖిల భారత రక్షణ శాఖోద్యోగుల సమాఖ్య), ఓంప్రకాశ్‌గుప్త (తంతి తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య), ఎస్. ఎస్. మన్నా (కేంద్ర పి. డబ్ల్యు. డి. కార్మికుల యూనియన్).

జూలైలో జరిగిన సమ్మెకు పూర్వస్థితికి ప్రభుత్వం వెళ్లదని, యూనియన్‌ల పునః పరిగణనను ఎలాంటి షరతులూ పెట్టదని మంత్రులు అన్నట్లు ఈ నాయకులు తెలిపారు.

నిరుడు సమ్మె చేయుటంవల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగుల 85 సంఘాల పరిగణన రద్దు చేయడం పాఠకులకు విదితమే.

3 వ ప్రణాళికలో 73 వ్యాపార సమాచార కేంద్రాలు

రైతులకు గిట్టుబాటు ధరలకై కృషి: శ్రీ నూకల రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 15— తృతీయ ప్రణాళికా కాలంలో వ్యవసాయ సరకుల ధరలను రైతులకు తెలియజేసేందుకై 73 సమాచార కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలోని జిల్లా మార్కెట్టుల కమిటీల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశానికి మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఇ. జె. నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ రామచంద్రారెడ్డి ఇట్లా అన్నారు:—ప్రథమంగా ఈ వ్యాపార సమాచార కేంద్రాలను 25 ప్రాంతాలలో మాత్రం ఏర్పాటు చేయటం జరుగుతుంది. వివిధ రకాల వ్యవసాయ సరకులను ప్రతిదినమూ విజయవాడ, హైదరాబాదు ఆకాశవాణి కేంద్రాలనుండి ప్రసారం చేయటం జరుగుతుంది.

1959 లో అఖిలభారత వ్యాపార సదస్సు మైసూరులో జరిగింది. వ్యవసాయ సరుకుల వ్యాపార కార్యక్రమాల నిర్వహణకు ప్రతి రాష్ట్రంలోనూ ఒక ప్రత్యేకశాఖ అవసరమని తీర్మానించారు. ఈ తీర్మానాలను మన రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తూవుంది.

రాష్ట్ర వ్యవసాయ సరకులు, పశువుల వ్యాపార చట్టాన్ని పరిశీలించేందుకై శాసనసభ్య సంఘం ఈ మాసాంతంలో సమావేశం అవుతూవుంది. ఈ సమగ్ర శాసనంలో ఉభయప్రాంతాల శాసనాలు విలీనం చేయటమే కాకుండా వ్యవసాయానికి సంబంధించిన ఇతర ముడి సరకులను, పశువులను పండ్లు ఇందులో చేర్పించారు. రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగు పడేందుకై హెచ్చుగా క్రమబద్ధ వ్యాపార పత్రాలను నెలకొల్ప నున్నారు.

కటాంగా పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

లైనవారూ, కానివారూ కలిసి ఎలిసబెత్‌విల్‌కి చేరవస్తున్నారని కటాంగా ప్రభుత్వ వర్గాల వారు తెలియజేశారు.

కటాంగా సాయుధ దళాలు తీవ్రంగా దాడి చేయడంవల్ల సమితి దళాలు ఎలిసబెత్‌విల్ రేడియో కేంద్రాన్ని ఖాళీ చేశాయి. రేడియో కేంద్ర వెలుపల కటాంగా సాయుధ పోలీసు దళానికి చెందిన 21 మంది శవాలు పడిఉన్నాయని రెడ్‌క్రాస్ సంస్థకు చెందిన ఒక ఉద్యోగి తెలియజేశారు.

మొన్నటినుండి జరిగిన పోరుమూలంగా ధ్వంసమైన ఎలిసబెత్‌విల్ పోస్టాఫీసును ఖాళీచేసి సమితి భారత సైనికులు దానికి ఎదురుగా 100 గజాల దూరంలో ఉన్న రెడ్‌క్రాస్ ఆసుపత్రిని తమకు కోటగా ఏర్పరచుకున్నారనీ, ఇలా మారడంలో వీరికి సమితి ఐర్లాండ్ సాయుధ శకటాలు సహాయపడ్డాయనీ తెలుస్తోంది.

సమితి భారత సైనిక శిబిరానికీ, ఐర్లాండ్ సైనిక శిబిరానికీ, స్వీడన్ సైనిక శిబిరానికీ గల రోడ్డు సంబంధాలన్నిటినీ కటాంగా సైనికులు విచ్ఛిన్నం చేశారని తెలుస్తోంది. టెలిఫోను, టెలిగ్రాము తీగలు కూడా పని చేయడంలేదు. సమితి కేంద్రంతో మాట్లాడే వీలే లేకుండా పోయింది.

సమితి సైనికేతర ఉద్యోగులు ఎలిసబెత్‌విల్ బాహ్యప్రాంతంలోని తమ శిబిరాలలోనే ఉంటున్నారు. బయటికి రావడానికి భయపడుతున్నారని తెలుస్తోంది.

ఎలిసబెత్‌విల్ నుండి పారిపోయాడనుకున్న కటాంగా నాయకుడు మోయిసె త్షోంబే ఎక్కడికీ వెళ్లలేదనీ, ఎలిసబెత్‌విల్‌లోనే ఉంటున్నాడనీ, ప్రస్తుతం సమితి ముఖ్యోద్యోగి శ్రీ ఓబ్రియెన్‌తో సంప్రదింపులు జరుపుతున్నారనీ కటాంగాలోని సమితి వర్గాలవారు ఎలిసబెత్‌విల్ రేడియో కేంద్రాన్నుండి ప్రకటించారు.

అంతకుముందు శ్రీ త్షోంబే ఒక ప్రకటన చేస్తూ, తాను ఎలిసబెత్‌విల్‌ని విడిచి వెళ్లాననీ, దీని అంతు తేలేవరకూ పోరు కొనసాగిస్తాననీ ప్రకటించినట్లు తెలిసింది.

ఎలిసబెత్‌విల్ నుండి ఉత్తర రొడీషియాకు వచ్చిన ఒక వార్తాసంస్థ విలేఖరి కటాంగా సైనిక బలాన్ని సమితి సరిగా అంచనా కట్టక పోవడమే ఈ పోరు ఇలా కొనసాగడానికి కారణమని చెప్పారు.

ప్రస్తుతం నలుగురు కటాంగా మంత్రులు గృహ నిర్బంధంలో ఉన్నారని లియోపోల్డ్‌విల్ ప్రభుత్వంలోని సమాచారశాఖ మంత్రి శ్రీ జోసెఫ్ ఇలియో తెలియజేశారు.

కటాంగా ఆర్థిక మంత్రి శ్రీ జీన్ కిబ్వే ఎలిసబెత్‌విల్ రేడియో నుండి తమ సైనికులకు యుద్ధాన్ని విరమింపవలసినదిగా విజ్ఞప్తి చేశారనీ అయినా పోరు నిలువలేదనీ తెలుస్తోంది.

ఇంతకూ నేడు సమితి సైన్యాలు అరక్షిత స్థాయిలో ఉన్నాయని కూడా కొన్ని వార్తలు తెలుపుతున్నాయి.

ఆటోగ్రాఫ్

నేను నాటకాలాడటం నేర్చుకొన్నాను.....

[illegible]

నటనతో నందిని వందిని.....

[illegible]

నటించగా నాట్యం నటించు.....

ఆనందిస్తాను

[illegible]

నాగుల్ని పట్టు...
నాటక మొక్కటాడి
నాథుణ్ణి పట్టు...
పాటతో నాగుల్ని
బంధించవచ్చు...
మాటతో నాథుణ్ణి
సాధించవచ్చు...

[illegible]

—రాహురు



మింటాంగుంతా నా యాసతి......

లండన్‌లో క్యాడోస్

లండన్, సెప్టెంబర్ 15—[illegible]

ప్రకటన

విషయం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1961-62 కంపౌండర్ల శిక్షణ

1961 అక్టోబరు 1 వ తేదీనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో 1961—62 సం. కంపౌండర్ల శిక్షణ ప్రారంభించబడుతుందని ప్రకటించడమైనది. క్రింద తెల్పిన శిక్షణ కేంద్రాల సూపరింటెండెంట్లకు దరఖాస్తు ఫారములు 1961 సెప్టెంబరు 21 వ తేదీ లోపుగా పంపుకోవచ్చును.

ఆంధ్ర ప్రాంతం

శిక్షణ కేంద్రం:—

1. ప్రభుత్వ హెడ్క్వార్టర్ ఆసుపత్రి.... అనంతపురం
2. ,, చిత్తూరు
3. ,, కడప
4. ,, నెల్లూరు
5. ,, రాజమండ్రి
6. ,, ఏలూరు
7. ,, మచిలీపట్నం
8. ,, గుంటూరు
9. ,, కర్నూలు
10. ,, శ్రీకాకుళం
11. సూపరింటెండెంట్ కింగ్ జార్జి ఆసుపత్రి, విశాఖపట్నం.
12. ,, విక్టోరియా స్త్రీల, పిల్లల ఆసుపత్రి, విశాఖపట్నం.

తెలంగాణా ప్రాంతం

II శిక్షణ కేంద్రం:—

1. సూపరింటెండెంట్, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, హైదరాబాదు.
2. ,, గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాదు.
3. ,, యం.జి.యం. ఆసుపత్రి, వరంగల్లు.
4. ప్రభుత్వ హెడ్క్వార్టర్స్ ఆసుపత్రి, నిజామాబాదు
5. ,, మహబూబునగరం
6. ,, కరీంనగరం
7. ,, నల్లగొండ
8. ,, ఆదిలాబాదు

III ప్రైవేటు సంస్థలు—ఆంధ్రప్రాంతం—

1. కుగ్లర్ ఆసుపత్రి, గుంటూరు
2. సెంట్ జోసఫ్స్ ఆసుపత్రి, గుంటూరు

4. ప్రైవేటు సంస్థలు—తెలంగాణా ప్రాంతం:

1. మారుతీ ప్రసూతి నర్సింగుహోం... కాచిగూడ, హైదరాబాద్.

వయస్సు, విద్యార్హతలు:

1. 1961 సెప్టెంబరు 1 వ తేదీ నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరములకు లోపుగాని 27 సంవత్సరములకు మించిగాని ఉండరాదు.

2. ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర, ఆంధ్ర, మద్రాసు విశ్వ విద్యాలయాలు నిర్వహించిన మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులై యూనివర్సిటీ విద్యా కోర్సులో ప్రవేశ అర్హత కలిగి కనీస విద్యార్హత ఉండవలెను. సూపరింటెండెంటు, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి హైదరాబాద్, గాంధి ఆసుపత్రి సికింద్రాబాద్, యం.జి.యం. ఆసుపత్రి వరంగల్లు, కరీంనగరం, మహబూబు నగరం, నిజామాబాదు జిల్లా వైద్యశాఖాధికారుల నుండి తెలంగాణా ప్రాంతం అభ్యర్థులు దరఖాస్తు ఫారాలు, సిలబస్సులను ఒక రూపాయవెలకు పొందవచ్చును. తగినన్ని స్టాంపులు అతికించిన స్వంత అడ్రసుగల కవర్లను పంపవలెను.

ఆంధ్రప్రాంతం అభ్యర్థులు, దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టసులు ఒక రూపాయవెలకు పై తెల్పిన శిక్షణ కేంద్ర సూపరింటెండెంట్స్‌వద్ద పొందవచ్చును. తగినన్ని స్టాంపులు అతికించిన స్వంత అడ్రసుగల కవర్లను జతచేయవలెను.

(సం) ఎ. టి. యం. అబ్దుల్ ఖాదర్,
డిప్యూటీ డైరెక్టర్, వైద్యశాఖ, హైదరాబాద్.

శాంతి ఒడంబడిక సవరణకు రష్యా సిద్ధం

కొరియా కమ్యూనిస్టు కథనం

లండన్, సెప్టెంబరు 12—సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సభ్యుడు శ్రీ ఈశ్‌లోవ్ నేడు ఉత్తర కొరియాలోని ప్యాంగ్యాంగ్‌లో జరుగుతున్న ఉత్తర కొరియా కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులో ప్రసంగిస్తూ తూర్పు జర్మనీతో శాంతి ఒడంబడిక చేసుకొంటానని సోవియట్ ప్రభుత్వం అనడం తుది హెచ్చరికేమీ కాదని అన్నట్లు మాస్కో రేడియో రాత్రి తెలిపింది.

ఈ ప్రతిపాదన తుది హెచ్చరికేమీ కాదు. ఈ శాంతి ఒడంబడికకు సంబంధించిన దేశాలు దీనిలో ఎలాటి సహేతుకమైన సవరణలను సూచించినా చర్చించి అంగీకరించడానికి రష్యా సిద్ధంగా ఉందని మాస్కో రేడియో తెలిపింది.

చెవిటివారికి శుభవార్త

స్పెక్టకిల్ హియరింగ్ కరెక్టర్ మరియు సైంటిఫిక్ ఫిట్టింగ్‌లు

మావద్ద లభ్యమయ్యే వాటిలో అతిచౌక హియరింగ్ ఎయిడ్ వెల రు. 200 ల కన్న తక్కువ.

స్పెక్టకిల్ ఎయిడ్స్‌లో అత్యంత ఆధునికమైన చెవివెనుక పెట్టుకొనే ఉపకరణములు, ఇతర ట్రాన్సిస్టర్‌మోడల్సు (Behind the ear aids and other Transistor models) తో మీ శ్రవణ సమస్యను పరిష్కరించుకోండి. మా హియరింగ్ ఎయిడ్ నిపుణుడు శ్రీ కె. ఆర్. రాజగోపాలన్ దిగువ తెల్పిన తేదీలలో ఆయాచోట్ల మకాము చేస్తారు. మీ వినికిడి లోటును పరీక్షించుకొనుటకు వారు ఆడియో మీటరు, చెవుడుయొక్క రకమును, తీవ్రతనుబట్టి వివిధమైన శ్రవణోపకరణములను కలిగియున్నారు.

కాకినాడ:— రావు యం. అండ్ యల్. హోమ్, మెయిన్‌రోడ్డు, 1961 సెప్టెంబరు 17, 18, 19 తేదీలు.

విశాఖపట్నం :— లాడ్జి బృందావన్ డాబా గార్డెన్సు, 1961 సెప్టెంబరు 20, 21, 22 తేదీలు.

మాడర్న్ రేడియో కం.,
మద్రాసు—10.



దొంగలనుండి అడవి జంతువులనుండి మిమ్ము కాపాడుకొనండి. విందులకు, ప్రయాణములకు, డ్రామాలకు ఉపయోగకరమైనది. ఆటోమాటిక్ ఆరుతోటాలు. తేలికబరువు. కండ్లు మిరుమిట్లు కొలిపే రవ్వలు అపాయమునుండి కాపాడును.

ధర	నం	777	888
	రు.	8/—	10/—

50 తోటాలు ఆటోమాటిక్ రివాల్వరు. నం. 999 రు. 15/—
25 తోటాలు ఉచితం. అదనంగా 100 తోటాలు రు. 5/— తోలుసంచి రు. 6/— పోస్టేజి రు 2/—.

JAPANESE AGENCY,
Ashwani House, Cawasji Patel St.,
Bombay-1.

డ్యూరాండ్ రేఖవెంట రెండడుగుల చెక్కగోడ

పాక్‌తో రవాణా ప్రయాణాలను నిరోధిస్తూ ఆఫ్గన్ చర్య

కరాచీ, సెప్టెంబరు 14—

పాక్-ఆఫ్గన్ సరిహద్దున తోర్ఖాం పట్టణంవద్ద ఆఫ్గన్ ప్రభుత్వం చెక్కపలకలతో అడ్డుగోడలను నిర్మించి, పాక్-ఆఫ్గన్‌లమధ్య రవాణా ప్రయాణా లేవీ జరగకుండా పూర్తిగా నిరోధించిందని పాకిస్తాన్‌లోని సంఘీకృత వార్తా సంస్థ ప్రకటించింది.

డూరాండ్ రేఖ వెంట రెండు అడుగుల ఎత్తున్న చెక్కపలక గోడలను నిర్మించారనీ, 1893 లో ఈ రేఖను ఏర్పాటు చేసినతరువాత ఇట్టి గోడను నిర్మించడం ఇదే ప్రథమ పర్యాయమనీ పాకిస్తాన్ ఉద్యోగులు చెప్పారని ఈ వార్తాసంస్థ వెల్లడించింది.

సరిహద్దును మూసివేసి రాకపోకలను నిరోధించినది ఆఫ్ఘనిస్తానేగాని పాకిస్తాన్ కాదనే యథార్థ పరిస్థితి నిరూపణకు ఈ చెక్కగోడ సాక్ష్యంగా నిలిచిందని కూడా పాకిస్తాన్ సంఘీకృత వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ చెక్కగోడ నిర్మాణానికి సంబంధించిన వార్తలకు మునుపు వచ్చిన వార్తల ప్రకారం నేడు 50 మంది పాకిస్తాన్ వ్యాపారులు తోర్ఖాంవద్ద ఆఫ్ఘనిస్తాన్‌నుండి పాకిస్తాన్ లోనికి ప్రవేశించారని తెలుస్తోంది.

పాకిస్తాన్‌లో సంస్కరణలు

మహేంద్రకు అయూబ్ వివరణ

కరాచీ, సెప్టెంబరు 12—పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ నేడు నేపాల్‌రాజా మహేంద్రతో సంభాషిస్తున్న సమయంలో తన ప్రభుత్వం జాతి సంపూర్ణ వికాసానికి అమలుపరచిన విప్లవాత్మకమైన ఉద్యమ సంస్కరణలను గురించి వివరించాడు.

ఈ సంస్కరణల ప్రకారం దేశమంతటా ఒకేవిధమైన శిక్షణ జరుగడం విచిత్రం పాఠశాలలోని ప్రతి బాలబాలికల సమయంలోని ప్రతి ఘంటా క్రమబద్ధంగా వినియోగించబడుతున్నదని, ఉభయ పాకిస్తాన్‌లలోను, విద్యాబోధన భాష ఏదైనప్పటికీ ఒకేవిధమైన శిక్షణ వుండడంకోసం సమానమైన పాఠ్య ప్రణాళికతో సిద్ధపరచిన పాఠ్యగ్రంథాలనే చెబుతున్నారని అన్నాడు. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస ను ప్రస్తావించి ఆయన ఇలా అన్నాడు:

"సైనిక పరిపాలన సహజసంపదలనన్నిటినీ, ఉత్పత్తి అభివృద్ధికి వినియోగిస్తున్నాము. ద్రవ్యోల్బణ సమస్య ఇటీవల మితిమీరింది. దీనిని అదుపులో పెట్టడానికి చర్యలు తీసకుంటున్నాము"

అంతకుముందు మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎన్. ఎ. ఫరూకీ పాకిస్తాన్‌లో భూస్వామ్య సంస్కరణలను గురించి మహేంద్రకు తెలుపుతూ, పశ్చిమ పాకిస్తాన్‌లో ఈ సంస్కరణలు అమలు జరిపినందున 150 వేలమంది కౌలుదార్లు భూమికి యజమానులయ్యారని 24 లక్షల యకరాల భూమిని నష్టపరిహారంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని జాగీర్లు రద్దువల్ల ప్రభుత్వానికి ఏటా 50 లక్షలకు పైగా రాబడి ఏర్పడిందని అన్నాడు.

న్యాయ సంస్కరణల విషయమై ప్రత్యేక సంఘం సిఫార్సులను త్వరలో అమలు పరుస్తామని, దీనివల్ల న్యాయ నిర్వహణ వ్యయం చాల తగ్గిపోతుందని, ప్రజలు న్యాయంకోసం దూరంగా వెళ్లనక్కరలేదని అన్నాడు

ఇండొనీషియాలో కరువు

అయిదుగురి మృతి

జకార్తా, సెప్టెంబరు 13— అనావృష్టి కారణంగా ఇండొనీషియాలో ఏర్పడిన కరువు వల్ల కనీసం అయిదుగురు పౌరులైనా క్షుద్బాధమూలంగా మరణించి ఉంటారని తెలుస్తోంది.

ముఖ్యంగా ఈ కరువు లాంబాక్ ద్వీపంలోని రిడ్‌లెస్సర్ సుండా ప్రాంతంలో చాలా తీవ్రంగా ఉన్నదనీ, ఇక్కడనే అయిదుగురు మరణించారనీ, వేలాది ప్రజలు చాలా కొద్ది ఆహారంతోనే పొట్టపోసుకొని ప్రాణాలు నిలబెట్టుకొంటున్నారనీ తెలుస్తోంది.

వరిచేలన్నీ ఎండలకు మాడిపోయాయనీ, ప్రజలు అరటితోటల ప్రాంతంలో తలదాచుకొంటున్నారనీ తెలుస్తోంది. ఈ అనావృష్టి మూలంగా ఇండొనీషియాలో వరి పంటకు ముఖ్యప్రాంతమైన జావా మధ్యప్రాంతంలో 60 వేల ఎకరాల పంటనష్టమయిందని అధికారులు చెప్పారు.

ఖాట్మండూలో పెద్దసినిమా హాలు పరశురామప్రీతి

ఖాట్మండూ, సెప్టెంబరు 12—నేపాల్ రాజధాని నగరమైన ఖాట్మండూ నగరంలోని 'జనసేవా' అనే పెద్ద సినిమాహాలు నేటి రాత్రి పరశురామప్రీతి అయింది. ఇది మొదట చరిత్రాత్మకమైన పురమందిరం. పెద్ద హవేలీలాగ వున్న ఈ సినిమాహాలు కొన్ని గంటలలో కాలి కుప్పగా కూలిపోయింది.

రెండు రాత్రులుగా ఈ సినిమా చుట్టూ జనం మూగి అడ్డగించే పోలీసులను తోసుకు పోవడానికి ప్రయత్నించారు. మూడురోజుల క్రితం ప్రేక్షకుడు ఒక సినిమాహాలు ఉద్యోగి భార్య పట్ల చెడుగా ప్రవర్తించాడనే కారణంగా ఈ పోట్లాట ప్రారంభమైంది. మూడు రోజులుగా జనం ముట్టడివేసే వున్నారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి, జనాన్ని చెదరగొడుతూనే వున్నారు. రెండు రోజులుగా కొందరిని అరెస్టు కూడా చేశారు.

అగ్నిప్రమాదానికి కారణం తెలియదు. కాని ఎవరో నిప్పు అంటించారనే అనుమానంగా వుంది.

సగం సినిమాహాలు కాలిపోయినా, అగ్నిమాపకదళాలవారు రాలేదు. తర్వాత వచ్చిన కొన్ని అగ్నిమాపక యంత్రాలు మంటల వేగానికి ఏమీ చేయలేకపోయాయి.

పోలీసులు సినిమాహాలు దారులన్నిటినీ అడ్డగించారు.

ప్రపంచశాంతికి సమితికర్తవ్యం

ఇక రెండు నెలల్లో విశేషంగా వుండగలదని కెన్నెడీ సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 12—వచ్చే రెండు మూడు నెలలలో ప్రపంచశాంతి విషయమై మిత్రరాజ్యసమితి ప్రధానపాత్ర నిర్వహించ గలదని శ్రీ కెన్నెడీ నేడు అధ్యక్ష భవనంలో మిత్రరాజ్యసమితి 16 వ సమావేశానికి అమెరికా ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో అన్నాడు.

ఇక రెండు మూడు నెలల్లో ఒక్క అమెరికా, స్వేచ్ఛా ప్రపంచం భద్రత విషయం లోనేకాక, బహుశా ప్రపంచ శాంతి స్థాపన విషయంలోనే మిత్రరాజ్య సమితి ప్రధాన పాత్ర నిర్వహించడానికి ఆహ్వానించబడుతుందని ఆయన అన్నాడు.

"ఈ నెల ప్రారంభమయ్యే సమితి జనరల్ అసెంబ్లీ 16 వ సమావేశం చాల విశిష్టమైనదీ, మనదేశానికి సంబంధించినంతవరకు చాల బాధ్యతగలదనీ భావిస్తున్నాను" అన్నాడు.

హాండెన్‌బర్గ్, సెప్టెంబరు 13— భూమికి 345 మైళ్ళు, 154 మైళ్ళ దూరాల మధ్యంలో 92 నిముషాలకు ఒక భూ ప్రదక్షిణం పూర్తిచేసుకుంటూ, నిన్న డార్ అజీనా రాకెట్‌ద్వారా వదిలిన 20 వ డిస్కవరర్ ఉపగ్రహం నేడు భూమిచుట్టూ తిరుగుతూ సమాచారాలు అందజేస్తున్నట్లు అమెరికా వైమానికశాఖ ప్రకటించింది.

అల్జీరియాలో తీవ్ర ఘర్షణలు

10 మంది ముస్లింల మృతి

అల్జీర్స్, సెప్టెంబరు 12—

నిన్న ఒక ముస్లిం జాతీయుడు తుపాకితో కాల్చిచంపిన ఒక శ్వేతజాతి యువకునికి అంత్యక్రియలు చేసిన అనంతరం, ఇక్కడున్న శ్వేతజాతీయులకూ, ముస్లిం జాతీయులకు తీవ్ర ఘర్షణలు జరిగి మొత్తం పది మంది చనిపోయారని తెలుస్తోంది.

ఈ ఘర్షణల ఫలితంగా మృతులైనవారుగాక, ఏడుగురు ముస్లింలు గాయపడ్డారని కూడా తెలుస్తోంది.

ముస్లిం జాతీయులూ, శ్వేతజాతీయులూ ఘర్షణ పడేదానికి పూర్వం, పోలీసులూ శ్వేత జాతీయులూ ఘర్షణ పడ్డారనీ, అందులో 12 మంది శ్వేతజాతీయులు గాయపడ్డారనీ తెలుస్తోంది.

శ్వేత జాతీయులైన యువకులు ఇనుప పూచలను ధరించి ముస్లింలపై దాడిచేసి ముస్లింల దుకాణాలను ధ్వంసం చేశారట. చిన్న మోటారుబండిమీద వెళ్తున్న ఒక ముస్లింనూ, ఒక బస్సును నడుపుతున్న ముస్లిం డ్రైవరునూ వీరు హత్యచేశారట.

ఈ కల్లోలాన్ని అరికట్టడానికై సాయుధ పోలీసు దళాలను, సైనిక దళాలనూ పంపించవలసి వచ్చింది. రాత్రి వేళకు పరిస్థితి కొంత చల్లబడిది. అయితే పరిసరాలలోని జిల్లాలలో ఈ ఉద్యమం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

లైబీరియా కార్మికుల సమ్మె ముగింపు

మన్రోవియా, సెప్టెంబరు 13— వేతనాల వృద్ధికోసం కార్మికులు చేస్తున్న ఆందోళనను అరికట్టే నిమిత్తం తనకు అత్యవసర కఠిన చర్యలు తీసుకొనే అధికారాన్ని ఇవ్వవలసిందిగా లైబీరియా అధ్యక్షుడు శ్రీ విలియం ట్యూబ్‌మాన్ నేడు జాతీయ శాసన సభను కోరారు.

ఈ విజ్ఞప్తిని జాతీయ శాసనసభకు సమర్పించడానికి పూర్వం ఈ విషయాన్ని ఒక పరిశీలక సంఘానికి అప్పజెప్పారు.

అయితే తమ వేతనాల వృద్ధిని గురించిన సంప్రదింపులను వాయిదావేస్తూ కార్మికులందరూ తమ నాయకుల విజ్ఞప్తిపై నేడు పనులలోకి వచ్చారు.

పశ్చిమ జర్మనీ యుద్ధ విమానాలు బెర్లిన్‌కు రాక

తూర్పు జర్మనీ అభ్యంతరానికి అడినోవర్ క్షమాపణ

బెర్లిన్, సెప్టెంబరు 15—నిన్న పశ్చిమ జర్మనీ వైమానిక దళానికి చెందిన రెండు జెట్ ఫైటర్ విమానాలు పశ్చిమ బెర్లిన్ టెగెల్ విమానాశ్రయంలో దిగాయి.

(పశ్చిమ బెర్లిన్ తూర్పు జర్మనీ సరిహద్దుకు 110 మైళ్ల లోపలివైపుగా ఉన్నది)

ఈ విమానాలు గాలిలో త్రోవతప్పి ఇలా వచ్చాయని విమానాశ్రయం అధికారు లొకరు చెప్పారు.

పశ్చిమ జర్మనీ నుండి పశ్చిమ బెర్లిన్‌కు విమాన మార్గాలను ఉపయోగించుకొనే అధికారం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు పౌర విమానశాఖలకు మాత్రమే పరిమితమై ఉంది.

తూర్పు జర్మనీ ప్రభుత్వ ఆక్షేపణ

రెండు పశ్చిమ జర్మనీ జెట్ ఫైటర్ విమానాలు వేగుల చర్యపై తమ భూభాగం మీదుగా ప్రయాణించాయని తూర్పు జర్మన్ ప్రభుత్వం వెంటనే అభ్యంతరం తెల్పుతూ ఒక ప్రకటన చేశాయి' పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తెల్పుకున్న సంజాయిషీ పచ్చి అబద్ధమని ప్రకటించాయి.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఛాన్సలర్ డా. అడినోవర్ ఆజ్ఞపై వెంటనే బాన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయానికి క్షమాపణ తెల్పుకొంటూ తమ ఫైటర్ విమానాలు త్రోవతప్పి సోవియట్ మండలం మీదుగా ఎగిరినవని సంజాయిషీ యిచ్చుకొన్నాయి.

ఈ విమానాలను సోవియట్ విమానాలు తరిమి దింపిన మీదట ఇది ఫ్రెంచి విభాగంలో దిగవలసి వచ్చిందన్న వార్తను పశ్చిమ వర్గాలు ఖండించాయి.

అమెరికన్ విమానాలు ఆపారని అభ్యంతరం

గురువారంనాడు సోవియట్ ఫైటర్ విమానాలు బెర్లిన్ వైమానిక మార్గంలో రెండుసార్లు అమెరికా విమానాలను అడ్డగించుకు ప్రయత్నించాయని వాషింగ్టన్ ప్రభుత్వం తన ఆక్షేపణను రష్యాకు తెలిపింది.



లిటిల్స్ గ్రైప్ వాటర్

ఆయారు చేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లి.,
మద్రాసు—2.



జయింట్ టైర్లు

ది స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, ఆఫ్ ఇండియా లిమిటెడ్
నిర్ణయించిన ధరలకు బొంబాయిలో ఉన్న సరకునుంచి లభ్యం అవుతాయి.

750×20×10 ప్లై టైరుకి రు. 398—48 న.పై. డిస్కౌంట్ 5% నుంచి 15% వరకు.
825×20×12 ప్లై రు. 509—20 న.పై. డిస్కౌంటు 5% నుంచి 15% వరకు.

జనరల్ ఇండస్ట్రియల్ స్టోర్స్
సప్లయింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
ఫోన్: 254543.

NATIONAL





ఎల్. టి. ఏ. సి.
ఆయిల్ సర్క్యూట్ బ్రేకర్లు
600 వోల్టేజీల వరకు

మైసూరు ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

Sales & Service: I.A.E.C. (HYDERABAD) LIMITED
Gunfoundry, Hyderabad-A.P.

Branch at: 5.1.38, Rashtrapathi Road, Secunderabad.
Associated Offices at: Bombay - Calcutta - Madras - Bangalore & New Delhi.

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం

వాడి స్నానానంతరపు తాజాదనము మరియు సువాసనతో రోజంతా ఉండండి



చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్

MMM
లూమ్ మోటార్లు
ఎస్. ఎస్.—ఎస్. ఆర్. ఆర్. కార్డింగ్ మోటార్లు 170—1930 ఆర్. పి. ఎమ్.


మోటార్ అండ్ మెషినరీ మాన్యుఫాక్చరర్స్ లిమిటెడ్
కలకత్తా—బొంబాయి—ఢిల్లీ—మద్రాసు.

సంగీతంలో నూతన శకానికి నాంది

0724 మోడల్ 6 వాల్వ్—ఆల్ వేవ్ 8 బాండ్, పూర్తిగా బాండ్ స్ప్రెడ్
murphy radio
మర్ఫీ రేడియో
ఇంటిల్లిపాదికీ ఆనందం కలిగిస్తుంది!
MR.G.131

సర్వోదయ ఆశయాలపై ప్రజల ఆసక్తి

కార్యకర్తలకు శ్రీ వినోబాజీ హితవు

హైదరాబాదు, సెప్టెంబరు 11—సర్వోదయ సిద్ధాంతాలను హెచ్చుగా ప్రజలలో ప్రచారం చేసే కార్యక్రమంలో కార్యకర్తలు తను విద్యుక్తధర్మాన్ని హెచ్చుగా నెరవేర్చలేక పోతూవున్నా, సర్వోదయ సిద్ధాంతాల పట్ల రాను రాను ప్రజలు హెచ్చు మొగ్గు చూపుతున్నారని భూదానోద్యమ వ్యవస్థాపకుడు ఆచార్య వినోబా భావే అన్నారు.

రేపటినుండి రాష్ట్రంలో సర్వోదయ సిద్ధాంతాలను హెచ్చుగా ప్రచారం చేసేందుకు రాష్ట్ర సంఘం ఒక ఉద్యమాన్ని ప్రారంభించనున్నది. ఈ సందర్భంలో ఆచార్య వినోబా భావే ఒక శుభ సందేశాన్ని పంపారు. వీరిటా అన్నారు: భారతదేశ ప్రజలను ఆకర్షించుకొనేందుకు మన దేశంలో ఎన్నో సిద్ధాంతాలు ఉద్భవించాయి. కాని సర్వోదయ సిద్ధాంతాల వలె దేశంలో ఏ సిద్ధాంతం కావీ ప్రజలను హెచ్చుగా ఆకర్షించలేకపోయింది.

పక్షులు ఏ విధంగా పగలల్లా కష్టించి విశ్రాంతికై తమ గూళ్లను చేరుకొంటవో అదేవిధంగా భారతీయ భావాలకు కూడా సర్వోదయ సంస్కృతిలో విశ్రాంతి లభ్యమవుతున్నది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రతి గృహంలోనూ సర్వోదయ సిద్ధాంతాలను ప్రచారం చేయవలసిన ధర్మం కార్యకర్తలపై వుంది. సర్వోదయ కార్యకర్తలు అనుదినము కార్యక్రమం నెరవేర్చుతూ వుండాలి.

సర్వోదయ సిద్ధాంతాల ప్రచారానికి పత్రికలు హెచ్చుగా ఉపయోగపడుతున్నవి. ఈ పత్రికలను, ఇతర ప్రచురణలను ప్రతి గ్రామంలోనూ పంచిపెట్టడంవల్ల ప్రజానీకంలో సర్వోదయ ఉద్యమం పట్ల ఒక విధమైన ఉత్సాహం, చైతన్యం రేకెత్తించినట్లు కాగలదు.

బళ్లారి శ్రీ నగరేశ్వరస్వామి

బళ్లారి, సెప్టెంబరు 12—శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో పట్టణ వైశ్యసంఘ సర్వసభ్య సమావేశం శ్రీ తల్లం పిరణ్ణ శెట్టి అధ్యక్షతన జరిగినది.

దేవస్థానపు ధర్మకర్త శ్రీ కుడితిని వెంకోబన్న శెట్టి 60—61 లెక్కలు చదివారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించినది. ప్లవనామ సంవత్సర దేవీ నవరాత్రులకు ఎక్కువ ఖర్చులతో జరిపించాలని తీర్మానించారు. దేవస్థానంలో పనిచేయు సిబ్బందికి 2 నెలల బోనస్సు యివ్వాలని నిశ్చయించారు. అష్టగ్రహ కూటమి దుష్ఫలితాలు కలుగకుండా శాంతులు జరిపించాలని తీర్మానించారు.

నూతన కార్యవర్గం: శ్రీయుతులు కుడితిని వెంకోబన్న శెట్టి, సొంతా సూర్యనారాయణ శెట్టి, ఇన్నమూరు బ్రహ్మయ్య, నామా సత్యనారాయణయ్య, సొంతా విశ్వనాథమ శెట్టి, శివపురం నారాయణప్ప, కట్టా వాసుదేవ గుప్త, పత్తి సీసయ్య, లొద్దం గోపాలకృష్ణయ్య. శ్రీ నక్షత్రశాల చిన్నభద్రప్ప వందన సమర్పణ చేశారు.

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...

NTY-5 Tel
ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం
నహాన్
అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి
టాటా ఉత్పత్తి


చూడండి — ఇది మన శాంతి పావురం

ఆంధ్ర భాషపట్ల అభిమానం

ఉపాధ్యాయులకు శ్రీ శ్రీరాములురెడ్డి హితవు

మంగాపురం, సెప్టెంబరు 13—ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ సమావేశం ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. రామ సోమయాజులు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ యస్. దివాకర్ స్వాగతం చెప్పారు. శ్రీ శ్రీనివాసులు రెడ్డి నాటి ఉపన్యాసకుడు శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిని గురించి పరిచయ వాక్యాలు చెప్పారు. శ్రీ శ్రీరాములు రెడ్డి "ఆంధ్రభాషావికాసం — ఉపాధ్యాయుల కర్తవ్యం" అనే అంశంపై క్రిందివిధంగా ప్రసంగించారు: "నాదృష్టికి ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదిగా కనపడుచున్నది. అధికారము అల్పమో, పూజ్యమో అయినప్పటికిని యీ ఉద్యోగమునందు విశిష్టత ఉన్నది. నేడు అధికారములో ఉన్న పోలీసు ఇన్‌స్పెక్టరు బదిలీ అయినగాని, పదవీవిరమణ నొందినగాని, ఆ మరుక్షణముననే ప్రజలకాయనపై ఉన్న భయభక్తులు లుప్తమైపోవును. కాని ఉపాధ్యాయ వృత్తిలో అట్లుకాదు. ఎందరో బాలురను వందలు వేల సంఖ్యలో ఉత్తమ పౌరులను చేసి దేశము నలుమూలలకేగాక యావత్ ప్రపంచపు నలుమూలలకు పంపగలుగుతున్నాడు. మంత్రులేమి, గవర్నరులేమి, రాయబారులేమి వీరెల్లరును అందుకు నిదర్శనము. ప్రస్తుతము మీరటువంటి పవిత్రసేవాపూరిత జీవితమునకు పూనుకొంటున్నారు కాబట్టి, మిమ్ముల నేనెంతో అభినందిస్తున్నాను. ఒకప్పుడు నేను ఉపాధ్యాయ వృత్తిని సాగించినందులకు మరెంతగానో ఆనందిస్తున్నాను. ప్రథమముగా ఉపాధ్యాయులలో సత్ప్రవర్తన అవసరం. తల్లిదండ్రులు పిమ్మట గురువులదే మూడవ స్థానముగుటచే పిల్లలను సద్వర్తనులుగ చేయుట ఉపాధ్యాయుని కర్తవ్యము. సర్టిఫికెట్లతో విజ్ఞానమునకు పరిధిని గీయజాలము. కేవలము సర్టిఫికెట్టు ఉన్న యెడల చాలుననియు, పరీక్షలో 35 మార్కులు వచ్చినచో చాలుననియు ఉద్దేశించి చదివిన చదువు పటుతరమయినది గాదు."

"దేశభాషలందు తెలుగు భాషకొక ప్రత్యేక స్థానము, గౌరవమునున్నది. అరవలు, కన్నడిగులు, మళయాళీలేగాక సంస్కృతభాషాభాషణులు గూడా ఆంధ్రుడుగా పుట్టడము, ఆంధ్ర భాషలో ప్రవేశము గలిగి యుండడము ఏ పూర్వజన్మలోనో చేసుకొన్న తపఃఫలమేనని ప్రశంసించినారు. ఇందుకు నిదర్శనము కాశీ విద్యాపీఠాధిపుడయిన శ్రీ అప్పలాచార్యులే! తేనెవంటిది మన తెలుగు భాష. శ్లేషార్థమైన వసుచరిత్రను తమిళములోనికి అనువదించినారు. పరభాషావ్యామోహముతో మనము స్వభాషను విస్మరించుట సరిపాటిగాదు. నేను స్వభాషాభ్యాసమునకు వ్యతిరేకిని గాను. ఇతర భాషలు నేర్చుకొనుట మంచిదే. కాని నిన్ను నీవు విస్మరించవలదంటున్నాను. స్వభాషను ఇతర భాషాపదములతో మిళితముచేసి అవహేళనముచేయ తగదంటున్నాను. ఆయా భాషాపదజాలములోనే ఆ భాషను మాట్లాడి గౌరవించవలెనని కోరుతున్నాను. భాషకు అవసరమైనది చతురవాక్య సంపత్తి. ఇతరుల భావములను తనవిగా ఉపయోగించుకొనడములో తప్పులేదు. కాని, అర్థముకానిచదువు అపధానము నిలుపని చదువు అనర్థదాయకము. చదువునప్పుడు ఏకాగ్రత అవసరము. అర్థము చేసుకొంటూ చదివినది జీర్ణించుకొన్న చదువు—అది శాశ్వతము. ఇక ఉపాధ్యాయునికి ముఖ్యావసరము—సమయస్ఫూర్తి. పిల్లలను గూడ సమయస్ఫూర్తులుగా తయారుచేయవలయును. మేడఎక్కుటకు నిచ్చెన ఎలా ఉపయోగమో, అలాగే 'అభ్యున్నతి' అన్న మేడను అధిగమించుటకు ఉపాధ్యాయుడును అవసరము. భాషను బోధించునప్పుడు తగు శ్రద్ధాసక్తులు తీసుకొన వలయును. తను తప్పులు చేయకుండా చెప్పగలిగినప్పుడే పిల్లలు సక్రమమైన భాషను అలవరుచుకోగలుగుదురు. అందుకే ఉపాధ్యాయుడు తానుకూడా విద్యార్థినేనని ఎంచుకొని జ్ఞానార్జనకు ప్రయత్నించవలయును. తనకు క్షుణ్ణముగా తెలిసినప్పుడే పిల్లలకు చక్కగా చెప్ప వీలగును"

ఆ తరువాత ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రీ శ్రీరాములురెడ్డికి "శాలువ" ను బహూకరించారు. విద్యార్థినాయకుడు శ్రీ చిత్తరంజనదాసు వందనసమర్పణ చేశారు.

కాన్‌బెర్రా, సెప్టెంబరు 13—ఆస్ట్రేలియా ప్రభుత్వ మంత్రి మండలి ఆస్ట్రేలియాలో ఎన్నికలను సెప్టెంబరు 19 న జరిపేందుకు నేడు నిశ్చయించింది.

నూరంపల్లె హత్యానేరం

9 మంది అరెస్టు: తుపాకి స్వాధీనం

విజయవాడ, సెప్టెంబరు 13—గత ఆదివారం నూరంపల్లిలో జరిగిన హత్యా నేరం సందర్భంగా పోలీసులు 9 మందిని అరెస్టు చేశారు. తుపాకి కాల్పులలో ఉపయోగించిన ఒక తుపాకిని, నాలుగు ఖాళీ తోటాలను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు.

నూరంపల్లిలో ఒక చెరువు గర్భం భూమిని గురించి రెండు ముఠాల మధ్య చెలరేగిన తగాదా ఫలితంగా తుపాకి కాల్పులకు ముగ్గురు చనిపోయారు. 17 గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. గాయాలు తగిలినవారు ఆసుపత్రిలో కోలుకుంటున్నారు.

భవిష్యత్తులో తిరిగి కలతలు జరుగకుండా నూరంపల్లిలో రిజర్వు పోలీసులను కాపలా పెట్టారు. గ్రామం ప్రశాంతంగానే ఉంది.

ఉద్యోగులు—ఉద్యోగాలు

హైదరాబాదు, సెప్టెంబరు 12—రాష్ట్ర ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఈ క్రింది ఉద్యోగులకు తాత్కాలిక అసిస్టెంటు డైరెక్టర్లుగా ప్రమోషన్ ఇచ్చారు. డాక్టర్ డి. దామోదరన్ (హైదరాబాదు) డాక్టర్ బి. యస్. శాస్త్రి (కొవ్వూరు), డాక్టర్ వి. యల్. నరసింహం (చిత్తూరు), డాక్టర్ యన్. వి. నాగభూషణం (మహబూబ్‌నగర్), డాక్టర్ సుదర్శనరావు (ఆదిలాబాద్) డాక్టర్, పి. బుషికేశ్ (ఉస్మానియా వైద్యకళాశాల హైదరాబాదు).

చిత్తూరు ప్రాంతీయ రవాణాశాఖ ఉద్యోగి శ్రీ డి. వి. యల్. నరసింహమూర్తికి సెప్టెంబరు 1 నుండి 45 రోజుల వరకూ శలవు మంజూరైనది. ఈ శలవుకాలంలో వారి కార్యక్రమాలన్నీ కడపలోని రవాణాశాఖ డిప్యూటీ కమీషనరు చూచుకొంటారు.

బూదిలి ఉన్నతపాఠశాల

హిందూపురం, సెప్టెంబరు 13—బూదిలి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల సారస్వత, వైజ్ఞానిక సంఘాలకు గోరంట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. నారాయణస్వామిశెట్టి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ రూపావతారం నారాయణశర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ డి. నారాయణస్వామిశెట్టి అధ్యక్షతన సభ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. సదాశివన్ స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయుడు పండితులకు శాలువలు సమర్పించి సన్మానించారు. ఉపాధ్యాయుడు శ్రీ జె. దేవీరత్నం వందనసమర్పణ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కొడిగెనహళ్ళి సమితి ఋణం

35 పంచాయతీలు కల కొడిగెనహళ్ళిసమితి 4½% వడ్డీతో 1972 లోపుగ చెల్లించు రాష్ట్ర ఋణానికి గాను సమితి అభివృద్ధి ఉద్యోగి శ్రీ డి. వెంకటాచలపతి, విస్తరణోద్యోగులు ఇతర సిబ్బంది రూ. 75 వేలు సేకరించారు. జిల్లామొత్తంమీద రూ. 90 లక్షలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినది. హిందూపురం తాలూకాలో ఈ సమితి తమ వంతు బుణాన్ని పూర్తిగా సేకరించగలిగారు.

డాక్టర్ సయ్యద్ అలీకి కెనడాలో శిక్షణ

హైదరాబాద్, సెప్టెంబరు 12—హైదరాబాద్‌లోని రేడియం కాన్సర్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ సయ్యద్ అలీ రేడియో ఐసోటోప్సుల నిర్వహణలో 4 మాసాల శిక్షణ పొందటానికి కెనడా ప్రభుత్వం కెనడాకు పంపుతున్నది. వీరి కార్యక్రమాల్ని డాక్టర్ వి. వి. సుబ్బారావు నిర్వహిస్తారు.

'విలువలతో కూడిన విజయం'

కాంగ్రెస్ అతివాదుల కొత్త నినాదం

ఢిల్లీ, సెప్టెంబరు 13—కాంగ్రెసు ఎన్నికల తంత్రంలో 'విలువలతో కూడిన విజయం' అనే కొత్త నినాదం అనుసరించాలని కాంగ్రెస్‌లోని అతివాదవర్గం — సోషలిస్టు పక్షం—అధిష్ఠానవర్గాన్ని కోరుతుందని అతివాదవర్గ ప్రతినిధి శ్రీ యన్. యన్. మిశ్రా చెప్పారు.

శ్రీ మిశ్రా కేంద్ర ప్రణాళికాశాఖ ఉపమంత్రి, కాంగ్రెసు ఎన్నికల తంత్రంలో సంకుచిత కులమతాభిమానం, అభ్యర్థుల హంగులు, బలం ఆధిపత్యం వహించరాదని అధిష్ఠానవర్గానికి నచ్చచెప్పడం యీ నినాదంలోని ముఖ్యోద్దేశమని వివరించారు. అనగా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రాథమిక లక్ష్యాలను విస్మరించరాదని అన్నారు. అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశం సందర్భంగా 'సోషలిస్టు పక్షం' అక్టోబరు 3 తేది మధురైలో సమావేశమై తమ కొత్త నినాదాన్ని గూర్చి వివరంగా ఒక విజ్ఞప్తి తయారు చేస్తుందని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను పరిశీలిస్తుందని కూడా శ్రీ మిశ్రా చెప్పారు.

ద్రవ్య వసతి తక్కువ అయిన కాంగ్రెస్ అభ్యర్థులకు కేంద్ర, రాష్ట్ర కాంగ్రెస్ నిధులనుండి తగినంత ద్రవ్యసహాయం చేసేందుకు ప్రతి రాష్ట్రంలో ఒక సంఘాన్ని నియమించవలసిందిగా కూడా ఈ వర్గం కాంగ్రెస్ అధ్యక్షుడిని కోరుతుంది.

వచ్చే అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో అలాంటి తీర్మానం ఒకటి ప్రతిపాదించదలచినట్లు అతివాదవర్గ సభ్యులు అనేకులు తెలియజేశారు.

ప్రణాళిక పురోభివృద్ధిని గూర్చి పరిశీలిస్తూ, దాని నిర్వహణకు సంబంధించిన వివిధ విషయాలపై సూచనలు చేసేందుకు ఒక స్థాయీ సంఘం నియమించవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడిని కోరుతూ మరొక తీర్మానం కూడా ప్రతిపాదించారు.

సంగీత నాటక అకాడమీ డబ్బు దుర్వినియోగం

అన్యాయంగా పగబట్టి తనపై కేసు పెట్టారని శ్రీమతి జోషీ వినతి

ఢిల్లీ, సెప్టెంబరు 12—సంగీత నాటక అకాడమీ మాజీకార్యదర్శి శ్రీమతి నిర్మలా జోషీపై అకాడమీ డబ్బు ఒకలక్ష తొంభై వేల రూపాయలపైచిలుకు దుర్వినియోగ మొనర్చారన్న నేర విచారణలో, ఆమె అర్పించుకొన్న మెడికల్ సర్టిఫికెట్టుపై న్యాయస్థానంలో హాజరు కావలసిందిగా ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ యం. యం. అగర్వాలా కోర్టు ఉత్తర్వు చేశారు.

శ్రీమతి జోషీ తాను గౌరవ మర్యాదలుగల పెద్ద కుటుంబీకురాలననీ, తనపై ద్వేషంతో సలుకుబడి కలవారు అబద్ధపునేరం మోపారనీ విన్నవించుకొన్నారు.

అకాడమీ కార్యదర్శి శ్రీమతి జోషీ, శ్రీ జైగోపాల్‌కపూర్ (అకౌంటెంటు), హరిభగవాన్ (పెండరీ ఉద్యోగి) ముగ్గురూ, సాంస్కృతిక సంస్థలకు పంపిణీకై యిచ్చిన అకాడమీ నిధులలో రు. 1,90,089—14 న. పై. దుర్వినియోగం చేసినట్లు వీరిపై కేసు పెట్టారు. పోలీసుల తరఫున 192 మంది సాక్షులున్నారు.

శ్రీమతి జోషీ, శ్రీ కపూర్‌లను చెరి రు. 20,000 జామీనుపై విడుదల చేశారు. హరిభగవాన్‌వద్ద రు. 10,000 జామీను పుచ్చుకొన్నారు. అక్టోబరు 12 న ఆరోపణ పత్రాలను ముద్దాయిలకు అందజేయాలని మేజిస్ట్రేటు ఉత్తరువు ఇచ్చారు. ఆ తర్వాత విచారణ ప్రారంభమవుతుంది.

సర్దార్ శాంతాసింగ్ మృతి

ఢిల్లీ, సెప్టెంబరు 13—స్వతంత్రపూర్వం మాజీ దారత రాయబారిగా వ్యవహరించిన 79 సంవత్సరాల వృద్ధ సర్దార్ శాంతాసింగ్ నేడు ఇచట ఎర్విన్ హాస్పిటల్‌లో చనిపోయారు. సిరికి కొంతకాలంగా ఆస్వస్థత ఉండటం వల్ల ఆరు వారాలకిందట ఎర్విన్ ఆస్పత్రి హాస్పిటల్‌లో చేర్చారు.

చేనేత పరిశ్రమకు గుడ్డ కేటాయింపు

మరీ తక్కువ అని గుంతకల్లు సమావేశంలో విమర్శ

గుంతకల్లు, సెప్టెంబరు 13—**చేనేత పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం 350 కోట్ల గజాల గుడ్డను మాత్రమే కేటాయించడం శోచనీయమనీ, దీనివల్ల పెక్కుమంది చేనేత పారిశ్రామికులకు పనిలేకుండా పోతుందనీ ఇక్కడ సమావేశమయిన ఆంధ్ర చేనేత పారిశ్రామిక కాంగ్రెసు కార్యవర్గం విమర్శించినది.**

శ్రీ ఐ. వీరభద్రరావు అధ్యక్షత వహించారు. కార్యవర్గ తీర్మానంలో ఇంకా ఇట్లా ఉన్నది: దేశంలోని చేతిమగ్గాలు (30 లక్షలు) మాత్రమే ఏడాదికి 600 కోట్ల గజాల గుడ్డను ఉత్పత్తి చేయగలవు. ఈ లెక్కన చేతిమగ్గాలు, మరమగ్గాలకూ కూడా కలిపి 350 కోట్ల గజాల గుడ్డనుమాత్రం కేటాయించడంలో అర్థం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకరి క్రింద ఉద్యోగం చేయకుండా తామే ఏదైనా వృత్తి చేసుకు బతికేవారికి పని కల్పించడం మన ప్రణాళికల ప్రధాన లక్ష్యమై ఉండగా చేనేత పారిశ్రామికుల శక్తి సామర్థ్యాలను గుర్తించకపోవడం శోచనీయం. ప్రస్తుతం కేటాయించిన గుడ్డ చేనేత పారిశ్రామికులకు 6 నెలలకాలం మాత్రం పని కల్పిస్తుంది. మిగతా ఆరు నెలలు పని ఉండదు. కాబట్టి ప్రభుత్వ గుడ్డ కేటాయింపుల అంచనాలను పునఃపరిశీలించి చేనేత పరిశ్రమకు న్యాయం చేకూర్చాలి.

ఇంకా చేనేత పారిశ్రామికులకు అవసరమయినంత నూలును సరసమయిన ధరలకు సరఫరా చేయాలి. చీరెలు, దోవతల ఉత్పత్తిని పూర్తిగా చేనేత పరిశ్రమకే ప్రత్యేకిస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించవలసినదిగా అఖిల భారత కాంగ్రెసుకు విజ్ఞప్తి చేశారు.

తృతీయ ప్రణాళిక కూడా చేనేత పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడం విచారించవలసిన విషయమని తీర్మానించారు.

కొత్త మరమగ్గాల స్థాపన ఆపుచేయాలని లేనిపక్షంలో పెక్కుమంది చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులయే ప్రమాదమున్నదని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత జీవనాధారం అయినవారు ఎక్కువ అవడంవల్ల ఈ రాష్ట్రానికి వీలున్నన్ని ఎక్కువ మరకదుర్లను కేటాయించాలని అభ్యర్థించారు.

లఘు పరిశ్రమల మంత్రిపై ఆరోపణల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, శాసన మండలి సభ్యుడు శ్రీ డి. రమాకాంతరావు, శ్రీయుతులు కాశిన బసవరాజు, టి. రామకృష్ణ, బి. కుమారస్వామి, జి. వెంకటసుబ్బయ్య, ఎం. శంకరన్న, ఎ. వీరభద్రం హాజరయినారు.

ఆంధ్ర బ్యాంకు సిబ్బంది క్లబ్

మద్రాసు, సెప్టెంబరు 12—ఆంధ్రా బ్యాంకు సిబ్బంది రిక్రియేషన్ క్లబ్బు నాల్గవ వార్షికోత్సవం, సెంట్రల్ బ్యాంకు ఏజంటు శ్రీ డి. ఎస్. శాస్త్రి అధ్యక్షతన జరిగింది.

శ్రీమతి ఇందిరా వెంకట్ ప్రార్థన చేశారు. క్లబ్బు అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఇప్పాల కోటేశ్వరరావు నివేదికను సమర్పించారు. కోశాధిపతి శ్రీ బి. వి. హనుమంత రావు ప్రముఖుల వద్దనుండి వచ్చిన అభినందనలను వినిపించారు. ఆటు తర్వాత శ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు బృందగానం చేశారు. త్యాగరాయనగరం ఆంధ్రా బ్యాంకు సిబ్బంది పర్యవేక్షణ క్రింద శ్రీ పి. ఎస్. ఎన్. మూర్తి "త్యాగమూర్తులు" అనే నాటికను ప్రదర్శించారు. క్రీడా రంగంలో పాల్గొని గెలుపొందిన వారికి శ్రీమతి ధర్మా శ్రీనివాసన్ బహుమతులు ఇచ్చారు.

క్లబ్బు ఉపాధ్యక్షుడు శ్రీ వి. సుబ్బారావు వందనలు సమర్పించారు.

ద. రైల్వేచే కామన్వెల్త్ సాంకేతిక శిక్షణ సప్తాహం

మద్రాసు, సెప్టెంబరు 13—దక్షిణ రైల్వే శాఖ ఇతర శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మద్రాసు, పోదనూరు, మైసూరు, హుబ్లీలలోని బేసిక్ శిక్షణ కేంద్రాలలో కామన్వెల్త్ సాంకేతిక శిక్షణ సప్తాహాన్ని సెప్టెంబరు 17 నుంచి జరుపుతారు.

శిక్షితులు తయారు చేసిన రైల్వే సామాన్ల నమూనాల ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. వివిధ శిక్షణ కేంద్రాలను ప్రజలు సందర్శించే ఏర్పాటు చేస్తారు.

పెథిక్ లారెన్సు కుటుంబానికి ప్రధాని నెహ్రూ సంతాపం

ఢిల్లీ, సెప్టెంబరు 13— లార్డ్ పెథిక్ లారెన్సు కుటుంబానికి ప్రధాని శ్రీ నెహ్రూ సంతాప సందేశాన్ని పంపారు. ఈ సందేశాన్ని లండన్‌లోని భారత హైకమీషనరు ద్వారా అందజేయటం జరిగింది. "లార్డు పెథిక్ లారెన్సు కుటుంబానికి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేయండి" అని సందేశం పంపారు.

శాసన సభలలో పార్టీ నిర్బంధాల తొలగింపు

ఢిల్లీ 'సత్యాగ్రహ సమాజ్' పాదయాత్ర

నాగపూరు, సెప్టెంబరు 13—కేంద్ర రాష్ట్ర శాసన సభలలో పార్టీల వారీగా సభ్యులు కూర్చోవటం, విప్పుల నిర్బంధాలు తొలగించాలని కోరుతూ సేవాగ్రాం నుండి ఢిల్లీకి 15 మంది కార్యకర్తలతో ఒక పాదయాత్ర నడుపుతామని భారత సత్యాగ్రహ సమాజ్ వ్యవస్థాపకుడు ఆచార్య గోరా అన్నాడు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆచార్య గోరా ఇట్లా అన్నారు:— సత్యాగ్రహ సమాజ్ ఆశయాలు, పాదయాత్ర లక్ష్యాలను గురించి నేను ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక లేఖ వ్రాశాను. సమాధానానికై ఈ మాసాంతంవరకూ ఎదురు చూడనున్నాను. 1962 జనవరి కల్లా కార్యకర్తలు ఢిల్లీ చేరుకోగలరు. వెయ్యిమైళ్ళ వరకూ పాదయాత్ర చేయవలసి వుంది. ప్రభుత్వ ఆడంబరత్వం, పార్టీ విధానాల నివారించేందుకు ప్రజలలో అనుకూలమైన అభిప్రాయాలను సేకరించవలసి వుంది.

ప్రపంచ సమస్యపై భారతదేశ వైఖరి

సమితి ప్రతినిధులకు శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 13—సమితి 16వ సర్వసభ్య సమావేశంలో చర్చకు రాగల సమస్యలపై భారతదేశ వైఖరిని స్థూలంగా ప్రధాని నెహ్రూ నిన్న సమితికి వెళ్లే ప్రతినిధి వర్గ సభ్యులకు వివరించారు.

సర్వసభ్య సమావేశం యీనెల 19 తేది నుండి ప్రారంభం అవుతుంది.

ప్రతినిధి వర్గ సభ్యులతో శ్రీ నెహ్రూ 45 నిమిషాలసేపు మాట్లాడారు. సభ్యులైన ప్రభుత్వోద్యోగులు కూడా హాజరైనారు.

ఈ వారంలో సభ్యులు న్యూయార్కుకు బయలు దేరుతారు. ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీ నెల 16వ తేది బయలుదేరుతారు.

చింతపర్తి యువజన సంఘం

వాయల్‌పాడు తాలూకా చింతపర్తిలో యువక మండలికి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శ్రీ శ్రీరాములు రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రామాంజులు శెట్టి పతాకాన్ని ఆవిష్కరించారు. చిన గొట్టిగల్లు సమితి అధ్యక్షుడు శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. వాయల్‌పాడు సమితి అధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసులురెడ్డి యువకమండలికి రూ. 25 విరాళం ఉచ్చారు. శ్రీ శ్రీరామరెడ్డి రూ. 116, శ్రీ పూనుగంటి రామాంజులు శెట్టి రూ. 116, శ్రీ వల్లూరి నరసింహులు శెట్టి, రూ. 51, శ్రీ దశరథరామి రెడ్డి రూ. 51, ఇచ్చారు. శ్రీ చెంగయ్యగారు వందన సమర్పణ చేశారు. వెంకట రెడ్డి బృందం బుర్రకథ బాలికల చే నృత్య ప్రదర్శనలు జరిగాయి.

మదనపల్లె దివ్యజ్ఞాన కళాశాల

మదనపల్లె, సెప్టెంబరు 13—బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల విద్యార్థి సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ డా: సత్యనారాయణ శర్మ రావుకు కళాశాల తదితర శాఖలను చూపించారు. పిమ్మట శ్రీ రావు ఉపన్యసిస్తూ కళాశాలలోని వాతావరణానికే ఎక్కువ ప్రాధాన్యం కలదు గాని భవనాలకు కాదని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆచార్య రామచంద్రన్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

చెరకు ఉత్పత్తి దార్లకు త్వరగా ధనం చెల్లింపు

హైదరాబాద్, సెప్టెంబరు 13—కేంద్రప్రభుత్వం సూచించిన విధంగా చెరకు ఉత్పత్తిదార్లకు త్వరగా పైకం అందేలాగు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల కార్యవర్గ సమావేశంలో కోరారు. 1960—61కి సంబంధించిన బకాయిలను కూడా త్వరగా అందేలాగ ప్రభుత్వం గట్టి ఉత్తర్వులు చేయాలని వీరు కోరారు.

ఈ విషయమై ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపటానికి ఒక ఉపసంఘాన్ని నియమించుకున్నారు. ఇందులో శ్రీ లొక్కం లక్ష్మీనరసింహందొర, కాకాని, వెంకటరత్నం, శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు, శ్రీ రంగారెడ్డి సభ్యులుగా ఉన్నారు.

ఈ కార్యవర్గ సమావేశంలో జరిగిన చర్చలలో శ్రీ లొక్కం లక్ష్మీనరసింహందొర, శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, రంగారెడ్డి యల్. లక్ష్మణదాసు, సి. వి. సూర్యనారాయణ రాజు, కోటగిరి సీతారామస్వామి, పి. ఎస్. అప్పారావు, పి. శివరామకృష్ణరావు పాల్గొన్నారు.

రేడియో

(ఆదివారం, సెప్టెంబర్ 17)

తెలుగులో వార్తలు

ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు

ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం, 7—30 కమాల్‌సింగ్: తుమ్రీ, భైరవి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8—35 సుబద్ధ సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 'బచ్చోంకేలియే', మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—45 విరామ సంగీతం, 1—50 తె. వా., 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాల వినోదం పిల్లల కార్యక్రమం, 3—00 కీర్తిశేషులు నాటిక (విజయవాడనుండి రిలే), 4—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగరవాణి' కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు లలిత సంగీత్, 7—30 నాటిక (ఉర్దూ), 8—00 చిత్రసీమ, 8—30 కమల్ సింగ్: తుమ్రీ, 8—45 శంకరరావు: సితార్, 9—00 ఆం. వా., 9—15 ఉ.వా., 9—45 కమల్ సింగ్: తుమ్రీ, 10—00 జంత్రసమ్మేళనం: నిలయవిద్వాంసులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో ఉదయం: 8—45 కె. చంద్రమౌళి: గాత్రం, మారెళ్ళ కేశవరావు: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం, కె. వి. నారాయణ స్వామి, 4—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కె. చంద్రమౌళి, 9—15 రాగలక్షణం: భవప్రియ, ఉదాహరణాత్మక ప్రసంగం, వింజమూరి వరదరాజ అయ్యంగార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 అమరవాణి సంస్కృత కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే), 7—30 త్యాగరాజకృతి సమామ్నాయం: ఎస్. పినాకపాణి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 ముత్తులక్ష్మి మహాదేవన్, 1—00 అలీఅక్బర్ ఖాన్: సరోద్, 1—30 లలిత సంగీతం: ఎమ్. వి. నాగరాజు, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—00 కీర్తిశేషులు నాటిక రచన: బి. హెచ్. రాధాకృష్ణ, సమర్పణ: నవ్యకళామండలి, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పలత— శ్రోతలు కోరిన పాటలు, 8—00 ద్వారం భావనారాయణ రావు: గాత్రం, ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, ఎల్లా సోమన్న: మృదంగం, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: ఎమ్. వి. నాగరాజు, 9—45 వాద్యసంగీతం, 10—00 ముత్తులక్ష్మి మహాదేవన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య సంగీతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం: కె. ఎల్. కబ్రా: సరోద్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 2—10 వయొలిన్, గోటువాద్యం, 2—30 సరస్వతీ రామమూర్తి, 3—00 పెళ్ళికానుక రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4—00 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 పి. ఇందిరామణి, 7—30 రుక్మిణీ కృష్ణస్వామి: వీణ, 8—00 పంజాలం, 8—30 వి. హరిహర అయ్యర్: వయొలిన్, 9—00 ఎస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్, 9—45 పాశ్చాత్య సంగీతం, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా., 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా., 1—40 తేవారం, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 3—00 బి. కృష్ణమూర్తి: గాత్రం, చిర్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 కదంబం, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 9—00 ఆం. వా., 9—45 మధురగీతం, 10—00 సంగీతామృతం అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 10—30 ప్రసార సమాప్తి.

బీహార్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

చర్చ సందర్భంగా సభలో గందరగోళం

పాట్నా, సెప్టెంబరు 13—ప్రజాసోషలిస్టు పార్టీ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై నిన్న బీహార్ శాసన సభలో చర్చ సందర్భంగా గందరగోళం జరిగింది.

బొకారో—రాంగర్ కంపెనీపై బీహార్ ప్రభుత్వం లోగడ న్యాయస్థానం ద్వారా పొందిన తాత్కాలిక ఉత్తర్వును తొలగించాలని ప్రభుత్వం ఇటీవల దాఖలు చేసిన అర్జీని ప్రతిపక్షం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని విమర్శలు సాగించారు. పై కంపెనీతో రాంగర్ మహారాజాకు సంబంధం ఉన్నది. జనతాపార్టీ సభ్యులు, ఝార్ఖండ్ పార్టీ సభ్యులు చర్చలో పాల్గొనలేదు.

శ్రీ రాంజనమ్ ఓఝా (ప్రజా సోషలిస్టు) మాట్లాడుతూ లోగడ ప్రభుత్వం న్యాయస్థానం ద్వారా పొందిన తాత్కాలిక ఉత్తర్వు తొలగింపుకు గల కారణాలను, సందర్భాలను గూర్చి విచారణ చేసేందుకు 'చాగ్లా సంఘం' వంటి ఒక సంఘం నియమించాలని కోరారు.

సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం విషయమై ప్రతిపక్షాల మధ్య ఐకమత్యం లేకపోవడంవల్ల ఆ తీర్మానానికి విలువలేదని చెప్పారు. ప్రతిపక్షం ఏమి చెప్పినప్పటికీ బీహార్ రాష్ట్రం ప్రణాళికాబద్ధంగా సోషలిస్టు తరహా సమాజం వైపు పురోగమిస్తున్నదని వివరించారు.

మరొక ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ కపిలదేవ్ సింగ్ మాట్లాడుతూ కొన్ని బస్సు మార్గాల జాతీయకరణ ప్రతిపాదనను విరమించడంకోసం 4 గురు మంత్రులు (పేర్లు చెప్పలేదు) లంచం తీసుకొన్నట్లు ఆరోపించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కార్యానంద శర్మ కూడా యీ విషయంలో ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించారు.

రవాణామంత్రి శ్రీ జవాద్ హుస్సేన్, శ్రీ వీర్‌చంద్ పటేల్ గందరగోళం మధ్య మంత్రులు లంచం తీసుకొన్నారనే ఆరోపణలను నిరూపించవలసిందిగా సవాలు చేశారు. ఈ విషయమై విచారణ చేసేందుకు శాసన సభ్యులతో కూడిన ఒక సంఘం నియమించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

అలాంటి ఆరోపణలను సభాపతికి నివేదించే ఎడల సభాపతి వాటిని సభాహక్కుల సంఘానికి నివేదించగలరని ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝా చెప్పారు.

వెంటనే ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ రాంజనం ఓఝా అందుకొని రవాణామంత్రికి విచారణ సంఘం నియమించాలనే గట్టి సంకల్పం ఉన్నదా అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఆ ఆరోపణలను గూర్చి ప్రాథమికమైన సాక్ష్యం లభించినదే ప్రభుత్వం విచారణ సంఘాన్ని నెలకొల్పజాలదని చెప్పారు.

శ్రీ కపిల్‌దేవ్‌సింగ్ సమర్పించిన ఒక నివేదికపై సభలో మళ్ళీ గందరగోళం చెలరేగింది. సభా కార్యక్రమ వివరాల నుండి ఆ నివేదిక ప్రస్తావనను తొలగిస్తూ సభాపతి ఉత్తర్వు చేశారు.

ఇంతలో 5 గంటలు కావడంవల్ల గందరగోళం మధ్య సమావేశం మరుసటి రోజుకు వాయిదాపడింది.

160 ఓట్ల తేడాతో అవిశ్వాస తీర్మానం ఓటమి

పాట్నా, సెప్టెంబరు 13—బీహారు మంత్రివర్గంపై ప్రజాసోషలిస్టు పార్టీ ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన అవిశ్వాస తీర్మానం నేక్ట 160 ఓట్ల తేడాతో ఓడిపోయింది.

ప్రజాసోషలిస్టు, సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీల సభ్యులు కొందరు, స్వతంత్ర సభ్యులు మొత్తం 36 మంది మాత్రం తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు. 196 మంది వ్యతిరేకంగా ఓటు చేశారు.

ఓట్లు తీసుకునే సమయంలో ప్రతిపక్షాలైన జనతా, జార్ఖండ్ పార్టీ సభ్యులు గైర్‌హాజరు అయినారు.

డాక్టర్ శ్రీ కృష్ణసిన్హా మృతి తర్వాత క్రిందటి ఫిబ్రవరిలో ఏర్పడిన కొత్తకాంగ్రెస్ మంత్రివర్గంపై తొలిసారిగా పై అవిశ్వాస తీర్మానం తెచ్చారు.

విదేశాలలో భారతీయుల బ్యాంకు కాతాలు

వివరాలు తెల్పవలెనని రిజర్వుబ్యాంకు ఉత్తరువు

బొంబాయి, సెప్టెంబరు 13— భారత దేశంలో ఉంటూ విదేశాలలో బ్యాంకు కాతాలు కల భారతీయులందరూ 1961 నవంబరు 12 లోగా ఆట్టి తమ కాతాల వివరాలను తెలుపవలసిందిగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక ప్రకటన జారీ చేసింది.

బర్మా, సింహళ, పాకిస్తాన్ కరెన్సీలలో తప్ప ఇతర ఏ దేశ కరెన్సీలలో ఉన్న కాతాలైనా పూర్తి వివరాలు ఇయ్యాలనీ, కాతా ప్రారంభించే నాడు నిల్వమొత్తాలు 1961 జూన్ 30 తర్వాత నవంబరు 12 లోగా ఏ తేదీనైనా ఉన్న చివరి మొత్తమూ తెలుపవలెనని రిజర్వు బ్యాంకు కోరింది.

"ఈ మొత్తాలను ఏవిధంగానూ స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశం ఎంతమాత్రమూ లేదు. కాని విదేశీ మారక పరిస్థితి క్లిష్టత వల్ల, విదేశాలలో బ్యాంకులలో తగినంత కాతా మొత్తాలు కలవారు, ఇంకా విదేశీమారకం ఇప్పించవలెనని కోరకుండా అంచనాలు సరి చూసుకొనేందుకు ఈ పని చేయవలసిన అవసరం వచ్చింది." అని ప్రకటనలో తెలిపారు.

అన్నిటికీ మార్గదర్శకంగా అణు విజ్ఞానాధ్యయనం

ఢిల్లీలో పరమాణు వైద్యసంస్థకు శంకుస్థాపన చేస్తూ శ్రీ మీనన్ హితవు

ఢిల్లీ, సెప్టెంబరు 14—భారత రక్షణ శాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ రక్షణశాఖ నెలకొల్పదలచిన పరమాణు వైద్యం, తత్సంబంధ విజ్ఞానశాస్త్రం సంస్థకు శంకుస్థాపన చేస్తూ, ఆధునికాభ్యుదయరంగంలో మార్గదర్శకంగా పరమాణు విజ్ఞానాన్ని అధ్యయనం చేయాలని అన్నారు.

"ఈ సంస్థ ఆస్పత్రి కాదు; వైద్య కళాశాలాకాదు. ఆధునికాభ్యుదయానికి సంబంధించిన విషయాలను పరమాణు శాస్త్రం ఆధారంగా తెలుపడం ఈ సంస్థ ఉద్దేశం. అణ్వస్త్ర పాటవ పరీక్షలవల్ల పడిన మృత్యు ధూళితో కలుషితమైన ఆహారంవల్ల కలిగే ఈతిబాధలనుంచి రక్షించుకొనడానికి దారి చూపడం మాత్రమేకాక, వైద్య, వ్యవసాయ, పరిశ్రమ రంగాలలో నూతనాభివృద్ధిని కూడా పరిశీలిస్తుంది" అని శ్రీ మీనన్ అంటూ ఇంకా ఇలా అన్నారు:

"రేడియో ధార్మిక శక్తి ప్రభావం పరమాణుశక్తి పరిశోధక సంఘంలో సభ్యత్వం వున్నట్టు చెప్పుకొనే అగ్రదేశాలపైనేకాక ప్రపంచమంతటా సమానంగానే పడుతుంది. అంటే, మనమంతా మానవుని పొరపాట్లకు సమానంగానే గురి అవుతాము."

ఈ విజ్ఞాన శాస్త్రాన్ని ప్రచారం చేయడానికి నెలకొనే ఇలాటి మొదటి కేంద్రం ఇదేనని రక్షణశాఖ ప్రచురించిన కరపత్రంవల్ల తెలుస్తున్నది. ఈ సంస్థ త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న పరమాణు వైద్యశాస్త్రానికీ, తత్సంబంధమైన ఇతర విజ్ఞాన శాస్త్రాలకూ పరమాణు వైద్యశాస్త్రం వినియోగానికి వారధిగా వినియోగపడుతుంది.

పరమాణు విజ్ఞానం చదువడంవల్ల పంటల తెగుళ్లను తగ్గించడానికి, కట్టడాలను మార్చివేయనవసరం లేకనే వాటి లోపాలు తెలుసుకొనడానికి ఉపయోగిస్తుందని శ్రీ మీనన్ అంటూ ఇంకా యిలా వివరించారు:

"విదేశాలనుంచి దిగుమతి అయిన ఆహార ధాన్యాలలో గింజ ఎంతో, తాలెంతో తెలుసుకొవడానికి కూడా ఈ శాస్త్రం వినియోగిస్తుంది. నేడు ఈ పరమాణుశాస్త్రం అతి రహస్యమైంది కావచ్చు. కాని, ఒకనాడు గడ్డపార, పారవంటి నిత్యోపయోగి సాధనం వంటిది కావచ్చు. ఈ పరిశోధన విధానంతోనే, పెక్కు సమస్యలకు పరిష్కారాలు కనుగొన్నారు.

"సీనియర్ ఆఫీసర్లు ఇస్టోటోప్‌లను గురించి, తత్సంబంధి తదితర విషయాలను గురించి చదువాలని కోరుతున్నాను. ఈ దేశం లోని చిక్కేమిటంటే, చదువు పూర్తిచేసిన తర్వాత ఎవ్వరూ మళ్లీ పుస్తకం ముట్టడు. సీనియర్ ఆఫీసర్లు, ఇతరులు నేరాలను గురించిన కథలైనా చదివితే, మనస్సు శాస్త్రీయ వైఖరికి అలవాటుపడుతుంది. నేడు నేరానికి సంబంధించిన మంచి కథ పరిశీలన, వాస్తవ విషయాలపై ఆధారపడి వుంటుంది. ప్రతి విషయం సక్రమంగా సర్పి పంచాయతీదార్ల ఎదుట పెడుతున్నారు. ఇది శాస్త్రీయమైన వైఖరి"

ఈ సంస్థ సమీపానే ప్రభుత్వపు భౌతిక శాస్త్ర పరిశోధనాగారం కూడా నెలకొల్పనున్నామని శ్రీ మీనన్ తెలిపారు.

రక్షణశాఖ సిబ్బంది సంఘాలు

మళ్ళీ గుర్తింపుకోసం నిరాహారదీక్ష

ఢిల్లీ, సెప్టెంబరు 13—రక్షణశాఖ సిబ్బంది సంఘాలకు సమాఖ్యకు చాలకాలం పాటు గుర్తింపు తొలగించినందుకు అసమ్మతిగా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మహారాష్ట్ర శాసన సభ్యుడు అయిన శ్రీ యస్. యం. జోషి (ప్రజా సోషలిస్టు నాయకుడు), సంయుక్త కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాత్సవ యీ నెల 15 తేదినుండి నిరవధికమైన నిరాహారదీక్ష ప్రారంభిస్తారు.

సమాఖ్య ఉపాధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ యస్. యం. బెనర్జీ నిన్న యీ విషయం వెల్లడించారు.

శ్రీ శ్రీవాత్సవ ఢిల్లీలో దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రి ఇంటిముందు, శ్రీ జోషీ పూనాలో నిరాహార దీక్ష ప్రారంభిస్తారు.

సిబ్బంది సంఘాలకు తక్షణం మళ్లీ గుర్తింపు ఇవ్వాలని, పార్లమెంటు ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల దృష్ట్యా సిబ్బందిని శిక్షించడానికిగల కారణాలను గూర్చి విచారించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంఘం నియమించాలని ఒత్తిడి చేయడం నిరాహారదీక్ష ఉద్దేశమని శ్రీ బెనర్జీ వివరించారు.

శ్రీనగర్‌లో యన్. సి. సి. రాష్ట్రీ కేంద్రం

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబరు 13— శ్రీనగర్‌లో కాశ్మీర్ రాష్ట్ర నేషనల్ కాడెట్ కోర్ కేంద్ర భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా స్థలం యిస్తుందనీ, రాష్ట్ర ప్రభుత్వం రు. 5 లక్షలు ధన సహాయం చేసుందనీ నిన్న ఎయన్. సి.సి. పెరేడ్‌లో రక్షణమంత్రి శ్రీ వి. కె.కృష్ణమీనన్ వెల్లడించారు.

కేడెట్‌కోర్ కేంద్రంలో, గ్లైడింగ్ శిక్షణకు కూడా కావలసిన స్థలాన్ని కేంద్రం యియ్యగలదనీ, అయితే గ్లైడింగ్ దానం తయారుచేసుకోటం ఆ పని అంతా కేడెట్స్ చేసుకోవాలనీ శ్రీ మీనన్ అన్నారు.

బేసిక్ విద్యావ్యాప్తి

అఖిలభారత మహాసభ తీర్మానం

పాచ్‌మర్హి, సెప్టెంబరు 12— నిన్నటితో ముగిసిన అఖిలభారత నయీతాలీమ్ (బేసిక్‌విద్య) మహాసభలో అధికారులు అనధికారులు సభ్యులుగా కేంద్ర విద్యామంత్రి అధ్యక్షత క్రింద బేసిక్ విద్యపై జాతీయ మండలి ఒకటి నెలకొల్పవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ మండలి సభ్యులను ఆచార్యవినోబాభావేతో సంప్రదించి నియమించాలని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

దేశం అంతటా సత్వరంగా బేసిక్ విద్య అమలు జరిపేందుకు ప్రభుత్వం బేసిక్ విద్య కార్యకర్తలు ఆచార్య వినోబా భావేతో సంబంధాలు పెట్టుకొని సమన్వయ కృషి సాగించడానికి రాష్ట్రానికి ఒక ప్రతినిధి చొప్పున ఒక సంఘం నియమించారు. ఈ సంఘం ఏడాదికి రెండు దఫాలు సమావేశం అవుతుంది.

నిన్న ఆచార్య భావే జన్మదినం కాబట్టి ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మహాసభలో ప్రార్థించారు.

ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్నటి సమావేశంలో మాట్లాడుతూ దేశం సత్వరంగా ఆర్థికాభివృద్ధి చెందడానికి వీలుగా గట్టి సాంకేతిక పునాదులు వేయుడానికిగాను గ్రామీణ పట్టణ ప్రాంతాలకు బేసిక్ విద్యను విస్తరింపచేయాలని కోరారు. మూడో ప్రణాళికలో బేసిక్ విద్యకు ప్రముఖస్థానం యిచ్చారని, వచ్చే 2 ఏండ్లలో అన్ని ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పద్ధతిలో రూపొందిస్తారని చెప్పారు. వచ్చే 5 ఏండ్లలో అదనంగా 58 వేల ప్రాథమిక పాఠశాలలను పూర్తిగా బేసిక్ పాఠశాలలుగా మార్చివేస్తారని వెల్లడించారు. బేసిక్‌విద్య చౌకబారు రకం అనే దురభిప్రాయాన్ని తొలగించాలని కోరారు. బేసిక్ విద్య ఉపాధ్యాయులు జాతీయ సమైక్యతా సాధనలో మార్గ దర్శకులుగా ఉండాలని చెప్పారు.

పంజాబ్ విద్యామంత్రి శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్ మాట్లాడుతూ వచ్చే ఏడాది ముగిసేలోగా అదనంగా రాష్ట్రంలోని 10 వేల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాల సరఫరా పద్ధతి ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. వచ్చే 2 ఏండ్లలోగా పంజాబ్‌లోని అన్ని మాధ్యమిక పాఠశాలల్లో వృత్తి విద్య సాంకేతిక విద్యాబోధన ప్రవేశపెట్టాలని కూడా యోచిస్తున్నట్లు తెలియజేశారు.

రష్యాలో అభివృద్ధి కృషి

శ్రీ కె. పి. యస్. మీనన్ వివరణ

పూనా, సెప్టెంబరు 12—రష్యా ప్రజల సాంఘిక జీవిత విధానాలు, ఆశయాలను కుణ్ణంగా అర్థంచేసుకోవటంవల్ల మన సమాజానికి లాభదాయకమేకాకుండా, ప్రపంచ శాంతికి కూడా దోహదం కాగలదని రష్యాలో భారత మాజీ రాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ అన్నారు.

రోటరీ క్లబ్ సమావేశంలో ఉపన్యసిస్తూ వీ రిట్లా అన్నారు :—నేను 9 సంవత్సరాల పాటు రష్యాలో వున్నాను. శ్రీ కృశ్చేవ్ నాయకత్వాన రష్యా చాలా అభివృద్ధి చెందింది. 'యుద్ధాలు అనివార్యం' అన్న సిద్ధాంతంపై శ్రీ కృశ్చేవ్‌కు ఏలాటి నమ్మకంలేదు సాంఘిక సంస్కరణలకు విప్లవాత్మకమైన మార్పులకు హింసాత్మకమైన సంఘటనలు అవసరమనటం కేవలం కల్పిత గాథలని శ్రీ కృశ్చేవ్ అభిప్రాయం. ప్రపంచంలోకల్లా రష్యా కమ్యూనిజంలాంటి ఉత్తమమైన విధానం ఒక్కటి తప్ప వేరే మార్గాలు లేవని కీ. శే. స్టాలిన్ అభిప్రాయం. వివిధ మార్గాల ద్వారా సామ్యవాద వ్యవస్థ సాధించవచ్చుని శ్రీ కృశ్చేవ్ అభిప్రాయం.

భారత దేశీయ వ్యవహారాలను రష్యా వాస్తవిక దృష్టితో పరికిస్తున్నందుకు నేను సంతసిస్తున్నాను. ఉభయ దేశాల ప్రధానులు పై రెండు దేశాలలోనూ పర్యటించటంవల్ల ఈవిధంగా జరుగుతూవుంది. రష్యాలోని రాష్ట్రాలు సర్వతోముఖాభివృద్ధిచెందివున్నా, సంపూర్ణ స్వాతంత్ర్యం అంటూ లేదు. అక్కడ స్త్రీ, పురుషులలో సమానత్వం వుంది.

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపటంలో ప్రతిపారునికి ప్రత్యేక శిక్షణ వసతులు ఏర్పాటు చేసుకున్నాము. అభివృద్ధి కార్యక్రమ విధానాలను గురించి పార్టీ సమావేశాలలో తీవ్రమైన చర్చలు జరుగుతవి. సమష్టి వ్యవసాయ విధానాలు కూడా చాలా వరకూ సఫలమైనవనే చెప్పాలి. వ్యవసాయం, పరిశ్రమలు సమానాంతరంగా అభివృద్ధి చెందుతున్నవి. భారత చైనా తగాదాలలో రష్యా చాలా తటస్థ వైఖరిని అవలంబిస్తూ వుంది. ఒక కమ్యూనిస్టుదేశం మరొక కమ్యూనిస్టు దేశాన్ని గుడ్డిగా బలపరచటం రివాజు. కాని రష్యా తటస్థంగా వుండటం, భారత దేశానికి అనుకూలంగానే భావించాలి.

ఈ దేశంలో జీవమంటూ ఉన్నంతవరకూ పరాయి ఆక్రమణను నిరోధిస్తారనీ, ఆత్మ గౌరవమున్న ప్రతిఒక ప్రజా చేసేపని అదేననీ చెప్పారు.

శ్రీమతి ఎల్లెన్‌రాయ్ హత్యా విచారణ

కమ్యూనిస్టుల ప్రోద్బలం ఉండి ఉండవచ్చునని పాండే సాక్ష్యం

డేరాడూన్, సెప్టెంబరు 13—శ్రీమతి ఎల్లెన్‌రాయ్ హత్యా నేరవిచారణలో నిన్న శ్రీ వీరేంద్రపాండే, ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యం ఇస్తూ, ఈ హత్యలో కమ్యూనిస్టులకు పాలు ఉండి ఉండవచ్చుననే అవకాశం కూడా ఒకటి కలదని చెప్పారు. ఈయన శ్రీ యం. యన్. రాయ్ రాడికల్ డెమొక్రటిక్ పార్టీకి చెందినవారు. "పత్రికలలో చైనా దురాక్రమణను ఖండించిన కమ్యూనిస్టు వ్యతిరేకి శ్రీమతి రాయ్. గత సంవత్సరం సర్వే ఆఫ్ ఇండియా స్టోర్సులో జరిగిన అగ్నిప్రమాదాన్ని గురించి శ్రీమతి ఎల్లెన్‌రాయ్ రాడికల్ హ్యూమనిస్టు పత్రికలో వ్రాసిన వ్యాసాలు కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్ఠపై చాల దెబ్బ తీశాయి" అని పాండే అన్నారు.

"శ్రీమతి రాయ్ తన భర్త రచించిన అముద్రితవ్యాసాల సంపుటిని ప్రచురింప సన్నద్ధం అవుతోంది. భారత ప్రభుత్వం, అమెరికా కూడా ఈ ప్రచురణకు ఆమెకు ధనసహాయం చేస్తూ వచ్చారు. ఆమె భర్త శ్రీ రాయ్ కల్పించిన రినెసాన్స్ ట్రస్టు అస్తుల రాబడిపై ఆమె జీవిస్తూ ఉండేది. ఈ నిధి నుండి కొంతసొమ్మూ, స్నేహితులు వారూ సహాయం చేసినది కొంతా, ఆమె రచనల వల్ల వచ్చిన డబ్బూ, కలుపుకొని జీవించేది" అని చెప్పారు.

తర్వాత సాక్షి, బన్సిరాణి (సంగీత కుమారి) ఆమె హత్యకు కొద్ది గంటలు పూర్వమే తానూ, మరొక జర్మన్ యాత్రికుడు ఆటోజోసెఫ్, రాత్రి భోజనాలకు ముందు ఆమెతోకలిసి విస్కీ సేవించినట్లు తెలిపారు. ఆటో జోసెఫ్ ఆమెకు అతిథిగా మూడు నాల్గు రోజులపాటు ఉంటున్నారని చెప్పారు. "నేను విస్కీ సేవించలేదు గాని ముగ్గురమూ రాత్రి భోజనాలు చేశాము. రాత్రి 11 గంటలకు శ్రీమతి ఎల్లెన్‌రాయ్ టార్చిలైటుతో గేటువరకూ వచ్చి నన్ను సాగనంపింది. (హత్య రాత్రి 11 గంటలూ ఒంటిగంట మధ్య జరిగిఉంటుందని ఆరోపణ)

"డ్రాయింగ్ రూమ్‌లో తివాచీపై శ్రీమతి ఎల్లెన్‌రాయ్ హతురాలై పడి ఉన్నట్లు డిసెంబరు 14 ఉదయం విని వెంటనే అక్కడికి వెళ్ళి, నేను బర్వారీరాణీ, శ్రీమతి ఉత్తమసింగ్ డ్రాయింగ్ రూములో ప్రవేశించాము. ఆమె తల తలుపువైపూ, కాళ్ళు, గదిలోపలి అగడువైపూ ఉన్నవి. ఆమె నోట్లో మేజా పైగుడ్డ కుక్కి ఉన్నది. చుట్టూ నెత్తురు మడుగు కట్టి ఉంది. ఒక చెప్పు తలదగ్గిరా మరొక చెప్పు కాలిదగ్గరా పడిఉంది. ఆమె తొడిగిన ఉన్ని కమీజు చేతులు పైకి మడిచి ఉన్నాయి. శ్రీమతి ఉత్తమసింగ్, ఎల్లెన్‌రాయ్ నాడి పరీక్షించి చనిపోయినదని నిర్ధారణచేసి చెప్పారు.

డ్రాయింగ్ రూంలో సగం ఖాలిన కుర్చీ, కర్టెన్ ఉన్నది. నగలపెట్టెలు తెరిచి ఉన్నవి. బట్టలూ తదితర వస్తువులూ అన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. "గత మేనెలలో ఆమె యింట్లో చోరీజరిగి కొన్ని నగలు పోయాయి" అని బంశీరాణి సాక్ష్యంలో చెప్పారు.

అంతటితో ఆరోజుకు విచారణ సమాప్తమయింది.

విద్యుచ్ఛక్తి అభివృద్ధి పరిశీలన మండలి

ఢిల్లీ, సెప్టెంబరు 13— తృతీయ ప్రణాళికలోని విద్యుచ్ఛక్తి పథకాల అమలుకై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరిపేందుకు 3 గ్గురు సభ్యులు గల ఒక పరిశీలన సంఘాన్ని కేంద్ర ప్రణాళికా మండలి నియమించింది. ఈ సంఘంలో కేంద్ర ప్రణాళికాశాఖ, జల విద్యుత్ మండలి, నీటి పారుదలశాఖల ప్రతినిధులున్నారు. ఈ సంఘం సెప్టెంబరు 26 వ మైసూరులోని శరావతి ప్రాంతాన్ని సందర్శిస్తుంది.

విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమంలో ద్వితీయ ప్రణాళికా కాలంలో సాధించిన అభివృద్ధి, తృతీయ ప్రణాళికలోని భవిష్యత్తు కార్యక్రమాలను గురించి ఈ సంఘం వివరంగా చర్చించనున్నది. ఈ సంఘం యిదివరకే పంజాబు రాష్ట్రంలో పర్యటించటం జరిగింది. ఇక రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాలు, అస్సాం, ఒరిస్సా, బీహారు మధ్యప్రదేశ్, మైసూరు, కేరళ రాష్ట్రాలు పర్యటించవలసివుంది. అక్టోబరు 3 వ వారం కల్లా అన్ని రాష్ట్రాలలోనూ పర్యటించవలసి వుంది.

నూతన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక సన్నాహాలు ఎంత వరకు వచ్చాయున్న విషయం కూడా ఈ సంఘం వారు పరిశీలిస్తారు. తృతీయ ప్రణాళికా కాలంలో పూర్తికాకుండా నాల్గవ ప్రణాళికలో పూర్తి చేయవలసిన ప్రాజెక్టులను గురించి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందిస్తారు.

నాథ్‌ద్వారా దేవాలయం నగల కేసు

మధ్యవర్తి శ్రీ మహాజన్ తీర్పు

జైపూర్, సెప్టెంబరు 13— నాథ్‌ద్వారా దేవాలయ నగల కేసులో మధ్యవర్తిగా ఉభయ పక్షాలూ అంగీకరించిన శ్రీ మెహర్ చంద్ మహాజన్ (మాజీభారత ముఖ్య న్యాయమూర్తి) తన తీర్పులో, దేవతా విగ్రహాల నిఆలంకరణ కేర్పరిచిన నగలన్నీ ప్రభుత్వం యిమించిన దేవాలయం బోర్డుకు చెందాలనీ, తక్కిన నగలన్నీ దేవాలయ మహారాజశ్రీ తిలకాయత్ గోవిందలాల్‌జీకి ఇయ్యవలెననీ, రెండు రోజుల సమాలోచనల అనంతరం నిన్న సాయంత్రం తెలిపినట్లు నేడు తెలిసింది.

గౌహతి దిబ్రూగర్ విద్యార్థుల సమ్మె

ప్రదర్శనలు తీర్మానాలు

గౌహతి, సెప్టెంబరు 13— అస్సాం ప్రభుత్వం తమ కోర్కెలను ఆమోదించక పోయినందువల్ల సారథ్య సంఘం విజ్ఞప్తి మేరకు గౌహతి విద్యార్థులు నిన్న సమ్మె చేశారు. తర్వాత పురవీధులలో ఊరేగింపు జరిపి నబిన్ బార్డోలాయ్ మందిరంలో సభ చేశారు. విద్యార్థుల కోర్కెలలో కామరూప్ మాజీ పోలీసు సూపరింటెండెంటుపై నేర విచారణ జరిపించాలనేది ఒక అంశం. విద్యార్థుల పట్ల దమనవీతి విరమించాలని, వారిపై ఆరోపణలు ఉపసంహరించుకోవాలని, కొండ ప్రాంతాలలో కచార్‌లో కూడా అస్సామీ భాష అధికార భాషగా ఉండునట్లు అధికార భాష చట్టాన్ని సవరించాలని, విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను అణచివేస్తున్న విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

బార్డోలాయ్ మందిరంలో జరిగిన సభలో విద్యార్థుల అరెస్టుకు నిరసన ప్రకటిస్తూ, వారిపై మోపిన అభియోగాలను నిర్నిబంధంగా ఉపసంహరించుకోవాలని ఒక తీర్మానంలో కోరారు.

విద్యార్థుల కోర్కెల విషయమై శాసన సభ్యులకు సమర్పించదలచిన బహిరంగ లేఖను కూడా సభలో చదివి వినిపించారు.

దిబ్రూగర్ విద్యార్థులు కూడా నిన్న సమ్మెచేసి ఉత్సవం జరిపారు.

'భారత్' వారి ప్రఖ్యాత పేము కుర్చీలు



అన్నిచోట్లా చాలా అవసరం.
అమ్మకానికి తయారు. ఒకసారి సందర్శించండి.
శ్రీ జయభారతం అండ్ కో (రిజిస్టర్డ్)
182, రాయపేట హైరోడ్, మద్రాసు 14.
సచిత్ర ఉచిత క్యాటలాగుకై అడగండి.
JBA|3

ప్రతివారు హాయిగా ధరించటానికి
పనామా బనియన్లు
కోరుతారు
పనామా హొసైరీస్ తిరుప్పూరు
B.S.S.

ఆర్యన్
భారతదేశపు అత్యుత్తమ టూత్ బ్రష్
చాలాబాగుగా శుభ్రపరచును చాలాకాలం మన్నుతుంది.

ఆర్యన్ మీరు కొనుటకు అత్యుత్తమమైనది
Aryan Regd
పెద్దవారికి సామాన్య సైజులలోను పిల్లలకు ప్రత్యేక సైజులలోను లభించుచున్నవి.



పామాలివ్‌తో నున్నగా ఉండేలా ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోవచ్చును

పామాలివ్ - సర్వత్ర విజయము పొందుచున్న వారు ఎన్నుకొనేది



PLBS.G.4.TEL.

ఇదిగో సరిక్రొత్త
నేషనల్ ఎక్కో రేడియో
మోడలు 764
ధర రు. 280·75 మాత్రమే
ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము



నేడే ఏ నేషనల్-ఎక్కో రేడియో డీలరునైనా దానిని పెట్టమని వినండి!

సరిక్రొత్త నేషనల్-ఎక్కో-మోడలు యు.764 సెట్‌తో రేడియో ప్రసారములను వీనుల విందుగా వినవచ్చును. మీ నేషనల్-ఎక్కో డీలరువద్ద దానిని నేడే చూడండి. అది చూడ ముచ్చట వేస్తూ ఉంటుంది! దానిని వినండి. ఇంతవరకు యింత శ్రావ్యమైన ధ్వని వినలేదని మీరు ఒప్పుకొంటారు! ధర ఆశ్చర్యకరముగా తక్కువ అయినా దానికి సరిక్రొత్త అంశములన్నీ ఉన్నాయి.

మోడలు యు-764: ఏసి/డిసి సెట్. బంగారు రంగు కాపడములతో అందమైన, ప్లాస్టిక్ క్యాబినెట్. 5 వాల్వులు 3 బ్యాండులు

మోడలు బి-764: బ్యాటరీ సెట్. 4 వాల్వులు 3 బ్యాండులు. రు. 280·75 ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము

నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి...అవి ... చేయబడినవి!

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • పాట్నా • మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ • సికింద్రాబాదు.
JWT.GRA 2704

డీ ఆయిల్డు వేరుశనగ పిట్టు

* సమృద్ధిగా నైట్రోజన్ కలిగివున్న మంచి పచ్చి ఎరువు.
* దీనిలో 8% నైట్రోజన్ ఉంటుంది. చెరకు, వరి, తదితర పైరులకు శ్రేష్ఠమైనది.
* మాంసకృత్తులు విశేషంగా ఉండటం వల్ల పశువుల ఆహారమునకు గూడా ఉత్తమమైనది.
* ఖరీదు చాల చౌక. * ఈ పిట్టును కొని వెంటనే ఉపయోగించండి.
* డీ ఆయిల్డు పిట్టు పాశ్చాత్య దేశములలో ఎరువుగాను—పశువుల ఆహారముగాను విరివిగా వాడబడుచున్నది.

మిగతా వివరములకు: ఆనరరీ సెక్రటరీ,

సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్,

పోస్టు బాక్సు నెం. 1819, జి. పి. ఓ.మద్రాస్.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్



ఆనాటికానాడు
పసిడి పంటలీను
ప్రభాతం

పిల్లకాలువరితి చిరుతే హస్తాంగుళి
వరవడి లిఖియించు-సెలయేటి ఉరవడిని వంశపారంపర్యా
వెల్లివిరియుచు నుండు జ్ఞానానుభవం. పశిపాప
పెరుగును...అల్లదే గృహము.
ఇంటిలో జన్మించె మానవుడు వర్ధిల్లు రేపు, రవంత వంత
నశించిన, మరింత మోదం నిండిన రేపు.

నేడూ,రేపూ, హిందూస్తాన్ లీవర్ గృహములకు సేవచేయుచున్నది,సబ్బులను,
ఆహారాలను, సౌందర్యసాధనలను సమకూర్చుచున్నది.

HR. 23-X52 TL

నైరోబీలోని భారతీయ బజారుగుండా మొన్న ఆదివారంనాడు ఊరేగుతూ వెళ్తున్న కెన్యా నాయకుడు శ్రీ జోమో కెన్యాటా. వారి ప్రక్కన ఉన్నవారు టాంగనైకా ప్రధాని శ్రీ జూలియస్ న్యెరరే.

నాగార్జున సాగర్ కు ప. జర్మనీ ప్రత్యేక క్రేనులు

ఆనకట్ట సత్వర నిర్మాణంకోసం తెప్పిస్తున్నట్లు వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 15—నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం త్వరత్వరగా సాగించేందుకు భారతదేశంలోకల్లా మొదటిసారిగా చాల ఎత్తు 'క్రేను' లు ఉపయోగిస్తారు. వీటిని అన్నివైపులా త్రిప్పవచ్చు.

రు. 64 లక్షలు ఖర్చుతో పశ్చిమ జర్మనీ కంపెనీవద్దనుండి అలాంటి క్రేనులు 16 తెప్పిస్తున్నారు. మొదటి జట్టు క్రేనులు డిసెంబరుకు భారతదేశానికి చేరుకుంటవి.

అలాంటి మరో 5 క్రేనులు తెప్పించుకోడానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యం కేటాయించ వలసిందిగా నాగార్జునసాగర్ అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్ పశ్చిమ జర్మనీకి వెళ్ళిన సందర్భంగా పై కంపెనీతో మాట్లాడి 16 క్రేనుల సరఫరాకు ఒప్పందం చేసుకొని వచ్చినట్లు తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణాధికారుల ప్రతినిధి ఒకరు 'ఆంధ్రప్రభ' విలేఖరితో మాట్లాడుతూ ప్రస్తుతం ఆనకట్టకు రెండు వైపులా అమర్చిన రెండు వాషింగ్టన్ క్రేనులతో పని సాగిస్తున్నట్లు, మధ్యన మంచెలు నిర్మించి ఉపయోగిస్తున్నట్లు తెలియచేశారు. కొన్ని చోట్ల ఆనకట్ట 100 అడుగుల ఎత్తుకు లేచినందువల్ల ఇక చాల ఎత్తుగల క్రేనులు అవసరమైనవని చెప్పారు.

సంచారానికి వీలైన మామూలు క్రేనుల కన్నా పశ్చిమజర్మనీ నుండి తెప్పించదలచిన క్రేనులు చౌక అని, మామూలు క్రేనుల ధర రు. 20 లక్షలు కాగా కొత్తరకం క్రేనుధర రు. 4 లక్షలు మాత్రమేనని వివరించారు. ఆనకట్ట పై భాగానికి క్రిందినుండి వస్తువులు చేరవేయడం కోసం ఆనకట్ట పొడువున అక్కడక్కడ యీ 16 క్రేన్లు బిగిస్తారని చెప్పారు. ఇది విద్యుచ్ఛక్తి సహాయంతో పనిచేస్తాయి.

ప్రస్తుతం పనిచేస్తున్న క్రేనులతో నిర్మాణం సాగిపోతున్నప్పటికే కొత్తరకం క్రేనులు వచ్చిన తర్వాత ఆనకట్ట పని త్వరత్వరగా సాగింపవచ్చునని వివరించారు.

పశ్చిమజర్మనీ కంపెనీవారు ప్రత్యేకంగా నిర్మించిన ఈ క్రేనులు భారతదేశ పరిస్థితులకు చాల అనుకూలమైనవని, ఇంతవరకు బహుశా ఒక్క ఫ్రాన్సులో మాత్రం కొన్ని ఆనకట్టల నిర్మాణంలో వీటిని ఉపయోగిస్తున్నారని చెప్పారు.

ఏజెంట్లు కావలెను

1962—ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు-ఆకర్షవంతమైన వివిధ వమూనాలలో—ధరలు నరసం — మంచి కమీషన్. సమర్థులైన ఏజెంట్లు కావాలి.

JOTHI ART CALENDARS, SIVAKASI.

స్త్రీలకు 15 శాతం కాంగ్రెసు టిక్కెట్లు

శాసనసభ్యురాండ్ర విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 15—కనీసం 15 శాతం నియోజకవర్గాలనుంచి స్త్రీలు జాతీయ ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెసు టిక్కెట్లు ఇవ్వాలని శాసనసభ్యురాండ్రు శ్రీమతులు వాణీ రామారావు, లక్ష్మీకాంతమ్మ విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు, శాసనసభ స్థానాలకు 15 శాతం అభ్యర్థినుల పేర్లను సిఫారసు చేయవలసినదిగా భారత కాంగ్రెసు అప్పుడే ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను కోరినదని వారు తెలిపారు. ఈ లెక్క ప్రకారం శాసనసభలోని 300 స్థానాలలో 45 స్థానాలకు స్త్రీలకు కాంగ్రెసు టిక్కెట్లు ఇవ్వవచ్చునని కూడా శాసనసభ్యురాండ్రు తెలిపారు.

చెఱుకుపై పులుసు పురుగు పరిశీలనకు ప్రవీణుని రాక

చిత్తూరు, సెప్టెంబరు 15—చిత్తూరు తాలూకాలో చెరుకుపై పట్టిన పులుసు పురుగును పరీక్షించడానికి ప్రభుత్వ కీటక శాస్త్ర ప్రవీణుడు శ్రీ సి. కృష్ణమూర్తి అరగొండ, దిగువమాఘం, గొల్లపల్లి సదుకుప్పం, బంగారుపాలెం మొదలయిన గ్రామాలలోని చెరుకు తోటలను పరీక్షించి పురుగు చాలవరకు తగ్గినదనీ, ఇంకా గ్రుడ్లు కుప్పలు, కుప్పలుగా ఉన్నవనీ, మరలా పురుగు వచ్చే అపాయమున్నదనీ రైతులకు తెలియచేసినారు., చిత్తూరు సస్యరక్షణ సహాయకుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు, బాపట్ల కీటకశాస్త్ర సహాయకుడు శ్రీ కె. మల్లికార్జునరావు ప్రభుత్వ కీటక శాస్త్ర ప్రవీణుని అనుసరించి రైతులకు తగు సలహాలను ఇచ్చారు. కావలసిన మందులు, స్ప్రేయర్లు చిత్తూరు, అరగొండ అగ్రికల్చరల్ డిపోలలో ఉంచినారు. (మ. వి.)

ఇచ్ఛాపురం నుంచి కాంగ్రెసు అభ్యర్థి

ఒరిస్సా ముఖ్యమంత్రి సూచన

హైదరాబాదు, సెప్టెంబరు 15—ఇచ్ఛాపురం నియోజక వర్గంలో ఒరియా ఓటర్లు 35 వేలమంది ఉన్న కారణంగా ఆ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా సూరంగి రాజాను ఎన్నుకోవలసినదిగా సూచిస్తూ ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఆంధ్రప్రదేశ్‌కు సందేశం పంపారు. సూరంగి రాజా ఒరిస్సాకు చెందిన వ్యక్తి. కానీ నివాసం ఇచ్ఛాపురంలో.

గుంటూరు విజయవాడలకు ఆటో టెలిఫోన్

తృతీయప్రణాళికలో ఏర్పాటు కాగలదని డైరెక్టర్ ఆశాభావం

గుంటూరు, సెప్టెంబరు 13—"తృతీయ ప్రణాళిక ముగిసేలోగా గుంటూరు, విజయవాడ నగరాలను మరింత సన్నిహితం చేయగల 'ఆటోమాటిక్ సబ్‌స్క్రయిబర్ డైలింగు' విధానం అమలు కాగలదు. దీనివలన గుంటూరు, విజయవాడ నగరాలలో వ్యాపారులు ఉద్యోగులు యితరులు సరాసరి ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చును. అయితే అంతకుముందు ఈ రెండు నగరాలలో ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్చేంజి కేంద్రాలు తయారు కావాలి. 1963 నాటికి ఇవి ఏర్పాటు కావచ్చు" అని రాష్ట్ర టెలిగ్రాఫ్ శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. జి. కె. రెడ్డి నేడిక్కడ తమ ఆశాభావం వెల్లడించారు.

నేటి సాయంకాలం స్థానిక రోటరీ క్లబ్బులో తమకు జరిగిన సన్మానానికి జవాబిస్తూ శ్రీ రెడ్డి లక్నో, కాన్పూరుల మధ్య యిప్పుడే అతి నవీన విధానం అమలులో ఉన్నదని వెల్లడించారు.

గుంటూరు జిల్లాలో యిప్పుడు టెలిఫోన్ గలవారు 1500 మంది ఉన్నారనీ, 15 ప్రదేశాలలో ఎక్స్చేంజి కేంద్రాలు కలవనీ, మూడవ ప్రణాళికలోగా ఇవి రెట్టింపు కాగలవనీ ఆయన ఆశాభావం వ్యక్తపరచారు. రాష్ట్రాలవారీగా టెలిగ్రాఫ్ మండలాలు ఏర్పాటుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి కలదని, ఈ ప్రణాళిక చివరకు ఢిల్లీ—బొంబాయి, ఢిల్లీ—కలకత్తాల మధ్య భూగర్భంలో తీగెల పద్ధతి అమలు కాగలదని కూడా వివరించారు.

"గుంటూరు, విజయవాడలు అనేక రంగాలలో ముందంజ వేస్తూ, దినదినాభివృద్ధి పొందుతున్నాయి. ఈ ఆధునిక టెలిఫోన్ వసతి లభిస్తే ఇవి రెండూ ఏక నగరంగా భాసించగలవు" అంటూ శ్రీ రెడ్డి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

రోటరీ క్లబ్ అధ్యక్షుడు డా. పి. హెచ్. విఠల్‌రావు, శ్రీ ఎస్. జి. కె. రెడ్డికి స్వాగతమిచ్చారు. క్లబ్బులో అతిథి గౌరవార్థం అల్పాహార విందు జరిగింది. శ్రీ డి. ఎన్. మూర్తి వందనసమర్పణ చేశారు.

భీమవరంప్రాంతబస్సులకు మరామతులు లేవు

భీమవరం, సెప్టెంబరు 13—దాదాపు ఒక వారం రోజులుగా ఈ ప్రాంతంలో బస్సులమీద ప్రయాణాలు చేయాలనుకొనేవారు ఎన్నో ఇబ్బందులకు లోను కావలసి వస్తున్నది.

బస్సులలో చోటు దొరకక కొందరు తమ ప్రయాణాలను వాయిదా వేసుకొని తిరిగి వెళ్లవలసి వస్తున్నదని చెబుతున్నారు. భీమవరం డిపోవద్ద తగినన్ని బస్సులు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమనీ, ఈ డిపోకు సరఫరా చేసిన యాభై బస్సులలో దాదాపు సగంవరకూ మరమ్మత్తుల నిమిత్తం షెడ్‌లో పడి ఉంటున్నదనీ తెలుస్తున్నది. పాడైన వాటిని మరమ్మత్తు చేయడానికి చాలా ఆలస్యం జరుగుతున్న దంటున్నారు. (మ. వి.)

వి. కోట ఉరుదూ పాఠశాల

వి. కోట, సెప్టెంబరు 13—ఉరుదూ ప్రాథమిక పాఠశాలలో మిలాడిసబీ పండుగ జనాబ్‌ఖాదర్‌సాహెబ్ అధ్యక్షతన జరిగింది. పంచాయితి సమితి అధ్యక్షుడు శ్రీ పి. ఎం. రామమూర్తి హాజరైనారు. పండుగ ప్రాముఖ్యాన్ని గురించి ఐదవతరగతి విద్యార్థులు శ్రీయుతులు అబ్దుల్ రహిమాన్, గఫార్‌సాహేబు, మహబూబ్ సాహెబ్ తదితరులు ఉపన్యసించారు.

బీద విద్యార్థులకు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ మైనుదీన్ పలకలు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు సమర్పణ చేశారు

మూడేళ్లలో లక్షలాదికి సాంకేతిక శిక్షణ

అదనంగా 151 పారిశ్రామిక శిక్షణ సంస్థల స్థాపన

ఢిల్లీ, సెప్టెంబరు 15—

వచ్చే మూడు సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం కార్మికశాఖ తాలూకు చేతిపనుల శిక్షణ కార్యక్రమం కింద అదనంగా 151 పారిశ్రామిక శిక్షణ సంస్థలు నెలకొంటాయని తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికలో పరిశ్రమల విస్తరణ లక్ష్యాలు పూర్తికావడానికి శిక్షణ పొందినవారు విరివిగా లభ్యంకావడానికి తీసుకున్న చర్యలలో ఇదొకటి. 167 పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు 318 కి పెరిగాయి. వివిధ ఇంజనీరింగ్, తదితర సంస్థలలో శిక్షణ పొందుతున్నవారి సంఖ్య 42 వేల నుంచి లక్షకు పెరిగింది.

జాతీయ సాంకేతిక శిక్షణ సప్తాహం

తృతీయ ప్రణాళికలో 10 లక్షల మందికి పైగా చేతి పనివారు కావలసిన అవసరాన్ని, నిపుణ కార్మికులకు ఇతోధికంగా ఉద్యోగావకాశాలు వుంటవనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడంకోసం ఈ నెల 17 వ తేదీనుంచి 23 వరకు దేశమంతటా జాతీయ సాంకేతిక శిక్షణ సప్తాహం జరుగుతుంది.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలలోని లెక్కలనుబట్టి గుమాస్తా ఉద్యోగాలకు ఎగబడినంతగా జనం సాంకేతిక నిపుణులవడానికోసం ముందుకు రావడంలేదు. కనుక ప్రభుత్వం దేశంలో సాంకేతిక శిక్షణ సౌకర్యాలను శిక్షణ కేంద్రాలు నెలకొల్పడంతో మాత్రమేకాక, ప్రభుత్వ పరిశ్రమల, తదితర పరిశ్రమల సహకారంతో అప్రెంటీస్ పథకాలను అమలు పరచడానికి కూడా ప్రయత్నిస్తున్నది.

ప్రస్తుతం చేతి పనుల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంకోసం మూడు సంస్థలున్నాయి. మరి మూడు నెలకొల్పుతారు. దీనివల్ల 1,800 మంది అధ్యాపకులకు పైగా శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇలాటి రెండు సంస్థలు కలకత్తా, బొంబాయిలలో చెరి ఒకటి ప్రత్యేక నిధులతో మొదటిది, అమెరికా సాంకేతిక సహకార సంఘం నిధులతో రెండవది అభివృద్ధి చేస్తున్నారు.

జాతీయ అప్రెంటీస్ షిప్ పథకం కింద చేతిపనుల వారికి యంత్రశాఖలో శిక్షణ ఇవ్వడంకోసం త్వరలో కేంద్రప్రభుత్వం ఒక శాసనం చేయనున్నది. దీనివల్ల తృతీయ ప్రణాళిక ఆఖరుకు 14 వేలమంది ఈ శిక్షణ పొందుతారు.

పరిశ్రమలలోని కార్మికులు మరింత చేతి పనులలో శ్రద్ధవహించడంకోసం చర్యలు తీసుకుంటారు. ఇక కొన్ని సంవత్సరాలలో కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటుచేసిన సాయంకాలపు తరగతులలో శిక్షణ పొందేవారి సంఖ్య 2,000 నుంచి 11 వేలకు పెంచుస్తారు.

ఇన్నివిధాల శిక్షణ ఏర్పాటుచేసినా, 13 లక్షల మంది సాంకేతిక నిపుణులు కావలసివున్నందున ఇంకా అలాటివారు తక్కువవుతారని అధికారవర్గాలవారు అంటున్నారు. ఈ కొరత తీర్చడానికి పరిశ్రమలు సహకరిస్తాయని ఈ వర్గాలవారి ఆశ.

కామేపల్లిలో స్త్రీపై అత్యాచారం

నెల్లూరు, సెప్టెంబరు 12-కామేపల్లిలో పల్లపు కొండమ్మ (వయస్సు 35) అనే స్త్రీని ఆగస్టు 17 వ గుజ్జచేలలో చెరిచినట్లు వార్తలు వచ్చాయి. కొండమ్మ ఆసుపత్రిలో మరణించినది. ఈమె గర్భవతి కూడానట. పొన్నలూరు పోలీసులు దర్యాప్తు పూర్తిచేసి నేరాన్ని కందుకూరు రెండవ తరగతి మేజిస్ట్రేటుకు నివేదించారు. (మ. వి.)

హైదరాబాదు స్టేడియంకు డబ్బు

లాటరీ, గుఱ్ఱం పందాలద్వారా

హైదరాబాదు, సెప్టెంబరు 15—ఫతేమైదానంలో నిర్మిస్తున్న స్టేడియంకు ఈ సంవత్సరానికి ఇంతవరకూ కేటాయించిన రూ. 7 లక్షలు కాక మరి రూ. 3 లక్షలుకూడా కేటాయిస్తారు.

రూ. 36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టేడియం గత సంవత్సరంలో రూ. 6 లక్షలు ఖర్చు చేశారని రాష్ట్ర క్రీడల మండలి అధ్యక్షుడు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

స్టేడియం సహాయార్థం లాటరీ ప్రారంభించి రూ. 10 లక్షలు వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదాన్ని పొందినట్లు మంత్రి తెలిపారు.

ప్రశ్న: ఈ లాటరీ ధనంలోనుంచి విజయవాడ, గుంటూరు స్టేడియంలకు కూడా కొంత డబ్బు కేటాయిస్తారా?

మంత్రి: ఈ విషయమై ఇంకా నిర్ణయాలు జరుగలేదు.

మాలక్‌పేటలో గుఱ్ఱం పందాలు

మంత్రి ఇంకా ఇట్లా తెలిపారు:"మాలక్‌పేటలో గుర్రం పందాలను తిరిగి ప్రారంభించే నిర్ణయం జరిగినది. సికిందరాబాదులో జరిగే గుర్రంపందాలు ఇక నుండి హైదరాబాదులో జరుగుతాయి. మాలక్‌పేటలోని 100 గజాల స్థలాన్ని హైదరాబాదు గుర్రం పందాల క్లబ్ స్వాధీనంచేసుకొని చురుకుగా గుర్రపు శాలల నిర్మాణం మొదలైన ఏర్పాట్లు చేస్తారు. 1963 లో గుర్రం పందాలు కొత్తఏర్పాట్ల ప్రకారం జరుగవచ్చును".

రైలుకింద పడి గ్యాంగ్‌మన్ మృతి

గూడూరు, సెప్టెంబరు 13—రైల్వే గ్యాంగ్‌మన్ సి. చెంచయ్య (వయస్సు 30) రైలు స్టేషనుకు 4 మైళ్లదూరంలో, సెప్టెంబరు 10 వ విజయవాడవైపు వెళ్లే సామానురైలు క్రింద పడి చనిపోయినాడని వార్త వచ్చింది. అతను రైలు పట్టాలు దాటుతుండగా యీ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. శవ పంచాయతీలో చెంచయ్య ప్రమాదవశాత్తు చనిపోయినట్లు నిర్ణయించారు.

బట్టల చోరీ నేరం

ముద్దాయిలకు కఠిన శిక్షలు

నర్సరావుపేట, సెప్టెంబరు 13—గుంతకల్—మచిలీపట్టణం ప్రయాణీకుల రైలులో ఒక బట్టల బంగీలో చోరీ నేరంలో రైల్వే గార్డు సయ్యద్ అహమ్మద్‌కు, ఎం. వెంకయ్య అను ఒకరికి మూడు సెక్షనుల క్రింద ఒక్కొక్కదానికి ఆరేసి నెలల చొప్పున కనిగిరి జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ జి. జె. స్టైఫెన్ కఠిన శిక్షను విధిస్తూ తీర్పు చెప్పారు. (మ.వి.)

శవాలు తెచ్చిన తంటా

హైదరాబాదు, సెప్టెంబరు 15—ఇక్కడకు 7 మైళ్ల దూరంలో ఒక గుహలో రెండు స్త్రీ శవాలు, మూడు పురుషుల శవాలు పోలీసులకు మొన్న కొన్ని గంటలకాలం అనవసరపు బెడద కలిగించాయి. దారినపోయేవారు ఈ శవాలను గురించి ఫిర్యాదు చేయగా పోలీసులు హుటాహుటిన అక్కడకు వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. శవాలపై కోతల ఆధారంతో దర్యాప్తు చేయగా, తీరా అవి వైద్యకళాశాల విద్యార్థులు పరిశీలనకోసం తెప్పించుకొన్న శవాలని తేలింది. వాటిని పాతిపెట్టవలసినదిగా ఒక కంట్రాక్టర్‌కు చెప్పగా అతగాడు వాటిని అక్కడ వదిలినాడట.

దక్షిణ రైల్వే

కేటరింగ్ డిపార్టుమెంటు 15—9—61 తేదీనుండి రైల్వేస్టేషనులలోని ఫలహారశాలలలో అమ్మబడు కొన్ని ఫలహారముల ధరలు హెచ్చింపబడినవి. మార్చు చెందిన ధరల పట్టీ ప్రతి విక్రేతవద్ద లభించును.

చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు.

దక్షిణ రైల్వే

గోదావరి రైల్వే స్టేషన్‌వద్ద సైకిల్ స్టాండు కాంట్రాక్టునకు

టెండరు నోటీసు

గోదావరి రైల్వే స్టేషన్‌వద్ద 1—10—61 నుండి 30—9—63 వరకు రెండు ఏండ్ల కాలము సైకిల్ స్టాండు కాంట్రాక్టు తీసికొనుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణయించిన ఫారములోనే పంపవలెను. సదరు ఫారములు స్టేషన్‌మాస్టర్, గోదావరివారికి పెట్టు 1 టికి రు. 2—వంతున చెల్లించి పొందవచ్చును. టెండర్లవెంట ఎర్నెస్టు సొమ్ముగా రు. 100—చెల్లించి పొందిన రసీదును జతపర్చి పంపవలెను. సదరు సొమ్ము గోదావరి స్టేషన్‌మాస్టరుకు చెల్లించవలెను. టెండర్లు 20—9—61 తేదీ మ. 12 గంటల లోగా ఈ క్రింది సంతకముదారు వారి ఆఫీసునకు చేరవలెను. 20—9—61 తేదీ మ. 12 గంటలు దాటిన తరువాత దాఖలైన టెండర్లు నిరుపయోగమగును.

పూర్తి వివరములకు, షరతులకు, నిబంధనలకు, స్టేషన్‌మాస్టరు, గోదావరి లేక డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) దక్షిణరైల్వే విజయవాడ వారిని సంప్రదించవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు.
6—9—1961.

తామర?

కెంప్ కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి

కెంప్ & కం. లిమిటెడ్

KC-R/7TEL

విడుదల అమ్మకం

కాశ్మీర్ శాలువలు

అందమైన రంగులలో ఒక్కొక్కటి రూ. 6/— రెండు శాలువలు కొంటే ఒక ఎలెక్ట్రిక్ హీటరు ఉచితము. పోస్టేజి రు. 1—50 స్టాకు మితముగా ఉన్నది. నేడే ఆర్డరివ్వండి.

ANGORA FABRICS (DAPV)
Kirti Nagar, N. Delhi-15.

రేసా రేడియో

రూ. 125/—

5 వాల్వులు, ఎ. సి. 3 బ్యాండ్లు
ఆకర్షణీయమైన ఉడెన్ కాబినెట్
ఒక సంవత్సరం గ్యారంటీ.
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
ఎస్. ఎస్. రేడియో అండ్ ఎలక్ట్రికల్స్
చిక్కడపల్లి హైదరాబాద్-20

Grams: RESA Phone: 35414

(Excellent).

సర్దార్ కార్బోనిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్

గుణదల (విజయవాడ)

(సోడాగ్యాస్ మాన్యుఫాక్చరర్లు)

సోడాగ్యాస్ డీలర్లకు వారి స్వంత కంటెయినర్లలో పూర్తి ప్రమాణంలో సోడాగ్యాస్ సప్లయి చేయగలిగి ఉన్నామని తెలుప సంతోషిస్తున్నారు.

CASTOPHENE
CHOCOLATE LAXATIVE

మీ మలబద్ధ జబ్బులన్నిటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.

కాస్టోఫీన్ మాన్యుఫాక్చరింగ్ కం.
వర్లి, బొంబాయి—18.

నా తండ్రిగారయిన

శ్రీ డా. గాదం అప్పలనరసింహారావుగారు

(కోరుకొండ)

ది 6-9-1961 తేదీ రాత్రి 7 గంటలకు స్వర్గస్థులైనారు.
ది 18-9-1961 తేదీ ఉదయము పెద్దకార్యము విశాఖపట్టణము ద్వారకా నగరు కో-ఆపరేటివ్ కాలనీ 47-7-12 గృహము నందు జరుపబడును. కనుక తెలియపర్చటమయినది.

గాదం వెంకటరామారావు

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ప్లైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co, Tiruchirapalli-8.

బహిరంగ వేలం

కొత్తవి, సెకండ్ హాండ్‌వి ఆయిల్ ఇంజన్లు పాటర్ పంపులు, ఇంజను ట్రాలీలు, ట్రాలీ జేసులు, పైపులు, పైపు ఫిట్టింగులు, హొస్ పైపులు, 2 పాత ట్రాక్టర్లు (టి. డి. 6 అండ్ ఫెర్గ్సన్ హాఫ్‌ట్రాకు) 5 మోటార్ సైకిల్సు (పాత మిలిటరీ మోడల్ నార్టన్) (2) నార్టన్ (2) జేమ్స్ (1) పాత ఆటో రిక్షాలు (2) బుష్ బ్రేకర్లు, డిస్క్ నాగళ్ళు, డిస్క్ హారోస్, యం. బి. నాగళ్ళు, ఎద్దులు లాగే నాగళ్ళు షియర్ పాయింట్లు, కల్టివేటర్లు, మోనర్స్ ఫెర్గూసన్ పొటెటో డిగ్గరు, రాపిడ్ కట్టర్ పల్వరైజరుసీడ్ డ్రిల్సు, స్టీల్ చక్రములు, కొత్తవి పాతవి టైరులు, ట్యూబులు, (ట్రాక్టర్లకు) ట్రెయిలర్లు, మోటార్ సైకిల్సు, పాత-జింకు షీట్లు వగైరా బహిరంగ వేలములో 17-9-61 ఉ 11 గం. లకు హైదరాబాద్ ఏ. పి. పబ్లిక్ గార్డెన్స్ ఎదుట హాకా ఆవరణలో అమ్మబడును.

సదరు సామగ్రిని ఆఫీసు రోజులలో హాకా ఆవరణలో ఉ. 11 గం. నుంచి సా. 5 గం. వరకు తనిఖీ చూచుకొనవచ్చును.

సామగ్రి పూర్తి వివరములు, నియమ నిబంధనలు స్వయంగా దిగువ సంతకందారునుంచి ఉచితంగా పొందవచ్చును.

హెచ్చుపాటను అంగీకరించడానికిగాని, నిరాకరించడానికిగాని స్పెషల్ ఆఫీసరుకు హక్కు కలదు. సామగ్రి ఎవరి పేరున కొట్టివేయబడునో సదరు పాటదారులు నగదు చెల్లించవలెను.

స్పెషల్ ఆఫీసరు,
హైదరాబాద్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్, లిమిటెడ్.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు హిమాలయ మూలిక 24-9-61 పూర్ణిమనాడు పాలు పాయసముతో (శ్రీరాము) తీసుకొంటే ఉబ్బసం, దగ్గు, రొమ్ము పడిశం, దగ్గు, పూర్తిగా పోవును. ... ఇంగ్లీషులో వ్రాయండి.

Manager,
Shri Mahatma Sidh Baba Ashram,
P.O. Chitrakot, U.P.

ఏజెంట్లు కావలెను

తెలుగు గ్రంథాలు అమ్ముటానికి ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఏజంట్లు కావాలి. ... పోస్టు బాక్సు నెం. 1105, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3 విలాసానికి వ్రాయండి.

శివశక్తి

కొలకున్న క్షేమముకు. Apply to:-
Dr. G. శివానందులు, మాదిపాడు, తిరువతి.

కావలెను

మోరిసన్ వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం ఒక్కొక్క గడియారానికి ఉచితంగా ఒక ప్రైజ్‌బాండు రు. 17— రొక్కం కమీషన్‌మీద ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను. పెట్టుబడి లేదు. నష్టం లేదు. ఫ్రీ కేటలాగునకు వ్రాయుండి.

MORISON WATCH Co,
232, D. Naoroji Road, Fort,
BOMBAY-1.

ఏజంట్లు కావలెను

మా ప్రఖ్యాత జంపకానాలు, దుప్పట్లు టోకుగాను, చిల్లరగాను అమ్మటకు ఏజెంట్లు కావలెను. వివరములకు :

SRI VENKATESWAR INDUSTRIES,
BHAVANI P.O. (TAMILNAD)

జ్యోతిషము

పండిత, యం. వి. విద్యానాథశాస్త్రి, జ్యోతిషరత్న, జ్యోతిషాచార్యతో జాతక—ప్రశ్న—వాస్తు — ముహూర్తాదులకు, గ్రహశాంతి చికిత్సలకు సంప్రదించండి. అష్టగ్రహకూట శుభాశుభ ఫల నిర్ణయ శాంతులతో మానవారీ సం.ర ఫలములు రు. 4— మూడు ప్రశ్నలకు ఫలితములు రు. 2— పోస్టేజీ అదనము. జన్మతేదీ—టైము, లేకున్నచో పూర్తిపేరుతో ఒక పుష్పము పేరును పంపండి.

శ్రీ శారదా విద్యాపీఠం—ఏలూరు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

ఎం. 17/పి 1/61—62

దిగువ పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్స్ డివిజను, నాగార్జునసాగర్ డాం, విజయపురిసౌత్ ... 21—10—61 సా. 4 గం. వరకు ... 23—10—61 ...

కట్టాక్టు స్వభావము— ... 2.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

ఈ క్రింద తెలుపబడిన టెండర్లు తెరువబడు గడువు 16—9—61 వ తేదీ 3 గం. వరకు ...

1. లాటు I—1 నెంబర్లు. ఎస్టిమేటెడ్ ఖర్చు రు. 25,698. ధరావతు సొమ్ము రు. 642.
2. లాటు II (సి)—2 నెంబర్లు. ఎస్టిమేటెడ్ ఖర్చు రు. 24,727. ధరావతు సొమ్ము రు. 618.
3. లాటు III—1 నెంబరు. ఎస్టిమేటెడ్ ఖర్చు రు. 18,134. ధరావతు సొమ్ము రు. 453.

... 15—9—61 వ తేదీవరకు పొందవచ్చును.

డి 925 (26) 61.

రీ-టెండరు నోటీసు

ప్రభుత్వ పశువుల దైరీఫారం

వెదపేగి-ఏలూరు

... 30—9—61 నుంచి 31—3—62 వరకు ...

ఆఫీసు అడ్రసు:—
ఆఫీసర్ ఆఫ్ ది సూపరింటెండెంట్,
క్యాటిల్ కమ్ డైరీ ఫారం, ...
జి. ఎన్. టి. రోడ్, ఏలూరు,
పశ్చిమ గోదావరి జిల్లా.

టెండరు

శ్రీకాకుళం పంచాయతీ

స్పెసిఫికేషన్ టెండరు నోటీసు

ఈ దిగువ సదహరించబడిన పని సామగ్రి కొనుటకు సీలువేసిన టెండర్లు ... కోరబడుచున్నవి.

1. పక్షేప్ ... 12" ...
2. ...
3. ...

... 3—10—61 తేది పగలు 11 గంటల వరకు ...

ప్రెసిడెంటు, పంచాయతీ బోర్డు, శ్రీకాకుళం.

వచ్చే ఎన్నికలలో జనసంఘ్ పోటీ

350 శాసనసభా స్థానాలకు 65 లోక్‌సభ స్థానాలకు

లక్నో, సెప్టెంబరు 14—వచ్చే ఎన్నికలలో జనసంఘ్ 350 రాష్ట్ర శాసనసభ స్థానాలకు, 65 లోక్‌సభ స్థానాలకూ పోటీ చేస్తుందని ప్రధాన కార్యదర్శి శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ పత్రికా రచయితల గోష్ఠిలో తెలిపాడు.

జనసంఘ్ ఏ రాజకీయ పక్షంతోనూ ఎన్నికల పొత్తు పెట్టుకోదని, కాంగ్రెస్, ముస్లింలీగ్, అకాలీదల్, డి. ఎం. కె.లు మినహా తక్కిన రాజకీయ పక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవచ్చునని అన్నాడు.

ఎన్నికల కరపత్రం

ఢిల్లీ, సెప్టెంబరు 14—భారతీయ జనసంఘ్ నేడు ప్రకటించిన ఎన్నికల కరపత్రంలో (1) సరిహద్దుల రక్షణ, జాతీయ సమైక్య రక్షణ, (2) పరిపాలనలో సమర్థత, నీతి, (3) ధరల స్థిరీకరణ, (4) నిరుద్యోగ నిర్మూలనం, (5) విద్యావిధానంలో మార్పు ...

కులు, అధిక సంఖ్యాకులు అన్న విచక్షణ తొలగాలి. మత, వర్గ సంస్థల రాజకీయ వాంఛలను పూరించరాదు. అర్హతలనుబట్టే కచ్చితంగా ఉద్యోగాలివ్వాలి.'' అన్నాడు.

'అకాలీదల్, ముస్లింలీగ్, హిందూ మహాసభవంటి మత సంస్థలను నిషేధిస్తారా?' అని ప్రశ్నించగా, ''దానికి అవసరమేమీలేదు. ఇంతకూ హిందూ మహాసభ మతసంస్థకాదు'' అని ఆయన అన్నాడు.

... ప్రాంత, మత, కుల తత్వాలపై ఆధారపడిన శాసనాలన్నిటినీ రద్దు చేయాలని అన్నాడు.

''మత, కుల ప్రాతిపదికపై అల్ప సంఖ్యా...

... గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఇప్పటి సమాఖ్య రాజ్యాంగం రద్దుచేసి, దేశానికంతా శాసనాధికారంగల ఒకే ప్రభుత్వం నెలకొల్పి, రాష్ట్రాలకు అధికారం వికేంద్రించాలని సూచించాడు.

ఏడుకొండలవాని బ్రహ్మోత్సవం

తిరుపతి, సెప్టెంబరు 15— తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం మొన్న నుంచీ ప్రారంభమైనది.

... వచ్చే కొత్త గొడుగులను దేవునికి సమర్పిస్తారు. ఆదివారం గరుడోత్సవ — విశేషం.

ఆరవదినం ఉదయం - హనుమంతవాహనం— సాయంత్రం వసంతోత్సవం. రాత్రి గజవాహనం. మరుదినం ఉదయం — సూర్యప్రభ వాహనం దేవునికి వజ్రకవచాలు సమర్పిస్తారు. ఈ వాహనం ఇక్కడ అమరినట్లు ఎక్కడా లేదని చెప్పుతారు. రాత్రి చంద్ర ప్రభ వాహనం. కడపటిదినం ఉదయం — చక్రస్నానం వరాహ పుష్కరిణిలో. రాత్రి అవబృథోత్సవం.

ప్రతిరోజూ ఉత్సవదినం అయినా, బ్రహ్మోత్సవం చాలా పవిత్రమైనది. బ్రహ్మదేవుడు చేయించుతున్నట్లు పురాణ ప్రతీతి. ఒకప్పుడు సంవత్సరానికి 10 బ్రహ్మోత్సవములు జరిగేవట. (మ.వి.)

ఫ్రాన్సు రాష్ట్రాలలో డిగాల్ పర్యటన

ప్రభుత్వంచే పటుతర భద్రతా చర్యలు

పారిస్, సెప్టెంబరు 14— రాబోవు వారంలో ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డిగాల్ జరుపనున్న ఫ్రెంచి రాష్ట్రాల పర్యటన సందర్భంలో, వారి రక్షణకై ఫ్రెంచి ప్రభుత్వం అత్యధికమైన భద్రతా చర్యలను తీసుకొంటూ ఉంది.

సెప్టెంబరు 21 నుండి 24 వరకూ అలెరాన్, లోవిరే, అర్డేచి రాష్ట్రాలలో పర్యటించడానికై వేసుకున్న కార్యక్రమాన్ని రద్దు చేసుకోవలసిందిగా కోరినప్పటికీ శ్రీ డిగాల్ దానికి అంగీకరించలేదని ఒక ప్రభుత్వోద్యోగి చెప్పారు.

శ్రీ డిగాల్ ప్రాణం తీయడానికై క్రితంలో జరిగిన కుట్రను గురించి ప్రస్తావిస్తూ, ''ఒక పర్యాయం విఫలమైన ప్రయత్నం, పునఃప్రయత్నాన్ని వీరన మొనర్చుతుంది'' అని అన్నారు. అయినా మళ్ళీ ప్రయత్నించరని నిష్కర్షచేయడానికి వీలులేదని కూడా చెప్పారు.

అయితే మొన్న జరిగిన కుట్రలో పట్టుబడినవారు తెగమాట్లాడే వారనీ, వారు ఫ్రెంచి తీవ్రవాద సైనిక సంస్థ కుట్రకు సంబంధించిన వివరాల నన్నిటినీ వెల్లడించారనీ, ఇది ప్రభుత్వానికి చాలా మేలు చేకూర్చిందనీ అన్నారు.

కాన్‌స్టెంటైన్ పట్టణంలోని ఫ్రెంచి తీవ్రవాద రహస్య సైనిక సంస్థ సభ్యుడు చార్లెస్ గోడ్డెట్ నిన్న ఇక్కడ ఉన్న పోలీసు స్టేషన్‌లో తన గదిలో కూర్చుని ఆత్మహత్య చేసుకున్నాడు.

అల్జీరియాలోనూ, ఫ్రాన్సులోనూ జరుగుతున్న విధ్వంసక, హింసా కాండలకూ, గతవారం శ్రీ డిగాల్‌పై జరిపిన హత్యా ప్రయత్నానికీ తానే కారణమని ఫ్రెంచి తీవ్రవాదుల రహస్య సైనిక సంస్థ బహిరంగంగా అంగీకరించింది.

అనంతపురంలో ఆస్తిపన్నుల పెంపు

మున్సిఫ్‌కోర్టుచే తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 15—

అనంతపురం పట్టణంలో పురపాలక సంఘంవారు పెంచిన ఆస్తి పన్నులను వసూలు చేయరాదని జిల్లా మునసబు శ్రీ నారాయణరెడ్డి ఒక తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు జారీ చేశారు.

అనంతపురం పట్టణంలో పురపాలక సంఘంవారు పెంచిన ఆస్తి పన్నులు సరికావని పట్టణ పౌర సంఘాలు జిలా మునసబు కోర్టులో ఒక వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం పరిష్కారం అయ్యేంతవరకూ పురపాలక సంఘంవారు అధిక పన్నులను వసూలు చేయరాదని జిల్లా మునసబు తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు చేశారు.

అనంతపురంలోని 5 వార్డుల పౌరుల తరఫున శ్రీ లక్ష్మీనారాయణరావు, శ్రీ వెంకట... వ్యాజ్యాలు దాఖలు చేశారు. ... జరిగాయి.

అసలు వ్యాజ్యాలను గురించి త్వరలోనే సవివరంగా విచారణ జరుగుతుంది. పట్టణ పౌరుల తరఫున న్యాయవాదులు శ్రీయుతులు వెంకటశాస్త్రి, కొండప్పస్వామి, జయరాం, నరసింహాచార్, రామచంద్ర, విశ్వమూర్తి వాదించారు. పురపాలక సంఘం తరఫున శ్రీ యం. సి. మల్లిరెడ్డి హాజరైనారు.

భారత వస్త్రాలకు చైనా వస్త్రాల పోటీ

నేపాల్ మార్కెట్టులో

ఖాట్మండూ, సెప్టెంబరు 12—త్వరలోనే భారత వస్త్ర పరిశ్రమ నేపాల్ మార్కెట్టులో కమ్యూనిస్టు చైనాతో పోటీ పడవలసివస్తుంది నేపాల్ అభివృద్ధి పథకాలకు చైనా వస్తువుల రూపంలో చేసే రెండున్నర కోట్ల రూపాయల ఆర్థిక సహాయంలో భాగంగా వచ్చే ఐదు సంవత్సరాలలోనూ చైనావారు నేపాల్‌కు రెండుకోట్ల రూపాయల విలువగల వస్త్రాలను ఎగుమతి చేస్తారు.

అయితే ప్రతి సంవత్సరం నేపాల్ భారత దేశంనుండి ఆరుకోట్ల రూపాయల వస్త్రాలను దిగుమతి చేసుకొంటున్నదనీ, అందువల్ల చైనా నుండి వచ్చే రు. 2 కోట్ల వస్త్రాలు భారత వస్త్రాలకు ఏమంత ఇబ్బందిని కలిగించవనీ నేపాల్ ప్రభుత్వోద్యోగి ఒకరు అన్నారు.

బ్రెజ్నేవ్‌కు క్యూబా అధ్యక్షుని విందు

... అధ్యకుడు డా. అస్వాల్డో డార్టికోస్, సోవియట్ అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్, తదితర సోవియట్ అధికారులకు విన్న విందు చేసినట్లు టాస్ వార్తా సంస్థ తెల్పింది.

బ్రెజ్నేవ్ తన ప్రసంగంలో క్యూబా, రష్యాల ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్రీయ రంగాలలో సహకార స్నేహాల పెరుగుదలను అభినందించారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —15

నవరన్ 8 గ్రాములు	97—00
పాట్నా బంగారు 10 గ్రాములు	127—00
మూసా బంగారం 10 గ్రాములు	125—00
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—00
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)

కొరమాండల్ మేలురకం నరకు రు.	81-50
మధ్యరకం రూ.	78—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (మంకంతోసహా)

రెడీ రు.	196—20
సెప్టెంబరు రూ.	194—40
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద రు.	355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా వన్నుతో సహా) క్విలన్ రు.	42/00
రాజా అంబు రు.	41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం రు.	30/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 15—

వెండి రెడీ	202/10
వాయిదా	202/50
బంగారం రెడీ	123/95
వాయిదా	124/10
సవరను	95/50

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	162—50
అవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	36—44
వేరుసెనగ జనవరి	206—00
ప్రత్తి గింజలు	91—50
వేరుసెనగ రెడీ	44—50
అవిసెగింజలు రెడీ	39—50
అవిసె నూనె రెడీ	17—95
ఆముదం నూనె	33—75
వేరుసెనగ నూనె రెడీ	19—75
తగరం సెప్టెంబర్	169—75
మొగలాయిజరిల్లా మార్చి	611—00

న్యూయార్కు ప్రత్తి ధర

(అక్టోబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ —14

నేటి ప్రారంభ ధర	34—64
నేటి ముగింపు ధర	34—70

రాష్ట్రంలో సాంకేతిక శిక్షణ సప్తాహం

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 15—జాతీయ సాంకేతిక శిక్షణ వారోత్సవాలు రాష్ట్రంలో సెప్టెంబరు 17 నుంచీ సెప్టెంబరు 23 వరకు జరుగుతాయనీ ఇందుకు రూ. 10 వేలు మంజూరు చేశారని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తెలిపారు.

... సాంకేతిక శిక్షణ సదుపాయాలను భారీ ఎత్తున విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశ. రాష్ట్రంలో స్త్రీలకు నాలుగు పాలిటెక్నిక్ సంస్థలు స్థాపిస్తారు. ఎనిమిది కొత్త పారిశ్రామిక సంస్థలు, ఒక ఇంజనీరింగ్ కళాశాల— నాలుగు జూనియర్ సాంకేతిక పాఠశాలలు, ఒక పాలిటెక్నిక్ సంస్థ స్థాపనకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వైద్యరత్నం పి. యస్. వారియర్

ఆర్య వైద్యశాల

కొట్టాకల్

(కేరళస్టేట్)—స్థాపితం 1902.

హెడ్డాఫీసు: కొట్టాకల్ ఫోన్ నెం. 44 (తిరూర్)

రైల్వేస్టేషను: తిరూర్.

బ్రాంచీలు :

1. కోజికోడ్	ఫోన్ నెం. 2155	కల్లాయి రోడ్
2. తిరూర్	ఫోన్ నెం. 31	స్టేషన్ రోడ్
3. పాలఘాట్	ఫోన్ నెం. 104	వడక్కాంతారా
4. పాలఘాట్	సేల్సు డిపో	జి. బి. రోడ్
5. ఎర్నాకులం	ఫోన్ నెం. 674	మహాత్మాగాంధీ రోడ్
6. తిరువేంద్రం	ఫోన్ నెం. 3924	స్టాచూరోడ్
7. ఈరోడ్	ఫోన్ నెం. 172	మునిసిపల్ బస్‌స్టాండ్

ప్రమాణీకరమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములు, వైద్య నిపుణుల సలహా, కొట్టాకల్‌లోని మా హెడ్డాఫీసునందును, బ్రాంచీలయందును లభించును. కొట్టాకల్‌లోని మా చీఫ్ ఫిజీషియన్‌చే జాబుల ద్వారా వైద్య సలహా యివ్వబడును. ప్రత్యేక శైల చికిత్స మొదలయినవి మా చీఫ్ ఫిజీషియన్ అజమాయిషీ క్రింద దిగువచోట చేయబడును.

గోల్డెన్ జ్యూబిలీ నర్సింగ్ హోమ్, కొటాకల్

మేనేజింగ్ ట్రస్టీ

టెండరు నోటీసు

ఈ దిగువ మదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు పిలువడమైనది.

1. టెండరు పెట్టదలచినవారు పంచాయతీలో రు. 10 రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి రు. 5000/— తక్కువకాకుండా సాల్వెన్సీ సర్టిఫికేటుతో దరఖాస్తు దాఖలు చేయవలెను.

2. టెండర్లు 21—9—61 తేదీ మ. 3 గంటల వరకూ అంగీకరించబడును. దాఖలైన టెండర్లు ఆ తేదీన మ. 4 గంటలకు హాజరైన టెండరుదార్ల యెదుట పంచాయతీ ఆఫీసు వద్ద తెరువబడును. ముందుగా టెండరు డిపాజిట్టు కట్టవలెను.

3. టెండరు దరఖాస్తు వేరువేరుగా వ్రాస్తూ, పని వివరము, ఎస్టిమేటు మొత్తము, ఎస్టిమేట్ల రేట్లకు హెచ్చు మరియు తక్కువకు టెండరు పెట్టుట, వివరముగా వ్రాసి టెండరు దారు సంతకముతో అధ్యక్షులవారికి దాఖలు చేయవలెను.

4. మిగతా వివరము, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు	టెంటరు డిపాజిట్టు
	రు.	రు.
1. పార్లపాలెం రోడ్డు మరమ్మత్తు.	2260—00	113—00
2. గొల్ల నారాయణపురం రోడ్డు రిపేరు.	800—00	40—00
3. వల్లి నారాయణపురం రోడ్డు రిపేరు.	600—00	30—00
4. పార్లపాలెం రచ్చదిమ్మ.	240—00	12—00
5. ఆఫీసు భవనమునకు సి. టి. వైరింగు (ఫారన్ మెటీరియల్) వేయుట	కొటేషనులు	40—00

(సం) దరిమిశెట్టి అప్పలస్వామి,
అధ్యక్షులు:— పంచాయత్ వేగుంట (విశాఖపట్నం)

మచిలీపట్నం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీలో యీ దిగువ నమోదు చేసిన పనులకు సీలువేసిన టెండర్లు ది. 26—9—61వ తేదీ సాయంత్రం 3 గం. వరకు కమీషనరుగారిచే గాని, వారిచే అధికారము పొందినవారిచేగాని స్వీకరింపబడును. తరువాత హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున అదే తేదీ 3—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు ది. 25—9—61వ తేదీ 5 గంటల లోపల మునిసిపల్ ట్రెజరీలో రు. 2—04 న. పై. కట్టి మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవలెను. సదరు టెండర్లను పురపాలక సంఘమువారి ఆమోదముకొరకు వారిముందుంచబడును. ఎట్టి కారణములు ఉదహరించకయే, ఏ ఒక్క టెండరుముగాని లేక మొత్తం టెండర్లనుగాని నిరాకరించుటకు పురపాలక సంఘమువారికి అధికారము గలదు.

వ. నెం.	పనియొక్క వివరము.	అంచనా మొత్తము.	టెండరు ధరావతు.
	తారు రోడ్లు—పోషణ.	రు.	రు.
1.	కంటోన్మెంటు రోడ్డుమండి ఈడేపల్లికూడలివరకు గల శివాలయం రోడ్డును తారుచేయుట.	4,280	214
2.	మచిలీపట్నం — హైదరాబాద్ రోడ్డుమండి జిల్లా కోర్టు కూడలివరకు గల ఈడేపల్లిరోడ్డును తారు చేయుట	15,220	761
3.	సిమెంటు రోడ్డు చివరవరకు గల సిడక్ రోడ్డును తారుచేయుట.	8,448	423
4.	ఇన్సూరెన్సు కంపెనీ కూడలిమండి రైల్వే రోడ్డు వరకుగల రామమోహన రోడ్డును తారుచేయుట	13,380	669
5.	సిడక్ రోడ్డుమండి జవ్వారుపేట కూడలివరకుగల జవ్వారుపేట రోడ్డును తారుచేయుట	3,302	165
6.	కంటోన్మెంటు రోడ్డునుండి హాస్పటల్‌వరకుగల రోడ్డును తారుచేయుట	8,702	435
7.	శక్తిగుడి వంతెనవరకు గల సైర్‌స్టేషను రోడ్డును తారుచేయుట	3,800	190
	తారు రోడ్లు—క్యాపిటల్.		
8.	ఇంగ్లీషుపాలెం రోడ్డుమండి సివిల్ ఇంజనీరింగుకాలేజి వరకు గల కలెక్టర్ ఆఫీసు రోడ్డును తారుచేయుట	4,436	222
9.	సివిల్ ఇంజనీరింగు కాలేజి నుండి పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు కూడలివరకు గల రోడ్డును తారు చేయుట	[illegible]342	317
10.	ఫోర్టు రోడ్డుమండి కంటోన్మెంటు రోడ్డువరకుగల పచారీకొట్ల రోడ్డును తారుచేయుట	2,316	116
11.	బ్రాహ్మణ అగ్రహారముమండి జిల్లాకోర్టువరకు గల రోడ్డును తారుచేయుట	3,140	157
	రెండవ తరగతి రోడ్లు,		
12.	రైల్వే ఫీడర్‌రోడ్డుమండి జిల్లా రిజిస్ట్రార్‌ఆఫీసు కూడలివరకు గల నోబుల్ రోడ్డును తిరిగి కంకరు వేయుట	[illegible]0,200	[illegible]10
13.	ఫోర్టు రోడ్డుమండి రైల్వే ఫీడర్ రోడ్డువరకు గల హాస్పటల్ రోడ్డును తిరిగి కంకరు చేయుట	6,900	345
14.	ఇనుగుదురు పోలీసు స్టేషను నుండి మునిసిపల్ సరిహద్దువరకుగల మెయిన్ రోడ్డును తిరిగి కంకరు చేయుట.	[illegible]7.200	[illegible]60
15.	రామమోహన రోడ్డు కూడలినుండి ఇనుగుదురు పోలీసు స్టేషనువరకు గల మెయిన్‌రోడ్డును తిరిగి కంకరు చేయుట	16,800	840
16.	ఈడేపల్లి రోడ్డునుండి బొమ్మలమేడరోడ్డుకూడలి వరకుగల రబ్బిన్‌డిపో రోడ్డును మెరకచేసి కంకరు చేయుట	2,300	11[illegible]
17.	భాస్కరపురము పఠశాలయు ఆవరణలో ప్రాథమిక పాఠశాలా భవనమును నిర్మించుట	2.550	128
18.	క్రొత్త మసీదునుండి ఫత్తుల్లాబాద వంతెనవరకుగల రోడ్డును మెరకచేసి, కంకరు చేయుట	2,770	140
19.	ఈడేపల్లి రోడ్డుమండి బొమ్మలమేడ రోడ్డువరకు గల బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడివీధిని మెరకచేసి, కంకరు చేయుట	2,400	120

(సం) యస్. యమ్. ముర్తుజా.
మునిసిపల్ కమీషనరు.

గరీబ్....

గడ్డికోసం పాలు అమ్మాలి



ఆవును పెంచడం తేలికకాదు — గడ్డికే చాలా ఖర్చు అవుతుంది

ఖర్చు అయ్యేమాట నిజమే — కానీ దాని కొకి మార్గాంతరం ఉన్నది

ఎట్లా — మన గడ్డి మనమే పెంచుకొనడమా?

కాదు కాదు — పాలు అమ్ముకొనడం:



చిట్టెలుకలపై అణు ధూళి ప్రభావం

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రయోగశాలలో పరిశీలన

హైదరాబాద్, సెప్టెంబరు 15—పరిమిత అణుశక్యత్తు మరియు యాజమాన్యాన్ని చిట్టెలుకలపై అణుధూళి ప్రభావాన్ని గురించి ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రయోగశాలలో పరిశీలన జరిపేందుకు ఒక ఏర్పాటు జరుగుతూ వుంది.

ఈ పరిశీలన కార్యక్రమాలు యుద్ధవిధిగా జరుగుటానికి ట్రీటన్‌నుండి అణుధూళిసేకరించి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి పంపుతున్నారు. ఈ విధంగా ఇంతవరకూ 44 సి. సె. లు ట్రీటన్‌నుండి వచ్చింది.

వీపుపట్టిపై అణుశక్తి ధూళి ప్రభావాన్ని గురించి అమెరికాలో 1 సంవత్సరంపాటు శ్రద్ధగా సాంద్రపరిచిన డాక్టర్ ఓ. యస్. రెడ్డి ప్రస్తుతం ఈ పరిశీలన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇటువంటి పరిశీలనలు బ్రిటన్, అమెరికా, రష్యాలలో కూడా జరుగుతున్నాయి. ఈ పరిశీలన ఫలితాలవల్ల అణుశక్తి ధూళిసోకిన భవిష్యత్తు జీవరాసుల భవితవ్యాన్ని గురించి కచ్చితంగా తెలుసుకోవచ్చు. ప్రస్తుతం ఈ అంశంపై హౌస్టు వారోనాదాలు మేలరిగి వున్నవి.

భారతదేశంలో ఇటువంటి పరిశీలనలు ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రం నిర్వహిస్తున్నారు. ఈ విధంగా ప్రపంచంలో నాలుగు కేంద్రాలలో మాత్రం పరిశీలన జరుగుతూ వుంది.

ఈ పరిశీలనకు సంబంధించిన ప్రాథమిక ప్రశ్నలూ ఇప్పుడే ముగిసినవి. ఈ పరిశీలన వల్ల పరంపర ప్రాంతాలకు ఎలాటి ఎష్టం వాటిల్లకుండా, శాస్త్రీయమైన కట్టుదిట్టాలు చేస్తున్నారు. ట్రీటన్‌నుండి వస్తున్న చిట్టెలుకలు ఎార్గుపద్ధంలో చనిపోతే వాటిని వీసు చేయ్యాలి వశ్వవిద్యాలయ నిపుణులు శ్రేష్ఠంగా యోచిస్తున్నారు. ఈ నిర్ణయం ఒక ప్రధాన ఏర్పాటుగా ఉన్న ఇంతవరకూ ఒక చిన్నెలుకకూడా చానిటం జరుగలేదు.

రాబోవు సంవత్సరంనుండి ఇటువంటి ప్రయోగాలలో ప్రత్యేక ఆకర్షణీయులతో ప్రత్యేక డిగ్రీ తరగతులను కూడా ఏర్పాటు చేస్తారు. పట్టభద్రులను మాత్రమే ఈ తరగతులలో ప్రవేశం వుంటుంది.

ప్రపంచంలో ఇటువంటి ప్రయోగాలు, పరిశీలనలు, శిక్షణ తరగతులు విశ్వ విద్యాలయ ప్రాంగణానికే పరిమితమై వుంటవి. తర్వాత కొద్ది కాలానికి విశ్వవిద్యాలయ అనుబంధసంస్థలకు కూడా విస్తరింపజేస్తారు. ఈ శాస్త్రంలో అమెరికాలోని ఆపర్ను కోర్సులు చాలా ఆమోదయోగ్యంగా వున్నది. కాబ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంతో ఏర్పాటు చేస్తున్న శిక్షణ పథకం కొన్ని విశిష్ట పద్ధతులపై ఆధారపడి వుంది. పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులలో చేరదలచుకున్న విద్యార్థి ప్రథమంలో పి. యు. సి. 3 సంవత్సరాల డిగ్రీ తరగతులలో అమెరికాపై జ్ఞానాన్ని సంపాదించుకోవలయు. ఇందుకు అవసరమైన సమాచారాన్ని, పాఠ్యగ్రంథ, శాస్త్రీయ నిఘంటువులను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి పంపేటందుకు అమెరికాలోని వారి విశ్వవిద్యాలయాలు తమ సమ్మతిని తెలియజేసినట్లుగా తెలుస్తూవుంది.

విశ్వవిద్యాలయ పారిశ్రామికవాడ

విశ్వవిద్యాలయాల ఆర్థిక సమస్యలు మండలి, కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ సహాయంతో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఒక పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయనున్నారు.

విశ్వ విద్యాలయ విద్యార్థులు శిక్షణతోపాటు ఉపాధ్యాయ కూడా చేయు వీలు కలిగి ఈ పారిశ్రామికవాడ మొట్టమొదట ఉపయోగపడుతుంది. ఈ పరిశీలనకు సంబంధించిన ఒక పరిశోధనశాలకై విశ్వ విద్యాలయ ప్రాంగణంలో 2 ఎకరాల స్థలాన్ని ప్రత్యేకించారు. ఈ భవనాలకై రూ. 1 లక్ష, యంత్రాలకై 2 లక్షలు ఇదివరకే మంజూరైనవి.

ప్రతి సెప్టెంబరు 1 వారంలో 19 మండి 22 గంటలలోగా ఏర్పరచబడ్డ ప్రవేశ పరీక్షలు నిర్వహించి రూ. 2 లక్షలు వేతనం కల్పిస్తారు. భవిష్యత్తులో ఈ పారిశ్రామిక వాడలో ఒక ఉష్ణత్త పరిశ్రమ అభివృద్ధి చేస్తారు. ప్రస్తుతంలో ఈ పథకం 40 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. రెండు షిఫ్టులలో పని నడుపబడుతుంది.

రష్యాచే కొత్త రాకెట్ ప్రయోగం

7500 మైళ్ళ దూరం వెళ్లినట్లు ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 15—వివిధ అంచెలలో ప్రేలుతూ, అతిశక్తివంతంగా 12,000 కిలోమీటర్ల దూరం (7500 మైళ్ళు) అతివేగంతో ప్రయాణించిన నవీనమైన రాకెట్‌ను సెప్టెంబరు 13 న రష్యా ప్రయోగించినట్లు టాస్ వార్తా సంస్థ నిన్న తెలిపింది. అసు కొన్న చోటికి ఒక్క కిలో మీటరు దూరంలో చిపరి అంచె అందుకొన్నట్లు టాస్ తెలిపింది.

ఎపిఫిక్ మహాసముద్ర మధ్యభాగంలో అనుకొన్న నిమయానికి పడ్డిన్న ప్రదేశానికి ఈ రాకెట్ చేరినట్లు టాస్ వెల్లడించింది. నివరిదశలో రాకెట్ వాహనశకం సెకనుకు 'లక్ష్మా' ఒక కిలోమీటరు దూరం లోపలే ఉండేటట్లు అంచెలు మూరుమార్లు రాకెట్ విభాగం రోదసినుండి తిరిగి భూమి గాలిలో ప్రవేశిస్తూ మంచిరోజు గాలిలో కలిసిపోయిందని టాస్ తెలిపింది.

రోదసీ నౌకలను పంపే, ఏపిఫి అంచెల రాకెట్లను ఇదే ప్రాంతంలోకి రష్యా ఇంకా ప్రేలుస్తుందని టాస్ తెలిపింది.

రోదసీనౌకలను పంపే, వివిధ అంచెల రాకెట్ ఇదేప్రాంతంలోకి రష్యా ఇంకా ప్రేలుస్తూ రాకెట్ ప్రయోగసుస్థిరత్వం సెప్టెంబరు 10 నే రష్యా తెలుపుతూ శతబ్దపు సోవియట్ సముద్రప్రాంతంలో ఫలానాచోటా ప్రాంతాలలో సెప్టెంబరు 13 మండి తుది పర్యవని వెల్లడించారు.

ఇట్టి రాకెట్లను మునుపు చిపరిసారి రష్యా గత పంవత్సరం జూలైలో 8000 మైళ్ల దూరం వెళ్లినవాటిని ప్రయోగించింది.

నిరాయుధీకరణ సంప్రదింపులు

పునః ప్రారంభానికై అమెరికా రాష్ట్రాల మధ్య చర్చలు

న్యూయార్క్, సెప్టెంబరు 15—నిరాయుధీకరణ విషయంలో ప్రస్తుతము పర్చుకొనియున్న స్తంభనను ఎత్తి వేయడానికి ప్రారంభించడానికి అనువైన మార్గాలు వెదకటంలో రష్యన్, అమెరికన్ సంధాన కర్తలు నిన్న తిరిగి చర్చలు సాగించి కలసుకున్నారు.

తిరిగి ఉభయ పక్షాలు మొదటి కలుసుకొనేది ప్రకటన ఏమీ వెలువరించలేదు.

మరొక అణ్వస్త్ర పాటవ పరీక్ష

ప్రపంచంలో రష్యాచే తిరిగి నిస్సు ప్రయోగం

వాతావరణంలో రేడియో ధార్మికశక్తి పెరుగుదల

వాషింగ్టన్, సెప్టెంబరు 15—సోవియట్ ప్రభుత్వం నిస్సు ఉదయాత్పూర్వమే తిరిగి మరొక అణ్వస్త్ర పాటవపరీక్షను చేస్తూ భారీ అణ్వస్త్రాన్ని (ఏన్నో మెగాటన్నుల శ్రేణిలో దానిని) సోవియట్ ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రేల్చినట్లు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది.

స్వీడన్ మధ్య ప్రాంతాల వాతావరణంలో 10,000 మాటున్న ఎత్తున రేడియో ధార్మికశక్తిలో బలా సెంపులు కస్పించి నట్లు నిపుణుల ద్వారా నేకరించిన నారాంశాలలో తెల్లయ్యిందని స్టాక్‌హోం రేడియో పిటిక్కు కేంద్రం, రక్షణ పరిశోధకశాఖలు ప్రకటించాయి. భూమి తిలాసిమ్మాత్రం స్పృశించి మీంత నష్టజరగలేదట.

డెన్మార్క్, నిమాలు వాతావరణంలోనూ, వాని పీటలోనూ కూడా రేడియో ధార్మికశక్తి స్పర్శ అందిందనీ, 1959 లో పెరిగిన మొత్తంతో ఇప్పటికే ఎదింతలు పెరుగుటలు కనబడుతుండనీ, బూరా రష్యా ప్రయోగాల పల్లనే కానవచ్చునని తెలుపుతున్నారు.

లండన్ వాతావరణంలో మృత్యుధూళి, రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలు ప్రారంభించిన దాదాగా, సాధారణ మోతు రెట్టు పెరిగినదనీ, కానీ, ఇంకా ప్రజల ఆరోగ్యానికి భంగం కల్గించే ప్రమాదానికి రాలేదని అనుకొంటున్నారనీ లండన్‌లో ప్రకటించారు. లండన్ కాంట్ కౌన్సిల్ సాగించిన పరీక్షలలో అంతకుముందు ఒకటి రెండు నెలలలో ఉన్న మృత్యు ధూళి ప్రమాణం అయిదు యూనిట్లకు పెరిగినదని తెలిపారు. ఈ రేడియో ధార్మిక ధూళి, మోరు యానిట్లకు పెరిగితే ప్రజలకు ప్రమాదకరం కాగలదు.

జపాన్-సోవియట్ సంఘంలో కలత

రష్యా ప్రారంభించిన అణ్వస్త్రపాటవ పరీక్షలు జపాన్ ప్రజల దద్దరిల్లచేయటంతో రష్యా—జపాన్ (సోవియట్) సంఘం విచ్ఛేదమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. సంఘ కార్యదర్శిమండలి (ఎక్కువమంది కమ్యూనిస్టులు) రష్యా పాటవ పరీక్షలను ఆనోదించటంతో సంఘ అధ్యక్షుడు, తదితర సభ్యులూ తమ అభ్యంతరాన్ని వెలువరించారు. సంఘ 'ఉపాధ్యక్షుడు, టోకియో స్వతంత్రాలయ అధ్యక్షుడు నిజమేమో సంఘానికి తన రాజీనామా యిచ్చారు. ఉత్సాహ సభ్యులు, అధ్యక్షుడూ కూడా మూక మొత్తంగా రాజీనామాలు విరుస్తుపెట్టునని భావిస్తున్నారు.

మాస్కో లండన్‌కు నెహ్రూ లేఖ

బెల్గ్రేడ్ మాస్కో పర్యటన ఫలితాల వివరణ

లండన్, సెప్టెంబరు 15—బెల్గ్రేడ్‌లో తటస్థదేశాల సమావేశ విశేషాలను, క్రుశ్చేవ్‌తో తమ సంభాషణలు, పర్యటన అనుభవాలు, అభిప్రాయాలు వివరిస్తూ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిగతంగా ప్రధాని లేబర్ నాయకుడు హ్యూ గైట్‌స్కెల్‌కు ఒకటి నిన్న బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు చేరేటట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తోంది.

బ్రెస్ట్ సమస్యపై, విస్తృతమైన సమాచారాలు ఏవీ ప్రధాని నెహ్రూ చేయలేదని, సామ్రాజ్యంలో క్రుశ్చేవ్‌లో తన సంభాషణల వివరాలను తెలిపారనీ తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు మరొక ఇంజనీరింగ్ కళాశాల

3 వ ప్రణాళికక్రింద రు. 526 లక్షలు ఖర్చుతో స్థాపనకు పథకం

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేకరి)

వాల్తేరుబాబు, సెప్టెంబరు 15—మూడో ప్రణాళిక క్రింద ఆంధ్రప్రదేశ్‌కో మరొక ఇంజనీరింగు కళాశాల నెలకొల్పుతారని అధికార వర్గాలంతా తెలుస్తున్నది.

అంతేగాక 6 పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రాలను కూడా నెలకొల్పుతారు. ఈ ఏడాది వ్యవసాయంతో స్థాపించిన బాలికల పాలిటెక్నిక్ కేంద్రం గాక రాష్ట్రంలో మరో 3 పాలిటెక్నిక్ సంస్థలు, 4 జూనియర్ సాంకేతిక పాఠశాలలు కూడా ప్రారంభిస్తారు.

మూడో ప్రణాళిక క్రింద వైద్య కొత్త సంస్థలకోసం రు. 520 లక్షలు ఖర్చు అంచనా వేశారు. ఇందులో రు. 92.25 లక్షలు ఇంజనీరింగ్ కళాశాలకు, రు. 24.71 లక్షలు బాలికల పాలిటెక్నిక్ సంస్థలకు, రు. 48.50 లక్షలు జూనియర్ సాంకేతిక పాఠశాలలకు, రు. 33.75 లక్షలు బాలబాలికలకోసం ఉద్దేశించిన ఇతర పారిశ్రామిక పాంకేతిక పాఠశాలకు రు. 215 లక్షలు పారిశ్రామిక శిక్షణ కేంద్రాలకు ఖర్చు చేస్తారు.

రష్యాలో ఇరాన్ సైనికోద్యోగి

రాజకీయాశ్రయంకోసం విజ్ఞప్తి

మాస్కో, సెప్టెంబరు 15—ఇరాన్ సైన్యానికి చెందిన మేజర్ ధ్విలాల్‌మోర్జాబీ, రష్యా ప్రభుత్వాన్ని రాజకీయాశ్రయం వేడారు. నేడు రష్యా వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

ఇటీలు అమెరికాలో పర్యటించి వచ్చిన మేజర్ ధిలాల్, తాను రష్యా ప్రభుత్వాన్ని రాజకీయాశ్రయం వేసిన మాట వాస్తవమేనని, ఏ ఖాయులబట్టా, అమెరికా ప్రభుత్వాధికారులు ఇరానును తమ ఎలసు ప్రాంతంగా భావిస్తున్నారనీ, మధ్య ప్రాచ్యంలో ఇరాన్‌ను తను ముఖ్యకీలక ప్రాంతంగా చేసుకోవాలని కూడా వారు పంచిస్తున్నారనీ, అందువల్లనే తను రష్యాను రాజకీయాశ్రయం వేడుతున్నట్లు ఏపీ అన్నారు. తను ఈ చర్య తన స్వార్థానికి సంబంధించినది కాదనీ, ఇరాన్ శ్రేయస్సును చెప్పారు.

రష్యా విదేశాలన్నా మధ్యవర్తిగా కూటమి సంచారించు ప్రకటనలు తను ఈ పర్యటనికి సహాయపడాలని కూడా అన్నారు.

మంత్రివర్గ నిర్మాణంలో నూతన విధానం

జెరూసలేం, సెప్టెంబరు 14—ఇజ్రేల్ అధ్యక్షుడు శ్రీ ఇజాక్ బెన్—జ్వి నేడు శ్రీ లెవి ఎష్కోల్‌కు ఇజ్రేల్ నూతన మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను అప్పజెప్పారు.

ప్రస్తుతం 66 సంవత్సరాల వయస్సులో ఉన్న శ్రీ లెవిఎష్కోల్‌కు మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను అప్పజెప్పావీ, ఆ మంత్రివర్గానికి శ్రీ ఫెనిడ్ బెన్ గురియన్ ప్రధానిగా ఉండాలపి ఇవ్వలోని ఏపాయ్ కార్మికపక్షం ఎకపాదించింది.

శ్రీ ఎష్కోల్ నిపుణతో ఇజ్రేల్ అర్థిక మంత్రిగా పనిచేశారు.

అయూబ్ ఖాన్ పట్ల నేపాల్ రాజు మక్కువ

కరాచీ, సెప్టెంబరు 13—పాకిస్తాన్ పర్యటను సందర్భంగా నేపాల్ రాజ మహేంద్ర, రాణీ రత్న నేడు లాహోర్‌కు వెళ్లారు. రాజ వెంబడి నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ తులసిగిరి కూడా ఉన్నారు.

రాజదంపతుల గౌరవార్థం కరాచీలోని నేపాల్ రాయబారి ఏర్పాటు చేసిన సన్మానానికి భారతీయ ఎలికా విశేషులను ఆహ్వానించ లేదు. ఈ సన్మానంలో నేపాల్ రాజు పాల్గొనడంతో పాకిస్తాన్‌లో తన పర్యటన ఆహ్లాదకరంగా ఉన్నదని చెప్పారు.

పాకిస్తాన్ అధ్యక్షుడి ఏట్ల తనకు మక్కువ కలిగేటట్లు అయూబ్‌తో తన సంభాషణలు చాల ముచ్చటగా జరిగినవని కూడా నేపాల్ రాజు చెప్పారని తెలుస్తున్నది.

అయూబ్‌ఖాన్ కూడా నేపాల్ రాజుతో తన సంభాషణలు సంతృప్తి కలిగించినట్లు చెప్పారు.

వాషింగ్టన్, సెప్టెంబరు 13—వాషింగ్టన్‌లో భారత రాయబారిగా మాతనంగా నియమితుడైన శ్రీ బి. కె. నెహ్రూ నేడు తన అభిజ్ఞ పత్రాల సమానాలను అమెరికా ప్రభుత్వ కార్యదర్శి శ్రీ డీన్ రస్క్‌కు అందించారు. కొద్ది లోజులలో ప్రభుత్వ భవనంలో వీరు అధ్యక్షుడు కెన్నెడీని కలుసుకోవున్నారు.



ASP/ABP-38
అమూల్ పాల ఆహారములో
ఏడు విటమినులు ఉన్నవి
Amul
మీ బిడ్డకొక ప్రత్యేకతవుంది ఆలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును
దేహమంతా, రోజంతా తాజా రసము పొందుటకు వర్షుపతె మెత్తనిది. మృదువైనది. సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు తేలికైన సువాసనగంధము కుటికురా టాల్కం కొడరు కానుకోండి.
కుటికురా
సౌమ్యమైన ఔషధములుగల టాల్కం పౌడరు

Rabil (Regd.) TOOTH POWDER
రబిల్ పండ్ల పొడి
పయోరియా మొదలగు వ్యాధులు రాకుండా కాపాడి దంతములు తళతళ మెరయునట్లు చేయును.
ధర 10nP. కొత్త ధర 20 nP.

మీ దుస్తులను దెమటనుండి కాపాడును
పనామా బనియన్లు
పనామా హోసైరీస్, తిరుప్పూరు



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

"ANDHRA PRABHA, VIJAYAWADA"

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 ★ సంచిక: 254 ★ విజయవాడ 16-9-1961 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఒక నెలకు	2—40	2—65
3 నెలకు	7—00	7—90
6 నెలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

పిల్లలకు ప్రత్యేకంగా టెలిఫోన్ సౌకర్యం

న్యూయార్క్, సెప్టెంబరు 14:— అమెరికాలోని వేలమంది తల్లిదండ్రులు పది పందొమ్మిదేండ్ల మధ్యనున్న వారిపిల్లలు విరివిగా టెలిఫోన్ వాడడంవల్ల విసుగెత్తి, ఇప్పుడు పిల్లలకు ప్రత్యేకంగా టెలిఫోన్ సౌకర్యం ఏర్పరచడంతో డబ్బుఖర్చు తగ్గి సుఖపడుతున్నారు. టెలిఫోన్‌దర్శిని గ్రంథాల్లో మామూలు పేరు, విలాసం, నంబరూ ఉంటవి. కాని పిల్లలకు ప్రత్యేకసంఖ్య వ్రాయబడి ఉంటుంది. పిలుపులకయ్యే ఖర్చుకాక పెద్దవారికయ్యే ధరలో పిల్లవాళ్లకు నగంరేటుమాత్రమే వసూలుచేస్తారు. ఇదే కొత్తసౌకర్యం.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణకు మరొక అంతరాయం

ఈసారి ప్రేలుడు పదార్థాల కొరత ఏర్పడినందుకు ప్రాజెక్టు కంట్రోలు బోర్డు ఆందోళన

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతనుకూడా నాగార్జునసాగర్ అధికారికి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 15:—

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తిరిగి మరొక అంతరాయం ఏర్పడింది. సిమెంటు సరఫరా సమస్య ఎలాగో పరిష్కారమయినదని సంతృప్తి పడుతున్న సమయంలో ఇప్పుడు ప్రేలుడు పదార్థాల కొరత ఏర్పడి, ప్రాజెక్టు పనికి అంతరాయాన్ని కలిగిస్తున్నది.

ప్రాజెక్టు పనిని నిరాటంకంగా కొనసాగించడానికి అవసరమైన ప్రేలుడు పదార్థాలను సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కంట్రోలు బోర్డు నిశ్చయించింది.

నిన్ననే కంట్రోలు బోర్డు సమావేశం జరిగింది.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యనిర్వాహణాధికారికి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నేడు నిశ్చయించింది. ఇంతవరకు శ్రీశైలం ప్రాజెక్టు కార్యక్రమాలను విద్యుచ్ఛక్తి పథకాలకు సంబంధించిన చీఫ్ ఇంజనీరు చూసేవారు. పోచంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన కార్యక్రమాలు ఇరిగేషన్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజమాయిషీ క్రింద వుండేవి.

... రాళ్లను పగులగొట్టడానికి యీ ప్రేలుడు పదార్థాలను ఉపయోగిస్తారు. ప్రస్తుతం బీహారులోని గోమియా వద్ద గల ఫ్యాక్టరీనుండి దేశంలోని అన్ని ప్రాంతాలకు ప్రేలుడు పదార్థాలు సరఫరా జరుగుతున్నది. దేశంలోవున్న ఫ్యాక్టరీ యిదొక్కటే.

ప్రభుత్వ రంగంలో నూతనంగా ఏర్పడిన మూడు ఉక్కు ఫ్యాక్టరీలకు ప్రేలుడు పదార్థాల అవసరం వుంది. ఉత్తర సరిహద్దులలో, కొండ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకొన్నందున కూడా ప్రేలుడు పదార్థాల ఆవశ్యకత ఏర్పడింది. అందుకే యీ ప్రేలుడు పదార్థాల కొరత కూడా కలిగింది.

గత రెండు నెలలనుండి కూడా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అవసరమైన ప్రేలుడు ...

... నికి కంట్రోలు బోర్డు కార్యాలయాన్ని తరలించే అవకాశం లేదు. ఒకప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోనే కంట్రోలు బోర్డు కార్యాలయం వుండాలని ప్రభుత్వం భావించింది. కంట్రోలు బోర్డు కార్యాలయం ప్రాజెక్టు ప్రాంతంలో నెలకొల్పిన పక్షంలో ఆయకట్టు అభివృద్ధికి ప్రాజెక్టు పనులను దగ్గరే వుండి పర్యవేక్షించడానికి వీలుండగలదని ప్రభుత్వం అభిప్రాయపడింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రతినెల 20 ...

(మిగతా 3 వ పేజీలో)

డాక్టర్ విశ్వేశ్వరయ్య 101వ జన్మదినోత్సవం

బెంగుళూరు, సెప్టెంబరు 15:— ...

... నేటి ఉదయం డాక్టర్ విశ్వేశ్వరయ్యను సందర్శించారు.

దేశానికీ, మైసూరు రాష్ట్రానికీ డాక్టర్ విశ్వేశ్వరయ్య గొప్ప సేవ చేశారని ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి ప్రశంసించారు.

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 101వ జన్మదినోత్సవ సందర్భంలో నేడు యిక్కడ పలువురు ప్రముఖులు ఆయనకు జోహార్లు సమర్పించారు. మైసూరు గవర్నరు సభకు అధ్యక్షత వహించారు. 'శ్రీ విశ్వేశ్వరయ్య సర్వతోముఖ ప్రతిభాశాలి, కర్మయోగి' అని ప్రశంసించారు.

నైరోబీ ఊరేగింపులో శ్రీ జోమో కెన్యాటా - భారతీయ బజారువెంట గొనిపోబడుతున్న దృశ్యం ఆయన ప్రక్కన టాంగనీకా ప్రధాని శ్రీ జూలియస్ నైరేరీ వున్నారు

అంబాలాలో మంజీసాహిబ్ గురుద్వారాపై పోలీసుల దాడి

జిల్లా అకాలీదళ ఉపాధ్యక్షునితో సహా కొందరిని అరెస్టుచేసినట్టు వార్త

అంబాలా, సెప్టెంబరు 15:—

పోలీసులు నేడిక్కడ స్థానిక మంజీసాహిబ్ గురుద్వారాలోకి బలవంతంగా ప్రవేశించి అక్కడ దాక్కొనిఉన్న కొందరు అకాలీలను అరెస్టు చేశారు.

నేరస్థుడుగా ఇటీవల ప్రకటించబడిన అంబాలాజిల్లా అకాలీదళం ఉపాధ్యక్షుడు సంత్ జగత్‌సింగ్ నిర్మల్ కూడ ఉన్నాడు.

అంబాలా నగరంలో గ్రాండ్‌ట్రంక్‌రోడ్డుపై గల గురుద్వారాచుట్టూ నేడు పెద్ద పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు.

పోలీసులు గురుద్వారాలో కొన్ని రికార్డులను పరిశీలిస్తూ, కొందరు అనుమానితులను పట్టుకొంటూ మొత్తం అరగంటసేపు గురుద్వారాలో ఉన్నారు.

సుమారు 20 మందిని పోలీసులు స్వాధీనంలోకి తీసికొని పోలీస్ వ్యాన్‌లలో తీసికొని వెళ్లినట్లు తెలుస్తున్నది.

పోలీసులు కొన్ని కాగితాలను కూడ తీసికొని వెళ్లారని గురుద్వారా ప్రబంధక సంఘం అధ్యక్షుడు చెప్పారు.

గురుద్వారాపై పోలీసులు దాడిజరిపిన వార్త తెలియగానే సరఫాబజార్‌లోని కొన్ని దుకాణాలు మూసివేశారు.

పోలీసుల చర్యకు నిరసనగా కొందరు సిక్కు స్త్రీలు, బాలికలు పట్టణంలోని ప్రధాన వీధు... సేపు వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన కారణంగా దాదాపు 15 మంది స్త్రీలను పోలీసులు అరెస్టు చేశారు.

అంతకుముందు ప్రదర్శనదార్లు జిల్లా కాంగ్రెస్‌కమిటీ కార్యాలయంపై రాళ్లురువ్వారు. నెహ్రూ, కైరాన్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

గురుద్వార్ నుంచి వచ్చిన నేరస్థులతో కలుపుకొని ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేశామని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మదన్ గోపాల్‌సింగ్ పి. టి. ఐ విలేఖరికి తెలియజేశారు. అరెస్టు చేసిన వారిలో ఒకరివద్ద రెండు దొంగసారా సీసాలు స్వాధీనం చేసుకున్నామని కూడా శ్రీ మదన్ గోపాల్‌సింగ్ తెలియజేశారు.

గురుద్వారపైన పోలీసులు ఆకస్మిక దాడి జరిపారు. జగత్‌సింగ్ నిర్మల మొదలగు ...

(మిగతా 6 వ పేజీలో)

రష్యాచే అనేక అంచెల రాకెట్ ప్రయోగం

మధ్య పసిఫిక్ ప్రాంతంలో విజయవంతంగా జరిగినట్లు ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 15:—

అణ్వస్త్రాలను ముక్కున కరచుకొని అంచెలవారీగా ప్రయాణం చేయగల రాకెట్‌ను ఒకదానిని రష్యా మధ్యపసిఫిక్‌లో మొన్నను ప్రయోగించినదనీ, పూర్వం ప్రయోగించినవాటికంటె ఈ రాకెట్ శక్తిమంతమయినదనీ టాస్ వార్తాసంస్థ ఇవాళ ప్రకటించింది.

ఈ రాకెట్ 12 వేల కిలోమీటర్లు (సుమారు 7,500 మైళ్లు) పైగా ప్రయాణం చేసిందని కూడా ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

చివరి అంచెలో ప్రయాణంచేసే ఈ రాకెట్ విభాగం పూర్వ నిర్ణీతస్థానానికి ఒకకిలోమీటర్ లోపలే పడిందనికూడా టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

పసిఫిక్ మహాసముద్రంలో రష్యారాకెట్ పరీక్షలు నిన్నను ప్రారంభమైనాయి.

న్యూయార్క్, సెప్టెంబరు 15:—

శ్రీ కృశ్చేవ్‌తో స్వయంగా సంభాషణలు జరపడానికిగాను తన విదేశాంగమంత్రిని మాస్కో పంపుతున్నానని ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్నో నిన్న నిక్కడ తెలియజేశారు. "శాంతి స్థాపనపట్ల గల సమష్టి బాధ్యతను గురించి చర్చించే నిమిత్తం" ఆయనను పంపడం జరుగుతున్నదని కూడా సుకర్నో అన్నారు.

నర్మదలో పడవ మునిగి 39 మంది మరణం

ఇండోర్, సెప్టెంబర్ 15:—

హోషంగాబాద్ జిల్లాలోని సియోని తాహశీల్‌లో గల నీమవార్ గ్రామానికి 7340 మైళ్ళ ఎగువన నర్మదానదిలో 40 మంది ప్రయాణీకులను తీసికొనిపోతున్న ఒక ఫెర్రీ మునిగి కనీసం 39 మంది మరణించి ఉంటారని నేడు ఇక్కడకు చేరిన వార్త తెలుపుతున్నది.

రాయలసీమలో బావుల త్రవ్వకానికి సబ్సిడీ

రు. 31 లక్షల మంజూరుకు రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 15:—

రాయలసీమలోని కరువుప్రాంతాలలో బావుల త్రవ్వకం నిమిత్తం 31 లక్షల రూపాయల ధనాన్ని సబ్సిడీగా మంజూరు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు ఒక అధికార ప్రతినిధి నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

రాయలసీమలో కరువు పరిస్థితులను గురించి ఈ భవనం ... దాదాపు 400 ఎకరాల ... ఇటీవల వార్తలేమీ లేవనికూడా ఆయన అన్నారు. రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ యం. టి. రావు ఇటీవల అనంతపురం జిల్లాలోని కొన్ని కరువు ప్రాంతాలలో పర్యటించివచ్చారనీ, ఆయన నివేదిక ఇంకా ప్రభుత్వానికి అందలేదనీ, అధికార ప్రతినిధి తెలిపారు.

హైదరాబాద్ ఫ్లయింగ్ క్లబ్‌కు ఈ ఆర్థిక సంవత్సరంలోనూ, వచ్చే ఆర్థికసంవత్సరంలోనూ 50,000 రూపాయల గ్రాంటును రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది. ఈ గ్రాంటు ఒకేదఫాఇచ్చేది. ఇదికాక, సాలీనా 40,000 రూపాయల గ్రాంటును 5 సంవత్సరాలపాటు ఇవ్వ...

... స్థలం సైనిక పాఠశాలకు కావలసి ఉంటుంది. సైనిక కళాశాల, శిక్షణ తరగతులకు ఈ భవనం సరిపోతుంది. కాని హాస్టలు, సిబ్బందికి గృహాలు మొదలగు అదనపు భవనాలు నిర్మించవలసి ఉంది. 1962 అక్టోబరు నుంచి పాఠశాల పని చేస్తుంది. ముందుగా 200 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. క్రమేపీ ఈ సంఖ్య 500 లకు పెరుగుతుంది. 25 శాతానికి తక్కువకుండా ఈ పాఠశాలలో ఇతరరాష్ట్రాలనుండివచ్చే విద్యార్థులకు స్థానాలు కేటాయిస్తారు.

కోరుకొండలో సైనిక పాఠశాల

భవన అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వంచే రు. 26 లక్షల మంజూరు

హోం మంత్రితో పాటియాలా మహారాజు చర్చ

బెర్లిన్‌పై చర్చలకు రష్యా అమెరికాల సంసిద్ధత

వచ్చేవారంలో రస్కు, గ్రోమికోల మధ్య సమావేశానికి మాస్కో సమ్మతి

వాషింగ్టన్, సెప్టెంబర్ 14:—

బెర్లిన్ సమస్యపై రాయబారాలు జరపడంపట్ల ప్రెసిడెంట్ కెన్నెడీ, సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ లిరువురుకూడా నిన్న తమ సుముఖత్వాన్ని వెలిబుచ్చారు. అమెరికన్, సోవియెట్ విదేశాంగ మంత్రులు ఈ విషయంలో తీవ్రమైన చర్చలు సాగించాలని ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రతిపాదించారు.

(మిగతా 2 వ పేజీలో)



తారాసింగ్ పరిస్థితి

అకాలీదళ ప్రతినిధి ప్రకటన



దక్షిణ రైల్వే

కేటరింగ్ డిపార్టుమెంటు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

Manager, Shri Mahatma Sidh Baba Ashram, P. O. Chitrakot, U.P.

ఏజంట్లు కావలెను

NATHAN & Co., Tiruchirapalli-3.

కావలెను

MORISON WATCH Co. 232, D. Naoroji Road, Fort, BOMBAY-1.

ప్రకటనలు

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం, విజయవాడ

27—9—61 నుండి 30—9—61 వరకు

బహిరంగ వేలం

కేంద్ర గ్రంథాలయం

శతు వరుల సంఖ్య

1961 ఆగష్టు నెలలో కేంద్ర గ్రంథాలయమునకు 30,439 మంది వచ్చారు. వారు 13,593 గ్రంథాలను చదివారు. 2,643. వారు 2,685 గ్రంథాలను తీసుకున్నారు.

శ్రీ ప్లవ నామ సంవత్సర భాద్రపద శుద్ధ షష్ఠి

1961 సెప్టెంబరు 16, శనివారం

ఆంధ్రపత్రిక

1961 సెప్టెంబరు 16, శనివారం

షోంబీ పలాయనం

కటాంగా ప్రెసిడెంట్ షోంబీ పలాయనం చిత్రగించారు. ...

బెర్లిన్‌పై చర్చలకు....

(1 వ పేజీ తరువాయి)

విదేశాంగమంత్రుల సమావేశం

పశ్చిమ బెర్లిన్‌పై రాజీపథకం

విదేశాంగమంత్రులు సూచించవచ్చునట

నెహ్రూ సూచనలకు నిరీక్షణ

హంగరీ ప్రధాని మ్యూనిక్ బర్తరఫ్

ఆయన స్థానంలో జానోస్ కాదర్ నియామకం

సంద్రీ ఎరువుల ప్యాక్టరీలో ఉత్పత్తి

బాగా హెచ్చినదని కార్పొరేషన్ ప్రకటన

గ్రంథావిష్కరణ

హైద్రాబాద్‌వద్ద విమాన దళ శిక్షణ కళాశాల

రు. 15 కోట్లతో 11 వేల ఎకరాల విస్తీర్ణంలో స్థాపన కానున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 14:— వైమానికదళం శిక్షణ కళాశాల ఒకదానిని రు. 15 కోట్ల అంచనా ఖర్చుతో హైదరాబాద్‌కు 20 మైళ్ళలోగల దుండిగల్‌వద్ద ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

త్వరలో ఇండొనీసియాలో కెన్నెడీ పర్యటన

వాషింగ్టన్, సెప్టెంబరు 15:—

మార్కిలెన్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ లేఖ

లండన్, సెప్టెంబరు 14:—

శ్రీలంక 15% సేల్సు

పి. ఎస్. సెంక్

శాసన సప్రభుత్వాంధ్ర విజ్ఞప్తి

కొత్తగా 151 పారిశ్రామిక శిక్షణ సంస్థలు

—రాగల మూడేళ్లలో ఏర్పాటు

ఢిల్లీ, సెప్టెంబరు 14:— కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖలోని క్రాఫ్ట్సుమన్ శిక్షణ కార్యక్రమం క్రింద ఇప్పటినుంచి మూడు సంవత్సరాలలోగా దేశం లోని వివిధభాగాలలో 151 పారిశ్రామిక శిక్షణ సంస్థలు అదనంగా ప్రారంభింపబడగలవని తెలుస్తున్నది.

ఆటా పాటా

మేడ నాదికొంటం బాబూ!....

మనిషిరిపద్య విశామే ఏమిటండీ...

గేదె అన్నత్వార గేదే నాది అన్నత్వార నాదే



మనిషిరిపద్య విశామే ఏమిటండీ....

—రావూరు

మురుగు సొరంగాలు

ఉద్యోగులప్రావిడెంటు పండు చట్టంకేసు

హైకోర్టులో 'రిట్' అనుమోదం

హైదరాబాద్, సెప్టెంబరు 13:— 1952 లోని 1, (2)

సమితి ప్రతినిధితో చర్చకు షోంబీ కోరిక

ఇప్పటికి కాటంగాలోని పెక్కు ప్రాంతాలలో తీవ్రపోరాటం

రాజధాని వీధులలో ముమ్మరమైన పోరు ఫలితంగా కల్లోలిత పరిస్థితి

డిల్లీ, సెప్టెంబరు 15 :— మిత్రరాజ్యసమితి బలాలతో రెండురోజులుగా కాటంగా సైన్యాలు పోరాటంసాగించిన పిదప కాటంగా ప్రెసిడెంట్ శ్రీ మోయిసే షోంబీ ఎలిజబెత్‌విల్లీలోని సమితి ప్రధానప్రతినిధి డాక్టర్ కోనార్ ఓబ్రియన్‌ను కలుసుకొనే అభిలాషనువ్యక్తపరిచినట్లు సమితి సైన్యాధికారులు ఎలిజబెత్‌విల్లీ రేడియోలో ప్రకటించారు.

శ్రీ షోంబీకి, సమితి సైన్యాధికారులకు మధ్య సంప్రతింపుల ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఎలిజబెత్‌విల్లీ రేడియోను ఉదహరిస్తూ ఆలిండియా రేడియో నేడు ప్రకటించింది.

కాటంగాలోని పెక్కుప్రాంతాలలో ఇప్పటికీ సమితిబలాలకు, షోంబీ సైన్యాలకుమధ్య భీషణపోరాటం సాగుతూవుంది.

ఎలిజబెత్‌విల్లీ నగరంలో పరిస్థితికూడా మహాకల్లోలంగావుంది.

దీనికి ముందు ఎలిజబెత్‌విల్లీకి 70 మైళ్ల దూరంలోని జడత్‌విల్లీదగ్గర తను ప్రాణరక్షణకై హోరాహోరీగా పోరుతున్న సమితి ఐరిష్ సైన్యాలపై యుద్ధం చెయ్యడంకోసం వెయ్యిమంది ఆటవికజాతులయోధులకు అయికే జాతి నాయకుడు ఉత్తరువు చేశాడు.

కాటంగా బలాలు ఐరిష్ పటాలాన్ని చుట్టిముట్టి మోర్టారు కాల్పులను తీవ్రంచేశాయి.

ఐరిష్‌బలాలు తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఒక పేరాషూట్ పటాలాన్ని తమకు సహాయంగా పంపమని విజ్ఞాపన చేశాయి.

ఎలిజబెత్‌విల్లీలో ఉభయపక్షాలు నిన్న మహాభీషణంగా పోరాడాయి. ఎవరి పక్షం సైనికులు కదిలినట్లు కనిపించినా మరోపక్షం సైనికులు కాల్పులు జరుపుతూ వచ్చారు.

ఉభయపక్షాల సైనికులు నూరుమందిఅయినా మరణించివుండా లనుకొంటున్నారు.

రాజధాని వీధులలో ముమ్మరంగా సాగుతున్న పోరాటానికి సమితిఅధికారులు హుటాహుటిగా విమానాలలో అదనపుబలాలను రప్పించసాగారు.

30 నుంచి 40 మందివరకు యూరోపియనులు కాటంగా సైనికులతో కలిసి పోరాటంలో పాల్గొన్నారు.

ఎలిజబెత్‌విల్లీ పోస్టుఆఫీసులోను, దగ్గరలోనేవున్న రెడ్‌క్రాస్ ఆసుపత్రిని తమ స్థావరంగా చేసుకున్న భారతీయ సైనికులు ప్రాణాలకు తెగించి యుద్ధం చేస్తున్నారు.

సమితిబలాలు కాటంగాజెండార్మరీ సాయుధ కవచశకటదళాలతో ముట్టడి జరిపినమీదట రేడియోకేంద్రాన్ని ఖాళీచేశాయి.

కాటంగీస్ అదనపు బలాలు, ఆటవికయోధులు, వాలంటీర్లు ఎలిజబెత్‌విల్లీకి ఆదేవనిగా వచ్చిపడుతువ్నారని కాటంగా ప్రభుత్వ వర్గాలవారు పేర్కొన్నారు.

సమితి ఉద్యోగులు ఎలిజబెత్‌విల్లీ శివార్లలోని తమ సైనిక శిబిరంలో వుంటున్నారు.

ఇంతవరకు ఎక్కడో దాగొనివున్నా డనుకొంటున్న శ్రీ షోంబీ పేర పత్రికలకు యివ్వబడిన ప్రకటన శ్రీ షోంబీ, ఆయన ప్రభుత్వం పారిపోదలచుకొనలేదనీ తుదిసైనికునివరకు పోరాడుతారనీ పేర్కొన్నది.

పోస్టుఆఫీసులో తిష్ఠవేసుకొనివున్న భారతీయ సైనికులు రెండు రెడ్‌క్రాస్ అంబ్యులెన్స్ శకటాలపై కాల్పులు జరిపారని రాయిటర్ విలేఖరి పేర్కొన్నాడు. నగరంలోని టెలిఫోన్ సౌకర్యాలు విచ్ఛేదించబడినందున సమితి ప్రధాన కార్యాలయంతోసంభాషించేఅవకాశంలేకపోయింది.

తన ప్రభుత్వాన్ని, తనను సమర్థించవలసినదిగా శ్రీ షోంబీ ప్రజలకు విజ్ఞాపన చేశారు.

సమితి ప్రధాన ప్రతినిధిని కలుసుకొనడానికి విదేశాల కాన్సలేట్ కార్యాలయాలు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి.

రాత్రి సంభవించిన పెద్ద ప్రేలుడుకు పిమ్మట నగరంలోవిద్యుచ్ఛక్తి నిలిచిపోయింది. ఒకానొక సమయంలో పరిస్థితి సమితిబలాల చేతులనుంచి జారిపోతున్నట్లు తోచింది.

గాయపడిన కాటంగీస్ సైనికులు సమితి ఆసుపత్రికి గొనిపోబడడానికి నిరాకరించారు.

ముఖ్యంగా ఎలిజబెత్‌విల్లీ నగర మధ్యభాగంలో పోరు మరీ భీషణంగా జరుగుతూ వున్నది.

శాలిస్బరీ, ఎలిజబెత్‌విల్లీలమధ్య కూడా టెలిఫోన్ సౌకర్యాలు విచ్ఛేదించబడ్డాయి.

ఎలిజబెత్‌విల్లీలో తూర్పుభాగాన్ని సమితి సేనలు, పశ్చిమభాగాన్ని కాటంగీస్ బలాలు ఆక్రమించుకొని పోరాటం సాగిస్తున్నాయి.

బుడాపెస్టులో వెనుక జరిగిన హింసాకాండను మించినది యిప్పుడు కాటంగాపోరాటంలో జరుగుతున్నదని రొడీషియా ఫెడరల్ ప్రధాని సర్ రాయ్‌వెలెన్‌స్కీ శాలిస్బరీలో పార్లమెంటు సమావేశంలో పేర్కొన్నారు.

కాంగోలోని సమితి ప్రధానప్రతినిధి డాక్టర్ స్టూర్‌లిన్నర్ నేడు ఒక ప్రకటనచేస్తూ కాటంగాలో శాంతిభద్రతలకు ఏర్పడ్డ ప్రమాదాన్ని వారించడంకోసం, ఉద్రిక్తత రెచ్చగొట్టే రేడియోప్రసంగాలను వారించడంకోసం సమితి తగుచర్యలను తీసుకొన్నదని అన్నారు.

కాటంగా విమానాలచే బాంబుల ప్రయోగం

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబరు 15:— నిన్న జెడోట్‌విల్లీలో కాటంగా దళాలను ఎదుర్కొంటున్న మిత్రరాజ్యసమితికి చెందిన 150 మంది ఐరిష్ సైనికులపై కటంగా జెట్‌యుద్ధ విమానాలు బాంబులు వేశాయని మిత్రరాజ్యసమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

హైకమిషనర్ శ్రీ డేవిడ్‌సన్

ఎలిజబెత్‌విల్లీకి ఆగమనం

ఢిల్లీ, సెప్టెంబరు 15:— కాటంగా రాష్ట్ర పరిపాలన స్వీకరించడానికి కేంద్ర కాంగోలీస్ ప్రభుత్వం నియమించిన హైకమిషనర్ శ్రీ ఇ. బి. డేవిడ్‌సన్ ఎలిజబెత్‌విల్లీకి వచ్చారని ఒక రేడియో వార్తవల్ల తెలిసింది. ఎలిజబెత్ విల్లీలో పరిస్థితి అదుపులో నే ఉన్నదనీ, కాటంగా నాయకుడు శ్రీ షోంబే మిత్రరాజ్య సమితి ప్రతినిధులను కలుసుకోడానికి ఇష్టపడుతున్నారనీ మిత్రరాజ్య సమితి అధికారులు ప్రకటించారు.

రష్యాచే మరి మూడు అణ్వస్త్ర పరీక్షలు

వాతావరణంలో జరిగినట్లు అమెరికా ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 15:— సోవియెట్ యూనియన్ నిన్నఉదయం వాతావరణంలో ఒక అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపినట్లు మొన్నను రెండు పరీక్షలు జరిపినట్లు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది.

నిన్నటి పరీక్ష నోవాయా జెమ్ల్యా ప్రాంతంలో జరిగిందనీ, ఈ అస్త్రం చాలా మెగాటన్నుల మృత్యుధూళిని వెలువరించే శక్తికలదనీ ఆ సంస్థ తెలియజేసింది.

గత అక్టోబరు 1 వ తేదీన అణ్వస్త్ర పరీక్షలు రష్యా ప్రారంభించి నప్పటినుంచి ఎనిమిది, తొమ్మిది, పదవ పరీక్షలు. ఈ పరీక్షలన్నీ వాతావరణంలో జరిగినవే.

నిన్నటిదానితో కూడా కలిపి ఇప్పటికి పరీక్షించిన వాటితో మెగాటన్నుల చొప్పున మృత్యుధూళిని వెదజల్లగల అణ్వస్త్రాలు మొత్తం మూడు. ఒక మెగాటన్ను పదిలక్షల టన్నుల టి ఎన్ టి కి సమానం.

మొన్నను పరీక్షించిన అణ్వస్త్రాలు రెండూ మధ్యతరగతివని కూడా అమెరికా అణుశక్తిసంఘం ప్రకటించింది.

కార్మిక నాయకుల నిరశన దీక్షల సంకల్ప విరమణ

ఉద్యోగుల సంఘాలకు కేంద్రం గుర్తింపు ఇచ్చిన ఫలితం

ఢిల్లీ, సెప్టెంబరు 15:— పూనా, ఢిల్లీలో నేటినుంచి వామపక్ష కార్మిక ఉద్యమ నాయకులు నలుగురు ప్రారంభించ దలచిన నిరవధికమైన నిరాహారదీక్ష విరమించబడింది. కేంద్ర ఉద్యోగుల సంఘాలకు తిరిగి గుర్తింపు ఇవ్వటానికి కేంద్రప్రభుత్వం నిర్ణయం చేయుటచేత ఈ దీక్షలు విరమించ బడినవి.

కేంద్ర ఉద్యోగుల సంఘాలకు గుర్తింపు ఇవ్వనందుకు నిరసనగా శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీ కె. బి. శ్రీవాత్సవ, శ్రీ ఓం.ప్రకాశ్‌గుప్తా, శ్రీ ఎస్. ఎస్. మన్నా నిరాహార దీక్షలు చేయ సంకల్పించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ ఎస్. ఎం. బెనర్జీలు శ్రీ కె. జి. శ్రీవాత్సవ నిన్న కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందాను కలిసికొన్న తర్వాత ప్రభుత్వ నిర్ణయాన్ని ధ్రువపరచారు.

వీరు హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కూడ కలిసికొన్నారు.

గత జూలైలో ఉద్యోగులు సమ్మె జరుపకపూర్వం ఏపరిస్థితి ఉన్నదో ప్రభుత్వం ఇప్పుడు దానిని గుర్తిస్తుందని మంత్రు లిరువురు చెప్పినట్లు వారు తెలియచేశారు. ఉద్యోగుల సంఘాలకు గుర్తింపు ఇవ్వటంలో ఇలాంటి షరతులు ఉండవని కూడ మంత్రులు చెప్పారట.

గత సంవత్సరం సమ్మెలో పాల్గొన్నందున కేంద్ర ఉద్యోగుల సంఘాలు 85 కు, కేంద్ర ఉద్యోగుల సమాఖ్యకు ప్రభుత్వం గుర్తింపును రద్దుచేసింది.

సమ్మెలో పాల్గొన్నందుకు ప్రభుత్వ చర్యలకు గురి అయిన 300 మంది విషయాన్ని ఉద్యోగుల సంఘాలు ఇప్పుడు ఆయా మంత్రిత్వ శాఖలతో సంప్రతించ వచ్చునని కూడ మంత్రులుచెప్పారు.

ధరవరల ప్రసార పథకం విస్తరణ

మంత్రి రామచంద్రారెడ్డి ప్రకటన: రాష్ట్రంలో మార్కెటింగ్‌కు ప్రత్యేకశాఖ ఏర్పడే అవకాశం

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 15:— వ్యవసాయదారులకు ధరవరలమీద దృష్టి కలగడంకోసం మార్కెట్ విజ్ఞాన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం తృతీయ ప్రణాళికాకాలంలో 73 కేంద్రాలకు విస్తరింపచేయబోతున్నదని వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడ మార్కెట్ కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

ఆరంభదశలో 25 కేంద్రాలలో ప్రారంభించబడిన ఈ పథకంక్రింద ధరవరలను ఆకాశవాణి హైదరాబాద్, విజయవాడ కేంద్రాలకు ప్రసారం చేస్తారు.

దేశంలో మార్కెట్ శాసనం చేయుటంలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిదని, అందుచేత కాలపరీక్షకు నిలబడి రైతులకు సేవచేసిన మార్కెట్ పరిపాలనకు మనమే వారసులమనీ మంత్రి చెప్పారు.

ఈసమావేశానికి వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం ఉన్న మార్కెటింగ్ శాసనాన్ని పశువులకు, పశువులఉత్పత్తులకు, చేపలకు, అటవీ ఉత్పత్తులకు, పండ్లు ఫలాలు మొదలైనవాటికీ, కూరగాయలకు కూడ వర్తించే విధంగా అభివృద్ధి చేయగలమని కూడ మంత్రి చెప్పారు.

వ్యవసాయం ప్రస్తుతం నూటికి 80 మందికి జీవికగానో, వృత్తిగానో ఉన్నదని, లది ఈ పాత్రను విడనాడి సంఘటితమైన పరిశ్రమగా రూపొందనిదే గ్రామీణ ఆర్థికవ్యవస్థ బాగుపడబోదని శ్రీరామచంద్రారెడ్డి అన్నారు.

ధరలను నిర్ణయించటంలో ఉత్పత్తిదారు మాటకు విలువలేని రంగం ఒక్క వ్యవసాయం మాత్రమేనని, వ్యవసాయకూలీలకు కూడ కనీస వేతనాలను అమలుపరచనున్న ఈ సమయంలో ఎరువులు, విత్తనాలు, పరికరాలు మొదలైనవాటి ధరలు ఒక వంక పెరుగుతూ మరొకవంక వ్యవసాయదారునికి రావలసిన ధరలకు ఎలాంటి హామీ లేని పక్షంలో మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన హెచ్చరికచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కెటింగ్‌సంస్థ రైతులకు సహాయపడటమేకాక ప్రభుత్వం విధానాలు రూపొందించటంలో కూడ తోడ్పడగల కాలం రాగలదని మంత్రి అన్నారు.

మార్కెట్‌కు సంబంధించిన అనేక విషయాలపై సవివరమైన శాస్త్రీయ పరిశీలనలు జరిపి వాటిఫలితాలను వ్యవసాయదారులకు అందించటం కోసం మార్కెటింగ్ సంస్థలో ఒకపరిశోధనా విభాగం అవసరమని ఆయన సూచించారు.

ఈ సమావేశం చేయగల నిర్ణయాలు మార్కెట్ పరిపాలనకు ఒకే పద్ధతులను ప్రవేశపెట్టటంలోనేకాక రాష్ట్రంలోని రెండు ప్రాంతాల భావసమైక్యతకుకూడ తోడ్పడగలవని తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథ రెడ్డి అంతకుముందు మంత్రికి, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. రాష్ట్రమార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ మిర్జా అన్వార్ బేగ్ వందనసమర్పణ గావించారు.

శ్రీ ఐ. జె. నాయుడు ప్రసంగిస్తూ గ్రామీణ ఆర్థికవ్యవస్థలో మార్కెటింగ్‌కుగల ప్రముఖ స్థానాన్ని వివరించారు.

మార్కెటింగ్‌పరిపాలనకుగల బాధ్యతల విషయం ప్రస్తావించి ఎగుమతులు, దిగుమతుల వనలతోసహా మార్కెటింగ్ పనులను అన్నింటిని నిర్వహించటానికి ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

టర్కీ మాజీ అధ్యక్ష, ప్రధానులకు ఉరిశిక్ష

ప్రత్యేక న్యాయస్థానం తీర్పు

ఇస్తాంబుల్, సెప్టెంబర్ 15:— టర్కీ మాజీ అధ్యక్షుడు సెలాల్ బేయరుకు మాజీ ప్రధాని అడ్నాన్ మెన్‌డెరిస్‌కు యివాళ ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది.

మాజీ ప్రభుత్వంలోని యింకో ఎనిమిది మందికి కూడా ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది.

మాజీ విదేశ వ్యవహారాల మంత్రి ఫతీన్ జోరులు నేషనల్ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు రెఫీక్ కోరల్‌టన్ ఈయన అసిస్టెంటులు ఇరువురు, మాజీ ఆర్థిక మంత్రి హసన్‌పొలాట్‌కన్ ప్రతిపక్ష చర్యలను విచారించడానికి మెండరీస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విచారణకమిటీ అధ్యక్షుడు ఎ. హెచ్. సంతార్ ఈయన ఇరువురు అసిస్టెంట్లు ఉరిశిక్ష విధింపబడినవారిలో ఉన్నారు.

ఇంకో పదునాలుగురికి ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ కారాగార వాస శిక్ష విధించింది. టర్కీ తాత్కాలిక రాజ్యాంగం ప్రకారం యీ న్యాయస్థానం యిచ్చిన తీర్పు. అంతిమ తీర్పు అయితే పరిపాలిస్తున్న నేషనల్ యూనిటీ కమిటీ మరణశిక్షలను అంగీకరించవలసి వుంది.

మాజీ డెమోక్రాటిక్‌పార్టీ ప్రభుత్వ సభ్యుల విచారణ క్రిందటి అక్టోబర్ నెల 14 వ తేదీన ప్రారంభమైంది. న్యాయస్థానం 220 రోజులు విచారణ జరిపింది. 1068 మంది సాక్ష్యమిచ్చారు.

1942 లో పుట్టినవారు సైన్యంలో చేరాలి

రష్యా సైనికశాఖ ఉత్తర్వు

మాస్కో, సెప్టెంబరు 15:— 1942 లో పుట్టినవారు, సైన్యంలో చేరతగ్గ వయసుకల తదితరులు సైన్యంలో చేరవలసిందని నిన్న నిక్కడ వెలువడిన రక్షణశాఖ ఉత్తర్వు తెలియజేస్తున్నది.

యుద్ధసన్నద్ధమైవున్న సైన్యంలో తాము పనిచేయవలసిన కాలాన్ని ముగించుకుని రిజర్వు సైన్యంలో చేరవలసినవారు అలా చేరడం తాత్కాలికంగా అపుచేయబడుతున్నట్లు కూడా ఈ ఉత్తర్వు తెలియజేస్తున్నదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ప్రపంచశాంతి పరిరక్షణ

ఇండియా, అమెరికాలు రెండూ కోరుతున్నవని శ్రీ బి. కె. నెహ్రూ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 14:— ప్రపంచ శాంతిపరిరక్షణ జరగాలని ఇండియా లాగానే అమెరికా కూడా ఆశిస్తున్నట్లు తాను నమ్ముతున్నానని అమెరికాలో ఇండియా రాయబారిగా నియమించబడిన శ్రీ బి.కె.నెహ్రూ ఇటీవల యిక్కడ ప్రకటించారు.

ప్రపంచంలో ఉద్రిక్తపరిస్థితి సడలేటట్లు చూడాలని ఇండియా వాంఛిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

అణ్వస్త్రపరీక్షలను సోవియెట్ యూనియన్ తిరిగి ప్రారంభించిన విషయంలో ఇండియా తదితర తటస్థ రాజ్యాలు ఇటీవల బెల్‌గ్రేడ్ సమావేశములో సౌమ్య వైఖరి వవలంబించాయనే ఆరోపణలను శ్రీ నెహ్రూ త్రోసిపుచ్చారు.

ప్రస్తుతం బెర్లిన్‌లో ఏర్పడివున్న విషమ పరిస్థితికి ఏదో తరణోపాయాన్ని కనుగొనాలని ప్రతివారు వాంఛిస్తున్నట్లు తాను యూరప్‌లో వున్న మూడు వారాలలోను కనుగొన్నానని కూడా ఆయన అన్నారు.

ప్రపంచఉద్రిక్తత విషయంలో అమెరికాకు గల భావాలకు తుల్యమైన భావాలు గల రాజ్యాలకు అమెరికా ఆర్థిక సహాయాన్ని అందజేసే విషయంలో ప్రాధాన్య మివ్వడం జరుగుతుందంటూ గతవారంలో ప్రెసిడెంట్ కెన్నెడీ చేసిన ప్రకటనకు తాను ఏమీ కలత చెందటం లేదని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఇండియాకు సహాయ వాగ్దానాలన్నీ ఇండియా విధానాలు పూర్తిగా గుర్తెరిగే జరిగినవనీ, ఆ వాగ్దానాలలో ఏ విధమైన మార్పు రానున్నట్లు సూచన జరుగలేదనీ ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ యివాళ అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్‌ను కలుసుకుని, తన ఉద్యోగపత్రాలను ప్రెసిడెంట్ కెన్నెడీకి అందజేయడానికి ఏర్పాటుచేయవలసిందని కోరుతారు.

నూరంపల్లి కాల్పుల సంఘటన

గన్నవరంతాలూకా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

గన్నవరం సెప్టెంబరు 13:— ఇటీవల నూరంపల్లి గ్రామంలో జరిగిన కాల్పుల సంఘటనకు సంబంధించి గన్నవరం తాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు :

"నూరంపల్లి గ్రామములో గబ్బిలాలకుంట అనే చిన్న చెరువుకలదు. సదరు చెరువు క్రింద రిజిస్టరు సాగు య. 33.68 సెంట్లు గలదు. అదనపు సాగు య. 80 లు మాగాణి సాగు చేయుచున్నారు. చెరువులోతట్టులో కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు 5 యకరముల భూమిని ఆక్రమించి గత నాలుగు సంవత్సరముల క్రింద సాగుచేసిరి. సదరు భూమిని రెవిన్యూ అధికారుల వత్తిడివల్ల గత మూడు సంవత్సరములనుండి సాగుచేయుట వదలుకొని వుండిరి. దీనిపైన నూజివీడు మునసబుకోర్టువారు కట్టలు తెగకొట్టకుండా చెరువు తూములు తెరువకుండా టెంపరరీ ఇంజక్షన్ ఆర్డరు యిచ్చియున్నారు. దావా సదరు కోర్టులో యున్నది.

తాలూకా కమ్యూనిస్టు ప్రోద్బలము వల్ల లోగడ సాగుచేసిన కమ్యూనిస్టు పార్టీవారు మరల జూన్‌నెలలో సాగుచేసిరి. సదరు సాగుచేసిన ఆక్రమణ దారులు చెరువులో నీరులేకుండా తూములు తెరచి కట్టను పాడుచేయుచు ఆయకట్టు సాగు రైతులను నష్టపరచుచున్నారు. సదరుచెరువులో ఆక్రమణ దారులను తొలగించి చెరువును బాగుచేయవలెనని అధికారులకు, మంత్రులకు సాగు రైతులు అర్జీలు పంపుకొనిరి. సదరు అర్జీలు విచారణలో నున్నవి. 10—9—61 వ తేదీన ఉదయమున కమ్యూనిస్టు పార్టీవారు నూరంపల్లి గ్రామమునకు చుట్టుప్రక్కల 10, 12 గ్రామములనుండి లారీలమీద (లారీల నెంబర్లు 830, 4245) తమ పార్టీవారిని నూరంపల్లి గ్రామానికి మద్దతు తెచ్చుకొని మరికొందరి ప్రముఖ కమ్యూనిస్టుల నాయకత్వమున జెండాలు కర్రలు, బరిసెలు పుచ్చుకొని పూరేగింపుతో నినాదాలు యిచ్చుకుంటూ సుమారు 400 మంది చెరువుకట్టను తెగగొట్టి నీళ్ళను తీసివేయుటకు బయలు దేరిరి. వారి వద్ద పలుగులు, పారలు కూడా వున్నవి.

ఇది తెలిసి గ్రామములోని సదరు చెరువు క్రింద సాగుదారులు పదిమంది చెరువుకట్ట వద్దకు వెళ్ళి, చెరువుకట్టను తెగకొట్ట వద్దని బ్రతిమాలి చెప్పిరి. వినక కమ్యూనిస్టు పార్టీవారు కార్జన్యమును పురికొల్పి సంఘర్షణకు దారి తీసిరి. వివిధ గ్రామములనుండి వచ్చిన కమ్యూనిస్టులు సాగుదారులయిన గొట్టిపూళ్ళ బాపయ్య, శేషయ్య, సుబ్బారావు, వెంకట శివసుబ్బరాయనం గార్లను మరికొందరిని కర్రలతోను, బరిసెలతోను తలలు బద్దలుగొట్టి వారిని బీభత్సము చేసివుండిరి. అప్పుడు ప్రాణరక్షణ కొరకు సాగు రైతు అయిన గొట్టిపూళ్ళ వెంకట శివసుబ్బరాయనం తుపాకిని ఉపయోగించిరి. ముగ్గురు కమ్యూనిస్టులు చనిపోయిరి. ఉభయ పార్టీలవారికి చాలా మందికి దెబ్బలు తగిలినవి. దెబ్బలు తగిలిన ఉభయ పార్టీలవారు జనరల్ ఆస్పత్రిలో చికిత్సపొందుచున్నారు."

ఆంధ్రప్రదేశ్‌లో మరొక ఇంజనీరింగ్ కళాశాల

తృతీయ ప్రణాళికాకాలంలో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 15 :— ఆంధ్రదేశములో తృతీయ ప్రణాళికా కాలములో మరొక యింజనీరింగ్ కాలేజీని స్థాపించగలరని నిన యిక్కడ అధికారపూర్వకంగా తెలిసింది.

ఆ కాలంలోనే ఆరు పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను నెలకొల్పుతారు. ఇప్పుడు హైదరాబాదులో నెలకొల్పినదానికి అదనంగా మరో మూడు బాలికల పాలిటెక్నిక్ సంస్థలు ఏర్పాటు చేస్తారు. ఈ పథకా లన్నింటికీ 520 లక్షల రూపాయలు ఖర్చు అంచనా వేశారు. ఇందులో 92.25 లక్షల రూపాయలుకొత్తఇంజనీరింగ్‌కళాశాలకు 24.71 లక్షలరూపాయలు బాలికల పాలిటెక్నిక్‌సంస్థలకు 48.50లక్షలు జూనియర్ సాంకేతికపాఠశాలలకు 33.75 లక్షలు యితర సంస్థల స్థాపనకూ వెచ్చించగలరు.

జల్‌ధాకానదీ జలాల వినియోగం

ఇండియా, భూటాన్‌లమధ్య ఒడంబడికపై సంతకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:— భూటాన్‌నుంచి పశ్చిమబెంగాల్‌లోనికి ప్రవహించే జల్‌ధాకానది నీటివినియోగం విషయమై భారత ప్రభుత్వానికి, భూటాన్ ప్రభుత్వానికి మధ్య నేడు ఇక్కడ ఒక ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

విదేశాంగ వ్యవహారాలమంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ సంతకాల కార్యక్రమం జరిగింది.

ఇండియాతరపున విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, భూటాన్ తరపున ప్రధానమంత్రి శ్రీ జిగ్మీ డోర్జీ సంతకాలుచేశారు.

భూటాన్‌లోనూ, పశ్చిమబెంగాల్‌లోనూ ఈ నది పరిసర ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి వీలుగా నదిపై ఒకడామ్‌ను నిర్మించడానికి ప్రతిపాదించబడింది. దీనిని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఎలక్ట్రిసిటీబోర్డు నిర్మిస్తుంది.

17.22 కోట్ల రూపాయల మేరకు రూపొందించబడిన భూటాన్ అభివృద్ధి ప్రణాళికకు ఇండియా అందజేసే ఆర్థిక సహాయంలో మొదటి దఫా మొత్తంగా 30 లక్షల రూపాయలచెక్కును శ్రీ ఎం. జె. దేశాయ్ ఈ సందర్భంలో భూటాన్ ప్రధాని జిగ్మీడోర్జీకి సమర్పించారు.

ఒడంబడికపై సంతకాలు జరిగినపిమ్మట శ్రీ జిగ్మీడోర్జీ ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. తర్వాత ఆయన సెక్రెటరీ—జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూను, కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ వై. డి. గుండవియాను కూడా కలుసుకున్నారు.

కువాయిట్, సెప్టెంబరు 15:— కువాయిట్‌నుంచి తనసేనలను ఉపసంహరించవలసిందని బ్రిటన్‌ను కువాయిట్ పరిపాలకుడు షేక్ అబ్దుల్లా అల్‌సాబా అధికారపూర్వకంగా కోరారు.

ఇలా కోరుతున్న పత్రాన్ని ఇక్కడి బ్రిటిష్ కాన్సల్ జనరల్‌కు ఆయన అందజేశారు.

నాగార్జునసాగర్‌కు మరొక అంతరాయం

(1 వ పేజీ తరువాయి)

సంప్రతింపులు జరిపి సిమెంటు సరఫరా త్వరితగతిని సాగడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

మాచెర్ల, మంగళగిరి, విజయవాడలలోని కృష్ణా సిమెంటుఫ్యాక్టరీల నుండి ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సిమెంటు సరఫరాఅవుతున్నది వీనిలో మాచెర్ల ఫ్యాక్టరీ ప్రత్యేకం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిమిత్తమే ఏర్పాటు చేశారు. ఈ ఫ్యాక్టరీ నుండి ప్రతిరోజూ 250 టన్నుల సిమెంటు సరఫరా అవుతున్నది. మాచెర్ల ఫ్యాక్టరీ దగ్గర్లోనే వున్నందున తక్కువ రేటుకు సిమెంటు లభ్యమవుతున్నది. విజయవాడ నుండి కాకుండా మాచెర్ల ఫ్యాక్టరీ నుండే సాధ్యమైనంతవరకు ఎక్కువ సిమెంటు సరఫరా కావడం అవసరమని నాగార్జున సాగర్ అధికారులు అభిప్రాయపడుతున్నారు

నాగార్జునసాగర్ డాంకు కొత్తరకం క్రేనులు

హైదరాబాద్, సెప్టెంబరు 14:— భారత దేశములో మొట్టమొదటి సారిగా మోనోటవర్ రివాల్వింగ్ క్రేన్‌లు నాగార్జునసాగర్ డామ్‌లో ఉపయోగించబోతున్నారు.

ఇలాంటి క్రేనులు 1 రెంటిని రు. 64 లక్షలకుసప్లై చేయవలసిందిగా ప్రాజెక్టు అధికారులు ఒక పశ్చిమ జర్మనీ సంస్థకు ఆర్డర్ యిచ్చారు. ఈ క్రేనులు డిసెంబరులో భారతదేశం చేరుతవి.

ఇలాంటివి మరొక 5 క్రేనులకు విదేశ మారక ద్రవ్యం లభింపచేయవలసిందిగా ప్రాజెక్టు అధికారులు కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

మామూలు క్రేనులకంటె ఈ కొత్తరకం క్రేనుల ధర చౌక అని, ఇప్పుడు తెప్పిస్తున్న 16 క్రేనులను 4800 అడుగుల పొడవుగల డాముపై అనేకచోట్ల అమర్చుతారని ప్రాజెక్టు ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ కొత్త క్రేనులు విద్యుచ్ఛక్తితో పని చేస్తవి.

ఈ క్రేనులను పశ్చిమ జర్మనీ సంస్థ ఒకటి ప్రత్యేకంగా తయారు చేసినదని, ఇలాంటివి ఇప్పుడు ఒక ఫ్రాన్సులో మాత్రమే కొన్ని డాముల నిర్మాణములోపనిచేస్తున్నవనీ, భారతదేశ ప్రతినిధులకు అవి చాలా బాగా ఉపయోగిస్తాయని ఈ పతినిధి చెప్పారు.

గురుద్వారాపై పోలీసుల దాడి

(1 వ పేజీ తరువాయి)

ఏడుగురు వ్యక్తులు ఈటెలు, బాకులుమొదలగు నిషేధింపబడిన ఆయుధాలు పుచ్చుకున్నారని ఆయన చెప్పారు. ఈ ఏడుగురిని పోలీసులు పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ ఏడుగురు పోలీసులకు ఎదురు తిరగలేదు. డిప్యూటీ కమిషనర్ సర్దార్ సురేంద్ర సింగ్ సీనియర్ సిక్కు ఉద్యోగులు గురుద్వార్‌లో పోలీసులు ప్రవేశించినప్పుడు హాజరయ్యారు. సిక్కు ఆచారాలకు విరుద్ధమైన ఏచర్య తీసుకోకుండా కట్టుదిట్టాలు చేశారని ఆయన చెప్పారు.

అమృతసర్ జిల్లా కాంగ్రెసు ఖండన

శ్రీ నెహ్రూకు మత దృష్టి ఆపాదిస్తూ మాస్టర్ తారాసింగ్ యిటీవల చేసిన విమర్శను అమృతసర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఖండించింది.

మైసూరు భూసంస్కరణల బిల్లు

శాసనసభ ఆమోదం

బెంగుళూరు, సెప్టెంబరు 15:— మైసూరు భూ సంస్కరణల బిల్లును మైసూరు శాసనసభ నేడు ఆమోదించింది. ఇక ఈ బిల్లు కౌన్సిలు పరిశీలనకు వెడుతుంది.

మాక్మిలన్‌కు నెహ్రూ లేఖ

బెల్‌గ్రేడ్‌సభ, కృశ్చెవ్‌తో సంభాషణల విషయమై

లండన్, సెప్టెంబర్ 15:— బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశం పిమ్మట, సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చెవ్‌తో తాను జరిపిన సంభాషణల వల్ల తనకు కలిగిన భావాలను వివరిస్తూ ఇండియా ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖ బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌కు చేరినట్లు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

విదేశాలలోని బ్యాంకు ఖాతాలు

వివరాలు తెలుపవలసిందిగా రిజర్వు బ్యాంకు ఆదేశం

బొంబాయి, సెప్టెంబరు 14:— విదేశాలలో బ్యాంకు ఖాతాలు గలవారందరు తమ ఖాతాల వివరాలను ఈ సంవత్సరం నవంబరు 12 వ తేదీలోగా రిజర్వు బ్యాంకుకు తెలియచేయాలని ఇండియా రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది.

భారతదేశంలో నివసిస్తున్న భారతీయు లందరు బర్మా, సింహళం, పాకిస్తాన్‌లలో తప్ప మిగిలిన విదేశాలలో తమకుగల బ్యాంకు ఖాతాల వివరాలు తెలియచేయాలని రిజర్వు బ్యాంకు ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియచేసింది.

ఈ ఖాతాలలోని సొమ్మును స్తంభింప చేయటం తమ ఉద్దేశం కాదని, క్లిష్టంగా ఉన్న విదేశీమారకద్రవ్యస్థితిదృష్ట్యా ఈ ఖాతాదారులకు తిరిగి విదేశీమారకద్రవ్యం మంజూరు చేసేటప్పుడు ఈ ఖాతాల వివరాలు అవసరమని ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

సవరణ

సెప్టెంబరు 12 వ తేదీ 'ఆంధ్రపత్రిక' 3 వ పేజీ, 3వ కాలంలో 'డాట్లగ్రామంలో స్త్రీ హత్య' అన్న శీర్షిక క్రింద డాట్లగ్రామంలోని ఒక చేరుశనగ పొలంలో మల్లమ్మ అనే ఒక స్త్రీ శవం గుర్తింప రాని స్థితిలో కనుపించినట్టు ఒకవార్త ప్రచురించ బడింది. ఆమె శవం గుర్తించ బడినది రేపాక గ్రామంవద్ద చేరుశనగ పొలంలోనని పాఠకులు చదువుకో ప్రార్థన.

హైదరాబాద్, సెప్టెంబరు 13:— ఆంధ్రప్రదేశ్ గవర్నరు, ఆంధ్రప్రదేశ్ ... బిల్లు (నెం. 3) 1961, ను ఆమోదించారు.

గరీబ్

వ్యాపారసరళి



"ఆవును పెంచడం అంత సులభం కాదు: గడ్డి ఖరీదు చాలా ఎక్కువగా వుంది"

"అది ఖర్చుతో కూడిన పని అన్నమాట నిజమే. అయితే, దీనికి మార్గాంతరం లేకపోలేదు."

"ఏమిటది? గడ్డినికూడా పెంచడమా?"

"కాదు. పాలను అమ్మడం!"

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...

ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం
నహాన్
అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి
టాటా ఉత్పత్తి



నాణ్యతలో శిఖరాగ్రమును జయించుటానికి

[illegible]



రేడియో

ఆదివారం, సెప్టెంబర్ 17
శక 1883 భాద్రపద 26

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 'అమర వాణి' సంస్కృత కార్యక్రమము, మానుష్య కవితా గరిమ, ప్రసంగము: ఎం. గోపాలరెడ్డి, 7—30 కమాల్‌సింగ్: తుమ్రి, ఖైదవి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఇండియన్ మ్యూజిక్ ట్యూన్స్ 8—35 సుబ్బద్ర సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 'బచ్చోంకేలియే' 9—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—45 విరామసంగీతం., 1—50 తె. వా., 2—00 ప్రాదేశిక్ సుగమ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం, 4—30 ప్రసారసమాప్తి. సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగర వాణి., 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు, లలితసంగీత్, 7—30 నాటిక (ఉర్దూ) 8—00 చిత్రసీమ, 8—30 కమల్‌సింగ్: తుమ్రీ 8—45 శంకరరావు: సితార్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—45 కమల్‌సింగ్ : తుమ్రీ 10—00 జంత్రసమ్మేళనం నిలయ విద్వాంసులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 కె. చంద్రమౌళి., మారెళ్ళ కేశవరావు వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్ : మృదంగం., 9—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 2—10 శాస్త్రీయ సంగీతం కె. వి. నారాయణస్వామి, 4—00 ప్రసార సమాప్తి., సాయంత్రము : 6—15 గ్రామస్తుల కార్యక్రమము., 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమము., 7—30 కె. చంద్రమౌళి., 9—15 రాగ లక్షణం., ఉదాహరణాత్మక ప్రసంగము., వింజమూరి వరదరాజ అయ్యంగార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—30 త్యాగరాజ కృతిసమారాధనం., ఎస్. పినాకపాణి, 7—45 సంగీత శిక్షణ., 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి, 9—00 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 12—30 ముత్తులక్ష్మీ మహాదేవన్, 1—00 అలీ అక్బర్‌ఖాన్ : సరోద్., 1—30 లలిత సంగీతం., ఎం. వి. నాగరాజు., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి., 3—00 కీర్తిశేషులు : నాటిక, రచన : వి. హెచ్. రాధాకృష్ణ, సమర్పణ : నవ్యకళామండలి., 4—30 ప్రసార సమాప్తి., సాయంత్రము. 6—00 స్థానిక ప్రకటనలు., 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్తుల కార్యక్రమం., 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం., 7—30 కల్పలత : శ్రోతలు కోరిన పాటలు., 8—00 ద్వారం భావనారాయణరావు: ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు : వయొలిన్, ఎల్లా సోమన్న : మృదంగం., 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం., ఎం. వి. నాగరాజు., 9—45 వాద్య సంగీతం, 10—00 ముత్తులక్ష్మీమహాదేవన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం., 7—00 వాద్య సంగీతం., 7—30 ఎ. ముత్తయ్య, వీణ 8—00 మధురగీతం, 9—15 ప్రసారసమాప్తి. మధ్యాహ్నము : 12—30 కీర్తన మాల., 1—00 హిందూస్థానీ సంగీతం., కె. ఎల్. క్రొబాసరోద్., 1—30 గానమంజరి., 1—40 హిం.వా., 1—50 గీతమంజరి., 2—10 వయొలిన్‌గోటువాద్యం., 2—30 సరస్వతీరామమూర్తి., 3—00 పెళ్ళికానుక : రేడియో సంక్షిప్త శబ్ద చిత్రము., 4—00 ప్రసార సమాప్తి., సాయంత్రము : 5—30 సి. ఇందిరామణి, 7—30 ఎస్. రుక్మిణి కృష్ణస్వామి : వీణ, 8—00 వి. వంజులం., 8—30 వి. హరిహర అయ్యర్ : వయొలిన్, 9—00 ఎస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్., 9—30 తమిళనాడు జానపద గేయాలు., 9—45 పాశ్చాత్య సంగీతం, 11—05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం : 7—15 సంగీత మంజరి, ఎస్. ఎల్. గానసరస్వతి, 9—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 10—45 ఆటవిడుపు, 1—00 వాద్యగోష్ఠి., 2—00 మధురగీతం., 3—00 బి. కృష్ణమూర్తి, చిత్తూరు గోపాలకృష్ణన్ వయొలిన్, మద్రాసు ఎ కణ్ణన్ : మృదంగం., 4—00 ప్రసార సమాప్తి. సాయంత్రము : 5—30 పాశ్చాత్యసంగీతము, 6—20 కదంబం 7—15 వాద్యగోష్ఠి., 9—45 మధురగీతం., 10—0 సంగీతామృతం, అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 10—30 ప్రసార సమాప్తి.,

ముత్తాయపాలెం అడవిభూముల సమస్య

చీరాల, సెప్టెంబరు 10:— బాపట్ల తాలూకాలోని ముత్తాయపాలెం, పెర్లవారిపాలెం అడవి భూములు ఆ ప్రాంత హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన పేద ప్రజలకు పంచిపెట్టి సహాయపడాలని ముఖ్యమంత్రిని హైదరాబాద్‌లో శ్రీ ప్రగడ కోటయ్య అధ్వర్యాన ఒక రాయబార వర్గం కలుసుకొని విజ్ఞప్తి చేసింది. రాయబార వర్గంలో శ్రీ దామర్ల రమాకాంతరావు, ఎం. ఎల్. సి., శ్రీ గోరంట్ల లింగయ్య, శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, శ్రీ బోయిన వెంకటేశ్వర్లు, శ్రీ షేక్ మస్తాన్‌గారలు ఉన్నారు.

[illegible]

పోచంపాడు ప్రాజెక్టు మంజూరు సమస్య

రాష్ట్రప్రభుత్వం శ్రద్ధవహించాలని శ్రీ గోపాలకృష్ణయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 12:— ఈనెలలో పోచంపాడు ప్రాజెక్టును లాంఛనప్రాయంగా మంజూరుచేస్తామని ఇచ్చిన హామీని కేంద్రప్రభుత్వానికి గుర్తుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

ఈనెలలోనే గోదావరి నార్తు కెనాల్ ప్రాజెక్టు అని పిలవబడే పోచంపాడు ప్రాజెక్టుకు మంజూరు లభించగలదని, గతనెలలో ఢిల్లీనుండి తిరిగిరాగానే ప్రకటించిన ముఖ్యమంత్రి, పబ్లిక్‌వర్క్సు మంత్రి అశోభావం విషయంలో తమ సంశయాన్ని వ్యక్తపరిచారు. ఇది అమలుకు అంగీకరించబడిన, నిర్మాణంలోఉన్న—ప్రాజెక్టు. అందువల్ల, 1951 ఒప్పందం వివాదంతో దీనికి ఎట్టి ప్రమేయం లేదని శ్రీ గోపాలకృష్ణయ్య పేర్కొన్నారు. ఇరిగేషన్ రాష్ట్ర సలహాసంఘం తరఫున తమ నాయకత్వాన వెళ్లిన రాయబారవర్గం ఈ విషయాన్ని వెలికితీసిందనీ, దానిమీద యూనియన్ ప్రభుత్వం వివరంగా నివేదికను పంపాలని కోరిందనీ, కేంద్ర ప్రభుత్వాన్ని, ప్లానింగు కమిషన్‌ను ఒప్పించడానికి అనువుగా రాష్ట్ర ప్రభుత్వం తమ నివేదికను రూపొందించిందనీ వివరించారు.

గుల్జారీ కమిషన్ నివేదిక అందిన తర్వాత గోదావరి — కృష్ణ జలాల వ్యవహారాలు పరిశీలించబడగలవని పార్లమెంటు సమావేశం ముగిసే ప్రాంతంలో కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ చెప్పారని శ్రీ గోపాలకృష్ణయ్య పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు విషయంలో గుల్జారీ కమిషన్‌కు ఎట్టి ప్రమేయం ఉండనవసరం లేదని తాము భావిస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీని ఈడేర్చేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రద్ధవహించనిపక్షంలో, ఈ ప్రాజెక్టు మంజూరు ఆలస్యం కావచ్చని అన్నారు.

షెడ్యూల్డు జాతుల అభివృద్ధి పథకాలు

ఆంధ్రలోపద్ధతి తెలంగాణాకు వర్తింపు

హైదరాబాద్, సెప్టెంబరు 13:— షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధి పథకాలను ఆంధ్ర ప్రాంతంలో వలెనే తెలంగాణాలో కూడా ఆయా శాఖల అధికారులచే జరిపించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతకుముందు ఈ పథకాలను తెలంగాణాలో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు అమలు జరుపుతున్నారు.

నీలోఫెర్ శిశువుల ఆస్పత్రి

వివిధరాష్ట్రాల ఆరోగ్య మంత్రుల సందర్శన

హైదరాబాద్, సెప్టెంబరు 12:— కేంద్ర ఆరోగ్యసమితి మహాసభ సందర్భంగా ఇక్కడకువచ్చిన వివిధరాష్ట్రాల ఆరోగ్యమంత్రులు ఆరోగ్యశాఖ డైరెక్టరు నీలోఫెర్ పిల్లల ఆస్పత్రిని, రేడియమ్ ఇన్‌స్టిట్యూటును, కేన్సర్ ఆస్పత్రినీ చూశారు.

నీలోఫెర్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ హరిశ్చంద్ర వారికి ఆస్పత్రిలోని వివిధ భాగాలు చూపించారు. వారు ఆసక్తితో వివిధ విషయాలను శ్రద్ధగా పరిశీలించారు. అస్సాం, బొంబాయి, మైసూరు, ఒరిస్సా రాష్ట్రాల ఆరోగ్యమంత్రులు నేడు ఈ ఆస్పత్రిని దర్శించినవారిలో వున్నారు.

చెరకు ఉత్పత్తిదార్లకు అదనపు ధర చెల్లింపు

ఏర్పాటుచేయమని కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 13 :— చెరుకు ఉత్పత్తి దారులకు కేంద్ర ప్రభుత్వ సూత్రాన్ని అనుసరించి అదనపుధర చెల్లింపుకు వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ చెరుకు ఉత్పత్తిదార్ల కాంగ్రెసు కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

1960—61 సీజనులో ఉత్పత్తి దారులకు రావలసిన బకాయిలను వెంటనే రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వీరు మరొక తీర్మానములో కోరారు. ఈ విషయమై ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి గాను రాయబార వర్గంగా శ్రీయుతులు రొక్కం లక్ష్మీనరసింహం దొర, కాకాని వెంకటరత్నం, సి. వి. సూర్యనారాయణరాజు, ఎంగారెడ్డి (వీరందరూ శాసనసభ్యులు) గార్లతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్య గార్లను కార్యవర్గ సభ్యులుగా కో—ఆప్టు చేసుకున్నారు.

శ్రీ రొక్కం లక్ష్మీ నరసింహం దొర అధ్యక్షత వహించారు.

దొంగతూకాలు

ఉపయోగించినందుకు శిక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 13:— తప్పుడు తూకాలు ఉపయోగించారనే నేరానికిగాను 1958 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ తూనికల — కొలతల చట్టం క్రింద సుల్తాన్ బజారులోని కిరాణా వర్తకుడు శ్రీ కిషన్‌లాల్ సోనీకి నాల్గవ సిటీ మేజిస్ట్రేటు నూరు రూపాయలు జుర్మానా విధించారు.

అదే నేరానికి మొహంజాహి మార్కెట్టులో పండ్ల వర్తకుడు శ్రీ హసనుద్దీన్‌కు 25 రూపాయలు జుల్మానా విధించబడింది.

కొలల దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 13:— [illegible]

తెలుగునాడు

విజయవాడ

'ఆంధ్రప్రదేశ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ భీమశంకరరావు అధ్యక్షతను సమావేశమైంది. 1961—62కు శ్రీయుతులు బి.వి. రామమూర్తి (అధ్యక్షుడు), గుడివాడ రామారావు (కార్యదర్శి), కె. ఎస్. ఆర్. ఆంజనేయులు (సహాయ కార్యదర్శి), ఎస్. చందమల్ (కోశాధికారి), యం. ఎస్. మూర్తి, కె. ఎ. నారాయణరావు, బి. పాండురంగారావు, వి. సుదర్శనశాస్త్రి, ఎం. వి. ఎస్. పి. చంద్రశేఖరరావు, ఎస్. భీమశంకరరావు మెంబర్లుగా కార్యవర్గం యెన్నికైనారు.

* * *

విజయవాడ సహజకవితా కళాక్షేత్రం వారు గోగినేని వెంకటసుబ్బయ్యగారి అకాలమరణమునకు సంతాప తీర్మానం చేశారు.

* * *

శ్రీ బందరు వెంకటరత్నం గౌరవార్థం విజయవాడ పట్టణ విశ్వకర్మ యువజన సంఘం ఇటీవల జూబిలీహాలులో డాక్టర్ టి. ఎస్. ప్రకాశరావు అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. శ్రీ కె. కృష్ణమాచార్యులు ప్రధాన అతిథులుగా విచ్చేశారు. శ్రీ శంఖాన, శ్రీ సి. రాఘవాచార్యులు, శ్రీ కె. విశ్వనాథంగారలు వెంకటరత్నంగారి త్యాగశీలతను కొనియాడారు. శ్రీ జి. గోపాలకృష్ణ, శ్రీ వెంకటాచారి అభినందనతీర్మానాన్ని ప్రతిపాదించడం, సభవారు ఆమోదించడం జరిగింది.

ది స్టేషనరీ అండ్ ఫ్యాన్సీగుడ్సుమర్చంట్సు అసోసియేషను కార్యవర్గసభ్యులు ఆగస్టు 25 వ తేదీన శ్రీ కాకరపర్తి వెంకటసుబ్బారావు అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రభుత్వంవారు అమ్మకపుపన్ను చట్టమునకు ప్రతిపాదించిన సవరణబిల్లు నెం. 2361 ప్రవేశపెట్టుట చాలా అన్యాయమని తీర్మానించారు.

* * *

విజయవాడలోని ప్రముఖ బట్టల వ్యాపారస్థుడు శ్రీ గ్రంధి సీతారాములు మరణానికి విజయవాడ వర్తక గుమాస్తాల సంఘం వారు తమ గాఢసంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

రాజమండ్రి

శ్రీ దామెర్ల రామారావు ఆర్టు గ్యాలరీ చిత్రశాలలో సుప్రసిద్ధ చిత్రకారుడు, వ్యాసకర్త శ్రీ సూర్యదేవర సంజీవదేవు చిత్రాలు వందకు పైగా నిన్న ప్రదర్శించబడ్డాయి. శ్రీమతి దామెర్ల కృపాకరం, రామారావు చిత్రాల అమ్మకం ద్వారా చేకూర్చిన సుమారు రు. 1,300ల నిధితో చిత్రకళాశాలా విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ తన్నీరు బుల్లయ్య ఆ భవనం పైన ఒక చక్కని నాటకశాల అవసరమనీ, రాజమండ్రి లోటు తీరుననీ, అధ్యక్షస్థానం నుంచి పలికారు. శ్రీ బి. వి. నరసింహారావు, శ్రీ కవికొండల శ్రీరామచంద్రమూర్తి, శ్రీ దామెర్ల వెంకట్రావు ప్రసంగించారు.

* * *

స్వయంసేవక సంఘ రాజమండ్రి శాఖవారు శ్రీ కంతమణి వెంకటనారాయణగారి అధ్యక్షతను రక్షాబంధనోత్సవాన్ని జరుపుకున్నారు. శ్రీ మన్యం సూర్యనారాయణమూర్తి శ్రీ కరెడ్ల సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు. శ్రీ యస్. కె. హరనాథ్ మాతృదేశాభివందన గేయాన్ని ఆలాపించారు.

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పంచాయితీసమితిలోని భీమవరం గ్రామమందున ఆగస్టులో జరుపబడిన గ్రామసహాయకశిక్షణ శిబిర ప్రారంభోత్సవము 25వ తేదీని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి.ఆర్. జి.కె. యమ్. ప్రసాద్‌చే జరుపబడినది. సభకు బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు శ్రీ పి. రామకోటయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎ.ఎస్.ఎల్. మూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు

మంగళగిరి

పట్టణ చేనేతసంఘ యాజమాన్యమున హనుమాన్ చౌకులో శ్రీ తమ్మల నాగభూషణంగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. యం. వీరయ్య, బంకా చిన రామప్పగార్లు చేనేత పారిశ్రామికుల మజూరీలు పెంచవలయుననిఉపన్యసించారు. పట్టణ చేనేతసంఘకార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం అభివందన సమర్పణ చెప్పారు.

మంగళగిరి నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ ప్రతినిధిని వచ్చేఎన్నికలలో నిలబెట్టువిషయమై విచారించుటకు మొన్న మంగళగిరి ట్రావెలర్సు బంగళాలో శ్రీజాగర్లమూడి చంద్రమౌళిగారి అధ్యక్షతను సమావేశం జరిగింది.

శ్రీయుతులు పుల్లెల రత్తయ్య, తేళ్ల కృష్ణమ్మ, యన్. వీరాచారి, యిరుగులపాటి గోవిందరావులుపార్టీ ఆశయములను వివరించారు.

ఈ నియోజకవర్గంలో శ్రీ కారుమంచి వెంకట సుబ్బయ్యచౌదరిని గాని, శ్రీ యిరుగులపాటి గోవిందరావునిగాని స్వతంత్రపార్టీ ప్రతినిధిగా నిర్ణయించుదురని తెలియుచున్నది.

*

గుంటూరు అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ చంద్రశేఖరం గారు సెప్టెంబరు 2వ తేదీన కుంచాల కోటీశ్వరరావుకు ఒక సంవత్సరం కఠిన శిక్ష విధించారు.

బాపట్ల

బాపట్ల రోటరీ క్లబ్బు సమావేశము శ్రీవెలగపూడి దక్షిణామూర్తి (క్లబ్ ఉపాధ్యక్షులు)గారి అధ్యక్షతన జరిగెను. శ్రీ బి. శ్రీనివాసరావు (స్థానిక వ్యవసాయకళాశాల ఉపన్యాసకులు) అమెరికా దేశమును గూర్చి ఉపన్యసించిరి.

శ్రీ ముబ్లాది రామమూర్తి కార్యదర్శి వందన సమర్పణ జేసిరి.

కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం పంచాయతీ సమితి అధ్వర్యమున పెదపళ్ల గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము నడుపబడినది.

పెదపళ్ల గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ సంగీత రామమూర్తి పతాకావిష్కరణచేశారు. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ పి. పాపారావు మాట్లాడారు. శ్రీయుతులు శీను వెంకట్రావు, బలుసు పెదవీరరాజు, బలుసు వెంకన్న, [illegible]

మహబూబాబాద్

తాలూకా కాంగ్రెస్ సమావేశం ఆదివారం రోజున శ్రీ కె. గోపాలరావు (మునిసిపల్ చైర్మన్) అధ్యక్షతను జరిగింది. రాబోయే యెన్నికలలో మునిసిపల్ అభ్యర్థుల నిర్ణయమునకు ఈదిగువ సబ్ కమిటీ వేయడమైంది.

అధ్యక్షులు: శ్రీ జె. జితేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీ టి. రామారావు. శ్రీయుతులు, రాపూరి వీరన్న, డి.నరసయ్య, బొడ్ల లింగయ్య, బదరి నారాయణ, ఎం. ఐ. ఖాన్, ఆర్. ఎస్.మూర్తి, అహమ్మద్ మొహిద్దీన్, కేసారాపునరసయ్య, బి. వెంకటప్పయ్య, మెంబర్లు.

* * *

మహబూబాబాద్ తాలూకా అరిపిరాల గ్రామవాస్తవ్యులు శ్రీ ఆర్. శేఖరరెడ్డి ఆగస్టు 30 తేదీని అమెరికా వెళ్లారు. అక్కడ కొలరాడో విశ్వవిద్యాలయంలో మినరాలజీ చదువుతారు. వీరికి అమెరికా విద్యార్థి వేతనం యిచ్చారు.

వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1958 లో ఎం. ఎస్. సి. డిగ్రీ పొందారు. అక్కడ లెక్చరర్‌గా పనిచేశారు.

పలువురు బంధువులు మిత్రులు బేగంపేట విమానాశ్రయంలో శ్రీరెడ్డికి వీడ్కోలుఇచ్చారు.

చోడవరం

చోడవరం జిల్లాపరిషత్తు హయ్యర్‌సెకండరీ స్కూలులో శ్రీ భమిడిపాటి రామసోమయాజులు అధ్యక్షతన రవీంద్ర శతజయంతి ఉత్సవం జరిగింది. శ్రీ దూర్వాసుల యజ్ఞేశ్వరరావు, శ్రీ ఎస్. శేషుస్వామి, శ్రీ ఎస్. రామచంద్రరావు, శ్రీ కోట రామజోగయ్య ప్రభృతులు మాట్లాడారు. "బలిదానం" నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ అయ్యగారి సత్యనారాయణ చిత్రించిన రవీంద్ర చిత్రపటాన్ని అధ్యక్షులు ఆవిష్కరించారు. శ్రీ ఎ. చిరంజీవిశాస్త్రి పద్యాన్ని చదివారు.

వినుకొండ

వినుకొండ రాధామాధవ అనాథ శరణాలయ కార్యనిర్వాహకవర్గ సమావేశం శ్రీ గొడవర్తి యతిరాజయ్య అధ్యక్షతన జరిగింది. శరణాలయానికి కొంతనిధిని సహాయం చేయవలసిందిగా వినుకొండబ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరును కోరుతూ వారు తీర్మానించారు. 5 గురితో ఒక నిర్వాహవర్గాన్ని ఎన్నుకొన్నారు.

బారువ

బారువ పంచాయితీ ఆరవవార్డులో జరిగే ఉప ఎన్నికలో శ్రీ దున్న జనార్దనంగారిని బలపర్చాలనీ పట్టణ స్వతంత్రపార్టీ నిర్ణయించింది. బారువా పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షులుగా శ్రీ బసవా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు రత్నాల బాలాజీ, బత్తుల బసవరాజు, కార్యదర్శిగా శ్రీ కొంపిల్లి సంగమేశ్వరరావు ఎన్నికైనారు.

జడ్చర్ల

స్థానిక ఆర్యసమాజసంఘ కార్యవర్గమునకు శ్రీయుతులు గుబ్బా విశ్వనాథం గుప్త, బక్క రాంకోట గుప్తా, శివ్వబాలస్వామి, గుబ్బా కృష్ణయ్య, గంరం చంద్రమౌళి, కె.వి. రెడ్డి, సదాశివరావు, కె. శ్రీనివాస్, రాంజియమల్, జి. వెంకటస్వామి, ఆలూరు రమణయ్య ఎన్నుకోబడ్డారు.

ఆర్యసమాజం అధ్వర్యంలో వేదసప్తాహం జరిగినది.

సత్తెనపల్లి

తాలూకా జనసంఘ సభ సత్తెనపల్లిలో శ్రీ యక్కంటి సుందరరామిరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఆంధ్రప్రదేశ్ జనసంఘ అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణగారు ఆంధ్రప్రదేశ్ జనసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు హాజరైనారు. కమిటీ ఎన్నికలు జరిగినవి.

తాలూకా కమిటీ అధ్యక్షుడు: శ్రీ యక్కంటి సుందర రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ కొండవీటి జ్ఞానయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ భీమరపు సలక్షణరావు, సంఘటన కార్యదర్శి: శ్రీ మామిడి భద్రయ్య, సహాయకార్యదర్శి: శ్రీ జెట్టి సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ గ్రంధి వెంకటేశ్వర్లు, కార్యాలయ కార్యదర్శి: శ్రీ జింకా కోటేశ్వరరావు.

లంకపల్లి

దివితాలూకా లంకపల్లి ఫిర్కా గ్రామోద్యోగియ సంఘ మహాజనసభ లంకపల్లిలో శ్రీ జి. మల్లికార్జున ప్రసాదరావు అధ్యక్షతనజరిగింది. ప్రభుత్వం, దస్తావేజులు వ్రాయడంవిషయంలో జారీచేసిన ఉత్తర్వును ఉపసంహరించాలని, దస్తావేజు లేఖకులు కానడానికి గ్రామోద్యోగులకు లైసెన్స్‌ఫీజు లేకుండా చేయాలనీ తీర్మానించారు.

ఆకివీడు

ఇచ్చటికి మూడు మైళ్లదూరంలోనున్న చెరుకుమిల్లి గ్రామకాపురస్థులు [illegible] రామచంద్రరాజుగారు కృష్ణాష్టమి రోజున సుమారు పది వేలమందికి అన్నసంతర్పణ చేసినారు.

గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవం బొప్పన రంగారావుగారి అధ్యక్షతన జరిగింది. అమునుమిల్లి వీరభద్రరావు గారు వార్షిక నివేదిక ప్రవేశపెట్టారు. ఏకగ్రీవంగా ఆమోదించబడింది. నూతన సంవత్సరమునకు శ్రీ బొప్పన రంగారావు అధ్యక్షులుగాను, శ్రీ కోట రంగారావు కార్యదర్శి, కోశాధికారిగాను ఎన్నుకున్నారు

ప్రొద్దుటూరు

విజయవాడ తాలూకా ప్రొద్దుటూరు బి. ఏ.ఆర్. జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాలవిద్యార్థుల సంరక్షణసంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడుగా శ్రీ బి. గుర్నాధరెడ్డి, కార్యదర్శిగా శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి ఎన్నికైనారు.

ఖమ్మం

ఖమ్మం జిల్లా రచయితల సంఘకార్యవర్గం అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన సమావేశమైంది. ఏ ం ఘ ం యింతవరకూ జరిపిన ప్రచురణలు [illegible]

కాంగ్రెస్ క్రిష్టియన్ కార్యకర్తల సభ

ఎన్నికలలో తమకుకూడ అభ్యర్థిత్వమవసరమని తీర్మానము

హైదరాబాద్, సెప్టెంబరు 13:— ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ క్రిష్టియన్ ఫ్రంటు అధ్వర్యాన సెప్టెంబరు 11 వ తేదిని సికిందరాబాదులో క్రైస్తవమత కార్యకర్తలూ, అభిమానులూ శ్రీ టి. అమృతరావు అధ్యక్షతను సమావేశమయారు.

డాక్టర్ టి. ఎల్. పాలస్‌ను లోకసభకు గుంటూరు నియోజకవర్గమునుండియు, శ్రీ నూతలపాటి జోసఫ్‌ను చీరాల అసెంబ్లీ నియోజకవర్గమునకు, శ్రీ కొటికల గాబ్రియల్‌ను బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గమునకు, కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించవలయుననియు, తెలంగాణ నియోజక వర్గములకుకూడ క్రైస్తవులను కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించవలయుననియు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ యెన్నికల సంఘాన్ని, ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షునీ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాలవారినీ కోరుతూ ఈసభవారు తీర్మానించారు.

గోవా విముక్తి సాధనలో తాము శ్రీనెహ్రూకు బాసటయై, ఎట్టి పరిస్థితులలోనైనను నిలువగలమని యీ సభవారు మరియొక తీర్మానము కావించారు అని శ్రీ టి. ప్రకాశరావు పత్రికకు తెలియపరచారు.

జనసంఘ సభ

పరకాల, సెప్టెంబరు 13:— వరంగల్లుజిల్లా పరకాల మునిసిపల్ ఎన్నికల సందర్భంగా సెప్టెంబరు 10 వ తేదీన జనసంఘ సభ జరిగింది. ప్రాంతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ జూపూడి కార్యక్రమములో పాల్గొనిరి. "కాంగ్రెసు దేశప్రజలలో జాతీయాభిమానము చంపి, అంతర్జాతీయ పిచ్చివాళ్ళు ప్రాంత భాషావాదులుగా తయారు చేసింది. కుల, మత, రాజకీయములను, నిశితంగావిమర్శించి ఆదర్శవాద రాజకీయములకై నడుము బిగించిన జనసంఘముతో చేయి కలపండి" అని వీ రన్నారు. సాయంత్రం గొప్ప ఊరేగింపు, సభ జరిగింది.

శ్రీయుతులు వెంకట్రామ నర్సయ్య, రామచంద్రారెడ్డి, దయాకర్, వెంకటయ్య సభలో పాల్గొనిరి.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఎన్నికల సంఘం

విజయవాడ, సెప్టెంబరు :13— ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర్య పార్టీ ఎన్నికల సంఘం అక్టోబరు 4 న పార్టీ ఆఫీసులో సాయంత్రం నాలుగుకు సమావేశమౌతుంది అని ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కృష్ణమ్మ వ్రాస్తున్నారు.

డోర్నకల్ మున్సిపల్ ఎన్నికల కార్యక్రమం

మహబూబాబాద్, సెప్టెంబర్ 13:— డోర్నకల్ మున్సిపల్ ఎన్నికలు అక్టోబర్ 30 న జరుగుతాయి. పన్నెండు వార్డులనుండి పదమూడుమంది సభ్యులను ఎన్నుకోవలసి ఉన్నది. నామినేషనులు దాఖలుకు ఆఖరుతేదీ సెప్టెంబర్ 23.

ఇతర రాజకీయ పక్షాలతో ఎన్నికల పొత్తు

జనసంఘం కార్యదర్శి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 13:— అఖిలభారత జనసంఘం ఇతర రాజకీయ పక్షాలు వేటితోనూ ఎన్నికల పొత్తు పెట్టుకోదని అఖిలభారత జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషిపత్రికలవారితో మాట్లాడుతూ ఇక్కడ తెలియజేశారు.

అయితే రాష్ట్ర శాఖలు త్రికోణ పోటీలను నివారించేందుకుగాను ఎన్నికల పొత్తును కమ్యూనిస్టేతర పక్షాలతో పెట్టుకోవచ్చునన్నారు.

జనసంఘం 1,400 శాసన సభ స్థానాలకూ, 250 పార్లమెంటు స్థానాలకూ పోటీ చేస్తుందనీ సగానిపైగా ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలోని స్థానాలకు పోటీ చేస్తుందనీ ఇతర రాష్ట్రాలలో పార్టీకిగల బలాన్నిబట్టి పోటీచేస్తుందనీఅన్నారు.

రాజస్థాన్‌లో పలువురు నమ్మకస్తులైన కాంగ్రెసువాదులు జనసంఘం ద్వారా శాసన సభ్యులు కావాలని కోరుతూన్నందున ఇతర రాజకీయ పక్షాలతో ఒడంబడిక చేసుకోవడానికి ఆ రాష్ట్రశాఖ ఇష్టపడటంలేదని ఆయన అన్నారు.

మహారాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి కొందరు ప్రతిపక్ష సభ్యులకు కాంగ్రెసు అవకాశం ఇవ్వాలనే అభిప్రాయ పడుతున్నారని శ్రీ జోషి అన్నారు.

నల్గొండ జిల్లాలో పొదుపు ఉద్యమం

నల్గొండ, సెప్టెంబరు 13:— నల్గొండలోని తపాలా ఆఫీసులలో బహుమతి బాండ్లు, ఒక రూపాయి పొదుపుపత్రాలు సెప్టెంబరు మొదటి వారంలో విక్రయించే కార్యక్రమం ప్రారంభించామని జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ చెప్పారు. కొందరు అధికారులతో కలిసి జీతాలరోజున అన్ని ఆఫీసులకు వెళ్ళి బహుమతిబాండ్లు, పొదుపు పత్రాల అమ్మకంద్వారా రెండువేల రూపాయలదాకా వసూలు చేశారు. ఆగస్టు ఏడు నాటికి బహుమతి బాండ్ల అమ్మకం ద్వారా రు. 47750వసూలైందనీ, ఆ నాటికే ఈ విషయములో ఈ జిల్లాదే రాష్ట్రంలో అగ్రతాంబూలమని చెప్పారు.

ప్రతి నెలా బహుమతి పత్రాలలో తమ గౌరవ వేతనాన్ని పెట్టుబడి పెడుతున్న పెద్దవూర సమితి అధ్యక్షుడు శ్రీ కె. నారాయణ రెడ్డి చర్యను ప్రశంసించారు.

[illegible] సూర్యదనరావు ప్రత్యేక ఆర్గనైజరుగా కార్యవర్గం నియమించింది.

* * *

పట్టణంలోని 11, 12 వార్డుల యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఇటీవల సమావేశమైనారు. శ్రీయుతులు కనకం సత్యనారాయణ బానోతు మంగ్యా, బొలిశెట్టి లక్ష్మణరావు, [illegible]

సహకార వ్యవసాయం

కార్యక్రమాలు ప్రసారం చేయాలని ఆకాశవాణి సలహాసంఘం సలహా

విజయవాడ, సెప్టెంబరు 13:— విజయవాడ, హైదరాబాద్ రేడియో కేంద్రాలకు చెందిన గ్రామీణ కార్యక్రమాల సలహాసంఘ సమావేశం నిన్న హైదరాబాద్ స్టేషన్ డైరెక్టరు శ్రీ జి. సి. యస్. నాయర్ అధ్యక్షత క్రింద ఇక్కడ జరిగింది.

ఈ సమావేశంలో సహకార వ్యవసాయంమీద ఆకాశవాణి కేంద్రాలు ప్రసారంచేసే కార్యక్రమాలలో ఎక్కువగా రైతులకు ఈ పథకం స్వచ్ఛందంగా అమలు జరుగుతుందనే విషయాన్ని నొక్కి చెప్పేందుకు ప్రయత్నించాలనీ చిన్న రైతులు అధికాహారోత్పత్తి కృషిలో ఎక్కువగా పాల్గొనేందుకు ఇది తోడ్పడుతుందనీ సభ్యులు సిఫార్సు చేశారు. సహకార వ్యవసాయం ఆశయాలు శ్రోతలకు ఆకర్షణీయంగా, సమగ్రంగా వివరించాలన్నారు. జాతీయసమైక్యత, ఆర్థికఅభివృద్ధి, మత ప్రసక్తిలేని ప్రభుత్వ వ్యవస్థ, పౌరసత్వ విధులమీద కార్యక్రమాలను ప్రసారం చేయాలని వారు సలహా ఇచ్చారు.

రేడియో రూరల్ ఫోరం ప్రసారాలలో గ్రామ గ్రంథాలయాలు, గ్రామాలలో మంచినీటి పథకాలు, పుష్టికర ఆహార విషయాలపై కార్యక్రమాలను ప్రసారంచేయాలని సూచించారు.

నవంబరు 20 నుండి 22 వరకు ఫోరం ఫోరంల ద్వితీయ వార్షికోత్సవం జరుగుతుంది. ఆ సందర్భంలో బి. డి. ఒ. ల; ఎస్. ఇ. ఒ. ల సమావేశం, గోష్ఠులు మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు ఎం. ఎస్. రాజలింగం, ఆర్. నాదమునిరెడ్డి, ఎస్. ఎ. ప్రసాద్, శ్రీమతి కడప రామసుబ్బమ్మగార్లు హాజరైనారు.

మరణం

విజయవాడ, సెప్టెంబరు 7:— తెలుగు, సంస్కృత పండితులు శ్రీ కె. పూర్ణయ్యశాస్త్రి తమ 90వ ఏట సెప్టెంబరు 3న ఇక్కడ మరణించారు.

* * *

భీమవరం, సెప్టెంబరు 10:— మల్లన సోమసుందరంగారు, గునుపూడిలోని తమ స్వగృహంలో, నిన్న ప్రొద్దుట, అకస్మాత్తుగా మరణించారు. వీరి వయస్సు 50 ఏండ్లు. వీరికి భార్య, 7 గురు పిల్లలు, వున్నారు.

కరీంనగర్‌లో గవర్నరు

బహిరంగసభలో ప్రసంగం

కరీంనగర్, సెప్టెంబరు 13:— కరీంనగర్ జిల్లాలో పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్ నిన్న వేసెక్ ట్రైనింగు స్కూలు సందర్శించారు. ఆచార్య వినోబా భావే జన్మదినోత్సవం జరిగింది. గవర్నరుగారికిస్వాగతం చెప్పిన తర్వాత సమూహప్రార్థనలు నిర్వహించారు. గవర్నరు వినోబా చిత్రపటాన్నిపూలమాలతో అలంకరించి ఆయన బోధనలను అనుసరించుమని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

అక్కడనుంచి గవర్నరు సుల్తానాబాద్ వెళ్లారు. అధికారులను, అనధికారులను గవర్నరుగారికి పరిచయం చేసిన తర్వాత ఆయన బహిరంగసభలో ప్రసంగించారు.

ఆ సమావేశంలో భూదానోద్యమానికి జన్మస్థలమైన పోచంపల్లి ఆంధ్రప్రదేశ్‌లోనిదే కావడం గొప్ప విషయమనీ వినోబాజీ ప్రారంభించిన భూదానోద్యమంవల్ల అనేకవేలరాల భూమిని భూమిలేని వారికి పంచడం జరిగిందనీ, ప్రభుత్వం కూడా అనేక సౌకర్యాలను కలిగిస్తున్నదనీ ఆయన అన్నారు.

సాయంత్రం గవర్నరుగారు జిల్లా పరిషత్ హాల్‌కు వెళ్లారు. అక్కడ మున్సిపల్ చైర్మన్, జిల్లాపరిషత్ చైర్మన్‌లు స్వాగతం చెప్పారు. శాసనసభ్యుడు శ్రీ చొక్కారావు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

గవర్నరుగారు ఈ వ్యవస్థలను రెంటినీ అభినందించారు. ఆయన తన ప్రసంగంలో ప్రైవేటురంగంలో ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు సంతోషం [illegible]

తెలంగాణా హైస్కూల్ ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 12.— [illegible]







రెమీ టూత్ పేస్టు

"రెమీ టూత్ పౌడరు" కూడ లభించును.

రెమీ టూత్ పేస్టు వాడటం మొదలు పెట్టండి. దాని నురగు పండ్లను బాగా శుభ్రపరచును. దాని సువాసన చాల సేపు నోటిలో గుభాళించుచుండును.

రెమీ ప్రాడక్ట్సు-ఇండియాలో తయారుచేయబడినవి.

రెమీ నాటక విరుదు - ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ - 41.72 మీటర్లపైన సా. 6-30 గం. నుండి 6-45 గం. వరకు వినండి.



రైతు రాజ్యం

సహకారసంఘాలవల్ల రైతులుపొందేలాభాలు

ప్ర: సహకార సంఘాన్ని, మనావ జ్ఞానంగా వర్ణాలంటే ఏం చెయ్యాలి?

జ: ఇప్పటి పరిస్థితులలో, రూరల్ జ్ఞానంగా వర్ణానికి అవకాశం లేదండి.

ప్ర: పరిశ్రమ సహకార సంఘానికి, సేవా సహకార సంఘానికీ ఉన్న భేదం ఏమిటి? ఏది లాభకరము?

జ: ఈ రెండు సంఘాలకు భేదం లేదండి! కాకపోతే ప్రాంతాన్ని బట్టి పేరు మార్తం మారుతుంది.

ప్ర: గ్రామస్థుల గృహ నిర్మాణానికి సహకార సంఘాలు ఎలా ఉపయోగపడతాయి?

జ: కేవలం గ్రామస్థులకు మాత్రమే కాకుండా, తక్కువ రాబడి వర్గాల వారి గృహ నిర్మాణ పథకం అన్ని గ్రామ పంచాయితీలకు విస్తరింపబడింది. సహకార సంఘం నరిగా గృహనిర్మాణానికి సాయపడదు.

ప్ర: అన్నిపొమ్ములు లేనివారికి, సహకార సంఘాలు ఎలా ఉపయోగపడతాయి?

జ: వ్యవసాయదారుని, సాగు పద్ధతినిబట్టి ఈ సంఘాలు అప్పులు మంచి జోరుచేస్తాయి.

ప్ర: సహకార పరపతి సంఘాలను ఏర్పాటు చేయడానికి, ఎంత మంది సభ్యులు ఉండాలి?

జ: కనీసం 10 మంది సభ్యులయినా ఉండాలి అని, సహకార సంఘాల చట్టం నిర్దేశించింది.

...

ప్ర: ఇండ్లు తాకట్టు పెట్టి అప్పులు చేసుకోవచ్చునా?

జ: పరపతి సంఘాలలో ఇదిసేలుపడదు.

* * *

ప్ర: వెంపెళ్ళె యంత్రాలున్నాయా?

జ: ఉన్నాయండీ.

ప్ర: ట్రాక్టరు అన్ని భూములలోను ఉపయోగపడుతుందా?

...

ప్ర: నూతన వ్యవసాయ పనిముట్లు మన దేశంలో తయారౌతున్నాయా?

జ: చాలావరకు మనమే తయారు చేసుకుంటున్నామండీ. (ఎ. ఐ. ఆర్)

తెనుగు రైతు

చిత్రకారుడు: రవిశంకరరావు

విత్తనాల అంకురశక్తి

...

శ్రీ టి. జి. బుచ్

(సోవియెట్ వృక్ష విజ్ఞాన కేంద్రం పరిశోధకుడు)

...

ఓషధీ విజ్ఞానము:

పారిజాతము

Natural order: OLEACEAE

NYCTANTHES ARBOR-TRISTIS

దీనిని సంస్కృతమున, తెలుగున కూడా పారిజాత మనే అంటారు. ఈచెట్టు పేరు వినగానే శ్రీకృష్ణుని యొక్క ''పారిజాతాపహరణ గాథ'' జ్ఞప్తికి వచ్చును. ... పువ్వులు ఎర్రనిలేడిమికల్గి వృదువైన తెల్లని రేకులుగల్గి మంచిపరిమళము వెదజల్లుచుండును.

సామాన్యగుణములు

ఇది లఘుగుణము, ఉష్ణవీర్యముగలది. వాతకఫ దోషములు, మేహవ్యాధులు, ఉబ్బురోగములు, క్రిములు, అగ్నిమాంద్యము మొదలగు వ్యాధులను పోగొట్టును.

సులభప్రయోగములు

విషమ జ్వరములకు: పారిజాతపుచిగుళ్ళు మెత్తగానూరి రసంతీసి ½ నుండి 1 ఔన్సువరకు ఇచ్చిన విషమజ్వరములు తగ్గును.

ముంగ్రుకు: దీనిగింజలునీళ్ళతోనూరి రాసిన ముంగ్రు పోవును.

క్రిములకు: ఆకురసం ½ ఔన్సుతో 1/8 తులం మిరియాలపూర్ణం కలిపి త్రాగిన క్రిములు హరించును.

వాతనొప్పులకు, కంతులకు: ఆకును మెత్తగా నూరి ఆముదంలో వెచ్చచేసి కట్టిన వాతనొప్పులు, కంతులు పోవును.

గుండెదడకు: దీనిపువ్వురేకులు 1 భాగము, పంచదార 2 భాగములు చొప్పునచేర్చి సీసాలో వేసి 40 రోజులు ఎండలో వుంచి ప్రతిపూటయు 2 తు. నుండి 4 తులములవరకు తినుచుండిన గుండెదడ తగ్గును.

తామరకు: దీనిఆకులు నూరి రాసిన తగ్గును.

చెవిపోటులకు: దీని ఆకు రసముగాని, పువ్వు రసముగాని చెవిలోవేసిన చెవిపోటులు తగ్గును.

పిల్లలజ్వరములకు, మలబద్ధకమునకు: దీని ఆకురసం ఉగ్గులో కలిపి ఇచ్చిన విరేచనమై జ్వరముతగ్గును.

గజ్జి, వ్రణములకు: దీనిగింజలు పొడిచేసి ముద్దకర్పూరం, కొబ్బరినూనె కలిపిరాసిన గజ్జి, చిడుము, తలవిూది కురుపులు తగ్గును.

పురాణ జ్వరములకు: దీని ఆకుల రసములో తేనె కలిపి సేవించిన తగ్గును.

విరుసజ్వరములకు: ఆకులరసములో అల్లం రసంకలిపి సేవించిన విరుసజ్వరములు తగ్గును.

(దీనిని దేశంలో అనేకులు అనేకవిధాలుగా వ్యాధులలో వాడుచున్నారు. వారివారి అనుభవప్రయోగములను మాకు తెలియపరచిన వాటిచే తయారు చేయబడుచున్న ఓషధీ విజ్ఞానసర్వస్వమునందు చేర్చగలము. వివరములకు డా: కోటనిత్యానంద శాస్త్రి, అనంత ఆయుర్వేదిక్ డ్రగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ అండ్ ఫార్మసీ, గాంధినగరం, విజయవాడ, 3 కి వ్రాయకోరుచున్నాము.)

—డాక్టర్ కోట నిత్యానందశాస్త్రి

మొక్కల ముఖ్యాహారంగా నత్రజని వాడకం

మొక్కలయొక్క పెరుగుదలకు అవసరమైన ఆహార పదార్థములలో నత్రజని ప్రథమ స్థానము నాక్రమించుచున్నది. సాధారణముగా నేలనుండి లభ్యమగు నత్రజని పంటలయొక్క అవసరానికి పూర్తిగా సరిపోదు. కనుకనే 'అమ్మోనియం సల్ఫేట్'ను విరివిగా వాడటం సాధారణంగా జరుగుచున్నది. నత్రజని మొక్కలయొక్క పెరుగుదలను వృద్ధిపరుస్తుంది.

ఫాస్ఫేట్ మొదలగు ఇతర ఆహార పదార్థాలను మొక్కలు వుపయోగించుకోవటము కూడా నత్రజనిపై కొంతవరకు ఆధారపడి వుంటుంది. నత్రజని తక్కువైనప్పుడు మొక్కలు బాగా పెరగక, ఆకులు పసుపుపచ్చగా నుండును.

నత్రజనియొక్క ప్రభావము మొక్కలపై వెంటనే వుండుటచే కావలసినదానికన్న అధికముగా వాడుటవలన కొన్నినష్టము లున్నాయి. అందు ముఖ్యమైనవి (1) పూతపట్టుట ఆలస్యమగును. కారణమేమన మొక్క పెరుగుదల కాలము పొడుగుకావటమే. ...

రచన:
డాక్టర్ కె. ఎస్. ఆర్. కె. శంకరరావు
(పి. హెచ్. డి.)

... టెంపరేచర్ (వేడిమి) (3) నేలయందున్న నీరు, (Moisture Content) (4) సున్నము, (5) ఎరువులు, (6) కర్బన నత్రిత రేషియో.

గాలి: భూమిలో గాలి కదలిక జాస్తిగా యున్నచో నైట్రిఫికేషన్ ఎక్కువగానుంటుంది.

టెంపరేచర్: 80 నుండి 90 డిగ్రీల ఫారన్‌హీట్ టెంపరేచరులో నైట్రిఫికేషన్ ఎక్కువగా నుంటుంది. అతి తక్కువ లేక అతి ఎక్కువ టెంపరేచర్ గల భూములలో చాల తక్కువగా వుంటుంది.

నీరు: భూమిలోని నీరు మొక్కలయొక్క పెరుగుదలకు ఎంతవరకు సరిపోతుందో అట్టి పరిస్థితులలోనే నైట్రిఫికేషన్ గూడ సరిగా వుంటుంది.

సున్నము: నేలయందు క్షారముల (Acids) సంబంధమైన పదార్థము లున్న నైట్రిఫికేషన్ తక్కువై సున్నము సరిపోయినచో ఎక్కువగును.

ఎరువులు: కొన్ని రకములైన లవణములు నేలలోని సూక్ష్మజీవులయొక్క పెరుగుదలను వృద్ధిచేయును కనుక నైట్రిఫికేషన్ కూడ ఎక్కువగును.

కర్బన నత్రజని రేషియో: పిండి పదార్థములు (Carbo Hydrates) నేలలోని సూక్ష్మజీవులకు కావలసిన శక్తిని సరఫరాచేసి అవి విపరీతముగా వ్యాప్తిచెందుటకు సహాయపడును.

దీనివలన నేలయందున్న నత్రితపదార్థములు ...

వ్యవసాయ విద్యకు తగుమైన పునాది

అవసరమని భారతవ్యవసాయ విద్యామండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 15:— దేశంలో వ్యావసాయక విద్యాసంస్థలు ఒక పద్ధతిలేకుండా నెలకొనటాన్ని నిరోధించాలని, మొత్తం వ్యావసాయక విద్యావిధానాన్ని గట్టి పునాదులపై నిలబెట్టటం అవసరమని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

భారత వ్యవసాయ విద్యామండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ వ్యవసాయ విద్యాసంస్థలు అడ్డదిడ్డంగా పెరగకుండా నిరోధించటం ప్రభుత్వానికే కాక విద్యార్థుల శ్రేయస్సుదృష్ట్యా కూడా చాల అవసరమని ఆయన నొక్కి వక్కాణించారు.

ఈసమావేశం మూడురోజులు జరుగుతుంది.

వ్యావసాయక విద్యాసంస్థలలో, ముఖ్యంగా ప్రైవేటు కళాశాలలో కనిపించిన లోటుపాటుల విషయం ప్రస్తావించి వ్యవసాయవిద్యామండలి లోగడ సూచించిన విధానం చాల అవసరమని, దానిపై జాగుచేయరాదని శ్రీ పాటిల్ చెప్పారు. వ్యవసాయ విద్యా సంస్థలను ఉన్నతస్థాయిసంఘం ఒకటి పరీక్షచేస్తుండాలని, లోటుపాట్లుగల సంస్థలను సరిచేయుటయో లేక వాటిని మూసివేయుటయో జరగాలనికూడ మంత్రి అన్నారు.

ఈ మండలి నేడు నాలుగు వర్కింగ్ గ్రూపులుగా చీలి సమావేశం కాబోతున్నది. ఈ గ్రూపులు వ్యవసాయవిద్యకు సంబంధించిన అనేక సమస్యలమీద, ముఖ్యంగా వ్యవసాయ, పశు వైద్యకళాశాల మీద ఒక సంఘాన్ని ఏర్పాటు చేయటంగురించి, ప్రస్తుత సాక్ష్య ప్రణాళికలో చేయవలసిన మార్పులను గురించి పరిశీలన జరుపుతాయి.

...

కర్నూలుకు విద్యామంత్రి ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబరు 15.— విద్య, రవాణా శాఖల మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు కర్నూలుకు ఈనెల 16 న బయలుదేరి వెళ్తారు. అక్కడనుంచి కడప, పులివెందుల వెళ్ళి 18 న రాజధానికి తిరిగివస్తారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, ఉత్పత్తి, లైవ్ స్టాక్ మార్కెట్ల బిల్లుకు చెందిన జాయింటు సెలెక్టు కమిటీ సమావేశం హైదరాబాద్‌లో 1961, సెప్టెంబరు 27న అసెంబ్లీ భవనాలలో ...

సైనిక ఆఫీసర్ల పదవీవిరమణ కాలం

ఢిల్లీ, సెప్టెంబరు 14:— ...

వారా సుబ్బారాయుడు (బద్వేలు)

విజయులు కావలెను

1962 ... క్యాలెండర్లు, శివకాశి ...

విడుదల అయ్యింది
కాశ్మీర్ శాలువలు

రు. 6/—
ANGORA FABRICS (DAPV)
Kirti Nagar, N. Delhi-15.

భారత్ పేరొందిన పేముకుర్చీలు

JBA/3

No Licence needed

American model REVOLVER
రు 777 888
రు 8/— 10/—
రు 999 రు 15/—
JAPANESE AGENCY
Ashwani House, Cawasji Patel St., Bombay-1.

చెవిటివారికి శుభవార్త
...
మాడరన్ రేడియో కంపెనీ.
మద్రాసు—10.

ప్రసిద్ధ ఖ్యాతి గాంచిన దగ్గు మందు

పెర్టూసిన్
సంజీవ్ సనుస్సారి
ఫ్రాంక్ రాస్ అండ్ కంపెనీ లి.
కలకత్తా

డి ఆయిల్డు వేరుశనగ పిట్టు
... సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ... 1819 ... మద్రాసు

సర్దార్ కార్బొనిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్
గుణదల (విజయవాడ)
(సోడాగ్యాస్ మాన్యుఫాక్చరర్లు)

ఆర్యన్
భారతదేశపు అత్యుత్తమ టూత్ బ్రష్
చాలాభాగుగా శుభ్రపరచును
చాలాకాలం మన్నుతుంది.

ఆర్యన్ మీరు కొనుటకు అత్యుత్తమమైనది

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 15:—

టాటా స్టీల్ ఆర్డినరీ—	రు. 142.50
ఇండియన్ ఐరన్	రు. 34.32
వెండి ఛ్రాద	రు. 202.75
బంగారం (ఛ్రాద)	రు. 124.25
ఆముదాలు (ఏహార్)	రు. 162.50
వేరుశనగ (జనవరి)	రు. 206.25
ప్రతిజరిల్లా ఏహార్	రు. 611.00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 15:—

బంగారం మారా. 10 గ్రాములు	122.40
,, సావరిన్ 8 ,,	98.25
వెండి 1 కి. గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

ఆంధ్ర మార్కెట్ల ధరల వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 15:— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందచేసిన టోకు ధరలు.

ధాన్యం: (ఒక క్వింటాల్ ధరలు) (ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు).

మొదటిరకం:	రు. న.పై.
విజయవాడలో సంబర్లు	42—10
గుంటూరులో సన్నాలు	44—00
తెనాలిలో సన్నాలు	38—66
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణకాటుకలు	38—43
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	41—45
పార్వతీపురంలో సన్నాలు	39—52
నెల్లూరులో మొలకొలుకులు	44—62
రెండవరకం:	
విజయవాడలో అక్కుళ్ళు	36—84
గుంటూరులో కుసుమ	41—33
తెనాలిలో కుసుమ	37—83
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	37—11
సామర్లకోటలో అక్కుళ్ళు	40—11
పార్వతీపురంలో అక్కుళ్ళు	38—18
నెల్లూరులో ఎర్రకేసర్లు	35—26
కాకినాడలో అక్కుళ్ళు	39—18

బియ్యం: (ఒక క్వింటాల్ ధరలు).

మొదటిరకం:	
విజయవాడలో సంబర్లు	70—00
గుంటూరులో సన్నాలు	65—33
తెనాలిలో సన్నాలు	62—61
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణ కాటుకలు	65—73
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	63—63
పార్వతీపురంలో సన్నాలు	61—00
నెల్లూరులో మొలకొలుకులు	70—25
కాకినాడలో సంబర్లు	69—66
రెండవరకం:	
విజయవాడలో అక్కుళ్ళు	60—00
గుంటూరులో కుసుమ	62—67
తెనాలిలో కుసుమ	60—95
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	61—71
సామర్లకోటలో అక్కుళ్ళు	61—62
పార్వతీపురంలో అక్కుళ్ళు	59—50
నెల్లూరులో ఎర్రకేసర్లు	57—50

కాయలు: ఆదోనిలో	63—12
విజయవాడలో	107—50
గుంటూరులో	106—81
విజయనగరంలో	100—51
విజయవాడలో	211—00
గుంటూరులో	212—96
విజయనగరంలో	209—00

విధి వైపరీత్యం

జయపూర్, సెప్టెంబరు 13:— మంగళవారంకు రెండువొళ్ళ దూరంలో ఇంద్రావతి గ్రామంలో నిరాశ్రయులైన ముగ్గురు స్త్రీలు ఒక గుడిలో తలదాచుకొనగా విధివైపరీత్యంవల్ల ఆ గుడిపై పిడుగుపడి వారు మరణించారు. ఈ సంఘటన గత శనివారంనాడు జరిగింది.

అపరాలు: (ఒక క్వింటాల్ ధరలు).

కందులు:	
విజయవాడలో	36—00
గుంటూరులో	33—00
రాజమండ్రిలో గుడివాడ రకం	
పార్వతీపురంలో	37—53
పెసలు:	
విజయవాడలో	52—00
గుంటూరులో	52—00
రాజమండ్రిలో దేశవాళి రకం	49—20
పార్వతీపురంలో	44—54
విజయనగరంలో దేశవాళిరకం	46—28
మినుములు:	
విజయవాడలో	36—00
గుంటూరులో	36—00
రాజమండ్రిలో	41—32
పార్వతీపురంలో	44—00
విజయనగరంలో	48—42
శనగలు:	
విజయవాడలో	40—00
గుంటూరులో	42—87
రాజమండ్రిలో పంజాబు రకం	
పార్వతీపురంలో	45—07
విజయనగరంలో పంజాబురకం	46—44

వేరుశనగపప్పు: (ఒక క్వింటాల్ ధరలు).

గుండ్లు:	
అమెరికన్ రకం వేటపాలెంలో	477—27
ఇండియన్ రకం వేటపాలెంలో	445—45
బద్దలు: వేటపాలెంలో	400—00
ముక్కలు: వేటపాలెంలో	318—18

పొగాకు: (ఒక క్వింటాల్ ధరలు).

నాటు: విజయవాడలో	242—00
దూది: (ఒక క్వింటాల్ ధరలు).	
కాకినాడ రకం: గుంటూరులో	232—00
ఉల్లిపాయలు: (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటిరకం: తాడేపల్లిగూడెంలో	33—00
రెండవరకం: తాడేపల్లిగూడెంలో	23—00
నెయ్యి: (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	472—89
మిర్చి: (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	174—00
కొబ్బరికాయలు: (వెయ్యికి ధరలు).	
రాజమండ్రిలో	185—00
పసుపు: (ఒక క్వింటాల్ ధరలు)	
కొమ్ములు: కడపలో	97—00
కాయ్పారు: ,,	88—18
బెల్లం: (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటిరకం: అనకాపల్లిలో	43—10
రెండవరకం: అనకాపల్లిలో	33—10
మూడవరకం: అనకాపల్లిలో	28—67

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 15:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.50
వేసవి పిండు	78—50
వేరుశనగనూనె (కేన్‌టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	196.21
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వీన్ కొబ్బరినూనె	42.00
	41.25
వేరుశనగా కేకు	29.75

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మేలిమి బంగారం రెడి 10 గ్రాములు	127.00
పిట్టా బంగారం రెడి 10 గ్రాములు	125.00
బార్‌సిల్వర్ రెడీ కి. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15


హైదరాబాద్ లో సెప్టెంబరు 10 వ తేదీన కేంద్ర ఆరోగ్యమండలి నవమవార్షిక మహాసభను ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభించినప్పటి చిత్రం.

దేశదేశాలలో శ్రీ కోరాడ ఖ్యాతి

ఏలూరు వీడ్కోలుసభలో ప్రముఖుల ప్రసంగాలు

ఏలూరు సెప్టెంబరు 12:— ఏలూరు కళాక్షేత్రము హాలులో శ్రీ కోరాడ నరసింహారావు ద్వితీయ విదేశ పర్యటన సందర్భముగా సెప్టెంబరు 10 వ తేదీ జరిగిన వీడ్కోలు సభకు శ్రీ నీలంరాజా వెంకటశేషయ్య (ఆంధ్ర ...) అధ్యక్షత వహించారు. ... గోపాలస్వామి (ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు) ... రెహమాన్, రాగిణి, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, రాజసులోచన, లలిత నాట్యకళానికేతన్ (రాజమండ్రి) ఈ సభ జయప్రదం కావాలనీ, విదేశ పర్యటన శుభప్రదం కావాలనీ, శుభసందేశాలు ...

స్వతంత్రపార్టీ కార్యకలాపాలు

ఏలూరు, సెప్టెంబరు 6:— పశ్చిమ గోదావరిజిల్లా పార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశం కొమ్మారెడ్డి బాపయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు మేకల రంగయ్య, బాదరవాడ అచ్యుతరామరాజు, యేలేశ్వరపు శ్రీనివాసరావు, కందుల రాధా గోపాలకృష్ణరావు, ఎం. రామచంద్రరావు, కె. వి. వి. శోభనాచలరావు తుమ్మల పూర్ణచంద్రరావు ప్రభృతులు పాల్గొన్నారు. పోపూరి కామేశ్వరరావుగారిమృతికిసంతాపాన్ని తెలియబరుస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగగాక అని తీర్మానించడమైనది. ...

అమ్మకంపన్ను సవరణ బిల్లు

విజయవాడ సభ నిరసన

విజయవాడ, సెప్టెంబరు 11:— ...

కన్నడ సేవాసంఘం వార్షికోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 11:— ...

తాండవనదికి హైలెవల్ ఛానల్

తుని, సెప్టెంబర్ 11:— ...

ఏలూరు కాలేజి సాహాయ్య సమితి

ఏలూరు, సెప్టెంబరు 11— ...

కార్మిక సంఘాల సమావేశం

నరసరావుపేట, సెప్టెంబరు 13:— ...

స్వతంత్ర, జనసంఘ పార్టీలకలయికసమస్య

శ్రీ కృష్ణమీనన్ విమర్శపై శ్రీ రంగా వివరణ

నిడుబ్రోలు, సెప్టెంబరు 13:— "స్వతంత్ర పార్టీకి ప్రజాలికా బద్ధమయిన ఆర్థిక వ్యవస్థలో విశ్వాసం ఉన్నది. రైతులకు వృత్తులవారికి స్వేచ్ఛ అవసరమవుతుంది. జనసంఘం కూడా దాదాపు ఇదేధోరణిలో ఆలోచిస్తున్నట్లు కనుపిస్తుంది." అని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.జి. రంగా వివరించారు. ఇటీవల హైదరాబాద్‌లో శ్రీ కృష్ణమీనన్ స్వతంత్రపార్టీ, జనసంఘం కలయికపై చేసిన విమర్శకు సమాధానంగా స్వతంత్రపార్టీ జనసంఘంల మధ్య ఎన్నికల ఒప్పందం గురించి చర్చ ఏదీ జరగలేదని శ్రీ రంగా అన్నారు.

వారి స్నేహితులు తప్పుదారిని పట్టించి, ఉండవచ్చుననీ, అందువల్ల శ్రీ కృష్ణమీనన్ ఇట్టి విమర్శలు చేసివుంటారనీ, శ్రీ రంగా పేర్కొన్నారు.

స్వతంత్ర పార్టీ ప్రతినిధులతోను, ఇద్దరు తెలంగాణా స్వతంత్రసభ్యులతోను, శ్రీ లచ్చన్న తైజాన్‌కమిటిని ఏర్పాటు చేయుటంపట్ల తను సంతృప్తిని వెల్లడించారు.

కాంగ్రెసుపార్టీ సోవియట్ పద్ధతిని మన దేశంలో అమలు పరచడానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

విశాఖజిల్లాలో స్వతంత్రపార్టీ పోటీ

విశాఖపట్టణం, సెప్టెంబరు 12:— విశాఖపట్టణం జిల్లాలో పదిహేడు అసెంబ్లీ సీట్లకు స్వతంత్రపార్టీ పోటీ చేయనున్నది. రెండు పార్లమెంటు సీట్లకు అభ్యర్థులను నిర్ణయించవలసి ఉన్నది.

శ్రీ ఆర్. లచ్చపాత్రుడు నర్సీపట్నంనుండి ...

గుంటూరుజిల్లా రెడ్‌క్రాస్

శిక్షణశిబిరం

...

చిలకలూరిపేటలో నాదస్వర గురుకులం

చిలకలూరిపేట, సెప్టెంబరు 6:— చిలకలూరిపేటలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఈనెల 1 వ తేదీన నాదస్వర గురుకులాన్ని ప్రారంభించింది.

ఈ ప్రారంభోత్సవానికి శ్రీ వెంపటి కామరాజు నేయులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జాస్తి వెంకట నర్సయ్య, మురికిపూడి సత్యనారాయణాచార్యులు, ధూళిపాళ సుబ్రహ్మణ్యం, మహావాది వెంకటప్పయ్యశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

కులపతి శ్రీ ఆదం సాహెబ్ తన ప్రసంగంలో ప్రభుత్వానికీ, అకాడమీకీ కృతజ్ఞత తెలిపి, విద్యార్థులు ఈ సదవకాశం వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

హిందూ సమావేశం జనసంఘం వ్యతిరేకత

కార్యదర్శి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 13.— హిందూ సమావేశం జరపడానికి అఖిలభారత జనసంఘం వ్యతిరేకమని జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి నిన్న ఇక్కడ చెప్పారు. అయితే తనపార్టీ సభ్యులకు ఆసమావేశంలో పాల్గొనకూడదని ఎలాంటి ఆదేశం ఇవ్వడం లేదని కూడా ఆయన అన్నారు.

"మా సభ్యులకు పార్టీ విధానాలు బాగా తెలుసును. వారికి ఎలాంటి ఆదేశం ఇవ్వవలసిన అవసరంలేదు, అని ఆయన అన్నారు.

కోనసీమ అభివృద్ధికై సమావేశ తీర్మానాలు

అమలాపురం, సెప్టెంబర్ 13:— కోనసీమ అభివృద్ధి కార్యవర్గం సెప్టెంబరు 10 వ తేదిని చిత్రపు వరదరాజాగారి అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

నౌకాదినోత్సవసందర్భమున డిశంబరు 15 వ తేదీని, 'రాష్ట్రమందలి రేవుల అభివృద్ధి' అను విషయముపై రాష్ట్ర కాలేజీలలోని విద్యార్థులకు వ్యాసరచనపోటీ యీ ఏడూ గూడ పెట్టవలెననియు, ఆ వ్యాసముల నందుకొనుటకు గడువు నవంబరు 15 గ నిర్ణయించుటకు ఈ కార్యక్రమమును శ్రీ బి. ఎ. ఆర్. సోమయాజులు గారు నిర్వహించుటకును సభ తీర్మానించడమైనది.

బ్రహ్మసట్నం స్కీము, కోనసీమ మత్స్య పారిశ్రామికసభ నిర్ణయములు, గోదావరి ప్రాజెక్టుల మహాసభ నిర్వహణమునకు సహకరించుట, శ్రీ పొట్టి శ్రీరాములు ఉత్సవములు జరిపించుట మొదలగు విషయముల గురించి యీ సభవారు తర్కించారు.

కోనసీమ స్వాతంత్ర్య యోధుల సమగ్రమైన చరిత్ర సేకరించవలెననియు, వరదల సమయమందుకూడ రాకపోకలకు అభ్యంతరము కలుగకుండునట్లుగా గోదావరి ముఖ్యరేవులలో శక్తిసంతమైన స్టీమరులను, లాంచీలను ప్రభుత్వమువారు యేర్పాటుచేయవలయుననియు యీసభవారు కోరుతూ తీర్మానించారు.



Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 255
10 పేజీలు వెల : 13 నయాపైసలు
చిత్తూరు : ఆదివారం
17-9-1961

నాగార్జునసాగర్ నిర్మాణ సంస్థకు శ్రీశైలం పోచంపాడు అప్పగింత

సిమెంటు లోటు దాదాపు నివారణమైనట్లే

అవసరమైన ప్రేలుడు సామగ్రి కొరత: కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 16—

నాగార్జునసాగరం నిర్వహణ సంస్థ పరిపాలకుడే, శ్రీశైలం విద్యుదుత్పత్తి కేంద్రం పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాలను గూడా చూస్తూ ఉండాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. నిర్వహణ సంస్థ హైదరాబాదులోనే ఉంటుంది.

మాచెర్ల సిమెంటు కర్మాగారంలో రెండు రోజుల క్రిందటినుంచీ 250 టన్నుల నుంచి 300 టన్నులకు ఉత్పత్తిని పెంచినది. డిసెంబరు [illegible] ఉత్పత్తిని ఇంకా పెంచాలని [illegible] నిశ్చయించారు. సాలుకు [illegible] టన్నులు ఉత్పత్తి [illegible] మాచెర్ల సిమెంటు కర్మాగారంనుంచి సిమెంటు అవసరాలను తీర్చుకోవాలని ప్రాజెక్టు నిర్వాహకుల ఆశయం. విజయవాడనుంచి మంగళగిరి నుంచీ సిమెంటు తెచ్చుకోవడం ఇన్నాళ్లూ చాలా వ్యయంతో జరుగుతున్నది.

అయితే నిర్మాణంలో రాళ్లు బద్దలు కొట్టడానికి అవసరమైన ప్రేలుడు పదార్థాల కొరత తీవ్రంగా ఏర్పడింది. వీటికోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వ్రాసింది.

[illegible] ప్రేలుడు పదార్థాలు అవసరం. ఈ ప్రాంతం కొండ ప్రాంతం.

ఉక్కు కర్మాగారాలకు కూడా ప్రేలుడు పదార్థాలు అవసరం. అందువలన రక్షణశాఖ వారు కొంత ప్రేలుడు పదార్థాన్ని ఆ కర్మాగారాలకు కేటాయిస్తున్నారు.

గత రెండు నెలలుగా ప్రేలుడు పదార్థాలు లేక ప్రాజెక్టుపని మందగిస్తున్నది.

దిగుమతి అయినా చేయించి ప్రేలుడు పదార్థాలు లభ్యం చేయగలమని భారత ప్రభుత్వం హామీ ఇచ్చినదట.

ఇదిగాక అవసరమైన ఉక్కు గూడా సరిగా లభ్యం కావడంలేదు. దుర్గాపూర్ కర్మాగారం నుంచి హెచ్చు ఉక్కును రైల్వేలకు ఇస్తున్నారు. ప్రాజెక్టుకు కావలసిన ఉక్కు సకాలంలో దొరకడంలేదు. ప్రస్తుతం సకాలంలో దిగుమతి చేయించి అయినాసరే లభ్యం చేయించాలని కేంద్రాన్ని కోరారు.

మాచెర్ల సిమెంటు కర్మాగారానికి కావలసిన బొగ్గును సరిగా సరఫరా చేయాలని గూడా భారత ప్రభుత్వాన్ని కోరారు.

ప్రాజెక్టు ప్రాంతాన్ని సక్రమంగా నిర్ణీత కార్యక్రమం ప్రకారం అభివృద్ధి చేయడానికి ఒక కార్యక్రమాన్ని నిర్ణయించారు.

నవ్య సంగీత నాటక అకాడమీ

ఢిల్లీ, సెప్టెంబరు 16—పూర్వపు సంగీత నాటక అకాడమీ స్థానంలో ఒక నవ్యసంగీత నాటక అకాడమీ సంస్థను అవసరసంఘ సభ్యులు ఎనిమిదిమందితో ఏర్పరచి పూర్వపు సంస్థ కృషిని అప్పజెప్పి సెప్టెంబరు 11 న ప్రభుత్వం కొత్తగా సంస్థను రిజిష్టరు చేయించింది.

ఈ నూతన సంస్థ అవసర నిర్వాహక సంఘ అధ్యక్షులుగా మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ ఒడయార్ నియమితులయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే దాకా ఈ అధ్యక్షుని తాత్కాలిక కార్యవర్గం సంస్థ నిర్వాహక వ్యవహారాలు చూస్తుంది.

పూర్వపు సంస్థకు కల సాంస్కృతిక, కళ, నాటక, సంగీతాది అభివృద్ధి కలాపమంతా ఈ సంస్థకు ఇప్పుడు అప్పజెప్పారు.

1952 మే 19 న కేంద్ర విద్యాశాఖ స్థాపించిన సంగీత నాటక అకాడమీ 1961 సెప్టెంబరు 11 నుండి రద్దుచేసివేశారు.

ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థి పత్రాలు

అర్హతకు, దరఖాస్తుల పరిశీలన విధానం

హైదరాబాద్, సెప్టెంబరు 16—ఆంధ్రలో వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు తరఫున పోటీకై ప్రస్తుత శాసన సభ్యులనుండి వచ్చిన దరఖాస్తులను ముగ్గురు సభ్యుల సంఘం పరిశీలిస్తున్నారు.

సభ్యుల పూర్వ రికార్డు అంతా జాగ్రత్తగా పరిశీలించి నాలుగు విభాగాలుగా విభజించినట్లు తెలుస్తోంది.

160 మంది అభ్యర్థులను కేవలం అభ్యర్థుల విశిష్టతను బట్టి ఎన్నుకొంటారట. స్వయంగా వ్యక్తిశీలురు అవటమే కాకుండా వారి అభ్యర్థనను ఆయా నియోజక వర్గాలలో అధిక సంఖ్యాకులు పరిశీలక సంఘాలు ఆమోదించిన ఉన్నవారని చూస్తారట.

20 మంది విషయంలో "క్రమ శిక్షణా రాహిత్యం" పేరిట వచ్చిన ఆరోపణలను పరిశీలిస్తున్నారు.

మరో 20 మంది శాశ్వతంగా హైదరాబాదు నగరంలో స్థిరపడిపోవటంతో తమ తమ జిల్లాలకు, నియోజక వర్గాలకు దూరమయారన్న విషయం పరిశీలిస్తున్నారట.

ఒక పది కొందుగురు సభ్యులు, ప్రస్తుత శాసనసభకు ఎన్నికైననాటి నుండి ఈ నాటి వరకూ ఎన్నడూ సభలో నోరువిప్పి భంగ మొనర్చుకొన్నపాపాన పోలేదట. అయినా వారి వారి నియోజకవర్గాలలో వారికున్న పలుకుబడి దృష్ట్యా కాస్త కనిపెట్టవలసిన అవసరం ఎన్నికసభ్యులకు కలగవచ్చునట.

భూటాన్‌లో జలధాకా జలవిద్యుదుత్పత్తి కేంద్ర స్థాపనకు భారతదేశం సహాయం చేస్తున్నది. ఈ ఒప్పందంపై సంతకం చేస్తున్న భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మెదోర్జీ (మధ్యన ఉన్న ఇద్దరూ)

అమెరికాచేకూడా అణ్వస్త్ర పాటవ పరీక్ష ప్రారంభం

నెవాడావద్ద భూగర్భంలో చిన్నబాంబు ప్రయోగించారట

వాషింగ్టన్, సెప్టెంబరు 16—

మూడేండ్లతర్వాత అమెరికా కూడా నిన్న తిరిగి అణ్వస్త్ర పాటవపరీక్షలు ప్రారంభిస్తూ నెవాడాప్రాంత పరీక్షాస్థలంలో భూగర్భంలో స్వల్ప ప్రమాణ శక్తివంతమైన అణ్వస్త్రాన్ని ప్రేల్చినట్లు, ప్రేల్చిన కొన్ని నిముషాలకే అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ప్రకటించారు.

తమ పరీక్షలవల్ల, అణుధూళి వాతావరణంలోనూ భూమిపైన రావటం ఏమాత్రమూ లేదనీ, ఆ విధంగా రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలకు తమ అణ్వస్త్రపాటవ పరీక్షలకు చాలా తేడా ఉందనీ, అధ్యక్షుడు కెన్నెడీ తెలిపాడు.

అతి అయిష్టతతో రష్యా బలవంతంగా ప్రారంభించి తమను కూడా పరీక్షలు ప్రారంభించవలసిన స్థితికి దిగలాగటంవల్ల ఈ పరీక్షలు తాము ప్రారంభించవలసివచ్చినట్లు కెన్నెడీ తెలిపారు.

అయితే ఎంత విస్తృత అవకాశాలతోనైనా సరే అణ్వస్త్ర పాటవ పరీక్షానిషేధపు ఒడంబడికకు తాము ఎప్పుడూ సంసిద్ధమే అని అన్నారు.

ఇప్పటికే రష్యా పది అణ్వస్త్రపాటవ పరీక్షలు సాగించింది. అందులో మూడు బృహత్పరిమాణంకల మెగాటన్ను శ్రేణి బాంబులు. నిన్న సాయంత్రం 5 గంటలకు (జి. యం. టి.) అమెరికా ఈ ప్రయోగం చేసింది.

ఇకముందు చెయ్యనున్న ప్రయోగాలను ముందు తెలిపేదిలేదనీ చేసిన అన్ని ప్రయోగాలను కూడా తెలుపకపోవచ్చునని సమాచార కార్యదర్శి పియరీసాలింజర్ విలేఖరులతో అన్నారు.

స్వేచ్ఛా ప్రపంచ రక్షణకుగానూ అమెరికా ఈ పాటవ పరీక్షలు ప్రారంభించినట్లు అధ్యక్షుడు కెన్నెడీ వర్ణించారు.

పోర్చుగల్‌కు హెచ్చరిక

ఆఫ్రికాలో శీఘ్రగతిని సంభవిస్తున్న పరిణామాలను గుర్తించి పోర్చుగల్ తన విధానం మార్చుకోటం అవసరమని అధ్యక్షుడు కెన్నెడీ హెచ్చరించారు.

నిన్న అధికార భవనంలో పోర్చుగల్ నూతన రాయబారి తన అభిజ్ఞాపత్రాలను అధ్యక్షుడు కెన్నెడీకి అందిస్తుండగా అధ్యక్షుడీ సలహా యిచ్చారు.

ఆఫ్రికాలో శీఘ్రగమనంలో మార్పులు వస్తున్న పశ్చిమదేశాలు సరియైన దారవతో ప్రవర్తిస్తే, ఇప్పటికీ తమ ప్రాబల్యం నిలుపుకోవచ్చు నన్నారు.

అంగోలాలో పరిస్థితి ప్రపంచరాజ్య సంఘానికే అలజడి కల్గించేదిగా ఉంటుందని కెన్నెడీ అన్నారు.

పోర్చుగల్ రాయబారి అంగోలాలో విదేశాల ప్రోద్బలంవల్లే అల్లరులు జరుగుతున్నాయంటూ తమను సమర్థించుకోజూచారు. ఆ దుష్ప్రచార మూలంగా పోర్చుగల్ మిత్రులు కూడా అపోహ పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం తీసుకొంటున్న జాగ్రత్తలవల్ల ఇప్పుడంతా సరిఅయిపోతున్నదని కెన్నెడీకి చెప్పుకొన్నారు.

బ్రిటన్ వత్తాసు

అమెరికా తిరిగి ప్రారంభించిన అణ్వస్త్ర పాటవ పరీక్షలకు బ్రిటన్ తన సంపూర్ణ ఆమోదాన్ని తెలియపరిచింది.

బాన్, సెప్టెంబర్ 16—నిన్న జర్మన్ ఛాన్సలర్ కాన్రాడ్ అడినోవర్‌కు ఎవరో పోస్టుద్వారా పార్శిల్లో ఒక బాంబును అమర్చి పంపారు కానీ, రక్షణశాఖ పోలీసులు త్రోవలోనే దానిని పట్టివేసి బాంబు ప్రేలకుండా చేశారని జర్మన్ ప్రభుత్వం ప్రకటించింది.

టర్కీ మాజీ మంత్రుల ఉరితీత

ఇస్తాంబుల్, సెప్టెంబరు 16—టర్కీ మాజీ ఆర్థికమంత్రి హసన్ పొలాట్కాన్‌ను, మాజీ విదేశాంగమంత్రి ఫతేన్ జోర్లూను నేడు ఉదయం ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ననుసరించి ఉరితీసినట్లు విశ్వసనీయమైన సైనికవర్గాలద్వారా తెలుస్తున్నది.

మాజీ ప్రధాని మెండెరిస్ గురువారం రాత్రి నిద్రపట్టే మత్తు మాత్రలు అధికంగా సేవించటంవల్ల, ఉరితీసేందుకు తగిన స్థితిలో లేరని, ఆయన్ను ఉరితీయటం అప్పటికి ఆపివేశారు.

అస్సాంకు కొత్తమంత్రి

శ్రీ సంగ్మా స్థానంలో

షిల్లాంగ్, సెప్టెంబరు 15—అస్సాం అసెంబ్లీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ మహాంసింగ్ నేడు మధ్యాహ్నం రాజభవన్‌లో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు.

అస్సామీ భాషను అస్సాం రాష్ట్ర భాషగా చేసినందుకు నిరసనగా మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన కేప్టెన్ విల్లియంసన్ సంగ్మా స్థానంలో ఈయన మంత్రి అయ్యారు.

శ్రీ మహాంసింగ్‌ఖాసీ, జయంతియా కొండ జిల్లాలోని చెర్రపుంజీ నియోజకవర్గంనుంచి ఎన్నుకున్న కాంగ్రెసు అభ్యర్థి.

క్రుశ్చేవ్‌తో భేటీ సూచనకు కెన్నెడీ నిరాదరణ

బెర్లిన్ సమస్యకు పరిష్కారం చూస్తామని తటస్థరాజ్యాలకు జవాబు

వాషింగ్టన్, సెప్టెంబరు 16—

బెర్లిన్ సమస్య శాంతియుతంగా పరిష్కరించేందుకు మాత్రం అమెరికా ప్రయత్నిస్తుందనీ, అయితే తటస్థరాజ్యాలు సూచించినట్లు త్వరలో క్రుశ్చేవ్‌ను తను కలుసుకోవటం ఇప్పట్లో వీలులేదనీ నిరాకరిస్తూ, తటస్థ రాజ్యాల సంస్థకు వ్రాసిన ఉత్తరంలో అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ తెలిపారు.

ప్రైవారంలో న్యూయార్కులో గ్రోమికో, రస్కులు సంప్రదింపులు జరుపనున్నారని, సోవియట్ అభిప్రాయాలేమిటో సహేతుక విధానంలో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నారో లేదో దానితో ఋజువు బయల్పడి పోతుందని కెన్నెడీ వ్రాశారు.

నిన్న అధ్యక్షుడు, రస్కు, ఫ్రాన్సు పశ్చిమ జర్మనీ బ్రిటన్ విదేశాంగమంత్రులతోనూ అల్పాహార విందులో సమాలోచనలు జరిపారు.

బెర్లిన్ విషయం చివరికి ఎలాగో పరిష్కారం అవక తప్పదన్న విశ్వాసం వెలిబుచ్చారు. "రష్యా బెదిరింపులకు మాత్రం జడిసి అమెరికా ఏ ఒప్పందానికీ వచ్చేది లేదని ఖండితంగా వెల్లడించారు.

తటస్థరాజ్యాలకు వ్రాసిన లేఖ నకళ్లను సుకర్నో, మోడీ అధ్యక్షుడు కేతాలకు అందజేశారు.

ఊరిమిదపడ్డ వన్యమృగం

ఢిల్లీ, సెప్టెంబరు 16—ఇక్కడకు 8 మైళ్ళ దూరంలో ఉన్న దిల్షద్‌గార్డెన్సు కాలనీలో ఒక అడవి జంతువు రెండు రోజులలో ఇద్దరిపైబడి గాయాలపరిచింది. ఇది తోడేలో, దుమ్ములగుండో వారు గుర్తుపట్ట లేకపోయారు.

కటాంగాకు హెచ్చు సమితి సేనల ప్రయాణం

బ్రిగేడియర్ రాజా ప్రకటన: పాశ్చాత్య దేశాల కినుక

లియోపోల్డ్‌విల్లీ, సెప్టెంబరు 16—

కటాంగాలో సమితి సేనలకు సహాయంగా కాంగోలో ఉన్న సమితిసేనలనేకం వస్తున్నాయని కటాంగాలో సమితిసేనాని బ్రిగేడియర్ కె. ఎ. ఎస్. రాజా ప్రకటించారు. సమితి సేనలపైన దాడులు చేయడానికి బాధ్యులైన యూరపియన్ వైమానికులను హెచ్చరించవలసినదిగా సమితిని బ్రిగేడియర్ రాజా కోరారు.

ఎలిసబెత్‌విల్లీలో పరిస్థితిని గురించి బ్రిగేడియర్ రాజా ఇట్లా చెప్పారు:—తమపైన ఎవరైనా దాడి చెస్తేతప్ప, సమితి సైనికులెవ్వరూ కాల్పులు సాగించరాదని ఉత్తర్వులు చేయడమైనది. నగరంలో నిన్న కర్ఫ్యూ విధించారు. నేడు లేదు. ఆహార పదార్థాలుగానీ ఇతర అవసర పదార్థాలుగానీ కొరతగా లేవు. టెలిఫోన్ వ్యవస్థలను చాలావరకు మరామ్మతు చేయడమైనది. కటాంగా వారు లెవ్వరైనా కాల్పులకు దిగేపక్షంలో అంతర్జాతీయ ఆచారం చొప్పున వారిపైన కాల్పులు జరుపవలసి వస్తుంది. విమానాశ్రయంపైన ఎవరైనా దండయాత్ర చేస్తే, సమితి సేనలు ఎదురు కాల్పులు జరుపుతాయి. సమితి సేనలు నిన్న నగరంలో వశం చేసుకున్న స్థావరాలన్నీ సమితి వశంలోనే ఉన్నాయి.

"స్వతంత్ర కటాంగా రేడియో" ప్రసారం చేస్తున్న వార్తలను ప్రజలు నమ్మరాదు. ఆసుపత్రి కార్లపైన సమితి సేనలు దాడి చేశాయనడం సరికాదు— ఆసుపత్రి రెడ్ (క్రాస్) కారునుంచే సమితి సేనలపైన కాల్పులు ప్రారంభమైనాయి.

ఐర్లాండ్ సేనలకు హెచ్చు నష్టం

కటాంగాలో సమితి ప్రధాన ప్రతినిధి శ్రీ ఓబ్రియన్ 70 మైళ్ళ దూరాన ఉన్న జాదత్‌విల్లీవద్ద జరిగిన పోరాటంలో ఐర్లాండ్ సైనికులు చాలా నష్టపడ్డారని చెప్పారు.

(మిగతా 2 వ పేజీలో)

సమితి నిబంధనావళిపై చర్చ ఏడాది వాయిదా

సమితి, సెప్టెంబరు 15—ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం సమితి నిబంధనావళి సవరణ సంఘ నియామకాన్ని మరో సంవత్సరంపాటు వాయిదా వేయాలని నిన్న తీర్మానించారు.

బా బూ జీ....



ముందు కాంగ్రెసువారి ఎన్నికల ప్రణాళిక తయారు కానివ్వండి. ఆపైన ప్రతిపక్షాలు అంతకంటే మెరుగుగా తయారు చేస్తాయి!

తారాసింగ్ సూర్యదేవ్‌ల జాగారం

నిద్ర పట్టలేదని వైద్యుల ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 16—33 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న మాస్టర్ తారాసింగ్‌కు నిన్నరాత్రలంతా ఆరాటంగా ఉండినందువల్ల నిద్రపోలేదని నేటి వైద్య ప్రకటనలో పేర్కొన్నారు.

మూత్రవ్యాధివల్ల రక్తం ప్రసరించినట్లు నిస్సత్తువ ఎక్కువైనదని తెలియజేశారు. దేహం అంతా పాలిపోయిందని, గుండె, ఊపిరితిత్తులు మాత్రం మామూలుగా పనిచేస్తున్న వని కూడా వివరించారు.

పోటీ ఉపవాసం సాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ కూడా నిన్నరాత్రి నిద్రపోలేకపోయారని, ఆరాటం, మగతవల్ల బాధ పడినట్లు వైద్యులు తెలియజేశారు. నడుములోను గుండెలో, పొత్తికడుపులో నొప్పి ఉన్నట్లే ఉంది.

సరూప్‌సింగ్ విజ్ఞప్తి

అకాలీదళ్ అధిష్ఠానవర్గ మాజీ సభ్యుడు శ్రీ సరూప్‌సింగ్ నిన్న ఒక ప్రకటన చేస్తూ, పంజాబీసుబా సమస్యపై ప్రధాని నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటనను గూర్చి మళ్ళీ ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మాస్టర్ తారాసింగ్ జీవితం అపాయపరిశను సమీపిస్తున్న యీ సమయంలో, మధ్యవర్తులు తమ తమ ప్రయత్నాలను విరమించుకోదలచిన యీ సమయంలో అకాలీదళ్ సమయానుకూలంగా ధైర్యం వహించి నిరాహారదీక్ష విరమించవలసిందిగా తారాసింగ్‌ను అభ్యర్థించాలని సూచించారు.

తారాసింగ్ కోరే పంజాబీ, సుబాకు ప్రధాని నెహ్రూ పార్లమెంటులో వివరించిన విషయాలకు మధ్య ఉన్న తేడా అంతా సరిహద్దుల నిర్ణయమేననీ, దానికోసం నిరాహారదీక్ష కొనసాగించడం తగదని వివరించారు.

నిన్న ఢిల్లీలో పాటియాలా మహారాజా, శ్రీ మౌళి చంద్రశర్మలు అనేకసార్లు దేశీయాంగ మంత్రిని కలుసుకొని మాట్లాడారు.

సిక్కు గురుద్వారాలపై పోలీసు దాడులు

మొత్తం 49 మంది అరెస్టు: అకాలీ కార్యవర్గం నిరసన

చండీఘర్, సెప్టెంబరు 16—

నిన్న పోలీసులు అంబాలా, లూధియానా, నభా, ఫతేగర్ సాహెబ్ గురుద్వారాలపై దాడి చేసి, 44 గురు అకాలీలను అరెస్టు చేశారు.

అరెస్టు చేసినవారిలో నేరస్థులుగా ప్రకటించిన అకాలీలు కూడా ఉన్నారు.

అంబాలాలో పోలీసులు మాజీ సాహెబ్ గురుద్వారాపై దాడిచేసి 22 మంది అకాలీలను అరెస్టు చేశారు. వీరిలో అంబాలా జిల్లా అకాలీదళ్ సంత్ జగత్‌సింగ్ సర్హాలి కూడా ఉన్నారు. ఇతడిని లోగడ నేరస్థుడుగా ప్రకటించి ఉన్నారు.

గురుద్వారాపై పోటుదాడి జర్గాల మధ్య పోలీసు స్టేషన్ ముందు సిక్కు మహిళలు

(మిగత 8 వ పేజీలో)

తూర్పుజర్మనీ సరిహద్దు ప్రజల తరిమివేత

వాషింగ్టన్, సెప్టెంబరు 16—తూర్పు జర్మనీ పరిపాలకులు, సోవియట్ బలాల పత్తాసుతో బెర్లిన్, జర్మనీల సోవియట్ విభాగం సరిహద్దున ఉన్న తూర్పు జర్మన్ పౌరులను మూక మొత్తంగా అరెస్టులుచేసి దేశాంతరం పంపించాలని చూస్తున్నట్లు అమెరికన్ ఉద్యోగులు వెల్లడిస్తున్నారు.

ఆ ప్రాంతంలో పౌరుల రాకపోకలను అన్నిటినీ స్తంభింపజేసి బెర్లిన్‌లోకి వచ్చే ఇతర మార్గాలను కూడా తాత్కాలికంగానే మూసివేయ చూస్తున్నట్లు వీరు తెలిపారు. (వీరు తమపేర్లు బయట పెట్టదలచలేదు) కొద్ది రోజులలో మూక మొత్తంగా అరెస్టులు అల్లరులు జరుగుతవని వీరి అంచనా.

భారతీయ వస్త్రాలు....ఖాతా పుస్తకం, కత్తి, తెర ఓడల ద్వారా...

పద్దెనిమిదో శతాబ్దపు తొలి సంవత్సరాలు... కలకల లాడే కలకత్తా రేవు... పోటు తగ్గగానే ఒక "తూర్పు ఇండియా మనిషి" లంగరెత్తాడు, తనతోకూడా ఎన్నో అమూల్యమయిన వరవులు తీసుకెళుతున్నారు—జరీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, అపురూపమయిన చేనేత వస్త్రాలు...

భారతీయ వాణిజ్య చరిత్రలో ఆదొక మహత్తర ఘట్టం. ఖాతా పుస్తకం, కత్తులతో పాలన అన్నది ఆనాటి రీతి. "తూర్పు ఇండియా మనిషి" వెళ్లని చోటంటూలేదు, అతని సాహసాని అంతు లేదు—తుపానులు, దారీతెన్నూ లేని సముద్రం, సముద్రపుదొంగలు, పోటీవర్తకులతో పోరాటం వేటికీ ఖాతరు చేసేవాడుకాదు. విర్భయంగా భారతీయ వస్తువుల్ని పాశ్చాత్య దేశాలకు చేర్చేవాడు.

భారతీయ వస్త్రాలకు ఈ నాటికీకూడా ప్రపంచమంతా గిరాకీవుంది. "తూర్పు ఇండియా మనిషి" మరిలేక పోయినా, పాత నేత విధానాలలో అధునాతన యంత్రాలువచ్చినా, మునుపటి సాంప్రదాయం, మునుపటి అనన్య సామాన్య మయిన వనితం, అవి ఈ నాటికీవున్నాయి. క్రింద ఉదహరించిన మిల్లులో నిత్యం తయారయ్యే 80,000 గజాల బట్టలో ఇది ప్రతిఫలిస్తుంది.

సాయాజీ మిల్సు నెం 2
వల్లభన్ రోడ్డు, బొంబాయి-18

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C'S

[illegible]

PRACTICAL RADIO COURSE BY POST

20 సం.ల అనుభవమున్న దక్షిణ ఇండియా లో సుప్రసిద్ధ సంస్థ వారి పోస్టల్ ట్యూషన్ క్లాసులు.

వి. ఎస్. రాజగోపాలన్
టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్
స్మిత్‌లేన్, హౌంటరోడ్డు, మద్రాసు-2



ప్రపంచఖ్యాతి పొందిన దగ్గు సిరప్

కోరింత దగ్గుకు ఇతర అన్ని దగ్గులకు

పెర్టుసిన్

అన్ని వయస్సులవారికి కుశలం

ఫ్రాంక్ రాస్ అండ్ కో లి.,
కలకత్తా

V.S. & Sons SWEETS

మద్రాసు సేల్సు డిపో
2/121 ఐదియప్ప నాయకన్‌వీధి
జి. టి. మద్రాసు.

అప్పులు

రు. 9,600 ల వరకు [illegible]

ALORA & CO.,
Machhliwalan, (A.P.) Delhi-6.

ఆప్‌కో బేటరీస్ లి.,
బెంగుళూరు-2.

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సాల ప్రతినిధి శ్రీ ఎన్. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 1-9-61 నుండి మా ఉద్యోగములో లేరు. గాన వేరే ఏర్పాట్లు గావించు పర్యంతము మా ఖాతాదారులందరు మాతో స్వయంగా వ్యవహరింప ప్రార్థన.

"ఆజాద్"

[illegible]

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ సప్తమి
1961 సెప్టెంబర్ 17, ఆదివారం
శుద్ధ సప్తమి: ఉ. 10-11 గం. వరకు
జ్యేష్ఠ, రా. 8-32 గం. వరకు
వర్జ్యం: లేదు.

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 17, ఆదివారం

ఒకటిపోతే ఒకటి

నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణానికి ఒక కొరత తీరితే వేరొక కొరత వెంటపడుతున్నది. నిన్న మొన్నటివరకూ సిమెంట్ కొరతని బాధపడ్డాం. ఇప్పుడు ఉక్కుకొరత, ప్రేలుడు పదార్థాల కొరత అని ఆరాటపడవలసి వస్తున్నది. ఏదో ఒక కొరత ఎప్పుడూ సిద్ధమౌతూ ఉంటే ఇక ఆ నిర్మాణం ఎలా గట్టెక్కుతుంది?

దేశ ప్రజల తిండి కొరత తీర్చడానికి సంకల్పించబడ్డ ప్రాజెక్టు నాగార్జునసాగరం. సంకల్పించి పని ప్రారంభించిన తర్వాత ఎంత త్వరగా దానిని పూర్తి చేస్తే దేశానికి అంత శుభప్రదం. అలా కాకుండా, పని పూర్తికావడానికి ఆలస్యం జరిగిన కొద్దీ, ప్రజలు పొందే ప్రయోజనం కూడా జాప్యంలో పడి, అదే అనర్థదాయకంగా సైతం పరిణమించవచ్చు.

ఈ బృహత్ పథకం నిజానికి కేంద్ర ప్రభుత్వం స్వయంగా చేపట్టవలసింది. ఈ విషయం నిరూపించి చెప్పి ఇదివర కెన్నోసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని ఈ ప్రాజెక్టు బాధ్యత స్వీకరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం అర్థించింది. కాని, కేంద్ర ప్రభుత్వాధికారులు రాష్ట్ర ప్రభుత్వానికే ఆ బాధ్యత నంతా ఈయ నిశ్చయించుకొని, తామందుకు అంగీకరించలేదు. పోనీ ఆ బాధ్యత నిర్వహణంలో రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలా తోడ్పడవలసిన బాధ్యతనైనా వహించకపోతే ఎలాగా?

రాష్ట్ర ప్రభుత్వ పథకమైనా కేంద్ర ప్రభుత్వ పథక తుల్యంగానే భావించి, దీని లోటుపాటులను ఎప్పటికప్పుడు సర్దుబాటు చేసుకుంటూ రావలసిన బాధ్యత కేంద్రప్రభుత్వాధికారుల కున్నది. నిరంతరాయంగా పని కొనసాగిపోతూ ఉండడం అత్యంతావశ్యకం గనుక, రానున్న కొరతలను ముందుగానే కనిపెట్టి వాటిని తీర్చడానికి తగు ఏర్పాట్లు చేయడం అవసరం.

దేశ రక్షణ దృష్ట్యా ఉత్తర సరిహద్దునందలి పర్వతారణ్యమయ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం అత్యంత ముఖ్యం కాదని ఎవరూ అనరు. ఆ పనికై కొండలను భేదించడానికి ప్రేలుడు పదార్థాలు అవశ్యం కావలసినవే. అదేవిధంగా క్రొత్తగా ఉత్పత్తి ప్రారంభించిన ఉక్కు ఫ్యాక్టరీలకు కావలసివచ్చే ముడి ఖనిజం గనులనుండి త్రవ్వి ఎత్తడానికి సైతం ప్రేలుడు పదార్థాల సప్లయి తప్పనిసరియే. కాని దేశానికంతకీ ఈ ప్రేలుడు పదార్థాల నుత్పత్తి చేసే ఫ్యాక్టరీ ఒక్కటే అయినప్పుడూ, దాని ఉత్పత్తి అన్ని అవసరాలకూ సరిపోదని స్పష్టంగా తెలిసి ఉన్నప్పుడూ విదేశాలనుంచి దిగుమతిచేసి అయినా ఈ లోటు సర్దుబాటు చేసుకోవాలనే జాగ్రత్త ఉండవద్దా?

ఏమైతేనేమి, కేంద్ర ప్రభుత్వపు అశ్రద్ధ ఫలితంగా నాగార్జునసాగరం ప్రాజెక్టు పనికి అంతరాయంగా యీ ప్రేలుడు పదార్థాల కొరత వచ్చిపడుతూ ఉన్నది. కేంద్రప్రభుత్వం యీ ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నదని దీనిని బట్టి అనుకోక ఏమిచేస్తాము? కొరత యేర్పడి పనికి విఘ్నం కలిగిన తరువాత కొంతకాలానికి ఆ కొరత తీరే ప్రయత్నాలు చేయడంకంటే ముందుగానే అందుకు తగిన యేర్పాట్లు చేయడం ప్రశంసనీయంగా ఉండేదికాదా?

ప్రాజెక్టు పనికి కావలసిన ఉక్కు విషయంలో కూడా యిదే విషాదగాథ వినవస్తూ ఉన్నది. రూర్కెల ఫ్యాక్టరీనుంచి ప్రత్యేకంగా ప్రాజెక్టుకు ఉక్కు సప్లయి అవుతుందని అన్నారేగాని, వాస్తవానికి అది అలా జరగడంలేదు. ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో విశేషభాగం రైల్వేలే మ్రింగివేస్తున్నది.

ప్రస్తుతానికి ఎలాగో తీరిందనుకుంటూ ఉన్న సిమెంట్ కొరత యథార్థానికి తీరినట్టు సంతోషించడానికి వీలు లేదు. తక్కువ ఖరీదుకు అందవలసిన సిమెంట్ ఎక్కువ ఖరీదుకు అందడం సరియైన సప్లయి అనిపించుకోదు. నాగార్జునసాగరం ప్రాజెక్టుకు కావలసిన సిమెంట్ నంతా దగ్గరలో ఉన్న మాచెర్ల ఫ్యాక్టరీనుంచే సప్లయి అయేటట్టు యేర్పాటుచేస్తే, రవాణా ఛార్జిలలో టన్నుకు రూ. 40 కలిసి రాగలదని ప్రాజెక్టు కంట్రోలు బోర్డు సూచిస్తున్నది. ఇందుకనుగుణంగా మాచెర్ల ఫ్యాక్టరీ ఉత్పత్తి పెరగడానికి తగిన సదుపాయాలు కల్పిస్తే అది ఎంతగానో కూడివస్తుందనడానికి సందేహం లేదు.

నిర్మాణదశలో ఉన్న ప్రాజెక్టులు త్వరితంగా సత్ఫలితాల నివ్వడం ప్రణాళిక విజయానికి ఎంతో తోడ్పడగలవని ఎరిగిన కేంద్రప్రభుత్వం, పై విషయాలను శ్రద్ధగా విచారించి, నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణం నిరంతరాయంగా కొనసాగేటట్టు తగిన యేర్పాటులన్నీ చేయగలదని ఆశిస్తున్నాము. ఈ ప్రాజెక్టు పని యింకేపని మూలంగానైనా సరే వెనుకబడడం దేశానికి క్షేమకరం కాదు.

నూరేళ్లు దాటిన పెద్ద

అద్భుత ప్రతిభ కలిగిన ఇంజనీరుగా మైసూరు రాష్ట్రానికే కాక భారతదేశానికంతకూ గర్వకారణమైన డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి 101 వ జన్మదినోత్సవం మొన్న జరిగింది. ఆయన సర్వతోముఖ ప్రతిభాశాలియేకాక, కర్మయోగియని మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ ఒడయార్ తదభినందన సభలో పలికిన దానియందేమాత్రమూ అతిశయోక్తి లేదు. లోకకళ్యాణకరమైన కర్మక్షేత్రంలో నిత్యనివాసం చేసిన మహనీయులు శ్రీ విశ్వేశ్వరయ్యగారు.

దురదృష్టవశాత్తూ యిటీవల వీరు అనారోగ్యంచే మంచమెక్కి నిండు ప్రజ్ఞలేని స్థితిలో ఉన్నారని తెలుస్తూ ఉన్నది. దైవానుగ్రహంవలన తిరిగి వీరికి ఆరోగ్యం కలిగి, ప్రసన్నమైన చిత్తంతో తమ శేష జీవితం గడుపుతూ, నూరేండ్లు దాటిన పెద్దలలో నొక్కరుగా చెప్పుకునే భాగ్యం మనకు అచిరకాలం కలిగించాలని ఆశిస్తున్నాము.

వివాహం

పాకాల, సెప్టెంబరు 16—చిన్నగొర్పాడులో రాయలక్ష్మయ్యనాయుడు ద్వితీయ కుమారుడు చిరంజీవి ఆర్. వేణుగోపాలునాయుడుకూ పాకాల ఆలం చంగల్‌రాయనాయుడు ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి సరోజకూ సెప్టెంబరు 15వ వివాహం జరిగింది.

కటాంగా పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

ఇప్పటికి కటాంగావారు 200 మంది చనిపోయినారనీ, 500 మంది దెబ్బతిన్నారనీ, సమితికి సంబంధించినవారు ఏడుగురు మరణించి 26 మంది గాయపడడం జరిగిందని శ్రీ ఓబ్రియన్ చెప్పారు. ఈ లెక్కలలో జాదత్‌విలీలో సంభవించిన నష్టాలు చేర్చలేదు. కటాంగా విమానం ఈ ఐర్లాండ్ సైనికులపై బాంబులు ప్రయోగించినదని కూడా ఓబ్రియెన్ చెప్పారు గానీ, బతికి ఉన్నవారు లొంగిపోయారో లేదో చెప్పలేదు. జాదత్‌విలీలో ఉన్న యూరపియన్‌ల రక్షణకోసం ఐర్లాండు సేనలను పంపినారనీ, ఇది చాలా చిక్కుతో కూడిన బాధ్యత అనీ శ్రీ ఓబ్రియెన్ చెప్పారు.

ఐర్లాండ్ మంత్రి విచారం

కాంగోకు త్వరలో ఐర్లాండ్ విదేశాంగ మంత్రి శ్రీ ఫ్రాంక్ ఐకెన్ వెళ్తున్నారు. కాంగోవారు తమ అంతఃకలహాల వ్యవహారం తామే చూసుకోవాలిగానీ, సమితి సేనలను శాంతియుత కార్యక్రమాలకు తప్ప మరి వేటికీ ఉపయోగించరాదనీ, కాంగోలో ఇటీవల జరుగుతున్న సంఘటనల దృష్ట్యా తమ సేనలను ఉపసంహరించాలని ఐర్లెండ్ ఆలోచిస్తున్నదనీ అన్నారు.

ఐర్లాండ్ సేనకు నష్టం కలిగినందుకు తాము చాలా ఖిన్నులమైనామనీ, ఆ సైనికుల బంధువులకు విషాదం కలిగినదనీ ఐర్లాండ్ ప్రధాని శ్రీ లెమాస్ ప్రకటించారు.

తిరుగుబాటు ఫ్రెంచి సేనానులు

అల్జీరియాలో తిరుగుబాటు జరిపిన సేనానులలో ఐదారుగురు ప్రస్తుతం కటాంగాలో త్షోంబే సేనలకు సారథ్యం వహిస్తున్నారని తెలుస్తున్నది.

జాదత్‌విలీవద్ద చిక్కుకున్న ఐర్లాండ్ సైనికులకు సహాయంగా నేడు భారతీయ సేనలు వెళ్తున్నాయని భారతీయ సేనాని బ్రిగేడియర్ రాజా ప్రకటించారు.

సమితిపైన కటాంగా యుద్ధం చేస్తున్నదని త్షోంబే ప్రకటించారు.

త్షోంబే నేడు తిరిగి మాయం అయినాడని కాంగో మంత్రి ఇలియో ప్రకటించారు. కటాంగా పాలకుడుగా కాంగో నియమించిన కల్నల్ మోక్‌నుంచి ఇంకా తమకు సమాచారం ఏదీ రాలేదని గూడా చెప్పారు.

సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ నేడు బ్రాజావిలీమీదుగా న్యూయార్క్‌కు వెళ్ళడానికి వీలులేదని ఫ్రెంచి కాంగో అధ్యక్షుడు ప్రకటించాడు.

పాశ్చాత్యుల కినుక

త్షోంబే యుద్ధవిరమణకు ఉత్తరువులు చేసినప్పటికీ, కటాంగా సైన్యంలోని విదేశీ సైనికోద్యోగులు ఆ ఉత్తరువులను పాటించడం లేదనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

కటాంగాలో సమితి సైనిక చర్యను వ్యతిరేకిస్తూ బ్రిటన్ తన అభిప్రాయాలను ప్రకటించడంలోని కారణం రొడీషియాను సంతృప్తిపరచడానికేనా లేక నిజంగా వ్యతిరేకిస్తున్నదా? అని ఇక్కడి పరిశీలకులు తమ విభ్రమాన్ని వెల్లడిస్తున్నారు.

కాంగోలో అంతర్యుద్ధాన్ని నివారించడానికై చివరి ప్రయత్నంగా సైనిక బలాన్ని ప్రయోగించడం సమితి బాధ్యతలలోని ఒక భాగమేనని అమెరికా, భారతదేశం, తదితర దేశాలు కొన్ని శ్రీ హామర్షెల్డ్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాయి.

సమితి తీర్మానాలను మించి తాము ఒక్క పుల్లను కూడా కదల్చడం లేదని కటాంగాలోని సమితి అధికారులు నేడు పి. టి. ఐ. వార్తాసంస్థ విలేఖరికి తెలియజేశారు.

కటాంగాను స్వాధీనం చేసుకోడానికై తీసుకొనే చర్యలలో కావలసిన ఎడల తన సైన్యాలను ఉపయోగించుకోవలసిందిగా స్టాన్లీవిలీలోని లుముంబా అనుకూల సైనిక నాయకుడు జనరల్ లుంధులా నేడు కాంగో కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారని బెల్జియంలోని ఒక వార్తాసంస్థ ప్రకటించింది.

"లియోపాల్డ్‌విలీనుండి ఆదేశాలు అందీ అందగానే కటాంగాపై దాడిచేయడానికి నా సైన్యాలు సిద్ధంగా ఉన్నాయి" అని జనరల్ లుండులా కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదౌలాకు తెలియజేశారట.

కటాంగాలోని సమితి చర్యకు తన నిరసన తెలియజేస్తూ బెల్జియం విదేశాంగ మంత్రి పంపిన లేఖకు శ్రీ హామర్షెల్డ్ సమాధాన మిచ్చారనీ, అందులో సమితికి ఈ చర్య తీసుకొనక తప్పని పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారనీ బెల్జియం వార్తాసంస్థ ప్రకటించింది.

కటాంగాలోని సమితి చర్యలను భారత విదేశాంగ శాఖ బలపరిచింది. సమితి భారత సైనికులలో ఒక డోగ్రా సైనికుడు మరణించాడనీ, ఒక సైనికోద్యోగితో సహా ఏడుగురు భారతీయులు గాయపడ్డారనీ తెలియజేసింది.

కటాంగాలోని సమితి చర్యను అమెరికా కూడా పూర్తిగా బలపరుస్తున్నదని వాషింగ్టన్‌లోని దౌత్య పరిశీలకులు చెబుతున్నారు. కాంగో భాగ్యోన్నతికే ఐక్యత చాలా ముఖ్యమని అమెరికా ప్రభుత్వం చేసిన ప్రకటనే దీనికి నిదర్శనమని అంటున్నారు.

బ్రిటన్, రొడీషియాలు మాత్రం సమితి చర్యను ఖండిస్తున్నాయి.

దక్షిణాఫ్రికాలోని అధికార పక్షమైన జాతీయపక్షం నేడు తమ ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తూ కటాంగాలోని సమితి చర్యకు ప్రతీకారంగా చర్యలు తీసుకోవాలని కోరింది. సమితి చర్య చాలా అక్రమమైనదని నిందించింది.

రొడీషియా సమాఖ్య తన సైన్యాలను కటాంగా సరిహద్దు దగ్గర సమీకరించింది. సమితి చర్యను నిశితంగా విమర్శించింది. ఫ్రాన్సు కూడా సమితి సేనల చర్యను నిరసిస్తున్నది.

[illegible]

పౌష్టికాహారంలో ఆరోగ్యశాఖ పాత్ర

ప్రపంచారోగ్య సంస్థ ప్రాంతీయ సంఘంలో త్వరలో చర్చ

ఢిల్లీ, సెప్టెంబరు 14—ఈ నెల 19వ తేదీనుంచి 25 వ తేదీవరకు ఉదకమండలంలో జరిగే ప్రపంచారోగ్యసంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ సంఘం 14 వ సమావేశానికి వెళ్ళే భారత ప్రతినిధి వర్గానికి కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ ఎ. శ్రీనివాసన్ నాయకత్వం వహిస్తారు.

ప్రతినిధివర్గంలోని సభ్యులు వీరు:— డాక్టర్ ఎం. ఎస్. చాందా (కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్), శ్రీయుతులు సి. సంజప్పన్ (ఎం. పి.), డాక్టర్ ఎ. సి. రాయ్ (డైరెక్టర్, మలేరియా నిర్మూలన కార్యక్రమం), డాక్టర్ వి. ఆర్. తాయుమానస్వామి (మద్రాసు మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్), డాక్టర్ ఎస్. పార్థసారధి (మద్రాసు ప్రజారోగ్య శాఖ డైరెక్టర్), డాక్టర్ వీరరాఘవన్ (వచ్చిక బయళ్ల పరిశోధన సంస్థ డైరెక్టర్, కూనూరు), డాక్టర్ గోపాలన్ (డైరెక్టర్, పౌష్టికాహార పరిశోధనాలయం, హైదరాబాద్), డాక్టర్ డి. చౌధురీ (కేంద్ర ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్), శ్రీ బిశ్వేశ్వర్‌నాథ్ (ఆరోగ్యశాఖ ఉపకార్యదర్శి) సలహాదార్లుగా వుంటారు.

సాంకేతిక విషయాల చర్చలో పౌష్టికాహారాభివృద్ధి విషయంలో ప్రజారోగ్యశాఖ పాత్ర— అన్న విషయం ముఖ్యంగా వుంటుంది. చర్చనీయాంశాలలో ప్రపంచారోగ్య సంస్థ కార్యక్రమం, ఆగ్నేయాసియా ప్రాంతీయ సంఘం వచ్చే సంవత్సరం బడ్జెటు కూడా వున్నాయి.

మలయా సింగపూర్ ఏకీకరణ

కొన్ని నెలల్లోగా సాధ్యమని శ్రీ లీ కువాన్ యూ ప్రకటన

సింగపూర్, సెప్టెంబరు 15—మలయా సమాఖ్యలో సింగపూర్‌ను విలీనంచేసే సమస్య ఇక కొద్ది నెలల్లో పరిష్కారమవుతుందని సింగపూర్ ప్రధాని శ్రీ లీ కువాన్ యూ నిన్న రాత్రి ఇక్కడ తెలియజేశారు.

ఈ రెండు దేశాల భూభాగాలేగాక, ఆర్థిక, రాజకీయ, సైనిక పరిస్థితులు కూడా అతి సన్నిహితమైనవనీ, అందువల్ల వీటిని ఏకం చేయక తప్పదనీ శ్రీ లీ కువాన్ యూ చెప్పారు.

ఒకవేళ మలయా ప్రజలు ఈ ఏకీకరణకు అంగీకరించని పక్షంలో, ఈ ఏకీకరణను బల ప్రయోగంద్వారా సాధించవలసి ఉంటుందనీ, ఇది జీవన్మరణ సమస్యకు సంబంధించినదనీ అన్నారు. దీన్ని కమ్యూనిస్టులు కూడా బహిరంగంగా వ్యతిరేకించలేకుండా ఉన్నారనీ, అందువల్లనే వారు ఏవో కానిపోని షరతులను మాత్రం కోరుతున్నారనీ అన్నారు.

కామన్వెల్తు ఆర్థిక సలహాసంఘ సమావేశం

స్టెర్లింగ్ విధానంపై బ్రిటన్‌ను అభినందిస్తూ ప్రకటన

అక్రా, సెప్టెంబర్ 15—కామన్వెల్తు దేశాల ఆర్థిక సలహా సంఘ సమావేశం ఘనా ఆర్థిక మంత్రి శ్రీ గోకా అధ్యక్షతను మూడు రోజులపాటు జరిగి నిన్న సమావేశానంతరం సమావేశ కృషిని వెల్లడిస్తూ ఒక సంయుక్త ప్రకటన చేసింది.

ప్రపంచ వాణిజ్య పరిస్థితులలో అభివృద్ధులు, మార్పులు, ముఖ్యంగా కామన్వెల్తు రాజ్యాల భవిష్యదవకాశాలు, పరిస్థితులు, విడివిడిగానూ సమష్టిగానూ కూడా పరస్పరం చెప్పుకొని తెలుసుకోటం జరిగిందని ప్రకటనలో తెలిపారు.

13 కామన్వెల్తు రాజ్యాల ఆర్థిక మంత్రులు భారత్ తరపున శ్రీ మొరార్జీ దేశాయ్‌తోసహ సమావేశంలో పాల్గొన్నారు.

బ్రిటన్ స్టెర్లింగ్ విలువను పడిపోకుండా దృఢమొనర్చి బలీయు మొనర్చినందుకు కామన్వెల్తు ఆర్థిక సలహా సంఘం తన సంతృప్తిని వెల్లడించింది. ప్రపంచంలోని రెండు రిజర్వు కరెన్సీలలో ఒకటిగా స్టెర్లింగ్ కరెన్సీని దృఢంగా స్థిరపరచేందుకు బ్రిటన్ చూపిన సంకల్పాన్ని వీరు అభినందించారు.

బడుగుదేశాల ఎగుమతుల ధరలు పడిపోకుండా అరికట్టవలెనని ప్రాథమిక ముడి పదార్థాల ఎగుమతులపై ఆధారపడిన దేశాల తరఫున అర్థించారు. ఈ ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహం కలిగించాలని కూడా సభ్యులు సూచించారు. అభివృద్ధి పొందిన దేశాలు, బీద దేశాలనుండి తయారీ వరకుల ఎగుమతిని కూడా ప్రోత్సహించి తాము తీసుకోవాలని సమావేశంలో కోరారు.

కిసాన్ల అరెస్టులు మొత్తం 105

కోయంబత్తూరు, సెప్టెంబరు 16—కోయంబత్తూరు జిల్లాలో సత్యాగ్రహం సాగిస్తున్న కిసాన్లమొత్తం అరెస్టులు రెండు రోజులకు 105 అయినట్లు తెలుస్తోంది. నిన్న 52 అరెస్టు. నేడు 53 అరెస్టులు. ఈ రీతి అరెస్టయిన వారినందరినీ ఆయా ప్రాంతాల మేజిస్ట్రేట్‌లు నిర్బంధంలో ఉంచుతూ ఉత్తరువు చేశారు.

ఫ్రాన్సులో నలుగురు అల్జీరియన్ల హత్య

మెట్, (తూర్పు ఫ్రాన్సు), సెప్టెంబరు 16—పార్సీలో ఒక అల్జీరియన్ ముస్లింను కాల్చి చంపిన నేరం దర్యాప్తు చేస్తూ ఇక్కడి పోలీసులు నిన్న 50 మంది అల్జీరియన్లను అరెస్టుచేసి పరీక్ష సాగించారు. ఈ ప్రాంతంలో 24 గంటలలో ఇప్పటికి నలుగురు అల్జీరియన్లను ఇలా చంపివేశారు.

పోలీసులు పట్టుకొన్న 50 మందిలో కొందరిని తిరిగి అల్జీరియాకు సంపివేయనున్నారట. మెట్ ప్రాంతంలో 20,000 మంది అల్జీరియన్లు నివసిస్తున్నారు.

దాట్లలో దొమ్మీ

6 గురి అరెస్టుకు ఉత్తరువులు

మహబూబాబాద్, సెప్టెంబర్ 16—దాట్లలో దేశ్‌ముఖ్‌లు వైలుబాటు భూముల కారణంగా సెప్టెంబర్ 9వ జరిగిన దొమ్మీ సందర్భంగా నూకల నారాయణరెడ్డి, నూకల పుష్పసేనారెడ్డి, నూకల రఘునాథరెడ్డి, ఫతేపురం జగన్నాథరెడ్డి, నాయని ప్రతాపరెడ్డి, నాయని మధుసూదనరెడ్డిలను అరెస్టు చేయవలసినదిగా ప్రథమ తరగతి మేజిస్ట్రేటు ఉత్తరువులు జారీ చేశారు. వీరికి జామీను సదుపాయం ఉండదని ఉత్తరువులలో పేర్కొన్నారు.

పోలీసులు పై ఆరుగురితోసహా మొత్తం 20 మందిపై ఆరోపణలు చేశారు. దొమ్మీలో తుపాకీలతోసహా ప్రమాదకరమయిన ఆయుధాలు పెట్టింటిని ఉపయోగించారనీ కాల్పులు కూడా జరిగాయనీ తెలుస్తున్నది. పై ఆరుగురు లేకుండా దర్యాప్తు కొనసాగదట.

పోలీసులు తమ దరఖాస్తులో పేర్కొన్న ఆరోపణలు మేజిస్ట్రేటుకు సంతృప్తిని కలిగించడంతో పై ఉత్తరువులను జారీ చేశారు.

ఢిల్లీకి సమరసేన్ రాక

లావోస్ విషయమై సంప్రదింపులకోసం

ఢిల్లీ, సెప్టెంబరు 15— భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే నిమిత్తం లావోస్‌లోని అంతర్జాతీయ శాంతి సంఘం అధ్యక్షుడు శ్రీ సమరసేన్ నేడు ఢిల్లీకి వచ్చారు.

లావోస్ సమస్య విషయమై ఇండోచైనా రాజ్యాలలో పర్యటించనున్న అమెరికా అధ్యక్షుని రాయబారి శ్రీ ఆవెరెల్ హారిమన్ వచ్చేవారం ఢిల్లీకి వచ్చి ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌లతో చర్చించనున్నారని తెలుస్తోంది. రంగూన్‌లో శ్రీ సౌవన్నా ఫౌమాను కలుసుకొనిన అనంతరమె శ్రీ హారిమన్ ఢిల్లీకి వస్తారు.

నేడు జెనీవాలోని 14 దేశాల అంతర్జాతీయ సమావేశం నూటనాల్గవ యుంలో ప్రవేశించింది. గతంలో ఈ సమావేశంలో లావోస్ తటస్థ్యాని సంబంధించిన 33 అంశాలను పరిశీలించింది. ఇకపై ఈ సమావేశం వారానికి రెండుసార్లు పరిమితమైన సంఖ్యలో సమావేశమై కార్యకరణ బృందాలు తయారుచేసిన ప్రతిపాదనలను ఒడంబడికల తయారీ సంఘానికి సిఫారసు చేస్తుంది.

సమావేశ విధానాన్ని గురించి ఉమ్మడి అధ్యక్షులైన బ్రిటన్, రష్యాలు చేసిన ప్రతిపాదనలను అందరూ అంగీకరించారు. దీని ప్రకారం రేపు సోమవారంనుండి సమావేశం ప్రారంభమౌతుంది. ఉమ్మడి అధ్యక్షులూ, ప్రతినిధివర్గాల నాయకులూ అన్ని సమావేశాలకూ హాజరుకావాలన్న నిబంధన ఏదీ ఇందులో లేదు.

'ఫ్రాన్సుతో సంధి సాధ్యమే?'

సహారాపై డీగాల్ ప్రకటనపై బెన్‌ఖెడ్డా వ్యాఖ్య

ట్యూనిస్, సెప్టెంబరు 16—అల్జీరియా జాతీయ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధాని బెన్‌యూసఫ్ బెన్ ఖెడ్డా, ప్రధాని అయిన పిదప తొలిసారిగా అల్జీరియా ప్రజలకు రేడియోలో తన సందేశం వినిపిస్తూ, "సహారా విషయంలో డీగాల్ ఇటీవల చేసిన ప్రకటన దృష్ట్యా అల్జీరియా విప్లవప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వంతో సమాధానపడి దీర్ఘకాలంగా జరుగుతున్న అల్జీరియా యుద్ధాన్ని ఆపివేసే అవకాశం కనిపిస్తున్నది" అని అన్నారు.

సహారాపై అల్జీరియాకు సార్వభౌమత్వం కలదన్న అల్జీరియా జాతీయ ప్రభుత్వవాదం పైననే ఫ్రెంచి—అల్జీరియా సంప్రదింపులు విఫలమైనవి. ఇటీవల డీగాల్ విలేఖరుల గోష్ఠిలో, భవిష్యత్తులో ఏర్పడే ఏ అల్జీరియా ప్రభుత్వమైనా సహారా ఎడారిపై సార్వభౌమత్వ ప్రశ్న లేవదీయటం సహజమేనని అంగీకరించారు.

"ఫ్రెంచి ప్రభుత్వం తను ఒప్పుకొన్న విషయాలకు ఫలితంగా ఏర్పడగల తర్కవాదాన్ని సహించ సిద్ధంగా ఉన్నదా? మా ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని అంగీకరిస్తూ, ప్రాదేశిక సార్వభౌమత్వ ప్రాతిపదికకు లొంగిన పూర్ణ స్వాతంత్ర్యాన్ని అంగీకరించే పక్షంలో పరస్పరం హృదయం విప్పుకొని ముఖాముఖి సంప్రదింపులు జరుపుకోటం ద్వారా సమాధానానికి వచ్చి, అల్జీరియా యుద్ధం అంతమొందించవచ్చునని మేము విశ్వసిస్తున్నాము" అని బెన్ ఖెడ్డా అన్నారు.

పశ్చిమ బెర్లిన్ లోకి ఉరుకులు

బెర్లిన్, సెప్టెంబరు 16—నిన్న ఇద్దరు తూర్పు బెర్లిన్ యువకులు ఒకలారీలో వస్తూ ఉభయ బెర్లిన్‌లమధ్య గోడకు లారీని గుద్దివేసి, గోడ పగులగొట్టుతూ లారీలోంచి ఇటు పశ్చిమబెర్లిన్‌లోకి ఉరికి పారిపోయి పశ్చిమ బెర్లిన్ పోలీసుల శరణుజొచ్చారు. లారీ గోడలో ఇరుక్కుపో[illegible]

మద్రాసు స్త్రీల పారిశ్రామిక శిక్షణ కేంద్రం

మద్రాసు, సెప్టెంబరు 16—మద్రాసు టి, నగర్ 66 బజుల్లా రోడ్డులోని స్త్రీల పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో స్త్రీ సేవా మందిర ఆధ్వర్యాన జాతీయ సాంకేతిక శిక్షణ సప్తాహానికి స్త్రీ సంక్షేమశాఖ డైరెక్టర్ కుమారి అంజలీదేవి [illegible] 17 సాయంత్రం [illegible]కు ప్రారంభోత్సవం చేస్తారు. కళలు చేతిపనుల [illegible] శాల ప్రిన్సిపాల్ శ్రీ పణిక్కర్ సాంకేతిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆకాశవాణి

ఉత్తమ ఇల్లాలితో ఇంటర్వ్యూ....

ఒకావిడ "ఉత్తమగృహిణి" అనే పేరు సంపాదించింది. ఆవిణ్ణిచూచి అందరూ మెచ్చుకోవడం మొదలుపెట్టారు.

"ఆడది అంటే అలా వుండాలి" అన్నదొకామె.

"దానికి పూర్వజన్మ సుకృతం వుండాలి..... అందరివల్లా అవుతుందా" అన్నది మరోఆవిడ.

"మొత్తంమీద భార్య 'ఉత్తమ ఇల్లాలు' అనిపించుకోవాలంటే భర్తలో కూడా కొంచెం 'మంచితనం' వుండాలి" అంది, ఒక నవనాగరిక లక్షణాలుగల యువతి.

"ఆ! అసలది పూర్వజన్మ సుకృతంవల్ల రావలసిందేగాని, ఈ రోజుల్లో ఎంత చేసినా ఈ మగాళ్ళు మెచ్చుకోవడం అబద్ధం— ఆవిళ్లో ఏవో దేవతాలక్షణాలు వుండివుండాలంది—భర్తకు సేవచేసిచేసి నరాలబలహీనతతో నానా అవస్థపడుతున్న ఒక నడివయస్సు నారీమణి.

"ఏమీ అక్కర్లేదు. . . అదంతా వట్టి ప్రచారంమూలంగా వచ్చింది. పనిమనిషిచేతిలో ఒక పావలా...పాలమనిషి చేతిలో ఒక రూపాయి... బిచ్చగాళ్ళకో పదినయాపైసలబిళ్లా పారేస్తుంటే సరి— ఇల్లాలు, మహాఇల్లాలు, ఉత్తమఇల్లాలు అని నాళ్లే ప్రచారం చేస్తారు" అంది ఎదుటివాళ్ళకు పేరురావడం ఎంతమాత్రం ఇష్టంలేని ఒక 'రెస్టులెస్' ఇల్లాలు.

ఇలా అంతా తలోరకంగా భావించడం దేనికి? అసలు రహస్యమేమిటో ఆవిణ్ణే అడుగుదాం. అని నిశ్చయించారుట అందరూ. ఏకాఏకిని వెళ్లి ఆ ఉత్తమ ఇల్లాలితో ఇంటర్వ్యూ చేసేందుకొక ఆవిడకు 'ఫుల్‌పవర్సు' ఇచ్చి పంపారట.

ఈవిడ వెళ్ళేసరికి, ఆ ఉత్తమ ఇల్లాలు సావిట్లో ఒక మొత్తని అనుకొని కూర్చుందిట. ఈ వెళ్లిన రాయబారి "ఉత్తమ ఇల్లాలుగారు మీరేనా" అని ప్రశ్నించిందిట. ఆవిడ గోడకు అలాగే జార్లగిలబడి "అవునమ్మా నేనే" నందిట.

"మీరేనా! అయితే అలా మొత్తని అనుకొని కూర్చున్నారేం ?" అందిట.

"ఏం చెయ్యనమ్మా! లేవలేక" అందిట.

"లేవలేరా! అయ్యో పాపం ఎందువల్ల ?" అని ఆ రాయబారి ఆశ్చర్యంగా అడిగిందిట.

"నడుం నొప్పి ?" అని సమాధానం.

"అయ్యో, అలాగా! నే లేవదీసి మంచం మీద కూర్చోబెడతాను" అందిట, ఇంటర్వ్యూ కోసం వచ్చిన ఇందీవరాక్షి.

ఏం చెప్పను?

అది ఆయన పాదమహిమ....

ఆ ఉత్తమ ఇల్లాలు నవ్విందిట. నవ్వి "ఈ [illegible]

"ఎలా చెప్పగలం. . . అది ఆయనగారి "పాదమహిమ" అన్న దా ఇల్లాలు.

[illegible]

దిస్తూ, ఇలా జీవిస్తున్నాం.

ఎవరుచెప్పేంది స్త్రీలు చెప్పరు

[illegible]

చేసినట్లుంటే 'కారణం కనుక్కురమ్మని నన్నెందుకు పంపుతారూ'— అందిట ఆ వచ్చినావిడ.

భర్త పాదమహిమ అనే చెపుతా

"దయచేసి ఇదేం చెప్పకండి. . . వాళ్ళెలావున్నా ఆయన చులకనై పోతారు" అని ఆ ఇల్లాలు బ్రతిమాలిందిట.

"మరి నా రాయబార మేమవుతుందా? అని ఆలోచిస్తున్నా" నందిట వచ్చిన ఆవిడ...

"భర్త ఆజ్ఞ పాటించడంవల్ల—అని చెప్పండి" అందిట ఇల్లాలు.

[illegible]



ఉత్తమ ఇల్లాలితో ఇంటర్వ్యూ....

గోవా విమోచనంలో భారత ప్రభుత్వ నైతిక బాధ్యత

బొంబాయి సన్మాన సభలో కెన్యా నాయకుని సూచన

బొంబాయి, సెప్టెంబరు 15—

కెన్యా, ఆఫ్రికా జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి నేడు తనకు, కెన్యా అసెంబ్లీ సభ్యుడు శ్రీ ఎం. సి. చౌబేకు బొంబాయి కార్పొరేషన్ మేయర్ శ్రీ వి. బి. ఓర్లీకర్ సన్మానం జరిపినప్పుడు ప్రసంగిస్తూ, గోవాను పోర్చుగల్ వలస పరిపాలన నుండి విముక్తి చేయవలసిన నైతిక బాధ్యత, ధర్మం భారత ప్రభుత్వానికి ఉన్నదన్నాడు.

"ఆఫ్రికాలోను, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ఇతర వర్గాలయెడ భారతదేశం నైతిక బాధ్యత, కర్తవ్యం ఎలాంటివో, గోవా విషయంలోను అలాంటిదే నన్నాడు.

"వలస పరిపాలననుంచి విడివడడానికి గోవాలోని మిత్రులు చేస్తున్న ప్రయత్నాలతో కెన్యా ప్రజలు సహకరిస్తున్నారు. ఏ దేశమైనా వలస పరిపాలనలోవున్న తనకు నిజమైన శాంతి వుండదని మా అభిప్రాయం" అంటూ ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"కెన్యా ప్రజలు తమ దేశంలోను, ఆఫ్రికాలోని ఇతర దేశాలలోను జరిగే స్వాతంత్ర్యోద్యమాలలోను, పోర్చుగల్ వలస అయిన అంగోలా, మొజాంబిక్ ప్రజలు జరుపుతున్న పోరాటాలలోను చాల శ్రద్ధ చూపుతున్నారు. ఎక్కడి స్వాతంత్ర్య సమరమైనా మేము మా స్వాతంత్ర్యం సమరంగానే భావిస్తాము.

"స్వాతంత్ర్యోద్యమాన్ని గురించి భారత దేశానికి ఉపదేశం చేయనక్కరలేదు. భారతదేశ స్వాతంత్ర్య చరిత్రే కెన్యా ప్రజలకు ప్రోత్సాహకరం. ఈ విషయంలో మీనుంచి మీ నాయకులనుంచి మేము ఎంతో నేర్చుకున్నాము.

"బొంబాయి, కెన్యాల సంబంధం ఈ నాటిది కాదు. పెక్కు సంవత్సరాల క్రితం మీ వారు—ముఖ్యంగా ఈ ప్రాంతంవారు కెన్యాకు వచ్చి స్థిరపడ్డారు. కనుక నేను మీకు అపరిచితుణ్ణని అనుకోను. మన ఇద్దరికీ ఎన్నో విషయాలలో పోలిక లున్నాయి. భవిష్యత్తు విషయంలోను పోలిక లున్నాయి."

తర్వాత చౌబే ప్రసంగిస్తూ, "భారత దేశానికి, కెన్యాకు ఉమ్మడి ఆస్తి హిందూ మహాసముద్రం. ఈ సముద్రాన్ని తూర్పుఆఫ్రికా సముద్రం — అని ఎందుకు అనకూడదు? అని తరచు నేను అనుకుంటుంటాను" అని చలోక్తిగా అన్నాడు.

మేయర్ శ్రీ వోర్లీకర్ ప్రారంభంలో ఆఫ్రికా నాయకులకు స్వాగతం చెబుతూ, వారి ఆగమనంవల్ల భారత, కెన్యాల సంబంధం దృఢతర మౌతుం దన్నారు.

అంగోలాలో పోర్చుగల్ దౌర్జన్యం

కెన్యా ఆఫ్రికా జాతీయ సంఘం (కాన్యు) ప్రధాన కార్యదర్శి శ్రీ టాం మ్బోయా నేడిక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, వలసతత్వం ఏ రూపంలో వున్నా అంతం కావాలన్నాడు.

భారతదేశం మహా ద్వారంలోనే పోర్చుగల్ ఉండడం భారతదేశం ప్రవర్తనకు అనుగుణంగా లేదన్నాడు. దేశంనుంచి ఎంతో ప్రోత్సాహం పొందిన మేము, పోర్చుగీస్ వలస భారతదేశంలో వుండడం శుభదాయకం కాదని భావిస్తున్నాము. భారతదేశం తన దివ్యమైన గత చరిత్రనుంచి అస్వతంత్ర దేశాలకు చూపిన ఆదర్శాలకు అనుగుణంగా ప్రవర్తించాలని కోరుతున్నాము" అని ఆయన అన్నాడు.

అంతా సవ్యంగా సాగితే 1962 ఫిబ్రవరిలో కెన్యా స్వతంత్రమౌతుందని అన్నాడు. రక్తం ప్రవహిస్తేనే గాని, ప్రపంచ ప్రజలకు ఈ విషయమై చైతన్యం కలుగలేదన్నాడు.

"పోర్చుగీస్‌వారు ప్రపంచాభిప్రాయాన్ని లెక్క పెట్టరు. వారికి "ఐక్యరాజ్యసమితి" అనే మాటే లేదు. పోర్చుగల్ ఎంత దౌర్జన్యాలు చేసినా ప్రపంచం ఏమీ అనదు. అంగోలా పోర్చుగల్‌వారు అర్థం చేసుకోగల ఏకైక విధానం అనుసరిస్తే— ఖండించడం ప్రారంభిస్తారు. పోర్చుగల్ వలసలకు తమ దేశంలోనే స్వాతంత్ర్యం లేనప్పుడు ఇతరులకు

శ్రీమతి ఎలెన్‌రాయ్ హత్యాపరాధం

రక్తపు మరకల పరీక్షకుని సాక్ష్యం

డెహ్రాడూన్, సెప్టెంబరు 14—డెహ్రాడూన్ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ ఓంకార్ సింగ్ జరుపుతున్న శ్రీమతి ఎలెన్‌రాయ్ హత్యాపరాధం విచారణలో నేడు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రసాయనశాస్త్ర పరీక్షకుని ప్రథమ సహాయోద్యోగి డాక్టర్ ఎస్. ఎన్. తివారీ సాక్ష్యమిస్తూ, ఎలెన్‌రాయ్ శరీరంపై అదృశ్యంగా వున్న రక్తపు మరకలు, సగం విస్కీ వున్న మాల్ట్ విస్కీ సీసా కార్కు కనిపించాయన్నాడు. అదృశ్యంగా వుండే రక్తపు మరకలను ప్రత్యేకమైన బెంజిండైన్ పరీక్షతో కనుగొంటారని తెలిపాడు. ఈ రక్తపు మరకలను రెండు గులాబీరంగు గాజు ముక్కలపైన పరీక్షించానన్నాడు.

ఈ సంవత్సరం జనవరి నెలలో ఈ నేరాన్ని దర్యాప్తు చేసిన ఈ సాక్షి రక్తపు మరకలను గురించి, శ్రీమతి ఎలెన్‌రాయ్ డ్రాయింగు రూములో అడుగుల జాడలను గురించి వివరంగా తెలిపాడు.

కోర్టువారు ఈ సాక్షిని విచారిస్తుండగానే కాలాతీతమైనందున రేపటికి విచారణ వాయిదా వేశారు.

అంతకుముందు కోర్టువారు శ్రీమతి ఎలెన్‌రాయ్ మిత్రురాండ్రు శ్రీమతి ఉత్తమ్ సింగ్, రాణి అవంగ్ మంజరి (బర్ద్వాం) గార్లను కూడా విచారణ చేశారు. వీరిద్దరూ శ్రీమతి ఎలెన్‌రాయ్ చేతి గడియారం, "మాల"ను గుర్తుపట్టారు. శ్రీమతి రాయ్ ఇంట్లో పని చేసే వస్థి అనే పనికత్తెను కూడా విచారించారు. ఈమే మొదట ఇంటివరండాలో రక్తపు మరకలు చూచింది. ఈమె శ్రీమతి రాయ్ నగలను కూడా గుర్తుపట్టింది.

డ్రాయింగ్ రూమ్ తలుపువద్దనే హత్య

డేహరాడూన్, సెప్టెంబరు 15—డాక్టర్ ఎస్. ఎన్. తివార్ నేడు తన సాక్ష్యం కొనసాగిస్తూ ఇలా అన్నారు:

"మరణించిన వ్యక్తి డ్రాయింగురూంలోను, పడకగదిలోను, స్నానాలగదిలోను ఉన్న పెక్కు వస్తువులపై రక్తపు మరకలు కనిపించాయి.

"ఫిబ్రవరి 2వ తేదీన నేను నిందితుడు బసంత్‌కుమార్‌ను పరీక్షించాను. అతని శరీరంపై రక్తమేమీ నాకు కనిపించలేదు. అతని గోళ్ళు పరీక్షించడం కోసం కత్తిరించి తీసుకున్నాను. అతని చేయి కాలి గోళ్ళలో రక్తపు గుర్తులు కనిపించాయి."

రెండవ నిందితుడు సురేశ్‌చంద్ర పక్షం న్యాయవాదిగా క్రాసు పరీక్ష చేయగా డాక్టర్ తివార్ ఇలా అన్నాడు.

"అతిథుల స్నానాల గదిలోను కనిపించిన అడుగుల జాడలు ఒక్కే వ్యక్తివి. దీనినిబట్టి ఒకే వ్యక్తి అతిథుల స్నానాలగదిలో నుంచి ప్రవేశించాడని తోస్తుంది. హంతకుడు ఇంటి లోపలినుంచి వెళ్ళిపోవడం డ్రాయింగురూం బోల్టుపైన, భవనం వెనుకప్రక్క వరండా తలుపుమీద కనిపించిన అదృశ్యమైన రక్తపు మరకలను బట్టి ఊహించాను. ఈదారినుంచి ఎందరు వెళ్ళిపోయారో ఈ రక్తపు మరకలను బట్టి చెప్పలేము. ఒక్క హంతకుడే వెళ్ళిపోయి ఉంటాడని నా ఊహ. డ్రాయింగు రూమ్ లోపలి తలుపు వద్ద శ్రీమతి హెలెన్‌రాయ్‌ని హత్యచేసి ఉంటారని నా అభిప్రాయం. నేను సోఫాను స్టేషనులోవున్న జంబుఖానాను, చెప్పులను, దుప్పటిని, కళ్ళజోడును, టేబిలు మీద గుడ్డలను, క్రీడను పరీక్షించాను."

సిక్కుల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

అసమ్మతి ప్రదర్శనం జరిపిన సందర్భంలో 15 మంది మహిళలను అరెస్టు చేశారు.

అంబాలా జిల్లా కలెక్టర్ జారీచేసిన పత్రికా ప్రకటన ప్రకారం గురుద్వారాలో అరెస్టు చేసిన 8 మంది వద్దనుండి 5 బల్లెములు, ఒక గండ్రగొడ్డలి, 2 సీసాల దొంగసారాయి పోలీసులు పట్టుకున్నారని తెలుస్తున్నది.

లూధియానాలో పోలీసులు కల్గిధర్ గురుద్వారాపై దాడిచేసి 8 మంది అకాలీలను అరెస్టు చేశారు. వీరిలో 5 గురిని నేరస్థులుగా ప్రభుత్వం ప్రకటించి ఉన్నది.

నభా, ఫతేగర్ సాహెబ్ గురుద్వారాలపై దాడిలో 16 మందిని అరెస్టు చేశారు.

లంబాలాలో పోలీసుల దాడి అసమ్మతి ప్రదర్శనలమీదట జిల్లా కలెక్టర్ 2 నెలల పాటు 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞ అమల్లో పెట్టారు. నగరంలో పోలీసు బందోబస్తు గస్తీ ఎక్కువ చేశారు. పోలీసు జట్లతోబాటు ఒక న్యాయాధికారి కూడా నగరంలో తిరుగుతున్నారు.

గురుద్వారాపై దాడి జరిగిన సమాచారం తెలియగానే సరఫా బజారులో కొన్ని అంగళ్ళు మూసివేశారు. సిక్కు స్త్రీలు బాలికలు కొందరు పోలీసుల చర్యకు అసమ్మతిగా ప్రధాన వీధుల్లో ప్రదర్శనం చేశారు. తర్వాత నగర పోలీసు స్టేషన్‌ముందు గంటసేపు ప్రదర్శనం జరిపారు.

లూధియానా గురుద్వారాలో పోలీసులు ప్రవేశిస్తుండగా అకాలీలు ప్రతిఘటించలేదు. కాని ముందు జాగ్రత్తకోసం అదనపు పోలీసు బలాన్ని బాష్పవాయు ప్రయోగం జట్టును సిద్ధంగా ఉంచారు.

పోలీసులు పాదరక్షలు లేకుండా గురుద్వారాలో ప్రవేశించి అక్కడి దేవాలయంలో సిక్కు గురువులకు శ్రద్ధాంజలి సమర్పించినమీదట దోగడ నేరస్థులుగా ప్రకటించిన అకాలీలను అరెస్టు చేశారు. తప్పించుకొనే మార్గం లేక పోవడంవల్ల అకాలీలు తమంతట తాము లొంగిపోయారని లూధియానా జిల్లా కలెక్టరు ఒక పత్రికా ప్రకటనలో వివరించారు. అకాలీలను అరెస్టు చేస్తుండగా గురుద్వారాలోని మరి కొందరు జాతీయ నాయకులను హీనంగా దూషించినట్లు తెలియజేశారు. నగరంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని, పోలీసులు వీధుల్లో గస్తీ తిరుగుతున్నారని తెలుస్తున్నది.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ గుర్‌దయాళ్ సింగ్, జలంధర్ డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మల్‌హోత్రా లూధియానాకు వచ్చి పరిస్థితులను పరిశీలించారు.

పోలీసులు గురుద్వారాలో ప్రవేశిస్తుండగా ఒక అకాలీ కార్యకర్త దోవకు అడ్డంగా పడుకున్నట్లు, పోలీసులు అతడిని పక్కకు నెట్టివేశారని తెలుస్తున్నది. మరొక అకాలీ బాలుడు హెచ్చరికగా నగారా వాయించడానికి చేసిన ప్రయత్నం విఫలమైనది.

నభా గురుద్వారాలో అరెస్టు చేసినవారిలో పంజాబీసుభా ఆందోళన నిర్వాహకుడు ఉత్తం సింగ్, ప్రచారశాఖ కార్యదర్శి బల్దేవ్‌సింగ్ ఉన్నారు. ఫతేగర్ సాహెబ్ గురుద్వారాలో 11 మందిని అరెస్టు చేశారు.

అకాలీదళ్ నిరసన హెచ్చరిక

అమృతసర్, సెప్టెంబర్ 16—గురుద్వారాలపై పోలీసుల దాడి వార్తలు తెలిసిన మీదట అమృతసర్‌లో ఉద్రేకాలు చెలరేగినందున నగరంలో పోలీసు గస్తీ మరింత తీవ్రం చేశారు. అధికారులు ముందు జాగ్రత్త కోసం మరికొన్ని చర్యలు తీసుకొన్నారు.

అకాలీదళ్ కార్యవర్గం అత్యవసర సమావేశం జరిపి ఒక తీర్మానం ఆమోదిస్తూ అంబాలా గురుద్వారాలోకి పోలీసుల ప్రవేశానికి అసమ్మతి ప్రకటించారు. అలాంటి చర్యలు విషమ పర్యవసానాలకు దోవతీయవచ్చునని కూడా ఆ తీర్మానంలో హెచ్చరించారు. ఈ అసమ్మతి ఇతర గురుద్వారాలపై దాడులకు కూడా వర్తిస్తుందని సర్దార్ దిలీప్‌సింగ్ తర్వాత చెప్పారు.

అంబాలా గురుద్వారాపై దాడిలో పోలీసులు అమాయక స్త్రీలు బిడ్డలపై దౌర్జన్యం చేశారని, ఈ సందర్భంలో ఒక బిడ్డకాలు ఒకటి విరిగిపోయిందని కూడా కార్యవర్గ తీర్మానంలో ఆరోపించారు.

సమున్నత స్థాయికి చెందిన న్యాయమూర్తులచే అంబాలా గురుద్వారాపై దాడిని గూర్చి తక్షణం విచారణ జరిపించాలని కూడా కార్యవర్గం కోరింది. సిక్కులు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

స్వర్ణ దేవాలయ ద్వారాలవద్ద మరికొందరు అకాలీ సాయుధ కాపలాదార్లను నియమించారు.

గురుద్వారాలపై పోలీసుల దాడినిగూర్చిన వార్తలు మాస్టర్ తారాసింగ్‌కు మనోవ్యథ కలిగించినట్లు ఆయన అంతరంగిక కార్యదర్శి చెప్పారు.

అమానుషమైన యీ దాడులను ఆపివేసేందుకు తక్షణం చర్యలు కలిగించుకోమని కోరుతూ సంత్ ఫతేసింగ్ నిన్న ప్రధాని

లావోస్ రాకుమారుల సమావేశం

సెప్టెంబరు 25 వ రండని సౌవన్నా ఫౌమా ఆహ్వానం

హాంగ్‌కాంగ్, సెప్టెంబర్ 16—లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గ స్థాపనకై లావోస్ రాకుమారులు ముగ్గురూ (సౌవన్నా ఫౌమా, సౌఫానోవాంగ్, బూన్ ఊం రాకుమారులు) తన స్థానంలో కలుసుకోవలసిందని నిన్న బూన్ ఊం రాకుమారునికి "వాయిస్ ఆవ్ లావోస్" రేడియో ద్వారా ఆహ్వానం అందించినట్లు హనోయ్‌నుండి న్యూచైనా వార్తాసంస్థ తెల్పింది.

(ఇంతవరకు పీఠ పూర్వ సమావేశాలు ఎట్టి ఫలితమూ ఇయ్యలేదు.)

నిన్న సౌవన్నా ఫౌమా రాకుమారుడు (తటస్థపక్ష నాయకుడు, పూజీ ప్రధాని) ఉత్తర లావోస్‌లోని జార్స్ మైదానంవద్ద రంగూన్‌కు విమానంలో బయలుదేరబోతూ, "లావోస్ ప్రధానిగా మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచవలసిన బాధ్యత నామీదే పడితే, కుడిపక్ష నాయకుడు ఫౌమీ నోసావాన్‌ను కూడా మంత్రివర్గంలో చేర్చుకోటం అవసరం కావచ్చునా"నే అన్నారు.

సౌవన్నా ఫౌమా రాకుమారుడు రంగూన్‌లో అమెరికా సంచార రాయబారి శ్రీ ఆవెరెల్ హారిమన్‌ను లావోస్ సమస్యపై చర్చలకై కలుసుకొనేందుకు వెళ్తున్నారు. ఈ సమావేశం అమెరికా రాయబారి కోర్కెపైననే ఏర్పాటు చేశారని సౌవన్నా ఫౌమాను సాగనంపటానికి విమానాశ్రయంవద్దకు వచ్చిన వామపక్ష నాయకుడు సౌఫన్నావాంగ్ విలేఖరులకు తెలిపారు.

అమెరికాలో ఉప్పెనలు: తుపాను

50 మందికి పైగా మరణించారట

చికాగో, సెప్టెంబరు 15—మిస్సోరి, ఓక్లహోమా, ఇల్లినాయిస్ ప్రాంతాలలో ఉప్పెనలతోపాటు, తీవ్రమైన వర్షాలు పడి మొత్తం 31 మంది మరణించారని తెలుస్తున్నది. ఇంకా ఎక్కువ మంది మరణించి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.

నిన్న ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది శవాలు బయటపడడంతో టెక్సాస్ ప్రాంతంలో మరణించినవారి సంఖ్య 21 కి పెరిగింది. పశ్చిమ దిశన ఉన్న రాష్ట్రాలలో కూడా కొందరు మృతులైనట్లు తెలుస్తోంది.

ఉప్పెన భీతితో ఇళ్ళు వదిలి దూరంగా వచ్చిన టెక్సాస్, లూసియానా రాష్ట్రాలలోని దాదాపు అయిదు లక్షల మంది ప్రజలు నేడు సగం నాశనమైన తమ గృహాలకు తిరిగి వెళ్ళారు.

ఉప్పెనవల్ల వచ్చి చేరిన పాముల బాధ ఎక్కువయింది. విషాన్ని విరిచే మందుల సరఫరాలను ఆ ప్రాంతాలకు ఎక్కువగా పంపించారు.

మద్రాసు, సెప్టెంబరు 16—నిన్నరాత్రి సెంట్‌థామస్ మౌంట్ వద్ద ఒక లారీ బోల్తా పడ్డపుడు సైకిలుపై పోతున్న 45 ఏండ్ల గుర్తు తెలియని వ్యక్తి గాయపడి రాయపేట ఆసుపత్రిలో చనిపోయాడు. పోలీసులు ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నారు.

నెహ్రూకు ఒక తంతివార్త పంపారు. ఈ వార్తా ప్రతులను దేశీయాంగ మంత్రికి, ప్రతిపక్షాలకు కూడా పంపారు.

క్రిందటిసారి 1955 లో పోలీసులు గురుద్వారాలపై దాడి చేశారు.

పాకిస్తాన్‌తో అకాలీ నాయకులు షరీకు అయినారనే పంజాబ్ ముఖ్యమంత్రి ఆరోపణను ఖండిస్తూ అకాలీదళ్ ప్రతినిధి ఒక ప్రకటన చేశారు. ఆ ఆరోపణ బాధ్యతారాహిత్యమైనదని పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రతినిధి ఖండన

నిన్న గురుద్వారాలపై పోలీసు దాడులలో ఎవ్వరికీ గాయాలు తగులలేదని పంజాబ్ ప్రభుత్వప్రతినిధి చెప్పారు. ఒక బిడ్డ కాలువిరిగిపోయిందనే ఆరోపణ వట్టి అబద్ధమని ఖండించారు.

అంబాలా గురుద్వారాపై పోలీసుల దాడి సందర్భంగా అక్కడ సారాయి దొరికినందుకు సిగ్గుపడుతున్నట్లు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నిన్న ఢిల్లీలో విలేఖరులతో చెప్పారు. గురుద్వారాలలో గూండాలు నేరస్థులకు ఆశ్రయం లభించడమేగాక అక్కడ నానా చండాలమైన పనులు జరుగుతున్నవని అన్నారు.

ఇంతటనైనా సిక్కులు మేల్కొని యీ పవిత్ర స్థలాల పేరు ప్రతిష్ఠలను కాపాడుకొని అభిస్తున్నట్లు చెప్పారు.

విదర్భలో మళ్లీ వరదలు

నాగపూర్‌కు ప్రమాదం

నాగపూర్, సెప్టెంబరు 16—మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో శుక్రవారం రాత్రి నుండి 12 నదులు పొంగడం మూలాన దాదాపు 200 గ్రామాలకు దెబ్బ తగిలినట్లు, వేలాది ప్రజలను అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తున్నది.

విదర్భ ప్రాంతంలోని అన్ని ప్రధాన రహదారులపై బండ్ల రాకపోకలు నిలిచిపోయినవి.

అన్నివైపుల నుండి నాగపూర్‌కు రహదారి రాకపోకలు బందీ అయినవి. నగరం మధ్యగా ప్రవహించే నాగనది వరదలవల్ల, నగరానికి మంచినీటి సరఫరా చేసే అంబాఝరి, తెలంఖారి చెరువుల వల్ల నాగపూర్ నగరంలో కొంత భాగానికి ప్రమాదం ఏర్పడింది. అందువల్ల కొన్ని కుటుంబాలను ఇతర చోట్లకు తరలించారు.

జిల్లా కేంద్రాలనుండి వచ్చిన వార్తల ప్రకారం అనేక గ్రామాలు రహదారులు జలమయమై పోయినవి.

మధ్యప్రదేశ్‌లోని 4 జిల్లాలలో కూడా నిన్న భారీవర్షాలు కురవడంవల్ల పంటలకు దెబ్బ తగిలింది.

రెండు వారాలలో విదర్భకు మూడోసారి వరద బెడద ఏర్పడింది. మొదటి రెండు వరదల మూలంగా భండారా జిల్లా పూర్తిగా, చాందా జిల్లాలోని బ్రహ్మపురితాలూకా అపార నష్టానికి గురైనవి. ఈ సందర్భంలో 1563 కుటుంబాలు దెబ్బ తిన్నవని కొన్ని ఇండ్లు పశువులు నష్టమైనట్లు మహారాష్ట్ర రెవిన్యూ మంత్రి చెప్పారు. వరద బాధితులకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయం చేస్తున్నట్లు వివరించారు.

ఇండోర్‌లో ముగ్గురి మృతి

ఇండోర్, సెప్టెంబరు 16—కుంభవృష్టివల్ల నేడు నగరంలో ఒక భవనం కూలిపోయి ముగ్గురు వ్యక్తులు మరణించారు. అక్కడక్కడా మరికొన్ని ఇండ్లు కూడా కూలిపోయినట్లు తెలుస్తున్నది. నగరంలో కొన్ని ప్రాంతాలు జలమయమైపోయినవి.

ఇండోర్ చుట్టు ప్రక్క జిల్లాలలో కూడా కుంభవృష్టి కురుస్తున్నది.

కొత్త వార్తలు

నేటి ఉదయం అందిన వార్తల ప్రకారం తూర్పు విదర్భ ప్రాంతంలోని అన్ని నదుల్లో వరదలు తగ్గుముఖం పట్టినవి.

నాగపూర్ — ఇటార్సి రైలుమార్గంపై ఈ రోజు కూడా రాకపోకలు లేవు.

నాగపూర్ సమీపంలోని అంబాఝరి, తెలంగఖేరి చెరువులనుండి పార్లి ప్రవహించే నీరు నేడు చాల తగ్గిపోవడంవల్ల ఆ ప్రాంతం నుండి నిన్న వెళ్ళిపోయిన ప్రజలు తిరిగి వస్తున్నారు.

మధ్య రైల్వేలో రైళ్లకు ఆటంకం

నాగపూర్, సెప్టెంబరు 15—మధ్య రైల్వేలో అమ్లాబాల్ ఖరా స్టేషనుల మధ్య ఒక రైల్వే వంతెనలో ఒక భాగం నిన్న రోజంతా కురిసిన వర్షం మూలాన నీటిలో మునిగి ఉండేదానివల్ల మద్రాసు—ఢిల్లీ మార్గంలో సరసరి రైళ్ల రాకపోకలకు అంతరాయములు ఏర్పడిందని మధ్య రైల్వే జిల్లా ఆపరేటింగ్ సూపరిండెంటెంటు కృష్ణమూర్తి చెప్పారు.

నిన్న ఢిల్లీనుండి బయల్దేరిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఇవాళ ఉదయం ఇటార్సి చేరింది. దానిని అక్కడినుండి భుసావల్ భద్నీరా, వార్ధాల మీదుగా మళ్లిస్తున్నారు. కాని మద్రాసునుండి బయల్దేరిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను వార్ధాకు మళ్లించి అక్కడినుండి భుసావల్ మీదుగా ఇటార్సికి నడుపుతున్నారు.

ఢిల్లీకి మద్రాసుకు వెళ్లే జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లు ప్రస్తుతం డోడామూర్, ముల్తాయి స్టేషన్లవద్ద ఆగిపోయి ఉన్నవి. వాటిని ఇటార్సి నాగపూర్‌లకు మళ్లీ పంపడానికి ఇప్పటికి సద్యః ఏమాత్రం అవకాశం కనిపించదని ఆ ప్రాంతాలు జలమయమై ఉన్నాయని శ్రీ మూర్తి చెప్పారు.

మళ్లీ వర్షించక పోయే పక్షంలో ఢిల్లీ—మద్రాసు మార్గంలో రైళ్ళ రాకపోకలు ఈ రాత్రి 10 గంటలకు సాధ్య పడవచ్చు. నిన్న రాత్రి నాగపూర్, ఇటార్సిలనుండి బయల్దేరిన ప్యాసింజర్ బండ్లను అవి బయల్దేరిన స్థలాలకు పంపుతున్నారు.

ఒరిస్సాకు మూడోసారి వరదల బెడద

కుంభవృష్టివల్ల మహానది పొంగు

కటక్, సెప్టెంబరు 16—మహానదిలో ... ఒరిస్సా నదుల్లో మళ్లీ వరదలు ... అయినా 2 నెలల వ్యవధిలో మూడోసారి వరద ప్రమాదం ఏర్పడింది.

శుక్రవారం రాత్రికి మహానదిలో నీటి ... ప్రమాదస్థాయి చేరుకున్నది. ... కట్టక్ పట్టణంలో కూడా నీటిమట్టం పెరుగు ...

వైతరణి బ్రాహ్మణి నదుల్లో ... తగ్గుముఖం పట్టినట్లు ...

మహానది ఎగువ భాగంలో కుంభవృష్టి మూలంగా నది ప్రవాహం ... పెరుగుతున్నది.

ఈ నెల మొదటివారంలో వైతరణి వరదల ... జిల్లా, బాలసోర్ జిల్లాలో నీట మునిగిపోయిన ... నీరు యింకా తీయలేదు. బాలసోర్ జిల్లా ఉత్తర భాగంలోని సువర్ణరేఖ

వరదలు నిన్న ప్రమాదస్థాయి దాటి 12 గ్రామాలను ముంచివేసినట్లు తెలుస్తున్నది.

నర్మదానది పడవ ప్రమాదం వివరాలు

ఇండోర్, సెప్టెంబరు 16—హోషంగాబాద్ జిల్లాను ఆనుకొని ఉన్న దేవాస్ జిల్లా ఖతేగావ్ వద్ద నర్మదా నది వరదలు మళ్లీ పెరుగుతున్నవని దేవాస్ జిల్లా కలెక్టరు తెలియచేశారు.

3 రోజుల విరామం తర్వాత శనివారం సాయంత్రంనుండి ఇండోర్‌లో మళ్లీ ఎడతెరిపిలేని వర్షాలు ప్రారంభమైనవి.

గత ఆదివారం హోషంగాబాద్ జిల్లా నమార్ వద్ద నర్మదా నదిలో బోల్తాపడిన పడవలో 14 మంది ప్రయాణీకులు ఉండినట్లు, వీరిలో 5 గురిని రక్షించారని, మిగతా 9 మందిలో ముగ్గురి శవాలు దొరికినట్లు దేవాస్ కలెక్టరు చెప్పారు.

ప్రమాదంనుండి రక్షించినవారిలో ఒక వృద్ధురాలు ఉన్నది. ఆమె భర్త, కుమారులు కూడా ఆ పడవలో ఉండినట్లు కలెక్టరు తెలియచేశారు.

మా ర్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —16

సవరన్ 8 గ్రాములు	97—00
వాట్లా బంగారు 10 గ్రాములు	126—30
మూసా బంగారం 10 గ్రాములు	124—50
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రామ	206—50
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ మేలురకం నరకు రు.	81-50
మధ్యరకం రూ.	78—50
రూ.	79—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (మంకంతోనహా) రెడీ రు.	196—20
1962 జనవరి రూ.	166—00
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు నరకు మద్రాసు వద్ద రు.	355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా పన్నుతో సహా) క్వీన్ రు.	42/00
రాజా అంబు రు.	41/85
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు.	30/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 16—

వెండి	రెడీ	202/90
	వాయిదా	203/25
	కొత్తది	204/35
బంగారం	రెడీ	124/20
	వాయిదా	124/40
	కొత్తది	124-45
సవరను		96/00

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	161—62
అవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	—
వేరుసెనగ జనవరి	206—75
ప్రత్తి గింజలు జనవరి	92—75
వేరుసెనగ రెడీ	44—50
అవిసెగింజలు రెడీ	39—50
అవిసె నూనె రెడీ	17—95
ఆముదం నూనె	33—75
వేరుసెనగ నూనె రెడీ	20—00
మొగలాయిజరిల్లా మార్చి	611—25

నగరి మార్కెట్

నగరి, సెప్టెంబరు 15:—రాజాసంబావువడ్లు

64 శేర్ల బస్తా ధర రు.	36—00
సంబావు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	31—00
ఎరకారు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	27—00
తెల్లకారు వడ్లు 64 శేర్ల బస్తా ధర రూ.	36/50
ఒట్టుకిచ్చిలి వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	28/00
చిన్న తిక్కొండ వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	32/00
పెద్ద తిక్కొండ వడ్లు 64 శేర్ల బస్తా ధర రూ.	27/00
బుడ్డసంబావు వడ్లు 64 శేర్ల బస్తా ధర రు.	26-50
రాగులు 64 శేర్ల బస్తా ధర రు.	34/00
సజ్జలు 64 శేర్ల బస్తా ధర రు.	35/00
మూగులు 64 శేర్ల బస్తా ధర రు.	78/00
వేరుశనగపప్పు బారువ ధర రు.	225/00

న్యూయార్కు ప్రత్తి ధర

(అక్టోబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ —15

నేటి ప్రారంభ ధర	34—68
నేటి ముగింపు ధర	34—64

PHILIPS

బ్యాటరీ చార్జిదారులు

పటిష్ఠంగా, నిపుణంగా, నమ్మకంగా, పొదుపుగా— మీరు ఎన్నుకొనడానికి అనేకరకాలు.

డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి:—

యూనివర్సల్ ట్రేడింగ్ అండ్ రేడియో హౌస్,

1240 ఆబిడ్ రోడ్డు, హైదరాబాదు. ఫోన్: 35568

లేక సమీపంలోని స్టాకిస్టులు:—

1. మోడరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్‌స్ట్రీట్, విజయవాడ.
2. విజయా అండ్ కో., మెయిన్‌రోడ్డు, గుంటూరు.
3. నేషనల్ సౌండ్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్‌రోడ్డు, కాకినాడ.
4. వైజాగ్ రేడియో కంపెనీ., మెయిన్‌రోడ్డు, విశాఖపట్టణం.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, దురదా, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేయువారు:—

ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ - కేరళస్టేట్



రిట్రెడింగ్ చేయించవలసిన సమయము

మీరు, మీ కారు, లారీల టైర్లను పరీక్షించినారా? ప్రత్యక్షముగా కనపడుతున్న, అనుగుణులను కనిపెట్టియుండుడు, ట్రెడ్ అరిగి, నున్నగా మారి, రబ్బరు, కాన్వాసు బయటపడినప్పుడు, రిట్రెడింగ్‌కు తరుణమని గ్రహించుడు.

వెంటనే, "ఫుల్ సర్కిల్" రిట్రెడింగ్ చేయించవలయును.

కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ,

హెడ్ ఆఫీస్:— కాలికట్

బ్రాంచీలు: నాగపూరు, విజయవాడ, మద్రాసు మరియు ఎర్నాకులం.

TYRE TREADS

కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ

మద్రాసురోడ్డు, కడప.

TEL: 129. Grams: 'TYRETREADS'

వరద బాధితులకు వెంటనే చేయబడు సదుపాయాలు

వరదవల్ల నష్టపడిన ప్రాంతాలలో నివసిస్తున్న పాలసీదార్లకు వెంటనే వర్తించగల ఈ క్రింది సదుపాయాలు కలిగించబడ్డాయి:

1. గడువు తేదీ దాటిన మూడు మాసాలవరకు ఆలస్యంగా చెల్లించబడిన ప్రీమియములమీద విలంబన శుల్కంగాని, వడ్డీగాని వసూలు చేయబడవు.

2. గడువుకుపైగా ఇవ్వబడిన కాలంలో గనుక, పట్టాదారు చనిపోయిన పక్షంలో అంతవరకు బాకీపడ్డ ప్రీమియముల సొమ్ము మినహా పట్టాదారుకు చేరవలసిన సొమ్ము పూర్తిగా యిచ్చివేయబడును.

1961 వ సం॥ జూలై 12 వ తేదీనాటికి జారీలోవున్న పట్టాలకు అనువర్తించే యీ సదుపాయాలు ఏయే జిల్లాలలో అమలు పరచాలో ఎల్. ఐ. సి. డివిజనల్ ఆఫీసులునిర్ణయిస్తాయి.

ఈ సదుపాయాలు 1962 వ సం॥ జనవరి 11 వ తేదీ వరకు అమలులో ఉంటాయి.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

గరీబ్.... నలుగురితో నారాయణా!



ఈ ప్రాంతంలో పాలు చౌకగా దొరకవు | నువ్వు పాలు అమ్మదల్చుకుంటే, మేము అమ్మేధరకే అమ్మాలి | నేను చౌకగా అమ్మితే ఏమవుతుంది? | ఎందుకైనా మంచిది, పాలవాళ్ళ సంఘాన్ని వ్యతిరేకించవద్దు

బ్రిటన్‌కు రొడీషియా ప్రధాని నిరసన

రాజ్యాంగాన్ని మళ్ళీ పరిశీలించరాదని

శాలిస్‌బరీ, సెప్టెంబరు 14— ఉత్తర రొడీషియాలో రాజ్యాంగాన్ని పునఃపరిశీలిస్తామని బ్రిటన్ ప్రభుత్వం చేసిన ప్రకటనకు రొడీషియా సమాఖ్య ప్రధాని శ్రీ రాయ్ వెలెన్‌స్కీ నేడు తన తీవ్ర నిరసనను ప్రకటించారు.

ఈ సంప్రదింపులను పునఃప్రారంభిస్తే పరిస్థితులు మళ్ళీ అయోమయమౌతాయని ఆక్షేపించారు.

బ్రిటన్ వ్యవహారంపట్ల తనకు ఏమాత్రం విశ్వాసం లేకుండా పోయిందని ప్రకటించారు.

1962 ఫిబ్రవరి నెల వరకూ రొడీషియా సమాఖ్య పార్లమెంటు సమావేశాన్ని వాయిదా వేయాలనే వాయిదా తీర్మానంపై రొడీషియ సమాఖ్య పార్లమెంటులో ప్రసంగిస్తూ శ్రీ రాయ్ వెలెన్‌స్కీ ఈ ప్రకటన చేశారు.

రొడీషియా సమాఖ్య బరువు భారాలు మోస్తున్న వారి ఓర్పు వశించేది కాదనీ, దయ చూపడమంటే హింసా కాండలను కొనసాగించిన వారికి లాభం చేకూర్చి పెట్టడంకాదనీ, శ్రీ వెలెన్‌స్కీ అన్నారు.

ఉత్తర రొడీషియాలో ఇటీవల రాజ్యాంగ విషయమై ఆందోళన చెలరేగడంవల్ల నిన్న రాత్రి బ్రిటన్ ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ ఆందోళనను విరమిస్తే ఉత్తర రొడీషియా రాజ్యాంగాన్ని తాము పునఃపరిశీలిస్తామని తెలిపారు.

[illegible]

మదనపల్లె రోటరీ క్లబ్

[illegible]

రేడియో

(సోమవారం, సెప్టెంబర్ 18)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని:భద్రాద్రి సంప్రదాయ కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 అంథోని మాత్యూస్:వయొలిన్, 7—30 మల్లికార్జున్ మన్సూర్:ఖయాల్ తోడి, 7—45 సంగీత శిక్షణ, 8—00 అం. వా, 8—15 హిం.వా 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణః:రాగ్‌దుర్గ, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1—00 ఎస్. నటేశన్: గోటువాద్యం, 1—30 విశ్వవిద్యాలయాలకు ఆంధ్రలో దర్శనీయమైన స్థలాలు రచన: ఎ. వీరభద్రరావు, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 (ప్రాంతీయ వార్తలు, 6—15 [illegible]

[illegible]

హైదరాబాద్ (బి)

[illegible]

విజయవాడ

[illegible]

మద్రాసు (ఎ)

[illegible]

మద్రాసు (బి)

[illegible]



చిత్తూరులో జీవకారుణ్య సమాజ మందిరం

సహకార కృషి అవసరాన్ని గూర్చి శ్రీ గోయెంకా వివరణ

చిత్తూరు, సెప్టెంబరు 15— చిత్తూరులో జీవకారుణ్య అన్నదాన సమాజంవారు నిర్మించిన నూతన మందిరానికి శ్రీ భగవాన్‌దాస్ గోయెంకా ఈ ఉదయం ప్రవేశోత్సవం చేశారు. ఇటువంటి దీనజనసేవా సమాజాలన్నీ క్రమేణా సహకరించి పని చేయడం అవసరమని శ్రీ గోయెంకా చెప్పారు.

మందిర నిర్మాణానికి విశాలహృదయంతో సహకరించడానికీ, [illegible] కృషిచేసిన శ్రీ శాంతానందస్వామి, [illegible]

[illegible] "ఈ మందిరాన్ని నిర్మించడంలో [illegible] ... తెలుస్తున్నది. ఉపన్యాసాలకూ, కాలక్షేపాలకూ, సంగీత ప్రదర్శనలకూ ఈ మందిరాన్ని [illegible] ... ఆ రుసుము సమాజం ద్వారా [illegible]

[illegible]

ప్రభుత్వం ఎంతచేసినా ప్రజల బాధ్యతపోదు

[illegible]

సమాజ సేవానిధి

[illegible]

తృతీయ ప్రణాళికకు పశ్చిమ జర్మనీ అప్పు

దాదాపు 64 కోట్లు

[illegible]

సంగ్రహ ప్రకటనలు

పుస్తకము

అష్టగ్రహ కూటమి

[illegible]

అమ్మకము

[illegible]

ప్రకటన

[illegible]

అప్పులు

[illegible]

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

EDUCATIONAL

[illegible]

A. T. & W. T. COLLEGE, Pothuriavarithota, Guntur-1.

ఏజెంట్లు కావలెను

[illegible]

DIPTI PRINTING, 66, COLLEGE STREET; CALCUTTA-12. (Winners of certificate of merit in offset picture printing at All India Competition).

[illegible]

AJANTA ART CALENDAR MFG. CO. Post Box No. 255 MADRAS-1

క్రీడాలోకం

ఉస్మానియా జట్టు

విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్

హైదరాబాదు, సెప్టెంబరు 12—అణ్ణామలై విశ్వవిద్యాలయం అణ్ణామలై నగరులో సెప్టెంబరు 23 నుంచి జరిపే దక్షిణ మండలం విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పందాలలో గులాం మహ్మద్ హుసేన్‌ఖాన్ నాయకత్వాన ఈ క్రింది ఉస్మానియా జట్టు పోటీ చేస్తుంది.

ఇతర సభ్యులు: మొహియుద్దీన్ మహ్మద్, ఇస్మాయిల్ అన్సారి, బెల్‌రాజ్, అరిఫ్‌బకారి, లియాకత్ హుసేన్, వి. యం. రాంతరాజ్, అజ్మత్, సలీమ్, యం. మోహన్‌రెడ్డి, దావూద్ హసన్, నిస్సార్, ఖలిలుద్దీన్, కుర్షిదాలి, బసిత్. ఈ జట్టు యిక్కడనుంచి సెప్టెంబరు 21 న బయలుదేరుతుంది. ఉస్మానియా జట్టు కేరళ—ఉత్కల్ జట్ల పోటీ విజేతలతో సెప్టెంబరు 26 న ఆడుతుంది.

భారత్‌లో విదేశీయ ఫుట్‌బాల్ జట్ల పోటీలు

కలకత్తా, సెప్టెంబరు 14—యుగోస్లావియా, బ్రెజిల్, సింహళం ఫుట్‌బాల్ జట్లు రాబోవు ఎనిమిది నెలలలో ప్రదర్శన పోటీలు ఆడతాయని భారత ఫుట్‌బాల్ సంఘం కార్యవర్గం తెలుపుతోంది. ఈ పోటీ [illegible]

[illegible]

భారత్ డేవిస్ కప్ జట్టు

కుమార్‌కు స్థానం

[illegible]

హౌరాపై లూయీ అయాలా విజయం

[illegible]

జాతీయ టేబిల్ టెన్నిస్ పందాలు

డిశంబరు 23 నుండి బొంబాయిలో

[illegible]

అంచెల మీద ఒలింపిక్ కాగడా

1200 మందిని భారత్ సమకూర్చాలి

[illegible]

మహమ్మడన్ స్పోర్టింగ్‌పై రాజస్థాన్ గెలుపు

ఐ. ఎ. ఎఫ్. షీల్డు ఫుట్‌బాల్

[illegible]

ఉస్మానియాలో పారిశ్రామిక వాడ

రు. 3 లక్షల పెట్టుబడి: ఏటా రు. 33 వేల సహాయం

(ఆం. ప్ర. విలేఖరి)

[illegible]

రాయచోటిలో భూసార పరిరక్షణ కేంద్రం

[illegible]

యం. యు. సి. ఫుట్‌బాల్ పందాలకు 24 జట్లు

సెప్టెంబరు 20 న ప్రారంభం

మద్రాసు, సెప్టెంబరు 14—మద్రాసు యునైటెడ్ క్లబ్ 23 వ వార్షిక ఫుట్‌బాల్ పందాలు ఈ నెల 24 వ తేదీ ప్రారంభం అవుతుంది. 24 జట్లు పోటీలకు దరఖాస్తులు అందజేశాయి. బయట స్థలాలనుండి 5 జట్లు. అందులో ఒకటి సింహళంనుండి వస్తున్నాయి. ఆ జట్లలో మైసూరు రాష్ట్ర పోలీసు (విరుటి విజేతలు) శక్తివిలాస్ బస్ సర్వీస్ పొరయార్ జట్టు, సన్‌రైజ్ స్పోర్ట్స్ క్లబ్ (సింహళం) కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ జట్టు, మద్రాసు ఇంజనీరింగ్ గ్రూపు (బెంగుళూరు జట్టు) ఉన్నాయి. నగర జట్లలో ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు, దక్షిణ విం‌కో జట్టు ముఖ్యమైనవి.

సికిందరాబాదుకు సులభ విజయం

బెంగుళూరులో దక్షిణప్రాంత సైనిక ఫుట్‌బాల్

బెంగుళూరు, సెప్టెంబరు 13—ఇక్కడ సాగుతున్న దక్షిణ ప్రాంత సైనిక ఫుట్‌బాల్ పందాలలో సికిందరాబాదు జట్టు పూనా సబ్ ఏరియా జట్టును 6—1 గోలుతో సులభంగా ఓడించింది.

మొదటి అరగంటలో పూనా జట్టు శక్తి కొలదీ ఆడి బాగా పోటీ ఇచ్చింది. ఉభయ పక్షాలు చెరీ ఒక గోలుమాత్రం వేశాయి. [illegible]

ఫతే మైదానం స్టేడియం నిర్మాణం

వచ్చే సంవత్సరం పూర్తి

[illegible]

తూర్పు బెంగాలు జట్టు సెమిఫైనలుకు చేరిక

ఐ. ఎఫ్. ఏ. ఫుట్‌బాల్‌లో మైసూరు జట్టు ఓటమి

[illegible] గోలుతో ఓడించి సెమిఫైనలు చేరుకుంది. ఈ పోటీ దానధర్మాల సహాయార్థం జరిగింది.

ఈ పోటీలో ఉభయ పక్షాలు సమర్థంగా ఆడినందున ఆట చాలా ఆకర్షణీయంగా ఉండింది. మైసూరు జట్టు 3—1 గోలులతో ఓడినప్పటికీ తమ ప్రజ్ఞతో ప్రేక్షకుల మెప్పును మాత్రం పొందారు.

చేతివృత్తుల పరిశోధన నమూనాల సంస్థ

హైదరాబాద్‌లో స్థాపనకు రాష్ట్రప్రభుత్వ ఆమోదం

(ఆం. ప్ర. విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15—హైదరాబాద్‌లో చేతి వృత్తుల పరిశోధన, నమూనాల సంస్థ విజయనగరంలో ఈ సంస్థ శాఖను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినట్లు అధికార పూర్వకంగా తెలిసింది.

రాష్ట్రంలో చేతివృత్తుల రంగానికి నిర్విరామంగా కొత్త కొత్త నమూనాలు, కొత్త పద్ధతులు అందిస్తూ వాడకందారుల అభిరుచులకు, మార్పులకు అనుగుణంగా వస్తువులు తయారు అగునట్లు చూడడం ఈ సంస్థ ఉద్దేశం. చేతి పనులద్వారా తయారుచేసే వస్తువులు విదేశాలలో ప్రజాదరణ పొంది విదేశీ మారకద్రవ్యం సంపాదించి పెడుతున్నందువల్ల అలాంటి సంస్థ ఏర్పాటు అవసరమైనది.

ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గేర్లు, లాక్టెలు, పిప్పర్‌మెంట్లు, చాకొలెట్లు మొదలగువాటి ఉత్పత్తికి కర్మాగారాలు స్థాపించేందుకు అనుమతి మంజూరు చేశారు.

పిప్పరమెంట్లు చాకొలెట్లు తయారీకి లోగడ విశాఖపట్నంలో ఒక కర్మాగార స్థాపనకు, ఇప్పుడు తణుకులో మరొక కర్మాగార స్థాపనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ములుగూరు పంచాయతీ నూతన భవనం

[illegible]

అనంతపురంలో క్రికెట్ సంఘ స్థాపన

[illegible]

సైనిక ఫుట్‌బాల్ పోటీలో మధ్యప్రదేశ్ గెలుపు

బెంగుళూరు, సెప్టెంబర్ 15—ఇక్కడ దక్షిణ సైనిక ఫుట్‌బాల్ పందాలలో మధ్యప్రదేశ్ జట్టు బొంబాయి సబ్ ఏరియా జట్టును 5—0 గోలులతో ఓడించింది.

విజేతలు ప్రతిపక్షంకన్నా బాగా ఆడినప్పటికీ మొదటి అరగంటలో గోలులు సాధించలేకపోయారు. తరువాత ఉత్తరార్థంలో వాళ్ళు వరుసగా 5 గోలులు గావించి గెలుపొందారు.

★ ఆంధ్రప్రభ ★

సచిత్ర వారపత్రిక

64 పేజీలు   27-9-61   25 న. పై.

ఈ సంచికలో

విలువగల విజయం —	సంపాదకీయం
ఎన్నికల పంచతంత్రం:విగబడడం —	రాపూరు
చైనా భారతదేశాల వివాదంలో నేపాల్ తాటస్థ్యం —	మన ఢిల్లీలేఖ

కథలు

రాజకీయ బేతాళ పంచవింశతి	
4- ఓటరు నవ్విన కారణం —	ముళ్ళపూడి వెంకటరమణ
అలియా —	అత్తలూరి గంగాధరరావు
ఔదార్యం —	పి. శ్రీరామమూర్తి
నమ్మలేని నిజం —	శారద
వనమహోత్సవం (నాటిక) —	తెనాలిరామ'

సీరియల్స్

పతవిహీన —	'లత'
అనాథ —	'కొలకలూరి'

ప్రమదావనం

ఎలిజబెత్ బ్లాక్‌వెల్ — జవాబులు

చిత్రప్రభ

జగదేకవీరుని కథ, కలసివుంటే కలదు సుఖం, విప్లవ స్త్రీ—సమీక్షలు—వార్తలు.

బాలప్రభ

పని, గౌరవము మీకు తెలుసా? —	'జయశ్రీ'
సీటి బుడగ-గేయం —	కె. వి. రాధాకృష్ణ

బీథోవెన్: వారఫలాలు: ఉత్తరాలు

[illegible]

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

ప్రాక్‌పశ్చిమ నాటకలక్షణాలు:

సుఖదుఃఖాంతముల పరిశీలన

రచన:
శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

సామాన్యముగా ఒక భాషలోని నాటక లక్షణములను నిర్ణయించుటకు ముందు వీతద్భవ్యవల్ల ఆయా నాటకము లెట్లు జనించినవో, వీయే ప్రభావములు అనాటకముల క్రమాభివృద్ధికి దోహదము లైనవో తెలిసికొనుట పరిపాటి. కారణము—వుత్రుడు తన స్వరూపస్వభావాదుల కేవిధముగ తల్లిదండ్రులనుండి ఆహార్యవ్యవహారములను గుణదోషములను గ్రహించునో, అటులనే నాటకముగూడ తన నిరంతరాభివృద్ధికి పరిసరప్రభావములను సమాజలక్షణములను తనలోనికి తీసికొనును. మతము నాధారముజేసికొని ఉద్భవిల్లిన ఆయా మత లక్షణములు, రాచకీయ చైతన్యము కారణమున ఉద్భవిల్లిన ఆయా రాజకీయముల స్వరూపము అట్టి నాటకముల సున్నక్ష్యమగును. 1920—35 మధ్యకాలమున జనించిన రష్యన్ నాటకములలో నాటి కల్లోలస్థితులు, సామ్యవాదలక్షణములే గోచరించినవి. అటులనే మొట్టమొదటి ఆంగ్ల నాటకములు—''మిరకిల్స్'' మిస్టరీస్'' అను వాటికి క్రైస్తవధర్మప్రచారమే పరమలక్ష్యము.

ఈ విధముగ ప్రపంచమంతలోనెక్కుభోషల లోని నాటకములఁబలెనే సంస్కృతనాటకముగూడ మతమును నాధారముగ జేసికొనియే తీరలుపూవులై విరియ వండినది. దీని ఉత్పత్తిని గూర్చి భరతముని తన నాట్యశాస్త్రములో ఈ విధముగ జెప్పినాడు. దేవతలందరు ఒకనాడు బ్రహ్మాండ తేగి జనులకు ఆనంద(వదమ్మైనట్టి దియు, రససిద్ధికి హేతుభూతమగునట్టిదియు, నగు నొక నూతన వేదమును సృష్టించుమని ప్రార్థించినారట. అంతట బ్రహ్మదేవుడు, వాల్గు వేదములయందలి సారమును గ్రహించి ఇతిహాస పురాణముల ఆధారముగజేసికొని పంచమ వేదమును సృష్టించినాడట.

ముహేన్ద్రప్రముఖై ర్దేవై
రుక్తం కిల పితామహా
క్రీడనీయక మిచ్ఛామో
దృశ్యం శ్రవ్యంచ యద్భవేత్
న చ వేద విహోర్యోగం
సంశ్రోష్యః శూద్ర జాతిషు
తస్మా త్సృ జాపరం వేదం
పంచమం సార్వవర్ణికం
నాట్యాఖ్యం వేదం
శేషాంగం కలో మధ్యవం
ఆగచ్ఛ పాఠ్యం బుగ్వేదాత్
పాఠ్యాభ్యో గీతమేవచ
యజుర్వేదా దభినయాన్
రస వాభర్వణా దపి.

నాట్యశాస్త్రము: అ.1—11—17.

ఇదే సందర్భమున భరతముని

''నానాభావోపసంపన్నం
నానావస్థాన్తరాత్మకం
లోకవృత్తానుకరణం
నాట్యమేత న్మయాకృతమ్
ఉత్తమోత్తమమధ్యానాం
నరాణాంకర్మసంశ్రయమ్
హితోపదేశజననం
ధృతిక్రీడాసుఖాదికృత్
దుఃఖార్తానాం శ్రమార్తానాం
శోకార్తానాం తపస్వినామ్
విశ్రాన్తిజననం కాలే
నాట్య మేత న్మయా కృతమ్''

అనికూడ బోధించినారు. తనకు పూర్వమున్న వైదిక వాఙ్మయమంతలి గత ఆధారముగనే భృత్యకావ్యములు రచింపబడినవనియు, ముఖ్యముగ నురాణురయుద్ధము నాటకముగ కూపాందింపబడినదనియు భరతముని అభిప్రాయము.

ఈ సందర్భముననే మన మొక అభియోగమును గురించిచ్చాడ వివరింపవలసియున్నది. భగవద్గీతనుండి వాళిదాకాస్థి మిత్రము వరకు అన్నియు గ్రీకు వాగరికతవలనచే సౌందర్యమునూ, ఉద్బోధకత్వమును, ప్రాచుర్యమును పొందించుకొన్న మను ఒక భ్రమ కాదు. ఇందులకు ఆ విమర్శకులు చూపించు నిదర్శనములు ఇవి: 1. యవనిక 2. కాలము, చేతములలో వీక్షణము 3. గ్రీకు— భారతీయ నాటకములలో నీపాత్రల సామ్యము 4. ప్రశ్నేక నిష్క్రమణములు 5. అవార్యముగను ప్రకాశమునను సంభాషణము సాగించు పద్ధతి. 6. అయిదు అంకములు మాత్రమే గల నాటకములు. 7 మృచ్ఛకటికము, గ్రీకు నుభాంతనాటకములలోని కథా కథన పద్ధతి సైన చెప్పిన అభియోగములలో చాలభాగములు పేలవములు. వాదనకు నిలువనట్టివి. యవనిక అనగ గ్రీకువ(న్న మే అయినను, గ్రీకులు తమ నాటకములయవనికల మయోగించిన విషయము ఇంకను నిర్ధారింపబడలేదు.

విదూషకుడు జన్మతస్సిద్ధ బ్రాహ్మణుడు, గ్రీకు నాటకములోని వమ్మకమైన బానిసీండ్రకన్న ఇతని పాత్ర విరుద్ధమూ ఉత్తమమూ అయినట్టిది. రాజకీడ ఇతని కుండు చెలిమి, స్వాతంత్ర్యము బానిసీండ్రకి కుండునటుల వోస్యా స్పదము. మొట్ట మొదట ఇతడు తిండిపోతుగనే చిత్రింపబడినను, శాకిదాసు ఇతని కొక ఉన్నతమైన స్థానమ నొసగి, యుక్తమైన రూప కల్పన చేసినాడు.

మృచ్ఛకటికమునకూడా, గ్రీకు నాటకముల కుండా రూపాపాత్రమున్నను గుణసామ్యము లేదు. ఇట్టి వాదనలమాలమున మృచ్ఛకటికమును ప్రాసీరజనులకు ముందు ఇదే తార్కికబుద్ధితో షెక్సిపియర్ నాటకముల నన్నింటిని త్రోసిరాజనులకు వచ్చును. కాని వాటిని కించపరచము. కాదు, అటుల చేయరాదు. కారణము, భావ్యరూపమును చూచి కాదుకదా గుణగుణవిరోధినము చేయువసీసది. వస్తుతత్వమును గ్రహించుట ముఖ్యము.

ఆటువలె కాళిదాసువిక్రమోర్వశీయమునకును, మాళవికాగ్నిమిత్రమునకును, విక్రమోర్వశీయమునకు ఆధారమైన ఋగ్వేదగత పురూరవ ఉర్వశీ సంవాదమునకును, మాళవికాగ్నిమిత్రమునకు ఆధారమైన పుష్యమిత్ర శుంగుని కథకును ఎంతో వ్యత్యాసమున్నది. విక్రమోర్వశీయమున విషాదములో అంతమగునవి అని అర్థము చెప్పుకున్న లట్టిది మనకు లేదుట నిజమే గాని 'విషాదము' అన పాత్రల మనోభావములు ఒక్కక్షణమస్థితికి వచ్చి జీవితమునందలి సుఖదుఃఖములు, పరిసరముల బరువులు, అనంతృప్తి, అంతఃకరణమునందు వ్యగ్రమొప్పుచున్న శక్తులు—విచికిని, బయటి ప్రకృతియందలి శక్తులకునూ నిరంతరము సంఘర్షణము అన్న అర్థముగాని, లేక సంస్కారము పైనకు ఉత్పత్తమత్వమొ పునకు, క్షీణత్వమున కభిముఖముగ పడుటకు జీవుడు పడు వేదన అని అర్థముగుచో సంస్కృతనాటకకర్తలుగూడ విషాదభరితనాటకములు లచించినా రనియే చెప్పవచ్చును. ఆదికవి వాల్మీకి, కాళిదాసు, భాసుడు, బాణుడు, భవభూతి, దిఙ్నాగుడు, పరంధరు విషాదరసభరితనాటకములను రచియించినవారు కాదా? నాగానందము, ఉత్తర రామచరితము, విక్రమోర్వశీయము, శాకుంతలము, స్వప్నవాసదత్తము ఇవి అన్నియు ఎటనో ఒకచోట విషాదాంశాన్ని పంచి సుఖమయై పునుపుర్వరిమితమే. అయినను పాశ్చాత్యనాటకముల కేమాత్రము తీసిపోని ''ఊరుభంగము'' ఇంకను మనకు విగిలియే యున్నది కదా!

కాని సంస్కృతమున విషాదాంత నాటకములకై వెదుకుట ఒక హాస్యాస్పదమైన, చింత్యమైన విషయము. పాశ్చాత్య విషాదాంతములవంటివి సంస్కృతమున లేఁబోవచ్చును. అంతమాత్ర మున సంస్కృతమునకు వీమిళితాలు వాటిల్లినది? మిసంస్కృతనాటకములు ఆతిశీకరాసుగతులకు, లుప్తమత్వమునకు ని పాశ్చాత్యవివర్ధకు అడ్డుగా నిలువబేరదు. ఈ నాటకములలో భరతు లేర్పరిచిన నవరసముల యందును ఏదో ఱొకటిమాత్రమే ప్రధానము. అట్టి నవరసములయందును సాధారణముగ శృంగారమే ప్రాధాన్యము వహించినది. ఒక్కొక్క పరి, వీర కరుణ రసములు గూడ ఏ మైనను, ఆనందవర్ధనుడు చూపించినమార్గమున నవరస రించుట మూలముగ వీర, శృంగార, భయానక రసములపంటి కలిదిండిగా కలిసిపోవుట తప్పి పోయి, ఒకే యొకరసము ప్రధానమగుట, ఒకదాని కొకటి బలవర్ధక ఔషధములవలె పనిచేయుట, లుబ్ధతుదకు ఆనంద ముద్బుద్ధమగుట సంభవించుచున్నది. కాని ''మాలతీమాధవము''నం అయిదవ అంకమున నవరసములను ఒక్కరిని ప్రదర్శించినట్లు కొన్నికొన్ని మాత్రప్రయోగ ములు చేసినారు చెదురుమదురుదురుగా లేక పోరేదు.

సైన చెప్పిన సంస్కృత నాటక లక్షణము లన్నియు మన కొకముఖ్యవిషయమును జ్ఞప్తికి తెచ్చుచున్నవి. అది సంస్కృతమున విషాదాంత నాటకములు లేవు అనే ఆభ్రభ్రత. అది సంస్కృతమున విషాదాంత నాటకములకై ప్రయత్నము లనుకొనియుండ వచ్చును. అంతమాత్ర మున సంస్కృతమునకు వీమిళితాలు వాటిల్లినది?

భారతీయసంస్కృతిలో, భారతీయ జీవన విధానమునకు సంస్కృతనాటకములు ప్రతిబింబకములు. రక్తపాతము, మరణము, బిచ్చిరు, అనంతమైన వేదన ఇవి నాడు జీవసమున వాంఛనీయములు. యుగయుగానుగతమైన మన ధర్మము. ఈ జీవితము బుద్బుదప్రాయ మైనట్టిదని, కాలమను జలధిలో మన జీవనప్రమాణ మణువణువనియు తెలియబర్చు చున్నది. మరణము, తిరిగి జననము, తిరిగి మరణము, మరల జననము—ఇంతియే! ఈఅవాది తత్వమునకు ఎటనని ప్రేళ్ళకై వెదకుట? అటువంటపుడు పండుటాకువంటి, గాలిరిపటవంటి, సంద్రకెరటము వంటి ఈ అనిత్యజీవనమును ప్రమాణముగ తిసికొని, విషాదాంత మని నిర్ణయించుట కేవలము సాహసము, కుత్సితము. అంతియగాక, సార్వకాలికసమర్థనము గలిగి యుండును. ఆనందమునాని, కన్నీరు కాదు. ఎట్టచో మనము సుఖాంతములకై ప్రయత్నించు నట్లు దోషముకాదు. అందులకు తలలు వంచు కొనవలసిన పని లేదు.

[నాగార్జున కొండ శిల్పము ననుసరించి] —ప్రతి చిత్రము: ఉదయగిరి

స్థాపత్య వేదము

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

సృష్టి విధానమును, సృష్టి రహస్యమును, సృష్టి తత్వమును, అనంత బ్రహ్మాండ సృష్టికిని, ఆత్మశరీర సృష్టికినిగల సంబంధమును ప్రత్యక్షముచేయు శిల్ప దర్శనము సుదర్శనము. శిల్ప వేదము కల్ప కల్పాంతరస్థాయి.

''ఆయుర్వేదం ధనుర్వేదం
గాంధర్వం వేదమాత్మ బా
స్థాపత్యం చాస్యజ వ్వేదం
ప్రభూ త్వ్యాదితి ర్ముఖై:''
భాగవతమ్.

బ్రహ్మదేవుడు తన నాలుగుమోములనుండి వరుసగా ఋగ్యజుస్సామాథర్వములు అను వరుసవేద ములను సృజించి, ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వవేద, స్థాపత్యవేదములుసహితము ఆ పూర్వపు ముఖములనుండియే సృష్టించినా డని భాగవత పురాణమునుచెప్పుచున్నది. ఆయుర్వేదాదులు నాలుగు ఋగాదివేదములు కువవేదము లయిన ట్లు ''ప్రభూ త్వ్యాదితి'' మను గ్రంథము చెప్పుచున్నది.

చికిత్సాశాస్త్ర మగు ఆయుర్వేదము ఋగ్వేదమున కుపవేదమనియు, యుద్ధ శాస్త్రమగు ధనుర్వేదము యజుర్వేదమున కుపవేదమనియు, సంగీతశాస్త్ర మగు గాంధర్వవేదము సామవేద మగు కుపవేదమనియు, శిల్పశాస్త్ర మగు స్థాపత్య వేదము అథర్వవేదమున కుపవేద మనియు ''చరణ వ్యూహ'' కారుని రుషిప్రాయము.

వేదములు మొదలుగాగల భారతీయులశాస్త్ర ములన్నియు పరమేశ్వరుని సన్నిధినుండి పల్కి నట్లు చెప్పబడుచున్నవి. మనుష్యకర్తృకము కాని శాస్త్రములను పరిశీలించిన, అవిగూడ నాదికాలమున వేదమని నుండెడివా ఋషులు కువదిష్టములై నట్లు ఉపోద్ఘాతములయందు కాంచనుండుదము. మనదేశమున ఏశాస్త్రకర్తగాని తాను రచించుశాస్త్రములయొక్క కర్తృత్వమును తన కారోపింపుకొనలేదు. ఆ రహస్యములు సనాతన ములనియు, వానిని తానునూ తనభాషాబద్ధముల నొనరుచున్నానని యు చెప్పికొనుట సహజము. ఇది భారతీయులసమాదాయాచారమగుటచ్చున వచ్చిన దని భావింపవలయును. ఆయుర్వేదము ధనుర్వేదము లట్లుండగా ఇక శిల్పవేదమునకు ఈ కర్మభూమిలో స్థానము లేదు. చలికీల వలుకులో, తలిరు తుంపులో, చేనిచేతలో పురుషోత్తమ ప్రవణతత్వమ్ము మగుముండ వలసిందే. అట్లుగాకపోతే భారతాంబ కిని అట్టి వానికి తుకడుపుపుబుల్ల యోగ్యతలేదని నిరించినట. పర(బహ్మోపాసనాత్మకములైన మనవేదములు గాని, శాస్త్రములుగాని శం సూ(గహస్థ జీవనమునకు ఎట్టి శరీరావశ్యము లగుచున్నవి. ప్రకృతమైన మనశిల్పవేదమున కట్టి ఎహాసమ్మిక్య పారమార్థికపురుషార్థపారతంత్ర్యము పలసిపంత కన్పట్టుచున్నది.

మను ప్రజాపతి ముద్దుగా శిల్పసూత్రకారులు శిల్పమును ఉత్కృష్టపురుషార్థ ప్రాప్తిసాధన మగా వాకొనియున్నారు. బుగ్వేద ప్రతిమాశ్లోక ములలోనుండి వస్తుశిల్పులు తురుగు బుధపులు మరణ ధర్మమగుటవలనయును, శిల్పము నొనర్చు దేవతా గ్రహమునే ఆరాధ్యమం సందుటయేగాక, అగ్ని ముఖాదిదేవతాయజ్ఞములయం దహిర్భాగముల నంది వనియు చెప్పబడియున్నది. ఇంకను దేవమూర్తి దేవాలయమును నిర్మించినశిల్పాచార్యుడు స్వర్గము నందును, ఏమ్ములోకమునందును శాశ్వత స్థితి సంపన్నుని లగ్నిపురాణమునందును, తదితర శిల్పాస్తు(గంథములయందును మనము చదువ గలము. అంతియేకాక నిఖిల లౌకిక వైదిక యజ్ఞ క్రియా నిర్వహణమునకును శిల్పమే మూల భూతమనియు, శిల్పవిజ్ఞానమువేత మానవుడు డనిర్వచనీయసుఖానందశాంతులపారగొని తనతో బాటు లోకమునుగూడసంతరింపజేయగలదనియు ఆదిమశిల్ప ఋషులంవిజ్ఞానసూత్రములు రచ న్యము. ఆ దృష్టినవలంబించియే శిల్పవేద ద్రష్టలు విశ్వానలోకనము చేసినట్లు వారి సూత్ర గ్రంథములు సాక్ష్యమిచ్చుచున్నవి. 'సృష్టి శిల్ప''మను గ్రంథమున విశ్వసృష్టిరహస్య ముద్ఘాటితమగుచుండ, ''మనశ్శిల్పము''లో భావనాశిల్పము చర్చితమగుచుండ, ''సౌర్యవ్రతశిల్పము''లో వాఙ్మయశిల్పాతీరువు వెల్లివిరియుచుండ' తక్షిన భాషోపాసనాద్వారానింద్రు అగు శిల్పగ్రంథములలో వాస్తు కౌశలమునెరపు కాయిక శిల్పకళావిభూతి(ప్రకటనమగుచుండ—త్రికరణముల సంశుద్ధికొరకు ఆ త్రికరణములచేత ఉపాసింప దగినది ఎహాసమ్మిక్యికసూత్రబద్ధమగు విశాల విశ్వ శిల్పమగు ఉ లేదా ! అహో ! శిల్ప దృష్టియొంత విశాలము!! ఎంతగంభీరము !!!

నిఖిలజీవస్వరూపములను సృష్టించు దేవుడు విశ్వకర్మస్వరూపుడగు త్వష్టయని ''త్వష్టా రూపాణా మభిపితయే''''త్వష్టారూపాణి పిగ్ంశతి'' మున్నగు వేదవాక్యములు నుడువుచున్నవి. కావున విశ్వసృష్టియంతయుశిల్పమన్నమాటయే. సృష్టి లోని (ప్రతిక్షణ పరమాణువులయందును ఆ విశ్వ కర్మసృష్టి శిల్పకళావిభూతి వ్యక్తమగుచునే యున్నది. అట్టి లౌకికశిల్పముగూడ మానవుని నిరతిశయానంద జీవితసంపద్ధికి తోడ్పడు చున్నది. ఈవిధమున (ప్రాణిసృష్టిమొదలుకొని జీవనిర్వహణాసుఖసాధనములను, మానవనంతా కసాధనములను సంపాదించునది శిల్పమే యని కూడియుగనున్నది. అతిసామాన్యమైన పరమేశ్వర సృష్టి మాతృభూత మగు అదిమ దివ్యశిల్పము మానవనిర్మితమైన తదనుకృతియు, జనజీవితము సాగిపోవుటకై ఊహాచే సృష్టించిన వస్తుసావ గ్రియు లౌకికశిల్పము. ఈ శిల్పము మానవుని అన్నమయ కోశములను తృప్తిపరచు టలోనే సార్థకముకాక, మనోమయ విజ్ఞానమ యానందకోశములను గూడ సంతృప్తిపరచి పంచ వోశాతితమును అతీంద్రియమును మగు పర మార్థమును బోధించుటకును ఉత్తమసాధన మై యొప్పుచున్నది.

ఈ విధమైన శిల్పమునకు వేదత్వ మవ్యాహత మగుట యాశ్చర్య మేమి? కేవల లౌకికశిల్ప మెంత మగు శిల్పవేదమును పవేదమునా పరిగణించుట యుక్తమేకాని, నిరుపమానాద్భుతాత్మమహిమా విలసితమగు స్థాపత్యవేదమును వేదముతోల్లి భేద ముగా భావింపరాదుయిను.

పదివేల్ల కమ్మని నోపిని పోగొట్టును.
గ్రైప్ మిక్శర్

అన్ని చిన్న పిల్లలకు కలిగే కడుపు నొప్పి మొదలైన సమస్త తుదర సంబంధ మగు జబ్బులను వెంటనె పోగొట్టు ప్రశస్తమగు ఔషధము.
బెంగాల్ కెమికల్
కలకత్తా—బొంబాయి—కాన్పూర్
ముఖ్యస్థలములకు డిస్ట్రిబ్యూటర్లు
ఆర్. ఎస్. సోదర్ అండ్ కంపెనీ
59, బరింపు పిషి, ముఖ్యాణు
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు
సత్యనారాయణ పార్మశీ
కుమ్మరపిషి, విజయవాడ—1,
అండ్ విజయనగరం.

బెంగాలీ నవలకు, కథకు
నూతనరూపం కల్పించిన

మానిక్ బంద్యోపాధ్యాయ

కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీ ఆవరణలో ఒక నాటి సాయంత్రం వి. యస్. సి. విద్యార్థులు కొందరు కూర్చొని సాహిత్యచర్చజరిపారు. ఆ సందర్భంలో బెంగాలీలో వెలువడుతున్న కథలను గురించి ఒక విద్యార్థి అతినిశితంగా విమర్శిం చాడు. తక్కిన విద్యార్థులు ఆ విద్యార్థితో ప్రతిభవించలేదు.

ఇది కొన్ని సంవత్సరాలనాటి సంఘటన! ''ప్రస్తుతం బెంగాలీ భాషలో మంచి కథలు రావడం లేదని నీ వంటున్నావు. అటువంటి మంచి కథలను నీవు వ్రాసి చూపించరాదూ?'' అని ఒకరు అన్నారు.

''తప్పక వ్రాస్తాను'' అని ఆ విద్యార్థి సమా ధానం చెప్పాడు.

'మంచికథ అంటించి, అనగా కథ అంటూ ఒకటి నిది ఏదో ఒక పత్రికలో మూడు మాసాలలోపల అచ్చుఅయిందంటే మేమంతా కలిసి నీకు మంచి బహుమతి ఒకటి యిస్తాము' అని విద్యార్థులు అన్నారు.

ఆ విద్యార్థి ఆ సవాలును స్వీకరించాడు. అతడే బెంగాలీ నవలకు, కథకు ఒక విసూత్న స్వరూపం కల్పించిన రచయిత—య్వర్గీయ మానిక్ బంద్యోపాధ్యాయ.

మానిక్ బంద్యోపాధ్యాయ మిత్రుల కిచ్చిన మాట నిజంచెయ్యడానికి మూడు మాసాల వ్యవధిలో' అతసీమామా'అనే కథను వ్రాసి 'విచిత్రా' పత్రికకు ప్రచురణార్థం పంపించాడు. ఆ కథ అందులో అచ్చయింది.

'విచిత్రా' కార్యాలయానికి ఆ కథను మొయ్య కొంటూ కొల్లలుగా అభిప్రాయాలు వచ్చాయి. 'విచిత్రా' సంపాదకులు స్వయంగా మానిక్ బంద్యోపాధ్యాయ ఇంటికివచ్చి ఆ కథకు పారితోషికం అందజేసి, తరచు తమకు రచనలు పంపించవలసిందిగా కోరడం జరిగింది.

ఈ సంఘటన మానిక్ బంద్యోపాధ్యాయ రచ యితగా వారాడానికి దోహదం చేసింది. బి.యస్.సి. చదువుతున్న మానిక్ చదువుకు సలామబెట్టి సాహిత్యక్షేత్రంలో అడుగు పెట్టారు. తల్లిదండ్రులకు మానిక్ చదువు లేపు. విషాదాంతనాటకములన విషాదములో అంతమగునవి అని అర్థము చెప్పుకున్న లట్టిది మనకు లేమట నిజమే గాని 'విషాదము' అన పాత్రల మనోభావములు ఒక్కక్షణమస్థితికి వచ్చి జీవితమునందలి సుఖదుఃఖములు, పరిసరముల బరువులు, అనంతృప్తి, అంతఃకరణమునందు వ్యగ్రమొప్పుచున్న శక్తులు—విచికిని, బయటి ప్రకృతియందలి శక్తులకునూ నిరంతరము సంఘర్షణము అన్న అర్థముగాని, లేక సంస్కారము పైనకు ఉత్పత్తమత్వమొ పునకు, క్షీణత్వమున కభిముఖముగ పడుటకు జీవుడు పడు వేదన అని అర్థముగుచో సంస్కృతనాటకకర్తలుగూడ విషాదభరితనాటకములు లచించినా రనియే చెప్పవచ్చును. ఆదికవి వాల్మీకి, కాళిదాసు, భాసుడు, బాణుడు, భవభూతి, దిఙ్నాగుడు, పరంధరు విషాదరసభరితనాటకములను రచి యించినవారు కాదా? నాగానందము, ఉత్తర రామచరితము, విక్రమోర్వశీయము, శాకుంత లము, స్వప్నవాసదత్తము ఇవి అన్నియు ఎటనో ఒకచోట విషాదాంశాన్ని పంచి సుఖమయై పునుపుర్వరిమితమే. అయినను పాశ్చాత్యనాటకముల కేమాత్రము తీసిపోని ''ఊరుభంగము'' ఇంకను మనకు విగిలియే యున్నది కదా!

కాని సంస్కృతమున విషాదాంత నాటకములకై వెదుకుట ఒక హాస్యాస్పదమైన, చింత్యమైన విషయము. పాశ్చాత్య విషాదాంతములవంటివి సంస్కృతమున లేఁబోవచ్చును. అంతమాత్ర మున సంస్కృతమునకు వీమిళితాలు వాటిల్లినది?

భారతీయసంస్కృతిలో, భారతీయ జీవన విధానమునకు సంస్కృతనాటకములు ప్రతిబింబకములు. రక్తపాతము, మరణము, బిచ్చిరు, అనంతమైన వేదన ఇవి నాడు జీవసమున వాంఛనీయములు. యుగయుగానుగతమైన మన ధర్మము. ఈ జీవితము బుద్బుదప్రాయ మైనట్టిదని, కాలమను జలధిలో మన జీవనప్రమాణ మణువణువనియు తెలియబర్చు చున్నది. మరణము, తిరిగి జననము, తిరిగి మరణము, మరల జననము—ఇంతియే! ఈఅవాది తత్వమునకు ఎటనని ప్రేళ్ళకై వెదకుట? అటువంటపుడు పండుటాకువంటి, గాలిరిపటవంటి, సంద్రకెరటము వంటి ఈ అనిత్యజీవనమును ప్రమాణముగ తిసికొని, విషాదాంత మని నిర్ణయించుట కేవలము సాహసము, కుత్సితము. అంతియగాక, సార్వకాలికసమర్థనము గలిగి యుండును. ఆనందమునాని, కన్నీరు కాదు. ఎట్టచో మనము సుఖాంతములకై ప్రయత్నించు నట్లు దోషముకాదు. అందులకు తలలు వంచు కొనవలసిన పని లేదు.

మానిక్‌బంద్యోపాధ్యాయ సంధ్యారాణిలోని ''దుమడా'' అనే పట్టణంలో 1910 లో జన్మిం వారు. ఈయన తండ్రిపేరు హరిహారబంద్యోపా ధ్యాయ. ఈయన సెటిల్‌మెంట్ విభాగంలో పుద్యోగిగా పనిచేశారు. ఈయనకు అలుగురు కొడుకులు,నలుగురు కుమార్తెలు. మానిక్‌బంద్యో పాధ్యాయ నాలుగవ సంతానం.

తండ్రి (ప్రభుత్వోద్యోగి కావడం ఎలవ ఏ ప్పు డూ ఒ క చో ట నుండి మరొక ఏ ట్రి బ ది కి లు బదిలీఅవుచుండేవి. తత్ఫలితంగా మానిక్ చదువు ఒక చోటనుండి క్రమపద్ధతిలో సాగలేదు. బి. యస్. సి. వరకు మానిక్ చేదివినప్పటికి, మెజ్‌మసింగ్, చాంబుడా, కలకత్తా మొదలైన (ప్రదేశాలలో ఎదివారు.

మానిక్ బంద్యోపాధ్యాయ బహు పాత్రికులు. కర్తవ్యనిష్ఠ ఎక్కువు. ఈ కారణంగానే ఎంతో మంది బెంగాలీరచయితకు తలయని మార్గ పర్శకుడైనారు. తాను నమ్మిన విషయాలను అతినిర్భయంగా వ్యక్తం చేయడం ఈయనలోని విశిష్టగుణం.

మానిక్ బంద్యోపాధ్యాయ జీవితమంతా జీవితంతో సంఘర్షణాయుతాలే పున్నాయి. ఆయుర్వేదములో శస్త్రచికిత్సకు సంబంధించిన ఉపకరణములనిర్మాణము స్థానిక అల్ప వేతను నిమిత్తమే ధారాధరపడియున్నది. యుద్ధ శాస్త్ర ములోని నానావిధయుద్ధోపకరణముల సృష్ట యంతయు శిల్పవేదసూత్రములైనే యుం లంతితము. కావున అయుర్వేద ధనుర్వేదములు గూడ చాలభాగము స్థాపత్యవేదములోనే యంత ర్భూతములు కావలసివచ్చినది. అందుకు ధనుర్వే దము ముప్పాతికభాగము శిల్పవేదముతోనేముడుము కొనుకతప్పుడు.

స్థాపత్యమును వేదములలోని పాదుంజ స్వమునిచ్చుట కొంత వివాదాంశము. ''విజ్ఞానే'' లను ధాతువునుండిపుట్టిన వేద శబ్దము జ్ఞాన భూపోష్టమును ప్రకటించుచున్నది. ప్రకృతులను మలయొక్క పరమతత్త్వదర్శనమున ప్రకృష్ట సాధనమగుట జ్ఞానమయొక్కసామాన్య ధర్మము. ఆ నా ప్రా ణ మును మీక పారమార్థిక క్రియా ఉంద్రతమున సమ్యగ్దర్శనమును జీవలోక మును తరింపచేయుటకుపై వేరొక కార్యమును

సీరియల్ నవల

ప్రతిధ్వని

హిందీ మూలం: శ్రీ ఆరిగెపూడి రమేశ్ చౌదరి

తెనుగు: శ్రీ ఏ. విశ్వేశ్వరరావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

ఇద్దరూ టీ తాగుతూ, రెండో 'రేస్' ను గురించి మాట్లాడుకున్నారు:

''ఈసారి అబ్రహాం నడిగే వాస్తారా? ఎందుకొచ్చిన బెడద, ఏది మంచిదనుకుంటే దానిమీద కాశేదానికి! యేమంటారు?'' అనడిగింది రమ.

''మూన్‌షైన్' మీద పెడదామా అనుంది'

''గుర్రం మంచిదేకాని, నేనీసారికి 'స్మైలింగ్ బిక్' మీద కాస్తాను.''

''ఐతే, నేను రెండింటి మీదా పెడతాను.''

''మీ యిష్టం! నా తరపున 'స్ప్రింగ్ బ్లైడ్' కు కూడా కొనండి.''

ముదలియార్ గబగబా టీ తాగి, రమాదేవి దగ్గర డబ్బుతీసికొని, టికెట్లు కొనేందుకు వెళ్లి పోయాడు. అప్పటికే ఆలస్యం ఐంది. అందుకని టికెట్లుకొని సరాసరి 'పందెందారి' దగ్గర కెళ్లి పోయారు ఇద్దరూ.

రెండో 'రేస్' ప్రారంభమైంది. 'స్మైలింగ్ బిక్' గెలుస్తుందేమోనన్న ఆశ కలిగింది కాని ముందు, తిరచూస్తే 'స్ప్రింగ్ బ్లైడ్' గెలిచింది.

''ఇవ్వాళ నా అదృష్టం బాగున్నట్టులేదు.'' అన్నాడు ముదలియారు. మళ్లీ రెండు వందలు పోయినై. రమాదేవి యివ్వాళనక్కను తొక్కొచ్చింది. ఈ పందెంలో మూడు వందలు లాభం.

''ఇకివ్వాల్టికి ఆడేది లేదు.'' అన్నాడు ముదలియారు.

''ఏం పర్వాలేదు. ఇందులో పోతేనేం ఇంకోదాంట్లో వస్తుంది'' అంది రమ.

''తెచ్చిండబ్బంతా ఐపోయింది. అదీగాక తల నొస్తోంది''

''నా దగ్గరుంది, తీసుకోండీ డబ్బు.'' అంది రమ.

''కాదులే. ఇంటికెళ్లిరవాలి. ఒక పావుగంటలో వొచ్చేస్తాను.'' అంటూ వెళ్లి పోయాడు ముదలియారు.

డబ్బుకోసం వెళ్తున్నాడేమోలే అనుకుంది రమ. తాను తిరిగి, బాల్కనీలో కెళ్ళికూర్చుని సిగరెట్ ముట్టించింది. ఆలోచించేందుకు కేమీ కనుపించక, ముదలియార్‌ను గురించాలోచించడం ప్రారంభించింది.

ముదలియార్ పట్నంలో కల్లా డబ్బూ పేరు ప్రతిష్ఠలూ వున్న వ్యక్తి. ఆస్తి పాస్తులూ భూమీ పుట్రా బాగావున్నై. తాతల్నాటినుంచీ వున్న పాడి గొడ్డులాంటి వ్యాపారంవుంది. ముప్పై ముప్పయ్యైదేళ్లుంటై. పెళ్లి అదీ అయ్యింది. రమాదేవికీ అతనికీ పరిచయమయ్యింది. [illegible] ఏడే, కొద్దికెనాల్లో. ఆయన కీవిడంటే యెంత మోజున్నదీ బేరీజు వెయ్యడం కష్టమేకాని ఈవిడ మాత్రం అతన్ని జిడిలా అంటుకుంది. ఈమధ్య వీళ్లిద్దర్ని గురించి చాలా చాలా పుకార్లు పుట్టాయి. పుకార్లంటే రమాదేవికి ఖాతె రెప్పుడూ లేదు......

ఇంతలో, ''హల్లో, శరీన్!'' అంటూ ఒకతనొచ్చి వెనుక కుర్చీలో కూర్చున్నాడు. రమాదేవి ఉలిక్కి పడింది. పాత స్నేహితుడు, జార్జి!

''ఓ, నువ్వా? మైగుడ్‌హెవెన్స్!'' అంది రమ. అని, వూరుకుంది.

''ఇంటికెళ్లాను. ఇక్కడుంటావనిచెప్పారు''

''ఏ? యేమైనా పనుందా?''

''ఏమీ లేదు. మద్రాసొచ్చానుగదా, చూచి పోదామని. ఇక్కడికొచ్చి నిన్ను చూడకుండా వెళ్ళగలనా!''

''నా పేరు అలా పడొద్దని ఎన్నిసార్లు చెప్పాను?..........''

''అదికాదు శరీన్......నా కిప్పుడు ఇన్స్యూరెన్సిన్స్పెక్టర్ఉద్యోగం వచ్చింది......నీకు చెబితే సంతోషిస్తావనీ..........''

''నువ్వీ వూరాకుండావుంటే, అదే ఒకపెద్ద సంతోషం. .....నా కిప్పుడు పనుంది. అంటూ నోట్‌బుక్ తీసి, పేజీలు తిప్పడం మొదలెట్టింది రమ.

జార్జి ముహం వేళ్లాడేసుకొని కిక్కురు మనకుండా వెళ్లి పోయాడు. పాపం, శరీన్ తననిలా మరీ పురుగులా తీసి పారేస్తుందని అతను కలలో కూడ అనుకోలేదు. శరీన్ తనని పెళ్లి చేసుకుంటుందని ఎన్నో కలలు కన్నాడు. శరీన్ తల్లి దండ్రులు కూడ అతని కా భరోసా యిచ్చారు. బెంగుళూరు హైస్కూల్లో చదువు కుసేప్పుడు శరీన్ అతనంటే ప్రాణం యిస్తున్నట్టు మాట్లాడేది. తర్వాత శరీన్ మద్రాసొచ్చేసింది. అతను బెంగుళూరులోనే ఉద్యోగం పెడుక్కొవలసొచ్చింది. ఎలాగైతేనేం, ఇన్స్యూరెన్స్ ఏజెంటు ఉద్యోగం సంపాయించాడు. ఆ జీతం డబ్బుల్లోనే సాధ్యమైనంత మిగిల్చి శరీన్‌కి మద్రాసు పంపుతూండేవాడు. అడపా దడపా బెంగుళూరులో ఉన్న ఆవిడ తల్లిదండ్రుల క్కూడా సాయం జేస్తూండేవాడు. పదిహేను, యిరవై యేళ్లనాటి స్నేహం. ఐనా అతని కింకా శరీన్ మీద మోజు తగ్గలేదు. ఆశపోలేదు. ఏనాటికైనా తనను పెళ్లి చేసుకుంటుందనే అతని ఆశ. అంత పిచ్చి అతనికి శరీన్ అంటే. లేకుంటే తనకు ప్రమోషన్ వచ్చిందని చెప్పేందుకు బెంగుళూరునుంచి మద్రాసెందుకొస్తాడు.

అలాంటి మనిషిని అంత తేలిగ్గా దులిపి పారేశింది రమ.

మూడో 'రేస్' పూర్తయ్యింది. ఇందులో రమకు వందన్నర నష్టం. ఈ నష్టం పూడ్చుకునేందుకని నాలుగో 'రేస్' ఆడింది. అందులో మరీ నష్టం వచ్చింది. ఈ సారి తొమ్మిదివందలు పోయిన్నై. ఉన్న కొద్ది పందాలంటే వుత్సాహం నశించింది. ప్రక్కన ముదలియారూ లేడు. వూరికే సిగరెట్టుమీద సిగరెట్టు కాలుస్తూ కూర్చుంది రమ. ఇంతలో ఎవరో ఫోటోగ్రాఫర్ ప్రక్కగా వెళ్తూ, ఆవిణ్ణిచూచి ఆగి, ఫోటో తీసుకొని, వెళ్లి పోయాడు.

వెళ్లిపోతూన్న ఆ ఫోటోగ్రాఫర్‌నిచూస్తుంటే చాలకాలం క్రితం జరిగిన సంఘటన ఒకటి గుర్తు కొచ్చింది రమాదేవికి. అప్పుడూ తాను యిలాగే బాల్కనీలోనే వుంది. ఎవరో స్నేహితుడు ఆహ్వానిస్తే గుర్రప్పందేలు చూద్దామని వచ్చింది. ఒక ఫోటోగ్రాఫర్ వచ్చి యిలాగే ఫోటో తీశాడు. గుర్రప్పందాలు పూర్తికాగానే వచ్చి, తన ఫోటో కాపీ ఒకటి యిచ్చివెళ్లాడు. మరుసటి వారం మళ్లీ పందేలకెళ్లింది రమ. క్రిందటి పర్యాయం ఫోటోలో తన వెనుక నిలబడున్న వ్యక్తి ఆఫోటోలో కాపీయే యింకొకటి తనచేతికిస్తూ, ''ఈ ఫోటో మీ కందిందా? చాలా అందంగా ఉన్నారు యిందులో'' అని, చిరునవ్వు నవ్వాడు. ఆయనే శ్రీ ఎల్. ఎస్. చౌదరి. ఆనేళ పందేలు పూర్తయ్యేలోగా ఆయనతో కలిసి రెండు మూడుసార్లు కాఫీ త్రాగింది రమ. చివరి కావేళ ఆయనే తనకారులో తీసికెళ్లి ఇంటిదగ్గర దింపాడు ఆవిణ్ణి.

శ్రీ ఎల్. ఎస్. చౌదరి ఆంధ్రుడు. జమీందారు. లక్షలాది ఆస్తి వుంది. అప్పుడాయన మద్రాసులో చదువుకుంటున్నాడు. ఆదే చదువు. పేరుకు మాత్రం చదువు. చేశేవని మద్రాసులో జల్సాగా తిరగడం. అప్పటికే ఆయనకు ఇరవయ్యా రిరవయ్యేడు సంవత్సరాలొచ్చినై; ఐనా బియ్యే పూర్తి కాలేదు.

శరీన్‌తో పరిచయం అయ్యింతర్వాత, వున్న ఆ కాస్త చదువుకూ గూడా స్వస్తి చెప్పేశాడు. రమతో స్నేహం క్షణక్షణాభివృద్ధిపొందింది: ఇద్దరూ కలిసి షికారు కెళ్లడం, సినిమాలకెళ్లడం, ఒకనాడు మహాబలిపురంవెళ్తే యింకోనాడు ఎన్నోర్ సముద్రంలో యీదేందుకువెళ్లడం... అలా ఆరుమాసాలు గడిచాయి. ఏడో మాసంలో యిద్దరూ రెజిస్టర్‌వివాహం చేసుకున్నారు. చౌదరి గారి తలిదండ్రుల కీ వివాహం యిష్టం లేదు; అంచేత వాళ్లెవరూ రాలేదు. శరీన్ తల్లిదండ్రులుమాత్రం బంధు మిత్రసమేతంగా విచ్చేసి, వధూవరుల్నాశీర్వదించారు.

ఈ ఆలోచనల్లోంచి రమాదేవి తెప్పరిల్లే ప్పటికి, ఐదో 'రేస్' కూడా పూర్తికావచ్చింది. సిగరెట్ అవతలపారేసి, ఆరో 'రేస్'కు టికెట్లు కొనేందుకు లేచింది రమ. ''గుర్రప్పందాలంటే వ్యాపారం కాదు. ప్రొద్దుపుచ్చడాని కాడే ఆట. జయాపజయాలు లెక్క జెయ్యకుండా ఆడితేనే వుంది మజా!'' అనేవారు చౌదరిగారు. ఆ మాటలిప్పుడు గుర్తుకొచ్చినై రమాదేవికి. వెళ్ళి టిక్కెట్లు కొన్నది.

ఫర్వాలేదు. ఆరో పందెంలో 'లక్స్‌మౌంట్' గెలిచింది. రమాదేవికి మూడువందలు లాభం.

అప్పటికి సాయంకాలం ఐద్దైంది. 'రేస్' ముగిశింది. అంతా యిళ్ళకెళ్ళిపోతున్నారు. క్లబ్బు సభ్యులు మాత్రం క్లబ్బు ఆవరణలో గుమిగూడారు. రమాదేవి భర్త చౌదరి గారీ క్లబ్బులో సభ్యులే. అంచేత రమాదేవికీ ఆ క్లబ్బు నుపయోగించుకునే హక్కుంది.

క్లబ్బువైపు కెళ్తూంటే దారిలో అబ్రహాం కన్పించాడు; ప్రక్కనే సుశీల వుంది. 'వాలివెంట వాలంబువోలె' అనుకుంది రమ.

అబ్రహాం పలకరించాడు: ''పారపాటైపోయింది. నే చెప్పిన గుర్రం మోసం చేసింది. ముదలియారెక్కడికెళ్ళారు? ఎలా వుందీ యివ్వాళ మీ అదృష్టం?'' అంటూ.

''ఫర్వాలేదు, బాగానే వుంది'' అంది రమ.

''కారుందా? మాతో వస్తారా?''

''తర్వాతొస్తాన్లెండి, మీరు వెళ్ళిరండి''

అబ్రహాం బలవంతం చెయ్యలేదు; వెళ్ళి పోయాడు. ముదలియార్ వస్తాడు గదా అనుకుంది రమ. సిగరెట్టుమీద సిగరెట్టుకాలుస్తూ అరగంటసేపు కూర్చుంది క్లబ్బులో. ఇవ్వాళ గెలిచాంగదా యెద్దైనా సినిమాకు పోదాం హుషారుగా అనుకుంది. ముదలియార్ పత్తాలేడు. సొంతకారా, లేదు. ముదలియార్‌కు కారు పంపమని ఫోన్‌చేద్దామనుకుంది. ఆ ఆలోచనక్కడే అరికట్టి, బయల్దేరి క్లబ్బు బయటికొచ్చింది.

జార్జి ఆవిడకోసం గేటు బయట కాచుకున్నాడు. ''జార్జి! కాస్తా కటాక్సీ పిల్చిపెడుదూ'' అంది రమ, అతన్ని చూచి.

జార్జి పరుగెత్తుకెళ్ళి టాక్సీ పిలుచుకొచ్చాడు. ఇద్దరూ ఒకే టాక్సీలో యింటికెళ్ళారు. జార్జి తన జీవితం ధన్యమైందనుకున్నాడు.

''వచ్చేశారా తమరు?'' అన్నాడు ముదలియారు, మిన్ను విరిగి మీదపడ్డట్టు. మళ్ళీ అంతలోనే తమాయించుకుని చిరునవ్వు నవ్వుతూ ''నేను నీ వుత్తరానికి జవాబు వ్రాద్దామనే అనుకుంటున్నా... చౌదరిగారింకా రాలేదా?'' అంటూ మాటకు మాటకు పొత్తులేకుండా, మనసెక్కడో వున్నట్టు మాట్లాడాడు కాసేపు. మనసులో మాట మూటవిగా చెప్పలేక, తికమకలు పడ్డం వాగరికత రోక ప్రధానాంగం అయిపోయింది కాని, లేకపోతే, ''పీడ వదిలించుకోడానికని నే నిక్కడికొస్తే, యిక్కడా యెదురయ్యావ్!'' అని అనేవాడే ముదలియారు.

రమాదేవి ఇదంతా యేమీ గ్రహించనట్టు, ఉలక్కుండానూ, పలక్కుండానూ కరచాలనం చేస్తూ, నవ్వేసింది. నౌకర్లను చూచి, ''సామాన్లు లోపల పెట్టండి'' అని ఆజ్ఞాపించింది. వాళ్ళు ముదలియార్ వంక చూచారు. ముదలియార్ మొహం చిట్లించి, ''అఁ అఁ, సామాన్లు లోపలికి పట్టుకురండి ఆ గెస్ట్‌రూమ్‌లో పెట్టండి!'' అనేశాడు అనుకోకుండానే. పాపం, ఆయన్నోవున్న బలహీనతే అదే. రమాదేవి ముందు నిలబడితే చాలు. తన కిష్టంలేని దేమైనా ఆవిడ కావాలనుకున్న పని అనుకోకుండానే చేసేస్తాడు.

''చెప్పకుండానే వచ్చేశారేం మీరు?'' అంటూ ప్రారంభించింది రమాదేవి, ''మీకోసం క్రిందటాదివారం రేస్ క్లబ్బులో ఎంతసేపో ఎదురు చూశాను. అబ్రహాంగూడా చాలాసార్లడిగాడు ముదలియారేమయ్యాడని? నాకు తెలిస్తేగా చెప్పేందుకు! మీరు లేకపోతే క్లబ్బు బోలుమంటోందనుకోండి. ఇంటిదగ్గర క్కబురు చేస్తే కాలికట్టెళ్ళారన్నారు.......''

''ఆ, ఆఁ, నిజమే ముందు కాలికట్టె వెళ్ళాను. అక్కణ్ణుంచి చిక్కడికి వచ్చాను'' అన్నాడు ముదలియార్. గుమ్మడి కాయల దొంగ భుజాలు తడుముకున్నట్టు, అటూ యిటూ చూచాడు తను చెప్పే అబద్ధాలు నౌకర్లు వినిపోతారేమోనని.

రమాదేవి ఆపులిస్తే పేవుల్లెక్కించగలదు. ముదలియారు కంగారు నావిడ మొదట పసిగట్టేశింది.

''మీరు బెంగుళూరు వెళ్ళారని కమల చెప్పింది. ఏదో ఆస్తిపాస్తులపనిమీద వెళ్ళారంది'' ముదలియార్‌కు చెమటలు పట్టాయి: ''ఎవరూ?'' అనడిగాడు.

''కమల''

''కమలంటే?..... చాలమందున్నారే....''

''అదే, మంగంబాకంలో వుండదూ, ఆవిడ. ఆవిడుండే యిల్లూ మీదేననుకుంటాను''.

''ఓహో, ఔన్లే. అద్దెకుంటున్నావిడా?''

''ఎందుకు నాయనా, యింకా నా దగ్గర దాస్తావు!'' అంటూ నవ్వుట్టు అతని చేతిమీద చేయూన్ని పగలబడి నవ్వింది రమ. నవ్వుతూనే, ''నిన్న తిరుచెట్టియార్ దగ్గర కన్పించింది కమల.'' అంది మళ్ళీ.

''అక్కడికెందుకెళ్ళిందీ?''

''ఐతే ఫర్వాలేదు. ఇప్పుడా కమలెవరో తెలిసిందన్నమాట, ఫర్వాలేదు...ఐనా తెలియడానికే వుందిలే. ఎవరో అద్దెకుంటున్నావిడ అయ్యుంటుంది, కాదూ?'' అంటూ చిలిపిగా చూచి మళ్ళీ నవ్వింది.

ముదలియారు యేమీ అనలేక మొహం ముడుచుకుకూర్చున్నాడు.

''మీరావిడ పేరయేవో ఆస్తిపాస్తులకూడా కొన్నారని విన్నాను యిక్కడ? ఐనా మీరేం కొంటారులెండి; మీదగ్గర అప్పివ్వడానికే డబ్బుల్లేవాయె!'' అంది రమ మళ్ళీ. ఈ సారి ఎత్తిపొడుపు ముదలియారుకు సూటిగానే తగిలింది.

''ఆవేళ డబ్బు పంపలేదని అపార్థం చేసుకున్నట్టున్నావు. నువ్వు నిజంచెబితే నమ్మవుగాని, నిజంగానే ఆవేళ యిల్లంతా గాలించినా రెండొందలు దొరకలేదు .''

''ఎలా దొరుకుతాయి లెండీ; ఖజానా చుట్టూ తాచుపాములు కాపలా కాస్తూంటే?!''

ఇంతలో ఒక నౌకరు సోపూ, తువ్వాలూ తీసుకుని ఆ దారినే పోతూ, ఒక చెవిటు పారేశినట్లు నుమానం వేసింది ముదలియారుకి. వెంటనే, ''ఇదేమిటి, మీరిక్కడే నిలబడ్డారు? రండీ లోపలికి!'' అంటూ రమాదేవిని లోపలి కాహ్వానించాడు.

''అమ్మ పుట్టిల్లు మేనమామ దగ్గరా అని'' మనసహాస్యాలు నౌకర్లకు తెలియకుండావుంటాయా అంటూ లోపలికడుగు పెట్టింది రమ.

అదేమీ విననట్టు ''రా, రా, కూర్చో.....'' అంటూ బలవంతం చేశాడు ముదలియారు.

''ముందు స్నానం పూర్తి అదీ పూర్తి చేసుకుని...'' అంటూ అభ్యంతరం పెట్టింది రమ.

''స్నానానిదేముంది; ఎప్పుడైనా చెయ్యొచ్చు. కూర్చో; చాలా రోజులక్కలుసుకున్నాం''.

''బట్టలు మాసిపోయినై వళ్ళంతా చికాగ్గా వుంది...''

''ఎరగని దానవు కాదుగా? నుసకు కొత్తేమిటీ!''

''ఔన్లెండి'' రోజూ కొత్తముహాలు కావాలనుకునే వాళ్ళకి కొత్తముహాలు పాతబడి పోవటం యెంతసేపు లెండి......''

ముదలియారు ''రా, కూర్చో'' అంటూ మాటకొక అడుగు ముందుకేస్తూనే వున్నాడు, మాటకు మాట అంటిస్తూ రమ వెనక్కు తప్పుకుంటూనూవుంది. ఇందులో ఎవరూ ఒకరికొకరు తీసిపోయే వారు లేరు. దూరం పెరిగినప్పుడే కోరికలు కరుకు బారుతాయి. ముదలియారూ పాలు తాగే పసిపిల్లవాడుకాదు. ఐనా రమాదేవి ముందు, అతని ఆటలు కట్టు.

''ఎత్తి పొడుపుల్లో ఆరితేరి పోయావు! ఉఁ!'' అంటూ నిలబడి, చేతులు నలుపుకున్నాడు.

''ఇందులో ఎత్తిపొడుపు లేవున్నై?...... నిజమే'' అంది రమ.

''ఔన్లే అనుభవిస్తూంటేవి కాదూ!''

''అదిగో, అదీ ఎత్తిపొడుపంటే. ఎక్కడ నేర్చుకున్నా రబ్బా!''

''ఇంకెక్కడ?.... నీవు నేర్పినవ్వడిమే నీర జాక్షీ!...'' అంటూ రాగంతీసి, ఆనందంగా నవ్వేశాడు ముదలియారు.

''ఓహో, నేర్చుకోవడం మొదలెట్టారా? ఐతే, యింకా చాలావుంది దగ్గర నేర్చుకోవాలి; అందులో కొత్తసంటే మోజు గూడావుట్టిందా!'' అంటూచేలసంచి తీసుకు బయల్దేరింది రమ.

ముదలియారుకేమీ అర్థమైనట్టు లేదు.

''సరేగాని, కూర్చుని, ఆ కమల్నెప్పుడు కలుసుకున్నావో చెబుదూ కాస్త....'' అంటూ ప్రతిమాలాడు.

''చెప్పనుగా .... నువ్వు''.

''ఆ చెట్టియార్ దగ్గర కెందుకెళ్ళినట్టు''?

''ఏమో నాకేంతెలుసు? మీకసుమ్మేఅడుక్కోండి''

''కమల్నింతకుపూర్వం యెరుగుదువా నువ్వు?''

''స్నానం చేశివస్తానాగండి......''

''ఎందుకంత తొందర?''

''మీకెందుకో యింత తొందర!''

''ఎందుకా ఆ స్నానాల గదిలోకి వెళ్తే, నే నిక్కడ ఎంతసేపు పడిగాపులు పడాలోనని!....'' అని నవ్వాడు ముదలియారు, ''అందులో మీ ఆడవాళ్ళు స్నానానికని వెళ్తారు, గంటల తరబడి ఆ నీళ్ళలోనే నానుస్తూ కూర్చుంటారు....''

''మహా గొప్పమాట సెలవిచ్చారు.... నవ్వమంటారా? నవ్వుతాను!'' అంటూ నవ్వబోయింది రమ.

''ఐతే నే చెప్పినవి అబద్ధమంటావా?'' అని బుంగమూతి పెట్టాడు ముదలియారు.

''అబద్ధమన్నానా నేను? లేదే.... ఇంతాసేపు వుంటే స్ప్రింగ్ల్ల్ ప్రపీ చేసి పెట్టు కొనే కాదు, ఒట్టు మీకు!'' అన్నా అవిగా ఏదవుడు మీరు. కాదంటాగ్గ కి నేనెవర్తిని?'' అంటూ తనూ బుంగమూతి పెట్టింది రమ.

ముదలియారు గుర్రందిగాడు ''కోపం వచ్చినట్టుందే నీకు? ఈ మాత్రానికేనా? నేనేమో హాస్యానికంటే...ఆఁ అన్నట్టు కమలని నువ్వెప్పట్నుంచీ యెరుగుదువు అన్నదానికి సమాధానమే చెప్పలేదు.'' అంటూ మామూలు సంభాషణ లోకి దిగాడు.

''కాస్తాగండి వరే. మనుమాత్రం ప్రశాంతి తీసుకోవద్దురా? తెల్లవార్లూ రైల్లో ప్రయాణం. వీళ్ళ ఘుమ్టాన్లతులు తీసేటందగ్గర్నుంచీ యీ రైలు ప్రయాణాంతో ప్రాణాలు పోతున్నై''.

''ఔనౌను. నిజమే....మీరూ కాస్తయి బయటికెళ్ళిరావాలి...''

''ఎందుకూ, ఇంటి స్థలాలవీ యేమైనా బేరం చెయ్యాలా?''

''ఆఁ?...ఉఁ..... అబ్బే.. అదేం కాదు....''

''ఎందుకొచ్చిన పట్నో అది? పాపం, ఆ కమల మీ మీద వంచ ప్రాణాలూ పెట్టుక్కూర్చుంటే......!''

''వూఁ?''

''వూఁ! నిజంగానే, నమ్మకు నుంది. మీరుతప్పు పాపం! ఆయమ్మాయికి మాత్రం యింకెవరున్నారు, చెప్పండి!''

''లేదే! ... నాకూ ఆవిడకూ మాత్రం అంత బాంధవ్యం యెక్కడుందీ? కొద్దిగా ముఖ పరిచయం; అంతే!''

''అంతేనా? ఓహో, అందుకనే గాబోలన్ను, ఆవిడకి యిల్లూ వాకిలీ కొనడానికి బయల్దేరారు! ఎందుకొచ్చిన అబద్ధాలండీ? నా దగ్గరైనా ఒప్పేసుకోండి నిజం.''

''యేమిటీ? అలా అని చెప్పిందా కమల?''

''ఎవరు చెప్పితేనేం? నాకు తెలిసింది...''

''ఏకేనా? క్లబ్బులో వాళ్లన్నాడా?''

''యేమో! అది నాకేంతెల్సు? ... అన్నట్టు మీరు బయటికెళ్తానన్నారుగా; వెళ్ళిరండి. ఈలోపల నేనూ స్నానంపూర్తి చేసుకుంటాను.'' అంటూ లేవబోయింది రమ.

''అది సరేగాని, చెట్టియార్ దగ్గరికి నువ్వూ కమలా కలిసే వెళ్లారా?''

''కలిసే వెళ్లాం. యేం?''

ముదలియారు కొంత చల్లబడ్డాడు: ''అదికాదు. అతని దగ్గరికి మీరెందుకు వెళ్లారా అని? నాకు చావనన్నా చెప్పమని, యెక్కువోడా చేసేవాడం కాదే అని.''

''ఆయనే ఋణదాతయితేనేం; డబ్బున్న వాళ్లంతా అంతేగదా!'' అంది రమ. మళ్లీ తన మీదికే బాణం యెక్కుపెడుతుందని అర్థమైంది ముదలియారుకి. ''సరే నువ్వెలాగూ యిప్పుడు నాకు సమాధానం చెప్పవుగాని నే వెళ్లి వస్తా.'' అంటూ బయల్దేరాడు.

''బేరం చెయ్యడానికే గదూ వెళ్తూంది?''

''అబ్బే...''

''ఐతే... యింకొక కమలున్న దేశేంటి యిక్కడ కొంపదీసి?''

''నా మీద కోపం వచ్చినట్టుందే నీకు?''

''నాకా? మీ మీదా? కోపం? కోపం వొస్తే, ఎక్కడున్నారోనని వెంటబడి వెదుక్కుంటూ యెందుకొస్తాను?''

''ఐతే యిక్కడే వుంటావుగా?''

''ఎందుకుండనూ నాకూ యింత యిల్లూ వాకిలీ ఏర్పాటు చేస్తే! అప్పుడిక మిమ్మల్ని డబ్బు అప్పివ్వమని అడగనులెండి!!'' అని వేళాకోళంగా నవ్వింది రమ.

''ఇకివ్వాళ నువ్వీ ఎత్తిపొడుపులు మానేట్టు లేవుగాని, నేనట్లా వెళ్ళొస్తాను, యీ లోపల నువ్వు స్నానం అదీ పూర్తిచేసుకో.'' అని చెప్పి, కారెక్కి వెళ్ళిపోయాడు ముదలియారు. రమాదేవి స్నానాలగదిలోకి వెళ్లిపోయింది. (సశేషం)

తీరిక వేళల్లో...

ఎ. మాణిక్యాంబ

భోజనం చెయ్యగానే కాస్తసేపైనా నడుం వాల్చకుండా ఏమిటేవదినా! పనిచేస్తున్నావు?

మీకుమళ్లే రెస్టు తీసుకుంటే ఇంట్లో పని పాటలు ఎవరు చేస్తారు? పనిమనిషిని పెట్టుకుందామా అని అడిగితే ''మనం పనిమనుష్యులమేగా'' అంటారు మీ అన్నగారు. నేను గట్టిగా అంటే సరేనంటారు కాని నాకే ఇష్టంలేదు. పరిస్థితులు సవ్యంగా లేనపుడు పని మనుష్యులకు కూడా ఎక్కడినుంచి తెచ్చి ఇవ్వగలము? ఏమంటావు?

అట్లాగా పాపం! ప్రతిపని స్వంతంగా చేసుకోదలచుకున్నారన్నమాట. మంచి పద్ధతే. సరేగాని వదినా! ఈపూడావుడి అంతా ఏమిటో సెలవిస్తావా? ఫలహారం ఏమైనా తయారుచేస్తున్నావా?

''చేయుటమూ లేక కమలచేత చేయించటమూ'' అని ఆలోచిస్తున్నా.

మా రమ లేదు కాదుగదా? ఇదుగో! వదినా! ఈమాటు పెద్దుల ఫలహారం నీవంతే.

పోనీ నువ్వు తినలేక పోతే గోడవతల పారేద్దాం. ఖంగారుపడకు.

ఆదేమిటండోయ్ అమూల్య వస్తువును అవతల పారేస్తానంటారు. శరీరానికి ఎంతో మంచిదని కూడా అన్నారు. పోనీ మీరు ఫలహారం చేయకూడదు? ఈ పూట కాఫీ ఆదా అవుతుంది.

తప్పకుండాను. కాని కమలా! ఈమాటు నారింజకాయలు తేలేదు. అంత ఉలుకుతావేం? అదుగో ఆ సంచీ ఇట్లా తీసుకురా. ఈ పూట వాటిపని చూద్దాం.

జామకాయలా! కలకత్తా జామకాదు. నాటురకమే. క్రిందటి మాటు నేను కొన్నాను చూశావా ఎంత పెద్దవో. అచ్చంగా కలకత్తా జామపళ్ళు. వీటితో ఈపూట ఏంచేద్దాం?

నీచేతిమీదుగానే చేయిస్తానుగా. తొందర పడతావేం.

వదినా! దోరగా పండిన కాయలు కొన్నావు పూర్తిగా పండినవి పనికిరావా?

జామపళ్ళు పూర్తిగా పండితే మెత్తబడి అదోరకమైన వాసన వస్తుంది. అవిధంగా వున్న పళ్ళు మన పనికి ఉపయోగించవు. మన పనికేమిటి వాటిని తినటానికి అందరూ ఇష్టపడరు. ప్రతివారూ దోరగా పండిన పండ్లే కావాలంటారు.

ఈ పండ్లను ఏంచెయ్యాలి? ముందుగా వీటిని కడిగి తీసుకొనిరా. తర్వాత ఈ కత్తితో ముక్కలుగా కోసి ఈ గిన్నెలో వుంచు.

పెద్దముక్కలుగా కొయ్యనా? మరే పెద్దవిగానూకాక చిన్నవిగానూ కాకుండా ఒకమాదిరిగా వుండాలి. కొయ్యటం అయిందా? వాటిని రోట్లో వేసి మెత్తగా నలగగొట్టు.

వదినా! జామపళ్ళు కూడా పచ్చడికి పనికి వస్తాయా! ''ఈ జామపళ్ళతో పచ్చడిచెయ్యి'' అని ఒకటే అర్థం చెయ్యిచేస్తేసరిపోయేదిగా! ఈపాటికి పచ్చడి చేయుటం తినటం గూడా అయిపోయేది. నీ మనస్సులో వున్న ఉద్దేశాన్ని ఒక్కమాటుగా చెప్పవు. కాస్త కాస్తగా బైటపెడుతూ వుంటావు.

నీ కెప్పుడూ పచ్చళ్ళు, పప్పులేనాను. ముక్కలు రోట్లో వుంచి నలగ్గొట్టమంటే అర్థం పచ్చడి చెయ్యమనా?

ఒకమాదిరిగా మెత్తగా నూరాను. చాలునా లేక ఇంక మెత్తగా నూరాలా?

చాలు. దీనిని తూచి ఈస్టీలుగిన్నెలో వేసి ఈ గుజ్జు తూకానికి 1½ రెట్లు మంచినీళ్ళు పోసి కుంపటిమీద వుంచు. ఒక్కవిషయం జ్ఞాపకం వుంచుకో. ఇది వుడికించేటప్పుడు కుంపట్లోగాని, పొయ్యిలోగాని మంట బాగా వుండాలి. కుంపటి బాగా విసురు.

ఈమాదిరిగా ఎంతసేపు విసరాలి?

ఒకఅరగంటసేపు ఈగుజ్జు నీటితో ఉడకాలి. ఆ తర్వాత గిన్నెను కుంపటిమీదనుండి దింపి కొంచెం చల్లారనిచ్చి తర్వాత ఒక మందగ గుడ్డలో ఈ ఉడికిన గుజ్జును కొద్దికొద్దిగా వుంచి రసం పూర్తిగా పిండాలి.

ఇంతకీ మనకు కావలసినది రసమా లేక తర్వాత మిగిలిన పిప్పా? రసం గిన్నెలోకి పిండాలో లేక క్రిందనేలమీద పిండాలో సెలవివ్వకపోతేను అడిగాను. ప్రతిది వివరంగా తెలుసుకోవాలికదూ? అసలే ధర్మ సందేహాలు ఎక్కువనాకు.

సందేహం కలిగినపుడు తప్పకుండా అడిగి తెలుసుకోవలసిందే. ఎప్పుడో అడగవచ్చులే అని ఆపకూడదు. మరిచి పోతాం. ఇదుగో ఈ గిన్నెను బాగా శుభ్రంగా కడిగి దానిలోకి రసం పిండు.

నువ్వుచెప్పేది వింటూనే పని చేస్తున్నా. తరవాత ఏంచెయ్యాలో చెపుతూవుండు ఆగకు.

ఈ కాఫీ కప్పుతో మొత్తంరసం ఎంతవుందో కొలవాలి. గుజ్జును వుడికించిన గిన్నెను కడిగి తీసుకొచ్చి రసం దానిలో పొయ్యి.

రసం కొలవటం దేనికి వదినా! రసంలో పంచదారకూడాకలిపి కాచాలి. పంచదార ఎంతవెయ్యాలో తెల్సుకోవాలిగదూ. అందుకోసం రసం కొలిచి ఆకొలత ననుసరించి పంచదార కొలిచి పొయ్యాలి.

ఎంతరసానికి ఎంత పంచదార పొయ్యాలి.

రసం కొలిచావా? ఎన్నికప్పులైంది.

నాల్గు కప్పులు రసం వచ్చింది. పంచదార ఎంత కావాలి?

మూడుకప్పుల పంచదార కొలిచి పొయ్యి. ప్రతికప్పు రసానికి మూడు పావుకప్పులు అంటే ముప్పాతిక కప్పు పంచదార కావాలి.

కప్పుతో కొలిచేటప్పుడు కప్పునిండా కొల్చి పొయ్యాలా?

కాదు అంచులదాకా చాలు అంటే నిండాపోసి ఒకగరిట కాడతో అంచులమీదుగా గీస్తే అంచుతో సమంగా వస్తుంది.

అంటే ''తలగోసి'' పొయ్యటమన్నమాట. ఆ విధంగా చెప్పరాదూ బాగా అర్థమవుతుంది. పంచదార పోశాను. ఈరసం చెరికాస్తా పంచుకుని తాగేస్తే వేరే కాఫీ కాచుకోనక్కర్లా.

ఆ పనేచేద్దాం. పోయిందేముంది. ఇపుడేరసం తాగినా తయారైన పదార్థం తిన్నా ఒకటేకదూ! ఈరసంగిన్నెను కుంపటిమీదవుంచు. కుంపట్లో బొగ్గులు తక్కువగా వున్నాయి. కుంపటినిండా కొత్తబొగ్గులు వేసి బాగామంట వచ్చేటట్లుగా విసురు. మంట బాగా లేకపోతే పుడ్డి సరిగా పైకి తేలదు.

ఇట్లా ఎంతసేపు కాచాలి? కాగిన రసంలో థర్మామీటరు వుంచి చూస్తే 105 డిగ్రీలు సెంటిగ్రేడు వచ్చేవరకు కాచాలి.

ఇదేమిటివదినా! దీనిమీద తెట్టె తేలుతోంది.

మంటబాగా మండిన కొద్ది లోపలవున్న మడ్డి అంతా తెట్టెరూపంలో పైకితేలుతుంది. అందుకోసమే మంట బాగా వుండాలన్నాను. గరిటతో పాకంరాకుండా ఆతెట్టెను జాగ్రత్తగా తీసి పారెయ్యి.

థర్మామీటరు లేకపోతే పాకం వచ్చిందీ లేనిదీ ఎట్లా తెలుస్తుంది?

మా రమలేదు. చేసినలోజునచెప్పాను. జ్ఞాపకం వుందా?. ఆ విధంగా ఒక ప్లేటులో నీళ్ళుపోసి కాగుతూవున్న పాకాన్ని కొద్దిగా తీసి ప్లేటులో వేస్తే పాకం వచ్చివుంటే వెంటనేగట్టిపడుతుంది. పాకం రాకపోతే నీళ్ళలో కలిసిపోతుంది. ఆ విధంగా పాకం రాగానే దింపి స్టెరిలైజ్ చేసి సీసాల్లో పోసివుంచాలి. సీసాలమూతులు వెడల్పుగా వుండాలి. లేకపోతే అవసరమొచ్చినప్పుడు చెంచాతో తీసుకునేటందుకు వీలుగా వుంటుంది.

పూర్తి అయినట్లేనా? ఇంతకీ పేరేమిటో చెప్పవేం? హల్వాలాగుంది.

ఇంగ్లీషులో దీనిని ''జెల్లీ'' అంటారు. తెలుగులో ''హల్వా'' అంటారు. రొట్టెలతో కలిపి తినటానికి రుచిగా వుంటుంది. వేడిచల్లారినట్లుగా వుంది. ఈ పేరాఫిన్ మైనం కరిగించి గిరిగి వేడిచల్లారి కొద్దిగా గట్టి పడినతర్వాత ఈ సీసాఉన్న జెల్లీమీద పొయ్యి. మైనం గట్టిపడి గాలికి లోపలవున్న పదార్థం చెడిపోకుండా నిల్వవుంచుతుంది.

రిఫ్రిజిరేటరు ఏమైనా కలసనక్కర్లేదా?

కొద్దిరోజులలోగా వాడు కుంటే అక్కర్లేదు. చాలా కాలం నిల్వ వుంచదలచుకుంటే పాకం దింపకముందు కొద్దిగా శాలిసిలిక్ ఆసిడ్‌గాని పొటాసియం మెటాబైసల్ఫేట్‌గాని వేసికలిపి దింపి సీసాల్లో పొయ్యాలి. గిన్నెను కుంపటిమీదనుండి దింపగానే పొయ్యకూడదు. వేడికి సీసాలు పగిలిపోతాయి. కొద్దిగా చల్లారిన తర్వాత పొయ్యాలి. అంటేపూర్తిగా చల్లారిన తర్వాత కాదు.

వదినా! సీసాలకు ఒడులు సిగరెట్టు డబ్బాలలో పోస్తే చౌకగా గిట్టుబాటు అవుతుంది గదూ. చౌకగా అమ్ముతున్నా.

నిజమే మైనం గట్టిపడిండి. సీసాలకు మూతలు పుంచు. వాడుకునే టప్పుడు మైనాన్ని పైకిఎత్తి చెంచాతో తీసుకొని వాడుకోవాలి.

కళ: సంస్కృతి

శ్రీ జగద్గురు కంచికామకోటి చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

లోకమున ఉత్తమభావములు [illegible] సృష్టిమున పర్యావశాన ద్వీపములలో చాల ప్రోదిగను, వృథముగను, ఐట్యముగను పెరుగును. ఆర్ద్రత ఎక్కువగుకొద్దీ వృద్ధియగు అధికము వృద్ధి అధికమగుకొద్దీ ఉత్తమభావములు జనించుచునే యుండును. ఒక్కొక్కదేశమునను మహనీయులు జన్మించి లరచు మంచివిషయములను గూర్చి బోధించుచున్నయెడల ఆదేశపునాగరికతయు కళాచారమును (కల్చర్) ఉన్నతము గానుండును.

కల్ (అరవము), కళ, కాలేజీ, కళాచారము అనియన్నియు ఒకేపదమునుండిపుట్టినవి. ఫ్రెంచి భాషలో కొలే యనియుందురు. కానీ దీనికి మూలము 'కళ' యనునదియే. కళయనగా వృద్ధి. లెక్కించుట. దినదిన ప్రవర్ధమానమగునది చంద్రకళవలె.

ఒక్కొక్కదేశమునందును, అందలి జనులు ఉత్తమభావనలు, స్వార్థత్యాగము, శ్రతరులయందు ప్రేమానురాగములు, శాంతస్వభావము—అందరు సుఖసౌఖ్యములతో నుండవలెననెడు కోరికలు, ఆదేశపుసంస్కృతిని సూచించును. నాట్యము, సంగీతము, చిత్రము, కవనము మొదలగునవి—ఇట్టి ఉన్నతభావముల మూర్తులే: రూపములే. ఆ విశాలభావనలే చిత్రరూపముగను, నాట్యరూపముగను, సంగీతరూపముగను, దానత్యాగములుగను పరిణామము చెందుచున్నవి.

సంస్కృతిగలమానవుడు సమస్త జనాళికును నకును మిత్రుడు. అతనికి విరోధులేరునులేరు. అతనిలో 'స్వదేశోభువనత్రయమ్' అన్నభావన రూఢియై యుండును. అతని హృదయము, విస్తారమువంకకుమొగ్గి, ఎల్లరిని తనఅనురాగపు హద్దులలోనికి తీసికొనివచ్చెదమన్న ఇచ్ఛకల్గినదై యుండును. మనకు ఉన్నదంతయు ఊరివారికి చేర బెట్టిన, మనగతి ఏమిటి? అన్నప్రశ్న అతని భావనాకాశమున ఏ నాడును పొడసూపదు. అదియే అతని సంస్కృతి.

ఒకనికి సంస్కృతియున్నదా లేదా యనుటకు అతని మనోభావనల వైశాల్యతను మనము గుర్తించవలెను. దేహమున ఎన్ని ప్రణములున్నను, వైద్యుడు హృదయమును పరీక్షించి, అతడు రోగియా కాదా యనినిర్ణయించును. అటులనే ఒకదేశపు సంస్కృతియొక్క ఔన్నత్యమునకు కొలమానము, ఆదేశములోని మహనీయుల భావనలు, ఉద్దేశములు, ఆచారములును. అవి ఆదేశపు మహాకవుల వాగ్ధారలలో వ్యక్తమగును.

కవులన్న వానారకములు. ఒకసంవత్సరములో నూరుకవులు పుట్టి నూరుమంది మరగిపోవుదురు. కొందరి వ్రాతలు వారితోడనే మరగిపోవును. కొందరు కీర్తినిగాని, ద్రవ్యమునుగాని ఆశించక బృహత్కావ్యములను వ్రాసి యొకమూల నుంచుదురు. వానికై పలువురు తహతహలాడుచు, వెదుకసాగుదురు. ఆభాష తెలియనివారు, కనీసము తర్జుమాచేసియైన అందలిసారమును గ్రహింతుమని ఉత్కంఠులగుదురు. మరి యొక తెగకవులు, కావ్యములను వ్రాసి, వానిముద్రణార్థము చందాలకై ప్రతిగుమ్మమును ఎక్కి సతమత మగుదురు. అట్లుఅచ్చుఅయిన పుస్తకములు, అమ్ముడుపోక వారి ఇంటియందే స్థిరనివాసముండును. నిజమైన యోగ్యతలుగల కావ్యములు అన్వేషింపబడును. మహాకవుల వాక్యములకు విశిష్టతాదోష మెన్నటికిని యుండదు. పాశ్చాత్యకవులలో హోమరు, షేక్స్పియరు అను ఇరువురు కవులు ఈతరగతికి చెందినవారు.

మతప్రవక్తలలో సహితముకవులుండవచ్చును. కానీ వారికి—తమసిద్ధాంతముల నిలబెట్టుకొనవలెననెడు వాంఛ బలీయముగా నుండుటచే వారి కవనములు ఆసిద్ధాంతములకు అనుగుణములుగనుండును. కానీ మహాకవులు ఘంటాపథముగా, ఉన్నదున్నట్లు, మంచియో చెడ్డయో తమకు తోచినదిచ్చినట్లు పలుకుదురు. వారి వర్ణనలు, వాక్కులు యథాతథములు. మహాకవి స్వేచ్ఛాజీవియై, తాను చూచినది, తనకు తోచినది, అందమైనది, మనోజ్ఞమైనది అంతయు గ్రంథస్థము చేయును. లోకము వానిని గ్రహించిన, అతనికి సంతోషముకానీ, నిరాకరించిన దుఃఖముకానీ ఏదియునులేదు. బాధ్యత, విచారములేక ఉన్నదున్నట్లు చెప్పుట అతనికి పరిపాటి. అందుచే మత ప్రవక్తలుసహితము, వారి సిద్ధాంతనిరూపణకై మహాకవుల వాక్యముల నుదాహరించుట యొక ఆచారము.

దాదాపు వేయిసంవత్సరముల క్రితము కుమారిలభట్టు అనునొకడుండెను. ఉదయనాచార్యులును వారు మహాపురుషులు. చాలమంది ఆదిశంకరులు బౌద్ధమతమును మనదేశమునుండి వెళ్ళగొట్టిరని అభిప్రాయపడుదురు. ఇది సరికాదు. ఆదిశంకరులు బౌద్ధమును, ఉండమనిగానీ వెళ్ళమనిగానీ చెప్పలేదు. ఈ సత్యమును ఆయనపేరు పెట్టుకొన్న నేనే చెప్పుచున్నాను. చిత్రములందును, శిల్పములందును బౌద్ధ స్వరూపము లుండుటవల్ల దేశమున బౌద్ధమత బాహుళ్యత యుండెనని అభిప్రాయమేర్పడి యుండవచ్చును. ఆచార్యుల శాస్త్రగ్రంథములందుగానీ, వారి పిదపవచ్చిన ఆచార్యుల గ్రంథములలో గానీ—మనము పరిశీలించిచూచిన, బౌద్ధమతఖండన చాలస్వల్పము. వారందరట సాంఖ్య మీమాంస తత్త్వములనే శోధించి, వానిని ఒప్పుకొనుటకు వీలులేదని వ్రాసిరి.

బౌద్ధమతమును సహితము, ధర్మపురిలే గుంపులుగా కూడి యుండిరి. గృహస్థులలో బౌద్ధమునకు చెందినవారు చాలకొద్ది. ప్రస్తుతపు థియసాఫికల్ సొసైటీకి చెందినవారు అనేకులున్నారు. కాని వారి గృహములకు వెళ్ళి చూచిన, వారి సాంప్రదాయములంతయు వైదికమతమును ననుసరించి యుండును. ఒక మహనీయుడు జన్మించిన, అతనిపై గల ఆదరాభిమానములచేత—ఆయన చెప్పిన విషయములలో శ్రద్ధమూపి యుండకపోయినను, అంతమాత్రమున, ఆయన సిద్ధాంతములో పూర్తిగా కలసినట్లుకాదు. అటులనే అశోకుని, రాజులు, గృహస్థులు, బౌద్ధమతమును అభిమానించి ఆదరించి, బౌద్ధమత సాంప్రదాయములను, వారి తత్త్వ సిద్ధాంతములలోనికి తీసుకొని రాలేదు. భిక్షువులు మాత్రం పరిపూర్ణ బౌద్ధులు.

కాని బౌద్ధమును విస్తారముగా ఖండన చేసినవారు ఉదయనాచార్యులును, కుమారిలభట్టును. ఉత్తర బీహారములోని మిథిలా నగరివాసులు ఉదయనాచార్యులు. వీరు న్యాయ విమాంసలను పాటించెడివారు. కుమారిలభట్టునకు వేదశాస్త్రములలోని కర్మానుష్ఠానములే ప్రమాణములు. అందుచేవారు ''ఎంతటి మహాజ్ఞాని అయినను బుద్ధుడు చెప్పినది కొంతకాలమునకు సరిపోవచ్చును కానీ అది సార్వకాలికము కానేరదు. ప్రపంచము పుట్టినప్పటినుండి వచ్చినవేదవాక్యములే మనకు ప్రమాణములు. రాతితో కట్టిన కట్టడము క్రిందపడవచ్చును. శిలా మండపమును శిథిలముకావచ్చును. కానీ మహాపర్వతములకు నాశమనునది లేదు. వాని ఘనతను, వాని స్థిరత్వమే తెలుపును. ఇక వేదములలో శైలములకంటె శాశ్వతములయిన గగనాకాశములవంటివి. అందులోని కర్మానుష్ఠానములే మనకు ప్రమాణములు. శాస్త్రవాక్యమునకు మనము వేదములనే పాటించవలెను'' అని బౌద్ధులవాదనను ఖండించిరి.

ధర్మము, ధర్మము అన నేమి? దాని భూమిక ఎట్టిది? మన ధర్మములను ప్రభుత్వచట్టములు నిర్ధారించును. చట్టములను చేయునది శాసనసభలు. వీనిసభ్యులనందరినిమనమే ఎన్నుకొందుము. ఈ ఎన్నుకొనబడిన వారందరూ యోగ్యతకలవారేనా? వారు సరియైన మార్గమును నే పోట్లాడబడిరా? ప్రజలలో అందరికిని పోట్లా హక్కు గలదు. దొంగకు, దొరకు, మోసగానికి, నిరక్షరాస్యునికి—అందరికినిసమానమైన వోటింగు హక్కువున్నది. కానీ ప్రజాప్రభుత్వమున ఈ దోసగులు వున్నప్పటికి నీ—వీనిని తెలిసియేమనము అంగీకరించుచున్నాము. మెజారిటిసభ్యులు ప్రభుత్వమును నడుపుదురు. చట్టములను చేయుదురు. కొన్నిసందర్భములలో చట్టరీత్యా చేయబడిన న్యాయస్థానపుతీర్పులలో న్యాయము కనుపించదు. అందు న్యాయాధిపతులు తీర్పు చెప్పుచూ, చట్టమును మార్చ వలసిన అవసరమున్నదని తమ అభిప్రాయములను ప్రభుత్వమునకు తెలుపుదురు.

ఆత్మార్థముగా కార్యాకార్య విచక్షణ దేనిననుసరించినిర్ణయించవలెను? 'వేదోఖిలో ధర్మమూలం' అను వాక్యమున్నది. అన్నిధర్మములకు మూలము వేదములే. అవిఅనాదిగనున్నవి. అవిసార్వకాలికమును, సనాతనమును. ''వాడు చెప్పునది ఏమైనా వేదవాక్యమా ఏమి?'' యను పరిహాససూచకముగా అనెడుమాట వేదములఆధిక్యతను సూచించును.

వేదానుసారము నడచుకొందమన్న వేదేదము లమిత విస్తారములు. 'అనంతావై వేదా' అని అందురు. సామవేదమునకు వేయి శాఖలు. యజుర్వేదమునకు 101 శాఖలు. ఋగ్వేదమునకు21, అథర్వణ వేదమునకు11 శాఖలునుగలవు. వేదములను పూర్తిగా చదివినవారుకూడా అరుదు. అటులైనచో మనవర్తన వేదబద్ధముగా నుండవలయునన్న ఎవరిసలహా తీసుకొనుట?

వేదములను చక్కగా చదివిన మహర్షులు స్మృతులను ఏర్పరచియున్నారు. వానిని చూడ నగును.

'వేదోఖిలో ధర్మమూలం
తద్విదాంచ స్మృతిశీలే'.

మనుస్మృతి, పరాశరస్మృతిఅనునవి మహర్షులు సంకలితముచేసిన గ్రంథములు. అవి వేదధర్మములనుబోధించును. అయినచోనీ నిజముగా, వేదములలో చెప్పబడిన ధర్మములను తుచ తప్పకుండా తెల్పునా? లేక మహర్షుల సొంత అభిప్రాయములు మాత్రము ఈ స్మృతులు తెల్పునా అనెడు సందేహము కలుగవచ్చును. దీనిని తొలగించుకొనుటకు మనము ఆధారములు వెదుకవలెను. ఈ ఆధారములు మనకు మహాకవుల వాక్యముల నుండియే దొరకవలెను.

కాళిదాసు రఘువంశమున వశిష్ఠాశ్రమమున దిలీప మహారాజు నందిని సేవ చేయు సందర్భమున వొక శ్లోకము వ్రాసెను. దిలీపుడు అనపత్యుడు. అనపత్యతా దోష నివారణార్థముకులగురువగు వశిష్ఠుని ఆశ్రయించును. వశిష్ఠుడు దిలీపునికి నందినిని చూపి, దీనికి భక్తిశ్రద్ధలతో సేవచేసిన దోషముపోవి పుత్రుని బడయుదువని చెప్పెను. ఆ నాటినుండి మహారాజు సమయలకాపరి ఆయెను. ధనుర్బాణధారియై ఆయన నందిని వెంట వెళ్ళును. అదినిలుచున్నతానును నిలుచుండును. అది నడుకొన్న తానును నడుకొనును. దాని వెంట ఆయన ఛాయవలె వెంబడించెను.

స్థితః స్థితాం ఉచ్చలితః ప్రయాతాం
నిషేదుషీం ఆసనబంధధీరః
జలాభిలాషీ జల మాదదానాం
ఛాయేవ తాం భూపతిరన్వగచ్ఛత్.

ఆశ్రమమునుండి నందినిని తోలుకొని భూపతి వెళ్ళునపుడు సహధర్మచారిణి సుదక్షిణ—కొంచెము దూరము నందినివెంటవెళ్ళి అటుపై తిరిగి వచ్చేడిదట. దీనిని కాళిదాసు అతిసుందరముగా వర్ణించును. నందిని ముందు వెళ్ళును. సుదక్షిణ అటు నిటు చూడక నందిని అడుగుజాడలయందే నడచును. నందిని గిట్టలనుండి ధూళి ఎగసెడిది. ఆధూళిననుసరించియే సుదక్షిణయు వెళ్ళెడిదట.

తస్యాః ఖురన్యాస పవిత్రపాంసుం
అపాంసులానాం ధురి కీర్తనీయా
మార్గం మనుష్యేశ్వరధర్మపత్నీ
శ్రుతే రివార్థం స్మృతి రన్వగచ్ఛత్.

పాంసువు అనగా ధూళి. ఖురన్యాసమున అడుగులువేయుటవలన, పవిత్ర పాంసువు—పవిత్రమైనధూళి పైకెగయుచున్నది. అపాంసులానాం ధురి కీర్తనీయాం కొంచెమైనను మాలిన్యములేనిది, ధూసరితముకానిది కళంకములేని ఉత్తమస్త్రీ మనుష్యేశ్వర ధర్మపత్నియగు సుదక్షిణాదేవి — నందినిఖురన్యాసపవిత్రపాంసువులను చూచుకొనుచూ, నందినిఅడుగుల వెంటనడచును. ఆవెంటాడుట—శ్రుతులనుఅనుసరించి మహర్షులుచేసిన స్మృతులపోలికయున్నదట. (శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్. ఇచట నందినియే శ్రుతి. సుదక్షిణ స్మృతి. సుదక్షిణ పూర్తిగానందిని వెంటపోలేదు. కొంచెము దూరము పోయినది. అటులనే వేదములందు చెప్పబడినదంతయుస్మృతులయందు చెప్పబడలేదు. అవి స్మృతులమాత్రమే. మహర్షులకు జ్ఞాపకమున్నంతవరకు — వారి స్మృతిమేరకు—వ్రాయబడినవి. కానీ సుదక్షిణ నందిని అడుగుజాడలలో నడచినట్లే స్మృతు లను [illegible] అడుగుజాడలలోనే నడచినవి.

అందుచే స్మృతులు వేదములే. మహర్షులస్వంత కల్పనలు కావు. అందుచేతనే మనముధర్మమునకు స్మృతులను చూడవలెను. స్మృతులు సహితము అర్థముకాదు అనుకొనుటలో లేదు. మరి ధర్మము తెలుసుకొనుటకు నేను ఎవరిని ఆశ్రయించవలెను? పెద్ద పెద్ద ఉదయించిన—వేదములు చక్కగా తెలిసినవారు ఏ ఏ సందర్భములలో ఎట్లు నడచుకొనుచున్నారో—దానిని పరిశీలించి—వారిశీలము ప్రకారము—నీ శీలమును దిద్దుకొమ్ము అని జవాబు.

కానీ—నాకు వేదములు తెలియవు. స్మృతులు అంతకుముందే తెలియవు. వేదానుసారముగ నడచెడివారి శీలమునునాకు అర్థము కావడములేదు. మరి నా సందేహ నివారణకు మార్గ మెట్లు? అనిన

ఆత్మనస్తుష్టిః ఈశ్వరుని స్మరించి నీ మనస్సాక్షి ప్రకారము నడుచుకొమ్ము—అని పెద్ద అందురు.

ఇట్లు మొదటి ప్రమాణము వేదము. తరువాత స్మృతి. అటుపై 'తద్విదాంశీలం'—వేదమును తెలిసినవారిశీలమును అనుసరించిఅదియుతెలియక పోయిన— 'ఆచారశ్చైవసాధూనాం' సాధుపురుషుల వర్తనముననుసరించి:కడపటిది ఆత్మనస్తుష్టిః మనస్సాక్షికి దోచినట్లు నడచుకొనుట. కానీఇపుడు అన్నిటి కంటెనే ఇదియు తలక్రిందయినది. మొదటి ప్రమాణము మనస్సాక్షి యే. 'వేదములెవరోవ్రాసి పెట్టిరి. అవి ఏమి చెప్పునో తెలియదు. మనస్సాక్షి ప్రకారము నడచుకొందును'—అనెడు కాలముగ తయారయినది. కాని శాస్త్రరీత్యా మనస్సాక్షి కడపటి ప్రమాణము.

కాళిదాసుచే వ్రాయబడిన శాకుంతలమందు—దుష్యంతుడు కణ్వాశ్రమమును ప్రవేశించి అందు శకుంతలను గాంచును. అపుడతనికి దానిని వివాహమాడ నిచ్చ ఉదయించెను. 'ఇది ధర్మమా? నేను క్షత్రియుడిని. ఈ కన్య ఆశ్రమవాసి. నాకిట్టి దురాలోచన ఎన్నడును కలుగలేదే. నే డెందులకీ తలంపు? నామన సెందుల కీ కన్యపై ప్రియముంచుచున్నది? ఇది ఈశ్వరసంకల్పమా?' అని అతడు ముందువెనుకలాడి తన అంతఃకరణము చెప్పినరీతి నడచుకొన నిశ్చయించెను.

అసంశయం క్షత్రపరిగ్రహక్షమా
యదార్య మస్యా మభిలాషి మే మనః
సతాంహి సందేహపదేషు వస్తుషు
ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః.

అని కాళిదాసు వ్రాయును.

కుమారిలభట్టు ఈవాక్యమును—ఆత్మనస్తుష్టియనుదానికి —ప్రమాణముగా గ్రహించెను. విశిష్టాద్వైతధర్మములను గూర్చి చెప్పునపుడు—వేదాంతదేశికులు—'కవిచక్రవర్తి కాళిదాసు ఇట్లు చెప్పెను'— అని వ్రాసెను. ఇట్లు ఒకదేశపుసంస్కృతిని సూచించుటకు ఒక మహాకవి వాక్యము చాలును. అదియే ప్రమాణమగును. మహాకవి యనుటకు నిదర్శనము, అతని గ్రంథములు కాలగర్భమున విస్మృతములుకాక చిరంజీవములై యుండుటయే. అట్టి గ్రంథరాజమే కాళిదాసు శాకుంతలము.

సాధారణముగా మనమతమునుగూర్చి ఇతరులు చర్చించునపుడు, మనమతములోని లెక్కలేనన్ని దేవుళ్ళపై వారివిమర్శ కేంద్రీకరింపబడి—ఎంతమంది దేవుళ్ళు? ఎన్నికొబ్బరికాయలు కొట్టడం—ఎన్ని దీపాలు వెలిగింపడం? ఒక్క స్వామి చాలదా? యని పరిహాసముచేయుదురు. ఇట్లు అనేకమూర్తులను కల్పించి యుండుటను పోలిథీయిజం అని అందురు. ఒకేదేవుని గొలుచుటకు మోనోథీయిజం అని పేరు. ఈ క్రొత్త మతములు వచ్చుటకుముందు అన్నిమతములందును నానాదైవములుండిరి. ఉన్నదైవము అందరిని పారద్రోలి దేవుడొక్కడేయన్న ఒకమతమును మహమ్మదు అరేబియాలో లేవదీసెను. క్రీస్తుదేశమునను ఇటులనే యుండగా క్రీస్తు అనంతరము ఒక్కదేవుని పూజించుటయు ఆరంభమయినది. అటులయినచో మనదేశమున నున్న ఇంతమంది దేవుళ్ళనుగూర్చి మహాకవు లేమనిరి చెప్పిరో యను విషయమును గమనింపదగును.

కాళిదాసువలెనే బాణుడను కవి సంస్కృతమునమహాకవి. ఒకవిధముగాకాళిదాసుకంటెఇతడు అధికు డనియే చెప్పవలెను. 'బాణోచ్ఛిష్టం జగత్సర్వం' అనెడు సూక్తియొకటి వాడుకలోనున్నది మిగత కవులు చెప్పినదంతయు బాణుడు చెప్పగా మిగిలినదే—అతని ఉచ్ఛిష్టమే అని దీని భావము.

(మిగతా 9 వ పేజీలో)



ఉచితము

మొబాల్ కళాతైలం వర 555 క్రమం తప్పకుండ వాడితే మీతల వెండ్రుకలు నల్లబడి, దట్టంగా పెరుగును. ఇది ఇట్టతల రానీయక మీ వెండ్రుకలను అందంగాను, నల్లగాను పెంచును. అది మెదడునకు, కండ్లకు చల్లదనం కలిగించును వెల రు. 2—50, పోస్టేజి రు. 1—50, 3 బుడ్ల పూర్తి కోర్సు రు. 7 లు యీ నూనెను వ్యాపింపచేసేందుకు అందం, మన్నికగల ఒక హొమ్మ గడియారం, ఒక రోల్డుగోల్డు ఉంగరం ఒక సీసాతోపు, 3 సీసాలకు, 4 పావీలు, 4 ఉంగరములున్నూ ఉచితంగా యిస్తాము. మీ అడ్రసు ఇంగ్లీషులో విడి అక్షరములలో వ్రాయండి.

SANYASI PHARMACY (D.A.P.)
Faridabad (Near Delhi)

పుస్తక పరిచయం :

ఆంధ్రయోగవాసిష్ఠము

[గ్రంథకర్త : శ్రీ మద్దూరి సాంబశివ కవి]

కవయిత బ్రహ్మశ్రీ మద్దూరి సాంబశివ కవి గారు, తెనాలి. ఇందువైరాగ్య ప్రకరణము 883, ముముక్షువ్యవహార ప్రకరణము 690, ఉత్పత్తి ప్రకరణము (మోక్షసంహిత) 3,801 పద్యములుగా మొత్తము 5,000 పద్యములను మించిన గ్రంథము. పుటలు 488. వెల రు. 8—0లు.

గ్రంథము లభించుచోటులు: శ్రీ మద్దూరి సాంబయ్య, రామలింగేశ్వర పేట, తెనాలి (లేదా) కవితా వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, నరసరావు పేట, గుంటూరు జిల్లా (ఏ. పి.)

—: మూల గ్రంథ విశేషము :—

శ్రీ వాల్మీకిమహర్షి సంస్కృతములో యోగవాసిష్ఠము రచించెను. అందు (1) వైరాగ్య ప్రకరణమున 1,500, (2) ముముక్షువ్యవహార ప్రకరణమున 1,000, (3) ఉత్పత్తి ప్రకరణమున 7,000 శ్లోకములు కలవు. ఇవిగాక (4) స్థితి ప్రకరణము 3,000, (5) ఉపశాంతి ప్రకరణము 5,000, (6) నిర్వాణ ప్రకరణము అనునవి. ఆంధ్రీకరణమున రావలసిన వివరి మూడు ప్రకరణము లున్నవి. ఈ గ్రంథమునకు వాశిష్ఠ రామాయణము, ఉత్తర రామాయణము అను నామాంతరము లున్నవి. రామకథాలలితమైన పూర్వరామాయణము "రామో విగ్రహవాన్ ధర్మః" అన్న ప్రకారము రాముని స్వరూపమైన ధర్మమును బోధించునదై కర్మకాండోప బృంహకమై ఆదికావ్యత్వ ప్రసిద్ధి గాంచినది. విశ్వామిత్ర ప్రేరణతో వశిష్ఠులవారు నిర్వేద స్థితిలో నున్న శ్రీరామునికి చేసిన అధ్యాత్మ బోధగా జ్ఞానకాండోపబృంహకమై యీ మహాగ్రంథం ఆవిర్భవించింది. ఇందులో మోక్ష యోగం ప్రధానవిషయం.

ఉపనిషత్తులపై వ్యాసప్రోక్తములయిన బ్రహ్మసూత్రాలపై వచ్చిన వృత్తులు, వ్యాఖ్యానాలు, అనేక మీమాంసా శాస్త్రగ్రంథాలు, వాదోపవాద ఖండన మండ నాత్మకములుగా తర్కజటిలములై ఉంటాయి. శత్రుమారణం చేసి రాజ్యరక్షణ చేసికోవలసిన భటులకు కవచాలు, అస్త్రశస్త్రాలు అవసరమైనట్లు అన్యమతధ్వంసంచేసి, అద్వైతసామ్రాజ్య రక్షణంద్వారా శాంతిస్థాపనచేసుకోవలసిన పండిత యోధులకు ఆ శాస్త్రార్థసామగ్రి అవసరం. రాజ్యం సురక్షితం అయాక శాంతిసుఖాన్ని అనుభవించగోరే ప్రజలకు ఆ యుద్ధసామగ్రితో పనిలేనట్లే కేవలం అఖండసచ్చిదానందానుభవానికి దగ్గరగా ఉన్న ముముక్షువునకు ఆ వాద గ్రంథాలతో పనియుండదు. అదంతా వాచోవిగ్లాపనం అనిపిస్తుంది. అప్పుడప్పుడే ఉద్బుద్ధమౌతూఉన్న ఆత్మానుభవానికి సాక్ష్యం ఇచ్చే ప్రమాణాలూ, దృష్టాంతాలూ, కథలూ వినిపించే అనుభవగ్రంథాలపైకి దృష్టిపోతుంది తత్వాన్ని [illegible]ంగా అందిస్తూ అనుభవ పారవశ్యం కల్పించే యీ గ్రంథాలలో భాష సులభమై ఉంటుంది. శాస్త్రాల్లో కనిపించే పరిభాష—చర్చ—విషయనిరూపణం — భాషాప్రౌఢి వీనిలో ఉండదు. ఈ అనుభవగ్రంథాలు శాస్త్రసారగర్భితములై ఉంటూ, కానట్లుంటాయి. కేవల శాస్త్ర జన్య జ్ఞానానికి విరుద్ధంగా కూడా కనిపిస్తాయి. ఈ కోటిలో చేరినవి ముఖ్యంగా ఉపనిషత్తుల తరువాత వ్యాసప్రోక్త పురాణాలు, ఆర్షము అయిన అధ్యాత్మ రామాయణ శివగీతాదులు, శంకర భగవత్పాద రచితములయిన ప్రబోధసుధాకరం, వివేక చూడామణి మొదలయిన ప్రకరణగ్రంథాలు. ఆ తరువాతి మహాకవులు రచించిన స్తుతికావ్యాలు. వీనిలో సులభమధురమైన అధ్యాత్మానుభూతి సర్వత్రా ఆస్వాద్యమౌతూ ఉంటుంది. ఈలాటి అనుభవగ్రంథాలన్నిటికీ మకుటంగా ఉన్నవి శ్రీమద్భాగవతం—సూతసంహిత— ఈ యోగవాసిష్ఠ మున్నూ.

ఆనందపారవశ్యంలో భాషాడంబరానికి చోటుండదు. అప్పుడు వచ్చే కొలదిభాషకూడా పసివాని పలుకువలె అవ్యక్తమధురంగా వచ్చి చిత్తాన్ని హత్తుకొంటుంది. ఈలాటి మాధుర్యం, సౌలభ్యం ఆర్షవాణిలో—విశేషించి వాల్మీకి వ్యాసులలోనే కనిపిస్తుంది. సంస్కృతంలో రామాయణం తరువాత అంత సులభభాషలో వచ్చిన మరియొక రచన లేదు. వాల్మీకిని కొంతవరకు అనుకరించినవాడు కాళిదాసు. ఆ తరువాత భవభూతి. ఈలా ఒకరిద్దరే కనిపిస్తారు. వీరి రచనలలో భాష యెంత సులభమో, భావం అంత అగాధం. వాల్మీకిరామాయణం వ్యంగ్యజీవితమైన కావ్యం అవడంవల్ల దానిపట్ల యీ విశేషం మరీ అన్వయిస్తుంది. ధ్వని అనేది శబ్దనిష్ఠమూ, అర్థనిష్ఠమూ అవడంవల్ల అర్థధ్వనిని భాషాంతరీకరణలోకి సాధించినా శాబ్దధ్వని మాత్రం సుతరామూ సాధ్యం కాదు. అందుచేతనే సులభాతిసులభమైన ఆదికావ్యాన్ని యెందరు భాషాంతరీకరింప యత్నించినా కృతార్థులు కాలేకపోయారు. రామాయణానికి సరియైన అనువాదం లేనిలోటు తెలుగువారికి నేటికీ తీరనే లేదు. కథాప్రధానమైన పూర్వరామాయణం మాటే యిలా ఉండగా, జ్ఞాన ప్రధానమైన యోగవాసిష్ఠరామాయణాన్ని అనువదింపబూనడం నిజంగా సాహసమే. ఇందులో కావ్యత్వం ఒప్పాలి; శాస్త్రత్వమూ ఒప్పాలి. అంటే—అనువాదకుడు కవీ కావాలి; శాస్త్రజ్ఞుడూ కావాలి.

నన్నయ తిక్కనాదుల తర్వాత యితిహాసం కనుక భారతాన్ని అనువదించి కొన్ని ఘట్టాలలో తమ కవితావిలాసాన్ని మెరిపించి మురిపించిన కవు లున్నారు. కానీ ఉజ్జ్వలరసభరితమై, కేవల బ్రహ్మానుభవమైన భాగవతాన్ని పోతనగారి తరువాత క్వచిత్క్వచిత్తుగానైనా తెనిగింపులో ఒప్పించి మెప్పించినవారు యింతవరకూ పుట్టలేదు. రామాయణం మాటకూడా అంతే.

ప్రకృతరచన కొంతవరకు సరియైన కవిచేతిలో పడినట్లు అనిపిస్తున్నది. కవిత్వంలో వాడే పదం ప్రసిద్ధమై, అర్థం సులభమౌతూ, అన్వయం సరళంగా వుంటూ, యతిప్రాసలదగ్గర కుంటుపడకుండా, భావం తూకంగా అట్టుతూ వుండాలి. అంటే కవికి లయానుగతి సందిన చిత్తం కావాలి. శబ్దార్థజ్ఞానంకంటె యీ లయజ్ఞానం సూక్ష్మం. భావపరిణతి ఉంటే కాని యిది రాదు. ఇందులో సుపరిచితులైన కవుల పాటలు గణ యతిప్రాస లక్షణమైన ఛందస్సునందు అప్రయత్నంగా తమంతనే అతుకుకొని భావాన్ని తేటగా సూటిగా పాఠకుల కందిస్తాయి. భేరి మృదంగ వీణా వేణు ప్రముఖ వాద్యములందలి అవ్యక్తమధురనాదం లయానుగతమై ఆనందాన్ని సృష్టించినట్లే అవ్యక్తమధురార్థమైన శబ్దం కూడా సుకవి కవిత్వంలో లయానుగతి నంది ఆమందానందాన్ని ఆవిర్భవింపచేస్తుంది. ఈలాటి లయయోగం ఆంధ్రయోగవాసిష్ఠంలో క్వచిత్తుగానే కాదు, ఆమూలచూడంగా ప్రతిఘట్టంలోను ప్రతిపద్యంలోను స్ఫురిస్తోంది.

ఇక శాస్త్రజ్ఞానవిషయం : కవి కూలంకషంగా తర్క మీమాంసా శాస్త్రాల్లో ప్రతివాది భయంకరుడా అంటే కాకపోవచ్చు. కానీ సవినయంగా గురూపసర్పణంచేసి, శాస్త్రసిద్ధాంత శ్రవణంచేసి, మననం చేసికొని తత్వాన్ని జీర్ణం చేసికొన్నవా డనడానికి పుష్కలమైన సాక్ష్యం యీ గ్రంథంలో దొరుకుతోంది. కేవల శాస్త్ర

రచన :

శ్రీ కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులు

యోధుడైతే ఇంత మృదుమధురమైన వాక్కు రాదు. మితిమీరి తిన్న ఆహారం జీర్ణంకాక, రసపరిణామం పొందక పులితేనుపుగా మారినట్లు అనుభవానికి అందని శాస్త్రజ్ఞానం సద్వాసన నీయదు. గురువులయొద్ద తన తాహతుకు తగినంతగా విని బుద్ధికి పట్టించుకున్న అనుభవం హితమూ మితమూ అయినఆహారంవలె జీర్ణమై రసపరిణతి చెంది ఘుమఘుమ లాడుతుంది. ఆలాటి ఘుమఘుమ యీ కవిరచనలో కనిపిస్తుంది. నేను అనుమానించిన యీ విశిష్టలక్షణాలే మూలంలో ఉన్నవి కాబోలు — తెలుగులో నిట్లన్నారు:

ప్రాజ్ఞులవలన నీగ్రంథమంతయు విని
క్రమ్మర తద్విచారము తనంత
మెలమెల్ల నొనరింప గలుగు పూరుషునకు
బుద్ధిసంస్కారము పొంది యవల
సంస్కృతమ్మును సభాస్థాన భూషణమును
నయి యొప్పు శుద్ధవాక్యత యలవడు
దానిచేతను మహత్వ గుణమగు చతు
రత్వ మేర్పడు, చతురత్వమునను
నృపులు పండితవరులును హితు లగుదురు
దివ్వె చేబూనియున్న సుదృష్టియుతుడు
రేయి సకలంబు గనజాలురీతి నతడు
వస్తుపూర్వాపరజ్ఞానవంతు డగును.

ఇంతకూ పైన వాల్మీకులవారు గురురూపంలో వచ్చి కటాక్షప్రసారం చేయాలికదా! ఆలాటి గురుభక్తిలబ్ధ ప్రసాదసిద్ధి యీ క్రింది పద్యంద్వారా ధ్వనిస్తోంది:

భారద్వాజసగోత్రు బూతచరితున్
బంచాగ్నివంశోద్భవున్
సౌరాచారవిశారదున్ శమయుతున్
సంసారదూరున్ గుణో
దారున్ బ్రహ్మవిచారధీరు నవితా
తత్వాబ్ధి నిస్తారు మ
త్కారుణ్యామృతపూరశీతకరు మా
ర్కండేయ విద్వద్వరున్.

ఈలాటి స్థానాన్ని జ్ఞానగ్రంథానికి కృతిపతిని గావించుకొనుటలోనే కవి కృతార్థత కనిపిస్తోంది.

రచనలో కొన్ని విశేషాలు

శ్రీరామచంద్రుడు నిజమందిరమున "కమల గర్భమందు రాతిరివేళ మిళింద మట్లు" భోగవిముఖుడై, విషణ్ణుడై విరక్తస్థితిలో నున్నపుడు విశ్వామిత్రులవారి రాక అరుణోదయంలాగ వెలుగురేఖలు వెలార్చి వశిష్ఠోపదేశం అనే సూర్యోదయానికి ఉన్ముఖుణ్ణి చేసింది. అమీద గురు శిష్య లక్షణం సర్వవిధాలా ఒప్పిన వారి నడుమ ప్రశ్నోత్తరరూపంగా యీ మహాగ్రంథం నడిచింది. వేదాంత శాస్త్ర పరిభాషల అవధులలో అనుమానం, అర్థాపత్తి, శబ్దం మొదలైన ప్రమాణాల జాడలలోనే గుడిగుడి గుంచాలు తిరిగే మనస్సు అనుభవాపర పర్యాయమైన ప్రత్యక్షప్రమాణానికి ప్రమేయమైన సచ్చిదానందాన్ని చూరలాడలేదు. విరాగం అనే చిన్న నిప్పురవ్వ మనస్సులో పడితేతప్ప అందలి కశ్మలం దగ్ధంకాదు. ప్రస్తుతగ్రంథం వైరాగ్య ప్రకరణంతో ఆరంభమై రామునిచిత్తంలో అంకురితమైన వైరాగ్యమే వశిష్ఠజ్ఞానోపదేశానికి అధికారాన్ని సంపాదించింది. ఆమీద గంధమాలటా గంగాప్రవాహంలా జాల్కొన్న అధ్యాత్మబోధామృతంలో అజరామరమైన నిత్యచైతన్యం తాండవించింది.

వేదాంతఘట్టాలు ఆలా ఉండగా కథగమనికలో—విశ్వామిత్రులు యాగరక్షణకు రాముని పంపుమనడం లగాయతు జాల్కొన్న కావ్యపాకం, ఉపాఖ్యానాలలో దృష్టాంతాలలో అక్కడక్కడ పోషింపబడి నశృంగారాదిరసపుష్టి, ప్రకృతి రీతి శయ్యా పాకాదులు చూస్తే వాల్మీకిరామాయణం అంతా ప్రాసే భాగ్యం ఈ కవికే, అది చూచే అదృష్టం ఆంధ్రులకూ కలగాలనే ఆకాంక్ష ఉదయిస్తోంది. కవితాసమాధియందు సిద్ధిలభిస్తే తప్ప గ్రంథంయావత్తూ ఒకస్థాయిలో నడిపించడం కుదరదు. విశేషించి నేటి దేశ కాల పరిస్థితుల్లో ఈలాటి ఉద్గ్రంథం రచించడానికి తగినస్థిమితగతి సిద్ధించి కార్యసిద్ధి అవడం చెప్పుకోదగ్గది. అయితే యీ కవి భావించుకొన్న గురుకృపాలబ్ధమయింది అసిద్ధి యేమాటేది ? వైరాగ్య ప్రకరణంలోని భావవిన్యాసం భర్తృహరివైరాగ్య శతకాన్ని తలపోరాజంటోంది. అందరివిషయం సర్వవేదాంత గ్రంథసాధారణమే అయినా విన్యాసం మట్టుకు అనేకభంగ్యంతరాలలో మనస్సును పట్టి నిలుపుతోంది. ఐహాముఖమైన ఆ విరక్తిలో ఆంధ్రరచన రక్తిగట్టినది. ముముక్షువ్యవహార ప్రకరణంలో దైవమూ, పౌరుషమూ—ఏది బలీయము ? అని చర్చించి పురుషకారం పక్షంలో తీర్పు ఇవ్వడం జ్ఞానకర్మములు రెండూ మోక్షానికి కారణాలే అని నిరూపించడం (జ్ఞానకర్మసముచ్చయవాదము) ముఖ్యములై స్థూల దృష్టికి, ఇతర వేదాంతగ్రంథాలకు విరుద్ధంగా ఉన్నట్లు తికమకపెడుతూ అనుభవదృష్టిలో అక్షరశః సర్వసిద్ధాంతసామరస్యం పొందడం ఈ గ్రంథంలో మహావిశేషం. ఈలాటిక్లిష్ట ఘట్టాల్లో కూడా ఆంధ్రీకరణం ఒడుదుడుకుల్లో పడలేదు.

మనస్సుయొక్క మూలం కనిపెట్టడమే అధ్యాత్మరంగంలో మొదటిఘట్టం — చివరి ఘట్టం కూడాను. మనస్సు చాలా టక్కరిది. చప్పున చిక్కదు. దాన్నిపట్టుకోవా లనుకొన్న మహాతార్కికశిరోమణులను, శతానురతికులను అది వాదోపవాదాల్లో శాస్త్రార్థాల్లో దింపి ఎల్లిలుకొట్టించింది. ఆలాటి మనస్సుతో ఈ గ్రంథం గొప్పసాము చేసింది. మనవి చివరకు మెట్టవేదాంతులంతా దాన్ని జడమని, సప్రపంచ మని తిట్టి పోశారు. కాని, యీ గ్రంథం దాన్ని జడమూ, అజడమూ (చేతనము) అని పేర్కొంది. అది ఒకటు జగత్తు సంటటుంటూ అటు చేతనమైన ఆత్మకు అత్యంతసన్నిహితమై ఉండడం వల్ల ఇటు ప్రపంచవ్యవహారానికి, అటు బ్రహ్మవిచారానికి ఏకపాత్రాభినయంచేసే నటునిలాగ ఉభయముఖాలా ప్రసరిస్తూ ఉండడంవల్ల ఇటూ అటూ కూడా తికమకపెట్టుతూంటుందని, ఆలాటిమనస్సు ఆత్మకంటె భిన్నంకాదని అనడం ఈ గ్రంథంలో విశేషం.

ఇంక చిత్త మన్న సంకల్పరూపమ్ము
జడము సజడ మగుచు నడగు జుమ్ము
జడ మనంగడగుచు జగదాత్మకంబౌట,
నజడ మగును బ్రహ్మమైన కతన.

396 పుట, 687 ప.

ఆలాటి మనస్సుయొక్క పర్యాయపదాలే జీవుడు, మాయ, ప్రకృతి ఆనడం మరీసొగసైన విషయం.

మనోవ్యాధికి మందు లేదంటారు. అసాధ్య రోగికోటిలో చేరిన ఆలాటిమనస్సుయొక్క విదానాన్ని చికిత్సను నిరూపించడంలో ఈ గ్రంథం విశేషించి ఉత్పత్తిప్రకరణం అంతా ఒక పిచ్చి ఆస్పత్రి (మెంటల్ హాస్పిటల్) అనేటట్లుంది. జీవన్ముక్తులయిన మహానుభావులంతా మనోభూమికలోనే బోధ ఆరంభిస్తారు. రమణమహర్షి కూడా అన్నారు: జగత్తు మిథ్యా! అమిథ్యా! అని వ్యధావాదాలు ఎందుకు చేస్తారు ? "ధియా సహోదేతి ధియాస్తమేతి" నీబుద్ధి తోచినపుడు జగత్తు తోస్తోంది, నీబుది అస్తమించినపుడు జగత్తు అస్తమిస్తోంది. కావున జగద్విలాసమంతా మనో విలాసమేకదా! ఆలాటిమనోనాశనాన్ని (అమనస్కస్థితిని) సాధించడమే కర్తవ్యం. అందులకు దాన్ని ధ్యానలీనం చేయుటము—అని; వాదదూరమైన అనుభవానికి సన్నిహితమైన యీలాటిబోధ అనేక దృష్టాంతాలతో భంగ్యంతరాలతో ఈ గ్రంథం నిరూపిస్తోంది. ఆంధ్రీకరణంకూడా అంత తేటగానూ సూటిగా మా మనస్సును దారులుకట్టి దొంగను పట్టేయిచ్చినట్లు పట్టియిస్తూన్నది. అనుభవరసికుల కీ పద్యరచన హాయిహాయి అనిపిస్తుంది.

తొలిసృష్టిలో బ్రహ్మకు గల్గిన సంకల్పములు యిప్పటికీ ఆలాగే రూఢములై ఉంటున్నవి. అని యెప్పటికీ తలక్రిందుకాకుండుటకే 'నియతి' అని పేరు. ఆ నియతియే భూతసృష్టికి, దేశకాలాదులకు జీవుల యుగానుసారి అయిన ఆయురాయానికి హేతువై జీవుల కర్మానుసారియైన ఫలాన్ని ఒడుదుడుకు లేకుండా అందిస్తుంది. నియతికృతమైన జననమరణాలను పునర్జన్మవిధిని స్పష్టంగా చూచినట్లు చెప్పిన యీలాటి అనుభవగ్రంథం ఇంకొకటి లేదు. చూడుడు: ఉత్పత్తిప్రకరణము 4 ఆ. 373 పద్యంమొదలు నియతిని గూర్చిన విచారణ, 319 పు. 682 ప., 320 పుట. 693 ప. మొదలు 700 ప. వరకు అద్భుత సన్నివేశం.

స్థూలశరీరం పోగానే సూక్ష్మదేహం జీవికి వస్తుంది. దాంతో లోకాంతరసంక్రమణం జరుగుతుంది. ఈ రెండూ ఆదిభౌతికశరీరాలే. అవి అభ్యాసపాటవంవల్ల నశించి అతివాహికశరీరం ఒకటి వస్తుందట. అప్పుడు రజ్జువున సర్పభ్రాంతి తొలగినట్లు యోగికి జ్ఞానోదయం అయి ఆధిభౌతిక దేహబుద్ధి పోతుంది. అట్టి సూక్ష్మజ్ఞానం అతివాహికం అని, దానిచేత ఎన్ని శరీరాలైనా యోగులు స్వీకరించి సర్వాంతరులై ఉంటారు అని, ఇతరులకు కానిపించరు అని (శీఘ్ర గమనస్థితి అదే అని,) వాళ్ళే విదేహముక్తులని యీ గ్రంథంలో ఉత్పత్తి ప్రకరణం 4 ఆ. 500—516 పద్యాలలో ఉన్నది. ఇది అద్భుతమైన అనుభవఘట్టం.

మనోవ్యాధికి చికిత్సాస్థానం ఈ గ్రంథం. ఇందులో ప్రతిపద్యం ఒక సిద్ధాంతం, ప్రతివాక్యం ఒకసూత్రమూ, ఒకవ్యాఖ్యానమున్నూ విషయనిరూఢికై చూపే దృష్టాంతాలకు యీ గ్రంథం ఒక రత్నాలగని. నిష్కళం అయిన బ్రహ్మవస్తువునకు ఏ వస్తువూ దృష్టాంతం కాదు. ఏ పదమూ వాచకము గాదు. ఏ అర్థమూ అర్థం కాదు—అంటూ యీ గ్రంథం ఆ నిష్కళమైన వస్తువును చిత్తానకు హత్తుకునేటట్లు చేస్తుంది. ఇది మహాద్భుతం.

అయిదు వేల పద్యాలకు మించిన సలక్షణమైన యీ గ్రంథంలో తత్వదృష్ట్యా, కవితాదృష్ట్యా మచ్చునకు చూపవలసిన ఘట్టాలెన్నో ఉన్నాయి. అందులో 156—162 పద్యాలవరకు గల సూర్యాస్తమయాది వర్ణనము అద్భుతపాకంలో పడింది. అహంకారాన్ని నిరాకరించడానికి ఒక యుక్తి ఎంత సులభంగా నిరూపితమైందో చూడండి:

జేనిపై విరాగ మూనునో పురుషుండు
దానినుండి విడుపు తాను గాంచు,
కాన నే నటన్న దానిపై రాగంబు
మానువాడు భయముబలోను బడడు :

'మానువాడు భయము మానుహడు' అనాలని నాకనిపించింది. జీవుడంటే యేమిటనడానికి.

అప్పమైన చిదాకాశ మాత్మ శాంత
భావ ముడిగిన యప్పు స్వాభావికముగ
నందు బోడమాపు సంవేదనాత్మక మగు
నలతి కదలికయే జీవు డనగ రాము!
నిరనిలాబ్ధియందు నిర్వాతదీపము
నందు బోలె బ్రహ్మమందు గలుగు
నించుకంత చలనమే జీవభావం బ
టంచు నెంచు మీ పదంచలాత్మ!

ఇందులో అచంచలాత్మ అను సంబోధన యెంత సందర్భశుద్ధి గడించినది!

అసలే లేని యీ దృశ్యప్రపంచం కనిపిస్తుంది అనడానికి—

లీలాభ్రమణముచేతన్
బాలురకున్ భ్రాభ్రమణము భాసిలునటు, లే
నేలేని దృశ్య మియ్యది
కాలుష గనిపించు జిత్తకాలుష్యమునన్.

ఇందు 'లేనేలేని' అనుట విచ్ఛిత్తిస్థానము. ఇట లీలాభ్రమణం అంటే వానాలప్ప తిరుగుట అన్నమాట.

అన్నిటికంటె చిత్రం ఒకటి — రాముడు 'చిదేకరస మగు బ్రహ్మమందు అజ్ఞానంబె సంభవంబుగాదు బ్రహ్మైక్యంబు స్వతస్సిద్ధమై యుండ మోక్ష మనునది యేమి?' అని ప్రశ్నించినాడు. అంత వశిష్ఠు లన్నారు:

అనఘ సిద్ధాంతకాలంబునందు చేయ
దగిన యీ ప్రశ్న మిపు డసత్సదమనుచుమ్ము
చాల రమణీయమయ్యు నకాలపుష్ప
మాల యుత్పాతసూచియై కాలుగాదె.

ఇందులో చాల 'రమణీయమయ్యు' అన్నమాట ఆటు ప్రశ్నమునకు ఇటు అకాలపుష్పమాలకూ కూడా అన్వయిస్తూ చాలా రమణీయంగా వున్నది. అదిగాక ప్రశ్నము పుట్టినా, బుద్ధి కాలపక్వం అయితేతప్ప సద్గురువులు సమాధానం చెప్పడానికి పూనుకొనరు — అని చెప్పడం ఇందులోని సారస్యం. దీన్ని బట్టి వేలమంది సభల్లో తత్వాన్ని గూర్చి గంటలకొలది గంభీరోపన్యాసాలివ్వడం ఎంతవరకు ఉచితమా అనిపిస్తుంది.

ఆత్మసత్తాస్ఫురణం ఒక్క బుద్ధీంద్రియంగల మానవులకేనా ? అంత శ్చైతన్యములైన తరులతాదులకు ఉంటుందా? ఉండదా?

లతల కంకురములకు గుల్మముల కనుది
తేంద్రియులకును నిజసత్తయెరుగుటయును
ననుభవాత్మక మగు జైలు గగుచు బోష
కంబుగా నున్న దీ యాత్మ కర్బురనతి!

అని వుంటుం దన్నారు. వృక్షచైతన్యాన్ని సాధించిన జగదీశచంద్రబోసుకంటె యీ ఆర్షజ్ఞానం ఎంత ముందుందో!

"న హన్యతే హన్యమానే శరీరే"

అన్న గీతాభావాన్ని పోషిస్తూ యీ పద్యం ఎంత బాగుందో!

తమ్మి పొమమ్ముచే జడిసి
దానిపంబున్ విహరించు తేటి నే
మమ్మున నుండు భంగిని, సు
మ ఏమ్మడిపోయిన దానిలోని గం
ధ మ్మొక కీడుచెందని వి
ధమ్మున, దిత్తి నశింపగా వినా
శమ్మును గాంచ దట్లొడలు
పచ్చిన గీడ్పడ దాత్మ రాఘవా!

ఇంత సరళ మధురంగా జాలువారినపద్యా లెన్నో ఉన్నాయి. కవికి కవిత్వనైపుణియేకాక అనుభవసంపదకూడా ఉండడంవల్లనే యింత తేటగా యీ గ్రంథం నడచిన టనాలి.

విస్తృతదృష్టాంతము, విపులితవేదాంత సిద్ధాంతము, విలసితముక్తిరమాబుద్ధాంతము నైన యీ గ్రంథమును రచించిన కవియెడలను యీ సద్గ్రంథ మింత చక్కగా నచ్చొత్తింప వలయు కాకితమిచ్చిన బెల్లంకొండ రామరాయాది గ్రంథసముద్ధరణ దీక్షితు లగు బ్రహ్మశ్రీ కవితా వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారి యెడలను, పీఠ్రద్గంథ భావుకుల యెడలను,

ఈరీతి జగము మూరా
కార వినిర్ముక్తమైన గగనమ యనుచున్
ధీరాగ్రేసర! నీ హృ
త్సారసమున్ నెరిగి పరమశాంతిం గనుమా!

అని గ్రంథము చివర వశిష్ఠులు రామచంద్రునికి అనుగ్రహించిన దీవన అక్షరశః ఫలించుగాత మని కోరుచున్నాను.

★ చదరంగం ★

ఫ్రెంచిరక్షణ :

క్రిందటి వ్యాసంలో ఆల్బిన్—చటార్ దాడిని గురించి చెప్పాను. దానిని గురించి సరిగ తెలియకుండ ఆక్రమమును ఎదిరించవలసి వచ్చిన, వచ్చు పరిణామం ఈ క్రింద ఇవ్వబడిన ఆటలో చూప బడింది. ఈదాడి రాకుండ నల్లబలము ముందే జాగ్రత్త పడవచ్చు. అట్టి విధానము చెప్పెదను.

1. బ—రా 4 బ—రా 3
2. బ—మ 4 బ—మ 4
3. గు—మ శ 3 గు—రా శ 3
4. శ—రా గు 5

ఆల్బిన్—చటార్ దాడిలో ఇప్పట నల్లబలము 4. శ—రా 2 వేసెను. అందువల్ల 5. బ—రా 5 తెల్లబలము వేయ గల్గెను. అటుకాక

.... 4. బ × బ

5. శ × గు బ × శ

ఇప్పట మ × శ కన్న ఇది మెరుగు. అప్పుడు 6. గు × బ, మ—మ 1. 7. గు—రా శ 3, గు—మ 2. 8. శ—మ 3, శ—రా 2. 9. మ—రా 2, బ—మ శ 4. 10. బ × బ, శ × బ. 11. 0—0—0 తెల్ల బల్లమునకు లాభం.

6. గు × బ బ—రా శ 4
7. గు—మ శ 3

ఇప్పట గు—గు 3 అయి న ..7..... బ—శ 4 .8 గు—శ 3, గు—శ 3. 9. మ—మ 2, బ × బ 10. శ—రా గు 5, శ—మ 2 నల్లబలమునకు లాభం.

.... 7. శ—గు 2

8. గు—శ 3 బ—శ 4

ఇప్పట 8.....0—0 కూడ ఆడవచ్చును. అప్పుడు 9. మ—మ 2, బ—శ 4. 10. బ × బ, మ—ఏ 4. 11. గు—మ శ 5, మ × ఏ షె. 12. గు × మ, గు—ఏరా 3. 13. బ—మశ 3....

9. శ—గు 5 షె శ—మ 2
10. గు—మ 3 బ × బ
11. గు × బ బ—మ ఏ 3

ఈ క్రమమును బాగా గుర్తుంచుకొనుట మంచిది. పై చెప్పిన పద్ధతిలో తన అయిదవ ఎత్తున తెల్లబలము ఆటసరళిమార్చవచ్చు. దాని వల్ల కూడ నల్లబలము ఆటకు ప్రమాదము లేదు. ఎట్లన:

1. బ—రా 4 బ—రా 3
2. బ—మ 4 బ—మ 4
3. గు—మ శ 3 గు—రా శ 3
4. గు—శ 5 బ × బ
5. గు × బ శ—రా 2
6. శ × గు బ × శ
7. గు—రా శ 3

ఇప్పట 7. బ—రా గు 3 కూడా ఆడవచ్చు.

.... 7. బ—రా శ 4

8. గు—శ 3 బ—మ శ 3
9. బ—రా గు 3 గు—మ 2
10. శ—గు 2 మ—శ 2
11. మ—రా 2 బ—గు 3

గేము నెంబరు 8:

1.	బ—రా 4	బ—రా 3
2.	బ—మ 4	బ—మ 4
3.	గు—మశ 3	గు—రా శ 3
4.	శ—రాగు 5	శ—రా 2
5.	బ—రా 5	(రా) గు—మ 2
6.	బ—ఏరా 4	శ × శ (అ)
7.	బ × శ	మ × శ
8.	గు—ఏ 3	మ—రా 2
9.	మ—గు 4	బ—రాగు 3
10.	గు—శ 4	బ—మఏ 3
11.	0—0—0	బ—మశ 4
12.	మ—గు 3! (ఇ)	గు—గు 3
13.	బ × బ	మ × బ
14.	శ—మ 3	మ—శ 1
15.	శ—రా 4	బ × శ
16.	(మ) గు × బ	(మ) గు—మ 2
17.	మ—మశ 3	మ—రా 2
18.	గు—శ 6 షె	గు × గు
19.	బ × గు	మ—శ 1
20.	మ—శ 7	గు—మ 2 (ఇ)
21.	గు—మ 5! (క)	బ × గు
22.	(రా) ఏ—రా 1 షె	గు—రా 4
23.	ఏ × గు షె	శ—రా 3
24.	రా—గు 1! (గ)	ఏ—మ 1
25.	ఏ (1) × బ	ఏ × ఏ
26.	ఏ × ఏ	శ × ఏ
27.	మ—మ 8 షె ఆటకట్టు	

నోట్సు:

(అ) 8 వ నెంబరు ఆటలో ఇప్పట నల్లబలము బంటు పుచ్చుకొనకుండ ఆడిన క్రమము ఇవ్వబడింది. దానిని నిజస్వరూపమునకు ఈ ఆట ఉదాహరణగా ఇవ్వబడింది.

(అ) రాజు బంటుకు పొట్టలో కాపు. ఎట్లన 12. ...బ × బ 13. గు (3) × బ, బ × గు 14. గు × బ (5), మ × బ 15. గు—శ 7షె, రాజు జరుగును. 16. మ × మ, గు × మ 17. గు × ఏ ....

(ఇ) ఆటకట్టు ఆపుకొనుటకు, గుర్రమును రక్షించు కొనుటకు.

(క) మరొక చంపుడు. నల్లరాజు మధ్యలో చిక్కు పడినందున, వచ్చుచున్న పర్యవసానం.

(గ) వేగంతో పరుగిడుచున్న గుర్రం టక్కున ఆగినట్టు .... ఆదే బురిడీ.....ఆటలో సొగసు లేకపోతే 24....మ—ఏ 3 షె 25. రా—గు 1, 0—0 వల్ల నల్ల బలము తప్పించు కొనుట యే కాక ఆటకూడా గెల్చును. ఇప్పుడు నల్ల మంత్రి, షె లేక పోవడంవల్ల, శకటు గడి నుండి కదలలేదు.

— పి. ఆర్. శాస్త్రి

గ్రంథ స్వీకారం :

సహచరులు

రచన : రాజేంద్ర

రాజేంద్రగారు రచించిన మరొక నవల ఇది. భర్త అకస్మాత్తుగా చనిపోగా నలుగురు పిల్లలతో అతిజాగ్రత్తగా పల్లెటూరి వ్యవసాయాన్ని సాగించి పిల్లలందరినీ వృద్ధిలోకి తీసుకొని వచ్చిన అనంతరం ఎవరి దారిన వారు పోగా జీవితమంటే ఇంత తప్ప మరేమి లేదులే అని తృప్తిగా నిట్టూర్చిన స్త్రీ గాథను ఇందులో చిత్రించడం జరిగింది.

మొగ దిక్కులేని ఆడదంటే అందరకూ లోకువే. అవకాశం దొరికితే ఏదో ఒక విధంగా సుందరమ్మ నుంచి కాజేయడానికి ఆమె సోదరుడు, పొరుగు వాళ్ళు ప్రయత్నిస్తారు. పొలం వద్ద, ఇంటివద్ద అన్నీ పేచీలే. వీటి నన్నింటినీ సుందరమ్మ అతిచాకచక్యంగా పరిష్కరించుకో గలుగుతుంది. మనకవులు, కళాకారులు, రాజకీయ నాయకులు అనుకున్నంత ప్రశాంతంగా మనోజ్ఞంగా మనపల్లెసీమలు ఉంటా యనుకోవడం పొరపాటు. ఇవన్నీ అనుభవం లేని మాటలు. సుందరమ్మ జీవితమే దీనికి చక్కని ఉదాహరణ.

పేచీలు తగాదాలు రాకముందే జాగ్రత్తపడి, తన సంసారాన్ని గుట్టుగా జరుపుకుంటూ ఎవరికి లోకువ కాకుండా సుందరమ్మ పిల్లలందరినీ వృద్ధిలోకి తెస్తుంది. ఒక్క పాలేరు రామన్న తప్ప బంధువులు, పొరుగు వాళ్ళు అందరూ దగాకోరులే. సుందరమ్మకు యీ విషయం తెలుసు. లౌక్యంగా అందరితోనూ స్నేహంగా వుంటూనే ముందుకు పోతుంది. చిన్న వయసులోనే కొడుకు గోపాలం మరణించినా గుండెను చిక్కబట్టుకొని బాధను దిగ మింగుకొని సుందరమ్మ సంసారాన్ని నెట్టుకొనిపోతుంది. రాజేంద్రగారు సుందరమ్మ పాత్రను అతిసహజంగా చిత్రించారు. ఒక పాలేరు రామన్న తప్ప సుందరమ్మకు 'సహచరులు' ఎవరూ లేరు. అందుకే నవలకు 'సహచరులు' అనే పేరు చక్కగా కుదిరింది. అందరూ తప్పక చదువవలసిన నవల యిది. ప్రాప్తిస్థానం : ఆదర్శగ్రంథమండలి విజయవాడ.

వెల : రు. 1—50.

'కొరడా' జన్మదినసంచిక

శ్రీ పి. వి. రమణమూర్తి సంపాదకత్వాన మద్రాసునుంచి వెలువడుతున్న 'కొరడా' చలన చిత్ర పక్ష పత్రిక ప్రథమ జన్మదినోత్సవ సంచిక మా కార్యాలయానికి చేరింది. పలువురు సినీప్రముఖుల శుభాకాంక్షలతోపాటు వ్యాసాలు శీర్షికలన్నింటితోనూ ఫొటోలతోను సంచిక ఆకర్షణీయంగా వుంది. 26 పుటలుగల ఈ సంచిక వెల 48 నయాపైసలు.

* * *

నానార్థశతకము: రచన: కొగంటి దుర్గామల్లికార్జునరావు, పొన్నూరు, వెల: 0—50 న. పై.

(1) తిరుమలేశశతకము, (2) తిరుమలగిరి వెంకటేశ శతకము, (3) శ్రీ జగ్గయ్యపేట క్షేత్రాధి వేంకటేశ శతకములు: ఒక్కొక్కటి వెల: 4 అణాలు, గ్రంథకర్త: చదలవాడ కోటి నరసింహము, టి. బి. రోడ్, నందిగామ, కృష్ణాజిల్లా.

బాలగీతాలు: రచన: కొత్త వెంకట గోవిందరావు మూల్యం: 50 న. పై. ప్రతులకు: రత్నా పబ్లికేషన్స్, 1/48, నారాయణమొదలివీధి, మద్రాసు—1.

తారాబలం-చంద్రబలం

17—9—1961 మొదలు 23—9—1961 వరకు

గ్రహస్థితి

కర్కాటక, సింహాలలో శుక్రుడు. సింహంలో రాహువు. కన్యలో సూర్యుడు. కన్య, తులలలో బుధ, అంగారకులు. మకర, ధనస్సులలో శని, మకరంలో గురుడు. కుంభంలో కేతువు. వృశ్చిక, ధనస్సు, మకర, కుంభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు : బంగారము నిలకడ వెండి—తెజీ, ప్రత్తి, నూలు వస్త్రములు : మందము, నూనె, వితనములు : నిలకడ. పసుపు — తేజీ.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

చిక్కులు మీ శక్తిని పరీక్షిస్తుంటాయి. తలపెట్టిన కార్యాలలో సాహసించి ముందుకు పోవడమా, సంపెట్టుకుని వెనుకకు తగ్గడమా అనే సందేహంలో పడకండి. ధైర్యం మీద భారం వైచి, ధైర్యంగా ముందుకు నడవండి. అన్నిపనులు జయప్రదంగా నెరవేరుతాయి. గొప్పవారి ప్రోత్సాహకరములు లభిస్తాయి. వ్యవహారిక, ఆర్థిక చిక్కులు తొలగి, మనశ్శాంతి లభిస్తుంది. ఉద్యోగములలో సంబంధంలేని కార్యక్రమాలు పైబడును, కార్యభారం అధికమవుతుంది. దక్షతతో నిర్వహించి, అధికారుల ఆదరాభిమానాలను పొందగలుగుతారు. వ్యాపారములలో పోటీ తీవ్రంగా కనుపిస్తున్నా లాభదాయకంగా మీ వ్యాపారం ముందుకు నడుస్తుంది. అధికారవర్గంతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతాయి. ఖర్చులు పెరిగే సమయం. ఇబ్బందులు పడకుండా సమర్థించుకొ గలుగుతారు. పరస్పర భేదాభిప్రాయాలతో కుటుంబ విషయాలు కొంచెం చికాకు పరుస్తాయి. ఆరోగ్యం శ్రద్ధగా కాపాడుకోవాలి. ప్రయాణములలో జాగ్రత్త అవసరం.

వృషభం

(కృత్తి.2, 3, 4 పా., రోహి, మృగ. 1,2 పా.)

సందేహాలు మాని, ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవండి. అన్నిపనులు అనుకూలంగా కలిసివస్తాయి. పెద్దల స్నేహం, సానుభూతి లభిస్తుంది. విశేష పెట్టుబడులతో కాగల కార్యాలలో తొందరపడి తల యిరికించవద్దు. ఇతరులతో ఏ విధమయిన ఒప్పందములు తగవు. స్పెక్యులేషన్ ఫలించదు. మీ ఉద్యోగ, వ్యాపారములు ఉత్సాహంగా ముందుకు నడుస్తాయి. ఆదాయం మాట ఎలావున్నా, గౌరవం మాత్రం పెరుగుతుంది. ముందుముందు అభివృద్ధికి పోదగు మార్గములు అందుకు తగిన అవకాశములు లభిస్తాయి. రావలసిన డబ్బు కొంచెం ఆలస్యంగా చేతి కందుతుంది. తప్పనిసరిగా బంధుమిత్రులగూర్చి ఖర్చులు పెరుగుతాయి. మీ ఆడంబరాలు కొంతవరకు తగ్గించాలి. మోహమాటమునకు దూరంగా ఉండాలి. కుటుంబములోని పెద్దల ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. సాధ్యమంయినంతవరకు ప్రయాణాలు విరమించటం మంచిది.

మిథునం

(మృగ. 3,4 పా., ఆరుద్ర, పున. 1, 2, 3 పా.)

ఏ విధంగానూ సుఖం కనుపించదు. ఏదో ఒక విధంగా ఆందోళన తప్పదు. కాలాన్ని అవసరాన్ని బట్టి అనమర్థుల సహాయముతో మీ కార్యాలను సాధించుకోవలసి వస్తుంది. వ్యయ, ప్రయాసలు అధికంగా కనిపిస్తాయి. ఇతరులు చెప్పు మాటలలో యదార్థం కనుపించదు. విలువగల వస్తువులు, నష్టపడే సూచన లున్నవి. జాగ్రత్త అవసరం. స్థల మార్పుకు చేయు యోచనలుమంచివి. ఆదాయమునకు మించిన ఖర్చులు పైబడుతూ, మీ శక్తిని పరీక్షిస్తుంటాయి. తుదిక్షణంలో దైవికంగా ప్రయత్నం ఫలించి, పైబడ్డ భారం కొంత తొలగిపోతుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో అనుకూలత కనుపిస్తుంది. ఉద్యోగ వ్యాపారములలో చెప్పుకు తగ్గ మార్పుకనుపించదు. రాబడి మామూలే. గౌరవం మాత్రం పెరుగుతుంది. పెట్టుబడులు చాలసిలోపం అన్నింటిపోసు కనిపిస్తుంటుంది. వచ్చిపోయెడి బంధువులు తినిపోయినదిచాలక, నిష్టుర వాక్యములతో మనస్సుకు బాధ కలిగిస్తుంటారు.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

అందరినీ ఒప్పించటం, మెప్పించటం కష్టం. అందుకు చేసే ప్రయత్నం వ్యర్థం. ఒదిగినకొద్దీ నశపరుచుకో చూస్తారు. మీ బుద్ధికిన్యాయమని తోచినవిధంగా ముందుకు నడువండి. దైవబలం తోడ్పడుతుంది. సర్వకార్యములు జయప్రదమవుతుంటాయి. వ్యవహారిక, రాజకీయ రంగాలలో పేచీలు అధికంగాకనుపిస్తాయి. ఇతరులకు మంచి చెప్పినా, చెడుగా పరిణమిస్తాయి. అడుగువారికి సూటిగా జవా బివ్వకూడదు. కొంత వ్యవహారికం, లౌక్యం అవసరం. ఉద్యోగ వ్యాపారములలో కార్యభారం అధికం. క్షణ మొక తీరుగా పరిస్థితులు మారుచుంటాయి. మార్పును బట్టి ఎప్పటి కప్పుడుఆలోచించుకుని, కార్యరంగములో దిగవలసి వస్తుంది. ఎంతటి శ్రమనైనా భరిస్తూ, మీ కర్తవ్యాన్ని నిర్వహిస్తారు. సామాజికంగా మీ అంతస్తు పెరుగుతుంది. రాబడికి మించిన ఖర్చులు భరించటం భారంగా తోస్తుంది. సమర్థించుకొ గలుగుతారు. మిత్రుల ప్రోత్సాహం నమ్మదగిందికాదు. నౌకరులను కనిపెట్టి యుండాలి. కుటుంబములో మనశ్శాంతి తక్కువ. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్త 1 పా.)

అనుకునేదానికీ, జరిగేదానికీ కొంచెం భిన్నంగా కనుపిస్తుంది. మార్పును గమనిస్తూ ముందుకు నడవాలి. మూఢనమ్మకాలు తగవు. మిత్రుల ప్రోత్సాహం నమ్మి భారాన్ని పెంచుకునే సమయం కాదు. పెట్టుబడులు లేని కార్యక్రమాలు తలపెట్టకండి. డబ్బు విషయములో మిత్రులతో భేదాభిప్రాయాలు రాకుండా చూచుకోవాలి. వృత్తి, ఉద్యమాలలో పోటీవారి అసహనప్రభావం ఏదో రూపంలో మీ పురోగమనాన్ని అడ్డగిస్తుంది. అందువల్ల జరిగే ప్రత్యేక హాని లేకపోయినా, కార్యభారం, శ్రమ అధికమవుతుంది. ఉద్యోగ, వ్యాపారాలు గౌరవప్రదంగా జరిగిపోతాయి. రాబడికి మించిన ఖర్చులు. ఏదోవిధంగా సమర్థించుకో గలుగుతా రు. వ్యవహారిక చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది. బంధు, మిత్రుల రాకపోకలతో కుటుంబ ఖర్చులు అధిక మవుతాయి. మూతన స్నేహాలు పనికిరావు. వేషం చూసి మోసపోవద్దు. కుటుంబవిషయాలు సుఖప్రదంగా జరిగిపోతాయి.

కన్య

(ఉ ఫ 2, 3, 4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఏదో ఒక మూఢవిశ్వాసం ముందుకు నడిపిస్తుంది. మీ మనోధైర్యమే మీ విజయానికి తోడ్పడుతుంది. ముందు ముందు లాభించే కార్యక్రమాలను గూర్చి ప్రస్తుతం కొంత వ్యయప్రయాసలను ఎదుర్కోవలసి వస్తుంది. పెట్టుబడుల రూపములో విస్తారంగా ద్రవ్యము మదుపు తుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో కొంత వ్యతిరేక వాతావరణం కనుపిస్తుంది. నిరుత్సాహపడి ప్రయత్నం మానకండి. క్రమంగా ప్రతికూలత తొలగి, మార్గము సుముఖంగా ఉంటుంది. గొప్పవారి ఆదరాభిమానాలు లభిస్తాయి. ముందుగా ఖర్చులు కాచివుంటాయి. ఎంత డబ్బునచ్చినా ఎప్పటి కప్పుడు ఎదురు చూడక తప్పదు. ఉద్యోగ వ్యాపారాలు అనుకూలంగా ముందుకునడుస్తాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. మీ విజ్ఞానాత్మకమగు కృషి ఫలించి, గౌరవంతోపాటు ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఏ విషయములోనూ, ఒకరి సలహాలను పాటించవద్దు. బిగ్గలకు సమకూర్చవలసిన సౌకర్యములలో ఉపేక్ష చేయవద్దు. కలహ ప్రసంగములకు దూరంగా ఉండటం మంచిది.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ప్రతి ఒక్కరు మీ మంచితనాన్ని ఏదో రూపంలో వాడుకో జూస్తారు. మీ అవసరాన్ని మాత్రం గుర్తింపరు. స్నేహరూపంలో భారాన్ని పెంచుతారు. త్రిప్పటతో కూడిన కార్యక్రమాలు అధికమవుతాయి. ఖర్చులు పెరుగుతాయి. సాహిత్య మార్గములలో కృషి చేయువారికి అనుకూలంగా కాలం కలిసివస్తుంది. వారి కృషిఫలించి గౌరవంతోబాటు ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఉద్యోగ, వ్యాపారములలో ఇంతకుముందు ఏర్పడిన ప్రతిబంధకములు తొలగి, అనుకూల మార్పులతో ముందుకు జరుగుతాయి. పుణ్యకార్యాల నిమిత్తం ఖర్చులు అధికమవుతాయి. డబ్బును గూర్చి బంధువిరోధం సంభవించగల సూచన లున్నవి. వ్యవహారికంగా కొన్ని యిబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. శరీర ఆరోగ్యం శ్రద్ధగా చూచుకోవాలి. పరధ్యానంలో విలువగల వస్తువుల జారవిడిచే అవకాశం కలదు. పిల్లల ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి అధికమవుతుంది. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

మీకు గ్రహస్థితి బావుంది. తలపెట్టిన కార్యాలు కాకపోవడం అంటూ ఉండదు. మించిన అంచనాలు మితిమీరిన నమ్మకాలు కొంతవరకు తగ్గించాలి. ఎదటివారు మీ మాటను కాదనకుండా క్రిందులో మాత్రం విరుద్ధంగా ప్రవర్తిస్తుంటారు. వాదనలు వస్తాయి. పట్టుదలలకు పోయి ధనం వ్యయమయ్యే మార్గాలు తలపెట్టకండి. మీ శక్తి సామర్థ్యముల నుపయోగించుకొని, ఉద్యోగ వ్యాపారాలలో ముందుకు పోగలుగుతారు. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రాబడి బావుంటుంది. కాని చేత నిలువదు. ఏతరణలే ఖర్చులు అధికం. తరచు గొప్పవారితో సమావేశాలు చేస్తారు. లాభదాయకమగు ప్రయాణాలు సంభవిస్తాయి. నూతన ఉద్యమాలలో సాల్గొనే ముందు ఆలోచన అవసరం. కుటుంబవిషయాలు సుఖప్రదంగా గడచిపోతాయి. శుభ కార్యాలోచనలు కలసివస్తాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

క్రమంగా మీ పరిస్థితులన్నిటిలో అనుకూల మార్పులు వస్తాయి. సర్వ ప్రయత్నములందును పెద్దల సానుభూతి, మిత్రుల ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో మీ ఆలోచనలు కలసివస్తాయి. ఇంతకుముందు పెట్టుదల జాపినవారు కూడా వ్యతిరేక భావాన్ని తొలగించుకొని మీ సూచనలను అనుసరిస్తారు. ఉద్యోగాలలో అభివృద్ధికిపోగల సూచన లగుపిస్తాయి. రాబడిలో మార్పు కనిపించకపోయినా హోదా మాత్రం పెరుగుతుంది. అధికారుల ఆదరణ లభిస్తుంది. వ్యాపారంలో పెట్టుబడులు చాలని లోపంవల్ల అవకాశము లుండికూడా ముందుకు పోజాలక పోతారు. రాబడికిమించిన ఖర్చులు. ఎప్పటి కప్పుడు ఎదురుచూడక తప్పదు. సమయంలో స్నేహితుల సహాయం అందుచు గౌరవము దక్కుతు ఉంటుంది. నూతన వ్యాపారానుకూలత. జారిపోయిన అవకాశములు తిరిగి లభిస్తాయి. కుటుంబములో అనారోగ్యములు తొలగి స్వస్థత చేకూరుతుంది.

మకరం

(ఉషా. 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2పా.)

ఈవారంనుంచి క్రమంగా మీ పరిస్థితులలో అనుకూల మార్పులు కనిపిస్తాయి. అనారోగ్యములు, అంతరాయములు తొలగి అన్నివిధాలా స్వస్థత చిక్కుతుంది. ఉద్యోగాలలో మీ సమర్థతను పై అధికారులు గుర్తిస్తారు. ఇంతకు ముందు మీపై వారికి ఏర్పడిన అపోహలను తొలగించుకొని ఆదరాభిమానాలను చూపుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నములు అనుకూలిస్తాయి. హోదా అధికారాలు పెరిగేసమయం. వ్యాపారం అనుకూల మార్పులతో ముందుకు సాగుతుంది. మరొక అడుగు ముందుకు పోగల అవకాశం లభిస్తుంది. ఆదాయం బావుంటుంది. ఖర్చులుకూడా పెరుగుతాయి. స్థలమార్పును గూర్చి చేయు యోచనలు, భూ, గృహములకు సంబంధించిన సమస్యలు అనుకూలంగా కలసివస్తాయి. కుటుంబములో ఈతిబాధలన్నియు తొలగి సుఖ సంతోషాలు లభిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కుంభం

(ధని. 3,4 పా., శత. పూ. భా. 1,2,3 పా.)

గతాన్ని చింతిస్తూ కాలం గడుపుటకంటే, కాగల కార్యాలనుగూర్చి జాగ్రత్తపడటం మంచిది. ఒకసంత నలిపిరాదని తెలుస్తూ కూడా భారాన్ని పై వేసుకొనుట భావ్యంకాదు. విశేష పెట్టుబడులతో కూడిన వ్యాపారాలలో నిదానం అవసరం. ఇతరులపొత్తు ఏవిధంగాను పనికిరాదు. అన్ని వ్యవహారములందునూ స్వబుద్ధితో సాగిపోవడం మంచిది. ఈ వారంలో మీ ఆలోచనలు అనుకూలంగా కలసివచ్చి, పైనున్న భారాన్ని కొంతవరకు తొలగించుకుంటారు. ఉద్యోగ, వ్యాపారాలలో కొంచెం అనుకూల మార్పులు వస్తాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. పోటీవారికి గౌరవం లభిస్తుంది. ఇతరుల కలహ ప్రసంగాలలో జోక్యం కల్పించుకోవద్దు. సామాన్య యిబ్బందులతో కుటుంబ పరిస్థితులు మనశ్శాంతికి భంగం కలిగిస్తుంటాయి. స్త్రీల ఆరోగ్యం తృప్తికరం ఉండదు.

మీనం

(పూ. భా. 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)

అన్నివేళలా మీ అంచనాలు ఫలిస్తాయనే మూఢనమ్మకాలు మానాలి. లభించిన అవకాశాన్ని ఉపయోగించుకొని తృప్తిపడుచు ముందుకు సాగాలి. ఏ సందర్భములోనూ ఇతరుల నమ్మి మీ జాగ్రత్త విస్మరింపరాదు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటేనేగాని పనులు జరుగవు. మీ జాగ్రత్తవలన రాబోవు వ్యవహారిక చిక్కులను ముందుగా తొలగించుకో గలుగుతారు. ధనసమీకరణకై చేయు ప్రయత్నములు కొంతవరకు అనుకూలించి పైనున్న భారం కొంత తగ్గుతుంది. సంబంధములేని కార్యక్రమాలు పైబడుచు ఉద్యోగములలో కార్యభారం పెరుగుతుంది. ప్రశాంతత, దేహసౌఖ్యం లోపిస్తుంది. వ్యాపారములో ఎదురుచూడని మార్పులువస్తూ అనుకొన్నంత ఉత్సాహంగా ముందుకు సాగవు. ఇబ్బందులు కల్గకుండా సమర్థించుకో గలుగుతారు. కుటుంబములోనివారి ఆరోగ్యం కొంచెం లోపిస్తుంది. ప్రయాణాలలో జాగ్రత్తఅవసరం.



బ్రాంచిలు: 3560, కింగ్సువే, సికింద్రాబాదు. వాల్తేరు, ఆర్. యస్.

ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ - ఏకదంతాబాదు

రూపవాణి

'దో దిలోంకీ దాస్తాన్' చిత్రంలో వైజయంతిమాల

ఆశాపరేఖ్ దిగులు

ఆశాపరేఖ్ ఒక నౌకాదళాధికారిని పెళ్ళి చేసుకోబోతున్నదని ఈ మధ్య బొంబాయిలో పుకారు పుట్టింది. ఆ పుకారు విన్నప్పటి నుంచి ఆ అమ్మాయికి దిగులుపట్టుకుంది. "అంతా పచ్చి అబద్ధం. అసలు పెళ్ళిచేసుకోవాలనే ఉద్దేశం నాకులేదు. కనీసం ఇప్పట్లో చేసుకోవాలని లేదు. నేను ఎప్పుడూ పదిమందితో కలిసి సరదాగా మాట్లాడుతూ వుంటాను. దాన్ని అపార్థం చేసుకొని ఎవరో ఇలా పుకారు పుట్టించారు" అని ఆమె చెప్పింది. "నేను ఏదో ఒక విందులో ఒక నౌకాదళాధికారితో మాట్లాడాననుకోండి. కాని అంతమాత్రంతో నేను ఆయన్ని పెళ్ళి చేసుకుంటానని పుకారు పుట్టించడంలో అర్థంలేదు. సినిమాలలో తప్ప ఇంకెప్పుడూ నేను నోరెత్తకూడదు కాబోలు" అని ఆమె అన్నది.

ఆశాపరేఖ్ వచ్చే సంవత్సరారంభంలో అమెరికా వెళ్ళబోతున్నది. అక్కడ ఆమె నృత్య ప్రదర్శనాలు ఇస్తుందట. ఆమె హాలీవుడ్ చిత్రాలలో కూడా నటించగల అవకాశం వున్నది. అమెరికా వెళ్ళేలోగా ఇక్కడ ప్రస్తుతం వున్న కాంట్రాక్టులన్నింటిని పూర్తిచేస్తుంది.

హైదరాబాద్ మూవీస్‌వారి 'పెళ్ళికాని పిల్లలు'

జూలై 2 వ తేదీని హైదరాబాద్ సారథి స్టుడియోలో ప్రారంభించబడిన ఈ చిత్రం ఈనెలలో పూర్తి అవుతుందని తెలుస్తున్నది. నిర్మాత గంగాధరరావు ఈచిత్రాన్ని దసరాకు విడుదలచేసే ప్రయత్నంలో వున్నారు.

దర్శకత్వం: పి. యస్. రావు.

తారాగణం: జగ్గయ్య, జమున, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి (గెస్ట్), హేమలత, కాంతారావు, చలం, హరనాథ్, పద్మనాభం, రామకృష్ణ, చదలవాడ కుటుంబరావు, రాజశ్రీ, సూర్యకళ, పార్వతి, కృష్ణవేణి, పద్మిని ప్రియదర్శిని. ఏకపాత్రాభినయ ప్రవీణునిగా పేరెన్నికగన్న వేణు మాధవ్ కూడా ఈచిత్రంలో నటిస్తున్నాడు.

ఆరుద్ర మాటలు పాటలు వ్రాశారు. మాస్టర్ వేణు సంగీతం సమకూర్చారు. ఆరు జంటల పెళ్ళి ప్రయత్నాలు ఇతివృత్తంగా ఈ చిత్రం సరిక్రొత్త పోకడలతో వినోదాత్మకంగా వుంటుందట.

డిస్ట్రిబ్యూటర్లు ప్రీమియర్ ఫిలింస్‌వారు.

బికారి రాముడు

'భక్తశబరి' చిత్రాన్ని నిర్మించిన సుభీభవ ప్రొడక్షన్స్ "బికారి రాముడు" అనే సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే 9 రీళ్ళకు పైగా తయారయింది. పాలగుమ్మి పద్మరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కథ, మాటలు, పాటలుకూడా ఆయనే వ్రాశారు. నిర్మాత బి. ఆర్. నాయుడు. కాంతారావు, నాగభూషణం, సి. ఎస్. ఆర్., జి. వరలక్ష్మి, రాజసులోచన, రమణారెడ్డి, మీనాకుమారి మున్నగువారు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వాగ్దానం

కవితచిత్రవారి 'వాగ్దానం'చిత్రం పూర్తిఅయి విడుదలకు సిద్ధంగా వున్నది. శరత్‌రచించిన 'దత్త' ఆధారంగా నిర్మించబడిన ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ దర్శకత్వం వహించారు. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, గిరిజ, సూర్యకాంతం, పద్మనాభంమున్నగువారు ఈ చిత్రంలో నటిస్తున్నారు. సంగీతం: పెండ్యాల. డిస్ట్రిబ్యూటర్లు శ్రీ ఫిలింస్‌వారు.

"తిరుపతి వేంకటేశ్వర మహత్మ్యం"

[illegible]

అన్నపూర్ణావారి కొత్త చిత్రం

'తాషేర్‌ఘర్' బెంగాలీ నవల ఆధారంగా అన్నపూర్ణావారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం ఇప్పటికి 10 రీళ్ళకు పైగా పూర్తి అయింది. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, పద్మనాభం, కె. వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, రాజసులోచన, ఇ. వి. సరోజ, శారదాకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం మున్నగువారు నటిస్తున్నారు. నాగేశ్వరరావు ఈ చిత్రంలో రెండు పాత్రలను నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఆదుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. రచన: కొర్రపాటి గంగాధరరావు, పాటలు: శ్రీ శ్రీ, దాశరథి, ఆరుద్ర, కొసరాజు. సంగీతం: రాజేశ్వరరావు, నిర్మాత: డి. మధుసూదనరావు. వచ్చే సంక్రాంతికి ఈ చిత్రం విడుదల అవుతుంది.

గానకచేరీ చేసే త్రాచుపాములు

వినోద్‌దేశాయ్ నిర్మిస్తున్న హిందీ చిత్రం "నాగదేవత"లో త్రాచుపాములు గానకచేరీ చేస్తాయి. ఒక పాము వీణ వాయిస్తుంది. ఇంకో పాము సారంగి వాయిస్తుంది. మరొక పాము వేణువు ప్రయోగిస్తుంది. ఇలా 14 పాములు 14 రకాల వాద్యాలను వాయిస్తాయి. ఇంతేకాదు. ఈ చిత్రంలో త్రాచుపాములు రథాలను లాగుతాయి కూడా. అయితే ఇదంతా ఆ పాముల స్వయంప్రతిభ కాదు. అంతా ఛాయాగ్రహణ మంత్రజాల మహిమ. అయితే అవి చెప్పినట్లు వినేలాగా వాటికి బాగా శిక్షణ ఇచ్చారు. ఇలాంటి చిత్రాలను నిర్మించడానికి ఆట్టే డబ్బు కూడా ఖర్చుకాదు. కావలసిందల్లా ఓపిక, శ్రద్ధ. ఈ చిత్రంలో అంజలీదేవి నాయికగా నటిస్తున్నది. నాయకుడు మహీపాల్. దర్శకుడు వినోద్‌దేశాయ్. ఛాయాగ్రాహకుడు బాబూభాయ్ ఉదేష్. సంగీతం త్రిపాఠీ సమకూర్చారు.

'వాగ్దానం'లో పద్మనాభం

పాపం విలన్ వీరప్ప!

సాధారణంగా ఏ సినిమానటుడైనా తను నటించిన చిత్రం నగరంలో విడుదల కాగానే తన భార్యను వెంటతీసుకునివెళ్ళి ఆ సినిమాను చూపించడం పరిపాటి. అది విధాయం. భార్య తన నటనను మెచ్చుకుంటూవుంటే ఆతనికెంతో గర్వంగా వుంటుంది. ఆత్మవిశ్వాసం పెల్లుబికివస్తుంది. పాపం తమిళ విలన్ వీరప్ప ఈ భాగ్యానికి నోచుకోలేదు. "ఇక జన్మలో మీరునటించిన చిత్రం చూస్తే ఒట్టు" అని అతని భార్య ప్రతిజ్ఞ చేసింది. ఒకసారి ఆవిడ తన భర్తతో కలిసి సినిమాకి వెళ్ళింది. దుష్టపాత్రను ధరించిన తన భర్తను ప్రేక్షకులు బూతులు తిడుతుంటే వినలేక చెవులు మూసుకుంది. ఆ చిత్రంలో తన భర్త పసిపాపను హత్యచేసేదృశ్యాన్ని చూడలేక కళ్ళుమూసుకుంది. ఆ రోజే ఆవిడ ఒట్టుపెట్టుకుంది—అతను నటించిన చిత్రాలు చూడకూడదని.

వీరప్ప ఇప్పటికి 90 చిత్రాలలో నటించాడు. దాదాపు అన్ని దుష్టపాత్రలే. నూరు చిత్రాలు పూర్తిచేసిన తర్వాత హిందీ చిత్రరంగంలో ప్రవేశించాలని అతని సంకల్పం. హిందీ నేర్చుకోవడం మొదలుపెట్టాడు. నిర్మాతగా కూడా పేరు తెచ్చుకున్న తర్వాత సినిమా రంగానికి స్వస్తిచెప్పి స్వగ్రామంలో విశ్రాంతి తీసుకోవాలని అతని ప్రణాళిక. ఎంతచేసినా పాపం విలన్ పాత్రధారులకు ప్రేక్షకుల అభిమానం లభించదు.

ఈ వారంలో విడుదల అయిన చిత్రాలు

ఈవారంలో 13 వ తేదీన "జేబుదొంగ" చిత్రం, 14 వ తేదీన "కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం", "యోధాన యోధులు" చిత్రాలు విడుదల అయినాయి. ఈ మూడూ డబ్బింగు చిత్రాలే.

'కాబూలీవాలా' హిందీచిత్రంలో బలరాజ్‌సహానీ, బాలతార సోనూ. అసిత్ సేన్

నితిన్‌బోస్ కొత్తచిత్రం

ఫిలిం భారతీవారి కొత్త చిత్రం 'కళంకిని'కి నితిన్‌బోస్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రంలో నందా, సునిల్‌దత్ నాయికా నాయకులుగా నటిస్తారు. ఇంకా ఈ చిత్రంలో ఓం ప్రకాశ్, నానాపల్సికర్, కుముద్ త్రిపాఠీ, మోనీచటర్జీ మున్నగువారు నటిస్తారు. నిర్మాత: ముకుంద్ త్రివేది, రచన: ధృవ్‌చటర్జీ, సంగీతం: రవి. పాటలు: షకీల్‌బదయూని.

ఇసీకానామ్ దునియాహై

జె. బి. ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న 'ఇసీకానామ్ దునియాహై' చిత్రం పూర్తయింది. త్వరలోనే విడుదల అవుతుంది. శక్తిసామంత దర్శకత్వం క్రింద తయారవుతున్న ఈ చిత్రములో అశోక్‌కుమార్, షమ్మీకపూర్, మహమూద్, కె. ఎన్. సింగ్, హెలెన్, శ్యామా మున్నగువారు నటిస్తున్నారు. సాహిర్ పాటలు, సంగీతం: రవి.



అనుపమ చిత్రవారి 'ప్యార్‌కి ప్యాస్' సినిమాస్కోప్ కలర్ చిత్రంలో బాలనటి హనీఇరానీ

భారతీయ చిత్రాలపై గ్రంథం ప్రచురణ

అమెరికాలోని కొలంబియా విశ్వ విద్యాలయం వారు భారతీయ చలన చిత్రాలపై ఒక గ్రంధాన్ని ప్రచురించదలచారు. వచ్చేసంవత్సరంజరిగే 50వ చలన చిత్రోత్సవంతోపాటు ఈ గ్రంథం ఆవిష్కరణ జరగాలని వారి సంకల్పం. కొలంబియా విశ్వ విద్యాలయంలో చలన చిత్రాల కోర్సుకు ప్రొఫెసర్ అయిన ఎరిక్‌బర్నో, సినిమా, టెలివిజన్ గ్రాడ్యుయేట్ విద్యార్థి ఎస్. కృష్ణస్వామి కలిసి ఈ గ్రంథాన్ని వ్రాస్తారు. ప్రొఫెసర్ ఎరిక్ బర్నో అమెరికా ప్రభుత్వం సహాయంతో [illegible]

ముదేసీ జీనేదో

[illegible]

'టాక్సీరాముడు' చిత్రంలో జగ్గయ్య

కాన్స్టాన్సిస్లో చిత్రోత్సవానికి న్యాయమూర్తిగా తపన్‌సిన్హా

[illegible]

అభిషేక్

[illegible]

'సున్నెవారికే భూమి'

[illegible]

కలంస్నేహితులు

కొత్తసభ్యుల పేర్లు

447. పి. ఆర్. ఎం. బాబు, కేరాఫ్ శ్రీ పి. వి. కృష్ణారావుగారు, ప్రకాశం రోడ్డు గవర్నరుపేట, విజయవాడ—2. పెన్ నేమ్ 'రోహన్' వయస్సు 17 సం. బి. ఎస్. సి. సెకెండ్ ఇయర్ చదువుతున్నాను. ఇంగ్లీషు నవలలు చదవటం, స్నేహితులకు ఉత్తరాలు వ్రాయటం, క్రికెట్ టెన్నిస్ మొదలైన ఆటలు, హిందీ ఇంగ్లీషు సినిమాలు చూడటం, నా సరదాలు. "ప్రేమజ్యోతి' చెల్లెళ్ళకు మాత్రమే జాబులు వ్రాస్తాం. టి. కవితారాణి కేరాఫ్ తాడి బసివిరెడ్డి గారు అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా. ఎ. శారదారాణి, 26—16—2312 సుందరమ్మ వీధి గాంధీనగరం, విజయవాడ3 షవివారిచిరునామాలు. నీకథలు అందాయి. ప్రచురిస్తాను. కొంచెం ఓపికపట్టు. మీ చెల్లాయి పూర్ణానందంపేట ఉష స్కూలులోనే నేర్చుకొంటున్నదా? పేరు?

448. వి. లక్ష్మీకాంతం, కేరాఫ్ డాక్టర్ ఎం. రామమూర్తిగారు ఇండియన్ బ్యాంకు వీధి తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా. వయస్సు 17 సం. 1960 లో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసైనాను. టైపు నేర్చుకొంటున్నాను. పత్రికలు, ప్రభ చదువుట, రేడియో వినుట, పెద్ద పట్టణాలు, పుణ్యక్షేత్రాలు చూడటం, నవలలు చదవటం, ఎక్కువ ఇష్టం "బెజవాడ వస్తే ముందు వ్రాస్తే నన్ను చూడ్డానికి వీలు కలుగుతుంది. నాకు ఉత్తరాలు వ్రాస్తే స్వయంగా జవాబులిస్తాను. మీ వదినెకు మసాలా దోసె యిష్టం. నేనుతెచ్చే జీతంవెంటనే తీసుకోవడం బాగాయిష్టం కుట్టుపని, ఎంబ్రాయిడరీ అంటే మరీ యిష్టం. తెలుగు సినిమాలంటే చాలా యిష్టం."

449. ఎన్. వి. సి. చక్రవర్తి, కేరాఫ్ శ్రీ ఎన్. పార్థసారథిగారు, మెడికల్ రిప్రజెంటేటివ్ సత్యనారాయణపురం, విజయవాడ —3. వయస్సు 14 సం. ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నాను. రేడియో పాటలు వినడం, సాంఘిక నవలలు చదవడం, ఆటలు ఆడడం, నాటకాలు వేయడం నా సరదాలు.

450. జంధ్యాల ఇందు, కేరాఫ్ శ్రీ జంధ్యాల లక్ష్మన్నగారు బి.ఏ., బి.ఎల్., అడ్వకేటు, ఏలూరు. నా వయస్సు 16 సం. ఇ. పి. యు. సి. ప్యాసైనాను. బి. ఏ. లో చేరాను. చరిత్రలు చదవటం, తోటపెంపకం, ఎల్లకాలం విద్యార్థినిగానే గడపటం నా సరదాలు. నేను ఆడపిల్లలస్నేహాన్నే కోరుతున్నాను. — "పేరయ్యశాస్త్రిగారు మీ పెదనాన్నేనా ?"

451. ఇ. వి. ఎస్.ఎస్. మూర్తి, ఎల్. ఇ. ఇ. థర్డ్ ఇయర్, గవర్నమెంటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం, 4. వయస్సు 19 సంవత్సరాలు. రేడియో, విద్యుత్యంత్రాలుతప్ప మిగిలిన వానితో నాకు పనిలేదు. స్టాంప్ కలెక్షను, ఆల్బం కలెక్షను ప్రత్యేకమయిన అభిరుచులు. డిటెక్టివ్ నవలలు చదువుతాను. హిందీ సినిమాలు తప్ప తెలుగుసినిమా యింతవరకు చూడలేదు. (నమ్మరేమో) —"శారద యింకా ఎం.బి. లో చేరలేదు. చేరుతుంది. ఇది చూచి, మళ్లీమీకు ఆమె వ్రాయవచ్చునేమో."

452. ఎం. శోభారాణి, కేరాఫ్ ఎం. ఆదినారాయణగారు, యడ్లపల్లి వారి వీధి, వాజరుపేట, తెనాలి. ఎస్.ఎ స్. ఎల్. సి. చదువుతున్నాను. నా వయస్సు 13 సం. లు. సినిమాలు చూడడం, టాగూర్, శరత్‌ల కథలుచదవడంబలేయిష్టం. తమ్ముళ్ళతోను, అన్నయ్యలతోను కూడా స్నేహం చేస్తాను. నవలలు చదువుతాను. పుస్తకాలు వుంటే అన్నం కూడా మర్చిపోతూ చదువుతాను. పాటలంటే చాలా యిష్టం.

453. సి. బాబు (సి.వి.రావ్) బి. ఎస్. సి., సెకండియర్. సర్. సి. రామలింగారెడ్డి కళాశాల, ఏలూరు. పశ్చిమ గోదావరిజిల్లా. నాటకాలు నటించటం, కథలు, వ్యాసాలు వ్రాయడం, శాస్త్రీయసంగీతమంటే చాలా యిష్టం. పాటలు పాడతాను. చిత్రలేఖనంలో కొద్దిగా అనుభవం వుంది. ఇంగ్లీషు సినిమాలు, ఇంగ్లీషు నవలలు అంటే భలే యిటరెస్టు. ఎవరు వుత్తరాలు వ్రాసినా, సహృదయముతో జవాబిస్తాను. [illegible]

454. ఎం. ఆర్. కేరాఫ్ శ్రీ ఎం. [illegible]

455. టి. [illegible]

456. ఎస్. ఆర్. [illegible]

457. [illegible]

(మిగతా 8 వ కాలంలో)

చిత్ర సమస్య జవాబు

[illegible]

బాలవిహారం

అన్న - చెల్లెలు

ఒక వూళ్ళో రాము, సుశీల అనేవాళ్ళు వున్నారు. వాళ్లిద్దరూ అన్నా చెల్లెళ్ళు. రామూ, సుశీల ప్రతి వస్తువుకు దెబ్బలాడుకుంటూ వుండేవారు. వాళ్ల అమ్మా, నాన్న, వాళ్ళ ఎంత చెప్పినా వినేవారు కాదు. వాళ్ల అమ్మా నాన్నమటుకు ఏం చేస్తారు? కాకపోతే అప్పుడప్పుడు వాళ్లని కోప్పడుతూ వుండేవారు. ఒకరోజున ఏం జరిగిందంటే యిద్దరూ స్కూలుకు వెళ్లారు. సరే ఆ సాయంత్రం అందరూ కలిసి ఆడుకుంటు వున్నారు. అలా ఆడుకుంటూ వుంటే రామూ కాలికి ఒక రాయి తగిలింది. చాలా నొప్పిపుట్టింది. దానితోపాటు ఆ రాయి మీద ఎక్కడలేని కోపం వచ్చింది. వెంటనే ఆ రాయి తీసుకుని కోపంతో విసిరి కొట్టాడు. అప్పుడు సుశీల అటువైపుకి పరుగెత్తుతూ వుంటుంది. అన్నయ్య రాము విసిరిన రాయి సుశీల నుదురికి తగిలింది. తగిలిన వెంటనే రక్తం కారడం మొదలు పెట్టింది. యిది చూసిన రాముకు భయంవేసింది. మనస్సులో దుఃఖాన్ని భయాన్ని కొంచెంసేపు మరచిపోయి ప్రస్తుత కర్తవ్యం ఆలోచించాడు.

వెంటనే చెల్లెలిని ఒక రిక్షాలో ఎక్కించుకొని వాళ్ల ఫ్యామిలీ డాక్టరుగారి దగ్గరకు తీసుకు వెళ్లాడు. వాళ్ల ఫ్యామిలీ డాక్టరు కాబట్టి వెంటనే సుశీలకు దెబ్బ తగిలినచోట రక్తం కడిగి మందురాసి కట్టుకట్టాడు. ఇంకా వాళ్లిద్దరూ మెదలకుండా యింటికి వచ్చారు. సుశీల ముఖాన కట్టు చూడంగానే వాళ్ల అమ్మా నాన్న గాభరా పడ్డారు. "ఏం జరిగింది" అని రాముని అడిగారు. ఏం చెప్తాడు పాపం. చెప్తే కొట్టరు మరి? అందుకని మెదలకుండా వూరుకున్నాడు. కొడుకు మౌనాన్ని చూసి అది అతడు చేసినపనే అయి వుంటుందని అనుకొన్నారు. వాళ నాన్నగారేమో రాముని కొట్టబోయారు. నాన్నగారికి ఎప్పుడు రానంత కోపం వచ్చిందని ఆయన ఉగ్ర స్వరూపం చూసి అర్థం చేసుకున్నాడు రాము. అతని పై ప్రాణాలు పైనే పోయాయి. "ఏం చెయ్యాలిరా భగవంతుడా?" అని అనుకొన్నాడు ఇంతలో సుశీల "నాన్నా అన్నయ్య ఏం చెయ్యలేదు. నేనే ఆడుకుంటూ వుండగా పడిపోతే అన్నయ్య రిక్షాలో తీసుకువెళ్ళి డాక్టరుగారితో కట్టు కట్టించాడు. అన్నయ్య ఏం చెయ్యలేదు. చాలామంచివాడు నాన్నా" అని చెప్పింది. వాళ్ళ అమ్మా, నాన్నా నిజమనుకొని రాముని ఏమీ అనలేదు. ఇంకా పైగా కొడుకు చేసిన పనికి ముద్దులాడారు. ఆరాత్రి భోజనము చేశాక సుశీల కూర్చుని చదుకొకుంటూ వుంది. రామూ నెమ్మదిగా అక్కడకు వెళ్ళి "చెల్లీ! నేను నిన్ను కొట్టినప్పటికీ నువ్వు నన్ను తిరిగి కొట్టించక దెబ్బలనుంచి తప్పించావు. యింక నిన్ను ఎప్పుడూ కొట్టను. మనిద్దరము యింకనుంచి దెబ్బలాడుకోవద్దు. జతగా వుందాం. ఏం చెల్లీ?" అని అన్నాడు. అప్పటి నుంచి వాళ్ళిద్దరూ దేనికీ తగవులాడుకోకుండా ఎంతో చక్కగా వున్నారు. వాళ్ళ అమ్మా నాన్నా వాళ్ళు యిది చూచి ఎంతో సంతోషించారు.

చెల్లాయిలూ, తమ్ముళ్లూ మనంకూడా ఎప్పుడూ తగవులాడుకోకుండా రామూ, సుశీల అన్నా చెల్లెళ్ళలాగా వుందాము. మనము ఒక తల్లి కడుపున పుట్టలేదని దెబ్బలాడుకోకూడదు. మనమంతా భారతమాత బిడ్డలం. అందరము ప్రేమగా స్నేహంగా వుండాలి.

—ఎం. సుందరి. గుడివాడ.



★ మంజూష ★

"మంజూష" పేరు ఎంతో మనోహరంగా ఉన్నది. పదానికి అర్థంతెలిస్తేమటుకు ఎవరు పేరు పెట్టుకో ఇచ్ఛగించరు. ఒకదినం మా ఇంటి ప్రక్కావిడ వచ్చి వాళ్ళపాపకు ఒకమంచి పేరు సూచించమన్నది. నేను "మంజూష" అన్నాను. వెంటనే ఆవిడ "చాలాబాగుంది పేరు. ఎవరికీ లేదు. ఈ పేరే పెడతాను, మా అమ్మాయికి" అని చెప్పినది. నాకు నవ్వాగింది కాదు అప్పుడు నేను "మంజూష అంటే—అర్థంపెట్టె. మరి మీరు పెడతారా?" అన్నాను. అంతే ఆమె ముఖం చిన్నబోయినది.

బాలలూ! అలాంటి పెట్టెను గురించే చెబుతున్నాను. మంజూష, ఎచ్చట? ఎప్పుడు జన్మించినదో, ఎవరు దాని జన్మకారకులో ఎవరికీ తెలియదు. కనీసం తారీకు తెలియకపోయినా సంవత్సరంకూడ తెలియదు. ఆకారం ఎలా ఉన్నా ప్రధానముగా కుండవలసిన లక్షణములు పెట్టెకు ఉండును. చీరువాలు, అలమార్లు పెట్టెకు పరమశత్రువులు. మానవునికి తనకు మధ్య నున్న సంబంధానికి అడ్డురాని "పంచి"అంటే దీనికి కోపం లేదు.

"మంజూష" ఈ నాటిది కాదని చెప్పుటకు ఎన్నోతార్కాణా లున్నవి, భారతమున కుంతి తన యుడు, పాండవ ప్రథముడు అగు కర్ణుడు రాధేయుడుగ మారినది ఈ పెట్టె మూలంగానే. కుంతి తన మురిపెంపుబిడ్డను నీటిలో వదలినది పెట్టెలోనే. "మంజూష" కర్ణుని తీసికొని పోగల్గడము అది చేసిన పూర్వజన్మపుణ్యమే. పెండ్లిసమయమున "సారెపెట్టె"ను ఉపయోగించెదరు. శ్రీ వెంకటేశ్వరస్వామి సతీమణి అలివేలు మంగమ్మ ఈ సారెపెట్టెవలననే భర్త వద్దకు పోలేకపోయినదట. పాపం! ఈ సారెపెట్టెను సర్దిన దేవరోకాని అన్నియుపెట్టి, ఒక కరివేపాకు మటుకు పెట్టలేదట, అందులో. పెద్దవాళ్ళం [illegible] చున్నారు దీనిని. అమాయకుల్ని హతమార్చి దీనిలోపెట్టి, వానిని పోలీసులకు పంపుతున్నారు, పాపం! పెట్టెకు వీరివల్ల ఎంతచెడ్డ పేరు!

బాలలూ! ఎంతోమంది మేధావు లున్నారు. ఎన్నో విషయాలను గూర్చి పరిశోధిస్తున్నారు. మంజూషను గూర్చి విచారించేవాళ్ల ఒక్కరూ లేరు. మీ రైనా మసిబూసినమాణిక్యంలాటి దీన్నిగురించి పరిశోధిస్తారు కదూ? పెట్టె విలువ, నిత్యజీవితంలో దాని ఉపయోగము ఇప్పటికైనా తెలిసినదా?

—కుమారి కేతిరెడ్డి.

సుభాషితాలు

విశ్వాసపాత్రుణ్ణి గుర్తించడానికి ఒక్కటే మార్గం. చనిపోయినా అతనిపై చిరునవ్వు తాండవిస్తూ వుంటుంది.

—ఆలివర్ గోల్డ్‌స్మిత్.

ప్రపంచములో మనకు అతి సుందరంగా కన్పించేవి పనికి మాలినవని గుర్తించుకోవాలి ఉదాహరణకు: నెమళ్ళు,

—జాన్ రస్కిన్.

ఆలస్యంగా చెప్పిన న్యాయంకూడా అన్యాయమే.

—లాండర్.

అతరుణ అభ్యుదయానికి కృషి సల్పేవాడే ఆదర్శవాది.

—ఫోర్డు.

విశ్రాంతి వేదాంతమునకు మాత.

—హాబిగ్

ప్రతివ్యక్తి జీవితంలో ఏదో ఒక మాయని మచ్చ ఉండి తీరుతుంది.

—స్టీవెన్సన్.

[illegible]

—మహాత్మాగాంధీ.

కూర్పు: వై. జి. కె. ప్రసాద్ యడ్లపూడి

సద్దులు-దిద్దుబాట్లు

424. [illegible]

వచ్చే వారం

పి. బాబు రచన

"బులాసా కబుర్లు"

వర్ష ఋతువు

వర్షఋతు వొచ్చింది
వానల వెంటతెచ్చింది

నిరుపేదల కష్టాల
బాధలా, కన్నీటి గాధలా
కష్టజీవుల పాలిటి
కామధేనువులా
నల్లగా మెల్లగా
నడిచి వచ్చింది మబ్బు

వర్షఋతు వొచ్చింది
వానల వెంటతెచ్చింది

నీలి మేఘాలు
నల్లబడ్డాయి
పిల్లగాలులు
తల్లనయ్యాయి

వర్షఋతు వొచ్చింది
వానల వెంట తెచ్చింది

మెరిసింది మెరుపు
మేఘాలమధ్య
చిగురించే ఆశలా
చిన్నారి చిరునవ్వులా

వర్షఋతు వొచ్చింది
వానల వెంటతెచ్చింది

ఉరిమింది ఉరుము
కడుపులు కొట్టే
కుటిలాత్ముని
వికటాట్ట హాసంలా

వర్షఋతు వొచ్చింది
వానల వెంటతెచ్చింది

భావకవి భావాలులా
అందాల ఆకసం
చిందులు వేసింది
వానచినుకుల వెదజల్లింది

వర్షఋతు వొచ్చింది
వానల వెంటతెచ్చింది

పసందుగానున్న పసివాని
లాస్యంలా భాసించింది
వచ్చనై ప్రకాశించింది
ప్రకృతి కాంత
కవితావేశపు
కళాకారుని హృదయంలా

వర్ష ఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

—"ముద్దు"

చిన్న కథ

బహుమతి

అది చిన్న పల్లెటూరు. ఆ గ్రామంలో వీరన్న ఓ పేద రైతు. ఓ రోజు తిండివుంటేమరో రోజు పస్తు. వీరన్నకు రాము అనే కుర్రాడు ఉన్నాడు. అతడు చాలా అందమైనవాడే సద్గుణవంతుడు. నిజాయితీ, [illegible] దాక్షిణ్యమూ మొదలగు సద్గుణాలు అతనిలోనే ఉన్నాయి. బుద్ధిగా చదువు కొంటున్నాడు. అన్నింటిల్లోనూ ఫస్టే.

అలా ఉండగా స్కూలులో ఒక అబ్బాయి పెన్ను పోయింది. అది చాలా ఖరీదైనది. మేష్టారు అందర్నీ పిలిచి "మర్యాదగా ఇచ్చేయండి. పెన్ను లేకపోతే స్కూలులోంచి పంపించివేస్తాను" అని బెదిరించారు. కాని ఎవరూ ఉలక లేదు. పలుకలేదు. అంతా ఇళ్లకు వెళ్లిపోయారు.

రాముక్లాసులోనే సోము అనే అల్లరిపిల్లవాడున్నాడు. వాడు దొంగ. అబద్దాలకోరు. వాడిమీద రామూకుఅనుమానం కలిగింది. వాణ్ణి ఓ కంట కనిపెడుతూనే ఉన్నాడు. ఓ రోజున సోము నేరుగా పట్నం వెళ్లాడు. వేషంమార్చుకొని రాము వాణ్ణి వెంబడించాడు.

ఒక షాపు వద్దకు వెళ్లి సోము పెన్ను అమ్ముతుండగా రాము చూసి ప్రక్కనున్న పోలీసును పిలిచి సంగతిచెప్పాడు. సోముని పట్టుకుని పోలీసులు స్కూలుకు తీసుకు వచ్చారు.

సోమును అంతా తిట్టారు. రామును పొగిడారు. వాని మంచితనానికి, కార్యశూరతకు మాష్టారు అభినందించి ఒక ప్రశంసాపత్రం ఇచ్చారు. అదీ కాక జీతం లేకుండా చదువుకో డానికి ఏర్పాటు చేశారు. పిల్లలంతా చప్పట్లు కొట్టారు. రాము తల్లిదండ్రులు ఆనందించారు. పెద్దలు మెచ్చుకున్నారు.

—మణిశ్రీ

చిత్ర సమస్య

బాలలూ! ఈ క్రింది అర్థము వచ్చునట్లు "లము" అను రెండక్షరములకు ముందు మరి యొక అక్షరమును చేర్చి వ్రాయండి.

[illegible]

459. [illegible]

460. [illegible]

ధశమ స్కంధము

[గత ఆదివారం సంచిక తరువాయి]

పురుషుడు అర్థకామాలకు దాసుడైనవాడు గుణములవల్లకలిగేవికారాలకు లొంగినవాడై పోతాడు. ఉన్నజ్ఞానం ఆయింతా పూడిపోతుంది. ఇక వాడికి ముక్తి అనేది బహుదూరం అయిపోతుంది. నువ్వు యీ రహస్యం గుర్తుంచుకో! మానవుడు అంత మద గజాలను వశవరచుకొని తన తెవ్వుచేతలలో తిప్పుకొంటున్నట్టుగా ఇంద్రియాలనూ, మనోవికారాలనూ అదికట్టి, లూషణత్రయమును తొంచుకొని సుఖదుఃఖాది ద్వంద్వాలకు దూరమై ఏర్వసమబుద్ధి కలిగి ప్రవర్తించు. ఈ జగమంతా ఆత్మమయమని తెలుసుకో! మాయాయలు ఆత్మావీవము లనే బుద్ధితో గ్రహించి విజ్ఞానిత్తై నన్ను వీలో ప్రవిష్ఠించుకో! విశ్వంఅంతా నేనే అని తెలుసుకో! ఆత్మానందానుభవం పొంది తృప్తుడవు కావలసింది. ఆలా అయితే నీకు ముక్తి, పురాణ అవుతుంది.

అని శ్రీకృష్ణుడు చెప్పగా విని ఉద్ధవుడు కృష్ణునకు సభక్తిపూర్వంగా అంజలిఘటించి మెల్లిక్కి తత్వ జిజ్ఞాసువై యిలా అడిగాడు:

యోగేశా, యోగాత్మా, యోగసంభవా! నమస్కారం. నువ్వు చెప్పిన సన్యాసలక్షణం విన్నాను.నావంటి పామరులు దానిని ఆచరించడం సాధ్యమయే పనేనా? సంసారంలో ఎప్పి నీ మాయకు చుట్టుకొని కొట్టుకుంటూన్నవారికి గట్టుకి వచ్చే అవ్యక్తం ఎలా వస్తుంది! పిసినకుడను, వేమ. దయచేసి నాకు ఆ విధం వివరించి చెప్పు. క్షంకో విశేషం. బ్రహ్మాదులుకూడా భాగ్యమైన మోహాన్నిచూసి, ఆశించి భ్రాంతులై ప్రవర్తిస్తూ ఉన్నారు. నీ భక్తులమాత్రమే భ్రాంతులుకాక మోహమును అతిక్రమించి బయటికి రాగలరు.

గృహస్థుడలైనా, యతులలైనా నీ నామసంకీర్తనం ఒక్కటే తరణోపాయం. అదే ముక్తికారణం. కనక ఓ నారాయణా! నరనఖా! విర్విణ్ణుడను, పాపిగ్ని సంతప్తుడను అయిన నేను నీ చరణ సరోజాలను ఆశ్రయించి వీవే దిక్కని శరణువేడుతున్నాను. నన్ను కటాక్షించు.

అని పలికగా భక్తవత్సలుడు శ్రీకృష్ణుడు ఉద్ధవుణ్ణి సాంత్వనంగా చూసి ఇలా అన్నాడు:

ఉద్ధవా!

లోకతత్వాన్ని పరీక్షించి తెలుసుకోడంలో మనుకున్న కొన్ని మనుషులు తరుచుగా విషయవానల మంచి అత్యను ఆత్మద్వారా ఉద్ధరించుకోగలుగుతారు పురుషునకు గురువు ఆత్మ మాత్రమే. వేరెవరూ లేరని తెలుసుకో! సర్వశక్తి సంపన్నుడనైన నన్ను సాంఖ్యయోగవిశారదులుపురుషుడుగా భావిస్తారు. ఇంకో విషయం వినుు. ఏక ద్వితి షతుష్పాద బహుపాద రూపములై వజీవకోట్లలో చ్చిపడుతున్న మానవులు శ్రేష్ఠులు. వేను మానుషరూపంతో పురుషుడనై ఉంటాను. బుద్ధిమంతులు వన్నుగుణములచే, లింగముంచే ఈశ్వరుడుగా అంగీకరించి ఆరాధిస్తారు. మానవులలో ధ్యానవిష్ఠగరిష్ఠులై నన్ను అన్వేషించే యోగులు ఉత్తములు.

అనుమానప్రమాణంతో ప్రవర్తించేవారు నన్ను సర్వభూతమూర్తిగా భావిస్తారు. జీవుడు, పురుషుడు, ఆని ఏకమత్తులై నాకు శరీర చక్రగదాద్యాయుధాలు ఆభరణాలా కలిగిన రూపం కల్పించుకొని ధ్యానించేవారు పరమ యోగులు. ఈ పందర్భంలో ప్రాసీనమైన యితిహాసం ఒకటి చెప్పవలసేది ఉంది. అది తేజస్వియైన యదువునకూ, ఒక అవధూతకూ సంవాదరూపంగా జరిగింది. అది చెప్పున్నాను వినుు.

అవధూత యదు సంవాదం

ద్విజుడైన అవధూత ఒకడు నిర్భయంగా లంతటా తిరుగుతూ ఒకప్పుడు మా వంశ కర్త అయిన యదువు దగ్గరకు వచ్చాడు. ఆ అవధూతను యతివిధిగా పూజించి యదువు—

బ్రహ్మణ్యుడా!

విన్ను మాదగా మహోత్ముడవు, ఆత్మవిద్యా విశారదుడవు అని తెలియవస్తున్నది. కాని వీవీ ఎరగని బాలుడులాగా నువ్వు లోకంలో సంచరిస్తున్నావు. సామాన్యంగా మానవులు ధర్మార్థ కామాలను ఆయురభివృద్ధిగా కీర్తికాముకులై సంవత్సరాలై కోరుకుంటూఉంటారు. నువ్వు ఏ కర్మా చెయ్యనివాడవై, ఏ కోరికా లేక మిత భాషివై, జడుడుగా, ఉన్మత్తుడుగా కనిపిస్తూ ప్రవర్తిస్తున్నావు. లోకం అంతా కాము లోభాల వల్ల పుట్టే తాపంతో తపిస్తూ ఉంటుంది. నువ్వు గంగాజలంలో మునిగిఉన్న గజేంద్రంలాగా పరమప్రశాంతభావంతో ముక్తసంగుడవై ఉంటున్నావు. నీకింత ఆనందానుభూతి ఎలా కలిగింది? నాకు దయచేసి చెప్పు

అని అనగా ఆ అవధూత యిలా చెప్పాడు:

రాజా!

ఆత్మజ్ఞానం పొంది నేనిలా సంచరించడానికి తగిన శిక్షణ నాకుప్రసాదించిన గురువులు చాలా మంది ఉన్నారు.

భూమి, వాయువు, ఆకాశము, నీరు, అగ్ని, సూర్యుడు, చంద్రుడు, పావురము, అజగరము, సింధువు, పతంగము, తేనెటీగ, ఏనుగు, భ్రమరము, మధుహారి, లేడి, చేప, పాకశాపురుగు, బాణ కారుడు—యింకా యిలా మొత్తం ఇరవైనలుగురు నాకు గురువులు. వారివల్ల నేను విజ్ఞానిని అయాను. వారివల్ల నేను పొందిన (నేర్చుకున్న) విజ్ఞానం చెప్పున్నాను వినుు.

దైవానికి కట్టుబడి ఉన్న భూతాలచే (ప్రాణికోటి)అక్రమింపబడి ఉన్నప్పటికీ ధీరుడై వెళ్లిపోయాడు ఉండడం పురుషుడికి అవశ్యకం. చెల్పు అన్ని విధాలా మానవుడి చే అవకారం పొందుతూన్నా వరోపకారమే ప్రధానంగా ఉంటుంది. కొండలా ఆలాగే. ఈలాటి వాటితోనూ, అనంతమైన ప్రాణికోటితోనూ నిండిఉన్న భూమి యిసు మంతైనా చలించక ఓర్పుతో ఉంటుంది. ఆ విధంగా ధీరుడై ఉండాలి. ఆలాటివాడే సాధువు అవుతాడు. తెలిసిందా? ఆ జ్ఞానం భూమివల్ల పొందాను.

విషయములను అనుభవిస్తున్నా మనోవాక్కర్మలచే మోహితుడుకాక, గుణదోషాలకు తగుల్కోక, ఇంద్రియాలకు లోంగక ఉండే విధం వాయువు వల్ల తెలుసుకున్నాను.

పృథివీ వికారాలైన దేహాలలో ఉంటున్నా ఆ గుణాలను ఆశ్రయించి ఉన్నా పున్నవానుడకు చిక్కుని వాయువులాగ ఆత్మజ్ఞానం కలిగి ఉండాలి. అలా ఉన్నవాడే యోగి.

వాయువువల్ల అనేకరూపాలుగా అంతటా అల్లుకుని ఉన్న మేఘాలకు వశంకాక తనస్థితిని తాను వీడక అచంచలంగా భాసిస్తూ ఉంటుంది ఆకాశం.అలాగేస్థావరజంగమములైన ప్రాణులలో



ఉండేదీ,తనలోఉండేదీ ఆత్మస్వరూపమైన్ఒక్కబ్రహ్మ ఒక్కడే. ఆబ్రహ్మాను నేనే అనే జ్ఞానం లభాశం వల్ల పొందాను.

స్వభావసిద్ధమైన ఏాధుర్యం, నైర్మల్యం, ఆర్ద్రత, పవిత్రత జలానికి ఉండేగుణాలు. ఆ గుణాలు జలంవల్ల అలవరుతున్నాను.

అరాధించేవారి శ్రేయస్సును కోరి అగ్ని పావిస్సు తీసుకుంటాడు. ఒకచోట కనిపిస్తూ ఒకచోట సమిధలలో లీనమై ఉంటూ ఆరాధకుల భూత భావి సంప్రాప్తములైన అశుభాలను నశింపచేస్తూ ఉంటాడు. ఆ విధంగానే తపస్వ ర్యుతో రెండవ అగ్నిలా భాసిస్తూ తేజస్వియై ఏనిి భక్షించినా నిర్మలుడై ఆశ్రయించిన వారి పాపాలను పోగొట్టుతూ ఉండేవాడు యోగి. ఆవ్యక్తిని అగ్నివల్ల అలవరుకున్నాను.

శుక్ల (పతిపత్తు మొదలుకొని పూర్ణిమవరకూ కళలు (క్రమక్రమంగా పెరుగుతూ, కృష్ణ (పతిపత్తు మొదలు అమావాస్యవరకూ క్రమక్రమంగా తరుగుతూ చివరకు ఏమీకాకుండా పోతాయి. కాని ఆ కళల వృద్ధీ, క్షయమూ కళలకేగాని చంద్రమండలానికి కాదు. అలాగే బ్రహ్మాత్మ తేనెటీగ పువ్వులో ఉన్న తేనెను పువ్వులను బాధించకుండా తీసుకుంటుంది.

అల్పమేకాని, అధికమేకాని, (కిందినుంచి పైవరకూ ముఖ్యమైన శాస్త్రార్థం వేర్పుగా ఓర్పుగా భ్రమరం పువ్వురసం సంగ్రహించి నట్టుగా తీసుకోవాలి. భ్రమరం వల్ల నేను నేర్చిన దిది.

రేపటికి ఆహారం గతి ఏమవుతుందో అని యివాళ జాగ్రత్తచేసుకోడం మందిమనికాదు. ఆలా కూడబెట్టుకునేవాడు మరు మక్షికలాగే నశించిపోతాడు. తేనె కూడబెట్టుకుంది. దానిని తాను తినక ముందే వట్టుతో కూడా చచ్చి పూరుకుంటుంది.

క్రరతో చేసిన స్త్రీ బొమ్మనైనా పరే భిక్షువు కాలితోనైనా తాకకూడదు. అలా తాకాడ ఆడ ఏనుగుకి లొంగిపోయిన మదగజం లాగా లొంగిపోతాడు ఆడదానికి.

స్త్రీని వ్యుత్యుగా భావించి బుద్ధిమంతుడు దానిని పమీపించకూడదు. అలా పమీపించాడా తనకంటె బలవంతులైన వారి చేతులలోపడి వినుగుల మధ్య చిక్కుకున్న వీనుగు లాగ చచ్చి పూరుకుంటాడు.

ఎంతో కష్టపడి ఎన్నో ఉపాయాలతో సంపా దించి పదిలపరిచిన ధనం అనుభవించకుండా ఉండేవాడు లుబ్ధుడు. వాడి ధనం తేనెటీగ సమకూర్చిన తేనెలాగా దొంగలకో, దొరలకో చేరిపోతుంది. కనక ధనసంచయం చేయరాదు.

గృహస్థు సమకూర్చుకున్న అప్పం యతికి గాని, బ్రహ్మచారికిగాని ముందు నివేదితం కావాలి. కాకపోతే దానికి సత్ఫలం లేదు. ఆ విషయం గృహస్థు తెలుసుకుని ఉండాలి. ఆలా చెయ్యనివుడు గృహస్థాశ్రమ ధర్మం దెబ్బతిన్నట్టే.

యతి అయినవాడు గ్రామ్య గీతాలు విన కూడదు. బుభుక్షితుడు ఆడవాళ్ల పాటలకు మోహాడి అంత తపస్వికూడా పంసార ఎంధానికి తగుల్కొన్నాడు. వేటకాని గీతం విని లేడి మోహపాయి ఉరిలో తగుల్కొని చస్తుంది. భ్రమరంతపని గీతాలు తప్ప ఇతరములు వినకూడదు. ఈ రహస్యం కేడివల్ల తెలుసుకున్నాడు.

బుద్ధిపంతులు నిరాహారుకై రువిని, దానిలో ఇంద్రియాలను జయించేవారు అవుతారు. నిరహాసం ఆసుడి చేసి గాలానికి తగుల్కొని నశించిపోతాడు. తేనె కూడబెట్టుకుంది. దానిని తాను తినక ముందే వట్టుతో కూడా చచ్చి పూరుకుంటుంది.

ధనాశ కానిది. కానిపనులు చేయుస్తుంది. కనక ధనార్జన పనికిరాదు. ఆ విషయం పింగళ అనే వేశ్యవల్ల తెలుసుకున్నాను. ఆ కథ చెప్తాను వినుు.

మిథిలానగరంలో పింగళ అనే ఒక వేశ్య ఉండేది. అది సహజంగా వేశ్య. విభ్రమాలూ, నిలాసాలూ దానికి పుట్టుకతో వచ్చిన సామ్యలు. ఒక్కు మొక్కులు కలిగినది. ఏనిలు సంప్రదాయ సిద్ధమురైన నగలు అందచందాలు మూడూ ఉన్నవి. దానికి ధనాశ పొట్టుగురిండి దురదృష్టవంతురైన ఎనిమిదిమంది పెళ్లికొడుకులతో మోహాపెట్టి కొల్లగొట్టడం ఆరంభించింది. ఇంటికి వచ్చిన వాళ్లనల్లి వచ్చే ధనంతో తృప్తిపడక సాయింకాలం కాగానే ఎందు గొందులలో నిల్చుని చూపులతోనే పెగవాళ్లని తోగాని ధనం ఏండి యిచ్చి నండినూంది. క్రమంగా ధనాశ కొంపసిగింది. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ఏ పురుషుడయితేనాలా—వాడు ఎంత యిచ్చినా సరే పదివెలుగా భావించి మూట కిచ్చుతూంది. రాత్రి, పగలూ అనే కాలజ్ఞానం లేక వీధులు, లోటులు, దొడ్లు తిరుగుతూ ఏగాళ్ల వేటలో కాలం గడుపుతూంది. కాని సంపదిస్తున్న ధనం తృప్తిగా అనుభవిస్తూంది లనేదిలేదు. ఎప్పటి బంధారంతో కాలక్రమాన ఒంట్లో సీవం ఫుట్టింది. మొగం ఎండిపోయింది. కాళ్ళూ, చేతులూ ఎండిన తోటకూర కాడల్లాగా వాడిపోయాయి. రూపు మాడిపోయింది. కాని ధనాశ పోలేదు ఇక గిడవడాటే ఆడుగువెయ్యడానికిగాని, యింటికి వచ్చిన మనుషుల్ని తిరుగా పలకరించడానికిగాని శక్తిలేకపోయింది. నిలిచిలబడిపోతూంది. ఆయాసం పుట్టింది. ప్రాణాలు ముక్కుదొనకి వచ్చాయి. అప్పటికి దానికి దెబ్బ తిసింది.

అవి ! పరమేశ్వరా! ఎంత తప్పు వని చేశాను. చేవేతలలా నా వినాశం నేను తెచ్చు కున్నాను. ఎందరి కొంపలో ఆూపాను. నా పంచా దన కోసం ఎందరు కులకాంతలనో ఏడిపిం చాను. ఇప్పుడు కూర్చున్న సోఫాబంది లేవ డానికి నా శక్తిలేక ఒగుర్చుతూ ఎగిన హాతున్నాను ఫీ! ఎందుకీ పాడు బతుకు!

ఈశ్వరా! ఒకనాడైనా కలలోకూడా నిన్ను స్మరించలేదు. నాటివితం యింత హేయంగా అయిపోవడానికి నేనే కారణం! తండ్రీ! బుద్ధి వచ్చింది. క్షమించు. అత్యుత్కటములైన నా పాపాలకు ప్రాయశ్చిత్తంగా యీ క్షణంనుంచీ నీ పాదదాసిని అవుతున్నాను. వీవేతి. ఆర్ద్రతాన పరాయణా! వాసుదేవా! పరమపురుషా! కటా క్షించు. అని వీడించింది. అదేవినగా ఈశ్వరనామ సంకీర్తనం చేసుకుంటూ పిదప కాలం వెల్లించి చింది. దానితోపాటు పున్న జ్యోతి గుప్పుమంది. మనస్సు వికసించింది. వివేకోదయం అయింది. దానికి తానే దూరం అవుతుంది. ఈ స్థితికి దాగానే క్రర పూర్తిగా కాలిపోయాక దానాక శక్తి అయిన తేజస్సుస్పష్టమై నట్టు ఆత్మ జ్ఞానంతో ఆత్మ తాను అనేది దృశ్యమానమైన విజ్ఞానం కలుగుతుంది. ఇదీ మానవునకు కావల సేది.

ఉద్ధవా !

దేహాధారికి సుఖం అనేది లేశమైనా లేదు. ఉందని అనుకోడం ఉత్త భ్రమ. బుద్ధిమంతు లకు ఆ రహస్యం తెలుసును. కనక వారు యీ దేహికి సుఖం లేదు అని అనుకుంటారు.

ఆలాగే అజ్ఞానులకు దుఃఖం తెలిసిరాదు కనక మేము ఏ పనికైనా చాలా సమర్థులం. ఎంతో సుఖం అనుభవిస్తున్నాం. అని అనుకోడం వృధా అహంకారం మాత్రమే అవుతుంది. దాని వల్ల ఫలం లవలేశమూ లేదు.

కొండగుహాలా నోరు తెరచుకొని వెనకనించి మీదపడుతూన్న మృత్యువును లేనిపోని కోకిల లతో రెచ్చగొట్టడం కంటె అవివేకం యేముంటుంది? సర్వశిల మీద కూర్చున్నవాడు 'ఆ సుఖం వస్తుంది. యీ లాభం వస్తుంది' అని అనుకోడం అడియాస కదా! కోకిల బలం, ఫలం చెప్పాను వినుు.

దేవతల సంతృప్తికి, సంతుష్టికి కొందరు యీలోకంలో ఏవేవో యజ్ఞాలుచేసి స్వర్గానికి వెళ్తారు. అక్కడ దేవతలలాగే తమ కర్మఫలాల సంపాదించుకున్న దివ్య భోగాలను అనుభవిస్తారు. గంధర్వుల మధుర గీతాలను వింటూ, అచ్చరల దివ్య నృత్యాలు చూస్తూ కామగమనమున్నైన విమానాలతో యిచ్ఛ నచ్చిన చోటికి ప్రయాణాలు చేస్తూ పుంటారు. సురాపానంతో దివ్య సుందరుల విభ్రమ విలాసాలతో మైమరచి స్త్రీలోలులై వివిధ క్రీడలతో విహరిస్తారు. తాము సంపాదించుకున్న పుణ్యం అంతా ఆ విధ మైన అనుభవంతో కాల(క్రమాన అయిపోతుంది. ఇంకేముంది. పక్వమైన పండు చెట్టు తొడిమ నుంచి పడినట్టు దభీమని యీలోకంలో పీదో పరలోక జన్మతో వచ్చి పడతారు. దీనివల్ల వచ్చేదేముంది! పునఃజననం పునఃమరణం. యీ చర్వితచర్వణమైన ధకకి స్వస్తివాచకం ఎప్పుడు?

పంగం వల్ల వచ్చేది ఆశ. కోరికలు. దానితో అధర్మరతుడై పాయి జితేంద్రియుడు కూడా భ్రష్టుడై పోతాడు. కనక యతికి సంగం (కలిసి వుండడం) అనుచితం అంటాను.

ఈ దేహం—అంటే మానవ దేహం దుర్లభం. దినితో ముక్తిని సంపాదించేట్టు యించేదేహం వల్ల అయేది కాదు. అలాటి ఉత్తమమైన దేహం ధరించి సుఖాభాముులైన స్వర్గ భోగా లకు ఆశించవడం చేసేటులా నరకాన్ని తెచ్చుకోడమే అవుతుంది. తనకు ఆక్కడ ఏదో సుఖం కావాలని నోరులేని పశువులను చంపి భూత(ప్రేత గణాలను అరాధించిన కాము భూతపిశాచములవుతాడు కాని భూతపిశాచుడు కాడుకదా! జీవహింస వల్ల వచ్చేది అంధకార బంధురమైన ఘోర నరకం.

యజ్ఞ యాగాదులు చేస్తే వచ్చేఫలం యిది. ధనశతో చేయించేవాడికీ యించేవ్యలం.కామాత్మ, కృపణుడు, లుబ్ధుడు, స్త్రీలంపటుడు, భూత పాత జన్మాంతమందు పొందేది నరకం. కనక దుఃఖదాయకములైన కర్మలను దేహధారి చేయ కూడదు. ఆలా చేసేవాడు మానవ ధర్మాలను రూపుమాపిన వాడవుతాడు.

ఈ దేహం శాశ్వతమని అనుకోడం అవివేకం. కల్పాంతం కాగానే లోకపాలకులు, సృష్టి కర్త బ్రహ్మకూడా లయమయేవారే.

నేనే కాలము, ఆత్మ, ధర్మము, లోకము. అంతా నేనే అని తెలుసుకో. ఆలా తెలుసుకున్న వాడే మనిషి.

అని అనగా ఉద్ధవుడు

ప్రభూ!

మీరు దివాకరములైన గుణాలతో పుం టూన్నా మిుక్కుడవుతావు, బద్ధుడై పుంటా డనే చెప్పడానికి అవకాశం ఏమంది? అత్మ ఒక్కటే కదా! దానికి యీ గుణాలవల్ల వచ్చే భ్రాంతిబంధక మేమిటి? బద్ధుడైనా, ముక్తుడైనా ఒక్కడే కదా! యింది నా భ్రాంతి నుమా! దానిని తీర్చవల సింది నువ్వు!—

అని అనగా చిరునవ్వు నవ్వి శ్రీకృష్ణుడు యిలా చెప్పాడు.

ఉద్ధవా!

ఆత్మకి బంధము, మోక్షమూ అనేవి లేవు. ఇది నామాట. దీనిపై మరి కుతర్కానికి అవ కాశంలేదు. ఏలాగ అంటావా? గుణాలు మూడూ మాయ మూలములుగా పిర్వర్తులూ ఉంటాయి. మాయ, జ్ఞానమూ అనే యీ రెండూ నేను తలుచుకుంటే వచ్చేవి. కనక మాయవల్ల కలిగే వికారాలు, బంధమూ నాకు లేవు. ఆలాగే దుఃఖమూ, సుఖమూ అనేవి కూడా నిజానికి నాకు లేవు. భవబంధరహితుడ కలవంటివి. అది కొత్తకాదు. ఆ విధంగా ఇరవంతా చెప్పిం చూసినపుడు బంధమోక్షాలు అనేవికూడా నా యిచ్ఛవల్ల జరిగేవే అని తెలుసుకో.

బుద్ధిమంతుడా!

నా అంశ అయిన జీవుడికి సంసారబంధం అవిద్యవల్ల కలుగుతుంది. మోక్షం విద్య (ఆత్మజ్ఞానం) వల్ల కలుగుతుంది. ఇక బంధ మోక్షాల వై లక్షణ్యం చెప్పాను వినుు.

కళాసంస్కృతి

(6 వ పేజీ తరువాయి)

ఈ విధముగనే కాళిదాసుగూర్చిన (ప్రశంసా వాక్యము లెన్నో యున్నవి.

ఉపమా కాళిదాసస్య
భారవే రర్థగౌరవం.
దండినః పదలాలిత్యం
మాఘే సంతి(త్రయోగుణాః.

అని చెప్పురురు. పైగా మన (ప్రాచీన కవులలో చిట్టి వెన్నవేలు(కనిష్ఠకము)నకు ముందున్న (ప్రవేలు అవామికమనియందురు. ఒకపుడు మహాకవులను లెక్కవేయుటలో కాళిదాసు ఒకటియని చిటికెన (ప్రవేలుతో లెక్కించి అటుపై ఎవరును తోచకపోగా అంతటితో ఆగిపోయారట. అందుచే అనామికన్నెపదట రెండవ(ప్రవేలు.

పురా కవీనాం గణనా(ప్రసంగే
కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసా
అద్యాపి తత్తుల్యకవే రభావాత్
అనామికా సార్థవతీ బభూవ.

బాణుడు (ప్రాయునుు

రజోజుష్ప జన్మని సత్యవృత్తయే
స్థితౌ (ప్రజానాం (ప్రలయే తమస్పృశేఁ—
అజాయ సర్గస్థితినాశహేతవే
త్రయీమయాయాయ (త్రిగుణాత్మనే నమః

(బ్రహ్మవిష్ణుశివులు నిజమునకు ఒక్కడే. కాని మూడుకార్యముల నుద్దేశించి, సృష్టిస్థితి సంహారార్థము—మూడురూపములను దాల్చి రజ స్సత్త్వతమోగుణముల (పతినిధు లగుదురు. (త్రయామయం— బుక్ యజుస్సామవేదములుం దుపదేశింపబడిన వస్తువు ఇదే యనిబాణుడుకావి చెప్పును.

కాళిదాసుకూడ ఇదే విధముగా చెప్పును:

వీశైవ మూర్తి ర్విభిదే (తిధా సా
సామాన్య మేషాం (ప్రథమావరత్వమ్
విష్ణోర్హర స్యస్య పరిగ్రహాచిత్
వేధస్త యో స్థావపి ధాతు రద్యా.

ఒక్క మూర్తి మువ్వురుగా దోచును. విరిలో పెద్దపుత్తకుమ్మవలేవియున్నలేదు. ఇట్లుచూచిన హిందూపురాతనులలోని ముప్పదిమూడుకోట్ల దేవ తలకును మూలమూర్తి యొక్కడే. అయినచో యొక్క ఆపోర్యమిశతత్వము ఈశ్వరునికి కారణమగును. శుద్ధసత్త్వ ఈశ్వరుని, ఆపోర్య మిశ్ర రజోగుణము, బ్రహ్మకును ఆపోర్యమిశ్ర తమో గుణము విష్ణువునకు, ఆపోర్యమిశ్ర తమో గుణము శివునికిని—కారణమగుచున్నది. అటులనే విష్ణుపుయొక్క ఆపోర్యతమోగుణముచే వర వింవామూర్తిగను, శివునియొక్క ఆపోర్య సత్త్వ గుణముచే దక్షిణామూర్తిగను—రూపము లేర్పడినవి.

ఇట్లు ఏకద్వైతము అనేకమైనట్లు మన మతమును, మహా కవులును పల్కుదురు. ఇందు హెచ్చు తక్కువలను చూచుట— వివాదములు పల్లుట— అనవసర విషయము. వస్తువు ఒక్కటి. రూపములు వేరు, నామములు వేరు కావచ్చును. కాని అంతిమసత్యమేమో ఒక్కటిమ్రే. ఈ విషయముచే మహాకవులు హెచ్చించిరి. బ్రహ్మవాదాత్మకము, ఋగ్వేదము, యజుర్వేదాం తర్గతమగు రుద్రాధ్యాయము—ఈ సత్యమునే ఉద్ఘాటించును. (విశాఖచే అనువాదము)



జీవుడు దుఃఖంతో బాధపడుతూ ఉంటాడు. అంటే యీ శరీరంలో ఉండే జీవుడికి గుణ వికారాలవల్ల వచ్చే అనుభవం సుఖంగా కనిపించే దుఃఖమేగాని సుఖంగాదు. సుఖం అనేది ఈశ్వరుడికి. అంటే ఆత్మకి అన్నమాట. కనక జీవేశ్వరులు భిన్న ధర్మాలు.

జీవుడు ఈశ్వరుడు రెండు పక్షులు. ఈరెండు పక్షులూ యీదేహంఅనే చెట్టునందు హృదయం అనే గూడును ఆశ్రయించి ఉంటాయి. వాటిలో జీవపక్షి కర్మఫలరూపమైన సుఖదుఃఖాదికమును అనుభవిస్తూ, వాటికి వశమై ఉంటుంది. ఈశ్వర పక్షి కర్మ ఫలం విషయభోగం అనుభవించడం — అనేది లేక వాటికి దూరంగా ఉంటూ ఆనందానుభూతితో ఉంటుంది. జీవుడు మాయా వాగురలో చిక్కుకుంటాడు. ఈశ్వ రుడు (ఆత్మ) జ్ఞానబలంతో మాయను చేర కుండా చేసుకుని జీవునికంటె ఉత్తమస్థితిని ఉంటాడు. దీనినిబట్టి ఇక నీవు తెలుసుకో సారం.

కర్మఫలం అనుభవించవలసి ఆవశ్యకతలేని వాడు జీవుడు వేరే ఉంటాడని తెలుసుకునే బుద్ధిమంతుడవుతున్నాడు. కర్మఫలానుభవం కలవాడు ఆత్మ వేరుగా ఉండే యీశ్వరుడని తెలుసుకోలేకపోతాడు. అంటే యీ దేహాదికమే ఆత్మ అని భ్రాంతిపడతాడు. కనక మాయకు లొంగి పోయేవాడు నిత్యబుద్ధుడనీ, మాయా తీతుడు నిత్య ముక్తుడని (గ్రహించలేడు.

ఇక బద్ధముక్త జీవుల వైలక్షణ్యం చెప్పు న్నాను వినుు. జీవన్ముక్తుడు సంస్కారశరంగా దేహాలలో ఉంటున్నా నిజానికి లేనివాడే. సన్నపా వస్తులో అనుభవించిన అనుభవం మేలుకొన్నాక కంటికి కనిపిస్తూన్నట్టున్నా నిజానికి లే దుఃఖంకాని, ఆ దుఃఖంకాని లేదుకదా! అలాగే అజ్ఞుడు లేనిదానిని ఉన్నట్టుగానే భావించి సుఖ దుఃఖాలకు తంటాలు పడుతూ ఉంటాడు.

గుణాలచేత గుణములయందు, ఇంద్రియా లచే యింద్రియములయందు తనుల్కొన్నా మూర్ఖుచెందక 'ఇదేదీ నేను కాను' అనే తెలివి కలిగి విద్వాంసుడు ఉండాలి. అంటే ఉంటా డన్నమాట. యీ శరీరం దైవాధీనం. దీని యందు గుణవికారాలకు లొంగిపోనన మమ కారంతో (ప్రవర్తించేవాడు అనివేకి.

జ్ఞాని దర్శనస్పర్శనాదులతో, భోజన భాజ నాదులతో, నిద్రా జాగ్రదవస్థలతో పికక్తుడై ఉంటాడు. అంతేకాదు వైరాగ్యం వల్ల పరుడైన బుద్ధితో పంశయాలను తెగతెంపులు చేసి కలలోంచి వెలుగుకి వచ్చిన వాడిలాగా తెలివికల వాడై నేను, వాడు, అది, ఇది, జంతువు, పక్షి, జలము అనే వేరుపాటు లేక సర్వమూ తానే అనే ఎరుకతో ఉంటాడు. ఇది సంపా దించాలి. ఇదికాదుడు. ఇది మనకెలా వస్తుంది? దీనికి మనం ఏమి చెయ్యాలి అనే సంశయాలు లేకుండా గుణ వికారాలకు లొంగకుండా ఉంటాడు. అలాచివాడే నిత్యముక్తుడు అని తెలుసుకో?

బద్ధముక్తుల లక్షణాలు చెప్పున్నాను వినుు. విద్వాంసుడయినవాడు వరులు పెట్టే హింసకి బాధపడడు. పూజిస్తే పొంగిపోడు. లిట్టితే కొచ్చుకోడు. పొగిడితే ఉబ్బిపోడు. (ప్రతిక్రియ చెయ్యడు. దుష్టులపై కోపించడు, శిష్టులపై పర్తించడు. మంచిదైనా వేదకర్మను, చెడ్డదైనా దేహకర్మను చెయ్యడు. లాభనష్టాలు గుణించడు. తన యోగం తనది. సర్వసముడై ఉంటాడు. కేవలం జడుడులాగా ఆత్మారాముడై ఉంటాడు.

వేదార్థం తెలుసుకున్నా ఎంత పండితుడైనా పరమార్థాన్ని తెలుసుకోనప్పుడు వాని శ్రమ అంతా నిష్ఫలం. చూలుండి టూడని కవి పాలు యిస్తుంది అనే ఆశకి ఏమాత్రమూ ఆస్కారం లేని ఆవుని పోషించేవాడికి ఏమి ఫలమో పరమార్థం తెలుసుకోలేని వాడికి పరిశ్రమవల్ల వచ్చే ఫలమూ అంతే.

ఉద్ధవా!

గొడ్డుటావుని, దుశ్చారిణియయిన భార్యనూ, పరపోషణపై ఆధారపడిన జోగిన్ని, వివేకంలేని సంతతిని, అపత్రతదానంచేసిన ధనమునూ, నన్ను పలుకని వాక్కునూ పోషించుకుంటూన్న వాడికి వచ్చేది దుఃఖానంతరం దుఃఖమే అని తెలుసుకో.

ఈ విశ్వాన్ని వవిత్రమును చేసే వన్ను స్తోత్రించనివాని వాక్కూ, నాలికాతాలాను పలుకని మాట నిరర్థకం —

యీ రహస్యం తెలుసుకుని సకల కర్మలూ విడిచిపెట్టి నా యందు విశ్వాసం, భక్తి కలిగి, ప్రవర్తించేవాడు జ్ఞాని అవుతున్నాడు. ఆలాటి జ్ఞానికి నన్ను చేరుకునే అవ్యక్త ఉంది. కనక నీవు సకల కర్మలనూ నాకు సమర్పించే బుద్ధితో చేసి నన్ను అందుకోగాని ఫలంకోసం ఆరాట పడకు.

నేను సనాతనుడను. నాకథలు లోకపావనములు. వాటిని వింటూ,చదువుతూ,చర్చించుతూ, నన్ను నమ్మి ఆర్చించే వారికి ఇంకే కర్మలూ చెయ్యవలసే ఆవశ్యకత లేదు. భక్తి, (శద్ధ యీ రెండే ముఖ్య సాధనాలు నన్ను చేరుకోడానికి.ధర్మార్థ కామాలను చెయ్యవద్దని చెప్పను. చేయడంలో నాపరంగా చేస్తున్నాననే బుద్ధికలవాడై చెయ్యాలంటాను. వాటికి యిమ్మవలసే ఫలం నా ఆధీనం అయి ఉంది. ఇది కావాలి. ఇందుకోసం వాటిని చేస్తు న్నాను. అనే సంకల్పంతో చెయ్యవద్దు. అదే మళ్లీ చెప్తున్నాను.యిదన్నీ అవసరం. నిశ

హైదరాబాదు లేఖ:

ప్రదేశ కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయానికి త్రిసభ్య సంఘం కృషి

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిత్వం కోసం ఎన్ని దరఖాస్తులను లోజా రెండు గంటలపేపు, ప్రదేశ కాంగ్రెసు ఎన్నికల సంఘం వారి త్రిసభ్య ఉపసంఘం పరిశీలిస్తున్నది.

అభ్యర్థిత్వాన్ని ఖరారుచేసే ముందు అంశాలను ముఖ్యంగా పరిగణిస్తున్నారు— 1. ఎన్నుకతం ఏభ్యుడుగా ఉన్న దరఖాస్తుదారు తన నియోజక వర్గంలో సంఖ్యాబలం సంపాదించుకోవగిగి ఉండాతి. 2. జిల్లా కాంగ్రెసు సంఘ సిఫార్సులు. 3. ప్రదేశ కాంగ్రెసు ఎరిశీలకుల సిఫార్సులు. సూచికి 80 మంది అభ్యర్థుల నిర్ణయం విషయంలో వేపీ ఏదీ ఉండదనుకుంటున్నారు. కొన్ని ముఖ్యమైన వ్యవహారాలలో ప్రత్యేక ఆలోచనలు పాధ్యం.

ఈ త్రిసభ్య సంఘంలో, ప్రదేశ్ కాంగ్రెసులో కాకలు తీసినవారు, అ భ్యర్థి ల యోగ్యత లను ఎరిగినవారు, వివిధ నియోజకవర్గ ల వ్యవహారాలను కుణ్ణంగా తెలిసినవారు, జిల్లా కాంగ్రెసు సంఘాలతో సాన్నిహిత్యం కలవారు, అటువ శ్రీయుతులు ఎబ్లిపూడి వెల్లంరాజు, అల్వారి సత్యనారాయణరాజు, కాసు బ్రహ్మ ఎందరెడ్డి ఏభ్యులు. ఎప్పటి సిఫార్సులుకాసీ, ఎప్పటి నివేదికలుగానీ, వీరి దృష్టిని వెవర గొట్టలేవు. కాంగ్రెసు సంస్థ సంక్షేమం దృష్ట్యా మంచి అభ్యర్థులనే నిర్ణయించడానికి వీరు కృతనిశ్చయులవడంలో సందేహం లేదు.

దరఖాస్తులు

రాష్ట్ర శాసనసభకు 300 లోక్‌సభకు 43 స్థానాలు ఉన్నాయి, ఇప్పటి శాసనసభలో 46 స్థానాలు కాంగ్రెసేతరులు ఆక్రమించి ఉన్నారు—ఈ 46 స్థానాలకూ ప్రదేశ ఎన్నికల సంఘం అభ్యర్థులను నిర్ణయించి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించింది.

ఇక మిగిలిన 254 స్థానాలకూ 952 దరిఖాస్తులు వచ్చినవి. ఈ దరఖాస్తులలో 81 హరిజనులనుంచి, 25 గిరిజనులనుంచి, 64 స్త్రీల నుంచి, 42 ముస్లిములనుంచి, 6 క్రైస్తవులనుంచీ వచ్చినవి. దరఖాస్తు దారులలో 200 మంది ప్రస్తుత శాసన సభ్యులు, ముగ్గురు శాసనమండలి సభ్యులు ఉన్నారు.

లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 43 స్థానాలలో 39 కాంగ్రెసువారివి. కాంగ్రెసేతర స్థానాలుపోగా ఈ 39 స్థానాలకూ 102 దరఖాస్తులు వచ్చినాయి. వీరిలో 19 హరిజనులనుంచీ, రెండు గిరిజనులనుంచీ, 7 స్త్రీల నుంచీ, 7 ముస్లిములనుంచీ, రెండు క్రైస్తవుల నుంచి వచ్చినాయి. ప్రస్తుతం సభ్యులుగా ఉన్న 37 మంది కూడా దరఖాస్తు దారులే—వీరిలో 28 మంది పార్లమెంటు సభ్యులు, తొమ్మిదిమంది శాసనసభలో సభ్యులు.

తెలంగాణా ప్రాంతం

తెలంగాణా అభ్యర్థుల పేర్లను సిఫార్సు చేసే వివిత్ర తెలంగాణా ప్రాంత సంఘం కాంగ్రెసు సంఘం సెప్టెంబరు 18 వ సమావేశమవుతున్నది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత, తెలంగాణా కాంగ్రెసును ఏరిరట్టించే నిమిత్తం ఈ ప్రత్యేక ప్రాంతీయ సంఘం ఏర్పడింది. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం లోని తెలంగాణా సభ్యులు దీనిలో సభ్యులు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పీర్ మహమ్మద్ అలీఖాన్ ఈ ప్రాంతీయ సంఘానికి అధ్యక్షుడు.

తెలంగాణా ప్రాంతంలో 105 శాసనసభ స్థానాలలో 20 స్థానాలే ప్రతిపక్షాలు ఆక్రమించారు. ఇక లోక్‌సభకుగల 15 స్థానాలలో 14 కాంగ్రెసువారివే. హైదరాబాదు, నిజామాబాదు జిల్లాలు పూర్తిగా కాంగ్రెసువారినే ఎన్నుకున్న ప్రాంతాలు. నల్లగొండ జిల్లాలో మాత్రం 12 శాసనసభ స్థానాలలో 7 కమ్యూనిస్టులకు, కరీంనగరం జిల్లాలో 14 స్థానాలకూ 5 కమ్యూనిస్టులకు దక్కినాయి. మిగిత జిల్లాలలో ప్రతిపక్షాలకు ప్రాతినిధ్యం చెప్పుకునేటంతగా లేదు.

తెలంగాణానుంచి మొత్తం 365 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారులలో 76 మంది హరిజనులు, ఆరుగురు గిరిజనులు, 38 స్త్రీలు, 25 మంది ముస్లిములు, 82 మంది ప్రస్తుత సభ్యులుగా ఉన్నవారు, ఒకపార్లమెంటు సభ్యుడు, ఒకశాసన మండలి సభ్యుడు ఉన్నారు.

నిపార్సుల తీరు

జిల్లా కాంగ్రెసులు తమ ధోరణిప్రకారం సిఫార్సులు చేసినారు. హైదరాబాదు జిల్లా కాంగ్రెసు మాత్రం నియోజకవర్గాలవారీగా సేకరించిన అభిప్రాయాలను బట్టి సిఫార్సులు చేసింది. కొన్ని జిల్లాలలో ఏకాభిప్రాయం ప్రకారమే సిఫార్సులు జరిగాయి కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడైన శ్రీ విజయ భాస్కరరెడ్డికి ఆ జిల్లా కాంగ్రెసు అభ్యర్థిత్వం ప్రసాదించలేదు — శ్రీ రెడ్డికి తన నియోజక వర్గంలో 60 ఓట్లలో 55 ఓట్లు వచ్చినాయి

మెదక్ జిల్లాలో నియోజక వర్గాల అభిప్రాయాలను త్రోసిరాజని, జిల్లా కాంగ్రెసు వారు తమ ముఖ్యతాని పేర్లనే సిఫార్సు చేశారు. మహబూబ్‌నగరం జిల్లాలో, ప్రస్తుతం లోక్‌సభ సభ్యులుగా ఉన్న శ్రీ రాజారామేశ్వర రావు, శ్రీ ఎల్లెర్ల వాసుమంతరావు, ఇద్దరూ గద్వాల నియోజక వర్గానికే దరఖాస్తు పెట్టుకున్నారు. జిల్లా కాంగ్రెసువారు శ్రీ ఎల్లెర్ల వాసుమంతరావు పేరునే సిఫార్సు చేశారు. హరిజన నియోజక వర్గానికి శ్రీ పులి రాము స్వామి దరఖాస్తు పెట్టుకున్నారు—వీరు రెండు, తొడవల నుంచీ లోక్‌సభ సభ్యులుగా ఉంటున్నారు. పీరి పేరును నియోజకవర్గ కాంగ్రెసు సభ్యులుగానీ, జిల్లా కాంగ్రెసుగానీ ఆమోదించ లేదు. హైదరాబాదులో నియోజకవర్గ ప్రతినిధులు శ్రీమతి రోడమిస్త్రీ పేరు సూచించినా, జిల్లా కాంగ్రెసు వారు త్రిసభ్య సమ్మతమేమీ పేరును సిఫార్సు చేశారు.

త్రిసభ్య సంఘ కార్యాచరణ ప్రశంస

సెప్టెంబరు 12 వాడు ప్రదేశ్‌కాంగ్రెసు ఎన్నికల సంఘం ఈ త్రిసభ్య సంఘాన్ని నియమించింది. ఈ త్రిసభ్య సంఘం లోగడ, కాంగ్రెసేతర నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎన్నిక చేయడంలో చాలా ప్రశంసనీయంగా పనిచేసినదని మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నెల్లడించారు. వీరు చాలాసమర్థంతో పనిచేశారు. కాబట్టి, ఈ మొగ్గురినే ఒక అధికార సంఘంగా చెయ్యాలని గూడా శ్రీ రాజు సూచించారు. శ్రీ రాజు ప్రతిపాదనను, ఎన్నికల సంఘంతో శ్రీ జె. వి. నరసింగరావు బలపరచారు. అంతే ఎన్నికల సంఘం అధికారాన్ని ఒక ఉపసంఘానికి బదిలీచేయవచ్చు నా అని ఒక్క శ్రీ వి. బి. రాజు మాత్రం ప్రశ్నించారు. ఈ ఉప సంఘంలో కాంగ్రెసు సభ్యులతో పాటు కాంగ్రెసేతర సభ్యులు, స్వతంత్ర సభ్యులు కూడా ఈ అభిప్రాయ ప్రకటన ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణోద్యమం ఒక సమగ్రతను ఆపాదించు కునే అవకాశం కలిగింది.

మంత్రి వర్గంలో శాఖల మార్పు తంతు

మంత్రివర్గంలో శాఖల మార్పుచేపే పుకార్లు ఉమధ్య ఆగిపోయినాయి. ఎవరు ఏ శాఖను పుచ్చు కుంటారనేది, ఎవరు ఎట్లా తుఃపించినా ప్రమాదంలేదు. ఇక ఎన్నికలు రాబోవుతుండగా శాఖల విభజన ఎందుకూ అని రాజకీయ వర్గాల భావం. అయితే శాఖలను పరిపాలనా సౌలభ్యానుకూలంగా విభజించడం ఆవసరమనే వారూ లేకపోలేదు. రాబోయే ప్రతిపక్ష ప్రతిపత్తులోస్టేట్ తన నిర్ణయాలను ప్రకటిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. ఇది శాఖల పునర్విభజనకు సంబంధించిన ప్రకటనే అని కొందరి ఊహ. తీరా, ముఖ్యమంత్రి ఏ నిర్ణయాన్నీ చేయకనూ పోటుపుసంటు నారు.

ఎన్నికల ప్రచారంలో శిక్షణ

అన్ని జిల్లాలలోనూ కాంగ్రెసు కార్యకర్తలకు ఎన్నికల ప్రచారంలో శిక్షణ నిస్తానికి, శిబిరాలు నిర్వహించడానికి ఈ క్రింది వారు ముఖ్యోపన్యాసకులుగా వ్యవహరించడానికి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిర్ణయించింది. స్వాతంత్ర్యోద్యమాన్ని గురించి శ్రీ కొవ్విడి వెంగళరాజు, శ్రీ ముడిగొండ అగ్నిహోత్రశాస్త్రి. గాంధీ తత్వాన్ని గురించి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీ చదలవాడ పిచ్చయ్య. ప్రణాళికలను గురించి శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ వల్లూరి బసవరాజు. సహకార సంస్థలు, సహకార సేద్యాన్ని గురించి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ ఎ. అచ్యుతాంతమ్మ. భారత దేశంలో రాజకీయ పక్షాలను గురించి శ్రీ జి. వి. కొండయ్య, శ్రీ పెమ్మరాజు వెంకటరావు, ఎన్నికల చట్టాన్ని గురించి శ్రీ మయూరి శివరామకృష్ణయ్య, శ్రీ గోపాలరావ్ ఏక్బోటే. ఎన్నికల ప్రచారాన్ని గురించి శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ యర్రపిల్లి సరసింహారావు.

హైకోర్టులో ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులను నియమించవలసి ఉన్నది. ఈ సందర్భంలో శ్రీ ఇ. వెంకటేశం, శ్రీ గోపాలరావు ఏక్బోటేల పేర్లు వినవస్తున్నాయి.

మద్రాసు కొత్త ప్రధాన న్యాయమూర్తి

మద్రాసు, సెప్టెంబరు 14—ప్రస్తుతం మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమించారని దేశీయశాఖ నేడు ప్రకటించింది.

శ్రీ శాంత్‌సింగ్ మృతికి సంతాపం

సుప్రీంకోర్టు న్యాయవాది సంఘం నే డిక్కడ అత్యవసర పర్వసుఖ్య సమావేశం జరిపి, సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ శాంత్‌సింగ్ మరణానికి సంతాపం తెలిపింది. ఈయన నిన్న మరణించాడు.

జనపనార మిల్లుల మూసివేత

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ తీర్మానాలు

(ఆం. ప్ర. విశేషం)

హైదరాబాదు, సెప్టెంబరు 15—ఆంధ్ర ప్రదేశ్‌లోని జనపనార కర్మాగారాలను తరచుగా మూసివేయడానికి, ఏని పరిపాటేయడానికి గల కారణాలను గూర్చి విచారణచేసి, అటాంటి సందర్భాలలో కార్మికులకు ఉన్నపాటిని సహాయాన్ని నిర్ణయించేందుకు ఒక సంఘం నియమించవలసిందిగా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

శ్రీ వి. జగన్నాధరావు అధ్యక్షత క్రింది 2 రోజులపాటు ముక్కుడ జరిగిన కార్యవర్గ సమావేశం నిన్నటలో ముగిసింది.

ఇచేవి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల పట్ల కార్యవర్గం అసంతృప్తి ప్రకటిస్తూ, యీ వ్యవహారాన్ని వ్యవసాయదారులు వ్యవసాయ కార్మిక ప్రతినిధులతో కూడిన సంఘానికి నివేదించాలని మంత్రి తీర్మానంలో కోరారు. వ్యవసాయ కార్మికులలో మిలిటెంటు ప్రజలి ఉన్న అసంతృప్తిని, యీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని గుర్తించివిమ్మని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

కనీస వేతనాల అమలు జగిపే అధికారాన్ని జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో త్రైపాక్షిక సంఘానికి యివ్వాలని కార్యవర్గం కోరింది.

రవాణా పరిశ్రమలో కనీస వేతనాలు నిర్ణయించిందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఫ్లుత జ్ఞాపి ప్రకటిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారం క్రింది రవాణా సిబ్బందికి యీ వేతనాలు యివ్వాలని కోరారు.

చక్కెర పరిశ్రమ వేతనాల సలహా సంఘం సిఫారసులు అన్ని చక్కెర కర్మాగారాలు తక్షణం అమలు జరుపాలని కూడా కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతరేక విధానాలు అనుసరిస్తున్నట్లు కమ్యూనిస్టుల ఆధిపత్యం క్రింద ఉన్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ చేసిన ఆరోపణలపై కార్యవర్గం ఆశ్చర్యం ప్రకటిస్తూ, కార్మికులు యీ దుష్ప్రచారానికి మోసపోరాదని హెచ్చరించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అయిన డాక్టర్ జి. యస్. మేత్కోటే కార్మిక పరిస్థితుల సమీకరణ ఆవశ్యకతను గూర్చి వివరించారు.

ఎవాస కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బారావు ఆంధ్రశాఖ కార్యకలాపాలను గూర్చి ఒక నివేదిక సమర్పించారు.

శ్రీ జగన్నాధరావు ముక్కుడుతూ రాష్ట్రంలో జనపనార మిల్లులను ఎగాసివేయడాన్ని ఖండిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి పల్ల నివారం వెల్లడించారు.

బీహార్ అసెంబ్లీలో స్వతంత్రపార్టీ చర్య

సంజాయిషీ యివ్వాలని మసాని తంతి

మద్రాసు, సెప్టెంబరు 14—స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ సి. జి. రంగా కార్యదర్శి శ్రీ ఏం. ఆర్. మసాని, నేడు శ్రీ రాజగోపాలాచారితో సంప్రతించడంకోసం ఇక్కడికి వచ్చారు.

బీహార్ శాసన సభలో మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చలు జరిగే సమయంలో స్వతంత్ర పార్టీ సభ్యులు గైర్హాజరై కావడం కూడా చర్చనీయాంశంలో ఒక్కటని తెలుస్తున్నది.

స్వతంత్ర పార్టీ నాయకులు ఈ నిష్క్రియాన్ని తీవ్రంగా భావిస్తున్నారట. ఈ విషయమై సంజాయిషీ ఇవ్వాలని బీహార్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కామాక్ష్య నారాయణ్‌సింగ్ (రామ్‌గఢ్) కు శ్రీ మసాని నేడు తంతి ఎంపాడు. ఇది స్వతంత్ర పార్టీ సభ్యులనేసు, ప్రజల లోసు కొంత ఆందోళనకు కారణమవుతుందని భావిస్తున్నారు.

పంజాబీ సుబా— శ్రీరాములు గతేనా!

ఆచార్యరంగా ఆశంక

మద్రాసు, సెప్టెంబరు 14—స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్యరంగానేడు నివాసాశ్రమంలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, ప్రస్తుతం పంజాబ్‌లో ఏర్పడిన చిక్కు సంబాంతరంకాక పొబట్టుసున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడక ముందు పొట్టి శ్రీరాములు అంతం వరకూ రాష్ట్రం ఏర్పడడానికి ముందు సహిత సంఘటనలు లాగే శ్రీ జవహర్‌లాల్ మరొక మారు ఈ విషయంలోసు పక్షపాతభావం పొందాతేమో అనుకుంటాను" అన్నారు.

"పంజాబ్ సమస్య విషయంలో పంజాబులోని హరియాణా జిల్లా వాసులు పూర్తిగా తటస్థులు భాషా సమస్యకంటే ఆర్థికసమస్య చాలామిన్నదని వారి అభిప్రాయం" అని ఆచార్య రంగా అన్నారు.

కాంగ్రెసుపార్టీ 50 లోక్‌సభస్థానాలకు పోటీయిక విడవాలని అందువల్ల పార్టీ మొంటులో ప్రతిపక్షం ఏర్పడగలదని, పార్టీ మొంటులో ప్రతిపక్షంగా ఉండడానికి 50 స్థానాలు ఆవసరమని అన్నాడు. నిజంగా కాంగ్రెసు వారికి ప్రతిపక్షం ఏర్పడాలని ఉంటే, అన్ని స్థానాలకూ కూడా ఎందుకు పోటీచేస్తారు?—అని ఆయన ప్రశ్న వేశారు.

ఆచార్య రంగా ఢిల్లీకి వెళుతున్నట్లు వినిపించి ప్రిడ్నోలు ఇవ్వడానికి నివాసాశ్రమంలోనే ఉండడం వల్ల 17వ తారీఖున ఢిల్లీలో జరిగే పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు.

బొగ్గు దిగుమతికి అవకాశం లేదు

సర్దార్ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

ఢిల్లీ, సెప్టెంబరు 15—భారతదేశం బొగ్గును దిగుమతి చేసుకొనే అవకాశం లేదని ఉక్కుగనుల శాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ స్పష్టీకరించారు.

విస్మిటితో ముగిసిన బొగ్గు ఉత్పత్తి పని పెయిదారుల ప్రతినిధులు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు, ప్రదాకిలా సంఘ ప్రతినిధుల సమావేశంలో జరిగిన సర్వ సంది స్టంగా సర్దార్ స్వరణ్ సింగ్ మాట్లాడుతూ ప్రతినిధులకు అలాంటి ఆశాపాద ఉంచే మాటలాడవద్దని కోరారు.

"దేశంలో బొగ్గు ఉత్పత్తికి లోటులేదని, ఉన్న చిక్కు అంతా రవాణా సమస్యలని చెప్పారు. కాబట్టి బొగ్గు దిగుమతి కోసం డబ్బు ఖర్చు చేయరాదని అన్నారు.

అనధికార బొగ్గుగనుల ప్రతినిధుల విజ్ఞప్తిని గూర్చిన బొగ్గు సిల్వల ప్రదేశాలను మంత్రి గుర్తించి సమర్థించారు.

న్యాయరీతిగా బొగ్గు పంపిణీకి తీసుకో వలసిన చర్యలనుగూర్చికూడా ఈ సమావేశంలో చర్చించారు.

బొగ్గురవాణాలోని ఇబ్బందులు మరి ఆర్థిక బ్యుదయానికి చిహ్నంకాని లోసు పరిస్థితికి సూచన కాదని సర్దార్ స్వరణ్‌సింగ్ వివరించారు.

రైల్వేశాఖ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ మూడోత్రణాళిక ముగిసే లోగా 20 వేల వెయ్యిరకం రైలు వాగ్సు తయారు చేస్తారని, అందువల్ల బొగ్గు రవాణాలోని ఇబ్బందులు తప్పుక తొలగి పోగలవని చెప్పారు.

ఈ సమావేశంలో చేసిన సూచనల ప్రకారం నేల బొగ్గు ఎగుమతి పద్ధతులలో చేయదగిన మార్పులను గూర్చి ప్రభుత్వం ముందు ముందు తమ నిర్ణయాలు వెల్ల డిస్తారు.

జర్మనీలో బ్రిటిష్ సేనల హెచ్చింపు

బెర్లిన్‌స్థితి దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం

లండన్, సెప్టెంబరు 15—బెర్లిన్ పరిస్థితి విషమంగా ఉదూరాయిన దృష్ట్యా, జర్మనీలో తన సైన్యాలను బలపరచవలసిన నిమ్ము బ్రిటన్ కొత్త చర్యలు తీసుకొన్నది. విమాన నిర్వంసక, రాకెట్‌వేధక సైనికదశాలను జర్మనీ పంపుతున్నట్లు, యుద్ధ కార్యాలయం ప్రకటించింది. ఈ దళాలకు మామూలు రీతిలో ముందు తెలుపకుండానే ఆకస్మాత్తుగా పంపుతూండటం కూడా జరుగుతుందని ప్రకటించారు. వీన్ని మొదటి సైనిక దశాన్ని ఆయుధాలను జర్మనీకి పంపారు. జర్మనీనుండే బ్రిటన్‌కిలాలు అణ్వస్త్ర యుద్ధరక్షణలన్నీ సమర్థంగా చేయగలవని యుద్ధ మంత్రి ప్రకటించారు.

రష్యాలో నీటివనర్లు: వెంకట్రామన్ వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 15—నీటివనర్ల కల్పనలో రష్యా సాధించిన సత్ఫలితాలు—ముఖ్యంగా ఎడారిప్రాంతాల విషయంలో కృషిని వివరించడానికి ఈ రోజు ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ ఎ. పి. వెంకట్రామన్ ప్రసంగించారు. కాని ఏమీం రష్యా పర్యటనలు మిక్కిలి మిక్కిలి అసంతృప్తికరంగా ఉండడం వల్ల ఆ సమావేశం ఏమీ జరగలేదు.

జర్మనీలో బ్రిటిష్ సేనల హెచ్చింపు

బెర్లిన్‌స్థితి దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం

లండన్, సెప్టెంబరు 15—బెర్లిన్ పరిస్థితి విషమంగా ఉదూరాయిన దృష్ట్యా, జర్మనీలో తన సైన్యాలను బలపరచవలసిన నిమ్ము బ్రిటన్ కొత్త చర్యలు తీసుకొన్నది. విమాన నిర్వంసక, రాకెట్‌వేధక సైనికదశాలను జర్మనీ పంపుతున్నట్లు, యుద్ధ కార్యాలయం ప్రకటించింది. ఈ దళాలకు మామూలు రీతిలో ముందు తెలుపకుండానే ఆకస్మాత్తుగా పంపుతూండటం కూడా జరుగుతుందని ప్రకటించారు. వీన్ని మొదటి సైనిక దశాన్ని ఆయుధాలను జర్మనీకి పంపారు. జర్మనీనుండే బ్రిటన్‌కిలాలు అణ్వస్త్ర యుద్ధరక్షణలన్నీ సమర్థంగా చేయగలవని యుద్ధ మంత్రి ప్రకటించారు.

ఔషధోత్పత్తి విద్యుత్తు ఎక్కువ కేటాయింపు

డా॥ రోట్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 15—ఔషధుల ప్రదాలం కాలంలో ఔషధోత్పత్తి విలువ రూ. 27 కోట్లు ఏగ్రతమే కేటాయించిన్న శ్యంలను పున్నాయనీ, ఈ సంవత్సర ఔషధ ప్రణాళిక ఆంతంనాటి సాధించిన్నులను ఔషధ శాస్త్రజ్ఞులు 23,859 మంది తమ్మకారని ఔషధోత్పత్తి సలహా సంఘం అధ్యక్షుడు డా. యస్. రోట్టీ అన్నారు.

"వైద్యులు, ఔషధోత్పత్తి శాస్త్రజ్ఞుల నిష్పత్తి 3:1 ప్రకారం లభించాలి. ప్రస్తుతం రాష్ట్రం అంతంనాటికి 3141 మంది అవసరం. అంటే దానికి 27 వేల మంది అవసరం. అంటే 23,859 మంది తక్కువ అవుతారన్నమాట. ఔషధ శాస్త్ర చట్టాన్ని ప్రవేశపెట్టి 12 సంవత్సరాలయిన్నప్పటికీ, అది సరిగా అమలుజరిగేట్లు రాష్ట్ర ప్రభుత్వాలు ఆని ఒక్కలు తీసుకొనకపోవడం శోచనీయం" అని కూడా డా. రోట్టీ అన్నారు.

కమ్యూనిస్టు ఎన్నికల ప్రణాళిక ముసాయిదా

తయారీకి ఉపసంఘం: పంజాబీసుబాపై విస్పష్ట వైఖరి

ఢిల్లీ, సెప్టెంబరు 16—భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం గడచిన మూడురోజులుగా జరిగిన చర్చల ఫలితాలకు ప్రణాళిక ముసాయిదాను సిద్ధపరచడానికి ఐదుగురు సభ్యులతో ఒక ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించింది.

పంజాబీసుబా విషయమై పార్టీ వైఖరిని స్పష్టపరుస్తూ తీర్మానించింది కూడా.

శ్రీయుతులు ఎస్. ఏ. డాంగే, భూపేశ్ గుప్తా, ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, పి. రామమూర్తి, భవానీసేన్—ఉపసంఘ సభ్యులు.

ఈ ఉపసంఘం ఆంతర్జాతీయ వ్యవహారాలను గురించి కూడా తీర్మానం సిద్ధపరుస్తుంది.

పంజాబ్‌లో విశృంఖలంగా పున్న దమనీతి అంతం కావాలని కార్యవర్గం తీర్మానిస్తూ, పంజాబీసుబా విషయంలో తన వైఖరిని వివరించింది.

ఆకాలీలు జరుపుతున్న పంజాబీసుబా ఉద్యమం పూర్తిగా మత దృష్ట్యాతో రంగరింపు కొనిపోయిందని, భాష ప్రాతిపదికగా పంజాబ్ పునర్నిర్మాణ సమస్యకు ఈ ఉద్యమం పని కలిగించిందని కూడా కార్యవర్గం స్పష్టపరిచింది.

పంజాబ్ ప్రభుత్వం ప్రమీతి అంతం కావడానికి, పంజాబీల న్యాయసుయిం వాంఛ, హిందూ సిక్కు ఐకమత్యం ప్రాతిపదికగా బలపరిచడానికి ఈ నెల 24 వ తేదీన దేశ మంతటా సభలు జరుపాలని తీర్మానించింది.

పంజాబులోని హిందూ సిక్కు మత దృష్టీ కలవారి అభివృద్ధి నిరోధక చర్యలను కార్యవర్గం ఖండిస్తూ, ఆకాలీల వాం విషయమై కమ్యూనిసు పార్టీ విధానాన్ని ఈ విధంగా స్పష్టపరిచింది.

"పంజాబ్‌లోని కమ్యూనిస్టుపార్టీ ఎల్లప్పుడూ మతాతీతంగా ప్రవర్తిస్తూ, ఎలాటి విచ్ఛిన్నకాలకు అన్ని రకాల మత దురభిమాన దృక్పథాన్ని ప్రతిఘటిస్తూనే పుందనడం స్పష్టం. కమ్యూనిస్టుపార్టీ కోరుతున్న పంజాబీ భాషారాష్ట్రం భాషా ప్రాతిపదికపైన, ప్రజా స్వామ్య సిద్ధ తాలమీద ఆధారపడింది.

"మాస్టర్ తారాసింగ్ ఉపవాసం ప్రారంభించినప్పటినుంచీ కమ్యూనిస్టుపార్టీ హిందూ సిక్కు ఐమత్యానికి కృషి చేస్తున్నది. అలాటి ఐమత్య ప్రవారం చేయడానికి ఆకలు హక్కు గలదని, అలాటి ఐమత్యం ప్రజా స్వామ్య పంజాబీ భాషారాష్ట్ర సూత్రం ప్రజలకు తెలుపడానికి హక్కు గలదని నిరూపించడానికి శాంతోల్లంఘనం కూడా చేయవలసి వచ్చింది."

పంజాబీసుబా విషయమై కమ్యూనిస్టు పార్టీ వైఖరిలో ఏమార్పు వచ్చిందని, అదిన్నీ పార్లమెంటులో ఇచేవల ఏంజాబ్ వ్యవహారాలపై చర్చ జరిగిన తర్వాత వచ్చిందని అను కుంటున్నవారికి ఈ తీర్మానం ఆలాటి ప్రచారం బూటకమని సమాధాన మిచ్చిందని పార్టీ ప్రతినిధి తెలిపాడు.

సమిష్టి విపణిలో బ్రిటన్ చేరిక

సంబంధాలు మాయతపని కామన్వెల్తు మంత్రుల హెచ్చరిక

ఆక్లా, సెప్టెంబరు 15—బ్రిటన్ యూరప్ సమిష్టి విపణిలో చేరే పక్షంలో కామన్వెల్తు రాజ్యాలతో బ్రిటన్ సంబంధాలలో అతి ప్రాథమికమైన సూత్రాలు రాగిలపని కామన్వెల్తు ఆర్థికమంత్రుల సమావేశంలో నిన్న హెచ్చరించారు.

ఆస్ట్రేలియా మంత్రి హెరాల్డ్ హోల్ట్ ఈ నిష్పట్ట సమావేశంలో బ్రిటన్ చీలికపైనే కామన్వెల్తు దేశాల వాణిజ్య అభివృద్ధిలలో మార్పులు ఆధారపడి ఉన్నవని అన్నారు.

ఆ ప్రాంత దేశాలకు ప్రత్యేక ఏర్పాటాన్ని సూర్తి సమావేశంలో చర్చించారు.

ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు, పాదా బొమ్మలకు ఆర్డర్లు బుక్‌చేయడానికి మంచి కమీషన్‌మీద ఏజంట్లను కావలెను.

జాబులు ఇంగ్లీషులో రాయండి.

INDUSTRIAL PRINTING WORKS,
P.B. No. 7. SIVAKASI.

తేరన్నపల్లె వ్యక్తి దుర్మరణం

తాడిపత్రి, సెప్టెంబరు 15—తేరన్నపల్లె నివాసి దబ్బర చినవెంకటయ్య (18 ఏళ్ళు) మొన్న ఆదివారం 8 గంటలకు తన మోటార్ సైకిల్ బండి సక్రానికి గాలి ఎక్కించుకొనిపుండగా మోటారు ఉన్న భయంకరంగు పేలుడు పదివి ఎగిరి అతని కణతలకు తగిలినది. వెంటనే అతనిని చికిత్సకోరకై ఆసుపత్రికి తీసుకొని పోయినారు. కాని రాత్రి 9 గంటలకు చని పోయినాడు. (సు. వి)

శ్రీ అంబికా శ్రేష్ఠమైన బ్రూవేబిల్ ఫోన్ నం. 715
బ్రాండ్ కాఫీపొడరుకే
మాధుర్యాన్ని క్వాలిటీ
× వాడండి
శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్స్
గవర్నరుపేట. బీసెంటురోడ్డు, విజయవాడ.2

BETA ENAMELS TEL

ఓటమి...కాని ఎవరిది? అవి అన్నీ సురక్షితమైనవే

సూపర్‌సైన్ పాస్టిలులు ధర ఎలా ఉన్నా ఉత్తమమైనవే ఎంచుకొనే వారికి
ఫౌంటెన్ ఇంక్ • కేడిమమ్ ఇంక్ • ఆల్‌పైన్ • కృష్ణ పేస్ట్

ఫైన్ పాస్టిలులు అద్భుతమైన వాణ్యత.... పొగపుదనము.... మన్నిక.... మర్యాదు రకపు ధర
మదుపుంత్ • మ్యా నైన్ పాస్టిల్ • హాస్ నైనెక్స్ • పిక్క ఇంకీ
మీడియమ్ పాస్టిలులు తక్కువ ధరలోనే పొగపైన చొక్కాటి కావాలనే వారికి
కెమెల్ • నైన్ గిపి • ఫౌన్‌కెక్ • కమలా

మఫ్లర్‌లాల్ రూఫ్ పెయింట్‌లు



ప్రముఖ బిస్కట్ వ్యాపారులంతా బిస్కట్‌లను
TRAYONS ట్రెయోఫేన్‌లో ప్యాక్ చేస్తారు

JWT/TR-1374

ట్రెయోస్ ట్రెయోఫేన్ చట్ట బట్ట

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

ANDHRA PRABHA, VIJAYAWADA.

సంపుటి: 26 ★ సంచిక: 255 ★ విజయవాడ ★ 17-9-1961 ★ ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

మైసూర్ మల్లిక్
గులాబీ కుసుమ్
నాగ్ చంపక్

పిల్లింగు ఖరీదు పాఠశాల!

ఢిల్లీ, సెప్టెంబరు 16:— నేటాల్‌లోని అతిప్రాచీనమైన పాఠశాలల్లో ఒకటి రాష్ట్రపరిపాలనాశాఖవారికి ఒక పిల్లింగుకు (66 నయాపైసలు) అమ్మివేయబడింది. ఇది 1903 లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో 330 మంది చదువరు లున్నారు.

చక్కెర రవాణాకు ప్రత్యేకం దక్షిణ మండలం ఏర్పాటు చెయ్యాలి

రాష్ట్రంలోని పంచదార నిల్వల దృష్ట్యా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచన

చక్కెర నిల్వ ఉండిపోయిన కారణంగా అనేక ఫ్యాక్టరీలు చెరకు రైతులకు లక్షల కొలదిరూపాయలు బాకీపడినట్లు వార్తలు

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 16:— రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలలో చక్కెర నిల్వలు అధికంగా ఉండటంచేత ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితిని పరిష్కరించటం కోసం చక్కెర రవాణాకు దక్షిణ మండలం ఒకదానిని ఏర్పాటు చేయవలసిందిగా సూచిస్తూ కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం ఒక లేఖ వ్రాసింది.

ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో 1.80 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కాగలదని అంచనా. దీనివిగాను ఫ్యాక్టరీలనుంచి ప్రతినెల 7,500 టన్నుల చక్కెర మాత్రమే బయటకు పోతున్నది. అందుచేత ఆంధ్రప్రదేశ్‌నుంచి చక్కెర స్వేచ్ఛగా ఇతరచోట్లకు రవాణా కావటంపై గల నిర్బంధాలను తొలగించని పక్షంలో ఈ సీజన్ లోనే రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలలో 96,000 టన్నుల చక్కెర నిల్వఉండి పోతుంది.

మద్రాసు, కేరళ వంటి కొన్ని దక్షిణాది రాష్ట్రాలలో చక్కెర కొరత ఉన్నదని, అక్కడ పంచదార ధర కూడ పేర్కొన దగినంతగా పెరిగినదని చెప్పబడుతున్నది. చక్కెర రవాణాపై గల నిర్బంధాలను తొలగిస్తే ఆంధ్రప్రదేశ్ ఆ రాష్ట్రాలకు తన చక్కెర సప్లయ్ చేయ వీలవుతుంది. దానివలన రాష్ట్రంలో పరిస్థితి కూడా మెరుగు అవుతుంది.

చక్కెర నిల్వలు పేరుకుపోతున్న కారణంగా రాష్ట్రంలోని కొన్ని చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తిదారులకు ... ఇంతవరకు ... లోని చక్కెర ... రైతులకు రు. 14 లక్షలు ... పిఠాపురం ఫ్యాక్టరీ రు. 15 లక్షలు, ... ఫ్యాక్టరీ రు. 8 లక్షలు ... ఉన్నది.

ఈ బాకీలను ... వాయిదాల ... గడువులుగా చెల్లించని పక్షంలో గట్టిచర్య తీసుకొనబడుతుందని ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీలకు హెచ్చరిక కూడ చేసింది.

టర్కీలో ఇద్దరు మాజీమంత్రుల ఉరితీత

ఇస్తాంబుల్, సెప్టెంబరు 16:— టర్కీ మాజీ విదేశాంగమంత్రి ఫాతిన్ జోర్లూ, మాజీ ఆర్థికమంత్రి హసన్ పోలట్కాన్ నేటి ఉదయం ఉరితీయబడినట్లు విశ్వసనీయ సైనిక వర్గాలవారు తెలియజేశారు.

రాజ్యాంగాన్ని ఉల్లంఘించారనే నేరారోపణపై వారికి మరణశిక్ష విధించబడింది.

ఇస్తాంబుల్ సమీపాన యాసీ దీవిలో విచారణ జరిగిన మీదట ఈ ఇద్దరు మంత్రులకు నిన్న ఉరిశిక్ష విధించబడింది.

మాజీ ప్రధానమంత్రి శ్రీ అద్నాన్ మెండెరెస్‌కు కూడా ఉరిశిక్ష విధించబడింది. కాని, ఆయన నిద్రమాత్రలు గురువారంనాడు అతిగా మేసుకున్నారు. అందువల్ల ఆయనపై శిక్షను అమలుజరగలేదు.

శ్రీ మెండెరెస్ పరిస్థితిలో "మార్పులే"దనీ, యాసీ దీవిలో ఆయనకు ఇప్పటికే చికిత్సజరుగుతున్నదని ఈవర్గాలవారు ఇవాళ తెలియజేశారు.

అణ్వస్త్రాల నిషేధ సాధనోద్యమం సందర్భంగా ప్రజలను శాసనోల్లంఘనానికి ప్రేరేపించారనే నేరంక్రింద క్రిందటి మంగళవారంనాడు ఏడేసిరోజుల జైలుశిక్ష విధించబడిన ప్రఖ్యాత బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ (వయస్సు 89 ఏళ్లు), ఆయన సతీమణి లండన్‌లో కోర్టుకు పోతుండగా తీసిన చిత్రం.

విజయవాడకు 'కృష్ణ' నుంచి నేరుగా మంచినీటి సరఫరా

త్వరలోనే పని ప్రారంభించడానికి నిర్ణయం: కృష్ణలంకను టౌన్‌ప్లానింగ్‌లో చేర్చడానికి హైదరాబాద్ సమావేశంలో అంగీకారం

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 16:— విజయవాడ పట్టణానికి కృష్ణానదినుంచి నేరుగా మంచినీటిని పంప్‌చేసే పథకం పని త్వరలోనే ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

నిన్న ఇక్కడ మున్సిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ ఎం. నరసింగరావు అధ్యక్షతనజరిగిన రాష్ట్రప్రభుత్వ అధికారుల-విజయవాడ మున్సిపాలిటీ అధికారుల సమావేశంలో ప్రభుత్వం ఈ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ఈపనిపద్ద సిద్ధంగా ఉన్న రు. 2 లక్షలతో ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ ఈపథకం పనిని వెంటనే ప్రారంభించాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లుకూడ తెలిసింది. అతర్వాత విజయవాడ మునిసిపాలిటీ జీవితభీమాసంస్థవద్ద దీనికోసం ఒక కోటిరూపాయలు అప్పు తీసికొంటుంది. ఈ అప్పుకు మునిసిపాలిటీ తరఫున హామీ ఉండటానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది.

కృష్ణలంకనుంచి నీటిని పంప్ చేయుటానికి ఉద్దేశించిన పైలట్ పథకం విఫలమైనదని ఈ సమావేశంలో తెలియచేశారు. ఈ పథకంవలన రోజుకు 5 లక్షల గ్యాలన్ల నీరు పంప్ చేయవలసి ఉండగా ఇది ఇప్పుడు రోజూ 10,000 గ్యాలన్ల నీరు మాత్రమే పట్టణానికి అందించగలుగుతున్నది. ఈపథకంమీద ఇప్పటికే రు 22 లక్షల వరకు పెట్టుబడి పెట్టటం జరిగింది.

ఈ పైలట్ పథకం విఫలం కావటంచేత కృష్ణానదినుంచి నేరుగా నీటిని పంప్ చేయాలని నిర్ణయించారు.

కృష్ణలంకలో ఇళ్లుకట్టుకొనటానికి అనుమతించటం గురించి, కృష్ణలంక వాసులకు వరదల నుంచి రక్షణకల్పించేనిమిత్తం వరదకట్ట ఎత్తు పెంచటం గురించి కూడ ఈ సమావేశంలో చర్చించారు.

కృష్ణలంకలో ఇళ్లు కట్టటంపై గోడ జారీచేసిన నిషేధాన్ని రద్దుచేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. అయితే వరదకట్ట ఎత్తు పెంచినతర్వాత మాత్రమే ఈ రద్దుచేయటం సాధ్యమవుతుందని వివరించింది.

వరదకట్ట ఎత్తుపెంచటానికి కొన్నిభూములు సేకరించవలసివస్తుంది. ప్రస్తుతం ఉన్న కొన్ని ఇళ్లను కూడ పడగొట్టవలసిరావచ్చు. అందుచేత ఇళ్లు కట్టరాదనే నిషేధం ఇప్పుడే తొలగిస్తే ఈ భూములు సేకరించటంలో కొన్ని చిక్కులు రావచ్చు.

వరదకట్ట వెడల్పు, దానిని వేయవలసిన మార్గం విషయంలో కొన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు కనిపిస్తున్నది.

ప్రస్తుతం ఉన్న కరకట్టనే మరొక లక్ష రూపాయల ఖర్చుతో పొడిగించవచ్చునని, ఈ డబ్బును మునిసిపాలిటీ ఇవ్వవచ్చునని, ఒక అభిప్రాయం. నాగార్జునసాగర్ డాం నిర్మాణం పూర్తి

(మిగతా 3 వ పేజీలో)

ప్రస్తుత కాంగ్రెసు శాసన సభ్యులు

వడపోత సంఘంచే దరఖాస్తుల పరిశీలన

హైదరాబాద్, సెప్టెంబర్ 16:— వచ్చేజనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ టిక్కెట్ కోసం దరఖాస్తులు పెట్టుకున్న, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రస్తుతసభ్యుల విషయం,ముఖ్యంగా సభ్యులతోకూడిన వడపోత సంఘం ఇప్పుడుఆలోచిస్తున్నది.

ఇప్పుడు శాసనసభలో సభ్యులుగా ఉన్నవారి యోగ్యతలను, వారివారిరికార్డును పరిశీలించి వారిని నాలుగు తరగతులుగా విభజించారు.

(1) యోగ్యతలను బట్టి 160 మందిసభ్యులను సిఫారసు చేయడం జరుగుతుంది. వీరందరికీ యోగ్యతలు ఉండడమేగాక ఆయా జిల్లాలలో పర్యటించి వచ్చిన అధికసంఖ్యాక పరిశీలకులుకూడా వీరిని సిఫారసు చేశారు.

(2) క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఇరవై మంది సభ్యులపై ఉన్నాయి. ఈ ఆరోపణలను గూర్చి వివారిస్తున్నారు.

(3) ముప్పదిమంది సభ్యులు శాశ్వతంగా హైదరాబాదులో నివసిస్తున్నారు. ఆయాజిల్లాలలోని వారి వారినియోజకవర్గాలతో వీరికి సంబంధంలేకుండా పోయింది.

(4) పదకొండుమంది సభ్యులు ప్రస్తుత అసెంబ్లీ సమావేశానికి హాజరు కాలేదు.

అయితే ఆయా నియోజకవర్గాలలో ఆయా అభ్యర్థులకు ఉండే పలుకుబడిని బట్టి తుది నిర్ణయం జరుగుతుందని భావిస్తున్నారు.

అమెరికా అణ్వస్త్రాలను ఉపయోగించటం ఎలాగో జర్మనీలోని ఫ్రెంచి సైన్యాలకు శిక్షణ ఇచ్చే విషయములో ఫ్రాన్సు, అమెరికాలమధ్య జరిగిన ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెసు ఉభయ సభల అణుశక్తి సంఘం నిన్నను ఆమోదించింది.

అల్పసంఖ్యాక భాషా వర్గాల సంక్షేమం

బాధ్యత కలెక్టర్లకు అప్పగించుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు

హైదరాబాద్, సెప్టెంబరు 16:— అల్ప సంఖ్యాక భాషావర్గాల సంక్షేమ బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది.

అల్పసంఖ్యాక భాషావర్గాల అభ్యర్థనలు చేసుకున్నప్పుడు, ఆ విషయమై స్వయం అధికారులతో సంప్రదించి, వారి ఇబ్బందులను తొలగించడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి ... ప్రభుత్వం ఆదేశించింది. ...

... అల్పసంఖ్యాక భాషావర్గాల కమీషనర్ ...

మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌రైళ్ల నిలిపివేత

సెంట్రల్ రైల్వేలో గండ్లు పడిన కారణంగా

మద్రాసు, సెప్టెంబరు 16:— సెంట్రల్ రైల్వేలో కొన్నిచోట్ల గండ్లు పడిన కారణంగా మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ రాకపోకలు నిలిపివేయబడినాయి.

... (గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్) ...

ఉస్మానియా ఉద్యోగుల జీతాల స్కేళ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 16:— ... 1961 ఏప్రిల్ 1 వ తేదీనుంచి ...

నిరాయుధీకరణపై అమెరికా రష్యాల చర్చలు వాయిదా

న్యూయార్కు, సెప్టెంబరు :16— నిరాయుధీకరణపై అమెరికా, రష్యాలమధ్య జరుగుతున్న సంప్రతింపులు కాలవ్యవధి లేకుండ నేడు వాయిదా పడినట్లు ప్రకటించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రత్యేక ప్రతినిధి జాన్ మెక్లాయ్, సోవియట్ డిప్యూటీ విదేశాంగమంత్రి జోరిన్ ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

సోవియట్ ప్రతినిధి కోరికపైనే చర్చలు వాయిదా పడినట్లు తెలుస్తున్నది.

సమావేశం తిరిగి ఎప్పుడు జరగాలన్న విషయమై సోవియట్ ప్రతినిధి ఇతమిత్థంగా చెప్పడానికి నిరాకరించారు.

నిరాయుధీకరణ చర్చలలో అయిదు కమ్యూనిస్టు దేశాలు, అయిదు పాశ్చాత్యదేశాలు, అయిదు తటస్థ దేశాలు పాల్గొనాలని రష్యా పట్టుబడుతున్నది.

గాంధీ జయంతికి జీతంతో కూడిన సెలవు

న్యూఢిల్లీ, సెప్టెంబరు. 16:— గాంధీజయంతి సందర్భంగా అక్టోబరు 2 వ తేదీన పనివారలందరికీ జీతంతోకూడిన సెలవు ప్రకటించాలని భారతప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

కాటంగాలో యుద్ధ విరమణ చర్యల వైఫల్యం

సమితి బలాలకు సహాయంగా సైన్యాలను పంపాలని కాంగో పార్లమెంటు తీర్మానం

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబర్ 16:— కాటంగా సాయుధబలాలు, సమితి సేనలమధ్య యుద్ధవిరమణ కుదర్చడానికి నేటి రాత్రి జరిగిన ప్రయత్నాలు విఫలమయినవని లియోపాల్డ్‌విల్లీలోని సమితి ప్రతినిధి ప్రకటించారు.

కాంగో పార్లమెంటు నేడు సమావేశమై కాటంగాలోని సమితి బలాలకు సహాయంగా సైన్యాలను పంపాలని కాంగో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్ ... మొబుటూతో కూడా సంప్రతింపులు జరిగినట్లు తెలుస్తున్నది. ...

(మిగతా 3 వ పేజీలో)

పోర్చుగల్‌కు ప్రెసిడెంట్ కెన్నెడీ హితవు

ఆఫ్రికాలోని శీఘ్ర పరిణామాలకు అనుగుణంగా మెలగవలసిందని సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 16:— ఆఫ్రికాలో జరుగుతున్న శీఘ్రపరిణామాలకు తగినట్లు మెలగవలసిందని పోర్చుగల్‌కు ప్రెసిడెంట్ కెన్నెడీ విజ్ఞప్తి చేశారు.

...

భారతీయ వస్త్రాలు... కాజా పుస్తకం, కత్తి, తెర ఓడల ద్వారా...

వస్త్రోత్పత్తిలో భారతదేశపు తొలి సంవత్సరాలు... కళలకు లాటే కలకత్తా రేవు... పోటు తగలగానే ఒక "ఈస్టు ఇండియా మనిషి" ...

సాయాజీ మిల్సు నెం 2

బాపూజీ...



"కాంగ్రెసుపార్టీ తన ఎన్నికల ప్రణాళికను ముందు ఉడికించి మనకివ్వండి. ఆ తరువాత ప్రతిపక్షాలు తమ ప్రణాళికలను సిద్ధపరచుకోవచ్చు?"

ఆంకో బ్యాటరీస్ లిమిటెడ్

బెంగుళూరు - 2

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సాలోని మా సేల్సు రిప్రజెంటేటివు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్య శాస్త్రి, 1-8-61 నుంచి మా సర్వీసులో లేరు. ఇక ముందు తగిన ఏర్పాట్లు చేయబడే వరకు, మా ఖాతాదారులు మాతో సరాసరి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసిందిగా కోరబడుతున్నారు.

దక్షిణ రైల్వే

గోదావరి రైల్వేస్టేషన్ వద్ద సైకిల్ స్టాండు కంట్రాక్టు

టెండరు నోటీసు

గోదావరి రైల్వేస్టేషన్‌వద్ద 1—10—61 నుంచి 30—9—63 వరకు రెండు సంవత్సరములపాటు సైకిల్‌స్టాండు కంట్రాక్టు నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. టెండరు ఫారములు ఒక్కొక్కదానికి రు. 2/— చొప్పున చెల్లించి గోదావరి స్టేషనుమాస్టరునుంచి పొందవచ్చును.

ధరావతు సొమ్ము క్రింద రు. 100/— గోదావరి స్టేషన్‌మాస్టర్‌వద్ద చెల్లించి వచరు రశీదును టెండర్లతో జతపరచి పంపవలెను.

టెండర్లు ఈ ఆఫీసుకు 20—9—61 తేదీ ము 12 గం. లోగా చేరులాగున పంపవలెను. అదరు గడువుతరువాత చేరు టెండర్లు చెల్లవు.

పూర్తి వివరములు, నియమ నిబంధనలు, గోదావరి స్టేషన్ మాస్టరునుండి గాని, విజయవాడ, సదరన్ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) నుంచి గాని పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంటు.

6—9—61.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

తేదీ 2/11—9—61. గడువు 3—10—61 సా. 4 గం. లు

ఈ చిత్రము బహుమతికి తగినది.

కొత్త 100" x 50" రు. 10 ... రు. 18/—

SATISH & CO., (D.M.)
Jama Masjid, Delhi.

PRACTICAL RADIO COURSE BY POST

వి. ఎస్. రాజగోపాలన్

టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ... మద్రాసు-2. (స్థాపితం)

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C'S

పి. జి. బిందుమాధవరావు, బి.ఎస్.సి., బి.ఇ., ఎ.ఎం.ఐ.ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్.

FEVEROL Means ?

ఏజెంట్లు కావలెను

INDUSTRIAL PRINTING WORKS, P.B. No. 7. SIVAKASI.

శ్రీ ప్లవనామ సంవత్సర

భాద్రపద శుద్ధ సప్తమి

1961 సెప్టెంబరు 17, ఆదివారం

శుద్ధ సప్తమి ప. 2—26 వరకు

జ్యేష్ఠ రా. 11—28 వరకు

శేష వర్జ్యం: ఉ. 6—48 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 17, ఆదివారం

ఒకటిపోతే ఒకటి

నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణానికి ఒక కొరత తీరితే వేరొక కొరత వెంటపడుతున్నది. నిన్న మొన్నటివరకు సిమెంటు కొరత అని బాధపడ్డాము. ఇప్పుడు ఉక్కు కొరత, ప్రేలుడు పదార్థాల కొరత అని ఆరాటపడవలసి వస్తున్నది. ఏదో ఒక కొరత ఎప్పుడూ సిద్ధమవుతుంటే ఇక ఆ నిర్మాణం ఎలా గట్టెక్కుతుంది?

దేశ ప్రజల తిండి కొరత తీర్చడానికి సంకల్పించబడ్డ ప్రాజెక్టు నాగార్జున సాగరం. సంకల్పించి పని ప్రారంభించిన తర్వాత, ఎంత త్వరగా దానిని పూర్తిచేస్తే దేశానికంత శుభప్రదం. అలా కాకుండా, పని పూర్తి కావడానికి ఆలస్యం జరిగిన కొద్దీ, ప్రజలు పొందే ప్రయోజనంకూడా జాప్యంలో పడి, అదే అనర్థదాయకంగా నైతం పరిణమించవచ్చు.

ఈ బృహత్పథకం నిజానికి కేంద్రప్రభుత్వం స్వయంగా చేపట్టవలసింది. ఈ విషయం నిరూపించి చెప్పి, ఇదివరకెన్నోసార్లు కేంద్రప్రభుత్వాన్ని ఈ ప్రాజెక్టు బాధ్యత స్వీకరించవలసిందిగా అర్థించింది రాష్ట్రప్రభుత్వం. కాని, కేంద్ర ప్రభుత్వాధికారులు రాష్ట్రప్రభుత్వానికే ఆ బాధ్యత నంటగట్ట నిశ్చయించుకొని తామందుకు అంగీకరించలేదు. పోనీ, ప్రాజెక్టు నిర్వహణంలో రాష్ట్రప్రభుత్వానికి అన్నివిధాలా తోడ్పడవలసిన బాధ్యతనైనా కేంద్రం వహించకపోతే ఎలాగ?

ఇది రాష్ట్రప్రభుత్వ పథకమైనా దీని లోటుపాటులను ఎప్పటికప్పుడు సర్దుబాటు చేసుకుంటూ రావలసిన బాధ్యత కేంద్రప్రభుత్వాధికారులపైకూడా వున్నది. నిరంతరాయంగా పని కొనసాగుతూ వుండడం అత్యంతావశ్యకం గనుక, రానున్న కొరతలను ముందుగానే కనిపెట్టి వాటిని తీర్చడానికి తగు ఏర్పాటులు చేయడం అవసరం.

దేశ రక్షణదృష్ట్యా ఉత్తర సరిహద్దునందలి పర్వతారణ్యమయ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం అత్యంత ముఖ్యం కాదని ఎవ్వరూ అనరు. ఆ పనికై కొండలను భేదించడానికి ప్రేలుడు పదార్థాలు అవశ్యం కావలసినవే. అదే విధంగా, క్రొత్తగా ఉత్పత్తి ప్రారంభించిన ఉక్కు ఫాక్టరీలకు కావలసివచ్చేటప్పుడి ఖనిజం గనులనుండి త్రవ్వి యెత్తడానికి నైతం ప్రేలుడు పదార్థాల సప్లయి తప్పనిసరే. కాని, దేశానికంతటికీ ప్రేలుడు పదార్థాల సుత్పత్తిచేసే ఫాక్టరీ ఒక్కటే అయినప్పుడు, దాని ఉత్పత్తి అన్ని అవసరాలకూ సరిపోదని స్పష్టంగా తెలిసి ఉన్నప్పుడు, విదేశాలనుంచి దిగుమతి చేసిఅయినా ఈ లోటు సర్దుబాటుచేసుకోవాలనే జాగ్రత్త ఉండవద్దా?

ఏమైతేనేమి, కేంద్ర ప్రభుత్వపు అశ్రద్ధ ఫలితంగా నాగార్జునసాగరం ప్రాజెక్టు పనికి అంతరాయంగా ఈ ప్రేలుడు పదార్థాల కొరత వచ్చిపడుతూ వున్నది. కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నదని దీనినిబట్టి అనుకోక ఏమి చేస్తాము? కొరత ఏర్పడి పనికి విఘ్నం కలిగిన తరువాత కొంత కాలానికి ఆ కొరత తీరే ప్రయత్నాలు చేయడంకంటె, ముందుగానే అందుకు తగిన ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయంగా ఉండేదికాదా?

ప్రాజెక్టుపనికి కావలసిన ఉక్కు విషయంలో కూడా ఇదే విషాదగాథ వినవస్తూ వున్నది. రూర్కెలా ఫాక్టరీనుంచి ప్రత్యేకంగా ప్రాజెక్టుకు ఉక్కు సప్లయి అవుతుందని అన్నారేగాని, వాస్తవానికి అది అలా జరగడంలేదు. ఆ ఫాక్టరీ ఉత్పత్తిలో విశేషభాగం రైల్వేలే మ్రింగివేస్తున్నవి.

ప్రస్తుతానికి ఎలాగో తీరిందనుకుంటూవున్న సిమెంటు కొరత యథార్థానికి తీరినట్లు సంతోషించడానికి వీలు లేదు. తక్కువ ఖరీదుకు అందవలసిన సిమెంటు ఎక్కువ ఖరీదుకు అందడం సరియైన సప్లయి అనిపించుకోదు. నాగార్జునసాగరం ప్రాజెక్టుకు కావలసిన సిమెంటు నంతా దగ్గరలో ఉన్న మాచెర్ల ఫాక్టరీనుంచే సప్లయి అయేటట్లు ఏర్పాటుచేస్తే, రవాణా చార్జిలలో టన్నుకు రు 40 లు కలిసి రాగలదని ప్రాజెక్టు కంట్రోలు బోర్డు సూచిస్తున్నది. ఇందుకనుగుణంగా మాచెర్ల ఫాక్టరీ ఉత్పత్తి పెరగడానికి తగిన సదుపాయాలు కల్పిస్తే, అది ఎంతగానో కూడివస్తుందనడానికి సందేహం లేదు.

నిర్మాణదశలో ఉన్న ప్రాజెక్టులు త్వరితంగా సత్ఫలితాల నివ్వడం ప్రణాళికా విజయానికి ఎంతో తోడ్పడగలదని ఎరిగిన కేంద్రప్రభుత్వం పై విషయాలను శ్రద్ధగా విచారించి, నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణం నిరంతరాయంగా కొనసాగేటట్లు తగిన ఏర్పాటులన్నీ చేయగలదని ఆశిస్తున్నాము. ఈ ప్రాజెక్టు నిర్వహణ ఇంకేపని మూలంగానైనా వెనుకబడడం దేశానికి క్షేమకరం కాదు.

నూరేళ్ళుదాటిన పెద్ద

అద్భుత ప్రతిభ కలిగిన ఇంజనీరుగా మైసూరు రాష్ట్రానికేకాక యావద్భారత దేశానికి గర్వకారణమైన డాక్టరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి 101 వ జన్మదినోత్సవం మొన్న జరిగింది. ఆయన సర్వతోముఖ ప్రతిభాశాలియే కాక, కర్మయోగి యని మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ తదభినందన సభలో పలికినదానియందెంతమాత్రం అతిశయోక్తి లేదు. లోకకళ్యాణ కరమైన కర్మక్షేత్రంలో నిత్యనివాసం చేసిన మహనీయులు శ్రీ విశ్వేశ్వరయ్యగారు.

దురదృష్టవశాత్తూ ఇటీవల వీరు అనారోగ్యంచే మంచమెక్కి, నిండుప్రజ్ఞలేని స్థితిలో ఉన్నారని తెలుస్తున్నది. దైవానుగ్రహంవలన తిరిగి వీరికి ఆరోగ్యం కలిగి, ప్రసన్నమైన చిత్తంతో తమ శేషజీవితం గడపుతూ, నూరేండ్లు దాటిన పెద్దలలో నొకరుగా చెప్పుకునే భాగ్యం మనకు చిరకాలం కలిగించాలని ఆశిస్తున్నాము.

సమితి గస్తీపడవచే ఉత్తరకొరియా నౌక ముంపు

గూఢచారులను దించడానికై ఈ నౌక వచ్చినట్లు సమితి అధికారుల ఆరోపణ

పాన్‌మున్‌జాన్, (కొరియా) సెప్టెంబరు 16:— దక్షిణ కొరియా సముద్రంలో ...

హైదరాబాద్ లేఖ

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశం విశేషాలు ★★★ దరఖాస్తుల పరిశీలనకు త్రిసభ్య సంఘం ★★★ జిల్లా కాంగ్రెసుల సిఫారసులు, పరిశీలకుల నివేదికలు అంత ముఖ్యపాత్ర వహించవా? ★★★ అనేక జిల్లా కాంగ్రెస్ సంఘాల 'వర్గ' వైఖరి ★★★ తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘ సమావేశం ★★★ కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరాల నిర్వహణ కార్యక్రమం

కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడంకోసం ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం ఏర్పాటుచేసిన ముగ్గురు సభ్యుల ఉపసంఘం ప్రతిరోజు రెండుమూడు గంటలసేపు సమావేశం అయి శాసనసభకు, లోకసభకు నామినేషన్లు వేసినవారి దరఖాస్తులను పరిశీలిస్తున్నది. అయితే ఈ సమావేశాలు ఇష్టాగోష్ఠి సమావేశాలుగా మాత్రమే ...

... పి. సి. సి. పరిశీలకుల నివేదికలుగాని పూర్తిగా లేకపోవచ్చు.

ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తం అసెంబ్లీ స్థానాలు 300, లోకసభ స్థానాలు 45 ఉన్నవి. ఈ 300 శాసనసభ స్థానాలలో కాంగ్రెసేతరుల చేతిలో 46 స్థానాలు ఉన్నవి. ఆ 46 స్థానాలకు హైకమాండ్‌కు ప్రదేశ్ ఎన్నికల సంఘం ఇదివరకే ...

తెలంగాణాలో గల మొత్తం 105 శాసనసభ స్థానాలలో ప్రతిపక్షాలకు 12 స్థానాలుమాత్రమే ఉన్నవి. ఇక లోకసభ స్థానాల విషయం చూచినా కాంగ్రెసు కు మొత్తం 15 స్థానాలలో 14 స్థానాలు లభించినవి.

హైదరాబాద్, నిజామాబాదు జిల్లాలు ...

ఆషామాషీ

ముప్పయి రూపాయల జీతానికి వెయ్యి రూపాయల ప్రకటన....

గగనమార్గాన అమృత్‌సర్‌లో...

దొంగతనంచేసి లింగప్రతిష్ఠ...

దుష్టశిక్షణ, శిష్టరక్షణ 'టిప్పులు'



రాసడం గగనమార్గాన...., వెళ్లడం మాడపతరగతి పెట్టెలో....

— రావూరు

మంత్రుల పోర్టుఫోలియోల మార్పిడి సమస్య

హైకోర్టులో ఖాళీలు

కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ కేంద్రాలు

ఇరువురు మోస్తాలకు బహుమతి

వరదలో చిక్కుకొన్న మనిషికి రక్షణ

హైదరాబాద్, సెప్టెంబరు 16:— ...

సంగీత నాటక అకాడమీ

కొత్త కార్యవర్గం ఏర్పాటు

ఢిల్లీ, సెప్టెంబరు 16:— ...

...ని పదవినుంచి ...ంచారా?

---: x :---

...ంచి కాటంగా ప్రెసిడెంట్ ...ల్లింతైనట్లు కొత్త వార్త

---: x :---

...రాయుంధ చర్యకు బ్రిటన్ కినుక

రాజ్యసమితి, కార్యాలయం, న్యూయార్క్, సెప్టెంబర్ 15:— ...ంట్ శ్రీ మోయిసే షోంబీని ఆయన చుట్టూవున్న వర్గాలు అధికారంనుంచి తొలగించినట్లు ఎలిజబెత్ ప్రధాన కార్యాలయానికి చేరినవార్త తెలుపుతున్న ...రీ జనరల్‌కు సన్నిహితులైన వర్గాలవారు నేటి ... ఇదే సమయంలో కాటంగాలో సమితి సేనాని ...ధచర్యను బ్రిటన్ నిరసిస్తున్నదని బ్రిటిష్ విదే...స్ హోం పాశ్చాత్యరాజ్యాల విదేశాంగమంత్రుల ...ర్కొన్నారు.

"అక్కడ సమస్యా పరిష్కారానికి ఆట్టే వ్యవధి అవసరం లేదు. రెండు రోజులలో ఎలిజబెత్ విల్లీలో శాంతి నెలకొనగల"దని శ్రీ ...యా అన్నారు.

భద్రతాసంఘం సమావేశం

కాంగోకు ఒక కార్యభారంపై వెళ్ళిన సమితి ...

జడత్‌విల్లీకి భారతీయ సైనికులు

కాంగోకు అదనపు మలయా సైనికులు

సమితి కోరితే పంపగలమని ప్రధాని శ్రీ తుంకు ప్రకటన

నవంబరులో నెహ్రూచే మెక్సికో సందర్శన

మెక్సికో సిటీ, సెప్టెంబరు 15:— ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకోడానికి ప్రధాని నెహ్రూ వాషింగ్‌టన్‌కు వెళ్లినప్పుడు మెక్సికోను కూడా దర్శిస్తారని దౌత్యవర్గాలవారు నేడు ప్రకటించారు. నవంబరు నెలలో శ్రీ నెహ్రూ అమెరికాకు బయలుదేరనున్నారు.

గురుద్వారాలపైన పోలీసుల దాడి

దర్శనసింగ్ అరెస్టు

భటిండ, సెప్టెంబరు 16:— ఫరీద్‌కోట సబ్ డివిజన్‌లో ఈవాళ ఉదయం జైతు, కోట్‌కపురాలలోని గురుద్వారాల పైన పోలీసులు దాడిచేశారు. దర్శనసింగు, దయాళ్ సింగువరోవాణా అనే ఇద్దరు అకాలీలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరు చాలారోజులనుంచి తప్పించుకు తిరుగుతున్నారని తెలిసింది.

దర్శనసింగు మెట్లులేని డాబాపైన నిద్రిస్తున్నాడు. డాబాపైకి ఎక్కడానికి వాడే నిచ్చెన తీసివేయించి పైన పడుకుని నిద్రపోతున్నాడు. పోలీసులు గురుద్వారాపైన దాడి చేసినప్పుడు దర్శనసింగు పారిపోవడానికి ప్రయత్నించాడు. కాని పోలీసులు వెంటపడి ఆయనను పట్టుకున్నారు.

కపుర్థల

పోలీసులు నిన్న కపుర్థలలో రెండు గురుద్వారాల పైన దాడిచేశారు.

సుల్తాన్‌పూర్ రోడ్డు గురుద్వారలోని సేవాదార్‌ను గంజాయి ఆకు స్వాధీనంలో ఉన్నందుకు పోలీసులు అరెస్టు చేశారు. ఒక ఈటెను స్వాధీనంలో ఉంచుకున్నందుకు గురుద్వార పూజారిని పోలీసులు అరెస్టు చేశారు.

దయాళ్‌పూర్‌లో ఒక సిక్కును అరెస్టు చేశారు.

నెహ్రూకు ఫతేసింగ్ తంతి

మరికొన్ని గురుద్వారాలపై పోలీసుల దాడి

దక్షిణ జపానుకు తుపాను దెబ్బ

జపాను ద్వీపాలను ముట్టుముట్టి విపరీత నష్టాలను కలిగించింది.

ఇప్పటికి ఈ తుపాను దెబ్బకు నలుగురు మరణించారనీ, 11 మంది జాడ తెలియడం లేదనీ, 48 మంది గాయపడ్డారనీ తొలివార్తలు తెల్పుతున్నవి.

క్రుశ్చేవ్‌తో వెంటనే చర్చకు కెన్నెడీ తిరస్కృతి

---: x :---

అయినా, బెర్లిన్ సమస్యపై శాంతియుత పరిష్కారాన్ని అమెరికా కోరుతున్నట్లు తటస్థ రాజ్యాలకు లేఖ

వాషింగ్టన్, సెప్టెంబర్ 16:— **బెర్లిన్ విషమపరిస్థితికి శాంతియుత పరిష్కారాన్ని అమెరికా కోరుతున్నదని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న ప్రకటించారు. అయితే, తాను శ్రీ క్రుశ్చేవ్‌తో త్వరలో సమావేశం కావాలంటూ తటస్థ దేశాలు చేసిన విజ్ఞప్తిని ఆయన త్రోసిపుచ్చారు.**

ఈ నెల ఆరంభంలో బెల్‌గ్రేడులో సమావేశమయిన 25 తటస్థ రాజ్యాలకు ఒక లేఖ వ్రాస్తూ వచ్చేవారం వాషింగ్టనులో అమెరికా విదేశాంగ మంత్రికి సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికోకుమధ్య జరుగనున్నసమావేశాలు న్యాయసమ్మతమయిన ప్రాతిపదికపై సంప్రదింపులు జరుపగలమని రష్యా చేస్తున్న ప్రకటనలకు అగ్నిపరీక్ష కాగలదని కూడా ఆయన అన్నారు.

విదేశాలకు అమెరికా ఆర్థిక సహాయం

కెన్నెడీ కోరినమొత్తానికి సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 15:— ప్రెసిడెంట్ కెన్నెడీ కోరిన 4,196,600,000 డాలర్ల ...

అడెనోవర్‌పై హత్యాప్రయత్నం

బంగీలో బాంబు

అమెరికా పత్రికలపై ప్రెసిడెంట్ కీటా విమర్శ

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

నిద్రపట్టక ప్రశాంతంగా లేరని వైద్యుల ప్రకటన

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం

మరీ క్షీణిస్తున్నదని వైద్యులప్రకటన

... యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి మరీక్షీణించినదని 33 వ రోజున నేడు వైద్యులు ప్రకటించారు.

నిద్రపట్టక, ప్రశాంతంగా లేరనీ, రొమ్ములో నొప్పి అలాగే ఉందనీ, తిమ్మిర్లు, వాంకాలు, వాంతులు వరకు వ్యాపించాయనీ, మత్తుగా ఉన్నారనీ వైద్యులు ప్రకటించారు.

కాంపౌండర్ల పరీక్షాఫలితాలు

HYDERABAD, Sept. 16

Following are the roll numbers of the candidates who have passed the compounders' examination held in August—September, 1961 at the Osmania Medical College, Hyderabad:

1 2 3 5 to 10 12 16 to 21 24 27 28 30 31 32 34 to 44 46 to 57 60 to 68 72 to 88 90 to 102 104 to 116 118 to 121 123 124 125 127 128 130 131 134 to 144 146 to 149.

ఫ్రాక్ష గ్రామంలో శ్రీ విఘ్నేశ్వరస్వామి మందిరంలో 13 నుండి 22 వరకూ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి.

అమెరికాచేకూడా అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభం

---: x :---

భూగర్భంలో ఒక ప్రయోగం జరిగినట్లు ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 15:— **అమెరికా భూగర్భంలో నేడొక అణ్వస్త్రపరీక్ష జరిపినట్లు ప్రెసిడెంట్ కెన్నెడీ అధికారరీత్యా ప్రకటించారు. చాలతక్కువ శక్తి గల ఆటంబాంబునుమాత్రమే ప్రయోగించడం జరిగిందని దీనివల్ల రేడియో ధార్మిక మృత్యుధూళి ఏమాత్రం ఏర్పడదని కెన్నెడీ తన ప్రకటనలో తెలియజేశారు.**

సోవియట్ యూనియన్ వాతావరణంలో పది ఆటంబాంబులను పరీక్షించిన అనంతరం, ... గలదని, దీనివల్ల రేడియో ధార్మిక మృత్యుధూళి ఏర్పడబోదని సెప్టెంబరు 5 వ తేదీన ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రస్తావం చేశారు.

న్యూయార్క్ గవర్నర్ అల్లునికి ఖైదుశిక్ష

జాతివిచక్షణను వ్యతిరేకించినందుకు

జాక్సన్ (మిసిసిపీ), సెప్టెంబరు 16:— ఇక్కడ బస్సులు ఆగే ఒకచోట అమలులో ఉన్న జాతివిచక్షణ నియమాలను ఉల్లంఘించడానికి యత్నించారనే ఆరోపణపైన నాలుగు నెలల ఖైదుశిక్ష, రెండువందల డాలర్ల జరిమానా విధింపబడిన 12 మంది శ్వేతజాతివారు, ముగ్గురు నీగ్రోల బృందంలో న్యూయార్క్ గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ అల్లుడు రెవరెండ్ రాబర్ట్ పియర్సన్ (35) కూడా ఉన్నారు. ఇలా ఖైదుశిక్షకు గురియైన వారందరూ ఎపిస్కోపల్ క్రైస్తవ మతాధికారులు.

అవతలకు వెళ్లవలసిందని పోలీసు అధికారి ఉత్తర్వు చేయగా అలాచేయక శాంతికి భంగం కలిగించారని వీరిపైన ఆరోపించబడింది. తామేమీ నేరం చేయలేదని వీరు వాదించారు.

ఒక ప్రత్యేక మార్కెటింగ్‌శాఖ

ఏర్పాటుచేయాలని సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 16:— రాష్ట్రంలోని మార్కెట్ కమిటీల ప్రతినిధులు, మార్కెటింగ్ ఆఫీసర్ల సమావేశం ...

డాల్లర్ల దొమ్మీ కేసు

మొత్తం 20 ముద్దాయిలలోను 6 గురికి అరెస్టువారంటు జారీ

రెవిన్యూబోర్డు

వచ్చే ఎన్నికలు పూర్తయేవరకు యథాతథంగా వుంచడానికి నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 15:— 1962 లో జనరల్ ఎన్నికలు పూర్తి అయి కొత్త ప్రభుత్వం వచ్చేవరకు రెవిన్యూబోర్డును యథాతథంగా వుంచడానికే కడకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

హైదరాబాద్, సెప్టెంబరు 15:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లు కొచ్చిన్‌లో జరిగే నౌకా ప్రదర్శనలో పాల్గొనేందుకుగాను సెప్టెంబరు 18 న బయలుదేరి వెళ్తారు.

బెర్లిన్ పరిస్థితి: సరిహద్దువద్ద తూర్పుజర్మన్ల మూకఉమ్మడి తరలింపు?

త్వరలో సంభవమని అమెరికా అధికారుల ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 16:— బెర్లిన్, జర్మనీ సోవియట్ మండల సరిహద్దు వెంట జీవిస్తున్న తూర్పు జర్మనీ పౌరులను లక్షలసంఖ్యలో మూకఉమ్మడిగా వేరొకచోటికి తరలించాలని సోవియట్ మద్దతుతో తూర్పు జర్మనీ ప్రభుత్వం యత్నాలు సాగిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వాధికారులు నిన్న ప్రకటించారు.

ఈ విషయాన్ని తెలియజేసిన అధికారులు తమ పేరు వెల్లడించడానికి నిరాకరించారు. ... మూకఉమ్మడి తరలింపుతో పాటు జరుగుతున్నదనికూడా వీరు అన్నారు.

మూకఉమ్మడి తరలింపు రాబోయే కొద్ది రోజులలోను జరుగవచ్చుననీ, అయితే, సరిగా ఏ తేదీన యిది జరుగుతుందో అమెరికా ప్రభుత్వానికి తెలియదనీ, ఆయన అన్నారు.

పశ్చిమ జర్మన్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

యుద్ధ విరమణ చర్యల వైఫల్యం

(1 వ పేజీ తరువాయి)

(1 వ పేజీ తరువాయి)

సమితి సైన్యాల ఉపసంహరణ జరగాలి

ఆ తరువాత యుద్ధవిరమణ చర్యలకు సిద్ధమని షోంబీ ప్రకటన

షోంబీకి రొడీషియా సహాయం

కాటంగా ప్రజలకు అవసరమైన వైద్య, ఆహార సహాయాన్ని రొడీషియా అందజేయగలదని సర్ రాయ్ వెలెన్‌స్కీ నేడు ప్రకటించారు.

కొత్తగూడెంలో ఉక్కు కర్మాగారం

ఏర్పాటుకు నిపుణుల బృందం విముఖత

హైదరాబాద్, సెప్టెంబర్ 16:— **కొత్తగూడెంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పాలనే రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనకు ఆర్థిక పరిశోధన జాతీయమండలి నిపుణుల బృందం సుముఖంగా ఉన్నటుల కనుపించదు.**

ఈ బృందం ఇటీవల రాష్ట్రంలో పర్యటించి సాంకేతిక—ఆర్థిక విషయాలను గూర్చి పరిశోధన జరిపింది.

విశాఖపట్నంలో పోలుకు ఖనిజం టన్నుల ప్రత్యేకరకం ఉక్కు తయారుచేసే కర్మాగారం నెలకొల్పాలని మాత్రమే ఈ బృందం సిఫారసు చేసినటుల తెలిసింది.

గంగానది వరదలు

మహానదికి పొంగు

నర్మదానదికి వరదలు

బ్రసెల్స్‌లోని భారత రాయబారి కార్యాలయంపై రాళ్లవర్షం

... రాయబారి కార్యాలయంపై కొందరు దుండగులు నేడు రాళ్లువిసిరారు. దీనివల్ల కార్యాలయానికి కొంతనష్టం జరిగిందని పోలీసులు ప్రకటించారు.

కాంగో పట్ల ఇండియా వైఖరికి నిరసనగా కొందరు బెల్జియన్ పౌరులు ఈ చర్యకు పూనుకొన్నట్లు బ్రసెల్స్ రేడియో ప్రకటించింది.

ప్రకటించుచున్నాము

అభివృద్ధి పరచిన ఉత్తమ రకం

నార్టన్ సైకిలు

ఇంకా ఈ మార్పులన్నీ అదనపు - ఖర్చు లేకుండానే



మీ స్వాహార్ షాపులోకి వెళ్లి అత్యుత్తమంగా అభివృద్ధి పరచిన నార్టన్ సైకిలును చూడండి - ముమ్మారు పూత పూసిన తళతళలు. త్రొక్కడానికి సులభమై, సైకిలు త్రొక్కే ఆనందం పొందడానికి జీవితకాలం మన్నేటట్లు నిర్మించబడింది.



హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250 వర్లి, బొంబాయి-18.

ఉచిత! ఈ అభివృద్ధిపరచిన ఉత్తమరకం ప్రతి నార్టన్ సైకిలుతో హాకీ మోడలు సైను కవరు ఉచితముగా ఇవ్వబడును.

* హింద్ ఫ్రేములు, ఫోర్కులు గట్టికి అఖిల భారత ప్రఖ్యాతిగాంచినవి. అందువల్ల రిక్షాలలో 80% హింద్ సైకిలు ఫ్రేములు, ఫోర్కులు వాడుతున్నారు. ఎందువల్ల నంటే అవి ధృఢంగా ఉంటాయి. ఇండియన్ స్టాండర్డ్స్ అండ్ రిక్షా ఇంస్టిట్యూట్ కంపెనీ లిమిటెడ్‌వారిచే తయారుచేయబడిన క్రేజింగ్ నోల్డరుతో అవి బ్రేజ్ చేయబడినవి.

సోల్ ఆర్గనైజర్లు

హిందుస్తాన్ డీలర్స్ లిమిటెడ్.

కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు-9.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమయిన క్యాలెండర్లకు, డయిరీలకు కమీషను పద్ధతిమీద ఆర్డర్లు బుక్ చేయుటకు క్యాలెండరు ఏజంట్లు కావలెను.

DIPTI PRINTING, 66, COLLEGE STREET: CALCUTTA 12 (Winners of Certificate of Merit in Offset Picture Printing at All India Competition).

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 255, MADRAS-1

అమ్మకము

నిడదవోలు రైలు స్టేషను ప్రక్కనున్న 1100 చ. గ. స్థలముతో, ఒక గోడౌన్ అమ్మబడును. వివరములకు : రాంపల్లి రామారావు, నిడదవోలు.

EDUCATIONAL

నాడీ జ్యోతిషం

మీ జన్మ టైం, లేక రాశిచక్రము పంపిన భృగువాడీ ప్రకారం పూర్తి ఫలితం వ్రాసి రు. 5 లకు దశాంతర్దశలతో సహా రూ. 10 లకు వ్రాసిపంపెదము. భృగుజ్యోతిషనిలయం., ముత్యాలవారి సత్రం, మెయిన్‌రోడ్., కాకినాడ, తూ. గో.

సవరణ

ఎలమర్రు పంచాయితీ

ది 25—9—61 తేది "సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును" అనుబదులు "4—00 గంటలకు" అని ది. 12—9—61 పత్రికలో ప్రకటించబడెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అమ్మకము

జి. ఇ. సి. క్రాంప్టన్, కిర్లోస్కార్ స్విచ్‌రెలే కెపాసిటర్లు పంపింగు మోటార్లు, స్టార్టర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, పంపింగుసెట్లు, క. డబ్ల్యు. హెచ్. మీటర్లు, మెజరింగు ఇన్‌స్ట్రుమెంట్లు, మరెల్లి ఎగ్జాస్టు ఫానులు వగైరా మావద్ద లభించును.

వివరములకు :

WESTERN COMMERCIAL CO., Dalal Street, Fort, Bombay-1.

రేడియో

సోమవారం, సెప్టెంబర్ 18

శక 1883 భాద్రపద 27

హైద్రాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 ఆందోళనమాల్యాన్ వయొలిన్, 7—30 మల్లిఖార్జున్ మన్సూర్ : ఖయాల్ తోడి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ : రాగ్‌దుర్గ, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 1—00 ఎం. నటేశన్ : గోటువాద్యం, 1—30 విశ్వవిద్యాలయాలకు : ఆంధ్రలో దర్శనీయమైన స్థలాలు, రచన: వీరభద్రరావు, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు., 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమము. (హిందీ), 7—00 తె. వా., 7—15 గీత్, 9—00 ఆం. వా., 9—15 ఉర్దూలో వా., 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ — బి 49.02 మీ.

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలె., 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 11—40 హైదరాబాద్ ఎ వలే, 12—10 గాన లహరి, 2—00 ఎం. నటేశన్ : గోటు వాద్యం, 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రము ...

విజయవాడ 357.1 మీ

మద్రాస్ — ఎ 416.7 మీ

మద్రాస్ — బి 211.3 మీ

"బొగ్గు ఎగుమతికి ఎట్టి అవకాశం లేదు"

—మంత్రి స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 14 :—

భారతదేశం బొగ్గును ఎగుమతిచేయగల అవకాశం ఏ మాత్రం లేదని కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనాల శాఖల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

బొగ్గు ఉత్పత్తిదారుల, వాడకందారుల రెండు రోజులసమావేశంలోని చర్చలలో జోక్యం కలిగించుకొని ఆయన ఈవిధంగా చెప్పారు: "బొగ్గు ఎగుమతి అవుతుందనే అభిప్రాయంగల ప్రతినిధులందరూ ఆ భావాన్ని విడనాడాలని నేను కోరుతున్నాను."

బొగ్గుకు సంబంధించిన సమస్య ఉత్పత్తికి సంబంధించినది కాదని, దానిని రవాణా చేయడం, పంపిణీ చేయటమే ముఖ్యసమస్యలని మంత్రి వివరించారు. బొగ్గు ఉత్పత్తిలో కొరత ఏమీ లేదని, భారతదేశం తనకు కావలసిన బొగ్గును, కోక్‌ను తానే ఉత్పత్తిచేసికొనగలదని ఆయన చెప్పారు.

రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, కేంద్రప్రభుత్వంలో బొగ్గుకు సంబంధించిన శాఖల ప్రతినిధులు, ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు, బొగ్గు ఉత్పత్తిదారుల వాడకందార్ల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో బొగ్గును సమంగా పంపిణీ చేయటానికి గైకొనవలసిన చర్యలను గురించి చర్చించారు.

బొగ్గు రవాణా విషయం ప్రస్తావించి ఇది ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కార్మిక సమస్య అని, అంతేకాని, విషమపరిస్థితికి ఇది చిహ్నం కాదని సర్దార్ స్వరణ్‌సింగ్ అన్నారు. మన ఆర్థిక వ్యవస్థ ఆశావహంగా పురోగమిస్తున్న దనటానికి ఇది ఒక చిహ్నమని ఈ సమస్యను మనకు అందుబాటులోగల సాధనసంపదలతో పరిష్కరించుకొనవీలున్నదని కూడ మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళిక అంతానికి 20 వేల బాక్స్ వ్యాగన్లు తయారు అవుతాయనీ, వీటిలో 5 వేల వ్యాగన్లు కేవలం బొగ్గు రవాణాకే ప్రత్యేకించబడగలవని, ఇవి అదనంగా 4 కోట్ల టన్నుల బొగ్గును చేరవేయగలవని రైల్వే ప్రతినిధి ఒకరు ఈ చర్చలలో వివరించారు.

నాగపూర్ - ఇటార్సీల మధ్య రైళ్ళ రాకపోకలు

కుంభవృష్టివల్ల నిలిపివేత

నాగపూరు, సెప్టెంబర్ 15:—

కుంభవృష్టి ఫలితంగా ఆమ్లా, జౌల్‌ఖేడా స్టేషన్ల మధ్య రైలువంతెన నీట మునిగిన కారణంగా నాగపూర్ — ఇటార్సీల మధ్య రైళ్ల రాకపోకలు యివాళ, రేపు ఆపుచేయ బడినట్లు రైల్వే డివిజన్ అధికార్లు తెలుపుతున్నారు. గ్రాండ్‌ట్రంక్, జనతా రైళ్లు, వార్దా, బద్నేరా, భూసావాల్ ఇటార్సీలమీదుగామళ్లించబడ్డాయి.

వైగంగ వరదలు

జబల్‌పూర్ ప్రాంతంలో తీవ్రనష్టం

జబ్బల్‌పూర్, సెప్టెంబర్ 15:—

మధ్యప్రదేశ్‌లోని బాలఘాట్ జిల్లాలో ఇటీవల వరదల వల్ల 1200 ఇండ్లు, కూలిపోయినవని, 4000 కుటుంబాలు నిరాశ్రయమైనవని జబ్బల్‌పూర్ కమిషనర్ శ్రీ మధురప్రసాద్ దుబే నేడు యిక్కడ పత్రికా విలేఖరులకు తెలిపారు. ఆయన వరదల ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

ప్రపంచ సమస్యలపట్ల ఇండియా వైఖరి

జనరల్ అసెంబ్లీ ప్రతినిధులతో నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:—

జనరల్ అసెంబ్లీ 16 వ సమావేశంలో చర్చకు రానున్న వివిధ ప్రపంచ సమస్యలపై ఇండియా సర్వాంగా అవలంబించే వైఖరిని గురించి, ప్రధాని నెహ్రూ జనరల్ అసెంబ్లీకి వెళ్ళనున్న ప్రతినిధులతో నేడు చర్చించారు.

జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబర్ 19 వ తేదీన ప్రారంభం కానున్నది.

భారతీయ ప్రతినిధివర్గం ఈ వారంలోనే న్యూయార్క్ వెళ్ళనున్నది.

చార్టర్డ్ ఎకౌంటెంట్లు

ఉన్నత ప్రమాణాలు నిలబెట్టాలని శ్రీ కె. సి. రెడ్డి సలహా

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

ఛార్టర్డ్ అకౌంటెంట్లు తమవృత్తిని చక్కని ఆరోగ్యవంతమైన నైతికమార్గాలలో మంచి పునాదిపై నిర్మించుకోవాలని కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడిక్కడ సలహా ఇచ్చారు.

భారతదేశ ఛార్టర్డ్ అకౌంటెంట్ల మండలి వార్షికసమావేశాన్ని ప్రారంభిస్తూ దేశంలో ఇప్పుడు వాణిజ్య పారిశ్రామిక కార్యకలాపాలు అధికం కావటంచేత ఛార్టర్డ్ అకౌంటెంట్లు, వారిమండలి చాలముఖ్యమైన పాత్ర వహించవలసిఉన్నదని ...

నిర్మాణ కార్యక్రమాల పట్ల ప్రెసిడెంట్ ఆసక్తి

పదవీ విరమణ తరువాత తన జీవితాన్ని అందుకు వినియోగించదలచినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:—

రాష్ట్రపతి పదవీ విరమణ అనంతరం డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్మాణ కార్యక్రమాలకు తన ...

యూరప్ సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపట్ల ఆందోళన

కామన్వెల్తు ఆర్థిక వ్యవహారాల సంప్రతింపుల మండలి ప్రకటన

ఆక్రా, సెప్టెంబరు 15:—

కామన్వెల్త్ ఆర్థిక వ్యవహారాల సంప్రతింపుల మండలి సమావేశం ముగిసినట్లు నిన్న ఇక్కడ అధికార ప్రకటన జరిగింది. తుది సమావేశం దాదాపు ఆరుగంటలసేపు జరిగింది.

ప్రపంచ వాణిజ్య, ఉత్పత్తి రంగాలలో ఇటీవలి పరిణామాలను గురించి ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొన్నారని మూడురోజుల సమావేశానంతరం ఈ మండలి నేడు ప్రకటించింది.

ఆరుదేశాల యూరపియన్ సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరే పక్షంలో బ్రిటన్‌కు కామన్వెల్తు దేశాలకుమధ్య సంబంధాలలో "ముఖ్యమైనమార్పు" రావచ్చునని సమావేశకర్తలు హెచ్చరించారు.

ఆరుదేశాల సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరడంపైన దీర్ఘచర్చలు జరిగిన కారణంగా తుది ప్రకటన వెలువడడం నాలుగు గంటలకు పైగా ఆలస్యమయింది.

సమష్టి మార్కెట్‌ను గురించిన ఏడు సూత్రాలు ఈ తుది ప్రకటనలో వున్నాయి. వీటిలో కొన్ని, కెనడా ఆర్థికమంత్రి శ్రీ డి. ఫ్లెమింగ్ ప్రకటనలలోని భాగాలనుకేవలం ఎత్తివ్రాసినట్లు కనుపిస్తున్నది. సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని అతితీవ్రంగా వ్యతిరేకించినవారిలో కెనడా విదేశాంగమంత్రి ఒకరు.

బ్రిటన్‌కు అంతర్జాతీయంగాను, దేశీయంగాను, కొన్ని బాధ్యత లున్నాయనీ, వీటిదృష్ట్యా కామన్వెల్త్ ప్రయోజనాలను తగినంతగా రక్షిస్తూ ఉమ్మడి మార్కెట్‌లో ప్రవేశానికై ఆ దేశం సంప్రతింపులు జరపగలదా అని ఈ ప్రకటన సందేహిస్తున్నది.

యూరప్ సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశించడం జరిగితే, కామన్వెల్తు దేశాల మధ్య సాంప్రదాయరీత్యా వున్న వాణిజ్య సంబంధాలలో మార్పులు రావడం వల్ల ఈ దేశాల మధ్యవున్న ... శించే పక్షంలో ఆ మార్కెట్‌లో ఆఫ్రికా—ఆసియా దేశాలు "అసోసియేట్ రాజ్యాలు" కావచ్చునని హెచ్చరించారు.

కామన్వెల్తు రాజ్యాలతో బ్రిటన్ వ్యాపారపు మూలసూత్రాలకు ఏవిధమైన భంగం రాకుండా వుంటేనే బ్రిటన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరేటట్లయితే, అందుకు తమ అభ్యంతరమేమీ లేదనీ, అయితే గతంలో జరిగిన సంప్రతింపులు ఇటువంటి ఆశకు తావివ్వడం లేదనీ ఆయను అన్నారు.

బడుగుదేశాల అభివృద్ధిని గురించిన సాధారణ చర్చలో శ్రీ మొరార్జీ దేశాయి నేడు పాల్గొంటూ, ఆఫ్రికన్ రాజ్యాలకు ఇండియా సహాయం విశేషంగా జరగడం లేదనీ, స్వీయాభివృద్ధికే నిపుణులు చాలా ఎక్కువమంది కావలసి రావడం ఇందుకు కారణమనీ అన్నట్లు తెలుస్తున్నది.

ఆస్ట్రేలియా కోశాంగమంత్రి శ్రీ హెరాల్డ్ హోల్ట్ మాట్లాడుతూ, ఉమ్మడిమార్కెట్లో చేరడానికై బ్రిటన్ పెట్టుకున్న దరఖాస్తు పర్యవసానంపైన కామన్వెల్త్ దేశాల అభివృద్ధి చాలావరకు ఆధారపడివుంటుందని అన్నట్లు కూడా తెలుస్తున్నది.

మధ్యరకం ఆదాయాల వారికి గృహనిర్మాణం

అప్పులు మంజూరు చేయటంలో కేంద్రప్రభుత్వం కొత్త విధానం

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు

ఎన్నికల ఏర్పాట్లపై చర్చకై 19 న సమావేశం

ఢిల్లీలో శ్రీ యస్. సేన్

జావానుపై విడుదలకు పంజాబ్ హైకోర్టు ఉత్తర్వు

గంగానది నీటిమట్టం తగ్గుదల

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

మొరార్జీ దేశాయ్ ప్రకటన

టెండరు నోటీసు (ఒంగోలు పుస్తకము / జ్యోతిషము / అప్పులు / టెండరు / స్థిరాస్తి అమ్మకం / ప్రకటన / పుస్తకము / టెండరు నోటీసు — ఇతర సంగ్రహ ప్రకటనలు)

బ్యాటరి చార్జర్లు

PHILIPS

దృఢమైనవి, శక్తివంతమైనవి, నమ్మకమైన పోడిమికలవి అనేక రకాలలో దొరకును.

డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి:

యూనివర్సల్ ట్రేడింగ్ & రేడియో హౌ

1240, అబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్: 35568

లేదా మీ సమీపమునగల స్టాకిస్టులకు వ్రాయండి.

1. మోడరన్ ఆటోస్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ.
2. విజయ అండ్ కంపెనీ, మెయిన్‌రోడ్డు, గుంటూరు.
3. నేషనల్ సౌండ్ అండ్ యింజనీరింగు వర్క్సు, మెయిన్‌రోడ్డు, కాకినాడ.
4. వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్‌రోడ్డు, విశాఖపట్టణం.

టెండరు నోటీసు

భట్టిప్రోలు పంచాయితీ

గుంటూరు జిల్లా, భట్టిప్రోలు పంచాయతీలో యీ దిగువ పనులు పూర్తిచేయుటకు పంచాయతీకి యీ దిగువ సామానులు సప్లయి చేయుటకున్నూ, సీలువేయబడిన టెండర్లు ది. 29—9—61 తేదీ సాయంత్రము 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో కార్యనిర్వహణాధికారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసికొనబడును. సదరు టెండర్లు అదే సాయంకాలము 3½ గంటలకు తెరువబడును. డిపాజిట్లు లేని టెండర్లు తీసికొనబడవు. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	పని వివరము.	ఎస్టిమేటు. రూ.	డిపాజిట రూ.
1.	ఆఫీసు బిల్డింగు నిర్మాణము పూర్తిచేయుట	7100/—	355
2.	మెటర్నిటీ సెంటరు వెనుకయున్న స్లాటర్ హౌస్ రోడ్డుకు రబ్బీషు వేయుట.	1600/—	80
3.	గుద్దంటి వారి వీధిని మెటలుతో రిపేరు చేయుట.	770/—	40
4.	మెయిను రోడ్డునుండి యల్. కృష్ణారావుగారి యింటివరకు గల రోడ్డుకు రబ్బీషువేయుట.	480/—	25
5.	మెయిను రోడ్డునుండి మానేపల్లి బసవలింగంగారి యింటివరకు గల రోడ్డుకు రబ్బీషు వేయుట.	400/—	20/-
6.	ఆదినవారి వీధికి రబ్బీషు వేయుట.	300/—	15/-
7.	హరిజనవాడ రోడ్డుకు మార్జిను పెంపు చేయుట.	50/—	5/-

(2)	సప్లయిచేయవలసిన సామానులు.	సప్లయి మొత్తం.	డిపాజిట్లు.
1.	బ్లీచింగు పౌడరు	4 టిన్నులు	రు. 10/-
2.	డయాజీనాన్	6 టిన్నులు	రు. 50/-
3.	ఫినాయిలు	6 టిన్నులు	రు. 10/-
4.	టర్‌పెన్‌టైయిన్	4 పీసులు	రు. 5/—

కావలెను

భట్టిప్రోలు పంచాయితీ ఆఫీసులో జనన మరణ రిజిస్ట్రారు — కం — హెల్తు అసిస్టెంటు ఉద్యోగమునకు ది. 25—9—61 తేదీ మధ్యాహ్నము 2 గంటలవరకు దరఖాస్తులు స్వీకరించబడును. ఉద్యోగము ప్రస్తుతము తాత్కాలికము. స్కేలు రు. 50—2—64—3—8 మరియు మామూలు కరువు భత్యము. జి. ఓ. నెం. 677, లోకల్ ఎడ్మినిస్ట్రేషన్, తేది 2—4—52 లో తెలియజేసిన అర్హతలు గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు దాఖలుచేసికొనవలయును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

(సం.) యస్. నరసింహారావు.

కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

మార్కాపురం పంచాయితీ

ఈ దిగువ కనుపరచిన పనులకు మార్కాపురం పంచాయితీ (కర్నూలు జిల్లా) కార్యనిర్వహణాధికారిగారిచే 30—9—61 తేదీ సాయంత్రము 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదే దినము సాయంత్రము 5 గంటలకు హాజరు అయిన టెండర్‌దార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు.	పని పేరు.	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావతుమొత్తం.
1.	2.	3.	4.
1.	పెద్ద రామస్వామి దేవాలయంనుండి గోను గుంట్ల పేరయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	4550/—	228/—
2.	గుర్రమ్మ సోడా అంగడినుండి అక్కమ్మ బావి వరకు సిమెంటు రోడ్డు వేయుట.	3200/—	160/—
3.	కొండిశెట్టి వెంకటేశ్వర్లు యింటినుండి చెరుకూరి నారాయణ యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	3900/—	195/—
4.	8 వ వార్డులో జువ్విచెట్టు నుండి, కల్లు పిచ్చయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	5300/—	265/-
5.	8 వ వార్డు జువ్విచెట్టు నుండి రామస్వామి దేవాలయము వరకు సిమెంటు రోడ్డు వేయుట.	4100/—	205/-
6.	10 వ వార్డులో గుంటూరు కోటమ్మ యింటినుండి రామాటాకీసు హాలు వరకు సిమెంటు రోడ్డు వేయుట.	10,000/—	500/-
7.	అల్లీ సాహెబ్ యింటినుండి దొడ్డా నాగిరెడ్డి యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	4400/—	220/-
8.	కూరగాయల మార్కెట్టు కట్టుట.	30,000/—	1500/-
9.	బచ్చు సుబ్బరాయుడు ఇంటినుండి నైతపాలెం రోడ్డువరకు సీలుకోటు వేయుట.	1700/—	85/-
10.	దేవాలయంనుండి రథము వరకు సీలుకోటు వేయుట.	1200/—	60/-
11.	రాధాకృష్ణ సినిమాహాలునుండి క్రిష్టియన్ల బావివరకు మెటలు రోడ్డు వేయుట.	1200/—	60/-
12.	3 వ వార్డులో పోలేరమ్మ గుడి చుట్టు మెటలు రోడ్డు వేయుట.	700/—	35/-
13.	పోస్టాఫీసు నుండి కంభం రోడ్డువరకు మెటలు రోడ్డు వేయుట.	710/—	36/-
14.	మాదాల కనకమ్మ యింటినుండి, జటప్రోలు వెంకయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	2000/—	100/-
15.	కసూర్‌ఖాన్ యింటి వద్ద నుండి షేకు మురుర్తుజా ఆలీ యింటి వరకు సిమెంటు రోడ్డు వేయుట.	1300/—	65/-
16.	మూర్తి చలమయ్య యింటివద్ద నుండి బొగ్గరపు శేషయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	1400/—	70/-
17.	రాజాజి వీధి రోడ్డుకు సీలు కోటువేయుట.	2400/—	120/-

(సం.) ఇ. నరిశిరెడ్డి,

కార్యనిర్వాహణాధికారి.

వివిధవ్యాసానుబంధం

ప్రాక్పశ్చిమ నాటకలక్షణాలు: సుఖదుఃఖాంతముల పరిశీలన

సామాన్యముగా ఒక భాషలోని నాటకలక్షణములను నిర్ణయించుటకు ముందు ఏతద్భాషలో ఆయా నాటకము లెట్లు జనించినవో, ఏయే ప్రభావములు ఆనాటకముల క్రమాభివృద్ధికి దోహదము లైనవో తెలిసికొనుట పరిపాటి. కారణము—పుత్రుడు తన స్వరూపస్వభావాదుల కేవిధముగ తల్లిదండ్రులనుండి ఆచారవ్యవహారములను గుణదోషములను గ్రహించునో, అటులనే నాటకముగూడ తన నిరంతరాభివృద్ధికి పరిసరప్రభావములను సమాజలక్షణములను తనలోనికి తీసికొనును. మతము సాధారణముగజేసికొని ఉద్భవిల్లిన ఆయా మత లక్షణములు, రాచకీయ చైతన్యము కారణమున ఉద్భవిల్లిన ఆయా రాచకీయముల స్వరూపము అట్టి నాటకముల సువ్యక్తమగును. 1920—35 మధ్యకాలమున జనించిన రష్యన్ నాటకములలో నాటి కల్లోలస్థితులు, సామ్యవాద లక్షణములే గోచరించినవి. అటులనే మొట్టమొదటి ఆంగ్ల నాటకములు—"మిరకిల్స్ మిస్టరీస్" అను వాటికి క్రైస్తవధర్మప్రచారమే పరమలక్ష్యము.

ఈ విధముగా ప్రపంచమందలి పెక్కుభాషలలోని నాటకములవలెనే సంస్కృతనాటకముగూడా మతము నాధారముగ జేసికొనియే తీవలువూవులై విరియ పండినది. దీని ఉత్పత్తిని గూర్చి భరతముని తన నాట్యశాస్త్రములో ఈ విధముగ చెప్పినాడు. దేవతలందరు ఒకనాడు బ్రహ్మకడ కేగి జనులకు ఆనందప్రదమైనట్టిదియు, రససిద్ధికి హేతుభూతమగునట్టిదియు నగు నొక నూతన వేదమును సృష్టించుమని ప్రార్థించినారట. అంతట నా చతుర్ముఖుడు, నాల్గువేదములయందలి సారమును గ్రహించి ఇతిహాస పురాణముల నాధారముగజేసికొని పంచమవేదమును సృష్టించినాడట.

> మహేంద్రప్రముఖై ర్దేవై
> 　　రుక్తం కిల పితామహః
> క్రీడనీయక మిచ్ఛామో
> 　　దృశ్యం శ్రవ్యంచ యద్భవేత్
> న చ వేద వ్యవహారో౽యం
> 　　సంశ్రావ్యః శూద్ర జాతిషు
> తస్మా త్సృజాపరం వేదం
> 　　పంచమం సార్వవర్ణికం
> నాట్యాఖ్యం పంచమం వేదం
> 　　సేతిహాసం కరో మ్యహమ్
> జగ్రాహ పాఠ్యం ఋగ్వేదాత్
> 　　సామభ్యో గీతమేవచ
> యజుర్వేదా దభినయాన్
> 　　రసా నాథర్వణా దపి.

నాట్యశాస్త్రము: అ.1—11—17.

ఇదే సందర్భమున భరతముని

> "నానాభావోపసంపన్నం
> 　　నానావస్థాంతరాత్మకం
> లోకవృత్తానుకరణం
> 　　నాట్యమేత న్మయాకృతమ్
> ఉత్తమాధమమధ్యానాం
> 　　నరాణాంకర్మసంశ్రయమ్
> హితోపదేశజననం
> 　　ధృతిక్రీడసుఖాదికృత్
> దుఃఖార్తానాం సమర్థానాం
> 　　శోకార్తానాం తపస్వినామ్
> విశ్రాంతిజననం కాలే
> 　　నాట్య మేత న్మయా కృతమ్"

అనికూడ బోధించినారు. తనకు పూర్వమున్న వైదిక వాఙ్మయమందలి గాథ లాధారముగనే దృశ్యకావ్యములు రచింపబడినవనియు, ముఖ్యముగ సురాసురయుద్ధము నాటకముగ రూపొందింపబడినదనియు భరతముని అభిప్రాయము.

ఈ సందర్భముననే మన మొక అభియోగమును గురించికూడ విచారింపవలసియున్నది. భగవద్గీతనుండి మాళవికాగ్నిమిత్రము వరకు అన్నియు గ్రీకు నాగరికతవలననే సౌందర్యమునూ, ఉద్బోధకత్వమును, ప్రాచుర్యమును పెంపొందించుకొన్న వను ఒక ప్రథ కలదు. ఇందులకు ఆ విమర్శకులు చూపించు నిదర్శనములు ఇవి: 1. యవనిక 2. కాలము, చేతనములలో ఏకత్వము 3. గ్రీకు— భారతీయ నాటకములలో నీచపాత్రల సామ్యము 4. ప్రత్యేక నిష్క్రమణములు 5. అపవార్యముగను ప్రకాశముగను సంభాషణము సాగించు పద్ధతి. 6. అయిదు అంకములు మాత్రమే గల నాటకములు. 7 మృచ్ఛకటికము, గ్రీకు సుఖాంతనాటకములలోని కథాకథన పద్ధతి పైన చెప్పిన అభియోగములలో చాలభాగములు పేలవములు. వాదనకు నిలువనట్టివి. యవనిక అనగ గ్రీకువస్త్రమే అయినను, గ్రీకులు తమ నాటకముల యవనికల నుపయోగించి రను విషయము ఇంకను నిర్ధారింపబడలేదు.

విదూషకుడు జన్మదృష్ట్యా బ్రాహ్మణుడు, గ్రీకు నాటకములోని నమ్మకమైన బానిసేంద్ర కన్నా ఇతని పాత్ర విరుద్ధమూ ఉత్తమమూ అయినట్టిది. రాజుకడ ఇతని కుండు చెలిమి, స్వాతంత్ర్యము బానిసేంద్ర కుండుననుట హాస్యాస్పదము. మొదట మొదట ఇతడు తిండిపోతుగనే చిత్రింపబడినను, కాళిదాసు ఇతని కొక ఉన్నతమైనస్థాన మొసగి, యుక్తమైన రూపకల్పన చేసినాడు.

మృచ్ఛకటికమునకునూ, గ్రీకు నాటకములకునూ రూపసామ్యమున్నను గుణసామ్యము లేదు. ఇట్టి వాదనలవలనమున మృచ్ఛకటికమును త్రోసిరాజనుటకు ముందు ఇదే తార్కికబుద్ధితో షేక్స్పియర్ నాటకముల నన్నింటినీ త్రోసిరాజనవలయును. కాని వాటిని కించపరచము. కాదు, అటుల చేయరాదు. కారణము, బాహ్యరూపమును చూచి కాదుకదా! గుణాగుణపరిశీలనము చేయవలసినది. వస్తుతత్వమును గ్రహించుట ముఖ్యము.

అటులనే కాళిదాసు విక్రమోర్వశీయమునకును, షేక్స్పియర్ "టెంపెస్ట్" కును, కీట్స్ వ్రాసిన "సైకి" అను ఖండికకును పోలికలను వెదుకుట అయుక్తముగదా! దీనికి తోడు "సూత్రధారుడు" అను పదము నాధారముచేసికొని బొమ్మలాటలు నాటకలో వున్న వనుటకూడ సాహసమే. కారణము సూత్ర అను పద మిచట న్యాయసూత్రమునకు వర్తించును. ఇంతమాత్రం గాక గ్రీకునాటకములకును, సంస్కృతనాటకములకును గల భేదమునుగూడ మనము గుర్తింపవలయును. బాహ్యదృష్టికి సంస్కృతనాటకములు సుఖాంతములు, గ్రీకునాటకములు విషాదాంతములు పద్యయుతములు. కాని సంస్కృతరూపకములు గద్యపద్యయుతములు. సంస్కృత ప్రాకృతమిళితములు. ప్రతి సంస్కృత నాటకము నాంది లేక ప్రార్థనను కూడి ప్రారంభమగుచున్నది. సర్వజన సంక్షేమమునకై ఆ దేవదేవుని ప్రార్థించుచున్నది. భరతవాక్యముతో సమాప్తిని సూచించుచున్నది. "ప్రస్తావన"

రచన:
శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

యనునది సూత్రధారునకును, అతని భార్యయగు 'నటి'కిని మధ్యన జరుగు సంభాషణము. వారి సంభాషణ ప్రేక్షకమహాశయుల సహకారము నర్థించుచు, వారివారిసంస్కారమున నమ్మకముంచి నాటకరచయితను గూర్చి విపులముగా చర్చించును. ఇన్ని విషయముల పొందుపు కున్న ప్రస్తావన రంగము గ్రీకులకు లేదు. సంస్కృతరంగస్థలమున హత్యలు, యుద్ధములు, భోజన స్నానాదులు మున్నగునవి నిషిద్ధములు. ఆ సంస్కృత నాటకకర్తలు పంచసంధులను పాటించవలెను. వారికి అంకములున్నవి గాని రంగములు లేవు. ఆనాడు ఒక అంకమందు జరిగిన సంఘటనలు, ఆ పాత్రలు "నేటి—ఏకాంకిక"తో పోల్చవచ్చును. అయిన నొక భేదమున్నది. నేటి ఏకాంకికకు, పతాక ఘట్టము, ఏదేని యొక బలీయమైన హృదయదఘ్నమగు సంఘటన నాడు మెట్లు కట్టినటుల ఒక అంకమునుండి రెండవఅంకము లోనికి చిక్కని చిక్కని ఒక గొలుసులాగున సంఘటనలు పేర్చినారు.

ఇట్టిపద్ధతులు ఇంత విపులముగ గ్రీకుల రంగస్థలమున లేవు. భారతీయ నాటకముల కన్పించు యవనిక, అట్టిరూపముననే గ్రీకు నాటకముల గన్పింపదు. భరతమునిగాని, ధనంజయుడుగాని స్థల, కాల, చేతనముల ఏకత్వాన్ని గురించి ఎచటను ప్రస్తావించలేదు. సంస్కృత నాటకరచయితలకు కాలగమనము మీద వ్యగ్రత లేదు. ఉత్తర రామచరితలో ప్రథమ, ద్వితీయ అంకముల మధ్యనున్న కథలో పదు రెండు సంవత్సరముల విరామముగలదు. శకుంతల నాటకమందు అయిదు, ఆరు అంకముల మధ్యన ఆరుసంవత్సరముల విరామము గలదు. శకుంతలా పుత్రుడు పెరిగి పెద్దయగుటకు. అయినపు డిచట "Unity of Time" అను వాదన పేలవమగుచున్నది. ఇక స్థల మన్ననా?— దుష్యంతుని రథము స్వర్గ మర్త్య లోకములకు పయనములు సాగించినది.

* * *

ఇచటనే నాటకరచనమును, ఆ నాటి వారు ఎంతటి మహత్తరపుణ్యకార్యముగ పరిగణించినారో తెలిసికొనవలసియున్నది. దేవాలయనిర్మాణ మెంతటి పుణ్యకార్యమో, నాటకరచన అంతటి పుణ్యకార్యము. దేవాలయ నిర్మాణమువలన తన్నిర్మాత కెట్టి ప్రఖ్యాతి లభించునో, నాటక రచనమూలమున ఆ నాటకరచయిత కట్టి గౌరవ మొనగూడును. కారణమా?—

నాటకరచన మొక మహాయజ్ఞము. అస్థిరుడైన మానవుడు, స్థిరుడైన భగవంతునికి తన కత్యంతము ప్రియమైన దానిని శిల్పమునుగాని, నాటకమునుగాని, సంగీతమునుగాని చిత్రలేఖనమునుగాని; ఏ లలితకళనైనను దేనియందు తనకు ప్రావీణ్య మున్న దానిని సమర్పించుకొనవలసియున్నది.

తత్కారణముగనే సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర కవి పండితులు, 'సాహితి' పత్రిక సంపాదకులు, సహృదయ విమర్శకులు శ్రీ సామవేదం జానకి రామశర్మగారు చెప్పినట్లుగా, మన పూర్వులు ప్రతి జీవన భాండమును, మతమును అమృతమును బోసి నింపినారు. లలితకళలను, భౌతిక తత్త్వమునకు గాక, అభౌతిక తత్త్వమునకు ఆలంబనము చేసినారు. కావుననే సంస్కృత నాటకకర్తలు గూడ ఈ ప్రభావమునకు లోనుగాక తప్ప లేదు. "ప్రబోధ చంద్రోదయము", "సంకల్ప సూర్యోదయము" వంటి వేదాంత నాటకములను రచియింపకుండ నుండలేకపోయినారువారు.

* * *

పతంజలి మహాముని ఈ నాటకములను మూడు తరగతులక్రింద విభజించినారు. మొదటిది నటులే స్వయముగ వేషములు ధరించి ప్రదర్శనము చేయుట. రెండవది చిత్రముల వలన ప్రదర్శనము. మూడవది గాయకులచేత ప్రదర్శనము. నటీనటులు తమతమమొగములను నల్లరంగులతో గాని, ఎర్రరంగులతోగాని అలంకరించుకొనెడివారు. అప్పటికే నాటకములను సంగీతము సమాశ్లేషించినది. మూగప్రదర్శనము అంతరించి వారివారిఆలోచనలు వాచ్యములయినవి. "లలిత విస్తారము"లో బుద్ధభగవానుడే జగత్సిద్ధాంతనాటకాన్ని తిలకిస్తున్నట్లుగా చెప్పబడింది. "వాజసనేయసంహిత" యందు శైలూషి యను పద ముపయోగింపబడినది. అనగా పురుషులకుతోడు స్త్రీలు కూడ వేషధారణ మొనర్చి రంగస్థలమును దీప్తవంతము చేసినా రన్నమాట. కాళిదాస కవిచంద్రులు చెప్పినట్లు, లక్ష్మిపాత్ర ధరించుటకు భరతమునీంద్రులచే ఊర్వశి అనుగ్రహింపబడినది!

* * *

పై విశేషములు పరిశీలించిన సంస్కృతనాటకములు మతప్రసక్తితో కూడిన వనియు, ఆర్యనిర్మితములనియు తెలియనగును. సంస్కృత వాఙ్మయమందలి మొట్టమొదటి నాటకములు "లక్ష్మీ స్వయంవరం", "అమృతమథనము", "బలిబంధము", "కంసవధ" మొదలగునవి; సంస్కృతనాటకము లెంతగా వైదికవాఙ్మయమునకు ఋణపడియున్నవో తెలుపుచున్నవి. కాళిదాసుని "మాళవికాగ్నిమిత్రము" లోని శ్లోకముపైన చేసిన వివరణకు వ్యాఖ్యానమొనర్చుచున్నది.

> దేవానా మిద మామనన్తి మునయః
> 　　కాన్తం క్రతుం చాక్షుషం
> రుద్రే ణేద ముమాకృత వ్యతికరే
> 　　స్వాంగే విభక్తం ద్విధా
> త్రైగుణ్యోద్భవ మత్ర లోకచరితం
> 　　నానారసం దృశ్యతే
> నాట్యం భిన్నరుచే ర్జనస్య బహుధా
> 　　ప్యేకం సమారాధనమ్.

* * *

పాశ్చాత్యవిమర్శకులు నాటకమును జీవితమునకు అద్దమని భావించారు. తత్కారణముగ ఆయా నాటకముల మనకు సహజముగనే 'వాస్తవికత' కన్పించుచున్నది. మొట్టమొదటి సంస్కృత నాటకములుగూడ లోకవృత్తానుకరణము, అను [illegible] కాలము గడచిన కొలది, ఇదివరలో చెప్పినటుల జీవనశాఖలన్నింటియందును మత ప్రభావము విస్తరిల్లుట కారణమున, నాటకముగూడ ఆ ప్రభావమునుండి తప్పించుకొన లేకపోయినది. వాస్తవికతకు విలువపోయి, ఆదర్శము గజ్జకట్టినది. ఇంతియ గాక, భరతమునీంద్రులు వాఙ్మయము హితోపదేశము చేయవలయునని చెప్పుట కారణమున వాస్తవికచిత్రణము తమసరిపచ్చిన నాటకములలో కుందేటికొమ్మయిపోయింది.

భాస నాటక చక్రమును, ఈ జగన్నాటక చక్రమున నొక చక్కని ప్రతిబింబము. వాస్తవికత, పాత్రచిత్రణమున రసోద్దీపనము, అతని లక్షణములు. పాత్రలసంఖ్యకూడ ఇనుమిక్కిలిగా వుండుటచే, సమాజమునందలి అన్ని తరగతుల వారికిని అందు ప్రాతినిధ్యము లభించినది. శూద్రకుని "మృచ్ఛకటికము"న కూడ మనకు గన్పించునదియు చిన్నచిన్నసంభాషణలు, స్వభావమును ఒక్కముక్కలో చురుక్కని మనకు స్ఫురింపజేయుట శూద్రకునియందును భాసుని యందును మొదట మొదట మనకు కన్పించు సామాన్యగుణములు. కాని రససిద్ధాంతము వ్యాప్తత మగుకొలది, పాత్రచిత్రణము, వాస్తవికతను గాక ఆదర్శమున కాలంబనమై నాటకలక్షణము ప్రేమను, శౌర్యమును, త్యాగమును ఉద్బోధించుటమాత్ర మయినది. కథాగమనమునకు, కథనమునకు ద్వితీయ శ్రేణి ప్రాముఖ్యము మాత్రమే లభించినది.

ఏనాడు నాటకము వాస్తవికతకు దూరముగ జరిగినదో ఆనాటినుండి సమాజమునందలి క్రిందితరగతులవారికి గాక, రాజులకు వారివారి పరివారమునకూ మాత్రమే రచనయందు స్థానము లభించినది. ఉదయనుడు మొదలగు పాలకులే కన్పించుట ప్రారంభమైనది. కాని అట్టి మహాయుగము అంతరించువరకు మాత్రము భరతముని సూత్రములను పాటించుచు, నీచపాత్రలు ప్రాకృతముననే సంభాషణము జరిపెడివి. భాస, కాళిదాసులు ఈ నియమములను ననుసరించుచునే భరతసూత్రములకు తమతమ [illegible] నాటకములు భాష్యములా అన్నటుల రచనల సాగించినారు. కాని ఆ తదుపరి వచ్చిన నాటక రచయితలు అంతటి సమర్థులు కాలేపోయిరి. వలన మూర్ఖముగ నియమముల మాత్రమే పాటించి నాటకీయతను లోపింపజేసినారు.

భట్టనారాయణు డాధారముగా గొనరూపకము ననుకరించుటకు అనేకులు శతధా యత్నించినారు. వారు మహాపండితులే కావచ్చునుగాక! మంచి నాటకరచయితలుమాత్రము గారు. కొంతవరకు ఉత్తరరామచరిత్రలో మూడవఅంకమందును, విక్రమోర్వశీయమున నాల్గవ అంకమందునూ, కాళిదాసు భవభూతులు గూడ ఈ ప్రభావమునకు లోనయినారు. ఏమయినను ఇట్టి కథాగమన నిరోధానరముల సమర్థించవలెనన సమర్థించవచ్చును. ఇట్టిలోపములను మొత్తంపై మినహాయించుకొనిన సంస్కృతనాటకముల అతిలోకరామణీయకతకు, ఉత్తమత్వమునకు ఏ పాశ్చాత్యవిమర్శయు అడ్డుగా నిలువనేరదు. ఈ నాటకములలో భరతు లేర్పచిన నవరసముల యందును ఏదో యొకటిమాత్రమే ప్రధానము. అట్టి నవరసములయందును సాధారణముగ శృంగారమే ప్రాధాన్యము వహించినది. ఒక్కొక్కపరి, వీర కరుణ రసములు గూడ ఏ మైనను, ఆనందవర్ధనుడు చూపించినమార్గము ననుసరించుట మూలమున వీర, శృంగార, భయానక రసములవంటివి కలిదిండిగా కలిసిపోవుట తప్పిపోయి, ఒకే యొకరసము ప్రధానమగుట, ఒకదాని కొకటి బలవర్ధక ఔషధములవలె పనిచేయుట, తుట్టతుదకు ఆనంద ముద్బుద్ధమగుట సంభవించుచున్నది. కాని "మాలతీమాధవము"న అయిదవ అంకమున నవరసములను ఒక్కపరి ప్రదర్శించినట్లు కొన్నికొన్ని నూతనప్రయోగములు చేసినవారు చెదురుమదురుగా లేక పోలేదు.

పైన తెల్పిన సంస్కృత నాటక లక్షణము లన్నియు మన కొకముఖ్యవిషయమును జ్ఞప్తికి తెచ్చుచున్నవి. అది సంస్కృతమున విషాదాంత నాటకములు లేవను నొక అపప్రథ. నిజమే! పాశ్చాత్య విషాదాంతనాటకములవంటివి మనకు లేవు. విషాదాంతనాటకములన విషాదముతో అంతమగునవి అని అర్థము చెప్పుకున్న అట్టివి మనకు లేవనుట నిజమే గాని 'విషాదము' అను పాత్రల మనోభావములు ఒకప్రదేశము చేరికి వచ్చి జీవితమునందలి సుఖదుఃఖములు, పరిసరములు బరువులు, అసంతృప్తి, అంతఃకరణమునందు వ్యగ్రమైయున్న శక్తులు—పీడికలు, బయటి ప్రకృతియందలి శక్తులకునూ నిరంతరము సంఘర్షణము అన్న అర్థమునగాని, లేక సంస్కారము పైపునకు ఉత్తమత్వముపైపునకు, దైవత్వమును కభిముఖముగ నడుచుటకు జీవుడు పడు వేదన అని అర్థమగుచో సంస్కృతనాటకకర్తలుగూడ విషాదభరితనాటకముల రచియించినా రనియే చెప్పనవచ్చును. ఆదికవి వాల్మీకి, కాళిదాసు, భాసుడు, బాణుడు, భవభూతి, దిఙ్నాగుడు, వీరందరు విషాదరసభరితనాటకములను రచియించినవారు కాదా? నాగానందము, ఉత్తర రామచరితము, విక్రమోర్వశీయము, శాకుంతలము, స్వప్నవాసవదత్తము ఇవి అన్నియు ఏదో ఒకచోట విషాదాంతస్థితికి వచ్చి సుఖముపైపు మరలినవే. అయినను పాశ్చాత్యనాటకముల కేమాత్రము తీసిపోని "ఊరుభంగము" ఇంకను మనకు మిగిలియే యున్నది కదా!

కాని సంస్కృతమున విషాదాంత నాటకములకై వెదకుట ఒక హాస్యాస్పదమైన, చింత్యమైన విషయము. పాశ్చాత్య విషాదాంతములవంటివి సంస్కృతమున లేకపోవచ్చును. అంతమాత్రమున సంస్కృతమునకు ఏమిలోటు వాటిల్లినది?

భారతీయసంస్కృతికి, భారతీయ జీవన విధానమునకు సంస్కృతనాటకములు ప్రతిబింబకములు. రక్తపాతము, మరణము, కన్నీరు, ఆనంతమైన వేదన ఇవి గాదు జీవనమున వాంఛనీయములు. యుగయుగానుగతమైన మన ధర్మము. ఈ జీవితము బుద్బుదప్రాయమైనట్టిదని, కాల మను జలధిలో మన జీవనప్రవాహ మణువణువనియు తెలియబర్చుచున్నది. మరణము, తిరిగి జననము, తిరిగి మరణము, మరల జననము—ఇంతియే! ఈఅనాది తత్త్వమునకు ఎచటనని వ్రేళ్ళకై వెదకుట? అయినపుడు పండుటాకువంటి, గాలిదివటవంటి, సంద్రకెరటము వంటి ఈ అనిత్యజీవనమును ప్రధానముగ తీసికొని, విషాదాంత మని నిర్ణయించుట కేవలము సాహసము, క్రూరతనము. అంతియగాక, సార్వకాలికసమర్థనము గలిగి యుండునది. ఆనందముగాని, కన్నీరు కాదు. అట్టిచో మనము సుఖాంతములకై ప్రయత్నము సల్పుట దోషముకాదు. అందులకు తలలు వంచుకొనవలసిన పని లేదు.



[నాగార్జున కొండ శిల్పము ననుసరించి]　　—ప్రతి చిత్రము: ఉదయగిరి

బెంగాలీ నవలకు, కథకు నూతనరూపం కల్పించిన

మానిక్ బంద్యోపాధ్యాయ

కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీ ఆవరణలో ఒకనాటి సాయంత్రం బి. యస్. సి. విద్యార్థులు కొందరు కూర్చొని సాహిత్యచర్చ జరిపారు. ఆ సందర్భంలో బెంగాలీ పత్రికలలో వస్తున్న కథలను గురించి ఒక విద్యార్థి తీవ్రంగా విమర్శించాడు. తక్కిన విద్యార్థులు ఆ విద్యార్థితో ఏకీభవించారు.

ఇది కొన్ని సంవత్సరాలనాటి సంఘటన!

"ప్రముఖ బెంగాలీ పత్రికలో మంచి కథలు రావడం లేదని నీ వంటున్నావు. అటువంటి మంచి కథను నీవు వ్రాసి చూపించరాదా?" అని ఒకరు అన్నారు.

"తప్పక వ్రాస్తాను" అని ఆ విద్యార్థి సమాధానం చెప్పాడు.

'మంచికథ అంటే, అసలు కథ అంటూ ఒకటి [illegible] మేమంతా [illegible] అని విద్యార్థులు [illegible]

ఆ [illegible] అతడే [illegible] స్వరూపాన్ని [illegible] మానిక్ బంద్యోపాధ్యాయ.

మానిక్ బంద్యోపాధ్యాయ మిత్రుల కిచ్చిన మాట నిలబెట్టుకొనడానికి మూడు మాసాల వ్యవధిలో 'అతసీమామి' అనే కథను వ్రాసి 'విచిత్రా' పత్రికకు ప్రచురణార్థం పంపించాడు. ఆ కథ అంటులో అచ్చయింది.

'విచిత్రా' కార్యాలయానికి ఆ కథను మెచ్చుకొంటూ కోకొల్లలుగా అభిప్రాయాలు వచ్చాయి. 'విచిత్రా' సంపాదకులు స్వయంగా మానిక్ బంద్యోపాధ్యాయ ఇంటికివచ్చి ఆ కథకు పారితోషికం అందజేసి, తరచు తమకు రచనలు పంపించవలసిందిగా కోరడం జరిగింది.

ఈ సంఘటన మానిక్ బంద్యోపాధ్యాయ రచయితగా మారడానికి దోహదం చేసింది. బి.యస్.సి. చదువుతున్న మానిక్ చదువుకు సలాముబెట్టి సాహిత్యక్షేత్రంలో అడుగు బెట్టారు. తల్లిదండ్రులకు మానిక్ చదువు పంథ్యలు కట్టిపెట్టి రచయితగా మారడం ఇష్టంలేదు.

కాని మానిక్‌బంద్యోపాధ్యాయ తన ధ్యేయాన్ని మార్చుకో లేదు.

23 సంవత్సరాల వయస్సులో, 1933 లో మానిక్ తన మొదటి నవల 'జనని' వ్రాశారు.

ఆయన మొత్తం 50 నవలలు, 18 కథల సంకలనాలు, ఒక నాటకం, మొత్తం 69 పుస్తకాలు రచించారు. ఈయన వ్రాసిన కథలు 192 దాకా వుంటాయి.

ఆయన నవలలో ముఖ్యమైనవి:'దిబారాత్రిర్ కావ్య' 'పద్మానదీర్ మాఝి' 'పుతుల్ నాచేర్ ఇతి కథా' 'శా' 'సరీసృప' 'భేజాల్' 'అహింసా' 'హలూద్ పోడా.'

'దిబారాత్రిర్ కావ్య', 'పుతుల్ నాచేర్ ఇతి కథా' ఈ రెండు నవలలలో రచయిత మనస్తత్వ నిరూపణలో అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శించారు. ఒక్కసారి చదివితే ఆయన పాత్రలు పాఠకులకు స్మృతిపథాలలో శాశ్వతంగా నిలిచిపోతాయి.

'దిబారాత్రిర్ కావ్య' లో ఒక సంకేతంతో కూడిన కల్పనాత్మకమైన కథ చెప్పబడింది. ఇందులోని పాత్రలు మనకు అవాస్తవంగా కన్పిస్తాయి. దీనికి కారణం ఈ పాత్రలు మానవులకు ప్రతిబింబాలుగా వుండవు. మానవుని అంతర్యాలు అంశాలుగా కన్పిస్తాయి. ఇందుకే ఈ నవల 'ప్రొజెక్షన్ ఆఫ్ మూడ్' అన్నారు.

'పుతుల్ నాచేర్ ఇతి కథ' వాస్తవికతకు సన్నిహితంగా వుంటుంది. ఇందులో ఈయన ప్రవేశ పెట్టిన పాత్రలు, సమస్యలు వాతావరణం ఇవి మన మనస్సును ఆకడతాయి. మనహృదయాలను కదిలించి వేస్తాయి.

1936 లో వ్రాసిన ఈ నవల మానిక్ వ్రాసిన నవలలన్నింటా తలమానికం వంటిది. ఇది ఆయనకు ఎంతో ఖ్యాతిని ఆర్జించి పెట్టింది. ఇది ప్రపంచ భాషలన్నిటిలోనికి అనువాదమైంది. తెలుగులో దీనిని శ్రీ మద్దిపట్ల సూరిగారు 'జీవన లీల' అనే పేరుతో అనువదించారు.

మానిక్ బంద్యోపాధ్యాయ వ్రాయడం ప్రారంభించిన రోజులలో రవీంద్రనాథ ఠాకూర్, శరత్ చంద్ర, ప్రమథ చౌదరి ఆదిగాగల మహారచయితలు ఎందరో జీవించి వున్న ఆ సమయంలో మరొక కొత్తరచయిత సాహిత్య రంగంలో ప్రవేశించి రచనలు చేయడం అతి దుస్సాధ్యమైన విషయం. కాని మానిక్‌బంద్యోపాధ్యాయలో అసాధారణ ప్రతిభ వుండటం చేత అనతి కాలంలోనే బెంగాలీ సాహిత్యంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించారు.

మానిక్‌బంద్యోపాధ్యాయ దీన, హీన జనుల జీవితాలను కథా వస్తువుగా తీసుకున్నారు. నిర్భాగ్య జీవుల దైనందిన కష్టాలను ఇతి వృత్తాలుగా స్వీకరించారు. అభాగ్యుల వ్యథల గాథలు చిత్రించి నూతన జీవితానికి మార్గాలు చూపించారు. సామాజిక స్థితిగతులని, సామాన్యుల జీవితం బాధలని ఆయన తన రచనల ద్వారా ప్రబోధించారు.

బెంగాలీ కథానిక రచనలోను, నవలా రచనలోనూ ఒక విసూతనత్వాన్ని ప్రవేశపెట్టిన ఖ్యాతి ఈయనకే దక్కింది. ఈయనతోనే బెంగాలీలలో అభ్యుదయ సాహిత్యసృష్టి ఆరంభమైంది.

హిందీ కథా సాహిత్యంలో శ్రీ యశపాల్‌కున్న ప్రాముఖ్యం బెంగాలీ సాహిత్యంలో మానిక్ బంద్యోపాధ్యాయకున్నది. శ్రీయశపాల్‌వలె ఈయనకూడా మార్క్సుసిద్ధాంతాలప్రభావానికిలోనై 1944లో కమ్యూనిస్టుపార్టీలో సభ్యులుగా చేరారు.

మానిక్‌బంద్యోపాధ్యాయ సంథాల్‌పరగణాలోని "దుమడా" అనే పట్టణంలో 1910 లో జన్మించారు. ఈయన తండ్రిపేరు హరిహరబంద్యోపాధ్యాయ. ఈయన సెటిల్‌మెంట్ విభాగంలో ఉద్యోగిగా పనిచేశారు. ఈయనకు ఆరుగురు కొడుకులు, నలుగురు కుమార్తెలు. మానిక్‌బంద్యోపాధ్యాయ నాలుగవ సంతానం.

తండ్రి ప్రభుత్వోద్యోగి కావడం వలన ఎప్పుడూ ఒక చోటి నుండి మరొక చోటికి బదిలీలు జరుగుతూవుండేవి. ఈకారణంవలన మానిక్ చదువు ఒక క్రమపద్ధతిలో సాగలేదు. బి. యస్. సి. వరకు మానిక్ మేదినీపూర్, మైమనసింగ్, బాంకుడా, కలకత్తా మొదలైన ప్రదేశాలలో చదివారు.

మానిక్ బంద్యోపాధ్యాయ బహు సాత్వికులు. కర్తవ్యనిష్ఠాపరులు. ఈ కారణంగానే ఎంతోమంది బెంగాలీరచయితలకు ఈయన మార్గదర్శకుడైనారు. తాను నమ్మిన విషయాలను అతినిర్భయంగా వ్యక్తం చేయడం ఈయనలోని విశిష్టగుణం.

మానిక్ బంద్యోపాధ్యాయ జీవితమంతా పేదతనంతో సంఘర్షణపడుతూనే వున్నారు. సంపన్న జీవితం గడపడానికి తగిన అవకాశాలు ఎన్నో పర్యాయాలు కల్పించబడ్డాయి. కాని ఆయన సకుతక ఆదర్శాలు అడ్డురావడంవలన ఎటువంటి లోభానికి ఆయన లోనుకాలేదు. ఎన్నో కష్టాలు ఆయన అతిధైర్యంతో ఎదుర్కొన్నారు. ఎంతో [illegible] తన 46 వ ఏట శాశ్వతంగా కన్ను మూశారు. మానిక్ 18 సంవత్సరాలవయస్సు నుంచిరచనలు చేయడం ఆరంభించి 28 సంవత్సరాలపాటు బెంగాలీ కథా సాహిత్యానికి, నవలా సాహిత్యానికి ఎనలేని సేవ చేసి 1956 డిశంబరు 3 వ తేదీన మరణించారు.

ఆయన మరణించినా ఆయన వ్రాసిన 'పుతుల్ నాచేర్ ఇతికథా' 'పద్మానదీర్ మాఝి' వంటి ఉత్కృష్టమైన నవలలు, అసంఖ్యాకమైన కథలు మానిక్ బంద్యోపాధ్యాయను చిరస్మరణీయునిగా వుంచుతాయనడంలో సందేహం లేదు.

—శ్రీ దండమూడి మహీధర్

స్థాపత్య వేదము

—శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు—

> సృష్టి విధానమును, సృష్టి రహస్యమును, సృష్టి తత్వమును, అనంత బ్రహ్మాండ సృష్టికిని, ఆత్మశరీర సృష్టికినిగల సంబంధమును వ్యక్తముచేయు శిల్ప దర్శనము సుదర్శనము. శిల్ప వేదము కల్ప కల్పాంతరస్థాయి.

> "ఋగ్వేదం ధనుర్వేదం
> 　　గాంధర్వం వేదాశ్చ థా
> స్థాపత్యం చాప్యుపవేదం
> 　　క్రమా ద్వ్యాదిభి ర్యజుషి:"
> 　　　　[illegible]

బ్రహ్మదేవుడు తన నాలుగుమోములనుండి పరుసనా ఋగ్యజుస్సామాథర్వములను దానుక్రేమ ములను సృజించి, ఆయుర్వేద, ధనుర్వేద, గాంధర్వవేద, స్థాపత్యవేదములనుగూడ ఆ ఋగ్వాది ముఖములనుండియే సృష్టించినాడని భాగవతపురాణముచెప్పుచున్నది. ఆయుర్వేదమును నాలుగు ఋగాదివేదములు [illegible] "చరణవ్యూహ"మను గ్రంథము చెప్పుచున్నది.

చికిత్సాశాస్త్ర మగు ఆయుర్వేదము ఋగ్వేదమున కుపవేదమనియు, యుద్ధ శాస్త్రమగు ధనుర్వేదము యజుర్వేదమున కుపవేదమనియు, సంగీతశాస్త్ర మగు గాంధర్వవేదము సామవేదమున కుపవేదమనియు, శిల్పశాస్త్ర మగు స్థాపత్యవేదము అథర్వవేదమున కుపవేద మనియు "చరణవ్యూహ" కారుని యభిప్రాయము.

వేదములు మొదలుగాగల భారతీయులశాస్త్రములన్నియు పరమేశ్వరుని సన్నిధినుండి వచ్చినట్లు చెప్పబడుచున్నవి. మనుష్యకర్తృకములైన శాస్త్రములను పరిశీలించినను, అవిగూడ అనాదికాలమున ఏదేవుని నుండియో ఋషులకుపదిష్టములైనట్లు ఉపోద్ఘాతములయందు కాంచుచుందుము. మనదేశమున ఏశాస్త్రకర్తగాని తాను రచించుశాస్త్రముయొక్క కర్తృత్వమును తన కారోపించుకొనడు. ఆ రహస్యములు సనాతనములనియు, వానినే తానునూ తనభాషాబద్ధముల నొనర్చుచున్నాననియు చెప్పికొనుట సహజము. ఇది భారతీయులనముదాయాచారముగానున్నట్లు మన్నది. భారతీయశాస్త్రవాఙ్మయమున కున్న ప్రత్యేకతయు నిదియే.

ఉపవేదము లని చెప్పబడిన యీనాల్గింటికి గాని, తక్కిన శాస్త్రములకుగాని, విద్యలకుగాని, కళలకుగాని వేదమే మూలము. వేదములో బీజప్రాయములుగా నున్న యంశములను శాఖోపశాఖ లగునట్లుగా విస్తరింపజేసి, శాస్త్రములుగను, విద్యలుగను ప్రాచీనులు రూపొందించినారు. శాస్త్రము మనుమాటకం కెను వేదమనుమాట పవిత్రముగను ప్రాచీనముగను భావింపబడుటచేతను, మానవసంతరణమున కెక్కువగా నుపకరించునవగుటచేతను పైశాస్త్రముల నుపవేదములుగా మనవారు లెక్కించి యున్నారనుట సమంజసము. శారీరక మానసిక రోగములను బోగొట్టి ఆరోగ్యమును గాపాడి ఆయుర్వృద్ధిని గలిగించునుగావున వైద్యశాస్త్రమును ఆయుర్వేదమనియు, దుష్టనిగ్రహ శిష్టపరిపాలనములద్వారమున ఆత్మరక్షణ, దేశరక్షణముల కుపయోగించు యుద్ధశాస్త్రమును ధనుర్వేదమనియు, నాదబ్రహ్మోపాసనమువలన నిరతిశయానందమును, పరబ్రహ్మసాయుజ్యమును జేకూర్చు సంగీతశాస్త్రమును గాంధర్వవేదమనియు, ఐహికాముష్మిక జీవనము సాగుటకును, పరమార్థప్రాప్తికిని వలసిన సాధనసామగ్రిని సిద్ధముచేయుట కుపయోగించు శిల్పశాస్త్రమును స్థాపత్యవేదమనియు అనుటలో గొప్పయౌచిత్యమున్నది. ఏ వేదోక్త విషయమునాచరణమునకు రావలెన్నను శిల్పము ముఖ్యము గావున, అన్నివేదములకును స్థాపత్యవేదము ముఖ్యమైనదై యొప్పుచున్నది. ఈ వేదము లుపవేదము లనుటచేత ప్రధానవేదములతో వీనికి కొంత సంబంధముండునని గ్రహించవలసియున్నది. వేదోపవేదముల సంబంధమును నిరూపించు వేదమంత్రముల నిచ్చట నిరూపించి వీని యుపవేదత్వమును సాధించుట విస్తరముగును గావున స్థాపత్యవేదవిషయమునే ప్రకృతము కొంత విచారింతము.

> "స్థపతిః స్థాపనాయార్హః
> 　　వేద విచ్ఛాస్త్రకోవిదః
> స్థాపనాధిపతి ర్యస్మాత్
> 　　తస్మాత్ స్థపతి రుచ్యతే."
> 　　　　—మానసారము.

పలువిధములుగు దేవతామూర్తులను స్థాపించుట కర్తృత్వగల వేదశాస్త్రవేత్త స్థపతి యనబడుచున్నాడు. స్థాపించుట కధిపతియైనందుననే ఆతడు స్థపతి యనబడును. [illegible] స్థపతి యనగా శిల్పి, శిల్పాచార్యుడు. ఆ స్థపతి చేయుకర్మ స్థాపత్యము. అనగా శిల్పము. కాబట్టి స్థాపత్యవేదమనగా శిల్పవేద మని అర్థము. ఈ శిల్పవేదమును అథర్వవేదమున కుపవేదముగా చెప్పియుండుటచేత ఆ రెంటికిని కొంత సంబంధముండుననుటనాధి. ఈ యంశమునే శిల్పోప [illegible]

జ్ఞానవిజ్ఞానములకు రేడ్లు. కావున అట్టి జ్ఞానవిజ్ఞాన [illegible] సమస్తరూపములు [illegible] వేదత్వము. భారతీయ [illegible] పురుషార్థ [illegible] ఈ కర్మభూమియం దుత్తమ [illegible] మనవేదములు [illegible] మనశిల్పవేదమున కట్టి ఐహికాముష్మిక పారమార్థికపురుషార్థప్రాపకత్వము వలసినంత కన్పట్టుచున్నది.

మను బ్రహ్మ మున్నగు శిల్పసూత్రకారులు శిల్పమును ఉత్కృష్టపురుషార్థ ప్రాప్తిసాధనముగా వాకొనియున్నారు. ఋగ్వేద బ్రహ్మణాష్టకముహోమద్రవ్యఋషిపుత్రులగు ఋభువులు మరణధర్మముగలవారయినను, శిల్పమును నొనర్చి దేవానుగ్రహముచే అమరత్వము నందుటయేగాక, అగ్నిష్టోమాదియజ్ఞములందు హవిర్భాగముల నందిరనియు చెప్పబడియున్నది. ఇంకను దేవమూర్తి దేవాలయమును నిర్మించినశిల్పాచార్యుడు స్వర్గమునందును, విష్ణులోకమునందును శాశ్వతస్థితి నందునని అగ్నిపురాణమునందును, తదితర శిల్పవాస్తు గ్రంథములయందును మనము చదువగలము. అంతియేకాక నిఖిల లౌకిక వైదిక యజ్ఞక్రియా నిర్వహణమునకును శిల్పమే మూలభూతమనియు, శిల్పవిజ్ఞానముచేత మానవుడు దుర్లభమగుముఖానందకాంతులనుపొందగలుగునని తనతోటాటు లోకమునుగూడసంతరింపచేయుగలడనియు ఆదిమశిల్ప ఋషులవిజ్ఞానసూత్రముల రహస్యము. ఆ దృష్టినవలంబించియే శిల్పవేద ద్రష్టలు విశ్వావలోకనము చేసినట్లు వారి సూత్ర గ్రంథములు సాక్ష్యమిచ్చుచున్నవి. 'సృష్టిశిల్ప'మనుగ్రంథమున విశ్వసృష్టిరహస్య ముద్ఘాటితమగుచుండ, "మనశ్శిల్పము"లో భావశిల్పము చర్చితమగుచుండ, "సారస్వతశిల్పము"లో వాఙ్మయశిల్పచాతుర్యము వెల్లివిరియుచుండ తక్కిన ధాతులోహపాషాణదారువాదిసంబంధ మగు శిల్పగ్రంథములలో హస్తకౌశలమువెరపు కాయకశిల్పకళావిభూతి ప్రకటమగుచుండ—త్రికరణముల సంశుద్ధికొరకు ఆ త్రికరణములచేత ఉపాసింపదగినది ఐహికాముష్మికసూత్రబద్ధమగు విశ్వశిల్పమగుట లేదా! అహో! శిల్పసృష్టి యెంత విశాలము!! ఎంతగంభీరము!!!

నిఖిలజీవస్వరూపములను సృష్టించు దేవుడు విశ్వకర్మస్వరూపుడగు త్వష్టయని "త్వష్టా రూపాణి సదధాతి" "త్వష్టా రూపాణి పింశతి" మున్నగు వేదవాక్యములు నుడువుచున్నవి. కావున విశ్వసృష్టియంతయుశిల్పమన్నమాటయే. సృష్టిలోని ప్రత్యణు పరమాణువులయందును ఆ విశ్వకర్మసృష్టి శిల్పకళావిభూతి వ్యక్తమగుచునే యున్నది. అట్లే లౌకికశిల్పముగూడ మానవుని రతిశయానందజీవితసంసిద్ధికి తోడ్పడుచున్నది. ఈవిధమున ప్రాణిసృష్టిమొదలుకొని జీవనిర్వహణానరసాధనములను, మానవసంతరణసాధనములను సంపాదించునది శిల్పమే యనదగియగుచున్నది. అతిగహనమైన పరమేశ్వరసృష్టి మాతృభూత మగు ఆదిమ దివ్యశిల్పము మానవనిర్మితమైన తదనుకృతియు, జనజీవితము సాగిపోవుటకై ఊహచే సృష్టించిన వస్తుసామగ్రియు లౌకికశిల్పము. ఈ శిల్పము మానవుని అన్నమయ ప్రాణమయ కోశములను తృప్తిపరచుటలోనే సార్థకముకాక, మనోమయ విజ్ఞానమయానందకోశములను గూడ సంతృప్తిపరచి పంచకోశాతీతమును అతీంద్రియమును నగు పరమార్థమును బొందించుటకును ఉత్తమసాధనమై యొప్పుచున్నది.

ఈ విధమైన శిల్పమునకు వేదత్వ మువ్వాహ మగుట యాశ్చర్య మేమి? కేవల భౌతికశిల్పప్రదమగు శిల్పవేదమును పవేదముగా పరిగణించు యుక్తమేకాని, నిరుపమానాధ్యాత్మికమహిమ ఏనిపింతను స్థాపత్యవేదమును వేదములకెల్ల వేదముగా భావింపవలయును.

[illegible]

పసిబిడ్డల కడుపు నొప్పిని పోగొట్టును.
గ్రైప్ మిక్శ్చర్

[illegible]
బెంగాల్ కెమికల్
కలకత్తా — బొంబాయి — కాన్పూరు
[illegible]
59, [illegible]
[illegible] విజయవాడ—1,
[illegible]

సీరియల్ నవల

ప్రతిధ్వని

హిందీ మూలం:
శ్రీ ఆరిగెపూడి రమేశ్ చౌదరి

తెనుగు:
శ్రీ ఏ. ఏచ్చేశ్వరరావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

ఇద్దరూ టీ తాగుతూ, రెండో 'రేస్' ను గురించి మాటాడుకున్నారు:

''ఈసారి అబ్రహాం నడిగే కాస్తారా? ఎందుకొచ్చిన బెడద, ఏది మంచిదనుకుంటే దానిమీద కాసేదానికి! యేమంటారు?'' అనడిగింది రమ.

''మూన్‌షైన్' మీద పెడదామా అనుంది'

''గుర్రం మంచిదేకాని, నేనీసారికి 'స్మైలింగ్ ట్రిక్' మీద కాస్తాను.''

''ఐతే, నేను రెండింటి మీదా పెడతాను.''

''మీ యిష్టం! నా తరఫున 'స్ప్రింగ్‌సైడ్'కు కూడా కొనండి.''

ముదలియార్ గబగబా టీ త్రాగి, రమాదేవి దగ్గర డబ్బుతీసికొని, టికెట్లు కొనేందుకు వెళ్లిపోయాడు. అప్పటికే ఆలస్యం ఐంది. అందుకని టికెట్లుకొని సరాసరి 'పందెందారి' దగ్గర కెళ్లిపోయారు ఇద్దరూ.

రెండో 'రేస్' ప్రారంభమైంది. 'స్మైలింగ్ ట్రిక్' గెలుస్తుందేమోనన్న ఆశ కలిగింది కాని ముందు, తీరాచూస్తే 'స్ప్రింగ్‌సైడ్' గెలిచింది.

''ఇవ్వాళ నా అదృష్టం బాగున్నట్టులేదు.'' అన్నాడు ముదలియారు. మళ్లీ రెండు వందలు పోయినై, రమాదేవి యివ్వాళనక్కను తొక్కొచ్చింది. ఈ పందెంలో మూడు వందలు లాభం.

''ఇకివ్వాల్టికి ఆడేది లేదు.'' అన్నాడు ముదలియారు.

''ఏం పర్వాలేదు. ఇందులో పోతేనే ఇంకో దాంట్లో వస్తుంది'' అంది రమ.

''తెచ్చిందబ్బంతా ఐపోయింది. అదీగాక తల నొప్పొస్తోంది''

''నా దగ్గరుంది, తీసుకోండీ డబ్బు.'' అంది రమ.

''కాదులే. ఇంటికెళ్లిరావాలి. ఒక పావుగంటలో వొచ్చేస్తాను.'' అంటూ వెళ్లి పోయాడు ముదలియారు.

డబ్బుకోసం వెళ్తున్నాడేమోలే అనుకుంది రమ. తాను తిరిగి, బాల్కనీలో కెళ్ళికూర్చుని సిగరెట్ ముట్టించింది. ఆలోచించేందుకు కేమీ కనుపించక, ముదలియార్‌ను గురించాలోచించడం ప్రారంభించింది.

ముదలియార్ పట్నంలో కల్లా డబ్బూ పేరు ప్రతిష్ఠలూ వున్న వ్యక్తి. ఆస్తి పాస్తులూ భూమీ పుట్రా బాగావున్నై. తాతల్నాటినుంచీ వున్న పాడి గొడ్డులాంటి వ్యాపారంవుంది. ముప్ఫై ముప్ఫైయ్యేళ్లుంటై. పెళ్లి అదీ అయ్యింది. రమాదేవికీ అతనికీ పరిచయమయ్యింది క్రిందటేడే, కొద్దికాలంలో. ఆయన కీవిడంటే యెంత మోజున్నదీ బేరీజు వెయ్యడం కష్టమేకాని ఈవిడ మాత్రం అతన్ని జీడిలా అంటుకుంది. ఈమధ్య వీళ్లిద్దర్ని గురించీ చాలా చాలా పుకార్లు పుట్టాయి. పుకార్లంటే రమాదేవికి ఖాతరెప్పుడూ లేదు......

ఇంతలో, ''హల్లో, శరీన్!'' అంటూ ఒకతనొచ్చి వెనుక కుర్చీలో కూర్చున్నాడు. రమాదేవి ఉలిక్కి పడింది. పాత స్నేహితుడు, జార్జి!

''ఓ, నువ్వా? మై గుడ్‌హెవెన్స్!'' అంది రమ. అని, వూరుకుంది.

''ఇంటి కెళ్లాను. ఇక్కడుంటావనిచెప్పారు''

''ఏ? యేమైనా పనుందా?''

''ఏమీ లేదు. మద్రాసొచ్చానుగదా, చూచి పోదామని. ఇక్కడికొచ్చి నిన్ను చూడకుండా వెళ్ళగలనా!''

''నా వెంటిలా పడొద్దని ఎన్ని సార్లు చెప్పాను?..........''

''అదికాదు శరీన్......నా కిప్పుడు ఇన్స్యూరెన్సిన్‌స్పెక్టర్‌ఉద్యోగం వచ్చింది......నీకు చెబితే సంతోషిస్తావనీ..........''

''నువ్వీ వూర్రాకుండావుంటే, అదే ఒకపెద్ద సంతోషం. .....నా కిప్పుడు పనుంది. అంటూ నోట్‌బుక్ తీసి, పేజీలు తిప్పడం మొదలెట్టింది రమ.

జార్జి ముహం వేళ్లాడేసుకొని కిక్కురు మనకుండా వెళ్లి పోయాడు. పాపం, శరీన్ తననిలా పురుగులా తీసి పారేస్తుందని అతను కలలో కూడ అనుకోలేదు. శరీన్ తనని పెళ్లిచేసుకుంటుందని ఎన్నో కలలు కన్నాడు. శరీన్ తల్లిదండ్రులు కూడ అతని కా భరోసా యిచ్చారు. బెంగుళూరు హైస్కూల్లో చదువు కునేప్పుడు శరీన్ అతనంటే ప్రాణం యిస్తున్నట్టు మాట్లాడేది. తర్వాత శరీన్ మద్రాసొచ్చేశింది. అతను బెంగుళూరులోనే వుద్యోగం వెదుక్కోవలసొచ్చింది. ఎలాగైతేనే, ఇన్స్యూరెన్స్ ఏజెంటు ఉద్యోగం సంపాయించాడు. ఆ జీతం డబ్బుల్లోనే సాధ్యమైనంత మిగిల్చి శరీన్‌కి మద్రాసు పంపుతూండేవాడు. అడపా దడపా బెంగుళూరులో ఉన్న ఆవిడ తల్లిదండ్రులక్కూడా సాయం జేస్తూండేవాడు. పదిహేను, యిరవై యేళ్లనాటి స్నేహం. ఐనా అతని కింకా శరీన్ మీద మోజు తగ్గలేదు. ఆశాపోలేదు. ఏనాటికైనా తనను పెళ్లి చేసుకుంటుందనే అతని ఆశ. అంత పిచ్చి అతనికి శరీన్ అంటే. లేకుంటే తనకు ప్రమోషన్ వచ్చిందని చెప్పేందుకు బెంగుళూరునుంచి మద్రాసెందుకొస్తాడు.

అలాంటి మనిషిని అంత తేలిగ్గా దులిపి పారేశింది రమ.

మూడో 'రేస్' పూర్తయ్యింది. ఇందులో రమకు వందన్నర నష్టం. ఈ నష్టం పూడ్చుకునేందుకని నాలుగో 'రేస్' ఆడింది. అందులో మరి నష్టం వచ్చింది. ఈ సారి తొమ్మిదివందలు పోయినై. ఉన్న కొద్ది పందాలంటే వుత్సాహం నశించింది. ప్రక్కన ముదలియారూ లేదు. వూరికె సిగరెట్టుమీద సిగరెట్టు కాలుస్తూ కూర్చుంది రమ. ఇంతలో ఎవరో ఫొటోగ్రాఫర్ ప్రక్కగా వెళ్తూ, అవిణ్ణిచూచి ఆగి, ఫోటో తీసుకొని, వెళ్లి పోయాడు.

వెళ్లిపోతున్న ఆ ఫొటోగ్రాఫర్‌నిచూస్తుంటే చాలకాలం క్రితం జరిగిన సంఘటన ఒకటి గుర్తు కొచ్చింది రమాదేవికి. అప్పుడూ తాను యిలాగే బాల్కనీలోనే వుంది. ఎవరో స్నేహితుడు ఆహ్వానిస్తే గుర్రప్పందేలు చూద్దామని వచ్చింది. ఒక ఫొటోగ్రాఫర్‌వచ్చి యిలాగే ఫొటో తీశాడు. గుర్రప్పందాలు పూర్తికాగానే వచ్చి, తన ఫొటో కాపీ ఒకటి యిచ్చివెళ్లాడు. మరుసటి వారం మళ్లీ పందేలకెళ్లింది రమ. క్రిందటి పర్యాయం ఫొటోలో తన వెనుక నిలబడున్న వ్యక్తి ఆఫొటోలో కాపీయే యింకొకటి తనచేతికిస్తూ, ''ఈ ఫొటో మీ కందిందా? చాలా అందంగా ఉన్నారు యిందులో'' అని, చిరునవ్వు నవ్వాడు. ఆయనే శ్రీ ఎల్. ఎన్. చౌదరి. ఆవేళ పందేలు పూర్తయ్యేలోగా ఆయనతో కలిసి రెండు మూడుసార్లు కాఫీ త్రాగింది రమ. చివరి కావేళ ఆయనే తనకారులో తీసికెళ్లి ఇంటిదగ్గర దింపాడు ఆవిణ్ణి.

శ్రీ ఎల్. ఎన్. చౌదరి ఆంధ్రుడు. జమీందారు. లక్షలాది ఆస్థి వుంది. అప్పుడాయన మద్రాసులో చదువుకుంటున్నాడు. అదే చదువు. పేరుకు మాత్రం చదువు. చేసేపని మద్రాసులో జల్సాగా తిరగడం. అప్పటికే ఆయనకు ఇరవయ్యారిరవయ్యేడు సంవత్సరాలొచ్చినై; ఐనా బియ్యే పూర్తి కాలేదు.

శరీన్‌తో పరిచయం ఆయింతర్వాత, వున్న ఆ కాస్త చదువుకూ గూడా స్వస్తి చెప్పేశాడు. రమతో స్నేహం క్షణక్షణాభివృద్ధి పొందింది: ఇద్దరూ కలిసి షైరు కెళ్లడం, సినిమాలకెళ్లడం, ఒకనాడు మహాబలిపురంవెళ్తే యింకోనాడు ఎన్నోర్ సముద్రంలో యీదేందుకువెళ్లడం... అలా అరునెలలు గడిచాయి. ఏడో మాసంలో యిద్దరూ రెజిస్టర్‌వివాహం చేసుకున్నారు. చౌదరి గారి తలిదండ్రుల కీ వివాహం యిష్టం లేదు; అంచేత వాళ్లెవరూ రాలేదు. శరీన్ తల్లిదండ్రులుమాత్రం బంధు మిత్రసమేతంగా విచ్చేసి, వధూవరుల్నాశీర్వదించారు.

ఈ ఆలోచనల్లోంచి రమాదేవి తెప్పరిల్లేప్పటికి, ఐదో 'రేస్' కూడా పూర్తికావచ్చింది. సిగరెట్ అవతలపారేసి, ఆరో 'రేస్'కు టికెట్లు కొనేందుకు లేచింది రమ. ''గుర్రప్పందాలంటే వ్యాపారం కాదు. ప్రొద్దుపుచ్చడాని కాడే ఆట. జయాపజయాలు లెక్కజెయ్యకుండా ఆడితేనే వుంది మజా!'' అనేవారు చౌదరిగారు. ఆ మాటలిప్పుడు గుర్తుకొచ్చినై రమాదేవికి. వెళ్ళి టిక్కెట్లు కొన్నది.

ఫర్వాలేదు. ఆరో పందెంలో 'ఎక్స్‌మోంట్' గెలిచింది. రమాదేవికి మూడువందలు లాభం.

అప్పటికి సాయంకాలం ఐదైంది. 'రేస్' ముగిశింది. అంతా యిళ్ళకెళ్ళిపోతున్నారు. క్లబ్బు సభ్యులు మాత్రం క్లబ్బు ఆవరణలో గుమిగూడారు. రమాదేవి భర్త చౌదరి గారీ క్లబ్బులో సభ్యులే. అంచేత రమాదేవికీ ఆ క్లబ్బు నుపయోగించుకునే హక్కుంది.

క్లబ్బువైపు కెళ్తూంటే దారిలో అబ్రహాం కన్పించాడు; ప్రక్కనే సుశీల వుంది. 'వాలివెంట వాలంబువోలె' అనుకుంది రమ.

అబ్రహాం పలకరించాడు: ''హారసాబై పోయింది. నే చెప్పిన గుర్రం మోసం చేసింది. ముదలియారెక్కడికెళ్ళారు? ఎలా వుందీ యివ్వాళ మీ అదృష్టం?'' అంటూ.

''ఫర్వాలేదు, బాగానే వుంది'' అంది రమ.

''కారుందా? మాతో వస్తారా?''

''తర్వాతొస్తాన్లెండి, మీరు వెళ్ళిరండి''

అబ్రహాం బలవంతం చెయ్యలేదు; వెళ్ళి పోయాడు. ముదలియార్ వస్తాడు గదా అనుకుంది రమ. సిగరెట్టుమీద సిగరెట్టుకాలుస్తూ, అరగంటసేపు కూర్చుంది క్లబ్బులో. ఇవ్వాళ గెలిచాంగదా యేదైనా సినిమాకు పోదాం హాయిగా అనుకుంది. ముదలియార్ పత్తాలేడు. సొంతకారా, లేదు. ముదలియార్‌కు కారు పంపమని ఫోన్‌చేద్దామనుకుంది. ఆ ఆలోచనక్కడే అరికట్టి, బయల్దేరి క్లబ్బు బయటికొచ్చింది.

జార్జి ఆవిడకోసం గేటు బయట కాచుకున్నాడు. ''జార్జీ! కాస్తొకటాక్సీ పిల్చిపెడుదూ'' అంది రమ, అతన్ని చూచి.

జార్జి పరుగెత్తుకెళ్ళి టాక్సీ పిలుచుకొచ్చాడు. ఇద్దరూ ఒకే టాక్సీలో యింటికెళ్ళారు. జార్జి తన జీవితం ధన్యమైందనుకున్నాడు.

''ఒచ్చేశారా తమరు?'' అన్నాడు ముదలియారు, మిన్ను విరిగి మీదపడ్డట్టు. మళ్ళీ అంతలోనే తమాయించుకుని చిరునవ్వు నవ్వుతూ ''నేను నీ వుత్తరానికి జవాబు వ్రాద్దామనే అనుకుంటున్నా... చౌదరిగారింకా రాలేదా?'' అంటూ మాటకు మాటకు పొత్తులేకుండా, మనసెక్కడో వున్నట్టు మాట్లాడాడు కాస్సేపు. మనసులో మాట సూటిగా చెప్పలేక, తికమకలు పడ్డం నాగరికత కొక ప్రధానాంగం అయిపోయింది కాని, లేకపోతే, ''పీడ ఒదిలించుకోదానికని నే నిక్కడికొస్తే, యిక్కడా యెదురయ్యావ్!'' అని అనేవాడే ముదలియారు.

రమాదేవి ఇదంతా యేమీ గ్రహించనట్టు, ఉలక్కుండానూ, పలక్కుండానూ కరస్పర్శచేస్తూ నవ్వేశింది. నౌకర్లను చూచి, ''సామాన్లు లోపల పెట్టండి'' అని పెత్తాయించింది. వాళ్ళు ముదలియార్ వంక చూచారు. ముదలియార్ ముఖం దులిక్కిపడి, ''ఆఁ ఆఁ, సామాన్లు లోపలికి పట్టుకురండి ఆ గెస్ట్‌రూమ్‌లో పెట్టండి!'' అనేశాడు అనుకోకుండానే. పాపం, ఆయన్లోవున్న బలహీనతే అదీ. రమాదేవి ముందు నిలబడితే చాలు. తన కిష్టంలేక పోయినా ఆవిడ కావాలనుకున్న పని అనుకోకుండానే చేసేస్తాడు.

''చెప్పకుండానే వచ్చేశారేం మీరు?'' అంటూ ప్రారంభించింది రమాదేవి, ''మీకోసం క్రిందటాదివారం రేస్ క్లబ్బులో ఎంతసేపెదురు చూశాననీ. అబ్రహాంగూడా చాలాసార్లడిగారు ముదలియారేం వయ్యారని? నాకు తెలిస్తేగా చెప్పేందుకు! మీరు లేకపోతే క్లబ్బు బోసుపోయింది అనుకోండి. ఇంటివద్దగ్గర కబురు చేస్తే కాలిక బెళ్ళొస్తారు...''

''ఆ, ఆఁ, నిజమే ముందు కాలిక బెళ్ళి వెళ్ళాను. అక్కణ్ణుంచి యిక్కడికి వచ్చాను'' అన్నాడు ముదలియార్. గున్నమ్మడి కాయల దొంగ భుజాలు తడుముకున్నట్టు, అటూ యిటూ చూచాడు తను చెప్పే అబద్ధాలు నౌకర్లు వినిపోతారేమోనని.

రమాదేవి అవులిస్తే పేవుల్లెక్కించగలదు. ముదలియారు కంగారు నావిడ మొదట పసిగట్టేశింది.

''మీరు బెంగుళూరు వెళ్ళారని కమల చెప్పింది. ఏదో ఆస్తి పాస్తులపనిమీద వెళ్ళారంది'' ముదలియార్‌కు చెమటలు పట్టాయి:

''ఎవరూ?'' అనడిగాడు.

''కమల''

''కమలంటే?..... చాలామందున్నారే....''

''అదే, నుంగంబాకంలో వుండదూ, ఆవిడ. ఆవిడుండే యిల్లూ మీదేననుకుంటాను''.

''ఓహో, ఔన్లే. అద్దెకుంటున్నావిడా?''

''ఎందుకు నాయనా, యింకా నా దగ్గర దాస్తావు!'' అంటూ నవ్వుట్టు అతని చేతిమీద చెయ్యాన్ని వగలబడి నవ్వింది రమ. నవ్వుతూనే, ''నిన్న తిరుచెట్టియార్ దగ్గర కన్పించింది కమల.'' అంది మళ్ళీ.

''అక్కడికెందుకెళ్ళింది?''

''ఐతే ఫర్వాలేదు. ఇప్పుడా కమలెవరో తెలిసిందన్నమాట, ఫర్వాలేదు...ఐనా తెలియడానికేవుందిలే. ఎవరో అద్దెకుంటున్నావిడ అయ్యుంటుంది, కాదూ?'' అంటూ చిలిపిగా చూచి మళ్ళీ నవ్వింది.

ముదలియారు యేమీ అనలేక మోహం ముడుచుక్కూర్చున్నాడు.

''మీరావిడ పేరయేవో ఆస్తి పాస్తులుకూడా కొన్నారని విన్నాను యిక్కడ? ఐనా మీరేం కొంటారులెండి; మీదగ్గర అప్పివ్వడానికే డబ్బుల్లేనాయె!'' అంది రమ మళ్ళీ. ఈ సారి ఎత్తిపొడుపు ముదలియారుకు సూటిగానే తగిలింది.

''ఆవేళ డబ్బు పంపలేదని అపార్థం చేసుకున్నట్టున్నావు. నువ్వు నిజంచెబితే నమ్మవుగాని, నిజంగానే ఆవేళ యిల్లంతా గాలించినా రెండొందలు దొరకలేదు.''

''ఎలా దొరుకుతాయి లెండి; ఖజానా చుట్టూ తాచుపాములు కాపలా కాస్తూంటే?!''

ఇంతలో ఒక నౌకరు సోపూ, తువ్వాలూ తీసుకుని ఆ దారినే పోతూ, ఒక చేతిలో పారేశి నట్లు నువాసం వేసింది ముదలియారుకి. వెంటనే, ''ఇదేమిటి, మీరిక్కడే నిలబడ్డారు? రండి లోపలికి!'' అంటూ రమాదేవిని లోపలి కాహ్వానించాడు.

''అమ్మ పుట్టిల్లు మేనమామ దగ్గరా అని'' మనరహస్యాలు నౌకర్లకు తెలియకుండావుంటాయా అంటూ లోపలికడుగు పెట్టింది రమ.

ఆదేమీ వినవట్టు ''రా,..రా, కూర్చో.....'' అంటూ బలవంతం చేశాడు ముదలియారు.

''ముందు స్నానం పూజ అదీ పూర్తి చేసుకుని...'' అంటూ అభ్యంతరం పెట్టింది రమ.

''స్నానానిదేముంది; ఎప్పుడైనా చెయ్యొచ్చు. కూర్చో; చాలా రోజులక్కలుసుకున్నాం''.

''బట్టలు మాసిపోయినై. ఒళ్ళంతా చికాగ్గా వుంది...''

''ఎరగని దానవు కాదుగా? మనకు కొత్తేమిటి!''

''ఔన్లెండి'' రోజూ కొత్తముహాలు కావాలనుకునే వాళ్ళకి కొత్తముహాలు పాతబడి పోవటం యెంతసేపు లెండి.......''

ముదలియారు ''రా, కూర్చో'' అంటూ మాటకొక అడుగు ముందుకేస్తూనే వున్నాడు, మాటకు మాట అంటిస్తూ రమ వెనక్కు తప్పుకుంటూనావుంది. ఇందులో ఎవరూ ఒకరికొకరు తీసిపోయే వారు కారు. దూరం పెరిగినప్పుడే కోరికలు కరుకు బారుతాయి. ముదలియారూ పాలు తాగే పసిపిల్ల వాడుకాదు. ఐనా రమాదేవి ముందు, అతని ఆటలు కట్టు.

''ఎత్తిపొడుపుల్లో ఆరితేరి పోయావు! ఉఁ!'' అంటూ నిలబడి, చేతులు నలుపుకున్నాడు.

''ఇందులో ఎత్తిపొడుపు లేవున్నై?..... నిజమే'' అంది రమ.

''ఖాన్లే అనుభవిస్తున్నావు కాదూ!''

''అదిగో, అదీ ఎత్తిపొడుపంటే. ఎక్కడ నేర్చుకున్నా రబ్బా!''

''ఇంకెక్కడ?.... నీవు నేర్పినవిద్యయే నీరజాక్షి!...'' అంటూ రాగంతీసి, ఆనందంగా నవ్వేశాడు ముదలియారు.

''ఓహో, నేర్చుకోవడం మొదలెట్టారా? ఐతే, యింకా యెంతమంది దగ్గర నేర్చుకోవాలో; అందులో కొత్తవంటే మోజు గూడావుట్టిందా!'' అంటూచేతినంచీ తీసుకు బయల్దేరింది రమ.

ముదలియారుకేమీ అర్థమైనట్టు లేదు.

''సరేగాని, కూర్చుని, ఆ కమల్నెప్పుడు కలుసుకున్నావో చెబుదూ కాస్త....'' అంటూ బతిమాలాడు.

''చెప్పానుగా .... నిన్న''.

''ఆ చెట్టియారోద్దగ్గర కెందుకెళ్ళినట్టు''?

''ఏమో! నాకేంతెలుసు? మీకనుమ్నేఅడుక్కోండి''

''కమల్నింతకుపూర్వం యెరుగుదువా నువ్వు?''

''స్నానం చేశవస్తానాగండి.......''

''ఎందుకంత తొందర?''

''మీకెందుకో యింత తొందర!''

''ఎందుకా ఆ స్నానాల గదిలోకి వెళ్తే, నే నిక్కడ ఎంతసేపు పడిగాపులు పడాలోనని!....'' అని నవ్వాడు ముదలియారు, ''అందులో మీ ఆడవాళ్ళు స్నానానికని వెళ్తారు, గంటల తరబడి ఆ నీళ్ళలోనే నానుతూ కూర్చుంటారు....''

''మహా గొప్పమాట సెలవిచ్చారు.... నవ్వుతారా? నవ్వుతాను!'' అంటూ నవ్వబోయింది రమ.

''ఏతే నే చెప్పేది అబద్ధమంటావా?'' అని బుంగమూతి పెట్టాడు ముదలియారు.

''అబద్ధమన్నానా నేను? లేదే!.... ఇంకాస్సేపుంటే స్త్రీలలో ప్రముఖంగా చెప్పుకునే చెణుకులు, ఒట్టిపోయి!'' అన్నా అనగ చెణుకులు మీరు. కాదంటానికి నేనెవర్తిని?'' అంటూ తమాయించి బుంగమూతి పెట్టింది రమ.

ముదలియారు గుర్రందిగాడు ''పోనీ పట్టుపట్టింది నీకు? ఈ మాత్రానికేనా? నేనేదో పోస్తునికంటే...అంతన్నట్టు కమలని మున్నెప్పుడు యెరుగుదువు అన్నదానికి సమాధానమే చెప్పలేదు.'' అంటూ మామూలు సంభాషణలోకి దిగాడు.

''కాస్తాగండి ఏలి. నేనుమాత్రం విశ్రాంతి తీసుకోవద్దూ? రాత్రిల్లెల్లవాళ్లా రైలుప్రయాణం. పీల్చి పుస్పిల్లాసులు తినేసిందగ్గర్నుంచీ యీ రైలు ప్రయాణాలతో ప్రాణాలు పోతున్నై''.

''ఔనౌను. నిజమే....నేనూ కాస్త బయటికెళ్ళిరావాలి...''

''ఎందుకూ, ఇంటి స్త్రలాపీ యేమైనా బేరం చెయ్యాలా?''

''అఁ?... ఉఁ .... అబ్బే.. అదేం కాదు....''

''ఎందుకొచ్చిన నట్లా అవి? పాపం, ఆ కమల మీ మీద పంచ ప్రాణాలూ పెట్టుక్కూర్చుంటే......!''

''వూఁ?''

''వూఁ! నిజంగానే, నమ్మకు ముంది. మీరుతప్ప పాపం! ఆయమ్మాయికి మాత్రం యింకెవరున్నారు, చెప్పండి!''

''లేదే! ... నాకూ ఆవిడకూ మాత్రం అంత బాంధవ్యం యెక్కడుంది? కొద్దిగా ముహ మెరుక; అంతే!''

''అంతేనా? ఓహో, అందుకనే గావన్ను, ఆవిడకి యిల్లూ వాకిలీ కొనడానికి బయల్దేరారు! ఎందుకొచ్చిన అబద్ధాలండీ? నా దగ్గరైనా ఒప్పేసుకోండి నిజం.''

''యేమిటీ? అలా అని చెప్పిందా కమల?''

''ఏసరు చెప్పితేనే? నాకు తెలిసింది...''

''నీకేనా? క్లబ్బులో వాళ్లకెక్కడునా?''

''యేమో! అది నాకేంతెల్సు? ... అప్పట్నించి మీరు బయటికెళ్తేవన్నారుగా; వెళ్లిరండి. ఈలోపలనేనూ స్నానపూజాదీ ముగించుకొంటాను.' అంటూ లేవబోయింది రమ.

''అది సరేగాని, చెట్టియార్ దగ్గరికి నువ్వు కమలా కలిసే వెళ్లారా?''

''కలిసే వెళ్లాం. యేం?''

ముదలియారు కాస్త తల్లబడ్డాడు: ''అదివారు. అరని దగ్గరికి మీరెందు కెళ్లారా అని? వాడు దొంగనాన్న పస్తాడుగాని, బస్మీడిగాడు వేసేరకం కాదే అని.''

''అయనే నువ్వునావేమీటిటి; డబ్బున్న వాళ్లంతా అంతేగద!'' అంది రమ. మళ్లీ తన మీదికే బాణం యెక్కుపెడుతుందని అర్థమైంది ముదలియారుకి. ''సరే నువ్వెలాగూ యిప్పుడు నాకు సమాధానం చెప్పవుగాని నే వెళ్లి వస్తా.'' అంటూ బయల్దేరాడు.

''బేరం చెయ్యడానికేనే గదూ వెళ్తోంది?''

''అబ్బే ...''

''ఏతే... యింకొక కమలున్న దేపేటి యిక్కడ కొంపదీసి?''

''నా మీద కోపం వచ్చినట్టుందే నీకు?''

''నాకా? మీ మీదా? కోపమా? కోపం పోస్తే, ఎక్కడున్నారోనని వెంటబడి వెదుక్కుంటూ ఎందుకొస్తాను?''

''ఐతే యిక్కడే వుంటావుగా?''

''ఎందుకుండనూ నాకూ యింత యిల్లూ వాకిలీ ఏర్పాటు చేస్తే! అప్పుడిక మిమ్మల్ని డబ్బు అప్పివ్వమని అడగనులెండి!'' అని వేళాకోళంగా నవ్వింది రమ.

''ఇకివ్వాళ నువ్వీ ఎత్తిపొడుపులు మానేట్టు లేవుగాని, నేనట్లా వెళ్లొస్తాను, యీ లోపుగా నువ్వు స్నానం అదీ పూర్తిచేసుకో.'' అని చెప్పి, కారెక్కి వెళ్లిపోయాడు ముదలియారు. రమాదేవి స్నానాలగదిలోకి వెళ్లిపోయింది. (సశేషం)

తీరిక వేళల్లో...

ఏ. మాణిక్యాంబ

భోజనం చెయ్యగానే కాస్తసేపైనా నడుం వాల్చకుండా ఏమిటిదిని! పనిచేస్తున్నావు? మీకుమల్లే రెస్టు తీసుకుంటే ఇంట్లో పనిపాటలు ఎవరు చేస్తారు? పనిమనిషిని పెట్టుకుందామా అని అడిగితే ''మనం పనిమనుష్యులమేగా'' అంటారు మీ అన్నగారు. నేను గట్టిగా అంటే వరేనంటారు కాని నాకే ఇష్టంలేదు. పరిస్థితులు సవ్యంగా లేనప్పుడు పని మనుష్యులకు కూడా ఎక్కడినుంచి తెచ్చి ఇవ్వగలము? ఏమంటావు?

అట్లాగా పాపం! ప్రతిపని స్వంతంగా చేసుకో దలచుకున్నారన్నమాట. మంచి పద్దతే. సరేగాని వదినా! ఈసాదావుడి అంతా ఏమిటో సెలవిస్తావా? ఫలహారం ఏమైనా తయారుచేస్తున్నావా?

''చేయటమూ లేక కమలచేత చేయించటమా'' అని ఆలోచిస్తున్నా.

మా రమ లేదు కాదుగదా? ఇదుగో! వదినా! ఈపూట పెద్చుల ఫలహారం నీవంతే.

పోనీ నువ్వు తినలేకపోతే గోడవతల పారేద్దాం. ఖంగారుపడకు.

అదేమిటండోయి అమూల్య వస్తువుల అవతల పారేస్తానంటారు. శరీరానికి ఎంతో మంచిదని కూడా అన్నారు పోనీ మీరు ఫలహారం చేయకూడదు? ఈ పూట కాఫీ ఆదా అవుతుంది.

తప్పకుండాను. కాని కమలా! ఈవనాటు నారింజకాయలు తేలేదు. అంత ఉలుకుతావేం? అదుగో ఆ సంచీ ఇట్లా తీసుకురా. ఈ పూట వాటిపని చూద్దాం.

జామకాయలా! కలకత్తా జామకాదు. నాటురకమే. క్రిందటి మాటు నేను కొన్నాను చూశావా ఎంత పెద్దవో. అచ్చంగా కలకత్తా జామపళ్ళు. వీటితో ఈపూట ఏంచేద్దాం?

నీచేతిమీదుగానే చేయిస్తానుగా. తొందర పడతావేం.

వదినా! దోరగా పండిన కాయలు కొన్నావు పూర్తిగా పండినవి పనికిరావా?

జామపళ్ళు పూర్తిగా పండితే మెత్తబడి అదొకరకమైన వాసన వస్తుంది. అవిధంగా వున్న పళ్ళు మన పనికి ఉపయోగించవు. మన పనికేమిటి వాటిని తినటానికి అందరూ ఇష్టపడరు. ప్రతివారూ దోరగా పండిన పండ్లే కావాలంటారు.

ఈ పండ్లను ఏంచెయ్యాలి? ముందుగా వీటిని కడిగి తీసుకొనిరా. తర్వాత ఈ కత్తితో ముక్కలుగా కోసి ఈ గిన్నెలో వుంచు.

పెద్దముక్కలుగా కొయ్యనా? మరే పెద్దవిగానూకాక చిన్నవిగానూ కాకుండా ఒకమాదిరిగా వుండాలి. కొయ్యటం అయిందా? వాటిని రోట్లో వేసి మెత్తగా నలగగొట్టు.

వదినా! జామపళ్ళు కూడా పచ్చడికి పనికి వస్తాయా! ''ఈ జామపళ్ళతో పచ్చడిచెయ్యి'' అని ఒకటే ఆర్డరు దయచేయిస్తే సరిపోయేదిగా! ఈపాటికి పచ్చడి చేయటం తినటం గూడా అయిపోయేది. నీ మనస్సులో వున్న ఉద్దేశ్యాన్ని ఒక్కమాటుగా చెప్పవు. కాస్త కాస్తగా బైటపెడుతూ వుంటావు.

నీ కెప్పుడూ పచ్చళ్ళు, పప్పులూను. ముక్కలు రోట్లో వుంచి నలగ్గొట్టమంటే అర్థం పచ్చడి చెయ్యమనా?

ఒకమాదిరిగా మెత్తగా నూరాను. చాలునా లేక ఇంక మెత్తగా నూరాలా?

చాలు. దీనిని తూచి ఈస్సేలుగిన్నెలో వేసి ఈ గుజ్జు తూకానికి $1\frac{1}{2}$ రెట్లు మంచినీళ్ళు పోసి కుంపటిమీద వుంచు. ఒక్కవిషయం జ్ఞాపకం వుంచుకో. ఇది వుడికించేటప్పుడు కుంపట్లోగాని, పొయ్యిలోగాని మంట బాగా వుండాలి. కుంపటి బాగా విసురు.

ఈమాదిరిగా ఎంతసేపు విసరాలి?

ఒకఅరగంటసేపు ఈగుజ్జు నీటితో ఉడకాలి. ఆ తర్వాత గిన్నెను కుంపటిమీదనుండి దింపి కొంచెం చల్లారనిచ్చి తర్వాత ఒక ముతగ గుడ్డలో ఈ ఉడికిన గుజ్జును కొద్దికొద్దిగా వుంచి రసం పూర్తిగా పిండాలి.

ఇంతకీ మనకు కావలసినది రసమా లేక తర్వాత మిగిలిన పిప్పా? రసం గిన్నెలోకి పిండాలో లేక క్రిందనేలమీద పిండాలో సెలవివ్వకపోతేను అడిగాను. ప్రతిది వివరంగా తెలుసుకోవాలికదూ? అసలే ధర్మ సందేహాలు ఎక్కువనాకు.

సందేహం కలిగినపుడు తప్పకుండా అడిగి తెలుసుకోవలసిందే. ఎప్పుడో అడగవచ్చులే అని ఆపకూడదు. మరిచి పోతాం. ఇదుగో ఈ గిన్నెను బాగా శుభ్రంగా కడిగి దానిలోకి రసం పిండు.

నువ్వుచెప్పేది వింటూనే పని చేస్తున్నా. తరవాత ఏంచెయ్యాలో చెపుతూవుండు ఆగకు.

ఈ కాఫీ కప్పుతో మొత్తంరసం ఎంతవుందో కొలవాలి. గుజ్జును వుడికించిన గిన్నెను కడిగి తీసుకొచ్చి రసం దానిలో పొయ్యి.

రసం కొలవటం దేనికి వదినా? రసంలో పంచదారకూడాకలిపి కాచాలి. పంచదార ఎంతవెయ్యాలో తెల్సుకోవాలిగదూ. అందుకోసం రసం కొలిచి ఆకొలత ననుసరించి పంచదార కొలిచి పొయ్యాలి.

ఎంతరసానికి ఎంత పంచదార పొయ్యాలి.

రసం కొలిచావా? ఎన్నికప్పులైంది.

నాల్గు కప్పులు రసం వచ్చింది. పంచదార ఎంత కావాలి?

మూడుకప్పుల పంచదార కొలిచి పొయ్యి. ప్రతికప్పు రసానికి మూడు పావుకప్పులు అంటే ముప్పాతిక కప్పు పంచదార కావాలి.

కప్పుతో కొలిచేటప్పుడు కప్పునిండా కొల్చి పొయ్యాలా?

కాదు అంచులదాకా చాలు అంటే నిండాపోసి ఒకగరిట కాడతో అంచులమీదుగా గీస్తే అంచుతో సమంగా వస్తుంది.

అంటే ''తలగేసి'' పొయ్యటమన్నమాట. ఆ విధంగా చెప్పరాదూ బాగా అర్థమవుతుంది. పంచదార పోశాను. ఈరసం చెరికాస్త పంచుకుని తాగేస్తే వేరే కాఫీ కాచుకోనక్కర్లా.

ఆ పనేచేద్దాం. పోయిందేముంది. ఇవుడేరసం తాగినా తయారైన పదార్థం తిన్నా ఒకటేకదూ! ఈరసంగిన్నెను కుంపటిమీదవుంచు. కుంపట్లో బొగ్గులు తక్కువగా వున్నాయి. కుంపటినిండా కొత్తబొగ్గులు వేసి బాగామంట వచ్చేటట్టుగా విసురు. మంట బాగా లేకపోతే మడ్డి సరిగా పైకి తేలదు.

ఇట్లా ఎంతసేపు కాచాలి? కాగిన రసంలో థెర్మామీటరు వుంచి చూస్తే 105 డిగ్రీలు సెంటిగ్రేడు వచ్చేవరకు కాచాలి.

ఇదేమిటివదినా! దీనిమీద తెట్టెతేలుతోంది. మంటబాగా మండిన కొద్ది లోపలవున్న మడ్డి అంతా తెట్టెరూపంలో పైకితేలుతుంది. అందుకోసమే మంట బాగా వుండాలన్నాను. గరిటతో పాకంరాకుండా ఆతెట్టెను జాగ్రత్తగా తీసి పారెయ్యి.

థర్మామీటరు లేకపోతే పాకం వచ్చింది లేనిదీ ఎట్లా తెలుస్తుంది?

మా రమలేదు. చేసినరోజునచెప్పాను. జ్ఞాపకం వుందా?. ఆ విధంగా ఒక ప్లేటులో నీళ్ళుపోసి కాగుతూవున్న పాకాన్ని కొద్దిగా తీసి ప్లేటులో వేస్తే పాకం వచ్చివుంటే వెంటనే గట్టిపడుతుంది. పాకం రాకపోతే నీళ్ళలో కలిసిపోతుంది. ఆ విధంగా పాకం రాగానే దింపి స్టెరిలైజ్ చేసి సీసాల్లో పోసివుంచాలి. సీసాలమూతలు వెడల్పుగా వుండాలి. లేకపోతే అవసరమొచ్చినప్పుడు చెంచాతో తీసుకునేటందుకు వీలుగా వుంటుంది.

పూర్తి అయినట్లేనా? ఇంతకీ పేరేమిటో చెప్పవేం? హల్వాలాగుంది.

ఇంగ్లీషులో దీనిని ''జెల్లీ'' అంటారు. తెలుగులో ''హల్వా'' అంటారు. రొట్టెలతో కలిపి తినటానికి రుచిగా వుంటుంది. వేడిచల్లారి నట్లుగా వుంది. ఈ పేరాఫిన్ మైనం కరిగించి తిరిగి వేడి చల్లారి కొద్దిగా గట్టి పడినతర్వాత ఈ సీసాడున్న జెల్లీమీద పొయ్యి. మైనం గట్టిపడి గాలికి లోపలవున్న పదార్థం చెడిపోకుండా నిల్వ వుంచుతుంది.

ప్రిజర్వేటివు ఏమైనా కలపనక్కర్లేదా?

కొద్దిరోజులలోగా వాడు కుంటే అక్కర లేదు. చాలా కాలం నిలవ వుంచదలచుకుంటే పాకం దింపకముందు కొద్దిగా టార్టారిక్ ఆసిడ్‌గాని పొటాసియం మెటాబై సల్ఫేట్‌గాని వేసికలిపి దింపి సీసాల్లో పొయ్యాలి. గిన్నెను కుంపటిమీదనుండి దింపగానే పొయ్యకూడదు. వేడికి సీసాలు పగిలిపోతాయి. కొద్దిగా చల్లారిన తర్వాత పొయ్యాలి. అంటేపూర్తిగా చల్లారిన తర్వాత కాదు.

వదినా! సీసాలకు బదులు సిగరెట్టు డబ్బాలలో పోస్తే చౌకగా గిట్టుబాటు అవుతుంది గదూ. చౌకగా అమ్మవచ్చు.

నిజమే మైనం గట్టిపడింది. సీసాలకు మూతలు పుంచు. వాడుకునే టప్పుడు మైనాన్ని పైకెత్తి చెంచాతో తీసుకొని వాడుకోవాలి.

కళ: సంస్కృతి

—:x:—

శ్రీ జగద్గురు కంచికామకోటి చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



లోకమున ఉత్తమభావనలు పెంపొందవలెను. వృక్షములు పర్వాధికమగు చోటులలో చాల ప్రోదిగను, దృఢముగను, దట్టముగను పెరుగును. ఆర్ద్రత ఎక్కువగుకొద్ది వృద్ధి యగును అధికము వృద్ధి అధికమగుకొద్ది ఉత్తమభావనలు జనించుచునే యుండును. ఒక్కొక్క దేశమునను మహనీయులు జన్మించి తరతమ పంచివిషయములను గూర్చి బోధించుచున్నయెడల ఆదేశపునాగరికతయు కళాచారములును (కల్చర్) ఉన్నతముగానుండును.

కల్ (అరవము), కళ, కాలేజీ, కళాచారము ఇవియన్నియు ఒకేపదమునుండిపుట్టినవి. ఫ్రెంచి భాషలో కొలే యనియుందురు. కాని దీనికి మూలము 'కళ'యనునదియే. కళయనగా వృద్ధి, లెక్కించుట. దినదినప్రవర్ధమానమగునది చంద్రకళలవలె.

ఒక్కొక్కదేశమునందును, అందలి జనులు ఉత్తమభావనలు, స్వార్థత్యాగము, ఇతరులయందు ప్రేమానురాగములు, శాంతస్వభావము—అందరు సుఖసౌఖ్యములతో నుండవలెననెడు కోరికలు, ఆదేశపుసంస్కృతిని సూచించును. నాట్యమును, సంగీతము, చిత్రము, కవనము మొదలగునవి—ఇట్టి ఉన్నతభావముల మూర్తులే; రూపములే. ఆ విశాలభావనలే చిత్రరూపముగను, నాట్యరూపముగను, సంగీతరూపముగను, దానత్యాగములుగను పరిణామము చెందుచున్నవి.

సంస్కృతిగలమానవుడు సమస్త జనావళికిని నకును మిత్రుడు. అతనికి విరోధులేరుందురు. అతనిలో 'స్వదేశోభువనత్రయమ్' అన్నభావన రూఢియై యుండును. అతని హృదయము, విస్తారమువంటకమెుగ్గి, ఎల్లరిని తనఅనురాగపు హద్దులలోనికి తీసికొనివచ్చెదమన్న ఇచ్చకల్గి నట్టే యుండును. మనకు ఉన్నదంతయు ఊరివారికి చేర బెట్టిన, మునగతి ఏమిటి? అన్నప్రశ్న అతని భావనాకాశమున ఏ నాడును పొడసూపదు. అదియే అతని సంస్కృతి.

ఒకనికి సంస్కృతియున్నదా లేదా యనుటకు అతని మనోభావనల వైశాల్యతను మనము గుర్తించవలెను. దేహమున ఎన్ని ప్రణములున్నను, వైద్యుడు హృదయమును పరీక్షించి, అతడు రోగియా కాదా యనినిర్ణయించును. అటులనే ఒకదేశపు సంస్కృతియొక్క ఔన్నత్యమునకు కొలమానము, ఆదేశములోని మహనీయుల భావనలు, ఉద్దేశములు, ఆచారములును. అవి ఆదేశపు మహాకవుల వాగ్ధారలలో వ్యక్తమగును.

కవులన్న నానారకములు. ఒకసంవత్సరములో నూరుకవులు పుట్టి నూరుమంది మరగిపోవుదురు. కొందరి వ్రాతలు వారితోడనే మరగిపోవును. కొందరు కీర్తినిగానీ, ద్రవ్యమునుగానీ ఆశించక బృహత్కావ్యములను వ్రాసె యొక మూల నుంచుదురు. వానికై పలువురు తహతహలాడుదురు, వెదుకసాగుదురు. ఆభాష తెలియనివారు, కనీసము తర్జుమాచేసియైన అందలిసారము గ్రహింతుమని ఉత్కంఠులగుదురు. మరియొక తెగకవులు, కావ్యములనువ్రాసి, వానిముద్రణార్థము చందాలకై ప్రతిగుమ్మమును ఎక్కిదిగుచు సతమతమగుదురు. అట్లుఅచ్చుఅయిన పుస్తకములు, అమ్ముడుపోక వారి ఇంటియందే స్థిరనివాసముండును. నిజమైన యోగ్యతలుగల కావ్యములు అన్వేషింపబడును. మహాకవుల వాక్యములకు విక్షిప్తతాదోష మెన్నటికిని యుండదు. పాశ్చాత్యకవులలో హోమరు, షేక్స్పియరు అను ఇరువురు కవులు ఈతరగతికి చెందినవారు.

మతప్రవక్తలలో సహితముకవులుండవచ్చును. కాని వారికి—తమసిద్ధాంతముల నిలబెట్టుకొనవలెనెడు వాంఛ బలీయముగా నుండుటచే వారి కవనములు ఆసిద్ధాంతములకు అనుసేయముగానుండును. కాని మహాకవులు ఘంటాపథముగా, ఉన్నదున్నట్లు, మంచియో చెడ్డయో తమకు తోచినది స్వేచ్ఛగా పలుకుదురు. వారి వర్ణనలు, వాక్కులు యథాతథములు. మహాకవి స్వేచ్ఛాజీవియై, తాను చూచినది, తనకు తోచినది, అందమైనది, మనోజ్ఞమైనది అంతయు గ్రంథస్థము చేయును. లోకము వానిని గ్రహించిన, ఆతనికి సంతోషముకానీ, నిరాకరించిన దుఃఖముకానీ ఏదియునులేదు. బాధ్యత, విచారములేక ఉన్నదున్నట్లు చెప్పుట అతనికి పరిపాటి. అందుచేనే మత ప్రవక్తలుసహితము, వారి సిద్ధాంతనిరూపణకై మహాకవుల వాక్యముల నుదాహరించుట యొక్క అచారము.

దాదాపు వేయిసంవత్సరములక్రితము కుమారిలభట్టు అనువారొకరుండిరి. ఉదయనాచార్యులను వారు మరొక మహాపురుషులు. చాలమంది ఆదిశంకరులు బౌద్ధమతమును మనదేశమునుండి వెళ్ళగొట్టి రని అభిప్రాయపడుదురు. ఇది సరికాదు. ఆదిశంకరులు బౌద్ధమును, ఉండమనిగానీ వెళ్ళమనిగానీ చెప్పలేదు. ఈ సత్యమును ఆయనపేరు పెట్టుకొన్న నేనే చెప్పుచున్నాను. చిత్రములందును, శిల్పములందును బౌద్ధ స్వరూపము లుండుటవల్ల దేశమున బౌద్ధమత బాహుళ్యత యుండినదని అభిప్రాయమేర్పడి యుండవచ్చును. ఆచార్యుల శాస్త్రగ్రంథములనుగానీ, వారి పిదపవచ్చిన ఆచార్యుల గ్రంథములలో గానీ—మనము పరిశీలించిచూచిన, బౌద్ధమతఖండన చాలస్వల్పము. వారందరట సాంఖ్య మీమాంస తత్త్వములనే శోధించి, వానిని ఒప్పుకొనుటకు వీలులేదని వ్రాసిరి.

బౌద్ధమతమున సహితము, భిక్షువులే గుంపులుగా కూడి యుండిరి. గృహస్థులలో బౌద్ధమునకు చెందినవారు చాలకొద్ది. ప్రస్తుతపు థియసాఫికల్ సొసైటీకి చెందినవారు అనేకులున్నారు. కాని వారి గృహములకు వెళ్ళి చూచిన, వారి సాంప్రదాయమంతయు వైదికమతము ననుసరించియుండును. ఒక మహనీయుడు జన్మించిన, ఆతనిపైగల ఆదరాభిమానములచేత—ఆయన చెప్పిన విషయములలో శ్రద్ధచూపి యుండవచ్చును. అంతమాత్రమున, ఆయన మతములో పూర్తిగా కలిసినట్టు కాదు. అటులనే ఆకాలమున, రాజులు, గృహస్థులు, బౌద్ధమతమున అభిమానముంచిరేకాని, బౌద్ధమత సాంప్రదాయములను, వారి నిత్య జీవితములోనికి తీసుకొని రాలేదు. భిక్షువులు మాత్రం పరిపూర్ణబౌద్ధులు.

కాని బౌద్ధమును విస్తారముగా ఖండనచేసినది ఉదయనాచార్యులును, కుమారిలభట్టును. ఉత్తర బీహారములోని మిధిలా నగరవాసులు ఉదయనాచార్యులు. వీరు న్యాయ మీమాంసములను పాటించెడివారు. కుమారిలభట్టునకు వేదశాస్త్రములలోని కర్మానుష్ఠానములే ప్రమాణములు. అందుచేవారు ''ఎంతటి మహాజ్ఞాని అయినను బుద్ధుడు చెప్పినది కొంతకాలమునకు సరిపోవచ్చును కాని అది సార్వకాలికము కానేరదు. ప్రపంచము పుట్టినప్పటినుండి వచ్చెడి వేదవాక్యములే మనకు ప్రమాణములు. రాతితో కట్టిన కట్టడము క్రిందపడవచ్చును. శిలా మండపమును శిథిలముకావచ్చును. కాని మహాపర్వతములకు నాశమనునది లేదు. వాని ఘనతను, వాని స్థిరత్వమే తెలుపును. ఇక వేదములలో శైలములకంటె శాశ్వతములయినవనాకాశములవంటివి. అందులోని కర్మానుష్ఠానములే మనకు ప్రమాణములు. కార్యాకార్యవివక్షతకు మనము వేదములనే పాటించవలెను'' అని బౌద్ధులవాదనను ఖండించిరి.

ధర్మము,ధర్మము అన నేమి? దాని భూమిక ఎట్టిది? మన ధర్మములను ప్రభుత్వచట్టములు నిర్ధారించును. చట్టములను చేయునది శాసనసభలు. విశసభ్యులనందరినిమనమే ఎన్నుకొందుము. ఈ ఎన్నుకొనబడిన వారందరూ యోగ్యతకలవారేనా? వారు సరియైన మార్గమున నే పోట్లనుబడసిరా? ప్రజలలో అందరికిని వోట్లు హక్కు గలదు. దొంగకు, దొరకు, మోసగానికి, నిరక్షరాస్యుడికి—అందరికినిసమానమైన వోటింగు హక్కువున్నది. కానీ ప్రజాప్రభుత్వమున ఈ దోసగులు వున్నప్పటికినీ—వీనిని తెలిసియేమనము అంగీకరించుచున్నాము. మెజారిటీసభ్యులు ప్రభుత్వమును నడుపుదురు. చట్టములను చేయుదురు. కొన్నిసందర్భములలో చట్టరీత్యా చేయబడిన న్యాయస్థానపుతీర్పులలో న్యాయము కనుపించదు. అందు న్యాయాధిపతులు తీర్పు చెప్పుచూ, చట్టమును మార్చ వలసిన అవసరమున్నదని తమ అభిప్రాయములను ప్రభుత్వమునకు తెలుపుదురు.

ఆత్మార్థముగా కార్యాకార్య వివక్షణ దేనిననుసరించినిర్ణయించవలెను? 'వేదోఖిలో ధర్మమూలం' అను వాక్యమున్నది. అన్నిధర్మములకు మూలము వేదములే. అవిఅనాదిగానున్నవి. అవిసార్వకాలికములును, సనాతనమును. ''వాడు చెప్పునది ఏమైనా వేదవాక్యమా ఏమి?'' యను పరిహాససూచకముగా అనెడుమాట వేదములఆధిక్యతను సూచించును.

వేదానుసారము నడచుకొందమన్న వేదములు అమిత విస్తారములు. 'అనంతావై వేదా' అని అందురు. సామవేదమునకు వేయి శాఖలు. యజుర్వేదమునకు 101 శాఖలు. ఋగ్వేదమునకు21, అథర్వణ వేదమునకు11 శాఖలున్నగలవు. వేదములను పూర్తిగా చదివినవారుకూడా అరుదు. అటులైనచో మనవర్తన వేదబద్ధముగా నుండవలయునన్న ఎవరినలహా తీసుకొనుట?

వేదములను చక్కగా చదివిన మహర్షులు స్మృతులను ఏర్పరచియున్నారు. వానిని చూడ వగును.

'వేదోఖిలో ధర్మమూలం
తద్విదాంచ స్మృతిశీలే'.

మనుస్మృతి, పరాశరస్మృతిఆనునవి మహర్షులు సంకలితముచేసిన గ్రంథములు. అవి వేదధర్మములసుబోధించును. అయినచోఁని నిజముగా, వేదములలో చెప్పబడిన ధర్మములను తు చ తప్పకుండా తెల్పునా? లేక మహర్షుల సొంత అభిప్రాయములు మాత్రము ఈ స్మృతులు తెల్పునా అనెడు సందేహము కలుగవచ్చును. దీనిని తొలగించుకొనుటకు మనము ఆధారములు వెదుకవలెను. ఈ ఆధారములు మనకు మహాకవుల వాక్యముల నుండియే దొరకవలెను.

కాళిదాసు రఘువంశమున వశిష్ఠాశ్రమమున దిలీప మహారాజు నందిని సేవ చేయు సందర్భమున నొక శ్లోకము వ్రాసెను. దిలీపుడు అనపత్యుడు. అనపత్యతా దోష నివారణార్థముకులగురువగు వశిష్ఠుని ఆశ్రయించును. వశిష్ఠుడు దిలీపునికి నందినిని చూపి, దీనికి భక్తిశ్రద్ధలతో సేవచేసిన దోషమువాసి పుత్రుని బడయుదువని చెప్పెను. ఆ నాటినుండి మహారాజా వనులకాపరి ఆయెను. ధనుర్బాణధారియై ఆయన నందిని వెంట వెళ్ళును. అదినిలుచున్నతానును నిలుచుండును. అది పడుకొన్న తానును పడుకొనును. దాని వెంట ఆయన ఛాయవలె వెంబడించెను.

స్థితః స్థితాం ఉచ్చలితః ప్రయాతాం
నిషేదుషీం ఆసనబంధధీరః
జలాభిలాషీ జల మాదదానాం.
ఛాయేవ తాం భూపతిరన్వగచ్ఛత్.

ఆశ్రమమునుండి నందినిని తోలుకొని భూపతి వెళ్ళునపుడు సహధర్మచారిణి సుదక్షిణ—కొంచెము దూరము నందినివెంటవెళ్ళి అటుపై తిరిగి వచ్చెడిదట. దీనిని కాళిదాసు అతిసుందరముగా వర్ణించును. నందిని ముందు వెళ్ళును. సుదక్షిణ అటు నిటు చూడక నందిని అడుగుజాడలయందే నడచును. నందిని గిట్టలనుండి ధూళి ఎగసెడిది. అధూళిననుసరించియే సుదక్షిణయు వెళ్ళెడిదట.

తస్యాః ఖురన్యాస పవిత్రపాంసుం
అపాంసులానాం ధురి కీర్తనీయా
మార్గం మనుష్యేశ్వరధర్మపత్నీ
శ్రుతే రివార్థం స్మృతి రన్వగచ్ఛత్.

పాంసువు అనగా ధూళి. ఖురన్యాసమున అడుగులవేయుటవలన, పవిత్ర పాంసువు—పవిత్రమైనధూళి పైకెగయుచున్నది. అపాంసులానాం ధురి కీర్తనీయాం కొంచెమైనను మాలిన్యములేనిది, ధూసరితముకానిది కళంకములేని ఉత్తమస్త్రీ మనుష్యేశ్వర ధర్మపత్నియగు సుదక్షిణాదేవి — నందినిఖురన్యాసపవిత్రపాంసువులను చూచుకొనుచూ, నందినిఅడుగుల వెంటనడచును. ఆవెంటాడుట—శ్రుతులనుఅనుసరించి మహర్షులుచేసిన స్మృతులపోలికయున్నదట. శ్రుతేరివార్థంస్మృతిరన్వగచ్ఛత్. ఇచటనందినియే శ్రుతి. సుదక్షిణస్మృతి. సుదక్షిణ పూర్తిగానందిని వెంటపోలేదు. కొంచెము దూరము పోయినది. అటులనే వేదములందు చెప్పబడినదంతయుస్మృతులయందు చెప్పబడలేదు. అవి స్మృతిమాత్రములే. మహర్షులకు జ్ఞాపకమున్నంతవరకు — వారి స్మృతిమేరకు—వ్రాయబడినది. కాని సుదక్షిణ నందిని అడుగుజాడలలో నడచినట్లే స్మృతులును వేదములఅడుగుజాడలలోనే నడచినవి.

అందుచే స్మృతులు వేదములే. మహర్షులన్నంత కల్పనలు కావు. అందుచేతనే మనముధర్మమునకు స్మృతులను చూడవలెను. స్మృతులు సహితము అర్థముకాదు అందుబాటులోలేదు. మరి ధర్మము తెలుసుకొనుటకు నేను ఎవరిని ఆశ్రయించవలెను? నన్న ప్రశ్న ఉదయించిన—వేదములు చక్కగా తెలిసినవారు ఏ ఏ సందర్భములలో ఎట్లు నడచుకొనుచున్నారో—దానిని పరిశీలించి—వారిశీలము ప్రకారము—నీ శీలమును దిద్దుకొమ్ము అని జవాబు.

కాని—నాకు వేదములు తెలియవు. స్మృతులు అంతకుముందే తెలియవు. వేదానుసారమునడచెడివారి శీలమునునాకు అర్థము కావడములేదు. మరి నా సందేహనివారణకు మార్గ మెట్లు? అనిన ఆత్మనస్తుష్టి ఈశ్వరుని స్మరించి నీ మనస్సాక్షిప్రకారము నడుచుకొమ్ము—అని పెద్దలందురు.

ఇట్లు మొదటి ప్రమాణము వేదము. తరువాత స్మృతి. అటుపై 'తద్విదాంశీలం'—వేదమును తెలిసినవారిశీలమును అనుసరించిఅదియుతెలియకపోయిన— 'ఆచారస్సుసాధూనాం' సాధుపురుషవర్తనమనుసరించి: కడపటిది ఆత్మనస్తుష్టి మనస్సాక్షికి తోచినట్లు నడచుకొనుట. కానీఇపుడు అన్నిటికంటెను ఇదియు తల్లక్రిందయినది. మొదటి ప్రమాణము మనస్సాక్షియే. 'వేదములెవరో వ్రాసి పెట్టిరి. అవి ఏమి చెప్పునో తెలియదు. మనస్సాక్షి ప్రకారము నడచుకొందును'—అనెడు కాలముగ తయారయినది. కాని శాస్త్రరీత్యా మనస్సాక్షి కడపటి ప్రమాణము.

కాళిదాసుచే వ్రాయబడిన శాకుంతలమందు—దుష్యంతుడు కణ్వాశ్రమమును ప్రవేశించి అందు శకుంతలను గాంచును. అపు డతనికి దానిని వివాహమాడ నిచ్ఛ ఉదయించెను. 'ఇది ధర్మమా? నేను క్షత్రియుడిని. ఈ కన్య ఆశ్రమవాసి. నా కిట్టి దురాలోచన ఎన్నడును కలుగలేదే. నే దెందులకీ తలంపు? నామన సెందుల కీ కన్యపై ప్రియముంచుచున్నది? ఇది ఈశ్వరసంకల్పమా?' అని ఆతడు ముందువెనుకలాడి తన అంతఃకరణము చెప్పినరీతి ననడుకొన నిశ్చయించెను.

అసంశయం క్షత్రపరిగ్రహక్షమా
యదార్య మస్యా మభిలాషి మే మనః
సతాంహి సందేహపదేషు వస్తుషు
ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః.

అని కాళిదాసు వ్రాయును.

కుమారిలభట్టు ఈవాక్యమును—ఆత్మనస్తుష్టియనుదానికి —ప్రమాణముగా గ్రహించెను. విశిష్టాద్వైతధర్మములను గూర్చి చెప్పునపుడు—వేదాంతదేశికులు—'కవిచక్రవర్తి కాళిదాసు ఇట్లు చెప్పెను'— అని వ్రాసెను. ఇట్లు ఒకదేశపుసంస్కృతిని సూచించుటకు ఒక మహాకవి వాక్యము చాలును. అదియే ప్రమాణమగును. మహాకవి యనుటకు నిదర్శనము, అతనిగ్రంథములు కాలగర్భమున విస్మృతములుకాక చిరంజీవములై యుండుటయే. అట్టి గ్రంథరాజమే కాళిదాసు శాకుంతలము.

సాధారణముగా మనమతమునుగూర్చి ఇతరులు చర్చించునపుడు, మనమతములోని లెక్కలేనన్ని దేవుళ్ళపై వారివిమర్శ కేంద్రీకరింపబడి—ఎంతమంది దేవుళ్ళు? ఎన్నికొబ్బరికాయలు కొట్టడం—ఎన్ని దీపాలు వెల్గించడం? ఒక్క స్వామి చాలడా? యని పరిహాసముచేయుదురు. ఇట్లు అనేకఉపాసనామూర్తులను కల్గియుండుటను పోలిథీయిజం అని అందురు. ఒకేదేవుని గొలుచుటకు మానోథీయిజం అని పేరు. ఈ క్రొత్త మతములు వచ్చుటకుముందు అన్నిమతములందును నానాదైవములుండిరి. ఉన్నదైవము లందరిని పారద్రోలి దేవుడొక్కడేయన్న ఒకమతమును మహమ్మదు అరేబియాలో లేవదీసెను. గ్రీసుదేశమునను ఇటులనే యుండగా క్రీస్తు అనంతరము ఒక్కదేవుని పూజించుటము ఆరంభమయినది. అటులయినచో మనదేశమున నున్న ఇంతమంది దేవుళ్ళనుగూర్చి మహాకవు లేమియని చెప్పిరా యను విషయమును గమనింపదగును.

కాళిదాసువలెనే బాణు డను కవి సంస్కృతమునమహాకవి. ఒకవిధముగాకాళిదాసుకం టెనతడు అధికు డనియే చెప్పవలెను. 'బాణోచ్ఛిష్టం జగత్సర్వం' అనెడు సూక్తియొకటి వాడుకలోనున్నది. నిగత కవులు చెప్పునదిఅంతయు బాణుడు చెప్పగా వదలినది—అతని ఉచ్ఛిష్టమే అని దీని భావము.

(మిగతా 9 వ పేజీలో)

ఉచితము

మాబాలో కళాతైలం నం 555 క్రమం తప్పకుండ వాడితే మీతల వెంట్రుకలు వత్తుబడి, దట్టంగా పెరుగును. ఇది బట్టతల రానీయక మీ వెంట్రుకలను అందంగాను, నల్లగాను పెంచును. అది మెదడునకు, కండ్లకు చల్లదనం కలిగించును ధర రు. 2—50, పోస్టేజి రు. 1—50, 3 బుడ్లు పూర్తి కోర్సు రు. 7 లు యీ నూనెను వ్యాప్తిపరచేందుకు అందం, మన్నికగల ఒక బొమ్మ గడియారం, ఒక రోల్డుగోల్డు ఉంగరం ఒక సీసాతోను, 3 సీసాలకు, 4 వాచీలు, 4 ఉంగరములున్నూ ఉచితంగా యిస్తాము. మీ అడ్రసు ఇంగ్లీషులో విడి అక్షరములలో వ్రాయండి.

SANYASI PHARMACY (D.A.P.)
Faridabad (Near Delhi)

పుస్తక పరిచయం:

ఆంధ్రయోగవాసిష్ఠము

[గ్రంథకర్త: శ్రీ మద్దూరి సాంబశివ కవి]

కవయిత బ్రహ్మశ్రీ మద్దూరి సాంబశివ కవి గారు, తెనాలి. ఇందువైరాగ్యప్రకరణము 883, ముముక్షువ్యవహారప్రకరణము 690, ఉత్పత్తిప్రకరణము (మోక్షసంహిత) 3,801 పద్యములుగా మొత్తము 5,000 పద్యములను మించిన గ్రంథము. పుటలు 488, వెల రు. 8—0లు.

గ్రంథము లభించుచోటులు: శ్రీ మద్దూరి సాంబయ్య, రామలింగేశ్వరపేట, తెనాలి (లేదా) కవితా వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, నరసరావుపేట, గుంటూరు జిల్లా (ఏ. పి.)

—: మూల గ్రంథ విశేషము :—

శ్రీ వాల్మీకిమహర్షి సంస్కృతములో యోగవాసిష్ఠము రచించెను. అందు (1) వైరాగ్య ప్రకరణమున 1,500, (2) ముముక్షు వ్యవహారప్రకరణమున 1,000, (3) ఉత్పత్తి ప్రకరణమున 7,000 శ్లోకములు కలవు. ఇవిగాక (4) స్థితి ప్రకరణము 3,000, (5) ఉపశాంతి ప్రకరణము 5,000, (6) నిర్వాణ ప్రకరణము అనునవి. ఆంధ్రీకరణమునరావలసినవిమరి మూడు ప్రకరణము లున్నవి. ఈ గ్రంథమునకు వాశిష్ఠ రామాయణము, ఉత్తర రామాయణము అను నామాంతరము లున్నవి. రామకథాలలితమైన పూర్వరామాయణము "రామోవిగ్రహవాన్‌ధర్మః" అన్న ప్రకారము రాముని స్వరూపమైన ధర్మమును బోధించునదై కర్మకాండోపబృంహకమై ఆదికావ్యత్వ ప్రసిద్ధి గాంచినది. [illegible]

ఛందస్సునందు అప్రయత్నంగా తమంతనే అతుకుకొని భావాన్ని తేటగా సూటిగా పాఠకుల కందిస్తాయి. భేరీ మృదంగ వీణా వేణు ప్రముఖ వాద్యములందలి అవ్యక్త మధురనాదం లయానుగతమై ఆనందాన్ని సృష్టించినట్లే, అవ్యక్తమధురార్థమైన శబ్దం కూడా సుకవి కవిత్వంలో లయానుగతి నంది ఆనందానందాన్ని ఆవిర్భవింపచేస్తుంది. ఈలాటి లయయోగం ఆంధ్రయోగవాసిష్ఠంలో క్వచిత్తుగానే కాదు, ఆమూలచూడంగా ప్రతిఘట్టంలోను ప్రతి పద్యంలోను స్ఫురిస్తోంది.

ఇక శాస్త్రజ్ఞానవిషయం: కవి కూలంకషంగా తర్క మీమాంస శాస్త్రాల్లో ప్రతివాది భయంకరుడా అంటే కాకపోవచ్చు. కానీ సవినయంగాగురూపసర్పణంచేసి, శాస్త్రసిద్ధాంత శ్రవణంచేసి, మననం చేసికొని తత్త్వాన్ని జీర్ణం చేసికొన్నవా డనడానికి పుష్కలమైన సాక్ష్యం యీ గ్రంథంలో దొరుకుతోంది. కేవల శాస్త్ర [illegible]

రచన:

శ్రీ కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులు

[illegible]

... వసుభవాత్మక మగు వెలుగగుచు బోష కంబుగా నున్న దీ యాత్మ కర్పురపతి!

అని పుంటుం దన్నారు. వృక్షచైతన్యాన్ని సాధించిన జగదీశచంద్రబోసుకంటె యీ ఆర్ష జ్ఞానం ఎంత ముందుందో!

"న హన్యతే హన్యమానే శరీరే"

... కార వినిర్ముక్తమైన గగనము ఉనుమున్ దీర్ఘగేసర! నీ వ్వ ...

ల్వారసమున్ నెరిగి పరమశాంతిం గనుమా!

అని గ్రంథము చివర వశిష్ఠులు రామచంద్రునికి అనుగ్రహించిన దీవన అక్షరశః ఫలించుగాత మని కోరుచున్నాను.

★ చదరంగం ★

ఫ్రెంచిరక్షణ:

క్రిందటి వ్యాసంలో ఆల్బిన్—చటార్డ్ దాడిని గురించి చెప్పాను. దానిని గురించి సరిగ తెలియకుండ ఆక్రమమును ఎదిరించవలసివచ్చిన, వచ్చు పరిణామం ఈ క్రింద ఇవ్వబడిన ఆటలో చూప బడింది. ఈదాడి రాకుండ నల్లబలము ముందే జాగ్రత్త పడవచ్చు. అట్టి విధానము చెప్పెదను.

1. బ—రా 4   బ—రా 3
2. బ—మ 4   బ—మ 4
3. గు—మ శ 3   గు—రా శ 3
4. శ—రాగు 5

ఆల్బిన్—చటార్డ్ దాడిలో ఇప్పట నల్లబలము 4. శ—రా 2 వేసెను. అందువల్ల 5. బ—రా 5 తెల్లబలము వేయ గల్గెను. అటుకాక

....4. బ × బ

5. శ × గు   బ × శ

ఇప్పట మ × శ కన్న ఇది మెరుగు. అప్పుడు 6. గు × బ, మ—మ 1. 7. గు—రాశ 3, గు—మ 2. 8. శ—మ 3, శ—రా 2. 9. మ—రా 2, బ—మ శ 4. 10. బ × బ, శ × బ. 11. 0—0—0 తెల్ల బల్లమునకు లాభం.

6. గు × బ   బ—రా శ 4
7. గు—మ శ 3

ఇప్పట గు—గు 3 అయి న ..7..... బ—శ 4 .8 గు—శ 3, గు—శ 3. 9. మ—మ 2, బ × బ 10. శ—రా గు 5, శ—మ 2 నల్ల బలమునకు లాభం.

.... 7. శ—గు 2

8. గు—శ 3   బ—శ 4

ఇప్పట 8.....0—0 కూడ ఆడవచ్చును. అప్పుడు 9. మ—మ 2, బ—శ 4. 10. బ × బ, మ—ఏ 4. 11. గు—మశ 5, మ × మ షా. 12. గు × మ, గు—ఏరా 3. 13. బ—మశ 3....

9. శ—గు 5 షా   శ—మ 2
10. గు—మ 3   బ × బ
11. గు × బ   బ—మ ఏ 3

ఈ క్రమమును బాగా గుర్తుంచుకొనుట మంచిది. పై చెప్పిన పద్ధతిలో తన అయిదవ ఎత్తున తెల్లబలము ఆటనరళివార్యవచ్చు. దాని వల్ల కూడ నల్ల బలము ఆటకు ప్రమాదము లేదు. ఎట్లన:

1. బ—రా 4   బ—రా 3
2. బ—మ 4   బ—మ 4
3. గు—మ శ 3   గు—రా శ 3
4. గు—శ 5   బ × బ
5. గు × బ   శ—రా 2
6. శ × గు   బ × శ
7. గు—రా శ 3

ఇప్పట 7. బ—రాగు 3 కూడా ఆడవచ్చు.

.... 7. బ—రా శ 4

8. గు—శ 3   బ—మ శ 3
9. బ—రా గు 3   గు—మ 2
10. శ—గు 2   మ—శ 2
11. మ—రా 2   బ—గు 3

గేము నెంబరు 9:

1. బ—రా 4   బ—రా 3
2. బ—మ 4   బ—మ 4
3. గు—మశ 3   గు—రా శ 3
4. శ—రాగు 5   శ—రా 2
5. బ—రా 5 (రా)   గు—మ 2
6. బ—ఏరా 4   శ × శ (అ)
7. బ × శ   మ × శ
8. గు—ఏ 3   మ—రా 2
9. మ—గు 4   బ—రాగు 3
10. గు—శ 4   బ—మఏ 3
11. 0—0—0   బ—మశ 4
12. మ—గు 3! (ఆ)   గు—గు 3
13. బ × బ   మ × బ
14. శ—మ 3   మ—శ 1
15. శ—రా 4   బ × శ
16. (మ) గు × బ   (మ) గు—మ 2
17. మ—మశ 3   మ—రా 2
18. గు—శ 6 షా   గు × గు
19. బ × గు   మ—శ 1
20. మ—శ 7   గు—మ 2 (ఇ)
21. గు—మ 5! (క)   బ × గు
22. (రా) ఏ—రా 1 షా   గు—రా 4
23. ఏ × గు షా   శ—రా 3
24. రా—గు 1! (గ)   ఏ—మ 1
25. ఏ (1) × బ   ఏ × ఏ
26. ఏ × ఏ   శ × ఏ
27. మ—మ 8 షా ఆటకట్టు

నోట్సు:

(అ) 8 వ నెంబరు ఆటలో ఇప్పట నల్లబలము బంటు పుచ్చుకొనకుండ ఆడిన క్రమము ఇవ్వబడింది. దాడిని విశదపరచుటకు ఈ ఆట ఉదాహరణగా ఇవ్వబడింది.

(ఆ) రాజు బంటుకు పొట్టలో కాపు. ఎట్లన 12. ...బ × బ 13. గు(3) × బ, బ × గు 14. గు × బ (5), మ × బ 15. గు—శ 7షా, రాజు జరుగును. 16. మ × మ, గు × మ 17. గు × ఏ ......

(ఇ) ఆటకట్టు అవుకొనుటకు, గుర్రమును రక్షించు కొనుటకు.

(క) మరొక చంపుడు. నల్ల రాజు మధ్యలో చిక్కుపడినందున, వచ్చుచున్న పర్యవసానం.

(గ) వేగంతో పరుగిడుచున్న గుర్రం టక్కున ఆగినట్టు.... అదే బురిడీ!....అటలో సాగకపోతే 24....మ—ఏ 3 షా 25. రా—గు 1, 0—0 వల్ల నల్ల బలము తప్పించు కొనుట యే కాక ఆటకూడా గెల్చును. ఇప్పుడు నల్ల మంత్రి, షా లేక పోవడంవల్ల, శకటు గడి నుండి కదలలేదు.

— పి. ఆర్. శాస్త్రి

సహచరులు

రచన: రాజేంద్ర

రాజేంద్రగారు రచించిన మరొక నవల ఇది. భర్త అకస్మాత్తుగా చనిపోగా నలుగురు పిల్లలతో అలిజాగ్రత్తగా పల్లెటూరి వ్యవసాయాన్ని సాగించి పిల్లలందరినీ వృద్ధిలోకి తీసుకొనివచ్చిన అనంతరం, ఎవరి దారిన వారు పోగా జీవితమంటే ఇంత తప్ప మరేమి లేదులే అని తృప్తిగా నిట్టూర్చిన స్త్రీ గాథను ఇందులో చిత్రించడం జరిగింది.

మొగ దిక్కులేని ఆడదంటే అందరకూ లోకువే. అవకాశం దొరికితే ఏదో ఒక విధంగా సుందరమ్మ నుంచి కాజేయడానికి ఆమె సోదరుడు, పొరుగు వాళ్ళు ప్రయత్నిస్తారు. పొలం వద్ద, ఇంటివద్ద అన్నీ పేచీలే. వీటి నన్నింటినీ సుందరమ్మ అతిచాకచక్యంగా పరిష్కరించుకో గలుగుతుంది. మనకవులు, కళాకారులు, రాజకీయ నాయకులు అనుకున్నంత ప్రశాంతంగా మనోజ్ఞంగా మనపల్లెసీమలు ఉంటాయనుకోవడం పొరపాటు. ఇవన్నీ అనుభవం లేని మాటలు. సుందరమ్మ జీవితమే దీనికి చక్కని ఉదాహరణ.

పేచీలు తగాదాలు రాకముందే జాగ్రత్తపడి, తన సంసారాన్ని గుట్టుగా జరుపుకుంటూ ఎవరికి లోకువ కాకుండా సుందరమ్మ పిల్లలందరినీ వృద్ధిలోకి తెస్తుంది. ఒక్క పాలేరు రామన్న తప్ప బంధువులు, పొరుగు వాళ్ళు అందరూ దగాకోరులే. సుందరమ్మకు యీ విషయం తెలుసు. లౌక్యంగా అందరితోనూ స్నేహంగా వుంటూనే ముందుకు పోతుంది. చిన్న వయసులోనే కొడుకు గోపాలం మరణం విని గుండెను చిక్కబట్టుకొని బాధను దిగమ్రింగుకొని సుందరమ్మ సంసారాన్ని నెట్టుకొనిపోతుంది. రాజేంద్రగారు సుందరమ్మ పాత్రను అతిసహజంగా చిత్రించారు. ఒక పాలేరు రామన్న తప్ప సుందరమ్మకు 'సహచరులు' ఎవరూ లేరు. అందుకే నవలకు 'సహచరులు' అనే పేరు చక్కగా కుదిరింది. అందరూ తప్పక చదువదగిన నవల యిది. ప్రాప్తిస్థానం: ఆదర్శ గ్రంథమండలి విజయవాడ. వెల: రు. 1—50.

'కౌరడా' జన్మదినసంచిక

శ్రీ పి. వి. రమణమూర్తి సంపాదకత్వాన మద్రాసునుంచి వెలువడుతున్న 'కౌరడా' చలనచిత్ర పక్ష పత్రిక ప్రథమ జన్మదినోత్సవ సంచిక మా కార్యాలయానికి చేరింది. పలువురు సినీ ప్రముఖులశుభాకాంక్షలతోపాటు వ్యాసాలు శిల్పి కలన్నింటితోనూ ఫొటోలతోను సంచిక ఆకర్షణీయంగా వుంది. 26 పుటలుగల ఈ సంచిక వెల 48 నయాపైసలు.

* * *

నానార్థ శతకము: రచన: కోగంటి దుర్గామల్లికార్జునరావు, పామర్రు, వెల: 0—50 న. పై.

(1) తిరుమలేశశతకము, (2) తిరుమలగిరి వెంకటేశ శతకము, (3) శ్రీ జగ్గయ్యపేట శేషాద్రి వేంకటేశ శతకములు: ఒక్కొక్కటి వెల: 4 అణాలు, గ్రంథకర్త: చదలవాడ కోటి నరసింహము, టి. బి. రోడ్, నందిగామ, కృష్ణా జిల్లా.

బాలగీతాలు: రచన: కొత్త వెంకట గోవిందరావు మూల్యం: 50 న. పై. ప్రతులకు: రత్నా పబ్లికేషన్స్, 1/48, నారాయణమొదలివీధి, మద్రాసు—1.

తారాబలం-చంద్రబలం

17—9—1961 మొదలు 23—9—1961 వరకు

గ్రహస్థితి

కర్కాటక, సింహాలలో శుక్రుడు. సింహంలో రాహువు. కన్యలో సూర్యుడు. కన్య/తులలలో బుధ, అంగారకులు. మకర, ధనస్సులలో శని, మకరంలో గురుడు. కుంభంలో కేతువు. వృశ్చిక, ధనస్సు, మకర, కుంభాలలో [illegible] దుడు.

వ్యాపార భవిష్యత్తు: బంగారం [illegible] వెండి—తేజీ, ప్రత్తి, నూలు వస్త్ర[illegible] మందము, నూనె, పత్తుగింజలు: నిలకడ. పసుపు — తేజీ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

చిక్కులు మీ శక్తిని పరీక్షిస్తుంటాయి. తలపెట్టిన కార్యాలలో సాహసించి ముందుకు పోతునూ, పరిపెట్టుకుని వెనుకకు తగ్గవద్దా అనే సందేహంలో పడకండి. దైవం మీద భారం వైచి, ధైర్యంగా ముందుకు నడవండి. అన్నిపనులు జయప్రదంగానెరవేరుతాయి. గొప్పవారి ప్రోత్సాహకరములు లభిస్తాయి. వ్యవహారిక, ఆర్థిక చిక్కులు తొలగి, మనశ్శాంతి లభిస్తుంది. ఉద్యోగములలో సంబంధంలేని కార్యక్రమాలు పైబడుచు, కార్యభారం అధికమవుతుంది. దక్షతతో నిర్వహించి, అధికారుల ఆదరాభిమానాలను పొందగలుగుతారు. వ్యాపారములలో పోటీ తీవ్రంగా కనుపిస్తున్నా లాభదాయకంగా మీ వ్యాపారం ముందుకు నడుస్తుంది. అధికారవర్గంతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతాయి. ఖర్చులు పెరిగే సమయం. ఇబ్బందులు పడకుండా సమర్థించుకో గలుగుతారు. పరస్పర భేదాభిప్రాయాలతో కుటుంబ విషయాలు కొంచెం చికాకుపరుస్తాయి. ఆరోగ్యం శ్రద్ధగా కాపాడుకోవాలి. ప్రయాణములలో జాగ్రత్త అవసరం.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా., రోహి, మృగ. 1, 2 పా.)

సందేహాలు మాని, ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవండి. అన్నిపనులుఅనుకూలంగాకలిసివస్తాయి. పెద్దల స్నేహం, సానుభూతి లభిస్తుంది. విశేష పెట్టుబడులతో కాగల కార్యాలలో తొందరపడి తల యిరికించవద్దు. ఇతరులలో ఏ విధమయిన ఒప్పందములు తగవు. సెక్యులేషన్ ఫలించదు. మీ ఉద్యోగ, వ్యాపారములు ఉత్సాహంగా ముందుకు నడుస్తాయి. ఆదాయం మాట ఎలావున్నా, గౌరవం మాత్రం పెరుగుతుంది. ముందుముందు అభివృద్ధికి తోడగు మార్గములు అందుకు తగిన అవకాశములు లభిస్తాయి. రావలసిన డబ్బు కొంచెం ఆలస్యంగా చేతి కందుతుంది. తప్పనిసరిగా బంధుమిత్రులగూర్చి ఖర్చులు పెరుగుతాయి. మీ ఆడంబరాలు కొంతవరకు తగ్గించాలి. మోహమాటమునకు దూరంగా ఉండాలి. కుటుంబములోని పెద్దల ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. సాధ్యమయినంతవరకు ప్రయాణాలు విరమించటం మంచిది.

మిథునం

(మృగ. 3, 4 పా., ఆరుద్ర, పున. 1, 2, 3 పా.)

ఏ విధంగానూ సుఖం కనుపించదు. ఏదో ఒక విధంగా ఆందోళన తప్పదు. కాలాన్ని అవసరాన్ని బట్టి అనుమర్థుల సహాయముతో మీ కార్యాలను సాధించుకోవలసి వస్తుంది. వ్యయ, ప్రయాసలు అధికంగా కనిపిస్తాయి. ఇతరులు చెప్పు మాటలలో యదార్థం కనుపించదు. విలువగల వస్తువులు, నష్టపడే సూచన లున్నవి. జాగ్రత్త అవసరం, స్థల మార్పుకు చేయుయోచనలుమంచివే. ఆదాయమునకు మించిన ఖర్చులు పైబడుతూ, మీ శక్తిని పరీక్షిస్తుంటారు. తుదిక్షణంలో దైవికంగా ప్రయత్నం ఫలించి, పైబడ్డ భారం కొంత తొలగిపోతుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో అనుకూలత కనుపిస్తుంది. ఉద్యోగ వ్యాపారములలో చెప్పుకో తగ్గ మార్పుకనుపించదు. రాబడి మామూలే. గౌరవం మాత్రం పెరుగుతుంది. పెట్టుబడులు చాలనిలోపం అన్నింటిలోను కనిపిస్తుంటుంది. వచ్చిపోయేడి బంధువులు తినిపోయనదిచాలక, నిష్ఠుర వాక్యములతో మనస్సుకు బాధ కలిగిస్తూంటారు.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

అందరిని ఒప్పించటం, మెప్పించటం కష్టం. అందుకు చేసే ప్రయత్నం వ్యర్థం. ఒదిగినకొద్దీ పశపరుచుకో చూస్తారు. మీ బుద్ధికిన్యాయమని తోచినవిధంగా ముందుకు నడవండి. దైవబలం తోడ్పడుతుంది. సర్వకార్యములు జయప్రదమవుతుంటాయి. వ్యవహారిక, రాజకీయ రంగాలలో పేచీలు అధికంగాకనుపిస్తాయి. ఇతరులకు మంచి చెప్పినా, చెడుగా పరిణమిస్తాయి. అడుగువారికి సూటిగా జవాబివ్వకూడదు. కొంత వ్యవహారికం, లౌక్యం అవసరం. ఉద్యోగ వ్యాపారములలో కార్యభారం అధికం. క్షణ మొక తీరుగా పరిస్థితులు మారుచుంటాయి. మార్పును బట్టి ఎప్పటి కప్పుడుఆలోచించుకుని, కార్యరంగములో దిగవలసి వస్తుంది. ఎంతటి శ్రమనైనా భరిస్తూ, మీ కర్తవ్యాన్ని నిర్వహిస్తారు. సామాజికంగా మీ అంతస్తు పెరుగుతుంది. రాబడికి మించిన ఖర్చులు భరించటం భారంగా తోస్తుంది. సమర్థించుకో గలుగుతారు. మిత్రుల ప్రోత్సాహం నమ్మదగింది కాదు. నౌకరులను కనిపెట్టి యుండాలి. కుటుంబములో మనశ్శాంతి తక్కువ. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

సింహం

(మఖ, పూఫ, ఉఫ 1 పా.)

అనుకునేదానికీ, జరిగేదానికీ కొంచెం భిన్నంగా కనుపిస్తుంది. మార్పును గమనిస్తూ ముందుకు నడవాలి. మూఢనమ్మకాలు తగవు. మిత్రుల ప్రోత్సాహం నమ్మి భారాన్ని పెంచుకునే సమయం కాదు. పెట్టుబడులు లేని కార్యక్రమాలు తలపెట్టకండి. డబ్బు విషయములో మిత్రులతో బేదాభిప్రాయాలు రాకుండా చూచుకోవాలి. వృత్తి, ఉద్యమాలలో పోటీదారి అసహనప్రభావం ఏదో రూపంలో మీ పురోగమనాన్ని అడ్డగిస్తుంది. అందువల్ల జరిగే ప్రత్యేక హాని లేకపోయినా, కార్యభారం, శ్రమ అధికమవుతుంది. ఉద్యోగ, వ్యాపారాలు గౌరవప్రదంగా జరిగిపోతాయి. రాబడికి మించిన ఖర్చులు. ఏదోవిధంగా సమర్థించుకో గలుగుతారు. వ్యవహారిక చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది. బంధు, మిత్రుల రాకపోకలతో కుటుంబ ఖర్చులు అధిక మవుతాయి. నూతన స్నేహాలు పనికిరావు. వేషం చూసి మోసపోవద్దు. కుటుంబవిషయాలు సుఖప్రదంగా జరిగిపోతాయి.

కన్య

(ఉ ఫ 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఏదో ఒక మూఢవిశ్వాసం ముందుకు నడిపిస్తుంది. మీ మనోధైర్యమే మీ విజయానికి తోడ్పడుతుంది. ముందు ముందు లాభించే కార్యక్రమాలను గూర్చి ప్రస్తుతం కొంత వ్యయప్రయాసలను ఎదుర్కోవలసి వస్తుంది. పెట్టుబడుల రూపములో విస్తారంగా ధనవ్యయం ముప్పుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో కొంత వ్యతిరేక వాతావరణం కనుపిస్తుంది. నిరుత్సాహపడి ప్రయత్నం మానకండి. క్రమంగా ప్రతికూలత తొలగి, మార్గము సుముఖంగా ఉంటుంది. గొప్పవారి ఆదరాభిమానాలు లభిస్తాయి. ముందుగా ఖర్చులు కాచివుంటాయి. ఎంత డబ్బువచ్చినా ఎప్పటి కప్పుడు ఎదురు చూడక తప్పదు. ఉద్యోగ వ్యాపారాలు అనుకూలంగా ముందుకునడుస్తాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. మీ శిక్షాత్మకమగు కృషి ఫలించి, గౌరవంతోపాటు ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఏ విషయములోనూ, ఒకరి సలహాలను పాటించవద్దు. బిడ్డలకు సమకూర్చవలసిన సౌకర్యములలో ఉపేక్ష చేయవద్దు. కలహ ప్రసంగములకు దూరంగా ఉండటం మంచిది.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ప్రతి ఒక్కరు మీ మంచితనాన్ని ఏదో రూపంలో వాడుకో జూస్తారు. మీ అవసరాన్ని మాత్రం గుర్తించరు. స్నేహభావంలో భారాన్ని పెంచుతారు. త్రిప్పటలో కూడిన కార్యక్రమాలు అధికమవుతాయి. ఖర్చులు పెరుగుతాయి. సాహితీ మార్గములలో కృషి చేయువారికి అనుకూలంగా కాలం కలిసివస్తుంది. వారి కృషిఫలించి గౌరవంతోపాటు ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఉద్యోగ, వ్యాపారములలో ఇంతకుముందు ఏర్పడిన ప్రతిబంధకములు తొలగి, అనుకూల మార్పులతో ముందుకు జరుగుతాయి. పుణ్యకార్యాల నిమిత్తం ఖర్చులు అధికమవుతాయి. డబ్బును గూర్చి బంధువిరోధం సంభవించగల సూచనలున్నవి. వ్యవహారికంగా కొన్ని యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. శరీర ఆరోగ్యం శ్రద్ధగా చూచుకోవాలి. పరధ్యానంతో విలువగల వస్తువుల జారవిడిచే అవకాశం కలదు. పిల్లల ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి అధికమవుతుంది. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

మీకు గ్రహస్థితి బావుంది. తలపెట్టిన కార్యాలు కాకపోవడం అంటూ ఉండదు. మీరడిన అంచనాలు మితిమీరిన నమ్మకాలు కొంతవరకు తగ్గించాలి. ఎదటివారు మీ మాటను కాదనకుండా క్రియలో మాత్రం విరుద్ధంగా ప్రవర్తిస్తుంటారు. వాదనలు వస్తాయి. పట్టుదలలకు పోయి ధనం వ్యయమయ్యే మార్గాలు తలపెట్టకండి. మీ శక్తిసామర్థ్యముల నుపయోగించుకొని, ఉద్యోగ వ్యాపారాలలో ముందుకు పోగలుగుతారు. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రాబడి బావుంటుంది. కాని చేత నిలువదు. వితరణలేని ఖర్చులు అధికం. తరచు గొప్పవారితో సమావేశాలు చేస్తారు. లాభదాయకమగు ప్రయాణాలు సంభవిస్తాయి. నూతన ఉద్యమాలలో పాల్గొనే ముందు ఆలోచన అవసరం. కుటుంబవిషయాలు సుఖప్రదంగా గడచిపోతాయి. శుభ కార్యాలోచనలు కలిసివస్తాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

క్రమంగా మీ పరిస్థితు లన్నిటిలో అనుకూల మార్పులు వస్తాయి. సర్వ ప్రయత్నములందును పెద్దల సానుభూతి, మిత్రుల ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో మీ ఆలోచనలు కలిసివస్తాయి. ఇంతకుముందు పట్టుదల జూపినవారు కూడా వ్యతిరేక భావాన్ని తొలగించుకొని మీ మార్గాన్ని అనుసరిస్తారు. ఉద్యోగాలలో అభివృద్ధికి తోడగు సూచన లనుపిస్తాయి. రాబడిలో మార్పు కనిపించకపోయినా హోదా మాత్రం పెరుగుతుంది. అధికారుల ఆదరణ లభిస్తుంది. వ్యాపారంలో పెట్టుబడులు చాలని లోపంవల్ల అవకాశము లుండికూడా ముందుకు పోజాలక పోతారు. రాబడికిమించిన ఖర్చులు. ఎప్పటి కప్పుడు ఎదురుచూడక తప్పదు. సమయంలో స్నేహితుల సహాయం అందుచు గౌరవము దక్కుతూ ఉంటుంది. నూతన వ్యాపారాలుకూలత, జారిపోయిన అవకాశములు తిరిగి లభిస్తాయి. కుటుంబములో అనారోగ్యములు తొలగి స్వస్థత చేకూరుతుంది.

మకరం

(ఉషా. 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఈవారంనుంచి క్రమంగా మీ పరిస్థితులలో అనుకూల మార్పులు కనిపిస్తాయి. అనారోగ్యములు, అంతరాయములు తొలగి ఆస్తినిధాలా స్వస్థత చిక్కుతుంది. ఉద్యోగాలలో మీ సమర్థతను పై అధికారులు గుర్తిస్తారు. ఇంతకు ముందు మీపై గారికి ఏర్పడిన లోపాలను తొలగించుకొని ఆదరాభిమానాలను చూపుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నములు అనుకూలిస్తాయి. హోదా అధికారాలు పెరిగేసమయం. వ్యాపారం యథాపూర మార్పులతో ముందుకు సాగుతుంది. మరొక అడుగు ముందుకు పోయే అవకాశం లభిస్తుంది. ఆదాయం బావుంటుంది. ఖర్చులుకూడా పెరుగుతాయి. స్వయంవార్పును గూర్చి చేయు యోచనలు, భూ, గృహములకు సంబంధించిన సమస్యలు అనుకూలంగా కంపిస్తాయి. కుటుంబములలో శుభిబాధలన్నియు తొలగి సుఖ సంతోషాలు లభిస్తాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

కుంభం

(ధని. 3, 4 పా., శత. పూ, భా. 1, 2, 3 పా.)

గతాన్ని చింతిస్తూ కాలం గడుపుటకంటే, రాగల కార్యాలనుగూర్చి జాగ్రత్తపడటం మంచిది. [illegible] కలసిరాదని తెలుస్తూ కూడా బావాన్ని పెంచుకొనుట భావ్యంకాదు. విశేష పెట్టుబడులతో కూడిన వ్యాపారాలలో నిదానం అవసరం. ఇతరులపొత్తు ఏవిధంగాను పనికిరాదు. అన్ని వ్యవహారములందునూ స్వబుద్ధితో సాగిపోవడం మంచిది. ఈ వారంలో మీ ఆలోచనలు అనుకూలంగా కలిసివచ్చి, పైనున్న భారాన్ని కొంతవరకు తొలగించుకుంటారు. ఉద్యోగ, వ్యాపారాలలో కొంది అనుకూల మార్పులు వస్తాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సాటివారికి గౌరవం లభిస్తుంది. ఇతరుల కలహ ప్రసంగాలలో జోక్యం కల్పించుకోవద్దు. సామాన్య యిబ్బందులతో కుటుంబ పరిస్థితులు మనశ్శాంతికి భంగం కలిగిస్తుంటాయి. కళత్ర ఆరోగ్యం తృప్తికరం ఉండదు.

మీనం

(పూ. భా. 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)

అన్నివేళలా మీ అంచనాలు ఫలిస్తావనే మూఢ నమ్మకాలు మానాలి. లభించిన అవకాశాన్ని వినియోగించుకొని తృప్తిపడుచు ముందుకు పోవాలి. ఏ సందర్భములోనూ ఇతరుల నమ్మి మీ బాధ్యత విస్మరింపరాదు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటేనేగాని పనులు జరుగవు. మీ జాగ్రత్తవలన రాబోవు వ్యవహారిక చిక్కులను ముందుగా తొలగించుకో గలుగుతారు. ధన సముపార్జనకై చేయు ప్రయత్నములు కొంతవరకు అనుకూలించి పైనున్న భారం కొంత తగ్గుతుంది. సంబంధములేని కార్యక్రమాలు పైబడుచు ఉద్యోగములలో కార్యభారం పెరుగుతుంది. విశ్రాంతిలేక దేహసౌఖ్యం లోపిస్తుంది. వ్యాపారములో ఎదురుచూడని మార్పులువస్తూ అనుకొన్నంత ఉత్సాహంగా ముందుకు సాగవు. కష్టనష్టాలు కల్గకుండా సమర్థించుకో గలుగుతారు. కుటుంబములోనివారి ఆరోగ్యం కొంచెం లోపిస్తుంది. ప్రయాణాలలో జాగ్రత్తఅవసరం.

స్థాపితం 1920 రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) గోపాలపురం తూ.గో. జిల్లా
కుష్ఠు బొల్లి మేహశాంతి వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.
బ్రాంచీలు: 3560, కింగ్స్ వే, సికింద్రాబాదు; వాల్తేరు, ఆర్. యస్.

శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు ప్రతిచోట దొరకును



గౌరి కాఫీ బిళ్ళలు
నూర్షహసేట్ నల్లయింగ్ కంపెనీ, ట్యుటికోరిన్.

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

(ఆంధ్రప్రభ ... సీతారామ ... ప్రెస్ ... విజయవాడ ...)

రూపవాణి

'దో దిలోంకీ దాస్తాన్' చిత్రంలో వైజయంతిమాల

ఆశాపరేఖ్ దిగులు

ఆశాపరేఖ్ ఒక నౌకాదళాధికారిని పెళ్ళి చేసుకోబోతున్నదని ఈ మధ్య బొంబాయిలో పుకారు పుట్టింది. ఆ పుకారు విన్నప్పటి నుంచి ఆ అమ్మాయికి దిగులుపట్టుకుంది. "అంతా పచ్చి అబద్దం. అసలు పెళ్ళిచేసుకోవాలనే ఉద్దేశం నాకులేదు. కనీసం ఇప్పట్లో చేసుకోవాలని లేదు. నేను ఎప్పుడూ పదిమందితో కలిసి సరదాగా మాట్లాడుతూ వుంటాను. దాన్ని అపార్థం చేసుకొని ఎవరో ఇలా పుకారు పుట్టించారు" అని ఆమె చెప్పింది. "నేను ఏదో ఒక విందులో ఒక నౌకాదళాధికారితో మాట్లాడానుకోండి. కాని అంతమాత్రంలో నేను ఆయన్ని పెళ్ళి చేసుకుంటానని పుకారు పుట్టించడంలో అర్థంలేదు. సినిమాలలో తప్ప ఇంకెప్పుడూ నేను నోరెత్తకూడదు కాబోలు" అని ఆమె అన్నది.

ఆశాపరేఖ్ వచ్చే సంవత్సరారంభంలో అమెరికా వెళ్ళబోతున్నది. అక్కడ ఆమె నృత్య ప్రదర్శనాలు ఇస్తుందట. ఆమె హాలీవుడ్ చిత్రాలలో కూడా నటించగల అవకాశం వున్నది. అమెరికా వెళ్ళేలోగా ఇక్కడ ప్రస్తుతం వున్న కాంట్రాక్టులన్నింటిని పూర్తిచేస్తుంది.

హైదరాబాద్ మూవీస్‌వారి 'పెళ్ళికాని పిల్లలు'

జూలై 2 వ తేదీని హైదరాబాద్ సారథి స్టుడియోలో ప్రారంభింపబడిన ఈ చిత్రం ఈనెలలో పూర్తి అవుతుందని తెలుస్తున్నది. నిర్మాత గంగాధరరావు ఈ చిత్రాన్ని దసరాకు విడుదలచేసే ప్రయత్నంలో వున్నారు.

దర్శకత్వం: సి. యస్. రావు.

తారాగణం: జగ్గయ్య, జమున, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి (గెస్టు), హేమలత, కాంతారావు, చలం, హరినాథ్, పద్మనాభం, రామకృష్ణ, చదలవాడ కుటుంబరావు, రాజశ్రీ, సూర్యకళ, పార్వతి, కృష్ణవేణి, పద్మిని ప్రియదర్శిని. వికటపాత్రాభినయ ప్రవీణునిగా పేరెన్నికగన్న వేణు మాధవ్ కూడా ఈచిత్రంలో నటిస్తున్నాడు.

ఆరుద్ర మాటలు పాటలు వ్రాశారు. మాష్టర్ వేణు సంగీతం సమకూర్చారు. ఆరుజంటల పెళ్ళి ప్రయత్నాలు ఇతివృత్తంగా ఈ చిత్రం సరికొత్త పోకడలతో వినోదాత్మకంగా వుంటుందట.

డిస్ట్రిబ్యూటర్లు ప్రీమియర్ ఫిలింస్‌వారు.

బికారి రాముడు

'భక్త శబరి' చిత్రాన్ని నిర్మించిన సుభీభవ ప్రొడక్షన్స్ "బికారి రాముడు" అనే సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే 9 రీళ్ళకు పైగా తయారయింది. పాలగుమ్మి పద్మరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కథ, మాటలు, పాటలుకూడా ఆయనే వ్రాశారు. నిర్మాత బి. ఆర్. నాయుడు. కాంతారావు, నాగభూషణం, సి. ఎస్. ఆర్., జి. వరలక్ష్మి, రాజసులోచన, రమణారెడ్డి, మీనాకుమారి మున్నగువారు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వాగ్దానం

కవితచిత్రవారి 'వాగ్దానం'చిత్రం పూర్తిఅయి విడుదలకు సిద్ధంగా వున్నది. శరత్‌రచించిన 'వాగ్దత్త' ఆధారంగా నిర్మించబడిన ఈ చిత్రానికి దర్శకుడు, రచయిత ఆచార్య ఆత్రేయ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, గిరిజ, సూర్యకాంతం, పద్మనాభంమున్నగువారు ఈ చిత్రంలో నటిస్తున్నారు. సంగీతం: పెండ్యాల, డిస్ట్రిబ్యూటర్లు శ్రీ ఫిలింస్‌వారు.

"తిరుపతి ఏడుకొండలవారి మహాత్మ్యం"

తిరుపతిలో ఈనెల అతి వైభవంగా జరుగనున్న శ్రీవెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాన్ని చలన చిత్రీకరించడానికి ఎస్. కళ్యాణరావు అండ్ కంపెనీవారు తలపెట్టారు. తిరుపతి—తిరుమల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారి ఆధ్వర్యంలో ఈనెల 17 వ తేదీనుంచి 20 వ తేదీ వరకు షూటింగు జరుపుతారు. దర్శకుడు, నిర్మాత: ఎస్. దుర్గారావు. ఛాయాగ్రహణం: బి. డి. మహాత్రే (బొంబాయి). ఈచిత్రాన్ని నాలుగునేల అడుగులు షూట్‌చేయ దలచారు.

ఈసంస్థ ఇంతకుముందు 'భద్రాచల సీతారామ కళ్యాణం' డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించింది.

వరలక్ష్మి ఫిలింస్‌వారి 'దక్షయజ్ఞం' ఆరు రీళ్ళకు పైగా పూర్తి అయింది. నిర్మాత, దర్శకుడు: కె. బి. నాగభూషణం, సంగీతం ఎస్. హనుమంతరావు, ఇందులో రంగారావు, కాంతారావు, దేవిక, కన్నాంబ, రాజశ్రీ, రఘురామయ్య, రామకృష్ణ, బాలకృష్ణ నటిస్తున్నారు.

అన్నపూర్ణావారి కొత్త చిత్రం

'తాషేర్‌ఘర్' బెంగాలీ నవల ఆధారంగా అన్నపూర్ణావారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం ఇప్పటికి 10 రీళ్ళకు పైగా పూర్తి అయింది. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, పద్మనాభం, కె. వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, రాజసులోచన, ఇ. వి. సరోజ, శారదాకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం మున్నగువారు నటిస్తున్నారు. నాగేశ్వరరావు ఈ చిత్రంలో రెండు పాత్రలను నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఆదుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. రచన: కొర్రపాటి గంగాధరరావు, పాటలు: శ్రీ శ్రీ, దాశరథి, ఆరుద్ర, కొసరాజు. సంగీతం: రాజేశ్వరరావు, నిర్మాత: డి. మధుసూదనరావు. వచ్చే సంక్రాంతికి ఈ చిత్రం విడుదల అవుతుంది.

'కాబూలీవాలా' హిందీచిత్రంలో బల్‌రాజ్‌సహానీ, బాలతార సోనూ, అసిత్ సేన్

నితిన్‌బోస్ కొత్తచిత్రం

ఫిలిం భారతీవారి కొత్త చిత్రం 'కళంకిని'కి నితిన్‌బోస్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రంలో నందా, సునీల్‌దత్ నాయికా నాయకులుగా నటిస్తారు. ఇంకా ఈ చిత్రంలో ఓం ప్రకాశ్, నానాపల్సికర్, కుముద్ త్రిపాఠీ, మోనీచటర్జీ మున్నగువారు నటిస్తారు. నిర్మాత: ముకుంద్ త్రివేది, రచన: ధృవ్‌చటర్జీ, సంగీతం: రవి. పాటలు: షకీల్‌బదయూని.

ఇసికానామ్ దునియాహై

జె. బి. ప్రొడక్షన్సువారు నిర్మిస్తున్న 'ఇసీకా నామ్‌దునియాహై' చిత్రం త్వరలో పూర్తి అయింది. శక్తిసామంత దర్శకత్వం క్రింద తయారవుతున్న ఈ చిత్రములో అశోక్‌కుమార్, మహమూద్, కె. ఎన్. సింగ్, షకీల్ బానో, శ్యామా, హెలెన్ మున్నగువారు నటిస్తున్నారు. సంగీతం: రవి.

గానకచేరి చేసే త్రాచుపాములు

వినోద్‌దేశాయ్ నిర్మిస్తున్న హిందీ చిత్రం "నాగదేవత"లో త్రాచుపాములు గానకచేరి చేస్తాయి. ఒక పాము వీణ వాయిస్తుంది. ఇంకో పాము సారంగి వాయిస్తుంది. మరొక పాము వేణువు ప్రయోగిస్తుంది. ఇలా 14 పాములు 14 రకాల వాద్యాలను వాయిస్తాయి. ఇంతేకాదు. ఈ చిత్రంలో త్రాచుపాములు రథాలను లాగుతాయి కూడా. అయితే ఇదంతా ఆ పాముల స్వయంప్రతిభ కాదు. అంతా ఛాయాగ్రహణ మంత్రజాల మహిమ. అయితే అవి చెప్పినట్లు వినేలాగా వాటికి బాగా శిక్షణ ఇచ్చారు. ఇలాంటి చిత్రాలను నిర్మించడానికి ఆ ట్టే డబ్బు కూడా ఖర్చుకాదు. కావలసింవల్లా ఓపిక, శ్రద్ధ. ఈ చిత్రంలో అంజలీదేవి నాయికగా నటిస్తున్నది. నాయకుడు మహీపాల్. దర్శకుడు వినోద్‌దేశాయ్. ఛాయాగ్రాహకుడు బాబూభాయ్ ఉదేష్. సంగీతం త్రిపాఠీ సమకూర్చారు.



'వాగ్దానం'లో పద్మనాభం

పాపం విలన్ వీరప్ప!

సాధారణంగా ఏ సినిమానటుడైనా తను నటించిన చిత్రం నగరంలో విడుదల కాగానే తన భార్యను వెంటతీసుకునివెళ్ళి ఆ సినిమాను చూపించడం పరిపాటి. అది విధాయం. భార్య తన నటనను మెచ్చుకుంటూవుంటే అతనికెంతో గర్వంగా వుంటుంది. ఆత్మవిశ్వాసం పెల్లుబికి వస్తుంది. పాపం తమిళ విలన్ వీరప్ప ఈ భాగ్యానికి నోచుకోలేదు. "ఇక జన్మలో మీరునటించిన చిత్రం చూస్తే ఒట్టు" అని అతని భార్య ప్రతిజ్ఞ చేసింది. ఒకసారి ఆవిడ తన భర్తతో కలిసి సినిమాకి వెళ్ళింది. దుష్టపాత్రను ధరించిన తన భర్తను ప్రేక్షకులు బూతులు తిడుతుంటే వినలేక చెవులు మూసుకుంది. ఆ చిత్రంలో తన భర్త పసిపాపను హత్యచేసే దృశ్యాన్ని చూడలేక కళ్ళుమూసుకుంది. ఆ రోజే ఆవిడ ఒట్టుపెట్టుకుంది—అతను నటించిన చిత్రాలు చూడకూడదని.

వీరప్ప ఇప్పటికి 90 చిత్రాలలో నటించాడు. దాదాపు అన్నీ దుష్టపాత్రలే. నూరు చిత్రాలు పూర్తిచేసిన తర్వాత హిందీ చిత్రరంగంలో ప్రవేశించాలని అతని సంకల్పం. హిందీ నేర్చుకోవడం మొదలుపెట్టాడు. నిర్మాతగా కూడా పేరు తెచ్చుకున్న తర్వాత సినిమా రంగానికి స్వస్తిచెప్పి స్వగ్రామంలో విశ్రాంతి తీసుకోవాలని అతని ప్రణాళిక. ఎంతచేసినా పాపం విలన్ పాత్రధారులకు ప్రేక్షకుల అభిమానం లభించదు.

ఈ వారంలో విడుదల అయిన చిత్రాలు

ఈవారంలో 13 వ తేదీన "జేబుదొంగ" చిత్రం, 14 వ తేదీన "కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం", "యోధాన యోధులు" చిత్రాలు విడుదల అయినాయి. ఈ మూడూ డబ్బింగు చిత్రాలే.



అనుపమ చిత్రవారి 'ప్యార్‌కి ప్యాస్' సినిమాస్కోప్ కలర్ చిత్రంలో బాలనటి హనీఇరానీ

భారతీయ చిత్రాలపై గ్రంథం ప్రచురణ

అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం వారు భారతీయ చలన చిత్రాలపై ఒక గ్రంథాన్ని ప్రచురించదలచారు. వచ్చేసంవత్సరంజరిగే 50 వ చలన చిత్రోత్సవంతోపాటు ఈగ్రంథం ఆవిష్కరణ జరగాలని వారి సంకల్పం. కొలంబియా విశ్వ విద్యాలయంలో చలన చిత్రాల కోర్సుకు ప్రొఫెసర్ అయిన ఎరిక్‌బర్నే, సినిమా, టెలివిజన్ గ్రాడ్యుయేట్ విద్యార్థి ఎస్. కృష్ణస్వామి కలిసి ఈ గ్రంథాన్ని వ్రాస్తారు. ప్రొఫెసర్ ఎరిక్ బర్నే అమెరికా ప్రభుత్వం పనుపున త్వరలో ఇండియా రానున్నారు. శ్రీ యస్. కృష్ణస్వామి స్వదేశానికి తిరిగివస్తారు.

ముఝే జీనేదో

బందిపోటుల జీవితం ఇతి వృత్తంగా తీసుకొని సునీల్‌దత్ 'అజంతా ఆర్ట్స్' సంస్థపేరిట స్వయంగా నిర్మిస్తున్న "ముఝే జీనేదో" ఆరు రీళ్ళకు పైగా తయారయింది. ఈ చిత్రంలో వహీదారహమాన్, సునీల్‌దత్ నాయికా నాయకులుగా నటిస్తున్నారు. దర్శకుడు మోనీ భట్టాచార్జీ ('ఉస్నేకహా థా' ఫేం). బర్మన్ శిష్యుడు జయదేవ్ ఈ చిత్రానికి సంగీతం సమకూర్చుతున్నాడు. 75 వేల రూపాయల ఖరీదైన సెట్టుపై ఇటీవల 15 రోజులపాటు వరసగా షూటింగు జరిపారు. నాలుగు కెమేరాలతో వహీదారహమాన్ నృత్యాన్ని చిత్రీకరించారు.



'టాక్సీరాముడు' చిత్రంలో జగ్గయ్య

శాన్‌ఫ్రాన్సిస్కో చిత్రోత్సవానికి న్యాయమూర్తిగా తపన్‌సిన్హా

నవంబరు 1 నుంచి 14 వ తేదీ వరకు శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగనున్న చలన చిత్రోత్సవానికి ముగ్గురు న్యాయమూర్తులలో ఒకరుగా బెంగాలీ దర్శకుడు తపన్‌సిన్హా వ్యవహరించ బోతున్నారు. అమెరికన్ చిత్ర నిర్మాత జోసెఫ్ వాన్‌స్టెర్నర్, ఆర్థర్ మేయర్ కూడా ఈచిత్రోత్సవంలో న్యాయమూర్తులుగా వ్యవహరిస్తారు. ఈ చిత్రోత్సవంలో ఇండియాతో సహా 20 దేశాలు పాల్గొంటున్నాయి.

ఆషిఖ్

రూబెన్—డూబేవారి 'ఆషిఖ్' చిత్రం నిర్మాణం చివరి ఘట్టంలో పడింది. ఈ చిత్రం షూటింగ్ ఆర్. కె. స్టూడియోస్‌లో జరుగుతున్నది.

పద్మిని, రాజకపూర్ నాయికా నాయకులుగా నటిస్తున్న ఈ చిత్రానికి హృషికేశ్‌ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. చిట్టచివరి పాటను ఇటీవలనే రికార్డు చేశారు. ఈ చిత్రానికి శంకర్, జైకిషన్ సంగీతం సమకూర్చారు. శైలేంద్ర, హస్రత్‌జైపురి పాటలు వ్రాశారు. ఈ చిత్రంలో ఇంకా అభిభట్టాచార్య, నందా, లీలాచిట్నీస్, రాజ్‌మెహ్రా, నానాపల్సికర్, అచలాసచ్‌దేవ్ మున్నగువారు కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎడిటింగ్ కూడా హృషికేశ్‌ముఖర్జీయే నిర్వహిస్తున్నారు.

'దున్నేవారికే భూమి'

తణుకులో ఇటీవల కొత్తగా స్థాపించబడిన ఛత్రపతి ప్రొడక్షన్స్ సంస్థ 'దున్నేవారికేభూమి' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నది. ఈచిత్రం త్వరలోనే సెట్స్‌మీదికి వెళ్ళగలదని తెలుస్తున్నది. నిర్మాత: కె. సెన్. రావు నాయుడు, రచన: కె. కె. రత్నం, సంగీతం: టి. వి. రత్నం, ఛాయాగ్రహణం: మూర్తి, దర్శకుడు: టి. రామారావు.

కలంస్నేహితులు

కొత్తసభ్యుల పేర్లు

447. పి. ఆర్. ఎం. బాబు, కేరాఫ్ శ్రీ పి. వి. కృష్ణారావుగారు, ప్రకాశం రోడ్డు గవర్నరు పేట, విజయవాడ —2. పెన్ నేమ్ 'రోహిన్' వయస్సు 17 సం. బి. ఎస్. సి. సెకెండ్ ఇయర్ చదువుతున్నాను. ఇంగ్లీషు నవలలు చదవటం, స్నేహితులకు ఉత్తరాలు వ్రాయటం, క్రికెట్ టెన్నిస్ మొదలైన ఆటలు, హిందీ ఇంగ్లీషు సినిమాలు చూడటం, నా సరదాలు. "ప్రేమజ్యోతి' చెల్లెళ్ళకు మాత్రమే జాబులు వ్రాస్తుంటి. కవితారాణి కేరాఫ్ తాడి బసివిరెడ్డి గారు అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా. ఎ. శారదాధాణి, 26—16—2312 సుంబరమ్మ వీధి గాంధీనగరం, విజయవాడ3 ఇవినారిచిరునామాలు. నీకథలు అందాయి. ప్రచురిస్తాను. కొంచెం ఓపికపట్టు. మీ చెల్లాయి పూర్ణానందంపేట ఉషా స్కూలులోనే నేర్చుకొంటున్నదా? పేరు?

448. వి. లక్ష్మీకాంతం, కేరాఫ్ డాక్టర్ ఎం. రామమూర్తిగారు ఇండియన్ బ్యాంకు వీధి తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా. వయస్సు 17 సం. 1960 లో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసైనాను. టైపు నేర్చుకొంటున్నాను. పత్రికలు, ప్రభ చదువుట, రేడియో వినుట, పెద్ద పట్టణాలు, పుణ్యక్షేత్రాలు చూడటం, నవలలు చదవటం, ఎక్కువ యిష్టం "బెజవాడ వస్తే ముందు వ్రాస్తే నన్ను చూడ్డానికి వీలు కలుగుతుంది. నాకు ఉత్తరాలు వ్రాస్తే స్వయంగా జవాబు లిస్తాను. మీ పదినెకు మసాలా దోసె యిష్టం. నేసుతెచ్చే జీతంవెంటనే తీసుకోడం బాగాయిష్టం కుట్టుపని, ఎంబ్రాయిడరీ అంటే మరీ యిష్టం. తెలుగు సినిమాలంటే చాలా యిష్టం."

449. ఎస్. వి. సి. చక్రవర్తి, కేరాఫ్ శ్రీ ఎన్. పార్థసారథిగారు, మెడికల్ రిప్రజెంటేటివ్ సత్యనారాయణపురం, విజయవాడ —3. వయస్సు 14 సం. ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నాను. రేడియో పాటలు వినడం, సాంఘిక నవలలు చదవడం, ఆటలు ఆడడం, నాటకాలు వేయడం నా సరదాలు.

450. జంధ్యాల ఇందు, కేరాఫ్ శ్రీ జంధ్యాల లక్ష్మన్నగారు బి.ఏ., బి.ఎల్., అడ్వకేటు, ఏలూరు. నా వయస్సు 16 సం. లు. పి. యు. సి. ప్యాసైనాను. బి. ఏ. లో చేరాను. చరిత్రలు చదవటం, తోటపెంపకం, ఎల్లకాలం విద్యార్థినిగానే గడపటం నా సరదాలు. నేను ఆడపిల్లల స్నేహాన్నే కోరుతున్నాను. — "పేరయ్యశాస్త్రిగారు, మీ పెదనాన్నేనా ?"

451. కె. వి. ఎస్.ఎన్. మూర్తి, ఎల్. ఇ. ఇ. థర్డ్ ఇయర్, గవర్నమెంటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం, 4. వయస్సు 19 సంవత్సరాలు. రేడియో, విద్యుత్పంకాలుతప్ప మిగిలిన వానితో నాకు పనిలేదు. స్టాంప్ కలెక్షను, ఆల్బం కలెక్షను ప్రత్యేకమయిన అభిరుచులు. డిటెక్టివ్ నవలలు చదువుతాను. హిందీ సినిమాలు తప్ప తెలుగుసినిమా యింతవరకు చూడలేదు. (నమ్మరేమో) — "శారద యింకా ఎం.బి. లో చేరలేదు. చేరుతుంది. ఇది చూచి, మళ్ళీమీకు ఆమె వ్రాయవచ్చునేమో."

452. ఎం. శోభారాణి, కేరాఫ్ ఎం. ఆదినారాయణగారు, యడ్లపల్లి వారి వీధి, నాజరు పేట, తెనాలి. ఎస్.ఎ స్. ఎల్. సి. చదువుతున్నాను. నా వయస్సు 13 సం. లు. సినిమాలు చూడడం, టాగూర్, శరత్‌ల కథలుచదవడంలంటేయిష్టం. తమ్ముళ్ళతోను, అన్నయ్యలతోను కూడా స్నేహం చేస్తాను. నవలలు చదువుతాను. ప్రకృతి దృశ్యాలను చూడడం నాకు ఇష్టం. పాటలంటే చాలా యిష్టం.

453. సి. రాజు (సి.వి.ఆర్.) బి.ఎస్. సి. సెకండియర్, ఎస్. ఆర్. రామలింగారెడ్డి కళాశాల, ఏలూరు. చిత్రాలు, గోదావరిఒడ్డు, నాటకాలు నటించటం, కథలు, నవలలు వ్రాయడం, క్రాస్‌వర్డుపజిల్సు పూర్తిచేయడం, పాటలు పాడటం. చిన్నతనంలోనే కొన్నిట్లో అనుభవం వుంది. ఇంగ్లీషు సినిమాలు, ఇంగ్లీషు నవలలు అంటే అభిరుచి. ఎవరు పుస్తకాలు వ్రాసినా నవ్వు చదువుతాను. అన్ని విషయములలో పరిజ్ఞానం కోరే నా స్నేహితులకు ఉత్తరాలు వ్రాయటం. నన్ను ఓ చెడ్డ అలవాటు ఉంది — సినిమాలు చూడటం. అందరికి చదివి చెప్పాను. మూడు కబుర్లు చెప్పేవారితో స్నేహం. ముందు వచ్చే వారమే జవాబు వ్రాస్తాను.

454. ఎం. ఆర్. కేరాఫ్ శ్రీ ఎం. అచ్యుత రావుయ్య, 30—9—61 భారాహుక్యపాలెం, వల్తేరు, వయస్సు 16 సం. ఎస్. ఎస్. ఎల్. సి. చదివి ప్రస్తుతం 'సి' చేస్తున్నాను. సోదర, సోదరీమణులతో స్నేహం కోరుతున్నాను. రేడియో వినుట, పుస్తకాలు చదువుట, కళ్ళ ప్రదేశములు చూచుట నా హాబీలు.

455. టి. మధుసూదనరావు, కేరాఫ్ శ్రీ ఆర్. టి. 142, రిజర్వ్ ఇంజనీరింగు కాలేజీ హాస్టల్, అజాంజాహి, పేలరు కాలని, వరంగల్. నా వయస్సు 19 సం. 5—9—1942 నాపుట్టిన రోజు. ఫొటోగ్రఫి, ఆటలలో పాల్గొనుట, శరల్ సాహిత్యం, తెలుగు సాహిత్యం చదువుట, పరిచితులు అభిరుచులు, ఆదర్శాలు తెలుసుకోవటం నాకు చాలా ఇష్టం. ఉత్తరాలు వ్రాసేవారికి నాకు కనుపిస్తున్నాయి. హిందీ సినిమాలన్నా, మంచి పాటలన్నా, ఇంగ్లీషు సంగీతమన్నా ప్రాణం. ప్రస్తుతం సోదర సోదరీమణుల ప్రతిభాశక్తి ఆమోఘం. 2 వ సంవత్సరం ఇంజనీరింగు చదువుతున్నాను.

456. ఎస్. ఆర్. కేరాఫ్ శ్రీ ఆర్. శేషగిరిరావు, బి. ఏ., ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, 5—1058, దాబాగార్డెన్స్, విశాఖపట్నం, నా వయస్సు 19. సం. లు. బి. ఎస్. సి. ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. అమ్మాయిలతోమాత్రమే స్నేహం చేయగోరుతున్నాను. కథలు, నవలలు చదవటం, సినిమాలు చూడటం, రేడియో సిలోన్ వినటం నా హాబీలు. "కథలు పంపు తల్లీ! నవ్వు రాసేపాటు కథల పంపు యిష్టమే." అని ఆలోచించి నన్ను ఏంపేరుతో పిలువాలో నీ యిష్టం.

457. త్రిపురనేని వల్లేశ్వరరావు చౌదరి, కేరాఫ్ టి. సాంబయ్య చౌదరి, ల్యాండ్‌లార్డ్

(మిగతా 8 వ కాలంలో)

చిత్ర సమస్య జవాబు

ఫలము, జలము, పాడము, శిలము, పొలము, కలము, స్థలము, పొలము, మూలము, తులము.

కూర్పు: మరవాయుని గోపీచంద్, కేరాఫ్ డి. సి. మాస్, బీ సెంటోట్ నరసరావుపేట, విజయవాడ.

బాలవిహారం

అన్న - చెల్లెలు

ఒక వూళ్ళో రాము, సుశీల అనేవాళ్ళు వున్నారు. వాళ్ళిద్దరూ అన్నా చెల్లెళ్ళు. రామూ, సుశీల ప్రతి వస్తువుకు దెబ్బలాడుకుంటూ వుండేవారు. వాళ్ళ అమ్మా, నాన్న, వాళ్ళు ఎంత చెప్పినా వినేవారు కాదు. వాళ్ళ అమ్మ వాళ్ళమటుకు ఏం చేస్తారు? కాకపోతే అప్పుడప్పుడు వాళ్ళని కోప్పడుతూ వుండేవారు. ఒకరోజున ఏం జరిగిందంటే యిద్దరూ స్కూలుకు వెళ్ళారు. సరే ఆ సాయంత్రం అందరూ కలిసి ఆడుకుంటు వున్నారు. అలా ఆడుకుంటూ వుంటే రామూ కాలికి ఒక రాయి తగిలింది. చాలా నొప్పిపుట్టింది. దానితోపాటు ఆ రాయి మీద ఎక్కడలేని కోపం వచ్చింది. వెంటనే ఆ రాయి తీసుకుని కోపంతో విసిరి కొట్టాడు. అప్పుడు సుశీల అటువైపుకి పరుగెత్తుతూ వుంటుంది. అన్నయ్య రాము విసిరిన రాయి సుశీల నుదురికి తగిలింది. తగిలిన వెంటనే రక్తం కారడం మొదలు పెట్టింది. యిది చూసిన రాముకు భయంవేసింది. మనస్సులో దుఃఖాన్ని భయాన్ని కొంచెంసేపు మరచిపోయి ప్రస్తుత కర్తవ్యం ఆలోచించాడు.

వెంటనే చెల్లెలిని ఒక రిక్షాలో ఎక్కించుకొని వాళ్ళ ఫ్యామిలీ డాక్టరుగారి దగ్గరకు తీసుకు వెళ్ళాడు. వాళ్ళ ఫ్యామిలీ డాక్టరు కాబట్టి వెంటనే సుశీలకు దెబ్బ తగిలినచోట రక్తం కడిగి మందురాసి కట్టుకట్టాడు. ఇంకా వాళ్ళిద్దరూ మెదలకుండా యింటికి వచ్చారు. సుశీల ముఖాన కట్టు చూడంగానే వాళ్ళ అమ్మా నాన్న గాభరా పడ్డారు. "ఏం జరిగింది" అని రాముని అడిగారు. ఏం చెప్తాడు పాపం. చెప్తే కొట్టరు మరి? అందుకని మెదలకుండా పూరుకున్నాడు. కొడుకు మౌనాన్ని చూసి అది అతడు చేసినపనే అయి వుంటుందని అనుకొన్నారు. వాళ నాన్నగారేమో రాముని కొట్టబోయారు. నాన్నగారికి ఎప్పుడు రానంత కోపం వచ్చిందని ఆయన ఉగ్ర స్వరూపం చూసి అర్థం చేసుకున్నాడు రాము. అతని పై ప్రాణాలు పైనే పోయాయి. "ఏం చెయ్యాలిరా భగవంతుడా?" అని అనుకొన్నాడు ఇంతలో సుశీల "నాన్నా అన్నయ్య ఏం చెయ్యలేదు. నేనే ఆడుకుంటూ వుండగా పడిపోతే అన్నయ్యే రిక్షాలో తీసుకువెళ్ళి డాక్టరుగారితో కట్టు కట్టించాడు. అన్నయ్య ఏం చెయ్యలేదు. చాలామంచివాడు నాన్నా" అని చెప్పింది. వాళ్ళ అమ్మా, నాన్నా నిజమనుకొని రాముని ఏమీ అనలేదు. ఇంకా పైగా కొడుకు చేసిన పనికి ముద్దులాడారు. ఆరాత్రి భోజనము చేశాక సుశీల కూర్చుని చదుకొకుంటూ వుంది. రామూ నెమ్మదిగా అక్కడకు వెళ్ళి "చెల్లీ! నేను నిన్ను కొట్టి నప్పటికీ నువ్వు నన్ను తిరిగి కొట్టించక దెబ్బలనుంచి తప్పించావు. యింక నిన్ను ఎప్పుడూ కొట్టను. మనిద్దరము యింకనుంచి దెబ్బలాడుకోవద్దు. జతగా వుందాం. ఏం చెల్లీ?" అని అన్నాడు. అప్పటి నుంచి వాళ్ళిద్దరూ దేనికీ తగవులాడుకోకుండా ఎంతో చక్కగా వున్నారు. వాళ్ళ అమ్మా నాన్నా వాళ్ళు యిది చూచి ఎంతో సంతోషించారు.

చెల్లాయిలూ, తమ్ముళ్ళూ మనంకూడా ఎప్పుడూ తగవులాడుకోకుండా రామూ, సుశీల అన్నా చెల్లెళ్ళలాగా వుందాము. మనము ఒక తల్లి కడుపున పుట్టలేదని దెబ్బలాడుకోకూడదు. మన మంతా భారతమాత బిడ్డలం. అందరము ప్రేమగా స్నేహంగా వుండాలి.

—ఎం. సుందరి. గుడివాడ.



★ మంజూష ★

"మంజూష" పేరు ఎంతో మనోహరంగా ఉన్నది. పదానికి అర్థంతెలిస్తేమటుకు ఎవరు పేరు పెట్టుకో ఇచ్చగించరు. ఒకదినం మా ఇంటి ప్రక్కావిడ వచ్చి వాళ్ళపాపకు ఒకమంచి పేరు సూచించమన్నది. నేను "మంజూష" అన్నాను. వెంటనే ఆవిడ "చాలాబాగుంది పేరు. ఎవరికీ లేదు. ఈ పేరే పెడతాను, మా అమ్మాయికి" అని చెప్పినది. నాకు నవ్వొచ్చింది. కాదు అప్పుడు నేను "మంజూష అంటే—అర్థం పెట్టె. మరి మీరు పెడతారా?" అన్నాను. అంతే ఆమె ముఖం చిన్నబోయినది.

బాలలూ! అలాంటి పెట్టెను గురించే చెబుతున్నాను. మంజూష, ఎచ్చట ? ఎప్పుడు జన్మించినదో, ఎవరు దాని జన్మకారకుల్లో ఎవరికీ తెలియదు. కనీసం తారీకు తెలియకపోయినా సంవత్సరంకూడ తెలియదు. ఆకారం ఎలా ఉన్నా ప్రజాముల కుండవలసిన లక్షణములు పెట్టెకు ఉండును. బీరువాలు, అలమార్లు పెట్టెకు పరమశత్రువులు. మానవునికి తనకు మధ్య నున్న సంబంధానికి అడ్డురాని "సంచి"అంటే దీనికి కోపం లేదు.

"మంజూష" ఈ నాటిది కాదని చెప్పుటకు ఎన్నోతార్కాణా లున్నవి. భారతమున కుంతి తనయుడు, పాండవ ప్రథముడు అగు కర్ణుడు రాధేయుడుగ మారినది ఈ పెట్టె మూలంగానే కుంతి తన మురిపెంపుబిడ్డను నీటిలో వదలినది పెట్టెలోనే. "మంజూష" కర్ణుని తీసికొని పోగల్గడము అది చేసిన పూర్వజన్మపుణ్యమే. పెండ్లిసమయమున "సారెపెట్టె"ను ఉపయోగించెదరు. శ్రీ వెంకటేశ్వరస్వామి సతీమణి అలివేలు మంగమ్మ ఈ సారెపెట్టెవలననే భర్త వద్దకు పోలేకపోయినదట. పాపం! ఈ సారెపెట్టెను సర్దిన దేవలోకాని అన్నియుపెట్టి, ఒక కరివేపాకు మటుకు పెట్టలేదట, అందులో. పెద్దవాళ్ళంటుంటారు మాటలసందర్భంలో ఎప్పటికైనా ప్రయాణమై వెళ్ళేముందు "ఇంక, పెట్టె—బేడ సర్దుకోలేదు. బోలెడు పనుంది" అని. అందువలన పెట్టె సర్దడం సులువగు పనికాదన్లుతోస్తుంది. పూర్వకాలము "భోషాణం" అను పెద్దపెట్టె ఇండ్లలో వుండేది. దీనిమూత బలవంతులు తప్ప సామాన్యులు ఎత్తుటకు అసాధ్యముగ నుండేది.

చెక్కపెట్టెలుండేవిపూర్వము. వానితరువాత రేకు పెట్టెలు, అట్ట పెట్టెలు, తోలు పెట్టెలుమొదలగునవి వచ్చాయి. ప్రస్తుతము సూట్‌కేసులు మొదలగునవి వాడుకలో వున్నాయి. దొంగలు వీనిని ఎత్తుకొనిపోయి ఎక్కడో పారవేస్తుంటారు చెత్త... వారి వారికి వచ్చే రైల్వే సూట్‌కేసు మొదలగునవి ప్రయాణీకులు వాడుకుంటు న్నారు దీనిని. అమాయకుల్ని హతమార్చి దీనిలో పెట్టి, వానిని పోలీసులకు పంపుతున్నారు, పాపం! పెట్టెకు పిరివల్ల ఎంతచెడ్డ పేరు!

బాలలూ! ఎంతోమంది మేధావు లున్నారు. ఎన్నో విషయాలను గూర్చి పరిశోధిస్తున్నారు. మంజూషను గూర్చి విచారించేవాళ్ళు ఒక్కరూ లేరు. మీ రైనా మసిబూసినమాణిక్యంలాటి దీన్నిగురించి పరిశోధిస్తారు కదూ? పెట్టె విలువ, నిత్యజీవితంలో దాని ఉపయోగము ఇప్పటికైనా తెలిసినదా?

—కుమారి కేతిరెడ్డి.

సుభాషితాలు

విశ్వాసపాత్రుణ్ణి గుర్తించడానికి ఒక్కటే మార్గం. చనిపోయినా అతనిపై చిరునవ్వు తాండవిస్తూ వుంటుంది.

—ఆలివర్ గోల్డ్‌స్మిత్.

* * *

ప్రపంచములో మనకు అతి సుందరంగా కన్పించేవి పనికి మాలినవని గుర్తించుకోవాలి ఉదాహరణకు: నెమళ్ళు.

—జాన్ రస్కిన్.

* * *

ఆలస్యంగా చెప్పిన న్యాయంకూడా అన్యాయమే.

—లాండర్.

* * *

ఇతరుల అభ్యుదయానికి కృషి సల్పేవాడే ఆదర్శవాది.

—ఫోర్డు.

* * *

విశ్రాంతి వేదాంతమునకు మాత.

—హాబీగ్

* * *

ప్రతివ్యక్తి జీవితంలో ఏదో ఒక మాయని మచ్చ ఉండి తీరుతుంది. —స్టీవెన్సన్.

* * *

ఒక ఆదర్శంకోసం పాటుబడే వ్యక్తిని ఏ శక్తీ అడ్డగించలేదు. —మహాత్మాగాంధీ.

కూర్పు: వై. జి. కె. ప్రసాద్ యద్దనపూడి

సర్దుబాట్లు-దిద్దుబాట్లు

424. కె. నారీమణి కుమారి, 7 ఘుడియారం వారి వీధి, కొత్తపేట, గుంటూరు, అడ్రసు తప్పు పడినందున సరిగా యివ్వడమయినది. "2 వారాల క్రితం గుంటూరు వచ్చి కొందరు చెల్లాయిలను, తమ్ముళ్ళను కలుసుకున్నాను. అటువైపు నీ పేరు చెప్పలేదు. కనుక, నిన్ను చూడడానికి రాలేకపోయాను."

జి. ఉషారాణి నరసాపేట, రిమైండర్ (వ్రాసినప్పుడు సరదాలుకూడా తెలియజేస్తే బాగుండేది) నా పని సులభమయ్యేది.

టి. సుశీల, హైదరాబాద్, "మాధురి పేరుగా వ్రాసిన వానిని గురించి మాట్లాడకండి (రాణి వాసంతి)తత్తరం (రాణిగారి) చెప్పింది. (కింపటి వారం పంపిన్నట్లు పనిలేదు.) కాలం ఏదో పండి పూర్తి వుండాలి.

వచ్చే వారం

సి. బాబు రచన

"కులాసా కబుర్లు"

వర్షఋతువు

వర్షఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

నిరుపేదల కష్టాల
బాధలా, కన్నీటి గాథలా
కష్టజీవుల పాలిటి
కాను వేమవులా
నల్లగా మెల్లగా
నడిచి వచ్చింది మబ్బు

వర్షఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

నీలి మేఘాలు
నల్లబడ్డాయి
పిల్లగాలులు
చల్లనయ్యాయి

వర్షఋతువొచ్చింది
వానల వెంట తెచ్చింది

మెరిసింది మెరుపు
మేఘాలమధ్య
చిగురించే ఆశలా
చిన్నారి చిరునవ్వులా

వర్షఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

ఉరిమింది ఉరుము
కడుపులు కొట్టే
కుటిలాత్ముని
వికటాట్ట హాసంలా

వర్షఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

భావకవి భావాలలా
అందాల ఆకసం
చిందులు వేసింది
వానచినుకుల వెదజల్లింది

వర్షఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

పసందుగానున్న పసివాని
లాస్యంలా భాసించింది
పచ్చనై ప్రకాశించింది
ప్రకృతి కాంత
కవితావేశపు
కళాకారుని హృదయంలా

వర్షఋతువొచ్చింది
వానల వెంటతెచ్చింది

—"ముద్దు"

చిన్న కథ

బహుమతి

అది చిన్న పల్లెటూరు. ఆగ్రామంలో వీరన్న ఓ పేద రైతు. ఓ రోజు తిండివుంటే మరో రోజు పస్తు. వీరన్నకు రాము అనే కుర్రాడు ఉన్నాడు. అతడు చాలా అందమైనవాడు. సద్గుణవంతుడు. నిజాయితీ, ప్రేమ, దయ, దాక్షిణ్యమూ మొదలగు సద్గుణాల్నీ ఆతనిలో ఉన్నాయి. బుద్ధిగా చదువు కొంటున్నాడు. అన్నింటల్లోనూ ఫస్టే.

అలా ఉండగా స్కూలులో ఒక అబ్బాయి పెన్ను పోయింది. అది చాలా ఖరీదైనది. మేస్టారు అందర్నీ పిలిచి "మర్యాదగా ఇచ్చేయండి. పెన్ను లేకపోతే స్కూలులోంచి పంపించివేస్తాను" అని బెదిరించారు. కాని ఎవరూ ఉలక లేదు. పలుక లేదు. అంతా ఇళ్ళకు వెళ్ళిపోయారు.

రాముక్లాసులోనే సోము అనే అల్లరిపిల్లవాడున్నాడు. వాడు దొంగ. అబద్ధాలకోరు. వాడిమీద రాముకు అనుమానం కలిగింది. వాణ్ణి ఓ కంట కనిపెడుతూనే ఉన్నాడు. ఓ రోజున సోము నేరుగా పట్నం వెళ్ళాడు. వేషంమార్చుకొని రాము వాణ్ణి వెంబడించాడు.

ఒక షాపు వద్దకు వెళ్ళి సోము పెన్ను అమ్ముతుండగా రాము చూసి ప్రక్కనున్న పోలీసును పిలిచి సంగతిచెప్పాడు. సోముని పట్టుకుని పోలీసులు స్కూలుకు తీసుకు వచ్చారు.

సోమును అంతా తిట్టారు. రామును పొగిడారు. వాని మంచితనానికి, కార్యశూరతకు మాష్టారు అభినందించి ఒక ప్రశంసాపత్రం ఇచ్చారు. అదీ కాక జీతం లేకుండా చదువుకోడానికి ఏర్పాటు చేశారు. పిల్లలంతా చప్పట్లు కొట్టారు. రాము తల్లిదండ్రులు ఆనందించారు. పెద్దలు మెచ్చుకున్నారు.

—మణిశ్రీ

చిత్ర సమస్య

బాలలూ! ఈ క్రింది అర్థము వచ్చునట్లు "లము" అను రెండక్షరములకు ముందు మరి యొక అక్షరమును చేర్చి వ్రాయండి.

పండు, నీరు, తోక, ప్రవర్తనము, నొసలు, వ్రాత పనిముట్టు, ప్రదేశము, సేద్యపుభూమి, కారణమును అర్థమిచ్చునది, తూనికరాయి.

జవాబుకు 5 కాలం చూడండి

(5 వ కాలం తరువాయి)

తాడికొండపోస్టు, గుంటూరుజిల్లా. రిమైండర్ వ్రాసినప్పుడు సరదాలు కూడా వ్రాయాలి. సరదాలు వ్రాస్తూ, సభ్యత్వం నెంబరు మెన్షన్ చెయ్యి!.

459. శ్రీవాణి (కలంపేరు) కేరాఫ్ శ్రీ పి. సూర్యనారాయణగారు, ఎం. ఏ., బి. ఇ. డి., వయస్సు 21 సం. రేడియో వినడం, గేయాలు వ్రాయటం, పజిల్స్ పూర్తిచెయ్యటం నా సరదాలు. నండూరు, ఆరుద్రల గేయాలు నాకు యిష్టం. స్త్రీపురోభివృద్ధికి తోడ్పడటం నా జీవితాశయం. నవ్వుతూ, నవ్విస్తూ, ఆనందంతో కాలం గడిపేస్తా. ఉత్తరాలకు వ్యక్తిగతంగా సమాధానా లిస్తా. "నాకు ఉత్తరాలు వ్రాస్తే ఎందుకు జవాబివ్వరూ ? నా అడ్రసు నువ్వు వ్రాసెందే. అన్నాదే. బాంబిహాళ్, ఆంధ్రప్రభ విజయవాడ —3. నీ గేయం ప్రచురిస్తాను. ఉంటా మరి టాటా."

460. మరవాయుని గోపీచంద్, కేరాఫ్ డి. వి. బి.వి.ఎం. రావు, బొనిఎరీ యిన్‌స్పెక్టరు, ఒంగోలు., వయస్సు 17 సం. లు. అందరితోను స్నేహం చేస్తాను. కథలు వ్రాయటం, రేడియోలోపాటలు పాడటం యిష్టం.



దశమ స్కంధము

[గత ఆదివారం సంచిక తరువాయి]

పురుషుడు అర్థకామాలకు దాసుడైనవాడు గుణములవల్ల కలిగే వికారాలకు లొంగినవాడై పోతాడు. ఉన్నజ్ఞానం అయితే పూడిపోతుంది. ఇక వానికి ముక్తి అనేది బహుదూరం అయిపోతుంది. నువ్వు యీ రహస్యం గుర్తించుకో! మానవుడు అంత మద గుణాలను వశపరచుకొని తన చెప్పుచేతలలో తిప్పుకొంటున్నట్లుగా ఇంద్రియాలనూ, మనోవికారాలనూ అరికట్టి, త్యాగత్రయమును తెంచుకొని సుఖదుఃఖాది ద్వంద్వాలకు దూరమై సర్వసమబుద్ధి కలిగి వర్తించు. ఈ జగమంతా ఆత్మమయమని తెలుసుకో! మాయాదులు ఆత్మాశ్రితము లనే బుద్ధితో గ్రహించి విజ్ఞానివై నన్ను నీలో ప్రతిష్ఠించుకో! విశ్వంఅంతా నేనే అని తెలుసుకో! ఆత్మానందానుభవం పొంది తృప్తుడవు కావలసింది. అలా అయితే నీకు ముక్తి సులభం అవుతుంది.

అని శ్రీకృష్ణుడు చెప్పగా విని ఉద్ధవుడు కృష్ణునకు సభక్తికంగా అంజలిఘటించి మొక్కి తత్త్వ జిజ్ఞాసువై యిలా అడిగాడు:

యోగేశా, యోగాత్మా, యోగసంభవా! నమస్కారం. నువ్వు చెప్పిన సన్యాసలక్షణం విన్నాను. నావంటి పామరులు దానిని అనుసరించడం సాధ్యమయ్యేనా? సంసారంలో పడి నీ మాయకు చుట్టుకొని కొట్టుకుంటున్నవానికి గట్టెక్కి వచ్చే అదృష్టం ఎలా వస్తుంది! నీసేవకుడను నేను. దయచేసి నాకు ఆ విధం వివరించి చెప్పు. ఇంకో విశేషం. బ్రహ్మాదులుకూడా బాహ్యమైన పదార్థాన్ని చూసి, ఆశించి భ్రాంతులై ప్రవర్తిస్తూ ఉంటారు. నీ భక్తులుమాత్రమే భ్రాంతులుకాక మాయను అతిక్రమించి బయటికి రాగలరు. గృహస్థులకైననూ, యతులకైనా నీ నామసంకీర్తనం ఒక్కటే తరణోపాయం. అదే ముక్తిప్రదం. కనక ఓ నారాయణా! నరసఖా! నిర్విణ్ణుడను, పాపాగ్నిసంతప్తుడను అయిన నేను నీ చరణ సరోజాలను ఆశ్రయించి నీవే దిక్కని శరణువేడుతున్నాను. నన్ను కటాక్షించు.

అని పలకగా భక్తవత్సలుడు శ్రీకృష్ణుడు ఉద్ధవుణ్ణి సానుగ్రహంగా చూసి ఇలా అన్నాడు:

ఉద్ధవా!

లోకతత్వాన్ని పరీక్షించి తెలుసుకోడంలో సమర్థులైన మునులు తరుచుగా విషయవాసనల నుంచి ఆత్మను ఆత్మద్వారా ఉద్ధరించుకోగలుగుతారు. పురుషునకు గురువు ఆత్మ మాత్రమే. వేరెవరూ లేరని తెలుసుకో! సర్వశక్తి సంపన్నుడనైన నన్ను సాంఖ్యయోగవిశారదులుపురుషుడుగా భావిస్తారు. ఇంకో విషయం విను. ఏక ద్వి త్రి చతుష్పద బహుపాద రూపములైన జీవకోట్లలో ద్విపాదులైన మానవులు శ్రేష్ఠులు. నేను మానుషరూపంతో పురుషుడనై ఉంటాను. బుద్ధిమంతులు నన్ను గుణములచే, లింగములచే ఈశ్వరుడుగా అంగీకరించి ఆరాధిస్తారు. మానవులలో ధ్యాననిష్ఠాగరిష్ఠులై నన్ను అన్వేషించే యోగులు ఉత్తములు.

అనుమాన ప్రమాణంతో ప్రవర్తించేవారు నన్ను సత్వగుణమూర్తిగా భావిస్తారు. జీవుడు, పరమాత్ముడు, ఒకటే అని ఏకమతులై నాకు శంఖ చక్ర గదాద్యాయుధాలు ఆభరణాలూ కలిగిన రూపం కల్పించుకొని ధ్యానించేవారు పరమ యోగులు. ఈ సందర్భంలో ప్రాచీనమైన యితిహాసం ఒకటి చెప్పవలసేది ఉంది. అది తేజస్వియైన యదువునకూ, ఒక అవధూతకూ సంవాదరూపంగా జరిగింది. అది చెప్తున్నాను విను.

అవధూత యదు సంవాదం

ద్విజుడైన అవధూత ఒకడు నిర్భయంగా అంతటా తిరుగుతూ ఒకప్పుడు మా వంశకర్త అయిన యదువు దగ్గరకు వచ్చాడు. ఆ అవధూతను యథావిధిగా పూజించి యదువు—

బ్రహ్మణ్యుడా!

నిన్ను చూడగా మహాత్ముడవు, ఆత్మవిద్యా విశారదుడవు అని తెలియవస్తున్నది. కాని ఏమీ ఎరుగని బాలుడులాగా నువ్వు లోకంలో సంచరిస్తున్నావు. సామాన్యంగా మానవులు ధర్మార్థ కామాలను ఆయురభివృద్ధిగా కీర్తికాముకులై సంపత్ప్రాప్తికై కోరుకుంటూ ఉంటారు. నువ్వు ఏ కర్మ చెయ్యనివాడవై ఏ కోరికా లేక పిశాచివలె, జడుడుగా, ఉన్మత్తుడుగా కనిపిస్తూ ప్రవర్తిస్తున్నావు. లోకం అంతా కామలోభాల వల్ల పుట్టే తాపంతో తపిస్తూ ఉంటుంది. నువ్వు గంగాజలంలో మునిగిఉన్న గజేంద్రంలాగా పరమప్రశాంతభావంతో ముక్తసంగుడవై ఉంటున్నావు. నీ కింత ఆనందానుభూతి ఎలా కలిగింది? నాకు దయచేసి చెప్పు

అని అనగా ఆ అవధూత యిలా చెప్పాడు:

రాజా!

ఆత్మజ్ఞానం పొంది నే నిలా సంచరించడానికి తగిన శిక్షణ నాకు ప్రసాదించిన గురువులు చాలమంది ఉన్నారు.

భూమి, వాయువు, ఆకాశము, నీరు, అగ్ని, సూర్యుడు, చంద్రుడు, పావురము, అజగరము, సింధువు, పతంగము, తేనెటీగ, ఏనుగు, భ్రమరము, మధుహారి, లేడి, చేప, పింగళ, కురరము, బాలుడు, కన్య, ఇషుకారుడు, సర్పము, సాలెపురుగు, నాగుపాము—యింకా యిలా మొత్తం ఇరవైనలుగురు నాకు గురువులు. వారివల్ల నేను విజ్ఞానినయాను. వారివల్ల నేను పొందిన (నేర్చుకున్న) విజ్ఞానం చెప్తున్నాను విను.

దైవానికి కట్టుబడి ఉన్న భూతాలచే (ప్రాణికోటి)ఆక్రమింపబడి ఉన్నప్పటికీ ధీరుడై ఉండడం పురుషుడికి ఆవశ్యకం. చెట్లు అన్ని విధాలా మానవుడి చే అపకారం పొందుతూన్నా పరోపకారమే ప్రధానంగా ఉంటుంది. కొండలూ అలాగే. ఈలాటి వాటితోనూ, అనంతమైన ప్రాణికోటితోనూ నిండిఉన్న భూమి యిసుమంతైనా చలించక ఓర్పుతో ఉంటుంది. ఆ విధంగా ధీరుడై ఉండాలి. అలాటివాడే సాధువు అవుతాడు. తెలిసిందా? ఆ జ్ఞానం భూమివల్ల పొందాను.

విషయములను అనుభవిస్తూన్నా మనోవాక్కర్మలచే మోహితుడుకాక, గుణదోషాలకు తగులోక, ఇంద్రియాలకు లొంగక ఉండే విధం వాయువువల్ల తెలుసుకున్నాను.

పృథివీ వికారాలైన దేహాలలో ఉంటున్నా, ఆ గుణాలను ఆశ్రయించి ఉన్నా పుష్పవాసనలకు చిక్కని వాయువులాగ ఆత్మజ్ఞానం కలిగి ఉండాలి. అలా ఉన్నవాడే యోగి.

వాయువువల్ల అనేకరూపాలుగా అంతటా అల్లుకుని ఉన్న మేఘాలకు వశంకాక తనస్థితిని తాను వీడక అచంచలంగా భాసిస్తూ ఉంటుంది ఆకాశం. అలాగే స్థావరజంగమములైన ప్రాణులలో

కళః సంస్కృతి

(6 వ పేజీ తరువాయి)

ఈ విధముగనే కాళిదాసునుగూర్చిన ప్రశంసా వాక్యములు లెన్నో యున్నవి.

ఉపమా కాళిదాసస్య
భారవే రర్థ గౌరవం.
దండినః పదలాలిత్యం
మాఘే సంతి త్రయోగుణాః

అని చెప్పుదురు. పైగా మన వ్రేళ్ళలో చిటికెన వ్రేలు(కనిష్ఠకము)నకు ముందున్న వ్రేలు అనామికమనియందురు. ఒకప్పుడు మహాకవులను లెక్కవేయుటలో కాళిదాసు ఒకటియని చిటికెన వ్రేలుతో లెక్కించి అటుపై ఎవరును లోచకపోగా అంతటితో ఆగిపోయిరట. అందుచే అనామికమైనదట రెండవ వ్రేలు.

పురా కవీనాం గణనాప్రసంగే
కనిష్ఠకాధిష్ఠిత కాళిదాసా
అద్యాపి తత్తుల్యకవే రభావాత్
అనామికా సార్థవతీ బభూవ.

బాణుడు వ్రాయును:

రజోజుషే జన్మని సత్త్వవృత్తయే
స్థితౌ ప్రజానాం ప్రలయే తమస్పృశే—
అజాయ సర్గస్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మనే నమః

బ్రహ్మవిష్ణుశివులు నిజమునకు ఒక్కడే. కానీ మూడుకార్యముల నుద్దేశించి, సృష్టిస్థితి సంహారార్థము—మూడురూపములను దాల్చి రజస్సత్త్వతమోగుణముల ప్రతినిధు లగుదురు. త్రయీమయ— ఋక్ యజుస్సామవేదములందుపదేశింపబడిన వస్తువు ఇదే యనిబాణమహాకవి చెప్పును.

కాళిదాసుకూడ ఇదే విధముగా చెప్పును:

ఏకైవ మూర్తి ర్బిభిదే త్రిధా సా
సామాన్య మేషాం ప్రథమావరత్వమ్
విష్ణో ర్హర స్తస్య హరిః కదాచిత్
వేధాస్తయో స్తావపి ధాతు రాద్యౌ.

ఒక్క మూర్తి ముగ్గురుగ దోచును. వీరిలో హెచ్చుతక్కువలేవియునులేవు. ఇట్లు చూచిన హిందూమతములోని ముప్పదిమూడుకోట్ల దేవతలకును మూలమూర్తి యొక్కడే. అయినచో ఈమతవివాదము లెందుకు? దేవుళ్ళలో ఉచ్చనైచ్యములకు ఎడ మేది? ఒక వంతెన క్రింద నిలుచుని చూచినమన మున్న విభాగము తక్కిన వాని కంటె పెద్దదిగాకనపడును. కానీ నిజమునకు అవి సమాన పరిమాణమును కల్గినవి. భక్తునికి తాను కొలచు దైవమందు భక్తి ప్రేమలు అధికముగా వుండ వచ్చును; అంతటితో అతనికి దాను కొలచు దైవము అధికు డన్న భావన ఉదయించును. కానీ నిజమునకు అన్నిదైవములును మూలపర తత్వము యొక్క సమాన ఛాయలే.

ప్రపంచంలో సమస్తవస్తువులకు మూలము దేవుడు. బీజముయొక్క వృద్ధి భూసారము, జలము మీదను ఆధారపడియున్నది. మట్టిలో నుండి పుట్టిన వృక్షము, అంతిమ దశలో జీర్ణించి మట్టిలోననే కలియును. ఇది వృక్షపు జీవిత చరిత. తక్కిన జడవస్తువులు చేతనములు, అచేతనములు—అన్నియూ యీతెరగే. వృక్షమునకు ఆధారము మట్టి; మట్టికిఆధారము పృథివి. అటులనే మన చైతన్యములకంతయు నొక మహాచైతన్య ముండవలెను. అదియే చిత్; చిదానందము. అదియే రజస్సత్త్వ తమోగుణసంబంధముచే సృష్టి స్థితి లయముల నొనర్చును. అందుచేతనే దేవుని త్రిగుణాత్మకుడని యందురు.

కేవలము నిర్గుణము చిత్ స్వరూపము పరబ్రహ్మము, శుద్ధ సత్త్వ పరబ్రహ్మమే గుణములతో కూడిన ఈశ్వరు డగును. సృష్టి స్థితి లయములు ఈశ్వరుని కర్మ లగుచున్నవి. రజోగుణసంబంధముచే సృష్టికర్తయగు బ్రహ్మ యగును. సృష్టింపబడిన జగత్తును పరిపాలించుటకు సత్త్వగుణసంబంధంచే లక్ష్మీనాథు డగు విష్ణువగును. బహిర్గతమైన ప్రపంచమును లోనికి గొనుటకు లయమును కల్గించుటకు ఆయనయే తమోగుణసంబంధముచే శివు డగును. ఈ సంహారక్రియయు ఒక కరుణా కార్యమే. అజ్ఞానమున చిక్కిన ఆత్మలకు ప్రళయాంతమువరకు ఆయన విశ్రాంతి యొసగును. పునఃసృష్టిలో వారు మరల సంచితకర్మలను అనుభవింతురు. ఈ మూడు గుణములను నిజమునా ఈశ్వరునికి చెందినవి కావు. కాని యీ మూడు కార్యములకై ఆయన యీ గుణస్పర్శ కావించును. ఆయన రూపములు వివిధములు కావచ్చును; కానీ మూలతత్త్వమునందు భేదము లేదు.

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను పూర్తిగా రజస్సత్త్వ తమోగుణులని చెప్పుటయు సరికాదు. విష్ణువు సత్త్వగుణ సంబంధుడైనను నరసింహావతారమునను, రామావతారమున— ఖరదూషణ కుంభకర్ణ రావణాదులను చంపునపుడు తమోగుణమును దాల్చును. లంకకు దారి యివ్వని సముద్రమును నిర్జలముచేయుదునని ఆయన శరసంధానముచేసినపుడును తమోగుణమున్నట్లగును. వాల్మీకి — 'క్రోధ మాహారయత్ తీవ్రం' అని చెప్పును. క్రోధము తమోగుణ లక్షణము. అటులనే శివుడు తమోగుణుడైనను నటరాజ దక్షిణామూర్తి అవతారములయందు సాత్త్వికతను ప్రదర్శించును. నిర్గుణ బ్రహ్మ యొక్క ఆహార్యమిశ్రసత్త్వము ఈశ్వరునికి కారణమగును. శుద్ధసత్త్వ ఈశ్వరుని, ఆహార్య మిశ్ర రజోగుణము, బ్రహ్మకును ఆహార్యమిశ్ర సత్త్వగుణము విష్ణువునకు, ఆహార్యమిశ్ర తమోగుణము శివునికిని—కారణమగుచున్నది. అటులనే విష్ణువుయొక్క ఆహార్యతమోగుణముచే నరసింహమూర్తిగను, శివునియొక్క ఆహార్య సత్త్వ గుణముచే దక్షిణామూర్తిగను—రూపము లేర్పడినవి.

ఇట్లు ఏకదైవము అనేకమైనట్లు మన మతమును, మహాకవులును పల్కుదురు. ఇందు హెచ్చు తక్కువలను చూచుట— వివాదములు సల్పుట— అనవసర విషయము. వస్తువు ఒక్కటి. రూపములు వేరు, నామములు వేరు కావచ్చును. కానీ అంతిమసత్యమేమో ఒకటియే. ఈ విషయమునే మహాకవులు ఘోషించిరి. బృహదారణ్యకము, ఋగ్వేదము, యజుర్వేదాంతర్గతమగు రుద్రాధ్యాయము—ఈ సత్యమునే ఉద్ఘాటించును. (విశాఖచే అనువాదము)



ప్రకటన

కైకలూరు పంచాయితీ

కైకలూరు పంచాయితీ ఏరియాలో యీ దిగువ పనులకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారు ది. 20—9—61 తేదీ బుధవారం పగలు 4 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు 4—30 గంటలకు దాఖలుచేయబడిన టెండర్లు తెరువబడును. టెండరు షరతులు పనుల వివరములు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

	ఎస్టిమేటు మొత్తం.	టెండరు ధరావతు.
1. ఆర్. ఎస్. నెం. 498 లో (టెండిపనుగా) పాయిఖానాను నిర్మించుట.	2000/—	100/—
2. అల్లూరి డాక్టరుగారి యింటి నుండి అంజయ్య యింటివరకు రోడ్డు.	1250/—	65/—
3. ప్రాత సంస్కృత పాఠశాల వీధిలోనిరోడ్డును కంకరవేయుట.	1750/—	90/—
4. నర్సయ్య నాయుడు వీధిలోని రోడ్డు రిప్పేరును పరచుట.	1000/—	50/—
5. కురుగంటి వారి వీధిలోని రోడ్డు రిప్పేరును పరచుట.	800/—	40/—
6. సుదర్శనం యింటి ప్రక్క వీధిలోనిరోడ్డుకు మట్టి పరుచుట.	950/—	50/—
7. మార్కెట్ ఏరియాలో పాకను నిర్మించుట.	750/—	40/—
8. పబ్లిక్ టాప్ వద్ద వగైరా ప్రదేశములలో యిసుక పరుచుట.	500/—	25/—
9. పబ్లిక్ టాప్స్ నుండి క్రైనేజి పైపులను వేయుట.	2000/—	100/—
10. డాక్టరు మాధవరావు హాస్పటల్ ప్రక్కరోడ్డు మట్టి మరియు రిప్పేరుతో నిర్మించుట.	1550/—	80/—
11. మంచినీటి సప్లయికి 3 వ స్టేజి పైపు లైన్లును విస్తరించుట.	10,000/—	500/—
12. చేతితో లాగబడు రోడ్డు రోలరు సైజు, రేటులతో టెండరు పెట్టబడవలెను.		15/—

టెండరు డిపాజిటు చెల్లింపబడని దరఖాస్తులు అంగీకరింపబడవు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

వరద బాధితులకు వెంటనే చేయబడు సదుపాయాలు

వరదవల్ల నష్టపడిన ప్రాంతాలలో నివసిస్తూన్న పట్టాదార్లకు వెంటనే వర్తించగల ఈ క్రింది సదుపాయాలు కలిగించబడ్డాయి:

1. గడువు తేదీ దాటిన మూడు మాసాల వరకు ఆలస్యంగా చెల్లించబడిన ప్రీమియములమీద విలంబన శుల్కంగాని, వడ్డీగాని వసూలు చేయబడవు.

2. గడువుకు పైగా ఇవ్వబడిన కాలంలో గనుక, పట్టాదారు చనిపోయినపక్షంలో అంతవరకు బాకీపడ్డ ప్రీమియముల సొమ్ము మినహా పట్టా ~~దారుకు చేరవలసిన సొమ్ము~~ పూర్తిగా యిచ్చి వేయబడును.

1961 వ సం. జూలై 12 వ తేదీనాటికి జారీలో వున్న పట్టాలకు అనువర్తించే యీ సదుపాయాలు ఏయే జిల్లాలలో అమలుపరచాలో ఎల్. ఐ. సి. డివిజనల్ ఆఫీసులు నిర్ణయిస్తాయి.

ఈ సదుపాయాలు 1962 వ సం. జనవరి 11 వ తేదీవరకు అమలులో ఉంటాయి.

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



రిట్రెడింగ్ చేయించవలసిన సమయము

మీరు, మీ కారు, లారీల టైర్లను పరీక్షించినారా? ప్రత్యక్షముగా కనబడుతున్న, అరుగుదలను కనిపెట్టియుండుడు, ట్రెడ్ అరిగి, సున్నగా మారి, రబ్బరు, కాన్వాసు బయటపడినప్పుడు, రిట్రెడింగ్‌కు తరుణమని గ్రహించుడు

వెంటనే, "ఫుల్ సర్కిల్" రిట్రెడింగ్ చేయించవలయును.

కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ,
హెడ్ ఆఫీసు:— కాలికట్
బ్రాంచీలు: నాగపూరు, కడప, మద్రాసు మరియు ఎర్నాకులం.

TYRE TREADS

ajanta CT/61-4

కాలికట్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ
బందర్ రోడ్డు. విజయవాడ.

TEL: 331 Grams: "TYRETREAD"

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్

ప్రాథమిక విద్యావిభాగం

నెలకు రు. 70 జీతం, కార్పొరేషన్‌వారు ఇప్పుడు అమలుపరచు నిర్ణయానుసారం ప్రకారం ఇచ్చే కరువు భత్యముతో మునిసిపలు తెలుగు పాఠశాలలలో ట్రైనుడు ఉపాధ్యాయులుగా తాత్కాలికంగా పనిచేయుటకు నిర్ణీత ఫారంలో దరఖాస్తులను 27 సెప్టెంబరు 1961 లోగా ఈ ఆఫీసుకు చేరేటట్లు పంపాలని ఈ క్రింద సంతకం చేసినవారు కోరుతున్నారు. 25 నయాపైసలు స్వయంగా చెల్లించిగాని, లేక 25 నయాపైసలు స్టాంపులతో స్వంత చిరునామా వ్రాసిన కవరుతో పోస్టుద్వారా పంపుకున్న దరఖాస్తు ఫారములు, మామూలు రోజులలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటలలోగాను శనివారంనాడు ఉదయం 11 నుండి ఒంటిగంటలోగాను, దరఖాస్తు ఫారములను మునిసిపలు ఆఫీసుల (సెకండ్ ఫ్లోర్, ఎన్క్స్‌వింగ్, క్రూక్‌శాంక్‌రోడ్డు, బొంబాయి 1) నుండి పొందవచ్చును. సెలక్టు అయిన అభ్యర్థులను అవసరమయినప్పుడల్లా ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌పై నియమిస్తారు. అవసరమయితే యీ గడువును పెంచనూవచ్చును—అప్పుడు దీనికి మునిసిపలు సర్వీసు రెగ్యులేషనులూ, పింఛను నిబంధనలూ వర్తింపచేయవచ్చును.

ట్రైనింగు పొందిన ఉపాధ్యాయులకు ప్రొబేషనరీ కాలంలో రు. 70 జీతం యిస్తారు. గడువు తీరిన తరువాత వారిని రు. 70—5—100—7—170—ఇబి—10—210 గ్రేడులో నియమిస్తారు. అభ్యర్థులు తెలుగులో చదువుకున్నవారై ఉండాలి. ఈ క్రింది యోగ్యత ఉండాలి. మెట్రిక్/ఎస్. ఎస్. సి., టి. డి. లేక సెకండరీ గ్రేడ్ (ట్రైన్డ్)—ట్రైనింగు పరీక్షలో 40% మెట్రిక్/ఎస్. ఎస్. సి., పి. టి. సి. లేక హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ (ట్రెయిండ్ లేక సమానమైన ట్రెయినింగు సర్టిఫికేట్ — ట్రెయినింగు పరీక్షలో 40% ఎలిమెంటరీ గ్రేడ్ (ట్రెయిండ్ లేక అటువంటి ట్రెయినింగు యోగ్యత — మహారాష్ట్ర పి. టి. సి. కి సమానమైనది 45%

ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి మూడు తడవలకు మించి ప్రయత్నం చేసిన అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకో నక్కరలేదు.

ఇతర సంస్థలలో పనిచేస్తున్నవారు తమ యజమానులద్వారా దరఖాస్తు పంపాలి.

వయస్సు పరిమితి 1—9—1961 నాటికి 18 ఏళ్ళకూ 35 ఏళ్ళకూ మధ్యన ఉండాలి.

ఉద్యోగాలలో 22 శాతం షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్ జాతులకు వెనుక బడిన జాతులకు ప్రత్యేకించారు.

టెను ఫీజు పంపనివారికి దరఖాస్తు పత్రాలు పంపరు. పై షరతులకు కట్టుబడని దరఖాస్తులను పరిశీలించరు.

ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆఫీసు, మునిసిపల్ ఆఫీసులు, ఫోర్టు, బొంబాయి—1, — ఏ. ఆధూరి పా. ఎడ్యుకేషన్ ఆఫీసర్.

'సూరంపల్లి ప్రజలలో భయం తొలగించాలి'

—: x :—

సెప్టెంబరు 10 సంఘటనపై దర్యాప్తు జరిపిన కాంగ్రెసు నాయకుల ప్రకటన

విజయవాడ, సెప్టెంబర్ 16:—

గన్నవరం తాలూకా సూరంపల్లిలో ఇటీవల జరిగిన సంఘటనలను గూర్చి విచారణ చేయుటకు ఆ గ్రామమునకు వెళ్లి గ్రామస్థులను విచారించిన శ్రీయుతులు దుగ్గిరాల బలరామకృష్ణయ్య, ఎం.పి., గుత్తా రాజారావు, యం. ఎల్. సి., వెన్నపాటి రామకోటయ్య (కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి), కలపాల సూర్యప్రకాశరావు (ప్రెసిడెంట్, కృష్ణాజిల్లా హరిజన సేవక్ సంఘం), శ్రీమతి డా. కె. అచ్చమాంబ, యం. పి. గారలు గ్రామస్థులలో భయమును తొలగించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

వారు తమ ప్రకటనలో ఇలా అన్నారు:

"సెప్టెంబరు 10 వ తేదీ ఆదివారము సూరంపల్లిలో జరిగిన సంఘటనలను గురించి వివరములను స్థానికప్రజలనుండి తెలుసుకొనుటకు, సంఘటన జరిగిన ప్రదేశమును స్వయముగా చూచుటకు మేము నిన్న మధ్యాహ్నం 2—30 గం. లకు ఆ గ్రామమునకు వెళ్లితిమి. మేము నేరుగా సంఘటన జరిగిన చెరువువద్దకు వెళ్లేసరికి చెరువుప్రాంతములో వున్న కొందరు గ్రామస్థులు మమ్ములను చూచి మావద్దకు వచ్చినారు. మేము 10 వ తేదీన యిచ్చట యేమి జరిగినదని వారిని మాటిగా ప్రశ్నించితిమి. వారు తాము కండ్లార చూచినది ఈరీతిగ చెప్పిరి: "ఆ ఉదయం రమారమి 10—12 గ్రామాలనుండి 3, 4 వందలమంది జనము కొన్ని ఎర్రజెండాలు, ఎక్కువమంది చేతులలో లాటీలు ధరించి స్థానిక కమ్యూనిస్టునాయకుడు డా. యలమంచిలి మల్లికార్జునరావుగారి యింటివద్దనుండి డాక్టరు గారితో సహా వూరేగింపుగా నినాదాలు యిస్తూ గ్రామములో అన్నివీధులు వూరేగిరి. బాపయ్య, శివయ్య వగైరాలను ఉరి తీస్తామని, చెరువుకట్ట తెగగొట్టుటకు వెళ్ళుచున్నామని, బాపయ్య వగైరాలకు మద్దత్తు యిచ్చే మగవాళ్లు వుంటే రావలసిందని పొలికేకలువేస్తూ వూరేగింపు చెరువు పైపుకు సాగిపోయినది. ఆ నినాదాలు ఆ జనాభాను చూచి గ్రామస్థులందరు హడలిపోయిరి. ఏ రాత్రివేళనో కట్టతెగగొడతారనే భయంతో బాపయ్య, శివయ్య, సోదరులు చిన్న పాకలు వేసుకొని కట్టవద్ద రేబవలు కాపలా వుంటున్నారు. వూరేగుతూ వెళ్లిన గుంపు వారి పాకవెంతకు చేరినది. రావడం ధర్మమా అన్నారు. అనీ అనడంతోనే వారిపైబడి కొట్టడం ప్రారంభించినారు. మేము చూచి భయపడి పారిపోతూ వుండగా తుపాకి మోతలు వినబడినవి. తరువాత ముగ్గురు చనిపోయినట్లు మాకు తెలిసింది.

"ఆపిదప మేమందరము యీ సంఘటన యొక్క న్యాయాన్యాయములు అర్థము చేసికొనుటకు చెరువు పరిస్థితిని పరిశీలించితిమి. ఇది చాలాకాలమునుండి సాగుకు ఉపయోగపడుచున్న పదియకరముల ఏబదియేడు సెంట్ల విస్తీర్ణముగల సర్కారుచెరువు. దీని క్రింద బాపయ్య సోదరులు నలుగురకు చెందిన యు. 33—68 ట్లు భూమిసాగుఅగుచున్నది. ఇది మామూలు వల్లము (అథరైజ్‌డ్ వెట్). దీనికి నీరు చెల్లించు మొత్తము సిస్తుతీరువ రు189—30 న. పై. లు. ఈ భూమిగుండా అదనపుసాగు షుమారు 60 లేక 70 యకరములు గలదు. వర్షములు ఎక్కువగా వుంటే యీ అదనపుసాగు అవుతుంది. చెరువు పరిస్థితిని పరిశీలించినచో లోతట్టు నీరు నిలిచే భాగం 6,7 ఎకరాలకు మించినట్లు కనుపించదు. దాదాపుగా యిందులో 5 ఎకరములు ఆక్రమణదారులు 3 సంవత్సరములనుండి సాగుచేయకుండా యీ సంవత్సరముమాత్రమే నాటు వేసినారు. బాపయ్య సోదరులు 3 సంవత్సరముల క్రితం యిది సర్కారు చెరువు అనియు, యిది ఆక్రమిస్తే తమ వరిసాగుకు నీటి ఆధారం పోతుందనియు సూజివీడుమున్సిఫుకోర్టులో దావా వేసినట్లున్నూ, కోర్టు చెరువులోతట్టు సాగుచేసే వారి సాగుజోలికి బాపయ్య సోదరులు వెళ్ళకుండునట్లు సాగుచేసినవారు చెరువుకట్టజోలికిగాని, తూముల జోలికిగానివెళ్ళకుండు నట్లున్నూ, ఉభయులకు యింజక్షన్ యిచ్చారు. యీ సంవత్సరము నాట్లకుముందు తహసిల్‌దారు చెరువులోతట్టు సాగుచేయవద్దని దండోరా వేయించినట్లున్నూ, దానిని లక్ష్యపెట్టకుండా కమ్యూనిస్టుల ప్రోద్బలంతో సాగుచేసినట్లున్నూ తెలియుచున్నది. చాల చిన్నదిగా యుండి చిన్న లోతట్టు కలిగి చాలా తక్కువనీరు నిల్వయుంచే వసతిగల యీ చెరువులోని నీరు ఏమాత్రము ఖర్చయితే పోయినను దాని ఆయకట్టుకు తీరని నష్టము. నీరు నిల్వగాగల ఏరియా అంతా ఆక్రమణదారులు వరినాట్లు వేసియున్నారు. ఈ చెరువులో నిల్వయున్న నీరువల్ల తమ వరినాటు మునిగిపోవుచున్నదని, అందువలన యీ చెరువులో నీరు, వాగులోకి పోకుండా సంరక్షిస్తున్న కట్టను తెగగొట్టవలెనని కమ్యూనిస్టులు కుట్ర చేసినట్లు, దాని ఫలితంగానే పై సంఘటన జరిగినట్లు తెలియుచున్నది.

ఈ జరిగిన కథనంతయు సమగ్రముగా విచారించగా కోర్టులో యీ తగాదా వున్నప్పటికి అమాయకులైన సాగుచేసినవారికి సాయంచేస్తామనే నెపముతో కమ్యూనిస్టులు తమ పార్టీని బలపరచుకొనుటకు రైతులకు, సాగుచేసినవారికి మధ్య ఘర్షణలు పెంచిరి. ఈ నీటి తగాయిదా కోర్టులో ఉన్నందువల్ల 3 సంవత్సరములనుండి సాగుచేయకుండా వున్న ఆక్రమణదారులను కమ్యూనిస్టులు రెచ్చగొట్టి యీ సంవత్సరము తహసిల్‌దారు సాగుచేయవద్దని వేయించిన దండోరాను ధిక్కరించి తమ పార్టీ బలపరచుకొనే నిమిత్తం ఎన్నికలు సమీపిస్తున్నందువలన యీ తగాదాను సృష్టించినట్లు స్పష్టముగా తెలియుచున్నది. ఈ సంఘటన అనంతరము వివిధగ్రామాల కమ్యూనిస్టులగుంపు గ్రామంలో భీతావహమును కలిగించి, వారిని, వీరిని చంపుతామని పేర్లుపెట్టి, కేకలువేస్తూ హంగామా చేసినట్లు యిప్పటికే భీతితోవున్న గ్రామస్థులు మాకు తెలియజెప్పిరి. కమ్యూనిస్టులు వివిధ గ్రామములనుండి గుంపులుగుంపులుగా ఒక్క గ్రామముపైబడి దాడి జరుపుటకు పూనుకొన్నందున యీ దుర్ఘటనకు గ్రామస్థులు యిప్పటికి తల్లడిల్లుచుండుట చూచి తక్షణమే ప్రభుత్వము వారి భయభీతులతొలగించుటకు, మరెట్టి ప్రమాదము జరుగకుండా తక్షణం భీతావహమై ఉన్న గ్రామములకు పోలీసు ఔట్‌పోస్టును ఏర్పాటుచేయుట చాలా అవసరమని మేము భావిస్తున్నాము. తగు రక్షణ కల్పించి నిష్పక్షికమైన విచారణను గ్రామములో జరిపించిన యెడల యథార్థములను వివరించుటకు గ్రామస్థులు అనేకమంది సిద్ధముగా వున్నారు.

"గ్రామములో శాంతియుతముగా జీవించే ప్రజల మధ్య చిన్నచిన్న పోరులను సమరసభావంతోను కోర్టులద్వారా పరిష్కరించ వీలున్నప్పటికీ కమ్యూనిస్టులు తమ పార్టీ స్వార్థముకొరకు వానిని పెంచి, అమాయకులైన ప్రజలను వారి క్షేమము అనే నెపముతో పెడదారిపెట్టి ప్రజా జీవిత శాంతిని భంగపరచు సంఘటనలు సృష్టించుటను గురించి మేము చాలా విచారించుచూ యీ విషయాన్ని ప్రజలు తప్పక గ్రహించవలసినదిగాను, ప్రభుత్వముకూడ యీ కమ్యూనిస్టుల ప్రజాశాంతి భంగకరమగు యీ విపరీత ధోరణిని గురించి తగు చర్య తక్షణం తీసుకొని శాంతి భద్రతలను కాపాడవలసినదిగా కోరుచున్నాము."

హైదరాబాద్, సెప్టెంబరు 15:—

గన్నవరంతాలూకా సూరంపల్లిలో ఇటీవల జరిగిన కాల్పులలో మరణించినవారికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం సానుభూతి తెలియజేస్తూ తీర్మానించింది.

విక్టుయర్ ప్రాజెక్టర్సు

ఎపే డ్యూటీలేకుండా, చౌక్ ధరలకు దొరకును. కొత్త డిజైనుల పోర్టబుల్ ప్రొజెక్టర్లు మీ టూరింగు సినిమా సమస్యలను పరిష్కరించును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
సినె అండ్ సౌండ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ ఆఫ్ ఇండియా
44 కుప్పుముత్తు మొదలి వీధి
తిరువత్తీశ్వరన్ పేట, మద్రాసు. — 5.



అమ్మకమునకు
సంగీత వాద్యములు

వీణ, తంబూరా, మృదంగం, వయొలిన్, సితార్, శృతిపెట్టె, మొదలైన సంగీత వాద్యములు మద్రాస్ సంగీత విద్యాలయములో లభించును.

సంగీత గ్రంథాలు

	రూ. న.పై.
శృతి వాద్యములు రచన: ప్రొఫెసర్ పి. సాంబమూర్తి	3. 75.
లయ వాద్యములు (సచిత్ర ఆంగ్ల గ్రంథం) రచన: ప్రొఫెసర్ పి. సాంబమూర్తి	4. 50.

పూర్తి వివరాలు, సంగీతవాద్యాల ధరలుపట్టికలు ఈ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

డైరెక్టర్: సంగీత వాద్యాలయ
అణ్ణామలై మన్రం, మద్రాస్-1.

DA 61 364

2 బిళ్లలు మాత్రమే



నొప్పిగల పొరలకు సువాలిన్ వెంటనే శమనం కలిగించును. ఊపిరాడకపోయినప్పుడు రెండు బిళ్లలు సువాలిన్ తీసుకుంటే తేలిక యిస్తుంది. అది దగ్గు తీవ్రతను తగ్గించి, సుఖం కలుగజేస్తుంది.

సువాలిన్ మీ నోటికికూడ మంచి సువాసన కలిగిస్తుంది.

అప్పులు

రు. 9600 ల వరకు స్వంత బాధ్యతలపై అప్పులు పొందండి. నెలసరి వాయిదాలమీద సులభంగా చెల్లించవచ్చును. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

ALORA & CO.
Machhliwalan, (A.P.), Delhi-6.

V. S. & Sons SWEETS

రుచికి సువాసనకు సాటిలేనివి వి.ఎస్.అండ్ సన్సు పెప్పర్‌మెంట్స్

Manufacturers:
THE SOUTHERN INDIA CONFECTIONERY FACTORY
PROPRS:
V.S. & SONS
KUMBAKONAM
(ESTD. 1925)

శ్రీ అంబికా బ్రాండ్ శ్రేష్ఠమైన ఫ్లావెబిల్ కాఫీపౌడరునే వాడండి. ఫోన్ నెం. 715

శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు
గవర్నరుపేట. బీసెంటురోడ్డు. విజయవాడ.

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా వున్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, దురదా, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారు చేసినవారు:—
ఎస్. వి. ప్రాడక్ట్సు ఇరింజలకూడ — కేరళ స్టేట్



డిపోజిట్లు 3 దినముల నుండి 10 సంవత్సరముల వరకు సంవత్సరము ఒక్కంటికి 3% నుండి 5% వరకు వడ్డీ చొప్పున స్వీకరించబడును

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు ఇప్పుడు సంవత్సరము ఒక్కంటికి 3% చొప్పున చక్రవడ్డీ సంపాదించును

టి.డి. కన్సారా, జనరల్ మేనేజర్

B.C./3 IL

సెప్టెంబరు 28 విడుదల

ప్రేయుని రాగ మాధురికి మురిసి
అనురాగ వల్లరిలో బిగిసి
అతనికై సకల రాజ భోగాలను త్యజించి
అష్ట కష్టాలకు లోనై అంతిమ విజయం
సాధించిన అతిలోకసుందరి అసమానగాథ

రూపక్ మూవీస్ వారి

జగదేక సుందరి

మాటలు	పాటలు	సంగీతం
మహారథి	వేటూరి, వరప్రసాద్	టి.వి. రాజు



పూర్ణా రిలీజ్

NAVIN

Printed & Published by S. V. SWAMY, B.A. on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, - CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 256
6- పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
18-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

మద్యనిషేధ యుద్ధం

ఢిల్లీ, సెప్టెంబరు 17— "మీరు బెల్‌గ్రేడ్‌కూ మాస్కో వెళ్లిన సమయం చూసుకుని ఇక్కడ నాయకులు మద్యనిషేధ యుద్ధం (పూర్తి మద్యనిషేధానికి తేదీలను గురించి) జరిపారు" అని పత్రికా ప్రతినిధులు శ్రీ నెహ్రూతో అనగా, "దానివల్ల పత్రికలకు బాగా దెబ్బతగిలిందా?" అని శ్రీ నెహ్రూ చమత్కరించారు. అందరూ నవ్వుకున్నారు.

ఆయుధాల అదుపు అజమాయిషీ కృశ్చేవ్‌కు ఇష్టమే-నెహ్రూ వెల్లడి

పూర్తి నిరాయుధీకరణపై త్వరలో కెన్నెడీ ప్రకటన

భయకంపిత ప్రపంచానికి భారత ప్రధాని శుభవార్త

ఆంధ్రప్రభ ఢిల్లీ ప్రతినిధి

అణ్వస్త్ర పరీక్షల పోటీల మూలంగానూ, అగ్రరాజ్యాల ప్రగల్భాల మూలంగానూ కలవరపడిఉన్న ప్రపంచానికి భారత ప్రధాని ఈ శుభవార్త చెప్తున్నారు — సంపూర్ణ నిరాయుధీకరణకు శ్రీ కెన్నెడీ సుముఖులే — ఆయుధాల అదుపు అజమాయిషీలకు శ్రీ కృశ్చేవ్ సుముఖులే.

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా చెప్పారు :- సంపూర్ణ నిరాయుధీకరణకై శ్రీ కెన్నెడీ త్వరలో ప్రతిపాదనలు చేయనున్నారు.

...

ఏనాడూ అణ్వస్త్రాలను తయారుచేయ్యం. నేను మాస్కో వెళ్ళినప్పుడు గూడా వారిని ఇదే అడిగాను—ఇంత శాంతిని వాంఛించేవారు ఈ అణ్వస్త్ర పరీక్షలు చేయడ మేమిటని."

"అణ్వస్త్ర పరీక్షలకు నిరసనగా ప్రదర్శనలు జరిపించినందుకు లండన్‌లో వారం రోజులపాటు ఖైదు శిక్షను అనుభవిస్తున్న లార్డ్ రస్సెల్ చర్య చాలా అభినందనీయమైనది. అభినందనీయమైనదే కాదు—వారిని చూసి అసూయపడుతున్నాను."

ఎన్నికలకు నెహ్రూ హెచ్చుగా తిరగరు

ఢిల్లీ, సెప్టెంబర్ 17—ఈసారి ఎన్నికల ప్రచారానికై శ్రీ నెహ్రూ మునుపటివలె తిరగరు. "నా వయస్సు పెరిగింది. తిరగలేను. పైగా నాకు అనేక పనులున్నాయి" అని శ్రీ నెహ్రూ పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఏవో కొన్ని చోట్లకు వెళ్తానని గూడా ప్రధాని చెప్పారు.

బాబూజీ....

చూడు! నేను స్నేహితుల వద్దనుంచి బాకీలు తీసుకొనడం మానివేశాను. ప్రావిడెంటు ఫండునుంచి పెద్ద అప్పు తీసుకున్నాను

ధరలు పెరగరాదు- క్షీణించరాదు

ప్రభుత్వ విధానం

...

డ్యూరాండ్ రేఖపై శ్రీ నెహ్రూ అభిప్రాయం

... శ్రీ నెహ్రూ ఇట్లా సమాధాన మిచ్చారు: "ఇది చాలా చిక్కు ప్రశ్న. భారత దేశానికి ఏ హక్కు లున్నవో అవన్నీ పాకిస్తాన్‌కు సంక్రమించాయి. ఆ తర్వాత చాలా చాలా జరిగినాయి. ప్రస్తుత పరిస్థితి నాకు తెలియదు."

అణ్వస్త్ర పాటవ పరీక్షలు

రష్యా అమెరికాలచే నిన్న ప్రయోగాలు

...

నార్వే పౌరుల విన్నపం

...

న్యూయార్కుకు గ్రోమికో ఆగమనం

న్యూయార్కు, సెప్టెంబరు 17—సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో ఐక్యరాజ్యసమితి సమావేశాలకు సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడుగా పాల్గొనేందుకు నిన్న న్యూయార్కు చేరుకొన్నారు.



చైనా నాయకుడు మవో ప్రస్తుతం రష్యాలో ఉన్నారట

"మునుపు చెప్పిన మాటకు మార్పులేదు"

పంజాబీ సుబా సమస్యపై ప్రధాని నెహ్రూ పునరుక్తి

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ఢిల్లీ, సెప్టెంబరు 17—

నేను పార్లమెంటులో "అకాలీల పట్ల విచక్షణ" ఆరోపణలను పరిశీలించటానికి నియమిస్తామన్న ఉన్నతాధికార సంఘం పంజాబీ సుబా సమస్యను కూడా పరిశీలించమని అడుగబోయేదిలేదు, కాని ఏదో రూపేణా ఎంతవరకూ ఈ సమస్య ప్రసక్తం కాగలదో మాత్రం చెప్పలేను."

అని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో వివరించారు. ఏదో అద్భుతమైన మార్పు నేటి ప్రధానిగోష్ఠిలో వ్యక్తం కాగలదన్న అకాలీల ఆశలు భగ్నమయాయి.

ప్రధాని నెహ్రూ పూర్వం తామువేసిన రెండు సూచనలనే పునరుక్తంచేస్తూ "మునుపు నేను చెప్పిన ఈ రెండు చర్యలకు నేను కట్టుబడి ఉంటాను. అంతకు హెచ్చుగాని తగ్గుగాని ఏమీ లేదు." అని గట్టిగా చెప్పారు.

...

దేశ భాషలకు 'దేవనాగరి' లిపి

ప్రధాని శ్రీ నెహ్రూ భావం

ఢిల్లీ, సెప్టెంబర్ 17—భారతదేశంలోని భాషలన్నింటిలోనూ "దేవనాగరి" లిపి వాడటం ఉచితంగా వుంటుందని తాను భావిస్తున్నాననీ ఈ విధానాన్ని ఎవరిపైన గానీ బలవంతంగా రుద్దదలచుకోలేదనీ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

...

"వేయి పడగల పాము"

కేంద్ర ప్రభుత్వానికి నెహ్రూ నిర్వచనం

ఢిల్లీ, సెప్టెంబరు 16—

భూమి గరిష్ఠ పరిమితులపైనా, ధరల స్థిరీకరణపైనా ఇటీవల అధికార ప్రకటనలు కొన్నిటి విషయం విలేఖరులు ప్రధాని నెహ్రూను అడుగగా, "నేను అనలేదు. ఇతరులెవరైనా అన్నారేమో నాకు తెలియదు, ఆ విషయం నాకు తెలియదు. అయినా కేంద్ర ప్రభుత్వం వేయితలల పాము వంటిది." అని అందరినీ నవ్వులలో ముంచెత్తారు.

ఫ్లారిడా, సెప్టెంబర్ 16—క్యూబా విమానాన్ని దొంగిలించడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులతో సహా మొత్తం ఎలుగురిని క్యూబాలో ఉరితీరు.

త్షోంబేకు బ్రిటన్ ఆసరా హేయం-నెహ్రూ నిరసన

కటాంగా గనులలో లాభాలకై వలసవాదుల చర్యల వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 17—

కటాంగాలో సమితి తీసుకున్న చర్యలను కొన్ని పెద్ద దేశాలు, ముఖ్యంగా బ్రిటన్ విమర్శిస్తున్న తీరు ఆశ్చర్యకరంగా, హేయంగా ఉన్నదని శ్రీ నెహ్రూ నిరసించారు. "తమకు అనుకూలంగా ప్రవర్తిస్తే సమితి మంచిది—లేకుంటే చెడుది అని ఈ రాజ్యాల వైఖరి వల్ల స్పష్టమవుతున్నది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పత్రికాప్రతినిధులగోష్ఠిలో శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు:—...

దక్షిణాఫ్రికా రొడీసియాల వైఖరి

...

సమస్య, సంవత్సరంనాడు సమితి తీసుకోవలసిన చర్యను ఇప్పుడు జరుపుతున్నది—ఈ చర్యను సమర్థించడమా లేదా అనేది ముఖ్యం. కాంగో అఖండత్వం మరొక ప్రధాన విషయం"

విదేశీ జీతగాళ్ల సమస్య ప్రధానం

"కాంగోలో ఇటీవల జరుగుతున్న సంఘటనలు ప్రబోధాత్మకమైనవి. ఈ పరిణామాల పట్ల కొన్ని దేశాలు అవలంబించిన వైఖరి విచిత్రంగా ఉన్నది. క్రిందటి ఏడాది సంభవించిన కష్టాలు అందరికీ విదితమే. ప్రధాన సమస్య అక్కడ ఉన్న విదేశీ జీతగాళ్ల సమస్య. విదేశీసేనలు తరలిపోవాలని భద్రతా మండలి ఆదేశించింది. ఈ ఆదేశం ...

...

తారాసింగ్‌కు రక్తస్రావం

గాలి పీల్చడంలో సూర్యదేవ్‌కు ఇబ్బంది

అమృతసర్, సెప్టెంబర్ 17—మూత్రవ్యాధివల్ల మాస్టర్ తారాసింగ్‌కు రక్తస్రావం ఎక్కువ అయిందని, నిన్నరాత్రి కన్ను మూయకుండా ఆరాటంతో గడిపారని అకాలీదళ్ ప్రతినిధి ఒకరు చెప్పారు. తారాసింగ్ పక్కపై ఇటు అటు కదలలేని పరిస్థితిలో ఉన్నట్లు, అందువల్ల నేడు వైద్య పరీక్ష జరుగలేదని కూడా తెలియజేశారు. ఆయన ఉపవాసం ప్రారంభించి నేటికి 34 రోజులు. అకాలీ వర్గాలలో ఆందోళన ఏర్పడింది.

యోగిరాజ్ సూర్యాదేవ్‌కు తల దిమ్ముపట్టినట్లు ఉన్నదని, విపరీతమైన దగ్గువల్ల గాలి పీల్చడానికి కొంత యిబ్బందిగా ఉన్నదని వైద్యులు తెలియజేశారు. నాలుకపై కప్పు వేసిందని కూడా ప్రకటించారు.

హైదరాబాదులో సానుభూతి

హైదరాబాద్, సెప్టెంబర్ 17—పంజాబ్‌లో గురుద్వారాలపై పోలీసు దాడులకు అసమ్మతిగా, తారాసింగ్ నిరాహారదీక్షపట్ల సానుభూతిగా నగరంలోని ప్రతాప్ గిర్జీకోటిలో ప్రత్యేకంగా నిర్మించిన పందిరి క్రింద నేడు 300 సిక్కులు 24 గంటలసేపు సానుభూతి ఉపవాసం ప్రారంభించారు.

ఒరిస్సా వరదల్లో 10 మంది మృతి

3 జిల్లాలలో గ్రామాలకు చేలకు అపార నష్టం

కటక్, సెప్టెంబర్ 17—

ఒరిస్సాలో ప్రస్తుత వరదల మూలంగా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 5 గురు వరద పీడిత ప్రాంతాలలో విమానాలనుండి జారవిడుస్తున్న ఆహార పొట్లాల దెబ్బతిని మరణించినట్లు తెలుస్తున్నది.

క్రిందటివారం వరదల వల్ల అపారనష్టానికి గురైన కోస్తా జిల్లాలు—కటక్, బాలసోర్, పూరీ—గాక కొత్త ప్రాంతాలను కూడా నేటి వరదలు ముంచివేసినట్లు వార్తలు వచ్చినవి. కటక్, పూరీ జిల్లా అధికారులు వరద ప్రమాదాన్ని గూర్చి ప్రజలను హెచ్చరించారు.

ప్రమాదస్థాయిదాటిన మహానది, దాని ఉపనది కయ్యాురి వరదలు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తున్నది. బ్రాహ్మణి, వైతరణి, సాలంది, బురాబలంగ్, సువర్ణరేఖ నదుల్లో కూడా నీటిమట్టం ప్రమాదస్థాయి క్రిందికి దిగిపోయింది.

వైతరణి, సాలంది నదుల వరదలవల్ల బాలసోర్ జిల్లాలో 215 వేల ఎకరచేలకు 190 వేల జనాభా కలిగిన 580 గ్రామాలకు నష్టం సంభవించింది. వరద దెబ్బతిన్న వ్యవసాయదారుల కోసం ఒరిస్సా ప్రభుత్వం రు. 7 లక్షలు మంజూరు చేసింది.

(మిగత 3 వ పేజీలో)

సంప్రదింపులకు త్షోంబే సంసిద్ధత

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబరు 17—...

అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యక్రమం

జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు

హైదరాబాదు, సెప్టెంబరు 17—

అల్పసంఖ్యాక వర్గాల రక్షణ, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక తీర్మానం చేసింది.

జిల్లాస్థాయిలో అల్పసంఖ్యాకులకు సంబంధించిన అన్నిరకాల సమస్యలు, ఫిర్యాదులను తాను స్వయంగా పరిశీలించి తగు నివారణోపాయాన్ని సూచించడం కానీ, లేక ఇతర ప్రాంతీయ ఉద్యోగులకు యీ కార్యక్రమాన్ని అప్పజెప్పటం కానీ జరుగుతుంది. ప్రత్యేకంగా కలెక్టర్ తే చర్యతీసుకోవలసిన అవసరం లేని వ్యవహారాలను జిల్లాకలెక్టరు స్థానిక సంస్థలకు కూడా అప్పజెప్పవచ్చు. కేవలం కొన్ని ప్రాంతాలకు లేక స్థానికంగా ఉద్భవించుచున్న వ్యవహారాలలో మాత్రమే పై విధానం అనుసరిస్తారు.

సాధారణంగా రాష్ట్రానికంతటికీ సంబంధించిన సమస్యలు, వ్యవహారాలను కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఎరుకపరచి, పై సమస్యల పరిష్కారంతో రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, సలహాలను పాటిస్తారు. రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చూచుకొనేందుకు సహాయ కార్యదర్శి శ్రీ భాలచంద్ ఖన్నాను నియమించారు.

అల్పసంఖ్యాక వర్గాల రక్షణను గురించి

(మిగతా 5 వ పుటలో)

పట్టణంనుంచి పూటకూళ్లింటికి....

జయపూర్, సెప్టెంబర్ 16—ఉదయపూర్ మాజీ మహారాణా కూడా హోటల్ వ్యాపారానికి దిగాడు.

జయపూర్ మాజీ మహారాజా ఇదివరకే జయపూర్‌లోని తన ప్రాసాదం రాంబాగ్‌ను హోటలుగా మార్చివేశాడు. ఉదయపూర్ మాజీ మహారాణా పిచోలా సరస్సులోని సుప్రసిద్ధ సుందర ప్రాసాదాన్ని అత్యధునాతనమైన హోటలుగా మార్చివేస్తున్నాడు.

రెడీస్టాక్
హంగేరియన్ కార్డాటిక్ జయంట్ టైర్లు
825×20×12 PLY
750×20×10 PLY
ఎస్. టి. సి. నిర్ణయించిన ధరలు.
భారతదేశంలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—
రాంప్రసాద్ కుల్వంత్ రాయ్
33, అంబుదాసు స్ట్రీట్, మద్రాసు—1.
ఫోన్: 22625, 22626.

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:-...... రూ. 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు........రూ. 3-50.
సంతానమ్ము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు..............రూ. 3-50.
ఉద్యోగ రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు.రూ.5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ. 2-50.
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి.పి. పోస్టుద్వారా మీ యింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర.

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C's

డిప్లొమా కోర్సు కాల పరిమితి రెండు ఏండ్లు సర్టిఫికేటు కోర్సు ఒక ఏడాది. డిప్లొమా కోర్సుకు కనీస విద్యార్హత ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష కావలెను. సర్టిఫికేటు కోర్సుకు ఎస్.ఎస్.ఎల్.సి. (పరీక్ష లేక ఫెయిల్ అయినా పరవాలేదు) మంచి జీతంగల చక్కని ఉద్యోగాలు—ప్రాస్పెక్టసునకు దరఖాస్తునకు 85 న. పై. ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, చింతాద్రిపేట, మద్రాసు—2 కు వ్రాయవలెను.

సి. జి. బిందుమాధవరావు, బి. ఎస్‌సి, బి. ఇ. ఎ. ఎం.ఐ. ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్.

హెడంజా



మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

ఏజెంట్లు కావలెను

1962—ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్సు—ఆకర్షవంతమైన వివిధ నమూనాలలో—ధరలు సరసం — మంచి కమీషన్. సమర్థులైన ఏజెంట్లు కావాలి.

JOTHI ART CALENDARS, SIVAKASI.

నాకాస్

చేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమ హంస క్రియలు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ—2.

BOILER TUBES

బాయిలర్ ట్యూబులు

స్టీల్ ఫ్లాంజెస్ సి.ఐ. అండ్ ఎం. ఎస్. పైపులు

M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3
Phone: 39183.

విదేశాలకు మన చక్కెర ఎగుమతి

కోటా పెంచడం అవసరమని జెనీవాసభలో థామస్ అభ్యర్థన

జెనీవా, సెప్టెంబర్ 15—ప్రపంచంలోని చక్కెర ఉత్పత్తి రవాణా మొదలయిన విషయాల చర్చకై మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన ఇక్కడ మంగళవారంనాడు ప్రారంభమైన మహాసభలో భారత ప్రభుత్వం ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు ప్రసంగిస్తూ, అంతర్జాతీయపు చక్కెర ఒడంబడిక కింద భారతదేశం చక్కెర ఎగుమతి పరిమాణం పెంచవలసిందనే అభ్యర్థనను సానుభూతితో చూడా లన్నాడు.

శ్రీ థామస్ ఈ మహాసభలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించాడు. భారతదేశం అంతర్జాతీయపు చక్కెర ఒడంబడికకింద పూర్తి సభ్యత్వంగల దేశం ఈ మహాసభలో పాల్గొనడం ఇదే మొదటిసారి.

భారతదేశం చక్కెర ఎగుమతి కోటాను పెంచాలని శ్రీ థామస్ కోరడానికి రెండు కారణా లున్నాయి. (1) భారతదేశంలో ఈ అక్టోబర్‌లో చక్కెర పంట ఆఖరులో అమెరికా భారతదేశానికి యిచ్చిన చక్కెర ఎగుమతి కోటా పోను మిగులు దేలినది 12 లక్షలు టన్నులు, (2) భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గనుక విదేశీ మారకద్రవ్యం అవసరం. ఈ రెండు కారణాలను పురస్కరించుకొని శ్రీ థామస్ ఇలా అన్నారు:

"ఈ అక్టోబర్ పంట ఆఖరు 12 లక్షలు టన్నుల చక్కెర మిగులుదేలడం భారతదేశానికి చక్కెర ఉత్పత్తి దృష్ట్యా చాల బరువు. అంతే కాక వచ్చే చెరుకుపంట కూడా బాగా ఉంటుందని అంచనా వేశారు. కనుక మేము హెచ్చు చక్కెరను ఎగుమతి చేయగల స్థితిలో వున్నాము. ఈ దృష్టితో నేను భారతదేశం చక్కెర ఎగుమతి కోటాను పెంచాలని కోరుతున్నాను. ఈ ఎగుమతి కోటా, మా చక్కెర పరిశ్రమ పరిమాణానికి, ఎగుమతి చేయదగిన నిలవలకు అనుగుణంగా ఉండాలి.

"భారతదేశం తన పంచవర్ష ప్రణాళికల పరంపరలవల్ల స్వయం వ్యక్తమైన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటువున్నది. మేము రెండు ప్రణాళికలు ముగించి మూడవ ప్రణాళికను ప్రారంభించాము. మా అభివృద్ధి పథకాలకు విదేశీ మారకద్రవ్యం కావాలి. విదేశీయ అదుపులు, గ్రాంటులు మూలంగా సహాయం చేస్తున్న, ఇవి, మా విదేశీ మారక ద్రవ్య అవసరాలకు సరిపోవు. మా అభివృద్ధి పథకాలు పూర్తిగా అమలు కావాలంటే, ఎగుమతులు హెచ్చుచేసి విదేశీ మారకద్రవ్యం సంపాదించాలి. విదేశీ ఋణాలను చెల్లుబెట్టడానికయినా మాకు విదేశీ మారకద్రవ్యం కావాలి. కనుక ఈ పరిస్థితిలో మేము ప్రధానంగా మా వ్యవసాయ ఫలాల ఎగుమతిపై ఆధారపడి వుండాలి. ఈ దృష్టితో కూడా మా చక్కెర ఎగుమతి కోటా హెచ్చింపు సంగతి పరిశీలించాలి.

"చక్కెర ఎగుమతి కోటాను హెచ్చిస్తే, ఇతర దేశాలను మించిపోతుందనే భయ మేమీ అక్కరలేదు. భారతదేశం పెక్కు అంతర్జాతీయ సంస్థలలో సభ్యత్వం కలిగి, పెక్కు అంతర్జాతీయపు ఒడంబడికలు చేసుకుంది. కనుక దానికి తన బాధ్యతలు తెలుసు. అందువల్ల ఇతర దేశాలు ఏలాటి అనుమానమూ చెందనక్కరలేదు.

"భారతదేశం చక్కెర పరిశ్రమ ప్రపంచ చక్కెర పరిశ్రమలోకెల్లా పెద్దది. మేము ప్రతి ఏటా 55 లక్షల యకరాల చెరుకు పండిస్తాము. కాని, హవాయి మొదలయిన ప్రాంతాలతో పోలిస్తే చాల తక్కువనే ధైర్యంగా చెప్పగలను.

"ఇకమీద మా దేశంలోను తలసరి చక్కెర ఖర్చు పెరుగుతుంది. అయినా, ఇతర దేశాల గిరాకీని, సరఫరాను విస్మరించాము. ఏమైనా ప్రపంచంలోనే చక్కెర ఖర్చు హెచ్చుతుంది. కనుక మేము ఎగుమతి చేయదలచినది మా దేశం చక్కెర ఉత్పత్తిని, ప్రస్తుతం చక్కెర ఉత్పత్తిచేసే ఇతర దేశాల ఎగుమతి దృష్టితో చూస్తే, చాల మితమైనదే!''

ఉద్యోగా లిచ్చింది ప్రజలు

ఉద్యోగులకు గవర్నరు హితవు

కరీంనగరం, సెప్టెంబరు 15—గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్, కరీంనగరం బహుళార్థసాధక ఉన్నత పాఠశాలలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ పరిపాలనా వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం తమ పర్యటనోద్దేశం కాదనీ, వారి అభిప్రాయాలు, ఆలోచనలను గురించి తెలుసుకోవడమే తమ పర్యటనధ్యేయం అనీ అన్నారు. ప్రభుత్వోద్యోగులు తమకు ఉపాధి కల్పించింది ప్రభుత్వం కాదనీ, ప్రజలే తమకు ఉద్యోగం లభింపజేశారన్నసంగతిని విస్మరింపరాదనీ ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు విశ్వాసపాత్రులై మెలగాలనీ, ప్రజలు వారికి అధికారాలు ఇచ్చారు కాబట్టి ప్రజోపయోగకరమైన పనులను మాత్రమే ఉద్యోగులు నిర్వహించాలనీ గవర్నరు హితవు చెప్పారు.

తరువాత గవర్నరు, జిల్లా పరిషత్తు మందిరంలో జరిగిన వర్తకులు, సహకార సంఘాలు, సాంఘిక సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, "స్వాతంత్ర్య సముపార్జనలో మీరంతా గురుతరమైన పాత్ర నిర్వహించారు. స్వాతంత్ర్య పరిరక్షణకు కూడా మీరు అంతటి ప్రముఖ పాత్రనే వహించాలి" అని అన్నారు.

బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలకు తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం త్వరలో కలుగబోతున్నదనీ, వారు సద్వర్తన నిజాయితీ గల వ్యక్తులనే తమ ప్రతినిధులుగా ఎన్నుకోవాలనీ చెప్పారు.

బహుళార్థసాధక ఉన్నత పాఠశాలలో ఉర్దూ కవుల సమ్మేళనకు కూడా గవర్నరు హాజరయ్యారు.

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైదరాబాదు, సెప్టెంబరు 15—ఈ జూలై నెలలో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, అదిలాబాదు, నిజామాబాదు జిల్లాల్లోనూ, హైదరాబాదు నగరంలోను చెదురుగా కలరా వ్యాపించినట్లు వార్తలు అందాయి. ఇతర జిల్లాల్లో ఈ వ్యాధి లేదు. రాష్ట్రంమొత్తంలో 364 మందికి వ్యాధిసోకి 144 మంది మరణించారు. గతనెలలో 244 మందికి ఈ వ్యాధిరాగా 83 మంది మరణించడమైనది. కలరా టీకాలు తియ్యటం, కలరా వ్యాపించిన ప్రదేశాలలోను పరిసర ప్రాంతాల్లోను బావులలోను మందు జల్లటం వగైరా వ్యాధి నిరోధక చర్యలు తీసుకొన్నారు. 42671 మందికి కలరా ఇంజక్షన్లు ఆరోగ్య శాఖవారు ఇచ్చారు.

విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలోనూ, హైదరాబాదు నగరంలోనూ చెదురుగా మశూచి వ్యాపించింది. కృష్ణా జిల్లాలో ఈ వ్యాధి స్వల్పంగా సోకింది. రాష్ట్రంలో మొత్తం 368 మందికి యీ వ్యాధి సోకి 87 మంది చనిపోయారు. గత నెలలో 200 మందికి యీ వ్యాధిసోకగా 70 మంది మరణించారు. 46223 మందికి టీకాలువేశారు. ఇందులో 5529 మందికి ప్రాథమిక టీకాలువేశారు. ఈ నెలలో రాష్ట్రంలో ప్లేగ్ వ్యాధి సోకలేదు. కొన్ని ప్రాంతాల్లో ప్లేగ్ వ్యాధి నివారణకు ముందుజాగ్రత్తకై చర్యలు తీసుకొన్నారు. హైదరాబాదులోని జ్వర ఆసుపత్రిలో 52 మంది డిఫ్తీర్యా రోగులను చేర్చుకున్నారు. జ్వర ఆసుపత్రిలో యీ నెలలో 81 మంది ఎంటరిక్‌జ్వర రోగులను చేర్చుకున్నారు. వారిలో ఒకరు మరణించారు. ఈ నెలలో 77 మందికి శిశుపక్షవాత వ్యాధి సోకి ముగ్గురు మరణించారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, సెప్టెంబరు 15—రాష్ట్ర రివిన్యూ బోర్డులోని ద్వితీయ సభ్యుడు శ్రీ కె. యన్. అనంతరామన్‌ను పంచాయితీరాజ్య కమీషనరుగా నియమించారు. వీరు రివిన్యూబోర్డు ద్వితీయ సభ్యుడుగా కూడా వ్యవహరిస్తారు.

హైదరాబాదులోని ప్రభుత్వ హిందీ కళాశాల అసిస్టెంటు లెక్చరరుగా పనిచేస్తున్న శ్రీ జగదీశ్ పెర్షాద్ చతుర్వేదిని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో హిందీ విద్యా ఉద్యోగిగా నియమించారు. ఈ స్థానంలో పని చేస్తుండిన శ్రీ ఇ. పాండురంగ రావును భారత ప్రభుత్వ సర్వీసులోనికి బదిలీ చేశారు.

రాజమండ్రి బహుళార్థసాధక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యంను పెంటపాడులోని పోస్టు గ్రాడ్యుయేట్ బేసిక్ శిక్షణ కళాశాలకు బదిలీ చేశారు.

కడపజిల్లా పరిషత్తు విద్యాశాఖ ఉద్యోగి శ్రీ సి. సుబ్రహ్మణ్యంరెడ్డిని పెంటపాడు బేసిక్ శిక్షణ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా బదిలీ చేశారు.

ప్రస్తుతం హైదరాబాదులోని అడ్మినిస్ట్రేటివ్ శిక్షణ కళాశాల తర్ఫీదు పొందుతున్న శ్రీ కె. వి. విద్యాసాగర్‌ను, రాష్ట్ర పరిశ్రమలశాఖలో సహకార చక్కెర కర్మాగారాల ప్రత్యేక ఉద్యోగిగా నియమించారు.

కేంద్ర ప్రభుత్వ వ్యాపార సంస్థలో (హైదరాబాదు) రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీ ఆర్. శ్రీరాంసింగ్‌ను నియమించారు.

అనావృష్టివల్ల మెట్టపంటలకు నష్టం

రాజధానిలో నూనెవిత్తుల ధరలు తేజీ

హైదరాబాదు, సెప్టెంబరు 17—గత వారం రోజులుగా హైదరాబాదులో నూనె విత్తుల ధరలు చాల తేజీగా ఉన్నవి. రాష్ట్రంలోనూ, ఇతర పరిసర ప్రాంతాలలోనూ సరిగ వర్షాలు పడలేదని వస్తున్న వార్తల కారణంగా వారం మధ్య నూనె విత్తుల ధరలు కొంత హెచ్చు తగ్గులైనవి. రాష్ట్రంలోని తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో వర్షాలు చాలావరకూ విఫలమైనవి. రాష్ట్ర సరిహద్దులలో ఉన్న మహారాష్ట్ర జిల్లాలలో అధికవృష్టి కారణంగా ప్రత్తిపంట చాలావరకూ దెబ్బ తిన్నది.

నూనె విత్తుల ధరలలో ఎంత హెచ్చు తగ్గులు సంభవించినా, కలకత్తాలోని వనస్పతి కర్మాగారాల యజమానులు వేరుశనగ, నూవుల నూనెలను పోటీపడి కొంటున్నారు. మార్కెట్టుకు కూడా సరుకు కొంత మందగా వస్తూ ఉంది. డిసెంబరు నెల చట్టా వ్యాపార ఒప్పందాలలో మాత్రం చాలా ఒడుదుడుకులుగా ఉన్నది.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 15—ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళరాష్ట్రాలతో కూడిన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం బెంగుళూరులో సెప్టెంబరు 24న జరుగుతుంది. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సెప్టెంబరు 24 న బయలుదేరి బెంగుళూరు వెళ్ళుతారు.

పనిచూపి అన్నంపెట్టండి

అనంతపురంజిల్లా గ్రామీణుల వినతి

అనంతపురం, సెప్టెంబరు 16—రివిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు జిల్లాలో 8 తాలూకాలలోని 400 మైళ్ళ ప్రాంతంలో క్షామ పరిస్థితులను పరిశీలిస్తూ పర్యటించారు. ప్రతి గ్రామంలోని ప్రజలూ 'మాకు పని చూపించి భోజనం పెట్టండి' అని దీనంగా అభ్యర్థించారు. ఐదేళ్లుగా వరుసగా క్షామం వస్తుండడంవల్ల, పంటలు పండక పనులులేక బాగా చితికిపోయామని విన్నవించుకొన్నారు. కరువు పనులు ప్రారంభించాలనీ, అప్పులు ఇవ్వాలనీ కోరారు. చరాస్తుల నన్నింటినీ అమ్ముకోవడంవల్ల ఇబ్బందిగా ఉన్నదని అన్నారు.

పంచాయితీ అధ్యక్షులు, రాజకీయ ప్రతినిధులను కూడా శ్రీ రాజు కలుసుకొన్నారు. తాను పర్యటించిన 400 మైళ్ళ ప్రాంతం సరిగా ఉండటం, మధ్య మధ్య ఎక్కడో పైర్లు ఉన్నా అవి ఎండిపోతూ ఉండటం చూచి చాలా విచారించారు.

జిల్లా ఉద్యోగుల సభకు అధ్యక్షుడు రాలేదు?

సమితి అధ్యక్షులు, శాసన సభ్యులను అగౌరవపరచినందుకు నిరసనగా జిల్లాలో క్షామ పరిస్థితులను గురించి జరిగిన సభకు హాజరవడానికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబరరెడ్డి తిరస్కరించారు. సమితి అధ్యక్షులు, శాసన సభ్యులను కూడా ఈ సభకు మొదట ఆహ్వానించి తరువాత రావద్దని తంతి చేశారని తెలుస్తున్నది.

శ్రీ చిదంబరరెడ్డి వ్యక్తిగతంగా శ్రీ ఎం. టి. రాజును కలుసుకొని జిల్లాలో క్షామ నివారణకు తీసుకోదగిన చర్యలను గురించి చర్చించారు.

బండమేడపల్లి దొమ్మీ నేరం

నలుగురికి కఠిన శిక్ష

అనంతపురం, సెప్టెంబరు 16—బండమేడపల్లెలో కొండన్న అనే వ్యక్తిని జనవరి 27న తీవ్రంగా గాయపరచినందుకు మల్లపరెడ్డి, మరిముగ్గురికి జిల్లా సెషన్సు అదనపు న్యాయమూర్తి శ్రీ వి. కామేశ్వరరావు నాలుగు సంవత్సరాలు కఠినశిక్ష విధిస్తూ తీర్పు యిచ్చారు.

పోలీసుల కథనం: ముద్దాయిలకూ కొండన్నకూ వైరం. కొండన్న జనవరి 27న తనపొలంలో పడుకొని నిద్రపోతూండగా ముద్దాయిలు అతనిని తీవ్రంగా గాయపరచారు. ఫలితంగా కొండన్న మరునాడు ఆసుపత్రిలో మరణించాడు.

ప్రభుత్వ అదనపు న్యాయవాది శ్రీ కె. హనుమంతరావు పోలీసుల తరపున, శ్రీ డి. డి. శ్రీనివాసరావు ముద్దాయిల తరపున వాదించారు.

చిత్తూరు సమితి నాటికల పోటీలు

బొమ్మసముద్రం, సెప్టెంబరు 16—చిత్తూరు పంచాయతీ సమితివారు ఇక్కడి ఉన్నత పాఠశాలలో ఇటీవల "మేళా" ఉత్సవాలు జరిపారు.

వంగమంగలం ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయ బృందం 'రైలుదోపిడి', బొమ్మసముద్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు 'కాలచక్రం', గిరింపేట మాధ్యమిక పాఠశాలవారు "పల్లెసీమ", వంగమంగలం రేణుకా నాటక సమితివారు "దొంగ", రావూపురం యువజన సంఘం వారు "ప్రణాళికా రోహణ", బ్రాహ్మణపల్లె యువజన సంఘం "రైతురాజు" అనే నాటికలను ప్రదర్శించారు.

ఉత్తమ ప్రదర్శనకు శ్రీ సి. వేణురచించిన "కాలచక్రం" నాటికకు ప్రథమ, బహుమతిగా 'రజితపాత్ర' ఇచ్చారు. శ్రీయుతులు పి. సి. కృష్ణారెడ్డి, సి. వేణులకు ఉత్తమనటులుగా ప్రథమ ద్వితీయ బహుమతులు లభించాయి. ఇందులో స్త్రీ పాత్ర నిర్వహించిన కుమారి బి. సి. సులోచనీ, డి. ఆర్. రాణిలకు ఉత్తమ నటీమణులుగా ప్రథమ ద్వితీయ బహుమతులు లభించాయి. "ప్రణాళికారోహణ" నాటికకు ద్వితీయ బహుమతి, 'పల్లెసీమ' కు ప్రత్యేక బహుమతి ఇచ్చారు. శ్రీ వేమారెడ్డికి కూడా ప్రత్యేక బహుమతి లభించింది. చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు బహుమతులు పంచిపెట్టారు.

మదనపల్లెలో మహమ్మద్ జయంతి

జుమ్మా మసీదు వద్ద మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం డా: సత్యనారాయణ శర్మ (కళాశాల ప్రిన్సిపాల్) అధ్యక్షతన జరిగింది. అనేకులు ముస్లింలు అహిందువులు పాల్గొన్నారు. డా: రాయుజుద్దీన్ డా: కె. ఫుహూద్‌జాసరి వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎం. ఎస్. బావని త్రయుతులు ఎ. వెంకటయ్య (జిల్లా మునుసబు) ఎన్. రాధాకృష్ణయ్య (మండల కాంగ్రెస్ అధ్యక్షుడు) ఆర్. పార్థసారధి (అడ్వకేటు) ఉపన్యసించారు. శ్రీ ఎం. డి. కలీల్ మహమ్మద్ సుల్తాన్ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

శాసన సభకు కార్మిక అభ్యర్థులు

హైదరాబాదు, సెప్టెంబరు 15—జాతీయ ఎన్నికలలో శాసనసభ స్థానాలకు అభ్యర్థులుగా అఖిలభారత కాంగ్రెసు సంఘం ద్వారా భారత జాతీయ కార్మిక సంఘ కేంద్ర కార్యవర్గం సిఫారసు చేసిన కార్మిక ప్రతినిధు లందరినీ ఎన్నుకోవలసినదిగా కార్మిక సంఘ ప్రదేశ కార్యవర్గం ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికీ, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘానికీ విజ్ఞప్తి చేసినది.

దత్తాపురంలో డా॥ వరహాలు సేవ

తాడిపత్రి, సెప్టెంబర్ 15—తాడిపత్రి నివాసుడు డాక్టర్ వి. కె. వరహాలు దత్తాపురం గ్రామ ప్రజల కోర్కెపై యీ నెల 10 న దత్తాపురం గ్రామంలో సంచార నేత్ర శిబిరం ప్రారంభించారు. చుట్టుపట్ల గ్రామాల నుంచి కంటి జబ్బు గలవారు 190 మంది వచ్చారు. డాక్టర్ వరహాలు వారిని ఉదయం, సాయంత్రం పరిశీలించి 82 మందికి ఉచితంగా మందులు ఇచ్చారు. 26 మందికి శస్త్ర చికిత్స అవసరమన్నారు. మిగిలినవారికి సలహాలు ఇచ్చారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. బి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టరు గారు మాట్లాడుతూ, పురాణజ్వరం, పంజజ్వరం, ఖేదులు, మశూచి మొదలగు వ్యాధులను ఉపేక్షించడంవల్ల కండ్ల జబ్బులు సంభవిస్తాయనీ, కంటి శుక్లాలు, పొరలు వగైరాల జబ్బులకు శస్త్ర చికిత్సలు చేయించుకోకూడదని చెప్పారు. శ్రీ జి. రామచంద్రశాస్త్రి తదితరులు డాక్టరుగారి సేవను గూర్చి మాట్లాడారు. (మ. వి)

పన్ను చెల్లింపుదార్లకు కనీస వసతులు

పురపాలక సంఘాలకు అనంతపురం కలెక్టరు విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 16—

ప్రతి పురపాలక సంఘమూ పన్ను చెల్లింపుదార్లకు రోడ్లు, మంచినీరు, వీధిదీపాలు, మురుగు పారుదలవంటి కనీస వసతులయినా సరిగా కల్పించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ కె. వి. రాఘవరావు విజ్ఞప్తి చేశారు.

"చట్టరీత్యా సాధ్యమయినంత ఎక్కువ పన్నులను వసూలు చేస్తున్నప్పుడు ఈ విషయంలో పురపాలక సంఘాల బాధ్యత మరీ ఎక్కువ. ముఖ్యంగా శుభ్రమయిన మంచి నీటికి మాత్రం ప్రజలు ఎప్పుడూ ఏ పరిస్థితులలో కూడా కరువుకు తావీయకూడదు'' అని క కలెక్టర్ హెచ్చరించారు.

పట్టణంలో కొత్త ప్రాంతాలకు మంచినీరు

పట్టణంలో కొత్తగా ఏర్పడిన రాం నగర్, సంజీవి నగర్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులవాడ ప్రాంతాలకు మంచి నీటిని వెంటనే సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కలెక్టర్ పురపాలక సంఘాన్ని ఆదేశించారు.

రాంనగర్ గృహనిర్మాణ సంఘ విజ్ఞప్తి

రాంనగర్, సహకార గృహ నిర్మాణ సంఘాధ్యక్షుడు శ్రీ వై. శేషగిరి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తూ సంఘపువాడవల్ల పురపాలక సంఘానికి రూ. 10 వేలవరకూ ఆస్తి, వృత్తి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ పురపాలక సంఘం తమకు మంచినీటి సరఫరా చేయలేదనీ రిజర్వాయర్ తమ వాడకు అర్థ ఫర్లాంగు దూరంలోనే ఉన్నదనీ 40 ఇళ్ళకు నీటి సరఫరాకై రూ. 10 వేలు ముందుగానే ఇస్తామని కూడా చెప్పామనీ తెలిపారు. వాడలోని పెద్ద బావి ఎండిపోతున్నదనీ, అందులో నీరు తాగడానికీ, వంటకూ మాత్రం సరిపోగా స్నానం, గుడ్డలు ఉతుక్కోవడం వంటి అవసరాలకు నీరులేక ఇబ్బందిగా ఉన్నదని తెలిపారు.

విజయవాడకు వైద్యకళాశాల

పెద్ద ఆసుపత్రి అవసరం: శ్రీ కాశేశ్వరరావు

హైదరాబాదు, సెప్టెంబరు 15—జనసమ్మర్దం ఎక్కువేకాక వివిధ రంగాలలో ప్రాముఖ్యం వహించిన విజయవాడలో 600 పడకలలో ఒక ఆసుపత్రినీ, ఒక వైద్య కళాశాలనూ స్థాపించడం అత్యవసరమని శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు అన్నారు.

శ్రీ కాశేశ్వరరావు ఇంకా ఇట్లా అన్నారు: "స్థల ప్రాముఖ్యాన్నిబట్టి ప్రజల విరాళాలతో అవసరంలేకుండా సదుపాయాలుచేస్తున్న ప్రస్తుత ప్రభుత్వ విధానం ప్రశంసనీయం. సంజీవరెడ్డి ప్రభుత్వం ప్రాంతీయ ప్రజల సహాయంవిూదనే ఆసుపత్రి, పాఠశాల వసతులు కల్పించేవారు.

"తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని కొన్ని ముఖ్య పట్టణాలలోని ఆసుపత్రులలో పడకలను పెంచే ఉద్దేశం ఉన్నది.

"అన్ని పట్టణాలకూ న్యాయం చేకూరుతూనే ఉన్నది కానీ జనసమ్మర్దంలో హైదరాబాదు తరువాత ప్రముఖమయిన విజయవాడకే న్యాయం చేకూరలేదు. 250 పడకలతో విజయవాడలో ఆసుపత్రి నిర్మాణం సరిపోదు. కనీసం 600 పడకలయినా ఉండాలి. గుంటూరు, కాకినాడ, వరంగల్లుకంటే విజయవాడ ప్రాముఖ్యమయినది.''

హైదరాబాద్‌కు మంత్రి గోపాలరెడ్డి

ఢిల్లీ, సెప్టెంబర్ 16—కేంద్ర వర్క్సు మంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి సెప్టెంబర్ 18 ఉదయం 6—15 కు విమానంలో బయలుదేరి హైదరాబాదుకు ఉదయం 9—25 కు చేరుకొంటారు. హైదరాబాదులో సెప్టెంబర్ 19 సాయంత్రం 5—05 కు విమానంలో బయలుదేరి రాత్రి 8 కి బొంబాయి చేరుకుంటారు. సెప్టెంబర్ 23 ఉదయం 7—30 లకు బయలుదేరి 10—30 కు ఇక్కడకు తిరిగి చేరుకొంటారు.

సంపాదకునకు లేఖలు:

కుప్పం తాలూకాలో క్షామ పరిస్థితులు

ఆర్యా!

కుప్పం పంచాయతీ సమితి సుమారు 160 గ్రామములతో కూడుకొని యున్నది. ఇందులో ఒన్నప్పనాయునికొత్తూరు, తాలిబ్రహ్మారం, కోట మంగనపల్లి, క్రొత్తగా మద్రాసు రాష్ట్రమునుండి చేసుకొనబడినవి. సుమారు 3, 4, సంవత్సరాలుగా బొత్తిగా వర్షములు పడకపోవుట చేతను కొన్ని గ్రామములలో పడిన అకొంత వర్షమును నమ్మి రైతులు తమ చేతులలోయుండిన ధాన్యములను చేనులలో చల్లించి వేసినారు. కాని వర్షములు లేకపోవుటచే పంటలు లేవు. ఇంతో అంతో కొద్దిగా పండిన పంటలు చెదలు తినివేసినవి. ఇందులకు తోడుగా పశువులకు మేతకాని, త్రాగుటకు నీరుకాని లేక క్షీణించి పోవుచున్నవి. ప్రభుత్వమువారు వెంటనే ఈ ప్రాంతంలో క్షామనివారణ కార్యక్రమములను ప్రవేశపెట్టాలి. కుప్పం సమితి మేనెల నుండి విస్తరణ పూర్వ ప్రణాళికా మండలముగా మారినది. ఈ సమితికి తగిన ప్రభుత్వ ధనసహాయము లభించక పోవుటచే ప్రజలకు ఏలాటి సదుపాయములు కల్పించక పోవుచున్నది. చిత్తూరు జిల్లా కలెక్టరు ఈ ప్రాంతములను సందర్శించి యిప్పటిలో ప్రజల కోర్కెల మేరకు ఒక లక్ష రూపాయల ఖర్చుతో కుప్పంనుండి గుడ్డనాయని పల్లిమీదుగా మేనవల్లెకు రోడ్డు నిర్మించులాగునను, క్షామనివారణ కార్యక్రమము క్రింద వినిరిగా ధనమును ఈ పంచాయతీకి మంజూరు చేయాలని కోరుచున్నాను.

ఇట్లు,
డి. వెంకటేశం,
పంచాయతీసమితి అధ్యక్ష. డు.

కదిరిమంగళం చెరువు కాలువ బంద్

ఆర్యా!

రేణిగుంటనుండి అరక్కోణం వరకు జంట రైలుమార్గం ఏర్పాటు చేయడం రవాణా సౌకర్యాలకు మంచిదే. కాని మార్గం వంకరలు తిరుగుతూ చాలామంది భూములను కబళించి రైతులను నిరాశ్రయులను చేసిన మాట వాస్తవం. ఉన్న కొద్ది భూములకు కూడా నీటి వరవ కాలువలను బంద్‌చేసి రైల్వేవారు వారి పనిలో నిమగ్నులై వున్నారు.

కదిరిమంగళం చెరువు మధ్యగా రెండవ రైలుమార్గం వేస్తూవున్నారు. చెరువుకు రాగల వరవ కాలువలను పూడ్చి వాటిపై కట్టు పోస్తూవున్నారు. రెండు మాసాలుగా తరచు పడుతున్న వర్షాలకు కాస్తో కూస్తో నిండి వుండవలసిన చెరువు సున్నపు ముక్క తడుపుటకు కూడా నీరులేకుండా వున్నది.

చెరువు క్రింది ఆయకట్టు 150 ఎకరములలో, అదనులో నడిన విత్తనములు మొలచి పచ్చగా కన్నులపండువుగా వున్న పైరును చూచి రైతులోకం సంతోషపడుతున్నది. కానీ మరొకవైపు జలశూన్యమైన చెరువు. రైల్వేవారు వెంటనే వరవ కాలువను చెరువులోనికి త్రవ్వి వదలకున్న 2000 బస్తాల ధాన్యం రైతుల కందకపోవడం—పైగా కాదుకు బీడుకు పన్ను గట్టించుకునే యీ ప్రభుత్వంలో రు. 1500 శిస్తు చెల్లించాల్సి వస్తే బాధపడాలి.

ఈ విషయమై చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షునికీ, రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకూ అర్జీలు పంపుకొంటూ, తంతులు గూడా కొట్టాము. వారివద్దనుండి యింతవరకు కన్నీళ్లు తుడిచేందుకైనా ప్రత్యుత్తరములు కానరాలేదు. ప్రభుత్వంవారు యిందువెంట రైల్వేవారితో ఉత్తర ప్రత్యుత్తరములు నడిపి వెంటనే వరవ కాలువలు ఏర్పాటుగుటకు ప్రయత్నములు చేయవలసినదిగా వేడుకొనుచున్నాము.

ఇట్లు,
గ్రామసేవా సంఘం,
కదిరిమంగళం.

బొమ్మసముద్రంనుంచి బస్సు సౌకర్యం

ఆర్యా!

చిత్తూరు తాలూకా బొమ్మసముద్రము గ్రామమునుంచి చిత్తూరునకు రావలయున్న ఒకటి, రెండు బస్సులుతప్ప వేరే బస్సులులేవు. ఈ గ్రామము చుట్టుపక్కల గ్రామాలకు కేంద్రము. మా గ్రామములో ఉన్నత పాఠశాల కలదు. మరియు కూరగాయల వ్యాపారములో చిత్తూరు తాలూకాలో పెద్ద ఉత్పత్తి కేంద్రం ఇది. మాకు చిత్తూరుతో వ్యాపార రీత్యాను, విద్యా విషయకముగను, సన్నిహిత సంబంధం కలదు. ఈ బస్సు కండక్టర్ల దయాదాక్షిణ్యములపై మా ప్రయాణము ఆధారపడి యున్నది. ప్రభుత్వం వారు బొమ్మ సముద్రము నుంచి చిత్తూరు మీదుగా పాకాలవరకూ బస్సు నడుపుటకు రూటు మంజూరు చేయుమని కోరుతున్నాము. గ్రామీణ సహకార సంఘముద్వారా బస్సు నడుపుటకు సైతము ఈ ప్రాంతీయులు తమ సంసిద్ధతను తెలుపుచున్నారు.

ఇట్లు,
బంగారు పర్వతరెడ్డి, బొమ్మసముద్రం.

చిత్తూరు కళాశాలలో ప్రణాళికోత్సవం

చిత్తూరు, సెప్టెంబర్ 16—ప్రభుత్వ కళాశాలలో జాతీయ ప్రణాళికల దినోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు అధ్యక్షతన జరిగినది. దేశ సత్వర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయవలసినదిగా శ్రీ సుబ్బరాజు విద్యార్థులకు సలహా ఇచ్చారు.

జిల్లా ప్రచారోద్యోగి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి, పాదుపు నిర్వాహకోద్యోగి శ్రీ వి. రామిరెడ్డి కూడా మాట్లాడారు.

[illegible]

మేడ నాదికాదండోయి బాబూ:....

ఉన్న విషయాన్ని ఉన్నట్లుగా చెప్పటం చాల మందికి అభ్యాసం ఉండదు. ... కొంచెం పెంచడమో, కొంచెం దించడమో చేస్తూవుంటారు.

ఎంత ఆస్తివున్నవాడయినా, పూర్వం ఇంకా కొంచెం పెంచి చెప్పేవాడు. "తమకో పది లక్షలు వుంటాయా అండీ మొత్తం ...'' అని అడిగితే, పకపకా నవ్వి "పది ఎప్పుడో దాటింది. రవూరావి పదహారులోకి వచ్చింది. అంతా చెమటవోడ్చి సంపాదిస్తున్నా. తెలుసా ?'' అనేవాడు.

'ఇప్పుడు తమవద్ద ఒక లక్ష పిచ్చుకలు చేరాయా'' అని ఎవరన్నా అడిగితే, "లక్షా ! ఎన్నివాట్లు లెక్కపెడితే!... మొన్ననేగా ఇరవై వేలు నష్టం వచ్చింది ? ... నే కొన్నాను ... ధరలు పడిపోయాయి ... నా కీ యేడు అన్నీ దెబ్బలే ... కలిసి రానప్పు డేంచేస్తాం ?'' ఇలా అబద్ధాల దండకం చదువుతారు. ఎందుకల్ల? ఇన్‌కంటాక్సునుండి తప్పించుకోవడానికి ...

"ఇంత ఆస్తి వుంది'' అని నిజం చెప్పినవాళ్ళెవరూ కనిపించరు పావూన్యంగా... 'లేదో, లేదో' అని సోకం.

"మేడ వుందిగా ?'' అంటే "అది నాది కాదండోయ్ బాబు !'' అని కేకలే. ఇన్‌కంటాక్సు నారి పుణ్యమాఅంటూ చాలామంది లక్ష్మీపుత్రులు నిర్లిప్తులుగా, నిష్కామకర్మలిప్తులుగా, ప్రకటించుకోవడం., నటించడం అలవాటు చేసుకున్నారు. ఈ నటనలో ఎంత తమాషా ఉందంటారు ?...

అంతేనే కాదు, టాక్సు భయంతో చాలా మందికి భార్యలమీద విశ్వాసం పెరిగింది. అంతకు ముందు భార్య "ఏమండీ ! ఎట్లాపోయి ఎట్లా వచ్చినా మంచిది. నాపే రో రెండు ఎకరాలు పెట్టండి'' అని అడిగితే ...

"ఆ ! నీపేర ఆస్తి పెట్టాలా ? నే బ్రతికి వుండగా నీ పేర పెట్టాలా ? ఏం ? ఎవర్నినా తీసుకుని లేచిపోదామనా ?'' అని అనరాని మాట లన్నీ అనేవారు. అహంకారంతో పళ్ళు పటపట కొరికేవారు.

ఆయ నేం వ్రాయలా:

బ్రహ్మ వ్రాశాడు:

గాంధీగారంటి ఆయనే భార్య ఎక్కడో ఒక బేడ దాచిందని తెలిసి, "నాకు చెప్పకుండా దాచావా ?... నన్ను మోసం చేశావా ! అడదానికి నీకు డబ్బెందుకు ?'' అని ఎంతో కోప్పడ్డారని చెపుతారు.

నిజమే. పూర్వం ఏ రెండోపెళ్లో చేసుకున్నవాళ్ళో భార్యను కొండల్లే చూచుకుని దేవతలాగా కొలుచుకుని సర్వస్వం ఆవిడకు సమర్పించాలనే ఆసక్తి కలిగినవారో తప్ప ... ఆస్తి అంటూ వ్రాసి యిచ్చేవారు కాదు.

"ఆడ అంటేనే అహంభావం... అందులో ఆస్తికూడా వుంటే ఇంకా చెప్పాలా?'' అనేవాళ్ళు. ఆ కాలపువాళ్ళు ఎవరన్నా తెలివి తక్కువవాళ్ళుండి, "ఏమమ్మా! నీపేర ఏమైనా వ్రాశాడా? బోలె డుందిగా ?'' అని అడిగితే, "పేర అంటూ ఈయన వ్రాసిం దేమీ లేదు. ఆ బ్రహ్మ నుదుట వ్రాసినతరువాత ఇంకా యితన వ్రాతలెందుకూ ? '' అని నిష్ఠూరాలాడేవారు. స్త్రీధనం క్రింద పుట్టింటివా రేదైనా వ్రాసిచ్చినా

[illegible] అదికారుల [illegible] అలాంటి [illegible] లేని [illegible] అడక్కుండాన ఆస్తంతా ఆవిడపేర పెట్టి తృప్తి చెందుతున్నారు. ఇల్లూ, వాకిళ్ళూ అంతా ఆవిడ పేరే .... తను నిమిత్తమాత్రుడు మాత్రమే. పన్నుల బాధ తెచ్చిపెట్టిన పరిణామాలలో ఇది ఒకటి.

మనిద్దరిమధ్య బినామీ ఏమిటండీ....

మధ్య మధ్య భార్య ఎక్కడ ఎదురు తిరుగుతుందోననే భయంతో "ఏయ్ భామా ! ఇదంతా నీదని కులుకబోకు! ఇదంతా 'బినామే' తెలుసా!'' అని చెప్పుకుని తృప్తిపడుతూ వుంటారు?

"మన యిద్దరిమధ్యా 'బినామీ' ఏమిటండీ! ఇది లేదూ హామీ'' అని ఆవిడ మంగళసూత్రం చూపిస్తూ వుండటంకూడా కద్దు. ఇష్టంలేకపోయినా, కొన్ని పురుషపుటా రిలాంటి నాటకాలాడుతూ వుండటం పరిపాటి అయింది.

గవర్నమెంటువారు గరిష్ట పరిమితి అంటూ ఒక పథకం బయలుదేరతీసినతర్వాత, అన్నదమ్ముల మధ్యా, తండ్రీ కొడుకుల మధ్యా అనురాగాలూ, అనుబంధాలూ ఎక్కువైనాయి. అంతకుముందు కొడుక్కి ఆస్తి పంచటమంటే తండ్రికి ఒక పట్టాన ప్రాణం వచ్చేది కాదు. పిత్రార్జితమయినప్పుడు కొడుకులకు పంచిపెట్టడం తప్పదను కోండి... స్వార్జితమయినప్పుడు మరీ స్వాతిశయం పెరుగుతుంది.

"పంపకం'' అనేది జాతరక్రింద తయారయ్యేది. "గోలచెయ్యకుండా పంచుతావా ? లేదా'' అని కర్ర చూపించి, "లేదను పుచ్చె పిచ్చిపోతుంది'' అని హడలగొట్టేవాళ్ళు పుత్రరత్నాలు. ఈ రగడ రగిలి రగిలి "ఛాహోన్ సమస్య'' అంత అయ్యేది.

మధ్యవర్తులు రావడం, ఏదో చెప్పడం — అది ఒకరికి నచ్చితే, ఒకరికి నచ్చకపోవడం, సంపిణీ అంతా జరిగిన తరువాత "పాడిగేదె దగ్గర తేడా'' వచ్చి మళ్ళీ రగడకు దిగడం, అక్కడితో మధ్యవర్తులు సర్దుకోవడం జరుగుతూ వుండేది. దూరంనుండి వచ్చిన మధ్యవర్తి అయితే, లాహోస్ కమిషనులాగా ఇంతదూరం వచ్చాం, పూరికే వెడితే బాగుండదని ...

"పోనీ, ఒక్క గేదెదగ్గ రేకదా తగాదా ? దాని కింత పట్టుదల దేనికి ? ... చెరోపూటా పితుక్కోండి ... లేదా రెండుపూటలా పితికి అమ్మి సొమ్ము పంచుకోండి... అదీ కాదంటారా ... అసలు పితకటం మానేసి చెరోపాడిగేదే కొమక్కోండి'' అని చెప్పడం కద్దు.

గేదె అన్నతర్వాత గేదే నాది అన్నతర్వాత నాదే:

దానిక్కూడా ఎంతమాత్రం అంగీకరించేవాళ్ళు కారు. "గేదె అన్నతర్వాత గేదే ! నాది అన్నతర్వాత నాదే'' మళ్ళీ చెరోపూట ఏమిటి? ఊళ్ళోవాళ్ళు 'గేదె ఎవరి కొచ్చింది?' అంటే ఏం చెపుతాం?'' అని వాదించేవారు.

పంపిణీలను గూర్చి యిలాంటివి ఎన్నో తగాదాలు వస్తూండేవి. కోర్టులకు ప్రాకేవి. కొంపలు అల్లరిపా లయ్యేవి. అక్కడినుండి పగలు బయలుదేరేవి ... సహోదర ప్రేమలు నశించిపోయేవి ... పరువు, మర్యాదలు పంచబంగళా లయ్యేవి.

అలాంటిది గరిష్టపరిమితి అంటూ వచ్చిన తరువాత తండ్రీ కొడుకులూ, తలుపు దగ్గరేసుకుని, ఆస్తి తలాకాస్తా పంచుకుందామని ఆలోచించుకోవటం — విస్తర తలాకాస్తా చించుకోవటం జరుగుతోంది. ఈ సందర్భంలో తండ్రులు పుత్ర గాత్ర పరిష్వంగ సుఖాలు పూర్తిగా అనుభవిస్తున్నారు.

"ఎవరైనా, ఏమండీ ఆస్తిపంచుకున్నారుటగా'' అని ప్రశ్నిస్తే,''ఆ! కాలోచితంగా అలా లాలూచీ పంపకాలు చేసుకున్నాం. అంతేకాని మాలో మాకేమీ తగాదాలు రాలేదు. ఇప్పుడుదయవల్ల అంతా ఒకమాటమీదే వడుస్తున్నాం'' అంటాడు తండ్రి.

"అదేమిటి ? ఒక మాటమీద అంటారు? మీ చిన్నాడు మొన్న గరవచేసు శేరంపెట్టాడు — మీకు చెప్పేపెట్టాడా ? '' అని అవతల ప్రశ్నించడం, తండ్రి గొంతెడినా ఇంటికి రావడం! జరుగుతుంది చాలా సంసారాల్లో ...

చెప్పవచ్చిం దేమంటే — పూర్వం కంటే ఇప్పుడు జీవితనాటకంలో సీనులు త్వరత్వరగా నడిచిపోతున్నాయి. తెర వెయ్యడం, తియ్యడంగా వుందిగానీ, తెరిపిగా ఆలోచించడమంటూ లేదు. పాత్రలు మహా చురుగ్గా నడుస్తున్నాయి. నాంది ప్రస్తావనలతో పనేలేదు. సూత్రధారుడు నటప్రవేశించడం, కథ విధానాన్ని వర్ణించటం, నాటకకర్తను ప్రస్తుతించటం, వగైరాలన్నీ "మోడరన్ డ్రామాల్లో'' (సంసార నాటకాల్లో) ఎత్తివేయబడా యి.

గవర్నమెంటు ఉద్యోగాలు చేసేవాళ్ళు కూడా ఆస్తి భార్యలపేర పెట్టుకోవలసిన అవసరం వుంది. ఉద్యోగం కాక, ఇతర రాబడి వుండి, కొంత అనిరుజువు చేసుకోలేనప్పుడు — ఇలాంటి అవసరాలు వస్తూవుంటాయి. అందులో హస్తలాఘవానికి అలవాటుపడ్డ ఆఫీసర్లకు ఆ పాపపుసొమ్మంతా భార్యలపేర పెట్టవలసిన అవస్థ తటస్థిస్తూ వుంటుంది.

ఆయనపేరు ఉన్నదల్లా వాకిట్లోబోర్డు వక్కటే:

పుట్టింటివారుగానీ, మరే యితర దగ్గర బంధువులుగానీ వచ్చి "అంతా నీపేరే పెట్టాడా?'' ఆయన పేర ఏమైనా వుందా ?'' అని అడిగితే, "వాకిట్లో గోడను కొట్టిన బోర్డు ఒక్కటే ఆయన పేర వుంది '' అని నవ్వుతూ చెప్పేస్తారు.

ఆయనతాలూకు బంధువులు వచ్చారు వచ్చి "నీపేర ఏమైనా ఆస్తి సంపాదించావా ?'' అని ప్రశ్నిస్తే, భార్యను చూపించి, "ఆవిడే నాకున్న ఆస్తి ... ఇహపరాలు రెండూ మూటకట్టి అక్కడే దాచుకున్నా''నని చమత్కారంగా చెప్పుకుంటాడు. సొమ్ము మనుష్యులచేత ఇన్నిన్ని నాటకాలు ఆడిస్తూంది. ... ఉన్నవాడికి లేనివేషం ... లేనివాడికి వున్నవేషం ...

ఆస్తి లేదు ... అనిపించుకోవడం ఒక గొప్ప తప్పుగా భావిస్తారు చాలామంది. కాస్తవుంటే గంపంతచేసి చెప్పుకుంటారు. ... ఆరోవిధమయిన నాటకం ... దీనికి ఆత్మవంచన అని పేర్లు పెట్టవచ్చు. పాపం, స్త్రీలుకూడా యిలా కొద్దిని కొండంతలు చేసి చెపుతారుగానీ, ఆత్మ అని, వంచన అనీ వారికి తెలియదు. పట్టి బడాయికి మాత్రం అలా ప్రాకులాడుతారు.

అసలు లెక్కలు చెప్పడంలో స్త్రీల కున్నంత మోజు పురుషులకు లేదంటాడొక రచయిత. గణితం వారి నెక్కువ ఆకర్షిస్తూం దంటాడు. అసలు అంకెను చిల్లడమో, చెరిసగం చెయ్యడమో, ఏదో అంకెను పెట్టి హెచ్చవెయ్యడమో, భాగారించడమో, ఇవన్నీ వారికి కరతలామలకా లంటాడాయన గారు.

ఉదాహరణకు కొన్ని చెప్పా డాయన. స్త్రీల వయస్సు సగంచేసి చెపుతా రన్నాడు ఆయన. తన ధరించిన చీరధర రెట్టింపుచేసి చెపుతా రన్నాడు. భర్త జీతాన్ని మూడురెట్లు ఎక్కువచేసి చెపుతారుట. ... స్నేహితురాలివయ స్సడిగితే, ఇంకో అయిదు ఎక్కువవేసి చెపుతారట ... ఇవి నాటకాల క్రిందకు రావుగానీ, "వింత వింత మోనో యాక్షన్'' క్రిందకుమాత్రం వస్తాయి. వీటిని విపరంగా మరోసారి ఆలోచిద్దాం.

—రావూరు

మనిద్దరిమధ్య బినామీ ఏమిటండి....

మద్రాసు - ఢిల్లీ మధ్య కొన్ని రైళ్లు రద్దు

మధ్యరైల్వేలో వరదలవల్ల రాకపోకలకు అంతరాయం

విజయవాడ, సెప్టెంబరు 17— మధ్య రైల్వేలో ఆమ్ల—ఇటార్సి స్టేషన్ల మధ్య రైలు మార్గంపై రాకపోకలకు అవరోధం కలిగినందువల్ల మద్రాసు ఢిల్లీ మధ్య నడిచేరైళ్ళలో కొన్నిటిని రద్దుచేశారు. మరి కొన్నిటిని ఇతర మార్గాల మీదుగా నడిపిస్తున్నారని విజయవాడ రైల్వే - మండల కార్యాలయం ద్వారా తెలుస్తున్నది.

శనివారం రాత్రి మద్రాసు నుండి బయలు దేరవలసిన జనతా ఎక్స్‌ప్రెస్సు, నేడు మద్రాసు నుండి బయలు దేరవలసిన డీలక్స్‌ఎక్స్‌ప్రెస్‌ను, శనివారం రాత్రి ఢిల్లీనుండి బయలు దేరవలసిన డీలక్స్‌ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు.

ఢిల్లీ— మద్రాసు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను, ఢిల్లీ—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌ను ఇటార్సి, భుసవాల్, వార్ధా, విజయవాడల మీదుగా మళ్ళించారు.

నిన్న మద్రాసునుండి బయలుదేరిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్సు నాగపూర్, బిలాస్‌పూర్, కట్నీ, బినా, ఝాన్సీల మీదుగా మళ్ళించ వచ్చునని తెలుస్తున్నది.

ప్రక్క మార్గాలకు మళ్ళించిన ఢిల్లీ—మద్రాసు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు చాలా ఆలస్యంగా నడుస్తున్నవని మద్రాసులో దక్షిణ రైల్వే అధికారులు ప్రకటించారు.

కాజీపేట నుండి మద్రాసుకు బదులు ఒక ఎక్స్‌ప్రెస్ రైలును నడుపుతున్నారని, ఇది గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ వేళల ప్రకారం జనతా ఎక్స్‌ప్రెస్ ఆగేచోట ఆగుతూ నేడు మద్రాసు చేరుకుంటుందని కూడా వివరించారు.

మధ్య రైల్వే రైళ్ల మళ్లింపు

బొంబాయి, సెప్టెంబరు 17—మధ్య రైల్వేలో ఇటార్సి— నాగపూర్ రైలుమార్గం పై వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలుగడంతో మధ్యరైల్వేలో మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళ రాకపోకలకు విఘాతం ఏర్పడిందని మధ్య రైల్వే కార్యాలయం ద్వారా తెలుస్తున్నది.

గత శుక్రవారం బొంబాయినుండి బయలు దేరిన పంజాబ్ మెయిల్‌ను జలగాన్, సూరత్, బరోడాల మీదుగా ఢిల్లీకి మళ్ళిస్తున్నారు. ఢిల్లీనుండి బొంబాయికి వచ్చే పంజాబ్ మెయిల్‌నుకూడా అదేదోవన నడుపుతున్నారు.

గత గురువారం, శుక్రవారం మద్రాసునుండి బయలుదేరిన ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌లను ఒకటిగా కలిపివేసి భుసవాల్— జలగాన్— సూరత్— బరోడా మార్గంలో ఢిల్లీకి నడుపుతున్నారు.

శుక్రవారం మద్రాసునుండి బయలుదేరిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను వార్ధానుండి భుసవాల్— జలగాన్— సూరత్— బరోడా మార్గాన ఢిల్లీకి నడుపుతున్నారు. అదేరోజున ఢిల్లీనుండి బయలుదేరిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను నిన్న ఇటార్సినుండి కట్నీ— బిలాసపూర్— నాగపూర్ మార్గంలో మద్రాసుకు నడుపుతున్నారు. నిన్న ఢిల్లీ నుండి బయలు దేరిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ కూడా ఇదే మార్గంలో నడుస్తుంది.

శుక్రవారం రాత్రి ఢిల్లీనుండి బయలు దేరిన పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌ను భోపాల్‌నుండి పశ్చిమ రైల్వేలో రత్లం— సూరత్ మార్గానికి మళ్ళించారు. అదేవిధంగా నిన్న ఢిల్లీనుండి బయలుదేరిన పంజాబ్ మెయిల్‌ను కూడా ఆమార్గంలో నడుపుతారు.

సమష్టి విపణిలో బ్రిటన్ ప్రవేశ సమస్య

సర్ పాల్ గోర్-బూత్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 15—ఐరోపా సమష్టి వ్యాపార మండలంలో బ్రిటన్ ప్రవేశానికి గల షరతులలో కామన్‌వెల్తు సభ్యదేశాలకు తగినంత రక్షణ ఏర్పాటు ఒక షరతు అని భారత దేశంలోని బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్—బూత్ చెప్పారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలిలో 'బ్రిటన్—ఐరోపా' అను విషయంపై నిన్న శ్రీ గోర్-బూత్ ప్రసంగిస్తూ, ఐరోపా వ్యాపార మండలిలో బ్రిటన్ ప్రవేశించాలనే ఆలోచనకు గల కారణాలను వివరించారు. సభ్యత్వంకోసం బ్రిటన్ దరఖాస్తు పెట్టి ఉన్నదని, కాని ఈ వ్యవహారం అంతా బ్రిటన్ కామన్‌వెల్తు ఐరోపా స్వేచ్ఛా వ్యాపార సంఘ దేశాల శ్రేయస్సుకు రక్షణ యిచ్చే షరతలపై ఆధారపడి ఉంటని పేర్కొన్నారు.

అలాంటి రక్షణలపై సంప్రదింపులు లేకుండా బ్రిటన్ సమష్టి వ్యాపార మండలంలో ప్రవేశించే ఏడల—అది ఊహాతీతమైన విషయం—కామన్‌వెల్తు దేశాలపై హెచ్చు సుంకాలు విధించవలసి వస్తుందని, ఇందుకు కామన్‌వెల్తు మిత్రులు బ్రిటిష్ ప్రజలు గట్టి ఆక్షేపణ తెలియచేస్తారని శ్రీ గోర్ బూత్ వివరించారు.

బ్రిటన్ సమష్టి మండలంలో చేరినమీదట కామన్‌వెల్తు దేశాలకు తగినంత రక్షణ యిచ్చే విషయాలలో కూడా ఆకస్మిక మార్పులు ఉండవని తెలియచేశారు.

తమిళ విజ్ఞాన సర్వస్వం

ఎనిమిదవ భాగం

మద్రాసు, సెప్టెంబరు 17—మద్రాసు రాష్ట్ర తమిళ అకాడమీ వారు తయారుచేసిన తమిళ విజ్ఞాన సర్వస్వం ఎనిమిదవ భాగాన్ని నిన్న మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధి విడుదలచేస్తూ తమిళ అకాడమీ కృషిని ప్రశంసించారు. తమిళంలోని ఉత్కృష్ట రచనలను ఇతర భారతీయ భాషలలోకి కూడా అనువదించి, తమిళ భాషా ప్రామాణ్యాన్ని ఇతరులు కూడా మెచ్చుకునేట్లు చేయాలని తమిళులను కోరారు.

మలయా సింగపూర్ ఏకీకరణ చర్యలు

1963 జూన్ లోపుగా పూర్తిచేయడానికి నిశ్చయం

కౌలాలంపూర్, సెప్టెంబరు 16—

మలయా, సింగపూర్‌లను 1963 జూన్ లోపుగా ఏకంచేసే విషయమై తగు పథకాన్ని రూపొందించే నిమిత్తం ఒక సంయుక్త కార్య నిర్వాహణ బృందాన్ని ఏర్పాటు చేయాలని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్, సింగపూర్ ప్రధాని శ్రీ లీ కువాన్ యూ నేడొక అంగీకారానికి వచ్చారు.

ఈ ఉభయదేశాల ప్రధానులూ మూడు రోజులపాటు సమావేశమై సంప్రదింపులు జరిపిన పిమ్మట వెలువరించిన ఈ ప్రకటనను సింగపూర్‌లోనూ, కౌలాలంపూర్‌లోనూ ఒకే సారి నిన్న రాత్రి జారీ చేశారు.

ఈ విలీకరణ వల్ల ఉద్భవించే ముఖ్యమైన ఆర్థిక, రాజ్యాంగ సమస్యలను గురించి కూడా చర్చించి, ఈ ప్రధానులిరువురూ ఒక విస్తృతమైన ఒడంబడికను కూడా కుదుర్చుకున్నారని ఆ సంయుక్త ప్రకటన వెల్లడించింది.

మలయా సమాఖ్యలో సింగపూర్‌ను ఒక రాష్ట్రంగా విలీనం చేసిన పిమ్మట; ఈ రెండు భూభాగాలలోని ప్రజల న్యాయసమ్మతమైన ప్రాంతీయ, ప్రత్యేక సదుపాయాలకన్నిటికీ రక్షణ కల్పించగల అవకాశాలున్నాయని తప్పకుండా అట్టి రక్షణను కల్పిస్తారనీ, ఈ రక్షణలు ఇరుదేశాల ప్రధానులకు సంతృప్తి కలిగించేవిగా ఉన్నాయని తెలియజేశారు.

అంతే కాకుండా ఈ విలీకరణ విషయమై సంయుక్త కార్యనిర్వాహణ బృందం చేసే సిఫార్సులను పరిశీలించి వాటిపై ఒక నిర్ణయానికి వస్తూ ఉండే నిమిత్తం అప్పుడప్పుడు ఈ రెండు దేశాల ప్రధానులూ సమావేశమవుతూ ఉండాలని కూడా ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

'ముటా' వివాహాలలో సంతానం హక్కులు

భంగంకావని అలహాబాద్ హైకోర్టు తీర్పు

అలహాబాద్, సెప్టెంబరు 17—తాత్కాలికంగా కొంతకాలం భార్యాభర్తలుగా జీవిస్తూ సంసారం సాగించే "ముటా" వివాహాలుకూడా 'షియా' ధర్మశాస్త్రం ప్రకారం, సంతానం ధర్మబద్ధమైనట్లు హక్కుని అంగీకరించి ఉన్నదనీ, అందుచేత 'షియా' మతం ప్రకారం జరిగిన "ముటా" వివాహం ఇతర శాశ్వత వివాహాలవలె ఆ రీతిగా ధర్మబద్ధమైనదేననీ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ధావన్ నిన్న ఒక కేసులో తీర్పు ఇచ్చారు.

చట్టాలు, ధర్మాలు ఏర్పరచటంలో ఉద్దేశం సంఘంలోని ప్రతివారినీ సాధ్యమైనంతవరకూ ధర్మబద్ధంకాని సంతానమన్న అపవాదు పాల్పడకుండా రక్షించడమేననీ, ఏ సంఘ ధర్మాల క్రిందనైనా తాత్కాలికంగా దంపతులుగాచేసిన కాపురంవల్ల కలిగిన సంతానానికి, ఆ సంఘ ధర్మాల ననుసరించే హక్కు కాపాడేందుకు, వివాహం చెల్లుతుందనీ అంగీకరించవలసిన బాధ్యత చట్టానికి ఉన్నదనీ శ్రీ ధావన్ అన్నారు.

ఒక మహోన్నత ఒక నీచజాతి స్త్రీతో సంబంధం ఏర్పరచుకున్నందున సంతానానికి హక్కు చెల్లదనే వాదాన్ని త్రోసివేస్తూ ఇలా అన్నారు: "ముస్లిం ధర్మానుసారంగా 'నీచ జాతి' అనేది లేదు. అంతేకాక భార్యాభర్తల సాంఘిక స్థితిని నిర్ణయించే నిబంధన ఏదీ కూడా "ముటా" వివాహ పద్ధతిలో లేదు. ముస్లిం చరిత్రను పరిశీలించుకుంటే, నీచ జాతి స్త్రీలను, బానిసలను కూడా, ముస్లిం మతంలో చేర్చుకొని వారిని మహారాణులను చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి'' అని న్యాయమూర్తి శ్రీ ధావన్ తీర్పు చెప్పారు.

మహోన్నతగులాం ముస్తఫా కుమారుడు తనను ప్రకటించి ఆస్తిభాగం ఇప్పించవలసిందంటూ బియాకత్‌హుస్సేన్ తెచ్చిన వాజ్యంలో న్యాయమూర్తి యీ తీర్పు ఇచ్చారు.

రాష్ట్రంలో ఈ ఏడు అధికపంట సూచనలు

అనంతపురం చిత్తూరు జిల్లాలలో క్షామం

హైదరాబాదు, సెప్టెంబరు 17— ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రం మొత్తంపైన ముంగారి పంట కొంత సంతృప్తికరంగా ఉన్నదని వ్యవసాయ మంత్రి శ్రీ పాకల రామచంద్రారెడ్డి అన్నారు.

ఒక్క అనంతపురం జిల్లా, చిత్తూరు జిల్లాలోని రెండు తాలూకాలు తప్ప మిగతా ప్రాంతం అంతా కూడా పంటలు పుష్కలంగానే ఉన్నవనీ, వరంగల్లు జిల్లాలో జొన్నల ధరలు 40 శాతం పడిపోయినవనీ మంత్రి అన్నారు.

ఇటీవల రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ అనంతపురం జిల్లాలో పర్యటించారనీ, సివిల్ సప్లైస్ డైరెక్టరును కూడా పర్యటించమని కోరామనీ, ఈ నివేదికలు అందినతోడనే ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో హెచ్చుగా చౌక దుకాణాలు పనిచేస్తున్నవనీ, అవసరమైతే మరికొన్ని చౌక దుకాణాలను ఏర్పాటు చేయటంలేరవచ్చుననీ, జొన్నల నిల్వడిలలో మంజూరుచేసిన ధనంలో హెచ్చు మొత్తాన్ని అనంతపురం జిల్లాకు కేటాయిస్తామనీ మంత్రి అన్నారు.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ అష్టమి
1961 సెప్టెంబరు 18. సోమవారం
శుద్ధ అష్టమి: ఉ. 8—49 గం. వరకు
మూల రా. 7—25 గం. వరకు
వర్జ్యం: 32—18 మరియు 57—29
ఘడియలకు పైగా

పాక్ నేపాల్ వాణిజ్య సాంస్కృతిక సంబంధాలు

మహేంద్ర పర్యటన ఫలితంగా

కరాచి, సెప్టెంబరు 16—

నేపాల్ రాజు శ్రీ మహేంద్ర సతీయుతుడై ఆరు రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటించిన ఫలితంగా త్వరలోనే నేపాల్ పాకిస్తాన్‌లకు వాణిజ్య,సాంస్కృతిక సంబంధాలు నెలకొనే అవకాశాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.

నేపాల్ పాకిస్తాన్‌లకు ఇంతకు మునుపు వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు పూర్తిగా లేవనే చెప్పవచ్చు. ఈ రెండు దేశాలకూ మధ్యన 12 మైళ్ళ భారత భూ భాగం ఉంది.

ఈ రెండు దేశాలకూ వాణిజ్య సంబంధాలు ఏర్పడితే పాకిస్తాన్ నేపాల్‌కు జనపనార, కాగితం, ఇంజనీరింగ్ పరికరాలను ఎగుమతి చేస్తుందనీ, ప్రతిగా నేపాల్‌నుండి కొన్ని రకాల కలప సామగ్రిని ఎగుమతి చేసుకొంటుందనీ అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

సాంస్కృతిక సంబంధాల విషయంలో పాకిస్తాన్ నేపాల్‌కు సులభంగా రెండు భాషల చలన చిత్రాలను ఎగుమతి చేయవచ్చుననీ, నేపాల్‌లో చలనచిత్ర పరిశ్రమ మృగ్యం గనుక, పాకిస్తాన్ చలనచిత్ర నిర్మాతలు నేపాల్ కళాకారులను ఉపయోగించుకొని ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన చిత్రాలను నిర్మించవచ్చుననీ కరాచీలోని విదేశాంగశాఖ కార్యాలయోద్యోగులు సూచించారు.

నేపాల్ రాజు వ్యక్తీకరించిన అభిప్రాయం దృష్ట్యా కొందరు నేపాల్ విద్యార్థులు కూడా పాకిస్తాన్ విద్యాలయాలలో సాంకేతిక శిక్షణ పొందే అవకాశాలుంటాయని తెలుస్తోంది. ఈ వివరాలన్నీ శ్రీ మహేంద్ర చైనాలో పర్యటించి వచ్చిన అనంతరం నిర్ణయించుకొంటారు.

నేపాల్—పాకిస్తాన్‌లమధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు వృద్ధిపొందిన అనంతరం కరాచీలో ఒక నేపాల్ రాజకీయేతర సంబంధాల కార్యాలయాన్ని నెలకొల్పడం జరుగుతుందని నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ తులసీగిరి చెప్పినట్లు తెలుస్తోంది.

రాజకీయాలను గురించి పాకిస్తాన్—నేపాల్ నాయకులు జరిపిన సంప్రదింపులను చాలా రహస్యంగా ఉంచారు. కాశ్మీర్ సమస్య వీరి సంప్రదింపులలో ప్రసక్తికి వచ్చినదీ లేనిదీ వెల్లడి కాలేదు. అయినా ఈ విషయంలో శ్రీ మహేంద్ర తటస్థ వైఖరిని అవలంబించి, ఎటూ మొగ్గకుండా ఉండి ఉంటారని ఇక్కడి వారు భావిస్తున్నారు.

అయితే భారత తదితర దేశాలలో ఉన్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్నుండి తాము దూరం వెళ్ళామని నేపాల్ పాకిస్తాన్‌ల నాయకులు ఇద్దరూ గుర్తించారు. అందువల్లనే వీరు తమ సంయుక్త ప్రకటనలో "ఏ దేశానికైనా తన సాంప్రదాయాలకు అనుగుణమైన ప్రభుత్వాన్ని స్థాపించుకొనే హక్కు ఉండాలని" తాము దృఢంగా విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు.

తమ ఉభయ దేశాల ప్రజల జీవనస్థాయిని అభివృద్ధి పొందించే నిమిత్తం పరస్పరం సహాయ సహకారాలతో అన్ని అవకాశాలనూ సద్వినియోగం చేసుకో దలచుకొన్నట్లు కూడా వీరు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రపంచంలో శాంతిని స్థాపించడమే అత్యవసర కర్తవ్యమని ఇద్దరూ అంగీకరించారు.

నేపాల్‌కు రావలసినదిగా శ్రీ మహేంద్ర సమర్పించిన ఆహ్వానాన్ని ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ సంతోషంతో స్వీకరించారు.

ఖాట్మాండూకు మహేంద్ర రాక

పాకిస్తాన్‌లో తన ఆరు రోజుల పర్యటనను ముగించుకొని నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర నేడు ఖాట్మాండూకు వచ్చారు.

గత మంగళవారంనాడు నేపాల్ ప్రధాని అతిథి గృహాన్ని ధ్వంసం చేయడానికై జరిగిన ప్రయత్నాన్ని గురించి ప్రసంగిస్తూ, త్వరలో అంతా సర్దుబాటవుతుందని అన్నారు. నేరస్థులెవరూ శిక్ష ననుభవించకుండా తప్పించుకోలేరని కూడా ప్రకటించారు.

గత మంగళవారంనాటి సంఘటనకు నిషిద్ధ రాజకీయ పక్షాలే కారణమనే ఆరోపణ ఉంది. ఆ సంఘటన విషయమై మరికొందరిని అరెస్టు చేయడం జరిగింది.

అమెరికాచే విదేశాలకు 420కోట్ల డాలర్లసహాయం

సెనేట్ సభ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబరు 16—విదేశాల సహాయం పద్దుల క్రింద 4,196,00000 డాలర్లను అమెరికా ప్రభుత్వం ఖర్చుచేయడానికి మంజూరుచేస్తూ అమెరికన్ సెనేట్ నిన్న తీర్మానించింది.

దిగువ సభ కోసివేసిన 5960 లక్షల డాలర్ల ఖర్చులో తిరిగి సెనేట్ సభ 5330 లక్షల డాలర్లను భర్తీచేసి ఖర్చు మంజూరు చేసింది.

ఇక ఉభయ సభల సమావేశంలో ఏదో మధ్యే మార్గంగా ఈ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది.

ఇరాక్ ప్రభుత్వ 'విజయ' ప్రకటన

సామ్రాజ్యవాదుల కుట్ర నణచినందుకు అభినందనలు

బాగ్దాద్, సెప్టెంబరు 16—ఇరాక్ దేశ భద్రతకు విద్రోహకరంగా సామ్రాజ్యవాదుల కుట్రతో జరిగిన ఉద్యమాన్ని ఇరాక్ ఉత్తర ప్రాంతంలో విజయవంతంగా అణచివేసినట్లు బాగ్దాద్ రేడియో గత రాత్రి ప్రకటించింది.

ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాసింను అభినందిస్తూ తమ ప్రభుభక్తి పరాయణతను వెల్లడిస్తూ అనేకులు అభినందనలు పంపినట్లు కూడా బాగ్దాద్ రేడియో తెల్పింది.

ఇరాక్‌లోని అరబ్బులు, కుర్ద్, టర్కోమాన్, తదితర జాతులవారూ ఈ అభినందనలు పంపించారట. తంతి ద్వారా పంపిన ఈ అభినందనలో వీరు విద్రోహులైన సర్వులనూ తీవ్రంగా నిరసించారు.

ఇరాక్‌లో చివరిసారి అల్లరులు గత ఏప్రిల్ మాసంలో జరిగాయి. పెట్రోలు ధరలు పెరిగినందుకు నిరసనగా టాక్సీ డ్రైవర్లు సమ్మె చేశారు. అప్పుడు సైనికులు ఆ సమ్మెను అణచివేస్తూ తుపాకులు కాల్పగా 19 మంది విద్యార్థులు చనిపోయారు. 40 మందికి గాయాలు తగిలాయి.

ఇతర వార్తల ప్రకారం కాయగూరలు, పళ్లు మొదలైనవాటిపై ప్రభుత్వం కొత్త పన్నులు విధించినప్పుడు, ఇరాక్ ఉత్తర ప్రాంతంలోని మోసుల్ తదితర జిల్లాలకు కూడా సమ్మెలు అల్లరులు వ్యాపించాయి.

డీగాల్‌పై హత్యా ప్రయత్నం

ఎనమండుగురు కుట్రలో పాల్గొన్నారట

పారిస్, సెప్టెంబరు 16—సెప్టెంబరు 8 వ డీగాల్‌ను హత్యచేసేందుకు చేసిన కుట్రలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎనమండుగురికి సంబంధం ఉన్నట్లు సి. ఐ. డి. శాఖ పోలీసులు తెల్పుతున్నారు.

ఒకడు పారిస్‌లో డీగాల్ అధికార నివాసమైన ఎలిసీ భవనం వెలుపల కాపలా నిలచాడట. పత్తివట్టు నివాసానికి డీగాల్ కారు ఇక్కడి నుండి బయలుదేరగానే, తక్కిన వారికి హెచ్చరిక తెల్పడం ఇతడిపని. అయితే ఈ ఎనమండుగురు తమంతట తాముకుట్ర చేశారు తప్ప, అతివాద పలపక్షాల రహస్య సైనిక ముఠాకు వీరికి సంబంధం లేదని పోలీసులు తెలిపారు.

తమిళనాడు కిసాన్ సత్యాగ్రహం

ఇంతవరకు 1740 మంది నిర్బంధం

మద్రాసు, సెప్టెంబర్ 16—తమిళనాడు కిసాన్ సభ స్వచ్ఛంద సేవకులు నేడు కూడా మద్రాసు రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగు చేశారు. ప్రస్తుతం మద్రాసు అసెంబ్లీలోని భూస్వామ్య సంస్కరణ బిల్లు తాలూకు కొన్ని నిబంధనలకు నిరసనగా కిసాన్‌సభ స్వచ్ఛంద సేవకులు నిన్న పికెటింగు ప్రారంభించడం పాఠకులకు విదితమే.

తమిళనాడులోని మొత్తం 13 జిల్లాలలోను 10 జిల్లాలలో ఈ రెండు రోజులలో 1,740 మంది కార్యకర్తలు అరెస్టయారని తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం తెలిపింది.

మద్రాసు రాష్ట్రం ధాన్యాగారమనబడు తంజావూరు జిల్లాలో 15 చోట్ల పికెటింగు జరిగిందని, వెయ్యమందికిపైగా సత్యాగ్రహులు అరెస్టయారని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం తెలిపింది. కాని, ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా మాత్రం ఇంతవరకు తంజావూరు జిల్లాలో 280 మంది మాత్రమే అరెస్టయారని అంటున్నది.

తంజావూరుజిల్లా వన్నిలంలో మాత్రం జనం గుంపు రాళ్ళు విసరడంవల్ల ఒక పోలీసు సబిన్‌స్పెక్టర్‌కు, ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

తిరుచిరాపల్లిలో 165 మంది, కోయంబత్తూరులో 105 మంది, మదురైలో 170 మంది అరెస్టయారని ఈ వార్తలు తెలుపుతున్నాయి.

స్వచ్ఛంద సేవకులు అరెస్టు కావడానికి ముందు "భూమి గరిష్ఠ ప్రమాణం 30 నుంచి 15 యకరాలకు తగ్గించాలి", "కౌలుదార్లను బేదఖలు చేయరాదు", "దేవాలయాల, మఠాల భూములకు గూడ మినహాయింపు వుండరాదు" అనే నినాదాలు చేస్తూ, పూరేగింపుగా వెళ్ళారు.

భూమి కమతాల గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే శాసనం భూముల బినామీ బదిలీలను రద్దు చేయడంకోసం 1955 నుంచే అమలు కావాలని కిసాన్ సభ కోరుతున్నది.

డాక్టర్ విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవం

మద్రాసు, సెప్టెంబరు 17—ప్రముఖ ఇంజనీరు, రాజకీయ వేత్త అయిన డాక్టరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య 101 జన్మదినోత్సవం ఆంధ్ర వాణిజ్య మండలివారు జరిపారు. వాణిజ్యమండలి కార్యాలయంలో డాక్టర్ విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని మద్రాసు అంతరంగికశాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలం ఆవిష్కరించారు. దేశీయ పారిశ్రామికాభివృద్ధికి డాక్టర్ విశ్వేశ్వరయ్య కృషి మరువరానిదని శ్రీ భక్తవత్సలం అన్నారు. మద్రాసు శాసనమండలి అధ్యక్షుడు డాక్టర్ పి. వి. చెరియన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఒరిస్సా వరదల్లో

(1 వ పేజీ తరువాయి)

కటక్‌జిల్లా కేంద్ర సదర్ ఉపమండలంలో వరదలవల్ల 4 లక్షలు జనాభా కలిగిన 1000 గ్రామాలకు దెబ్బ తగిలింది. సువిశాల విస్తీర్ణంలో వరిపంటచేలు పూర్తిగా ధ్వంసమై పోయినవి.

కొన్ని గ్రామాలలో కలరా వ్యాధి ప్రబలినందువల్ల వైద్యశాఖ అధికారులను పంపించారు.

నదుల్లో వరదలు ఉధృతంగా ఉన్నందువల్ల 2 రోజులుగా కటక్ జిల్లాలోని వరద పీడిత ప్రాంతాలకు ఆహారవస్తువుల రవాణాకు ఆటంకం ఏర్పడింది. 2 వేలమణుగుల బియ్యం తీసుకొని బయలుదేరిన పడవలు కటక్ సమీపంలో మహానదిలో జోబ్రాఘాట్ వద్ద నిలచి ఉన్నవి.

కటక్ జిల్లా జాజపూర్ ఉపమండలంలో 850 గ్రామాలలోని 4 లక్షల ప్రజలు వరదం వల్ల నష్టపడ్డారు. 150 వేల ఎకరాలలోని వరిపంట మునిగిపోయింది.

నిన్న రాత్రి హీరాకుడ్ జలాశయంలో నీటి మట్టం 627.2 అడుగులకు పెరిగింది.

డాక్టర్ కట్జూ ఇక్కట్లు

నాగపూర్, సెప్టెంబరు 17—బాలఘాట్ జిల్లాలో వరద పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్ళిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా. కట్జూ తిరుగు ప్రయాణంలో విమానం భోపాల్‌లో దిగడానికి వీలులేకపోయినందున నాగపూర్‌లో దిగారు. భోపాల్ చేరుకోడానికి రహదారి రైలుమార్గాలు అన్నీ వరదలు వల్ల చెడిపోయినవి.

డాక్టర్ కట్జూ తిరుగు ప్రయాణంలో మహారాష్ట్రలోని గోండియా వద్ద బెర్సి విమానాశ్రయం నుండి బయలుదేరారు. విమానం భోపాల్‌లో దిగేందుకు వీలులేకపోవడంవల్ల జబల్‌పూర్‌కు మళ్లించారు. కాని అక్కడ కూడా వాతావరణం సరిగా లేనందువల్ల నాగపూర్ విమానాశ్రయం చేరుకున్నారు.

మొదటి ప్రాణ నష్టం

గత శుక్రవారం కన్హాన్ వరదలవల్ల నాగపూర్ జిల్లా జలఖేడా గ్రామం పూర్తిగా మునిగిపోయినపుడు ఒక ఇంటికప్పుపై ఎక్కికూర్చుని అనేక గంటలసేపు ప్రాణం రక్షించుకున్న వ్యక్తి చిట్ట చివరన ఆ ఇంటితోపాటు వరదల్లో కొట్టుకొనిపోయినట్లు వార్త వచ్చింది. విదర్భ ప్రాంతంలో మూడోసారి వచ్చిన ఈ వరదల్లో తొలి ప్రాణనష్టం ఇది.

మహారాష్ట్ర ప్రభుత్వ మంత్రులు ఇద్దరు నిన్న అగ్రాలోనికి వెళ్ళి చూచి వచ్చారు. అక్కడ మొత్తం 300 ఇండ్లు కొట్టుకొని పోయినట్లు చెప్పారు. ఆ గ్రామం చుట్టు ప్రక్కల ఉన్న పైరుపంటలు పండ్లతోటలు కూడా ధ్వంసమై పోయినవి.

చాందా, వార్ధా జిల్లాలలోని పల్లపు ప్రాంతాలనుండి నిన్న కూడా ప్రజలను భారీ ఎత్తున ఇతర స్థలాలకు తరలించారు. వెయిన్ గంగా, వార్ధా నదులలో వరదల వల్ల అక్కడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

బుల్దానా జిల్లాలో పూర్ణానది కూడా పొంగింది.

నిన్న సాయంకాలానికి నాగపూర్‌కు వరద ప్రమాదం పూర్తిగా తొలగిపోయింది.

భండారాజిల్లాకు వరదల మూలంగా అపారమైన నష్టం సంభవించింది. 2 వారాలలో యీ జిల్లాకు వరద దెబ్బ తగలడం ఇది మూడో సారి.

నిన్నటినుండి జబల్‌పూర్ గోండియా రాయ్‌పూర్‌లకు మధ్య రహదారి రాకపోకలు చాలవరకూ మళ్ళీ ప్రారంభమైనవి. కాని దక్షిణజిల్లాలలో రాకపోకలు ఇంకా ప్రారంభం కాలేదు. వరద బాధితుల కోసం అన్నిరకాల సహాయం ఏర్పాటు చేస్తున్నారు.

హోషంగాబాద్ ఇండోర్ పరిస్థితి

భోపాల్, సెప్టెంబరు 17—నిన్న హోషంగాబాద్‌ను ముంచివేసిన నర్మదా, తావనదుల్లో వరదలు తగ్గుముఖం పట్టినవి. వరద ప్రమాదం వల్ల నిన్న అనేకమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. బంద్రాబాన్‌గ్రామం చుట్టూ వరదనీరు క్రమ్మివేయడం వల్ల అక్కడి ప్రజలు కొండపై ఉన్న దేవాలయంలో తలదాచుకుంటున్నారు.

నిన్న ఇండోర్‌లో కుంభవృష్టివల్ల ఒక భవనం కూలి ముగ్గురు మరణించడంతో బాటు మరో 10 మందికి గాయాలు తగిలినవి. ఇండోర్ నగరంలో అన్ని రాకపోకలు నిలిచిపోయినవి. నగర మధ్యభాగంలో ప్రవహించే ఖాన్, చంద్రభాగాన్ నదులు పొంగినవి. వాననీరు ఊటికి 50 దుకాణాలలో కూడా ప్రవేశించింది.

మళ్ళీ గంగా యమునల పొంగు సూచనలు

లక్నో, సెప్టెంబరు 17—వారణాశి అలహాబాద్ గాజిపూర్ బల్లియానుండి వచ్చిన వార్తల ప్రకారం గంగా యమునా నదులు మళ్ళీ పొంగే సూచనలు ఉన్నవి. అలహాబాద్ జిల్లాలో వరదలవల్ల 450 గ్రామాలకు 500 ఎకరాల మాగాణీ భూములకు నష్టం కలిగింది.

తపతినది వరదలు

సూరత్, సెప్టెంబరు 17—తపతినది ఎగువభాగంలో వరదలవల్ల ఏటిమట్టం 206 అడుగులకు పెరిగింది. అందు మూలాన అధికార్లు ప్రజలను హెచ్చరించి తగు చర్యలు తీసుకున్నారు.

ఇరాక్ ఉత్తర పార్శ్వంలో తిరుగుబాటు

సైన్యాలకు లొంగక విస్తృత మౌతున్నదట

ఇస్తాంబుల్, సెప్టెంబరు 16—

ఇరాక్ ఉత్తర పార్శ్వంలో టర్కీ సరిహద్దు సమీపంలో కుర్దు తెగవారి సాయుధ తిరుగుబాటు క్రమంగా మోసుల్ ప్రాంతానికికూడా ప్రాకిపోతున్నదనీ, ఇరాక్ సైన్యం వైమానిక దళం సహాయంతో దీన్ని అరికట్టడానికై ప్రయత్నిస్తున్నప్పటికీ ఇది ఆగడంలేదనీ తెలుస్తోంది.

ఈ తిరుగుబాటుకు ముల్లాముస్తాఫా ఎల్ బారజాని నాయకత్వం వహిస్తున్నాడనీ, ఈ తిరుగుబాటు దారులు కొన్ని కీలక కేంద్రాలను స్వాధీనం చేసుకొని, ప్రస్తుతం మోసులుకు ఈశాన్యదిశను 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమాదియా పట్టణాన్ని ముట్టడించారనీ అభిజ్ఞ వర్గాలవారు తెలిపారు.

అంతే కాకుండా ఈ తిరుగుబాటు దారులు మోసుల్ నుండి టర్కీ సరిహద్దుకు, టర్కీ తూర్పు ప్రాంతంలోని వాన్ జలాశయానికి వెళ్లేరస్తాలో ఉన్న దోహుక్ పట్టణాన్ని కూడా చుట్టుముట్టారని తెలుస్తోంది.

ఇరాక్, టర్కీ, అరబ్ రిపబ్లిక్‌లోని సిరియా ప్రాంతాల సరిహద్దుల కూటమి ప్రాంతమైన టిగ్రిస్ వద్దనున్న ఫాయిష్ కాబూర్ అనే ఇరాక్ సరిహద్దు రక్షణ స్థావరాన్ని ఈ తిరుగుబాటుదారులు వశం చేసుకున్నారనీ, అక్కడుండిన ఇరాక్ సైనిక దళాన్ని నిరాయుధం చేశారనీ తెలుస్తోంది.

ఈ హద్దు తిరుగుబాటుదారుల వద్ద మరతుపాకులు, ఆటోమాటిక్ రైఫిళ్లు మొదలైన అత్యాధునిక మారణాయుధాలున్నాయనీ, వీరు తమదాడులకు సరిహద్దులలోని కఠినశిలామయ పర్వత ప్రాంతాలను సురక్షిత ప్రాంతాలుగా ఉపయోగించుకొంటున్నారనీ తెలుస్తోంది.

టర్కీ ఉరిశిక్షలు

పార్లమెంట్ల ప్రతినిధుల విభ్రమం

బ్రస్సెల్సు, సెప్టెంబరు 16—అంతర్జాతీయ పార్లమెంట్ల సంఘం 50 వ సమావేశానికి ఇక్కడ కలిసిన ఆరుదేశాల ప్రతినిధులు నిన్న టర్కీలో మాజీ ప్రధాని, అధ్యక్షుడు తదితర అధికారులు విధించిన మరణశిక్షకు విభ్రమాశ్చర్యచకితులై, దయదలచివారికి మరణ శిక్షలు తప్పించవలసినదని టర్కీ అధ్యక్షుడు జనరల్ గర్సెల్‌కు అత్యవసరంగా విజ్ఞప్తి పంపారు.

భారతీయ, బ్రిటిష్, అమెరికన్, ఆస్ట్రేలియన్, ఫ్రెంచి, కెనెడియన్ ప్రతినిధులు చాలమంది సమష్టిగానూ విడివిడిగానూ కూడా "ఈ శిక్షలు మమ్ము విభ్రాంతులను చేశాయి. ప్రపంచ పార్లమెంటుల సభ్యులంగా తమరు దయచూపవలసిందని కోరుతున్నాము" అని విన్నపాలు పంపారు.

ఢిల్లీకి మెకిన్లె వచ్చే అవకాశం

సాన్ అంటోనియో (టెక్సాస్) సెప్టెంబర్ 15—అమెరికా డేవిస్‌కప్ జట్టులో భారత జట్టుతో ఢిల్లీలో పోటీలు ఆడటానికి జట్టు నాయకుడు తన్ను కోరాడనీ అందుకు తాను ఒప్పుకున్నాననీ చక్ మెకిన్లే నిన్న యిక్కడ చెప్పారు.

ఒకవేళ ఢిల్లీ పోటీలలో అమెరికా నెగ్గితే ఇటలీతో తరువాత జరిగే పోటీలందు ఆడటానికి సహా ఆయనను రమ్మన్నారనీ, తను కాలేజి విద్యార్థి అవడంచేత అంతకాలానికి తనకు సెలవు లభ్యమౌతుందో లేదో చెప్పలేనని ఆయన చెప్పారు.



ప్రతి పైరుకు
ఏ చీడ పురుగులకైనా
హింద్ కాపర్‌లాట్
యూనివర్సల్ స్ప్రేయర్

హింద్ కాపర్‌లాట్ ఒరిజినల్ జర్మన్ స్టాండర్డ్సుకు ఇప్పుడు ఇండియాలో తయారు చేయబడుతున్నది. ధరలోను, పనిచేయడం లోను సాటిలేనిది.

హింద్ కాపర్‌లాట్ పొడుగాటి చెట్లకు, పొదలకు, పైర్లకు పనికివచ్చును. అన్ని చీడ పురుగులనుండి కాపాడటానికి ఇది ఆదర్శమైనది.

హింద్ కాపర్‌లాట్ 214 lbs. ప్రెజరులో పనిచేస్తుంది. అందువల్ల చీడపురుగుల మందుకయ్యే ఖర్చుకంటె చాలతక్కువ.

ప్రత్యేక లక్షణాలు
* అందరి తాహతుకు అందుబాటులో వున్నది.
* మెకానిజం తేలికైనది — మరమ్మతులకు ఎక్కువఖర్చుకాదు.
* శుభ్రం చేయడానికి విప్ప వచ్చును. ఏండ్ల కొలది కొత్తదిగా వుంటుంది.
* తేలిక, ఎంతదూరం పైరుకైనా వాడవచ్చును.

Phone: 71746 72126
Grams: NUINDCORP

ఇండియాలో అభ్యుదయ మాన్యుఫేక్చరర్లు: న్యూ ఇండియా కార్పొరేషన్ 7/1, మిషన్ రోడ్, బెంగుళూరు—2.

సేల్సు ఆఫీసులు: బొంబాయి అండ్ మద్రాసు

Adverts NI. 245



50 ఏళ్లకు పైగా పేరుగాంచిన గ్రిమాల్ట్స్ కాఫ్ సిరప్ అవసరము ప్రతి కుటుంబమునకు ఉంది. హాయివుచేకూర్చే 6 కొన్నుల సీసాలో లభిస్తున్న గ్రిమాల్ట్స్ కాఫ్ సిరప్‌ను నేడే కొని సంవత్సరము పొడుగునా దగ్గును పోగొట్టుకోండి. పిల్లలు దీని రుచి ఎంతో ఇష్టపడతారు.



గ్రిమాల్ట్స్ సిరప్

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ జీవితములో ఏమి జరుగబోతున్నదో, నీ సరియైన భవిష్యము తెలుసుకొనుటకు ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ పరిపూర్ణ చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City.



ఉత్తమ జీవనానికి
ఉత్తమమైన కార్పెట్లు

బిర్లా నార కార్పెట్లు

ELEPHANT BRAND

JUTWEAVER. JUTEMAT.

PROMOTERS 42, మద్రాసు. ఫోన్: 5739



తెల్లని దంతములు
ఆరోగ్యమైన చిగుళ్లు
నోటి సువాసన

Remy
TOOTH PASTE
(WITH AZULENE)

రెమీ టూత్ పేస్టు

"రెమీ టూత్ పేస్టు" కూడలభించును.

రెమీ ప్రొడక్టు-ఇండియాలో తయారుచేయబడినవి.

రెమీ నాటక విరుందు - ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ - 41.72 మీటర్లమీద సా. 6-30 గం. నుంచి 6-45 గం. వరకు వినండి.

ఎల్. జి.
మిశ్ర
ఇంగువ

ప్రతి చోట
నాణ్యతకు ఉత్తమమైనదిగా
పరిగణింపబడినది
దేశీయ ఉత్పత్తి
దేశవ్యాప్తంగా పేరొందినది.

లాల్‌జీ గోధూ అండ్ కంపెనీ
హెడ్డాఫీసు: బొంబాయి
సావుకారుపేట, మద్రాసు-1
బ్రాంచి: కుంభకోణం

ఇంక్ అనకండి...

క్వింక్‌ను అని అడగండి!

క్వింక్ ఒక్కటే సాల్వ్-X ను గలిగియున్న సిరా. పెన్ నైనా శుభ్రపరచి, కాపాడును.

చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్
గిండి, మద్రాసు 32

సుప్రసిద్ధ పార్కర్ '61' పెన్ ను తయారుచేసేవారే ఈ పార్కర్ పెన్ కంపెనీ ఉత్పత్తి.

బెణికిందా?
రవ్వంత అమృతాంజనము రాయండి
నిమిషంలో నొప్పి తగ్గుతుంది



అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4, బొంబాయి-1,
కలకత్తా-1, ఢిల్లీ-1

JWT AM-1428

శిరోజాలంకరణలో
సొగసు
ఉంది
స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్





ఉచితం — స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, పోస్టు బాక్సు 382 బొంబాయి-1

ప్రణాళికల తయారీలో వాస్తవికదృష్టి

చిత్తూరు రోటరీ క్లబ్ సమావేశంలో వివరణ

చిత్తూరు, సెప్టెంబరు 16—"మన ప్రణాళికల లక్ష్యాలు మంచివే. వాటివల్ల గణనీయమైన అభివృద్ధినే సాధిస్తున్నాము. కానీ వాస్తవికతను మరింత జాగరూకతతో మనసులో పెట్టుకొని ఈ ప్రణాళికలను రూపొందించడం అవసరం" అని "దినమణి" తమిళ దినపత్రిక సహాయ సంపాదకుడు శ్రీ ఎ. జి. వెంకటాచారి పట్టణ రోటరీ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

మహిళా క్లబ్‌లో జరిగిన ఈ సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటాచారి ఇంకా మాట్లాడుతూ ప్రజల అవసరాలను సరిగా అర్థం చేసుకొని వాటిని పరిష్కరించటానికి అనువుగా ప్రణాళికలను తయారుచేయాలని అన్నారు. ముఖ్యంగా ఆకాశాన్నంటే ధరలు క్రమబద్ధంకాని వేతనాలు, నిరుద్యోగం నిత్య జీవితావసరాలయిన తిండి, గుడ్డ, నివాసం మొదలయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి డా: టి. ఎస్. వెంకటేశన్ వందన సమర్పణ చేశారు.

పుత్తూరులో కుట్టుపనిశిక్షణ కేంద్రం

నగరి, సెప్టెంబర్ 16—పుత్తూరులో స్త్రీల కుట్టుపని శిక్షణ కేంద్రానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ బి. కె. రావు ప్రారంభోత్సవం జరుపుతూ స్త్రీ జనాభ్యుదయ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించి, స్త్రీలు కుట్టుపని నేర్చుకొని తమ కుటుంబానికి కావలసిన దుస్తులు కుట్టుకోవడమే గాక, కుటుంబ ఆదాయాన్ని కూడా పెంచుకోగలుగుతారు అన్నారు.

సభకు డాక్టర్ కె. ఎస్. రత్నం అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. భక్తవత్సలు నాయుడు (పుత్తూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు), శ్రీ ఎం. వనజాక్షి (బ్లాకు అభివృద్ధి అధికారి), శ్రీ కృష్ణస్వామి రావు, డాక్టర్ రామారావు, శ్రీ వెంకట కృష్ణయ్య, శ్రీ జి. విజయ, శ్రీ శ్రీరాములు ఉపన్యసించారు. (మ. వి.)



గత మంగళవారం చంద్రగిరి పంచాయతీ సమితి కార్యాలయానికి ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శంకుస్థాపన చేసినప్పుడు

దూరదృష్టిగల ప్రణాళికా పిత

విశ్వేశ్వరయ్యకు బొంబాయి శుభాకాంక్షలు

బొంబాయి, సెప్టెంబర్ 15—"భారతదేశ ప్రణాళికా పిత" "భారతరత్న" శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను 101 వ జన్మదినోత్సవం సందర్భంగా మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్, బొంబాయి నగర ప్రముఖులు, పారిశ్రామికులు ప్రస్తుతించారు.

ఈ అభినందనోత్సవం అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థసభ్యాన జరిగింది. ఈ సంస్థను 20 సంవత్సరాల క్రితం శ్రీ విశ్వేశ్వరయ్య స్థాపించాడు.

ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. వి. పురాణిక్ ప్రసంగిస్తూ, తన సంస్థ శ్రీ విశ్వేశ్వరయ్యగారి గౌరవార్థం ఒక పారిశ్రామిక వస్తు ప్రదర్శనాలయాన్ని పారిశ్రామిక పరిశోధన సంస్థను నెలకొల్పడానికి నిర్ణయించిందని అన్నాడు.

బొంబాయి షెరిఫ్ లెఫ్టినెంట్ కర్నల్ జె. డి. కోఠావాలా ప్రసంగిస్తూ, దేశంలో పరిశ్రమాభివృద్ధికి ఆయన నిరంతర కృషి చేయడంవల్లనే కాలాతీత వ్యక్తిగా ఆయన తనను నిరూపించుకొన్నాడంటూ, ఆయనకు సుదీర్ఘాయురారోగ్యాలను కోరాడు.

యు. పి. మాజీ గవర్నర్ శ్రీ హెచ్. పి. మోడీ ప్రసంగిస్తూ, తన శుభాకాంక్షలు ఆ శతవర్షవృద్ధు, శతాధికవర్షవృద్ధుకు అందజేస్తున్నట్టే వన్నాడు.

తర్వాత గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ శ్రీ విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని పూలమాలతో అలంకరిస్తూ, దేశంలో ఇటీవల కలిగిన వరదల నష్టం ప్రస్తావించి, విశ్వేశ్వరయ్యగారు కావేరిని కొన్ని దశాబ్దాలకిందే అదుపులో పెట్టడంవల్ల అంత నష్టం కలిగించలేదని, ఇది ఆయన దూరదృష్టికి తార్కాణమని అన్నారు.

ఆయన పూనాలో విద్యాభ్యాసంచేసి, ఇంజనీరుగా జీవితం ప్రారంభించడం మహారాష్ట్రానికి గర్వకారణ మన్నారు.

ఈ సంస్థ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. హాజీ ప్రసంగిస్తూ, ఆయన గుణగణాలు ప్రశంసించాడు.

శ్రీ ఫజల్‌భాయి వందనసమర్పణ చేశారు.

భారత నేపాల్‌లకు పాక్ రాయబారి

కరాచీ, సెప్టెంబర్ 15—భారతదేశంలో పాక్ హైకమీషనర్‌గా నియమితుడైన శ్రీ ఆగా హిలాల్ నేపాల్‌లోను పాకిస్తాన్ రాయబారిగా నియమితుడయ్యాడు.

భారతదేశానికి నేపాల్ రాయబారిగా వచ్చిన శ్రీ నరప్రతాప్ థాపా పాకిస్తాన్‌కు కూడా రాయబారిగా వ్యవహరిస్తాడు. ఆయన శ్రీ మహేంద్ర పాకిస్తాన్‌కు వెళ్ళకముందే తన అధికార పత్రాలు అయూబ్‌ఖాన్‌కు అందజేశాడు.

రాష్ట్రంలో ఉక్కు రేకుల కర్మాగారం స్థాపన

కొత్తగూడెంకన్నా విశాఖపట్నం లాభదాయకమని నిపుణుల సూచన

('ఆంధ్రప్రభ' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 17—ఆంధ్ర ప్రదేశంలో స్థాపించ తలపెట్టిన ఉక్కు రేకుల కర్మాగారాన్ని కొత్తగూడెం కన్నా విశాఖపట్టణంలో చాల లాభదాయకమైన అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత ఆర్థిక పరిశీలన మండలి సాంకేతిక నిపుణులు సూచించినట్లు తెలుస్తున్నది.

ఇనుము, ఉక్కు తుక్కుపొడి, ఇతర ముడి పదార్థాలు చౌకగా రవాణా జరిపేందుకు విశాఖపట్నంలోనే హెచ్చు అనుకూల పరిస్థితులు ఉన్నవనీ, ఇక్కడ 20 వేలటన్నుల ఉత్పత్తి శక్తిగల ఒక ఉక్కురేకుల కర్మాగారాన్ని స్థాపించడం లాభదాయకమనీ నిపుణులు సూచించారు.

ఈ కర్మాగారానికి అవసరమైన ఇనుప ఖనిజం, బొగ్గు కూడా వాణ్యం, పరిమాణంలో రాష్ట్రం ఇతర ప్రాంతాలతో పోటీ పడలేదనీ ప్రాంతీయ అవసరాలబట్టి చూస్తే విశాఖపట్నం ప్రాంతాన్ని ఎన్నుకోవడానికి అన్నివిధాలా అనుకూల పరిస్థితులు, కారణాలు లేకపోలేదని నిపుణులు అభిప్రాయ పడ్డారు.

చిన్న కర్మాగారాలలో ఉత్పత్తి అయ్యే ఉత్తమ మిశ్రమజాతి ఉక్కుకు హెచ్చు గిరాకీ కన్పిస్తూ ఉంది.

రూ. 570 లక్షల ఖర్చుతో 10 టన్నుల ఉత్పత్తిశక్తి గల ఒక ఉక్కు కర్మాగారాన్ని కొత్తగూడెంలో స్థాపించాలని రాష్ట్రప్రభుత్వం తలపెట్టింది. పారిశ్రామిక ఉత్పత్తిలో ప్రాంతీయ తేడాల నివారణకు మన రాష్ట్రంలో ఒక ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలనీ దాని ఫలితంగా హెచ్చు ఇంజనీరింగ్ పరిశ్రమలు అభివృద్ధి చెందుతవనీ రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

పరిశ్రమలకు అవసరమైన మూలపదార్థాలుగా ఉన్న ఇనుము, ఉక్కు సరఫరా జరిగితే ఏ ప్రాంతంలోగానీ ఇంజనీరింగ్ పరిశ్రమలను అభివృద్ధి చేయవచ్చునవీ, ఉక్కు కర్మాగార స్థాపనకు మాత్రం విశాఖపట్నం ప్రాంతంలో అవసరమైన ఉత్తమ ఖనిజాలు లభ్యమవుతున్నవనీ నిపుణులు అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం జెంషడ్‌పూర్‌లో అదనపు అభివృద్ధికి ఏలాటి అస్కారం లేకపోతున్నదని కూడా ఈ సందర్భంలో నిపుణులు ఉదహరించారు. సాలీనా మన రాష్ట్రానికి 1 లక్ష టన్నుల ఉక్కు రేకులు అవసరమని నిపుణుల అంచనా. భవిష్యత్తు కర్మాగారాల స్థాపన దృష్ట్యా చూస్తే, ఉక్కురేకుల కన్నా ఉన్నతమైన ఉక్కుకు హెచ్చు గిరాకీ కన్పిస్తూ ఉంది. మన రాష్ట్రంలో ప్రస్తుతం 3851.45 లక్షల టన్నుల ఇనుప ఖనిజం లభ్యం కానున్నా, ఇందులో ఉత్తమమైన ఖనిజం అవసరమైనంత దొరకడం లేదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మన రాష్ట్రంలో 50 శాతంపైగా ఇనుపధాతువులుగల ఖనిజాలు 30 లక్షల టన్నులకు పైగా లభ్యం అయ్యే సూచన లేదని నిపుణుల భావం.

కావున పై అన్ని కారణాల దృష్ట్యా కొత్తగూడెం కన్నా, విశాఖపట్నం ప్రాంతంలో చాలా అనుకూలమైన లాభదాయక పరిస్థితులు ఉన్నట్లు నిపుణులు నిర్ణయించారు.

రాజకీయ బాధితులకు ఉద్యోగ వసతుల సవరింపు

హైదరాబాదు, సెప్టెంబరు 15—సమాజ విస్తరణ శాఖకు చెందిన కొన్ని ఉద్యోగాల విషయంలో రాజకీయ బాధితులకు కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పిస్తూ 1959 జూన్‌లో జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేశారు.

ఒక ప్రత్యేక ఉద్యోగానికి తగినవారుగా రుజువైనప్పుడు రాజకీయ బాధితులకు మాత్రం 45 సంవత్సరాలవరకూ వయస్సు గరుపు నిబంధన విద్యా యోగ్యతల నిబంధనలను సడలించాలని ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొని ఉన్నది.

చిత్తూరు పాల సరఫరా పథకం

ఏర్పరచటానికి ప్రభుత్వం నిశ్చయించినదట

తిరుపతి, సెప్టెంబరు 15—చిత్తూరు పాల సరఫరా పథకం అమలులో పెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు తెలుస్తోంది. ఈ పథకానికి రు. 6,50,000 లు ఖర్చు కాగలదని తెలుస్తోంది. పథకం పూర్తి అయినప్పటినుండి రోజుకు చిత్తూరులో 250 మణుగుల పాలు సరఫరా చేయకల్గుతారట. పశువుల కొట్టాలకు తగిన స్థల సేకరణ జరిగింది.

శ్రీ యస్. కె. శివ సుబ్రహ్మణ్యం, (ఇంజనీరింగ్ సలహాదారుడు) శ్రీ ప్రసాదరావు (అసిస్టెంటు ఇంజనీరు) శ్రీ జయరాం, (డైరీ డెవెలప్‌మెంట్ ఆఫీసర్) లు ఇటీవలనే స్థలం, ఇత్యాదులన్నీ పరిశీలించివచ్చారు.

తిరుపతిలో పదార్థాల నిల్వకు కావలసిన చల్లని (రిఫ్రిజిరేటివ్) ప్లాంటును ఒకదానిని కూడా స్థాపించగలరని తెలుస్తోంది.

పల్లెలలో చౌకగా గృహనిర్మాణం

కేంద్రపథకం అమలుకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

తిరుపతి, సెప్టెంబరు 15—కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించిన గ్రామాలలో గృహ నిర్మాణ పథకాలను అమలు పరచేందుకు ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

కేంద్ర పథకం ప్రకారం దేశమంతటా కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకు ప్రాంతాలలో కొన్ని గ్రామాలను ప్రత్యేకంగా ఎన్నుకొని అక్కడ గృహ నిర్మాణ పథకాలను అమలు పరచాలని ఉద్దేశం.

ఆంధ్రలో అట్టి గ్రామాల ఎన్నిక పంచాయతీ సమితులు చేస్తవి. ఆ తర్వాత బ్లాక్ డెవలప్‌మెంట్ ఉద్యోగుల ద్వారా గ్రామస్థులకు ప్రభుత్వం ఋణాలిచ్చి సొంతానికి మంచి ఇళ్ళు కట్టుకోండని ప్రేరేపిస్తుందట. ఇట్టి ఇండ్లకు నమూనాలు, ప్లానులు గ్రామ సమితిశాఖ అధికారులే నిర్ణయించి పెడతారు.

చిత్తూరు బహుళార్థ సాధక పాఠశాల

చిత్తూరు, సెప్టెంబర్ 16—బహుళార్థ సాధక పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ సమావేశం ప్రధానాంధ్రోపాధ్యాయుడు శ్రీ దేవశిఖామణి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ జి. గోపాలనాయుడు స్వాగతం చెప్పి నివేదికను చదివారు. ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకుడు శ్రీ కె. ఇనాక్ "హిమాలయం"ను గురించి ఉపన్యసిస్తూ, హిమాలయ పర్వతాల చరిత్ర, వాటివల్ల భారతదేశానికి ప్రయోజనాలను వివరించారు.

జీసెస్ క్రీస్తు హిమాలయాలవరకూ వచ్చి నలీ, నలందా, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో చదువుకొన్నట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. హిమాలయ ప్రదేశంలో వనౌషధాలు లభిస్తాయని తెలిపారు.

కడపలో ఫిలిం డిస్ట్రిబ్యూటర్ల కంపెనీ

కడప, సెప్టెంబరు 13—ఇక్కడి ఇందిరా పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి విజయవాడ విజయా పిక్చర్స్ మేనేజింగ్ పార్టనర్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జనుమంచి సుబ్రహ్మణ్యశర్మ పూజ చేశారు. శ్రీయుతులు వి. ఆర్. గోపాలకృష్ణ, ఆర్. రామమూర్తి రెడ్డి, శాస్త్రి, చంద్రశేఖరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు

సమితులకు విజ్ఞప్తి

పులివెందుల, సెప్టెంబర్ 17—కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు సమావేశం శ్రీ వి. రామచంద్రారెడ్డి జెండా ఎగురవేయడంతో ప్రారంభమైనది. తర్వాత శ్రీ ఏ. భావన్‌రెడ్డి ప్రతినిధుల సభను ప్రారంభిస్తూ ఉపాధ్యాయు లందరూ ఐకమత్యంతో ఉండి ప్రభుత్వంనుంచి అనేక సదుపాయాలు పొందవలెనని సవినా కోరారు. శ్రీ వి. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ బి. వెంకటరెడ్డి, శ్రీ జి. సుబ్బప్ప, శ్రీ బి. సుబ్బప్ప, శ్రీ ఎల్. రామచంద్రరావు, శ్రీ జీలా వెంకట సుబ్బయ్య, శ్రీ వి. శేషాచార్లు ఉపన్యసించారు.

సర్వసభ్య సమావేశం జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బి. సుబ్బప్ప అధ్యక్షతన సాయంత్రం జరిగినది. పులివెందుల సమితి అధ్యక్షుడు శ్రీ డి. యస్. రెడ్డి సభను ప్రారంభిస్తూ ఉపాధ్యాయులు తమ విధ్యుక్తధర్మాన్ని సక్రమంగా నిర్వర్తిస్తే పరిపాలకులు కూడా వారి కోర్కెలు సానుభూతితో తీర్చగల రన్నారు. తర్వాత వేంపల్లె సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. నాగిరెడ్డి, పులివెందుల సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. నారాయణరెడ్డి, వేంపల్లె సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఓబిళరెడ్డి, శ్రీ ఆర్. సీతారామయ్య, శ్రీ జి. జయరామిరెడ్డి, శ్రీ లక్ష్మణరావు, శ్రీ ఏ. సుబ్బారావు, శ్రీ బి. సి. వీరప్ప, కుమారి కనకమ్మ (కృష్ణాజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు ఉపాధ్యక్షురాలు) ఉపాధ్యాయ సమస్యలపై ఉపన్యసించారు.

పులివెందుల, వేంపల్లె పంచాయతీ సమితుల అధ్యక్షులకు పులివెందుల తాలూకా ఉపాధ్యాయ పరిషత్తు ఈ క్రింది విధంగా వినతిపత్రం సమర్పించారు: నిర్బంధ విద్యావిధానం జయప్రదం కావడానికి మాశక్తివంచనలేక కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాము. అయితే సమితి సభ్యులు, మాకు చేదోడువాదోడుగా ఉండవలెనని అర్థిస్తున్నాము. పాఠశాల నిర్వహణకవసరమైన సామగ్రి బోధనోపకరణాలు, కాగితాలు వగైరా సరిగా ఇవ్వాలని కోరుతున్నాము. ఉన్నత పాఠశాలలలో సెకండరీగ్రేడు ఖాళీలను భర్తీ చేసేటప్పుడు బయటవారినికాక ప్రాథమిక పాఠశాలలనుంచి తీసుకొనడంలో సహాయపడ కోరుతున్నాము. ప్రావిడెంటుఫండు లెక్కలను జిల్లా విద్యాశాఖాధికారి జిల్లా పరిషత్తుల నుండి స్వాధీనం చేసుకొని ఉపాధ్యాయులకు ముసుపటివలె లెక్కలను చూపుతూ, ఇంకను మిగిలినవారిని ఈ పథకంలో చేర్చుకొనాలని మనవి చేస్తున్నాము. జిల్లా పరిషత్తులోను కొన్ని సమితులలోను ముఖ్యోపాధ్యాయునికి రూ. 1—50 న. పై. ప్రతి ఉపాధ్యాయునికీ 0—50 న. పై. అవసర ఖర్చులు ఇస్తున్నారు. అదే ప్రకారం సమితులలో అమలు చేయాలి.

ఉద్యోగం పోయిన ఉపాధ్యాయు లందరూ జిల్లా పరిషత్తు చివరి జాబితాలో మొదటి అవకాశం కల్పించడంలో సహాయపడ కోరుతున్నాము. 30 మంది బాలికల సంఖ్యగల ప్రతి పాఠశాలకూ ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ప్రతి పాఠశాలకు తరగతి పుస్తకాలు పాఠ్యప్రణాళికలు సరఫరా చేయాలి. వృత్తి విద్యా సర్టిఫికెట్లులోని ఉపాధ్యాయుల ఇంక్రిమెంటు ఆపక, ఇతర ఉపాధ్యాయులతోపాటు ఇంక్రిమెంట్లు ఇస్తూ, శిక్షణకు మేనేజిమెంటువారు అవకాశం కల్పించాలి. సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయులను బదిలీచేసిన ఉపాధ్యాయులు కష్టపడతారు. విద్యాభివృద్ధికి కూడా భంగం కలుగుతుంది కాన విద్యా సంవత్సరాంతంలోనే అవసర బదిలీలు చేయాలి. ఇతర సమితులలోవలె పాఠశాల పనులమీద ఇతర స్థలాలకు వెళ్లి వచ్చినప్పుడు అయిన బస్ ఖర్చులు రు. 2 లెక్కున ఇవ్వవలెనని కోరుతున్నాము. ప్రతి నెల 5 వ తేదీలోపల జీతం అందజేయాలి. రెండు సంవత్సరాలు తృప్తికరమైన పనిచేసిన ఉపాధ్యాయుల ప్రొబేషను కాలాన్ని పూర్తి చేసి, ప్రొబేషను పూర్తి అయిన ఉపాధ్యాయులకు ఖాయం చేయాలి.

హిందూపురంలో అభివృద్ధి పనులు

హిందూపురం, సెప్టెంబరు 13—పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ లక్ష్మీ నారాయణయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. జయరాం, ఇంజనీరు శ్రీ కృష్ణమూర్తి సిబ్బంది హాజరైరి.

హిందూపురం నివాసులయిన కీర్తిశేషులు శ్రీ ఎ. రాఘవరావుగారి కుమారుడు ... ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సెప్టెంబరు 14, 6, 16 తేదీలలో హిందూపురానికి వచ్చి, ... తీర్మానించారు.

ఏడెకరాల పార్కుకొరకై 15 సెంట్లు భూమిని ఉచితంగా ఇచ్చిన శ్రీ ఏ. ... వారి పేరిట ఆ పార్కుకు 'వక్కాపిళ్లలపార్కు' అని నామకరణము చేయాలని ఆ పార్కును నిర్మించుటకు ఖర్చును ఈ సంఘం భరించాలని నిశ్చయించారు. పాలపాస్టేసను పిడిని సిమెంట్ కాంక్రీటు రోడ్డుగా మార్చాలని తీర్మానించారు. ఈ తీర్మానమును శ్రీ అత్తార్ అబ్దుల్‌గఫూర్ సాబ్ ప్రతిపాదించగా శ్రీ బి. ఆర్. నాగప్ప బలపరచారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అవరణలో నీటికొళాయిని మంజూరు చేయించి ఇంజనీరు అనుమతి పొంది ఏర్పాటు చేయుటకు తీర్మానించారు.

ఉత్తరప్రదేశ్ వరదలు

అలహాబాద్, సెప్టెంబరు 16—ఇటీవల గంగా యమున వరదలవల్ల అలహాబాద్ జిల్లాలో రు. 31 లక్షలు విలువగల పైరు పంటలు నష్టమైనట్లు, 122 ఇండ్లు కొట్టుకొనిపోయినట్లు జిల్లా అధికారుల ద్వారా తెలిసింది. వరద బాధితులకు ఇంతవరకు రు. 130 వేల తక్షణ సహాయం చేశారు. మరో రు. 450 వేలు సహాయం అవసరమని జిల్లా అధికారులు రాష్ట్రప్రభుత్వాన్నికోరారు.

వారణాసి, మిర్జాపూర్‌ల వద్ద గంగా నది నీటి ...

రేడియో

(మంగళవారం, సెప్టెంబర్ 19)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో: ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే), 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఎస్. బి. దేశపాండే: ఖయాల్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, ఉట్టి కెక్కలేనమ్మ రూపకం రచన: ఎస్. రాఘవరావు, 1—00 మసీమ్ సంగీత్, 1—15 ఎస్. డి. దేశపాండే: ఖయాల్, 1—30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య నందిని సారస్వత కార్యక్రమం, ఉదయించని ఉదయాలు స్వీయకవిత ఎమ్. హెచ్. కేశవరావు, కథానిక: వి. సీతాదేవి, 6—30 నగరవాణి కార్యక్రమం, 7—00 తె. వా., 7—30 ఆటల డైరీ, 7—45 రేడియో వార్తావాహిని, 7—55 విరామ సంగీతం, 8—00 హిందీకి ప్రసిద్ధ పత్రకార్: ఇంద్ర విద్యా వాచస్పతి, ప్రసంగము (హిందీ), 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—25 ..., 8—30 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 ..., 10—30 వాతావరణ సూచన, (ప్రసార సమాప్తి).

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో: మధ్యాహ్నం: 12—10 ... 2—00 ఎ. కె. ... 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—30 ... 7—00 తె. వా., 7—15 ... 8—00 ... 9—15 ..., 9—30 ..., 10— వాతావరణ సూచన, (ప్రసార సమాప్తి).

విజయవాడ:

357.1 మీటర్లలో: ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: ... 7—00 తె. వా., 7—15 ... 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., ... మధ్యాహ్నం: 11—30 ... 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 ... 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదునుండి రిలే), 1—00 ... 1—30 ... 1—50 తె. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య నందిని (హైదరాబాదునుండి రిలే), 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 ... 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాదునుండి రిలే), 8—00 ... 8—30 ... 8—45 ... 9—00 ఆం. వా., 9—15 ... 9—30 ... 10—30 వాతావరణ సూచన, (ప్రసార సమాప్తి).

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో: ఉదయం: 6—45 మంగళవాద్యం, 7—00 వాద్యసంగీతం, 7—30 ... 1—00 ... 1—30 ... 1—40 ... 1—50 ... 2—40 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 ... 7—30 ... 9—00 ... 9—15 ... 10—00 ... 10—30 వాతావరణ సూచన, (ప్రసార సమాప్తి).

మద్రాసు (బి)

211.3 మీటర్లలో: ఉదయం 7—00 తె. వా., 7—15 ... 8—00 ఆం. వా., ... 1—30 ఆం. వా., 1—40 ... 1—50 తె. వా., 2—00 ... సాయంకాలం: 5—30 ... 6—00 ... 6—20 ... 7—00 తె. వా., 7—15 ... 9—00 ఆం. వా., 10—30 (ప్రసార సమాప్తి).

పుట్టం ... హోటలుకొట్టు ... ఒక వ్యక్తి ... కొట్టుకొనిపోయినట్లు తెలుస్తున్నది.

అల్పసంఖ్యాకుల సంక్షేమం

(1 వ పేజీ తరువాయి)

భారత కమీషనరు, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు తమ తృతీయ నివేదికలో ఈ క్రింది విధంగా సూచన చేశారు:—అల్పసంఖ్యాక వర్గాల రక్షణపట్ల రాష్ట్రప్రభుత్వాలలోని ఉద్యోగులు, సైనిమస్యలను ఉదారంగా పరిష్కరించేందుకు జిల్లా ఉద్యోగులకు తరచుగా అదేశాలిస్తూ ఉండే, ఈ వర్గాలలో ప్రస్తుతం ఉన్న అసంతృప్తి చాలవరకూ నివారించేందుకు పీలుంది. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో జిల్లా అధికారినే నియమించటం లాభదాయకంగా ఉంటుంది.

దక్షిణ రాష్ట్రాలైన మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్, వైనూరు, కేరళ ప్రతినిధులుగల దక్షిణ ప్రాంతాల అల్పసంఖ్యాక వర్గాల ఉప సంఘం సెప్టెంబరు 24 మంటి చర్చలు జరుప నుంద్ది.

ప్రభుత్వ వ్యవహారాలలో అల్పసంఖ్యాక వర్గాల మాతృభాష వాడకం, విద్యా ఉద్యోగ వసతులను గురించి పరిశీలన జరిపేందుకై గత 18 మాసాల క్రితం ఉపసంఘాన్ని నియమించడం జరిగింది. ప్రభుత్వ పాటీ పరిశీలలో అల్పసంఖ్యాక వర్గాలు తమ మాతృభాష లోనే తమ విజ్ఞాపనలు (వాయాలన్న ప్రతిపాదనపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విశేషాలు వెలుగోనవి. ఈ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖమ్మతించింది. కానీ మద్రాసు రాష్ట్రం ఈ విషయంలో ఒక ప్రత్యేక షరతు పెట్టింది. అల్పసంఖ్యాక వర్గాలకు చెందినవారు ఆయా రాష్ట్రాలలోనే తమ మాతృభాషలో విద్యాభ్యాసం చేసిఉంటే, అటువంటి అభ్యర్థులు ప్రభుత్వ పాటీపరీక్షలలో తమ మాతృభాషలోనే జవాబు (వాయ వచ్చునని మద్రాసు రాష్ట్రప్రభుత్వం మాపించింది.

ఇదికాకుండా ఉన్నత పాఠశాలలో అల్ప సంఖ్యాక వర్గాల భాష మాట్లాడే విద్యార్థులు 10 మందికి సైగా ఉంటే వారికి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని, కళాశాల తరగతులలో 20 మంది విద్యార్థులు ఉంటే వారికి కూడా ప్రత్యేక విద్య వసతులు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది.

వౌంటురోడ్డు విస్తరణ

మద్రాసు, సెప్టెంబర్ 15— ంటు రోడ్డును వెల్లింగ్టన్‌మండి జెమిపీపరకుగల భాగాన్ని వంద అడుగుల వెడల్పుగా విస్తరణ చేస్తే పని యిపుడు చాలావరకు పూర్తి కావస్తోందట్టి, ఆ పని పూర్తి అయిం 6 వరుసలలో బండ్లన్నీ ఏకధాటిగా నడువగల్గినప్పుడు యీ పథకం సొంపును ఆమకూలాన్ని ప్రజలు గుర్తింపగల్గుదురని పోలీసు కమిషనర్ (శ్రీ ఆఫ్. మహాదేవ్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఈ నిర్మాణ కార్యం పాగుతున్న ప్రటికీ దాని మూలాన ప్రమాదా లేవీ ఎక్కువ కాలేదని కూడా ఆయన అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

నరశీపట్టణము తాలూకా, కొత్తకోట కా. గుమ్మిడి భానునాయుడు కు. చిన్న సోమనాయుడు కుటుంబ ఆస్తులను పాడుచేయుమన్నాడు. కావున, ఆతనికి అప్పులు వగైరాలు ఎవరూ యివ్వకూడదు. ఆస్తులు అన్యాక్రాంతము పొంద కూడదు. అలాగు చేసినయెడల కుటుంబ ఆస్తులను సరకు రుణములు ఎంతమాత్రము బ్రైండింగు చేయవు.

(భార్య) గుమ్మిడి వెంకటరత్నం.

ప్రకటన

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం, విజయవాడ

విజయవాడ లుంబ్రదకిల్లాలోని వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానమునకు రాబడిన చీరెలు, రవికెలు వగైరా వస్త్రములు శ్రీ అమ్మవారి దేవస్థానము ఆఫీసులో 27—9—61 నుండి 30—9—61 తేదీలలో నిత్యమూ ఉదయం 8 గం. నుండి 12 గం. వరకు, సాయంత్రము 4గం. నుండి 6 గంటల వరకు వేలంపాటలో విక్రయించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

కె. రామచంద్రరాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

జ్యోతిషము

పండిత, ఉం. పి. విద్యాభాతశాస్త్రి, జ్యోతిషర్షి, జ్యోతిషాచార్యులో జాతక—ప్రశ్న—వాస్తు — ముహూర్తాదులకు, గ్రహశాన్తి చికిత్సలకు పంప్రదించండి. అన్యగ్రహకూటు లభాశుభ ఫల నిర్ణయ శాంతులలో మానవారి సంర ఫలములు రు. 4— మూడు ప్రశ్నలకు ఫలితములు రు. 2— పోస్టేజి అదనము. జన్మతేదీ—ళ్ళెము, లేకున్నచో పూర్తి పేరులో ఒక పుస్తము పేరును పంపండి.

(శ్రీ శారదా విద్యాపీఠం—ఏలూరు.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు హిమాలయ మూలిక 24-9-61 పూర్ణిమవాడు హిం పాయగముతో (క్షీరము) తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, పూపిరాడక పోవుట మొదలైనవి నివారణ అగును. బాబులు ఖండ్గిషులో (వాయండి.

Manager,
Shri Mahatma Sidh Baba Ashram,
P.O. Chitrakot, U.P.

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు (క్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లకు నెకరింపబటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co, Tiruchirapalli-8.

మనదేశంలో సంస్కృతి ఒకటే

'మంజీరగాధ' కృతి సమర్పణోత్సవం

నెల్లూరు, సెప్టెంబరు 16—భారత దేశంలోని అన్ని సంస్కృతులు ఒకటే—అనే అమూల్య సత్యాన్ని నిరూపించే రచన 'మంజీర గాధ'. కాబట్టే తమిళభాషలోని అమూల్య అలంకారమైన ఈ గ్రంథాన్ని ఆంధ్రభారతికి సమర్పిస్తున్నాము—అని 'మందాకిని' సంపాదకుడు శ్రీ మరువూరు కోదండరామిరెడ్డి ఇంగ్లీషు మంచీ తెలుగులోకి అనువదించిన తమిళ ప్రాచీన మహాకావ్యం 'మంజీరగాధ'ను కే. కే. వెంట్రా రామిరెడ్డికి అంకితం భూ అన్నారు. కే. కే. రామిరెడ్డి పుత్రుడు తోటపల్లి గూడూరు నివాసి అధ్యక్షుడు శ్రీ రాజగోపాలరెడ్డి కృతిని స్వీకరించారు.

కృతి సమర్పణోత్సవం వర్ధమాన సమాజం ఆధ్వర్యాన శ్రీ జొన్నవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ "శ్రీ కోదండరామిరెడ్డి ఎవని రచన గంభీరమై, ఆంధ్ర సంస్కృత పదాలతో నజీవమై ఏది" అని అన్నారు. శ్రీ పూతలపట్టు శ్రీరాములు రెడ్డి మాట్లాడుతూ—"(శ్రీ కోదండరామిరెడ్డి పుష్పగల పదగుంభనలతో పాంసైన పద కలులతో ఒక విశిష్ట పక్కిని సృష్టించారు. వారిశైలికి ఒక ప్రత్యేకత ఉన్నది" అనిఅన్నారు.

ఐక్య విభూతకుల వాదంపై దెబ్బ

శ్రీ హనుమజ్జానకీశర్మ మాట్లాడుతూ "(దవిడ ఆర్య నాగరికతలు ఒకటే అని చాటి ఐక్య విభూతకుల వాదంపై దెబ్బకొట్టే 'మంజీరగాధ' కావ్యాన్ని అనువదించి శ్రీ రెడ్డి భారతదేశానికి ముఖ్యంగా ఆంధ్రదేశానికి అమూల్యమయిన సేవ చేశారు." అనిఅన్నారు. "శ్రీ రెడ్డి భాష అదర్శప్రాయం. శైలి మనోజ్ఞం. ఏపట్టాచిత్ర రమణీయం. దోషరహిత ప్రయోగ రమణీయం" అని (పశంసించారు.

రచయితమ శ్రీ రాజగోపాలరెడ్డి నూతన వస్త్రాలతో వచ్చినించారు. వాకాడు వసతి గృహ పాలకుడు (శ్రీ వేదురుమల్లి బాలకృష్ణారెడ్డి శ్రీ కోదండరామిరెడ్డికి కాశ్మీరు శాల మను బహూకరించారు.

శ్రీ కోదండరామిరెడ్డి రచనను (పశంసిస్తూ శ్రీయుతులు తెలుగులోక తుమ్మల సీతారామమూర్తి, పి. వాకాయణరెడ్డి, దేవరవల్లి వెంకటకృష్ణారెడ్డి, వద్దనాపశర్మ, నేలటూరు రామదానమయ్య, ఖాస్తి వెంకటనరసయ్య, డా: గోపాలరెడ్డి (పభృతులు పంపిన సందేశాలను ఆకిరి మల్లికార్జునయ్య, అచార్య ఎం. పట్టాభిరామరెడ్డి చదివారు. సమాజ కార్యదర్శి (శ్రీ పి. వి. రమణారెడ్డి వందన సమర్పణ చేశారు.

తరిగొండరెడ్డివారిపల్లె కృషిక్ సమాజ్

వాయల్పాడు, సెప్టెంబరు 12— కృషిక్ సమాజ్ యువక మండలి-వాయల్పాడు సమితి సాంఘిక విద్యాధికారి శ్రీ ఎ. రంగనాథం అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది విషయాలను గురించి చర్చించారు:

పంచాయతీ సమితి నుంచి, పంచాయతీ నుంచి లోన్లు మరమత్తులకు (దవ్య సహాయం కావాలి. జపాను వరిసాగు కంపోస్టు ఎరువుల తయారీలను గురించి (పచారం చేయాలి. (శమదానం చేయాలనికూడా చర్చించుకున్నారు.

ఊరి చెరువులో బోరింగులు వేయించాలని (పభుత్వాన్ని కోరడానికి నిర్ణయించారు. మండలి అధ్యక్షుడు (శ్రీ టి. వెంకటు రెడ్డి ఈ సంఘం చేపే (పతిపనీ సమితిలోని అన్ని సంఘాలకున్న మిట్టగా ఉండాలన్నారు. కార్యదర్శి శ్రీ ఎన్. నారపరెడ్డి నివేదికను చదివారు. ఉపాధ్యక్షుడు (శ్రీ జి. రంగారెడ్డి వందన సమర్పణ చేశారు.

తాడిపత్రి పాఠశాల సారస్వత సంఘం

తాడిపత్రి, సెప్టెంబరు 15—తాడిపత్రి మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలు ఆంధ్ర సారస్వత సంఘ (పారంభోత్సవం అనంతపురం (ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకుడు శ్రీ జె. ఎల్. వరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆడే కళాశాలలో మరొక తెలుగు అధ్యాపకుడు (శ్రీ కె. ఎల్. నరసింహారావు (పవంగించారు. తెలుగు పండితుడు (శ్రీ శేషాచార్యులు ఉపన్యాసకులను పరిచయం చేశారు.

(శ్రీ నరసింహారావు తిక్కున కవిత్వంలోగల ప్రౌఢిని, వారికి వివిధ రంగాలలో గల అనల్ప శక్తిని విశేషంగా ఉదహరించుతూ వారి రచనలలోని ముఖ్య ఘట్టాలను వివరించారు. అధ్యక్షుడు (పసంగిస్తూ, నేటి విద్యార్థులు తప్పక భారత రామాయణ భాగవతాలను చదివి వానిలోని విషయాలను చక్కగా ఆకళింపు చేసుకొని, భక్తిపై, ఆసక్తిపై అలవరచుకోవాలని చెప్పారు. తెలుగు పండితుడు (శ్రీ లక్ష్మింతల సుబ్రహ్మణ్యశర్మ రచించిన నాటికను విద్యార్థులు (పదర్శించారు. సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్బరామయ్య వందనలు సమర్పించారు. (మ. వి)

మదనపల్లె దివ్యజ్ఞాన పాఠశాల

మదనపల్లె, సెప్టెంబరు 16— త్రిజుసోఫికల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు నిన్నటిదినం (శ్రీ గిరిరాజుపర్వంతి పాఠశాల సంస్థావకుల ఉత్సవం జరిపారు. శ్రీ గిరిరావు వినాయక చవితినాడు జన్మించారు వినాయకచవితినాడే మరణించారు. (శ్రీ తిప్పిజోస్యులు తదితరులు ఉపన్యసించారు. విద్యార్థి నాయకుడు (శ్రీ నాన్సు ఉపన్యసించారు. (పధానోపాధ్యాయుడు (శ్రీ సి. సుబ్బారావు స్వాగతం చెప్పారు. (మ. వి)

మద్రాసు తపాలా శాఖలో ఉద్యోగాలు

అఖిల మహాసభ విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబరు 16—మద్రాసు తెలుగు కేంద్ర మహాసభ ఇవ్వాళ (పకటనన్నుద్ది: "మద్రాసు (పాంతంలో తంతి తపాలాశాఖలో గుమాస్తా ఉద్యోగాలకు లభుతం తెలిసినవారు మాత్రం దరఖాస్తులు ఎంపాలని పత్రికలలో ఇటీవల (పకటించారు. ఇది మద్రాసు రాష్ట్రంలోని తెలుగు వారిలో అలజడి కలిగించినది.

"దక్షిణ (పాంతీయ మండలి సిఫారసుల మనుసరించి ఉద్యోగుల నియామకం విజ్ఞప్తులను ఇటీవల సడలించినట్లు ఢిల్లీ తంతి తపాలా డైరక్టర్ జనరల్ మాకు తెలిపారు. ఇటీవలి ఈ పవరణలను మద్రాసు (పభుత్వం గుర్తించి ఉండక పోవచ్చును. కాబట్టి మద్రాస్ (పభుత్వ తపాలాశాఖ ఉద్యోగులకై చేసిన (పకటనను సవరిస్తూ దరఖాస్తుదార్లకు తమిళం వచ్చితీరాలనే నిబంధనను తొలగించి తిరిగి (పకటన చేయాలని కోరుతున్నాము".

విద్యార్థి సైనికదళం

తిరుపతిలో కార్యకలాపాలకు (పశంస

తిరుపతి, సెప్టెంబరు 15— రాష్ట్ర విద్యార్థుల సైనిక దళాల (12వ పల్కిల్) అధిపతి గ్రూప్ కెప్టెన్ పి. డి. సుబియా ఇటీవల తిరుపతికి వచ్చారు. ఎన్. సి. సి. సైనిక్యులు దళ నాయకుడు మేజర్ డి. డబ్ల్యు. హెరిట్ స్వాగతం చెప్పారు. (గూప్ కెప్టెన్ సుబియా తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. గోవింద రాజులు నాయుడు తాను, దేవస్థాన కార్యనిరాహకోద్యోగి (శ్రీ వెలికాని అన్నారావు సైనిక దళ అభివృద్ధి విషయమై చర్చించారు.

ఎన్. సి. సి. ఆఫీసర్లుగా మామూలు సైనిక దళాల నుంచి వచ్చి తర్ఫీదిస్తున్న వారితో ముచ్చటిస్తూ (శ్రీ సుబియా తిరుపతిలో జరుగుతున్న కృషిని (పశంసించారు. విద్యా సంస్థల అధిపతులు చూపుతున్న సహకారానికి హృదయజ్ఞత తెల్పుతూ ఎన్. సి. సి. దళం (విజాసేవక సర్వత్రా సిద్ధమన్నారు. (పు. వి.)

తిరుపతిలో హిందీ—ఉపాధ్యాయ సమ్మేళనం

హైదరాబాద్, సెప్టెంబరు 15— అఖిల భారత హిందీ ఉపాధ్యాయ సమ్మేళనం తిరుపతిలో (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆధ్వర్యాన సెప్టెంబర్ 19 నుంచి సెప్టెంబరు 28 వరకు జరుగుతుంది. వివిధ రాష్ట్రాల నుంచి (పతినిధులు విద్యాశాఖాధ్యోగులు, 50 మంది ఉపాధ్యాయులు హాజ రవుతారు. తిరుపతిలోని అహింది శిక్షణసమితి, స్థానీయ సలహా సంఘం వారిని కూడా అహ్వానించారు.

ఈ సమావేశంలో హిందీ బాషేతర (పాంతాలలో హిందీ ఉపాధ్యాయుల పేర్లను నమోదుచేసి, వీరికి పాండిత్యపాంత ఉపాధ్యాయులకూ సంబంధాలు కలుపుతారు. హిందీ బాషేతర (పాంత ఉపాధ్యాయులను హిందీ (పాంతంలో ఉపాధ్యాయులను హిందీభాషేతర (పాంతాలలోనూ నియమించే ఏర్పాటు చేస్తారు.

ఈ సమ్మేళనాలను ఎనిమిదేళ్లుగా హిందీ (పచారం లక్ష్యంతో కేంద్ర విద్యాశాఖ నిర్వహిస్తున్నది. ఇంతవరకూ ఈ సమ్మేళనాలు గ్వాలియర్, పాట్నా, ఉదయపూర్, వారణాసి, మద్రాసు, తిరువేంద్రం, వైనూరు లలో జరిగాయి.

మదనపల్లె రోటరీ క్లబ్

మదనపల్లె, సెప్టెంబరు 16—రోటరీ క్లబ్ ఆధ్వర్యం (క్రింద మొన్న బుధవారం జరిగిన లహరంగసభకు (శ్రీ ఎ. పంబంధప్ప అధ్యక్షత వహించారు. సభలో బిసెంటు కళాశాల (ప్రిన్సిపల్ డా: సత్యనారాయణశర్మ "సిఫ్ఫిశ్వరుని" గురించి ఉపన్యసించారు. కార్యదర్శి (శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు. (మ. వి)

నాయనిపల్లెలో విమ్యుద్దీపాలు

హిందూపురం, సెప్టెంబరు 13— కల్యాణరు మజరా నాయనిపల్లెలో విద్యుద్దీపాలు అమర్చారు. కల్యాణరు పంచాయతి అధ్యక్షుడు (శ్రీ కె. సోమసుందరరావు మాట నొక్కినగనే గ్రామ వీధులలో విద్యుద్దీపాలు వెలిగాయి. విద్యుచ్ఛక్తిశాఖ సూపర్‌వైజర్ బుంతరసుబ్బుంది గ్రామపెద్దలు పలువురు ఈ కార్యక్రమమునకు హాజరైరి.

కొచ్చిన్‌లో భారత నౌకా విన్యాసాలు

(శీసంజీవయ్య, (శీసత్యనారాయణ రాజు పాల్గొంటారు

హైదరాబాదు, సెప్టెంబరు 15—భారత నౌకా విన్యాసాలలో పాల్గొనేందుకుగాను ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి (శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఈనెల 18 తేది కొచ్చిన్‌కు వెళ్ళుతారు.

కేరళ ముఖ్యమంత్రి (శ్రీ పట్టం తానుపిళ్లై ఇతర ముఖ్య నాయకులు కూడా ఈ విన్యాసాలకు హాజరు అవుతారని తెలుస్తున్నది.

(శ్రీ సంజీవయ్య కొచ్చిన్ నుండి నౌకలో బొంబాయి చేరుకొని, అక్కడినుండి లూనెల 23 తేది విమానంలో హైదరాబాదుకు తిరిగి వస్తారు. మళ్ళీ మరునటి రోజు—సెప్టెంబరు 24 బెంగుళూరుకు వెళ్ళి దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో పాల్గొంటారు. సెప్టెంబరు 25 తేది హైదరాబాదుకు తిరిగి వస్తారు.

మదనపల్లెలో వినాయక చవితి

మదనపల్లె, సెప్టెంబరు 16—ధ్వాన మందిరంలో సెప్టెంబరు 13 నుంచి 3 దినాల పాటు వినాయకపూజ మహోత్సవాలు జరిపారు. (శ్రీ ఆర్. కృష్ణశాస్త్రి అధ్యక్ష తన్రికింద ఒహరంగ సభ జరిగింది. (శ్రీ శుభ్రవేటి తిప్పాజోస్యులు వారు గణపతి మహోత్సవాన్ని గూర్చి ఉపన్యసించారు. (శ్రీ ఎం. కే. రామచంద్రశర్మ పద్యరత్నాలు పదివారు. కుమారి విమలాదేవి పంగీత కచేరీ చేశారు. (శ్రీ ఎన్. నారాయణయ్య తదితర ధ్యానమందిర సమితివారు ఈ ఉత్సవాలు జరిపారు. (మ. వి)

కడప ఆసుపత్రిలో ఆడ డాక్టరు లోటు

ముఖ్యమంత్రికి విజ్ఞాపన

హైదరాబాదు, సెప్టెంబరు 17—ముఖ్యమంత్రి (శ్రీ సంజీవయ్యకూ, ఆరోగ్యమంత్రి (శ్రీ రాజకూ, వైద్య శాఖ డైరెక్టర్ డా: కె. ఎస్. రావుకూ, ఈ క్రింది విజ్ఞాపనను పార్లమెంటు సభ్యుడు డా: ఎం. వి. సంగాధర శివ, కడప జిల్లా కాంగ్రెస్ సభ్యుడు (శ్రీ ఎ. వి. సుబ్బయ్య అందజేశారు:—కడప జిల్లా ఆసుపత్రిలో మూడు నెలలుగా ఆడ డాక్టరు లేదు. ఆడ డాక్టరు లభించిన వెంటనే కడపకు పంపగలనని జూలైలో మీరు హామీ ఇచ్చారు. కడపజిల్లాఆసుపత్రి పెద్దది— 250 పడకలు గలది. పడకల సంఖ్యకు మించి రోగులు చేరడం సహజం. (పసూతి చికిత్సలకు ఆడ డాక్టరు తోడుపోవడం బాధగా ఉన్నది. (పసూతి సౌకర్యం కోసం వచ్చేవారిని కూడా మొగ డాక్టర్లే పరీక్షించడం అనేకులకు అయిష్టం. సైగా ఇక్కడకు వచ్చే భూపే (స్త్రీల సంఖ్య హెచ్చు. ఇదే విధంగా ప్రొద్దుటూరు, బద్వేలు ఆసుపత్రులలో గూడా ఆడ డాక్టరు లేక స్త్రీలు యాతన పడుతున్నారు".

వెంటనే కడప ఆసుపత్రికి ఒక ఆడ డాక్టరును చేయనున్నారని తెలుస్తున్నది.

చదువులో వెనుకబడిన విద్యార్థులు

కందూరులో (ప్రత్యేక శిక్షణకు కృషి

కందూరు, సెప్టెంబరు 17— జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, విద్యలో వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కొరకై 'అజమాయిషీగల శిక్షణ పథకంకు (పధానోపాధ్యాయుడు (శ్రీ రంగస్వామి (పారంభోత్సవం జరిపారు. పంచాయతి అధ్యక్షుడు (శ్రీ కె. సీతామరావు అధ్యక్షత వహించారు. (పధానోపాధ్యాయుడు ఈ పథకం ముఖ్యోద్దేశాలను తెలుపుతూ, ఒక్కొక్క తరగతిలో వెనుకబడిన విద్యార్థులు అదే తరగతిలో తెలివిమంతులగు విద్యార్థుల నుంచి చర్యారూపంలో విషయాలను తెలుసుకోవడం లక్ష్యమువి, విద్యార్థులు ఈ పద్ధతి వలన అధిక విద్యాలాభం పొందుతారవి, వారికి తెలియని విషయాలను ఉపాధ్యాయులు పర్యవేక్షించి, రాత్రి వేళలలో ఉచితంగా బోధిస్తారవి చెప్పారు.

(ప్రాథమిక పాఠశాల (ప్రధానోపాధ్యాయుడు (శ్రీ శేషయ్య విద్యార్థుల విద్యా స్థాయిని పెంపొందించడానికి వారిలో (క్రమ శిక్షణ, చిత్తశుద్ధి అభివృద్ధి చేయటానికి ఈ పద్ధతి దోహద మిస్తుందన్నారు.

అధ్యక్షుడు తన ఉపన్యాసంలో, రాత్రివేళల విద్యార్థుల సౌకర్యాల కొరకై పుస్తకములు ఉచితంగా సైట్‌మాక్సు లైట్లు, భవనం ఇచ్చిన విధం వివరించారు. వారి సేవను కొనియాడారు. ఈ విధమైన శిక్షణ ఏర్పాట్లు బాగున్ననీ, దీని అభివృద్ధికి తాము శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు.

సింగనమల విద్యార్థుల పొదుపు

అనంతపురం, సెప్టెంబర్ 15— "బాలబాలికలు చిన్నప్పటినుంచి పొదుపు గుణాన్ని అలవరుచుకోవాలి. వారు దాచుకొన్న చిన్న చిన్న మొత్తాలే పెద్ద మొత్తాలయి భవిష్యత్తులో ఉపయోగపడుతవి. ఆ దిశలో మన దేశంలో భారీయెత్తున జరుగుతూవున్న (పణాళికా కార్యక్రమాలకుకూడా ఉపయోగించవచ్చు" అన్నారు. అనంతపురంజిల్లా పౌర సంబంధాల్లో (శ్రీ సి. వి. ఎల్. నరసింహారావు సింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పొదుపు ఉద్యమాన్ని (పారంభిస్తూ, సభకు (పధానోపాధ్యాయుడు (శ్రీ చిత్తరంజన్‌దాను అధ్యక్షత వహించారు.

పాఠశాలలోని అరవైమంది విద్యార్థులు వెంటనే పొదుపుకార్డులు తీసికొని మొదటి సారిగా స్టాంపులుకొని వాటికి అంటించారు. త్వరలో పాఠశాలలోని (ప్రతి విద్యార్థి పొదుపు ఉద్యమంలో పాల్గొనేటట్లు చూస్తామని ఉపాధ్యాయుల బృందం, విద్యార్థి నాయకులు హామీ ఇచ్చారు. సాంఘిక విద్యా సంచాలకుడు (శ్రీ కొండయ్య వందనసమర్పణ చేశారు.

మఠిపల్లె కాంగ్రెసు సంఘం

అదూరుగ్రామం మజరా మద్రివెల్లెలో రాజంపేట తాలూకా కాంగ్రెసు కార్యదర్శి (శ్రీ ఆరెం అప్పయ్య అధ్యక్షతన గ్రామ (పజలు సమావేశమై అదూరు గ్రామ పట్టణకాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేసి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షుడు (శ్రీ కొండా ఈశ్వరయ్య, కార్యదర్శి (శ్రీ కల్లూరు సుబ్బరామయ్య, సభ్యులు (శ్రీయుతులు అల్లెం ఓబులేసు, ఆరెం ముసలయ్య, ఆరెం వెంకటేసు, తాళ్ళూరు వెంకటేసు.

అనంతపురం జిల్లాలో క్షామం

జిల్లా కాంగ్రెసు తీర్మానాలు

అనంతపురం, సెప్టెంబరు 16—జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల సమావేశమై మాజీ అధ్యక్షుడు (శ్రీ కె. ఎవ్. రాఘవాచార్య మృతికి సంతాపం తెలిపారు.

జిల్లాలో కరువు పనులు (పారంభించాలని రైతులకు ఒక్కొక్కరికి రూ 3 వేలు వంతున సహాయంచేస్తూ అందులో రూ 750 సబ్సిడీగాను మిగతాది అప్పుగానూ మంజూరు చేయాలని తీర్మానించారు. చిన్న సిటిసవర్లు విరిబిగా కల్పించాలనీ, అడవులలో పశువులను మేపుకొనడానికి అనుమతించాలని అభ్యర్థించారు.

పుల్లూరు, తాడిపత్రి నియోజక వర్గాలకు కాంగ్రెసు అభ్యర్థుల అర్హతలు చర్చించి రాష్ట్ర కాంగ్రెసుకు సిఫారసులు చేశారు.

మహారాష్ట్రంలో (ప్రజా సోషలిస్టుల పోటీ

బొంబాయి, సెప్టెంబరు 16—వచ్చే ఎన్నికలలో మహారాష్ట్ర (ప్రజాసోషలిస్టు పార్టీ 120 శాసన సభా స్థానాలకు, 18 పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తుంది. (శ్రీయుత్. యం. జోషీ అధ్యక్షత (కింద జరిగిన పార్టీ స్థాయీ సంఘ సమావేశంలో నై నిర్ణయం చేశారు.

రాష్ట్ర పరిస్థితులను సమీక్ష చేసిన మీదట "(ప్రజాస్వామ్యం — సోషలిజం" లో విశ్వాసం కలిగిన పార్టీతో సహకరించి పోటీ చేయాలని స్థాయీ సంఘం నిర్ణయించింది. అందువల్ల భారత రిపబ్లిక్ పార్టీలోని కాంబ్లేవర్గంతో సంప్రదింపులు సాగించాలని కూడా నిశ్చయించారు.

రాష్ట్రం అంతటా తిరిగి పరిశీలన తెలుసుకొని రావడానికిగాను 12 మంది పరిశీలకులను నియమించారు. రాష్ట్ర పార్లమెంటరీ సంఘం కార్యవర్గం లూ నెల 29, 30 తేదుల్లో సమావేశం కావాలని నిర్ణయించారు.

కొడిగెనహళ్ళిలో భారత్ సేవక్ సమాజ్ సభ

హిందూపురం, సెప్టెంబరు 13—కొడిగెన హళ్ళిగ్రామంలో (శ్రీ కంతాపురం భారత్ సేవక్ సమాజ్ సర్వసభ్య సమావేశం, బహిరంగ సభ జరిగాయి. భారత్ సేవక్ సమాజ్ పతాకాన్ని పంచాయతి ఉపాధ్యక్షుడు (శ్రీ పి. రామప్ప ఆవిష్కరించారు. హిందూపురం సేవామండిలి విద్యార్థుల సైనిక వందనం గావించారు. సమాజ సహాయోద్యోగి (శ్రీ ఎం. సుబ్బారావు సమాజ్ లక్ష్యాలను వివరించారు.

శ్రమదానంతో బాటను మరమ్మత్తు చేశారు. కొడిగెన హళ్ళి నమితికి చెందిన పాఠశాలల సహాయతనికి ఉద్యోగి (శ్రీ పి. రామాచారి సమితి పట్ల సంపర్కకాశ్రీ విస్తరణోద్యోగి (శ్రీ ఎం. మల్లిఖార్జున, పరిశ్రమల విస్తరణోద్యోగి (శ్రీ సుబ్బారావు, పులమతి పంచాయతి అధ్యక్షుడు (శ్రీ కె. వెంకటరవణప్ప, పులమతి యువజనసంఘ సభ్యులు (శ్రీయుతులు టి. హైచ్. ఆంజనేయులు, హోయాన్‌బేగ్ గారలు, హిందూపురం పట్టణ బాపూజీ కళాసమితి అధ్యక్షుడు (శ్రీ ఆర్య నారాయణవర్మ, పరిగి మండల కాంగ్రెసు కార్యదర్శి (శ్రీ నారాయణ రెడ్డి, సేవామందిర విద్యార్థులు, గ్రామీణులు (శమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బహిరంగ సమావేశం సమితి అభివృద్ధి ఉద్యోగి (శ్రీ డి. వి. చలపతి, ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ (శ్రీ రంగనాయకులు, కొడిగెనహళ్ళి (పాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు (శ్రీ అవధాని రామేశ్వరం, ఉపాధ్యాయుడు (శ్రీ వావిళ్ల వెంకటరాయుడు (పభృతులు హాజరయ్యారు. పాఠశాల విస్తరణోద్యోగి (శ్రీ చౌళూరు రామారావు అధ్యక్షత వహించారు. సమాజ (పచారకుడు (శ్రీ ఎల్. కృష్ణమూర్తి (పార్థన చేశారు. (శ్రీ ఎం. సుబ్బారావు స్వాగతం పలికారు. శ్రీయుతులు అవధాని రామేశ్వరం, సి. ఆర్. పద్మనవ్, ఎల్. వెంకటనారణప్ప ఉపన్యసించారు.

గ్రామ పంచాయతి అధ్యక్షుడు (శ్రీ కె. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

సూళ్లూరుపేట వద్ద మద్యనేరస్థుల అరెస్టు

సూళ్లూరుపేట, సెప్టెంబరు 13— నవోదయ స్పెక్టరు (శ్రీ ఎవ్. వెంకట్‌రెడ్డి సిబ్బందితో కలసి వరుసగా గ్రామంపై దాడి జరిపి పారాయికావేరు వీడుగుదిని ఆరెస్టు చేసి బట్టీల పాడుపులను స్వాధీనం చేసుకొన్నారు. సుమారు 50 గాలన్ల వండు సారాయి కాచుటకు వనికివచ్చే పూటను ఒక గాలను సారాయిని కూడా స్వాధీనం చేసుకొన్నారు.

మద్రాసు ఆంధ్ర ముదిరాజ సంఘం

మద్రాసు, సెప్టెంబరు 13—చెన్నపురి ఆంధ్ర ముదిరాజ సంఘ సర్వసభ్యసమావేశం (శ్రీ గోపు సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. (శ్రీ అత్యాకారి దానయ్య సంఘ అభివృద్ధి పనులను గురించి మాట్లాడారు. ముదిరాజ పెదబాలబాలకులకు ఉచిత వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. (శ్రీ అముముల శేషగిరి అఖిలభారత ముదిరాజ సంఘంవారి నివేదికను వివరముగా చదివినారు. ముదిరాజ కులంవారికి బంజరుభూములను కేటాయించాలని తీర్మానించారు.

కార్యవర్గం: అధ్యక్షుడు: చెరుకూరి వెంకయ్య, ఉపాధ్యక్షుడు: గోదావరి భాస్కర, కార్యదర్శి: (శ్రీ మామిడి అంజయ్య, సహాయ కార్యదర్శి, ఆత్యాకారి దానయ్య, కోశాధిపతి: (శ్రీ జగిం గుంట రాఘవులు, సభ్యులు: (శీయుతుల కె. రాములు, బి. నందయ్య, టి. కేశవులు, వి. రత్నయ్య, ఫీ. వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి: (శ్రీ జి. నారాయణ వందన సమర్పణ చేశారు.

కార్యవర్గం (శ్రీ వెంకయ్య అధ్యక్షతన సమావేశమై స

బెర్లిన్ సమస్యపై ప్రాక్పశ్చిమ సమావేశం

హేతుబద్ధమైన ఆధారాలు లభిస్తేనే ప్రారంభిస్తామని పాశ్చాత్యుల ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 16—

బెర్లిన్, జర్మనీ సమస్యలపై రష్యాతో సంప్రదింపులు ప్రారంభించడానికి హేతుబద్ధమైన ఆధారాలేవయినా లభిస్తాయేమో అన్వేషించే నిమిత్తం తగు ప్రయత్నాలు చేయాలని ఇక్కడ సమావేశమైన పాశ్చాత్య అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు అంగీకరించారు.

మూడు రోజుల సమావేశానంతరం వీరు ఒక సంయుక్త ప్రకటనను జారీచేస్తూ, పాశ్చాత్య దేశాల హక్కులకూ, అవసరాలకూ ప్రతిబంధకం కాని విధంగా ఈ సమస్యకు ఒక శాంతియుతమైన పరిష్కారమార్గాన్ని సాధించాలని కూడా అంగీకరించారు.

శ్రీ డీన్ రస్క్ వచ్చే వారంలో శ్రీ ఆండ్రీ గ్రోమికోను న్యూయార్కులో కలుసుకోగలరని తెలుస్తోంది.

ప్రస్తుతం జరిగిన ఈ సమావేశం ప్రాక్పశ్చిమ సంప్రదింపుల విషయంలో పాశ్చాత్య అగ్రరాజ్య చతుష్టయాన్ని మరింత సన్నిహితం చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రపంచ సమస్యలకు పరిష్కారమార్గం ఉంది

కృశ్చేవ్ - సుబాంద్రియోల దృఢ విశ్వాసం

మాస్కో, సెప్టెంబరు 17—ఇండొనీషియా విదేశాంగమంత్రి డా. సుబాంద్రియో నిన్న మాస్కో చేరుకొని, ప్రధాని కృశ్చేవ్‌ను కలుసుకొని అంతర్జాతీయ పరిస్థితుల ప్రస్తుత వైషమ్యాలను గురించి చర్చించినట్లు టాస్ వార్తాసంస్థ తెలిపింది. అధ్యక్షుడు సుకర్నో స్వంత ప్రతినిధిగా డా. సుబాంద్రియో సోవియట్ ప్రధానిని కలుసుకొన్నారు.

వీరి సంభాషణలలో "ఎంతటి విషమ పరిస్థితులలోనైనా, ఎట్టి అనివార్య దుస్సంఘటనలు సంభవించేటట్లు కనపడినా, శాంతికై సరిగా అన్వేషిస్తే యుద్ధం నివారించేమార్గం దొరకక కాదు." అని ఉభయులూ దృఢవిశ్వాసం వెలుబుచ్చినట్లు టాస్ సంస్థ తెలిపింది.

బెర్లిన్ సరిహద్దున చిలిపి అల్లరులు

బెర్లిన్, సెప్టెంబర్ 17—పశ్చిమ బెర్లిన్‌లో సరిహద్దుకు సమీపంలో గజాలలోపలినుండి టెలివిజన్ చిత్రాలు తీస్తున్న అమెరికన్ కెమెరామాన్‌పై తూర్పు బెర్లిన్ పోలీసులు పంపు గొట్టాలతో నీళ్ళు చిమ్మి బాష్పవాయువు బాంబులను విసరసాగారు. పశ్చిమ బెర్లిన్‌నుండి తూర్పు బెర్లిన్ వీధులను టెలివిజన్ చిత్రాలుగా ప్రదర్శింప చేసేందుకు ఇతడు ప్రయత్నించాడు. ఇతని చుట్టూ ఉన్న పశ్చిమ బెర్లిన్ బాలకులు కొందరు తూర్పు బెర్లిన్ పోలీసులపై రాళ్ళు విసరసాగారు.

'తూర్పు బెర్లిన్ వైవేజి కాల్వలగుండా పశ్చిమ బెర్లిన్‌లోకి ఎవరూ తప్పించుకొని పోకుండా తూర్పు బెర్లిన్ పోలీసులు సమాయిర్ల రోడ్డు కిటికీలవద్ద సమాయిర్లలోకి చూస్తూ పహరా నిల్చుంటున్నారట.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

జపానులో తుపాను

147 మంది మృతి: 2012 మందికి గాయాలు

టోకియో, సెప్టెంబరు 17—

చాలా ఉద్ధృతంగా వచ్చిన తుపాను మూలంగా జపాన్‌లో 147 మంది మరణించారనీ, అయిదుగురు కనిపించడంలేదనీ, 2012 మంది గాయాలుపడ్డారనీ, 447 వేల మందికి ఇళ్ళులేకుండా పోయాయనీ నేడు జపాన్ ప్రభుత్వం ప్రకటించింది.

దాదాపు 102 వేల ఇళ్ళు ఈ తుపాను మూలంగా ధ్వంసమయ్యాయి. మొత్తం 30 నౌకలూ, పడవలూ మునిగిపోయాయనీ, 19 కొట్టుకొని పోయాయనీ, 15 దెబ్బ తిన్నాయనీ నౌకాయానాల రక్షణశాఖ ప్రకటించింది.

210 రోడ్లు ధ్వంసమయ్యాయనీ, 55 వంతెనలు కూలిపోయాయనీ పోలీసులు చెప్పారు.

లోక్‌సభ సమావేశం

ఢిల్లీ, సెప్టెంబర్ 14—లోక్‌సభ మరల నవంబర్ 20 వ తేదీ సోమవారం సమావేశమవుతుందని లోక్‌సభ కార్యదర్శి కార్యాలయం నేడు ప్రకటించింది.

కటాంగాలో యుద్ధం

కామినావద్ద త్షోంబే సేనల ఆర్భాటం

ఎలిసబెత్‌విలె, సెప్టెంబరు 17—

నిన్నరాత్రి కటాంగా నాయకుడు మోయిషె త్షోంబే సమితిపై "సంపూర్ణ యుద్ధాన్ని" ప్రకటించిన ఫలితంగా, నేడు కటాంగాలోని జాదత్‌విలెవద్ద, కామినా సైనిక స్థావరంవద్దా యుద్ధం తీవ్రరూపాన్ని ధరించిందని తెలుస్తోంది.

జాదత్‌విలె వద్ద ఉన్న సమితి ఐర్లాండ్ సైనికులు 150 మంది గత ఆరురోజులనుండి వేయిమందికిపైగా ఉన్న కటాంగా జాతీయుల దాడిని ఎదుర్కొని పోరాడుతూ ఉన్నారు. జాదత్‌విలెలోని బెల్జియం జాతీయుల రక్షణకై బెల్జియన్ ప్రభుత్వ విజ్ఞప్తిపై ఈ సమితి సైనికులు అక్కడికి వెళ్ళారు.

జాతీయులైన విదేశీ సైనికోద్యోగులు శిక్షణ ఇస్తున్నారు.

తమ సైనిక కమాండర్ ప్రాణాలను రక్షించే ఉద్దేశంతో సమితి ఐర్లాండు సైన్యాధిపతి ఆర్థర్ మాగెన్నిస్ నేడు ఉదయం ఒడి చేతులతో కటాంగా సైనికోద్యోగుల వెంటవెళ్ళి కమాండర్ కలహానేను చూచి తిరిగి వచ్చారు. కమాండర్ కలహానే సురక్షితంగా ఉన్నారని చెప్పారు. కమాండర్ కలహానేను గనుక కాల్చినట్లయితే కటాంగా సైనికులు విడుదల చేయాలని కోరుతున్న ఇద్దరు శ్వేత జాతి సైనికోద్యోగులను గానీ, అందులో ఒకరిని గానీ తాముకూడా కాల్చి చంపేస్తామని కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ ఓబ్రియెన్ ఇచ్చిన హెచ్చరికను కెప్టెన్ ఆర్ మాగెన్నిస్ కటాంగా సైనికోద్యోగులకు అంద జేశారు.

కామినా సైనిక స్థావరానికి కాంగోలోని వివిధ ప్రాంతాలనుండి సమితి అదనపు సైన్యాలను పంపించారు.

దాడి జరుగుతున్నప్పటికీ, సమితి విమానాలు ఇంకా ఈ స్థావరంలోకి ఈ రోజు ఉదయం కూడా రాకపోకలు జరుపుతున్నాయని వాటిపైన కూడా కటాంగా సైనికులు సురతుపాకులు కాలుస్తున్నారని తెలుస్తోంది.

ఫ్రాన్సులో తయారుచేసిన కటాంగా జెట్ విమానం ఒకటి నిన్న సమితి విమానాశ్రయంపై దాడిచేసినందువల్ల నేడు సమితి విమానాలలోని ప్రయాణికుల కందరికీ పారాషూట్లను సరఫరా చేశారు.

జాదత్‌విలెలోని సమితి ఐర్లాండ్ సైనికుల స్థితి ఎలా ఉన్నదీ తెలియ లేదు. వారికి సహాయంగా వెళ్ళిన భారత సైనికదళం అక్కడికి చేరుకున్నదీ లేనిదీ ఇంకా తెలియడం లేదు.

ఐరిష్ కమాండర్ అరెస్టు

నిన్న రాత్రి ఎలిసబెత్‌విలెలోని ఐర్లాండ్ సైనిక శిబిరంపైకి కటాంగా సైనికులు బెల్జియం జాతీయులైన సైనికోద్యోగుల నాయకత్వంలో బయలుదేరి వెళ్ళి అకస్మాత్తుగా దాడిజరిపారనీ, ఐర్లాండ్ సైనిక కమాండర్ కలహానే 14 మంది సైనికులతో సహా వారికి లొంగిపోయాడని తెలిసింది.

జాదత్‌విలెలోని సమితి ఐర్లాండ్ సైనికులు తమ స్వాధీనంలోని శ్వేతజాతి సైనికోద్యోగులను విడుదల చేయనంటే తాము ఈ ఐర్లాండ్ కమాండర్‌నూ, సైనికులనూ కాల్చి చంపుతామని కటాంగా సైన్యంలోని బెల్జియం...

పాటియాలా మహారాజు కృషి ఫలించే సూచన

పంజాబీసుబా కోర్కె పరిశీలనకు కేంద్రం అడ్డుపెట్టక పోవచ్చునట

అమృతసర్, సెప్టెంబరు 17—

పాటియాల మహారాజు తరఫున ఢిల్లీనుండి వచ్చిన దూతలు మాలిక్ ముక్త్యాయిన్ సింగ్, కల్నల్ గురదయాళ్ సింగ్ ధిల్లాన్, చౌదరీ కర్తార్‌సింగ్‌లు అకాలీలతో మాట్లాడినమీదట పరిష్కారంపై ఆశలతో నిన్న రాత్రి తిరిగి వెళ్ళారు.

పూర్తిగా బలపరుస్తూ, రాష్ట్రంలో అకాలీలు, కమ్యూనిస్టులు సృష్టించిన పరిస్థితిని ఎదుర్కొనడంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసించారు.

పాకిస్తాన్ విలేఖరితో తారాసింగ్ మాట్లాడుతూ భారతదేశంలో ముస్లిం, క్రైస్తవ అల్ప సంఖ్యాకులు తుడిచిపెట్టుకొనిపోయారని, అకాలీలను అణచివేశారని చెప్పినందుకు ఒక తీర్మానంలో విచారం ప్రకటించారు.

పాకిస్తాన్ ఖండన

విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ఖండించారు. ఆ విషయమై పంజాబ్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన బాధ్యతారహితమైనదని, నిరాధారమైనదని కూడా పేర్కొన్నారు. అకాలీల కోర్కె భారత నాయకులకు సంబంధించిన వ్యవహారమని ఆ ప్రతినిధి చెప్పారు.

దండకారణ్య క్షేత్రం

బెంగాలీలు రాకుంటే ఇతరులు వస్తారు

ఢిల్లీ, సెప్టెంబర్ 17—"దండకారణ్య పథకం అనుకొన్న దానికన్నా పూర్తిగా నిర్వహించి తీరుతాము. తూర్పు బెంగాల్ కాందిశీకులు నివాసం ఏర్పరుచుకోనేందుకు అక్కడికి రాకుంటే, ఇతరు లెవ్వరో అక్కడ ప్రవేశిస్తారు. తప్ప మరేం ఆగదు" అని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

అయితే ప్రస్తుతం దండకారణ్య క్షేత్రంలో ఇతరులు నివాసం ఏర్పరుచుకోటం విషయంలో ఆంక్షలను తమ ప్రభుత్వం సడలించేది లేదనీ, తూర్పు బెంగాల్ కాందిశీకుల నివాసానికే ప్రాధాన్య మిస్తామనీ నెహ్రూ అన్నారు.

లేదన్నారు. తాత్కాలికంగా తప్ప అట్టి శిబిరాలు ఉంచటం తమకు ఇష్టం లేదన్నారు. "అలా ఉంచటం శిబిరాలలో ఉన్నవారికి చెడుగమనే కాక, కాందిశీకుల దృష్టిలోనూ ప్రభుత్వ దృష్టిలోనూ కూడా హీనంగా కన్పించక మానదు" అని నెహ్రూ అన్నారు.

ఆంధ్ర పొగాకులో వస్తు మారక పద్ధతి

పశ్చిమ దేశాలతో కేంద్ర ప్రభుత్వ బేరసారాలు

హైదరాబాద్, సెప్టెంబరు 17—

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నిల్వవుండిపోయిన పొగాకులో తూర్పు యూరపు దేశాలలో వస్తుమారక బేరానికి కేంద్ర ప్రభుత్వం ఒడంబడిక చర్చలు సాగిస్తున్నట్లుగా తెలుస్తూవుంది.

ఆయుధాల అప్పగింత

సూర్యదేవ్ ప్రకటన

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

నేడే చూడండి
మ్యాటనీతో ప్రారంభం: భీమవరం - గోవర్ధన
నెల్లూరు - న్యూటాకీ
ఏలూరు - పాండురంగ

బాలాజీ ఫిలిమ్స్ సమర్పించు
యోధాన యోధులు
[భారత స్వతంత్ర సమరగాధ]
ది భారత్ పిక్చర్స్ రిలీజ్
సంగీతం : అశ్వత్థామ
డైరెక్షన్ : కె. శంకర్
విజయవంతముగా ప్రదర్శింపబడుతోంది
విజయవాడ ... శ్రీ మారుతిలో
గుంటూరు ... హరిహర మహల్
తెనాలి .. వెంకటకృష్ణ
రాజమండ్రి .. విజయా టాకీస్
విశాఖపట్నం ... రామకృష్ణ
అనకాపల్లి .. జైహింద్

సెప్టెంబరు 28 విడుదల
ప్రియుని రాగ మాధురికి మురిసి
అనురాగ వల్లరిలో బిగిసి
అతనికై సకల రాజ భోగాలను త్యజించి
అష్ట కష్టాలకులోనై అంతిమ విజయం
సాధించిన అతిలోకసుందరి అసమానగాథ.
రూపక్ మూవీస్ వారి
జగదేక సుందరి
మాటలు పాటలు సంగీతం
మహారథి • శ్రీశ్రీ • వరప్రసాద్ • టి.వి.రాజు

పూర్ణా రిలీజ్
NAVIN

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికారయుక్తులగు ఏజెంట్లద్వారా	రు. న.	పోస్టుద్వారా రు. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 80/754

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 256 ★ విజయవాడ 18-9-1961 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

'మాకు అణ్వస్త్రాలు వలదు'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:— "అగ్రరాజ్యాలు గాక అణ్వస్త్రాలు నిర్మించుకోగల రెండుమూడు రాజ్యాలలో ఇండియా ఒకటి. వాటిని నిర్మించుకొనే శక్తిసామర్థ్యాలు మాకూ వున్నవి. అయినా మేము వాటిని తయారు చెయ్యబోము. వాతావరణంలో గాని, భూగర్భంలోగాని వాటి పరీక్షలను వ్యతిరేకిస్తాము. అటంబాంబు, హైడ్రోజన్‌బాంబు వంటి వాటి నిర్మాణం మాకు సరిపడని సంగతి" అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

కాటంగాలో షోంబేకి కొన్ని అగ్రరాజ్యాలిస్తున్న మద్దత్తు లజ్జాకరం

బ్రిటన్‌లోని కొన్ని వర్గాలు కాటంగా ప్రెసిడెంట్‌ను సమర్థించడం శోచనీయమని నెహ్రూ విమర్శ

—: x :—

పంజాబీ సుబాపై తాను పార్లమెంటులో చెప్పినదే ఖాయమని పునరుద్ఘాటన

—: x :—

వాతావరణంలోగాని, భూగర్భంలోగాని అణ్వస్త్ర పరీక్షలకు ఇండియా ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:— కాటంగాలో శ్రీ షోంబేకి కొన్ని అగ్రరాజ్యాలు యిస్తున్న మద్దత్తు "అతి విపరీతంగాను, లజ్జాకరంగాను" కనిపిస్తున్నదని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పత్రికాప్రతినిధులతో పేర్కొన్నారు.

పంజాబీసుబా విషయంలో తాను పార్లమెంటులో చేసిన ప్రకటనకు అక్షరాలా కట్టుబడతానని, సిక్కుల యిబ్బందుల దర్యాప్తుకు విస్తృతాధికారాలతో ఒక ఉన్నతాధికార సంఘం ఏర్పాటు కాగలదని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

అణ్వస్త్ర పరీక్షలన్నిటిని నిషేధించాలనే ఇండియా అభిలషిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ వచ్చే సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని గురించి ప్రస్తావించి అది బెర్లిన్, జర్మనీలసమస్యలను చర్చించ గలదని కాని, చర్చిస్తుందని కాని, తాను భావించడం లేదనీ, అది యుద్ధం, శాంతి సాధన సమస్యలను గురించి చర్చిస్తూ ఇతర సమస్యలను కూడా పరోక్షంగా చర్చించ వచ్చుననీ అన్నారు.

బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల సమావేశాన్ని గురించి చెబుతూ, వలసలు, యుద్ధం, శాంతి సమస్యల విషయంలో ఆసమావేశం సత్ఫలితాలను సాధించిందనే స్థూలంగా చెప్పవచ్చునని ప్రధాని అన్నారు.

కాటంగాలోని గనులతో సంబంధం కలవారే కాంగో సమైక్య సాధనకు సమితి తీసుకొన్న చర్యలను ప్రతిఘటిస్తున్నారనీ, వలసరాజ్య విధానానికి యిది సరియైన తార్కాణమనీ శ్రీ నెహ్రూ వివరించారు.

జర్మనీ సమైక్యతను గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుత ఘట్టంలో అది సాధ్యపడబోదన్నారు.

"అందరూ ఓడర్ నీస్సీ శ్రేణి మారకూడదనే అభిప్రాయ పడుతున్నారనే నేను భావిస్తున్నాను. అయితే కొంతమంది అలా చెప్పడానికి యిష్టపడటంలేదు. ఈ సందర్భంలో ఇంకా బేరమాడగల పరిస్థితిని అట్టేపెట్టు కొందామనే వారు తలపోస్తూ వుండవచ్చు" నని ఆయన అన్నారు.

పశ్చిమ బెర్లిన్‌కు రాకపోకల అవకాశాన్ని గురించి చర్చిస్తూ యింతవరకు అక్కడికి రాకపోకలు నిర్నిబంధంగా ఏ విధంగా జరుగుతూన్నవో అదే పద్ధతి కొనసాగాలని ఆయన అన్నారు.

బెర్లిన్ సమస్యపై యుద్ధం వస్తుందంటే తాను నమ్మలేనన్నారు. అయితే జాతీయ గౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిన ఈ విషయంలో వ్యాపించిన భయం, ద్వేషం, ఉద్రిక్తతల ఫలితంగా ఏమి జరగగలదో తాను చెప్పజాలనన్నారు.

బెర్లిన్ పశ్చిమ జర్మనీ తోనే చేరి వుండాలనే ప్రతిపాదన శ్రీ కృశ్చేవ్‌కు గానీ, తూర్పు జర్మన్ ప్రభుత్వానికి గాని సమ్మతం కాదనే తాను అనుకుంటున్నాననీ, ఏమైనప్పటికీ బెర్లిన్ ప్రతిపత్తిపై శ్రీ కృశ్చేవ్ అభిప్రాయాన్ని తాను వివరించగల స్థితిలోలేననీ ప్రధాని వక్కాణించారు.

ఆఫ్రికాలోని భారతీయులను ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమంతో చేతులు కలపాలని శ్రీ నెహ్రూ సలహా యిచ్చారు. అదే తమకు సరియైన ధర్మమని ఆయన అన్నారు.

మూడురోజులపాటు జరగనున్న జాతీయ సమైక్య సాధక సమావేశానికి కేంద్రమంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పక్షాల నాయకులు, పార్లమెంటులోని వేర్వేరు పక్షాల నాయకులు, వైజ్ఞానిక శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు హాజరు కాగలరని ప్రధాని విశదీకరించారు.

ప్రజలకు ముఖ్యావసరమైన ఆహార పదార్థాల వంటివాటి ధరలను అదుపులో వుంచడమే స్థూలంగా కేంద్ర ప్రభుత్వం విధానమనీ, ముఖ్యావసర వస్తువుల ధరలు ఒక ప్రమాణాన్ని మించి దిగజారిపోతే వాటిని ప్రభుత్వమే కొనివేయడం అవసరమవుతుందని అన్నారు.

ఆయుధ విసర్జనను గురించి చర్చిస్తూ ఆయుధ విసర్జనపై తగు తనిఖీ, కంట్రోల్స్ అవసరమనే సూచనను పెక్కు రాజ్యాలు గ్రహించ గలుగుతున్నందుకు తాను సంతోషిస్తున్నానని ప్రధాని అన్నారు.

కంట్రోల్స్‌కు రష్యా ఆక్షేపణ తెలిపినదనీ, అయితే మొత్తంమీద ఆయుధ విసర్జన జరిగే పద్ధతిని ఎట్టి కంట్రోల్స్ వుండడానికైనా తాను సమ్మతించ గలననే శ్రీ కృశ్చేవ్ తనతో చెప్పారని ప్రధాని అన్నారు.

పూర్తి ఆయుధ విసర్జనకు ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రతిపాదనలు చెయ్యనుండడం కూడా శుభావహమైన విషయమేనని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగో సమస్య

కాటంగాలో సమితి చర్యను కొన్ని అగ్రరాజ్యాల

(మిగతా 2 వ పేజీలో)

కృశ్చేవ్ నిజాయితీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:— నిరాయుధీకరణపై ఒడంబడిక అనంతరం అజమాయిషీ ఏర్పాట్లకు రష్యా వ్యతిరేకి అని పాశ్చాత్య రాజ్యాలు చేస్తున్న ఆరోపణలు ఎంతమాత్రం నిజంకావని కృశ్చేవ్ తనతో చెప్పారని ప్రధాని నెహ్రూ పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడిచేశారు.

క్రెమ్లిన్ సంభాషణల సందర్భంలో కృశ్చేవ్ కలం, కాగితాన్ని అందించి, "సంపూర్ణ ఆయుధ విసర్జన అమలు జరపడానికి వీలుగా మీకు యిష్టం వచ్చిన కంట్రోల్సను సూచించండి. నేను యిక్కడే సంతకం చేస్తాను" అని చెప్పారని ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ ప్రకటించారు.

హైదరాబాద్, సెప్టెంబరు 17:— పేపరు, బొగ్గు, ఇంజనీరింగ్ పరిశ్రమలకు వేతన సంఘాలను ఏర్పరచాలని భారత జాతీయ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది.



—మావో ప్రస్తుతం రష్యాలో వున్నాడని వార్త

తెలివితేటలుగల విద్యార్థులకు సహాయం

—: x :—

విద్యాభ్యాసానికి ప్రభుత్వం అందించాలని గవర్నర్ విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 17:— ఆర్థిక యిబ్బందుల కారణంగా విద్యను కొనసాగించలేని స్థితిలో వున్న తెలివితేటలుగల విద్యార్థులకు ప్రభుత్వం సహాయం చేయాలని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ విజ్ఞప్తి చేశారు.

కాలేజీలలో విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి వీలులేని వారికి సాంకేతిక శిక్షణసౌకర్యాలు కల్పించాలని గవర్నరు సూచించారు.

మల్లేపల్లివద్ద పారిశ్రామిక శిక్షణసంస్థలో జాతీయ సాంకేతిక శిక్షణ వారోత్సవాన్ని ప్రారంభిస్తూ దేశ ఆర్థిక పురోభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం అవసరమని పంచవర్ష ప్రణాళికలను అమలు జరపడానికి పెద్ద ఎత్తున సాంకేతిక నిపుణులు మెకానిక్కులు అవసరమని గవర్నర్ సచార్ విశదం చేశారు.

సాంకేతిక విద్యపట్ల అభిమానంగల విద్యార్థులకు అన్నివిధాలా ప్రోత్సాహం యివ్వాలని ఆయన సూచించారు. దేశంలోని పరిశ్రమల నిర్వహణకు సమర్థులైన సాంకేతిక నిపుణులు అవసరమని సాంకేతిక నిపుణుల కొరతవల్ల పంచవర్ష ప్రణాళికలను అమలు జరపడానికి అడ్డంకులు ఏర్పడరాదని అన్నారు.

దేశం మొత్తం మీద 42 వేల మందికి వివిధ వృత్తులలో శిక్షణ యివ్వగల సంస్థలు 161 వున్నవని తృతీయ ప్రణాళికలలో వివిధ వృత్తులలో రెండు లక్షల మందికి శిక్షణ యివ్వబడగలదని అన్నారు.

సాంకేతిక నిపుణుల సంఖ్య పట్టేగాక, మేలు రకం వస్తువుల ఉత్పత్తిని పట్టి, పారిశ్రామిక ఉత్పత్తి నిర్ణయించవలసి వుంటుందన్నారు.

కార్మికులు సహకరించినప్పుడే అధికోత్పత్తి సాధ్యం కాగలదని గవర్నర్ సచార్ స్పష్టం చేశారు.

యూనివర్శిటీ విద్యపట్ల తాపత్రయం

యూనివర్శిటీ విద్యకోసం విద్యార్థులు వేలం

(మిగతా 3 వ పేజీలో)

బాబూజీ....

"మనం ఉద్యోగంనుంచి విరమించవలసిన వయఃపరిమితిని హెచ్చించడానికి ప్రభుత్వం నిర్ణయించిందిగనక, ఈ సారి నేను కొత్త దంతాలసెట్టు ఒకటి కట్టించుకుందామనుకుంటున్నాను మరి!"



స్వర్గీయ శ్రీ సల్లం సోమసుందరం

నిర్యాణము

ది 8-9-61 తేదీ ఒంటిగంటకు నా తండ్రిగారైన శ్రీ సల్లం సోమసుందరంగారు, వయస్సు 53, లాండ్ లార్డు స్వర్గస్థులైనారు. ది 21-9-61 గురువారం పెద్దకర్మ జరుపబడును.

ఇట్లు
సల్లం సత్యసింహాద్రి వెంకట కుమార్ అప్పారావు
గునుపూడి (భీమవరం)

కాశ్మీర్ రాష్ట్రంలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ

—: x :—

ప్రభుత్వరంగంలో స్థాపించడానికి భారతప్రభుత్వ సంకల్పం

శ్రీనగర్, సెప్టెంబరు 17:— 30 వేలటన్నుల ఉత్పాదకశక్తిగల ఒక న్యూస్‌ప్రింట్ (పత్రికలకు పనికివచ్చే కాగితం) ఫ్యాక్టరీని భారతప్రభుత్వం తృతీయ ప్రణాళికాకాలంలో కాశ్మీర్‌లో స్థాపించడం అత్యంత సంభవమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు ఇక్కడ పత్రికావిలేఖరులగోష్ఠిలో తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీకి అవసరమయే ముడి పదార్థాలు ఎంతవరకు లభ్యంకాగలవన్న విషయాన్నిగురించి, ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన ఇతరసమస్యలను గురించి ఇంతకుముందే ఇద్దరు రష్యన్ ప్రవీణులు సర్వే జరుపుతున్నారనీ, ఈ ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో స్థాపించబడుతుందనీ శ్రీ మనూభాయ్ షా తెలియజేశారు.

సర్వే ప్రోత్సాహకరంగా వుంటే, ఏదో ఒక విదేశీ సంస్థచే ఈ ఫ్యాక్టరీ స్థాపనకు ప్రణాళిక సిద్ధంచేయిస్తారనీ, బహుశః ఈ ఫ్యాక్టరీ చీనాబ్ లోయ (జమ్మూ రాష్ట్రం) లో నెలకొల్పబడవచ్చుననీ ఆయన చెప్పారు.

30 వేల టన్నుల ఉత్పాదక శక్తితో కాశ్మీరు లోయలో కాగితం, కాగితం గుజ్జు తయారు చేసే ఒక ఫ్యాక్టరీని స్థాపించడానికి ఇదివరకే నిర్ణయం జరిగిందనీ, దీనిలో రెయాన్ గుజ్జు కూడా ఉత్పత్తి అవుతుందనీ ఆయన చెప్పారు.

ప్రైవేట్ రంగంలో దళసరి అట్టలని తయారుచేసే ఫ్యాక్టరీని కూడా ఒకదాన్ని స్థాపించడానికి దరఖాస్తులు కోరబడుతున్నవనీ, ఈ ఫ్యాక్టరీల స్థాపనకు కాశ్మీర్‌లో ఎన్నో అవకాశాలు వున్నవనీ శ్రీ మనూభాయ్ షా పేర్కొన్నారు.

ఔషధ మూలికలను అభివృద్ధి చేయడానికి, కూడా భారత ప్రభుత్వం నిర్ణయించిందనీ, దీనికి కూడా జమ్మూ — కాశ్మీరులలో వాతావరణ పరిస్థితులు ఎంతో అనుకూలంగా వుంటాయనీ ఆయన చెప్పారు. ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్ లిమిటెడ్ సంస్థ త్వరలో కాశ్మీర్ రాష్ట్రంలో వెయ్యి ఎకరాల వనౌషధ క్షేత్రాన్ని ప్రారంభించబోతున్నదనీ, ఈ క్షేత్రం దేశంలో ఒక నూతన ఔషధ పరిశ్రమకు ప్రాతిపదిక ఏర్పరచగలదనీ ఆయన తెలియజేశారు. కాశ్మీర్‌లో బొగ్గు, బాక్సైట్, ఇతర ఖనిజాలు లభించగల ప్రదేశాలు గుర్తించబడినవనీ, చౌకలో రవాణా సదుపాయాలు, విద్యుచ్ఛక్తి లభించకపోవడంఒక్కటే ప్రస్తుతం ఇబ్బందిగా వుందనీ, అవి లభిస్తే అల్యూమినియం ఫ్యాక్టరీని స్థాపించవచ్చుననీ ఆయన వివరించారు.

బాక్సైట్ అభివృద్ధి కార్పొరేషన్ ఒకటి త్వరలోనే ప్రైవేట్ రంగంలో స్థాపించబడుతుందనీ, జమ్మూలో రోజుకు 700 టన్నులు ఉత్పత్తి చేయగల సిమెంటు ఫ్యాక్టరీ త్వరలో నెలకొల్పబడుతుందనీ, దీనికి లైసెన్సు ఇవ్వడం కూడా జరిగిందనీ శ్రీ మనూభాయ్ షా తెలియజేశారు.

ఎలిజబెత్‌విల్లీలో పరిస్థితి

ఏ క్షణంలోనైనా పోరు ప్రజ్వలించవచ్చు

ఎలిజబెత్‌విల్లీ, సెప్టెంబరు 17:— కాటంగా రాజధాని ఎలిజబెత్‌విల్లీలో మరఫిరంగి, రైఫుల్ కాల్పులు వీధులలోవినవస్తున్నవి. సమితికి చెందిన 2,500 మంది సైనికులకు కాటంగా జెండార్మరీలకు మధ్య ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రజ్వరిల్లవచ్చు.

ప్రజలకు ఆహారపదార్థాల సరఫరా పరిస్థితి క్షీణిస్తున్నది.

రాగిగనులు గల, యూనియన్ మైనర్స్ కంపెనీ అయిదురోజులుగా మూసివేయ బడింది.

కాటంగాలోని సమితి సైనికోద్యోగి శ్రీ మైకేల్ టాంబెర్లైన్ రేడియోలో "అంతా ప్రశాంతంగా వుంది" అని పదేపదే ప్రకటిస్తున్నారు.

సీధుల మొగలులో చాటున పొంచివుండి కాల్పులు జరిపేవారు తారాడుతున్నారట.

ఢిల్లీ - మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ నిలుపుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు17:— సెంట్రల్‌రైల్వేలో రైళ్ళరాకపోకలకు అంతరాయం ఏర్పడినందున నేడుఢిల్లీనుంచి బయలుదేరవలసిన మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్, పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌నిలిపివేయబడినట్లు ఉత్తర రైల్వే ప్రకటన వెలువరించింది.

ఢిల్లీనుంచి మద్రాసుకుపెళ్ళే జనతాఎక్స్‌ప్రెస్ సోమవారంనాడు కూడా నిలిపివేయబడుతుంది. అంతరాయం ఏర్పడిన మార్గాలనుంచి ఢిల్లీకిరావలసినరైళ్ళు ఆలస్యంగా నడుస్తాయి.

జపానులో తుపాను: 147 మంది మరణం

టోకియో, సెప్టెంబరు 17:— జపానులో వచ్చిన నాన్‌సీ "టైఫూన్" (తుపాను) కారణంగా నూట అరవై ఆరుగురు మరణించారని, 23 మంది కనుపించడం లేదనీ, 2,892 మందికి గాయాలు తగిలాయనీ ఇప్పటివరకు అందిన వార్తలను బట్టి తెలిసింది.

తుపాను దెబ్బతిన్న కొన్ని ప్రాంతాలనుంచి ఇంకా వార్తలు సరిగా రావడంలేదు. అందుచేత మరణించిన వారి సంఖ్య పెరుగుతుందని అనుకుంటున్నారు.

ఇటీవలి సంవత్సరాలలో వచ్చిన అయిదు పెద్ద తుపానులలో ఈ తుపాను ఒకటయి నప్పటికీ ఈ తుపాను గాలివీచినప్పుడు అంతగా వర్షం కురవలేదు.

447,000 మందికి నిలవ నీడలేకుండా పోయిందని నేషనల్ పోలీసు ఏజెన్సీ ఇవాళ మధ్యాహ్నం ప్రకటించింది.

1, 53200 ఇళ్ళు నివాసయోగ్యం కాకుండా చెడిపోవడమో, నీళ్ళు నిలవడమో సంభవించింది. వీటిలో నివసించే వారు ఇంకొకచోట తలదాచుకోవలసి వచ్చింది.

ముప్పది నౌకలు, బోట్లు మునిగిపోయాయి. ఇంకొక 19 కొట్టుకు పోయాయి. 150 నౌకలకు నష్టం సంభవించిందని రవాణా మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

జడత్‌విల్లీవద్ద కాటంగా సైనికుల తిరుగుబాటు

—: x :—

విదేశీఉద్యోగులను త్రోసిరాజని సమితితో యుద్ధవిరమణ సంధి చేసుకొన్నట్లు వార్త

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, సెప్టెంబర్ 17:— జడత్‌విల్లీ దగ్గర సమితి ఐరిష్ సైనికులతో పోరాడుతున్న కాటంగా సైనికులు తమ విదేశీ ఉద్యోగులపై తిరుగబడి సమితి సైనికులతో యుద్ధవిరమణ సంధి కుదుర్చుకొన్నట్టు వర్తమానం వచ్చిందని మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయం నేటి ఉదయం ప్రకటించింది.

సుమారు 150 మంది సమితి ఐరిష్ సైనికులు గత ఆరురోజులనుంచి జడత్‌విల్లీ వద్ద కాటంగా సైనికులతో పోరాడుతున్నారు.

బెల్జియం ప్రభుత్వం కోరికపైనే అక్కడి బెల్జియన్ పౌరుల రక్షణకోసం వీరు వెళ్లారు.

నిన్న 14 మందితో లొంగిపోయిన ఐరిష్ సైనికోద్యోగి కల్నాన్‌సున్ రెండురోజుల క్రితం పట్టుబడ్డ యూరోపియనులు వదిలివేయకపోతే కాల్చి చంపివేస్తామని కాటంగా సైనికులు బెదిరించారు.

కమాండర్ కల్నాన్‌ను చంపితే తమవద్దవున్న యిద్దరు యూరోపియనులను గాని, ఒకరినిగాని కాల్చివేస్తామని సమితి ప్రధాన ప్రతినిధి శ్రీ కోనార్ ఓబ్రియన్ కెప్టెన్ ఆర్ట్ మెగాసెన్ ద్వారా కబురంపాడు.

డబ్లిన్‌నుంచి ఐరిష్ రక్షణ మంత్రిత్వశాఖ నేడు ఒక ప్రకటన చేస్తూ ముగ్గురు ఐరిష్ సైనికులు నిహతులై వుండవచ్చుననీ, 26 మంది ఖైదీలుగా పట్టుబడ్డారనీ ఏడుగురు స్వల్పంగా గాయపడ్డారనీ ఒక ప్రకటన చేసింది.

శ్రీ షోంబీ తనసందేశములో ఇంకా ఈవిధంగా అన్నారట:

"కాటంగా ప్రజలు లొంగిపోవటం కంటే మిత్రరాజ్య సమితి తరపున వచ్చిన ఆయుధోపజీవులచే చిత్రవధ చేయబడడానికైనా సమ్మతించగలరు.

కాటంగా ప్రభుత్వం బలప్రయోగంద్వారా తమపై విధించబడే పరిష్కారమార్గానికి ఎన్నడూ అంగీకరించదు. లోగడ ప్రకటించినట్లుగానే కాటంగా, కాంగోల సంబంధాల సమస్య నిర్నిబంధమైన రాయబారాలద్వారా మాత్రమే పరిష్కారం కాగలదని పునరుద్ఘాటించ గోరుతున్నది".

కాటంగాలోని షోంబీ బలాలతో పోరాడుతున్న సమితి బలాలకు సహాయంగా అదనపు సేవలు గాని పస్తున్న విమానాలపై కాటంగా జెట్‌విమానాలు దాడులు జరుపుతున్నాయి.

సమితి బలాలు తన దేశంనుంచి ఉపసంహరించబడే షరతుపైనే యుద్ధ విరమణ సంధిని గురించి చర్చించగల నని శ్రీ షోంబీ ప్రకటించారు. తాను తన మంత్రులు ఒక సైనిక ప్రధాన కార్యాలయం నుంచి సమితిపై అటోషటో తేలిపోయేయుద్ధాన్ని సాగించగలమన్నారు.

కాటంగా జెట్ విమానాల నిరోధంవల్ల సమితి విమానాలు రెండు లియోపాల్డ్ విల్లీకి తిరిగి వెళ్ళాయి. కాని ఒకవిమానం రాత్రివేళ ఎలిజబెత్ విల్లీ చేరుకొంది.

జడత్ విల్లీలో ఆరు రోజులుగా కాటంగా ముట్టడులను ప్రతిఘటిస్తున్న ఐరిష్ సైనికులకు సహాయంగా భారతీయ సైనికులు బయలుదేరి వెళ్ళారు. కాని వారు యింకా అక్కడకు చేరుకోలేదు.

కాటంగాలో జరిగిన పోరాటంలో గాయపడిన 17మంది సైనికులు ఎలిజబెత్ విల్లీలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వీరిలో 12 మంది భారతీయులు, ముగ్గురు స్వీడిష్ సైనికులు, ఇద్దరు ఐరిష్ సైనికులు.

అదౌలాతో హామర్‌షెల్డ్ సంభాషణ

లియోపాల్డ్‌విల్లీలో సమితి సెక్రెటరీజనరల్ శ్రీ హామర్‌షెల్డ్ కాంగోలీస్ ప్రధాని శ్రీ సిరిల్ అదౌలాతో నేడు రెండు సార్లు సంభాషణలు జరిపారు.

బ్రిటీష్ విదేశాంగ ఉపమంత్రి లార్డ్ లాన్స్‌డౌన్‌తో కూడా సంభాషించారు.

వచ్చేవారారంభంవరకు సెక్రెటరీ జనరల్ యిక్కడ వుండడానికే ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఎలిజబెత్‌విల్లీలో నిన్న పోరాటం నిలిచిపోయిందెదురుగా కాల్పులుమాత్రం జరుగుతున్నాయి. అయితే పరిస్థితి మాత్రం ఉద్రిక్తంగానే వుంది. నగరాన్ని సమితిబలాలుపూర్తిగా అదుపులో పెట్టుకొనట్లు కనిపిస్తుందని కూడ ఈ వార్తలు తెలుపుతున్నాయి.

కాటంగా జెట్ విమానాలు జరుపుతున్న దాడుల మూలంగా కాటంగా విమానాశ్రయాల ద్వారా తమ సేనలకు అదనపు సహాయాన్ని అందజేయడంలో సమితి చిక్కుల నెదుర్కొంటున్నది.

ఐరిష్ విదేశాంగమంత్రి ప్రకటన

డబ్లిన్, సెప్టెంబరు 16: ఐరిష్ విదేశాంగమంత్రి శ్రీ ఫ్రాంక్ ఐకిన్

(మిగతా 2 వ పేజీలో)

షోంబీకి రొడీషియా తోడ్పాటు

మందులు, ఆహారపదార్థాలు వెంటనే పంపడానికి వాగ్దానం

ఎలిజబెత్‌విల్లీ, సెప్టెంబరు 17:— రొడీషియన్ ఫెడరల్ ప్రధాని సర్ రాయ్ వెలన్‌స్కీ నేడు శాలిస్బరీలోఒకప్రకటనచేస్తూ తన ప్రభుత్వం కాటంగా ప్రెసిడెంట్ శ్రీ షోంబే బలాలకు వైద్య సహాయాన్ని, ఆహార పదార్థాలను హుటాహుటిగా పంపిస్తున్నదని ప్రకటన చేశారు.

తుది పోరునివరకు కాటంగా తన స్వాతంత్ర్యం కోసం పోరాడడానికే నిశ్చయించుకున్నట్లు ప్రెసిడెంట్ షోంబీనుండి తనకు వర్తమానం వచ్చిందని కూడా సర్ రాయ్ వెలెన్‌స్కీ తొందరగా ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

అమెరికా, రష్యాలచే మరి 2 అణ్వస్త్ర పరీక్షలు

—అణుశక్తి సంఘం ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 17:— అమెరికా రష్యాలు నేడు మరిరెండు అణ్వస్త్ర పరీక్షలు జరిపినట్టు అణుశక్తి సంఘం ప్రకటించింది.

అమెరికా తన అణ్వస్త్ర పరీక్షను వ్యుత్య్ధూళి ప్రమాదంలేకుండా భూగర్భంలో జరిపింది. రష్యా వాయుమండలంలో అణ్వస్త్ర పరీక్ష జరిపింది.

అమెరికా అణ్వస్త్ర పరీక్ష జరుపటం యిది రెండోసారి. నిన్నటి దినం భూగర్భంలో అమెరికా ఒక అణ్వస్త్ర పరీక్ష జరిపింది.

సోవియెట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలు పునః ప్రారంభించిన తరువాత ఇది 11 వ అణ్వస్త్ర పరీక్ష.

అమెరికా అణ్వస్త్ర పరీక్ష నెవడా ప్రాంతములోని భూగర్భంలో జరిగినట్లు అణుశక్తి సంఘం తెలుపుతున్నది.

ఎన్నికలలో పర్యటన

పరిమితం చేసుకోదలచినట్టు నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17— ఈసారి జనరల్ ఎన్నికలలో తను పూర్వం పర్యటించినంత ఉధృతంగా పర్యటించబోనని ప్రధాని నెహ్రూ నేడు యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

తప్పకుండా కొన్ని స్థలాలలో పర్యటిస్తాను కానీ వయస్సుదృష్ట్యాను,అనేక కార్యక్రమాలుండటం వల్లను పూర్వం పర్యటించినంతగా పర్యటించబోనని ఆయన అన్నారు.

రెడీ స్టాకు

హంగేరియన్ కార్టటిక్ జయంట్ టైరులు

825 × 20 × 12 ప్లై
750 × 20 × 10 ప్లై

ఎస్. టి. సి. చే నిర్ణయించిన ధరలకు దొరకును.

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

రాంకిషన్ కుల్వంత్ రాయ్

33. శంబుదాస్ వీధి, మద్రాసు-1.

Phone: 22625 & 22626

BOILER TUBES
బాయిలర్ ట్యూబులు
సీల్ ప్లాంజెస్ సి.ఐ. లంక్ ఎం. ఎస్. స్ప్రింగులు
M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3.
Phone: 39183.

మంచి పుస్తకాలు
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:-......రూ. 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు......రూ. 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు......రూ. 3-50.
ధనార్జక రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు.రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు.రూ.5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50.
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి.పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర.

హెడెంజా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ట్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల ఏజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
NATHAN & Co., Tiruchirapalli-3.

మంచి కమీషన్ పద్ధతిపై సబ్బులు అమ్ముటకు ఏజంట్లు కావలెను. వివరములకు:
చంద్రా సోపు వర్క్సు,
గంటాలమ్మ గుడివీధి, రాజమండ్రి,

పుస్తకములు

పారిశ్రామిక వేత్తలు—300 జపానీస్ గృహ పరిశ్రమలు పుస్తకం చదవండి. రు. 10/—
K. MANUBHAI CO.
ANAND (KD)

అమ్మకము

కార్ స్టాండర్డ్ 14 హా. ప. 1947 మోడల్ మంచిస్థితిలో వున్నది. సుమారు గ్యాలనుకు 30 మైళ్ళు నడుస్తుంది. వివరములకు: కె. వెంకటరావు, 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

కావలెను

బి.ఏ., బి. యిడి., గ్రాడ్యుయేట్లు, 2. సెకండరీలు హిందీ, తెలుగు., 3. ఉపాధ్యాయులు హయ్యర్ గ్రేడు, కుట్టుపని నర్సరీకులు.

పోలీసులను కలవరపరచిన దృశ్యం

కొండగట్టుమీద కపోలు

హైదరాబాద్, సెప్టెంబరు 15:—

ప్రదర్శన సంఘం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 13:—

బెర్లిన్ సమస్య:

పాశ్చాత్య విదేశాంగ మంత్రుల ప్రకటన

ఈ శరత్కాలంలోనే ఉభయకూటాల మధ్య సంప్రతింపులకు అవకాశం

వాషింగ్టన్, సెప్టెంబర్ 16:—

బెర్లిన్ సమస్యతో సంబంధంగల అందరిహక్కులను, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, చర్చలు జరపడానికి ఉభయపక్షాలు సంసిద్ధంగా ఉంటే, సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం సాధ్యపడగలదని, నాల్గు పాశ్చాత్యరాజ్యాల విదేశాంగ మంత్రులు నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

బెర్లిను, జర్మనీ సమస్యలపై సోవియట్ యూనియన్‌తో సంప్రదింపులు జరుపేనిమిత్తం సహేతుకమైన ప్రాతిపదికను అన్వేషించడానికి కృషి చేయాలని విదేశాంగ మంత్రులు అంగీకరించినట్లు కూడా ఈ సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

అమెరికా విదేశాంగశాఖ కార్యాలయములో విదేశాంగ మంత్రులు చర్చలు జరుపుతున్నారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్, బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ లార్డ్ హోం, ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ మూర్విల్లీ, పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి శ్రీ బ్రెంటానో ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

శరత్కాలంలో ఉభయకూటాల చర్చల సంభవం

రష్యా కనుక యిచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉన్నట్లయితే బెర్లిను విషయ పరిస్థితిపై ప్రాకృశ్చిమ రాజ్యాల చర్చలు ఈ శరత్కాలంలోనే సంభవం కాగలవని నాల్గు పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రుల చర్చల ద్వారా తెలియవస్తున్నది.

మూడు రోజులనుండి సాగుతున్న పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రుల చర్చలు నేడు తుది ఘట్టం చేరుకున్నవి.

ఎట్టి నిర్బంధం లేకుండా సంప్రదింపులు జరుపడానికి రష్యా సిద్ధంగా ఉంటే పశ్చిమ రాజ్యాలు కూడా అందుకు సిద్ధంగా వున్నవని సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోకు స్పష్టంగా తెలుపడానికి పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్‌కు అధికార మిచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

బెర్లిన్‌పై ప్రాకృశ్చిమ సంభాషణలు విదేశాంగ మంత్రుల స్థాయిలో జరుగనున్నవి. వచ్చేవారం శ్రీ డీన్‌రస్క్ శ్రీ గ్రోమికోను న్యూయార్క్‌లో కలుసుకునే అవకాశా లున్నాయి.

మద్యనిషేధం అమలుకు తేదీ

ప్రధాని నెహ్రూ ఛలోక్తి

ఢిల్లీ, సెప్టెంబరు 17:—

ప్రధాని నెహ్రూ బెల్‌గ్రేడ్, మాస్కో ...

పాకిస్తాన్ ఉద్యోగులపై కైరాన్ ఆరోపణ

పాక్ విదేశాంగశాఖ ఖండన

కరాచీ, సెప్టెంబరు 16:—

ముస్లిం వక్ఫ్ బోర్డు అధ్యక్షుడుగా డా. అబ్దుల్ లతీఫ్ ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబరు 17:—

(6 వ కాలం తరువాయి)

శ్రీ ప్లవనామ సంవత్సర భాద్రపద శుద్ధ అష్టమి

1961 సెప్టెంబరు 18, సోమవారం

సైనికుల తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

నేడు యిక్కడ ఒక ప్రకటన చేస్తూ కాంగోలోని సమితి జరిష్ సైనికులను ప్రస్తుతం ఉపసంహరించుకునే ప్రసక్తి రానేరాదని అన్నారు.

అదనపు బలాలు పంపబడగలవా అని ప్రశ్నించగా అదినేరే మాట అన్నారు.

డాక్టర్ విన్నర్ ప్రకటన

కాటంగాలోని సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ విన్నర్ ఒక ప్రకటన చేస్తూ శ్వేత జాతీయులు తప్పితే మిగిలిన ప్రజలు ఎలిజబెత్‌విల్లీ రోనూ, యితర పట్టణాలలోనూ కూడ శాంతంగానే వున్నారన్నారు.

ఉత్తర కాటంగాలో విదేశ ఉద్యోగులు తొలగించబడిన పిదప సమితి సైనికులకు, కాటంగా శెండార్మరీకి మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగుతున్నవన్నారు.

బ్రిటిష్ ఆరోపణలకు ఢిల్లీ విస్మయం

ఢిల్లీ, సెప్టెంబరు 16:—

కాటంగాలోని భారతీయ సైనికులను గురించి బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషన్ కొన్ని బ్రిటిష్ పత్రికలు చేస్తున్న ప్రకటనలపట్ల భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి విస్మయం వెలిబుచ్చారు.

కాటంగాలోని పోరాటంలో భారతీయ సైనికులు ఒక రెడ్‌క్రాస్ అంబ్యులెన్స్ శకటంపైన డ్రైవర్‌పైన కాల్పులు జరిపినట్లు ఆరోపించబడిందని కాటంగాలోని సమితి సేనలు జరిష్ దళాలైనా, భారతీయ దళాలైనా సమితి సైన్యాధికారుల ఉత్తరువు ననుసరించే వర్తిస్తు వుంటాయని సమితి సైనికులు తమ ఆత్మరక్షణకై కాల్పులు జరిపారని ఈ ప్రతినిధి అన్నారు.

ప్రత్యేకంగా ఆ దళమని, ఈ దళమని ఆరోపించడం సమితి సమైక్య కృషికి భంగకరమని, కాటంగాలో జరిగిన [illegible] ఏం భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

అదౌలా ప్రభుత్వ నిర్ణయం

సత్వర యుద్ధవిరమణ సాధనకు అమెరికా సూచన

మునంగో బెదిరింపు

బ్రస్సెల్స్‌లో ఇండియా ఎంబసీవద్ద బందోబస్తు

104 వ ఏట పుత్ర జననం

న్యూయార్క్, సెప్టెంబర్ 16:— తన వయస్సు 104 ఏళ్ళు అని చెప్పుకొంటున్న జాన్ జాన్సన్ ఆనే క్వీన్ తెండ్ నివాసి రెండవ భార్య అరోలా (వయస్సు 33 ఏళ్ళు) మొన్ననే ఒక కొడుకును కన్నది.

తన వయస్సును నిరూపించ డానికి జాసీపడ్డ జనన సర్టిఫికెట్టు లేదు. "నేను పుట్టినప్పుడు అట్టి సర్టిఫికెట్టులు లే"నని అతడు అన్నాడు.

"మొత్తం మీద ఆయుధ విసర్జన జరగాలి"

అంతర్జాతీయ సమావేశం ప్రకటన

లండన్, సెప్టెంబరు 16:—

ఆయుధ విసర్జన సమస్యపైన, ప్రపంచంలో నెలకొనివున్న ఉద్రిక్తతలను తగ్గించడంపైన మూడు రోజులుగా యిక్కడ జరిగిన అంతర్జాతీయ సమావేశం మొత్తం మీద ఆయుధ విసర్జన ...

యోగిరాజ్ సూర్యదేవ్ విజ్ఞప్తి

నిరాహారదీక్ష విరమించాలని తనను కోరవలదని

హేతువిరుద్ధమైన, జాతి విరుద్ధమయిన లక్ష్యంకొరకు తారాసింగ్ నిరాహారదీక్ష సాగించి నంతకాలం దీనిని ఎదుర్కొనడానికి తానుకూడా నిరాహారదీక్షను సాగించగలనని శ్రీ యోగిరాజ్ తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఒరిస్సా సరిహద్దులో చిన్న నీటి వనరులు

ప్రాజెక్టుల నిర్మాణానికి ఉభయ రాష్ట్రాల మధ్య అంగీకారం

హైదరాబాద్, సెప్టెంబర్ 17:—

ఒరిస్సాలో చిన్ననీటి వనరుల హెడ్‌వర్క్సు నిర్మింపవలసి ఉండి, నీటికింద ఆయకట్టు భూములు ఆంధ్రలో ఉంటే, అటువంటి ప్రాజెక్టులను ఒరిస్సా ప్రభుత్వం నిర్మించాలనీ, వాటికి అయేఖర్చు దామాయిషాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరించాలనీ ఇటీవల జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో అంగీకారం కుదిరింది.

ఇటువంటి చిన్న నీటివనరుల ప్రాజెక్టుల నిర్మాణం ఒరిస్సా ప్రభుత్వ యాజమాన్యంలో జరుగుతుంది. అవసరమయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక సహాయం చేస్తుంది.

బరహంపురంలో ఉభయ రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరిగింది. సరిహద్దులలోని అంటే విజయనగరం, బరహంపురంలోని ఆయా ...

బ్రిటన్‌లో తుపాను బీభత్సం

పదకొండుమంది మరణం

లండన్, సెప్టెంబరు 17:—

... ఉత్తర లండన్‌డెర్రీ ప్రాంతములో తుఫాను గాలి గంటకు 103 మైళ్ళ వేగంతో వీచింది.

తుఫాను గాలికి ఒక చెట్టు విరిగి రోడ్డుమీద పోతున్న ఒక కారుపై పడింది. ఆ కారులోఉన్న నలుగురు స్త్రీలు వెంటనే మరణించారు. ఐరిష్ రిపబ్లిక్‌లో అయిదుగురు, ఉత్తర ఐర్లండులో ఇరువురు మరణించారు.

లజ్జాకరం

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యంగా బ్రిటన్ నిరసించడం "అత్యాశ్చర్యాన్ని కలిగిస్తున్నదనీ, అంతకంటె సిగ్గుచేటు పని మరొకటి లేదనీ" శ్రీ నెహ్రూ అన్నారు.

... సర్ రాయ్ వెలెన్‌స్కీలు తమ "స్వాతంత్ర్య యోధుడు శ్రీ షోంబేని" సమర్థించడానికి గల కారణాలను అర్థం చేసుకోగలమనీ, అయితే బ్రిటన్‌లోని కొన్ని వర్గాలుకూడా భళాభళీ అనడం విచారకరమనీ ప్రధాని అన్నారు.

సమితి చర్యను అమెరికా సమర్థించడాన్ని తాను పూర్తిగా హర్షిస్తున్నా నన్నారు.

భారతీయ సైనికుల చర్యను బ్రిటిష్ పత్రికలు తీవ్రంగా విమర్శించడాన్ని గురించి ప్రస్తావిస్తూ తాను యీ విషయంలో దర్యాప్తుకు సిద్ధపడగలనని, అయితే యిది వ్యక్తుల సమస్య గాక కాంగో సమైక్య స్వాతంత్ర్యాలకు సంబంధించిన చర్య అని గమనించాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఏడాదిక్రితమే తీసుకో బడవలసిన ఈ చర్యకు అప్పట్లో సమితిని సమర్థిస్తూనే వుండే కొన్ని అగ్రరాజ్యాలు అడ్డుపడి శ్రీ షోంబేవంటి వారిని సమర్థించడం జరిగిందని ప్రధాని విశదంచేశారు.

బెల్‌గ్రేడ్ సభ

బెల్‌గ్రేడ్ సభ కొత్త సత్ఫలితాల నిచ్చిందని, యిటువంటి సమావేశాల వల్ల అద్భుతాలేవో జరగగల వనుకోరాదనీ, అక్కడి రాజ్యాల మధ్య విభేదాలేవో ఏర్పడినట్లు వ్యాపించిన వార్తలలో చాలా అత్యుక్తి కలదన్నారు.

సమావేశం చెయ్యదగు ప్రకటనపై కమిటీలో చర్చ జరిగిందని సభ అయిదు నిమిషాలలో దాని నామోదించిందనీ ఎట్టి తర్జన భర్జనలు సభలో జరగలేదనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

పంజాబీ సుబా

పంజాబీసుబా సమస్యను గురించి యోచించవలసిందిగా పార్లమెంటులో తాను ప్రతిపాదించిన ...

అణ్వపరీక్షలు

(మిగతా 2 వ కాలంలో)

ఆంధ్రలో పొగాకు నిల్వల విడుదలకు చర్యలు

తూర్పు యూరప్ దేశాలతో కేంద్ర ప్రభుత్వం రాయబారాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 17:—

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు వ్యాపారస్తులవద్దనున్న నిలవ పొగాకు విడుదలచేయడానికి కొన్ని తూర్పు యూరప్ దేశాలతో భారతప్రభుత్వం రాయబారాలు జరుపుతున్నది. వస్తు మార్పిడిద్వారా పొగాకు విడుదలచేయాలని ప్రయత్నిస్తున్నది.

ట్రాక్టర్లు ఇచ్చి వాటి ఖరీదుకు పొగాకు కొనడానికి కొన్ని దేశాలు అంగీకరించాయని తెలిసింది. దాదాపు పదిలక్షల పౌన్ల పొగాకు అమ్ముడుపోక గుంటూరు ప్యాకర్లవద్ద నిలవ ఉండిపోయింది. ...

మెక్సికో జాతులపై సాయుధుల దాడి

40 మంది మరణించినటుల వార్త

అగ్నేయాసియా పత్రికా సంపాదకుల సదస్సు

అక్టోబర్ 13 న కొలాలంపూర్‌లో ప్రారంభం

నర్మదా, తపతీ నదులకు మళ్లీ వరద

లేఖలు:

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయఃపరిమితి

ఆర్యా,

ఆంధ్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగవిరమణ వయస్సు 55 నుండి 56 సం.లకు పెంచినట్లు స్పష్టపరచి యున్నను, రెండవ పేరాలో దీనిని 1—4—61 తేదీనుంచి ఉద్యోగము నుండి విరమించనున్నవారికి వర్తించునట్లు నిర్ణయించిరి.

1—4—61 వ తేదీకి ముందుగా కూడ, ఉద్యోగవిరమణ గావించియు, 56 సం. లు పూర్తికానివారు కొందరుందురు. అట్టివారికీ ఉత్తరువు సరిగా వినియోగపడుట లేదు. గాన 1—4—61 నుండి అనుటకు బదులు, 1—4—61 వ తేదీకి ముందుగాని, వెనుకగాని, ఉద్యోగవిరమణ జేయువారందరికి 56సం. పూర్తి యగువరకు ఈ ఉద్యోగమును పొడిగించినట్లు సవరించిన ఆ ఉత్తరువు 56 సం. లు పూర్తికాని వారందరికీ వర్తించును.

ఎం. జి. వి. జె. సత్యనారాయణమూర్తి,
పలాస, శ్రీకాకుళం జిల్లా.

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల అలవెన్సు

... నిర్ణయించినరేట్లను నవాత్రము యిచ్చిన వ్యవసాయకూలి నష్టపడును.

మామూలుగా ప్రస్తుతము అరకలతోసహా వచ్చే మనిషికి రోజుకు షుమారు ఒకటవ మండలములో మాగాణిప్రాంతములలో దమ్మిడు, మెట్టప్రాంతములలో వాణిజ్యపుపైరుల దున్నుటకు, వరుసగా 12 రూపాయిలు,8 రూపాయలు ఎక్కువప్రాంతములలో యిచ్చుచున్నారు. కాని ప్రభుత్వమువారు ప్రకటించిన అరకలరేట్లు జాబితాలో వరుసగా 3 మండలములలోను 4.50, రు 4 రు, 3 ప్రకటించినారు. ఈరేట్లప్రకారము రైతులు గాని, అరకపై ఆధారపడిన వ్యవసాయకూలిగాని దున్నుటకు సమ్మతించరు.

ఈ లోపమునను సవరించి రైతుకూలీల సామరస్యమునకు తోడ్పడెదరనిఆశించు చున్నాను.

రావిపాటి జగన్మోహనరావు, కిలేశపురం,

మూడేళ్ళయినా పూర్తికాని రోడ్ పని

ఆర్యా,

పార్లీరహిత ప్రజాస్వామ్య వ్యాప్తికై ప్రచారం తగదు

రైల్వే ఉద్యోగాల దరఖాస్తుదార్ల ఇబ్బందులు

కృష్ణా-గోదావరీ నదీగర్భాల పూడికతీయడం అవసరం

వ్యవసాయ కూలీల కనీస వేతనాలలో లోపాలు

బెర్లిన్ సమస్య

వీరవాసరం-భీమవరం మధ్య సిటీబస్సులు

ఆర్. టి. సి. బస్సులు

గుంటూరులో స్టేడియమ్ సమస్య

విజయవాడపై కృష్ణకు కరకట్ట సమస్య

'రాష్ట్ర మొత్తంపై పంటల పరిస్థితి సంతృప్తికరం'

దుర్భిక్ష ప్రాంతాలయిన అనంతపురం, చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వం తీసికొంటున్న చర్యలపై శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, సెప్టెంబరు 16:— అనంతపురంజిల్లా అంతటా, చిత్తూరు జిల్లాలోని రెండు తాలూకాలలో తప్ప, మొత్తం రాష్ట్రమంతటా ఈ ఏడాది పంటల పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రా రెడ్డి ఇక్కడ ప్రకటించారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ అనంతపురం జిల్లాలో పరిస్థితులు పరిశీలన నిమిత్తం వ్యవసాయశాఖ డైరెక్టర్ ఇటీవల పర్యటించారని సివిల్ సరఫరాల డైరెక్టర్ కూడా త్వరలోనే వెళ్లి జిల్లా పరిస్థితులను చూసిరాగలరని వ్యవసాయమంత్రి అన్నారు.

అనంతపురం జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాలలో చౌక ధాన్యం డిపోలను నెలకొల్పడం జరిగిందని, దుర్భిక్ష ప్రాంతాలలో ప్రజల సహాయార్థం ప్రభుత్వం అనేక చర్యలను తీసికొన గలదని శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటించారు.

రాయలసీమలో బావుల త్రవ్వకానికై కేటాయించిన 31 లక్షల రూపాయలలోను ఎక్కువ మొత్తాన్ని అనంతపురంలోనే ఖర్చుపెట్టబడుతుందని అన్నారు.

పంటల పరిస్థితి మెరుగుగా వున్నందున, వరంగల్లు జిల్లాలో జొన్నలధర నూటికి నలభై వంతులవరకు పడిపోయిందని మంత్రి వెల్లడి చేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన వివరాలు

వ్యవసాయ మంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 16:— రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన వివరాలనుగూర్చి డాక్టర్ కమ్మింగ్, శ్రీ స్టీవెన్‌సన్‌లతో చర్చలు జరిపానని వ్యవసాయమంత్రి శ్రీ యన్.రామచంద్రారెడ్డి పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

శ్రీ స్టీవెన్‌సన్ ఉత్తరప్రదేశ్‌లో రుద్రాపురం వ్యవసాయకళాశాల వైస్ ఛాన్సెలర్.

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినబిల్లులో కొన్ని సూచనలు వారు చేశారనీ, ఈ సూచనలను కొన్ని సూచనలువారుచేశారనీ, ఈసూచనలను సెలెక్టు కమిటీ ఆలోచిస్తుందనీ వ్యవసాయమంత్రి వివరించారు.

తిరుపతిలో వ్యవసాయకళాశాలనూతన భవనానికి శంకుస్థాపన వచ్చేనెలజరుగుతుందని వ్యవసాయమంత్రి చెప్పారు.

ఇండియాలో స్త్రీ పురుష జనాభా నిష్పత్తి

స్త్రీ జనాభా తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్16:— ఇండియాలో అంతకంతకు పురుషజనాభా కంటె స్త్రీ జనాభా తగ్గుతున్నట్టు 1901 నుంచి 1961 వరకు—60 సంవత్సరాలలెక్కల వల్ల తెలుస్తున్నది.

1901—1961 సంవత్సరాల మధ్య కేరళ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో స్త్రీ పురుషజనాభాల నిష్పత్తి మారుతూ వచ్చింది. అస్సాం, బీహారు రాష్ట్రాలలో 1951—1961 సంవత్సరాలమధ్య ఈనిష్పత్తి స్థిరంగా వుంది. గుజరాత్‌లో స్త్రీజనాభాకాస్త తగ్గింది. మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లలో స్త్రీ జనాభా క్రమంగా తగ్గుతూ వస్తున్నది.

పంజాబ్‌లోనూ, బెంగాల్‌లోనూ స్త్రీ జనాభా పెరిగింది. స్త్రీ జనాభాను గురించి అవరోహణ క్రమంలో జాబితా తయారుచేస్తే ఒక వింత విషయం తేలింది. 22 వ అక్షాంశ రేఖకుఉత్తరంగా పోయినకొద్దీ స్త్రీజనాభాతగ్గుతుంది. దక్షిణంగా పోయినకొద్దీ స్త్రీ జనాభా పెరుగుతుంది. ఈ అక్షాంశానికి ఉత్తరానవున్న రాష్ట్రాలలో రాజస్థాన్‌లో స్త్రీ పురుషుల జనాభా నిష్పత్తి 908:1000, ఉత్తరప్రదేశ్‌లో 908:1000, జమ్ము కాశ్మీర్‌లో 883:1000, పశ్చిమ బెంగాల్‌లో 879: 1000, అస్సాంలో 877: 1000 పంజాబ్‌లో 868:1000 వున్నది. 22వఅక్షాంశరేఖకు దక్షిణానవున్న రాష్ట్రాలలో కేరళలో 1002:1000, మైసూరులో959:1000, గుజరాత్ లో 939:1000, మహారాష్ట్రలో, 935, మధ్యప్రదేశ్‌లోనూ 991: 1000 వున్నది.

బెంగాల్‌లో సెకండరీ స్కూల్ టీచర్లజీతాలు

కలకత్తా, సెప్టెంబరు 16:— పశ్చిమ బెంగాల్‌లోని ప్రభుత్వేతర సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలస్కేళ్ళను పెంచుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

మాస్కో, సెప్టెంబరు 16— ఆఫ్ఘనిస్థాన్ ఉపప్రధాని మహమ్మద్‌నయీమ్ నేడు కాబూల్‌నుంచి మాస్కోకు బయలుదేరినట్టు "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది.

రాయలసీమలో క్షామ నివారణ

కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 16:— రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలలోని క్షామ ప్రాంతాలలో ప్రజల సహాయార్థం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసికోవాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నేడు తీర్మానించింది.

రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలలో అనేక ప్రాంతాలలో క్షామపరిస్థితులు ఏర్పడినందుకు కమ్యూనిస్టు కార్యవర్గం ఆందోళనను తెలియజేసింది.

నిత్యం క్షామబాధకు గురిఅయ్యే రాయలసీమ ప్రాంతంలో కరువునివారణకు తక్షణచర్యలతో పాటు శాశ్వత చర్యలు తీసికోవాలని ప్రభుత్వానికి కమ్యూనిస్టు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణాన్ని త్వరితగతిని సాగించడం, శ్రీశైలం ప్రాజెక్టును వెంటనే ప్రారంభించడం, ఇతర మధ్యతరహా ప్రాజెక్టులను చేపట్టడం మొదలైన పనులు జరగాలని కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం తన తీర్మానంలో వ్యక్తం చేసింది.

మానభంగంచేసినట్లు పోలీసులకు ఫిర్యాదు

రైల్వేకళాసీ అరెస్టు

నెల్లూరు, సెప్టెంబరు 17:— నెల్లూరు రైల్వే ఎలక్ట్రిసిటీ పంపింగ్ ఇంజన్ కళాసీ శ్రీ కె. రుక్మాంగద అనే ఆసామీ, కావలి తాలూకా కొండాపురం గ్రామస్తురాలు శ్రీమతి అప్పలూరి సరోజ (వయస్సు 25 సం) పెన్నారు వంతెన దగ్గర వున్న రైల్వే పంపింగ్ స్టేషనువద్ద గత మంగళవారం రాత్రి తొలిభాగంలో యీ సరోజాను పైనజెప్పిన రుక్మాంగద అనే ఆసామీ మానభంగం చేశాడని తెలియవచ్చింది. దౌర్జన్యంచేసి బలవంతాన రుక్మాంగద తన్ను మానభంగం చేశాడని రైల్వేపోలీసులకు శ్రీమతి సరోజ ఫిర్యాదు చేయగా సెప్టెంబరు 13 వ తేదీన రుక్మాంగదను అరెస్టుచేసి మరునాడు 14 న నెల్లూరు జూడిషియల్ సెకండు క్లాస్ మేజిస్ట్రేటుగారి వద్ద రిమాండుకోసమని అతనిని హాజరు పరచారు, శ్రీమతి సరోజను వైద్యపరీక్ష నిమిత్తం పంపారు.

ప్రమాదం

నెల్లూరు తాలూకా అల్లిపురం గ్రామస్తుడు 30 సంవత్సరములు వయస్సు కల సుబ్బయ్య అనే ఆయన కొడవలూరు, పడుగుపాడు రైల్వేస్టేషన్ మధ్య రైలుబడ్డీలు దాటబోయి గుడ్సుబండి క్రింద పడిపోయినాడు. అతని రెండుకాళ్లు తెగిపోయాయి. ఆ గుడ్సుబండిలోనే అతనిని నెల్లూరు తీసుకువచ్చారు. కాని నెల్లూరు ప్లాట్‌ఫారం మీద ప్రాణాలు విడిచాడు.

అకాలీల ఊరేగింపు ప్రయత్నం

పోలీసుదాడులపట్ల నిరసన సూచకంగా

అంబాలా, సెప్టెంబరు 17:— నిషేధాజ్ఞను ఉల్లంఘించి మంజీ సాహెబ్ గురుద్వారానుంచి నేటిఉదయం వూరేగింపు జరపడానికి అకాలీలు ప్రయత్నించారు. కాని పోలీసులు కలుగజేసుకుని వూరేగింపు ప్రయత్నం సాగనీయలేదు. పంజాబులోగురుద్వారాలపైన పోలీసులు జరిపిన దాడులను నిరసించడానికి ఈ వూరేగింపు సాగించాలని ఏర్పాటు చేశారు.

పోలీసు అశ్వదళాలు వూరేగింపును చెదరగొట్టాయి. పోలీసులపైన చెప్పులు, రాళ్ళు కొంతమంది విసిరారు.

వూరేగింపు దార్లలో ఎనిమిదిమందిని పోలీసులు అరెస్టు చేశారట. వీరిలో ఒక స్త్రీ కూడా ఉంది.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం

అమృత్‌సర్, సెప్టెంబరు 17:— మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం నేడు (నిరాహారదీక్ష 34 వ రోజు) మరీక్షీణించినదనీ, మూలశంకవ్యాధివల్ల రక్తం ఎక్కువగా పడుతున్నదనీ, అకాలీదళ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రాత్రి అంతా ఆయన రెప్పవాల్చలేదనీ, ప్రశాంతంగా లేరనీ ఆ ప్రతినిధి చెప్పారు. ఆయన స్థితి చాలా నీరసంగా ఉందన్నారు. బలహీనత జాస్తీ అయిందన్నారు. నేటి ఉదయం ఆయనను వైద్యులు పరీక్షించలేదు.

మాస్టర్ తారాసింగ్ పక్కమీద ఇటు అటు కదలలేకుండా ఉన్నారనీ, అకాలీ వర్గాలలో ఆందోళన ప్రబలిందనీ ఆయన చెప్పారు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం

అమృత్‌సర్, సెప్టెంబరు 17:— యోగిరాజ్ సూర్యదేవ్ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 34 రోజులయింది. ఇప్పటివరకు వీరి బరువు ముప్పది పౌన్లు తగ్గిందని వైద్యులు ప్రకటించారు.

వీరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రకటించారు.

వైద్యులు నేటి ఉదయం ఈయనను పరీక్షించారు. క్రిందటిరాత్రి ఒకగంట సేపు మాత్రం, మధ్య మధ్య మేలుకొంటూ, నిద్రించారనీ, రాత్రంతా ప్రశాంతంగా లేరనీ, చాలా దుర్బలంగా ఉన్నారనీ ప్రకటించారు.

రక్తపుపోటు ఇవాళ తగ్గడం ఆందోళనకరంగా ఉన్నదని వైద్యులు ప్రకటించారు.

"కేంద్రప్రభుత్వం ఆదిశేషుడు"

ప్రధాని నెహ్రూ అభివరన

ఢిల్లీ, సెప్టెంబరు 17:— "కేంద్ర ప్రభుత్వం ఆదిశేషుడు" అని ఇవాళ ప్రధాని నెహ్రూ అభివర్ణించారు.

భూకమతాల గరిష్ఠ పరిమితిని మించి ఉన్న భూమి పంపకం విషయంలో బీహార్, పంజాబు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మధ్య ఉన్న అభిప్రాయభేదాలను పత్రికా విలేఖరుల సమావేశంలో ఒక విలేఖరి ప్రధాని దృష్టికి తీసుకురాగా ఆయన ఈ వర్ణన చేశారు.

మిగులు భూమిని సహకార సంఘాలకుగాక భూమిలేని బీదలకు వ్యక్తిగతంగా ఇవ్వాలని రాష్ట్రాలు నిర్ణయించినటులతె లున్నున్నదని ఒక విలేఖరి ప్రధాని దృష్టికి తీసుకువచ్చారు.

కేంద్ర ప్రభుత్వంలో ఒక శాఖ ఏ అభిప్రాయాన్ని ప్రకటించిందో తనకు తెలియదనీ, కేంద్ర ప్రభుత్వం వేయితలల శేషునివంటిదనీ శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ అభివర్ణించారు.

ఆగ్నేయ ఆసియాలో ఆరోగ్యకార్యక్రమాలు

1960-61 నివేదిక

ఢిల్లీ, సెప్టెంబర్ 18 :— చాలినన్ని నిధులు లేనందున, శిక్షణ పొందిన వ్యక్తుల కొరత ఉన్నందున, పల్లె ప్రాంతాలలో పనిచేయడానికి డాక్టర్లు యిష్టపడనందున ఆగ్నేయాసియా ప్రాంతంలో ఆరోగ్య కార్యక్రమాల అమలు సరిగా జరగడంలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ తయారు చేసిన 1960—61 వ నివేదికలో ఉదహరించారు. ప్రాంతీయ డైరెక్టర్‌డాక్టర్‌సి.మణి ఈ నివేదికను తయారు చేశారు. ఉదక మండలంలో రేపటినుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కమిటీ 14 వ సమావేశం జరుగనున్నది. సమావేశానికి యీ నివేదికను సమర్పిస్తారు.

దండకారణ్యం అభివృద్ధి కార్యక్రమం

సమగ్రంగా సంపూర్ణంగా నిర్వహిస్తామని ప్రధాని నెహ్రూ ప్రకటన

తూర్పు బెంగాల్ కాందిశీకులు వెళ్ళకపోతే అక్కడ ఇతరులకు పునరావాస సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 :— దండకారణ్యం అభివృద్ధి కార్యక్రమం సంపూర్ణంగాను, సమగ్రంగాను, కొనసాగిస్తామని, ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ చెప్పారు.

తూర్పు బెంగాలు శరణార్థులు అక్కడకు వెళ్ళి నివాసం ఏర్పరచుకోని పక్షములో ఇతరులు వెళ్లగలరని ఆయన అన్నారు.

నెహ్రూ ప్రతినెలా జరిపే పత్రికా విలేఖరుల సమావేశములో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

దండకారణ్యంలో నివాసం ఏర్పరచుకోవడానికి తూర్పు బెంగాలు శరణార్థులకు అన్ని అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం సంకల్పించి వుండటంవల్ల ఇతరులు దండకారణ్యానికివెళ్ళడం పై ప్రస్తుతం ఉన్న నిర్బంధాలను సడలించ దలచలేదని ఆయన అన్నారు.

అత్యధిక జనసంఖ్య గల కేరళరాష్ట్రం వంటి రాష్ట్రాలనుండి ప్రజలు దండకారణ్యానికి వెళ్ళి నివసించడానికి అనుమతి స్తారా అని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించగా, "మనం అలా చేస్తే ఇక దండకారణ్యంలో ఎవరికీ చోటు వుండదు" అని అన్నారు.

అడవులు కొట్టడం, రాకపోకలు ఏర్పాటు చేయటం, మొదలైన కార్యక్రమాలను నిర్వహించడంలో కొన్ని యిబ్బందులు ఉన్నప్పటికీ దండకారణ్యం అభివృద్ధి విషయములో చాలాకృషిజరిగిందని నెహ్రూ వివరించారు.

అనేకమంది తూర్పు బెంగాలు శరణార్థులు దండకారణ్యానికి వెళ్ళడానికి వెనుకాడుతూ ఉండటం కూడా మరొక యిబ్బంది అని నెహ్రూ అన్నారు. పశ్చిమ బెంగాలులోనికాందిశీక శిబిరాలను నిర్ణీత సమయములో మూసివేయాలని వీటిని మూసివేయడానికి వ్యవధిని పెంచటం జరుగదని కూడ ఆయన అన్నారు.

ఢిల్లీ-మద్రాసుఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు

సెంట్రల్ రైల్వేలోగండ్లుకారణంగా అంతరాయం

విజయవాడ, సెప్టెంబరు 16:— సెంట్రల్ రైల్వే నాగపూర్‌డివిజన్‌లోని ఆమ్లా, ఇటార్సీస్టేషన్లమధ్య సరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడినందునమద్రాసు,ఢిల్లీలమధ్యనడిచే రైళ్ళు కొన్ని పూర్తిగా నిలిపివేయబడినాయనీ, మరికొన్ని వేరే మార్గాలపైకి మళ్ళించబడినాయనీ నేటిరాత్రి ఇక్కడ డివిజనల్ ఆఫీసుకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

మద్రాసు నుంచి నేటిరాత్రి బయలుదేరవలసివున్న 17వ నెంబరు జనతాఎక్స్‌ప్రెస్ నిలిపివేయబడింది.18వతేదీనమద్రాసునుంచి బయలుదేరవలసిన 21వ నంబరు డీలక్స్‌రైలు ఢిల్లీనుంచి నేటిరాత్రి బయలుదేరవలసిన 22వ నంబరు న్యూఢిల్లీ మద్రాసు డీలక్స్‌రైలు నిలిపివేయబడినాయి.

16వ నంబరు న్యూఢిల్లీ—మద్రాసుగ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, 18 వ నంబరు ఢిల్లీ — మద్రాసుజనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇటార్సీ, భూసవాల్, వార్ధా, విజయవాడల మీదుగా మళ్ళించబడ్డాయి.నేడుమద్రాసు నుంచి బయలుదేరిన 15వ నంబరు జి. టి. ఎక్స్‌ప్రెస్ నాగపూర్,బిలాసపూర్, కట్నీ, బినా, ఝాన్సీలమీదుగా మళ్ళింప బడవచ్చునని తెలుస్తున్నది.

భోపాల్, సెప్టెంబరు 16:— నర్మద, తావా నదులలో వరదల తీవ్రత నేటి ఉదయంనుంచి తగ్గుతున్నది.

పంజాబీసుబా సమస్య పరిష్కారావకాశాలు

అకాలీలతో చర్చల అనంతరం ఢిల్లీకి ప్రతినిధుల రాక

అమృత్‌సర్, సెప్టెంబరు 16:— పంజాబీసుబా వివాదం పరిష్కారం కాగలదన్న ఆశాభావంతో, పాటియాలా మహారాజా పంపిన ముగ్గురు ప్రతినిధులు అకాలీలతో సంప్రతింపులు జరిపి తిరిగి ఢిల్లీకి వచ్చారు. ఈ ముగ్గురు ప్రతినిధులవెంట అకాలీ న్యాయసలహాదారుడు గుర్నామ్‌సింగ్ ప్రయాణాన్నిపట్టి చూడగా, శ్రీ పాటియాలా మహారాజా ప్రయత్నాలు సత్ఫలితాలను యిస్తున్నవని భావించారు. అకాలీలతో వీరు మొత్తం నాలుగు గంటలపాటు చర్చలు జరిపారు. ఆ తరువాత మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకొన్నారు.

అకాలీలకు, ప్రభుత్వానికిల ముఖ్యమైన విభేదాంశంపై ఒక అంగీకారం కుదిరిందని తెలుస్తున్నది. ప్రభుత్వం నియమించే ఉన్నతాధికార సంఘం పరిశీలనాంశాలలో అకాలీలు కోరినవాటిని చేర్చడానికి ప్రభుత్వం అంగీకరించింది.

కాటంగాలో సమితికి జెట్ విమానాల సరఫరా

స్వీడిష ఉద్యోగులచే ఖండన

స్టాక్‌హోం, సెప్టెంబర్ 16:— కాటంగాలో సమితి సేనలపై దాడులను ఎదుర్కొనే నిమిత్తం, జెట్ ఫైటర్ విమానాలను పంపడానికి స్వీడన్ అంగీకరించిందన్న వార్తను స్వీడిష్‌ఉద్యోగులు,నేడుయిక్కడఖండించారు.

పారిస్‌కు జనరల్ క్లే పయనం

న్యూయార్క్, సెప్టెంబర్ 16:— బెర్లిన్‌లో కెన్నెడీ ప్రత్యేక ప్రతినిధి జనరల్ క్లే నేటిరాత్రి ఇక్కడినుంచి పారిస్‌కు విమానంలో బయలుదేరివెళ్లారు. జనరల్ క్లే పారిస్‌లో ఉత్తర అట్లాంటిక్ కూటమి బలాల సర్వసేనాని జనరల్ నార్స్టాడ్‌ను కలుసుకుంటారు.

రాష్ట్రంలో ఎరువుల స్థితి

ఈసంవత్సరం మెరుగుగా ఉందని ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 17:— ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల పరిస్థితి ఈ సంవత్సరం మెరుగుగా ఉందని వ్యవసాయ శాఖ ప్రతినిధి ఒకరు తెలియ జేస్తున్నారు. ఇంతవరకు 84 వేల టన్నుల ఎరువు రాష్ట్రంలోకి చేరిందనీ, 1.78 లక్షల టన్నులు రాష్ట్రానికి కేటాయించిన మొత్తమని ఈ ప్రతినిధి వివరించారు.

రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల మొత్తం చేరడానికి రైల్వే వ్యాగన్ల కొరత పెద్ద అవరోధంగా కనుపిస్తున్నది.

ఈ 84 వేల టన్నుల ఎరువును సహకార సంఘాలు తీసుకుని ఆయా రైతులకు ఇక పంచి పెట్టాల్సి ఉంది.

డాక్టర్ విశ్వేశ్వరయ్య 101 వ జయంతి

ఆంధ్ర వాణిజ్యమండలిచే చిత్రపటావిష్కరణ

మద్రాసు, సెప్టెంబరు 16:— ఆంధ్రవాణిజ్యమండలి నేడు డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 101వ జయంతి ఉత్సవాన్ని జరిపింది. డాక్టర్ విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని మద్రాసు హోంమంత్రి శ్రీ ఎం.భక్తవత్సలం ఆవిష్కరించారు. మద్రాసు శాసనమండలి అధ్యక్షుడు డాక్టర్ పి. వి. చెరియన్ అధ్యక్షత వహించారు.

ఆకాశవాణి వార్షిక నాటక సప్తాహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— ఆకాశవాణి వార్షికనాటకోత్సవం సెప్టెంబరు 17 నుంచి 24వరకు జరుగుతుంది. రేడియో నాటకాల రచనను ప్రోత్సహించడానికే ఈఉత్సవం ప్రతి యేటా ఏర్పాటు చేయబడుతున్నది.

నేపాల్‌రాజు మహేంద్ర

ఖాట్మండూ, సెప్టెంబరు 16:— బెల్‌గ్రేడ్‌లో తటస్థరాజ్యాల సమావేశంలో పాల్గొని, పాకిస్తాన్‌లో పర్యటన ముగించుకొని నేపాల్‌రాజు మహేంద్ర నేడిక్కడకు తిరిగి వచ్చారు.

పూళ్ల గ్రామంలో శ్రీ విఘ్నేశ్వరస్వామి మందిరంలో 13 నుండి 22 వరకూ నవరాత్ర ఉత్సవాలు జరుగుతున్నవి.

ఒరిస్సా వరదలలో 10 మంది మరణం

2,15,000 ఎకరాల వరిపంటకు వరద దెబ్బ

కటక్,సెప్టెంబరు :16:— ఒరిస్సాలో ఈసారివచ్చిన వరదలలో మొత్తం 10 మంది మరణించారనీ, వీరిలో ఐదుగురు, విమానాలనుంచి పడవేయబడిన ఆహారపదార్థాల బంగీలు తగిలి మరణించారని నేటిరాత్రి ఇక్కడకుచేరిన వార్తలవల్ల తెలిసింది.

కటక్, బాలాసోర్, పూరీ జిల్లాలలో క్రిందటివారం వరదలవల్ల తీవ్రంగా దెబ్బతిన్నప్రాంతాలు తిరిగి ఈవారంవరదలకుగురిఅయినాయి.ఒరిస్సాకు వరదలు సంభవించడం గత రెండునెలలలోనూ ఇది మూడవసారి. ఈసారి వరదలు కొన్ని కొత్త ప్రాంతాలను కూడా తుడిచి పెట్టాయి.

కటక్‌జిల్లాలో మహానది, విరూపానదులలో వరదలు తీవ్రంగా వున్నందువల్ల సురక్షితప్రాంతాలకు తరలిపోవలసిందిగా అధికారులు కేంద్రాపర ప్రాంతం ప్రజలను హెచ్చరించారు.

వైతరణి, సాలిందీనదులవరదల వల్ల 2లక్షల 15వేల ఎకరాల వరిపంట మునిగిపోయింది. సుమారు 580 గ్రామాలలో 1,90,000మంది ప్రజలు ఇక్కట్లకు గురిఅయినారు.

వైగంగ వరదలు

నాగపూర్, సెప్టెంబరు 16:— చందాజిల్లాలోని బ్రహ్మపురి తహసీలులోనూ, వార్ధాజిల్లాలోని పుల్గాంత హసీలులోనూ పల్లపు ప్రాంతాలప్రజలను ఖాళీచేయించే కార్యక్రమం భారీ ఎత్తున కొనసాగుతున్నది. విదర్భప్రాంతంలో వరదలు సంభవించడం ఈ ఏడాది మూడవసారి.

గంగానది నీటిమట్టం

వారణాసివద్ద ప్రమాదస్థాయికి మించి 3 అడుగుల పెరుగుదల

లక్నో, సెప్టెంబరు 16 : అలహాబాద్, వారణాసి, ఘాజీపూర్, బలియాలలో గంగానది నీటిమట్టం తిరిగి పెరుగుతున్నదని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. వారణాసిలో నిన్న గంగానది ప్రమాదస్థాయిని మించి మూడు అడుగులు వుంది.

అలహాబాద్‌జిల్లాలో 450 పైగా గ్రామాలు మునిగి పోయాయి.

నర్సాపురంలో అగ్నిప్రమాదం

నర్సాపురం, సెప్టెంబరు 16:— నర్సాపురంలో నేటి మధ్యాహ్నం శ్రీ ఓసూరి గంగాధరంగారి చెరకుతోటలో బెల్లం తయారు చేస్తూవుండగా అగ్నిప్రమాదం సంభవించింది. ఒకపెద్ద షెడ్డు: రెండు ఇంజన్లు, 5 టన్నుల బెల్లం, 25 టన్నుల చెరకు మరి ఇతర సామగ్రి సుమారు రు. 10 వేలు నష్టం సంభవించింది. పాలకొల్లు ఫైర్‌సర్వీసువారు హాజరైనారు.

కాటంగాలో ఐర్లండు సైనికుల నిర్బంధం

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబరు 16:— ఎలిజబెత్‌విల్లీ పోరాటంలో 23 మంది ఐర్లండ్ సైనికులను కాటంగా సైనికులు నిర్బంధించారు.

వీరుకాక మరొక ముగ్గురు కనిపించడంలేదు. బహుశా వీరు చనిపోయి వుండే అవకాశం వుందని పరిశీలకుల భావం.

ఆకాశవాణి సంగీత పోటీ ఫలితాలు

విజయవాడ, సెప్టెంబరు 17:— విజయవాడ కేంద్రం ఆకాశవాణి వారిచే సెప్టెంబరు 15,16 తేదీలలో జరిగిన ప్రాథమిక సంగీత పోటీలలో 51 మందికి 40 మంది పాల్గొన్నారు.

నిర్ణాయకవర్గానికి శ్రీ పోలవరపు రామచంద్రరావుగారు చైర్‌మన్‌గా వున్నారు. శ్రీయుతులు చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, అరిపిరాల సత్యనారాయణమూర్తి, సుంకర కనకారావు, నల్లా గోపాలకృష్ణయ్య, ఓలేటి వెంకటేశ్వర్లుగార్లు మిగతా నిర్ణాయకులు.

మద్రాసులో జరుగబోయే తుదిపోటీకి యీ దిగువ వారిని నిర్ణాయకులు ఎన్నిక చేశారు.

శ్రీ పి. పూర్ణచంద్రరావు (హైదరాబాద్), కుమారి నేతి ఇందిరాదేవి (విజయవాడ) కర్నాటక సంగీతం గాత్రం.

శ్రీ తంపిళ్ళ సూర్యనారాయణ (శివరామపురం, శ్రీకాకుళం జిల్లా) కర్నాటక యంత్ర సంగీతం, వయొలిన్ (ఫిడేలు).

కుమారి కమల ఎన్. శఠకోపన్ (హైదరాబాద్) లఘు కర్నాటకగాత్ర సంగీతం.

పంజాబీసుబాపట్ల కేంద్రం వైఖరి

హైదరాబాదు సిక్కుల నిరసన

హైదరాబాద్, సెప్టెంబరు 17:— పంజాబీసుబా నిమిత్తం ఇంతవరకు శాంతియుతంగా జరుగుతున్న ఆందోళన తీవ్రరూపాన్ని ధరించే ప్రమాదం కలదని హైదరాబాదులోని సిక్కులు నేడు హెచ్చరిక చేశారు. భవిష్యత్తులో దురదృష్టకరమైన సంఘటనలు జరిగితే, వీటికి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని వారు అన్నారు.

హైదరాబాదులోని 300 మంది సిక్కు స్త్రీలు, పురుషులు బాలురు పంజాబుప్రభుత్వం వైఖరికి నిరసనగా నేడు 'ఆత్మ ప్రక్షాళన నిమిత్తం నిరాహారదీక్ష సాగించారు.

సాయంకాలం సర్దార్ చమన్‌సింగ్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

బొగ్గుగని ప్రేలుడులో అయిదుగురి మరణం

జపాన్‌లో సంఘటన

టోకియో, సెప్టెంబర్ 17:— జపాన్‌లోని హోకీ నగరం వద్ద బొగ్గుగనిలో ప్రేలుడు జరిగి అయిదుగురు కార్మికులు మరణించారు.

వీరుకాక మరొక అయిదుగురు కార్మికులు గాయపడ్డారు. గాయపడిన వారినందరిని బయటకు తీసుకొని వచ్చారు.

స్పెయిన్‌లో రైలు ప్రమాదం

15 మంది మరణం

బడజాజ్, సెప్టెంబర్ 17:— పశ్చిమ స్పెయిన్‌లో బడజాజ్ నగరానికి 36 మైళ్ల దూరంలో ఒక గూడ్సు రైలునుండి నాలుగు లారీలు క్రింద దొర్లిపడి ప్యాసింజరు రైలుతో ఢీకొన్నందున కనీసం 15 మంది మరణించారు. యీ సంఘటనలో 17 మందికి గాయాలు తగిలాయి.

గవర్నర్ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

వెర్రిగా ప్రాకులాడడం తగదని గవర్నరు విమర్శించారు. కాలేజీలలోచేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని ఉన్నత విద్యకు అనర్హులైన వారిని చేర్చుకొనడం తగదని ఆయన అన్నారు.

కాలేజీలలో విద్యార్థుల సంఖ్య పరిమితిని మించి పెరగడం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోవడం జరుగుతున్నదని విమర్శించారు.

విద్యార్థులు శ్రమకోర్చి పనిచేసే వుద్యోగాలు కాకుండా నెమ్మదిగా సాగిపోయే ఉద్యోగాల కోసం ప్రాకులాడుతున్నారని ఆ మనస్తత్వం మంచిదికాదని శ్రీ భీమ్‌సేన్ సచార్ విమర్శించారు. ఇండియాలో నేడున్న పరిస్థితులలో విద్యార్థులు యిలాంటి మనస్తత్వానికి అలవాటు పడడం దురదృష్టకరమని అన్నారు.

సాంకేతిక విద్య డైరెక్టర్ శ్రీ టి. ఆర్. దాస్ గవర్నర్ శ్రీ సచార్‌కు స్వాగతం చెప్పారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీ చంద్రశేఖర రావు జాతీయ సాంకేతిక శిక్షణ వారాన్ని గురించి నివేదికను చదివారు.

సమావేశం అనంతరం సాంకేతిక ప్రదర్శనను గవర్నర్ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ వెంపటి పురుషోత్తం షష్టిపూర్తి

విజయవాడ, సెప్టెంబరు 17:— శ్రీ వెంపటి పురుషోత్తంగారి షష్టి పూర్తి ఉత్సవం లోగడ ప్రకటించినట్లు యీనెల 17వ తేదీని కాక 24 వ తేదీ ఆదివారం రోజున సాయంకాలం 3 గంటలకు గవర్నరుపేటలోని షహన్షా మహలులో జరుగుతుంది.

శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ రాం. కె. వేపా, మహామహోపాధ్యాయ శ్రీ కాశీ కృష్ణమాచార్యులు, శ్రీ బుద్ధవరపు రామచంద్రరావుగార్లు ఉత్సవంలో పాల్గొంటారు. అందరూ విచ్చేయవలెననీ, విరాళములు పంపువారు—సెక్రటరీ, శివాలయంవీధి సత్యనారాయణపురం, విజయవాడ—3—అడ్రసుకు పంపవలెనని కోరుచూ శ్రీ సుంకర చంద్రశేఖరరావుగారు వ్రాస్తున్నారు.

దేశభాషలకు దేవనాగరలిపి

బలవంతంగా వర్తింపచేయడం జరగదని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 :— దేశభాష లన్నిటికి, సాధారణ లిపిగా దేవనాగరి లిపిని వర్తింపచేయడం వాంఛనీయమేకాని, దీనిని బలవంతంగా ప్రవేశపెట్ట దలచలేదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

దేవనాగరిలిపి అవసరమనే భావం ప్రజలకు బాగా వంటపట్టాలని, ఈ విషయం వారి మనస్సులకు పట్టవలెనని ఆయన అన్నారు.

రానున్న జాతీయ సమైక్యసాధక సమావేశంలో ఈ సమస్యను చర్చిస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా, సమావేశం బహుశా ఈవిధమైన సమస్యలను చర్చించకపోవచ్చునని ఆయనఅన్నారు.

సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో జరుగనున్న జాతీయ సమైక్యసాధక సంఘం సమావేశానికి కేంద్ర మంత్రులు, రాష్ట్రాల మంత్రులు, ఎ. ఐ. సి. సి. సమైక్యసాధన సంఘం సభ్యులు, పార్లమెంటులో వివిధ పార్టీల నాయకులు, విద్యా, శాస్త్ర, పారిశ్రామిక రంగాలలో ప్రముఖులైన వారు ఆహ్వానించబడ్డారని కూడా నెహ్రూ విలేఖరులకు తెలిపారు.

గతసారి జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో యూనివర్శిటీలలో ఇంగ్లీషు బోధనా భాషగా ఉండాలనే ప్రతిపాదన ఏదైనా జరిగిందా అని విలేఖరులు ప్రశ్నించగా, అట్టి ప్రతిపాదనను ఎవరైనాచేస్తే చేసి ఉండవచ్చు కాని, అధికారపూర్వకంగా అందచేసిన తుది ప్రకటనలో ఈ ప్రతిపాదన లేదని నెహ్రూ అన్నారు.

దేశభాషలకు దేవనాగరిలిపిని వర్తింపచేయడానికి అనుకూలంగా ముఖ్యమంత్రులు నిర్ణయించారా అని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

సమావేశానంతరం ముఖ్యమంత్రులు ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉన్నది:

"భారతీయ భాషలకు ఏకైక లిపిగా దేవనాగరి లిపిని వర్తింపచేయడం మంచిదే. అయితే, ఇందుకు కొన్ని ఇబ్బందు లున్నవనే విషయాన్ని కూడా మేము గుర్తిస్తున్నాము. ముందు ప్రజల మనస్సుకు ఈ భావం బాగా పట్టడం అవసరం."



శిరోజాలంకరణలో సొగసు ఉంది

బాగుగా దువ్వుకొన్న కేశముల తరసులోను, ఆకర్షణలోను అందము ఉంది. స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను ఉపయోగించి మీ కేశములను మనోహరముగా ఉంచుకోండి.

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్



స్వస్తిక్ శిరోజాలంకరణ — "శోభ"

కొంచెము స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను రాసుకొని జుట్టును నున్నగా దువ్వుకొన్న తరువాత శిఖపులో ముడివేయండి. జుట్టును రెండు పాయలు చేయండి. ఒక భాగమును ముడిచుట్టూ పిన్నులు పెట్టండి. రెండవ భాగము జడ అల్లి ముడిమీద అమర్చండి.

ఉచితం స్వస్తిక్ ఆహమాత గెలుపొందే హెయిర్ స్టయిల్స్ చిన్ని పుస్తకం స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, పోస్టు బాక్స్ 382 బొంబాయి-1కి, కోసం తపాలా ఖర్చుల నిమిత్తం 35 న. పై. తపాలా బిళ్లలను పంపండి.

ఆహారధాన్యాలకు చరలవిధానం

త్వరలో రూపొందించాలని, కేంద్రసమాజాభివృద్ధి సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:—

సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ విధానరచనా సంఘం గా వ్యవహరిస్తున్న సమాజాభివృద్ధి కేంద్రసంఘంఆహారధాన్యాలకుఒకధరల విధానాన్ని త్వరలోనే రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం నేడు యిక్కడ ప్రధాని నెహ్రూ అధ్యక్షతన సమావేశమై గత జూలై నెలలో రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రుల సమావేశం కేసిన సిఫారసులపై చర్చజరిపింది.

గుండ్లపల్లిలో వైద్యాలయం

గుండ్లపల్లి, సెప్టెంబరు 12:—

కాజపాలెం పంచాయతీ సమితిలోని గుండ్లపల్లిలో గ్రామీణ వైద్యాలయానికి శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. బహిరంగ సభకు శ్రీ కె. మాణిక్యం అధ్యక్షత వహించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వై. వ్యాసకుమార్, శ్రీ నరసింహారావు మాట్లాడారు. శ్రీ ఏ. కేసిగిరిరావు వందన సమర్పణ చేశారు.

ప్రకటన

(తెలంగాణా జిల్లాలు)

ఆంధ్రప్రదేశ్ పోలీస్ - సబార్డినేట్ సర్వీసు - కానిస్టేబిళ్ళ నియామకం

పోలీసు కానిస్టేబుల్సుగా నియమించడానికి అభ్యర్థులకు గాను హైదరాబాద్, 2. కరీంనగర్ 3. నిజామాబాద్, 4. ఖమ్మంమెట్టు, 5. ఆదిలాబాదు, 6. మహబూబ్ నగరంలోని జిల్లా పోలీసు ఆఫీసులలోను, 7. హైదరాబాదులోని సిటీఆర్మ్‌డ్ రిజర్వు డివ్యూటీ పోలీసు కమిషనరు కార్యాలయములోనూ, 8. రాంచాయన్ గుట్టలోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు బెటాలియన్ ఆఫీసులోనూ, 9. మాన్యూల్‌లోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు ధార్వాడ బ్యాటాలియన్ ఆఫీసులోనూ 1961 అక్టోబరు 5 వ తేదీ ఉదయం 10 గంటలకు యింటర్వ్యూలు జరుగుతాయి.

2. అభ్యర్థులు యింటర్వ్యూకు హాజరగునప్పుడు తమవెంట వియోగ్యతాపత్రాలు దరఖాస్తులు తెల్ల తంతోపాటు ముల్కీ సర్టిఫికేటు, వయస్సు—విద్యార్హతలసంబంధించిన సర్టిఫికేట్లు అసలువ్రతులను తేవలెను.

3. అభ్యర్థులెత్తు 5 అడుగుల 6 అంగుళాలు తక్కువ వుండరాదు. చాతీచుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినప్పుడు 34 అంగుళములు తగ్గకుండా వుండి, కనీసంకొండుఅంగుళములు పెంచగలిగివుండాలి. అభ్యర్థులు 3 వ పారం, లేదా 8 వ స్టాండర్డు వరకు చదివి వుండి, ఉద్యోగం చేయదలచిన జిల్లాలో వాడుకలో ఉన్న భాషను చదువగలిగి, వ్రాయగలిగి వుండాలి. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్లు జిల్లాలలో తెలుగు, ఉర్దూ, ఆదిలాబాదు జిల్లాలో తెలుగు, ఉరుదు,మరాఠీ వాడుక భాషలుగా ప్రకటించబడి వాయి.ఆభ్యర్థుల వయస్సు 1961 జూలై 1వ తేదినాటికి 18 సంవత్సరములు దాటి 30 సంవత్సరములు దాటకుండా వుండాలి. మాజీ సైనికుల విషయములో వారు సైన్యములో పనిచేసినకాలం వారివయస్సునులెక్కింపులోనుంచి మినహాయించబడుతుంది. నిస్పృహాతులునిమ్నతెగలు, వెనుకబడినతరగతులు,ఏజన్సీ ప్రాంతాలలోనిఆదిమజాతులు (ముల్కీలు)అభ్యర్థులవిషయములో గరిష్ఠవయఃపరిమితి 35 సంవత్సరాల వరకు సడలించబడుతుంది. కానిస్టేబుల్ జీతవుస్కేలు రూ. 32—1—50. సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు, పరీక్ష, లేక దానికి సమానమయిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సైన్స్‌కోలులో రు. 37 ● ప్రారంభ వేతనం యివ్వబడుతుంది.

చాంద్రాయన్ గుట్ట, మాన్యూల్‌లలోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ బ్యాటాలియన్‌లలో నియామకానికై

తెలుగులోకానీ, లేదా, ఉరుదు, హిందీ, శేష ఇంగ్లీషు భాషలలో దేనిలోనైనాకానీ, చదవడం (వ్రాయడం వచ్చి తెలుగులో తగుమాత్రం పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులు ఈ నియామకానికి అర్హులు. అభ్యర్థుల వయస్సు 1961 జూలై 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండి 30 సంవత్సరాలు నిండకుండా వుండాలి. మాజీ సైనికులు వారు సైన్యములో వాస్తవంగా పనిచేసిన కాలాన్ని వారి వయస్సును లెక్కింపులో మినహాయించబడుతుంది. నిస్పృహాతులు, నిమ్నతెగలు, వెనుకబడిన తరగతులు, ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమజాతుల (ముల్కీలు) అభ్యర్థుల విషయములో గరిష్ఠ వయఃపరిమితి 35 సంవత్సరములవరకు సడలించబడుతుంది. కానిస్టేబుల్ జీతవుస్కేలు రు. 32—1—50 సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు, పరీక్ష లేదా దానికి సమానమయిన పరీక్షతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సైన్ స్కేలులో రు. 37 ● ప్రారంభ వేతనం యివ్వబడుతుంది. అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 6 అంగుళములకు తక్కువ వుండరాదు. ఛాతీ చుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినప్పుడు 33 అంగుళములకు తగ్గకుండా పుండి కనీసం రెండు అంగుళములు పెంచగలిగి వుండాలి. గూర్ఖాలు, ఘర్వాలీలు అయితే, 5 అడుగుల 1 అంగుళము ఎత్తు వుంటే చాలు.

గమనిక:—ఇతర్రాతా అర్హులైనట్లయితే, ఆదిమ జాతుల అభ్యర్థులు 5 అడుగుల 3 అంగుళముల ఎత్తు వుంటే చాలు.

2. 1959 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ (నివాసస్థల విషయములో అవసరమైన) నిబంధనావళిలో నిర్దేశించిన ప్రకారం అభ్యర్థులు అర్హతాపత్రాన్ని దాఖలు చేయవలెను.

3. అభ్యర్థులు తమ దరఖాస్తులను దిగువ సంతకము చేసిన వారికి వంపకూడదు.

(సం) పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తరపున.

'పంజాబ్ సమస్య సంతోషకరంగా అంతంకాకపోవచ్చు'

ఆచార్య రంగా అభిప్రాయం

మద్రాసు, సెప్టెంబరు 15:—

పంజాబ్‌లో ప్రస్తుతం ఏర్పడిన విషమస్థితి సంతోషకరంగా అంతంకాదని తాను అభిప్రాయపడుతున్నట్లు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా నిన్ననిక్కడ చెప్పారు. అంధ్రరాష్ట్రం ఏర్పడకపూర్వం శ్రీ పట్టి శ్రీరాములుతో కలిగిన అనుభవాన్ని, మహారాష్ట్ర ఏర్పడక పూర్వం బొంబాయిలో జరిగిన విషాదపరిణామం శ్రీ జవహర్‌లాల్ తిరిగి అనుభవింపవచ్చునని తాను అనుకుంటున్నట్లుకూడా ఆయన అన్నారు.

పంజాబ్‌లోని హరియానాజిల్లా ప్రజలు పంజాబీనుంచి విషయంలోపూర్తిగా తటస్థులుగా ఉన్నారని, భాషవిషయంకంటె ఆర్థికవిషయాలు ముఖ్యమని వారు భావిస్తున్నారని శ్రీ రంగా చెప్పారు.

విమానాశ్రయంలో విలేకరులతో ప్రసంగిస్తూ పార్లమెంటులో ఒక ప్రతిపక్షం ఏర్పడటంకోసం కాంగ్రెసుపార్టీ 50 లోకసభ స్థానాలకు పోటీచేయకుండా పదరిచేయాలని ఆచార్య రంగా అన్నారు. భారతదేశంలో నిజంగా ఒక ప్రతిపక్షం ఏర్పడాలని కాంగ్రెసుపార్టీ భావిస్తే అన్ని స్థానాలకు వారు ఎందుకు పోటీచేయారి ? అని ఆయన ప్రశ్నించారు.

రాజాజీతో సంప్రతింపులు

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా, కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసాని నేడు ఇక్కడ శ్రీ సి. రాజగోపాలాచారిని కలిసికొని సంప్రతింపులు జరిపారు.

బీహార్ శాసనసభలో మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు స్వతంత్రపార్టీ సభ్యులు గైరుహాజరైనవిషయాన్నికూడ వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

దీనిని స్వతంత్రపార్టీ నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లుగా తెలిసింది. పార్టీ సభ్యులకు, ప్రజలకు దీనిపై ఎలాంటి అపోహలు కలగకుండా ఉండేనిమిత్తం తమ చర్యకు సమాధానం చెప్పవలసిందిగా బీహార్‌పార్టీ అధ్యక్షుడు (శ్రీ కామాఖ్యా నారాయణసింగ్‌కు వీరు ఒక టెలిగ్రాం కూడ పంపినట్లు తెలుస్తున్నది.

అక్టోబరులో భారత త్రైపాక్షిక కార్మిక సమావేశం

బెంగుళూరులో ఏర్పాటు

ఢిల్లీ, సెప్టెంబరు 15:—

ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రాధాన్యం యిస్తూ సామర్థ్యానికీ, సంక్షేమానికీ, సంబంధించిన కొన్ని మార్గాలను బెంగుళూరులో అక్టోబరు 9, 10 తేదీలలో సమావేశ మవుతున్న భారత త్రైపాక్షిక కార్మిక సమావేశం తయారు చేయగలదని తెలుస్తున్నది.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ జి. ఎల్. నందా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

సామర్థ్యానికి సంబంధించి ఒక కోడ్‌ను రూపొందించడానికిముందు సంవత్సరాల కితం ప్రతిపాదించి నప్పటినీటిరీతిలలో క్రమశిక్షణకు సంబంధించిన కోడు ఎలా పనిచేస్తున్నదో అనుభవరీత్యా తెలుసుకునే ఉద్దేశ్యంతో ఆ ప్రతిపాదన అలా విడిచిపుంచారు. క్రమశిక్షణకు సంబంధించిన కోడు పరిశ్రమిక సంబంధాలను మెరుగుపరచడానికి తోడ్పడినదని భావిస్తున్నారు. అందుచేత సామర్థ్యానికి సంబంధించిన కోడును రూపొందించాలని ఇప్పుడు అనుకుంటున్నారు.

1958 లో క్రమశిక్షణకోడ్‌ను ప్రవేశపెట్టిన తరువాత పనిలో జాలు పుట్టడం తగ్గిపోవటం జరిగిందని క్రమంగా తగ్గిపోతున్నది.

తృతీయ ప్రణాళికలో అధికోత్పత్తిని గురించి మాట్లాడేమే కాక, అధికోత్పత్తిద్వారా మాత్రమే కార్మికులు తమవేతనాలు పెరుగగలవని ఆశించవీలున్నదని స్పష్టంచేయబడింది.

అక్టోబరు సమావేశంలో చర్చలకు ప్రాతిపదికగా ఉండటంకోసం కేంద్రకార్మిక మంత్రిత్వశాఖ సామర్థ్యానికి సంబంధించి ఒకముసాయిదా కోడ్‌ను తయారుచేసింది.

సంగీత కళానిధికి ఢిల్లీలో అభినందన సభ

ఢిల్లీ, సెప్టెంబరు 15:—

తెలుగు సంగీత సమితి, కృష్ణగానసభ, ఆంధ్ర సంఘం సాహిత్యవిభాగాల అధ్వర్యాన న్యూఢిల్లీలో సంగీత కళానిధి శ్రీ పి. వి. మద్రబ్రహ్మణ్య శాస్త్రిని అభినందించడానికి ఇటీవల ఒక సభ జరిగింది. లోకసభ స్పీకర్ శ్రీ ఎమ్. ఆనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. వి. రామారావు అతిథులను ఆహ్వానించారు.

జస్టిస్ జగన్నాధదాస్, కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ విశ్వనాథ్ కనుంగోలు వారి ప్రతిభను కొనియాడారు. వారి పరిశోధక గ్రంథం సంగీత మార్తాండం ప్రజలు, ప్రభుత్వ ప్రోత్సాహం పొందడానికి తగి ఉన్నదని శ్రీ నిత్యానంద్ కనుంగో అన్నారు. శ్రీ అనంతశయనం అయ్యంగార్ శాస్త్రిజీ కృషిని ప్రస్తుతించారు.

కుమారి నిర్మలారావు, కుమారి పి. శారద సంగీతసభ జరిపారు.

శ్రీ పి. వి. గోపాలం, శ్రీ ఎమ్. రామచంద్రరావు కృతజ్ఞత తెలిపారు.

కోయంబత్తూరులో కిసాన్ వలంటీర్ల అరెస్టు

కోయంబత్తూరు, సెప్టెంబరు 15:—

రాష్ట్ర ప్రభుత్వ భూ సంస్కరణల బిల్లులో కొన్ని క్లాజులపట్ల నిరసన తెలుపుతూ తమిళనాడు కిసాన్‌సంఘం వలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాలముందు పికెటింగు చేసిన సందర్భంలో కోయంబత్తూరు, ఈరోడ్, ఉదుమల్ పేటలలో పోలీసులు దాదాపు 38 మంది కిసాన్ వలంటీర్లను అరెస్టు చేశారు.



విజయవాడ షహెన్‌షా మహల్‌లో శనివారంనాడు సీతానగరం పి. డబ్ల్యు. డి వర్కర్‌షాపు డ్రమెటిక్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌వారు శ్రీ పట్టి ఆంజనేయశర్మగారు ప్రవసన దేశోద్ధారకులు అనే నాటకాన్ని ప్రదర్శించారు.

చక్కెర ఎగుమతి కోటా హెచ్చింపు

ఇండియా అభ్యర్థనను సానుభూతితో పరిశీలించవలసిందిగా థామస్ విజ్ఞప్తి

జెనీవా, సెప్టెంబర్ 16:—

అంతర్జాతీయ చక్కెర ఒడంబడికక్రింద తన చక్కెర ఎగుమతికి ఎక్కువ కోటాను ఇవ్వవలసిందిగా భారతదేశం చేసిన అభ్యర్థనను సానుభూతితో పరిశీలించవలసిందిగా ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నిన్న ఇక్కడ మిత్రరాజ్యసమితి చక్కెర సమావేశంలో విజ్ఞప్తిచేశారు.

మంగళవారంనాడు యిక్కడ ప్రారంభమయిన ఈ సమావేశంలో పాల్గొన్న భారతప్రతినిధి వర్గానికి శ్రీ థామస్ నాయకత్వం వహిస్తున్నారు. అంతర్జాతీయచక్కెర ఒడంబడికక్రింద పూర్తి హక్కులతో భారతదేశం మొట్టమొదటిసారిగా ఈ సమావేశంలో పాల్గొంటున్నది.

చక్కెర ఒడంబడిక క్రింద అమెరికా యిచ్చిన కోటాక్రింద భారతదేశానికి లభించిన ఎగుమతికోటా పోను అక్టోబరు నెలలో అంతమయ్యే చక్కరసీజనులో భారత దేశంలో 12 లక్షల టన్నుల చక్కెర మిగిలివుంటుంది కనుక, అభివృద్ధిచెందుతున్న దేశంగా భారతదేశానికి విదేశీమారకద్రవ్యం అవసరమవుతున్నది కనుక, మన అభ్యర్థనను ప్రత్యేకంగా పరిశీలించవలసిందిగా శ్రీ థామస్ వివరించారు.

భారతదేశంలో మిగిలిపోయే 12 లక్షల టన్నుల చక్కెర భారతదేశ ఉత్పత్తిదృష్ట్యా మాత్రమే, దేశానికి చాలా భారమవుతుందని అందోళన కలిగిస్తుందని ఆయన చెప్పారు. దీనికి తోడు వచ్చే సంవత్సరం చెరకుపంట బాగా లభించే అవకాశం కనిపిస్తుండటంచేత ఎగుమతులు పెరగటం అత్యవసర మవుతున్నదని ఆయన వివరించారు.

పంచవర్ష ప్రణాళికల్లోరా స్వయంచోదితమైన ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు ప్రణాళికలకు కావలసిన విదేశీ మారకద్రవ్యం అవసరాన్ని ఆయన తన ప్రసంగములో సోదాహరణంగా తెలియజేశారు.

భారతదేశం ప్రధానంగా వ్యవసాయక వస్తువులను మాత్రమే ఎగుమతి చేయగలదు కనుక, చక్కెర ఎగుమతి కోటా పెంచేవిషయం సానుభూతితో పరిశీలించాలని ఆయన మరవి చేశారు.

చక్కెర ఎగుమతుల ఒడంబడిక క్రింద భారత దేశానికి ఇచ్చిన కేటాయింపును మించి ఇండియా చక్కెర ఎగుమతి చేస్తుందని కొన్ని దేశాలకుగల భయం కేవలం నిరాధారమయినదని శ్రీ థామస్ స్పష్టంచేశారు.

చక్కెర పరిశ్రమ విషయంలో ప్రపంచంలో కెల్లా భారతదేశం మొట్టమొదటిదని, అక్కడ 55 లక్షల ఎకరాలలో చెరకు పండిస్తున్నారని ఆయన చెప్పారు. భారతదేశంలో రైతులు చిన్న చిన్న సొంత భూకమతాలలో చెరకుపండిస్తున్నారనీ, సగటున ఎకరాకుపన్నెండుటన్నుల దిగుబడి వస్తున్నదనీ ఆయన వివరించారు.

పడవ ప్రమాదంలో ఏడుగురి మృతి

ఉత్తర ఫిలిప్పీన్స్‌లో

మనీలా, సెప్టెంబరు 15:—

ఉత్తర ఫిలిప్పీన్స్‌లోని బాటానెస్ దీవులకు చేరువలో ఒక పడవ ప్రమాదం సంభవించగా ఏడుగురు మరణించారని, ముగ్గురి ఆచూకీతెలియలేదనీ చెప్పబడుతున్నది. పడవలో మొత్తం 65 మంది ప్రయాణిస్తున్నారు.

టెక్సాస్‌లో తుపాను

12 మంది మృతి

గ్లేవ్‌స్టన్ సెప్టెంబరు 15:—

ఆమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సెప్టెంబరు 12 తుపాన్‌తోపాటు పెద్దఎత్తున కుంభవర్షం కురిసిన ఫలితంగా 12 మంది మరణించారు. తుపానుగాలి గంటకు 173 మైళ్ల వేగంతో వీచింది.

పారిశ్రామిక వివాదాల పరిష్కారం

కార్మికశాఖతో సహకరించాలని మూరార్జీ సూచన

ఢిల్లీ, సెప్టెంబరు 16:—

పారిశ్రామిక వివాదాల పరిష్కారం సందర్భంలో కోర్టులకు వెళ్ళకుండా కార్మికశాఖతో యజమానులు, కార్మికులుసహకరింపవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పిలుపునిచ్చినట్లు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నిన్న ఇక్కడ సూచించారు. దీనివలన లాభదేవీలు తగ్గగలవని నలభై సంఘం అభిప్రాయ పడింది.

సామ్రాజ్య వాదోన్మత్తమైన ఘనవిజయం

ఉత్తరఇరాక్‌లో సాధించినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటన

బాగ్దాద్, సెప్టెంబరు 16:—

ఉత్తర ఇరాక్‌లో "ఇరాక్ భద్రతకు వ్యతిరేకంగా పొంచి సామ్రాజ్యవాద ఉద్యమం" పై ఇరాక్ ప్రభుత్వం విజయాన్ని సాధించిందని బాగ్దాద్ రేడియో నిన్నను ప్రకటించింది.

ఇరాక్ ప్రధానమంత్రి అబ్దల్ కరీమ్ కాసింకు శుభవిజయమని అభినందిస్తూ, ఆయన పట్ల తోడ్పాటును, భక్తివిశ్వాసాలను ప్రకటిస్తూ వేలకొద్దీ కేబుల్స్, ఉత్తరాలు వస్తున్నాయని కూడా శ్రీ రేడియో తెలియజేసింది.

కోయంబత్తూరుకు వైస్-అడ్మిరల్ కటారి రాక

కోయంబత్తూరు, సెప్టెంబర్ 14—

నౌకాదళ యుద్ధతంత్ర కార్యాలయ అధ్యక్షుడు వైస్—అడ్మిరల్ ఆర్. డి. కటారి నిన్న మధ్యాహ్నం ఢిల్లీనుంచి ఇక్కడకు సతీసమేతంగా విమానంలో విచ్చేశారు.

రేపు యిక్కడ జరిగే భారత నౌకాదళం వారి హైఫిల్ షూటింగ్ చాంపియన్ షిప్పుకు శ్రీ కటారి అధ్యక్షత వహిస్తారు.

ప్రణాళిక విజయానికి శాంతి, జాతీయైక్యత

అత్యావశ్యకమని నిర్మాణ కార్యకర్తల సమావేశంలో శ్రీ మన్నారాయణ్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 16 :—

భారతదేశ అభివృద్ధి ప్రణాళికలను విజయవంతంగా అమలు చేయటానికి జాతీయ సమైక్యత, ప్రపంచశాంతి అత్యావశ్యకమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న వక్కాణించారు.

ఇక్కడకు 40 మైళ్ల దూరంలోగల పట్టి కళ్యాణ గ్రామంలో గాంధి స్మారకనిధి కార్యకర్తల అఖిల భారత సమావేశాన్ని ప్రారంభిస్తూ పంజాబీ సుబావంటి నినాదాలతో దేశాన్ని చిన్నాభిన్నంచేస్తే ప్రణాళికలవలన ఆశించిన ఫలితాలు సిద్ధించవని ఆయన చెప్పారు. ప్రపంచముద్దం కూడా మన ఆర్థికాభివృద్ధిని కుంటుపరచగలదని ఆయన చెప్పారు.

నిధి అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతన మూడురోజులు జరిగే ఈ సమావేశంలో దేశమంతటినుంచి వందమంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

గాంధీజీ ఆదర్శాలు అయినతోనే అంతరించిపోలేదని, అందుచేత దేశీయ నైద్య పద్ధతుల అభివృద్ధికి ప్రణాళికలో రు 10 కోట్లు కేటాయించబడినవని శ్రీ శ్రీమన్నారాయణ్ తెలియచేశారు.

మన ఆర్థిక వ్యవస్థకు జెనిక్ విద్య పునాది వంటిదని, అందుచేత పాఠశాలలలో దానిని బోధించటం అవసరమని ఆయన వక్కాణించారు.

శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షోపన్యాసం ఇస్తూ 'పంచాయతి రాజ్యం' అనే పదం పూర్ణ సంబంధమైనదని ప్రజలు భావించరాదని, భారత దేశంవంటి పెద్ద దేశానికి అది ఎంతైనా తగి ఉన్నదని అన్నారు. అధికార వికేంద్రీకరణ ప్రస్తుతం నిధి నియమావళి చాలవరకు కేంద్రీకృతంగా ఉన్నదని కూడ ఆయన అన్నారు.

నిధి కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్ ప్రతినిధులకు స్వాగతం చెప్పుతూ మహాత్మా గాంధి రూపొందించిన సమగ్రగ్రామసేవా కార్యక్రమాలు నిధికి చెందిన 350 గ్రామసేవా కేంద్రాలద్వారా అమలు జరుగుతున్నవని చెప్పారు.

తమ నిధి తరపున నిస్సూత్ర కార్యక్రమాన్ని అమలుపరచటమే కాక 'శాంతిసేన'ను కూడా నిర్వహిస్తున్నామని మామూలు సైన్యం ఇతరులను చంపడానికి ఏర్పాటుకాగా, ఈ శాంతిసేన తానే చనిపోవటానికి సిద్ధపడుతుందని ఆయన చెప్పారు.

అంతకుముందు శ్రీ దివాకర్ శాంతిసేన ఇచ్చిన గౌరవవందనాన్ని స్వీకరించారు.

గాంధీజీ తత్వస్ఫూర్తాలైన శాంతి, అహింసల మార్గంలో ఆలోచిస్తున్న జెర్‌ట్రుడ్ రసెల్ వంటి విదేశీయులు కూడా చాలామంది ఉన్నారని ఆయన ఆసందర్భంలో చెప్పారు.

'ఆణ్వాస్త్ర పరీక్షలు మాకు ఇష్టంలేదు'

రష్యాచర్యపై రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్య

ఢిల్లీ, సెప్టెంబరు 15:—

ఇతరులు ఎంత రెచ్చగొట్టి నప్పటికీ సోవియెట్ యూనియన్ అణ్వాస్త్ర పాటు పరీక్షలను ప్రారంభించ వలసినది కాదని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు.

విదేశీ విలేకరుల సంఘంలో ప్రసంగిస్తూ అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించటం తమకు ఇష్టం లేదని అన్నారు. ఏ పరిస్థితులలో సోవియెట్ యూనియన్ ఈ పరీక్షలు ప్రారంభించకుండా ఉండవలసినదని ఆయన వక్కాణించారు.

అణ్వాస్త్ర పరీక్షలు అణు యుద్ధానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.

వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షం నిక్షేపానికి పశ్చిమ రాజ్యాలు చేసిన ప్రతిపాదనను కూడ ఆయన విమర్శించారు. వాటిని ఆసగం తప్పి మనుకున్నప్పుడు ఆపనిచేయవచ్చునంటూ మరొకరికి చెప్పటంలో ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

కాటంగాలో సమితి ఆయుధాలను ఉపయోగిస్తే, అక్కడి పరిస్థితి పరిష్కారం కాగలదని తాను భావిస్తున్నట్లు కూడ ఆయన చెప్పారు. ఆయుధాలు ఉపయోగిస్తే అక్కడ పెద్దయెత్తున నరణాలు ఉండబోవని, శోంబే సేనలను సమితి చాల తొలికగా బంధించగలదని శ్రీ మీనన్ అన్నారు.

రక్షణ పరికరాలలో స్వయంసమృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:—

విదేశ మారక ద్రవ్యం కొరతమూలంగా రక్షణశాఖకు అవసరమైన ఆయుధాలను, వివిధ పరికరాలను సాధ్యమైనంతవరకు దేశంలో ఉత్పత్తి చేయడానికి ప్రయత్నించడం అవసరమని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ యిక్కడ అన్నారు. రక్షణ పరికరాల ఉత్పత్తి మహాసభలో ప్రసంగిస్తూ రక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడానికి జరిగే కృషిని త్వరితం చేయాలని శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి చేశారు.

వచ్చే మూడు సంవత్సరాలలోను రక్షణ పరికరాల ఉత్పత్తి మూడింతలు పెంచవలసి వుంటుందని కేవలం అత్యవసరమైన వాటి దిగుమతి నిమిత్తమే విదేశమారక ద్రవ్యాన్ని వినియోగించగలమని అన్నారు.

రక్షణశాఖ క్రింద పనిచేసే కార్మికులు, సాంకేతిక నిపుణులు ఉత్పత్తిని పెంచడానికి కృషి చేయాలని వివిధ పథకాలను అమలు జరుపులో వున్న అడ్డంకులను తొలగించాలని శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం తర్వాత మహాసభలో వది ఉప సంఘాలను ఏర్పాటు చేశారు.

ఊటీ, సెప్టెంబరు 8:—

తెనాలి తాలూకా ఈపూరు గ్రామ పంచాయతి అధ్యక్షులు టి. వెంకటేశ్వరరావుగారి యొద్దనున్న ఎన్నికల కమిషనరు యిచ్చిన తీర్పుపై, తిరిగి తాము పుత్తరువులు యిచ్చే వరకుపోస్టు ఆర్డరును యిచ్చారు. (సం. వి)

లైసెన్సులులేనితుపాకులు

సర్దార్ హర్నంత్‌సింగ్‌చే పోలీసులకు స్వాధీనం

అమృతసర్, సెప్టెంబరు 16:—

శిరోమణి గురు ద్వార ప్రబంధక్ కమిటీ కార్యదర్శి సర్దార్ హర్బంత్‌సింగ్ నేడు 28 తుపాకులు మొదలైన సుదుగుండు ఆయుధాలను పోలీసులకు స్వాధీనంచేశారు. వీటికి లైసెన్సులు యిటీవల రద్దుచేయబడినవి.

ప్రభుత్వ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్

విద్యార్థుల సంఘం

కొల్హాపూర్, సెప్టెంబరు 13:

స్థానిక ప్రభుత్వ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల సంఘం లోగడ యిక్కడ యేర్పాటు గావించబడెను. శ్రీ జె. పి. విఠల్ ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ పి. రాధాకృష్ణ సహాయ కార్యదర్శిగాను శ్రీ పి. కె. యూజవేజర్‌లు ఎన్నుకొన బడిరి.

రక్షణ మంత్రిత్వ శాఖ

రీసర్చ్, అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్

మద్రాసులోనూ విశాఖపట్టణములోను డిపెన్సు ఎస్టాబ్లిష్‌మెంటులలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ యింజనీర్స్ (ఇండియా) అసోసియేట్ మెంబర్‌షిప్ ఏ అండ్ బి పరీక్ష సెక్షనులు తీసుకునే నిమిత్తం కొంతమంది విద్యార్థులకు శిక్షణ యిచ్చేందుకు ఏర్పాటు చేయబడ్డ పార్ట్ టైం సాయంత్రం తరగతులలో చేరటానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

● స్థలం: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు (ఇండియా) లో ఇదివరకే రిజిస్టరు అయిన విద్యార్థులు, ఇన్‌స్టిట్యూషన్ శైలా 11 ప్రకారం రిజిస్ట్రేషన్‌కు అవ్యవా అర్హులైనవారు చేరవచ్చును. సైరెండు తరగతులలో దరిమిలా చెలిపిన వారి విషయంతో కోర్సు ప్రారంభమైన 1 సం. లోగా రిజిస్టరు చేయించుకోనబడని విద్యార్థులు కోర్సు కొనసాగించడానికి అనుమతింపబడరు.

కోర్సు కాలపరిమితి: 1961 నవంబరు 1 నుంచి ప్రారంభమై శిక్షణ కాలము ఏ అండ్ బి సెక్షనులకు వరుసగా 78 మరియు 81 వారములు వుంటుంది. తరగతులు వికళాలమంజీ జరుగును.

ట్యూషన్ రుసుము: ఒక్కొక్క సెక్షనుకు (ఏ అండ్ బి) కి రు. 100 —

దరఖాస్తులు దిగువ వివరములతో దిగువ ఒక్కొక్క స్టేషనుకు తెలిపిన ఆయా ఆఫీసర్లకు 2—10—61 తేదీ మించకుండ చేరవలెను. (ఏ) పేరు (బి) పూర్తి ఆడ్రసు, (సీ) వయస్సు, (డి) విద్యార్హతలు, (ఇ) ఏదైనా లోగడ యింజనీరింగు అనుభవము (ఎక్) ప్రస్తుత ఉద్యోగం—యజమాని పేరుతో, (జి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సులో యిదివరకే రిజిస్టరు కాబడివున్న ఎతల, రిజిస్ట్రేషన్ నంబరు (హెచ్) సెక్షన్ ఏ లో చేరకోరుతున్నాడా లేదా ఇదివరకే సెక్షన్ ఏ ప్యాసై బి సెక్షన్‌లో చేరదలచుకున్న విషయమూ, పైకెక్కు చేసుకోవలసిన అప్వనల్ గ్రూపు. మద్రాసు—కమాండర్ వర్క్సు యింజనీర్, పార్టు సెయింట్ జార్జి; విశాఖపట్టణం — కమాండర్ — ఈస్టుకోస్టు—నేవీ ఆఫీసు.

DA-611366

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం. 7 టి ఎస్/పి పి 2/11-8-61

దిగువసమంజసకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ యింజనీర్, డాం డివిజన్, నం. 3 నాగార్జున సాగర్ డాం, విజయపురి నార్తు, మిరియాలగూడ తాలూకా, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి 21—10—61 సా. 4 గం. వరకు ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏ అండ్ బి క్లాసు రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏయితర స్టేట్ కంట్రాక్టర్ల నుండి తీసుకొనబడే అదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, యితర డాక్యుమెంటులు ఆయుర ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో — 2

రేడియో

మంగళవారం, సెప్టెంబర్ 19
శక 1883 భాద్రపద 28

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—15 విజయవాణవలె, 7—45 సంగీత శిక్షణ, 8—0 ఆం. వా., 8—15 హిం.వా., 8—30 ఎస్. బి. దేశపాండే: ఖయాల్, 8—45 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 సుగమ్ సంగీత్, 1—15 ఎస్. బి. దేశపాండే: ఖయాల్, 1—30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 2—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య సందిని, 6—30 నగరవాణి, 7—15 మరాటీ శ్రోతలకు, 7—30 అటలెక్లైరి, 7—45 రేడియో వార్తావాహిని, 7—55 విరామ సంగీతం, 8—00 హిందీకే ప్రసిద్ధ వత్తకార్: 8—10 విరామ సంగీతం, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—25 విరామ సంగీతం, 8—30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 9—30 శ్రద్ధాంజలి— 10—15 ఎస్. బి. దేశపాండే: సితార్, 10—30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ — బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 ఎ. కె. కమలమ్మాళ్, 2—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—30 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—00 ఘనరాగతానం, నిలయవిద్వాంసుడు, 8—15 హైదరాబాద్ ఎ వలె, 9—15 ఎ. కె. కమలమ్మాళ్, 9—30 పాదుకా పట్టాభిషేకం సంగీతరూపకం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—15 కె. శ్రీనివాసులు: వీణ, 7—45 సంగీత శిక్షణ, 8—30 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 12—10 వేణువు: నిలయ విద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 పేరంటం స్త్రీల కార్యక్రమము, 1—30 లలిత సంగీతం, 2—00 ప్రసార సమాప్తి, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్యసందిని, 6—30 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—45 రేడియో వార్తా వాహిని (హైదరాబాద్ నుండి రిలే), 8—00 కె. శ్రీనివాసులు: వీణ, 8—30 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం. వా., 9—15 శాస్త్రీయ సంగీతం పంచరత్నకీర్తన, 9—30 పాదుకాపట్టాభిషేకం సంగీత రూపకము, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య సంగీతం, 7—30 వసంతా గోపాలన్: వయొలిన్, 8—00 మధురగీతం, 8—15 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 1—00 కదంబం 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, సాయంత్రము: 5—30 టి.వి. సుందరరాజన్, 7—30 చిత్రగానం, 9—00 సంగీతమాల, 9—15 'బలిదాన్', 10—00 సంగీతామృతం: రాధ, జయలక్ష్మి.

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—15 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 1—40 గానమంజరి, 2—00 మధురగీతం, 2—40 ప్రసార సమాప్తి, సాయంత్రము: 6—20 కె. ఎ. నర్మద, కె.ఎ. సరస్వతి, 7—15 గోటువాద్యం: 10—30 ప్రసార సమాప్తి.

నాకాస్

వేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30సం. పరిశోధనా ఫలితముగా అభ్యసరచుకొనబడి, పరమ హంస శ్రీయలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింప జేయుటయేగాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
శీ. 1 సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడికల్ హౌస్,
విజయవాడ—2.

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C's

డిప్లమో కోర్సు 2 సం. లు. సర్టిఫికేట్ కోర్సు 1 సం॥ అడ్మిషనుకు కనీస అర్హత డిప్లమో కోర్సుకు ఎస్. ఎస్. ఎల్. సి. (ప్యాసు) సర్టిఫికేటు కోర్సుకు ఎస్. ఎస్. ఎల్. సి, (ప్యాసు లేదా ఫైలు) మంచి జీతముతో మంచి ఉద్యోగం, ప్రాస్పెక్టసుకు, దరఖాస్తు ఫారమునకు, రు. 85 న. పై., పంపండి. ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజీ ఆప్ ఇంజనీరింగు, చింతాద్రిపేట, మద్రాసు 2
సి. జి. బిందుమాధవరావు,
బి. ఎస్. సి., బి. ఇ. ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్.

అమ్మకంపన్ను చట్టం సవరణ

శ్రీ రోశయ్య విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 15:— "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మకం పన్ను చట్టాన్ని తరచుగా సవరిస్తుండటం విచారకరం. 1961 ఆగస్టు 4 న ప్రభుత్వం అమ్మకం పన్ను చట్టాన్ని తిరిగి సవరించింది. ఈ సవరింపు బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని కూడ సేకరించకుండా బిల్లును ఆమోదించటం విచారకరం" అని గుంటూరు జిల్లా అఖిల వర్తక సంఘ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనలో "ఈ బిల్లు ఆమోదింపబడటంతో వర్తకులు వెనుకటి కాలంలో చట్ట ప్రకారం చేసిన అనేక పనులు చట్టవిరుద్ధంగా మారిపోవుచున్నవి. పాత చట్ట ప్రకారం ఒక పర్యాయం తనిఖీ అయి పన్నులు విధింపబడిన లెఖ్ఖలు 4 సం. ల లోపల మాత్రం సరియైన కారణం ఉన్నచో తిరుగదోడవచ్చును కాని, ఇపుడు ఆ వ్యవధిని 6 సం.లుగా మార్చివేశారు. కారణాంతో ప్రమేయం లేదు. అంతేకాదు. బిల్లును 1961 ఆగస్టు 4 న ఆమోదిస్తూ 1957 జూన్ 15 నుండి అమలులోకి తేవటం మరీ ఆశ్చర్యకరం. ఈ బిల్లును ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఆమోదింప కుండునట్లు రాష్ట్రంలోని వర్తకసంఘాలన్నీ ఆందోళనచేసి బిల్లు అమలును నిలుపుదలచేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

గజపతి నగరంలో ఆటో టెలిఫోన్

విశాఖపట్నం, సెప్టెంబరు 8:— గజపతి నగరం ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్చేంజికి శ్రీ బి. శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు, శ్రీ ఎస్. వి. గంగరాజు అధ్యక్షత వహించారు. టెలిగ్రాఫ్స్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఏ. వి. రాయుడు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో తంతి సౌకర్యాలను వివరించారు. శ్రీ పి. ఎస్. రంగాచారి మాట్లాడారు.

వెనుకబడిన తరగతుల సభ

రాజమండ్రి, సెప్టెంబరు 13:— ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న నేటి ఉదయం శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో శ్రీ పెన్నాడ వెంకటాద్రి అధ్యక్షతన జరిగిన తూర్పు గోదావరిజిల్లా వెనుకబడిన తరగతుల సంఘ కార్యకర్తలు, సానుభూతిపరులుల సమావేశంలో ప్రసంగిస్తూ "కాంగ్రెసు ప్రభుత్వం తాము జారీచేసిన కమ్యూనల్ జి. వో. లను తామే ఆచరణలోపెట్టి నిరాకరించటాన్ని చాలా తీవ్రంగా విమర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వెనుకబడిన జాతుల వారికి యథాశక్తిగా తోడ్పడ ప్రయత్ని స్తోంటే వారికి కుడిభుజముగా ఎడమభుజంగానూ ఉంటోన్న మంత్రులు శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్లు ముఖ్యమంత్రి ముందుకు వెళ్లకుండా కాళ్లకు బందాలుగా పనిచేస్తున్నారని కూడా శ్రీ లచ్చన్నగారు ఆరోపించారు.

గాంధీజయంతిరోజున వెనుకబడిన తరగతుల వారు కమ్యూనల్ జి. వో. లను ప్రభుత్వం అమలు జరపాలని ఆందోళన చెయ్యవలసిందిగా శ్రీ లచ్చన్న కార్యకర్తలను కోరారు. శ్రీ పెన్నాడ వెంకటాద్రి అధ్యక్షులుగా, శ్రీయుతులు జరుగు వీరబ్రహ్మం, దొమ్మేటి నాగేశ్వరరావు, పొన్నమండ రామచంద్రరావు, ఈలివాడపల్లి, కాపారి వీరాసాహెబు గార్లు సభ్యులుగా పై కార్యక్రమం జిల్లా అంతటా జరుపుటకు ఒక తాత్కాలిక జిల్లా సంఘం ఎన్నుకోబడింది. శ్రీ కె. నాగభూషణం వందన సమర్పణ గావించారు.

హరికథా కాలక్షేపములు

విజయవాడ, సెప్టెంబర్ 16:— గాంధీ నగరములో శ్రీ సత్యనారాయణస్వామి వారి దేవాలయావరణముందు శ్రీ ముదునూరు శంకరరావు భాగవతార్ గారిచే ది. 21—8—61 మొదలు యిరువది నాలుగు దినములు శ్రీ దేవీ భాగవత హరికథా కాలక్షేపము జరుపబడినది. ది. 11—9—61 వతేదీన గౌరీకల్యాణము జరిగినది. శ్రీయుతులు ఎం. ఎస్. చలంగారు పతీ సహితముగా దాసుగారిని సన్మానించిరి. యీ కాలక్షేపమునందు శ్రీ వంకమామిడి వీరరాఘవయ్యగారు ఫిడేలు వాద్యమును, శ్రీ ముదునూరు రాధాకృష్ణమూర్తిగారు మృదంగవాద్యమును నిర్వహించిరి. ముగింపు దినమున ది. 13—9—61 న ఆలయమునందు సభ జరుపబడినది. పై ముప్పురును సన్మానింపబడిరి. పలువురు వారి ప్రజ్ఞను ప్రశంసించుచు ఉపన్యసించిరి.

వ్యవసాయ మార్కెట్ల సమన్వయ బిల్లు సెలెక్టుకమిటీ

వరంగల్, సెప్టెంబర్ 9:— 1961 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి, పశుగణ మార్కెట్ బిల్లు, వ్యవసాయ మార్కెట్ల సమన్వయ బిల్లుల జాయింట్ సెలెక్టు కమిటీ శుక్రవారంనాడు అజంజాహీమిల్సు అతిథిగృహంలో వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశమైనది. అనేక మంది వద్ద అభిప్రాయాలను సేకరించారు.

అఖిల భారత చిన్మయ మిషన్ సభలు

విజయవాడ, సెప్టెంబర్ 8:— అఖిల భారత చిన్మయ మిషన్ ద్వితీయ మహాసభ గీతాయజ్ఞం సందర్భంగా అక్టోబర్ 9 నుండి 11 వరకూ విజయవాడలో జరుగుతాయి. మహాసభ వివరాలను "శ్రీ వి. ఆర్. జి. కె. ప్రసాద్, చల్లపల్లి హౌస్, విజయవాడ—2" నుండి పొందవచ్చు.

పంచాయతీ అఫీసర్ల సంఘం

విజయవాడ, సెప్టెంబరు 10:— ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఆఫీసర్ల సంఘం ఇక్కడ ఏర్పాటుచేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా పంచాయతీ ఆఫీసర్లు, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లూ ఇందులో సభ్యులుగా వుంటారు శ్రీ డి. పి. వెంకయ్య అధ్యక్షులుగానూ, శ్రీ వై. వి. సుబ్బారావు కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

ఢిల్లీలో దక్షిణ భారత నటీనట సమాఖ్యవారు జరిపిన సంగీత. నృత్య నాటకోత్సవాలలో, ప్రధాని నెహ్రూ జాతీయక్షేమ నిధి సహాయార్థం భరత నాట్యం చేసిన కుమారి యస్. కనకదుర్గ. సమాఖ్య సభ్యులు.



ఢిల్లీలో దక్షిణభారత నటీనట సమాఖ్యవారు జరిపిన సంగీత, నృత్య నాటకోత్సవాలలో గాన సుధాకర శ్రీ బాలమురళీకృష్ణ గారికి సమాఖ్య తరపున 'వెండి అశోకస్తంభాన్ని' కేంద్రమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో అందజేశారు.

పశ్చిమ గోదావరి కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

ఇంకా తెలియవచ్చిన ఇతర పార్టీవారు

(మన విలేఖరి)

తణుకు, సెప్టెంబరు 13:— పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కమిటీ శ్రీ కె. విజయరామరాజు అధ్యక్షతను యేలూరులో సమావేశమైనది. ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీయుతులు జి. బ్రహ్మయ్య మిస్సుల సూర్యనారాయణ కూడ హాజరైరి. పది నియోజక వర్గాలకు అసెంబ్లీ అభ్యర్థులను ఏకగ్రీవంగా సూచించిరి. తణుకు: శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్, పెనుగొండ: శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, భీమవరం: శ్రీ నాచు వెంకట్రామయ్య, పాలకొల్లు: శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, ఆచంట: శ్రీ దాసరి పెరుమాళ్ళు, నర్సాపురం: శ్రీ పి. వి. కె. శేషావతారం, కొవ్వూరు: శ్రీ అల్లూరి బాపినీడు, గోపాలపురం: శ్రీ టి. వి. రాఘవులు, పోలవరం: శ్రీ పి. అప్పారావు, పెంటపాడు శ్రీ చింతలపాటి మూర్తిరాజు.

చింతలపూడి, అత్తిలి నియోజకవర్గాల అభ్యర్థుల నియామకాన్ని అల్లూరి సత్యనారాయణ రాజుగారి నిర్ణయానికి వదిలివేయడమైనది. మిగతా అసెంబ్లీ 4 నియోజకవర్గములలోను యేలూరి పార్లమెంటరీ నియోజకవర్గ విషయంలోను, కాంగ్రెస్‌వారిలోని రెండు 'గ్రూపు'ల మధ్య యింకా యేకాభిప్రాయం కుదురలేదని తెలియ వచ్చింది.

తెలియవచ్చిన వార్తలనుబట్టి యీ జిల్లాలోని అత్తిలి, పెనుగొండ, పాలకొల్లు, ఆచంట, గోపాలపురం, పోలవరం, భీమవరం, ఏలూరు, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గములకూ ఏలూరు, నర్సాపురం పార్లమెంటరీ సీట్లకూ కమ్యూనిస్టు అభ్యర్థులు ఉందురనీగతఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులే యిప్పుడుకూడ ఆయా నియోజక వర్గములలో పోటీ చేయుదురనీఅనుకొనుచున్నారు.

స్వతంత్రపార్టీ, పెంటపాడు, తాడేపల్లిగూడెం, నర్సాపురం సీట్లకునూ, ప్రజాపార్టీ, కొవ్వూరు, ఉండి నియోజకవర్గములలోనూ పోటీచేయవచ్చు. తణుకు అసెంబ్లీ సీటుకు స్వతంత్ర అభ్యర్థిగా, కమ్యూనిస్టు వగైరా కాంగ్రెసేతర పార్టీల మద్దత్తుతో శ్రీ చిట్టూరి ఇంద్రయ్య (తాతాలు) గారు పోటీ చేయుదురని రూఢివార్త.

బండార్లంకలో వింతబాలిక జోశ్యం

రాజోలు, సెప్టెంబరు 15:— బండార్లంక వింత బాలిక చెప్పిన జోశ్యంలో మరొకటి, తన తల్లి మరణించినా తిరిగి బ్రతుకగలదన్నది. ఆమె సలహా ప్రకారం కాలసర్పపు వాతపడ్డ తల్లి మృతదేహాన్ని నాలుగురోజులు మరణించిన మంచము మీదనే వుంచివేశారు. చివరి రోజున అప్పటివరకు నిర్జీవంగా పడివున్న తల్లి నిద్రనుండి లేచినట్లు మేల్కొన్నది. కాటు వేసిన త్రాచు తిరిగి ఆ విషాన్ని పీల్చి తన తల్లికి ప్రాణభిక్ష పెట్టగలదని కూడా ఈ బాలిక చెప్పింది. ఆమె తల్లి త్వరత్వరగా కోలుకుంది. పాముకాటువేసినచోట్ల గిరిన ఆనవాళ్ళున్నంగా కనిపిస్తున్నాయి. (మ. వి)

శ్రీ సుబ్రహ్మణ్య రామచంద్ర అయ్యర్

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

ఢిల్లీ, సెప్టెంబరు 15:— మద్రాసు హైకోర్టు ఆక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సుబ్రహ్మణ్య రామచంద్ర అయ్యర్‌ను పర్మనెంట్ ప్రధాన న్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమించారు. ఈపదవిని వారు స్వీకరించిన తేదీనుంచి ఈ నియామకం అమలులోకి వస్తుందనిహోంశాఖ నిన్న ప్రకటించింది.

భీమనపల్లి పాఠశాల భవన ప్రారంభోత్సవం

అమలాపురం, సెప్టెంబరు 9:— భీమనపల్లిలోని తటవర్తి వీరశంకరం జిల్లాపరిషత్తు ప్రాథమికస్కూలు భవనానికి బుధవారంనాడు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ ఐ. వి. బి. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. కుక్కుటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ జి. వి. సుబ్బారావు శ్రీ వి. వి. రామారావు మాట్లాడారు. ఎస్. దొరబాబుగారు తటవర్తి వీరశంకరం దంపతుల చిత్రపటాలను ఆవిష్కరించారు.

వివిధ పార్టీల ఎన్నికల ప్రణాళికలు

త్వరలో రూపొందింపబడేసూచన

ఢిల్లీ, సెప్టెంబరు 15:— కాంగ్రెస్‌పార్టీ, తదితర పక్షాలు, తమతమ పార్టీ ఎన్నికల ప్రణాళికలను త్వరలో విడుదల చేయనున్నాయి. రానున్న శీతాకాలంలో ఈ ప్రణాళికలు యుద్ధ వినాదాలుగా దేశంలో వినిపిస్తాయి.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను ఇప్పుడు చర్చిస్తున్నది. కాంగ్రెస్ వర్కింగు కమిటీ సెప్టెంబరు 18 న సమావేశం కానున్నది. ఆ సమావేశంలో పార్టీ ఎన్నికల ప్రణాళికకు తుదిరూపం నిర్ణయించడం జరుగుతుంది.

ప్రజా సోషలిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ తమ ప్రణాళికలను ప్రకటించనున్నాయి. స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా సెప్టెంబరు 16న శ్రీ సి. రాజగోపాలాచారిని కలుసు కుంటారు. నాయకులు ఇరువురు కూర్చుని ప్రణాళిక స్వరూపాన్ని నిర్ణయిస్తారు.

నవంబరు నెలలో ప్రధాని నెహ్రూ అమెరికా వెళ్లే పక్షంలో వారు తిరిగి వచ్చేవరకు వివాదాలున్న రాష్ట్రాలలో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం జరగదని భావిస్తున్నారు.

భారతీయ జనసంఘం ఎన్నికల ప్రణాళిక

ఢిల్లీ, సెప్టెంబరు 15:— "మన సరిహద్దుల రక్షణ, జాతీయ సమైక్యత, సమర్థత, పవిత్రతతో కూడిన పరిపాలన, ధరల స్థిరీకరణం, నిరుద్యోగ నిర్మూలనం, విద్యావిధానాన్ని తిరిగి రూపొందించడం," ఈ సమస్యలను భారతీయ జనసంఘం పరిష్కరించ గలదని పార్టీ ఎన్నికల ప్రణాళికలో వివరించింది.

జనసంఘం కేంద్ర కార్యవర్గం ఈ ప్రణాళికను ఆమోదించింది. ఈపార్టీ అఖిలభారత కమిటీ నవంబరు 16 న కాశీలో సమావేశం కానున్నది. ఈ ప్రణాళికను అఖిలభారత కమిటీ ఆ సమావేశంలో అంగీకరించవలసి ఉంటుంది.

జనసంఘం పార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ బాలరాజ్‌పత్రికా విలేఖరుల సమావేశంలో ఈ ప్రణాళికను నిన్న విడుదల చేశారు.

సామాన్య మానవుని అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికను రూపొందించడం జరిగిందనీ, పార్టీ ఆశయాలు వాస్తవిక దృష్టితో కూడి ఉన్నాయనీ, కమ్యూనిస్టు ఆశయాలకు కుల మత తత్వాలకు ప్రణాళిక వ్యతిరేకమనీ శ్రీ బాలరాజ్ వివరించారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ తరువాత ప్రధాన రాజకీయ పార్టీగా భారతీయ జనసంఘం రాగలదనే ఆశాభావాన్ని శ్రీ బాలరాజ్ వెల్లడించారు.

అచ్చువేసిన 19 పుటలలో ప్రణాళిక వెలువడింది. చైనా, పాకిస్తాను దురాక్రమణను తొలగించడానికి ప్రణాళికలో ప్రాధాన్యం ఇవ్వబడింది.

బంజరు భూములు పట్టా ప్రదానోత్సవం

(మన విలేఖరి)

రేపల్లె, సెప్టెంబరు 15:— నిజాంపట్నం సివారు సూదిల్ల సత్రలో తాము 14 సంవత్సరములనుండి సాగు చేసుకొనుచున్న బంజరు భూములను జాగర్లమూడి, గరువుపాలెం మాజీ గీత పారిశ్రామికులకు కుటుంబానికి య. 2—50 ల్ల చొప్పున సోమవారం రోజున శ్రీ కృష్ణా టాకీసులో జరిగిన సభలో తహసీలుదారు శ్రీ చల్లా లక్ష్మీనారాయణగారు పట్టాలు బహూకరించారు. సభకు శ్రీ కొండూరి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వుయ్యూరు సుబ్బారావు, దాసరి పూర్ణచంద్రరావు, తాతాగుదారు, పెరుచూరు వెంకటరత్నం, కేసాని వెంకటేశ్వర్లు, దరువూరపు కోటయ్య గార్లు ఉపన్యసించారు.

* *

అల్లవరం జిల్లా పరిషత్తు హైస్కూలులో సైన్సు క్లబ్ ప్రారంభోత్సవ సభకు జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ పి. ఎ. రామకృష్ణరాయుడు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. వి. రాఘవయ్య, జి. వి. శివరామకృష్ణయ్య, ఎం. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎం. వెంకటరత్నం గార్లు మాట్లాడినారు.

శ్రీమతి సుశీలాదేవి పార్లమెంటుకు పోటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 15:— ఇటీవలనే జనసంఘంలో ప్రవేశించిన కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి సుశీలాదేవి హైదరాబాద్ పట్టణ నియోజకవర్గంనుంచి పార్లమెంటుసీటుకు జనసంఘ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. శ్రీమతి సుశీలాదేవి మాజీ హైదరాబాద్ మేయరు శ్రీ నేత్రసకాహ్ మసాజ్ సోదరి. ఈమెగత మూడు దశాబ్దాలుగా కాంగ్రెసులో వున్నారు.

ఢిల్లీలో సంగీత నృత్య నాటకోత్సవాలు

దక్షిణ భారత నటీనట సమాఖ్య ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:— ఢిల్లీలో, దక్షిణ భారత నటీ నట సమాఖ్య వారి ఆధ్వర్యాన ఈనెల 8, 9, 10 తారీఖులలో సంగీత, నృత్య, నాటకోత్సవాలు జయప్రదంగా జరుపబడ్డాయి. మొదటిరోజున ఈ ఉత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహించారు. సమాఖ్య తృతీయ జన్మదినోత్సవ సమయంలో జరుపబడుచున్న ఈ ఉత్సవ కార్యక్రమం జయప్రదం కావాలని శ్రీ భీమసేన్‌సాచార్, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ పి. వి. రాజమన్నారు ప్రభృతులు పంపిన శుభ సందేశాలను శ్రీ ఆకెళ్ల లచ్చుతరామంగారు చదివి వినిపించారు. ఆ తరువాత కుమారి యస్. కనకదుర్గ భరతనాట్యం చక్కగా ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందింది. కుమారి కనకదుర్గ భరత నాట్య ప్రదర్శనను ఢిల్లీలోని యింగ్లీషు దిన పత్రికలు మిగుల ప్రశంసించాయి.

"శృంగారలహరిలో, ఆమె అభినయం 'వర్ణనాతీతం'" అని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వ్రాసింది. "ముద్దుగారె యశోద" "భామకలాపాలో" —కృష్ణునిపైగల ప్రేమను చక్కటి భావనను స్పుటమైన నాట్యంతో ప్రేక్షకులకు తెప్పకలిగింది" అని 'హిందూస్తాన్ టైమ్సు', "ఇంతవరకు ఈ రాజధాని నగరంలో జరిగిన భరతనాట్య ప్రదర్శనలలో ఉత్తమోత్తమమైనవాటి లిస్టులో కుమారి కనకదుర్గ పేరును చేర్చవచ్చు" అని 'టైమ్సు ఆఫ్ ఇండియా' వ్రాసింది.

భరతనాట్య ప్రదర్శనానంతరం అధ్యక్షత వహించిన శ్రీ కె. సి. రెడ్డి సమాఖ్య తరఫున పట్టుచీర, నటరాజ విగ్రహం కుమారి కనకదుర్గకు బహుమతిగా అందజేశారు. అలాగే కనకదుర్గ గురువు టి. యస్. బాల సుబ్రహ్మణ్యం, మృదంగం వాయించిన శ్రీ మహదేవు రాధాకృష్ణరాజు, మురళి వాయించిన మాస్టర్ ప్రపంచం సీతారాం, ఫిడేలు వాయించిన శ్రీ చిదంబరం గారికి, గాయకి శ్రీమతి అనసూయగార్లకు బహుమతుల నందజేశారు. కుమారి కనకదుర్గ భరతనాట్య ప్రావీణ్యతను శ్రీ కె. సి. రెడ్డిగారు ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్న దక్షిణ భారత నటీనట సమాఖ్య నిర్వాహకులను అభినందించారు. ఈ నాట్యప్రదర్శనకు వచ్చిన డబ్బు యావత్తూ ప్రధాని జాతీయక్షేమనిధికి దక్షిణభారతనటీనటసమాఖ్యవారు సమర్పించారు.

గానసుధాకర బాలమురళీకృష్ణ పాటకచేరీ

ఈ ఉత్సవాలసందర్భంలో రెండవరోజున గాన సుధాకర మంగళంపల్లి బాలమురళీకృష్ణగారి పాటకచేరి ఏర్పాటుచేయబడింది. ఈనాటి కార్యక్రమానికి కేంద్రమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో అధ్యక్షత వహించారు. శ్రీ కనుంగో గారిని, శ్రీ బాలమురళీకృష్ణ గారినీ సమాఖ్య ప్రస్తుత అధ్యక్షురాలు కుమారి మోతే వేద కుమారిగారు వేదికపైకి ఆహ్వానించారు. విరామంలేకుండా మూడుగంటలసేపు శ్రీ బాలమురళీకృష్ణ తన గానమాధుర్యాన్ని రసజ్ఞులకందజేశారు. కచేరీ అనంతరం సమాఖ్యవారు బహూకరించిన వెండి 'అశోకస్తంభము', కాశ్మీరు శాలువను శ్రీ బాలమురళీకృష్ణ గారికి మంత్రి శ్రీ కనుంగో అందజేశారు. అలాగే ఫిడేలు వాద్య నిపుణులు శ్రీ అన్నవరపు రామస్వామి గారికీ, మృదంగం వాయించిన శ్రీ మహదేవు రాధాకృష్ణరాజు గారికీ, కంజీరా వాయించిన శ్రీ నర్రా గోపాలకృష్ణయ్యగారికి సమాఖ్యవారు కాశ్మీరు శాలువలు బహూకరించి సన్మానించారు.

"బలిదానం" నాటకం

ఠాగూరు శతజయంత్యుత్సవ కమిటీవారి ఆహ్వానంపై సమాఖ్య సభ్యులు ఠాగూరు నాటకం 'బలిదానాన్ని' ఈ ఉత్సవకార్యక్రమాల్లో ఆఖరురోజున ప్రదర్శించారు. నాటక ప్రదర్శనకు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. నాటకానంతరం డాక్టరు గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ పగలంతా ఆఫీసుల్లో పనిచేసి రాత్రిపూట వ్యయప్రయాసల కోర్చి, రిహార్సల్సుచేసి ఈనాడు మాముందు 'బలిదానం' నాటకం ప్రదర్శించిన నటీనటులను అభినందిస్తున్నా. ఈ సమాఖ్యవారు గత నాలుగేండ్ల నుండి తెలుగు నాటకాలను ప్రదర్శిస్తూ ఢిల్లీ ఆంధ్రుల మన్ననలను పొందారు. వీరికి ఢిల్లీ ఆంధ్రులు మరింతప్రోత్సాహ మిచ్చి ఇలాంటి నాటకాలను ప్రదర్శించే భాగ్యం కలుగజేస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పి రవీంద్రుని 'బలిదానం' నాటకవిశిష్టతను ఉగ్గడించారు. రవీంద్రుని నాటకాన్ని తెలుగుతోకి అనువాదం చేసిన శ్రీ ఎ. అచ్యుతరామంగారికి, ఠాగూరు శతజయంత్యుత్సవ కమిటీ తరఫున నూరూ రూపాయల బహుమతిని అందజేశారు. అలాగే రాణీగా నటించిన శ్రీమతి ఎ. పద్మావతి రంగారావు గారికి, అపర్ణగా నటించిన కుమారి ఎ. వాణికి, చెలికత్తెగా నటించిన కుమారి ఎ. వాణికి సమాఖ్యతరఫున బహుమతు లందజేశారు. ఇందు శ్రీయుతులు డాక్టరు ఎ. వీరభద్రరావు, యం. యస్. బి. ప్రసాద్, కొవ్విడి లక్ష్మన్న, కె. ప్రతాప్, భావేంద్ర, బి. వి. యస్. శర్మ, మునలయ్య, వి. రెడ్డి మొదలగువారు నటించారు. డాక్టరు అయ్యగారి వీరభద్రరావు దర్శకత్వం, శ్రీ గిడుతూరి సూర్యం సహాయ దర్శకత్వం నిర్వహించారు.

సమాఖ్య గౌరవ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావు వందనసమర్పణ చేశారు.

నాటకకళకు ప్రోత్సాహం

అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు హామీ

(మా విలేఖరి)

తిరుపతి, సెప్టెంబర్ 12:— శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కళాశాల నాటకసంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆంధ్రప్రదేశ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు అకాడమీవారు సంగీత నాటకాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. సభకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు అధ్యక్షత వహించారు. నాటకసంఘ విద్యార్థి అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రశేఖర్ స్వాగతం చెప్పారు.

శ్రీ రామకృష్ణరాజు ప్రారంభోపన్యాసంలో ఇలా అన్నారు:

నాటకకళయొక్క ప్రథమ ఉద్దేశం కేవలం వినోదాన్ని కల్పించడమే అని నా అభిప్రాయం. నాటకకళ సంఘసంస్కారానికి ప్రచారసాధనం కూడ. చంద్రమతి హరిశ్చంద్రులు స్మశానంలో బిగ్గరగా యేడ్చి పాటపాడినను మనకు ఒక విధమైన ఆనందాన్ని కలుగచేయుచున్నది. అదే కళ. ఉన్నది ఉన్నట్లు ప్రదర్శించడంలో గొప్ప యేమిలేదు. విషాదఘట్టంలో పాట యేమిటి? అని కొందరు ప్రశ్నించవచ్చు. కాని యేడ్చుచ్చు, యేడ్పించు పాట పాడడం ఒక కళ. అది సులభసాధ్యమైన పని కాదు.

చిత్తూరులో 'రామవిలాస సభ' యెంతో చక్కగా జరిపితిమి. స్త్రీపాత్రలు పురుషులే వేయుచుండిరి. అంతవరకు నాటకములు జయప్రదంగా నిర్వహించితిమి. స్త్రీ పాత్రలు స్త్రీలే వేయవలసినదని ప్రారంభించినప్పుడు మా సభా కార్యక్రమం కుంటుపడుటకు ప్రారంభించినది. కీ. శే. బళ్లారి టి. రాఘవ ప్రారంభించిరి—స్త్రీపాత్ర స్త్రీవల్లనే వేయు పద్ధతిని. మన నాటక సంఘాలకు ప్రస్తుతమున్నఅడ్డంకులంతా స్త్రీలు లేకపోవడంవల్లనే. త్వరలోనే స్త్రీలు ముందుకు రాగలరని ఆశిస్తున్నాను.

ఉపాధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడు గారు మాట్లాడుతూ నాటకకళ ఉన్నతస్థాయిలో నుండవలసినది. సినిమా ఆక్టర్లను చూచి నటించకూడదు. విద్యార్థులకు స్వాభావికంగానున్న నాటకకళను ప్రదర్శింపవలసి యున్నది. కళాశాలలో ప్రదర్శించు నాటకములు చూచువారి ప్రవర్తన ఉన్నతస్థాయిలో నుండవలసినది. ఈ కళ యిట్లు అభివృద్ధికి యూనివర్సిటీ తప్పక తోడ్పడగలదు.

త్వరలోనే 'ఆడిటోరియం' నిర్మించబోవుచున్నాము. యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారు, తిరుమల తిరుపతి దేవస్థానంవారు ద్రవ్య సహాయం చేసియున్నారు. మన నాటక సంఘాభివృద్ధిలో శ్రీరాజాగారి సహాయం అవసరం" అనిరి.

కార్యదర్శి శ్రీ ఎ. రామసుబ్బయ్యగారు వందనం సమర్పించిరి.

నల్గొండజిల్లాలో 'పాదయాత్ర'

నల్గొండ, సెప్టెంబరు 13:— గాంధీజయంతి వారంలో ప్రజలతో సన్నిహితత్వం నెలకొల్పుకోడానికి నల్గొండ జిల్లాపరిషత్ పాదయాత్రను ప్రారంభించ దలచిందని చైర్మన్ శ్రీ జి. ఎస్. రెడ్డి తెలియజేశారు.

జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా ఆఫీసరు రోజుకు రెండు గ్రామాల వంతున తిరిగి ప్రజల అవసరాలను తెలుసుకుంటారు.

జిల్లా కలెక్టర్ నర్కేట్ పల్లిషాడో బ్లాక్‌లోనూ, జిల్లా పరిషత్ చైర్మన్ కోదాడ్ నాన్ బ్లాక్‌లోనూ పాదయాత్ర చేస్తారు.

ముఖ్యమంత్రితో కలిసి కొందరు మంత్రులు కూడా ఈ పాదయాత్రలో పాల్గొనాలని కోరినట్లు చైర్మన్ చెప్పారు.

"ఉపనిషత్ సముచ్చ" ఆవిష్కరణోత్సవం

అనకాపల్లి, సెప్టెంబరు 13: శ్రీ యాజ్ఞవల్క్య మహర్షిచే దర్శింపబడి శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి సవ్యాఖ్యాన సహితంగా ఆంధ్రీకరింపబడిన "ఉపనిషత్ సముచ్ఛ" ఆవిష్కరణ మహోత్సవం ఇక్కడ జరిగింది. శ్రీ ధర్మాల సుబ్బరాయశాస్త్రి అధ్యక్షత వహించారు. కృతికర్తకు విద్యాశ్రీకవి అని బిరుదు ఇచ్చారు. ఈ ఉత్సవం భారత తీర్థ అధ్వర్యాన జరిగింది. శ్రీయుతులు వసంతరావు వెంకటరావు, వసంతరావు బ్రహ్మాజీ, దివాకర్ల రామమూర్తి, కొమ్మనమంచి జోగయ్యశర్మ ప్రభృతులు మాట్లాడారు.

మీ ఆరోగ్యమునకు అగత్యమయినది — ఇంగువ
ఇంగువలలో ప్రశస్తమైనది
ఇది నిరంతరమైన నరుకునకు గుర్తు: గమనించి కొనుడు.
L. G. ఎల్. జి. మిశ్ర ఇంగువ
లాల్జీగోదూ అండ్ కంపెని
సౌకారుపేట, మదరాసు-1
శాఖలు: బొంబాయి · కుంభకోణం
No. 3.





ప్రతి పైరుకు
ఏ చీడ పురుగులకైనా
హింద్ శావర్‌లాట్
యూనివర్సల్ స్ప్రేయర్

హింద్ శావర్ లాట్ ఒరిజినల్ జర్మన్ స్టాండర్డ్సుకు ఇప్పుడు ఇండియాలో తయారు చేయబడుతున్నది. ధరలోను, పనిచేయుటం లోను సాటిలేనిది.

హింద్ శావర్ లాట్ పొడుగాటి చెట్లకు, పొదలకు, పైర్లకు పనికివచ్చును. అన్ని చీడ పురుగులనుండి కాపాడటానికి ఇది ఆదర్శమైనది.

హింద్ శావర్ లాట్ 214 lbs. ప్రెషరులో పనిచేస్తుంది. అందువల్ల ఓడపురుగుల మందుకయ్యే ఖర్చుకంటె చాలతక్కువ.

ప్రత్యేక లక్షణాలు
- అందరి తాహతుకు అందుబాటులో వున్నది.
- మెకానిజం తేలికైనది — మరమ్మతులకు ఎక్కువఖర్చుకాదు.
- శుభ్రం చేయడానికి విప్పవచ్చును. ఏండ్ల కొలది క్రొత్తదిగా వుంటుంది.
- తేలిక, ఎంతదూరం పైరుకైనా వాడవచ్చును.

Phone: 71746 72126
Grams: NUINDCORP
ఇండియాలో అధ్వర్యం మాన్యుఫాక్చరర్లు:
న్యూ ఇండియా కార్పొరేషన్
7/1, మిషన్ రోడ్, బెంగుళూరు—2.
సేల్సు ఆఫీసులు: బొంబాయి అండ్ మద్రాసు
Adverts NI. 245

పాక్-అఫ్ఘన్ వివాదం:

పర్యాప్త సామరస్యకృషికి పాకిస్తాన్ సుముఖత

టెహరాన్ సూచనకు పాకిస్తాన్ సమాధానమిచ్చినట్లు వార్త

కరాచీ, సెప్టెంబర్ 16:— పాకిస్తాన్ అఫ్ఘనిస్తాన్‌ల మధ్య సామరస్యసాధనకై పర్యాప్త కృషికి పాకిస్తాన్ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

కాబూల్, కరాచీలు సెప్టెంబర్ 6 వ తేదీన దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకొన్న విషయం పాఠకులకు విదితమే.

పాక్ విదేశాంగమంత్రి శ్రీ మంజూర్ ఖాదిర్ పాక్ అఫ్ఘన్ విభేదాల పరిష్కారానికి రాజకీయ రీత్యా కొన్ని యత్నాలు జరుగుతున్నవని ధృవీకరించడంద్వారా, పర్యాప్త ఉభయదేశాలమధ్య సామరస్య సాధనకై కృషి చేయడానికి ముందుకు వచ్చిన దన్న విషయాన్ని సూచించారు కూడా. పాకిస్తాన్ ఈయత్నాలకు సమాధానం ఇచ్చినదనికూడా ఆయన రావల్పిండిలో ప్రకటించారు.

పశ్చిమ జర్మనీలో బ్రిటిష్ సైనిక పాటవం

పెంచనున్నట్లు యుద్ధకార్యాలయ ప్రకటన

లండన్, సెప్టెంబరు 16:— ప్రస్తుతం బెర్లిన్‌లో విషమ పరిస్థితి ఏర్పడి వున్న సమయాన అక్కడి బ్రిటిష్ సేన సామర్థ్యాన్ని పెంచడానికిగాను పశ్చిమ జర్మనీకి అదనంగా సైన్యాలను పంపనున్నట్లు బ్రిటన్ నిన్న ప్రకటించింది.

ఈ అదనపు సేనలలోమొదటి జట్టు నిన్న బ్రిటన్‌నుంచి బయలుదేరింది. ఈ అదనపు సేనలను పంపడంవల్ల రైన్ ప్రాంతపు బ్రిటిష్ సైన్యపు విమాన విధ్వంసక శక్తి క్రిస్‌మస్ నాటికి నాలుగురెట్లు పెరుగుతుందని బ్రిటిష్ ప్రభుత్వ యుద్ధ కార్యాలయం ప్రకటించింది.

పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం బ్రిటిష్ సైన్యం ఏపాటి వున్నదో తెలియజేయడానికి యుద్ధ కార్యాలయ ప్రతినిధి నిరాకరించారు. అయితే మామూలుగా" 55వేలమంది వుంటూవుంటారనిమాత్రం ఆయన అన్నారు.

తూర్పుజర్మన్ శాంతిసంధి సూచన అల్టిమేటమ్ కాదు

లండన్, సెప్టెంబరు 15:— తూర్పు జర్మనీతో శాంతిసంధికై రష్యా చేసిన ప్రతిపాదన అల్టిమేటమ్ ఏమీ కాదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రముఖ సభ్యుడైన శ్రీ కోజ్లోవ్ నిన్నరాత్రి ప్రకటించారు.

సంగ్యాంగ్‌లో ఉత్తర కొరియన్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో మాట్లాడుతూ, తమ శాంతిసంధి ముసాయిదా విషయంలో సహేతుకమైన సూచనలుగాని, సవరణలుగాని ఎవరైనా చేస్తేవాటిని పరిశీలించడానికి, వాటి విషయం చర్చించడానికి రష్యా సిద్ధంగా వున్నదని కూడా ఆయన అన్నారు.

ఇండియాకు 17 కోట్ల మార్కుల ఋణం

తృతీయ ప్రణాళికకుగాను పశ్చిమ జర్మనీ మంజూరు

బాన్, సెప్టెంబరు 15:— ఇండియా తృతీయ పంచవర్ష ప్రణాళికకు సాయపడే ఉద్దేశంతో 17 కోట్ల డూష్‌మార్కుల (4 కోట్ల 25 లక్షల డాలర్లు) దీర్ఘకాలికఋణాన్ని ఇండియాకు మంజూరుచేయడానికి పశ్చిమజర్మనీ సమ్మతించినట్లు నిన్న నిక్కడ ప్రకటించబడింది.

ఈ ఒప్పందంపైన పశ్చిమ జర్మనీ విదేశ వ్యవహారాల ఉపమంత్రి, ఇండియా రాయబారి శ్రీ పి. ఎ. మీనన్‌లు సంతకాలు చేశారు.

అమెరికాలో రేడియో ధార్మికధూళి పెరుగుదల

వాషింగ్టన్, సెప్టెంబరు 15:— గత ఆగస్టులోకంటె, అనగా సోవియెట్ యూనియన్‌లో అణ్వస్త్ర పాటవ పరీక్షలు ప్రారంభించినవాటికంటె కొన్ని అమెరికన్ నగరాలలో రేడియో ధార్మికధూళి ఇప్పుడు అధికంగా పడినట్లు అమెరికా ఆరోగ్య, విద్యా, సంక్షేమశాఖ మంత్రి అబ్రహామ్ ఎ. రిబికాఫ్ ప్రకటించారు.

లండన్‌లో

సోవియెట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించిన తరువాత లండన్ వాతావరణంలో రేడియో ధార్మికధూళి పతనం నూరుపాళ్లు పెరిగినట్లు నేడిక్కడ ప్రకటన వెలువడింది.

అయితే ఈ పతనంవల్ల ప్రజారోగ్యం దెబ్బ తినబోదని లండన్ కౌంటీ కౌన్సిల్ అసిస్టెంట్ సలహాదారు శ్రీ జి.బి. కోర్బియర్ అన్నారు.

మధ్య స్వీడెన్‌లో

మధ్య స్వీడెన్‌పైన పదివేల మీటర్లమేర రేడియో ధార్మికకిరణ ప్రసరణ అధికమయిందని రేడియో ఫిజిక్స్ విద్యాలయం, రక్షణ పరిశోధన శాఖ ఇవాళ ప్రకటించినది.

ఆయుధవిసర్జన సమావేశం ఏర్పాటుకై సంభాషణలు

న్యూయార్క్, సెప్టెంబరు 14:— ఆయుధ విసర్జన సంభాషణలను తిరిగి ప్రారంభించే మార్గాలను అన్వేషిస్తూ నాల్గవసారి అమెరికా, సోవియట్ ప్రతినిధులు నిన్నను సంభాషణలు జరిపారు.

ఉభయపక్షాలవారు మళ్లీ ఎప్పుడు సమావేశమవుతారో వెంటనే ప్రకటన ఏమీ జరగలేదు.

శ్వేతవనిత హత్యకు నలుగురు ఆఫ్రికన్‌లకు ఉరిశిక్ష

నకురు,(కీన్యా), సెప్టెంబరు 16:— స్కాటిష్‌రైతు ఆస్బోర్న్ భార్య అయిన మిసెస్ నోరా ఆస్బోర్న్‌ను హత్యచేసినందుకు నలుగురు ఆఫ్రికన్‌లకు నేడిక్కడ ఉరిశిక్ష విధించబడింది.

ఇక్కడకు సమీపంలోని మావ్‌సారోక్‌లో తమ వ్యవసాయక్షేత్రంలో మే 5వ తేదీని నిద్రిస్తున్న సమయంలో మిసెస్ ఆస్బోర్న్ హత్య చేయబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఆంధ్ర స్టేటుకు అపూర్వమైన పరిశ్రమ

మంచి లాభదాయకము. వినియోగవస్తువుల ఉత్పత్తి. రోజుకు సుమారు రు. 1000 లాభం. ఆర్థిక విషయములకు, షరతులకు వ్రాయండి.

JAYANT N. DAVE,
Ghashiram's Street,
AHMEDABAD-1.



విదేశాలలో పర్యటనకు వెళ్ళబోతున్న శ్రీ కోరాడ నరసింహారావుకు ఏలూరు పురప్రముఖులు ఈ నెల 10 తేదీన గొప్ప వీడ్కోలు ఇచ్చిన సందర్భంలో తీయబడిన ఛాయా చిత్రం.

"ఆశవుంది: కాని అవాంతరాలుకూడా ఉన్నాయి" - లావోస్ పరిష్కారంపై సేన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— లావోస్ సమస్య పరిష్కారం కాగల సూచనలున్నప్పటికీ, పరిష్కారానికి అక్కడ ఇబ్బందులు కూడా ఉన్నవని, కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సేన్ నేడు, ఇక్కడ, పత్రికా విలేఖరులతో అన్నారు.

లావోస్ సమస్యపై భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ శ్రీ సేన్ గత 5 రోజులనుండి ఇక్కడే ఉన్నారు. ఆయన సోమవారంనాడు యిక్కడినుంచిబయలుదేరి లావోస్‌కు వెడతారు.

శ్రీ సేన్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఇంకా యిలా అన్నారు. "మొత్తం మీద చెప్పవలెనంటే లావోస్‌లోయుద్ధ విరమణ అమలు చేయబడుతున్నదనే చెప్పాలి. కాని లావోస్‌లో వివిధ పక్షాలు యుద్ధ విరమణ కు సంబంధించి ఒక విశదమైన ఒప్పందాన్ని యింకా ఏర్పరచుకొనలేదు. వచ్చేనెల వర్షాకాలం తరువాత ప్రస్తుత పరిస్థితి మారే అవకాశం ఉన్నది. లావోస్‌లోని ఉభయ పక్షాలు తమ సైనిక బలాన్ని పటిష్ఠం చేసుకుంటూనే వున్నవి.వీరికి వెలుపలినుండి సహాయం కూడా లభిస్తూ ఉంది."

శ్రీ సేన్ ప్రధాని నెహ్రూతోను, విదేశ వ్యవహారాలశాఖ ఉద్యోగులతోను లావోస్ పరిస్థితిని గురించి, కంట్రోలు కమిషను కార్యకలాపాలను గురించి చర్చలు జరిపారు.

మత్యాడా ఖైదీ ఖూనీ కేసు

వరంగల్, సెప్టెంబరు 12:— బొట్ల చంద్రిగ అనబడేవాడు పోలీసుల ఆధీనంలో వుండగా చంపబడ్డాడు అని చెప్పబడే కేసులో ఇక్కడ ప్రిన్సిపల్ మునిసిఫ్ మేజిస్ట్రేటుగారు ఇద్దరను కోర్టుసాక్షులుగా నిన్న విచారించారు.

శ్రీ బిలూవ్‌కర్ అనే ఆయన ఒకసాక్షి. హైదరాబాద్‌లో వున్న బాలనేరస్థుల కోర్టులో చంద్రిగ యింకా మరికొందరిపై లోగడ ఒక కేసు జరుగుతూ వుంది. ఆ కేసులో వీరు చంద్రిగ తరపు ప్లీడరు. వరంగల్లులో, ఆధీనంలో వుండగ చంద్రిగ చచ్చిపోయాడు అని ఫిర్యాది 1 వ సాక్షియైన పశుల కొమరుడు ఏప్రిల్ 25వ తేదీని తనతో చెప్పాడని యీసాక్షి అన్నారు. ఆ సంగతి బాలనేరస్థుల కోర్టు వారికి విన్నవించాను, యీ విషయం అవునో కాదో నిర్ణయించవలెనని అందుకు కొంతవ్యవధి కావాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ అన్నందువల్ల చంద్రిగ చనిపోయాడన్న విషయం మేజిస్ట్రేటుగారు రికార్డు చేయలేదు అని యీసాక్షి పలికారు. బాలనేరస్థుల కోర్టులోని కేసును ఈ కేసులో 1 వ ముద్దాయీ అయిన షేక్ ఇబ్రహీం దర్యాప్తు చేశాడు అని అయినావాతడినితానెరుగననీఅన్నారు యీ సాక్షి. ఎప్పుడూ ఏ పోలీసు ఉద్యోగీ చంద్రిగ మరణ విషయ సందర్భంగాతనతో చెప్పటంగాని, కలుసుకొనటంగాని జరగలేదని క్రాస్ పరీక్షలో యీ సాక్షి చెప్పారు.

తర్వాతసాక్షి శ్రీ కామేశ్వరరావు. వీరు వేలుముద్రల ఇన్స్పెక్టరు. అరచేతి చర్మాన్ని తన చేతికి తొడుక్కుని, అప్పుడు ఆ చర్మం వ్రేళ్లముద్రలు నాల్గింటిని లాగానని వీరు చెప్పారు. (ప్రదర్శిత వస్తువులలో 11 వ నంబరు ఈ చర్మానిది. అంటే ఎం. ఓ. నెం 11) వేలుముద్రలు సాధారణంగా ఏ పద్ధతిలో తీస్తారో కోర్టులో వీరు తెలియచెప్పారు. తీసిన ముద్రలు పై అధికార్లకు పంపినేసిన కారణం చేత తన అనుకొన్న అభిప్రాయాలకి అవి సరిపోయాయో లేదో పోల్చి చూడలేదని యీసాక్షి చెప్పారు. అయితే వేలుముద్రల రికార్డులతో పోల్చిచూస్తే మాత్రం తతిమ్మా వ్రేళ్లముద్రల కన్న బొటనవ్రేలు ముద్ర మాత్రం చంద్రిగ బొటనవ్రేలు ముద్రతో సన్నిహితంగా వుందని కూడా వీరన్నారు.

కేసు సెప్టెంబరు 16 కు వాయిదాపడింది.

సంస్కృత సాహితికి ప్రగతి

ఆస్థానకవి ఆశంస

గుంటూరు, సెప్టెంబరు 16:— "గత రెండు దశాబ్దాలకన్నా నేడు సంస్కృత భాషాధ్యయనం ఎక్కువయింది. దేశ నాయకులంగా దేశీయ భాషలకు కొత్తదనం తెచ్చినట్లే సంస్కృతానికీ తప్పకపోవచ్చును. అని ఆంధ్ర ఆస్థానకవి శ్రీ కాశీకృష్ణాచార్య నిన్న యిక్కడ బృందావన క్షేత్రములో శ్రీ సర్రాజు ఆంజనేయులు గారికి విజ్ఞాన పరిషత్తువారు చేసిన సన్మాన సమయములో ప్రసంగించారు.

నిజామాబాద్ ప్రభుత్వపాలిటెక్నిక్ విద్యార్థుల సంఘానికి శ్రీ బి. భూపతిరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ఎమ్. సుధాకర్‌రావు ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎల్. జగన్మోహనరెడ్డి ప్రధానకార్యదర్శిగా ఎన్నికైనారు.

ఎన్నికలకై వివిధ పార్టీల సన్నాహాలు

జనసంఘం

కాకినాడ, సెప్టెంబరు 16:— ఈశ్వర పుస్తక భాండాగారంలో సెప్టెంబరు 10 వ తేదీని లంక వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన జనసంఘ సభ జరిగింది. శ్రీ జి. టాకూర్ అధ్యక్షత వహించగా శ్రీయుతులు ఎం. వి. సీతారామయ్య, వై. వెంకటరామయ్య జనసంఘ ఆదర్శముల గురించి వివరించి కాంగ్రెస్ అభ్యర్థులను కాక తమ అభ్యర్థులనే రానున్న ఎన్నికలలో బలపరచవలసినదిగాకోరారు. శ్రీ కె. రమణమూర్తి సభలో పాల్గొన్నారు.

కమ్యూనిష్టుపార్టీ

స్థానిక సాంబమూర్తి పార్కులో శ్రీ వై. సుబ్బారావుగారి అధ్యక్షతను కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలసభ సెప్టెంబరు 10 వ తేదీని జరిగింది. కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, రానున్న ఎన్నికలలో, ముఖ్యంగా కాకినాడ అసెంబ్లీ నియోజక వర్గంలో తగిన అభ్యర్థినిఎన్నుకోవలయునని ప్రబోధించారు. నానాటికి కాంగ్రెస్, బలం కోల్పోవుచున్నదని మండలి కాంగ్రెస్‌లో సభ్యులు, మరికొందరు, రాజీనామా యివ్వటమే దీనికి తార్కాణమనీ అంతే కాకుండా కమ్యూనిస్టుపార్టీతో చేతులు కలిపి రానున్న ఎన్నికలలో పనిచేయటానికి కొందరు ప్రయత్నంకూడా చేస్తున్నారని వారన్నారు.

కాంగ్రెస్

కాంగ్రెస్, మండల సభ్యులు, ఆధ్యక్షులు, మునిసిపల్ సభ్యులు, పంచాయితీసమితి అధ్యక్షులు, ఇతరులు, ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించు సందర్భంలో పర్యవేక్షకులు యిక్కడకువచ్చినపుడు ఏకాభిప్రాయంతో వుండి సాయమొనర్చినందుకు వారందరినీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. రామలింగరాజు గారు అభినందించారు. రానున్న ఎన్నికలలో కూడా అదే సంఘీభావమును ప్రకటించి కాంగ్రెస్ అభ్యర్థులకు జయము కూర్చుదురుగాక అని కోరారు.

కాంగ్రెసు అభ్యరుల సిఫార్సులపై మెదక్ జిల్లాలో విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 15:— మెదక్ జిల్లా పరిషత్ కాంగ్రెసుపార్టీ సభ్యుల,పంచాయితీ సమితులు, గ్రామ పంచాయితీ సమితుల అధ్యక్షుల, శాసనసభ్యుల సంయుక్త సమావేశంలో ప్రదేశ్ ఎన్నికల సంఘానికి కాంగ్రెసు అభ్యర్థులను సిఫార్సు చేయడంలో అవలంబించిన వైఖరికి అసంతృప్తి ప్రకటిస్తూ తీర్మానించారు.

ప్రజలకుపయోగింపని సేవ నిరర్థకం

భూతపల్లి గ్రామసభలో మంత్రి రంగారెడ్డిగారి ఉద్బోధ

పూర్ణాపురం, సెప్టెంబరు 16:— ఇప్పటకు సమీపమందున్న భూతిపల్లి గ్రామంలో సెప్టెంబరు 11 వ తేదీని జరిగిన బహిరంగసభలో ప్రణాళికలమంత్రి శ్రీ పి. రంగారెడ్డి గారు ఉపన్యసిస్తూ ప్రజలకుపయోగపడని సేవ నిరర్థకం అన్నారు. సభకు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి, ఎం. ఎల్. సి. గారు అధ్యక్షత వహించారు.

గుండ్లకమ్మపై వంతెన వేయుటను గురించి వ్యవసాయమునకు విద్యుత్ అందజేయు విషయమును గురించియు తప్పక యోచించబడుననియు కాంగ్రెస్ అభ్యర్థులను గత యెన్నికలలోవలెనే యెన్నికంతో కూడా బలపరచవలసినదని మంత్రి గారు చెప్పారు.

శ్రీయుతులు సిద్ది వెంకట సుబ్బయ్య, వెంకటకంటి వెంకట సుబ్బయ్య, డి. పాండురంగారెడ్డి, బి.కె. రామిరెడ్డి, శేషిరెడ్డి గార్లు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు 16:— నిన్న ఉదయం డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు. జనాభాలెక్కల సూపరింటెండెంటు శ్రీ ఎ. చంద్రశేఖర్ గవర్నరుగారిని చూశారు.

శ్రీమతి లలితా పవార్‌ను పార్లమెంటుసభ్యులు శ్రీ సి. కె. భగే, శ్రీ పి. ఎస్. త్యాగిగార్లు సందర్శించారు.

శ్రీ రవుతుల బాపనయ్యాగారి చిత్రపటం. డా. అచంట లక్ష్మీపతిగారు ఆగస్టు 27 న రాజమండ్రిలోని అన్నపూర్ణమ్మ పేటలోగల శ్రీ రవుతుల బాపనయ్య మెమోరియల్ ఆసుపత్రిలో ఆవిష్కరించారు.

చేతి పరిశ్రమల నమూనా, పరిశోధన కేంద్రాలు

హైదరాబాద్, విజయనగరాలలో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 16:— చేతిపరిశ్రమల నమూనా పరిశోధనాకేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పడానికీ దాని శాఖను ఒకదానిని విజయనగరంలో ఏర్పాటుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార పూర్వకంగా తెలిసింది. ఈ కేంద్రంలో వివిధ రకాలైన డిజైన్లు, నమూనాలు, అభివృద్ధి చెందిన చేతివృత్తులకు సంబంధించిన విషయాలను ఎల్లప్పుడూ అందుబాటులో వుంచడంద్వారా రాష్ట్రంలోని చేతిపరిశ్రమల అభివృద్ధికి తోడ్పడేందుకు కృషి జరుగుతుంది. ఈ పరిశ్రమను వాడకందార్ల అభిరుచులకు అనుగుణంగా అభివృద్ధి పర్చడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ వస్తువులకు విదేశాలలో గల గిరాకీదృష్ట్యా ఇలాంటి కేంద్రం అవసరం ఎంతైనావుంది. వీటి అమ్మకాల ద్వారా విశేషంగా విదేశీ మారక ద్రవ్యం మనకు లభిస్తున్నది.

ట్రాన్సుఫార్మర్లు, స్విచ్‌గేర్లు, సర్క్యూట్ బ్రేకర్లు తయారుచేసేందుకు — అవసరమైన ఫ్యాక్టరీలు నెలకొల్పేందుకు లైసెన్సులు ఇచ్చారు.

ఈస్టు, ఎండ్రిన్ క్లోరైడ్, హెప్టాక్లోరైడ్, సెల్యులోజ్, ఎసిటేట్ ఫాస్కుల కర్మాగారాల నెలకొల్పుకోవడానికికూడ లైసెన్సులు ఇచ్చారు.

తణుకులో సెల్యులోజ్ ఎసిటేట్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చారు. విశాఖపట్నంలో మరొకదానికి ఇటీవల అనుమతి ఇచ్చారు.

నెల్లూరులో గ్రంథ అంకిత ఉత్సవం

నెల్లూరు, సెప్టెంబర్ 8:— మందాకిని ఎడిటర్ శ్రీ ఎమ్. కోదండరామిరెడ్డి తాము వ్రాసిన "మంజీరగాథ" గ్రంథాన్ని కే. శే. ఎమ్. చెంచురామిరెడ్డికి అంకితమిచ్చారు. నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్ అధ్వర్యాన జరిగిన ఈ ఉత్సవానికి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పూతలపట్టు శ్రీరాములురెడ్డి, పి. హెచ్. జానకిరామశర్మ కొనియాడారు. శ్రీ ఎమ్. రాజగోపాలరెడ్డి నూతన వస్త్రాలు, శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి కాశ్మీర్ శాలువలతో కవిని సత్కరించారు. కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డి వందన సమర్పణ చేశారు.

సేద్యంలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులు

రైతులకు తెలపడం అవసరమని శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ ఉద్బోధన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— వ్యవసాయంలోని ఆధునిక శాస్త్రీయ పద్ధతులను రైతులకు ఎక్కువగా పరిచయం చేయవలసిన అవసరం ఉన్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ నేడు, ఇక్కడ ఉద్బోధించారు.

వ్యవసాయవిద్య భారతీయమండలి ప్రారంభ సమావేశంలో ఉపన్యసిస్తూ, ఆయన పైవిధంగా ఉద్బోధించారు.

వ్యవసాయ, విద్య భారతీయ మండలి రైతు బిడ్డలకు నూతన విధానాలు నేర్పడంపట్ల శ్రద్ధవహిస్తున్నందుకు ఆయన ఈ మండలిని అభినందించారు. దేశంలో వ్యవసాయంపట్ల ఆసక్తి నానాటికీ అభివృద్ధి చెందుతూ ఉన్నదని ఆయన అన్నారు.

ఔషధ శాస్త్రజ్ఞుల కొరత

తృతీయ ప్రణాళిక చివరకు ఏర్పడగలదని డాక్టర్ రోహట్గీ ఆందోళన

హైదరాబాద్, సెప్టెంబరు 15:— తృతీయ ప్రణాళికలో వైద్యం, తత్సంబంధమైన చదువులకు కేటాయించిన 38 కోట్ల రూపాయలలోనూ ఫార్మస్యూటికల్స్ విద్యకుగాను 27 లక్షల రూపాయలను మాత్రమే కేటాయించడం జరిగిందని ఫార్మసీకౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. రోహట్గీ నిన్న ఇక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ఇలా చేసినందువల్ల దేశంలో అర్హతలు కలిగిన ఫార్మసిస్టుల కొరత ఏర్పడగలదనీ అది చాలా ఆందోళన కరమైన విషయమనీ కూడా ఆయన అన్నారు. ఇప్పటి పరిస్థితులలే శిక్షణ విషయాలలో కొనసాగినట్లయితే తృతీయ ప్రణాళికాంతానికి 23,859 ఫార్మసిస్టుల కొరత ఏర్పడగలదని కూడా ఆయన అన్నారు.

పన్నెండు సంవత్సరాల క్రితం ఆమోదించిన ఫార్మసీల చట్టం అమలు పరిచేందుకు కొన్ని రాష్ట్రాలు ఇంతవరకూ ఎలాంటి చర్యలూ తీసుకోవడం జరగలేదని ఇది తీవ్రమైన విషయమనీ కూడా డాక్టర్ రోహట్గీ అన్నారు.

రష్యాలో నీటి పారుదల పద్ధతులు

మనకు అంత లాభకరంకావని చీఫ్ ఇంజనీరు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు15:— సోవియట్ రష్యాలో నీటిపారుదల విషయంలో ముఖ్యంగా ఎడారి ప్రాంతంలో సాధించిన కృషి, ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు.

కాని భారతదేశంలో ఇప్పుడు అవలంబిస్తున్న పద్ధతులు మనకు చాలాఅనుకూలమైనవనీ,రష్యా పద్ధతులనుమనం అనుకరించవలసిన పనిలేదనీ శ్రీ వెంకట్రామన్ అన్నారు.

శ్రీ వెంకట్రామన్ మాస్కోలో జరిగిన అంతర్జాతీయ నీటిపారుదల, మురుగుసీటి నీకర్యాల సమితి కార్యవర్గ సమావేశంలో భారతీయ ప్రతినిధిగా పాల్గొని ఇటీవలనే తిరిగి వచ్చారు.

సీనియారిటీ జాబితాల సంలీన కార్యక్రమం

త్వరలో పూర్తికానున్నదని ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 15:— ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల మధ్య కేడర్లు సమంగా ఉండేటట్లు చూడటం, సీనియారిటీ జాబితాలను సంలీనంచేయడం అక్టోబరు నెలాఖరుకి పూర్తి అవుతాయి. దీనికి సంబంధించిన పని సంపూర్తి అవుతున్నదని అధికార ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ఋణం

పూర్తిఅయేందుకుతోడ్పడినవారికి బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞత

హైదరాబాదు, సెప్టెంబరు 15:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన పది కోట్ల రూపాయల అభివృద్ధిఋణం పూర్తి అయేందుకు తోడ్పడిన బ్యాంకులకూ,వ్యక్తులకూ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞత వెల్లడించారు. ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ఆంధ్రలో ఈ ఋణం అనుకున్న దానికంటె 2.13 లక్షల రూపాయలు ఎక్కువగా వసూలు అయిందనీ, ప్రభుత్వం 11 కోట్లు వుంచుకొని మిగిలిన 1.13 కోట్ల రూపాయలను సొమ్ము చెల్లించినవారలకు వాపసుచేయగలదని అన్నారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి

ఆంధ్ర కాంగ్రెసుకు ఒరిస్సా ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, సెప్టెంబరు 15:— శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సూర్యంగి రాజాగారి పేరును సూచించవలసినదిగా ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు సలహా యిస్తూ, ఒక లేఖ వ్రాశారు.

ఇప్పుడు ఇచ్ఛాపురంనియోజకవర్గ శాసనసభ్యుడుగా శ్రీ రంగబాబు వున్నారు. ఈ నియోజక వర్గములో 15 వేలమంది ఒరియా ప్రజలు ఉన్నారు

సోంపేట నియోజక వర్గములో స్వతంత్ర పార్టీ ప్రముఖ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నియోజకవర్గంలో 20 వేలమంది ఒరియా ప్రజలు నివసిస్తున్నారు. ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి.పద్మనాభం ఇక్కడ మందసా రాజాను నియమించేందుకు కూడా ఆలోచిస్తున్నారు. ఈయన లచ్చన్నగారికి సమానఉజ్జీగా ఉండగలరనుకుంటున్నారు.

హొన్నూరులో ఒకని అరెస్టు

నిడుబ్రోలు, సెప్టెంబరు 13:— హొన్నూరు వాస్తవ్యుడు బి. నరసింహం కత్తిపోటుకు గురైనాడని తెలిసింది.

ఈ సందర్భంగా గి. అనకారావును పొన్నూరు పోలీసులు అరెస్టు చేశారు. పారిపోయినవారికోసం పోలీసులు వెతుకుతున్నారు. 'మ. వి.'

ఇంక్ అనకండి...

క్వింక్‌ను అని అడగండి!

క్వింక్ ఒక్కటే సాల్వ్-X ను గలిగియున్న సిరా-ఏ పెన్నైనా శుభ్రపరచి, కాపాడును.

భారతదేశంలో తయారు చేయువారు:
చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్
గిండి, మద్రాసు 32

సుప్రసిద్ధ పార్కర్ '51' పెన్‌లు తయారుచేసే ది పార్కర్ పెన్ కంపెనీ ఉత్పత్తి



బెణికిందా? రవ్వంత అమృతాంజనము రాయండి

నిమిషంలో నొప్పి తగ్గుతుంది

జలుబు, జ్వరాలూ, ఒళ్లి నొప్పులు — వీటన్నిటికి అమృతాంజనం ఉపయోగించండి. మీ కుటుంబానికది శ్రీరామరక్ష. నొప్పి కలిగినప్పుడు ఒక్క విసరు రాస్తే చాలు. ఇంట్లో ఒక్క సీసా ఉంటే నెలల తరబడి అక్కరొస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4, బొంబాయి-1,
కలకత్తా-1, న్యూఢిల్లీ-1

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

స్టాకిస్టులు: మాంగీలాల్ హస్తిమల్, విజయవాడ

పూవు మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదీన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలో మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారముల మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేమయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా ఖర్చుపైన పంపబడును. మేము పంపిన ఫలితం మీకు తృప్తిగా నుండని యెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City

ఉత్తమమైన తివాచీలు

బిర్లా జూట్ తివాచీలు



నాగరిక జీవనానికి

ELEPHANT BRAND

అందమైన డిజైన్లలోను రంగులలోను ఇవి ఇండ్లకు, ఆఫీసులకు, స్కూళ్లకు, హోటళ్ళకు ఆదర్శమైనవి. అన్నిరకాలలో ఐకార్డు, డోలి, టాపెస్ట్రీ, రన్నర్స్, స్కూల్ మాటింగ్సులలో దొరకును.

BIRLA JUTE MFG. CO., LTD.
(Mg. Agents, Birla Bros Pvt Ltd.,)
Jute Carpets & Webbings Deptt.
14, Radha Bazar Lane, Calcutta-1.
Telephone: 22-4465. Telegram: JUTWEAVER.

Distributors: for Andhra, Mysore, Madras, & Kerala.
Modern Trade Promoters
Gandhinagar, Vijayawada
Phone: 457, Gram: PROMOTERS
42, Linghi Chetty St., Madras.
Phone: 5739. Gram: JUTEMAT.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

1 నెల	2—40	2—65
3 నెలలు	7—00	7—90
6 నెలలు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

సంపుటి: 26 ★ సంచిక: 257 ★ విజయవాడ 19-9-1961 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

80 కోట్ల సం. నాడు వెలిసిన తారకాంతి

బెర్కిలీ, కాలిఫోర్నియా, సెప్టెంబరు 18:— 80 కోట్ల సంవత్సరాలనాడు వెలిసిన బ్రహ్మాండమైన తార కాంతి భూమికి ఇప్పుడు చేరింది. ఆ నక్షత్రం వెలిసిన కాంతిని తాను కనిపెట్టినట్లు మౌంట్ హేమర్ అబ్జర్వేటరీకి చెందిన ఖగోళ శాస్త్రవేత్త ఫ్రిట్జ్ విక్ ఇక్కడ జరిగిన ఇంటర్నేషనల్ ఎస్ట్రొనామికల్ యూనియన్ సమావేశంలో వెల్లడించారు. ఆ నక్షత్రం నుంచి బయలుదేరిన కాంతి సెకండ్‌కు 1,86,000 మైళ్ల వేగంతో పయనిస్తూ భూమికి చేరటానికి 80కోట్ల సంవత్సరాలు పట్టిందన్నారాయన.

విమాన ప్రమాదంలో శ్రీ హామర్‌షెల్డ్ దుర్మరణం

షోంబీతో చర్చలకై వెడుతూవుండగా ఎన్‌డోలా వద్ద ఈ దుస్సంఘటన జరిగినట్లు వార్త

చెట్లకు తగుల్కొని కూలిపోయిన విమాన అవశేషాలనుంచి ఇప్పటికి ఆరుగురి మృతదేహాలను బయటికి తీయగల్గారట

జనరల్ అసెంబ్లీ సభను వాయిదా వేయాలని భద్రతా సంఘం అధ్యక్షుని సూచన

ఎన్‌డోలా (ఉత్తర రొడీషియా) సెప్టెంబరు 18:— ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ ఇవాళ విమానప్రమాదంలో మరణించారు. ఎన్‌డోలాలో కాటంగా ప్రెసిడెంట్ మోయిసే షోంబీతో సంభాషణలకై వస్తుండగా ఆయన విమానం ఎన్‌డోలాకు ఏడున్నరమైళ్ళ దూరాన ప్రమాదానికి గురి అయింది.

ఈ విమానప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన ఆరుగురిలో శ్రీ హామర్‌షెల్డ్ ఒకరు.

మరొకవ్యక్తి తీవ్రమైన గాయాలతో కనపించారు. అయితే ఆయన ఎవరయిందీ వెంటనే తెలియరావడంలేదు.

శ్రీ హామర్‌షెల్డ్ ప్రయాణంచేస్తున్న సమితి విమానం ఎన్‌డోలాకు ఏడున్నరమైళ్ళదూరాన ఒకచోట కూలిపోయింది.

రాయల్ రొడీషియన్ విమానదళవు ప్రొవోస్టు విమానం హామర్‌షెల్డ్ విమానపు అవశేషాలను గుర్తించింది.

విమానపు అవశేషాలు శ్రీ హామర్‌షెల్డ్ ...

కాంగ్రెసు పరిశీలకుల నివేదికలు

ఎన్నికల సంఘానికి సమర్పణ

హైదరాబాద్, సెప్టెంబర్ 18:— తమ నివేదికలను కాంగ్రెసు పరిశీలకులందరూ నిన్న సాయంత్రానికి ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘానికి సమర్పించారు. అన్ని నివేదికలు వచ్చినందున, వివరాల జాబితాలను రూపొందించటంలో ప్రదేశ్ కాంగ్రెసు ఆఫీసు ఇప్పుడు నిమగ్నమై ఉన్నది. ఈపనంతా అధ్యక్షుడు శ్రీ ఎన్. పళ్లంరాజు ఇవలలో జరుగుతున్నది.

నియోజకవర్గాల వారీగా పరిశీలకుల నివేదికలు, జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయాలు, కొందరు అభ్యర్థులపై వచ్చిన ఫిర్యాదులు కేటాయిస్తున్నారు.

ముఖ్యమంత్రితో కలిసి కొచ్చిన్‌కు వెళ్లే కార్యక్రమాన్ని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు రద్దుచేసుకుంటున్నందున, ప్రదేశ్ ఎన్నికల సంఘం పని మరింత త్వరితంగా జరుగగలదని ఆశిస్తున్నారు.

శాసనసభ్యుల హాస్టల్‌లో జిల్లా వారీ, కులాల వారీ సమావేశాలు చాలా జరుపుకొంటున్నారు. చర్చలు చేస్తున్నారు.

రష్యాచే పసిఫిక్‌లో మరో రాకెట్ ప్రయోగం

పరీక్ష జయప్రదమైనట్లు "టాస్" ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 18:— రష్య అనేకఅంచెలలో పోయే మరొక రాకెట్టును నేడు పసిఫిక్‌ప్రాంతంలో జయప్రదంగా ప్రయోగించినట్లు సోవియెట్ వార్తా సంస్థ "టాస్" ప్రకటించింది.

ఈ రెండవ రాకెట్ 12,000 కిలోమీటర్లకు పైగాదూరం ప్రయాణించిందనీ, దీనిలోని కట్టకడపటి అంచెభాగం, క్రిందటి బుధవారంనాడు ప్రయోగించబడిన తొలి రాకెట్ పడినచోటికి సమీపంలోనే పడిందనీ "టాస్" వివరించింది.

పసిఫిక్‌పై ఈ రాకెట్లపరీక్షా పరంపర నిర్ణీత కార్యక్రమం ప్రకారం కొనసాగగలదని కూడా ఈవార్తాసంస్థ పేర్కొన్నది.

అయితే, నేడు ప్రయోగించబడిన రాకెట్ వివరాలనుమాత్రం తెల్పలేదు.

అమెరికాచే ఉపగ్రహప్రయోగం

వాండన్‌బర్గ్ (కాలిఫోర్నియా), సెప్టెంబరు 17: అమెరికా నేడు ప్రయోగించిన "డిస్కవరర్" ఉపగ్రహం పోలార్ కక్ష్యలోకి ప్రవేశించినట్లు వైమానికశాఖ ఉద్యోగులు నేడు ప్రకటించారు. అమెరికా ప్రయోగించిన "డిస్కవరర్" ఉపగ్రహాలలో ఇది 31 వది. ఈ ప్రయోగం జయప్రద మయింది.

అడెనోవర్ పార్టీ ఓటమి

ఆయన నాయకత్వం 'అహో ఇహో' అన్నట్టుగా ఉన్నదని పరిశీలకుల ప్రకటన

బాన్, సెప్టెంబర్ 18:— పశ్చిమ జర్మనీ ఎన్నికలలో ఛాన్సెలర్ అడెనోవర్ పార్టీ అయిన క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ పార్లమెంటులో మెజారిటీని కోల్పోయినట్లు ఎన్నికల కమిషనర్ తెలియజేశారు.

పశ్చిమ జర్మనీలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను చర్చించడానికి, డాక్టర్ అడెనోవర్ నేడు తన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ నాయకులను కలుసుకోనున్నారు కూడా.

దిగువసభలో గత 8 సంవత్సరాలుగా మెజారిటీ పార్టీగా ఉన్న అడెనోవర్‌పార్టీ నిన్నటి ఎన్నికలలో ఓడిపోయింది.

ఈ ఎన్నికల ఫలితంగా అడెనోవర్ భవితవ్యం కూడా అనిశ్చితంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

డాక్టర్ అడెనోవర్‌మటుకు ఎన్నికలలో గెలిచారు.

డాక్టర్ అడెనోవర్‌కు ప్రతిపక్షమైన సోషల్ డెమొక్రటిక్‌పార్టీకి చెందిన హెర్‌విల్లీ బ్రాంట్ 'ఫ్రీ డెమొక్రాట్ల'తోసహా దిగువసభలో ఈ మూడు పక్షాలతో ఒక 'పెద్ద మిశ్రమ ప్రభుత్వం' ఏర్పాటు చేయాలని, దీనిపై సంభాషణలు జరపడానికి తనపార్టీ సంసిద్ధంగా ఉన్నదని తెలియజేశారు.

సోషల్ డెమొక్రాటిక్‌పార్టీవారికి, ఫ్రీ డెమొక్రాటిక్‌పార్టీవారికి కలిపి 15స్థానాలు మెజారిటీ వచ్చినట్టు అనధికార అంచనాలు తెలుపుతున్నవి.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉపఎన్నిక

శ్రీ అయాచారి విజయం

హైదరాబాద్, సెప్టెంబర్ 18:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు గుల్‌బాగ్ నియోజకవర్గంనుంచి జరిగిన ఉపఎన్నికలో శ్రీ అయాచారి (కాంగ్రెస్) ఎన్నిక అయినట్లు ఇవాళ ప్రకటించారు.

శ్రీ మహేందర్ (కాంగ్రెస్) మరణించిన కారణంగా ఈ ఉపఎన్నిక నిన్న జరిగింది.

శ్రీ అయాచారికి 1273 ఓట్లు వచ్చాయి. వీరితో పోటీచేసిన శ్రీ గులాబ్‌చంద్‌కు 88 ఓట్లు, శ్రీ వెంకటేశ్వరరావుకు 47 ఓట్లు వచ్చాయి.

బెర్ట్రాండ్ రస్సెల్ విడుదల

లండన్, సెప్టెంబరు 18:— ప్రఖ్యాత బ్రిటిష్ తత్వశాస్త్రవేత్త ఎరల్ బెర్ట్రండ్ రస్సెల్ (89) "బాంబును నిషేధించాలని" లండన్‌లో ప్రదర్శన జరిపినందుకు గతవారం కోర్టు విధించిన 'ఏడురోజుల జైలు శిక్షను అనుభవించిన అనంతరం నేటిఉదయం జైలునుంచి విడుదలై వచ్చారు.

శాంతిసంరక్షణకు పూచీ ఇవ్వడానికి ఆయన నిరాకరించిన కారణంగా కోర్టు ఆయనకు శిక్ష విధించింది.

భోపాల్, సెప్టెంబరు 18:— డాక్టర్ కట్జూ మంత్రివర్గంపై పి. యస్. పి. సభ్యుడు శ్రీ తమాస్కర్ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించడానికి మధ్యప్రదేశ్ విధానసభ ఆమోదించింది.

లలితకళల వికాసానికి రాష్ట్రప్రభుత్వ ప్రోత్సాహం

లలితకళా అకాడమీకి ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ భీమసేన్ సచార్ వివరణ

(మన విలేఖరి) హైదరాబాదు, సెప్టెంబరు 18:— హైదరాబాద్ మ్యూజియంలో రాష్ట్రప్రభుత్వం సమకాలిక చిత్ర కళా విభాగం ఒకదానిని క్రమంగా ఏర్పాటుచేస్తున్నదని, ఈ విభాగానికి రాష్ట్రంలోను రాష్ట్రం వెలుపలగల చిత్రకారుల బొమ్మలను కొని వారికి ప్రోత్సాహం ఇస్తున్నదని గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీకి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్న ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్‌లో లలితకళలు శీఘ్రంగా అభివృద్ధి చెందగలవని ఆయన అన్నారు.

పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీ హాలులో మైసూరు గవర్నరు రానందున ఆయన బదులు శ్రీ భీమసేన్ సచార్ లలితకళాఅకాడమీకి ప్రారంభోత్సవం చేశారు. సాహిత్య అకాడమీ, ... ఏర్పాటుతో కళలకు మరింత ప్రోద్బలం లభించగలదని ఆయన వివరించారు.

రాష్ట్రంలోని మూడు అకాడమీలు ఒక జట్టుగా పనిచేసి సాహిత్యం, సంగీతం, నృత్యం నాటకం, చిత్రరచన, శిల్పం మొదలైన లలితకళలకు విశిష్టమైన సేవ చేయుగలవని తాను ఆశిస్తున్నానని కూడా ఆయన చెప్పారు. ...

(మిగతా 3 వ పేజీలో)

బాపూజీ...

(మిగతా 3 వ పేజీలో)

కాటంగా దుశ్చర్య?

సహకార చక్కెర మిల్లులలో నవంబరుకు ఉత్పత్తి ప్రారంభం

నంద్యాల, హిందూపురం ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరు కాకపోవచ్చునని శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 18:— రాష్ట్రంలోని నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలలో నవంబర్ మధ్య ప్రాంతంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

సహకార రంగంలో ఈ ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి, పనిని ప్రారంభించడానికి గాను శ్రీ కె. ఎ. విద్యాసాగర్‌ను స్పెషల్ ఆఫీసరుగా ఇటీవల ప్రభుత్వం నియమించిందని శ్రీ సంజీవయ్య చెప్పారు. సహకార రంగంలో ఆమదాలవలస, చోడవరం, పాలకొల్లు, చిత్తూరు, నిజామాబాద్‌లలో అయిదు చెక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం లైసెన్సులను ఇచ్చిందనీ, వాటిలో మొదటి నాల్గు ఫ్యాక్టరీల నిర్మాణం పని చాలా చురుకుగా జరిగిపోతున్నదనీ వివరించారు. చక్కెర ఫ్యాక్టరీలకు బాయిలర్లను సంపాదించడం కొంత ఇబ్బందిగా ఉన్నదనీ, నిర్ణీత కార్యక్రమం ప్రకారం వాటి కొలుగోలు జరిగి ఉన్న పక్షంలో, నవంబర్ ఒకటికే ఆ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ప్రారంభమయ్యేదనీ, ఈబాయిలర్లు అక్టోబర్ ఆఖరుకు రాగలవని ఇప్పుడు భావిస్తున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతి ఫ్యాక్టరీకి దాదాపు రు. 140 లక్షలు ఖర్చు కాగలదన్నారు. చెరకు పంటదార్లు పెట్టుబడికి సరిసమానంగా ప్రభుత్వం వాటాధనం సమకూరుస్తున్నదనీ, ప్రతి యాభై లక్షల రూపాయల పెట్టుబడికి ఫైనాన్సియల్ కార్పొరేషన్ రు. 90 లక్షల సహాయం ఇస్తుందనీ అన్నారు.

నంద్యాల, హిందూపురంలలో చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పుతామంటూ ఇద్దరు ప్రయివేటు వ్యక్తులు ముందుకు వచ్చారనీ, అయితే ప్రస్తుతం ...

బెంగాల్‌లో 28వేలమంది ఉపాధ్యాయుల సమ్మె

కలకత్తా, సెప్టెంబరు 18:— వేతనాలను పెంచాలనీ, మరికొన్ని ఇతర సౌకర్యాలను కల్పించాలనీ కోరుతూ పశ్చిమ బెంగాల్‌లోని సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు 28 వేల మంది నేటి ఉదయం 11 గంటల నుంచి నిరవధికంగా సమ్మె ప్రారంభించారు.

కలకత్తా, దాని పరిసర ప్రాంతాలలోని పాఠశాలలలో ఉపాధ్యాయులందరూ పూర్తిగా పనికి స్వస్తిచెప్పారనీ, ఇతర జిల్లాలలోని పాఠశాలలలో కూడా సమ్మె "పూర్తిగా" జరిగినట్టు తనకు తంతివార్తలు అందాయనీ అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధి తెలియజేశారు. ఈ సంఘమే ఈ సమ్మెను నిర్వహిస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ పాఠశాలలు, మిషనరీ (యూరోపియన్) పాఠశాలలు మినహా సుమారు 4 వేల పాఠశాలలలో సమ్మె జరిగింది.

రాష్ట్రంలో అన్నిస్థాయిలలోనూ ఉపాధ్యాయులకు వేతనాల స్కేళ్ళను పెంచుతూ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ శనివారం నాడు ప్రకటనగావించారు. కాని అవి "అసంతృప్తికరంగా" వున్నవని ఉపాధ్యాయుల సంఘం త్రోసిపుచ్చింది.

(గ్రామ్స్: 'పార్శిల్' ఫోన్స్: మద్రాసు ఆఫీసు: 32368. రాజమండ్రి ఆఫీసు: 180. రెసిడెన్సు 159.)



భారత మోటారు పార్శిల్ సర్వీసు

(మద్రాసులో బ్రాంచి ఆఫీసు స్థాపించబోతున్నది)

ఈ సంస్థ విజయవాడనుండి బరంపురం వరకూ 30 బ్రాంచీల ద్వారా వ్యాపారస్తులకు సేవచేయుచున్నది. భారత మోటారు పార్శిల్ సర్వీస్ సంస్థ ది 19-9-61 తేదీని 78 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు-1 లో బ్రాంచి ఆఫీసును ప్రారంభించబోతున్నది. త్వరితముగాను, భద్రముగాను సకాలములో మీ సరకులను రవాణా చేయుటయే ఈ సంస్థయొక్క ప్రత్యేకత.

అతి జాగ్రత్తగా సకాలములో రవాణా చేయుటకు మీ సరకులను భారత మోటారు పార్శిల్ సర్వీసు ద్వారా పంపండి.

బ్రాంచి ఆఫీసులు

విజయవాడ—1	పిఠాపురం
విజయవాడ-2	గొల్లప్రోలు
ఏలూరు	తుని
నిడదవోలు	అనకాపల్లి
భీమవరం	విశాఖపట్నం
మార్టేరు	విజయనగరం (ఫోన్: 180)
పాలకొల్లు	శ్రీకాకుళం
రాజమండ్రి హెచ్. ఓ.	ఆముదాలవలస
అమలాపురం	నరసన్నపేట
రాజోలు	టెక్కలి
ద్వారపూడి	పలాస
అనపర్తి	[illegible]పేట
సామర్లకోట	ఇచ్ఛాపురం
కాకినాడ	బరంపురం

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

అడ్వాన్సు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై., రు. 1— రు 2— వంతున తీర్చుకోనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

ప్రకటన

పి. డబ్ల్యు. డిపార్టుమెంటులో పనిచేసే శిక్షణైన పమర్కులకు మూసినభై జిర్పు, మేస్త్రీలు కావలయును. మూసిపనిలో మిక్కిలి అనుభవమున్నవారికి (ఫిఫరెన్సు) యివ్వబడును. దరఖాస్తులు లక్ష్మీ(పసన్న ఇంజనీరింగు కంపెనీ పార్టనర్ వేమూరి వెంకటరత్నం గారు చమ్మన గిరి పేట, బందరు, అని (వాయవలెను.

కుట్టుపని గ్రంథములు

కోట్లు, (టవుజర్లు, షర్టులు, లాల్చీలు, గౌన్లు, జాకెట్లు కొల్తలు, భాగములు, ముక్కలేమీ పోకుండా కత్తిరించుట. 50, బొమ్మల ప్లానింగులతో, (తె) తెలాయింప్ రు. 3—50 కత్తిరింపులు రు. 1—0 రూల్సు బోధిని రు. 0—62 సెట్టు వి. పి. తో రు. 6—0

జి. పున్నారావుచౌదరి, పొన్నూరు, తెనాలి, తాలూకా.

టెండరు నోటీసులు

శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం

బందరు తాలూకా చిన్నమున్నాడు (గామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం (పహరీ గోడను కారురాయి, ఇటుకరాయితో, సిమెంటుతో కట్టుటకు సీలువేసిన టెండర్లు 23—9—61 తేదీన దేవస్థానం (టస్టీగారి వద్ద తీసుకొని 26—9—61 న హెచ్. ఆర్. ఇ. అండ్ సి. ఇ. బందరు అసిస్టెంటు కమిషనర్ వారిముందు ఆఫీసులో తెరువబడును. వివరములు (టస్టీగారిని అడిగి తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 6345—00

డిపాజిట్టు రు. 100/—

(సం) వూరా దశరథరామయ్య, (టస్టీ, చిన్నమున్నాడు.

బంటుమిల్లి పంచాయతి సమితి

కృష్ణాజిల్లా

బంటుమిల్లి పంచాయతి సమితి తాలూకా (పై మేరు పేట్ల సెంటరు భవనమునకు చిన్నపాండ్రాక (గామములో నిర్మించుటకుగాను సీల్డు టెండర్లు ది. 11—9—61 వ తేది సాయం (తము 4 గంటలవరకు బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరుగారిచేస్వీకరించబడునని ది31—8—61 తేది "ఆంధ్రప్రభ"లో (పకటించబడినది. సదరు సీల్డు టెండర్లుస్వీకరించేగడువు ది25—9—61 తేది సాయం(తం 4 గంటలవరకూ పొడిగింపబడినది యిందుమూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది. ఇతర షరతులలో ఎట్టి మార్పును లేదు.

(సం.) యం. భాజారావు, బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు, బంటుమిల్లి.

నోటీసులు

నాకు సంపూర్ణ హక్కు భుక్తములు గల మార్కొండపాడు (గామము తాలూకు పొలి సర్వే నెం. 389 రులో మధ్య ఎ. 1—40ట్లు భూమిని తాకే మహ్మదీఖాన్, ఆకుల శీతమ్మ కొట్టే పోడినట్లు దొప్పే కోర్టువారు డి.ము.కోర్టు ఫైలుకు ఓ.ఎస్. 63/1960 న నెంబరు తెచ్చుకున్నారు. సదరు తప్పియందు ఆకుల శీతమ్మకు హక్కుగాని భుక్తముగాని లేదని సదరు పేరిట తమ్ము జరుపుటచేయనేరదని తెలియపర్చడమైనది.

గుడిగుంట్ల ఉలీశమ్మ మార్కొండపాడు.

వాది: కోశ్వరపు రామలింగయ్య కమ్మం జిల్లా, మూగూరు తాలూకా, వెంకటాపురం (గామం.

ప్రతివాది: గోరరపు ముత్తయ్య, కమ్మం జిల్లా, మూగూరు తాలూకా, మ(రిగూడెం (గామం.

పైవాదీ (పతివాదిస్తే మూగూరు తాలూకా యొజన్సీ మున్సబు కోర్టులో ఓ. ఎస్. 2/60 నెంబరుగల దావా. రు. 108-00 నూట యెనిమిది రూపాయలు అందుకు అయ్యె కోర్టు ఖర్చులు (పతివాదివలన రాబట్టుకొనుటకు దావా వేసి కోర్టువారిద్వారా యెన్ని పర్యాయములు సమన్లు చేయగా సమనుకు దొరకక కోర్టుకు హాజరుకాసందున్న (శీ కోర్టువారు వార్తాప(తికలో (పకటించవలసినదిగా తెలియపరిచినారు గాన యీ (పకటన చేస్తిన తరువాత వాయిదా 30—9—61 వ తేదికి (పతివాది కోర్టువారి ముందట హాజరుకావలెను. అలా హాజరు కాని యెడల (పతివాది పరోక్షముగా చర్య తీసుకోబడును గాన తెలియచేయడమైనది.

వాది: కాశేశ్వరపు రామలింగయ్య(వాలు.

కాంగోలో సమితి సైనిక చర్యలపై

విచారణజరిపించడానికి బ్రిటన్ యత్నించగలదట

వాషింగ్టన్, సెప్టెంబర్ 18:—

కాంగోలో మిత్రరాజ్య సమితి సైనిక చర్యల విషయంలో సమగ్ర విచారణ జరిపించడానికి (బిటన్ గట్టిగా యత్నించగలదని నేడు ఇక్కడ అధికారరీత్యా తెలియవచ్చింది.

సమితి సెక్రటరీ జనరల్ (శీ హామర్షెల్డ్ న్యూయార్కుకు తిరిగి వచ్చిన వెంటనే, (బిటిష్ విదేశాంగమం(తి లార్డ్ హోం ఈ సందర్భంగా ఆయనను కలుసుకోగలరట కూడా.

కాటంగా రాష్ట్రాన్ని కాంగోలో పునర్విలీనం చేసి అంతర్యుద్ధాన్ని నివారించే నిమిత్తం సమితి సైనిక చర్యలను తాను స్వయంగా కాంగోలో ఉండి, (శీ హామర్షెల్డ్ (పత్యక్షంగా పరిశీలిస్తున్నారు.

శ్రీ ప్లవ నామ సంవత్సర

భాద్రపద శుద్ధ నవమి

1961 సెప్టెంబరు 19, మంగళవారం

శుద్ధ నవమి ఘ. 11—26 వరకు

పూ. షా. న. 9—28 వరకు

వర్జ్యం: ఘ. 7—52 నుండి తె. 4—55

9—22 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 19, మంగళవారం

వదలని వాసనలు

కాంగో రిపబ్లిక్ ప్రభుత్వం కోర్కెపై కాటంగా రాష్ట్రాన్ని దారికితెచ్చే నిమిత్తం మిత్రరాజ్యసమితి సైన్యాలు తీసుకున్న చర్యకు కాంగో హితైషులెల్లరూ హర్షించవలసి వుండగా, (బిటన్ వంటి కొన్ని రాజ్యాలకది ఆక్షేపణీయం కావడం ఆశ్చర్యం.

కాటంగా సహితంగా నే కాంగో రిపబ్లిక్ అనేది ఆదిలో ఏర్పడింది. కాంగో పార్లమెంటులో కాటంగా రాష్ట్రానికికూడా సముచిత (పాతినిధ్య మున్నది. పార్లమెంటు అధికారాన్ని కాటంగా (తోసిపుచ్చడానికి ఎంతమాత్రం వీలులేదు. పార్లమెంటరీ సం(పదాయం జుణ్ణంగా తెలిసిన (బిటన్ ఇది (గహించి వుండవలసింది.

కాని, పార్లమెంటులకు మాతృస్థానం కావడంతోపాటు సామ్రాజ్య తత్వానికికూడా ఆటపట్టుగా వుంటూవచ్చిన (బిటన్ ఈ సందర్భంలో విపరీత దృష్టిని (పదర్శించకుండా వుండలేక పోయింది. అనేక సామ్రాజ్యాధికారాలను ఇదివరలో వదలుకో గలిగి వున్నప్పటికీ ఇంగువ కట్టిన గుడ్డలాగా (బిటన్కు ఆ వాసన ఇంకా పోలేదు. కాంగోలో సమితి చర్య (బిటన్కు ఆక్షేపణీయం కావడానికి ఇంతకంటె వేరు కారణం కనిపించదు.

కాటంగా (పెసిడెంటు షోంబీని కూడగట్టుకు రావడానికి కాంగో రిపబ్లిక్ (పభుత్వం ఎన్నో తంటాలుపడింది. సమితి (పతినిధులు కూడా ఎంతో నీలకకు చెప్పినట్టు చెప్పి చూచారు. కాని, షోంబీ తా పట్టిన కుందేటికి మూడేకాళ్ళని, కాటంగా సర్వ తం(త స్వతం(త (పతిపత్తికై తిరుగుబాటు చేయడంవల్ల తుదకు రిపబ్లిక్ కోర్కెపై సమితి సైనికబలాలు చర్య గైకొనక తప్పలేదు.

అదైనా ఎప్పుడు? ఎలిజబెత్ విల్లీలో బెల్జియం (పతినిధి కార్యాలయంలో దాగివుండి విదేశీయ సైనికవర్గాలు కొన్ని సమితి దళాలపై కాల్పులు సాగించే సరికి, ఇక సహనం చూపడం కార్యకారి కానేరదని విస్పష్టమైంది. కాటంగా స్వాతం(త్యం పేరట షోంబీ (పదర్శించిన తలతిక్క అంతా ఈ విదేశీయుల మద్దతుమూలంగా పెరుగుతూ వచ్చిందే.

కాటంగాలో లోహపు గనులపై పెత్తనం కలిగిన విదేశీయ కంపెనీలో బెల్జియంతోపాటు పెక్కు విదేశాలవారికి వాటాలున్నాయి. షోంబీ తిరుగుబాటు ఉద్యమానికి సహాయ సంపత్తులు అందిస్తున్నవారంతా వీరే. వీరి చేతిలో అతడు కీలుబొమ్మయి ఈ తైతక్కలన్నీ ఆడుతూ వచ్చాడు. అతని స్వతం(తత ఏపాటిదో దీనివల్లనే సుస్పష్టం.

కాంగోకు పొరుగున ఉన్న దక్షిణా(ఫికా, రొడీషియా రాజ్యాలుకూడా షోంబీ పక్షం వహించడం గమనించ దగ్గది. కాంగో రిపబ్లిక్కు వంటి అచ్చమైన స్వతం(త ఆ(ఫికన్ రాజ్యం తమ(పక్కనే వృద్ధికావడం ఈ రెండు రాజ్యాలకూ లేష్టం. జె(రులూ (పాకినట్లుగా వుంటున్నది. అందుచేతనే తమకు అనుకూలమైన ధోరణిలో (పవర్తించ గల కాటంగాపంటి స్వతం(త రాజ్యాన్ని నిలుపుకోవడం మంచిదని షోంబీని అన్నివిధాలా (పోత్సహిస్తూ వచ్చాయి. రొడీషియాలో ఆ(ఫికన్ల కింతవరకూ సంపూర్ణమైన న్యాయం చెయ్య లేకుండావున్న (బిటన్ ధోరణి కూడా ఇందుకు అనుగుణంగానే ఉంది.

కాంగోలో సమితి చర్యను అమెరికా హర్షించడం మాత్రం సంతోషించ దగదే. షోంబీ పక్షాన మొన్న సమితి బలాలపై జెట్ విమానాలు (పయోగించబడడం చూస్తే అతనికి విదేశీయుల మదతు ఎంతగా ఉన్నదీ ఊహించుకోవచ్చు. ఈ జెట్ విమానాలు ఏ దేశానివో, వీటిని నడిపిన వైమానికులే దేశీయులో విచారణ చేయించదగునని (పధాని నెహ్రూ సూచన చేశారు. సమితి కార్య(కమానికి విరుద్ధంగా లోలోపల గోతులు తీస్తున్న ఈ విదేశీయుల చర్యలు ఎంత మాత్రమూ సహించ తగినవి కావు.

పునరాలోచన అవసరం

నాటక (పదర్శనాలపై వినోదపు పన్నును విధిస్తూ ఇటీవల రాష్ట్ర(పభుత్వం జారీచేసిన ఉత్తరువు— మేమూహించిన విధంగా— నటులకు, నాటక సంఘాలకు, నాటక కళపై అభిమానం గలవారందరికి విశేషమైన ఆందోళనను కలిగించింది.

(పస్తుత పరిస్థితులలో వినోదపు పన్నును విధించడంవల్ల, అసలే కొనవూపిరితోవున్న నాటకరంగానికి ఎట్టి చేటు మూడ గలదో సూచిస్తూ రాష్ట్రం నలువైపులనుంచి మాకు వచ్చిన లేఖలలో కొన్నిటిని మాత్రమే లోగడ మేము (పకటించాము.

నటులు, నాటక కళాభిమానులేగాక (పభుత్వంచే ఏర్పాటు చేయబడిన సంగీత, నాటక అకాడమీ కార్యవర్గం కూడా (పభుత్వదృక్పథం అసమ్మతిని తెలియజేసింది. అయినప్పటికీ, (పభుత్వం తన వైఖరిని మార్చుకునే ధోరణి యింతవరకు కన్పించలేదు.

కళాభిమాన రహితులై నాటకాలను కేవలం వ్యాపారంగానే పరిగణించే వ్యక్తులు కొందరు వినోదపు పన్ను మినహాయింపును స్వలాభానికి వినియోగించుకొనడం నిజమే కావచ్చు. కాని, కొద్దిమంది వ్యక్తులవల్ల జరిగే అట్టి దుర్వినియోగాన్ని అరికట్టడానికి పన్ను పునరుద్ధరణ తగుమార్గం కాజాలదు.

వినోదపు పన్నువల్ల ఆంధ్ర నాటక రంగానికి జరుగుతున్న హానిని గురించి ఇప్పటికి పది సంవత్సరాల (కితమే ఉమ్మడి మద్రాసు (పభుత్వంచే నియమించబడిన 'ఆంధ్ర నాటక రంగ పునరుద్ధరణ సంఘం' తన నివేదికలో యుక్తియుక్తంగా చర్చించింది. నాటికీ, నేటికీ ఆంధ్ర నాటకరంగ స్థితిలో అణుమాత్రమైనా మార్పురాలేదు. ఏదైనా మార్పు వచ్చివుంటే, అది నాటకాల క్షీణదశను మాత్రమే సూచిస్తుంది.

(శీ ఎం. ఆర్. అప్పారావు కన్వీనర్గా 1949 లో నియమించబడిన పై సంఘం వినోదపు పన్నును రద్దుచేయవలసిందిగా సిఫారస్ చేస్తూ వివరించిన కారణాలను సంగ్రహంగా ఇక్కడ పేర్కొనడం అ(పస్తుతం కాబోదు.

వినోదపు పన్ను భారాన్ని గురించి అప్పారావు కమిటీ చెప్పిన మాటలివి: "నాటకాల ద్వారా (పభుత్వ బొక్కసానికి వచ్చే మొత్తం ఏమంత ఎక్కువ కాదు. కాని, నకనకలాడే నాటక రంగానికి ఆ కొంచెం బరువు కూడా మోయలేనిదే. నాటకాల రాబడి హెచ్చుగా వున్నప్పుడు వినోదపు పన్నును విధించడంవల్ల పన్నుభారం అధికంగా కన్పించదప్పును: కాని, అది నాటకరంగం గొంతును అమాంతం కోసివెయ్యదు. అయితే, నాటకాల ఆదాయం తగ్గిపోయినప్పుడు నాటకరంగానికి అదే (పాణాంతకం కాక తప్పదు."

ఔత్సాహిక నటులవిగానీ, వృత్తి నటులవిగానీ, అన్ని విధాలైన నాటక (పదర్శనాలను వినోదపు పన్నునుంచి మినహాయించవలె నన్నదే నాటకరంగ పునరుద్ధరణకు తాము చేసిన సూచన లన్నిటిలో అత్యంత (పధానమని (శీ అప్పారావు కమిటీవారు తమ నివేదికలో స్పష్టపరిచారు.

తెలుగు నాటకాలవల్ల (ఉమ్మడి మదరాసు) రాష్ట్ర (పభుత్వానికి వచ్చే రాబడి, వినోదపు పన్ను మొత్తంలో నూటికి ఒకటవవంతు కూడా ఉండదని వారు అంచనా వేశారు. అంత స్వల్ప మొత్తాన్ని వదులుకోడానికి (పభుత్వం ఏమాత్రం వెనుకాడరాదనికూడా వారు ఉద్ఘాటించారు.

అప్పారావు కమిటీ సూచించిన విధంగా పన్ను మినహాయింపు చేసే విషయంలో ఔత్సాహిక నాటకాలను, వృత్తి నాటకాలను వేరుపరచక అన్నిటికీ మినహాయింపును వర్తింపచెయ్యడం సమంజసమేనని మేమూ అంగీకరిస్తున్నాము.

అయితే, ఈ పన్నువల్ల ఔత్సాహిక నాటకసంఘాలకు మరింత దెబ్బతగులుతుందని మాత్రం చెప్పక తప్పదు. అప్పారావు కమిటీ నియామకం జరిగినప్పటి కంటెకూడా ఈనాడు నాటక (పదర్శనం ఖర్చులు విపరీతంగా పెరిగినవేగాని తరగలేదు. ఔత్సాహిక నాటక సంఘాలకు (పదర్శనాలవల్ల లాభాలు రాకపోయినా, కనీసం పెట్టిన్ఖర్చు లన్నా గిట్టుబాటు కావాలిగదా! ఇట్టి నాటక సంఘాలకు సంగీత నాటక అకాడమీ చాలినంత విరాళాలనైనా ఇవ్వాలి, లేదా పూర్తిగా వినోదపుపన్నునైనా రద్దు చెయ్యాలి. ఔత్సాహిక నాటక సమాజాలు అంతరిస్తే అభ్యుదయకరమైన నాటక (పదర్శనాలకు, నూతన కళా (పయోగానికి అవకాశమే లోపిస్తుంది.

'రిజిస్టరైన నాటక సంఘాలను వినోదపు పన్నునుంచి మినహాయించామే కదా' అని (పభుత్వం వాదించి (పయోజనం లేదు. రిజిస్టరుచేసుకుని నిర్వాహకులుగల నాటకసంఘాలను రాష్ట్రంమొత్తంమీద వేళ్ళపై లెక్కించవచ్చు. ఇప్పటి పరిస్థితులు మారి, (పతి నాటక సంఘమూ రిజిస్టరు కోదగిన హోదాను గడించుకున్నప్పుడు (పభుత్వం ఇట్టి పన్నును అమలు జరపవచ్చు. ఆంధ్రనాటక కళకు అంతటి మంచిరోజులు తటస్థించవలెననే కదా అందరూ ఆశిస్తున్నది.

'కరాచీ విలేఖరి నన్ను ఇంటర్వ్యూచేయలేదు'

మాస్టర్ తారాసింగ్చే అసత్య వార్తా ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:—

తాను నిరాహారదీక్ష (పారంభించిన తరువాత ఒక పాకిస్తాన్ జర్నలిస్టుకు ఎప్పుడూ ఇంటర్వ్యూ ఇవ్వలేదని మాస్టర్ తారాసింగ్ నేడు ఇక్కడ ఖండించారు.

తాను కరాచీలోని ఒక ఇంగ్లీషు దినప(తిక విలేఖరికి ఇంటర్వ్యూ ఇచ్చాడన్న వార్తపై (పధాని నెహ్రూ (పకటించిన అభి(పాయాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ మాస్టర్ తారాసింగ్ పైవిధంగా ఖండించారు.

తాను కరాచీ ప(తికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇచ్చాడన్న వార్తను మాత్రం మాస్టర్ తారాసింగ్ ఖండించారు కాని, ఆ ఇంటర్వ్యూలో పేర్కొనబడిన విశేషాలను మాత్రం ఆయన ఖండించలేదు.

25 వేల జనాభాతో మరొక కొత్త పట్టణం

సనత్నగర్ సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీవద్ద నెలకొల్పడానికి పథకం

హైదరాబాద్, సెప్టెంబర్ 18:—

సనత్నగర్లో భారత (పభుత్వం నిర్మిస్తున్న సింథెటిక్ (డగ్ ఫ్యాక్టరీ చుట్టూ దాదాపు 25 వేల జనాభాతో కూడిన ఒక చిన్న కొత్త పట్టణం వెలుస్తుంది.

సింథెటిక్ (డగ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే తీవ్రమైన విషపు నీటిని ఎలా పారుదల చేయాలనే విషయంలో ఆంధ్ర(పదేశ్ (పభుత్వం రూపొందించిన పథకంతో సోవియెట్ నిపుణులు ఏకీభవించలేదు. మైలున్నర దూరంలో కృత్రిమ తటాకాలను రెంటిని ఈ విషపునీరు నిలవ ఉండేందుకు ఏర్పాటు చేయాలని వారు సూచించారు.

ఈ పట్టణ నిర్మాణానికి నాలుగుకోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాలని (పాజెక్టు అధికారులు అనుకుంటున్నారు. ప్లాను తయారుచేయడానికి ఒక నిపుణుని అప్పుడే నియమించారు. కొత్తగా నెలకొల్ప దలచుకొన్న పట్టణానికి ఒక బృహత్ (పణాళికను రూపొందించ వలసిందిగా ఆంధ్ర(పదేశ్ చీఫ్ టౌన్ప్లానరు (శీ ఫయాజుద్దీన్ను కోరారు.

ఈ ఫ్యాక్టరీ సోవియట్ సహాయంతో నిర్మించబడుతున్నది. ఈ ఫ్యాక్టరీకి 8 కోట్ల యాభై లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా వేశారు. సోవియట్ (పభుత్వం యం(తాలు, తదితర సామాగ్రి రూపంలో రెండు కోట్ల యాభై లక్షల రూబుల్స్ అప్పుగాఇస్తుంది. కేం(ద(పభుత్వం మూడుకోట్ల ఎనభై లక్షల రూపాయల మేరకు ఖర్చు భరించవలసి వస్తుంది. ఇంకొక కోటీ ఇరవై లక్షల రూపాయలు యం(తాలకు; తదితర సామాగ్రికి కేం(ద(పభుత్వం ఖర్చు పెడుతుంది.

సల్ఫా డ్రగ్సులు, క్షయరోగనిరోధకమందులు, విటమిన్లు ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిచేస్తారు.

ఫ్యాక్టరీ విశిష్టత

పెట్టుబడి రూపంలో ఈ ఫ్యాక్టరీకి ఖర్చయిన మొత్తం యావత్తు మొదటి సంవత్సరం ఉత్పత్తి అయిన మందుల వల్లనే వస్తుందని అంచనావేశారు. ఇది ఈ ఫ్యాక్టరీకి ఉండే విశేషం.

ఈ ఫ్యాక్టరీ 1964 లో ఉత్పత్తి (పారంభిస్తుందని లెక్కవేశారు.

ఈ (పాజెక్టుకుగాను (పాజెక్టు అడ్మినిస్ట్రేటర్ (శీ కె. వి. (శీనివాసన్ సనత్నగర్లో దాదాపు 370 ఎకరాలు స్వాధీన పరచుకున్నారు. ఇంకో 400 ఎకరాలు స్వాధీనపరచుకొ బోతున్నారు. ఈ స్థలాలన్ని కొద్ది వారాలతో అడ్మినిస్ట్రేటర్కు అప్పగించ నున్నారు.

(పాథమిక కార్యకలాపాలకు అవసరమైన సిబ్బందిని అప్పుడే నియమించడం జరిగింది. రాష్ట్ర (పభుత్వ ఉద్యోగులను ఈ సిబ్బందిలో నియమించారు. రాష్ట్ర(పభుత్వ ఇంజనీరు (శీ వీరనాథ్రాయ్ ఈ సర్వీసులో చేరడానికి రాష్ట్ర (పభుత్వం అంగీకరించింది.

(శీ రాయ్ తన కార్యాలయాన్ని కొద్దివారాలలో నూతన స్థలానికి మార్చనున్నారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన వివిధ పథకాలు ఇంకా రూపొందించవలసి ఉంది. నిర్మాణ కార్య(కమం ముందుగా అమలుపరచాలని (శీ (శీనివాసన్ అభి(పాయపడుతున్నట్టుల తెలిసింది.

ఈ ఫ్యాక్టరీ చుట్టూ ఒక పారి(శామికనగరం ఏర్పాటు చేయాలనే అభి(పాయం (శీ (శీనివాసన్కు కుదరని తెలుస్తున్నది.

ఈ (పాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలు సోవియట్ నిపుణులతో సం(పదించడానికి నిన్న (శీ (శీనివాసన్ ఢిల్లీకి వెళ్ళారు.

సింథెటిక్ (డగ్ ఫ్యాక్టరీని సముద్రతీరంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో గాని, పశ్చిమ (పాంతంలో మరొకచోటగాని నిర్మించాలని ఆదిలో సోవియట్ నిపుణులు సూచించారు. కాని ఆ ఫ్యాక్టరీని హైదరాబాద్లో నెలకొల్పవలసిందిగా ఆంధ్ర(పదేశ్ (పభుత్వం పట్టుపట్టింది. ఫ్యాక్టరీనుంచి వచ్చే విషపు నీరు పారుదల పథకానికి అయ్యే ఖర్చు భరిస్తామని రాష్ట్ర (పభుత్వం మాట ఇచ్చింది.

పైపులద్వారా ఈ విషపునీటిని ఫ్యాక్టరీ నుంచి పన్నెండుమైళ్ళ దూరంలోవున్న ఒంటరు పేటకు పారుదల చేయించడానికి ఒక పథకాన్ని రాష్ట్ర (పభుత్వం రూపొందించింది. దీనికి రు. 40 లక్షలు ఖర్చు అవుతాయని అంచనా వేశారు. 100 మొదలు రెండువందల ఎకరాలతో కృత్రిమ కొలనులలో దాదాపు పదిహేనునెలలపాటు నిలవ ఉంచి, మూసీనదికి వరదలు వచ్చినప్పుడు నదిలోకి ఈ కొలనులలో నీటిని వదలడానికి ఒక పథకం రాష్ట్ర (పభుత్వం తయారు చేసింది. కాని ఈ పథకాన్ని రష్యానిపుణులు అంగీకరించలేదు. దీంట్లోకి విషపునీటిని వదలడం (పమాదకరమని వారు భావించి మరొక సూచన చేశారని తెలుస్తున్నది.

ఫ్యాక్టరీకి ఒక మైలున్నర దూరంలో రెండు కృత్రిమ తటాకాలను నిర్మించి, వాటిలో విషపు నీటిని పదిసంవత్సరాలవరకు నిలవ ఉంచాలనీ, అప్పుడు విషపునీరు ఘనరూపం తాలుస్తుందనీ, దానిని అప్పుడు తగలబెట్టాలనీ రష్యా నిపుణులు సూచించారు. ఇది చాలా తేలికమార్గమని వారు భావించారు.

ఈ విషయం రష్యా నిపుణులతో ఆలోచించడానికి నిన్న (పాజెక్టు అడ్మినిస్ట్రేటర్ (శ్రీ వి. (శీనివాసన్ (పాజెక్టు ఇంజనీరు (శీ వీరనాథ్ రాయ్ ఢిల్లీకి వెళ్ళారు.

డూరాండ్ రేఖ వివాదం

చాలా క్లిష్టమైనదని (శీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:—

డూరాండ్ సరిహద్దురేఖ విషయం చాలా క్లిష్టమైనదని, దేశవిభజన జరిగిన సందర్భంలో అది పాకిస్తాన్కు సం(కమించిందనీ, కాగా ఇప్పుడు అనేక పరిణామాలు వచ్చాయి గనుక, దాని (పస్తుత పరిస్థితిని గురించి తాను ఖచ్చితంగా ఏమీ చెప్పజాలననీ (పధాని నెహ్రూ నిన్న ప(త్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ల మధ్య వివాద (గస్తంగా వున్న ఈ రేఖను గురించి ఒక పాకిస్తానీ విలేఖరి (పశ్నించగా (శీ నెహ్రూ పై విధంగా తన అభి(పాయాన్ని వ్యక్తంచేశారు.

కాంగో సమస్య:

ఎలిజబెత్ విల్లో పోరు పునఃప్రజ్వలన

తన స్థానాలను కాపాడుకోడానికి సమితి తీవ్ర సమరం

ఎలిజబెత్విల్ కాటంగా, సెప్టెంబర్ 17:—

ఎలిజబెత్విల్లో నేడు సమితి సేనలకు, కాటంగా సేనలకు మధ్య మళ్ళీ పోరు (పారంభమైంది.

నగరంలో తమకు స్వాధీనమైన స్థానాలను కాపాడుకోడానికి సమితి సేనలు (పాణాలొడ్డి పోరాడుతున్నవి. కాటంగా సాయుధ దళాలు నిన్న రా(త్రి సమితి (పధాన కార్యాలయంపై పెద్ద ఎత్తున దాడి జరిపినవి.

సమితి నిన్నరా(త్రి ఎలిజబెత్ విల్కి కొత్త సేనలను తరలించింది కూడా.

1800 మంది కాటంగా సాయుధ దళాలు ఎలిజబెత్ విల్కి తరలివెళ్ళినట్టు జడత్విల్లీ వార్తలు నేడు తెలుపుతున్నవి.

కాటంగా దళాలకు చెందిన ఒక జెట్విమానం జడత్విల్కి వెళుతున్న భారత సాయుధ పటాలంపై బాంబులవర్షం కురిపించినట్టుమరొక వార్త తెలుపుతున్నది.

ఆటవిడుపు

ముక్కమ్మక్కా — ఆవకాయ ముక్కాబాలా

పూర్వకాలం—భోజన పదార్థాలలో—పూర గాయలు, వరుగులు, పోళ్ళు, అప్పడాలు, వడియాలు—ఎంతో (పముఖస్థాన మా(క్రమించేవి.

'పూరగాయలంటే — కూరగాయలతో పనేలేదు' అనేది సామెతగా కూడా మారింది. ఎవరైనా బంధువులు వచ్చినప్పుడు — అందులో భోజన సమయందాటి వచ్చినప్పుడు— కూర వండుదామని ఇంటివారు (పయత్నం చేస్తూంటే, వచ్చిన అతిథి — 'ఇదుగో ముక్కమ్మక్కా, నా కోసం ఇప్పు డేం చెయ్యొద్దు— ఆవకాయ ముక్కా, మజ్జిగా—అంతే!' అనేవారు.

"ఎంతసేపు నాయనా, రెండు కాకరపిందె లున్నాయి— కాస్త తిరగమోతలో వేస్తే..... నువ్వు జపం చేసుకొనేటప్పటికి వేగిపోతాయి' అని ఇల్లాలు అనడం కూడా కద్దు.

"అక్కాయ్దేవమ్మా. . . నీ ఆదరణ నాకు తెలియదూ? ఆవకాయముక్కయినా, అయిదు పిండి వంటలుచేసిన ట్లుంటుంది" అనేవాడు అతిథి.

ఆయన అడిగింది ఆవకాయముక్కయినా, ఆమె విస్తరివేసి ఆవకాయ, మాగాయ, చింతకాయ, పులిహోరకాయ, నిమ్మకాయ, కందిపొడి, కారప్పొడి, నువ్వుపొడి—ఇవన్నీ కోటను ముట్టడించిన సైన్యంలాగా అన్నంచుట్టూ కనిపించేవి...

అతిథి వాటిని చూడటంతోనే నిర్ఘాంతపోయేవాడు. . . "ఇవన్నీ ఎందుకు అక్కయ్యా" అనేవాడు. . . "ఏం వున్నాయి నాయనా, పూరగాయముక్క, అన్నం పెట్టాను. వడ్డించడానికి నాకే సిగ్గువేసింది—" అని చేతిలో ఇంత నెయ్యి పోసి లోపలికి వెళ్ళేది. . . అయిదు నిముషాల్లో, నాలుగు పెద్దపెద్ద అప్పడాలు, అరసోలెడు వడియాలు విస్తట్లో తయారయ్యేవి.—

"బలేదానివి ముక్కమ్మక్కా—ఇవన్నీ నే నెక్కడ తినేది— కూరవద్దన్నానని—ఇవన్నీ (గుమ్మరించావా" అనేవాడు. "ఏంవుందని నాయనా! అన్నీ ఇంట్లోవేగా. . . నే నేమన్నా. . . వండానా, వార్చానా" అనేది. . .

—ఇలా (పతిఇంట్లో అత్యవసరపరిస్థితులకు అవసరమైన పదార్థాలుండేవి... వాటికి (పాముఖ్యత లేనట్లే భావిస్తారు ఇళ్ళల్లోవాళ్ళు. కాని, వాటికున్న గౌరవం, మర్యాద, వాటితోపాటు రుచి వేటికీ వుండేది కాదు—

ఆరుకూరలుచేసినా ఆవకాయముక్క

అసలు 'ఆవకాయ (పియులు' చాలామంది వుంటారు ఇళ్ళలో. ఆరుకూరలు చేసినా, 'ఒక్క ఆవకాయముక్క వేస్తావా' అనడం పరిపాటి చాలామందికి. . . రోహిణీకార్తెలో పెళ్ళిళ్ళు చాలా జరుగుతూ వుంటాయి. . . ఆ సమయంలో కొత్త ఆవకాయ (పత్యక్షమవుతుంది— కూరలన్నీ అవతలకునెట్టి కొత్త ఆవకాయతో అన్నమంతా తినేవా రుంటారు. . .

"ఏ జబ్బో వున్నవాళ్ళు తప్ప ఆవకాయపేరు చెపితే ఆశపడకుండా వుండలేరు. ముందు వడ్డన్నా పక్కవాళ్ళ విస్తట్లో వెయ్యగానే 'నాకీ ఒక్కముక్క ఇలా కూడా వేసి వెళ్ళండి' అంటారు జిహ్వాచాపల్యం ఆపుకోలేక.

ఆంధ్రదేశం విడిచి దూర(పాంతాలకు చదువులకో, ఉద్యోగాలకో వెళ్ళినవాళ్ళు— ఇక్కడ విడిచి వెళ్ళిన అమ్మా నాన్నలమీదకంటె, ఆలుపిల్లలమీదకంటె—ఆవకాయమీద ముందు బెంగపెట్టుకొంటారు. . . వెళ్ళేటప్పుడు ఏ గ్లాస్కో డబ్బాలోనో కొంచెం తీసుకువెడతారు. . . అది వెంటనే అయిపోతుంది—వెంటనే మళ్ళీ పుత్తరం: 'ఒక డబ్బాడు పంపవలసింది—నాలిక చచ్చి ఎండు తాటాకల్లే తయారైంది' అంటూ...

డబ్బాకో జాకెట్టు కుట్టి— ఆవకాయ పెట్టి

భార్య ఒక డబ్బాలో ఆవకాయపెట్టి, దానికో జాకెట్టు కుట్టి, ఆవకాయ సరఫరాచేస్తూ వుంటుంది.,.. అదే ఉత్తమసేవగా భావించి.

కాలేజి విద్యార్థుల గదుల్లోకూడా తప్పకుండా ఆవకాయసీసాలు, వగైరా లుంటాయి... హోటల్కి పోయేటప్పుడు కొంచెంతీసి, ఖాళీ స్నోసీసాలో పెట్టుకొని వెడుతూవుంటారు. . . . అక్క దెవడైనా అడుగుతాడేమోనని భయం...

ఇటీవల ఒక విద్యార్థిగదికి వెడితే ఇక్కడ హారం తెప్పించుకొన్నారు వాళ్ళంతా.—తోటివాళ్ళు 'కాస్త ఆవకాయ' వెయ్యమని (పాధేయపడితే 'ఏదన్నా అడగండి ఇస్తా. . . ఆవకాయమా(తం [illegible]

[illegible] గారు చామదుంపలు తిని— ఆ రుచికి ఆశ్చర్యపోయారు.

ఆవకాయ వండర్ఫుల్

'ఇదేమిటి! ఇదేమిటి?' అని అనేకసార్లు అడిగాడు. 'చామదుంప' అనగానే, 'షేప్ దుంప' నేనీ దేశానికి వచ్చి పదిహేనేళ్ళయింది— షేప్దుంప తినకపోవడం, నా దురదృష్టం... చాలా దురదృష్టం' అని మదురుపాటు బాదుకొన్నాడు. అప్పటినుంచి ఆయన (పతివారం లెక్చరర్లని 'ఆదివారం షేప్దుంపకూర వండుతారా?' అని అడిగేవాడు.

ఆరోజే ఆవకాయరుచికూడా చూచాడాయన. మొదట్లైతే కారంతో నాలిక మండింది. కాని రుచిమా(తం నాలికను చుట్టివేస్తోంది. అందుకని జేబురుమాలా తీసుకొని కళ్ళు తడుచుకొంటూ — ఆవకాయ అడిగి మళ్ళీ మళ్ళీ వేయించుకొని తిన్నాడు.

తర్వాత ఒక లెక్చరరుగారు "పాపం, మీకు కంటివెంట నీళ్ళుకూడా వచ్చాయి!" అన్నాడుట. దొరగారు నవ్వి "నాకు చాలా హాయిగా వుంది. చాలా కన్నీళ్ళు పోయాయి. . . దానితో రిలీఫ్ వచ్చింది. పైగా రుచి నచ్చింది. ఆవకాయ వండర్ఫుల్" అన్నాడట.

[illegible]

లోస్తున్నారు. . . ఏదిహేను, ఇరవై రోజుల్లో, కాయలొచ్చి పడతాయి. . . మీరు క్యాంపుకి వెళ్ళేముందే కారంకొట్టి జల్లించి పోసుకొంటే మంచిది" అని. ఆయన విని "అంటే నా కర్థం కావడంలా! నన్ను జల్లించమంటావా? జల్లించి నా కంట్లో పోస్తానంటావా"? అన్నాడు.

"అది కాదండి! ఒక వారంలో మీరు క్యాంపుకి వెడతా మంటున్నారుగా. . . ఈలోగా మిరపకాయలుతెచ్చి ఇంట్లో వెయ్యండి... నే కొట్టించి వేస్తాను. వెళ్ళేముందు మీకు తెనేక పను లుంటాయి... హడావుడిగా వుంటారుగదా అని అడిగాను" అంది.

"ఏమండోయ్! ఈ ఏడు ఆవకాయ దండిగా పెట్టాలి... పిల్లాడికి అక్షరాభ్యాసం చేస్తుంది... ఆ పైన నేనీ యేడు లక్ష్మీవత్తులనోము నోచు కొందా మనుకొంటున్నాను... అప్పట్టు చిలుక ముగ్గునోము ఉద్యాపన వుంది... బంధువులు వస్తారుగదా మరి... అందుకని, ఒక వంద ఆవకాయు, ఒక వంద మాగాయి పడేస్తే సరిపోతుంది"

ఆవకాయ ఏడాదీ! నేను ఆరునెలలూనా?

ఆయనగారు నోరు తెరిచి "వందల లెక్క పోతున్నావా మందయానా! ఈ సుందరుడికి వచ్చేజీత మెంతో మరచిపోయావా?" అంటాడు. "ఎంతైతే తప్పుతుంది? ఆవకాయ అంటే ఏడాదీ వుండేదయ్యే" అని ఆమె దీర్ఘం తీసిందట.

"అయితే నేనేనా ఆరునెలలవరకూ వుండేది?" అన్నాడట ఆయన కోపంతో.

అసలు ఆవకాయ సీజనురాగానే ఆరోజుల్లో [illegible]



శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల సమస్య

—:x:—

త్వరలోనే కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చర్చలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18:—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, సెప్టెంబరు 28 వ తేదీన జాతీయ సమైక్య సాధకసంఘ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఢిల్లీకి వెళ్ళిన సందర్భంలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను త్వరలో మంజూరుచేసే విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తారు.

సెప్టెంబరు నెలాఖరులోగా పోచంపాడు ప్రాజెక్టును మంజూరు చేయగలమని ప్రణాళికా సంఘం సభ్యులు క్రిందటి నెలమధ్యంలో తాను జరిపిన చర్చల సందర్భంలో హామీ ఇచ్చారని ఆయన పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన పోచంపాడు ప్రాజెక్టు, పూర్వపు హైదరాబాద్ రాష్ట్రం తలపెట్టిన గోదావరి తూర్పుకాలువ ప్రాజెక్టు ఒకటేనని తాను ప్రణాళికా సంఘానికి తెలియజేసినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం తూర్పు కాలువను మంజూరు చేసింది కనుక, పోచంపాడును "మంజూరు చేయబడిన ప్రాజెక్టు"గానే పరిగణించాలని ఆయన అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టుపై రాష్ట్రప్రభుత్వం అభిప్రాయాలను కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ పరిశీలించాలన్న విషయమై క్రిందటి సమావేశంలో అంగీకారం కుదిరిందనీ, పరిశీలన తర్వాత ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు ప్రణాళికా సంఘం ఎదుట వుంచబడుతాయనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

క్రిందటిసారి తాను ఢిల్లీ వెళ్ళినప్పటినుంచి ఇప్పటివరకు ఆ పత్రాలను అసలు కదిల్చినట్టే లేదని ఆయన అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు పనిని త్వరలో ప్రారంభించడానికి వీలుగా దానిని త్వరలో మంజూరు చేయవలసిందిగా తాను మరొకసారి ప్రణాళికా సంఘం సభ్యులను కలుసుకుని విజ్ఞప్తి చేయగలనని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

నాగార్జునసాగర్ డామ్ ఎత్తు ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని చేరుకొనే ముందుగా శ్రీశైలం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయని పక్షంలో నీటి సరఫరాకు సంబంధించి కొన్ని సాంకేతికమైన ఇబ్బందులు ఏర్పడగలవన్న విషయాన్ని ప్రణాళికా ...

స్వర్ణాలయంలో ఆయుధాగారం

పంజాబు ముఖ్యమంత్రి ప్రకటన

చండీఘర్, సెప్టెంబరు 18:—

అమృతసర్‌లోనిస్వర్ణదేవాలయంలో లైసెన్సులేని పెద్ద ఆయుధాగారం ఉన్నదని పంజాబు ముఖ్యమంత్రి సెర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ఇవాళ ఇక్కడ వెల్లడి చేశారు.

స్వర్ణదేవాలయంలో ఉన్న నేరస్థులు, పోలీసులకు కనుపించకుండా తిరుగుతున్న వ్యక్తుల వద్ద లైసెన్సులు పొందని ఆయుధాలు ఉన్నాయనీ,వీటిలో తొమ్మిదిరైఫుల్స్, అయిదుజంట గుళ్ళతుపాకులు, ఒక ఒంటిగుండుతుపాకి, ఒక స్టెన్‌గన్, నాటురకపుపన్నెండు పిస్తోళ్ళుమూడు రివాల్వర్లు, దాదాపువేయి ఈటెలు, రెండు డజన్ల గ్రెనేడ్లు ఉన్నాయని సర్దార్‌కైరాన్ వివరించారు.

స్వర్ణదేవాలయ ఆవరణలో ఉపయోగించడానికి ఇవి ఉద్దేశింపబడ్డాయన్నారు.

గురు రామదాస్, అర్జునదేవ్ వంటి మహా గురువులకు స్వర్ణదేవాలయం నిలయమా లేక అది ఒక యుద్ధ క్షేత్రమా అని ఆశ్చర్యంకలుగ జేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

లైసెన్సులులేని ఆయుధాలు పోగుచేయడానికి దర్బార్ సాహేబునంజతీదార్లు ప్రోత్సహిస్తున్నారని సర్దార్ కైరాన్ ఆరోపించారు.

హోంమంత్రి శ్రీ శాస్త్రితో పాటియాలామహారాజు భేటీ

చికాగోవద్ద ఘోర విమాన ప్రమాదం

36 మంది మృతి

బొంబాయిలో టాక్సీడ్రైవర్ల సమ్మె

కరాచీ, సెప్టెంబరు 17:—

రావల్పిండిలో నేటితెల్లవారుఝామున గంటకు 65 మైళ్ళ వేగంతో తీవ్రమైన తుపాను వీచింది. తుపానుతోపాటు కుంభవృష్టికూడా కురిసింది.

హైదరాబాద్‌లో ఆయుర్వేద వైద్యవిద్యార్థుల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబరు 18:—

ఇక్కడ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు చెందిన 450 మంది విద్యార్థులు నేటినుంచి నిరవధికమైన సమ్మెను ప్రారంభించారు. వీరిలో 250 మంది పరీక్షకు వెళ్ళడం కూడా మాని వేశారు. ఆయుర్వేద వైద్యవిద్య గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందినవారు ఆధునిక వైద్యాన్ని చేసేట్టు డాన్ని నిషేధిస్తూ ఇటీవల ప్రభుత్వం చేసిన ఉత్తర్వుపట్ల నిరసనగా ఈ విద్యార్థులు సమ్మె ప్రారంభించారు. ఓషధుల చట్టం నిబంధనలనుంచి వీరిని మినహాయించడం జరగలేదు.

కాలేజీలలో షెడ్యూల్డ్ కులాలకుస్థానాల ప్రత్యేకింపు

శ్రీ పి. వి. జి. రాజు ప్రకటనపట్ల శ్రీ సంజీవయ్య సంతృప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 18:—

కళాశాలలో వెనుకబడిన తరగతుల వారికి, షెడ్యూల్డు కులాల వారికి స్థానాలను కేటాయించడం విషయమై తన అభిప్రాయాన్ని వివరించేస్తూ రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ...

... చిన వివాదానికి ఇంతటితో స్వస్తిచెబుతున్నట్టు కూడా ఆయన స్పష్టంచేశారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంత్రి ప్రకటనలుచేయడం చాలా "తీవ్రమైన విషయ"మని శ్రీ సంజీవయ్య క్రిందటిసారి పత్రికాగోష్ఠిలో పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే.

కాకతీయుల కాలంనాటి వీరుల శిల్పమూర్తులు

బెర్లిన్‌పై రస్కు, గ్రోమికోల చర్చలు

ఈవారంలో సంభవం

చండీఘర్, సెప్టెంబర్ 18:—

పంజాబ్‌లో యింతవరకు అరెస్టు చేయబడిన అకాలీల సంఖ్య 536 అని అధికారరీత్యా అంచనా వేశారు.

ప్రపంచ వ్యాప్తంగా సత్యాగ్రహం

—:x:—

అణ్వాస్త్ర యుద్ధానికి వ్యతిరేకంగా జరపాలని రస్సెల్ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 18:—

అణ్వాస్త్ర యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తమైన ఒక సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించినట్టు, బ్రిటిష్ తత్వవేత్త రస్సెల్ నిన్నరాత్రి ప్రకటించారు.

శ్రీ రస్సెల్ తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"ఏ క్షణంలోనైనా ఒక చిన్నతప్పుటడుగు వేయడంవల్ల అణ్వస్త్ర యుద్ధం వచ్చి ఈ ప్రపంచాన్ని కబళించే ప్రమాదం ఉన్నది. రాకెట్లూ, బాంబర్లూ మానవజాతిని ఎప్పటికప్పుడు బెదిరిస్తూనే ఉన్నవి.

మృత్యుధూళి ప్రసారం మన వాతావరణాన్ని కలుషితం చేసి, మన శిశువుల ఆరోగ్యాన్ని చెడగొడుతుంది.

... ప్రదర్శనలు చేస్తున్న 300 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ తరువాత కొద్దిసేపటికి మరి 71 మందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. పది, పదిహేను వేలమంది ఉద్రిక్తులైన ప్రజలు ట్రెఫాల్గర్ స్క్వేర్‌లో సమావేశమై అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

సీలేరు ప్రాజెక్టు

కొత్త అంచనాలు పరిశీలనలో ఉన్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 18:—

సీలేరు నదిపైన గుంటవాడ, బలిమెల ...

... గలదనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు.

సైనిక పాఠశాల

విజయనగరంలో ఏర్పాటు చేయబోయే సైనిక పాఠశాలలో విద్యార్థుల యోగ్యతలను బట్టి ప్రవేశం కలుగజేస్తారనీ, తెలివి తేటలుగల బీద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందనీ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇవాళ ఇక్కడ ప్రకటించారు.

విద్యార్థి వేతనాలు పూర్తిగా కొన్ని, సగం మేరకు కొన్ని, తదితర ఆర్థిక సహాయం, రాష్ట్ర ప్రభుత్వం తెలివి తేటలుగల విద్యార్థులకు కలుగజేయా లనుకుంటున్నదని ముఖ్యమంత్రి వివరించారు. సంవత్సరానికి దాదాపు రెండువేల రూపాయలు ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు.

క్రూడ్ ఆయిల్ కోటా

కాల్‌టెక్స్ అధికారులు ముడి ఆయిల్ కోటా హెచ్చించాలని ఈమధ్య విశాఖపట్టణం వెళ్ళినప్పుడు తనకు నివేదించారని ముఖ్యమంత్రి చెప్పారు. అప్పుడు ఎరువుల ఫ్యాక్టరీకి కావలసి వచ్చే "నెఫ్థా" సరఫరా కాగలదని కాల్‌టెక్స్ అధికారులు వివరించారని చెప్పారు.

వేదాంత సంస్కృత కళాశాల

నగరంలోని వేదాంత సంస్కృత కళాశాలలో శిబ్బందికి జీతాలు ఇవ్వడంలేదని కొంతమంది తనకు తెలియజేశారనీ, ఈ కళాశాలను తిరుపతి దేవస్థానం అధికారులకు అప్పగించే సమస్యను ఆలోచించవలసిందిగా ధర్మాదాయ దేవాదాయ ...

లలితకళల వికాసం

(1 వ పేజీ తరువాయి)

మిత్రసమితిలో చైనా సభ్యత్వ సమస్య

—:x:—

చర్చించాలని న్యూజిలాండ్ ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 18:—

చైనా సభ్యత్వ సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చించాలని న్యూజిలాండ్ నిన్న లాంఛనప్రాయంగా ప్రతిపాదించింది.

"సమితిలో చైనా సభ్యత్వ సమస్యకు సంబంధించిన సాధకబాధకాలన్నిటిని బాధ్యతాయుతంగా సమగ్రంగా జనరల్ అసెంబ్లీ పరిశీలించవలసిన తరుణం వచ్చింది", అని న్యూజిలాండ్ ప్రధాని ...

ప్రారంభ సన్నాహాలు

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

యోగిరాజ్ ఆరోగ్య పరిస్థితి

'ప్రస్తుతం కాంగోలోఉన్న సెక్రటరీ జనరల్ హామర్‌షెల్డ్ సమావేశం ప్రారంభమయ్యే సమయానికి తిరిగివచ్చి, కాంగో సంఘటనలపై తన నివేదికను సమర్పించగలరు కూడా.

... నుంచి ఇక్కడికి వచ్చారు. ఆయన ఢిల్లీలో ఒకరోజు ఉంటారు.

ఇండియా విదేశాంగశాఖ దక్షిణ డివిజన్ డైరెక్టరు శ్రీ ఎన్. వి. రావు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

మెండారెస్ ఉరితీత

టర్కీ మాజీ ప్రధాని

ఇస్తాంబుల్, సెప్టెంబర్ 17:—

టర్కీ మాజీ ప్రధాని మెండారెస్‌ను ఉరితీసినట్లు అధికార రీత్యా ప్రకటించబడింది.

టర్కీలో సైనిక ప్రభుత్వస్థాపన అనంతరం దేశద్రోహ నేరానికి మెండారెస్‌ను యితర మంత్రులను విచారణ జరిపిన విషయం తెలిసిందే.

పశ్చిమజర్మనీ విమాన చర్యలపై రష్యా తీవ్ర హెచ్చరిక

గగనతలాన్ని ఉల్లంఘిస్తే పడగొట్టగలమని స్పష్టీకరణ

మాస్కో, సెప్టెంబర్ 17:—

పశ్చిమ జర్మనీకి చెందిన ఫైటర్ విమానాలు యుకమీదట అనుమతిలేకుండా బెర్లిన్ నగరానికి ప్రయాణాలు సాగించిన పక్షంలో రాకెట్లతో ...

పశ్చిమజర్మనీ విమాన చర్యలు

తూర్పు జర్మనీ నిరసన

పశ్చిమబెర్లిన్ పార్లమెంటు అధ్యక్షుని మరణం

పశ్చిమజర్మనీలో విశ్వాసప్రభుత్వావకాశం

'నటశిఖామణి' బసవయ్య శాస్త్రికి ఘన సన్మానం

—:x:—

విజయవాడసభలో ప్రముఖుల ప్రశంసలు

విజయవాడ, సెప్టెంబరు 17:—

సుమారు నాలుగు దశాబ్దాలుగా ప్రముఖ పాత్రలను ధరిస్తూ నాటక కళారాధనను చేస్తున్న ప్రసిద్ధ రంగస్థల నటుడు శ్రీ శివలెంక బసవయ్యశాస్త్రిగారికి నేటి సాయంత్రం ఇక్కడ ఘనమైన సన్మానం జరిగింది. పురప్రముఖులు అనేకులు పాల్గొని యీ సభను విజయవంతం చేశారు.

ముక్త్యాల జమీందారు శ్రీ వి. ఆర్. జి. కె. ప్రసాద్‌గారు యీ సభ కధ్యక్షత వహించారు.

సభకు పూర్వం శ్రీ శాస్త్రిగారిని గవర్నరుపేటలో ముఖ్య వీధులగుండా వారి గృహంనుండి సమావేశ స్థలమయిన షహెన్‌షా మహల్‌కు తోడ్కొని వచ్చారు. జగదీష్ గురుకుల విద్యాలయ విద్యార్థినులు వారికి నాట్యం చేస్తూ స్వాగతం చెప్పారు. సభా కార్యక్రమం వేదోక్త విధానంలో మంగళాచరణంతో ప్రారంభమైంది.

శ్రీ శాస్త్రిగారు రంగస్థల నటునిగానేగాక న్యాయవాదిగా, సినిమా నటుడుగా, సారస్వతారాధకుడుగా, చదరంగపు ఆటలో ప్రవీణుడుగా, మరెన్నో రంగములలో సిద్ధహస్తుడుగా పేరు పొందినారు. పాదుకా పట్టాభిషేకంలో శ్రీరాముడు, చిత్రనళీయంలో నలుడు, రాయబారంలో కృష్ణుడు వీరి అభిమాన పాత్రలని ప్రసిద్ధి.

సన్మాన సంఘం తరపున శ్రీ వి. రామన్న పంతులు, శ్రీ రామచంద్రకాశ్యప, శ్రీ ఉప్పలూరి రామచంద్రరావు మొదలగువారు శ్రీ శాస్త్రిగారిని పుష్పమాలాలంకృతులను చేసి, నమోవాకము అర్పించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ముక్త్యాల రాజాగారు యిలా అన్నారు:

"కళా తపస్సు ఏఒక్కరిసొత్తూ కాదు. అలాగని అది అందరిసొత్తూ అసలేకాదు. హావభావ వ్యక్తీకరణ పటిమ,నటునకు ముఖ్యావసరము. వస్తుగుణము ఎట్టిదైనా అందు నిగూఢమైయున్న విషయాన్ని తీర్చి, దిద్ది రంగస్థలంపై ప్రదర్శించ గలిగిన నాడే నాటకమునకు నటునకూ విలువ హెచ్చుతుంది. ఏ తరగతి వారిపైనాసరే కదలించి వారిలో నిగూఢమైవున్న చైతన్యాన్ని ఉద్దీపింప చేయగలిగిన నాడే నటనావతంసుని విలువలు పెరుగుతవి.

"నాటకమంటే అదొక జీవిత ప్రదర్శనము. ...

భద్రాద్రిలో రామదాసు ధ్యానమందిరం

నిర్మాణానికి చురుకుగా ఏర్పాట్లు చేయించడానికి ఆలయ సముద్ధరణ సంఘం నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, సెప్టెంబర్ 17:—

శ్రీ భద్రాద్రి సీతారామాలయ సముద్ధరణ సంఘ కార్యవర్గ సమావేశం నిన్న చిత్రకూటంలో జరిగింది.

శ్రీ కల్లూరి చంద్రమౌళి (దేవాదాయ శాఖామంత్రి) సంఘ అధ్యక్షులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎస్. టి. జి. వరదాచారి, జలగం వెంగళరావు, పైడి లక్ష్మయ్య, నారాయణగార్లు హాజరైనారు.

నేటివరకు జరిగిన కార్యక్రమాల జమా ఖర్చులు పరిశీలించారు.

మూడు లక్షల వ్యయంతో దుకాణములకై గదులు నిర్మించి ఆ గదులపై వచ్చు ఆదాయం దేవాలయానికి ప్రతి నెల యిచ్చుటకుగాను యీ సమావేశంలో తీర్మానించారు.

భద్రాద్రి రామాలయం యాజమాన్యం క్రింద గల తాతగుడి (గోవిందరాజుల గుడి) రంగనాయకుల గుడి, నరసింహస్వామిగుడి సముద్ధరించుటకుకూడా తీర్మానించారు.

"ఆంధ్రప్రభ" నిధినుండి రామదాసు ధ్యాన మందిరం నిర్మాణమునకై శ్రీ పీలంరాజు వెంకట ...

గంగానది నీటిమట్టం తగ్గుదల

పూరి జిల్లాలో అన్ని నదులకు వరదలు

నాగపూర్ జిల్లాలో కుంభవృష్టి

శ్రీ హామర్‌షెల్డ్ దుర్మరణం

(1 వ పేజీ తరువాయి)

మద్రాసులో ట్రాక్టర్ల కర్మాగారం

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్‌చే ప్రారంభోత్సవం

గరీబ్

కారు ప్రమాదం!



"అయ్యగారు కారు స్టార్టు చెయ్యాలని పిలుస్తారు"

"నీకు కారు నడపడం కూడా వచ్చునని నాకు తెలియదు"

"ఉండు, నా మోటారు కారు బీమా పాలసీలో ఇటువంటి ప్రమాదాలకు ప్రతిఫలం ఏమైనా ఇస్తారేమో చూద్దాం"

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 18:—

బంగారం మూసా 10 గ్రాములు	122.00
,, సావరిన్ 8 ,,	98.50
వెండి 1 కి.గ్రా.	202.40
వెండి 10 గ్రా.	2.10

ఆంధ్ర మార్కెట్ల ధరల వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 18:— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందచేసిన టోకు ధరలు.

ధాన్యం: (ఒక క్వింటాల్ ధరలు) (ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు).

	రూ.న.పై.
మొదటిరకం:	
విజయవాడలో నంబర్లు	41—57
గుంటూరులో సన్నాలు	42—49
తెనాలిలో సన్నాలు	38—85
తాడేపల్లిగూడెంలో	39—10
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	41—45
పార్వతీపురంలో రత్నచుడి	38—85
నెల్లూరులో మొలకొలుకులు	44—80
కాకినాడలో నెంబర్లు	45—20
రెండవరకం:	
విజయవాడలో అకుళ్ళు	36—84
గుంటూరులో కుసుమ	39—84
తెనాలిలో కుసుమ	37—83
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	37—77
సామర్లకోటలో అక్కుళ్ళు	40—11
పార్వతీపురంలో అక్కుళ్ళు	37—51
నెల్లూరులో ఎర్రకేసర్లు	35—50
కాకినాడలో అక్కుళ్ళు	39—68
ఆముదాలవలసలో అక్కుళ్ళు	38—50

మిల్లుబియ్యం: (ఒక క్వింటాల్ ధరలు).

మొదటిరకం:	
విజయవాడలో నంబర్లు	70—50
గుంటూరులో సన్నాలు	61—94
తెనాలిలో సన్నాలు	62—61
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణ కాటుకలు	64—39
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	63—63
పార్వతీపురంలో సన్నాలు	62—00
నెల్లూరులో మొలకొలుకులు	70—86
కాకినాడలో నెంబర్లు	69—66
రెండవరకం:	
విజయవాడలో అక్కుళ్ళు	60—00
గుంటూరులో కుసుమ	62—67
తెనాలిలో కుసుమ	
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	61—71
సామర్లకోటలో అక్కుళ్ళు	61—62
పార్వతీపురంలో అక్కుళ్ళు	60—00
నెల్లూరులో ఎర్రకేసర్లు	56—00
కాకినాడలో అక్కుళ్ళు	58—34

వేరుశనగ: (ఒక క్వింటాల్ ధరలు).

కాయలు: ఆదోనిలో	63—12
ఆముదాలవలసలో	70—21
పప్పు:	
విజయవాడలో	107—50
గుంటూరులో	105—38
విజయనగరంలో	100—51
ఆముదాలవలసలో	107—32
నూనె:	
విజయవాడలో	211—00
గుంటూరులో	211—66
విజయనగరంలో	209—00
ఆముదాలవలసలో	202—51

అపరాలు: (ఒక క్వింటాల్ ధరలు).

కందులు:	
విజయవాడలో	36—00
గుంటూరులో	33—00
రాజమండ్రిలో గుడివాడ రకం	36—40
పార్వతీపురంలో	37—53
మినుములు:	
విజయవాడలో	52—00
గుంటూరులో	53—00
రాజమండ్రిలో దేశవాళి రకం	49—20
పార్వతీపురంలో	44—54
విజయనగరంలో దేశవాళిరకం	46—28
ఆముదాలవలసలో	45—07
పెసలు:	
విజయవాడలో	36—00
గుంటూరులో	37—50
రాజమండ్రిలో	41—32
పార్వతీపురంలో	46—20
విజయనగరంలో	48—42
ఆముదాలవలసలో	43—00
శనగలు:	
విజయవాడలో (పంజాబురకం)	40—00
గుంటూరులో	40—83
రాజమండ్రిలో పంజాబు రకం	46—44

పార్వతీపురంలో	46—20
విజయనగరంలో పంజాబురకం	44—13

జీడిపప్పు: (ఒక క్వింటాల్ ధరలు).

గుండ్లు:	
అమెరికన్ రకం వేటపాలెంలో	477—27
ఇండియన్ రకం వేటపాలెంలో	445—45
బద్దలు: వేటపాలెంలో	400—00
ముక్కలు: వేటపాలెంలో	318—18
పొగాకు: (ఒక క్వింటాల్ ధరలు).	
నాటు: విజయవాడలో	242—00
దూది: (ఒక క్వింటాల్ ధరలు).	
కాకినాడ రకం: గుంటూరులో	234—00
ఉల్లిపాయలు: (ఒక క్వింటాల్ ధరలు).	
బళ్ళారి: తాడేపల్లిగూడెంలో	33—00
నాటు: తాడేపల్లిగూడెంలో	22—00
నెయ్యి: (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	471—78
మిర్చి: (ఒక క్వింటాల్ ధరలు).	
గుంటూరులో	182—00
కొబ్బరికాయలు: (వెయ్యికి ధరలు).	
రాజమండ్రిలో	185—00
పసుపు: (ఒక క్వింటాల్ ధరలు)	
కొమ్ములు: కడపలో	97—01
బెల్లం: (ఒక క్వింటాల్ ధరలు).	
మొదటిరకం: అనకాపల్లిలో	43—10
రెండవరకం: అనకాపల్లిలో	33—70
మూడవరకం: అనకాపల్లిలో	28—70

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 18:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.50
వేసవి పిండు	78.00
వేరుశనగనూనె (క్వింటాల్కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	195.30
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వీలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోస్	41.25
వేరుశనగా కేకు	30.00

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మూసా బంగారం రెడి 10 గ్రాములు	126.60
హిట్నా బంగారం రెడి 10 గ్రాములు	124.75
బార్సిల్వర్ రెడి కె. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

ప్రతిపక్షంగా ఏర్పడే స్తోమతు

స్వతంత్రపార్టీకి రాగలదని శ్రీ రంగా వివరణ

నిడుబ్రోలు, సెప్టెంబర్ 18:— పార్లమెంటులో ప్రతిపక్షాన్ని గుర్తించడానికి వీలుగా ఒక యాభైసీట్లు ప్రతిపక్షపార్టీలకు ఇవ్వాలని తాము కాంగ్రెసుకు సూచించినట్లు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తను ఖండిస్తూ శ్రీ ఎన్. జి. రంగా తాము ఎన్నడూ అట్టి కోరికను కోరితుండలేదన్నారు. ప్రతిపక్షంగా ఏర్పడేందుకు కావలసిన సీట్లను స్వతంత్రపార్టీ సంపాదించు కోగలదనే విశ్వాసం తమకు ఉన్నదన్నారు.

శ్రీ సంజీవయ్య కొచ్చిన్ ప్రయాణం రద్దు

హైదరాబాదు, సెప్టెంబరు 18:— ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తన కొచ్చిన్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. కొచ్చిన్లో ఆయన నౌకా విన్యాసాలను తిలకించాలని అనుకున్నారు.

కేంద్ర రక్షణ శాఖాఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య, రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి.రాజు నౌకా విన్యాసాలను తిలకించేనిమిత్తం నేడు కొచ్చిన్ ప్రత్యేక ఐ. ఎ. ఎఫ్ విమానంలోబయలుదేరి వెళారు.

లారీ డ్రైవర్కు కఠినశిక్ష

మంగళగిరి, సెప్టెంబర్ 17:— ఒక లారీ ప్రమాదకేసు సందర్భంగా కోటిరెడ్డి అనేవారికి గుంటూరు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ చంద్రశేఖరం ఇటీవల తొమ్మిది నెలల కఠినశిక్ష విధించారు.

నవులూరు మోతాదుకు శిక్ష

నవులూరు మోతాదు అలీసాహెబ్కు రెవిన్యూ సొమ్ము తీసుకుని పరారీ అయిన నేరానికి ఇటీవల ఒక సంవత్సరంకఠినశిక్ష విధించారు. మ. వి.

హైదరాబాద్, సెప్టెంబరు 15:— 1960 లో హెచ్. ఎస్. సి. పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వారు పరీక్ష ఇచ్చిన విద్యాసంస్థల అధికార్లకు, జిల్లా విద్యాధికార్లకు, ప్రాంతీయ విద్యాశాఖాధికార్లకు పంపించినట్లుగా ఒకపత్రికా ప్రకటన బుధుతున్నది.



ఇటీవల కరీంనగర్ జిల్లా పర్యటనసందర్భంలో జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగిస్తున్న దృశ్యం

గాంధీ స్మారక నిధి మహాసభ పరిసమాప్తి

గ్రామసేవా కేంద్రాలు పంచాయతీ రాజ్యంతో సహకరించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:— గాంధీ స్మారక నిధికి అనుబంధించివున్న గ్రామసేవా కేంద్రాలు పంచాయితీరాజ్య సంస్థలతోనూ, సహకారఉద్యమాలతోనూ పూర్తిగా సహకరిస్తూవుండాలని గాంధీస్మారకనిధి అఖిలభారత మహాసభ నిర్ణయించింది.

పత్రికళ్యాణ్ (పంజాబ్) గ్రామంలో జరిగిన ఈ మహాసభ నిన్న ఇక్కడ సమాప్తమయింది. ఈ మహాసభకు దేశమంతటి నుంచి సుమారు వందమంది ప్రతినిధులు హాజరైనారు.

గాంధేయతత్వ ప్రచార కేంద్రాలు పారిశ్రామిక కార్మికుల మధ్య, ఇతర వృత్తులవారి మధ్య ప్రచారాన్ని సాగించాలని మహాసభ నిర్ణయించింది.

మహాసభ తీర్మానాలను గురించి వివరిస్తూ, 350 గ్రామ సేవాకేంద్రాలు, 100 తత్వప్రచార కేంద్రాల కృషిని పెంపొందించవలసిన అవసరాన్ని గురించి మహాసభ ప్రధానంగా చర్చించినట్లు నిధి కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్ పేర్కొన్నారు.

పరిశుభ్రమైన ఆహారం, పారిశుధ్యం, కుటీర పరిశ్రమలు, బేసిక్, సాంఘిక విద్య, సాంస్కృతిక, వినోద కార్యకలాపాలు, సహకార సంఘాలు, శాంతి సేన—ఈ విషయాలలో గ్రామ సేవాకేంద్రాలు కృషి చేస్తాయనీ, తత్వప్రచార కేంద్రాలు గాంధేయ తత్వాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి పూర్తి అవకాశాలను కల్పించుతాయనీ ఆయన తెలియజేశారు.

వివిధ రాష్ట్రాలలోని గాంధీ స్మారకనిధి శాఖల నివేదికలను మహాసభ పరిశీలించింది. ఆయా రాష్ట్రాలలో గ్రామ సేవాకేంద్రాలు, తత్వ ప్రచార కేంద్రాలు కృషిని గురించి నివేదికలు ప్రత్యేకంగా పేర్కొన్నాయి.

ఢిల్లీ, బొంబాయి, అహమ్మదాబాద్, వార్ధా, భావనగర్లలోని మ్యూజియంల కార్యదర్శులు సమర్పించిన నివేదికలను కూడా మహాసభ పరిశీలించింది.

'సహకార విధానం అద్భుత సాధనం'

కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి అభిభాషణ

పత్రికళ్యాణ్, సెప్టెంబరు 17:— ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి ఆర్థిక, సాంఘిక అసర్థాలను తొలగించడానికి సహకార విధానం అద్భుతమైన సాధనమని కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖల ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నిన్న పంజాబ్లోని పత్రికళ్యాణ గ్రామంలో గాంధీ స్మారకనిధి అఖిల భారత మహాసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

రాజమండ్రి శాఖ రైల్వే పనివారల సభ

రాజమండ్రి, సెప్టెంబరు 7:— దక్షిణ రైల్వే పనివారల యూనియన్ రాజమండ్రిశాఖ మొదటి సర్వసభ్య సమావేశం 3న జరిగింది.

అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య రైల్వే కార్మికుల, ఇతర పరిశ్రమల కార్మికులమధ్య పరస్పరసంబంధాలు అవసరమని నొక్కి వక్కాణించారు.

42వేల సభ్యత్వంగల ఈ యూనియన్ను గుర్తించాలని రైల్వే అధికారులను కోరుతూ తీర్మానించారు. సమ్మెలో పాల్గొన్నవారివిూద తీసుకున్న అన్ని చర్యలు రద్దు కావాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరారు. అన్ని యూనియన్లను జాప్యం లేకుండా గుర్తించాలని కోరారు.

డిసెంబర్31 నాటికి తమ కోర్కెలను తీర్చని పక్షంలో, సమ్మె బ్యాలెట్ను తీసుకోవలసిన పరిస్థితి తలెత్తగలదని పేర్కొనడం జరిగింది.

అధ్యక్షుడుగా శ్రీ బి. రామశేషయ్య, కార్యదర్శిగా శ్రీ ఎం. మంగరాజు ఎన్నికైనారు.

రాజమండ్రి హిందీ విద్యాలయం

మద్రాసు దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారితో సంప్రతించి రాజమండ్రి హిందీవిద్యాలయమును నడుపవలసినదని ఆదేశించి యున్నారు. కాబట్టి లోగడ యీ విద్యాలయంలో చేరిన విద్యార్థు లందరూ వెంటనే తిరిగివచ్చి విద్యాలయంలో చేరవలసినదని కార్యదర్శి శ్రీ దశిక సూర్యప్రకాశరావు కోరుచున్నారు.

"అంతా నీరే కాని త్రాగుటకు లేదు"

రాజమండ్రి, సెప్టెంబరు 15:— స్థానిక శ్రీ తిరుపతిరాయ కాంగ్రెస్ భవనంలో, శ్రీ సలుమూరి పోతరాజుగారి అధ్యక్షతను పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు సెప్టెంబరు 12వ తేదీని సమావేశమై 'పట్నంలో ప్రజలు పడుచున్న నీటియెద్దడి' బాధను గురించి చర్చించి, రాజమండ్రి ప్రజల మంచినీటి కొరత తీర్చుటకు మునిసిపాలిటీవారు నీటిసప్లై స్కీము అములు పరచుటకు ప్రభుత్వమునుండి గ్రాంటుగా గాని, అప్పుగాని కోరవలెనని తీర్మానించడమైనది.

ఈ విషయమై ప్రభుత్వముతో సంప్రతించుటకు శ్రీయుతులు సలుమూరు పోతరాజు, పోతుల వీరభద్రరావు, యర్రా మల్లన్న, ముత్యాలురెడ్డి గార్లను హైదరాబాద్ వెళ్లవలసిందిగా కోరడమైంది.

కీ. శే. రామభక్త గెంటాల నారాయణరావు

ఖమ్మం కళాశాల వ్యవస్థాపకులు

(మనవిలేఖరి)

ఖమ్మం, సెప్టెంబరు 13:— ఖమ్మం కళాశాల వ్యవస్థాపకులు, ధర్మదాత అయిన గెంటాల నారాయణరావు పంతులుగారు తమ 60 వ యేట ఇటీవల తిరుచునాపల్లి వద్ద హఠాత్తుగా మరణించారు. వీరి మృతదేహమునకు స్వస్థానమైన తక్కెళ్లపాడులో యధావిధిగా దహనసంస్కారములు జరిగినవి. ఖమ్మం కళాశాల స్థాపించుటకు ఒకలక్ష రూపాయల సధిని ధీరు ఇచ్చిరి. వీరి పేరుతోనే ఖమ్మం కళాశాల శ్రీ రామభక్త గెంటాల నారాయణరావు కళాశాలయని పిలవబడుచున్న విషయం పాఠకులకు విదితమే.

మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెసు సిఫార్సులు

హైదరాబాద్, సెప్టెంబరు 15:— శ్రీ సిద్ది లింగప్ప అధ్యక్షతన ఈనెల 13 వ తేదీన సమావేశమైన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం వచ్చే ఎన్నికలకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల పేర్లనుసిఫార్సు చేస్తూ తీర్మానించింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. రెడ్డి ఈవిషయాన్ని తెలియజేశారు. ఈ క్రింద పేర్లుగల సభ్యులు ఆయా నియోజకవర్గాలలో పోటీచేయడానికి జిల్లాకాంగ్రెసు ఆమోదించింది.

శాసనసభకు: కొండగల్: శ్రీ కె. అచ్యుతరెడ్డి, ఎం. ఎల్. ఏ., మహబూబ్నగర్: శ్రీ ఇబ్రహీం ఆలీ, షాద్నగర్: శ్రీ రాందేవ్రెడ్డి, మక్తాల్: శ్రీ రామచందర్రావు, కల్వకుర్తి: శ్రీమతి శాంతాబాయి, ఎం. ఎల్. ఏ., వనపర్తి: శ్రీ రామచందర్రెడ్డి, అత్మకూర్: శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ, కొల్లాపూర్: శ్రీ వెంకటరెడ్డి, నాగర్ కర్నూల్: మహేంద్రనాథ్, ఎం. ఎల్. ఏ., అచ్చంపేట: శ్రీ నాగన్న, ఎం. ఎల్. ఏ.,మద్దూరు శ్రీరామచంద్రరావు, అలంపూర్: శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, జడ్చర్ల: శ్రీ కేశవులు.

లోకసభ స్థానాలకు: గద్వాల: శ్రీ పి. హనుమంతరావు, మహబూబ్నగర్: శ్రీ ఎం. బి. గౌతమ్గార్లు.

శ్రీ సీలం సిద్దారెడ్డి, శ్రీ ఓ. అర్జునరావు గార్లు పి. సి. సి. అబ్జర్వర్లుగా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియన్ పీపుల్స్ థియేటర్ మద్రాసు శాఖవార్షికోత్సవంపర్పాట్లు

మద్రాసు, సెప్టెంబరు 12— ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ సంఘం మద్రాసు శాఖ వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల పత్రికాగోష్ఠి జరిపారు. మద్రాసుశాఖ అధ్యక్షులు శ్రీ ఆర్. నాగేంద్రరావ్, డాక్టర్ జి. రాజారావు [illegible]

తుని ప్రజల అలవాట్లు

టీ బోర్డువారి సర్వే వివరాలు

తుని, సెప్టెంబరు 17:— ఈ మధ్య టీబోర్డువారు ఆగస్టు 18నుంచి సెప్టెంబరు 8 వరకు తుని నగరంలో ప్రజలు స్వీకరించే వివిధపానీయముల విధానాలు వగైరా వివరాలు సేకరించారు.

నూటికి 47. 3 కుటుంబాలు టీ సేవించే అలవాటున్నవారు. వీరిలో నూటికి 23.5 ఇండ్లవద్ద తయారుచేసుకున్నదేవాడుతారు. నూటికి 20. 1 బజారులోని షాపుల్లో మాత్రమే త్రాగుతారు. ఇక మిగిలిన 3.7 ఇంటా షాపుల్లోనూ కూడా వాడతారు.

ఇక టీ అలవాటులేని 52. 7 శాతం.కుటుంబాలలోను 32. 4 శాతం యేవిధమైన పేడిపానీయాలు స్వీకరించక చలిది అన్నం తింటారు.

52. 4 శాతం చదువువచ్చినవారు. అందులో 21. 1 శాతం నిత్యం వార్తాపత్రికలు చదువుతారు. 81. 9 శాతం కుటుంబాలు తరుచుసినీమాలు చూస్తూవుంటారు.

తుని జనాభా 1961 జనాభా లెక్కలప్రకారం 22, 483. నగరవైశాల్యం 1.2 చ.మైళ్ళు

టీబోర్డు ఏరియా ఆఫీసరు(మద్రాస్) శ్రీ ఆర్. కృష్ణస్వామి పర్యవేక్షణలో, టీబోర్డు స్టేటిష్టికల్ అసిస్టెంటు శ్రీ శ్రీయస్.కాళిదాస్ ఈ సర్వే నడిపారు.

కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయము

హైదరాబాద్, సెప్టెంబరు 14:— [illegible]

సాంకేతిక శిక్షణా సౌకర్యాలు

పెంపొందింపాలని శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:— వచ్చే సంవత్సరాలలో దేశానికి సాంకేతిక నిపుణుల అవశ్యకత దృష్ట్యా, బహువిధాలయిన శిక్షణ సౌకర్యాలను ఎక్కువ చేయవలసివుందని కార్మిక శాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్నందా యిక్కడ అన్నారు.

ఢిల్లీకి అయిదుమైళ్ల సమీపంలో పారిశ్రామిక శిక్షణ సంస్థ కార్యాలయంలో సాంకేతిక శిక్షణ వారోత్సవాన్ని ప్రారంభిస్తూ తృతీయ ప్రణాళికలో వివిధ పథకాలను అమలు జరపడానికి 13 లక్షలమంది వృత్తిపని వారికి శిక్షణ అవసరమని ఆయన అన్నారు.

'రాజకీయ ఖైదీలను' విడుదల చేయించాలి

ప్రధాని నెహ్రూకు కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:— కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ నాయకత్వాన ప్రముఖ కమ్యూనిస్టునాయకుల రాయబారవర్గం ఒకటి నేడు ప్రధానినెహ్రూను కలుసుకొన్నది. రాజకీయఖైదీలను విడుదలచేయవలసిందిగానూ, అజ్ఞాతవాసంలోవున్న వారిపైగల అరెస్టు వారంట్లను ఉపసంహరించవలసిందిగానూ రాష్ట్రప్రభుత్వాలకు నచ్చ చెప్పవలసిందని రాయబారవర్గం ప్రధానినెహ్రూకువిజ్ఞప్తి చేసింది.

వివిధరాష్ట్రాలలో జైళ్ళలో మగ్గుతున్న 63 మందిరాజకీయ ఖైదీల పేర్లను,'అజ్ఞాతవాసం''లోవున్న ఆరుగురిపేర్లను పేర్కొంటూ రాయబార వర్గం శ్రీ నెహ్రూకు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది. 1948 సంవత్సరంనుంచి అజ్ఞాతవాసం చేస్తున్నవారు.కూడా కొందరు వున్నారని విజ్ఞాపన పత్రం పేర్కొన్నది.

రాయబారవర్గంలో శ్రీ ఎస్. ఏ. డాంగే శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, శ్రీభూపేష్ గుప్త, సోహన్సింగ్ భాక్నా కూడా ఉన్నారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలన్న కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తిని ఒక్కఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్ప ఇంకే రాష్ట్ర ప్రభుత్వంకూడా సానుభూతితో పరిశీలించలేదనివారు తమ వినతిపత్రంలో సూచించారు.

శ్రీ విశ్వంభరశాస్త్రి నిరశనదీక్ష విరమణ

వారణాసి, సెప్టెంబర్ 17:— కులం, భాష ప్రాతిపదికగా దేశాన్ని విభజించడం పట్ల నిరసనగా నేటికి 17 రోజులుగా నిరాహార దీక్ష బూనుతున్న అఖిలభారత సంస్కృత విద్యార్థుల సంఘం కార్యదర్శి శ్రీ విశ్వంభర శాస్త్రి గార్ నేడు దీక్షను విరమించారు.

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ప్రకటించినట్లు ప్రభుత్వం యీ విషయంలో స్థిర వైఖరిని అవలంబించగలదని హామీయిస్తూ హోం మంత్రి శ్రీ శాస్త్రి ఆయనకు లేఖ వ్రాశారనీ, యీ హామీని పురస్కరించుకొని ఆయన దీక్ష విరమించారనీ చెప్పబడుతున్నది.

డాక్టర్ విశ్వేశ్వరయ్య పారిశ్రామిక పరిశోధనాసంస్థ

ఏర్పాటుచేయడానికి అఖిలభారత ఉత్పత్తిదార్ల సంస్థ నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 17:— ఒక పారిశ్రామిక మ్యూజియం, ఒక పారిశ్రామిక పరిశోధన సంస్థ నెలకొల్పి డాక్టర్ యం. విశ్వేశ్వరయ్య మనతను శాశ్వతంగా జ్ఞాపకం చేసే నిమిత్తం ఒక సంస్థను ఏర్పాటు చేయడానికి అఖిలభారత ఉత్పత్తిదార్ల సంస్థ నిర్ణయించింది.

ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. వి. పురాణిక్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

[illegible]

నేపాల్ మాజీమంత్రి భార్య అరెస్టు

[illegible]

శ్రీరామదండుసభ

విజయవాడ, సెప్టెంబరు 9:— [illegible]

టెండరు నోటీసు

అమృతలూరు పంచాయతీ

తెనాలి తాలూకా అమృతలూరు పంచాయతీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన రోడ్ల పనులు చేయుటకుగాను డి. 26—9—61 తేది సాయంత్రము 3 గంటలకు సీలు వేయబడిన టెండర్లు తీసికొనబడును. అదే తేది సాయంత్రము 3—30 గం.లకు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

నెం.	పనియొక్క వివరము.	ఎస్టిమేటు	ధరావతు
1.	కరణంగారి బజారుకు మెటలు వేయుట.	1920—00	100—00
2.	కన్నయ్యగారి బజారుకు మెటలు వేయుట.	1720—00	90—00
3.	చేకూరువారి బజారునుండి శ్రీ వెలువోలు ఆనందరావుగారి యింటివరకు మెటలు వేయుట.	2000—00	100—00
4.	కె. జి. రోడ్డునుండి శ్రీ శరణ రామయ్యగారి సావడి వరకు మెటలు వేయుట	1310—00	70—00
5.	శ్రీ శరణ రామయ్యగారి సావడినుండి రాముడు చెరువు వరకు రబ్బీషు వేయుట.	500—00	25—00
6.	వెలువోలువారి గల్లీకి రబ్బీషు వేయుట.	550—00	30—00
7.	కొడాలివారి బజారుకు రబ్బీషు వేయుట.	820—00	45—00
8.	నూదిగపల్లి రెండవ బజారుకు రబ్బీషు వేయుట.	620—00	35—00
9.	నూదిగపల్లి అరవ బజారుకు రబ్బీషు వేయుట.	840—00	45—00
10.	చేకూరువారి గల్లీకి మట్టిరోడ్డు వేయుట.	210—00	15—00
11.	అమృతలూరు గ్రామములోని యిండ్లకు బ్లాకు వారిగా జింకుప్లేట్లమీద నెంబర్లు వేయుటకు.	— — —	30—00

(సం) శ్రీ యం. భూషణం,
కార్యనిర్వహణాధికారి.

మీ ఇంపోర్టు లైసెన్సులకు ఆర్డరు బుక్ చేయగలము
స్పానిష్ ఆరిజిన్
అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు
ఎం. ఓ. పి. అల్ట్రా సటిన్ ఫినిష్
యిప్పుడు సిప్పు హోల్డర్లు కలిగివుంటుంది.
నొబుల్ ప్లాస్టిక్ వర్క్స్
22, పంగేర్ షనాయ్ బిల్డ్, ఫోర్టు, బొంబాయి.
ఫోన్: 261172

సపట్
లోషన్ * మలాము
తామర, గజ్జి మరియు దురదలకు
Manufacturers. SAPAT & CO. Bombay 2

టెలిసానిక్ రేడియో
ఒకటి కొనండి
నాణ్యతకు, పనిచేయడంలోను, నమ్మికకు పేరుగాంచినవి
RADIO OF Quality
డిస్ట్రిబ్యూటర్లు: మోడరన్ ఎలక్ట్రానిక్స్
బ్యాంక్ స్ట్రీట్ సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఆంధ్ర ప్రదేశ్ అంతటా డీలర్లు ఉన్నారు.


Now SHIMADA presents
MAJESTIC 251
Another new model to the exciting range of SHIMADA Vacuum Flasks!
Look at these attractive features:
* *Available in three pleasing colours*
* *Plastic Shoulder in contrasting colours*
* *Fitted with metal clips to hold fast the elegant plastic belt in matching colour*
* *Easy-flow pourer*
Shimada Glass & Flask Factory Private Limited, Madras-23
Sole Selling Agents:
CERAMIC SALES AGENCIES, 182, Broadway, Madras-1.
దక్షిణ ఇండియాకు సబ్ ఏజంట్లు:
సౌపట్ జమాల్ అండ్ సన్స్,
182, బ్రాడ్వే, మద్రాసు—1.

ఇరిగేషన్కు

ఫ్యాక్టరీ వద్ద ధర
ఎక్సయిజు డ్యూటీ కలుపుకొని
డిఎల్ 1 8 హా. ప. రు.2,205
డిఎల్ 2 10 హా. ప. రు.2,320
అమ్మకం పన్ను గాక
లయన్ డీసెల్
8 అండ్ 10 హా. ప.
* నిర్వహణ ఖర్చులు చాలా తక్కువ
* తయారీ లోపములకు 12 నెలలు గ్యారంటీ
* ఫ్యాక్టరీ వదిలే ముందు ప్రతి ఇంజను క్షుణ్ణంగా పరీక్షింపబడును
హిందూస్తాన్ మోటార్ కార్పొరేషన్ లిమిటెడ్
8, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.
ఆంధ్రప్రదేశ్ స్టేట్కు డీలర్లు:
ప్రీమియర్ ఏజెన్సీస్, 141, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ దక్కన్.

రేడియో

బుధవారం, సెప్టెంబర్ 20
శక-1883 భాద్రపద 29

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—15 వి. బి. సీతారామ్ : వీణ, 7—45 సంగీతశిక్షణ, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ : రాగదుర్గ, మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 మీరాబెనర్జీ : తుమ్రీ, 1—45 బిందాబాన్ : సారంగి, 2—00 హైదరాబాద్ వి వలె, 2—20 హైదరాబాద్ బి-వలె, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం 6—10 కదంబ కార్యక్రమం (ఉర్దూ), 7—15 మలయాళ సాహిత్య, వార్ సంస్కృతి, 7—30 శ్రోతలు కోరిన పాటలు 8—00 నిరుద్యోగులు నాటిక, రచన : డి. సోమనాథశాస్త్రి, 8—40 విరామ సంగీతం, 8—45 లయవిన్యాసం: రూపకతాళం, 9—50 సుగమ్ సంగీత్, 10—00 మీరాబెనర్జీ : ఖయాల్ దుర్గ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వాద్య కదంబం, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వి. బి. సీతారామ్ : వీణ, 2—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 సంగీత నాటక గీతాలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 367.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 11—30 ...

మద్రాస్ - ఎ 416.7 మీ

...

మద్రాస్ - బి 211.3 మీ

...

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C's

...

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎం)
టెండరు నోటీసు
నం. 18/సి1/61—62

...

(5) 35,000 సిండర్ బ్లాక్స్
35,000 „ (స్మాల్)
2,000 „ (డబుల్ బ్లాక్స్)
8,000 „ (బాండ్ బ్లాక్స్)

ధరావత్తు సొమ్ము రు. 8000/—
పూర్తిచేయవలసిన కాలము 15—10—61
సంఖ్య 12 నెలలు.

'కరువుభత్యాన్ని జీతంతో కలపాలి'

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 18:— కరువుభత్యాన్ని జీతంతో విలీనం చేయాలనీ, జీవనవ్యయ పట్టిక ననుసరించి అదనపు కరువుభత్యాన్ని మంజూరు చేయాలనీ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. నిన్న ఇక్కడ జరిగిన ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గ సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ రాము సంద్రదసింగ్ అధ్యక్షత వహించారు. తెలంగాణా జిల్లాలు అన్నింటినుంచి ప్రతినిధులు హాజరైనారు.

హైదరాబాద్ జిల్లాలోని మేడిపల్‌వద్ద ఒక పోస్టుగ్రాడ్యుయేట్ బేసిక్ శిక్షణ కళాశాలను తెలంగాణా కొరకు స్థాపించ వలసిందని కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మద్రాసు రాష్ట్రంలో వలెనే ఇక్కడ కూడా మెట్రిక్యులేషన్ ప్యాసయిన ఉపాధ్యాయుల జీతాల కనీస పరిమితికి 100 రూపాయలుగా నిర్ణయించాలని కూడా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

పన్నుమార్పిడి నివారిస్తూ మునిసిపాలిటీపై ఆంక్ష

అనంతపురం, సెప్టెంబరు 15:— దావా పర్యవసానంతేలేవరకూ పన్నులు హెచ్చించే పనిని తాత్కాలికంగా నివారిస్తూ, స్థానిక మ్యునిసిపాలిటీపై టెంపరరీ ఇంజక్షను, అనంతపురం డిస్ట్రిక్టు మున్సిఫు గారు యివాళ యిక్కడ మంజూరు చేశారు.

అయిదు సంవత్సరాలకు ఒకసారి పన్నులు మార్చే అధికారం మున్సిపాలిటీకి ఉన్నది. కాని, ఆ విధంగా ప్రస్తుతం, మునిసిపాలిటీకి అధికారం లేదని మునిసిపాలిటీపై కోర్టు దావా పడింది.

బందిపోటు అర్జున్ బీమరావ్ అరెస్టు

...

రేడియోలతో ట్రాన్సుమిటర్ల ఏర్పాటు

...

భీమవరం కమిషన్‌వ్యాపారుల సంఘ విజ్ఞప్తి

...

కాగువాడలో కొమ్మూరి రమణ

...

నత్తెనపల్లి, కాకుమాను గ్రామాలకు పోలీసుమార్గం

...



అఖిలభారత యువజన కాంగ్రెసు దినోత్సవం ఇటీవల అనపర్తిలో జరిపారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రభృతులు ఇందులో ఉన్నారు

తాడేపల్లిగూడెంలో రు 15 లక్షల బియ్యం పాడైందని అంచనా

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 15:— బెంగుళూరు, బంగారపేట, మంగుళూరు వగైరా చోట్లకు యెగుమతి నిమిత్తం యిం డెన్సు, 1960 సం॥నవంబరు నుంచి నిలువలోనే వుండిపోయి యింతవరకు నాగన్న సరఫరాకాని కారణంచేత సుమారు 15 లక్షల ఖరీదుచేసే రవారమి 100 వాగన్ల పచ్చిబియ్యం, ఉప్పుడు బియ్యం పాడైపోయివుంటుందని యిక్కడ అనుకుంటున్నారు.

ఒకనాటే యిండెంట్లు దాఖలు చేసినా రైల్వేవారు, అందులో కొందరికి మాత్రమే వాగన్లు సప్లయిచేస్తూ ఎవరికొందరికి వేయకుండా వుంటూన్న పద్ధతిని శ్రీయుతులు కొల్లేపర కోటేశ్వరరావు (తాడేపల్లి గూడెం రైస్‌మిల్లర్ల అధ్యక్షుడు), ఈ ఉప్పల స్వామి గార్లు గర్హిస్తున్నారు. ఇప్పటికైనా వాగన్ల సరఫరా చేసి, తాడేపల్లిగూడెం, నవాబ్ పాలెం స్టేషన్లలో గత సంవత్సరంనుంచి నిల్వలోవుండిపోయిన సరకు విడుదల అయే యేర్పాటు కావించి, రైసుమిల్లుదార్లకు, రైతులకు అధికార్లు సాయపడవలెనని కూడా వీరు కోరారు.

దేవాదాయ కమిషనర్ సత్తెనపల్లి సందర్శన

సత్తెనపల్లి, సెప్టెంబరు 7:— ఆంధ్రప్రదేశ్ దేవాలయ కమిషనర్ శ్రీ ...

నిడుబ్రోలులో దారుణ హత్య

...

నమ్మకద్రోహానికి సంవత్సరం శిక్ష

...

లారీ డ్రైవరుకు శిక్ష

...

పల్లమ్మ కలవరీక్ష

...

గోదావరి వరదకు ప్రజల భయం

రాజమండ్రి, సెప్టెంబరు 15 :— గోదావరివరద 13వతేదీనాటి నుండి క్రమంగా కొంత తగ్గుముఖంపట్టుచున్నది. బుధవారం సాయంత్రం ధవళేశ్వరం ఆనకట్టపైన 10 అడుగులున్న నీటిమట్టం 14వ తేదీన 8.4అడుగులున్నది. 14వ తేదీని సాయంత్రం రాజమండ్రిలో గోదావరి రైలు వంతెనక్రింద 53.5 అడుగులున్నది.

పుష్కరాలరేవు, ఆల్కాట్‌తోట, తుమ్మలావ వగైరా పల్లపు ప్రాంతాలలోని జనులు, తమ యిళ్లలోకి వరదనీరు ప్రవేశిస్తున్న కారణంచేత యిళ్లు ఖాళీచేసివేసి మెట్ట ప్రాంతాల యిళ్లలోను, పాతఆర్ట్సు కాలేజీ భవనాలలోను తలదాచు కుంటున్నారు. గత మూడువారాలుగా తరుచుగా వరద తగులుతుండటంవల్ల, నష్టంపడుతున్న కారణంచేతను; నగరంలోనున్న పల్లపు ప్రాంతములలోని వీధులన్నీ జలమయంగానే వుంటున్నాయి.

పశ్చిమగోదావరిలో ప్రజాసోషలిస్టుల పోటీ

తాడేపల్లి గూడెం, సెప్టెంబరు 15:— రానున్న జనరల్ ఎన్నికలలో పశ్చిమగోదావరి జిల్లాలో పెంటపాడు, తాడేపల్లిగూడెం, చింతలపూడి, ఏలూరు, కొవ్వూరు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గములకు,ఏలూరు పార్లమెంటు స్థానమునకు పోటీచేయుటకు పశ్చిమ గోదావరిజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ సెప్టెంబరు 10 వ తేదీ శ్రీ మెండు నరసింహారావుగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

గుడివాడలో ముస్లిం గ్రంథాలయం ప్రారంభోత్సవం

...

బంటుమిల్లి సమితిలో ఉచిత భోజన కేంద్రాలు

...

వివాహ మహోత్సవం

...

రాష్ట్రంలో ప్రణాళికా సదస్సుల ఏర్పాటు

గుంటూరు, సెప్టెంబరు 12— రాష్ట్రంలోగల ముఖ్య పట్టణాలలో పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాలు ప్రజలకు సుపరిచితం చేయడానికి ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయ ప్రభుత్వం సంకల్పించినదని పంచవర్ష ప్రణాళిక ప్రాంతీయాధికారి శ్రీ చావలి వేంకట హనుమంతరావుగారు నిన్నయిక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు. ప్రథమంగా ఇటువంటి సదస్సు గుంటూరులో ఏర్పాటుచేయుగలమని కూడా ఆయన చెప్పారు.

ప్రణాళిక ప్రచారానికి భారీ ఎత్తున వ్యయం అవుతున్నా ఫలితం అట్టే కనిపించడం లేదనీ, కనుక స్వచ్ఛందమైన యిట్టి సదస్సులద్వారా ప్రభుత్వం ప్రణాళికలను ప్రజలకు ఎరుకపరచ దలచిందని వారు వెల్లడించారు.

సైన్సు క్లబ్

స్థానిక హిందూ కాలేజి స్కూలులో ఇటీవల విద్యార్థి యూనియన్ వారి 'సైన్సుక్లబ్'కు శ్రీ విస్సా అప్పారావుగారు ప్రారంభోత్సవం చేశారు. హెడ్‌మాస్టరు శ్రీ కస్తల హనుమంతరావుగారు అధ్యక్షత వహించారు.

పరమాణుశక్తి ఉపయోగాలను గురించి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రాంచీలో భారత శాస్త్రజ్ఞులు సాధిస్తున్న అభివృద్ధిని సమీక్షించారు. సైన్సు క్లబ్ కార్యదర్శి శ్రీ అనిల్‌కుమార్ స్వాగతం చెప్పగా, విద్యార్థి యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాసరావు వందనసమర్పణచేశారు.

ప్రాథమికోపాధ్యాయ మహాసభ

...

పాలకొల్లులో భోజన కేంద్రం

...

రైస్‌మిల్లర్ల అసోసియేషన్

...

పోలియో మందు పంపకం

...

రాష్ట్ర భాషా ప్రవీణ్ డిగ్రీపరీక్ష

...

కాకినాడ - విశాఖల మధ్య డీలక్సు బస్సు

అవసరమని ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

కాకినాడ, సెప్టెంబరు 12:— కాకినాడ, విశాఖపట్నం మధ్య ఒక డీలక్సు బస్సు నడుపాలని తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ పట్టణ ప్రయాణీకుల సంఘం పాలకవర్గ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ కమిటీ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతన 10 న యిక్కడ సమావేశ మయింది.

పూనే—హైదరాబాద్ ఫాస్టు ప్యాసింజరుకు తగిలించేందుకు అనువుగా కాకినాడ, హైదరాబాదుకు ఒక సరాసరి పెట్టె ఏర్పాటు చేయుడానికి రైల్వే అధికారులు అంగీకరించారని జోనల్ కమిటీ సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ చెప్పారు. కాకినాడ పౌరులు కావాలంటున్న ఇతర సదుపాయాలు కూడా త్వరలో మంజూరు కాగలవని తెలియజేశారు.

హైదరాబాద్, రేణిగుంటల మధ్య తిరిగే సరాసరి రైలుపెట్టెతో రైట్లు, ఫ్యానులు లేని స్థితిని విమర్శిస్తూ, ఒక తీర్మానం చేశారు. మద్రాసు — హౌరా మెయిలుకు తగిలించే ఫస్టు మూడవ తరగతి పెట్టె ఒకటి కాకినాడనుండి వేయాలని కోరారు. చొల్లంగి గుండా గురజనపల్లి వరకూ సిటీబస్సులు నడపాలని కలెక్టరును మరొక తీర్మానముతో కోరారు.

ఈ కమిటీకి శ్రీయుతులు జె. వి. కృష్ణారావు, సి.చలపయ్యలను కో-ఆప్టు చేసుకున్నారు. శ్రీయుతులు టి. డి. ప్రసాదరావు, సి. వీరభద్రరావు, కె. సత్యనారాయణ, ఎం. వి. రమణ చర్చలలో పాల్గొన్నారు. శ్రీ పి. వీరభద్రరావు వందనసమర్పణ చేశారు.

స్థానిక వార్తలు

కృతిసమర్పణ

విజయవాడ, సెప్టెంబరు 17:— ...

క్రాంకర్ల క్లబ్ సభ

...

జన్మదినోత్సవం

...

కాపుల యువజన కాంగ్రెస్

...

గణేశ్‌కాంత్ క్షేమ సమాజం

...

'పబ్లిక్ యూనియన్' సభ

...

విజయశంకర కళాసమితి

...

నూతనంగా నిర్మించిన సమావేశం

...

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

మీ అందానికి మంచిదారి
...
జనతా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

'ఆస్ప్రో'
వేసుకోండి
ఒళ్ళు నొప్పుల నుండి
స్వస్థత పొందండి



వెంటనే గుణము కలిగించే మందును వెనక ముందు చూడక వేసుకోండి!
ఆస్ప్రో వేసుకొని ఆరోగ్యము పొందండి
హాయిగా - తాజాగా - హుషారుగా ఉండండి

EVEREST

కారిపోకుండా ఆపే బిరడాతో
వాక్యూం ఫ్లాస్క్
...
విక్టరీ ఫ్లాస్క్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
108 ఎ. జె. రోడ్డు, బొంబాయి 16.



సరసమైన ధరలకు
శ్రేష్ఠమైన రకము

KELPUNJ BANDSAW BLADES
FOR WOOD CUTTING

బాండ్‌సా బ్లేడ్లు
కొయ్య కోతకు



తయారు చేసినవారు:
కెల్‌పుంజ్ ఎంటర్‌ప్రైజెస్
ఇండస్ట్రియల్ ఎస్టేట్
పి. ఓ. బాక్సు 123, త్రివేండ్రం
Phone: 3480. Grams: 'Kelpunj'
EP.KE-1

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు: ఎంపీ కార్పొరేషన్ (పి) లిమిటెడ్.
20 వెంకటాచల మొదలి వీధి, మద్రాసు—3.
బ్రాంచీలు: ఎర్నాకులం, బెంగుళూరు, బెజవాడ, హైదరాబాదు.

రవీంద్ర శత జయంతి ఉత్సవాల సందర్భంగా న్యూయార్క్ నగరంలో "టైమ్స్ స్క్వేర్" పేరును "టాగూర్ స్క్వేర్" గా మార్చారు ఈ ఉత్సవంలో ఇండియా కాన్సల్ జనరల్ సునిల్ కె. రే: భారత సినీతార సూర్యకుమారి ప్రభృతులు హాజరైనారు

అంతర్జాతీయ ద్రవ్యనిధికి అదనపు ధనం

సేకరించడానికి యోచిస్తున్నట్టు వార్షిక నివేదికలో ప్రకటన

వియన్నా, సెప్టెంబరు 18:—

సభ్యదేశాలనుంచి మరింత ధనాన్ని ఋణంగా తీసుకోడానికి తగు ఏర్పాట్లుచేసే విషయాన్ని యోచిస్తున్నట్టు అంతర్జాతీయ ద్రవ్యనిధి కార్యవర్గం నేడు పేర్కొన్నది.

ప్రపంచ పరిస్థితి మారినందువల్ల వివిధ దేశాలకు చెల్లించడానికి ప్రస్తుతం తనవద్దఉన్న 15000 మిలియన్ల డాలర్ల సాధన సంపత్తి చాలకపోవచ్చును కాబట్టి, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ విషయాన్ని యోచిస్తున్నట్టు కార్యవర్గం పేర్కొన్నది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి మానేజింగు డైరెక్టర్ శ్రీ పెర్‌జాకొబ్సన్, నేడు ఇక్కడ ఈ నిధికి చెందిన 72 దేశాల గవర్నర్ల బోర్డు వార్షిక సమావేశానికి తన వార్షిక నివేదికను సమర్పిస్తూ, తొలిసారిగా ఈ విషయం ప్రకటించారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్, అంతర్జాతీయ అభివృద్ధి సంఘం—ఈ నాల్గు సంస్థలకు చెందిన గవర్నర్లు, వైస్ గవర్నర్లు ఈ ప్రారంభ సమావేశానికి హాజరైనారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సాధన సంపత్తిని హెచ్చించడం ఎలాగ అన్నది ఈ సమావేశానికి హాజరవుతున్న ఆర్థికమంత్రులు యోచించగల ప్రధాన సమస్య అని సమావేశం వర్గాలవారు తెలియజేస్తున్నారు.

బ్రిటిష్ ఆర్థికమంత్రి సెల్విన్‌లాయిడ్, రేపు, ఎల్లుండి, జరిగే సమావేశాలలో కొన్ని ప్రధాన మైన ప్రకటనలు చేస్తారని కూడా తెలుస్తున్నది.

సెల్విన్ లాయిడ్, అక్రాలో కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరై తనతోటి ఆర్థిక మంత్రులతోపాటు సరాసరి ఇక్కడికి వచ్చారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధిని మరింత పటిష్ఠం చేయడానికి, ఎటువంటి పరిస్థితులలోనైనా నిశ్చితంగా చర్యగైకొనడానికి, తగినంత సాధన సంపత్తి అధీనంలో ఉండడం అవసరమని మానేజింగు డైరెక్టర్ శ్రీ జాకొబ్సన్ తన నివేదికలో ఉద్ఘాటించారు.

ప్రస్తుతం అంతర్జాతీయ ద్రవ్యనిధి కలిగి ఉన్న 15000 మిలియన్ల డాలర్లు పరిస్థితులను చాలావరకు ఆదుకోడానికి సరిపోయినప్పటికీ, మరి కొంత ధనం అవసరమయ్యే పరిస్థితులు ఉత్పన్నం కావచ్చునని కూడా నివేదికలో పేర్కొనబడింది.

ఈవిధమైన అవసరాలను ఆదుకోడానికి కరెన్సీని అప్పుతీసుకోడానికి, లేక బంగారానికి మారుగా కరెన్సీని కొనడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధికి అధికార మివ్వబడినది.

వార్షిక నివేదిక

అంతర్జాతీయ బాకీ చెల్లింపుల విషయంలో కరెన్సీ మార్పిడి కొత్త సమస్యలను సృష్టించినదని ద్రవ్యనిధి వార్షిక నివేదిక పేర్కొన్నది.

ముఖ్యంగా, ఇటీవల, స్వల్పకాల పెట్టుబడుల ఫలితంగా, "యుద్ధానంతర ప్రపంచంలో ఒక కొత్త విచిత్ర పరిస్థితి", ఏర్పడినదని కూడా నివేదిక పేర్కొన్నది.

ప్రస్తుతం అంతర్జాతీయ ద్రవ్యనిధి 15000మిలియన్ల డాలర్ల నిధిని కలిగి ఉన్నదనీ, (దీనిలో 10000 మిలియన్ల డాలర్లు బంగారం రూపేణ, మార్పిడికి వీలైన కరెన్సీల రూపేణ ఉన్నది) పరిస్థితులను చాలా వరకు ఆదుకోడానికి ఈ నిధి చాలినప్పటికీ, కొన్ని అవసర పరిస్థితులు ఉత్పన్నమై మరికొంత ధనం కావలసిన అవసరం కూడా ఏర్పడవచ్చునని ఈనివేదిక తెలుపుతున్నది.

ఈ సమస్యను పరిష్కరించడానికి, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఒక ముఖ్యమైన మార్గాన్ని యోచిస్తున్నది.

ద్రవ్యనిధికి అవసరమైన కరెన్సీలను అప్పు తీసుకొనే అవకాశం కలిగించడం కోసం, ప్రస్తుతం 'వాయిదా పడి ఉన్న' ఒప్పందాలను పూర్తిచేయడానికి ద్రవ్యనిధి కార్యవర్గం యోచిస్తున్నది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి, పి. డబ్ల్యు. డి. శాఖల పనివారలు

ఈనెల 19 వ తేదీన నిరసన ప్రదర్శనలు జరపడానికి నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 17:—

రాష్ట్రప్రభుత్వం, విద్యుచ్ఛక్తిశాఖ, పబ్లిక్ వర్క్సుశాఖ వర్క్‌షాప్, హైదరాబాద్ నీటి సరఫరా శాఖ పనివారల కోర్కెలను నిర్లక్ష్యం చేస్తున్నాయని మజ్దూర్ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి నేడు తెలియజేశారు.

ఇందుకు నిరసనగా పనివార లందరూ సెప్టెంబరు 19 వ తేదీన ప్రదర్శనలు జరపగలరనీ, మింట్‌కాంపౌండ్ వద్దనుంచి వూరేగింపు సాగింపదలచారని కూడా ఆయన తెలియజేశారు.

శ్రీకాకుళం కాంగ్రెసు కార్యకర్తల శిక్షణాశిబిరం

అక్టోబరు 20 నుంచి 26 వరకు బొబ్బిలిలో నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబరు 18—

వచ్చే జనరల్ ఎన్నికల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికై అక్టోబరు 20 వ తేదీనుంచి 26 వ తేదీ వరకు బొబ్బిలిలో శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎన్. లక్ష్మీదాస్ 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు. ఒకొక్క నియోజకవర్గంనుంచి ఐదేసిమంది చొప్పున మొత్తం వందమంది కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడుతుందనీ, ఈ నెలాఖరులోగా దరఖాస్తులు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయానికి చేరాలనీ ఆయన తెలియజేశారు.

ఈ శిక్షణ శిబిరానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. పల్లంరాజు ప్రారంభోత్సవం చేయగలరని ఆశించ బడుతున్నది. ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి, శ్రీ వి. వి. రాజు, తదితరులు ప్రసంగిస్తారు.

వాగన్ల సప్లయికి ఒక సూచన

తెనాలి, సెప్టెంబరు 12:—

మిల్లర్లు, బియ్యంవర్తకుల కష్టనష్టాలను గుర్తించివారికనుకూలమైనదృష్టితో చూస్తూ వాగన్ల సరఫరా విషయంలో అందరికీ అనువైన విధానాన్ని రైల్వేవారు వెంటనే అమలు పర్చాలని తెనాలి ప్రొడ్యూస్ ఎక్సుపోర్టర్ల సంఘం కోరుతున్నది.

నిరాయుధీకరణపై ప్రతిపాదనలు

జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, సెప్టెంబర్ 17:—

ప్రపంచ నిరాయుధీకరణకు దీర్ఘఫలితాలుగల ప్రతిపాదనలను అమెరికా జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగలదని, వాషింగ్టన్ అధికారులు నేడు పేర్కొన్నారు.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం రేపు న్యూయార్క్‌లో ప్రారంభంకానున్నది.

నిరాయుధీకరణ ప్రతిపాదనలను ప్రెసిడెంట్ కెన్నెడీ, తాను స్వయంగా రూపొందిస్తారో, లేక, ఆ బాధ్యతను విదేశాంగమంత్రి డీన్ రస్క్‌కు అప్పగిస్తారో, ఇంకా నిర్ణయింపబడలేదని వాషింగ్‌టన్ అధికారులు వివరించారు.

వాషింగ్‌టన్, న్యూయార్క్, మాస్కోలలో అమెరికా రష్యాలకు మధ్య జరిగిన చర్చలు, విఫలమైనందువల్ల, నిరాయుధీకరణ ప్రతిపాదనలను జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి అమెరికా నిర్ణయించినట్టు అధికారులు తెలియజేశారు.

అయితే, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని సాధారణ నిరాయుధీకరణ సంప్రతింపులతో ముడిపెట్టే సోవియట్ ప్రతిపాదనకు అమెరికా ఇప్పటికీ వ్యతిరేకంగానే ఉన్నది. ఈవిధంగా, ఈ రెండింటినీ ముడిపెట్టడం వల్ల నిరాయుధీకరణ సమస్య మరింత క్లిష్టరూపం ధరించి సమస్య పరిష్కారం ఒకపట్టాన తెగదని అధికారులు చెప్పారు.

అమెరికా నూతన నిరాయుధీకరణ పథకంపై ప్రెసిడెంట్ కెన్నెడీ ఇటీవల తటస్థదేశాలకు వ్రాసిన లేఖలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

"సమగ్ర, సాధారణ నిరాయుధీకరణకు హామీ నివ్వగల ఒక కార్యక్రమానికి ఈ పథకం అవకాశం కలిగిస్తుంది. ప్రపంచ వివాదాల పరిష్కారానికి యుద్ధం మార్గం కాకుండా ఉండడానికి కూడా ఈ పథకం హామీనిస్తుంది.

నరసింహపురంలో దొమ్మీ

3 గురకు గాయాలు: 14 మంది అరెస్టు

(మన విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 15:—

నెల్లూరుకు ఏడుమైళ్ళ దూరానగల నరసింహపురంలో గత మంగళవారంనాడు రెండు వర్గాల మధ్య దొమ్మీ జరిగినట్టు సమాచారం వచ్చింది.

ఈ సందర్భంగా తీవ్రంగా గాయపడ్డారని చెప్పబడే శ్రీమతి టి. పోలమ్మ, శ్రీ వి. సుబ్బరామరెడ్డి, శ్రీ పెంచలురెడ్డి లను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

గత బుధవారంనాడు మొత్తం పద్నాలుగు మందిని అరెస్టు చేశారు.

నెల్లూరు గ్రామీణ పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

అల్లూరులో అస్థిపంజరం గాథ

(మన విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 18:—

కోవూరు తాలూకా అల్లూరు గ్రామంలో యిటీవల ఒక యింటి వంటగదిలో పొయ్యిక్రింద త్రవ్విచూడగా మనిషి అస్థిపంజరం కనిపించింది. తాలూకా మేజిస్ట్రేట్ సమక్షంలో త్రవ్వారు.

అయిదేండ్ల క్రితం అంతర్థానమైన గూడా వెంకట నరసయ్యగారిది ఆ మానవ కంకాళం అయి వుంటుందని అనుమానింప బడుతున్నది. ఈ కంకాళాన్ని రసాయనిక పరీక్షార్థం హైదరాబాద్‌కు పోలీసులు పంపి ఉన్నారు. శ్రీ వెంకట నరసయ్య, అల్లూరు గ్రామంలో దస్తావేజులు వ్రాస్తుండే వాడట.

1957 సంవత్సరం వెంకట నర్సయ్య అంతర్థానమైనప్పుడు హత్యచేయబడి వుంటాడనే పుకారు ఉద్భవించి, పోలీసులు దర్యాప్తు జరిపారనీ, కాని ఆయన భార్య సులోచనమ్మ తనపై విరక్తి కలిగి, తన భర్త దేశాటనం వెళ్ళినట్టు చెప్పి వెంకట నరసయ్య అంతర్థాన రహస్యాన్ని దాచిపెట్టినట్టుగా తెలుస్తున్నది.

వెంకట నర్సయ్య సజీవుడై వున్నప్పుడే అతని భార్యసులోచనమ్మ, వేరొకరితోఅక్రమసంబంధం కలిగి వుండినదనీ, వారి ప్రేమ కలాపాలకు భర్త ఆటంకంగా వున్నాడని భావించి, వారిరువురు కుట్రచేసి వెంకటనర్సయ్యను విషప్రయోగంతో హత్యచేసి, వంటిల్లు పొయ్యిక్రింద అతని శవాన్ని పాతిపెట్టి, యీ హత్యోదంతాన్ని కప్పిపెట్టి వుంచినట్టు వూహించ బడుతున్నది.

సులోచనమ్మ గూడ క్షయవ్యాధిగ్రస్తురాలై మూడునెలల క్రితమే మరణించింది. సులోచనమ్మ చనిపోయేముందు యీ హత్యోదంతాన్ని గురించి పోలీసులకు తెలియజేసినట్టు చెప్పబడుతున్నది. ఈ హత్యోదంతం యీ ప్రాంతంలో విశేష సంచలనాన్ని కలిగించినది.

మతేతర ప్రయోజనాలకు దేవాలయాల వినియోగం

ఢిల్లీలో ఈనెల 19 వ తేదీన వివిధ మతాల నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:—

ప్రార్థనా మందిరాలను మతేతర ప్రయోజనాలకు వినియోగించడంపై తమ అభిప్రాయాలను పరస్పరం వ్యక్తం చేసుకొనే నిమిత్తం వివిధ మతాల నాయకులు ఢిల్లీలో సెప్టెంబరు 19 వ తేదీన సమావేశం కాబోతున్నారు.

దేవాలయాలు మొదలయిన ప్రదేశాలను రాజకీయ ప్రయోజనాలకు, ఆందోళనలకు వినియోగించరాదని అన్ని మతాలలోనూ కొన్ని వర్గాలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాన్ని ప్రచారం చేయడంకోసం, పార్టీ రహిత ప్రాతిపదికపై ఈ సమావేశం నిర్వహించబడుతున్నది.

సూరంపల్లి కాల్వల సమస్య

గన్నవరం, సెప్టెంబర్ 18:—

సూరంపల్లి కాల్వలపై గన్నవరం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి, కృష్ణాజిల్లా కాంగ్రెసు నాయకులు చేసిన ప్రకటనలు యథార్థానికి పూర్తిగా విరుద్ధమని గన్నవరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మానికొండ సుబ్బారావు, బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తుమ్మల చల్లయ్య, శ్రీయుతులు అట్లూరు శ్రీమన్నారాయణ, గొంది వెంకటేశ్వరరావు వ్రాస్తున్నారు. సూరంపల్లి గ్రామంలో గబ్బిలాల కుంటను గత మూడేళ్లుగా సాగుదార్లు సాగుచేయుచుండినది విషయం నిజం కాదనీ, ఈఏడూ సాగు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొఖాసాదార్ల చర్యలను కాంగ్రెసు నాయకులు సమర్థించబూనటం చాల విచారకరమన్నారు.

వెలగలేరు వాస్తవ్యులు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ఇటీవల విజయవాడలో పబ్లిక్ వర్క్సు మంత్రిని కలుసుకుని ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. బుడమేరుకు ఇరువైపులా వరదకట్లు నిర్మించాలని సూచనలు చేశారు.

జగన్నాథపురం పంచాయితీ ఎన్నికలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 18:—

శ్రీయుతులు సరిపల్లి సుబ్బారావు, తమ్మా సత్యం బ్రహ్మం, జలగం సుబ్బారావు, షేకు లాల్‌సాహెబ్, రాయుడు బ్రహ్మయ్య, గన్నమని జగ్గారావు, సరిపి సుబ్బారావు, లోక్కం వెంకన్న, యిటీవల జరిగిన ఎన్నికలలో జగన్నాథపురం పంచాయితీకి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుని ఎన్నిక త్వరలోనే జరుగుతుంది. (మ. వి)

గుడ్లవల్లేరు ఖూనీకేసు

ముద్దాయికి 4 ఏళ్ల కఠినశిక్ష

(మన విలేఖరి)

బందరు, సెప్టెంబరు 17:—

కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎం. ఎ. జబ్బార్ గుడ్లవల్లేరు హరిజనవాడ ఖూనీకేసులో ఇటీవల తీర్పుచెప్పారు.

ఈ కేసులో కంటె నాగేశు, తన భార్య నాగరత్నమును 10—6—61సాయంత్రంతీవ్రంగా కొట్టిన కారణంగా మరునాడు మధ్యాహ్నం ఆమె మరణించిందని ఆరోపణ చేయబడింది.

తీవ్రగాయాలు కలిగించిన నేరానికి సె. 325 క్రింద నాలుగేళ్ల కఠినశిక్షను ముద్దాయికి జడ్జి విధించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. పి. మల్లికార్జునుడు ప్రాసిక్యూషన్ నడిపారు. శ్రీ ఉప్పులూరి కృష్ణమూర్తి నిందితుని పక్షాన హాజరైనారు.

బందిపోటుల దాడిలో ఒక వ్యక్తిమరణం

నిజామాబాద్ జిల్లాలో దుస్సంఘటన

హైదరాబాద్, సెప్టెంబరు 18:—

నిజామాబాద్‌జిల్లా బోధన్ తాలూకాలోని కొర్మపల్లి గ్రామంలో గత బుధవారంనాటి రాత్రి సాయుధులైన బందిపోట్లు దాడిచేసిన సందర్భంగా సంఘర్షణలో ఒక వ్యక్తి మరణించినట్టు నిన్న ఇక్కడకు చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది. బందిపోటులు తప్పించుకు పారిపోయారు. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు

"BAHOLA PHARMACEUTICALS'
(REGD. No. 194392)
BAHOLA
(REGD. No. 194393)

ఇందుమూలంగా సంబంధించిన యావన్మందికి తెలియపరచునదేమనగా, పైనచూపిన ట్రేడ్ మార్కులు అఖిలభారత ప్రాతిపదికపైన, 1958 ట్రేడ్ అండ్ మర్చండైజ్ మార్కుల ఆక్టుక్రింద, ఆయా డిజైనుల యెదుట తెలిపిన రిజిష్టర్డు నంబర్లలో 1959 ట్రేడ్ అండ్ మర్చండైజ్ మార్కుల రూల్సు 4 వ షెడ్యూలు 5 వ తరగతిలో చేర్చిన ఫార్మస్యూటికల్ ఔషధములకు సంబంధించి మా క్లయింట్లైన అయిన

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
కుంభకోణం

వారిపేర రిజిష్టరు కాబడినవి. రెండు రిజిస్ట్రేషనులూ సర్వస్వతంత్రమైనవి ఎట్టి డిస్‌క్లెయిమర్లు గాని, పరిమితులుగాని, షరతులుగాని లేకయున్నవి.

పై రెండు రిజిష్టర్డు ట్రేడ్ మార్కులలో ఒకటిని గాని రెంటినిగాని లేదా వాటిని పోలిన అనుకరణలనుగాని ఫార్మస్యూటికల్ ఔషధములకు సంబంధించి ఇండియన్ యూనియన్‌లో ఎచటనైనను ఎవరైనను వాడినచో అది 1958 ట్రేడ్ అండ్ మర్చండైజ్ మార్కుల ఆక్టు 29 వ సెక్షను దృష్ట్యా సదరు రిజిష్టర్డు ట్రేడ్ మార్కులలో మా క్లయింట్లకు చట్టరీత్యా లభించిన ఏకైక హక్కులను భంగపరచినట్లగును. అట్టివారిపైన చట్ట ప్రకారం తగినచర్య తీసుకొనబడును.

కామత్ అండ్ కామత్
ట్రేడ్ మార్కు అండ్ పేటెంట్ అటార్నీస్.
బాంబే మ్యూచవల్ అనెక్సి,
323, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
G.P.

టెండరు నోటీసు
పంచాయత్ వేపగుంట (విశాఖపట్నం)

ఈ క్రింది దిగువ సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు పిలువబడినవి.

1. టెండరు పెట్టదలచినవారు పంచాయితీలో రు. 10—00 రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి, రు. 5,000/— తక్కువ కాకుండా సాల్వెన్సీ సర్టిఫికేటుతో దరఖాస్తు దాఖలు చేయవలెను.
2. టెండర్లు తే 21—9—61 ది. మధ్యాహ్నం 3 గంటలవరకూ అంగీకరింపబడును. దాఖలైన టెండర్లు ఆ తేదీన మధ్యాహ్నం 4 గంటలకు హాజరైన టెండర్లుదార్ల యెదుట పంచాయితీ ఆఫీసువద్ద, తెరువబడును. ముందుగా టెండరు డిపాజిట్లు కట్టవలెను.
3. టెండరు దరఖాస్తు వేరు వేరుగా వ్రాస్తూ, పని వివరము, ఎస్టిమేటు మొత్తము, ఎస్టిమేట్ల రేట్లకు, హెచ్చు మరియు తక్కువకు టెండరుపెట్టుట, వివరముగావ్రాసి టెండరుదారు సంతకముతో అధ్యక్షులవార్కి దాఖలుచేయవలెను.
4. మిగతా వివరము, షరతులు ఆఫీసు పనిచేయుకాలములో, తెలుసుకొనవచ్చును.

పని వివరము.	ఎస్టిమేటు.	టెండరు డిపాజిట్టు.
	రూ. న.పై.	రూ.న.పై.
1. పార్నపాలెం రోడ్డు మరమ్మత్తు.	2260—00	113—00
2. గొల్ల నారాయణపురం రోడ్డు రిపేరు.	800—00	40—00
3. పల్లి నారాయణపురం రోడ్డు రిపేరు.	600—00	30—00
4. పార్నపాలెం రచ్చదిమ్మ.	240—00	12—00
5. ఆఫీసు భవనమునకు సి. టి. వైరింగు (ఫారన్ మెటీరియల్) వేయుట.	కొటేషనులు.	40—00

దరిమిశెట్టి అప్పలస్వామి,
అధ్యక్షులు.

యూటిలిటి
మాడర్న్ స్టీల్ ఫర్నీచర్
సరసమైనవి మన్నికైనవి
మీ అవసరములకు

యూటిలిటి మెటల్ వర్క్స్

స్టాకిస్టులు
శ్రీనివాస ఏజన్సీస్, సజ్జీవారిపేట రోడ్, నెల్లూరు.
మాడేటి నాగేశ్వరరావు అండ్ సన్స్, మెయిన్‌రోడ్, రాజమండ్రి (తూ. గో.)
కంకర్ ఏజన్సీస్, మెయిన్ రోడ్, విశాఖపట్నం.
గెల్లాన్ ఏజన్సీస్, బజార్, ఖమ్మం.
నేతెల్ల, మెయిన్ బజార్, ఏలూరు, (ప. గో.)
రవీంద్రనాథ్‌సింగ్ అండ్ కంపెనీ, విజయవాడ—2, (కృష్ణా జిల్లా)
గుండా వెంకట సుబ్బయ్య, గాంధీ బజార్, అనంతపురం
గుప్తా అండ్ కంపెనీ, స్టేషన్ రోడ్, నిజామాబాద్.
ఓ. కృష్ణమూర్తి బ్రదర్స్, ఒంగోలు, (కర్నూలు జిల్లా)

ఏనుగుల తొండములు
కావలసినట్లు
వంగేలా ఉంటాయి



కిల్‌బర్న్ వారి
టార్‌పాలిన్స్
మడచినట్లల్లా
వంగుతాయి

నియమితమైన కొన్ని మిల్లుల నుండి కొన్న కాన్వాస్‌తో, పరీక్షింపబడిన ఒక ఫార్ములా ప్రకారము వాటర్‌ప్రూఫ్ చేయబడిన మరియు సరియైన సైజులలో చేయబడిన కిల్‌బర్న్ టార్‌పాలిన్స్ 120 ఏళ్లాయి ఉన్న కంపెనీచే తయారుచేయబడుతున్నాయి.

కిల్‌బర్న్ టార్‌పాలిన్ క్రింద ఎదైనా సురక్షితముగా ఉంటుంది
GROUP OF MACNEILL & BARRY LTD COMPANIES

Kilburn Tarpaulin

సరకులు వెంటనే రవాణా చేయబడును
దక్షిణ భారతదేశమునకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ప్యారి & కం. లిమిటెడ్
మద్రాసు మరియు బ్రాంచీలు

సూపర్ ఫాస్ఫేటు

అంచె మీయొక్క భూములనుండి
అధిక పంటను
అధిక తరము
అధిక ఆదాయము
అమోఘమైన
ఉత్పత్తిని యిచ్చునది

సూపర్‌ఫాస్ఫేటు
సదరన్ రీజనల్ కమిటీ
ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా P.B. No. 12, మద్రాసు—1.

రియర్ ఆక్సిల్ విరిగిపోయిందా?



కొత్తదాని ఖరీదులో మూడోవంతుకన్న తక్కువ ఖర్చుతో టివిఎస్ వారు దానిని సరిచేసిపెడతారు

రియర్ ఆక్సిల్ హౌసింగ్ విరిగిపోతే మీ బండి ఆగిపోతుంది. మీ రవాణా సర్వీసు దెబ్బతింటుంది. కొత్తది కొనాలంటే బోలెడు డబ్బు గుమ్మరించాలి.... అటువంటి సందర్భంలో టివిఎస్‌ను అడగండి. వారు మీ రియర్ ఆక్సిల్ హౌసింగ్‌ను పునర్నిర్మిస్తారు. సరికొత్త ఆక్సిల్‌లాగానే అది పనిచేస్తుంది.

అరిగి, విరిగిపోయిన భాగాలెన్నిటినో టివిఎస్ వారు తిరిగి సరిచేస్తారు, నిర్మిస్తారు. వాటిలో కొన్ని:

మెయిన్ ఆక్సిల్ • హబ్ • స్టబ్ ఆక్సిల్ • క్లచ్ ప్రెషర్ ప్లేట్
షాకిల్స్ • ప్రొపెల్లర్ షాఫ్ట్, యోక్ • హేంగర్స్

ఆగిపోయిన బస్సు తిరిగి సాగడానికి కొత్తభాగాలు కొనటం వల్ల అయే ఖర్చును బాగా తగ్గించుకోవాలంటే టివిఎస్‌చేత పునర్నిర్మాణం, మరమ్మతులు చేయడం ఉత్తమ మార్గం.

JWT/TVS/RC 1453

TVS
టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధుర — తిరుచి — తిరునల్వేలి — పుదుక్కోటై — సేలం — కోయంబత్తూర్
సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు — బెంగుళూరు — సికిందరాబాద్

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 258
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : బుధవారం
20-9-1961

డాక్టర్ పి. మజుందార్స్
ఆంటిబాక్ట్రిన్
Antibactrin
రాచపుండ్లు, బొబ్బలు, సెప్టిక్స్, సైనస్, కురుపులు
LYTTON & Co., Calcutta-13.

విమాన ప్రమాదంలో హామర్షెల్డ్‌తోసహా 15 మంది దుర్మరణం

కటాంగా విధ్వంసక విమానం చేసిన చర్యగా సమితి అనుమానం

సమితి కార్యదర్శి శాంతియాత్ర కుట్రలవల్ల విషాదాంతం

ఎండోలా (ఉత్తర రొడీసియా) సెప్టెంబరు 19—

సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ నిన్న ఇక్కడికి రెండు మైళ్ళ దూరంలో విమానంకూలి మరణించారు. కటాంగాలో శాంతిస్థాపన నిమిత్తమై వెళ్తున్న శ్రీ హామర్షెల్డ్‌కు విమానం ఏర్పాటుచేసిన స్వీడన్ విమానయాన సంస్థ ఉద్యోగి ఒకరు ఈ విమానాన్ని కటాంగా విమానం కూల్చివేసినదని ప్రకటించారు.

ఈ విమానంలో శ్రీ హామర్షెల్డ్ కాక మరి 15 మంది ఉన్నారు. ప్రమాదంలో ఒక్క వ్యక్తి మాత్రం బాగా గాయపడి బ్రతికి ఉన్నాడనీ, అతనిని ...

ప్రకారం రాత్రి 12.12 కు శ్రీ హామర్షెల్డ్ ఎక్కివస్తున్నాడన్న విమానం, ఎండోలా విమానాశ్రయంపైగా వెళ్ళింది. ఆ తర్వాత దాని నుంచి సమాచారం రాలేదట.

శ్రీ హారీజూలియన్ (అమెరికా)—ఇతడు ఇప్పుడు ఆసుపత్రిలో ఉన్నాడు. వీరుగాక విమానసిబ్బంది—విమానచోదకులు శ్రీ పెర్ ఎరిక్ హలాన్‌కిస్ట్, శ్రీ నీల్స్ఎరిక్ ఏరియస్, శ్రీ లార్స్ లిట్టన్ (నావిగేటర్), శ్రీ నీల్స్ గోఎరాన్ విల్‌హెల్మ్‌సన్ (మెకానిక్), శ్రీ హెరాల్డ్ నార్క్ (స్టీవర్డ్ చీఫ్), శ్రీ కారల్ ఎరిక్ రోసెన్ (రేడియో ఆపరేటర్) వీరందరూ స్వీడన్‌కు చెందినవారు.

నిన్న మధ్యాహ్నం 3 గంటల 15 నిముషాలకు శిథిలవిమానంవద్దకు అన్వేషకులు చేరుకోగలిగారు. మొత్తం 12 కళేబరాలు, ఒక గాయపడిన వ్యక్తి లభించారు.

ప్రమాద విచారణ

అంతర్జాతీయ విమానయానసంస్థవారు ఈ ప్రమాదాన్ని గురించి విచారణ జరపాలని సమితి కార్యాలయం కోరినది.

ఈ సంస్థకు చెందిన శ్రీ జె. పి. పూర్ని ...

... ప్రకటనకరం శ్రీ జార్జ్ ... సందర్భంలో చేసిన ఒక ప్రకటనలో ఈ క్రింది అంశాలున్నాయి:—విమానం ఎట్లా కూలిపోయినదీ అనేది చర్చనీయాంశం. విమానం రాత్రివేళ ఎగిరినది. ఒక కటాంగా జెట్ విమానం సంచరిస్తూ ఉండడంవలన, శ్రీ హామర్షెల్డ్ విమానం రాత్రిపూట వెళ్లవలసి వచ్చినది. ఈ కటాంగా జెట్ విమానాన్ని ఒక రొడీసియన్ జీతగాడో లేక ఒక బెల్జియం జీతగాడో నడుపుతున్నాడు. ప్రమాదం ఎట్లా జరిగిందో విచారణ జరపవలసినది. పగటివేళల విమానాలను నడపరాదని కాంగోలో సమితి సేనాని ఉత్తర్వుచేశారు. ఈ కటాంగా జెట్ విమానం సంచరిస్తున్నంతకాలం, కటాంగా ప్రాంతంలో తగు ఆయుధాలు లేని విమానాలు తిరగడం క్షేమంకాదు. ఇటువంటివి రెండు మూడు జెట్ విమానాలు కటాంగాలో ఉన్నాయట కాని ప్రస్తుతం ఒక్కటే సంచరిస్తున్నదట."

కటాంగా దొంగ విమానాలు

విమానం మరాపుతు

విమానాశ్రయాలలో సౌకర్యలోపం

ప్రమాదమా-విధ్వంసమా?

శ్రీ నెహ్రూ అనుమానం

ఢిల్లీ, సెప్టెంబరు 19—

"హృదయ విదారకమయిన శ్రీ హామర్షెల్డ్ మృతి వార్త చాలా దుఃఖాన్ని కలిగించింది. శ్రీ హామర్షెల్డ్ విమానం మండి పోవడానికి కారణం ప్రమాదమో విధ్వంసకచర్యో చెప్పలేం. ఏదయినా జరిగి ఉండవచ్చు. కాంగోలో పరిస్థితులు అలాంటివి" — అని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ హామర్షెల్డ్ కాంగోలో మరణించడం మరీ శోచనీయం. ఎంతోకాలం యోచించిన మీదట కాంగోపై సమితి తీర్మానాలను అమలు జరుపుదామని వారు నిశ్చయించారు. ఈ తీర్మానాలు కాంగో ఐక్యత, కాంగోనుంచి విదేశీ వర్గాల తొలగింపుకోసమే. ఈ చర్యనైనా తీసుకొనడానికి ఆయన పూనుకొన్నందుకు అందరమూ సంతోషించాము.

కాంగోలో తికమక

కటాంగాలో సమితి సేనలు ఏమిచేయాలో తోచక

లియోపాల్డ్‌విలీ, సెప్టెంబరు 19—సమితి సేనలు కటాంగాలో తీవ్రంగా సైనిక చర్యలకు దిగి ఉన్న స్థితిలో శ్రీ హామర్షెల్డ్ మరణించడం వల్ల, సమితి సైనిక వర్గాలలో తికమక నెలకొన్నది. పైగా కటాంగాలో సమితి సేనలు ప్రమాద కర స్థితిలో కూడా ఉన్నాయి. నిన్న కటాంగా జెట్ విమానాలు ఎలిజబెత్‌విలీలో సమితి కార్యాలయంపై గూడా బాంబులు వేసినాయి. కాంగోలో సమితి కార్యక్రమాల సలహాదారుకు సహాయకుడు శ్రీ మహమ్మద్ ఖియారీ వెంటనే త్షోంబేను కలుసుకొనడానికి ఎలిజబెత్‌విలీకి వెళ్లారు.

కటాంగాను కాంగోలో కలిపివేయాలని సమితి కార్యదర్శి తగు కార్యాచరణకు పూనుకున్నారు. ఇదే విధానం కొనసాగుతుందా లేదా అని సమితి ఉద్యోగులు తికమక పడుతున్నారు.

కాంగోకు మరొక న్యాయ సలహాదారు

కటాంగాకు సమితి ఉద్యోగుల పయనం

సాయుధ రక్షణతో

కటాంగాకు కొందరు సమితి ఉద్యోగులు సంపూర్ణ సాయుధరక్షణతో విమానాలలో బయలుదేరి వెళ్లారు. వారు త్షోంబేతో సంప్రదింపులు జరుపుతారు.

కాంగోలో సమితి చర్యలుగనక మందగిస్తే, అక్కడ ప్రజాస్వామిక ప్రభుత్వం నిలవదు. ఇప్పటికే జనరల్ లుండులాను పదవిలోకి తెస్తే తాము ఊరుకోనని జనరల్ మొబుటూ బెదిరిస్తున్నాడు. అసలు ఫ్రాన్సు బ్రిటన్ మొదలైన దేశాలు అవలంబించిన శత్రువైఖరి దృష్ట్యా, శ్రీ హామర్షెల్డ్ తన తిరుగు ప్రయాణాన్ని వాయిదావేసుకుని ప్రస్తుత దారుణ ప్రయాణానికి ఉపక్రమించారు. కటాంగాను కాంగోలో చేర్చి, దేశాభివృద్ధికి తగుసహాయం ఇప్పించాలని శ్రీ హామర్షెల్డ్ ...

అంత్యక్రియలకై సన్నాహాలు

శ్రీ హామర్షెల్డ్ జీవితం

డాగ్ హామర్షెల్డ్ ... 1905 ...

పర్వతారోహణ

నిర్మమత-నిశ్చలత

సెప్టెంబరు 18

శ్రీ హామర్షెల్డ్ మరణానికి ఒక సామ్యం కానవస్తున్నది. సరిగా 13 ఏళ్ల క్రిందట — 1948 లో సెప్టెంబరు 18 నాడు పాలెస్టైన్ సమస్యపై సమితి మధ్యవర్తిగా జెరుసలెంకు వెళ్లిన కౌంట్ ఫోక్ బెర్నడోట్‌ను హత్యచేశారు. కౌంట్ బెర్నడోట్ కూడా స్వీడన్‌కు చెందినవాడే.

సమితిలో స్థితి

ఇక సమితిలో స్థితి కూడా ఇట్లాగే అనిశ్చితంగా ఉన్నది. 99 దేశాలూ కలిసి సంప్రదించుకుని వెంటనే ఒక కార్యదర్శిని నియమించుకో కలుగుతారా లేక భద్రతామండలి సూచించిన వ్యక్తిని తోసిరాజని రష్యా 'వీటో' చేస్తుందా అనేది తేలని ప్రశ్న. ముగ్గురు కార్యదర్శులు ఉండాలని రష్యా కొంతకాలం నుంచీ వాదిస్తున్నది.

అజాద్ కాశ్మీర్‌లో సైనిక తిరుగుబాటు

అనేకులకు శిక్షలు

టర్కీ మంత్రి వర్గం రాజీనామా

మెండారెసను ఉరితీయడం ఇష్టంలేక

అంకారా, సెప్టెంబర్ 18— టర్కీ మాజీ ప్రధాని అద్నాన్ మెండారెస్‌కు ఉరిశిక్ష విధించ కూడదని తాము చేసిన విజ్ఞప్తి నిష్ఫలమైనందున నిరసనగా టర్కీ మంత్రివర్గంలోని సైనికేతర సభ్యులందరూ నేడు తమ రాజీనామాలను టర్కీ అధ్యక్షుడైన జనరల్ కెమాల్ గుర్సెల్‌కు సమర్పించారని తెలుస్తుంది. అద్నాన్ మెండారెస్‌ను నిన్న ఉరితీశారు.

లింగాపురంలో తుపాకి కాల్పులు

ఒకమనిషి మృతి

హైదరాబాద్, సెప్టెంబరు 19—

గత శనివారం కర్నూలు జిల్లా నంద్యాల తాలూకాలోని చాపిడిపద్దనున్న లింగాపురంలో పోలీసుల కాల్పులు జరిగాయనీ, ఈ కాల్పుల ఫలితంగా శ్రీ నాగిరెడ్డి అనేవ్యక్తి మరణించాడనీ వార్తలు వచ్చాయి. సిటీ పంపకంపల్ల ఈ తగాదా చెలరేగిందనీ, పోలీసులు ఏర్పాట్లు జరుపుతున్నారనీ తెలియవచ్చింది.

భద్రతామండలి అత్యవసర సమావేశం

హామర్షెల్డ్ మృతి దృష్ట్యా పరిస్థితుల పరిశీలనకు

సమితి, సెప్టెంబరు 18—

సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షెల్డ్ విమాన ప్రమాదంలో మరణించడంవల్ల ఏర్పడిన పరిస్థితులను పరిశీలించడానికై నిన్న అర్ధరాత్రి దాటిన అనంతరం గం- 1-30 కి మంగళవారంనాడు భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

లాంఛనప్రాయంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశాన్ని 72 నిమిషాల కాలం జరిపి మళ్ళీ ఈ రోజు మధ్యాహ్నం వరకూ వాయిదా వేశారు.

ఈ మండలి సమావేశాలను ముగించిన ...

... మందికి పైగా ఉన్న సమితి కేంద్ర కార్యాలయానికి నాయకుడు లేకుండాపోయారు.

అందువల్ల ప్రస్తుతం భద్రతామండలి సమావేశంలో సమితి కార్యదర్శి కర్తవ్యాలలో కొన్నిటిని నిర్వహించడానికిగాను ఒక తాత్కాలి కోద్యోగిని నియమించే విషయమై పరిశీలిస్తారని తెలుస్తోంది. ఈ తాత్కాలికాధికారాలను చాలావరకు శ్రీ హామర్షెల్డ్ అంతరంగిక సలహాదారులలో ముఖ్యుడైన శ్రీ సి. వి. నరసింహన్‌కు ఇస్తారని ఇక్కడివారు భావిస్తున్నారు.

శ్రీ హామర్షెల్డ్ తరువాత సమితి కార్యదర్శి పదవికి ఇతరులను నియమించే విషయంలో రష్యా క్రితంలో చేసిన ప్రతిపాదన అడ్డు వస్తూ ఉంది. సమితి కార్యదర్శి స్థానంలో ఒక వ్యక్తికి మారుగా ప్రాక్షశిను

(మిగతా 2 వ పేజీలో)

తెలంగాణా కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయాలు

ప్రాంతీయ కార్యవర్గ సమావేశంలో విభేదాలు

తెలంగాణా అభ్యర్థులను గురించి డాక్టర్ ... యం. చన్నారెడ్డి, శ్రీ వి. బి. రాజు కలసి ప్రముఖకాంగ్రెసు నాయకులతో చర్చలు జరిపి అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థుల జాబితా నొకదానిని తయారుచేశారు. ఇదే విధంగా శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ మాకల రామచంద్రారెడ్డి మరొక జాబితాను తయారుచేశారు. పై రెండు జాబితాలకు సామ్యం కుదరలేదు.

ఢిల్లీలో గుర్నాంసింగ్ కృషి వైఫల్యం

అమృతసర్, సెప్టెంబరు 19— ఢిల్లీనుండి తిరిగి వచ్చిన అకాలీదళ్ సలహాదారుడు సర్దార్ గుర్నాంసింగ్ ఢిల్లీలో తన ప్రయత్నం విఫలమైనట్లు తారాసింగ్‌తో చెప్పారని తెలుస్తున్నది.



నిర్యాణము

8-9-61 తేదీ ఒంటిగంటకు నా తండ్రిగారైన శ్రీ నల్లం సోమ సుందరంగారు, వయస్సు 53, లాండ్ లార్డు స్వర్గస్థులైనారు. 21-9-61 తేదీ గురువారం పెద్ద కర్మ జరుపబడును.

ఇట్లు
నల్లం సత్యసింహాద్రి వెంకట కుమార్ అప్పారావు
గునుపూడి (భీమవరం)

FEVEROL Means?

బిజినెస్ మేనేజరు/సంచాలకు

అశోకా శాండల్ టాల్కం పౌడరు
అతి నవీనమైనది

ASOKA REGD.
ALL PURPOSE SANDAL Powder

నిత్య పరిశోధన ఫలితముగ మైసూరు [illegible] తయారుచేయబడిన పౌడరు [illegible]
విజయా కెమికల్సు, మద్రాసు-7.

ఉచితము
[illegible] "100"×50" [illegible] రు10 [illegible]
SATISH & CO., (D.M.)
Jama Masjid, Delhi.

కమలక్క వాడండి
నీమ్ టూత్ పేస్ట్
[illegible]
NTP-192-TE

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)
టెండరు నోటీసు
నం. 6ఎ. ఎస్/సి-2/11-9-61.
గడువు 3-10-61 సా. 4 గం.లు
[illegible]

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ ఏకాదశి
1961 సెప్టెంబర్ 20, బుధవారం
శుద్ధ ఏకాదశి: రా. 2-53 గం. వరకు
ఉత్తరాషాఢ సా. 5-2 గం. వరకు
వర్జ్యం: 37-29 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 20, బుధవారం

తీరని లోటు

అత్యంత సంతాపకర పరిస్థితులలో నిన్నటిరాత్రి సంభవించిన శ్రీ హామర్షెల్డు హఠాన్మరణానికి శాంతి కాముక ప్రపంచం యావత్తూ దిగ్భ్రమ చెందింది.

మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ దుర్మరణంవల్ల కలిగిన అపార నష్టం ఆయన మాతృదేశమైన స్వీడన్‌కే కాదు; పాశ్చాత్య వలసరాజ్యాధిపతుల దుస్తంత్రంలో చిక్కుకున్న కాంగో ప్రజలకే కాదు; కాంగో స్వతంత్ర రక్షణకు కంకణం కట్టుకున్న మిత్రసమితికే కాదు; సమితి ప్రధాన లక్ష్యమైన ప్రపంచ శాంతి స్థాపనకే తీరని లోటు.

సమితి ప్రధానకార్యదర్శిగా శ్రీ హామర్షెల్డు నిర్వహించిన విధులు, ఆయన అమలు పరచిన కార్య విధానాలు సమితి సభ్యులలో కొందరకు నచ్చకపోవచ్చు; సోవియట్‌రష్యా తీవ్రంగా ఆయన చర్యలను నిర్దాక్షిణ్యంగా విమర్శించి ఉండవచ్చు; అయితే, మిత్ర సమితిపట్ల ఆయనకు గల భక్తి తాత్పర్యాలను ఎవ్వరూ కాదనలేరు. సమితి నిర్ణయాలను అమలు జరపడంలో ఆయన ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలను ఎవ్వరూ శంకించలేరు. అత్యంత క్లిష్ట పరిస్థితిలో వైరి వర్గాల మధ్య రాయబారాలను నిర్వర్తించి, సమితి పేరు ప్రతిష్ఠలను పెంపొందింప జెయ్యడంలో ఆయన సల్పిన అమూల్య కృషిని ప్రశంసించని వారుండరు. ప్రపంచ శాంతి సాధన పట్ల ఆయన చిత్తశుద్ధికి జోహారు లర్పించని సహృదయులు లేరు.

వాస్తవానికి శ్రీ హామర్షెల్డ్ ప్రధాన కార్యదర్శి పదవి నధిష్ఠించిన గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో సమితి నెదుర్కొన్న అంతర్జాతీయ పరిస్థితులు అప్రతిమానమైనవి. స్థానిక సంఘర్షణలుగా తలెత్తినా తుదకవి ప్రపంచ యుద్ధాలుగా పరిణమింప సమర్థమైనవి. అంతటి విషమ ఘట్టాలలో కూడా అతి సమర్థతతో దౌత్య కార్యాలను నిర్వర్తించి శాంతి దూతగా పేరు పొందిన వ్యక్తి శ్రీ హామర్షెల్డ్.

అంతేకాదు; అనేక విషమ ఘట్టాల నెదుర్కోనడం తప్పని సరిఅయినా, యూ ఏ డెనిమిది యేళ్ల లోపలనే మిత్రరాజ్య సమితి ఆసియా, ఆఫ్రికా ఖండాలలో నూతనంగా స్వతంత్రత గడించిన అనేక చిన్న రాజ్యాలకు సభ్యత్వాన్ని కట్టబెట్టి, నిజమైన ప్రపంచ సంస్థగా, శాంతి స్థాపనకు నిక్కమైన పట్టుకొమ్మగా రూపొందజాలింది.

ఇట్టి శుభపరిణామాన్ని సమితికి చేకూర్చినవారిలో త్రికరణశుద్ధితో అందుకు పాటుబడిన వారిలో సమితి ప్రధానకార్యదర్శిగా పనిచేసిన శ్రీ హామషెల్డు అగ్రగణ్యుడు.

అట్టి రాజనీతికోవిదుని, అట్టి శాంతి సంరక్షణతత్పరుని, అట్టి అకళంక మానవతా వాదిని, అట్టి ధీరమతిని కోల్పోవడం ప్రపంచానికే నష్టం.

శాంతి సాధనకై కాంగోకు వెడలిన శ్రీ హామషెల్డు ఆ దేశంలోనే దుర్మరణం పాలు కావడం విషాదకరం. ఆయన ప్రయాణంచేసిన విమానం హఠాత్తుగా కూలిపోవడానికి గల కారణాలు అసందిగ్ధంగా యింకా బయటపడలేదు. కాని, కాంగో వ్యవహారాలలో మిత్రసమితి జోక్యం గిట్టని త్షోంబే విదేశీయులూ, చాటుగా వారిని బలపరుస్తున్న పాశ్చాత్య వలస రాజ్యాలవారూ పన్నిన కుట్రకు శ్రీ హామషెల్డు, ఆయన అనుచర వర్గం బలి అయినారని శంకించడానికి బలీయమైన ఆధారాలు కనిపిస్తున్నాయి.

ఇదే యథార్థమైన పక్షంలో యిట్టి ఘాతుకచర్యకు బాధ్యులైనవారు - ఆఫ్రికన్లేగాని, పాశ్చాత్యులేగాని - అధమాధములుగా పరిగణించదగినవారే. ఇంతటి నైచ్యానికి పాల్పడిన వారిని యావత్సభ్య ప్రపంచం గర్హించి తీరుతుంది.

సమగ్రమైన విచారణ జరిపి ఈ కిరాతకానికి కారకులైన వారందరినీ తగు విధంగా శిక్షించడం అత్యవసరం. అంతకంటే కూడా ముఖ్యమైన విషయం మరొకటున్నది. శ్రీ హామషెల్డు నిర్యాణంవల్ల కాంగోపట్ల మిత్ర సమితి అవలంబించిన విధానాలకు అణుమాత్రమైనా భంగం వాటిల్లరాదు. మరింత పట్టుదలతో, యితోధిక దీక్షతో కాంగోలో మిత్ర సమితి తన బాధ్యతలను నిర్వర్తించి, శాంతిని సాధించినప్పుడే శ్రీ హామషెల్డు స్మృతిని గౌరవించిన వారు కాగలరు.

లలిత కళా అకాడమీ

సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ కూడా ఆంధ్ర ప్రదేశ్‌లో స్థాపించబడి, రాష్ట్రంలో కొనసాగే కళా పరిపోషణ ప్రయత్నాన్ని పరిపుష్టం చేయడం అత్యంత శుభావహం.

సాహిత్యం, సంగీతం, నృత్యం, నాటకం, - ఇవికూడా సామాన్యంగా లలిత కళలుగా పరిగణించబడవలసినవే అయినా సాహిత్యం, చిత్రలేఖనం, వాస్తుశిల్పంవంటి రూపకల్పనలకు మాత్రమే లలిత కళ పద మిచట విశేషార్థంలో వాడబడుతూ ఉన్నది. చక్షుషాకృతి రూపమైన పవిత్ర సాధనలే లలితకళలు.

ప్రకృతిని అనుకరించడం కూడా కళే అయినా, దానిని అతిక్రమించి, అంతకంటే రమ్యతరమైన అంత సౌందర్యాన్ని సృష్టిచేయడం భారతీయ సంప్రదాయం. జగత్తులో ఈశ్వరలీలలను దర్శించే ఆధ్యాత్మిక సాధనలే సంప్రదాయాన్ని చిత్రవిచిత్రములుగా రూపొందించాయి. మన కళా స్రష్టలకు ఎప్పటికీ ఆ పద్ధతులు ఏడుగడ కాదగినవే.

కవులకు, గాయకులకువలెనే ఈ శిల్పులకు కూడా ప్రతిభ అనేది జన్మాంతర సుకృత పరిపాకంగా పుట్టుకతో రావలసినదే. వట్టి పామరులు, నిరక్షర కుక్షులు అయినవారిలో సైతం ఈ ప్రతిభ ఉజ్వలమై ప్రకాశించవచ్చు. సాధన సంపత్తి లోపంచేత అట్టి ప్రతిభ వినష్టమై పోకుండా జాగరూకత వహించడమే ప్రజా ప్రభుత్వం చేయవలసిన పని.

ఆంధ్ర లలితకళా అకాడమీకి ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నుడివినట్టు, పంచవర్ష ప్రణాళికలద్వారా భౌతిక సంపదల నెంతగా వృద్ధిచేసుకున్నా, కళల చేతరసమయం, సౌందర్యమయం కాని జీవితం వ్యర్థమే. కళలను, కళాస్రష్టలను ఎండగట్టి సాధించే సంపన్నత్వం వాస్తవానికి శుష్క దారిద్ర్యమే. జీవితాన్ని రసమయం చేయడం ద్వారా పురుషార్థములను సైతం సాధించిపెట్ట జాలినవి లలిత కళలు. లౌకికానందం మొదలు ఆధ్యాత్మికానందం వరకు అవి ప్రజకు యథేచ్ఛగా నెరవూరలీయగలవు. అసభ్య ప్రయోజనాలకు వాటిని దుర్వినియోగం చేసుకోకుండా ఉంటే, అవి సంపాదించి పెట్టగల శ్రేయస్సుకు అవధి యెక్కడ!

అకాడమీల మూడింటికీ ప్రభుత్వ మిచ్చే గ్రాంట్ లక్ష రూపాయలనుండి రూ. 2½ లక్షలకు పెంచబడిందని విద్యామంత్రి వాగ్రుచ్చారు. అయినప్పటికీ దీని అల్పత్వం మనస్సులో మెదలుతూ ఉండడంవల్ల కాబోలు, ముఖ్యమంత్రి లలిత కళల పోషణ సందర్భంలో నేటి పరిపాలకులు పూర్వపు రాజులంత సర్వశక్తిమంతులుకారు కనుక ప్రజలలో ఐశ్వర్యవంతులైనవారే కళాపోషణకు విరివిగా తోడ్పడాలని హెచ్చరించారు. ఏమైనప్పటికీ, వచ్చందాలఫలితంగా లలితకళలు శుష్కించి పోవడం మాత్రం తగదు.

హైదరాబాదు మ్యూజియంలో యిప్పటి కళాకారుల కళాఖండాలకు ప్రత్యేక విభాగమొకటి కల్పిస్తున్నట్టు గవర్నరుగారు ఒక చల్లనిమాట చెప్పారు. కళాకారుల ప్రతిభా విశేషాన్ని యీ విధంగా గుర్తించడం ప్రభుత్వ ధర్మంకాగా, తమ కళను భక్తి శ్రద్ధలతో, పురుషార్థప్రదంగా ఉపాసించి ప్రజానీకాన్ని సుసంస్కార శోభితం చెయ్యడం కళాకారుల కర్తవ్యం.

కాంగోలో సమితి చర్య

హామర్షెల్డ్ దక్షతకు గీటురాయి—స్వీడన్ ప్రధాని

స్టాక్‌హోం, సెప్టెంబరు 19—కాంగోలో సరిఅయిన సమయానికి ఐక్యరాజ్య సమితి తగు చర్యలు తీసుకొనడం సమితి కార్యదర్శిగా శ్రీ డాగ్ హామర్షెల్డు దక్షతకు గీటురాయి అని స్వీడన్ ప్రధాని అన్నారు.

శ్రీ హామర్షెల్డు స్వీడన్‌కు మంత్రిగా కూడా కొంత కాలం ఉన్నట్లు ప్రధాని తెలిపారు.

శ్రీ హామర్షెల్డు మృతికి ప్రపంచం నలుమూలలనుంచి సంతాప సందేశాలు వచ్చాయి.

యుగోస్లావియా అధ్యక్షుడు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 19—శ్రీ హామర్షెల్డ్ మృతికి సంతాపాన్ని తెలుపుతూ యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో ఐక్యరాజ్య సమితికి ఒక సందేశాన్ని పంపారు. "యుగోస్లావియా ప్రజలు, ప్రభుత్వం, నా తరఫున మా సానుభూతిని తెలుపుతున్నాము" అని శ్రీ టిటో తన సందేశంలో పేర్కొన్నారు.

ఇజ్రేల్ ప్రధాని

జెరూసలెం, సెప్టెంబరు 19—శ్రీ హామర్షెల్డ్ మృతి ఐక్యరాజ్య సమితికి తీరని నష్టం అని ఇజ్రేల్ ప్రధాని శ్రీ డేవిడ్ బెన్ గురియన్ అన్నారు.

"శ్రీ హామర్షెల్డ్ అంటే అరబ్ రాజ్యాల వారందరికీ మంచి అభిప్రాయం ఉన్నది. ఇజ్రేల్‌లో శాంతిని మెరుగు పరచడానికి వారు చాలా కృషి చేశారు. కాని సత్ఫలితాన్ని సాధించలేక పోయారు అంటే వారి మంచితనంలోపం మాత్రం కారణం కాదు." అని కూడా ఇజ్రేల్ ప్రధాని ప్రకటించారు.

సింహళంలో

కొలంబో, సెప్టెంబరు 19—"శ్రీ హామర్షెల్డు మృతి మహా దారుణం. ప్రపంచానికంతకూ నష్టం." అని సింహళమంత్రి శ్రీ సి. పి. డి సిల్వా ప్రకటించారు. "వారి మృతివల్ల ఐక్యరాజ్య సమితి కొత్త సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది" అని కూడా సింహళ మంత్రి అన్నారు.

శ్రీ హామర్షెల్డు మృతివల్ల సమితిలో ఏర్పడిన ఖాళీస్థానాన్ని పూరించడం చాలా కష్టమని సమితికి సింహళ మాజీ శాశ్వత ప్రతినిధి సర్‌క్లాడ్ కొరియా అన్నారు. "సమితి ఆశయాలను అమలు జరుపడం తప్ప శ్రీ హామర్షెల్డ్‌కు వేరేకోరికలేదు. ఈ లక్ష్య సాధనకై వారు ప్రశంసనీయంగా కృషిచేశారని కూడా వారు అన్నారు.

కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్, ఇటలీ ప్రధాని శ్రీ ఫన్‌ఫానీ, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డా: అడినోవర్, దక్షిణ రొడీషియా ప్రధాని సర్‌రాయ్ వెలెన్‌స్కీ, సమితి ఉపకార్యదర్శి శ్రీ రాల్ఫ్‌బంచ్, జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ జెంటారోకొసాకా, అమెరికా ప్రభుత్వ కార్యదర్శి శ్రీ రస్క్, సమితికి అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్సన్, సమితి అధ్యక్షుడు శ్రీ బోలాండ్ కూడా సంతాప ప్రకటనలు చేశారు.

అరబ్‌లీగ్ కార్యదర్శి

కెయిరో, సెప్టెంబరు 19—శ్రీ హామర్షెల్డ్ మృతి ఐక్యరాజ్య సమితికి తీరని నష్టం. ప్రపంచానికంతకూ కూడా పెద్ద లోటు. అని అరబ్‌లీగ్ కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఖలీక్‌హస్సూనా ప్రకటించారు.

సమితి సభ్యులందరికీ హామర్షెల్డ్ ఆదర్శం

శాంతి సాధనకు కృషి చేయాలని శ్రీ కెన్నెడీ విజ్ఞప్తి

వాషింగ్‌టన్ సెప్టెంబరు 19—శ్రీ హామర్షెల్డ్ మృతికి అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్ కెన్నెడీ తన తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. "ఏ లక్ష్యంకోసం శ్రీ హామర్షెల్డ్ తన ప్రాణాలనే ఒడ్డినాడో ఆ లక్ష్య సాధనకు ఐక్యరాజ్య సమితి సభ్యులందరూ కృషి చేయడానికి వారి అపూర్వత్యాగమే ప్రేరేపిస్తుందని నా విశ్వాసం"—అని శ్రీ కెన్నెడీ అన్నారు.

శ్రీ కెన్నెడీ ఇంకా ఇట్లా ప్రకటించారు: "అమెరికన్లు అందరి తరఫున కూడా సంతాపాన్ని తెలుపుతున్నాను. శ్రీ హామర్షెల్డ్, వారి అనుచరుల మృతికి విచారాన్ని అన్ని దేశాల ప్రజలు కూడా పంచుకొంటారు. సమితి ద్వారా ప్రపంచ పరిస్థితులు క్రమబద్ధంచేసి శాంతిని నెలకొల్పడానికి వారి కృషి సంపూర్ణం, చరిత్రాత్మకం. వారి ఓర్పు మానవాతీతం. న్యాయనిబంధనలకు కట్టుబడి నడుచుకొనే నాగరకమానవాళికి వారి జీవిత మొకని వాళి.

"తన జీవితాదర్శాన్ని సాధించడం కోసమే శ్రీ హామర్షెల్డ్ నిన్న ఆత్మబలిదానం చేశారు. కానీ సమితి చాలా గొప్ప సంస్థ. బలమైన సంస్థ. మానవాళికి ఆశారేఖ. ఇందుకు కారణం ఈ సంస్థకు అపూర్వమైన వారి సేవయే. శాంతిప్రియుల, శాంతి సాధకుల చరిత్రలో వారి పేరు సువర్ణాక్షర లిఖితం.

శ్రీ కెన్నెడీ టెలివిజన్ కార్యక్రమంలో సంతాప ప్రకటనను గద్గదకంఠంతో ఇంకా ఇట్లా చదివారు: "శాంతి స్థాపనకై వారి (శ్రీ హామర్షెల్డ్) నిరంతర నిర్విరామ కృషి, ఈ ప్రయత్నంలో వారి ధైర్యం, సమితిని దృఢతరంచేసి తద్వారా ప్రపంచంలోని కోట్లాది ప్రజల ఆశలను నెరవేర్చే నిమిత్తం పూర్తి బాధ్యతను స్వీకరించడానికి వారి సంసిద్ధత—ఇవన్నీ అందరికీ విదితమే.

"కటాంగాలో నిర్యుద్ధాన్ని ఏర్పరచడానికి శాంతి సందేశాన్ని అందివ్వడానికి వెళ్లుతూండగా శ్రీ హామర్షెల్డ్ మరణించడం మరీ శోచనీయం. శాంతి స్థాపనకై శ్రీ హామర్షెల్డ్ కలలను నిజం చేయడానికి సమితి సభ్యులు వచ్చే సర్వసభ్య సమావేశంలోనూ, భవిష్యత్తులోనూ తీవ్రమైన కృషి చేయాలని ఆశిస్తున్నాను. శ్రీ హామర్షెల్డ్ దేశానికి, స్వీడన్ ప్రభుత్వానికి నా సానుభూతిని తెలుపుతున్నాను.

బ్రిటన్‌రాణి సంతాప సందేశం

లండన్, సెప్టెంబరు 19—శ్రీ హామర్షెల్డ్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసినదని బ్రిటన్ రాణి ఎలిజబెత్ ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు శ్రీ ఫ్రెడరిక్ బోలాండ్‌కు సందేశాన్ని పంపారు.

"సమితిలో శ్రీ హామర్షెల్డ్‌తో పనిచేసిన వారందరికీ నా సంతాపాన్ని తెలియజేయండి" అని రాణి ఎలిజబెత్ తన సందేశంలో పేర్కొన్నారు. బ్రిటన్ విదేశాంగ కార్యాలయం ఈ సందేశాన్ని జారీచేసినది.

స్వీడన్ రాజు గుస్తావ్‌కు కూడా రాణి ఎలిజబెత్ సంతాప సందేశాన్ని ఇట్లా పంపారు: "శ్రీ హామర్షెల్డ్ మృతి నాకు చాలా విచారాన్ని కలిగించింది. వారు బ్రిటన్ అధీనంలోని భూభాగంలో శాంతిదూతగా వెళ్లుతూండగా మరణించడం మరీ విచారాన్ని కలిగించింది. వారి మృతివల్ల వారి దేశమేకాక ప్రపంచం అంతా కూడా ఎంత తీవ్ర నష్టాన్ని పొందిందో నాకు తెలుసు."

ప్రధాని మాక్మిలన్

"తన విధి నిర్వహణకై ధైర్యంతో ఏకైక దృష్టితో, శ్రద్ధాసక్తులతో కృషిచేసిన విశ్వసేవకుని కోల్పోయినందుకు మేము చాలా విచారిస్తున్నాము" అని బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్ ప్రకటించారు.

శ్రీ మాక్మిలన్ ఇంకా ఇట్లా అన్నారు: "తన విధి నిర్వహణలో, కాంగోలో నిర్యుద్ధం కోసం రాయబారం వెళ్లుతూండగా శ్రీ హామర్షెల్డ్ మరణించడం మరీ దారుణం. వారి శాంతి రాయబారం కాంగో సమస్యలన్నిటినీ పరిష్కరిస్తుందని ఆశించాము.

"స్వదేశం స్వీడన్‌లో గణనీయమైన పాత్రను వహించిన తరువాత మానవాళి శ్రేయస్సుకూ, శాంతిసాధనకూ ఐక్యరాజ్య సమితి కార్యదర్శిగా గత ఎనిమిదేళ్లపైగా వళ్లుదాచుకోకుండా కృషి చేశారు."

ఢిల్లీలో సంచలనం

శ్రీ హామర్షెల్డ్ విమాన ప్రమాదం వార్త ఇక్కడ చాలా సంచలనాన్ని కలిగిస్తున్నది. కటాంగాలో విషమ పరిస్థితులు ఆధారంగా ఇది విధ్వంసక చర్య ఫలితమే అయి ఉండవచ్చు నని ఇక్కడి రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. ముఖ్యంగా కాంగోలో ఆరువేలకుపైగా ఉన్న భారత సైనికుల భవిష్యం ఇక ఎట్లా ఉంటుందీ అనేది ఊహాకందని విషయంగా భావిస్తున్నారు

శ్రీ హామర్షెల్డు మృతికి సంతాపచిహ్నంగా నగరంలోని అన్ని ప్రభుత్వ భవనాల మీది జాతీయ పతాకాలనూ సగం వరకూ దించారు.

కాంగో భవితవ్యాన్ని గురించి చాలా ముఖ్యమైన పాత్రను వహిస్తున్న ఈ సమయంలో శ్రీ హామర్షెల్డ్ దారుణంగా మృత్యువాతన పడటం తమను కలచివేసిందని ఇక్కడి బ్రిటన్ హైకమిషన్ వర్గాలు ప్రకటించారు.

ఇక్కడి సమితి సమాచార కేంద్ర డైరెక్టర్ శ్రీ డేవిడ్‌బ్లికెన్‌స్టాఫ్—"శ్రీ హామర్షెల్డ్‌తో నేను చాలా ఏండ్లపాటు పనిచేశాను. చాలా ఏండ్లుగా వారు నాకు తెలుసు. వారి మృతి హృదయ విదారకమైన సంఘటన అని అన్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్

శ్రీ హామర్షెల్డ్ మృతిపై ఉపరాష్ట్రపతి డా:సర్వేపల్లి రాధాకృష్ణన్ సమితి కార్యాలయానికి సందేశాన్ని పంపుతూ—"శ్రీ హామర్షెల్డ్ దారుణ మరణం చాలా విచారాన్ని కలిగించినది. వారు సంపూర్ణులైన మానవుడు. ధైర్యశాలి. సమితి లక్ష్యాల సాధనకై తమ్మును తాము సమర్పించుకొన్నారు. వారి మృతి సమితికి తీరని నష్టం"—అని పేర్కొన్నారు.

శ్రీ గాల్‌బ్రైత్

అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ ఇట్లా అన్నారు: "మనం వదులుకోలేని ఒక మహామనిషిని కోల్పోయాం వారు (శ్రీహామర్షెల్డ్) చాలా సంవత్సరాలుగా నాకు మిత్రుడు ఆర్థిక శాస్త్ర విద్యార్థిగా, ఆచార్యునిగా నేను వారిని ఎరుగుదును. వారు శాంతి సాధనకై ఆత్మత్యాగం చేసుకొన్నారు."

శ్రీ త్షోంబే సంతాపం

కిట్వే, సెప్టెంబరు 19:—కటాంగా నాయకుడు శ్రీ త్షోంబే విలేకరి ప్రతినిధులతో ఇట్లా అన్నారు: "కటాంగాకూ ఐక్యరాజ్య సమితికీ మధ్య విషమ సమస్యా పరిష్కారానికి శ్రీ హామర్షెల్డ్ మృతి ఒక పెద్ద అడ్డంకి అని ఆఫ్రికాలోని చిన్న దేశాలన్నీ తెలుసుకోవాలి. వారి వల్లనే పరిష్కార సాధ్యమని నాకు దృఢ విశ్వాసం ఉన్నది. కారణం చర్చలు సంప్రదింపులు వారితోనే సాఫీగా సాగుతాయి."

సమితి సర్వసభ అధ్యక్షత్వం

సమితి, సెప్టెంబరు 19—ఇండొనీషియా ప్రతినిధి డా: అలీ శాస్త్రోమిడ్జో సమితి సర్వసభ అధ్యక్షత్వానికి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు. ట్యునీసియా ప్రతినిధి శ్రీ మాంగీస్లిమ్‌కు పోటీ లేకుండుటకై ఏ రీతిలా చేస్తున్నట్లు గతరాత్రి ఆఫ్రికా—ఆసియా సభ్యుల ప్రత్యేక సమావేశంలో గతరాత్రి వెల్లడించారు.

భద్రతా మండలి సమావేశం

(1 వ పేజీ తరువాయి)

తటస్థ దేశాల బృందాలకు చెందిన ముగ్గురు ప్రతినిధులను నియమించవలెనని రష్యా ప్రతిపాదించింది.

ఈ సందర్భంలో దీనికి ప్రతిగా ఆసియా, ఆఫ్రికా దేశాల ఆమోదంతో మనం ఒక సూచన చేస్తూ సమితి కార్యదర్శి పదవిని ఒక వ్యక్తి నిర్వహణలోనే ఉంచాలనీ, ఉపకార్యదర్శుల విషయంలో రష్యా ప్రతిపాదన ప్రకారం ముగ్గురిని నియమించాలనీ తెలిపింది. ప్రస్తుతం ఈ విషయమై ఒక ఒప్పందం కుదరవచ్చునని లాబీ వర్గాలవారు ఊహిస్తున్నారు.

సమితి కార్యదర్శిని ఎన్నుకొనేవరకూ ఏ శాఖ ముఖ్యోద్యోగి ఆ శాఖ కార్యక్రమాలకు బాధ్యులై ఉండాలనీ, వీరికి మామూలుగా క్రితంలోనుండి ఉన్న మార్గాలద్వారానే సమన్వయం కుదిరే ఏర్పాట్లు చేయాలనీ సమితి సర్వసభ వ్యవహారాల ఉప కార్యదర్శి శ్రీ ఆండ్రూ కార్డియర్ చెప్పారు. శ్రీ సి. వి. రామన్ విషయాన్ని గురించి వీరు ప్రసంగించలేదు.

ఇంతకుపూర్వం సమితి కార్యదర్శి లేకుండా సమితి సర్వసభ ఏనాడూ సమావేశం కాలేదు గనుక ఈరోజు ప్రారంభం కావలసి ఉన్న సమితి సర్వసభ సమావేశాన్ని వాయిదా వేయడం అనివార్యమని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

విమాన ప్రమాదంలో మరణించి ఉండక పోయినట్లయితే శ్రీ హామర్షెల్డ్ నేడు కటాంగానుండి న్యూయార్కుకు వచ్చేవారు.

భద్రతామండలిలో నేడు శ్రీ హామర్షెల్డ్ స్మృతికి సంతాపం ప్రకటిస్తూ చేసిన తీర్మానానికి రష్యా అంగీకరించింది. కానీ శ్రీ హామర్షెల్డ్ గొప్పతనాన్ని ప్రశంసించడానికి నిరాకరించింది.

శ్రీ హామర్షెల్డ్ మరణవార్త సమితి వర్గాలలో చాలా ఆందోళనను రేకెత్తించింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల తీవ్రత దృష్ట్యా శ్రీ హామర్షెల్డ్‌ను కోల్పోవడం సమితి శాంతి స్థాపనకు తీరని లోటేనని ఇక్కడి దౌత్యవర్గాల పరిశీలకులు చెబుతున్నారు.

అంతేగాకుండా కటాంగాలో సమితి చేస్తున్న యుద్ధం కటాంగాపైన కాదనీ, అక్కడున్న బెల్జియం, ఫ్రెంచి, రొడీసియా, తదితర దేశాల పేటదూక్యాలపైనేననే విషయాన్ని విస్మరించిన కొన్ని దేశాలు కాంగోలో భద్రతా మండలి తీర్మానాన్ని పూర్తిగా అమలుజరుపనిస్తాయా అన్నది కూడా అనుమానాస్పదంగానే ఉంది.

ఈ విషయమై ప్రస్తుతం అందరి ఆలోచనలూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీల పైపుగా ప్రసరిస్తున్నాయి.

శ్రీ హామర్షెల్డ్ మరణించినప్పటికీ, కటాంగా యుద్ధవిరమణ విషయమై సంప్రదింపులు జరపడానికిగాను ఎవరో ఒక సమితి ఉద్యోగిని త్షోంబే వద్దకు పంపాలని బ్రిటన్ విదేశాంగ శాఖ నిన్న రాత్రి ఒక ప్రకటన చేసింది.

శ్రీ హామర్షెల్డ్ మృతివల్ల కాంగోలో సమితి విధానం మారడం జరుగదనీ, యుధాప్రకారం కొనసాగుతుందనీ కాంగోలోని సమితి ప్రతినిధి శ్రీ స్చూర్ లిన్నర్ ప్రకటించారు.

మోయిషేత్షోంబేను కలుసుకోడానికై త్వరలో ఒక సమితి ఉన్నతోద్యోగిని పంపిస్తారని కాంగోలోని సమితి ప్రతినిధి సహాయకుడు శ్రీ జాక్వెస్ పొలార్ట్ వెల్లడించారు. ప్రస్తుతం త్షోంబే కటాంగాకు తిరిగి వచ్చారని కూడా తెలిపారు.

కటాంగా యుద్ధ విమానాల దాడుల మూలంగా ఎలిసబెత్‌విలీలోని సమితి కార్యాలయానికి చాలా నష్టం కల్గిందని కూడా అన్నారు. లియోపాల్డ్‌విలీనుండి అక్కడికున్న తంతిసంబంధాలుకూడా విచ్ఛిన్నమయ్యాయన్నారు. జోదత్‌విలీ పరిస్థితి కూడా అలాగే చాలా అధ్వాన్నంగా ఉన్నదని అన్నారు.

జోదత్‌విలీ లోనిసమితి ఐర్లాండ్ సైనికులు బందీలుగా ఉన్నారనీ, వారి జీవితాలకు ప్రమాదమేదీ లేదనే అన్నారు. వారితో సంబంధాలు పెట్టుకోడానికై తాము సర్వవిధాలా ప్రయత్నిస్తున్నామని అన్నారు.

జోదత్‌విలీకి వెళ్తూ ఉండిన సమితి భారత సైన్యాలను వెనుకకు పిలిపించారనీ, తిరిగి వస్తున్న ఈ సైన్యాలను కటాంగా సాయుధదళాలూ, యుద్ధ విమానాలూ పలుమారులు ఎదుర్కొన్నాయనీ చెప్పారు.

అంతే కాకుండా ఆల్బర్ట్‌విలీలోని సమితి భారత సైన్యాలపైన కూడా కటాంగా యుద్ధ విమానాలు బాంబులనూ, ఫిరంగిగుండ్లనూ వర్షింపచేశాయనీ, నష్టం వాటిల్లినట్లు తెలుస్తున్నదనీ అన్నారు. వివరాలు తెలియజేయలేదు. గత శనివారంనాడు మాత్రం ఆల్బర్ట్‌విలీలోని భారత సైనికులలో ఒకరు మరణించారనీ, ఆరుగురు గాయపడ్డారనీ తెలుస్తోంది.

ఎలిసబెత్‌విలీలోనూ, కామినా స్థావరం సమీపంలోనూ ఇంకా యుద్ధ కొనసాగుతూనే ఉంది.

ఆటాపాటా

అయితే ఆరునెలలు వెయ్యాలి... పట్టుకోండి...

భారతదేశమంతటా మద్యపాన నిషేధం అమలులో పెట్టాలని ప్రయత్నం జరుగుతున్నట్లు వినబడ్తోంది.....ఇది చాలా దుస్సాధ్యమైన విషయమే కావచ్చు....కాని అమలు జరిగితే మాత్రం...'అమరసీమ' అనిపించుకొంటుంది దేశం....

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత—ఇటు సర్కారుల్లో మద్యనిషేధం అమలులో వుంది—అటు తెలంగాణా ప్రాంతంలో లేదు. అక్కడ కూడా అమలు జరిపి—అంతా ఒక మాదిరిగా చెయ్యాలని కొందరు ఆశిస్తున్నారు. ప్రభుత్వానికి కూడా ఈ కార్యక్రమం ఇష్టమే గాని—రెవిన్యూ విషయమే ఎటూ తేలకుండా చించవలసి వస్తుంది.

త్రాగుడువల్ల కలిగే నష్టాలను గురించి, కథలు, గాథలు, వ్యాసాలు, చిత్రాలు ఎన్నో వచ్చాయి. అది సంసారాల్ని నాశనం చేస్తుందనీ—జీవితాల్ని పాడుచేస్తుందనీ చెప్పడంలో విపరీత మేమీ లేదు. త్రాగుడుకు అలవాటుపడ్డవారిని గురించిన తమాషాలు కొన్ని వుంటాయి. వాటి నిక్కడ కుప్తంగా వివరిస్తాను.. ఒక వ్యక్తిని పోలీసులు తీసుకువచ్చి కోర్టులో హాజరుపెట్టారుట....జడ్జి: 'ఏమిటి తడు చేసిన నేరం' అని అడిగాడు..

"తాగిన నేరానికి తీసుకొచ్చాం సార్. తాగి రోడ్డుమీద కారు డ్రైవరుతో తెగ పోట్లాడుతున్నాడు....ఏగిరి వాణ్ణే తన్నబోతున్నాడు" అని చెప్పారుట.

"అయితే ఆ డ్రైవర్ని కూడా లోపలికి తీసుకురండి" అని జడ్జిగారు చెప్పారుట.

"డ్రైవరు లేడుసార్! అక్కడ వున్నాడు కాని, ఊహించుకొని పోట్లాడుతున్నాడు. అందువల్లనే తాగాడని వెంటనే గ్రహించుకోగలిగాం" అన్నారుట పోలీసులు...

జడ్జిగారు ఒక్క నిట్టూర్పు విడిచి—"ఊహించుకొని పోట్లాడితే అంత ఉపద్రవం లేదు....ఆ మత్తు తగ్గేదాకా ఉంచి తర్వాత వదిలివెయ్యండి" అన్నారుట.

పోలీసులు పట్టుకొనిపెట్టి అతణ్ణి తీసుకుపోతోంటుండగా—ఆ తాగుబోతు జడ్జిగారివైపు నాలుగు అడుగులు వేసి "ఏరా! డ్రైవరు? ఇక్కడ కూర్చున్నావా! ఆ...ఇవతలకు" అని అరిచాడుట.

జడ్జిగారు ఉలిక్కిపడి "అయితే కేసు విచారించాలి.....కనీసం ఆరు నెలలైనా వెయ్యాలి, పట్టుకోండి అతణ్ణి" అని అరిచారుట. పోలీసులు వెంటనే పట్టుకొన్నారు....

"అంత సాహసంతో మీదకు వచ్చినవాడు తుంటే—ఊహించుకొని పోట్లాడుతున్నాడంటా రేం" అని పోలీసుల్ని మందలించారుట. వెంటనే అరు మాసాలు శిక్ష విధించారుట ఆ త్రాగుబోతుకు....

యజమానిని కాదు జవానుని...

ఒక పెద్దమనిషి ఇంటికి ఎవరో చూడటానికి వెళ్లారుట. గేటులో వున్న వ్యక్తి బాగా త్రాగి వున్నాడుట. వెళ్లినవారిని చూడగానే చేతులు అడ్డం పెట్టాడుట. వెళ్లినవారు "ఎవరు నువ్వు?" అని అడిగారు.

"ఏయ్! ఏమిటా మాటలు!" అని మేడ వంక చూపించి, "ఈ యింటి యజమానిని" అన్నాడుట.

వాళ్లకు కోపంవచ్చి "వెర్రిగా మాట్లాడకు మమ్మల్ని లోపలికి వెళ్లనియ్యి" అన్నారుట.... అన్నా వినలేదుట వాడు. "అవునండీ! నేను యజమానినే" అన్నాడుట....వచ్చినవారిలో ఒకాయనకు ఎక్కడలేని కోపం వచ్చి "ఏమిటి! నువ్వు యజమానివా!" అని ఒక్క దెబ్బ కొట్టాడుట చెంపమీద.

వాడికా దెబ్బతో మెడ మెలికలు తిరగడమే కాకుండా.....తాగిన మత్తు కూడా వదిలిపోయి "యజమానిని కాదు.....జవానుని, మీరు లోపలికి దయచెయ్యండి" అంటూ దణ్ణం పెడుతూ నుంచున్నాడుట.

ఒక్కదండ తెమ్మంటే ఇందరు వెళ్లారేం?...

వెనుకటికి మా ఊళ్ళో ఒక వ్యక్తి బాగా త్రాగి, ఒక బల్ల తెచ్చుకొని, తానే బజారులో పెట్టుకొని, దానిమీద ఉపన్యాసం ఇవ్వడం ప్రారంభించేవాడు....ఆ మాట్లాడేది కేవలం రాజకీయాలమీద....పైగా అది హిట్లరు జోరుగా యుద్ధం నడుపుతున్న తరుణం—ఇక విదేశ రాజకీయాలమీద దంచి పారేస్తున్నాడు.....

"హిట్లరుతో నేను యుద్ధం మానమని చెప్పాను.... వాడు వినలేదు....మళ్ళీ చెప్పాను "తగదురా అబ్బాయి" అని. అంతే వెంటనే "నీ కెందుకు పోరా" అన్నాడు. దాంతో నాకు కోప మొచ్చింది. వాడిమీద పగబట్టాను... ఈసారి కనపడితే బ్రతకనియ్యను...జరాసంధుణ్ణి చీల్చినట్లు చీల్చివేస్తాను. అప్పుడు మీరంతా నన్ను పూజిస్తారు.

"సోదర సోదరీమణుల్లారా! ఒక్క సోదరీ లే దిక్కడ" అంటాకా సోదరీమణుల్లారా... అనడం దేనికి! ఎవరన్నా వచ్చినప్పుడు చెప్పింది అంటాకా "సోదరమణుల్లారా! నా ప్రతిజ్ఞ మీరు వినాలి.. విని తీరాలి.....ఆ హిట్లరెంత? నా గుప్పిట్లోకి రాడు" అలా చెప్పేస్తున్నాడు.

అంతా విని నవ్వుకొంటున్నారు. "ఇప్పుడప్పుడే ఆపడు" అనుకొన్నారు. ఇంతలోనే అతడు, "నేను వీరుణ్ణి, శూరుణ్ణి మీకు తెలుసా!" అని రొమ్ము దట్టించాడు. అలాగే తెల్లబోయి చూచాడు...

"నీ ఉపన్యాసం చెపుతున్నా నేమిటి! దండ లేకుండా ఉపన్యాసమా! వట్టి దండగ. మీ రెవరన్నా త్వరగా వెళ్లి ఒక దండ తెండి....అందాకా కూర్చుంటా"నని బల్లమీద చతికిలబడ్డాడు.

అక్కడున్నవాళ్ళందరూ ఒక్కొక్కరే తప్పుకొన్నారు..... చివరి కాయనగారు "ఒక్క దండ తెమ్మంటే ఇందరు వెళ్లా రేం! ఇన్ని దండలు తెచ్చివేస్తే నేను తెల్లవారేదాకా మాట్లాడాలి. లేకపోతే బాగుండదు....ఈలోగా భోంచేసి వస్తే మంచిది!" అని బల్ల మళ్ళీ భుజాన వేసుకొని వెళ్ళిపోయాడు.

ఇన్ని గొడుగు లెందుకు? రెండు చాలవూ?...

ఒకాయనకు బాగా త్రాగుడు అలవాటైంది. అది కుమారుడికి కూడా నేర్పాలనే అపేక్ష పుట్టింది. "మరి కొడుకు కూడా తండ్రి అంతవాడు కావాలి" అనే సామెత వుందిగా. అది ఆయన అక్షరాలా పాటించదలుచుకొన్నాడు. రోజు రోజూ కొంచెం వాడి కూడా ప్రాక్టీస్ చెయ్యడం మొదలుపెట్టాడుట—

ఆయనగారు తీరుబడిగా మిట్టమధ్యాహ్నమే పానీయం సేవించి, కూర్చున్నారుట—మంచంమీద. అక్కడే పిల్లి మొగ్గలు వేయడం మొదలుపెట్టాడుట...కొంచెంసేపటికి మంచంక్రిందకు జేరాడుట—జేరి "ఎవరో మంచం ఎత్తుకుపోయారు. ఏం చేస్తాం? సరే, ఇక్కడే పడుకొందాం......మనకేం భయం" అనుకొన్నాడుట...

ఇంతలోనే అతని దృష్టి గోడ మూల వున్న గొడుగుమీద పడింది. ఆ గొడుగే అతనికి నాలుగు గొడుగులుగా కనిపించాయట. "ఇన్ని గొడుగు లెందుకు మనకు, రెండు చాలుగా?" అనుకొన్నాడుట. ఇంతలోనే కొడుకు వచ్చాడుట... లోపలికి...

తండ్రి వాణ్ణి చూచి, "ఒరేయ్! అబ్బాయి! అటు చూడు, ఆ గోడ మూల నాలుగు గొడుగు లున్నాయి......మనకు రెండు చాలుగదా.... తక్కిన రెండూ బజార్లో అమ్మించెయ్యి..... బోలెడు లాభం వస్తుంది" అన్నాడు.

కొడుకు ఆ మూలకు ఊగి "అదేమిటి! ఆరు గొడుగులుంటే నాలుగే నంటావు... తక్కిన నాలుగూ అమ్మేద్దాం" అన్నాడుట... వీడు "నాలుగని"—వాడు "ఆరని" తగవులాడుకొన్నారుట. చివరికి బాగా తన్నుకొన్నారుట. అప్పటికి మత్తు చాలావరకు తగ్గిపోయింది.

కాసేపు అలా పడివున్న తర్వాత తండ్రి కొడుకుని పిలిపించి "ఒరేయ్! మనం పోట్లాడుకున్నామా" అన్నాడుట. "పోట్లాట ఏమిటి! తన్నుకుంటే" అన్నాడు కొడుకు "దేనికోసమో జ్ఞాపకం ఉందా!" అన్నాడు తండ్రి!....

గొడుగు నెమలిగా మారి ఆడింది...

కొడుకు కొంచెంసేపు ఆలోచించి... "ఆ! జ్ఞాపకం వచ్చింది చెప్తా" అని ప్రారంభించాడుట. "నేను గొడుగు వేసుకొని వీధి వెంట వెడుతున్నా.....నువ్వు ఎదురయ్యావు... గొడుగు వీది అన్నావు.....కాదు "నాది" అన్నా... అన్నా నువ్వు వినలేదు.. గొడుగు అవతల పారేసి ఇద్దరం తన్నుకొన్నాం.....

"ఇంతలో ఆ గొడుగు ఆడ నెమలిగా మారి ఆడటం మొదలుపెట్టింది — అంతవరకూ జ్ఞాపకమున్నది 'నాకు' అన్నాడుట.

—రావూరు.

భారతదేశపు ప్రథమ ట్రాక్టర్ కర్మాగారం

సెంబియంలో స్థాపన

మద్రాసు, సెప్టెంబరు 17—భారత దేశపు ప్రథమ ట్రాక్టర్ కర్మాగారాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ సెంబియంలో నేడు ప్రారంభించారు. సాలుకు 7000 ట్రాక్టర్లు నిర్మించేందుకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో కర్మాగారం స్థాపించటానికి ట్రాక్టర్సు పారం ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ పేర మాసీఫర్గ్యూసన్ సంస్థ, సింప్సన్ కంపెనీ కలిసి యేర్పాటు చేశాయి.

దేశంలో అధిక వ్యవసాయోత్పత్తి సాధించటానికి ప్రజలు ఎక్కువగా అధునిక వ్యవసాయ పరికరాలు, రసాయనిక ఎరువులు ఉపయోగించుకోవాలని శ్రీ కామరాజ్ యీ ప్రారంభోత్సవ సందర్భంలో విన్నవించారు.

పరిశ్రమల మంత్రి ఆర్. వెంకట్రామన్ ప్రపంచంలో ఏదేశంలోగాని విదేశీయ పెట్టుబడి, సాంకేతిక సహాయం లేక పరిశ్రామికాభివృద్ధి సాగలేదనీ, మనదేశంలో నహా అదే సాగవలసిఉందనీ అన్నారు.

శ్రీ యస్. అనంతరామకృష్ణన్ ట్రాక్టర్ కంపెనీ తరపున అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ కర్మాగారంలో 3000 మందికి ఉద్యోగాలు దొరుకుతాయని, సాలుకు 7000 ట్రాక్టర్లను తయారుచేయాలనే సంకల్పం ఉన్నదని ఆయన అన్నారు.

డర్బాన్‌లో భారతీయ నాటక ప్రదర్శన

డర్బాన్, సెప్టెంబరు 19—అక్టోబరు 5 న డర్బాన్‌లో ప్రదర్శింపనున్న రవీంద్రనాథటాగూర్ రచించిన 'కింగ్ ఆఫ్ ది డార్క్ చేంబర్' నాటకంలో కుమారి సూర్యకుమారి ప్రధానపాత్ర వహించబోతున్నది. ఇందుకై ఆమె నిన్న న్యూయార్కునుండి డర్బాన్ చేరుకున్నది.

దక్షిణాఫ్రికా భారతీయులకు ఈ ప్రదర్శన ఆహ్లాదకరమైనది. దక్షిణాఫ్రికాలో ఒక భారతీయ నాటకం ప్రదర్శించటం, అందులో ఒక భారతీయనటి పాల్గొనటం ఇదే ప్రథమం.

అణ్వస్త్ర నిషేధ సత్యాగ్రహం

లండన్, సెప్టెంబరు 19—నిన్న ఇంగ్లాండు స్కాట్లాండులలో అణ్వస్త్ర నిషేధ ఉద్యమ సత్యాగ్రహులను 800 మంది పురుషులనూ, స్త్రీలనూ న్యాయస్థానంలో విచారించి, జైలు శిక్షలూ, జరిమానాలు విధించారు.

ఆ క్రితం రాత్రి ట్రఫాల్గర్ స్క్వేర్‌లో సత్యాగ్రహ సందర్భంలో మొత్తం 1314 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో 656 మంది రాత్రంతా జైళ్లల్లో గడిపారు. తక్కినవారు జామీనులపై విడుదల అయ్యారు. నిన్న సాయంత్రం 153 మంది సత్యాగ్రహులను విచారించి మొత్తం 1092 పౌనులు జరిమానాలు విధించారు.

సత్యాగ్రహ విచారణకు న్యాయమూర్తులు న్యాయస్థానాలు విరామం లేకుండా పనిచేయవలసి వస్తున్నది.





నర్మదానది వంతెనపై వరదలో లారీ బోల్తా: 6 గురి మృతి

ఇండోర్, సెప్టెంబరు 19—ఇండోర్‌కు 40 మైళ్ళ దూరంలో బార్వాహవద్ద ఒక లారీ నర్మదా నది వరదల్లో మునిగిపోయిన వంతెన దాటుతుండగా కొట్టుకొని పోయినందువల్ల లారీలోని 6 గురు వ్యక్తులు కొన్ని పశువులు మరణించినట్లు వార్త వచ్చింది. పై వ్యక్తులలో లారీ డ్రైవరు, యజమాని కూడా ఉన్నారట.

బొంబాయి—ఆగ్రా జాతీయ రహదారిలో నర్మదా నదిపై గల ఖల్‌ఘాట్ వంతెనమీద నిన్న కూడా రాకపోకలకు వీలులేక పోయింది. నిన్న సాయంకాలం యీ వంతెనపై 20 అడుగుల వరద నీరు ప్రవహిస్తుండినది.

యశ్వంతసాగర్ చెరువుకు పడిన గండ్లను పూడ్చివేయడంకోసం ఆదివారం రాత్రి అంతా ఇంజనీర్లు పనివాండ్రు దాదాపు 100 మంది పనిచేశారు. కరాన్ నది నీరు యీ చెరువులోకి ప్రవహిస్తూంది. అధిక వర్షాల మూలంగా ఆ నదిలో వరదలు పొంగి పొర్లుతున్నవి. చెరువుకు గండ్లు పడినందువల్ల సమీపంలోని 6 గ్రామాలకు ప్రమాదం ఏర్పడింది.

నర్మద తపతి నదుల వరద తగ్గుదల

సూరత్, సెప్టెంబరు 19—వారం రోజుల్లో రెండోసారి పొంగిన నర్మద తపతి నదుల్లో నిన్నటినుండి వరద తగ్గుముఖం పట్టింది. నిన్న సాయంకాలానికి నర్మదా నది నీటిమట్టం 1.25 అడుగులు, తపతి నది నీటిమట్టం 2 అడుగులు తగ్గింది. ఆగిపోయిన రహదారి రాక పోకలు తిరిగి ప్రారంభమైనవి. కాని రాజ్‌పిప్లా—అంక్లేశ్వర్ మధ్య రైళ్లు మళ్లీ నడుస్తున్నదీ లేనిదీ తెలియడం లేదు.

ఢిల్లీ రైళ్లు కొన్ని రద్దు

ఢిల్లీ, సెప్టెంబరు 19—మధ్యరైల్వేలో నాగపూర్—ఇటార్సి, భూపాల్—ఇటార్సి మార్గాలపై రైళ్ల రాకపోకలకు నిన్న కూడా వీలులేకపోయింది. మరమ్మతు పనులు చురుకుగా సాగిస్తున్నారు. అందువల్ల సోమవారం రాత్రి ఢిల్లీనుండి బయలుదేరే మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌ను, పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌ను, బొంబాయినుండి ఢిల్లీకి బయలుదేరవలసిన పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు.

ఆదివారం మద్రాసునుండి బయలుదేరిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లను నాగపూర్—బినా మార్గంలో మళ్లిస్తారు.

ఈ రోజు ఉదయం ఢిల్లీనుండి బయలుదేరే మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌ను ఇటార్సి వరకు మాత్రమే నడుపుతారు.

నర్మదా వరదకు మరో రెండు గ్రామాలు బలి

ఇండోర్, సెప్టెంబరు 19—నర్మదానది వరదలవల్ల గతవారం దేవాస్‌జిల్లా ఖటగావోన్ తాలూకాలో మరో 2 గ్రామాలు కొట్టుకొని పోయినట్లు కొత్తగా అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. అనగా మొత్తం 8 గ్రామాలు కొట్టుకొని పోయినవి.

ఖటగావోన్ కన్నోడ్ తాలూకాలలో 50 గ్రామాలకు వరద దెబ్బతగిలి 12 వేల మంది ప్రజలు కష్టనష్టాలకు గురైనారు. మొత్తం 2,500 ఇండ్లు కూలిపోయినవి.

మద్రాసు హైకోర్టు

ఇద్దరు కొత్త న్యాయమూర్తుల నియామకం

ఢిల్లీ, సెప్టెంబరు 18—జిల్లా సెషన్సు జడ్జీలు శ్రీ ఆర్. సదాశివం, శ్రీ కే. యస్. వెంకట్రామన్‌లను మద్రాసు హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా వారు ఉద్యోగం స్వీకరించే తేదీనుండి రాష్ట్రపతి నియమించినట్లు దేశీయాంగశాఖ ప్రకటన తెలుపుతోంది.

జాతీయ సాంకేతిక శిక్షణ వారం

ఢిల్లీ, సెప్టెంబరు 19—కేంద్ర ఆహార, వ్యవసాయాల శాఖ విస్తు సాంకేతిక శిక్షణ వారోత్సవాన్ని, భారతదేశంలోకల్లా పెద్దదైన 'హాపూర్' ధాన్యం బజారులో ప్రారంభించింది.

ఆహారశాఖ కార్యదర్శి శ్రీ బి. బి. ఘోష్, అమెరికా దత్తమైన 17 లక్షల రూపాయలు విలువచేసే సిలోధాన్యం గిడ్డంగివద్ద వారోత్సవానికి అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసంలో రైతులు, ధాన్యవర్తకులు, ధాన్యం నిల్వ విధానంలో నవీన పద్ధతులలో శిక్షణ పొందాలని కోరారు. రైతు ఎలాంటి సరుకు తను అమ్ముతున్నాడో, ప్రజలు ఎలాంటి సరుకు కొనుక్కొంటున్నారో ఇద్దరికీ తెలియగలందుకు పాత పద్ధతులు మానుకుని, ధాన్యం మచ్చులు సరిగా విడదీసుకొనే విధానం నేర్చుకోవాలన్నారు.

ఉ. ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

ప్రధానితో శ్రీ జైన్ చర్చలు

ఢిల్లీ, సెప్టెంబరు 19—ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జైన్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని రాష్ట్ర వ్యవహారాలను గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది.

వచ్చే ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడంలో ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సాధించిన అంశాలను కూడా శ్రీ జైన్ వివరించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ యీనెల 24 తేది లక్నోకు వెళ్ళుతారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కూడా నిన్న శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసులోని రెండు వర్గాల నాయకులు ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా, మాజీ మంత్రి వర్గీయుల నాయకుడు కమలాపతి త్రిపాఠి కలసి శాసనసభలోని 431 స్థానాలకు ఏకగ్రీవంగా అభ్యర్థులను నిర్ణయించ వచ్చునని లక్నోనుండి 'ఆంధ్రప్రభ' విలేఖరి వ్రాస్తున్నారు. నిన్న జరిగిన రాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ సంఘ సమావేశంలో పై సూచన చేశారు. ఉభయ వర్గాల వాదాన్ని తయారు చేసేందుకోసం రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులను కూడా నియమించారు.

కాని గుప్తా మంత్రి వర్గంలో ముఖ్యులైన ముగ్గురు మంత్రులు అభ్యర్థుల ఎన్నిక వారి యోగ్యత అర్హతలను బట్టి జరగాలి కాని ముఠాల ప్రాతిపదికపై జరుగరాదని కోరుతున్నారు. వీరు ముగ్గురు పార్లమెంటరీ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

చిరుతపులిని చంపిన ప్రజ్ఞ

చివరికి చిరుతపులికే దక్కింది

మద్రాసు, సెప్టెంబరు 18—"కాంచీపురం సమీపం పుదుప్పాలయం గ్రామం వద్ద మార్చి 8 వ తేదీన ఒక చిరుతపులి 17 మందిని గాయపరచి తప్పించుకొని పారిపోయింది. ఒక వరి పొలంలో చిరుతపులి కనపడగానే కొందరు పోలీసులు కాల్పులు కాల్చారు. కాని తప్పించుకొని వారిమీద పడి ఒక హెడ్ కానిస్టేబుల్‌ను ముగ్గురు పౌరులను గాయపరచి చిరుతపులి పారిపోయింది.

ఆ రోజునే మరి కాసేపటికి ఒక డాక్టరూ ఒక మున్సిపల్ కౌన్సిలరూ దాన్ని పసిపట్టి మళ్లీ తుపాకులు కాల్చారు. తిరిగి వీరిద్దరినీ మరికొందరినీ గాయపరచి చిరుత తప్పించుకు పోయింది. చివరికి ఒక పొదవెనుక చిరుతపులి చచ్చి పడిఉండగా చూచారు.

ఇప్పుడు చిరుతను చంపిన బహుమానం ఎవరికిస్తాం! ఇస్తే చిరుతపులికే.

తన్ను తాను చంపుకొన్నందుకు బహుమతి ఇయ్యాలి కాని అది కూడా చచ్చిపోయింది" అని మద్రాసు శాసనసభలో హోం మంత్రి శ్రీ భక్తవత్సలం నేడు కథ చెప్పారు.

"పోనీ ఆ బహుమతి మంత్రిగారు పుచ్చుకోవచ్చుగా" అని ఒక సభ్యుడు చలోక్తి విసిరారు.

దౌత్యాలయాలకు విదేశీ సారా సరఫరా

నిషేధాలేమీ ఉండవని ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 19—ఢిల్లీలోని విదేశీ దౌత్యాలయాలకు విదేశాల సారా పదార్థాల సరఫరాపై ఎట్టి నిషేధాలు పెట్టే ఉద్దేశం లేదనీ భారత ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

దేశ వ్యాప్తంగా మద్య నిషేధం అమలు చేయనున్న దృష్ట్యా, విదేశ దౌత్యాలయాలవారే స్వయంగా విదేశాలనుండి మద్యాల దిగుమతిని తగ్గించుకుంటే తప్ప, వారికి మామూలుగా అందే దిగుమతులు అందగలవని కూడా ప్రకటనలో తెలిపారు.

పత్రికలలో ఇటీవల మద్య నిషేధ విచారణ సంఘ సమావేశం విషయంలో పడ్డ కొన్ని వార్తలను నిజానిజాలను వివరిస్తూ "దేశీయ సైనిక రంగాల మూడింటి (భూజల, వైమానిక శాఖలు) ప్రతినిధులూ మద్య నిషేధ విచారణ సంఘం ముందు, తక్కిన దేశమంతా మద్య నిషేధం అమలుపరచి పౌరశాఖల ఉద్యోగులంతా మద్యపానం మానివేస్తే, జాతీయ మద్య నిషేధ ప్రణాళికామగుణంగా మేము కూడా అల్లాగే చేయగలము అని హామీ యిచ్చారని ప్రభుత్వ ప్రకటనలో తెలిపారు.

ఘనాలో అత్యవసర పరిస్థితి సమాప్తి

అక్రా, సెప్టెంబర్ 17—సమ్మెదారులందరూ వెంటనే పనిలోకి రావాలని కోరుతూ ఘనా అధ్యక్షుడు డా క్వామే న్క్రుమా, ఘనా పశ్చిమ ప్రాంతంలో విధించిన అత్యవసర నిబంధనలన్నిటినీ ఉపసంహరించుకున్నారు.

ప్రభుత్వ ఆర్థిక నిగ్రహ చర్యల మూలంగా జీతాలు తగ్గినందుకు నిరసన ప్రకటిస్తూ రైల్వే, రేవు కార్మికులు సమ్మె చేశారు. తిరిగి పనిలోనికి రాని వారికి ఉద్యోగంనుండి తొలివేయడం, పింఛను రద్దు చేయడం మొదలైన శిక్షలు విధిస్తామని ఘనా ప్రభుత్వం హెచ్చరించింది.

వియంటైన్‌కు హారిమన్ రాక

బూన్ ఊంతో సంప్రదింపులు

వియంటైన్, సెప్టెంబరు 18—అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి శ్రీ ఆవెరెల్ హారిమన్ నేడు రంగూన్‌నుండి వియంటైన్‌కు వచ్చి చేరారు.

లావోస్ పరిస్థితిని గురించి శ్రీ బూన్ ఊంతో సంప్రదింపులు జరుపడానికే తాను ఇక్కడికి వచ్చాననీ, ఈ సమస్య విషయమై తాను ఏలాటి ప్రతిపాదనలూ చేయబోవటం లేదనీ అన్నారు.

లావోస్ తాటస్థ్య పరిరక్షణకు సంబంధించిన సమస్యలలో వివాదాస్పదమైన వాటిని సక్రమంలో పరిష్కరించుకోడానికి ప్రయత్నించాలో నిర్ణయించుకొనే నిమిత్తం జెనీవాలోని 14 దేశాల అంతర్జాతీయ సమావేశంలో నేడు ప్రత్యేకంగా చర్చలను ప్రారంభించారు. బుధ, జేస్తవారాలలో ప్రారంభంకానున్న మామూలు సమావేశంలో ఈ చర్చల వివరాలను వెల్లడిస్తారని తెలుస్తోంది.

వైద్య పరిశోధనకు ఫ్లెమింగ్ స్మారక నిధి

చందాలకై రాజకుమారి అమృతకౌర్ విజ్ఞాపన

లండన్, సెప్టెంబర్ 19—స్వతంత్రభారత ప్రభుత్వంలో తొలి ఆరోగ్య మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, వైద్య పరిశోధనకై ఏర్పరిచిన నిధి డైరెక్టరు శ్రీ ఆర్. ఏ. పేజెట్ కుక్‌తో నిన్న ప్రసంగిస్తూ, నిధికి చందాలు వసూలుకై భారతీయ వనితా సంఘం ఒక దానిని తాను ఏర్పరుస్తున్నట్లు ప్రకటించారు.

"యావత్ప్రపంచ మానవాళికి, ముఖ్యంగా భారతీయులకు పెన్సిలిన్ కనిపెట్టి మహోపకార మొనర్చిన శ్రీ ఫ్లెమింగ్ స్మృతి గౌరవార్థం భారతదేశం తన పాలు కృషిని తానూ చేస్తుంది. ఎంత వసూలు చేసినా భారతదేశం యిచ్చేది అల్పపు మొత్తమే కావచ్చును. కాని అది భారత ఫ్లెమింగ్ పట్ల కృతజ్ఞతా చిహ్నం కాక తప్పదు" అని కౌర్ అన్నారు. ఈసంఘానికి డా. సి. జి. పండిట్ కార్యదర్శిగా ఉంటారు.

పెడ్రావెర్డా ప్రాంతం పోర్చుగీసుల వశం

మూడు రోజుల యుద్ధం అనంతరం

లిస్బన్, సెప్టెంబర్ 18—మూడురోజులు యుద్ధం చేసిన తరువాత ఉత్తర అంగోలాలో జాతీయవాదుల స్వాధీనంలో ఉండిన పెడ్రావెర్డా ప్రాంతాన్ని పోర్చుగీసు సైనికులు స్వాధీనం చేసుకున్నారని "లూసిటానియా" వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ యుద్ధంలో పోర్చుగీసు సైనికులకు సాయుధ దళాలూ, విమానాలు తోడ్పడ్డాయి.

అణ్వస్త్ర పరీక్షల ప్రారంభంపై ఖండన

శాంతిసంఘ తీర్మానానికి రష్యా ప్రతినిధుల ఆమోదం

లండన్, సెప్టెంబరు 18—అణ్వస్త్ర పాటవ పరీక్షల పునఃప్రారంభాన్ని ఖండిస్తూ వాటిని ప్రారంభించిన, ప్రారంభించనున్న దేశాలు వెంటనే విరమించుకోవాలని కోరుతూ లండన్‌లో జరిగిన అంతర్జాతీయ శాంతి సంఘ సమావేశంలో చేసిన తీర్మానంపైన రష్యా ప్రతినిధులు కూడా సంతకం చేశారు. ఇది ఇక్కడి వారికి చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది.

లండన్ బ్యాంకులో డబ్బు తిన్న ఉద్యోగులు

లండన్, సెప్టెంబరు 19—విదేశీ ద్రవ్య మారక వ్యవహారంలో అక్రమంగా ప్రవర్తించారన్న నేరంపై లండన్ మేఫెయిర్ లోని సిర్క్యులాండ్ బ్యాంకు డైరెక్టర్ హెరాల్డ్ డార్ఫ్‌మన్, సింహళీయుడైన కమీషన్ ఏజెంట్ చార్లెస్ పెర్సివాల్ డిసిల్వాలను వే డిక్కడ న్యాయస్థానంలో విచారణకు పిలిపించారు.

డి సిల్వాను జామీనుపై విడుదల చేయడానికి నిరాకరించారు. 15 వేల పౌన్ల జామీనుపై డార్ఫ్‌మన్‌ను విడుదల చేశారు. త్వరలో విచారణ ప్రారంభిస్తారు.

మాస్కోకు అఫ్గన్ ప్రధాని రాక

మాస్కో, సెప్టెంబరు 18—ఆఫ్గనిస్థాన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్‌కు నేడు మాస్కోలో రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ స్వాగతం చెప్పారని "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది.

రష్యా ఆఫ్గనిస్థాన్ సంబంధాలను గురించీ, అంతర్జాతీయ సమస్యలను గురించీ ప్రధానులిద్దరూ పరస్పర సౌహార్ద, సద్భావపూరిత వాతావరణంలో సంప్రదింపులు జరిపారని కూడా ప్రకటించింది.

రావల్పిండి తుపానులో ఒకరి మరణం: 41 మందికి గాయాలు

రావల్పిండి, సెప్టెంబరు 17—రావల్పిండిలో నిన్న తుపాను, వర్షం మూలంగా ఎనిమిది సంవత్సరాల ఒక బాలిక మరణించింది. కనీసం 41 మందికి గాయాలు తగిలాయి.

పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయులు

రెండో రోజు సమ్మె: ముఖ్యమంత్రి సూచనలు

కలకత్తా, సెప్టెంబరు 19—పశ్చిమ బెంగాల్ సెకండరీ ఉపాధ్యాయులు 28 వేల మంది నేడు కూడా సమ్మె సాగించారు. హెచ్చు వేతనాలు, ఉద్యోగ భద్రత మొదలగు కోర్కెల సాధనకుగాను వీరు నిన్నటినుంచి పని మానివేశారు.

ఈ సమ్మెవల్ల పశ్చిమ బెంగాల్‌లోని ప్రభుత్వ పాఠశాలలు, ఐరోపా దేశీయుల పాఠశాలలు తప్ప మిగతా 4 వేల పాఠశాలల్లో పని నిలిచిపోయిందని బెంగాల్ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యప్రియ రాయ్ (శాసన మండలి సభ్యుడు) చెప్పారు.

సమ్మె ప్రారంభించిన ఉపాధ్యాయులు నిన్న కలకత్తాలో రాజభవనంవద్ద ఎస్ప్లనేడ్‌వద్ద బైఠాయించారు.

నిన్నరాత్రి పొద్దుపోయిన తర్వాత తాత్కాలికంగా తమ ఉద్యమం విరమించారు. కోర్కెల విషయమై ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, వామపక్ష నాయకుల మధ్య సంప్రదింపులకు వీలుగా యీ విరమణ జరిగింది.

ఉపాధ్యాయుల సమ్మె విషయమై నిన్న శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు ప్రతిపాదించిన తీర్మానానికి సభాపతి అనుమతి నిరాకరించారు.

కాని ఆ తర్వాత ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ మాట్లాడుతూ, కొత్త జీతాల విషయమై ప్రభుత్వ ఉత్తర్వును ఉల్లంఘించిన పాఠశాలలపై క్రమశిక్షణచర్య తీసుకునే అవకాశం ఉన్నదీ లేనిదీ పరిశీలించగలమని చెప్పారు. క్రింది తరగతి సిబ్బంది వేతనాల విషయం కూడా వేతన సంఘ సిఫారసులతో బాటు ఆలోచిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థుల సమ్మె

250 మంది నేటి పరీక్షలకే హాజరైలేదట

హైదరాబాదు, సెప్టెంబర్ 18—ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విద్యార్థులు మొత్తం 450 మంది నేటినుంచి సమ్మె ప్రారంభించారు.

నేడే ప్రారంభమయిన పరీక్షలకు 250 మంది విద్యార్థులు రాలేదు.

జి. సి. ఎ. యం. కోర్సు పూర్తి చేసినవారు, ఇంగ్లీషు వైద్యం చదువుతో చదువుకొని కూడా అధునిక వైద్యం ప్రాక్టీసు చేయరాదని ప్రభుత్వం నిషేధిస్తూ చేసిన ప్రకటనకు అభ్యంతరం తెల్పుతూ కళాశాల విద్యార్థుల యూనియన్ సమ్మెను ప్రారంభించింది.

విద్యార్థుల కోర్కెలలో కళాశాలలో ఫార్మకాలజీ శిక్షణకు సరియైన ప్రయోగశాల ఏర్పరచాలని కూడా కోరారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశం

హోమరెల్లు గౌరవార్థం వాయిదా

ఉదకమండలం, సెప్టెంబరు 19—నేడు ఉదయం ఇక్కడ సమావేశమైన ప్రపంచ ఆరోగ్యసంస్థ సభ్యులు సమితి కార్యదర్శి శ్రీ డగ్ హామర్షెల్డ్ విమానప్రమాదంలో మృతినొందినందుకు నివాళి సూచకంగా ఆయన స్మృతిగౌరవార్థం నేటి సమావేశాన్ని వాయిదా వేశారు.

సంస్థ ప్రాంతీయ అధ్యక్ష, ఉపాధ్యక్షులిద్దరూ సభలో లేనందున, ప్రాంతీయ డైరెక్టరు డా. సి. మణి, అధ్యక్షస్థానం ఆక్రమించి, సమితి కార్యదర్శి గౌరవార్థం నేటి సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ మద్రాసు గవర్నరు సమావేశ ప్రారంభంలో ఇటువంటి పిడుగువంటి వార్త విన్నందుకు విషాదం తెలియపరుస్తూ హామర్షెల్డ్ గుణాలు సభినందించారు. శ్రీ బి. ఆర్. టాండన్ (కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి) గవర్నరుతో పాటు తమ విషాదాన్ని వెలువర్చారు. శ్రీ కర్మార్కర్ (కేంద్ర ఆరోగ్యమంత్రి) అనివార్యమైన కారణాలవల్ల తాను సమావేశానికి హాజరుకాలేకపోతున్నానని సభకు తన క్షమాపణ చెప్పవలసిందని తమకు తంతిపంపినట్లు కూడా శ్రీ టాండన్ సభలో తెలిపారు.

తులసీదాస జయంతి

భోపాల్, సెప్టెంబరు 19—శ్రీ తులసీదాస జయంత్యోత్సవాలు మొన్న, నిన్న ఇక్కడ జయప్రదంగా జరిగి ముగిసినవి. విదేశాలలో భారతీయ సంస్కృతిని, ముఖ్యంగా మహాకవి తులసీదాస రచనల ద్వారా భారత ప్రభుత్వం ఎక్కువగా ప్రచారం చేయాలని ఉత్సవ సమావేశంలో తీర్మానించారు. తులసీదాస జయంతిని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ స్థాయిలో జరపాలని కూడా వీరు తీర్మానించారు.

మధ్య ప్రదేశ్ గవర్నర్ శ్రీ పటాస్కర్ జయంతి ప్రారంభోత్సవం చేశారు. విధాన సభాపతి పండిట్ దూబే అధ్యక్షత వహించారు. తులసీదాసు జయంతి ఉత్సవం యావద్భారత పరంగా జరగటం ఇది మొదటిసారి.

ఢిల్లీ, సెప్టెంబరు 19—భారతదేశంలో బ్రిటిష్ హైకమీషనరు సర్‌పాల్‌గోర్‌బూత్ నిన్న సాయంత్రం కామన్వెల్తు కార్యదర్శి శ్రీ గుండేవియా నిత్య వ్యవహారాల సంప్రదింపులలో కలుసుకొన్నారు.







సంగ్రహ ప్రకటనలు

సవరణ

ఎలమర్రు పంచాయతీ

ది 25—9—61 తేది "సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును" అనుటకు బదులు "4—00గంటలకు" అని ది. 12—9—61 పత్రికలో ప్రకటించబడెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అమ్మకము

జి. ఇ. సి., క్రాంప్టన్, కిర్లోస్కర్ స్క్విరెల్ కేజి, స్లిపింగుమోటార్లు, స్టార్టర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, పంపింగుసెట్లు, వెల్డింగు ప్లాంట్, మీటర్లు, మెజరింగు ఇన్స్ట్రుమెంట్లు, మరెన్నో ఎలక్ట్రిక్ సామానులు వ్రాయండి లభించును. వివరములకు:

WESTERN COMMERCIAL CO., Dalal Street, Fort, Bombay-1.

స్థిరాస్తి అమ్మకం

నా తాలూకు విజయవాడ గవర్నరు పేటలో శ్రీ శాస్త్రి సందు పుల్లాదివారివీధి జంక్షనులో ఉన్నపేడ, ఖాళీ స్థలము సుమారు 500 గజములు గలది విక్రయించబడును. పంపు, యితర ట్రీటి యున్నది. రు. 200 నెలసరి అద్దెవచ్చు చున్నది. ఖరీదుదారావు రు.40,000లు. విజయవాడ గాంధీనగరం సత్యనారాయణ వీధిలో ఉన్న భాగవతుల సూర్యనారాయణమూర్తి గారిని అడిగి అన్ని సంగతులు తెలుసుకోవచ్చును.

పి. బాలకృష్ణమూర్తి, అడ్వకేట్, 3—6—598హిమాయత్‌నగర్, హైదరాబాద్—1.

టెండరు నోటీసు

శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయం

విజయవాడ తాలూకా తెన్నేరు గ్రామంలో వెంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయములో యజ్ఞశాల, వాహనశాల నిర్మించేనిమిత్తం సీల్డు టెండర్లు 30—9—61 తేదీ సా.4 గం. వరకు దిగువ సంతకముదారుచే తీసుకొనబడి అదే రోజు సా. 4—30 గం. కు తెరువబడును. ఎస్టిమేటు రూ. 4,180/— ధరావతు సొమ్ము రు. 200/— టెండర్లు హెచ్. ఆర్. అండ్ సి. ఇ. అసిస్టెంట్ కమీషనరు (మచిలీపట్నం) వారి ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. పూర్తి వివరములు దిగువ సంతకముదారునుండి పొందవచ్చును.

తెన్నేటి కృష్ణమూర్తి, ట్రస్టీ, హనుమానుపేట, విజయవాడ—3.

నాడీ జ్యోతిషం

మీ జన్మస్థలము, లేక రాశిచక్రము పంపిన భృగునాడి ప్రకారం పూర్తి ఫలితం వ్రాసి రు. 5 లక్ష దశాంతర్దశలతో వచ్చే రూ. 10 లకు వ్రాసి పంపెదము. భృగుజ్యోతిషనిలయం., ముత్తావారి సత్రం, మెయిన్‌రోడ్., కాకినాడ, తూ. గో.

టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా ఎల్లవరం తాలూకా, ఫార్రెస్టు డిపోలో భీమవరం గ్రామ సమీపమున నాకున్న యునపరాయి గనినుండి లారీల ద్వారా సుమారు 50 మైళ్ళ దూరములోనున్న కాకినాడ పోర్టుయార్డుకు అడ్డతీగల మీదుగా యునపరాయి తోలుటకు యీ క్రింది షరతుల ప్రకారము ప్లీటుఓనర్లుగాని, గుత్తకాంట్రాక్టర్లుగాని, సింగిల్ లారీ ఓనర్లుగాని ది. 30—9—1961 లోగా టన్ను 1 టికి రేటు ప్రకారం టెండర్లు పంపవలెను.

షరతులు:—

1. టెండర్లు అంగీకరింపబడిన 15 రోజులలో తోలుట ప్రారంభింపవలెను.
2. ది. 31—12—61 లోగా సుమారు 10,000 టన్నులు తోలవలెను.

వివరములకు:— (సం) పి. జనార్దనరావు ప్రొప్రయిటరు, ది యూనివర్సల్ మినరల్ కంపెనీ, హనుమాన్‌పేట—విజయవాడ—3.

ఏజంట్లు కావలెను

మంచి కమీషన్ పద్ధతిపై సబ్బులు అమ్ముటకు ఏజంట్లు కావలెను. వివరములకు: చంద్రా సోపు వర్క్సు, గంటాలమ్మ గుడివీధి, రాజమండ్రి.

పుస్తకములు

పారిశ్రామిక వేత్తలు—300 జపాటీస్ గృహ పరిశ్రమల పుస్తకం చదవండి. రు. 10 —

K. MANUBHAI CO. ANAND (KD)

అమ్మకము

కార్ స్టాండర్డ్ 14 హ. ప. 1947 మోడల్ మంచిస్థితిలో ఉన్నది. సుమారు గ్యాలనుకు 30 మైళ్ళు నడుస్తుంది. వివరములకు: కె. వెంకటరావు, 4వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

EDUCATIONAL

ప్రీ.యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగాను, సిగ్నలర్సుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలలో శిక్షణ ఇవ్వబడును. పుస్తకాలు మెయిటు కలపు. పూర్తి వివరములకు 50 న. పై. పంపవలెను.

A. P. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

నోటీసు

చిత్తూరు ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ (డిస్ట్రిక్టుజడ్జి) కోర్టులో.

ఓ. పి. నెంబర్లు 207,208,209 మరియు 210 ఆఫ్1961.

పి. వెంకటసుబ్బయ్య, పి. వెంకటసుబ్బారెడ్డియ్య, పి. వెంకటకృష్ణయ్య.—పిటీషనర్లు.

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచునదేమనగా చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకాలోని అనగుంట, రాఘవాపురం అగ్రహారం, పుత్తేరేవేగుంట, మరియు కృష్ణాపురం ఎస్టేట్ల జపుకు వరుసగా డిపాజిట్లు చేయబడిన రు. 7043/—, రు. 8142/—, రు. 7748/—మరియు రు. 36,638/—ల అడ్వాన్సు—కాంపన్‌జేషన్ యావత్తు సొమ్ము తమకు మాత్రమే హక్కు కలదని పై పిటీషనర్లు దాఖలుచేసిన అప్లికేషన్లు విచారణకుగాను 6—10—1961 తేదీన ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడినది. ఆక్షేపణలు కలవారు సదరు ట్రిబ్యునల్ ఎదుట ఆ రోజున హాజరై చెప్పుకొనవచ్చును.

చిత్తూరు. 17—9—1961. వి. వెంకటసుబ్బయ్య, పిటీషనర్ల అడ్వకేటు.

అప్పులు

అడ్వాన్సు రు. 300/— రు.600/—లేదా రు. 1200/—తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై., రు. 1— రు. 2— పంతున తీర్చుకొనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ట్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co, Tiruchirapalli-8.

టెండరు

శీతానగరం పంచాయతీ

రాజమండ్రి తాలూకా—తూర్పు గోదావరిజిల్లా

స్పెసిఫికేషన్ టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరింపబడిన పని సామగ్రి కొనుటకు ఫెసిలిటీ సెంటరు, కార్పెంటర్సు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ప. నెం. వస్తువుపేరు.

1. వర్ ఫేస్ ప్లేనర్ 12" రిపెటింగుతో 5/8" వరకు.
2. సర్క్యులరు రంపము 2"
3. బెండు 'సా' 20"
4. బెంచి మోర్‌టైజర్
5. బెంచ్ గ్రైండర్
6. లాతె 4½'
7. డ్రిల్లింగు మెషిన్ పిల్లర్ టైప్ ¾" కెపాసిటీ
8. పవర్ హాక్—రంపము
9. పోర్టబుల్ ఎలక్ట్రిక్‌డ్రిల్
10. గ్రాస్ వెల్డింగ్ అండ్ కటింగ్ ఎక్విప్‌మెంటు
11. వర్కు బెంచెస్ వైసెస్ 3 నెంబర్లు
12. మోటార్ అండ్ బ్లోయరేవర్ మేసనరీ స్పైపులతో కూడిన పొయ్యిలు, లెగ్ వైసెస్ ఒకటి—ఏన్‌విల్స్ 2 నెంబర్లు స్వేజ్‌బ్లాక్ —1 నెం. కూలింగు ట్రఫ్ 2 నెంబర్లు లివర్ షియర్స్ 1 నెం.
13. హేండ్ టూల్స్ ఫర్ కార్పెంటరీ
14. హేండ్ టూల్స్ ఫర్ బ్లాక్‌స్మిత్ అండ్ టిన్‌స్మిత్.

3—10—61 తేదీ ఏగలు 11 గంటల వరకు శీతానగరం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ గారిచే టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3 గం. లకు అందరి సమీక్షమున సమితి ఆఫీసులో టెండర్లు తెరువబడును. అందు నిమిత్తం రు. 100—లు డిపాజిట్టు కట్టవలెను.

శీతానగరం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు ఏ టెండర్లునుగానీ, అన్ని టెండర్లనుగానీ నిరాకరించుటకును, పంచాయతీ సమితికి అనుకూలమని తోచిన ఎక్కువ టెండరును ఏ కారణము తెలుపక అంగీకరించుటకు హక్కు కలిగియున్నారు. ఆర్డరు యిచ్చిన ఒక నెలరోజులలో పై పేర్కొనిన వస్తువులు సరఫరా చేయనిచో ఆర్డరు రద్దుచేయబడును. పైన పేర్కొనిన సామాన్లు గోదావరి స్టేషనుకు 16 మైళ్లలో నున్న శీతానగరం సమితి ఆఫీసులో డెలివరీ ఇవ్వవలెను.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, శీతానగరం.

ప్రకటన

మావద్ద బంగారు కవరింగు పనులు తయారగుచున్నవి. అందమునకు, మన్నికకు "గణేష్" నగలనే కొనండి. క్యాటలాగుకు నేడే వ్రాయండి. గణేష్ గోల్డు కవరింగు వర్క్సు, S. O. పోలవరం, కృష్ణా.

నెల్లూరు ఎన్. జి. ఓ.ల సభ

నెల్లూరు, సెప్టెంబరు 18—పట్టణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు శ్రీ వై. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశమైనారు. రాష్ట్ర సంఘ కార్యవర్గ సమావేశానికి హాజరై వచ్చిన సంయుక్త కార్యదర్శి శ్రీ పి. జి. కృష్ణమూర్తి మాట్లాడారు. రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ వి. శ్రీరాములు సేవను వివరించి భవిష్యంలో సంఘానికి వారి సేవ ఆవశ్యకతను తెలిపిరు.

క్రీడా లోకం

దక్షిణ రంజీ క్రికెట్‌లో మద్రాసు విజయం

ప్రభాకర్, శేఖర్ బౌలింగ్ ప్రజ్ఞ

బెంగుళూరు, సెప్టెంబరు 18—మద్రాసు జట్టు యీ దినం మైసూరుతో పోటీ డ్రా అయినప్పటికీ మొదటి ఇన్నింగు ఆధిక్యత లభించిన కారణంగా యిప్పటికి మద్రాసు జట్టు మొత్తంపైన 22 పాయింట్లు గెలుచుకున్నందువల్ల దక్షిణమండలం రంజీ క్రికెట్ చాంపియన్‌షిప్‌ను యీసారి మళ్లీ దక్కించుకుంది.

మైసూరుపైన 1 వ ఇన్నింగులో ఆధిక్యత కలిగిన కారణాన మద్రాసుకు 5 పాయింట్లు లభించాయి. అదివరకు మద్రాసుకు 17 పాయింట్లు మొదటి పోటీలలో దక్కాయి.

మద్రాసు 237 మళ్లీ 145 పరుగులు, మైసూరు 201, మళ్లీ 8 వికెట్లకు 54 పరుగులు.

పోటీ డ్రా అయినందున మైసూరుకు 3 పాయింట్లు వచ్చాయి. మైసూరు జట్టు 2 వ ఇన్నింగులో మద్రాసు బౌలర్లు ప్రభాకర్, శేఖర్ అసమాన ప్రజ్ఞతో బంతులేసి మొత్తం 54 పరుగులకు 8 వికెట్లను ఊడబెరికి యుబగా పడగొట్టారు.

దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీలు

కృపాల్ నాయకత్వాన దక్షిణమండలం జట్టు

బెంగుళూరు, సెప్టెంబరు 18—దులీప్ ట్రోఫీకై ఉత్తర దక్షిణ మండలాల మధ్య మద్రాసులో సెప్టెంబరు 30, అక్టోబర్ 1, 2 తేదీలలో జరిగే అంతర్ మండల క్రికెట్ సెమిఫైనలు పోటీలో దక్షిణ మండలం జట్టుకు శ్రీ ఏ. జి. కృపాల్‌సింగ్ నాయకుడు, శ్రీ కస్తూరి రంగన్ వైస్‌కేప్టెన్‌గా ఉంటారు.

మద్రాసు మైసూరు జట్ల పోటీ ముగిసిన తరువాత పై జట్ల సభ్యుల పేర్లను సెలెక్షన్ కమిటీ ప్రకటించింది.

దక్షిణమండలం జట్టు:—ఏ. జి. కృపాల్ సింగ్ (కేప్టెన్), కస్తూరి రంగన్ (వైస్‌కేప్టెన్) యం. యల్. జయసింహా, ఆర్. వెంకటేష్ (వికెట్‌కీపర్) అబిదాలి (హైదరాబాదు) ఏ. జి. మిల్కాసింగ్, వి. వి. కుమార్, ప్రభాకర్‌రావు, యస్. వి. యస్. మణి, వై. సుబ్రహ్మణ్యం, వై.బి. పటేల్, 12 వ మనిషి బి. భాస్కరన్.

రిజర్వులు: ఏ. వి. జగన్నాథ్, ప్రసన్న (మైసూరు) పి. జే. జెరియప్పా (మద్రాసు).

సెలెక్షన్ కమిటీ సభ్యులుగా యం. జే. గోపాలన్ (అధ్యక్షుడు) గులాం మహ్మద్ (హైదరాబాదు), డా. కే. తిమ్మప్పయ్య (మైసూరు), పి. యం. రాఘవన్ (కేరళ), యస్. శ్రీరామన్ (మద్రాసు) సమావేశకర్త ఉన్నారు.

ఐర్లాండులో ఆస్ట్రేలియనుల పోటీ

డబ్లిన్, సెప్టెంబరు 18—ఆస్ట్రేలియన్ పర్యటకులు తమ పర్యటనలో కడపటి పోటీ ఐర్లాండు జట్టుతో ఆడుతూ అంచి తరువాత కొంత సేపటికి 291 పరుగులతో అందరూ వెంగిపోయారు.

1938 తరువాత ఆస్ట్రేలియనులు డబ్లిన్‌లో ప్రథమ పర్యాయం ఆడవచ్చినందున పోటీ చూడటానికి జనం ఎక్కువమంది వచ్చారు. బర్జ్ 110 నిమిషాలసేపు ఆడి అందరికన్నా ఎక్కువగా 60 పరుగులు చేశారు.

ఐర్లాండు జట్టు తరువాత 3 వికెట్ల నష్టానికి 24 పరుగులు సంపాదించింది.

తూర్పు రైల్వే జట్టు సెమిఫైనలుకు చేరిక

ఐ. యఫ్. ఏ. ఫుట్‌బాల్ పందాలు

కలకత్తా, సెప్టెంబరు 18—తూర్పు రైల్వే జట్టు యీ దినం ఐ. యఫ్. ఏ. ఫుట్‌బాల్ పందాలలో రాజస్థాన్ జట్టును 3—2 గోలులతో ఓడించి సెమిఫైనలు చేరుకుంది. సెమిఫైనలులో వారు మోహన్‌బాగన్ జట్టును ఎదుర్కోవలసి ఉంది. ఆట అరగంటవేళకు ఉభయ పక్షాలూ చెరి 2 గోలులు గావించి సమంగా ఉండినాయి. కాని బార్జ్ రెండవ అరగంటలో గావించిన గోలు తూర్పు రైల్వే జట్టుకు విజయం చేకూర్చింది.

రాజస్థాన్ తరుపున దామోదరన్ యస్. బానర్జీలు చెరి ఒక గోలు వేశారు.

తూర్పు రైల్వే తరపున డి. దాస్ (1) సి. కే. బానర్జి (2) గోలులు సాధించారు.

భారత నౌకా జట్టు గెలుపు

భారత నౌకా జట్టు పంజాబు జట్టును 4—1 గోలులతో ఓడించి సెమిఫైనలు చేరుకుంది. అరగంట వేళకు నౌకా జట్టు 1—0 గోలులతో పైచేయిగా ఉండింది.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ పందాలు

అన్ని విఖ్యాత జట్ల పోటీ

ఢిల్లీ, సెప్టెంబరు 16—ఇక్కడ అక్టోబరు ఆఖరువారంలో జరిగే డ్యూరాండ్ ఫుట్‌బాల్ పందాలకు అన్ని విఖ్యాత జట్లు పోటీ చేస్తాయని తెలుస్తోంది.

ఈ పందాలను గత రెండు సంవత్సరాలుగా గెలిచిన మోహన్‌బాగన్ జట్టు యీసారి యేమి చేయగల్గుతుందనే విషయమై ప్రత్యేక ఆసక్తితో గమనించవలసి ఉంది.

బర్మాలో సర్వమత సామరస్యం బిల్లు

రాజ్యాంగానికి నాలుగవ సవరణ

రంగూన్, సెప్టెంబరు 19—దేశంలోని ప్రజల కందరికీ తమ అభిమత మతాన్ని అనుసరించడానికీ, ప్రబోధించడానికీ, ప్రచారం చేయడానికి హక్కునిస్తూ బర్మా రాజ్యాంగానికి నేడు బర్మా దిగువ సభలో ఒక సవరణ బిల్లును ఆమోదించారు.

ఇక ఎగువ సభ ఆమోదం కోసం పంపించనున్న ఈ బర్మా రాజ్యాంగం నాలుగవ సవరణ బిల్లులో, దేశంలోని ఏమతాన్ని కూడా ఎవరూ వ్రాత మూలకంగా గానీ, నోటిమాటలద్వారా గానీ, ఇంకా ఏవిధానంలోగానీ అవమానించడం, దగా చేయడం మొదలైన ప్రవాదాల బారిని పడద్రోయకూడదని ప్రభుత్వం శిక్షించాలని కూడా పేర్కొన్నారు.

లండన్ నిరాయుధీకరణ సభ నిర్ణయం

ప్రజాభిప్రాయం రూపొందించాలని జయప్రకాశ్

లండన్, సెప్టెంబర్ 17—సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, కానన్ కాలిన్స్ ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహాసభ నిన్నరాత్రి ఆమోదించిన నిరాయుధీకరణ ప్రకటన నిరాయుధీకరణ తమ అంతిమ లక్ష్యంగా పని చేసేవా రందరూ సమర్థించదగిన దన్నారు.

ఈ ప్రకటనను సిద్ధపరచిన ప్రత్యేక సంఘంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా సభ్యుడు. శ్రీ నారాయణ్ ఇంకా ఇలా అన్నాడు: "ఈ నిరాయుధీకరణ ప్రకటన నానుగుణంగా, ప్రజాభిప్రాయాన్ని రూపొందించవలసిన పని 20 దేశాల పక్షాన పాల్గొన్న ప్రతినిధుల కర్తవ్యం. భారతదేశానికి సంబంధించినంతవరకు, భారత ప్రభుత్వం విధానం శాంతి, సంపూర్ణ నిరాయుధీకరణమే గనుక, వెంటనే ఈ ప్రకటనను అమలుపరచవలసిన అవసరం చాల కొద్ది. భారతదేశమే ఒక శాంత్యుద్యమం. ఈ ప్రకటన పేర్కొన్న సిద్ధాంతాలను భారతదేశం కొన్ని సంవత్సరాలుగా ప్రచారం చేస్తూనే వుంది.

"ఈ ప్రకటనలో పేర్కొన్న అణ్వాస్త్ర విసర్జన పథకం రపాస్కీ పథకం వంటి పనడం నిజమే. రపాస్కీ పథకంలో మేలయిన అంశాలు ఎన్నో ఉన్నాయి. పోలెండ్ విదేశాంగ మంత్రి శ్రీ రపాస్కీ దానిని సిద్ధపరచిన తర్వాత ప్రపంచ పరిస్థితి ఎంతో మారింది. ముందుకన్నా ఇప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కోవలసిన అవసరం ఏర్పడింది."

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రేపు లండన్ నుంచి బయలుదేరుతున్నాడు. ఈయన భారతదేశానికి తిరిగి వెళ్ళేముందు బెల్‌గ్రేడ్‌లో కొన్ని రోజులు గడుపవచ్చునని అంటున్నారు.

సోడియం రాకెట్

వర్జీనియా, సెప్టెంబర్ 18—వర్జీనియా లోని వాలప్స్‌దీవి లోడసే ప్రయోగ స్థావరం నుండి నిన్న ఉదయం "నైక్—అస్ప్" రాకెట్ నొకదానిని అమెరికా—ఫ్రాన్సుల సంయుక్త ఆధ్వర్యాన ప్రయోగించారు గాలితో 175,000 మీటర్ల ఎత్తున ఈ రాకెట్ సోడియం ఆవిరి మేఘాలను వదిలింది వాటి యాచిత్రాలనుండి "అయొనోస్ఫియర్" వాతావరణ విశేషాలు, ఉష్ణం, సాంద్ర మొదలైనవి తెలియగలవట ఫ్రెంచి శాస్త్రజ్ఞులు ఈ ప్రయోగ సమయంలో ప్రక్కనే ఉన్నారు.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ 73 యేండ్ల చరిత్రలో యిప్పటికి రెండు జట్లు మాత్రమే వరుసగా మూడేండ్లు గెలిచి బిరుదును దక్కించుకున్నవి. ఈ ప్రత్యేక గౌరవం యిటీవల దక్కించుకొన్న కడపటి జట్టు హైలాండ్ లైట్ ఇన్ ఫెంట్రీ జట్టు. అది 1895 లో యీ బిరుదును గెలుచుకుంది.

పై పందాలకు యీసారి పోటీ చేయగల విఖ్యాత జట్లు యివి: తూర్పు బెంగాల్ క్లబ్, మహ్మడన్ స్పోర్టింగ్ క్లబ్, బి. యన్. రైల్వే (అన్నీ కలకత్తానుంచి) ఆంధ్ర పోలీసు (హైదరాబాదు) ఐ. సి. యఫ్. (మద్రాసు) యు. పి. జట్టు మఫత్‌లాల్ మిల్లు జట్టు (బొంబాయి) గుజరాత్ జట్టు, బెంగుళూరు ముస్లిమ్సు (మైసూరు), రెజిమెంటల్ సెంటర్ బ్రిగేడ్, ఇ. యం. ఇ., యం. ఇ. జి. (బెంగుళూరు) ఇండియన్ నేవీ.

వృత్తి టెన్నిస్ పందాలు

రోజ్‌వాల్‌కు బిరుదు

పారిస్, సెప్టెంబర్ 17—కెన్‌రోజ్‌వాల్ (ఆస్ట్రేలియా) ప్రపంచ చాంపియన్ పంబా గొన్సాలెజ్‌ను 2—6, 6—4, 6—3, 8—6 తో ఓడించి వృత్తి టెన్నిస్ పందాల బిరుదును నేడిక్కడ గెలుచుకున్నాడు.

లూయీ అయాల ఓటమి

లండన్, సెప్టెంబర్ 18—బ్రిటిష్ వృత్తి టెన్నిస్ పందాలలో బారిమాకె (అమెరికా) చిలీ ఆటకాడు లూయీ అయాలాను మొదటి పరుస పోటీలో 9—7, 7—5 తో గెలిచాడు.

పంచోసెగూరా తెక్సు అల్మిడో జట్టు కర్ట్ నీల్సన్ (డెన్మార్కు) రాబర్ట్ హైలెట్ (ఫ్రాన్సు) జట్లును 6—3, 6—3, తో ఓడించారు.

ఇతర ఫలితాలు (మొదటివారు) సింగల్సు ల్యూహోడ్ (ఆస్ట్రేలియా) ఆరల్‌బు కోల్మెను (అమెరికా) 6—4, 6—3 తోను ఆంద్రెజెమినో స్పెయిన్, జార్జి పర్కింగ్టన్‌ను (ఆస్ట్రేలియా) 6—1., 3—6., 6—2 తోను పంచోసెగూరా (ఈక్వెడార్) రాబర్ట్ హైలెట్‌ను (ఫ్రాన్సు) 6—2, 6—2 తోను ఓడించారు.

చైనాలో మాదిరి ఒడంబడిక

జర్మనీలో కుదుర్చుకోటానికి కృశ్చేవ్ సంసిద్ధత

మాస్కో, సెప్టెంబరు 18—చైనాలో పరిస్థితులలో జరిగినట్లే జర్మనీలో కూడా అదేమార్గంలో ఒక ఒడంబడిక కుదుర్చుకోవడం సులభం, కావచ్చునన్న అభిప్రాయాన్ని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వెల్లడించినట్లు, క్రెమ్లిన్‌లో మూడు గంటలసేపు ఆయనతో సంభాషించి వచ్చిన, మాజీ ఫ్రెంచి మంత్రి పాల్‌రేనాడ్ ఫ్రెంచి విలేఖరులకు తెలిపారు.

తూర్పు జర్మనీని కూడా కమ్యూనిస్టు చైనా చేసుకున్నట్టే అన్ని రాజ్యాలవారూ లాంఛనపూర్వకంగా గుర్తించకపోయినా యథార్థంగా గుర్తించ వచ్చునని కృశ్చేవ్ అన్నారు.

కామన్వెల్తు దేశాల సభ్యుల సమావేశం

వాణిజ్య వ్యవహారాల విషయమై చర్చలకు

లండన్, సెప్టెంబరు 18—ఐరోపా యూరోపియన్ ఉమ్మడి విపణిలో బ్రిటన్ చేరినట్లయితే, వాణిజ్య వ్యవహారాల విషయంలో తాము కోరే రక్షణలను గురించి చర్చలు జరుపవానికి సు. కామన్వెల్తు దేశాల సభ్యులు నేడిక్కడ సమావేశమయ్యారు.

పాకిస్తాన్ ప్రతిపాదించిన ఈ చర్చలకు ఆస్ట్రేలియా కెనడా, న్యూజిలాండ్, రొడీషియామలాయా, న్యాసాలాండ్‌లు హాజరయ్యాయి.

'కెన్యాలో కొత్త పార్టీ సృష్టించే ఉద్దేశం లేదు'

జోమో కెన్యాటా వివరణ

కిసూమూ, సెప్టెంబరు 18—కెన్యా ఆఫ్రికన్ నాయకుడు జోమో కెన్యాటా కెన్యాలో కొత్తగా మరొక రాజకీయ పక్షాన్ని సృష్టించే అభిప్రాయం తనకు లేదని నిన్న ఇక్కడ వివరించారు.

కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (కానూ), కెన్యా ఆఫ్రికన్ డెమొక్రాటిక్ యూనియన్ (కాడూ) లు రెండూ ప్రస్తుతం కెన్యాలో బలమైన రాజకీయపక్షాలు. నైరోబీలో ప్రస్తుతం ఈ పక్షాల నాయకులమధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. పిటి అనంతరం ఒకే విధానంలో వీ రిద్దరూ పనిచేయవలసి ఉంటుంది. ఈ రెండిటి కలయికనూ ఆశిస్తున్నానని కెన్యాటా అన్నారు.

"ఇది తగాదాలకు సమయంకాదు. ఉభయులూ కలిసి పనిచేస్తేనే ఉభయులకూ శ్రేయం. స్వాతంత్ర్యం సాధించటం కూడా శీఘ్రంగా ఫలిస్తుంది" అని కెన్యాటా అన్నారు.

తూర్పు జర్మనీ ఎన్నికలు

బెర్లిన్, సెప్టెంబరు 18— తూర్పు జర్మనీలో నిన్నటి నుండి స్థానిక ఎన్నికలు ప్రారంభమయ్యాయి. కమ్యూనిస్టు ప్రాబల్యంలోని నేషనల్ ఫ్రంట్ ఏకైక పక్షం, ఒకే ఒక అభ్యర్థుల జాబితానిచ్చి, ఎన్నికలకు నిలపెట్టుతూ ప్రకటించింది. కాబట్టి వీరిలో ప్రతి వారికీ నూటికి నూరు ఓట్లు పడవచ్చునని సామూహులుగనే ఆశిస్తున్నారు.

నిన్న ఓటర్లలో అర్హులైన వారిలో నూటికి 97 మంది సాయంత్రం 4—45 గంటలకే (గ్రీన్‌విచ్‌కాలమానం) తమ ఓట్లువేసి వచ్చారు. టెలివిజన్ ప్రసంగాలలో ఈ ఎన్నిక పశ్చిమ జర్మనీ యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా శాంతి, సోషలిజంలకు ఘన విజయమని నిన్నసాయంత్రానికే నాయకులు వర్ణించి వేశారు. నిన్న తెల్లవార గట్ల 5 గంటలకే ఓటింగ్ పల్లెసీమ అంతటా ప్రారంభమయింది.

నిన్న ఓటింగ్‌లో విశేషం, ఏడాదిపాటుగా ప్రజల మధ్య కనిపించని, తూర్పు జర్మనీ ప్రధాని హెర్ ఆటో గ్రోటివాల్, మొదటి సారిగా దంపతి సమేతులై కాల్లనడకను తూర్పు బెర్లిన్ పాంకోవ్ నియోజక వర్గంలో ఓటు వేయుటానికి వచ్చారు.

గ్రోటోవాల్‌కు 67 ఏళ్ళు. గత సంవంబరు మాస్కోలో వీరికి తీవ్రంగా జబ్బుచేసింది. అప్పటినుండి బయటికి రాక ఇంటి పట్టునే ఉంటున్నారు.

31-వ డిస్కవరర్

ఉపగ్రహ ప్రయోగం

కాలిఫోర్నియా, సెప్టెంబర్ 18—వాన్ డెన్‌బర్గ్ వైమానిక స్థావరంనుండి నిన్న ఒక "డిస్కవరర్" ఉపగ్రహాన్ని అమెరికన్ వైమానికశాఖ విజయవంతంగా రోదసిలోకి ప్రయోగించినదని, ఆ ఉపగ్రహం ప్రయోగించిన రెండు గంటలలోగా ధృవముండల సమీపంగా కక్ష్యలో పరిభ్రమిస్తున్నదని వైమానిక ఉద్యోగులు ప్రకటించారు.

ఇప్పటివరకు అమెరికా 31 డిస్కవరర్ ఉపగ్రహాలను రోదసిలోకి ప్రయోగించింది, 29 ఉపగ్రహాలు విజయవంతంగా భూ పరిభ్రమణ కక్ష్యలలో చేరుకొన్నాయి.

పాక్ ఆఫ్ఘన్ వ్యవహారాల నిర్వహణలు

కరాచీ, సెప్టెంబరు 18—పాకిస్తాన్‌లోని ఆఫ్ఘనిస్తాన్ వ్యవహారాల నిర్వహణకు అరబ్ రిపబ్లిక్ రాయబారికి అనుమతి యివ్వడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించింది.

అదే విధంగా ఆఫ్ఘనిస్తాన్‌లోని పాకిస్తాన్ వ్యవహారాల నిర్వహణకు సౌదీ అరేబియాకు అనుమతి నివ్వడానికి ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం అంగీకరించింది. సౌదీ అరేబియాకు బదులు బ్రిటన్‌కు ఇవ్వ అనుమతి నివ్వడానికి ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం నిరాకరించింది.

అనేక అంచెల రాకెట్టు

రష్యా ద్వితీయ ప్రయోగం విజయవంతం

మాస్కో, సెప్టెంబరు 18—రష్యా అనేక అంచెల రాకెట్టును నిన్న రెండవసారి విజయవంతంగా ప్రయోగించిందనీ, ఈ అనేక అంచెల రాకెట్టు పసిఫిక్ సముద్రంలో 12 వేల కిలో మీటర్ల దూరంలో ప్రయాణం చేసిందని ఇక్కడ ప్రకటించారు.

ఈ రాకెట్టు కూడా సరిగా మొదటి రాకెట్టు వెళ్ళి దిగిన స్థలానికే వెళ్ళి దిగిందని "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది ఈ ప్రయోగాలు ముందు తయారీ పెరుగుతున్న పథకం ప్రకారం కొనసాగుతాయని తెలిపింది. వివరాలు వెల్లడించలేదు.

ఇరాక్‌లోని కుర్దు

తిరుగుబాటు సమాప్తి

టెహరాన్, సెప్టెంబర్ 17—ఇరాక్ ఉత్తర ప్రాంతంలోని కుర్దూ తెగవారి తిరుగుబాటును అణచివేశారని, ప్రస్తుతం అక్కడ పరిస్థితులు చక్కబడ్డాయని టెహరాన్‌లోని ఇరాక్ రాయబారి నేడు వెల్లడించారు.

ఈ తిరుగుబాటు పూర్తిగా బాహ్యాంతర కుట్రలకు సంబంధించినదిగాని, ప్రధాని ఖాసిం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రారంభించినది కాదని కూడా చెప్పారు.



సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, 86, నైనియప్పనాయిక్ స్ట్రీట్, మద్రాసు 3.

టెండరు నోటీసు

మార్కాపురం పంచాయతీ

ఈ దిగువ కనుపరచిన పనులకు మార్కాపురం పంచాయతీ (కర్నూలు జిల్లా) కార్యనిర్వహణాధికారిగారిచే 30—9—61 తేదీ సాయంత్రము 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదే దినము సాయంత్రము 5 గంటలకు హాజరు అయిన టెండర్‌దార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పనివేళలు కాలమందు తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు.	పని పేరు.	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావతుమొత్తం.
1.	2.	3.	4.
1.	పెద్ద రామస్వామి దేవాలయంనుండి, గోసు సుబ్బ పేరయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	4530/—	228/—
2.	సుబ్రమ్మ సోడా అంగడినుండి అక్కమ్మ భావి వరకు సిమెంటు రోడ్డు వేయుట.	3200/—	160/—
3.	కొండిశెట్టి వెంకటేశ్వర్లు యింటినుండి చెరుకూరి నారాయణ యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	3900/—	195/—
4.	8 వ వార్డులో జువ్విచెట్టు నుండి, కల్లు పిచ్చయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	5300/—	265/—
5.	8 వ వార్డు జువ్విచెట్టు నుండి రామస్వామి దేవాలయము వరకు సిమెంటు రోడ్డు వేయుట.	4100/—	205/—
6.	10 వ వార్డులో గుంటూరు కోటయ్య యింటినుండి రావినూతలకోసు పోలు వరకు సిమెంటు రోడ్డు వేయుట.	10,000/—	500/—
7.	అల్లీ సాహెబ్ యింటినుండి దొడ్డా నాగి రెడ్డి యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	4400/—	220/—
8.	కూరగాయల మార్కెట్టు కట్టుట.	30,000/—	1500/—
9.	బడ్డు సుబ్బరాయుడు ఇంటినుండి వై. పాలెం రోడ్డువరకు సీలుకోటు వేయుట.	1700/—	85/—
10.	దేవాలయంనుండి రథము వరకు సీలుకోటు చేయుట.	1200/—	60/—
11.	రాధాకృష్ణ సినిమాహాలునుండి క్రిష్టియనుల భావివరకు మెటలు రోడ్డు వేయుట.	1200/—	60/—
12.	3 వ వార్డులో పోలేరమ్మ గుడి బట్టు మెటలు రోడ్డు వేయుట.	700/—	35/—
13.	పోస్టాఫీసు నుండి కంభం రోడ్డువరకు మెటలు రోడ్డు వేయుట.	710/—	36/—
14.	మూదాల కనకమ్మ యింటినుండి, జట ప్రోలు వెంకయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	2000/—	100/—
15.	కరవాల్‌ఖాన్ యింటి వద్ద నుండి షేకు ముర్తుజా ఆలీ యింటి వరకు సిమెంటు రోడ్డు వేయుట.	1300/—	65/—
16.	మూర్తి చలమయ్య యింటివద్ద నుండి బొగ్గరపు శేషయ్య యింటివరకు సిమెంటు రోడ్డు వేయుట.	1400/—	70/—
17.	రాజాజి వీధి రోడ్డుకు సీలు కోటువేయుట.	2400/—	120/—

(సం.) ఇ. నరసిరెడ్డి, కార్యనిర్వాహణాధికారి.



ఏంటిసిపేటెడ్ ఎండోమెంటు పట్టా నాకెలా సహాయపడింది?

ఏంటిసిపేటెడ్ ఎండోమెంటు పట్టా ఆకర్షణీయమైన రూపంలో జీవిత భీమాయే. ఇది జీవితం భీమా చేయడమే గాక, పట్టా జీవితకాలములో కొన్ని సందర్భములలో అతడికి ఏక మొత్తాలుగా డబ్బును సమకూడుస్తుంది. మీ ద్రవ్యాన్ని తగువిధంగా ఏర్పాటుచేసుకుందుకు, అదే సమయంలో మీ కుటుంబానికి భద్రత సమకూర్చడానికికూడా ఇది మంచిమార్గం. ప్రీమియములు—మీ వయస్సు, భీమా మొత్తము, పట్టాకాలము మొ॥ అనేక విషయాలపై ఆధారపడి వుంటాయి. (పై ఉదాహరణలో ప్రీమియం నెలకు సుమారు రు. 47 లు).

ఏంటిసిపేటెడ్ ఎండోమెంటు పట్టా మీకెలా సహాయపడగలదో జీవిత భీమా ఏజెంటును అడిగి తెల్సుకోండి.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటిలేదు

ASP/LIC-5

పర్వతారోహణ యత్నంలో ముగ్గురు రష్యన్ల మృతి

మాస్కో, సెప్టెంబరు 18—చైనా సరిహద్దు సమీపంలోని 24410 అడుగుల ఔన్నత్యంగల పాబెడా శిఖరాన్ని అధిరోహించే ప్రయత్నంలో ముగ్గురు రష్యా పర్వతారోహణ ప్రముఖులు మరణించారని తెలుస్తోంది. మొత్తం ఈ పర్వతారోహణ ప్రయత్నంలో ఆరుగురు పాల్గొన్నారని కూడా తెలుస్తోంది.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం తూ. గో. జిల్లా
కుష్టు బొల్లి మేహవాడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ-
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.
బ్రాంచీలు: వాల్తేరు ఆర్. ఎస్.
సికింద్రాబాద్ — 3560 కింగ్సువే

ఏజెంట్లు కావలెను

1962—ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు—ఆకర్షవంతమైన వివిధ నమూనాలలో—ధరలు సరసం — మంచి కమీషన్. సమర్థులైన ఏజెంట్లు కావాలి

JOTHI ART CALENDARS, SIVAKASI.

మీరు నిద్రించునప్పుడు ఉబ్బసపు తెమడను సడలించును

ఉసిరి దగ్గియుట, దగ్గు, శ్లేష్మము, గొంతు నొప్పి, ఉబ్బసము, రొమ్ము నొప్పి పడిశం మరియు శ్వాసక్రమం మొదలగు వ్యాధులతో బాధపడు వేలకొలది రోగులు ఇక వీటికి భయపడనక్కరలేదు. అమెరికా దేశపు ఆధునిక కొనుగొన్న శాస్త్రోక్తముగా తయారైన ఈమందు, గొంతు, ముక్కు మొదలగు భాగములకు రక్తము ద్వారా వ్యాపించి శ్లేష్మమును హరించును. మీకు వెంటనే ఊపిరి బాగుగావచ్చును. దగ్గు శ్లేష్మము తగ్గి వినిపిద్దవరకు నిచ్చింతగా నిద్రించగలరు. పూర్తిగా తృప్తి నివ్వకుంటే గ్యారంటీ సొమ్ము ఇవ్వబడును మెండకో (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.

ఎగ్జిమాకు

మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

దీనినే అడగండి



LITTLE'S
లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్సు లిమిటెడ్, మద్రాసు—2.

రేడియో

(గురువారం, సెప్టెంబర్ 21)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ 7—00 తె. వా, 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 సంగీత పరిచయము కార్యక్రమం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 కార్మికుల కార్యక్రమం 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1—30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా, 7—15 కలం—మే—షేర్, 7—30 పుస్తక సమీక్ష: కె. బాలేందుశేఖరం, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 అఖిల భారత సంగీత రూపక కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 10—00 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 పి. విశ్వనాథం:వీణ, 1—00 నేతి శ్రీరామశర్మ, 2—00 నేతి శ్రీరామశర్మ, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం 9—00 ఆం. వా, 9—15 లలిత సంగీత్: వై. శారదాదేవి, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని:సదాశివబ్రహ్మేంద్ర కీర్తనలు, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా, 7—15 దెందులూరి డి. నాగయ్య:నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 వీణ:నిలయవిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 దెందులూరి డి. నాగయ్య: నాదస్వరం, 1—50 తె. వా, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 పుస్తక సమీక్ష (హైదరాబాదు నుండి రిలే), 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40 లలిత సంగీతం: పి. సీత, ఎ. సత్యవతి, వి. లక్ష్మి, ఎస్. వి. గోవిందాచార్యులు, 9—00 ఆం. వా, 9—15 ఫిల్మ్ సంగీతం, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమం 'సీడ్స్ ఆఫ్‌ది సాయిల్' (తెలుగు), 10—00 సంగీత నాటికా గీతాలు: శ్రీనివాస కళ్యాణం: యక్షగానం, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—30 వాద్య సంగీతం, 7—30 లక్ష్మీఅర్జున్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి 1—40 హిం. వా, 1—50 గీతమంజరి 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 కె. ఎల్. జగన్నాథన్:నాదస్వరం, 6—10 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 8—45 సంగీతమాల ఎస్. ఎల్. వసంతకుమారి, 9—00 టి. ఆర్. జి.రావు: వేణువు, 9—30 అఖిలభారత సంగీత రూపక కార్యక్రమం, 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గానమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా, 6—20 వి. ఆర్. అలమేలు, 7—00 తె. వా, 7—15 వీణాధ్యయం:నిలయ విద్వాంసులు, 7—45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే), 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా, 9—25 వాద్య సంగీతం, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమం సూరత్‌ఘర్ వ్యవసాయ కేంద్రం (తెలుగు), (విజయవాడ నుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

ఉల్లిగడ్డల వర్తకుల సంఘం

మద్రాసు, సెప్టెంబరు 18— ఉల్లిగడ్డల వర్తక సంఘ వార్షిక సర్వసభ సమావేశం ఇటీవల జరిగింది. నూతన కార్యవర్గం— అధ్యక్షుడు: శ్రీ టి. మద్దిలేటిరెడ్డి, ఉపాధ్యక్షుడు: జి. వెంకట రమణప్ప శెట్టి, కార్యదర్శి: శ్రీ సత్యనారాయణ శెట్టి, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎం. బాలసుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీ బి. వాగిరెడ్డి.

రవీంద్ర భారతి విశ్వవిద్యాలయం

విశ్వకవి గృహంలోనే స్థాపించటానికి బిల్లు

కలకత్తా, సెప్టెంబరు 19— సంగీత, నాటక, నృత్య, విశ్వవిద్యాలయాన్నొకదానిని, విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ వంశకులు పురాణ గృహంలోనే ఏర్పాటు చేయటానికి పశ్చిమ బెంగాలు శాసనసభలో, నిన్న ముఖ్య మంత్రి శ్రీ బి. సి. రాయ్ ఒక బిల్లు ప్రవేశపెట్టారు.

పశ్చిమ బెంగాలులో డీనితో ఆరు విశ్వవిద్యాలయాలు కాగలవు. "రవీంద్ర భారతి" అన్నపేరిట ప్రతిష్ఠించే ఈ విశ్వవిద్యాలయం రవీంద్రుని విజ్ఞానము, భావాలు ఆదర్శాలూ, ముందు తరాలవారిలో పెంపొందించే ఆశయంతో పనిచేస్తూ మహాకవికి గౌరవం పెల్లిడించేదిగా ఉండాలని ఆశిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ మే నెలలో ఈ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేశారు. బిల్లుపై చర్చ నేడు జరుగుతున్నది.

'ప్రాజెక్టు'లకై రుణాలు

అమెరికాకు ప్రతినిధి సంఘ ప్రయాణం

ఢిల్లీ, సెప్టెంబరు 19—గుజరాత్‌లో 'షత్రంజీ' ప్రాజెక్టు, ఒరిస్సాలోని సాలాందీ ప్రాజెక్టు, పంజాబు మురుగు పథకాలకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుండి ఋణ సేకరణకై, ప్రభుత్వ ప్రతినిధి సంఘం ఒకటి, కేంద్ర జలవిద్యుత్‌శాఖ కార్యదర్శి శ్రీ. యం. ఆర్. సచ్‌దేవ్ నాయకత్వాన, మూడు రాష్ట్రాల ముఖ్య ఇంజనీర్లతో సహా, సెప్టెంబరు 20 న అమెరికా బయలుదేరుతున్నది. ఋణం ఇయ్యటానికి అంతర్జాతీయ సంస్థ ప్రోత్సాహం చూపించి ఉన్నది.

షత్రంజీ ప్రాజెక్టుకు మూడవ ప్రణాళికలో 73 కోట్ల రూపాయల ఖర్చు అంచనా వేశారు. గుజరాత్‌లో 86,000 ఎకరాలు దీనిక్రింద సాగుకాగలవు. ఒరిస్సాలో సాలాందీ ప్రాజెక్టు క్రింద 327,000 ఎకరాలు సాగు కాగలవు. దీనికి రు. 3 కోట్ల నలభై ఆరు లక్షలు మాత్రం కేటాయించారు. పంజాబు మురుగు పథకాల క్రింద 39 లక్షల ఎకరాల మేర ముంపులేకుండా చేయటానికి 68 కోట్ల 81 లక్షల రూపాయల ప్రాజెక్టు కట్టవలసి వస్తుంది. కాని అంతఖర్చు చేయలేక ప్రస్తుతానికి 10 కోట్ల 12 లక్షల రూపాయల ప్రాజెక్టును మూడవ ప్రణాళికలో చేర్చుకొన్నారు.

గత ఏడాదిలో ప్రపంచ బ్యాంకు సంస్థల రుణాలు

సగం భాగం దక్షిణ నైరుతి ఆసియాఖండానికే అందాయి

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 18—ప్రపంచ బ్యాంకు, బ్యాంకు అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి నిధి సంఘాలు 1960—61లో వివిధ దేశాలకు ఇచ్చిన ఋణాలు 7110 లక్షల డాలర్లలో సగంపైగా చెల్లు, ఆసియా ఖండ, దక్షిణ నైరుతి ప్రాంత దేశాలకే అందినవని నివేదికనుబట్టి తెలుస్తోంది.

ఆఫ్రికా ఖండానికి మొత్తంపై 300 కోట్ల డాలర్లు పశ్చిమ యూరపుకు 550 లక్షల డాలర్లు, పశ్చిమార్ధగోళంలో దేశాలకు 1600 కోట్ల డాలర్లు ప్రపంచ సంస్థలు రుణరూపేణా ఇచ్చాయి.

గత సంవత్సరంలో బ్యాంకు అప్పులు తీయటంలో భారతదేశందే అగ్రస్థానం. 1500 లక్షల డాలర్లు భారతదేశం, 1320 లక్షల డాలర్లు జపాన్, 1050 లక్షల డాలర్లు పాకిస్తాన్ అప్పులు చేసి తొలి వరుసలో నిలచాయి. పాకిస్తాన్ కిచ్చిన అప్పులో 900 లక్షల డాలర్లు, భారత పాకిస్తాన్ల మధ్య జరిగిన సింధు జలాల ఒడంబడిక ప్రకారం సింధునది ప్రాంత అభివృద్ధికై కేటాయించి యిచ్చారు.

భారతదేశానికి 1010 లక్షల డాలర్లు కొత్తగా ఏర్పడిన 'ఇడా' సంస్థ అప్పుగా ఇచ్చింది. ఇందులో 600 లక్షల డాలర్లు రహదార్ల అభివృద్ధికై కేటాయించి ఇచ్చారు. "ఇడా" సంస జాతీయాభివృద్ధి కలాపాలకై, 50 సంవత్సరాల రుణాలను వడ్డీలేకుండా ఇచ్చేందుకు ఏర్పడిన నూతన ప్రపంచ సహాయ నిధి సంస్థ.

ప్రపంచ బ్యాంకు ప్రకటించిన 1960—61 వార్షిక నివేదికలో, సంస్థ ఏర్పడిన 15 సంవత్సరాలలో 432 కోట్ల డాలర్లను వివిధ దేశాలకు ఋణాలుగా ఇచ్చినట్లు చెల్లడించారు.

మానిటరీ ఫండ్

ఈ ఉభయ సంస్థల కార్యకలాపాలను వియన్నాలో నేడు సమావేశమవుతూన్న అంతర్జాతీయ మానిటరీ ఫండ్ సంస్థ కార్యవర్గం పరిశీలిస్తున్నది.

సంస్థలో సభ్యులైన దేశాలనుండి, సంస్థకు ఇతోధికంగా నిధులు అప్పురూపాననైనా చేకూర్చాలని కార్యవర్గం ఇప్పుడు ఆలోచిస్తున్నది.

ప్రపంచ పరిస్థితులు మారుతూన్న దృష్ట్యా ప్రస్తుతం సంస్థవద్ద నిల్వ ఉన్న 1500 కోట్ల డాలర్లూ, అప్పులు ఇవ్వటానికి చాలక పోవచ్చును గాన ముందుగానే జాగ్రత్తపడి ధనిక సభ్యులనుండి నిధికి అప్పులు చేయాలని కార్యవర్గం నిర్ణయిస్తున్నారు.

సమావేశం నేటినుండి ఐదు రోజులు జరుగుతున్నది. మంగళవారం సమావేశంలో బ్రిటిష్ ఆర్థిక మంత్రి సెల్విన్ లాయిడ్ ఒక ముఖ్యమైన [illegible] కొంటున్నారు.

దేశంలో రాజకీయ ఖైదీల విడుదల

ప్రధాని శ్రీ నెహ్రూకు శ్రీ అజయ్‌ఘోష్ విజ్ఞప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 19—వివిధ రాష్ట్రాలలో రాజకీయ బందీలుగా ఉన్నవారిని, అజ్ఞాతంలో ఉన్నవారిపై గల నిర్బంధాలను త్వరగా తొలగించేటట్లు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అజయ్‌ఘోష్ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

1948 నుండీ రాజకీయ ఖైదీలుగా కారాగారంలో ఉన్న 63 మంది పేర్లను, అజ్ఞాతంలో ఉన్న 6 గురి పేర్లను వీరు ప్రధాని నెహ్రూకు తెలియజేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన్న ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎస్. ఏ. డాంగే, ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్, భూపేశ్ గుప్తా, సోహన్‌సింగ్‌భక్నా ఉన్నారు.

ఈ రాజకీయ బందీలలో చాలామంది నిర్బంధకాలంతో కూడా చేర్చితే 10 నుండి 12 సంవత్సరాలవరకూ కారాగార శిక్షను అనుభవించారని వీ రన్నారు. ఈ బందీల విడుదలకై, కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి పట్ల ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తప్ప మిగత అన్ని రాష్ట్రాలవారు సానుభూతి చూపడం లేదనీ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాల దృష్ట్యా కాకుండా నైతిక దృష్ట్యా పరిష్కరించాలని శ్రీ నెహ్రూను కోరారు.

ఈ బందీలకు సంబంధించిన నేరాలన్నీ 1948—50 సంవత్సరాల మధ్యకాలానికి సంబంధించి ఉన్నందున, భారత రాజ్యాంగ చట్టం అప్పట్లో అమలులోనికి రాలేదనీ, వీరందరు తమ తమ పార్టీల విధానాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య, శాంతియుత మార్గాల ద్వారా పనిచేయడానికి సమ్మతిస్తున్నారని తెలియచేయడం జరిగింది.

పై విజ్ఞాపన పత్రం మేరకు పశ్చిమ బెంగాల్‌లో 32 మంది, తమిళనాడులో 13 మంది, బీహారులో 11 మంది, పంజాబులో 5 గురు, ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు బందీలుగా ఉన్నారు.

రస్సెల్ అరెస్టు

నెహ్రూ వ్యాఖ్యపై లండన్ మేయర్ విమర్శ

కలకత్తా, సెప్టెంబరు 18— బ్రిటన్‌లో ప్రముఖ వేదాంతి బెర్ట్రండ్ రస్సెల్ అణ్వస్త్ర సత్యాగ్రహంలో అరెస్టవటంపై భారత ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించటం విచారణీయమని లండన్ మేయర్ సర్ బెర్నార్డు వాలీకోహెన్ నేడు తన గౌరవార్థం పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, కలకత్తా మేయర్ శ్రీ ఆర్. ఎన్. మజుందార్, ప. బెంగాల్ హోం మంత్రి శ్రీ కె. పి. ముఖర్జీ ప్రభృతుల సమక్షంలో ఇచ్చిన అల్పాహార విందులో ప్రసంగిస్తూ అన్నారు.

ఒకరి అంతరంగిక విషయాలపై మరొకరు ఏ విధమైన చర్చలు సాగించరాదనేది బృహత్ కామన్వెల్తు రాజ్యాల మధ్య ప్రాథమిక నీతి అని నేను నమ్ముతున్నాను. ఇంగ్లాండు అంతరంగిక వ్యవహారాలపై విమర్శలు, నే నిక్కడికి వచ్చిన కొద్ది సేపటి కాలంలోనే వినవలసివచ్చినందుకు నేను విచారిస్తున్నాను'' అని లండన్ మేయర్ అన్నారు.

(నిన్న ప్రధాని నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో అణ్వస్త్ర నిషేధ ఉద్యమంలో వృద్ధ వీరుడు బెర్ట్రండ్ రస్సెల్ సాహసాన్ని ప్రశంసిస్తూ నేను ఆయనను చూచి ఈర్ష్యపడుతున్నాను అన్నారు.)

బీహారు కాంగ్రెసు ఎన్నికల సంఘ పరిశీలన

పాట్నా, సెప్టెంబరు 19—బీహారు రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెసు అభ్యర్థుల సిఫార్సులను గురించి రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం తీవ్రంగా పరిశీలిస్తున్నది. సాధ్యమైనంతవరకూ ఏకగ్రీవమైన అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ అన్సారీ అన్నారు. ఈ సమావేశాలలో భారత కాంగ్రెసు పరిశీలకులు కూడా పాల్గొంటున్నారు. అభ్యర్థుల నిర్ణయాలపై ఏలాంటి భేదాభిప్రాయాలు చెలరేగకుండా అందరికీ ఆమోదయోగ్యమైన ఒక జాబితాను తయారు చేయటానికి ఎన్నికల సంఘ సభ్యులందరూ సహకరించవలసిందిగా శ్రీ అన్సారీ ఒక విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షుల నిర్ణయాలలో తీసుకోవలసిన విధానాలను గురించి 90 నిముషాలకాలం తీవ్రమైన చర్చలు జరిగాయి. కాంగ్రెసు టికెట్లకై 2 వేలమందికిపైగా కార్యకర్తలు దరఖాస్తులు పంపుకొన్నారు. ఈ దినంనుండి జిల్లాలవారీగా అభ్యర్థుల నిర్ణయాలు జరుగుతవి.

ప్రత్యక్ష జీవితంలో 'స్టంటు సినిమా'

కాన్పూర్, సెప్టెంబరు 17—గత శుక్రవారంనాడు కాన్పూరు, హీరామంక పర్వాపేటలో ఒక కారు వేగంగా పోతూంటే కారు లోంచి ఒకవ్యక్తి, రక్షించండి రక్షించండి అని కేకలువేస్తూ చేతులాడించటం ప్రజలు చూచి పోలీసులకు రిపోర్టు చేశారు. పోలీసుకారు వచ్చి వెంటాడటం ప్రారంభించేలోగా, కారు ఆకస్మాత్తుగా ఆపి, ముగ్గురు కారులో నుంచి బయటకు ఉరికి అందకుండా సందుగొందుల్లోకి పారిపోయారు.

కారులో మిగిలిన వ్యక్తి, ఒక ఇంటి విషయంలో కొందరితో తనకు తగాదా వచ్చిందనీ, తనను బలవంతంగా కారులో వేసుకొని హత్య చేయటానికి లాక్కుపోతున్నారని పోలీసులకు తెలిపాడు.

పోలీసులు కారు డ్రైవరును అరెస్టుచేసి తప్పించుకొన్నవారి [illegible] వెదుకుతున్నారు.

(ఐ. ఎన్. ఎస్.)

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ముసాయిదా

కార్యవర్గ చర్చలు

ఢిల్లీ, సెప్టెంబరు 19—కాంగ్రెస్ కార్యవర్గం నిన్న 6 గంటలసేపు ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై అసంపూర్ణంగా చర్చించారు. శ్రీ నెహ్రూ యీ ముసాయిదాను తయారు చేశారు.

కార్యవర్గం నేడు మళ్ళీ సమావేశమైన పిదట దాదాపు 6 వేల పదాలు ఉన్న యీ ప్రణాళికను పత్రికలకు విడుదల చేస్తారని తెలుస్తున్నది. మధురై కాంగ్రెస్ సమావేశంలో యిది ఆమోదంకోసం ఈ ముసాయిదాను ప్రతిపాదిస్తారు.

ఈ ముసాయిదాను ప్రధానంగా భావనగర్ కాంగ్రెస్ మహాసభ నిర్ణయానుసారం తయారు చేశారు. పరికొత్త అంతర్జాతీయ పరిస్థితి, జాతీయ సమైక్యత మతతత్వ విరోధక చర్యలను గూర్చి ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రుల నిర్ణయాలను మాత్రం కొత్తగా ముసాయిదాలో చేర్చారు.

నిన్నటి సమావేశంలో అన్ని దేశ భాషలకు దేవనాగరి లిపి అనుసరించడమా లేదా అను వివాదాస్పదమైన ప్రశ్నపై కొంత చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. కాని చివరన ఎన్నికల ప్రణాళికలో యీ ప్రశ్నను ప్రస్తావించరాదని నిర్ణయించారు.

దేశీయ సమస్యలను గూర్చి ముసాయిదా ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ రంగ విస్తరణకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని మళ్ళీ పేర్కొంటారు. ముఖ్య జీవితావసర వస్తువుల ధరల స్థిరీకరణ, రాబడిలోగల వ్యత్యాసాల తగ్గింపుకు తగిన పన్నుల పద్ధతి అభివృద్ధికి హెచ్చు వసతులను గూర్చి ముసాయిదాలో హామీ యిస్తారు. మూడో ప్రణాళిక క్రింద నిర్బంధ ప్రాథమిక విద్యకోసం కాంగ్రెస్ కార్యక్రమాన్ని మళ్ళీ పేర్కొంటారు.

అంతర్జాతీయ సమస్యలపై ప్రభుత్వ వలస రాజ్య వ్యతిరేక విధానాన్ని నిరాయుధీకరణ విధానాన్ని మరొకసారి వివరిస్తూ, భారత భూభాగంపై దురాక్రమణ బారినుండి రక్షణ, చైనా దురాక్రమణ తొలగింపు విషయాలను గూర్చి గట్టి ప్రకటన చేస్తారు.

వైమానికదళ శిక్షణ కళాశాల

హైదరాబాదుకు బదిలీకి కారణాలు

(ఆంధ్రప్రభ సైనిక ప్రతినిధి)

ఢిల్లీ, సెప్టెంబరు 18—జోధ్‌పూర్‌లోని వైమానిక దళ శిక్షణ కళాశాలను హైదరాబాదుకు మార్చే విషయమై చాలా కాలం క్రితం ఆమోదించారు. జాతీయ రక్షణ అకాడమీ నుంచి కానీ లేక కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదలయిన ఇతర శాఖల నుంచి నేరుగా కానీ వచ్చే వైమానికులకు ఈ కళాశాలలో శిక్షణ ఇస్తారు.

వైమానిక కళాశాలకు జోధపూర్ అన్ని విధాల అనువుగానే ఉన్నది కాని ఇక్కడ ఉష్ణం మరీ ఎక్కువ. తరుచు ఇసుక తుపానులు వస్తూవుండటం వల్ల వైమానికుల శిక్షణకు అంతరాయం కలుగుతూ ఉంటుంది. ఈ ఇబ్బందులవల్లనే బదిలీ విషయమై యోచించ వలసివచ్చింది. జోధపూర్‌లో ప్రాచీన కాలపు రాజ భవనాలు కళాశాల కార్యాలయాలకు ఎంతో సదుపాయంగా ఉన్నాయి. నివాసానికి కూడా సమగ్రముయిన వసతుల ఉన్నాయి. విమానాలు నడిచేందుకు చాలా డబ్బు వెచ్చించి కాంక్రీటు బాటలను నిర్మించారు.

వైమానిక శిక్షణ అధిష్ఠానం బెంగుళూరులో ఉండటం వల్ల జోధపూర్ మరీ దూరం అయిపోవడం, జోధపూర్ భారత—పాకిస్తాన్ సరిహద్దుకు మరీ సమీపంలో ఉండటం రాజస్థాన్‌లో రోడ్ల వసతులు ఎక్కువగా ఉండటం ఈ బదిలీకి ముఖ్య కారణాలు.

హైదరాబాదులో జట్ శిక్షణ సంస్థ, రవాణా శిక్షణ సంస్థలు కూడా ఉండటం వల్ల ఆ నగరం భారత వైమానిక శిక్షణకు కీలక స్థానం కాగలదు.

సమితికి మీనన్ ప్రయాణం

బొంబాయి, సెప్టెంబరు 19—నేటి ఉదయం వేకువఝామున భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ప్రారంభం కావలసి ఉన్న ఐక్యరాజ్యసమితి సమావేశంలో భారత ప్రతినిధి వర్గ నాయకత్వం వహించ డానికి ఇక్కడినుంచి విమానంలో లండన్ మీదుగా న్యూయార్కు బయలుదేరి వెళ్ళారు.

వచ్చే ఎన్నికలలో ఉత్తర బొంబాయి నియోజకవర్గంనుండి శ్రీ మీనన్ పోటీ చేయడం లేదన్న అపవాదులను శ్రీ మీనన్ ఖండించారు. "కాంగ్రెసుపార్టీ ఈ నియోజక వర్గంనుండి తన అభ్యర్థిగా అధికారరీత్యా నాపేరు ప్రకటించింది. దానిని మార్చే ప్రశ్న లేదు'' అని శ్రీ మీనన్ అన్నారు.

ఢిల్లీ, సెప్టెంబరు 19—సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న రాత్రి బొంబాయి మీదుగా న్యూయార్కు బయలుదేరారు.

ఢిల్లీనుండి బయలుదేరేముందు పత్రికా విలేఖరులు శ్రీ హామర్షెల్డు విమానం కనిపించడం లేదనువార్తను తెలియ చేయగా అలాంటివార్త విన్నందుకు చింతిస్తున్నట్లు, అది నిజం కాదని తను ఆశిస్తున్నట్లు శ్రీ మీనన్ చెప్పారు.

శ్రీ హామర్షెల్డుకు ఏదైనా ప్రమాదం సంభవించే ఎడల సమితి సమావేశానికి ఇబ్బంది కలుగు తుందా అని ప్రశ్నించగా సమావేశం యథాప్రకారం జరుగుతుందని తను ఆశిస్తున్నట్లు సమాధానం ఇచ్చారు.

పాలం విమానాశ్రయంలో శ్రీ మీనన్‌కు శ్రీమతి ఇందిరాగాంధీ, మూడు సైనిక శాఖల అధిపతులు, విదేశాంగ రక్షణశాఖల కార్యదర్శులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు, విజయ [illegible] వీడ్కోలు చెప్పారు.

మా ర్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —19

సవరన్ 8 గ్రాములు	97—00
పాట్నా బంగారు 10 గ్రాములు	127—30
మూసా బంగారం 10 గ్రాములు	125—50
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—00
విల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ మేలురకం నరకు రు. 81—50
మధ్యరకం రూ. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా)
రెడీ రు. 194—00
1962 జనవరి రూ. 171—00
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా పన్నులో సహా) క్విలన్ రు. 42/00
రాజా అంబు రు. 41/25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం రు. 30/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 19—

వెండి రెడీ	203/10
వాయిదా	204/40
బంగారం రెడీ	125/30
వాయిదా	125/20
సవరను	96/25

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	161—62
అవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	36—75
వేరుసెనగ జనవరి	207—37
ప్రత్తి గింజలు జనవరి	92—50
వేరుసెనగ రెడీ	45—50
అవిసెగింజలు రెడీ	39—37
అవిసె నూనె రెడీ	18—05
ఆముదం నూనె	33—25
వేరుసెనగ నూనె రెడీ	20—65
మొగలాయిజరిలా ప్రత్తి మార్చి	609—00

న్యూయార్కు ప్రత్తి ధర

(డిశంబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ —18

నేటి ప్రారంభ ధర	35—20
నేటి ముగింపు ధర	35—11

తృతీయ ప్రణాళికలో మానవశక్తి ప్రాధాన్యం

సాంకేతిక శిక్షణ వసతులపై శ్రీ నందా వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 18—తృతీయ ప్రణాళికా కాలంలో వివిధ రకాల యంత్రాలను క్రమబద్ధంలో ఉపయోగించి, దేశీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు మానవశక్తిని క్రమబద్ధమైన విధానంలో వినియోగించుకొనవలసిన అవసరం హెచ్చుగా వున్నదనీ, ఇందుకు సాంకేతిక శిక్షణ వసతులు అవసరమనీ కేంద్ర కార్మిక శాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

అరబ్—కా—సహాయ్‌లో జరిగిన సాంకేతిక వారోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నందా ఇటా అన్నారు: భవిష్యత్తులో మనకు హెచ్చుగా సాంకేతిక నిపుణుల అవసరం వుంది. జాతీయ ఆర్థికాభివృద్ధికి మానవ, యాంత్రిక శక్తుల సమన్వయ కృషి హెచ్చుగా అవసరం. తృతీయ ప్రణాళికలో మనకు అదనంగా 13 లక్షల సాంకేతిక సిబ్బంది అవసర మేర్పడుతున్నది. ఇందులో 8 లక్షల వరకూ ఇంజనీర్లు అవసరం.

వివిధ రాష్ట్రాలలో స్థానిక వనరులకు అనుగుణంగా సాంకేతిక నిపుణులకు శిక్షణ వసతులు ఏర్పాటు చేయటం జరుగుతూ వుంది. ప్రస్తుతం మనదేశంలో 167 సాంకేతిక శిక్షణ కేంద్రాలలో 40 వేల మందికి తర్ఫీదు ఇవ్వటానికి హెచ్చు వసతులు వున్నవి. 3 వ ప్రణాళికలో ఈ విద్యాలయాలను 318 వరకూ పెంచి విద్యార్థుల సంఖ్య 1 లక్ష వరకూ పెంచాలని తీర్మానించుకొన్నాము.

ద్వితీయ ప్రణాళికా కాలంలో సాంకేతిక సిబ్బంది శిక్షణ వసతులు 10 వేలమందినుండి 40 వేల మంది వరకూ పెంచినా, దేశంలో సాంకేతిక నిపుణుల కొరత ఇంకా తీరలేదు. ఈ సాంకేతిక శిక్షణ కేంద్రాలలో అధ్యాపకులుగా పనిచేసేవారికి 3 కేంద్ర శిక్షణాలయాలు పనిచేస్తున్నవి. తృతీయ ప్రణాళికలో ఈ విద్యాలయాల సంఖ్య 6 వరకూ పెంచటం జరుగుతుంది.

ఈ సాంకేతిక విద్యా కార్యక్రమంలో ప్రభుత్వం చేస్తున్న కృషివల్ల హెచ్చుగా సాంకేతిక నిపుణులను తయారు చేయటం జరుగగలదు. కావీ ఉత్పత్తిలో నాణ్యత చేకూర్చి, దుబారా ఖర్చుల నివారించి, అధికోత్పత్తిని సాధించేందుకు వివిధ పరిశ్రమలు కూడా కొన్ని శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తే లాభదాయకంగా వుంటుందని భావిస్తున్నాను.

ఢిల్లీ ప్రధాన కమీషనర్ శ్రీ భగ్వాన్ సహాయ్ స్వాగతం చెప్పారు.

రక్షణ మంత్రిత్వ శాఖ

రీసర్చి, అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్

మద్రాసులోనూ, విశాఖపట్టణములోనూ డిఫెన్సు ఎస్టాబ్లిష్‌మెంటులలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) అసోసియేట్ మెంబర్‌షిప్ ఏ అండ్ బి పరీక్ష సెక్షనులు తీసుకునే నిమిత్తం పరిమితంగా కొంతమంది విద్యార్థులకు శిక్షణ యిచ్చేందుకు ఏర్పాటు చేయబడ్డ పార్టు టైం సాయంత్రం తరగతులలో చేరటానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

అర్హత: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు (ఇండియా) లో ఇదివరకే రిజిస్టరు అయిన విద్యార్థులు, ఇన్‌స్టిట్యూషన్ బైలా 11 ప్రకారం రిజిస్ట్రేషన్‌కు అన్యథా అర్హులైనవారు చేరవచ్చును. పై రెండు తరగతులలో దరిమిలా తెలిపిన వారి విషయంలో కోర్సు ప్రారంభమైన 1 సం. లోగా రిజిస్టరు చేయించుకోవబడని విద్యార్థులు కోర్సు కొనసాగించడానికి అనుమతింపబడరు.

కోర్సు కాలపరిమితి: 1961 నవంబరు 1 నుంచి ప్రారంభమై శిక్షణకాలము ఏ అండ్ బి సెక్షన్‌లకు వరుసగా 78 మరియు 81 వారములు వుంటుంది. తరగతులు ఏకకాలమందే జరుగును.

ట్యూషన్ రుసుము: ఒక్కొక్క సెక్షన్‌కు (ఏ అండ్ బి) కి రు. 100 —

దరఖాస్తులు దిగువ వివరములతో దిగువ ఒక్కొక్క స్టేషనుకు తెలిపిన ఆయా ఆఫీసర్లకు 2—10—61 తేదీ మించకుండా చేరవలెను. (ఏ) పేరు (బి) పూర్తి అడ్రెసు, (సి) వయస్సు, (డి) విద్యార్హతలు, (ఇ) ఏదైనా లోగడ ఇంజనీరింగ్ అనుభవము (ఎఫ్) ప్రస్తుత ఉద్యోగం—యజమాని పేరుతో, (జి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సులో యిదివరకే రిజిస్టరు కాబడివున్న ఎడల, రిజిస్ట్రేషన్ నంబరు (హెచ్) సెక్షన్ ఏ లో చేర కోరుతున్నారా లేదా ఇదివరకే సెక్షన్ ఏ ప్యాసై బి సెక్షన్‌లో చేరదలచుకున్న విషయమూ, సెలెక్టు చేసుకొనదలచిన ఆప్షనల్ గ్రూపు. మద్రాసు—కమాండర్ వర్క్సు ఇంజనీర్, ఫోర్టు సెయింట్ జార్జి, విశాఖపట్టణం—కమోడోర్—ఈస్టుకోస్టు—నేవీ ఆఫీసు.

DA-61/366

టెండరు నోటీసు

భట్టిప్రోలు పంచాయితీ

గుంటూరు జిల్లా, భట్టిప్రోలు పంచాయతీలో యీ దిగువ పనులు పూర్తిచేయుటకున్నూ పంచాయతీకి యీ దిగువ సామానులు సప్లయి చేయుటకున్నూ, సీలువేయబడిన టెండర్లు ది. 29—9—61 తేదీ సాయంత్రము 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో కార్యనిర్వహణాధికారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసికొనబడును. సదరు టెండర్లు ఆదేరోజు సాయంకాలము 3½ గంటలకు తెరువబడును. డిపాజిట్లు లేని టెండర్లు తీసికొనబడవు. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	పని వివరము.	ఎస్టిమేటు. రూ.	డిపాజిట్టు రూ.
1.	ఆఫీసు బిల్డింగు నిర్మాణము పూర్తిచేయుట	7100/—	355/—
2.	మెటర్నటీ సెంటరు వెనుకయున్న స్లాటర్ హౌస్ రోడ్డుకు రబ్బీషు వేయుట.	1600/—	80/—
3.	గుర్రంటి వారి వీధిని మెటలుతో రిపేరు చేయుట.	770/—	40/—
4.	మెయిను రోడ్డునుండి యల్. కృష్ణారావుగారి యింటివరకు గల రోడ్డుకు రబ్బీషువేయుట.	480/—	25/—
5.	మెయిను రోడ్డునుండి మానేపల్లి బసవలింగంగారి యింటివరకు గల రోడ్డుకు రబ్బీషు వేయుట.	400/—	20/—
6.	ఆదినవారి వీధికి రబ్బీషు వేయుట.	300/—	15/—
7.	హరిజనవాడ రోడ్డుకు మార్జిను పెంపు చేయుట.	50/—	5/—

(2) సప్లయిచేయవలసిన సామానులు.	సప్లయి మొత్తం.	డిపాజిట్టు.
1. బ్లీచింగు పౌడరు	4 టిన్నులు	రు. 10/—
2. డయాజినాన్	~~6 టిన్నులు~~	~~రు. 50/—~~
3. ఫినాయిలు	6 టిన్నులు	రు. 10/—
4. టర్‌పెన్‌టైయిన్	4 కానులు	రు. 5/—

కావలెను

భట్టిప్రోలు పంచాయితీ ఆఫీసులో జనన మరణ రిజిస్ట్రారు — కం — హెల్తు అసిస్టెంటు ఉద్యోగమునకు ది. 25—9—61 తేదీ మధ్యాహ్నము 2 గంటలవరకు దరఖాస్తులు స్వీకరించబడును. ఉద్యోగము ప్రస్తుతము తాత్కాలికము. స్కేలు రు. 50—2—64—3—85 మరియు ఖామూలు కరువు భత్యము. జి. ఓ. నెం. 677, లోకల్ ఎడ్మినిస్ట్రేషన్, తేదీ 2—4—52 లో తెలియజేసిన అర్హతలు గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు దాఖలుచేసికొనవలయును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

(సం.) యన్. నరసింహారావు.
కార్యనిర్వహణాధికారి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం. 7 టి ఎస్/సి సి 2/11-9-61

దిగువ పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డాం డివిజన్, నం. 3 నాగార్జునసాగర్ డాం, విజయపురి నార్తు, మిరియాలగూడ తాలూకా, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 21—10—61 సా. 4 గం. వరకు ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏ అండ్ బి క్లాసు రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏ యితర స్టేట్ కంట్రాక్టర్ల నుండి తీసుకొనబడి ఆదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, యితర డాక్యుమెంట్సు ఆయన ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో—2—10—61 నుంచి 20—10—61 వరకు ఒక్కొక్క సెట్టుకు 6 వ కాలములో చూపిన ఆయా ఖరీదు చెల్లించి పొందవచ్చును.

వరుస నం.	పనిపేరు	ధరావతు సొమ్ము డిపాజిట్టు	పూర్తిచేయు కాలము	కంట్రాక్టు స్వభావం	సేల్సుటాక్సుతో సహా ఒక్కొక్క సెట్టు ఖరీదు
1	2	3 రు.	4	5	6 రు. న. పై.
ఏ. స్థలము: హిల్‌కాలనీ					
1.	'ఇఇ' టైపు క్వార్టర్సు నిర్మాణం 3	1026/—	5 నెలలు	లంప్సం	2—04
2.	'ఏఇ' టైపు క్వార్టర్సు నిర్మాణం 8	2280/—	,,	,,	10—20
3.	'ఏ' టైపు క్వార్టర్సు నిర్మాణం 20	3280/—	,,	,,	10—20
4.	'బి' టైపు క్వార్టర్సు నిర్మాణం 96	5184/—	,,	,,	10—20
బి. స్థలము—పైలోన్ కాలని					
1.	'ఏఇ' టైపు క్వార్టర్సు నిర్మాణం 4	1140/—	,,	,,	5—10
2.	'ఏ' టైపు క్వార్టర్సు నిర్మాణం 10	1640/—	,,	,,	5—10
3.	'బి' టైపు క్వార్టర్సు నిర్మాణం 40	3840/—	,,	,,	10—20
4.	'బి 2' టైపు క్వార్టర్సు నిర్మాణం —100	4500/—	,,	,,	10—20
5.	'ఇ—1' టైపు క్వార్టర్సు నిర్మాణం జోన్ ఏ లో 280	4200/—	,,	,,	10—20
6.	'ఇ—1' టైపు క్వార్టర్సు నిర్మాణం బి జోన్‌లో 320	4800/—	,,	,,	10—20
సి. స్థలము—కుడిగట్టు.					
1.	'ఏఇ' టైపు క్వార్టర్సు నిర్మాణం 6	1710/—	,,	,,	5—10
2.	'ఏ' టైపు క్వార్టర్సు నిర్మాణం 10	1640/—	,,	,,	5—10
3.	'బి' టైపు క్వార్టర్సు నిర్మాణం 30	2880/—	,,	,,	10—20
4.	'బి2' టైపు క్వార్టర్సు నిర్మాణం 36	1620/—	,,	,,	5—10
5.	'ఇ—1' టైపు క్వార్టర్సు నిర్మాణం —140	2100/—	,,	,,	5—10



ఉన్నతాధికార సంఘంచే పంజాబీసుబా కోర్కె పరిశీలన

హామీ పొందడానికి ఢిల్లీలో ప్రయత్నం: సూర్యదేవ్‌కు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

అమృతసర్, సెప్టెంబరు 19—ప్రధాని నెహ్రూ సూచించిన ఉన్నతాధికార సంఘం విచారించే అంశాలల్లో పంజాబీ సుబా కోర్కెను భాగంగా చేర్చక పోయినప్పటికీ, దానిని సార్వ పరిశీలించేందుకు ఏలాంటి అభ్యంతరం ఉండబోదని ప్రభుత్వంవద్దనుండి హామీ పొందడానికి అకాలీలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

అకాలీదళ్ సంహాదారుడు సర్దార్ గుర్నాంసింగ్ ఢిల్లీలో యీ విషయమై సంప్రదింపులు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో నిన్న దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొన్నారు.

పాటియాల మహారాజా, శ్రీ వర్మలు కూడా నిన్న దేశీయాంగ మంత్రిని కలుసుకొని మాట్లాడారు.

నిన్న ఉదయమే గుర్నాంసింగ్ అమృతసర్‌కు తిరిగి పోవలసి ఉండెనది. కాని మరి కొంతకాలం సంభాషణలు సాగించడంకోసం నేటివరకు తిరుగు ప్రయాణం వాయిదా వేసుకున్నారు. ఈ సంప్రదింపుల ప్రయత్నాలు ఎంతవరకు విజయవంతమైనదీ గుర్నాంసింగ్ అమృతసర్‌కు తిరిగి వచ్చిన తర్వాత కాని తెలియదు.

గత ఆదివారం ప్రధాని నెహ్రూ ప్రకటన సంతృప్తికరంగా లేదని ఇక్కడి అకాలీలు అభిప్రాయపడుతున్నారు. కాని వారు కోరే హామీ లభించే ఎడల అకాలీలు ఆ ప్రకటనను ఆమోదించగలరు. కాబట్టి శ్రీ నెహ్రూ ప్రకటనకు లోబడి మాస్టర్ తారాసింగ్‌కు అమోదయోగ్యమైన ఒక మార్గం రూపొందించడానికి ఢిల్లీలో మధ్యవర్తులు కృషి చేస్తున్నారు.

ఈ విషయంలో అకాలీల సందేహాలు తొలగి పోయిన మీదట ఉన్నతాధికార సంఘ సభ్యుల విషయం పెద్ద చిక్కుగా ఉండదని భావిస్తున్నారు. ఈ సంఘంలో శ్రీయుతులు చాగ్లా, వివిన్ బోస్, పతంజలిశాస్త్రి లాంటి మాజీ న్యాయమూర్తులను నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ అకాలీల అభిప్రాయాన్ని కూడా మన్నించడం కష్టమైనది కాదని తెలుస్తున్నది. ఢిల్లీలో మధ్యవర్తులు ప్రభుత్వానికీ అకాలీలకూ కూడా ఆమోదయోగ్యమైన పేర్ల జాబితా ఒకటి తయారు చేస్తున్నారు. ఈ పేర్లనుండి ఏ ముగ్గురినైనా నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతారు.

గత ఆదివారం శ్రీ నెహ్రూ ప్రకటనకు జలంధర్‌లోని అకాలీల పత్రిక 'ప్రభాత్'—పంజాబీసుబా ప్రశ్నను శ్రీ నెహ్రూ ఉన్నతాధికార సంఘానికి వదలిపెట్టారు—అని శీర్షిక ఇవ్వడంవల్ల అకాలీల రాజీ ధోరణి వ్యక్తం అవుతున్నది.

నెహ్రూకు ఫతేసింగ్ తంతి

పోలీసులు స్వర్ణదేవాలయంలో ప్రవేశిస్తారనే వార్తలు వ్యాపించడంవల్ల నిన్న రాత్రి పొద్దుపోయేవరకు దేవాలయ ద్వారాలవద్ద, దేవాలయంలో తారాసింగ్ నిరాహారదీక్ష సాగిస్తున్న గుడిసెకు వెళ్లే మార్గంలో ధృఢకాయులైన అకాలీలు ఆయుధాలతో కాపలా కాచారు. కాని పోలీసులు ఎక్కడా కనుపించ లేదు.

సంత్ ఫతేసింగ్ నిన్న ప్రధాని నెహ్రూకు ఒక తంతి వార్త పంపుతూ స్వర్ణదేవాలయంపై పోలీసు దాడి జరుగవచ్చునని అకాలీలు భయపడుతున్నట్లు తెలియ చేశారు. అలాంటి చర్యవల్ల కలిగే పర్యవసానాలు ప్రమాదకరంగా ఉంటాయనికూడా పేర్కొన్నారు. స్వర్ణదేవాలయంలో ఆయుధ నిల్వలు ఉన్నట్లు పంజాబ్ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణ అసత్యమైనదని ఖండించారు. ఈ తంతి వార్త ప్రతులను దేశీయాంగ మంత్రికి ప్రతిపక్ష నాయకులకు కూడా పంపారు.

నెహ్రూ విజ్ఞప్తిపై సూర్యదేవ్ ఆలోచన

హిందీ రక్షా సమితి కార్యదర్శి శ్రీ వీరేంద్ర ద్వారా ప్రధాని నెహ్రూ యోగిరాజ్ సూర్యదేవ్‌కు పంపిన లేఖలో ఉపవాసం విరమించమని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై ఆలోచించిన మీదట తన నిర్ణయం ప్రకటిస్తానని సూర్యదేవ్ చెప్పారు.

నిన్నటివరకు పంజాబ్ రాష్ట్రం మొత్తం మీద 536 మంది అకాలీలను, 730 మంది సమ్యూనిస్టులను, 171 మంది చెడు ప్రవర్తన గలవారిని అరెస్టు చేశారు.

జర్మనీతో పాశ్చాత్య దేశాల సంబంధాలు

అడినోవర్ ఉన్నా లేకున్నా ఇప్పటిలాగే ఉంటాయట

లండన్, సెప్టెంబరు, 18—పశ్చిమ జర్మనీ అధ్యక్షుడుగా డా: కాన్రాడ్ అడినోవర్ తిరిగి వచ్చినా, రాకపోయినా పశ్చిమ జర్మనీతో పాశ్చాత్యదేశాలకు గల సంబంధాలలో ఏలాటి మార్పులూ ఉండవని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

పశ్చిమ జర్మనీలో డా: అడినోవర్ కాకుండా ఇతరుల నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడిందంటే, అది పశ్చిమ జర్మనీలో ఒక నూతన తరం ప్రారంభమైనట్లు భావించుకోవలసి ఉంటుందనీ, అయినా పశ్చిమ జర్మనీ ప్రభుత్వ సమస్య పశ్చిమ జర్మనీ ఆంతరంగిక వ్యవహారాలకు సంబంధించిందనీ, ఈ వ్యవహారం త్వరగా ఒక కొలిక్కిరావడం శ్రేయస్కరమనీ పాశ్చాత్య వర్గాల వారు అభిలషిస్తున్నట్లు తెలుస్తోంది.

బెర్లిన్ సమస్య విషయమై పాశ్చాత్య దేశాలు జాగ్రత్తగా సంప్రదింపులు జరుపుకోడానికి వీలుగా బాన్‌లో ఒక సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడాలని కూడా వీరు కోరుకొంటున్నారట.

'నవాన్ జమానా' సంపాదకవర్గం అరెస్టు

పంజాబ్ జర్నలిస్టుల తీవ్ర నిరసన

అంబాలా, సెప్టెంబరు 18—పంజాబు పత్రికా రచయితల సంఘ కార్యవర్గం నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై కమ్యూనిస్టు పత్రిక "నవాన్ జమానా" దిన పత్రిక కార్యాలయంపై ఇటీవల పంజాబు పోలీసుల దాడిచేసి సంపాదకవర్గ మేనేజిమెంటుశాఖ, కార్మికశాఖలలో 19 మందిని అరెస్టు చేయటం విషయంలో తీవ్రమైన ఆగ్రహం వెలిబుచ్చుతూ తీర్మానించారు. "దిన పత్రికలో సంపాదక వర్గంలో పనిచేసేవారికి, పత్రిక కార్యాలయంలోని కార్మికులకూ, పత్రిక ఆదర్శాలు విధానాలకు యుద్ధీభవమైన బాధ్యతా లేదు గనుక వారిని వెంటనే విడుదల చేయవలసిందని తీర్మానంలో తెలిపారు.

ఇండోర్‌వద్ద చెరువు కట్టు తెగే ప్రమాదం

పోలీసుల ముందు జాగ్రత

ఇండోర్, సెప్టెంబరు 17—వరదపోటుతో నిండిన యశ్వంతసగర్ చెరువు కట్టలు తెగుతాయనే అనుమానంతో ప్రజలకు ముందు జాగ్రతగా ఏర్పాటు చేయడంకోసం 100 మంది పోలీసుదళం హుటాహుటిగా నేడు ఆ చెరువున్న ప్రాంతానికి వెళ్లింది.

ఈ చెరువు బొంబాయి—ఆగ్రా రహదారిలో ఇండోర్‌కు 25 మైళ్ల దూరంలో ఉంది.

ఈ చెరువు చుట్టు ఉన్న గ్రామాల ప్రజలను, కట్టతెగి ప్రమాదం సంభవిస్తే సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం, ఖాళీ చేయించడం మొదలైనవాటికి తోడ్పడాలనే ఉత్తర్వులతో ఈ పోలీసులు వచ్చారు.

ఇండోర్ జిల్లా కలెక్టరు, సూపరింటెండింగ్ ఇంజనీరు, పబ్లిక్‌వర్క్సుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చెరువువద్దకు హుటాహుటిగా వెళ్లారు.

రష్యాచే పన్నెండవ అణ్వాస్త్ర పాటవ పరీక్ష

వాషింగ్టన్, సెప్టెంబర్ 18—సోవియట్ యూనియన్ తిరిగి ప్రారంభించిన పరీక్షల శ్రేణిలో 12 వ అణ్వస్త్రాన్ని (మధ్యరకం బాంబును) నిన్న మధ్య ఆసియాలోని సెమిపలాటిన్స్కు ప్రాంతంలో అంతకుముందు ఒకటొండింటి మాదిరిగానే గాలిలో ప్రేల్చినట్లు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది.

ప్రకటన

(తెలంగాణా జిల్లాలు)

ఆంధ్రప్రదేశ్ పోలీస్-సబార్డినేట్ సర్వీసు - కానిస్టేబిళ్ళ నియామకం

పోలీసు కానిస్టేబుల్సుగా నియమించడానికి అభ్యర్థులకుగాను హైదరాబాదు, 2. కరీంనగర్, 3. నిజామాబాద్, 4. ఖమ్మంమెట్టు, 5. ఆదిలాబాదు, 6. మహబూబ్‌నగర్‌లోని జిల్లా పోలీసు ఆఫీసులలోను, 7. హైదరాబాదులోని సిటీఆర్మ్డ్ రిజర్వు డిప్యూటీ పోలీసుకమిషనరు కార్యాలయములోను, 8. చాంద్రాయన్ గుట్టలోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు ఒకటవ బటాలియన్ ఆఫీసులోను, 9. మామున్నూర్‌లోని-ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు నాల్గవ బటాలియన్ ఆఫీసులోను 1961 అక్టోబరు 5వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.

2. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరగునప్పుడు తమవెంట నియామకానికై దరఖాస్తులు తేవడంతోపాటు మల్కీ సర్టిఫికేటు, వయస్సు—విద్యార్హతలను తెలుపు సర్టిఫికేట్లు అసలు ప్రతులను తేవలెను.

3. అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు తక్కువ ఉండరాదు. ఛాతీ చుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినపుడు 34 అంగుళములు తగ్గకుండా వుండి, కనీసం రెండు అంగుళములు పెంచగలిగి ఉండాలి. అభ్యర్థులు 3వ ఫారం, లేదా8 వ స్టాండర్డు వరకు చదివి వుండి, ఉద్యోగం చేయదలచిన జిల్లాలో వాడుకలో ఉన్న భాషను చదువగలిగి, వ్రాయగలిగి ఉండాలి. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్లు జిల్లాలలో తెలుగు, ఉర్దూ, ఆదిలాబాదు జిల్లాలో తెలుగు, ఉరుదు, మరాటీ వాడుక భాషలుగా ప్రకటించబడినాయి. అభ్యర్థుల వయస్సు1961 జూలై 1వ తేదీ నాటికి 18 సంవత్సరములు దాటి 30 సంవత్సరములు దాటకుండా ఉండాలి. మాజీ సైనికుల విషయములో వారు సైన్యములో పనిచేసినకాలం, వారివయస్సునులెక్కించుటలో మినహాయించబడుతుంది. నిమ్నజాతుల నిమ్నతెగలు, వెనుకబడిన తరగతులు, ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమజాతులు మల్కీలు (అభ్యర్థుల విషయములో గరిష్ఠ వయఃపరిమితి35సంవత్సరాల వరకుసడలించబడుతుంది. కానిస్టేబుల్ జీతపు స్కేలు రూ. 32-1-50. సెకెండరీస్కూలు లీవింగు సర్టిఫికేటు, పరీక్ష, లేక దానికి సమానమయిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పై స్కేలులో రు. 37 ల, ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది.

చాంద్రాయన్‌గుట్ట, మామున్నూర్‌లలోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ బటాలియన్‌లలో నియామకానికై

తెలుగులోకానీ, లేదా ఉరుదు, హిందీ, లేక ఇంగ్లీషు భాషలలో దేనిలోనైనా కాపీ చదవడం, వ్రాయడం వచ్చి తెలుగులో తగు మాత్రం పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులు ఈ నియామకానికి అర్హులు. అభ్యర్థుల వయస్సు 1961జూలై 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండి 30 సంవత్సరాలు నిండకుండా ఉండాలి. మాజీ సైనికులు వారు సైన్యంలో వాస్తవంగా పనిచేసిన కాలాన్ని వారివయస్సును లెక్కించుటలో మినహాయించుకోవచ్చును. నిమ్నజాతులు, నిమ్నతెగలు, వెనుకబడిన తరగతులు, ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమజాతుల (ముల్కీలు) అభ్యర్థుల విషయములో గరిష్ఠ వయఃపరిమితి 35 సంవత్సరములవరకు సడలించబడుతుంది. కానిస్టేబుల్ జీతపు స్కేలు రు. 32-1-50. సెకెండరీస్కూలులీవింగ్ సర్టిఫికేటు, పరీక్ష, లేదా దానికి సమానమయిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పై స్కేలులో రు. 37ల ప్రారంభవేతనం ఇవ్వబడుతుంది. అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 6 అంగుళములకు తక్కువ ఉండరాదు. ఛాతీ చుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినపుడు 33 అంగుళములకు తగ్గకుండా ఉండి, కనీసం రెండు అంగుళాలు పెంచగలిగి ఉండాలి. గూర్ఖాలు, ఘర్‌వాలీలు అయితే, 5 అడుగుల 1 అంగుళము ఎత్తు ఉంటేచాలు.

గమనిక:—ఇతరత్రా అర్హులైనట్లయితే, ఆదిమజాతుల అభ్యర్థులు 5 అడుగుల 3 అంగుళముల ఎత్తు ఉంటే చాలు.

2. 1959వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ (నివాసస్థల విషయములో అవసరమైన) నిబంధనావళిలో నిర్దేశించిన ప్రకారం అభ్యర్థులు అర్హతా పత్రాన్ని దాఖలు చేయవలెను.

3. అభ్యర్థులు తమ దరఖాస్తులను దిగువ సంతకము చేసినవారికి పంపరాదు.

(సం) పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్

తరఫున

5-10-61 రాజమండ్రి నుండి
సంపూర్ణ రామేశ్వరయాత్ర
22-10-61 విజయవాడ నుండి
సంపూర్ణ కాశీ యాత్ర
వివరములకు :
శ్రీ సీతారాం యాత్రా స్పెషల్
తిరుపతి, చిత్తూరు జిల్లా.

ఆంధ్ర స్టేటుకు అపూర్వమైన పరిశ్రమ

మంచి లాభదాయకము. వినియోగవస్తువుల ఉత్పత్తి. రోజుకు సుమారు రు. 1000 లాభం. ఆర్థిక విషయములకు, షరతులకు వ్రాయండి.

JAYANT N. DAVE,
Ghashiram's Street,
AHMEDABAD-1.





మీ కారులో
ఎలక్ట్రికల్ సిస్టం
సరిలేకపోతే చూదాంలే అని బద్ధకించకండి

దీపాలు ఆరిపోవచ్చు. సెల్ఫ్ స్టార్టర్ పనిచెయ్యనని మొరాయించవచ్చు ట్రాఫికేటర్లు వెలగకపోవచ్చు.

అశ్రద్ధ చేయకండి వెంటనే ఎంఎఎస్ వారికి చూపించి బాటరీపై కారులో ఎలక్ట్రికల్ సిస్టం అంతా తనిఖీ చేయించండి. ఇంజను ట్యూనింగు చేయించండి. పానెల్ గేజెస్, స్టార్టర్, జెనరేటర్ ఇవన్నీ పరీక్ష చేయించి లోపాలుంటే సరిచేయించండి. ఆర్మేచర్ రివైండ్ చేయించండి. మీ కారు ఎక్కడా లోపంలేకుండా చక్కగా పనిచేసి ఎరుగనట్టువిధంగా ఉండేలా చూసుకోండి!







Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

Regd. No. A 4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 258 ★ విజయవాడ 20-9-1961 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

ఆధికారియుక్తులకు ఏజెంట్లుగాక	స్థానికంగా రూ. న.	పోస్టులో రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

భూభారం పెరుగుదల

సోవియట్ రాకెట్లు, స్పుత్నిక్‌ల ద్వారా అభివృద్ధిన సమాచార ... భూమండలంపైన ఒకకోటి మొదలుకొని ... భూభారం పెరుగుతున్నట్లు తెలియవచ్చింది ...

ప్రతి గ్రామానికి మంచినీటి వసతి, ప్రాథమిక పాఠశాల, రోడ్డు

తృతీయ ప్రణాళిక అంత్యానికి సమకూరగలవని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక వాగ్దానం

చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణను తొలగించడం భారతదేశ విధానం కావాలని ఉద్ఘాటన

గోవాను ఇండియన్ యూనియన్‌లో చేర్చి తీరాలని కాంగ్రెసుపార్టీ స్పష్టీకరణ

ఢిల్లీ, సెప్టెంబరు 19:—

తృతీయ ప్రణాళిక అంతానికి భారతదేశంలో మంచినీటి సౌకర్యాలు, ఒక ప్రాథమిక పాఠశాల, గ్రామానికి వెళ్ళటానికి ఒక రోడ్డు లేని గ్రామం ఒక్కటికూడ ఉండదని కాంగ్రెసుపార్టీ నేడు విడుదల చేసిన తన ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో వాగ్దానం చేసింది.

నేడిక్కడ సమాప్తమయిన రెండు రోజుల సమావేశంలో కాంగ్రెసు కార్యవర్గం ఈ ముసాయిదాను పరిశీలించిన అనంతరం దానిని విడుదల చేశారు. ఈ ముసాయిదాను తుది ఆమోదం కొరకై మధురలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశంముందు ఉంచుతారు.

ఈ ముసాయిదా ప్రణాళికలో 51 అంశాలు ఉన్నవి. ఇది ప్రధానంగా భావనగర్ కాంగ్రెసు నిర్ణయాలమీద ఆధారపడిఉన్నది. నిత్యజీవితావసరవస్తువుల ధరలు స్థిరీకరించబడుతాయని ఉత్పత్తిదారులకు తమ ఆహార ధాన్యాలకు సమంజసమయిన ధరలు అందగలవనికూడా కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక వాగ్దానం చేస్తున్నది. ఆహారధాన్యాల ధరలు, ఇతరవస్తువుల ధరలు ఒక ...

... సాధన సంపదలను పెంపొందించే రీతిగా రూపొందించబడాలని ఈ ముసాయిదా వివరిస్తున్నది.

పట్టణాలలోని ఆదాయాలమీద పరిమితుల విషయంకూడా ఈ ముసాయిదాలో ఉన్నది. నేడున్న పెద్ద వ్యత్యాసాలను తగ్గించటంకోసం పన్నులు మొదలైనవాటిద్వారా పట్టణాలలోని పెద్ద పెద్ద ఆదాయాలమీద కొన్ని పరిమితులు విధించటం అవసరమని కాంగ్రెసు ప్రకటించింది.

విద్యా రంగంలో ఎక్కువగా స్కాలర్‌షిప్పులు యిచ్చే పథకం, తమచదువులలో ప్రతిభ చూపించిన బాలబాలికలకు ఉన్నతవిద్యాభ్యాసానికి అప్పులు యిచ్చే పథకం అమలులోకి రాగలదని ఈ ముసాయిదా హామీ యిస్తున్నది.

భారతదేశంలోని కొన్ని భూభాగాలను చైనా, పాకిస్తాన్‌లు అక్రమంగా ఆక్రమించుకుని ఉన్నవని, ఈ దురాక్రమణ ఖాళీచేయించబడగలదని, ఈ ముసాయిదా వాగ్దానం చేస్తున్నది.

దానిలో యింకా యిలా ఉన్నది:

దేశ స్వాతంత్ర్యాన్ని ప్రాదేశికసమగ్రతను కాపాడటం, వాటిపై ఏలాంటి దురాక్రమణ జరిగినా నిరోధించటం, ఏ ప్రభుత్వానికైనా పవిత్రమకర్తవ్యం. అందుచేత భారతదేశ ప్రాదేశిక ...

గోదావరికి వరద

గత 24 గంటలలో 2·9 అడుగులు పెరుగుదల

రాజమండ్రి, సెప్టెంబర్ 19:—

నేటి సాయంత్రం 6 గంటలకు, గత 24 గంటలలోను గోదావరి వరద నీటిమట్టం ధవళేశ్వరం వద్ద ఆనకట్టపైన 2.9 అడుగులు పెరుగగా 11.4 అడుగులు వున్నది. రైల్వే బ్రిడ్జి క్రింద 57 అడుగులు వుంది.

నేటి ఉదయం రెండవ హెచ్చరిక చేయబడింది. భద్రాచలం వెళ్ళే స్టీమ్ లాంచీలు నేటి ఉదయంనుంచి పోలవరం వరకు మాత్రమే వెడుతున్నాయి.

అకాలీల సమస్య

ఢిల్లీ చర్చలు విఫలమైనట్టు వార్త

అమృతసర్, సెప్టెంబర్ 19:— ...

... అకాలీల సహనదారు శ్రీ గుర్నామ్‌సింగు చెప్పినట్లు తెలియవస్తున్నది. ప్రస్తుత కార్యక్రమం ప్రకారం శ్రీ సింగు ఢిల్లీకి తిరిగి వెళ్లటంలేదు.

ఢిల్లీలో రాజీకి ప్రయత్నాలు కొనసాగించడానికి మధ్యవర్తి నిర్ణయించుకున్నారని శ్రీ గుర్నామ్‌సింగు చేసిన ప్రకటనదృష్ట్యా ఈ సమస్య పరిష్కారానికి బహుకొద్దిగా అవకాశం కలదనే ఆశాభావం ఇంకా ఇక్కడ కనిపిస్తున్నది.

సెప్టెంబరు 18 వ తేదీన హైదరాబాద్‌లోని జూబిలీ హాలులో గవర్నర్ నవార్ ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీలో ప్రారంభోపన్యాసం చేస్తున్న దృశ్యం. ఆయన ప్రక్కన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, లలితకళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ యన్. నరోత్తమరెడ్డి వున్నారు

హామర్‌షెల్డ్ మృతికి ప్రపంచ నాయకుల గాఢ సంతాపం

ప్రపంచ శాంతి రక్షణకు చిత్తశుద్ధితో కృషి చేసిన వ్యక్తి అని ప్రశంస

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 19:—

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ మరణంపట్ల ప్రపంచంలోని దేశదేశాల నాయకులు తమగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. తొమ్మిది సంవత్సరాలపాటు మిత్రరాజ్యసమితికి, ప్రపంచశాంతి రక్షణకు, హామర్‌షెల్డ్ చేసిన సేవ, ఆయన చిత్తశుద్ధి, కార్యదీక్షను ప్రశంసిస్తూ ప్రెసిడెంట్ కెన్నెడీ, మాక్మిలన్, భారత ప్రధాని నెహ్రూ ప్రభృతులు ప్రకటనలు చేశారు.

హామర్‌షెల్డ్ మరణంతో ప్రపంచానికి తీరని నష్టం కలిగిందని, సుస్థిర శాంతి స్థాపన తన జీవిత పరమావధిగా యెంచి, పట్టుదలతో తాను నమ్మిన ఆశయాలకోసం కృషిచేసిన ఆయన మృతిపట్ల సమితిలో సభ్యత్వంగల ప్రతిదేశం విచారిస్తున్నదని భద్రతాసంఘం అధ్యక్షుడు నాథన్ బార్నెస్ (లైబీరియా) ప్రకటించారు.

హామర్‌షెల్డ్ మిత్రరాజ్య సమితికి చేసిన సేవకు యిప్పుడిప్పుడే అంచనా కట్టడం కష్టం ...

... ప్రసారం చేశాయి. మొట్టమొదట ఈ వార్తను రాయిటర్ సంస్థ ప్రపంచానికి అందజేసింది.

హామర్‌షెల్డ్ మృతికి విచారసూచకంగా సమితి కార్యాలయంపైగల పతాకాన్ని సగం వరకు దించివేశారు. విమాన ప్రమాదంలో మరణించినట్లు అధికార ప్రకటనకు ముందే సమితి పతాకాన్ని సగం వరకు దించివేయబడింది.

ఇండియా సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:— ...

"దిగ్భ్రాంతి కలిగించే వార్త"

కృష్ణమీనన్ వ్యాఖ్య

బొంబాయి, సెప్టెంబరు 19:— ...

కెనడా ప్రధాని విచారం

ఒట్టావా, సెప్టెంబరు 19:— ...

శ్రీ ఎం. సి. చాగ్లా

బొంబాయి, సెప్టెంబరు 19:— ...

(మిగతా 3 వ పేజీలో)

"బ్రిటన్‌దే బాధ్యత"

హామర్‌షెల్డ్ మృతిపై టామ్ ఎంబోయా వ్యాఖ్య

బొంబాయి, సెప్టెంబరు 19:—

హామర్‌షెల్డ్ మృతికి బ్రిటన్ పూర్తిగా బాధ్యత వహించాలి అని కెన్యా ఆఫ్రికన్ ప్రజా నాయకుడు టామ్ ఎంబోయా యిక్కడ అన్నారు.

ఢిల్లీనుండి విమానంలో టామ్ ఎంబోయా నిన్న యిక్కడకు వచ్చారు. హామర్‌షెల్డ్ మరణ వార్త తన కెంతో విచారాన్ని కలిగిస్తున్నదని దీనికంతటికీ కారణం బ్రిటన్ ప్రభుత్వమేనని ఆయన విమర్శించారు.

విమాన ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు ప్రారంభం

ఈ దుస్సంఘటనలో జెట్ విమానాలకు బాధ్యత కలదనడానికి అవకాశం లేకపోలేదని సమితి అధికారుల ప్రకటన

ఎన్‌డోలా (ఉత్తర రొడీషియా) సెప్టెంబరు, 19 :—

హామర్‌షెల్డ్ ప్రయాణంచేస్తున్న విమానం ఎన్‌డోలావద్ద నేలకూలడానికి కటంగాకు చెందిన రెండు జెట్ విమానాలు ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాకాని కారణమైవుండే అవకాశం లేకపోలేదని లియోపాల్డ్‌విల్‌లోని సమితి అధికారులు ప్రకటించారు.

కాని హామర్‌షెల్డ్ విమానాన్ని కాల్పులు జరిపి నేలకూల్చి వుండవచ్చుననే సూచనను సమితి అధికారులు తిరస్కరించారు. ...

కామినా స్థావరం కటంగా సేన కైవసం

గత రెండురోజులలో సమితి కోల్పోయిన రెండవ పెద్ద సైనికకేంద్రం

సమితి ప్రతినిధితో కటంగా ప్రెసిడెంట్ యుద్ధవిరమణ సంభాషణలు

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 19:—

కామినా స్థావరాన్ని తాము ఆక్రమించుకున్నట్లు కటంగా సైన్యం ఇవాళ ప్రకటించింది. ఈ స్థావరంవద్ద 30 మంది గూర్ఖాలపైన కటంగా సైనికులు, ఐదువందలమంది కొండజాతివారు గత మూడు రోజులుగా దాడులు సాగిస్తున్నారు.

కాంగోలో సమితి టునీసియన్ ప్రత్యేక ప్రతినిధి అయిన ఎమ్. మహమ్మద్ ఖైరీతో కటంగా ప్రెసిడెంట్ మోయిసే షోంబే నేటి సాయంత్రం ఎన్‌డోలాలో (ఉత్తర రొడీషియా) యుద్ధ విరమణ సంభాషణలు జరిపినట్లు సమితి ప్రతినిధి ఒకరు ఇక్కడ ప్రకటించారు.

గత రెండురోజులలోను కటంగా సేనల వశమైన సమితి పెద్ద స్థావరాలలో, కామినా రెండవది.

జాడోట్‌విల్‌లో సమితి ఐరిష్ సైనికులు ఖయిదీలుగా వున్నారు. 17 మంది మరణించారని, 43 మంది గాయపడ్డారనీ కటంగా సమాచారశాఖ ప్రకటించింది. అయితే, "కామినా"లో వున్న 168 మందిలోను ఐదుగురు ...

యుద్ధవిరమణ సంభాషణలు సాగించడానికిగాను ప్రెసిడెంట్ షోంబేని కలుసుకోడానికై శ్రీ మహమ్మద్ ఖైరీ ఇవాళకూడా ప్రయత్నించారని ఇక్కడి సమితి ప్రతినిధి శ్రీ నార్మన్ హో తెలియజేశారు.

శ్రీ ఖైరీ నేడిక్కడనుంచి ఎన్‌డోలా వెళ్లారని కూడా ఆయన అన్నారు.

కటంగా సరిహద్దున రొడీషియా సేన

కటంగా సరిహద్దు పొడవునా రొడీషియా సేనల కేంద్రీకరణ విస్తారంగా జరుగుతున్నట్లు ఇక్కడ మిత్రరాజ్యసమితి కార్యాలయానికి చేరిన ... "సంసిద్ధంగా" వుండవలసిందని రువాండా ఉరుండీలోని బెల్జియన్ పారాషూట్ సైనికులకు ఉత్తర్వు లివ్వబడినట్లు సమితి వర్గాలవారు తెలియజేశారు.

ఇద్దరు బెల్జియనుల అరెస్టు

సమితి విమానప్రయాణాలవివరం "శత్రువు"కు అందజేసినసందర్భంలో

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 19—

మిత్రరాజ్యసమితి విమాన ప్రయాణాలకు సంబంధించిన భోగట్టాను 'శత్రువుకు' అందజేశారనే ఆరోపణపై కాంగోలీస్ ప్రభుత్వం, నిన్నరాత్రి ఇద్దరు బెల్జియనులను, ముగ్గురు కాంగోలీస్‌ను అరెస్టు చేసింది.

అరెస్టయినవారు నిజెలి విమానాశ్రయంలో ఫ్లయిట్ కంట్రోల్, టెలి కమ్యూనికేషన్స్ శాఖలో పనిచేస్తున్నారు. వీరే శ్రీ హామర్‌షెల్డ్ ప్రయాణ వార్తను కటంగా అధికారులకు తెలియజేశారు.

ఈ వార్తనుబట్టి, అధికార పూర్వకంగా ధ్రువపడనప్పటికీ, శ్రీ హామర్‌షెల్డ్ విమానం కూల్చివేయబడివుండాలని అనుమానించడానికి అవకాశం ఏర్పడుతున్నది.

సమితి విమానంపై దాడి

...

బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మె విరమణ

కలకత్తా, సెప్టెంబరు 19:— ...

"అజాద్ కాశ్మీర్"లో సైనిక తిరుగుబాటు

పెక్కుమంది సైనికోద్యోగులను చిత్రహింసకు గురిచేసినట్టు వార్త

జమ్మూ, సెప్టెంబరు 19:—

తిరుగుబాటును లేవదీస్తున్నారన్న ఆరోపణపై "అజాద్ కాశ్మీర్" సైన్యంలోని పెక్కుమంది అధికారులకు, ఇతర హోదాల వారికి మూడు మొదలుకొని 14 సంవత్సరాల వరకు శిక్ష విధించ బడినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారతదేశానికి గూఢచారులుగా పనిచేస్తున్నారని కూడా వారిపై ఆరోపించబడింది.

"అజాద్ కాశ్మీర్"ను పాకిస్తాన్‌తో విలీనం చేయుదానికి వ్యతిరేకంగా ఆ సైనిక తిరుగుబాటు జరిగినట్టు తెలుస్తున్నది. తిరుగుబాటు చేసిన సైనికులను సైనిక న్యాయస్థానంలో ...

జనరల్ అసెంబ్లీ సమావేశం నేడే

కొత్త సెక్రెటరీ జనరల్ ఎన్నికకు త్వరలో యత్నం జరిగే సూచన

ఆయుర్వేద విద్యార్థుల సమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 19:— ...

బాబూజీ...

"ఆహా. బాబూజీ నిరశనదీక్ష మా జనానికి రుమాంబలియంత్రంకొనుక్కొని చెప్పేందుకుమాత్రం ప్రయోజనం"

ఏజంట్లు కావలెను

జ్యోతి ఆర్టు క్యాలెండర్లు, శివకాశి

1962 ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ఆకర్షణీయమైన వివిధ డిజైనులలో వరసమైన ధరలకు - మంచి - కమిషను మీద సమర్థులైన ఏజంట్లు కావలెను.

సంగ్రహ ప్రకటనలు

భేదిమందు

శివశక్తి

కాకి చుక్కల భేదిమందు. వివరములకు : డాక్టర్ జి. శ్రీనివాసులు నాయుడు, పూరుతీనగర్, తిరుపతి.

అప్పులు

అడ్వాన్సు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు 2— వంతున తీర్చుకొనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ్ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగానూ, సిగ్నల్లర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలలో శిక్షణ యివ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. లు పంపవలెను.

A. T. & W. T. COLLEGE
Pothurivarithota, Guntur-1.

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు ట్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co., Tiruchirapalli-3.

మంచి కమీషన్ పద్ధతిపై సబ్బులు అమ్ముటకు ఏజంట్లు కావలెను. వివరములకు :

చంద్రా సోపు వర్క్సు,
గంగాలమ్మ గుడివీధి, రాజమండ్రి.

ప్రకటన

మావద్ద బంగారు కవరింగు నగలు తయారు అగుచున్నవి. అందమునకు, మన్నికకు "గణేష్" నగలనే కొనండి. క్యాటలాగ్స్ ఉచితమే వ్రాయండి.

గణేష్ గోల్డు కవరింగు వర్క్సు,
ఎస్. ఒ. పొంవరం, కృష్ణా.

పుస్తకములు

హాస్యశామిక వేత్తలు—300 జపనీస్ గృహ పరిశ్రమలు పుస్తకం చదవండి. రు. 10/—

K. MANUBHAI CO.
ANAND (KD)

పోయినవి

కోగంటి వెంకట్రామయ్య అండ్ కో., పండ్ల కమిషన్ వ్యాపారం, విజయవాడవారి తాలూకు 1960—61 లెఖ్ఖల పుస్తకములున్నూ, 1961—62 తాలూకు రెండు పుస్తకములున్నూ దగ్గరం పెండాలరోడ్డువద్దగల ఆఫీసునుండి 17—9—61 సాయంత్రం పోయినవి. సదరు పుస్తకములు దొరికినవారు దయచేసి మాకు అప్పగించినచో ఖర్చులు యిచ్చి అర్ధనూటపదహార్లు బహుమతి యివ్వబడును.

కస్తూరి కృష్ణమూర్తి,
కోగంటి వెంకట్రామయ్య అండ్‌కో., భాగస్థుడు.

టెండరు నోటీసు

మాచవరం పంచాయతీ

తిరువూరు తాలూకా మాచవరం పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే యివ్వబడు సుదహరింపబడిన రోడ్ల మెటీరియల్స్ సప్లయి నిమిత్తం తే. 25—9—61 వ తేదీ సోమవారం సాయంత్రం 4 గం.లవరకు సీల్డు వేయబడిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు 4—30 గం.లకు తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు, నిర్ణీతకాలము దాటివచ్చిన టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికోవచ్చును.

1. కడియం క్వారీనుండి లేటరైటు 1½" నుండి 3" సైజు మెటలు మాచవరం పోతాయిలంక రోడ్డు మార్జినులో 1/0 ఫర్లాంగు నుండి 1/4 ఫర్లాంగు వరకు స్టాండర్డు గేజ్‌కు స్టాక్‌చేసి యిచ్చుటకు. చెల్లింపవలసిన డిపాజిట్టు : రు. 100/—

2. కడియం క్వారీనుండి 6" లేటరైటు క్యూబ్సు 10'×5'×2' సైజులో 1/0 నుండి ½ ఫర్లాంగులలో స్టాక్‌చేసి యిచ్చుటకు. చెల్లించవలసిన డిపాజిట్టు : రు. 125/—

3. వేమగిరి క్వారీనుండి గ్రావెలు స్టాండర్డు గేజ్‌కు 1/0 నుండి ½ ఫర్లాంగులలో స్టాక్ చేసి యిచ్చుటకు. చెల్లింపవలసిన డిపాజిట్టు : రు. 30/—

గమనిక:— పై సుదహరింపబడిన మెటీరియల్స్ యూనిట్టు 1 కి రేటు టెండరులో పెట్టవలెను.

(సం.) కె. వి. ఎస్. ఎస్. బ్రహ్మయ్య, బి.ఏ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శ్రీ ప్లవ నామ సంవత్సర
భాద్రపద శుద్ధ దశమి
1961 సెప్టెంబరు 20, బుధవారం
శుద్ధ దశమి ఉ. 9—8 వరకు
ఉ. షా. రా. 7—43 వరకు
శే. వ. ఉ. 11—19
6—24 నుండి తె.12—50 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 20, బుధవారం

తీరని లోటు

అత్యంత సంతాపకర పరిస్థితులలో నిన్నటిదినం సంభవించిన శ్రీ హేమర్ షెల్ట్ హఠాన్మరణానికి శాంతి కాముక ప్రపంచం యావత్తూ దిగ్భ్రమ చెందింది.

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హేమర్ షెల్ట్ దుర్మరణంవల్ల కలిగిన అపార నష్టం ఆయన మాతృదేశమైన స్వీడెన్‌కే కాదు; పాశ్చాత్య వలస రాజ్యాధిపతుల దుస్తంత్రంలో చిక్కుకున్న కాంగో ప్రజలకేకాదు; కాంగో స్వాతంత్ర్య రక్షణకు కంకణం కట్టుకున్న మిత్రసమితికే కాదు; సమితి ప్రధాన లక్ష్యమైన ప్రపంచశాంతి స్థాపనకే తీరని లోటు!

సమితి ప్రధాన కార్యదర్శిగా శ్రీ హేమర్ షెల్ట్ నిర్వహించిన విధులు, ఆయన అమలుపరిచిన కార్యవిధానాలు సమితి సభ్యులలో కొందరకు నచ్చక పోవచ్చు: సోవియెట్ రష్యా ఆయన చర్యలను నిర్దాక్షిణ్యంగా విమర్శించి ఉండవచ్చు: అయితే, మిత్రసమితి పట్ల ఆయనకుగల భక్తి తాత్పర్యాలను ఎవ్వరూ కాదనలేరు. సమితి నిర్ణయాలను అమలు జరపడంలో ఆయన ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలను ఎవ్వరూ శంకించలేరు. అత్యంత క్లిష్ట పరిస్థితులలో వైరివర్గాల మధ్య రాయబారాలను నిర్వర్తించి, సమితి పేరుప్రతిష్ఠలను పెంపొందింప జెయ్యడంలో ఆయన సల్పిన అమూల్య కృషిని ప్రశంసించనివారుండరు. ప్రపంచశాంతి సాధనపట్ల ఆయన చిత్తశుద్ధికి జోహారు అర్పించని సహృదయులు లేరు.

వాస్తవానికి, శ్రీ హేమర్ షెల్ట్ ప్రధాన కార్యదర్శి పదవి నధిష్ఠించిన గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో సమితి నెదుర్కొన్న అంతర్జాతీయ పరిస్థితులు అప్రతిమానమైనవి. స్థానిక సంఘర్షణలుగా తలెత్తినా, తుదకవి ప్రపంచ యుద్ధాలుగా పరిణమింప సమర్థమైనవి. అంతటి విషమ ఘట్టాలలోకూడా అతి సమర్థతతో దౌత్యకార్యాలను నిర్వర్తించి, శాంతిదూతగా పేరుపొందిన వ్యక్తి శ్రీ హేమర్ షెల్ట్.

అంతేకాదు; అనేక విషమ ఘట్టాల నెదురుకొనడం తప్పనిసరి అయినా, ఈ ఏడెనిమిది ఏళ్ల లోపలనే ఆసియా, ఆఫ్రికా ఖండాలలో నూతనంగా స్వాతంత్ర్యం గడించిన అనేక చిన్నరాజ్యాలకు మిత్రరాజ్యసమితి సభ్యత్వాన్ని కట్టబెట్టి, నిజమైన ప్రపంచసంస్థగా, శాంతి స్థాపనకు నిక్కమైన పట్టుకొమ్మగా రూపొందజాలింది.

ఇట్టి శుభ పరిణామాన్ని సమితికి చేకూర్చిన వారిలో, త్రికరణశుద్ధితో అందుకు పాటుబడినవారిలో సమితి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీ హేమర్ షెల్ట్ అగ్రగణ్యుడు.

అట్టి రాజనీతికోవిదుని, అట్టి శాంతి సంరక్షణ తత్పరుని, అట్టి అకళంక మానవతావాదిని, అట్టి ధీరమణిని కోల్పోవడం ప్రపంచానికే నష్టం.

శాంతి సాధనకై కాంగోకు వెడలిన శ్రీ హేమర్ షెల్ట్ ఆ దేశంలోనే దుర్మరణం పాలు కావడం విషాదకరం. ఆయన ప్రయాణంచేసిన విమానం హఠాత్తుగా కూలిపోవడానికిగల కారణాలు అసందిగ్ధంగా ఇంకా బయట పడలేదు. కాని, కాంగో వ్యవహారాలలో మిత్ర సమితి జోక్యం గిట్టని షోంబీ పర్టీయులూ, చాటుగా వారిని బలపరుస్తున్న పాశ్చాత్య వలస రాజ్యాలవారూ పన్నిన కుట్రకు శ్రీ హేమర్ షెల్ట్, ఆయన అనుచరవర్గం బలి అయినారని శంకించడానికి బలమైన ఆధారాలు కన్పిస్తున్నాయి.

ఇదే యథార్థమైనపక్షంలో, ఇట్టి ఘాతుకచర్యకు బాధ్యులైన వారు—ఆఫ్రికన్‌లేగాని, పాశ్చాత్యులేగాని—అధమాధములుగా పరిగణించదగినవారే. ఇంతటి నైచ్యానికి పాల్పడినవారిని యావత్ప్రపంచం గర్హించి తీరుతుంది.

సమగ్రమైన విచారణజరిపి, ఈ కిరాతకానికి కారకులైన వారందరినీ తగువిధంగా శిక్షించడం అత్యవసరం.

అంతకంటె కూడా ముఖ్యమైన విషయం మరొకటున్నది. శ్రీ హేమర్ షెల్ట్ నిర్యాణం వల్ల కాంగోపట్ల మిత్రసమితి అవలంబించిన విధానాలకు అణుమాత్రమైనా భంగం వాటిల్లరాదు. మరింత పట్టుదలతో, ఇతోధిక దీక్షతో కాంగోలో మిత్రసమితి తన బాధ్యతలను నిర్వర్తించి, శాంతిని సాధించినప్పుడే శ్రీ హేమర్ షెల్ట్ స్మృతిని గౌరవించినవారు కాగలరు.

లలితకళా అకాడమీ

సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీలకు తోడు లలితకళా అకాడమీ కూడా ఆంధ్రప్రదేశంలో స్థాపించబడి, రాష్ట్రంలో కొనసాగే కళా పరిపోషణ ప్రయత్నాన్ని పరిపుష్టం చేయడం అత్యంత శుభావహం.

సాహిత్యం, సంగీతం, నృత్యం, నాటకం—ఇవికూడా సామాన్యంగా లలిత కళలుగా పరిగణించబడవలసినవే అయినా, స్థాపత్యం, చిత్రలేఖనం, వాస్తుశిల్పం వంటి రూపకల్పనలకు మాత్రమే లలితకళా పదమిపుడు విశేషార్థంలో వాడబడుతూ వున్నది. దాక్షిణ్యకతు రూపమైన పవిత్రసాధన లీ లలితకళలు.

ప్రకృతిని అనుకరించడం కూడా కళే అయినా, దానిని అతిక్రమించి అంతకంటె రమ్యతరమైన అంతః సౌందర్యాన్ని సృష్టిచేయడం భారతీయ సంప్రదాయం. జగత్తులో ఈశ్వరలీలను దర్శించే ఆధ్యాత్మిక సాధనలీ సంప్రదాయాన్ని చిత్రవిచిత్రములుగా రూపొందించాయి. మన కళాస్రష్టలకు ఎప్పటికీ ఆ పద్ధతులు ఏడుగడ కాదగినవే.

కవులకు, గాయకులకు వలెనే ఈ శిల్పులకు కూడా ప్రతిభ అనేది జన్మాంతర సుకృత పరిపాకంగా పుట్టుకతో రావలసినదే. పట్టి పామరులు, నిరక్షర కుక్షులు అయినవారిలో సైతం ఈ ప్రతిభ ఉజ్జ్వలమై ప్రకాశించవచ్చు. సాధన సంపత్తిలోపం చేత అట్టి ప్రతిభ వినష్టమై పోకుండ జాగరూకత వహించడమే ప్రజాప్రభుత్వం చేయవలసినపని.

ఆంధ్ర లలితకళా అకాడమీకి ప్రారంభోత్సవంచేస్తూ గవర్నరు శ్రీ భీమసేన సచార్ సుడివినట్టు, పంచవర్ష ప్రణాళికల ద్వారా భౌతిక సంపదల నెంతగా వృద్ధిచేసుకున్నా, కళలచేత రసమయం, సౌందర్యమయం కాని జీవితం వ్యర్థమే. కళలను, కళాస్రష్టలను ఎండగట్టి సాధించే సంపన్నత్వం వాస్తవానికి శుష్క దారిద్ర్యమే.

జీవితాన్ని రసమయంచేయడం ద్వారా పురుషార్థములను సైతం సాధించిపెట్ట జాలినవి లలితకళలు. లౌకికానందం మొదలు ఆధ్యాత్మికానందం వరకు అవి ప్రజకు యథేచ్ఛగా పెరుమారలీయగలవు. అసవ్య ప్రయోజనాలకు వాటిని దుర్వినియోగం చేసుకోకుండా వుంటే, అవి సంపాదించి పెట్టగల శ్రేయస్సుకు అవధి ఎక్కడ?

అకాడమీలు మూడింటికీ ప్రభుత్వమిచ్చే గ్రాంటు లక్ష రూపాయలనుండి 2½ లక్షలకు పెంచబడిందని విద్యామంత్రి వాక్రుచ్చారు. అయినప్పటికీ, దీని అల్పత్వం మనసులో మెదలుతూ వుండడంవల్ల కాబోలు, ముఖ్యమంత్రి, లలితకళల పోషణ సందర్భంలో నేటి పరిపాలకులు పూర్వపు రాజులంత సర్వశక్తిమంతులు కారుకనుక, ప్రజలలో ఐశ్వర్యవంతులు రైనవారీ కళాపోషణకు విరివిగా తోడ్పడాలని హెచ్చరించారు. ఏమైనప్పటికీ, వచ్చందాల ఫలితంగా లలితకళలు కుష్కించిపోవడంమాత్రం తగదు.

హైదరాబాదు మ్యూజియంలో ఇప్పటి కళాకారుల కళాఖండాలకు ప్రత్యేక విభాగమొకటి కల్పిస్తున్నట్లు గవర్నరుగారు ఒక చల్లనిమాట చెప్పారు. కళాకారుల ప్రతిభా విశేషాన్ని ఈ విధంగా గుర్తించడం ప్రభుత్వ ధర్మం కాగా, తమ కళను భక్తిశ్రద్ధలతో, పురుషార్థ ప్రదంగా ఉపాసించి ప్రజానీకాన్ని సుసంస్కార శోభితం చెయ్యడం కళాకారుల కర్తవ్యం.

విమానప్రమాదంలో బ్రతికి బయటపడ్డ వ్యక్తి

ఎన్‌డోలా, సెప్టెంబరు 19:— సమితి కార్యదర్శి హేమర్ షెల్ట్ మరణానికి దారితీసిన విమాన ప్రమాదంలో బ్రతికి బయటపడ్డ హెరాల్డ్ జూలియన్ ప్రమాదపరిస్థితిలో వున్నప్పటికీ రక్షించడం సాధ్యమేనని ఎన్‌డోలాలోని ఆస్పత్రి అధికారులు ప్రకటించారు.

హెరాల్డ్ జూలియన్ హేమర్ షెల్ట్ అంగరక్షకులలో ఒకరు.

ఉక్కు లాంటి గాజు పలక

మాస్కో, సెప్టెంబరు 19:— బరువైన ఉక్కు గుండులు విరుసుకు పడేసినా పగలని కొత్తరకం గాజుపలకలను మాస్కో గాజు పరిశోధన సంస్థకు చెందిన ఒక శాస్త్రజ్ఞుడు తయారుచేశాడు. ఉక్కు గుండును పడవేసినప్పుడు ఈ గాజుపలక పగలకపోవడమేకాదు—దానిపై ఏలాంటి గుర్తుకూడా కనబడదు.

బోనస్ కమిషన్ ఏర్పాటుకు అవకాశం

బెంగుళూరు కార్మిక మహాసభ తరువాత ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:— బెంగుళూరులో భారత కార్మిక మహాసభ సమావేశం పూర్తి అయిన తరువాత, బోనస్ కమిషన్ ఏర్పాటు జరుగుతుంది. పారిశ్రామిక సంస్థలు పనివారికి ఏ షరతుల ప్రకారం బోనస్ ఇవ్వాలనే విషయంపై ఈ కమిషన్ సిఫార్సులు చేస్తుంది.

బోనస్ కమిషన్ సిఫార్సులను, రైల్వే, తంతి తపాలా మొదలైన ప్రజోపయోగకర శాఖలకు తప్ప, ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలోని పారిశ్రామిక సంస్థలన్నిటికీ వర్తింప చేయాలని భారత ప్రభుత్వం ఇంతకు పూర్వమే నిర్ణయించి ఉన్నది.

అక్టోబర్ 9, 10 తేదీలలో బెంగుళూరులో జరుగనున్న, భారత కార్మిక మహాసభ సమావేశాల సందర్భంలో, బోనస్ కమిషన్ పరిశీలనాంశాలకు తుదిరూపు ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం ఏర్పాటుచేసే బోనస్ కమిషన్‌కు శ్రీ యం. ఆర్. మెహర్ అధ్యక్షుడుగా ఉంటారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ యం. గోవిందరెడ్డి, ఢిల్లీ ఆర్థిక పాఠశాల డైరెక్టర్ డాక్టర్ బి. ఎన్. గంగూలీ సభ్యులుగా ఉంటారు. యజమానుల తరఫున, కార్మికుల తరఫున, ఒక రిద్దరు ప్రతినిధులను చేర్చుకునే అవకాశం కూడా ఉన్నది. ఈవిషయం కూడా కార్మిక మహాసభ సమావేశం తరువాతనే నిర్ణయించ బడుతుంది.

కృశ్చేవ్‌తో ఆఫ్ఘన్ ప్రధాని సమావేశం

మాస్కో, సెప్టెంబర్ 18:— సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ఆఫ్ఘనిస్థాన్ ప్రధాని సర్ మహమ్మద్ దయూద్‌తో క్రెమ్లిన్‌లో సమావేశం జరిపారని సోవియెట్ న్యూస్ ఏజన్సీ టాస్ అన్నది.

సోవియెట్, ఆఫ్ఘన్ సంబంధాలకు ఉభయ దేశాలకు ముఖ్యమైన సమస్యలను గురించి వీరు ఒకరి అభిప్రాయాలను ఒకరికి తెలుపుకొన్నారని సంభాషణలు సంపూర్ణ సామరస్య పూర్వక వాతావరణంలో జరిగినవని కూడా టాస్ ప్రకటన తెలుపుతున్నది.

కుల సంఘాలను ప్రోత్సహించేదే లేదు

: x :

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్పష్టీకరణ

(మన విలేఖరి) కర్నూలు, సెప్టెంబర్ 19:— కులాల ప్రాతిపదికగా సంఘాలను ఏర్పాటు చేసుకోడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ నిరుత్సాహపరుస్తున్నదని ఆదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు.

గూడూరు వాల్మీకి సంఘంవారు సమర్పించిన విజ్ఞప్తికి సమాధానంగా ఇతర కులాలతో కలిసిమెలిసి సంఘ శ్రేయస్సుకు కృషిచేయాలని శ్రీ సంజీవయ్య వారికి సలహా ఇచ్చారు. కులరహిత సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం లభించగలదని హామీ ఇచ్చారు.

గూడూరు మంచినీటి సప్లయి పథకం విషయంలో త్వరలోనే సవ్యమైన చర్యను ప్రభుత్వం తీసుకోగలదని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శనివారంనాడు ఇక్కడకు వచ్చి ఈ ప్రాంతంలో పర్యటించారు.

నెహ్రూపై లండన్ మేయర్ వ్యాఖ్య

పశ్చిమబెంగాల్ శాసనమండలిలో ప్రస్తావన

కలకత్తా, సెప్టెంబర్ 19:— లండన్ మేయర్, నిన్నటిదినం, కలకత్తాలో ప్రధాని నెహ్రూను గురించి కొన్ని అగౌరవ కరమైన వ్యాఖ్యలు చేయడం, సముచితంగా లేదని, పశ్చిమ బెంగాల్ శాసనమండలి అధ్యక్షుడు డాక్టర్ సునీతికుమార్ ఛటర్జీ నేడు శాసనమండలిలో అన్నారు.

లండన్ మేయర్ నిన్నటిదినం, కలకత్తాలో తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ, బ్రిటిష్ తత్వవేత్త రస్సెల్ అరెస్టుపై ప్రధాని నెహ్రూ మొన్నటి పత్రికా విలేఖరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యను విమర్శించారు. లండన్ మేయర్ సభలో మాట్లాడుతూ ఇలా అన్నారు: "కామన్వెల్త్‌లోని ఏదేశం కాని, మరొక సభ్యదేశం ఆంతరంగిక వ్యవహారాలను చర్చకు ఈడ్వరాదనే సూత్రంలో నాకు విశ్వాసం ఉన్నది. కాని, ఈదేశంలో నా కొద్దిపాటి పర్యటనలో, ఇంగ్లండు కోర్టుకు సంబంధించిన వ్యవహారాన్ని గురించి ప్రత్యక్ష విమర్శలు వినరావడం నాకు విచారం కలుగజేస్తున్నది." (ప్రధాని నెహ్రూ మొన్న ఢిల్లీలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో అణ్వస్త్ర వ్యతిరేక ధర్మోద్యమంలో రస్సెల్ అరెస్టయినందుకు తనకు ఎంతో "మాత్సర్యం" గా ఉన్నదని అన్నారు.)

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు, లండన్ మేయర్ వ్యాఖ్యను బ్రిటిష్ హైకమిషన్ అధికారులకు తెలిపిందని కూడా డాక్టర్ సునీతికుమార్ ఛటర్జీ శాసన మండలిలో తెలిపారు.

స్టాన్లివిల్‌లో చైనా రాయబారి

పెకింగ్‌కు పిలిపింపు

పెకింగ్, సెప్టెంబరు 18:— కాంగోతో దౌత్య సంబంధాలను తాత్కాలికంగా నిలుపుచెయ్యడానికి చైనీస్ రిపబ్లిక్ నేడు నిర్ణయించిందనీ, స్టాన్లివిల్‌లోని తన రాయబారిని పిలిపించి వేసుకొంటున్నదని నేడు ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

ప్రధాని సిరిల్ అదోలా ప్రభుత్వం ఫార్మోజాలోని చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలను పెట్టుకొని వుండడమే ఈ నిర్ణయానికి కారణమని న్యూచైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

పెకింగ్ ప్రభుత్వం స్టాన్లివిల్‌లోని గిజెంగా ప్రభుత్వాన్ని లోగడ గుర్తించింది. ఇప్పుడు శ్రీ గిజెంగా కొత్త కేంద్ర ప్రభుత్వంలో ఉపప్రధానిగా వున్నారు.

ఇండియాలో ఉన్ని పరిశ్రమ

నానాటికీ ప్రాధాన్యం వహిస్తున్నదని శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 18:— దేశంలో ఉన్ని వ్యాపారం నానాటికీ అధిక ప్రాధాన్యాన్ని పొందుతూ ఉన్నదని, కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ నేడు ఇక్కడ అఖిల భారత ఉన్నివర్తక సమాఖ్య వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. పంచవర్ష ప్రణాళికల అమలుకు అత్యవసరమైన విదేశ కరెన్సీని సంపాదించే విషయంలో, దేశంలో ఉత్పత్తి అయ్యే ఉన్ని ఎంతో సహాయభూతంగా ఉన్నదని కూడా ఆయన అన్నారు.

ఇండియాలో తయారయ్యే తివాసీలు ఉన్ని ప్రపంచ విఖ్యాతి సంపాదించుకున్నదని ఆయన అన్నారు.

కాకినాడ, సెప్టెంబరు 18:— గాంధీజయంతి చరఖా జయంతిగా జరపాలని ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ పబ్లిసిటీ ఆర్గనైజర్ శ్రీ చిట్టి సుందరరావు వ్రాస్తున్నారు.

లక్షలాది ఖాదీకార్మికులకు ప్రజల ప్రోత్సాహం, చేయూత అవసరమని విజ్ఞప్తి చేస్తున్నారు.

జనరల్ అసెంబ్లీలో కెన్నెడీ ప్రసంగం

వచ్చేవారం నిర్ణయం జరుగుతుందని ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 19:— ప్రెసిడెంట్ కెన్నెడీ వచ్చే వారంలో ఏదో ఒక తేదీన జనరల్ అసెంబ్లీలో తప్పక ప్రసంగించగలరని అధికారరీత్యా ప్రకటించబడింది. హేమర్ షెల్ట్ మరణానంతరం జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడం తప్పనిసరిగా అవసరమని కెన్నెడీ భావిస్తున్నారట.

మిత్రరాజ్య సమితి విషమపరిస్థితిని ఎదుర్కొంటున్నందున, కెన్నెడీ జనరల్ అసెంబ్లీలో పిల్పొని సమితిని అమెరికా పూర్తిగా బలపరచగలదని స్పష్టం చేయవచ్చని తెలుస్తున్నది.

జనరల్ అసెంబ్లీ ఎజెండా నిర్ణయం జరిగిన తరువాత ప్రెసిడెంట్ కెన్నెడీ తన ప్రసంగం తేదీని నిర్ణయిస్తారు.

యోగిరాజ్ ఆరోగ్య పరిస్థితి

అమృతసర్, సెప్టెంబరు 19:— పంజాబీసుబా నిర్మాణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నేటికి 36 రోజులనుంచి నిరాహారదీక్ష పూనుతున్న యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా వున్నదనీ, ఆయన చాలా నీరసంగా, అలసటగా వున్నారనీ నేటి ఉదయం వైద్యులు వెలువరించిన ప్రకటన పేర్కొన్నది.

ఆయన నాలుక పూసిందనీ, గొంతు తడి ఆరిపోతున్నదనీ డాక్టర్లు ప్రకటించారు. పొత్తికడుపులో నొప్పి, ఛాతీ నొప్పి యధాప్రకారంగానే వున్నాయి. రాత్రి ఆయనకు ఒక గంటసేపు మాత్రం ఒక మోస్తరుగా నిద్రపట్టింది.

రక్తపుపోటు 114/82 వుంది. శరీర ఉష్ణోగ్రత : 98.4 డిగ్రీలు, ఉచ్ఛ్వాసనిశ్వాసాలు 26.

చిన్నదున్నవారు గ్రామం పూర్తిగా దగ్ధం

అగ్నిప్రమాద ఫలితమని వార్త

హైదరాబాదు, సెప్టెంబరు 19:— సోంపేట తాలూకాలోని చిన్న దున్నవారు గ్రామం పూర్తిగా ఈ నెల పదకొండున అగ్నిప్రమాదానికి గురైనట్టు సోంపేట పంచాయితీ అధ్యక్షుడు శ్రీ దున్న యర్రయ్యవర్మ నేడు ఇక్కడకు పంపిన తంతిద్వారా తెలియ వచ్చింది.

అగ్నిప్రమాద వార్త తెలిసి శ్రీ యుతులు గౌతులచ్చన్న, బి.లక్ష్మీనారాయణ, బ్రహ్మమూర్తి, భీమారావు ప్రభృతులు ఆ గ్రామం వెళ్ళి సహాయ ఏర్పాటు చేశారని తంతిలో పేర్కొన్నారు. ప్రజలు ఆహారధాన్యాలు వస్త్రాలు అన్నీ కోల్పోయారని కూడా పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

గోవా, చైనా సమస్యలకు ప్రాధాన్యమిచ్చినట్లు వార్త

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:— ప్రస్తుతం చైనా ఆధీనంలో ఉన్న భారత భూభాగాన్ని శాంతి పద్ధతులద్వారా తిరిగి స్వాధీనం చేసుకోడము, గోవాను భారత దేశంలో విలీనీకరించడానికి సత్వర చర్యలు తీసుకోడము — ఈ రెండు అంశాలకు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో అధికమైన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం వర్కింగు కమిటీ ఈ ప్రణాళికకు తుది మెరుగులు దిద్దుతూ ఉంది.

ఈ అంశాలు కాక, ఆర్థిక కార్యక్రమానికి సంబంధించి, తృతీయ ప్రణాళికలో పేర్కొన్న ప్రధాన లక్ష్యాలకు ఎన్నికల ప్రణాళికలో ప్రాముఖ్యం ఇస్తారు. పారిశ్రామిక విధానానికి సంబంధించిన మిశ్రమ ఆర్థిక విధానాన్ని కూడా ఈ ప్రణాళికలో పునరుద్ఘాటిస్తారు. 4500 పదాలు కలిగిన ఈ ప్రణాళిక ఈనాడే విడుదల కానున్నది

నెహ్రూతో ఎంబోయా భేటీ

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:— కీన్యా నాయకుడు శ్రీ టాం ఎంబోయా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని ఆయనతో విందు ఆరగించారు.

వారిరువురూ ఆఫ్రికా రాజకీయాలను, కాంగో అంగోలా సమస్యలను సమీక్షించినట్లు తెలుస్తున్నది. కాంగో సమైక్యత విషయంలోనూ, అక్కడ సమితి చర్య విషయంలోనూ, ఇండియా వైఖరిని కీన్యా నాయకుడు హర్షించినట్లు కూడా తెలుస్తున్నది.

ఆపిదప, శ్రీ ఎంబోయా ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసు కున్నారు.

అలహాబాద్‌లో సినిమాహాలు వద్ద రౌడీల దుండగాలు

బుకింగ్ గుమాస్తాను కత్తితో పొడిచిన సంఘటన

అలహాబాద్, సెప్టెంబర్ 18:— నిన్నరాత్రి ఇక్కడ ప్లాజా సినిమా థియేటరు వద్ద పదిమంది వ్యక్తులు దౌర్జన్యంగా బుకింగ్ గదిలోనికి చొరబడి, టిక్కెట్లు అమ్మే గుమాస్తాను కత్తితో పొడిచినట్లు చెప్పబడుతున్నది. ఆతనిని కాపాడడానికి వెళ్ళిన థియేటర్ మేనేజర్‌కు గాయాలు తగిలాయి. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. సినిమా టిక్కెట్లను బ్లాక్‌మార్కెట్‌లో అమ్మేవారి బెడద ఎక్కువగా వున్నదని థియేటర్ అధికారులు తెలియజేశారు.

అటో ఇటో

అయితే ఆరునెలలు వెయ్యాలి.... పట్టుకోండి ....

భారతదేశ మంతటా మద్యపాన నిషేధం అమలులో పెట్టాలని ప్రయత్నం జరుగుతున్నట్లు వినవస్తోంది.... ఇది చాలా దుస్సాధ్యమైన విషయమే కావచ్చు... కాని అమలు జరిగితే మాత్రం....'అమరసీమ' అనిపించుకొంటుంది దేశం.....

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత — ఇటు సర్కార్సులో మద్యనిషేధం అమలులో వుంది. అటు తెలంగాణా ప్రాంతంలో లేదు. అక్కడ కూడా అమలు జరిపి—అంతా ఒక మాదిరిగా చెయ్యాలని కొందరు ఆశిస్తున్నారు. ప్రభుత్వానికి కూడా యీ కార్యక్రమం ఇష్టమేగాని—రెవిన్యూ విషయమే ఎటూ ఆలోచించవలసి వస్తుంది.

త్రాగుడువల్ల కలిగే నష్టాలను గురించి, కథలు, గాథలు, వ్యాసాలు, చిత్రాలు ఎన్నోవచ్చాయి అది సంసారాన్ని నాశనం చేస్తుందనీ—జీవితాన్ని పాడు చేస్తుందనీ చెప్పడంలో విపరీత మేమీ లేదు. త్రాగుడుకు అలవాటు పడ్డవారిని గురించిన తమాషాలు కొన్ని వుంటాయి. వాటి నిక్కడ క్లుప్తంగా వివరిస్తాను.... ఒక వ్యక్తిని పోలీసులు తీసుకువచ్చి కోర్టులో హాజరు పెట్టారట......

జడ్జి: "ఏమిటి చేసిన నేరం" అని అడిగారు.

"తాగిన నేరానికి తీసుకొచ్చాం సార్. తాగి రోడ్డుమీద కారుడ్రైవరుతో తెగ పోట్లాడుతున్నాడు.........ఎగిరి వాణ్ణి తన్నబోతున్నాడు" అని చెప్పారట.

"అయితే ఆ డ్రైవర్ని కూడా లోపలికి తీసుకురండి" అని జడ్జిగారు చెప్పారుట.

"డ్రైవరు లేడు సార్! అక్కడ వున్నాడనుకొని, వూహించుకొని పోట్లాడుతున్నాడు. అందువల్లనే తాగాడని వెంటనే గ్రహించుకోగలిగాం" అన్నారుట పోలీసులు............

జడ్జిగారు ఒక్క నిట్టూర్పు విడిచి— "వూహించుకొని పోట్లాడిలే అంత ఉపద్రవం లేదు.........అ మత్తు తగ్గేదాకావుంచి తర్వాత వదిలివెయ్యండి" అన్నారు.

పోలీసులు సెల్యూట్‌పెట్టి అతణ్ణి తీసుకుపోతోతుండగా—ఆ తాగుబోతు జడ్జిగారిపైపు నాలుగు అడుగులు వేసి "ఏరా! డ్రైవరు? ఇక్కడ కూర్చున్నావా! రా...ఇవతలకు" అని అరిచాడు.

జడ్జిగారు ఉలిక్కిపడి "అయితే నేను విచారించాలి......కనీసం ఆరు నెలలైనా వెయ్యాలి, పట్టుకోండి అతణ్ణి" అని అరిచారుట. పోలీసులు వెంటనే పట్టుకొన్నారు......

"అంత సాహసంలో విచారణకు వచ్చినప్పుడు తుంచే — వూహించుకొని పోట్లాడుతున్నాడు టూరేం" అని పోలీసుల్ని మందలించారట. వెంటనే ఆరు మాసాలు శిక్ష విధించారట ఆ త్రాగుబోతుకు... ... ..

యజమానిని కాదు జవానుని....

ఒక పెద్దమనిషి ఇంటికి ఎవరో చూడటానికి వెళ్ళారుట. గేటులోవున్న వ్యక్తి బాగా త్రాగి వున్నాడట. వెళ్ళినవారిని చూడగానే చేతులు అడ్డం పెట్టాడట. వెళ్ళినవారు "ఎవరు నువ్వు?" అని అడిగారు.

"ఏయ్! ఏమిటా మాటలు!!" అని మేడ వంక చూపించి, "ఈయింటి యజమానిని" అన్నాడుట.

వాళ్ళకు కోపంవచ్చి "వెర్రిగా మాట్లాడకు మమ్మల్ని లోపలికి వెళ్ళనియ్యి" అన్నారట... అన్నా వినలేదుట వాడు "అవునండీ! నేను యజమానినే" అన్నాడుట...వచ్చినవారిలో ఒకాయనకు ఎక్కడలేని కోపం వచ్చి "ఏమిటి నువ్వు యజమానివా!" అని ఒక్క దెబ్బ కొట్టాడుట చెంపమీద.

వాడికా దెబ్బతో మెడ మెలికలు తిరగడమే కాకుండా......తాగినమత్తు కూడా వదిలిపోయి "యజమానినికాదు..... జవానుని,మీరు లోపలికి దయచెయ్యండి" అంటూ దణ్ణం పెడుతూ నుంచున్నాడుట.

ఒక్కదండ తెమ్మంటే ఇందరు వెళ్లారేం ? ....

వెనుకటికి మాల్యాశ్కో ఒక వ్యక్తి బాగా త్రాగి, ఒక బల్ల తెచ్చుకొని, తానే బజారులో వేసుకొని, దిగ్గరగా ఉపన్యాస మివ్వడం ప్రారంభించాడు...ఆ మాట్లాడేది కేవలం రాజకీయాలమీద....పైగా అది హిట్లరు జోరుగా యుద్ధం నడుపుతున్న తరుణం— ఇక విదేశ రాజకీయాలమీద దంచి పారేస్తున్నాడు........

"హిట్లరుతో నేను యుద్ధం మానమని చెప్పాను... వాడు వినలేదు....మళ్ళీ చెప్పాను, "తగదురా అబ్బాయి" అని. అంటే వెంటనే "నీ కెందుకు పోరా" అన్నాడు. దాంతో నాకు కోప మొచ్చింది. వాడిమీద పగపట్టాను.... ఈ సారి కనపడితే బ్రతకనియ్యను.....జరాసంధుణ్ణి చీల్చినట్లు చీల్చివేస్తాను.అప్పుడు మీరంతా నన్ను పూజిస్తారు.

"సోదర సోదరీమణుల్లారా! ఒక్క సోదరీ లేదిక్కడ" అందాకా సోదరీమణుల్లారా...అనడమెందుకు! ఎవరన్నా వచ్చినప్పుడు చెప్పండి అందాకా "సోదరమణుల్లారా! నా ప్రతిజ్ఞ మీరు వినాలి... విని తీరాలి..... ఆ హిట్లరెంత? నా గుప్పిట్లోకి రాడు" అలా చెప్పేస్తున్నాడు.

అంతా విని నవ్వుకొంటున్నారు. "ఇప్పుడప్పుడే ఆపడు" అనుకొన్నారు. ఇంతలోనే అతడు "నేను వీరుణ్ణి, శూరుణ్ణి మీకు తెలుసా!" అని రొమ్ము దట్టించాడు. అలాగే తెల్లబోయి చూశాడు:

"ఛీ ఉపన్యాసం చెపుతున్నా నేమిటి! దండ లేకుండా ఉపన్యాసమా! పట్టి దండగ. మీ రెవరన్నా త్వరగా వెళ్ళి ఒక దండ తెండి....... అందాకా కూర్చుంటా"నని బల్లమీద చతికిల బడ్డాడు.

అక్కడున్న వాళ్ళందరూ ఒక్కొక్కరే తప్పుకొన్నారు.... చివరి కాయనగారు "ఒక్క దండ తెమ్మంటే ఇందరు వెళ్లారేం! ఇన్ని దండలు తెచ్చి వేస్తే నేను తెల్లవారేదాకా మాట్లాడాలి.... లేకపోతే బాగుండదు..... ఈలోగా భోంచేసి వస్తే మంచిది!" అని బల్ల మళ్ళీ భుజాన వేసుకుని వెళ్లిపోయాడు.

ఇన్ని గొడుగు లెందుకు ? రెండు చాలవూ ?...

ఒకాయనకు బాగా త్రాగుడు అలవాటైంది. అది కుమారుడికిక్కూడా నేర్పాలనే ఆపేక్ష పుట్టింది. "మరి కొడుక్కూడా తండ్రి అంతవాడు కావాలి" అనే సామెత వుందిగా. అది ఆయన అక్షరాలా పాటించ దలచుకొన్నాడు. రోజూ రోజూ కొంచెం వాడిక్కూడా ప్రాక్టీస్ చెయ్యడం మొదలు పెట్టాడుట—

ఆయనగారు తీరుబడిగా మిట్టమధ్యాహ్నమే పానీయం సేవించి, కూర్చున్నారుట —మంచం మీద. అక్కడే పిల్లి మొగ్గలు వేయడం మొదలు పెట్టాడుట...కొంచెం సేపటికి మంచం క్రిందకు జేరాడుట—చేరి "ఎవరో మంచం ఎత్తుకుపోయారు ఏం చేస్తాం ? సరే, ఇక్కడే పడి కొందాం... మనకేం భయం" అనుకొన్నాడుట...

ఇంతలోనే అతని దృష్టి గోడమూల వున్న గొడుగు మీద పడింది. ఆ గొడుగే ఆతనికి నాలుగు గొడుగులుగా కనిపించాయుట. "యిన్ని గొడుగు లెందుకు మనకు, రెండు చాలుగా?" అనుకొన్నాడుట. ఇంతలోనే కొడుకు వచ్చాడుట.... లోపలికి...

తండ్రి వాణ్ణిచూచి "ఒరేయ్! అబ్బాయి ఆటుచూడు, ఆ గోడ మూల నాలుగు గొడుగులున్నాయి..... మనకురెండు చాలుగదా..... తక్కిన రెండూ బజార్లో అమ్మించెయ్యి..... బోలెడు లాభం వస్తుంది," అన్నాడు.

కొడుకు ఆ మూలను చూచి "ఆదేమిటి! ఆరు గొడుగులుంటే నాలుగే నంటావు... తక్కిన నాలుగూ అమ్మేద్దాం" అన్నాడుట..... ఏడు "నాలుగని" — వాడు "ఆరని" తగవులాడుకొన్నారట. చివరికి బాగా తన్నుకొన్నారుట అప్పటికి మత్తు చాలవరకు తగ్గిపోయింది.

కాసేపు అలా పడివున్న తర్వాత తండ్రి కొడుకుని పిలిపించి 'ఒరేయ్!మనం పోట్లాడుకున్నామా' అన్నాడుట. "పోట్లాటేమిటి! తన్నుకుంటే' అన్నాడు కొడుకు.

"దేనికోసమో జ్ఞాపకం వుందా!" అన్నాడు. తండ్రి!......

గొడుగు నెమలిగా మారి ఆడింది...

కొడుకు కొంచెం సేపు ఆలోచించి....."ఆ! జ్ఞాపకం వచ్చింది. చెప్పనా" అని ప్రారంభించాడట. "నేను గొడుగు వేసుకుని వీధి వెంట వెడుతున్నా.....నువ్వు ఎదురయ్యావు. గొడుగు నీది అన్నావు.....కాదు "నాది" అన్నా. అన్నా నువ్వు వినలేదు.... గొడుగు అవతల పారేసి యుద్ధరం తన్నుకొన్నాం.....

"ఇంతలో ఆ గొడుగు ఆడ నెమలిగా మారి ఆడటం మొదలు పెట్టింది — అంతవరకు జ్ఞాపకమున్నది 'నాకు' అన్నాడుట.

— రాహుర



"ఏరా! డ్రైవరు! ఇక్కడ కూర్చున్నావా?"

ఫైటర్ విమానాలులేక సమితి సైనికుల అవస్థ

తమ స్థానాలను కాపాడుకొడానికి ప్రాణాలకు తెగించి పోరుతున్నట్లు వార్త

ఇథియోపియన్ విమానాల ప్రయాణానికి బ్రిటిష్ ప్రభుత్వంచే అనుమతి నిరాకరణ

లియొపోల్డ్‌విల్, సెప్టెంబరు 19:—

సమితి సైన్యాలకు సహాయంగా మూడు ఇథియోపియన్ విమానాలు ఉగాండాపైన ఎగిరి వెళ్ళడానికి బ్రిటన్ నిరాకరించడం ఫలితంగా కాటంగాలోని సమితి సేనలు తమ స్థానాలను కాపాడుకోడానికి అధిక సంఖ్యాకమైన బలాలతో ప్రాణాలను తెగించి పోరాడవలసి వస్తున్నదని నేడు యిక్కడ అధికార పూర్వకంగా తెలియ వచ్చింది.

కాటంగా ప్రభుత్వానికి చెందిన రెండు జెట్ ఫైటర్ విమానాలు విచక్షణ లేకుండా కాటంగాలోని సమితి స్థావరాలపై బాంబులు వేస్తూ వుండడంవల్ల మూడు ఫైటర్ విమానాలను వెంటనే పంపవలసినదిగా సమితి ఇథియోపియన్ ప్రభుత్వాన్ని కోరింది.

ఇథియోపియన్ ప్రభుత్వం దీనికి అంగీకరించింది. అయితే ఆ విమానాలు ఉగాండా భూభాగం మీదుగా ఎగిరి వెళ్ళడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది.

కాటంగాలో ఆర్థిక ప్రయోజనాలు గల బ్రిటన్ కాటంగాను కాంగో రిపబ్లిక్‌లో చేర్చే నిమిత్తం సైనికచర్య తీసుకొనడానికి వ్యతిరేకిస్తున్నది.

జెట్ విమానాల వంటివి కాటంగీస్ సైన్యాలు ఉపయోగిస్తున్న సమయంలో సమితి బలాలు అటువంటి సౌకర్యంలేక చిక్కుపడుతున్నవి.

కాటంగా జెట్ విమానాలు నిన్న ఆల్బర్ట్‌విల్ జడత్‌విల్‌లలోని భారతీయ సైనిక స్థానాలపై క్రిందుగా ఎగురుతూ కాల్పులు జరిపాయి.

ఈ జెట్‌విమానాల చర్యలమూలంగా సమితి అదనపు బలాలను విమానాలద్వారా పంపలేకపోతున్నవి.

ఇదే సమయంలో కాంగో కేంద్ర ప్రభుత్వం కాటంగాలో సమితి చర్యలకు సర్వ విధాల తోడ్పడడానికి వాగ్దానం చేసింది.

శ్రీ హామర్‌షెల్డ్ మృతి కారణంగా కాటంగాలో సమితి పరిస్థితి మరింతగా దుర్బలం కావచ్చు ననుకొంటున్నారు.

సమితి బుధవారంనాటికి కాంగోను ఖాళీచేసి పోవాలని పూర్వపు ఫ్రెంచి కాంగో ప్రెసిడెంట్ ఫుల్‌బర్ట్ యూలూ హెచ్చరించడంతో బ్రజ్జవిల్‌నుంచి ఎట్టి చర్యలు తీసుకొన బడడానికి అవకాశం లేకుండా వారించడానికి కాంగో కేంద్ర ప్రభుత్వం స్టీమర్ సర్వీస్‌ను నిలిపివేసింది.

వందలాదిగా మొబుటూ సైనికులు కాంగో నదీతీరంలో ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నారు.

ఎలిజబెత్‌విల్‌లో ఆరురోజులుగా సాగుతున్న పోరు నేడు నిలిచిపోయింది.

మూడురోజుల పోరాటానికి పిమ్మట ఉభయ పక్షాల బలాలు శాంతంగా వున్నాయి.

పోస్టాఫీసులోను, నగరం వెలుపల బారకాసుల లోని సమితి బలాలు తీవ్రమైన బందోబస్తు చేసుకొని వున్నాయి.

కాటంగా జెండార్మరీ చిన్నచిన్న కమాండో నివహాలుగా చీలిపోయి రహస్యంగావున్న తమ సైనిక ప్రధాన కార్యాలయంతో నిమిత్తం లేకుండానే చర్యలు జరపడానికి నిర్ణయించుకున్నాయి. ఈ కమాండో నివహాల సంఖ్య హెచ్చడం సమితి దళాలకు కొంత ఆందోళన కలిగిస్తున్నది. చిన్నచిన్న పట్నాయిల ట్రక్కుల రక్షణకు కూడ సాయుధ కవచదళాలు పంపబడుతున్నాయి.

ఓబ్రయిన ప్రకటన

ఎలిజబెత్‌విల్‌లోని సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ ఓబ్రియన్ నేటి ఉదయం సమితి సైనిక ప్రధాన కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తున్న సమయంలో కాటంగా జెట్‌విమానం ఒకటి క్రిందుగా ఎగిరి వచ్చి కాల్పులు జరిపింది.

పత్రికా ప్రతినిధులతోపాటు శ్రీ ఓబ్రియన్ కందకాలలోనికి దూకారు. తిరిగి పైకివచ్చిన పిదప ఆయన శాంతంగానే "విమానం ఇప్పుడు షోంబేని గురించి యుద్ధవిరమణను గురించేకదా చెబుతున్నాను" అన్నారు.

జడత్‌విల్‌వద్ద ఐరిష్ సైనికులునిర్బంధంలో వున్నా వారికి ఆహారం, నీరు ఇవ్వబడుతున్నవని ఆయన అన్నారు. కాని, విమానాశ్రయాన్ని సమితే యిప్పటికీ కంట్రోల్ చేస్తున్నదన్నారు.

కాటంగా జెండార్మరీలు శనివారం రాత్రి [illegible]

> ## ప్లాస్టిక్ నేత్రాలు
>
> మాస్కో, సెప్టెంబరు 19:—
>
> రష్యాలోని ఒక పరిశోధనా సంస్థ ఒక కొత్తరకం ప్లాస్టిక్‌ను తయారుచేసింది. ఈ ప్లాస్టిక్‌తో ఊపిరితిత్తులపై పొరలను, కృత్రిమ మవుకళ్ళనుతయారుచేయవచ్చును.

యోగిరాజ్‌కు ప్రధాని నెహ్రూ లేఖ

ఈసారి నెహ్రూ సలహాను ఆలోచించగలనని యోగిరాజ్ ప్రకటన

(మన విలేఖరి)

అమృతసర్, సెప్టెంబర్ 18:—

దీక్షా విరమణ చేయుమని విజ్ఞప్తిచేస్తూ, ప్రధాని నెహ్రూ నేడు యోగిరాజ్ సూర్యదేవ్‌కు వ్యక్తిగతంగా ఒక లేఖ వ్రాశారు. తనకు నెహ్రూ పట్ల ఎంతో గౌరవభావం ఉన్నదనీ, రెండవ పర్యాయం ఆయన చేసిన విజ్ఞప్తిని నిరాకరించడం సముచితం కాదనీ, యోగిరాజ్ అన్నారు.

ప్రధాని నెహ్రూ హిందీలో వ్రాసిన ఈ లేఖను ఇద్దరు సభ్యులుగల ఒక ప్రతినిధివర్గం యోగిరాజ్‌కు అందజేసింది.

తాను ఇంతకు పూర్వం నెహ్రూ విజ్ఞప్తిని నిరాకరించాననీ, కాని, ఈసారి ఆయన సలహాను పునరాలోచించి, తన నిర్ణయాన్ని తరువాత ప్రకటించగలననీ, శ్రీ యోగిరాజ్ వేదిక పరలో చెప్పారు.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

అమృతసర్, సెప్టెంబరు 19:—

36దినాలనుంచి నిరాహార వ్రతాన్ని సాగిస్తున్న మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి నేడు మరింత క్షీణించినట్లు నేటి ఉదయం వెలువడిన డాక్టర్ల ప్రకటన తెలుపుతున్నది.

మాస్టర్ తారాసింగ్ నేడు మరింత బలహీనంగా, నీరసంగా ఉన్నారు.

నేడు ఆయన రక్తపుపోటు 156/82, టెంపరేచర్ 97, నాడీచలనం 54, ఉచ్ఛ్వాస నిశ్వాస చలనం 23.

'నూన్‌మతి' నూనె శుద్ధి కర్మాగారం

జనవరినుంచి పని ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:—

ప్రభుత్వరంగంలో ప్రప్రథమంగా స్థాపించబడిన అస్సాంలోని నూన్‌మతి నూనెశుద్ధి కర్మాగారం జనవరినెలనుంచి పని ప్రారంభించ కలదు.

హైదరాబాద్, సెప్టెంబరు 19:—

వచ్చే జనరల్ ఎన్నికలలో శాసనసభకు పోటీ చేయడానికై సికింద్రాబాద్ పశ్చిమ నియోజక వర్గంనుంచి శ్రీ ఎస్. ఆర్. వెంకటేశంను, సికింద్రాబాద్ తూర్పు నియోజకవర్గం నుంచి శ్రీ కె. ఎస్. నారాయణ్‌ను [illegible] కాంగ్రెసు కమిటీ [illegible] సిఫారసు చేసినట్లు [illegible] తెలుస్తున్నది.



సోవియెట్ పాఠశాలల వ్యవస్థను పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వం పంపుతున్న భారతీయ విద్యావేత్తల త్రైసభ్య రాయబారవర్గం ఈనెల 15న న్యూఢిల్లీ నుండి బయలుదేరి వెళ్ళింది

'చిత్తశుద్ధితో సమితిని సేవించిన దక్షుడు'

—ప్రధాని నెహ్రూ సంతాపం

ఢిల్లీ, సెప్టెంబరు 18:—

సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ విషాదమరణానికి గాఢ సంతాపం ప్రకటిస్తూ ఇది ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనో లేక కుట్రో తనకు తెలియలేదని, కాటంగాలోని పరిస్థితులు ఏవి జరగటానికైనా వీలుగాఉన్నవని ప్రధాని శ్రీ నెహ్రూ నేటిరాత్రి చెప్పారు.

శ్రీ నెహ్రూ ఇలాఅన్నారు: శ్రీహామర్‌షెల్డ్ గొప్ప అంతర్జాతీయ సివిల్ ఉద్యోగి. చాలసంవత్సరాలు ఆయన సామర్థ్యంతో ఒకఉన్నత స్థానంలో ఉన్నారు. ఆయనమీద తరచు విమర్శలు వచ్చినవి.మనంకూడకొన్నిసారులు విమర్శించాము. అయితే శాంతికోసం ఆయన మిత్రరాజ్యసమితి చేసిన చిత్తశుద్ధిగల సేవను మాత్రం మనంసందేహించము

"తిరిగి ఆకస్మికంగా పత్రికలలో ప్రధాన స్థాయికి వచ్చిన కాంగోలో ఆయన మరణించడం ప్రత్యేకంగా విషాదకరం.

కాంగోపై మిత్రరాజ్యసమితి చేసిన నిర్ణయాన్ని అమలుపరచాలని శ్రీ హామర్షెల్డ్ చాలఆలోచించిన అనంతరంనిర్ణయించుకున్నారు. ఈ తీర్మానాలు కాంగోసమైక్యతమీద ఆధారపడినట్టివి. విదేశీయులను తొలగించడంపై ఆధారపడినట్టివి. చిట్టచివరకు ఆయన ఈ నిర్ణయం తీసుకొనటం మనకు చాల సంతోషం కలిగించింది.

"ఈ చర్యకుకొన్ని దేశాలు వ్యతిరేకించటం మనకు చాల ఆశ్చర్యం కలిగించింది. కాటంగాలో మిత్రరాజ్యసమితిదళాలపై జరుగుతున్న పోరాటాన్ని యూరోపియన్‌కిరాయి సైనికులునడుపుతున్నట్లు కనిపిస్తున్నది. నిజానికి వీరుసమితిమీదనే యుద్ధం ప్రకటించారు. వీరిని బలపరచేవారు సమితిపై జరుగుతున్న ఈయుద్ధాన్ని బలపరుస్తున్నారు.ఈ విషయంలో తానుతీసికొన్న వైఖరికి రొడీషియా ప్రభుత్వం ప్రత్యేకంగా బాధ్యత వహించాలి.

"ఇది తీవ్ర విషమపరిస్థితికి దారితీస్తున్నది. కాటంగా విషయంలో సమితి తాను తీసికొన్న వైఖరిని కొన్ని దేశాలు ఒత్తిడి మూలంగాఉపసంహరించుకొనటం చాల విషమస్థితికి దారితీస్తున్నది.

ఢిల్లీలో విచారం

సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్షెల్డ్ మరణ వార్త రాజధానిలో విషాదచ్ఛాయలు కలిగించింది.

శ్రీ హామర్షెల్డ్ విమానం కన్పించడంలేదని వచ్చిన వార్తను వెంటనే కాంగ్రెస్ వర్కింగు కమిటీ సమావేశంలో వున్న శ్రీ నెహ్రూకు తెలియజేశారు.

శ్రీ హామర్షెల్డ్ దుర్మరణానికి భారత ప్రభుత్వం భారత ప్రజలు తీవ్ర సంతాపం చెందారు.

ఆయన విమానం ఏ పరిస్థితులలో కూలిపోయినదో పూర్తి నివారణ జరుగగలదని యిక్కడ ఆశిస్తున్నారు.

శ్రీ హామర్షెల్డ్ మరణవార్త వినగానే, భారత దేశానికి వెంటనే కలిగిన ఆందోళన కాంగోలోని 6 వేల మంది [illegible]

[illegible]

కార్యాలయాలు అన్నిటిపైన జాతీయ పతాకాలను సగం వరకు దించి వేస్తారు.

రాధాకృష్ణన్ విచారం

ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ సమితికార్యాలయానికి ఒక కేబుల్ యిస్తూ శ్రీ హామర్షెల్డ్ మృతికి గాఢవిచారం తెలియజేశారు. చిత్తశుద్ధి, ధైర్యం, గాఢ విశ్వాసం,దీక్ష గలిగి సమితి ఆశయాలకోసం అంకితమైన శ్రీ హామర్షెల్డ్ మృతి తీరని లోటు అని ఆయన తన సందేశంలో అన్నారు.

కెన్నెడీ సంతాపం

వాషింగ్టన్, సెప్టెంబరు 18:—

మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామరెల్డ్ మరణానికి అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ ఇవాళ "ప్రగాఢ సంతాపం" ప్రకటించారు.

"ఆయన ఏ కర్తవ్య నిర్వాహణలో తన ప్రాణాలను కోల్పోయారో దానిని పూర్తిగావించడానికి ఆయన అంతిమ త్యాగం మిత్రరాజ్యసమితి సభ్యులనందరనూ ఉత్తేజపరచగల"దని కెన్నెడీ అన్నారు.

మాక్మిలన్ శ్రద్ధాంజలి

లండన్, సెప్టెంబరు 18:—

"తన కర్తవ్యాన్ని సాహసోపేతంగా, తదేక దీక్షతో, త్యాగనిరతితో నిర్వహించిన ప్రపంచ ప్రజాసేవకుని మరణానికి మనమంతా సంతాపిస్తున్నా"మని బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ అన్నారు.

సమితివర్గాల ఆందోళన

మిత్ర రాజ్య సమితి, సెప్టెంబర్ 18:—

మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్షెల్డ్ మరణవార్త విని మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలోవారు నిశ్చేష్టులయారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఇప్పుడు ప్రపంచం అత్యంత విషమ పరిస్థితి నెదుర్కొంటున్న యిట్టి సమయంలో మిత్రరాజ్య సమితి సామర్థ్యంపట్ల దౌత్య ప్రతినిధులు "తీవ్ర ఆందోళనను" ప్రకటించారు.

రాజాజీ సంతాపం

మద్రాసు, సెప్టెంబర్ 18:—

శ్రీ హామరెల్డ్ మరణవార్త యీ సంవత్సరం లో వచ్చిన వార్తలన్నిటికంటే విచారకరమైనదని శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

సమితి ప్రతినిధిగృహంపై కాటంగావిమానం దాడి

ఎలిజబెత్‌విల్, సెప్టెంబర్ 18:—

కాటంగాలో మిత్రరాజ్య సమితి ముఖ్య ప్రతినిధి అయిన డాక్టర్ క్రూయిజ్ ఓబ్రియన్‌కు నేడు కొద్దిలో ప్రాణాపాయం తప్పింది.ఆయన కార్యాలయంపైన కాటంగా జెట్ విమానం ఒకటి బాంబులు వేసి, మర తుపాకి కాల్పులు జరిపింది.

కాటంగా యుద్ధంలో 1000 మందిమృతి

ఎలిజబెత్‌విల్, సెప్టెంబర్ 18:—

[illegible]

> ## పర్వతాల 'వయస్సు'
>
> మాస్కో, సెప్టెంబరు 19:—
>
> పర్వతాల వయస్సును నిర్ణయించడం దఘెస్తాన్‌లోని శాస్త్రజ్ఞులు ఒక కొత్తపద్ధతిని కనుగొన్నారు. పర్వతాల లోని రాళ్ళ రేడియో ధార్మిక శక్తిని కొలవడం ద్వారా సాధ్యపడుతుంది. ఇందుకోసం ఈ శాస్త్రజ్ఞులు తయారుచేసిన యంత్రపరికరాలు ఒకటిలేక రెండు గంటల కాలంలో బహు క్లిష్టమైన కొలతలను కూడా చూపగలుగుతాయి. ఈ కొలతలు తీయడానికి కొద్ది గ్రాముల రాయి సరిపోతుంది. విదేశాలలో ఉపయోగించబడే యంత్రాలతో రాళ్ళ రేడియో ధార్మిక శక్తిని కొలవాలంటే కొన్నిరోజులు పడుతుంది. అందుకు అనేక కిలోగ్రాముల రాయి కావలసివస్తుంది. కొన్ని సందర్భాలలో అంతరాయి దొరకడం చాలా కష్టమవుతుంది కూడా.

హామర్షెల్డ్ మృతికి నాయకుల సంతాపం

(1 వ పేజీ తరువాయి)

కాలో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ యమ్. సి. చాగ్లా ప్రకటన చేశారు.

మిత్రరాజ్య సమితి నిర్వహించ వలసిన ప్రధాన పాత్రపట్ల హామర్ షెల్డ్‌కు ఎన్నో ఉన్నతాశయాలు వుండేవని ఆయన అన్నారు.

న్యూయార్క్ షేర్‌మార్కెట్ ధరల తగ్గుదల

న్యూయార్క్, సెప్టెంబరు 19:—

హామర్‌షెల్డ్ మరణవార్త ప్రభావం న్యూయార్కు షేర్‌మార్కెట్‌పై కూడ పడింది.

అనేక కంపెనీల షేర్లు ఒక పాయింట్‌వరకు పడిపోయాయి.

గాల్‌బ్రైత్ విచారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:—

హామర్‌షెల్డ్ అనేక సంవత్సరాలుగా తనకు స్నేహితుడనీ, ఆయన మరణం తనకు వ్యక్తిగతంగా ఎంతో నష్టమని న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి గాల్‌బ్రైత్ ప్రకటించారు.

ప్రపంచ ఆరోగ్యసంఘం ప్రాంతీయ కమిటీ సమావేశం

హామర్‌షెల్డ్ మృతికి సంతాప సూచకంగా వాయిదా

ఉదకమండం సెప్టెంబరు 19:—

ప్రపంచ ఆరోగ్య సంఘంయొక్క ఆగ్నేయాసియా ప్రాంతీయ కమిటీ 14 వ సమావేశం హామర్‌షెల్డ్ మృతికి సంతాపసూచకంగా వాయిదాపడింది. కమిటీ సమావేశం ఈరోజే ప్రారంభమయింది.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సమావేశం

ఏకీభావం కుదరక వాయిదా

హైదరాబాదు, సెప్టెంబరు 19:—

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నేడు ఇక్కడ [illegible]

[illegible]

పోర్చుగల్ వలసల విముక్తి పోరాటం

ఆసియా, ఆఫ్రికాలలో ఏకముఖంగా కృషి అవసరమని శ్రీ ఎంబోయా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:—

పోర్చుగల్ వలస విధానానికి వ్యతిరేకంగా, ఆసియా, ఆఫ్రికా ఖండాలలో జరుగుతున్న గోవా, అంగోలా, మొజాంబిక్ ఉద్యమాలను సమన్వయించి, ఏకముఖంగా సాగించడానికి కృషి చేయాలని కీన్యా నాయకుడు శ్రీ టాం ఎమ్‌బోయా నేడు, ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

తనకు, తన సహచరుడైన శ్రీ చోక్వేకు, ఇక్కడ జరిగిన ఒక సన్మానసభలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

గోవాపై తాను బొంబాయిలో ప్రకటించిన అభిప్రాయాలను ఆయన పునరుద్ఘాటించారు. పోర్చుగల్ వలస విధానంలో అణిగిపోతున్నవారంతా కలిసికట్టుగా చర్య తీసుకోవలసిన తరుణం వచ్చిందని కీన్యా నాయకుడు అన్నారు. పోర్చుగల్ వలస విధానాన్ని తుదముట్టించడానికి, ఒక్క గోవా విముక్తి విషయంలో మాత్రమేకాక అంగోలా, మొజాంబిక్‌ల ఉద్యమాల విషయంలో కూడా ఇండియా మార్గదర్శిత్వం వహించాలని ఆయన ఉద్ఘాటించారు.

పోర్చుగల్ వలసవిధానానికి వ్యతిరేకంగా అమలు చేస్తున్న కార్యాచరణ పథకంలో, ఆసియా, ఆఫ్రికా ఖండాలమధ్య సమన్వయం సాధించే ప్రధానోద్దేశంతోనే తాను ఇండియాకు వచ్చానని కూడా ఆయన అన్నారు.

జోమో కీన్యాటాకు మూడవపార్టీని ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఉన్నదనే వార్తలను, అంతకు ముందు ఆయన ఖండించారు.

కీన్యాలోని ఉభయ పార్టీల విలీనీకరణ విషయంలోను, శ్రీ కీన్యాటా ప్రధానిగా ప్రభుత్వస్థాపన విషయంలోను వచ్చేవారంలో ఒక ఒప్పందం ఏర్పడగలదని కూడా ఆయన అన్నారు.

న్యూయార్క్‌కు కృష్ణమీనన్ ప్రయాణం

బొంబాయి, సెప్టెంబరు 19:—

ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ జనరల్ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనేనిమిత్తం న్యూయార్కుకు గతరాత్రి బయలుదేరి వెళ్ళారు.

విమానంలో బయలుదేరిపోయే ముందు మాట్లాడుతూ బొంబాయి ఉత్తరనియోజకవర్గంనుండి తాను పోటీ చేయదలచలేదని వెలువడిన వదంతులు నిజం కాదని అన్నారు.

జినీవా, సెప్టెంబరు 18:—

లావోస్ తాటస్థ్య సాధన సమస్యకు సంబంధించిన వివాదాస్పదమైన అంశాలను దేని తరువాత దేనిని చర్చించాలన్న విషయంపై 14 రాజ్యాల సమావేశం ప్రతినిధులు నేడు రహస్య చర్చలు ప్రారంభించారు. బుధవారంనాడుకాని, గురువారంనాడుకాని, ఈ చర్చల ఫలితాలు ప్రకటించబడవచ్చు.

బెల్లం పరిశ్రమకు ఒక బోర్డు ఏర్పాటు

వ్యవసాయ సలహాసంఘ ఉపసంఘం పరిశీలించే సూచన

హైద్రాబాద్, సెప్టెంబర్ 19:—

బెల్లం పరిశ్రమకు ఒక బోర్డును ఏర్పాటు చేయడం, బెల్లంకు కనీసధర నిర్ణయించడంవంటి విషయాలనురాష్ట్ర వ్యవసాయ సలహాసంఘం ఏర్పాటుచేసిన బెల్లం పరిశ్రమ ఉపసంఘం అక్టోబర్ 5 న చిత్తూరులో జరిగే సమావేశంలో పరిశీలిస్తుంది.

బెల్లంపై కొనుగోలుపన్ను రద్దుచేసే విషయాన్ని ఒకప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించింది. తుది నిర్ణయాన్ని వాయిదా వేశారు.

సమితి కార్యదర్శిగా ఆసియా దేశస్థుడు

ఈసారి నియమించేఅవకాశంకలదని పోలిష్ వార్తాసంస్థ ప్రకటన

వార్సా, సెప్టెంబరు 19 —

హామర్ షెల్డ్ మరణంతో ఈసారి మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా ఒక ఆసియా దేశస్థుని నియమించే అవకాశం కలదని పోలిష్‌వార్తాసంస్థ ప్రకటించింది.

సమితి కార్యదర్శి క్రిందప్రాక్ పశ్చిమ,తటస్థ దేశాలకుప్రాతినిధ్యం వహించే ముగ్గురు సహాయకులనునియమించే అవకాశం కలదని ఈవార్తాసంస్థ వెల్లడి చేసింది.

హామర్షెల్డ్ మరణానికి వెనుక విద్రోహచర్య దాగివుండవచ్చుననే అనుమానాన్ని వాషింగ్టన్ వర్గాలవారు వెలిబుచ్చుచున్నారని ఏమయినప్పటికీ సమితి కార్యదర్శి మరణించిన పరిస్థితులను పట్టి అనేక అనుమానాలు కలుగుచున్నవని పోలిష్ వార్తాసంస్థ వివరించింది.

ఇథియోపియాకు బ్రిటన్ అనుమతి

లండన్, సెప్టెంబర్ 18 —

కాటంగాలోని సమితి బలాలకు సహాయంగా ఇథియోపియా మూడు జెట్‌ఫైటర్ విమానాలను పంపడానికి అనుమతించిందని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి నేడు అన్నారు

అనుమతి నిరాకరించినట్లు బ్రిటిష్ పత్రికలు ప్రకటించిన న్యూయార్క్ వార్తలు నిజంకాదని ఆయన అన్నారు.

కీన్యా, ఉగాండా, టాంగన్యీకాలపై నుంచి ఎగరడానికే గాక పెట్రోల్ నింపుకొనడానికి ఎన్ టెబ్బీ ఉగాండాలలో దిగడానికి కూడా బ్రిటిష్ ప్రభుత్వం అనుమతించిందని ఈ ప్రతినిధి అన్నారు

అనుమతి నిరాకరించడం పట్ల అమెరికన్ అధికారులు బ్రిటన్‌కు తీవ్రమైన ఆక్షేపణ అందజేశారని కూడా పత్రికలు ప్రకటించాయి

> ## కృతజ్ఞత
>
> సెల్వి ఆర్. కామేశ్వరి
>
> (శ్రీ ఎం. రామలింగం కుమార్తె)
>
> సెల్వన్ సి. శ్రీనివాసన్
>
> (ఎం. ఏ., ఎం.ఎస్‌సి., కెమిస్ట్రీ లెక్చరర్, అన్నామలై యూనివర్సిటీ)
>
> గార్లకు 14—9—61 తేదీన మధురైలో జరిగిన వివాహమునకు విచ్చేసిన అందరు బంధువులకు, డాక్టర్లకు, వ్యాపారస్తులకు, మిత్రులకున్ను అభినందన సందేశము లంపిన అసంఖ్యాకులైన మిత్రులకున్ను, మాకృతజ్ఞతాభి వందనములర్పిస్తూ, దీనినే వ్యక్తిగతంగా మా కృతజ్ఞతను స్వీకరింపవలెనని కోరుతున్నాము.
>
> ఎం. రామలింగం, ఎస్. సుబ్రహ్మణ్యన్.
>
> మధురై, 18—9—61.
>
> పార్టనర్సు, సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ. (స్టైబాల్ కంపెనీ)



ఏంటిసిపేటెడ్ ఎండోమెంటు పట్టా నాకెలా సహాయపడింది?



ఏంటిసిపేటెడ్ ఎండోమెంటు పట్టా ఆకర్షణీయమైన రూపంలో జీవిత బీమాయే. ఇది జీవితం బీమా చేయడమే గాక, పట్టా జీవితకాలములో కొన్ని సందర్భములలో ఆవర్తి ధనము చెల్లింపుగా డబ్బును సమకూరుస్తుంది. మీ ద్రవ్యాన్ని రక్షించడంగా ఏర్పాటుచేసుకుంటు, అదే సమయంలో మీ కుటుంబానికి భద్రత సమకూర్చడానికికూడా ఇది మంచిమార్గం. ప్రీమియములు—మీ వయస్సు, బీమా మొత్తము, పట్టాకాలము మొదలు అనేక విషయాలపై ఆధారపడి వుంటాయి. (పై ఉదాహరణలో ప్రీమియం నెలకు సుమారు రు. 47 లు).

ఏంటిసిపేటెడ్ ఎండోమెంటు పట్టా మీకెలా సహాయపడగలదో జీవిత బీమా ఏజెంటును అడిగి తెల్సుకోండి.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటిలేదు

ASP/LIC-5



"పూరిగా స్వస్థత చేకూరే వరకూ నిన్ను ఇంటికిపంపించం ఎంతమాత్రం!"

"నేను ఈ ప్రదేశం విడిచిపెట్టడానికి వీలు లేదు—నేను డ్యూటీలో వున్నాను"

"నువ్వు డ్యూటీలో వున్నావటికీ ఏం పని చెయ్యగలవు. చెప్పు?"

"కాని, జీతం అడిగావుగదా."

మీరు నిద్రించునప్పుడు ఉబ్బసపు తెమడను సడలించును

కమ్మటి రుచి. ... నీమ్ టూత్ పేస్ట్



కలకత్తా కెమికల్ కలకత్తా-29

ఎగ్జిమాకు

మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

దీనినే అడగండి



లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు-2.

రేడియో

గురువారం, సెప్టెంబర్ 21
శక 1883 భాద్రపద 30

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 సంగీత పరిచయ కార్యక్రమము, మధ్యాహ్నం 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1—50 తెలుగులో వార్తలు, 2—10 ఉర్దూలో వార్తలు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 మరాఠీ శ్రోతలకు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 కలం—మే—షేర్, 7—30 పుస్తక సమీక్ష: కె. బాలేందుశేఖరం, 8—40 విరామ సంగీతం, 8—45 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 10—00 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—10 పి. విశ్వనాథం: వీణ, 1—00 నేతి శ్రీరామశర్మ, 2—00 నేతి శ్రీరామశర్మ, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 లలిత్ సంగీత్: వై. శారదాదేవి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 దొండులూరి డి. నాగయ్య: నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 దొండులూరి డి. నాగయ్య: నాదస్వరం, 1—50 తెలుగులో వార్తలు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—40 లలిత సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఫిల్మ్ సంగీతం, 9—30 అఖిల భారత రూపక కార్యక్రమము, 'సీడ్స్ ఆఫ్ ది సాయిల్' (తెలుగు), 10—00 సంగీత నాటికా గీతాలు, శ్రీనివాస కల్యాణం: యక్షగానం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం 6—45 మంగళగానం, 7—30 వాద్య సంగీతం, 7—30 లక్ష్మీ అర్జునన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 మహిళామండలి, 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, సాయంత్రం 5—30 కె. ఎల్. జగన్నాథన్: నాదస్వరం, 8—10 గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 8—45 సంగీతమాల, 9—00 టి. ఆర్. జి. రావు: వేణువు, 10—00 సంగీతామృతం: సి. ఎన్. కృష్ణఅయ్యర్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం 1—00 కదంబం, 1—40 గానమంజరి, 2—00 మధురగీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—20 వి. ఆర్. అలమేలు, 7—15 వీణావాద్యం: విలయవిద్యాంమలు, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—25 వాద్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

శ్రీ వీరభద్రరావుకు వైశ్యసభ సన్మానం

సాలూరు, సెప్టెంబర్ 7:— అఖిలభారత ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు యిక్కడకు విచ్చేసిన సందర్భంలో స్థానిక ఆర్యవైశ్య సంఘంవారు కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో సన్మానించారు. శ్రీ మల్లికార్జునరాజుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వీరభద్రరావుగారు తనకు సన్మానం యేర్పాటుచేసినందుకు కృతజ్ఞత చెబుతూ ఆర్యవైశ్యులు దేశకాలాలకనుగుణంగా వ్యవహరించాలని అర్హులైన అందరికీ సహాయంచేస్తూ వర్తక వాణిజ్యాల్లో అభివృద్ధికి కృషిచేయవలసినదని ఉద్బోధించారు.

హైదరాబాద్ గుమస్తా సంఘ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 13:— స్థానిక గుమాస్తా సంఘము సెప్టెంబరు 11 వ తేదీన సమావేశమై శ్రీ బి. మహేంద్ర శాస్త్రి, శ్రీతుంగస్వామి అను బట్టల వ్యాపారస్తులకు యేర్పడిన వివాదము శాంతియుతముగా పరిష్కారమైనందుకు తమ సంతోషమును తెలుపుచూ తీర్మానించారు.

ఈ సందర్భములో శ్రీ ఓ. వి. రామిరెడ్డి, శ్రీ కే. కిశోరదత్తు, శ్రీ అన్నం విశ్వనాథం గార్లను కూడ సభవారు అభినందించారు.

పెదవడ్లపూడిలో దొంగతనం

మంగళగిరి, సెప్టెంబరు 17— ఇప్పటుకు పదూడు మైళ్ళలో యున్న పెదవడ్లపూడి రైల్వేస్టేషనువద్ద నున్న పోర్టర్ల క్వార్టర్సులో దొంగలుపడి 12 వ తేదీ రాత్రి సుమారు రు. 1000 లు వెండి, బంగారు వస్తువులు, నగదు అపహరించినట్లు పోలీసువారికి తెలియవచ్చింది.

అసిస్టెంట్ సబ్‌యినస్పెక్టరు శ్రీ రంగారావు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రాంతాలలో దొంగతనాలు జాస్తిగా జరుగుచున్నవని గ్రామస్థులు చెబుతున్నారు.

హామర్‌షెల్డ్ విమాన ప్రమాదానికి కారణాలు

దర్యాప్తు జరపడానికి సమితి కార్యాలయం నిర్ణయం

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 19:— హామర్‌షెల్డ్ మరణానికి దారితీసిన విమాన ప్రమాదం గురించి దర్యాప్తు జరపవలసిందని అంతర్జాతీయ పౌర విమాన సంస్థను మిత్రరాజ్య సమితి కార్యాలయం కోరింది.

సమితి కార్యాలయం ఉత్తరువు మేరకు అంతర్జాతీయ పౌరవిమాన సంస్థ ప్రతినిధివర్గం జె. యఫ్. పెర్షార్ నాయకత్వాన న్యూయార్కు నుండి అప్పుడే బయలుదేరింది.

స్వీడిష్ ప్రభుత్వం కూడా విమాన ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఒక దర్యాప్తు సంఘాన్ని పంపడానికి నిశ్చయించింది.

హామర్‌షెల్డ్ ఆకస్మిక మరణం ఫలితంగా కాంగోలో సమితి ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిశీలనకై జెనీవాలోని సమితికార్యాలయం ప్రధానాధికారి పియర్ స్పిన్లర్ కాంగోకు నేడే ప్రయాణమై వెడతారు.

దహన సంస్కారం నిమిత్తం హామర్‌షెల్డ్ భౌతిక కాయాన్ని స్వీడన్‌కు పంపడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

సరిగా 13 సంవత్సరాల కిందట సమితి ప్రతినిధి కవుట్ బెర్నాటోడే పాలస్తీనాలో దుర్మరణం చెందాడు. హామర్‌షెల్డ్‌వలె ఆయన కూడా స్వీడన్ పౌరుడే. ఇరువురు ఒకే తేదీన మరణించారు.

విమాన ప్రమాదంపట్ల అనుమానాలు

సమితి కార్యాలయ ప్రతినిధి ప్రకటన

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 19:— హామర్‌షెల్డ్ ప్రయాణం చేస్తున్న విమానాన్ని కూల్చివేసే వుండే అవకాశం లేకపోలేదని మిత్రరాజ్య సమితి కార్యాలయంలోని ప్రధాన అధికారి జార్జి ఇవాన్‌స్మిత్ ప్రకటించారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కాటంగా ప్రభుత్వానికి చెందిన జెట్‌విమాన చర్యల ఫలితంగా రాత్రిపూట హామర్‌షెల్డ్ విమానంలో ప్రయాణం చేయవలసి వచ్చిందని, కాబట్టి విమాన ప్రమాదం గురించి అనుమానాలు వెల్లడించడానికి అవకాశం కలదని ఆయన అన్నారు.

కాటంగాకు చెందిన జెట్ విమానం నాలుగు రోజులుగా సమితి సేనలపైన, స్థావరాలపైన కాల్పులు జరుపుతున్నందున, సమితికి చెందిన విమానాలు అన్ని రాత్రిపూటనే ప్రయాణాలు సాగించవలసి వస్తున్నది. ఈ పరిస్థితిలో రాత్రిపూట హామర్‌షెల్డ్ ఆయన పరివారం ప్రయాణం చేయడం క్షేమకరమని భావించబడింది.

హామర్‌షెల్డ్ విమానం బయలుదేరిన తరువాత ఎన్‌డోలా వైపు గుర్తు తెలియని విమానం ఒకటి అర్ధరాత్రి బయలుదేరి వెళ్లినదని కాంగోలో సమితి కార్యాలయంలో పనిచేస్తున్న స్విట్జర్లండ్ ప్రతినిధి జాక్విస్ పొజాలాట్ ప్రకటించారు.

కాటంగా విమానం నుండి తప్పించుకొనడానికి హామర్‌షెల్డ్ ప్రయాణం చేసిన విమానం చుట్టుదారిన వెళ్లివుండ వచ్చునని, ఫలితంగా ఈ ప్రమాదం జరిగి వుండవచ్చునని ఆయన అన్నారు.

'వెంటనే దర్యాప్తు జరపాలి'

ఆఫ్రో-ఏషియన్ ప్రతినిధివర్గం విజ్ఞప్తి

సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 19:— హామర్‌షెల్డ్ మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి సమగ్ర విచారణ జరపాలని సమితిలోని ఆఫ్రో-ఏషియన్‌వర్గం ప్రకటించింది.

ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల ప్రతినిధులు నేటి మధ్యాహ్నం సమావేశమై హామర్‌షెల్డ్ మరణం పట్ల తమ విచారాన్ని ప్రకటించారు.

కాంగోలో సమితి విమానాల ప్రయాణాలపై నిషేధం

జరగవచ్చని వార్త

స్టాక్‌హోమ్, సెప్టెంబరు 19:— కాంగోలో సమితి విమానాల ప్రయాణాలను పూర్తిగా నిషేధిస్తూ మిత్రరాజ్య సమితి ఉత్తరువు చేసే అవకాశం కలదని తెలుస్తున్నది.

హామర్‌షెల్డ్ మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ పూర్తి ఆయ్యేవరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో వుండగలవని తెలుస్తున్నది.

కాటంగా విమాన చర్యల ఫలితంగా రాత్రిపూట మాత్రమే సమితి విమానాలు ప్రయాణం చేస్తున్నాయి. హామర్‌షెల్డ్, ఆయన పరివారం కూడా రాత్రి ప్రయాణం చేశారు.

ప్రస్తుతం కాటంగాకు రెండు, మూడు వరకు జెట్‌విమానాలు వున్నట్లు తెలుస్తున్నది. ఈ విమానాలను బెల్జియన్ వైమానికులు నడుపుతున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి.

మృతుల వివరాలు

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 19: హామర్‌షెల్డ్‌తోపాటు నిన్న విమాన ప్రమాదంలో మరణించినవారి పేర్లను సమితి అధికారులు ప్రకటించారు. వారి పేర్లివి:

విలియమ్ రానల్లో (అమెరికన్) హామర్‌షెల్డ్ కార్యదర్శి.

హెన్రిచ్ విష్‌హాఫ్ (అమెరికన్) హామర్‌షెల్డ్‌కు ఆఫ్రికా వ్యవహారాలపై సలహాదారుడు.

వ్లాడిమిర్ ఫాబ్రీ (అమెరికన్) కాంగోలో సమితి కార్యకలాపాలలో సమితి న్యాయ సలహాదారుడు.

కుమారి ఆలిస్ ఆలండే (కెనడా) కాంగోలో సమితి ప్రతినిధి కార్యదర్శి.

వీరుకాక ఇద్దరు రక్షణోద్యోగులు, అయిదుగురు స్వీడిష్ విమానాధికారులు మరణించినవారిలో వున్నారు.

ఈ ప్రమాదంలో బ్రతికి బయటపడ్డ వ్యక్తి పేరు హెరాల్డ్ జూలియన్. ఇతను కూడా అమెరికాకు చెందినవాడే.

విమానం ఎన్‌డోలాను సమీపించిన అనంతరం హామర్‌షెల్డ్ విమానం ప్రయాణం చేయవలసిన మార్గాన్ని మార్చవలసిందని పైలట్‌ను ఆదేశించాడని ఈ ప్రమాదంలో బయటపడిన హెరాల్డ్ జూలియన్ అన్నాడు.

విమానం దారి మార్చిన వెంటనే ఒక ప్రేలుడు సంభవించిందని, ఆతరువాత విమానంలో వరుసగా ప్రేలుడులు జరిగినవని ఆయన అన్నాడు.

ఎన్‌డోలాకు 30 మైళ్ల దూరంలో వున్న మవులిరావద్ద వున్న ఒక యూరోపియన్ పోలీసు అధికారి రాత్రి ఆకాశంలో అకస్మాత్తుగా మంటల వెలుగును చూశానని వెల్లడిచేశాడు.

"కాంగోలో సమితి విధానం మారదు"

లియోపాల్డ్‌విల్‌లో సమితి ప్రతినిధి ప్రకటన

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 19:— విమాన ప్రమాదంలో సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ మరణించి నప్పటికీ, కాంగోలో సమితి విధానం మారదని ఇక్కడ ప్రకటించబడింది. సమితి ప్రత్యేక ప్రతినిధి స్టూవర్ లిన్నర్ సహాయ కార్యదర్శి ఆ ప్రకటన చేశారు.

ఎన్‌డోలాలో హామర్‌షెల్డ్ కొరకు రాత్రి అంతా ఎదురుచూసిన తరువాత ప్రెసిడెంట్ షోంబే కాటంగాకు వెళ్లిపోయారని తెలుస్తున్నది.

హామర్‌షెల్డ్ తరువాత ఎవరు?

సమితివర్గాలలో ఊహాగానాలు

న్యూయార్కు, సెప్టెంబరు 19:— హామర్‌షెల్డ్ మరణంతో సమితి కార్యదర్శి పదవిని ఎవరు నిర్వహించాలనే సమస్యపై వూహాగానాలు బయలుదేరాయి.

ఇప్పట్లో ఈ సమస్య పరిష్కార మయ్యే సూచనలు కనిపించడం లేదు. హామర్‌షెల్డ్ క్రింద సహాయకుడుగా పనిచేసిన శ్రీ సి. వి. నరసింహన్ తాత్కాలికంగా కార్యదర్శి పదవిని నిర్వహించ వచ్చుననే వదంతి కూడా వినిపిస్తున్నది.

మిత్రరాజ్య సమితి కార్యదర్శి పదవిని తొలగించి కార్యదర్శి త్రయాన్ని ఏర్పరచాలని సోవియట్ రష్యా పదేపదే సూచిస్తున్నది. ఈ పరిస్థితిలో వెంటనే సమితి కార్యదర్శి పదవి సమస్య పరిష్కారం కావడం కష్టం.

చైనా పద్ధతిలోనే బెర్లిన్ జర్మనీల సమస్యా పరిష్కారం

సంభవమని శ్రీ కృశ్చేవ్ భావిస్తున్నట్లు మాజీ ఫ్రెంచి ప్రధాని రైనాడ్ వివరణ

మాస్కో, సెప్టెంబర్ 18:— చైనా విషయంలో జరిగినట్లే జర్మనీ విషయంలో కూడా పరిష్కారం పట్ల సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ సుముఖంగా వున్నారని మాజీ ఫ్రెంచి ప్రధాని శ్రీ పాల్ రైనాడ్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

శుక్రవారంనాడు సోవియట్ ప్రధానితో క్రెమ్లిన్‌లో మూడుగంటలపాటు తాను సంభాషించినపుడు అన్ని రాజ్యాలు చట్టరీత్యా పరిగణన యివ్వకుండానే చైనా ఏవిధంగా సర్వసత్తాక రాజ్యంగా వున్నదో అదేవిధంగా తూర్పు జర్మనీ కూడా సర్వస్వతంత్ర రాజ్యంగా వుండవచ్చునని ఆయన అన్నట్లు శ్రీ రైనాడ్ ఫ్రెంచి పత్రికా విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా చెయ్యాలనీ, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఒకరి వ్యవహారాలలో ఒకరు జోక్యం కలిగించుకొనబోమనే హామీ యివ్వాలనీ, పశ్చిమ బెర్లిన్‌కు బయటి ప్రపంచంతో సంబంధాలను గురించి ఒక అంతర్జాతీయ ఒప్పందం చేసుకొని, దానిని మిత్రరాజ్య సమితివద్ద వుంచాలని శ్రీ కృశ్చేవ్ తనతో చెప్పినట్లు శ్రీ రైనాడ్ వివరించారు.

పశ్చిమ బెర్లిన్‌కు సైనికంగా హామీలు యివ్వడం విషయంలో శ్రీ కృశ్చేవ్ మనస్సులో పెక్కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు కలవని ఆయన అన్నారు. ఏ వివాదాలైనా ఏర్పడితే పరిష్కరించే నిమిత్తం ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పాటు చెయ్యవచ్చునని కూడా సోవియట్ ప్రధాని సూచించారట. మధ్యవర్తిత్వ సంఘంలో ఉభయపక్షాలకు తగు ప్రాతినిధ్యం వుండవచ్చునని, మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయాన్ని బెర్లిన్‌కు మార్చాలనే ప్రతిపాదనను తాను పూర్తిగా ఆమోదిస్తాననీ, దీనివల్ల ఆ నగరంపట్ల సోవియట్ యూనియన్‌కు అంతమోజు లేదనే సంగతి బుజువుకాగలదనీ కూడా శ్రీ కృశ్చేవ్ సూచించినట్లు శ్రీ రైనాడ్ విశదం చేశారు.

శ్రీ రైనాడ్ ఇంకా ఇలా అన్నారు: "శ్రీ కృశ్చేవ్‌తో సంభాషణ ఫలితంగా బెర్లిన్ విషయంలో నాకు ఆశాభావం కలుగుతున్నది. ఈ పరిస్థితులలో బెర్లిన్‌పై చర్చలలో ఫ్రాన్సు పాలొనగలదనే నేను విశ్వసిస్తున్నాను."

కమ్యూనిస్ట్ పార్టీ జాతీయమండలి సమావేశం

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్:— భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి సమావేశం నేడు, ఇక్కడ ప్రారంభమైంది.

ఇటీవల మాస్కోకు వెళ్లివచ్చిన పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్, సోవియట్ నాయకులతో తను జరిపినసంభాషణల తాలూకు విశేషాలను సమావేశానికి తెలియజేశారు.

పార్టీ కార్యవర్గం తయారుచేసిన యెన్నికల ప్రణాళికకు తుదిరూప మివ్వడము, అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానం చేయడము, సమావేశ కార్యక్రమంలోని ప్రధానాంశాలు.

అక్రా, సెప్టెంబరు 18:— పశ్చిమ ఘనాలో సమ్మెలకు వ్యతిరేకంగా ప్రభుత్వం గైకొన్న అవసరచర్యలన్నిటినీ, ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా ఉపసంహరించారు. మళ్ళీ పనిలో చేరవలసిందిగా ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయద్రవ్య నిధిసంస్థల సమావేశం

వియన్నా, సెప్టెంబర్ 18:— అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రపంచ బ్యాంకు నేడిక్కడ తమ ఉమ్మడి వార్షిక సమావేశాన్ని ప్రారంభించినది. 70 దేశాలనుంచి ఆర్థికశాఖ అధిపతులు యీ సమావేశంలో పాల్గొంటున్నారు.

5 రోజులు జరిగే యీ సమావేశంలో ఆర్థిక వ్యాపార సమస్యలను చర్చించడంతోపాటు అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థ, అంతర్జాతీయ అభివృద్ధి సంఘం చేసిన పనినికూడా సమీక్ష చేస్తారు.

ఆస్ట్రియా ప్రెసిడెంట్ డాక్టర్ అడాల్ఫ్ స్కార్ఫ్ నేడు మార్షల్ ప్లాన్ ద్వారా ప్రపంచ బ్యాంకుద్వారా ఆస్ట్రియాకు లభించిన సహాయాన్ని ప్రస్తుతించారు.

ఈ ఉమ్మడి సమావేశం అధ్యక్షుడు థాయ్‌లెండ్ ఆర్థిక మంత్రి అయిన శ్రీ సంథారన్ హాంగ్లా డామ్ ప్రసంగిస్తూ పశ్చిమయూరప్ సాధించిన శీఘ్ర ఆర్థికాభివృద్ధి మిగిలిన ప్రపంచానికి విస్తృతమైన మార్కెట్‌ను ఏర్పాటు చేసినదని అన్నారు.

యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలు బలపడటం ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలవకు మంచి ప్రయోజనకారి అయినదని కూడా ఆయన అన్నారు.

కీన్యాలో మరొక రాజకీయపక్షం

ఏర్పాటుచేసే ఉద్దేశంలేదని శ్రీ కీన్యాటా ప్రకటన

కినూఉ (నైరోబీ), సెప్టెంబర్ 18:— కీన్యాలో మరొక రాజకీయపార్టీని ఏర్పాటుచేసే ఉద్దేశం ప్రస్తుతానికి తనకు లేదని, కీన్యా ఆఫ్రికా నాయకుడు, శ్రీ జోమో కీన్యాటా, నిన్న ఇక్కడ తెలియజేశారు.

ప్రస్తుతం కీన్యాలోఉన్న రెండు రాజకీయ పార్టీలు ఐక్యతతో కృషిచేయాలని తాను కోరుతున్నానని కూడా శ్రీ కీన్యాటా అన్నారు.

రాజ్యాంగరీత్యా జరుగుతున్న ప్రస్తుత చర్చలు పరిసమాప్తమైన తరువాత, రెండుపార్టీలు కలిసి ఒకే నాయకుని నాయకత్వాన దేశాభివృద్ధికి కృషికావించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

(ప్రస్తుత చర్చల ఫలితంగా రెండుపార్టీల మధ్య ఐక్యత కుదరకపోతే, మూడవ పార్టీని ఏర్పాటుచేసే విషయం ఆలోచించగలనని శ్రీ కీన్యాటా అన్నట్లు ఒక రాయిటర్ వార్త తెలియజేసింది.)

కీన్యాలో ఒకే ఒక రాజకీయపార్టీ ఉంటే, దేశస్వాతంత్ర్యం సత్వరంగా సిద్ధించగలదని ఆయన అన్నారు.

ఆసియాలోకెల్లా పెద్ద లాకుగేటు

భావనగర్ హార్బర్‌లో సుబ్బరాయన్ చే ప్రారంభోత్సవం

భావనగర్, సెప్టెంబర్ 18:— ఇకనుంచి బొంబాయి రేవు అధికంగా ఎగుమతి వ్యాపారానికే ఉపయోగించబడగలదని కలకత్తా రేవు దిగుమతి వ్యాపారాన్ని చూడగలదని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ నేడిక్కడ చెప్పారు.

భావనగర్ హార్బరు వద్ద రు. 97లక్షల ఖర్చుతో నిర్మించిన 30 అడుగుల ఎత్తు లాకు గేటుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన యీ విషయం చెప్పారు.

భారత దేశానికిగల 3500 మైళ్ల సముద్ర తీరం పొడవునగల చిన్న పెద్ద రేవులన్నింటిని అభివృద్ధి చేయడం ప్రభుత్వ విధానమని డాక్టర్ సుబ్బరాయన్ చెప్పారు.

73 అడుగుల వెడల్పు 30 అడుగుల ఎత్తు గలిగి పంద టన్నుల బరువుగల యీ గేటు ఆసియాలోకెల్లా పెద్దది.

నర్మదానదిలో ట్రక్కు ప్రమాదం

6గురు మరణించినట్లు వార్త

ఇండోర్, సెప్టెంబరు 18:— ఇండోర్‌కు 40 మైళ్ళ దూరంలో బర్వారా వద్ద ట్రక్కు ఒకటి నర్మదానదిపై ఒక వంతెన మీదుగ పోతుండగా నదిలో కొట్టుకొనిపోయి 6 గురు వ్యక్తులు, కొన్ని పశువులు మరణించినట్లు అనుమానిస్తున్నారు.

కనిపించని వ్యక్తులలో డ్రైవరు, ట్రక్కు యజమాని కూడ ఉన్నారని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

ముసాయిదాపై వర్కింగ్‌కమిటీ అసంపూర్తిచర్చ

ఢిల్లీ, సెప్టెంబర్ 18:— కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడిక్కడ సమావేశమై శ్రీ నెహ్రూ తయారుచేసిన కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై 6 గంటలసేపు అసంపూర్తి చర్చలు జరిపింది.

కార్యవర్గం రేపు మరొక సమావేశంజరిపి యీ ప్రణాళికను పత్రికలకు విడుదల చేయవచ్చు. దీనిలో దాదాపు ఆరువేల మాటలు వున్నవి. దీనిని మధురలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశంలో తుది ఆమోదంకోసం ప్రవేశపెడతారు.

ఈ ప్రణాళిక ప్రధానంగా భావనగర్ తీర్మానాల మీద ఆధారపడి వున్నది. అంతర్జాతీయ పరిస్థితిని కులమత తత్వాలపైన, జాతీయ సమైక్యతపైన ఇటీవల ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలను కొత్తగా యీ ప్రణాళికలో చేర్చారు.

దేవనాగరి లిపిని అన్ని భాషలకు అనుసరించవలెనా అనే విషయంపై నేడు బాగా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సమస్యను ఎన్నికల ప్రణాళికలో చేర్చరాదని చివరకు నిర్ణయించారు.

పారిశ్రామికీకరణకు ప్రభుత్వ రంగం విస్తరణకు సంబంధించి కాంగ్రెస్ కార్యక్రమం దీనిలో పునరుద్ఘాటించబడుతుంది.

నిత్య జీవితావసర వస్తువుల ధరలు స్థిరీకరించబడగలవని ఆదాయాలలో వ్యత్యాసాన్ని తగ్గించి అభివృద్ధి సాధన సంపదలకు అధికం చేసే పన్నుల పద్ధతి వుండగలదని యీ ప్రణాళిక హామీ యిస్తుంది.

దేశ భూభాగాలు కాపాడబడగలవనిచైనా దురాక్రమణ ఖాళీ చేపించగలమని కూడా యీ ప్రణాళికలో గట్టి వాగ్దానం వున్నది.

లాల్‌బహదూర్‌తో గుర్నాంసింగ్ చర్చలు

ఢిల్లీ, సెప్టెంబర్ 18:— అకాలీదళం సలహాదారు శ్రీ గుర్నాంసింగ్ నేడు తిరిగి హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు.

నిన్న యిక్కడికి వచ్చిన శ్రీ గుర్నాంసింగ్ రేపు యిక్కడనుంచి అమృతసర్ వెళ్లి తన సంప్రతింపులను అకాలీ హైకమాండుకు వివరిస్తారని అనుకొంటున్నారు.

పాటియాలా మహారాజు, శ్రీ వౌళిచంద్ర శర్మ కూడా నేడు హోం మంత్రిని కలిసికొన్నారు.

ఆజాద్ హింద్‌ఫౌజ్

రాజకీయబాధితులతోసమానమని కేంద్రం లేఖ

ఢిల్లీ, సెప్టెంబర్ 18:— ఆజాద్ హింద్ ఫౌజ్‌లో పాల్గొన్న వారందరను రాజకీయ బాధితులతో సమానంగా చూడవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు మరొకసారి గుర్తు చేసింది.

రాజకీయ బాధితులకు యిస్తున్న సౌకర్యాలన్నిటికీ వీరుకూడా అర్హులేనని రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి రాజకీయ బాధితులకు యిస్తున్న సౌకర్యాలన్నీ యివ్వటం వాంఛనీయమని యీ సర్క్యులర్‌లో కేంద్రం పేర్కొన్నది

రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగుల గృహనిర్మాణం

అప్పులు మంజూరుచేయాలని కేంద్రం సలహా

ఢిల్లీ, సెప్టెంబరు 18:— రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు గృహాలు నిర్మించుకోడానికి అడ్వాన్సులను రాష్ట్రప్రభుత్వాలు తమ స్వంత నిధులనుంచి మంజూరు చేయవలసిందిగా భారత ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చింది.

ఇటువంటి సహాయం కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు ఇప్పుడు కలుగచేస్తున్నది. ఈ ఏర్పాటు ప్రకారం గృహనిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 24 నెలల జీతం అప్పుగా తీసుకోవచ్చు. అయితే ఈ అప్పు మొత్తం 35 వేలకు మించి ఉండకూడదు.

అద్దె—గృహనిర్మాణ పథకం క్రింద జీవిత భీమా కార్పొరేషన్‌నుంచి ఇచ్చే అప్పులు 20 సంవత్సరాలలోగాక 30 సంవత్సరాలలో తీర్చుకోవచ్చునని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం తెలియజేసింది. అయితే వడ్డీ రేటుమాత్రం కొంత హెచ్చుగా ఉంటుంది. కొత్త షరతుల ప్రకారం కొత్త అప్పులను కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరు చేస్తారు.

పంచాయతీ సమితి ఆఫీసు, కంచికచర్ల (కృష్ణాజిల్లా)

టెండరు నోటీసు

కంచికచర్ల పంచాయతీ సమితిలోను, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులోను రిజిష్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండియు, భవన నిర్మాణములో అనుభవము కలిగిన కంపెనీలవద్ద నుండియు యీ దిగువ నుదహరించిన పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు కావలెనని కోరడమగుచున్నది.

పనియొక్క పేరు	కంట్రాక్టు సు మారు మొత్తం	కంట్రాక్టు విధము	ధరావతు దబ్బుమొత్తం	టెండరు పత్రముల ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలం
	రూ.		రూ.	రూ.	
1. ఇంజినీరింగు సూపర్‌వైజరు మరియు పంచాయతీ విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహనిర్మాణము.	16800—	ఇ—2 అగ్రిమెంటు	420—	2—04	28.2.62 వరకేకోస్తున.
2. సాంఘిక విద్యాప్రచారక విస్తరణ శాఖాధికారి వారి మరియు ముఖ్య సేవిక కొరకు నివాసపు గృహము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3. పరిశ్రమల విస్తరణ శాఖాధికారి మరియు సహకార విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణం	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4. వ్యవసాయ విస్తరణ శాఖాధికారి మరియు వైద్య విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5. బ్లాకు అభివృద్ధి అధికారి కొరకు నివాస గృహ నిర్మాణము	13000—	డిటో	325—	డిటో	డిటో

నిబంధనలు

1. టెండర్లు యీ క్రింది సంతకము చేసిన వారిచేత లేక వారిచే సదరు పని నిమిత్తము అధికార మియ్యబడిన వ్యక్తిచేకాని 25—9—61 తేదీ సాయంత్రము 3 గంటల 30 నిమిషముల వరకు కంచికచర్ల పంచాయితీ సమితి ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు సీలు టెండర్లు తెరువబడును.

2. అవసరమైన టెండరు పత్రములు కంచికచర్ల పంచాయితీ సమితి ఆఫీసులో 22—9—61 నుండి 24—9—61 తేదీలో ఆఫీసు పనిచేయు కాలమందు సాయంత్రము 5 గం. ల వరకు ఒక్కొక్కపత్రము 2 రూపాయిల 4 నయాపైసాలు చలానా కట్టినవారికి మాత్రము అమ్మబడును.

3. కంట్రాక్టు పని మొత్తమంతయు కంట్రాక్టరు సంతకము చేసిన తేదీనుండి పై పట్టికలోని ఆరవ కాలములో నుదహరించిన నియమిత కాలములో తప్పకపూర్తిచేయవలయును.

4. పైపట్టికలో నియమించిన ధరావతు మొత్తము ట్రజరీలో జమకట్టి సదరు చలాను ప్రతి టెండరుతో విధిగా జతపర్చి పంపవలెను. లేని యెడల 12 సంవత్సరముల జాతీయ ఋణ పత్రములు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిపేరట కుదవపెట్టిన యెడల ధరావతు కట్టినట్లుగా పరిగణించబడును.

5. నివాసగృహనిర్మాణమంతయు యుపి.డి.యస్‌లో చెప్పబడిన ప్రకారముగా చేయవలెను.

6. ఆదాయపుపన్ను బేబకాయి సర్టిఫికేటు సమర్పించిన కంట్రాక్టర్లు మాత్రమే టెండరు వేయుటకు అర్హులు.

7. పై నిబంధనలకు అనుగుణముగా లేని టెండర్లు మొత్తముగా తిరస్కరించబడును.

(సం) కె. చలపతిరావు,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, కంచికచర్ల.

నూతనమైన... పామోలివ్ లవెండర్ టాల్క్

లవెండర్ సుగంధము, లావణ్యమునకు... సౌందర్యాభిరుచికి పేరొందిన ఆ పరిమళము ఇప్పుడు మీకు ప్రియమైన పామోలివ్ టాల్కులో మిళితమైయున్నది. అతి సున్నితమైన ఈ టాల్కు పొడుము మీ దేహమంతటను విస్తరించి, రోజంతయూ మిమ్ములను ఉత్సాహముగను, పరిమళభరితముగను ఉంచును.



పామోలివ్ టాల్కమ్ పౌడర్

"జాయికో"

ఆటోమటిక్ రబ్బర్ రోల్ రైస్ మిల్

★ ఆల్ స్టీల్ ★ గొప్ప శక్తివంతమైనది
+ తక్కువ ధర ★ చిన్న ప్లాంటు

రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీకి ఆదర్శమైనది

మధ్యప్రదేశ్, మైసూరు, మదరాసు గవర్నమెంటులచే పరీక్షింపబడి, మంచి సంతృప్తికరమైనదిగాను, పొదుపుగలదిగాను కనుగొనబడినది.

జపాన్, ఇండియా అంతటా పరీక్షింపబడి, శ్రేష్ఠమైనదిగా నిరూపింపబడినది

★

మైసూరు దసరా ప్రదర్శనములో వెండి పతకం బహూకరింపబడింది.



మోడల్ ఆటోమటిక్ నం. 1.
ఏస్పైరేటర్, ఎలివేటర్లు, సెపరేటరుతో హల్లర్

వివరములకు సోల్ ఏజంట్లకు వ్రాయండి

జే. కుశాల్ దాస్ అండ్ కంపెనీ,
77-79, నాగదేవి వీధి, బొంబాయి-3.

Gram: JEKHUSHAL. Phone: 38812.

No. A6. Pr. 337/61-62.

ఇంజనీరు ఆఫీసు, బెంగుళూరు కార్పొరేషన్ 14-9-61

టెండరు నోటీసు

ఎలక్ట్రికల్ సామగ్రి క్రింద వివరించిన ప్రకారం సప్లయిచేయడానికి సీల్డు టెండర్లు 21—9—61 సా. 4 గం. వరకు కార్పొరేషన్ ఇంజనీర్ ఆఫీసులో తీసుకొనబడును.

పై వాటికి ధరావతు డిపాజిట్లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించవలెను. 1961—62 షెడ్యూల్డు రేట్లకు తక్కువగాని, ఎక్కువగాని పర్సంటేజి పద్ధతిమీద రేట్లు తెలుపవలెను.

ఇతర వివరములు యీ ఆఫీసు నుంచి పొందవచ్చును.

వరుస సం	వివరములు	ఎస్టిమేటు ఖరీదు	ధరావతు డిపాజిట్టు
1.	సిటీ హెడ్డాఫీసు డివిజను నం. 29 కు చేర్చబడిన కొత్తగా నిర్మించబడ్డ కార్పొరేషన్ ఆఫీసు బిల్డింగుకు ఎలక్ట్రిక్ లైట్లు, సీలింగ్ ఫానులు అమర్చుట.	రు. 3,730/—	రు. 155/—
2.	బెంగుళూరు సిటీ, విల్సన్ గార్డెన్ డివిజన్ జక్సీ గార్డెన్ తెలిఫోన్ లో స్వీపర్ల క్వార్టర్సుకు ఎలక్ట్రిఫికేషన్ 32 క్వార్టర్సు, ఒక సింగిల్ రూమ్ క్వార్టరుకు 2 లైట్లు డివిజన్, నం. 45.	రు. 4,335/—	రు. 215/—
3.	బెంగుళూరు—1, డివిజన్ 45, సిటీ ఏరియా, తిమ్మయ్య రోడ్డుమీద గోవింద సెట్టి కాలనీలో 95 స్వీపర్ల క్వార్టర్సుకు ఎలక్ట్రిఫికేషన్	రు. 7,715/—	రు. 385/—

కార్పొరేషన్ ఇంజనీరు.

పి. ఆర్. కళాశాలలో రవీంద్ర శత జయంతి

కాకినాడ, సెప్టెంబరు 13:— స్థానిక పి. ఆర్. కళాశాలలో కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. రామం అధ్యక్షతను సెప్టెంబరు 7 వ తేదీనుండి 9 వరకు రవీంద్రుని శతవార్షికోత్సవాలు జరిగినవి. అధ్యక్షులు గీతాంజలి నుండి కొన్ని భాగములు చదివిరి. శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీమతి మేరుజత ఉపన్యసించిరి. శ్రీయుతులు ఎస్. సత్యనారాయణమూర్తి, లాలా రావు కార్యక్రమాలలో పాల్గొనిరి.

సంతాప సభ

శ్రీ పెద్దాడ రామస్వామి నిర్యాణమునకు పి. ఆర్. కళాశాలలో డాక్టర్ బి. వి. జోగారావు అధ్యక్షతన సంతాపసభ జరిగింది. డాక్టర్ ఎం. వి. కృష్ణారావు, శ్రీ సి. వి. వివేకానందమూర్తి, శ్రీ పి. శ్రీరామం, డాక్టర్ శ్రీమతి రవి, బి. సన్యాసిరావు, శ్రీమతి ఎం. మాదాపుణి, శ్రీ ఎం. అప్పన్న సోమయాజులు, శ్రీ పి. వి. సూర్యారావు, శ్రీ బులుసు వెంకటేశ్వర్లు, శ్రీ తారకం ప్రభృతులు కీ. శే. రామస్వామిగారి వివేక వైదుష్యాలను ప్రశంసించిరి.

జన్మదినోత్సవం

శ్రీ ఈశ్వర పుస్తక భాండాగారంలో శ్రీ బి. నారాయణ అధ్యక్షులుగా డాక్టర్ రాధాకృష్ణ జన్మదినోత్సవ సభ జరిగింది. ఎ. రామస్వామి నాయుడుగారు, శ్రీ బి. సన్యాసిరావు, శ్రీ బులుసు వెంకటేశ్వర్లు, శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు, శ్రీ సి. వెంకటనారాయణ, శ్రీ ఎం. శేషశాయి ప్రభృతులు రాధాకృష్ణని తాత్త్విక జ్ఞాన ప్రజ్ఞాదుల ప్రస్తుతించి భగవంతుడు ఆయనకు చిరాయువు ప్రసాదించుగాక అని అభిభాషించిరి.

రవీంద్రుని చిత్రపట ఆవిష్కరణోత్సవం

రాజమండ్రి, సెప్టెంబరు 12:— స్థానిక వాణిజ్యమండలి శాఖాలయంలో సెప్టెంబరు 9 తేదీని రవీంద్రుని ప్రశస్త చిత్రపటాన్ని శ్రీ ఆర్. బి. పెంటప్పాత్రి ఆవిష్కరించారు. శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొత్త రాంబాబు, వి.ఆర్. శ్రీపతి వందన సమర్పణ చేశారు.

పండిత సన్మానం

గౌతమీవిద్యాపీఠ పండితులు శ్రీరేమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రిగారికి చెన్నుభొట్ల రామమూర్తిగారి అధ్యక్షతను ఇక్కడి మార్కండేయాలయంలో సన్మానసభ జరిగింది. శ్రీయుతులు అనంత పద్మనాభశాస్త్రి, బులుసు అప్పన్నశాస్త్రి, కొల్లూరి సోమశేఖరశాస్త్రి, పేరవర్తి కృష్ణమూర్తి శాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

సన్మానసభలో ప్రకాశశాస్త్రిగారికి రు. 116 లు, సువర్ణ సింహతలాటం, 'ప్రాణిగవేదసామ్రాజ్య' బిరుదు, బులుసు పాపయ్య శాస్త్రిగారిచే బహూకరింపబడినవి. శ్రీ తెలికిచర్ల రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. (మ. వి.)

విశాఖపట్నంలో రచయితల సభలు

విశాఖరచయితలసంఘంవారిచే సెప్టెంబర్ 30, అక్టోబరు 1,2,తేదీలలో విశాఖపట్టణంలో రచయితల సభలు పెద్దఎత్తున జరిపించవలెనని విశాఖరచయితలు సంకల్పించారు:

విశాఖ, శ్రీకాకుళం, గంజాంజిల్లాలలోని ప్రముఖులగు కవిపండితులను ఆహ్వానించి సాహిత్యసభలు, కావ్యగానాలు, చర్చలు, గ్రంథపత్రికా ప్రదర్శనములు, రచయితల ఛాయాచిత్ర ప్రదర్శనములు, విజ్ఞాన వినోద కాలక్షేపములు ఏర్పాటు చేయబడుతున్నాయి. జిల్లాలలోని పలుప్రాంతాలనుండి ఆహ్వానితులయిన వారందరికీ విశాఖపట్నంలో భోజన వసతి సదుపాయాలు చేయనిశ్చయించడమైనది. వివరములకు శ్రీ యం.జి.కె.మూర్తి, సుమూనా, విశాఖరచయితల సంఘం, విశాఖపట్టణంకు వ్రాయవలెను.

తూర్పుగోదావరి చేనేతసంఘసభ

రాజమండ్రి, సెప్టెంబరు 6:— తూర్పు గోదావరిజిల్లా చేనేత కాంగ్రెస్ కార్యవర్గం రాజమండ్రిలో సెప్టెంబరు 2 వ తేదీని సమావేశమైనది.

చేనేత సహకార సంఘాలకు 1961 జనవరి నుండి రావలసిన రిబేటు వెంటనే మంజూరు చేయించ వలసినదని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించడమైనది. డైరక్టర్ ఆఫ్ హాండ్ లూమ్ వారివద్దకు రాయబారము వెళ్లుటకై శ్రీయుతులు కాశిన వెంకటరత్నం, అల్లక చిన వీరభద్రం, అల్లక సుబ్బన్న, కాద అప్పారావు, వందకన బూరయ్య, సత్తి సత్యనారాయణగార్లను ఒక కమిటీగా వేయడమైనది.

చేనేత సహకార రంగంలో నేడు ఏర్పడిన అనిశ్చిత పరిస్థితిని సరిచేయడానికి తెలంగాణా ఎపెక్సు సంఘంపైని కూడా "ఎంక్వయిరీ" చేయించ వలసినదిగా తీర్మానం చేయడమైనది.

ప్రిన్సిపాల్ సుబ్బారావుగార్కి నర్సాపురంలో వీడ్కోలు

నర్సాపురం, సెప్టెంబరు 16:— నర్సాపురం కళాశాల పూర్వవిద్యార్థి సంఘం వారు శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తి పంతులుగారి అధ్యక్షతను సమావేశమై ఇటీవల, ప్రిన్సిపాల్ వి. సుబ్బారావు గారికి వీడ్కోలు యిచ్చారు. విద్యార్థి సంఘం తరఫున వారికి నూతన వస్త్రములు, శాలువ, శ్రీ పోలిశెట్టి వాసుదేవరావు బహూకరించారు.

నర్సాపురం కాలేజి ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్రీ వి.ఎస్. వెంకటేశ్వర్, శ్రీయుతులు ఇ. లక్ష్మీనాథరావు, ఉమని సీతయ్య, వంకా సోమసుందరం, వై. ఎస్. బి. కె. మూర్తి, వడ్డి రామానుజరావు, శిష్ట్లా వెంకట సుబ్బయ్య, కె. హరిగార్లు సభలో పాల్గొన్నారు. 'మనమ్మత్త్యాలు' నాటిక ప్రదర్శింపబడింది.

రాజమండ్రి, సెప్టెంబర్ 16:— పౌడులలంక నివాసి తమ్మన నరసింహామూర్తి, అనే అతన్ని 9 సైకిళ్లు దొంగిలించిన నేరానికి, ఇప్పటి జూడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు విచారించి, 6 నెలలు కఠినశిక్ష విధించారు.

రాజమండ్రి 3 వ టౌన్ పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ యల్. జె. పిత్రుడు లోగడ ముద్దాయిని అరెస్టుచేసి 9 సైకిళ్ల స్వాధీనపరచుకొన్నారు.



ఖమ్మం స్టేట్‌బ్యాంకు కార్యాలయంవద్ద ఇటీవల రాష్ట్ర అభివృద్ధి ఋణానికి విరాళాలు ఇస్తున్నవారి దృశ్యం

వెంకటేశ్వర ప్రార్థన మందిరానికి రు 2 లక్షలు

: x :

కూచిపూడి నాట్య పాఠశాలకు రు. 25 వేలు

తిరుపతి దేవస్థానం బోర్డువారి మంజూరు

తిరుపతి సెప్టెంబర్ 19:— శ్రీ వేంకటేశ్వర ప్రార్థన మందిరాన్ని నిర్మించడానికి గాను ఆంధ్రా యూనివర్సిటీకి రెండు లక్షల రూపాయలను తిరుమల-తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల బోర్డు నిన్న మంజూరు చేసింది.

కూచిపూడిలోని కూచిపూడి నాట్య పాఠశాలకు రు 25,000 మంజూరు చేశారు.

మొన్న రాత్రి జరిగిన శ్రీ వేంకటేశ్వరస్వామి గరుడోత్సవాన్ని లక్షకు పైగా యాత్రికులు సందర్శించారని ధర్మకర్తల బోర్డు చైర్మన్ శ్రీ సి. ఎన్. అప్పారావు తెలియజేశారు.

ఆదివారంనాడు గరుడోత్సవం రావడం చాలా శుభసూచకమని చెబుతారు. అందువల్ల, యాత్రికులు విరివిగా వచ్చారు.

వ్యవసాయ కళాశాలకు రు. 4 లక్షల విరాళం

తిరుపతిలో వ్యవసాయ కళాశాల స్థాపనకు ఆప్పుడుగా నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని, నూటయాభై ఎకరాల భూమిని— పాడిక్షేత్రం తోసహా— ప్రభుత్వానికి అప్పగించడానికి దేవస్థానం ధర్మకర్తలబోర్డు తీర్మానించింది

భద్రాచలం (గొమ్మూరు) విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సు

వేళల మార్పుకై విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, సెప్టెంబరు 18:— గొమ్మూరు (భద్రాచలం) విజయవాడ మధ్య నరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సుసర్వీసు ఈనెల మొదటితేదీ నుండి రోడ్డు ట్రాన్సుపోర్టువారిచే భద్రాద్రి యాత్రికుల సౌకర్యార్థం నడుపబడుతున్నది. బస్సులు గొమ్మూరు నుండి ఉదయం 6 గంటలకు, సాయంత్రం 3 గంటలకు బయలుదేరుచున్నవి. కాని భద్రాచల యాత్రికులుగాను గోదావరి దాటుటకు ఉదయం 6 గంటలకు ఫెర్రీ నడుపడం ప్రారంభిస్తారు. గోదావరిదాటి గొమ్మూరు చేరుసరికి విజయవాడ—ఖమ్మం బస్సులువెళ్ళుటచే ప్రజలు చాల యిబ్బందిపడుతున్నారు.

దేవాదాయమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి భద్రాచలం వచ్చిన సందర్భంలో విజయవాడ బస్సు ఉదయం 7 గంటలకూ, ఖమ్మం బస్సు 6—45 గంటలకు బయలుదేరునట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

మంత్రిగారు వెంటనే మార్పు చేయించే విషయమై శ్రద్ధవహిస్తామన్నారు.

కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య యీ సందర్భంలో ఆంధ్రప్రభప్రతినిధితో మాట్లాడుతూ భద్రాద్రి యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటైన ఈ బస్సు వేళలను, ఆర్. టి. సి. వారు వెంటనే మార్చగలరని ఆశిస్తున్నామన్నారు. ఆర్. టి.సి. వారికి వ్రాయవలసిందిగా దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఆదేశించారు.

శ్రీ చేబ్రోలు హనుమయ్యకు సన్మానం

గుంటూరు, సెప్టెంబరు 7:— గుంటూరు జిల్లా రోడ్డు రవాణా సంస్థ సలహా సంఘంలో అనధికార సభ్యుడుగా ప్రభుత్వం నియమించిన శ్రీ చేబ్రోలు హనుమయ్య గౌరవార్థం నేటిసాయంకాలం భారత వాణిజ్యమండలి కార్యాలయంలో సన్మానసభ జరిగింది. మంగళగిరి పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ గద్దె రత్తయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ హనుమయ్య తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ప్రయివేటు బస్సు యజమానులకు, ప్రయాణీకులకు తాను చేయగలిగిన సహాయం చేయగలననీ, ఉపయుక్తమయిన సలహాలు తనకు ప్రజలనుండి కావాలని చెప్పారు. గుంటూరు పట్నంలో సిటీబస్ సర్వీస్ మెరుగుపరచడానికి కృషి చేస్తానని ఆయన హామీ యిచ్చారు.

శ్రీయుతులు మద్ది సుదర్శనం, పి. ఆదినారాయణగుప్త, పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం, వై. కె. ఎస్. ప్రకాశరావు, దేశిరాజు రామారావుగార్లు కూడా ప్రసంగించారు. అల్పాహారవిందు జరిగింది.

గోదావరికి తిరిగి వరద

ఈ సంవత్సరం ఇది 7వ సారి

రాజమండ్రి, సెప్టెంబరు 18:— గోదావరికి ఈ సంవత్సరం తిరిగి ఇప్పుడు 7వసారి వరదవచ్చింది. ధవళేశ్వరం ఆనకట్టపై నేటి సాయంకాలం 6 గంటలకు నీటిమట్టం 8.5 అడుగులు ఉన్నది. రైల్వే బ్రిడ్జిక్రింద గోదావరి నీటిమట్టం 14.5 అడుగులు ఉన్నది.

నీటిమట్టం 8 అడుగులకు మించగానే ధవళేశ్వరం సర్కిలు వరద కన్జర్వేటర్ రావు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని సర్వత్ర నిరోధకస్థితులకు హెచ్చరికలు చేశారు.

గోదావరి గత 48 గంటలలో 3. 7. అడుగులు పెరిగింది.

కూనవరం, భద్రాచలం దుమ్ముగూడెంలవద్ద నీటిమట్టం శీఘ్రంగా పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

దొంగసామ్ము చేరవేస్తున్న పోలీసు అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబరు 19:— మొన్న బేగంబజారులో ఒక పోలీసు కానిస్టేబుల్ దొంగసొమ్మును చేరవేస్తూ పుఠంగా పట్టుబడ్డాడు. అతనిని అరెస్టు చేశారు. అతను చేరవేస్తున్న దొంగసొమ్ములో సుమారు వందరూపాయలు ఖరీదుచేసే — నీటి పరిమాణాన్ని కొలిచే మీటరు కూడా వుంది.

హిందూస్తానీ గాత్ర సంగీతం పోటీ

ఆకాశవాణి ప్రాథమిక పోటీలో గెలుపొందినవారు

హైదరాబాద్, సెప్టెంబరు 19:— ఈనెల 16 వ తేదీన హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో నిర్వహించబడిన హిందూస్తానీ గాత్ర సంగీతం ప్రాథమిక పోటీలో, బాలుర విభాగంలో శ్రీ మోహన్ దేశ్‌పాండే, బాలికల విభాగంలో కుమారి లలితా పోద్దార్ గెలుపొందారు. వీరు ఢిల్లీలో జరిగే ఫైనల్ పోటీలో పాల్గొనవలసి వుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం విజయవాడ కార్యక్రమం

విజయవాడ, సెప్టెంబరు 19:— ఆంధ్ర ప్రజాపార్టీ నాయకులు, అఖిలపక్ష సమావేశ కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేటిరాత్రి కలకత్తా—మద్రాసు మెయిల్లో విజయవాడ వస్తున్నారు. ఇక్కడ రెండు రోజులుంటారు.

బ్రహ్మసత్రయాగం కార్యక్రమాలు

విజయవాడ, సెప్టెంబరు 15:— సత్యనారాయణపురంలో అమృతానందవిద్యాపీఠంలో శ్రీ కలగ ఆంజనేయశాస్త్రి, శ్రీపోపూరి బాలకృష్ణశాస్త్రులు గార్లు నిర్వహించుచున్న బ్రహ్మసత్రయాగం సాగుతున్నది. ప్రతినిత్యం బ్రహ్మశ్రీ అంబటిపూడి కొండయ్య శాస్త్రులవారిచే ఉపనిషద్వ్యాఖ్యానం, శ్రీ కలగ ఆంజనేయశాస్త్రులవారిచే యోగవాసిష్ఠ ప్రవచనములూ జరుగుచున్నవి. ప్రతి సోమవారం ప్రతిరోజున సహస్రలింగార్చనము, లక్షబిల్వార్చన జరుపుతున్నారు.

బ్రహ్మశ్రీ కరెడ్ల సుబ్రహ్మణ్య శాస్త్రులవారిచే రుక్మిణీకల్యాణం హరికథా కాలక్షేపం జరిగింది.

ఈ కార్యక్రమాలన్నీ ఒక సంవత్సరకాలం సకలలోకకళ్యాణార్థమై జరుపనిశ్చయించారు. ఇందుకు తోడ్పడవలసిందిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.





Laec-"Aturia"
Electrical Submersible Pumps

అయెక్ "అటోరియా"
విద్యుత్ జలాంతర పంపులు

ఏ. ఏ. ఇ. సి. (హైదరాబాద్) లిమిటెడ్.



5-10-61 రాజమండ్రి నుండి
సంపూర్ణ రామేశ్వరయాత్ర
30-10-61 పంచద్వారకలతో
సంపూర్ణ కాశీయాత్ర
వివరములకు:
శ్రీ సీతారాం యాత్రా స్పెషల్
తిరుపతి, చిత్తూరు జిల్లా.

పెప్స్ గొంతు మరియు గుండె బిళ్లలను మీరు సేవించేయడల మీ దగ్గు త్వరితంగా పోవును

పెప్సును చప్పరించి, బొప్పిని నివారించే దళ్యము జడుపునట్టి అంతరి కవచకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబునుగలిగించే క్రిములను చంపును. పెప్స్ తరచు నివారణను గురించి క్రిములను నిర్మూలించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును. రొమ్ముపడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము బిలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును

అందుట వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

సోల్ ఏజెంటు: దాదా అండ్ కంపెనీ, 86, స్టైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—3.

గ్లూకోవిటా
అధిక శక్తికరం



అధిక శక్తి కోసం గ్లూకోవిటా

కార్న్ ప్రొడక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లి.

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్ బనియన్లు

మిల్క్‌మెయిడ్ గడ్డ పాలు మళ్లీ వస్తుంది

విల్లీస్ 1-టన్ 4-చక్రాలతో నడచు ట్రక్కులు

లోక ప్రసిద్ధమైన 'జీప్' హరికేన్ ఇంజన్ అమర్చబడినది.



మీ అవసరములకుగల విల్లీస్ జీప్ వ్యాపారి వద్దకు పోండి. మీ సరకుల రవాణా మరియు జీప్ కోసం చక్కగ్గా పరిష్కారం చేయగల ప్రత్యేక శిక్షణ పొందియున్నారు. అంతేకాక, ఈ వ్యాపారివద్ద, దీర్ఘకాలము పనిచేసే విల్లీస్ జీపుకు అవసరమైనట్టి ఫ్యాక్టరీచే ఆమోదించబడిన అసలైన విడిభాగములు ఎల్లప్పుడూ మీకు లభించును.

విల్లీస్ ఛాసిస్ పలువిధ సామర్థ్యములుకలిగినది. మీ వివిధమైన వ్యాపారములకు వారికి వరే విల్లీస్ ఛాసిస్‌ను మీ అవసరములకు అనుకూలమైన బండిగా ఎల్లప్పుడూ మార్చుకోవచ్చును. విల్లీస్ ఛాసిస్ మీద అర్యావసిద్ధంగా నిర్మించబడిన బండి మిమ్ములను మీ సరకులను రోడ్డు మీదగాని లేక రోడ్డు లేని స్థలములందుగాని ఎచ్చటికైనా గొనిపోగలదు. ఎందుచేతనవగా, అది బలవశక్తితో గూడిన నాలుగు చక్రముల నడక గలది. సమమైన రోడ్ల మీద రెండు చక్రముల నడకకు సులభంగా మార్చుకోగల గలదు. మీకు రెట్టింపు లాగుడు శక్తిని, రెట్టింపు ఉపయుక్తమైన ఫలితమును పొందగలరు.

విల్లీ ఛాసిస్ మీద బాడీని నిర్మించారంటే — మిరు దివ్యమైన బండిగం వారగుదురు.

భారతదేశంలో ఉత్తరోత్తరంగా నిర్మించువారు:
మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు

మీకు ప్రాంతమునకు అధీకృత వ్యాపారులు
ఇండియా గేరేజ్, 34, మౌంట్ రోడ్, మద్రాస్
టి. వి. సుందరమ్ అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లి., మదురై
ఇండియా గేరేజ్, 18, సెంట్ మార్క్స్ రోడ్, బెంగుళూరు
ఆటోమోటివ్ మేన్యుఫేక్చరర్స్ ప్రైవేట్ లి.,
8571, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
గాంధి గారేజి (1959) గాంధీనగర్, విజయవాడ.

యుగోస్లావియా ఛాయాచిత్రప్రదర్శనం

హైదరాబాద్‌లో ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 19:— ఒక దేశంలోని జీవన విధానాలను, ఆచార వ్యవహారాలను మరొకదేశం తెలుసుకోవాలంటే, ఒక దేశానికి చెందిన ప్రదర్శనలు మరొకదేశంలో జరగడం అత్యవసరమని రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న ఇక్కడ పబ్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పెవిలియన్‌లో యుగోస్లావ్ ఛాయాచిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

దేశంలోని ప్రజలందరికీ విదేశాలను సందర్శించే అవకాశం లభించడం అసాధ్యమనీ, అందుచేత వివిధ దేశాల తైలచిత్రాలు, గ్రంథాలు, ఛాయాచిత్రాలు మొదలయినవాటిద్వారా ఆయా దేశాలలోని జీవన విధానాలను తెలుసుకోవచ్చుననీ ఆయన అన్నారు.

ఇండియాలో యుగోస్లేవియా రాయబార కార్యాలయంలోని ప్రథమ కార్యదర్శి శ్రీ పెటోవిక్ రష్యావే మంత్రిగారికి, అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ ప్రదర్శనం సెప్టెంబరు 25 వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటలనుంచి రాత్రి 8 గంటలవరకు తెరువబడి వుంటుంది.



బ్రాంచి: 3560, కింగ్సువే, సికింద్రాబాదు. వాళ్తేరు, ఆర్. యస్.

చేతి వృత్తులకు ప్రత్యేక పరిశోధన సంస్థ

—: x :—

హైదరాబాద్‌లో స్థాపించే ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం

తిరుపతి, సెప్టెంబరు 19 :—

చేతివృత్తులలో పరిశోధనలు జరపడానికి, నమూనాలను రూపొందించడానికి హైద్రాబాద్‌లో ఒక ప్రత్యేకసంస్థ నెలకొల్పబడుతుంది. దీని శాఖ ఒకటి విజయనగరంలో స్థాపించబడుతుంది. ఈ సంస్థను నెలకొల్పే ప్రతిపాదనకు రాష్ట్రప్రభుత్వం తన ఆమోదాన్ని తెలియజేసింది.

ఈ పరిశోధన సంస్థ కొత్త కొత్త నమూనాలను రూపొందిస్తుంది. వివిధరకాల వస్తువుల తయారీలో నూతన పద్ధతులను కనుగొంటుంది. కొనుగోలుదారుల అభిరుచులకు అనుగుణంగా నమూనాలను ఎన్నిక చేస్తుంది.

శ్రీమతి లలితాసచార్

నారీసుధార్ సమాజం అధ్యక్షురాలిగా తిరిగి ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబరు 19:— నారీసుధార్ సమాజం (సాంఘిక, నైతిక ప్రమాణాల అభివృద్ధి సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ) అధ్యక్షురాలిగా శ్రీమతి లలితా సచార్ తిరిగి ఎన్నికైనారు. గత శుక్రవారంనాడు రాజభవన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

ఉపాధ్యక్షురాండ్రుగా శ్రీమతి బరకత్‌రాయ్, శ్రీమతి హాసన్‌లతీఫ్, కార్యదర్శినిగా శ్రీమతి ప్రేమలతాగుప్త, సంయుక్త కార్యదర్శినిగా కుమారి నుంది ఎన్నికైనారు.

హైదరాబాద్‌లో ఒకని అరెస్టు

హైదరాబాద, సెప్టెంబరు 19:— నగర పోలీసులు నిన్న ఇక్కడ కిషన్‌గైవాడ్ అనే దొంగను పట్టుకున్నారు. ఇతను మారేడ్‌పల్లిలో న్యాయమూర్తి శ్రీ ఎన్. కుమారయ్య గృహంలోనూ, కెప్టెన్‌సుబ్రహ్మణ్యంగృహంలోనూ చోరీసందర్భంగా అరెస్టుచేశారు. ఇంతకుముందు మరాట్వాడాలో కొంతకాలం జైలులో వున్నాడు.

మారేడ్‌పల్లిలో గత రెండు నెలలనుంచి దొంగతనాల బెడద ఎక్కువగా వున్నది. ఈ రెండు నెలలలో జరిగిన దొంగతనాలలో నాలుగు ఈ కిషన్ చేశాడని పోలీసులు తెలియజేశారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

వివిధ రాజకీయపార్టీల సన్నాహాలు

పల్నాడుతాలూకా స్వతంత్రపార్టీ

పల్నాడు, సెప్టెంబర్ 18:— పల్నాడు తాలూకా స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం శ్రీ కొంగర పెద అక్కయ్య అధ్యక్షతన జరిగింది. మాచెర్ల, గురజాల నియోజక వర్గ కమిటీలఏర్పాటుకు తీర్మానించారు. నిధి వసూలుకు శ్రీ కావూరు వెంకయ్య అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని వేశారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్ సూళ్ళూరు పేటలో ఆగే ఏర్పాటుచేయాలి

చెయాలని రైల్వేబోర్డుకు శ్రీ వేణుగోపాలరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:— ఢిల్లీ — మదరాసు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్సు సూళ్ళూరుపేట స్టేషనులో తిరిగి ఆపుచేసే ఏర్పాటు చేయాలని కోరుతూ, నెల్లూరు జిల్లా తడ గ్రామీణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి రైల్వేబోర్డుకు ఒక వినతిపత్రాన్ని పంపారు. గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఇంతకుపూర్వంసూళ్ళూరుపేట స్టేషన్‌లో నిలుస్తూ వచ్చేది. కాని గత ఒక సంవత్సరం నుంచి ఈ స్టేషన్‌లో ఆగడంలేదు.

స్కూలుఫైనల్ పరీక్షలకు దరఖాస్తులు

హైద్రాబాద్, సెప్టెంబరు 19:— 1962 మార్చిలో జరిగే ఆంధ్ర స్కూలు ఫైనల్ పరీక్షకు హాజరు కాగోరే ప్రయివేటు అభ్యర్థులు కొత్తరకం దరఖాస్తు ఫారాలను వాడాలని సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శి ప్రకటిస్తున్నారు. ప్రయివేట్ రెగ్యులర్ అభ్యర్థులయితే సెకండరీ స్కూళ్ళ అధిపతులనుండీ, ప్రయివేటు ఉపాధ్యాయ అభ్యర్థులయితే స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టరులనుండీ ఫారాలు పొందవచ్చు. అలా లభ్యపడనప్పుడు సరాసరి ఆయా జిల్లా విద్యాశాఖాధికారులకు చాలినన్ని తపాలాబిళ్ళలు అంటించిన చిరునామా గల కవర్లు పంపి పొందవచ్చు.

ఇదివరకు చదివిన సెకండరీ స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులద్వారా, ప్రయివేటు రెగ్యులర్ అభ్యర్థులు తమ దరఖాస్తులు పంపాలి. ఫీజులు అక్టోబర్ 20 లోగానూ, ఫైనల్ ఫీజుతో అక్టోబర్ 31 లోగానూ పంపాలి. ఈకార్యాలయానికి నేరుగా దరఖాస్తులు పంపితే అంగీకరించేది లేదని కూడా పేర్కొన్నారు.

కుచేల్‌పాడు పంచాయితీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, సెప్టెంబరు 19:— గుంటూరుజిల్లా తెనాలి తాలూకాలోని కుచేల్‌పాడు పంచాయితీ అధ్యక్ష పదవినుంచి శ్రీ తాడికొండ శ్రీరాములును తొలగించాలని స్థానిక స్వపరిపాలనశాఖ డైరెక్టర్ ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వు సెప్టెంబరు 30 నుంచి అమలులోనికి వస్తుంది.

మహారుద్రయాగం

కరీంనగర్, సెప్టెంబర్ 18:— గట్టుదుద్దెనపల్లిలో శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానంలో లోకకల్యాణార్థం ఈనెల 13నుండి శ్రీ శాంతానందయోగీశ్వరుల అధ్వర్యాన శ్రీ మహారుద్రయాగం జరుగుతున్నది. 25వరకూ జరుగుతుంది.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 19:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 142.50
ఇండియన్ ఐరన్	రు. 24.28
వెండి మార్చి	రు. 204.35
బంగారం (మార్చి)	రు. 125.15
ఆముదాలు (మార్చి)	రు. 162.00
వేరుశనగ (జనవరి)	రు. 208.12
ప్రతిజరిల్లా మార్చి	రు. 609.00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 19:—

బంగారం మూసా ఒక తులం	145.00
,, సావరిన్	98.37
వెండి 100 తులాలు	235.00
వెండి తులం	2.36

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 19:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.50
వేసవి పిసట్లు	78.00
వేరుశనగనూనె (క్వింటాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడీ	194.00
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోస్	41.25
వేరుశనగా కేకు	30.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.00
మూసా బంగారం రెడీ 10 గ్రాములు	127.30
పాట్లా బంగారం రెడీ 10 గ్రాములు	125.50
బార్‌సిల్వర్ రెడీ కె. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

మాంసవ్యాపారస్థుల సంఘం

విజయవాడ, సెప్టెంబరు 18:— విజయవాడ పట్టణ మాంస వ్యాపారస్థులు "మటన్ మర్చంట్సు యొసోసియేషన్" అను పేరుతో ఒక సంఘాన్ని రిజిస్టరు చేయించారు. హాజీ మహమ్మద్ మల్లిక్‌సాహెబ్‌గారు అధ్యక్షులు, హరి మాణిక్యం హనుమోజీగారు ఉపాధ్యక్షులు, ఎం. ఎ. రహిమాన్ సాహెబ్‌గారు కోశాధికారి: షేక్‌దాలేసాహెబ్‌గారు కార్యదర్శి, హరిమాణిక్యం కాశిమారావుగారు సంయుక్త కార్యదర్శి, మరి పధ్నాలుగురు కార్యనిర్వాహక వర్గ సభ్యులుగాను యెన్నుకోబడ్డారు.



ఏజంట్లు: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ (పి) లిమిటెడ్ 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

★ ఆంధ్రప్రభ ★

సచిత్ర వార పత్రిక

64 పేజీలు 27-9-61 25 న. పై.

ఈ సంచికలో

విలువగల విజయం	—	సంపాదకీయం
ఎన్నికల పంచతంత్రం: ఎగబడడం	—	రాపూరు
చైనా భారతదేశాల వివాదంలో		
నేపాల్ తాటస్థ్యం	—	మన ఢిల్లీ లేఖ

కథలు

రాజకీయ బేతాళ పంచవింశతి		
4-ఓటరు నవ్విన కారణం	—	ముళ్ళపూడి వెంకటరమణ
ఆలియా	—	అత్తలూరి గంగాధరరావు
ఔదార్యం	—	పి. శ్రీరామమూర్తి
నమ్మలేని నిజం	—	శారద
వనమహోత్సవం (నాటిక)	—	'తెనాలిరామ'

సీరియల్స్

పథ విహీన	—	'లత'
అనాథ	—	'కొలకలూరి'

ప్రమదావనం

ఎలిజబెత్ క్లార్క్‌పెల్	—	జవాబులు

చిత్రప్రభ

జగదేకవీరుని కథ, కలసిఉంటే కలదుసుఖం, పిప్ల ప త్రీ— సమీక్షలు — వార్తలు.

బాలప్రభ

పసి గౌరవము మీకు తెలుసా?	—	'జయశ్రీ'
నీటి బుడగ - గేయం	—	కె. వి. రాధాకృష్ణ

టీథాపెన్ : వారఫలాలు : ఉత్తరాలు

ముఖచిత్రం — కృష్ణకుమారి

మధ్యపేజీలలో — సావిత్రి

త్రివర్ణ చిత్రం: అయ్యనార్ విగ్రహాలు-హారీ మిల్లర్

కోలార్ గోల్డు ఫీల్డు

కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ (కో-ఆర్డినేషన్ కమిటి)

మారికుప్పం పి. ఓ., కె. జి. ఎఫ్., మైసూరు స్టేట్.

1961 అక్టోబరు - డిశంబరుకు బియ్యం సప్లయికి టెండర్లు

దిగువ జిరుటములు సప్లయి చయుడానికి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు 26—9—61 లోగా కోరబడుతున్నవి.

పచ్చి బియ్యం సన్నవి పాలిష చేసినవి	5400 బస్తాలు (సుమారు)
ఉప్పుడు బియ్యం సన్నవిపూర్తిగా ఆరబెట్టినవి	4500 బస్తాలు (,,)
బంగారు తీగలు సన్నవి పచ్చి బియ్యం	600 బస్తాలు (,,)

వివరములు, సప్లయి షరతులు, టెండరు ఫారము, నగదుగాగాని మనిఆర్డరు ద్వారాగాని రు. 15/— చెల్లించి (వాపసు చేయబడదు) పై కమిటీ ఆనరరీ సెక్రటరీ నుంచి పొందవచ్చును.

మారికుప్పం, కె. జి. ఎఫ్. 15—9—1961

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగుతల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకోవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి', ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్



(మీ కారులో

ఎలక్ట్రికల్ సిస్టం

సరిలేకపోతే చూదాంలే అని బద్ధకించకండి

దీపాలు ఆరిపోవచ్చు, సెల్ఫ్ స్టార్టర్ పనిచెయ్యనని మొరాయించవచ్చు, ట్రాఫికేటర్లు వెంగకపోవచ్చు.

అశ్రద్ధ చేయకండి వెంటనే ఎంఎఎస్ వారికి చూపించి బాటరీ, కారులో ఎలక్ట్రికల్ సిస్టం అంతా తనిఖీ చేయించండి. ఇంజను ట్యూనింగు చేయించండి.... పాసెల్ గేజెస్, స్టార్టర్, జెనరేటర్ — ఇవన్నీ పరీక్ష చేయించి లోపాలుంటే సరిచేయించండి.... ఆర్మేచర్ రివైండ్ చేయించండి.... మీ కారు ఎక్కడా లోనంకేకుండా చురుగ్గా పనిచేసి పెదుగెత్తవీరంగా ఉండేలా చూసుకోండి.



మెడ్రాస్ ఆటో సర్వీస్

మౌంటురోడ్డులో ఎలక్ట్రికల్ కార్యాలు, కార్టింగ్ సర్వీస్ కార్యాలు ఉన్నవారు...

మెడ్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్

(టివిఎస్ విభాగం) మద్రాసు – బెంగుళూరు



Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH

Press Information Bureau
Govt. of India

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 259
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
21-9-1961

802289

తృతీయ ప్రణాళికాంతానికి ప్రతి గ్రామంలో వసతులన్నీ వీర్పాటు

ఆర్థిక వ్యత్యాసాల నివారణకు పన్ను లద్వారా పరిమితులు

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ముసాయిదా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, సెప్టెంబరు 20—

గ్రామీణ ప్రజానీకానికి ఆకర్షణీయంగా తృతీయ ప్రణాళికాంతానికి దేశంలోని అన్ని గ్రామాలలోనూ త్రాగునీరు, రస్తాలు, ప్రాథమిక పాఠశాల వసతులు ఏర్పాటయ్యేలాగు భారత కాంగ్రెసు నుఘం తమ ఎన్నికల ప్రణాళికా ముసాయిదాను రూపొందించింది. ఇదే విధంగా పట్టణ ప్రాంతాలలో ఆర్థిక తేడాలను నివారించి ప్రజల జీవనాభివృద్ధికి నూతన వనరులు ఏర్పాటు అయ్యేలాగు కొన్ని అంశాలు రూపొందించారు.

గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన భూమిపై గరిష్ఠ పరిమితులను విధించిన కారణంగా, పట్టణ ప్రాంతాల ప్రజల ఆదాయాన్ని కూడా ఇదేవిధంగా పరిమితం చేయాలని దేశంలో పెద్దగా ఆక్షేపణలు వ్యక్తమైనవి. కాని గరిష్ఠ భూపరిమితులవలె పెట్టుబడి ప్రాంతంలోని వ్యక్తిగత ఆదాయంపై పెద్దగా విర్ధిష్ట పరిమితులను విధించటానికి ఏటుతోపడంలేదు. కనీసం పన్నుల ద్వారా అధిక లోదాలను కొంతవరకు అరికట్టాలని తీర్మానించడం జరిగింది. ఈవిధంగా చేయటం వల్ల ఆర్థిక, ఆదాయాలలో పెచ్చు తేడాలను కొంతవరకూ నివారించవచ్చని ముసాయిదాలో పేర్కొనబడింది.

భూదల స్థిరీకరణ

దేశంలోని వివిధ వస్తువులు, జీవితానికి అత్యవసరం కాని సరుకుల ఉత్పత్తిని కొంత వరకూ పరిమితం చేస్తూ, ఆటువంటి వరుకుల వినియోగాన్ని పరిమితం చేస్తూ ప్రజల పొదుపు స్థాయిని కొంత పెంచాలని తెలియజేశారు. గ్రామీణ జాతీయ ఆదాయంలో 8 శాతం మాత్రం పొదుపు అవుతున్నది. ఈ పొదుపు స్థాయిని 11 శాతం వరకూ పెంచాలని తీర్మానించుకొన్నారు.

ఆత్యవసర వస్తువుల ధరలను స్థిరీకరించేందుకై ఈ సరకుల వ్యాపారాన్ని సార్వత్రికమైనంతవరకూ ప్రభుత్వమే నిర్వహిస్తుంది. ఇందుకు వినియోగ సహకార సంఘాల స్థాపన పెచ్చుగా ప్రోత్సహించటం జరుగుతుంది. ఆహార ధాన్యాలను పండిస్తున్న రైతులందరికీ గిట్టుబాటు ధరలు లభ్యమయ్యేలాగు కట్టుదిట్టాలు చేయటం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యంలో ఆక్కడక్కడా పెచ్చుగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే పెచ్చు గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలను అమలుజరుపాలి.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో ఇంకా ఈ క్రిందివిధంగా తీయారుజేయటం జరిగింది. దేశంలో సహకార వ్యవసాయ విధానాలను పెచ్చుగా ప్రోత్సహించింది. చిన్న కారు రైతులకు చాలినంత భూమి లేనందున సహకార వ్యవసాయ విధానాల ద్వారానే వ్యవసాయాభివృద్ధిని సాధించాలి.

పారిశ్రామిక విధానం

దేశంలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర పరిశ్రమలను ఒకేవిధంగా ఆభివృద్ధి చేయటం

(మిగతా 1 వ పేజీలో)

కటాంగాలో సమితి సైనిక చర్య విఫలం

ముందే ప్రచురించడం వల్ల

ఢిల్లీ, సెప్టెంబరు 20—

కాంగో పార్లమెంటు సభ్యులొకరు టాస్ వార్తాసంస్థకు, కటాంగాలో సమితి తలపెట్టిన సైనికచర్య లన్నిటినీ, ముందే తెలిపారనీ, అందుచేత ఫిరంగి పాశ్చాత్యదేశాల సేనానులు నడుపుతున్నకటాంగా సేనలను జయించటం సమితికి అలవికాకపోవచ్చని తెలిపారు.

"కటాంగాలో సమితి సైన్యాలు ఎక్కువగా ఉన్నట్లు అల్లరి చేసుకోవటంలో, సమితి సైన్యాధిపత్యులు తమను తము భ్రమలకు గురిచేసుకొన్నారు. ఉదాహరణకు స్టాన్లీవిల్లే ఇన్ని వేలులుగా శాంతిభద్రతలు వెలకొని ఉండగా ఆక్కడ సమితి సైన్యాలు వాలటంలేదని ముందే గోలచేసుకోవలసిన ఆగత్యం ఏమి వచ్చింది?" అని టాస్ విలేఖరికి తెలిపారట.

బ్రిటన్ రేడియో సిగ్గుచేటు చర్య

శ్రీ మీనన్ మండలింపు

లండన్, సెప్టెంబరు 20—కాంగోలో భారతీయ సైనికులు దుర్మార్గాలు చేస్తున్నారని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకటించిన వార్త "సిగ్గుచేటు" అయినదని శ్రీ కృష్ణమీనన్ ఖండించారు.

పనితికి వెళ్తూ లండన్‌లో దిగిన శ్రీ కృష్ణ మీనన్‌ను వార్తికా ప్రతినిధులు "కటాంగాలో భారతీయ సైనికులు చేసిన ఆగడాలను గురించి శ్రీ నెహ్రూ విచారణ జరుపుతారట నిజమేనా" అని అడగగా "బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కేసే ఆరోపణలే తప్ప మరే రుజువులూ ఎవ్వరూ చేయలేదు. ఇది సిగ్గుచేటు. ఇంతవరకూ ఏ బ్రిటిష్ వ్యక్తీ బాధ్యత ఉన్నవారూ లేనివారూ కూడా భారతీయ సైనికులను నిందించలేదు" అని శ్రీ మీనన్ చెప్పారు.

శ్రీ మీనన్ ఇంకా అన్నారు :— సత్సంబంధాలు ఉండాలని నా కోర్కె. ఇటు పంటి ఆరోపణల మూలాన, రాజకీయవారులకు కాదు, మామూలు భారతీయ పౌరులకు అపచారం చేసినట్టు అవుతున్నది. భారతీయ సేనలు ఆసువ్రతి శిక్షణాపైన కాల్పులు జరపవు. అయితే ఆసువ్రతి శిక్షణాలలో మరతుపాకులు ఉండి, ఆవి కాల్పులు సాగిస్తే ఆ సంగతి వేరు."

భారతీయ సైన్యాలను ఇంకా కాంగోలో ఉంచితారా అన్న ప్రశ్నకు శ్రీ మీనన్ ఇన్నవాధాన మిచ్చారు:—"అక్కడ భారతీయ సేనలు లేవు. సమితి సేనలున్నాయి. వాటిలో భారతీయులున్నారు."

కటాంగాలో సమితి సైనిక చర్య విఫలం

ముందే ప్రచురించడం వల్ల

ఢిల్లీ, సెప్టెంబరు 20—

కాంగో పార్లమెంటు సభ్యులొకరు టాస్ వార్తాసంస్థకు, కటాంగాలో సమితి తలపెట్టిన సైనికచర్య లన్నిటినీ, ముందే తెలిపారనీ, అందుచేత ఫిరంగి పాశ్చాత్యదేశాల సేనానులు నడుపుతున్నకటాంగా సేనలను జయించటం సమితికి అలవికాకపోవచ్చని తెలిపారు.

"కటాంగాలో సమితి సైన్యాలు ఎక్కువగా ఉన్నట్లు అల్లరి చేసుకోవటంలో, సమితి సైన్యాధిపత్యులు తమను తము భ్రమలకు గురిచేసుకొన్నారు. ఉదాహరణకు స్టాన్లీవిల్లే ఇన్ని వేలులుగా శాంతిభద్రతలు వెలకొని ఉండగా ఆక్కడ సమితి సైన్యాలు వాలటంలేదని ముందే గోలచేసుకోవలసిన ఆగత్యం ఏమి వచ్చింది?" అని టాస్ విలేఖరికి తెలిపారట.

హామర్‌షెల్డ్ కు సమితి సమావేశంలో జోహార్లు

ఇకముందు కార్యదర్శి పదవి ఎట్లాఉండాలనేది వివాదాంశం

సమితి, సెప్టెంబరు 20—

సమితి 16 వ సమావేశం నిన్నరాత్రి 7 గంటల 22 నిమిషాలకు (భారత కాలమానం ప్రకారం 12 గంటల 52 నిమిషాలకు) సమావేశమై కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు రెండు నిమిషాల మౌనంతో జోహార్లర్పించింది. సమావేశం మొత్తం మినిమిషాలు జరిగింది. మర్నాడు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు సమావేశాన్ని వాయిదా వేశారు.

అధ్యక్షుడు శ్రీ బోలాండ్ "ఇప్పుడు ఈ సమస్యను గురించి గాని, కీర్తిశేషుని సుగుణాల గురించి గాని, వారిచుట్టు మసకమసక గొరపాటులను గురించి గాని మాట్లాడ్డానికి సమయం కాదు. దానికి తర్వాత అవకాశం వుంటుంది. ఇప్పుడు మృతుల గౌరవార్థం, వారి కుటుంబాలకు పొదుపాతి పూర్వకం గానూ ఒక నిమిషం లేచి నిలబడదాము" అని ప్రకటించారు.

అందరూ లేచి నిలబడ్డారు. రష్యా ప్రతినిధి శ్రీ గ్రోమికో గూడా కాస్త తెరుబుకునే నిలబడ్డారు. మిగిలినవారు సమ్మరలో నిలబడ్డారు.

అనంతరం ప్రతి సమావేశంలోనూ ఒక నిమిషం ప్రార్థనపూర్వకంగా నిలబడాలని నిబంధనలలోనే వున్నది.

(మిగతా 3 వ పేజీలో)

ఊరికంబంపై జోర్డాన్ నిబ్బరం

ఇస్తాంబుల్, సెప్టెంబర్ 20—

మాజీ టర్కీ విదేశాంగ మంత్రి ఫతీన్ రుస్తూ జోర్డాను గత శనివారంనాడు ఊరికంబం ఎక్కించినప్పుడు, జోర్డా, ఏమీ సంచలనం లేకుండా అతి నిబ్బరంగా నిలచి, తొణకని బెణకని సాధారణ స్వరంలో తలారివైపు తిరిగి, "అబ్బాయి ఏమీ భయపడకు. ఆత్రంతో తొందర పడకు" అని నిదానంగా చెప్పారని ఉరి తీస్తుంటే చూచిన ఆటార్నీ జనరల్ సహాయకుడొకరు నిన్న వెల్లడించారు.

జోర్డా తుది కోర్కెలూ తన 86 సంవత్సరాల వృద్ధమాతకు ఉత్తరం వ్రాయమనిమ్మని అడిగారు. ఉత్తరంలో తుదివాక్యం "అమ్మా! పి చేతులు ముద్దుపెట్టుకొంటున్నాను" అని వ్రాశారట.

ఆత్మనియంత్రితి హసన్ పాలట్కాన్ ఉరిశిక్ష తీర్పు వినగానే ఏమాత్రం ఏంత లేకుండా భయంతో కొయ్యబారిపోయారట.

ఏజీ ప్రధాన హెంచరీస్, ఉరిశిక్ష పడిందిమొట్టు, వెనుకనే ధైర్యం ఏర్పరుచుకుని ఇంతలో లేరుమని ఒక గిరగిరమ్మ ఫుల్లను అడిగి, "బాబూ ఇదే మేలేమో!" అని వైర్యం ఎకటించడిగ్గారట.

బాబూజీ....

ఈ చుట్టాల నందరినీ ఊరికి పంపించడానికి రైలు టిక్కెట్లు కొన్నాను. కానీ వరదలవల్ల రైళ్ల తాయమారై—నాప్రణాళిక లన్నీ గూడా తాయమారై పోయినాయి!

సమితిలో చైనా సభ్యత్వం సమస్య

తప్ప చర్చ సంభవం

సమితి, సెప్టెంబరు 20—చైనాకు సమితిలో వ్యాయమైన పొక్కును కలిగించాలని కోరుతూ, రష్యా ఒక ప్రకటన చేసింది.

చైనా ప్రాతినిధ్యాన్ని గురించి సాధారణ చర్చించాలని న్యూజీలాండ్ కూడా సూచించింది. చర్చ ఎరలిని గురించి ఈ రెండు దేశాల మధ్యలో కొంత భేదం ఉన్నది కాబట్టి సార్వత్ర సంఘంలో తీవ్రమైన వాదోపవాదాలు సంభవం.

చైనా పేరిట స్థానాన్ని ఫార్మోజా ఆక్రమించుకుని ఉన్నది. ఫార్మోజాకు వీటో అధికారం కూడా ఉన్నది.

ఏమైనప్పటికీ ఏదో ఏదాది ఎరకూ ఈ సమస్యపై చర్చలు జరిగే అవకాశం ఉన్నది. చైనాకు సభ్యత్వం కల్పించడానికి బ్రిటన్ గూడా సుముఖంగా ఉన్నది.

కటాంగానుండి ఓబ్రియెన్ ఉపసంహరణకు యత్నం

లియోపాల్డ్‌విల్లే, సెప్టెంబరు 20—

కటాంగాలోని పరిస్థితుల తీవ్రతను నడలించే నిమిత్తం ఎలిసబెత్‌విల్లేలో సమితి ముఖ్యోద్యోగిగా ఉన్న డా॥ కోనార్ ఓబ్రియెన్‌ను ఉపసంహరించుకొన దలచిందని నేడు లియోపాల్‌విల్లేలోని సమితి అధికార వర్గాలవారు తెలియజేశారు.

పూర్వం కటాంగాలో సమితి ముఖ్యోద్యోగిగా పని చేసిన ఫ్రాంచి జాతీయుడు శ్రీ ఏం. జాక్వెస్ డ్యూమోంసెట్ నిన్న రాత్రి న్యూయార్క్‌నుండి ఇక్కడికి ఎచ్చారని లియోపాల్డ్‌విల్లేలోని సమితి ఉద్యోగి తెలియజేశారు. అంటే శ్రీ డ్యూమోంసెట్ ఇక్కడ నిర్వహించే బాధ్యత ఏదైనా ఉంటుందో చెప్పలేదు.

ఈ సంపత్సరారంభంలో కటాంగా నాయకుడు మోయిజే త్షోంబే కోస్టెల్‌హాలీలో విస్తృతంగా ఆంతరంగిక మంత్రాంగం నడుపుతూ శ్రీ డ్యూమోంసెట్ తారా స్నేహంతో ప్రవర్తించారు.

"కాంగో స్వాతంత్ర్యంకోసం పోరాడినందుకు ఆంగోలా జాతీయులు కూడా సిద్ధమే" అనే నినాదాలున్న అట్టముక్కలను ధరించి నేడు లియోపాల్డ్‌విల్లే ప్రదర్శన జరుపుతున్న 50 మంది ఆంగోలా జాతీయులను కాంగో పోలీసులు చెదరగొట్టారు. "పోర్చుగ్యీసు సిపిటపంపై శ్రీ హామర్‌షెల్డ్‌ను హత్య చేశారు" అని కూడా ఈ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

కాంగో సేనల సంసిద్ధత

కటాంగాలో బలాన్ని బలంతో ఎదుర్కొనడానికై ప్రస్తుత కాంగో జాతీయ సైన్యాలు ఆయత్తమై ఉన్నారని కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని శ్రీ సిరిల్ ఆదౌలా నే ఓక్కడ ప్రకటించారు.

కటాంగా స్వయంపారంతో కాంగో కేంద్ర

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ హామర్‌షెల్డ్ అంత్యక్రియల సన్నాహం

కెవీనా, సెప్టెంబర్ 20—ఇక్కడి సమితి కార్యాలయ అధిపతి శ్రీ పీర్ స్పిరెల్లె, నిన్న రోడీసియా బయలుదేరి వెళ్ళారు. వారితో పాటు శ్రీ హామర్‌షెల్డ్ సోదరుని కుమారుడు శ్రీ ఎట్ హామర్‌షెల్డ్ కూడా వెళ్ళారు. వీరు శ్రీ హామర్‌షెల్డ్ దేహాన్ని స్వీడన్‌కు అంత్యక్రియల నిమిత్తమై తీసుకువెళ్తారు. నిగతా కశేషాలను కూడా స్వీడన్‌కు తీసుకువెళ్ళే ఆక్కడినుంచి వారి వారి దేశాలకు పంపిస్తారు. శ్రీ హామర్‌షెల్డ్‌కు రాజ లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతారు.

ఈ వారాంతంలోగా బిజెర్టాలో పూర్వస్థితి

ఫ్రాన్సు ట్యునీషియాలకు సంధి కుదిరిందని వదంతులు

పారిస్, సెప్టెంబర్ 19—ఫ్రెంచి సిడేంశాఖల ప్రతినిధి నేటి రాత్రి యిక్కడ ప్రత్యేక ప్రతినిధులతో ముచ్చటిస్తూ, బిజెర్టాలో పూర్వస్థితులు ఏర్పడడం నిశ్చయమై ఫ్రాంచి, ట్యునీషియా ఏట్ల వ్యాలకు త్వరలో ఒంబుడిక ఏర్పడగలదనే ఆశాభావం ప్రకటించాడు.

ఈనాటి ఒంబుడికోసం ఎర్పులు సుంచి వాతావరణంలో జరుగుతున్నదని, బిజెర్టా వాతావరణం చుట్టూపుట్టు ఫ్రెంచి సైనిక శిబిరాలను తగ్గించడం కూడా సాధ్యమేనని ఆయన అన్నాడు.

ఫ్రెంచి సైనికులు బిజెర్టా నగరంలోని సీధులలో వేసిన ముళ్ళ తీగలను తొలిగించివేస్తున్నారు.

'కటాంగాతో తుది దాకా పోరాడుతాము'

కాంగో ప్రధాని అదూలా నిర్ణయం

లియోపాల్డ్‌విల్లే, సెప్టెంబరు 20—

"కటాంగా తిరిగి కాంగోలో కలిసేదాకా, యావచ్ఛక్తితోనూ, తుదిదాకా భీషణ సంగ్రామం సాగించి తీరుతాము" అని కాంగో కేంద్రప్రభుత్వ ప్రధాని సిరిల్ అదూలా నేడు కాంగో సైన్యాలకు ఆజ్ఞలు ఇచ్చినట్లు ఇదట సాధికారంగా వార్త అందింది.

కాంగోలోని ఏమానాబ్యులీ నేడు ప్రభుత్వ ఆకట్టి సేవి, సైన్యాలు ఎక్కెక్కడికో వస్తున్నాలు తెలియుండా సంచించిపోస్తోంది. ఏమతి సైన్యాలు కాంగోలో ఉన్నట్లుండే కటాంగాను కాంగోలో కలియు ఇయ్యకపోతే, ఇయ్యమంటు కాంగో ప్రభుత్వం ఏదేమైనా ఈ లక్ష్యం సాధించాలని అనంతమేనని కాంగో ప్రభుత్వం భావిస్తోంది.

హామర్‌షెల్డ్ కు సమితి సమావేశంలో జోహార్లు

ఇకముందు కార్యదర్శి పదవి ఎట్లాఉండాలనేది వివాదాంశం

సమితి, సెప్టెంబరు 20—

సమితి 16 వ సమావేశం నిన్నరాత్రి 7 గంటల 22 నిమిషాలకు (భారత కాలమానం ప్రకారం 12 గంటల 52 నిమిషాలకు) సమావేశమై కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు రెండు నిమిషాల మౌనంతో జోహార్లర్పించింది. సమావేశం మొత్తం మినిమిషాలు జరిగింది. మర్నాడు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు సమావేశాన్ని వాయిదా వేశారు.

అధ్యక్షుడు శ్రీ బోలాండ్ "ఇప్పుడు ఈ సమస్యను గురించి గాని, కీర్తిశేషుని సుగుణాల గురించి గాని, వారిచుట్టు మసకమసక గొరపాటులను గురించి గాని మాట్లాడ్డానికి సమయం కాదు. దానికి తర్వాత అవకాశం వుంటుంది. ఇప్పుడు మృతుల గౌరవార్థం, వారి కుటుంబాలకు పొదుపాతి పూర్వకంగానూ ఒక నిమిషం లేచి నిలబడదాము" అని ప్రకటించారు.

అందరూ లేచి నిలబడ్డారు. రష్యా ప్రతినిధి శ్రీ గ్రోమికో గూడా కాస్త తెరుబుకునే నిలబడ్డారు. మిగిలినవారు సమ్మరలో నిలబడ్డారు.

అనంతరం ప్రతి సమావేశంలోనూ ఒక నిమిషం ప్రార్థనపూర్వకంగా నిలబడాలని నిబంధనలలోనే వున్నది.

(మిగతా 3 వ పేజీలో)

ఊరికంబంపై జోర్డాన్ నిబ్బరం

ఇస్తాంబుల్, సెప్టెంబర్ 20—

మాజీ టర్కీ విదేశాంగ మంత్రి ఫతీన్ రుస్తూ జోర్డాను గత శనివారంనాడు ఊరికంబం ఎక్కించినప్పుడు, జోర్డా, ఏమీ సంచలనం లేకుండా అతి నిబ్బరంగా నిలచి, తొణకని బెణకని సాధారణ స్వరంలో తలారివైపు తిరిగి, "అబ్బాయి ఏమీ భయపడకు. ఆత్రంతో తొందర పడకు" అని నిదానంగా చెప్పారని ఉరి తీస్తుంటే చూచిన ఆటార్నీ జనరల్ సహాయకుడొకరు నిన్న వెల్లడించారు.

జోర్డా తుది కోర్కెలూ తన 86 సంవత్సరాల వృద్ధమాతకు ఉత్తరం వ్రాయమనిమ్మని అడిగారు. ఉత్తరంలో తుదివాక్యం "అమ్మా! పి చేతులు ముద్దుపెట్టుకొంటున్నాను" అని వ్రాశారట.

ఆత్మనియంత్రితి హసన్ పాలట్కాన్ ఉరిశిక్ష తీర్పు వినగానే ఏమాత్రం ఏంత లేకుండా భయంతో కొయ్యబారిపోయారట.

ఏజీ ప్రధాన హెంచరీస్, ఉరిశిక్ష పడిందిమొట్టు, వెనుకనే ధైర్యం ఏర్పరుచుకుని ఇంతలో లేరుమని ఒక గిరగిరమ్మ ఫుల్లను అడిగి, "బాబూ ఇదే మేలేమో!" అని వైర్యం ఎకటించడిగ్గారట.

వ్యవసాయ కళాశాలలకు 4 లక్షలు దేవస్థాన విరాళం

గోశాల 150 ఎకరాలు స్వాధీనం

తిరుమల, సెప్టెంబరు 20—తిరుమల తిరుపతి ధర్మకర్తల మండలి సమావేశం శ్రీ పి. ఎస్. అప్పారావు అధ్యక్షత క్రింద సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో స్థాపించబోయే వ్యవసాయ కళాశాలకు రు. 4 లక్షలు విరాళం ఇవ్వాలనీ, తమ గోశాలకు సంబంధించిన సుమారుగా 150 ఎకరాల భూమిని కళాశాల కోసం ఇవ్వాలనీ తీర్మానించారు.

ప్రభుత్వం ఈ కళాశాలకు శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అని పేరు పెట్టవలసి, తమ సొత్తుగా సరుకున్నై సంబంధించిన వాటికి బదులుగా రు. 4½ లక్షలు వచ్చే ఇన్వెస్టుమెంటు బాండ్లు ఇవ్వాలని కోరింది.

ఈ సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న ఆయుర్వేద వైద్యశాలను ప్రభుత్వానికి అప్పగించడానికి ఆంగీకరించారు. ఈ వైద్యశాలలో ప్రస్తుతం 50 పడకలున్నాయి. వీటిని 100 పడకలకు పెంచడానికి ప్రభుత్వం ఆంగీకరించింది.

తారాసింగ్‌కు కాళ్ల వాపు

సూర్యదేవ్‌కు కొద్దిగా మతి విభ్రమం

అమృతసర్, సెప్టెంబరు 20—మాస్టర్ తారాసింగ్ విస్తుపోరాతీతంతా ఆరాటంతో గడిపారనిన్నటిదాకా పాటు కూడా నిద్రపోలేకపోయారని నేటి వైద్య ప్రకటనలో వివరించారు.

నిన్నటికన్నా నేడు ఆయన రెండు పాదాలపై వాపు స్పష్టంగా కనిపిస్తున్నదని పేర్కొన్నారు.

సూర్యదేవ్‌కు చక్కు బాధ ఎక్కువైనట్లు నిన్న రాత్రి గంటసేపు మాత్రం నిద్రపోయారని వైద్యులు ప్రకటించారు. కొన్ని మతి విభ్రమం కూడా కనిపించిందని చెప్పారు.

గుంటెలో, పొత్తికడుపులో నొప్పి మోకాళ్ల మోచేతుల వరకు శరీరం మొదుగుతూ పోవడం, చేతులు వణకడం, బలికండరాలు తిమ్మిరి ఎక్కడం ఆల్బగే ఉందని వైద్యులు వివరించారు.

ఎలిజబెత్‌విల్లేలో కటాంగా దళాల పైచేయి

నిన్న రాత్రి కటాంగా పాయుధ దళాలు అయిదు గంటలకాలం నిరంతరాయంగా ఎలిజబెత్‌విల్లేలోని ఎమితి కార్యాలయంపైన తుపాకి గుళ్ల వర్షాన్ని కురిపించాయి. తత్ఫలితంగా నేడు ఎలిజబెత్‌విల్లేలోని సమితి కార్యాలయాన్ని ఎట్టణ బోర్ ప్రాంతానికి తరలించారు.

ఎలిజబెత్‌విల్లేలో ఇంటి సీబ్బందితో కూడి ఉన్న ఒక సమితి ఆమ్బులెన్సీ, సమితి సరఫరాల శిక్షణనిధి కటాంగా పాయుధ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ఆంబులెన్సు సమితి ఉద్యోగులను నిర్బంధించారని కూడా తెలుస్తోంది.

(మిగతా 3 వ పుటలో)

300 మంది భారత గూర్ఖా సైనికుల నిర్బంధం

కామినా స్థావరాన్ని వశంచేసుకున్నట్లు కటాంగా సైనికశాఖ ప్రకటన

ఎలిజబెత్‌విల్లే, సెప్టెంబరు 19—

అయిదువేల మంది కటాంగా కొండజాతులవారూ, కటాంగా సాయుధ దళాలు కలిసి మూడు రోజులు నిర్విరామంగా పోరాడి, కామినా సైనిక స్థావరంలోని సమితి భారత గూర్ఖా సైనికులను 300 మందిని నేడు స్వాధీనం చేసుకున్నారని కటాంగా సైనికశాఖ ప్రకటించింది.

నిన్న జాపోత్‌విల్‌లోని ఐర్లండ్ సైనికులు ఓడిపోవడం, నేడు భారత సైనికులు ఓడిపోవడంవల్ల ఇక సమితి చాలా కొద్ది రోజులలోనే పూర్తిగా లొంగిపోతుందని ఎలిజబెత్‌విల్‌లోని కటాంగా ప్రభుత్వవర్గాలవారు ప్రచారం సాగిస్తున్నారు.

ఎలిజబెత్‌విల్లేలో కటాంగా దళాల పైచేయి

నిన్న రాత్రి కటాంగా పాయుధ దళాలు అయిదు గంటలకాలం నిరంతరాయంగా ఎలిజబెత్‌విల్లేలోని ఎమితి కార్యాలయంపైన తుపాకి గుళ్ల వర్షాన్ని కురిపించాయి. తత్ఫలితంగా నేడు ఎలిజబెత్‌విల్లేలోని సమితి కార్యాలయాన్ని ఎట్టణ బోర్ ప్రాంతానికి తరలించారు.

ఎలిజబెత్‌విల్లేలో ఇంటి సీబ్బందితో కూడి ఉన్న ఒక సమితి ఆమ్బులెన్సీ, సమితి సరఫరాల శిక్షణనిధి కటాంగా పాయుధ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ఆంబులెన్సు సమితి ఉద్యోగులను నిర్బంధించారని కూడా తెలుస్తోంది.

(మిగతా 3 వ పుటలో)

ముద్రాసు ఆఫీసు : 32368.
గ్రామ్సు : 'పార్మిల్' ఫోన్స్ : కాజమండ్రి ఆఫీసు : 180.
రెసిడెన్స : 159.



భారత మోటారు పార్సిల్ సర్వీసు

(మద్రాసులో ప్రాంచి ఆఫీసు)

ఈ సంస్థ విజయవాడనుండి బరంపురం వరకూ 30 ప్రాంచీల ద్వారా వ్యాపారస్థులకు సేవ చేయుచున్నది. భారత మోటారు పార్సిల్ సర్వీసు సంస్థ 19-9-61 తేదీని 78, గోవిందప్పనాయకన్ పీధి, మద్రాసు-1 లో ప్రాంచి ఆఫీసును ప్రారంభించినారు. త్వరితము గాను, భద్రముగాను, సకాలములో మీ సరకులను రవాణాచేయుటయే ఈ సంస్థయొక్క ప్రత్యేకత.

అతి జాగ్రత్తగా సకాలములో రవాణా చేయుటకు మీ సరకులను భారత మోటారు పార్సిల్ సర్వీసు ద్వారా పంపండి.

ప్రాంచి ఆఫీసులు

విజయవాడ—1	పిఠాపురం
విజయవాడ—2	గొల్లప్రోలు
వీరాలు	తుని
సంతరోలు	అమలాపుర్
ఫీరుమలం	పిళ్ళాపుర్ం
నాగరోలు	విజయనగరం (ఫోన్: 180)
పాలకొల్లు	శ్రీకాకుళం
రాజమండ్రి (ఫోన్: 6)	అనుదాలపేట
అమలాపుర్ం	పలుబ్రోలు
రాజోలు	ఒంగోలు
ద్వారపూడి	పలాస
అనపర్తి	పాలకొండ
పాలకొల్లు	భద్రాచలం
కాకినాడ	బరంపురం

ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు, సారా పాఠ్యాంశాలు అమ్మకు, బజారుకు దానికి మంచి కమీషన్‌మీద ఏజంట్లు కావలెను.

వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి.

INDUSTRIAL PRINTING WORKS, P.B. No. 7. SIVAKASI.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం. 18/SBI/61—62

దిగువ పనులకు సీల్డు టెండర్లు ఆంధ్రప్రదేశ్, నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ తాలూకా, విజయపురి నార్త్, నాగార్జునసాగర్ డాం డివిజన్ నం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు 5—10—61 సా. 4 గం. వరకు ... సెంట్రల్ సర్కిల్ ... 4—15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు, ఇతర డాక్యుమెంట్లు ... 25—9—61 నుండి 4—10—61 వరకు ... రు. 10—20 న.పై. చెల్లించి పొందవచ్చును.

1. నాగార్జున సాగర్ డాం కుడివైపున్న, ఎడమవైపున్న, రూరాల్‌లో సప్లయి చేయుటకు.

(ఏ) 35,000 హెడర్ స్టోన్స్
35,000 ,, (స్ట్రెచర్స్)
2,000 ,, కార్నర్ స్టోన్స్
8,000 ,, బాండ్ స్టోన్స్

ధరావతు సొమ్ము రు. 8000 —

పూర్తిచేయవలసిన కాలము 15—10—61 నుండి 12 నెలలు.

కంట్రాక్టు సర్వేయం—3.2.



పాదములు దురద వర్షము దురద

మీ చర్మము యొక్క దురద, మంట మీకు పెద్ద బాధ కలిగించుచున్నదా? మీ చర్మము... నిక్సోడెర్మ్ (NIXODERM) ... (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ ద్వాదశి
1961 సెప్టెంబర్ 21, గురువారం
శుద్ధ ద్వాదశి: ప. 12—30 గం. వరకు
శ్రవణం: ఉ. 3—20 గం. వరకు
వర్జ్యం: 33—15 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబరు 21, గురువారం

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

ఎన్నికలలో ప్రజాదరణాగాన్ని పొందజాలినదే ఏ రాజకీయ పక్షమైనా గతంలో తాను సాధించిన ఘనకార్యాలను, ముందుముందు సాధింపగల ప్రజాశ్రేయాలను ప్రణాళికలలో పేర్కొనడం పరిపాటే. అట్టి ప్రణాళికలలో కొన్ని వాగ్దానాలు నినాదాలు ఉండడం సహజమే.

నిన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన ఎన్నికల ప్రణాళికలో సైతం అట్టి వాగ్దానాలు నినాదాలు కొన్ని లేకపోలేదు. అయితే, ప్రతిపక్షాలు చేసే వాగ్దానాలకు, కాంగ్రెస్ పేర్కొన్నవానికి ఎంతో అంతరమున్నది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కూడా అధికార స్థానంలో ఉన్నది కాంగ్రెస్. ఇంతవరకూ కొనసాగిన అభివృద్ధి సాధనకు అది బాధ్యత వహించింది. దీని వెన్నంటి వచ్చిన కష్టనిష్ఠూరాలకు కూడా కాంగ్రెస్ ఒంటియొగ్గి నిలిచింది. భారత ప్రజానీకం కాంగ్రెస్‌నే విశ్వసించింది. ఇప్పటికీ దేశంలో ప్రజా విశ్వాసపాత్రమైన పార్టీ కాంగ్రెస్ తప్ప మరొకటిలేదు. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ చేసే వాగ్దానాలూ నినాదాలూ ఈ బాధ్యత ఎరిగి చేసినవే.

ప్రతిపక్షాలు చేసే వాగ్దానాలకూ నినాదాలకూ బాధ్యత అంతగా అవసరంలేదు. అధికారం హస్తగతమైనప్పుడుగదా వాటిని అమలు జరుపవలసిన బాధ్యత! అది లేనంతవరకూ అధికారపక్షాన్ని ఎంత తీవ్రంగానైనా విమర్శించవచ్చు. "మేమైతే ఈ యిలా చేసేవాళ్లం అలా చేసేవాళ్లం" అని ప్రగల్భాలు కొట్టవచ్చు. మాటలు చేతలుగా మార్చి చూపవలసిన కాంగ్రెస్ అలా చెయ్యడానికి వీలులేదు.

రెండు పంచవర్ష ప్రణాళికలు నిర్వహించి మూడవదానిని కూడా రూపొందించి అమలు జరపనవకట్టిన కాంగ్రెస్ వాటి మంచిచెడ్డల కన్నిటికీ తానే జవాబుదారీ వహించక తప్పదు. ఈ ప్రణాళిక తిరుగెన్నుదే తప్పని వాదించేవారు కొందరు లేకపోలేదు. కాని, దేశం అట్టి వాదాన్ని ఆమోదించినట్లు నిదర్శనాలేదు. ప్రణాళికల స్వరూప స్వభావాలు చాలా గొప్పవే. కాని, అవి అనుకున్నట్లు జరగడంలో కొన్ని లోపాలు అనుభవానికి వస్తున్నవి. వాటిని సర్దుబాటు చేసుకుంటూ ముందుకు సాగిపోవడమే దేశం చేయవలసిన పని. కాంగ్రెస్ యిప్పుడు చేయబూనినది కూడా అదే. నేటి ఎన్నికల ప్రణాళికలో కానవచ్చే వాగ్దానాలలో నినాదాలలో ఆ ప్రయత్నమే ప్రతిబింబిస్తున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేసరికి, మంచి నీటి సౌకర్యం, ప్రాథమిక పాఠశాల, రాజమార్గంతో కలిపే రోడ్డు లేని గ్రామం అంటూ దేశంలో ఉండబోదనే వాగ్దానాన్ని పట్టి నినదంగా భావించేవారు కొందరుండవచ్చు. కాని, ప్రణాళికతో ఈ లక్ష్యాన్ని సమంచిత స్థానం ఉన్నప్పుడు ఈ లక్ష్యం నెరవేరేదికాదని నిస్పృహచెంద నక్కరలేదు.

పంచవర్ష ప్రణాళికలో విజయానికి జీవగర్రయైనది ధరల స్థిరీకరణ సమస్య. ముఖ్యంగా, జీవితావసర వస్తువుల ధరలు నిలకడగా ఉండడం చాలా అవసరం. దీనితో పాటిదే గిట్టుబాటు కాని ధరలకు తమ ఉత్పత్తులు అమ్ముకునే దుస్థితి ఉత్పత్తిదారులకు పట్టకుండా తగు జాగరూకత వహించడం. ఈ రెంటినీ సమగతిలో సమన్వయించుకుంటూ రావలసిన బాధ్యతను కాంగ్రెస్ గుర్తించింది. ఆచరణలో కార్యరూపంలో దీనిని చూపదానికి మరింత జాగరూకత, దీక్ష అవసరం.

సోషలిస్టు విధానానుగుణమైన సమాజ నిర్మాణానికి కాంగ్రెస్ నడుము కట్టింది. ఆదాయాలలోని వ్యత్యాసాలను తగ్గించుకుంటూ రావడమే యీ విధానంలోని ఒక ముఖ్యాంశం. గ్రామాలలో భూవసతులకు గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం మాదిరిగా కాకపోయినా పట్టణాలలో నివసించేవారి ఆదాయాలను పన్నులద్వారా కొంత పరిమితం చెయ్యడానికి కాంగ్రెస్ పూనుకుంటూ ఉన్నది. ఇది చెయ్యకపోతే సోషలిస్టు విధానానికి సమగ్రత చేకూరదు.

బృహత్పరిశ్రమలలో ప్రభుత్వ రంగాన్ని క్రమేణా విస్తరింప జెయ్యడం తన విధానమని కాంగ్రెస్ ఈ ప్రణాళికలో పునరుద్ఘాటించింది. అయితే, ప్రైవేట్ పరిశ్రమలకు కూడా యిందు తావు లేకపోలేదు. ఉభయ పరిశ్రమలూ ఒకే లక్ష్యంతో, ఒకే యంత్రంలో భాగాలుగా యిమిడి పనిచెయ్యాలనేది కాంగ్రెస్ ఆశయం. చిన్న పరిశ్రమలు, గృహ పరిశ్రమలు దేశంలో ఎంత భాగా విస్తరిల్లితే నిరుద్యోగ నివారణకది అంతగా సహాయకారి అవుతుందనే సత్యాన్ని కాంగ్రెస్ గుర్తించింది. ఇవి సర్వసాధారణంగా ప్రైవేట్ వ్యక్తులచే నిర్వహింపబడవలసినవే.

సహకార పద్ధతిలో కాంగ్రెస్ విశ్వాసం అచంచలంగానే ఉన్నది. సహకారం ఉత్తమమైన విధానం కాదని ఎవ్వరూ అనలేరు. సహకారం ప్రవృత్తి లోపించడంచేత సహకార వ్యవస్థలు కొన్ని చెడిపోతున్నాయనే వదంతులు వెస్తున్నాయంటే అది వేరుమాట. వాటిని చక్కదిద్ది సహకార ప్రతిష్ఠను కాపాడడం జరగాలి గాని, అసలు సహకారమే పనికిరాదనరాదు.

క్రొత్త పరిశ్రమలు స్థాపించడంలో వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు ప్రత్యేకంగా గమనించడం, కుల మతాలు వివక్షత చెయ్యకుండా తెలివి తేటలుగల పేద విద్యార్థులకు ఉన్నత విద్యా సౌకర్యాలు ఒనగూర్చడం, గ్రామసీమలకు విద్యుచ్ఛక్తి నదుపాయాలను ప్రత్యేక శ్రద్ధతో కల్పించడం మొదలైన కార్యక్రమాలెన్నో ప్రణాళికలో పేర్కొనబడ్డాయి. చదువుకునే విద్యార్థుల సంఖ్య కడచిన పదేండ్లలో 2–5 కోట్లనుంచి 4–6 కోట్లకు పెరిగి తృతీయ ప్రణాళికా కాలానికి 6–5 కోట్లకు పెరుగనుండడం, ప్రజల సగటు ఆదాయం కడచిన యిరువదేండ్లలో 32 నుండి 47 కు పెరగడం మొదలైన నవాటిని కాంగ్రెస్ తృప్తితో సమీక్షించుకుంటుంది.

తృప్తికి అవకాశమివ్వని విషయాలుకూడా లేకపోలేదు. అధికార వ్యామోహం, ముఠాతత్వాలు పెచ్చుపెరిగి పోవడం కొంత భాషా విభేదాలు విపరీతంగా ప్రకోపించి భారత సమైక్యానికే ముప్పుతెచ్చే పరిస్థితి కల్పించడం, — ఇవి సామాన్యమైన ప్రతిబంధకాలుకావు. వీటిని నిర్మూలించడానికి కాంగ్రెస్ అసాధారణమైన చిత్తశుద్ధిని ప్రదర్శించాలి.

ఓ'బ్రియెన్ ఉపసంహరణ

(1 వ పేజీ తరువాయి)

(ప్రభుత్వ విజ్ఞప్తికి సమాధానం ...) ... కాంగో మధ్య ప్రభుత్వ ... (కటాంగా విషయంలో ...)

బ్రిటన్ విధానం

... కటాంగాలో యుద్ధ విరమణను సాధించవలెనని ... బ్రిటన్ ...

ఈ సమయంలో డాగ్ మృతి పెద్ద దెబ్బ

స్వీడన్‌కు నెహ్రూ సందేశం

ఢిల్లీ, సెప్టెంబరు 20—సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్ మృతికి స్వీడన్ ప్రధానికి సంతాప సందేశాన్ని పంపుతూ "కాంగోపై సమితి నిర్ణయాలను కొనసాగించడానికి దైర్యంతో ముందడుగు వేస్తున్న ఈ సమయంలో శ్రీ హామర్‌షెల్డ్ మృతి మరీ పెద్ద దెబ్బ" —అని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

"మా దేశ పౌరుల అంతర్జాతీయ ప్రజాభిప్రాయం ..." ...

సమితి కార్యకలాపాలకు పెద్ద అఘాతం - సింహళ ప్రధాని

కొలంబో, సెప్టెంబరు 20—శ్రీ హామర్‌షెల్డ్ దారుణ మరణం ... సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ప్రకటించారు. ...

కటాంగాలో నిర్యుద్ధం: బ్రిటన్ ఆశాభావం

లండన్, సెప్టెంబర్ 20—... కటాంగాలో నిర్యుద్ధ ప్రకటనకై ... బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. ...

డెయిలీ ఎక్స్‌ప్రెస్ వార్తల పై ఖరీ

"డెయిలీ ఎక్స్‌ప్రెస్" ... "హామర్‌షెల్డ్ ... విమానం ..." ...

విద్యా సాంస్కృతిక సంస్థలో సానుభూతి సభ

పారిస్, సెప్టెంబర్ 20—... సమితి విద్యా సాంస్కృతిక సంస్థ ... శ్రీ హామర్‌షెల్డ్ ... సానుభూతి ...

సంగీత ప్రియునికి శ్రద్ధాంజలి

... శ్రీ హామర్‌షెల్డ్ సంగీత ప్రియుడు ...

ఫార్మోజా ప్రధాని ప్రతిజ్ఞ

తైపే, సెప్టెంబరు 30—శ్రీ హామర్‌షెల్డ్ ... ప్రతిజ్ఞ చేశారు. ...

దక్షత గల రాజకీయవేత్త: మలయా ప్రధాని ప్రశంస

సింగపూర్, సెప్టెంబర్ 20—శ్రీ హామర్‌షెల్డ్ ... మలయా ప్రధాని తుంకూ అబ్దుల్ రహమాన్ ... ప్రశంసించారు. ...

తగు దర్యాప్తు చేయాలి: నేపాల్ రాజు

ఖాట్మండు, సెప్టెంబర్ 20—శ్రీ హామర్‌షెల్డ్ ... విమానం ... దర్యాప్తు జరిపించవలెనని ... నేపాల్ రాజు శ్రీ మహేంద్ర విక్రమ షా ... చెప్పారు. ...

శ్రీ హామర్‌షెల్డ్ మృతి

కాంగ్రెసు కార్యవర్గ సంతాపం

ఢిల్లీ, సెప్టెంబరు 20—సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డ్ మృతికి కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం సంతాపాన్ని తెలియజేసింది. ... ప్రధాని శ్రీ నెహ్రూ ప్రతిపాదించారు.

రాజాజీ సూచన

మద్రాసు, సెప్టెంబర్ 20—స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి ... "శాంతి బహుమానం" ... సూచించారు. ...

రష్యా పైనా పత్రికల ప్రాముఖ్యం ఇవ్వలేదు:

మాస్కో, సెప్టెంబర్ 20—సమితి ... శ్రీ హామర్‌షెల్డ్ ... "ప్రావ్దా" ...

హామర్‌షెల్డ్ చేసిన ప్రతిపాదన మంచిదే

... సెప్టెంబరు 20—శ్రీ హామర్‌షెల్డ్ ... కాంగోలో ... ప్రతిపాదన ...

ఆలోచనాలోచన

ఇన్ని ఆలోచన లేమిటా అని ఆలోచిస్తున్నా...

"ఏం చేస్తున్నావ్?"
"ఆలోచిస్తున్నా."
"ఏ మాలోచిస్తున్నావ్?"
"ఏకా లేమిటి, ఎన్ని ఆలోచనలో ..." ...

అవి అగేదాకా అన్నం తినరా ఏమిటి...

"అదీ కాదే! ..." ...

ఒక చెయ్యి తక్కువని ఆలోచిస్తున్నా...

...

ఆలోచన ఎందుకు రాలేదా అని ఆలోచన...

...

కానీకా! నే కారు కొంటు న్నాగా...అందులో వేడదాం

...

సొంతింటికే వ్రాయండి తీస్తే ఫిలిం తియ్యొచ్చు

...

—రావూరు.

గూర్ఖా సైనికుల నిర్బంధం

(1 వ పేజి తరువాయి)

కటాంగా ఈశాన్య పార్శ్వంలోని అల్బర్ట్‌విలీలో సమితి భారత సైనికులకూ కటాంగా సైనికులకూ మళ్ళీ పోరు ప్రారంభమయిందని తెలుస్తోంది. ఒక అర్ధగంటకాలం తుపాకుల కాల్పులు జరిగాయనీ, ప్రస్తుతం పరిస్థితులు చాలా అయోమయంగా ఉన్నాయనీ, తంతి సంబంధాలు విచ్ఛిన్నమైనాయని తెలుస్తోంది.

అయినా సమితి సైనికులు సాయుధ శకటాలలో పట్టణ వీధులలో గస్తీ తిరుగుతున్నారనీ, సమితి ఆసుపత్రిని రక్షిస్తున్నారని తెలుస్తోంది.

జాదోత్‌విలీ పరిస్థితి

జాదోత్‌విలీలోని సమితి ఐర్లాండ్ సైనికులు కటాంగా సాయుధ దళాలకు లొంగిపోయారనే వార్తలు మినహాయించి సమితి నుండి ఇంతవరకూ వారికి సంబంధించిన వార్త లేవీ రాలేదు. వారిని విడుదల చేయించడానికై ఏ చర్యలు తీసుకొంటున్నదీ తెలియడం లేదు.

జాదోత్‌విలీలోని సమితి ఐర్లాండ్ సైనికులలో 17 మంది మరణించారనీ, 43 మంది గాయపడ్డారనీ కటాంగా సమాచారశాఖ ప్రకటించింది. అయితే జాదోత్‌విలీలో ప్రస్తుతం కటాంగా సాయుధ దళాల కాపుదలలో ఉన్న 158 మంది సమితి సైనికులలో అయిదుగురు మాత్రం క్షతగాత్రులై ఉన్నారని కటాంగా ఆంతరంగిక మంత్రి గాడ్ ఫ్రాయిడ్ మునుంగో వెల్లడి చేశారు.

జాదోత్‌విలీలోని సమితి ఐర్లాండ్ సైనికులకు సహాయంగా వెళ్తూ ఉండిన సమితి భారత సైనిక దళంపై బెల్జియం వైమానికునితో కూడిన ఒక కటాంగా యుద్ధవిమానం బాంబులను వేసినందున నలుగురు భారత సైనికులు మరణించారనీ, ఆరుగురు తప్పిపోయారనీ తెలిసింది. అయితే తప్పిపోయిన సైనికులు ప్రస్తుతం సురక్షితంగా తిరిగి వచ్చారని ఒక సమితి ఉద్యోగి చెప్పారు.

ఎలిసబెత్‌విలీలోని సమితి భారత సైనికుల స్వాధీనంలో ఉన్న పోస్టాఫీసుపై కటాంగా సాయుధ దళాలు ఇప్పటికీ పరిసరాలలోని గృహాలనుండి కాల్పులు జరుపుతూనే ఉన్నాయనీ, అయినా సమితి భారత సైనికులు దాన్ని గట్టిగా కాపాడుతున్నారని తెలుస్తోంది.

రొడీషియా సరిహద్దుకు వెళ్ళే రస్తాపై సమితి భారత సైనికులు కొన్ని ప్రతిబంధకాలను నిర్మించారనీ, ఈ ప్రతిబంధకాలను నిర్మించిన ప్రాంతంలో కూడా పోరాటం జరిగిందని తెలుస్తోంది.

ఇంతవరకూ మొత్తం 11 మంది సమితి సైనికులు మరణించారనీ, 40 మంది గాయపడ్డారనీ నేడు ఎండోలాకు వచ్చిన సమితి ఉద్యోగులు చెప్పారు.

ప్రస్తుతం కటాంగా యుద్ధవిమానాల ..... కట్టించడానికై సమితివారు ఎథియోపియానుండి రెండు మూడు యుద్ధ విమానాలను తెప్పిస్తున్నట్లు తెలిసింది.

ప్రస్తుతం న్యూయార్కులోని సమితి కేంద్ర కార్యాలయంలో రాజకీయాలకు సంబంధించిన వ్యవహారాలలో ఏర్పడుతున్న స్తబ్దత, తత్ఫలితంగా కటాంగాలోని సమితి సైన్యాలకు ఏర్పడనున్న క్లిష్ట పరిస్థితులను గురించి సమితిలోని ఆసియా ఆఫ్రికా దేశాల దౌత్యోద్యోగులు తమ ఆందోళనను ప్రకటిస్తున్నారు.

రొడీషియా సమాఖ్య బహిరంగంగా ఇస్తున్న ప్రోత్సాహంతో కటాంగా నాయకుడు మోయిస్ షోంబే సమితికి వ్యతిరేకంగా తన ప్రయత్నాలను ఇనుమడింపచేసే సూచనలు కనిపిస్తున్నాయి.

అమెరికా వార్తా సంస్థలు కటాంగా యుద్ధాన్ని, ఏదో ఎవరికో జరుగుతున్న యుద్ధంగా ప్రకటిస్తున్నాయే తప్ప, సమితి పట్ల ప్రశంసా సానుభూతులను కొంచెమైనా వెల్లడించడం లేదు.

కామినాలో ఓడి పోలేదు

కామినా సైనిక స్థావరంలోని సమితి భారత గూర్ఖా సైనికులూ, స్వీడన్ సైనికులూ, కటాంగా సైన్యాలకు లొంగిపోలేదనీ, పత్తిడి ఎక్కువైనందున, స్థావరంలోని కీలక ప్రాంతాలను మాత్రం రక్షించే ఉద్దేశంతో కొంచెం వెనుకకు తగ్గారనీ సమితి కేంద్ర కార్యాలయోద్యోగి ఒకరు తెలియజేశారు.

కామినా సైనిక స్థావరాన్ని పూర్తిగా వశం చేసుకున్నట్లు కటాంగా సైనిక శాఖ చేసిన ప్రకటన నిజంకాదని అన్నారు.

క్రీడాలోకం:

అమెరికా డేవిస్‌కప్ జట్టు

భారత్‌తో అంతర్‌మండల సెమి ఫైనలు

న్యూయార్కు, సెప్టెంబరు 19—ఢిల్లీలో సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 2 వరకు భారత్ జట్టుతో జరిగే అంతర్‌మండల డేవిస్ టెన్నిసు పోటీలకు చక్ మెకిన్లే నాయకత్వాన 4 గురు సభ్యుల జట్టును అమెరికా నేడు ప్రకటించింది.

అమెరికన్ లాన్ టెన్నిస్ సంఘం సెలక్షన్ కమిటీ ఎన్నుకున్న మరి ముగ్గురు ఆటగాళ్ళు విట్నీ రీడ్, డాన్ డెల్, మార్టిన్ రీస్సెన్ అయిఉన్నారు.

అమెరికా మండలంలో ఈక్వేడార్ మెక్సికోలతో జరిగిన డేవిస్‌కప్ పోటీలలో మెకిన్లే సింగిల్సు డబుల్సు రెండిటిలోనూ ఆడాడు. అమెరికా జట్టులో అతడే అత్యంత అనుభవం కలిగిన ఆటకాడు.

రీడ్ అమెరికా జాతీయ టెన్నిస్ పందాల మూడవ వరుసలో మెకిన్లేను సింగిల్సులో రెండు వారాల క్రితం ఓడించారు.

విఖ్యాత అమెరికా ఆటకాడు డెన్నిస్ రాల్‌స్టన్ పై క్రమశిక్షణచర్య ఉన్నందువల్ల ఆయనను జట్టులో తీసుకోలేదు. ఇంకో విఖ్యాత ఆటకాడు బెర్నార్డ్ బార్‌ట్జెన్ వ్యాపారాన్ని చూచుకోవలసిన కారణంచేత తాను భారతదేశానికి వెళ్లజాలనని ముందుగానే తెలియజేశాడు.

భారత్ డేవిస్‌కప్ జట్టు

కలకత్తా, సెప్టెంబరు 19—భారత్ డేవిస్‌కప్ జట్టు ముగ్గురు సభ్యులు, నరేష్ కుమార్, ప్రేమ్‌జిత్‌లాల్, జయదీప్ ముఖర్జీ సెప్టెంబరు 22 ఉదయం ఢిల్లీ వెళ్తారు.

అహమ్మదాబాదులో హాకీ పందాలు

ఏర్పాట్లు కడు చురుకుగా సాగుతున్నాయి

మద్రాసు, సెప్టెంబరు 19—అహమ్మదాబాదులో అంతర్జాతీయ హాకీ పందాలు జయప్రదం చేయటానికి శ్రీ అశ్వినీకుమార్, శ్రీ సర్వాలా శ్రీ పటేల్ ఏర్పాట్లను కడు చురుకుగా సాగిస్తూ విశేషకృషి చేస్తున్నట్లు యిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

30 నుండి 40 వేల ప్రేక్షక జనానికి స్థలం కలిగిన బ్రహ్మాండమైన స్టేడియం నిర్మాణంపని చురుకుగా సాగుతోంది.

గుజరాత్ ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా ఆయన మంత్రివర్గం యీ అంతర్జాతీయ హాకీ పందాల నిర్వాహకులకు తమ సంపూర్ణ సహాయము సహకారము వాగ్దానం చేసిఉన్నారు. బయటనుంచి వచ్చే జట్లు ఏలాటి యిబ్బందిలేకుండా వారికి మకాము చేసేందుకు అవసరమైన స్థల వసతి మాసేనిమిత్తం ఆ పందాలు జరిగే పర్యంతం పాఠశాలలన్నీ మూసే యేర్పాట్లను వారు చేస్తున్నారు.

విదేశీయుఆటగాళ్లకు సర్వసౌకర్యాలు సిద్ధపరచటానికి టోర్నమెంటు కమిటీ తన యావచ్ఛక్తినీ వినియోగిస్తోంది. ఇందుకు ఒక హోటలు పూర్తిగా పునర్నిర్మాణం చేస్తున్నారు.

ఈ పందాలలో ఆటగాళ్ళు ప్రదర్శించే ప్రజ్ఞబట్టి ఆసియాపోటీలకు భారత జట్టు ఆటగాళ్లను ఎన్నుకోటానికి అవకాశం తీసుకుంటారు.

1962 జనవరి యందు బెంగుళూరులో అఖిలభారత స్త్రీల హాకీ పోటీలు యేర్పాటు చేయటానికి భారత హాకీ సమాఖ్య ఆలోచిస్తున్నది.

జాతీయ ఈత పోటీలు

ఆంధ్రప్రదేశ్ జట్టు

హైదరాబాదు, సెప్టెంబరు 19—ఢిల్లీలో అక్టోబరు 5 నుండి 8 వరకు నేషనల్ స్టేడియంలో జరిగే జాతీయ ఈత పోటీలలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ యీత సంఘం సెలెక్షన్ కమిటీ నేడు 8 మంది పోటీదార్లను తాత్కాలికంగా నిర్ణయించింది.

ఈ విధంగా నేడు ఎన్నికైన 8 మందిలో ఒకడుమాత్రం సీనియర్ పోటీలలో పాల్గొని తతిమ్మా 7 గురు జూనియర్ జట్టుగా ఉంటారు. రేపటినుంచి వారికి తీవ్రశిక్షణ నిచ్చి వారం రోజుల తర్వాత ఎకరజట్టును నిర్ణయించడం జరుగుతుంది.

ఈ క్రిందివారిని యిప్పటికి ఎన్నుకొని ఉన్నారు: సీనియర్‌గ్రూప్ ఓమ్ ప్రకాశ్ (యం. యు. సి). జూనియర్ గ్రూప్ షర్కార్, కరన్‌కాంత్, అబ్బాల్లా, టి. సామ్, వర్గిస్ (గ్రామర్‌స్కూల్) రవీంద్రనాథ్, షాహబ్ (హైదరాబాదు యీత క్లబ్).

వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జట్టు

అణ్ణామలై నగర్ ఫుట్‌బాల్

తిరుపతి, సెప్టెంబరు 19—అణ్ణామలై నగరులో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పందాలలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జట్టు తరపున యీ క్రింది వారు పోటీ చేస్తారు. శ్రీ యస్. సూర్యప్రకాశ్ జట్టుకు నాయకత్వం వహిస్తారు.

యస్. సూర్యప్రకాశ్ (కెప్టెన్), ఆర్. నారాయణ, యం. జార్జి (అనంతపురం ఆర్ట్సుకాలేజి) పి. యస్. రెడ్డియప్ప, (పి. కె. వెంకట్రామన్, బి. సుబ్రహ్మణ్యం మదనపల్లి (టెయినింగ్ కాలేజి). జి. భార్గవన్, సి. శ్రీనివాసులు) ఉస్మానియా కాలేజి కర్నూలు) రహమాన్, ఏ. నాగేశ్వరరావు (యూనివర్సిటీ కాలేజి తిరుపతి) టి. యల్. రామమూర్తి యస్. పి. కామరాజు, యస్. ఏ. ఆర్ట్సుకాలేజి తిరుపతి), పి. మునిరత్నం (ఇంజనీరింగ్ కాలేజి అనంతపురం).

తిరుపతి ఎస్. వి. ఆర్ట్సు కాలేజి వ్యాయామ విద్యాధికారి శ్రీ కె. రామకృష్ణన్ యీ జట్టు మేనేజరుగా ఉంటారు.

శ్రీ వెంకటేశ్వరజట్టు శుక్రవారంనాడు కర్నాటక జట్టును ఎదుర్కొంటుంది.

భారతీయునకు ద్వితీయ స్థానం

ఆసియా సైక్లింగ్ పోటీలు

టోకియో, సెప్టెంబరు 18—ఇక్కడ జరిగిన ఆసియా సైక్లింగ్ పోటీలలో రెండవ రోజున భారతీయుడు అమార్సింగ్ సోఖీకి 4000 మీటర్ల పోటీయందు ద్వితీయ స్థానం దక్కింది.

ఈ పోటీలో జపాన్ క్రీడాకారుడు హిరోషిసాకి 4 నిమిషాలు 10—66 క్షణాలలో గెలిచి బంగారు పతకం బడశాడు. అమార్సింగ్ సోఖీ 5 నిమిషాలు 54 క్షణాలలో సాధించి రెండవస్థానం దక్కించుకున్నాడు. క్యాంగ్‌చాయ్‌టా (హాంగ్‌కాంగ్) 6 నిమిషాలు 12.08 క్షణాలలో మూడవస్థానంలో వచ్చాడు.

జాతీయ సైక్లింగ్ పోటీలు

బొంబాయి, సెప్టెంబరు 19—17 వ. జాతీయ సైక్లింగ్ పోటీలు 1962 జనవరి 23 నుండి 27 వరకు బెంగుళూరులో జరుగుతాయని జాతీయ సైక్లిస్టు ఫెడరేషన్ నేడిక్కడ ప్రకటించింది. పై వాటిలో పురుషులకు, స్త్రీలకు, 18 యేండ్ల లోపు బాలబాలికలకు ప్రత్యేక పోటీలు ఉంటాయి.

ప్రభుత్వ వైఖరికి అకాలీల నిరసన

తారాసింగ్ ప్రాణత్యాగం తప్పదని కుమారుని భావం

అమృతసర్, సెప్టెంబరు 20—ప్రభుత్వంతో అకాలీయ పరిష్కారం కుదుర్చుకోడానికి గల అవకాశాలు చాల స్వల్పమని అకాలీదళ్ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

అకాలీలసల్లు ప్రభుత్వం తప్పించుకునే యుక్తులు అనుసరిస్తున్నదని ఆలోచిస్తూ, నేడు వ్యవహారాలు సాగుతున్న తీరునుబట్టి మధ్యవర్తుల కృషి ఫలిస్తుందనే ఆశ అకాలీదళ్‌కు ఎక్కువ లేదని కూడా తెలియచేశారు.

నిన్న ఢిల్లీనుండి తిరిగివచ్చిన అకాలీదళ్ సలహాదారుడు సర్దార్‌గుర్నాంసింగ్ మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకొని ఢిల్లీలో తను దేశీమంత్రి శాస్త్రితో జరిపిన సంభాషణలుయాంగ విఫలమైనవని చెప్పారని తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ ప్రకటనపై శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వివరణ సంతృప్తికరంగా లేదని కూడా తెలియచేశారట. ప్రభుత్వంతో సంభాషణలు కొనసాగించటంవల్ల లాభం లేదనేభావంతో తిరిగివచ్చినట్లు సర్దార్ గుర్నాంసింగ్ వివరించారు.

ఢిల్లీ సంభాషణలను గూర్చి గుర్నాంసింగ్ చెప్పిన వివరాలు ఆలకించిన పిమ్మట అకాలీదళ్ కార్యవర్గం ఆయన వైఖరిని ఆమోదించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కార్యవర్గ సమావేశానంతరం గుర్నాంసింగ్‌ను పత్రికావిలేఖరులు కలుసుకోగా కార్యవర్గ అభిప్రాయాలను వివరిస్తూ ఒక ప్రకటన జారీ చేస్తారని చెప్పారు. తనుమాత్రం మళ్ళీ ఢిల్లీకిపోయే కార్యక్రమంలేదని తెలియచేశారు.

ఫతేసింగ్ ప్రకటన

కాని గుర్నాంసింగ్ చెప్పినదానికి భిన్నంగా నిన్న సాయంత్రం కార్యవర్గం ప్రకటన జారీ చేయలేదు. బదులుగా సంత్ ఫతేసింగ్ ప్రకటన ఒకటి విలేఖరులకు అందించారు.

ఈ ప్రకటనలో గుర్నాంసింగ్ ఢిల్లీ ప్రయాణం విషయం ప్రస్తావించకుండా పంజాబ్‌సుబా కోర్కెను గూర్చి ప్రధాని నెహ్రూ చేసిన సరికొత్త వ్యాఖ్యానం వ్యాయప్రియులైన ప్రతిఒక్కరిని తీవ్రంగా గాయపరచినట్లు పేర్కొన్నారు. తమ ఆశయసాధనకోసం ఒకరి వెంబడిఒకరు నిరాహార దీక్ష సాగించే కార్యక్రమాన్ని అకాలీదళ్ అమలు జరుపుతుండని ఫతేసింగ్ మరొకసారి యీ ప్రకటనలో స్పష్టీకరించారు.

సిక్కులభావాలతో చెలగాటం ఆడవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, తమ నాయకులు మరణించినప్పటికీ అకాలీలు అహింసా పద్ధతిలో వ్యవహరిస్తూ సమైక్యతకోసం కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

సిక్కులు పాకిస్తాన్‌తో లాలూచీ పడ్డారనే ఆరోపణ వారి దేశభక్తిని అగౌరవ పరచడం అని ఫతేసింగ్ పేర్కొన్నారు. చెరువడిన హృదయాలను దగ్గరచేర్చడమే వివేకమని, ఏమాత్రం ఆలస్యం జరిగినప్పటికీ వాటి మధ్యదూరం పెరిగిపోగలదని చెప్పారు.

అకాలీల వైఖరి

ఉన్నతాధికార సంఘానికి ఏదోవిధంగా పంజాబీసుబా కోర్కెను నివేదించడం పరిపాటి అకాలీ కార్యవర్గం భావిస్తున్నట్లు యీ కోర్కెను ఉన్నతాధికార సంఘం పరిశీలిస్తుందని ప్రభుత్వంవద్ద నుండి స్పష్టమైన హామీ కోరుతున్నట్లు తెలుస్తున్నది.

ఆ ఉన్నతాధికార సంఘ సభ్యుల విషయంలో ఢిల్లీ మధ్యవర్తులు సూచించిన పేర్లుకొన్ని గుర్నాంసింగ్ పేర్కొన్నప్పటికీ, మొత్తంమీద ప్రభుత్వం పట్ల కలిగిన నిరసన భావంవల్ల కార్యవర్గం ఆ పేర్లను గూర్చి ఆలోచించేందుకు సుముఖంగా లేదు. ఈ పేర్లలో కేంద్ర సమాజమంత్రి శ్రీ బాబా పేరుకూడా ఉన్నది.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రధాని నెహ్రూ చెప్పిన విషయాలను గుర్నాంసింగ్ చదివి వినిపించినమీదట కార్యవర్గ సభ్యులలో కొందరు తారాసింగ్ ఉపవాసంపై శ్రీ నెహ్రూ వ్యాఖ్యానాన్ని ఆక్షేపించారని తెలుస్తున్నది.

అకాలీదళ్ కార్యవర్గ తీర్మానాలను టెలిఫోన్‌ద్వారా పాటియాలా మహారాజుకు తెలియజేశారు.

సంభాషణలు భగ్నమైనట్లు లాంఛనప్రాయంగా అకాలీదళ్ ప్రకటించకపోవడం మూలాన ప్రభుత్వంతో పరిష్కారంకోసం మార్గాన్వేషణకు అవకాశంఉన్నదని భావిస్తున్నారు.

ఈ సందర్భంలో ఒక అకాలీపెద్ద మాట్లాడుతూ మధ్యవర్తులద్వారా ప్రభుత్వంతో అకాలీల సంబంధాలు తెగిపోయినమాట నిజమైనప్పటికీ క్రియాత్మకమైన సూచన వచ్చేఎడల దానిని గూర్చి ఆలోచించడానికి నిరాకరించబోమని చెప్పడం గమనించతగిన అంశం.

మాస్టర్ తారాసింగ్ పెద్దకొడుకు శ్రీ జస్వంత్‌సింగ్ మాట్లాడుతూ పరిష్కారానికి అవకాశం కనిపించడంలేదని తన తండ్రి నిరాహారదీక్షకు బలి అయిపోతాడని భావిస్తున్నట్లు చెప్పారు.

స్వర్ణదేవాలయంలో ఆయుధసామగ్రి నిల్వ చేస్తున్నారనే ఆరోపణను అకాలీదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ హరగుర్నాద్‌సింగ్ ఖండించారు. స్వర్ణదేవాలయ నిర్వాహకోద్యోగి మరొక ప్రకటన చేస్తూ అలాంటి ఆరోపణద్వారా దేవాలయంపై దాడికి ప్రభుత్వం సాకు సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. చివరిబొట్టు రక్తం ఉన్నంతవరకు శాంతిభద్రతల రక్షణకే గాక పూజాస్థలాల పవిత్రతను కాపాడేందుకు కూడా అకాలీలు సంసిద్ధమని తెలియచేశారు.

గురుద్వారాల దుర్వినియోగం

పంజాబ్ ముఖ్యమంత్రి ఆరోపణ

చండీఘర్, సెప్టెంబరు 20—నేరస్థులుగా ప్రకటించిన వారికొరకు, పేరుమోసిన నేరస్థులకొరకు పోలీసులు స్వర్ణ దేవాలయంలో ప్రవేశించినప్పుడు ప్రతిఘటనకు సన్నాహం క్రింద నిన్న అకాలీదళ్ స్వర్ణ దేవాలయంలో నమూనా ప్రతిఘటన నిర్వహించినట్లు పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ పత్రికా విలేఖరులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో నేరస్థులు కూడా అక్రమ ఆయుధాలు ధరించి పాల్గొన్నట్లు వివరించారు. ఈ సందర్భంలో 1000 కి పైగా బల్లెములు, సరిహద్దు రక్షణ తుపాకి ఒకటి, రెండు తోటాల తుపాకి ప్రదర్శించారని పేర్కొన్నారు. అక్రమ ఆయుధాలను అంత బహిరంగంగా ప్రదర్శించవద్దని అకాలీ జట్టు నాయకులు నేరస్థులను మందలించినట్లు తనకు తెలిసిందని శ్రీ కైరాన్ వివరించారు.

పాటియాలా గురుద్వారాలో 24 బల్లెములు, అనుమతి పొందని 2 పిస్తోళ్ళు విల్వ చేశారని కూడా తెలియజేశారు.

అమృతసర్ జిల్లాలోని తరన్ తరాన్ గురుద్వారాలో, పాటియాలా గురుద్వారాలో పోలీసులు ప్రవేశించినపుడు వారిపై రువ్వడానికి ఇటుకరాళ్ళ గుట్టలు పేర్చి ఉంచారని చెప్పారు.

అలాంటి చర్యల మూలంగా అకాలీలు గురుద్వారాల పేరు ప్రతిష్ఠలను పాడుచేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వివేకవంతులైన సిక్కులు గురుద్వారాల దుర్వినియోగాన్ని ఖండించి అరికట్టాలని శ్రీ కైరాన్ విజ్ఞప్తి చేశారు.

సమితిలో జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

ఇవ్వాళ జరిగే సమావేశం ప్రారంభమైనప్పుడు టునీసియా ప్రతినిధి శ్రీ మాంగీ స్లింను అధ్యక్షుడుగా ఎన్నుకుంటారు. అప్పుడు అధ్యక్షుడు కీర్తిశేషులపట్ల తన గౌరవాన్ని ప్రకటించవచ్చును.

ఇక ముందు మాట

శ్రీ మాంగీస్లింను తాత్కాలిక కార్యదర్శిగా సమితి నిర్ణయించవచ్చునని అనుకుంటున్నారు. సమితి కార్యదర్శి ఆంతరంగిక సలహాదారులలో ముఖ్యమైన శ్రీ సి. వి. నరసింహన్ పేరు కూడా ఈ సందర్భంలో వినవస్తున్నది. వీరుగాక కార్యదర్శి ఆంతరంగికులలో ఫిన్లాండ్ ప్రతినిధి శ్రీ రాల్ఫ్ ఎంకెల్, బర్మా ప్రతినిధి శ్రీ థాయిట్ కూడా ఉన్నారు. ఇద్దరు అండర్ సెక్రటరీలు శ్రీ రాల్ఫ్ బంచ్, శ్రీ ఆండ్రూ కార్డియర్ కూడా కార్యదర్శికిఆంతరంగికులే.

అమెరికా ప్రధాన కార్యదర్శి శ్రీ. డీన్ రస్క్, రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికో ఈ వారాంతంలో (గురువారంనాడు) కలసికొని బెర్లిన్ సమస్యపై మాట్లాడుకొనున్నారు. ఇదిగాక, వారు నేడు సమితిలో కలుసుకునే అవకాశం కూడా ఉన్నది. బ్రిటన్ విదేశాంగమంత్రి లార్డ్ హోం కూడా ఈ ఇర్వురిని కలుసుకుంటారు. అయితే సంభాషణలలో పాశ్చాత్య అభిప్రాయాలను ప్రధానంగా సూచించే బాధ్యత శ్రీ రస్క్ పైననే ఉన్నదంటున్నారు.

ఒక తాత్కాలిక కార్యదర్శి నియామకానికి రష్యా ఒప్పుకుంటుందా అని పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు శ్రీ గ్రోమికో అవునని కాని కాదని గాని సమాధానం ఇవ్వలేదు. "కట్టుణ్ణమైన మార్పు జరగడం మంచిదని మా అభిప్రాయం" అని మాత్రం చెప్పారు. సమితి పరిపాలనకు కార్యదర్శి త్రయాన్ని నియమించాలని రష్యా వాదిస్తున్నది. ఇటువంటి ఏర్పాటును చేయడానికి ఇదే సమయమని రష్యా భావం. ఈ విషయమై శ్రీ రస్క్‌తో సంప్రదింపులు ప్రారంభిస్తారా అని అడుగగా "చూస్తాం" అని శ్రీ గ్రోమికో అన్నారు.

ప్రాథమిక చర్చల వైఫల్యం

అధ్యక్షునికే తాత్కాలికంగా కార్యదర్శి అధికారాలు దత్తం చేయాలనే ఒక సూచనను తెరవెనుక చర్చించారు గాని, ఆ సూచన ఫలించలేదని తెలుస్తున్నది. అనగా శ్రీ స్లింకు ఈ అధికారం ఇవ్వాలని ప్రయత్నం జరిగింది. దీనికి అమెరికా బ్రిటన్లు సుముఖంగా ఉన్నాయట. కాని ఈ సూచనకు రష్యా, తటస్థ రాజ్యాలలో కొన్ని సుముఖంగా లేవు.

శ్రీ స్లింను అధ్యక్షుడుగా తాత్కాలిక కార్యదర్శిగా ఎన్నుకొనడం తమకు ఇష్టమని అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

కార్యదర్శిత్రయాన్ని నియమించడానికి అమెరికా ప్రభుత్వం సుముఖం కాదని అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ ప్రకటించారు.

లుముంబా అనుచరునికి అనుమతి నిరాకరణ

న్యూయార్కు, సెప్టెంబరు 20—శ్రీ పాట్రిస్ లుముంబా అనుచరుడైన శ్రీ థామస్ కాంజా, తాను కాంగో రిపబ్లిక్ తరఫున ప్రతినిధిగా సమితి సమావేశంలో పాల్గొనడానికి వచ్చినట్లు చెప్పుకున్నాడు కాని, వారిని విదేశీయానశాఖ అధికారులు విమానాశ్రయం నాటి పోనివ్వలేదు. శ్రీ కాంజాకు ప్రతినిధి హోదా లేదని విదేశాంగశాఖవారు స్పష్టం చేశారు.

అనుచరులతోసహా కుర్ద్ విప్లవనాయకుని పరారీ

వారి బ్యాంకు ఖాతాల స్తంభనకు కార్యాలయం రద్దుకు ఇరాక్ ఉత్తర్వు

బాగ్దాద్, సెప్టెంబరు 19—ఉత్తర ఇరాక్‌లో విప్లవమయిపోయిన కుర్ద్ విప్లవం నాయకుడు ముల్లా ముస్తఫా అల్ బర్జానీ అజ్ఞాతవాసానికి వెళ్ళాడని "అల్-అహ్దా - అల్ - జహీద్" అనే పత్రిక నేడు వార్త ప్రకటించింది.

ఆయన అనుచరులు కూడా పెలువురు ఇరాన్ పర్వతాలలో దాక్కున్నారట.

ఇరాక్ మిలిటరీ గవర్నర్ జనరల్ సాలే అల్ అబ్దీ ఎనిమిదిమంది కుర్ద్ నాయకుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడానికి ఉత్తర్వు చేశాడు.

ఇరాక్‌లోని కుర్దిస్తాన్‌లో వున్న కిర్కుక్‌లో ప్రజాస్వామ్య పక్షమైన "ఖజాత్" కార్యాలయాన్ని కూడా గవర్నర్ జనరల్ ఆబ్దీ మూసివేయడానికి ఉత్తరువు చేశాడు. ఈ కార్యాలయాన్ని సంకుచితమైన పార్టీ రాజకీయాలకు వినియోగిస్తున్నారని ఆరోపణ జరిగింది.

కుర్ద్ విప్లవకారులు తమ ఉద్యమంలో చేరవలెనని గ్రామీణులను అపహరించుకొని పోయి బలవంతం చేస్తున్నారని, చేరనివారిని కాల్చివేస్తున్నారని ఒక బాగ్దాద్ పత్రిక ప్రకటించింది. కొందరి చెవులు కోసివేస్తున్నారట.

"గౌరవనీయులయిన" కుర్ద్ ప్రజలు ప్రభుత్వంపై భక్తి ప్రపత్తులతో ప్రవర్తించి, విప్లవ నాయకులను గుర్తు పట్టడంలో తోడ్పడుతున్నారట.

కుర్ద్ నాయకుడు ముస్తఫా బహుశా సరిహద్దు దాటి ఇరాన్‌లో ప్రవేశించి ఉంటాడని కూడా ఈ పత్రిక తెలిపింది.

ముస్తఫా తనను అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తున్న ఇరాక్ సైనికులను తప్పించుకుని, ఇరాన్‌లోని కుర్ద్ ప్రాంతానికి తన ప్రధాన సహచరుడు అబ్బాస్ మామెండ్ మొదలయినవారితోపాటు పారిపోయి వుంటాడని కూడా ఈ పత్రిక తెలిపింది.

కువాయత్ నుంచి బ్రిటన్ సైన్యం ఉపసంహరణ

కువాయత్, సెప్టెంబరు 19—కువాయత్‌లో అరబ్‌లీగ్ సైన్యం రాగానే బ్రిటిష్ సైనిక దళాల ఉపసంహరణ ప్రారంభమైంది. బ్రిటిష్ సైన్యం తొలి దళం నేడు విమానంలో బహరీన్‌కు బయలుదేరింది.

యుద్ధవిరమణ సంప్రదింపులు

ష్లోంబేతో సమితి ప్రతినిధివర్గం

ఎండోలా, సెప్టెంబర్ 20—నేడు ఎండోలా విమానాశ్రయ కార్యాలయంలో కటాంగా నాయకుడు మోయిస్ ష్లోంబేతో సమితి ప్రతినిధి వర్గంవారు యుద్ధవిరమణ సంప్రదింపులను ప్రారంభించారు. ఈ సంప్రదింపులను మళ్ళీ రేపుకూడా కొనసాగిస్తారు.

ఈ సంప్రదింపులు ఈ రోజు రెండుసారులు జరిగాయి. మొదటిసారి జరిగిన సమావేశం మూడుగంటల కాలం ఉండింది. ఇందులో పాల్గొన్న సమితి ప్రతినిధి వర్గానికి కాంగోలోని సమితి సైనికేతర కార్యక్రమాల ముఖ్యోద్యోగి శ్రీ మహమ్మద్ ఖియారి నాయకత్వం వహించారు. మోయిస్ ష్లోంబేకు తోడుగా కటాంగా విదేశాంగ మంత్రి ఎవారిస్ట్ కింబా కూడా ఈ సంప్రదింపులలో పాల్గొన్నారు. ఫలితాలు ఇంకా తెలియడం లేదు. ఈ పక్షాల వరకిని చాలా రహస్యంగా ఉంచారు.

ఆల్విటోన్

భారతదేశపు ప్రముఖ ఆహారపానీయం

అత్యంత ఆరోగ్య పద్ధతిని అత్యాధునిక యంత్ర పరికరాలతో తయారైనది

- రేకిరకాల ఏకాకున కాబాలు
- అరుగుదల గుణ విలువ శ్రీఘ్రంగా కరుగుతుంది
- ఎప్పటికంటే అధిక ప్రమాణం కలదు
- ఎప్పటికంటె బాగుపరచబడ్డ శ్రేష్ఠతకలది





ఆంధ్రా బ్యాంకు

38 సంవత్సరములు ..... వా బ్యాంకును స్థాపించియున్నాము ..... నేడు మేము ప్రధాన బ్యాంకులలో ఒకటవుటయే భాగ్యం కలిగింది. 74 కార్యాలయాలద్వారా ప్రజలకు సేవచేస్తున్నాము.

మూలంగా బ్యాంకులెక్క

నేడు రిజర్వులు, పెయిడ్ అప్ క్యాపిటల్ } రూ. 64,76,340

డిపాజిట్లు } రూ. 15,50,00,000 పైగా

రికరింగ్ డిపాజిట్ స్కీము

ప్రతి నెలా రూ. 10 నిలవచేసి—పొందండి.

రూ. 250	24	నెలల్లో
రూ. 520	48	నెలల్లో
రూ. 820	72	నెలల్లో

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు:—మచిలీపట్నం

డా. బి. పట్టాభి సీతారామయ్య—ఫౌండర్

జనరల్ మేనేజరు



ఒక్కొక్క స్నానముతోను మీ చర్మ సౌందర్యము అధికరించుటకు... సంపూర్ణ పరిమళముతో కూడియున్నది

బృందావన్ టాయిలెట్ సోపు

పంకజ్ సోప్స్ & ఆయిల్ మిల్స్ కంపెనీ.

ఆంధ్రదేశ ఏజెంట్లు:— కె. వి. నారాయణరావు అండ్ సన్స్, పి. బి. నం. 16, విజయవాడ-1



ఇ. ఎస్. పటన్‌వాలా,

బొంబాయి-27 (ఇండియా)

"జేయికో"

ఆటోమాటిక్ రబ్బర్ రోల్ రైస్ మిల్

★ ఆల్ స్టీల్ ★ గొప్ప శక్తివంతమైనది

★ తక్కువ ధర ★ చిన్నప్లాంటు

రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీకి ఆదర్శమైనది



మోడల్ ఆటోమాటిక్ నం. 1.

జపాన్, ఇండియా అంతటా పరీక్షింపబడి, శ్రేష్ఠమైనదిగా నిరూపింపబడినది

మైసూరు దసరా ప్రదర్శనములో వెండి పతకం బహూకరింపబడింది.

జె. కుశాల్ దాస్ అండ్ కంపెనీ,

77—79, నాగదేవి వీధి, బొంబాయి-3.

Gram: JEKHUSHAL. Phone: 38812.

టెలిసానిక్ రేడియో
ఒకటి కొనండి
నాణ్యతకు, పనిచేయడంలోను, నమ్మకను పేరుగాంచినది
RADIO OF Quality
మోడరన్ ఎలక్ట్రానిక్స్
బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఆంధ్ర ప్రదేశ్ అంతటా డీలర్లు ఉన్నారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

జరుగుతుంది. ఇందులో నిర్దిష్టమైన విధానాలు ఏమీ లేకుండా, పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు ఉభయ వర్గాల సహకారంతో ప్రోత్సహించాలి. గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వేతర రంగాలలో వాణిజ్యమండలులు హెచ్చుగా అభివృద్ధి చెందినందున ఇదొక ప్రత్యేక సమస్యగా పరిణమించింది. పారిశ్రామిక, ఆర్థిక వనరులపై కేంద్రీకరణ, ప్రత్యేక అదుపులేనిదే ఆర్థికాభివృద్ధి ఎట్లా సాధ్యమో అర్థంకాని విధంగా పరిణమించింది. ప్రస్తుతం మనదేశంలో భారీ పారిశ్రామిక సంస్థలు వుండటం వాస్తవమే. ఈ సంస్థల కారణంగా దేశీయ ఆర్థిక వనరులన్నీ అట్టి సంస్థలకే హస్తగతమైనవి. దీనివల్ల మన ప్రజాస్వామ్య సాంఘిక వ్యవస్థలో కూడా చాలా ఒడుదుడుకులు సంభవించాయి. కాబట్టి, ఇటువంటి అవాంతరాలను నివారించేందుకై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరుగగలదు. దేశంలోని భారీ పరిశ్రమల ఇతర ఆర్థిక వనరులపై ప్రజలకు అధిపత్యం వుండాలి. చిన్న చిన్న పరిశ్రమలు, మధ్యరకం పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు వ్యాపారులకు కూడా హెచ్చు ప్రోత్సాహం ఇవ్వటం జరుగుతుంది. పరిశ్రమల స్థాపనలో సహకార సంఘాలకు కూడా హెచ్చు వసతులు కల్పించాలి.

ప్రస్తుతం పాకిస్తాన్, చైనా ఆక్రమణలో వున్న మన దేశీయ భూభాగాన్ని తిరిగి తమ హస్తగతం చేసుకోవాలి. ఏవిధంగానైనా ఈ అక్రమ ఆక్రమణలను నివారించి భారతీయ ఆక్రమిత ప్రాంతానికి విముక్తి కల్పించాలి.

మునాయిదా పూర్తి పాఠం

గత 14 సంవత్సరాల క్రితమే భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొంది. కొన్ని దశాబ్దాలుగా మహాత్మా గాంధీ నాయకత్వాన భారత కాంగ్రెసు సంఘం జరిపిన స్వాతంత్ర్య పోరాటం ఫలితంగా మనకు సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యం సంక్రమించింది. మనదేశంలో కోట్లకొలది జనాభా వుండటమేకాకుండా, దేశం విశాలమంతమై వివిధ సంస్కృతులకు ఆలవాలమై వున్నం మన ఈ స్వాతంత్ర్య సమరానికి ఒక ప్రత్యేక స్థానం వున్నదనే చెప్పాలి. కావీ మన భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమం గాంధీజీ రూపొందించిన అహింసా, శాంతియుత మార్గాల ద్వారానే జరుగవలసి వుంది. దేశంలోని అన్ని జాతులు, సంస్కృతులవారిని అభివృద్ధి కృషిలో సమీకరించేందుకు శాంతియుతమైన అహింసా మార్గాలు తప్ప వేరే గత్యంతరం లేదు.

భారతదేశం అనాదిగా సామ్రాజ్యవాద శక్తులకు ఆహుతి అవుతూ వచ్చింది. ప్రపంచంలోని ప్రజలందరికన్నా, చాలా దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించే ప్రజలు హెచ్చుమంది వున్నారు. ఇవి వలసన పాలనకు దారితీయు చిహ్నాలు. ఇటువంటి దుర్భర పరిస్థితులలో, ప్రజలను ఉత్తేజపరిచేందుకు గాంధీజీ నాయకత్వాన భారత కాంగ్రెసు సంస ప్రత్యేక కృషి చేసింది. గాంధీజీ సిద్ధాంతాలు, ఆశయాల ప్రచారం మూలంగా ప్రజలలో ఆత్మవిశ్వాసం, త్యాగం ఉత్పన్నించాయి. స్వాతంత్ర్య సాధనకై దేశంలోని ప్రజలందరూ ఐక్యతతో నడుంకట్టి పోరాటానికి పూనుకున్నారు.

ఈ రాజకీయ స్వాతంత్ర్య సమరంతోపాటు కాంగ్రెసు సంస్థ ప్రజల సాంఘిక, ఆర్థిక పురోభివృద్ధికి నూతన విధానాలు రూపొందిస్తూ వచ్చింది. రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు దేశీయ దారిద్ర్యాన్ని నిర్మూలించటం కూడా ఒక ప్రధాన ఆశయంగా కాంగ్రెసు పార్టీ కార్యక్రమాన్ని రూపొందించుకొన్నది.

ఈ స్వాతంత్ర్య సమరంలో గొప్ప నాయకులందరూ తమ జీవితాలను త్యాగం చేశారు. ఇందుకు తోడుగా దేశంలోని కోట్లాది ప్రజానీకం ఈ సమరంలో పాల్గొన్న ఫలితంగా త్వరగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తోడనే మన కలలన్నీ ఫలించాయి. ప్రజల ఆశయాలు సిద్ధించాయి. కానీ దేశీయ విభజన, అతివృష్టి, అనావృష్టి బాధలవల్ల ప్రజలు కొంతవరకూ కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చింది. దేశంలో చెలరేగిన ఈ అవాంతర పరిస్థితులు మన పూజ్యనాయకుని బలికొన్నవి.

స్వాతంత్ర్యం సిద్ధించినంత మాత్రాన మన సమస్యలన్నీ తీరిపోలేదు. మనమింకా సాధించవలసింది హెచ్చుగా వుంది. మన దేశంలో బీదరికం, ఆర్థికమాంద్యం హెచ్చుగా వుండటమేకాకుండా, సాంఘికంగా వెనుకబడిన వర్గాలను, ఇతర వర్గాలతోపాటు సమానంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. బీద ప్రజానీకంలోని వివిధ రకాల దురలవాట్లు, సాంఘిక విరుద్ధమైన సంప్రదాయాలను అరికట్టవలసిన ప్రధాన బాధ్యత కాంగ్రెసు సంస్థ చేపట్టవలసి వచ్చింది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే దేశంలోని అన్నిరకాల సమస్యలు ఒకటిగా ఎదుర్కొని పరిష్కరించుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ దేశీయ సమస్యలన్నీ వివిధ రీతులుగా వున్నందున, వాటి పరిష్కారానికై బ్రహ్మాండమైన కృషి చేయవలసి వచ్చింది. ఈ అభివృద్ధి పథంలో మనం కొంతదూరం మాత్రమే పయనించగలిగాము. భవిష్యత్తులో చాలా దుష్టశక్తులను, ప్రమాదకరమైన పరిణామాలను ఎదుర్కొనవలసి వుంది.

ఈ విధంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన జాతీయ కాంగ్రెసుకు, దేశీయ భవిష్యత్తు సమస్యలన్నింటినీ పరిష్కరించి తగు మార్గోపాయాన్ని సూచించవలసిన బాధ్యత నిర్వహించవలసి వచ్చింది. ఈ సమస్యల పరిష్కారంలో జాతీయ కాంగ్రెసు వివిధ రకాల కార్యక్రమాలను ప్రజలముందు పెట్టింది. గాంధీజీ బోధించిన మూల సూత్రాలు, ఆశయాలను ఆధారంగా చేసుకొని దేశీయ అంతరంగిక, విదేశీ సమస్యలన్నీ పరిష్కరించేందుకు జాతీయ కాంగ్రెసు ఎడతెరిపి లేకుండా కృషిచేస్తూ వుంది. ఈ సమస్యలన్నింటినీ ప్రేమ, సహకారంతో శాంతియుత మార్గాల ద్వారా పరిష్కార కృషి సాగుతూ వుంది.

భారత పాకిస్తాన్‌ల విభజన ఫలితంగా లక్షల కొలది ప్రజలు నిర్వాసితులయ్యారు. వారందరికి తగు జీవనోపాధి, పునరావాసం కల్పించవలసిన బాధ్యత మనపై పడ్డది. ఈ పరిణామాల ఫలితంగా దేశంలోని వివిధ సంస్థానాలను భారతదేశంలో కలిపి వేయవలసిన అవసరం ఏర్పడినది. కొద్దికాలంలోనే భారతదేశంలోని అన్ని ప్రధాన సంస్థానాలను ఏలాటి పోరాటం లేకుండా శాంతియుత మార్గాల ద్వారా విలీనం చేయగలిగారు.

ఆ తర్వాత దేశంలోని దారిద్ర్యాన్ని నిర్మూలించి, సాంఘికాభివృద్ధి సాధించటమే ఒక ప్రధాన కార్యక్రమంగా పెట్టుకొన్నాము. 1931 లోనే కాంగ్రెసు సంస్థ ఒక ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించింది. 1938 లో ఒక వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించుకోగలిగాము. ఇందుకు కాంగ్రెసు సంఘంలో ఒక జాతీయ ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసుకోగలిగాము. దాన్ని బట్టి చూస్తే స్వాతంత్ర్యానికి పూర్వం చాలా సంవత్సరాల క్రితమే, ప్రణాళికా సంఘ అవసరాన్ని కాంగ్రెసు సంస్థ గుర్తించగలిగింది. ఆనాటినుండీ దేశీయ ఆర్థిక, సాంఘికాభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరుగాలన్న అభిప్రాయం కల్గింది.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశీయ ఆర్థిక వనరులు, అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, నిర్మాణాత్మకమైన ఒక ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళికా సలహా సంఘాన్ని నియమించింది. 1950లో నూతన భారత రాజ్యాంగ నిర్మాణం ఫలితంగా ప్రణాళికా సంఘాన్ని నియమించటం జరిగింది. భారతదేశంలోని పెట్టుబడి వనరులు, మానవశక్తి, ప్రజల అవసరాలు తెలుసుకొని ఆర్థికాభివృద్ధికై ఈ సంఘం నిర్దుష్టమైన ప్రణాళికలను తయారుచేస్తూ వుంది.

భారత రాజ్యాంగం రీత్యా ప్రజల ప్రాథమిక అవసరాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యంలోకి బదిలీ చేశారు. 1954 లో పార్లమెంటులో సామ్యవాద వ్యవస్థపై తీర్మానాలు జరిగినప్పుడు పై ప్రాథమిక అవసరాలను గురించి నిర్దుష్టమైన విధానాలను రూపొందించారు.

మన దేశంలో ప్రజాస్వామ్య పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలనీ, ప్రతిపౌరునికి సమాన వసతులు, హక్కులను ఏర్పాటుచేసి సాంఘిక సమానత్వం కల్గించాలనీ దేశాన్ని సాంకేతిక ఆర్థిక మార్గాల ద్వారా అభివృద్ధి చేయాలనీ స్వాతంత్ర్యం సిద్ధించి నప్పటినుండీ కృషి చేస్తున్నాము. ఈ ఆశయాల సిద్ధికై ప్రథమ పంచవర్ష ప్రణాళికను రూపొందించటం జరిగింది. అప్పట్లో మనకు అవసరమైనన్ని వనరులు గానీ, అవసర సమాచారం గానీ సంపూర్ణంగా లభ్యం కాలేదు. కానీ ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఫలితంగా మన ప్రాథమిక ఆశయాలన్నీ నెరవేరినవనే చెప్పాలి. దానివల్ల ప్రజలలో ఒక విశిష్టమైన నూతన ఉత్సాహం, విశ్వాసం ఉత్పన్నించింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళికను అమలు జరుపటంవల్ల కల్గిన అనుభవాన్ని పురస్కరించుకొని, దేశీయ సామ్యవాద వ్యవస్థ సాధనకు ఒక బహుముఖ దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధికై ద్వితీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించుకోగలిగాము. ఈ విధంగా మన దేశీయ సాంఘిక వ్యవస్థలో నూతనమైన అభివృద్ధికరమైన పరిణామాలు సంభవిస్తున్నందున, దేశీయ చరిత్రలో నూతన శకం ఆరంభమైనదనే చెప్పాలి. దీనివల్ల దేశీయ సాంఘిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధికర మార్పులు రావటమే కాకుండా సాంఘికంగా వెనుకబడిపోయిన వర్గాలలో సమస్వయ అభివృద్ధిని సాధించి, బీద ప్రజానీకపు జీవిత ప్రమాణాన్ని వృద్ధిచేయవలసి వున్నది.

ఈ కారణంగా దేశీయ ఉత్పత్తి, పంపిణీ విధానాలలో గుత్త పెట్టుబడిదారీ పెత్తనాలు, పాతపడిన సంప్రదాయాలకు స్వస్తిచెప్పి, శాస్త్రీయమైన ఆధునిక పద్ధతులను ప్రవేశ పెట్టవలసివుంది. ఈ శాస్త్రీయ ఆధునిక పద్ధతులవల్ల సమాజంలో బహుముఖ అభివృద్ధి చెంది దేశంలోని ప్రజలందరి శ్రేయస్సుకు దోహదకారి కాగలదు. ఇందుకు దేశంలో ప్రాచీన నైతిక సంప్రదాయాలను అభివృద్ధి చేయటమే కాకుండా, ప్రజలలో సహకార భావాలు, నూతన సాంఘిక సంప్రదాయాలు ప్రచారం చేసి, తగు ప్రోత్సాహాన్ని కల్పించవలసి వచ్చింది. దానివల్ల స్వార్థపూరిత భావాలు నశించి, సర్వ మానవ కళ్యాణానికి ప్రజలందరూ కారుష్టి సహకారానికై పూనుకొనేలాగు నూతన సత్కార్యక్రమాలు అమలు జరుగుతున్నవి.

ప్రజాస్వామ్యం మనదేశంలో అభివృద్ధి చెందుతున్నకొద్దీ, పారిశ్రామిక, విద్యా రంగాలలో పూర్తిగా మన ఆశయాలను సాధించుకోలేకపోతున్నాము. ఆదినుండీ మనదేశంలో ప్రజల అధికారాలు, బాధ్యతలు కులాల ప్రాతిపదికగా నిర్ణయమైనవి. కానీ ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతున్నకొద్దీ సాంఘిక అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ఈ ప్రాచీన దురలవాట్లు నశిస్తూ ప్రజలలో సంఘీభావం పెంపొందుతూ వస్తున్నది.

మనదేశంలో విద్యారంగం అభివృద్ధి చెందుతున్నకొద్దీ, నిరుద్యోగంకూడా ప్రబలుతూ వచ్చింది. ఉద్యోగాలకై ఎన్ని నూతన వనరులను ఏర్పాటు చేసినా, నిరుద్యోగాన్ని పూర్తిగా రూపుమాపలేకున్నాము.

రాజకీయాలపై మోజు

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశీయ రాజకీయాలకు అధికారం తోడైనందున ప్రజలలో వివిధ రకాల వర్గాలు, రాజకీయ ముఠాలు ఉద్భవించాయి. ప్రజల భావాలు కూడా రాజకీయ అధికార వ్యామోహం కారణంగా కొంతవరకూ పెడదారిన పడినవి. దేశం మొత్తంపైన భాష ఒక ప్రధాన సమస్యగా పరిణమించింది. దేశంలోని అన్ని ప్రధాన భాషలకు భారత రాజ్యాంగం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించినా, భాషా సమస్యలు విషమరూపం దాల్చాయి.

బడుగు దేశాల లక్షణమైన కులతత్వం తిరిగి దేశంలో విజృంభించి, భారత ప్రజల పురోగమనానికి అడుగడుగునా అడ్డు తగులుతూ వచ్చింది. ఈ పరిణామం ఫలితంగా దేశీయ భద్రత, ఐకమత్యం ఒక ప్రధాన సమస్యగా పరిష్కరించుకోవలసిన అవసరం ఏర్పడినది. దేశంలో భద్రత, ఐక్యత నశించే పట్ల, అలజడి బయలుదేరి సాంఘిక ఆర్థిక పురోభివృద్ధి పూర్తిగా మంటగలిసే ప్రమాదం వున్నది. కావున ఇటువంటి ప్రమాదకర శక్తులన్నింటినీ స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండీ కాంగ్రెసు సంస్థ ఎదుర్కొంటూ వస్తున్నది. కాంగ్రెసు సంస్థ తమ ఆశయాలను విడనాడకుండా ఈ దుష్టశక్తులతో పోరాటం సల్పుతూ దేశీయ పురోభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల కోర్కెలను వాగ్దానాన్ని నెరవేర్చుకోవటానికి యథావిధిగా సేవచేస్తున్నది.

దేశంలోని ప్రజలందరి వ్యక్తిగత హక్కులకు భంగం వాటిల్లకుండా, సాంఘిక, ఆర్థిక రంగాలలో హెచ్చు తేడాలను నివారించి సామ్యవాద వ్యవస్థ స్థాపనకు సంతృప్తికరమైన కృషి సాగుతూ వుంది. ఈ కృషి ఎడతెరిపి లేకుండా సాగుతూనే వున్నా, మధ్య మధ్య కొన్ని అవాంతరాలను, ఇక్కట్లను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఈవిధంగా మనకు ఎన్ని ఇబ్బందులు సంభవించినా ప్రకృతి శక్తులు వ్యతిరేకించినా అభివృద్ధి కృషిలో వెనుకంజ వేయలేదు. ఈ అభివృద్ధి కృషి, గత రెండు పంచవర్ష ప్రణాళికలలో సాధించిన అభివృద్ధి మూడవ ప్రణాళికా లక్ష్యాల దృష్ట్యా నిర్ణయించుకోవచ్చు.

తృతీయ ప్రణాళికలో మన ప్రాథమిక ఆశయాల సాధనకు పథకాలను అమలు జరుపటమే కాకుండా, ఇందుకు మనం సాధించవలసిన అంచనాలను గురించి ఒక నిర్దుష్ట కార్యక్రమాన్ని అమలు జరుపుకోగలుగుతున్నాము.

మనం ఇంతవరకూ సాధించిన అభివృద్ధి, భారీ, లఘు పరిశ్రమల స్థాపన, వ్యవసాయ, సాంకేతిక అభివృద్ధిని గురించిన తాజాలెక్కలే సూచిస్తున్నవి. దేశీయ అభివృద్ధి లెక్కలను బట్టి చూస్తే దేశీయ ప్రజలు అన్ని రంగాలలోనూ బహుముఖ అభివృద్ధి సాధించగలుగుతున్నారనటానికి ఏలాంటి సందేహము లేదు.

మన అభివృద్ధి కృషిని గురించి తిలకించేటప్పుడు, దేశీయ జనాభా, ఇంకా దారిద్ర్యంలోనే కుములుతూ వున్నా పేదవ్యాల వర్గాలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధిని గురించి ప్రత్యేక దృష్టితో చూడాలి. ఈ వర్గాల అభివృద్ధికి గ్రామీణ ప్రాంతాలలో హెచ్చు వసతులు లేకపోవటం గమనించదగిన విషయం.

మన దేశంలో హెచ్చుగా ఉద్యోగ వసతులకు వీలు కల్పిస్తున్నా, ఇంకా చాలామంది ప్రజలు నిరుద్యోగంతోనే బాధపడుతున్నారు. ఈవిధంగా సాంఘిక లేదాలను నిర్మూలించేందుకు ఎంత పెద్దగా కృషి జరుగుతూవున్నా, ఈ పరిస్థితి మరి కొంతకాలం ఇట్లాగే వుంటుందనటానికి ఏలాటి సందేహమూ లేదు.

మనదేశం అన్ని రంగాలలోనూ పూర్తిగా అభివృద్ధి చెందనందున, తరుచుగా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వుంటుంది. ఈ పరిస్థితుల దృష్ట్యా దేశీయ ఆర్థికాభివృద్ధికి గట్టి పునాదులు వేయుటానికి అన్ని రకాల కార్యక్రమాలు ఒకేకాలంలో అమలు జరుపలేము. దేశీయ అభివృద్ధికి పునాదిగా వున్న కార్యక్రమాలకు మాత్రం ప్రథమంలో కొంత ప్రాధాన్యం ఇవ్వవలసి వుంటుంది. ఈ కారణంగా వ్యవసాయ కీలక భారీ పరిశ్రమలు, విద్య, సాంకేతికాభివృద్ధివట్ల, మన అభివృద్ధి కృషిలో హెచ్చు ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది.

మనదేశం విస్తారంగానూ, వివిధ రకాల శీతోష్ణ స్థితులతోనూ కూడుకొని వున్నందున ఏకకాలంలో అన్ని ప్రాంతాలను సమానాంతరంగా అభివృద్ధి చేయజాలము. 1950—51 లో 240 లక్షల మంది బాలబాలికలు కళాశాలలు, పాఠశాలలలో విద్య నభ్యసిస్తున్నారు. ప్రస్తుతం ఈ సంఖ్య 460 లక్షలవరకూ పెరిగింది. త్వరలోనే 650 లక్షల వరకూ పెరిగే సూచనలు వున్నవి.

ఈ విధంగా మానవ సత్యకళ్యాణానికి పునాది వంటి విద్యారంగంలో హెచ్చుగా ధనం ఖర్చు చేయటం జరుగుతూ వుంది. ఇదే విధంగా మనదేశంలోని ప్రజల జీవిత ప్రమాణం కూడా 36 నుండి 47.5 వరకూ పెరిగింది. ఈ అభివృద్ధి చాలా గర్వించదగినది. 1961 కల్లా మన దేశీయ జనాభా 4380 లక్షలవరకూ పెరిగింది. ఈ ప్రజానీకానికంతటినీ అన్నివిధాల అభివృద్ధికరమైన కార్యక్రమాలను భవిష్యత్తులో అమలు జరపాలి.

పార్టీ విధానాలు

కాంగ్రెసు ఎన్నికల ముసాయిదా ప్రణాళికలో ఇంకా ఈ క్రింది విధంగా తెలియజేశారు: ప్రస్తుతం మనదేశంలో 80 శాతానికి పైగా జనులు పల్లె ప్రాంతాలలో జీవిస్తున్నారు. ఈ పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రజాస్వామ్య విధానాల ద్వారా గట్టి కృషి జరిగేందుకు పంచాయతీ రాజ్య విధానాన్ని అమలు జరుపటం జరుగుతూ వుంది.

దేశంలోని అన్ని ప్రాంతాలవారికీ సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించేలాగు కాంగ్రెసు సంస్థ ఇప్పటివలె భవిష్యత్తులో కూడా మతాతీత విధానాలను అనుసరించగలదు. ఈ విధానాలే మనదేశానికి గొప్ప కీర్తి ప్రతిష్ఠలు సంపాదించగలవు.

భారతదేశం మొత్తంపైన అన్ని రాష్ట్రాలలోనూ మద్యనిషేధ కార్యక్రమాలను విధిగా అమలు జరపాలి. ఇందుకు కాంగ్రెసు సంస్థ అన్ని విధాల ప్రోత్సహిస్తుంది.

మనదేశంలో కుటుంబనియంత్రణ విధానాలు సక్రమ పద్ధతిలో అమలుజరుపనిదే ప్రజల జీవన ప్రమాణం రానురాను పెన్నగిల్లే ప్రమాదం వుంది. నిరుద్యోగం కూడా విపరీతంగా పెరిగిపోగలదు. ద్వితీయ ప్రణాళికా కాలంలో సాలీనా 290 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసుకోగలిగాము. భవిష్యత్తులో కూడా ఈ అభివృద్ధి యథాతథంగా జరుగగలదు.

గ్రామీణ ప్రాంతాలలో సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తృతీయ ప్రణాళికలో హెచ్చుగా సేవా సహకార సంఘాలు ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఇవికాకుండా రైతులకు సహకార సంఘాల ద్వారా రూ. 150 కోట్లవరకూ దీర్ఘకాలిక ఋణాలు మంజూరు కాగలవు.

సాంఘికంగానూ, ఆర్థికంగానూ వెనుకబడిన ప్రాంతాలన్నింటినీ ఇతోధికంగా అభివృద్ధి చేయటం జరుగుతుంది. కావున నూతన అభివృద్ధి కార్యక్రమాలలో వెనుకబడిన ప్రాంతాలకు, ఇతర వర్గాలకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వటం జరుగగలదు. దేశంలోని అల్ప ఆదాయ వర్గాల వన్నింటినీ ఇతోధికంగా అభివృద్ధి చేయవలసిన అవసరం వున్నది. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగాన్ని రూపుమాపటానికి గ్రామీణ పరిశ్రమలను స్థాపించటం జరుగుతుంది. నూతన పరిశ్రమల స్థాపన విషయంలో కూడా వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు జరుగుతవి.

దేశంలోని 6—11 వయస్సుగల బాలబాలిక లందరికీ నిర్బంధ ప్రాథమిక విద్యావసతులు కల్పించటం జరుగుతున్నది. బీద విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతులు, ఉచితంగా దుస్తుల పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. ఈ కార్యక్రమాలన్నీ పంచాయతీ రాజ్య సంస్థల ద్వారా ప్రత్యేక కృషి జరుగగలదు.

సహకార శిక్షణ ఫలితాలు

రాజమండ్రి, సెప్టెంబర్ 20—ఆంధ్ర స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ మేలో నిర్వహించిన సహకారంలో డిప్లమా (జూనియర్) పరీక్షా ఫలితాలు.

అనంతపురం కేంద్రంపి (కొత్త నిబంధనలు) ప్రథమ శ్రేణి: 1982 2016 17 19 40 47 2114 18 40.

ద్వితీయ శ్రేణి: 1868 69 71 72 73 80 81 83 84 86 87 89 90 91 92 93 96 97 2000 04 07 10 11 12 14 15 21 25 28 29 32 37 38 42 44 45 48 49 50 51 55 56 58 59 60 61 62 64 66 67 68 69 71 73 74 75 76 77 79 81 82 83 84 87 88 90 93 94 95 98 99 2103 05 06 08 10 11 13 16 17 20 21 22 23 24 27 28 29 31 32 35 36 37 42 44 45 46 48.

కోపరేషన్ హిస్టారికల్, జనరల్, ప్రిన్సిపుల్స్: 1978 88.

సహకార చట్టాలు, ఇతర చట్టాలు:—1988.

రూరల్ ఎకనామిక్స్, అగ్రికల్చర్: 2102.

బ్యాంకింగ్—జనరల్ మరియు కోపరేషన్: 1988.

బుక్‌కీపింగ్, అకౌంట్సు: 1967 70 77 78 79 85 88 98 2001 02 03 05 20 23 24 27 31 39 41 53 63 65 70 72 78 80 85 86 89 91 2101 09 15 19 30 38.

ఆడిటింగ్: 1967 85 88 2001 34 80 85 2107 15 25 26 39 41.

బిజినెస్ మేనేజ్మెంటు, సెక్రటేరియట్ ప్రాక్టీసు: 2039.

పాత నిబంధనలు (కోపరేటివ్ సూపర్వైజర్లు)

కోపరేటివ్ హిస్టారికల్, జనరల్, ప్రిన్సిపుల్స్—కోపరేటివ్ లా, ఇంతర లాస్: 2226 29 30 33 38 41 42 49 52 54 55 60 61 62 63 66 67 68.

ఆడిటింగ్, బుక్‌కీపింగ్, అకౌంట్సు: 2218 19 20 21 24 25 27 28 30 31 32 33 34 35 36 38 40 41 42 44 45 46 47 48 49 50 56 57 58 59 69 70 71 72 73 75 76 77 78 79 80 81 82 83 84 85 86 2287 90 91 92 95 96 97 98.

రూరల్ ఎకనామిక్స్, బ్యాంకింగ్: 2218 19 20 21 24 25 26 27 29 51 52 56 58 59.

బిజినెస్ మేనేజ్మెంట్, సెక్రటేరియట్ ప్రాక్టీసు: 2218 28 29 54 55.

అనంతపురం, సెప్టెంబరు 18—మోహన్ కృష్ణ అనే 12 ఏండ్ల విద్యార్థి అన్నతో రైలుపట్టాలపై ఆడుకుంటుండగా రైలు క్రిందపడి తీవ్రంగా గాయాలు తగిలి మరణించాడు. ధర్మవరం రైల్వేపోలీసులు దర్యాప్తు జరిపారు. (మ. వి.)

సంగ్రహ ప్రకటనలు

కుట్టుపని గ్రంథములు

కోట్లు, ట్రవుజర్లు, షర్ట్లులు, లాల్చీలు, గౌన్లు, జాకెట్లు కొల్తలు, భాగములు, ముక్క ఏమీ పోకుండా కత్తిరించుట. 50 బొమ్మల ప్లానింగులతో (తె) టైలాయింప్ రు. 3—50 కత్తిరింపులు రు. 1—0 రహస్య బోధిని రు. 0—62 సెట్లు వి. పి. తో రు. 6—0. జి.సుబ్బారావుచౌదరి, మోపర్రు, తెనాలితాలూకా.

ఏజెంట్లు కావలెను

తెలుగు గ్రంథాలను అమ్మటానికి ఆంధ్రప్రదేశ్ అంతటా ఏజంట్లు కావాలి. మంచి కమిషనులు, అలవెన్సులు యివ్వబడును. వలయువారు బాక్సు నెం. 1105, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 విలాసానికి వ్రాయండి.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

పి. డబ్ల్యు. డిపార్టుమెంటులో పనిచేసి రిటైరైన సమర్థులగు సూపర్‌వైజర్లు, మేస్త్రీలు కావలయును. మాసనరీలో మిక్కిలి అనుభవ మున్నవారికి ప్రిఫరెన్సు యివ్వబడును. దరఖాస్తులు లక్ష్మీప్రసన్న ఇంజనీరింగ్ కంపెనీ పార్టనర్ వేమూరి వెంకటరత్నంగారు, చమ్మనగిరి పేట, బందరు అని వ్రాయవలెను.

టెండరు నోటీసు

శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం

బందరు తాలూకా వడ్లమన్నాడు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం ప్రహరీ గోడను కారురాయి, ఇటుకరాయిలతో, సిమెంటుతో కట్టుటకు సీలువేసిన టెండర్లు 23—9—61 తేదీన దేవస్థానం ట్రస్టీగారి వలన తీసుకొని 26—9—61 వ హెచ్. ఆర్. ఇ. అండ్ సి. ఇ. బందరు అసిస్టెంటు కమిషనర్ వారి యెదుట ఆఫీసులో తెరువబడును. వివరములు ట్రస్టీగారిని అడిగి తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 6345—00

డిపాజిట్టు రు. 100 —

(సం) ఊహా దశరథరామయ్య, ట్రస్టీ, వడ్లమన్నాడు.

ప్రకటన

బంటుమిల్లి పంచాయతీ సమితి

కృష్ణా జిల్లా

బంటుమిల్లి పంచాయతీ సమితి తాలూకు ప్రైమరు హెల్తు సెంటరు భవనమునకు చిన్న పాండ్రాక గ్రామములో నిర్మించుటకుగాను సీల్డు టెండర్లు 11—9—61 వ తేదీ సా. 4 గంటలవరకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు గారిచే స్వీకరించబడునని 31—8—61 తేదీ "ఆంధ్రప్రభ"లో ప్రకటించబడినది. సదరు సీల్డు టెండర్లు స్వీకరించే గడువు 25-9-61 తేదీ సాయంత్రము 4 గంటల వరకు పొడిగింపబడినది యిందుమూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది. ఇతర షరతులలో ఎట్టి మార్పులు లేదు.

(సం) యం. రాజారావు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, బంటుమిల్లి.

నోటీసు

నాకు ఎంపూర్ల హక్కు భూములు గల మారోకొండపాడు గ్రామపు తాలూకు పాత సర్వే నెం 389రులో మధ్య యు 1—40 ట్ల భూమిని తాజా మహ్మద్‌ఖాన్, ఆకుల శీతమ్మ పట్టా పొందినట్లు చెప్పి కొవ్వూరు డి మునసబు కోర్టులో ఓ. ఎస్. 63/1960 న నెంబరు తెచ్చియున్నారు సదరు ఆస్తియందు ఆకుల శీతమ్మకు హక్కుగాని, భుక్తముగాని లేదని, సదరు పేరం వమ్ము బయిండు చేయనేరదని తెలియపర్చడమైనది

గుడిమెట్ల జంకిరెడ్డి, మారోకొండపాడు

నోటీసు

వాది: కాకేశ్వరపు రామలింగయ్య, ఖమ్మంజిల్లా, మునగాల తాలూకా, వెంకటాపురం గ్రామం.

ప్రతివాది: గౌరారపు వెంకటయ్య, ఖమ్మంజిల్లా, మునగాల తాలూకా, వెంకటాపురం గ్రామం.

వాది ప్రతివాదిపై ... ఓ. ఎస్. 2/60 ... రు. 108— ... ఈ నోటీసు ప్రకటన ... 30—9—61 వ తేదీ ... యెదుట హాజరుకావలెను. అలా హాజరు కాని ఏకపక్షముగా తీర్పు ఇవ్వబడును.

వాది: కాకేశ్వరపు రామలింగయ్య (వాలు)

నోటీసు

స్మాల్ కాజస్ కోర్టు, మద్రాసు (హార్బర్వర్కు)

దావా నంబరు 2289/61

... —వాది

... —ప్రతివాది

ప్రతివాదికి వ్యతిరేకముగా ... బాపతు రు. 615—15 ... 1961 అక్టోబరు 4వతేదీ ఉదయం 11 గంటలకు పై కోర్టులో హాజరుకావలెను ... ప్రతివాది నోటీసు ... ఎక్స్పార్టీ డిక్రీ ఇవ్వబడును.

మద్రాసు, ఎ. కె. మంత్రస్వామియార్, 18—9—61. వాదిగారి అడ్వొకేటు.

జ్యోతిషము

పండిత, యం. వి. విద్యాథాళాశాస్త్రి, జ్యోతిషరత్న, జ్యోతిషాచార్య ... ఒక పున్నెము పేరు వ్రాసి పంపండి.

శ్రీ శారదా విద్యాపీఠం—విజయవాడ.

"ఇట్టి కొంటెబాలుని పోషించాలంటే. మీకు దేనివల్ల ... అనగా అతనిని మీరు పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను వుంచుటకు మళ్ళీ మళ్ళీ బట్టలుతుకుతుంటారు." ... సన్‌లైట్ ...

న్యూ ఢిల్లీ యందు లివర్ సింగ్ మాతృభాగరోంగం ప్లైట్ ... సబ్బు మరేదీ లేదు

సన్‌లైట్

మీ బట్టలకు వరప్రసాదం!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

'అనాసిన్'

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సూచితమైన ఔషధ పద్ధతిలో తయారైనది. తల నొప్పి, జలుబు, జ్వరము, పళ్ళ నొప్పి, ఒళ్ళ నొప్పులు అతి వేగముగాను, పూర్తిగాను నివారించును.
2. అనాసిన్ నరముల పోట్లను శమనపరచును. ఆనాసిన్ వాడిన ... విశ్రాంతి నిచ్చును.
3. అనాసిన్ నీరసమును పోగొట్టును. అనాసిన్ నొప్పి ... తరువాత ...
4. అనాసిన్ జ్వరమును తగ్గించును. ... తగ్గించి దగిన సంపూర్ణ ముఖ్యమైయున్నది.



*ఆరోగ్యకరంగా సీలుచేయబడిన ... 'రెండు' పెట్టెలో అలిందుని 2 బిళ్లలు 13 న. పై. మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

గరీబ్....

దస్తూరి నిపుణులు



నీకొక ఉత్తరం వచ్చింది — ఇదిగో — కానీ, దీనిలో ఒక్క అక్షరంకూడా తెలియడంలేదు.

అట్లా అవుతే దానిని మన మందుల దుకాణం వాళ్ళకి చూపించు

మందుల దుకాణం వాళ్ళా: — వాళ్ళు ఏం చేయగలరు?

రకరకాల ఔషధాల పట్టీకలా వాట్ల చదివేస్తారు. ఎంత చెడు దస్తూరి అయినా సరే

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ — 20

పవను 8 గ్రాములు	97—50
పాట్నా బంగారం	
10 గ్రాములు	127—60
మూసా బంగారం	
10 గ్రాములు	125—85
వెండి కడ్డీలు రెడీ	
1 కిలోగ్రాము	207—00
ఫ్యాక్టరీ ధర	
10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ మేలురకం వరకు రు. 81—00
మద్రాసు రు. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (మండలం) ...
రెడీ రు. 194—00
1962 జనవరి రు. 169—00
ఆముదం (226—80 కిలో గ్రాములు) తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా) ... రు. 42/00
శాకా అంబు రు. 41/25
సెనపప్పు (72—06 కిలో గ్రాముల బస్తా) ... రు. 30/50

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 20—

వెండి రెడీ	203/65
వాయిదా	204/75
బంగారం రెడీ	125/70
వాయిదా	125/65
సవరను	96/50

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	161—25
అవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	36—56
వేరుసెనగ జనవరి	207—50
ప్రత్తి గింజలు జనవరి	92—50
వేరుసెనగ రెడీ	45—50
అవిసెగింజలు రెడీ	39—00
...	17—90
ఆముదం మార్చి	33—12
వేరుసెనగ నూనె రెడీ	20—40
...	614—00

న్యూయార్కు ప్రత్తి ధర

(డిసెంబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ —19

నేటి ప్రారంభ ధర	35—11
నేటి ముగింపు ధర	35—09

పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మె

ముఖ్యమంత్రి హామీపై విరమణ

కలకత్తా, సెప్టెంబర్ 20—ఈ సోమవారమునుండి పశ్చిమ బెంగాలు సెకండరీ ఉపాధ్యాయులు ప్రారంభించిన నిరవధిక సమ్మె విరమించారని నేడు ప్రకటించారు. ...

టర్కీ మంత్రివర్గం రాజీనామాయివ్వదట

అధ్యక్షుడు గుర్సెల్ ప్రకటన

అంకారా, సెప్టెంబరు 19—టర్కీ అధ్యక్షుడు జనరల్ గుర్సెల్ నేడు ...

మధ్యప్రదేశ్ వరదల్లో మొత్తం 16 గురి మృతి

మరో 6 గురు అదృశ్యం: రెవిన్యూ మంత్రి వివరణ

భోపాల్, సెప్టెంబరు 20—ఈ ఏడాది వర్షాకాలంలో అతివృష్టి వరదల మూలంగా మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో 16 మంది మరణించినట్లు, మరో 6 గురు అదృశ్యమైనట్లు తెలిసిందని రెవెన్యూ మంత్రి శ్రీ బి. ఏ. మండ్లోయి నేడు మధ్యప్రదేశ్ శాసనసభలో చెప్పారు. ...

వంతెనకు నష్టం

గ్రామాలకు గంగా ప్రవాహం బెడద

భాగల్పూర్, సెప్టెంబరు 20—భాగల్పూర్ జిల్లా ...

ఢిల్లీ రైల్వే నడక

ఢిల్లీ, సెప్టెంబరు 20—మధ్యరైల్వేలో ...

నరసింహపురంలో దొమ్మీ

నెల్లూరు, సెప్టెంబరు 18— ...

సినీతారలు కావాలని కన్యల విఫల ప్రయత్నం

కాన్పూర్, సెప్టెంబరు 19— ...

పశువులచాటున పన్నాగం

కలకత్తాలో లండన్ మేయరు ప్రసంగం

శాసన సభలో వాయిదా తీర్మానానికి నిరాకరణ

కలకత్తా, సెప్టెంబర్ 20—బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్‌కు శిక్ష విధించడంపై ...

సర్ బెర్నార్డ్ సమర్థన

లండన్, సెప్టెంబర్ 20—లండన్ నగర పాలక సంఘాధ్యక్షుడు సర్ బెర్నార్డ్ వాలీ ...

డ్యూరాండ్ రేఖపై శ్రీ నెహ్రూ అభిప్రాయాలు

పాకిస్తాన్ ఆగ్రహం

కరాచీ, సెప్టెంబర్ 19—భారత ప్రధాని శ్రీ నెహ్రూ ...

దీపావళి చీరెలు

సైనిక పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యం

అన్నివర్గాలకు సమానమని సంజీవయ్య ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 18—విజయనగరంలోని సైనిక పాఠశాలలో ...

విశాఖపట్నం ఎరువుల కర్మాగారం

విశాఖపట్నంలో స్థాపించ తలపెట్టిన ఎరువుల కర్మాగారానికి ...

ఎగుమతీసరుకు ప్రాజెక్టుల అంచనాలు

టాం ఎంబోయా

స్వదేశానికి తిరుగు ప్రయాణం

ఢిల్లీ, సెప్టెంబరు 19—కెన్యా ఆఫ్రికా జాతీయ యూనియన్ కార్యదర్శి శ్రీ టాం ఎంబోయా ...

క్షమాపణ లిఖితంగా ఉండాలి

శ్రీ కరంజియా పై కేసులో న్యాయమూర్తుల తీర్పు

జబల్పూర్, సెప్టెంబరు 19— ...

బెర్ట్రాండ్ రస్సెల్ ఉద్యమం

సోషలిస్టుపార్టీ మద్దతు

వారణాసి, సెప్టెంబర్ 20—అణ్వాయుధ ...

విలీనీకరణ అవకాశం లేదు

సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణ్ నేడు ...

పశ్చిమ జర్మనీ నవ మంత్రివర్గ సమస్య

డాక్టర్ అడినోవర్ నాయకత్వానికి లిబరల్ పార్టీ నిరాకరణ

బాన్, సెప్టెంబర్ 19—పశ్చిమ జర్మనీ లిబరల్ పార్టీ ...

మాహుండూరు స్టేషన్‌లో గూడ్సు రైలుకు ప్రమాదం

మద్రాసు, సెప్టెంబర్ 20— ...

జాతీయ సమైక్యతా సమస్యలు

కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

ఢిల్లీ, సెప్టెంబరు 20— ...

జైలునుండి గోవా జాతీయవాది విడుదల

నర్మద వరదలో ఇద్దరు మృతి

బారోడా, సెప్టెంబరు 20— ...

రేడియో

(శుక్రవారం, సెప్టెంబర్ 22)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1—50
సాయంత్రం 7 గం.

ఇంగ్లీషులో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1—30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 ...

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం 12—10 ...

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం 6—30 ...

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 ...

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 ...

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, చొన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరిమీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

సరసమైన ధరలకు శ్రేష్ఠమైన రకము

KELPUNJ BANDSAW BLADES FOR WOOD CUTTING

బాండ్‌సా బ్లేడ్లు కొయ్య కోతకు

• శ్రేష్ఠమైన గ్యారంటీ బ్రిటిష్ ఉక్కుతో తయారు చేయబడినవి.
• గొప్ప పెట్టుబడి కలది.
• ప్రతి 30 అ. కు మ్యాచరుచేయబడింది.

తయారు చేయువారు: కెల్‌పుంజ్ ఎంటర్‌ప్రైజెస్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పి. ఓ. బాక్సు 123, త్రివేండ్రం
Phone: 3480. Grams: 'Kelpunj'
EP-KE-1

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: ఎంపి కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, 20 వెంకటాచల మొదలి వీధి, మద్రాసు—3.

యుటిలిటీ మోడర్న్ స్టీల్ ఫర్నీచర్

మీ అవసరములకు

యుటిలిటీ మెటల్ వర్క్సు

స్టాకిస్టులు

శ్రీనివాస ఏజన్సీస్.
నేరెళ్ల రాజా
మాదేటి నాగేశ్వరరావు అండ్ సన్స్
రవీంద్రనాథ్ సింగ్ అండ్ కంపెనీ
శంకర్ ఏజన్సీస్.
సుందా వెంకటసుబ్బయ్య
గిల్లాన్ ఏజన్సీస్.
గుప్త అండ్ కంపెనీ
ఓ. కృష్ణమూర్తి (బ్రదర్సు)

నీవు మీ అదృష్టం చెప్పగలదు

Pt Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City.

DUMEX BABY FOOD

Further Cut In Supply

As a result of import restrictions, Dumex Baby Food has been in short supply for some time now. This has made it difficult for mothers to obtain their requirements of this quality product.

Unfortunately, the present stringent foreign exchange position has resulted in a still further reduction in the imports of Dumex Baby Food. It will cause an even more severe shortage of this essential product in the market.

Everything possible is being done to ensure that available supplies are equitably distributed and it is hoped that consumers will appreciate this difficulty.

PFIZER PRIVATE LIMITED

IWT-PF 2729

సుప్రభాత్ దర్శనం ఉచితమే

బంగారు వాకిలి వద్ద నిలబడడానికే రుసుం

తిరుపతి, సెప్టెంబరు 20—ఏడుకొండల వాని సన్నిధిలో ప్రతిరోజూ ఉదయం 'సుప్రభాతం' (మేలు కొలుపు సేవ) దర్శనానికి ఒక్క రూపాయి రుసుమును దేవస్థానంవారు నిర్ణయించారు. దీనిపై అనేకులు ఉచిత దర్శన అవకాశం లేదని అనుకొంటున్నారు. ఈవిషయమై "ఆంధ్రప్రభ విలేఖరి" తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్తల సంఘాధ్యక్షులు శ్రీ పి. ఎన్. అప్పారావును, కార్యనిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావును కలుసుకొని విచారించగా వారిట్లా చెప్పారు: "మామూలుగా సుప్రభాత్ దర్శనం అనగా విశ్వరూప దర్శనం, ఉచితమే. కానీ, 'సుప్రభాత్' వఠన సమయంలో దేవునికి ఎదురుగా బంగారు వాకిలికి ముందు నిలువ కోరేవారు ఒక్క-రూపాయి చొప్పున రుసుం చెల్లించాలని నిర్ణయించాము. ప్రతివారూ బంగారు వాకిలి ముందు చేరాలని ప్రయత్ని స్తున్నారు. ఎక్కువ మందికి జాగాలేదు. బంగారువాకిలి ఎదుట సుమారు 200 మందికే జాగాఉన్నది. సుప్రభాత్ పఠనమైన తరువాత దర్శనం అందరికీ మామూలుగా ఉచితం. ఇంకా దర్శన కాలాన్ని పొడిగించాలని అనుకొం టున్నాము."

హైదరాబాదు, సెప్టెంబరు 19—చిత్తూరు జిల్లాలో 3 వ తరగతి మెజిస్ట్రేటుగా శ్రీ టి. అశ్వర్థయ్య. శ్రీ జి. చొడప్పను నియమించటం జరిగింది.

ఆర్థికాభివృద్ధికి తోడుగా లలితకళల అవసరం

ఆనందకరమైన ప్రజా జీవితానికి దోహదం: శ్రీ సచార్ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 19—

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎడతెరపిలేకుండా జరుగుతున్న ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలతోబాటు లలిత కళల అభివృద్ధి కూడా ఇతోధికంగా జరిగేపట్ల ప్రజలు సుఖవంతమైన జీవితాన్ని గడుపటానికి వీలుంటుందని గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీకి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సచార్ ఇట్లా అన్నారు:—హైదరాబాదులోని పురావస్తు ప్రదర్శనశాలలో సమకాలిక కళా కార్యకలాపాలకు ఇతోధిక ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. స్థానిక కళాకారులనేగాక, రాష్ట్రేతర కళాకారులను కూడా పోషించడం జరుగుతుంది.

ప్రస్తుతం కళారంగంలో రాష్ట్రప్రభుత్వం హెచ్చు కృషిచేస్తున్నందున భవిష్యత్తులో లలిత కళలకు హెచ్చు అభివృద్ధి ఉన్న దనటంలో ఏలాటి సందేహమూ లేదు. మన రాష్ట్రంలోని సంగీత అకాడమీ, సంగీత నాటక అకాడమీలు, లలిత కళల అభివృద్ధికి హెచ్చుగా తోడ్పడుతున్నవి. మరొక లలితకళా అకాడమీని స్థాపించినందు వల్ల ఈ అభివృద్ధి కృషి చాలా సంతృప్తికరంగా జరుగ గలదు.

పై మూడు అకాడమీలు రాష్ట్రంలోని సంగీత, సాహిత్య, నాటక, చిత్రలేఖన, శిల్ప కళలలో సమష్టి సహకారభావంతో హెచ్చు అభివృద్ధి సాధింప గలవని ఆశిస్తున్నాను. పంచవర్ష ప్రణాళికలద్వారా దేశంలోని ప్రజల ఆర్థిక అభివృద్ధికై హెచ్చుగా కృషిచేస్తున్నారు. ఈ కృషితోపాటు లలితకళలు, ఇతోధికంగా అభివృద్ధి చెందితే మానవ జీవితం చాలా సంతోషదాయకంగా అభివృద్ధి చెందడానికి వీలుంటుంది. సమాజంలో సౌందర్యం, ఆకర్షణ లేనిదే మానవ జీవితం శోభవంతం కాజాలదు. సమాజంలో ప్రదర్శనలు, విలాస కేంద్రాలు మానవ శ్రమకు హాయి నిస్తున్నది. సంగీత, సాహిత్య అభివృద్ధి ద్వారా శ్రామిక ప్రజానీకంలో తిరిగి ఉత్సాహాన్ని రేకెత్తించేందుకు వీలున్నది. మన్నమొక సౌందర్య వంత మైన దృశ్యాన్ని చూచినపుడు మనస్సుకు ఆనందం కలుగుతుంది. ఆత్మకు కూడా శాంతి కలుగు తుంది. కావున సమాజంలో అటువంటి ఉన్నతమైన కళలనే అభివృద్ధి చేయాలి.

హైదరాబాదు పురావస్తు ప్రదర్శనశాలలో సమకాలిక కళకు సంబంధించిన హెచ్చు కళాఖండాలు ఉన్నవి. పాశ్చాత్య కళాశాస్త్రంలో తర్ఫీదు పొందడానికి హెచ్చుమంది విద్యార్థులకు ఉపకార వేతనాలు కూడా మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ లలిత కళల పాఠశాల కూడా వివిధ కళా రంగాలలో శిక్షణ కల్పిస్తూ ఉంది.

సౌందర్యవంతమైన చేతి పనులకు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం వహించింది. కళాభివృద్ధి కేవలం భాగ్యవంతమైన ప్రాంతాలకే పరి [illegible]

[illegible]

"వడ్డీలు తగ్గించి దీర్ఘకాల ఋణాలు ఇయ్యండి"

బడుగు దేశాలకు సహాయాలలో యూజిన్ బ్లాక్ సలహా

వియన్నా, సెప్టెంబరు 19—"బడుగు దేశాలకు అభివృద్ధి కార్యకలాపాలకై సహాయం చేస్తున్న ధనికదేశాలు, వడ్డీలను కేవలం నామ మాత్రానికి తగ్గించివేసి దీర్ఘకాల ఋణాలు ఇయ్యనిదే ఫలితాలు పూర్తికాజాలటం కష్టం" [illegible]

[illegible]

కృతజ్ఞత

శెల్వి ఆర్. కామేశ్వరి (శ్రీ రామలింగం కుమార్తె), శెల్వం సి. శ్రీనివాసన్ ఎం. ఏ., ఎం.ఎస్‌సి. అణ్ణామలై విశ్వ విద్యాలయ రసాయనిక శాస్త్ర అధ్యాపకులకు మధురలో 14—9—61 వ తేదీన జరిగిన వివాహమహోత్సవానికి హాజరైన బంధువులకు, డాక్టర్లకు, ఇతర వ్యాపారమిత్ర బృందమునకు మాకృతజ్ఞతా పూర్వక అభినందనలు. వివాహ సందర్భమున దంపతులను ఆశీర్వదిస్తూ శుభకాంక్షలనూ, కానుకలనూ పంపిన వారందరికీ ఇదే మావందనములుగా స్వీకరింప

ఎమ్ రామలింగం, ఎస్ సుబ్రహ్మణ్యం,

పార్టనర్స్

మదురై. 18—9—61.

ది సౌత్ ఇండియా మాన్యుఫాక్చరింగ్ కంపెని (సైకిల్ కంపెని.)

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చును

[illegible]

పెద్ద స్టోర్సు అన్నిటిలోనూ దొరకును.

తయారుచేయువారు:— ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ-కేరళస్టేట్

18 మూలికలతో తయారుచేయబడిన ప్రప్రథమ



ఆయుర్వేదిక పేస్టుమరియు పౌడరు

[illegible]



VICCO LABORATORIES DADAR T.T. BOMBAY 14.

పాఠశాలపై పిడుగుపాటు

నలుగురు విద్యార్థుల మృతి: 16 మందికి గాయాలు

దేవ్‌ఘర్ (బీహార్), సెప్టెంబరు 20—ఇక్కడికి 40 మైళ్ల దూరంలోఉన్న పోరియాహాట్ పట్టణంలోని ఉన్నత పాఠశాలపై పిడుగు పడినందువల్ల 4 గురు విద్యార్థులు మరణించినట్లు, మరో 16 మందికి గాయాలు తగిలినట్లు సమాచారం తెలిసింది.

...నలిగారు. కళాకారుల కృషి ఆత్మ సంతృప్తికే తప్ప, ఇతరులను సంతోషపరచడానికి కాదు. దేశీయ అభివృద్ధి కూడా కేవలం ప్రాజెక్టుల ప్రాతిపదికగా కాకుండా లలిత కళల అభివృద్ధిని బట్టి కూడా నిర్ణయించాలి.

రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభి [illegible]

[illegible]

ఎన్నికల నిధి వసూళ్ళకు కాన్పూర్‌లో తికమకలు

ప్రధాని నెహ్రూ కార్యక్రమాలను పణంగా చూపి భర్తీకి ప్రయత్నం

(అ. ప్ర. ప్ర)

కాన్పూర్, సెప్టెంబర్ 20—కాంగ్రెసు ఎన్నికల నిధికి రెండు లక్షల రూపాయల నిధిని సమర్పించగలమన్న సాకుతో ప్రధాని నెహ్రూను రెండు రోజులపాటు కాన్పూర్ సందర్శనానికి ఒప్పించిన కాన్పూర్ పట్టణ కాంగ్రెస్ సంఘం, నిధి మొత్తం మాములూ జనాన్నుండి వసూలు చేయాలని, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ షరతువలన వసూళ్ళు పూర్తి చేయలేక హామీ ఇచ్చిన ధనం మొత్తం పూర్తి చేయుటానికి ప్రధాని కార్యక్రమంతో డబ్బు ఇయ్యగల సంఘాలకు స్థానం ఉండే ఆశ చూపించి ప్రధాని నెహ్రూ రాకను పణంగాపెట్టి ఎల్లాగో అనుకొన్న అంకెను పూర్తి చేయుటానికి తికమకలు పడుతున్నారు.

అసలు కాన్పూరు నగరంనుండి లక్ష రూపాయలు వసూలుచేస్తే చాలునని ముందు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ వీరికి చెప్పారు. కాని నగర కాంగ్రెసు సంఘం రెండు లక్షల రూపాయలకు తక్కువ ఇయ్యటం తమ ప్రతిష్ఠకు భంగకరమని భావించారు.

పది, ఐదు, ఒక, రూపాయి టిక్కెట్ల అమ్మకంతో నిధి వసూలు కాకపోయేటప్పటికి పట్టణ కాంగ్రెసు సంఘం ప్రధాని నెహ్రూ కార్యక్రమంలో మూడు సంస్థల సందర్శనావకాశాన్ని రెండు లక్షల రూపాయలకు అమ్మి ఇస్తామన్న నిధి మొత్తాన్ని భర్తీ చేసుకో గలిగారట.

ఉత్తర హిందూస్థాన్ యజమానుల సంఘంలో గంటసేపు ప్రధాని నెహ్రూ సందర్శింపగల సందర్భంలో ఆ సంఘం ప్రధాని నెహ్రూకు 1 లక్షా 25 వేల రూపాయల మొత్తం బహూకరించనున్నది.

[illegible]

అస్సాం కాంగ్రెస్ తగాదా

ఢిల్లీ, సెప్టెంబరు 19—అస్సాం ప్రదేశ్ [illegible]

[illegible]

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah.

నాణ్యతకు దీర్ఘకాల మన్నికకు కొనండి.







[illegible]

సాఠె బిస్కట్లు

సాఠె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి., పూనా-2

మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు..



[illegible]

సారిడన్ వాడండి



'రోష్' తయారు

ఒకే బిళ్ళ చాలును

IWT-VT. 2008.(6)

Regd. No. A-4 THE LARGEST CIRCULATED TELUGU DAILY ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 259 ★ విజయవాడ 21-9-1961 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

ఆఫీసులో యియ్యబడు విధానం	రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

రాడార్‌తో వంటలు

లండన్, సెప్టెంబరు 20:— బ్రిటన్‌లో ఇకమీదట రెండు నిమిషాలలో రాడార్ యంత్ర సహాయంతో వేడివేడి ఆహార పదార్థాలను తయారు చేసుకోవచ్చు. ముఖ్యంగా భోజనహోటళ్ళలో ఎప్పటికప్పుడు వేడివేడి వంటలను తయారుచేయడానికి ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారట. ఒక ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ సంస్థ 500 పౌన్లకే ఈ రాడార్ యంత్ర పరికరాన్ని తయారు చేసింది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా టునీసియా ప్రతినిధి ఏకగ్రీవ ఎన్నిక

ఆఫ్రికా - ఆసియా రాజ్యవర్గం సమైక్యతను కోరి ఇండోనేసియా ప్రతినిధిచే పోటీ విరమణ

సమావేశానికి రష్యా, అమెరికా విదేశాంగ మంత్రుల గైర్‌హాజర్

(మిత్రరాజ్యసమితి) న్యూయార్కు, సెప్టెంబర్ 20:— మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా టునీషియా ప్రతినిధివర్గనాయకుడైన ఎమ్. మోంగీ స్లిమ్ ఇవాళ ఏకగ్రీవంగా ఎన్నికయారు.

జనరల్ అసెంబ్లీ పదహారవ సమావేశం ఇవాళ గ్రీన్విచ్ కాలమానం ప్రకారం సాయంత్రం 3 గంటల 15 నిమిషాలకు (ఇండియా కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల 45 నిమిషాలకు) ప్రారంభమైంది.

నేటి సమావేశానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్కు, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గోమికో కూడా హాజరు కాలేదు.

రహస్య వోటింగు ద్వారా అధ్యక్షుని ఎన్నుకొనడానికి జనరల్ అసెంబ్లీ సభ్యులు సిద్ధపడుతుండేవేళకు ఇండోనేసియా ప్రతినిధివర్గ నాయకుడైన అలీ శాస్త్రో మిడ్జో జో తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నానన్నారు. బాండుంగ్, బెల్‌గ్రేడ్ సమావేశాల ఆఫ్రికా—ఆసియా రాజ్య సమైక్య భావాన్ని నిలబెట్టే ఉద్దేశంతో తానిలా చేస్తున్నానని ఆయన ప్రకటించారు. టునీసియా ప్రతినిధి వర్గ నాయకునితో అధ్యక్ష పదవికై పోటీ చేయబూనింది ఆయన ఒక్కరే.

హామర్‌షెల్డ్ హత్య పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులచర్య

కాంగో ప్రధాని ఆరోపణ

లియోపాల్డ్‌విల్, సెప్టెంబర్ 20:— సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను "పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు" హత్య చేశారని కాంగోలీస్ ప్రధాని సిరిల్ అదౌలా ఇవాళ ఆరోపించారు.

ఆయన తన రేడియో ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు" వన్నిన వలలే హామర్‌షెల్డ్ మరణానికి కారణం. "ఇది సిగ్గుచేటైన పని. జరిగినది కేవలం హత్య తప్ప మరేమీ కాదు. ఈ రాజ్యాల హత్యా కాండలో యిది మొట్టమొదటిదేమీ కూడా కాదు.

ప్రెసిడెంట్ షోంబీని గురించి మాట్లాడుతూ "ఆర్థిక వర్గాల చేతులలోను, విదేశీ దుష్పాలకుల చేతులలోను చిక్కిన దేశద్రోహి షోంబీ" అని ఆయన అన్నారు.

కొలంబో, సెప్టెంబరు 20:— కాండ్య మ్యూజియంలో 15 వేల రూపాయలు ఖరీదుచేసే, రత్నఖచితమైన ఒక కిరీటం దొంగిలించబడినట్లు సింహళం పోలీసులు నేడు తెలియజేశారు. పదిహేడవ శతాబ్దంలో పోర్చుగీసువారు మధ్యసింహళంలోకి ఆక్రమణ చేసినప్పుడు వారి నెదిరించి పోరాడిన కాండ్య రాజసింహుని కిరీటం ఇది.

గుల్జారీ కమిషన్‌చే అంతర్‌రాష్ట్ర సమావేశం ఏర్పాటు

అక్టోబరు 3 నుంచి 8 వరకు

(మన విలేఖరి)

బెంగుళూరు, సెప్టెంబరు 20:— కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యపై విచారణ జరుపుతున్న గుల్జారీ కమిషన్ ఈ సమస్యతో సంబంధం గల రాష్ట్రాలతో అక్టోబరు 3 నుంచి 8 వరకు ఢిల్లీలో ఒక అంతర్ రాష్ట్ర సమావేశం ఒకదానిని ఏర్పాటు చేయబోతున్నది.

గుల్జారీ కమిషన్ అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను కలుసుకొని వారి అభిప్రాయాలను, దృక్పథాలు తెలిసికొన్నది.

ఈ కమిషన్ పని ఇప్పుడు పూర్తికావస్తున్నది. ఈ అంతర్ రాష్ట్ర సమావేశం జరిగిన తర్వాత అది తన నివేదిక వ్రాయటం ప్రారంభిస్తుంది. ఈ నివేదిక నవంబరులో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ బడగలదని భావిస్తున్నారు.

సమితి సెక్రటరీజనరల్ హామర్‌షెల్డ్‌ను తీసుకువెళుతూ గత సోమవారంనాడు ఎన్‌డోలా (ఉత్తర రొడీషియా) వద్ద నేలకూలి ధ్వంసమైపోయిన డిసి - 6 విమానం అవశేషాలు

—విమానంనుంచి తీసిన రేడియో ఫోటో

కడుముళ్ల కేటాయింపులో కేంద్రం విచక్షణ

బొంబాయి, మద్రాసుల కోసం ఆంధ్రను అలక్ష్యం చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, సెప్టెంబరు 20:— ఆంధ్రప్రదేశ్ ప్రత్తిపండించే రాష్ట్రమయినప్పటికీ బొంబాయి, మద్రాసు రాష్ట్రాలకు కదుళ్ళు ఎక్కువగా కేటాయించడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మొన్న సోమవారం ఇక్కడ తెలియజేశారు.

కోడుమూరులో జరిగిన బహిరంగ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. శ్రీ పి. లక్ష్మిరెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా వివరించారు: "దేశంలో 130 లక్షల కదుళ్ళు ఉన్నాయి. మహారాష్ట్రం, గుజరాత్‌లలో 70 లక్షలు, మద్రాసు రాష్ట్రంలో 30 లక్షలు ఉన్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో రెండు లక్షల కదుళ్ళు మాత్రమే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 2,25,000 లక్షల కదుళ్ళను కేటాయించింది. రాష్ట్రంలో పత్తి పండించే వివిధ ప్రాంతాలలో ఇరవై నూలుమిల్లులు ఏర్పాటు చేయవలసి ఉంది. రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి కావాలి. పరిశ్రమదార్లకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నది."

గాజులదిన్నె ప్రాజెక్టు

గాజులదిన్నె ప్రాజెక్టు అమలు విషయం చాలా రోజులనుంచీ ఆలోచిస్తున్నప్పటికి ద్వితీయ ప్రణాళికలో దానిని చేర్చడం జరగలేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

మూడవ ప్రణాళికలో దానిని తప్పకుండా చేర్చడం జరుగుతుందన్నారు.

మంచినీటి సరఫరా

కోడుమూరు గ్రామానికి పరిశుభ్రమైన మంచినీరు సరఫరా చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ పథకానికి రెండు లక్షల రూపాయలు ఖర్చుఅవుతాయని అంచనా వేశారు. ఈ పథకాన్ని గూర్చి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. రెండు మూడు చిన్నచిన్న పథకాలుగా దీనిని విడగొట్టమని, అప్పుడు రాష్ట్రప్రభుత్వం, ఖర్చులో 75 శాతంవరకు ఆర్థికసహాయం చేయగలదనీ ముఖ్యమంత్రి పంచాయతీ సభ్యులకు సలహాయిచ్చారు.

నూలు మిల్లులు ఏర్పాటు చేయడానికి అనంతపూరు జిల్లా తాడిపత్రి తాలూకా, కర్నూలుజిల్లా నంద్యాల తాలూకా, కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకాలలో ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ యం. సోమప్ప తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కోడుమూరు రాకపూర్వం పెదపాడు (వారి స్వగ్రామం) రామచంద్రపురం, పాలకుర్తి సందర్శించారు. పాలకుర్తిలో ముఖ్యమంత్రిని చిన్నతనంలో తల్లి, మేనమామ పెంచారు.

తుంగభద్ర దిగువస్థాయి కాలవ వచ్చినప్పటినుంచి కలిగిన మార్పు కొన్ని గ్రామాలలో ముఖ్యమంత్రి సంతోషంతో తిలకించారు. ఒక గ్రామంలో ప్రత్తి పంటబాగా పండడం చూచి శ్రీ సంజీవయ్య ఆనందించారు. ఈ గ్రామం పేరు 'లక్ష్మీపురం'గా మార్చవలసిందిగా ముఖ్యమంత్రి కలెక్టరుకు చెప్పారు.

హామర్‌షెల్డ్‌కు జనరల్ అసెంబ్లీ శ్రద్ధాంజలి

సమావేశం ప్రారంభమైన వెంటనే వాయిదా

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, సెప్టెంబరు 20:— జనరల్ అసెంబ్లీ 16 వ సమావేశం గతరాత్రి భారతకాలమానం ప్రకారం 12—52 గంటలకు ప్రారంభమయింది.

హామర్‌షెల్డ్ మృతికి సంతాప సూచకంగా మూడు నిమిషాల అనంతరం వెంటనే సమావేశం వాయిదా పడింది.

జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని ప్రారంభిస్తూ మిత్రరాజ్య సమితి కార్యదర్శిగా హామర్‌షెల్డ్ చేసిన సేవను ప్రశంసిస్తూ అధ్యక్షుడు ఫ్రెడరిక్ బోలండ్ ప్రసంగించారు.

విమాన ప్రమాదంలో మరణించిన వ్యక్తుల వల్ల ఏర్పడిన నష్టం గురించి పేర్కొనడానికి యిది తగిన అదనుకాదని, ముందుముందు అవకాశం ఉండగలదని అన్నారు.

ఆ తరువాత హామర్‌షెల్డ్ మృతికి సంతాప సూచకంగా ఒక నిమిషంపాటు లేచి నిలుచొని మౌనముద్ర పాటించాలని అధ్యక్షుడు బోలండ్ కోరారు.

సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో

(మిగతా 2 వ పేజీలో)

తృతీయ ప్రణాళికలో 7 భారీ పరిశ్రమలు

ఆంధ్రకు విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ కేటాయింపు

ఢిల్లీ, సెప్టెంబరు 20:— తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పనున్న ఏడు భారీపారిశ్రామిక ప్రాజెక్టులను ఏయే రాష్ట్రాలలో స్థాపించేది తెలియచేస్తూ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు. ఈ ప్రాజెక్టులకు మొత్తం రు 125 కోట్లు ఖర్చు అవుతుంది. పారిశ్రామికాభివృద్ధి విషయంలో భిన్న ప్రాంతాల మధ్య గల వ్యత్యాసాలను తొలగించే విధంగా ఈ పరిశ్రమలను కేటాయించారు.

పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్ర, కేరళ, మద్రాస్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లు ఈ ప్రాజెక్టుల మూలంగా ప్రయోజనం పొందబోతున్నవి.

వీటిలో ప్రధానమైన ప్రతి ప్రాజెక్టుకు అనుబంధంగా ఒక డిజైన్ల సంస్థ, భారత ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చేసంస్థ కూడ ఏర్పాటు చేయబడుతుంది.

రు 25 కోట్లనుంచి 30 కోట్ల వరకు ఖర్చుకాగల భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీ హైదరాబాద్‌కు 6 మైళ్ల దూరంలో గల రామచంద్రపురంలో స్థాపించబడనున్నట్లు ఈ ప్రకటనలో విశదం చేశారు.

ఈ ప్రాజెక్టుల స్థల నిర్ణయం విషయంలో ప్రభుత్వం సాంకేతిక సంఘం సిఫారసులనే ఆమోదించినదని పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్‌షా ఈ ప్రకటన చేస్తూ చెప్పారు.

ఈ కేటాయింపులోని ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఫ్యాక్టరీలు రెండు, హెవీప్లేట్ అండ్ వెస్సెల్ వర్క్స్, యంత్రపరికరాల ఫ్యాక్టరీ మూడవ ప్రణాళికలోని మూడవ సంవత్సరంలో పూర్తికాగలవని మంత్రి చెప్పారు. భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీలు రెండు, బాయిలర్స్ ప్లాంటు తృతీయ ప్రణాళిక అంతానికి పూర్తి అవుతాయని కూడ ఆయన వివరించారు.

యోగిరాజ్ సూర్యదేవ్

తారాసింగ్ దీక్షవిరమించేవరకు నిరశన దీక్ష కొనసాగిస్తారట

అమృతసర్, సెప్టెంబరు 20:— మాస్టర్ తారాసింగ్ నిరశనదీక్ష విరమించే వరకు తాను దీక్షను విరమించేది లేదని యోగిరాజ్ సూర్యదేవ్ నేడు ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు. యోగిరాజ్ సూర్యదేవ్ దీక్ష ప్రారంభించి నేటికి 37 రోజులయింది.

యోగిరాజ్‌కు నిన్నరాత్రి అంతా నిద్రలేదనీ, అలసటగా వున్నారనీ, దగ్గు ఎక్కువ అయిందనీ డాక్టర్లు నేటి ఉదయం వెలువరించిన ప్రకటనలో పేర్కొన్నారు. మతిభ్రమణం కూడా కొంచెం కనుపించింది. పొత్తికడుపు నొప్పి, ఛాతీ నొప్పి ఇంకా అల్లాగే వున్నాయి. తిమ్మిర్లు మోకాళ్ళవరకు వ్యాపించాయి. రాత్రి ఒక గంట సేపు మాత్రం ఆయనకు కలతనిద్ర పట్టింది. రక్తపుపోటు: 110/80, ఉచ్ఛ్వాసనిశ్వాసాలు: 26, నాడి: 94, శరీర ఉష్ణోగ్రత: 98.8 డిగ్రీలు.

సమితికార్యదర్శిపదవిపై తిరిగి విషమపరిస్థితి

జనరల్ అసెంబ్లీ అధ్యక్షునకు కార్యదర్శి అధికారాలను కట్టిపెట్టడానికి విఫలయత్నం

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, సెప్టెంబర్ 20:— జనరల్ అసెంబ్లీ అధ్యక్షునకు తాత్కాలికంగా మిత్రరాజ్యసమితి కార్యదర్శి అధికారాలను కట్టబెట్టడానికి జరిగిన ప్రయత్నాలు నిన్న విఫలమయ్యాయి.

హామర్‌షెల్డ్ మరణంతో ఏర్పడిన అవకాశాన్ని పురస్కరించుకొని మిత్రరాజ్యసమితిని పునర్నిర్మించాలని రష్యా తిరిగి పట్టుపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

తాత్కాలికంగా జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడే సమితి కార్యదర్శి అధికారాలను నిర్వహించాలన్న సూచనను బ్రిటన్, అమెరికాలు బలపరుస్తున్నాయి. ఈ విషయమై నిన్న తెరవెనుక జరిగిన ప్రయత్నాలు ప్రారంభంలో ఫలించే సూచనలు కనిపించినప్పటికీ చివరకు విఫలమయ్యాయి.

సోవియట్ రష్యా, దాని మిత్రరాజ్యాలు ఈ సూచనను తీవ్రంగా వ్యతిరేకించాయి. తటస్థ రాజ్యాల ప్రతినిధులలో కూడా కొందరు ఈ సూచనను వ్యతిరేకించారని తెలుస్తున్నది.

హామర్‌షెల్డ్ మరణంతో మిత్రరాజ్య సమితిని పునర్నిర్మించి, ముగ్గురు కార్యదర్శులను నియమించాలన్న తన సూచనను అమలు జరిగేటట్లు చేయడానికి సోవియట్ యూనియన్‌కు చక్కని అవకాశం లభించింది. ఈ పరిస్థితులలో జరిగే సంప్రతింపులలో సోవియట్ రష్యాదే పై చేయిగా ఉండగలదని పరిశీలకులు అంగీకరిస్తున్నారు.

మిత్రరాజ్య సమితికి ప్రాక్‌పశ్చిమ, తటస్థ రాజ్యాలకు ప్రాతినిధ్యం వహించే ముగ్గురు కార్యదర్శులు ఉండాలన్న సూచనపై ఎట్టి రాజీకి, సంప్రతింపులకు అవకాశం ఉండదని, ఇది మూల సూత్రాలకు సంబంధించిన సమస్య అని తూర్పు యూరప్ రాజ్యాలకు చెందిన ఒక ప్రతినిధి నిన్న స్పష్టం చేశారు.

ఇప్పుడున్న పరిస్థితులలో ఈ అవకాశాలు మాత్రం కనిపిస్తున్నాయి.

సోవియట్ యూనియన్‌కు ఆమోదయోగ్యమైన ప్రతినిధిని సమితి కార్యదర్శిగా నియమించే పక్షంలో, కార్యదర్శి త్రయాన్ని నియమించాలన్న సూచనను ఉపసంహరించుకోవచ్చు.

ఇకపోతే మిత్రరాజ్య సమితిలో ఏర్పడిన విషమ పరిస్థితిని ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన ప్రతిష్టంభనలో ఒక భాగంగా పరిగణించి, అణ్వస్త్ర పరీక్షలు, తదితర సమస్యలతోపాటు క్రుశ్చేవ్ కెన్నెడీల శిఖరాగ్ర సమావేశంద్వారా పరిష్కరించవచ్చు.

కాని సోవియట్ యూనియన్ దృష్టిలో బెర్లిన్ సమస్య, అణ్వస్త్రపరీక్షలకంటె, మిత్రరాజ్య సమితి అంత ముఖ్యమైన సమస్యకాదు.

సమితి పునర్నిర్మాణానికి తగిన అవకాశాలు

ఇప్పుడున్నవని మాస్కో రేడియో ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 20:— హామర్‌షెల్డ్ మరణంతో మిత్రరాజ్య సమితి

(మిగతా 3 వ పేజీలో)

సమితిలో చైనా సభ్యత్వ సమస్య

జనరల్ అసెంబ్లీ ఎజెండాలో చేర్చాలని రష్యా ప్రతిపాదన

మాస్కో, సెప్టెంబరు 20:— చైనా సభ్యత్వ సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో చేర్చాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదించినట్లు టాస్ ప్రకటించింది. జనరల్ అసెంబ్లీ సమావేశం నిన్ననే ప్రారంభమయింది.

సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో సమితి కార్యాలయానికి వ్రాసిన లేఖలో చైనా సభ్యత్వ సమస్య గురించి చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

సమ్మె విరమించకపోతే కళాశాల మూసివేత

ఆయుర్వేద విద్యార్థుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిక

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 20:— ఆయుర్వేద విద్యార్థులు వెంటనే సమ్మెను విరమించని పక్షంలో ఆయుర్వేద కళాశాలను మూసివేయవలసి రావచ్చునని రాష్ట్ర ప్రభుత్వం నేటిరాత్రి ఒక ప్రకటనద్వారా హెచ్చరిక చేసింది.

ఆయుర్వేద కళాశాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కలిపించ బడినవని, ఇన్ని సౌకర్యాలు ఇచ్చినా విద్యార్థులు తరగతులకు, పరీక్షలకు గైరుహాజరు అవుతుంటే దాని ఫలితాలను వారు ఎదుర్కొనవలసి వస్తుందని ప్రభుత్వం ఈ ప్రకటనలో వివరించింది.

విద్యార్థుల ప్రవర్తనలోని క్రమశిక్షణారాహిత్యంపై ప్రభుత్వం తీవ్రవైఖరి అవలంబిస్తున్నదని, సమ్మెను విరమించని పక్షంలో కళాశాలను మూసివేయవలసి రావచ్చునని ఈ ప్రకటనలో ఉన్నది.

ఆధునిక వైద్యంలో ప్రాక్టీసు చేయుటానికి అనుమతించాలన్న విద్యార్థుల కోర్కెను ప్రభుత్వం తిరస్కరించింది.

ఆధునిక వైద్యంలో, మెటీరియా మెడికాలో ఉత్తీర్ణులైన వారికి ప్రత్యేకంగా డిప్లొమాలు ఇవ్వాలన్నఅభ్యర్థనవిషయం ప్రస్తావించి ఇలాంటి వారికిఆయుర్వేదంలో డిప్లొమాఇస్తున్నవారు అభ్యసించిన విషయాలను పేర్కొనాలని భారతీయ వైద్యమండలి నిర్ణయించినదని ఈ ప్రకటనలో వివరించారు.

ఎం. బి. బి. ఎస్. నాలు పట్టభద్రులను హౌస్ సర్జన్లుగా ఉండటానికి నిబంధనలు అనుమతిస్తున్నాయని అందుచేత ఆయుర్వేద కళాశాల పట్టభద్రులు 6 మాసాలవరకు హౌస్ సర్జన్లుగా ఉండటానికి వీలు లేదని ఈ ప్రకటనలో వివరించారు.

డాక్టర్ జి. ఎస్. మేల్కోటే అధ్యక్షతన ఏర్పడిన ప్రవీణుల సంఘం నివేదిక ఇంతవరకు ప్రభుత్వానికి అందలేదని, అది అందిన తర్వాత ప్రభుత్వం దానిని పరిశీలించి తగినచర్య గైకొంటుందని

(మిగతా 6 వ పేజీలో)

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యస్థితి

దీక్షప్రారంభించినప్పటినుంచి 31 పౌనులు బరువు తగ్గినట్లు ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 20:— మాస్టర్ తారాసింగ్ నిరశనదీక్షను ప్రారంభించినప్పటినుంచి మొత్తం 31 పౌనులబరువు తగ్గిపోయినట్లు నిన్న సాయంత్రం డాక్టర్లు వెలువరించిన ప్రకటన పేర్కొన్నది. ఆయన ఆరోగ్యస్థితి "చాలా ఆందోళనకరంగా" వుందని కూడా డాక్టర్లు ప్రకటనలో తెలియ జేశారు.

తారాసింగ్ నిన్నరాత్రి చాలా అలసటగా వున్నారు. నిద్రపట్టలేదు. పాదాలు చల్లబడటం నిన్నటికంటె చాలా ఎక్కువగా వుంది. ఆయన ఆరోగ్యస్థితి "తీవ్రాందోళన" కలుగజేస్తున్నదని డాక్టర్లు ప్రకటించారు. రక్తపుపోటు 156/84 వుంది. శరీర ఉష్ణోగ్రత 97 డిగ్రీలు. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు: 22. నాడి: 54.

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 20:— బెర్లిన్ సమస్యపై గురువారంనాడు సోవియట్, అమెరికన్ విదేశాంగ మంత్రులు సమావేశం కానున్నారు. ప్రస్తుతం జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరవుతున్న రష్యా, అమెరికా ప్రతినిధులమధ్య సమావేశం జరిగింది.

లంక అధికార భాషా వివాదం

పరిష్కారానికి ప్రభుత్వం సర్వవిధాల యత్నిస్తున్నదని సిరిమావో ప్రకటన

కొలంబో, సెప్టెంబర్ 20:— అయిదు మాసాలుగా సింహళంలో అత్యవసర పరిస్థితి కొనసాగడానికి కారణమైన భాషాసమస్యా పరిష్కార మార్గాన్వేషణకు, ప్రభుత్వం సర్వవిధాల యత్నిస్తున్నదని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే నిన్న రాత్రి సెనేట్ సమావేశంలో పేర్కొన్నారు.

అడ్జర్నమెంటు కాలంలో అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ సింహళం ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలలో పూర్తిగా ప్రశాంత పరిస్థితులు నెలకొన్నంతనే ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని రద్దు చెయ్యగలదని ఆమె అన్నారు.

ఇదే సమయంలో ఫెడరల్ యూనియన్ హక్కుల పేరిట సమిష్టి సింహళీయుల మధ్య భాషా వివాదం సందర్భంగా ద్వేషాగ్నిని రగుల్కొలుపడానికి స్వప్రయోజనాన్ని కాంక్షించే పక్షాలకు ప్రభుత్వం ఎంతమాత్రం అవకాశం ఇవ్వబోదని శ్రీమతి సిరిమావో అన్నారు.

భాషాసమస్యపై రెండు రాష్ట్రాలలోను, కల్లోలం రేపడానికి రహస్య ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రభుత్వానికి దోగట్టా అందినదని కూడా ఆమె పేర్కొన్నారు.

అయితే తమిళభాషా హక్కుల విషయమై శాసనోల్లంఘనోద్యమం లేవదీసిన ఫెడరల్ పార్టీపై నిషేధాజ్ఞ తొలగించడంతోసహా అత్యవసర నిర్బంధాల ఉపసంహరణ ఎంతత్వరలో జరిగేదీ ఆమె సూచించలేదు.

మూడవనాడుకూడ ప్రాంతీయ కాంగ్రెస్ కార్యవర్గసభ వాయిదా

పి.సి.సి. అధ్యక్షుని ప్రవర్తనపైసభ్యుల ఆగ్రహం

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 20:— తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసుసంఘ కార్యవర్గం నేడు మూడవనాడుకూడా ఎలాంటిపని లేకుండా వాయిదాపడింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంపవలసిన కొన్ని కాగితాలను పంపకపోవటంచేత సమావేశం ఇలా వాయిదాపడుతున్నదని ప్రాంతీయ కాంగ్రెస్ చైర్మన్ శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ చెప్పారు.

సమావేశం నిరవధికంగా వాయిదా పడినదని ఆయన విలేఖరులకు చెప్పారు.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజును కలిసికొని మాటాడటానికి తాను రెండుసార్లు ఆయన ఇంటికి వెళ్లగా శ్రీ పళ్లంరాజు అనారోగ్యంగా ఉన్నట్లు తనను కలిసికొన లేనట్లు సమాధానం వచ్చినదని శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేటి సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రాంతీయ కాంగ్రెసు సంఘానికి పంపవలసిన

(మిగతా 3 వ పేజీలో)

కాటూజీ....



"ఈ చుట్టాలను వాళ్లగ్రామానికి పంపించివేయడానికి సీట్లు బుక్ చేశాను. అయితే, ఇప్పుడు రైళ్లరాకపోకలకు అంతరాయం కలగడంతో ఇక్కడ నేను చేసుకొన్న ఏర్పాట్లన్నీ తారుమారై పోయాయి!"

శ్రీ కె. జానకిరామారావు

కేరాఫ్: పి. ప్రసాదరావు, సుందరగిరివారివీధి, నెల్లూరు (ఆంధ్ర) ఏజన్సీపేపరు మేము 1—5—61 తేదీన రద్దు చేసినాము. ఆయనతో జరుపు లావాదేవీలకు మేము బాధ్యులముకాము.

పి. పి. ఎం. పెరుమాళ్‌సామి

చెట్టియార్ అండ్ సన్స్

ఎక్స్‌పోర్టర్, హైక్లాస్ హాండ్‌లూం అర్ట్ సెల్కు క్లాత్ మాన్యుఫాక్చరర్స్,

పో. బా. నం. 43, కొమరపాలయం పి. ఒ., శేలంజిల్లా (వయా) భవాని, ద.ఇం.

అనకాపల్లి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, అనకాపల్లి

1956 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 310 మరియు 412 సెక్షన్ క్రింద

నోటీసు

సభ్యులకు యిందుమూలముగ తెలియపరచునదేమనగా, కంపెనీడైరెక్టరు అయిన శ్రీ కె. ఎల్. నరసింహారావుకు, అనకాపల్లి ఎలక్ట్రికల్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, సోల్ అక్రెడిటెడ్ రిప్రజెంటేటివ్‌గా ఆంధ్ర ఎలక్ట్రిసిటీ సప్లయి అండర్ టేకింగ్సు (అక్విజిషన్) ఆక్టు ఆఫ్ 1954 మరియు దాని రూల్సు ప్రకారం చెల్లింపవలసిన పారితోషికము కాంక్షను నిమిత్తం 1956 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 310 మరియు 412 సెక్షన్ క్రింద కేంద్ర ప్రభుత్వమునకు కంపెనీ ఒక దరఖాస్తును పెట్టనున్నది.

బోర్డు అనుమతిని,

కె. యల్. నరసింహారావు.

డైరెక్టరు, అనకాపల్లి, 16—9—61.

విశాఖ జిల్లాలో జనపనార మిల్లులు

తరుచుగా మూసివేయడాన్ని విచారించాలని విజ్ఞాపన

హైదరాబాద్, సెప్టెంబరు 20:— విశాఖపట్నం జిల్లాలో తరుచుగా జనపనార మిల్లులు మూసివేస్తున్నారనీ, దీనివలన వేలకొలది కార్మికులు జీవనోపాధిలేక కష్టపడవలసి వస్తున్నదనీ, ఎందుచేత తరుచుగా జనపనారమిల్లులు మూసివేయవలసివస్తున్నదీ విచారించడానికి ఒక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు శ్రీ భట్టం శ్రీరామమూర్తి నిన్న కోరారు.

ప్రత్యేకించి చిట్టివలసలో జనపనారమిల్లు ఇటు తరుచుగా మూసివేయడం జరుగుతున్నదని వివరించారు.

వీధిపాఠశాలలసమస్య

పరిష్కరించవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి ఉపాధ్యాయుల విజ్ఞాపన

హైదరాబాద్, సెప్టెంబరు 20:— ఆంధ్రప్రదేశ్‌లో నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరపడంతో ఒక్కే ఉపాధ్యాయుడు నడుపు తున్నవీధిబడులుమూసివేయవలసిన స్థితివచ్చింది.

ఈ రకపు ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేసుకున్నారు. నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరుపుతున్నప్పటికీ వీధిబడులునడపడానికి అంగీకరించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణా వీధిపాఠశాలల ఉపాధ్యాయుల సంఘాన్ని వీరు ఏర్పాటు చేశారు.

తెలంగాణా కేంద్రీయ విద్యాసమితి అను పేరుతో ఒక తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వీధి బడుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసు కువస్తుంది.

ఈ కమిటీలో పదకొండుమంది సభ్యులు ఉంటారు. వీరిలో నలుగురు శాసనసభ్యులు,నలుగురు మునిసిపల్ కౌన్సిలర్లు. వీరికి విద్యాబోధనలో మంచి అనుభవం ఉన్నదిగనుక వీరందరూ అవసరమైన యోగ్యతలుసంపాదించడానికి కనీసంమూడు సంవత్సరాల గడువు ఇవ్వవలసిందిగా కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం సమర్పించింది.

సికింద్రాబాద్‌లో నలభై వీధిబడులు ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఎన్ని వీధిపాఠశాలలు ఉన్నదీ కమిటీ సమాచారం సేకరిస్తున్నది.

విద్యామంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 20:— విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు సెప్టెంబరు 23 ఉదయం విమానంలో బెంగుళూరుకు బయలుదేరుతారు.

దక్షిణ ప్రాంత విద్యామంత్రుల సమావేశానికి, దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశానికి హాజరవుతారు. సెప్టెంబరు 25 న తిరిగి హైదరాబాద్‌కు వస్తారు.

దేవాదాయశాఖ మంత్రి తెనాలి తాలూకా పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 20.— దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి తెనాలి తాలూకాలో సెప్టెంబరు 20 నుంచి 29 వరకు పర్యటిస్తారు.

శ్రీ కొత్త రఘురామయ్య పర్యటన కార్యక్రమం

ఢిల్లీ, సెప్టెంబర్ 20:— కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈనెల 23 న బొంబాయి వెళ్ళి, అక్కడినుండి విమానంలో హైదరాబాద్‌కు చేరుకుంటారు. 24 నుండి 26 వరకూ అక్కడే వుంటారు. 26 న విమానంలో ఢిల్లీకి తిరిగి వస్తారు.

ఢిల్లీ-మద్రాసు మధ్య రైళ్ళ రాకపోకలు

విజయవాడ, సెప్టెంబరు 19:— ఢిల్లీ—మద్రాసు మధ్య రైళ్ళ రాకపోకలు మామూలు పరిస్థితికి రావడానికి సుమారు వారం పట్టవచ్చని భావిస్తున్నారు.

శ్రీ ప్లవ నామ సంవత్సర భాద్రపద శుద్ధ ఏకాదశి

1961 సెప్టెంబరు 21, గురువారం

శుద్ధ ఏకాదశి ఉ. 6—23ద్వా. తె.3—16వరకు (శ్రవ సా. 5—33 వరకు

వర్జ్యం రా. 9—7 నుండి 10—35 వరకు

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 21, గురువారం

కాంగ్రెస్ ఎన్నిక ప్రణాళిక

ఎన్నికలలో ప్రజానురాగాన్ని పొందజూచే ఏ రాజకీయపక్షమైనా గతంలో తాను సాధించిన ఘనకార్యాలను, ముమ్ముందు సాధింపగల ప్రజాశయాలను ప్రణాళికలలో పేర్కొనడం పరిపాటే. అట్టి ప్రణాళికలలో కొన్ని వాగ్దానాలూ, నినాదాలూ వుండడం సహజమే.

నిన్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ వెలువరించిన ఎన్నికల ప్రణాళికలో నయితం అట్టి వాగ్దానాలూ, నినాదాలూ కొన్ని లేకపోలేదు. అయితే, ప్రతిపక్షాలుచేసే వాగ్దాన, నినాదాలకూ కాంగ్రెసు పేర్కొన్న వానికీ ఎంతో అంతరమున్నది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచికూడా అధికార స్థానంలో ఉన్నది కాంగ్రెసు. ఇంతవరకూ కొనసాగిన అభివృద్ధిసాధనకు అది బాధ్యత వహించింది. దీని వెన్నంటి వచ్చిన కష్టనిష్ఠురాలకుకూడా కాంగ్రెసే తలయొగ్గి నిలిచింది. భారతప్రజానీకం కాంగ్రెసునే విశ్వసించింది. ఇప్పటికీ దేశంలో ప్రజా విశ్వాసపాత్రమైన పార్టీ కాంగ్రెసుతప్ప మరొకటి లేదు. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసు చేసిన వాగ్దానాలూ, నినాదాలూ ఈ బాధ్యతను గుర్తించి చేయబడినవే.

ప్రతిపక్షాలు చేసే వాగ్దానాలకూ, నినాదాలకూ అంతటి బాధ్యత అవసరం లేదు. అధికారం హస్తగతమైనప్పుడుగదా వాటిని అమలు జరపవలసిన బాధ్యత: అది లేనంతవరకు, అధికారపక్షాన్ని ఎంత తీవ్రంగానైనా విమర్శించవచ్చు. "మేమైతే ఇలా చేసేవాళ్ళం, అలా చేసేవాళ్ళం" అని ప్రగల్భాలు కొట్టవచ్చు. మాటలు చేతలుగా మార్చి చూపవలసిన కాంగ్రెస్ అలా చెయ్యడానికి వీలులేదు.

రెండు పంచవర్ష ప్రణాళికలు నిర్వహించి మూడవదానినికూడా రూపొందించి అమలు జరప సమకట్టిన కాంగ్రెస్ వాటిమంచిచెడ్డల కన్నిటికీ తానే జవాబుదారీ వహించకతప్పదు. ఈ ప్రణాళికల తీరు తెన్నులే తప్పని వాదించేవారు కొందరు లేకపోలేదు. కాని, దేశం అట్టివాదాన్ని ఆమోదించడానికి సిద్ధంగా లేదు. ప్రణాళికల స్వరూప స్వభావాలు చాలా గొప్పవే. కాని, అవి అమలు జరగడంలో కొన్ని లోపాలు అనుభవానికి వస్తున్నవి. వాటిని సర్దుబాటు చేసుకుంటూ ముందుకు సాగిపోవడమే దేశం చేయవలసిన పని. కాంగ్రెస్ ఇప్పుడు చేయబూనినది కూడా అదే. నేటి ఎన్నికల ప్రణాళికలో కానవచ్చే వాగ్దానాలలో, నినాదాలలో ఆ ప్రయత్నమే ప్రతిబింబిస్తున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేసరికి, మంచినీటి సౌకర్యం, ప్రాథమిక పాఠశాల, రాజమార్గంతో కలిపేరోడ్డు లేని గ్రామం అంటూ దేశంలో ఉండబోదనే వాగ్దానాన్ని పట్టి నినాదంగా భావించేవారు కొందరుండవచ్చు. కాని, ప్రణాళికలో ఈ లక్ష్యానికి సముచితస్థానం వున్నప్పుడు ఈ లక్ష్యం నెరవేరేది కాదని నిస్పృహ చెందనక్కరలేదు.

పంచవర్ష ప్రణాళికల విజయానికి జీవగర్రయైనది ధరల స్థిరీకరణ సమస్య. ముఖ్యంగా జీవితావసర వస్తువుల ధరలు నిలుకడగా వుండడం చాలా అవసరం. దీనితోపాటిదే గిట్టుబాటుకాని ధరలకు తమ ఉత్పత్తులు అమ్ముకునే దుస్థితి ఉత్పత్తిదారులకు కలుగకుండా తగు జాగరూకత వహించడం. ఈ రెంటినీ సమగతిలో సమన్వయించుకొంటూ రావలసిన బాధ్యతను కాంగ్రెసు గుర్తించింది. అయితే కార్యరూపంలో దీనిని చూపడానికి మరింత జాగరూకత, దీక్ష అవసరం.

సోషలిస్టు విధానానుగుణమైన సమాజనిర్మాణానికి కాంగ్రెస్ నడుంకట్టింది. ఆదాయాలలోని వ్యత్యాసాలను తగ్గించుకుంటూ రావడం ఈ విధానంలోని ఒక ముఖ్యాంశం. గ్రామాలలో భూవసతులకు గరిష్ఠప్రమాణం నిర్ణయించడం మాదిరిగా కాకపోయినా పట్టణాలలో నివసించేవారి ఆదాయాలను పన్నులద్వారా కొంత పరిమితం చెయ్యడానికి కాంగ్రెస్ పూనుకుంటున్నది. ఇది చెయ్యకపోతే సోషలిస్టు విధానానికి సమగ్రత చేకూరదు.

బృహత్పరిశ్రమలలో ప్రభుత్వరంగాన్ని క్రమేణా విస్తరింపచెయ్యడం తన విధానమని కాంగ్రెస్ ఈ ప్రణాళికలో పునరుద్ఘాటించింది. అయితే, ప్రయివేటు పరిశ్రమకుకూడా ఇందు తావు లేకపోలేదు. ఉభయపరిశ్రమలూ ఒకే లక్ష్యంతో, ఒకే యంత్రంలో భాగాలుగా ఇమిడి పనిచెయ్యా లనేది కాంగ్రెసు ఆశయం. చిన్న పరిశ్రమలు, గృహపరిశ్రమలు దేశంలో ఎంత బాగా విస్తరిల్లితే నిరుద్యోగ నివారణ కవి అంతగా సహాయకారులు కాగలవనే సత్యాన్ని కాంగ్రెస్ గమనించింది. ఇది సర్వసాధారణంగా ప్రయివేటు వ్యక్తులచే నిర్వహించబడవలసినవే.

సహకారపద్ధతిలో కాంగ్రెస్ విశ్వాసం అచంచలంగానే ఉన్నది. సహకారం ఉత్తమమైన విధానం కాదని ఎవ్వరూ అనలేరు. సహకార ప్రవృత్తి లోపించడంచేత సహకారవ్యవస్థలు కొన్ని వెర్రితలలు వేస్తున్నాయంటే అది వేరుమాట. వాటిని చక్కదిద్ది సహకార ప్రతిష్ఠను కాపాడడం జరగాలిగాని, అసలు సహకారమే పనికిరా దనరాదు.

క్రొత్త పరిశ్రమలు స్థాపించడంలో వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు ప్రత్యేకంగా గమనించడం, కులమతాది విచక్షణ చెయ్యకుండా తెలివితేటలుగల పేదవిద్యార్థులకు ఉన్నతవిద్యా సౌకర్యాలొనగూర్చడం, గ్రామసీమలకు విద్యుచ్ఛక్తిసదుపాయాలను ప్రత్యేకశ్రద్ధతో కల్పించడం, మొదలైన కార్యక్రమాలెన్నో ఈ ప్రణాళికలో పేర్కొనబడాయి. చదువుకొనే విద్యార్థుల సంఖ్య కడచిన పదేండ్లలో 2.5 కోట్ల నుంచి 4.6 కోట్లకు పెరిగి, తృతీయ ప్రణాళికాంతానికి 6.5 కోట్లకు పెరగనుండడం - ప్రజల సగటుఆయుఃప్రమాణం కడచినఇరువదేండ్లలో 32 నుంచి 47 కు పెరగడం మొదలైనవాటిని కాంగ్రెస్ తృప్తితో సమీక్షించుకొంది.

తృప్తికి అవకాశమివ్వని విషయాలుకూడా లేకపోలేదు. అధికారవ్యామోహం, ముఠాతత్వాలూ పెచ్చుపెరిగిపోవడం, కుల, మత, భాషా విభేదాలు విపరీతంగా ప్రకోపించి భారత సమైక్యానికే ముప్పుతెచ్చే పరిస్థితి కల్పించడం—ఇవి సామాన్యమైన ప్రతిబంధకాలు కావు. వీటిని నిర్మూలించడానికి కాంగ్రెస్ అసాధారణమైన చిత్తశుద్ధిని ప్రదర్శించాలి.

'ప్లాష్' ఎడిటర్‌పై పరువునష్టం కేసు

చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 20:— "ఫ్లాష్ పబ్లికేషన్స్" సంపాదకుడు శ్రీ ఇ. వి. పద్మనాభన్ పై స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాఖలుచేసిన పరువునష్టం దావా చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ కోర్టులో మేజిస్ట్రేటు శ్రీ భాస్కరరాజు విచారణ నిన్న ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ (విద్యుచ్ఛక్తి) చీఫ్ ఇంజనీరు శ్రీ డి. ఆర్. సోమయాజులు తన విధులు నిర్వహించడంలో చేసిన కార్యకలాపాలను గూర్చిపరువు నష్టం కలుగ జేసేటట్లు శ్రీ పద్మనాభన్ ప్రకటించారని ప్రాసిక్యూటర్ కేసు దాఖలు చేశారు. కేసు నేటికి వాయిదా పడింది.

ముద్దాయితరఫున శ్రీ సెహగల్, ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ పి. హనుమంతరావునాయుడు కోర్టుకు హాజరయారు.

కటారిపాలెం హరిజనులపై కేసు

దొమ్మీ సందర్భంగా 44 మంది అరెస్టు

(మన విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 20:— నెల్లూరుకు చెందిన కటారిపాలెం హరిజనులు 71 మందిమీద మొన్న సెక్యూరిటీ కేసును నెల్లూరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) కోర్టులో దాఖలు చేశారు.

కటారిపాలెం ముఖద్వారమైన చైనాబజారులో జరిగినదని చెప్పబడే దొమ్మీ సందర్భంగా ఇరుపక్షాలకు చెందిన నలభైనాలుగు మందిని గత శుక్రవారంరాత్రి అరెస్టు చేశారు. మర్నాడు వారందరినీ సబ్‌జైలుకు రిమాండ్ చేశారు.

గాయపడిన నలుగురిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ త్రవ్వకానికి ఖైదీల వినియోగం

—రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:— నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వత్రవ్వకానికి ఖైదీలను వినియోగించుటకు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

నల్గొండజిల్లాలోని మిర్యాలగూడెం తాలూకాలో రెండున్నర మైళ్ళ మేర కాల్వ త్రవ్వకానికి వీరిని వినియోగిస్తారు.

మిర్యాల గూడెంవద్ద కాల్వ త్రవ్వకం పనిని ప్రైవేట్ కంట్రాక్టరుకు అప్పగిస్తే 10 లక్షల రూపాయలు ఖర్చు కాగలదు. ఖైదీలకు ఈపనిని అప్పజెప్పడంవల్ల మూడున్నర లక్షల రూపాయలతో పని పూర్తి అవుతుంది. దీనితో అరున్నర లక్షల రూపాయల వరకు ఖర్చు మిగులు తేలుతుంది.

కాల్వ త్రవ్వకాలలో పనిచేసే ఖైదీ లందరకు రోజువారీ జీతాలను యిస్తారు. అయితే మామూలు కూలీ రేటులో సగం వంతును మాత్రమే వీరికి చెల్లిస్తారు. అయితే పనిచేసే సమయంలో వీరికి డబ్బు యివ్వడం జరుగదు. జైళ్ళనుండి యిళ్ళకు తిరిగి పోయే సమయంలో మొత్తం డబ్బును వీరికి ముట్టచెబుతారు.

మిర్యాలగూడెం తాలూకాలో మునగాలవద్ద ఈ కాల్వ త్రవ్వకం పని నెలరోజులలో ప్రారంభం కాగలదు. ఖైదీలు పనిచేసే సమయంలో ముళ్ళ తీగ కంచెలు ఏర్పాటు చేస్తారట.

కాని మామూలు జైళ్ళలో వలె ఈ ఖైదీలను గదులలో నిర్బంధించడం కూడా ఉండదట.

ప్రపంచ బ్యాంకు కార్య నిర్వాహకవర్గం

వెనుకబడిన దేశాల ప్రాతినిధ్యం పెంచాలని

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ విజ్ఞప్తి

వియన్నా, సెప్టెంబరు 20:— ప్రపంచబ్యాంకు ఉన్నత కార్యనిర్వాహక వర్గంలో వెనుకబడిన దేశాలకు ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వాలని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

వియన్నాలో జరుగుచున్న ప్రపంచ బ్యాంకు సమావేశంలో ప్రసంగిస్తూ వెనుకబడిన దేశాలలో తగిన నిపుణుల కొరత ఫలితంగా, ప్రపంచబ్యాంకు కార్య నిర్వాహక వర్గంలో భౌగోళికంగా అందరకు ప్రాతినిధ్యం యివ్వడానికి జరిగిన ప్రయత్నాలు ఫలించలేదన్న విషయాన్ని గుర్తిస్తున్నానని ఆయన అన్నారు.

తమ దేశాలలో నిపుణుల కొరత వున్నప్పటికీ, ప్రపంచ బ్యాంకుకు సరియైన నిపుణులను, అధికారులను వెనుకబడిన దేశాలు పంపాలని, అవసరమయితే శాశ్వతంగా కాక, తాత్కాలిక పద్ధతిపైన వారి నిపుణులను అందజేయాలని శ్రీ మొరార్జీ సూచించారు.

ఇండియా తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను అభివృద్ధి పథకాలను అమలు జరపడానికి సహాయపడగలమని అభివృద్ధి చెందిన దేశాలు ముందుకు వచ్చినవని, ఇందుకు తానెంతో హర్షిస్తున్నానని శ్రీ మొరార్జీ అన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ యింకా యిలా అన్నారు: "సకాలంలో ప్రణాళికా పథకాలకు సహాయం అవసరమని క్రమంగా ఇతర దేశాలు గుర్తిస్తున్నందుకు నేనెంతో సంతోషిస్తున్నాను. స్వల్ప వాయిదా పద్ధతిపై కాకుండా, సులభ పద్ధతిపై అప్పులను యివ్వడం అవసరమని కూడ గుర్తిస్తున్నారు. ఇది ఎంతో హర్షించవలసిన విషయం."

"ఇండియా ఆర్థిక వ్యవస్థ తన కాళ్ళపై తానే నిలబడగల దశకు ఎప్పుడు చేరుకోగల దనే సమస్యపై వాదోపవాదాలకు దిగడం నాకిష్టం లేదు."

"ఈ కొద్ది సంవత్సరాలలో మేము సాధించిన విజయాలు తక్కువేమీ కాదు. ఈ విజయాలు అత్యద్భుత మైనవి కాకపోవచ్చు. కాని మరేమంత తక్కువయినవి మాత్రం కావు.

"మిత్ర దేశాలు వెనుకటివలెనే సహకరించిన పక్షంలో, మా ప్రయత్నాలు తప్పక ఫలిస్తాయి. అయితే ఇందుకు మా ప్రయత్న లోపం కూడా వుండరాదు."

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం గురించి మాట్లాడుతూ ఈ సంస్థను మరింత విస్తృతం చేయాలని సూచించారు.

దొంగతనానికి శిక్ష

(మన విలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 20:— రెండు కేసులలో ప్రతికేసుకూ రెండు నెలల వంతున కఠినశిక్షను మహమ్మద్ యాకూబ్ అనే తనికి నెల్లూరు అడిషనల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ వెంకటేశ్వరరావు విధించారు. అన్ని శిక్షలు ఏక కాలంలో అనుభవించాలన్నారు.

గతశనివారంనాడు పట్టణపోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. సూర్యనారాయణ, సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ మహబూబ్‌హుస్సేన్, రామమూర్తిలతో కలిసి గూడూరు వాస్తవ్యుడు మహమ్మద్ యాకూబ్ అనే అతనిని ఇక్కడ అరెస్టు చేశారు.

యాకూబ్ అనేక మారుపేరులతో వ్యవహరించి, దొంగతనాలుచేసినట్టు ఆరోపించబడింది.

అనేక వస్తువులను అతనినుండి పోలీసులు స్వాధీనపర్చుకున్నారు.

మేనెల 30న గూడూరు రైల్వే విశ్రాంతి గృహంలో యాకూబ్ ఉండగా కొన్ని వస్తువులను అతనినుండి పోలీసులు స్వాధీనపర్చుకున్నారు.

కువాయిట్, సెప్టెంబరు 19:— అరబ్‌లీగు బలం యిక్కడకు రావడంతో కువాయిట్‌లోని బ్రిటిష్ సైన్యం తొలివటాలం నేడు విమానంలో ఓబ్రేన్‌కు వెళ్ళిపోయింది.

హేమర్‌షెల్డ్‌కు శ్రద్ధాంజలి

(1 వ పేజీ తరువాయి)

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌తో కలిసి ప్రపంచ దేశాల ప్రతినిధులు అందరు లేచి నిలిచి హేమర్‌షెల్డ్ పట్ల తమకుగల గౌరవభావాన్ని వెల్లడించారు.

ఆ తరువాత సమావేశం వాయిదా పడింది. తిరిగి భారత కాలమాన ప్రకారం నేడు రాత్రి ఏడుంబది గంటలకు జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగలదు.

స్వీడన్ అంతటా సంతాప దినం

స్టాక్‌హోమ్, సెప్టెంబరు — హేమర్‌షెల్డ్ మృతితో స్వీడన్ విషాదచ్ఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వ భవనాలు, రాజప్రాసాదం, పార్లమెంటు భవనాలపై జాతీయ పతాకాలను సగం ఎత్తు వరకు దించివేశారు.

తమ దేశీయులలో ప్రముఖవ్యక్తి అయిన హేమర్‌షెల్డ్ దుర్మరణానికి స్వీడిష్ ప్రజల విచారానికి అంతులేదు. ప్రపంచం నలుమూలల నుండి హేమర్‌షెల్డ్ మృతికి విచారాన్ని తెలుపుతూ టెలిగ్రాములు, సందేశాలు స్వీడిష్ విదేశాంగ కార్యాలయానికి కుప్పతిప్పలుగా వచ్చిపడుతున్నాయి.

"నిష్పాక్షిక విచారణజరపాలి"

ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా సూచన

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 20:— మిత్రరాజ్య సమితి కార్యదర్శి హేమర్‌షెల్డ్ మరణానికి దారితీసిన విమాన ప్రమాదం గురించి నిష్పాక్షిక విచారణ జరపాలని ఘనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా సూచించారు.

హేమర్‌షెల్డ్ మృతికి సంతాపాన్ని తెలుపుతూ జనరల్ అసెంబ్లీ అధ్యక్షునకు పంపిన సందేశంలో ఆయన పై సూచన చేశారు.

హేమర్‌షెల్డ్ ప్రయాణం చేసిన విమానం 'అనుమానానికి తావిచ్చే పరిస్థితులలో నేలకూలిందని' దీనిని గురించి విచారణ జరపడం అవసరమని ఎన్‌క్రుమా వివరం చేశారు.

పాకిస్తాన్ శ్రద్ధాంజలి

కరాచీ, సెప్టెంబరు 20:— హేమర్‌షెల్డ్ మృతికి సంతాపసూచకంగా పాకిస్తాన్ అంతటా ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాలను సగం ఎత్తువరకు దించివేశారు.

సినిమా హాళ్ళలోనూ ఒక నిమిషంపాటు నిశ్శబ్దాన్ని పాటించడం జరిగింది.

పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ హేమర్‌షెల్డ్ మృతికి సంతాపాన్ని తెలుపుతూ సందేశాన్ని జనరల్ అసెంబ్లీ అధ్యక్షునకు పంపారు.

మొరార్జీ సంతాపం

వియన్నా, సెప్టెంబరు 20:— ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ హేమర్‌షెల్డ్ మృతిపట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

హేమర్‌షెల్డ్ మృతికి తన ప్రభుత్వం తరఫునా ప్రపంచ బ్యాంకు సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధుల తరఫున సంతాపాన్ని తెలియ జేస్తున్నానని ఆయన అన్నారు.

విజయలక్ష్మీపండిట్ విచారం

కెయిరో, సెప్టెంబరు 20:— హేమర్‌షెల్డ్ మరణవార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందని లండన్‌లో భారత హైకమిషనర్‌గా పనిచేసిన శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రకటించారు.

శాంతి రక్షణకు హేమర్‌షెల్డ్ తనజీవితాన్ని, మేధాసంపత్తిని అంకితం చేసిన వ్యక్తి అని ఆమె ప్రశంసించారు.

హేమర్‌షెల్డ్‌కు శాంతి బహుమతి

రాజాజీ సూచన

మద్రాసు, సెప్టెంబరు 20:— శాంతి రక్షణలో విద్యుక్త ధర్మాన్ని ధైర్యసాహసాలతో నిర్వహించిన వ్యక్తిగా హేమర్‌షెల్డ్‌కు ఆయన మరణించి నప్పటికీ శాంతి బహుమతిని యివ్వాలని శ్రీ రాజగోపాలాచారి సూచించారు.

ప్రపంచ శాంతి బహుమానాన్ని విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చుతూ మృతి చెందినవారికి కూడా యివ్వాలని 'స్వరాజ్య' పత్రికలో వ్రాసిన వ్యాసంలో రాజాజీ పై సూచన చేశారు.

విమానప్రమాదంలో బ్రతికి బయటపడ్డ వ్యక్తి

కోలుకుంటున్నట్లు ప్రకటన

ఎన్‌డోలా, సెప్టెంబరు 20:— హేమర్‌షెల్డ్‌తోపాటు విమానంలో ప్రయాణం చేసి ప్రమాదం నుండి బయట పడిన అంగరక్షకుడు హెరాల్డ్ జూలియన్ ఒంటిపై కాలిన పుండ్లతో బాధపడుతున్నాడు. అయినప్పటికీ అతను ఆస్పత్రిలో కోలుకుంటున్నాడని అధికారులు ప్రకటించారు.

హెరాల్డ్ జూలియన్ ఎక్కువగా నిద్రలో వుంటున్నాడని, ప్రస్తుతం ఎవరూ అతనిని చూడడానికి అవకాశం లేదని ఆస్పత్రి అధికారులు అన్నారు.

రేపల్లెలో 12 కొట్లు పరశురామప్రీతి

(మన విలేఖరి)

రేపల్లె, సెప్టెంబరు 16:— తాలూకా ఆఫీసుముందుగల పెద్ద బజారులో ఉత్తరవైపు 12 కొట్లు సెప్టెంబరు 13వతేదీ మధ్యాహ్నం అగ్నిప్రమాదంవల్ల పరశురామప్రీతి అయినవి.

ఆలోచనలు

ఇన్ని ఆలోచన లేమిటా అని ఆలోచిస్తున్నా....

"ఏం చేస్తున్నావు?"

"ఆలోచిస్తున్నా"

"ఏ మాలోచిస్తున్నావు?"

"ఒక టేమిటి! వెయ్యి విషయాలు ఆలోచిస్తున్నాను. అందులో చెయ్యతగిన వేమిటా అని ఆలోచిస్తున్నాను.....మళ్ళీ అందులో 'మొయ్య' తగినవెన్నా అని ఆలోచిస్తున్నాను... అంటే ఖర్చు విషయం....."

"ఆ తర్వాత, అస లీ సంవత్సరంలో చెయ్యవలసిన వేమిటా అని ఆలోచిస్తున్నాను ... తీరా చేస్తే వాటివల్ల వచ్చే ప్రయోజన మేమిటా అని ఆలోచిస్తున్నాను.....తక్కినవి ఏమున్నీ అలా పెట్టి, ముందీ పనులు చెయ్యడం మంచిదేనా? అని ఆలోచిస్తున్నా.....

"ఒకవేళ అలా ఈ పని ముందు చేస్తే తక్కిన వాటి గతేమిటి? అని ఆలోచిస్తున్నాను.. మళ్ళీ క్రొత్తవను లొచ్చిపడితే ఎలాగా అని కూడా కొంచెంసేపు ఆలోచించా.....అటు తర్వాత అసలు నా కిన్ని ఆలోచన లేమిటా? అని ఆలోచించా.....

"మానవుడైన తర్వాత ఆలోచించకుండా వుండటం సాధ్యమా అని కూడా ఆలోచించా... అసలు నే నీ భూమిమీద పుట్టి చేసిం దేమిటా అని ఆలోచించా....అన్నీ ఆలోచనలే.....ఎన్నని చెప్పను?.....

"ఒక భావమంటూ రావడం, దానిచుట్టూ దారప్పోగుల్లాల్లే లక్ష ఆలోచనలు గబగబా చుట్టుకుపోతూ.....ఇలా వుంది నా సంగతి...మరి మీ రేం ఆలోచిస్తూ వుంటారో నాకు తెలియదు" అన్నారు.

నిజమే, ఒక్కొక్క బుర్రలో ఎన్ని ఆలోచన లుంటాయో, అవి ఎలా ఆ బుర్రను పిసికి ముద్దచేస్తూవుంటాయో ఎలా వర్ణించడం ?......ప్రతివాడిమనస్సులోకి వచ్చే ఆలోచనల్ని ఎప్పటి కప్పుడు రికార్డుచేసే యంత్రం ఒకటి వుంటే—ఎన్ని విషయాలు తెలుస్తాయో.....ఎంత గ్రంథమవుతాయో.....!

కాకపోతే కొందరు కొందరు వ్యక్తులకు వారి వారి తాహతునుబట్టీ పరిస్థితినిబట్టీ ఆలోచనలు వస్తూవుంటాయి. తక్కినవాటిని గురించి ఎక్కువగా ఆలోచించ రనలు...అదీ కొంత మేలే ననిపిస్తుంది.....

చేతులో డబ్బు లేనివాడు—ఇబ్బంది ఎక్కువగా పడుతున్నవాడు—ఎవరిని అప్పు అడుగుదామా ? అని ఆలోచిస్తూవుంటాడు తెల్లారి లేచింది మొదలు.

ఒక చెయ్యి తక్కువని ఆలోచిస్తున్నా....

ఆ వసిలో తిరిగేవాడికి, తక్కిన ప్రపంచమేం కనపడదు. నెమళ్ళు వచ్చి ఎదురుగా ఆడినా, కోయిల లొచ్చి వరండాలో పాట కచ్చేరీ చేసినా వినిపించదు. సుమతిశతకకర్త చెప్పినట్లు "అప్పిచ్చువాడు" ఆ వూళ్ళో వున్నాడా లేడా?" అనే సమస్య ఒకటే ఆతన్ని దాఘిస్తూ వుంటుంది.....

మా వూళ్ళో ఒకాయన వుండేవాడు. ఉదయాన లేచి అరుగుమీద కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తూ వుండేవాడు. "ఏమిటి తాతగారూ అలా ఆలోచిస్తున్నారు?" అంటే—

"ఏం లేదోయ్! గోపన్నగారి బావమరిది తెల్లవారుజామున వెళ్ళిపోయాడట. ఈ వారం రోజులనుంచీ నాలుగో చేతికి వెతుక్కోవలసిన అవసరం లేకపోయింది. మళ్ళీ ఇవ్వాళ ఆలోచన మొదలైంది" అనేవాడు.

"అదేమిటి తాతగారూ! రాత్రి పేరయ్య లింగంగారి అల్లు డొచ్చాడు. పేకాటలో అంత పెద్ద చెయ్యి లేదంటారు..... ఉంటాట్ట పది రోజులు" అనడం.....ఆ మాట వినగానే ఆయన "అట్టాగా! చెప్పవేం....ఈ నది రోజులు నిశ్చింత. ఏం ఆలోచించక్కర్లా..... అయితే వెళ్ళి భోజనం ఎన్ని గంటలకవుతుందో అడిగి వస్తాను" అంటూ అరుగు దిగి పరుగెత్తేవాడు.

మరో ఆయన సులకమించం వాకిట్లో వేసుకొని, గడ్డంక్రింద చెయ్యి పెట్టుకొని—ఆకాశంవంక చూస్తూ కూర్చునేవాడు. ఎంత పొద్దెక్కినా తెలిసేది కాదు.....వంట అంతా అయినతర్వాత భార్య వాకిట్లోకి వచ్చి చూచి "ఏమి టా ఆలోచన! ఆకాశం ఇంకా తిరిగి క్రిందపడలేదనా?" అనేది.

అవి ఆగేదాకా అన్నం తినరా ఏమిటి....

"అది కాదే! ఆ మబ్బు లెలా నడుస్తాయా—అని! ఇందాకట్నుంచీ చూస్తున్నాను—వస్తూనే వున్నాయి.....పోతూనే వున్నాయి. ఆగుతాయేమో లేచివద్దామంటే అవి ఆగందే!" అనేవాడు.

"అవి ఆగేదాకా అన్నం తినరా ఏమిటి? అలా అయితే నే తినిరానా" అనే దావిడ.

"పోనీ, తినొచ్చి ను వ్విక్కడ కూర్చో! అప్పుడు నే వెళ్ళి తినొస్తా.....నవరో ఒకరం ఇక్కడుంటే సరి.....అసలు మబ్బులు ఆగుతాయో లేదో చూడాలి" అనేవాడు.

"కడుపునిండా తిండి వుండి .... ఇతర ఆలోచనలు లేనివాళ్ళకు ఇలాటి ఆలోచనలే అన్నీ మరి..... కడుపునిండక కటకటలాడేవారికి ఆకాశంవంక చూచే అవకాశ మెక్కడ?.... తల పైకెత్తకుండా, చెమట వోడ్చి చాకిరీ చెయ్యడం....చేతిలో నాలుగు వ్రేళ్ళూ నోట్లోకి పోతున్నాయో లేదో చూచుకోవడం—అంతే!

ఆలోచన ఎందుకు రాలేదా అని ఆలోచన....

కొందరు జీవితమంతా ఒకే ఆలోచన చేస్తూ వుంటారు.....ఒకాయన - "బ్రతికి వుండగా ఒక ఇల్లు కట్టాలని వుంది.....కాని అది ఏ వూళ్ళో కట్టడమా అనే దింకా తేలలేదు" అంటాడు.

"బస్తీలోనే కట్టండి.....కావాలంటే అద్దె వస్తుంది" అంటారు విన్నవాళ్ళు.

"అదే నేమా ఆలోచిస్తున్నా...మొత్తానికి బస్తీలోనే కడతా ..... కాకపోతే ఏ బస్తీలోనా అని ఆలోచిస్తున్నా....."

"హైదరాబాదులో కట్టండి! మళ్ళీ ఇంకో చోట దేనికి! మన రాజధాని గదా! అద్దెలకు లోటుండదు గదా!" అని ఎదటవారి సలహా.....

"ఆ సంగతీ ఆలోచిస్తున్నా....అసలు ఆంధ్రప్రదేశ్ రాగానే కట్టవలసింది.....ఇంత ఆలస్య మెందుకు చేశానా! అని ఆలోచిస్తున్నా.. అప్పుడు ఆ వూరు వెళ్ళా..స్థలాలు అమ్ముతున్నారని విన్నా....కాని కొందామనే ఆలోచన ఎందుకు రాలేదాఅని ఆలోచిస్తున్నా"నంటాడు.

మరొకర్ని పలకరిస్తే "ఇప్పు దున్న ఆలోచనల్లా ఒక్కటే......ఒక కారు కొందామని... అది నెరవేరితే గాని రెండో ఆలోచన బుర్రకి తట్టేటట్టుగా లే దసలు...." అంటాడు.

"ఎన్నాళ్ళనుంచి ఆలోచిస్తున్నారు కారు కోసం!" అని ప్రశ్నిస్తే.............

"ఇప్పుడా! ఆరేళ్ళనుంచి ఆలోచిస్తున్నా... ఎప్పుడూ ఏదో ఒక ఇబ్బంది వస్తూనే వుంది... ఇక తప్పదు....కొనెయ్యాలి..."అంటాడు అతి దీనంగా.........

ఇలాటి ఆలోచనలు ఆయువు వున్నంత వరకూ వుండేవి....అందువల్ల వాళ్ళకు ఇతర ఆలోచనలు అట్టే వచ్చేందుకు అవకాశం వుండదు....పైన చెప్పిన పెద్దమనిషికి ఎవరైనా వుత్తరం వ్రాయవలసివస్తే —చివర వ్రాసేవారు: 'కారు కొనడం ప్రయత్నం ఎంత వరకు వచ్చింది'? అని. అది 'చిత్తగించవలెను' 'సెలవు' 'ఉంటాను' అనే మాటల్లో ఒక మాటగా మారిపోయింది ఆయనగారికి వ్రాసే వుత్తరాల్లో............

కాశికా! నే కారు కొంటున్నాగా.... అందులో వెళదాం

ఆయనగారు వ్రాసే వుత్తరాల్లో 'కారు కొనడం ఇంకా పడలేదు...ఈనెలలో గట్టిగా ప్రయత్నిద్దామని ఆలోచిస్తున్నాను..కొనగానే మీకు తెలియజేస్తాను...అసలు వీలైతే కారు వేసుకొని ముందుగా మీ వూరే రావాలను కొంటున్నాను" అని వ్రాసేవారు.

ఎవరన్నా ఏ కాశియో, రామేశ్వరమో వెళ్ళాలనుకొంటే —"ఎందుకు—అంత తొందరపడతారు? నేను కొన్న తర్వాత ఎలాగూ ఆ వూళ్ళన్నీ వెళ్ళా లనుకొంటున్నా... నాతో రండి హాయిగా. మీకు రాకపోకల ఖర్చు వుండదు..." త్రోవలో ఎక్కడపడితే అక్కడ ఆగొచ్చు.... అన్ని క్షేత్రాలూతిరుగుబడిగాచూడవచ్చు..అనిచెప్పేవాడు.

భార్యకు ఒళ్ళుమండి "ఎక్కడ పడితే అక్కడ ఆగడం.... కారు చెడిపోతేనా?" అనేది. ఆయనగారి కెక్కడలేని కోపంవచ్చే దామాటతో.

మా మిత్రు డొకాయన ఎప్పుడు కనిపించినా "ఒక నవల వ్రాయాలని ఆలోచిస్తున్నా సార్!"

"మరి వ్రాసేయండి! ఇంకా ఆలోచన దేనికి?..." అంటారు అవతలవాళ్ళు.

"ఆలోచన నవలను గురించి కాదు...అది చారిత్రాత్మకమా?.... సాంఘికమా? అని ఆలోచిస్తున్నా.....కొందరు పౌరాణికం వ్రాయండి, పాఠ్య గ్రంథంగా పెడతా రంటున్నారు...మా ఆవిడ ఇంకా పురాణా లేమిటి? చక్కని సాంఘిక నవల వ్రాసి అవతలపారెయ్యండి... జనం చదువుకొంటారు. మెచ్చుకొంటారు.

సాంఘికమే వ్రాయండి తీస్తే ఫిలిం తియ్యొచ్చు

"అన్నట్టు పనికి వస్తే ఎవరన్నా ఫిలిం తీస్తారు. పంపితే ఏ అయిదువేలో పంపుతారు— కొంటే పొలం కొందాం...లేదా ఇల్లు కట్టద్దాం....లేదా దాని పిల్ల పెళ్లిచేద్దాం" అంటుం దావిడ.........

"మనకు చారిత్రాత్మకమైన నవలలు బొత్తిగా తక్కువైపోయాయి. సాంఘిక నవలలు చాలామంది వ్రాస్తున్నారు..తెల్లారిలే బోలెడు వస్తున్నాయి.....మీరూ అదే వ్రాయడమేమిటా? అని నా ఆలోచన" అంటా డొక మిత్రవర్యుడు.

దాంతో రచయితగారి ఆలోచన ఆలోచనగానే వుండిపోతుంది...ఇలా కాలం దొర్లిపోతూ వుంటుంది....ఆయన ఏ నవలా వ్రాయడు..... చివరకు కథకూడా వ్రాయడు.........

ఒక రచయిత అన్నాడు "మళ్ళీ మళ్ళీ చిన్న చిన్న పుస్తకా లేమిటి? భాగవతం తీసుకొని పాటలక్రింద రాసేద్దామని వుంది" అని.

"వాటికి రాగం, తాళం అన్నీ అమర్చి వ్రాస్తారా?...."అని ప్రశ్న

"అదే ఆలోచిస్తున్నా...అలా వ్రాద్దామా, భావకవిత్వంలాగా వ్రాసిపారేద్దామా! అని ఆలోచిస్తున్నా— ఎలాగైనా, ఏదైనా, ఒక గ్రంథం వ్రాయాలి.....బాగా ఆలోచించి. ఇక ఏడాదిలోగా ఏదో ఒకటి తేల్చివేస్తా......" అంటాడు పాపం......

ఇలా ఎన్నెన్నో ఆలోచనలు వస్తూ వుంటాయి వ్యక్తులకు. "ఆలోచించడం" అనే ఆలోచనగా జరిగే విషయం.... కొందరికిఆలోచనలు వెంటనే వస్తాయి. కొందరికి ఒక భావాన్ని మెదడులో పాతిపెట్టి నీళ్ళు పొయ్యగా పొయ్యగా ఎప్పటికో మొలిచి పొట్ట పొదల్లే ప్రాకి పిందెలు పడతాయి......

కొందరి మెదళ్ళలో అదేం విచిత్రమో, గింజలు కుళ్ళి ఇసుక మొలవనే మొలవవు.

—రావూరు.

'కాటంగాలో బలాన్ని బలంతో ఎదుర్కొంటాము'

కాంగో ప్రధాని అదౌలా హెచ్చరిక: ఇందుకు సైన్యాలను సిద్ధపరచినట్లు ప్రకటన

కామినాస్థావరం కాటంగా సైన్యం స్వాధీనం కాలేదని వెల్లడి

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 20:— కాటంగాలో "బలప్రయోగాన్ని బలప్రయోగంద్వారానే ఎదుర్కొనడానికి" కాంగోలీస్ సైన్యాలు సర్వసన్నద్ధమై వున్నవని కాంగోలీస్ కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ సిరిల్లి అదౌలా నిన్న రేడియోలో పేర్కొన్నారు.

కాటంగాకు వెళ్లడానికి ఆయత్తం కావలసిందన్న ప్రభుత్వం విజ్ఞప్తిని మన్నించడానికి సిద్ధంగా వుండవలసిందని ప్రజలకు శ్రీ అదౌలా విజ్ఞప్తి చేశారు.

ఎన్‌డోలా వద్ద విమాన ప్రమాదంలో అసువులు బాసిన సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్, ఒక గ్రాము రాగికంటె ఒక గ్రాము యురేనియం కంటె మానవుని ప్రాణం విలువ తక్కువ అని భావించే ఆర్థిక వర్గాలకు బలియై పోయారని శ్రీ అదౌలా అన్నారు.

కాటంగాను కాంగోలో చేర్చడం జరగకపోతే కాంగోలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ఈ లక్ష్యాన్ని సాధించడం అసంభవం కాగలదనే ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికారవర్గాలవారు అన్నారు.

శ్రీ హామర్‌షెల్డ్ దుర్మరణం కాంగోలీస్ నాయకుల సంకల్పాన్ని దృఢతరం చేసిందని కూడా వీరు అన్నారు.

కామినాకాటంగా బలాలవశంకాలేదు

ఉత్తర కాటంగాలోని కామినా స్థావరం వద్ద పోరాడుతున్న సమితి బలాలు కీలక ప్రాంతాలను కాపాడుకొనే నిమిత్తం వెనుకంజ వేయవలసి వచ్చినదని సమితి ప్రతినిధి ఒకరు న్యూయార్కులో నేడు అన్నారు.

కామినా స్థావరం పూర్తిగా తమ కైవసమైనదన్న కాటంగా సైన్యం ప్రకటన నిజంకాదని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

కాటంగా ప్రెసిడెంట్ శ్రీ మొయిసే షోంబే ఉత్తర రొడీషియాలోని ఎన్‌డోలావద్ద యుద్ధ విరమణ పై సంభాషణలు మొదలుపెట్టిన సమయంలోనే కాటంగా సైన్యం యీ వార్తను ప్రకటించింది.

కామినా స్థావరంవద్ద వున్న 300 మంది గూర్ఖా సైనికులను, కొందరు స్వీడిష్ సైనికులను కాటంగా సైనికులు, 5000 మంది ఆటవిక జాతులవారు మూడురోజులుగా ముట్టడిస్తున్నారు. మొత్తం స్థావరాన్ని కాపాడుకొనడం కష్టమవుతున్నందున వీరు వెనుకంజ వేయవలసి వచ్చింది.

ఓబ్రియన్ ఉపసంహరణకు సమితి సుముఖత్వం

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 19:— కాటంగాలోని పరిస్థితి చక్కబడడానికి వీలుగా కాటంగాలోని సమితి ప్రతినిధి డాక్టర్ కోనార్ ఓబ్రియన్‌ను పిలిపించి వేసుకొనడానికి సమితి సుముఖంగా వున్నదని యిక్కడి అధికార వర్గాలవారు అన్నారు.

కాటంగాలోని సమితి ఫ్రెంచి ప్రతినిధి జార్జెస్ డ్యు అవ్‌రెట్ న్యూయార్కునుంచి యిక్కడకు త్వరలోనే రావచ్చునని సమితి ప్రతినిధి ఒకరు అన్నారు. ఆయన కాటంగాకు వచ్చి ఏమిచేసేదీ తనకు తెలియదన్నారు.

అల్బర్ట్‌విల్‌లో పోరాటం

ఉసుమ్‌బురా, రువాండా, ఉరుండీ, సెప్టెంబరు 19:— మిత్రరాజ్యసమితి సేనలకు, కాటంగా బలాలకు మధ్య కాటంగాకు ఈశాన్యంగా వున్న అల్బర్ట్‌విల్ వద్ద తిరిగి పోరాటం సంభవించిందని యిక్కడకు చేరుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

అరగంటసేపు రైఫుల్ కాల్పులు జరిగి, ఆ తర్వాత ప్రశాంతి నెలకొన్నదట.

ఆదివారం రాత్రికూడా యిక్కడ చెదురుగా కాల్పులు జరిగాయి. అల్బర్ట్‌విల్‌లో పరిస్థితి అగమ్యంగా వుందని వార్తా సౌకర్యాలు విచ్ఛిన్నమైనాయనీ తెలుస్తున్నది.

లియోపాల్డ్‌విల్ నుంచి కాటంగా హైకమిషనర్‌గా వెళ్లిన శ్రీ ఏగిడే బాష్‌మి డేవిడ్‌సన్ నేడు యితర ఉద్యోగులతోపాటు తిరిగి లియోపాల్డ్‌విల్‌కు వచ్చారు.

అల్బర్ట్‌విల్‌లో సమితి ఆసుపత్రిపై కాటంగాసేన దాడి

లియోపాల్డ్‌విల్, సెప్టెంబర్ 20:— అల్బర్ట్‌విల్‌లోని సమితి ఆసుపత్రిపైన కాటంగా సైనికులు సెప్టెంబరు 16, 17 తేదీలలో దాడిచేయగా ఆ దాడిని మిత్రరాజ్య సమితి గూర్ఖా సైనికులు తిప్పికొట్టారని సమితి ప్రతినిధి ఒకరు నిన్నఇక్కడ తెలియజేశారు.

సాయుధ మోటారుల సహాయంతో గూర్ఖాలు కాటంగా సైనికులతో భీషణ సమరానికి దిగి ఒకరిని చంపి,మరొకరిని ఖైదీగా పట్టుకున్నారని కూడా ఆయన అన్నారు.

ఆసుపత్రికి నష్టమేమీ జరగలేదు. రోగులు అందరూ క్షేమంగా వున్నారు.

ఇంతకుపూర్వం కాటంగా సైనికులు ఒక రైల్వే కేంద్రంపైన, విమానాశ్రయంపైన దాడిచేశారు. కాని వారిని గూర్ఖా సైనికులు చెదరగొట్టారు.

కాంగోలో భారతీయ సైనికులపై ఆరోపణకు కృష్ణమీనన్ సమాధానం

లండన్, సెప్టెంబరు 19:— కాంగోలో భారతీయ సైనికులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారంటూ బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ఆరోపించడం "సిగ్గుచేటు" అని ఇండియా రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇవాళ అన్నారు.

మిత్రరాజ్యసమితి సమావేశాలకుగాను ఢిల్లీ నుంచి న్యూయార్కుకు వెడుతూ శ్రీ మీనన్ లండన్ విమానాశ్రయంలో ఆగారు.

బి బి సి టెలివిజన్ ప్రతినిధి ఒకరు ఆయనను కలుసుకుని, కాటంగాలో భారతీయ సైనికులు క్రూరంగా ప్రవర్తించినట్లు జరిగిన ఆరోపణలను శ్రీ నెహ్రూ విచారించ నున్నట్లు వెలువడినవార్తపై వ్యాఖ్యానించవలసిందనికోరారు.

ఆయన ఇలా సమాధానం చెప్పారు: "బి బి సి చేసిన ఆరోపణలు తప్పమరే ఆరోపణలు లేవు. "ఇవి సిగ్గుచేటయినవి."

కాంగోలో సైన్యాలను వుంచదలచుకున్నారా అని అడగగా శ్రీ మీనన్ ఇలా సమాధానం చెప్పారు: "అక్కడ భారతీయసేనలేవీ లేవు. అక్కడవున్నవి సమితి సేనలు."

సర్ పాల్‌గోర్–బూత్ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 19:— కాంగోలో మిత్రరాజ్యసమితి చర్యలకు తన ప్రభుత్వం అవరోధాలు కల్పించలేదని, ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్—బూత్ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

కాటంగా లీనీకరణపై తుదివరకు పోరు

కొనసాగించడానికే అదౌలా ప్రభుత్వం నిర్ణయం

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 20:— [illegible]

పంచదార రవాణాకు మండలాలు

కేంద్రానికి మద్రాసు ప్రభుత్వం సూచించినట్లు ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 19:— [illegible]

ఇండియా తటస్థ విధానానికి కాంగ్రెస్ ధ్రువీకరణ

ఎన్నికల ప్రణాళిక ముసాయిదా వివరాలు

ఢిల్లీ, సెప్టెంబరు 20:— అందరితో స్నేహంగా శాంతిగా ఉంటూనే సైనికకూటాలలో సంధులలో చేరకుండా తటస్థంగా ఉండాలన్న భారతప్రభుత్వ విధానాన్ని నిన్న విడుదల చేయబడిన కాంగ్రెసు ఎన్నికల ముసాయిదా ధ్రువపరుస్తున్నది.

(ఈ ముసాయిదాలోని కొన్ని భాగాలను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రచురించింది. మిగతా భాగాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాము, —ఎడిటర్)

సంపూర్ణ నిరాయుధీకరణ దశలవారీగానే సాధ్యమయినప్పటికీ ,దానిపై నిర్ణీత దృక్పథం ఉండాలనే కాంగ్రెసు ప్రకటించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించడాన్ని ఈముసాయిదా ప్రత్యేకంగా నిరసించింది. ఈ చర్య ప్రపంచ ఉద్రిక్త పరిస్థితిని మరింత అధికంచేయవచ్చునని, యుద్ధానికి గల అవకాశాలను కూడా అధికం చేయవచ్చునని ఈ ముసాయిదా పేర్కొన్నది.

పాఠశాలల వయస్సుకు తక్కువ వయస్సుకల పిల్లల సంక్షేమ కార్యక్రమాల విషయంలో 6—11 సంవత్సరముల మధ్య వయస్సుకల పిల్లలకు నిర్బంధోచితవిద్య గరుపబడుతుందని ఈ ముసాయిదా ప్రకటిస్తున్నది. సాధ్యమయినచోట్ల లో ప్రజల సహకారంతో పిల్లలకు మధ్యాహ్న పూజన సదుపాయం, యూనిఫారం దుస్తులు సమకూర్చబడతాయని కూడా ముసాయిదా చెప్పుతున్నది.

పారిశ్రామికీకరణవేగాన్ని అధికంచేయడానికి, అదనపు సాధన సంపదలు సాధించడానికి ప్రభుత్వ రంగాన్ని విస్తృతంచేయాలని ప్రభుత్వం 1956 లో చేసిన పారిశ్రామిక తీర్మానాన్ని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక పునరుద్ఘాటిస్తున్నది. అయితే, ప్రభుత్వ ప్రయివేటు రంగాలు ఒకే యంత్రంలోని రెండుభాగాలవలె కలసి కృషిచేయాలని ముసాయిదా నొక్కిచెప్పుతున్నది.

విద్యా, పరిపాలనా రంగాలలో ఉపయోగించవలసిన భాష విషయంలో ఈ ముసాయిదా కాంగ్రెసు విధానాన్ని మరొకసారి నొక్కి వక్కాణించింది. భాషాసమస్యపై ఇటీవల ముఖ్యమంత్రులు తీసుకున్ననిర్ణయాన్ని ఇది ఆమోదించింది. దేశంలోని భాష లన్నిటికీ దేవనాగరిలిపిని ప్రవేశపెట్టాలన్న భావాన్ని ముఖ్యమంత్రులు అంగీకరించారు. అయితే దానిని ప్రజలపై బలవంతంగా విధించరాదని వారు నిర్ణయించారు.

మద్యపాననిషేధాన్ని ఉంచాలనీ, ప్రోత్సహించాలనీ కాంగ్రెసు ప్రకటించింది.

కుటుంబ నియంత్రణ, సంతాన నిరోధం తగిన రీతిలో అనుసరించని పక్షంలో ప్రజల జీవన ప్రమాణం చాలా మందంగానే ఉంటుందని, నిరుద్యోగ సమస్య మరింత కష్టం అవుతుందని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ముసాయిదా విశదం చేసింది.

దేశ పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలో శ్రామిక వర్గం పాత్ర విషయం వివరిస్తూ, పారిశ్రామికాభివృద్ధి వేగం, దానిగుణ గణాలు కార్మిక సామర్థ్యం మీదనే ఆధారపడిఉంటాయని ఈ ముసాయిదా పేర్కొన్నది. అందుచేత కార్మికశిక్షణకు సంక్షేమానికి అధికశ్రద్ధ వహించటం అవసరమనీ వారిని నానాటికి అధికంగా పరిశ్రమల నిర్వహణలో భాగస్వాములను చేయడానికి కృషిజరగాలని ప్రణాళిక విశదంచేసింది.

జాతీయాదాయం ప్రస్తుతం ఉన్న 8 శాతం నుండి 11 శాతానికి పెరగాలని ఈ ముసాయిదా ఒక లక్ష్యం పెట్టింది. ఈ లక్ష్యాన్ని సాధించేనిమిత్తం, విలాసవస్తువులు, అత్యవసరం కాని వస్తువులు ఉత్పత్తిచేయడాన్ని ప్రోత్సహించరాదని కాంగ్రెస్ ప్రణాళిక చెపుతున్నది. పెట్టుబడులు సమకూర్చుకునే నిమిత్తం పొదుపురేటు పెరగటం అవసరమని, అందుచేత వస్తువాడకాన్ని కంట్రోలు చేయటం అవసరమని కూడా ఇది వివరిస్తున్నది.

ఆర్థికంగా, విద్యా విషయికంగా వెనుకబడిన ప్రజలపట్ల అధికశ్రద్ధ తీసుకోబడుతుందని, సాంఘికసేవలు విస్తృతం చేయబడగలవనీ, ఈ ముసాయిదా హామీ యిస్తున్నది. ఆర్థికంగా వెనుకబడి ఉండడాన్నిఆధారంగా తీసుకుని ఎక్కువ శ్రద్ధ తీసుకోబడుతుందనీ, దీనివలన కుల మతాలతో ప్రసక్తి లేకుండా తక్కువ ఆదాయం కల వారి కందరకు ప్రత్యేకశ్రద్ధ చూపబడుతుందని ఇందులో కాంగ్రెసుపార్టీ వివరించింది.

నిరుద్యోగాన్ని తొలగించటం ఆర్థికాభివృద్ధి [illegible]

హామర్‌షెల్డ్ భౌతికకాయం

విమానంలో పంపడానికి ఏర్పాట్లు

మి.రా.స. న్యూయార్కు, సెప్టెంబరు20:— విమాన ప్రమాదంలో మరణించిన హామర్‌షెల్డ్ భౌతిక కాయాన్ని శుక్రవారంకాని, శనివారంనాడుకాని స్టాక్‌హోమ్‌కు విమానంలో పంపడం జరుగుతుందని మిత్రరాజ్యసమితి ప్రతినిధి యిక్కడ ప్రకటించారు.

హామర్‌షెల్డ్ భౌతిక కాయాన్ని తరలించడానికి అవసరమైన ఏర్పాట్లు చూసే నిమిత్తం కొందరు సమితి అధికారులు రొడీషియాకు వెడుతున్నారు. విమాన ప్రమాదంలో మరణించిన అమెరికన్ ఉద్యోగుల భౌతికకాయాలను న్యూయార్కుకు తీసికొని వెడతారు.

చేసే పథకం విస్తృతంచెయబడుతుందని, ప్రతి రాష్ట్రంలోను ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తిలో నిర్దిష్టమయిన కొంతశాతం దీనికి ప్రత్యేకించబడుతుందనీ కాంగ్రెసు ఎన్నికలప్రణాళిక వివరిస్తున్నది. లఘు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ఈ విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమం అవసరమని కూడా ఈ ప్రణాళిక పేర్కొన్నది.

కాంగ్రెసు విధానమైన సహకారవ్యవసాయాన్ని పునరుద్ఘాటిస్తూ,తృతీయప్రణాళికాకాలంలో దేశమంతటా సేవా సహకార సంఘాలు ఏర్పడగలవని, ప్రజలు అంగీకరించినచోట సాధ్యమయిన చోట సహకారవ్యవసాయం ఏర్పాటుచేయబడగలదని ఈ ముసాయిదా ప్రకటిస్తున్నది.

రెండవ ప్రణాళిక అంతంలో రు. 134 కోట్లుగా ఉన్న దీర్ఘకాలిక ఋణాలు మూడవ ప్రణాళికాంతానికి వ్యవసాయదారులకు సహకార సంఘాల ద్వారా రు. 150 కోట్ల కు పెరగగలవని కాంగ్రెసు ఆశిస్తున్నట్లు ఈ ప్రణాళిక చెపుతున్నది.

సాధ్యమయినంత త్వరలో అన్ని రాష్ట్రాలలో వ్యవసాయ సంస్కరణలు అమలుపరచబడగలవని కాంగ్రెసుపార్టీ హామీయిచ్చింది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే చాలా ముఖ్యమయిన అంశంగా ఉంటున్నదని పరిశ్రమలలో ఇంకా ఇతరరంగాలలోని అభివృద్ధి కూడా వ్యవసాయోత్పత్తుల పెరుగుదల మీదనే ఆధారపడి వుంటుందని ఈ ప్రణాళిక పేర్కొన్నది. అందుచేత వ్యవసాయంలో ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా ఆధునిక పద్ధతులు, విధానాలు అధికంగా అనుసరించాలని, కాంగ్రెసుపార్టీ ప్రకటించింది.

స్వాతంత్ర్యానంతరం దేశం సాధించిన ఆర్థిక సాంఘిక రాజకీయ అభివృద్ధిని సమీక్షచేస్తూ, ఈ కొత్త పరిణామాల తక్షణ ఫలితాలు పూర్తిగా సరైన మార్గంలో లేవని ఈ ముసాయిదా హెచ్చరిస్తున్నది. రాజకీయ అధికార ఆకర్షణ తరచుగా తగవులకు, అనేకమయిన రాజకీయ వర్గాలకు దారి తీసినదని, బంధాలనుంచి విముక్తమయిన శక్తియుక్తులు ప్రజలను తరుచుగా తప్పుడు మార్గాలకు పడిపినవని,భారతదేశంలోని గొప్ప భాష లన్నింటికీ మనరాజ్యాంగం, మన సాంప్రదాయంఎంతో స్వేచ్ఛను, గౌరవాన్ని ఇస్తున్నప్పటికీ భాషకూడా అనేకమయిన చిక్కులకు కారణమయినదని ఈ ముసాయిదాలో కాంగ్రెసు పార్టీ వివరించింది.

వెనుకబడినతనానికి చిహ్నం అయిన కుల మత తత్వాలు భారత ప్రజలు నూతనలక్ష్యాలకు, నూతన ఆధునిక పద్ధతులకు వెళ్ళకుండా నిరోధించడానికి తిరిగితలయెత్తినవని ఈ ముసాయిదా పేర్కొన్నది. ఈ కారణంచేత జాతీయసమైక్యత అతిప్రాధాన్యం వహిస్తున్నదని, జాతీయ సమైక్యత లేకపోతే మూఢవిశ్వాసాలు అభివృద్ధి నిరోధకదోరణులు మన సాంఘిక, ఆర్థిక అభివృద్ధిని నిరోధించగలవనికాంగ్రెసు ప్రకటించింది

నేటి భారతదేశ చిత్తరువులో మూడు ప్రధానాంశాలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి కలవనిచెపుతూ ఈ ముసాయిదా వాటిని ఇలా వివరించింది:

1. 1950 — 51 సంవత్సరంలో దేశంలో 2.4 కోట్లమంది బాలబాలికలు పాఠశాలలకు వెళ్ళగా, ఈ సంఖ్య యిప్పుడు 4.6 కోట్లకు పెరిగింది. తృతీయ ప్రణాళికపూర్తి అయ్యేనాటికి ఇది 6.5 కోట్లకు పెరుగవచ్చు.

2. 1940 — 50 సంవత్సరాలలో దేశంలో సగటు ఆయుఃప్రమాణం 32 సంవత్సరాలు కాగా, అది ఇప్పుడు 47 కు పెరిగింది.

3. మూడవ ప్రధానాంశం సమాజాభివృద్ధి. ఇది పంచాయతీ రాజ్‌కు దారి తీసింది.

గ్రామాలలోని ప్రజాస్వామిక సంస్థలకు అధికారాన్ని వికేంద్రీకృతం చేయుటంలో ఈ పంచాయతీరాజ్ పేర్కొనదగిన ప్రయత్నమని ప్రణాళికా ముసాయిదా వర్ణిస్తున్నది. దేశంలోని ప్రజలలో నూటికి 80 మందికి యిది చాలా ముఖ్యమయిన ఉద్యమమని, దానిఫలితాలు, పరిణామాలు [illegible]

నవంబరులో శాసన సభ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 19:— ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాలం సమావేశం నవంబరు నెల ద్వితీయ పక్షంలో ప్రారంభమౌతుంది. అయితే, తేదీలు యింకా నిర్ణయింపబడలేదు.

కొద్దిరోజులు మాత్రమే జరిగే ప్రస్తుత శాసనసభ ఆఖరు సమావేశమే వచ్చే సమావేశమయినప్పటికీ నూతన సంవత్సరంలో కొత్త శాసనసభ ఏర్పాటు అయ్యేవరకు అవసరమయిన బడ్జెట్టు అంచనాలు మంజూరు చేసేందుకు మరల సమావేశ మయింది.

నాలుగు ప్రధానమైన బిల్లులు శాసనాలు కావలసి యున్నాయి. అవి కౌల్దారీ బిల్లు, పంచాయతులు, వ్యవసాయం, పాడి మార్కెట్లు, కొత్తగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే బిల్లులు.

పంచాయతుల బిల్లు, మార్కెటింగు బిల్లు ఈ సమావేశంలోనే తప్పక చర్చకు రానున్నప్పటికీ మిక్కిలి ప్రధానమైన కౌల్దారీ బిల్లు ఈ శాసనసభా కాలంలో శాసనం కావపోవచ్చును.

ఆయుర్వేద విద్యార్థుల సమ్మె

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం తెలియ చేసింది.

ఆయుర్వేదం, యునాని వైద్యాలలో ప్రాక్టీసు చేయటానికి శిక్షణగరిపే నిమిత్తం మాత్రమే విద్యార్థులు ఆయుర్వేద, యునాని కళాశాలలో చేర్చుకొన బడ్డారని ఆలోపతి వైద్యంలో ప్రాక్టీసు చేయటానికి వీరికి అనుమతి ఇవ్వబడదని.ఇదివరకే చెప్పటం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది.

విద్యార్థుల సమ్మె

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నేడు మూడవనాడు కూడ పరీక్షలకు గైరుహాజరయ్యారు.

ఈ పరీక్షలు సెప్టెంబరు 18 న ప్రారంభమైనవి. మొత్తం 250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.

ప్రాంతీయ కాంగ్రెసు కార్యవర్గం

[1 వ పేజీ తరువాయి]

కాగితాలు ఇవ్వవలసిందిగా తాను అడుగగా, వాటిని ఇవ్వటానికి పి. సి. సి అధ్యక్షుడు నిరాకరించారని ఆయన పర్సనల్ అసిస్టెంటు సమాధాన మిచ్చారని కూడ శ్రీ ఖాన్ సమావేశంలో చెప్పారట.

ఆయన ఈ విషయం చెప్పగానే సభ్యులు కోపావేశాలు ప్రదర్శించారు. పి. సి. సి అధ్యక్షుని ప్రవర్తన ప్రాంతీయ కాంగ్రెసు సంఘానికి అవమానకరంగా ఉన్నదని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అన్నట్లు తెలిసింది.

ప్రాంతీయ కాంగ్రెసు సంఘ కార్యవర్గం నిరసనను పి. సి. సి అధ్యక్షునికి తెలియచేయవలసిందిగా సభ్యులు చైర్మన్‌ను అడిగినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం నియమావళి ప్రకారం తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘంకాంగ్రెసుఅభ్యర్థుల విషయంలో ప్రదేశ్ ఎన్నికల సంఘానికి తన సిఫారసులు చేయవలసి ఉన్నది.

ప్రాంతీయ కాంగ్రెసు సంఘ కార్యవర్గం అభ్యర్థుల విషయం పరిశీలించి సిఫారసులు చేసే నిమిత్తం గత మూడురోజులనుంచి ఇక్కడ సమావేశ మవుతున్నది. కాని పరిశీలకుల నివేదికలు మొదలైన కొన్ని కాగితాలు పి. సి. సి వద్ద ఉండటంచేత ఈ కార్యవర్గం ఏపని చేయలేకపోయింది.

నివేదికల సారాంశాన్ని మాత్రమే నేడు ప్రాంతీయ కాంగ్రెసు సంఘానికి అందించినట్లు తెలిసింది.

ఎ. పి. సి. సి కి తన సిఫారసులపై తుది నిర్ణయాలు చేసే నిమిత్తం ఈనెల 24 న తేదీని ప్రదేశ్ ఎన్నికల సంఘం శ్రీ వల్లంరాజు ఇంట్లో సమావేశ మవుతున్నది.

సమితి కార్యదర్శి పదవి

(1 వ పేజీ తరువాయి)

పునర్నిర్మాణం జరగాలని తిరిగి రష్యా పట్టు [illegible]

శ్రీ యల్. యన్. గుప్తా

రివిన్యూబోర్డు అదనపు సభ్యుడుగా నియామకం

హైదరాబాద్, సెప్టెంబరు 20:— [illegible]

స్వతంత్ర శాసన సభ్యుల అభ్యర్థన

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డుచే త్రోసివేత

ఢిల్లీ, సెప్టెంబరు 19 :— స్వతంత్రులైన శాసన సభ్యులు కాంగ్రెసు శాసనసభా పక్షంలో తమను చేర్చుకోవలసిందిగా అనేక రాష్ట్రాలలో చేసిన అభ్యర్థనను కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడిక్కడ ఒక సమావేశంలో తిరస్కరించింది.

జనరల్ ఎన్నికలు జరుగనున్న సమయంలో ఇలాంటి అభ్యర్థనను ఆమోదించటం సమంజసం కాదని పార్లమెంటరీ బోర్డు భావించింది.

పంజాబ్ మంత్రివర్గంనుండి రావు బీరేంద్ర సింగ్‌ను ఏ పరిస్థితులలో తొలగించినదీ బోర్డు పరిశీలించింది. ఈ విషయములో ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ తీసుకున్న చర్యలను బోర్డు ఆమోదించినట్లు కూడా తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెసుల ఎన్నికల సంఘాలు దరఖాస్తుదారుల పూర్తి జాబితాలను వచ్చేనెల రెండవ వారానికల్లా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించగల వని తెలుస్తున్నది. కేంద్ర ఎన్నికల సంఘం వచ్చేనెల చివరివారంలో సమావేశం అవుతుంది.

బియ్యంవర్తకుల వర్గీకరణ

విజయవాడ రైల్వేడివిజనల్ సూపరింటెండెంట్‌కుఆంధ్ర హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 19 :— విజయవాడ బియ్యం వర్తకుల సంఘం దక్షిణరైల్వే, విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటుపై ఆంధ్ర హైకోర్టులో దాఖలుచేసిన రిట్ దరఖాస్తుపైన న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు ఆదేశాలిచ్చారు.

వ్యాగన్లు కేటాయించే సందర్భంలో రిజిస్ట్రేషన్‌పై దక్షిణ రైల్వేవారు బియ్యం వర్తకులను బియ్యం మిల్లు యజమానులై వుండి వర్తకం చేసేవారుగాను, బియ్యం మిల్లు యజమానులు కాని వర్తకులుగాను రెండు విధములుగా విభజించారు. ఇది చెల్లనేరదని కోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేయబడింది.

దరఖాస్తుదారులకు సంబంధించినంతవరకు ఈ వర్గీకరణను వర్తింపచేయరాదనీ, వారి విషయంలో ఇదివరలో వున్న పద్ధతి ననుసరించాలనీ న్యాయమూర్తి విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటును ఆదేశించారు.

దరఖాస్తుదారుల తరఫున శ్రీయుతులు పి. బాబులురెడ్డి, ఆర్. రామచంద్రరావు, యస్. సర్దార్ వాదించారు.

పారిస్, సెప్టెంబరు 19:— బిజెర్టా విషయంలో ఫ్రాన్సు, టునీసియాలు దాదాపు వప్పందం కుదుర్చుకునే స్థితిలో వున్నాయని యిక్కడి ప్రభుత్వ వర్గాలవారన్నారు.

డ్యూరాండ్ రేఖ సమస్య:

నెహ్రూ ప్రకటనపట్ల పాకిస్తాన్ ఆగ్రహం

కరాచీ, సెప్టెంబర్ 20 :— డ్యూరాండ్ రేఖను గురించి ప్రధాని నెహ్రూ గత ఆదివారంనాడు ఢిల్లీలో పత్రికా విలేఖరులగోష్ఠిలో చేసిన ప్రకటన "అత్యంత విచారకరం"గా వుందని పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ మంజూర్ ఖాదిర్ విమర్శించారు.

డ్యూరాండ్ రేఖ ఇప్పుడు "క్లిష్టమైన విషయమని" ప్రధాని నెహ్రూ అభిప్రాయపడడం, వెనుక ఒకసారి కుదిరిన ఒడంబడికను త్రోసిరాజనడమే నని, "ఏ విధంగా వీలైతే ఆ విధంగా పాకిస్తాన్‌కు హానితలపెట్టే" ఉద్దేశంతోనే శ్రీ నెహ్రూ ఆ ప్రకటన చేశారనీ శ్రీ ఖాదిర్ పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పాకిస్తాన్ పత్రికలు ఇండియా, చైనాల మధ్య వివాదగ్రస్తంగా వున్న మాక్మోహన్ రేఖనుకూడా చర్చలోకి లాగాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య డ్యూరాండ్‌రేఖ ఇదివరకే అంతర్జాతీయంగా గుర్తించ బడిందనీ, కానీ మాక్మోహన్ రేఖకు ఆ విధమైన గుర్తింపు ఎన్నడూ లభించలేదనీ, అందుచేత డ్యూరాండ్‌రేఖపై ఆఫ్ఘనిస్తాన్ వాదంకంటె, మాక్మోహన్ రేఖపై చైనా వాదమే న్యాయమైనదనీ కరాచీలోని 'డాన్' పత్రిక వ్రాసింది.

ప్రధాని నెహ్రూ ప్రకటన "దుశ్చింతతో కూడిన"దనీ, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఆఫ్ఘనిస్తాన్ చేస్తున్న ప్రచారానికి మద్దత్తు ఇవ్వడమే ఆ ప్రకటనలోని ఆంతర్యమనీ స్థానిక వార్తాసంస్థ ఒకటి "అనధికార వర్గాల" వ్యాఖ్యానంగా ప్రకటించింది.

డ్యూరాండ్ రేఖపై శ్రీ నెహ్రూ చేసిన వ్యాఖ్యానం పూర్తి వివరాలకోసం తాము ఎదురు చూస్తున్నట్లు 'డాన్' ప్రకటించింది. వివరాలు చేరగానే, పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఈ విషయమై "తీవ్రమైన ఆక్షేపణ" తెలియజేయ వచ్చునని కూడా 'డాన్' పేర్కొన్నది.

సమితి నిర్మాణంలో మార్పు అవసరం

శ్రీ గ్రోమికో ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబర్ 19:— సమితి ప్రధాన కార్యదర్శి పదవిని రద్దు చెయ్యవలసినదిగా సోవియట్ యూనియన్ కోరుతున్నదని సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

అట్లాంటిక్, వార్సా సంధి రాజ్యాల తరఫున తటస్థరాజ్యాల తరఫున కార్యదర్శి త్రయం వుండాలని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రపంచ సమస్యల పరిష్కారావశ్యకత

నేడు ఎక్కువగా గలదని కృష్ణమీనన్ ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 20:— ప్రపంచాన్ని వేధిస్తున్న వివిధ సమస్యల పరిష్కారావశ్యకత వెనుకటికంటె నేడు ఎక్కువగా కలదని ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ యిక్కడ అన్నారు.

నేడు పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని, మిత్ర రాజ్య సమితి హామర్‌షెల్డ్ ఆకస్మిక మరణం ఫలితంగా పరిస్థితి మరింత విషమించిందని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం శ్రీ కృష్ణమీనన్ నిన్న సాయంత్రం యిక్కడకు వచ్చారు. న్యూయార్కు విమానాశ్రయంలో సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ సి.యస్. ఝా ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు. స్వాగతమిచ్చినవారిలో శ్రీ కృష్ణమీనన్ వైద్యుడు డాక్టర్ విలియమ్ హిట్జిగు కూడా వున్నారు.

పత్రికా విలేఖరుల గదిలో ప్రసంగించదలచారా అని అడుగగా, శ్రీ కృష్ణమీనన్ అందుకు నిరాకరించారు. ప్రపంచం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నదని, నేటి పరిస్థితులలో వివిధ సమస్యల పరిష్కారావశ్యకత ఎంతైనా కలదని అన్నారు.

మిత్రరాజ్య సమితి కార్యదర్శిగా ఎవరిని ఎన్నుకోవడం మంచిదని ప్రశ్నించగా, తగినవ్యక్తిని వెదకడం అవసరమన్నారు. ఒక కార్యదర్శి బదులు ముగ్గురు కార్యదర్శులను ఏర్పాటు చేయాలన్న సోవియట్ ప్రతిపాదనను గురించి చర్చించడానికి శ్రీ కృష్ణమీనన్ నిరాకరించారు.

జనరల్ అసెంబ్లీ ఎజెండాలో బెర్లిన్ సమస్యను చేర్చడం అవసరమా అని ప్రశ్నించగా, అవసరమని తోచిన పక్షంలో, తప్పక ఎజెండాలో మేముచేర్చి ఉండే వారమని సమాధానమిచ్చారు.

బాన్, సెప్టెంబరు 20:— పశ్చిమ జర్మనీ నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఛాన్సలర్ అడెనోవర్‌ను తమ నాయకుడుగా క్రిస్టియన్ డెమోక్రాటిక్‌పార్టీ ఎన్నుకున్నది.

ప్రముఖ బిస్కట్ వ్యాపారులంతా బిస్కట్లను
TRAYONS ట్రేయోఫేన్‌లో ప్యాక్ చేస్తారు

JWT/TR-1374

ట్రావెన్‌కూర్ రేయాన్స్ లిమిటెడ్ విక్రయ కార్యాలయం: 150 ఎ, మౌంట్‌రోడ్, మద్రాసు-2

డస్తూరీ నిపుణులు

గరీబ్



"దానిని మన కెమిస్టుల దగ్గరకు తీసుకు వెళ్ళు"

"కెమిస్టుల దగ్గరకా? ఎందుకు?"

"వాళ్ళు అనేకరకాల డాక్టర్ల దస్తూరీలతో పరిచయం వున్నవాళ్ళు. ఎంతటి దస్తూరినైనా చక్కగా చదువుతారు"

'అనాసిన్'

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది



Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

తెలుగు వున్నకాలు అమ్ముటకు ఆంధ్రప్రదేశ్ లంతటా ఏజంట్లు కావలెను. తగిన కమీషను, ఇతర అలవెన్సు యివ్వబడును. వివరములకు: బాక్సు నం. 1105, కేర్ ఆఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

జ్యోతిషము

పండిత, యం. వి. విద్యానాథశాస్త్రి. జ్యోతిస్సిద్ధ, జ్యోతిషాచార్యతో జాతక—ప్రశ్న—వాస్తు — ముహూర్తాదులకు, గ్రహశాంత్రి చరిత్రలను సంప్రదించండి. అష్టగ్రహకూట భయాభయఫల నిర్ణయ శాంతులతో మానవారి సంశయ ఫలములు రు. 4 — మాడుప్రశ్నలకు ఫలితములు రు. 2 — పోస్టేజీ అవసరము. సమస్యతోడి—స్వామ, లేకున్నచో పూర్తిపేరులో ఒక వున్నము పేరును పంపండి.

శ్రీ శారదా విద్యాపీఠం—ఏలూరు.

ప్రకటన

కృష్ణాజిల్లా పరిషత్ - చిలకలపూడి

కృష్ణాజిల్లా పరిషత్తు పంచాయితీ సమితులలో గ్రామసేవికల ఉద్యోగములకు ది. 10—10—61 వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. అర్హత గలిగిన అభ్యర్థులు పిలువ బడినప్పుడు కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసులో జిల్లా సెలక్షను కమిటీ ఎదుట యింటర్వ్యూ నిమిత్తము తమ స్వంత ఖర్చులతో హాజరు కావలయును. సెలక్టు అయిన అభ్యర్థులు కొద్దిగా పొందవలెను. దరఖాస్తులు ఈ దిగువ వివరము లతో పంపుకొనవలెను.

1. అభ్యర్థి పేరు :
2. తండ్రి పేరు :
3. ప్రస్తుత చిరునామా :
4. స్థిరనివాసపు చిరునామా :
5. పుట్టిన స్థలము—తేదీ :
6. విద్యార్హతలు మరియు సాంకేతిక విద్యార్హతలు :
7. గత సంవత్సరములలో అభ్యర్థి ఒక సంవత్సరముపైగా నివసించిన స్థలము యొక్క చిరునామా.
8. లోగడ ఉద్యోగములో ఉండినచో వాటి వివరములు.

దరఖాస్తులు కింద సంతకము చేసిన వారికి పైన నూంచిన తేదీలోగా పంపవలయును. యోగ్యతాపత్రముల నకళ్ళు మాత్రమే బాధ్యతాయుతమయిన ఆఫీసరుగారి సంతకముతో అట్టిపట్టు చేయించి జతపరచి పంపవలయును. ఉద్యోగమునకు కావలసిన అర్హతలు, వయోపరిమితి, యితర నిబంధనలు క్రింద సూచింపబడినవి.

ప్రతి అభ్యర్థి రూ. 5 లు ఏ గవర్నమెంటు ట్రెజరీలో గాని, లేక స్టేటుబ్యాంకులోగాని, "కృష్ణా జిల్లా పరిషత్—జనరల్ ఫండు" కు చెల్లించి, అట్టు చెల్లించిన రసీదును దరఖాస్తుతో పాటు పంపవలయును. షెడ్యూల్డ్ జాతులకు, షెడ్యూల్డ్ తరగతులకు, వెనుక బడిన తరగతులకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు రుసుము చెల్లించ నవసరము లేదు. వారికి నిర్ణయించబడిన గరిష్ఠ వయఃపరిమితి 5 సం. వరకు సడలించ బడును.

షెడ్యూల్డ జాతులకు, తరగతులకు, వెనుక బడిన తరగతులకు, చెందినవారు ఆ యా స్థానిక అధికార తరగతులకు, చెందినవారు ఆ యా స్థానిక తహసీలుదారు వద్ద నుండిగాని, లేక డివ్యూటీ తహసీలుదారు వద్దనుండిగాని, ఆ యా జాతులకు చెందినట్లుగా సర్టిఫికేట్లు తీసుకుని దరఖాస్తులో పంపవలయును.

పై నియమములు తృప్తికరమని దరఖాస్తులు అంగీకరించబడవు. ప్రభుత్వ, లేక యితర స్థానిక సంస్థలయందు ఉద్యోగములలో పూర్తిటయిన వారి దరఖాస్తులు వారి ఆఫీసు ప్రధానోద్యోగి ద్వారా పంపవలెను.

ఉద్యోగము పేరు : గ్రామసేవికలు
జీతము స్కేలు : రు. 50—3—92—4—120
బాధ్యసంఖ్య : పైనుకుబడిన తరగతులు : 9
షెడ్యూల్డు కులములు, లేక తరగతులు 3
ఇతర కులములు : 3, మొత్తము 15.
కనీస విద్యార్హత, మరియు వయఃపరిమితి : ఎస్.ఎస్.ఎల్.సి. లేదా ఇంటర్మీడియట్ పరీక్షలకు అర్హత గల అభ్యర్థులు. 10—10—61 నాటికి 18 సం. లు నిండియుండవలయును. 35 సంవత్సరములు నిండరాదు. 22 సం. పై వారికి ప్రాముఖ్య మివ్వ బడును.

కార్యదర్శి, జిల్లా పరిషత్, కృష్ణా.

పెండర్లు

పాలకొల్లు మునిసిపాలిటి

పనికి పేర్కొన్న పెండరులు మునిసిపల్ కౌన్సిలు 28—9—61 సా.4గం వరకు ఆయనచే అదేరోజు సా. 4—30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో తెరువ బడును. పని పూర్తి చేయుటకు నిర్ణీత దినములు, ధరావతు మొత్తము, పనిని పూర్తి చేసిన తరువాత పెండరు మొత్తములో ఎంత శాతము తిరిగి యివ్వబడునో ఈ క్రింది పట్టికలో చూడుడు.

పని యొక్క పేరు	కంట్రాక్టు పనిని పూర్తి చేయుటకు నిర్ణీత దినములు	కంట్రాక్టు మొత్తం	ధరావతు మొత్తం	పెండరు పనిని పూర్తి చేయుటకు ముందు డబ్బు మొత్తం	పెండరులు తెరువబడిన తరువాత ధరావతు మొత్తం పెంచుట లేక తగ్గించుట
		రూ.	రూ.		
1. ఇంజనీరింగు సూపర్‌వైజరు మరియు పంచాయితీ విస్తరణ శాఖాధికారి కొరకు నివాసపు గృహము నిర్మాణము.	16800—	3—2	420—	2—04 అగ్రిమెంటు	
2. సాంఘిక విద్యా బోధక విస్తరణ శాఖాధికారి వారి మరియు ఎబ్బ సేవిక కొరకు నివాసపు గృహము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3. పరిశ్రమల విస్తరణ శాఖాధికారి మరియు సహకార విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణం	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4. వ్యవసాయ విస్తరణ శాఖాధికారి మరియు వైద్య విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5. బ్లాకు అభివృద్ధి అధికారి కొరకు నివాస గృహ నిర్మాణము	13000—	డిటో	325—	డిటో	డిటో

నిబంధనలు

1. పెండర్లు యీ క్రింది సంతకము చేసిన వారిచేత లేక వారిచే నియమింపబడు అధికార మియ్యబడిన వ్యక్తిచేత 25—9—61 తేదీ పాయంత్రము 3 గంటల 30 నిమిషములకు వరకు కంచికచర్ల పంచాయితీ సమితి ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4గంటలకు వీలు పెండర్లు తెరువబడును.

2. అవసరమైన పెండరు పత్రములు కంచికచర్ల పంచాయితీ సమితి ఆఫీసులో 22—9—61 నుండి 24—9—61 తేదీలో ఆఫీసు పనిచేయు కాలమందు సాయంత్రము 5 గం. ల వరకు ఒక్కొక్క పత్రము 2 రూపాయల 4 చయిపైసలు చలానా కట్టించుకొనికి మాత్రము అమ్మబడును.

3. కంట్రాక్టు పని మొత్తమంతయు కంట్రాక్టరు సంతకము చేసిన తెదేండి పై పట్టి కలోని ఆరవ కాలములో నుదహరించిన నిబంధిత కాలములో తప్పకపూర్తి చేయవలయును.

4. పైపట్టికలో నియమించిన ధరావతు మొత్తము ట్రజరీలో జమకట్టి నమూనా చలానా ప్రతి పెండరుతో విధిగా జతచర్చి పంపవలెను. రెండు దొడల 12 సంవత్సరముల జాతీయ బుణ పత్రములు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిపేరున కుదువపెట్టిన యెడల ధరావతు కట్టినట్లుగా పరిగణింపబడును.

5. నిర్మాణమంతయు యిం.డి.యస్‌లో చెప్పబడిన ప్రకారముగా చేయవలెను.

6. ఆదాయపున్ను బేటకాయి పర్మిషకు సమర్పించిన కంట్రాక్టర్లకు మాత్రమే పెండరు చేయుటకు అర్హులు.

7. పై నిబంధనలకు అరుణముగా లేని పెండర్లు మొత్తముగా తిరస్కరింపబడును.

(సం) కె. చలపతిరావు,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, కంచికచర్ల.

18 మూలికలతో తయారుచేయబడిన ప్రప్రథమ



ఆయుర్వేదిక
వేప్పుమరియు పౌడరు

పూర్వమాలుగా శుభ్రపరచడమంటే ఏ మెన్నా పౌడర్లైనా వాడగలదు కాని, చిగుళ్ళను దృఢ పరచే పదార్థములు వాటిలో ఉన్నవా అని ఆలోచిం చారా ప్రప్రథమ ఆయుర్వేదిక 'విక్కో వజ్రదంతి' వేప్పు మరియు పౌడరు లోగల 18 మూలికలు మీ చిగుళ్లను గుణపరచి, పళ్లను గట్టిగానుం చును తొలిసారి ఉపయోగములోనే ఎంతో ప్రస్ఫుటమిచ్చును

విక్కో వజ్రదంతి
వేప్పు మరియు పౌడరు

VICCO LABORATORIES DADAR T.T., BOMBAY 14.

పంచాయతీ సమితి ఆఫీసు, కంచికచర్ల (కృష్ణాజిల్లా)

టెండరు నోటీసు

కంచికచర్ల పంచాయితీ సమితిలోను, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులోను రిజిస్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండియు, భవన నిర్మాణంలో అనుభవము కలిగిన కంపెనీలవద్ద నుండియు యీ దిగువ నుదహరించిన పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు కాపలెని కోరడ మగుచున్నది.

పని యొక్క పేరు	కంట్రాక్టు పని పూర్తి చేయుటకు నిర్ణీత దినములు	కంట్రాక్టు మొత్తం	ధరావతు మొత్తం	టెండరు పనిని పూర్తి చేయుటకు ముందు డబ్బు మొత్తం	పత్రములు చేయుటకు అయిన ఖరీదు
		రూ.	రూ.		
1. ఇంజనీరింగు సూపర్‌వైజరు మరియు పంచాయితీ విస్తరణ శాఖాధికారి వారి కొరకు నివాసపు గృహము నిర్మాణము.	16800—	3—2	420—	2—04 అగ్రిమెంటు	
2. సాంఘిక విద్యా బోధక విస్తరణ శాఖాధికారి వారి మరియు ఎబ్బ సేవిక కొరకు నివాసపు గృహము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3. పరిశ్రమల విస్తరణ శాఖాధికారి మరియు సహకార విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణం	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4. వ్యవసాయ విస్తరణ శాఖాధికారి మరియు వైద్య విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5. బ్లాకు అభివృద్ధి అధికారి కొరకు నివాస గృహ నిర్మాణము	13000—	డిటో	325—	డిటో	డిటో

నిబంధనలు

1. పెండర్లు యీ క్రింది సంతకము చేసిన వారిచేత లేక వారిచే నియమింపబడు అధికార మియ్యబడిన వ్యక్తిచేత 25—9—61 తేదీ పాయంత్రము 3 గంటల 30 నిమిషములకు వరకు కంచికచర్ల పంచాయితీ సమితి ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4గంటలకు వీలు పెండర్లు తెరువబడును.

2. అవసరమైన పెండరు పత్రములు కంచికచర్ల పంచాయితీ సమితి ఆఫీసులో 22—9—61 నుండి 24—9—61 తేదీలో ఆఫీసు పనిచేయు కాలమందు సాయంత్రము 5 గం. ల వరకు ఒక్కొక్క పత్రము 2 రూపాయల 4 చయిపైసలు చలానా కట్టించుకొనికి మాత్రము అమ్మబడును.

3. కంట్రాక్టు పని మొత్తమంతయు కంట్రాక్టరు సంతకము చేసిన తెదేండి పై పట్టికలోని ఆరవ కాలములో నుదహరించిన నిబంధిత కాలములో తప్పకపూర్తి చేయవలయును.

4. పైపట్టికలో నియమించిన ధరావతు మొత్తము బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిపేరున కుదువపెట్టిన యెడల ధరావతు కట్టినట్లుగా పరిగణింపబడును.

5. నిర్మాణమంతయు యిం.డి.యస్‌లో చెప్పబడిన ప్రకారముగా చేయవలెను.

6. ఆదాయపున్ను బేటకాయి పర్మిషకు సమర్పించిన కంట్రాక్టర్లకు మాత్రమే పెండరు చేయుటకు అర్హులు.

7. పై నిబంధనలకు అరుణముగా లేని పెండర్లు మొత్తముగా తిరస్కరింపబడును.

(సం) కె. చలపతిరావు,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, కంచికచర్ల.

బిజెర్టాలో యథాపూర్వ పరిస్థితిపై సంది

త్వరలో కుదరవచ్చునని ఫ్రెంచి విదేశాంగ శాఖ విశ్వాసం

పారిస్, సెప్టెంబర్ 19:—

గత ఫిబ్రవరిలో ట్యునీషియాకి రంగమైన బిజెర్టాలో సామూలు పరిస్థితులు నెలకొల్ప డంపై ఫ్రెంచి ట్యునీషియాల మధ్య ఒడంబడిక త్వరలో జరగవచ్చునని ఆశాభావాన్ని ఫ్రెంచి విదేశాంగమంత్రిత్వశాఖ ప్రతినిధినేడువెలిబుచ్చారు.

ఇటీవల ఒడంబడిక జరగడానికి అనువైన వాతా వరణంలో రాయబారాలు జరుగుతున్నవని, బిజెర్టా హౌలా, ఏమానస్థావరంచుట్టూ ప్రస్తుతం వున్న ఫ్రెంచి సైన్యాలను తగ్గించడం సంబంధ మనీ కూడా ఈ ప్రతినిధి అన్నారు.

ఫ్రెంచి సేనలు బిజెర్టాపట్టణ ప్రాంతాలలో నిర్మాణాలు చేసిన కంచెలను తొలగిస్తున్నవని ట్యునిస్ రేడియో నేటి ఉదయం ప్రకటించింది.

ట్యునీయస్ నియోగదుస్మూర్ ప్రభుత్వ పత్రిక 'ఆల్ అమర్' నేడు ఒక ప్రకటనచేస్తూ తమ పూర్వపు స్థానాలకు ఫ్రెంచి సేనలను తిరుగుపొందించడం విషయమై నిన్ననాత్రే ఒక ఒడంబడిక కుదిరిందని అన్నది. అయితే ఈ వార్త పారిస్‌లో ఇంకా ధ్రువపడలేదు.

సహకార డిప్లొమా పరీక్షా ఫలితాలు

రాజమండ్రి, సెప్టెంబరు 20:—

ఆంధ్ర స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ వారు 1961 మే నెలలో కొత్త నిబంధనల క్రింద జరిపిన సహకార డిప్లొమా (జూనియర్) పరీక్షలో క్రింది రిజిస్టర్ నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

రాజమండ్రి కేంద్రం : కొత్త రెగ్యులేషన్లు

మొదటి తరగతి :

1791 97 1809 25 29 30 42 56 57 87 94 1900 13 18 26 35 40 54.

రెండవతరగతి :

సాధారణ ప్లాస్ : రాజమండ్రి కేంద్రం :

1792 94 96 98 99 1801 02 04 08 10 11 12 14 16 20 21 23 28 31 32 33 37 40 41 43 48 50 51 52 54 63 64 65 66 69 70 74 75 77 78 79 81 83 85 86 88 89 91 93 96 97 99 1902 03 04 07 08 09 10 11 14 21 25 28 32 37 45 46 47 48 49 50 51 55 56 57 59 60 62 66 1803.

ఆనంతపురం కేంద్రం : కొత్త రెగ్యులేషన్లు:

మొదటి తరగతి :

1982 2016 17 19 40 47 2114 18 40.

రెండవ తరగతి :

1868 69 71 72 73 30 81 83 84 86 87 89 90 91 92 93 96 97 2000 04 07 10 11 12 14 15 21 25 28 29 32 37 33 42 44 45 48 49 50 51 55 56 58 59 60 61 62 64 66 67 68 69 71 73 74 75 76 77 79 81 82 83 84 87 88 90 93 94 95 98 99 2103 05 06 08 10 11 13 16 17 20 21 22 23 24 27 28 29 31 32 35 36 37 42 44 45 46 48.

పబ్లిక్ వారిగా—న్యూ రెగ్యులేషన్లు రాజమండ్రి కేంద్రం : కో—ఆపరేషన్ హిస్టారికల్, జనరల్ మరియు ప్రిన్సిపల్స్ :

1805 13 17 18 34 55 58 61 73 1912 15 20 22 23 24 27 33 38 39 42 64 65.

అనంతపురం : 1978 88.

కోఆపరేటివ్ లా, ఇతర లాలు—రాజమండ్రి కేంద్రం : 1873.

అనంతపురం కేంద్రం : 1988.

ఎకౌంట్స్ ఆఫ్ కూరలో ఎకనామిక్సు, అగ్రికల్చర్ : అనంతపురం : 2102.

బ్యాంకింగ్, జనరల్—సహకారం—రాజమండ్రి కేంద్రం :

1861 73 92 1901 06 22 39 42 52.

అనంతపురం కేంద్రం : 1988.

బుక్ కీపింగ—ఎకౌంట్స్ — రాజమండ్రి కేంద్రం : 1824 61 1901 1952

అనంతపురం కేంద్రం :

1967 70 77 78 79 85 88 98 2001 02 03 05 20 23 24 27 31 39 41 53 63 65 70 72 78 80 85 86 89 91 2101 09 15 19 30 38.

ఆడిటింగ్—రాజమండ్రి కేంద్రం :

1795 1800 05 26 92 1901 06 12 15 17 20 22 23.

అనంతపురం కేంద్రం :

1967 85 88 2001 34 80 85 2107 15 25 26 39 41.

బిజినస్ మేనేజిమెంట్, సెక్రెటేరియట్ ప్రాక్టీస్: రాజమండ్రి కేంద్రం :

1855 92 1906 12 15 22 23 33 42 52 61.

అనంతపురం కేంద్రం : 2039.

పాత రెగ్యులేషన్లు (కో ఆపరేటివ్ సూపర్ వైజర్స్) పార్ట్ ఒకటి: కోఆపరేటివ్ హిస్టారికల్, జనరల్ (ప్రిన్సిపల్స్) (బి) కోఆపరేటివ్ లా, ఇతర లాలు, రాజమండ్రి :

2157 64 65 66 67 71 74 75 77 78 79 90 95 96.

అనంతపురం కేంద్రం :

2226 29 30 33 38 41 42 49 52 54 55 60 61 62 63 66 67 68.

పార్ట్ రెండు: అడిటింగ్ (బుక్—కీపింగ్, అకౌంట్సు) రాజమండ్రి కేంద్రం :

2150 52 54 55 56 63 64 65 71 72 74 78 79 83 2300 2187 2199 2202 2200 2203 05 06 07 08 09 11 14 15 16.

అనంతపురం కేంద్రం :

2218 19 20 21 24 25 27 28 30 31 32 33 34 35 36 38 40 41 42 44 45 46 47 48 49 50 56 57 58 59 69 70 71 72 73 75 76 77 78 79 80 81 82 83 84 85 86 2287 90 91 92 95 96 97 98.

పార్ట్ మూడు : రూరల్ ఎకనామిక్సు (బి) బ్యాంకింగ్ : రాజమండ్రి కేంద్రం :

2149 50 52 53 54 55 56 57 58 59 63 80 81 83 85 86 2217 2300 2301 2253.

అనంతపురం కేంద్రం :

2218 19 20 21 24 25 26 27 29 51 52 56 58 59.

పార్ట్ నాలుగు : బిజినస్ మేనేజిమెంట్, సెక్రెటేరియట్ ప్రాక్టీస్: రాజమండ్రికేంద్రం: 2149 50 63 82 87.

అనంతపురం కేంద్రం: 2218 28 29 54 55.

గ్రీక్ ప్రభుత్వం రాజీనామా : ప్రధాని కారామాన్లిస్ ప్రకటన

ఏథెన్స్, సెప్టెంబర్ 19 :—

పార్లమెంటు తమ ప్రభుత్వం రాజీనామాను చేసి వేసి అందజేయగలదని గ్రీక్ ప్రధాని శ్రీ కాన్‌స్టాంటైన్ కారామాన్లిస్ నేటికాత్రి ప్రకటించారు.

మంత్రివర్గం సమావేశానికి పిమ్మట ఈ ప్రకటన చేసిన శ్రీ కారామాన్లిస్ పార్లమెంటును రద్దుచేసి అక్టోబర్ 29 వ తేదీని ఎన్నికలు జరిపించవలసిందని తాను పాల్ రాజును సలహా యిచ్చానని అన్నారు.

ఏలూరు కళాక్షేత్రం హాలులో శ్రీ కోరాడ పీడ్కోటి ఉత్సవ సమయంలో కూచిపూడి నాట్యప్రదర్శనం చేసిన కుమారి గీతా శేషాచలం

నల్గొండ జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు

త్వరలో మరి మూడు ప్రారంభించే సూచన

నల్గొండ, సెప్టెంబరు 19:—

ఆలేరు, మువ్వగోడె, హుజూర్‌నగర్ బ్లాకులలో మూడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు త్వరలో ప్రారంభిస్తారని నేడు ఇక్కడ తెలున్నది.

జిల్లా సమన్వయ సంఘ సమావేశంలో నిన్న జిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టర్ తులసీదాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపాలనా నివేదికను సమర్పిస్తూ జిల్లాలో ఏడు ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నవని చేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్‌ఖాన్ మాట్లాడుతూ పాడుపు ఉద్యమం, బహుమతి పత్రాల స్కీము క్రింద జిల్లాలో ఇంతవరకూ రు 1.59 లక్షలు ఎనూకైంచని చెప్పారు. బహుమతి పత్రాలలో పెట్టబడి పెట్టడంలో ఈ జిల్లాకు అగ్రతాంబూలం లభించిందన్నారు. జాతీయ అభివృద్ధినిధికానీకాదా లక్ష్యానికి మించి ఈ జిల్లా వీరాభాలు ఇచ్చిందన్నారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. ఎస్. రామస్వామి వాయుడు నమూనాభివృద్ధికార్యక్రమాన్ని సమీక్షను సమర్పించారు.

గృహనిర్మాణ పథకంకు వరంగల్ జిల్లాకు 2 లక్షలు

హనుమకొండలో హౌసింగ్ బోర్డు చైర్మన్ వెల్లడి

వరంగల్, సెప్టెంబరు 19:—

గృహనిర్మాణబోర్డు అధ్యక్షులు శ్రీ రాఘవ రెడ్డి సెప్టెంబరు 15 వ తేదీని హైదరాబాద్‌నుంచి యిక్కడకు వచ్చారు. కలెక్టరులో కలిసి ప్రభుత్వరంగ, దీనితరగతి ఆధాయములు కలవారికి, ఇళ్ళు కట్టుకునేందుకు వరంగల్ మునిసిపల్ పీరియాలోవున్న స్థలాలను పరిశీలించారు.

హనుమకొండ టౌన్ హాలులో సహకార సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు సమావేశమయినారు. ప్రజలు కమక స్థలాలు యిచ్చేట్లయితే బోర్డువారు ప్రజలకు యిళ్ళు కట్టుకోనేందుకు ఎంతసొమ్ము అయినా యిస్తుగలదని, 1961—62 సంవత్సరంలో ఖర్చుపెట్టటానికి రు. 60 లక్షలు సిద్ధంగావున్నాయని చెప్పారు. జరుగుతున్నసంవత్సరంలో ఇళ్ళు కట్టుకునేందుకు వరంగల్ జిల్లాకు ప్రత్యేకం రు. 2 లక్షలు ప్రభుత్వము మంజూరు చేసిందనికూడా వారు చెప్పారు.

వరంగల్ మునిసిపాలిటీవారు గత 20 యేండ్ల నుండి యిట్టిసమస్యకోసమని రు. 5 లక్షలు కూడ బెట్టారుదాని ఖర్చు చెయ్యటానికి ఇంతవరకు ధైర్యం చిక్కలేదు.

వరంగల్‌లో శాంతిభద్రతలపరిరక్షణ

వరంగల్, సెప్టెంబర్ 19:—

"శాంతి భద్రతల పరిరక్షణార్థం వరంగల్లులో పోలీసులు రేయింబవళ్ళు ప్రయత్నిస్తూ యుంటున్నారు. వారమునుండి నగరవీధులలో గస్తీ తిరుగుతున్నారు" అని జిల్లాకలెక్టరు శ్రీ మోషిన్ బిన్ సబ్బిర్, ఇక్కడ మావిలేఖరితో చెప్పారు.

గత రెండు మాసాలనుండి వరంగల్లులో శాంతి భద్రతలు తృప్తికరంగా లేవు. నగరంలోను నుట్టుపక్కల దొంగతనాలు పెరిగిపోయాయి.

నగరంలో 9 గురి అరెస్టు

నగరంలోనూ, జిల్లా గ్రామాలలోనూ చాలా హోలుచేశారుఅని చెప్పబడే 7 గురిని సెప్టెంబరు 6వ తేదీని పోలీసులు అరెస్టుచేసి దర్యాప్తులు సలుపుతున్నారు.

ఖూన్

గీసుగొండ గ్రామ పరిసరాల్లో మూడో నల్లయ్య అనబడే వానిని ఎవరో సెప్టెంబరు మొదటి వారంలో ఖూనీచేశారని వెంటనే పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకొని, శవపరీక్షకు పంపారని తెలుస్తున్నది.. శ్రీ పి. కో. సి. 302 క్రింద గీసుగొండపోలీసులు కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

ఎలిజబెత్‌విల్‌లోని సమితి కార్యాలయం

ఖాళీచేయబడినదట

లియోపోల్డ్‌విల్, సెప్టెంబరు 19:—

ఎలిజబెత్‌విల్లీలోని సమితి కార్యాలయం ఖాళీ చేయబడింది. గతరాత్రి కాటంగా సైనికులు పదుగంటలపాటు కాల్పులు జరిగిన మీదట ఖాళీచేయడం జరిగింది.

ఈ సైనికులు కార్యాలయంలోని స్టోర్సు విభాగాన్ని, సమితి ఆసుపత్రిని ఆక్రమించారు. సమితి సిబ్బందిలో బదుగురిని వారు ఖైదీలుగా పట్టుకున్నట్లు తెలున్నది.

సోమవ్లెట్ ప్రారంభించినపని పూర్తిచేయాలి

కాంగ్రెసు కార్యవర్గ సంతాపతీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:—

కాంగోపై ఫ్రభుతా సంఘం తీర్మానాను అమలుపరచటంలో తన ధర్మాన్ని నిర్వహిస్తూ వుండగా సమితి సెక్రటరి జనరల్ శ్రీ హామ్మార్షెల్డ్ దుర్మరణాన్ని చెందటంపట్ల తన గాఢ సంతాపాన్ని వెల్లడిస్తూ కాంగ్రెసు కార్యవర్గం నేడు ఒక తీర్మానం చేసింది.

కాంగో సమైక్యతకు శ్రీ హామ్మార్షెల్డ్ ప్రారంభించిన మనని మిత్రరాజ్యసమితి కొనసాగించి పూర్తిచేయగలదని ఇందుకు అవసరమైన సహాయ సహకారాలను సమితి సభ్యదేశాలన్నీ ఇవ్వగలవని విశ్వసిస్తున్నానని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో అభివృద్ధి పనులు

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 19:—

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ నాలుగవ స్థాయిసంఘసమావేశానికి గత వారంజిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. కె. ఎమ్. హుస్సేన్ అధ్యక్షత వహిస్తూ 1960—61 స్థానిక అభివృద్ధి పనుల కార్యక్రమం క్రింద రెండునంచల పది పనులు ప్రారంభించ రన్నారు. వీటిలో నంజై పనులు బాగా చురుకుగా జరుగుతున్న వన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ కె. రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ మొనకబడిన వర్గాలనొక ర్యాక్షం ప్రత్యేకచర్యలు తీసుకోవా లన్నారు.

ఉభయ బెర్లిన్‌ల ఏకీకరణ

వివాద పరిష్కారానికి ఇదే మార్గమని స్టీవెన్సన్ సూచన

న్యూయార్క్, సెప్టెంబరు 19:—

తూర్పు, పశ్చిమ బెర్లిన్‌లను ఏదో ఒక విధమైన అంతర్జాతీయ అజమాయిషి క్రింద ఏకం చేయడం ద్వారానే బెర్లిన్ సమస్యను పరిష్కరించ వచ్చునని విశ్వరాజ్య సమితిలోని అమెరికన్ ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ నిన్న సూచించారు.

జనరల్ అసెంబ్లీలో బెర్లిన్ సమస్యపై చర్చ జరిగే అవకాశం కలదని ఆయన అన్నారు.

సైన సభ్యత్వ సమస్యపై జనరల్ అసెంబ్లీ చర్చ జరగడానికి అమెరికా వ్యతిరేకంచ బోదని కాని మరొక సంవత్సరం వరకు ఈ సమస్యను వాయిదా వేయాలన్న సూచనను బలపరచగలమని స్టీవెన్సన్ ప్రకటించారు.

బెర్లిన్ విషయం పరిష్కారంలో విశ్వరాజ్య సమితి చేయగలిగినది ఏమీ లేదని, కాని శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించుకోవలసిందని ఉభయ పర్శలను కోరడం తప్ప మరొక చర్యకు అవకాశం లేదన్నారు. బెర్లిన్ వివాదంపై అణ్వస్త్ర యుద్ధానికి అమెరికా సిద్ధంగా ఉన్నదా అని ప్రశ్నించగా, యుద్ధ పరిస్థితి ఏర్పడదనే ఆశిస్తున్నానని స్టీవెన్సన్ సమాధాన మిచ్చారు.

స్వీడన్ ప్రధానికి నెహ్రూ సంతాపసందేశం

ఢిల్లీ, సెప్టెంబరు 19 :—

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్వీడన్ ప్రధాని శ్రీ హామర్ షెల్డ్ మరణం ప్రపంచానికి పెద్ద దెబ్బ అని అన్నారు.

కాంగో విషయంలో విశ్వరాజ్య సమితి చేసిన నిర్ణయాలను కార్య సాహసాలతో అమలు పరిచే పనిలో ఆయన అనువులు వీడటం మరింత విఘాతకరమని శ్రీ నెహ్రూ అన్నారు.

"శాంతికోసం, అంతర్జాతీయ సహకారంకోసం కృషి చేసిన మీ దేశపౌరుడైన శ్రీ హామర్ షెల్డ్ వ్యక్తికి నేను వాల విదారిస్తున్నాను" అనికూడా లయసు తన సందేశంలో అన్నారు.

టర్కీ ప్రభుత్వం రాజీనామా నిర్ణయం

జనరల్ గుర్సెల్ ప్రకటన

అంకారా, సెప్టెంబరు 19:—

తమ మంత్రివర్గం రాజీనామా నిచ్చిందన్న వార్త నిజంకాదని టర్కీ ప్రభుత్వాధినేత జనరల్ సెమల్ గుర్సెల్ ఇవాళ ప్రకటించారు.

అత్యవసరమైనవాటికు అక్రమ వ్యాపారుల కొత్త ఎత్తు

అమృతసర్, సెప్టెంబరు 18:—

భారత—పాకిస్తాన్ సరిహద్దుప్రాంతంలో నేడు కొందరు పాకిస్తానీ అక్రమ వ్యాపారులు భారత సరిహద్దు పోలీసుల తుపాకుల బారినుంచి ప్రాణాలను కాపాడుకోనేందుకు కొత్త పద్ధతిని అనుసరించారు. వారు తమ వెంట బడు పశువులను భారత భూభాగంలోనికి తీసుకొనివచ్చారు. వీటిలో రెండు ఆవులుకూడావున్నాయి. పోలీసులు కాల్పులు జరిపినప్పుడల్లా వారు ఆ పశువుల చాటున దాక్కోనడం మొదలు పెట్టారు. అలా అరగంటసేపు కాల్పులు జరపగా వారు తమ పశువులను అక్కడే విడిచి తిరిగి తమ దేశంలోనికి పారిపోయారు.



ఒక్కొక్క స్నానముతోను
మీ చర్మ సౌందర్యము
అధికరించుటకు...
సంపూర్ణ పరిమళముతో కూడియున్నది
బృందావన్
టాయిలెట్ సోపు
పంకజ్ సోప్స్ &
ఆంధ్రకు ఏక్స్‌క్లూజివ్ ఏజంట్లు: కె. వి. నారాయణ
పోస్టు బాక్సు నం. 16. విజయవాడ

ఉచితము

"కాశ్మీర్ జ్యూటి"

చేతి మీలు 6 గం.లు లభ్. 8/—కు అభించును. ఆర్డరు రు. 12/—: రెండు సీసాలు రు. 15/—, మూడు సీసాలు రు.21/— (పోస్టేజి మరి) కొత్త సం.రం సందర్భంగా ఆర్డరు, పెక్కొన్నచో ఉచిత

3 సీసాలు కొనేవారు ఎవరికయినా

SATISH & Co. (A.P.V.),
JAMA MASJID — DELHI-6.



DUMEX BABY FOOD
Further Cut In Supply

As a result of import restrictions, Dumex Baby Food has been in short supply for some time now. This has made it difficult for mothers to obtain their requirements of this quality product.

Unfortunately, the present stringent foreign exchange position has resulted in a still further reduction in the imports of Dumex Baby Food. It will cause an even more severe shortage of this essential product in the market.

Everything possible is being done to ensure that available supplies are equitably distributed and it is hoped that consumers will appreciate this difficulty.

PFIZER PRIVATE LIMITED

JWT-PF 2729

రేడియో

శుక్రవారం, నవంబర్ 23
శక 1883 భాద్రపద 31

హైదరాబాద్ – ఏ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని : భజన్ మీ పిల్లలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఇంటా రాజన్, 7—40 గాంతిక, 8—00 అంగ్లములో వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ : రాగాదుర్గి, సిద్ధిహ్యాం12—10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ), 1—00 (స్త్రీలకు (హిందీ), 1—30 మాణిక్‌రావు రాయ్ మార్కెట్ : ఖయాల్, 1—50 తెలుగులో వార్తలు, 2—10 ఉర్దూలో వార్తలు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రేమచంద్ రచనలు (ఉర్దూ), భవ్యాలి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గాంతిక (ఉర్దూ),9—00 అంగ్లములో వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 శ్రీనివాసశాస్త్రి—దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కులు,రూపకము(తెలుగు), 9—45 ఆడిమి బారిజాతిని గూర్చిన జ్ఞాపకాలు, రాయప్రోలు సుబ్బారావు, కాటూరి వెంకటేశ్వరరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి,10—00 సంవాదము, శ్రీనివాసశాస్త్రి (ప్రమంగము, బుద్ధిరాజు రాజారావుతరావు, 10—10 మాటికి రాయ రాయచూర్‌కర్ : ఖయాల్ కళావతి, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 49.02 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ పరి, మధ్యాహ్నం 12—10 ఎస్. లలితకుమారి : వీణ, 1—00 ఎస్. లలితకుమారి : వీణ, 2—00 సమాచార రసుమన్, సాయంత్రం 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—15 లలిత సంగీత : ఆకాశవాణి రికార్డులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—40 గాంతిక, 8—00 అంగ్లములో వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం 11—30 రాష్ట్రగానము, 12—10 స్టారినెట్ : విజయవిద్యానము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 పి. కె. పరాజ, 1—30 గానుధ, 1—50 తెలుగులో వార్తలు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు,6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 అంగ్లములో వార్తలు, 9—15 ఆడిపాడిన : శిశిక పాటలు, సత్యవతి, సీత, 10—10 పి. కె. సరోజ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం 6—45 చింగాగానం, 7—00 వాద్య సంగీతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, సాయంత్రం 6—00 భజన్, 7—30 తెంబై వైద్యనాథ భాగవతార్, వి. వి. సుబ్రహ్మణ్యం : వయొలిన్, పాల్ఘాట్ కె. కుంజుమణి : మృదంగం, కె. ఎస్. వైద్యనాథన్ : ఘటం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—30 లలిత సంగీతం, 10—05 సంగీతామృతం, వి. దొరైస్వామి అయ్యంగార్ : వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం 7—15 సంగీతమంజరి, 7—30 ధ్యానోత్సాలు : శ్రీరంగరాజపురం అనంతరామ దీక్షితర్, ఆధ్యాత్మిక ప్రసంగాలు : సుబోధానంద పట్టాభిరామన్, మధ్యాహ్నం 1—40 గానమంజరి, 2—00 మధురగీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు,వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లములో వార్తలు, 6—20 సెలెనిన్ వుగల్ : కైట్ ఆనరబుల్, వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిని గూర్చిన జ్ఞాపకాలు (92 వ పుట్టినరోజు), 6—30 పి. ఎస్. రామారావు, 7—15 సంగీతమాల, భక్తిగీతాలు, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

విశ్వవిద్యాలయంలో సంఘ ప్రారంభోత్సవం

వాల్తేరు, సెప్టెంబరు 19:—

ఆంధ్రవిశ్వకళాపీఠ ద్వార్తికళా ప్రారంభోత్సవం శ్రీ బి. పరమేశ్వరరావుగారి ఆధ్వర్యములో సెప్టెంబరు 15 వ తేదీ జరిగింది. శ్రీ యస్. వెంకట్రామన్ గారు ప్రారంభోన్యాసం గావించిరి. శ్రీ మురళీకృష్ణంరాజుగారు సంఘప్రాముఖ్యం గురించి మాట్లాడిరి. కార్యదర్శి వివేదిక సమర్పించెను. డి. నారాయణరావుగారు వందన సమర్పణ చేశారు. విన్నత వేషధారణ, ఏకపాత్రాభినయం జరిగినవి.

బీదలకు ఉచిత న్యాయవాదన

నర్సాపురం, సెప్టెంబరు 17:—

వశిష్ఠగోదావరీతట్ల కలెక్టరు నర్సాపురంలో శ్రీ అంజాల వెంకట్రాయుడు అధ్యక్షతన గారిని బీదలకు ఉచితంగా న్యాయవాదనకు నియమించి నట్లు తెలియు ముస్తది.

ప్రభుత్వం బీదలకు ఉచితంగా న్యాయవాదన ఏర్పాటు చిరాంపై ఈ ఏర్పాటుచేసినట్లు తెలిపింది.

మహిళలకు హిందీ విద్యాలయం

ఈ పట్టణంలో హిందీ మహిళా విద్యాలయం స్థాపించబడింది. ఇందు ప్రవేశార్హత మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణత లేక ఫైనల్ పరీక్ష తప్పిన స్త్రీలను కష్టజాతి కష్టజాతులను. శ్రీ అంజాల వెంకట్రాయుడుగారు ప్రారంభోత్సవం జరిగింది. పరీక్షా ఫీజు దినోత్సవం జరిగింది. శ్రీ గోపాలరావు శ్రీయుతులు, జి. రుంగుప్ప, కె. యస్.యస్. సత్యనారాయణ, జి. రామయ్య, కుమారి ఎ. రామలక్ష్మి సభలో పాల్గొని;



ఇటీవల రాజమండ్రిలో జరిగిన 25 వ ఆంధ్రాయుర్వేద పరిషన్మహా సభలు, రజితజయంతి ప్రతినిధులు

తిరుపతి దేవస్థానం బోర్డు నిర్ణయాలు

చైర్మన్ శ్రీ అప్పారావు వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 19:—

తిరుమల—తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల బోర్డు చైర్మన్ శ్రీ పి. ఎస్. అప్పారావు నేడు భక్తుడి మా విలేఖరితో మాట్లాడుతూ (ప్రస్తుతమందిరం కల్పదానికి ఆంధ్ర యూనివర్సిటీ రెండు లక్షల రూపాయలు విలాళం ఇవ్వడానికి బోర్డు నిర్ణయించిందని తెలిపారు. అంతే కాకుండా నిన్న తిరుపతి సమావేశంలో బోర్డు వ్యక్తపరచిన విషయాలను వివరించారు.

తిరుమలలో వ్యవసాయకళాశాలను స్థాపించడానికి వీలుగా లక్షల రూపాయలను బోర్డు మంజూరుచేసిందని వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అని పేరు పెట్టే (పరతుమీద కళాశాల కమిటీలో ఈ బోర్డు చైర్మన్‌నూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌నూ, మరొక బోర్డు సభ్యుని వేసే పరతు మీద ఈ సొమ్మును కాలేజీకి బోర్డు మంజూరు చేసిందని తెలిపారు. రెండవవేవ ఎకరాలలోనూ, అన్ని పశువులలోనూ పాడి క్షేత్రాన్ని ఖరవ్ అయిదేళ్ళ కపులకు (ప్రభుత్వానికి అప్పగించడానికి బోర్డు నిశ్చయించిందని తెలిపారు.

కూడేరులో కళాశాలాభివృద్ధికి భవన నిర్మాణానికి గాను ఖరవ్ అయిదు వేల రూపాయలను ఇప్పటికి నిర్ణయించారు. అయితే, కళాశాలాభివృద్ధి పరిపూర్ణమైన మొత్తాన్ని వసూలుచేసినప్పుడే, ఈసొమ్ము ఖర్చవుతుందని తెలిపారు.

రు. 12,32,000 ఖర్చుతో తయారు చేయించిన శంఖు, చక్రాలతో (శ్రీ వేంకటేశ్వర స్వామిని (బహ్మోత్సవసమయంలో అలంకరించడము జరిగిందని తెలిపారు. స్వామి, తదితర విగ్రహాల పుష్పాలకు ఆయిదు లక్షల రూపాయల ఖర్చుతో బంగారుపూత పెడుతున్నా రన్నారు. మూడు లక్షల ఖర్చుతో స్వామి కిరీటాన్ని పచ్చలతో పొదిగే ఏర్పాటుచేస్తున్నా రన్నారు.

బొంబాయి, మద్రాసు, కిట్టిపూర్ (కలకత్తా) లలోని ఆంధ్ర హైస్కూళ్ళను దేవస్థానం వారు తీసుకోవాలని విజ్ఞప్తిచేయటం జరిగిందనీ, తీవిషయాలను వచ్చేసమావేశంలో బోర్డు పరిశీలిస్తుందనీ చెప్పారు.

ముప్రభాతానికి (ప్రవేశరుసుం పెట్టడాన్ని వివరిస్తూ, మంటపంధగ్గర రద్దీని తగ్గించడానికే అది ఉద్దేశించబడిం దన్నారు. పిద యాత్రికులకు సౌకర్యాలు కలుగజేయడానికి సాధ్యమైన ఏర్పాట్లన్నీ చేస్తామన్నారు.

తెక్కలిప్రాంత అగ్నిబాధితుల సహాయానికై విజ్ఞప్తి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18:—

తెక్కలి ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాద వార్తను పిసి శ్రీ గౌలు లచ్చన్న 14వ అక్కడకు పోలేక పంపివెళ్ళారు. అక్కడ స్థానికనాయకులతో సహాయపర్యటనను గురించి చర్చించారు.

దాదాపు నలభై ఇండ్లు కాలిపోయినవని కలెక్టర్‌కు తెలియ జేశారు. వెంటనే (ప్రభుత్వం, ఉదారులైన దాతలు అగ్నిబాధితులకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారని జిల్లా స్వతంత్రసార్టీ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ వ్రాస్తున్నారు.

"భండోరీతులకు తెలుగు" గ్రంథ ఆవిష్కరణోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 18:—

సాహిత్యపరిషత్ ఆధ్వర్యాన డాక్టర్ జి. వి. సీతాపతి రచించిన "భండోరీతులకు తెలుగు" అనే గ్రంథ ఆవిష్కరణోత్సవం ఇటీవల జరిగింది. స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

దివాకర్ల వెంకటావధానిగారు, డాక్టర్ సీతాపతిగారి కృషిని (ప్రశంసించారు. శ్రీ వి. లజపతిరాంతరావు దేశి కవితను గురించి చెప్పారు. డాక్టర్ సీతాపతి తమ కృషిని వివరించారు.

(ప్రారంభంలో కుమారి ఏ. విశ్వమణి ప్రార్థన చేశారు. వివర కుమారి రమణి, కుమారి రాజేశ్వరి జాతీయగీతం పాడారు.

(శీఏ. పాంజశివరావు వందనసమర్పణ చేశారు.

నల్గొండజిల్లా గ్రామాలోద్ధ అభివృద్ధి

నల్గొండ, సెప్టెంబరు 18:—

నల్గొండ జిల్లాలో 1961—62 సంవత్సరానికి రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు 1.16 లక్షల రూపాయలను రాష్ట్ర (ప్రభుత్వం మంజూరు చేసింది నల్గొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు (శ్రీ జి. ఎస్. రెడ్డి సమితి అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఉపసంఘం సమావేశంలో తీర్మానించిన పనులకు ఈ నిధులు ఖర్చుచేయాలని విజ్ఞప్తి చేశారని జిల్లా స్వతంత్రసార్టీ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ వ్రాస్తున్నారు.

"ఛందోరీతులకు తెలుగు" గ్రంథ ఆవిష్కరణోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 18:—

సాహిత్యపరిషత్ ఆధ్వర్యాన డాక్టర్ జి. వి. సీతాపతి రచించిన "ఛందోరీతులకు తెలుగు" అనే గ్రంథ ఆవిష్కరణోత్సవం ఇటీవల జరిగింది. స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

దివాకర్ల వెంకటావధానిగారు, డాక్టర్ సీతాపతిగారి కృషిని (ప్రశంసించారు. శ్రీ వి. లజపతిరాంతరావు దేశి కవితను గురించి చెప్పారు. డాక్టర్ సీతాపతి తమ కృషిని వివరించారు.

(ప్రారంభంలో కుమారి ఏ. విశ్వమణి ప్రార్థన చేశారు. వివర కుమారి రమణి, కుమారి రాజేశ్వరి జాతీయగీతం పాడారు.

(శీఏ. పాంజశివరావు వందనసమర్పణ చేశారు.

తెలుగునాడు

ఒంగోలు

"భారత సంస్కృతి ఒక విశ్వ సంపద్రాయం" అనే అంశంపై ఒక వారం రోజులపాటు ఉపన్యాసాలు ఇవ్వడానికి ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఉపకులపతి ఆచార్య ఎం. వి. సుబ్బారావు ఒంగోలు వచ్చారు. ఆయన ఈ నెల 20 వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఉపన్యసిస్తారు.

తాడేపల్లిగూడెం

వ్యవసాయోత్పత్తి అభ్యర్థుల నియామకం విషయంలో (ప్రజల అభిప్రాయ సేకరణకై (శీయుతులు మేకల రంగయ్యచౌదరి, బాపయ్యచౌదరి, అచ్యుత రామరాజు, యేలేశ్వరపు (శీనివాసరావు (ప్రత్తి షేయ్యగారలు నెల్లూరు 15న ఫ్యాక్టరీని సందర్శించారు.

ఈ నెల 29, 30 అక్టోబరు 1వ తేదీలలో ఈ జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర నాయకులు (శీయుతులు బెనవాడ రామచంద్రారెడ్డి, చేట్ల కృష్ణమ్మ, జాగర్లమూడి చంద్రమౌళి, గొట్టు అచ్యుతగార్లు కార్యక్రమం జయప్రదం చేయుటకు సన్నాహాలు చేస్తున్నారని కార్యదర్శి శ్రీ (ప్రత్తి శేషయ్య తెలియ చేస్తున్నారు.

ఏలూరు

పశ్చిమగోదావరి జిల్లా ప్రతింత్రయుద్ధవీర సహాయ కార్యవర్గ అత్యవసర సమావేశం యాలమర్రు లుక్కుడ శ్రీ యేలేశ్వరపు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. (శీయుతులు వెమ్మరాజు చిన సుబ్బారావు((ప్రధానకార్యదర్శి), సుంకరపల్లి వెంకటకృష్ణ వర్మతాలు సహాయ కార్యదర్శులు, సీరిపల్లి కొండలరావు,వీ.వీ. సుబ్రహ్మణ్యం, కె.వి. రాధాకృష్ణరాజు, కోపెల్లి శివరావు (ప్రభృతులు పాల్గొన్నారు.

గజపతినగరం

గజపతినగరంజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సారస్వత ఎంఎం చారు (ప్రధానోపాధ్యాయులు శ్రీ జంధ్యాల పార్వతీశ్వరశాస్త్రి అధ్యక్షతను మధురకవి మద్ద (శీ పి. అప్పాజీ శర్మప్రవాన సమావేశం ఏర్పాటు చేశారు. (ప్రధానాంధ్రోపాధ్యాయులు (శీ సోమసుందరశాస్త్రి కవిగారిని పరిచయంచేశారు.

ఇల్లెందు

ఇల్లెందు వెదురు పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు (శీ పి. ముత్యారావు, కార్యదర్శిగా (శీ కాశయ్య ఎన్నికైనారు.

రామలింగాపురం

రామలింగాపురంలో కామేశ్వరరావుగారి అధ్యక్షతన హరిజనోత్సుట గ్రంథాలయ (ప్రారంభోత్సవాన్ని (శీ ఆర్. సుబ్బారావు జరిపారు. వి. రామచంద్రప్రభలో (ప్రార్థన చేశారు.

ఈ క్రిందివారు కార్యవర్గంగా ఎన్నుకోబడిరి. అధ్యక్షుడు: శ్రీతాలు కృష్ణనాయుడు,కార్యదర్శి (శీబెల్లాన అప్పల సూర్యనారాయణ, కోశాధికారి: (శీ బెల్లాన కూర్మయ్య.

తెనాలి

తెనాలిపట్టణ తాపీ పనివారల యూనియన్ సర్వసభ్య సమావేశం (శీ కోటగిరి వీరయ్య అధ్యక్షతన జరిగింది.

మహబూబాబాద్

ఇటీవల జరిగిన అబ్బాయిపాళెం సమితి సర్వసభ్యసమావేశంలో నిర్బంధ విద్యావశ్యకాన్ని అమలు పర్చడానికి నిధ్యాశాఖ విస్తరణాధికారిని ఆఫీసర్‌ఇన్‌చార్జిగా నియమించారు.

పామ్రు

భారతీసమితి యభ్యర్థయమున ఇటీవల (శీ దత్తాత్రేయ విద్యాలయంలో (శీ భమిడిపాటి కామేశ్వరరావుగారివర్ధంత్యుత్సవం జరిగింది.సభకు (శీ వాగంటి శరభయ్యగారు అధ్యక్షత వహించారు. (శీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, టి. వీరాంజనేయులుగార్లు (శీ కామేశ్వరరావు భాషాసేవను గొనియాడారు.

* * *

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులోస్థానిక ప్రాథమ్యాయ సంఘసమితి తరపున శ్రీరిపిండ్ర వాధూగారు శత జన్మదినోత్సవం జరిగింది.

సభకు విద్యాప్రవీణ (శీ పి. వి. చలపతిరావు గారు అధ్యక్షతవహించారు. (శీయుతులు మిక్కిలినేని సుబ్బారావు, కొగంటి దుర్గామల్లికార్జునరావుగార్లు (శీ రవీంద్రుని కావ్యాలను గురించి యువవ్యసేంచి సోపారుబల్చించారు.

నెలూరు

నెల్లూరు ఎస్. జి. ఓ.ల సమావేశం (శీ సైనుబహ్మణ్యం అధ్యక్షతన మొన్న జరిగింది. సంఘ సంయుక్త కార్యదర్శి (శీ ఏ. జి. కృష్ణమూర్తి సంఘం సాధించిన కార్యక్రమాలను వివరించారు. (శీ ఏ. (శీరాములు చేస్తున్న కృషిని(ప్రశంసిస్తూ వారిని పూర్తిగా సంఘ సేవకు వదలి బస్సు (ప్రతిపాదన ఒకటి (ప్రభుత్వం పద్ధ ఉన్నదన్నారు.

పాలకొల్లు

పాలకొల్లు (ప్రొహిబిషన్‌ఎక్సయిస్సిబ్బంది (శీ యం. హెచ్. షరీఫ్‌గారుతన పిబ్బందితో సారాబట్టీలపై ఇటీవల దాడిచేసి ఎదిగాలుగ్గసారా స్వాధీనపర్చుకుని ఎలుగురున్యక్తులను అరెస్టు చేసి కేసు రిజిష్టరు చేసినట్టు తెలియుచున్నది.

సిరిపూర్ కాగజ్‌నగర్

సిరిపూర్‌కాగజ్‌నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో (శీ డబ్బికుమారి లక్ష్మయ్య అధ్యక్షతన,సమావేశమై తాలూకా బహుజనసంఘం స్థాపించారు. (శీ కె. భీమయ్య ముదిరాజ్ అధ్యక్షులుగా సంఘం ఏర్పడింది.

పారిశుద్ధ్య పనివారికి ఇండ్ల నిర్మాణం

అప్పుకై తాడేపల్లిగూడెం కౌన్సిల్ విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 18:—

"1961—1962" సంవత్సరంకు (శీ కృష్ణా కై నుములు రె 2, 3, మరియు పన లక్షిడ్ జవ్ ఫ్యాక్టరీలనుంచి రాబడిన కై పన్ను పీజులపై విధింపబడిన సెస్సు రు. 132.50 రద్దుచేయవలసిందని స్థానిక సంస్థల డైరెక్టర్ జనరల్ ఇచ్చిన నలభైసు నిరాకరిస్తూ, తాడేపల్లిగూడెం మున్సిపల్ కౌన్సిల్ చ్యార్మన్ కోడి వెంకటరావు గారి లభ్యక్షతను మొన్న సమావేశమయి తీర్మానించింది.

పరిశుభ్ర శాల నిర్మించుటకు వదలు గజాకి రు. 1—50 వంతున బల్లకిక్షేత్రం గాలి లవెూదంకు లోబడి (శీ బషీర్ రహమాన్ గారి సభద్ధ ఖరీదు చేయుటకు అమోదిస్తూ తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ (ప్రభుత్వం ముసిపల్ హెల్త్ సోపింగు శాఖ వారి పుత్రరుపు (ప్రకారం పారిశుద్ధ్యపనివారి నిమిత్త 25 యింట్లను నిర్మించుటకు రు. 50,000 లు అప్పుకోరుతూ అందు మొటికి రు. 20 వంతున ముసిసిపాలిటీ యిమ్మటకు రిక్వెజ్ట్ బడ్జెట్‌లో అవసరాముంచమని తీర్మానించారు.

పిరులలో (దయుజేజి నిర్మాణం బడ్డపడ్డ పట్టుడు కర్ర పోమేశ్వరరావుగారు ఏ(ప్రిల్ నెలలో ఆయారు చేయబడిన ఎస్టిమేట్లు యింతవరకు నభవారియుందుకు రాకపోవటం శోచనీయమన్నారు. (శీ శవి ఆంజనేయులు అనుబ (దయుసులు జీనియర్సులలో ముందు ఏర్పాటు చేయుటల అవసరం అన్నారు. (శీ గుండుమోగుల నాగేశ్వరరావు అన్నివార్డులలోనూ (దయుజేజి నిర్మాణం అవసరం అన్నారు.

కమిషనర్ (శీ యస్. వి. అప్పారావు మాట్లాడుతూ (వస్తుతం బడ్జెట్‌లో రు. 5000 లు మాత్రమే శవడ్డపడ్డాయని తీర్మి సంబర్‌లో రిక్వెజ్ట్ బడ్జెట్‌లో అవకాశం కలిగించుకొని ఏలియున్ని వాడ్డులలో పీలయినన్ని (దయుజేజీలు ఏర్పాటు చేయవచ్చునని అన్నారు.

తర్వాత మూడు వార్డుల్లో సుమారు 3,815 టాపాయిల అంచనాలుతో (దయుజేజి నిర్మాణంకు ఆమోదించడం జరిగింది.

పల్లపట్లసమితి బడ్జెట్ ఆమోదం

రేపల్లె, సెప్టెంబర్ 17 :—

పల్లపట్ల పంచాయతీసమితి సమావేశం15వ అధ్యక్షుడు (శీ సకల కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఇరవై ఏడుమంది హాజరైనారు. బడ్జెట్‌ను అంగీకరిస్తూ ఎద్దాలుగుమంది,నిరాకరిస్తూ పదమూడుమంది వోటుచేశారు. అంచే, ఒక్క వోటుమెజారిటీతో 1960—61,1961—62 బడ్జెట్‌లు అంగీకరింప బడ్డాయి.

శాంతి భద్రతల రక్షణకు రిజర్వుపోలీసు వారు వచ్చారు. కార్యక్రమం (ప్రశాంతంగా జరిగింది.

జూలూరుపాడు పాఠశాల భవన ప్రారంభోత్సవం

ఖమ్మం, సెప్టెంబరు 18:—

కొత్తగూడెంతాలూకా జూలూరు పాడుగ్రామ పాఠశాల నూతనభవనానికి ఇటీవల ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు (శీ జలగం వెంగళరావు (ప్రారంభోత్సవం జరిపారు.జిల్లాకాంగ్రెస్ (ప్రధాన కార్యదర్శి (శీ హీరాలాల్ మోరియాలధ్యక్షతవహించారు. (శీ పాతులూరి సంపత్‌కుమార్, డిప్యూటీ ఛన్సిక్టర్ ఆఫ్‌స్కూల్స్ (శీ యస్. నారాయణ, సోపల్ విద్యుత్‌కేషనల్ ఆర్గనైజరు (శీ చేకూరి కాశయ్య (ప్రసంగించారు.

మెండ్యాల సౌదరీసుబ్బుల జాతీయగీతంలో సభా (ప్రారంభం జరిగింది. (శీ యం. వెంకటరావుచే గానసభ కార్యక్రమం జగుబడింది.



'ఇట్టి కొంటె బాలుని చక్కగా పోషించాలంటే, మీకు చేతినిండా పని వుండాలి...అవగా ఆతనిని మీరు పరిశుభ్రంగాను, సొగసుగాను మంచిబుద్ధి మళ్లి మళ్లి బట్టిబుతుకుతుండాలి.'

ఆంకా నయం, మన్ లైట్ మన్ను కాపాడుతున్నది. దాని నమ్మిద్దయిని మరగ అతని బట్టలను దాగా శుభ్రపరుస్తుంది, మళ్లీ మళ్లీ వుతుకులతో ఏమా త్రమూ త్రమ లేదు. శుద్ధమైన బట్ట లడడం ఆపే.

న్యూ శక్తి యుంత భగత్ సింగ్ మార్కెట్‌లోగం షాప్ 54 యుండున్నత్రమం, కమంచాయని ఇలా చెప్పుతున్నది.
'అంతటపుటంత వసలైన వంటి వట్ట మరేదీ లేదు.'

SUNLIGHT SOAP
As 10.000 Rewards
HINDUSTAN LEVER LIMITED
LEVER LABOUR GREATER COMFORT
GUARANTEED PURITY-PURE AND UNADULTERATED AS PER INDIAN STANDARDS SPECIFICATION
HINDUSTAN LEVER LIMITED BOMBAY 1

సన్‌లైట్
మీ బట్టలకు వరప్రసాదం!
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

S.SL-N34 TL

చంద్రికా సబ్బు

(డొషదీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా వున్నవారికి అందం చేకూర్చదు

ఆయితే చర్మాన్ని మృదువుగానుంచి వాదారంగులు, ఎగ్జిమా, చుండూ, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుండే, టాయిలెట్ సబ్బుగాను, డొషధపు సబ్బుగాను, చండికంటే ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు అన్నిటిలోనూ దొరకును.

తయారు చేసినవారు :—

ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ — కేరళ స్టేట్

శ్రీ. ఎస్. పటన్‌వాలా. బొంబాయి-27 (ఇండియా)

నర్సుల వేతనాలు

కేరళలో చాలా తక్కువని వివరణ

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19:— దేశమంతటికీ ఎక్కువమంది నర్సులను తయారుచేసి పంపుతున్న కేరళలో నర్సుల వేతనాలు చాల తక్కువగా ఉన్నాయని భారతదేశ నర్సుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు కుమారి ఎడెల్ ధారీ నేడు ఇక్కడ చెప్పారు.

కేరళకంటె మద్రాసులో నర్సుల వేతనాలు చాల బాగా ఉన్నాయని కూడ ఆమె చెప్పారు.

ఇప్పుడిప్పుడే చాలమంది హిందువులు, కొద్దిమంది మహమ్మదీయులు నర్సువృత్తిలోకి వస్తున్నారని ఆమె విలేఖరులతో చెప్పారు.

కుమారి ధారీ నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వద్దకు వెళ్లి గత జూలైలో హైదరాబాద్ లోని ఇ(ర)మున్నిక్షయ ఆస్పత్రిలో జరిగిన సంఘటనపై న్యాయవిచారణ జరపాలని కోరారు.

ఆమె ముఖ్యమంత్రికి దీనిపై ఒక విజ్ఞప్తిని కూడ సమర్పించారు.

పామర్రులో ఆంధ్రకేసరి జన్మదినోత్సవం

పామర్రు, సెప్టెంబర్ 17:— భారతీ సమితి యాధ్వర్యమున ఇటీవం శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారి జన్మదినోత్సవం జరిగింది.

శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ప్రకాశంపంతులు గారి గుణ గణాలను శ్రీయుతులు చాగంటి శరభయ్య, టి. వీరాంజనేయులుగార్లు కొనియాడారు.

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 20:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 141.75
ఇండియన్ ఐరన్	రు. 24.20
వెండి మార్చి	రు. 204.65
బంగారం (మార్చి)	రు. 125.50
ఆముదాలు (మార్చి)	రు. 161.50
వేరుశనగ (జనవరి)	రు. 208.00
ప్రతిజరిల్లా మార్చి	రు. 613.00

రాం డ్రెస్సులు

అందమైనవి, పొడవు కలవి — తీరుగా నుండును.

అన్ని నెలకు, అందరి అభిరుచులకు, పురుషులకు, పిల్లలకు, తగినవి లభించును.

ఉత్పత్తి చేసేవారు: ఎస్. బి. రాం అండ్ కంపెనీ, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

A.A.

వైమానిక దళ రిక్రూట్

50 సంవత్సరముల వయసునకు మించిన వ్యక్తులకు 1952 ఏప్రిలియరి ఎయిర్ ఫోర్స్ ఆక్ట్ సెక్షన్ 11 వర్తించదు.

రక్షణమంత్రిత్వశాఖ — భారతప్రభుత్వము

DA-61/367

పూవు మీ అదృష్టం చెప్పగలదు

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City

ఆంధ్ర బ్యాంకు

STRIKING STEADY PROGRESS

సంగ్రహంగా అంకెలు

చెల్లించిన మూలధనం / ఈ నాటికి రిజర్వులు } రు. 64,76,340

ఇప్పటికి డిపాజిట్లు: రు. 15,50,00,000 పైగా

రికరింగ్ డిపాజిట్ స్కీం నూతనమైనది

ప్రతి నెల రు. 10/- చెల్లిస్తుంటే

24 నెలలు	రు. 250/-
48 నెలలు	రు. 520/-
72 నెలలు	రు. 820/-

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,

CHAIT-AB/35

విజయవాడలో దేవోత్సారకులు, కృతి సమర్పణ సందర్భంగా జరిగిన సభలో సనాఇంపబడిన ర. స. న. సమాఖ్య సభ్యుడు శ్రీ చెన్నం కృష్ణమూర్తి

విపణి వీధి

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 20:—

వేరుశనగనూనె బస్తా (సుపీరియర్)	81.00
నేసవి పినట్సు	78.00
వేరుశనగనూనె (క్వింటాల్కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	194.00
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్వీలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఓరోస్	41.00
వేరుశనగ కేకు	30.50

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.50
మూసా బంగారం రెడి 10 గ్రాములు	127.60
పాట్నాబంగారం రెడి 10 గ్రాములు	125.85
బార్ సిల్వర్ రెడి కె. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 20:—

బంగారం మూసా ఒక తులం	145.25
,, సావరిన్	98.50
వెండి 100 తులాలు	235.00
వెండి తులం	2 37

ఆంధ్ర మార్కెట్ల ధరల వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 20:— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందచేసిన టోకు ధరలు.

ధాన్యం: (ఒక క్వింటాల్ ధరలు) (ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు).

	రు. న.పై.
మొదటి రకం:	
విజయవాడలో నంబర్లు	41—05
గుంటూరులో సన్నాలు	42—49
తెనాలిలో సన్నాలు	39—52
తాడేపల్లిగూడెంలో సన్నకృష్ణ కాటుకలు	39—76
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	
పార్వతీపురంలో రత్నచుడి	38—85
నెల్లూరులో మొలకొలుకులు	44—86
కాకినాడలో నెంబర్లు	42—67
గుడివాడలో నెంబర్లు	43—07
రెండవరకం:	
విజయవాడలో అకుళ్ళు	35—05
గుంటూరులో కుసుమ	39—84
తెనాలిలో కుసుమ	38—18
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	37—11
సామర్లకోటలో అక్కుళ్ళు	
పార్వతీపురంలో అక్కుళ్ళు	37—51
నెల్లూరులో ఎర్రకేసర్లు	35—80
కాకినాడలో అక్కుళ్ళు	39—84
ఆముదాలవలసలో అక్కుళ్లు	37—56
గుడివాడలో అక్కుళ్ళు	37—77

మిల్లు బియ్యం: (ఒక క్వింటాల్ ధరలు).

మొదటి రకం:	
విజయవాడలో నంబర్లు	72—00
గుంటూరులో సన్నాలు	64—30
తెనాలిలో సన్నాలు	62—61
తాడేపల్లిగూడెంలో సన్న క్రిష్ణ కాటుకలు	65—06
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	
పార్వతీపురంలో సన్నాలు	62—00
నెల్లూరులో మొలకొలుకులు	70—86
కాకినాడలో నెంబర్లు	69—66
గుడివాడలో నెంబర్లు	67—07
రెండవరకం:	
విజయవాడలో అక్కుళ్ళు	60—00
గుంటూరులో కుసుమ	62—67
తెనాలిలో కుసుమ	60—95
తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళు	62—04
సామర్లకోటలో అక్కుళ్ళు	
పార్వతీపురంలో అక్కుళ్ళు	60—00
నెల్లూరులో ఎర్రకేసర్లు	56—50
కాకినాడలో అక్కుళ్ళు	59—26
గుడివాడలో అక్కుళ్ళు	59—02

వేరుశనగ: (ఒక క్వింటాల్ ధరలు).

కాయలు: ఆదోనిలో	62—50
ఆముదాలవలసలో	65—53
పప్పు:	
విజయవాడలో	102—50
గుంటూరులో	103—69
విజయనగరంలో	87—11
ఆముదాలవలసలో	96—58
నూనె:	
విజయవాడలో	208—00
గుంటూరులో	209—71
విజయనగరంలో	202—40
ఆముదాలవలసలో	213—71

అపరాలు: (ఒక క్వింటాల్ ధరలు).

కందులు:	
విజయవాడలో	32—00
గుంటూరులో	33—50
రాజమండ్రిలో గుడివాడ రకం	37—00
పార్వతీపురంలో	37—53
మినుములు:	
విజయవాడలో	52—00
గుంటూరులో	53—00
రాజమండ్రిలో దేశవాళి రకం	49—20
పార్వతీపురంలో	44—54
విజయనగరంలో దేశవాళిరకం	45—20
ఆముదాలవలసలో	40—78
విశాఖపట్నంలో	47—00
పెసలు:	
విజయవాడలో	35—00
గుంటూరులో	38—00
రాజమండ్రిలో	40—50
పార్వతీపురంలో	43—46
విజయనగరంలో	48—42
ఆముదాలవలసలో	42—98
విశాఖపట్నంలో	48—50
శనగలు:	
విజయవాడలో	41—00
గుంటూరులో	38—00
రాజమండ్రిలో పంజాబు రకం	46—78
పార్వతీపురంలో	45—07
విజయనగరంలో పంజాబురకం	44—13
విశాఖలో	43—00

జీడిపప్పు: (ఒక క్వింటాల్ ధరలు).

పొగాకు: (ఒక క్వింటాల్ ధరలు).

నాటు: విజయవాడలో	242—00

దూది: (ఒక క్వింటాల్ ధరలు).

కోకినాడ రకం: గుంటూరులో	234—00

ఉల్లిపాయలు: (ఒక క్వింటాల్ ధరలు).

బళ్లారి: తాడేపల్లిగూడెంలో	35—20
నాటు: తాడేపల్లిగూడెంలో	22—00

నెయ్యి: (ఒక క్వింటాల్ ధరలు).

గుంటూరులో	476—20

మిర్చి: (ఒక క్వింటాల్ ధరలు).

గుంటూరులో	180—00

కొబ్బరికాయలు: (వెయ్యికి ధరలు).

రాజమండ్రిలో	185—00

పసుపు: (ఒక క్వింటాల్ ధరలు)

కొమ్ములు: దుగ్గిరాలలో	99—00

బెల్లం: (ఒక క్వింటాల్ ధరలు).

మొదటిరకం: అనకాపల్లిలో	43—10
రెండవరకం: అనకాపల్లిలో	33—10
మూడవరకం: అనకాపల్లిలో	30—00

తాడేపల్లి గూడెం మార్కెట్ల ధరలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 18:— తాడేపల్లి గూడెంలో ధరల వివరాలు: ధాన్యం బుడమ రు. 22—50 నుండి 23, బసంగి రు. 23 నుండి 24, అక్కుళ్ళు రు. 28—50 గరికసన్నవు రు. 27—50, సన్నకృష్ణ కాటుకలు రు. 29 నుండి 29—50, దాళ్వా రు. 24—50, బంగారు తీగలు రు. 30 నుండి 30—50, నచ్చిబియ్యం (స్థానికంగా) అక్కుళ్ళు రు. 42 -75, నుండి 43, సన్నకృష్ణ కాటుకలు రు. 46నుండి 46—50, (ఏడుపతిరేట్లు) గరికసన్నవు రు. 44నుండి 44—50 అక్కుళ్ళు రు. 45 నుండి 48, సన్నకృష్ణ కాటుకలు రు. 48—50 నుండి 49, బంగారు తీగలు రు, 48—50 నుండి 50, ఉప్పుడు బియ్యం, అక్కుళ్ళు రు. 47—50, గరికసన్నవు రు. 46—50 నుండి 47, దాళ్వా రు. 40నుండి 40—50, అపరాలు: కందులు (200 కుంచములు)రు.2 —80 నుండి2—90, ఉలవలురు. 350, కుంకుళ్ళు రు. 300 నుండి 335, ధనియాలు రు. 200 నుండి 230, జొన్నలు రు. 280, శనగలు రు. 400 నుండి 420, మినుములు (24 కుంచములు) రు. 50 నుండి 53, పెసలు రు. 38 నుండి 39, శనగపప్పు రు. 44.75 నుండి 45.

వేరుశనగ నూనె (మణుగు) రు. 23—37, వేరుశనగపిండి (సంచికాక)రు. 26, పునాసనువ్వులు రు. 70 నుండి 75, తెలకపిండి (500 పౌన్లు) రు. 80 నుండి 85.

బెల్లం (3 మళ్ళు) రు. 13 నుండి 17—50 చింతపండు (మణుగు) రు. 8 నుండి 10, ఎండుమిర్చి రు. 16 నుండి 19, ఉల్లిపాయలు (హైదరాబాద్ కొత్తవి 20 మళ్ళు) రు. 80, పాతవి రు. 105 నుండి 107—50, చిన్నవి రు. 47—50, బత్తాయి (1000) మంచిరకం రు. 60 నుండి 75, రెండవరకం రు. 25 నుండి 55, ఆపిల్సు అర కేసు రు. 15 నుండి 22—50 పూర్తికేసు రు. 25 నుండి 35.

బొగ్గు సరఫరాలు నిరాఘాటంగా జరగాలి

: x :

ఏ రంగానికీ ఇబ్బంది కలగకుండా చూసే బాధ్యత ఉత్పత్తి, రవాణాసంస్థలపై కలదని కేంద్రమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అభిభాషణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:— ప్రభుత్వరంగానికి గానీ, ప్రైవేట్ రంగానికిగానీ బొగ్గు కొరతవల్ల ఇబ్బంది ఏర్పడకుండా చూడటం బొగ్గు ఉత్పత్తి, రవాణాసంస్థల బాధ్యత అని కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనముల శాఖామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడ భారతీయ బొగ్గు ఉత్పత్తి, సరఫరాల మండలి సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

దేశంయొక్క అవసరాలను ఆధారంగా చేసుకొనే తృతీయ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 970 లక్షల టన్నులకు నిర్ధేశించడం జరిగిందనీ, దేశంలో పారిశ్రామిక అభివృద్ధి వేగం దృష్ట్యా ఇంత మేరకు బొగ్గు అత్యవసరం కాగలదనీ ఆయన తెలియజేశారు.

కోక్ బొగ్గు కొరతను గురించి ప్రస్తావించి, ఉక్కు కర్మాగారాల అవసరాలను ఆదుకొనడానికి వీలుగా ఈ రకం బొగ్గును అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని ఆయన ఉద్ఘాటించారు.

బొగ్గు పరిశ్రమకు శిక్షణ పొందిన సిబ్బంది లేకపోవడం ఒక సమస్యగా వుందని ఆయన అన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్నిగురించి సమీక్షిస్తూ, ప్రైవేటు రంగం విదేశమారకపు అవసరాలను తీర్చడానికై ఇటీవల ప్రపంచబ్యాంకుతో కుదిరిన ఒప్పందంపట్ల మండలి హర్షాన్ని వెలిబుచ్చింది. ప్రభుత్వ రంగంతో విదేశీ సంస్థలు సహకరించే పథకంపట్ల కూడా మండలి తన హర్షాన్ని ప్రకటించింది.

నాల్గవ ప్రణాళికకు 20 కోట్ల టన్నులనీ, ఐదవ ప్రణాళికకు 30 కోట్ల టన్నులనీ తాత్కాలికంగా నిర్ణయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను మండలి ఆమోదించింది.

ఏడుకొండలవాని ధర్మదర్శనం

దేవస్థాన అధికారుల వివరణ

(మన విలేఖరి)

తిరుపతి, సెప్టెంబరు 20:— తిరుమల ఏడుకొండలవాని సన్నిధిలో ప్రతి రోజూ ఉదయం సుప్రభాతం దర్శనమునకు ప్రతి వారులోపలికి చీటి తెన్న రూపాయి యివ్వాలని దేవస్థానంవారు నిర్ణయించారు. దీనిపై అనేకులు పొరబాటు అభిప్రాయపడి ఉదయంమామూలుగా జరుపబడు ఉచిత దర్శన అవకాశంలేదని అనుకొంటున్నారు. ఈ విషయమై "ఆంధ్రప్రభ" విలేఖరి తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్తల సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. అప్పారావును, కార్యనిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావును కలుసుకొని విచారించగా వారు ఇలా తెలియజేశారు: "మామూలుగా సుప్రభాతదర్శనం అనగా విశ్వరూప దర్శనం ఉచితంగా అనుమతింపబడుచున్నది. కాని సుప్రభాతపఠన సమయమున దేవునికి ఎదురుగా బంగారు వాకిలికి ముందు నిలుచుకొనకోరువారు ప్రతియొక్కరూ రూపాయి చొప్పున రుసుము చెల్లించాలని నిర్ణయించాము. ప్రతివారు బంగారు వాకిలిముందర చేరి నిలవాలని అంటున్నారు. వచ్చు వారందరికి లోపల జాగాలేదు.

అందువల్ల బంగారు వాకిలియెదుట సుప్రభాత పఠన సమయంలో నిలుచుటకు కోరువారే రూపాయి చెల్లించవలసిఉంటుంది. సుమారు 200 మందికే జాగాయివ్వబడుతుంది. సుప్రభాత పఠనమైన తర్వాత దర్శనం అందరికీ మామూలుగా ఉచితంగానే జరుగుచున్నది. ఇంకను ధర్మదర్శనకాలాన్ని పొడిగించాలని అనుకొంటున్నాం."

కాకతీయులగూర్చి తణుకులో ఉపన్యాసం

తణుకు, సెప్టెంబరు 19:— తణుకులోని నరేంద్రనాథ సాహిత్య మండలి ఆధ్వర్యాన సెప్టెంబరు 17 న పాలిటెక్నిక్ కాలేజీ ఆడిటోరియంలో శ్రీ సారంగు నరసింహరావుగా రధ్యక్షతను సారస్వత సభ జరిగింది. కార్యదర్శి నాదెళ్ల కృష్ణమూర్తిగారు అధ్యక్షులు, ముళ్లపూడి తిమ్మరాజుగార్లు, కాకినాడ కాలేజీ ఆంధ్రభాషోపన్యాసకులు శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రిగారిని ఆహ్వానించిరి.

శ్రీనాథుని వివాద పరిశోధనలు గావించిన పాపయ్య శాస్త్రిగారు కాకతీయు సామ్రాజ్యములోని సారస్వతమును గూర్చి ప్రసంగిస్తూ పల్నాటి యుద్ధమును ద్విపదగా రచించిన శ్రీనాథుడు వేరొకరనియు, కాకతీయుల కాలములో ఆంధ్ర సామ్రాజ్యము ఆంధ్రదేశము నలుచెరగుల విస్తరించినదనియు, ఓరుగల్లు కోటను యింకను పరిశోధనలు చేయవలసి యున్నదనియు, శ్రీనాథుడు పశ్చిమగోదావరి జిల్లాలోని కాళిపట్నంలో జన్మించాడనియు చెప్పిరి. కాకతీయులు క్షత్రియులో యితర శూద్రులో యిప్పుడు ఏమీ చెప్పలేమన్నారు. సారుగు నరసింహరావు, ముళ్లపూడి తిమ్మరాజు కృష్ణమూర్తి గారలు పాపయ్య శాస్త్రిగారిని అభినందించిరి.

దొంగల భీతి

మెయిన్ బజారులోని జనత బ్లైలరింగుషాపులో సెప్టెంబరు 15న ఎవరో ప్రవేశించి సుమారు రు. 1600 లు విలువగల బట్టలను దొంగిలించారని తెలియజేయబడింది. సుమారు నెలరోజులనుండి ఇక్కడ హిందూ విలేఖరిగారింట్లో కూడ దొంగతనంజరిగి సుమారు రూ. 4000లు ఖరీదుచేసే బంగారం పోయినది చెబుతున్నారు.

శ్రీ రాధాకృష్ణన్ జన్మదినోత్సవం

తిరుపతి, సెప్టెంబరు 15:— శ్రీ రాధాకృష్ణన్ జన్మదినోత్సవం ఆయన చిన్నతనంలో చదువుకొన్న పాఠశాల భవనంలో స్థానిక పురపాలక పాఠశాలలో ఘనంగా జరుపుకొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఎస్. వెంకట నారాయణ, టి. ఎస్. వీరరాఘవులు ఉపన్యసించారు.

పాదముల దురద చర్మము దురద

NIXODERM

ఆల్విటోన్

భారతదేశపు ప్రియకర ఆహారపానీయం

అత్యంత ఆరోగ్య పద్ధతిని అత్యాధునిక యంత్ర పరికరాలతో తయారైనది

- ఎప్పటికంటె అధిక ప్రమాణం కలదు





మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు...





సారిడన్ వాడండి

'రోష్' తయారు

ఒకే బిళ్ళ చాలును

ఒక బిళ్ళ ఖరీదు 13 న. పై. మాత్రమే

WT-VT. 2009/61

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 260
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శుక్రవారం
22-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

స్వర్గంనుంచి దేవత పలాయనం

(ఫ్రాంక్‌ఫర్ట్, సెప్టెంబరు 21—తూర్పు జర్మనీ లీప్జిగ్ విశ్వవిద్యాలయంలో, మార్క్సిస్టు సిద్ధాంత ఆచార్యుడు ఎర్నెస్టు బ్లాచ్, పశ్చిమ జర్మనీకి పారిపోయివచ్చి ఆశ్రయం కోరినట్లు నిన్న ఇక్కడ తెలిసింది.

ఈయన అనుకొన్న మార్క్సు సిద్ధాంతానికి నేడు అమలులో ఉన్న కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు చాలా తేడా కన్పించినదట. బెర్లిన్ సరిహద్దు మూసివేతతో, స్వతంత్రంగా ఆలోచించే అవకాశం అక్కడ లుప్తమై పోయినందువలన తూర్పు జర్మనీని తాను వదిలివేసినట్లు ఒక పత్రికలో ఈయన లేఖ ప్రచురించారు.

అభ్యర్థులపై నివేదికలు లభించక తెలంగాణా కాంగ్రెసు కినుక

తమకు గౌరవ భంగమని పళ్లంరాజుకు నిరసన

సెప్టెంబరు 24 నుంచీ ఎన్నికల సంఘంచే పరిశీలనలు

హైదరాబాద్, సెప్టెంబరు 21—

తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలు, ఇతర పరిశీలన నివేదికలను తెలంగాణా ప్రాంతీయ కార్యవర్గ సంఘానికి సమర్పించేందుకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజా సమ్మతించనందుకు ప్రాంతీయకార్యవర్గ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడినవి.

కాంగ్రెసు టిక్కెట్లకై దరఖాస్తులు పంపుకొన్న కార్యకర్తల వివరాలు కూడా ప్రాంతీయ సంఘానికి పంపడానికి శ్రీ పళ్లంరాజా నిరాకరించారనీ, ప్రాంతీయ సంఘ కార్యవర్గ అధ్యక్షుడు శ్రీ మీర్ అహమ్మద్‌అలీఖాన్ అన్నారు. తాను ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకోవడానికి రెండు పర్యాయాలు వెళ్లగా లాభం లేక పోయిందనీ, శ్రీ పళ్లంరాజా కొంత అస్వస్థంగా ఉన్నందున మాట్లాడడానికి వీలు లేదని అధ్యక్షుని అంతరంగిక కార్యదర్శి తెలియజేశారని శ్రీ ఖాన్ కార్యవర్గ సమావేశంలో తెలియ చేసినట్లు కూడా అంటున్నారు.

అభ్యర్థుల భోగట్టాలను గురించి అడగగా ఆ నివేదికలు ఇవ్వడానికి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు సమ్మతించడం లేదని కూడా అంతరంగిక కార్యదర్శి తెలియజేశాడు. ఈ చర్యల ఫలితంగా తెలంగాణా ప్రాంతీయ సంఘ సభ్యులు చాలవరకూ ఉద్రేకపడినట్లు ...

మద్రాసు ఢిల్లీ రైళ్లు

గుంటూరు జిల్లాలో బస్సుల జాతీయకరణ

సెప్టెంబరు 26 న ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబరు 21—

గుంటూరుజిల్లా బస్సు రవాణాల జాతీయకరణ పథకం మూడు దశలు సెప్టెంబరు 26 నుండి ప్రారంభమవుతున్నవి.

ఆ రోజు రాష్ట్ర (బస్సు) పోర్టు కార్పొరేషన్‌వారివి 106 బస్సులు, జిల్లాలోని 27 బస్సు మార్గాలలో ప్రయాణాలు ప్రారంభిస్తాయి.

...

పంజాబ్ శాసనసభలో వాయిదా తీర్మానాలు

అకాలీ సభ్యుల నిష్క్రమణ

నేపాల్‌కు భారత దేశంవల్ల భయంలేదు

రాజా మహేంద్రకు ప్రధాని నెహ్రూ హామీ

సూర్యదేవ్‌కు తల దిమ్ము

తారాసింగ్ పరిస్థితి

కటారీ పాలెంలో దొమ్మీ: 4 గురికి గాయాలు

... ఉరిపోసు కుంటాను

శ్రీ కైరాన్ ప్రతిజ్ఞ

సోవియట్‌చే మరొక అణ్వస్త్ర పరీక్ష

7 రాష్ట్రాలకు భారీ పరిశ్రమలు మంజూరు

ఆంధ్రప్రదేశ్‌కు భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ కేటాయింపు

ఢిల్లీ, సెప్టెంబరు 21—

మూడో ప్రణాళిక క్రింద ప్రభుత్వరంగంలో పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, పంజాబ్, రాజస్తాన్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్క భారీ పరిశ్రమ నెలకొల్పుతున్నారు.

మొత్తం రు. 120 కోట్ల ఖర్చుతో తలపెట్టిన భారీ పరిశ్రమలను స్థాపించదలచిన స్థలాలను నిన్న వెల్లడించారు.

రు. 8 కోట్ల ఖర్చుతో సున్నిత యంత్రాల తయారీ పరిశ్రమను రాజస్తాన్‌లోని కోట వద్ద నెలకొల్పుతారు. అలాంటిదే మరొక పరిశ్రమను అంతే ఖర్చుతో కేరళలో కూడా ప్రారంభిస్తారు. ఈ రెండు పరిశ్రమలకు రష్యా సహాయం చేస్తుంది.

ప్రపంచం మొత్తంమీద ఇలాంటి సున్నిత యంత్రాల భారీ పరిశ్రమల్లో పై రెండు పరిశ్రమలు చేరగలవు. ఈ రెండు పరిశ్రమల్లో అత్యంత సున్నితమైన పారిశ్రామిక ...

నెలకొల్పే భారీ విద్యుత్ పరికరాల కర్మాగారంలో అధిక టర్‌బైన్లు, ఆల్టర్‌నేటర్లు, జనరేటర్లు మొదలగు విద్యుత్ యంత్రాలు తయారు చేస్తారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాణీపూర్‌వద్ద నెలకొల్పే మరొక భారీ విద్యుత్ పరికరాల కర్మాగారంలో కూడా అలాంటి భారీ విద్యుత్ పరికరాలు తయారు చేస్తారు.

ఈ రెండు కర్మాగారాలను భోపాల్ భారీ విద్యుత్ పరికరాల సంస్థ నిర్వహిస్తుంది.

శ్రీ మనుభాయ్‌షా వివరణ

బెర్లిన్ సమస్యవల్ల సైన్యం హెచ్చింపు

బెల్జియం నిర్ణయం

(బ్రస్సెల్స్), సెప్టెంబర్ 19—బెర్లిన్ కల్లోలం దృష్ట్యా తన సైన్యాన్ని హెచ్చించడానికి బెల్జియం ప్రభుత్వం చర్య తీసుకుంటున్నట్లు నేడిక్కడ ప్రకటన వెలువడింది.

...

కటాంగాలో యుద్ధ విరమణ అమలు

కటాంగాలో విదేశాలు కల్పించుకొనే ప్రమాదం

సమితి వర్గాల ఆందోళన

అనంతపురం పారిశ్రామికవాడ

రు. 270 వేలు మంజూరు

మూసివేసిన పరిశ్రమలు

రాష్ట్రాలచే నిర్వహణకు అధికారంకై సిఫారసు

అస్సాం ప్రాంతంలో పాకిస్తానీల ప్రవేశం

నిరాయుధీకరణ చర్చకు అష్టసూత్ర ప్రణాళిక

రష్యా అమెరికాల సంయుక్త ప్రకటన: ఇది పెద్ద మార్పని సమితి వర్గాల ఆశ

సమితి, సెప్టెంబరు 20—

అమెరికా, సోవియట్ యూనియన్లు నేడు భావి నిరాయుధీకరణ చర్చలకు మార్గదర్శకమైన అష్టసూత్రపథకాన్ని సమష్టిగా ప్రకటించాయి. అన్నిరాజ్యాలు అన్ని వివాదాలను శాంతియుత విధానాలతో పరిష్కరించుకొనడానికి ప్రయత్నించాలనికూడా అన్నాయి.

ఈ సంయుక్త ప్రకటన ప్రాచ్య పాశ్చాత్య దేశాలమధ్య మరల చర్చలు ప్రారంభం కావడంలోగల మొదటి ఇబ్బంది తొలగించగలదని, ఇదొక గొప్ప మార్పని ఇక్కడి రాయబారి వర్గాలవారు అంటున్నారు. ఈ ప్రకటనను సమితికి అందజేశారు.

జనరల్ అసెంబ్లీ ఈ సమావేశంలో మిత్రరాజ్య సమితి కార్యదర్శి పదవి ...

కోహిమాలో ఇద్దరు విద్రోహుల స్వాధీనం

కోహిమా, సెప్టెంబర్ 21—1956 నుండి దాగివున్న ఇద్దరు విద్రోహులు నిన్న తమవద్దనున్న ఆయుధసామగ్రితో సహా పోలీసుల స్వాధీనమైపోయారు. కొన్ని భద్రతా కారణాలవలన ...

"భారతదేశ తాటస్థ్యానికి అర్థం తెలియటంలేదు"

డబ్బుకై అమెరికా మైత్రికై రష్యాల వెంటబడుతున్నారని పాకిస్తాన్ విమర్శ

ప్రపంచ బాలల చిత్రలేఖనం పోటీ

21 మంది భారతీయ బాలలకు పతకాలు

అందుకే చైనా టిబెట్‌లో ప్రవేశించింది

ఇదే పాకిస్తాన్ ప్రాశస్త్యం

మరి ఆఫ్ఘనిస్తాన్ మాట:

అన్నమాటలకు నిలుస్తాం

అమెరికాలో రేడియో ధార్మికశక్తి వ్యాప్తి

బా బూ జీ....

నాకు సంపూర్ణ మద్యనిషేధం, జాతీయ సమైక్యత, దేవనాగరి లిపి వాడకం అన్నీ ఇష్టమే — కానీ పార్టీ టిక్కెట్టు ఇవ్వనన్నప్పుడే బాగాలేదు.

(మిగతా 2 వ పేజీలో)



కిళ్లీలకు, తాంబూలములకు
రూచి RUCH
ప్రత్యేక సుగంధద్రవ్య సముదాయము
½ పౌ. రు. 3—25. పోస్టేజి అదనం.

డాక్టరు కండి
INDIAN HOMEOPATHIC COLLEGE, (A.P.), JULLUNDUR CITY

విషపు కీటకాలు

జామ్-బక్ తో త్వరితంగా మానును



Zam-Buk

సోల్ ఏజెంట్లు: దాదా అండ్ కంపెనీ, 86, నైనియప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు 3.

చెవిటివారికి శుభవార్త
1961 సెప్టెంబరు 23, 24, 25 తేదీలు.
మాడర్న్ రేడియో కం., మద్రాసు—10.

ఉచితము



100"×50"
SATISH & CO., (D.M.)
Jama Masjid, Delhi.

విద్యామంత్రుల సభ

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ త్రయోదశి
1961 సెప్టెంబర్ 22, శుక్రవారం
శుద్ధ త్రయోదశి: ప. 9—59 గం. వరకు
ధనిష్ఠ: ప. 1—22 గం. వరకు
వర్జ్యం: 36—20 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 22, శుక్రవారం

వాగన్ల కొరత

ఏది ఎలా ఉన్నప్పటికీ, ఆంధ్ర ప్రదేశంనుంచి దక్షిణ రాష్ట్రాలకు బియ్యం ఎగుమతులు చెయ్యడానికి రైల్వే వాగన్ల సప్లయి తగినంతగా లేదనేది మాత్రం నిర్వివాదం.

బియ్యం ఎగుమతులు జరగకపోతే వచ్చిన ప్రమాదమేమిటనుకోడానికి వీలులేదు. ఎగుమతి కావలసిన నిలవలు ఆంధ్ర ప్రదేశంలో ఉన్నాయి. దిగుమతి చేసుకోవలసిన అవసరం దక్షిణ రాష్ట్రాలకున్నది. ఈ పరిస్థితిలో ఎగుమతులు తగినరీతిగా జరగకపోవడం ఉభయత్రా కూడా కష్టనష్టాలు కల్పించేదే అవుతుంది కాదా?

ప్రజల ఆహారానికి సంబంధించిన సమస్య గనుక, దీని విషయంలో అధికారులు అశ్రద్ధ చెయ్యడానికి వీలులేదు. వాగన్ల సప్లయి చాలడం లేదని తేలుతున్నప్పుడు, ఎలాగైనా తంటాలుపడి సప్లయిని అధికతరం చెయ్యడమే కర్తవ్యం.

ఈ విషయమై నిన్న విజయవాడలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు తాము కేంద్ర ప్రభుత్వానికి చెప్పి వాగన్లు ఎక్కువగా సప్లయి చేయించడానికి ప్రయత్నిస్తామని హామీ యిచ్చారు. ఇది ఎంత ముఖ్యమైన సమస్యో కేంద్రప్రభుత్వం గుర్తించి తగు యేర్పాట్లు చెయ్యగలదని ఆశిస్తున్నాము.

వాగన్లకోసం కొందరు బినామి యిండెంట్లు పెట్టుతూ ఉన్నట్లుగా తెలుస్తూ ఉన్నది. ఇది ఎంతమాత్రమూ సహించదగింది కాదు. సవ్యమైన ఎగుమతి వ్యాపారానికి యిలాంటి ప్రవృత్తులు హానికరంగాకూడా పరిణమిస్తాయి. రైస్‌మిల్లర్లూ తక్కిన బియ్యపు వర్తకులూ కూడబలుకుకొని యిటువంటి అపసవ్యమైన ధోరణులు తలయెత్తకుండా చెయ్యడం అవసరం.

అంధ్రప్రదేశంలో బియ్యపు నిలవలను గురించి సివిల్ సప్లయిల శాఖ తయారుచేసిన లెక్కలకూ చాల తేడా ఉన్నట్టుగా కనిపిస్తూ ఉన్నది. సివిల్ సప్లయిల శాఖవారి లెక్కలను బట్టి చూస్తే ఎగుమతికి నిలవలు అంతగా ఉండవనీ, రవాణాలు మామూలుగానే సాగిపోతున్నాయనీ భ్రమ కలుగవచ్చు. కాని, ప్రస్తుతం మిల్లులలో లక్ష టన్నులు నిలవ ఉండిపోయాయని, రైతుల వద్ద మరొక లక్ష టన్నులున్నాయని రైస్‌మిల్లర్లు చెప్పే మాటను త్రోసివెయ్యడానికి వీలులేదు.

కొద్ది రోజులలో బసంగి ధాన్యం కూడా దిగబోతున్నది గనుక, రాష్ట్రంలోని బియ్యపు నిలవల విషయమై వెంటనే సరియైన లెక్కలను తీయించి, వాటి ఎగుమతులకు తగిన యేర్పాట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికున్నది. వాస్తవిక పరిస్థితిని విస్మరించి వాద ప్రతివాదాలు చేసుకున్నందువల్ల యేమీ ప్రయోజనం ఉండదు.

ప్రస్తుతమున్న వాగన్లకొరత దృష్ట్యా, ధాన్యం ఎగుమతులు పూర్తిగా పరిహరించి, బియ్యం ఎగుమతులు మాత్రమే చేయవలసిందనీ, వాగనుకు మామూలుకంటే యింకొక టన్ను అదనంగా ఎక్కిస్తే కొంత కలిసి వస్తుందనీ దక్షిణరైల్వేల చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ చెప్పిన సలహా తప్పక పాటించదగింది. అయితే యింత మాత్రాన ఈ ఎగుమతులకు ఎక్కువ వాగనులు సప్లయి చేయవలసిన బాధ్యతను మాత్రం రైల్వే అధికారులు తప్పించుకోడానికి వీలులేదు.

లారీలమీదుగా కొంత ఎగుమతి యిప్పటికే మళ్ళించబడుతూ ఉన్నది. కాని, వాగన్లకొరత పూర్తిగా వాటివలన తీరే అవకాశం లేదు. బాధ్యత గుర్తించి ఏలాగో వీలుకల్పించుకొని, వాగన్ల సప్లయి చెయ్యడంవల్ల అది తీరవలసిందే. రైల్వే అధికారు లాప్రయత్నాన్ని త్రికరణ శుద్ధిగా చేయడం అత్యంతావశ్యకం.

ఎగుమతి వ్యాపారాన్ని గురించి రైస్ మిల్లర్లకూ బియ్యపు వర్తకులకూ తగాదాలు రావడం యేమీ బాగాలేదు. ఇవి వీరు తమలోతామే త్వరలో సర్దుబాటు చేసుకోడం యెల్లరికీ క్షేమకరం. అనైకమత్యంవల్ల క్రొత్త చిక్కులను వృధాగా కల్పించుకోవడ మౌతుంది.

బియ్యపు ఎగుమతుల సమస్య ప్రాముఖ్యంలో యే యితర ఎగుమతుల సమస్యకూ తీసిపోదు. రైల్వే అధికారులుగాని, కేంద్ర ప్రభుత్వంగాని యిది గుర్తించవలసినంతగా గుర్తిస్తే వాగన్ల కొరత తీరడం అసాధ్యమైన విషయం కాదు.

ఫ్రెంచి కాంగో అధ్యక్షుని బెదరింపు

స్టాక్‌హోం, సెప్టెంబర్ 20—కట్రాంగా నుంచి స్వీడన్ తన సైనికులను ఉపసంహరించుకొనకపోతే, ఫ్రెంచి కాంగోనుంచి స్వీడన్ పౌరులను వెళ్ళగొట్టామని ఫ్రెంచి కాంగో అధ్యక్షుడు ఫుల్బర్ట్ యూలూ చేసిన బెదరింపును స్వీడన్ తిరస్కరించింది. యూలూను ఒక స్వీడన్ మత గురువు నిన్న చూసినప్పుడు యూలూ ఈ బెదిరింపును చేశాడట. సమితిలో సభ్యతగల ఒక దేశం మరొక దేశాన్ని ఇట్లా విధానాలు మార్చుకొనవలసిందిగా బెదరించరాదని స్వీడన్ చెప్పింది.

ఆగ్నేయాసియా కూటమి సమావేశం

బాంగ్‌కాక్, సెప్టెంబరు 21—ఆగ్నేయాసియా కూటమి నిపుణులు కొందరు సెప్టెంబరు 15 నుండి మూడు రోజులు ఇచట సమావేశమయి, ఆగ్నేయ ప్రాంత రక్షణ సమస్యలు చర్చించారట. వీరి నివేదికను కూటమి సైనిక సలహాదారులకు, అక్టోబరు 3 వ వారిక్కడ సమావేశమైనపుడు అర్పిస్తారట. కూటమిలోని ఎనిమిది రాజ్యాల ప్రతినిధులైన నిపుణులు అమెరికా ప్రతినిధి అమెరికన్ సేనాని లెఫ్టినెంట్ జనరల్ పాల్ డి. హార్కిన్స్ నాయకత్వాన సమావేశం జరుగుతున్నది. సైనిక సలహాదారుల సమావేశంలో సైనికరీత్యా ఈ ప్రాంతంలో ముందు జాగ్రత్తల విషయం చర్చిస్తారు.

పాక్-అఫ్ఘన్ సరిహద్దున కుప్పలుపడ్డ సరుకు

వాషింగ్టన్, సెప్టెంబర్ 21—పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు తెగతెంపులు అయినప్పటినుంచి 300 గూడ్సుబళ్ళ సరకులు పాక్ ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దున కుప్పలు కుప్పలుగా పేరుకొన్నట్లు వాషింగ్టన్‌లో పాక్ రాయబారి అజీజ్ అహ్మద్ నిన్న విలేఖరులకు వెల్లడించారు.

పాక్ రాయబారి నిన్న చెస్టర్ బౌల్సును కలుసుకొన్న అనంతరం విలేఖరులతో ప్రసంగిస్తూ ఆఫ్ఘనిస్తాన్ ఈ సరుకులను ఖాళీ చేయటానికి నిరాకరించినట్లు తెలిపారు. బౌల్స్‌తో ఈ విషయం మాట్లాడారా అన్న ప్రశ్నపై ఆఫ్ఘనిస్తాన్‌తో రాయబార సంబంధాలు తెగిపోయినప్పటికీ, రవాణా సరుకులను స్వేచ్ఛగా ఆఫ్ఘనిస్తాన్‌కు రానియ్యగలమని పాక్ ప్రభుత్వం ఆ ప్రభుత్వానికి తెలిపి ఉన్నదని అందుచేత సమస్యా పరిష్కారానికి పెక్కు విధాల ప్రయత్నిస్తున్నామని మాత్రం తెలిపారు. గూడ్సుబళ్ళు సరకుతో ఇలా సరిహద్దున ఆగిపోయి పేరు పోవటంతో తమ రవాణాలకు నిల్వ విధానాలకు చాలా అభ్యంతరం కల్గిందని కూడా తెలిపారు.

వాషింగ్టన్, సెప్టెంబరు 21—పసిఫిక్ సముద్రంలోని అమెరికా నౌకాదళాలకు రేర్ అడ్మిరల్ విలియం షోన్‌ను సేనాపతిగా నియమించినట్లు అమెరికా ప్రభుత్వం నిన్న వెల్లడించింది. డిసెంబరునుండి ఈయన ఈ ఉద్యోగంలో చేరుతారు. ఇంతవరకూ వైస్ అడ్మిరల్ చార్లెస్ గ్రిఫిన్ ఈ అధికారంలో ఉన్నారు. వారినెక్కడ నియమించేదీ ఇంకా తెలియలేదు.

పంజాబ్ శాసనసభ

(1 వ పేజీ తరువాయి)

సభులను అసత్య కారణాలతో అరెస్టు చేశారని అన్నారు.

అయితే వాటిని గూర్చి 'హేబియస్' దరఖాస్తుల ద్వారా న్యాయస్థానాలలో ఆక్షేపించవచ్చునని సభాపతి చెబుతూ తన నిర్ణయంపై చర్చకు అనుమతి యివ్వబోమని స్పష్టీకరించారు.

ఆసియా మధ్యప్రాచ్యం ఆఫ్రికా దేశాలలో కల్లా భారతదేశ ప్రజాస్వామ్యం అత్యుత్తమమైనదని కూడా పేర్కొన్నారు. తర్వాత సభవారి అభిప్రాయం తెలుసుకొని సభ్యుడిని వెళ్లిపొమ్మని కోరారు.

సర్దార్ చిన్నా ఆగడానికి అకాలీ సభ్యుల నిష్క్రమణకు కారణంలేదని, అవి సమర్థనీయంకాదని సభాపతి ఆ తర్వాత చెప్పారు.

నెహ్రూకు సూర్యదేవ్ సమాధానం

అమృతసర్, సెప్టెంబరు 21—ఉపవాసం విరమించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రధాని నెహ్రూ వ్రాసిన లేఖకు యోగిరాజ్ సూర్యదేవ్ జవాబు పంపారు.

సిక్కుల పట్ల విచక్షణకు సంబంధించిన ఆరోపణలపై విచారణకు ఉన్నతాధికార సంఘం నియమించగలమని శ్రీ నెహ్రూ చేసిన సూచనను గూర్చి కోరినట్లు తెలుస్తున్నది. దీనికి సమాధానం వచ్చినమీదట ఉపవాసం విరమించడమా లేదా అనే విషయం నిర్ణయించుకోగలమని కూడా తెలియచేశారట.

ఇటీవల పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రధాని నెహ్రూ తారాసింగ్ ఉపవాసాన్ని గూర్చి చెప్పిన విషయంపై స్పష్టీకరణ కోరుతూ ప్రధానికి ఉత్తరం వ్రాయాలని తారాసింగ్ కుటుంబ సభ్యులు నిర్ణయించారు. శ్రీ నెహ్రూ చెప్పిన విషయాలను బట్టి ఆయన తారాసింగ్ ఉపవాసం నిజమా బూటకమా అని సందేహిస్తున్నట్లు ఉన్నదని అకాలీలు భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ అట్లా సందేహంగా ఉండే ఎడల అందుకు అసమ్మతి ప్రకటించగలమని తారాసింగ్ కుటుంబ సభ్యులు చెప్పారు.

అకాలీల ప్రతినిధి వివరణ

పంజాబీ సుబా కోర్కెను ఏదో ఒక స్పష్టమైన రూపంలో ఉన్నతాధికార సంఘ విచారణ క్రిందకు చేర్చనిదీ మాస్టర్ తారాసింగ్ ఉపవాసం విరమించే ప్రశ్న లేదని అకాలీదళ్ ప్రతినిధి ఒకరు నిన్న మళ్లీ చెప్పారు.

గురువారం అకాలీదళ్ కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఆ తర్వాత తమ విధానాన్ని గూర్చి ఒక ప్రకటన చేస్తారని కూడా చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం ఉభయ పక్షాల మధ్య పరిపూర్ణమైన ప్రతిష్టంభన ఏర్పడినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఢిల్లీలో — మధ్యవర్తులు సాగిస్తున్న కృషివల్ల ప్రభుత్వంవద్దనుండి మళ్లీ ఏదో ఒక సూచన వచ్చే అవకాశం లేకపోలేదని అన్నారు.

ఉన్నతాధికార సంఘం ముందు ఎవరైనా సరే వచ్చి విషయాలు నివేదించుకోవచ్చునని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, ఆ సంఘ విధులను నిర్దుష్టంగా పేర్కొనాలని అకాలీలు కోరుతున్నట్లు వివరించారు. పంజాబీసుబా కోర్కెను ఉన్నతాధికార సంఘం పరిశీలిస్తుందని నిర్ణయించిన మీదట ఎవరెవరు వచ్చి సంఘానికి నివేదించే విషయంతో అకాలీలకు నిమిత్తం లేదని పేర్కొన్నారు. అనగా హిందువులు ఇతరులు వచ్చి తమ అభిప్రాయాలు నివేదించినప్పటికీ అకాలీలు ఆక్షేపించబోరని తొలిసారిగా ప్రకటించారు.

ఈలోగా ఉన్నతాధికార సంఘ సభ్యుల పేర్లను గూర్చి అకాలీ కార్యాలయంలో చర్చలు సాగుతున్నవి.

అకాలీలు కొత్త పేర్ల జాబితా ఒకటి సూచిస్తూ, యీ జాబితానుండి ఏ ముగ్గురిని అయినా సభ్యులుగా నియమించవచ్చునని ప్రభుత్వాన్ని కోరుతారని తెలుస్తున్నది.

కొద్ది రోజులలో పరిష్కారం కుదరని ఎడల, ప్రభుత్వంతో తమ సంప్రదింపుల సందర్భంగా చేసిన వివిధ సూచనలను వెల్లడిస్తూ ఒక శ్వేతపత్రం జారీ చేయాలని అకాలీదళ్ కార్యవర్గం ఆలోచిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

ఇది యిట్లుండగా మరోవైపు కొందరు అకాలీనాయకులు ఇతర పద్ధతులపై ప్రభుత్వంతో పరిష్కారం చేసుకోడానికి గల అవకాశాలను గూర్చి గట్టి ఆలోచనలు చేస్తున్నారు. వారిలో ఒకరు మాట్లాడుతూ పంజాబ్‌లో పంజాబీని అధికార భాషగా నిర్ణయించేడల తారాసింగ్ కోరుతున్న పంజాబీసుబా కోర్కె సారాంశాన్ని ఆమోదించినట్లు అవుతుందని చెప్పారు. ప్రధాని నెహ్రూ ఇదివరకే పంజాబీ సంజాబ్‌లో ప్రధాన భాష అని ప్రకటించి ఉన్నారని, ఇక దానిని అమల్లో పెట్టడమే అవసరమని వివరించారు. అట్లా పంజాబీని అధికార భాషగా చేసేఎడల హిందీ మాట్లాడే ప్రాంతాలకు కొన్ని రక్షణలు యివ్వడంలో అకాలీలకు ఆక్షేపణ ఉండదని అన్నారు. పంజాబీ అధికార భాషగా ఉన్న రాష్ట్రం పంజాబీసుబా కానిఎడల మరి ఏమి అవుతుందని ఆయన ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూకు ధన్యవాదాలు

ఢిల్లీ, సెప్టెంబరు 21—పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని పంజాబీ సుబా పట్ల ప్రధాని, ప్రభుత్వం తీసుకున్న వైఖరికి శ్రీ నెహ్రూకు ధన్యవాదాలు తెలియచేశారు. పంజాబ్‌లో అత్యధిక సంఖ్యాకులు తమ రాష్ట్ర ద్విభాషాస్వభావం యథాతథంగా ఉండాలని కోరుతూన్నట్లు శ్రీ శాస్త్రి ప్రధానికి తెలియచేశారు.

మాస్టర్ తారాసింగ్, సూర్యదేవ్ నిరాహార దీక్షపట్ల శ్రీ నెహ్రూ ఆందోళన వెలిబుచ్చారని శ్రీ శాస్త్రి చెప్పారు. ఈ విషయాన్ని సూర్యదేవ్‌కు తెలియచేసి ఉపవాసం విరమింపవలసిందిగా నచ్చచెప్పేందుకు ప్రయత్నించవలసిందిగా శ్రీ నెహ్రూకు హామీ యిచ్చినట్లు వెల్లడించారు.

కటాంగాలో విదేశాలు

(1 వ పేజీ తరువాయి)

కామినా స్థావరంలోని సమితి సైన్యాలు కటాంగా దళాలకు చెందిన రెండు సాయుధ శకటాలను స్వాధీనం చేసుకొన్నాయని, ఇంకా విమానాశ్రయాన్ని తమ స్వాధీనంలోనే ఉంచుకున్నాయని శ్రీ ఓబ్రియన్ ప్రకటించారు.

ఎలిసబెత్‌విలీ పోస్టాఫీసు ఇంకా భారత సైనికుల స్వాధీనంలోనే ఉన్నదని, అందులో వారివద్ద ప్రస్తుతం 40 మంది కటాంగా సైనికులు బందీలుగా ఉన్నారని వెల్లడించారు.

కటాంగా సాయుధ దళాలకు చెందిన వారన్న సంశయంపై ఏడుగురు శ్వేత జాతీయులను అరెస్టుచేసి లియోపాల్డ్‌విలీకి పంపారని కూడా శ్రీ ఓబ్రియన్ తెలిపారు.

కటాంగా యుద్ధంలో మొత్తం వేయిమంది కటాంగా వీరులు మృతిచెందారని మోయిస్ త్షోంబే అన్నారు. ఈ యుద్ధంవల్ల కటాంగాకు అయిదుకోట్ల డాలర్ల నష్టం ఏర్పడిందని అన్నారు.

స్వీడన్‌కు పశ్చిమ కాంగో బెదిరింపు

తక్షణం కాంగోలో సమితి తరఫున పని చేస్తున్న స్వీడన్ సైనికులను ఉపసంహరించుకోనిపక్షంలో తాము తమదేశంలోని స్వీడన్ జాతీయులందరినీ బహిష్కరిస్తామని బ్రాజావిలీలోని శ్రీ ఫుల్‌బర్ట్ యూలో ప్రభుత్వం నేడు స్వీడన్ ప్రభుత్వాన్ని బెదిరించింది.

పశ్చిమ కాంగోలో ప్రస్తుతం దాదాపు 100 మంది స్వీడన్ జాతీయులున్నారు. వీరందరూ మత ప్రచార సంస్థకు చెందిన వారు. వీరు నడిపే పాఠశాలల్లో 15 వేల మంది పశ్చిమ కాంగో బాలబాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు.

కాంగోకు స్వీడన్ యుద్ధ విమానాలు

కాంగోలో సమితి తరఫున పనిచేయడానికై తాము నాలుగు యుద్ధ విమానాలను పంపిస్తున్నామని స్వీడన్ రక్షణమంత్రి శ్రీ స్వెన్‌ఆండర్సెన్ నిన్నరాత్రి స్టాక్‌హోంలో ప్రకటించారు. వీటిని పంపడానికి కొన్ని రోజులు పడుతుందని అన్నారు.

కాంగోలో సమితి తరఫున మటాడీ రేవు వద్ద పనిచేయడానికై ఇంకా ఎక్కువ మంది సైనికేతర ఉద్యోగులను పంపించడానికి తాము అంగీకరిస్తున్నామని డెన్మార్కు రక్షణమంత్రి నేడు కోపెన్‌హేగన్‌లో ప్రకటించారు.

"సామ్రాజ్య వాదులను హతమార్చాలి" అని నినాదాలు చేస్తూ నేడు 50 మంది కాంగో యువకులు లియోపాల్డ్‌విలీలోని బ్రిటన్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు. తరువాత దానిప్రక్కనున్న పోర్చుగీసు—రాయబార కార్యాలయ భవనం వాతాయనాలను పగలుగొట్టారు. పోలీసులు వచ్చి వీరిని చెదర గొట్టారు.

సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్‌ను హత్య చేశారని తాము భావిస్తున్నానని కెన్యా జాతీయ పక్షం కార్యదర్శి శ్రీ టాం ఎంబోయా చెప్పారు.

నిన్న అక్రాలోని "ఘనియన్ టైమ్స్" అనే పత్రిక తన సంపాదకీయంలో, "సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ హత్య—చరిత్రలో కనీవినీ ఎరుగని మొదటిరకం అంతర్జాతీయ హత్య" అని ప్రకటించింది.

"ఇది బ్రిటన్ ప్రోత్సాహంతో ఆఫ్రికా విద్వేషి రాయ్ వెలెన్స్కీ, మోయిస్ త్షోంబేలు అమలు జరిపిన హత్యాప్రయత్నమేనని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని కూడా ఈ పత్రిక తన సంపాదకీయంలో "బ్రిటన్: ఖూనీకోరు" అనే శీర్షిక క్రింద ప్రకటించింది.

శ్రీ హామర్షెల్డ్ విమానాన్ని రొడీషియా, బ్రిటన్, కటాంగాలు కలిసి పన్నిన కుట్ర ప్రకారం కటాంగా జెట్ విమానం ద్వారా కూల్చివేయడమో, లేక లియోపాల్డ్‌విలీలోని బ్రిటన్ ఉద్యోగులచే ఆ విమానంలో టైం బాంబును పెట్టించడం ద్వారా ధ్వంసం చేయడమో జరిగిందని తాము విశ్వసిస్తున్నామని అందులో ప్రకటించారు.

ఈ హత్యా ప్రయత్నాన్ని కొనసాగించి, మిత్రరాజ్యసమితిని పెద్ద అయోమయంలో పడద్రోయడానికై తమకు అనువైనచోటుగా రొడీషియాను ఎన్నుకొని బ్రిటన్, శ్రీ హామర్షెల్డ్‌ను మధ్యపెట్టి అక్కడికి వచ్చేటట్లు చేసుకోగలిగిందని ప్రకటించారు.

బ్రిటన్ ప్రభుత్వం నేడు ఘనా ప్రభుత్వానికి ఒక నిరసన పత్రాన్ని అందజేస్తూ "ఘనియన్ టైమ్స్" తమపై "అవమానకరమైన ఆరోపణలను చేసిందని" ఫిర్యాదు చేసింది. దీనికి సమాధాన మిస్తూ ఘనా ప్రభుత్వం ఈ ఆరోపణలతో తమకు ఏలాటి సంబంధం లేదని తెలిపింది.

కాంగోలో బ్రిటన్ ఇటీవల అనుసరించిన విధానం విమర్శనార్హమేనని, అయితే కొన్ని భారత ప్రతికలు మరీ కఠినంగా విమర్శించడం ఉచితంగా లేదని లండన్‌నుండి వెలువడే "గార్డియన్" పత్రిక ప్రకటించింది. ఇది ప్రతిపక్షానికి చెందిన పత్రిక.

"డెయిలీ మిర్రర్" అనే పత్రిక కూడా కటాంగాలో సమితి తీసుకున్న చర్యలు సమంజసమైనవేనని ప్రకటించింది.

భారతదేశంపై వెలెన్‌స్కీ ఆరోపణ

కాంగో విషయమై ఇటీవల భారత ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన విమర్శలనుబట్టి చూస్తే, కాంగోలో భారత ప్రభుత్వానికి ఏదో స్వార్థం ఉన్నట్లే కనిపిస్తున్నదని రొడీషియా సమాఖ్య ప్రధాని శ్రీ రాయ్ వెలెన్‌స్కీ ప్రకటించారు.

కటాంగాలో సమితి వైఫల్యానికి కారణం?

కటాంగాలో సమితి వైఫల్యానికి కారణం, సమితి నిర్ణయాలు 72 గంటలు ముందుగానే కటాంగాలోని బెల్జియం ఉద్యోగులకు తెలియడమేనని తెలుస్తోంది.

దీనిమూలంగా ఎలిసబెత్‌విలీలో సమితి సైన్యాలు ఆక్రమించుకొనదలచిన కార్యాలయాలవద్ద కటాంగా పోలీసులకు మారుగా బెల్జియం ఉద్యోగుల నాయకత్వం క్రింద ఉన్న సైనికులను కాపలా పెట్టడం జరిగిందనీ, అందువల్లనే వాటిని స్వాధీనం చేసుకోవడం కష్టంతో కూడినదిగా పరిణమించిందనీ తెలుస్తోంది.

జటిలతరమైన ప్రపంచ సమస్యలు

శ్రీ మీనన్ అభిప్రాయం

న్యూయార్క్, సెప్టెంబరు 20—ప్రపంచ సమస్యలకు పరిష్కారాన్ని సాధించడమనేది మునుపటికంటే ప్రస్తుతం అత్యవసరమైనదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

"ఇది చాలా కష్టకాలం. అసలే జటిలమైన పరిస్థితి శ్రీ హామర్షెల్డ్ మరణం మూలాన మరింత జటిలమైనది. అని శ్రీ మీనన్ చెప్పారు. సమితి సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ మీనన్ నిన్నసాయంత్రం వచ్చారు. వారి ఆరోగ్యం సరిగాలేదని, వారి వైద్యుడు డా: హిట్జిగ్ చెప్పారు.

పత్రికాప్రతినిధులతో గోష్ఠికి, గోష్ఠి మందిరంలోకి వస్తారా అని అడగగా శ్రీ మీనన్ రానంటూ, ప్రపంచ పరిస్థితి జటిలమైపోయినదన్నారు. సమితికి కొత్త కార్యదర్శి ఎవరౌతారు అని అడగగా "వేచిచూడాలి" అన్నారు. కార్యదర్శిత్రయ నియామకం ప్రయత్నంపైన శ్రీ మీనన్ మాట్లాడడానికి నిరాకరించారు. బెర్లిన్ సమస్యను చర్చనీయాంశాలలో చేర్చాలా అన్న ప్రశ్నకు "ఉండాలనుకుంటే, ఉండేది". అన్నారు. నిరాయుధీకరణను గురించి అడగగా "నేను డస్సిపోయాను. వెళ్తాను" అన్నారు.

నీగ్రో విద్వేషానికి కెన్నెడీ సోదరుని నిరసన

వాషింగ్టన్, సెప్టెంబరు 21—వాషింగ్టన్‌లోని అతి ప్రత్యేకత గల మెట్రోపాలిటన్ క్లబ్‌లో నీగ్రోలు సభ్యులుగా చేరడానికి అవకాశం లేదన్న కారణంపై, అమెరికా అటార్నీ జనరల్, అధ్యక్షుడు కెన్నెడీ సోదరుడు రాబర్టు కెన్నెడీ, క్లబ్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు న్యాయశాఖ వర్గీయులొకరు తెలిపారు.

తను రాజీనామా ఇచ్చేముందు పెద్ద పెద్ద ప్రభుత్వోద్యోగులు, విదేశీ దౌత్య వర్గాల నాయకులకు మాత్రమే స్థానంగల ఈ క్లబ్‌లో, నీగ్రోలపై నిషేధం తగదని శ్రీ కెన్నెడీకి నచ్చచెప్పడానికి ప్రయత్నించి విఫలుడయ్యారట.

ప్రభుత్వ ప్రోటోకాల్ ఉద్యోగి ఆంజీర్ బెడ్డిల్ డ్యూక్, హెన్రీ కాబట్ లాడ్జి కుమారుడు జార్జి సి. లాడ్జిలుకూడా ఇదే కారణంపై ఇంతకుముందు ఈ క్లబ్బు సభ్యత్వాలకు రాజీనామా లిచ్చారు.

నిరాయుధీకరణ ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

ఈ ప్రకటనలో ఈ విధంగా అనడం ముందుకన్నా, సోవియట్ రష్యా తగ్గి వచ్చినట్టేనని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా దీనితోపాటు చేర్చినది మెమోరాండంలో ఈ చర్చలు ప్రారంభించడానికి గల అవకాశాలను జారవిడువరాదని, కొంచెంగా ప్రారంభించినా, అభివృద్ధే కాగలదని, ఇతర విషయాలలోలాగే నిరాయుధీకరణంలోను ప్రారంభించడానికి దారిచూపడం ప్రారంభించడమేనని అన్నది.

ఉభయదేశాలు అంగీకరించిన సూత్రాలను ప్రకటించడాన్నిబట్టే, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ బహుశా సోమవారం జనరల్ అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం కలిగించిందని అంటున్నారు.

ఇంతయినా సోవియట్ ప్రధానినుంచి దీనికి ఆమోదం తెలిపేమాట ఇంతవరకూ లేదు.

అమెరికా మెమోరాండం సంప్రతింపుల సంఘం నియామకం విషయమై నాలుగు పథకాలు సూచించింది. వీటిని సోవియట్ యూనియన్ నిరాకరించిందట. వాటిలో మొదటిది (1) నిరుడు రద్దు చేసిన దశ దేశ ప్రతినిధుల సంఘం పునరుద్ధరణ. దీనిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, ఇటలీలు పాశ్చాత్య దేశాల పక్షాన, సోవియట్ వర్గం పక్షాన సోవియట్ యూనియన్, పోలెండ్ జెకోస్లోవాకియా, బల్గేరియా, రుమేనియాల, 10 వుండవచ్చునని అమెరికా సూచించింది.

ఈ దశ దేశ ప్రతినిధుల సంఘంలోనే ఆసియా, దక్షిణ అమెరికా, మధ్యప్రాచ్య ఆఫ్రికాలనుంచి చెరి ముగ్గురిని, ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటంలోను, సోవియట్ వర్గంలోను చేరని ఒక పాశ్చాత్య దేశంతో పాటు 20 మందితో సంఘం నెలకొల్పడం. ఈ దేశాలేవంటే. భారతదేశం, పాకిస్తాన్, జపాన్, మెక్సికో, బ్రెజిల్, అర్జెంటైనా అరబ్ రిపబ్లిక్, నైగేరియా, ట్యునీసియా, స్వీడన్.

కాని, వీటిని మరి రెండిటిని రష్యా ఆమోదించక, ఐదు సోవియట్ దేశాలు ఐదు పాశ్చాత్య దేశాలు, ఐదు తటస్థ దేశాలు—వీటిలో చెరి ఒక దేశం ప్రతినిధులతో "త్రిమూర్తి" పద్ధతిని అవలంబించాలని కోరిందట. కాని, పాశ్చాత్య దేశాలు దీనికి అంగీకరించడం లేదు.

ఈ సంయుక్త ప్రకటన వెలువడినా, సంప్రతింపుల సంఘం నిర్మాణంలో ప్రతిష్టంభన ఏర్పడింది.

ఈ సంయుక్త ప్రకటన నిరాయుధీకరణ పథకం కాకపోయినా, పునశ్చర్చలకు గల అవరోధాన్ని తొలగించిందని అమెరికా అభిప్రాయపడుతున్నది.

అలాగే ఆలోచిస్తా.... మళ్లీ కనపడండి...

'కొంచెం నా విషయం మీరు ఆలోచించాలి'—ఈ పదం సర్వసామాన్యంగా వింటూవుంటాం. ఇది అనేక సందర్భాల్లో వాడబడుతూవుండే పదం....

అదే కొందరు అప్పు విషయంలో అడుగుతుంటారు....అలా కొందరు సంవత్సరాల తరబడి అడుగుతూ వుండటం, అవతలవాళ్లు 'ఆలోచించకేమయ్యా! ఆలోచిస్తున్నా...... అవకాశం రావద్దూ' అనడం కద్దు.

"అదే! అదే! అవకాశం వచ్చినప్పుడే....మీరు మనసులో వుంచుకొంటే చాలు...ఇవ్వాళ కాకపోతే రేపు చేస్తారు....తలుచుకొంటే మీకెంత పని" అని అడిగినవాడు సంతోషపడతాడు....

కొందరిలా ఎదుటవాళ్ల ఆలోచనకు గడువిచ్చి కొంతకాలం ఆగుతూ వుంటారు. కొందరికిలాటి గడువు పనికిరాదు...అడగ్గానే వూడి ఇవతల పడాలి...అది సాధ్యమైన పని అయినా, కాకపోయినా సరే. సద్యోఫలితాలకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చేవారు చాలామంది వుంటారు. వారిమాట 'రామబాణం' లాగా పనిచెయ్యాలని వారి అపేక్ష....దానికి విరిగిపోయిన ఇల్లంబు విలువ లేకపోయినా సరే!

కొంచెం నా విషయం మీరు ఆలోచించాలి—అనే వాక్యం....ఒకప్పుడు ఉద్యోగం విషయంలో వస్తూవుంటుంది. కొందరు 'ఇదుగోనయ్యా! నావల్లేంకాదు....నేను ప్రయత్నించినా లాభం లేదు. కనుక నన్ను లొంగ్సు పెట్టకు.....వేరే ఏదైనా మార్గం ఆలోచించుకో' అని గట్టిగా చెప్పేస్తారు.

అలాకాకుండా కొందరు, మొహమాటపడో, నావల్ల కాదని చెప్పడం ఆ నాలిక్కి అలవాటు లేకనో, 'సరే! ఆలోచిస్తాను! మళ్లీ కనపడండి' అనడం కద్దు. అలా అనడం వల్ల సామాన్యంగా ముక్కు పట్టుకొంటుంది....ముప్పొద్దులా గుంజి చంపుతుంది.

అవతల వ్యక్తి ఎప్పుడు కనిపించినా, అదేమిటి అతడే వచ్చి పందసార్లు కనిపిస్తాడు. వెంటనే వేసే ప్రశ్న "ఏమిటి మరి ఆలోచించారా" అని. ఇవతల వ్యక్తికి నిజంగా ఆ విషయం జ్ఞాపకం వుండదు పాపం....కాని జ్ఞాపకంలేదని చెప్పడం మర్యాదాకాదు—

అందుకని, 'ఏదండీ! ఈమధ్య అసలు తీరిక లేదు. అందులో ఒక వారం రోజులు టిప్పుల్లోనే పోయింది. ఉద్యోగమంటే ఎన్ని తిప్పలు? మీ కిప్పుడు తెలియవు...చేరితే గాని తెలియవు. ఒక పని చేస్తూ పది పనులు ఆలోచించాలి.. ఒకటి ఆలోచిస్తూ పదిపనులు చుట్టవేసుకురావాలి. 'నే తప్పకుండా ఆలోచిస్తా! మీరేం సందేహించవద్దు. మీది ఆలోచించే పనొకటి ఆలోచిస్తా' అంటాడు పాపం.

ఈయన గారలా వాయిదాలు వేస్తూనే వుంటాడు. అవతల వ్యక్తి వచ్చి అడుగుతూనే వుంటాడు....ఇతడు ఆలోచించడం కుదరదు. అవతలవాడు మాత్రం....మధ్య మధ్య వచ్చి ఇతని కాలాన్ని, బుర్రని చించిపారేస్తూ వుంటాడు.

ఆరు నెలలైనా ఇంకా ఆలోచిస్తున్నాట్ట....

కొంతకాలానికి పాపం, ఆ ఉద్యోగాన్వేషికి వున్న ఓర్పు కాస్త పోతుంది. 'పీడ ఆలోచన తగులబడా! ఎన్నాళ్లాలోచిస్తాడో! అప్పుడే ఆరు నెలలైంది....ఇలాటి వాడింకా వుద్యోగ మేం చేస్తాడో....ఉద్ధరి....చివరికి 'కుక్కా తోక' అయి వూరుకోడుగదా అనుకోవడం కూడా కద్దు.

'నా సంగతి ఏమైనా ఆలోచించరా!—తప్పదు. ఆలోచించాలి....' అనే వాక్యాలు మరో సందర్భంలో వినిపిస్తాయి....లేదా జాబుల్లో కనిపిస్తాయి....అవి ప్రేమికులు ఒకరి కొకరు చేసుకొనే అభ్యర్థన...కరణాల భాషలో అర్జీ... కోర్టు భాషలో పిటిషన్. అస లిది....కనపడగానే.... ఏకాఏకిని ప్రేమలో పడటంగా పరిణమిస్తున్న కాలం. 'లవ్ ఎట్ ఫస్టు సైట్' అనే దానికి ఈనాటి ప్రేమలన్నీ టీకాతాత్పర్యాలుగానే వుంటున్నాయి...

ప్రేమలో ముందు పడటం—తర్వాత తానెవరో, ఆయ నెవరో, అంతస్థేమిటో, ఆస్తేమిటో—అవన్నీ మెల్లిగా ఆలోచించుకోవడం జరుగుతోంది. కొంచెం ఫర్వాలేదు అనుకొన్న వాళ్ళు...'చూపులు కలిసిన శుభవేళా' అని పాడుకోవడం తప్ప వేరే ఆలోచన వుండటం లేదు.

అయితే ఆలోచన అనేది అసలు వీళ్ల జీవితాల్లోనే వుండదనుకోవడం పొరపాటు... కాని ఎవరో చెప్పినట్లు 'పశ్చాత్తాపం అనేది వస్తుంది. కాని అప్పటికి పండు కుళ్లిపోతుంది'—'ఇంత తేలిక పని చేశానేమా? అనే విచారం వచ్చేసరికి, కొన్ని వత్సరాలు గడిచిపోవడం....తనకు మచ్చ మాసే స్థితి రావడం జరుగుతుంది.

అప్పుడు వచ్చే ఆలోచనలు ఇన్నీ అన్నీ కావు... ఒక్కసారి ఆలోచించకుండా చేసిన పనికి జీవితమంతా ఆలోచించవలసి వస్తుంది. దాంతో పాటే అంతులేకుండా చింతించవలసి వస్తుంది... ఇలాటి ఆలోచనలు భూతంలోనుంచి బయలుదేరి భవిష్యత్తును చుట్టవేసి, వర్తమానాన్ని అంధకారంగా మారుస్తూ వుంటాయి.

ఆలోచించని ప్రణయాలే అధికం....

'క్షణ మాలోచించినట్లయితే బ్రతు కెంత లక్షణంగా వుండేదో' అని అనుక్షణం ఆలోచించుకొని అవస్థపడుతూ వుంటారు పాపం... ఇలాటి 'ఆలోచించని' ప్రణయాలు, నాటిలో నుంచి పుట్టుకవచ్చే అవస్థలు...ఆత్మవంచనలు...ఆక్రందనాలు.... విభ్రమాలు....విషాద పరిణామాలూ...ఇక ఈనాటి కథల్లో, గాథల్లో ఎక్కువగా కనిపిస్తూ వుంటాయి...అంతేనేకాదు ఈనాటి సాహిత్యపు పంటకు...నారుమళ్లు అవుతున్నాయి.

ఇప్పు డిప్పుడే కథావస్తువుల్లో 'ముందు ఆలోచనల'నే ఘట్టాలు తొంగిచూస్తున్నాయి కొద్ది కొద్దిగా. కథా నాయకుడు అనాలోచితంగానే ప్రేమించివేస్తూవుంటా డొకప్పుడు.... ఆవిడ వెంటనే 'ఫాల్ ఇన్‌లైను' అనకుండా కొంచెం నిలబడి, స్థిరపడి...ముందాలోచనలు కొన్నిటిని బైటపెడుతుంది...—

'సరే! ప్రేమిస్తున్నావు సరే!—మన సంసారం ఎలా వుంటుంది?'—

'ఎలా వుంటుందేమిటి? చాలా చక్కగా వుంటుంది...ఆత్మలు కలిసిపోతాయి...ఆశయాలు పెనవేసుకొంటాయి...ఆనంద లోనపుటంచులు చూస్తాం...తక్కిన ప్రపంచపు కళ్లు మూస్తాం.'

'ఏదో ఒకటి చేస్తాం! అదికాదు నే నడిగేది!... సంసారంలో నా స్థానమేమిటి? మీస్థాన మేమిటి?

"నువ్వు భార్యవు...నేను భర్తని... అవే స్థానాలు..."

"ఆ స్థానాలకు అర్థాలు మారినాయి... అందువల్లనే అనాదిగా స్త్రీ జీవితాలు వ్యర్థమైపోతూవచ్చాయి. ఈ ఆధునిక యుగంలో భార్యాభర్తల నిర్వచనాలుమారిపోయాయి...... హోదాలు మారిపోయాయి. ఇంకా మాటాడితే హక్కులు మారిపోయాయి.'

హృదయం గిదయం అంటే చెల్లదు

'అంటే ఏమిటో నాకు సరిగ్గా అర్థం కావడం లేదు చెప్పు. ఆలోచిస్తాను..."

"చెపుతాను...విని...శాంతంగా ఆలోచించి, అప్పుడే జవాబు చెప్పడం మంచిది—మరి చెప్పనా!"

"ఊఁ! అవశ్యం..."

"నాకు సంసారంలో చాలా స్వతంత్రం కావాలి..."

"ఇంకా స్వతంత్రంకోసం అడగాలా! నేనే నీకు బానిసనై పోతుంటే—నా హృదయానికి ఎట్లా రాణివయ్యావో...ఈ ఇంటికీ అట్లాగే."

"హృదయం గిదయం అంటే చెల్లదు... నేనూ చదువుకొన్నదాన్ని...నాలోనూ బోలెడు క్రొత్త క్రొత్త ఆలోచనలున్నాయి....వాటికి విలువకట్టాలనీ, విస్తరింప చెయ్యాలనీ నా ఆశ...దానికి మీరు అడ్డం రాకూడదు..."

"నేనే అలాటి త్రాసుగానో, తక్కెడగానో మారిపోతా...తూచుకో...వాటికి బేరీజు మేసుకో.. పెద్ద ఆలోచనల షరాబునై పో...నాకేం అభ్యంతరంలేదు."

"ఇంట్లో పెత్తనమంతా నాదే....అంటే డబ్బు పెత్తనమంతా నాదే!...."

"నా జీవిత సర్వస్వానికి నా సొమ్ము అప్పగించడంకన్నా గొప్ప ఏంవుంది. నువ్వు అడక్కుండానే ఇస్తాను."—

"నాకు చాలామంది ఫ్రెండ్సు ఉన్నారు?" "అడా! మొగా!"

'వారూవున్నారు. వీరూవున్నారు.. వారందరూ నన్ను చూడటానికి వస్తూఉంటారు.... వారికి విందులు వగైరాలు చేస్తూ వుంటాను.. అభ్యంతరం చెప్పకూడదు."

"అభ్యంతరమేమిటి— ఆకాసేపూ అవతలికి పొమ్మన్నా పోతాను...దానికేం భయపడను...."

" మంచిది.. మరి నాకు ఫామిలీప్లానింగ్ మీద అమితమైన అభిమానం... అసలావిషయాన్నిగూర్చి అశేషజనానికీ, విశేషంగా, సశేషంగా ప్రచారం చేయాలని నాకు చాలా కోర్కెఉంది... దానికి మీరేం అడ్డం రాకూడదు...."

అయిదు రోజులు గడువిచ్చా.... ఆలోచించుకో....

ప్రియుడి పేరిట సరుడు ఇక్కడ కొంచం వీళ్ల నమిలినా, తేనె చప్పరిస్తున్నట్లుగానే 'అభినయించి' అలాగే! అలాగే అనక తప్పదు..

"అయితే..... మీరీవిషయాలన్ని బాగా ఆలోచించుకోండి... అయిదు రోజులు గడువిస్తున్నాం.. ఆరో రోజు కనిపిస్తా.. మీరు సరంటే నే 'ప్రామిస్' చేస్తా.. సంటూ ఆవిడ చేతి సంచి తీసుకొని చక్కాపోవడం.... ఆయనగారు చొక్కా గుండీలు గిర గిర తిప్పుతూ ఆలోచనాపయోధిలో పడటం....చివరకు 'అపును'' అనడమే 'లైఫ్‌బోటు' అనిపించడం జరుగుతుంది......

చక్రపాణి సినిమాలో ఇలాటి షరతులే వస్తాయి ప్రేమి-ప్రేమికులమధ్య.... కాని ఆమె కాపరాని కొచ్చిన తర్వాత పెడుతుంది షరతులన్నీ.

ఆమె: అసలే నాకు కోపం మెక్కువ.

అతడు: అరరే! నా కసలు కోపమేలేదు. ఎలాగా అనుకొంటున్నా... నీకు కోప మెక్కువ గనుక మన ఇద్దరి కోసం చప్పీళ్ళ వేపీళ్ళ లాగా తొలిపి వాడుకొందాం....ఇంకా ఏమిటి!

ఆమె : సంసారంలో నాకు పూర్తి స్వతంత్రం కావాలి.

అతడు: ఓ! దానికేం తీసుకో...అసలు నేనే ఇచ్చేద్దామనుకుంటున్నా...

ఆమె : సంసారం నేను నడపాలి...

అతడు: నడిపెయ్యి...కారులాగా నడిపెయ్యి... చక్రం దగ్గిర నేను...వెనుక సీటులో జార్లగిలబడి నేనూ...ఇంకా...

—ఇలా ముందు సంగతిని గురించి ఆలోచించడమనే మంచి లక్షణ మొకటి బయలుదేరుతోంది—ముఖ్యంగా, ప్రేమలో, ప్రణయంలో. ఇది కొంచెం నయమేనేమోనని పిస్తోంది. ఓడిపోయిన సైనికుడు చేతులు పైకెత్తి నిలబడినట్లు—భర్త ఎదుట నిలబడే పూర్వకాలపువాళ్ల కూ—వీళ్ల కూ ఎంత వ్యత్యాసం?...పాపం వాళ్ల కొక్కటే ఆలోచన... పతే దైవం...

—రావూరు.

క్రీడాలోకం:

తిరుపతిలో అంతర్విశ్వవిద్యాలయ వ్యాయామ పోటీలు

డిశంబరు 29 వ తేదీ మొదలు

తిరుపతి, సెప్టెంబర్ 21—అఖిల భారత అంతర్విశ్వ విద్యాలయాల 1961—62 సం. వ్యాయామ పందాలు తిరుపతిలో డిశంబరు 29 మొదలు 31 వరకు జరుగుతాయి.

ఈ క్రీడల నిర్వహణ బాధ్యత వహించిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అందుకు అవసరమైన ఏర్పాట్లను తొందరగా సాగిస్తోంది. ఆటస్థలంలో పరుగు పందాలకు మొదలైనవాటికి అనువైన వచ్చికబాటను నిర్మిస్తున్నారు.

ఫైనలుకు తూర్పు బెంగాల్ జట్టు చేరిక

ఐ. యఫ్. ఏ. షీల్డు పుట్ బాల్

కలకత్తా, సెప్టెంబర్ 20—ఐ. యఫ్. ఏ. షీల్డు ఫుట్‌బాల్ మొదటి సెమీఫైనలులో తూర్పు బెంగాల్ జట్టు భారత నౌకా జట్టును 2—1 గోలుతో ఓడించి ఫైనలు చేరుకుంది. [illegible]

అనకాపల్లి ఎలెక్ట్రిక్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్, అనకాపల్లి.

[illegible]

ఫుట్‌మాన్, మల్లిక్, పాటి, సి. ఫర్నాండెజ్, కుందు, టి. థార్, ఇనాన్.

మద్రాసు విశ్వ విద్యాలయం క్రీడలు

మద్రాసు, సెప్టెంబర్ 19—మద్రాసు విశ్వవిద్యాలయం ఫుట్‌బాల్ పందాలలో 8 కళాశాలలు పోటీ చేస్తున్నాయి. మొదటి వరుసలో నాలుగు పోటీలు అక్టోబరు 9 వ సెమీ ఫైనల్సు అక్టోబరు 11 వ తేదీ జరుగుతాయి. కడపటి పోటీ యూనివర్సిటీ యూనియన్ గ్రౌండ్సులో అక్టోబరు 13 వ తేదీ జరుగుతుంది.

క్రికెట్ పందాలకు 11 జట్లు, వాలీబాల్‌కు 10 జట్లు. టెన్నిస్ సింగిల్సుకు 13 జట్లు దరఖాస్తులు పెట్టాయి. టెన్నిస్ డబుల్సులో జట్లు పోటీ చేయున్నవి.

మద్రాసు విశ్వవిద్యాలయం ఫుట్ బాల్ జట్టు

[illegible]

దక్షిణమండలం విశ్వవిద్యాల యాల టేబిల్ టెన్నిస్

[illegible]

పాకిస్తాన్‌లో ఫుట్‌బాల్ పందాలు

భారత్ నుండి రెండు జట్ల పోటీ

[illegible]

తమిళనాడులో నెహ్రూ పర్యటన

[illegible]

కామరాజ్ శిలావిగ్రహం ఆవిష్కరణ

[illegible]

సినిమా తారలపై మోజు వల్ల లాఠీ దెబ్బలు

[illegible]

నెల్లూరు జిల్లా జనసంఘ సభ

[illegible]

భారత్‌కు మలయా బాడ్మింటన్ జట్టు

ఒకే టెస్టుపోటీ ఏర్పాటు

[illegible]

యం. జి. భావే మృతి

క్రికెట్ బోర్డు మాజీ కార్యదర్శి

[illegible]

ఆ. ప్ర. ప్రాథమిక విద్యామండలి

విధుల విస్తరణ

[illegible]

కుమావూన్ జిల్లాలకు విమానయానం

గవర్నరు బి. రామకృష్ణారావుచే ప్రారంభోత్సవం

[illegible]

ఉత్తరప్రదేశ్ మాజీ శాసనసభ్యురాలికి శిక్ష

భీమా వ్యాపారంలో మరో ముగ్గురితో కలిసి కుట్ర

[illegible]

స్వతంత్ర సభ్యులకు కాంగ్రెసు సభ్యత్వం

పార్లమెంటరీ బోర్డు నిరాకరణ

[illegible]

రాపూరు తాలూకా గ్రామోద్యోగుల సభ

[illegible]

కాంగోలో సమితి చర్యలకు అవరోధం

బ్రిటన్ కల్పించలేదు అని సర్‌పాల్ వివరణ

[illegible]

భారతదేశంలో వ్యాపారాభివృద్ధి

త్వరలో విదేశీ ప్రతినిధి వర్గాల రాక

[illegible]

సెంట్రల్ స్టేషన్ వద్ద భూగర్భ మార్గం

ప్రభుత్వ అనుమతి

[illegible]

మా ర్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —21

సవరన్ 8 గ్రాములు	97—50
పాట్నా బంగారం 10 గ్రాములు	127—80
మూసా బంగారం 10 గ్రాములు	126—00
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	207—00
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)	
కోరమాండల్ మేలురకం సరకు	రు. 81—00
మధ్యరకం	రూ. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా)	
రెడీ	రు. 193—10
1962 జనవరి	రూ. 168—00
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు సరకు మద్రాసు వద్ద	రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా టిన్నుతో సహా) క్రేలన్	రు. 42/00
రాజా అంబు	రు. 41/00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 30/25

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 21—

వెండి రెడీ	204/05
వాయిదా	205/05
బంగారం రెడీ	125/70
వాయిదా	125/40
సవరను	96/50

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	162—00
అవిసె గింజలు (సెప్టెంబరు)	—
మార్చి	36—62
వేరుసెనగ జనవరి	209—50
ప్రత్తి గింజలు జనవరి	93—25
వేరుసెనగ రెడీ	45—50
అవిసెగింజలు రెడీ	38—75
అవిసె నూనె రెడీ	17—85
ఆముదం నూనె	33—37
వేరుసెనగ నూనె రెడీ	20—40
మొగలాయిజరీలా ప్రత్తి మార్చి	617—75

న్యూయార్కు ప్రత్తి ధర

(డిశంబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ 20—

నేటి ప్రారంభ ధర	35—09
నేటి ముగింపు ధర	35—13

కుష్టు సమస్త మహావ్యాధులకు బొల్లి
అమరశక్తి పాడక్ట్స్



మీరు దాగా అలసి పోయారా?
అలసట పోగొట్టుటకు
వి నో - మా ల్ట్





30 ఏళ్లుగా ఖ్యాతి గలిగినవి
ATLAS WEIGHING MACHINES



దీ ఇండియా మెషినరీ కంపెనీ లిమిటెడ్
దాస్ నగర్—హౌరా.

రీజెన్సీ
బెంగాల్ పాటరీస్ లిమిటెడ్



సోల్ ఏజంట్లు: పాపులర్ జనరల్ అండ్ కో.
182, బ్రాడ్వే, మద్రాసు.

సంగ్రహ ప్రకటనలు

పోయినవి

కోంటి వెంకటాచయ్యు అండ్ కొ, పండ్ల ఎక్స్‌పోర్ట్ వ్యాపారం, విజయవాడవారి తాలూకు 1960—61 లెక్కల పుస్తకములున్నూ, 1961—62 తాలూకు రెండు పుస్తకము లున్నూ ... 17—9—61 సాయంత్రం పోయినవి. సదరు పుస్తకములు దొరికినవారు ... బహుమతి యివ్వబడును.

కోంటి వెంకటాచయ్యు అండ్ కొ, ధాగ్యుడు.

టెండరు నోటీసు

మాచవరం పంచాయతీ

అమలాపురం తాలూకా మాచవరం పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే యీ దిగువ సుదహరింపబడిన రోడ్డు మెటీరియల్స్ సప్లయి నిమిత్తం ది. 25—9—61వ తేదీ సోమవారం సాయంత్రం 4 గం. వరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు సా.4—30 గం. లకు తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు నిర్ణీతకాలము దాటివచ్చిన టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

1. కడియం క్వారీనుండి లేటరైటు $1\frac{1}{2}$'' నుండి 3'' సైజు మెటలు మాచవరం పోతాయిలంక రోడ్డు మార్జినులో 1/0 ఫర్లాంగు నుండి 1/4 ఫర్లాంగు వరకు స్టాండర్డు గేజ్‌కు స్టాక్‌చేసి యిచ్చుటకు. చెల్లించవలసినడిపాజిట్టు: రు. 100/—
2. కడియం క్వారీనుండి 6''లేటరైటుక్యూబ్స్ ...

రేడియో

(శనివారం, సెప్టెంబర్ 23)

తెలుగులో వార్తలు:

ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:

ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 ప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 బృందగానం, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం దేవదాసి నాటిక రచన: ఎ. కె. ఆచార్య, 1—00 'వనితావాణి' (విజయవాడనుండి రిలే), 1—30 లలిత సంగీత్, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, 3—45 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా, 7—15 సంస్కృత్ కే కోష్ గ్రంథ్: వాచస్పతి ప్రసంగం (హిందీ) సుండే రావ్ హర్కారే, 7—30 ప్రసంగము (విజయవాడనుండి రిలే), 7—40 ప్రసంగము (ఉర్దూ), 7—50 విరామ సంగీతం, 7—55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—15 వాద్య సంగీత్, 8—40 విరామ సంగీతం, 8—45 ...

ఆయుర్వేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరిక

సమ్మెను విరమించకపోతే కళాశాల మూసివేస్తారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21— హైదరాబాదులోని ఆయుర్వేద కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పించినా, అనవసరంగా సమ్మెలకు పూనుకోవటం సహించరాని చర్య అనీ, విద్యార్థులు సమ్మెను కొనసాగిస్తే ఆయుర్వేద కళాశాలనే మూసివేస్తామనీ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

విద్యార్థులు పరీక్షలకు హాజరుకాకుండా సమ్మెను కొనసాగిస్తే తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసి వస్తుందనీ, త్వరగా సమ్మెను విరమించనిదే కళాశాలను మూసివేస్తామని ...

తాడిపత్రిలో ప్రవక్త జన్మదినోత్సవం

తాడిపత్రి, సెప్టెంబర్ 16— హజరత్ మొహమ్మద్ ప్రవక్తవారి జన్మదినోత్సవం ఈ నెల 13 రాత్రి శ్రీ జనాబ్ హాజీ సయ్యద్ మహబూబ్ భాషా, ఖాద్రి అధ్యక్షత క్రింద మహాసభ జరిగింది. దాదాపు 3 వేల మంది సభకు వచ్చారు. మిలాద్ సంఘం తరఫున జనాబ్ దావూద్ సాహెబు స్వాగతం చెప్పారు.

"ఇమాం" ఉర్దూ పత్రిక సంపాదకుడు జనాబ్ సయ్యద్ సుల్తాన్ మొహిద్దీన్ ఐమ్మాని, కర్నూలు తెలుగు పండితుడు జనాబ్ షేక్ మస్తాన్ సాహెబు, సయ్యద్ ముంతాజా మహమ్మద్, సయ్యద్ మారుఫ్ పీర్‌ఖాద్రి (బనగానపల్లె) హకీం అబ్దుల్ లతీఫ్ సాహెబు ప్రసంగిస్తూ భగవంతు డొక్కడేనని ...

నాగార్జునసాగర్ ఆరుబయలు చెఱసాల

ఖైదీలచే త్రవ్వకాల కార్యక్రమం

హైదరాబాదు, సెప్టెంబర్ 20—నాగార్జున సాగర్‌వద్ద ఏర్పాటు చేయనున్న ఆరుబయలు చెరసాలలోని ఖైదీలు సహాయంతో నాగార్జునసాగర్ ఎడమకాల్వ ప్రాంతంలో త్రవ్వకాల కార్యక్రమం ప్రారంభిస్తారని తెలుస్తున్నది. ఈ త్రవ్వకాల కార్యక్రమంతో పాల్గొనటానికి రాష్ట్రంలోని అన్ని చెరసాలలనుండి ఖైదీలను రప్పిస్తారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ ప్రాంతానికి సంబంధించిన ముంగల గ్రామానికి అంచుగా $2\frac{1}{2}$ మైళ్ళ ప్రాంతంలో ఈ త్రవ్వకాలు జరుగుతవి. ఈ కార్యక్రమంలో 750 ఖైదీలు పాల్గొంటారు. ఖైదీలు పని చేస్తున్న ప్రాంతం చుట్టూ గోడలకు బదులు ఇనుప కమ్ములకు సంబంధించిన ఒక కంచె వేస్తారు.

ఈ కార్యక్రమం ఫలితంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టుక్రింద రాష్ట్ర ప్రభుత్వానికి రూ. $6\frac{1}{2}$ లక్షలు ఖర్చు ఆదా కాగలదు. పై $2\frac{1}{2}$ మైళ్ళ కార్యక్రమానికి మాత్రం కంట్రాక్టర్ల ద్వారా చేయిస్తే రూ. 10 లక్షలకు పైగా ఖర్చు కాగలదు. ఈ కార్యక్రమాన్ని ఖైదీలద్వారా చేయిస్తే రూ. 3 లక్షలకన్నా హెచ్చుగా ఖర్చు కాగలదు.

ఖైదీలకు ఈ పనుల క్రింద దినసరి వేతనాలు కూడా చెల్లిస్తారు. వేతనంలో భాగం అప్పుడే బట్వాడా చేస్తారు. మిగతా భాగం ...

విదేశీ సంస్కృతుల పరిశీలనకు మార్గం

శ్రీ పిడతల రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 19—విదేశీయుల సంస్కృతి, సంప్రదాయాలను అర్థం చేసుకోవటానికి ఆయాదేశాలకు సంబంధించిన ప్రదర్శన శాలలు తోడ్పడాలని రాష్ట్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

హైదరాబాదు పబ్లిక్ గార్డెన్సులోని 'అజంతా' పందిరిలో ఏర్పాటు చేసిన యుగోస్లేవియా ఛాయాచిత్రాల ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రంగారెడ్డి ఇట్లా అన్నారు :—ఒకదేశపు సంస్కృతి, సంప్రదాయాలను మరొకదేశం అర్థం చేసుకోవటానికి వివిధ దేశాల మధ్య వలస చిత్రాలు, తైలచిత్రాలు, గ్రంథాలు ఇచ్చి పుచ్చుకోవటం జరగాలి. ఒక దేశానికి సంబంధించిన ఛాయాచిత్రాలు, ఆ దేశ ప్రతిభకు ప్రమాణ పత్రాల వంటివి. ఈ ఛాయాచిత్రాలవల్ల ఆ దేశపు వేషభాషలేకాకుండా ప్రజల స్థితిగతులు జీవిత విధానాలు అర్థం చేసుకోవటానికి వీలుంటుంది. ఛాయా చిత్రాల ద్వారా ప్రకృతి సౌందర్యాన్ని తిలకించటమేకాకుండా, ప్రకృతి సౌందర్యంతో మానవ కృషిని గూడా తెలుసుకొనవచ్చు. కావున ప్రదర్శనశాలలు ఆయా దేశాల ప్రతిభకు సూచికల వంటివి.

ఈవిధంగా భవిష్యత్తులో ఒక దేశానికి సంబంధించిన కళాఖండాలను మరొక దేశానికి యివ్వటంవల్ల వివిధ జాతుల మధ్య అధ్యాత్మిక భావం పెంపొంది, ప్రేమ అభిమానాలు అభివృద్ధి చెందటానికి వీలుంటుంది. దానివల్ల ఒక దేశానికి మరొక దేశానికి ...

హిందీ విద్యాభ్యాసంలో దక్షిణాదివారి ముందంజ

అధికారభాషకు జాతీయభాషకు హెచ్చు తేడా వుందని వివరణ

ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 20—"ప్రథమంలో మహాత్మాగాంధి హిందీ ఉద్యమాన్ని ప్రారంభించేందుకు రాజాజీవంటి ప్రధాన నాయకుడే కారణమని చెప్పాలి. ఉత్తరదేశంలోని విశ్వవిద్యాలయాలలో దక్షిణాది విద్యార్థులే హిందీ భాషలో హెచ్చుగా ఉత్తీర్ణులౌతున్నారు. కావున హిందీ భాషను అభ్యసిస్తే దాక్షిణాత్యుడు ఉన్నత పదవులను అలంకరించేందుకు హెచ్చుగా వీల్లు వున్నవి" అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ హిందీ భాష ప్రధాన అధ్యాపకుడు డాక్టర్ వి. సి. సింగ్ అన్నారు.

తిరుపతిలో జరిగిన అఖిల భారత హిందీ ఉపాధ్యాయుల సమ్మేళనానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ వి. సి. సింగ్ స్వాగతం చెప్తూ ఇట్లా అన్నారు : తిరుపతి పట్టణం సాహిత్యం, సంస్కృతి, మత, రాజకీయాలలో ...

... కీయ ప్రభావం హెచ్చుగా వున్నందున పరిస్థితులు తారుమారు అవుతూవుంటవి.

హిందీ విద్యార్థి శ్రీ వెంకటాచలపతి వందన సమర్పణ చేశారు.

రామాపురం హత్యానేరం

ముద్దాయిల విడుదల

అనంతపురం, సెప్టెంబరు 21—రామాపురం హత్యానేరంలో ముద్దాయిలు బోయ ఎర్రప్ప, మరి ఒకరిపై నేరాలు రుజువు కాలేదని జిల్లా సెషన్సు న్యాయమూర్తి శ్రీ ఎం. ఆర్. ఏ. అన్సారీ వారిని విడుదల చేశారు.

హిట్లర్ వ్యతిరేకశక్తుల మధ్య శాంతి ఒడంబడిక

నిరాయుధీకరణపై అంతర్జాతీయ ఒప్పందం: కమ్యూనిస్టుల తీర్మానం

ప్రపంచ దేశాలలో సాంకేతిక అవసరాలు

పరిశీలనకై విదేశీనిపుణులు హైదరాబాదుకు రాక

సనత్ నగర్ లో ఔషధ కర్మాగార స్థాపన

25 వేల మందికి ఉద్యోగావకాశాలు / నివాసయోగ్యమైన వాడనిర్మాణం

శ్రీ నరసింహారావుచే 41 వ సారి రక్తదానం

ప్రతి జిల్లాలోనూ గ్రామీణ పారిశ్రామిక వాడలు

హిందూపురంలో సాంకేతిక శిక్షణ సప్తాహంలో వివరణ

కొడిగెనహళ్ళి సమితిలో గృహపరిశ్రమలు

హైదరాబాద్ కార్పొరేషన్ ఉప ఎన్నికలు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జయాచారి ఎన్నిక

రెవిన్యూబోర్డులో శ్రీ గుప్త నియామకం

ప్రతి పంచాయతీలో నవీన సేద్య ఉపకరణాలు

మేల్కొటే సంఘ నివేదిక

అమ్మకము

కావలెను

అప్పులు

SUJATA (P) LTD, QUTAB ROAD, DELHI.

EDUCATIONAL

A. T. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

ఏజంట్లు కావలెను

NATHAN & Co. Tiruchirapalli-8.

పుస్తకములు

K. MANUBHAI CO. ANAND (KD)

ఏజంట్లు కావలెను

సూత్రప్రాయంగా కటాంగ యుద్ధ విరమణ

ఒడంబడికపై త్షోంబే ఖియారీల సంతకాలు

ఎండోలా, సెప్టెంబర్ 21—

కటాంగాలో యుద్ధ విరమణను అమలు జరిపే విషయమై గత రాత్రి సగెర పొద్దు దాటిన అనంతరం సరిగా ఒకనిమిషం కాలానికి కటాంగా నాయకుడు మోయిషే త్షోంబే, సమితి ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ మహ్మద్ ఖియారి ఒక సూత్ర ప్రాయికమైన ఒడంబడికపై సంతకాలు చేశారు.

పరస్పరం యుద్ధ ఖైదీలను మార్చుకోడానికీ, ఎక్కడున్న సైన్యాలను అక్కడనే, ఎక్కడున్న మందు గుండు సామగ్రిని అక్కడనే ప్రస్తుతమున్న స్థానాలలోనే నిశ్చలంగా ఉంచడానికీ ఈ ఒడంబడిక ద్వారా అంగీకారం కుదిరిందని మోయిషే త్షోంబే వెల్లడించారు.

ఈ యుద్ధ విరమణ సంప్రదింపులు పూర్తిచేసుకొని, ఒడంబడిక కుదిరిన అనంతరం ఎండోలా విమానాశ్రయంలో పత్రికా విలేఖరులకు ఈ వార్తలను వెల్లడిచేస్తూ మోయిషేత్షోంబే, ఈ ఒడంబడికపై తానూ, సమితి ప్రతినిధివర్గం నాయకుడు ...

(ఉభయపక్షాల) సైన్యాలకు తదుచిత స్థానాలను నిర్ణయించడంతో సహా సమితి కటాంగాల సంబంధాల నిర్ణయానికి తగు మార్గాలను అన్వేషించడానికి సంపూర్ణాధికారాలతో నలుగురు సభ్యులుగల ఒక సంయుక్త సంఘాన్ని కార్యాచరణరంగంలో దించడం.

"సైనిక శిబిరాలను గానీ, ఏ ఇతర సైనిక శిబిరాలనుగానీ, బలవత్తరంచేసే కదలికలను అనుమతించకూడదు. ఈ నిబంధనను ఉభయపక్షాలలోని అందరు వ్యక్తులకూ, ఆయుధాలకూ, మందుగుండు సామాగ్రికీ వర్తింపజేయాలి. ఆహారధాన్యాల సరఫరా విషయంలో ఉభయ పక్షాలకూ స్వాతంత్ర్యం ఉంటుంది.

5. యుద్ధ ఖైదీల మార్పిడి కార్యక్రమాన్ని నలుగురు సభ్యుల సంయుక్త సంఘం ఆధ్వర్యం క్రింద జరిపించాలి.

6. ఈ సూత్రప్రాయికమైన ఒడంబడిక కటాంగా, సమితి అధికారులు ఒకే సమయంలో ...

కటాంగాకు భవిష్యత్తు

భారతంలో ఇండొనీసియనులకు శిక్షణ

షట్సూత్రాలు

కటాంగా యుద్ధం దుష్ఫలితాలు

సమితి సైన్యంలో 13 మంది మృతి: 63 మందికి గాయాలు

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబరు 21—

కటాంగా యుద్ధంలో సమితి సైనికులు మొత్తం 13 మంది మరణించారనీ, 63 మంది గాయపడ్డారనీ సమితి ఉద్యోగి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

చనిపోయినవారిలో ఏడుగురు భారత సైనికులూ, అయిదుగురు స్వీడన్ సైనికులూ ఒక ఐర్లాండ్ సైనికుడూ ఉన్నారనీ, గాయపడినవారిలో 39 మంది భారత సైనికులూ, అయిదుగురు స్వీడన్ సైనికులూ, 18 మంది ఐర్లాండ్ సైనికులూ ఉన్నారనీ చెప్పారు.

గాయపడిన భారత సైనికులలో 24 ...

తూర్పు బెర్లిన్‌లో మూడు వీధుల ఖాళీ

పశ్చిమ బెర్లిన్‌కు పరారీకి తోడ్పడుతున్నారని

బెర్లిన్, సెప్టెంబర్ 20— "జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ రక్షణకు సేవ చేయడం" "జాతీయ విధి"గా తూర్పు జర్మనీ ప్రభుత్వం పార్లమెంటులో నేడొక శాసనం ప్రవేశపెట్టింది.

పార్లమెంటు (పీపుల్సు చేంబర్) నేడు ఉదయం మునిసిపల్, జిల్లా ఎన్నికల తర్వాత తొలిసారిగా సమావేశమయినప్పుడు, దేశరక్షణ నిమిత్తం ప్రతిపాదించిన ముసాయిదాలో పైన పేర్కొన్న అంశ ప్రధాన నిబంధన.

"జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ రక్షణ కోసం సేవ చేయడం పౌరులకు గౌరవప్రదమైన—జాతీయ విధి" అని ఈ ముసాయిదా నిర్వచిస్తున్నది.

సరిహద్దునుంచి కొన్ని కుటుంబాల పంపివేత

కెన్యా ఆఫ్రికనులకు తెల్లవారి భూములు

స్వాతంత్ర్యం తర్వాత పంచిపెడతామని పాల్ నేగ్రి ప్రకటన

దక్షిణ వియత్నాంలో ప్రభుత్వ ముఖ్యుని హత్య

విప్లవసేనల విజృంభణ

హమర్షెల్డ్ త్యాగం మానవాళి అంతరాత్మకు చైతన్యం - శ్రీ దయాళ్

మాస్కోకు అట్లీ ప్రయాణం

పశ్చిమ జర్మనీ ప్రధాని డాక్టర్ అడినోవర్

క్రిస్టియన్ డెమోక్రాట్ పార్టీచే మరల నాయకుడుగా ఎన్నిక

సమితి సమావేశానికి అధ్యక్షుడుగా టునీసియా ప్రతినిధి శ్రీ మోంగీ సలీం

తాత్కాలిక కార్యదర్శిగా శ్రీ బోలాండ్ ఎన్నికకాగల అవకాశం

సమితి, సెప్టెంబరు 21—

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నేడు టునీసియా ప్రతినిధి శ్రీ మోంగిసలీంను ఈ సమావేశానికి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ గౌరవం పొందిన మొదటి ఆఫ్రికావాసి ఈయనే.

ఆయనతో పోటీ చేయదలచుకున్న ఇండోనీసియా ప్రతినిధి డాక్టర్ అలీశస్త్రమిడ్జోజో ఉపసంహరించుకొన్నటు ప్రకటించగానే సభ్యులంతా దిక్కులు పిక్కటిల్లేట్లు హర్షనాదాలు చేశారు.

మొత్తం 99 మంది సభ్యులలో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో హాజరుకాలేదు. హాజరయిన 97 మందిలో ఒక్క వోటు తప్ప తక్కిన 96 వోట్లు శ్రీ సలీంకు ...

ఘనా ప్రతినిధి శ్రీ అకో-అడ్జేయి, భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోం, శ్రీ హమర్షెల్డ్ ధైర్య సాహసాలను ప్రశంసించారు.

తాత్కాలిక కార్యదర్శి

తక్షణ సంఘాలకు ఎన్నిక

శ్రీ సలీం ఎవరు?

ఆకారంలో కురుచైనా ధైర్యంలో ఆజానుబాహువు

మితిమీరిన కాఫీ

ఉత్తర రొడీషియా

త్వరలో బ్రిటిష్ సైన్య స్థావరంగా మార్పు

హమర్షెల్డ్‌కు నోబెల్ శాంతి బహుమతి?

"కుర్దు" విప్లవ నాయకులు ఇరాన్‌కు పరారీ

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

శాకాహార ఫలహారశాలలు మొదలైనవాటికి అప్పడములు 1—12—61 నుండి 1 సంవత్సరం సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు మద్రాసు, దక్షిణరైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుచే కోరబడుతున్నవి.

టెండరు ఫారములు 3—10—1961వ తేదీ సా: 3 గం. వరకు జారీచేయబడును.

మద్రాసు—3, దక్షిణరైల్వే, చీఫ్ కాషియరుకు రు. 150—ల వంతున ధరావత్తు సొమ్ము 16—10—1961వ తేది సా. 3 గంటలవరకు చెల్లించవలెను.

టెండర్లు 16—10—1961 వ తేది సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడును.

టెండర్లు 20—10—1961వ తేది సాయంత్రం 3 గంటలకు తెరువబడును—

టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనకూడదు) టెండరు ఫారం 1కి రు.5 ల వంతున స్వయముగా గానీ, మణియార్డరు ద్వారా గానీ మద్రాసు, దక్షిణరైల్వే చీఫ్ కాషియరుకు మాత్రమే చెల్లించి, మద్రాసు—3 దక్షిణరైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసునుండి పొందవచ్చును.

మిగతా వివరములు టెండరు ఫారములో చూచుకొనవచ్చును.

మద్రాసు—3, చీఫ్ కమర్షియల్
తేది. 21—9—61. సూపరింటెండెంటు.

శరీర మంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

దేహమంతా, రోజంతా ఆహ్లాదనము పొందుటకు పట్టువలె మెత్తనిది, మృదువైనదీ, సౌమ్యమైన ఔషధములు చేర్చబడినది మరియు తేలికైన సువాసనగలదగు కుటికురా టాల్కం పౌడరు రాసుకోండి.

కుటికురా
సౌమ్యమైన ఔషధములుగల టాల్కం పౌడరు

ప్రతివారు హాయిగా ధరించటానికి
పనామా బనియన్లు
కొరతారు
పనామా హొసైరీస్
తిరుప్పూరు
B.S.S

టెండరు నోటీసు
అమృతలూరు పంచాయతీ

తెనాలి తాలూకా అమృతలూరు పంచాయతీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన రోడ్ల పనులు చేయుటకుగాను 26—9—61 తేదీ సాయంత్రము 3 గంటలకు సీలు వేయబడిన టెండర్లు తీసికొనబడును. అదే తేదీ సాయంత్రము 3—30 గం. లకు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

నెం.	పనియొక్క వివరము.	ఎస్టిమేటు.	ధరావతు.
1.	కరణంగారి బజారుకు మెటలు వేయుట.	1920—00	100—00
2.	కన్నయ్యగారి బజారుకు మెటలు వేయుట.	1720—00	90—00
3.	చేకూరువారి బజారునుండి శ్రీ వెలువోలు ఆనందరావు గారి యింటివరకు మెటలు వేయుట.	2000—00	100—00
4.	కె. జి. రోడ్డునుండి శ్రీ శరణ రామయ్యగారి సావడివరకు మెటలు వేయుట.	1310—00	70—00
5.	శ్రీ శరణ రామయ్యగారి సావడినుండి రాముడు చెరువు వరకు రబ్బిషు వేయుట.	500—00	25—00
6.	వెలువోలువారి గల్లీకి రబ్బిషు వేయుట.	550—00	30—00
7.	కొడాలివారి బజారుకు రబ్బిషు వేయుట	820—00	45—00
8.	మాదిగపల్లి రెండవ బజారుకు రబ్బిషు వేయుట.	620—00	35—00
9.	మాదిగపల్లి ఆరవ బజారుకు రబ్బిషు వేయుట.	840—00	45—00
10.	చేకూరువారి గల్లీకి మట్టిరోడ్డు వేయుట	210—00	15—00
11.	అమృతలూరు గ్రామములోని యిండ్లకు బ్లాకువారీగా జింకుప్లేట్లమీద నెంబర్లు వేయుటకు.		30—00

(సం) శ్రీ యం. భూషణం,
కార్యనిర్వహణాధికారి.

పంచాయతీ సమితి ఆఫీసు, కంచకచర్ల (కృష్ణాజిల్లా)
టెండరు నోటీసు

కంచకచర్ల పంచాయతీ సమితిలోను, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులోను రిజిష్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండియు, భవన నిర్మాణములో అనుభవము కలిగిన కంపెనీలవద్ద నుండియు యీ దిగువ నుదహరించిన పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు కావలెనని కోరడమగుచున్నది.

పనియొక్క పేరు.	కంట్రాక్టు సుమారుమొత్తం	కంట్రాక్టు విధము	ధరావతు డబ్బుమొత్తం	టెండరు పత్రముల ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలం
	రూ.		రూ.	రూ.	
1. ఇంజినీరింగు సూపర్‌వైజరు మరియు పంచాయతీ విస్తరణ శాఖాధికారి కొరకు నివాసగృహ నిర్మాణము.	16800—	కె—2 అగ్రిమెంటు.	420—	2—04	28.2.62 తేదీలోపున.
2. సాంఘిక విద్యాప్రచారక విస్తరణ శాఖాధికారి వారి మరియు ముఖ్య సేవిక కొరకు నివాసపు గృహము	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3. పరిశ్రమల విస్తరణ శాఖాధికారి మరియు సహకార విస్తరణ శాఖాధికారి కొరకు నివాస గృహ నిర్మాణం	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4. వ్యవసాయ విస్తరణ శాఖాధికారి మరియు వైద్యవిస్తరణ శాఖాధికారి కొరకు నివాసగృహ నిర్మాణము.	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5. బ్లాకు అభివృద్ధి అధికారి కొరకు నివాసగృహ నిర్మాణము.	13000—	డిటో	325—	డిటో	డిటో

నిబంధనలు

1. టెండర్లు యీ క్రింది సంతకము చేసిన వారిచేత లేక వారిచే సదరు పని నిమిత్తము అధికార మియ్యబడిన వ్యక్తిచేకాని 25—9—61 తేదీ సాయంత్రము 3 గంటల 30 నిమిషములవరకు కంచకచర్ల పంచాయతీ సమితి ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు సీలు టెండర్లు తెరువబడును.

2. అవసరమైన టెండరు పత్రములు కంచకచర్ల పంచాయతీ సమితి ఆఫీసులో 22—9—61 నుండి 24—9—61 తేదీలో ఆఫీసు పనిచేయు కాలమందు సాయంత్రము ...

(సం) కె. చలపతిరావు,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, కంచకచర్ల.

అనంతపురంజిల్లాలో దుర్భర క్షామం

తిండికి ఆకులు అలములుగూడా ఇక దొరకని స్థితి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) అనంతపురం, సెప్టెంబరు 21—

పంటలు నిలువునా మాడిపోయినవి - బావులు ఎండి పోయినవి - గుడిసెలనేకం నిర్మానుష్యమైనాయి - పశువులు మాంసం హరించి పోయి శల్యాలైనాయి - కూలీలకు పనిదొరకక దైన్యం వచ్చింది - పేదపిల్లలు పుడక కాళ్లతో తిరుగాడుతున్నారు - జిల్లాలో గ్రామ ప్రాంతాలనేకంలో ఇదీ నేటి పరిస్థితి. ఈ జిల్లాలో ఇసుప గజ్జెల తల్లి ఐదే ళ్లుగా తిష్టవేసుకుని ఉన్నది.

జిల్లాలో రెండు రోజులు తిరిగి రాగా ఇటువంటి దృశ్యాలు బహుళంగా కానవచ్చినాయి. గ్రామాలలో ఆహారపదార్థాల ధరలు పెరిగిపోయినాయి. దీనికి తోడు అనేకులకు జ్వరాలు—వైద్య సహాయం అందుబాటులో ఉండదు.

జిల్లా అంతటా మంచినీటి కొరత నెలకొన్నది—ఇది వానాకాలం—వానా కాలంలోనే మంచినీరు లేదు. బావులలో ఊటలు ఇంకిపోయినాయి. బాగా దెబ్బతిన్న ప్రాంతాలు ఉరవకొండ, కళ్యాణదుర్గం, హిందూపురం తాలూకాలు.

హిందూపురంలో రూ 8,75,000 ఖర్చు చేసి సురక్షిత నీటి సరఫరా ఏర్పాట్లు చేశారు. బజారు కొళాయిలలో నీరు వదిలేది రోజుకు ఒక గంట సేపు. ఇక నీటికోసం ప్రజలు పడే పడిగాపులు, పాటలు, పేచీలు, ఇన్నీ అన్నీ కావు. మంచినీటి బావులు ఎండిపోయినాయి. మంచినీటి సరఫరాను అభివృద్ధి చేయడం పురపాలక సంఘ అధికారులు ఇంతవరకూ చేయలేని పని అయింది.

ఆకులు, అలములు, కందమూలాలు

గ్రామాలలో ఎందరికో ప్రజలకు సహ్యానికి నేక విషాద సంఘటనలున్నాయి. నాలుగేళ్ళ గా కూటికీ గుడ్డకూ అనుభవించిన కష్టా లనేకం. నూటికి 25 మంది కూలీలు వలస వెళ్లారు. మిగిలిన వారనేకులు ఉన్నట్టి ఒక్క మ్మున్, అప్పులుచేసి, నాలుగేళ్లు గడిపారు. ఐదో సంవత్సరం మీద పడుతున్నది. గతమూడు నెలలుగా ఈత వేరులు (ఈదుగడ్డ గుజ్జు) కలబంద, పెన్నేరుగడ్డ, కుంకరిగడ్డ, దేవదారు ఆకులు తిని బతుకుతున్నట్లు అనేకులు చెప్పున్నారు. ఇప్పుడు ఈ తినుబండారాలు గూడా అయిపోతున్నవట. ధాన్యం కొనుక్కునే శక్తి లేదు. కలవారనేకులు గూడా ధాన్యం కోసం కటకటపడుతున్నారు. నాగు పర్ణతుపై సవిశ్వాసం పోయింది. ధాన్యం అప్పు ఇస్తే తీర్చేదెట్లా అని శంక ఏర్పడింది. ధాన్యం కొనుక్కోవడం కోసం కృత్యాద్యవస్థ పడాల్సి వస్తున్నది.

ఈ పరిస్థితులన్నింటిని జిల్లా అధికారులు కూడా చూశారు. ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు కూడా చూశారు. వాన వస్తుందనే ఆశలేదు. వచ్చినా ఎండిన పంటలు తేరుకోవు. ప్రభుత్వం సహాయం ఇంకా లభించ లేదు.

పులివెందల తాలూకాలో క్షామం

విద్యామంత్రికి విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 21—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభిరామారావు పులివెందులకు సెప్టెంబరు 17 న వచ్చినపుడు జిల్లా నాయకులు శ్రీయుతులు సి. బసిరెడ్డి, వి. రామిరెడ్డి, డి. నారాయణరెడ్డి, ఎస్. నారాయణరెడ్డి మంత్రిని కలుసుకొని పులివెందుల తాలూకాలో తీవ్రమైన క్షామ పరిస్థితులు ఏర్పడినాయనీ, వర్షాలు లేక పైర్లు ఎండిపోతున్నాయనీ, వెంటనే కరువు పనులు ప్రారంభించాలనీ విజ్ఞప్తి చేశారు.

భూమి శిస్తులు మాఫీ చేయాలనీ, కాలువపని ప్రారంభించి శాశ్వత క్షామ నివారణకే కాక ప్రస్తుతం కూలీలకు పనులు కల్పించడానికి కూడా తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

మంత్రి జవాబిస్తూ 45 మైళ్ల ప్రాంతం సత్వరంగా ఉండటం తాను, చూచానని విజ్ఞప్తులను ప్రభుత్వానికి అందజేస్తాననీ హామీ ఇచ్చారు. (ప. ఐ.)

రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ చర్యలు

హైదరాబాదు, సెప్టెంబరు 19—అవినీతి నేరాల క్రింద 1961 జూన్ 30 కల్లా 7 గురు గెజిటెడ్ ఉద్యోగులు, 3 గ్గురు నాన్ గెజిటెడ్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవటం జరిగిందని తెలుస్తూవుంది. గెజిటెడ్ ఉద్యోగులలో ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, 3 గ్గురు తాహసీల్దార్లు వున్నారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటును పదవినుండి బర్తరఫ్ చేయటం జరిగింది. ఇదేవిధంగా మరొక తహసీల్దారును కూడా బర్తరఫ్ చేశారు. మరొక తహసీల్దార్ను నిర్బంధంగా పదవినుండి విరమింపజేశారు. మరొక తహసీల్దారును హెచ్చరించటమైనది.

ఒక ప్రభుత్వ శిక్షణ కళాశాల అధ్యాపకుని నిర్బంధంగా పదవినుండి విరమింపచేయటం, ఒక పాఠశాలలలో ఇన్‌స్పెక్టరుకు రెండు సంవత్సరాల ఇంక్రిమెంటు రద్దు చేయటం జరిగింది. వ్యవసాయ శాఖకు సంబంధించిన ఒక ఉన్నతోద్యోగిని మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరుగా రివార్టు చేశారు.

ఒక సబ్ ఇన్‌స్పెక్టరును బర్తరఫ్ చేశారు. ఒక పబ్లిక్ వర్క్సుశాఖ సూపర్‌వైజర్ ఇంక్రిమెంటు నిలిపివేశారు. మరొక మేస్త్రీ వేతనం రు. 15 తగ్గించారు. విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంటు ఇంజనీరుపై విచారణ జరుగుతూవుంది. వీరిని తాత్కాలికంగా పదవినుండి బర్తరఫ్ చేశారు.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

నదీజలాల పంపిణీ, సమష్టి పోలీసు పై చర్చ

మద్రాసు, సెప్టెంబరు 20—నదీజలాల పంపిణీ మండలానికంతకూ సమష్టి పోలీసుదళం ఏర్పాటుకు సంబంధించిన విషయాలు బెంగుళూరులో సెప్టెంబరు 24 వ తేదీన జరిగేట్లు ప్రకటితమైన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.

ఇది మండలి ఆరవ సమావేశం. దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. సమావేశానికి హాజరుకాగల రాష్ట్ర మంత్రులలో శ్రీయుతులు కే. కామరాజ్, యం. భక్తవత్సలం, సి. సుబ్రహ్మణ్యం (మద్రాసు), డి. సంజీవయ్య, కె. వి. రంగారెడ్డి, యస్. బి. పి. పట్టాభి రామారావు (ఆంధ్ర), పట్టంతాణుపిళ్లై, ఆర్. శంకర్, పి. టి. చాకో (కేరళ), బి. డి. జట్టి, హెచ్. యం. చన్నబసప్ప, డా: కే. కే. హెగ్డే ఉన్నారు.

రాష్ట్ర శాసనసభ

నవంబరు 2 వ వారంలో ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబర్ 20—ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు నవంబరు రెండవ వారంలో ప్రారంభం కావచ్చు. ఈ సమావేశాలను గురించి ఇంకా తేదీల నిర్ణయం కాలేదు. ఈ సమావేశం ఆఖరు సమావేశంగా వున్నందున హెచ్చుకాలం చర్చలు జరుగవు. పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన పద్దులను మంజూరు చేయుటానికి జనవరి మాసంలో మరొక సమావేశం జరుగుతుంది.

ప్రస్తుతం నాలుగు ప్రధాన బిల్లులు మాత్రం, ఇంతవరకూ చర్చకు రాకుండా వున్నవి. కౌలుదారీ రక్షణ, గ్రామ పంచాయతీలు, వ్యవసాయం, పశు సంపదకు సంబంధించిన సవరణలు శాసనాలు, వ్యవసాయ పద్యాలయ చట్టం చర్చకు రావలసి వుంది. గ్రామ పంచాయతీ, మార్కెటింగ్ సంబంధించిన బిల్లులు త్వరగా చర్చకు రాగలవని దృఢంగా తెలుస్తూ వుంది. కౌలుదారీ రక్షణ చట్టం మాత్రం త్వరలో చర్చకు వచ్చే సూచనలు కన్పించలేదు.

కుప్పం పలమనేరు తాలూకాల్లో వర్షంలేక పైర్లకు నష్టం

ప్రభుత్వ సహాయానికై శాసనసభ్యుడు శ్రీ డి. రామబ్రహ్మం విజ్ఞాపన

కుప్పం, సెప్టెంబరు 21—శాసనసభ్యుడు శ్రీ డి రామబ్రహ్మం యిట్లా ప్రకటిస్తున్నారు: ఇప్పటికి ఏడు సంవత్సరాలుగా యే ఒక్కటి రెండు సంవత్సరాలు తప్పితే ప్రతి సంవత్సరం పల్లాభావంచే పంటలు పోయి కుప్పం తాలూకా, పలమనేరు తాలూకా క్షామానికి గురి అవుతున్నది. ఈ సంవత్సరం సకాలంలో వర్షం పడి విత్తనములు చల్లడం, పైర్లు బాగా పెరగడం, రైతులు ఆనంద భరితులు కావడం, యే సంవత్సరం రాని పంట యీ సంవత్సరం బాగా పండుతుందను కోవడం, ఇంతలో దురదృష్టవశాత్తు మూడు మాసములుగా బొత్తిగా వర్షం కురవక పోవటం, పైర్లు నిట్టనిలువున ఎండిపోవడం జరిగింది. ఈ ప్రాంతాలకు మొట్టమొదట ఆకలియైంట, అన్ని సజ్జలు బొత్తిగా ఎండి పోయింది. ఎండిన పైర్లకోసి పశువు గ్రాసంకోసం వినియోగించారేగాని ఒక్క గింజైనా కంట చూడలేదు. వేరుశనగ, రాగి పంటలు మాడిపోతున్నవి ఇక పక్షి రోజులలోనైనా వర్షం పడితే 0—2—0 లేక 0—4—0 పంటకంటే ఎక్కువ దొరకదు. దుక్కికి చిన్న పరిస్థితుల మాడిపోయింది చెరువులలో చుక్క నీరు లేమిచే, బావులవద్ద వున్నవారు మళ్లు చల్లినా అవి అట్లే వున్నవి. మాగాణీ పూరా ఓడు పడింది. ఈ ప్రాంతంలో ఒక్క సామెత వుంది "ఉత్తర చూచి యెత్తర గంప" ఈ ఉత్తరకార్తెలో వర్షంలేకుంటే రైతు నిరాశపరుడే. ఇక వర్షం వచ్చినా పులవ చల్లవచ్చునేకాని ఇతర పంటలకు అవకాశములు లేవు. ఈ తాలూకాలో సుమారు 250 చెరువులు వున్నవి. ఒక్కటి రెండు చెరువులలోతప్ప మిగిత చెరువులలో చుక్క నీరైనా లేదు. కొన్ని గ్రామాదులలో త్రాగుడు బావులలో తోడుకొనుటకు నీరు లభ్యం కానడంలేదు. అప్పటికప్పుడు ఊరుతున్న నీరును అప్పటికే కాచుకొన్నవారు, యెప్పటి కప్పుడు తోడుకొని పోవుచున్నారు. పశువులకు నీరు దొరకటం కష్టంగా వుంది. మేత లేనిచే పశువులు చిక్కి చిక్కిపోయినవి. గ్రామాలలో కూలికి పిలుచువారు లేరైరి. ఈ పరిస్థితులు తెలిసి స్వయంగా చూచుటకు, మదనపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ప్రేమలు గారు, తహసీల్దార్ నారణప్పగారు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ రెడ్డెప్పగారు, సమితి అధ్యక్షులు శ్రీ డి. వెంకటేశంగారు, నేనున్ను స్వయంగా పర్యటించి వచ్చినాము. రైతు కూలీలు, రైతులు గుంపుగుంపులుగా వచ్చి కలెక్టరుకు విన్నవించుకొన్నారు. వారున్న పరిస్థితులు చాలా విషమంగా వున్నదని అభిప్రాయం తెలియపరచి ప్రభుత్వానికి నివేదించి తగు ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఇప్పుడు చౌక డిపోలు వుండిన్ని రైతు కూలీలకు కూలి లభించనందున కొనుగోలు శక్తి లేక అచ్చట వున్న రేట్లు ఎక్కువగా వున్నందున కొనలేకపోతున్నారు. కాన ప్రభుత్వంవారు వెంటనే కరవు పనులను ప్రారంభించవలసివున్నది. ముఖ్యంగా చెర్వు, కాల్వల మరమ్మతు చేయుంచి త్రవ్వించుట, జిల్లా పరిషత్తు రోడ్ల మరమ్మతు లేక శిథిలావస్థలోవున్న రోడ్లపై మట్టిపోయించుట, గ్రామ రోడ్ల నిర్మాణం చేయుట, వ్యవసాయ బ్యాంకు లోను చేయుటకు, రు. 1000కి తక్కువలేక అప్పులు యిప్పించుట, త్రాగు నీటి చేదబావులు లోతుచేయుట, రు 250 కు తక్కువలేక గ్రాంట్లు యిప్పించుట, ఫలిపంట చెడిపోయే పజ్జపంటలు బొత్తిగా పోయిన చేలకు పూర్తి శిస్తు మాఫీ చెయ్యట్లు గ్రామకరణం మునసబులు సాగుబడి లెక్కలలో వెంటనే గుర్తించి ఏమోదు చేయునట్లు ఉత్తర్వులు జారీ చేయకోరుతున్నాను.

మీ దుస్తులను చెమటనుండి కాపాడును
పనామా బనియన్లు
పనామా హోసైరీస్, తిరుప్పూరు
B.S.S.

కోలార్ గోల్డు ఫీల్డ్సు

కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ (కో-ఆర్డినేషన్ కమిటీ)
మారికుప్పం పి. ఓ., కే. జి. ఎఫ్., మైసూరు స్టేట్.

1961 అక్టోబరు - డిశంబరుకు బియ్యం సప్లయికి టెండర్లు

దిగువ అయిటమ్ములు సప్లయి చేయడానికి నిర్ణీత ఫారముతో సీల్డు టెండర్లు 26—9—61 లోగా కోరబడుచున్నవి.

పచ్చిబియ్యం సన్నవి పాలిష్‌చేసినవి	5400 బస్తాలు (సుమారు)
ఉప్పుడు బియ్యం సన్నవి పూర్తిగా ఆరబెట్టినవి	4500 బస్తాలు (")
బంగారు తీగలు సన్నవి పచ్చిబియ్యం	600 బస్తాలు (")

వివరములు, సప్లయి షరతులు, టెండరు ఫారము నగదుగాగాని, మనిఆర్డరు ద్వారా గాని రు. 15/— చెల్లించి (వాపసు చేయబడదు) పై కమిటీ ఆనరరీ సెక్రటరీ నుంచి పొంద వచ్చును.

మారికుప్పం, కె. జి. ఎఫ్. 15—9—1961.

త్వరితముగా, నున్నగా గడ్డముచేసుకోగలరు—ఎంతో తక్కువ ధరలో కూడా!

వీటితో సమృద్ధిగా నురుగు వచ్చును.

పామొలివ్ షేవ్ స్టిక్
పామొలివ్ షేవింగ్ బ్రష్

పామొలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. దానితో గడ్డము బిరుసుకాకుండా ఉంచే నురుగు సమృద్ధిగా వచ్చును. ఒక స్టిక్‌లో మీరు మృదువుగా ఉండేలా త్వరితముగా చాల వారములు గడ్డము చేసుకోగలరు!

పామొలివ్ షేవింగ్ బ్రష్—స్టాండర్డ్ లేక డీలక్స్ కుచ్చుతో.. నురుగును బాగుగా పట్టించే బ్రష్!

PS/58 G.1 TEL

జయింట్ టైర్లు



(కోలంబియా దిగుమతి చేసిన)
ది స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నిర్ణయించిన ధరలకు బొంబాయిలో ఉన్న సరకునుంచి లభ్యం అవుతాయి.

750×20×10 ప్లై ఒకటికి రు. 398—48 న.పై. డిస్కౌంట్ 5% నుంచి 15% వరకు.
825×20×12 ప్లై రు. 509—20 న.పై. డిస్కౌంటు 5% నుంచి 15% వరకు.
(ఒకటైరు, ఒకట్యూబ్, ఒకఫ్లాప్‌కలిసి ఈ ధరలకు లభిస్తాయి)

* భారతీయ శీతోష్ణస్థితికి తగినట్లుగా ట్రాపికలైజ్ చేయబడినవి.
* తయారీలో లోపం ఏమీ లేదని, ట్యూబ్లరంలో వెలిసారని హామీ ఇవ్వబడినది.
* స్టీరింగ్ లమ్ముల్లో ఉంచడానికి, ఎమర్జెన్సీ, ట్రేడింగుకు అనుగుణంగా స్పెషల్‌గాని విధంగా తయారుచేయబడినవి.
* ...

జనరల్ ఇండస్ట్రియల్ స్టోర్స్
సప్లయింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి—1.
ఫోన్: 254543.

NATIONAL



డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర - సీడెడ్ - విజయా పిక్చర్స్, నైజాము సర్క్యూట్ - జగత్ పిక్చర్స్.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

ఆంధ్రప్రభ No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 ★ సంచిక: 260 ★ విజయవాడ 22-9-1961 శుక్రవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	ఆధికారయుక్తులగు ఏజెంట్లు గల స్టేషనులలో రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

80175 8

ఉపకారికి అపకారం

లక్నో, సెప్టెంబరు 21.—

లక్నో జంతు ప్రదర్శన శాలలో సర్పాల విభాగంలో పనిచేస్తున్న అబ్దుల్లాన్ మెన్ను పాముకాటుకు గురియై మరణించాడు. పాములను జాగ్రత్తగా చూసుకోవడం, వాటికి వేళకు భోజనం అందించడం అతని ఉద్యోగం. మొన్న మధ్యాహ్నం అతను ఒక విషసర్పంచేత కప్పలను తినిపిస్తూ వుండగా, ఆ సర్పం అతని చేతిమీద కాటువేసింది. అతన్ని ఆస్పత్రికి చేర్చారు. కాని రెండుగంటల తర్వాత అతను మరణించాడు. పాములను పట్టుకోవడంలో ఇంతటి ప్రవీణుడు ఉత్తరప్రదేశ్‌లోనే లేడు.

కాంగోలో మిత్రరాజ్యసమితి చర్యలకు ఇండియా ఫైటర్ విమానాలు

సమితి అభ్యర్థనను శ్రద్ధగా పరిశీలించుతున్నామని భారత ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

ఫైటర్లు లేనందువల్ల కాంగోలో రవాణా విమాన ప్రయాణాలు కష్టసాధ్యమౌతున్న పరిస్థితి

ఢిల్లీ, సెప్టెంబర్ 21:— కాంగోలో మిత్రరాజ్యసమితి చర్యలకు ఫైటర్ విమానాలను పంపవలసిందంటూ సమితి కోరిన కోర్కెను ఇండియా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది.

విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇటువంటి అభ్యర్థన ఇటీవలనే చేరిందని అన్నారు.

ఈ కోర్కెకు ఇండియా సమ్మతించే సూచనలు కానవస్తున్నాయి.

కోలుక్వే విమానాశ్రయం మినహాగా కాంగోలోని అన్ని విమానాశ్రయాలు మిత్రరాజ్యసమితి పూర్తి ఆధీనంలో వున్నాయని ఇక్కడికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కాటంగాలో ఇంతవరకు సుమారు 12 మంది చనిపోయారనీ, ఇందులో ఆరుగురు భారతీయులనీ ఈ ప్రతినిధి అన్నారు.

ఎలిజబెత్‌విల్‌లోని భారతీయసైనికులు క్రూరంగా ప్రవర్తించారంటూ జరిగిన ఆరోపణలు కేవలం నిరాధారమైనవని ఆయనఅన్నారు. ఇటువంటి ఆరోపణలలో నిజం ఏమీలేదని ఎలిజబెత్‌విల్లోని దౌత్య ప్రతినిధులు చాలామంది వీటిని త్రోసిపుచ్చారని కూడా ఆయన చెప్పారు.

కాంగోలో మిత్రరాజ్యసమితి సైనిక విమానాలేవీ పనిచేయడం లేదనీ, కాటంగాకున్న ఒకేఒక ఫైటర్ విమానం కారణంగా మిత్రరాజ్యసమితి రవాణా విమానాలు పగటిపూట ప్రయాణం చేయడం కష్టమౌతున్నదనీ ఈ ప్రతినిధి సూచించారు. మిత్రరాజ్యసమితికి ఫైటర్ విమానాలు కాని, విమాన విధ్వంసక శతఘ్నులుకాని లేవు.

సమితి ప్రతిష్టంభన పరిష్కారానికి భారతదేశం కృషి

గ్రోమికో, స్టీవెన్సన్‌లతో మీనన్ చర్చలు

మిత్రరాజ్యసమితి, సెప్టెంబర్ 21:— సెక్రటరీ జనరల్ డాగ్ హామర్షెల్డ్ మరణం ఫలితంగా మిత్రరాజ్య సమితి ఎదుర్కొనవలసి వచ్చిన విషమ స్థితిని పరిష్కరించే మార్గాలను ఆలోచించడానికి ఇండియా ముందుకు వచ్చి కృషి చేస్తున్నది. భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ నిన్నటిదినం సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోను, అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్‌స్టీవెన్సన్‌ను, డాక్టర్ రాల్ఫ్ బంచ్‌ని వేరువేరుగా కలుసుకొని యీ విషయంపై చర్చలు జరిపారు.

ఇంతేకాక, కాంగోలో సమితి చర్యల భవిష్యత్తును గురించి, తదితర సమస్యలను గురించి ఆయన వారితో చర్చించారు.

ఇది, ఇలా వుండగా, సమితిలోని ఆఫ్రో-ఏషియన్ వర్గం ప్రతినిధులుకూడా సమావేశమై యీ విషమపరిస్థితిని పరిష్కరించడానికి సంబంధించిన వివిధ మార్గాలను చర్చించారు. సమితిలో తప్పని సరిగా రావలసిన మార్పులు దృష్టిలో వుంచుకొని వ్యవహరించే పక్షంలో హామర్షెల్డ్‌కు వారసుణ్ణి ఎన్నుకోడం సులభమే.

అయితే సెక్రటరీ జనరల్ పదవికి అందరకీ అంగీకారయోగ్యమైన ఒక వ్యక్తిని సూచించే విషయంలో ప్రస్తుతం ఇండియా అత్యధిక శ్రద్ధ వహిస్తున్నది.

సెక్రటరీ జనరల్ పదవి విషయంలో శ్రీ బోలాండ్ పేరు యిప్పటికీ వినిపిస్తూనే వున్నది. అయితే పరిపాలనా వ్యవహార దక్షుడైన యూరప్‌కు చెందని ఎవరినైనా నియమిస్తే సోవియట్ కూటానికి మరింత అభిమతంగా ఉండగలదని కొందరు భావిస్తున్నారు.

ఢిల్లీలో గాంధీమేలా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— ప్రధాని నెహ్రూ ఈ నెల 29 వ తేదీన యిక్కడ గాంధీమేలాకు ప్రారంభోత్సవంచేస్తారు. ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఈ మేలా నాలుగురోజులుజరుగుతుంది.

ఓమన్‌పై దురాక్రమణ ఫిర్యాదులు

జనరల్ అసెంబ్లీలో చర్చించాలని సారథ్యసంఘం సిఫారసు

మిత్రరాజ్యసమితి, సెప్టెంబర్ 21:— ఓమన్‌పై బ్రిటన్ దురాక్రమణకు సంబంధించి ఆరబ్ రాజ్యాల ఫిర్యాదులను సమితి జనరల్ అసెంబ్లీ చర్చాంశాలలో చేర్చాలని బ్రిటన్ కాదన్నప్పటికీ, సారథ్య సంఘం సిఫారసు చేసింది.

ఈ ఫిర్యాదులు ఆధారరహితమైనవని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

కట్జూ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

శాసనసభలో చర్చ ప్రారంభం

భోపాల్, సెప్టెంబర్ 21:— కట్జూ మంత్రివర్గంపై శ్రీ వి. వై. తమాస్కర్ ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం మీద రెండు రోజులు జరిగే చర్చను మధ్యప్రదేశ్ విధాన సభ నేడు ఆమోదించింది. మంత్రివర్గంలోను పరిపాలనలోను అవినీతి, అసమర్థత పక్షపాతం పెచ్చుపెరిగి పోయినవన్న ఆరోపణలపై పి. ఎస్. పి. వర్గం నాయకుడు యీ అవిశ్వాస తీర్మానం తెచ్చారు.

శ్రీ తమాస్కర్ మంత్రివర్గంపై చేసిన 51 ఆరోపణలు గల తన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని చదువుతుండగా సభ ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది.

రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి ప్రయోజనం కలిగే విధంగా అధికారులను బదిలీ చేస్తున్నదనికూడా ఆయన తన తీర్మానంలో ఆరోపించారు.

పంజాబ్ విభజన ఘోర పాపం

ముఖ్యమంత్రి కైరాన్ వివరణ

చండీఘర్, సెప్టెంబరు 21:— పంజాబ్ రాష్ట్రాన్ని ఇక ఏమాత్రం విభజించటం జరగదని రాష్ట్రాన్ని విభజించటం ప్రజలను మోసగించి ఘోరపాపం చేయటం అవుతుందని పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్‌కైరాన్ నేడు ప్రకటించారు.

పంజాబీసుబా సమస్యపై ప్రధాని నెహ్రూ తీసికొన్న దృఢవైఖరికి ధన్యవాదాలు తెలుపుతూ ఒకసభ్యుడు ప్రతిపాదించినతీర్మానంపై రాష్ట్ర కౌన్సిల్‌లో ప్రసంగిస్తూ మాస్టర్ తారాసింగ్ ప్రారంభించిన నిరాహారదీక్ష అధికారం కోసం వేసిన రాజకీయమైన ఎత్తుగడ అని శ్రీ కైరాన్ వర్ణించారు.

నిరాహారదీక్ష చేస్తున్నవారు ఎవరైనా మరణిస్తే దానివలన కొట్లాటలు చెలరేగబోవని అల్లరిచేయటానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారుతప్ప పంజాబ్‌లో ఎవరు బాధలకు గురికారని ఆయన అన్నారు.

అల్లరులు జరగటాన్ని అనుమతించబోమని, అల్లరులే జరిగితే తాను ఉరిపోసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు.

పంజాబీసుబాకంటె నిరర్థకమైన కోర్కె మరొకటి ఉండబోదని, అది హిందువులకు సిక్కులకు విధ్వంసకారి అని ఆయన వక్కాణించారు.

అమృతసర్‌లోని స్వర్ణదేవాలయంలో, ఇతర ప్రదేశాలలోని గురుద్వారాలలో ఏమిజరుగుతున్నదో ప్రభుత్వానికి అంతా తెలుసునని, అవసరమైతే రాష్ట్రంలో మతకలహాలను నివారించటానికి జైళ్లను ఖైదీలతో నింపివేయటానికి తాను వెనుకాడనని సర్దార్ కైరాన్ ప్రకటించారు.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యస్థితి

అమృతసర్, సెప్టెంబరు 21:— మాస్టర్ తారాసింగ్ నేడు మరింత బలహీనంగా, అలసటగా వున్నారనీ, పాదాలు చల్లబడటం ఇంకా ఎక్కువయిందనీ నేటి ఉదయం డాక్టర్లు వెలువరించిన ప్రకటన పేర్కొన్నది. తారాసింగ్ నిరశన దీక్ష ప్రారంభించి నేటికి 38 రోజులు అయింది.

ఆయన రక్తపుపోటు 154/82 వుంది. శరీర ఉష్ణోగ్రత 97. ఉచ్ఛ్వాసనిశ్వాసలు 22. నాడి 54.



ఈనెల 18 వ తేదీని ఢిల్లీలో ప్లానింగ్ కమిషన్‌కు చెందిన కార్యక్రమాల పరిశీలకసంస్థ ఫీల్డ్ ఆఫీసర్ల చర్చాగోష్ఠికి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎల్. నందా ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

విజయవాడకు కృష్ణానది నుంచి సరాసరి మంచినీటి సరఫరా

వెంటనే పని ప్రారంభించాలని ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

తగినంత నీరు లభ్యం కానందున డైరెక్ట్‌స్కీము పని నిలుపబడినట్లు మంత్రి శ్రీ నరసింగరావు ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 21:— విజయవాడ నగరానికి కృష్ణానదినుండి నీటిని పంపులద్వారా తోడి సరాసరి సరఫరా చేయాలన్న పథకంపై వెంటనే పనిప్రారంభించవలసిందని ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించినట్లు రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ యమ్. నరసింగరావుగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో పట్టణ నీటి సరఫరా పథకానికి రెండు లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని, జీవితభీమా కార్పొరేషన్‌నుండి విజయవాడ మునిసిపాలిటీకి కోటి రూపాయల ఋణం లభ్యమయ్యేవరకు, ఈ మొత్తాన్ని వినియోగించే అధికారాన్ని ఇంజనీర్‌కు యిచ్చామని ఆయన అన్నారు.

విజయవాడ మునిసిపాలిటీకి జీవితభీమా కార్పొరేషన్ యిచ్చే అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ యివ్వగలదని కూడా ఈ సందర్భంలో శ్రీ నరసింగరావు వెలడిచేశారు.

బ్యారేజిదగ్గర నిర్మించే రిజర్వాయర్లలోకి కృష్ణానదినుండి నీటిని పంపులద్వారా సరాసరి తోడటం జరుగుతుందని ఆయన ప్రకటించారు. కృష్ణలంకనుండి గొట్టపుబావులద్వారా నీటిని సరఫరా చేయడానికి ప్రవేశపెట్టిన ప్రయోగాత్మకపథకం విఫలమయినదని మంత్రి వెల్లడిచేశారు.

జీవితభీమా కార్పొరేషన్‌నుండి విజయవాడ మునిసిపాలిటీకి కోటిరూపాయలఋణం ఒకేసారికాకుండా దఫదఫాలుగా లభిస్తుందని అన్నారు.

డయినేజి పథకం

30 లక్షల రూపాయల ఖర్చుతో ప్రారంభించిన డయినేజిస్కీము తగినంత నీరు లభ్యం కావందున నిలిపివేయబడం దన్నారు. నగరానికి తగినంత నీరు సరఫరా అయ్యేవరకు డయినేజ స్కీముపనిని కొనసాగించడంలో ప్రయోజనం లేదని శ్రీ నరసింగరావు స్పష్టంచేశారు.

కృష్ణలంక ప్రాంతంలో వరదకట్ట నిర్మాణం గురించి సర్వేచేయవలసిందని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించామని ఆయన అన్నారు. ఒక లక్షరూపాయల ఖర్చుతో చిన్న వరదకట్ట నిర్మాణం అవసరమయ్యే పక్షంలో, విజయవాడ మునిసిపాలిటీయే స్వంతఖర్చుతో నిర్మించగలదని విశదం చేశారు.

కాని వరదకట్ట నిర్మాణానికి ఎక్కువఖర్చు అయ్యేపక్షంలో ప్రభుత్వం సగంవంతుఖర్చు భరించగలదని హామీ యిచ్చారు.

నాట్సవగ్గర హైదరాబాదు—[illegible] రోడ్డు [illegible] చేసే విషయమై పరిశీలించాలని పబ్లిక్‌వర్క్స్ శాఖను కోరామని ఈ సందర్భంలో మంత్రి నరసింగరావు పేర్కొన్నారు.

"నేపాల్‌కు ఇండియావల్ల ప్రమాదంరాదు"

రాజు మహేంద్రకు ప్రధాని నెహ్రూ హామీ

ఖాట్మండు, సెప్టెంబరు 21:— భారతదేశం నుంచి, లేక భారతదేశంలో ఏ ప్రాంతంనుంచి నేపాల్‌కు ఎట్టి ప్రమాదం రాదని ప్రధానమంత్రి నెహ్రూ నేపాల్‌రాజు మహేంద్రకు హామీ ఇచ్చారని డాక్టర్ తులసీగిరి ఇవాళ ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

బెల్‌గ్రేడ్ సమావేశానికి వెడుతూ రాజు, మహేంద్ర అగస్టు నెలలో ఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకున్నప్పుడు ఈ హామీ ఇచ్చారని మాత్రం డాక్టర్ గిరి చెప్పారు. కాని ఆవిషయాన్ని గూర్చి విపులంగా చెప్పలేదు.

ఉభయదేశాలకు ఉపకరించే విషయాలను రాజు మహేంద్ర, ప్రధాని నెహ్రూ అప్పుడు జరిగిన ఢిల్లీ సమావేశంలో చర్చించారు.

డాక్టర్ తులసీగిరి రాయల్ వ్యవహారాలశాఖ చూస్తూ ఉన్నారు.

జనరల్ అసెంబ్లీలో కెన్నెడీ ప్రసంగం

వచ్చే సోమవారంనాడు

వాషింగ్టన్, సెప్టెంబర్ 21:— మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో [illegible] ప్రెసిడెంట్ కెన్నెడీ వచ్చే సోమవారంనాడు ప్రసంగిస్తారని [illegible] ప్రకటించింది.

జనరల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు

అధ్యక్షునితోపాటు ఎన్నిక సమాప్తం

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 21:— జనరల్ అసెంబ్లీ అధ్యక్షునితోపాటు ఉపాధ్యక్షుల ఎన్నికకూడ నిన్న జరిగింది. ఈ క్రింది దేశాల ప్రతినిధులు ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు. దేశాల ప్రక్కన బ్రాకెట్లలో ఆ యా దేశాలు ప్రతినిధులకు వచ్చిన వోట్ల సంఖ్య యివ్వబడింది.

కోస్టారికా (88), గ్రీసు (88), నైగర్ (87), స్పెయిన్ (86), ఘనా (86), అమెరికా (86), బ్రిటన్ (84), నెదర్లాండ్స్ (84), రష్యా (83), ఫ్రాన్సు (82), జెకోస్లోవేకియా (81), మెక్సికో (80), కొమింటాంగు చైనా (60).

సమితికి చెందిన వివిధ ఉపసంఘాలకు ఈ క్రింది దేశాల ప్రతినిధులను అధ్యక్షులుగా ఎన్నుకొనడం జరిగింది.

(1) డాక్టర్ మేరియో అమదేవ్ (అర్జెంటీనా) ప్రధాన రాజకీయ సంఘం.

(2) యోర్డన్ టిచొనోవ్ (బల్గేరియా) ప్రత్యేక రాజకీయ కమిటీ.

(3) డాక్టర్ ఫ్రాన్కో లాంజా డజేటా (ఇటలీ) ఆర్థిక సంఘం.

(4) సాల్వడార్ లో పెజ్ సాంఘిక వ్యవహారాల కమిటీ.

(5) కుమారి అంజీబ్రూక్స్ (లైబీరియా) ధర్మకర్తృత్వ సంఘం. ఒక స్త్రీ, అందులో ఆఫ్రికా ఖండానికి చెందిన ప్రతినిధి ధర్మకర్తృత్వ సంఘం అధ్యక్షురాలుగా ఎన్నికకావడం ఇదేమొదటిసారి.

(6) హెర్మండ్ లానంగ్ (డెన్మార్కు) పరిపాలనా, బడ్జెట్ వ్యవహారాల కమిటీ.

(7) సీజర్ క్వింటేరో (వెనిజులా) న్యాయ నిబంధన వ్యవహారాల కమిటీ.

దీనితో సమితి సారథ్య సంఘానికి అవసరమైన సభ్యుల ఎన్నిక పూర్తి అయింది. ఉపాధ్యక్షులు 13 మంది, జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు, మిగిలిన ఉపసంఘాల అధ్యక్షులు ఏడుగురు కలిసి సారథ్య సంఘంగా వ్యవహరిస్తారు.

హైదరాబాద్‌లో ఆయుర్వేద విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబరు 21:— హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నేడు కూడా సమ్మె కొనసాగించారు. కళాశాల విద్యార్థి సంఘం, నిన్నటిదినం ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు సమాధాన మిస్తూ తాము కోరుతున్నదన్నా [illegible] సంవత్సరంలో [illegible] ఆరోగ్యమంత్రి ఇచ్చిన హామీలను [illegible] అమలు జరపాలని [illegible] వివరించింది.

కలకత్తాలో రేడియో ధార్మిక ధూళిపాతం

'ప్రమాదస్థాయి' కంటె తక్కువేనని శాస్త్రజ్ఞుల ప్రకటన

ఈ ధూళి స్వభావం నిర్ణయించవలసిందని తన శాఖలకు భారత అణుశక్తిసంఘం ఆదేశం

కలకత్తా, సెప్టెంబర్ 21:— కలకత్తాలో ఇటీవల వర్షాలుపడినప్పుడు అందులోని ధూళిరేణువులను పూర్ విశ్వమూడగా అవి రేడియో ధార్మికశక్తి సోకివున్నట్లు, జాదవ్ పరిశీంచి కళాపరిషత్తు పదార్థ విజ్ఞానశాఖ శాస్త్రజ్ఞులు కొందరు తెలియజేశారు.

ఇప్పటివరకు జరిగిన పరీక్షా ఫలితాలు ఈవిధంగా వున్నాయనీ, తుదిఫలితాలు ఒక వారం అనంతరం తెలియవచ్చుననీ ఆశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. అయితే, రేడియో ధార్మికశక్తి పరిమాణం "ప్రమాదస్థాయి" కంటె తక్కువగానే వున్నట్లు కనుగొనబడిందనీ ఆయన అన్నారు.

కాని, "ఇటీవలి అణ్వస్త్ర పాటవ పరీక్షల ఫలితంగా వాయుమండలం ఎగువ ప్రాంతంలో రేడియోధార్మికధూళి చాలా చేరివుండవచ్చు" అని భయపడుతున్నారు.

రేడియో ధార్మికధూళి భూమిపైన పడడానికి పూర్వం ఒక్కొక్కప్పుడు భూగోళాన్ని చుట్టి వుంటుందనీ, అది ఎప్పుడు పడుతుందనేది ఎగువ వాయుమండలంలోనివాయుప్రవాహాలపైనఆధారపడి వుంటుందనీ ఆ ప్రతినిధి అన్నారు. అందువల్ల, కలకత్తాలో పడిన రేడియో ధార్మికధూళికి సంబంధించిన అన్ని అంశాలను నిర్ణయించడానికై తీవ్ర పరీక్షలు జరుగుతున్నాయి. నాలుగువేల అడుగుల ఎత్తున ప్రయాణం చేయగల జెట్ విమానాలకు ప్లాస్టర్ అంటించి ఈ ధూళికణాల మచ్చును సేకరించడానికై యత్నాలు జరుగుతున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

ఇటీవల రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షవల్ల ఏర్పడిన రేడియో ధార్మిక ధూళి స్వభావం ఎటువంటిదో, ఏపాటిధూళి పడిందో నిర్ణయించవలసిందని ఇండియా ప్రభుత్వపు అణుశక్తి సంఘం తన శాఖలన్నిటినీ ఆదేశించిందని ఈ ప్రతినిధి అన్నారు.

సమితి జనరల్‌అసెంబ్లీ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ మొంగి స్లిమ్

నాగభూమి తాత్కాలిక పాలనా మండలి

అధ్యక్షుడుగా శ్రీ అంగామీ ఎన్నిక

కోహిమా, సెప్టెంబరు 21:— నాగభూమి తాత్కాలిక పరిపాలక మండలి శ్రీ టి. యన్. అంగామిని నేడు అధ్యక్షునిగా ఎన్నుకున్నది. ఇంతకుపూర్వం నాగభూమి పరిపాలక మండలి అధ్యక్షుడుగా ఉన్న డాక్టర్ ఆవోను గత నెలలో హత్యచేసిన విషయం మా పాఠకులకు విదితమే.

శ్రీ అంగామీ వయస్సు 48 సంవత్సరాలు. కోహిమాకు 10 మైళ్ల దూరంలో ఉన్న జోత్సోమా ఆయన స్వస్థలం. పది సంవత్సరాల నుంచి నాగ రాజకీయాలలో ఆయనకు అనుభవం ఉన్నది.

అక్రమ వ్యాపారస్థులు భారత పోలీసుల మధ్య కాల్పులు

ఇండో - పాక్ సరిహద్దువద్ద

అమృతసర్, సెప్టెంబరు 21:— ఇండో—పాక్ సరిహద్దులోని ధర్‌ధారివా ప్రాంతం వద్ద నేటి ఉదయం భారత సరిహద్దు పోలీసులకు పాకిస్తాన్‌నుంచి సరిహద్దు దాటడానికి ప్రయత్నిస్తున్న అక్రమ వ్యాపారస్థులకు మధ్య అరగంటసేపు కాల్పులు జరిగాయి. అక్రమ వ్యాపారస్థుల జట్టులో భారతీయులు కూడా ఉన్నారు. ఈ కాల్పులలో ఒక భారతీయుడు మరణించాడు. మరణించిన అక్రమ వ్యాపారస్థుని వద్ద నుంచి 980 రూపాయల పాకిస్తాన్ కరెన్సీని భారత పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యస్థితి

అమృతసర్, సెప్టెంబరు 21:— పంజాబీసుబా నిర్మాణ ప్రతిపాదనకు వ్యతిరేకంగానేటికి38రోజులుగా నిరశనదీక్ష సాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ నేడు అత్యంతబలహీనంగా అలసటగా వున్నారనీ, ఆయన ఆరోగ్య స్థితి ఆందోళనకరంగావుందనీ నేటి ఉదయం వైద్యులు వెలువరించిన ప్రకటన తెలియజేసింది. ఆయనకు తలభారం, మైకం అధికమైనాయి. ఛాతినొప్పి,పొత్తికడుపులోనొప్పి ఇంకా యథాప్రకారంగానే వున్నాయి. రాత్రి ఆయనకు 45 నిమిషాలసేపు కలతనిద్రమాత్రం పట్టింది. రాత్రి అంతా చికాకుగా, అలసటగా వున్నారు.

ఆయన రక్తపుపోటు 112/78 వుంది. శరీర ఉష్ణోగ్రత 98.4 డిగ్రీలు, నాడి 82, ఉచ్ఛ్వాసనిశ్వాసలు 22.

బాబూజీ....

"పూర్తి మద్య నిషేధం, జాతీయ సమైక్యత, దేవనాగరిలిపి వినియోగం నాకు సమ్మతమే — అయితే వారు పార్టీ టిక్కెట్లు ఇచ్చే పద్ధతి మాత్రం నాకు నచ్చలేదు"

గుంటూరు జిల్లాలో బస్సుసర్వీస్ జాతీయకరణ: సెప్టెంబరు 21 నుంచి అమలు

హైదరాబాద్, సెప్టెంబరు 21:—

గుంటూరుజిల్లాలో బస్సు సర్వీసుల జాతీయకరణ పథకంలో మొదటి మూడుదశలు నేటినుంచి అమలులోకి వస్తున్నాయి

ఈ మూడు దశలలో ఇరవై ఏడు బస్సు రూట్లలో రోడ్డురవాణా కార్పొరేషన్ బస్సులు నడుపుతుంది. ఇవాళ రోడ్డురవాణా కార్పొరేషన్ నూటఅరు బస్సులను ఆయా మార్గాలలో నడుపుతుంది.

మొదటి దశలో ఎనిమిది రూట్లు, రెండవ దశలో అయిదురూట్లు, మూడవదశలో పదునాలుగు రూట్లు ఉంటాయి.

బస్సు సర్వీసులను సమర్థతతో, తక్కువ ఖర్చుతో నడపడానికి మూడు కొత్త డిపోలను ఇవాళ ప్రారంభిస్తారు. చీరాల, తెనాలి, రేపల్లెలలో రోడ్డురవాణా కార్పొరేషన్ ఒక్కొక్కచోట ఒక్కొక్కడిపో ఇవాళ ఏర్పాటు చేస్తుంది.

వివిధ దశలక్రింద అమలు చేయబడే రూట్ల వివరాలను ఈక్రింద ఉదహరిస్తున్నాము:

మొదటి దశలో అమలు చేయబడే రూట్లు: గుంటూరు — రేపల్లె, గుంటూరు — తెనాలి, గుంటూరు — పరుచూరు, గుంటూరు — అవుడి, గుంటూరు — మునుగోడు, గుంటూరు — చందోలు, గుంటూరు — [illegible], గుంటూరు — బాపట్ల, గుంటూరు — [illegible] వారిపాలెం.

రెండవదశలో అమలు చేయబడే రూట్లు: గుంటూరు — పెదనందిపూడి (వేజెండ్ల, పొన్నూరు, బాపట్లల ద్వారా), గుంటూరు — రేపల్లె (వేజెండ్ల, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లిద్వారా), గుంటూరు — చీరాల (వేజెండ్ల, పొన్నూరు, బాపట్లద్వారా), తెనాలి — చీరాల (తురిమెళ్ల, పొన్నూరు, బాపట్లద్వారా), చీరాల పొన్నూరు (బాపట్లద్వారా).

మూడవదశక్రింద అమలు చేయబడేరూట్లు: నాగారం — పెనుమూడి (రేపల్లెద్వారా), పెనుమూడి — కూచినపూడి (రేపల్లెద్వారా), ధూళిపూడి — పెనుమూడి (రేపల్లెద్వారా), తెనాలి — సంగంజాగర్లమూడి (కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె, ధూళిపూడి, కూచినపూడిద్వారా), తెనాలి — గుంటూరు, తెనాలి — కొల్లూరు, తెనాలి — బోడపాడు (నూతక్కిద్వారా), తెనాలి — ముట్లూరు (వేజెండ్లద్వారా), తెనాలి —మంతెన వారిపాలెం (గుంటూరు, చెరుకుపల్లిద్వారా), తెనాలి — చందోలు (వేజెండ్లద్వారా), తెనాలి — బ్రాహ్మణకోడూరు (వేజెండ్లద్వారా), తెనాలి— [illegible] (పెద్దపూడి, [illegible]), తెనాలి — చినపులివర్రు ([illegible]), తెనాలి — [illegible]

ప్రతివారు హాయిగా ధరించటానికి
పనామా బనియన్లు
కొనండి
పనామా హొసైరీస్
తిరుప్పూరు

విశాఖపట్టణములో బిల్డింగు
అమ్మకము
రాతితో ఒక అంతస్తు, రెండు గాదాలు, ఒక ఎకరం 15సెంట్ల భూమిలో కట్టిన బిల్డింగు అమ్మబడును. నాలుగు వైపుల గోడలు కలవు. సముద్రం వైపు—అన్ని సౌకర్యములు కలవు. మంచి కేంద్రములో ఉన్నది. మంచి ఇరుగు పొరుగు, చాలా ఎత్తుగా ఉన్నది. దాదాపు వాల్తేరువద్ద. వివరములకు: బాక్సు నెం. 1106 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

(కంపెనీ ఆక్టు 1956, సెక్షన్ 412 (2) క్రింద)

ది గుంటూరు మర్చంట్సు జిన్ అండ్ రైసు ఫ్యాక్టరీ లిమిటెడ్ గుంటూరు షేరుహోల్డరులకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతము మేనేజింగు డైరెక్టరుగా వున్న శ్రీ చారుగుండ్ల జగన్మోహనరావుగారిని మరల మేనేజింగు డైరెక్టరుగా అపాయింటు చేయుటకు సెంట్రలు గవర్నమెంటువారిని అనుమతి కోరడమయినది.

ది గుంటూరు మర్చంట్సు, జిన్ అండ్ రైసు ఫ్యాక్టరీ లిమిటెడ్, గుంటూరు.

నోటీసు

చిత్తూరు ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ (డిస్ట్రిక్టుజడ్జి) కోర్టులో.

ఓ. పి. నెంబర్లు 207,208,209 మరియు 210 ఆఫ్ 1961.

పి. వెంకటసుబ్బయ్య, పి. వెంకటగుర్నాథయ్య, పి. వెంకటకృష్ణయ్య. —పిటీషనర్లు.

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచునదేమనగా చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకాలోని అనగుంట, రాఘవాపురం అగ్రహారం, పుత్తిరేడిగుంట, మరియు కృష్ణాపురం ఎస్టేట్ల జమకు వరుసగా డిపాజిట్టు చేయబడిన రు. 7043/—, రు. 8142/—, రు. 7748/— మరియు రు. 36,638/—ల అడ్వాన్సు కాంపన్‌జేషన్ యావత్తు సొమ్ముకు తమకు మాత్రమే హక్కు కలదని పై పిటీషనర్లు దాఖలుచేసిన అప్లికేషన్లు విచారణకు గాను 6—10—1961 తేదీన ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడినది. ఆక్షేపణలు కలవారు సదరు ట్రిబ్యునల్ ఎదుట ఆ రోజున హాజరై చెప్పుకొనవచ్చును.

చిత్తూరు, 17—9—1961. వి. వెంకటసుబ్బయ్య, పిటీషనర్ల అడ్వకేటు.

అప్పులు

అడ్వాన్సు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు సంవత్సరాలు రోజుకు 50 న. పై. రు. 1— రు 2— వంతున తీర్చుకొనండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

EDUCATIONAL

పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., అండ మెట్రిక్ పాస్ (లేక) ఫెయిలు విద్యార్థి, విద్యార్థినులకు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగాను, సిగ్నలర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను ఉద్యోగములు సంపాదించుకొనుటకు 2 నెలలో శిక్షణ ఇవ్వబడును. హాస్టలు వసతులు కలవు. పూర్తి వివరములకు 50 న. పై. లు పంపవలెను.

A. T. & W. T. COLLEGE
Pothurivarithota, Guntur-1.

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫ్‌సెట్ మరియు (సైకలర్) కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల ఏజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co., Tiruchirapalli-8

మంచి కమీషన్ పద్ధతిపై సబ్బులు అమ్ముటకు ఏజంట్లు కావలెను. వివరములకు:
చంద్రా సోపు వర్క్సు, గంటాలమ్మ గుడివీధి, రాజమండ్రి.

పుస్తకములు

పారిశ్రామిక వేత్తలు—300 జపానీస్ గృహపరిశ్రమలు పుస్తకం చదవండి. రు. 10/—
K. MANUBHAI CO. ANAND (KD)

అమ్మకము

కార్ స్టాండర్డ్ 14 హా. ప. 1947 మోడల్ మంచిస్థితిలో వున్నది. సుమారు గ్యాలనుకు 30 మైళ్ళు నడుస్తుంది. వివరములకు: కె. వెంకటరావు, 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

శ్రీ ప్లవనామ సంవత్సర భాద్రపద శుద్ధ త్రయోదశి
1961 సెప్టెంబరు 22, శుక్రవారం
శుద్ధ త్రయోదశి రా. 11—60 వరకు
ధనిష్ఠ ప. 3—0 వరకు
వర్జ్యం రా. 9—31 నుండి 10—57 వరకు

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 22, శుక్రవారం

వాగన్ల కొరత

ఏది ఎలా వున్నప్పటికీ, ఆంధ్రప్రదేశంనుంచి దక్షిణరాష్ట్రాలకు బియ్యం ఎగుమతులు చెయ్యడానికి రైల్వే వాగన్ల సప్లయి తగినంతగా లేదనేది మాత్రం నిర్వివాదం.

బియ్యం ఎగుమతులు జరగకపోతే వచ్చిన ప్రమాద మేమిటనుకోడానికి వీలులేదు. ఎగుమతి కావలసిన నిల్వలు ఆంధ్రప్రదేశంలో ఉన్నాయి. దిగుమతి చేసుకోవలసిన అవసరం దక్షిణ రాష్ట్రాల కున్నది. ఈ పరిస్థితిలో, ఎగుమతులు తగిన రీతిగా జరగకపోవడం ఉభయత్రా కూడా కష్టనష్టాలు కల్పించేదే అవుతుంది కాదా?

ప్రజల ఆహారానికి సంబంధించిన సమస్య గనుక, దీని విషయంలో అధికారులు అశ్రద్ధ చెయ్యడానికి వీలులేదు. వాగన్ల సప్లయి చాలడంలేదని తేలుతున్నప్పుడు, ఎలాగైనా తంటాలుపడి సప్లయిని అధికతరం చెయ్యడమే కర్తవ్యం.

ఈ విషయమై నిన్న విజయవాడలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు తాము కేంద్ర ప్రభుత్వానికి చెప్పి వాగన్లు ఎక్కువగా సప్లయిచేయించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఇది ఎంత ముఖ్యమైన సమస్యో కేంద్ర ప్రభుత్వం గుర్తించి తగుఏర్పాటులు చెయ్యగలదనే ఆశిస్తున్నాము.

వాగన్ల కోసం కొందరు బినామీ ఇండెంట్లు పెట్టుతూ వున్నట్టుగా తెలుస్తూ వున్నది. ఇది ఎంతమాత్రమూ సహించదగిందికాదు. సవ్యమైన ఎగుమతి వ్యాపారానికి ఇలాంటి ప్రవృత్తులు హానికరంగాకూడా పరిణమిస్తాయి. రైసు మిల్లులూ, తక్కిన బియ్యపు వర్తకులూ కూడబలుకుకొని ఇటువంటి అపసవ్యమైన ధోరణులు తలయెత్తకుండా చెయ్యడం అవసరం.

ఆంధ్రప్రదేశంలో బియ్యపు నిల్వలనుగురించి సివిల్ సప్లయిల శాఖ తయారుచేసిన లెక్కలకూ, రైసుమిల్లర్లు చెప్పే లెక్కలకూ చాల తేడా వున్నట్టుగా కనిపిస్తూ వున్నది. సివిల్ సప్లయిల శాఖవారి లెక్కలను బట్టి చూస్తే ఎగుమతికి నిల్వలు అంతగా వుండవనీ, రవాణాలు మామూలుగానే సాగిపోతున్నాయనీ భ్రమ కలగవచ్చు. కాని, ప్రస్తుతం మిల్లులలో లక్షటన్నుల నిల్వ వుండిపోయాయనీ, రైతులవద్ద మరొక లక్షటన్నులున్నాయనీ రైసుమిల్లర్లు చెప్పేమాటను త్రోసివెయ్యడానికి వీలులేదు.

కొద్ది రోజులలో బసంగి ధాన్యంకూడా దిగబోతున్నది గనుక, రాష్ట్రంలోని బియ్యపు నిల్వల విషయమై వెంటనే సరియైన లెక్కలను తీయించి, వాటి ఎగుమతులకు తగిన ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికున్నది. వాస్తవికపరిస్థితిని విస్మరించి వాద ప్రతివాదాలు చేసుకున్నందువల్ల ఏమీ ప్రయోజనం వుండదు.

ప్రస్తుత మున్న వాగన్లకొరత దృష్ట్యా, ధాన్యం ఎగుమతులు పూర్తిగా పరిహరించి, బియ్యం ఎగుమతులు మాత్రమే చెయ్యవలసిందనీ, వాగనుకు మామూలు కంటె ఇంకొకటన్ను అదనంగా ఎక్కిస్తే కొంత కలిసివస్తుందనీ దక్షిణరైల్వేల చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు చెప్పిన సలహా తప్పక పాటించవదగింది. అయితే, ఇంతమాత్రాన, ఈ ఎగుమతులకు ఎక్కువవాగన్లను సప్లయిచేయవలసిన బాధ్యతను మాత్రం రైల్వే అధికారులు తప్పించుకోడానికి వీలులేదు.

లారీలమీదుగా కొంత ఎగుమతి ఇప్పటికే మళ్ళించబడుతూ వున్నది. కాని, వాగన్ల కొరత పూర్తిగా వాటివలన తీరే అవకాశం లేదు. బాధ్యత గుర్తించి, ఎలాగో వీలు కల్పించుకొని, వాగన్లు సప్లయిచేయడంవల్ల అది తీరవలసిందే. రైల్వే అధికారులు ప్రయత్నాన్ని త్రికరణశుద్ధిగా చేయడం అత్యంతావశ్యకం.

ఎగుమతి వ్యాపారాన్నిగురించి రైసుమిల్లర్లకూ, బియ్యపు వర్తకులకూ తగాదాలు రావడం ఏమీ బాగాలేదు. ఇవి వీరు తమలోతామే త్వరలో సర్దుబాటు చేసుకోవడం ఎల్లరికీ క్షేమకరం. అనైకమత్యంవల్ల క్రొత్తచిక్కులను వృథాగా కల్పించుకోవడమౌతుంది.

బియ్యపు ఎగుమతుల సమస్య ప్రాముఖ్యంలో ఏ ఇతర ఎగుమతుల సమస్యకూ తీసిపోదు. రైల్వే అధికారులుగాని, కేంద్ర ప్రభుత్వంగాని ఇది గుర్తించవలసినంతగా గుర్తిస్తే, వాగన్ల కొరత తీరడం అసాధ్యమైన విషయం కాదు.

మద్రాసులో 44 మంది కమ్యూనిస్టుల అరెస్టు

భూకమతాల బిల్లుపట్ల నిరసన ప్రదర్శనలు జరిగిన సందర్భంగా

మద్రాసు, సెప్టెంబరు 21

నేటి ఉదయం ఇక్కడ సెయింట్ జార్జి కోటవద్ద కమ్యూనిస్టుల నాయకత్వం క్రింద కిసాన్‌సభ వాలంటీర్లు కొందరు రాష్ట్ర హోంమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం కారును అటకాయించారు. ఈ సందర్భంగా ఆరుగురు స్త్రీలతో సహా మొత్తం 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మద్రాసు భూకమతాల గరిష్ట పరిమితి బిల్లులో కొన్ని మార్పులు చేయాలని కోరుతూ, వారు ప్రదర్శనలు జరిపారు.

తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుడయిన శ్రీ కె. మురుగేశన్ ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. అరెస్టు చేయబడిన వారిలో ఆయన కూడా ఒకరు.

గత రెండు రోజులలోను వీరు జరిపిన ప్రదర్శనల సందర్భంగా 82 మంది అరెస్టు అయ్యారు.

హామర్‌షెల్డ్ అంత్యక్రియలు

29 వ తేదీన జరుగగలవని ప్రకటన

స్టాక్‌హోమ్, సెప్టెంబరు 21:—

హామర్‌షెల్డ్ అంత్యక్రియలు సెప్టెంబరు 29 వ తేదీన జరుగగలవని గతరాత్రి అధికారికంగా ప్రకటించారు. స్వీడన్‌లోకెల్లా అతి ప్రాచీనమయిన వుప్సాలా చర్చిలో ఈ అంత్యక్రియలు జరుగుతాయి.

హామర్‌షెల్డ్ సాధారణ పౌరుడయినప్పటికీ ప్రభుత్వ లాంఛనాలతో, సకలమర్యాదలతో అంత్యక్రియలు జరుపడానికి స్వీడన్ ప్రభుత్వం నిశ్చయించింది. 65 సంవత్సరాలలో స్వీడనులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలుజరుగటం యిదే మొదటిసారి.

శనివారం రాత్రి హామర్‌షెల్డ్ భౌతిక కాయాన్ని యిక్కడకు విమానములో కొనివస్తారు.

అంత్యక్రియలకు స్వీడన్ రాజు, రాణి కూడా హాజరు కాగలరు.

జనరల్ అసెంబ్లీ కొత్త అధ్యక్షునిపై దక్షిణాఫ్రికా కంపవిశ్వాసం లేదట

జాతివిచక్షణవిధానాన్ని విమర్శించినందుకు ఆగ్రహం

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 21:—

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన టునీసియన్ ప్రతినిధి 'నిష్పక్షపాతంగా వ్యవహరించగలరనే నమ్మకం తమకు లేదని' దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి ఎరిక్‌లో విమర్శించారు.

టునీసియన్ ప్రతినిధి మొంగిస్లిమ్ అధ్యక్షుడుగా ఎన్నికకాగానే దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానాన్ని విమర్శించడం ఎరిక్‌లోకు కోపకారణమైనది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయిన ఒక దేశ ప్రతినిధి మరొక సభ్యదేశాన్ని విమర్శించడం అసాధారణమైన విషయమని, ఈ ఉపన్యాసం తనకు ఆశ్చర్యకరం కలిగించిందని ఎరిక్‌లో అన్నారు.

హామర్‌షెల్డ్ మృతికి దారితీసిన పరిస్థితులు

నిష్పాక్షిక విచారణ జరపాలని జనరల్ అసెంబ్లీలో పలువురి సభ్యుల సూచన

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 21:—

హామర్‌షెల్డ్ మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి నిష్పాక్షిక విచారణ జరపాలని జనరల్ అసెంబ్లీ సమావేశంలో నిన్న పాల్గొన్న సభ్యులు పలువురు సూచించారు.

మిత్రరాజ్య సమితికి, ప్రపంచ శాంతి రక్షణకు హామర్‌షెల్డ్ చేసిన సేవను ప్రశంసిస్తూ, వివిధ దేశాల ప్రతినిధులు ప్రసంగించారు.

ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, హామర్‌షెల్డ్ మరణానికి దారితీసిన విమాన ప్రమాదం ఏ పరిస్థితులలో జరిగిందో పూర్తిగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.

హామర్‌షెల్డ్ మరణం 'అంతర్జాతీయ విషాద సంఘటన' అని చెపుతూ, శ్రీ కృష్ణమీనన్ యిలా అన్నారు:

"ప్రమాద వశాత్తూ, శ్రీ హామర్‌షెల్డ్ మరణించి ఉంటే, ఇది నిజంగా అంతర్జాతీయ విషాద సంఘటన తప్ప మరేమీ కాదు. ప్రమాదవశాత్తు కాక, మరొక పరిస్థితులలో మరణించి వుంటే ఇది పెద్ద అంతర్జాతీయ నేరంగా పరిగణించాలి. వీలయినంత త్వరలో హామర్‌షెల్డ్ ఏ పరిస్థితులలో మరణించిందీ సమగ్ర విచారణ జరుపాలని మా ప్రభుత్వం కోరుతున్నది. ఇదే మా కోరిక".

హామర్‌షెల్డ్ మరణంతో మిత్రరాజ్య సమితి కార్యకలాపాలలో పెద్ద వెలితి ఏర్పడిందనీ, వెంటనే ఈ కొరతనునివారించడానికి తగినచర్యలు తీసుకోవాలని శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి చేశారు.

హామర్‌షెల్డ్ చిత్తశుద్ధినీ, కర్తవ్య నిర్వహణ దీక్షను ప్రశంసిస్తూ, భద్రతా సమితి తీర్మానాలను పూర్తిగా అమలు జరుపడమే ఆయనపట్ల గౌరవ విధానాన్ని ప్రకటించడానికి ఉత్తమ మార్గమని అన్నారు.

సోవియట్ కూటమి రాజ్యాల తరఫున పోలండు ప్రతినిధి జోసెఫ్ వినివిచ్ ప్రసంగిస్తూ, హామర్‌షెల్డ్ నిజాయితీని ఎవరూశంకించడంలేదన్నారు.

కానీ, హామర్‌షెల్డ్ రాజకీయాలతో తాము తీవ్రంగా విభేదించిన మాట నిజమేననీ, పోలెండ్ ప్రతినిధి అన్నారు. హామర్‌షెల్డ్ రాజకీయ కార్యకలాపాలను విమర్శించటం శాంతి రక్షణకు మిత్రరాజ్య సమితి ప్రయోజనాల రక్షణకు తోడ్పడగలదని విశ్వసించి, ఈ పని చేశామని అయన సమర్థించారు.

మిత్రరాజ్య సమితి యథావిధిగా తన కార్యకలాపాలను నిర్వహించాలనీ, ప్రపంచ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా శాంతిరక్షణ సాధనంగా మిత్రరాజ్య సమితిని పటిష్టంచేయడానికి సోషలిస్టు దేశాలు శక్తివంచన లేకుండా ప్రయత్నించగలవని పోలండు ప్రతినిధి హామీ యిచ్చారు.

బర్మా ప్రతినిధి యూథాంట్ మాట్లాడుతూ, నోబెల్ శాంతిబహుమానాన్ని హామర్‌షెల్డ్‌కు యివ్వాలని సూచించారు.

ఘనా ప్రతినిధి ఆకో ఆడ్జేయ్ ప్రసంగిస్తూ, విద్రోహ చర్యల వల్లనే హామర్‌షెల్డ్ మరణించడానికి తగిన కారణాలున్నవని పేర్కొన్నారు.

పాట్రిస్ లుముంబా హత్యకు కారకులయినవారే హామర్‌షెల్డ్ మృతికి కారకులై వుండవచ్చునని తాను భావిస్తున్నాననీ, ఈ రెండు హత్యలు కూడా తను రాజకీయ లక్ష్యాల సాధన నిమిత్తం ఆఫ్రికా ప్రజల బద్ధ శత్రువులు ఎంతవరకు పోగలరన్నది రుజువుచేసిందని అన్నారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం మాట్లాడుతూ కాంగోలో సుస్థిర శాంతిని సమితి సాధించినప్పుడే హామర్‌షెల్డ్ ఆశయాలను నెరవేర్చినట్లు కాగలదని అన్నారు.

స్వీడిష్ ప్రతినిధి శ్రీమతి అగ్డా రోసెల్ మాట్లాడుతూ, హామర్‌షెల్డ్ నేటి యుగంలో నిస్వార్థ సేవకులలో ప్రముఖులని వర్ణించారు.

ఒంగోలు, సెప్టెంబర్, 20:—

ఒంగోలు స్టేషన్‌లో దాదాపు నూరుమంది టిక్కెట్టులేని ప్రయాణీకులను రైల్వే చీఫ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పులి రామమూర్తి ఇతర ఇనస్పెక్టరుల సహాయంతో పట్టుకున్నారు. రు. 300 లు అదనపు చార్జీలు వసూలు చేశారు.

తారాసింగ్ దీక్షను నెహ్రూ శంకిస్తున్నారా?

అకాలీ నాయకుని కుటుంబం ఆయనకు లేఖ వ్రాస్తుందట

అమృతసర్, సెప్టెంబరు 21:—

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగు ఆమరణదీక్షను "నిరవధికంగా" కొనసాగించనున్నట్లు ప్రధానిహెహ్రూ గత ఆదివారం ఢిల్లీలో చేసిన ప్రకటనపై వివరణను కోరుతూ శ్రీ నెహ్రూకు ఒక లేఖ వ్రాయాలని తారాసింగు కుటుంబం నిశ్చయించింది.

తారాసింగు నిరాహారదీక్షను ప్రధాని నెహ్రూ శంకిస్తున్నట్లు ఆయన ప్రకటనవల్ల తెలుస్తున్నదని ఇక్కడ అకాలీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. శ్రీ నెహ్రూకు నిజంగా అటువంటి అనుమానం వుంటే తప్పక తాము ఆక్షేపణ తెలియజేయగలమని తారాసింగు కుటుంబమువారు తెలియజేశారు.

శ్రీ నెహ్రూకు వారు లేఖను పంపిస్తారు.

పంజాబీ సుబా ఆందోళన

వ్యాపారానికి నష్టమని అమృత్‌సర్ వ్యాపారస్తుల తీర్మానం

అమృతసర్, సెప్టెంబరు 21:—

అమృతసర్‌లో 250 మంది పైగా వ్యాపారస్తులు నిన్న సమావేశమయారు. పంజాబీ సుబా కోసం అకాలీలు చేస్తున్న ఆందోళనపట్ల నిరసన తెలియజేశారు. ఈ అందోళనవల్ల నగరంలో వాణిజ్య వ్యాపారాలు కిష్ట పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చిందన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడానికి ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు ఒక తీర్మానంలో విజ్ఞాపన చేశారు. శాంతి భద్రతల స్థాపనకు ప్రభుత్వం తీసుకునే చర్యలతో వ్యాపారస్తులు సహకరిస్తామని తెలియజేశారు.

వ్యాపారస్తుల కష్టాలు కేంద్ర ఆర్థికమంత్రికి నివేదించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి సమావేశం నిర్ణయించింది.

1—10—61న తేదీన పశ్చిమగోదావరి జిల్లా విశ్వకర్మ లిబరల్ ఫెడరేషన్‌మహాసభ, నర్సాపురం తాలూకా అటంట గ్రామంలో శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు(శాసన సభ్యులు) గారి అధ్యక్షతను జరుగునని, శ్రీ గంటి రామారావు (జనరల్‌సెక్రటరీ) గారు తెలియజేస్తున్నారు.

ఆర్థికాభివృద్ధి సాధన ఇండియా ప్రధానలక్ష్యం

ప్రపంచబ్యాంకు సమావేశంలో శ్రీ మొరార్జీ దేశాయ్ అభిభాషణ

వియన్నా, సెప్టెంబరు 21:—

ఆర్థికాభివృద్ధిని సాధించడమే ప్రధానలక్ష్యంగా ఇండియా గత పదిసంవత్సరాలుగా వ్యవహరిస్తూ వచ్చినదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ యిక్కడ అన్నారు.

ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో ప్రసంగిస్తూ, సకాలంలో మిత్రదేశాల నుండి సహాయం కావడంవల్ల వివిధ సమస్యం పరిష్కారానికి వీలయినదని అన్నారు. గత సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న చిక్కులు, ఇప్పటికీ వున్నవని, విదేశమారక ద్రవ్యం నిల్వలు తగ్గిపోయినవని కూడా ఆయన అన్నారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ యింకా యిలా అన్నారు:

"విదేశ మారకం కొరత ఎక్కువగా వున్నప్పటికీ, దేశీయ ఆర్థిక వనరులను అభివృద్ధి పరచడంలో మేమెంతో కృషి చేస్తున్నాము. మా అవసరాలకు తగినట్టుగా అభివృద్ధిని సాధించడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తాము"

"దేశాభివృద్ధికి అవసరమైన పెట్టుబడి సమీకరణ, పొదుపు చర్యలతోపాటు, బడ్జెట్ విధానాలకు కూడా ఎంతో ప్రాధాన్యం వుంది. పన్నులు విధించవలసిన వస్తువుల పరిమితి రాను రాను విస్తృతం చేయబడుతున్నది. చివరకు నిత్యజీవితావసర వస్తువులపైన కూడా పన్నులను విధిస్తున్నాము."

"ఇకపోతే పరపతి సౌకర్యాల విషయంలో రిజర్వు బ్యాంకు ఎప్పటికప్పుడు పరిస్థితుల కనుగుణంగా కొత్త చర్యలను తీసికొంటున్నది."

అన్ని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎగుమతులను పెంచవలసిన అవసరం ఎంతైనా కలదని గుర్తిస్తున్నామని, ప్రస్తుత పరిస్థితులలో ఎగుమతులకు అధిక ప్రాధాన్యం యిస్తున్నామని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

నల్గొండ, సెప్టెంబరు 19:—

షరభాపురాపేటలో కొత్త ప్రాథమిక పాఠశాలకు ఆలేరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కొండా వెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ గోపినాథ్ అధ్యక్షత వహించారు.

కాటంగా సైనికులు వెయ్యిమంది మృతి

అయిదు కోట్ల డాలర్ల విలువ మేరకు ఆస్తినష్టం

ఎలిజబెత్‌విల్, ఉత్తర రోడేషియా, సెప్టెంబరు 21:—

కాటంగా దేశవాళ్ళకీ మిత్రరాజ్య సమితి సైన్యాలకు మధ్య జరిగిన పోరాటంలో వెయ్యిమంది కాటంగీస్ సైనికులు మరణించారని, అయిదుకోట్ల డాలర్ల విలువ మేరకు ఆస్తి నష్టం సంభవించిందని, ప్రెసిడెంట్ షోంబీ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

సమితి సన్నాహాలు షోంబీకి ముందే తెలుసు

కాంగోలీస్ పార్లమెంటు సభ్యుని వెల్లడింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:—

కాటంగాలో సమితి తీసుకోదలచిన సైనిక చర్యల విషయం ప్రెసిడెంట్ షోంబీకి ముందుగానే తెలుసునని, తత్ఫలితంగానే వేర్పాటు పాశ్చాత్య రాజ్యాలకు చెందిన సైనికోద్యోగుల నాయకత్వాన వున్న కాటంగా బలాలను సమితి దళాలు నిర్జించలేకపోయినవని కాంగో పార్లమెంటు సభ్యుడు ఒకరు లియోపాల్డ్‌విల్‌లోని టాస్ న్యూస్ ఏజన్సీ విలేకరితో అన్నారు.

కాటంగాలో తమకు అట్టే ఎక్కువ బలాలు లేవని ముందుగా చెప్పుకొనడంతో సమితి పై అధికారులు ప్రమాదం తెచ్చిపెట్టుకొన్నారని ఈ సభ్యుడు అన్నారు.

కొన్ని మాసాలుగా శాంతిభద్రతలు నెలకొనివున్న స్టాన్లీవిల్‌లో సమితి ఎక్కువగా సైన్యాలను అట్టేపెట్టవలసిన అవసరమేమని ఈయన ప్రశ్నించారు.

పైగా కాటంగాకు పెక్కు పాశ్చాత్యరాజ్యాలు ఎక్కువగా సైనికసహాయాన్ని అందజేసినవని కూడా ఈయన అన్నారు.

యూరోపియన్ నివాస ప్రాంతంపై బాలూబాల దాడి

ఎలిజబెత్‌విల్, సెప్టెంబరు 21:—

ఎలిజబెత్‌విల్‌లోని యూరోపియన్ నివాస ప్రాంతాలపై ఒంటినిండా రంగు పూసుకున్న బాలూబా జాతివారు దిక్కులు పిక్కటిల్లేటట్టు యుద్ధ నినాదాలు చేస్తూ, దాడి జరుపబోవ్వే స్వయంగా చూచినవారు అన్నారు.

ఈటెలు, బాణాలు ధరించివస్తూ వీరు ముందుకు వచ్చినకొలదీ యూరోపియనులు రక్షణకై పరుగెత్తారు.

సమితి స్థానాలపై కాటంగాసైనికుల్లు చాటునవుండి, ఇంకా కాల్పులు జరుపుతున్నారు. ధైర్యవంతులయిన సమితిసైనికులు మాత్రమే వీధులలోనికి బాగలుగుతున్నారు. మార్టార్, రైఫిల్ కాల్పులు నిర్విరామంగావినవస్తున్నాయి. నగరంలో జలవిద్యుచ్ఛక్తి సరఫరాలు నిలిచిపోయాయి.

విదేశాల జోక్యంపట్ల సమితి ఆందోళన

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 20:—

కాటంగాలో విదేశాలు జోక్యం పెట్టుకోవడానికి గల అవకాశాలను గురించి మిత్రరాజ్య సమితి నేడు ఆందోళనపడుతున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రొడేషియాలో సేనల కదలికను గురించి వస్తున్న వార్తలతోపాటు పూర్వపు ఫ్రెంచి కాంగో రాజధాని బ్రజ్జావిల్‌లో కూడా సైనికుల కేంద్రీకరణ జరుగుతున్నట్లు వార్తలు వచ్చినవి.

ఇదే సమయములో కాంగోలీస్ ప్రభుత్వం ఎలిజబెత్‌విల్‌లోని కాన్సలేట్ జనరల్‌ను మూసివేయవలసినదిగా బెల్జియం ప్రభుత్వాన్ని కోరింది.

ఎలిజబెత్‌విల్‌లో డోగ్రాలు ఒక ముఖ్యమయిన వంతెనకుగల దారిలో భారతీయసైనికులు తాము ఏర్పాటు చేసుకున్న మార్గావరోధాన్ని (రోడ్ బ్లాక్‌ను) ఆధీనంలో ఉంచుకోవడానికి తీవ్రంగా పోరాడారు. డోగ్రాసైనికులు కాటంగాజెండార్మరీలను అధికంగా నష్టపరిచారు.

సమితి నష్టాలు

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 20:—

కాటంగాలో సమితి సైనికులు యింతవరకు 13 మంది మరణించి, 63 మంది గాయపడ్డారని నేడు సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

స్వీడన్‌చే ఫైటర్ విమానాల సరఫరా

స్టాక్‌హోం, సెప్టెంబరు 20:—

కాంగోలోని సమితి బలాలకు సహాయముగా స్వీడను నాలుగు ఫైటరు విమానాలను పంపుతున్నదని స్వీడిష్ రక్షణమంత్రి శ్రీ స్వెన్ ఆండర్సన్ నేటిరాత్రి అన్నారు.

గూర్ఖా సైనికుని మృతి

జడత్‌విల్‌లో చిక్కుపడ్డ ఐరిష్ సైనికులకు సహాయంగా వెళ్ళిన గూర్ఖా సైనికులకు కాటంగా జెండార్మరీకీ మధ్య జరిగిన సంఘర్షణలో గాయపడిన గూర్ఖా సైనికుడు నాయక్ మహావీర్ థాపాను లియోపాల్డ్‌విల్‌కి విమానములో గొనివస్తుండగా అతడు మరణించాడు. లియోపాల్డ్‌విల్‌కు వెలుపల నేడు జరిగిన అతని అంత్యక్రియలకు ఇక్కడి ఇండియా చార్జి—డి ఎఫైర్స్ శ్రీ ఆటారీ రహమాన్, బ్రిగేడియర్ సర్తాత్‌సింగ్ పెక్కుమంది భారతీయ సైనికులు, ఉద్యోగులు హాజరైనారు.

ఆలోచిస్తాం

అలాగే ఆలోచిస్తా.... మళ్ళీ కనపడండి....

'కొంచెం నా విషయం మీరు ఆలోచించాలి' —ఈ పదం సర్వసామాన్యంగా వింటూ వుంటాం. ఇది అనేక సందర్భాల్లో వాడబడుతూ వుండే పదం....

ఆడే కొందరు అప్పువిషయంలో అడుగుతుంటారు... అలా కొందరు సంపన్నులు దరబడి అడుగుతూ వుండడం, అవతలవాళ్ళు 'ఆలోచించకేమయ్యా! ఆలోచిస్తున్నా...... అవకాశం రావద్దూ' అనడం కద్దు.

"అదే! అదే! అవకాశం వచ్చినప్పుడే... మీరు మనసులో వుంచుకొంటే చాలు... ఇవ్వాళ కాకపోతే రేపు చేస్తారు... తలుచుకొంటే మీకెంత పని" అని అడిగినవాడు సంతోషపడతాడు...

కొందరిలా ఎదుటవాళ్ళ ఆలోచనకు గడువిచ్చి కొంతకాలం ఆగుతూ వుంటారు. కొందరికిలాటి గడువు పనికిరాదు... అడగ్గానే పూడిఇవతలపడాలి... అది సాధ్యమైన పని అయినా, కాకపోయినా సరే. సద్యోఫలితాలకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చేవారు చాలామంది వుంటారు. వారిమాట 'రామబాణం' లాగా పనిచెయ్యాలని వారి ఆపేక్ష ... దానికి విరిగిపోయిన విల్లంబు విలువ లేకపోయినా సరే!

కొంచెం నా విషయం మీరు ఆలోచించాలి— అనే వాక్యం... ఒకప్పుడు ఉద్యోగం విషయంలో వస్తూ వుంటుంది. కొందరు 'ఇదుగోనయ్యా! నావల్లేం కాదు... నేను ప్రయత్నించినా లాభం లేదు. కనుక నన్ను రొష్టు పెట్టకు... వేరే ఏదైనా మార్గం ఆలోచించుకో' అని గట్టిగా చెప్పేస్తారు.

అలా కాకుండా కొందరు, 'మొహమాట పడో, నావల్ల కాదని చెప్పడం ఆ నాలిక్కి అలవాటు లేకనో, 'సరే! ఆలోచిస్తాను! మళ్ళీ కనపడండి' అనడం కద్దు. అలా అనడంవల్ల సాపాస్యంగా ముక్కుపట్టుకొంటుంది ... ముప్పొద్దులా గుంజి చంపుతుంది.

అవతల వ్యక్తి ఎప్పుడు కనిపించినా, అదేమిటి అతడే వచ్చి వందసార్లు కనిపిస్తాడు. వెంటనే వేసేప్రశ్న "ఏమిటి మరి ఆలోచించారా" అని. ఇవతల వ్యక్తికి నిజంగా ఆ విషయం జ్ఞాపకం వుండదు పాపం... కాని జ్ఞాపకం లేదని చెప్పడం మర్యాదా కాదు —

అందుకని, "ఏదంటే! ఈమధ్య అసలు తీరిక లేదు. అందులో ఒక వారం రోజులు ట్రిప్పుల్లోనే పోయింది. ఉద్యోగమంటే ఎన్ని తిప్పలు? మీ కిప్పుడు తెలియవు... చేరితే గాని తెలియవు. ఒక పని చేస్తూ పదిపనులు ఆలోచించాలి... ఒకటి ఆలోచిస్తూ పదిపనులు చుట్టబెట్టుకురావాలి... 'నే తప్పకుండా ఆలోచిస్తా! మీరేం సందేహించవద్దు. మీది ఆలోచించే మరొకటి ఆలోచిస్తా' అంటాడు పాపం.

ఈయనగా రలా నాయుడూలు చేస్తూనే వుంటాడు. అవతల వ్యక్తి వచ్చి అడుగుతూనే వుంటాడు... ఇతడు ఆలోచించడం కుదరదు. అవతలవాడు మాత్రం... మధ్య మధ్య వచ్చి ఇతని కొలాన్ని, బుర్రనీచించిపారేస్తూ వుంటాడు.

ఆరునెలలైనా ఇంకా ఆలోచిస్తున్నాట్ట....

కొంతకాలానికి పాపం, ఆ ఉద్యోగాన్వేషికి వున్న ఓపిక్కాస్త పోతుంది. 'పిడి ఆలోచన తగులబడా! ఎన్నాళ్ళాలోచిస్తాడో! అప్పుడే ఆరు నెలలైపోయింది... ఇలాటి వాడింకా వుద్యోగ మేం వేస్తాడో... ఉద్ధరించేది... చివరికి 'ముక్కాతోక' అయి పూరుకోడుగదా అనుకోవడం కూడా కద్దు.

'నా సంగతి ఏమైనా ఆలోచించారా! — తప్పదు. ఆలోచించాలి...' అనే వాక్యాలు మరో సందర్భంలో వినిపిస్తాయి... లేదా జాబుల్లో కనిపిస్తాయి... అవి ప్రేమికులు ఒకరి కొకరు చేసుకొనే అభ్యర్థన... కరణాల బాషలో అర్జీ... కోర్టు భాషలో పిటీషన్. అస లిది కనపడగానే... ఏకాఏకిని ప్రేమతో పడటంగా పరిణమిస్తున్న కాలం. 'లవ్ ఎట్ ఫస్టు సైట్' అనే దానికి ఈనాటి ప్రేమలన్నీ టీకా తాత్పర్యాలుగానే వుంటున్నాయి...

ప్రేమలో ముందు పడటం— తర్వాత తానెవరో, ఆయ నెవరో, అంతస్థేమిటో, ఆస్తేమిటో— అవన్నీ మెల్లిగా ఆలోచించుకోవడం జరుగుతోంది. కొంచెం ఫర్వాలేదు అనుకొన్న వాళ్ళు... 'చూపులు కలిసిన శుభవేళా' అని పాడుకోవడం తప్ప వేరే ఆలోచన వుండటంలేదు.

అయితే ఆలోచన అనేది అసలు వీళ్ళ జీవితాల్లోనే వుండదనుకోవడం పొరపాటు... కాని ఎవరో చెప్పినట్లు 'పశ్చాత్తాపం అనేది వస్తుంది. కాని అప్పటికే పండు కుళ్ళిపోతుంది' — 'ఇదేం తేలిక పని చేశానేమా? అనే విచారం వచ్చేసరికి, కొన్ని వత్సరాలు గడిచిపోవడం... తనకు మన్ను మాసే స్థితి రావడం జరుగుతుంది.

అప్పుడు వచ్చే ఆలోచనలు ఇన్నీ అన్నీ కావు... ఒక్కసారి ఆలోచించకుండా చేసిన పనికి జీవితమంతా ఆలోచించవలసి వస్తుంది. దాంతో పాటే అంతులేకుండా చింతించవలసి వస్తుంది... ఇలాటి ఆలోచనలు భూతంలోనుంచి బయలుదేరి భవిష్యత్తును చుట్టబెట్టేసి, వర్తమానాన్ని అంధకారంగా మారుస్తూ వుంటాయి.

ఆలోచించని ప్రణయాలే అధికం....

'క్షణ మాలోచించినట్లయితే బ్రతుకెంత లక్షణంగా వుండేదో' అని అనుక్షణం ఆలోచించుకొని అవస్థపడుతూ వుంటారు పాపం...

ఇలాటి 'ఆలోచించని' ప్రణయాలు, వాటిలో నుంచిపుట్టుక వచ్చే అవస్థలు... ఆత్మ వంచనలు.. ఆక్రందనాలు... విభ్రమాలు... విషాద పరిణామాలూ... ఇక ఈనాటి కథల్లో, నవలల్లో ఎక్కువగా కనిపిస్తూ వుంటాయి... అంతేనా కాదు ఈనాటి సాహిత్యపు వంటకు... నారుమళ్ళు అవుతున్నాయి.

ఇప్పు డిప్పుడే కథావస్తువుల్లో 'ముందు ఆలోచనల'నే మొలకలు తొంగి చూస్తున్నాయి కొద్దికొద్దిగా. కథా నాయకుడు అనాలోచితంగానే ప్రేమించి వేస్తూ వుంటా డొకప్పుడు... ఆవిడ వెంటనే 'హాల్ ఇన్‌లైన్' అనకుండా కొంచెం నిలబడి, స్థిరపడి... ముందాలోచనలు కొన్నిటిని బైట పెడుతుంది...—

'సరే! ప్రేమిస్తున్నావుసరే! — మన సంసారం ఎలా వుంటుంది?' —

'ఎలా వుంటుందేమిటి? చాలా చక్కగా వుంటుంది...ఆత్మలు కలిసిపోతాయి...ఆశయాలు పెనవేసుకొంటాయి...ఆనంద తోనపుటంచులు చూస్తాం...అక్కడ ప్రపంచపు కళ్ళు మూస్తాం'

"ఏదో ఒకటి చేస్తాం! అదికాదు నే నడిగేది!.. సంసారంలో వాస్తానమేమిటి? మీస్తానమేమిటి?"

"నువ్వు భార్యవు...నేను భర్తని... ఆనే స్థానాలు..."

"ఆ స్థానాలకు అర్థాలు మారినాయి... అందువల్లనే అనాదిగా స్త్రీ జీవితాలు వ్యర్థమైపోతూ వచ్చాయి. ఈ ఆధునిక యుగంలో భార్యాభర్తల నిర్వచనాలు మారిపోయాయి....... హోదాలు మారిపోయాయి. ఇంకా మాటాడితే హక్కులు మారిపోయాయి.'

హృదయం గిదయం అంటే చెల్లదు

"అంటే ఏమిటో నాకు సరిగ్గా అర్థం కావడం లేదు చెప్పు. ఆలోచిస్తాను..."

"చెపుతాను...విని...శాంతంగా ఆలోచించి, అప్పుడే జవాబుచెప్పడం మంచిది—మరిచెప్పనా!"

"ఊఁ! ఆవశ్యం..."

"నాకుసంసారంలోచాలాస్వతంత్రంకావాలి..."

"ఇంకా స్వతంత్రంకోసం అడగాలా! నేనే నీకు బానిసనైపోతుంటే—నా హృదయానికి ఎట్లా రాణివయ్యావే... ఈ ఇంటికీ అట్లాగే."

"హృదయం గిదయం అంటే చెల్లదు.... నేనూ చదువుకొన్నదాన్ని...నాలోనూ బోలెడు క్రొత్త క్రొత్త ఆలోచనలున్నాయి....వాటికి విలువకట్టాలనీ, విస్తరింప చెయ్యాలనీ నా ఆశ...దానికి మీరు అడ్డం రాకూడదు...."

"నేనే అలాటి త్రాసునానో, తక్కెడనానో మారిపోతా...తూచుకో...వాటికి బేరీజు వేసుకో.. పెద్ద ఆలోచనల షరాబునైపో....నాకేం అభ్యంతరం లేదు."

"ఇంట్లో పెత్తనమంతా నాదే....అంటే డబ్బు పెత్తనమంతా నాదే!....."

"నా జీవిత సర్వస్వానికి నా సొమ్ము అప్పగించడంకన్నా గొప్ప ఏం వుంది. నువ్వు అడక్కుండానే ఇస్తాను."—

"నాకు చాలామంది ఫ్రెండ్సు ఉన్నారు?"

"ఆఁ! మొగా!"

'వారూ వున్నారు. వీరూ వున్నారూ..వారం దరూ నన్ను చూడటానికి వస్తూ వుంటారు.. వారికి విందులు వగైరాలు చేస్తూ వుంటాను. అభ్యంతరం చెప్పకూడదు."

"అభ్యంతరమేమిటి — ఆకాసేపూ అవతలికి పొమ్మన్నా పోతాను....దానికేం భయపడను...."

"మంచిది....మరి నాకు ఫామిలీప్లానింగ్ మీద అమితమైన అభిమానం....ఆసలావిషయాన్ని గూర్చి అశేషజనానికీ, విశేషంగా, నశేషంగా ప్రచారం చేయాలని నాకు చాలా కోర్కె ఉంది... దానికి మీరేం అడ్డం రాకూడదు...."

అయిదురోజులు గడువిచ్చా.... ఆలోచించుకో....

ప్రేయుడి పేరిట నరుడు ఇక్కడ కొంచం నీళ్ళు నమిలినా, తేనె చప్పరిస్తున్నట్లుగానే 'అభినయించి' అలాగే! అనక తప్పదు....

"అయితే....మిగి విషయాలన్నీ బాగా ఆలోచించుకోండి...అయిదు రోజులు గడువిస్తున్నాం...ఆరో రోజు కనిపిస్తా...మీరు సరంటే 'ప్రామిస్' చేస్తా...నంటూ ఆవిడ చేతి సంచి తీసుకొని చక్కాపోవడం...ఆయనగారు చొక్కా గుండీలు గిర గిర తిప్పుతూ ఆలోచనాసయోధిలో పడటం....చివరకు 'అవును' అనడమే 'లైఫ్‌బోటు' అనిపించడం జరుగుతుంది......

చక్రపాణి సినిమాలో ఇలాటి షరతులే వస్తాయి ప్రేమి, ప్రేమికులమధ్య.....కాని ఆమె కావరాని కొచ్చిన తర్వాత పెడుతుంది షరతులన్నీ.

ఆమె: అసలే నాకు కోప మెక్కువ.

అతడు: అరరే! నా కసలు కోపమేలేదు. ఎలాగా అనుకొంటున్నా...నీకు కోప మెక్కువ గనుక మన ఇద్దరి కోపం చన్నీళ్ళు వేన్నీళ్ళు లాగా తోలిపి వాడుకొందాం....ఇంకా ఏమిటి!

ఆమె: సంసారంలో నాకు పూర్తిస్వతంత్రం కావాలి.

అతడు: ఓ! దానికేం తీసుకో...అసలు నేనే ఇచ్చేద్దామనుకుంటున్నా...

ఆమె: సంసారం నేను నడపాలి...

అతడు: నడిపెయ్యి...కారులాగా నడిపెయ్యి.. చక్రం దగ్గర నేను...వెనుక సీటులో జార్లగిలబడి నువ్వు...ఇంకా...

—ఇలా ముందు సంగతిని గురించి ఆలోచించడమనే మంచి లక్షణ మొకటి బయలుదేరుతోంది—ముఖ్యంగా, ప్రేమలో, ప్రణయంలో. ఇది కొంచెం నయమేనేమోనని పిస్తోంది. ఓడిపోయిన సైనికుడు చేతులు పైకెత్తి నిలబడినట్లు—భర్త ఎదుట నిలబడే పూర్వకాలపువాళ్ళకూ — వీళ్ళకూ ఎంత వ్యత్యాసం?...పాపం వాళ్ళ కొక్కటే ఆలోచన... పతే దైవం...

—రావూరు.



అయిదురోజులు గడువిచ్చా.... ఆలోచించు కో....

ఈ చిత్రము
బహుమతికి తగినది.

దగ్గర ఉంచుకుంటే హాయి. మెత్తగానూ, అందంగానుండి మన్నికగల, గట్టి చాయ గల 100" × 50" సైజు. తగ్గింపుధర రు. 10 లు. రెండు శాలువలు రు. 18/— (పోస్టేజితో సహా) రెండు శాలువలుకొంటే కొత్త సంవత్సరం పార్సెల్ డబ్బు ఉచితము.

SATISH & CO. (D.M.),
Jamma Masjid, Delhi.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

కాంట్రాక్టు పనులకు 1—12—61 నుండి ఒక సంవత్సరంపాటు అప్పడములు సప్లయిచేయడానికి సీల్డ్ కవర్లు దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుగారికే కోరబడుతున్నది.

టెండరు ఫారము జారీచేయబడు కడపటితేదీ 3—10—61 సా. 3 గం.

ఒక్కొక్క కవరుకు ధరావతు సొమ్ము రు. 100— వంతున స్వరూపం 3, దక్షిణ రైల్వే, చీఫ్ కామర్షియల్ సూపరింటెండెంటుగారి పేరున డ్రాఫ్టు రూపంలో తీసి పంపవలెను.

టెండర్లు తెరువబడు తేదీ 7—10—61 సా. 3 గం.

టెండర్లు తిరస్కరించుటకు కడపటి తేదీ : 16—10—61 సా. 3 గం.

టెండర్లు తెరచు తేదీ : 20—10—61 సా. 3 గం.

టెండరు ఫారములు (ఒకటి మరియొకటికి కూర్చుకొనకూడదు) టెండరు ఫారం 1 కి రు. 5— వంతున స్వయంగానైనా, మణియార్డరు ద్వారానైనా, మద్రాసు 3, దక్షిణరైల్వే, చీఫ్ కామర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసునుండి పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు—3, 22—9—61.

రోజు రోజూ
ప్రజాదరణ పొందుతున్న
శ్రేష్ఠమైన
రేడియన్స్
కలము
మరియు
పాళీలు



మేలి రకం పాళీలు ★ దురదరాని

తయారు చేసినవారు :
వింకో పెన్ కంపెనీ
సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
రేడియన్స్ సేల్స్ కార్పొరేషన్
289/91, నాగదేవి స్ట్రీట్
బొంబాయి - 3
స్టాకిస్టులు :
ఎ ప్రతాప్‌మల్ అమోలక్‌చంద్ కంపెనీ
మెయిన్ రోడ్డు, విజయవాడ
ఏజంట్లు :
* రాజమల్ వేనాజి
* రాజేందు ఫ్యాన్సీ స్టోరు
* శ్రీ రాంకృష్ణా కంపెనీ.
RAJESH



డాక్టరు కండి

ఇంటిలో కూర్చుని, పోస్టల్ ట్యూషన్‌ద్వారా గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీనుంచి మీరు డిప్లమా పొందవచ్చును. ఫీ ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE,
(A.P.), Jullundur City.

కిళ్లీలకు, తాంబూలములకు
రూచి

ప్రత్యేక సుగంధద్రవ్య సముదాయము
¼ పా. రు. 3—25. పోస్టేజి అదనం.
నానా కాస్మటిక్సు, విజయవాడ—2.

ప్రకటన

నగరం పంచాయతీ సమితి

నగరం పంచాయితీ సమితిలో కాంట్రాక్టర్లుగా రిజిస్టరు చేయించుకొనుటకోరు వారు రూ॥లు సబ్ రిజిస్టరీలో "నగరం పంచాయితీ సమితి ఫండు"కు రు. 25 లు రుసుము చెల్లించి చలానాతో ధరఖాస్తు సమితి కార్యాలయమునకు పంపుకొనవలెను. మరియు దరఖాస్తుదారుకు గల ఆస్తి వివరములు తెలియజేయు సాక్ష్యాన్ని సర్టిఫికేటు తాలూకా తహసీలుదారు వద్దనుండి పొంది, దరఖాస్తుకు జత పరచవలెను. రు. 25 రుసుము ఎట్టి పరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

(సం) వి. పరశురామం.
బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు,
పంచాయతీ సమితి, నగరం.
12—9—61

సంపత్ కాలెండర్

సంపత్ క్యాలెండర్లు

ఆకర్షణీయమైన మా ఆఫ్‌సెట్, ఆర్టు పిక్చర్ క్యాలెండర్లకు, దినసరి షేర్ ఆఫ్ 1962 సం. కాలెండర్లకు ఆర్డర్లు సంపాదించడానికి మురుకుదనం, చలుకు బడిగల ఏజంట్లను కావలెను. కొత్త సినిమా తారలు, ధ్రువతములు, ప్రకృతి దృశ్యములు వగైరా డిజైనులు కలవు. మంచి కమీషను. ఆర్డరులు వగైరాలకు డిపాజిట్టు రు. 15/—

వివరములకు వ్రాయండి :
SAMPATH PRESS,
42, Elephant Gate Street,
MADRAS-1.

చెవిటివారికి శుభవార్త

స్పెక్టకిల్ హియరింగ్ కరెక్టర్ మరియు సైంటిఫిక్ ఫిట్టింగ్‌లు
మూడోక వినికిడి సాధనం ఖరీదు రు 200 — కంటె తక్కువ.

స్పెక్టకిల్ ఎయిడ్స్‌లో అత్యంత ఆధునికమైన చెవికెనుక ఉపకరణములు, ఇతర ట్రాన్సిస్టర్‌మోడెల్సు (Behind the ear aids and other Transistor models) తో మీ శ్రవణసమస్యను పరిష్కరించుకొనుము. మా హియరింగ్ ఎయిడ్ నిపుణుడు శ్రీ కె. ఆర్. రాజగోపాల్ దిగువ చోట్ల ఆయా తేదీలలో మకాం చేయుదురు. మీ వినికిడి లోపును పరీక్షించుకొనుటకు వారివద్ద ఆడియో మీటరును చెవుడుయొక్క రకమును, తీవ్రతను బట్టి వివిధమైన శ్రవణోపకరణములను కలిగి యున్నారు.

విజయనగరం: హోటల్ కోవ్, బోర్డింగు అండ్ లాడ్జింగు, కోర్బ ఎదుట 23, 24 అండ్ 25 సెప్టెంబరు 1961.
శ్రీకాకుళం: ఉడిపి హోటల్, బోర్డింగు అండ్ లాడ్జింగు, బస్‌స్టాండువద్ద 26, 27 అండ్ 28 సెప్టెంబరు 1961.
మాడరన్ రేడియో కంపెనీ,
మదరాసు—10.

నిరాయుధీకరణ కార్యక్రమంపై అమెరికా, రష్యాల అంగీకారం

ఉభయదేశాల ప్రతినిధులచే సమితికి సంయుక్తప్రకటన సమర్పణ

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబరు 21:—

ఆయుధ విసర్జన సంప్రతింపులకు మార్గదర్శకంగావుండి ఉభయదేశాలకు ఆమోదయోగ్యమైన ఎనిమిది సూత్రాలుగల సంయుక్తప్రకటనను అమెరికా, రష్యాలు మిత్రరాజ్యసమితికి అందజేశాయి కాని ఈ సంప్రతింపులను ఏ పద్ధతిలో కొనసాగించాలనే అంశాలపై రెండు దేశాలు ఒక అంగీకారానికి రాలేకపోయాయి.

అన్ని వివాదాలనూ శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రపంచ రాజ్యాంగాన్ని కృషిచేయాలని అమెరికా, రష్యాలు ఈ ప్రకటనలో స్పష్టం చేశాయి.

నిరాయుధీకరణ సమస్యపై ప్రపంచదేశాలు కెన్నెడి సంపాదకుడు బాల మెక్లాయ్ సోనియట్ డ్యూటాటి విదేశాంగమంత్రి వెలెరియన్ జోరిన్ కలసి ఈ ఎనిమిది ప్రాథమికసూత్రాలను రూపొందించారు. ఈ ఎనిమిది సూత్రాలు గల ప్రకటన ఆయుధ విసర్జనను అమలు జరిపే కార్యక్రమం తప్ప, మరేమీ కాదు.

ఆయుధవిసర్జన సంప్రతింపుల సూత్రాలపై ఒడంబడిక కుదరడం ప్రధానమని సంప్రదింపులు ఏ పద్ధతిలో జరుపాలన్న సమస్యపై ఒడంబడిక కుదర నప్పటికీ అదేమంత ముఖ్య సమస్య కాదని అమెరికా అభిప్రాయ పడుతున్నది.

అమెరికా, రష్యాల ప్రతిపాదనలు పరిష్కరించడానికి జనరల్ అసెంబ్లీ సమావేశములో చర్చ జరుగుతుంది. రెండు దేశాలకు ఆమోదయోగ్యమయిన ప్రతిపాదికను రూపొందించడానికి కృషి జరుగుతుంది.

ఆయుధ విసర్జన సంప్రదింపులు ఏ పద్ధతిలో జరుగాలన్న అంశంపై అమెరికా, రష్యాల మధ్య పొత్తు అంటూ లేదు. నిరాయుధీకరణ సంప్రదింపుల సంఘములో భౌగోళిక ప్రాతిపదికపై ప్రాతినిధ్యం ఉండాలని పాశ్చాత్య రాజ్యాలు పట్టుపడుతున్నాయి.

న్యూయార్క్, వాషింగ్టన్, మాస్కో నగరాలలో గత మూడు వారాలుగా జాన్ మెక్లాయ్, వెలెరియన్ జోరిన్‌లమధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగానే ఈ ఎనిమిది సూత్రాలపైన ఒడంబడిక కుదిరింది.

అంతర్జాతీయ ఒడంబడికలకు అన్ని దేశాలు కట్టుబడి యుండటం నేడు చాలా ఆవశ్యకమని అమెరికా, రష్యా ప్రతినిధులు ఈ ప్రకటనలో వ్యక్తపరిచారు. ప్రపంచ పరిస్థితిని మరింత విషమించే చర్యలకు ఏ దేశం పూనుకోరాదని శాంతియుత సంప్రదింపుల ద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకటన వివరాలు

సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణ అమలు జరిగితే ఆయుధ విసర్జన సంప్రదింపుల ప్రధాన లక్ష్యమని రష్యా, అమెరికాలు నిశ్చయం చేశాయి. నేటి పరిస్థితులలో యుద్ధంద్వారా అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించరాదని కూడా హెచ్చరిక చేశారు.

నిరాయుధీకరణను దశలవారీగా అమలు జరుపాలని ఈ ప్రకటన సూచిస్తున్నది. ప్రతి దశలోను అమలు జరుగవలసిన ఆయుధ విసర్జన కార్యక్రమాన్ని ఖండులో స్పష్టం చేయబడింది.

నిర్దిష్టమయిన, ఖచ్చితమయిన అంతర్జాతీయ ఆజమాయిషీ క్రిందనే మొదటినుంచి చివరి దశవరకు నిరాయుధీకరణ అమలు జరుగాలని ఈ ప్రకటన స్పష్టం చేస్తున్నది.

ఇంతకు ముందు జరిగిన నిరాయుధీకరణ సంప్రదింపులలో రష్యా, ఇంత స్పష్టమయిన ఆజమాయిషీ ఏర్పాట్లకు అంగీకరించలేదని అమెరికా కూడా అంగీకరిస్తున్నది.

శాంతి సైన్యం

ప్రపంచమంతటా జాతీయ సైన్యాలను రద్దు చేసి, వాని స్థానంలో సమితి ఆధ్వర్యాన శాంతి సైన్యాన్ని ఏర్పరచటమే తమ ఆశయమని అమెరికా, రష్యాలు ఈ ప్రకటనలో పేర్కొన్నాయి. నిరాయుధీకరణ సంప్రదింపుల సంఘములో భౌగోళిక ప్రాతిపదికపై ప్రాతినిధ్యం ఉండాలని పాశ్చాత్య రాజ్యాలు పట్టుపడుతున్నాయి.

న్యూయార్క్, వాషింగ్టన్, మాస్కో నగరాలలో గత మూడు వారాలుగా జాన్ మెక్లాయ్, వెలెరియన్ జోరిన్‌లమధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగానే ఈ ఎనిమిది సూత్రాలపైన ఒడంబడిక కుదిరింది.

అంతర్జాతీయ ఒడంబడికలకు అన్ని దేశాలు కట్టుబడి యుండటం నేడు చాలా ఆవశ్యకమని అమెరికా, రష్యా ప్రతినిధులు ఈ ప్రకటనలో వ్యక్తపరిచారు. ప్రపంచ పరిస్థితిని మరింత విషమించే చర్యలకు ఏ దేశం పూనుకోరాదని శాంతియుత సంప్రదింపుల ద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకటన వివరాలు

సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణ అమలు జరిగితే ఆయుధ విసర్జన సంప్రదింపుల ప్రధాన లక్ష్యమని రష్యా, అమెరికాలు నిశ్చయం చేశాయి. నేటి పరిస్థితులలో యుద్ధంద్వారా అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించరాదని కూడా హెచ్చరిక చేశారు.

నిరాయుధీకరణను దశలవారీగా అమలు జరుపాలని ఈ ప్రకటన సూచిస్తున్నది. ప్రతి దశలోను అమలు జరుగవలసిన ఆయుధ విసర్జన కార్యక్రమాన్ని ఖండులో స్పష్టం చేయబడింది.

నిర్దిష్టమయిన, ఖచ్చితమయిన అంతర్జాతీయ ఆజమాయిషీ క్రిందనే మొదటినుంచి చివరి దశవరకు నిరాయుధీకరణ అమలు జరుగాలని ఈ ప్రకటన స్పష్టం చేస్తున్నది.

ఇంతకు ముందు జరిగిన నిరాయుధీకరణ సంప్రదింపులలో రష్యా, ఇంత స్పష్టమయిన ఆజమాయిషీ ఏర్పాట్లకు అంగీకరించలేదని అమెరికా కూడా అంగీకరిస్తున్నది.

శాంతి సైన్యం

ప్రపంచమంతటా జాతీయ సైన్యాలను రద్దు చేసి, వాని స్థానంలో సమితి ఆధ్వర్యాన శాంతి సైన్యాన్ని ఏర్పరచటమే తమ ఆశయమని అమెరికా, రష్యాలు ఈ ప్రకటనలో పేర్కొన్నాయి. నిరాయుధీకరణ సంప్రదింపుల సంఘములో భౌగోళిక ప్రాతిపదికపై ప్రాతినిధ్యం ఉండాలని పాశ్చాత్య రాజ్యాలు పట్టుపడుతున్నాయి.

న్యూయార్క్, వాషింగ్టన్, మాస్కో నగరాలలో గత మూడు వారాలుగా జాన్ మెక్లాయ్, వెలెరియన్ జోరిన్‌లమధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగానే ఈ ఎనిమిది సూత్రాలపైన ఒడంబడిక కుదిరింది.

అంతర్జాతీయ ఒడంబడికలకు అన్ని దేశాలు కట్టుబడి యుండటం నేడు చాలా ఆవశ్యకమని అమెరికా, రష్యా ప్రతినిధులు ఈ ప్రకటనలో వ్యక్తపరిచారు. ప్రపంచ పరిస్థితిని మరింత విషమించే చర్యలకు ఏ దేశం పూనుకోరాదని శాంతియుత సంప్రదింపుల ద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

"అయుధాల పోటీకి స్వస్తిచెప్పాలి"

ఆయుధాల పోటీకి సాధ్యమయినంత త్వరలో స్వస్తి చెప్పాలన్న అంశానికి కూడా ఈ ప్రకటనలో అమెరికా, రష్యాలు ప్రాధాన్య మిచ్చాయి.

మొత్తం నిరాయుధీకరణ కార్యక్రమాన్ని అమలు జరుపడానికి అవసరం లేకుండా సంప్రదింపులు ప్రారంభించాలని రెండు రాజ్యాలు స్పష్టం చేశాయి.

ఈ ప్రకటనకు ప్రత్యేకంగా అమెరికా ఒక మెమోరాండంను జత పరిచింది. ఆయుధ విసర్జన సంప్రదింపులను వెంటనే ప్రారంభించాలని సంప్రదింపులు ఏ పరిమితిలో ప్రారంభమయినా అది అభివృద్ధికి సూచన కాగలదని అమెరికా ఈ ప్రకటనలో వివరించింది.

నిరాయుధీకరణ కార్యక్రమంపై రష్యా, అమెరికాలమధ్య ఒడంబడిక కుదరడంలో ప్రెసిడెంట్ కెన్నెడి జనరల్ అసెంబ్లీకి పోజరు కావడానికి ఉన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లేని వని భావింప వచ్చు. బహుశా వచ్చే సోమవారంనాడు కెన్నెడి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించవచ్చని తెలుస్తున్నది.

సోవియట్ ప్రధాని కృశ్చెవ్ జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యే సూచన కనిపించటం లేదు.

బెనీవాలో వది రాజ్యాల నిరాయుధీకరణసంఘం చర్చలు విఫలం కావడంవల్ల రష్యా, అమెరికాలు ప్రత్యేకంగా సమావేశమై, ఈ కార్యక్రమాన్ని రూపొందించాయి. 1960 జూన్ నెలలో వది రాజ్యాలు నిరాయుధీకరణ సంఘం సమావేశం నుండి సోనియట్ కూటమి రాజ్యాలు నిష్క్రమించడంలో ఈ చర్చలు విఫల మయిన విషయం తెలిసినదే.

'బ్రిటన్ జరిపిన హత్య'

హామర్‌షెల్డ్ దుర్మరణంపై "ఘనయన్ ఛైమ్స్" ఆరోపణ

ఆక్రా, సెప్టెంబరు 20 :—

"మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ చరిత్రలోకల్లా, అతి ఘోరమైన అంతర్జాతీయ హత్యకు గురి అయా"రని దీనికి బాధ్యత బ్రిటన్‌దేనని ఘనా ప్రభుత్వానికి అనుకూలమైన ఒక పత్రిక సంపాదకీయం "ఘనయన్ క్రెమ్స్" పత్రిక ఇవాళ ఆరోపించింది.

"హత్య జరిపిన దేశం బ్రిటన్." అనే శీర్షికను ఆ పత్రిక సంపాదకీయంలో ఇలా వ్రాసింది: "బ్రిటన్ బుద్ధిపూర్వకంగా ప్రేరేపించిన ఒక దాడివల్ల శ్రీ హామర్‌షెల్డ్ తన ప్రాణాన్ని కోల్పోయారని మా పూర్తి విశ్వాసం. రాయ్ వెలెన్‌స్కీ, దేశద్రోహి షోంబే తమ దాడిని కొనసాగించారు."

"అకలంక ప్రతిభాసంపన్నుడు"

శ్రీ హామర్‌షెల్డ్‌కు రాజేశ్వరదయాళ్ జోహార్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:—

పాకిస్తాన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ రాజేశ్వర్‌దయాళ్ శ్రీ హామర్‌షెల్డ్ మరణవార్త విన్నవీవటం ఒక సందేశాన్ని పంపిస్తూ ఆయన అకలంక ప్రతిభావంతుడని జోహారు లర్పించారు.

"మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయాలకు శ్రీ హామర్‌షెల్డ్ తనజీవితాన్ని అంకితం చేశారు. సమితి లక్ష్యాలకే తన జీవితాన్ని ఆయన ధారపోశారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచ రాజ్యాలు తామ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే సంకల్పాన్నే కనక ఆయన మరణం కలిగించగలిగినట్లయితే అది నిరర్థకమైన మరణంకానేరదు" అని శ్రీ దయాళ్ పేర్కొన్నారు.

లగోడ కాంగోలో శ్రీ హామర్‌షెల్డ్ ప్రత్యేక ప్రతినిధిగా శ్రీ దయాళ్ పనిచేసిన సంగతి అందరకు విదితమే.

సమగ్రమైనదార్యాపు జరిపించాలని నేపాల్ రాజు మహేంద్ర విజ్ఞప్తి

ఖాట్మండూ, సెప్టెంబరు19:—

శ్రీహామర్‌షెల్డ్ మృతికి కారణమైన విమాన ప్రమాదాన్నిగురించి సమగ్రమైన, అధికారపూర్వకమైన దర్యాప్తును జరిపించాలని నేపాల్‌రాజు మహేంద్ర నేడు విజ్ఞప్తిచేశారు. అత్యంతవిషాదకరమైన ఈవార్త వినగానే తాను దిగ్భ్రాంతుడనైనానని ఆయన అన్నారు. "ఆయన ప్రపంచ శాంతికోసమే బీపంచారు, దానికోసమే పోరాడారు. దానికోసమే మృతి చెందారు"అని మహేంద్ర అన్నారు.

శ్రీ రంగా సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 20:—

హామర్‌షెల్డ్ దుర్మరణవార్తవిని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా ధైర్యసాహసాలు గల ఒట్టి సమితి కార్యదర్శి మరణంవల్ల ప్రపంచశాంతి స్థాపనకృషికి దెబ్బతగిలిందన్నారు. ఆఫ్రికా స్వాతంత్ర్య ఉద్యమానికి అతను ఎంతో దోహదంచేశారు. శాంతియుతంగా జీవించాలనే తమ హక్కును సాధించే తటస్థరాజ్యాల ప్రయత్నాలకు బలంచేకూర్చారు. సమితికార్యదర్శి పదవికి రాజీనామా చేయాలన్న శ్రీ కృష్ణ మీనన్ అనుచిత కోర్కెను ఎదుర్కొని సైతిక బలాన్ని ప్రదర్శించి ప్రపంచాన్ని ఆశ్చర్య చకితులను చేశారన్నారు. స్కాండినేవియాకు నిజంగా గర్వకారణమైన వ్యక్తి అయారు.మమధ్రిక ప్రపంచ ప్రముఖపౌరుడు, అతని మరణంవల్ల ప్రపంచానికి తీరని నష్టం వాటిల్లిందన్నారు.

కాంగోలో విషమస్థితికి కారణం

వలసరాజ్యాల కుట్రలేనని టామ్ ఎమ్‌బోయా విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 20:—

కాంగోలో ప్రస్తుత విషమ పరిస్థితికి పెట్టుబడిదారులు, వలస రాజ్యాధిపతుల కుట్రలే కారణమని కీన్యా ఆఫ్రికన్ నాయకుడు టామ్ ఎమ్‌బోయా యిక్కడ విమర్శించారు.

కీన్యాకు బయలుదేరిపోయేముందు బొంబాయి విమానాశ్రయంలో ప్రసంగిస్తూ, పాట్రిస్ లుముంబాహత్యకు కారకుడైన షోంబియే హామర్ షెల్డ్ దుర్మరణానికి కూడా కారకుడని ఆరోపించారు. షోంబికి సహాయం చేయడంద్వారా ఉత్తర రోడేషియాలో తమ ఆధిపత్యాన్ని యూరోపియన్ వలసరాజ్యాలు స్థిరపరచుకొనుచున్నవని అన్నారు.

సూయజ్ సంఘటన తరువాత జరిగిన పెద్ద అంతర్జాతీయ కుట్రలలో ఒకదాని ఫలితంగానే హామర్ షెల్డ్ దుర్మరణం పొందాయ్యాడని, టామ్ ఎమ్‌బోయా వివరించారు.

టామ్ ఎమ్‌బోయా యింకా యిలా అన్నారు: "హామర్ షెల్డ్ మరణంతో షోంబికి, ఆఫ్రికన్ వలసరాజ్యాలకు మధ్య రాజీ అవకాశాలు పూర్తిగా నస్సగిల్లాయి. కాటంగాను ఏవిధంగా అయినా రక్షించాలి. షోంబి ఆటలు కట్టించాలి. వలస రాజ్యాధిపతులు, కిరాయి సేవలుపూర్తిగానై దొంగేవరకు ఆఫ్రికా ప్రజలు ఎన్నటికీ విశ్రమించరనే విషయాన్ని స్పష్టం చేయాలి."

ఒక పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ గోవా సమస్యపై ప్రజల నైఖరి ఏమిటో భారత ప్రభుత్వానికి తెలుసని, తగిన అదను చూసుకొని ఇండియా ప్రభుత్వం నర్వ తీసికొన గలదని టామ్ ఎమ్‌బోయా అన్నారు.

పోర్చుగీసు పాలనలోనుండి విముక్తిపొందడానికి గోవా ప్రజలు సాగిస్తున్న పోరాటం తన్మూలంగా ఆకర్షిస్తున్నదని అన్నారు. ప్రధాని నెహ్రూతో తాను జరిపిన సంభాషణలు ఉపయోగకరంగా వైనవని టామ్ ఎమ్‌బోయా వివరించారు.

రష్యాచే మరొక అణ్వస్త్రపరీక్ష ప్రయోగం

అమెరికా ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 20:—

రష్యా నేడు మరొక అణ్వస్త్రాన్ని ఆర్క్‌టిక్ ప్రాంతంలో ప్రేల్చినట్లు అమెరికన్ జణాళికా వ్యవహారాల సంఘం ప్రకటించింది.

సెప్టెంబర్ 1 వ తేదిని రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలను పునఃప్రారంభించిన తరువాత దీనితో ఇప్పటికి మొత్తం 14 అణ్వస్త్రాలను ప్రేల్చిందన్నమాట.

జాప్ వాతావరణ కేంద్రం ప్రకటన

టోకియో, సెప్టెంబరు 20:—

రష్యా నేడు మరొకపెద్ద అణ్వస్త్రాన్ని పాటవ పరీక్షకై ప్రేల్చినట్లు జపాన్ కేంద్ర వాతావరణ పరిశోధన సంస్థ ప్రకటించింది.

ఈ ప్రయోగం, ఇదివరలో సోవియట్ అణ్వస్త్ర పరీక్షలు జరిగిన ఉత్తర ఆర్క్‌టిక్ ప్రాంతంలో జరిగినట్లు తాము భావిస్తున్నామని ఈ సంస్థ ఉద్యోగులు తెలియజేశారు.

వియత్నాం సరిహద్దుల బందోబస్తు

లావోస్ పరిష్కారానికి ముఖ్యమని శ్రీ హారిమన్ సూచన

సైగాన్, సెప్టెంబరు 21 :—

లావోస్ సమస్యను పరిష్కరించినప్పుడు వియత్‌నాంలో విధ్వంసక వర్గాలు చొరబడకుండా దాని సరిహద్దులను గట్టిగా బందోబస్తు చెయ్యటం ఒకటి జరుగవలసి వుందని అమెరికా సంచార రాయబారి శ్రీ అవెరెల్ హారిమన్ నేడు అన్నారు.

జెనీవా తావోనెభలో పాల్గొంటున్న అమెరికన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ హారిమన్ బ్యాంగ్‌కాక్ కు బయలుదేరి వెళ్ళడానికి ముందు విమానాశ్రయములో ఈ మాట అన్నారు.

శరణార్థులకు తోడ్పడిన తూర్పుబెర్లిన్ పౌరులపై చర్య

ఇళ్లనుండి బలవంతంగా తూర్పుజర్మని పోలీసులు ఖాళీచేయించిన వైనం

బెర్లిన్, సెప్టెంబర్ 21:—

పశ్చిమ బెర్లిన్‌కు శరణార్థులు తప్పించుకొనిపోవడానికి తోడ్పడారనే అనుమానంపై తూర్పుబెర్లిన్ సరిహద్దు ప్రాంతంలో నివసిస్తున్న పౌరులను చాలామందిని తూర్పుజర్మని పోలీసులు నిన్న వారి ఇళ్లనుండి బలవంతంగా ఖాళీ చేయించారు.

ఖాళీచేయించిన యిళ్ళలోకి తమకు నమ్మకం కలవారిని ప్రవేశపెట్టడలచినట్లు తూర్పుజర్మనీ పోలీసులు ప్రకటించారు.

పోలీసులు బలవంతంగా యిళ్ళలో ప్రవేశించి సామానులను వీధులలోనికి గిరవాటువేశారు. విధిలేక తమ యిళ్ళను వదిలిపెట్టి పోవలసి వచ్చినందుకు చాలామంది కన్నీళ్ళు నెట్టుకున్నారు.

ఈ దృశ్యాన్ని టెలివిజన్ ఫోటో తీయడానికి ప్రయత్నించిన ఒక పత్రికను బెర్లిను ఫోటోగ్రాఫరు పైన తూర్పు జర్మను పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

పశ్చిమ బెర్లినులోని అమెరికా వారి ఆధీనంలో ఉన్న ప్రాంతం సరిహద్దునే ఈ సంఘటన జరిగింది. ఇళ్ళనుండి ఖాళీ చేయించిన ఈ 250 కుటుంబాలకు నూరోకోట నివాస గృహాలను కూపుతారు. ఇప్పుడున్న యిళ్ళకంచే కొత్తగా ప్రవేశించే యిళ్లు చాగుండగలవని పోలీసులు అన్నారు.

సైన్య సమీకరణకు తూర్పుజర్మనీ సన్నాహాలు

పార్లమెంటుచే బిల్లు ఆమోదం

బెర్లిన్, సెప్టెంబరు 21 :—

దేశ రక్షణకు వెంటనే సైనిక సమీకరణకు వీలుకలిపించే బిల్లును తూర్పుజర్మనీపార్లమెంటు నిన్న ఆమోదించింది.

బిల్లును పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. కాని, వెంటనే సైనిక సమీకరణకు తూర్పు జర్మనీ ప్రభుత్వం ఎలాంటి చర్యలను నుకొనకపోవటం ఆశ్చర్యం కలిగించింది.

ఆంధ్రప్రదేశ్ చతుర్థ నాటక పోటీలు సామర్లలో అక్టోబరు 10, 11, 12 తేదీలలో జరుగుతాయని లలిత కళాసమితి కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గా మల్లిఖార్జునరావు వ్రాస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో మత కల్లోలాల వల్ల నష్టం

ముఖ్యమంత్రి కట్జూ ప్రకటన

భోపాల్, సెప్టెంబరు 21:—

ఇటీవల జబల్పూర్, సాగర్, నర్సింహపూర తదితర ప్రదేశాలలో చెలరేగిన మత కల్లోలాలలో మొత్తం 11,58,000రూపాయలవరకు ఆస్తి నష్టం సంభవించినట్టు అంచనా వేయబడిందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కె. ఎన్. కట్జూ నేడు ఇక్కడ విధానసభలో తెలియజేశారు. ఈ మత కల్లోలాలవల్ల నష్టపోయినవారికి 1961 సెప్టెంబరు 6 నాటికి 5,66,916రూపాయలు ఆర్థిక సహాయం చేయబడిందని కూడా ఆయన చెప్పారు.

నెహ్రూకు సమితి కార్యదర్శి పదవి!

న్యూజిలాండు మాజీ ప్రధాని సూచన

వెల్లింగ్టన్, సెప్టెంబరు 21:—

మిత్రరాజ్యసమితి కార్యదర్శి పదవికి ప్రధాని నెహ్రూ తగిన వ్యక్తి అని న్యూజీలాండ్ మాజీ ప్రధాని వాల్టర్ నాష్ సూచించారు. సమితి రాజకీయాలద్వారా చూస్తే వాస్తవిక పరిస్థితులను నిర్దిష్టంగా అవగాహన చేసుకోగల సమర్థుడు శ్రీ నెహ్రూకంటే మరెవ్వరూలేరని ఆయన అన్నారు. అయినా, ఇండియా ప్రస్తుత పరిస్థితులో శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని వదులుకోవడం వీలు కాకపోవచ్చని వాల్టర్‌నాష్ అన్నారు.

జోసీ హత్యకేసు

అయిదుగురు ముద్దాయిలకు శిక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 21:—

జోసీ హత్యకేసులో ముద్దాయి, తహీర్‌బిన్ అలీకి అడిషనల్ సెషన్సు జడ్జి, చీఫ్‌ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ అయిన శ్రీ భాస్కర్‌రాజు కేసు విచారించి యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు.

మహమ్మద్ జహంగీర్, చొట్టూ అనే షేక్ అహమ్మద్, మోహిన్ అనే అఫ్రీఖాన్, నిజాం అనే యస్. ఎ. రాయ్, ఈ నలుగురు ముద్దాయిలకు రెండు నేరాలకింద నాలుగు నెలలు, ఎనిమిది నెలలు కఠిన ఖైదుశిక్ష విధించారు.

ఇంకో ఇరువురు ముద్దాయిలను విడుదల చేశారు.

ఈ కేసులో ముద్దాయిలు తొమ్మిదిమంది. వీరిలో ఇద్దరుఇంకా పోలీసులకుపట్టుబడనేలేదు.

కాటంగాలో యుద్ధ విరమణ :

"అసలు సమస్య ఇంకా తేలనే లేదు"

ఇది కేవలం తాత్కాలిక యుద్ధ విరమణ సంధి మాత్రమేనని శ్రీ ఖియారీ ప్రకటన

ఎలిజబెత్‌విల్, ఉత్తరరోడేషియా, సెప్టెంబర్ 21:—

కాంగోలోని మిత్రరాజ్యసమితి ప్రధానోద్యోగి శ్రీ మహమ్మద్ ఖియారీ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రకటనచేస్తూ మిత్రరాజ్యసమితికి ప్రెసిడెంట్ షోంబికి మధ్య జరిగిన యుద్ధవిరమణ సంధి తాత్కాలికమైనదిమాత్రమే సన్నారు.

కాంగోనుంచి కాటంగా విడిపోవడం సమస్యకు, యీ సంధికి సంబంధంలేదని ఆ సమస్య యిప్పటికీ పరిష్కారం కావలసివున్నదని కూడా ఆయన అన్నారు.

ఇప్పుడు జరిగివున్న యుద్ధవిరమణ సంధి సమితి సైనికులకు, కాటంగా జెండార్మ్‌లకు మాత్రమే సంబంధించినదని, మిగిలిన సమస్యలు గురించి 48 గంటలలోపుగా ర

నదీజలాల సమస్య :

ఒప్పందం మార్పు ఆంధ్రకు మరీనష్టం

గుల్హాతీ కమిషన్ వ్యవహారంపై శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉద్ఘాటన

విజయవాడ, సెప్టెంబరు 21:—

1951 నదీజలాల ఒప్పందాన్ని తిరిగి పరిశీలించడమే జరిగే పక్షంలో, ఆంధ్రప్రదేశ్‌కు ఇంకా తీరనినష్టం వాటిల్లగలదని నదీజలాల అఖిలపక్ష సమావేశ చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఒక ప్రకటనలో స్పష్టీకరించారు.

శ్రీ విశ్వనాథం తమ ప్రకటనలో ఈ సంగతిని స్పష్టంగా యిలా వివరించారు: ఈ ఒప్పందాన్ని తిరుగతోడుటమే జరిగితే, 1951 ఒప్పందంలో కేటాయించిన కృష్ణానదీ జలాలలో సగం మేరకు కోల్పోవడం, గోదావరి నదీ జలాలలో చాలినంతగా కేటాయింపులు లభ్యం కాకపోవడం జరుగుతుంది. కృష్ణా డెల్టాకు అధిక నీరు లభించదు. పంటల ఉత్పత్తికి, ధరలకు ఎంతో దెబ్బ తగులుతుంది. డెల్టాలో ప్రస్తుతం సాగయ్యే విస్తీర్ణం వినహా మరేయితర స్కీములను కృష్ణానదిమీద ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించుకో వీలుకాదు. ప్రస్తుతం మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు కోరే కేటాయింపులను అంగీకరించే పక్షములో నాగార్జునసాగర్ ప్రథమ దశ పని కూడా పూర్తి కావటం కష్టం. ఈపూర్, పోచంపాడు, యిచ్చంపల్లి ప్రాజెక్టులు—చినరకురాపునిచ సాగర్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశమే ...

హైదరాబాద్‌లో మంజీరా నీటి పథకం

రు. 16 లక్షల విదేశ మారకం కేంద్రప్రభుత్వంచే విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 21:—

హైదరాబాద్‌నగర సమీపంలో మంజీరా నీటి పథకానికిగాను రు. 16 లక్షల మేరకు విదేశ మారకాన్ని భారతప్రభుత్వం విడుదలచేసింది.

ఈ పథకం అమలు 1963 వ సంవత్సరం అంతమయేనాటికి సంపూర్తి కాగలదని ఒక అధికార ప్రతినిధి ఇవాళ ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

హైదరాబాద్‌నగరంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పబడనున్నాయి. ఈ దృష్ట్యా నగర నీటి సరఫరా అభివృద్ధిచేయడానికి ఈ పథకం ఉద్దేశింపబడింది.

తృతీయ ప్రణాళికలో ఈ పథకానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు కేటాయించింది. ఇంకో రెండుకోట్ల రూపాయలు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఈ పథకానికి సమకూరుస్తుంది.

సోవియెట్ రష్యాలో శతాధికవృద్ధులు

మాస్కో, సెప్టెంబర్ 21:— ... 21,708 ... 7,357 ... 68 సంవత్సరాలు ...

తెలంగాణాలో మున్సిపల్ కమిటీల ఎన్నికలు

జనరల్ ఎన్నికలు ముగిసేవరకు వాయిదా వేస్తూ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 21:— ...

... సంఘం అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తులపై ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

శ్రీమతి లలితాపచార్

హైదరాబాద్, సెప్టెంబరు21:— గవర్నరు సతీమణి శ్రీమతి లలితాపచార్‌నిన్న సాయంత్రం న్యూఢిల్లీకి వెళ్లారు.

సాంద్ర వ్యవసాయ పథకంవల్ల సత్ఫలితాలు

కేంద్ర ఆహార మంత్రి శ్రీ పాటిల్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 21:—

అధిక వ్యవసాయోత్పత్తి సందర్భంగా ఆయా జిల్లాలలో అమలు పరుస్తున్న ప్రయోగాత్మక సాంద్రవ్యవసాయ కార్యక్రమాలు (ప్యాకేజి పథకాలు) సత్ఫలితాలు కలుగజేస్తున్నాయని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇవాళ ఇక్కడ తెలియజేశారు.

ఈ ప్రయోగాత్మక కార్యక్రమాలను దేశమంతటా అమలు జరిపే ...

సాంకేతిక అజమాయిషీ

వ్యాధుల నిరోధం, ఆరోగ్యాభివృద్ధి

ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆశయాలని కేంద్రమంత్రి శ్రీ కర్మార్కర్ వివరణ

ఉదకమండలం, సెప్టెంబరు, 20 :—

ప్రపంచ శాంతి, ప్రపంచ ప్రజల సామాజిక సంక్షేమంకోసం అంతర్జాతీయ సహకారాన్ని అపేక్షిస్తూ భారతదేశం అవలంబిస్తున్న విధానం లోకవిదితమేనని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఇవాళ ఇక్కడ పక్కాణించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటుచేసిన సమావేశానికి ఇరుగు పొరుగు దేశాల ప్రతినిధులు హాజరయారు. ఈ దేశాలకు అవసరమైన ఆరోగ్య సమస్యలను ఈ సమావేశంలో చర్చిస్తారు. రోగాలను నిరోధించి, ఆరోగ్యం పెంపొందించడానికి ప్రాంతీయ ప్రాతిపదికపై సమగ్ర కార్యక్రమాలు అమలుపరిచే విషయాన్ని ఈ సమావేశంలో ఆలోచిస్తారు.

ఆయా దేశాల ప్రజల ఆరోగ్యం ఈ సమావేశంవల్ల పెంపొందడమేగాక దేశాలు పరస్పరం సహాయం చేసుకోవడం కూడా ఒక ఆదర్శంగా ...

పంజాబీసుబాతో కమిషన్‌కు ఎట్టి సంబంధం ఉండదు

—నెహ్రూ స్పష్టీకరణ

ఢిల్లీ, సెప్టెంబర్ 20:—

ఉన్నతాధికార కమిషన్ ఒకటి ఏర్పాటు చేయడం జరిగితే పంజాబీ సుబా సమస్యతో ...

నెహ్రూకు యోగిరాజ్ సమాధానం

ఔషధాల ఫ్యాక్టరీ

విషపునీటి పారుదలకు నూతన పథకం

నాగపూర్-ఇటార్సీ సరాసరి రాకపోకలు

... ప్రెస్‌లు మాత్రమే యీ సెక్షన్‌లో కొంత కాలంవరకు సరాసరి రాకపోకలు చేయగలవని అధికారులు చెప్పారు.

గోతిలో లారీపడి ఇరువురి మరణం

అల్మోరావద్ద ఘోర సంఘటన

అల్మోరా, సెప్టెంబరు 21:— అస్కోట్ మోటార్ రోడ్డుమీద నారాయణ నగర్—కానారి చినసెక్షన్‌లో ఒక పెద్ద గోతిలో లారీపడిన కారణంగా ఇరువురు వ్యక్తులు మరణించారు. ఎనిమిదిమంది వ్యక్తులకు గాయాలు తగిలినాయి.

ఈ పథకం అంత సురక్షితమైనదికాదనీ, ఆధికవ్యయంతో కూడినదనీ, సోవియెట్ నిపుణులు అభిప్రాయపడి ఒక కొత్త పథకాన్ని సూచించారనీ శ్రీ షాయ్ చెప్పారు.

రెండు కృత్రిమ చెరువులు నిర్మించి వానిలో విషపునీటిని నిలవఉంచి, ఘనరూపం పొందడంతో దానిని తగలబెట్టాలనీ, ఈ పథకానికి తక్కువ ఖర్చు అవుతుందనిసోవియెట్ నిపుణులు సూచించారనీ ప్రధానకార్యదర్శి చెప్పారు.

చిన్నయసూరి శతవర్ష వర్ధంతి గురజాడ శతవార్షిక జయంతి

జరపటానికి ప్రదేశ్‌సాహిత్యఅకాడమీనిర్ణయం

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 21:—

చిన్నయసూరి శతవార్షిక వర్ధంతి, గురజాడ అప్పారావు శతవార్షిక జయంతి జరపాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయించింది.

ఈ ఇరువురు ప్రముఖుల శతవార్షిక వర్ధంతి, జయంతి ఉత్సవాల తేదీల విషయంతో భిన్నాభిప్రాయాలు వినవస్తుండటంచేత మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధిపతి శ్రీ నిడదవోలు ...

సాంఘిక, సాహిత్య పరిస్థితులను విశదీకరించగల విధంగా మెకంజీకైఫీయత్‌లను, సి. పి. బ్రౌన్ లేఖలను కొన్నిటిని ఏరి కాపీచేసి ప్రచురించటానికి కూడ అకాడమీ అంగీకరించింది.

మహాత్మాగాంధీ జన్మదినోత్సవం

నౌకాప్రమాదంలో 41 మంది మృతి

డిగోల్ ప్రత్యేకాధికారాలు

మా స్థానం త్యాగం పదులుకోగలనని ప్రకటన

అల్పసంఖ్యాక భాషా వర్గాల సమస్యలు

ప్రతి రాష్ట్రంలో ఉన్నత స్థాయిని సమన్వయం

ఢిల్లీ, సెప్టెంబరు 20:—

... ఒక ప్రకటనలో వివరించారు.

అల్పసంఖ్యాక భాషావర్గాల కమిషనర్ రాజ్యాంగం క్రింద తనకు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించటంలో ఆయనకు పూర్తి సహకారం చేయడానికి రాష్ట్రప్రభుత్వాలు వాగ్దానం చేసినవని కూడా ఈ ప్రకటనలో తెలియజేశారు.

కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం

మూడవ ప్రణాళికలో చాలావరకు పూర్తికాగలదని శ్రీ సుబ్బరాయన్ ప్రకటన

గోదావరినదికి వరద

ధవళేశ్వరం వద్ద నీటిమట్టం 12.7 అడుగులు

రాజమండ్రి, సెప్టెంబరు 20:— ...

గగ్గార్ నదికి వరద

... ఉత్తర రైల్వేలోని మోహన్‌పురా—సూరత్‌ఘర్‌ల మధ్య నిన్నటినుంచి రైళ్ల రాకపోకలు ఆగిపోయినవి.

వినోదయాత్ర ముఖ్యపరిశ్రమగా అభివృద్ధి చెందే అవకాశం

కేంద్రరవాణామంత్రి శ్రీసుబ్బరాయన్ సూచన

త్రివేండ్రం, సెప్టెంబరు 21:—

ముందు ముందు మన దేశంలో "విలాసయాత్ర" ఒక ముఖ్య పరిశ్రమగా అభివృద్ధి చెందగలదనీ, ముఖ్యంగా దీనివల్ల పరోక్షంగా మన విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జించగలమనీ కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ ఒకయాత్రాసంస్థ నూతన భవనానికి ప్రారంభోత్సవంచేసిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు. గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు కల ఇండియా యాత్రికులను ఎంతగానో ఆకర్షించగలదని ఆయన అన్నారు. ఈ సంస్థ పురోభివృద్ధి సాధించాలని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

... తున్నదనీ, వీరి వసతి సౌకర్యాల కొరకై మహారాజాలు, శ్రీమంతులు తమ భవనాలను యివ్వాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం యిప్పటికే అనేక ప్రదేశాలలో పెక్కు భవనాలను యాత్రికుల కొరకై నిర్మించిందనీ, వచ్చే ఏడాదిలోగా మరొక ఎనిమిది బంగళాలునిర్మింపబడగలవనీ, అయినప్పటికే యాత్రి ...

వినోదయాత్రల అభివృద్ధికి చర్యలు

కేంద్రమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ వివరణ

7 మాసములలో కుష్ఠు పూర్తిగా బాగైనది!!!

అమరజ్యోతి ప్రాడక్ట్స్ ప్రొప్రైటర్‌గారగు శ్రీ గ్రంధే రఘురామ గుప్తగారికి మార్కాపురం, కర్నూలు జిల్లా

ప్రా ణ దా త !



నమస్కారములు ! నేను 14 సంవత్సరములుగ కుష్ఠు వ్యాధితో బాధపడుచుంటిని. ఎడమకాలిపిక్కపై మరియు అరకాలిలో తీవ్రమైన పగుళ్లుండెడివి. దేహమంతయును రాగి వర్ణముగల మచ్చలుండెడివి. చేతులలోగల మచ్చలలో గోకిన, తెల్లని పొట్టు రాలెడిది. దేహము నిగనిగలాడుచుండెడిది. ముఖముపై నల్లటి పొడలుండెడివి. మోకాళ్ళవరకు మోచేతులవరకు స్పర్శలేదు. ఈ వ్యాధి నివారించుకొనుటకై అనేకచోట్ల మందుల సేవించితిని. కాని, కించిత్తుకూడ ప్రయోజనము లేకపోయెను. పరమేశ్వరుని కృపవలన, మీ 'లెప్సిన్' వాడుట ప్రారంభించితిని. ఏడు మాసములలో నాకు సంపూర్తిగా గుణము కలిగినది. ఈ వ్యాధి మా తండ్రినుంచి నాకు వచ్చినది. ఇప్పుడు నేను హాయిగా తిరుగులాడుచూ, బాగుగా సేద్యము చేసికొనుచున్నాను. మీ మేలు ఎప్పుడు గాని మరువను. మీకు, మీ 'లెప్సిన్'కు పరమేశ్వరుడు ఉన్నతిని గలిగించుగాక!

మీ విధేయుడు,
మోర్తల పెద్ద మస్నెయ్య

రావులాపురం,
వినుకొండతాలూకా,
గుంటూరు జిల్లా.

కుష్ఠువ్యాధుల డాక్టర్ గారి రాక!!!



మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామ గుప్తగారు ఈ క్రింద వివరింపబడిన ప్రకారం పర్యటించెదరు.

27-9-61 బుధవారం
మైసూర్ మాడరన్‌కేఫ్ మిద్దెపై 2 వ నెంబరుగది, సరస్వతీ టాకీస్‌కు ఎదురుగ, కడప.

28-9-61 గురువారం మరియు
29-9-61 శుక్రవారం
రూమ్ నెం. 6 మోహన్ లాడ్జి, 224/14 హైరోడ్, చిత్తూరు.

30-9-61 శనివారం
రూం. నెం. 19, హోటల్ గోకుల బృందావన్, నెల్లూరు.

2-10-61 సోమవారం, 3-10-61 మంగళవారం
శ్రీ గుర్రం వెంకటస్వామిగారిఇంట్లో, పూలబావివీధి - విజయవాడ

5-10-61 గురువారం, 6-10-61 శుక్రవారం
రూము నెం. 1, శ్రీ రాధాకృష్ణ లాడ్జింగ్ హోమ్, జి. యన్. టి. రోడ్-పవరుపేట-ఏలూరు

9-10-61 సోమవారం, 10-10-61 మంగళవారం
శ్రీ వుసిరికల మల్లిఖార్జునుడుగారి సత్రం
కొత్త అగ్రహారం-విజయనగరం

12-10-61 గురువారం, 13-10-61 శుక్రవారం
జి. వి. వి. చెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ సమీపంలో
బరంపురం (గంజాం జిల్లా) ఒరిస్సా

16-10-61 సోమవారం, 17-10-61 మంగళవారం
రూము నెం. 76, ది రాయల్ హోటల్
నాంపల్లి రైల్వే స్టేషన్‌కు ఎదురుగ - హైదరాబాద్

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహ గ్రంధులు, బోదకాళ్ళు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, సుఖ వ్యాధులు, నపుంసకత్వము మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును.
కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుం రు. 5—0—0
పాత రోగులకు సలహా ఉచితం.

మార్కాపురం, కర్నూలు జిల్లా
ఇట్లు,
మేనేజరు, "అమరజ్యోతి ప్రొడక్ట్స్"

నిర్యాణము

తే. 17—9—61 తేదిని మధ్యాహ్నము 2 గం. 10 ని. లకు నా తండ్రిగారు శ్రీ బళ్ళ వేంకట వేదాంత విజ్ఞాన కవీంద్రులు లింగైక్యము నొందినారు. ఈ నెల 27 మరియు 28 తేదీలలో కర్మయు, సమారాధనయును జరుపబడును. వారి భక్తులు, శిష్యులు, బంధుమిత్రులు, దయ చేయ ప్రార్థన.
ఇట్లు
బళ్ళ వెంకటసత్యనారాయణ మూర్తి
నాందేడు, 22—9—61

మీరు బాగా

అలసి పోయారా!

అలసట పోగొట్టుటకు

వి వో - మా ల్ట్

అమోఘమైన టానిక్

సూర్తి ఉత్సాహానికి పుష్టికి

బెంగాల్ ఇమ్యూనిటి

BI/VM/-59

చిట్ టెండరు నోటీసు నం. 1/61
జిల్లా పరిషత్, నెల్లూరు

దిగువ తెలిపిన పనులకు విర్ణీత ఫారములో సీల్డు టెండర్లు ఈ జిల్లా రిజిస్టర్డు కాంట్రాక్టరుల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పరిషత్, నెల్లూరు వారిచే 6—10—61 మ. 3 గం. వరకు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో తీసుకొనబడును.

2. టెండరు డాక్యుమెంట్లు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో నగదు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు 4—10—61 వరకు తీసుకొనబడును.

3. టెండరుతో కట్టవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్లు దిగువ తెలుప బడినది. సదరు సొమ్ము "జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" కు చెల్లించి, చలాను టెండరుతో జతపరచి పంపవలెను.

4. టెండర్లు అదేరోజు అనగా, 6—10—61 సా. 4 గం. లకు తెరువ బడును.

పనుల జాబితా

వ. నం.	పనిపేరు	టెండరు స్వభావం	ధరావతు డిపాజిట్టు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6
			రు.	రు. న.పై.	
1.	గూడూరులో జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు ఆరు క్లాసు రూములు కట్టుట	కోటెట్ రేట్సు పద్ధతి	1,174—	10—20	8 నెలలు
2.	గూడూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణము	డిటో	630—	5—10	డిటో
3.	గూడూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు వర్కుషాపు నిర్మాణము	డిటో	230—	2—04	డిటో
4.	గూడూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు సైకిల్ షెడ్డు నిర్మాణము	డిటో	200—	2—04	డిటో
5.	కందుకూరు జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు నాలుగు క్లాసు రూములు నిర్మాణము	డిటో	835—	5—10	డిటో
6.	కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు లేబరేటరీ స్టోరురూముల నిర్మాణము	డిటో	333—	5—10	డిటో
7.	కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు క్రాఫ్టుహాలు నిర్మాణము	డిటో	310—	5—10	డిటో
8.	కనిగిరి జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు అయిదు క్లాసు రూముల నిర్మాణము	డిటో	925—	10—20	డిటో
9.	కనిగిరి జిల్లా పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	580—	5—10	డిటో
10.	సింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణం	డిటో	619—	5—10	డిటో
11.	ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	680—	5—10	డిటో

ఎస్. బాబురావు.
ఎగ్జిక్యూటివ్ యింజనీర్.

రేడియో

శనివారం, సెప్టెంబర్ 23
శక 1883 ఆశ్వయుజ 1

హైదరాబాద్ — ఎ 405.4 మీ

హైదరాబాద్ — బి 49.02 మీ

విజయవాడ 357.1 మీ

మద్రాస్ — ఎ 416.7 మీ

మద్రాస్ — బి 211.3 మీ

వాగన్ల సప్లయి పెంచవలసిన అగత్యం

కేంద్రానికి నచ్చజెప్పనున్నామని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హామీ

విజయవాడ, సెప్టెంబరు 21 :— రాష్ట్రంలోని బియ్యాన్ని రవాణా చేయడానికి వాగను సరఫరా పెంచవలసిన అవసరాన్నిగురించి కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నచ్చచెబుతుందని బియ్యం మిల్లర్ల సంఘ ప్రతినిధులకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు.

ఈ విషయంలో స్థానికరైల్వే అధికారుల బలపర్చవచ్చన్నారు.

ఇక్కడ సబ్—కలెక్టర్ ఆఫీసులో నిన్న జరిగిన దక్షిణరైల్వే, రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు, వ్యాపారసంస్థల ప్రతినిధుల సమావేశంలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో చీఫ్ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ పి. కె. మాధవమీనన్, డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ సి.ఎస్.పరమేశ్వరన్, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ శ్రీ నరసింగరాజు, కేరళ రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎస్. గోవింద మీనన్, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ రాబ్. కె. వేపా, ఇంకా అనేకమంది వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యాగన్ల కొరతకారణంగా బియ్యం వ్యాపారం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించడానికి మార్గాలను అన్వేషించడానికి ఈ సమావేశం ఏర్పాటైనదని మంత్రి వివరించారు. మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ఈ ఏడాది పంటలు దెబ్బతిన్న ఫలితంగా, అక్కడకు సన్నబియ్యం వెంటనే పంపడానికి అనువుగా వాగన్ల సప్లయి పెంచవల్సిన అవసరం మరింతగా పెరిగిందన్నారు. పరిస్థితిని చక్కబర్చడానికి శక్తి వంచనలేకుండా రైల్వే అధికారులు కృషిచేయాలని శ్రీ రామచంద్రారెడ్డి కోరారు.

ప్రస్తుతం బియ్యం రవాణాకు సగటున యాభై వాగన్లు మాత్రమే లభ్యం కాగలవనీ తృతీయ ప్రణాళికా ఆఖరుకు అరవై దాకా లభ్యం కాగలవనీ శ్రీ మాధవమీనన్ అన్నారు. వచ్చే నెలతో గుడివాడ భీమవరం మీటర్ గేజ్ మార్గం...

ప్రతి జిల్లాలో ఒక 'హెల్తు మ్యూజియం'

ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన

హైదరాబాద్, సెప్టెంబరు 20:— ఆరోగ్యానికి సంబంధించిన మంచిఅలవాట్లు ప్రజలకు అబ్బేందుకుగాను ప్రతిజిల్లాలోను "హెల్తుమ్యూజియం" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది.

ఈ ప్రతిపాదన ప్రకారం మ్యూజియం ఏర్పాటు చేయడానికి అయ్యేఖర్చు జిల్లా పరిషత్ పట్టణ పురపాలకసంఘం భరించవలసి ఉంటుంది.

కరీంనగర్, ఖమ్మంపట్టణాలలో హెల్తు మ్యూజియం అప్పుడే ఏర్పాటుచేయడం జరిగింది.

గుంటూరు, అదిలాబాద్ జిల్లాలలో ఓటిని ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో స్థలం దీనికిగాను స్వాధీనం చేసుకున్నారు.

మహబూబ్ నగర్ జిల్లాపరిషత్ కూడా ఈ ప్రతిపాదన అమలు పరచడానికి ఆలోచిస్తున్నది.

మ్యూజియంకు భవనం నిర్మించడానికి పరిషత్ నిధులనుంచి రు. 10వేలు అందజేయవచ్చునని కలెక్టరు జిల్లాపరిషత్తుకు సిఫారసుచేశారు.

హైద్రాబాద్ ఏలూరు మధ్య డీలక్సుబస్సులు

వేళలలో మార్పు

హైదరాబాద్, సెప్టెంబర్, 20:—



జయంత్ టైరులు

(పోలెండు నుండి దిగుమతి చేయబడినవి)

బొంబాయిలో స్టాకువద్ద
స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ యిండియా లిమిటెడ్
నిర్ణయించిన ధరలకు లభించును.

750 × 20 × 10 ప్లై 5% నుంచి 15% డిస్కౌంటుతో రు. 398.48 న.పై.
825 × 20 × 12 ప్లై 5% నుంచి 15% డిస్కౌంటుతో రు. 509.20 న.పై.
(ఇది ఒక టైరు, ఒక ట్యూబు, ఒక ఫ్లాప్ చేరియున్నవి)

- * ఇండియన్ శీతోష్ణస్థితి కనుగుణంగా ట్రాపికలైజ్ చేయబడినవి.
- * తయారీ లోపములు లేకుండాను, అకాలంలో చెడిపోకుండాను, గ్యారంటీ యివ్వబడును.
- * కంట్రోలు స్టీరింగుకు ఎమర్జెన్సీ బ్రేకింగుకు, ఆగిఉన్న నాన్‌స్కిడ్ డిజైనుతో చేయబడినవి.
- * గరిష్ట ప్రమాణం బరువు మోయడానికి, ఇబ్బందిలేకుండా అనేకమైళ్ళు సర్వీసు చేయడానికి దృఢంగా నిర్మించబడినవి.

వివరములకు :
జనరల్ ఇండస్ట్రియల్ స్టోర్స్ సప్లయింగ్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్
రెడీమనీ మాన్షన్, వీర్ నారిమన్ రోడ్డు, బొంబాయి-1
ఫోన్: 254543

ఆయుర్వేద కళాశాలలు

మల్కోటే సంఘంచే తాత్కాలిక నివేదిక

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 20:— రాష్ట్రంలోని ఆయుర్వేద, యునాని కళాశాలల బోధనాభ్యసన విషయాలపై గత సంవత్సరం డాక్టర్ జి. ఎస్. మెల్కోటే అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రవీణుల సంఘం తాత్కాలిక నివేదిక ఒకదానిని సమర్పించినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘం తుదినివేదిక ఇంకా సమర్పింపబడలేదు.

రాష్ట్రంలోని ఆయుర్వేద, యునాని కళాశాలలు ఆ రెండు వైద్యవిధానాలు బోధించటం పైననే తమ దృష్టిని కేంద్రీకరించాలి గాని ఇతర వైద్యవిధానాలలోకి వెళ్ళరాదని ప్రవీణుల సంఘం సూచించినట్లు తెలుస్తున్నది.

ఆయుర్వేదం, యునాని వైద్యాల కోర్సు గ్రాడ్యుయేట్ కోర్సులో మాత్రం ఒకటిగాని అంతకు మించిగాని ఆధునిక వైద్యవిషయాలు బోధించ వచ్చునని ఈ సంఘం సూచించింది.

ఆయుర్వేద, యునాని వైద్యాలను ప్రాక్టీసు చేసే పట్టభద్రులను తయారుచేయటమే ఈ కళాశాలల లక్ష్యం కావాలని, ఇవి రాష్ట్రంలోని...

మత్యాడా ఖైదీ ఖూనీకేసు

హత్యానేరానికి యావజ్జీవ కారాగారశిక్ష

నాటకాలపై వినోదపుపన్నుకు నిరసన

హైదరాబాద్ విద్యార్థులకు సహకారసంఘం

ఆలేరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

హిందీపరీక్షల దరఖాస్తు పాఠాల మార్పు

హిందీ ఉపాధ్యాయ సెమినార్

తిరుపతిలో ప్రారంభం

త్వరితముగా, నున్నగా గడ్డముచేసుకోగలరు — ఎంతో తక్కువ ధరలో కూడ!

వీటితో సమృద్ధిగా నురుగు వచ్చును

పామోలివ్ షేవ్ స్టిక్
పామోలివ్ షేవింగ్ బ్రష్

రీజెన్సీ

బెంగాల్ పాటరీస్ లిమిటెడ్

సబ్ ఏజంట్లు: పోపట్ జమాల్ అండ్ సన్స్. (బ్రాంచి) 229/230, తానాబజారు పేట, విజయవాడ—1.

30 సంవత్సరములు పైగా పేరొందినవి

ATLAS WEIGHING MACHINES



ఇండియా మెషినరి కంపెనీ లిమిటెడ్
దాసనగర్ • హౌరా



పంజాబీసుబాపై ప్రభుత్వ వైఖరి

శ్రీ నెహ్రూకు ప్రకాశ్‌వీర్ శాస్త్రి ధన్యవాదాలు

ఢిల్లీ, సెప్టెంబర్ 20:— శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఎం. పి.) నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని పంజాబీ సుబా సమస్యపై ఆయన తీసుకున్న దృఢవైఖరికి ధన్యవాదాలు తెలియజేశారు.

పంజాబ్‌లోని అధిక సంఖ్యాక ప్రజలు ఇప్పటి ద్విభాషా ప్రాతిపదికనే కోరుతున్నారని ఆయన శ్రీ నెహ్రూకు వివరించారు.

మాస్టర్ తారాసింగ్, శ్రీ యోగిరాజ్‌ల నిరశన దీక్షలపై శ్రీ నెహ్రూ ఆందోళన తెలియజేశారని ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసిన తర్వాత కూడా శ్రీయోగిరాజ్ నిరాహార దీక్ష కొనసాగించడం పట్ల ఆయన ప్రత్యేకంగా ఆందోళన ప్రకటించారని శ్రీ శాస్త్రి చెప్పారు.

శ్రీ యోగిరాజ్ చే నిరశన దీక్ష విరమింప చేయుటానికి తాము ప్రయత్నించగలమని ప్రధానికి మాట యిచ్చినట్లు కూడా ఆయన తెలియజేశారు.

స్వర్ణ దేవాలయంలో అకాలీల రిహార్సల్

పోలీసులతో ప్రతిఘటనకు సంసిద్ధులవుతున్నారని శ్రీ కైరాన్ ప్రకటన

చండీఘర్, సెప్టెంబరు 19:— తమను పట్టుకొనేందుకు పోలీసులు ఆలయంలో ప్రవేశించేటట్లయితే వారి నెదుర్కొనడానికి సిద్ధంగా ఉండేందుకై అకాలీదళానికి చెందినవారు పెక్కుమంది నిన్న స్వర్ణదేవాలయంలో రిహార్సల్ జరిపారనీ, ప్రభుత్వంచే నేరస్థులుగా ప్రకటింపబడినవారు కూడా రిహార్సల్‌లో పాల్గొన్నారనీ పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగు కైరాన్ నేటిరాత్రి ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఆయన నేటిరాత్రి పత్రికా విలేఖరులను అత్యవసరంగా సమావేశపరచి ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ నేరస్థు లందరివద్ద లైసెన్సులు లేని తుపాకులు వున్నాయనీ, ఈ రిహార్సల్‌లో వారు వెయ్యికిపైగా ఈటెలను, రెండు జోళ్ళ తుపాకి ఒకదాన్ని, "సరిహద్దు రక్షణ తుపాకి" నొకదాన్ని ప్రదర్శించారని కూడా ఆయన తెలియజేశారు.

పోలీసులు ప్రవేశించగానే పసిరేసేందుకుగాను వారు రాళ్ళనుకూడా కుప్పగా పోసుకుని సిద్ధంగా వున్నారని ఆయన చెప్పారు.

శాంతికి నిలయములై వుండవలసిన పవిత్ర దేవాలయములు ఎటువంటి దుండగులకు, అక్రమచర్యలకు నిలయములైనవో ప్రజలే చూస్తారని ఆయన అన్నారు.

గురుద్వారాలను దుర్వినియోగం చేస్తున్న అకాలీల చర్యలను అరికట్టడానికి పూనుకోవలసిందని ఆయన పంజాబీసుబా ఉద్యమంతో సంబంధంలేని సిక్కువర్గాలకు విజ్ఞప్తి చేశారు.

'నిఖేలాపరమాయ' అనే బెంగాలీ గ్రంథం

అస్సాం ప్రభుత్వ నిషేధం

పాట్నా, సెప్టెంబరు20:— "నిఖేలాపరమాయ" అనే, కలకత్తాలో ప్రచురింపబడిన బెంగాలీ గ్రంథాన్ని అస్సాం ప్రభుత్వం బహిష్కరించిందని నిన్న రాత్రి అధికార పత్రికాప్రకటన వెలువడింది.

బెంగాలీ, అస్సామీలమధ్య విద్వేష భావాలను ఈ గ్రంథం రెచ్చగొడుతుందనే కారణంగా ప్రభుత్వం ఈ చర్యతీసుకున్నదని ప్రకటనలో వివరించారు.

బొగ్గు సరఫరాకు రోడ్డు రవాణా వినియోగం

చౌక పద్ధతిని కనుగొనాలని కేంద్ర మంత్రి శ్రీ రాజ్ బహదూర్ సూచన

బొంబాయి, సెప్టెంబరు 21:— గనులవద్దనుంచి బొగ్గును రోడ్డు మార్గాలద్వారా చౌకలో రవాణా చేయడానికి ఏదైనా ఒక పద్ధతిని కనుగొనవలసిందని రవాణా, కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ భారతీయ రహదారులు, రవాణా అభివృద్ధి సంఘానికి విజ్ఞప్తి చేశారు.

బొగ్గు గనులనుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గు చేరవేయడానికి రైల్వేలు శాయశక్తులా తోడ్పడుతున్నవనీ, ఇటీవల నౌకా కంపెనీలు కూడా 20 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడానికి అంగీకరించాయనీ ఆయన తెలియజేశారు.

అయితే రైలుమార్గాలద్వారా, సముద్రమార్గాలద్వారా అన్నిచోట్లకు బొగ్గును రవాణా చేయడం సాధ్యపడదనీ, మొగల్‌సరై ప్రాంతానికి ఇంకా ఎగువగా, వాయువ్య ప్రాంతానికి బొగ్గును చౌకగా రవాణా చేయడానికి రోడ్డు రవాణా సంస్థలు ఒక పద్ధతిని కనుగొనాలనీ ఆయన అన్నారు.

భారతీయ రహదారులు, రవాణా అభివృద్ధి సంఘం 33వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ నిన్న ఇక్కడ ఆయన పైవిధంగా అన్నారు.

వ్యాగన్ల కొరతవల్ల బొగ్గురవాణాకు ఇబ్బంది కలుగుతున్నదనీ, ఈ పరిస్థితిలో రోడ్డు రవాణా సంస్థలు ఆదుకొనగలవనీ ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో రోడ్డురవాణాకు తక్కువ మొత్తం కేటాయించబడిందనీ, అందుచేత తృతీయ ప్రణాళికలో రోడ్డు రవాణా జాతీయకరణ జరగదనడానికి అదే గట్టి హామీ అనీ ఆయన తెలియజేశారు.

లక్నోలో ప్రధాని నెహ్రూ కార్యక్రమం

లక్నో, సెప్టెంబరు 21:— ప్రధానమంత్రి నెహ్రూ సెప్టెంబరు 24న లక్నో సందర్శిస్తారు. ఆరోజు చాలా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఆరోజుఉదయం విమానంలో శ్రీ నెహ్రూ ఢిల్లీనుంచి లక్నోకువస్తారు. లక్నోకు వచ్చిన అరగంట పిమ్మట వారిని ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలు సందర్శిస్తారు.

జిల్లాలో మండలాల అధ్యక్షులు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు, శాసన సభ్యులు కాంగ్రెసు కార్య కర్తలు, వీరి ప్రత్యేక సమావేశాలలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తారు.

లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో కూడా శ్రీ నెహ్రూ ప్రసంగిస్తారు.

మధ్యాహ్నం శ్రీ నెహ్రూ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాతో కలిసి విందారగిస్తారు.

సాయం కాలం మూడుగంటలకు ప్రధానమంత్రి విమానంలో కాన్పూరు వెడతారు.

ఎన్నికల పిటీషన్ పునరుద్ధరణ దరఖాస్తు త్రోసివేత

మహబూబాబాద్, సెప్టెంబర్ 20:— విచారణ తేదీకి హాజరు కాని కారణంగా లోగడ కోర్టువారు త్రోసివేసిన ఎన్నికల దరఖాస్తును పునరుద్ధరించాలని శ్రీ ఎస్. సుదర్శనం దాఖలు చేసిన ఒక దరఖాస్తును మున్సిఫ్ శ్రీ రామకిషన్ రావు నేడు కొట్టివేశారు. (మ. వి.)

ఉత్తర భారతంలో హిందీ పత్రికలు

ఇంకా చాలా అవసరమని డాక్టర్ కేస్కార్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 21:— ఉత్తర భారతదేశంలో ఇంకా చాలా హిందీ పత్రికల అవసరం కలదని కేంద్రసమాచారశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

"ఆజ్" హిందీ దినపత్రికకు ఢిల్లీ— వారణాసి టెలిప్రింటరు కొత్త లైనుకు డాక్టర్ కేస్కార్ ప్రారంభోత్సవం జరిపారు. హిందీ ప్రాంతం పత్రికల విషయంలో వెనుక బడిఉన్నదనీ, విద్యా సాంఘిక విషయాలలో ఈ ప్రాంతం వెనుకబడి ఉండడమే దీనికి కొంతవరకు కారణమనీ, విద్యా సాంఘిక రంగాలలో అభివృద్ధి జరిగితే అప్పుడు హిందీ పత్రికలు ఇంకా చాలా కావలసి వస్తాయనీ డాక్టర్ కేస్కార్ వివరించారు.

అంతకు ముందు పత్రిక తరఫున శ్రీ జె. పి. చతుర్వేది మంత్రికి స్వాగతం చెప్పారు.

పాట్నాజిల్లాలో వరదలు, అనావృష్టి

శ్రీమతి తారకేశ్వరిసిన్హా ప్రకటన

పాట్నా, సెప్టెంబరు 20 :— పాట్నాజిల్లాలోని ఆరుతాణాలు ఒకేసారి రెండు ఉపద్రవాలకు గురిఅయినాయనీ, ఒకవైపు గంగ, పూంపూన్ వరదలు, మరొకవైపు అనావృష్టి ఈ ప్రాంతం ప్రజలను ఇక్కట్లకు గురి చేశాయనీ కేంద్ర ఆర్థిక ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరీసిన్హా నేడు ఇక్కడ తెలియ జేశారు.

వరదలవల్ల, అనావృష్టివల్ల దెబ్బతిన్నప్రాంతాలలో ఆమె పర్యటించారు. వరిపంటకొన్నిచోట్ల వరదలకు తుడిచిపెట్టుకు పోయిందనీ, మిగిలిన చోట్ల అనావృష్టివల్ల వరిపంట దెబ్బతిన్నదనీ ఆమె చెప్పారు.

'నాటకమూ, రంగస్థలి'

ఉత్తమగ్రంథానికి రు. 500 లు బహుమతి

హైదరాబాద్, సెప్టెంబరు20:— "ఆంధ్రప్రదేశ్‌లో—నాటకం, రంగస్థలం" అనే విషయంపై తెలుగులో రచించిన ఉత్తమ గ్రంథానికి రు 500 లు బహుమతిగా ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సంగీతనాటకఅకాడమీ కార్యవర్గం నిర్ణయించిందని అధికార ప్రకటన వెలువడింది.

విపణివీధి

బొంబాయి గం 2–30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 21:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 142.50
ఇండియన్ ఐరన్	రు. 24.24
వెండి మార్చ	రు. 205.30
బంగారం (మార్చ)	రు. 125.50
ఆముదాలు (మార్చి)	రు. 162.00
వేరుశనగ (జనవరి)	రు. 209.62
ప్రతిజరిల్లా మార్చి	రు. 617.50

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 21:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.00
వేసవి పినట్సు	78.00
వేరుశనగనూనె (క్వింటాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	193.10
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్విలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోస్	41.00
వేరుశనగా కేకు	30.25

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.50
మూసా బంగారం రెడి 10 గ్రాములు	127.80
హిట్లాబంగారం రెడి 10 గ్రాములు	126.00
బార్‌సిల్వర్ రెడి కె. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 21:—

బంగారం మూసా ఒక తులం	145.75
,, సావరిన్	98.50
వెండి 100 తులాలు	235.00
వెండి తులం	2.37

భద్రాచలం విద్యాసంస్థల అభివృద్ధి

ప్రభుత్వంచే సొమ్ము కేటాయింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భద్రాచలం, సెప్టెంబరు 20:— స్థానికప్రభుత్వ హైయ్యరు సెకండరీ సకలార్థ ఉన్నత పాఠశాలకు అదనంగా అయిదు క్లాసు గదులు నిర్మించడానికి 61 వేల రూపాయలను రాష్ట్రప్రభుత్వం కేటాయించింది. 1961—62 సంవత్సరంలో యీపని ప్రారంభించబడగలదని రూఢిగా తెలుస్తున్నది.

గిరిజన బాలికలకు హాస్టల్ భవనం నిర్మాణానికి 40 వేలరూపాయలు మంజూరు చేశారు.

ప్రత్యేక బేసిక్ శిక్షణా పాఠశాల

ఏజన్సీయందు ప్రస్తుతం స్థానికప్రభుత్వ పాఠశాల అనుబంధంగా పనిచేస్తున్న బేసిక్‌శిక్షణాపాఠశాలను ప్రత్యేకించి ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుని క్రింద ఏర్పాటు చేయుటకునిర్ణయం జరిగింది.

పాఠశాల నిర్మాణం, హాస్టలు నిర్మాణంకు 2 లక్షల 40 వేలరూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఎస్. జి. ఓల బిడ్డలకు విద్యా సౌకర్యాలు

యస్. జి. ఒల బాలబాలికలకు జి. ఒ1490 ప్రకారం అన్ని పాఠశాలలలోను స్కూలు ఫీజునందు సగం మాత్రమే కట్టవలసియున్నది. ఏజన్సీ పాఠశాలలోని యస్. జి. ఓల బాలబాలికలకు మాత్రం అసౌకర్యం లేనట్లు తెలుస్తున్నది.

దాట్లకు పోలీసు అధికారి పయనం

మహబూబాబాద్, సెప్టెంబరు 20:— వరంగల్ రేంజి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. బి. పాటిల్ మొన్న ఇక్కడకు వచ్చారు. వరంగల్ పోలీసు సూపరింటెండెంట్‌తో కలిసి దాట్ల గ్రామంకు నిన్న ఉదయం వెళ్ళారు.

కావలెను

మంచి ఫొటోగ్రాఫులు, పెయింటింగులు, లైన్ డ్రాయింగులు, వాష్ డ్రాయింగులు, కార్టూనులు, డిజైనులు (6"×4"; 6"×8"; "8×10"; 10"×12" సైజులలో) మా వారపత్రికకు కావలెను. మంచి పారితోషికం యివ్వబడును.

వాటిని దిగువ అడ్రెసుకు పంపండి.

ఆర్టు డిపార్టుమెంటు,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
చిత్తూరు, (ఆంధ్రప్రదేశ్)





Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 261
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
23-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 8229
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

మందు బుడ్డీలో ఈగ శవం

పూనా, సెప్టెంబరు 22—
పింప్రిలోని ప్రభుత్వ యాంటిబయోటిక్స్ కర్మాగారంలో తయారైన ఒక స్ట్రెప్టోమైసిన్ (ఇంజక్షన్) బుడ్డీలో ఈగ శవం కానవచ్చింది. ఇదిమాసి ఔషధాల కంట్రోలర్ ఈ బుడ్డీతోపాటు విడుదలయిన బుడ్లన్నీ (11 వేలు) జప్తుచేసి విచారణ ప్రారంభించారు.

'ఉపాధ్యాయులకు వీలైన వసతులన్నీ ప్రభుత్వం కల్పించినది'

పాఠ్యపుస్తకాలపై లాభం కూడా ఉపాధ్యాయులకే

ప్రభుత్వ నిర్ణయాలను వివరిస్తూ శ్రీ పట్టాభి రామారావు హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ప్రొద్దుటూరు, సెప్టెంబరు 22—
ఉపాధ్యాయులకు ఏకొద్దిగా జీతం పెంచినా ఖర్చు పెరిగి పోతుందనీ, పాఠ్య పుస్తకాలపైన వచ్చే లాభాన్ని ఉపాధ్యాయుల కోసమే వినియోగిస్తారనీ, ఉపాధ్యాయుల బిడ్డలకు ఉపకార వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదనీ, పదవీ విరమణ వయస్సును 56 కు మించి పెంచడం ఉచితంకాదనీ విద్యా మంత్రి శ్రీ [illegible] పట్టాభి రామారావు స్పష్టం చేశారు.

పులివెందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన "ఉపాధ్యాయ నగర్"లో కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు మహాసభలు జరిగినాయి.

జిల్లా నలుమూలలనుంచీ ప్రతినిధులు, సభ్యులు, విద్యావేత్తలు వందలాదిగా హాజరయ్యారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. వసంతకుమారశర్మ అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ నడియారం వెంకటశేషశాస్త్రి, శ్రీ డి. నారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. రామిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ పాలా వెంకటసుబ్బయ్య, శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. కృష్ణస్వామినాయుడు, జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి శ్రీ ఏ. వి. నాయుడు, శ్రీ జె. వేమయ్యశ్రేష్ఠి, తదితర అధికార అనధికార ప్రముఖులు పెక్కుమంది హాజరయ్యారు.

ప్రార్థనానంతరం ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గాడిచర్ల కృష్ణమూర్తి మంత్రికి, విద్యావేత్తలకు స్వాగతపత్రం సమర్పిస్తూ, దేశ సౌభాగ్యానికి మూల విరాట్టులు, అజ్ఞానాంధకారాన్ని పారద్రోలడానికి తమ శక్తివంతా వెచ్చించే ఉపాధ్యాయులు, భావి భారత పౌరులను తీర్చిదిద్దగల ఉపాధ్యాయులు, ఉత్సాహంగా లేకపోవడం జాతికి శ్రేయస్కరం కాదనీ, నేటి పాలకులు మనవారే గనుక, విచ్ఛిన్నకర ప్రభుత్వాన్ని బలహీనపరచే రాజకీయ పార్టీలలో ప్రవేశించడం కానీ, సమ్మెలు, నిరసన ప్రదర్శనలు, ఉపవాస దీక్షలు మొదలైన వాటిని ఉపాధ్యాయులు చేయడం గానీ సబబైనవి కావనీ, కాబట్టి రాయబారాల ద్వారా, విజ్ఞప్తులు, వినతి పత్రాలు సమర్పించి, పెద్దలను మహాసభల కాహ్వానించి వారి హృదయాలను ద్రవింపజేసి, ఒప్పించి, మెప్పించి ఉపాధ్యాయుల కోర్కెలను నెరవేర్చుకోవడం అటు దేశానికీ, ఇటు ఉపాధ్యాయులకూ శ్రేయస్కరమనీ, ఉపాధ్యాయులు దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములని గుర్తిస్తూ తమ విద్యుక్తధర్మాన్ని, కష్టాలలో కూడా విస్మరించక దేశ కల్యాణంకోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

మహాసభ జయప్రదంగా జరగాలని కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, శ్రీ కె. శేషగిరిరావు (బయ్యనపాళెం) కడప కళాశాల అధ్యాపకుడు శ్రీ యస్. రామకృష్ణారెడ్డి పంపిన శుభ సందేశాలను శ్రీ పి. నాగిరెడ్డి చదివారు.

జీతాల వృద్ధి విలాసంకోసం కాదు

కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్ పక్షాన శ్రీ వెంకటరెడ్డి విద్యాశాఖా మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఇలా తెలియజేశారు: "తమరు విద్యాశాఖలో అనేక మార్పులు తెచ్చి ఉపాధ్యాయుల కోర్కెలు సఫలీకృతం చేస్తున్నందుకు మేమెంతో హర్షిస్తున్నాము. ఉపాధ్యాయుల జీతాలు పెంచటంలో, వ్యక్తిగత మేనేజిమెంటులను రద్దు చేయడంలో, నిర్బంధ విద్యావిధానం ప్రవేశపెట్టడంలో [illegible] కలుగజేయడంలో, వయః పరిమితిని ఒక సంవత్సరం పొడిగించడంలో, పాఠ్యపుస్తకాలు జాతీయం చేయడంలో తమరు చూపిన చొరవ, సాహసం ప్రశంసనీయం. ముఖ్యంగా మేనేజిమెంట్లు రద్దు చేయడం ద్వారా విద్యారంగంలో యావత్ భారత దేశంలోనే చరిత్రార్హులైనారనడంలో సందేహం లేదు. ఇంకా స్వాధీనం చేసుకోనటువంటి పాఠశాలలను స్వాధీనం చేసుకొని, వయః పరిమితిని 60 సంవత్సరాలకు పెంచవలసి

(మిగత 2 వ పేజీలో)

యుద్ధ విమానాల కోసం సమితి విజ్ఞప్తి

భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

ఢిల్లీ, సెప్టెంబరు 21—
కాంగోలో సమితి తరపున పనిచేయడానికై యుద్ధ విమానాలను సహాయం చేయవలసిందిగా సమితి చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నదని భారత విదేశాంగ శాఖోద్యోగి ఒకరు తెలియజేశారు.

ఎథియోపియానుండి సమితి తరపున కాంగోలో పనిచేయడానికై కొన్ని యుద్ధ విమానాలు వెళ్ళినప్పటికీ, భారత యుద్ధ విమానాల సహాయాన్ని గురించి సమితి చేసిన విజ్ఞప్తి ఇంకా అమలులోనే ఉండడం గమనించదగిన ముఖ్యాంశమని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం సమితి చేసిన విజ్ఞప్తిలో కాంగోలో పనిచేయడానికై ఎన్ని భారత యుద్ధ విమానాలను సహాయంగా కోరారో తెలియడం లేదు.

ఇది ఇలా ఉండగా కటాంగాలో కటాంగా వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాల మూలంగా సమితి రవాణా విమానాలు పగటి పూట కదలడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందని తెలుస్తోంది. దీనికి కారణం కాంగోలో సమితి తరపున పనిచేయడానికి యుద్ధ విమానాలు గానీ, విమాన విధ్వంసక యంత్రాలు గానీ లేకపోవడమే.

ఏది ఏమైనా [illegible] విమానాశ్రయం తప్ప కటాంగాలోని మిగిలిన విమానాశ్రయాలన్నిటినీ సమితి సైనికులు తమ స్వాధీనంలో ఉంచుకోగలిగారని తెలుస్తోంది.

నేడు భారత ప్రధాని శ్రీ నెహ్రూను ఢిల్లీలోని రష్యా రాయబారి శ్రీ బెనెడిక్టోవ్, ఘనా హైకమీషనరులు విడివిడిగా వెళ్ళి కలుసుకున్నారు.

భారత కామన్వెల్తు సంబంధాల కార్యదర్శి శ్రీ గుండేవియాను బ్రిటన్ హైకమీషనర్ శ్రీ పాల్ గోర్‌బూత్ కలుసుకొని కాంగోలోని బ్రిటన్ విధానాన్ని వివరించారని తెలుస్తోంది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై చర్చ

సమితి సారథ్యసంఘం సమ్మతి

సమితి, సెప్టెంబరు 21—
అణ్వస్త్ర పాటవ పరీక్షలు నిషేధించాలనే అంశాన్ని మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో చేర్చాలని అమెరికా, బ్రిటన్లు చేసిన సూచనను జనరల్ అసెంబ్లీ సారథ్య సంఘం నేడు ఆమోదించింది. ఈ విషయమై సోవియట్ యూనియన్ చేసిన ఆక్షేపణను చర్చనీయాంశాలలో చేర్చరాదని తీసివేసింది.

అణ్వస్త్ర పరీక్షలపై లోగడ ఉన్న ఐచ్ఛికమైన మారటోరియంను పునరుద్ధరించాలనే విషయమై చర్చనీయాంశంలో చేర్చాలని భారతదేశం ప్రతిపాదించిన సూచనను కూడా సారథ్య సంఘం ఆమోదించింది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని భారతదేశం చేసిన సూచనతోపాటు చర్చించాలని అమెరికా, బ్రిటన్లు కోరాయి.

మొదటి సూచనకు అనుకూలంగా 16 ఓట్లు, ప్రతికూలంగా మూడు వచ్చాయి. ఒకరు హాజరుకాలేదు.

భారతదేశ సూచనపై ఓటింగు కూడా ఈ విధంగానే జరిగింది. రెండు తీర్మానాలను సోవియట్ ప్రతినిధి శ్రీ వెలేరియన్ జోరిన్ ప్రతిఘటించాడు.

ఓటింగుకు ముందు చర్చల సందర్భంలో సోవియట్ ప్రతినిధి జోరిన్ అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయి స్టీవెన్సన్ తీవ్రంగా వాదోపవాదాలు జరిపారు. ఉభయులూ, అణ్వస్త్ర నిషేధంకోసం జరుగుతున్న జెనీవా చర్చలు విఫలం కావడానికి మీవంటే మీవని నిందించుకున్నారు.

అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్సన్ ప్రసంగిస్తూ, జనరల్ అసెంబ్లీ ప్రధాన రాజకీయ సంఘం అణ్వస్త్ర పరీక్ష నిషేధానికి అగ్రప్రాధాన్య మివ్వాలని కోరాడు. భారతదేశం చేసిన ప్రతిపాదనతోసహా ఈ విషయాన్ని చర్చించాలని ఆయన అన్నాడు. బ్రిటన్ ప్రతినిధి సర్ పాట్రిక్ స్టీవెన్సన్ ఈ ప్రతిపాదనను సమర్థించాడు.

శ్రీ స్టీవెన్సన్ ప్రసంగిస్తూ, అణ్వస్త్ర నిషేధంపై జరిగిన చర్చలలో సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షల అదుపుకు కీలకమైన చర్యలను ప్రతిఘటిస్తూ వచ్చిందని, ఆ చర్యలు లేనిదే ఒడంబడిక నిరుపయోగమని అమెరికా భావిస్తున్నదని అన్నాడు.

సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పాటవ పరీక్షకు పూనుకోకముందే, జనరల్ అసెంబ్లీ ఈ విషయాన్ని చర్చించాలని సూచించిందని, ప్రస్తుతం ఈ విషయం మరింత తీవ్రమయిందని అన్నాడు.

ఘనా ప్రతినిధి శ్రీ అలెక్స్ క్వాయిసన్ సాకీ ప్రధాన రాజకీయ సంఘం అమెరికా, బ్రిటన్ సూచనను, భారత ప్రభుత్వ సూచనను సాధ్యమైనంత త్వరలో చర్చించడం అవసరమన్నాడు.

సోవియట్ ప్రతినిధి శ్రీ వెలేరియన్ జోరిన్ ప్రసంగిస్తూ, అమెరికా మొదటి నుంచి అణ్వస్త్ర నిషేధాన్ని ప్రతిఘటిస్తున్నదని, ప్రపంచంలోని ఇతర దేశాల ఒత్తిడివల్ల చర్యలకు మరల పూనుకుందని ఆక్షేపించాడు. చర్చనీయాంశాలలో ఇదివరకే నిరాయుధీకరణ ప్రశ్న వుందని, అమెరికా, బ్రిటిష్ ప్రతిపాదనను కూడా చేరిస్తే తను ప్రతికూలంగా ఓటు చేస్తున్నానని అన్నాడు.

అప్పటికి సారథ్య సంఘ సమావేశం ఓటు తీసుకోకుండానే వాయిదా పడింది. మరల సమావేశమయినప్పుడు సైప్రస్ ప్రతినిధి డాక్టర్ జెనన్ రోసైడెస్ ప్రసంగిస్తూ, అణ్వస్త్ర పరీక్షలు మానవజాతికి మహా హాని కలిగిస్తున్నాయని, తప్పక వాటిని ఆపివేయాలన్నాడు.

శ్రీ మీనన్ సమర్థన

భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, తన ప్రతిపాదనను సమర్థిస్తూ ఒడంబడిక వున్నా, లేకపోయినా, అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షలూ రద్దు కావాలనేదే భారతదేశ ఆశయని అన్నారు. ఉల్లంఘించిన మారటోరియంను పునరుద్ధరించడం అత్యవసరమని అన్నాడు.

దీనికి అమెరికా ప్రతినిధి సమాధానం చెబుతూ, అమెరికా, బ్రిటన్ల సూచనను భారత ప్రతినిధి సూచనను కలిపివేయాలన్నాడు. శ్రీ మీనన్ అమెరికా ప్రతినిధికి సమాధానం చెబుతూ, ఒడంబడిక కుదిరినా, కుదరకపోయినా మొదట అణ్వస్త్ర పరీక్షలు ఆపాలన్నాడు. ఇదివరకు ఒడంబడిక చేసుకోవాలనే చర్చలలో పాల్గొన్న ఫ్రాన్సు, ప్రస్తుతం విడిగా వుండడం కూడా ఇప్పటి చిక్కులకు కారణమని శ్రీ మీనన్ అన్నాడు.

సోవియట్ ప్రతినిధి శ్రీ మీనన్ అభిప్రాయంతో ఏకీభవించక, భారతదేశం సూచన దృక్పథం అమెరికా, బ్రిటన్ల దృక్పథంకంటే భిన్నమైనదని తను గ్రహించినప్పటికీ, దానిని చర్చనీయాంశాలలో చేర్చడానికి విరుద్ధంగా ఓటు చేస్తానన్నాడు.

ఓటింగులో భారతదేశ సూచన నెగ్గిన తర్వాత శ్రీ జోరిన్ మాట్లాడుతూ, శ్రీ మీనన్ అణ్వస్త్రాల మారటోరియం విషయాన్ని ప్రత్యేకంగా చర్చించాలని శ్రీ మీనన్ సూచించడంవల్ల దీనిని చర్చనీయాంశాలలో చేర్చడానికి ప్రతిఘటించ నన్నాడు.

రాజకీయ పక్షాలకు ఎన్నికల గుర్తులు

3 ప్రతిపక్షాలకు గుర్తింపు రద్దు

హైదరాబాదు, సెప్టెంబరు 22—
ఆంధ్రప్రదేశ్‌లోని పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంటు, ఆంధ్ర ప్రజాపార్టీ, రాష్ట్ర రైతు కూలీ పార్టీలకు ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల మండలి గుర్తింపు ఉపసంహరించుకొన్నది. దానిఫలితంగా పై సంఘాలకు ప్రత్యేక ఎన్నికల గుర్తుల కేటాయింపు జరుగదు.

ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల ఉన్నతాధికార సంఘం ఒక ప్రకటన చేసింది. పీపుల్సు డెమొక్రాటిక్ పార్టీ గత జాతీయ ఎన్నికల తర్వాత జరిగిన 21 ఉప ఎన్నికలలో ఒక స్థానానికి మాత్రం పోటీ చేసింది. ఆ తర్వాత కూడా ఈ సంఘం రాష్ట్రంలో ఒక రాజకీయ పక్షంగా వ్యవహరించలేదు. కావున ఈరాజకీయ పక్షానికి గుర్తింపుఅనవసరం.

ఆంధ్రరాష్ట్రంలో ఆంధ్ర ప్రజాపార్టీని గుర్తించటం జరిగింది. ఈ సంఘం గత ఎన్నికలలో కూడా కొన్ని పార్లమెంటు, శాసన సభల నియోజకవర్గాలలోనే పోటీ చేసింది. ప్రస్తుతం మన రాష్ట్ర శాసన సభలో ఈ పార్టీకి చెందినవారు ఇద్దరు సభ్యులు మాత్రమే వున్నందున, ఈ పార్టీకి గుర్తింపు అవసరం లేదని ఎన్నికల మండలి నిర్ణయించింది.

ఇదేవిధంగా రైతుకూలీ పార్టీ కూడా పాత హైదరాబాదు రాష్ట్రంలో మాత్రమే ఎన్నికలలో పాల్గొన్నది. అవసరమైన వోట్లు కూడా ఈ పార్టీకి దక్కలేదు.

ఈ క్రింది రాజకీయ పక్షాలకు యథావిధిగా ఎన్నికల గుర్తులను నిర్ణయిస్తూ రాష్ట్ర ఎన్నికల ఉన్నతాధికార సంఘం తీర్మానించింది: కాంగ్రెసు:—(కాడిమానుతో వున్న కాడెద్దులు) ప్రజాసోషలిస్టు (గుడిసె) కమ్యూనిస్టు (కంకి, కొడవలి) సోషలిస్టు (చెట్టు), స్వతంత్ర (నక్షత్రం)

పాటియాలా మహారాజు సంభాషణల వైఫల్యం

తారాసింగ్ మృతి పాలకులకు కళంకమని ఫతేసింగ్ హెచ్చరిక

అమృతసర్, సెప్టెంబర్ 21—
పాటియాలా మహారాజు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మధ్య పంజాబీ సుబా విషయమై సాగుతున్న సంభాషణలు విఫలమైనట్లు అకాలీదళ్ కార్యాలయంద్వారా తెలుస్తున్నది.

గురువారం సాయంత్రం ఢిల్లీనుండి పాటియాలాకు తిరిగి వచ్చిన పాటియాల మహారాజు తన మధ్యవర్తి ప్రయత్నాలు దాదాపు విఫలమైనట్లు అకాలీదళ్‌కు సందేశం పంపారని తెలుస్తున్నది.

మహారాజు ఆహ్వానంపై హడావిడిగా పాటియాలాకు వెళ్లిన అకాలీదళ్ సలహాదారుడు సర్దార్ గుర్నాంసింగ్ గురువారం రాత్రి పాటియాలనుండి టెలిఫోన్ ద్వారా అకాలీదళ్ నాయకులతో మాట్లాడుతూ పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నదని తెలియచేశారు.

పాటియాల మహారాజు మళ్లీ ఢిల్లీకి వెళ్ళేది లేనిదీ కచ్చితంగా తెలియడంలేదు.

ఇటీవల కొన్నివారాలుగా మధ్యవర్తి ప్రయత్నాలలో సన్నిహిత సంబంధం పెట్టుకున్న సర్దార్ హరదిత్ సింగ్ మాలిక్ ప్రధాని నెహ్రూను కలుసుకోబోతారనే వార్తకు చాలా ప్రాముఖ్యం ఇస్తున్నారు.

అకాలీదళ్ కార్యాలయంవారు తమ మాజీ న్యాయశాస్త్ర సలహాదారుడు శ్రీ హర్బన్స్ సింగ్ గుర్జాల్‌ను తక్షణం ఢిల్లీకి వెళ్లి శ్రీ మాలిక్ ద్వారా పరిష్కార అవకాశాలు అన్వేషించమని కోరినట్లు తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ ప్రాణాలు కాపాడేందుకు కొత్త ప్రయత్నాలు ఏమైనా చేస్తారా అని ప్రశ్నించగా, అకాలీదళ్ ప్రతినిధి సమాధానమిస్తూ తమ నాయకుడు గౌరవప్రదంగా తప్ప గౌరవహీనంగా జీవించాలని కోరడంలేదని తెలియచేశారు. తన లక్ష్యాలు విడిచిపెట్టిన వ్యక్తి మృతజీవుడని అన్నారు.

ఫతేసింగ్ హెచ్చరిక

ఈ లోగా సంత్ ఫతేసింగ్ ఒక ప్రకటన చేస్తూ, మాస్టర్ తారాసింగ్ మరణించే ఎడల

(మిగతా 2 వ పేజీలో)

పోరుమామిళ్లలో శిశు పక్షవాతం

పది మంది మరణం

కడప, సెప్టెంబరు 21—బద్వేలు తాలూకాలోని పోరుమామిళ్లలో 31 మందికి శిశు పక్షవాతం సోకి 10 మంది మరణించినట్లు తెలియ వచ్చింది. ప్రజలకు ఈ వ్యాధి విషయం తెలియక అధికారులకు సకాలంలో చెప్పలేక పోయారు.

కడపలోనే కొందరికి ఈ వ్యాధి సోకింది. ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ప్రొద్దుటూరు తాలూకాలో మరికొన్ని చోట్ల కూడా కొందరికి సోకిందట. ఇంకా మందు రాలేదు. మందుకోసం కొందరు ఇతర జిల్లాలకు వెళ్తున్నారు. (మ. వి)

కెన్నెడీకి భగవద్గీత

వాషింగ్టన్, సెప్టెంబరు 22—
అమెరికాలో భారత రాయబారిగా పని చేస్తున్న శ్రీ బ్రిజ్‌కుమార్ నెహ్రూ తన అధికార పత్రాలను అధ్యక్షుడు శ్రీ కెన్నెడీకి సమర్పించి, తన తొలిచర్యగా భగవద్గీతను శ్రీ కెన్నెడీకి బహూకరించారు. అంతేగాక కర్మాచరణను గురించి శ్రీ కృష్ణుడు చేసిన ఉపదేశ భాగాన్ని అధ్యక్షునికి చూపెట్టారు. శ్రీ కెన్నెడీ ఎంతో సంతుష్టు లయినారట.

'దేవునిపేర ధర్మంచేస్తే పోలీసు విచారణ కూడదు'

శ్రీ పి. యస్. అప్పారావు వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 22—
తిరుపతి శ్రీ వేంకటేశ్వరుని హుండీలో భక్తాదులు ముడుపులు చెల్లిస్తే అటువంటి భక్తులపై పోలీసులు, రాబడిశాఖ ఉద్యోగులు దర్యాప్తు జరిపించరాదని తిరుపతి తిరుమల దేవస్థాన సంఘాధ్యక్షుడు శ్రీ పి. యస్. అప్పారావు అన్నారు.

తిరుమల శ్రీ వేంకటేశ్వరుని హుండీలో ఒక అజ్ఞాత భక్తాగ్రేసరుడు రు. 1 లక్ష ముడుపు చెల్లించాడు. ఆ వ్యక్తిని గురించి పోలీసులు విచారణ జరుపుతున్నారని పత్రికలలో పడిన వార్తలను ఉదహరిస్తూ శ్రీ పి. యస్. అప్పారావు ఇట్లా అన్నారు :—భక్తితో దేవునిపేర ధర్మం చేసేవారిపై పోలీసులు దర్యాప్తు చేయటానికి ఏలాటి హక్కులులేవు. శ్రీ వేంకటేశ్వరుని హుండీలో భక్తులందరూ దేవునిపైగల భక్తికొద్దీ ధనం పడవేస్తూ వుంటారు. చాలామంది పెద్ద మొత్తాలను కూడా హుండీలో వేసిపోవటం జరుగుతూ వుంటుంది. ఇటువంటి భక్తులపై రాబడి శాఖ, గూఢచారిశాఖ సిబ్బంది దర్యాప్తు చేయటం అనుచితంగా వుంటుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఇతర రాష్ట్రమంత్రుల దృష్టికి తీసుకరావటం జరిగింది. దేవస్థానంవారు చేసిన సూచనలకు అందరూ అంగీకరించారు.

ప్రభుత్వ సిబ్బంది దర్యాప్తులను గురించి భక్తాగ్రేసరులు భయపడకుండా భక్తితో శ్రీ వేంకటేశ్వరుని పేర దాన ధర్మాలు చేయవలసిందిగా కోరుతున్నాను. భక్తాదులిచ్చే ధనంతో దేవస్థానంవారు యాత్రికుల సౌకర్యార్థమై అస్థిరకాల వసతులు కల్పించటానికి తీవ్రంగా కృషి చేయటం జరుగుతూ వుంది. ఈ ధనాన్ని తిరుపతి పట్టణ అభివృద్ధి; ఇతర విద్యా సౌకర్యాలకు కూడా వినియోగించటం జరుగుతూ వుంది.

హామర్‌షెల్డ్ స్థానంలో ఎవరు?

న్యూయార్క్, సెప్టెంబర్ 21—అమెరికాలో భారత రాయబారి శ్రీ బ్రిజ్‌కుమార్ నెహ్రూను మిత్రరాజ్య సమితి కార్యాలయాధినేతగా తాత్కాలికంగా ఎన్నుకునే అవకాశం వున్నట్టు నేడిక్కడ వదంతిగా వుంది.

బర్మా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ యు థాంట్ కావచ్చునని కూడా కొందరంటున్నారు.

దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానం

సమితి చర్చనీయాంశాలలో చేర్చడానికి సారథ్యసంఘం సమ్మతి

సమితి, సెప్టెంబర్ 21—దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానంపైనా, అక్కడి భారత పాకిస్తాన్ సంతతివారైన ప్రజలపట్ల ఆ ప్రభుత్వం అవలంబించిన వైఖరిపైనా జనరల్ అసెంబ్లీలో చర్చ జరగాలనే ప్రతిపాదనకు సమితి సారథ్య సంఘం వోటు లేకుండా ఆమోదించింది.

దక్షిణాఫ్రికా స్థానిక ప్రతినిధి శ్రీ బ్రాండ్ రీ ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, మిత్రరాజ్య సమితి ఈ విషయాన్ని చర్చించడం, సమితి దక్షిణాఫ్రికా అంతరంగ విషయాలలో జోక్యం కలిగించుకున్నట్లు కాగలదని, దానికి న్యాయశాస్త్రరీత్యా అలాటి హక్కు లేదని అన్నాడు.

భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా దానికి సమాధానం చెబుతూ, శ్రీ ఫోరీ వాదం దుర్బలమన్నాడు. ఈ విషయం ఎన్నో సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో వుందని, ఇది మానవునికి ప్రాథమిక స్వత్వాలను నిరాకరించడంతోసహా ఉన్నత నైతిక సమస్యలకు సంబంధించినదని అన్నారు. ఈ విషయం అత్యంత ముఖ్య చర్చనీయాంశంగా భారత ప్రభుత్వం భావిస్తున్న దన్నాడు.

పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ప్రసంగిస్తూ, జనరల్ అసెంబ్లీ తన మంత్రులను నిర్ణయించుకోగలదని రుజువయిందని, సమితి 2 (7) వ సూత్రం ప్రకారం ఈ చర్చ నిషిద్ధం కాదని అన్నాడు.

ఈ విషయాన్ని అసెంబ్లీ ఇంతకు ముందు కూడా చర్చించిందని లైబీరియా ప్రతినిధి కుమారి అంజీ బ్రూక్స్ అన్నది.

చైనాకు సమితి సభ్యత్వంపై చర్చకు సారథ్యసంఘ ఆమోదం

తొలిసారిగా అమెరికా సమర్థన

సమితి, సెప్టెంబరు 21—
మిత్రరాజ్య సమితిలో చైనా ప్రాతినిధ్య సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో చేర్చటానికి సమితి సారథ్య సంఘం నేటిరాత్రి అంగీకరించింది.

చైనాకు ప్రాతినిధ్యం విషయమై బహిరంగంగా చర్చకు పెట్టాలనే విషయాన్ని 1950 తర్వాత అమెరికా తొలిసారిగా నేడు సమర్థించింది.

చైనా విషయమై రెండు సూచనలను సారథ్య సంఘం ఆమోదించింది. మొదటిది. "మిత్రరాజ్య సమితిలో చైనా ప్రాతినిధ్యం సమస్య" అని న్యూజిలాండ్ చేసిన పాశ్చాత్య ప్రతిపాదన దీనికి పాశ్చాత్యదేశాలు సమర్థించాయి. దీనికి 15 మంది అనుకూలంగా ఓటుచేశారు. సోవియట్ యూనియన్, బల్గేరియా, జకోస్లోవేకియా, కాస్టారిక్, కుమిటాంగ్ చైనా గైర్ హాజరయ్యాయి.

రెండవ ప్రతిపాదన సోవియట్ యూనియన్‌పైన పేర్కొన్న విషయానికి ముందు "చైనా రిపబ్లిక్ ప్రజల సమితిలో గల న్యాయశాస్త్ర సమ్మతమైన హక్కులను పునరుద్ధరించడం" అన్న మాటలను పెక్కు దేశాలు ఆక్షేపించాయి. దీనికి అనుకూలంగా ఏడు వోట్లు, ప్రతికూలంగా మూడు ఓట్లు వచ్చాయి. 10 దేశాలు గైర్ హాజరయ్యాయి. సోవియట్ యూనియన్, బల్గేరియా, జకోస్లోవేకియా, ఘనా, డేన్మార్కు, నైగర్, లైబీరియా అనుకూలంగా వోటు చేశాయి. కాస్టారిక్ కుమిటాంగ్, ఫిలిప్పీన్ ప్రతికూలంగా వోటు చేశాయి.

సారథ్య సంఘం రేపు మరలా సమావేశమై ఆమోదితమైన చర్చనీయాంశాలు 91 వివిధ స్థాయీ సంఘాలకు కేటాయిస్తుంది.

3 వ ప్రణాళికలో పరిశ్రమలకు రూ. 200 కోట్ల పెట్టుబడి

త్వరలో చేతిపరిశ్రమల అభివృద్ధి మండలి స్థాపన: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 22—
రాబోవు 5 సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించనున్న నూతన పరిశ్రమలకు రూ. 200 కోట్లవరకూ పెట్టుబడులక్రింద ఖర్చుచేయటం జరుగుతుందనీ, త్వరలోనే రాష్ట్ర చేతి పరిశ్రమల మండలిని స్థాపించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి మండలికి ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు:—

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ప్రస్తుతం పారిశ్రామిక అభివృద్ధి మండలి, గనుల అభివృద్ధి మండలి పనిచేస్తున్నవి. ఈ లఘు పరిశ్రమల అభివృద్ధి మండలికి తోడుగా చేతి పరిశ్రమల అభివృద్ధి మండలిని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది.

రూ. 30 కోట్లను భారీ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టితే 20 వేలమందికి మాత్రమే ఉద్యోగ వసతులు కల్పించ వచ్చు. ఈ ధనాన్ని లఘుపరిశ్రమలలో పెట్టుబడి పెడితే 50 వేలమందికి ఉద్యోగాలు దొరుకుతవి.

హైదరాబాదులో ఒక భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని స్థాపించడం వల్ల, ఈ పరిశ్రమకు అనుబంధంగా 30 అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి వీలుంటుంది. ఈ అనుబంధ పరిశ్రమల స్థాపనకు వీలుగా భారీ పరిశ్రమకు దగ్గరగా ఒక పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయాలని సంకల్పించాము.

లఘు పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. నాయక్ స్వాగతం చెప్పారు. ఉపాధ్యక్షుడు శ్రీ టి. ఏ. ఆ. నాయుడు వందన సమర్పణ చేశారు.

బాబూజీ....

అరే బాబా! ఉపవాసాలలో మజా పోయింది. సత్వర ఫలితాలు కలగాలంటే మరేదైనా పద్ధతి చూడు.

పొగాకు గాథ 3

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

బొంబాయి-5?, భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ పంస్థ

GT. 703 TEL

'భారత్' వారి
ప్రఖ్యాత
పేము కుర్చీలు



అన్నిచోట్లా చాలా అవసరం.
అమ్మకానికి తయారు. ఒకసారి సందర్శించండి.
శ్రీ జయభారతం అండ్ కో (రిజిస్టర్డ్)
182, రాయపేట హైరోడ్, మద్రాసు 14
సచిత్ర ఉచిత క్యాటలాగుకై అడగండి.
JBA|4

Nutrine
మిఠాయిలు
'మీ మధుర
ఆనందానికి'

స్టాకు వద్ద



జయంట్ టైరులు
ట్యూబులు
పోలెండులో చేయబడినవి.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ చే (ఇండియా గవర్నమెంటు సంస్థ) టైరు, ట్యూబు, ఫ్లాప్ సెట్టుకు, ఎఫ్. ఓ. ఆర్. గమ్యస్థానమునకు నిర్ణయించబడిన ధరలు. అమ్మకంపన్ను అదనం.
750—20—10 రు. 398—48న.పై.
(15 శాతం తక్కువ)
825—20—10 రు. 509.20 న.పై.
(15 శాతం తక్కువ)
ఇండియన్ శీతోష్ణస్థితికి అనుగుణంగా ట్రాపికలైజ్ చేయబడింది.
తయారీలో లోపము లేకుండను, త్వరగా చెడిపోకుండను గ్యారంటీ యివ్వబడును. స్టేట్ ట్రాన్సుపోర్టు సంస్థలు, గవర్నమెంటు డిపార్టుమెంటులు, హెచ్చు బండ్ల యజమానులు, అధ్రువు కాబడిన డీలర్లు, ఏజంట్లు మొదలైనవారికి పై డిస్కౌంటు యివ్వబడును. ఇతరులకు ధరల పట్టికమీద 5 శాతం డిస్కౌంటు.
జనరల్ ఇండస్ట్రియల్ స్టోర్స్
సప్లయింగ్ కంపెనీ (ప్రై) లిమిటెడ్,
"రాడీ మనీ హౌస్సస్"
43, ఎర్ నారిమన్ రోడ్డు, బొంబాయి.

శ్రీ కే. జానకిరామారావు
కేరాఫ్: వి. ప్రసాదరావు, సుందరగిరివారివీధి, నెల్లూరు (ఆంధ్ర) ఏజెన్సీనుండి మేము 1—5—61 తేదీన రద్దు చేసినాము. ఆయనతో జరుపు లావాదేవీలకు మేము బాధ్యులము కాము.
పి. పి. ఎం. పెరుమాళ్‌సామి
చెట్టియార్ అండ్ సన్స్
ఎక్స్‌పోర్టర్స్, హ్యాండ్లూమ్ హాండ్‌లూం ఆర్ట్సిల్కు క్లాత్ మాన్యుఫాక్చరర్లు
పో. బా. నెం. 43, కొమరపాళయం పి. ఒ., కోయంబత్తూరు జిల్లా (దక్షిణ) రైల్వే, ద. ఇం.

శుభవార్త
ఆంధ్రదేశములో వరిబీజములు, బుడ్డలు ఆపరేషన్ లేకుండ, మందులలో చికిత్స చేయుటలో పేరుగాంచిన డాక్టర్ యం. వి. గోపాలరావుగారు మద్రాసులో చికిత్సాలయం స్థాపించినారు.
హైడ్రోసెల్ డిస్పెన్సరీ,
నెం. 3, ఫస్ట్ క్రాస్ రోడ్,
యునైటెడ్ ఇండియా కాలనీ,
కోడంబాకం, మద్రాసు—24.
పరీక్ష ఫీజు రు. 5/—మాత్రమే.
వేళలు ఉ. 8 నుండి 12, సా. 2 నుండి 6.

నైరోబీలో ఒడింగాపై హత్యా ప్రయత్నం

నైరోబీ, సెప్టెంబరు 22— కెన్యా ఆఫ్రికా జాతీయ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఒగింగా ఒడింగాను నేడు ఉదయం నైరోబీలో ఎవరోకత్తితో పొడిచారు కింగ్‌జార్జిసెక్స్ ఆస్పత్రికి వీరిని తీసుకొని వెళ్ళారు.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద శుద్ధ చతుర్దశి
1961 సెప్టెంబర్ 23, శనివారం
శుద్ధ చతుర్దశి: రా. 7—54 గం. వరకు
శతభిష: ఉ. 11—56 గం. వరకు
వర్జ్యం: 30—44 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 23, శనివారం

కటాంగాలో యుద్ధ విరమణ

కటాంగా ప్రెసిడెంటు శ్రీ త్షోంబేతో మిత్రరాజ్య సమితి ప్రధానోద్యోగి శ్రీ ఖియారి యుద్ధ విరమణ సంధి చేసుకోవలసిన పరిస్థితి యేర్పడడం కాంగో వ్యవహారాన్ని తీర్చిదిద్దబోయిన సమితి ప్రతిష్ఠకు గాఢమైన దెబ్బ.

కాని, శ్రీ ఖియారి ఆ రీతిగా సంధి చేసుకోకపోతే సమితి ప్రతిష్ఠతోపాటు సమితి సైన్యాలు కూడా ఇంకా వృథా నష్టాలపాలు కావలసి వచ్చేది. వివిధ దేశాలు సమితికి సైనికదళాలను పంపినది ఊరక నిరర్థకంగా బలి చెయ్యడం కోసంకాదు.

అందులోనూ, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ అగ్నిగుండంలో ఆహూతి అయిపోయిన తర్వాత సమితికి ఒక విధమైన అనిశ్చయ పరిస్థితి యేర్పడింది. బాధ్యతతో ఒక నిర్ణీత కార్యక్రమాన్ని నడపగల నాథుడేడీ? అతని తర్వాత ఎవరా స్థానాన్ని ఆక్రమిస్తారో తెలియదు. అసలు ప్రధాన కార్యదర్శి పదవినే రద్దు చేసి కార్యదర్శిత్రయాన్ని యేర్పాటు చేయాలన్న తన పూర్వ ప్రతిపాదనను రష్యా ఇప్పుడు మరల రేకెత్తించబోతూ ఉన్నది.

ఈ పరిస్థితిలో సమితి తరపున యే నిర్ణయాలు చేయవలసి వచ్చినా సమితి సెక్రటేరియట్ యావత్తూ సమష్టిగా చేయవలసి ఉంటుంది. ధీరుడూ, కార్యదక్షుడూ అయిన శ్రీ హామర్‌షెల్డ్ లేని ఆ సెక్రటేరియట్ ఇప్పటి సన్నివేశంలో కార్యశూరత్వం ప్రదర్శించడం సులభసాధ్యం కాదు గనుక శ్రీ త్షోంబేతో యుద్ధ విరమణ సంధి అనివార్యమై ఉండవచ్చు.

మరి, కాంగోలో సమితి నిర్వహించవలసిన బాధ్యతమాట యేమిటనే ప్రశ్న లేకపోలేదు. నేడు న్యూయార్కులో జరుగుతున్న సమితి సర్వసభ్య సమావేశం ఇప్పుడు తేల్చవలసిన అంశమదే. సమితి గౌరవ ప్రతిష్ఠలకు, దుర్బల రాజ్యాలకు ఏడుగడగా ప్రపంచంలో అది నిర్వహించబోయే పాత్రకు సంబంధించిన సమస్య ఇది. కటాంగా వ్యవహారంలో సమితి అపజయం పొందడమే ఖాయమైతే ఇక ప్రపంచానికి కూడా అట్టి సమితితో ఎలాంటి ప్రయోజనమూ ఉండబోదు.

సమితి తరపున భద్రతా సంఘం ఆదేశాలను పురస్కరించుకుని శ్రీ హామర్‌షెల్డ్ ఈ వ్యవహారంలో ప్రవేశించాడు. కాంగో సమస్యలో పరాయి రాజ్యాల జోక్యం లేకుండేటట్లు తగిన చర్యలు తీసుకోడం ఈ బాధ్యలతలో ముఖ్యాంశం. ఇందుకు సమ్మతి ప్రకటిస్తూనే కొన్ని రాజ్యాలు చాటుగా గోతులు తీయడానికి సిద్ధపడినందువల్లనే పరిస్థితులింత అధోగతికి వచ్చాయి.

అవి ఏయే రాజ్యాలో ఇప్పుడు బాగా స్పష్టపడిపోయింది. ఇందు మొట్టమొదటగా పేర్కొనవలసినది బెల్జియమే అయినా, బ్రిటన్, ఫ్రాన్సు, రొడీషియా, దక్షిణాఫ్రికావంటి రాజ్యాలు చేసిన దుస్తంత్రం కూడా చాలా ఉన్నట్లు స్పష్టం. శ్రీ త్షోంబేకి ఉన్న బలమంతా వీ రిచ్చిన మద్దతు ప్రతిఫలమే.

కటాంగా కాంగో రిపబ్లిక్‌లోనిదే అని మిత్రరాజ్యసమితి అసందిగ్ధంగా ఉద్ఘాటించవలసి ఉంది. దానిప్రకారం కటాంగాలోని విదేశ సలహాదారులకూ ఉద్యోగులకూ ఉద్వాసం చెప్పించవలసిన బాధ్యత సమితిని బలపరుస్తున్నామని చెప్పుకునే బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం వంటి రాజ్యాలకు కూడా ఉన్నదని వేరుగా చెప్పవలసిన పని లేదు. కటాంగాలోని బెల్జియం ప్రతినిధి కార్యాలయం ఈ బాధ్యతను తాను నిర్వహిస్తున్నట్లొక వంక చెప్పుకుంటూనే, సాయుధులైన విద్రోహుల రవేకులకు ఆశ్రయమిచ్చింది. వీరే భద్రతా సంఘ నిర్దేశాలను అమలుజరపడానికై కటాంగాకు వచ్చిన సమితి దళాలపై ఫిరంగులుప్రేల్చి యుద్ధానికి దిగేటట్లు చేశారు.

బ్రిటిష్, ఫ్రెంచి, బెల్జియన్ ఆఫీసర్ల సలహా సంప్రతింపులు అలా ఉండగా, పొరుగునఉన్న రొడీషియా శ్రీ త్షోంబేకి ఆశ్రయమిచ్చి అన్నివిధాల అతనికి తోడ్పడింది. సమితి దళాలపై జెట్ విమానాలను ప్రయోగించగల స్తోమతుకూడా శ్రీ త్షోంబేకి కలిగిందంటే యిక యేమి చెప్పాలి: తగిన ఫైటర్ విమానాలు లేక సమితి దళాలు చాలా యిబ్బంది పడవలసి వచ్చింది. ఇతియోపియానుంచి రావలసిన విమానాలు బ్రిటిష్‌వారి ఉగాండా మీదుగా రావలసిఉంటే, బ్రిటన్ అందుకు అనుమతి నివ్వ నిరాకరించింది. సమితి ఉద్యమానికి తోడ్పడవలసిన వారి లక్షణమేనా యిది?

ఏమైతేనేమి, విదేశీయులిచ్చిన అండదండలతో శ్రీ త్షోంబే సమితిపై తిరుగబడి సమితి సైన్యాలకు షరతులు విధించగలవాడైనాడు. కటాంగా కాంగో రిపబ్లిక్‌లో అంతర్భాగమా లేక స్వతంత్రమా అనే సమస్య యింతవరకూ తేల్చివేయబడని మాట వాస్తవమే. కాంగో కేంద్ర ప్రభుత్వం కటాంగాను తన అధికారంక్రిందికి తెచ్చుకోడానికి ఒకవైపున తీవ్ర సన్నాహాలు చేస్తూ ఉన్నది. దీనిని ప్రతిఘటించడానికి శ్రీ త్షోంబే కృతనిశ్చయుడై ఉన్నాడు. ఇక అంతర్యుద్ధం తప్పదు. అంతర్యుద్ధాన్ని నివారించి సర్వసమగ్రమైన కాంగో రిపబ్లిక్‌ను సుప్రతిష్ఠితం చెయ్యవలసిన బాధ్యత సమితి నిర్వర్తించవలసి ఉన్నది. ఈ పనిని ఎలా సాధించడం?

సమితి సర్వసభ్య సమావేశంలో ఈ సమస్యపై తీవ్రమైన తర్జనభర్జనలు అనివార్యం. శ్రీ త్షోంబేకి అతనిని కీలుబొమ్మవలె ఆడించే విదేశీవర్గాలకూ విజయం చేకూర్చే పద్ధతిలో ఈ సమస్యను పరిష్కారం కానివ్వడం సమితి ఆశయాలకే గొడ్డలిపెట్టుగా పరిణమించే మాట నిశ్చయం. సమితి ప్రయత్నం ఇలా నిరర్థకం అయేటట్లుండే మన భారత సైన్యాలను ఈ సుడిగుండంలోంచి ఎంత త్వరగా తప్పిస్తే అంత మంచిది.

సముచిత ప్రకటన

తిరుపతి వెంకటేశ్వరుని హుండీలో లక్ష రూపాయల కానుకను చెల్లించిన అజ్ఞాత వ్యక్తినిగురించి పోలీసువారు ఆరా తీస్తున్నారన్నవార్త ప్రజలకు, విశేషించి భక్తకోటికి సహజంగానే ఆందోళనను కలిగించింది.

శ్రీ వెంకటేశ్వరునికి మ్రొక్కుబడులు చెల్లించే భక్తులలో భిక్షాటన చేసేవారు మొదలుకొని లక్షాధిపతుల వరకూ అనేక అంతస్థులకు చెందినవారున్నారు. తిలనీలాలు మొదలు నిలువుదోపులవరకు ఆర్తులైనవారలు శ్రీ వెంకటేశ్వరునకు కానుకలు చెల్లించుకొనడం, ఆపత్సమయాలలో కట్టుకున్న ముడుపులను శ్రద్ధాభక్తులతో తిరిగి యేనాటికైనా స్వామికి సమర్పించుకొనడం అనేక శతాబ్దాలనుంచి తరతరాలుగా అమలులో ఉన్న ఆచారమేగాని, ఈనాడు క్రొత్తగా ప్రవేశపెట్టబడినది కాదు. అందుచేత తిరుపతి వెంకటేశ్వరుడు 'ఆపద మ్రొక్కులవాడు'గా 'వడ్డీ కాసులవాడు'గా వాసికెక్కిన దేముడు.

నవనాగరికులమని, హేతువాదులమని చెప్పుకొనే ఆధునికులు కొందరికి కీఆచారాలు వెగటుగా తోచినా తోచవచ్చు. కాని, ఇతరుల మత విశ్వాసాలతో జోక్యం కలగ జేసుకునే హక్కు వారికెంత మాత్రం లేదు. భగవద్గీతలో పేర్కొనబడిన "ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ, జ్ఞానీ:" అనే విభాగాన్ని అంగీకరించినవారు భక్తులలోగల పలుతెగలకు, వారి భక్తివిశ్వాసాలకు ఆశ్చర్యం చెందరు.

ఆ మాటకేమి గాని, వాటి విలువ యేపాటిదైనా భక్తులు సమర్పించిన కానుకలను గురించి, వానిని చెల్లించినవారి ఆర్థిక స్తోమతును గురించి ఇన్‌కంటాక్సు వారేమి, అపరాధపరిశోధకశాఖ వారేమి ఆరాలు తీయడం, తమకులేని పెత్తనాన్ని తలకెత్తుకొనడం తప్ప వేరు కాదు.

ఈ విధంగా జోక్యం కలుగజేసుకొనడానికి పై రెండు శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులకు యే మాత్రం అధికారం లేదనీ, ముఖ్యమంత్రి ప్రభృతులు సయితం తమ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారనీ, తిరుపతి దేవస్థానంబోర్డు అధ్యక్షులు శ్రీ పి. యస్. అప్పారావుగారు ధైర్యంగా స్పష్టపరిచినందుకు సంతోషిస్తున్నాము.

కలకత్తా వాన నీటిలో మృత్యు ధూళి

కలకత్తా, సెప్టెంబరు 21—ఇటీవల కలకత్తాలో కురిసిన వాననీటితో పడ్డ దూళి కణాలలో, రేడియో ధార్మిక కణాలుకూడా ఉన్నట్లు జాదవపూర్ విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్రజ్ఞుల పరిశీలనవల్ల తేలినదట. ఇప్పటికి ప్రమాద స్థితి లేదని మాత్రమే వీరు చెప్పారు. అయితే వాతావరణం పై పొరలలో మృత్యుధూళి ఉండి ఉండవచ్చునని అంటున్నారు. కొద్ది రోజులలో పూర్తి వివరాలు తెల్పుతారట.

అణ్వస్త్ర ప్రయోగాలు తిరిగి ప్రారంభమైనప్పటినుండి, వాతావరణంలో రేడియో ధార్మిక ప్రమాణం కొలవవలసిందిగా ప్రభుత్వం అన్ని పరిశోధక శాలలను హెచ్చరించింది.

ఉపాధ్యాయులకు ప్రభుత్వ సహాయం

(1 వ పేజీ తరువాయి)

నదిగా కోరుతున్నాము. ఒకవైపు తాము జీతాలు పెంచుతున్నప్పటికిన్నీ, రెండవవైపు వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్నవి. విధిలేని పరిస్థితులలో తిరిగి జీతాలు పెంచమని అడుగవలసిన పరిస్థితి యేర్పడినది. జీతాలు పెంచాలనడం వేడుకార్థమై కాదు. విలాస జీవితాలు గడపాలని కాదు. కనీస జీవితావసర వస్తువులు కూడా లభించని ఈ జీతాలతో పిల్లలుగల అనేక ఉపాధ్యాయుల కుటుంబాలు యాతనలు అనుభవిస్తున్న విషయం సర్వులకూ విదితమే. కాబట్టి ధరల స్థిరీకరణ చేయడంద్వారా కానీ, చౌక దుకాణాల ద్వారాకానీ, సంవత్సరారంభంలో ఏ ధరలకు జీవితావసర వస్తువులు లభించగలవో సంవత్సరాంతంలో కూడా ఆ ధరలకే లభించే యేర్పాట్లు చేయవలసినదిగా అర్థిస్తున్నాము.

సంకొలంలో జరగవు

"ఉపాధ్యాయులకు కలుగజేసిన సౌకర్యాలు జీకాలంలో లభించడంలేదు. ఉదాహరణకు హయ్యర్‌గ్రేడ్‌లో పనిచేసే సెకండరీ గ్రేడ్ వారికి 44×34 నుంచి పెంచిన 5 రూపాయలు 1—11—1958 నుంచి స్పెషల్ స్కూళ్లలో కొందరికి ఇంకాయలు, ఇంక్రిమెంట్లు రాకపోవడమూ, పండ్రెండేసి పెంచిన జీతాలు ఇవ్వకపోవడం, పెలు సంవత్సరాలైనా కొంతమంది ఉపాధ్యాయులకు జీతా లివ్వకపోవడం, ప్రైవేటువారు, రాయచోటి ఉపాధ్యాయ శిక్షణాలయాలలో స్టయిపెండు నుంచి మినహాయించిన విద్యార్థులకు స్టయిపెండు యివ్వగలమని యింతవరకూ యివ్వకపోవడం, ఇలాంటి అవకాశాలు ఆసరా తీసుకొని పార్టీ వ్యక్తులు ఉపాధ్యాయులలో ప్రవేశించి ప్రభుత్వంపై అసంతృప్తిని గలుగచేయడం చూస్తున్నాము. అట్టి అవకాశాలు కలుగనీయకుండా ఉపాధ్యాయులకు కలుగజేసిన సౌకర్యాలను వెంటనే అమలు జరిపేలాగున కఠినమైన చర్యలు తీసుకొనవలసినదిగా మనవి చేస్తున్నాము."

శ్రీ పట్టాభి రామారావు ప్రారంభోత్సవం చేస్తూ యీ విధంగా చెప్పారు: "ఈ మహాసభలో పాల్గొనవలసినదిగా మిత్రులు శ్రీ బసిరెడ్డిగారు రెండు మాసాలనుంచీ పదేపదే నన్ను అడుగుతూ వచ్చినారు. మీరు వినతిపత్రాలలో అనేక విషయములు తెలియజేశారు. మీ తీర్మానాలు ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి ప్రజలకూ లాభదాయకంగా వుండాలి. మనది ప్రజాస్వామ్యం. ఆదాయం ప్రజలనుండి రావలసినదేగాని, వేరేమార్గం లేదు. ఇప్పటికే పన్నులధికమని అంటున్నారు. పన్నులధికం చేస్తే అలజడి చేస్తారు."

కేటాయింపులు పరిమితం

"పబ్లిక్ వర్క్సుశాఖ తర్వాత యెక్కువగా ఖర్చుచేసేది విద్యాశాఖ. పిల్లలు పెరుగుతున్నారు. వారికి విద్యాభివృద్ధి అవసరం. ఆదాయాభివృద్ధినిబట్టే ధనం కేటాయించవలసి వున్నది. ఖర్చుపెట్టవలసినది దినదినానికి ఎక్కువకాగా, కేటాయింపుమాత్రం మితంగా జరుగుతున్నది. స్టయిపెండ్ల విషయంలో మీరు యథార్థ విషయాలను తెల్సుకోవాలి. నిర్ణీతమైన సంఖ్యకు స్టయిపెండ్లు యిచ్చులాగున ప్రభుత్వం నిర్ణయించినది. దరఖాస్తులు యెక్కువైనందున, స్టయిపెండ్లు లేవనే షరతుపై ప్రవేశం ఇవ్వడమైనది. నిర్ణీత సంఖ్యను చేర్చుకొనడమా? లేక ఉపాధ్యాయుల కొరత వున్నపుడు ఏలాగైనా చేర్చుకొనడమా. ఈ విషయమై తగిన నిర్ణయం చేస్తాము. ప్రణాళికలో చేర్చనట్టి అనేక సమస్యలు ప్రమాదసరాలనుబట్టి పరిష్కరించుకోవలసి వచ్చింది. చిత్తూరులో కళాశాలను ప్రారంభించడానికి 25 లక్షలు కేటాయించాము. కడపలో బాలికల హైస్కూల్‌కోసం 15 లక్షలు కావలసి వున్నది. అన్ని రాష్ట్రాలలో సైనిక శిక్షణ శాలలున్నాయి. మన రాష్ట్రంలో శిక్షణశాల లేకపోతే ఆంధ్రులకు సైనిక బలంలో స్థానం లేకపోయే ప్రమాదం వున్నది. విజయనగరం కోరుకొండలోని 20 లక్షలు విలువగల భవనాలు ఉచితంగా యిచ్చారు. ఈ సైనిక శిక్షణశాలకై ప్రభుత్వం 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టవలసిన అవసరం ఏర్పడినది. ప్రభుత్వ లెక్కల ప్రకారం కేటాయింపులు అంచనాలు ఏమాత్రం చాలడం లేదు. అధికారుల అంచనా మేరకు నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు జరపడానికి 9 కోట్లగునని అనుకున్నాము. కానీ యింకా ఎక్కువే అవుతుంది. 1959—60 సంవత్సరానికి మాధ్యమిక మరియు ఉన్నత విద్యకై 302 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది. 1961 సంవత్సరానికి 625 కోట్లు—అనగా గత సంవత్సరంకంటే రెట్టింపుకు మించి—కేటాయించారు. దీనినిబట్టి విద్యాభివృద్ధికై ప్రభుత్వం ఎంతగా ఖర్చు చేస్తున్నదో స్పష్టం కాగలదు.

ఏ కాస్త పెంచినా పెద్దఖర్చు

"మీరు వినతి పత్రంలో" జరిగినది జరిగినట్లు తెల్పినారు. జరుగవలసినది తెలుపలేదు. సంతోషం. మీకు ఏ కొద్దిపాటిగా జీతం పెంచినప్పటికీ, ప్రభుత్వానికి బోలెడు ఖర్చు అవుతుంది. ఈ విషయాన్ని మీరు మరువకూడదు. ఉపాధ్యాయుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొనియే త్రివిధి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం సంకల్పించినది. ఏప్రిల్ 1 వ తేదీ నుండీ అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రైవేటు మానేజిమెంట్లు పాఠశాలలు సక్రమంగా నిర్వహించటంలేదని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. పాఠ్య పుస్తకాల జాతీయ కార్యక్రమాన్ని ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం ఆమోదించినది. కేంద్ర ప్రభుత్వం కూడా సమ్మతించింది. ఖ్యాతి గడించిన వారు, పేరుప్రతిష్ఠలు పొందినవారు వ్రాస్తున్నారు. పుస్తకాలు చాలా ఆకర్షణీయంగా ముద్రిస్తున్నారు. పాఠ్య పుస్తకాల ప్రచురణలో లాభం వస్తే, దానిని ఉపాధ్యాయులకే ఇవ్వాలని నా కోరిక. పుస్తకాలు అన్ని పాఠశాలలకు సక్రమంగా అందడం లేదని తెలుస్తున్నది. అందువల్ల పురపాలక సంఘాల ద్వారాను, సమితుల ద్వారాను, పరిషత్తుల ద్వారాను సరఫరా సక్రమంగా చేయించటం అవసరం. సాంఘిక విద్యా ఉద్యోగులు, ముఖ్య సేవికలు, ఉపాధ్యాయులు ఈ విషయమై శ్రద్ధవహించగలరని ఆశిస్తున్నాను."

కొన్ని సౌకర్యాలు

"ఉపాధ్యాయుల పట్ల ఈనాడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎక్కువ శ్రద్ధ చూపుతున్నాయి. ఉపాధ్యాయుల బిడ్డలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించటానికి "స్కాలర్ షిప్"లు ఇవ్వాలని నిర్ణయించారు. విద్య మరియు సాంకేతిక రంగాలు పెక్కుమందిని ఆకర్షిస్తున్నాయి. మన ప్రభుత్వం ప్రజావసరాలను గుర్తించి సాంకేతిక విద్యను అభివృద్ధి చేయటానికి అనతికాలంలోనే బోధనాశాలలు అధికంచేసింది. 1953 నుండి యీ నాటికి పాలిటెక్నిక్ పాఠశాలలు 2 నుండి 19 వరకు, ఇంజనీరింగు కళాశాలలు 2 నుండి 6 వరకు, వైద్యకళాశాలలు 2 నుండి 8 వరకు, వ్యవసాయ కళాశాలలు 1 నుండి 3 వరకు, పశువైద్య కళాశాలలు 1 నుండి 2 వరకు పెరిగింది. ఇంకా పాఠశాలలు యెక్కువగా ప్రారంభించవలసిన అవసరమున్నప్పటికీ, ధనంలేక యెక్కువ చేయలేకున్నాము. అన్ని రాష్ట్రాలకంటే ముందుగా నిర్బంధ ఉచిత విద్య విధానాన్ని ఆంధ్ర రాష్ట్రమే ప్రారంభించినది. వయఃపరిమితి: 56 సంవత్సరాలకంటే పొడిగించడం సాధ్యం కాదు. దీనివల్ల యువకులలో నిరుత్సాహం బయలుదేరుతుంది. ఇప్పటికి దీనితో సంతృప్తి చెందండి. మరల వయఃపరిమితిని పొడిగించే అవకాశం ఉంటే తప్పక ప్రభుత్వం పరిశీలించ గలదు. విద్యార్థులకు విద్య వచ్చే విధంగా చదువు చెప్పండి. మూక ఉమ్మడిగా చెప్పేటప్పుడు విమర్శలు ఉండకపోవు. బీద, ధనికులు అనే తేడాలేకుండా మీ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించండి. లేనివారి బిడ్డలకు కష్టపడి చెప్పండి. చదువురాని వారికి మరింల శ్రద్ధగా చెప్పండి. పరిషత్ గుర్తింపు విషయమై త్వరలోనే ఆలోచిస్తాను. మంత్రి హోదాలో మీ కార్యక్రమాలలో పాల్గొనే టప్పుడు గుర్తింపు ఎందుకు? కళారంగంలో కూడా ప్రభుత్వం యథోచితంగా సహాయం చేస్తున్నది. గతంలో ప్రభువులు చేసిన పనిని నేడు ప్రజలే చేయాలి. సాహిత్య అకాడమీ, సంగీత అకాడమీలు, లలిత కళల అకాడమీలు యేర్పడినవి. మనకు క్రీడల పరిషత్తు యేర్పడినది. ఇందుకు 2 లక్షల ధనం కూడా ఉంది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అధ్యక్షుడు. అన్నివిధాలైన ప్రోత్సాహం లభించగలదు."

పాటియాల రాజు చర్చల వైఫల్యం

(1 వ పేజీ తరువాయి)

సంఘంలో ఒక అఖాతం ఏర్పడిఉందని వచ్చే 100 సంవత్సరాలు దాటినా అది పూడదని స్పష్టమైనది కాపస్తుడు చెప్పారు.

మాస్టర్ తారాసింగ్ ప్రాణాలు అపాయంగా అప్పటికి సిక్కులు విశ్వసించింది ఏమనేనా పేర్కొంటూ, అట్లా జరిగినపుడు ఉత్తరదేశ రాజకీయ వ్యవస్థను ప్రమాదం తప్పదని వారికి హాయిని నచ్చ ఏర్పడుతుందని అన్నారు.

దేశంలోని ఇతర భాషా రాష్ట్రాలలాగే పంజాబీ భాష మాట్లాడే రాష్ట్రం కావాలని అకాలీలు కోరుతున్నట్లు, ఈ జాతీయ సూత్రాన్ని పంజాబులో మాత్రం అమలు జరుపక పోవడం పంజాబీ మాట్లాడేవారి పట్ల వివక్షణ అని గాక మరోవిధంగా ఎట్లా భావిస్తారని ప్రశ్నించారు.

దేశ భావిభాగ్యోదయానికి జవాబుదారీ వహిస్తున్న ఉన్నతస్థాయి నాయకులు క్షణ కాలంపాటు ఆగి తమ ప్రస్తుత విధానం అవసరమై ఉన్నదా, దేశ రక్షణకు దోహదం ఇస్తుందా లేక దేశ విచ్ఛిన్నానికి నియంతృత్వ ప్రభుత్వానికి తోడ్పడుతుందా అని నిష్పక్షపాతంగా సమీక్ష చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏమైనప్పటికీ పంజాబీ సుబా ఉద్యమకర్తలు ఒకరి వెంబడి ఒకరు గట్టి పట్టుదలతో ఆత్మత్యాగానికి పూనుకోగలరని శ్రీ పంతఫతేసింగ్ చివరకు తెలియచేశారు.

నిన్న అకాలీదళ్ కార్యవర్గం సమావేశమై గంటసేపు ప్రస్తుత పరిస్థితిని గూర్చి చర్చించారు.

అకాలీ నాయకులలో కొందరు ప్రభుత్వం పట్ల గట్టి వైఖరి వహించి పంజాబీసుబా కోర్కెపై పట్టుదలతో పట్టాలని సూచించగా, మితవాదులైన మరికొందరు సామరస్యపూరితమైన పరిష్కారానికి సుముఖత ప్రకటించినట్లు తెలుస్తున్నది. మితవాదులు ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అకాలీల కోర్కెను వారెవరు ఆమోదిస్తూ, మాస్టర్ తారాసింగ్ ప్రాణాలు కాపాడే పరిష్కార మార్గం ఏదైనా ఉంటే దానిని ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

శ్రీ నెహ్రూ సందేశం

ప్రధాని నెహ్రూ నిన్న సంత్ ఫతేసింగ్‌కు ఒక సందేశం పంపుతూ మాస్టర్ తారాసింగ్ ఉపవాసాన్ని గూర్చి తను చెప్పిన విషయాలను అపార్థం చేసుకున్నందుకు చింతిస్తున్నట్లు తెలియచేశారు.

రోగడ ప్రాన్సులో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ హరిదిత్ సింగ్ మాలిక్ ద్వారా శ్రీ నెహ్రూ అందచేసిన యీ సందేశాన్ని శ్రీ మాలిక్ ఢిల్లీనుండి టెలిఫోను ద్వారా అకాలీదళ్‌కు తెలియచేశారు.

గత ఆదివారం శ్రీ నెహ్రూ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాస్టర్ తారాసింగ్ ఉపవాసం నిరవధికంగా సాగవచ్చునని చెప్పారు.

సిక్కు-పోటీ ఉపవాస సంకల్పం

అకాలీలు కోరుతున్న పంజాబీసుబాకు వ్యతిరేకంగా తాను ఉపవాసం ప్రారంభించదలచినట్లు డాక్టర్ తిలోక్‌సింగ్ నిన్న వెల్లడించారు. 26 ఏండ్ల వయస్సుగల యీ సిక్కు ఒక వారపత్రికకు సంపాదకుడు. భారతీయ న్యాయసభానిర్వాహకుడు కూడా.

యోగిరాజ్ సూర్యదేవ్ నిరాహారదీక్ష సాగిస్తున్న ఆర్యసమాజ్ మందిరంలో శ్రీ త్రిలోక్ సింగ్ పై ప్రకటన చేసిన మీదట అక్కడి ప్రజలు అతనికి పూలదండలు వేశారు.

మార్కెట్ ధరలు
వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్—22

సవరన్ 8 గ్రాములు	97—50
పట్నా బంగారు 10 గ్రాములు	127—80
మూసా బంగారం 10 గ్రాములు	126—00
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రామ	207—50
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)	
కొరమాండల్ మేలురకం నరకు	రు. 81—00
మధ్యరకం	రూ. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా) రెడీ	రు. 193—10
1962 జనవరి	రూ. 169—50
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు నరకు మద్రాసు వద్ద	రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా సమ్మతో సహా) క్వీన్	రు. 42/00
రాజా అంబు	రు. 41/00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం	రు. 30/25

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 22—

వెండి రెడీ	205/00
వాయిదా	205/80
బంగారం రెడీ	125/60
వాయిదా	125/40
సవరను	96/50

నూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు	—
మార్చి	161—12
అవిసె గింజలు [illegible]	—
[illegible]	36—81
వేరుసెనగ జనవరి	208—50
ప్రత్తి గింజలు జనవరి	94—00
వేరుసెనగ రెడీ	45—25
అవిసెగింజలు రెడీ	38—50
అవిసె నూనె రెడీ	18—10
ఆముదం నూనె	33—12
వేరుసెనగ నూనె రెడీ	20—35
మొగలాయిజరిలా ప్రత్తి మార్చి	618—50

న్యూయార్కు ప్రత్తి ధర

(డిశంబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ 21—

నేటి ప్రారంభ ధర	35—13
నేటి ముగింపు ధర	35—08

గ్రీక్ పార్లమెంటు రద్దు

ఏథెన్సు, సెప్టెంబరు 20—గ్రీక్‌దేశం రాజు శ్రీ పాల్ నేడు గ్రీక్ పార్లమెంటును రద్దుచేసి, అక్టోబరు 29 న నూతన ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు.

నూతన పార్లమెంటు డిసెంబరు 4 వ సమావేశమవుతుంది.

ఆలోచిస్తాం

అన్నింటికీ ఆదివారాలేనా

ఒకరు ఏ విషయమైనా ఇంకొకళ్ళతో చెప్పి మీ సలహా ఏమిటి చెప్పమంటె "అడగ్గానే ఎక్కడ చెప్పను? కొంచెం వ్యవధి కావాలి ఆలోచించడానికి. పై ఆదివారం కనిపించండి" అంటూ వుంటారు. ఇది చాలామందికి అలవాటుక్రింద పరిణమిస్తుందికూడా.

ఇక ఏది అడిగినా "నన్ను కొంచెం ఆలోచించుకోనిస్తారా! లేదా?" అని కోపంగా అంటూవుంటారు కూడా!

భార్య వచ్చి "ఇవ్వాళ కూర ఏం చెయ్యమన్నారు?" అంటే—

"అలా ప్రతిదీ సూటిగా ప్రశ్నిస్తే నే చెప్పలేను—ఏది అడిగినా ఆదివారంనాడే జవాబు చెప్పేది తెలుసా? అనేవాడు.

"అదేమిటండీ! నిత్యకృత్యాలక్కూడా. అది వారాలంటే ఎలా?

"ఏ కృత్యాలైనా అంతే.... నేను ఆలోచించుకోవడానికి కొంచెం వ్యవధి కావాలి. కనీసం ఒక్క వారం రోజులు ముందైనా చెప్పందే నేను ఆలోచించలేను....నా బుర్ర ప్లాటుఫారం మిషన్‌లాగా పని చెయ్యదు తెలుసా!" అనేవాడుట.

చాలామందికి అప్పుడప్పుడు వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పడం గాని, చెయ్యనున్న పని చెయ్యడంగాని ఎంతమాత్రం అలవాటుండదు—

ఒక సినిమా డైరెక్టరుగా రుండేవారు. ఆయనతో ఏదైనా విషయం చెపితే—'సరే! సాయంత్రం అయిదు దాటినతర్వాత ఆలోచిద్దాం' అనేవాడు. నాలుగున్నరకు కనిపించి జ్ఞాపకంచేసినాసరే "ఇంకొక్క అరగంట తర్వాత ఆలోచిద్దాం" అనేవాడు. "అయిదు అయితే గాని, ఆలోచనలు తట్టవు నాకు ఏం చెయ్యమన్నారు?" అనేవాడు.

అయిదుదాటితేకాని మెదడు మేత్తపడదు

సరి అప్పటిదాకా మెదడును ముడిచివేసివుంచి—హార్మోనియంలాగా అప్పుడు తీసి వాయించడం మొదలుపెడతాడుగాబోస్సు అని పించేది. ఆయన అన్నట్లుగానే విజానికి అయిదు తర్వాత అడిగిన ప్రశ్న లన్నిటికీ ఏదో ఒక జవాబు చెప్పేసేవాడు. చెప్పి పూరుకొనే వాడా?

"ఇప్పుడు చూడండి! మన బుర్ర ఎలా పాదరసంలాగా ప్రవహిస్తోందో....ఇప్పుడు వెయ్యి ప్రశ్నలు వెయ్యండి....చెప్పేస్తా....మీ కేమేం కావాలో అడిగెయ్యండి" అని ధీమాగా కూర్చునేవాడు.

"అదే సమయమనుకొని—కొంచెం డబ్బు కావాలి....చాలా అవసరం" అంటే. వెంటనే "డబ్బా! రేపు ఉదయం పది గంటలకు కనిపించండి......ఆలోచిస్తా" అనేవాడు.

"మరి అవేళప్పుడు తమర్ని ఏమీ అడగవద్దంటారు గదా—అయిదు తర్వాతనే ఆలోచనలన్నీ అని గట్టిగా చెప్పారు కదా?" అంటే—

"అవి ఇతర ఆలోచనల మాటనే చెప్పింది. డబ్బు ఆలోచనలన్నీ కోడికూసేవేళ లేచి ఆలోచిస్తాను...." అనేవాడు—

వే నెరుగున్న ప్లీడరుగా రొకరు—రాత్రి ఎనిమిది గంటలప్పుడు వేన్నీళ్ళు స్నానంచేసి కూర్చుని—కాస్త కాఫీ తెప్పించుకు త్రాగి—భార్యను పిలిచి "కోర్టు పనులు పెట్టుకొంటారు గాని—ఈవేళప్పుడు పెడితే—ఎంత బాగుండును? అసర్గళంగా వాదించి పారెయ్యవచ్చు—

"అవతలవాళ్ళను హడలగొట్టి పారెయ్యవచ్చు....జడ్జిగారు జవాబు చెప్పలేక—అన్నిటికీ 'ఎస్', 'ఎస్' అంటూ కూర్చోవడమే....మర్నాడు మెసపకాప తీర్పు చెప్పడమే.......ఆహా! బుర్ర ఎంత హాయిగా వుందిప్పుడు...ఎన్ని పాయింట్లో తడుతున్నాయి! ఎన్ని తీర్పులో జ్ఞాపకం వస్తున్నాయి" అనుకొనేవాడుట. విని విని ఒక రోజున ఆమె "ఏది! ఇవ్వాళ నేనే జడ్జి నవుకొని—చెప్పండి మాద్దాం—మీ వాద మేమిటో" అందిట.

మహావారొట్టి మందకొడి స్వాములవారు

అక్కడితో ఆయన ప్రారంభించడట "మై లార్డ్" అంటూ (కోర్టు దొడ్డోతుండమ్మ దగ్గిర) ఆవిడ దొడనివాద కూర్చుండిట....ఆయన నిలబడి వాదన చేయడం ప్రారంభించాడుట. కొంతసేపు చెప్పనిచ్చి ఆవిడగారు అన్నదిట—

"నీ వాదన నాకేం నచ్చలేదు—అసలు కేసే మువ్వు అర్థం చేసుకోలేదు. మళ్ళీ చెపుతా విను......" "ఏది ఎప్పుడు అవసరమో ఆ విషయాన్ని గూర్చి ఆలోచించి—సరిగ్గా నెరవేర్చడం చేతకాక—పట్టి సమయాలలో దాన్ని గురించి, లేనిపోని హడావుడిచేస్తూ, 'అలా చెయ్యగలను—ఇలా చెయ్యగలను' అని చెప్పుకొనే భర్తమీద ఒక భార్య—

"మహావారొట్టి మందకొడి స్వాములవారు, సమయానికి ఏ ఆలోచనా తట్టదు—అనుకోకుండా లేచి ఇప్పుడైతేనా—ఆ ఉపాయం ఇప్పుడైతేనా" అంటూ విసిగించి చంపుతారు....ఆయనగారికి ఏ సింహో మెదడు పని చేస్తుందో—అదైనా ఏ అర్ధరాత్రివేళో—కనుక అలాటి ఆయనతో సంసారం చెయ్యడం కష్టం—అని కోర్టులో ఫిర్యాదు చేస్తుంది దనుకోండి—అవిడ తరపున ప్లీడరు రస్సిపాట మీరు......ఎలా వాదించండి" అందిట.

ఆ మాటలు వినగానే ఆయన చతికిలబడి "మై లార్డ్ కేసు ఒక నెల వాయిదా వేయుంచాలి" అన్నాడట.....ఆవిడ పకపక నవ్వుతూ కూర్చుందిట. ఆయన లేచి "మై లార్డని ఈ గోలంతా దేనిగ్గాని లేచి అన్నం వడ్డించు, చాలా ఆకలిగా వుంది" అన్నాడట.

ఆవిడ విరగబడి నవ్వి "ఆలోచన తట్టని వాళ్ళకు ఆకలెక్కువ.....కర్తవ్యతా మూఢులకి కంటి ఎరుపు ఎక్కువ.....సుఖువులు తెలియని జీవితాలకు భుకుటి ముక్కున్న" అంటూ అక్కడనుంచి లేచిపోయిందిట.

ఒకావిడ ఇలాగే భర్త ఏం చెప్పినా "ఇప్పుడు నా బుర్ర కెక్కదు....తర్వాత చెపుదురుగాని—నే పిలుస్తాగా!" అనేది.

ఊరు తప్పి చెర్లో పారెయ్యారు....

"ఏ ఇల్లు బంగారంగానూ, ఇప్పుడు నే పిలుస్తానంటే ఎప్పుడో చెప్పుతానంటావేమిటి? ఇలా అయితే సంసారం సాగి చచ్చేది" అని ఆయన పోట్లాడేవాడు.

"ఒక్క రోజు వ్యవధివ్వండే ఏవరాలో చెప్తారు?....ఇవ్వాళ అయ్యేది రేపవుతుంది....ఇంతట్లోనే ఎవరూ ఊరు తప్పి చెర్లో పారెయ్యరు గదా!.....మిమ్మల్నేమూలా వన్నే మూలా విసిరిపారెయ్యరు గదా!" అనేది నెమ్మదిగా.

"అదికాదే ఇవ్వాళ మధ్యాహ్నం నాకు కొంచెం చారూ అదీ చేసిపెట్టమంటే—ఆలోచించి రేపు చెపుతానంటూ వేమిటే! నిన్నేం యక్ష ప్రశ్న లడిగానా!.....రాక్షస కోరికలు కోరానా!—

"మీ రేదైనా అడగండి....ఆలోచించి చెయ్యమనిందే గాని—మీ మాట నమ్మి నేనేం చెయ్యను....చెప్పటం మీవంతు చెయ్యటం నావంతూ—రెండిటికీ తేడా లేదూ?—బుట్ట క్రింద మామిడి టెంకల్లో అప్పుడే మొక్క మొలవాలి—అప్పుడే కాయ కావాలి" అంటే మాత్రం నా వల్లకాదు...." అని చెప్పేసింది.

ఒకసారి ఆయనకు కోపంవచ్చి "నీ ఆలోచన తేలేసరికి, సూత్రాలు మళ్ళీ వుంటాయో లేదో అది కూడా చూసుకొంటూ వుండు" అన్నాడట.

ఇలా "ఆలోచించడం" అనే విషయంమీద అనేక వింత కథలున్నాయి. కొందరు ఏదైనా చెప్పగానే "అరే! ఈ విషయం నా కింతవరకు తట్టలేదే! అయినా నే నాలోచించలేదు లెండి! ఆలోచిస్తే తట్టకేం చేస్తుంది" అని తమ గెట్టిదనాన్ని తామే చాటుకొంటారు.

ఆలోచిస్తామంటే పిండి నానపెట్టడం

కొందరు ఏదైనా విషయం చెప్పగానే "నిజం. నిజం! సరిగ్గా రాత్రి ఈ విషయమై ఆలోచించా. సరిగ్గా నాకూ తట్టింది. మనం ఆలోచించంగాని, ఆలోచిస్తే లక్ష్మీ దగ్గిర దగ్గిరగానే వుంటాయి సుమా" అని ఆశ్చర్యచకితుడవుతూ వుంటాడు—

"ఆలోచిస్తాం"—అంటే ఏది తేల్చకుండా పిండి నానపెట్టి వుంచడం అని అర్థం వస్తుంది చాలా సందర్భాల్లో....అది పిండి వంటగా మారొచ్చు—అలాగే పులిసిపోనూవచ్చు. ఇటీవల ఆంధ్రప్రభుత్వ వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ డి. జె. నాయుడుగారు "ప్రభుత్వం ఆలోచిస్తున్నది" అంటే—ఆ పని కావచ్చు, కాకపోవచ్చు-ఏదైనా కావచ్చు, ఏదీ కాకపోవచ్చు-—ఔనవీ, కాదనీ అనడానికి రెంటికీ పనికివచ్చే పదం "ఆలోచిస్తాం" అనేది అన్నారు—

—రావూరు

కేంద్ర ప్రభుత్వంచే కదుళ్ళ మంజూరు

ఆంధ్రకు చాలవని శ్రీ సంజీవయ్య వివరణ

కర్నూలు, సెప్టెంబరు 21—

వివిధ రాష్ట్రాల మధ్య కేంద్ర ప్రభుత్వం కదుళ్ళ మంజూర్ల విధానాన్ని మద్రాసు, బొంబాయి రాష్ట్రాల దృష్ట్యా చూస్తే ఆంధ్రప్రదేశ్ కు అవసరమైనన్ని మంజూరు చేయలేదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

ఇక్కడికి 24 మైళ్ళ దూరంలోవున్న కోడుమూరులో జరిగిన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌లో హెచ్చుగా ప్రత్తి పండుతూ వున్నా, కేంద్రం అవసరమైనన్ని కదుళ్లను మంజూరు చేయలేదు. దేశంలోని 130 లక్షల కదుళ్లలో 70 లక్షల కదుళ్ళు మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలలో వున్నవి. మద్రాసు రాష్ట్రంలో కూడా 30 లక్షల కదుళ్ళవరకు వున్నవి. మిగతభాగం కదుళ్ల ఇతర రాష్ట్రాలలో వున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల కదుళ్ళు మాత్రమే వున్నవి. ప్రస్తుతం మన రాష్ట్రానికి కేంద్రం 225000 కదుళ్లను మంజూరు చేసింది. వీటి సహాయంతో రాష్ట్రంలోని ప్రత్తి పండే ప్రాంతాలలో 20 నూలు మిల్లులను స్థాపించవచ్చు.

తృతీయ ప్రణాళికా పెట్టుబడులకు సంబంధించిన రూ 305 కోట్లలో 15 శాతం హరిజనాభ్యుదయానికి, 3 శాతం గిరిజన ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయనున్నాము.

గాజులదిన్నె ప్రాజక్టు

గాజులదిన్నె ప్రాజక్టు చాల సంవత్సరాలుగా ప్రభుత్వదృష్టిలోవున్నా ద్వితీయ ప్రణాళికలో చేర్పించుకోలేకపోయాం. తృతీయ ప్రణాళికలో తప్పనిసరిగా చేర్చటం జరుగుతుందని హామీ ఇస్తున్నాము. ఈ కార్యక్రమం కూడా త్వరలోనే ప్రారంభించనున్నాము. ఈ ప్రాజెక్టువల్ల ద్రోణాచలం, కోడుమూరు ఫిర్కా, పత్తికొండ తాలూకాలకు నీటిపారుదల వసతులు కల్పించటం జరుగుతుంది.

కోడుమూరు త్రాగునీరు సరఫరా పథకం చాల పెద్దదిగా వున్నందువల్ల రూ, 2 లక్షలు ఖర్చుచేయవలసి వస్తున్నది. ఈ పథకాన్ని చిన్నచిన్నవిగా భాగించి, పని ప్రారంభిస్తే పథకం ఖర్చులో 75 శాతంవరకూ కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయగలదు.

...

అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి కోడుమూరుకు రాకపూర్వమే పెద్దపాడు, రామచంద్రాపురం, ప్యాలకుర్తి ప్రాంతాలను దర్శించారు. ఉదయం కర్నూలు సర్కారు ప్రాంతాలు దర్శించారు. లంజపోలూరు గ్రామాన్ని లక్ష్మీపోలూరుగా మార్చాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి వెంట జిల్లాకలెక్టరు శ్రీ బి. నారాయణశెట్టి, శ్రీ మహమ్మద్ బిన్ మహమ్మద్, ఇతర జిల్లా ఉద్యోగులు పర్యటించారు.

నాగాప్రాంత తాత్కాలిక పాలక సంఘ అధ్యక్షత

ఆవో స్థానంలో అంగామీ ఎన్నిక

కోహిమా, సెప్టెంబరు 21—నాగాప్రాంత తాత్కాలిక పాలక సంఘం, హతుడయిన డా: ఇంకోంగ్లిబా ఆవో స్థానంలో, శ్రీ టి. ఎన్. అంగామిని అధ్యక్షునిగా నేడు ఎన్నుకొన్నారు.

శ్రీ అంగామికి 45 సంవత్సరాల వయస్సు. నాగాజాతి నాయకులలో ప్రముఖుడు. గత పది సంవత్సరాలుగా నాగా రాజకీయాలలో ప్రముఖ స్థానం వహించారు. ఫిజో బృందంలో ఒకరుగా ఉంటూ చీలిపోయి, 1955 నుండి ఆవో నాయకత్వాన నాగా పీపిల్సు కన్వెన్షన్ ఏర్పరచడానికి కృషి చేశారు.

శ్రీ యం. కితన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సహకారం డిప్లొమా పరీక్షాఫలితాలు

వాల్తేరు, సెప్టెంబరు 22—ఆంధ్ర విశ్వవిద్యాలయం జూన్‌లో నిర్వహించిన "సహకారం—గ్రామీణ పరిస్థితులు" అనే పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా పరీక్షా ఫలితాలు:—

ప్రథమశ్రేణి:—1299.

ద్వితీయశ్రేణి:—1281, 83, 85 86 88 89 98 1304 05 09 10 11 13 15 16 18 20 24 27 29 30 31 32 33 36.

తృతీయశ్రేణి:—1290 91 92 39 96 97 1300 01 06 12 17 19 21 23 25 26 34 35.

ఒకటవగ్రూపు:—1295 1303 1328 1337.

రెండవగ్రూపు:—1282 1307 1340 1342.

మూడవగ్రూపు:—1282 1295 1303 1307 1314 1328.

ఈ క్రిందివారి ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు:—1284 1308.

ఈ క్రింది విద్యార్థి సంవత్సరందాకా పరీక్షకు రాకూడదు:—1322.

పంజాబీసుబా కోర్కె వినాశకరమైనది

అకాలీల ధోరణి విధానాలపై శాసనసభలో శ్రీ కైరాన్ విమర్శ

చండీఘర్, సెప్టెంబరు 22—

అకాలీలు కోరుచున్న పంజాబీ సుబా కోర్కెకు లొంగిపోవడం సర్వ సౌభాగ్యసమన్వితమైన పంజాబ్ రాష్ట్రానికి ఆర్థికంగా సాంఘికంగా సంస్కృతీపరంగా చావుదెబ్బ అని, హిందువులకు సిక్కులకు వినాశకరమని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ హెచ్చరించారు.

...

మతాతీత ధోరణికి పురోభివృద్ధికి వ్యతిరేకమైన విధానాలవల్ల ఆ నాయకత్వం అతి త్వరలో చివికిపోక తప్పదు.

పంజాబీసుబా లక్ష్య సాధన కోసం అకాలీలు హింసకు దిగరని సభలో పాల్గొన్న అకాలీ సభ్యులు చెప్పిన విషయాలను నేను అంగీకరించజాలను. తప్పించుకొని పోయి స్వర్ణ దేవాలయంలో తలదాచుకుంటున్న కొందరు అకాలీ కాంగ్రెసు నాయకులలో కొందరిని హత్యచేయడానికి కుట్ర పన్నుతున్నారు.

ప్రధాని నెహ్రూను, తన్ను హత్యచేయడం కోసం అకాలీలు 2, 3, పార్టీలకు గొప్ప మొత్తాలు యిస్తామని సూచించారు.

గురుద్వారా వేదికలనుండి విద్వేష ధోర...

ఎలిసబెత్ విలిలో బాలుబా ప్రజలదాడులు

40 మందిని హత్యచేశారని కటాంగా రేడియో ప్రకటన

బ్రాజావిల్, సెప్టెంబరు 22—

ఎలిసబెత్‌విలీలోని సమితి శిబిరాలలోవున్న బాలుబా శరణాగతులు సాయుధులై పట్టణంలో ప్రవేశించి 40 మంది కటాంగా పౌరులను హతమార్చారనీ, పట్టణాన్ని ధ్వంసం చేస్తున్నారనీ "కటాంగా ప్రభుత్వ రేడియో" ద్వారా ఇక్కడికి వచ్చిన వార్తలు తెలియజేశాయి.

ఈ బాలుబా కాందిశీకులు పట్టణంలో ప్రవేశించి, కాందిశీకులు కాని వారిని, ఎదురు పడినవారిని ఎవరుపడిన చోటునవే ముట్టుబెడుతున్నారనీ, దీని బాధ్యతను పూర్తిగా కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ కోనార్ ఓబ్రియన్ వహించవలసి ఉంటుందని, ...

బెల్జియం జాతీయుడు తెలియజేశాడు. దీనికి కారణం శరణాగతులలో చాలామంది తనకు ఇచ్చిన ఆహారంలో విషం కలిపి ఉంటారని సందేహించి, భుజించకపోవడమేనని కూడా చెప్పాడు.

ఈ శరణాగతులకోసం నిన్న సమితినుండి 60 టన్నుల ఆహార పదార్థాలను పంపించారని శ్రీ ఓబ్రియన్ చెప్పారు.

సంపూర్ణ యుద్ధ విరమణకు కటాంగా షరతు

కటాంగానుండి సమితి సైనికులందరినీ వెలుపలికి పంపించి, ఇంతవరకూ జరిగిన నష్టానికి పరిహారాన్ని చెల్లించుకున్న తరువాత మాత్రమే కటాంగా ప్రభుత్వం సమితితో సంపూర్ణ యుద్ధవిరమణ సంధికి అంగీకరిస్తుందని "కటాంగా ప్రభుత్వ రేడియో" ప్రకటించింది.

...

బ్రిటన్ అహింసా విధానం

...

కటాంగా విలీనం సమస్య

కాంగో అంతరంగికం

...

కటాంగా దుస్సంఘటనలకు కారణం బ్రిటన్

...

రొడీషియాకు సమితి హెచ్చరిక

...

కటాంగాలోని పెట్టుబడులే బ్రిటన్ విధానానికి మూలం

...

యుద్ధ విరమణ కూడదు

కటాంగా లీనకావాలి అని ఎన్‌కుమా భావం

అక్రా, సెప్టెంబరు 21—కటాంగా రాష్ట్రం కాంగోలో లీనమై కాంగో ఏకైక సర్వ సత్తాక స్వాతంత్ర్య రాజ్యంగా రూపొందే వరకూ కటాంగాలో యుద్ధవిరమణకు తావీయరాదని ...

అంతర్జాతీయాభివృద్ధి సంస్థ నూతనాధ్యక్షుడు

...



...ఆరుతోటాలు. తేలికబరువు. కండ్లు మిరుమిట్లు కొలిపే రవ్వలు ఆపాయమునుండి కాపాడును.

ధర	నం	777	888
	రు.	8/—	10/—

50 తోటాలు ఆటోమాటిక్ రివాల్వరు. నం. 999 రు. 15/—

25 తోటాలు ఉచితం. అదనంగా 100 తోటాలు రు. 5/— తోటనుండి రు. 6/— పోస్టేజి రు. 2/—.

JAPANESE AGENCY,
Ashwani House, Cawasji Patel St.,
Bombay-1.



నిర్యాణము

ది. 17—9—61 తేదిని మధ్యాహ్నము 2 గం. 10 ని. లకు మా తండ్రిగారు శ్రీ బళ్ళ వేంకట వేదాంత విజ్ఞాన కపీంద్రులు లింగైక్యమైనారు. ఈ నెల 27 మరియు 28 తేదీలలో కర్మయును, సమారాధనయును జరుపబడును. కావున భక్తులు, శిష్యులు, బంధుమిత్రులు, దయచేయ ప్రార్థన. ఇట్లు

బళ్ళ వెంకటసత్యనారాయణమూర్తి

కాకినాడ, 22—9—61

డీ ఆయిల్డు వేరుశనగ పిట్టు

* సమృద్ధిగా నైట్రోజన్ కలిగివున్న మంచి పచ్చి ఎరువు.
* దీనిలో 8% నైట్రోజన్ ఉంటుంది. చెరకు, వరి, తదితర పైరులకు శ్రేష్ఠమైనది.
* మాంసకృత్తులు విశేషంగా ఉండటం వల్ల పశువుల ఆహారమునకు కూడా ఉత్తమమైనది.

...

సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్స్ ఓనర్స్ అసోసియేషన్, పోస్టు బాక్స్ నెం. 1819, ...

రాం డ్రెస్సులు

అందమైనవి, మెడిమ కలవి... తీరుగా కుట్టబడినవి.

అన్ని వేళలకు, అందరి అభిరుచులకు, పురుషులకు, పిల్లలకు తగినవి లభించును.

ముఖ్యముగా 100% ఎ. సి. ఐ. టెరిలెన్ బుష్ షర్టులు, రేయాన్ పాంట్లు కలవు.

ఇండియా అంతటా స్టాకిస్టులు కలరు.

తయారు చేయువారు: ఎస్. బి. రాం. అండ్ కంపెనీ, ఇండస్ట్రియల్ ఏరియా-హైదరాబాద్.

A.A.

CASTOPHENE

CHOCOLATE LAXATIVE

మీ మలబద్ధ జబ్బులన్నిటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.

కాస్టోఫీన్ మాన్యుఫాక్చరింగ్ కం.

పరే. బొంబాయి—18.

కిర్లోస్కర్

(1888 లో స్థాపించబడినది.)



యంత్రపు చెరుకు గానుగలు

కిర్లోస్కర్ చెరుకు గానుగలు. అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగల కంటె ఎక్కువ ధాదుపైనవి, సమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు; సంవత్సరాల కొలదీ నిరాఘాటంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పాత ఇనుము, పరింగి లోహములతో తయారు చేయబడినవి.

ఇవి 5,10,15, గుఱ్ఱాల పవర్ సైజులలోను, పశువులచేత లాగబడునట్టి రకములు, 2,4,6, ఎడ్ల సైజులలోను నిర్మించబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ (సౌత సతారా జిల్లా)

పంచాయతీ సమితి ఆఫీసు, కంచికచర్ల (కృష్ణాజిల్లా)

టెండరు నోటీసు

కంచికచర్ల పంచాయతీ సమితిలోను, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులోను రిజిష్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండియు, భవన నిర్మాణములో అనుభవము కలిగిన కంపెనీలవద్ద నుండియు యీ దిగువ నుదహరించిన పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు కావలెనని కోరడమైనది.

పనియొక్క పేరు.	కంట్రాక్టు సుమారుమొత్తం	కంట్రాక్టు విధము	ధరావతు	టెండరు దఖాస్తు మొత్తం పత్రముల ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలం
	రూ.		రూ.	రూ.	
1. ఇంజినీరింగు సూపర్‌వైజరు మరియు పంచాయతీ విస్తరణ శాఖాధికారి కొరకు నివాసగృహ నిర్మాణము.	16800—	[illegible]	420—	2—04	28.2.62
2. సాంఘిక విద్యాప్రచారక విస్తరణ శాఖాధికారి వారి మరియు ముఖ్య...	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

...

నిబంధనలు

...

(సం) కె. చలపతిరావు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, కంచికచర్ల.

7 మాసములలో కుష్ఠు పూర్తిగా బాగైనది!!!

అమరజ్యోతి ప్రాడక్ట్స్ ప్రొప్రైటర్‌గారగు
శ్రీ గ్రంధే రఘురామ గుప్తగారికి
మార్కాపురం, కర్నూలు జిల్లా

ప్రాణదాత!



నమస్కారములు! నేను 14 సంవత్సరములుగ కుష్ఠు వ్యాధితో బాధపడుచుంటిని. ఎడమకాలిపిక్కపై మరియు ఆరకాలిలో తీవ్రమైన పగుళ్ళుండెడివి. దేహమంతయు రాగి వర్ణముగల మచ్చలుండెడివి. చేతులలోగల మచ్చలతో గోకిన, తెల్లని పొట్టు రాలెడిది. దేహము నిగనిగలాడు చుండెడిది. ముఖముపై నల్లటి పొడలుండెడివి. మోకాళ్ళవరకు మోచేతులవరకు స్పర్శలేదు. ఈ వ్యాధి నివారించుకొనుటకై అనేకచోట్ల మందుల సేవించితిని. కాని, కించిత్తుకూడ ప్రయోజనము లేకపోయెను. పరమేశ్వరుని కృపవలన, మీ లెప్రస్ వాడుట ప్రారంభించితిని. ఏడు మాసములలో నాకు సంపూర్తిగా గుణము కలిగినది. ఈ వ్యాధి మా తండ్రినుండి నాకు వచ్చినది. ఇప్పుడు నేను హాయిగా తిరుగులాడుచూ, బాగుగా సేద్యము చేసికొనుచున్నాను. మీ మేలు ఎప్పుడు గాని మరువను. మీకు, మీ 'లెప్రస్'కు పరమేశ్వరుడు ఉన్నతిని గలిగించుగాక!

రావులాపురం, వినుకొండతాలూకా, గుంటూరు జిల్లా.

మీ విధేయుడు,
వోర్తల పెద్ద మస్నెయ్య

కుష్ఠువ్యాధుల డాక్టర్ గారి రాక!!!



మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామ గుప్తగారు ఈ క్రింద వివరింపబడిన ప్రకారం పర్యటించెదరు.

27-9-61 బుధవారం
మైసూర్ మాడరన్ కేఫ్ మిద్దెపై 2 వ నంబరుగది, సరస్వతి టాకీస్‌కు ఎదురుగ, కడప.

28-9-61 గురువారం మరియు 29-9-61 శుక్రవారం
రూమ్ నెం. 6 మోహన్ లాడ్జి, 224/14 హైరోడ్, చిత్తూరు.

30-9-61 శనివారం
రూం. నెం. 19, హోటల్ గోకుల బృందావన్, నెల్లూరు.

2-10-61 సోమవారం, 3-10-61 మంగళవారం
శ్రీ గుర్రం వెంకటస్వామిగారిఇంట్లో, పూలబావివీధి - విజయవాడ

5-10-61 గురువారం, 6-10-61 శుక్రవారం
రూము నెం. 1, శ్రీ రాధాకృష్ణ లాడ్జింగ్ హోమ్, జి. యన్. టి. రోడ్-పవరుపేట-ఏలూరు

9-10-61 సోమవారం, 10-10-61 మంగళవారం
శ్రీ వుసిరికల మల్లిఖార్జునుడుగారి సత్రం కొత్త అగ్రహారం-విజయనగరం

12-10-61 గురువారం, 13-10-61 శుక్రవారం
జి. ఎ. ఎ. చెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ సమీపంలో బరంపురం (గంజాం జిల్లా) ఒరిస్సా

16-10-61 సోమవారం, 17-10-61 మంగళవారం
రూము నెం. 76, ది రాయల్ హోటల్ నాంపల్లి రైల్వే స్టేషన్‌కు ఎదురుగ - హైదరాబాద్

కుష్ఠు, బొల్లి, మేహపచ్చలు, మేహపొడలు, మేహ గ్రంథులు, బోదకాళ్ళు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, ముఖ వ్యాధులు, మనస్తు మొదలగు వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును.
కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుం రు. 5-0-0
పాత రోగులకు సలహా ఉచితం.

మార్కాపురం, కర్నూలు జిల్లా
ఇట్లు, మేనేజరు, "అమరజ్యోతి ఔషధశాల"

రేడియో

(ఆదివారం, సెప్టెంబర్ 24)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం (విజయవాడనుండిరిలే), 7—30 వీరేంద్రకుమార్ సర్వార్: సరోద్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 ఇండియన్ మార్చింగ్ ట్యూన్స్, 8—35 సుబద్ధ సంగీత్ 8—45 పిల్లలను పాటలు, 9—00 'పచ్చోం కేలియే'. 9—30 వింజమూరి వరదరాజ అయ్యంగార్, 10—00 సంగీత కచ్చేరి, మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—45 విరామ సంగీతం, 1—50 తె. వా, 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 బాల వినోదం పిల్లల కార్యక్రమం, 3—00 'రాయప్ప' సంగీత రూపకం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగరవాణి' కార్యక్రమం, 7—00 తె. వా, 7—30 ముసాఫిర్ నాటిక (ఉర్దూ), 8—00 చిత్రసీమ, 8—50 శాస్త్రీయ సంగీత్, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—45 హఫీజ్ అహమ్మద్ ఖాన్: తుమ్రి, 10—00 ఆకాశవాణి వాద్య బృందం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో ఉదయం: 7—45 వింజమూరి వరదరాజ అయ్యంగార్ గాత్రం: నోరి నాగభూషణం: వయొలిన్, కోలంక వెంకటరాజు: మృదంగం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్త్రీల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 దేవీ తులసి రూపకము, త్యాగరాజకృతుల సాధారం చేసుకొని రచన: నిర్వహణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9—15 లాగలపైజం: సటబైరవి, 9—45 వ్యయ యుగము రూపకం రచన: విశ్వనాథ సత్యనారాయణ, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా, 7—15 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7—30 త్యాగరాజ కృతి సహాధ్యాయం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 పొంవెల్లి చిన్నపిల్లల కార్యక్రమం, 9—00 ప్రసారసమాప్తి, మధ్యాహ్నం: 12—30 మధురై మణి అయ్యర్, 1—00 పన్నాలాల్ ఘోష్: వేణువు, 1—30 లలితసంగీతం: వింజమూరి సరస్వతి, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, 3—00 రాయప్ప సంగీత రూపకం (హైదరాబాదు నుండి రిలే), 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 పల్లెపత శ్రోతలు కోరిన పాటలు, 8—00 శకుంతలా రామన్, 8—30 ఢిల్లీనుండి రిలే), 9—00 ఆం. వా, 9—15 లలితసంగీతం: వింజమూరి సరస్వతి 9—45 వ్యయ యుగము (రూపకం) రచన విశ్వనాథ సత్యనారాయణ (హైదరాబాదునుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య గోష్ఠి, 7—30 శివరాజ్ సుబ్రహ్మణ్య అయ్యర్ గాత్రం, 8—00 మధురగీతం, 8—15 ఎల్. రమణి: వేణువు ఆర్. ఎన్. గోపాలకృష్ణన్: వయొలిన్, కోయంబత్తూర్ ఎన్. రామస్వామి: మృదంగం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 గీతమంజరి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—10 వీణ, వేణువు: నిలయ విద్వాంసులు, 2—30 నాగర్ కోయిల్ ఎమ్. ఎస్. ముత్తుస్వామి భాగవతర్ గాత్రం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 పి. వసంత, 7—30 కె. హరిహర అయ్యర్: వీణ, 8—00 మనోమణి రంగస్వామి, 8—30 పి. ఎస్. అనంతరామన్: వయొలిన్, 9—00 తిరువెంగాడు జయరామన్, 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం. వా, 6—20 కదంబం, 7—00 తె. వా, 7—15 వాద్య గోష్ఠి, 7—30 'భక్తవిజార' కథా కాలక్షేపం ఎస్. ఆర్. రామామృతం, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—50 వాద్య సంగీతం, 9—00 ఆం. వా, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

3 వ ప్రణాళికలో విద్యా వ్యాప్తి: శ్రీ రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 21—రాష్ట్రంలో విద్యా సౌకర్యాలను గురించి, ప్రణాళికా మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇట్లా వివరిస్తున్నారు:—"స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన ముఖ్యాదర్శాల్లో ఒకటి దేశంలో ప్రజలందరికీ విద్యావకాశాలు కల్పించటం. కడచిన ప్రణాళికా శతాబ్దంలో ఇందుకు మంచి ప్రయత్నం జరిగింది. అన్నిరకాల పాఠశాలల సంఖ్య 230555 నుండి 398200 వరకు అంటే 73 శాతం పెరిగింది. విద్యార్థుల సంఖ్య 235 లక్షలనుండి 435 లక్షలవరకు పెరిగింది. మొదటి ప్రణాళికలో రూ. 153 కోట్లు, రెండవ ప్రణాళికలో రూ. 256 కోట్లు ఈ విద్యా విస్తరణ కార్యక్రమాలకు వెచ్చించారు. కాని దేశంలో అన్ని ప్రాంతాలకు సంతృప్తికరమైన విద్యా సౌకర్యాలు ఏర్పడలేదు. రెండేండ్లక్రింద ఈ విషయమై జరిపిన పరిశీలన ఫలితంగా పాఠశాలలు అందుబాటులేని ప్రదేశాలెన్నో ఉన్నట్లు తేలింది. 1957లో గ్రామ ప్రాంతాలలో 29 శాతానికి, గ్రామీణ ప్రజలలో 17 శాతానికి పాఠశాలలు ఏర్పడలేదు. మూడవ ప్రణాళికలో ఈ లోపం తీర్చవలసి ఉన్నది. పాఠశాలల సంఖ్య ఈ అయిదేండ్లలో 24 శాతం, అంటే 494500 వరకూ వృద్ధి కావలసి ఉన్నది. క్రొత్తగా 73 వేల ప్రాథమిక పాఠశాలలు ఏర్పడవలసి ఉంది. అలాగే విద్యార్థుల సంఖ్య కూడా ఇప్పటికంటె 204 లక్షలు ఎక్కువ కావలసి ఉన్నది. కడచిన 10 ఏండ్లలో ప్రాథమిక పాఠశాలలకంటె మాధ్యమిక, ఉన్నత పాఠశాలల స్థాపనలో ఎక్కువ ప్రగతి కనిపించింది. ప్రాథమిక విద్య తప్పని సరిగా ప్రజలందరికీ కావలసినది. కాబట్టి ప్రాథమిక పాఠశాలల స్థాపన వెనుకబడి ఉండరాదు. మూడవ ప్రణాళికా కాలంలో 6 నుండి 11 ఏండ్ల వయస్సుగల పిల్లలందరికీ నిర్బంధ విద్య ఏర్పాటవుతున్నది. కాబట్టి వాళావరకు ప్రాథమిక విద్యాలయాల స్థాపన శీఘ్రంగా సాగిపోవలెను. దీనితోపాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్య కూడా వృద్ధి పొందవలసి ఉన్నది. పదేండ్లక్రింద ఉన్న ఉపాధ్యాయులలో 59 శాతం మాత్రమే అలాంటి సుశిక్షితులైన వారు ప్రాథమిక పాఠశాలలో ఉండేవారు. రెండు ప్రణాళికల తర్వాత ఇది 65 శాతం ఉంది. ఇదేమాదిరి మాధ్యమిక పాఠశాలలో అలాంటి ఉపాధ్యాయుల సంఖ్య 53 నుండి 65 శాతం వరకూ, ఉన్నత పాఠశాలలో 54 నుండి 68 వరకూ పెరిగింది. ఈ అంకెలను బట్టి చూస్తే ఈ అభివృద్ధి అంత ఉత్సాహజనకంగా కనిపించదు. కాబట్టి మూడవ ప్రణాళికలో ఈ పని కూడా ఇంకా పెద్ద ఎత్తున జరుగవలెను. అన్ని రకాల పాఠశాలలోను తర్ఫీదుపొందిన ఉపాధ్యాయుల సంఖ్య 75 శాతంవరకు పెరగవలసి ఉంది. ఉపాధ్యాయ శిక్షణాలయాలు 1307 నుంచి 1424 వరకు పెరగవలసి ఉంది. కళాశాలలు 236 నుండి 312కి వృద్ధి పొందాలి.

విశ్వవిద్యాలయాలలోని విద్యార్థుల సంఖ్య కడచిన పదేండ్లలో ఇంచుమించు మూడు రెట్లు పెరిగింది. కళలు, శాస్త్ర విజ్ఞానం, ఆర్థిక విద్య లభ్యసించే వారి సంఖ్య మొత్తం 1950—51 లో 360 వేలు— అదే క్రిందటి ఏడు 9 లక్షల వరకూ పెరిగింది. ప్రణాళికల ప్రధనోద్దేశం ఆర్థికాభ్యున్నతి, అందుకై క్రొత్తగా ప్రారంభిస్తున్న అభివృద్ధి పథకాల సక్రమ నిర్వహణకు శాస్త్ర విజ్ఞానం ఎక్కువ కావలసి ఉంది. మన కళాశాలలు ఇతోధికంగా శాస్త్రీయ విభాగాల్లో నిపుణులైన వారిని తయారుచేయవలసి ఉంది. రెండవ ప్రణాళికా కాలంలో అలాంటి విద్యార్థుల సంఖ్య 33 శాతంనుండి 36 శాతం వరకూ పెరిగింది. మూడవ ప్రణాళికలో దీన్ని 42 శాతానికి పెంచవలెనని సంకల్పించారు. అంటే కొత్తగా విశ్వవిద్యాలయాలలో చదివే 4 లక్షల మందిలో నూటికి 60 మంది అయినా సైన్సుకోర్సుల్లో చదవాలన్నమాట.

తృతీయ ప్రణాళికలో

అన్నివిధాల సౌకర్యాల అభివృద్ధికి తృతీయ ప్రణాళికలో రూ. 560 కోట్లు కేటాయించారు. ఇదిగాక సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద కేటాయింపులో విద్యకై వేరే రూ. 37 కోట్లు ఉంది. ఇంకా రూ. 42 కోట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమానికై ఏర్పడ్డ కేటాయింపులోనుంచి వస్తుంది.

సాంకేతిక విద్య విషయంలో ప్రతి ప్రణాళిక, వచ్చే ప్రణాళికకు ప్రాతిపదికగా ఉంటుంది. క్రమేణా సాంకేతిక నిపుణుల అవసరం ఎక్కువ అవుతున్నది కాబట్టి వీరిని తయారుచేసే అవకాశాలు కూడా ఎక్కువ కావాలి. మూడవ ప్రణాళికా కాలంలో కావలసిన నిపుణులు ఇదివరకే రెండవ ప్రణాళిక క్రింద ఏర్పడి పనిచేస్తున్న సంస్థలనుండి రావలసి ఉంది. అలాగే నాల్గవ ప్రణాళికా కాలానికి కావలసిన నిపుణుల కోసం ఇప్పుడు మూడవ ప్రణాళిక క్రింద నూతన సంస్థలను స్థాపించవలసి ఉంది. మూడవ ప్రణాళికలో విద్యకై కేటాయించిన రూ. 560 కోట్లలో సాంకేతిక విద్యా పథకాలకు ప్రత్యేకించింది రూ. 142 కోట్లు, అంటే 25 శాతం. మొదటి రెండవ ప్రణాళికలలో ఇది క్రమంగా 13, 19 మాత్రమే.

దేశంలో ఇంజనీరింగు కళాశాలల సంఖ్య రెండవ ప్రణాళికా కాలంలో 65 నుండి 100 వరకు పెరిగింది. వాటిలో ఏటేటా చేర్చుకునే విద్యార్థుల సంఖ్య 5890 నుండి 13860 వరకు హెచ్చింది. డిప్లొమాలకు తర్ఫీదిచ్చే పాలిటెక్నిక్‌లు 114 నుండి 166 అయినవి. వీటిలో విద్యార్థుల సంఖ్య 10980 నుండి 25570 అయింది. ఏటేటా ఉత్తీర్ణులయ్యే పట్టభద్రుల సంఖ్య 4020 నుండి 5700 వరకు, డిప్లొమా పొందిన వారి సంఖ్య 4500 నుండి 8000 కు పైగా పెరిగింది.

మూడవ ప్రణాళికా కాలంలో కొత్తగా 17 సాంకేతిక కళాశాలలు ఏర్పడతవి. వీటిలో 7 ప్రాంతీయ కళాశాలలు. 67 కొత్త పాలిటెక్నిక్‌లు కూడా తెరుస్తారు. ఒక్కొక్కదాంట్లో 180 పైగా విద్యార్థులకు స్థానం ఉంటుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్ మూడవ ప్రణాళికలో విద్యా వ్యాప్తికై కేటాయించిన సొమ్ము రూ. 2361 లక్షలు. దీంట్లో ఈ ఏడు ఖర్చు అయ్యేది రు. 31755 వేలు.

ఉచిత నిర్బంధ ప్రారంభ విద్య రాష్ట్రంలో 6 నుండి 11 ఏండ్లలోపల వయస్సుగల బాలురలో 95 శాతంవరకు, బాలికలలో 70 శాతంవరకు లభించేటట్లు చేయటం మూడవ ప్రణాళికలో ఒక ముఖ్యోద్దేశం. 11 నుండి 14 వరకూ 14 నుండి 17 వరకూ వయస్సుగల వారికి కూడా విద్యా సౌకర్యాలు వృద్ధి చేయాలి. రాష్ట్రంలో 400 సెకండరీ స్కూళ్లను హైయ్యర్ సెకండరీ స్కూళ్లుగా మార్చటం, ప్రాంతానికి, ప్రాంతానికీ మధ్య విద్యా విషయంలో ఉన్న భేదాలను తొలగించడం, ఏ స్థాయిలో విద్యాభ్యాసం చాలించేవారికైనా తగు శిక్షణా సౌకర్యాలు, ఉద్యోగ లబ్ధికి అవకాశాలు ఉండేట్లు చేయటం కూడా ఈ ప్రణాళికా కాలంలో సాధించవలె.

పసిపిల్లల కోసం ఏర్పడ్డ పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలలో 5 లక్షల సహాయం ఉన్నవి. 200 మంది కొత్త ఉపాధ్యాయులను నియమిస్తారు.

ప్రాథమిక విద్యా స్థాయిలో 6—11 ఏండ్ల వయస్సుగలవారికి నిర్బంధ విద్యావకాశం కల్పించడానికి కొత్తగా 52025 మంది ఉపాధ్యాయులు నియమించవలసి ఉంది. కొత్తగా బళ్లోచేరే పిల్లలు 2081 వేలు ఉంటారు. ప్రాథమిక విద్యకై ఏర్పడ్డ పాఠశాలలకు ఇతోధిక సహాయం లభిస్తుంది. 40 సామాన్య పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలుగా మార్చవలసి ఉంది. నగర ప్రాంతాలలో ఉన్న 29 పాఠశాలలు ఏడాదిలో బేసిక్ పాఠశాలలుగా మారుతవి. సామాన్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 68000 మందికి బేసిక్ విద్యాబోధనలకు అవసరమైన శిక్షణ ఇవ్వాలి. ...సంఘం, బాలకాయులు ... నేర్పడానికి ఏటా 29 వేల ప్రాథమిక పాఠశాలలకు ఒక్కొక్కదానికి రూ. 75 చొప్పున ఖర్చులో సామగ్రి సప్లయి చేయాలి.

11—14 ఏండ్ల వయస్సుల పిల్లలు అదనంగా 258 వేలమంది బళ్ళలో చేరుతారు. వీరికి చదువు చెప్పే ఉపాధ్యాయులు కొత్తగా 6700 మందిని నియమిస్తారు. తొమ్మిదవ, పదవ తరగతులలో చేరే పిల్లలు అదనంగా 50 వేలు ఉంటారు. 400 హైస్కూళ్లను హైయ్యర్ సెకండరీ స్థాయికి అనుకూలంగా మార్చవలసి ఉంది. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సహాయంతో 5 కొత్త బహుళార్థసాధక పాఠశాలలు స్థాపిస్తారు.

ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న తొమ్మిది ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో, నాలుగు ప్రభుత్వ కళాశాలలో ఇంకా 150 మందికి శిక్షణావకాశాలేర్పడతవి.

ఒక క్రొత్త విశ్వ విద్యాలయం 1965—66 లో ఏర్పడుతుంది. ఇప్పుడున్న మూడు విశ్వవిద్యాలయాలకు ఇతోధిక ధనసహాయం లభిస్తుంది. సైన్సు గ్రాడ్యుయేట్లసంఖ్య ఏటేటా ఇప్పుడున్నవారికంటే 6 వేలు ఎక్కువ చేయవలసి ఉంది. సాంఘిక విద్య, శ్రవ్య—దృశ్య విద్యా సౌకర్యాలుకూడా అభివృద్ధి అవుతాయి. వీటికై ప్రణాళికలో రూ. 13 లక్షలు కేటాయించారు. జాతీయ విద్యార్థి దళం, సహాయ విద్యార్థిదళాల అభివృద్ధి కోసం రూ 17 లక్షలు ఖర్చవుతవి.

శ్రీకాకుళంలో క్రొత్తగా ఒక పాలిటెక్నిక్ స్థాపించనున్నారు. బాలికలకోసం ప్రత్యేకంగా రెండు సాంకేతిక విద్యా సంస్థలు నెలకొల్పుతారు. గృహశాస్త్ర కళాశాలలో డిగ్రీ స్థాయివరకూ శిక్షణ ఇచ్చే ఏర్పాటు జరుగుతుంది. లలిత కళాశాల, సంగీత పాఠశాలలు, కళాశాలలను కూడా వృద్ధి చేయాలి మొత్తం మీద సాంకేతిక విద్యాభివృద్ధికి రూ. 30325 వేలు కేటాయించారు. ఇవిగాక, పురాతత్వశాస్త్రం, ప్రదర్శనశాలల కోసం రూ. 175 వేలు ఖర్చవుతవి.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, సెప్టెంబరు 17—హిందూపురం మునిసిపల్ కమీషనర్ శ్రీ బి. జయరాంకు సెప్టెంబరు 4 నుండి 20 రోజుల పాటు శలవు మంజూరైంది. శలవు ముగిసిన తర్వాత వారు తిరిగి అదే స్థానంలో పని చేస్తారు.

టౌన్ ప్లానింగ్‌శాఖ డైరెక్టరు కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా పనిచేస్తున్న శ్రీ సి. అప్పిరెడ్డిని, స్థానిక పరిపాలనశాఖ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు జనరలుగా నియమించారు. ఈ స్థానంలో పనిచేస్తుండిన శ్రీ సూర్యనారాయణరావును గుంటూరు పురపాలక సంఘ కమీషనరుగా బదిలీచేశారు. కర్నూలులోని విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్)గా పని చూస్తుండిన శ్రీ సి. లక్ష్మీపతిని తెలంగాణా సర్కిల్‌కు బదిలీ చేశారు. ఈ స్థానంలో పనిచేస్తుండిన శ్రీ సి. తిమ్మయ్యను కర్నూలుకు బదిలీ చేశారు.

వెల్లూరు రసాయనిక పారిశ్రామిక సంస్థ

నెల్లూరు, సెప్టెంబర్ 18—వెల్లూరు రసాయనిక పారిశ్రామిక సంస్థను అభివృద్ధి చేసి కాస్టిక్ సోడా ఉత్పత్తిని రోజుకు 40 టన్నులనుంచి 50 టన్నులకు పెంచే పనిపై మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కె. రామన్, జనరల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. రామస్వామి సెప్టెంబర్ 13 న బయలుదేరి ...

విద్యార్థులకు తగు శిక్షణనిచ్చే మార్గం

పాఠశాల - ఇల్లు - రెండూ ముఖ్యమే

నగరి, సెప్టెంబరు 18—పాఠశాలలకు కావలసిన వాతావరణంలో ముఖ్యాంశాలు—ఒకటి గురువు బాలురకు పాఠాలు సక్రమంగా చెప్పడం, రెండు బాలుర తల్లిదండ్రులు సరైన మార్గంలో పెంచడం— ఈ రెండూ చాల అవసరం" అని చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు శ్రీ బొమ్మరాజపురం ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. పి. చెంగల్రాయనాయుడు అధ్యక్షత వహించారు.

నగరి పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరాజు స్వాగతం చెప్తూ ఈ పాఠశాల భవనానికి రు. 4500 ఖర్చు అయినదనీ, ఈ మొత్తంలో ప్రజలు సగం విరాళంగా ఇచ్చినారనీ, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల సహకారం పూర్తిగా లభిస్తున్నదనీ అన్నారు.

సాంఘిక విద్యానిర్వాహకుడు శ్రీ లక్ష్మీనారాయణ ప్రార్థనగానం చేశారు.

శ్రీ చెంగల్రాయనాయుడు ఇలా అన్నారు: "గత రెండు పంచవర్ష ప్రణాళికలలో గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు పునాది బాగా పడింది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రతి గ్రామంలోనూ పాఠశాల, మంచినీటి బావి, రోడ్లు ఏర్పాటు కాగలవు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో గ్రామ అభివృద్ధి పనులకు చేయూత ఇచ్చి పంచాయితీల గౌరవాన్ని, దేశగౌరవాన్ని కాపాడాలి. గ్రామాలలో పాఠశాలలు ఏర్పాటు చేసినంతమాత్రాన గ్రామస్థుల బాధ్యతలు తీరిపోలేదు. పిల్లలను బడికి పంపి పాఠశాల అభివృద్ధికి కృషి చెయ్యాలి.

జిల్లా పౌరసంబంధ అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి, జిల్లా విద్యా ఉద్యోగ అధికారి శ్రీ వి. రామిరెడ్డి ఉపన్యసించిన తర్వాత నగరి బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి వందనములు తెలియచేశారు. ఆంధ్ర ప్రదేశ్ బుర్రకథవారు కథాకాలక్షేపం చేశారు. (మ. వి.)

పల్లిపట్టు పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘం

పళ్లిపట్టు, సెప్టెంబర్ 18—పళ్లిపట్టు బోర్డు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ. శ్రీనివాసన్ అధ్యక్షతన ఇటీవల జరిగింది. పాఠశాల పండితుడు శ్రీ కె. మునిరత్నంపిళ్ళె స్వాగతం చెప్పారు.

శ్రీ బూదూరు రామానుజులరెడ్డి "దేశ భాషలందు తెలుగు లెస్స" అను విషయం మీద మాట్లాడుతూ అధునాతన సారస్వతం తీరు తెన్నులను గూర్చి గ్రాంథిక గ్రామ్య భాషా సిద్ధాంతాలను గూర్చి విద్యార్థులు గురుభక్తితో ఉత్తమ గ్రంథ పఠనంతో విద్యాసేవ చేయవలసిన అవసరాన్ని గూర్చి ప్రసంగించారు. పాఠశాల పండితుడు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం పిళ్ళె వందన సమర్పణ చేశారు.

చిత్తూరుజిల్లాలో కొన్నిచోట్ల ఇక వర్షంపడినా లాభంలేదు

పలమనేరు పుంగనూరు మదనపల్లె కుప్పం వాయల్పాడు తాలూకాల్లో పంటనష్టం

చిత్తూరు, సెప్టెంబరు 21—పలమనేరు, పుంగనూరు, మదనపల్లె, కుప్పం, వాయల్పాడు చిత్తూరు తాలూకాలలో వర్షాలులేక వేరుశనగ, జొన్న, రాగి మొదలైన పంటలు చెడిపోయినవనీ, ఇకపైన వర్షాలు పడినా కూడా ఏవిధమైన లాభమూ లేదనీ, ప్రభుత్వం కరువు నివారణ చర్యలకు ఉపక్రమించాలనీ, చిత్తూరు జిల్లా కాంగ్రెసు శ్రీ పాలకల నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశమై కోరింది.

క్షామ నివారణకు ఈ క్రింది చర్యలు సూచించారు:—గంజికేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. ప్రతిగ్రామంలోనూ చౌక దుకాణం ఏర్పాటు చేయాలి. చిన్న నీటివనరుల్ని, రోడ్ల మరామతులు జరపాలి. తక్కావి వగైరా అప్పుల వసూలును ఆపి, 70—71 ఫసలి శిస్తు మాఫీ చేయాలి. పశుగ్రాసం సరఫరా చేయాలి. కొత్త బావుల త్రవ్వకానికీ, పాత బావుల మరామతుకు సబ్సిడీ ఇవ్వాలి.

ప్రదేశ కాంగ్రెసు ప్రచార శిబిరాన్ని చిత్తూరులో జరపాలని కోరుతూ, దినికి తగిన ఏర్పాట్లు చేయుడానికి కార్యవర్గానికి అధికారం ఇచ్చారు.

చిత్తూరులోని కేంద్ర ఆసుపత్రిలో రోగులకు ప్రస్తుతం చాలడంలేదని, ప్రభుత్వం తగు విచారణచేసి, లోపాలను సవరించి, వైద్య సదుపాయాలు సరిగా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో ముఖ్య వ్యాపారం పెదర్కన్నప్పై బెల్లం అమ్మకాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారనీ, బెల్లానికి గిట్టుబాటు ధరలు నిర్ణయించి ఎగుమతికి తగు అవకాశం కల్పించాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించారు. పారుదల రాష్ట్రంలో బెల్లంపై కొనుగోలుపన్నులేదని, బెల్లం పరిశ్రమను కుటీర పరిశ్రమగా భావించి ఈ పన్నును రద్దుచేసి పోటీకి నిలిచేటట్లు చూడాలనీ, ఈ విషయమై ప్రభుత్వంతో జరిపిన రాయబారాలు ఫలించకపోవడం విచారకరమనీ ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు కొందరు ఇంకా చందాలు ఇవ్వలేదనీ, చందాలు ఇవ్వనివారిని ప్రదేశ కాంగ్రెసువారు అభ్యర్థులుగా నియమించరాదనీ కూడా కోరారు.

సంఘ కార్యదర్శి శ్రీ కోటగిరి వీరయ్య అధ్యక్షత వహించారు. 1959—60 సంవత్సరాని కివ్వవలసిన దుస్తులు వెంటనే ఇప్పించవలసినదిగాను, 1962 మార్చి లోపల 1960—61 సంవత్సరాని కివ్వవలసిన దుస్తులిప్పించవలసినదిగాను పురపాలక సంఘాన్ని అభ్యర్థించారు. తదనంతరం ఈ దిగువవారిని కార్యవర్గానికి ఎన్నుకున్నారు:— అధ్యక్షుడు: శ్రీ బి. వి. పాపయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ జె. లక్ష్మయ్య, కార్యదర్శి: శ్రీ కప్పల రామయ్య, సహాయకార్యదర్శి శ్రీ కూరపాటి ఆనందరావు, మరి ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

చిత్తూరు పురపాలక సంఘ కార్మికుల తీర్మానాలు

పురపాలకసంస్థ కార్మికసంఘ కార్యవర్గ సమావేశంలో, ఈ సంఘాన్ని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధ సంస్థగా పడుస్తున్న ఆంధ్ర పురపాలక సంఘాల స్థానికసంస్థల జాతీయ కార్మిక సంఘానికి శాఖగా వ్యవహరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ...

రాష్ట్రాంతర రవాణా అనుమతులు

కడపజిల్లా లారీ, బస్సు యజమానుల విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 18— మైసూరు రాష్ట్రానికి రవాణాకు ఆంధ్రప్రదేశ్ అంతటిలో 30 లారీలకు మాత్రమే అనుమతులు ఇచ్చారనీ, ఇంకా ఎక్కువ లారీలకు అనుమతులు ఇవ్వాలనీ, ఒక్క కడప జిల్లాలోనే 250 లారీలు ఉన్న కారణంగా కనీసం 50 లారీలకైనా రాష్ట్రాంతర రవాణాకు అనుమతులు ఇవ్వాలనీ జిల్లా లారీ బస్సు యజమానుల సంఘం రవాణా కమీషనరుకు విజ్ఞప్తి చేశారు.

ఇంకా కాంపౌండింగ్ ఫీజు చెల్లించడానికి గడువు 30 రోజులు పొడిగించాలనీ, లారీలు ఏ జిల్లాలలో ఉన్నవో ఆ కాలానికి రాష్ట్రాంతర రవాణా ... ఇవ్వాలని, ... సమర్పించవలసిన ... ఇవ్వాలనీ కూడా విజ్ఞప్తి చేశారు.

కాళహస్తిలో గోదాము శంకుస్థాపన

కాళహస్తి, సెప్టెంబరు 18—కాళహస్తి సహకార మార్కెటింగు సంఘ గోదాము శంకుస్థాపనోత్సవం తిరుపతి సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. వెంకోబరావు అధ్యక్షతన జరిగింది. సంఘ అధ్యక్షుడు శ్రీ ప్రతాప సుందరరామిరెడ్డి స్వాగతం చెప్పారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటకృష్ణయ్యనాయుడు శంకుస్థాపనచేస్తూ ఇట్లా ప్రసంగించారు:—ఈ సంఘం ఇతర అనేక సంఘాలకంటే బాగా పనిచేస్తున్నది. గోదాము నిర్మాణాన్ని శీఘ్రంగా జరపాలి. దీనిద్వారా రసాయనిక ఎరువులు, పంపుసెట్లు, వ్యవసాయ పరికరాలు, తదితర అవసరవస్తువులు తెప్పించుకొని రైతులకు సహాయం చేయాలి. పరపతి సంఘాలు, ధాన్యాలపై అప్పులు ఇవ్వవచ్చు. వారికి కేంద్ర బ్యాంకు సహాయం సరిగా లభిస్తుంది."

శ్రీ వెంకోబరావు ఇట్లా అన్నారు:—ఈ జిల్లాలో ఇటువంటి సంఘాలు 12 ఉన్నాయి. ఈ సంఘం బాగా పనిచేస్తున్నది. ధాన్యాలు ఇటువంటి సంఘాలు విలువచేసికె, మంచి ధరకు ఆధాన్యాన్ని అమ్మి రైతులకు లాభం సమకూర్చడం అవసరం. ధాన్యంపైన పరపతి లభింపచేయ వచ్చు. అదే యీసంఘాల ఆశయం. ఈ సంవత్సరం ఈగోదాముకు రూ 21వేలు మంజూరు అయినవి. ఇదే తాలూకాలోని చెంబేడు బ్రాహ్మణపల్లి గ్రామాలలోకూడా రెండు గిడ్డంగులు కట్టడానికి రూ. 10 వేల చొప్పున మంజూరు అయినవి. వీటిని శీఘ్రంగా నిర్మింప చేయుటం డైరక్టర్ల బాధ్యత. (మ. వి.)

అమ్మకం పన్నుపై ఆర్థికమంత్రి హామీలు

అమలు కానందుకు కడప పసుపు వర్తకుల నిరాశ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 21—

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టం సవరింపుపై ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇచ్చిన హామీలను కార్యరూపంలో పెట్టే విషయంలో ప్రభుత్వ వైఖరి తమకు నిరాశ నిస్పృహలను కలిగించినదని పట్టణ పసుపు వర్తకసంఘ కార్యవర్గం ప్రకటించినది.

కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములు అధ్యక్షతన ఇటీవల జరిగినది. తీర్మానంలో ఇంకా ఇట్లా ఉన్నది: "ప్రస్తుత అమ్మకం పన్ను చట్టాన్ని సవరించిన ప్రకారం అయితే వర్తకం దెబ్బతింటుంది. సవరణ బిల్లును వర్తకుల సలహా లేకుండా ఆమోదించారు. బిల్లును ఆమోదించిన తరువాత ఈ బిల్లును ముద్రించిన గెజిట్‌లను ప్రచురించారు. ఈ విధంగా వర్తకుల శ్రేయస్సును దృష్టితో పెట్టుకోకుండా అమ్మకం పన్ను బిల్లును రూపొందించారు. రాజ్యాంగం కల్పిస్తున్న అవకాశాలనూ, భద్రతలనూ, ఉద్యోగులు ఇచ్చిన హామీలనూ లెక్క చేయలేదు. ముగించిన పద్దు పుస్తకాలు ఆరేళ్ళవి బయటకు తీయించాలనడం మరీ శోచనీయం. ఈ కార్యకలాపాలకు ఒక అంతూ అంటూ ఉంటుందో లేదో ఎవరికీ తెలియదు. దీనివల్ల వర్తకులకు మనశ్శాంతి కరువు అవుతుంది. ఇంకా పన్నులు తనిఖీ కేంద్రాల (చెక్ పోస్టులు)లో వసూలు చేయడం, అప్పీలు హక్కు లేకుండా చేయడంవల్ల వర్తకులపై ఉద్యోగుల అధికారం చెలాయింపు ఎక్కువవుతుంది. కాబట్టి ప్రభుత్వం పునః ఆలోచనలు జరిపి అమ్మకం పన్ను సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము."

చిత్తూరు కన్నన్ పాఠశాల

చిత్తూరు, సెప్టెంబర్ 16—కన్నన్ ఉన్నత పాఠశాల అధ్వర్యాన స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. సుబ్బరాజు అధ్యక్షతన కన్నన్ జయంతి జరిగినది. వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్‌సభ్యుడు శ్రీ వి. కె. రాజగోపాల అయ్యంగార్ మాట్లాడుతూ నేటి విద్యావిధానంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల పాత్రను వివరించి ఉపాధ్యాయులకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వవలసిన ఆవశ్యకతను వివరించారు.

పాఠశాల స్థాపకుడు శ్రీ బి. సుబ్రహ్మణ్యం శెట్టి స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. పార్థసారథి నివేదికను చదివారు. బహుళార్థసాధక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వెంకటరామరెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు.

పశువుల ద్వారా 80 వ్యాధులు మానవులకు సంక్రమిస్తవి

తిరుపతి, సెప్టెంబరు 19—మానవులకు సాధారణంగా వచ్చే వ్యాధులలో 80 వ్యాధులు పశువుల ద్వారా వ్యాపిస్తవి, ఇక్కడి పశువైద్య కళాశాల ప్రిన్సిపాలు డా. రాజులు, ఆంధ్ర విద్యార్థి సంఘంలో ప్రసంగిస్తూ వివరించారు. పశువైద్యం, మానవవైద్యం కలిసి చదువుకోవాలని లవణాను చేసుకోవలెనని రెండు పరస్పర సంబంధికాలేనని అన్నారు.

నగరి సమితి స్థాయి సంఘాలు

నగరి, సెప్టెంబర్ 18—నగరి పంచాయతి సమితి మూడు, వడు స్థాయీ సంఘాలలో కాళీపడిన సభ్యుల ఎన్నికలు సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరాజు అధ్యక్షతను జరిగి ఈ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మూడవ స్థాయీ సంఘం: శ్రీ ఎ. ...

పట్నం ఉన్నత పాఠశాల

ముదిగుబ్బ, సెప్టెంబరు 18—పట్నం పరిషత్ ఉన్నత పాఠశాల సారస్వత సంఘం, పార్లమెంటు, సైన్సు క్లబ్, రెడ్‌క్రాస్ సంఘాల ప్రారంభోత్సవం పెనుకొండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. రామచంద్రన్ అధ్యక్షత వహించి పార్లమెంటును ప్రారంభించారు. అనంతపురం కళాశాల ఆంధ్రోపన్యాసకుడు శ్రీ రత్నాకర బాలరాజు సారస్వత సంఘ ప్రారంభోత్సవం చేస్తూ, సాహిత్యం, సారస్వతం, కవి, పండితుడు అనే మాటల అర్థం విశదీకరించారు. శతక వాఙ్మయాన్ని గురించి ముచ్చటించారు. ముదిగుబ్బ బ్లాకు అభివృద్ధి ఆఫీసరు శ్రీ ఎల్. సూర్యచంద్రారెడ్డి వైజ్ఞానిక సంఘానికి ప్రారంభంచేస్తూ, పాఠశాల వైజ్ఞానిక అభివృద్ధికి కావలసిన తోడ్పాటును చేయగలమన్నారు. కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన డా. బి. వి. చలపతి రెడ్‌క్రాస్ సంఘాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ నరసింహారావు వందన సమర్పణ చేశారు. వైజ్ఞానిక పోటీలు, విచిత్ర వేషధారణపోటీలు ఆటల పోటీలు జరిగినాయి. గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు.

వెంకటగిరికోట పాఠశాల

వి. కోట, సెప్టెంబర్ 18—పలమనేరు తాలూకా వి. కోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభోత్సవం రామకుప్పం సమితి అధ్యక్షుడు శ్రీ సి. ఎం. రామమూర్తి అధ్యక్షతన జరిగినది. శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వేంకటసుబ్బయ్య స్వాగతం చెప్పారు. పాఠశాల భవన నిర్మాణ సంఘ సభ్యులు శ్రీ ఖాదర్, ...

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

కృష్ణాజిల్లా పరిషత్-చిలకలపూడి

కృష్ణాజిల్లా పరిషత్తు పంచాయతీ సమితులలో గ్రామ సేవికల ఉద్యోగములకు ది 10—10—61 వరకు దరఖాస్తులు కోర బడుతున్నవి. అర్హతగలిగిన అభ్యర్థులు పిలువ బడినప్పుడు కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసులో జిల్లా సెలక్షను కమిటీ ఎదుట యింటర్వ్యూ నిమిత్తము తమ స్వంత ఖర్చులతో హాజరు కావ లయును. సెలక్టు అయిన అభ్యర్థులు శిక్షణ పొందవలెను. దరఖాస్తులు ఈ దిగువ వివరము లతో పంపుకొనవలెను.

1. అభ్యర్థి పేరు:
2. తండ్రి పేరు:
3. ప్రస్తుత చిరునామా:
4. స్థిర నివాసపు చిరునామా:
5. పుట్టిన స్థలము—తేదీ:
6. విద్యార్హతలు మరియు సాంకేతిక విద్యార్హతలు:
7. గత సంవత్సరములలో అభ్యర్థి ఒక సంవత్సరముపైగా నివసించిన స్థలముయొక్క చిరునామా.
8. లోగడ ఉద్యోగములో ఉండినచో వాటి వివరములు:

దరఖాస్తులు కింద సంతకము చేసినవారికి పైన సూచించిన తేదీలోగా పంపవలయును. యోగ్యతాపత్రముల నకళ్ళు మాత్రమే బాధ్యతాయుతమయిన ఆఫీసరుగారి సంతకముతో అటెస్టు చేయించి జతపరచి పంప...

కంపెనీ మీటింగు

ది బాంక్ ఆఫ్ చిత్తూరు లిమిటెడ్

(సభ్యుల లయబిలిటీ పరిమితమైనది)
రిజిస్టర్డు ఆఫీసు:
138/8, బజార్ స్ట్రీట్,
చిత్తూరు.

1956 కంపెనీ చట్టము (సవరించినది)లోని 257 (1a) సెక్షన్ ప్రకారము నోటీసు

ఇద్దరు డైరెక్టర్లు పదవీ విరమణ చేసినందు వలన ఏర్పడిన ఖాళీలను భర్తీచేయడానికి 30 సెప్టెంబరు 1961 మధ్యాహ్నం ఒంటి గంటకు రిజిస్టర్డ్ ఆఫీసులో 14వ వార్షిక మహాసభ జరుగుతుందని, ఈ క్రిందివారు డైరెక్టరు పదవికై తమ అభ్యర్థనను పంపినారని, పై కంపెనీ వాటాదార్లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1. శ్రీ కె. ధర్మయ్యచెట్టి, తిరుపతి, చిత్తూరు జిల్లా.
2. శ్రీ ఎస్. చంగల్‌రెడ్డి, ఎంబవల్లె, పాకాల, చిత్తూరు జిల్లా.
3. జనాబ్ మహమ్మద్ పాషా సాహెబ్, కుప్పం, చిత్తూరు జిల్లా.
4. శ్రీ జయరామరావు, ఆర్. పాపర్, కాళహస్తి, చిత్తూరు జిల్లా.
5. శ్రీ వి. వెంకటరత్నం, బి. ఎస్‌సి., బి. ఎల్. అడ్వొకేటు, తిరుత్తని, చెంగల్పట్టు జిల్లా.
6. శ్రీ కె. వెంకటనరసరాజా, బి. ఏ. బి.ఎల్. ...

ప్రభుత్వ ఆస్పత్రుల నర్సులకు శలవులు

కుమారి ఎతెల్‌థారే విజ్ఞప్తి

ప్రొద్దుటూరు పారిశ్రామికవాడ సభ్యుల సంఘ ప్రారంభోత్సవం

1962 లో కేంద్రం నిర్మాణం పూర్తి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 21—ప్రొద్దుటూరు లఘు పరిశ్రమల యజమానుల సంఘానికి పారిశ్రామిక వాడలశాఖ డైరెక్టరు శ్రీ జె. శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు. కడపజిల్లా కలెక్టరు శ్రీ యం. గోపాలకృష్ణన్ అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీరామమూర్తి ఇట్లా ప్రసంగించారు: "మనదేశంలో చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఒక నిర్ణీత స్థానం ఇచ్చారు. వాటిని ప్రోత్సహించే నిమిత్తం దేశమంతటా పారిశ్రామిక వాడలు నెలకొల్పుతున్నారు. ప్రప్రథమంగా 1955 లో యీ విషయమై ప్రభుత్వం తలపెట్టినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1957 లో విశాఖపట్టణం, సామర్లకోట, విజయవాడ, సనత్‌నగరం, నంద్యాలలలో సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో 5 పారిశ్రామిక వాడలను ప్రారంభించ తల పెట్టినది. ప్రథమంలో అభివృద్ధి కొంత మందకొడిగా సాగింది. కాని రాను రాను కొంత చైతన్యం కలుగడంవల్ల 1959 లో వరంగల్లులోను, 1960 లో కడపలోను, 1961 లో చందూలాల్‌బర్‌దారి (హైదరాబాదు) లోను ఈ వాడలు ప్రారంభించవలసిన అవసరమేర్పడినది."

"పారిశ్రామిక వాడల పరిపాలన కవసరమైన అన్ని వసతులూ కల్పించారు. పెద్ద వాడలలో తపాలా సౌకర్యాలు, బ్యాంకు సౌకర్యాలు చేశారు. ప్రతి పారిశ్రామిక వాడలోనూ ముడి పదార్థాల గిడ్డంగి నెలకొల్పి, ఆ వాడలోని వివిధ పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు సరఫరా చేస్తున్నారు. యజమానులు ప్రథమంలో కొంత సంకుచిత ప్రవృత్తితో ఎక్కువ శ్రద్ధాసక్తులు చూపెట్టలేదు. నూతన సంస్థలపట్ల ఆసక్తిని కలుగచేయడానికి ఎంతో కృషి చేయవలసి వచ్చినది. కానీ వీటి ప్రయోజనం గ్రహించిన పిమ్మట వర్తక ప్రముఖుల దృష్టి వీటిపై మరలినది. ఫలితంగా దరఖాస్తులు వెనువెంటనే రాసాగినవి. రెండు సంవత్సరాల కాలంలోనే సనత్‌నగర్ పారిశ్రామిక వాడలో 30 పరిశ్రమలనుండి 57 వరకూ పెంచారు. 18 దరఖాస్తులు నిల్వలో వున్నవి. త్వరలోనే వాడను విస్తృతంచేసే ఆలోచన వున్నది. వరంగల్లు విజయవాడ పారిశ్రామిక వాడలు కొంత అభివృద్ధి చెందినాయి."

"ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన అభ్యుదయాన్నిబట్టి—పారిశ్రామిక వాడల విషయంలో—రాష్ట్రంలోని పెక్కు ప్రదేశాల నుంచి యీలాంటి వాడలను నెలకొల్పాలని అభ్యర్థనలు వస్తూనే వున్నవి. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికాభివృద్ధికై పారిశ్రామిక వాడలు ముఖ్య సాధనగా ఏర్పడినవి. కానీ ప్రభుత్వానికి పరిమితమైన ఆర్థిక పరిస్థితులలో విరివిగా వాడలను నెలకొల్పడం అసాధ్యమైన పని. కాబట్టి ఉత్సాహం చూపెట్టిన ప్రదేశాలలో పారిశ్రామిక వాడలను నెలకొల్పే ఉద్దేశంతో పారిశ్రామికశాఖ ఒక నూతనమైన విధానం—ప్రభుత్వ సహాయంగల పారిశ్రామిక వాడల ఏర్పాటు పద్ధతి రూపొందించినది. ఈ ప్రణాళికలో ప్రభుత్వం, పారిశ్రామికులు సంయుక్తంగా పరిశ్రమను నెలకొల్పడమే ప్రధానాంశం. ప్లాను సంపాదించడానికి, నీటి సరఫరా కలిగించడానికీ, ...

...కంగా బ్యాంకు ఎట్లా తోడ్పడగలదో వివరించారు.

కలెక్టర్ శ్రీ గోపాలకృష్ణ ప్రసంగిస్తూ విరివిగా ఖనిజ సంపదగల కడప జిల్లాలో—ముఖ్యంగా ప్రొద్దుటూరు పట్టణంలో పారిశ్రామిక వాడను నెలకొల్పడం హర్షనీయమనీ, తాము శక్తికొలది సహాయ సహకారాలను అందజేయగలమనీ అన్నారు.

సహాయ కార్యదర్శి శ్రీ ఓ. శంకర నారాయణరావు వందనాలు సమర్పించారు.

(మ. వి.)

అమెరికా సోషలిస్టు కుమారి మార్గోస్కిన్నర్

భారతదేశంనుండి వెళ్ళిపొమ్మని దేశీయాంగశాఖ ఉత్తర్వు

(ఆం. ప్ర. విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21—అంతర్జాతీయ సోషలిస్టు మాసపత్రిక "మాన్ కైండ్" సంపాదకవర్గంలో సభ్యురాలయిన అమెరికా సోషలిస్టు కుమారి మార్గోస్కిన్నర్ భారతదేశం వదలిపెట్టి వెళ్ళిపోవాలని దేశీయాంగశాఖ ఉత్తర్వు జారీ చేసింది.

కుమారి స్కిన్నర్ నేడు యీ విషయం పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడిస్తూ, తను తక్షణం భారతదేశం వదలి బొంబాయి నుంచి విమానంలో న్యూయార్క్‌కు వెళ్ళిపోవాలని, ఆ తర్వాత మళ్ళీ భారతదేశంలో ప్రవేశించరాదని పై ఉత్తర్వులో పేర్కొన్నట్లు తెలియజేశారు.

ఈలోగా హైదరాబాద్ పోలీసులు ఒక ఉత్తర్వు పంపుతూ తను హైదరాబాద్ వదలి ఎక్కడికి వెళ్ళకూడదని, రాజకీయ పక్షాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అనుమానించిన ఎవ్వరితో కూడా సంబంధాలు పెట్టుకోరాదని నిషేధించినట్లు కుమారి స్కిన్నర్ వెల్లడించారు.

ధూల్‌పేటలోని తన నివాస గృహంపై పోలీసులు నిఘా పెట్టారని, పోలీసులు తన్ను వెన్నాడుతున్నట్లు కూడా చెప్పారు.

3 నెలలపాటు చెల్లుబడి అయ్యే విదేశీ యాత్ర అనుమతి పత్రంపై తను క్రిందటి ఫిబ్రవరిలో భారతదేశానికి వచ్చినట్లు చెప్పారు. పత్రికలో పని చేయడంకోసం మరికొంత కాల వ్యవధి ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకోగా, దానికి సమాధానంగా దేశంనుండి వెళ్ళి పొమ్మని ఉత్తర్వు వచ్చిందని ఆమె తెలియజేశారు.

ఈ సందర్భంలో, లోగడ 1959 లో ఒక దఫా తనపై తీసుకొన్న చర్యకు ప్రభుత్వం కారణాలు తెలియజేయలేదని, పార్లమెంటులోని సోషలిస్టు సభ్యులు డాక్టర్ లోహియా యీ విషయాన్ని బహిరంగంగా ప్రస్తావించారని కూడా చెప్పారు.

భూకమతాల గరిష్ఠ ప్రమాణం బిల్లు

ప్రతికూల ప్రదర్శకుల అరెస్టు

సెంట్రల్ బ్యాంకులో నమ్మకద్రోహం

రూ 226 వేలు అపహరణ

గౌహతి కళాశాల విద్యార్థుల సమ్మె

రాష్ట్ర వ్యాపిత సమ్మెకు నిర్ణయం

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్

సూళ్ళూరుపేటలో ఆపాలని విజ్ఞప్తి

ప్రణయ హత్యలు

శ్రీ హరికోట, వేనాడ్‌దీవి అభివృద్ధి

ఐ. యన్. ఎ. లో పాల్గొన్న వారంతా రాజకీయబాధితులే

తోటపల్లిలో సమితి పొదుపు ఉద్యమం

కడప పారిశ్రామికవాడ సభ్యుల సంఘం

ఇరానుమాలో పోలీసుల దౌర్జన్యం

ఉత్కల్ సహకార సంఘాధ్యక్షుని చర్య

అనంతపురం సెషన్సు న్యాయస్థానంలో అప్పీలు

అక్టోబరు 2 న దుకాణాల సిబ్బందికి శలవు

శ్రీ కాంచీ దేవాలయములు

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. ఆలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగల వన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, విశాలాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి', ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

చిట్ టెండరు నోటీసు నం. 1/61

జిల్లా పరిషత్, నెల్లూరు

దిగువ తెలిపిన పనులకు నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు ఈ జిల్లా రిజిస్టర్డు కాంట్రాక్టరుల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పరిషత్, నెల్లూరు వారిచే 6—10—61 మ. 3 గం. వరకు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో తీసుకొనబడును.

2. టెండరు డాక్యుమెంట్లు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో నగదు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు 4—10—61 వరకు తీసుకొనబడును.

3. టెండరుతో కట్టవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్టు దిగువ తెలుప బడినది. వదరు సొమ్ము "జిల్లా పరిషత్ జనరల్‌ఫండ్సు" కు చెల్లించి, చలాను టెండరుతో జతపరచి పంపవలెను.

4. టెండర్లు ఆదేరోజు అనగా, 6—10—61 సా. 4 గం. లకు తెరువ బడును.

పనుల జాబితా

వ. నం.	పనిపేరు	టెండరు స్వభావం	ధరావతు డిపాజిట్టు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6
			రూ.	రూ. న.పై.	
1.	గూడూరులో జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు ఆరు క్లాసు రూములు కట్టుట	కోటెట్‌రేట్సు పద్ధతి	1,174—	10—20	8 నెలలు
2.	గూడూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణము	డిటో	630—	5—10	డిటో
3.	గూడూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు వర్కుషాపు నిర్మాణము	డిటో	230—	2—04	డిటో
4.	గూడూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు స్మిత్‌షెడ్డు నిర్మాణము	డిటో	200—	2—04	డిటో
5.	కందుకూరు జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు నాలుగు క్లాసు రూములు నిర్మాణము	డిటో	835—	5—10	డిటో
6.	కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు లేబరేటరీ స్టోరురూముల నిర్మాణము	డిటో	333—	5—10	డిటో
7.	కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు క్రాఫ్టుహాలు నిర్మాణము	డిటో	310—	5—10	డిటో
8.	కనిగిరి జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు అయిదు క్లాసు రూముల నిర్మాణము	డిటో	925—	10—20	డిటో
9.	కనిగిరి జిల్లా పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	580—	5—10	డిటో
10.	సింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణం	డిటో	619—	5—10	డిటో
11.	ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	680—	5—10	డిటో

ఎస్. బాబురావు.
ఎగ్జిక్యూటివ్ యింజనీర్.



వైమానికదళ రిజర్వు

1952 రిజర్వు అండ్ ఆక్సిలియరి ఎయిర్ ఫోర్సెస్ ఆక్టు సెక్షన్ 11 క్రింద దిగువ తెలిపిన అర్హతలుగల ప్రతి భారత పౌరుడు **నిర్ణీత దరఖాస్తు ఫారం పూర్తి చేసి 1961 సెప్టెంబరు 30 వ తేదీలోగా తగిన అధికారికి దాఖలు చేయవలసివున్నది.**

(1) ఎయిర్ క్రాఫ్టు లేక తత్సంబంధమైన ఉపకరణములలో రెండు సంవత్సరములకు తక్కువకాని కాలము పనిచేయుచున్న లేక పనిచేసిన టెక్నీషియన్లు అందరు. (2) ఎయిర్ క్రాఫ్టు లేక ఎయిర్—బోర్న్ ఆర్మమెంటులో రెండు సం.లకు తక్కువ కాని కాలము పనిచేయుచున్న లేక పనిచేసిన అందరు టెక్నీషియన్లు. (3) ఆకాశములో లేక భూమిమీద ఎయిర్ క్రాఫ్టు కంట్రోలు మరియు రక్షణకై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మరియు తత్సంబంధమైన యితర సర్వీసులలో పని చేయుచున్న లేక ఎప్పుడైన పనిచేసిన అందరు వ్యక్తులు. (4) ఎయిర్ క్రాఫ్టు ఆపరేషనుల ప్లానింగు, నిర్వహణ నిమిత్తం లేక ఆకాశములోను, భూమిమీదను ఎయిర్ క్రాఫ్టు రక్షణ పనుల నిమిత్తం మెటియరొలాజికల్ సర్వీసుల సంబంధిత నియమితులైవున్న లేదా యిదివర కెప్పుడైనా నియమించబడివున్న అందరు వ్యక్తులు. (5) ఏవియేషన్ స్టోర్సు రవాణాలోనూ, ప్రావిజనింగు, వసతి మరియు డిస్ట్రిబ్యూషన్ పనులలోవున్న లేదా యిదివర కెప్పుడైనా పనిచేసిన అందరు వ్యక్తులు.

50 సంవత్సరముల వయసునకు మించిన వ్యక్తులకు 1952 ఆక్సిలియరి ఎయిర్‌ఫోర్సు ఆక్టు సెక్షన్ 11 వర్తించదు.

పై అర్హతలుగల వ్యక్తులు తను పూర్తి వివరములను, నిర్ణీత ఫారములో తమ యజమానులద్వారా డిప్యూటీ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్, ఎయిర్ హెడ్ క్వార్టర్సు, న్యూఢిల్లీ వారికి పంపవలసిందిగా కోరబడుచున్నారు.

నిర్ణీత ఫారములు యిదివరకే నిర్ణీత ఏవియేషన్ సెంటర్లకు పంపబడినవి. ఈ ఫారములు డైరెక్టర్ ఆఫ్ రిజర్వ్సు, ఎయిర్ హెడ్‌క్వార్టర్సు, న్యూఢిల్లీ వారివద్ద కూడా ఉచితముగా లభించును.

రక్షణ మంత్రిత్వ శాఖ - భారత ప్రభుత్వము

DA-61/367



క్రీడాలోకం:

కేరళపై ఆంధ్రప్రదేశ్ ఘన విజయం

దక్షిణ మండలం బాడ్మింటన్

హైదరాబాదు, సెప్టెంబరు 21—**దక్షిణమండలం అంతర్రాష్ట్రీయ బాడ్మింటన్ పందాలలో నారంగ్‌కప్ రహమతుల్లా కప్ లకుగాను నేడిక్కడ జరిగిన పోటీలందు ఆంధ్రప్రదేశ్ అన్ని ఆటలూ గెలిచి కేరళజట్టుపై ఘన విజయాన్ని సాధించింది.**

ఆంధ్రప్రదేశ్ మరో పరుసలో మైసూరు మద్రాసు జట్లమధ్య విజేతలను ఎదుర్కొనవలసి ఉంది.

కేరళ ఆటగాళ్ళు ఆంధ్రుల కేమాత్రం పోటీలేకుండా ఉండినారు. నారంగ్ కప్‌కుగాను జూనియర్ పోటీలో హైదరాబాదు నెం 1 జమాల్ ఉల్ హసన్ ప్రత్యర్థులకు ఒక పాయింటు కూడా వదలక వరుసగా రెండు సెట్లలో గెలిచాడు.

పురుషుల సింగిల్సులో మహ్మద్ సంథాని ధీరాజ్ కపాడియా సులభంగా నెగ్గినారు. డబుల్సు పోటీలు కూడా యధేచ్ఛగా సాగాయి.

పోటీల ఫలితా లివి:

జూనియర్సు: జమాల్, యస్. సురేశ్ ధరన్‌ను ఓడించాడు 15—0, 15—0.

పురుషుల సింగిల్సు: మహ్మద్ సంథాని బాలగోపాలన్‌ను 15—2, 15—7 తోను ధీరాజ్ కపాడియా ఫిలిప్ థామస్‌ను 15—6, 15—4 తోను ఓడించారు.

పురుషుల డబుల్సు: రషీద్ ఫరూకీ బంధే అలీలు సురేష్, లారెన్సు జట్టును 15—5, 15—5, తోను ధీరాజ్ కపాడియా మహమ్మద్ జట్టు బాలగోపాలన్, ఫిలిప్ థామస్ జట్టును 15—6, 15—6 తోను ఓడించారు.

కేరళ ఆటగాళ్ళు ఇంగ్లీషు జలసంధి

కూడిన విషయమేమని అయినా, తాము భారతీయ విజయానికి యాసిర్సాక్షితో ప్రయత్నించగలమని మద్రాసునుండి నేడిక్కడకు వచ్చిన భారతీయ మేటి ఆటకాడు ఆర్. కృష్ణన్ చెప్పారు.

భారత జట్టు యితర సభ్యులు నరేష్ కుమార్, ప్రేమ్‌జిత్‌లాల్ జయదీప్ ముఖర్జీ మున్నగు భారత జట్టు సభ్యులు నేడు కలకత్తానుండి యిక్కడికి వచ్చారు. పోటీలు సెప్టెంబర్ 30, అక్టోబర్ 1, 2 తేదీలలో యస్. యస్. సి. ఐ. కోర్టులలో జరుగుతాయి.

ఇంగ్లీషు జలసంధి ఇరువైపులా యీదిన దిట్ట

ప్రపంచంలో ప్రప్రథముడు అర్జంటైనా దేశస్థుడు

డోవర్, ఇంగ్లాండు, సెప్టెంబరు 22—అర్జంటైన్ దేశస్థుడు 42 యేండ్ల ఆంటోనియో అబర్టోండో యీనాటి ఉదయం ఇంగ్లీషు జలసంధిని యిరువైపులా ఏకధాటిగా యీది ప్రపంచంలో యీ కార్యాన్ని సాధించిన ప్రప్రథముడు అనిపించుకున్నాడు. ఆయన సెంట్ మార్గరెట్సు అఘాతంవద్ద గట్టెక్కాడు.

బెంగాల్ వ్యక్తి ప్రజ్ఞ

బ్రోజన్‌దాస్ అనే 30 యేండ్ల వయస్సుగల ఢక్కా వాస్తవ్యుడు యీ దినం ఫ్రాన్సు నుండి ఇంగ్లాండుకు ఇంగ్లీషు జలసంధిని యీది రెండవ రికార్డును స్థాపించాడు.

జూనియర్ ఫైనలులో పంజాబు విజయం

ఢిల్లీ, సెప్టెంబర్ 21—నారంగ్ కప్‌కుగాను ఉత్తర మండల బాడ్మింటన్ జూనియర్ ఫైనల్సులో పంజాబు ఢిల్లీని 2—1 పోటీలతో నిన్న ఓడించింది.

రైల్వేకి విజయం

అంతర్రాష్ట్రీయ ఉత్తర మండల బాడ్మింటన్ పందాలలో రైల్వే జట్టు పంజాబు జట్టును 5—2 పోటీలలో ఓడించి గెలుచుకుంది.

యం. సి. సి. భారత్ పర్యటన

పూనా పోటీ ఆదాయం వరద బాధితుల నిధికి

పూనా, సెప్టెంబర్ 21—యం. సి. సి. కీని భారత విశ్వవిద్యాలయాల జట్టుకును అక్టోబరు 28, 29, 30 తేదీలలో యిక్కడ జరిగే ప్రథమ పోటీ నికరలాభం ముఖ్యమంత్రి వరద బాధితుల నిధికి యితర ధర్మాలకు యివ్వబడునని నేడిక్కడ తెలిసింది.

విరుదు పాకిస్తాన్ భారత విశ్వవిద్యాలయాల మధ్య పోటీ ఏర్పాటుచేసిన పోలీసు జిల్లా సూపరింటెండెంటు శ్రీ యం. యస్. హెబ్లీకరు పూనా పోటీ నిర్వహణ బాధ్యత యీసారి ఒప్పుకొన్నారు. ఈ పోటీ పోలీసు గ్రౌండ్సులో జరుగుతుంది. 20 వేల ప్రేక్షకులకు స్థల వసతిని కలుగజేయుటానికి ఏర్పాట్లు సాగుతున్నాయి.

మదనపల్లి జడ్. పి. హైస్కూలుకు విజయం

మదనపల్లి, సెప్టెంబర్ 20—మదనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకును దివ్యజ్ఞాన సమాజం పాఠశాలకును గత ఆదివారం 17 వ తేదీ జరిగిన క్రికెట్ పోటీలో జిల్లా పరిషత్ పాఠశాల గెలిచింది.

మొదటి ఇన్నింగుతో దివ్యజ్ఞాన సమాజం పాఠశాల 45 పరుగులు రెండవ ఇన్నింగులో 51 పరుగులు చేశారు.

జిల్లా పరిషత్ పాఠశాల 41 మరల 63 పరుగులు గావించి 8 పరుగుల తేడాతో గెలుచుకున్నారు.

గన్ జాలెస్‌పై హోడ్ విజయం

లండన్ వృత్తి టెన్నిస్ పోటీలు

లండన్, సెప్టెంబర్ 21—లండన్ వృత్తి టెన్నిస్ పందాల సెమీఫైనల్సులో మాజీ ఆస్ట్రేలియన్ డేవిస్‌కప్ ఆటకాడు ల్యూహోడ్ ప్రపంచ ఛాంపియన్ పంచోగన్ జాలెస్ (అమెరికా)ను 2 గంటలు 32 నిముషాల సేపట్లో 4—6, 13—11, 6—3, 6—2 తో గెలిచి కడపటి పోటీ చేరుకున్నాడు. హోడ్ శనివారంనాడు రోజ్‌వాల్‌ను ఎదుర్కొనవలసి ఉన్నది. రోజ్‌వాల్ మరొక సెమీఫైనలులో సెంగోనరాను (ఈక్వెడార్) 6—4, 6—4, 6—3 తో ఓడించాడు.

అమెరికాతో పోటీలు కష్టమైనవే

కృష్ణన్ భావం

ఢిల్లీ, సెప్టెంబర్ 21—రాబోవు వారంలో జరుగనున్న అమెరికాతో సాగనున్న డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు గెలవడం కొంత కష్టంగలదనా...

సమితి కార్యదర్శిగా శ్రీ నెహ్రూ ఉండాలి!

వెలింగ్టన్, సెప్టెంబరు 21—న్యూజిలాండ్ మాజీ ప్రధాని ప్రస్తుతం ప్రతిపక్షనాయకుడు శ్రీ వాల్టర్ నాష్, సమితికి శ్రీ నెహ్రూను కార్యదర్శిగా నియమించాలని సూచించారు. "శ్రీ నెహ్రూవంటి ఉన్నత స్థాయిగల వ్యక్తిని నేను ఎరుగను. సమితి పద్ధతిలో ఆలోచించగల వ్యక్తి వారు ఒక్కరే. అయితే భారతదేశం వారిని వదలక పోవచ్చు" అని అన్నారు.

ఉత్తమ నాటక గ్రంథానికి రూ. 500 బహుమతి

పాట్నా, సెప్టెంబర్ 20—తెలుగు భాషలో ఉత్తమ నాటక గ్రంథానికి రూ. 500 బహుమతి ఇవ్వాలని రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కార్యవర్గంవారు తీర్మానించినట్లు తెలుస్తున్నది.

పేర్లు మార్చే దొంగ: నెల్లూరులో అరెస్టు

నెల్లూరు, సెప్టెంబరు 21—దొడ్ల కృష్ణారెడ్డి, జేకబ్, బాబు, ఖాదర్‌బాషా—అనే పేర్లు మారుస్తూ పెక్కు దొంగతనాలు చేసిన నిందితుడు నివాసి మహమద్ యాకూబ్‌ను పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సూర్యనారాయణ, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ యుతులు మహబూబ్ హుసేన్, రామమూర్తి ఇటీవల 'యమునాబాడ్జి' లో అరెస్టు చేసి చోరీ సామాన్లను స్వాధీనం చేసుకున్నారు.

మహమ్మద్ యాకూబ్ మోడరన్ వాచ్ కంపెనీ, కింగ్స్‌వాచ్ కంపెనీలనుంచి రెండు చేతి గడియారాలు, ఎస్. ఆర్. ఆటోమొబైల్స్ కంపెనీ నుంచి రూ. 200 విలువగల కారు సామాన్లు, సీను రేడియో కంపెనీనుంచి రెండు రేడియో స్పీకర్లు, శ్రీ విలింగ్టన్ (పూనా) కు చెందిన బ్యాంక్ అకౌంట్ పుస్తకం, ట్రేడ్ మెంట్లు పరుపు, హోల్డాల్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రెండవ తరగతి మేజిస్ట్రేటు శ్రీ వెంకటేశ్వర రావు విచారణ జరిపి రెండు నెలలు కఠిన శిక్ష విధించారు.

హామర్షెల్డ్‌ను హత్యచేశారని నిరూపిస్తే పారితోషికం

50 వేల డాలర్లు ఇవ్వాలని అమెరికా పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన

వాషింగ్టన్, సెప్టెంబరు 21—**సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షెల్డ్ మృతికి ఎవరైనా ఒక వ్యక్తిగానీ, ఒక ముఠాగానీ చేసిన దుర్మార్గపు చర్యయే కారణమని నిరూపించగల సమాచారాన్ని అందజేసిన వారికి 50 వేల డాలర్ల (17800 పౌన్లు) పారితోషికాన్ని ప్రకటించే ఒక బిల్లును నేడు అమెరికా పార్లమెంటు దిగువసభలో ప్రవేశపెట్టారు.**

న్యూయార్కు నియోజకవర్గం నుండి ఎన్నికైన డెమోక్రాటిక్ పార్టీ సభ్యుడు శ్రీ శామ్యూల్ స్ట్రాటన్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

"శ్రీ హామర్షెల్డ్ మృతి, అనుకోకుండా వచ్చిపడిన ప్రమాదంవల్ల ఏర్పడినది కాదనీ, ముందు ఆలోచించి చేసిన హత్యవల్ల ఏర్పడినదనీ నిరూపించే అవకాశాలు ఉండేటట్లయితే వాటిని తెలుసుకొనడానికై మనం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని చూడడం ముఖ్యమని నా అభిప్రాయం" అని శ్రీ స్ట్రాటన్ చెప్పారు.

సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ మృతికి కారణమైన విమాన ప్రమాదానికి కారణా లేమిటో పరిశోధించి, ప్రకటించడానికి కొన్ని వారాలకాలం పట్టవచ్చునని, ప్రస్తుతం సమితి తరపున ఈ ప్రమాద కారణాల పరిశోధనకై ఉత్తర రొడీషియాలోని ఎండోలా విమానాశ్రయానికి వచ్చి చేరుకున్న నేర పరిశోధక బృందం నాయకుడు లెఫ్టినెంట్ కర్నల్ డోనాల్డ్ ఎగ్ వెల్లడించారు.

శరీర శాస్త్రజ్ఞులు తాము జరుపవలసిన పరీక్షలను నేడు ప్రారంభించారనీ, ఈ పరీక్షలు పూర్తి కావడానికి కొన్ని రోజులు పడతాయని అన్నారు.

శ్రీ హామర్షెల్డ్‌తోపాటు విమాన ప్రమాదంలో మరణించినవారి శవాల నన్నిటినీ దక్షిణ రొడీషియాలోని శాలిస్‌బరీ పట్టణానికి చేరవేస్తారని చెప్పారు.

అస్సాం గిరిజన మహాసభ

వచ్చే ఎన్నికలపై అక్టోబరులో నిర్ణయం

షిల్లాంగ్, సెప్టెంబర్ 20—గిరిజనులకు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్న అస్సాం గిరిజన నాయకుల మహాసభ వచ్చే ఎన్నికలను బహిష్కరించవలెనా లేదా అనే ప్రశ్నను మహాసభ కార్యాచరణ మండలి అక్టోబర్ 6 తేదీ సమావేశంలో నిర్ణయిస్తుంది.

ఇటీవల అయిజాల్ జిల్లా ముఖ్య పట్టణంలో జరిగిన మహాసభ 6 వ సమావేశంలో పై విధంగా తీర్మానించారు.

గత జూన్ మాసంలో జరిగిన మహాసభ సమావేశంలో అస్సాం శాసనసభలోని గిరిజన సభ్యులు అక్టోబర్ 24 తేదీ రాజీనామా యివ్వాలని, ఆ తేదీనుండి సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించాలని తీర్మానించారు.

కాని కొత్త తీర్మానంలో కొన్ని పద్ధతుల మార్పు అవసరమని పేర్కొన్నారు.

తమ ఆశయసాధనకు అహింసాయుత పద్ధతిలో విశ్వాసం కలిగి ఉన్నట్లు మహాసభ మరొకసారి ప్రకటించింది.

లంక మాజీ ప్రధాని ప్రసంగాల సంపుటి

శ్రీ రాధాకృష్ణన్ పీఠికతో ద్వితీయ వర్ధంతికి ప్రచురణ

కొలంబో, సెప్టెంబర్ 19—లంక మాజీ ప్రధాని భండారనాయకే రెండవ వర్ధంతి సందర్భంగా, లంక ప్రభుత్వం ఆయన ప్రసంగాల వేయిపుటల సంపుటాన్ని ప్రచురించింది.

ఈ సంపుటానికి వ్రాసిన పీఠికలో భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ శ్రీ భండారనాయకే జీవితంలో వెలసిన సిద్ధాంతాలు ఇప్పటి తరంవారిని ఉత్తేజపరుస్తాయని ఆశిస్తున్నా నన్నారు.

ఈ సంపుటంలో శ్రీ భండారనాయకే 29 సంవత్సరాల రాజకీయ జీవితంలో వివిధ విషయాలపై చేసిన ప్రసంగాలు, శాసన మండలిలో చేసిన ప్రసంగాలు వున్నాయి.

ఈ నెల 26 వ తేదీన జరిగే ఈ ద్వితీయ వర్ధంతినాడు ఉదయం 7—55 కి ద్వీపమంతటా రెండు నిమిషాలపాటు మౌనం పాటిస్తారు. కొలంబోకు 30 మైళ్ళలోని హొరగొల్లాలోని ఆయన సమాధివద్ద గవర్నర్ జనరల్ ఆలివర్ గుణతిలకే అధ్యక్షతన బహిరంగ సభ జరుగుతుంది.

ప్రాథమిక పాఠశాలల పాఠ్యపుస్తకాల పంపిణీ

అన్ని స్థానిక సంస్థలకు బాధ్యత

హైదరాబాదు, సెప్టెంబరు 22—**జాతీయం చేసిన పాఠ్య పుస్తకాలు, ఇతర ప్రభుత్వశాఖల ప్రచురణలను ఈ సంవత్సరం నుండి సమితులు, జిల్లా పరిషత్తులు, పురపాలక సంఘాల ద్వారా పంపిణీ చేయించనున్నామని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఒక ప్రకటన చేశారు.**

ఈ ప్రకటన రీత్యా పాఠ్య పుస్తకాలను సమితి ప్రాంతాలలో పంచాయితీ సమితులు సమితులు లేని ప్రాంతాలలో జిల్లా పరిషత్తులు పట్టణాలలో పురపాలక సంఘాలు, గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక జిల్లా విద్యాశాఖ ఉద్యోగులు పంపిణీ చేస్తారు. ఈ పుస్తకాలను సక్రమంగా అమ్మి ప్రజలకు సౌకర్యం కలిగించే బాధ్యత ఆయా విక్రయ సంస్థలపై ఉంది. ఈ కార్యక్రమం సఫలీకృతం కావాలంటే పాఠశాలల అధిపతులు, స్థానిక సంస్థలతో సహకరించవలసిందిగా పై ప్రకటనలో ఉంది.

విక్రయ కేంద్రాలలో పెక్కు వర్గీ ఉండకుండా చూచేందుకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తమ పాఠశాలలకు అవసరమైన పుస్తకాలను విక్రయశాలల నుండి, టోకుగా తెప్పించుకొని, ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విద్యార్థులకు అందజేయవచ్చు.

రష్యాలో శతవృద్ధులు

మాస్కో, సెప్టెంబరు 21—సోవియట్ రష్యాలో నూరేళ్ళు అంతకు పైబడినవారు మొత్తం 21,708 మంది ఉన్నారట. కాకసస్ ప్రాంతంలోనే 7357 మంది ఉన్నారట. మొత్తం ఆరు ప్రాంతాలలో శతాధికులు హెచ్చుగా ఉన్నారనీ, దేశంలో సరాసరి ఆయుర్దాయం 68 ఏళ్ళని టాస్ ప్రకటించింది.

ప్రాణహిత నది వరదలు

హైదరాబాదు, సెప్టెంబరు 21—సెప్టెంబరు 16 నుండి అదిలాబాదు జిల్లా తూర్పు సరిహద్దులలో (మహారాష్ట్ర) ప్రాణహిత నదిలో వరదలు సంభవించాయి. సెప్టెంబరు 17 న నది వరదలు అన్నారం గ్రామంలో ప్రవహించి 30 గృహాలు నష్టమైనవి. ఈ గ్రామంలోని ఉదాస్త్రులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ నదీ తీరప్రాంతాలవారందరినీ ప్రభుత్వ సిబ్బంది హెచ్చరిస్తూనే ఉంది. ఇంతవరకూ ఏలాటి ప్రాణహాని సంభవించ లేదు. తీరప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి చెన్నూరుపోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ పోలీసుల సహాయంతో హెచ్చు శ్రద్ధ చూపుతున్నారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."



పగంధరకంటె తక్కువకే
15 రోజుల వరకే
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్వీస్ నిర్మాణం. 10 సంవత్సరములకు గ్యారంటీ. సైజు 10½"



జ్యూయెల్ క్రోమ్ రు. 38.
15 జ్యూయెల్స్ క్రోమ్ రు. 48.
17 జ్యూయెల్స్ క్రోమ్ రు. 58.
21 జ్యూయెల్స్ క్రోమ్ రు. 68.
ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY-1



Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 ★ సంచిక: 261 ★ విజయవాడ ★ 23-9-1961 ★ శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

	ఆధికారికయుక్తులగు ఏజెంట్లుగుల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

801 759

విలాస పురుషుడు

పారిస్, సెప్టెంబర్ 21:— పర్షియాలోని భక్త్యారీతెగకు నాయకుడైన రాకుమారుడు ఫైబర్ ఖాన్ ప్రపంచం అంతటిలోను ఎక్కువ వధువులు కలిగి వాటికోచక్కగా ముస్తాబయ్యే వ్యక్తిగా పరిగణించబడాలని అభిలషిస్తున్నారు. 38ఏళ్ల ప్రాయంగల ఈ రాకుమారునకు 465 సూట్లు, 714 టైలు, 534 షర్టులు, 150 టోపీలు వున్నవి. ఇవిచాలకపారిస్‌లో ఇంకాకొన్ని కొంటారట.

రాష్ట్రంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి ఖనిజ సంపద వినియోగం

ప్రభుత్వం దీనికి కృషిచేస్తుందని లఘుపరిశ్రమల కార్పొరేషన్ ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

—:x:—

తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రమంతటా స్థాపించదలచిన పరిశ్రమలకు సుమారు రు. 200 కోట్లు ఖర్చు కాగలదని వివరణ

—:x:—

త్వరలోనే చేతి పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కూడా నెలకొల్పనున్నట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 22:—

లఘుపరిశ్రమల అభివృద్ధి నిమిత్తం రాష్ట్రంలోని ఖనిజ సంపత్తిని వినియోగించడానికి ప్రభుత్వం కృషిచేయగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ప్రకటించారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌ను ప్రారంభోత్సవం చేస్తూ తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రమంతటా స్థాపించదలచిన వివిధ పరిశ్రమలకు 200 కోట్ల రూపాయల వరకు ఖర్చుకాగలదని పేర్కొన్నారు.

రాష్ట్రంలో విరివిగా పరిశ్రమల స్థాపనకు అవసరమైన వాతావరణాన్ని కల్పించామని, అయినప్పటికీ చేయవలసిన కృషి యింకా చాలావుందని ముఖ్యమంత్రి అన్నారు.

నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ఆశయమని చెప్తూ, ఇందుకు భారీ, మధ్యతరగతి పరిశ్రమలకంటె లఘుపరిశ్రమలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడెంతో సుదినమని, లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అన్నివిధాలా హర్షించదగిన విషయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఇప్పటికే పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర ఖనిజ సంపద అభివృద్ధి కార్పొరేషన్లను ప్రభుత్వం నెలకొల్పిందని, త్వరలోనే చేతి పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌ను కూడా స్థాపించగలమని శ్రీ సంజీవయ్య వెల్లడిచేశారు.

నిరుద్యోగ నివారణకు భారీ, మధ్యతరగతి పరిశ్రమలకంటె లఘుపరిశ్రమలు ఎంతో ఉపయోగకరమని చెపుతూ ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు:

"30 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏదైనా ఒక భారీ పరిశ్రమను నెలకొల్పితే సుమారు 20 వేలమందికి ఉద్యోగాలు లభిస్తాయి. కాని ఇదే మొత్తాన్ని లఘుపరిశ్రమల అభివృద్ధికి వినియోగించినపక్షంలో 50 వేలమంది వరకు పనిదొరుకుతుంది. భారీ పరిశ్రమలకు, లఘుపరిశ్రమలకు మధ్య వున్న తేడా ఇదే".

హైదరాబాదువద్ద నెలకొల్ప నున్న భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీని ప్రస్తావించి, ఈ ఫ్యాక్టరీకి అనుబంధంగా 30 పరిశ్రమలు ఏర్పడగలవని అన్నారు. అనుబంధ పరిశ్రమల సహాయార్థం భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీవద్ద ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక ఎస్టేటును నెలకొల్పాలనే సూచన వచ్చిందన్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కు పెట్టుబడి

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ప్రసంగిస్తూ 20 లక్షల రూపాయలను లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కు యివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వెల్లడి చేశారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా ఈ మొత్తంతోనే లఘుపరిశ్రమల కార్పొరేషన్ తన స్వంత వనరులను వృద్ధి చేసుకొన గలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

గ్రామీణ పారిశ్రామిక ఎస్టేట్లను నెలకొల్పడానికి తెలంగాణా మిగులు నిధులనుండి కొంత మొత్తాన్ని సంపాదించడానికి ప్రయత్నాలు జరుగుచున్నవని ఈసందర్భంలో లఘుపరిశ్రమల మంత్రి వెల్లడిచేశారు. ఈ సూచనకు తెలంగాణా ప్రాంతీయ సంఘం సమ్మతించగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

పారిశ్రామిక ఎస్టేట్లలో ఏర్పాటు చేసిన ముడి సరకుల సరఫరా డిపోలను, గిడ్డంగులను లఘు

(మిగతా 2 వ పేజీలో)



హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమిని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఈ నెల 18 వ తేదీని ప్రారంభించినప్పటి చిత్రం

సమితిలో చైనా సభ్యత్వ సమస్య

జనరల్ అసెంబ్లీలో చర్చకు నిర్ణయం

మిత్రరాజ్య సమితి, న్యూయార్కు, సెప్టెంబరు 22:—

మిత్రరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వ సమస్యను జనరల్ అసెంబ్లీలో చర్చించడానికి సారధ్య సంఘం నిర్ణయించింది. చైనా సభ్యత్వ సమస్యపై రష్యా, న్యూజిలాండు దేశాలు రెండు విడివిడిగా చేసిన ప్రతిపాదనలను ఎజెండాలో చేర్చడానికి అంగీకరించారు.

ప్రతిఏటా చైనా సభ్యత్వ సమస్యపై జనరల్ అసెంబ్లీలో చర్చకు వ్యతిరేకిస్తున్న అమెరికా కూడా ఈసారి ఎలాంటి అభ్యంతరాన్ని తెలుపలేదు. సమితిలో చైనా సభ్యత్వాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించగలమని, కాని ఈ సమస్యపై సమగ్ర చర్చకు తమకెట్టి అభ్యంతరం లేదని అమెరికన్ ప్రతినిధి వాదించారు.

చైనా సభ్యత్వ సమస్యను ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ ఇంతవరకు వచ్చారు. ప్రతి సంవత్సరం జనరల్ అసెంబ్లీ సమావేశాలలో దీనిపై చర్చ జరుగకుండా వాయిదా వేస్తూ వచ్చారు.

డీన్ రస్క్, గ్రోమికోల సమావేశం

—:x:—

నాలుగున్నర గంటలపాటు బెర్లిన్, జర్మనీ సమస్యలపై చర్చించినట్లు ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 22:—

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, సోవియెట్ విదేశాంగ మంత్రి గ్రోమికో నిన్న నాలుగున్నర గంటలపాటు సమావేశమై బెర్లిన్, జర్మనీ తదితర సమస్యలపై చర్చలు జరిపారు.

ఈ సమావేశంలో అమెరిక, రష్యాలకు సంబంధించిన అనేక సమస్యలు చర్చకు వచ్చాయి. కొద్దిమంది సలహాదార్లు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు.

స్నేహపూర్వక వాతావరణంలో నిర్మొగమాటంగా చర్చలు జరిగాయని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు సమావేశం అనంతరం ప్రకటించారు.

డీన్‌రస్క్‌తోపాటు అమెరికా యూరప్ వ్యవహారాల అసిస్టెంట్ సెక్రటరీ ఫాయ్‌కోహ్లర్, సోవియెట్ వ్యవహారాల నిపుణుడు బోహ్లెన్ హాజరయ్యారు.

గ్రోమికో వెంట, వి. యస్. సెమియనోవ్, ఎ. జి. కొబలోవ్, ఒక దుబాసీ సమావేశంలో పాల్గొన్నారు.

హామర్‌షెల్డ్ హంతకుల గురించి సమాచారం

అందించినవారికి 50 వేల డాలర్ల బహుమతి యివ్వాలని సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 22:—

హామర్‌షెల్డ్ దుర్మరణానికి కారకులయిన వారి గురించి సమాచారాన్ని అందజేసినవారికి 50 వేల డాలర్ల బహుమానాన్ని యివ్వాలని శామ్యూల్ స్ట్రాటన్ అనే న్యూయార్కు కాంగ్రెస్ ప్రతినిధి అమెరికా కాంగ్రెస్ ప్రతినిధుల సభలో సూచించారు. బహుమానాన్ని ప్రకటించడానికై ఆయన ప్రత్యేకంగా ఒక బిల్లును కూడా ప్రతిపాదించారు.

హామర్‌షెల్డ్‌ను హత్య చేసినట్లు అనుమానాన్నవని, విమాన ప్రమాదం జరిగిన పరిస్థితులు అనుమానాలకు తావు యిస్తున్నవని స్ట్రాటన్ అన్నారు.

ఆయుధవిసర్జన సూత్రాలపై ఒడంబడిక

మాస్కో రేడియో హర్షం

మాస్కో, సెప్టెంబరు 22:—

నిరాయుధీకరణ చర్చలకు మార్గదర్శకంగా వుండదగు ప్రధాన సూత్రాలపై రష్యా, అమెరికాల మధ్య ఒడంబడిక కుదరడం ఎంతో హర్షనీయమైన విషయమని మాస్కో రేడియో ప్రకటించింది.

నిరాయుధీకరణ ఆవశ్యకతను రెండు దేశాలు గుర్తించాయనడానికి ఈ సంయుక్త ప్రకటన నిదర్శనమని, మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

చిత్తశుద్ధితో కృషిచేసిన పక్షంలో ప్రస్తుతం ఉభయదేశాలు ఆమోదించిన నిరాయుధీకరణ సూత్రాలను అమలు జరపడానికి వీలుండగలదని మాస్కో రేడియో విశదం చేసింది.

కాని అమెరికాలో పలుకుబడిగల శక్తులకు నిరాయుధీకరణ యిష్టంలేదని, ఆయుధాల పోటీని కొనసాగించడమే వీరి లక్ష్యమని మాస్కో రేడియో విమర్శించింది.

తారాసింగ్ పరిస్థితి

అత్యంత ఆందోళనకరం

డాక్టర్ల ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 22:—

గత 39 రోజులుగా నిరశనవ్రతం చేస్తున్న మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి మరింత ఆందోళనకరంగా క్షీణించి పోయినదని, ఆయన పూర్తిగా నిరసించి పోయినారనీ నేటి ఉదయం డాక్టర్లు ప్రకటించారు.

కాళ్లు పాదాలు తిమ్మెర్లెక్కి మొద్దుబారినవని, కుడిపక్క ఊపిరితిత్తులో వాపుద్యంచిర్పడినదనీ, ఆయన రక్తపుప్రసరణ 154.82, ఉష్ణోగ్రత 97డిగ్రీలు, ఉచ్ఛ్వాసనిశ్వాసలు 22, నాడీచలనం 54ఉన్నదని డాక్టర్లు ప్రకటించారు.

బాబూజీ....



"చూడు నాయనా, నిరాహార దీక్షలను ఇప్పుడెవరూ లక్ష్యపెట్టడం లేదు. తొందరగా నీ కోర్కె నెరవేరాలంటే మరొక పద్ధతి ఏదైనా అవలంబించడం మంచిది."

మూడవ ప్రణాళికలోనే గుంటూరు డ్రైనేజిస్కీము

—:x:—

మొదటిదశ అమలుకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 22:—

గుంటూరు పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజిస్కీము మొదటి దశను తృతీయ ప్రణాళికాకాలంలోనే అమలుచేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ స్కీముకు మునిసిపల్ కౌన్సిల్ ఈక్రింది విధంగా పెట్టుబడి పెడుతుంది. మునిసిపాలిటీ రు 20 లక్షలు డిపాజిట్ చేస్తుంది. సంవత్సరానికిరు 3.5 లక్షల చొప్పున నాలుగు సంవత్సరాలు దీనికి డబ్బు చెల్లిస్తుంది. రు 25 లక్షలు అప్పు సేకరిస్తుంది.

మునిసిపాలిటీ డిపాజిట్‌చేసిన ధనంతో ఈ స్కీము వెంటనే అమలు చేయుటానికి చర్యలు తీసికొనవలసిందిగా ప్రభుత్వం ఆరోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్‌ను అడిగింది.

దేశంలో వివిధ పార్టీల చిహ్నాలు

ఎన్నికల కమిషన్ నిర్ణయాలు

ఢిల్లీ, సెప్టెంబరు 22:—

వచ్చే జనరల్ ఎన్నికలలో వివిధరాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాలలో పోటీచేసే పదహారు రాజకీయ పార్టీలకు ఎన్నికల చిహ్నాలు కేటాయించడానికి ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.

ఎన్నికల కమిషన్ చిహ్నాలు రిజర్వు చేయడంలో వాస్తవికత పరిస్థితిని గమనించింది. పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికలలో ఆయా పార్టీలకు ఓటర్ల బలం ఎంత ఉన్నదీ కమిషన్ ఆలోచించి ఈ నిర్ణయం చేసింది.

ఈ ప్రాతిపదికపై జాతీయ పార్టీగా, అంటే అన్ని రాష్ట్రాలలో అన్ని కేంద్రపాలిత ప్రాంతాలలో ఒక్క కాంగ్రెసు పార్టీకే ఓటర్ల బలం ఉన్నదని కమిషన్ అభిప్రాయ పడింది.

ఇంతక్రితం జాతీయ పార్టీలుగా గుర్తింపబడిన మూడు పార్టీలు, ప్రజాసోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ జనసంఘం, ఇంకో అయిదు పార్టీలకు కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల చిహ్నాలు రిజర్వు చేశారు. మిగిలిన రాష్ట్రాలలో ఈ చిహ్నాలను ఆ యా రాష్ట్రాల మామూలు చిహ్నాల జాబితాలో చేరుస్తారు.

ఆయా రాష్ట్రాలలోను కేంద్ర పాలిత ప్రాంతాలలోను యీ క్రింది 16 పార్టీలకు వాటిక్రింద సూచించిన ప్రాంతాలలో అసెంబ్లీ పార్లమెంటు స్థానాలకు ఎన్నికల చిహ్నాలు కేటాయించబడినవి. కాంగ్రెస్: అన్ని రాష్ట్రాలలోను కేంద్ర పాలిత ప్రాంతాలలోను ఎన్నికల చిహ్నం వుంటుంది.

2. ప్రజా సోషలిస్టు పార్టీ: పంజాబ్, రాజస్థాన్, త్రిపుర మినహాయించి మిగతా దేశమంతట ఎన్నికల చిహ్నం వుంటుంది.

3. కమ్యూనిస్టు పార్టీ: మధ్యప్రదేశ్, మైసూరు, హిమాచల్ ప్రదేశ్‌లు మినహా మిగిలిన రాష్ట్రాలు.

4. జనసంఘం: మధ్యప్రదేశ్, మహారాష్ట్ర

[మిగతా 3 వ పేజీలో]

జీతంతో కరువుభత్యం లీనీకరణ

ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి ప్రభృతుల చర్చలు

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబరు 22:—

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని వేతనంతో కలిపివేసే విషయం గురించి నేటి సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నివాస గృహంలో ఒక ఇష్టాగోష్టి సమావేశం జరిపారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కొందరు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ లీనీకరణ ఎలా జరపాలి అనే విషయం గురించి కేంద్రం అనుమతించినపద్ధతినిఅనుసరించాలా, లేక మైసూరు ప్రభుత్వం అవలంబించిన పద్ధతిని అనుసరించాలా అనే విషయం గురించి వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

[మిగతా 3 వ పేజీలో]

అమెరికాలో అణ్వస్త్ర ధూళిపాతం

అధికస్థాయిని అందుకున్నట్టు ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 22:—

సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించిన అనంతరం అమెరికాలోని అర్కనాస్ రాష్ట్రంలో రేడియో ధార్మికధూళిపాతం మున్నెన్నడూ లేనంతగా పెరిగిందని అమెరికా ప్రజారోగ్యశాఖ ప్రకటించింది.

1958 లో అణ్వస్త్ర పరీక్షలు విరమించే ముందువున్న స్థాయికి క్రమంగా రేడియో ధార్మికధూళిపాతం చేరుకుంటున్నది.

జనరల్ అసెంబ్లీకి క్రుశ్చేవ్ హాజరుకారట

మాస్కోలో అభిజ్ఞవర్గాల వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 22:—

జనరల్ అసెంబ్లీ సమావేశానికి కృశ్చేవ్ హాజరయ్యే అవకాశాలు లేవని విశ్వసనీయమైన అభిజ్ఞవర్గాలవారు ఇక్కడ ప్రకటించారు. ప్రెసిడెంట్ కెన్నెడీ జనరల్ అసెంబ్లీకి హాజరవుతున్నందున కృశ్చేవ్‌కూడా న్యూయార్కుకు వచ్చే అవకాశం కలదని విదేశాలలో వదంతులు వ్యాపించాయి.

త్వరలోనే నల్ల సముద్రం దగ్గర విశ్రాంతి కేంద్రానికి కృశ్చేవ్‌వెళ్లగలరని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ 22వ మహాసభ కార్యక్రమం నిమిత్తం అక్కడ తన కాలాన్ని వినియోగించగలరని తెలుస్తున్నది.

మాస్కో, సెప్టెంబరు 20:—

పూర్వపు ఫ్రెంచి కాంగో ప్రతినిధులు నేడు సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకొని ప్రెసిడెంట్ ఫుల్‌బర్ట్ యూలూ నుంచి తెచ్చిన ఒక సందేశాన్ని అందజేశారు.

రష్యాతో సంభాషణలకు ఫ్రాన్సు సుముఖత

—:x:—

అయితే బెదిరింపులు ఆగిపోవాలని ప్రెసిడెంట్ డిగోల్ ప్రకటన

పారిస్, సెప్టెంబరు, 22:—

బెదిరింపులు లేకుండా వుంటే జర్మనీ, ఆయుధవిసర్జన, తదితర సమస్యలపైన సంప్రతింపులకు ఫ్రాన్సు సమ్మతిస్తుందని ప్రెసిడెంట్ చార్లెస్ డిగోల్ ఇవాళ ప్రకటించారు.

ఫ్రాన్సు దక్షిణ మధ్యప్రాంతం లోని గ్రామీణ, పర్వత మండలాలలో పర్యటిస్తూ ఆయన యీవిధంగా ప్రకటించారు. సోవియట్ కూటం "అత్యాశలు గలది. సామ్రాజ్యవాద ఉద్దేశాలు గలది" అనీ, స్వతంత్ర మానవులపైకి తన పెత్తనాన్ని విస్తరింప చేసుకోగోరుతున్నదని ఆయన అన్నారు.

దీనిని అరికట్టడానికి ఫ్రాన్సు కృతనిశ్చయమై వున్నదని కూడా ఆయన ప్రకటించారు.

"అణ్వస్త్ర యుద్ధానికి ఎప్పుడైనా గురి కావచ్చుననే బెదిరింపుకు గురి అవుతూ మనం జీవించజాలం. అందువల్ల ఆయుధ విసర్జన జర్మనీ వంటి సమస్యలు, బడుగు దేశాల సమస్య పరిష్కారం కావలసివున్నాయని కూడా శ్రీ డిగోల్ అన్నారు.

"అంటే సంభాషణలు జరగాలన్నమాట. అయితే యిలా జరగాలంటే బెదిరింపులు ఆగిపోవాలి. ఇది ఫ్రాన్సు విధానం" అని ఆయన చెప్పారు.

ప్రపంచ సమస్యలపై చర్చలకు రష్యా సిద్ధం

—:x:—

ప్రధాని నెహ్రూకు రష్యా ప్రధాని కృశ్చేవ్ లేఖ

మాస్కో, సెప్టెంబరు 22:—

ప్రపంచ సమస్యల పరిష్కారానికి, "అన్నిటిని మించి" జర్మనీ, బెర్లిన్ శాంతి సమావేశం ఏర్పాటుకు చిత్తశుద్ధితో జరిగే ఏ సంభాషణలలో నైనా పాల్గొనడానికి తన ప్రభుత్వం సిద్ధంగా వున్నదని సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ శ్రీ నెహ్రూకు ఒక లేఖలో తెలియజేశారు.

ఈలేఖ వివరాలను టాస్ వార్తాసంస్థ ఇవాళ ప్రకటించింది. ఇండియా ప్రధాన మంత్రి ఇటీవల మాస్కోకు వెళ్లినపుడు అందజేసిన లేఖకు సమాధానమిది. బెల్గ్రేడ్ సమావేశంలో పాల్గొన్న తటస్థ రాజ్యాలనుంచి యీ లేఖను తీసుకువెళ్లి ప్రధాని నెహ్రూ అందజేశారు.

రెండు జర్మనీ ప్రభుత్వాలను గుర్తించని దేశాలు చట్టరీత్యా వాటిని ఇప్పుడు గుర్తించి వాటితో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటే అది శాంతి పటిష్టం కావడానికి, యూరప్‌లో మామూలుపరిస్థితి ఏర్పడడానికి దారి తీయగలదని శ్రీ కృశ్చేవ్ తన లేఖలో సూచించారు.

తూర్పు జర్మనీకి, పశ్చిమ జర్మనీకి మిత్రరాజ్య సమితిలో ప్రవేశం యివ్వడంవల్లకూడా ఇటువంటిపనే జరగగలదనీ ఆయనప్రకటించారు.

"వివిధ దేశాలమధ్య, ముఖ్యంగా సోవియట్ యూనియన్ అమెరికాల మధ్య సంభాషణలు అంతర్జాతీయ పరిస్థితిని బాగు పరచగలవనీ బాగుపరచాలనీ మేము యిప్పటికే భావిస్తున్నాం.

"సుస్థిర శాంతికై ఎప్పుడు, ఎక్కడ, యేస్థాయిలో నైనా సంభాషణలు జరపడానికి మేము సిద్ధంగా వున్నాం"

యుద్ధానంతరం యుద్ధ ప్రమాదం యిప్పటి అంతగా ఇంతకు పూర్వం ఎన్నడూ లేదని శ్రీ కృశ్చేవ్ అన్నారు. పశ్చిమ రాజ్యాలు అన్నివిధాలా సైనిక సన్నాహాలు తీవ్రంచేస్తున్నాయి.

"సోవియట్ ప్రజలు చూస్తూ వూరుకోరు. దేశ రక్షణను పటిష్ఠం చేయడానికి గాను మేము నిర్దిష్ట చర్యలు తీసుకొనక తప్పని పరిస్థితి ఏర్పడింది" అని ఆయన అన్నారు.

బెల్గ్రేడ్ సమావేశంలో పాల్గొన్న యితర ప్రభుత్వాధినేతలకు ప్రభుత్వాలకు యిటువంటి లేఖలే పంపబడినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

(టునీసియా, లెబనాన్‌లకు యిటువంటి లేఖలు విన్న పేరిసవని రాయిటర్ విలేఖరి ప్రకటించారు)

శ్రీ నెహ్రూకు శ్రీ కృశ్చేవ్ వ్రాసిన లేఖను ఢిల్లీలోని సోవియట్ రాయబారి శ్రీ ఐ. ఎ. బెనెడిక్టోవ్ యివాళ అందజేశారు.

ప్రధాని నెహ్రూతో హారిమన్ సమావేశం

లావోస్ సమస్యపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21—

అమెరికా ప్రత్యేక ప్రతినిధి శ్రీ హారిమన్ నేటి మధ్యాహ్నం 12—30 గంటలకు ప్రధాని నెహ్రూను ఆయన నివాసంలో కలుసుకుని లావోస్ తాజా పరిస్థితిపై చర్చలు జరిపారు.

అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్ కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ గుణదేవ్ కూడా చర్చల సమయంలో ఉన్నారు.

హారిమన్, నెహ్రూల చర్చలు 40 నిముషాలు సాగాయి.

ప్రిన్సు సౌవన్నఫౌమా ప్రిన్సు బవున్‌ఊం తదితర ఆసియా నాయకులతో తన చర్చల విశేషాలను శ్రీ హారిమన్ నెహ్రూకు తెలిపారు. 14 రాజ్యాల సమావేశం నూతన పరిణామాలను కూడా వారు చర్చించారు.

లావోస్ సమస్యా పరిష్కారానికి 14 రాజ్యాల సమావేశంచిత్తశుద్ధితోకృషిచేస్తున్నదని, లావోస్‌లోని మూడు పక్షాల నాయకులు త్వరలోనే ఒక త్రాటిపైకి వచ్చి, ప్రభుత్వాన్ని స్థాపించగలరన్న సూచలున్నవని శ్రీ హారిమన్ నెహ్రూకు తెలిపినట్లు అమెరికా సమాచార కార్యాలయ ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

పొగాకు గాథ.... 3

పొగాకు ఉపయోగము దాని వాడుక అమెరికానుంచి ఐరోపా, ఇంగ్లండు మరియు తదితర దేశములకు వ్యాపించినది. 1508 లో పోర్చుగీసువారు తత్పంబంధమైన 'టమాటా' మరియు 'బంగాళా దుంపలను' మన దేశానికి తీసుకు వచ్చారు. అప్పటి నుండియు అవి భారతదేశ పంట భూములందు అభివృద్ధిగా పండుచున్నవి. భారతదేశమందు పొగాకు పండే ముఖ్య రాష్ట్రములు, బొంబాయి, బీహార్, ఆంధ్రా, బెంగాల్, మద్రాస్, మైసూర్.

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

బొంబాయి—57 భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.703 TEL

Grant Advtg.

కావలెను

మా వారిలు, స్టెంసిలు పర్లరాలు ఆర్డర్లు సంపాదించి తెలిక వేళలో నెలకు రు 200/- నుంచి రు 300/- వరకు కమీషన్ సంపాదించ గలరు. [illegible]

SPUTNIK CORPORATION (INDIA), 108|C Fanaswadi, BOMBAY-2.

[illegible]

JAPANESE AGENCY, Ashwani House, Cawasji Patel St., Bombay-1.

స్టాకు వద్ద



జయంట్ టైరులు ట్యూబులు

[illegible]



మీ మధురమైన ఆహ్లాదానికి "మిఠాయిలు"

పగుదరకంటే తక్కువకే 15 రోజుల వరకే వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, [illegible] 10 సంవత్సరములు గ్యారంటీ.



[illegible] 38. 48. 58. 68.

ASHOK WATCH HOUSE, 15 Banaji St, BOMBAY-1

శ్రీ ప్లవనామ సంవత్సర
భాద్రపద శుద్ధ చతుర్దశి
1961 సెప్టెంబరు 23, శనివారం
శుద్ధ చతుర్దశి రా. 8—28 వరకు
ఉత్తరాషాఢ ప. 12—26 వరకు
వర్జ్యం సా. 6—09 నుండి 7—35 వరకు

ఆంధ్రపత్రిక

1961 సెప్టెంబర్ 23, శనివారం

విషమ ఘట్టం

కొటంగా ప్రెసిడెంటు శ్రీ షోంబీతో మిత్రరాజ్యసమితి ప్రధానోద్యోగి శ్రీ ఖియారీ యుద్ధవిరమణసంధి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడడం కాంగో వ్యవహారాన్ని తీర్చిదిద్దబోయిన సమితి ప్రతిష్ఠకు గాటమైన దెబ్బ.

కాని, శ్రీ ఖియారీ ఆరీతిగా సంధిచేసుకోకపోతే, సమితి ప్రతిష్ఠతోపాటు సమితి సైన్యాలు కూడా ఇంకా వృథా నష్టాల పాలు కావలసివచ్చేది. వివిధ దేశాలు సమితికి సైనికదళాలను పంపినది ఊరక నిరర్థకంగా బలిచెయ్యడంకోసం కాదు.

అందులోనూ, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ఈ అగ్నికుండంలో ఆహుతి అయిపోయిన తర్వాత సమితికి ఒక విధమైన అనిశ్చయ పరిస్థితి ఏర్పడింది. బాధ్యతతో ఒక నిర్ణీత కార్యక్రమాన్ని నడపగల నాథుడేడీ? అతని తర్వాత ఎవరా స్థానాన్ని ఆక్రమిస్తారో తెలియదు. అసలు ప్రధాన కార్యదర్శి పదవినే రద్దుచేసి కార్యదర్శి త్రయాన్ని ఏర్పాటు చెయ్యాలన్న తన పూర్వప్రతిపాదనను రష్యా ఇప్పుడు మరల రేకెత్తించబోతూ వున్నది.

ఈ పరిస్థితిలో సమితి తరఫున ఏ నిర్ణయాలు చేయవలసి వచ్చినా సమితి సెక్రటేరియట్ యావత్తూ సమష్టిగా చేయవలసి వుంటుంది. ధీరుడూ, కార్యదక్షుడూ అయిన శ్రీ హామర్ షెల్డ్ లేని ఆ సెక్రటేరియట్ ఇప్పటి సన్నివేశంలో కార్యశూరత్వం ప్రదర్శించడం సులభసాధ్యం కాదుగనుక శ్రీ షోంబీతో యుద్ధవిరమణ సంధి అనివార్యమై వుండవచ్చు.

మరి, కాంగోలో సమితి నిర్వహించవలసిన బాధ్యతమాట ఏమిటనే ప్రశ్న లేకపోలేదు. నేడు న్యూయార్కులో జరుగుతున్న సమితి సర్వసభ్యసమావేశం ఇప్పుడు తేల్చవలసిన అంశమిదే. సమితి గౌరవప్రతిష్ఠలకు, దుర్బలరాజ్యాలకు ఏడుగడగా ప్రపంచంలో అది నిర్వహించబోయే పాత్రకు సంబంధించిన సమస్య ఇది. కొటంగా వ్యవహారంలో సమితి అపజయం పొందడమే ఖాయమైతే, ఇక ప్రపంచానికికూడా అట్టి సమితితో ఎలాంటి ప్రయోజనమూ వుండబోదు.

సమితి తరఫున భద్రతా సంఘం ఆదేశాలను పురస్కరించుకుని శ్రీ హామర్ షెల్డ్ ఈ వ్యవహారంలో ప్రవేశించాడు. కాంగో సమస్యలో పరాయి రాజ్యాల జోక్యం లేకుండేటట్టు తగిన చర్యలు తీసుకోడం ఈ బాధ్యతలలో ఒక ముఖ్యాంశం. ఇందుకు సమ్మతి ప్రకటిస్తూనే కొన్ని రాజ్యాలు చాటుగా గోతులుతీయడానికి సిద్ధపడినందువల్లనే, పరిస్థితు లింత అథోగతికి వచ్చాయి.

అవి ఏ యే రాజ్యాలో ఇప్పుడు బాగా స్పష్టపడిపోయింది. ఇందు మొట్టమొదటగా పేర్కొనవలసినది బెల్జియమే అయినా, బ్రిటను, ఫ్రాన్సు, రొడీషియా, దక్షిణాఫ్రికా వంటి రాజ్యాలు చేసిన దుస్తంత్రంకూడా చాలా వున్నట్టు స్పష్టం. శ్రీ షోంబీకి ఉన్న బలమంతా వీరిచ్చిన మద్దతు ప్రతిఫలమే.

కొటంగా కాంగో రిపబ్లిక్కులో అంతర్భాగమని సమితి అసందిగ్ధంగా ఉద్ఘాటించివుంది. దాని ప్రకారం కొటంగాలోని విదేశీయ సలహాదార్లకూ, ఉద్యోగులకూ ఉద్వాసం చెప్పించవలసిన బాధ్యత సమితిని బలపరుస్తున్నామని చెప్పుకునే బ్రిటను, ఫ్రాన్సు, బెల్జియం వంటి రాజ్యాలకు కూడా ఉన్నదని వేరుగ చెప్పవలసిన పనిలేదు. కొటంగాలోని బెల్జియం ప్రతినిధి కార్యాలయం ఈ బాధ్యతను తాను నిర్వహిస్తున్నట్లొక వంక చెప్పుకుంటూనే సాయుధులైన విద్రోహుల కనేకులకు ఆశ్రయమిచ్చింది. వీరే భద్రతా సంఘ నిర్దేశాలను అమలు జరపడానికై కొటంగాకు వచ్చిన సమితి దళాలపై ఫిరంగులు (పేల్చి) యుద్ధానికి దిగేటట్టు చేశారు.

బ్రిటిష్, ఫ్రెంచి, బెల్జియన్ ఆఫీసర్ల సలహా సంప్రతింపులు అలా వుండగా, పొరుగునవున్న రొడీషియా శ్రీ షోంబీకి ఆశ్రయమిచ్చి అన్నివిధాలా అతనికి తోడ్పడింది. సమితి దళాలపై జెట్ విమానాలను ప్రయోగించగల స్తోమతుకూడా శ్రీ షోంబీకి కలిగిందంటే ఇక ఏమి చెప్పాలి! తగిన ఫైటరు విమానాలు లేక సమితి దళాలు చాలా ఇబ్బంది పడవలసి వచ్చింది. ఇథియోపియా నుంచి రావలసిన విమానాలు బ్రిటిషువారి ఉగండా మీదుగా రావలసివుంటే, బ్రిటన్ అందుకు అనుమతినివ్వ నిరాకరించింది. సమితి ఉద్యమానికి తోడ్పడవలసినవారి లక్షణమేనా ఇది?

ఏమైతేనేమి, విదేశీయులిచ్చిన అండదండలతో శ్రీ షోంబీ సమితిపై తిరుగబడి సమితి సైన్యాలకు షరతులు విధించగలవాడైనాడు. కొటంగా కాంగో రిపబ్లిక్కులో అంతర్భాగమా లేక స్వతంత్రమా అనే సమస్య ఇంతవరకూ తేల్చివేయబడని మాట వాస్తవమే. కాంగో కేంద్ర ప్రభుత్వం కొటంగాను తన అధికారంక్రిందికి తెచ్చుకోడానికి ఒకపైపున తీవ్రసన్నాహాలు చేస్తూ వున్నది. దీనిని ప్రతిఘటించడానికి శ్రీ షోంబీ కృతనిశ్చయుడై వున్నాడు. ఇక అంతర్యుద్ధం తప్పదు. అంతర్యుద్ధాన్ని నివారించి సర్వసమగ్రమైన కాంగో రిపబ్లిక్కును సుప్రతిష్ఠితం చెయ్యవలసిన బాధ్యత సమితి నిర్వర్తించవలసివున్నది. ఈపనిని ఎలా సాధించడం?

సమితి సర్వసభ్య సమావేశంలో ఈ సమస్యపై తీవ్రమైన తర్జనభర్జనలు అనివార్యం. శ్రీ షోంబీకి, అతనిని కీలుబొమ్మవలె ఆడించే విదేశీవర్గాలకూ విజయంచేకూర్చే పద్ధతిలో ఈ సమస్యను పరిష్కారం కానివ్వడం సమితి ఆశయాలకే గొడ్డలిపెట్టుగా పరిణమించేమాట నిశ్చయం. సమితి ప్రయత్నం ఇలా నిరర్థకం అయేటట్టుంటే, మన భారత సైన్యాలను ఈ సుడిగుండంలోంచి ఎంత త్వరగా తప్పించితే అంత మంచిది.

సముచితప్రకటన

తిరుపతి వేంకటేశ్వరుని హుండీలో లక్షరూపాయల కానుకను చెల్లించిన అజ్ఞాతవ్యక్తిని గురించి శోధిసువారు ఆరా తీస్తున్నారన్న వార్త ప్రజలకు, విశేషించి భక్తకోటికి సహజంగానే ఆందోళనను కలిగించింది.

వేంకటేశ్వరునికి మొక్కుబడులు చెల్లించే భక్తులలో భిక్షాటన చేసేవారు మొదలుకొని లక్షాధిపతులవరకు అనేక అంతస్తులకు చెందినవారున్నారు. తలనీలాలు మొదలు నిలువుదోపులవరకు అస్తమైన వాసయభాశక్తి శ్రీ వేంకటేశ్వరునకు కానుకలు చెల్లించుకొనడం, ఆపత్సమయాలలో కట్టుకున్న ముడుపులను శ్రద్ధాభక్తులతో తిరిగి ఏనాటికైనా స్వామికి సమర్పించుకొనడం తరతరాలుగా అమలులోవున్న ఆచారమేగాని, ఈనాడు క్రొత్తగా ప్రవేశపెట్టబడినది కాదు. అందుచేతనే తిరుపతి వేంకటేశ్వరుడు 'ఆపదమ్రొక్కులవాడు' గా, 'వడ్డీకాసులవాడు'గా వాసికెక్కిన దేవుడు.

నవ నాగరికులమని, హేతువాదులమని చెప్పుకొనే ఆధునికులు కొందరికీ ఆచారాలు వెగటుగా తోచిన తోచవచ్చు. కాని, ఇతరుల మత విశ్వాసాలతో జోక్యం కలగజేసుకునే హక్కు వారి కెంతమాత్రం లేదు. భగవద్గీతలో పేర్కొనబడిన 'ఆర్తో, జిజ్ఞాసు, రర్థార్థీ, జ్ఞానీ' అనే విభాగాన్ని అంగీకరించినవారు భక్తులలో గల పలుతెగలకూ, వారి భక్తివిశ్వాసాలకూ ఆశ్చర్యం చెందరు.

ఆ మాట కేమిగాని, వాటి విలువ ఏ పాటిదైనా భక్తులు సమర్పించిన కానుకలనుగురించి, వానిని చెల్లించినవారి ఆర్థిక స్తోమతను గురించి ఇన్కంటాక్సు వారూ, అపరాధ పరిశోధకశాఖ వారూ ఆరా లుతీయబూనడం తమకులేని పెత్తనాన్ని తలకెత్తుకొనడమే.

ఈ విధంగా జోక్యం కలగజేసుకొనడానికి పై రెండు శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులకు ఏమాత్రం అధికారంలేదనీ, ముఖ్యమంత్రి ప్రభృతులు సైతం తమ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారని తిరుపతి దేవస్థానంబోర్డు అధ్యక్షులు శ్రీ పి. ఎస్. అప్పారావుగారు బహిరంగంగా స్పష్టపరచినందుకు సంతోషిస్తున్నాము.

ఢిల్లీకి సరాసరి రైళ్ల నడక ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 21:— మద్రాసు—ఢిల్లీమధ్య ఈ వారం సరాసరి రైళ్ల నడక ప్రారంభమైంది. గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్, జనతా ఎక్స్ ప్రెస్ మామూలు ప్రకారంవిజయవాడగానే ఢిల్లీకి వెళ్లాయి.

కాంగ్రెస్ నాయకుల హత్యకై అకాలీల కుట్ర

రాష్ట్రశాసనసభలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ ఆరోపణ

చండీఘర్, సెప్టెంబరు 22:— కొందరు కాంగ్రెసు నాయకులను హత్యచేయడానికి కొందరు అకాలీలు గురుద్వారాలలో తలదాచుకుంటూ కుట్ర పన్నుతున్నారనీ, ప్రధాని నెహ్రూను, తనను హత్యచేయడానికై కొందరికి ఎంతో ధనం ఆశచూపించినారని, నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రసంగిస్తూ పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ ఆరోపించారు.

అకాలీల పంజాబీ వాంఛపట్ల ఏమాత్రం లొంగుబాటు చూపినప్పటికీ, అది పంజాబ్ రాష్ట్ర ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికాభివృద్ధికి, గొడ్డలిపెట్టువంటిది కాగలదనీ, సిక్కుల హిందువుల భవిష్యత్‌కు సర్వనాశనం తెచ్చిపెట్టగలదనీ, నిన్న రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి, సర్దార్ ప్రతాప్‌సింగు కైరాన్, హెచ్చరించారు.

రాజకీయ ప్రయోజనాలకై దేవాలయాలను మత మందిరాలను ఉపయోగించుకోరాదని కోరుతున్న అనధికార తీర్మానంపై నిన్న శాసనసభలో అయిదు గంటలసేపు దీర్ఘంగా చర్చజరిగింది. మతాలయాలను పవిత్రస్థలాలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోకుండా ప్రభుత్వం తగుచర్యలు గైకొనాలని, తీర్మానం అభ్యర్థిస్తున్నది. దీనిని అత్యధిక సంఖ్యాకులు బలపరిచారు. అయిదుగురు అకాలీలు ఒక స్వతంత్రుడు మాత్రం తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

భారతదేశం రూపొందించుకొన్న ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయాలు, మతాలు వేరు వేరనీ, రెండింటినీ కలగాపులగం చేయడం తగదనీ, ముఖ్యమంత్రి అన్నారు.

అకాలీలు పంజాబీసుబా ఆందోళన సందర్భంలో దౌర్జన్య చర్యలకు దిగబోరని అకాలీ సభ్యులు చర్చా సమయంలో ప్రకటించారు. కాని ఈ మాటలను తాను విశ్వసించజాలననీ, కొంతమంది కాంగ్రెస్ నాయకులను హత్యచేయడానికై కొందరు అకాలీలు పన్నుగడ పన్నారని, స్వర్ణదేవాలయంలో తలదాచుకొంటున్నారనీ, వారు మంజీసాహెబ్ గురుద్వార్‌లో కావించిన ప్రసంగాలు చాల తీవ్రంగా వున్నాయని, ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అకాలీలు స్వర్ణదేవాలయంలో ప్రసంగిస్తూ పండిత్ నెహ్రూ పిరికివాడనీ, నిజాయితీపరుడుకాడనీ, ఆకతాయి అనీ, దూషించారనీ, తనను, ప్రధాని నెహ్రూను హత్య చేయడానికై అకాలీలు, కొందరికి చాలధనం ఎరచూపినారనీ, ముఖ్యమంత్రి ప్రకటించారు.

గురుద్వార్‌నుంచి అకాలీలు హింసను ప్రబోధిస్తున్నారనీ, హింసను ప్రబోధించి కమ్యూనిస్టులు ఎలాగ పూర్విప్రజాస్వామ్యాన్ని హతమార్చారో, అదేవిధంగా, అకాలీలు ధర్మాన్ని హత్యచేస్తున్నారనీ, ఆయన పేర్కొన్నారు.

ఈవిధంగా గురుద్వారాలలో కుట్రలు పన్నుతున్న అకాలీలు "దేశద్రోహులని", కుట్రదారులనీ, దర్బార్‌సాహెబ్‌లో "ఆయుధాల రిహార్సల్" జరగడానికి వీరే బాధ్యులనీ, ఆయన పేర్కొంటూ ఇట్టి చర్యలు, సిక్కు గురుద్వారాల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించేవా, కావా అని ప్రశ్నించారు.

పంజాబీసుబా సమస్యను మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చేయవలెనన్న అకాలీదళ్ ప్రతిపాదన హాస్యాస్పదమైనదనీ మార్షల్ టిటో, సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌లకు కొందరు అకాలీలు వెలిగ్రాములు పంపినట్లు కూడా తనకు తెలుసునని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో ఆఫ్ఘన్ రవాణాసరుకుల నిల్వ

పాక్ ప్రభుత్వ ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 22:— ఆఫ్ఘన్ ప్రభుత్వము, పాకిస్తాన్‌లోని దాని ఏజంట్లు, కరాచీ రేవూ, రైల్వే స్టేషన్‌లలో వున్న రవాణా సరుకును విడుదలచేయించి తీసుకుపోవడానికి నిరాకరించడంవల్ల, అక్కడ సరుకులు పేరుకుపడి ఇబ్బంది కలుగచేస్తున్నవనీ, రవాణా సౌకర్యాలను ఆటంకపరుస్తున్నాయనీ, నిన్న పాకిస్తాన్ ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఈ పరిస్థితిని ఆఫ్ఘన్ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా కలుగచేసినదనీ, దాని మూర్ఖపు విధానాంవల్ల ఆఫ్ఘన్ ప్రజలు సరుకులు లభ్యంకాక నానా అగచాట్లుపడుతున్నందుకు తానెంతో విచారిస్తున్నాననీ పాకిస్తాన్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

ఒక్క పెషావర్ రైల్వేస్టేషన్‌లో 346 వ్యాగన్ల సరుకు, కరాచీ రేవులో రెండువేలటన్నుల సరుకులు మరికొన్నిచోట్ల నాలుగు వేలటన్నుల సరుకులు నిలవవుండిపోయాయని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

కొద్దికాలంలో ఆఫ్ఘనిస్తాన్‌కు చేరవలసివున్న 20టన్నుల గోధుమలు, సిమెంటు వగైరా సామగ్రి కరాచీకి చేరనున్నదని కూడా, పాక్ ప్రభుత్వం అన్నది.

ఆఫ్ఘన్ ప్రభుత్వమే పాకిస్తాన్‌తో తన దౌత్య సంబంధాలు తెగత్రెంపులు చేసుకొన్నదనీ, ఉభయదేశాలమధ్య జరిగిన వర్తక ఒప్పందాన్ని గౌరవించడానికి పాక్ ప్రభుత్వం సిద్ధంగానే వున్నదనీ, పాక్ ప్రభుత్వం పేర్కొన్నది.

ఆంధ్రలో 3 పార్టీల ఎన్నికల చిహ్నాలు రద్దు

ఎన్నికల కమిషన్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 22:— ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్, ఆంధ్ర ప్రజా పార్టీ, పెసెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఈ మూడు పార్టీల ఎన్నికల చిహ్నాలను ఎలెక్షన్ కమిటీ ఉపసంహరించింది.

ఎన్నికల కమిషన్ ఇవాళ ఈ క్రింది ప్రకటన చేసింది.

"తెలంగాణా ప్రాంతంలో క్రిందటి జనరల్ ఎన్నికలు జరిగిన పిమ్మట ఇరువది ఒక్కసారులు ఉపఎన్నికలుజరిగాయి. కాని పీపుల్స్‌డెమాక్రాటిక్ ఫ్రంట్ వీటిలో ఒక్క ఉపఎన్నికలోనే పోటీ చేసింది. అందుచేత ఈపార్టీ సవర్తనతో ఒక రాజకీయపార్టీగా వ్యవహరించడం లేదని కనుపిస్తున్నది. కాబట్టి ఎన్నికల చిహ్నం ఈపార్టీకి ఇంకా ఇవ్వడం అనవసరం.

వెనకటి ఆంధ్రరాష్ట్రంలో ఆంధ్ర ప్రజా పార్టీకి ఎన్నికల చిహ్నం ఇవ్వడం జరిగింది. రెండవ జనరల్ ఎన్నికలలో ఈపార్టీ కొన్ని పార్లమెంటరీ స్థానాలకు, అసెంబ్లీ స్థానాలకు మాత్రం పోటీ చేసింది. అయితే వోటర్ల సహాయం ఈపార్టీకి కొద్దిగా లభించింది. రాష్ట్ర శాసనసభలో ఈపార్టీకి చెందిన సభ్యులు ఇప్పుడు ఇరువురే ఉన్నారు. కాబట్టి ఇంకా ఎన్నికల చిహ్నం ఇవ్వడం సబబుగాఉండదు.

వెనకటి హైదరాబాద్ రాష్ట్రంలో పెసెంట్ అండ్ వర్కర్స్ పార్టీకి ఎన్నికలచిహ్నం ఇవ్వడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో పార్లమెంటరీ అసెంబ్లీ స్థానాలకు రెంటికీ ఈపార్టీ పోటీ చేసింది. అయితే కావలసినన్ని వోట్లు ఈపార్టీ అభ్యర్థులకు రాలేదు. కాబట్టి దీనిని రాజకీయ పార్టీగా గుర్తించి ఎన్నికల చిహ్నం ఇంకా ఇవ్వనవసరంలేదు."

1961 వ ఆంధ్రప్రదేశ్ కౌల్దారీ రక్షణబిల్లు

ప్రెసిడెంట్ ఆమోదముద్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:— 1961 వ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) కౌల్దారీ రైతుల రక్షణ సవరణబిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది.

1949 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) కౌల్దారీ రైతుల రక్షణబిల్లును పొడిగించడానికి 1961అక్టోబరు 7వ తేదీనుంచి పొడిగించడానికి ప్రభుత్వం ఒక చట్టం తెచ్చింది.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) ఎస్టేటుల రద్దు, రైత్వారీఆక్టుప్రకారం యింకా కొన్ని ఎస్టేటులను ప్రభుత్వం రద స్వాధీనంచేసుకోవలసి ఉంటుంది కనుక ఇది అవసరమైంది.

1961 మద్రాసు వ్యవసాయదారుల రక్షణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లుకు కూడా రాష్ట్రపతి తమ ఆమోదాన్ని తెలియజేశారు.

శ్రీ జాదవేంద్రనాథ్ మృతి

బెంగాల్ మాజీమంత్రి

కలకత్తా, సెప్టెంబరు 21:— పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జాదవేంద్రనాథ్ పంజా బర్ద్వాన జిల్లాలోని పిపినంది గ్రామంలో నేటి ఉదయం మరణించారు. వారి వయస్సు 76. వారికి ఇరువురు కుమార్తెలు గలరు. ఇదివరలో శ్రీ పంజా పశ్చిమబెంగాల్‌లో మంత్రిగా పనిచేశారు.

లఘుపరిశ్రమకు ఖనిజ సంపద

[1 వ పేజీ తరువాయి]

పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ స్వాధీనం చేసుకొని నిర్వహించగలదని శ్రీ కొండాలక్ష్మణ్ ప్రకటించారు. దీనితో ముడి సరకుల సేకరణ నిమిత్తం లఘుపరిశ్రమల కార్పొరేషన్ మార్కెటులో పోటీపడి ప్రయత్నించ వలసిన అవసరం ఉండదని స్పష్టం చేశారు.

ప్రస్తుతం తగినంత డబ్బు లేనందున లఘుపరిశ్రమల కార్పొరేషన్ స్వయంగా పారిశ్రామిక ఎస్టేట్లను నెలకొల్పే ప్రతిపాదన లేదన్నారు. ఆర్థిక ఇబ్బందుల ఫలితంగా అనేక పారిశ్రామిక ఎస్టేట్లు చిక్కులు ఎదుర్కొంటున్నవని, డబ్బు కొరతవల్ల పారిశ్రామిక సహాయక కార్పొరేషన్ కూడా సహాయం చేయలేని స్థితిలో కలదని అన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలశాఖ నిర్వహణక్రింద వున్న చిన్నచిన్న పరిశ్రమలను, సంస్థలను తన నిర్వహణ క్రిందకు తీసికోడానికి లఘుపరిశ్రమల కార్పొరేషన్ ప్రయత్నించగలదని అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో మొత్తంవిూద రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహకరంగా వుండగలదని, లఘుపరిశ్రమల కార్పొరేషన్ రాష్ట్రంలో చిన్నచిన్న పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేయగలదని ఆశిస్తున్నానని శ్రీ కొండాలక్ష్మణ్ వివరించారు.

అంతకు ముందు లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్ శ్రీ పి. యస్. నాయక్ ముఖ్యమంత్రికి, లఘు పరిశ్రమల మంత్రికి స్వాగతం చెప్పారు. రాష్ట్రంలో లఘుపరిశ్రమల వ్యాప్తికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించే నిమిత్తం కార్పొరేషన్ స్థాపన జరిగిందన్నారు.

పరిశ్రమల స్థాపన బాధ్యత ప్రధానంగా ప్రైవేట్ పారిశ్రామిక వేత్తలపైనే ఉండగలదని, ముడిసరకుల సప్లై, తయారయిన వస్తువుల అమ్మకం, మొదలైన సౌకర్యాలను లఘుపరిశ్రమల కార్పొరేషన్ సమకూర్చగలదని శ్రీ నాయక్ వివరించారు.

జొన్న పంటకు

[5 వ పేజీ తరువాయి]

4 మిల్లీమీటరుల వెడల్పు వుండును. ఇది ఒక్కొక్కసారి 50 నుండి 60 గుడ్లవరకు పెట్టును. గుడ్లనుండి పురుగులు వచ్చుటకు రెండు వారములు పట్టును. పురుగులు గుడ్లనుండి బయటకు వచ్చిన వెనుక మిడతల గుడ్లను తినును. కనుక ఈ దశలో దీనివలన లాభమేకాని, నష్టము లేదు. కాని పెద్దదయిన వెనుక, ఇవి పుప్పొడిని తిని చాల నష్టమును కలుగజేయును. ఇవి సజ్జ, కొర్ర పంటలకు కూడా నష్టము కలుగజేయును.

ఇందు మరొక రకమగు పురుగు కలదు. దీని రంగు ఆకు పచ్చగా వుండును. ఇది 16 మిల్లీమీటరుల పొడుగుండి 3 మిల్లీమీటరుల వెడల్పు వుండును. దీని గుడ్లు చుట్ట ఆకారమున ఉండి, లేత పసుపుపచ్చ రంగున ఉండును. ఒక్కొక్కసారి 400 వరకు గుడ్లు వుండును. ఇదికూడా పూలయొక్క భాగములను తిని నష్టమును కలుగజేయును.

వీని నివారణకై సరియగు పద్ధతి యింతవరకు కనుగొనబడలేదు కానీ, ప్రయత్నములు జరుగుచున్నవి.

ఆకుచుట్టు పురుగు:

దీనియొక్క గొంగళిపురుగు ఆకుపచ్చని రంగుండి ఆకులను నిలువుగా చుట్టి లోపల నివసించుచూ, ఆకుల యొక్క ఆకు పచ్చని పదార్థమును తిని వేయును. దీని పురుగు లేత పసుపు పచ్చనిరంగు కలిగిన రెక్కల పురుగు. రెక్కలపై వారగా నల్లని గీత యుండును.

దీనికి బి. హెచ్. సి. 10 శాతం పొడిని చల్లవలెను.

కంకి పురుగు:

ఇది పూలను, లేత గింజలను తిని నష్టమును కలుగజేయును. ఇది వేరుశనగ, కొర్ర, సజ్జ కంకులకు కూడా నష్టము కలుగజేయును.

దీనికి బి. హెచ్. సి. 10 శాతం పొడిని చల్లవలెను.

ఆకుపచ్చ నల్లి:

ఈ పురుగు శైశవదశలోను, పెరిగిన తరువాత లేత గింజలనుండి లేత కాండమునుండి ద్రవమును పీల్చివేయుట మూలమున నష్టము కలిగించును. ఇది రాగి, సజ్జ, గోధుమపంటలకు కూడా నష్టము కలిగించును.

దీనికి బి. హెచ్. సి. 10 శాతం పొడిని చల్లవలెను.

ఆటహాసం

అన్నింటికీ ఆదివారాలేనా

ఒకరు ఏ విషయమైనా ఇంకొకళ్ళతో చెప్పి మీ సలహా ఏమిటి చెప్పమంటే "అడగ్గానే ఎక్కడ చెప్పను? కొంచెం వ్యవధి కావాలి ఆలోచించడానికి. పై ఆదివారం కనిపించండి" అంటూ వుంటారు. ఇది చాలామందికి అలవాటు క్రింద పరిణమిస్తున్నది కూడా.

ఇక ఏది అడిగినా "నన్ను కొంచెం ఆలోచించుకోనిస్తారా! లేదా?" అని కోపంగా అంటూ వుంటారు కూడా!

భార్యవచ్చి "ఇవ్వాళ కూర ఏం చెయ్యమన్నారు అంటే—

"అలా ప్రతిదీ నూటిగా ప్రశ్నిస్తే నే చెప్పలేను—ఏది అడిగినా ఆదివారంనాడే జవాబు చెప్పేది తెలుసా? అనేవాడు.

"అదేమిటండీ! నిత్యకృత్యాలక్కూడా ఆదివారాలంటే ఎలా?

"ఏ కృత్యాలైనా అంతే.... నేను ఆలోచించుకోవడాని కొంచెం వ్యవధి కావాలి. కనీసం ఒక్కవారం రోజులు ముందైనా చెప్పండే నేను ఆలోచించలేను..... నా బుర్ర ప్లాటుఫారం మిషన్‌లాగా పని చెయ్యదు తెలుసా!" అనే వాడుట.

చాలామందికి అప్పుడప్పుడు వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పడంగాని, చెయ్యమన్న పని చేయడంగాని ఎంతమాత్రం అలవాటుండదు—

ఒక సినిమా డైరెక్టరుగారుండేవారు. ఆయనతో ఏదైనా విషయం చెపితే— 'సరే! సాయంత్రము అయిదు దాటిన తర్వాత ఆలోచిద్దాం' అనేవాడు, నాలుగున్నరకు కనిపించి జ్ఞాపకం చేసినా సరే "ఇంకొక్క అరగంట తర్వాత ఆలోచిద్దాం" అనేవాడు. "అయిదు అయితేగాని, ఆలోచనలు తట్టవు నాకు ఏం చెయ్యమన్నారు?" అనేవాడు.

అయిదుదాటితే కాని

మెదడు పెత్తపదదు

మరి అప్పటికి దాకా మెదడును ముడిచి వేసివుంచి—హార్మోనియంలాగా అప్పుడు తీసి వాయించడం మొదలు పెడతాడు గావున్ను అనిపించేది. ఆయన అప్పట్నుగానే నిజానికి అయిదు తర్వాత అడిగిన ప్రశ్నలన్నిటికీ ఏదో ఒక జవాబు చెప్పేసేవాడు. చెప్పే ఫూరుకునేవాడా?

"ఇప్పుడు చూడండి! మన బుర్ర ఏలా పొదపసం లాగా ప్రవహిస్తోందో..... ఇప్పుడు వెయ్యి ప్రశ్నలు వెయ్యండి..... చెప్పేస్తా..... మీ కేమేం కావాలో అడిగెయ్యండి" అని ధీమాగా కూర్చునేవాడు.

"అదే సమయమనుకొని—కొంచెం డబ్బు కావాలి....చాలా అవసరం" అంటే వెంటనే "డబ్బా రేపు ఉదయం పది గంటలకు కనిపించండి... ఆలోచిస్తా" అనేవాడు.

"మరి ఆవేళప్పుడు తమర్ని ఏమీ అడగవద్దంటారు గదా—అయిదు తర్వాతనే ఆలోచించాలన్నీ అని గట్టిగా చెప్పారుకదా? అంటే—

"అవి ఇతర ఆలోచనల మాటనే చెప్పింది. డబ్బు ఆలోచనలన్నీ కోడి కూసేవేళ లేచి ఆలోచిస్తాను......" అనేవాడు—

నే నెరుగున్న ప్లీడరుగారొకరు—రాత్రి ఎనిమిది గంటలప్పుడు వేన్నీళ్ళు స్నానం చేసి కూర్చుని కాస్త కాఫీ తెప్పించుకు త్రాగి— భార్యను పిలిచి "కోర్టు పగలు పెట్టుకొంటారు గాని— ఈపాటప్పుడు పెడితే—ఎంత బాగుండును? అనర్గళంగా వాదించి పారెయ్యవచ్చు—

"అవతలవాళ్ళను హడలగొట్టి పారెయ్యవచ్చు .....జడ్జీగారు జవాబు చెప్పలేక—అన్నిటికీ 'ఎస్,' 'ఎస్', అంటూ కూర్చోవడమే.... మర్నాడు మన పక్షాన తీర్పు' చెప్పడమే........ అహహా! బుర్ర ఎంత హాయిగా వుందిప్పుడు..., ఎన్ని పాయింట్లో తడుతున్నాయి! ఎన్ని తీర్పులో జ్ఞాపకం వస్తున్నాయి" అనుకొనే వాడుట. విని విని ఒక రోజున ఆమె "ఏది! ఇవ్వాళ నేనే జడ్జీననుకొని— చెప్పండి చూద్దాం—మీ వాదమేమిటో" అందిట.

మా వా రొట్టి మందకొడి స్వాములవారు

అక్కడితో ఆయన ప్రారంభించాడట "మై లార్డ్" అంటూ (కోర్టు దొడ్లో తులసమ్మ దగ్గర) [illegible]

కంటి ఎరుపు ఎక్కువ......సుతువులు తెలియని జీవితాలకు భ్రుకుటీసు శైక్కువ". అంటూ అక్కడనుంచి లేచిపోయిందట.

ఒకావిడ ఇలాగే భర్త ఏం చెప్పినా "ఇప్పుడు నా బుర్ర కెక్కదు..... తర్వాత చెపుదురుగాని— నే పిలుస్తాగా!" అనేది.

ఊరు తవ్వి చెరో పారెయ్యారు....

[illegible]

ఆలోచిస్తామంటే పిండి నానపెట్టడం

[illegible]

—రావూరు.

"మై లార్డు" అంటూ .....

షోంబీ ఆట సాగనిస్తే....

సమితి సర్వనాశనమేనని అమెరికా గ్రహించినదట

మిత్రరాజ్యసమితి, సెప్టెంబర్ 21:—కాటంగాలో, శ్రీ షోంబీని చిత్తంవచ్చినట్లు వ్యవహరించనిస్తే "మిత్రరాజ్యసమితి సర్వనాశన మవుతుందని అమెరికా గ్రహించింది.

ఇక్కడి అమెరికా ప్రతినిధి వర్గానికి సన్నిహితులైనవారు ఈ విషయాన్ని పి. టి. ఐ. విలేఖరికి వెల్లడించారు.

కాటంగాలో తన పరిస్థితిని పటిష్టం చేసుకొవడానికి గాను మిత్రరాజ్యసమితి ఏమికోరినప్పటికీ అమెరికా సమ్మతిస్తుందని ఈ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

బ్రిటన్, అమెరికాల మధ్య విభేదాలు లేనట్లు కనుపింప జేయాలని ఇక్కడి బ్రిటిష్ వర్గాలవారు చేతనైనన్ని విధాల ప్రయత్నిస్తున్నారు. అయితే, "చూచే వారందరికీ విభేదాలు కనుపిస్తూనే వున్నా"యని ఒక పరిశీలకుడన్నారు.

కాటంగాలో మిత్రరాజ్యసమితి తన సైన్యాన్ని పటిష్టం చేసుకొనడానికి శ్రీ షోంబీ ఆక్షేపణ తెలియజేయవచ్చునని చాలామంది భావిస్తున్నారు దీనితో కాటంగాలోని అస్తవ్యస్తపు యుద్ధవిరమణలో తరువాత ఘట్టం ప్రారంభం కావచ్చు.

ఇది ఇలా వుండగా, కాటంగాలోని గనుల కంపెనీలు స్వలాభాపేక్షతో ఉభయపక్షాలను మెప్పించడానికి యత్నించాయని లాబీలలో ఆరోపణలు జరుగుతున్నాయి.

మిత్రరాజ్యసమితిని తాము వ్యతిరేకించడం లేదనే అభిప్రాయాన్ని ఈ కంపెనీలు కలిగించాయి. అయితే, ఈ కంపెనీల ఆర్థిక సహాయం వల్లనే శ్రీ షోంబీ మిత్రరాజ్యసమితిని ఎదిరించగలుగుతున్నట్లు తెలుస్తున్నది.

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 21:—మిత్రరాజ్యసమితికి, శ్రీ షోంబీకి మధ్య ఒప్పందం జరిగిన విధాన బుధవారం రాత్రి నుంచీ కాటంగాలో, యుద్ధవిరమణ నిజానికి అమలు జరుగుతున్నది.

సమితి కార్యదర్శి పదవికి మరికొన్ని పేర్లు

శ్రీ బి. కె. నెహ్రూను కొందరు సూచించిన వైనం

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబరు 21:—సమితి సెక్రటరీ జనరల్ పదవికి లాబీ వర్గాలలో ప్రచారం చేస్తున్న పేర్లలో వాషింగుటన్‌లో భారతీయ రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ పేరు కూడా వినిపిస్తున్నది. సమితిలో బర్మా ప్రతినిధి శ్రీ ఉథాంత్ పేరును కూడా కొందరు సూచిస్తున్నారు.

అణ్వాస్త్ర పరీక్షల విరమణ సమస్య

జనరల్ అసెంబ్లీలో చర్చకు నిర్ణయం; అంగోలా, అల్జీరియా, దక్షిణాఫ్రికా సమస్యలను ఎజెండాలో చేర్చడానికి ఆమోదం

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 22:—అణ్వాస్త్ర పరీక్షల నిషేధ సమస్యను జనరల్ అసెంబ్లీ ఎజండాలో చేర్చాలన్న అమెరికా బ్రిటన్‌ల ప్రతిపాదనను సమితి సారథ్య సంఘం ఆమోదించింది.

దీనితోపాటు దక్షిణాఫ్రికా భారతీయుల పట్ల జాతి విచక్షణ విధానం, అల్జీరియా, టిబెట్, అంగోలా సమస్యలను జనరల్ అసెంబ్లీలో చర్చించడానికి సారథ్య సంఘం నిర్ణయించింది.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధ సమస్యను జనరల్ అసెంబ్లీలో చర్చించాలన్న అమెరికా, బ్రిటన్‌ల సూచనను సోవియెట్ రష్యా వ్యతిరేకించింది. కాని చివరకు ప్రతిపాదనకు అనుకూలంగా 16 వోట్లు వ్యతిరేకంగా మూడువోట్లు వచ్చాయి. ఒకరు తటస్థంగా వుండిపోయారు.

అమెరికా బ్రిటన్‌ల ప్రతిపాదనతోపాటు, అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై ఇండియా చేసిన ప్రతిపాదనను కూడా సారథ్య సంఘం ఆమోదించింది. ఈ రెండింటిపైన ఒకేసారి జనరల్ అసెంబ్లీలో చర్చ జరుగుతుంది

అణ్వాస్త్ర పరీక్షలను విరమిస్తూ ఐచ్ఛికంగా ఆంక్షలు అమలు జరపాలని ఇండియా ప్రతిపాదన సూచిస్తున్నది. 1958 నుండి ఇంత వరకు అమెరికా, రష్యా, బ్రిటన్‌లు మూడు అణ్వాస్త్ర పరీక్షలు తమంతట తామే విరమించాయి. కాని ఇటీవల సోవియట్ రష్యా తిరిగి అణ్వాస్త్ర పరీక్షలను ప్రారంభించింది. అమెరికా కూడా రష్యాను అనుసరించింది.

అణ్వాస్త్ర పరీక్షలను వెంటనే విరమించి ఐచ్ఛికంగా వెనుకటివలెనే ఆంక్షలు జరపాలని ఇండియా కోరుతున్నది.

ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ఒడంబడికతో నిమిత్తం లేకుండానే అన్నిరకాల అణ్వాస్త్ర పరీక్షలను విరమించాలని స్పష్టం చేశారు. ఇండియా అన్నిరకాల అణ్వాస్త్ర పరీక్షలను వ్యతిరేకిస్తున్నదని, అందుచేత 'ప్రచ్ఛన్న యుద్ధంలో ఒక భాగమైన' అమెరికా, బ్రిటన్‌ల ప్రతిపాదన తమకు ఇష్టం లేదని అన్నారు.

సోవియెట్ యూనియన్ ఇప్పటికే అనేక బాంబులను పరీక్షించిందని, తరువాత అమెరికా కూడా ఈ విధానాన్నే అనుసరించిందని, శ్రీ కృష్ణమీనన్ అన్నారు. ప్రచ్ఛన్న యుద్ధవాతావరణంలోకి ఈ సమస్యను ఈడ్వడం మంచిది కాదని చెపుతూ, తమ ప్రతిపాదనను ప్రత్యేకంగా ఎజెండాలో చేర్చాలని ఆయన కోరారు.

అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ మాట్లాడుతూ ఇండియా ప్రతిపాదనను తమ ప్రతిపాదనతో కలిపివేయాలని కోరడంలేదని, రెండింటిని ఒకేసారి పరిశీలించాలని మాత్రమే సూచించామని వివరించారు.

సోవియెట్ ప్రతినిధి జోరిన్ ప్రసంగిస్తూ అమెరికా, బ్రిటన్‌ల వైఖరికి ఇండియా ప్రతిపాదన భిన్నమైనప్పటికీ శ్రీ కృష్ణమీనన్ సూచనను బలపరచలేమని స్పష్టం చేశారు.

అంతకుముందు జరిగిన చర్చలో సోవియెట్ ప్రతినిధి జోరిన్, అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

జెనీవా అణ్వాస్త్ర పరీక్షల నిషేధ చర్చలు విఫలం కావడానికి ఎవరు కారకులన్న విషయమై ఇరువురు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధ సమస్యకు అన్నింటికంటె అధిక ప్రాధాన్యం యివ్వాలని బ్రిటన్, అమెరికాలు విజ్ఞప్తి చేశాయి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం భారతీయులపట్ల అనుసరిస్తున్న జాతివిచక్షణ విధానం గురించి చర్చించాలని సారథ్య సంఘం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనను ఒక దక్షిణాఫ్రికా ప్రతినిధి తప్ప ఎవ్వరూ వ్యతిరేకించలేదు.

సోవియెట్ రష్యా ఆక్షేపణను త్రోసిపుచ్చి టిబెట్ సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చించడానికి నిర్ణయించారు. ఈ ప్రతిపాదనను 15 రాజ్యాలు బలపరిచాయి. ముగ్గురు వ్యతిరేకించారు. ఇద్దరు తటస్థంగా వుండిపోయారు.

పోర్చుగల్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, అంగోలా సమస్యను ఎజెండాలో చేర్చడానికి సారథ్య సంఘం నిర్ణయించింది.

అంగోలా పరిస్థితి విషమించడానికి కారణం 'అంతర్జాతీయ విద్రోహశక్తులేనని' పోర్చుగల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున అంతర్జాతీయ కుట్ర జరుగుతున్నదని పోర్చుగల్ ప్రతినిధి ఆరోపించాడు.

చివరకు సమితి ఎజెండాలో అంగోలా సమస్యను చేర్చడానికి ఎవరు వ్యతిరేకించలేదు.

పోర్చుగల్ తనక్రింద వున్న వలస ప్రాంతాల గురించి సమాచారాన్ని అందజేయడానికి వ్యతిరేకిస్తున్నందువల్లే అంగోలా తదితర వలసప్రాంతాలలో విషమ పరిస్థితి ఏర్పడిందని ఇండియా ప్రతినిధి విమర్శించారు.

అల్జీరియా సమస్యను కూడా సమితి ఎజెండాలో చేర్చడానికి నిర్ణయించారు.

ఎన్‌డోలా (ఉత్తర రొడీషియా) చర్చిలో గౌరవ లాంఛనాలతో వుంచబడిన శ్రీ హామర్‌షెల్డ్ శవపేటికపై కాటంగా ప్రెసిడెంట్ షోంబీ పుష్పమాలను వుంచినప్పటి చిత్రం.

పంజాబీసుబాకు వ్యతిరేకంగా సిక్కు డాక్టర్ నిరశనదీక్ష

అమృతసర్, సెప్టెంబరు 21:—పంజాబీసుబా కావాలన్న అకాలీదళం కోర్కెకు వ్యతిరేకంగా తాను రేపటినుంచి నిరాహారదీక్ష ప్రారంభించ బోతున్నానని 26 సంవత్సరాల వయస్సుగల సిక్కు డాక్టర్ త్రిలోచన్‌సింగ్ నేడిక్కడ ఆర్యసమాజ మందిర్‌లో ప్రకటించారు. పంజాబ్ విభజనకు తాను వ్యతిరేకినని, హిందు సిక్కుసమైక్యతనుకాపాడటంకోసంతాను ఈదీక్ష ప్రారంభిస్తున్నాననికూడఆయనచెప్పారు.

పాటియాలారాజు చర్చల వైఫల్యం

అమృతసర్, సెప్టెంబరు 21:—పంజాబ్ సమస్యపై పాటియాలా మహారాజుకు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలు విఫలమైనవని ఇక్కడ అకాలీదళం కార్యాలయంలో తెలియ వచ్చింది.

అంతర్జాతీయ అభివృద్ధి సంఘంనుంచి ఆపు

త్వరలోనే భారతదేశానికి 3.4 కోట్ల డాలర్లు లభించే అవకాశం

ఢిల్లీ, సెప్టెంబరు 20:—ప్రపంచ బ్యాంకుకు అనుబంధించిన అంతర్జాతీయ అభివృద్ధి సంఘంనుంచి భారతదేశానికి మూడు పథకాలకు త్వరలోనే సహాయం అందబోతున్నదని తెలుస్తున్నది.

నీరు నిలబడిపోయి ఉండే ప్రాంతాలలో మురుగుపారుదల పథకాలు, గుజరాత్, ఒరిస్సాలలోని కొన్ని నీటిపారుదల సౌకర్యాలు, మరికొన్ని రాష్ట్రాలలోని విద్యుచ్ఛక్తి పథకాలు ఈ సహాయంనుంచి ప్రయోజనం పొందుతాయి.

ఈ పథకాలకు కావలసిన 3.4 కోట్ల డాలర్ల సహాయంకోసం త్వరలోనే సంప్రతింపులు ప్రారంభం కాబోతున్నవి. ఈ సంప్రతింపులు రెండు మాసాలలో పూర్తి కాగలవని భావిస్తున్నారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంఘంనుంచి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి రు 47.5 కోట్లకు పైగా లభించవచ్చు. కొన్ని జాతీయ రహదారుల అభివృద్ధికి, ఉత్తరప్రదేశ్‌లో గొట్టంబావులకు 6.6 కోట్ల డాలర్ల అప్పు యివ్వగలమని అంతర్జాతీయ అభివృద్ధి సంఘం లోగడ ప్రకటించింది. ఇది ఇలాఉండగా అమెరికా అభివృద్ధి ఋణనిధినుంచి భారతదేశపారిశ్రామికపెట్టుబడి సంస్థకు త్వరలోనే 2 కోట్ల డాలర్ల అప్పు లభించగలదని తెలుస్తున్నది.

టాక్సీ ఆటోరిక్షాల ప్రయాణపు ఛార్జీలు

రాష్ట్రప్రభుత్వంచే రేట్ల నిర్ణయం

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 22:—ఆంధ్రప్రదేశ్‌లో రిజిష్టర్ అయి తిరుగుతున్న ఆటో రిక్షాలకు, టాక్సీలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రయాణపు ఛార్జీలను నేడు ప్రకటించింది.

రాష్ట్రంలో అమలులో ఉన్న టారిఫ్ పద్ధతి తొలగించబడింది.

రాష్ట్రంలో రిజిష్టర్ అయి తిరుగుతున్న కాంట్రాక్టు బండ్లకు ఈ క్రిందివిధంగా చార్జీలు నిర్ణయించవలసిందిగా ప్రభుత్వ రవాణాసంస్థకు ఆదేశించటం జరిగింది.

ఆటో రిక్షాలకు: మైలుకు 25 నయాపైసలు, అయితే ప్రతి ఒక్క జర్నీకి కనీసపు ...

... మైలుకు 63 నయాపైసలు. ప్రతి ఒక్క జర్నీకి కనీసపు చార్జీ ఒక రూపాయి. వెయిటింగు చార్జీ ప్రతి ఒక్క 5 నిమిషాలకు లేదంతకు తక్కువ కాలానికి 13 నయాపైసలు.

తెలంగాణా మహాసభ కార్యదర్శిపై కేసు

పోలీసులచే మేజిస్ట్రేట్ కోర్టులో కేసుదాఖలు

అమెరికన్ వనితపై దేశబహిష్కరణ ఆజ్ఞ

... హైదరాబాద్, సెప్టెంబరు 22:—... ఒక ... పత్రిక సహాయ సంపాదకురాలు కుమారి మార్గ్రెట్ స్కెన్సర్ అనే అమెరికా వనితపై కేంద్ర ప్రభుత్వ హోంశాఖ దేశ బహిష్కరణ ఉత్తర్వులు జారీచేసింది.

ఆమె నేడు పత్రికల వారితో మాట్లాడుతూ ఆ ఉత్తర్వులలో వెంటనే ఆమెను బొంబాయి మీదుగా న్యూయార్క్‌కు భారతదేశం విడిచి వెళ్ళమన్నారనీ తిరిగి భారత దేశంలో ప్రవేశించరాదని తెలియ జేశారనీ చెప్పారు. ఈ లోపుగా స్థానిక పోలీసులు ఆమెను హైదరాబాదు విడిచి వెళ్ళరాదని రాజకీయ పక్షాలకుచెందిన వ్యక్తులతో మాట్లాడకూడదనే ఆంక్షనువిధించినట్లుగా కూడా తెలిపారు.

ధూల్‌పేటలోని ఆమె ఇల్లు పోలీసులు ఎల్లవేళల కాపలాకాస్తూ ఆమెను వెంబడిస్తున్నారని ఆమె ఆరోపించారు.

కుమారి స్కెన్సర్ తాను భారతదేశానికి ఫిబ్రవరిలో మూడు మాసాలపాటు చెల్లే వీసాతో యాత్రికురాలిగా వచ్చినట్లు 'మేన్‌స్ట్రీమ్'పత్రికలో పనిచేసేందుకు గాను తన వీసాను పొడిగించమని కోరిన విజ్ఞప్తికి ఫలితంగా ఈ బహిష్కరణ ఉత్తర్వును జారీ చేశారని కూడా చెప్పారు.

హైదరాబాద్, సెప్టెంబరు21: లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ సెప్టెంబరు 23వ తేదీ కరీంనగర్ వెళ్తారు. జగిత్యాల చూసుకుని అదేరోజున తిరిగి రాజధానికి వస్తారు. ఆయన సెప్టెంబరు 28న నల్గొండకు వెళ్తారు.

కరువుభత్యంలీనీకరణ

(1 వ పేజీ తరువాయి)

కేంద్రప్రభుత్వం మొత్తం కరువుభత్యాన్ని వేతనంలో కలిపివేయగా, మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు కొంత భాగాన్ని మాత్రమే కలిపివేసినవి.

మద్రాసు రాష్ట్రంలో అవలంబించిన పద్ధతినే ఇక్కడ కూడా అనుసరించాలని నేటి చర్చలలో ఎక్కువమంది అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది.

మన విలేఖరి దీనిపై నేడు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ప్రశ్నించగా, ఈ లీనీకరణ వివరాలను ప్రభుత్వం తయారు చేస్తున్నదని చెప్పారు.

"నేను లోగడ హామీ యిచ్చినట్లు దీనిపై ప్రభుత్వ ప్రకటన ఈ మాసంలోనే జారీ అవుతుంది." అనికూడా ఆర్థిక మంత్రి చెప్పారు.

వివిధపార్టీల చిహ్నాలు

(1 వ పేజీ తరువాయి)

పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీలలో ఎన్నికల చిహ్నం వుంటుంది.

5. సోషలిస్టు పార్టీ : ఆంధ్రప్రదేశ్, బీహార్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మణిపూర్

6. స్వతంత్ర పార్టీ : ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, మద్రాసు, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్.

7. హిందూ మహాసభ : మధ్యప్రదేశ్ పశ్చిమ బెంగాల్, ఢిల్లీ.

8. రామరాజ్య పరిషత్ : మధ్యప్రదేశ్ రాజస్థాన్,

9. రిపబ్లికన్ పార్టీ : మహారాష్ట్ర, పంజాబ్

10. జార్ఖండ్ పార్టీ : బీహార్

11. ముస్లిం లీగు : కేరళ

12. ద్రావిడ మున్నేట్ర కజగం : మద్రాస్

13. ... పార్టీ : ...

14. గణతంత్ర పరిషత్ : ఒరిస్సా.

15. అకాలీదళ్ : పంజాబ్

16. ఫార్వర్డ్ బ్లాక్ : పశ్చిమ బెంగాల్.

అదౌలా ప్రభుత్వంతో రాయబారాలు

వెంటనే ప్రారంభించాలని తాను షోంబీకి సలహా యిచ్చినట్లు శ్రీ ఖియారీ ప్రకటన

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 22:—కాటంగా సమస్యను పరిష్కరించడం విషయమై కాంగోలీస్ కేంద్రప్రభుత్వంతో సంభాషణలు పునః ప్రారంభించవలసినదిగా తాను ప్రెసిడెంట్ షోంబీకి గట్టిగా సిఫారసుచేశానని కాంగోలోని మిత్రరాజ్యసమితి ప్రధాన ప్రతినిధి శ్రీ మహమ్మద్ ఖియారీ నేడు యిక్కడ పేర్కొన్నారు.

ఎన్‌డోలాలో నిన్న ప్రెసిడెంట్‌షోంబీ సంతకం చేసిన తాత్కాలికయుద్ధవిరమణ సంధిని గురించి వ్యాఖ్యానిస్తూ "ఇది కేవలం సైనిక చర్యలకు మాత్రమే సంబంధించినది. రాజకీయ సమస్యలకు దీనికి ప్రమేయం లేదు" అన్నారు.

"మేమెవరమూ జోక్యం పెట్టుకోకుండానే తమ సమస్యలను పరిష్కరించుకోగల పాటి వయోధికులు శ్రీ షోంబీ, అదౌలా యిరువురూను. మిత్రరాజ్య సమితి గత ఫిబ్రవరి 21 వ తేదీని మాత్రమే జోక్యం పెట్టుకొన్నదంటే" అని ఆయన అన్నారు.

కాంగోలో సమితి చర్యలకు భద్రతాసంఘం నిర్ణయాలే ప్రాతిపదిక కాగలవని కూడా తాను శ్రీ షోంబీతో సంభాషణ సందర్భంగా పునరుద్ఘాటించానని, ఆ నిర్ణయాలను అమలు జరుపవలసిన ఆవశ్యకతను ఆయన గమనించారని శ్రీ ఖియారీ అన్నారు.

కాటంగా సమస్యా పరిష్కారంపట్ల సమితి అమిత శ్రద్ధాసక్తులతో వ్యవహరిస్తూ రాయబారాల సమయాన ఉభయపక్షాలకు తోడ్పడగలదనే తాను చెప్పానని ఆయన అన్నారు.

యుద్ధవిరమణ సంధి షరతుల ప్రకారం ఏర్పాటయ్యే కమిటీ కాటంగాసమస్యకు సంబంధించిన ప్రధానాంశాలను పరిశీలించగలదు. స్టాన్లీవిల్, లియోపాల్డ్‌విల్ ప్రభుత్వాల మధ్య సామరస్యం కుదిర్చినట్లే, ఎలిజబెత్‌విల్, లియోపాల్డ్‌విల్ ప్రభుత్వాల మధ్యకూడా పరిష్కారానికి మేము కృషిచెయ్యగలమనే నేను ఆశిస్తున్నాను" అని కూడా శ్రీ ఖియారీ అన్నారు.

యుద్ధవిరమణసంధికి సమితి ఆమోదం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, సెప్టెంబర్ 21—భద్రతాసంఘం తీర్మానాలు సూచించిన విధంగా ఆయుధోపజీవులైన విదేశసైనికులను తొలగించాలనే షరతుకు భిన్నంకాని పద్ధతిని కాటంగాలో యుద్ధవిరమణకు జరిగిన సంధిని మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయం నేడు ఆమోదించింది.

కాటంగా రేడియో ప్రకటన

బజ్జవిల్, సెప్టెంబర్ 22:—"స్వతంత్ర కాటంగా రేడియో" నేడు ఒక ప్రకటనచేస్తూ కాటంగాలోని సమితి సేనలను పూర్తిగా తొలగించి, నష్టానికి పూర్తిగా పరిహారం చెల్లించే పద్ధతినే పూర్తిగా యుద్ధవిరమణ జరగగలదని అన్నది.

ఈ షరతులు సమితికి తెలియజేయబడినవనీ, సమితి వాటిని పరిశీలిస్తున్నదనీ, ఈలోపుగా అమలుకు వచ్చిన తాత్కాలిక యుద్ధవిరమణసంధి ప్రకారం ఆహార సరఫరాలకు తప్పితే సమితి సేనలు కదలరాదని కొత్తగా ఆయుధాలు అందుకొనడంగాని, సైన్యాలు రావడంకాని జరగరాదనీ, కంట్రోలు కమిషన్ ఏర్పాటు కావాలని, ఖైదీల మార్పిడి జరగాలనీ కూడారేడియోకాటంగాఅన్నది.

సమితి ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒడంబడికను చదివి వినిపించి ఉభయపక్షాలకు చెందిన నలుగురితో ఏర్పడే కమిషన్ ఉభయపక్షాల సైనిక స్థానాల పర్యవేక్షణ కూడా చెయ్యగల దన్నారు.

కమిషన్ సభ్యులు సమితికి, కాటంగా అధికారులకు మధ్య సంబంధాలను ఏర్పాటు చెయ్యడానికి యత్నిస్తారని సమితి ప్రతినిధి శ్రీ నార్మన్‌హో అన్నారు.

ఎన్నికలలో న్యాయవాదులకు తగిన ప్రాతినిధ్యం

రాష్ట్ర న్యాయవాద ఫెడరేషన్ తీర్మానాలు

హైదరాబాద్, సెప్టెంబరు 22:—ఆంధ్ర శాసన సభకు, పార్లమెంటుకు కాంగ్రెసుఅభ్యర్థిత్వాలకొరకుదరఖాస్తులనుపెట్టుకొన్న న్యాయవాదులకు వచ్చే జనరల్ ఎన్నికలలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని కాంగ్రెసు ఎన్నికల సంఘాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్‌బార్ ఫెడరేషన్ కార్యవర్గంవారు శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మి అధ్యక్షతనసమావేశమై తీర్మానించారు.

మరో తీర్మానంలో ఆంధ్రప్రదేశ్ లా కమిషన్ అధ్యక్షులుగా నియమితులైన శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణరావుగారికి స్వాగతపత్రం సమర్పించుటకు నిర్ణయించారు.

శ్రీ గోపాలరావు ఎక్బోటే, శ్రీ సి. లింగయ్య, అవుల సాంబశివరావు, శ్రీ వై. సత్యనారాయణ గార్లను కోఆప్టు చేసుకున్నారు.

"బెర్లిన్‌పై సంప్రతింపులకు అమెరికా సిద్ధమే"

కాని బెర్లిన్ స్వాతంత్ర్య రక్షణకు యిచ్చిన హామీలను వదలుకొనబోమని కెన్నెడీ స్పష్టీకరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 22:—బెర్లిన్ స్వాతంత్ర్య రక్షణకు యిచ్చిన హామీలను వదలుకొని అమెరికా ఎన్నటికీ సంప్రతింపులకు దిగదని ప్రెసిడెంట్ కెన్నెడీ స్పష్టంచేశారు.

ఇండియా కొత్తరాయబారి శ్రీ బి. కె. నెహ్రూ అధికార పత్రాల సమర్పణ సందర్భంలో మాట్లాడుతూ బెర్లిన్ విషమ పరిస్థితిని తొలగించడానికి అమెరికా సిద్ధంగా వున్నదనీ, సంప్రతింపులకు కూడా తాము సిద్ధమేనని అన్నారు.

అమెరికా శాంతియుతంగా పోటీకి ఎప్పుడూ సిద్ధమేనని చెపుతూ, అనుకూల పరిస్థితులలోనే సంప్రతింపులు ఫలించగలవని ఒకప్పుడు మహాత్మా గాంధీజీ అన్నమాటలను కెన్నెడీ ఉదహరించారు.

శాంతి రక్షణకు ఇండియా చేస్తున్న కృషిని ప్రశంసిస్తున్నానని కెన్నెడీ అన్నారు.

ఇండియా ఆర్థికాభివృద్ధికి అమెరికా తోడ్పడగలదని ఆయన హామీ యిచ్చారు. ఇండియా ఆర్థికాభివృద్ధి ఆసియాలోను, ప్రపంచంలో శాంతి రక్షణకు తోడ్పడగలదనే నమ్మకంతో అమెరికా తోడ్పడగలదని అన్నారు.

శ్రీ బి. కె. నెహ్రూ కెన్నెడీ ప్రసంగానికి సమాధానమిస్తూ ప్రపంచాన్ని ఆవరిస్తున్న యుద్ధ భయానికి స్వస్తిచెప్పనిదే కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల అభివృద్ధి సాధ్యం కాదని, మానవాళి భవిష్యత్తు నిరాశాజనకంగా వుండగలదని అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబరు21:—1961 ఆగస్టులో ఉస్మానియాయూనివర్సిటీ జరిపిన పబ్లిక్‌హెల్తు డిప్లొమా పరీక్షలో క్రింది రిజిస్టరు నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

అఖిలభారత ముస్లిం లీగ్ సమావేశం

నవంబరు నెలలో హైదరాబాద్‌లో జరుగుతుందని ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 22:—అఖిలభారత ముస్లింలీగ్ సమావేశం ఈ నవంబరు నెలలో జరుగుతుంది ... ఆంధ్రప్రదేశ్ ... వచ్చే ... —ఉల్—ముస్లిమీను పార్టీతో ముస్లింలీగు పొత్తు పెట్టుకోదని ... చెప్పారు.

వచ్చే ఆరునెలలలో దిగుమతుల తగ్గింపు

విదేశ మారకం పరిమితికి లోబడి కోటాలు నిర్ణయించే సూచన

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:—1961 అక్టోబరు నెలనుండి ప్రారంభమయ్యే ఆరు నెలలవరకు ప్రభుత్వం అనుసరించే దిగుమతుల విధానంలో ముఖ్యమైన మార్పులు వుండవని తెలుస్తున్నది.

విదేశాలలో లభించే ఋణాల ననుసరించే పాడకం దార్లకు దిగుమతికోటాలు నిర్ణయిస్తారు.

సెప్టెంబరు 30 వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు ప్రభుత్వ దిగుమతి విధానం ప్రకటిస్తుంది. ఈ ఆరునెల కాలంలోనూ 160 కోట్ల రూపాయల విలువగల వస్తువులు దిగుమతి అవునవి.

విదేశ మారకద్రవ్యం నిల్వల పరిమితికి లోబడి దిగుమతుల కోటాలలో తగ్గింపులు, మరణలు వుండవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ముఖ్యంగా ఎగుమతులను పెంచడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దీనిని అనుసరించే ఎగుమతుల విధానం రూపొందిస్తారు.

ఎగుమతిచేసే పారిశ్రామికులకు అవసరమైన దిగుమతుల విషయంలో ప్రాధాన్యత ఇస్తారు.

లండన్, సెప్టెంబర్ 21:—బ్రిటిష్ పార్లమెంటు యిదివరలో నిర్ణయింపబడిన తేదీకంటే ఒక వారం రోజులు ముందుగా అక్టోబర్ 17 వ తేదీన సమావేశమవుతుందని ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ కార్యాలయం నేడు ప్రకటించింది.

ప్రతిజిల్లాలో ఒకగ్రామీణ పారిశ్రామిక నగరం

తృతీయ ప్రణాళికలో ఏర్పాటుచేసే సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 21:—ప్రభుత్వ రంగంలో, ప్రయివేటు రంగంలో ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక నగరాలుగాక తృతీయ ప్రణాళికలో ప్రతి జిల్లాలో ఒక గ్రామీణ పారిశ్రామిక నగరం ఏర్పాటు చేస్తారు.

గ్రామీణ పారిశ్రామిక కార్యక్రమం వచ్చే ఆర్థిక సంవత్సరంనుంచి ప్రారంభ మవుతుందని ఇవాళ ఇక్కడ తెలిసింది.

బ్లాకు ప్రధాన కార్యాలయం ఉండేచోట లేక బ్లాకులో ఒక గ్రామంలో ఈ గ్రామీణ పారిశ్రామిక నగరం నెలకొల్ప బడుతుంది.

ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు సెప్టెంబరు 23న బొంబాయినుండి హైదరాబాద్‌కు వస్తారు.

పాలకొల్లులో రు. 15 లక్షలతో పాలిటెక్నిక్

(మన విలేఖరి) పాలకొల్లు, సెప్టెంబరు 22:—పాలకొల్లులో రు. 15 లక్షల వ్యయంతో పాలిటెక్నిక్‌ను స్థాపించే నిమిత్తం నేటిరాత్రి మునిసిపల్ ఆఫీసులో మాజీ చైర్మను శ్రీ బోళ్ళ వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతన పట్టణములోని ప్రముఖులు సమావేశమై, ప్రజలవంతు రు. 4 లక్షలు విరాళాలుగా వసూలు చేయడానికి నిర్ణయించారు. వచ్చే డిసెంబరు నెలలో వసూలు పూర్తిచేసి, 1962 నుండి పాలిటెక్నిక్‌ను ప్రారంభించడానికి తీర్మానించారు.

రు. 1 లక్షరూపాయల నిధిగాని, దానికి సమానమయిన విలువగల స్థలంగానీ యిచ్చినవారి పేరును ఈసంస్థకు పెట్టడానికి నిర్ణయించారు. ఈ సందర్భంలో మంత్రి శ్రీ అల్లూరి సహకారాన్ని అభ్యర్థించారు. కన్వీనర్ గా చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావుగారిని ఎన్నుకున్నారు.

గడియారం దొంగతనానికి శిక్ష

హైదరాబాద్, సెప్టెంబరు21:—సిటీ 8వ మేజిస్ట్రేటు శ్రీమతి దయాదేవి, తడక్ బాబా అనే నిరుద్యోగికి దొంగతనంచేశాడనే నేరంపై ఆరు నెలలు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్, ముద్దాయి ఆగయ్య అనే వారి ఇంట్లో గడియారం దొంగిలించాడనినేరం ఆరోపించారు.

గరీబ్   ప్రబల నిదర్శనం



కుష్టు సమస్త మహావ్యాధులకు
బొల్లి
లెప్రసీన్ అమోఘ ఔషధము!!!
అమరజ్యోతి ప్రొడక్ట్స్

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే

కేమిల్ బ్రాండ్ వాడండి

అది కల్తీలేనిది

CASTOPHENE

CHOCOLATE LAXATIVE

మీ పులబద్ద జ్ఞుల్లన్నిటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.

కాస్టోఫోన్ మాన్యుఫాక్చరింగ్ కం.

పత్రి. బొంబాయి—18.

కిర్లోస్కర్

(1888 లో స్థాపింపబడినది.)



యంత్రపు చెరుకు గానుగలు

కిర్లోస్కర్ చెరుకు గానుగలు, అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగల కంటె ఎక్కువ పాడుపై నవి, సమ్మకమైనవి, వెగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు; సంవత్సరాల కొలదీ నిరాఘాటంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, పెరింగి లోహములతో తయారు చేయబడినవి.

ఇవి 5,10,15, గుర్రాల పవర్ సైజులలోను, పశువులచేత లాగ బడునట్టి రకములు, 2,4,6 ఎద్దల సైజులలోను నిర్మించబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిరలోస్కర్ (సౌత్ సతారా జిల్లా)



లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానంచేసే ఉత్సాహంగా ఆనంద దాయకం మనుషులుండరు! ఎంతో ఉల్లాసకరమైన హాయి కొలిపుతుంది! ప్రతి రోజూ మురికి అంటకుండా పీడ దప్పించుకో లేరు ... లైఫ్‌బాయ్ యొక్క సమృద్ధమైన పరిమళం మురికితోపాటు క్రిములను కడిగివేయును. లైఫ్‌బాయ్‌తో స్నానంవల్ల కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా వుంటారు!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

26-XII-FD

రేడియో

ఆదివారం, సెప్టెంబర్ 24
శక 1883 ఆశ్వయుజ 2

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—30 వీరేంద్రకుమార్ మాథుర్ : సరోద్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ఇండియన్ వాద్యబృందం 8—30 సుబద్ర సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 బచ్చేంకెలియే, 9—30 నిజమూరి వకుళరాజ అయ్యంగార్, 10—00 సంగీత కచ్చేరి, 11—00 ప్రసార సమాప్తి., మధ్యాహ్నము: 12—30 చిత్రజగత్, 1—00 కరంగళ్లి, 1—45 వీణ సంగీతం, 1—50 తె. వా., 2—00 ప్రాదేశిక్ సుగమ సంగీత్., 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం, 3—00 రామప్ప సంగీత రూపకం, రచన : ని. నారాయణరెడ్డి, సంగీతం పి.ప్రభాకరం, నిర్వహణ, దాశరథి, 4—00 ప్రసార సమాప్తి. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగరవాణి, జీవన వికాసము : రూపకం, రచన : త్రిపురనేని గోపీచంద్, లలిత్‌సంగీత్, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు లలిత సంగీత్, 7—30 ముషాయిర్ నాటక (ఉర్దూ) 8—00 చిత్రసీమ, 8—50 శాస్త్రీయ సంగీత్ 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—45 హాఫీజ్ అహ్మద్‌ఖాన్ : తుమ్రీ, 10—00 ఆకాశవాణి వాద్యబృందం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 49.02 మీ

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలే, 6—45 నిజమూరి వరదరాజ అయ్యంగార్, నోరి నాగభూషణం : వయోలిన్, కొలంక వెంకట్రాజు : మృదంగం, 9—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నము : 2—10 శాస్త్రీయ సంగీతం, సాయంత్రము : 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 జేపీ తులసీ 9—15 రాగ లక్షణం., నట భైరవి, 9—45 నన్నయ్య యుగము రూపకం : రచన : విశ్వనాథ సత్యనారాయణ., 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 356.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 భక్తి రంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 అమరవాణి, 7—30 త్యాగరాజకృతి సమూహ్యాయం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి, 9—00 ప్రసార సమాప్తి, మధ్యాహ్నము : 12—30 మధురై మణిఅయ్యర్ 1—00 వన్నాలాల్‌ఘోష్ : వేణువు, 1—30 లలిత సంగీతం, : నిజమూరి సరస్వతి, 1—50 తె. వా. 2—00 ప్రసార సమాప్తి, సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పలత : శ్రోతలు కోరిన పాటలు, 8—00 శకుంతలా రామన్, 8—30 ఢిల్లీనుండి రిలే, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం, నిజమూరి సరస్వతి: 9—45 నన్నయ్య యుగము(రూపకం) రచన : విశ్వనాథ సత్యనారాయణ (హైదరాబాద్ నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 కీవలూర్ సుబ్రహ్మణ్య అయ్యర్, 8—00 మధురగీతం, 8—15 ఎస్. రమణి : వేణువు, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ : వయోలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి., మృదంగం., 9—15 ప్రసార సమాప్తి., మధ్యాహ్నము : 12—30 కీర్తనమాల, 1—00 గీత మంజరి, 1—30 గానమంజరి, 1—50 గీత మంజరి, 2—00 త. వా 2—10 వీణ, వేణువు : నిలయ విద్వాంసులు, 2—30 నాగర్‌కోయిల్ ఏం. ఎస్. ముత్తు భాగవతార్, 4—00 ప్రసార సమాప్తి. సాయంత్రము : 5—30 పి. కమల, 7—30 కె. హరిహర అయ్యర్ : వీణ, 8—00 మహోన్మణి రంగస్వామి, 8—30 పి. ఎస్. అనంతరామన్, నయోలిన్, 10—00 సంగీతామృతం : టి. ఆర్. మహాలింగం, వేణువు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం 7—15 సంగీతమంజరి, 9—15 ప్రసార సమాప్తి., మధ్యాహ్నము : 10—45 ఆట విడుపు., 1—00 వాద్యగోష్ఠి, 2—00 మధురగీతం, 4—00 ప్రసార సమాప్తి. సాయంత్రము : 5—30 పాశ్చాత్య సంగీతము, 5—55 స్థానిక ప్రకటనలు(ఆంగ్లము) 6—20 కదంబం 7—15 వాద్యగోష్ఠి, 7—30 భక్త మీరా కథా కాలక్షేపము, ఎస్. ఆర్. రామామృతం, 8—50 వాద్య సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

41వ పారి రక్తదానం

వెల్లూరు, సెప్టెంబరు 20:—

రక్తదాత శ్రీ ఎమ్. వి. నరసింహారావు నలభై ఒకటవ పర్యాయం తమ రక్తాన్ని నిన్న వెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని "బ్లండ్‌బ్యాంకు" కు దానం చేశారు.

పాలకొల్లులో కత్తి పోటుకు గురైన సంపుటన

పాలకొల్లు, సెప్టెంబరు 20:—

58 ఏళ్ల వీలారు సుబ్బయ్య (నెల్లూరు) కత్తిపోటు గాయాలతో ఆసుపత్రిలో చేర్చ బడ్డాడు. పరిస్థితి చాలా క్లిష్టంగా ఉన్నది.

పాలకొల్లుకు చెందిన కె. అమ్మిరాజు అనే అతనుకూడా కత్తిపోటుకు గురై నట్టు తెలిసింది.

అనుమానం మీద పెండ్యాల వెంకటు నరసయ్యను (నెల్లూరు), పాలకొల్లు వట్టుణ సబ్ ఇనస్పెక్టర్ శ్రీ ఎమ్. వెంకటేశ్వరరెడ్డి అరెస్టు చేశారు. పోలీస్ ఆఫీసర్ శ్రీ సోమసుందరం తనిఖీ చేశారు. పరిసర గ్రామాలలోకూడా మకూచి నివారణ టీకాలు వేస్తున్నారు.

'వ్యక్తిగత విమర్శలవల్ల ప్రయోజనం శూన్యం'

—: x :—

ఢిల్లీ పత్రికాసంఘసమావేశంలో కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:—

ప్రభుత్వ విధానాలను పత్రికలు నిర్మొహమాటంగా విమర్శించడం తా నాహ్వానిస్తానని, కాని వ్యక్తుల నడతనుగురించిన సంకుచిత విమర్శలవల్ల మంచి కలుగకపోగా చెడుగు మాత్రమే కలుగు తుందనీ, గనుక పత్రికలు, వ్యక్తిగత విమర్శలకు చోటు ఇవ్వ రాదనీ, నిన్న యిచ్చట ప్రెస్ అసోసియేషన్ తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ, కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉద్ఘాటించారు.

భారతీయ పత్రికలు నిర్వహిస్తున్న పాత్రను గురించి ముచ్చటిస్తూ, పార్లమెంటులోను, శాసన సభలలోను ప్రతిపక్ష విమర్శలన్నవి జరుగుతూనే వున్నవనీ, కాని ఈ దృష్ట్యా, పత్రికలు నిర్వహిస్తున్న పాత్ర, ఎక్కువ శక్తివంతమైనదనీ, పత్రికలలో కానవస్తున్న విమర్శలు వ్యాజ్యాలు సర్వసాధారణంగా సత్యసమ్మతంగా సమర్థనీయంగా వుంటున్నప్పనే విషయాన్ని తాను అంగీకరించక తప్పదనీ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వాక్రుచ్చారు.

ప్రజాస్వామిక విధానంలో ఆటు కేంద్రంలోనే కాకుండా, ఇటు శాసన సభలలో కూడా అత్యధిక సంఖ్యాక బలంగల ఒకానొక పార్టీ అధికారంలో వున్నప్పుడు, "దాని తోటపాట్లను, బలహీనత లను" ఎత్తిచూపుతూ జాగరూకతతో కనిపెట్టి వుండే పత్రికలు, అవసరమేనని, ఔచిత్య గౌరవ మర్యాదలను అతిక్రమించకుండా, వెలువడే విమర్శలకు తావెప్పుడూ స్వాగత మీయగలనని ఆయన వక్కాణించారు.

ప్రభుత్వ విధానాలను విమర్శించడం, వ్యక్తుల నడవడికను వారి వ్యవహారాలను విమర్శించడం వేరనీ, రాష్ట్ర వ్యవహారాలను, మంత్రివర్గ వర్తనులను, రాజకీయ పార్టీల పోకడలను, గ్రూపులు, వ్యక్తుల నడవడికను అతి వివరంగా చర్చించడం ఇటీవల యిందుమిందు అన్ని పత్రికలలోను కానవస్తున్నదనీ, ఈవిధంగా సంకుచిత పరిధిలో విమర్శించడంవల్ల మంచికిబదులు చెడుగు మాత్రమే చేకూరుతుందని తామభిప్రాయ పడుతున్నామనీ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు.

ప్రభుత్వ విధానాలకు సంబంధించి నంతవరకు తామూ కొన్ని పొరపాట్లు చేయకపోవడం లేదని, కొన్ని లోటుపాట్లు కనిపిస్తూనే వున్నవనీ, కాని వాటిని విమర్శించే టప్పుడు, నమస్సలను దర్శించే టప్పుడు పత్రికలు, మూతన దృక్పథాన్ని అవలంబించాలని ఆయన కోరారు.

ఉస్మానియా యూనివర్సిటీ పలితాలు

From Our Correspondent

HYDERABAD, Sept. 21

The following is the provisional list of successful candidates at the Diploma in Public Health (D.P.H.) examination conducted by the Osmania University in August: Roll Nos. 1, 5, 6, 8 to 12.

Roll No. 2 has passed only in public health administration, environmental sanitation and care of mother and Child.

ఆంధ్రయూనివర్సిటీ పరీక్షఫలితాలు

WALTAIR, Sept. 21:—

The following is the provisional list of register numbers of successful candidates at the Post-Graduate Diploma Examination in Co-operation and Rural Studies, held in June, 1961.

FIRST CLASS: 1299 only

SECOND CLASS: 1281 1283 1285 1286 1288 1289 1298 1304 1305 1309 1310 1311 1313 1315 1316 1318 1320 1324 1327 1329 1330 1331 1332 1333 and 1336.

THIRD CLASS: 1290 1291 1292 1293 1296 1297 1300 1301 1306 1312 1317 1319 1321 1323 1325 1326 1334 and 1335.

PASSED IN GROUP I: 1295 1303 1328 and 1337.

PASSED IN GROUP II: 1282 1307 1340 and 1342.

PASSED IN GROUP III: 1282 1295 1303 1307 1314 and 1328.

The results of the candidates with register numbers 1284 and 1308 will be announced later.

The result of the candidate with register number 1322 was cancelled and he was debarred from appearing for any of the University Examinations for a period of one year (i.e.) till March 1962.

ఆంధ్ర యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, సెప్టెంబరు 20:—

ఆంధ్రయూనివర్సిటీవారు 1961 జూన్‌లో జరిపిన ఎమ్.ఫార్మ. డిగ్రీ పరీక్షలో క్రింది రిజిస్టర్ నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

(బాంచ్2—ఫార్మకాగ్నాటికల్స్, ఫైటోకెమిస్ట్రీ కల్పు ఉత్పత్తి.

మొదటి తరగతి : ఎవరూ లేరు.

రెండవతరగతి : 1002, 1007.

ప్రాక్టికల్ ట్రయినింగు సర్టిఫికెట్లు అందిన తర్వాత క్రింది రిజిస్టర్ నెంబర్ల ఫలితాలు ప్రకటిస్తారు.

1003, 1004, 1005.

ఆకీడులో మశూచి నివారణ కార్యక్రమం

ఆకీడు, సెప్టెంబరు18:—

ఆకీడులో మశూచినివారణ కార్యక్రమం క్రింద మూడు వంతుల జనాభాకు ఇటీవల టీకాలు వేశారు. ఆరోగ్యవిధులను ప్రవరాఖ్యుడు (వెల్లూరు), పాలకొల్లు వట్టుణ సబ్ వేశారు. పోల్ట్ ఆఫీసర్ శ్రీ సోమసుందరం తనిఖీ చేశారు. పరిసర గ్రామాలలోకూడా మశూచి నివారణ టీకాలు వేస్తున్నారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకాలు

గ్రామాలు ఎంచుకొనేబాధ్యత రాష్ట్రప్రభుత్వాలకు అప్పగింత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:—

రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో ఎక్కడైనా నరే అభివృద్ధికై గ్రామాలను ఎంచుకొనేందుకు అనుమతించడంద్వారా గ్రామీణ గృహనిర్మాణ పథకాలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఒప్పగించింది.

గత సంవత్సరం డిశంబరు నెలలో ఉదయపూర్‌లో జరిగిన గృహ వసతి నిర్మాణ శాఖా మంత్రుల సమావేశం చేసిన సిఫార్సులు యీ చర్య గైకొనబడింది.

ఇంతవరకు గ్రామాలను ఎంపు కొనటం యిప్పటికే అమలులోవున్న సమాజ వికాస కేంద్రాలకు పరిమితం చేయబడింది. అయి నప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలు తమకు యితర విధాలుగా తృప్తి కలిగించేయెడల కొత్తగా గ్రామాలను మళ్లీ ఎంచుకొనవచ్చునని ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది.

గ్రామాలలో గృహవసతి అభివృద్ధికై తమకు కేటాయించబడినప్పులలో 15నుండి 20 శాతం యిప్పుడు వినియోగించుకోవచ్చును.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి సంక్షేమ నిధినుంచి గృహ నిర్మాణానికి ఇచ్చే సబ్సిడీకాక గ్రామీణ నిర్మాణానికై వారికి రు. 2000 లకు మించకుండా ప్రత్యేక బుణాలుకూడా యివ్వబడుతాయి.

కట్టూ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

భోపాల్, సెప్టెంబర్ 21:—

కట్టూ మంత్రివర్గంపై శ్రీ వి. వై. తమాస్కర్ ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం మీద రెండు రోజులు జరిగే చర్చల మధ్యవధిలో విధాన సభ నేడు ఆమోదించింది. మంత్రివర్గంలోను పరిపాలనలోను అవినీతి, అసమర్థత పక్షపాతం పెచ్చుపెరిగి పోయినవన్న ఆరోపణలపై పి. ఎన్. పి. వర్మ, నాయకుడు యీ అవిశ్వాస తీర్మానం తెచ్చారు.

శ్రీ తమాస్కర్ మంత్రివర్గంపై వేసిన 51 ఆరోపణలుగల తన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని చదువుతుండగా సభ ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది.

రాష్ట్ర జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి ప్రయోజనం కలిగే విధంగా అధికారులను బదిలీ చేస్తున్న దనికూడా ఆయన తన తీర్మానంలో ఆరోపించారు.

నదీజలాల సమావేశం

ఆంధ్రప్రదేశ్ తరపున నిపుణుల బృందం

హైదరాబాద్, సెప్టెంబర్ 22:—

న్యూఢిల్లీలో అక్టోబర్ మూడునుండి జరిగే కృష్ణా—గోదావరి నదీజలాల సమావేశంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌నుండి ఒక నిపుణుల బృందం వెడుతుంది. ఈ బృందానికి పబ్లిక్ వర్క్స్‌శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. కాదరీ నాయకత్వం వహిస్తారు. శ్రీయుతులు ఎల్. వెంకట కృష్ణయ్యర్, ఎ. ఆర్. వెంకట్రామన్, ఎలెక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీరు శ్రీ కాదర్, జి. ఏ. నరసింహారావు ఈ బృందంలో ఉంటారు.

సెప్టెంబర్ రెండున హైదరాబాద్‌నుండి బయలుదేరి తిరిగి వదక్కొండి తేదీకి ఛక్కడకు వస్తారు. ఢిల్లీలో సమావేశాన్ని గుల్జారీలాల్ నందా ప్రారంభిస్తారు. మహారాష్ట్ర, మైసూర్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలనుండి కూడా ఇంజనీరింగు బృందాలు పంపాలని గుల్జారీలాల్ కోరినట్లు తెలుస్తున్నది.

ఏడుకొండలవానికి లక్షరూపాయల కానుక

దర్యాప్తుచేసే హక్కు పోలీసువారికి లేదని శ్రీ అప్పారావుగారి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 22:—

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయములోని హుండీలో, లక్షరూపాయలనోట్లు ఎవరు వసూర్చించారనే విషయాన్ని విచారించడానికి పోలీసులకు హక్కులేదని తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టీల బోర్డు ఛైర్మన్ శ్రీ పి. యస్. అప్పారావు ఆంధ్రప్రభ విలేకరితో ఇవాళ చెప్పారు.

పత్రికలలో ప్రకటింపబడిన వార్తను గూర్చి ప్రస్తావిస్తూ లక్షరూపాయలు స్వామివారికి భక్తితో సమర్పించారనీ, చాలామంది ఇటులనే పెద్దపెద్ద మొత్తములు తమ పేరు తెలుపకుండానే హుండీలోవేసి స్వామివారికి సమర్పిస్తూ ఉంటారనీ, ఇటువంటి విరాళాలతో ఆదాయవ్యయాలశాఖకుగాని, రాష్ట్ర ప్రభుత్వపోలీసులకుగాని సంబంధంలేదనీ శ్రీ అప్పారావు వివరంగాచెప్పారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, తదితర మంత్రుల కొందరి దృష్టికి తాను తీసుకు వచ్చానని, తన అభిప్రాయంతో మంత్రులు పూర్తిగా ఏకీభవించారని శ్రీ అప్పారావు చెప్పారు.

ఇటువంటి వార్తలు చదివి భక్తులు కలవర పడవద్దనీ, మామూలుగా శ్రీ వేంకటేశ్వర స్వామికి విరాళాలు సమర్పించవచ్చుననీ, విరాళాలవల్ల వచ్చిన ధనాన్ని యాత్రీకులకు సౌకర్యాలు కలుగజేసి, సద్వినియోగంచేస్తున్నారనీ, తిరుపతి అభివృద్ధికి, విద్యాసౌకర్యాలు కలుగజేయడానికి ఆ డబ్బు ఉపయోగిస్తున్నారని శ్రీఅప్పారావు వివరించారు.

అజ్ఞాత భక్తునికై గాలింపు

హైదరాబాద్, సెప్టెంబరు21:—

కొంతకాలం క్రిందట తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి హుండీలో ఒక లక్షరూపాయల విలువగల నూరు రూపాయల నోట్లను వడబోసిన ఒక అజ్ఞాత భక్తుని కోసం పోలీసులు, ఆదాయపు పన్ను అధికార్లు ఇప్పుడు గాలిస్తున్నారు.

పరణీత నదికి వరదలు

హైదరాబాదు, సెప్టెంబరు21:

అదిరాబాద్‌జిల్లా కూర్ము సరిహద్దులలోని నరణీత నదికివరదలు వచ్చినాయి. సెప్టెంబరు 17న వరద వీరు ఉన్నారం గ్రామంలో ప్రవేశించింది. వల్లపు ప్రాంతాలలోని 30 ఇండ్లు జలమయమైనాయి. ఆహార ధాన్యాలు ఇతర ఉన్నులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

బెల్లంపల్లి పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు రక్షణ వర్యలు తీసుకుంటున్నారు.

విశాఖపట్టణంలో 'పోర్టు ట్రస్టు' ఏర్పాటుకై బిల్లు

—: x :—

వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించడానికై ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:—

విశాఖపట్టణం, కొచ్చిన్, కాండ్లాలలో "పోర్టు ట్రస్టులను" ఏర్పరచడానికి అవసరమైన బిల్లు వచ్చే నవంబరు, డిసెంబరులలో జరుగబోయే పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వం ప్రతిపాదించ సంకల్పించుకున్నదని, నిన్న యిచ్చట కేంద్రమంత్రి శ్రీ సుబ్బరాయన్ తెలియచేశారు.

నిన్న యిచ్చట జాతీయ హార్బర్‌బోర్డు పదియవ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ విశాఖపట్టణం కొచ్చిన్‌లలో వున్న వ్యాపారస్థులు అచ్చట పోర్టు ట్రస్టులను ఏర్పాటు చేయవలసి నదిగా చాలకాలం నుంచి ఒత్తిడి తెస్తున్నారనీ, ప్రభుత్వం ఈ సమస్యను పరిశీలిస్తున్నదనీ వచ్చే పార్లమెంటు సమావేశంలో దీనికవసర మైన బిల్లు ప్రతిపాదించడానికి వీలు కుదురుతుందని తాను ఆశిస్తున్నానని డాక్టర్ సుబ్బరాయన్ వక్కాణించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ట్యూటికోరన్, మంగళూరు రేవుల అభివృద్ధికి 10 కోట్లు కేటాయించబడ్డాయని, చిన్న చిన్న రేవుల అభివృద్ధి కూడా జరుగుతుందనీ ఆయన అన్నారు.

తిరుచెందూర్ నియోజకవర్గం నుంచి శ్రీ సుబ్బరాయన్ పోటీ

త్రివేండ్రం, సెప్టెంబర్ 22:—

కేంద్ర రవాణాశాఖామాత్యులు శ్రీ సుబ్బరాయన్ తమ స్వస్థానమైన తిరుచెందూర్ నియోజక వర్గంనుంచి పార్లమెంటుకు వచ్చే ఎన్నికలలో పోటీచేయగలరని తెలియవస్తున్నది.

ఆయన రెండు రోజులు పర్యటనానంతరం ఎర్నాకులం నుంచి వేడు త్రివేండ్రమునకు బయలుదేరారు.

ఆక్రమ వ్యాపారస్తులు భారత పోలీసులకుమధ్య కొల్పులు

ఇండో-పాక్ సరిహద్దువద్ద

అమృత్‌సర్, సెప్టెంబరు 21:—

ఇండో—పాక్ సరిహద్దులోని ధర్‌ధారివా ప్రాంతం వద్ద వేటి ఉదయం భారత సరిహద్దు పోలీసులకు పాకిస్తాన్‌నుంచి సరిహద్దు దాటడానికి ప్రయత్నిస్తున్న ఆక్రమ వ్యాపారస్థులకు మధ్య అరగంటసేపు కాల్పులు జరిగాయి. ఆక్రమ వ్యాపారస్థుల జట్టులో భారతీయులు కూడా ఉన్నారు. ఈ కాల్పులలో ఒక భారతీయుడు మరణించాడు. మరణించిన ఆక్రమ వ్యాపారస్థుని వద్ద నుంచి 980 రూపాయలు పాకిస్తాన్ కరెన్సీని భారత పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



టి.డి.కన్సారా, జనరల్ మేనేజర్

B/C/64 TEL

SOUTHERN RAILWAY

Employment Notice No. SR. 2/61

APPLICATIONS are invited only from candidates belonging to SCHEDULED CASTES AND SCHEDULED TRIBES for the following posts :

Applications from other communities will not be considered.

CATEGORY I: **Dental Surgeon :**
Scale : Rs. 335-650 (AS).
1 Post for Scheduled Caste.
Age : Not more than 40 years on 1-10-61.
Qualification : Should possess either B.D.S. or L.D.Sc. qualifications and should have registered in Class 'A' as per Dentist Act of 1948.

CATEGORY II: **Assistant Surgeon :**
Scale : Rs. 335-650 (AS).
3 Posts for Scheduled Castes and 6 Posts for Scheduled Tribes.
Age : Not more than 40 years on 1-10-61.
Qualification : M.B.B.S. Degree of a recognised Indian University and one year's House Surgeoncy in a recognised Hospital and must be registered. Experience in Rural areas will be considered as an additional qualification.

In the case of candidates with higher qualifications for the above categories, a suitable number of advance increments on initial appointment will be considered.

CATEGORY III: **Nurses (Women only) :**
Scale : Rs. 150-280 (AS).
7 Posts (6 for Scheduled Castes and 1 for Scheduled Tribe).
Age : Between 20 and 35 years on 1-10-61.
Qualification : Must have passed Sick Nursing Examination under Part I, Section A of the Register of Nurses maintained under the provisions of Madras Nurses and Midwives Act, 1926 or its equivalent and the Midwifery Examination and registered. Candidates with previous experience will be preferred. Experience in Operation Theatre and in rural areas will be considered as an additional qualification.

CATEGORY IV: **X-Ray Technician (Radiographer) :**
Scale : Rs. 60-150 (PS)/Rs. 110-200 (AS).
1 Post for Scheduled Caste.
Age : Between 20 and 35 years on 1-10-61.
Qualifications :
(1) Passed S.S.L.C. or equivalent with Physics as Optional subject;
(2) Must be trained in X-Ray at Barnard Institute of Radiology or recognised Institute of Radiology and should possess a Diploma.
Note :—Candidates who have passed Intermediate with Science will be eligible for consideration in scale Rs. 80-220 (PS) / Rs. 150-300 (AS).

CATEGORY V: **Head Draftsman** (Mechanical) :
Scale : Rs. 335-425 (Rs. 335/- during training).
2 Posts (1 for Scheduled Caste and 1 for Scheduled Tribe).
Age : Between 18 and 30 years on 1-10-61.
Qualification : A Degree in Mechanical or Electrical Engineering of a recognised University.

CATEGORY VI: **Assistant Instructor** (Engineering Course) :
Scale : Rs. 100-250 (PS).
1 Post for Scheduled Caste.
Age : Between 20 and 40 years on 1-10-61.
Qualification : L.M.E. or L.E.E. with a minimum of one year's practical experience in an Engineering Workshop or as an Instructor in a recognised Technical School.

CATEGORY VII: **App. Asst. Bridge Inspectors :**
Scale : Rs. 205-280 (AS).
1 Post for Scheduled Caste.

	Age Limit.	Period of Training.	Stipend.
i) Diploma Holders in Civil Engineering.	18—29 Years	2 Years	Rs. 150/-
ii) Matriculates.	16—24 Years	5 „	Rs. 130/- for 3 Years Rs. 150/- for 2 Years

2. In addition to basic pay, other allowances will be paid as per rules in force from time to time.

3. In the case of Categories III to V, the upper age limit is relaxable upto 40 years for reservists bonafide displaced persons and upto the extent of War Service rendered for War Service candidates if accompanied by certificate issued by Gazetted Officers or Magistrates. For Category VII, the relaxation in age limit is upto 30 years only.

4. Applications should be submit ted in the prescribed Southern Railway form available at important railway stations on payment of 25 nP. for each form. Applications should be filled by the applicants in their own handwriting and should reach the Personnel Officer (Reservations), General Manager's Office, Southern Railway, Madras-3 on or before 15-10-61 together with attested copies of certificates in support of age, community, educational qualifications, etc.

5. Applicants who attach self-addressed and stamped envelope, i.e., 15.nP. postal cover with their applications will be individually informed of the results within a reasonable period after the closing date. Beyond this, no correspondence will be entertained with any individual or organisation in respect of any matter connected with the selection or non-selection of any candidate(s). A candidate who tries to get his/her name recommended will be disqualified.

FOR GENERAL MANAGER.

Madras,
19-9-1961.

వరదబాధితులకు

శక్తివంచనలేకుండా సహాయం చేయండి

ప్రధాని జాతీయ సహాయక నిధికి

విరివిగా విరాళా లివ్వండి

మీ విరాళాలను: కార్యదర్శి, ప్రధాని జాతీయ సహాయకనిధి, ప్రధాన మంత్రి సెక్రటేరియట్, సౌత్ బ్లాక్, న్యూఢిల్లీ, అని చిరునామాకు పంపించండి. మీ పంపే చెక్కుల మీద "ప్రధాని జాతీయ సహాయక నిధికి చెల్లించవలెను." అని వ్రాయండి.

చిట్ టెండరు నోటీసు నం. 1/61

జిల్లా పరిషత్, నెల్లూరు

దిగువ తెలిపిన పనులకు నిర్ణిత ఫారములో సీల్డు కెండర్లు ఈ జిల్లా రిజిస్టర్డు కాంట్రాక్టర్లు నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పరిషత్, నెల్లూరు వారిచే 6—10—61 ప. 3 గం. వరకు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో తీసుకొనబడును.

2. టెండరు డాక్యుమెంట్లు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు ముండి ఆఫీసు వేళలలో నగదు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు 4—10—61 వరకు తీసుకొనబడును.

3. టెండరులో కట్టవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్టు దిగువ తెలుప బడినది. సదరు సొమ్ము "పెషిషత్ డిపాజిట్ ఫండు)" కు చెల్లించి, చలాను టెండరులో జతపరచి సమర్పించవలెను.

4. టెండరు ఆదేరోజు అనగా, 6—10—61 సా. 4 గం. లకు తెరువ బడును.

పనుల జాబితా

ప. నం.	పనిపేరు	టెండరు స్వభావం	ధరావలు డిపాజిట్టు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6
1.	గూడూరులో జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు ఆరు కోబెట్‌రేట్సు క్లాసు రూములు కట్టుట	పబ్లిక్	రు. 1,174—	రూ. న.పై. 10—20	8 నెలలు
2.	గూడూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణము	డిటో	630—	5—10	డిటో
3.	గూడూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు వర్కుషెడు నిర్మాణము	డిటో	230—	2—04	డిటో
4.	గూడూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు స్కిల్ షెడ్డు నిర్మాణము	డిటో	200—	2—04	డిటో
5.	కందుకూరు జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు నాలుగు క్లాసు రూములు నిర్మాణము	డిటో	835—	5—10	డిటో
6.	కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు లేబరేటరీ స్టోరురూముల నిర్మాణము	డిటో	333—	5—10	డిటో
7.	కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు క్రాప్కుహాలు నిర్మాణము	డిటో	310—	5—10	డిటో
8.	కనిగిరి జిల్లా పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు అయిదు క్లాసు రూముల నిర్మాణము	డిటో	925—	10—20	డిటో
9.	కనిగిరి జిల్లా పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	580—	5—10	డిటో
10.	నిందగారాయకొండ జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణం	డిటో	619—	5—10	డిటో
11.	ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	680—	5—10	డిటో

ఎస్. బాబురావు
ఎగ్జిక్యూటివ్ యింజనీర్.

ఆంధ్రప్రదేశ్ లో అరటి పరిశోధన

90 చక్కెరకేళీకాయలుగల అరటి తోట

రచన:

శ్రీ వి. వి. యస్. శర్మ

మనరాష్ట్రంలో పండ్లతోటలతో అరటిపెంపకము పర్కాసు జిల్లాలోనున్న శ్రీకాకుళం విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో 23,000 ఎకరములు విస్తీర్ణములో కొనసాగుతోంది. అరటి పండును శుభ్రకరంగాను, ఆరోగ్యవంతముగాను, మర్యాదలపంటగాను ఉపయోగిస్తున్నారు. పర్కాసు జిల్లాలలో ప్రతియేటా 2,50,000 టన్నుల అరటిపండు ఉత్పత్తి అవుతోంది. ప్రస్తుతం ఈ పంటలోని 10% మాత్రమే యితరప్రాంతాలకు ఎగుమతి అవుతూ, మిగతాదంతయు స్థానికంగానే ఉపయోగపడుతోంది.

న్యూఢిల్లీలో గత సంవత్సరంలో జరిగిన ప్రపంచవ్యవసాయ ప్రదర్శనములోను, మన దేశంలో యితరఫలపుష్పజాతుల ప్రదర్శనలలోను అంధ్రరాష్ట్రములోని అరటి ఉత్పత్తులకై ఇ

రచన:

శ్రీ వి. వి. యస్. శర్మ

లోను, రుచికోసు ప్రథమస్థానమిచ్చి కవిస్తోంది. బాగా ముగ్గిన అరటిపండులో పొట్ట ఆహార విలువయే కాక, వేలకిగా జీర్ణమయే శక్తికూడ కలదు. అరటి పండు కుహకోపాటు, ఎ, బి, సి, విటమినులు పొట్టుగా వుండి 100 కేలరీల పోషక పదార్థమున్నది. శాఖాపోటు, మలబద్ధకములకు దీనిని ఆహారంగా ఉపయోగిస్తూ, వైద్యములో దీని వుపయోగం తగినంతగా వున్నది.

పశ్చిమ గోదావరి జిల్లాలో యరకరము ఒకటికి రూ.1,000—మొదలు రు 2,000—లవరకు ఆదాయం వస్తోంది. ఆంధ్రప్రదేశ్ అంతటా యింత పొట్టు ఆదాయం లభించు ఉపయోగము విస్తరించుటకు చక్కని అవకాశములు గలవు. నాగార్జున సాగర్, పంచధార, పోచంపాడు మొదలగు బృహత్తర ప్రాజెక్టులలో అరటి వ్యవసాయమును చాలా పొట్టుగా ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించి పెంపటకు అవకాశమున్నది. తుపాను భీభత్సమువలన నష్టములేకుండా సమ్రక్షణమునకు దూరముగానున్న పై ప్రాజెక్టుల ప్రాంతము లందు అరటి చాల పొట్టు ఆదాయమును యివ్వ గలదు.

అరటిలో కర్పూరచెక్కరకేళి, తెల్ల చెక్కరకేళి అమృతపాణి, వామనకేళి బొంత అను రకములు వ్యాపారమునకు పేరుయిన రకములు. అందుచేత అరటి పెంపకమును పోషించి వ్యవసాయ పద్ధతులలో మార్పుల ద్వారా మంచి ఫలితములు సాధించుటకు ఆంధ్రప్రదేశ్ కంతకు తణుకులో 1958లో అరటి పరిశోధన కేంద్రమును ఏర్పాటుచేసి దానివల్ల, పోషణ, రకములు, ఎకుపుదానడం, విషయములలో పరిశోధనలు గావిస్తున్నారు. పొట్టు పంటను పండించుటకు అనేక రకములయిన అరటిని వేరువేరు పద్ధతులద్వారా వ్యవసాయము పాగిస్తున్నారు.

ఈ ప్రాంతంలో అనాది సిద్ధంగావున్న అలవాట్లు ప్రకారం కర్పూరచక్కెరకేళిలో, అరటి మొక్కకు మొక్కకు మధ్య 8అడుగులు × 8అడుగులువున్న లేదాను 6 అడుగులు × 6అడుగులు తగ్గించుటవలన అదనంగా యకరము ఒకటికి 10,000 పైనుల అరటి ఎక్కువ పండినది. కాని ఆత్మము పై జ 3% మాత్రమే తగ్గినది. మొత్తముమీద యకరము ఒకటికి రూ 200 మొదలు రూ 250 అదనపు లాభము లభించగలదు. మొక్కకు మొక్కకు మధ్యనున్న ఖాళీని 4అడుగులు × 4అడుగులుకు తగ్గించుటవలన మొక్కలు చాలా పొడుగుగా పెరిగి ఆత్మములు చాలా ఆలస్యముగాను, పీలగాను తయారగుటవలన నష్టకరమని రుజువు అయినది.

అరటితోటలో అనాస, నీటికంద, చేమ పంటలను ఉపవంటలుగా వేసేప్పుడు కూడ ఒక అనాసపంటమాత్రము లాభదాయకముగాను, అరటితోటకు నష్టములేనట్లును కనబడినది. కంద చేమ మాత్రము తక్కువగానే తయారయి, బాగా పూరక అనాసకన్నా చాల బలహీనముగా కనబడినది. మరియు అరటి మొదటి సంవత్సరపు పంట సమయంలోని కంద, చేమకన్నరెండవ మూడవ పంట సంవత్సరములలో వీడుతూ పోవుటవలన చాల హీన పంటమాత్రమేనందినది. దీనికి విరుద్ధముగా అనాస, అరటి తోట యొక్క మొదటి సంవత్సరములో వీలైనా పండ లేదు. రెండు,మూడు సంవత్సరములలో యిక 1,000పండ్లు చొ.న పండినది. అయిన నప్పటికి అనాస మాత్రం అరటి పంటను ఒక నెల ఆలస్యముగా వచ్చుటట్లు చేసినది. మొత్తం మీద తక్కువపెట్టు బడితో అనాసను అరటి తోటలో వేయుటవలన యి 1కి రూ250లు అదనంగా వచ్చుటయేగాక, తుపానులవలన అరటి తోట పాడయిన సంవత్సరములో వ్యవసాయ దారునకు ఖర్చులు గిట్టుబాటు చేయుటకు ఈఉప పంటగా చేయుట చాలా లాభదాయకము.



90 కాయలు కలిగి సుమారు 150 పౌనుల బరువు కలిగిన తెల్లచక్కెరకేళీ గెల

జొన్న పంటకు చీడలు; నివారణోపాయాలు

పైద్ధర్తి సమ్మడు దీనిరంగు కైటు గడ్డిరంగుగా వుండి, పైన సన్నని మచ్చలుండును. రెక్కలు పొట్టిగా నుండి పొట్ట నగ్నము వరకు వచ్చును. ఇది సంవత్సరమంతయు అభివృద్ధి చెందును. ఒక్కొక్క ఆడమిడత 3 నుండి4 వరకు కాయ (Pod)లను పెట్టును. ఒక్కొక్క కాయలో 25 నుండి60వరకు గుడ్లుండును. గుడ్లుపొదుగుటకు 19 రోజులు పట్టును. మొగపి ఆడవికన్నా చిన్నవి. కొద్దికాలము బ్రతుకును. ఈ మిడత బొన్నను పెంచు అన్నిప్రాంతములలోనున్నట్లును కలిగించును. జొన్న చిన్న మొక్కలుగా నున్నప్పుడు ఎక్కువ నష్టమును కలిగించును. ఒక్కొక్కసారి నష్టము ఎంతవరకుండునన్నా, తిరిగి పంటగింజలను చల్లుకొన వలెను.

దీనికి 10శాతం బి. హెచ్. సి. ని చల్లవలెను.

జొన్న ఈగ:

ఈగయొక్క శైశవదశలోని పురుగులు కాండమును తొలచి లోపల ప్రవేశించి, మొక్కను చంపును. ఇది సాధారణముగా ముసురు రోజులు ఎక్కువగా నున్నప్పుడు జరుగును. నీటితో పాగు చేయు పంటలో ఎక్కువ నష్టమును కలుగును. గింజ పక్వించు ఆరు వారముల వరకు ఇనిమొక్కలను చంపును.

కొన్ని రకములు జొన్న వీటియొక్క నష్టమును సైదుకొన్నను శక్తి కలిగి యున్నవి. ఎక్కువ గింజలు చల్లి, మొక్కలను పలుచన చేయునప్పుడు చెడిన మొక్కలను పీకివేయవలెను.

కాండము తొలుచుపురుగు:

పెద్దదైనప్పుడు గడ్డిరంగునుండు రెక్కల పురుగు. గుడ్లు ఆకుంయొక్క అడుగు భాగమున పుండును. గొంగళి పురుగులు కాండము లోనికి పోయి, మొక్కలను చంపును. ఇది రాగి, మొక్కజొన్నలకుకూడా నష్టము కలుగజేయును.

దీనియొక్క పురుగ దశలో దీనిని తిను పురుగులు, గ్రుడ్డు దశలోను తిను పురుగులు ఉన్నవి.

రచన:

డాక్టర్ కె.ఎస్.ఆర్.కె. శంకరరావు

కాని, యింతవరకు సరియగు నివారణ పద్ధతి కనుగొనబడలేదు.

అగ్గిపురుగు:

ఇది లేత ఆకుపచ్చ రంగున వున్న నల్లితాతికి చెందిన పురుగు. గుడ్లు ఒక కొనన సన్నగా వుండి మొక్కయొక్క లేత భాగములోనికి గుచ్చబడును. ఈ పురుగులు చిన్నప్పుడు పసుపు పచ్చరంగు, లేదా, ఎర్రరంగు కలిగి యుండును. ఈ పురుగులు మొక్కలు కంకినిడుచు కాలమున విస్తరణ చెంది, కంకి నుండి ద్రవపదార్థమును (Sap) పీల్చివేసి తాలుగింజలు కలుగుటకు కారణభూతమై యున్నవి. ఈ పురుగు ల సంఖ్య ఎక్కువయిన మొత్తము కంకి తాలగును.

దీనికి బి. హెచ్ సి. 5 శాతం పొడిని చల్లవలెను

జొన్న పేను:

ఇది ఆకుపచ్చ రంగున పాడుగా నుండును. దీని పురుగులు శైశవ దశలోను పెద్దవయిన తరువాత గుంపులుగా చేరి లేత ఆకులనుండి కాండమునుండి ద్రవపదార్థమును పీల్చివేయును. దీనికి బి. హెచ్. సి 10% పొడినిచల్లవలెను.

జొన్న పేను:

ఇది పెద్దదయిన పొనుక పసుపుపచ్చ రంగున పుండును. ఇదికూడా పై పేమువలెనే నష్టము కలిగించును. దీనికి బి. హెచ్. సి. 10 శాతం పొడిని చల్లవలెను.

ఎర్రతెగులు:

దీని పురుగులు పెద్దని మొక్కయొక్క ఆకులను తినివేసి, ఆకులు ఎరుపురంగు నవ్వునట్లు చేయును. దీనికి గంధకపు పొడిని చల్లవలెను.

పచ్చ పురుగు:

దీని గొంగళిపురుగు లావుగా, గుండ్రముగా నుండును. ఈ దశలో యిది ఆకులను తినివేయును. నిద్రావస్థ వచ్చునరికి గొంగళి పురుగు నేలలో గూడు కట్టుకొనును.

దీనికి 10 శాతం డి. డి. టి. ని సాయంత్ర మందుకాని, పుదయమందుకాని, మొక్కలపై మంచు బిందువులు వున్నప్పుడు చల్లవలెను. నుం

నేల ఉసిరిక
PHYLLANTHUS NIRURI

ఓషధీ విజ్ఞానం:

నేలఉసిరిక

Natural Order: EUPHORBIACEAE

ఆముదపు కుటుంబము

దీనిని సంస్కృతంలో "భూమ్యామలకి" అపి, తెలుగున నేలఉసిరిక అని అంటారు. ఇది భూసారాన్ని బట్టి సుమారు రెండడుగుల వరకు పెరుగుతుంది. కాండము సెలుము. ఆకులు చింతాకునుబోలి చిన్నవిగా నుండును. ఆకు అడుగుభాగము యాసేపడువనా వరుసగా చిన్న చిన్న కాయలు కాయును. వేరు నార కల్గి యుండును. దీని కాయలు, ఆకులు ఉసిరికను బోలి పుండుటచేతను, నేలనంటి పెరుగుటచేతను దీనికి నేలఉసిరిక అనిపేరు కల్గినది.

సామాన్య గుణములు:

ఇది చేదు, వగరు, తీపి రుచులు గలది. చలువ చేయును. దప్పి, దగ్గు, పిత్తరక్తము, కఫము, పిత్తము, పాండు, కామిల, ఉబ్బు, మూత్ర రోగములు, నేత్రరోగములు, గ్రహణి, నెగ రోగములు మొదలగువానిని పోగొట్టును. సంతా నకరము.

సులభ ప్రయోగములు

రక్తప్రదరములకు: నేలఉసిరిక గింజలను మెత్తగా బియ్యపుకడుగుతో నూరి రెండు మూడు దినములు పుచ్చుకున్నరక్తప్రదరములు తగ్గును. శ్లే తులాం మోతాదు.

బుతుశూలకు: ఒక పొన్న నేలఉసిరిక రసంలో శ్లే తు. మిరియాలచూర్ణంకలిపి మూడవ బుతుదినమున స్త్రీ బుదయమున పుచ్చుకొనిన బుతుశూల, బుతుబద్ధము తగ్గును.

పురాణ రక్తగ్రహణికి: మొంతలు నూరి దీని ఆకుల రసంతోగాని, కషాయంతోగాని పుచ్చు కొనిన రక్తగ్రహణి తగ్గును.

ఉబ్బుకామెర్లకు: ఒక పొన్ను దీని రసమును పెరుగులోగాని, ఆవు మూత్రములోగాని కలిపి సేవించిన ఉబ్బుకామెర్లు తగ్గును.

సెగవ్యాధులకు: నేలఉసిరిక ఆకులకు సమంగా మిరియాలు చేర్చి శ్లతుం నుండి శ్లతులంవరకు మోతాదుతో పుచ్చుకొన్న తగ్గును. పుజ్జిగలన్నం తినవలెను.

తెల్లసెగవ్యాధికి: దీని సమూలంనూరి శ్లతు. నుండి 1తు. మోతాదువరకు పెరుగులో ఇచ్చిన తగ్గును.

చురుకురోగములకు: జీలకర్ర 1 తులం, పంచదార 2 తులములు, దీని సమూలచూర్ణం 4 తులములు నూరి కుంకుడిగింజ ప్రమాణం మోతాదు 8 రోజులు సేవించిన మూత్రము సందు వంట, చురుకు తగ్గును.

నేత్రరోగాలకు: నేలఉసిరిక, సైంధవ లవణములను రాగిలోకునందు కాంజికముతో నూరి కండ్లకుట్టూ పట్టువేసిన నేత్రరోగములు తగ్గును.

వ్రణములకు: దీని రసములో పసుపుచూర్ణం కలిపి పుండ్లపై రాసిన వ్రణములు మానును.

పాండురోగమునకు: దీని వేరుచూర్ణం పాలతో కలిపి రెండుపూటలా సేవించుచున్న పాండురోగము తగ్గును.

వరుసజ్వరములు, చలిజ్వరములకు: దీని ఆకులు మిరియాలు కలిపి నూరి సువారు 1/2 తులం చొప్పున సేవించిన వరుసజ్వరములు, చలిజ్వరములు తగ్గును.

సంతానవతి అగుటకు: నేలఉసిరిక, రెడ్డివారి నాటుబాలు రెంటిని కలిపి నూరి ఆపుపాలతో బుతుస్నానదినమునుండి సేవించిన సంతానవతి యగును.

(దీనిని దేశంలో అనేకులు అనేకవిధాలుగా వ్యాధుల్లో వాడుచున్నారు. వారి వారి అనుభవ ప్రయోగములను మాకు తెలియపరచిన మాచే తయారుచేయబడుతున్న 'ఓషధి విజ్ఞాన సర్వస్వము' నందు చేర్చగలము. వివరములకు—డా. కోట నిత్యానందశాస్త్రి, ఆనంద ఆయుర్వేదిక్ డ్రగ్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ లండ్ ఫార్మసీ, గాంధీనగరం, విజయవాడ—3 కి ప్రాయ కొరుచున్నాము)

డాక్టర్ కోట నిత్యానందశాస్త్రి

దు చల్లిన తరువాత 35 రోజులవరకు కోయరాదు.

శనగపచ్చ పురుగు:

ఇది కంకిలో చేరి నష్టమును కలుగ జేయును. ఇది ఎక్కువగా శనగ, పొగాకు చేలకు దగ్గరగా వేసిన పంటలకే నష్టము. దీనికి డి. డి. టి 10 శాతం పొడిని చల్లవలెను. డి. డి. టి. చల్లిన మొక్కలను పొలమ్ము గొడ్లకు మేపరాదు.

బిళ్ళపురుగు:

పెద్ద పురుగు. 18 మిల్లిమీటరుల పొడుగు,

(మిగతా 2 వ పేజీలో)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 300 మెగావాట్ల జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుటకు కావలసిన ఇంజనీరింగు కైపెన్సు, తగిన అనుభవముగల అభ్యర్థులు దిగువపేర్కొన్న ఆఫీసరు ఇంటర్వ్యూ నిమిత్తం దిగువపేర్కొన్న కొరబడుతున్నారు.

గ్రేడు	జీతం స్కేలు	ఇంటర్వ్యూ స్థానం	తేదీ, వేళ
సూప. టి.	డ్రయివర్లు 75—5—90	ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజి ఆఫీసు, గుంటూరు.	23—9—61 24—9—61 ఉ. 10—30 గం. నుంచి మ. 5 గం. వరకు.
డిటో.	డిటో.	రివర్ డాలా (టూపేలర్సు) బంగళా, రాజమండ్రి.	26—9—61 27—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.
డిటో.	డిటో.	సబ్‌డివిజనల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజి, విశాఖపట్టణం.	29—9—61 30—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.

జీతంతోడు ప్రాజెక్టు రూల్సు ప్రకారం డియర్‌నెస్ అలవెన్సు, ఉచితంగా క్వార్టర్సు, ఉచితంగా నీళ్ల సన్లయి యివ్వబడును.

కే. వి. ఆర్. చౌదరి,
ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎక్స్ ఆఫిషియో పర్సనల్ ఆఫీసరు,
నాగార్జున సాగర్ డాం.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో ఒక షుగర్ ఫ్యాక్టరీకి తెలుగు తెలిసిన సైటో, టెపిస్టు కావలెను. అర్హతలనుబట్టి జీతం యివ్వబడును. దరఖాస్తులు 30—9—61 లోగా చేరవలెను. బాక్సు నం. 219 ఎం. కేరఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

అమ్మకము

కర్నూలు జిల్లా బేతంచెర్ల రైల్వేస్టేషన్‌కు 2 మైళ్ళ దూరంలో బేతంచెర్ల—ఆత్మకూరు రోడ్డులో సుమారు 4 ఎకరాల స్థలం, అందులో పాక్షికంగా నిర్మాణమైన ఒక పెద్ద బంగళా, ఒక పెద్ద బావి, ఒక పెద్ద పాకా, ఒక పెద్ద రేకుల షెడ్డు, ఒక పెద్ద ఆవరణ గోడ, ఒక పెద్ద ఇనుప గేటు, ఒక పెద్ద ఇనుప ఫెన్సింగ్ అమ్మబడును. వివరములకు: ఖాన్, 3—6—27, హిమయత్‌నగర్, హైదరాబాద్, టి. నం. 2381.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయము: వాల్తేరు

లైబ్రేరియన్‌షిప్ సర్టిఫికేటు పరీక్ష వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ వారిచే 8—11—61 నుండి జరుపబడును. పై పరీక్షకు అడ్మిషన్ నిమిత్తం, దరఖాస్తులు, నిర్ణీత మైన రుసుము రు. 15 —లకు చలానాతో 16—10—61 వరకు తీసుకొనబడును. దర ఖాస్తు ఫారములు, వాల్తేరు, ఆంధ్ర యూని వర్సిటీ, రిజిస్ట్రారుకు (వారి తెప్పించుకొన వచ్చును.

(అనుమతిని)
కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు,
వాల్తేరు 18—9—61.

వరంగల్లు జిల్లా కలెక్టరు

ప్రజలకు యిందు మూలమున తెలియపరచున దేమనగా శ్రీ సర్దార్ వెంకటరామరెడ్డి సబ్ ఆఫ్ రామకృష్ణారెడ్డి, బాచన్నపేట గ్రామం, జనగాం తాలూకా, వరంగల్ జిల్లా, తాను చనిపో యిన శ్రీమతి సర్దార్ రామాయి దత్తుకుమారు డునని తనకు సక్సెషన్ కావలెనని కోరుతూ ఈ ఆఫీసుకు దరఖాస్తు పెట్టుకొని వున్నాడు. సదరు పక్షమునకు ఎవరికైనా క్లెయిమునగాని, అక్షేపణ గాని వున్నపక్షంలో ఈ నోటిఫికేషన్ జారీచేయు బడిన ఆరువారముల లోగా అవసరమైన సాక్ష్యాధారములు, డాక్యుమెంట్లతో వరంగల్ కలెక్టరు యొదుట హాజరుకావలెను. తుదిపో కేసు పరిష్కితులనుబట్టి విచారణచేసి, తీర్మానించబడును. పై నలిపిన గడువు తరువాత చేసే క్లెయిములు పరిశీలించబడవు.

కలెక్టరు, వరంగల్లు.

టెండరు నోటీసు

నరసరావుపేట మునిసిపాలిటీ

నరసరావుపేట మునిసిపాలిటీలోని ఇన్‌ఫీరియర్ మరియు మినియల్ వొకరులకు 1961—62 సం. నకు యీ క్రిందిని సన్లయిచేయుటకు సీలువేయబడిన టెండర్లు ది 30—9—1961 శనివారము సాయంత్రము 4 గంటల వరకు మునిసిపల్ కమిషనరుగారిచే స్వీకరింపబడును. టెండరు డిపాజిట్టు కొంపిల్లుతోపాటు, రు. 150— (అక్షరాల నూటయేబది రూపాయలు మాత్రం) దాఖలు చేయవలయును. టెండరు నిబంధనలు, యితర విషయములు ఆఫీసు పని చేయువేళలో తెలియకొనవలయును. టెండరు షెడ్యూలు, రు 1—00 ఒక రూపాయి చెల్లించి పొందవలయును.

ఎ. (1) చీరలు ఎట్టుబడి, నేతవి 40 నెంబరు, 7శ్లే గజములు × 45" వివిధరంగులు రంగు గ్యారంటీతో.

(2) జాకెట్టు గుడ్డలు,చీరెలరంగులలో సాదా పూలతానులు, రంగు గ్యారంటీ.

బి. (1) రోవతులు నేతవి 40 నెంబరు పట్టుబడి 7 గజములు × 50".

(2) పురుషులకు రెడీమేడ్ హాఫ్‌షర్టులు

బిన్ని కాక మ్యాటి గుడ్డతో, కాకిదారముతో కుట్టి, కాకిరంగ గుండీలు కూడా వేయవలెను. పోల్టరు స్లాప్సు జేబులు రెండు పుండవలెను.

రెడీమేడ్ ఫుల్ బుష్‌కోట్లు

కాకి మ్యాటి గుడ్డతోను, కాకిదారముతోను, గుండీలతోను, నాలుగుజేబులు, పోల్టరు స్లాప్సు, కాలరుతో కుట్టినవి.

ని. చెప్పులు(చర్మములవి) అన్ని సైజులో శ్లేట్లు

(సం) కె. పత్యనారాయణ, కమిషనరు.

ప్రకటనలు

యస్. కె. ఎ. వి. యస్. హైస్కూల్—పూసపాడు (పి. ఒ.), (బాపట్ల తాలూకా)లో పనిచేయుటకు పూర్తి అర్హతలుగల సైన్సు ఉపాధ్యాయుడు, హిందీ ఉపాధ్యాయుడు కావలెను. దరఖాస్తులకడైస్సాండెంటుగారికి 30—9—61 తేదీలోపల పంపుచూ, కాపీలను బాపట్ల విద్యా శాఖాధికారిగారికి పంపవలెను.

కరస్పాండెంటు.

కృష్ణాజిల్లా పరిషత్ - చిలకలపూడి

కృష్ణాజిల్లా పరిషత్తు పంచాయితీ సమితులలో గ్రామసేవికల ఉద్యోగములకు ది. 10—10—61 వరకు దరఖాస్తులు కోరబడు తున్నవి. అర్హత గలిగిన అభ్యర్థులు పిలుప బడినప్పుడు కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసులో జిల్లా పెక్షను కమిటీ ఎదుట ఇంటర్వ్యూ నిమిత్తము తమ స్వంత ఖర్చులతో హాజరు కావ లయును. పెలక్టు అయిన అభ్యర్థులు శిక్షణ పొందవలెను. దరఖాస్తులు ఈ దిగువ వివరము లతో పంపుకొనవలెను.

1. అభ్యర్థి పేరు:
2. తండ్రి పేరు:
3. ప్రస్తుత చిరునామా:
4. స్థిరనివాసపు చిరునామా:
5. పుట్టిన స్థలము—తేదీ:
6. విద్యార్హతలు మరియు సాంకేతిక విద్యార్హతలు:
7. గత సంవత్సరములలో అభ్యర్థి ఒక పంచా యతీ సమితిగా నిర్వహించిన స్థలము యొక్క చిరునామా.
8. లోగడ ఉద్యోగములో ఉండినచో వాటి వివర ములు.

దరఖాస్తులు కింద పంతొమ్మిది చెపిన వారికి పైన సూచించిన తేదీలోగా పంపవల యును. యోగ్యతాపత్రములు వకళ్ళు మాత్ర మే బాధ్యతాయుతమయిన ఆఫీసరుగారి సంత కముతో అచ్చొత్తు చేయించి జతపరచి పంప వలయును. ఉద్యోగమునకు కావలసిన అర్హ తలు, వయోపరిమితి, యితర నిబంధనలు క్రింద సూచింపబడినవి.

ప్రతి అభ్యర్థి రూ. 5 లు ఏ గవర్నమెంటు ట్రెజరీలో గాని, లేక స్టేటుబ్యాంకులోగాని, "కృష్ణా జిల్లా పరిషత్—జనరల్ ఫండు)" కు చెల్లించి, అట్లు చెల్లించిన రసీదును దరఖాస్తుతో పాటు పంపవలయును. షెడ్యూల్డు జాతులకు, షెడ్యూల్డు తరగతులకు, వెనుక బడిన తరగతులకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు రుసుము చెల్లించ నవసరము లేదు. వారికి నిర్ణయించబడిన గరిష్ఠ వయః పరిమితి 5 సం. వరకు సడలించ బడును.

షెడ్యూల్డు జాతులకు, తరగతులకు, వెనుక బడిన తరగతులకు, చెందినవారు ఆ యా స్థానిక తహసీలుదారు వద్ద నుండిగాని, లేక డిప్యూటీ తహసీలుదారు వద్దనుండిగాని, ఆ యా జాతులకు చెందినట్లుగా సర్టిఫికేట్లు తీసుకుని దరఖాస్తుతో పంపవలయును.

పై నియమములు తృప్తికరమని దరఖాస్తులు అంగీకరించబడవు. ప్రస్తుతం ప్రభుత్వ, లేక యితర స్థానిక సంస్థలయందు ఉద్యోగములలో వుంటున్నవారి దరఖాస్తులు వారి ఆఫీసు ప్రధా నోద్యోగి ద్వారా పంపవలెను.

ఉద్యోగము పేరు: గ్రామసేవికలు
జీతము స్కేలు: రు. 50—3—92—4—120

ఖాళీలసంఖ్య: వెనుకబడిన తరగతులు: 9
షెడ్యూల్డు కులములు, లేక తరగతులు 3
యితర కులములు: 3, మొత్తము 15.

కనీస విద్యార్హత, మరియు వయః పరిమితి: కాలేజీకోర్సు చదువులకు అర్హతగల ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు, లేక ఆంధ్రప్రభుత్వము పబ్లిక్‌సర్వీసుకమీషనుచేనిర్వహించబడు మినిస్టీరియల్ పరీక్షకు కూర్చునుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకొన వచ్చును. మాడవపోక మునుండు ఉత్తీర్ణులై, చేపనులు, మొదలైన వానియందు శిక్షణ పొందినవారు కూడా అర్హులు. వారికి గ్రామీణ జీవితం, అనుభవము, మంచి ఆరోగ్యం కలిగి యుండవలెను. అభ్యర్థులకు ది. 10—10—61నవత్సరము నాటికి 18 సం. లు నిండవలయును. 35 సంవత్సరములు నిండ రాదు. 22 సం. పై వారికి ప్రాముఖ్య మివ్వ బడును.

కార్యదర్శి, జిల్లా పరిషత్, కృష్ణా.

ఖమ్మం జిల్లా పరిషత్

ఖమ్మం జిల్లా పరిషత్తు అధికారములో నున్న ప్రాంతములలో పనిచేయుటకు యీ క్రింద వివరించిన ఉద్యోగములకు 5—10—'61 తారీఖువరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన అర్హతలు కలవారు స్వంత ఖర్చులతో జిల్లాపరిషత్ కార్యాలయమువద్ద జిల్లా సెలెక్షను కమిటీ ముందు క్రింద ఇచ్చిన తేదీలలో ఇంటర్వ్యూకు హాజరు కావలయును. సెలెక్టు కాబడిన అభ్యర్థులు నిర్ణయించిన శిక్షణ పొందవలెను. దరఖాస్తుల సాదా కాగితముమీద ఈ క్రింద వివరములతో వ్రాసి పంపవలెను.

(1) దరఖాస్తుదారుని పూర్తి పేరు. (2) తండ్రి పేరు. (3) ప్రస్తుతపు చిరునామా. (4) శాశ్వత చిరునామా. (5) పుట్టిన స్థలము. (6) విద్యార్హతలు. (7) గడచిన 5 సంవత్సరములలో ఒక సంవత్సరముకంటె హెచ్చుగానున్న ప్రదేశము యొక్క చిరునామా. (8) ఇదివరలో ఉద్యోగము చేసియుండిన యెడల వివరములు. (9) ఏ ఉద్యోగము కొరకు దరఖాస్తు చేయునది.

తెలంగాణా అభ్యర్థులు లభించినచో ఇతరులు తీసికొనబడరు. గ్రామసేవికల విషయమున ఇది వర్తించదు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, కార్యదర్శి, జిల్లాపరిషత్, ఖమ్మం—చిరునామాకు పంపుతూ, కవరుపై భాగమున '....... కొరకు దరఖాస్తు' అని పేర్కొనవలెను.

యోగ్యతా పత్రములకు కాపీలు చేయించి, డిప్యూటీ తహశీల్దారు ఉద్యోగమునకు తక్కువగాని ఉద్యోగులచే సర్టిఫై చేయించి దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

అర్హతలు, వయఃపరిమితులు, షరతులు, నిబంధనలు ప్రతి ఉద్యోగమున కెదురుగా వివరింపబడినవి.

ప్రతి దరఖాస్తుదారు 5 రూ. ఖమ్మం జిల్లాపరిషత్ కార్యదర్శికి పోస్టలు ఆర్డరుద్వారా పంపవలయును. షెడ్యూల్డు కులములు, వెనుకబడిన జాతులు ఈ రుసుము చెల్లింప నవసరము లేదు. కాని అట్టివారు తమ జాతులను తెలుపు సర్టిఫికెట్లను పంపవలయును.

జతపరచిన యోగ్యతాపత్రములలో యథార్థములను నిరూపించని దరఖాస్తులు నిరాకరించబడును. 16—10—61 నాటికి 18 ఏండ్లకు లోపుగాగాని, 30 ఏండ్లకు మించిగాని యుండరాదు.

లోయరు డివిజను గుమస్తాలకు, సెకండరీ ఉపాధ్యాయులకు, హైయ్యరు గ్రేడు ఉపాధ్యాయులకు దరఖాస్తు చేసిన వారలు అక్టోబరు 16 వ తేదీనను, ఇతరములగు ఉద్యోగములకు దరఖాస్తు చేసినవారలు అక్టోబరు 17 వ తేదీనను ఉదయము 10 గం. లకు అవసరమగు యోగ్యతా పత్రములలో జిల్లాపరిషత్ కార్యాలయమునందు సెలెక్షను కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

నెం. ఉద్యోగముయొక్క పేరు	షెడ్యూల్డు కులములకు, తెగలకు	[illegible]	[illegible]	[illegible]	గ్రేడు	అర్హతలు
1. గ్రామ సేవికలు.	1	3	4	8	50 నుండి 120	మెట్రిక్యులేషన్ లేక దానికి సరియైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండుట లేక మూడవఫారమునం దుత్తీర్ణులై, చేతి వృత్తులలో శిక్షణ పొందియుండుట. 35 సంవత్సరములకు లోపుగా నున్నవారు దరఖాస్తు చేయవచ్చును.
2. మంత్రసానులు.	2	6	7	15	50 రూ. సర్వీస్	మిడ్‌వైఫరీ కోర్సునందు ఉత్తీర్ణులై యుండవలయును.
3. సెకండరీ ఉపాధ్యాయులు.	9	21	25	56	50 నుండి 120	ఎస్. జి. బి. టి. శిక్షణ పొందనివారికి 30 రూ. ఇవ్వబడును. పట్టభద్రులకు 64 రూ. ఇవ్వబడును.
4. హైయ్యరుగ్రేడు ఉపాధ్యాయులు.	5	9	11	25	35 నుండి 60	హైయ్యరుగ్రేడు శిక్షణ పొందవలెను మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులకు 30 రూ. ఇవ్వబడును.
5. జూనియర్ తెలుగు పండితులు.	2	4	6	12	45 నుండి 120	ఉభయ భాషాప్రవీణ లేక భాషాప్రవీణ, మెట్రిక్యులేషన్‌తో పండిట్స్ శిక్షణ పొందినవారు.
6. జూనియర్ సంస్కృత పండితులు.			1	1	45 నుండి 120	విద్యాప్రవీణ లేక ఎస్. ఎస్. యల్. సి. తో పండిట్స్ ట్రైనింగు.
7. డొమెస్టిక్ సైన్సు ఇన్‌స్ట్రక్టరెస్.			1	1	50 నుండి 120	మెట్రిక్యులేషన్ మరియు డొమెస్టిక్ సైన్సు శిక్షణలో ఉత్తీర్ణులై యుండవలయును.
8. వ్రడంగి విద్యాశిక్షకుడు.			1	1	45 నుండి 120	హెచ్.ఎస్.సి. లేక ఎస్.ఎస్.యల్.సి.తో అట్టి విద్యయందు సర్టిఫికెట్.
9. వ్యాయామ శిక్షకుడు.			1	1	45 నుండి 120	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. యల్. సి. తో వ్యాయామశిక్షణయందు సర్టిఫికెట్ కలిగియుండవలయును.
సంగీత శిక్షకురాండ్రు.		1	1	2	45 నుండి 120	సంగీతమున డిప్లొమా. హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. యల్. సి.
11. వ్యాయామ శిక్షకురాలు.			1	1	45 నుండి 120	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. యల్. సి. వ్యాయామ శిక్షణయందు సర్టిఫికెట్.
12. కుట్టుపని శిక్షకురాండ్రు.			1	1	50 నుండి 85	కత్తిరింపు, కుట్టుపనులలో ప్రభుత్వపు సాంకేతిక పరీక్షయం దుత్తీర్ణత.
13. లోయరు డివిజను గుమాస్తాలు.	3	8	9	20	50 నుండి 120	మెట్రిక్యులేషన్ లేక దానికి సరియైన పరీక్షయం దుత్తీర్ణత.
14. జీపు డ్రైవర్లు.	1	1	1	3	41 నుండి 65	చదువను, వ్రాయను తెలిసియుండుట మరియు డ్రైవింగు లైసెన్సు కలిగి యుండవలయును.
15. టైపిస్టులు.		1	1	2	50 నుండి 120	మెట్రిక్యులేషన్ లేక దానికి సరియైన పరీక్షలో ఉత్తీర్ణత, లోయరు టైపు రైటింగు పరీక్షలో ఉత్తీర్ణత.
16. డిమాన్‌స్ట్రేటరు కార్పెంటరీ.			1	1	85 నుండి 120	వర్కుషాపులో మూడేండ్ల అనుభవము కలిగి, గవర్నమెంటు ఇండస్ట్రియల్ స్కూల్‌నుండి కార్పెంటరీలో సర్టిఫికెట్ కలిగియుండవలెను. మరియు 3 వ ఫారమునం దుత్తీర్ణులై యుండవలెను.
17. డిమాన్‌స్ట్రేటరు లెదరు గూడ్స్.			1	1	85 నుండి 120	లెదర్ ఇండస్ట్రీలో మూడేండ్ల అనుభవము కలిగి, గవర్నమెంటు ఇండస్ట్రియల్ స్కూలులో ట్రైనింగు పొంది యుండవలెను. మరియు మూడవ ఫారము నందుత్తీర్ణులై యుండవలయును.
18. వర్కుషాపుమాన్ కార్పెంటరీ కం బ్లాక్‌స్మిత (పవర్‌తో).			1	1	90 నుండి 150	మూడేండ్ల అనుభవము కలిగి జనరల్ మెకానిక్స్‌లో (గవర్నమెంటు) సర్టిఫికెట్ కలిగి యుండవలయును.
19. మేస్త్రీ (రూరల్ కమ్యూనిటీ వర్కుషాప్‌లో) కార్పెంటరీ కం బ్లాక్‌స్మిత.		1	1	2	50 నుండి 100	8 స్టాండర్డ్ బ్లాక్‌స్మిత కార్పెంటరీలతో, వెల్డింగు, డిమాన్‌స్ట్రేషను మున్నగు వాటిలో సర్టిఫికెట్ కలిగి 3 ఏండ్ల అనుభవము కలిగియుండవలయును.
20. మేస్త్రీ (కామన్ ఫెసిలిటీ సెంటర్) కార్పెంటరీ.			1	1	50 నుండి 85	5 స్టాండర్డ్ కార్పెంటరీలో, బోధన, డిమాన్‌స్ట్రేషను మున్నగు వానిలో గవర్నమెంటు లేక ఇతర స్కూళ్ళలో అనుభవము కావలయును.
21. స్కిల్డ్ అసిస్టెంట్లు, లెదర్‌గూడ్సు. (కామన్ ఫెసిలిటీ సెంటర్).			1	1	30 నుండి 45	లెదర్ ఇండస్ట్రీలో డిప్లొమా పొంది యుండవలెను.
22. మేస్త్రీ. (పెడియాపెటిక్ డిమాన్‌స్ట్రేషను యూనిట్ ఇన్ పాటరీ.			1	1	50 నుండి 85	పాటరీ ఇండస్ట్రీలో డిప్లొమా పొంది యుండవలెను.

టి. వి. రత్నాకరరావు.
ఇ/సి కార్యదర్శి,
జిల్లా పరిషత్, ఖమ్మం.

విశ్వకవి పేరిట విశ్వవిద్యాలయం

స్థాపనకై పశ్చిమ బెంగాల్ శాసనసభలో బిల్లు ఆమోదం

కలకత్తా, సెప్టెంబరు 22:— సంగీత, నృత్య నాటకపద్ధతులను బోధించేందుకు విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ వంశీకుల గృహంలో రవీంద్రభారతి పేరుతో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయగోరుతూ పశ్చిమబెంగాల్ శాసనసభ నిన్న ఒక బిల్లును ఆమోదించింది.

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఇది ఆరవ విశ్వవిద్యాలయం కాగలదు.

రవీంద్రనాథ్ టాగూర్ శతవార్షికోత్సవాల సందర్భంగా ఆయనపేరుమీదుగా ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసికొన్న నిర్ణయానుసారం ఈ బిల్లు ఆమోదించబడింది.

శాసనసభలో 1961 వ సంవత్సరపు ఉత్తర బెంగాల్ విశ్వవిద్యాలయ బిల్లుపై చర్చ జరిగింది. విద్యామంత్రి శ్రీ రాయ్‌హరీంద్రనాథ్ చౌదరి ఈ బిల్లు ప్రవేశపెట్టారు.

ఈ విశ్వవిద్యాలయం పశ్చిమ బెంగాల్‌లో ఏడవది కాగలదు. ఉత్తర బెంగాల్ జిల్లాలైన డార్జిలింగ్, జల్పాయిగురి, కూచ్‌బిహార్, మాల్డా, పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాల అవసరాలను తీర్చగలదు.

'శ్రీ తారాసింగ్ దీక్షను విరమించాలి'

కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:— భాషా సూత్రాల ప్రాతిపదికపై పంజాబ్ రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి కేంద్రం అంగీకరించి, ప్రశాంత వాతావరణంలో అన్ని వర్గాల ప్రజల సహకారాన్ని పొంది, ఈసూత్రాన్ని అమలుజరపడానికి అవసరమైన చర్యలు గైకొనాలని, యీలోపున ప్రాంతీయ కమిటీల అధికారాలను హెచ్చించడానికి పూనుకోవాలని, నిన్నయిచ్చట సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి పంజాబీ సుబా సమస్యపై ఒక తీర్మానాన్ని రూపొందించింది.

పంజాబ్‌లోని హిందీ ప్రాంతంలో హిందీ, పంజాబీ ప్రాంతంలో పంజాబీని అధికార భాషగా స్వీకరించాలని హిందీప్రాంతంలో పంజాబీని నిర్బంధంగాబోధించడం అవసరమనీ, కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి కోరింది.

శ్రీ తారాసింగ్ వెంటనే నిరశన వ్రతాన్ని విరమించాలనీ, హిందూ—సిక్కుల ఐక్యతను సాధించ దానికి కృషిచేయాలనీ, పంజాబీ భాషా రాష్ట్రం ఏర్పడడానికి ఇది అత్యవసరమని మండలి తన తీర్మానంలో పేర్కొన్నది.

"దేశం మున్నెన్నడూ ఎరుగని ఐక్యతను సాధించింది"

శ్రీనగర్ సమావేశంలో డాక్టర్ హుమయూన్‌కబీర్ ఉద్ఘాటన

శ్రీనగర్, సెప్టెంబరు 22:— భారతదేశం మున్నెన్నడూ లేనంత ఐక్యతను ఇప్పుడు సాధించ గలిగిందని, నిన్న ఉదయం యిచ్చట జాతీయసమైక్యతపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, కాశ్మీర్ విశ్వవిద్యాలయ వైస్—ఛాన్సలర్ డాక్టర్ కె. ఎమ్. పణిక్కర్‌లు అభిభాషించారు.

దేశంలోని ప్రతి వర్గానికి, ప్రతితెగకు, జాతికి ఆర్థికంగా, సాంఘికంగా న్యాయం చేకూరినదనే సంతృప్తి కలిగిననాడు భారతదేశ సమైక్యత, మరింత అభివృద్ధి చెందుతుందనీ, భారతజాతి పరంపరాగత సంప్రదాయాన్ని సంస్కృతీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవాలనీ, దేశంలోని వివిధ సంస్కృతులకు భంగం కలుగనీయకుండా, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే రీతిగా విద్యావిధానాన్ని పునరుజ్జీవింపచేసి, ప్రజలకు బోధించాలని డాక్టర్ కబీర్ ఉద్ఘాటించారు.

సమావేశంలో పంజాబ్ రాష్ట్ర పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి శ్రీ హన్స్‌రాజ ప్రసంగిస్తూ పంజాబ్ రాష్ట్రాన్ని విభజించాలనే పంజాబీసుబా ఆందోళన తీవ్రరూపం దాల్చినదనీ, కాని దానిని తాము జయప్రదంగా ఎదుర్కొంటున్నామనీ, కేవలం, పంజాబ్ రాష్ట్రీయుల దేశాభిమానం వల్లనే ఈ ఆందోళన వైరితలు వేయలేదనీ ఆయన అన్నారు.

చిక్కడపల్లి-నారాయణగూడా వంతెన

వెడల్పుచేసేపని వెంటనే ప్రారంభం కాగలదని మంత్రి హామీ

హైదరాబాద్, సెప్టెంబరు 21:— హైదరాబాద్ నగరంలో చిక్కడపల్లి—నారాయణగూడాల మధ్యగల వంతెనను వెడల్పు చేయని కారణంగా ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ బస్సులు చుట్టూ తిరిగి నడపడానికి రోజుకు నూరు రూపాయలు కార్పొరేషన్‌కు నష్టం వస్తున్నది. ఈ వంతెన వెడల్పు చేయడం విషయం గత దశాబ్దంగా నలుగుతున్నది. మునిసిపల్ కార్పొరేషన్, పబ్లిక్‌వర్క్సుశాఖమీదా పబ్లిక్‌వర్క్సుశాఖ మునిసిపల్ కార్పొరేషన్ మీదా నెపాన్ని మోపుతూవచ్చారు.

ప్రభుత్వం ఇప్పుడు ఈ పనిని మునిసిపల్ కార్పొరేషన్‌నువెంటనే పూర్తిచేయాలనికోరింది.

తాను మంత్రిపదవిని విరమించేలోగా ఈ పని ప్రారంభించగలమని మంత్రి శ్రీ నరసింగరావు నేడు పత్రికల వారికి హామీ ఇచ్చారు.

తోటల కార్మికుల జీతాల సమస్య

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:— తోటలలో పనిచేసే కార్మికుల ఉద్యోగుల జీతాలను నిర్ణయించేటందుకు, వేతన నిర్ణాయక సంఘం పనిచేస్తున్నది కనుక, ఈ సమస్యపై వివాదం తేవడానికి వీలులేదని, నిన్న యిచ్చట జరిగిన త్రిపక్ష ప్రతినిధుల సమావేశంలో కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా తెలియజేశారు.

వేతన నిర్ణాయక సంఘం తన నిర్ణయాన్ని ప్రకటించేలోపున, యజమానులు, కార్మికులు, తమ కిచ్చవచ్చిన విధంగా ఒక ఒప్పందానికి వస్తే రావచ్చుననీ, కాని ఈ దశలో ఎట్టి వివాదాన్ని లేవనెత్తడానికి, లేదా మధ్యవర్తి తీర్పుకు దానిని విడిచిపెట్టడానికి అస్కారం లేదనీ, ఆయన తెలియచేశారు.

పంచాయతీరాజ్ వార్షికోత్సవం

పెద్ద ఎత్తున జరపడానికి ఏర్పాట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 22:— ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీరాజ్ ద్వితీయ వార్షికోత్సవం నవంబర్ 1 వ తేదీన జరుగుతుంది. గ్రామాలలో ఉపయోగకరమైన కార్యక్రమాన్ని శ్రమదానంతో జోడింపచేయడం ఈ కార్యక్రమాల ఆశయం.

ఈ వార్షికోత్సవంతో బాటుగా ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవం, ప్రణాళికా వారోత్సవాలు కూడా కలిసివచ్చాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఆనాటి కార్యక్రమాన్ని తగిన విధంగా జరపాలని జిల్లాపరిషత్తులకు, మునిసిపాల్టీలకు, పంచాయితీ సమితులకు ఇతరులకు సూచనలు పంపించింది.

'ఆంధ్రప్రదేశ్' పత్రిక ప్రత్యేక సంచికలను ఇంగ్లీషు, ఉరుదు, తెలుగు భాషలలో ప్రచురిస్తుంది.

ఈ ఉత్సవ కార్యక్రమం అంతా ఒక్కరోజుకు పరిమితం అయివుంటుంది. ఉదయం శ్రమదానంతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం ఆటల పోటీలుయువకులకు, పిల్లలకు నిర్వహిస్తారు. సాయంత్రం పంచాయితీ గ్రామాలలో బహిరంగసభలు, వైజ్ఞానిక, సాంస్కృతిక ప్రదర్శనలు, బహుమతి ప్రదానోత్సవాలు ఏర్పాటు చేస్తారు.

ప్రభుత్వం, జిల్లాపరిషత్తులు, పంచాయితీలు, సమితులు సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఉత్సవాలలో ప్రాముఖ్యం వహించగలవు.

వ్యవసాయోత్పత్తి అభివృద్ధి, పొదుపు ఉద్యమం, కార్యక్రమాలలో ప్రజలపాత్ర, ప్రజాసంస్థలపాత్రలను గురించి ఈ ఉత్సవాలలో నొక్కిచెప్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపంచాయితీలోను 7 గురి సభ్యులతో ఒక కమిటీని ఈ ఉత్సవ నిర్వహణకు నియమించుకోవలసిందిగా సలహా ఇచ్చింది. ప్రజల విరాళాలద్వారా నిధిని ప్రోగు చేయాలి. పంచాయితీలు, మునిసిపాల్టీలు, కో—ఆపరేటివ్ సంస్థల కామన్‌గుడ్ ఫండ్ నుంచి నిధిని ఏర్పాటు చేసుకోవచ్చును. ఈ విరాళం సొమ్ము 25 రూపాయలకు మించకూడదు.

పంచాయితీలకు ఈ ఉత్సవ నిర్వహణపై ప్రభుత్వం పంపిన సర్క్యులర్లో ప్రతిగ్రామ పంచాయితీలోనూ చేపట్టవలసిన కార్యక్రమం గురించి ఈ నెలాఖరులోగా నిర్ణయించుకోవలసిందిగా కోరింది. ఆ కార్యక్రమం మంచినీటి బావి, చిన్న చెరువు, రోడ్డు, పంచాయితీగృహం, పాఠశాల భవనం లాంటివిగాని, మధ్యాహ్నంపూట పిల్లలకు ఉచిత భోజన వసతి ఏర్పాటు పథకాలు లాంటివి ఏవైనా కావచ్చును.

అన్ని ఏర్పాట్లూ ముందుగా జరగాలి. నవంబరు 1 వ తేదీన ప్రజలు శ్రమదానంలో పాల్గొనేందుకు వీలుగా వుండాలి. ఈ శ్రమదానం కార్యక్రమంపైన ఏర్పాటయిన కార్యక్రమంలో అంతర్గతంగా వుండాలి. గ్రామంలోని ప్రతి యువకుడూ పాల్గొనేందుకు పిలవాలి.

ఈ కార్యక్రమం మూడునెలలలోగా పూర్తి అయేటట్లు చూడాలి.

జిల్లాపరిషత్తులు తమ కార్యకలాపాలను వివరించే సావనీర్లను ప్రకటించాలని కూడా ప్రభుత్వం సూచించింది.

ఈ ఉత్సవానికి ఒక వారంరోజులు ముందుగా గ్రామాలన్నీ శుభ్రం చేయాలి. హరిజనవాడల లోనూ, మురికిపేటలలోనూ ఎక్కువ శ్రద్ధగా ఈ కార్యక్రమం జరగాలి.

వనమహోత్సవ కార్యక్రమం కూడా అమలు జరపవచ్చును.

హైదరాబాద్‌లో ఈతకొలను

ఆధునిక సౌకర్యాలతో త్వరలో కార్పొరేషన్‌చే నిర్మాణం: మంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 21:— హైదరాబాద్‌లో కార్పొరేషన్‌వారు అనువైన స్థలంలో ఒక ఆధునిక ఈతకొలను త్వరలో నిర్మించ నున్నట్లుగా స్థానిక స్వపరిపాలన శాఖమంత్రి శ్రీ ఎం. నరసింగరావు నేడు పత్రికల వారికి తెలియజేశారు. హైదరాబాదు కార్పొరేషన్‌వారు మొదట్లో నాలుగు ఈత కొలనులు నిర్మించా లనుకున్నారనీ,కాని తాను వారికి ఆధునిక సౌకర్యాలు కలిగిన ఒక ఈతకొలను వెంటనే నిర్మించుమని సలహా ఇచ్చినట్లుగా చెప్పారు.

పార్వతీపురం మునిసిపల్ ఎన్నిక ఫలితాలు

పార్వతీపురం, సెప్టెంబర్ 20:— పార్వతీపురం మునిసిపాలిటీకి ఈనెల 15 న జరిగిన ఎన్నికలలో క్రిందివారు ఎన్నికైనారని కమిషనర్, ఎన్నికల అధికారి శ్రీ ఆర్. కె. ప్రగడ ప్రకటిస్తున్నారు:

శ్రీయుతులు అవధానుల సంజీవరావు, పి. లక్ష్మినాయుడు, టి. సూర్యనారాయణ, రెడ్డి రామలింగస్వామి., బి. ఆనందరావు(పోటీలేకుండా ఎన్నికైనారు)., త్రిపురాన తిరుపతిరావు, ఎస్. రక్షణ, వై. అప్పారావు, బి. రామమూర్తి, టి. రామమూర్తి, బి. సన్యాసిరాజు, ఎమ్. నీలకంఠం, రెడ్డి వెంకట రమణ, నిమ్మకాయల అప్పలస్వామి, టి. బాబూరావు, బి. సత్యనారాయణ.ఎ ఆర్. అప్పారావు, బి. గుంపస్వామి, శ్రీమతుల, పి. పార్వతమ్మ, ఎస్. పైడమ్మ,గార్లు.

మహబూబాబాద్, సెప్టెంబరు 21:— తెలంగాణాలో మునిసిపల్ ఎన్నికలను 1962 జనరల్ ఎన్నికల అనంతరం వరకూ వాయిదా వేస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటన కొంతమందికి నిరాశాజనకంగానూ, మరికొందరికి సంతోషకరంగానూ కనిపించింది.

విపణివీధి

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 22:—

టాటా స్టీల్ ఆర్డినరీ —	రు. 143.50
ఇండియన్ ఐరన్	రు. 24.36
వెండి మార్చి	రు. 206.05
బంగారం (మార్చి)	రు. 125.55
ఆముదాలు (మార్చి)	రు 161.25
వేరుశనగ (జనవరి)	రు. 208.37
పత్తిజరిల్లా మార్చి	రు. 620.75

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 22:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	81.00
నేపని పినట్లు	78.00
వేరుశనగనూనె (క్విన్‌టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	193.10
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్విలన్ కొబ్బరినూనె	42.00
రాజా ఆరోన్	41.00
వేరుశనగా కేకు	30.25

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	97.50
మూసా బంగారం రెడి 10 గ్రాములు	127.80
పాట్లాబంగారం రెడి 10 గ్రాములు	126.00
బార్‌సిల్వర్ రెడి కె. జి.	207.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 22:—

బంగారం మూసా ఒక తులం	145.75
,, సావరిన్	98.50
వెండి 100 తులాలు	235.00
వెండి తులం	2.37

పంచాయితీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 22:— గుంటూరు జిల్లా శపూరు పాలెం పంచాయితీ అధ్యక్షులైన శ్రీ ఎ. రంగనాయకులుగార్ని సెప్టెంబరు 30 వ తేదీనుంచి మునిసిపల్ పరిపాలనశాఖ డైరెక్టరు తొలగించి వేస్తూ ఉత్తర్వు జారీ చేశారు.

విజయనగరంలో హోటళ్ల హర్తాళ్

హైదరాబాద్, సెప్టెంబర్ 22:— విజయనగరంలోని దాదాపు 25 కాఫీ, భోజన హోటళ్ళ యజమానులు నిన్న హర్తాళ్ జరిపారు. ఒక హోటల్ యజమానిపై పనివారలు జరిపిన అఘాయిత్యానికి నిరసనగా ఈహర్తాళ్ జరిగింది. ఇప్పుడు పరిస్థితి శాంతియుతంగా వున్నట్లు తెలిసింది.

ముస్లింలీగ్ మహాసభ

హైదరాబాద్, సెప్టెంబరు 21:— అఖిల భారత ముస్లింలీగ్ సమావేశం నవంబరులో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముస్లింలీగ్ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

శుభవార్త

ఆంధ్రదేశములో, వరిబీజములు, బుడ్డలు ఆపరేషన్ లేకుండా, మందులతో చికిత్స చేయుటలో పేరుగాంచిన డాక్టర్ యం. వి. గోపాలరావుగారు, మదరాసులో చికిత్సాలయము స్థాపించినారు.

హైడ్రోసెల్ డిస్పెన్సరీ,
నెం 3, ఫస్ట్ క్రాస్‌రోడ్,
యునైటెడ్ ఇండియా కాలనీ,
కోడంబాకం, మదరాసు—24.
పరీక్షఫీజు రు. 5—లు మాత్రమే.
వేళలు : ఉ. 8 నుంచి 12, సా. 2 నుంచి 6.

'భారత్' వారి
ప్రఖ్యాత
పేము కుర్చీలు



అన్నిచోట్లా చాలా అవసరం.
అమ్మకానికి తయారు. ఒకసారి సందర్శించండి.
శ్రీ జయభారతం అండ్ కో (రిజిస్టర్డ్)
182, రాయపేట హైరోడ్, మద్రాసు 14.
పత్రిక ఉచిత క్యాటలాగుకై అడగండి.
JBA/4

విశాఖపట్టణంలో బహిరంగ వేలం

పడవలు, ఎలెక్ట్రిక్ మోటార్లు, వెట్ అండ్ డ్రై బ్యాటరీలు, లెడ్/రబ్బర్ కవర్డు ఎలెక్ట్రిక్ కేబిల్సు, స్టీల్ వైర్ రోపులు వగైరా ఇత్తడి, రాగి, అల్యూమినియం లెడ్, కొయ్య మొదలైన స్క్రాపుతో సహా బహిరంగ వేలములో విశాఖపట్టణం నావల్ స్టోరు డిపోవద్ద 12—10—61 ఉ. 10 గం. సా. 5 గం. మధ్య అమ్మబడును.

సామగ్రిని సదరు స్థలంవద్ద ఆఫీసు వేళలలో 1961 అక్టోబరు 9, 10, 11 తేదీలలో తనిఖీ చూచుకొనవచ్చును.

ఆఫరు అంగీకరింప బడిన పాటదారు, అచటనే అమ్మకం మొత్తంలో 25 శాతం డిపాజిటుచేసి, మిగతాసొమ్ము ఆరు పనిరోజుల లోపల స్టేట్ బ్యాంక్/ట్రెజరీలో చెల్లించవలెను. వివరములు, డిప్యూటీ నేవల్ స్టోరు ఆఫీసరు, విశాఖపట్టణం—6 నుంచి పొందవచ్చును.

DA-207(2)/61.

డీ ఆయిల్డు వేరుశనగ పిట్టు

- సమృద్ధిగా నైట్రోజన్ కలిగివున్నమంచి పచ్చి ఎరువు.
- దీనిలో 8% నైట్రోజన్ వుంటుంది. చెరకు, వరి, తదితర పైరులకు శ్రేష్టమైనది.
- పూరిత కృత్తులు విశేషంగా ఉండుట వల్ల పశువుల ఆహారమునకు గూడ ఉత్తమమైనది.
- ఖరీదు చాల చౌక. • ఈ పిట్టును కొని వెంటనే ఉపయోగించండి.
- డీ ఆయిల్డు పిట్టు పాశ్చాత్య దేశములలో ఎరువుగాను—పశువుల ఆహారము గాను విరివిగా వాడబడుచున్నది.

మిగతా వివరములకు: ఆనరరీ సెక్రటరి
సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్
పోస్టు బాక్సు నం. 1819 జి. పి. ఓ. మద్రాసు.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 262
10 పేజీలు వెల: 13 నయాపైసలు
చిత్తూరు: ఆదివారం
24-9-1961



'సమితికి చేతకాకుంటే కాంగో విడిచిపెట్టమని చెప్పి ఇతరుల సహాయం కోరాలి'

కాంగో పార్లమెంటు అత్యవసర సమావేశంలో తీవ్రత

కటాంగాతో సమితి చేసుకొన్న సంధిపై ఆగ్రహం

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 23—

కటాంగాను తిరిగి రిపబ్లిక్‌లో చేర్చటానికి సమితికి సామర్థ్యంలేని పక్షంలో సమితిని కాంగోనుండి తరలిపొమ్మనటమా, లేక ఇతర 'కాంగో మిత్ర'రాజ్యాల సైనిక సహాయం అపేక్షించటమా అన్న విషయం చర్చించటానికి నిన్న కాంగో పార్లమెంటు అత్యవసర రహస్య సమావేశం జరిపింది.

"సమితి కటాంగాతో నిర్యుద్ధ సంధి ఒడంబడిక చేసుకొన్నందున, ఇక కటాంగాను 'కాంగో రిపబ్లిక్‌లో' కలుపుకొనేందుకు మాకు చేతనైన ప్రయత్నాలు మేమే చేసుకోవలసి ఉంటుంది" అని కాంగో ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

కాంగో ప్రధాని సిరిల్ అదూలా కాంగోలో సమితి ముఖ్యుడు డా: స్చ్యూరేల్స్కర్‌కు ఒక ఉత్తరం వ్రాస్తూ, మహమ్మద్ ఖియారీ అధ్యక్షుడు త్షోంబేతో చేసుకొన్న ఒడంబడికపై తమ ..., అసంబంధికత్వాన్ని తెలిపినట్లు అధికారికంగా ప్రకటించారు.

బ్రిటిష్, ఫ్రెంచి పత్రికా విలేఖరులను కాంగో ప్రభుత్వం కొంచెం కఠినంగా చూస్తూ ఇద్దరు విలేఖరులను అప్పుడే దేశంనుంచి బహిష్కరించి పంపివేస్తున్నది.

యువజన సంఘాల ఉద్వేగం

లియోపాల్డ్‌విల్‌లోని యువజన సంఘాలు చాలాకలసి యుద్ధానికి ఏకముఖంగా తయారయి, మధ్య ఆఫ్రికాలో బ్రిటన్, పోర్చుగీస్ వలసకుతంత్రాలను హతమార్చే ఉద్యమాలు ... ఆ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు తెగ తెంపులు చేసుకోవలసిందిగా కాంగో ప్రభుత్వాన్ని కోరాయి.

నిలవారం స్టాన్లీవిల్‌నుండి లియోపాల్డ్‌విల్‌కి తరలివచ్చిన సోవియట్, జెక్, జర్మనీ రాయబార వర్గాలు తమ ప్రభుత్వాలు సైనిక సహాయానికి సిద్ధంగా ఉన్నట్లు కాంగో ప్రభుత్వానికి తెలిపినట్లు తెలుస్తోంది.

అదూలా, గిజెంగావర్గాల మధ్య కటాంగా వ్యవహారంతో తిరిగి కలతలు జరిగాయని, గిజెంగా అవసరమైతే త్షోంబే నణచటానికి విదేశాల సహాయం తీసుకో కోరుతున్నాడని తెలుస్తోంది.

ఎన్నికల ప్రచారానికి కాంగ్రెసు సంఘం

శ్రీ ఢేబర్ అధ్యక్షతన నియామకం

బొంబాయి, సెప్టెంబరు 23—

అఖిల భారత కాంగ్రెసు సంఘం, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు ప్రచారం నడిపేందుకు మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. యన్. ఢేబర్ అధ్యక్షతన ఆర్గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది. యావద్భారత పరంగా ఎన్నికల ప్రచార నిర్వహణ బాధ్యత అంతా వీరిపై పెట్టింది.

ఈ సంఘంలో శ్రీమతి ఇందిరా గాంధి, డా. రాంసుభాగ్ సింగ్, శ్రీ సాదిక్‌అలీ, శ్రీ జి. రాజగోపాలన్, కార్యదర్శిగా శ్రీ కె. కె. షా ఉన్నారు.

గ్రోమికో, లార్డ్ హోం సమావేశం

[redacted] ... కొనసాగించటానికి ... యులా నిర్ణయించుకున్నారు. ఎర్ల్‌హోం మరల సోమవారం గ్రోమికోతో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

ఎర్ల్‌హోం నేడు డీన్‌రస్క్‌తో ఉదయం ఫలహారం చేస్తూ రస్క్—గ్రోమికో సమావేశంలో జరిగిన విషయాలు తెలుసుకున్నాడు.

అణ్వస్త్ర నిషేధానికి వెంటనే ఒడంబడిక

సమితిలో జపాన్ అభ్యర్థన

సమితి, సెప్టెంబరు 22—

నేడు మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశమై ప్రపంచ వ్యవహారాలపై చర్చలు ప్రారంభించినప్పుడు జపాన్ ప్రతినిధి (విదేశాంగ మంత్రి) శ్రీ జెంటారో కోసాక్ ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలను పునః ప్రారంభించినందుకు విచారం ప్రకటిస్తూ, ఈ పరీక్షలను నిషేధించడం విషయమై త్వరలో అంతర్జాతీయ సంధిని కుదుర్చుకొనడానికి మహాప్రయత్నం చేయాలన్నాడు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు మరల ప్రారంభించడం చాల విచారకరమని, హృదయ విదారకమైన పరిణామమని అన్నాడు.

"అణ్వస్త్రాలలో పోటీపడడం అంతవరకూ కని విని ఎరుగని మానవజాతి వినాశానికి కారణమయ్యే మరొక యుద్ధ ప్రమాదాన్ని ..." ... అని ఆయన అన్నాడు.

... చించాలని కోరాడు. తటస్థ రాజ్యాలు నిరాయుధీకరణ ఒడంబడిక అమలుకు తమ విధిని నిర్వహించగలవన్నాడు. వెంటనే అణ్వస్త్ర పరీక్ష ఆపివేయాలని, చైనాను సమితిలో చేర్చుకోవాలని కోరాడు.

... "శాంతియుత సహజీవనం" ... కలిగిన శాంతి ... అన్నాడు.

... అభ్యర్థన ప్రతిపత్తి కలది. బెదిరింపులతో అంతర్జాతీయ సంధులను తోసిరాజని ఏకపక్షంగా చర్య తీసుకోడంవల్ల ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారంకాదు. పరిష్కారం సంప్రదింపుల ద్వారా పరస్పర సమ్మతితో జరగాలి. ఆ పరిష్కారం బెర్లిన్ ప్రజల, జర్మన్ ప్రజల స్వేచ్ఛాభిప్రాయాన్ని ప్రతిఫలించాలి" అన్నాడు.

నరోదం సిహనౌక్ అభ్యర్థన

తర్వాత శ్రీ నరోదం సిహనౌక్ (కాంబోడియా) ప్రసంగిస్తూ, న్యాయనిష్ఠుడు, శాంతిదూత, స్వాతంత్ర్యోద్యమం జరిపే చిన్న దేశాలకు మిత్రుడు, మిత్రుడు నిష్పాక్షికుడైన మధ్యవర్తి అయిన డాగ్ హామర్షెల్డ్ మరణానికి విచారం ప్రకటించాడు. బెల్‌గ్రేడ్ సభపై పాశ్చాత్య దేశాలు జరిపిన దుష్ప్రచారాన్ని నిరసించాడు. అగ్రరాజ్యాలు అణ్వస్త్ర యుద్ధ విపరీణామాలను గురించి ఆలో...

హామర్షెల్డు విమానంలో మిగిలిన చివరి వ్యక్తి మృతి

ఎంచోలా, సెప్టెంబరు 23—

గత సోమవారం హామర్షెల్డు పయనిస్తున్న విమానం కూలిపోయినప్పుడు ప్రాణాలతో మిగిలిన ఒకేఒక్కడు, అమెరికన్ పౌరుడు, హెరాల్డు జూలియన్ కూడా నేడు ఆస్పత్రిలో మరణించాడు. దీనితో విమాన ప్రమాదంలో హతులసంఖ్య 16 కు పెరిగింది.

ఈయన మృతితో విమాన ప్రమాదం విషయంలో ప్రత్యక్షంగా నిజానిజాలు చెప్తే తెలుసుకొనే తుది అవకాశం కూడా అంతరించిపోయింది.

జూలియన్ భార్య మరణశయ్య ప్రక్కనే ఆస్పత్రిలో ఉంది గత రాత్రి తిరగబెట్టిందని వైద్యులు ప్రకటించారు.

కువాయత్‌తో అమెరికా దౌత్యసంబంధాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 22—కువాయత్‌తో అమెరికాదౌత్యసంబంధాలు ఏర్పరచుకొంటున్నట్లు అమెరికా ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

సమావేశం సోమవారానికి వాయిదా

జనరల్ అసెంబ్లీ సోమవారానికి వాయిదా పడింది. జనరల్ అసెంబ్లీ వాయిదా పడగానే సారథ్య సంఘం సమావేశమై చర్చనీయాంశం లోని వివిధాంశాలను ఆయా సంఘాలకు కేటాయించడం ఆరంభించింది.

పోర్చుగల్ ఎన్నికలు

లిస్బన్, సెప్టెంబరు 23—పోర్చుగల్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు నవంబరు 5వ తేదీని జరుగగలవని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఒకటి రెండు వారాలలోగా ప్రభుత్వ ప్రకటన జరుగగలదట.

జీతంలో కరువు భత్యం కలయిక

మద్రాసు విధానం మంచిదని సూచన: వారంలో ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 23—రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతంలో కరువు భత్యం కలిపివేసే విషయమై ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇంట్లో జరిగిన అనధికార సమావేశంలో చర్చించారు. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు హాజరయినారు.

జీతంలో కరువుభత్యం విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం, మద్రాసు, మైసూరు ప్రభుత్వాల విధానాలలో దేనిని అనుసరించాలా—అనే విషయమై సంప్రదింపులు జరిపారు. జీతంలో కేంద్ర ప్రభుత్వం మొత్తం కరువు భత్యాన్ని కలుపుతే మద్రాసు, మైసూరు ...

నాగాల చేతుల్లో ఇద్దరు డ్రైవర్ల మృతి

మణిపూర్ డిప్యూటీ కమిషనర్‌పై అఘాయిత్యం

ఇంఫల్, సెప్టెంబరు 22—సైన్యం దుస్తులలో ఉన్న సాయుధ నాగా దుండగులు మావో—కోహిమా మధ్య రెండు సైనిక లారీలపై దాడి జరిపి ...

మణిపూర్ అదనపు డిప్యూటీ కమిషనర్ శ్రీ రింజా రక్షకభటుల సహాయంలేకుండా కారులో ఇక్కడకు వస్తూండగా నాగా దుండగులు కారును అడ్డగించి, డబ్బు దస్కం దోచుకుని వదలి పెట్టారు.

నెలాఖరులోగా ప్రకటన

శ్రీ బ్రహ్మానందరెడ్డి ... కలుపుకొని ... భత్యాన్ని ...

కెన్నెడీతో నెహ్రూ సంభాషణ

న్యూయార్కు, సెప్టెంబరు 22—కాంబోడియా ... సోమవారం అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీతో చర్చలు జరుపుతారని నేడిక్కడ అధికార రీత్యా తెలిసింది.

నేడు జనరల్ అసెంబ్లీలో అతిముఖ్యమైన ప్రసంగం చేసిన ఈయన పైన పేర్కొన్న విషయాన్ని నేడు న్యూయార్కు అదితర విదేశాల పత్రికా ప్రతినిధులకు చేసిన విందులో ధ్రువపరచారు.

"ఎప్పుడైనా ఎక్కడైనా చర్చలకు సిద్ధం"

బెల్‌గ్రేడ్ సభ అభ్యర్థనకు శ్రీ కృశ్చేవ్ సమాధానం

ఢిల్లీ, సెప్టెంబరు 22—

శాంతిస్థాపనకోసం ఏ సమయంలోనైనా, ఏచోటనైనా, ఏ స్థాయిలోనైనా సంప్రదించడానికి సిద్ధంగా ఉన్నానని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థ రాజ్యాల అభ్యర్థనకు నేడు పంపిన సమాధానంలో తెలియజేశాడు.

ఈ సమాధానాన్ని భారతదేశంలో సోవియట్ రాయబారి శ్రీ బెనెడిక్టోవ్ నిన్న ప్రధాని శ్రీ నెహ్రూకు అందజేశాడు.

ఈలాటి సమాధానాలే యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో, శ్రీ సుకర్నో, శ్రీ నాజర్, శ్రీ ఎన్‌క్రుమాకు కూడా అందాయట.

పాల్గొన్న ఇతర దేశ నాయకులకు చేరాయని "టాస్" వార్తాసంస్థ తెలిపింది.

టునీసియా, లెబనాన్‌లకు ఈ లేఖలు చేరాయట.

మాలిక్ మధ్యవర్తిత్వంపై అకాలీవర్గాల ఆశలు

శ్రీ శాస్త్రి బెంగుళూరు ప్రయాణం ఆదివారం వరకు వాయిదా

అమృతసర్, సెప్టెంబరు 23—లోగడ పారిస్‌లో భారతరాయబారిగా పనిచేసిన శ్రీ హర్‌దత్‌సింగ్ మాలిక్ నిన్న ఢిల్లీలో మధ్యవర్తి ప్రయత్నాలు కొనసాగించినట్లు ఇక్కడికి వార్త అందడం వల్ల అకాలీ వర్గాలలో మళ్ళీ ఆశలు చిగిర్చినవి.

అకాలీదళ్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ శ్రీ మాలిక్ తాహతు కలిగిన వ్యక్తి అని ...

పంజాబ్ రైతు అరెస్టు

రోటక్, సెప్టెంబరు 23—పూజా స్థలాలలో మాస్టర్ తారాసింగ్, యోగిరాజ్ సూర్యదేవ్‌లు నిరాహార దీక్ష సాగిస్తున్నందుకు అసమ్మతిగా గత బుధవారంనుండి ఇక్కడ ఉపవాసం ప్రారంభించిన మరాండి గ్రామ వ్యవసాయదారుడు శ్రీ నవల్ కిశోర్ యాదవ్‌ను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

ఘనాలో సర్వ సైన్యాధిపత్యం మార్పు

ఎన్‌క్రుమా స్వయంగా నిర్వహణ

అక్రా, సెప్టెంబరు 23—

ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రుమా నేడు ఘనా సైన్యాల సర్వాధిపత్యం తానే తీసుకొంటూ ఒక ప్రకటన చేశారు. ఘానా సాయుధబలాల అధిపతిగా బ్రిటిష్ ఉద్యోగి జనరల్ హెన్రీ అలెగ్జాండర్‌ను తొలగించి ఘనా దేశీయుడు బ్రిగేడీర్ యస్.జె.ఎ. ఓటూను ఆ స్థానంలో నియమించారు.

బ్రిగేడీర్ ఓటూను మేజర్ జనరల్ హోదాకు పెంచి ఘనా సైన్యాలలో అందరికన్నా పెద్ద ఉద్యోగిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఇకనుంచి సేనాధిపతి ఉద్యోగాలన్నీ ఘనా దేశీయులకే అధ్యక్షుని ఆజ్ఞలపై ఇవ్వనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ఘనా నౌకా, వైమానిక సేనాధ్యక్షులు కూడా బ్రిటిష్ ఉద్యోగులే. వీరి స్థానాల్లో ఎవర్ని నియమించేదీ తెలుపలేదు.

ఘనా సైన్యాలలో పూర్వంనుంచీ ఉండి పోయిన బ్రిటిష్, కెనేడియన్ ఉద్యోగులందరినీ ప్రత్యేక సైనికదళంగా ఏర్పరచనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

జనరల్ అలెగ్జాండర్ ...

(మిగతా 10 వ పేజీలో)

బా బూ జీ....

భారత దేశంలో సరాసరి వయస్సు 32 నుంచి 47 సంవత్సరాలకు పెరిగిందంటున్నారే—మరి ఈ పెరిగిన 15 ఏళ్ళకూ ప్రతివారికీ పెట్టటందుకు తిండి ఏదీ?

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!

ఎందుకంటే ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయము నకు కారణమైన సూక్ష్మ క్రిములను 85 % వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుచుండును మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్ల తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ లేనియట్టి ... పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది.

మీకు పొడరు కావాలంటే, ఈ లాభములన్నిటినీ మీరు కాల్గేట్ టూత్ పొడరు ద్వారా పొందగలరు.. ఒక డబ్బా నెలరోజులు వస్తుంది

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్నా, కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

DCB.3307-TEL

∩

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బాంకింగ్ సిండికేట్ లిమిటెడ్, జమ్మలమడుగు.

ఈ దిగువ పేర్కొన్న వగలు, ఈ దిగువ పేర్కొన్నవారు కొదువపెట్టి మాకు సంవత్సరాలు పెండింగులో ఉన్నవి. కొందరు వాటికి చెల్లించవలసిన వడ్డీ కూడా బకాయి పెట్టిఉన్నారు. అందుచేత ఈ దిగువ పేర్కొన్న నగలను బాంకు ఆవరణంలో ఒలు వడ్డీ చెల్లించని పక్షంలో 1961 అక్టోబరు 4 వ తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేలంలో పాల్గొ బాంకుకు ఉన్నది. నోటీసు ఇవ్వకుండా వేలం రద్దు చేయవచ్చును కూడా.

జె. ఎల్. నం. 261/58—23—10—56 రు. 60 లకు కొదువపెట్టినది

లేటు ఒలవల పెద్ద కొండారెడ్డి, రామిరెడ్డి కుమారులు, వ్యవసాయదారులు, చిడిపిరాళ్లదిన్నె, పాలూర్ పోస్టు. 1—1—60 వ తేదీనుంచి వడ్డీ బకాయి.

జె. ఎల్. నం. 319/58 రు. 100 లకు కొదువ పెట్టినది.

వి. వెంకటరామిరెడ్డి, చెంచిరెడ్డి కుమారుడు, భూస్వామి, చిడిపిరాళ్లదిన్నె, ఎస్. కొత్తాల్ పల్లి. 1—1—60 వ తేదీ నుంచి వడ్డీ బకాయి.

జె. ఎల్. నం. 5/59 రు. 100 లకు కొదువ పెట్టినది

జి. పి. వెన్నారెడ్డి, ఫస్ట్ బి. వి. ఎస్సి., మైసూరు వెటెరినరీ కాలేజి, హెబ్బల్, బెంగుళూరు—6. 1—1—61 వ తేదీ నుంచి వడ్డీ బకాయి.

ఎస్. ఆర్. ఎస్. మనియన్, మానేజరు.

కావలెను

క్రొత్తపచ్చళ్ళు ... MURTHY PICKLES Manufacturers 9-Jatindas Road—Calcutta-29

ప్రకటన

... కంపెనీ లిమిటెడ్, గుంటూరు.

అప్పులు

రు. 300/— రు.600/— ... SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

ఏజెంట్లు కావలెను

... A'ANTA ART CALENDAR MFG.CO. Post Box No. 255 MADRAS-1

EDUCATIONAL

... A. T. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

ఏజంట్లు కావలెను

... NATHAN & Co, Tiruchirapalli-8.

పుస్తకములు

... K. MANUBHAI CO. ANAND (KD)

ఏజంట్లు కావలెను

పాక్-ఆఫ్ఘనిస్తాన్ వాణిజ్య ప్రతిష్టంభన

పరిష్కారానికి ఆఫ్ఘనిస్తాన్ సంసిద్ధత: పాక్ ఆరోపణ

వాషింగ్టన్, సెప్టెంబరు 22.—"పాకిస్తాన్ మా ఉభయుల మధ్య దౌత్య సంబంధాలను, వాణిజ్య సంబంధాలను తిరిగి ప్రతిష్ఠించ దలచుకొంటే ఆఫ్ఘనిస్తాన్ అందుకు సిద్ధంగానే ఉన్నదని" వాషింగ్టన్‌లో ఆఫ్ఘనిస్తాన్ రాయబారి మహమ్మద్ హైవాందవాల్ నిన్న అమెరికా ప్రభుత్వ కార్యదర్శి చెస్టర్ బౌల్సును ప్రభుత్వ కార్యాలయంలో కలుసుకొని అరగంట మాట్లాడిన తర్వాత, విలేఖరులతో గోష్ఠిలో అన్నారు.

పాకిస్తాన్‌పై ప్రయోగించిన ఆర్థిక దిగ్బంధన విషయం చెస్టర్ బౌల్సుతో మాట్లాడినట్లు ఆఫ్గన్ రాయబారి చెప్పారు. ఉభయ దేశాలకూ స్నేహితులైన అమెరికా ఈ సమస్యా పరిష్కారంలో సహాయం చేయగలదని ఆశిస్తున్నాను. పాక్ రాయబారితో కూడా నిన్న అరగంటసేపు చెస్టర్ బౌల్సు మాట్లాడారు. కాని అధికారరీత్యా అమెరికా ఉభయుల మధ్య మధ్యవర్తిత్వం చేస్తానని ఒప్పుకొన్నట్లు అధికారులు తెలుపలేదు.

"పాకిస్తాన్ ప్రభుత్వ వివేకంమీదా, ఆఫ్ఘనిస్తాన్‌తో మైత్రి నెరపాలని వారి కున్నవాంఛ విజయంతీ మీదా ఈ సమస్యా పరిష్కారం ఆధారపడి ఉంది" అని ఆఫ్గన్ రాయబారి అన్నారు.

'ఆఫ్గన్ మూర్ఖత్వమే ప్రతిష్టంభన కారణం'

సరుకు విడుదల కాలేదని పాకిస్తాన్ అంగలార్పు

...

పాకిస్తాన్‌పై అపోహలు

...

క్యూబాకు రష్యా అభయం

సోషలిస్ట్ దేశాలన్నింటి వత్తాసు వుందని హామీ

మాస్కో, సెప్టెంబర్ 20—సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బ్రెజనేవ్ నేడు క్రెమ్లిన్‌లో జరిగిన సోవియట్—క్యూబా మైత్రీ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ పాశ్చాత్య దేశాలు యూరప్‌లోను జర్మనీలోను వాస్తవ పరిస్థితులను శాంతి దృష్టిలో ...

అంగోలా ఉద్యమం: టెలివిజన్ చిత్రం

...

కాంగ్రెసు కుటుంబంలో కమ్యూనిస్టు తరహాలు

తిరువనంతపురం, సెప్టెంబరు 22—"నేను చిన్న పూర్వాచార పరుణ్ణి. రోజూ సాయంత్రం మా యింట్లో పూజ చేయించేవాణ్ణి. మా అమ్మాయి శ్రీమతి పార్వతి కృష్ణన్ (కమ్యూనిస్టు శాసన సభ్యురాలు) నా పనిక్కు బాధ కల్గించటం ఎందుకని ఆ పూజా ఇంట్లో నుంచి పల్లెగా జారుకొని తప్పుకొనేది. ఇప్పుడు మా అమ్మాయి శ్రీ మోహన్ కుమారమంగళం మాత్రం ఇంట్లో ఉంటుమేరాక, ప్రసాదం స్వీకరించి, వీభూతి దట్టంగా మొగాన పెట్టి, "పురోహితులవారికి నా జావాలు ఎలాంటివైనా ఎక్కువేం లేదును" అంటూంటాడు."

—శ్రీ సుబ్బరాయన్

పశ్చిమ ఇండియా సమాఖ్య

విడిపోవడానికి జమైకా నిర్ణయం

కింగ్‌స్టన్, (జమైకా) సెప్టెంబర్ 20— ...

సోమవారం సమితిలో కెన్నెడీ ప్రసంగం

శ్రీ కృశ్చేవ్ వచ్చే అవకాశం లేదట

వాషింగ్టన్, సెప్టెంబర్ 21— ...

అవసరార్థం రేడియో కేంద్రం స్వాధీనం

అల్జీర్స్‌లో ఫ్రెంచి తీవ్రవాద ప్రచ్ఛన్న సైనిక సంస్థ కృత్యం

అల్జీర్స్, సెప్టెంబరు 22—అల్జీరియాలోని ఫ్రెంచి తీవ్రవాద ప్రచ్ఛన్న సైనిక సంస్థకు చెందినవారు నిన్న అల్జీర్స్ రేడియో టెలివిజన్ కేంద్రాన్ని తాత్కాలికంగా స్వాధీనం చేసుకొని, అక్కడినుండి విప్లవ ప్రసంగాలు చేశారు.

ఈ వార్తను నేడు అల్జీర్స్‌లోని ఫ్రెంచి ... జనరల్ కార్యాలయంవారు ప్రకటించారు.

ఈ టెలివిజన్‌లో నిన్న వార్తాహరి కార్యక్రమం ప్రారంభమైన కొద్దిసేపటికే టెలివిజన్‌లో కనిపించే బొమ్మ మసకబారి కనిపించకుండా పోయింది. ...

అట్లాంటిక్‌లో 'కేబుల్' తెగెను వేసే నౌక

...

ఆంధ్రకు వ్యవసాయ విశ్వవిద్యాలయం

ప్రభుత్వ వైఖరికి గోవిందరాజులునాయుడు కినుక

తిరుపతి, సెప్టెంబర్ 22— ...

మా ర్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ —23

సవరన్ 8 గ్రాములు	98—00
పట్నా బంగారు 10 గ్రాములు	128—00
మూసా బంగారం 10 గ్రాములు	126—00
వెండి కడ్డీలు రెడీ 1 కిలోగ్రాము	208—50
చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)

కోరమాండల్ మేలురకం సరకు	రు. 80—00
మధ్యరకం	రూ. 77—00
	రూ. 77—50

వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాముల మద్రాసు వద్ద (సుంకంతోసహా)

రెడీ	రు. 193—10
1962 జనవరి	రూ. 169—00
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరువత్తూరు వరకు మద్రాసు వద్ద	రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలోగ్రాముల డబ్బా వస్తువుతో సహా) క్విలన్	రు. 42/00
రాజా అంబు	రు. 41/00
సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం	రు. 30/25

నగరి మార్కెట్

నగరి, సెప్టెంబరు 22:—

రాజాసంబావువడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 35—00
సంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 31—00
ఎరకారు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 26—00
తెల్లకారు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రూ. 26/50
ఒట్టుకిచ్చిలి వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 29/00
చిన్న బైకొండ వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 32/00
పెద్ద బైకొండ వడ్లు 64 శేర్ల బస్తా	ధర రూ. 27/00
బుడ్డసంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 26—00
రాగులు 64 శేర్ల బస్తా	ధర రు. 33/00
సజ్జలు 64 శేర్ల బస్తా	ధర రు. 34/00
మాగులు 64 శేర్ల బస్తా	ధర రు. 75/00
వేరుశనగపప్పు బారువ	ధర రు. 240/00

న్యూయార్కు ప్రత్తి ధర

(డిశంబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ 22—

నేటి ప్రారంభ ధర	35—09
నేటి ముగింపు ధర	35—05

ఏజెంట్లు కావలెను

1962—ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్స్—ఆకర్షణీయమైన వివిధ డిజైనులలో—ధరలు సరసం — మంచి కమీషన్. సమర్థులైన ఏజెంట్లు కావాలి.

JOTHI ART CALENDARS, SIVAKASI.

సంపత్ క్యాలెండర్లు

ఆకర్షణీయమైన ఆఫ్‌సెట్, ఆర్ట్ పిక్చర్ క్యాలెండర్లకు, డిసెంబర్ ఆఫ్ 1962 సం. క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించడానికి మరుకుదనం, పలుకుబడిగల ఏజంట్లు కావలెను. క్రొత్త సినిమా తారలు, దైవములు, ప్రకృతి దృశ్యములు వగైరా డిజైనులు కలవు. మంచి కమీషను. ఆల్బములు వగైరా లకు డిపాజిట్టు రు. 15/—

వివరములకు వ్రాయండి:

SAMPATH PRESS, 42, Elephant Gate Street, MADRAS-1.

నరాలు బలహీనమైతే అంతా ఏకంటి...

★ దురదృష్టం
★ విచారం
★ ఎక్కువ పని
★ దీర్ఘకాలపు అజీర్ణం

ఇవి నరముల బలహీనతకు సాధారణ కారణములు

★ మతిమరుపు
★ భయోత్పాతం
★ భ్రమ
★ ఆత్మహత్యా ఆలోచనలు
★ విభ్రాంతి

దాని భయంకర ఫలితాలు

మీరు బలహీనతతో బాధపడుతుంటే వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్యవాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY Jullundur City (India).

VENUS SEWING MACHINES

ఏజంట్లు కావలెను

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ రాష్ట్రాలలోని ముఖ్య నగరాలలోను పట్టణాలలోను మా నిర్విష్టమైన వీనస్ కుట్టు మిషన్లను విక్రయించుటకు మంచి పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

వీనస్ కుటుంబము

T.K.M. బ్రదర్స్,

228, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు—1.

శ్రీ అంబికా బ్రాండ్ శ్రేష్ఠమైన జూబిలీ కాఫీపౌడరునే వాడండి.

శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు, గవర్నరుపేట, బీసెంటురోడ్డు, విజయవాడ-2

ప్రపంచ ఖ్యాతిగాంచిన దగ్గు సిరప్



పెర్ టూసిన్

బాలలకూ వృద్ధులకూ

ఫ్రాంక్ రాస్ అండ్ కంపెనీ లిమిటెడ్ కలకత్తా

ఎకుఫా లిమిటెడ్‌తో ఏర్పాటుద్వారా.

గరీబ్....

నల్లులబాధ లేని మంచం



ఈ మంచంనిండా నల్లులున్నాయి | రాత్రి కాపలావాడి మంచం తెస్తాను | ఆ మంచానికి నల్లులు లేవని నీకెట్లా తెలుసు? | వాడు రాత్రిళ్ళు పనివేళలో హాయిగా నిద్రపోతూ ఉంటాడు

ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ"



వెనేత చీరలు 6 గ. లు రు. 8/—కు లభించును. అసలు ధర రు. 12/—; రెండు చీరలు రు. 15/— మూడు చీరలు రు. 21/— (పోస్టేజి సహా) కొత్త సం.రం పాకెట్ డయిరీ, సిల్కెన్ బ్లౌస్ సుట్టు 3 చీరలు కొంటే ఉచితము.

SATISH & CO. (A.P.V.),
JAMA MASJID — DELHI-6.

సవరణ

మదనపల్లి మునిసిపాలిటీ

ఆంధ్రప్రభ 20—8—1961 లో ప్రకటించిన ప్రకటనలో 'పన్నుల వివరములు' శీర్షిక క్రింద, వ్యవసాయమునకు మాత్రమే ఉపయోగింపబడు భూములు అనే ఉపశీర్షికలోని సాధారణ పనులకు పన్ను అర్ధ సంవత్సరమునకు 50 న.పై. అని అచ్చుఅయినది. అది 15 న.పై. అని గమనించ ప్రార్థన.

శ్రీ యూరీ గగారిన్ భారతదేశ ప్రయాణం

ఢిల్లీ, సెప్టెంబరు 23—ప్రథమ రోదసీ యాత్రికుడు శ్రీ యూరీ గగారిన్ ఇక్కడకు అక్టోబరు 26 వ వస్తారని తెలుస్తున్నది. ఇక్కడ రెండు రోజులు, బొంబాయిలో రెండు రోజులు ఉంటారు.

ప్రభుత్వ ఆహ్వానంపై శ్రీ గగారిన్ భారతదేశానికి వస్తున్నారు. ప్రభుత్వ అతిథిగా ఉంటారు. భారతదేశంలో శ్రీ గగారిన్ కార్యక్రమ వివరాలను త్వరలో ప్రకటిస్తారు.

రోదసిలో ప్రయాణం చేసిన ద్వితీయ సోవియట్ యాత్రికుడు శ్రీ ఘెర్మన్ టిటోవ్ భారతదేశానికి తరువాత వస్తారు.

అప్పులు

రు. 9,600 ల వరకు వ్యక్తిగత జామీనుపై అప్పులు పొందండి. వెనెరి వాయిదాలమీద సులభంగా చెల్లించవచ్చును. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

ALORA & CO.,
Machhliwalan, (A.P.) Delhi-6.

కావలెను

మంచి ఫోటోగ్రాఫులు, పెయింటింగులు, లైన్ డ్రాయింగులు, వాష్ డ్రాయింగులు, కార్టూనులు, డిజైనులు (6"×4"; 6"×8"; 8"×10"; 10"×12" సైజులలో) మా వారపత్రికకు కావలెను. మంచి పారితోషికం ఇవ్వబడును.

వాటిని దిగువ అడ్రెసుకు పంపండి.

ఆర్టు డిపార్టుమెంటు,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
చిత్తూరు, (ఆంధ్రప్రదేశ్)

చిట్ టెండరు నోటీసు నం. 1/61

జిల్లా పరిషత్, నెల్లూరు

గుడ తెలిపిన పనులకు నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు ఈ జిల్లా రిజిష్టర్డు కాంట్రాక్టరుల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పరిషత్, నెల్లూరు వారిచే 6—10—61 మ. 3 గం. వరకు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసులో తీసుకొనబడును.

2. టెండరు డాక్యుమెంట్లు, నెల్లూరు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో నగదు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు 4—10—61 వరకు తీసుకొనబడును.

3. టెండరుతో కట్టవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్టు దిగువ తెలుప బడినది. సదరు సొమ్ము "జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" కు చెల్లించి, చలాను టెండరుతో జతపరచి పంపవలెను.

4. టెండర్లు అదే రోజు అనగా, 6—10—61 సా. 4 గం. లకు తెరువ బడును.

పనుల జాబితా

వ. సం.	పనిపేరు	టెండరు స్వభావం	ధరావతు డిపాజిట్టు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6
1. సూళూరులో జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు ఆరు క్లాసు రూములు కట్టుట	కొటేషన్ల పద్ధతి	రు. 1,174—	రు. న.పై. 10—20	3 నెలలు
2. సూళూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు శెబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణము	డిటో	830—	5—10	డిటో
3. సూళూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు సర్కులేషను నిర్మాణము	డిటో	230—	2—04	డిటో
4. సూళూరు జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు స్మిత్ షెడ్డు నిర్మాణము	డిటో	200—	2—04	డిటో
5. కందుకూరు జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలుకు నాలుగు క్లాసు రూముల నిర్మాణము	డిటో	835—	5—10	డిటో
6. కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు లేబరేటరీ స్టోరురూముల నిర్మాణము	డిటో	333—	5—10	డిటో
7. కందుకూరు జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు క్రాఫ్టు షెడ్ నిర్మాణము	డిటో	310—	5—10	డిటో
8. ఒంగోలు జిల్లా పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు అయిదు క్లాసు రూముల నిర్మాణము	డిటో	925—	10—20	డిటో
9. ఒంగోలు జిల్లా పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	580—	5—10	డిటో
10. సింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూముల నిర్మాణం	డిటో	619—	5—10	డిటో
11. ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు రెండు లేబరేటరీ రూములు స్టోరు రూములు నిర్మాణము	డిటో	680—	5—10	డిటో

ఎస్. బాబురావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

రేడియో

(సోమవారం, సెప్టెంబర్ 25)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: శ్రీ శైల మల్లికార్జున సుప్రభాతం, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 భీమ్‌సేన్ జోషి:ఖయాల్‌తోడి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం.వా. 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ:రాగ్ దుర్గ, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మండా బలరామశర్మ:వేణువు, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 పదింబ కార్యక్రమం (హిందీ), 7—00 తె. వా, 7—15 ఇక్బాల్ కా కలామ్:షాజా అహ్మద్, 7—30 ఎస్. పినాకపాణి:గాత్రం, పి. కుప్పుస్వామి:వయొలిన్, కలూరి ఎస్. ఆర్. కృష్ణమోహనరావు మృదంగం, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 ఆంధ్రదేశపు జానపదగేయాలు, 9—45 అమరభారతి గేయ కవితామాధురి: సంపాదకులు:డా. దివాకర్ల వెంకటావధాని, 10—30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం:12.10 గానసుధ, 2—00 మండా బలరామశర్మ: వేణువు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 లలిత సంగీత్: యుగళ గీతాలు, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: (హైదరాబాదునుండి రిలే), 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె.వా, 7—15 హైదరాబాద్‌పలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండిరిలే), 12—10 గోటు వాద్యము:విలయవిద్యాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 కె. కన్నన్: వేణువు, 1—50 తె.వా, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె.వా 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచ్చేరి (హైదరాబాదునుండి రిలే), 9—00 ఆం. వా, 9—15 కె. కన్నన్:వేణువు, 9—30 ఆంధ్రదేశపు జానపదగేయాలు (హైదరాబాదునుండి రిలే), 9—45 అమరభారతి: సారస్వత పంచిక (సంస్కృతం), (హైదరాబాదునుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వేణువు, వయొలిన్, 7—30 మల్లైకుడి పి. వైద్యనాథన్:గాత్రం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—10 వాతావరణసూచన, సాయంత్రం: 5—30 ఎస్. శాంతిమతి: వీణ, 8—00 ఎస్. రామనాథన్, 8—30 రుక్మిణి రాజగోపాలన్, 9—00 కదంబం, 9—30 శ్రీరంగం గోపాలరత్నం:గాత్రం, ఎస్. నటరాజన్ వయొలిన్, నాగూర్ అంబిలయ్యర్: మృదంగం, 10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా, 6—35 పి. శాంత, 7—00 తె. వా, 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచ్చేరి, 7—50 శ్రోతల పరిచయం, 8—00 శ్రోతలుకోరినపాటలు, 9—00 ఆం. వా, 9—15 'పెద్దమనుష్యులు' సీరియల్‌నాటిక: రచన: ఎస్. ఎస్. వై.శాస్త్రి నిర్వహణ:టుథ, 9—30 ఆంధ్రదేశపు జానపదగేయాలు (హైదరాబాదునుండి రిలే), 9—45 రేడియో నాటక గీతాలు, 10—00 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 10—30 ప్రసారసమాప్తి.

బెల్జియం రాయబారిగా శ్రీ ఆంద్రీ వెండెలేన్

ఢిల్లీ, సెప్టెంబరు 22—భారతదేశంలో బెల్జియం రాయబారిగా శ్రీ ఆంద్రీ వెండెలేన్‌ను నియమించారని విదేశాంగశాఖ ప్రకటించింది.

శ్రీ వెండెలేన్ వయస్సు 46. బ్రూసెల్స్‌లో యూరప్‌వర్గాలకు శాశ్వత బెల్జియం ప్రతినిధిగా ఉంటూ వచ్చారు. 1947—52 మధ్య ఐక్యరాజ్యసమితికి బెల్జియన్ ప్రతినిధివర్గ సభ్యుడుగా వ్యవహరించారు.

40 మంది కటాంగా వారిని బాలూబాలు భక్షించేశారట

సమితి చర్య మూలకారణమని త్షోంబే ఆరోపణ

ఎలిజబెత్‌విల్లీ, సెప్టెంబర్ 23—కటాంగా ప్రజలకు శత్రువైన ఐక్యరాజ్య సమితి తమ వ్యవహారాలలో జోక్యం కల్పించుకొన్న ఫలితంగా బాలుబా పరపనాయ భక్షకులు కాందిశీకులై కటాంగాకి చేరి, 40 మంది కటాంగా ప్రజలను చంపి, భక్షించివేశారని కటాంగా అధ్యక్షుడు మోయిసే త్షోంబే శుక్రవారం నాడు ఇచట తన స్వగృహంలో విలేఖరుల గోష్ఠి జరుపుతూ ఆరోపించారు.

కటాంగానుండి సమితి పూర్తిగా తరలి పోయేటికి వదుస్తె తప్ప తనకు తృప్తిలేదని త్షోంబే అన్నారు.

ఎలిజబెత్‌విల్లీ సమితి శిబిరంలో 30000 మంది బాలుబాలు కాందిశీకులై ఉన్నారు. ఈ శిబిరం చుట్టుముట్టి నిలిచేందుకు వేయి మంది కటాంగా సైనికులను పంపుతున్నట్లు త్షోంబే తెలిపారు.

సాయుధ శకటాలలో ఈ శిబిరానికి సమితి ఆహార పదార్థాలు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. సమితి శిబిరంలో ఇంతవరకూ ఎట్టి అంటువ్యాధులూ ప్రకోపించలేదు గాని సమితి వైద్య బృందం అలజడిపడుతున్నట్లు డా. రాబర్ట్ ఓబ్రీన్ తెలిపారు.

అల్బర్ట్‌విల్లీలో గురువారంనాడు టాంగనికా సరస్సుపై ఆఫ్రికన్ పట్టణాలపై సమితి సైన్యాలు కాల్పులు జరిపి సంధి షరతులను అతిక్రమించాయని త్షోంబే చేసిన ఆరోపణను ఓబ్రీన్ ఖండించారు.

డా. ఓబ్రీన్‌ను సమితి వెనుకకు పిలువలేదు

కటాంగాలో సమితి ప్రతినిధి డా. కోనార్ క్రూయిస్ ఓబ్రీన్ న్యూయార్కుకు తిరిగి వచ్చేయవలసిందిగా సమితి ఆజ్ఞాపించినట్లు బయలుదేరిన అపవాదులను న్యూయార్కులోని సమితి ఉద్యోగులు ఖండించారు.

భారతదేశానికి బి. బి. సి. తరఫున క్షమాపణ

"కటాంగాలో భారత సైనికులు వర్ణనాతీతమైన ఘోరాలు జరిపారు" అంటూ బి. బి. సి. రేడియో చేసిన ఆరోపణలపై లండన్‌లోని కామన్వెల్తు సంబంధాల అధికారులు, భారత హైకమిషనర్‌కు క్షమాపణ చెప్పుకొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. బి. బి. సి. వార్తలు ఆధారంగా లండన్ పత్రికలు భారతదేశాన్ని వరుసగా దుమ్మెత్తిపోయసాగాయి. బ్రిటన్, భారతదేశాల సుహృద్భావం అట్టిపెట్టుకొనే లక్ష్యంతో ప్రధాని మాక్మిలన్ కూడా బహిరంగంగా కటాంగాలో అసువులు కోల్పోయిన భారతీయ సైనికులకై సానుభూతి ప్రకటించగలరని ఇండియా హౌస్ వర్గాలు ఆశిస్తున్నాయి. జాదోత్‌విల్లీలో ఐరిష్ సైనికుల మృతికి మాక్మిలన్ సంతాపం వెలిబుచ్చినట్లే ఇదీ చేయగలరని అనుకొంటున్నారు.

కాంగోలో సమితిసేనల డిప్యూటీ కమాండర్

ఇథియోపియా సైన్యాధిపతి మేజర్ జనరల్ యాకూబ్ గాబ్రెలాల్‌ను కాంగోలో సమితి సైన్యాల డిప్యూటీ కమాండర్‌గా నియమించినట్లు న్యూయార్కు సమితి కార్యాలయం ప్రకటించింది. ఇంతవరకూ కాంగోలో సమితి సైనిక చర్యకు సలహాదారుగా ఉన్న మరొక ఇథియోపియన్ సేనాపతి మేజర్ జనరల్ ఇయాసూ స్థానాన్ని ఇక పి శాక మిస్తున్నారు.

కటాంగా సైన్యాలకు మొబుటూ ఉత్తరువు

కటాంగాలోని సైనికులందరూ ఇకనుంచి యూరపియన్ సేనాపతుల ఆజ్ఞలను సరకు చేయక తన ఆజ్ఞలను పాలించాలని కాంగో జాతీయసేన సర్వసేనాపతి జనరల్ జోసెఫ్ మొబుటూ నిన్న ఒక ప్రకటన చేశారు. "నేను కటాంగా వచ్చినప్పుడు నన్ను మీ సేనాపతిగా మీరంతా అంగీకరించారు కనుక ఇప్పుడు నా ఆజ్ఞ పాలించవలసిందని మిమ్మల్ని కోరుతున్నాను. కటాంగా సైన్యాధిపతి కర్నల్ మోక్, ఇకనుంచి విదేశీ సేనాపతుల మాటలు వినటంమానివేసి, తక్షణం, కాంగోకు చెందిన రాష్ట్రంలో కాంగో ప్రజల అపార రక్తపాతం ఇన్నాళ్ళవలె జరుగకుండా ఆపివేయవలెనని కోరుతున్నాను." అని ఈయన ప్రకటనలో తెలిపారు.

కాసాయ్‌జాతుల తరిమివేత

ఎలిజబెత్‌విల్లీ పట్టణ మధ్యంలో తిండి కోసం వందలు వందలుగా గుంపు కట్టివచ్చిన కాసాయ్‌జాతి ఆన్నార్తులను కటాంగా పోలీసులు తుపాకి మడమలతో లాఠీలతో కొట్టి, చెదరగొట్టివేశారు. వీరు సమితి శిబిరంలో కాందిశీకులై చిక్కుకొన్న 30,000 మంది ఆటవిక జాతి ప్రజలలోవారట.

వీరు సైకిళ్ళమీద ఊళ్ళోకివచ్చి, బజారు కొట్లను లూటీచేయ ప్రారంభించారట.

కటాంగా పోలీసులు చాలమందిని అరెస్టు చేసి మిగిలినవారిని కొట్టి, బూటు కాళ్ళతో తన్ని వీధుల మూల మూలల నక్కినవారిని కూడా తావగొట్టి చెల్లాచెదురు చేశారట.

కాసాయ్ కాందిశీకులు తాము డబ్బుపెట్టి బజార్లో ఆహార పదార్థాలు కొనుక్కొనేందుకు వచ్చామనీ, తమ శిబిరంలో తిండిలేదనీ చెప్పారు.

ఎలిజబెత్‌విల్లీలో పరిస్థితి

ఎలిజబెత్‌విల్లీలో నిన్న బజారులన్నీ మొట్టమొదటిసారిగా తెరిచారు. పౌరులు బజార్లలో కొద్ది కొద్దిగా తిరగటం ప్రారంభించారు.

పోస్టాఫీసువద్ద కటాంగా సైనికులు నాలుగు జీపుల నిండుగా వచ్చి తుపాకులు భారత సైనికులమీద తారు చేసా...

పట్నంగా పోతున్నారు. ఇంతలో భారత సైనికులు "అగుము" అనిఅరిచేటప్పటికి నాలుగు జీపులూ ఆగిపోయాయి. జనం తిరిగి ఏం జరుగుతుందోనని మూలల మూలలకు పారిపోయారు. ఇంతలో కటాంగా సైనికుల జీపులు వెనుక్కి తిరిగి వచ్చిన దోవనే వెళ్ళిపోయాయి.

అధ్యక్షుడు త్షోంబే నిన్న ఆస్పత్రులన్నీ పర్యటించి గాయపడ్డ సైనికులను పరామర్శలు చేశారు.

సమితి స్వంత జనం ఎలిజబెత్‌విల్లీ సమితి శిబిరాలకు ఆహార పదార్థాలు వరుసగా సమితి లారీలలో చేరవేశారు.

ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం

భారతదేశ కృషిని గూర్చి వియన్నాలో శ్రీ మొరార్జీ వివరణ

వియన్నా, సెప్టెంబరు 21—భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇక్కడ ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ గడచిన పదేండ్లుగా భారత ప్రభుత్వం తన విధానాలలో భారత ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రాధాన్యం యిచ్చినట్లు చెప్పారు. ఇటీవలనే మూడు ప్రణాళికల అమలు ప్రారంభించినట్లు కూడా తెలియ చేశారు.

శ్రీ మొరార్జీ ఇంకా ఇట్లా అన్నారు:—భారతదేశాన్ని ఎదుర్కొంటున్న గట్టి సమస్యలను పరిష్కరించేందుకు మేము సాగిస్తున్న ప్రయత్నాల సందర్భంగా మిత్రదేశాల నుండి లభిస్తున్న సహాయ సహకారాలవల్ల మాకు చాల ప్రోత్సాహం లభిస్తున్నది. క్రిందటి జూలైలో మాకు లభించిన ద్రవ్యసహాయం సకాలంలో అందిన గొప్ప సహాయం. కాని ఈ సహాయంతో మేము చేయవలసిన కృషి కూడా చాలా ఉన్నది.

క్రిందటి ఏడాదిలో నేను పేర్కొన్న భారత ఆర్థిక వ్యవస్థలలోని చిక్కులను ఇప్పటికీ అలాగే ఉన్నవి. విదేశీమారక ద్రవ్యం నిల్వలకు సంబంధించినంతవరకు పరిస్థితి చిక్కుగానే ఉన్నది.

కాని దేశీయంగా ద్రవ్య సేకరణలో చాలా ముందుకు పోయాము. పెరుగుతున్న మా అవసరాలను భరించేందుకు నిలకడగా యీ పద్ధతి అనుసరిస్తాము. పన్నుల విధానాన్ని విస్తృతం చేసి జీవితావసర ముఖ్య వస్తువులపై కూడా పన్ను విధిస్తున్నారు. ఇక ఋణసహాయం విషయంలో రిజర్వు బ్యాంకు సమయానుకూలంగా అనేక ద్రవ్య సాధనాలు ఉపయోగిస్తున్నది.

ఇదివరకు వాగ్దానం చేసిన విదేశీ సహాయం మాకు అందజేయడం ప్రారంభించడంతో మా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు వీలుకలుగుతుందని మా ఆశ.

మా ఎగుమతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం యిస్తున్నాం. కాని యీ కృషి ఫలితం అధికోత్పత్తి, నైపుణ్యం పోటీకి నిలబడగల ధరలపై ఆధారపడినప్పటికీ శైశవ దశలోని మా ఎగుమతులపై నిర్బంధాలు విధించి మా ప్రయత్నాలను భగ్నం చేయకుండా ఉండేందుకు విదేశాల సహాయం కూడా కావాలి. ఈ విషయంలో సభ్యుల నాయకత్వంపై ఆశలు పెట్టుకొని ఉన్నాము. అని శ్రీ మొరార్జీ వివరించారు.

పెట్టుబడుల తరలింపుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి ధన సహాయం చేయాలనే నిర్ణయం సముచితమైనదని పేర్కొన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతుల పట్ల ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలు ఉదారమైన విధానం అనుసరించడం అత్యవసరమని శ్రీ దేశాయ్ చెప్పారు.

చేతిబాంబు వల్ల ముగ్గురి మృతి

రోమ్, సెప్టెంబరు 21—ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో ఉన్న హ్యాపేంగా గ్రామంలో మస్తి ఆటువేర్పరి అయిన సుల్తాన్ ఇంటిలోనికి ఆదివారం రాత్రి ఎవరో గుర్తు తెలియని దుండగుడు ఒక చేతిబాంబు విసరడం వల్ల సుల్తానుతో సహా ఇంటిలోని ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో 20 మందికి గాయాలు తగిలినవి. గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చారు.

స్త్రీలు, పిల్లలతోసహా మొత్తం 25 మంది ఇంట్లో ఉన్నప్పుడు యీ దురాగతం జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రష్యాలో డచ్ యాత్రికుల అరెస్టు

మాస్కో, సెప్టెంబర్ 22—సోవియట్ (టాస్) కార్పేతియాలో పర్యటిస్తున్న ఇద్దరు డచ్ యాత్రికులను రష్యన్ ప్రభుత్వం అరెస్టు 20 వ అరెస్టుచేసినట్లు హాలండ్ ప్రభుత్వానికి "గూఢచారులను యాత్రికుల మిషపై సోవియట్ యూనియన్‌కు పంపవద్దు" అంటూ తమ అభ్యంతరం తెలిపినట్లు టాస్ వార్తాసంస్థ తెలిపింది.

అట్లాంటిక్ కూటమికి వేగుల వార్తలు అందించేందుకై డచ్ ప్రభుత్వ వేగులశాఖ నియామకంపై వీరు రష్యాలో గూఢచారులుగా వ్యవహరిస్తున్నట్లు మాస్కోలో డచ్ దౌత్యాధిపతికి అందించిన తమ అభ్యంతర పత్రంలో రష్యా ప్రభుత్వం తెలిపినదట.

ఖమ్మం జిల్లా పరిషత్

ఖమ్మం జిల్లా పరిషత్తు అధికారములో నున్న ప్రాంతములో పనిచేయుటకు ఈ క్రింద నిర్దేశించిన ఉద్యోగములకు 5—10—'61 తారీఖువరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన అర్హతలు కలవారు స్వంత అర్జీతో జిల్లాపరిషత్ కార్యాలయమునందు జిల్లా సెలెక్షను కమిటీ ముందు క్రింద ఇవ్వబడిన తేదీలలో ఇంటర్వ్యూకు హాజరు కావలయును. సెలెక్టు కాబడిన అభ్యర్థులు నిర్ణయించిన శిక్షణ పొందవలెను. దరఖాస్తు పోడా కాగితముపైన ఈ క్రింది వివరములతో వ్రాసి పంపవలెను.

(1) దరఖాస్తుదారునిపూర్తి పేరు. (2) తండ్రి పేరు. (3) ప్రస్తుతపు చిరునామా. (4) శాశ్వత చిరునామా. (5) పుట్టిన స్థలము. (6) విద్యార్హతలు. (7) గడచిన 5 సంవత్సరములలో ఒక సంవత్సరముకంటె హెచ్చుగానున్న ప్రదేశము తాలూకా చిరునామా (8) ఇదివరలో ఉద్యోగము చేసియుండిన యెడల వివరములు. (9) ఏ ఉద్యోగము కొరకు దరఖాస్తు చేయునది.

తెలంగాణా అభ్యర్థులు లభించనిచో ఇతరులు తీసికొనబడరు. గ్రామసేవికల విషయమున ఇది వర్తించదు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, కార్యదర్శి, జిల్లాపరిషత్, ఖమ్మం—చిరునామాకు పంపుతూ, కవరుపై భాగమున ". . . . . . కొరకు దరఖాస్తు" అని పేర్కొనవలెను.

యోగ్యతా పత్రములకు కాపీలు చేయించి, డిప్యూటీ తహశీల్దారు ఉద్యోగమునకు తక్కువకాని ఉద్యోగులచే సర్టిఫైచేయించి దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

అర్హతలు, వయఃపరిమితులు, వరతులు, నిబంధనలు ప్రతి ఉద్యోగమున కెదురుగా వివరింపబడినవి.

ప్రతి దరఖాస్తుదారు 5 రూ. ఖమ్మం జిల్లాపరిషత్ కార్యదర్శికి పోస్టలు ఆర్డరుద్వారా పంపవలయును. షెడ్యూల్డు కులములు, వెనుకబడిన జాతులు ఈ రుసుము చెల్లింప నవసరము లేదు. కాని అట్టివారు తమ జాతులను తెలుపు సర్టిఫికేట్లను పంపవలయును.

జతపరచిన యోగ్యతాపత్రములలో యథార్థములను నిరూపించని దరఖాస్తులు నిరాకరించబడును. 16—10—61 నాటికి 18 ఏండ్లకు తోపుగాగాని, 30 ఏండ్లకు మించిగాని యుండరాదు.

లోయరు డివిజను గుమస్తాలకు, సెకండరీ ఉపాధ్యాయులకు, హైయ్యరు గ్రేడు ఉపాధ్యాయులకు దరఖాస్తు చేసిన వారలు అక్టోబరు 16 వ తేదీనను, ఇతరములగు ఉద్యోగములకు దరఖాస్తు చేసినవారలు అక్టోబరు 17 వ తేదీనను ఉదయము 10 గం. లకు అవసరమగు యోగ్యతా పత్రములతో జిల్లాపరిషత్‌కార్యాలయమునందు సెలెక్షను కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

నెం.	ఉద్యోగముయొక్క పేరు	షెడ్యూల్డు కులములకు, తెగలకు	వెనుకబడిన జాతులకు	ఇతరులకు	మొత్తం	గ్రేడు	అర్హతలు
1.	గ్రామ సేవికలు.	1	3	4	8	50 నుండి 120	మెట్రిక్యులేషన్ లేక దానికి సరియైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండుట లేక మూడవఫారమునం దుత్తీర్ణులై, చేతిపృత్తులలో శిక్షణ పొందియుండుట. 35 సంవత్సరములకు లోపుగా నున్నవారు దరఖాస్తు చేయవచ్చును.
2.	మంత్రసానులు.	2	6	7	15	50 రూ. పర్సెడి	మిడ్‌వైఫరీ కోర్సునందు ఉత్తీర్ణులై యుండవలయును.
3.	సెకండరీ ఉపాధ్యాయులు.	9	21	25	56	50 నుండి 120	ఎస్. జి. బి. టి. శిక్షణ పొందినవారికి 30 రూ. ఇవ్వబడును. పట్టభద్రులకు 64 రూ. ఇవ్వబడును.
4.	హైయ్యరుగ్రేడు ఉపాధ్యాయులు.	5	9	11	25	35 నుండి 60	హైయ్యరుగ్రేడు శిక్షణ పొందవలెను మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులకు 30 రూ. ఇవ్వబడును.
5.	జూనియర్ తెలుగు పండితులు.	2	4	6	12	45 నుండి 120	ఉభయ భాషాప్రవీణ లేక భాషాప్రవీణ, మెట్రిక్యులేషన్‌తో పండిట్స్ శిక్షణ పొందినవారు.
6.	జూనియర్ సంస్కృత పండితులు.			1	1	45 నుండి 120	విద్యా ప్రవీణ లేక ఎస్. ఎస్. ఎల్. సి. తో పండిట్స్ ట్రైనింగ్ తో
7.	డొమిస్టిక్ సైన్సు ఇన్‌స్ట్రక్టర్.			1	1	50 నుండి 120	మెట్రిక్యులేషన్ మరియు సైన్సు శిక్షణలో ఉత్తీర్ణులై పంపవలయును.
8.	వడ్రంగి విద్యాశిక్షకుడు.			1	1	45 నుండి 120	హెచ్.ఎస్.సి. లేక ఎస్.ఎస్.యల్.సి.తో పాటు అట్టి విద్యయందు సర్టిఫికెట్.
9.	వ్యాయామ శిక్షకుడు.			1	1	45 నుండి 120	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. యల్. సి. తో వ్యాయామశిక్షణయందు సర్టిఫికెట్ కలిగియుండవలయును.
10.	సంగీత శిక్షకురాలు.		1	1	2	45 నుండి 120	సంగీతమున డిప్లొమా. హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. యల్. సి.
11.	వ్యాయామ శిక్షకురాలు.			1	1	45 నుండి 120	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. యల్. సి. వ్యాయామ శిక్షణయందు సర్టిఫికెట్
12.	కుట్టుపని శిక్షకురాలు.			1	1	50 నుండి 85	కత్తిరింపు, కుట్టుపనులలో ప్రభుత్వపు సాంకేతిక పరీక్షయం దుత్తీర్ణత.
13.	లోయరు డివిజను గుమాస్తాలు.	3	8	9	20	50 నుండి 120	మెట్రిక్యులేషన్ లేక దానికి సరియైన పరీక్షయం దుత్తీర్ణత.
14.	టైపు రైటర్లు.	1	1	1	3	41 నుండి 85	చదువను, వ్రాయను తెలిసియుండుట మరియు డ్రైవింగు లైసెన్సు కలిగి యుండవలయును.
15.	టైపిస్టులు.		1	1	2	50 నుండి 120	మెట్రిక్యులేషన్ లేక దానికి సరియైన పరీక్షలో ఉత్తీర్ణత, లోయరు టైపు రైటింగు పరీక్షలో ఉత్తీర్ణత.
16.	డిమాన్‌స్ట్రేటరు కార్పెంటరీ.			1	1	85 నుండి 120	వర్కుషాపులో మూడేండ్ల అనుభవము కలిగి, గవర్నమెంటు ఇండస్ట్రియల్ స్కూల్‌నుండి కార్పెంటరీలో సర్టిఫికెట్ కలిగియుండవలెను. మరియు 3 వ ఫారమునం దుత్తీర్ణులై యుండవలెను.
17.	డిమాన్‌స్ట్రేటరు లెదరు గూడ్స్.			1	1	85 నుండి 120	లెదర్ ఇండస్ట్రీలో మూడేండ్ల అనుభవము కలిగి, గవర్నమెంటు ఇండస్ట్రియల్ స్కూలులో ట్రైనింగు పొంది యుండవలెను. మరియు మూడవ ఫారము నందుత్తీర్ణులై యుండవలయును.
18.	వర్కుషాపుమాన్ కార్పెంటరీ కం బ్లాక్‌స్మిత్ (మహిళ).			1	1	90 నుండి 150	మూడేండ్ల అనుభవము కలిగి జనరల్ మెకానిక్స్‌లో (గవర్నమెంటు) సర్టిఫికెట్ కలిగి యుండవలయును.
19.	మేస్త్రీ (రూరల్ కమ్యూనిటీ వర్కుషాపులో) కార్పెంటరీ కం బ్లాక్‌స్మిత్.		1	1	2	50 నుండి 100	8 స్టాండర్డు బ్లాక్‌స్మిత్ కార్పెంటరీలతో, వెల్డింగు, డిమాన్‌స్ట్రేషను మున్నగు వాటితో సర్టిఫికెట్ కలిగి 3 ఏండ్ల అనుభవము కలిగియుండవలయును.
20.	మేస్త్రీ (కామన్ ఫెసిలిటీ సెంటర్) కార్పెంటరీ.			1	1	50 నుండి 85	5 స్టాండర్డు కార్పెంటరీలో, బోధన, డిమాన్‌స్ట్రేషను మున్నగు వానితో గవర్నమెంటు లేక ఇతర సంస్థలతో అనుభవము కావలయును.
21.	స్కిల్డు అసిస్టెంట్లు, లెదర్‌గూడ్సు. (కామన్ ఫెసిలిటీ సెంటర్).			1	1	30 నుండి 45	లెదర్ ఇండస్ట్రీలో డిప్లొమా పొంది యుండవలెను.
22.	మేస్త్రీ. (పెడియాపెటిక్ డిమాన్‌స్ట్రేషను యూనిట్ కి పెంట).			1	1	50 నుండి 85	పాటరీ ఇండస్ట్రీలో డిప్లొమా పొంది యుండవలెను.

టి. వి. రత్నాకరరావు,
జా|సె కార్యదర్శి,
జిల్లా పరిషత్ ఖమ్మం.

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

జంఘాల శాస్త్రి వ్యాలోకయాత్ర

కళ: వ్యాపారము

ఎల్లరి యిండ్లలోని దీపములను వెలిగించు విద్యుచ్ఛాకవారందరి దీపములను ఒక్కమారు సకారణముగనో, అకారణముగనో, ఆలోచనాపూర్వకముగనో అనాలోచితముగనో ఆరిపివైచుటచే, సినిమాల గూర్చిన నా ప్రసంగము కొంతయే సంపుటచే, కొంచెమే యెట్లు ప్రకటింపబడినది, కొరత యిట్లున్నది.

"అభిప్రాయములలో, తదనుగుణాచరణములలో ఎంతయో ముందునకు పోయిన, ఎన్నిసంవత్సరముల భావికాలములోనికో దూకిన నటాగ్రేసరుడు అటులు పోలేక వెనుకబడినవారికి వివేకములు కలుగుటకై ఒక చక్కని మాటయన్నాడు. మాట యున్నమాటయా? వజ్రములమాట. యుక్తుల కోట. అది సామాన్యమైనదా? మరవవలసినదా? ఉపేక్షింపవలసినదా? కాదు, కాదు, సువర్ణాక్షరముతో లిఖింపదగినది, సుందర కుడ్యములపై

రచన: 'అనంతం'

చిత్రింపవలసినది సుందరీ వస్త్రములపై అంచులుగా, పూవులుగా పలురంగులలో అచ్చొత్తింపదగినది. ఏమి యామాట? "సినిమామందు వ్యాపారము, తరువాత కళ" అని. ఓహో! సెభాష్ భేష్! బహుశః ఇది సర్వ విమర్శ నివారిణి, చలన చిత్ర పక్షదోషక సమర్థన సమర్థ సర్వ యుక్తి శిరోమణి అని వారి యభిప్రాయమై యుండును.

వాయువా, నిన్ను మెచ్చవలయును, మెచ్చి తీరవలయును, మెప్పింపవలెను. ఓసభాసదులారా! ఓచలనచిత్ర కళాభిమానులారా! ఓచలనచిత్ర ...

పైననే అనుకొందును, కొందరు తూపోజీవులు 'ఇది మా వృత్తి, రాజ్యాంగము వృత్తి స్వేచ్ఛను ప్రసాదించినది, మేము మా మాయోర్పు, నేర్పు, దీర్పులనుబట్టి దివారాత్రములు శ్రమించి గడించుకొనగలవారము. మామా అందచందములు టక్కు టెక్కులు, ప్రదర్శించి రసిక శేఖరుల నాకర్షించు కొందుము. వద్దనుటకు ముఖ్య ప్రభుత్వమునకేమిబాధ? మాకుగాని, మాకొరకు వచ్చు వారికిగాని ఎప్పుడు ఎట్టి బాధ కలిగిన నప్పుడే మానుకొందుము. మాకు వారు పుస్తె కట్టిరా? మేమువారికై యుండమోయనుంటిమా అనునర్థమువచ్చునట్లు రిట్‌పిటిషన్‌లో చెప్పుకొనిరట! న్యాయస్థానములో నున్న విషయమును విమర్శించుటకు నాకును మీకునేకాదు, నాచేతగాకున్నను మీచే నియమింపబడి, మిమ్ము పరిపాలించుచు, ఆ న్యాయస్థాన న్యాయమూర్తులను నియమించు భారత స్వతంత్ర ప్రభుత్వమునకును హక్కులేదు. కాని, మీలో మానసికముగనైనను వ్యభిచరింపనివారు లేరుకదా, మీలో నేమి, ప్రపంచములోనే ఎవలోకాని యుండరని భీష్ముడన్నాడు కదా, ఏదీ ఒక్కమారు ఎవరి సొంత గుండెలపై వారు మాత్రమే చేతులుంచుకొని ఆలోచింపుడు. మీ హృదయము లేమనుచున్నవి? ఆ ఉన్నతన్యాయస్థానము వారు జారిణుల కనుమతి నీయరాదనియే పలుకుచున్నవా? పూర్వావాసన వదలక వారి కనుమతింపవలెనను వారి నభివృద్ధి నిరోధకులని, అనాగరికులని వారిబుజములపై తప్త శంఖ చక్రాంకములవలె ముద్రలువేయుమని యే పలుకుచున్నవా?

అయినచో వ్యభిచారము దూష్యముయినపుడు ...

...

వార్యులవారలే సినిమాలనుగూర్చి అన్నమాట లువసంహరించుకొనవలసిరాగా, నేనామాటాడవలసినది యని కొంద రనుకొనవచ్చును. కాని, నాకు నచ్చిన వారికి 'వోటు' వేయుడని నటీనట దర్శకాదులు చెప్పరని భయముకాని, చెప్పినచో ప్రజలు వినుదురని ఆశకాని నాకు లేదుకావున తోచినది తోచినట్లు చెప్పినాను.

మహాజనులారా! ఇంతకును సంఘము మంచి చెడ్డలను నడపువారు చివరకు చిత్రనిర్మాతలని తేలిపోవుచున్నది కాని, ఏశ్రమయు లేకుండ నిర్మించినవారికి ఎక్కువడబ్బు వచ్చుచుండగా, ప్రజలను బాగుపరచు కళాఖండములనే నిర్మింపవలయునని

[మిగతా 7వ పేజీలో]



'సాలభంజిక' - (నాగార్జున కొండ శిల్పం నుండి)

— ఉదయగిరి

శబ్దవేగాన్ని మించిన విమానయానం

పురాణేతి హాసాలతో పరిచయం ఉన్నవాళ్ళు శరవేగం, వాయువేగం, మనోవేగం అనేవాటు సందర్భాలలో వాడతారో ...

రచన: శ్రీ హైమవతీ రాజారావ్

...

మూడవ పంచవర్ష ప్రణాళికలో విదేశీ ద్రవ్యమారక సమస్య

రెండవ పంచవర్ష ప్రణాళిక ఆరంభమైనది మొదలు విదేశీయ ద్రవ్యమారక సమస్య ఏదో ఒక పరిణామంలో ప్రణాళికా ప్రగతికి ఆటంకాన్ని కలిగిస్తూనే ఉంది. నేటికే మన స్టెర్లింగు నిలువలు కేవలం నామమాత్రావశేషము లయాయి. కాబట్టి మూడవ ప్రణాళికయందు ఈ సమస్య అతి విషమస్థితికి దారి తీయగల ప్రమాదం కలదు. ఈ సందర్భంలో కొన్ని పరిష్కార మార్గాలను పరిశీలిదాం.

రచన: శ్రీ బులుసు వేంకట సుబ్బారావు

...

(మిగతా 6వ పేజీలో)



సీరియల్ నవల

ప్రతిధ్వని

హిందీ మూలం: శ్రీ ఆరిగెపూడి రమేశ్ చౌదరి ||| తెనుగు: శ్రీ ఎ. పిచ్చేశ్వరరావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

ముదలియారుకి మద్రాసులో వున్నవి కాక బెంగుళూరులో రెండు మూడిళ్లున్నై. కుటుంబం యెప్పుడూ మద్రాసులోనే వుంటుంది. ముదలియారు మాత్రం కాస్త జబ్బుగా వుండా అనిపించినప్పుడల్లా, బయల్దేరి బెంగుళూరు వచ్చేస్తాడు. వారం పదిరోజులుండి మళ్లీ మద్రాసెళ్లిపోతాడు. అక్కడి కెళ్లింతర్వాత రెండు మూడు వారాల్లో బెంగుళూరు సుఖం గుర్తుకొస్తుంది, మళ్లీ బయల్దేరతాడు. ఇదీ వరస.

చదువు చెప్పేది. తర్వాత మా పిల్లల్ని వూటీ కాన్వెంట్‌కి పంపించేశాం. కమల మాత్రం అక్కడే వుండిపోయింది."

"ఓహో, అదన్నమాట సంగతి! ..." అంటూ గుచ్చిగుచ్చి చూచింది రమ.

"తర్వాత నేను బెంగుళూరెళ్లిపోతాను. అక్కడొక చిన్న మ్యాలు ఏర్పాటు చేసుకోవాల నుంది' అంది. సరే, నా వోపినమట్టుకు కొద్దిగా స్థలం కొనిపెడతానులే ఆ మ్యాలుకని చెప్పాను."

"ఐతే గొప్ప దానకర్ణులన్నమాటే మీరు!.." అని నవ్వేసింది రమ.

యిక్కడే వుంటుంది. అవసరమైతే, నాకు ఫోన్ చెయ్యి.... మరి, నేను వెళ్లిరానా?" అంటూ దగ్గరకెళ్లి భుజమొత్తు చేశాడు ముదలియారు.

"వెళ్లక తప్పదుగదా.. వెళ్లిరండి. అన్నట్టు కమలకేమీ చెప్పకండి.,కొంపలంటుకు పోతై అనవసరంగా."

ముదలియారుకు ధైర్యం వచ్చింది. "ఫోన్ చేస్తేగదూ అవసరమైతే?"

"ఏం? రొక్కం వుంటుందా ఫోన్‌చేస్తే?"

"వెళ్లిపోతున్నప్పుడూ ఎకసక్కాలేనా?గుర్రం దిగుదూకాపు!" అంటూ వెళ్లిపోయాడు ముదలియారు.

ఆయన అదృష్టం మారింది. బంగారం పట్టుకున్నా మట్టిగా మారడం మొదలెట్టింది.

చుట్టుపక్కల బట్టల షాపులవాళ్లంతా లాభాలు మీద లాభాలు తీస్తుంటే చౌదరిగారి షాపుకు నానాటికీ నష్టం యెక్కువైపోయింది. రమకు ఇదంతా తెలీసినా, తెలియనట్టూరుకుంది. తండ్రిబుద్ధిమార్చడం తన శక్యంగాదు. అదీకాక, యేదో యీ రూపేణా తన తండ్రి యిల్లు కాస్త నిలబడితే అదే పదివేలుగదా అని అనిపించినుండ వచ్చును అదిండి. ఏమైతేనేం అన్నీ చూస్తూనే కిమ్మనకుండా కూర్చుంది.

పెట్టుబడికి గిట్టుబడి మారుట్లాస్తుంది, షాపునడిపేందుకు అప్పుతీసుకోవలసిన అవసరం వచ్చి పడింది. ఇంకొకళ్లైతే షాపు మూసుక్కూర్చునే వారే. కాని చౌదరిగారు అందరిలాంటివారు కాదు. షాపు మూస్తే తన ప్రతిష్ఠ క్కూడ పోతుందోనని భయపడ్డారు. క్షణంలో, నూరు కోట్లేనా తల వంపులవుతుందని తటపటాయించారు. వారి పగ్గ స్వభావం అలాంటిది. దర్జాగా దివాళా తీసినా ఫర్వాలేదు కాని ....పరువుమాత్రం పోగూడదు.

ఈలోపుగా పాల్ యింట్లో లక్ష్మీపలకడం మొదలెట్టింది. కొడిగుడ్ల వ్యాపారం; పాలో, వెన్నా అమ్మకం.....చుట్టూరావడం మొదలెట్టాలే కాని, గోడలు పడదోసుకుని మరీ వస్తుంది యింట్లోకి నాలుగు వైపులనుంచీని.

చివరికి, బట్టల దుకాణంమీద పాతికవేలకు పైగా అప్పు తేలింది. పాతికవేలంటే చౌదరిగారికి తక్కువ మొత్తం కాదు. గత్యంతరం లేక షాపు అమ్మకానికి పెట్టారు. పాల్ స్నేహితుడే ఒకతను కొన్నాడు. చౌదరిగారు దుకాణంలోనించి తప్పు

పట్టుతోంది. అక్కడనుంచి, తప్పుకోవాలని మారింది స్టెల్లా.

"స్టెల్లా! .. ..మాట!!" అంది రమ నవ్వుతూ.

స్టెల్లా ఆగింది..... పది పదకొండేళ్ల పిల్ల. ఆ వయసులో రమ యెలావుండేదో, అచ్చు అలానే వుంది......

"ఎన్నికోళ్ళున్నై?" అనడిగింది రమ.

"యూరొయ్యరవై వుంటైగాని, అన్నీగుడ్లు పెట్టంలేదు....."

"నీకు కోళ్లంటే బాగా యిష్టమేనా?"

"వూ...."

"రోజూ నువ్వే పెడతావా వీటికి మేత?"

"అమ్మ యిస్తేగా....."

"యేం? యెందుకివ్వదు?"

"నేను కోళ్లదగ్గరకెళ్ళడం అమ్మకిష్టం వుండదు. నాన్నగా రాసుకోనంటారు. అమ్మ చూస్తే కోప్పడుతుంది.. కోపంవస్తే, కొడుతుంది"

చెల్లెలిమాటలు వింటే రమకు నవ్వొచ్చింది. తిగ్గరగా నవ్వేసింది. స్టెల్లా లోపలికి పరుగెత్తుకు పోయింది.

ఏమీ తోచక రమ యింకాస్సేపలాగే తోటలో అటూ యిటూ తిరిగింది. తర్వాత వరండాలో కెళ్ళి మళ్ళీ కుర్చీలో కూర్చుంది. మళ్ళీ చిన్న నాటి సంగతులు గుర్తుకొచ్చినై......

చిన్నప్పుడు.........

మువారు స్టెల్లా అంతవున్నప్పుడు ఒకసారి తోటవాళ్లతో కలిసి, చేపలు పట్టేందుకు వెళ్ళింది తను. తిరిగి యింటికి వచ్చేటప్పటికి గుడ్డలన్నీ బురద కొట్టుకొని మురికి మురికైపోయినై.

.....

అంచేతనే, వంటరిగావుండాలంటే రమకంత అయిష్టం. తానేం జేస్తుంది?... తోడబుట్టిన వాళ్ళుగూడా తనతో స్వతంత్రగా మాట్లాడేందుకు వెనుకంజ వేస్తారు. వాళ్ళకు ఆవిడంటే ఆదోక రకమైన భయం.....గొప్పది అవి!

రమలేచి, వరండావైపుకు వెళ్ళింది. అక్కడ రమ చెల్లెలు స్టెల్లా, కోళ్ళకు దానా గింజలు

యువతి; నాన్న.....పరేసరి. వయసులోవున్నారేమో, పెళ్ళి చేసేసుకున్నారు. నాన్న యెప్పుడూ హుషారైన మనిషే.

అందుకే రమ కాయువంటే మొదటినుంచీ అంతయిష్టం........

వెంటనే లేచి, తండ్రి గదిలోకి వెళ్ళింది రమ.

(సశేషం)

తీరికవేళల్లో...

ఎ. మాణిక్యాంబ

వదినా! వూరికే తీరికూర్చుంటే ఏంతోస్తుందో చెప్పు. ... పని చేద్దామని అనుకుంటే ఏమి తయ్యారో అర్థంకాదు. పోనీ అర్థమయ్యేదేమిటి? మన నిత్యకృత్యానికి కావలసిన వస్తువులు మనమే స్వయంగా చేసుకుంటున్నాము అంతతో వూరు కోకుండా నాలుగు డబ్బులొచ్చే పని ఏదైనా చేద్దామని అనుకొని ఉపక్రమిద్దామని అనుకొంటే ఏవస్తువు తయారుచేస్తే లాభమో, తేలికగా అమ్ముడు పోతుందో తెలిస్తే గదా దానిని ఎన్ను కొని తయారు చేసేటందుకు. వీటన్నింటినీ బేరీజు వేసుకుని చూసుకుంటే ఏమీ తేలలేదు. అంటే "వదినగారూ ఇన్నాళ్ళనుంచి వివరంగా అరటిపండు ఒలిచి చేతులో పెట్టినట్టుగా చెప్పి బుర్రలోకి పంపుతూ వున్నా ఈ చెవిలోనుంచి లోపలకు ప్రవేశించి ఆ చెవిలోనుంచి తిరిగి బైటకి వచ్చేస్తున్నాయేగాని ఏ వస్తువును ఉపయోగించి ఏవస్తువు తయారు చేయవచ్చు ఏ వస్తువు చేస్తే తేలికగా నాల్గు డబ్బులు వస్తాయి" అనే ఆలోచన మాత్రం కల్గటంలేదు ఏం చెయ్యమంటావు?

. ఆ విధంగా ఆలోచించటానికి కొంత అనుభవం కావాలి కమలా! వస్తువులు తయారు చేసి

సంపాదిస్తుంది. ఆ పని చాలామంది చేస్తారు. ... ఉపయోగించి ఇంకోవిధంగా తయారుచెయి. కొత్త రకంగా వుంటుంది. "ఏ విధంగాచేస్తే దానికి నూతనత్వం కలుగుతుంది?" అని ఆలోచిస్తే చాలు. అదిఎంతో చక్కగా తయారుచేసే మార్గం తెలుస్తుంది. తయారు చేయగల్గుతావు. ఈవిధంగా చిన్న చిన్న వస్తువులతో ప్రారంభించు. క్రమంగా నేర్పు కలిగి ఏ పదార్థాన్నుపయోగించి ఏవస్తువు తయారుచేయ వచ్చునో గ్రహించగల్గుతావు. ఉదాహరణకు: కొబ్బరినూనెను తీసుకో. కొబ్బరి నూనెను మామూలుగా తలకు రాచుకొనే టందుకు వాడు తున్నాం. దానిలోనే సువాసనకు ఎస్సెన్స్ చేర్చి కూడా వాడు కుంటారు. దానితోనే సబ్బులు చేస్తున్నారు. పోమేడ్లు, షాంపూ వగైరాలు చేస్తున్నారు. చివరకు వంట పనులకు కూడా వాడు తున్నారు. ఈ విధంగా ప్రారంభించు: "మామూలుగాకొబ్బరినూనెవెంట్రుకలకురాచుకుంటున్నాం. కాదానిలోనే కొంచెం ఎస్సెన్స్ చేర్చితే ఉత్తమంగానూ వుంటుంది. ప్రతివారూ ముక్కున చూపిస్తారు. కనుక దీనిలో ఎస్సెన్స్ చేర్చుదాం" అనే నిర్ణయం తేలికగా చేసుకుంటావు. ఆతర్వాత దానిని ఏవిధంగా తయారు చేయాలో ఆలోచించు.

.....

(మిగతా 7 వ పేజీలో)

మతములు: మతాచార్యులు

: x :

శ్రీ జగద్గురు కంచికామకోటి చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



ఒక మతము యొక్క బలము, ఆ మతములోని గురువుల యొక్కయు, ఆ మతమును అవలంబించెడు జనుల యొక్కయు నిజాయితీ, శీలము, అధ్యాత్మిక ఔన్నత్యము — వీనిపై ఆధారపడి యుండును. మన దేశమున, ఇన్ని అపదలనువిడు ద్యాని నేటికిని వేదమతము నిలచి యున్నదనిన, ఒక్కొక్క కాలమునను మనమతమునందుద్భవించిన ఆచార్యపురుషులే అందుకుకారణము.

దాదాపు 2500 సంవత్సరములకు క్రితము కపిలవస్తు నగరమున, బుద్ధుడుదయించెను. ఆయన జీవితమందుచేసిన మహోన్నతత్యాగము, యౌవనదశలో అవలంబించిన సన్యాసము—ఎల్లరి మనసులను ఆకర్షించెను. బుద్ధచరిత్రమును చదువునపుడుగానీ, ఆయన విగ్రహములను చూచి నపుడుగానీ మనమనసులలో నొక అనిర్వచనీయమైన శాంతి కరుణ,ఆనందములు పుట్టుచున్నవి. సాధారణముగా బౌద్ధ మతము నాస్తికమత మనియు అందుచే బౌద్ధ మతము, మన దేశమునుండి వెళ్ళగొట్టబడినదనియు మనలో చాలమంది అనుకొందురు. కాని,సంస్కృత పాళిభాషలలోని బౌద్ధగ్రంథములును, అశోకుని శిలా శాసనములును బుద్ధుని గొప్పదనమును మనకు వెల్లడిచేసి, ఇట్టి మహానుభావుడు మన దేశమున పుట్టినందులకు మనము గర్వించ దగును. ఆంగ్లమున — ఎడ్విన్ ఆర్నాల్డ్ అనెడు కవి లైట్ ఆఫ్ ఏషియా యనెడు పద్యగ్రంథమును వ్రాసెను. అందాతడు బుద్ధచరితను గ్రంథస్థము చేసెను. బౌద్ధమతము తమిళ దేశమందును వ్యాపించెను. అందుచేతనే తమిళ గ్రంథములలో బౌద్ధప్రస్తావనకలదు. అట్టి బౌద్ధమతమునందు మనకు ప్రేమ, గౌరవములు కలుగుచున్నవి. అయినచో ఈ మతమెందులకు మనదేశమునుండి బహిష్కరింపబడినది?

తమిళదేశమున బౌద్ధమునకంటె జైనము నందు అభిమానమెక్కువగానుండెడిది. జైన మతగ్రంథములును తమిళమున ఎక్కువ. గుజరాత్‌నందును, ఉత్తర హిందూస్థానమున మరి కొన్ని ప్రదేశములందును జైనమతము వ్యాప్తిలోనుండినది. జైన బౌద్ధముల రెండింటికిని 'అహింసాపరమోధర్మః'అనునదిముఖ్యతత్త్వము. కానీ బౌద్ధులుజైనులంతఅహింసాతత్పరులుకారు. తాము జంతువులను చంపరుగాని, ఇతరులచేచంప బడిన జంతువుల మాంసము తినకూడదను నిర్బంధము వారికిలేదు. జైనమతమునకు చెందిన అనేక విగ్రహములు, శిల్పములు మనదేశమందెన్నో కలవు. పురాతన మతములలో సాంఖ్యము గొప్ప మతము. బౌద్ధజైనములకంటె సాంఖ్యమున జ్ఞానులు, తపస్వులు వున్నప్పటికిని, వారి విగ్రహములుకాని కథలు, పాటలు, వాఙ్మయము గానీ ఏదియును మనకు కనపడదు. అయినా, వేదాంతగ్రంథములలో జైనబౌద్ధముల కంటె సాంఖ్యమతప్రస్తావనయే యెక్కువ.

శైవవైష్ణవసిద్ధాంతములను రెండు తెగలు వైదికమతమునకు చేరినవి. దక్షిణాదిలో ఈనాటికిని ఇవినాడుకలో నున్నవి. వైష్ణవ సిద్ధాంతమునకు ఆచార్యులు శ్రీ రామానుజాచార్యులు. ప్రతి వైష్ణవ దేవాలయమందును, రామానుజులు, నమ్మాళ్వారు,మనవాళమాముని,వేదాంతదేశికులు, ఇతర ఆళ్వార్ల విగ్రహములు ప్రతిష్ఠించియుందురు. శివాలయములలో అప్పర్, సుందరస్వామి సంబంధులు, మాణిక్యవాచకస్వామి—మొదలగు వారి విగ్రహములుండును. వీరేకాక ముఖ్యమగు శివాలయములలో 63 నాయన్మార్ల విగ్రహములుండును. వైష్ణవ ప్రబంధములు, శైవ తిరుములై—ను అనుసరించి ఆలయమునపూజాదిక ములు జరుగుటకు భూదానములొనర్పబడినట్లు ఆలయమునందలి శిలాశాసనములు తెల్పును. కానీ ఈశ్వర వైష్ణవభక్తులకు విగ్రహములు ...

ప్రజలు దానిని అవలంబింతురా? సత్యము అంతరించిన మతమును అంతరించునా?

బౌద్ధమతక్షీణమునకు కారణము ఆ మతావలంబకులలోని లోపములే; ముఖ్యముగా నితరులకు మార్గదర్శకులుగా నుండవలసిన భిక్షువులు తమతమ మతధర్మములను శ్రద్ధగా పాటించకపోవడమే. అదేవిధముగా ఒకమతము ప్రబలముగుచున్నదనిన అందలిమతాచార్యులు వారివారిశుద్ధజీవనముచేతనే ఇతరులకు మార్గదర్శకు లగుచు ఆధ్యాత్మికోన్నతితో విశాల హృదయులై యుండుటచేతనే. ఒక మతమునకు పోర్బలము ఆది ఆచార్యుడు ఇచ్చినను, దాని తర్వాతి వృద్ధి క్షయములు,తరువాత వచ్చెడు ఆచార్యులశీలముభక్తి ప్రవృత్తిపై ఆధారపడి యుండును. మతప్రవక్త మహాత్ముడగుచో, సాధారణజనులు అతనిని అనువరింతురు. అతని మతమునందు సత్య మున్నదా లేదా అన్న విచారణ చాల అరుదు. సత్యవస్తు విచారణ సాధారణముగా తార్కికము. అది ఏ మేధాశాలురో చేయవలసిన పని. అందుచే కొన్ని మతములు వ్యాప్తిలో నుండి ప్రజాదరణ నశించి విస్మృతమునొందిన వనిన అందలి ఆచార్యుల శీలమునందలి లోపమే.

అందుచే మతము శక్తివంతమగుటకు మతమును చక్కగా శ్రద్ధగా అనుష్ఠించవలెను.

మనమునమతధర్మములను పాటించవలెను.మతము యొక్క జీవము అందలి సంఖ్యపైగానీ 'ఆడంబరముమీదగానీ ఆధారపడదు. సాంఖ్యము అద్వైతము అన్నిమతములకంటెను విరాడంబరము. నేటికిని వైదికమతము, వైదికమతావలంబకు లున్నారనిన, మనమతమున ఒక్కొక్క కాలమునను పుట్టిన మహాపురుషులు—దివ్యగుణ సంపన్నులు స్వచ్ఛశీలురు —స్వార్థత్యాగులు— భక్తి శ్రద్ధలతో మతాచారములను పాటించినదానివలననే.అందుచే మనమత ... భక్తి యుక్తులమై, శ్రద్ధోపేతులమై మనమత ధర్మములను చక్కగా వాచికముగాగాని, క్రియా పూర్వముగాగాని, అనుష్ఠించవలెను. మనలో ఒక్కమనీయు దున్న చాలును. లోకకళ్యాణము నిస్సందేహము.

(విశాఖచే ఆంధ్రీకృతి.)

మూడవ ప్రణాళిక

(౫ వ పేజీ తరువాయి)

మనకు కావలసిన దిగుమతి వస్తువులను పూర్తిగా పైదేశాలనుండే తెప్పించు కొనకుండా, సాధ్యమైనంత వరకు దేశీయంగానే ఉత్పత్తి చేసుకొనేందుకు తీవ్రమైన కృషిని జరపడం. ఈ రెండు విధాలా కూడా, చాలా ప్రయోజనాన్ని సాధించగలం. ఈ విధంగా మన విదేశీయ మారకద్రవ్య సమస్యను మూడవ పంచవర్ష ప్రణాళిక యందు పరస్పర సమన్వయాత్మకమైన ఈ పద్ధతులను ప్రయోగించడం ద్వారా కొంతవరకు ఉపశమింప చేసికొనవచ్చును. ఈ సందర్భంలో మరొక ముఖ్య విషయాన్ని కూడా మనం విస్మరించరాదు. పై రెండు పద్ధతులందు ఏదో ఒకదానినే నమ్ముకొని, పూర్తిగా దానిపైననే ఆధారపడడం అంత శ్రేయస్కరం కాదు. మన ఎగుమతులను పెంపొందింప చేయడం చాలా కష్టసాధ్యమని అందువలన,సమస్య నరికట్టడానికి, దిగుమతులను తగ్గించి, దిగుమతి చేసుకొనే వస్తుసముదాయాన్ని దేశీయంగా ఉత్పత్తి చేసుకొనేందుకు తీవ్ర కృషి చేయాలని పలువురి అభిప్రాయం. అంటే వారు పూర్తిగా ఒక పద్ధతిపైనే ఆధారపడడం శ్రేయస్కరమని భావిస్తున్నారన్నమాట. దూరదృష్టితో గమనిస్తే ఈ వాదం సమంజసమైనది కాదని తెలుస్తుంది. దేశీయంగా అవసర వస్తువులను తయారు చేయడానికి కృషిచేస్తూ దిగుమతులను తగ్గించుకోడం అభిలషణీయమైనదే కాని, కేవలం దీనిపైనే ఆధారపడి, ఎగుమతుల పెంపుదలకు పాటుపడక వాటిని నిర్లక్ష్యం చేయడం శ్రేయస్కరం కాదు.

ఈ విషయాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళికలో విస్మరింపరాదు. విదేశీ మారకద్రవ్య సమస్యను పరిష్కరించడానికి, దిగుమతులను తగ్గించుకొని, ఆ వస్తువులను దేశీయంగానే ఉత్పత్తి చేసేందుకు ఒక వంక కృషి చేస్తూనే, మరొక వంక ఎగుమతులను వేగంగా పెంపొందింప చేయుడానికి తీవ్రమైన ప్రయత్నాలను చేయాలి. ఈ విధంగా ఎగుమతుల పెంపకం పైన కూడా ఎక్కువ శ్రద్ధను వహించాలి.

ఎగుమతుల పెంపకాన్ని రెండు విధాలుగా సాధింప వచ్చును. అనేక సంవత్సరాలుగా మనకు అత్యధికమైన విదేశీయ మారకద్రవ్యాన్ని సంపాదిస్తున్న టీ, ప్రత్తి, జనపనార, మున్నగు వస్తువుల ఎగుమతులను అధికం చేయడం ద్వారా ఈ పెరుగుదలను సాధించవచ్చును. అంతేగాకుండా నూతనంగా అనేక వస్తువులను ఎగుమతి చేయడానికి తగిన అవకాశాలను కల్పించడం ద్వారా కూడా మన లక్ష్యాన్ని సాధింపవచ్చు. అయితే యీరెండు పద్ధతులను సమన్వయ పరచి ఏకకాలమందు అచరించి, రెండు విధాలా కూడా ప్రయోజనాలను పొందడం అత్యంతాభిలషణీయము. జనపనార, టీ, ప్రత్తి మున్నగు ఎగుమతులవ్యాపారంలో క్రమక్రమంగా ఇతర దేశాలనుండి పోటీ అధికమవుతోంది.ఈస్పర్ధను మనం వాస్తవికంగా అవగాహన చేసుకొని తగిన విధంగా ప్రతిక్రియను సల్పాలి, ఈ విధమైన తీవ్రస్పర్ధను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించడంలో జపాన్ మున్నగు దేశాలు ప్రదర్శించిన దీక్షను అలవరచుకోవాలి. విదేశాలందు ఈ వస్తువులకుగల గిరాకీ పరిస్థితులను సమగ్రంగా విచారించి ఏవిధంగా మన ఉత్పత్తిని, సరఫరాను పెంపొందింపచేస్తే అంతర్జాతీయ వాణిజ్య రంగంలో మన పరిస్థితి బలపడుతుందో తెలుసుకొని, మన లోపాలను సరియైన విధంగా పరిష్కరించుకొని తదనుగుణంగా ఎగుమతులు వృద్ధి పొందేట్లు కృషిచేయాలి. దాదాపు జనపనార ఎగుమతి వర్తకంలో ప్రపంచాధిపత్యాన్ని అనుభవించిన భారతదేశం నేడు పాకిస్తాన్ నుండి తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసివస్తోంది.ఆదే విధంగా టీ విషయంలో సింహళం మనకు ప్రత్యర్థిగా బ్రిటన్, తూర్పు ఆఫ్రికా దేశాలలో పోటీ చేయుకలుగుతుంది. ఈ దేశాలు మనదేశంతో పోటీ ప్రారంభించి, ఏయే కారణాల మూలంగా విజయాన్ని పొందాయో విమర్శించుకొని, తదనుగుణంగా మన వ్యవస్థలో మార్పులను రూపొందించుకోవాలి. ఈ సందర్భంలో మన ఎగుమతి వస్తువుల గుణ ప్రమాణాన్ని కూడా శీఘ్రంగా అభివృద్ధి పరచు కోవాలి.

ఇటీవల మన ఎగుమతి వర్తకంలో సంభవించిన అంతరాయాలు, మాంద్యస్థితి,దేశం ...

లోని ధరల పెరుగుదలవలన ద్రవ్యోల్బణ ప్రభావం వలన జనిస్తున్నాయని అనేకమంది ఆర్థిక తత్త్వ వేత్తలు భావిస్తున్నారు. అయితే మనకు అనేక సంవత్సరాలుగా ప్రపంచ వర్తక రంగంలో ప్రముఖ స్థానాన్ని లభింప చేసిన టీ, ప్రత్తి, జనుము మున్నగు ఎగుమతులకు గిరాకీ పడిపోడానికి కేవలం దేశీయమైన ద్రవ్యోల్బణం ఆధారభూతమవడం, వాస్తవిక పరిస్థితులను గమనించిన మీదట సత్య దూరంగా గోచరిస్తుంది.పై కారణం వలన ఈ వస్తువుల ఉత్పత్తియందు చెప్పుకొన దగినంతగా ధరలు మార్పుచెందలేదు. ఈ వస్తువుల ఉత్పత్తి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించినట్లైతే-ఈవిషయంస్పష్టమవుతుంది. నిజానికి, మన ఎగుమతుల వ్యాపారం పడిపోడానికి ముఖ్యకారణం ఆ యా రంగాలలో మనకు తగిన వ్యాపార దక్షత లోపించడం వలననేమోనని ఇటీవల అనేకమంది వాణిజ్యవేత్తలు సూచించారు.

మన ఎగుమతి వ్యాపారంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి, విదేశాలనుండి పోటీని ఎదుర్కొన దానికి తగిన విధంగా మార్పులను చేసుకోవాలి. ఈ పై వస్తువుల ఉత్పత్తిదారులు, పూర్వమెన్నడూ అంతర్జాతీయ వాణిజ్యరంగంలో తమ ఎగుమతులకు విదేశాలనుండి ఎంత మాత్రం పోటీకి అలవాటుపడక పోవడంవలన అనేక విధాలుగా నూతన పరిస్థితులు వారికి చికాకును కలిగిస్తున్న మాట నిజంకావచ్చును. అయితే ఈ విషయంలో విసుగుదలను, వైరాశ్యాన్ని ప్రదర్శించక నూతన పరిస్థితులను,తగిన విధంగాఎదుర్కొనడానికి కృషి ప్రారంభించాలి.

అయితే, పైన ప్రస్తావించిన రీతిగా, ఈ విధమైనకృషి జరిగినప్పటికీ పూర్తిగా ఈ ముఖ్యమైన ఎగుమతుల పైననే ఆధారపడక నూతనంగా అనేక దేశీయ వస్తువులకు ఎగుమతి వ్యాపారంలో స్థానం కల్పించ డానికి కూడా విశేషమైన కృషి చేయాలి. ఈ సందర్భంలో రెండు విధాలుగా ప్రయత్నాలుజరుగ వచ్చును. ఇది వరకే కొన్ని పరిమిత దేశాలకుఎగుమతి అవుతున్న వస్తువులకు నూతన ప్రదేశాలందు గిరాకీ కలిగేట్లు కృషిచేయడం వలన,అసలు ఇప్పటి వరకు ఎగుమతి వర్తకంలో స్థానం లేని వస్తువులను క్రొత్తగా ఎగుమతి వర్తకంలో చేర్చి, తగిన ప్రోత్సాహాన్నొసగడం వలన కూడా, మన వ్యాపారాన్ని విదేశాలలో పెంపొందించుకొన వచ్చును. వాహనాలు, యాంత్రిక పరికరాలు, విద్యుత్పరికరాలు, రేడియోలు, ఇతర లైసెన్సు వస్తువులు మన దేశంకంటె వెనుకబడిన ఆఫ్రికా,ఆసియాదేశాలలో, కొద్ది ప్రయత్నంతో విస్తృతముగైన అంగళ్లను పొందగలుగుతాయి. కేవలం మొత్తం మీదనే కాక, ప్రతి వస్తువు ఎగుమతి విషయంలోను సమగ్ర పరిశీలనలను జరిపించి, ఎగుమతులను ప్రోత్సహించాలి. ఈకృషి కొంతవరకు రెండవ ప్రణాళికయందు విజయవంతంగా కొనసాగింది. కొన్ని వస్తువుల ఎగుమతులను పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఎగుమతి ప్రవర్ధక సంస్థలను ప్రభుత్వ సహకారంతో స్థాపించడం జరిగింది. అయితే మన దేశంలో ఉత్పత్తి అయే అనేక వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి. ఆదే విధంగా, మన ఎగుమతి వర్తకాన్ని నిరవధికంగా విస్తృతం చేయడానికి అనేక నూతన దేశాలు ఆస్కారాన్నిస్తాయి.

యూనివర్సల్ బ్రాండ్



గ్రామసీమలలో విజ్ఞాన కేంద్రాలు

ఎంత బలంతో ఎంతపైదికి ఒకరాయిముక్క విసిరి నప్పటికీ అదికొంత పైదికిపోయి క్రింద పడుతుంది. విసిరిన బలం ఎక్కువైన కొద్దీ అది వెళ్ళే ఎత్తు ఎక్కువవుతుంది. అంతేకాని తుదకి ఆరాయి క్రిందకి పడక తప్పదు. దీపావళి నాటి రాత్రి తారాజువ్వలు వదులుతాము. వాటి గతీ అంతే. దానికి కారణ మేమన్నారంటే భూమి యొక్క ఆకర్షణాబలం అని. ప్రతి వస్తువునీ భూమి తన వేపు లాక్కొంటుంది. ఎంత మీదికి పోతున్న వస్తువైనా తిరిగి క్రిందికి లాగుతుంది. అందుచేత, మన భూలోకాన్ని విడిచి పెట్టి పైకి పోడానికి వీలుపడదను కొనేవారు. కాని, ఇప్పుడు భూమిచుట్టూ తిరుగుతూన్న స్పుత్నిక్‌ల గురించి, సూర్యునిచుట్టూ గ్రహంలాగ తిరుగుతూంది అన కొంటున్న లూనిక్ గురించీ మీరు వింటున్నారు. ఎంతో బలంతో ప్రతివస్తువుని భూమి తన వైపు లాక్కొంటుంటే ఆ బలానికి మించిన బలంతో స్పుత్నిక్‌ని ప్రయోగించారు. మహా వేగంతో బయలుదేరిన స్పుత్నిక్ కొంతదూరం పోయిన తరువాత, క్రిందికి పడకుండా భూమి చుట్టూ ప్రదక్షిణాలు చేయడం మొదలు పెట్టింది.

ఇప్పటికి ఏ ఎడువేల ప్రదక్షిణాలైనా చేసి ఉండాలి. అదేవిధంగా, భూమినీ చంద్రుడునీ కూడా దాటిపోయిన లూనిక్ సూర్యునిచుట్టూ తిరగడానికి ప్రయాణం చేస్తూంది అనుకొంటు న్నారు. ఒక గంటా నలభై నిమిషాలలో స్పుత్నిక్ భూమికి ఒక ప్రదక్షిణం చేస్తే రమారమి 14 నెలల్లో లూనిక్ సూర్యునికి ఒక ప్రదక్షిణం చేసేటట్టుంది.

వీటితరువాత, చంద్రునిలో ప్రవేశించడానికీ, ఇంకా దూరంగా పోయి ఏ కుజలోకమో, శుక్రలోకమో చేరుకోడానికి మనిషి మహాప్రయత్నం చేస్తున్నాడు. అదే సాధ్యమైనవాడు మన అభిప్రాయాలే మారిపోవాలి. అయితే ఈ జ్ఞానం ఎలా సంపాదిస్తున్నారు?

ఈ జ్ఞానాన్ని ఇంగ్లీషులో "సయన్స్" అంటారు. మనం "విజ్ఞానం" అంటాం. విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు తెలుగులో అట్టే లేవు. ఇంగ్లీషులోనున్నపుస్తకాలతో పోల్చిచూస్తే రమారమి లేవనే చెప్పవచ్చు. అందుచేత ఇంగ్లీషు రాని వాళ్ళకి విజ్ఞాన విషయాలు తెలిసికొనే అవకాశాలు చాలా తక్కువ. గ్రామాలలో ముఖ్యంగా అవ్రమక్కలేదు. పట్టణాలలో పాఠశాలలూ, కాలేజీలూ ఉంటాయి కాబట్టి సయన్స్ విషయాలు కొందరికైనా తెలుస్తూంటాయి. గ్రామాలలో ఆ అవకాశమూలేదు. మన దేశంలోనే కాదు ప్రపంచమంతటిలోనూ ప్రతి పౌరునికి తెలియవలసిన విషయాలివి. కొన్ని కొన్ని విజ్ఞాన విషయాలు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

మాటకి రేడియో గురించి ఆలోచించండి. అది ఎంత ఆశ్చర్యకరమైనదో ఎక్కడో ఏ గదిలో పాడిన పాట ప్రపంచమంతా వ్యాపిస్తుంది. అనుకూలమైన రేడియో పెట్టి ఉంటే శ్రావ్యమైన పాటవినవచ్చు. వార్తలు, తాజాగా, మరుక్షణంలో ప్రపంచమంతటా వ్యాపించి పోతాయంటే "దూరం" అను పదంయొక్క అర్థం పోయినట్లేకదా! ప్రతీ గ్రామంలోనూ ఈ విధంగా రేడియోని వాడుకొంటారని నూరేండ్ల క్రితం ఎవ్వరూ వూహించనైనా లేదు. అదే వింతగావిమానం. పక్షులు గాలిలో ఎగురుతాయి. చేపలు నీటిలో ఈదుతాయి. మృగాలు, మనుష్యులూ నేలమీద సంచరిస్తారు. ఇది ప్రకృతి లక్షణం అనుకొనేవారు. కాని మనిషికూడా యంత్రాల సహాయంతో గాలిలో ఎగర గలడనీ, నీటిలో ఈదగలడనీ అనుకోలేదు. ఆకాశంలో మూమారు ఎనిమిది మైళ్ళు ఎత్తున విమానాలు పోయిగా ప్రయాణం చేస్తున్నాయి. సబ్ మెరైన్లలో సముద్ర గర్భమందు ప్రయాణం చేయడానికి వీలౌతుంది.

అయితే విజ్ఞానం మన సుఖాలను ఎక్కువ చేయడానికి సహాయ పడుతూంది. కాని మనిషి, నిజమైన మనిషిలాగ, అంటే "స్వంత లాభం కొంత మానుక పరులు వారికి తోడుపడవోయ్" అనే మంచి అభిప్రాయంతో బ్రతక లేకపోతున్నాడు. స్వంతలాభాన్ని మానుకోడానికి కొంత హృదయ సంస్కారం కావాలి. అట్టి సంస్కారాన్ని కలిగించే శక్తి విజ్ఞానానికుంది. మన దేశంలో ఐదులక్షలకుపైగా గ్రామాలున్నాయి. ఎక్కువమంది గ్రామీణులే. వారికీ విజ్ఞానాన్ని అందియ్యడానికై విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వం నిశ్చయించింది. అయితే వాటిని నెలకొల్పడానికి డబ్బు కావాలి. ఏ ఖరమైన గ్రామాల కొకటి వంతున ఏర్పాటు చేసి నప్పటికీ చాలా వ్యయమౌతుంది. అయినప్పటికీ, వాటి అవసరాన్ని గుర్తించి గ్రామీణులకు కలిగిన సదుపాయాలు కలిగించడానికే నిశ్చయించారు.

గ్రామ సౌభాగ్యాన్ని పెంపొందించుకోవాలంటే మొదట జాగ్రత్త పడవలసింది ఆరోగ్య విషయం. గ్రామాలలో మురికినీటి కాలవ ఏర్పాటు చేసికొంటే సగం పని జరిగినట్లే. రోడ్లు శుభ్రపరచుకొంటూ, పెంట పెరిగి పోకుండా చూసుకోడానికీ, నిజంగా, అట్టే కష్టపడ నక్కరలేదు. కొన్ని చిన్న విషయాలలో శ్రద్ధగా చేసికోగల అలవాట్లు ఎంతో ఉపయోగపడతాయి. గ్రామం పరిశుభ్రంగా నుంటే మనస్సుకి కూడ ఒకవిధమైన తృప్తి కలిగి బ్రతుకులో సుఖం కనిపిస్తుంది.

వ్యవసాయ పద్ధతులలో ఆట్టేమనం ముందుకి పోవడంలేదు. వ్యవసాయశాస్త్రం నేర్చుకొన్నవారు గ్రామాలలో కేంద్రాలుపెట్టి వ్యవసాయదారులకు ప్రత్యేకమైన ఇబ్బందులు తొలగించడానికి తోడ్పడవచ్చు. దాని మూలంగా ప్రతీ గ్రామంలోను పంటను ఎక్కువ చేసికోగల అవకాశముంది. చదువులు చదువుల మాటా ఉంటున్నాయి. మన పాతపద్ధతులు ఆలాగే ఉంటున్నాయి. కష్టపడి ఆర్జించిన జ్ఞానాన్ని సరిగ్గా వినియోగం చేసికోడానికి విజ్ఞాన కేంద్రం ఉపయోగ పడుతుంది.

కొన్ని కొన్ని గ్రామాలకి ప్రత్యేకమైన వృత్తి విద్యలున్నాయి. కుటీర పరిశ్రమలున్నాయి. వాటిని శాస్త్రీయమైన పద్ధతిలో వృద్ధి చేసుకోవచ్చు. కొన్ని చెప్పుకోవలంటే, పొందూరు ప్రాంతంలో ఉల్లిపొరవంటి బట్టలు నేస్తారు. ఏకులు చేసి, రాట్నంతో ధారంతీసి నేసిన పొందూరు బట్ట ఎంత పలుచగా నుంటుందో అంతమన్నిగ్గా ఉండికూడా. ఏభై ఏళ్ళు మన్నిన పొందూరు చీరలున్నాయని వాటిని వాడినవారు చెప్పగా విన్నాము. కొండపల్లి బొమ్మలు ప్రసిద్ధి. అటువంటివే శృంగవరపుకోట కంచుచెంబులు మొదలైనవి. వీటిని వృద్ధి చెయ్యడానికి ఎవరూ ప్రయత్నించడం లేదు. పారంపర్యంగా కుటుంబాలలో ఆ ప్రావీణ్యం సంక్రమిస్తుంది. విజ్ఞాన కేంద్రంలో నున్న నిపుణులు ఈ కళలను ప్రోత్సహించి, ఉత్పత్తి పెంచి వస్తువులను లాభసాటిగా దేశ దేశాలలో అమ్మడానికేర్పాట్లు చేయవచ్చును. విశాఖపట్టణంలో దంతపు సామానులు అద్భుతంగా తయారుచేస్తారు. ఈ విద్య అది చాలా కుంటు పడుతూంది. చాలా సున్నితంగా శ్రమించ వలసిన పని వారికి దినదినగండంగా ఉంటే కళ వృద్ధి కాలేదు కదా?

రమారమి ఇరవై గ్రామాల కొక విజ్ఞానకేంద్రం ఏర్పరచి, ఆ ప్రాంతాలలోనున్న వృత్తి విద్యలను పెంపొందించడానికి నిపుణులను వినియోగించాలి. అప్పుడు ఆ ప్రాంతంలోనున్న పనివాళ్ళకు చేతి నిండా పని కల్పించగల అవకాశం కలుగుతుంది. పనివాళ్ళు సుఖంగా జీవిస్తారు. గ్రామంయొక్క ఆదాయం పెరుగుతుంది. ఈ విధంగా గ్రామాలు అభివృద్ధి చెందిన నాడు మన దేశం ముందుకి పోగిపోతుందంటే ఆశ్చర్యమేముంది? జాతి గౌరవం కూడా పెరుగుతుంది.

ఇట్టు విజ్ఞాన కేంద్రాలు గల గ్రామాలన్ని విధాలా ముందుకు వస్తాయి. గ్రామాన్ని శుభ్రంగా నుంచుకొని గ్రామీణులు ఆరోగ్యవంతులై ఉంటారు. వ్యవసాయంలో క్రొత్త పద్ధతులను ఉపయోగించుకొని ఫలసాయం ఎక్కువచేసి కొంటారు. ఆ గ్రామానికి ప్రత్యేకమైన వృత్తి విద్యలను శాస్త్రీయంగా అభివృద్ధి చేసుకొని ఆదాయాన్ని పెంచుకొంటారు. కాలాన్ని వ్యర్థం చేయకుండా ఒక లక్ష్యంతో పనిచేసుకుంటూ పనిలోనే ఆనందాన్ని పొందుతారు. ఇది లౌకికమైన అభివృద్ధి.

జీవితాన్ని సుఖమయం చేసుకోవడమే మన లక్ష్యంగాదు. పశువులకంటే, ఎక్కువ లకంటే మనిషి ఎక్కువ జ్ఞానాన్ని సంపాదించాడు. దాని సహాయంతో సంఘ బలాన్ని ఎక్కువ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. కొన్ని కొన్ని ప్రకృతి రహస్యాలు తెలిసికొన్నాడు. జీవితంలో స్వార్థత్యాగం యొక్కవిలువను తెలిసికొన్నాడు. "ధర్మముగా బ్రతకాలి. నిజం చెప్పాలి" అంటూ కొన్ని నిజాలు ఎలాగో గ్రహించాడు. కాని స్వార్థాన్ని విడిచి పెట్టలేక పైవారిని బాధించి తుదకు తను బాధపడుతున్నాడు. జీవితంలో విలువలు తెలిసికోడానికి కూడా విజ్ఞానం సహాయపడుతుంది. విజ్ఞాన కేంద్రం ద్వారా ఆ జ్ఞానాన్ని గ్రామీణులు రాబట్టుకోగలరు. యంత్రాలతో ఆకాశాన్ని మూలమూలాలు పరిశీలించిన విజ్ఞానులు కనిపెట్టిన ముఖ్యవిషయాలు: ఆకాశానికి అంతం లేదు. లక్షలకొలదీ నక్షత్రాలు ఆకాశంలో గుంపులుగా జట్లుజట్లుగా అనుక్షణం ప్రయాణం చేస్తున్నాయి. కొన్ని నక్షత్రాలు ముసలి తనంచేత వెలవెల పోతూండగా, క్రొత్తవి ఎంతో వెలుగుతో పట్టు తున్నాయి. ఎంతకాలం నుండిఅంటే చెప్పలేము. ఎంతవరకూ? అదీ చెప్పలేము. కాలానికి కూడ మొదలూ తుదా లేదు. ఏ నక్షత్రానికీ, ఏ గ్రహానికీ నిమిషమైనా విశ్రాంతి లేదు. పుట్టినది మొదలు కొని, ఆకాశంలో తిరుగుతూనే ఉన్నాయి. అట్టి నక్షత్రం సూర్యుడు; సూర్యుని చుట్టూ తొమ్మిది గ్రహాలు గిరగిర తిరుగుతున్నాయి. వాటిలో ఒకటి మన భూమి. భూమిలో లక్షలాది జీవరాసు లున్నాయి; వాటిలో ఒకజాతి మానవజాతి. అటువంటి మానవులలోను కేళ్ళ బ్రతకడం కష్టం. ఆకాశాన్ని చూసి మన పరిస్థితిని ఆలోచిస్తే ఎందుకూ కొరగాని వాళ్ళమని బోధపడుతుంది. కాని తన బుద్ధిచేత మనిషి ఒక్కడే ఈ జ్ఞానాన్ని ఆర్జించాడు. దానిని సరిగా అర్థం చేసికొంటే పరోపకార మంత మంచి పని మరొకటి లేదని స్ఫురిస్తుంది.

గ్రామాలలో ప్రజలు ఐకమత్యంతో సహకార భావంతో ఎవరిపని వారు ఆనందంగా చేసికొంటూ సుఖంగా జీవించడానికి విజ్ఞాన కేంద్రాలు తోడ్పడతాయి. లౌకిక సుఖాలను అనుభవించవచ్చు. పరమార్థాన్ని మరువకుండా గ్రామీణులు ఒకే కుటుంబంలోని వారి వలె తృప్తిగా జీవించనూ వచ్చు. ఆ రెండూ సమకూర్చే సామర్థ్యం విజ్ఞాన కేంద్రానికి కుంది.

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

రచన:
శ్రీ వసంతరావు వెంకటరావు

చదరంగం

వినాపర్ పద్ధతి

ఫ్రెంచి రక్షణలో వినావర్ పద్ధతి చాల ముఖ్యమయింది. ఇతర ఉపశాఖలకన్న ఇది తరచుగా ఆడబడుతుంది. ... మంచి దురుసు ఎత్తులు వేయును. కాని తెల్ల బలము కూడా అట్టి దురుసు ఎత్తులతోనే ప్రతిఘటించును. (లేనిచో తెల్లబలము అట దెబ్బతిను అవకాశములు ఎక్కువ.) అందువల్ల ఆట ఒడుదుడుకులతో జిగిబిగిగా జరుగును. ఈవినాపర్ పద్ధతిని గురించి విపులముగా తెలుసు కొనుట మంచిది.

1.	బ—రా 4	బ—రా 3
2.	బ—మ 4	బ—మ 4
3.	గు—మశ 3	శ—గు 5

ఈ ఎత్తుతో ప్రారంభమగు క్రమమునే వినావర్ పద్ధతి అందురు. ఇచ్చటనుంచి తెల్లబలము ఆనకు వీలగు క్రమము వేయవచ్చు.

పాత పద్ధతి.

4.	బ×బ	బ×బ

మ×బ కన్న ఇది మెరుగు

5.	శ—మ 3	గు—మశ 3

ఇచ్చట ...గు—రా 2 కూడా వేయవచ్చును. ఈపద్ధతి కూడా నల్ల బలమునకు నష్టము లేదు.

6.	గు—రా 2	గు—రా 2
7.	0—0	శ—రాశ 4
8.	గు—గు 3	శ—గు 3

ఇచట 8....గు×బ అయిన 9. గు×శ, గు(5)×గు 10. శ×గు. తెల్లబలము తిరిగి బంటును పొందును.

9.	గు(శ3)—రా 2	మ—మ 2
10.	బ—రాశ 4	బ—శ 4
11.	బ—మవి 3	శ—మ 3
12.	బ—గు 3	గు—రాగు 1

ఈపద్ధతినందు ఆట సమ స్థాయిదాలో నిదానముగా నడుచును ఇందువల్ల తెల్లబలము పావూన్య ముగా ఈ క్రమమును అవలంభించదు.

తొందరపడి, తెల్లబలము ముందుగ నే దూకుడు పద్ధతి అవలంభించుట అంత మంచిది కాదు. ఈ క్రింది క్రమము చూడండి:

1.	బ—రా 4	బ—రా 3
2.	బ—మ 4	బ—మ 4
3.	గు—మశ 3	శ—గు 5
4.	మ—గు 4	

ఈ ఎత్తు బ—రా 5 ఆడిన తర్వాత వేయవలసి ఉన్నది. ఇదే పైచెప్పిన తొందరబాటు. . .4. గు—రాశ 3

5.	మ×గుబ	ఏ—గు 1
6.	మ.—వి 6	బ—మశ 4

ఇది ......ఏ—గు 3 కన్న మెరుగు. అప్పుడు 7. మ—రా 3, గు×(రా)బ 8. శ—మ 3, బ—రాశ 4 9.గు—రా 2, బ—శ 4, 10. గు×శ, (మ)బ×శ.......

7.	బ—ఏరా 3	ఏ—మగు 3
8.	మ—రా 3	శ—ఏ 4
9.	గు—శ 3	గు×బ
10.	శ—మ 3	బ—శ 4

ఈపద్ధతినందు నల్లబలమునకు మొగ్గు గలదు. వినావరు పద్ధతి ముఖ్యమయినందున, ఈ క్రిందివ్వబడిన ఆట నోట్సుకు ప్రాధాన్య మివ్వబడింది.

గేము నెంబరు —10:

1.	బ—రా 4	బ—రా 3
2.	బ—మ 4	బ—మ 4
3.	గు—మశ 3	శ—గు 5
4.	బ—రా 5 (అ)	బ—మశ 4
5.	శ—మ 2 (ఆ)	గు—రా 2
6.	బ—మవి 3	శ×గు
7.	శ×శ	బ×బ
8.	మ×బ	(మ) గు—మశ 3
9.	మ×రాగు 4	0—0 (ఇ)
10.	గు—శ 3	గు—శ 4
11.	శ—మ 3	మ—గు 3
12.	0—0	శ—మ 2 (ఈ)
13.	మ—ఏ 3	బ—ఏరా 3 (క)
14.	(మ)ఏ—మ 1	బ—మ 5
15.	శ—మ 2	గు—రా 6 (గ)
16.	శ—శ 1 !	గు×(మ)ఏ
17.	శ×బ !	బ—శ 4 (చ)
18.	బ×బ	ఏ×బ

(దారిలో చంపుడు)

19.	శ—రాగు 5	ఏ—శ 4 (ట)
20.	ఏ×గు	ఏ(1)—రాశ 1
21.	బ—రాగు 4	ఏ(4)—శ 3(త)
22.	మ—ఏ 7 షా	రా—గు 2
23.	శ×ఏ	రా×ఏషా
24.	మ—ఏ 4 షా	ఓటమి అంగీకరించెను.

నోట్సు :

(అ). ఇచ్చట బ×బ ఆడవచ్చు. కాని పైన చెప్పబడినట్లు ఎత్తుక్రమమువల్ల తెల్ల బలమునకు అంతిఇష్టముండదు. ఇచ్చట 4. గు—రా2 వేయవచ్చు. దీనివల్ల ఆట మంచిరసపట్టులో పడును. ఎట్లన 4....బ×బ 5. బ—మ ఏ 3, శ×గుషా, 6. గు×శ, బ—రాశ4 (7) శ—రాశ 4 ఈ ఎత్తు తర్వాత తెల్ల బలము కోటకట్టి బ—శ 3 తోడాటి ప్రారంభం చేయవచ్చు.

(ఆ). ఇచ్చట 5. బ—మవి 3 వేయువచ్చు అప్పుడు 5....బ×బ 6. బ×శ, బ×గు 7. మ—గు 4! ఇచ్చట 7. బ×బ ఆడ నక్కరలేదు.

(ఇ). ఇచ్చట గు—శ 4 మెరుగు. కోట కట్టుటకు తొందరలేదు.

(ఈ). ఇచ్చట చిన్న బలిపి ఉన్నది. దీని బదులు 12.....బ—మ 5 అయిన 13. శ—మ 2, మ×(గు)బ 13. (రా) ఏ—గు 1 వల్ల సరిపోవును.

(క). లేనిచో 13. బ—రా గు 4 గుర్రం కదిలిక ఆటకట్టు.

(గ). ఈ ఎత్తు పైడాంబికానికే. ఇప్పుడు 16. బ×గు అయిన బ×బ వల్ల నల్లబలమునకు స్వేచ్ఛకల్గును. 16. బ×గు ఆడక పోయిన కపుడు పోవుచున్నది. అయినను తర్వాత పర్యవసానం చూడండి.

(చ). 17.....ఏ—రా 1 అయిన 18. శ—రా గు5 వల్ల ఆటపోవును.
17........గు—రా 2 అయిన 18. శ×బ వల్ల ఆట పోవును.

(ట). ఇచ్చట 19......గు×(గు)బ, ఏకు వీలు లేదు. అప్పుడు 20. శ×ఏ, గు×శ 21. మ—గు 4 వల్ల నల్లబలము ఆటపోవును.

(త). ఇచ్చట ఏ×గు అయిన 22.ఏ—రా 7షా, రా—శ 2 23. శ—గు 6 షా ఆటకట్టు.

సూ. రా:— పై ఆటలో 18 వ ఎత్తువద్ద "దారిలో చంపుడు" అని వ్రాసి ఉన్నాను. దీనిని "ఎన్‌పెసాంట్" అని ఇంగ్లీషులో అందురు. ఒకబంటు పుట్టుగడినుండి 4 వ గడికి నెట్టబడినప్పుడు, ప్రత్యర్థి బంటు అయిదవ గడిలో ఉన్న, అతనికి ఈచంపుడు అవకాశం కల్గును. అంటే రెండు గడులు నెట్టబడిన బంటు, ఇంకను 3 వ గడిలో ఉన్నట్లే చంపుడువరకు భావించబడును. ఈచంపుడు వెంటనే వేయువలెను. లేనిచో బంటు 4 వ గడికి వెళ్ళినట్లే.

—ఏ. ఆర్. కామేశ్వర

తారాబలం-చంద్రబలం

24—9—1961 మొదలు 30—9—1961 వరకు

గ్రహస్థితి

సింహంలో శుక్ర, రాహువులు. కన్యలో సూర్యుడు. తులలో కుజ, బుధులు. ధనుస్సులో శని. మకరంలో గురుడు. కుంభంలో కేతువు. మీన, మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:— బంగారము : స్వల్ప తేజి. వెండి : నిలుకడ ప్రత్తి, నూలు, వస్త్రములు : మందము నూనె, విత్తనములు : మందము పసుపు :తేజి

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

వ్యతిరేక వాతావరణమే ఎక్కువగా కనిపిస్తుంది. ఎదురు చూడని చిక్కులనుఎదుర్కొనవలసి వస్తుంది. భయపడకండి. ఎన్ని అంతరాయములు సంభవిస్తున్నా, దైవికంగా పోసిచేయకుండా తొలగిపోతాయి. శత్రుప్రాబల్యం ఎక్కువ. ఏదోవిధంగా మిమ్మల్ని రెచ్చగొట్టి, రచ్చ కీడ్వ చూస్తుంటారు. ఓర్పుతో మీ కార్యాలను చక్కబెట్టుకోవాలి. ఇతర ప్రమేయాలు ఏవీ పెట్టుకోవద్దు. నూతన కార్యక్రమాలలో భారాన్ని పెంచుకోవద్దు. ఉద్యోగ వ్యాపారములలో జాగ్రత్త చూపవలసిన సమయం. సమయం కొరకు శత్రువులు కాచి వుంటారనేది మరువ కూడదు. ఇబ్బందిక్కులలో కూడా మీ ఉద్యోగ వ్యాపారాలు జయప్రదంగా ముందుకు నడుస్తూ, తృప్తిని కలిగిస్తాయి. వ్యవహారిక విషయాలలో మీదేపై చేయిగా ఉంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులు. శ్రమ పడి సమర్థించుకో గలుగుతారు. కుటుంబములోని వారి ఆరోగ్యం బావుండదు. ప్రయాణాలు పనికి రావు. జాగ్రత్త అవసరం.

వృషభం

(కృత్తి 2,3, 4 పా., రోహిణి, మృగ. 1,2 పా.)

చిక్కులు లేక పోలేదు. వాటిని గూర్చి చింతిస్తు కూర్చున్న ప్రయోజనం లేదు. మీ బుద్ధిబలానికి సాధ్యం కాని కార్యం లేదు. ఆత్మ విశ్వాసంతో ముందుకు నడవండి. అన్ని పనులు అనుకూలంగా కలిసి వస్తాయి. సమాజంలో మీ మాట ఎదురు లేకుండా సాగి పోతుంది. సాహిత్య రంగములో ముందడుగువేస్తారు. అనుకూల మార్పులతో, మీ ఉద్యోగ వ్యాపారాలు ముందుకు నడుస్తాయి. ఆదాయం పెరగక పోయినా, హోదా మాత్రం పెరుగుతుంది. కాలాన్ని బట్టి మీ ఉద్యమాలలో ఔదార్యం కన్నా పటాటోపం అవసరమనేది గ్రహించాలి. బంధు మిత్రుల రాకపోకలతో కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. మొహమాటములకు దూరంగా ఉండాలి. డబ్బిచ్చి విరోధంకొనితెచ్చుకోకండి. కుటుంబంలోని... బావుండదు. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. కలహ ప్రసంగాలకు దూరంగాఉండాలి. ధన సముపార్జనకై చేయు ప్రయత్నాలలో నిదానం కనిపిస్తుంది.

మిథునం

(మృగ. 3,4 పా.,ఆరుద్ర,పున.1, 2, 3 పా.)

చెడ్డ కాలం ఇంకా నడుస్తూనే ఉంది. ముఖ్య సమస్యలేవీ ముడివడవు. ముందుకు రావు. అయినప్పటికినీ ఈ వారంలో గ్రహచలనం మీకు కొంత అనుకూలంగా ఉంది. మీఆలోచనలు కొంతవరకుఅనుకూలించి ఆశయములు నెరవేరుతాయి. లాభ దాయకమగు ప్రయాణాలు సంభవిస్తాయి. ఎదురు చూస్తున్న డబ్బు చేతికంది అవసరములు తీరుతాయి. అందోళన తగ్గుతుంది. సామాజిక పరిస్థితుల సమస్య తగ్గవి కావు. ఎవరిని నమ్మినా మోసం, దగా ఎక్కువగా కన్పిస్తుంది. సాహిత్య రంగంలో ముందంజ వేస్తారు. సిద్ధాంత భేదాలపై వాదోపవాదాలు చెలరేగి జయము సమకూరుతుంది. నిట్టిలో గల వారిని కూడా మంచి ఒక మార్గానికి తీసుకు రాగలుగుతారు. ఉద్యోగ వ్యాపారాలు, కొంత అనుకూల మార్పులతో ముందుకు సాగుతాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆదాయ మెంత వచ్చినా, మితిమీరిన ఖర్చులను భరించడం శ్రమకరంగా తోస్తుంది. గౌరవప్రతిష్ఠలకు లోపం లేకుండా అన్ని విధాలా సమర్థించుకొనుచు ముందుకు నడుస్తారు.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

చిక్కులు కనిపిస్తున్నా, నిర్లక్ష్యంగానుండుట నడుస్తారు. మీ ధైర్య సాహసాలే మీ విజయానికి తోడ్పడుతుంటాయి. వ్యవహారిక, రాజకీయ రంగాలలో ఏర్పడిన క్లిష్టపరిస్థితుల మీబుద్ధి బలంతో అనుకూలంగా మార్చుకో గలుగు తారు. శత్రువులు చేయగలిగిందేమీ కనిపించక చెప్పినట్లు విని చేతిక్రిందికివస్తారు. కార్య సాధన కొరకు మీ పట్టుదలను కొంత సడలించి సమయజ్ఞత పాటించవలసి వుంటుంది. ఉద్యోగ వ్యాపారాలలో కార్యభారం అధికంగా కనిపిస్తుంది. మీ పనులు మీరుసమర్థించు కొనుటయే కాక, పరుల కార్య భారాన్ని కూడా పైన వేసుకొని బాధపడవలసి వస్తుంది.దక్షతతో అన్ని పనులను సమర్థించుకో గలుగుతారు.ఆర్థిక స్థితి యింతకు ముందు కన్నా అనుకూలంగా నడుస్తుంది. అందుకొరకు చేయు ప్రయత్నములు కలిసి వచ్చి పైనున్న భారం కొంతవరకు తగ్గుతుంది. లాభ దాయకమగు ప్రయాణాలు. అనుకూల వార్తలు, గౌరవం,లభిస్తాయి. కుటుంబములో అభిప్రాయ భేదాలు, అశాంతి తప్పదు.

సింహం

(మఖ, పూర్వ, ఉత్త 1 పా.)

మీ నమ్మకానికి ఒక పరిమితి వుండాలి. ఒక వంక మోసగిస్తున్నట్లు తెలిసియు అట్టివారి పైననే ఆశలు నిలిపి గుటకలు మ్రింగుచు కూర్చోవద్దు. ఆపద కాల్యంను గూర్చిన ఆలోచనలు కూడా ప్రస్తుతానికి పనికిరావు. స్వశక్తిపై ఆధారపడి, స్వబుద్ధితో సాగిపోవాలి. దైవ బలం తోడ్పడుతుంది. మీ మంచి తనాన్నిబట్టే ప్రతి ఒక్కరూ ఏదో రూపంలో మీ సహాయాన్ని వాడు కొనుట చూస్తారు. మొహమాటములకు దూరంగా వుండి సొంత సంసారకు భారాన్ని తగ్గించుకొనుటుంచిది. మీరు ఎంత శ్రమపడ్డా, మీ ఉద్యోగ వ్యాపారలలో ఆశించినంతగా ఫలితం లభించదు. కష్టనష్టాలు కల్గకుండా గౌరవ ప్రదంగా కాలం గడిచి పోతుంది. డబ్బును గూర్చి బంధుమిత్రులతో భేదాభిప్రాయాలు వస్తుంటాయి. స్థలమార్పును గూర్చి చేయు యోచనలంతమంచివి కావు. కుటుంబములో శుభములగూర్చి ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు సాధ్యమైనంతవరకు తగ్గించాలి.

కన్య

(ఉత్త 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

వృత్తి ఉద్యమాలలో వ్యతిరేక వాతావరణమే ఎక్కువ. శత్రువృద్ధి ఎక్కువ. ప్రత్యక్షంగా గాకపోయినను, పరోక్షంగా మీ కార్య క్రమాలకు అనేక ఆటంకములు కల్పిస్తుంటాయి. ఏ విషయంలోను తొందరపడి మీ కర్తవ్యాన్నినిర్ణయించుకో కూడదు. మార్పును బట్టి మీ విధానాలను కూడా మలచుకొనుచు ముందుకు నడువాలి. మీ బుద్ధిబలంతో అన్ని రంగాలలోను విజయం సాధిస్తారు. మీ సమర్థత వివిధ రూపాలలో స్ఫుటపడుతుంది. సంఘములో మీ స్థానానికి గౌరవం హెచ్చుతుంది గొప్పవారి ఆదరాభిమానాలు లభిస్తాయి.ఉద్యోగ వ్యాపారాలలో అనేక ప్రతిబంధకములున్నా నిరాటంకంగా ముందుకు సాగుతాయి. వ్యవహారిక రాజకీయ రంగాలలో మీదే పైచేయిగాఉం టుంది. ఆర్థిక కుటుంబ విషయాలలో మాత్రం అసంతృప్తి తప్పదు. ఏదోవిధంగా, సమర్థించుకొని ముందుకు నడుస్తారు. ప్రయాణాలు తగ్గించి, ఆరోగ్యం కాపాడుకోవాలి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

హంగులెన్నో ఉంటాయి. మర్యాద మన్ననలకు లోటు ఉండదు. సుఖం మాత్రం తక్కువ. పనులు జరుగుటలో నిదానం కనిపిస్తుంది. ప్రయత్నమందే, విముఖత కలుగు చుంటుంది. ప్రస్తుతం వ్యవహారిక చిక్కులు మీ ప్రశాంతతకు భంగం కలిగిస్తుంటాయి. త్రిప్పటతో కూడిన కార్యక్రమాలు అధికమవుతా యి. ఖర్చులు పెరుగుతాయి. ఎన్ని అంతరాయములు ఎదురవుతున్నా మనోనిబ్బరంతో తలపెట్టిన కార్యాన్ని సాధిస్తారు. ఎదురుచూస్తున్న ద్రవ్యం చేతికంది యిబ్బందులు తీరుతాయి. ఉద్యోగ వ్యాపారాలలోచెప్పుకోతగ్గ మార్పులుకనిపించవు. యథావిధిగా మీ కార్యక్రమాలు ముందుకు సాగిపోతాయి. సాహితీ మార్గములో ... వస్తుంది. అభివృద్ధికి పోగల అవకాశములుకలిసి వస్తాయి. ఆధ్యాత్మిక దృష్టితోపుణ్యకార్యాలు చేస్తారు. బంధుమిత్రులకు సాయం చేయ వలసివుంటారు. మీ ఆరోగ్యం శ్రద్ధగా కాపాడు కోవాలి.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

ప్రతిపని కొంచెం దూరదృష్టితో కొనసాగించాలి. ఒకటికి రెండు పర్యాయములు ఆలోచించి కార్యరంగంలోకి దిగాలి. మిత్రులు (లోత్ర) హించిన మాత్రాన వివిధమైన భారాన్ని పెంచుకోవద్దు. హితొందరపాటు, కోస్తుఅనర్థములకు దారితీయవచ్చు. శత్రువుల పొత్తు, సలహా సంప్రదింపులు పనికిరావు. స్వబుద్ధితో సాగిపోవాలి. మీ ఆలోచనలన్నీ అనుకూలిస్తు అభివృద్ధి కార్యక్రమములు ముందుకు నడుస్తాయి. ఉద్యోగములలో అనుకూలమార్పులు. అధికారుల ఆదరణ లభిస్తుంది. మీ వ్యాపార పెట్టుబడులు లాభదాయకంగా తిరిగివస్తాయి. ఆదాయం పెరిగినా అవసరములు మాత్రం తీరవు. తరచు గొప్పవారితో సమావేశాలు చేస్తారు, బంధుమిత్రుల రాకపోకలధికం. ఖర్చులు పెరుగుతాయి. ప్రతివిషయంలోనూ గుంభన అవసరం. స్నేహితులకు కూడా మీ అంతర్యము విప్పిచెప్పరాదు. పెట్టుబడి విషయాలు సుఖప్రదంగా గడిచిపోతాయి. ప్రయాణములుఅనుకూలించవు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

క్రమంగా మీ పరిస్థితులలో అనుకూలమార్పు లగుపిస్తాయి. ఆలోచనలు కలసి వచ్చి అనుకున్న పనులు జయప్రదమవుచుంటాయి. నూతన మార్గాలలో మీ అభివృద్ధి కార్యక్రమాలు పురోగమిస్తాయి.తమతప్పు తామె తెలుసుకుని శత్రువులు తిరిగి మీ సఖ్యత సమకూర్చు కొనుటకు సంసిద్ధులవు చుంటారు. వ్యవహారిక, రాజకీయములలో ఏర్పడిన సమస్యలు ఒక పరిష్కార మార్గానికి వచ్చి మహా నిబ్బరం చిక్కుతుంది. నిరుద్యోగ సమస్యలు తొలగుతాయి. వివిధ రూపాలలోమీ పాండిత్య ప్రతిభ, సమర్థత క్రియాత్మకంగా స్ఫుటపడును సమాజంలో గౌరవ స్థానం లభిస్తుంది. అనుకూల మార్పులతో మీ ఉద్యోగ వ్యాపారాలు లాభదాయకంగా ముందుకు నడుస్తాయి. ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగు చుంటాయి. ఏదోవిధంగా సమర్థించుకొనుచు ముందుకు నడుస్తారు. ఇంతవరకు ఎటూ తెగని కుటుంబ సమస్యలు ఒక నిర్ణయానికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

మకరం

(ఉత్త. 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ, 1,2పా.)

సందేహోలయసామాన్యాలి. రాడో! పేడో తేల్చుకోవాలి. ఒకరి ఆగ్రహానికి భయపడవద్దు. ఒకరి అనుగ్రహానికి ఆశపడవద్దు. ఆత్మ విశ్వాసంతో ముందుకు నడువండి. దైవబలం తోడ్పడుతుంది. మీ ఆలోచనలన్నీ అనుకూలంగా కలిసి వస్తాయి. ఉపోగాలలో ఇంతకు ముందు కనుపిస్తున్న శత్రుప్రాబల్యం తగ్గుతుంది. పైఅధికారులు మీ కష్టసుఖాలను తెలిసికొంటారు. ప్రమోషనుగూర్చి న్యాయం కల్పిస్తారు.అనుకూలమైనమార్పులు జరుగుతాయి. ఆగిన పెట్టుబడులు లేపోయినా మీఆలోచనలు కొనసాగి మీవ్యాపారం లాభదాయకంగా ముందుకు నడుస్తుంది. ఆర్థికస్థితి యొంత కొంత మెరుగ్గా కనిపిస్తుంది. భూ, గృహ, వసతుల మార్పును గూర్చి చేయుయోచనలు, నూతన నిర్మాణాది కార్యక్రమాలు, ఎగ్రిమెంట్లు మొదలగు పనులు అనుకూలంగా కలిసివస్తాయి. అనారోగ్యములు తొలగిబుటుంబములోసుఖశాంతులు లభిస్తాయి. శుభకార్యాలోచనలు చేస్తారు. గౌరవ ప్రదంగా కాలం గడచిపోతుంది.

కుంభం

(ధని. 3,4 పా., శత. పూ, భా. 1,2,3 పా.)

ఎన్ని చిక్కులు వచ్చినా నిబ్బరంతో మీ కార్యం సాధించుకోగలుగుతారు. తరచుగా బంధు మిత్రులతో అభిప్రాయ భేదాలు వస్తుంటవి. డబ్బిచ్చి విరోధం కొనితెచ్చుకోవద్దు. కుటుంబ విషయాలలో అనవసర విషయాలపై చర్చలు పెరుగుచు అశాంతికి దారి తీస్తాయి. పిల్లలకో, పెద్దలకో తరచు అనారోగ్యములు తలఎత్తు చుంటాయి. ఉద్యోగములలో సంబంధంలేని కార్యక్రమాలలో ... మీ కర్తవ్యాన్ని నిర్వహించి అధికారుల ఆదరాభిమానాలను పొందగలుగుతారు. వ్యాపారంలో భారాన్ని పెంచుకునే సమయంకాదు. మార్పును బట్టి జాగ్రత్తగా ముందుకు నడువాలి. డబ్బు కొరకు చేయు ప్రయత్నాలు కలిసివచ్చి పైనున్న భారం కొంతవరకు తగ్గుతుంది. ప్రయాణాలలో విస్తారంగా ధనవ్యయమవుతుంది. స్నేహం పట్ల మూఢవిశ్వాసాలు తగవు.

మీనం

(పూ. భా. 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)

భరోసామీద పనులు చేయు రోజులు కావు. స్వయంగా పూనుకుంటేనే గాని ఏ పనీ కాదు. ఒకేవ్యాయం మీ ఆశయాలన్నీ నెరవేరాలని కూర్చోవద్దు. లభించిన అవకాశాన్ని వినియోగించుకొనుచు అభివృద్ధికి పోల మార్గాన్ని ఆలోచించాలి. వృత్తి వ్యాపారాలలో సామాన్య ప్రతిబంధకము లెదురవును అనుకొన్నంత ఉత్సాహంగా ముందుకు సాగవు. మీ నిర్లక్ష్య భావమే కొంత కారణమని గ్రహించాలి. తొందరలోనే మీలోటు పాటులను సమర్థించు కొని ముందుకు నడుస్తారు. అధైర్య పడకండి. ఒకవ్యాపారంలో వచ్చేడి లాభం మరొక వ్యాపార పెట్టుబడులకు వినియోగపడుచుంటుంది. అందువల్ల ఆదాయమెంతవచ్చినా అవసరముల గూర్చి ఎదురు చూడడం తప్పదు. ఉద్యోగములలో చెప్పుకోతగ్గ మార్పు కనుపించదు. శత్రువులుంటారనేది మరువకూడదు. కుటుంబము లోనివారి ఆరోగ్యం బావుండదు. వ్యవహారిక ఇబ్బందుల నెదుర్కొనవలసివస్తుంది.

కళ : వ్యాపారం

(5 వ పేజీ తరువాయి)

బాధపడు తెలివితక్కువవారా వారు? కారు. కావున వారి నందులకు కడంగునట్లు చేయవలయును. ఎవరా పని చేయగలవారు? పిల్లిమెడలో గంట కట్టగలవారెవరు? ఎవరు? ఇంకెవరు? మీరే. మీ నిమిత్తనుండి లేవవలయును. దుర్మార్గములను ఖండింపవలయును. వివేకులు దుశ్శీతములను నిమిర్మూలింపవలయును. అప్పుడుకాని వారికి వేకి పుట్టదు.

నాయనా! సీత విచిత్రమయినది. దానికిలేని ఆగాధమయినది. నీతినిగూర్చి చెప్పుట తేలిక, వినుట వేడుక, చెప్పుట సులభము, కని, ఆచరించుట కష్టము! నేడు క్రొత్తగా నీతు లెవరును బోధింపనక్కరలేదు. ఆప్పో! ఎంత ఆశ్చర్యము! శతక వాఙ్మయము, శాస్త్రపురాణాలు ఎన్ని రిల్లిపోయినది. కాని, వ్యక్తమైనదేది? అదే ఆచరణము.

ఒక బుద్ధివంతు డనినట్లు ఏది నీతియనుటకు తలపట్టనవసరము. మనకు, మన చెల్లెండ్రకు, అక్కలకు, ఏమి జ్ఞానములేని మనము కోరుచున్నామో, మనము మనవారు ఎట్లుండవలెనని యెంచుచున్నామో, జారిపడుచున్నను, లేచి, ఆదర్శముగా విభావమును భావించి పయనించుచున్నామోఅదే నీతి. అదే ఎల్లరు మండవలసిన రీతి.

"ఒరులేయవి యొనరించిన
నరవర! యప్రియము తనమనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్."

. అదే మనధ్యేయము కావలెను. ఆ పరమధర్మ పథమున భగవానుడు మనల నెల్లరను పయనింప జేయునుగాక!

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

తీరిక వేళల్లో...

(6 వ పేజీ తరువాయి)

లను కొబ్బరి నూనె, నువ్వులనూనె, ఆముదము మొదలైన నూనెలతో తయారు చేస్తారు. కొబ్బరినూనె మిగతా నూనెలకు వాసనతోపాటు రంగుకూడా వుంటుంది. అందువల్ల రంగు వాసనకూడ లేకుండా నూనెను బాగు చేసేవాలి. కొబ్బరినూనెను రిఫైన్ చేస్తే వాసన పోవటమే గాక నూనెలో వున్న చిక్కదనము గూడ తగ్గి పల్చగా వుంటుంది.

వాసన పోయిన తర్వాత నూనె ఏవిధంగా వుంటుంది?

ఏ వాసనా వుండదు. పరిశుభ్రమైన నీళ్ళు వాసన, రంగు లేకుండా ఎట్లావుంటాయో ఆదేవిధంగావుంటుంది.నీటి.లె పల్చగాకూడావుంటుంది. బాగుచేసిన ఈ నూనెలో కొంచెం ఎస్సెన్సు కలిపిన నూనె బాగా పరిమళిస్తుంది. బాగుచేయని కొబ్బరి నూనెలో ఎస్సెన్సు బాగా ఎక్కువగా వెయ్యాలి. అట్లా ఎక్కువగా వేసినా కొబ్బరి నూనె వాసన వుండనే వుంటుంది.

నూనెను ఎస్సెన్సు వేయాలంటే ముందుగా దానిని రిఫైన్‌చేసి తీరాల్సిందేనన్నమాట. రిఫైన్ చేయటం ఎట్లాగు? అందుకు ఏం కావాలి?

పెద్దగా ఏమీ అక్కరలేదు. కొద్దిగా కాస్టిక్ సోడా కొంచెం ఉప్పును.

కాస్టిక్ సోడా అంటే సబ్బులు చేయటానికి వాడేదేనా?

అవును. ఒకతులం కాస్టిక్ సోడాను పది తులాల మంచి నీటిలో వేసి పూర్తిగా కరిగిపోయే వరకు కలపాలి.

కాస్టిక్ సోడాను ఇత్తడిగిన్నెలో గాని అల్యూమినియం గిన్నెలోగాని వెయ్యకూడదన్నావు గదూ?

జ్ఞాపకం వుందే! సోడానీళ్ళలో పూర్తిగా కరిగిన తర్వాత ఆ గిన్నెను ఒకచోట విడిగా వుంచాలి. తర్వాత ఒకడబ్బాలో ఒక వీశడు అంటే 120 తులాల కొబ్బరి నూనెను పోసి "దానిని వాటర్ బాత్" మీద కావాలి.

వదినా! "వాటర్ బాత్" అంటే "కేసరి బాత్" అనుకుంటున్నావా? కాదు. వేడి నీటితో కాబెట్టడం అన్నమాట. ఒకపెద్దగిన్నెలోసగానికి తక్కువగానీళ్ళుపోసి కుంపటిమీదవుంచి బాగావిన రాలి. కొంచెం సేపటికి నీళ్ళుబాగా కాగుతాయి. అప్పుడు నూనెవున్న డబ్బాను వేడినీళ్ళు వున్న గిన్నెలో నిలబెట్టాలి. అంటే వేడి నీటి గిన్నె మూతి నూనెడబ్బాన పట్టేటంత వెడల్పుగా వుండా లన్న మాట. కాని ఒక్కవిషయం మాత్రం జ్ఞాపకము వుంచు కోవాలి. గిన్నెలో కాస్తూవున్న నీళ్ళు పొంగి డబ్బాలోకి రాకుండా చూడాలి. వేడినీటి సహాయముతో కాయుటనే వాటరు బాత్ మీద కాగబెట్టటం అంటారు.

తర్వాత ఏం చెయ్యాలి?

నూనె డబ్బాను వేడి నీటిలోవుంచి కొంచెం సేపు కాచిన తర్వాత తయారు చేసి సిద్ధంగా వుంచిన "కాస్టిక్‌సోడా లి" అంటే కాస్టిక్‌సోడా కరిగిన నీరు 3 తులాలు తూచి దానిని చెప్పుగా వున్న నూనెలో మెల్లగా పోసి బాగా కలపాలి.

... నబ్బు తయారు అవుతుంది గదూ?

అవుతుంది. కాని సబ్బునకు మిటానికి సోడా లేఇంకా ఎక్కువగా కావాలి. "లై" లో సోడా పాలు ఎక్కువగా వుండాలి. ఇందులో 120 తులాల నూనెకు 3 తులాల "లై" ని చేర్చారుగనక సబ్బు పూర్తిగా తయారుకాక నూనెలో వున్న కొవ్వు పదార్థం సబ్బుగా మారుతుంది.

ఆ సబ్బును విడదీయటం ఎట్లా? ఒకతులం పొడి ఉప్పును అంటే మనం కూరలలో వాడుకొనే ఉప్పుకు ఏ మెత్తగా నూరి కాగుతూవున్న నూనె మీద చల్లి ఒక కర్రతో బాగా కలపాలి. 5 నిముషాలు ఆపకుండా కలిపాక నూనెలో ఏర్పడిన సబ్బు అంతా నూనె పై భాగానికి చేరుతుంది. ఒక గరిటెతో దానిని జాగ్రత్తగా నిరిటలోకి నూనె రాకుండా విసరిని పారవెయ్యాలి. దానిని తీసిన తర్వాత నూనె పరిశుభ్రంగా వుంటుంది. అప్పుడు నూనె ఉప్పును వేసినచోటునుంచి పైకి తీసి చల్లారేవరకూ మూత పెట్టకుండా వుంచాలి. నూనె పూర్తిగా చల్లారిన తర్వాత దానిని పల్చని గుడ్డను 2 మడతలు మడిచి దానిమీద పోసి ఇంకొక గిన్నెలోకి వడగట్టాలి. అప్పుడు పరీక్ష చేసి చూస్తే నూనె ఏవిధమైన వాసన లేకుండా పల్చగా నిర్మలంగా వుంటుంది. ఆ నూనెను చూస్తే ఏ నూనో కూడా చెప్ప లేము.

ఇప్పటికి నూనెను బాగు చేయటం అయినదన్నమాట. తర్వాత ఏం చెయ్యాలి?

నూనెను ఒక సీసాలో పోసి మనకు నచ్చిన ఎస్సెన్సును తెచ్చి దానిలో చేర్చాలి.

సాధారణంగా ఏ ఎస్సెన్సు వేస్తే బాగుంటుందంటావు.

మామూలుగా కొబ్బరి నూనెలో "మల్లి" ఎస్సెన్స్ వేస్తారు. అచ్చంగా మల్లె ఎస్సెన్స్ వేసే కన్న నూనెలో కొద్దిగా "చందనీ" అంటే మంచి గంధపు నూనె వేసి తర్వాత మల్లె ఎస్సెన్సు వేసే సీసాకు గట్టి మూతపెట్టి బాగా కలిపేటట్టుగా కదిలించి, ఒక వారం రోజుల ఆగినతర్వాత వాడుకోవాలి. ఆ నూనె జిడ్డుగాలో కొన్ని దానిక్కన్న ఎక్సెలెంట్లు మెరుగ్గా వుంటుంది.

మంచి గంధపు నూనె చేర్చటంవల్ల ఉపయోగం ఏమిటి?

ఎస్సెన్సును ఒంటరిగా వేసిన దానికన్న చందనీ నూడ కలిపితే వాసన ఎక్కువగా వుంటుంది. చందినీవేసినందువల్లనూనెగంధపువాసనవెయ్యదు. ఎస్సెన్స్ వాసనలోకలిసిపోయి దానిని ద్విగుణీకృతం చేస్తుంది.ఒక్కొక్కప్పుడునూనెలో 4, 5 రకాల ఎస్సెన్సులుకూడ ఒకదానితర్వాతఒకటి విడివిడిగా చేర్చుతారు. వాటన్నింటికి ముందు నూనెలో మంచి మైసూరు చందినీ వెయ్యాలి. ఆ నూనె ఎంతో సువాసనగా వుంటుంది. పూర్తిగా తెలిసింది కదూ?

గ్రంథ స్వీకారం :

(శ్రీ సిద్ధివినాయక వ్రతకల్పము : వెల 50 న. పై. ప్రచురణ : గుండిమెడాస్, పవరుపేట, ఏలూరు.

1962 శ్రీ ప్లవ నామ సంవత్సర (?) గ్రహ కూట పరిణామము: రచయిత: చతుర్వేదుల వెంకటశివయ్య. వెల 30. న. పై. ప్రచురణ : శ్రీ లక్ష్మీ నరసింహ జ్యోతిషాలయం, విజయవాడ —1.

(శ్రీ ఉద్దగిరి వీర్రాజుగారి జీవితం : రచన : చక్కా సత్యనారాయణమూర్తి, నిడదవోలు.



(బ్రాంచీలు: 3560, కింగ్సువే, సికింద్రాబాదు. వాల్తేరు, ఆర్. యస్.

మీ వెంట్రుకలకు నిగనిగ, అందము చేకూర్చుకొనండి.
బెంగాల్ కెమికల్స్
కాంతరిడెన్ హెయిల్
వాడండి

ఇతర మాదిలలు తక్కువ ఖరీదే కావచ్చును. టీవిలకి మంచిదిగానే కనబడవచ్చును. అవి ఒరిజినల్ బి. సి. పి. డబ్లియు. ప్రాడక్టుతో తుల దూగలేవు.
బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు,
మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు
ఆర్. ఎల్. గౌవర్ అండ్ కంపెనీ
59 బందరువీధి, మద్రాసు.
ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు :
సత్యనారాయణ ఫార్మసీ,
కుమ్మరివీధి, విజయవాడ—1.
అండ్ విజయనగరం.

నా వ్యాపారాన్ని నిర్వహించటం అంటే శ్రమతో కూడినది. నేను చాలా అలసి,సొలసిపోయిన ట్లుండుట మొదలెట్టాను. వ్యాపారం మందగించింది, ఐక్కుమ్మడిగా లాభాలు తగ్గ మొదలెట్టాయి. మరల నాపూర్వపు స్థాయికి వస్తానన్న ఆశ నశించింది. అప్పుడు ఒక స్నేహితుని సలహాపై సింకారా తీసుకోవటం మొదలెట్టాను. మరి యిప్పుడు—

నా వ్యాపారం ఉచ్చ స్థితిలో నుంది

నా వృష్టాంగే సత్తువ వల్ల, ప్రక్క పట్టణంలో మరొక బ్రాంచి తెరువగలిగాను. నేను ఎప్పుడూ సింకారాను సేవించడం మానలేదు. నిజం చెప్పాలంటే నేను, నా వ్యాపారం దాని ధర్మమా అని పెంపొంద గలిగాము.
సింకారాలో కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, సత్వర ఆరోగ్యము నిచ్చునని భారతీయ వైద్యు లందరికి తెలిసిన, విటమినులు మరియు ఓషధులు కలవు.

సింకారా
ఢిల్లీ • కాన్పూర్ • పాట్నా
HDC

రూపవాణి

కంట తడి పెట్టించగల చిత్రాలు

జేబుదొంగ, కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం

''జేబుదొంగ'' ''కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం'' (డబ్బింగు) చిత్రాలురెండూ కొంచెం హెచ్చు తగ్గుగా ఒకే స్టాయిలో వున్నాయి. ఈ రెండు చిత్రాలూ కూడా ప్రేక్షక హృదయాలను కలచి వేయగల విధంగా, ప్రేక్షకులలో తీవ్రమైన పశ్చాత్తాపాన్ని రేకెత్తించగల విధంగా రూపొందించబడ్డాయి. ఏ కారణాలవల్లనైతే నేమి ఈ చిత్రాలను చూస్తున్నంత సేపూ అన్ని వర్గాల ప్రేక్షకులు నవ్వుకొంటూ, దుఃఖిస్తూ, పశ్చాత్తాపపడుతూ, నిట్టూరుస్తూ వుంటారు.

ఇవి ప్రత్యేకంగా నీతి ప్రబోధక చిత్రాలు కాకపోయినా వీటిని చూసిన తర్వాత ప్రేక్షకులు గొప్ప గుణపాఠాలు నేర్చుకుంటారు. వీటిలో 'జేబుదొంగ' సాంఘిక (హాస్యం—కరుణ—నీతి ప్రబోధక) చిత్రం. ఈ చిత్రం చూసిన తర్వాత ప్రేక్షకుని శిక్షించే నీతి ఇది: ''మున్ను ఇప్పుడు చేసిన తప్పుకు పశ్చాత్తాపపడు. ఈ తప్పును ...'' క. ప. మహాత్మ్యం చిత్రం ''దురాశ దుఃఖము చేటు'' అనే నీతిని ప్రబోధిస్తుంది. ఇది దైవ బలం మీద ఆధారపడిన చిత్రం. 'జేబుదొంగ' చిత్రానికి ఒక వర్గంవారి అదరాభిమానాలు, రెండో వర్గంవారి సానుభూతి లభించుతాయి. 'క. ప. మహాత్మ్యం' చిత్రానికి అన్ని వర్గాల సానుభూతి లభిస్తుంది. ఈ రెండు చిత్రాలలోకూడ కథాబలంకోసం వెతుక్కునే పనిలేదు. ఈ రెండు చిత్రాలలోనూ అగ్రశ్రేణి తమిళ నటీనటులున్నూ ఉన్నారు. వీరంతా కూడా మన మెజారిటీ ప్రేక్షకుల అదరాభిమానాలకు గురి అయిన వారే.

ఈ చిత్రంలో 8 పాటలు వున్నాయి. వీటిలో 'విరహిణి నినుకోరె' అన్న జావళీబాగున్నట్టు అనిపిస్తుంది.

ఈ చిత్రం అఖండ ఆర్థిక విజయాన్ని సాధిస్తే అది ''కన్యకాపరమేశ్వరి మహాత్మ్యం.''

ఈ చిత్రం ఈ నెల 14వ తేదీన విజయవాడ విజయా టాకీసులోనూ, విశాలాంధ్రలోని తదితర కేంద్రాలలోనూ విడుదల అయింది. విడుదల దారులు శ్రీ ఫిలింస్ వారు.

జేబుదొంగ

భానూ ఫిలింస్‌వారు సమర్పించిన ఎ. ఎల్. ఎస్ ప్రొడక్షన్సువారి 'జేబుదొంగ' డబ్బింగు చిత్రం సాధారణంగా అందరూ ఆశించే విధంగానే వుంది.

కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం

బాలల చిత్రాలు :

గురుభక్తి, ఏకత

డార్క్ స్ట్రీట్

హమ్ దోనో

కలం స్నేహితులు

బాలవిహారం

★ ఏడు పెట్టెలు ★

అది 1600 సంవత్సరం. అంటే ఆంగ్లేయులు వ్యాపారరీత్యా మనదేశానికి వచ్చిన రోజులు. ప్రపంచంలో ఎక్కడో ఒక మహా భయంకరమైన పర్వతం వుందని, దాంట్లోంచి పొగలు, అప్పుడప్పుడు మంటలు వస్తుంటాయని, ఆ పర్వతందగ్గర కెళ్ళిన మనిషి క్షేమంగా రాడని అందులో ఏడు భయంకరమైన పెట్టెలు వుండటంవల్ల అలాంటిది సంభవిస్తోందని ప్రజలు రకరకాలుగా చెప్పుకునేవారు. ఇలా కొన్ని రోజులు గడిచాక లని భయంకరమైనవి గావని, పైగా మహిమగలవని, అవి సంపాదించిన వాళ్ళ దేశంలో ఏకొరతా రాదని క్రొత్తగా చెప్పడం ప్రారంభించారు. మొత్తానికి ఆకొండని దూరంనుంచి చాలామంది చూశారుగాని దగ్గిరకు వెళ్ళేందుకు భయపడుతున్నారు.

ఇలా వుండగా ''దీని అంతు తేల్చుకోవాలి'' అని తలా వోదేశంనుంచి తలా వకరు బయలుదేరారు. మన హిందూదేశంనుంచి గూడా వోవీరుడు బయలుదేరాడు. అయితే ఒంటరిగా పోకుండా తనతోపాటు ధైర్యశాలి ఒక ఆంగ్లేయుణ్ణి వెంట పెట్టుకు పోయాడు. రష్యా, జపాన్, ఆఫ్రికా, ఫ్రాన్స్, చైనాలనుంచి అయిదుగురు వచ్చారు. అనుకోకుండా మధ్య దారిలో ఈ ఏడుగురు వీరులూ కలిశారు. వకరి వొకరు అర్థం చేసుకున్నారు, ఎందుకు బయలుదేరారో. అయితే మిగతా ఆరుగురు మన భారతీయుణ్ణి హేళన చేయసాగారు. ''నువ్వేం తేగలవూ?'' అని. తను ధైర్యశాలి నమ్మి తెచ్చిన ఆంగ్లేయుడు కూడా అలా అనేసరికి భారతీయుడు చాలా బాధపడ్డాడు. పాపం! ఇలా కష్టాలు పడుతూ నడక సాగించారు. దారిలో ఎదురయ్యే జంతువులను తప్పించుకుంటూ నడవడం ఫ్రాన్సుదేశీయుడికి గగనమై అటు అక్కడే ఒక పులికి ఆహారం అయ్యాడు.

ఇక మిగిలిందిఆరుగురు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయలుదేరారు. ఆపర్వతం దరిదాపులకి వచ్చారు. పెద్ద పెద్ద పొగలు, అప్పుడప్పుడు మంటలు వస్తున్నాయి. ఆపర్వతాన్ని చూసేసరికి మన ఆంగ్లేయుడికి పై ప్రాణాలు పైనే పోయాయి. ఆ మంటల్ని తప్పించుకుని ఎలా వెళ్ళాలో వాళ్ళకి తెలీలేదు. పర్వతంలో గుహ లేమైనా వున్నాయా అంటే అవేం లేవు. మరి ఆ ఏడుపెట్టెలు ఎక్కడవున్నట్టు? అలా అయితే కొండని పగలగొట్టాలి. దగ్గిరకి వెళ్ళేందుకే భయపడుతుంటే దాన్ని త్రవ్వగలరా? ఇలా రకరకాలుగా వూహించుకుంటూ కొండదగ్గరకి వెళ్ళిపోయారు. ఆకొండని చేరుకునేసరికి అసలే బిక్కుబిక్కుమంటున్న అయిదుగురు మహావీరులకు భారతీయుడు తప్ప కాళ్ళుచేతులు చల్లబడిపోయి అక్కడే కూలబడ్డారు. కానీ వీరు ఊహించినట్టు గుహలేకపోలేదు. గుహ వుంది. కాని లోపలికి ఎలా ప్రవేశించారు. కాని ప్రాణంమీద తీపికొద్దీ అడుగు ముందుకి పడక అక్కడే ఆగిపోయారు. భారతీయుడు అలాఅలా వెళ్ళీ వెళ్ళీ ఎక్కడికో వెళ్ళిపోయాడు. ఆ గుహకి చిట్టచివరన తళతళ మెరుస్తూ ఏవో కొన్ని కనిపించాయి. అవే ఆ పెట్టెలని నిశ్చయించుకున్నాడు భారతీయుడు. ఆనందంపట్టలేక ఆఏడు పెట్టెలనీ తీసుకుని నాట్యం చేయసాగాడు. హఠాత్తుగా తన స్నేహితులు గుర్తుకి వచ్చారు, అతనికి. పరుగుపరుగున మళ్ళీ బయటపడ్డాడు. అతని చేతిలోని పెట్టెలు చూసేసరికి అంతా ఆనందం పట్టలేకపోయారు. కాని భారతీయుడు ఏడవ పెట్టె తేనందుకు చైనావీరుడు చాలాబాధపడ్డాడు. అగ్గురమేగదా ఆరుపంచుకుందామనిభారతీయుడులనుకున్నాడు. కానీ వాళ్ళు ఏడవపెట్టె తేనందుకు కోపంతో వుండేసరికి మళ్ళీ వెళ్ళి తెచ్చాడు.

నిజానికి అన్నీ రావలసినది భారతీయుడికే. కాని భారతీయుడ్లో చక్కని త్యాగగుణం, మిత్ర ప్రేమ వున్నాయి. అందుకనే పరోపకారబుద్ధితో దురాశకి పోకుండా సమానంగా న్యాయం చేకూర్చాడు. కాని ఏడవపెట్టె ఎలా? కాసినైనావీరుడు చక్కగా తానుతీసుకున్నాడు. సరే ఇలా తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతుండగా ఒక మంట వచ్చి అనుకోకుండా రష్యావీరుని ప్రాణాలు తీసుకుంది. ఇప్పుడు అయిదుగురే. సరే, ఇలా ప్రయాణం చేస్తుండగా దారిలో జపాన్, ఆఫ్రికాలవారు గూడా మరణించారు. ఇక మిగిలింది ముగ్గురు. ఏడుపెట్టెలు. మొదట్నుంచీ పెట్టెల్ని చూస్తుంటే ఆంగ్లేయుడికి మతిపోతోంది. ఎలాగైనా భారతీయుణ్ణి మోసం చేసి అదికూడా కాజేద్దామనుకున్నాడు. అను కోవడం ఏమిటి చేశాడుగూడా.

పాపం! భారతీయుడు అది అన్యాయమని తెలిసి, ఆపెట్టెలు మహిమకలవని తెలిసిగూడా త్యాగంచేసి, తిరిగి వట్టిచేతులతో వెళ్ళితే అవమానం భరించడం అశక్యమని గ్రహించి ప్రాణం తీసుకున్నాడు. చైనీయుడు వాళ్ళ, బ్రిటిష్ వారుకు మూడు తీసుకుని క్షేమంగా ఇల్లుచేరారు. 'ఇంత మహిమగల పెట్టెలేకాజేయ గల్గావే వీళ్ళ రాజ్యంమాత్రం ఎందుకు కాజేయలేము?' అని మన రాజ్యంగూడా తీసుకున్నారు. అయితే చైనీయుడి పెట్టెలు దురాశవల్లతెచ్చిన వాళ్ళింటిలో ఒక్కటిమాత్రమే దక్కిందనీ, కాని ప్రస్తుతం ఇప్పుడు ఎవరిదగ్గరా అవి ఆంగ్లేయుడితోసహా లేవని మాత్రం గ్రహించాలి మనం. ఆ అగ్ని పర్వతంలో గంధకం వుందని శాస్త్రజ్ఞులు అంటారు.

ఇప్పు డంతవేటు మంటలు అవి రావు.

—పి. శారదారాణి

ఆకాంక్ష!

—కుమారి సైండా ప్రేమజ్యోతి, కాకినాడ.

మనలో మనమాట!

—మీ అన్నయ్య.

చిక్కు ప్రశ్న

కుమారి సైండా ప్రేమజ్యోతి

దశమ స్కంధము

(గత ఆదివారం సంచిక తరువాయి)

హితులను, అహితులనూ సమంగా చూసే వాడూ—యధాశక్తిగా ఇతరులకు ఉపకారం చేసేవాడు, కోర్కెలను సంపుకున్నవాడు, జితేంద్రియుడు, కోమల చిత్తుడు, ఉదారుడు, అపరిగ్రహిత, లౌకిక లౌకికఫలాలు కోరనివాడు, మితాహారీ, శాంతుడు, నాపై అచంచలమైన భక్తి కలవాడు, నన్నే శరణు పొందినవాడు, నా చరిత్రలను చర్చించుకుంటూ ఆనందించేవాడు, అప్రమత్తుడు, నిర్వికారుడు, ఆపదలో కలత పడనివాడు, ఆకలి దప్పులను, శోకమోహాలను, జరామృత్యువులను జయించినవాడు, ఇతరులవల్ల ఏలాటి సత్కారాన్నీ వాంఛించనివాడు, ఇతరులను సత్కరించే స్వభావం కలవాడు, ఇతరులకు బోధించే సామర్థ్యం కలవాడు, మౌనం లేనివాడు, దయాపరుడు, తత్వజ్ఞుడు, సత్యశుద్ధి మొదలైన గుణాలు, చిత్తవైశద్యము మొదలైన దోషాలను తెలుసుకుని వాటిని పరిత్యజించినవాడు వాఁకొన్నాడు.

భక్తికి విరుద్ధములైన ఉపవాసాదులను విడిచిపెట్టి నన్ను నిస్థిర భక్తితో ఆరాధించే వాడు నాకిష్టుడు. పైన చెప్పిన లక్షణాలు కల వాళ్లే ఆనన్యభావంతో నన్ను భజించే వారు నాకిష్టమైన భక్తులవుతున్నారు.

ఇక భక్తి లక్షణాల చెప్పుచున్నానువిను.

నా ఆకారాన్ని ప్రతిమలుగా నిర్మించుకొని వాటిని పూజించడం, వాఙ్మాత్రమున దర్శించడం, వారిస్తుళ్ళు వారినిపూజించడం, సేవ, స్తుతి, నమస్కారం, తనకిష్టమయిన దానిని నాకు సమర్పించడం, సేవాకాంక్ష తన సర్వాత్మనా సమర్పించడం, నా అవతారాలను శక్తిని కీర్తించడం, నా ఆవతారాలను కర్మలను పదేపదే, చెప్పుకుంటూ ఉండడం, నాజన్మతిథులలో గీతం,నృత్యం, వాద్యం. గోష్ఠీతో ఉత్సవం చెయ్యడం, నాప్రతిమలుగల వృక్ష స్థలాలకు వెళ్ళడం, ప్రతి సంవత్సరమందూ పవిత్ర స్థలాలకు వెళ్ళడం, ప్రతి సంవత్సరమందూ వచ్చే వాజన్మ దినాలలో పూజలు, సకామారాధనలు సంతర్పణలు చెయ్యడం నన్ను పరదైవతంగా సంభావించి పైదిక తాంత్రిక దీక్ష స్వీకరించడం, వికాదశివాదు ఉపవసించడం, వస్త్ర అర్పించడంలో నాప్రతిమలను ప్రతిష్ఠించడంలో మిక్కిలి శ్రద్ధ కలిగి ఉండడం, పువ్వుల తోటలను, పండ్ల తోటలను,క్షీరవంతిరములను, ప్రాకారనిర్మాణములను వాకారంకై చెయ్యడం, ఇాలయాలను కింకరుడు లాగ చెత్త చెదారం తుడిచి వేసి, నీళ్ళచల్లి శుద్ధి చెయ్యడం, గోమయంతోలిపికి ముగ్గులు పెట్టడం, అలంకరించడం, దీపారాధన చెయ్యడం వాకిష్టమైన పనులు. ఇదే నా యందు సేవయయి భక్తిగా రూపొందుతుంది.

అభిమానాన్ని చంపుకొని, ప్రాగల్భ్యం పరిహరించుకొని, చేసిన ధర్మాన్నివెయ్యికొకుండా ఉండాలి. ఆలా చెయ్యకుంటే దానివల్ల వచ్చే పుణ్యం క్షీణిస్తుంది.

వాకోసం చేసిన దీపారాధనను చూడకూడదు. (కనుకనే దేవుని యెదుట పెట్టే దీపం ప్రమిదలో రెండువత్తులు వేయాలంటారు. పెద్దలు) ఆలాగే నాకున్నివేదించిన పదార్థం తాను ఉపయోగించే వస్తువులు ఆడంబరంకోసం ఎవరికీ నివేదన చేసినదవ్వరాదు. భక్తి శ్రద్ధలతో నాకు తాను నివేదించినదే తీసుకోవచ్చు. ఆలా తీసుకున్న విష్ణు నిర్మాల్యం మొక్కవ్రదం—

ఇతరులకు పెట్టిన దీపం, నివేదించిన వస్తువు వాళ్ళ ఉపయోగించకూడదు.

అందరికీ మిక్కిలి యిష్టమైన దానిని, శాస్త్రంలో గొప్పదిగా చెప్పబడిన పదార్థాన్నీ నాకు వివేదించాలి. అది అక్షయ సుఖాలను ఇస్తుంది.

సూర్యుడు, అగ్ని, బ్రాహ్మణుడు,ఆవులు, విష్ణు భక్తులు, ఆకాశము, వాయువు, జలము, భూమి, ఆత్మ,భూతకోటి వీనియందు స్థానములు.

సూర్యుడియందు వేదత్రయము చేతను, అగ్నియందు హవిస్సుచేతను నన్ను యజించాలి. అతిథ్యముతో బ్రాహ్మణులయందు, తృణాదులచే ఆవులయందు నన్ను ఆరాధించాలి. పాంచవ పత్కారంతో వైష్ణవులయందు, హృదయాకాశ మందు ధ్యాననిష్ఠతో, వస్తువు సేవించాలి. వాయువునందు ప్రాణ బుద్ధితో, జలమందు గంధ పుష్పాక్షతాదులతో,నవిత్రమైన వనేలయందు మంత్రజపముతో నన్ను సేవించాలి. ఆత్మయందు యీ దేహం భగవంతుని ముఖ్య స్థానము అనే బుద్ధికలిగి,శాస్త్ర విరుద్ధములు కాని విషయములతో పూజించాలి. సమస్త ప్రాణులయందును సమ దృష్టితో నన్ను ఆరాధించాలి.

పైన చెప్పిన స్థానాలలో విశేషించి చిత్తుడై శంఖచక్ర గదాపద్మములు కలిగి చతుర్భుజుడైన శాంతమూర్తినై యున్న నన్ను ఆవాహన చేసి ధ్యానవిష్ణతో సేవించాలి.

నైదికములైన యజ్ఞాది కర్మలతో, స్మార్తములైన అగ్నిదానాది కర్మలతో పాప ధ్వంసుడై పైన చెప్పిన ప్రకారం నన్ను అర్చించే వాడికి నాయందు సుస్థిరమైన భక్తి కలుగుతుంది. ఈ విధంగా ప్రవర్తించే వాడికి సాధు స్నేహం లభించి నాపై అచంచలమైన స్మృతి కుదురుతుంది.

ఉద్ధవా!

సర్వసంగ పరిత్యాగం చేసి, నిశ్చల మౌన వ్రతంతో ప్రాదయాకాశంలో చొచ్చానిష్ఠతో నన్ను చూడాడానికి ప్రయత్నించే యోగులు కూడా గోపికల స్థితికి రాలేరంటే, ఉద్ధవా! ఆశ్చర్యపడకు.

వేణుగీతి, వారితో నీ మంచి ఇక స్వర్గం అనేది వాళ్ళతలంపులోకే రాదు.నాకు కోపం వస్తుందేమోనని భయం, నేను చిరునవ్వు నవ్వితే వాళ్ళకి ఆనందంతో పారవశ్యం. నేను మాటాడితే క్షేమం. నేను స్పృశిస్తే బ్రహ్మానందం. నా మురళీ పాట వాళ్ళకి వఙ్రపు కోట. దానిలో గోపికులు పొందిన సుఖానుభూతి నేనే చెప్పలేనంటే నమ్ము! నాతో వాళ్ళు ఎంత వనుపుగా, ఆనువుగా,ముద్దుగా ముద్దుటగా, ఆడుకుంటూ, పాడుకుంటూ, అలుగుతూ, నలుగుతూ ళుల్లి, వాకిరి, సంసారం మరిచిపోయి వా వీడలో నీడల్లే, నా కళ్ళల్లో పావల్లై, నా వస్త్రాలలో పువ్వుల్లే, నా కంఠంలో ముత్యం హారాల్లే, వాలాంవాల్లే, తనువులా, మమవులా నాకు పర్యాత్మనా అప్పగించి, అనురాగ పూరితమైన శృంగార రసంలో నన్ను కొల్లి గొన్నారు. నావాళ్ళనే పోయారు.ఆగోపికలకి మళ్ళీ జన్మ, దుఃఖం, జర అనేవి లేవు. గోపికలకూ, నాకూ, ఉండే నిత్యసంబంధాన్ని గ్రహించలేని వాళ్ళు వాళ్ళని కులటులుగా, వన్ను జారుణ్ణిగా ఆడిపోశారు. కాని గోపికలు వాడుకోలేదు. నేను నవ్వుకున్నాను.

ప్రవృత్తి మార్గానికీ, నివృత్తి మార్గానికీ ఉన్న భేదం గ్రహించావా! ఉద్ధవా! నేను చెప్పింది అర్థమయిందా ? నన్ను సేవించినందువల్ల నన్ను శరణు పొందినందువల్ల వచ్చే ప్రయోజనం ఇదంటిది అని నువ్వు తెలుసుకో. విధి నిషేధాలూ, వర్ణాలూ, విడిచి పెట్టి నర్వాత్మునిను నీవే అనన్యవనత, నర్వులకు వేనే శరణంఅనేనిద్ధుద్ధితో నన్ను భజించు. నీకు ఏ విధమైన భయమూ రాదు.

అని చెప్పగా ఉద్ధవుడు,

యోగేశ్వర ప్రభూ !

నీవు చెప్పినది అర్థం చేసుకున్నాను. బాగానే పుంది. కానీ, ప్రాణి స్వధర్మాలను శ్రద్ధాభక్తులతో చేస్తూపుండాలని మునుపు చెప్పావు. ఇప్పుడు ఏ ధర్మమూ వద్దు, ఏ ధర్మమూ వద్దని అంటున్నావు. అన్నింటికీ నీవే ఆత్మ అనేది నిజే. ఆ పక్షంలో ఇది విధి, ఇది నిషేధం, అని నీవెప్పి, విధి కీదు, నిషేధమూ లేదని, అంటున్నావు.నీ మాటలు వల్ల మళ్ళీ నాకుసందేహం కలుగుతూంది. మన్ ధర్మమంటున కర్మకాండం చెయ్యడమా? మానడమా ? ఆ సందేహాన్ని తీర్చు.''

అని ఆడుగగా, కృష్ణభగవానుడు ఇలా చెప్పాడు.

ఉద్ధవా!

మంచి సందేహాన్నే చెప్పావు వీను. నీ సందేహం ఆక్షర తత్వానికి సంబంధించినది ఉంది.

జీవించేటి స్వభావం కల పరమేశ్వరుడు ఆదిలాది చక్రాంతో ఉత్పన్నుడై, పరా లనే పేరుగల శబ్దపంతకమయిన ప్రణంతో ఆవా యం చక్రాన్ని ప్రవేశించి, మహోపయమైన సూక్ష్మ రూపమును(వశ్యంతి, మధ్యమ ఆనే పేర్లుగలది) పొంది మణిపూర, విశుద్ధ చక్రాలను పొంది, ముఖస్థానమునుంచి ఉదాత్తాది స్వరములు, ఆకారాది వర్ణములు గల వైఖరీ నామముతో అతి స్థూలరూపుడై భాసిస్తూ వుంటాడు.

(నానావిదశాభాత్మకమయిన వాక్కు వైఖరి. ఆ వైఖరీరూపం పరమేశ్వరుని అతి స్థూలరూపం)

అగ్ని ఆవాశంలో మొదట ప్రాణాన్ని పూరించడానికి శక్తి లాని తొమ్మిదిరూపంతో ఉబ్బుపించి, కంఠంలో నిలిచి, వాయువులో అభివృద్ధి అయినట్టు, పరా వాక్కులో ఇచ్ఛ అనే రూపంతో ఉద్భవించి, వాక్కులో ప్రవేశించి, వ్యక్తమవుతుంది. అది నాస్థితి. తమ్ముడంగానే నా ఇచ్ఛాంచే వాక్కు ప్రవృత్తి శాస్త్రం. అది తెలుసుకోవాలి. ఈ విధంగా గుణత్రయమూ శాంతించనానే వెదురు కర్రను పుట్టిన అగ్ని అడవినంతనూ కాల్చి శాంతించినట్టు గుణ వ్యాపారాలవల్ల పుట్టిన దేహం నశిస్తుంది.

అని చెప్పగా విని ఉద్ధవుడు

కృష్ణా!

నువ్వు చెప్పుకొచ్చిన వాళ్ళు ఉన్న సందేహాలు తరంగాల్లాగా బయటికి వస్తున్నాయి. వాటిని మరి నువ్వే తీర్చాలి విను.

మానవులు తరుణుగా విషయములే ఆపదలకు స్థానం అని చెప్పా, బెదిరిస్తూన్నా కుక్క ఉచ్చి పెట్టినికి లోభపడుతూన్నట్టు, తమ్ముతూ ఉన్నా గాడిదవెంట పరుగెత్తుతూన్నట్టు, పసిపడానికి యీడ్చుకు పోతూన్నా ఆడమేకకోసం ఆరాటపడు తూన్నట్టు విషయాసక్తులే అవుతూ ఉంటారు. వీటిటి దీని రహస్యం? అని అడిగాడు.

ఆమాటకి భగవానుడు ఇలా చెప్పాడు.

ఉద్ధవా!

మంచి బాగా అడిగావు. చెప్పాను వీను.

విశేషం లేనివాడు రజోగుణానికి లొంగి నేను, నాది అనే దుర్భావనలో పడిపోతాడు. దానివల్ల మనస్సు నత్య ప్రవృత్తి విడిచి రజోధర్మానికి దూరుతుంది. మనస్సు రజోధూషితం కాగానే సంకల్ప వికల్పాలు కలుగుతాయి. వాటివల్లకామం బలీయమై చెలరేగుతుంది. శాంకేముంది! పురుషుడు కామవశుడై, యింద్రియగ్రామానికి లొంగి, దుఃఖసంతానుభవిని వలపి వస్తుందని తెలిసికూడా విషయలాలసతతో కర్మలు చేస్తూ ఉంటాడు. అనుభవించేవి సుఖాభాసమైన దుఃఖమే. ఇక వాటికి ముక్తి ఎప్పుడు? నహి ...

విశేషం కలవాడైతే రజస్తమో గుణాంచేత బుద్ధి ఒప్పుడు చలించినా అంతలోనే తెరివి తెచ్చుకుని మనస్సును నిగ్రహాను కుంటాడు. సంకల్ప వికల్పాలకు వెళ్లకుండా. క్రమంగా నామీ దికి మళ్ళించుకుంటాడు మనస్సుని. దానికోసం కలతపడక, సావధానుడై, ప్రశాంతమనస్కుడై, ఆసనస్థైర్యం కలవాడై కామమునుకూడా లక్ష్యం పెట్టక మనస్సును భక్తిలక్షణానికి బంధించి తెలి అవుతాడు.

అప్పి ఏదార్థానుంచి మనస్సును తొలి స్వాధీనం చెయుకుని పైనచెప్పిన విధంగా మనస్సును సేనింతనమే యోగం అని నా శిష్ట సనకాదులు చెప్పారు. అంటే మేము చెప్పాను, వాళ్లు తమ్ము నాశ్రయించి ఆడిగి వాళ్లకి చెప్పారు.

అని అనగా ఉద్ధవుడు

కేశవా!

నీవు సనకాదులకు చెప్పిన యోగం ఏమిటి? ఆది వివరించవన్నది? నాకూ ఉపదేశించు

అని అనగా కృష్ణ భగవానుడు ఇలా చెప్పాడు.

బ్రహ్మ మానస పుత్రులు సనకాదులు ఒక నాడు తమ తండ్రిని ప్రశ్నించారు.

భగవాన్!

చిత్తము గుణములయందు, గుణాలు చిత్తము నందు రాగ మానవల సంబంధంతో కలుసుకుని ఉంటాయి. ఆలా పెనవేసుకున్నవాటిని జయించి ముముక్షువు సంసార సముద్రాన్ని దాటి బయట పడడం ఎట్లా సాధ్యం అవుతుంది? అని ప్రశ్నించగా బ్రహ్మ సృష్టికి మూలం ఏదో అని ఎంతో ఆలోచించాడే గాని ప్రశ్న తెలియలేదు. సమాధానం దొరకలేదు. ఇక ఆలోచించి ప్రయోజనం లేదని నన్ను ధ్యానించాడు. అప్పుడు నేను హంసరూపంలో బ్రహ్మకు ప్రత్యక్షమయ్యాను.

(హంసా, నిరూ వెర్వేరుగా చెయ్యాలంటే హంసకి సాధ్యం అవుతుంది. ఆలాగే గుణ చేత్ విభాగం చేయగలిగాంటే నాకే సాధ్యం అవుతుంది. అని వివరణ)

హంసరూపుడ నాకైనన నన్ను చూసి సనకాదులు దగ్గరగా వచ్చి సాదరించడం చేసి బ్రహ్మను భజించుకుని

'నీ వెవరు?'

అని అడిగారు.

తరవాత యోగ రహస్యం తెలుసుకో వాలనే బుద్ధితో ఉన్న ఆ సనకాదుల సందేహాలను చెప్పినది నీకు చెప్పాను వీను ఉద్ధవా!

ఓ విజ్ఞులారా!

మీరు వేసిన ప్రశ్న వింతగా ఉంది. 'నీవెవరు? అని నన్ను ప్రశ్నించారు కదా!

ఉండే వస్తువు ఒకటే అయినవుడు మీ ప్రశ్నకి ఆస్కారంలేదు. అంటే ఆత్మవిషయకం అయితే మీ ప్రశ్న, మీరూ నేనూ ఒకటే. ఆ పక్షంలో ప్రశ్నకే తావులేదంటాను. దానికి సమాధానమూ లేదు.

కాక చెప్పేది నేర్చి, నాకు ఆశ్రయం నిచే అయి ఉంటున్నప్పుడు 'నీ వెవరు?' అని అడిగితే ఏమని బదులు చెప్పేదయ్యా!

పాంచ భౌతికమైన పదార్థ సముదాయం అంతా ఒకటే. దేవతలు, మనుష్యులు, పశువులు, పక్షులూ అన్నీ పాంచభౌతికములే కదా! ఆ పక్షంలో నీ వెవరు?అని ప్రశ్నించడం నిరర్థకం—

మనస్సుకి, మాటకి, దృష్టికి, ఇంకా యితరమయిన యింద్రియాలకీ తగిలే పదార్థం అంతా వేనేనని, నాకు వేరై ఉండేదే లేదు అని తెలుసుకోండి. అంటే నేను సర్వాత్మకుడను అని అర్థం చేసుకోండి.

వత్సలారా!

గుణాలు చిత్తమునండు, చిత్తము గుణముల యందు లగ్నమయి ఉంటాయి. నిజమే.

ఈ రెంటి కొరోధ దేహం. అంటే జీవుడికి యిదం రూపం ఏమిటి. యథార్థానికి జీవుడు రూపం లేనివాడు కాదు. చిత్తము, బుద్ధి యీ రెండిట్లో ఉన్నట్టిది జీవుడికి స్వరూపం నేను. కనుక చిత్తాన్ని బ్రహ్మానుసంధానం చేసి, స్వస్వరూపానుసంధానం కలుగుతుంది. అది కలగగానే వాసనలు నశిస్తాయి. వాసనలు నశించగానే గుణాలు నసిసి పోతాయి. చిత్తం మనోమయమై, మనస్సు తత్వమయమై, తత్వం ఆత్మానాత్మ వివేకమై ఆత్మసాక్షాత్కార భాగ్యం పొందుతుంది. అంతవరకూ గుణాలూ, చిత్తమూ ఏడతెగని సంబంధంతో కట్టువడి ఉంటాయి. అయా వ్యాపారాలు వివరించి చెప్పున్నాను వినండి.

జాగ్రత్ తుప్పు సుషుప్తులు అని బుద్ధికి మూడు అవస్థలు వున్నాయి. ఆ అవస్థలకు సాక్షిరూపంగా పుండే జీవుడికి మాత్రం యీ అవస్థలు పుండవు. ఈ అవస్థలకు ఉపాధి గుణాలు. కనుక గుణాలకు చిత్తమునకు నిత్య సంబంధం పుండనే పుంటుంది. ఇక యీ బుద్ధితో సంబంధం జీవుడికి పుండడం ఎలా అంటారా? ఆ గుణాల వల్లనే. నేను మాత్రం యీ మూడు అవస్థలకూ అంటనివాడనై సైనుంటాను. వాయుండే సర్వమూ సమర్పణ చేసి పుండేవాడికి గుణాలతో, బుద్ధితో పనే బంధం టున్నన తెసిపోతుంది.

దేహంలుపై అభిమానరూపమైన అహం కారంవల్ల సంసారబంధం ఏర్పడుతుంది. దానిని తెలుమకున్నవాడు సంసారచింతను పోగొట్టు కోవాలనీ, యిదంతా దుఃఖమయమేగాని సుఖం లేశమూ లేదనీ గ్రహించి నన్ను శరణుకోరి యీ బంధాన్ని తెంచుకుంటాడు.

అజ్ఞాని బ్రతుకు స్వప్నంలో జాగరణం వంటిది. అనేకార్థాలమీద ఆపేక్షతో కొట్టు కొంటూ ఉన్నంతవరకూ ఆ మూఢుడు యీ బాధ పడవలసిందే గాని గట్టుకి చేరలేడు. కలలో అనుభవించినది ఎంత అసత్యమో ఆ పామరుడికి జాగ్రదవస్థలో అనుభవిస్తున్నది అంతే అవు తుంది.

జాగ్రదవస్థలో అనుభవిస్తున్నదంతా స్వప్నిము భవంవంటిదని తెలుసుకుని విరక్తిచిత్తుడై వాడు ఒక్కడే గుణాలను, చిత్తమునూ స్వాధీనం చేసుకుని ఆత్మతత్వాన్ని అందుకునే ధన్యు డౌతాడు.

మీరూ యీ విషయం అర్థం చేసుకుని తరిలవిద్యా—అంటే మనుషులకు గుణాలవల్ల వచ్చే స్వాతంత్ర్యం అవస్థలూ నాయాయవల్ల ఏర్పడుతున్నా తటపి, అంతా నేనే అని—విమర్శించి తెలుసుకుని సమస్యనాశక్షధారతో మీ అనుమానసలతను తెగియండి. మీ హృదయంలో భాసిస్తున్నట్టి నన్ను భజించండి.

మనో వికారంవల్ల కరిగిపోవడంతో నశించేదేనని శాశ్వతం కాదు. దేహేంద్రియ అంతఃకరణ రూపమైన భేద బుద్ధి మాయా కల్పితమని గ్రహించండి. దేహాదుల మరుని దృష్టిని వుల్లింపుకొని ఇది నాది, నేను అనే అభిమానాన్ని చంపుకొని పరమానందరూపమైన సుఖాన్ని అనుభవించడానికి మనస్సును ఏకాగ్రం చేసుకోవాలి.

ఆత్మతత్వాన్ని తెలుసుకున్నవాడు కల్ల తానిన వాడు ఒంటిమీద బట్ట వున్నదీ లేనిదీ తెలుసుకోలేనివాడై పోయినట్టు లోదేహం పుంటుందో, పోతుందో అనే విచారమే లేని వాడవుతాడు. అలాటివాడే నీదు డు.

దేహం కర్మలను బట్టే వస్తుంది. కనక కర్మక్షయంకోసం పాటుబడడం బుద్ధిమంతుడు చెయ్యవలసే పని. దేహం దైవవశమని భావించడం ముఖ్యం. స్వప్నానుభూతి అసత్యమైనట్టే ఈ దేహానికి సంబంధించిన ఉనికి అసత్యం.

యీవిధమైన బుద్ధికలవాడు దేనిమీదనూ కోరికలు లేక, జాగరూకుడై శాశ్వతవదార్థం తెలుసుకొని, దానిని తెరుకోడానికి పాటుపడాలి. దానికే దేహమే ఉపాధి. ప్రాణవాయువు లోపల ఉన్నంత వరకూ చెయ్యవలసేది వరతత్వాన్వేషణ. అంతేగాని ప్రపంచవాసనలకు ముగ్ధుడై పోవడం కాదు. కాకూడదు.

ఆత్మానాత్మవివేకం సాఙ్ఖ్యం. అష్టాంగరూపమయి యోగం. ఈ రెండింటిలో వరమార్థవస్తువై భాసించే విషయం మీకు బోధించాను. నేనే యజ్ఞపురుషుడను. యజ్ఞము నేనే. నేనే ఆత్మను. పాంచభౌతికాధినై వచ్చిన విశ్వమంతా నేనే. నన్ను తెలుసుకోండి.

ఓ బ్రహ్మణ్యులారా !

నేను సాఙ్ఖ్యమునకు, యోగమునకు, శ్రీకీర్తి దమ తేజస్సులకు, సత్యమునకు సంబంధించి వుండే ఉత్తమపురుషుడను.

నేను నిర్గుణుడను. ఏ అపేక్ష లేనివాడను. గుణాలన్నీ నన్ను సేవిస్తాయి. అపేక్షలన్నీ నా అవీ సంలో ఉంటాయి. నేను వేటికీ లొంగివాణ్ణి కాను.కనక నన్ను మీరుతెలుసుకుని సేవించండి— అని హంసరూపినైన నాచల్ల ఆత్మ విద్య తెలుసుకుని పనకాదులు పరిభ్రమ్ణ్లై యుండి పిదిగా నన్ను పూజించి స్తుతించారు. తరువాత నేను నా స్థానానికి వెళ్లిపోయాను.

అని కృష్ణుడు చెప్పగా విని ఉద్ధవుడు సంతో షించి యిలా అన్నాడు:

భగవానుడా !

నీవు చెప్పినది అర్థంచేసుకుంటున్నాను. కాని బ్రహ్మాదులు పరతత్వాన్ని పొందడానికి అనేక మార్గాలు చెప్పున్నారు. నిన్ను పొందడానికి భక్తి ఒక్కటే ప్రధానమని నీవు చెప్పున్నావు. సర్వసంగవిముక్తికి భక్తి అవసరమని నీ బోధ వల్ల తెలుసుకోవలసి వుంది. అయితే బ్రహ్మ వాదులు చెప్పినది గ్రహించాలా? నీవు చెప్పినది అవలంబించాలా?

అని అనగా, శ్రీకృష్ణుడు ఇలా చెప్పాడు:

ఉద్ధవా !

పంచి ప్రశ్న వేశావు.ఉపాదానం వీను.

వేదమనే పేరుగల వాక్కు ప్రకియకాలంలో నశించింది. తరువాత సృష్టించేయడానికి ప్రారం భంలో నేను ఆత్మీయమయిన ధర్మాన్ని వివరించి బ్రహ్మకు బోధించాను. బ్రహ్మ నేను చెప్పినదానిని తన జ్యేష్ఠపుత్రుడయిన స్వయంభూమనువుకి చెప్పాడు. మనువువల్ల భృగువు మొదలైన సప్త బ్రహ్మర్షులు తెలుసుకున్నారు. వారివల్ల ఆ బోధ పితృదేవతలకు సంక్రమించింది. వారు దేవ, దానవులకు, గంధర్వులకు, విద్యాధరులకు, చారణులకు, కిన్నరులకు, పింపురుషులకు, వాగులకు, యక్షులకు, రక్షోగణానికి—ఇలా తమ సంతతికి బోధించారు. అయితే, యిలా వచ్చిన ధర్మబోధ ఆ యా వ్యక్తుల వాసనలను అనునరించి అనేక విధాలుగా మారిపోయింది. కొందరు పత్ప్రవధానులు, కొందరు రాజ సవృత్తులు, కొందరు తామస వికారులు అయారు. కనుక ప్రవృత్తిమంగా నేను చేసిన ధర్మబోధ బహుముఖాలుగా వారివారి గుణ వికారాలు ఉపాధిగా అనేకమతాలుగా రూపొందింది.

వాటిలోంచి పాషండమతం వంటివి కూడా పుట్టాయి.

వా మాయకు లొంగినవాళ్లే పోయి, కొందరు వారివారి అభిరుచులమబట్టి కర్మమార్గాను సారంగా మార్గాలను బోధించారు. అది ఎలా పరిణమించిందో తెలుసునా ?

మీమాంసకులు స్వర్గానుభవమే ధర్మమన్నారు. కనుక, స్వర్గప్రాప్తికి పాటుపడా లన్నారు.

స్వర్గంకోసం యజ్ఞం చెయ్యి అని వేదానికి ఆర్థం చెప్పారు.

యుశస్సే స్వర్గసాధనం అని కావ్యకర్త లన్నారు.

వాత్స్యాయనాదులు కామానుభవమే పంచి దన్నారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం, ఇంద్రియ నిగ్రహం (దమం),మనోనిగ్రహం(శమం)శ్రేయ స్సాధనం అని యోగశాస్త్రకారులు పలికారు.

దండనీతి రచించినవారు వశ్యకరణపాదనం శ్రేయోదాయకం అని చెప్పారు. దానికి సామ, దాన భేద దండములనే నాలుగు ఉపాయాలూ ఆశ్రయ జీయాలని వారి మతం.

నాస్తికులు విషయోపభోగ అనుభవించడమే మేలు అని ప్రచారం చేశారు.

వైదికులు యజ్ఞంచేయటం మంచిదని భావించారు. వైష్ణికులు తమను, దానం, నీయ మం ప్రధానం అని శాసించారు.

ఈ అన్నింటిని కలిపి విమర్శించి చూస్తే, ఏ ఫలమూ శాశ్వతం కాదని తేలుతుంది. కారణం వివరించావా? పైన చెప్పిన మతబోధలన్నీ కర్మవాసనలకు కట్టుబడియున్నవే కనుక — వాటివల్ల వచ్చే ఫలం సుఖంలాగా కనిపిస్తుంది గాని, దుఃఖమే. ఆ ఫలంవల్ల కలిగేది క్షుద్రము యిన ఆనందంగాని, భద్రం కాదు.

ఉద్ధవా !

ఇంద్రియసుఖాలను త్రోసి రాజని నిరతి శయానందానుభూతినివ్వగలిమే కోరి, నన్ను సేవించేవారికి ఆత్మస్వరూపంలో ఉండే నావల్ల వచ్చే ఆనందం అనిర్వాచ్యం. ఆలాంటి ఆనందాను భూతి విషయాంశలకై ఆరాటపడేవారికి ఎలా కలుగుతుంది ?

ఆది కావాలి, యిది కావాలి అనే కోర్కెలు లేని వాడు జితేంద్రియుడు, జీవన్ముక్తుడు, శాంతుడు, రాగద్వేషరహితుడు, సర్వభూతములను తనలో సమానంగా చూచుకునే ఉదారచిత్తుడు అయి, నాయందు ధ్యానిష్ఠ కలవాడై ఉండే వాడికి దిక్కుఎవ్వరీ సుఖమయుము లవుతాయి.

నన్ను భక్తిశ్రద్ధలతో శరణు పొందినవాడు బ్రహ్మపదవినిపొందుతాడు. స్వర్గరాజ్యమును పపడు. చక్రవర్తిత్వాన్ని పొందుట. యోగములవల్ల వచ్చే అణిమాది సిద్ధులు అపేక్షించడు. పాతాళాది లోకాలకు ప్రభుత్వం పప్పంచంలే ఆసించడు. మోక్షం కూడా కావా అనడు. నేను తనతోఉంటే అదే సర్వమున్నా అని సంతృప్తిపొందుతాడు.

ఆలాంటివాడే శ్రేష్ముడు, నాకు యిష్టుడు.

ఆలాగే ఆ భక్తుడంటే నే వెంతో ఆప్యాయంగా చూసుకుంటాను. తల్లి తన ఒడిలో ఉన్న పిల్ల వాని బరువు భాధ్యతలను, అభివృద్ధిని, క్షేమ మునూ చూసుకునేట్లు నా భక్తుని శ్రేయస్సును నేను కనిపెడుతూ ఉంటాను. నాకు నా భక్తు డంటే యిష్టం ఉన్నట్లు బ్రహ్మాగాని, తండ్రి గానీ, నా సోదరుడు బలరాముడుగానీ, నా యిల్లాలు లక్ష్మిగాని, ఎవరై పోవలే నా కంత యి యిష్టులు కారు.

అపరిగ్రహిత, ముని, శాంతుడు, విద్వేషి, సమదర్శనుడు అయిన నా భక్తునితో దూడవెంట గోవులవలే నేను ఉంటూనే ఉంటాను. నా భక్తుని పాదరేణువు పడిన ప్రదేశం అంతా పరమపావన మౌతుంది అని గ్రహించు.

ఆర్యాశలేనివాడై నన్ను పరమభక్తితో సేవిస్తూ, శాంతగుణప్రధానుడై, సమస్త జీవుల యందు వాత్సల్యబుద్ధితో ప్రవర్తిస్తూ, విషయ సుఖాలకు లొంగక జీవించేవారు వాపల్లపాందే ఆనందాన్ని తదన్యులు పొందలేరు.

ఏమీ తెలియనివాడే అయినా, క్షణక్షణమూ అభివృద్ధిపొందుతూండే నా భక్తితో యింద్రియ సుఖాలకు వశుడుకానివాడు చరితార్థు డవుతాడు. వాణ్ణి విషయవికారాలు కలతపెట్టలేవు.

పాకంకోసం అంటించిన నిప్పుపొయ్యిలో పేర్చిన కట్టె లన్నింటినీ క్రమక్రమంగా భస్మం చేసేవట్టు నాయందు సుస్థిరంగా కుదురుకున్న భక్తి సర్వపాపములనూ పటాపంచలు చేస్తుంది.

యోగము, సాంఖ్యము, ధర్మము, వేదాధ్యయనము, ఇతరపాలు త్యాగము యివన్నీ ఏక మయినా సుస్థిరమయిన నా భక్తివలె నన్ను సాధింపలేవు.

ఉద్ధవా !

భక్తి యొక్కటే నన్ను వశపరుచుకునే ఉత్తమ యోగం. జాతిదోషంవల్ల భ్రమిష్ట లైనవారినికూడా భక్తిఒక్కటే ఉద్ధరిస్తుంది.

సత్య దయా గుణములతో కూడుకున్న ధర్మము, తపశ్శక్తితో కూడుకున్న శాస్త్రాధి కము నా భక్తి లేనివానిని ఉద్ధరించజాలవు.

నాయందు అచంచలమయిన భక్తి కలవాడు లోభాంచము, (గగుర్పాటు) ఆనందబాష్పాలు కలవాడై జడుని వలె, ఉన్మత్తునివలె, పిశాచా విష్టునివలె కనుపిస్తూ, ఆత్మానందం అనుభ విస్తాడు. భక్తి లేనిచోట యిదేదీ ఉండదు.

భక్యావేశంతో గద్గదభాషణుడై, అనంతతి రేకంచేత పైవారని పృత్యం చేస్తూ, ఆకాశాన్ని కప్పుగలింపుకుంటూ, తనలో తా నేదో మాట లాడుతూ, నవ్వుతూ, ఏడుస్తూ, పరుగెత్తుతూ, ఒకచోట ఆకస్మికంగా నిల్చుండి, చిదానందం అనుభవిస్తూఉండే నాభక్తుడు గంగాప్రవాహం లాగా భువనాన్ని పునీతం చేస్తాడు.

అగ్నితుల్యుడై, బంగారం నిసత్వాన్ని ఏడిపి, స్వగుణాన్ని పొందినట్లు అత్మ భక్తియోగంతో కర్మఫలాలన్నిటినీ ఉడిపివేసి వన్ను పొందుతుంది.





క్షేమము సుఖమూయగు
మోటారు ప్రయాణానికి
జై స్ప్రింగులను వాడండి
జమ్మా ఆటో ఇండస్ట్రీస్
యమునానగర్, పంజాబ్

దగ్గులకు, జలుబులకు
కొమ్ము వడిశములకు



శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు
ప్రతిటోట దొరకును
గౌరీ కాఫీ బిళ్ళలు
నూర్థషాన్ టీ నర్సయింగ్ కంపెనీ.ట్యుటికోరిన్.ఓ

కాఫీ డీలర్లు!
సన్ బ్రాండ్
100% శుద్ధమైన
చికోరి
(ఇండియా ప్రొడక్టు)
మాత్రమే కొని వాడండి.
సన్ బ్రాండ్ చికోరిని మాత్రమే ఎందుకు ఏరి కోరు కొనాలో ఆరు ముఖ్యమైన కారణాలు.

1. ఆది ఇండియన్ చికోరి ప్రముఖ మాన్యుఫాక్చరర్లు ప్రొడక్టు 1000 మంది పైగా వినియోగదార్లు దానిని వాడుతున్నారు.
2. సమృద్ధమైన దాని రిళ్ళరు

RAILWAY SERVICE COMMISSION, MADRAS

Employment Notice No 11 61 1023

APPLICATIONS are invited for the following posts on the Southern Railway —

CATEGORY: I — APPRENTICE ASSISTANT COMMERCIAL INSPECTOR IN SCALE Rs 205-280. (Stipend during training Rs 100-105 subject to revision) 4 posts **AGE**: Between 20 and 24 years on 1-10-1961 **QUALIFICATIONS** Graduate with a degree in Law Selected candidates will have to undergo training for 2 years, on successful completion of which they will have to execute an agreement that they will serve the Administration for atleast 5 years or, in default, pay the emoluments received by them, together with the cost of training, as may be assessed by the Administration.

CATEGORY: II — APPRENTICE FIREMAN GRADE 'A' IN SCALE Rs. 75-105 (Subject to revision). Stipend Rs 60/- per mensem during the training period of 2 years. 139 Posts, for the following Divisions — Madras 74, Guntakal 53, and Madurai 12 (23 Posts reserved for **SCHEDULED CASTES** and 2 for **SCHEDULED TRIBES**). Candidates must specify on the top of the front page of the Application Form the Division for which they desire to be considered, failing which their applications are liable to be rejected. Candidates selected for a particular Division are liable to be absorbed elsewhere on the Southern Railway in the event of there being no vacancy in that Division at the time they successfully complete their apprenticeship. **AGE.** Between 16 and 20 years on 1-10-1961. **QUALIFICATIONS.** Passed Matriculation or its equivalent examination, **HEIGHT.** 5' 4", **CHEST MEASUREMENT**: 30" (unexpanded). **EYE-SIGHT:** Normal, without glasses

CATEGORY: III — APPRENTICE MECHANIC (CHARGEMAN 'C' GRADE) STIPEND Rs 67/- **IN SCALE Rs. 55-67,** (Subject to revision), *during the training period of* one year 4 Posts (One Post reserved for SCHEDULED CASTES). **AGE:** Between 18 and 25 years on 1-10-1961 **QUALIFICATIONS**: Diploma in Mechanical Electrical Engineering or its equivalent Candidates with previous experience in workshops preferred. Selected candidates should furnish a cash Security deposit of Rs 50/- and execute an agreement. No guarantee of employment can be given but, on successful completion of training, the apprentices are likely to be appointed as "Chargeman 'C' Grade" in scale Rs 205-280 to the extent vacancies are available.

CATEGORY: IV — STAFF NURSE (WOMAN) IN SCALE Rs 150-280. 33 Posts (6 Posts reserved for SCHEDULED CASTES and 2 for SCHEDULED TRIBES). **AGE** Between 20 and 30 years on 1-10-1961 **QUALIFICATIONS.** Must have passed Sick Nursing Examination under Part I Section 'A' of the Register of Nurses maintained under the provision of the Madras Nurses and Midwives Act, 1926, or its equivalent, and the Midwifery Examination and Registered. Candidates with previous experience preferred Experience in Operation Theatre and in rural areas will be considered as additional qualifications.

CATEGORY: V — ASSISTANT STATION MASTER (TRACTION) IN SCALE Rs. 130-212. Stipend Rs. 130/- fixed per mensem during the training period of 9 months). 3 Posts (One Post reserved for SCHEDULED CASTES). **AGE**: Between 18 and 25 years on 1-10-1961. **QUALIFICATIONS:** Diploma in Electrical Engineering Selected candidates should furnish a cash Security deposit of Rs. 300/- and execute an agreement.

CATEGORY: VI — 'X' RAY TECHNICIAN IN SCALE Rs. 110-200. 4 Posts (One post reserved for SCHEDULED CASTES). **AGE:** NOT more than 35 years on 1-10-1961 **QUALIFICATIONS:** Passed Matriculation or its equivalent examination with Physics as Optional subject and trained in 'X' Ray at Bernard Institute of Radiology or recognised Institute of Radiology and should possess a Diploma. Certificates issued by recognised Institutions like Vellore Medical College will be accepted in lieu of the Diploma Candidates who have passed Intermediate with Science and trained in 'X' Ray at Bernard Institute of Radiology or recognised Institute of Radiology and possessing Diploma will be appointed as 'X' Ray Technician in scale Rs 150-300 Women candidates are also eligible

CATEGORY: VII—CASH COUNTER IN SCALE Rs. 110-180 in the Cash and Pay Offices at Trichinopoly or Madras 4 Posts (2 Posts reserved for SCHEDULED CASTES). **AGE:** Between 18 and 25 years on 1-10-1961. **QUALIFICATIONS:** Passed V Form Selected candidates should furnish a cash Security deposit of Rs. 750/- and execute an agreement.

2 The number of vacancies in each category is provisional and may vary according to exigencies.

3. The upper age limit is relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes for all categories For Categories IV to VII, it is also relaxable upto 40 years for Reservists and **bona fide** displaced persons and, in the case of War Service candidates, upto the extent of War Service and subsequent Military Service in continuation of War Service rendered, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates For Categories I to III this relaxation in age limit is upto 30 years only

4 For Categories III to VI, if candidates with the requisite qualification and/or experience are not available from Scheduled caste/Scheduled Tribe communities, the same will be relaxed at the discretion of the Commission, if the candidates are otherwise well qualified

5 Applications should be on the prescribed form obtainable in person on payment of Rupee One (25 Naye Paise for Scheduled Castes, Scheduled Tribes and Displaced Persons) from important **Railway Stations** and should reach the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, 16/31, ELDAMS ROAD, TEYNAMPET, MADRAS-10 before 5 P M on **23-10-1961** Candidates can apply on Application Forms of any of the four Railway Service Commissions (and **NOT** on Application Forms of Railway Administrations) **APPLICATION FORMS ARE NOT STOCKED AND SOLD IN THE COMMISSION'S OFFICE AND CANDIDATES SHOULD NOT THEREFORE ADDRESS THE COMMISSION FOR APPLICATION FORMS.** Candidates MUST attach to their applications (i) one untouched passport size copy of their recent photography, duly signed by them, failing which the applications are liable to be rejected, (ii) a statement showing details of previous service and experience, if the applications are for Categories I & III to VII, (iii) a self-addressed and **stamped** (15 naye Paise) envelope, and (iv) another self-addressed **unstamped** envelope of oblong size (9 x 4 inches).

6 The number of this Employment Notice and the particular category for which the application is being sent should be superscribed on the covers containing the Applications.

7 ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE

పాట్నా కాంగ్రెస్ మహాసభ

వాయిదా వేయాలని లేదా సభాస్థలి ఒరిస్సాకు మార్చాలని కోరే సూచన

పాట్నా, సెప్టెంబరు 23—వచ్చే జనవరిలో పాట్నాలో జరుగవలసిఉన్న భారత జాతీయ కాంగ్రెసు 67 వ మహాసభను జాతీయ ఎన్నికలు ముగిసేవరకు వాయిదా వేయాలని లేక వాయిదా వేసేందుకు వీలుకాని పక్షంలో సభాస్థలిని బీహార్ నుండి మార్చాలని ఆహ్వాన సంఘం కోరగలదని తెలుస్తున్నది. శ్రీ అబ్దుల్ కయ్యూం అన్సారీ ఆహ్వానసంఘానికి అధ్యక్షుడు.

ఆహ్వానసంఘ ఉపాధ్యక్షుడు పండిత రాజేంద్రమిశ్రా శ్రీ అన్సారీకి ఒక లేఖ వ్రాస్తూ, కాంగ్రెస్ వాదులు తమ దృష్టిని వచ్చే ఎన్నికలపై కేంద్రీకరించటంవల్ల మహాసభ ఏర్పాట్లు, నిధుల వసూళ్ళు చురుగ్గా జరగడంలేదని తెలియచేశారు. మహాసభ ఏర్పాట్ల విషయమై ఎవ్వరూ శ్రద్ధ తీసుకోవడంలేదని, అందువల్ల ఆహ్వానసంఘ కార్యాలయ నిర్వహణకు మరొకరిని నియమించాలని శ్రీ మిశ్రా కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం తర్వాత ఎన్నికలకు పట్టుమని 2 నెలలు వ్యవధిమాత్రం ఉంటుందని కాబట్టి మహాసభకోసం డబ్బు వసూళ్ళు వస్తువుల సేకరణ సభాస్థలి నిర్మాణం అతి కష్టమైన పని అని వివరించారు.

పార్టీలకు ఎన్నికల గుర్తులు

16 రాజకీయపక్షాలకు మాత్రమే యిస్తారట

ఢిల్లీ, సెప్టెంబరు 23—కేంద్ర, రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలలో వివిధ రాష్ట్రాలలో పదహారు రాజకీయ పక్షాల అభ్యర్థులకు మాత్రమే ఎన్నికల పెట్టెల గుర్తులు ఇవ్వటానికి ఎన్నికల సంఘం నిర్ణయించింది.

ఎన్నికల సంఘం నేడు చేసిన అధికార ప్రకటనలో రాజకీయ పక్షాల విషయంలో జాతీయ పక్షాలు, రాష్ట్ర పక్షాలు అని ...

కృష్ణ, గోదావరి నదీజలాల పంపిణీ

ఢిల్లీలో ఇక చర్చలు

ఖాసావద్ద రైలు బస్సు ఢీ: తప్పు రైల్వేవారిది కాదట

పంజాబీ విశ్వవిద్యాలయం

క్రీడా లోకం

భారత—అమెరికా డేవిస్‌కప్ పోటీలు

కంకర కోర్టులో జరుగుతాయి

ఢిల్లీ, సెప్టెంబరు 22—భారత అమెరికాల మధ్య డేవిస్ కప్ టెన్నిస్ పోటీలు జాతీయ స్పోర్ట్సు క్లబ్‌లో నిర్మిస్తున్న కొత్త కంకర కోర్టులో జరుగుతాయని నేడు ఢిల్లీ లాన్ టెన్నిస్ సంఘ కార్యదర్శి శ్రీ యస్. రామారావు యిక్కడ ప్రకటించారు.

దాదాపు 3000 ప్రేక్షకులు రోజూ హాజరు కాగల యీ మూడు రోజుల పోటీలకు ప్రధాని నెహ్రూ, అమెరికా రాయబారి శ్రీ జాన్ కే. గాల్‌బ్రైత్ కూడా హాజరు అవుతారు.

భారత జట్టు ఆటగాళ్ళు కృష్ణన్, నరేష్ కుమార్, ప్రేమ్‌జిత్‌లాల్, జయదీప్ ముఖర్జీలు నిన్న సాయంత్రం యిక్కడికి వచ్చి, వెంటనే కొంతసేపు ఆడారు.

మూడుసార్లుగా వచ్చే అమెరికన్ జట్టు సోమవారం ఉదయానికి యిక్కడ చేరుకుంటారు. డొనాల్డ్ డెల్, విట్నీరీడ్, ...

వెంకటేశ్వరపై కర్నాటక్ విజయం

ఐ. యఫ్. ఏ. సెమిఫైనలు డ్రా

జపాను ఒలింపిక్ కాగడా సర్వేజట్టు

బర్మా సరిహద్దు దాట భారత ప్రభుత్వ అనుమతి నిరాకరణ

అకాలీ వర్గాల ఆశలు

(1 వ పేజీ తరువాయి)

నిన్న ఢిల్లీలో శ్రీ మాస్టర్ తారాసింగ్ మంత్రితో మాట్లాడిన మాటలు టెలిఫోన్ ద్వారా సంభాషణల తరువాత అకాలీదళ్‌కు తెలియ చేశారు.

శ్రీ మాస్టర్‌కు ఆరోగ్య ఆదేశాలు యివ్వలేదని, భారత ప్రభుత్వం ఆయన ఈ మధ్యవర్తి కృషికి పూనుకున్నారని ఒక అకాలీ నాయకుడు చెబుతూ శ్రీ మాస్టర్ ఏమి చేసినప్పటికీ గౌరవప్రదంగా చేస్తారని నిన్న ...

ఈ రోజు గురుద్వారా లోకి పోలీసులు ప్రవేశించడం వల్ల ఏర్పడిన పరిస్థితిని గూర్చి చర్చించేందుకు శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘం యీ నెల 27వ తేదీ సిక్కుల మహాసభ ఏర్పాటు చేశారు. ఈ మహాసభ స్వర్ణదేవాలయంలో జరుగుతుంది.

శాస్త్రి ప్రయాణం వాయిదా

ఢిల్లీ, సెప్టెంబరు 23—దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో పాల్గొనేందుకు నేడు బెంగుళూరుకు వెళ్ళవలసిన హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆదివారం వరకూ తన ప్రయాణం వాయిదా వేసుకున్నారు. పంజాబ్ సమస్యపై మధ్యవర్తులతో సంభాషణలకు వీలుగా ఆగ్నారు నిర్ణయించుకున్నారు.

ఉపవాస సంకల్పం విరమణ

మరికొన్ని అరెస్టులు

విశాఖపట్నం జిల్లాలో ఉన్నది
అమ్మకము
...
వివరములకు: బాక్సు నెం. 1106
కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.


పల్లగాను, హాయిగాను
సహజమైన చల్లదనానికి ప్రత్యామ్నాయం
ట్రాపికల్ ఫాన్
(డబుల్ బాల్ బేరింగులతో)
★ a B.E.I. product
ట్రాపికల్
డీలర్లు
ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్

మీరు
నమ్మకంగా కొనదగిన
గుడ్‌ఇయర్ వారి
మోటారు సామానులు


GOODYEAR
రబ్బరు పరిశ్రమలో ఒక గొప్ప పేరు



సౌందర్య ప్రకాశారంభం

సింథాల్ యందున్న అద్భుత క్రిమినిరోధకమైన జి-11* శిశువుయొక్క సున్నితమైన చర్మమును దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలది క్రిముల బారి నుండి కాపాడును....ఉక్కపోతను, బట్టరాపిడివల్ల చర్మము రేగుటను తదితర చర్మ బాధలను పోగొట్టి, నిరోధించును ....అమెను ఇప్పుడు రక్షించును మరియు సింథాల్ వాడే కాలమందంతయు సౌందర్యవతిగా పెరుగుటకు సర్వదా ఆమెకు సహకరించు.

మనోల్లాసకరంగా పరిమళముకల్గి బడిన, చర్మము హాని చేయని సింథాల్ చాలా సౌమ్యమైనది. అది శుభ్రపర చుమా రక్షణనిచ్చును.

సొగసు గలిగించే సబ్బు, దుర్గంధమును తొలగించును కూడా

అధిక శుభ్రతకును సంపూర్ణ రక్షణ కోసం జి-11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి. మనోహరమైన సువాసనగలది, దుర్గంధమును తొలగించునది మరియు శుభ్రకరమైనది—శిశువుకు వరప్రసాదము.

*"జి-11-ఏమిటి"? అనే ఉచిత సచిత్ర పుస్తకముల కోసం, గోద్రెజ్, బొంబాయి-12కు వ్రాయండి.

గోద్రెజ్ తల నూనెలో కూడా జి-11 వున్నది

Godrej గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

ANDHRA PRABHA, VIJAYAWADA

సంపుటి: 26 సంచిక: 262 ★ విజయవాడ 24-9-1961 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు



కొత్తరకం అద్దం

మాస్కో, సెప్టెంబరు 23:— సూర్యుని ఉష్ణ్రోగ్రతకు కరిగిపోకుండా వెనక్కు తిప్పి పంపగల కొత్తరకం గాజు అద్దాలను రష్యన్ శాస్త్రజ్ఞులు తయారుచేశారు. అస్కోజాతో ఫ్యాక్టరీలో గంటకు 30 చదరపుమీటర్ల మేరకు ఈ అద్దాలు తయారవుతున్నాయి. ఈ గాజు తలుపులు సూర్యునివేడిలో 40 శాతాన్ని తగ్గించి గదిని చల్లగా వుంచుతాయి. కాని వెలుతురు రావటానికి మాత్రం ఎలాంటి ఆటంకం ఉండదట.

హామర్‌షెల్డ్ స్థానంలో తటస్థదేశ ప్రముఖుని ఎన్నికకు సూచన

సోవియెట్ కూటందేశాలు ప్రతిపాదించవచ్చునట

బెల్గ్రేడ్, సెప్టెంబరు 23:— స్వర్గీయ హామర్‌షెల్డ్ స్థానే మిత్రరాజ్య సమితి తాత్కాలిక కార్యదర్శిగా తటస్థ దేశానికి చెందిన ఒక ప్రముఖుని సోవియెట్ కూటం దేశాలు ప్రతిపాదించవచ్చునని యుగోస్లావ్ వార్తా సంస్థ 'టాన్‌జుంగ్' ప్రతినిధి సమితి కార్యాలయం నుంచి నిన్నటి దినం తెలియజేశారు.

సభ లలో తూర్పు యూరప్ దేశాలకు సన్నిహితులైన వర్గాలవారిని ఉదాహరిస్తూ తాత్కాలిక కార్యదర్శికి ఇద్దరు సలహాదార్లను నియమించాలని కూడా సోవియెట్ కూటమి దేశాలు ఈ ప్రతిపాదనలో సూచించవచ్చునని 'టాన్‌జుగ్' ప్రకటించింది.

ఇద్దరు సలహాదార్లలో ఒకరు సోవియెట్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తే, మరొకరు అమెరికాకు ప్రాతినిధ్యం వహిస్తారు.

అయితే ఈ సలహాదార్లకు వీటోహక్కు ఉండదని తూర్పు యూరపియన్ వర్గాలవారు పేర్కొన్నట్లు 'టాన్‌జుగ్' వెల్లడించింది.

సమితి తాత్కాలిక కార్యదర్శిగా ప్రపంచ నాయకులలో ఒక ప్రముఖ వ్యక్తిని వెంటనే నియమించడం మంచిదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న సూచించి ఉన్నారు.

విదేశ పత్రికా ప్రతినిధుల విందుసందర్భంలో తయారుచేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ సూచన చేశారు.

తాత్కాలికంగా అత్యంత ప్రముఖుడైన ఒక ప్రపంచ నాయకుని సమితి కార్యదర్శిగా నియమిస్తే, ఆ తరువాత సమితి నియమావళిని అనుసరించి శాశ్వతంగా ఒక కార్యదర్శిని ఎన్నుకోవడానికి యత్నాలుచేయవచ్చునని ఆయన అన్నారు. హామర్‌షెల్డ్ మృతి ఫలితంగా సమితి ఒక విషమ స్థితినెదుర్కొనవలసివచ్చిందని ఆయనఅన్నారు.

సమితి కార్యవర్గానికి శక్తి సామర్థ్యాలతో చిత్తశుద్ధితో సారథ్యం వహించగల ఒక ప్రముఖుణ్ణి కార్యదర్శిగా నియమించాలని అప్పుడే సమితి కార్యకలాపాలు నిర్విఘ్నంగా సాగగలవని, ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ సూచించిన ద్విసభ్య కార్యవర్గం ప్రతిపాదనను శ్రీ రస్క్ నిరసించారు. ఈ విషయములో రాజీ అనేది లేదని ఆయన అన్నారు.

సమితి తాత్కాలిక కార్యదర్శి పదవి

శ్రీ బి. కె. నెహ్రూ నియామకానికి భారతీయవర్గాల కృషి

(మన విలేఖరి)

వాషింగ్టన్, సెప్టెంబరు 23:— మిత్రరాజ్య సమితి నాయకత్వం విషయంలో ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికిగాను అమెరికాలోని నూతన భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూను అధమం తాత్కాలిక కార్యదర్శిగా ఎన్నుకొనే టట్లు చెయ్యడానికి భారత దౌత్య వర్గాలవారు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల వార్తలు తెలుపుతున్నవి.

శ్రీ నెహ్రూ అభ్యర్థిత్వాన్ని రష్యన్లు వ్యక్తిగతంగా అంగీకరించవచ్చు కనుక తాత్కాలిక కార్యదర్శిగా ఆయనను నియమించిన పక్షంలో రష్యన్లు తమ కార్యదర్శిత్రయ ప్రతిపాదన విషయంలో వెంటనే అంత పట్టుపట్టే అవకాశం ఉండదని, తత్ఫలితంగా ఏక కార్యదర్శి విధానమే యథావిధి కొనసాగగలదని భారతీయ వర్గాలవారు వాదిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే హామర్‌షెల్డ్ మృతి కారణంగా తమ ప్రతిపాదనను ముందుకు త్రోయడానికి చిక్కిన అవకాశాలను రష్యన్లు సులభంగా వదులుకొంటారా అన్న విషయంలో కొంత అనుమానం లేకపోలేదు. అయినప్పటికీ జనరల్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలో భారత ప్రతినిధివర్గం ఇటు ప్రత్యక్షంగాను, తెరవెనుక కార్యక్రమాలలోను నిర్వహిస్తున్న పాత్ర దృష్ట్యా రోజురోజుకు మరింత ఎక్కువ ప్రాధాన్యాన్ని గణి...

[మిగతా 3 వ పేజీలో]

హైదరాబాద్‌కు ఒరిస్సా గవర్నర్ రాక

హైదరాబాద్, సెప్టెంబరు 23:— ఒరిస్సా గవర్నరు శ్రీ వై. ఎన్. సుక్తాంకర్, భార్య సమేతంగా భువనేశ్వర్‌నుండి రైలులో నేడిక్కడికి వచ్చారు.

ఆయన నేడు నిలోఫర్ ఆస్పత్రిని, సాలార్ జంగ్ మ్యూజియంను, చార్మినార్‌ను, గోల్కొండను చూశారు.

ఆయన సెప్టెంబరు 25 వ తేదీన భువనేశ్వర్‌కు రైలులో బయలుదేరి వెడతారు.

బాబూజీ....

"మన దేశంలో వ్యక్తి సగటు ఆయుఃప్రమాణం 32 ఏళ్ళనుంచి 47 ఏళ్ళకు పెరిగిందా? అయితే, ప్రతి వ్యక్తికీ, అదనంగా పెరిగే 15 ఏళ్ళకీ ఆహారం ఎక్కడనుంచి వస్తుంది?"

జాతీయ సాంకేతిక శిక్షణా వారోత్సవానికి గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ 17 వ హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం జరిపారు

కాంగో సమస్య:

సమితి ప్రతినిధికి అదౌలా లేఖ

షోంబీతో ఒప్పందంపట్ల కాంగో పార్లమెంటు అసంతృప్తి

లియోపోల్డ్‌విల్, సెప్టెంబరు 23:— కాంగో ప్రధాని శ్రీ అదౌలా నిన్నటి రాత్రి పార్లమెంటు రహస్యసమావేశం జరిగిన తరువాత, సమితికి, షోంబీకి మధ్య జరిగిన యుద్ధవిరమణ ఒప్పందంపట్ల పార్లమెంటు అసంతృప్తిని తెలుపుతూ, కాంగోలో సమితి ప్రధాన ప్రతినిధి శ్రీ లిన్నర్‌కు ఒక లేఖ వ్రాశారు.

కాంగో ప్రభుత్వం, గత రెండు రోజులుగా కూడా ఈ ఒప్పందంపట్ల తన అసంతృప్తిని దాచుకోకుండా బహిరంగ ప్రకటనల ద్వారా తెలియ జేస్తూనే వున్నది.

కాటంగా పునస్సమీకరణకు కాంగో ప్రభుత్వం తీసుకొగల చర్యలేమిటో ఇంకా తెలియ రావటం లేదు.

తన స్వంత సైన్యం ద్వారా కాంగో ప్రభుత్వం దీనిని సాధించలేదనే విషయం మాత్రం తథ్యం.

కాటంగా పునస్సమీకరణకు చర్యలు తీసుకోడానికి అవసరమైన సహాయాన్ని ఎక్కడనుంచి లభించినప్పటికీ తీసుకొడానికి కాంగో పార్లమెంటు నిన్నటి రాత్రి రహస్య సమావేశంలో ప్రభుత్వానికి అధికారమిచ్చినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది.

కాంగోకు ఆరు ఫైటర్ విమానాలు

పంపడానికి ఇండియా వాగ్దానం

మిత్రరాజ్య సమితి కార్యాలయం, న్యూయార్కు, సెప్టెంబరు 23:— మిత్రరాజ్య సమితి కోరికపై కాంగోకు ఆరు కాన్‌బెరా ఫైటర్ విమానాలను పంపడానికి ఇండియా వాగ్దానం చేసిందని యిక్కడి సమితి వర్గాలవారు అన్నారు.

ఇవి, స్వీడన్‌నుంచి వస్తున్న ఫైటర్ విమానాలు, కాటంగాలో యుద్ధవిరమణ దృష్ట్యా బయటనే ఉపయోగించబడగల వన్నారు.

అసక్షంలో వాటి అవసర మేమని ప్రశ్నించగా కొన్ని సందర్భాలలో తమ విమానాలను రక్షించడానికి అవి అవసరం కావచ్చుననీ, ముందుజాగ్రత కోసం యిటువంటిచర్య తీసుకోవడం అవసరమనీ ఈ ప్రతినిధి అన్నారు.

డెన్మార్క్ రెండు రవాణా విమానాలు పంపనున్నదట

కోపెన్‌హాగన్, సెప్టెంబరు 22:— కాంగోలో మిత్రరాజ్య సమితి సేనల తరఫున పనిచేయడానికి గాను డెన్మార్కు రెండు రవాణా విమానాలను, ... సిబ్బందినీ, ... హెలికాప్టర్ సిబ్బందినీ, పంపనున్నట్లు ... నేడు ప్రకటించింది.

రాజధానికి సపరివారంగా కాంగ్రెసు దరఖాస్తుదారుల రాక

హైదరాబాద్‌లో తిరిగి కోలాహలం

(మన విలేఖరి) హైదరాబాదు, సెప్టెంబరు 23:— ఈ నెల 12 వ తేదీని జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశ సందర్భంలో కనిపించిన కోలాహలం హడావుడి తిరిగి ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రత్యక్షమౌతున్నవి. దరఖాస్తు దారులు చాలమంది తమను బలపరిచేవారితో సహా నగరానికి చేరుకొంటున్నారు.

బాగా డబ్బు ఖర్చు పెట్టగలవారు మాత్రమే తేలికగా టికెట్ సంపాదించుకోగల వీలున్నదని చాలామంది కాంగ్రెసువాదులు అనుకుంటున్నారు. పి. సి. సి. పరిశీలకులు జిల్లాలలో పర్యటించిన సందర్భంలో బాగా డబ్బు ఉన్న అభ్యర్థులు చాలామంది విందులు ఏర్పాటుచేశారనీ, జీపులు సిద్ధంగా పెట్టారని, కూడా అంటున్నారు. అంతేకాక, మండల కాంగ్రెసు అధ్యక్షులను పంచాయితీ అధ్యక్షులను రహస్యంగా దాచివేయటంతో సహా, పంచాయితీ ఎన్నికలలో ఉపయోగించే ఎత్తుగడల నన్నింటినీ ఉపయోగించారని కూడా అంటున్నారు. ఇలాంటి దుష్ప్రచర్యలకు దిగినవారు చాలవరకు కొత్త దరఖాస్తుదారులేనని ఈ ఏర్పాట్లతో కాంగ్రెసు ప్రతిష్టకుదెబ్బతగిలినదనిఅంటున్నారు.

ఏనాడూ ఖద్దరు ధరించకుండా యిటీవలనే ఎన్నికలకోసం కాంగ్రెసులో సావలా సభ్యులుగా చేరి, పరిశీలకులపట్ల మంచి అభిప్రాయం సంపాదించుకొన గలిగిన కొందరు సభ్యులు గాలి తమకు అనుకూలంగా వీస్తున్నదని చాలా సంతోషంగా ఉన్నారు.

నియోజకవర్గాలలో మెజారిటీ అభిప్రాయాన్ని తమకు అనుకూలంగా తెచ్చుకొన లేకపోయిన చాలామంది ప్రస్తుత సభ్యులు ఇలాంటి ఏర్పాట్లలో తమ అశక్తతను అంగీకరిస్తున్నారు. అయితే, సూచనాలు ప్రజాసేకరం. ప్రజాభిప్రాయం మాత్రం తమకే అనుకూలంగా ఉన్నాయని విజయం తమదేనని, గట్టి నమ్మకంతో ఉన్నారు.

భూగర్భపు టెలివిజన్ కెమేరా

మాస్కో, సెప్టెంబర్ 23:— నూతిలోని రాయిని ఫోటోతీసి చూపగల కొత్తరకం టెలివిజన్ కెమేరాను సోవియట్ ఇంజనీర్లు తయారు చేశారు. వెలుతురు నిచ్చే సాధనం, ఫోటోగ్రాఫిక్ కెమేరాలతో పాటు ఈ టెలివిజన్ కెమేరాకు ఒక ఉక్కుపు సిలెండర్‌లో అమర్చబడింది. దీని వ్యాసం ఆరు సెంటి మీటర్లు మాత్రమే. పొడవు 150 సెంటి మీటర్లు.

నూతిలో ఈ సిలిండరును దింపినప్పుడు పైన వున్న వారికి నూతిలోవున్న వస్తువులు కనిపిస్తాయి. పైగా ఈ సిలెండరులోని కెమేరా 50 నలుపు, తెలుపు వర్ణ ఛాయా చిత్రాలను కూడా ఫోటో తీయగలుగుతుంది. నూతిబయటి నుండి కంట్రోల్ సిస్టంద్వారా దీనిని పని చేయిస్తారు. భూగర్భ శాస్త్రజ్ఞులకు, నానా సాంకేతిక నిపుణులకు ఈ యంత్రం చాల ఉపయోగకరం.

హామర్‌షెల్డ్ పరివార సభ్యుని శరీరంలో తుపాకిగుండ్లు

లండన్, సెప్టెంబరు 23:— శ్రీ హామర్‌షెల్డ్ మరణించిన విమాన ప్రమాదానికి గురిఅయిన ఒక అంగరక్షకుని శరీరంలో తుపాకిగుండ్లు కనుపించినవని అయితే, వీటిని ఏ ఆయుధం ద్వారా పేల్చినట్లూ రుజువు లేదనీ, లండను లోని రొడీషియా న్యాసాల్యాండ్ల హైకమీషన్ నేడు ప్రకటించింది.

ఈ ప్రకటనలో యింకా ఈ క్రింది వివరాలు తెలుప బడినవి:

"హామర్‌షెల్డ్ ప్రయాణంచేస్తున్న విమానంలోనే ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్న విషయం అందరికీ విదితమే. విమాన ప్రమాదంలో మందుగుండు సామాగ్రి పేలింది.

ఈ తుపాకీ గుండ్లను ఏ ఆయుధం నుండి పేల్చలేదన్నమాట తథ్యం."

హామర్‌షెల్డ్ అంత్యక్రియలకు శ్రీమతి విజయలక్ష్మి హాజరుకాగలరట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:— స్టాక్‌హోంలో హామర్‌షెల్డ్ అంత్యక్రియలకు భారత ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ హాజరు కాగలరు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రస్తుతం కైరోలో వున్నది.

హామర్‌షెల్డ్ అంత్యక్రియలు సెప్టెంబరు 28 న జరుపుతారు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య స్థితి

అమృతసర్, సెప్టెంబర్ 23:— పంజాబీసుబా ప్రతిపాదనకు వ్యతిరేకంగా నేటికి 40 రోజులనుంచి నిరశనదీక్ష సాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యస్థితి మరింత ఆందోళనకరంగా వున్నదని నేటి సాయంత్రం వెలువడిన ప్రకటనలో పేర్కొనబడింది.

ఆయన రక్తపుపోటు 8 పాయింట్లు తగ్గినది. ఇది చాలా ఆందోళన కరమైన సూచన అని డాక్టర్లు తెలియజేశారు.

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 23:— సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ మృతి రష్యావారు తమ ఆటలు యధేచ్ఛగా సాగించుకోడానికి అవకాశ మిచ్చిందని, ...

ఉభయ జర్మనీల ఉనికిని అంగీకరించాలి

పశ్చిమ జర్మనీకి అమెరికా సలహా

బెర్లిన్, సెప్టెంబర్ 23:— ఉభయ జర్మనీల ఉనికి 'వాస్తవమని', పశ్చిమజర్మనీ ఈ వాస్తవాన్ని అంగీకరించి తీరాలని, ఒక సాధికారమైన అమెరికా వర్గం నేడు ఇక్కడ పేర్కొన్నది.

బెర్లిన్‌లో కెన్నడీ ప్రత్యేక ప్రతినిధి శ్రీ క్లే గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒకసన్మానసభలో ప్రసంగిస్తూ ఆ వర్గానికి చెందిన అమెరికా ప్రతినిధి పై విధంగా పేర్కొన్నారు. తూర్పు జర్మన్లను అలక్ష్యం చేయడంకంటె వారితో సంప్రదింపులు జరపడం ద్వారానే జర్మనీ ఏకీకరణకు హెచ్చు అవకాశాలున్నవని అమెరికా ప్రతినిధి అన్నారు.

సోవియెట్ యూనియన్ తూర్పు జర్మనీతో వేరుగా శాంతి సంధి చేసుకున్న పక్షంలో బెర్లిన్‌కు అమెరికా సేనలను స్వేచ్ఛగా తరలించే అవకాశాన్ని గురించి ప్రస్తావించి ఆయన యితరుల జోక్యాలను సహించబోమని అన్నారు.

అనంతపురంజిల్లాలో వర్షాభావపరిస్థితి

పంటల పరిస్థితి అధ్వాన్నంగా వున్నట్లు వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 23:— అనంతపురం జిల్లాలో ఏదో కొద్ది ప్రాంతంలో తప్ప పంటల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నదని వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ విశ్వనాధ రెడ్డి నేడొక ఇంటర్‌వ్యూలో చెప్పారు.

రాయలసీమలో వర్షాభావానికి గురి అయిన ప్రాంతాలలో గత వారం పర్యటించి వచ్చిన శ్రీ విశ్వనాథరెడ్డి గుత్తి, తాడిపత్రి తాలూకాలు, కదిరి తాలూకాలో కొంత భాగం మినహాయించి మిగిలిన తాలూకాలన్నీ ఎండిపోయినవని చెప్పారు.

ఈ వారంలో వర్షం పడకపోతే పంటలన్నీ ఎండిపోతాయని కూడ ఆయన చెప్పారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని వర్షాభావ పరిస్థితులపై నివేదికల కోసం తాను అడిగానని, ఆ జిల్లాలనుంచి నివేదికలు అందగానే ఆ ప్రాంతాలలో తాను పర్యటన జరిపే విషయం ఆలోచిస్తానని శ్రీ రెడ్డి చెప్పారు.

విశాఖపట్నం జిల్లాలో వర్షాభావ పరిస్థితి తీవ్రంగా ఉన్నదని, ప్రభుత్వం వెంటనే దీనిపై శ్రద్ధ తీసుకోవాలని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఎం. ఎల్. ఎ. చెప్పారు.

విశాఖపట్నం జిల్లాలో చాల తాలూకాలు వర్షాభావంచేత దెబ్బతిన్నవని, పంటలకు కలిగిన నష్టంపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలుస్తున్నది.

హైదరాబాద్, సెప్టెంబర్ 23:— బావులు, చెరువుల మరమ్మతు చేసుకోడానికి గ్రామస్థులు ప్రభుత్వంపై ఆధారపడి ఉండక, స్వశక్తితో తమకు తామే ఈకార్యక్రమం నిర్వహించుకోవాలని రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ మొన్న ఉద్బోధించారు.

పంజాబ్ సమస్యపై ప్రధాని నెహ్రూతో మధ్యవర్తుల చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:— నిరాహారదీక్ష సాగిస్తున్న అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య స్థితి చాలా ఆందోళనకరంగా వున్న దృష్ట్యా పంజాబ్ సమస్యను అతి త్వరితంగా పరిష్కరించాలని కోరుతూ నేడు ముగ్గురు మధ్యవర్తులు ఒకరి తర్వాత ఒకరుగా ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపారు. శ్రీ నెహ్రూను కలుసుకొన్న మధ్యవర్తులలో మొదటి వ్యక్తి చౌధురి కర్తార్‌సింగ్. చర్చల అనంతరం కర్తార్‌సింగ్‌లో కొంత ఆశాభావం చిగురించినట్లు అగుపించింది.

శ్రీ నెహ్రూను కలుసుకున్న వారిలో రెండవ వ్యక్తి శ్రీ హెచ్. ఎస్. మాలిక్. తారాసింగ్ విశ్వాస పాత్రులలో ఈయన ఒకరు. పంజాబీ సుబా సమస్య పరిష్కారానికి ఈయన ఒక సూత్రాన్ని సూచించారుకూడా.

నేడు శ్రీ నెహ్రూతో సంభాషణలు జరిపిన చివరి వ్యక్తి పాటియాలా మహారాజా. ఆయన అంతకుముందే హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో 10 నిమిషాలసేపు సంభాషించారు.

ఈ విషయాలు యిలా వుండగా హోం మంత్రి శ్రీ శాస్త్రి పేరిట శ్రీ ఫతెసింగ్ నుంచి సీలువేసిన ఉత్తరం ఒకటి వచ్చింది.

పార్లమెంటు సభ్యుడు భగవంత్ రాయ్ ఒక ప్రకటన గావిస్తూ పంజాబ్ ముఖ్య మంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ రాజీనామా చేయాలని కోరుతున్నట్టు వెలువడిన వార్తపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు.

సర్దార్ కైరాన్ రాజీనామాచేసి పంజాబ్‌లో ప్రెసిడెంట్ పరిపాలనను ప్రకటించి, ఆ తర్వాత ప్రధాని నెహ్రూ ఆధ్యక్షతన హిందూ, సిక్కు నాయకుల మహాసభ ఒకదాన్ని జరిపితే పంజాబ్ సమస్య విషయంలో ఏదో పరిష్కారం అప్పుడు లభించగలదని భగవంత్‌రాయ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

కలకత్తాలో మృత్యుధూళిపాతం

కలకత్తా, సెప్టెంబర్ 23:— కలకత్తాపై అణ్వస్త్ర పరీక్షల ఫలితంగా మృత్యుధూళి పాతం మరింతగా హెచ్చినదని పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్య పరిశోధన సంస్థకు చెందిన శాస్త్రజ్ఞులు తెలియజేశారని పశ్చిమ బెంగాల్ ఆరోగ్య మంత్రి నేడు శాసన సభలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తోటలపెంపకంసంఘం

భారతప్రభుత్వంచే ప్రత్యేక గ్రాంటులు మంజూరు అయేసూచన

హైదరాబాద్, సెప్టెంబరు 23:— ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయాభివృద్ధి, తోటల పెంపకం సంఘానికి భారత ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటులు మంజూరుచేయగలదని తెలిసింది.

హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో ఇళ్ళలోని పెరటిదొడ్లలో తోటలు, కూరగాయల మొక్కలు పెంచడానికి ఈ సంఘం కృషి చేస్తున్నది. సభ్యులను కూడా విరివిగా చేర్చుకొనడానికి ఈ సంఘం యత్నిస్తున్నది.

కోల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి

రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!



న్యూ పెర్కిన్స్ పి-6 ఇంజన్లు

వెంటనే లభించును. వివరములకు:

బెజవాడ మోటార్ స్టోర్స్,

పి. బి. 84, :: విజయవాడ - 1

కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు

సింప్సన్ అండ్ కంపెనీ లిమిటెడ్‌కు అధికారముపొందిన డీలర్లు.

ఫోన్: 240 GRAMS: BEZMOTORS.

వెలువడింది
రెండవభాగం
తెలుగుతారలు

గోటెట సంకలనంలో
సినిమా తారల విశేషాలు, ఫోటోలు, చిత్రాలు
150 పేజీలు
MO ద్వారా అడ్రసు పంపండి

కనపడుటలేదు

జంపరంగి సన్నిబాబు.

పొ. 4½ అ. లు. వయస్సు 16 సం. లావుగా వుంటాడు. ఏజెన్సీ వాస్తవ్యుడు. 28—3—61 నుంచి కనపడటంలేదు. వీనిజాడ తెలిపి వప్పగించిన వారికి రు. 116/— బహుమతి యివ్వబడును.

జంపరంగి కొండయ్య.

కెండంగి గ్రామం, లగిసపల్లి బ్రాంచి ఆఫీసు, పాడేరుపోస్టు, విశాఖపట్నం.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

విజయవాడలో అనేక బానులున్న ఒకసంస్థకు అనుభవముగల ఉద్యోగులు ఆటోమొబైల్ కావలెను. వివరములకు బాక్సు నెం. 7407 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3

ఏజెంట్లు కావలెను

AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 255, MADRAS-1

NATHAN & Co., Tiruchirapalli-8.

అప్పులు

రు 300/— రు 600/— రు 1200/— వీలుకొరకు. రు. 1— రు 2— SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

పుస్తకములు

K. MANUBHAI CO. ANAND (KD)

EDUCATIONAL

A. T. & W. T. COLLEGE Pothurivaripalem, Guntur-1.

వినికిడి సాధనం

ఊరగాయలు

వినెగర్ (Vinegar) Murthy Pickles, Pickle Manufacturers, 9, Jatin Das Road, Calcutta-29.

అమ్మకము

అపూర్వమైన అవకాశం:

శ్రీ ప్లవనామ సంవత్సర
భాద్రపద శుద్ధ పూర్ణిమ
1961 సెప్టెంబరు 24, ఆదివారం
శుద్ధ పూర్ణిమ సా. 5—3 వరకు
పూ. భా. ఉ. 9—47 వరకు
వర్జ్యం సా. 6—34 నుండి 7—50 వరకు

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 24, ఆదివారం

లఘుపరిశ్రమాభివృద్ధి

ఆంధ్రప్రదేశంలో భారీ పరిశ్రమల అభివృద్ధికీ, ఖనిజోత్పత్తుల అభివృద్ధికీ కార్పొరేషన్లు నెలకొనినట్లుగానే లఘు పరిశ్రమల అభివృద్ధికికూడా ఒక కార్పొరేషన్ రూపు గైకొని పనిచేయ నారంభించడం సంతోషదాయకం.

హైదరాబాదులో మొన్న ఈ కార్పొరేషన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు నుడివినట్లు, భారీ పరిశ్రమలకంటె లఘు పరిశ్రమలే నిరుద్యోగ నివారణకు ఎక్కువగా తోడ్పడుతాయి. 30 కోట్ల రూపాయల పెట్టుబడితో స్థాపించబడిన ఈ పరిశ్రమలు 20 వేల మందికి పని కల్పించేవి కాగా, అదే పెట్టుబడితో స్థాపితమైన లఘు పరిశ్రమలు 50 వేల మందికి జీవనాధారం కాగలవని చెప్పిన మాట దేశాభ్యుదయకాంక్షులెల్లరూ జ్ఞాపక ముంచుకోదగిన అవసరం.

పారిశ్రామిక నైపుణ్యానికి ...

కూడా ప్రోత్సహింపదగిన లఘు పరిశ్రమలు నిర్ణయమౌతూ వుంటాయి. ఖనిజోత్పత్తుల అభివృద్ధికిసైతం ఒక కార్పొరేషన్ ఏర్పడివున్నదికనుక, ఈ రెండు కార్పొరేషన్ల సంయుక్త కృషి ఫలితంగా రాష్ట్రం సక్రమ మార్గాన పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతైనా అవకాశం వుంది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికై తృతీయప్రణాళికలో రు200 కోట్ల మేరకు పెట్టుబడులు సంకల్పించబడడమేమి, హైదరాబాదులో నెలకొల్పబడనున్న భారీ విద్యుత్పరికరాల యంత్రాగారానికి అనుబంధంగా 30 పరిశ్రమలు వెలసే అవకాశం ఉండడమేమి సంతోషించదగినదే. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కనుకూలమైన వాతావరణం సృష్టి అవుతూ వుండడం తృప్తిదాయకం. కాని, దీనిని భంగింపగల విరుద్ధప్రవృత్తులు తలయెత్తకుండా జాగరూకత వహించడం అవసరం.

ప్రయివేటు పారిశ్రామికులు, ప్రభుత్వము — ఈ ఉభయుల పరస్పర సహకారంతో కొనసాగవలసిన మహాకార్యమిది. అవరోధాలతో కూడిన సహకారం అభ్యుదయసాధకం కానేరదు. రాష్ట్రాభ్యుదయమే ఏకలక్ష్యంగా రూపొంది వీరి సహకారం నిర్నిరోధంగా కార్యసాధకం కావడమే కావలసినది.

శ్రీ హరి హనుమచ్ఛాస్త్రి ప్రతిభ

విజయవాడ సన్మాన సభలో పలువురి ప్రశంస

పాకిస్తాన్ రాజ్యాంగం

వచ్చేఏడాదిఆమలులోకిరాగలదని ప్రకటన

ధనం కోసం మోసం చేసిన వైనం

మోటారు డ్రైవరు అరెస్టు

హైదరాబాద్ లేఖ

కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన ★★★ వడపోత సంఘం నిష్పాక్షిక వైఖరి ★★★ అభ్యర్థుల నిర్ణయంలో స్త్రీలకు ప్రాధాన్యం ★★★ మధుర ఎ. ఐ. సి. సి. సమావేశాల హడావుడి ★★★ తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశాల "ప్రహసనం" ★★★ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహాలు

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తు ఫారాలను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నియమించిన వడపోత సంఘం సభ్యులు పరిశీలించడం పూర్తి అయింది. ప్రస్తుతం తెలంగాణా ప్రాంతం అభ్యర్థుల పరిశీలన జరుగుతున్నది. ఈ హడావుడిలో శ్రీ పల్లంరాజుగారికి తీరికంటూ లేదు. కాంగ్రెస్ అభ్యర్థు...

...స్థానం ఇవ్వాలని ఎ. ఐ. సి. సి. లోని మహిళా విభాగం వారు ప్రదేశ్ - కాంగ్రెస్ కమిటీలకు ఒక సర్క్యులర్ పంపారు. ఎ. ఐ. సి. సి. మహిళా విభాగానికి చెందిన కన్వీనర్ల సిఫార్సులను జాగ్రత్తగా పరిశీలించాలని ఈ సర్క్యులర్‌లో కోరబడింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ముగ్గురు మహిళా కన్వీనర్లు వున్నారు.

తెలంగాణాలో ఎవరు ఎవరితో చేతులు కలుపుతారన్నది అర్థంకాదు. ఈరోజు వున్న గ్రూపు రేపు ఉండదు. జిల్లాస్థాయినుండి జరుగుతున్నదిదే. ఒకప్పుడు పరిస్థితి యిలా వున్నా, తెలంగాణా కాంగ్రెస్‌వాదులందరు శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఏరిరువురిలో ఎవరో ఒకరి పక్కాన వుండిపోయారు. అయితే తెలంగాణా నాయకుల...

ఆరోపణలు

చక్కనింటిక్కూడా మాటొచ్చే...

చక్కనింటిక్కూడా మాటొచ్చే....

—రావూరి

సమాజాభివృద్ధికి మున్సిపాలిటీలబాధ్యత

రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ ప్రసంగం

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 23:— నేటి సమాజంలో పురపాలక సంఘాలు ప్రముఖపాత్ర వహించవలసి ఉన్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

ప్రజలలో పురపాలక సంఘాలు పౌరవిధులకు సంబంధించిన విజ్ఞానాన్ని కలుగజేయాలనీ, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ప్రజలకు కలుగజేయాలనీ శ్రీ సచార్ చెప్పారు.

భారత్ టాకీస్ ఆవరణలో మహబూబ్‌నగర్ పురపాలక సంఘం సమర్పించిన పౌర సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ సచార్ ప్రజాప్రతినిధులుగా పురపాలకసంఘసభ్యులకు అనమానమైన హోదా ఉన్నదన్నారు. వీధులలో దీపాలు, ...

మద్రాసు రాష్ట్రంలో 2500 మరమగ్గాలు

శ్రీ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

అమిత ఆందోళనకరమని డాక్టర్ల ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 23:—

సలాన్ నిర్బంధానికి ఫ్రెంచిబలాల యత్నం

అల్జీర్స్‌లోరహస్యసైనికోద్యమం హెచ్చరికలు వెలువడినవి

కాటంగాలో రెడ్‌క్రాస్ శకటాలపై కాల్పులు

హామర్‌షెల్డ్ మృతికి బ్రిటన్ బాధ్యత లేదు

ప్రభుత్వం చేకూర్చిన సహాయం

రాజమండ్రిలో నల్లమందు స్వాధీనం

గుంటూరులోని క్లబ్ పై దాడి: 8 మంది అరెస్టు

తోచినచర్యలు తీసుకుంటాం

కాటంగా సంలీనంపై కాంగో ప్రభుత్వ ప్రకటన

ఎలిజబెత్‌విల్, సెప్టెంబరు 22:—

మిత్రరాజ్య సమితి కాటంగా ప్రెసిడెంట్ మోయిసేఫోంబేతో యుద్ధ విరమణ ఒప్పందం కుదుర్చుకున్నమీదట కేంద్ర కాంగోలీస్ ప్రభుత్వం నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ మిగతా కాంగోనుండి విడిపోయిన కాంగోను తిరిగి సంలీనం చేయడానికై తనకు తోచిన చర్యలు తీసుకుంటానని తెలియజేసింది.

కేంద్ర కాంగోలీస్ ప్రభుత్వ రహస్య సమావేశం నేడిక్కడ జరిగింది. శ్రీ హామర్‌షోల్డ్ వంశ్మదార్థం జరుగుతున్న ప్రార్థనలకు ఇక్కడి మిత్రరాజ్య సమితి సిబ్బంది హాజరవుతున్న సమయాన ఈ రహస్య సమావేశం జరిగింది.

కాటంగాను సంలీనం చేయడానికై అవసరమైతే బలప్రయోగం జరుపాలని నిశ్చయించినట్లు కేంద్రప్రభుత్వ సభ్యులు మాట్లాడారు.

కాటంగాలో సమితి సేనపై దాడి

ఇండియా విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి వ్యాఖ్య

ఢిల్లీ, సెప్టెంబరు 22—

కాటంగాలో మిత్రరాజ్య సమితి సేవలపై దాడిచేయడంగానే పెద్ద పెట్టున వున్నవార్తలు చేసుకుని జరిపివేస్తేదని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు ఇవాళ వ్యాఖ్యానించారు. మిత్రరాజ్య సమితి ఒక్కప్రయోగానికి పూర్తిగా సమర్థనీయమే! నమ్మదగినదే! అయినప్పటికీ ఇటువంటి సంఘటనలు ఎదురైనప్పుడు ఎలా వ్యవహరించాలో ముందుగానే నిర్ణయించుకోవడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

విశాఖపట్నంలో రేడియో ఐసోటోప్ లేబరేటరీ యూనిట్

అణుశక్తి సంఘం నెలకొల్పనున్నట్లు వైస్-ఛాన్సలర్ డాక్టరు ఎ. ఎల్. నారాయణ వెల్లడి

గుంటూరు, సెప్టెంబర్ 22:—

వైద్యశాలకు, శాస్త్రశాలకు అత్యంత ఉపయోగకరమైన "రేడియో ఐసోటోప్ లేబరేటరీ యూనిట్"ను విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో నెలకొల్పడానికి ట్రాంబేలోని అణుశక్తి సంఘం— నిశ్చయించినదని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ వేడిక్కడ చెప్పిందారు.

గుంటూరు మెడికల్ కాలేజిలో త్వరలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటు చేయడం చాలా అవసరమని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ముందుకు వచ్చే బడ్జెటుకు తగిన గ్రాంటులు యివ్వగలదని ఆశిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

నేటి సాయంత్రం ఈక్కడ మెడికల్ కాలేజి కోర్సును ప్రారంభిస్తూ వైస్—ఛాన్సలర్ ఆనతికాలంలో ఈ విద్యాసంస్థ సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు. రాష్ట్ర వైద్యశాఖ తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ ఏ. టి. ఎం. అబ్దుల్ కాదర్ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగన్నాథ రెడ్డి స్వాగతం చెబుతూ కళాశాల, జనరల్ హాస్పిటల్ చేయి చేయి కలిపి పనిచేస్తున్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సాంకేతికమైన విద్యను సాధించడానికి ఆంధ్ర భాష పరిపుష్టం చాలా అవసరమని, వసారి న్యాయశాస్త్రంనుంచి కాలేజీలనుంచి వచ్చే విద్యార్థులు మంచి ఆంధ్ర భాషా పరిజ్ఞానం అలవరుచుకోవాలని చెప్పారు. గుంటూరు బల్ల పెద్దలో అగ్రగామి అయిన ప్రాంతమని, పనిచేసే మంది కాలేజీ విద్యార్థులు గుంటూరు జిల్లాలో వున్నారని ఆయన అన్నారు.

కళాశాల హాస్టలుమంది లోపా రాకపోకలకు విద్యార్థినీ, విద్యార్థులు చాలా కష్టపడుతున్నారని రెండు మాడు నెలలలోనే వారికి ప్రత్యేకంగా కాలేజీ బస్సులు ఏర్పాటు చేయగలవని వెల్లడించారు. కళాశాల విద్యార్థులు తరువాత "పెళ్లి చూపులు" నాటకం ప్రదర్శించారు.

67వ కాంగ్రెసు మహాసభ

వాయిదా వేయాలని ఆహ్వాన సంఘాధ్యక్షుడు సూచిస్తారా?

పాట్నా, సెప్టెంబరు 23—

పాట్నాలో జనవరిలో జరుగవలసిన 67 వ మహాసభలకు ఎన్నికలు జరిగేవరకువాయిదా వేయాలని, వాయిదావేయటకుదరని పక్షములో మహాసభలనుబీహారులో కాక మరెక్కడైనా జరుపాలి అప్యాయనసంఘం అధ్యక్షులు శ్రీ ఎ కృ ఆన్సారీ కోరగలరని వే డిక్కడ తెలిసింది.

కాంగ్రెసు వాదుల దృష్టిలో శ్రద్ధ ఎన్నికల మీదనే కేంద్రీకృతమై వుండటంచేత కాంగ్రెసు మహాసభలకు సంబంధించిన విధి వేకరణ, ఇతర పనులు చాలా వ్యర్థంగా మాత్రమే జరిగివుని అభ్యాసనసంఘం ఉపాధ్యక్షుడు పండిట్ రాజేంద్ర ప్రసాద్ (శ్రీ ఆన్సారీకి లేఖ వ్రాశారు.

కాంగ్రెసు మహాసభకుసంబంధించిన పనులలో ఎవరూ శ్రద్ధ తీసుకోవటంలేమి, అభ్యాసనసంఘం కార్యాలయం మని పరివేకైనా అప్పగించవలసిందిగా కోరుతున్నామని, కూడా ఆయన వ్రాశారు.

పంజాబ్ సమస్య పరిష్కార కృషి

శ్రీ కాష్మీతో మధ్యవర్తుల చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:—

పంజాబ్‌సమస్య పరిష్కారానికి మధ్యవర్తుల కృషినేడు మళ్లీ ప్రారంభమైంది. శ్రీ హెచ్. ఎస్. మాలిక్, శ్రీ మౌలిచంద్రశర్మ, శ్రీ జె. జె. సింగ్,నేడు ఒకరి తరువాత ఒకరుహోంమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొని చర్చించారు.

ఈ చర్చలనిమిత్తం, శ్రీ శాస్త్రి తనజెంగుశారు ప్రయాణాన్ని వాయిదాపేసుకొనడంతో పంజాబ్ సమస్య పరిష్కారం కాగలదన్నఆశాభావం మళ్ళీ కలిగింది.

హంగేరీ ప్రతినిధితో మొరార్జీభేటీ

బుడాపెస్ట్, సెప్టెంబరు 22:—

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వేటి ఉదయం హంగేరీ ప్రధాని జానోస్‌కాదార్‌ను కలుసుకున్నట్లుహంగేరియన్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

హంగేరి ప్రభుత్వ అభ్యాసంపై ఆయన నిన్నటినుండి హంగేరీలో పర్యటిస్తున్నారు.



గుంటూరులో మెడికల్ కాలేజీ కోర్సులకు శుక్రవారంనాడు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. దీనిలో శ్రీ విస్సా అప్పారావు గారిని, కాలేజీ విద్యార్థినితో ముచ్చటిస్తున్న వైస్ ఛాన్సలర్ శ్రీ ఎ. ఎల్. నారాయణ గారినీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ శ్రీ అబ్దుల్ ఖాదర్ గారినీ చూడవచ్చు

కాటంగాలో యుద్ధ విరమణకు ఒత్తిడి

బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి ద్వారానే జరిగిందని మాస్కో రేడియో ఆరోపణ

లండన్, సెప్టెంబరు 23:—

ప్రెసిడెంట్ షోంబేతో కాటంగాలో యుద్ధవిరమణ చర్చలను ఏర్పాటు చేయవలసినదిగా సమితి సైన్యాధికారులను బ్రిటిష్ ఉపవిదేశాంగమంత్రి లార్డ్ లాన్స్‌డోన్ స్వయంగా ఒత్తిడిపెట్టారని మాస్కో రేడియో నేడు ఆరోపించింది.

ఎన్‌డోలా యుద్ధవిరమణ నంధిని చేసుకొని సమితి లొంగిపోయిందని కూడా మాస్కో రేడియో అన్నది.

"కీలుబొమ్మ షోంబే యిప్పుడు కాటంగా నుంచి సమితి సేవలప్పిళ్ళాళ్‌చేసిపోవాలని కోరడంలో ఆశ్చర్యం ఏమీ లేదు! ఈ కీలుబొమ్మలను రెండు సంఘటనలు కాపాడాయి. మొదటిది: కాంగోలో కాటంగా విలీనీకరణ కోరుతున్న కేంద్ర ప్రభుత్వానికి సహాయంచేసే అభిప్రాయం ఏమాత్రం లేకుండానే సమితి సైనికదర్యకు దిగడం.

రెండవది:కాటంగాస్వాతంత్ర్యవాదులకునహాయాయికులేనియున్నట్లు సత్ప్రవర్తనా పుత్రులు పూర్తి కోవడం. బ్రిటిష్ పాలకవర్గాలే ఈవిషయంలో ఎక్కువగా [illegible] ప్రదర్శించాయి" అని కూడా మాస్కో రేడియో అన్నది.

కాలుబా శరణార్థులపై షోంబే ఆరోపణ

ఎలిజబెత్‌విల్, సెప్టెంబరు 23:—

కాటంగా శత్రువైన సమితి మూలంగానే తన సైనికులు 40వేల మందిని బాలుబా తెగ శరణార్థులు చంపి భక్షించడం జరిగిందని కాటంగా ప్రెసిడెంట్ మోయిసే షోంబే తపయింటివద్ద పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ చెప్పారు.

సమితి సైనికులు పూర్తిగా కాటంగా నుంచి వైదొంగేవరకు తాను విశ్రమించబోమని శ్రీ షోంబే అన్నారు.

3000 మంది బాలుబాలు పుష్ప సమితి శిబిరం చుట్టూ గస్తీచర్యలకు పోలీసులను తాను పంపిస్తున్నానన్నారు.

ఓబియన్‌స్థానే మరొకరు?

న్యూయార్క్, సెప్టెంబరు 22:—

కాటంగాలోని సమితి ప్రతినిధి డాక్టర్ కోనార్ ఓబ్రియన్‌ను పిలిపించి వేస్తున్నారన్న వార్తనిజం కాదని సమితి ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

సమితిలోని తదితర ఉద్యోగులవలెనే ఓబ్రియన్‌ను బదిలీచేసే అవకాశాలు పున్నప్పటికీ ప్రస్తుత పదవినుంచి ఆయనను తప్పించే ఆలోచన ఏదీ లేదని కూడా తత్ప్రతినిధి అన్నారు.

తూర్పు యూరప్ దేశాల వ్యాగానం

లియొపోల్డ్‌విల్, సెప్టెంబరు 21:—

స్టాన్లీవిల్ నుంచి క్రిందటి వారంలో తమ రాయబారి కార్యాలయాలను యిక్కడకు మార్చిన తూర్పు యూరప్ దేశాలనుంచి ఒకండింకు ప్రతినిధులు వెళ్ళిపోయారు.

శ్రీ షోంబేతో సారడానికి అవసరమైతే తూర్పు యూరోపియన్ దేశాలనుంచి ఒకండింకు ద్వారా సైనికసహాయం పొందానే గితెంగా వర్గం వాదిస్తున్నది.

అదేలా పరం అప్పుడే జనరల్ మొబుట్టూ సేనలనుకాటంగాకుపంపడానికి సన్నద్ధవవాయత్నం చేస్తున్నది.

సమితికి నాల్గో విమానాలు

అస్సాం, సెప్టెంబరు 22:—

కాంగోలోని సమితి బలాలను పెంచితకానికి నీలుగా రెండు సి—119 తరగతి రవాణా విమానాలను, హెలికాప్టర్లను పడిపే సైల్యాను పంపడానికి నార్వే అంగీకరించింది. కాంగోలో నార్వేజియన్ సైనిక, వైమానికోద్యోగులు 113 మంది వున్నారు

పాడ్రెస్ జూలియన్ అస్వస్థత

ఎస్‌డోలా, ఉత్తర రోడీషియా,

సెప్టెంబరు 22:—

శ్రీ హామర్‌షెల్డ్ ప్రయాణం చేసిన విమానం కూలిపోయిన రోజున అందులో ప్రతికి బయటి పడ్డ సార్జెంట్ హారీ జూలియన్ "చాలా అస్వస్థతగా" వున్నారని, ఎన్నో 48 గంటలలోపు ఆయన పరిస్థితి తేలిపోగలదని ఎన్‌డోలాలో ప్రభుత్వం అనుబంధ ఉద్యోగులు అన్నారు.

కెన్నెడీకి భగవద్గీత

ఇండియా రాయబారిచే సమర్పణ

వాషింగ్టన్, సెప్టెంబరు 22:—

అమెరికాలో కొత్తగా నియమింపబడిన ఇండియా రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ప్రెసిడెంట్ కెన్నెడీకి 'భగవద్గీత' గ్రంథాన్ని బహూకరించారు. వాషింగ్టన్‌కు రాయబారిగా వచ్చినతరువాత శ్రీ బి. కె. నెహ్రూ ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకొని అధికారపత్రాలను అందజేసినందర్భంలో ఈ గ్రంథాన్నియ్యారు.

కెన్నెడీని కలుసుకున్నతరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తమ సమావేశం ఆహ్లాదకరంగా వున్నదని శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

శ్రీ బి. కె. నెహ్రూ అంతకుముందుఆర్థిక వ్యవహారాల కమిషనర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే.

కెన్నెడీతో తనకు సుమారే పరిచయం గలదని, కాబట్టి రాయబారిగా తన నియామకం ఆయనకు సచ్చి వుండవచ్చునని అన్నారు.

గ్రేమికోతో బ్రిటిష్ విదేశాంగ మంత్రి చర్చలు

మి. రా. సమితి న్యూయార్క్, సెప్టెంబరు23:

బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ వచ్చేసోమవారం నాడు సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోను కలిసికొని ఆయనతో సంభాషణలు జరుపవలసిందని బ్రిటిష్ వర్గాలవారు నిన్నటి దినం ఇక్కడ అన్నారు.

దొంగసారా కలిగివున్న నేరం

హైదరాబాద్, సెప్టెంబరు, 22:—

హైదరాబాద్ సిటీ దివితీయ మేజిస్ట్రేటు శ్రీ జగన్నాథరావు ఎక్సైజ్ చట్టంక్రింద దొంగసారాను కలిగియున్న నేరానికి గాను మహమ్మద్ ఘాట్ అనే వానికి 15 రోజులు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ముద్దాయి వద్ద 7 గ్యాలన్ల దొంగసారా పట్టుబడింది.

సిమెంటు ధరలలో పెరుగుదల ఉండదు

ఢిల్లీ వర్గాల విశ్వాసనీయవార్త

ఢిల్లీ, సెప్టెంబరు 23:—

టారిఫ్ కమిషన్ సిఫారసు చేసిన మేరకు సిమెంటుధర పెంచటం జరగదని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

బొగ్గుధర, వేతనాలు రవాణా ఛార్జీలు పెరగటంచేత భారం అయినప్పుడు బయట కాగానే సిమెంటు ధర బ్యాగుకు రు. 10 పెంచాలని గ్రాసిమ్ కమిషన్ సూచించింది.

ఈ కమిషన్ సూచించిన పద్ధతిలో ధర పెంచితే ఏడాదిన ప్రభుత్వానికిరూ. ప్రాజెక్టుల ఖర్చు చాలా పెరిగి పోతుందని ప్రభుత్వంభావిస్తున్నట్లు తెలిసింది. రాజధాని విస్తరాలలో గృహ నిర్మాణ కొరతా ఉన్నందున సిమెంటుధర పెంచడం భవన నిర్మాణ వ్యయం పెరుగుటానికి కూడా కారణమవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

భవన నిర్మాణ వ్యయం పెరుగకుండానిమెంట్ ధరను పెంచడానికి వీల్లుజేదనీ కరికిలించి నిమిత్తం వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకు టారిఫ్ కమిషన్ ఛైర్మన్‌కు మధ్య గత రెండు నెలలలో చర్చలు జరిగినవి. సిమెంటు ధర నిర్ణయించే సందర్భంలో పరిశ్రమకు ఎక్కువయ్యింది కలుగకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వ నిర్ణయం ఒకటి రెండు వారాలలో ప్రకటించబడుతుంది.

రష్యా నుంచి నేపాల్‌కు హెలికాప్టర్లు

తంత్రతింపులు ప్రారంభం

ఖాట్మండు, సెప్టెంబరు 23:—

సోవియట్ యూనియన్‌వద్ద హెలికాప్టర్లను కొనడానికి నేపాల్ ప్రభుత్వం సంప్రతింపులు ప్రారంభించినదనీ, అయితే వీటి ఖరీదు చెల్లించే పద్ధతిపై ఇంకా ఒక అభిప్రాయం కుదరలేదనీ, దీనిని పరిష్కరించుకొనేపో ఖాట్మండు సంప్రతింపులు నడుస్తున్నాయనీ, అయితే ఈ హెలికాప్టర్లను నేపాల్ ప్రభుత్వం ఎందుకు వినియోగిం చుకో చూస్తున్నదీ తెలియరావడంలేదనీ నేటి ఉదయం స్థానిక పత్రికలు ప్రకటించాయి.

సమితి కార్యదర్శి ఎన్నిక సమస్య

(1 వ పేజీ తరువాయి)

వ్యక్తులను వాళ్ళలు సూచిస్తున్నాని. సమితి భద్రతామండలి ఎన్నికకు సంబంధించిన అంతిమ నిర్ణయం విషయంలో భారత ప్రతినిధివర్గం అంగీకారం లేదనే ఎట్టిపరిస్థితులలోనూ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడానికి వీలుకల్పించే ప్రయత్నం చేయడానికి కూడా కారణమవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

భవన నిర్మాణ వ్యయం పెరుగకుండానిమెంట్ ధరను పెంచడానికి వీల్లుజేదనీ కరికిలించి నిమిత్తం వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకు టారిఫ్ కమిషన్ ఛైర్మన్‌కు మధ్య గత రెండు నెలలలో చర్చలు జరిగినవి. సిమెంటు ధర నిర్ణయించే సందర్భంలో పరిశ్రమకు ఎక్కువయ్యింది కలుగకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వ నిర్ణయం ఒకటి రెండు వారాలలో ప్రకటించబడుతుంది.

లిబియా సూచన

మిత్రరాజ్య సమితి, సెప్టెంబరు 23:—

హామర్‌షెల్డ్ శాశ్వత వారసుని ఎన్నికకుగాను భద్రతా సంఘంలో తీర్మానాల ప్రవేశపెట్టడం వరకు చేపడుతుండడం సమితి సెక్రటేరియట్ తాత్కాలిక నాయకత్వం విషయాన్ని జనరల్ అసెంబ్లీ చర్చకు ప్రత్యక్షంగా నివేదించాలని లైబీరియా విజ్ఞప్తిచేసిన అనేక ఇతర దేశాలలో పాటు సూచించినట్లు తెలుస్తున్నది. వేర్వేరు జాబితాను పరిశీలించడానికి తీరుబాటు లేకపోవడంవల్ల సమితి సభ్యదేశాలవారు సీక్రటరీ జనరల్ శాశ్వత వారసుని ఎన్నిక విషయంలో ఏ నిర్ణయానికీ రాలేకపోయారు. అయితే ఈ విషయంలో ఒక ఏకాభిప్రాయం కుదరగలదని, ఆ ఏకాభిప్రాయం ఆధారంగా ఒక తీర్మానాన్ని రూపొందించడం సులభసాధ్యమవుతుందని ఆశిస్తున్నట్లు లిబియా ప్రతినిధి ఒకరు అన్నారు.

ఆసియా ఆర్థిక నిపుణుల మహాసభ

సెప్టెంబరు 26వ తేదీనప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:—

సెప్టెంబరు 26 వ తేదినుంచి ఇక్కడ ప్రారంభం కాబోవు ఆసియా ఆర్థిక నిపుణుల మహాసభలో భారతీయ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా చేస్తారు. ఈ మహాసభకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవంచేస్తారు.

ప్రొఫెసర్ పి. సి. మహలానోబిస్, ఆర్థికాభివృద్ధి సంస్థ డైరెక్టరు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, స్కూల్ ఆఫ్ ఎకనామిక్ థింకింగ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. ఎస్. లోకనాథన్, బొంబాయి విశ్వవిద్యాలయంలో ఆగ్రికల్చరల్ ఇకనామిక్స్ ప్రొఫెసర్ దంత్వాలా, ప్రణాళికాసంఘం సెక్రటరీ శ్రీ వి.సుబ్రహ్మణ్యమ్ వంటి ఎకనామిక్స్ నిపుణులు ఈ సభలో పాల్గొంటున్నారు.

ఆయుర్వేద కళాశాల విద్యార్థుల సమ్మె

ముఖ్యమంత్రికి మెమోరాండం

(మా ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23—

గత 5 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నేడు కళాశాల నుంచి ముఖ్యమంత్రి వివాసగృహం వద్దకు పూరే గుంపుగా వెళ్ళారు.

గ్రిల్ గేట్స్‌వద్ద పోలీసులు వారికి అడ్డుకొని వారిని లోపలకు ప్రవేశించనీయలేదు. అయితే విద్యార్థి ప్రతినిధులు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి ఒక మెమొరాండం సమర్పించడానికి అనుమతించారు. ఆయుర్వేద కళాశాలను కార్యదర్శిని కలిసికోవలసిందిగా ముఖ్యమంత్రి విద్యార్థి ప్రతినిధులకు చెప్పారు.

తాత్కాలిక నాయకత్వానికి సంబంధించిన ఇబ్బందుల విషయంలో జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం రెండు ముఖ్యమైన సందర్భాలలో తన అధికారాన్ని వినియోగించిందని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్లీవర్‌ర్క్ విట్టబినం విదేశ పత్రికా విలేకరుల విందులో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంలో గమనార్హం.



పోర్చుగల్‌తో దౌత్యసంబంధాల విచ్ఛిత్తికి సెనెగాల్ సంకల్పం

సమితి జనరల్ అసెంబ్లీ ప్రకటన

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబరు 23:—

సెనెగాల్ విదేశాంగమంత్రి శ్రీ దౌడాపియమ్ నిన్న మధ్యాహ్నం సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ కొత్తగా స్వాతంత్ర్యం పొందిన తనదేశం పోర్చుగల్‌తో దౌత్యసంబంధాలు త్రెంచివేసి కొంటున్నదని ప్రకటించారు.

ఆఫ్రికన్ దేశాలకో ప్రత్యేకించి అంగోలాలో పోర్చుగల్ పెత్తనం ఇంకా సాగుతూ ఉండడాన్ని ఆయన వివిధంగా విమర్శించారు కూడా.

దక్షిణాఫ్రికా అమలుపెడ్తున్న జాతివివక్షిత విధానాలను శ్రీ పియమ్ తీవ్రంగా ఖండించారు.

"పోర్చుగల్‌వంటి దేశాలు ఆఫ్రికన్ ప్రజల స్వాతంత్ర్యాన్ని స్వయం నిర్ణయ హక్కులను తొక్కిపెట్టడమేకాక వాటిని మరింత పెత్తనాన్ని ఇంకా పెట్టడానికి కొపసాగిస్తున్నవి. పోర్చుగల్, దక్షిణాఫ్రికాలను సమితి జనరల్ అసెంబ్లీనుంచి బహిష్కరించవలసిందిగా మేము కోరుతున్నాము" అని అన్నారు శ్రీ పియమ్.

సెనెగాల్ విదేశాంగమంత్రి కటువుగా, నిర్మొహమాటంగా చేసిన ఈ ప్రకటనకు జనరల్ అసెంబ్లీలో రెండుసార్లు కరతాళధ్వనులు చెలరేగినవి.

దొంగసారా కలిగివున్న నేరం

హైదరాబాద్, సెప్టెంబరు, 22:—

హైదరాబాద్ సిటీ దివితీయ మేజిస్ట్రేటు శ్రీ జగన్నాథరావు ఎక్సైజ్ చట్టంక్రింద దొంగసారాను కలిగియున్న నేరానికి గాను మహమ్మద్ ఘాట్ అనే వానికి 15 రోజులు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ముద్దాయి వద్ద 7 గ్యాలన్ల దొంగసారా పట్టుబడింది.

సౌందర్య ప్రకాశారంభం

సింథాల్ యిందున్న అద్భుత క్రిమినిరోధకమైన జి-11* శక్తివుయొక్క సున్నితమైన చర్మమును దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలదీ క్రిముల బారి నుండి కాపాడును....ఉక్కపోతను, బట్టరాపిడివల్ల చర్మము రేగుటను తదితర చర్మ పొడలను పోగొట్టి, నిరోధించును ....ఆమెను ఇప్పుడు రక్షించును పురియు సింథాల్ వాడే కాలమందంతము సౌందర్యవతిగా పెరుగుటకు సర్వదా ఆమెకు సహకరించు.

మనోల్లాసకరంగా పరిమళమొనర్చు బడిన, కళ్లకు హాని చేయని సింథాల్ చాలా సౌమ్యమైనది. అది తుషారపర చుహా రక్షణనిచ్చును.

సొగసు గలిగించే సబ్బు, దుర్గంధమును తొలగించుట కూడా

అధిక పరిమళతకున్న సంపూర్ణ నైరక్షణ కోసం జి-11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి. మనోహరమైన సువాసనగలది, దుర్గంధమును తొలగించునది మరియు శుభ్రకరమైనది—శిశువుకు వరమ్ర పాదము.

*"జి-11-ఏమిటి"? అనే ఉచిత సచిత్ర పుస్తకముల కోసం, గోద్రెజ్, బొంబాయి-12కి వ్రాయండి.

గోద్రెజ్ తల సూనెలో కూడా జి-11 వున్నది

గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

PUBLIC APPOINTMENTS

RAILWAY SERVICE COMMISSION, MADRAS

Employment Notice No. 11/61/1023

APPLICATIONS are invited for the following posts on the Southern Railway:—

Category: I—Apprentice Assistant Commercial Inspector in Scale Rs. 205-280. (Stipend during training Rs. 100-105, subject to revision. 4 Posts. **Age:** Between 20 and 24 years on 1-10-1961. **Qualifications:** Graduate with a degree in Law. Selected candidates will have to undergo training for 2 years, on successful completion of which they will have to execute an agreement that they will serve the Administration for atleast 5 years or, in default, pay the emoluments received by them, together with the cost of training, as may be assessed by the Administration.

Category: II—Apprentice Fireman Grade 'A' in Scale Rs. 75-105. (Subject to revision). Stipend Rs. 60/- per mensem during the training period of 2 years. 130 Posts, for the following Divisions:—Madras. 74, Guntakal: 53, and Madura: 12 (23 Posts reserved for **Scheduled Castes** and 2 for **Scheduled Tribes**). Candidates must specify on the top of the front page of the Application Form the Division for which they desire to be considered, failing which their applications are liable to be rejected. Candidates selected for a particular Division are liable to be absorbed elsewhere on the Southern Railway in the event of there being no vacancy in that Division at the time they successfully complete their apprenticeship. **Age:** Between 16 and 20 years on 1-10-1961. **Qualifications:** Passed Matriculation or its equivalent examination. **Height:** 5' 4". **Chest Measurement:** 30" (unexpanded). **Eye-sight:** Normal, without glasses.

Category: III—Apprentice Mechanic (Chargeman 'C' Grade). Stipend Rs. 67/- in Scale Rs. 55-67, (Subject to revision), during the training period of one year. 4 Posts. (One Post reserved for **Scheduled Castes**). **Age:** Between 18 and 25 years on 1-10-1961. **Qualifications:** Diploma in Mechanical/Electrical Engineering or its equivalent. Candidates with previous experience in workshops preferred. Selected candidates should furnish a cash Security deposit of Rs. 50/- and execute an agreement. No guarantee of employment can be given but, on successful completion of training, the apprentices are likely to be appointed as "Chargeman 'C' Grade" in scale Rs. 205-280 to the extent vacancies are available.

Category: IV—Staff Nurse (Woman) in Scale Rs. 150-280. 33 Posts (6 Posts reserved for **Scheduled Castes** and 2 for **Scheduled Tribes**). **Age:** Between 20 and 30 years on 1-10-1961. **Qualifications:** Must have passed Sick Nursing Examination under Part I Section 'A' of the Register of Nurses maintained under the provision of the Madras Nurses and Midwives Act, 1926 or its equivalent, and the Midwifery Examination and Registered. Candidates with previous experience preferred. Experience in Operation Theatre and in rural areas will be considered as additional qualifications.

Category: V—Assistant Station Master (Traction) in Scale Rs. 130-212. (Stipend Rs. 130/- fixed per mensem during the training period of 9 months). 3 Posts. (One Post reserved for **Scheduled Castes**). **Age:** Between 18 and 25 years on 1-10-61. **Qualifications:** Diploma in Electrical Engineering. Selected candidates should furnish a cash Security deposit of Rs. 300/- and execute an agreement.

Category: VI—'X' Ray Technician in Scale Rs. 110-200. 4 Posts (One Post reserved for **Scheduled Castes**). **Age: Not** more than 35 years on 1-10-1961. **Qualification:** Passed Matriculation or its equivalent examination with Physics as Optional subject and trained in 'X' Ray at Bernard Institute of Radiology or recognised Institute of Radiology and should possess a Diploma. Certificates issued by recognised Institutions like Vellore Medical College will be accepted in lieu of the Diploma. Candidates who have passed Intermediate with Science and trained in 'X' Ray at Bernard Institute of Radiology or recognised Institute of Radiology and possessing Diploma will be appointed as 'X' Ray Technician in Scale Rs. 150-300. Women candidates are also eligible.

Category: VII—Cash Counter in Scale Rs. 110-180 in the Cash and Pay Offices at Trichinopoly or Madras. 4 Posts (2 Posts reserved for **Scheduled Castes**). **Age:** Between 18 and 25 years on 1-10-1961. **Qualifications:** Passed V Form. Selected candidates should furnish a cash Security deposit of Rs. 750/- and execute an agreement.

2. The number of vacancies in each category is provisional and may vary according to exigencies.

3. The upper age limit is relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes for all categories. For Categories IV to VII, it is also relaxable upto 40 years for Reservices and bonafide displaced persons and, in the case of War Service candidates upto the extent of War Service and subsequent Military Service in continuation of War Service rendered, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates. For Categories I to III, this relaxation in age limit is upto 30 years only.

4. For Categories III to VI, if candidates with the requisite qualification and/or experience are not available from Scheduled Caste/Scheduled Tribe communities, the same will be relaxed at the discretion of the Commission, if the candidates are otherwise well qualified.

5. Applications should be on the prescribed form obtainable in person on payment of Rupee One (25 Naye Paise for Scheduled Castes, Scheduled Tribes and Displaced Persons) from important **Railway Stations** and should reach the Secretary, **Railway Service Commission, 16/31, Eldams Road, Teynampet, Madras-18,** before 5 p.m. on 23-10-1961. Candidates can apply on Application Forms of any of the four Railway Service Commissions (and not on Application Forms of Railway Administrations). **Application Forms are not stocked and sold in the Commission's office and candidates should not therefore address the Commission for Application Forms.** Candidates must attach to their applications (i) one untouched passport size copy of their recent photography, duly signed by them, failing which the applications are liable to be rejected; (ii) a statement showing details of previous service and experience, if the applications are for Categories I & III to VII; (iii) a self-addressed and **stamped** (15 Naye Paise) envelope: and (iv) another self-addressed **unstamped** envelope of oblong size (9 x 4 inches).

6. The number of this Employment Notice and the particular category for which the application is being sent should be superscribed on the covers containing the Applications.

7. **Any form of canvassing will disqualify a candidate.**

రేడియో

సోమవారం, సెప్టెంబర్ 25
శక 1883 ఆశ్వయుజ 3

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని : శ్రీశైల మల్లికార్జున సుప్రభాతం, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 భీమ్‌సేన్ జోషి : ఖయాల్ తోడి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ : రాగ్‌యమన్, 8—45 ప్రసార సమాప్తి., మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 1—00 ఎం.డా బలరామ శర్మ : వేణువు, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి., సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమము (హిందీ), 7—00 తె. వా., 7—15 ఇక్బాల్ కా కలమ్ : షాజా అహ్మద్, 7—30 ఎస్. పినాకపాణి, పి. కుప్పుస్వామి : వయొలిన్, కలూరి ఎస్. ఆర్. కృష్ణమోహనరావు : మృదంగం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9—45 అమరభారతి—గేయకవితా మాధురి, సంస్కృత సాహిత్య సంచిక, సంపాదకులు : డా. దివాకర్ల వెంకటావధాని, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 49.02 మీ

విజయవాడ 357.1 మీ

మద్రాస్ – ఎ 416.7 మీ

మద్రాస్ – బి 211.3 మీ

విజయవాడలో గాంధిజయంతి సన్నాహాలు

నర్సాపురం న్యాయవాది మృతి



ఈ నెల 17 వ తేదీన విజయవాడలో శ్రీ శివలెంక బసవయ్య శాస్త్రిగారికి సన్మానం జరిగిన సందర్భంలో శ్రీ వి.ఆర్.జి.కె.ఎమ్. ప్రసాద్ (ముక్త్యాలరాజా)గారు శాస్త్రిగారికి సువర్ణకంకణం తొడుగుతున్న దృశ్యం

మదాం కామా శతజయంతి

ఢిల్లీ, తదితర పట్టణాలలో ఉత్సవాలు

ఢిల్లీ, సెప్టెంబర్ 23:— మదాంభికాజీకామా శతజయంతి ఉత్సవాలు సెప్టెంబర్ 24 న దేశమంతటా జరుపుతారు. ఈమె భారతదేశంలోను, విదేశాలలోను భారత దేశ స్వాతంత్ర్యానికి పోరాడిన మహిళ.

ఈ సందర్భంగా ఢిల్లీలో ఒక బహిరంగసభ ఏర్పాటు చేస్తారు. శ్రీమతి ఇందిరా గాంధీ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

మదాం కామా జ్ఞానకార్థంతంతి తపాలాశాఖ ప్రత్యేక తపాలా బిళ్ళలను విడుదల చేస్తుంది. 1962 జనవరి 24 న ఈబిళ్ళలు అమ్మడం ప్రారంభిస్తుంది.

భారత దేశంలో మహిళల విశ్వవిద్యాలయాల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతిలక్ష్మీ మీనన్ నిన్న ఒక విజ్ఞాపన చేశారు. అన్ని రాజకీయ పక్షాలు, అన్ని మహిళాసంస్థలు ఈఉత్సవాలను ఉచితరీతిని దేశమంతటా జరపాలని అఖిలభారతమహిళా సమావేశం విజ్ఞాపన చేస్తున్నదని తెలియజేశారు.

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయ సమస్య

కటంగా స్వాధీనానికి కాంగో ప్రభుత్వం నిర్ణయం

గుంటూరు వైద్య కళాశాలలో ఇతోధిక పరిశోధనావకాశాలు

గీతాజ్ఞానయజ్ఞం

విజయవాడలో 24 న ప్రారంభం

రష్యా అణ్వస్త్రపరీక్షలకు జపాన్ ఆందోళన

వాటి నిషేధంపై త్వరలో అంతర్జాతీయ ఒప్పందం జరగాలని శ్రీ కొసాకా విజ్ఞప్తి

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, సెప్టెంబరు 23:— సోవియట్ యూనియన్ తిరిగి అణ్వస్త్రపాటవ పరీక్షలను ప్రారంభించినందుకు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జపాన్ నిన్నటి దినం తీవ్రమైన ఆందోళన వెల్లడించింది. అణ్వస్త్రపాటవ పరీక్షలను నిషేధిస్తూ సాధ్యమైనంత త్వరలో అంతర్జాతీయంగా ఒక ఒప్పందాన్ని సాధించడానికి పటుతరమైన కృషి జరగాలని కూడా జపాన్ కోరింది.

రాజమండ్రి మంచినీటి స్కీము సమస్య

పల్లపుప్రాంతాలను అధికారుల పరిశీలన

ఐ. ఎల్. టి. డి. కార్మికుల సహాయనిధికి విజ్ఞప్తి

పాలకొల్లులో కోటిదీపోత్సవపూజ

పిఠాపురం మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

అక్టోబరు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

డ్రాఫ్ట్స్‌మెన్ పరీక్షలు

పోస్టుమన్‌కు బెయిల్

బావిలో ఒకని మరణం

రు. 8 లక్షలతో 11 రోడ్ల పనులు అమలు

పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) ఏలూరు, సెప్టెంబరు 22:— పంచవర్ష పధకం నిధినుండి ప్రభుత్వం మంజూరుచేసిన ఎనిమిది లక్షల రూపాయిల గ్రాంటుతో పదకొండు రోడ్ల పనులను నిర్వహించడానికి పశ్చిమగోదావరిజిల్లా పరిషత్ నిర్ణయించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శ్రీ గాంధేయ సిద్ధాంతాలను బోధించేందుకు ఆచార్య పీఠాన్ని స్థాపించడానికి గాను జిల్లా పరిషత్ నిధినుంచి ప్రతివత్సరం రు. 4,800లు ఇవ్వడానికి శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతన మొన్నజరిగిన పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ టి.వి. రాఘవులు పై తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ జి. జగన్నాథరాజు బలపరచారు.

వరుసగా మూడు స్టాండింగు కమిటీల సమావేశాలకు హాజరు కాని కారణంవల్ల సభ్యత్వాలను కోలుపోయిన శ్రీయుతులు తుమ్మలపల్లి వీరభద్రరావు, వి. కే. డి. వి. సత్యనారాయణ రాజు, ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌గార్లను తిరిగి ఆయా కమిటీలకు సభ్యులుగా ఎన్నుకొంటూ తీర్మానించారు. శ్రీ అల్లూరి బాపన్న స్థానంలో శ్రీ కె. వీరయ్యని మూడవ స్టాండింగు కమిటీకి సభ్యులుగా ఎన్నుకొన్నారు.

నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యావిధానాన్ని తణుకు, వీరవాసరం, ఆచంట, పాలకొల్లు, పెనుగొండ, పెరవలి, బ్లాకులలో ప్రవేశపెట్టడానికి నిశ్చయిస్తూ, అందుకయ్యేఖర్చును మంజూరు చేశారు.

రీజినల్ రూరల్ ఆర్టిజాన్స్ ట్రయినింగ్ సెంటరును గోపన్నపాలెంలో, రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేటును కొవ్వూరులో స్థాపించడానికి నిర్ణయించారు.

ప్రభుత్వం మంజూరుచేసిన ఈక్వలైజేషన్ ఫండు 98,259 రూపాయలను, జనభా...

మద్రాసురాష్ట్రానికి 75 వేల కదుళ్ళు

తృతీయప్రణాళికలో కేటాయించారని రాష్ట్ర శాసనసభలో ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 22:— మద్రాసు రాష్ట్రానికి తృతీయ ప్రణాళికలో 75 వేల కదుళ్ళు కేటాయించారని ఇవాళ రాష్ట్ర శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ వి. రామయ్య తెలియజేశారు.

ప్రయివేటు, సహకార రంగాలకు ఎన్నెన్ని కదుళ్ళు కేటాయించాలనే విషయాన్ని ఇంకా నిర్ణయించలేదని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి చెప్పారు.

ఉక్కు రీరోలింగ్ మిల్లు

ఏర్పాటుకు మద్రాసుప్రభుత్వ పథకం

మద్రాసు, సెప్టెంబరు 22:— మద్రాసు రాష్ట్రంలో ఉక్కు రీ–రోలింగ్ మిల్లు ఒక కోటి రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయడానికి ఒక పథకాన్ని ప్రభుత్వం తయారు చేసింది. కాని దీనిని ఎక్కడ స్థాపించేదీ ఇంకా...

కౌన్సిల్ ఆఫ్‌చైల్డ్ వెల్‌ఫేర్ బ్రాంచికిరు 200 విరాళాలు ఇవ్వడానికి తీర్మానించారు.

హైద్రాబాద్, సెప్టెంబరు 22:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైద్రాబాద్‌శాఖ అధ్యక్షులుగా డాక్టర్ బి. కె. నాయక్ ఎన్నికైనారు.

...ఉద్యమ కార్యక్రమాన్ని నిన్న యిచ్చట కేంద్ర ఆర్థిక ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరి సిన్హా ప్రారంభించారు.

కార్పొరేషన్ ఈ ప్రణాళిక ప్రకారం ఉద్యోగుల అనుమతిపై, వారి జీతాల నుంచి కొంత ద్రవ్యాన్ని తీసికొని, జాతీయ పొదుపు ఉద్యమానికై దాచిపెడుతుంది.

ది కెనరా యిండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్, విజయవాడ.

వేలము నోటీసు

ఈ దిగువ కనబరచిన బాకీదార్లు పైన ఉదహరించిన బ్యాంకునందు నగలను తాకట్టు వుంచి బాకీ తీసుకుని వడ్డీ మరియు అసలు చెల్లించకుండా బాకీపడియున్నందున వారిపై రిజిష్టరు నోటీసులు జారీచేయగా కొన్ని వాపసు వచ్చినందువలనను యీ దిగువ ఉదహరించిన బాకీదార్లు బ్యాంకునకు చెల్లించవలసిన మొత్తం వడ్డీ, ఖర్చులు వగైరా 5—10—1961 గాని అందుకుముందుగాని సొమ్ము చెల్లించి వారి వారి నగలు తీసుకొనని పక్షమున నగలు 21—10—61 న బ్యాంకు ఆవరణయందు మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలము జరిపి మా బాకీని మేము రాబట్టుకొనగలవారము.

వేలమునందు పాట నిలుపు హక్కు, వేలము తేదీ వాయిదా వేయుహక్కు బ్యాంకు వారికే యుండును.

అప్పు నెం.	తేది	అప్పు తీసుకున్న మొత్తం	అప్పు తీసుకొన్నవారి పేరు అడ్రసు
జె.ఎల్. 102/58	12—3—58	300/—	శ్రీ ఎల్. కనకయ్య, సన్ ఆఫ్ పైడయ్య సెట్టిగారి లైను, కొత్తపేట, విజయవాడ.
366/58	11—7—58	120/—	శ్రీ కె. ఎల్. నరసింహారావు సన్ ఆఫ్ నాగభూషణం, వ్యవసాయం, చిలువూరు, తెనాలి తా.
398/58	24—7—58	175/—	శ్రీ బి. సాంబశివరావు, సన్ ఆఫ్ బి. వి. హనుమంతరావు, 16/635 శివరావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ
406/58	29—7—58	260/—	శ్రీ ముదిలి నరసింహారావు సన్ ఆఫ్ అక్కయ్య, కిరాణా వ్యాపారి, రామాలయంవద్ద, కొత్తపేట, విజయవాడ.
433/58	6—8—58	90/—	శ్రీ కె. ఎం. రామారావు సన్ ఆఫ్ కోటయ్య, చార్జిమన్, పి. డబ్ల్యు. డి. వర్కుషాప్ సీతానగరం, తాడేపల్లి పోస్టు
472/58	26—8—58	100/—	శ్రీ ఎం. నరసింహారావు, సన్ ఆఫ్ అక్కయ్య, వ్యాపారి, రామాలయంవద్ద, కొత్తపేట, విజయవాడ.
429/58	5—8—58	200/—	శ్రీ చిరివిరాల రామారావు సన్ ఆఫ్ సుబ్బయ్య, గుమాస్తా, వెంకటరత్నం వీధి, సీతారామపురం, విజయవాడ.
635/58	19—11—58	120/—	శ్రీ ఎన్. వెంకటక్రిష్ణయ్య సన్ ఆఫ్ వీరయ్య, డాక్టర్, గొల్లపూడి, కృష్ణా జిల్లా.
684/58	6—12—58	200/—	శ్రీ పి. సత్యనారాయణ సన్‌ఆఫ్ సూర్యనారాయణ, శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం, కొత్తపేటచౌకు, విజయవాడ.
177/59	5—5—59	130/—	శ్రీమతి వాసిరెడ్డి రాధాబాయమ్మ వైఫ్ ఆఫ్ చిట్టయ్య, చిలువూరు, తెనాలి తా.
178/59	5—5—59	140/—	—డిటో—
179/59	5—5—59	300/—	—డిటో—
331/59	24—9—59	80/—	శ్రీ బాయన వెంకట్రామయ్య, సన్‌ఆఫ్ పెద సిద్దయ్య, వ్యాపారం, కొలిసెట్టి హనుమయ్యమేడ, దుర్గా అగ్రహారం, విజయవాడ.

విజయవాడ
19—9—61

బి. కె. ఆర్. పాయ్,
మేనేజర్.

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

జంఘాల శాస్త్రి శ్వాలోకయాత్ర:

కళ: వ్యాపారము

ఎల్లరి యిండ్లలోని దీపములను వెలిగించు విద్యుచ్ఛక్తివారందరి దీపములను ఒక్కమారు సకారణముగనో, అకారణముగనో, ఆలోచనాపూర్వకముగనో, అనాలోచితముగనో ఆరిపివైచుటచే, సినిమాల గూర్చిన వ్యాసంగము కొంతయే వంపుటచే, కొంచెమేయిట్లు ప్రకటింపబడినది, కొరత యిట్లున్నది.

“అభిప్రాయములలో, తదనుగుణాచరణములలో ఎంతయో ముందునకు పోయిన, ఎన్నిసంవత్సరముల భావికాలములోనికో దూకిన నటాగ్రేసరుడు ఆటలు పోలేక వెనుకబడినవారికి వివేకములు కలుగుటకై ఒక చక్కని మాటయన్నాడు. మాట యన్నమాటయా? వజ్రములమూట. యుక్తుల కోట. అది సామాన్యమైనదా? మరవవలసినదా? ఉపేక్షింపవలసినదా? కాదు, కాదు, సువర్ణాక్షరములతో లిఖింపదగినది, సుందర కుడ్యములపై

రచన: 'అనంతం'

చిత్రించవలసినది సుందరీ వస్త్రములపై అంచులుగా, పూవులుగా పలురంగులలో అచ్చొత్తింపదగినది. ఏమియామాట? “సినిమాముందు వ్యాపారము, తరువాత కళ” అని. ఓహో! సెభాష్ భేష్! బహుశః ఇది సర్వ విమర్శా నివారిణి, చలన చిత్ర సర్వదోషక సమర్థన సమర్థ సర్వ యుక్తి శిరోమణి అని వారి యభిప్రాయమై యుండును.

నాయనా, నిన్ను మెచ్చవలయును, మెచ్చి తీరవలయును, మెప్పింపవలెను. ఓసభాసదులారా! ఓచలనచిత్ర కళాభిమానులారా! ఓచలనచిత్ర నిర్మాతలారా! ఒక్కరును మాటాడరేమి? లేవరేమి? జేజేలు పలుకరేమి? (ఎందులకు? ఎవరికి? అని కేక వలె) ఎందులకా? ఎవరికా? అయ్యయ్యో ఇంకను తెలియలేదా? వినచో చెప్పుచున్నాను వినుడు, ఇంకెవరికి? మన నటశిరోభూషణులకే. ఇంకెందులకు? ఈ యభిప్రాయము వెలిబుచ్చగల వీరు ధైర్యమునకు. అది నిజముగా వీరత్వమే సందేహము లేదు. ఏలఅందురా? చలన చిత్రములు వచ్చి ఇన్నినాళ్ళైనది. సవాలక్ష చలనచిత్రములు వచ్చినవి. ఒక్కొక్కటి రెండేసి మూడేసి సారులు పున: పునర్జన్మము లెత్తినవున్నవి. ఒకేకథ రెండేసి మూడేసి రూపములంది ఒకేకాలమున చిత్రములుగా వచ్చిన సమయములున్నవి. కాని, ఎవరును, “మాకు కళాసేవ మొదటిదికాదు, వ్యాపారమే” అనలేదు. అనసాహసింపలేకపోయినారు. అనుతలంపు కలిగియుండియు జడిసి యూరకుండి పోయినారు. అందరును పిరికివారై అయిపోయినారు. ఇప్పటికిట్టి అపరసాహస విక్రమార్కులు పుట్టినారు అనినారు.

చలన చిత్రనిర్మాణము వ్యాపారమా, కళయా? యనునదినిజమునకు చర్చింపదగినది కాక యేపోయి యుండును. కాని, అయినది ఏల? దానికి మరియొకఅభిప్రాయముతమిచ్చునట్టి దగుటవలన. ఆయభిప్రాయమేమి? మన రాజ్యాంగము ఎవరికి తోచిన వ్యాపారము వారు చేసికొనుట కధికారమిచ్చుచున్నది. కావున తమ వాణిజ్యము పెంచుకొనుట కుచితమని తోచిన పద్ధతులను వారనుసరింపవచ్చును. చలన చిత్రములపట్లను ఇంతే. మాదారికడ్డువచ్చుట కూడదు'' అని.

కనుక ఇది ముఖ్యము. ఏమి! చలనచిత్ర నిర్మాణము వ్యాపారమే? వాసి వ్యాపారమునకు పోయి, కళ వాసిరకమునకు దిగజారవలసినదే? ఆహా! ఇది ప్రజ్ఞాలోప్పరగినదే? అయ్యో! కళా దృష్టితో చలన చిత్రములను నిర్మించువారెంత వెర్రివారై పోయినారు! కళ జనుల యనుభూతి కందుబాటు పకు పోవు రూపమునందునపుడు అది డబ్బుతెచ్చునది యైనను కావచ్చును. అంతేకాని డబ్బుకొరకే కళకాదు కదా! పూటకు కుంచెడు పాలనిచ్చు గేదె దొడ్డిలోనున్నప్పుడు దాని పేడవలన పిడుకలు తయారుకావచ్చును. కాని గేదెను పాలకోసం పెంచుతున్నారా? పిడుకలకోసమా? ప్రాధాన్యము పిడుకలకా, పాలకా? పొలములో కందిచేను పెంచిన రైతునకు కందులతోపాటు కందిమ్రోళ్ళును ప్రొయ్యిలోనికి దొరకిన దొరకవచ్చును. కాని కాపు చేను కందులకొరకు పెంచుచున్నాడా, మ్రోళ్ళకొరకా? ప్రాముఖ్యము కందులకా, మ్రోళ్ళకా? పిక్కులో కనుపించిన పడుచు పైకి ఒడుపుగా నున్నదికదాయని కబురు ఆరంభించి, పరిచయము సాగి, గుణవతి యని గ్రహించి, ప్రేమజనించి, పెండ్లియాడ నిశ్చయించిన పిదప ధనవతియని తెలిసినదనుకొనుము. ఏదిముందు, ఏది వెనుక? ఇక్కడి పెండ్లికి కారణములు సౌందర్య గుణములా ధనాదులా? అటులైనచో వ్యాపారము కాని కళ యేమున్నది? కొందరు వ్యాపారముగావార్చుకొను చున్నంత మాత్రమునే కళను వ్యాపారదృష్టితో కళంకిత మొనర్చుమందురా అదియే శ్రేష్ఠమందురా? అనుకొందురా?

ఇది వ్యాపార కళయనియో, కళావ్యాపారమనియో, వ్యాపార ప్రధాన—అప్రధానకళయనియో అని, మా వ్యాపారము మంచి చెడ్డలలో ఎవరును వేలుపెట్టరాదందురా? మహాజనులారా, ప్రపంచములో భారతదేశమున్నదనియు, అందు అలహాబాదనునగరమున్నదనియు, అచటనే త్రివేణీసంగమమున్నదనియు నెహ్రూపుట్టి పెరిగినాడనియు ఎవ్వరును చెప్పనక్కరలేదు. అటులనే అందు హైకోర్టున్నదనియు చెప్పనవసరములేదు కాని ఆ హైకోర్టులో నీ నడుమ నొక 'రిట్‌పిటిషన్' 'దాఖ'లైనదట! అదియు చాలమందికి తెలిసియే యుండును. ఐనను చెప్పవలెననియున్నది. పత్రికలలో చదివినది జ్ఞాపకమున్నట్లు చెప్పెదను. చాల ప్రభుత్వములవలెనే అచటి ప్రభుత్వమును వ్యభిచారము సంఘదూష్యమని భావించి దానిని వ్యాపారముగా నడపుటను నిషేధించినది. రక్షకభటులు కులటాగృహములపై దాడిచేసి ఈ సజీవ చర్మ తాత్కాలిక విక్రయవ్యాపారధమునకు ఆవదువు పడుచులను న్యాయస్థానములకు లాగిరి. దాని పైననే అనుకొందును, కొందరు రూపాజీవలు 'ఇది మా వృత్తి, రాజ్యాంగము వృత్తి స్వేచ్ఛను ప్రసాదించినది, మేము మా మాయోర్పు, నేర్పు, దీర్పులనుబట్టి దివారాత్రములు శ్రమించి గడించుకొనగలవారము. మామా అందచందములు టక్కు టెక్కులు, ప్రదర్శించి రసిక శేఖరుల నాకర్షించు కొందుము. వర్తనటకు మధ్య ప్రభుత్వమునకేమిబాధ? మాకుగాని, మాకొరకు వచ్చు వారికిగాని ఎప్పుడు ఎట్టి బాధ కలిగిన నప్పుడే మానుకొందుము. మాకు వారు పుస్తె కట్టరా? మేమువారికై యుండబోయనుంటిమా అనునర్థమువచ్చునట్లు రిట్‌పిటిషన్‌లో చెప్పుకొనిరట! న్యాయస్థానములో నున్న విషయమును విమర్శించుటకు నాకును మీకునేకాదు, నాచేత గాకున్నను మీచే నియమింపబడి, మిమ్ము పరిపాలించుచు, ఆ న్యాయస్థాన న్యాయమూర్తులను నియమించు భారత స్వతంత్ర ప్రభుత్వమునకును హక్కులేదు. కాని, మీలో మానసికముగనైనను వ్యభిచరింపనివారు లేరుకదా, మీలో నేమి, ప్రపంచములోనే ఎవరోకాని యుండరని భీష్ముడన్నాడు కదా, ఏదీ ఒక్కమారు ఎవరి సొంత గుండెలపై వారు మాత్రమే చేతులుంచుకొని ఆలోచింపుడు. మీ హృదయము లేమనుచున్నవి? ఆ ఉన్నతన్యాయస్థానము వారు జారిణుల కనుమతి నీయరాదని యే పలుకుచున్నవా? పూర్వవాసన వదలక వారి కనుమతింపవలెనను వారి సభివృద్ధి నిరోధకులని, అనాగరికులని వారిబుజములపై తప్త శంఖచక్రాంకములవలె ముద్రలువేయుమని యే పలుకుచున్నవా?

అయినచో వ్యభిచారము దూష్యమయినపుడు తత్ప్రోత్సాహక దుర్భావ విభీషికృత దుశ్శీలన చిత్ర దూషణము తప్పా? కామము నింద్యమని మాత్రమెవరన్నారేమి! హద్దు కావలెనన్నారు. ధర్మకామ మాదరణీయమన్నారు. ఇట్టి కబురులు పలుకువారి మనసులు చలింపవా? యనునది కొంటెమాట. లేదా, తెలియనిమాట. చలింపదని యెవరన్నారు? అది మనసెపుడయినదో అపుడే చలించును కాని, దాని నడుము బుద్ధి యొకటి యున్నదిగదా స్థిరముయునది. దాని నడుమనీయవలెను. ఆడుమువారి నదేపనిగ గదుముచు చలించువారి నెవరు మాత్రము గలరు? కావున చలన కారణములను ఎక్కువ చెరుపువానిని — సాధ్యమయినంతవరకు తొలగింపవలెను. అందుచే చలనచిత్రములపై అదుపుండియే తీరవలెను.

వారు చెప్పిన మరియొక కారణము దీనిని మరింత బలపరచును. “సంఘముపై చలనచిత్రములకు మిక్కిలి పలుకుబడి కలదు. కావున వానిని ప్రోత్సహించి, కట్టుబాట్లు సడలింపవలెను” అనినారు. ప్రోత్సహింపవలసినదే విధిగా. కాని సంఘములో మంచినో చెడునో కలిగింపగల అధికశక్తి ఈపరిశ్రమకు కలదు కావునను ఎక్కువ మంది చెడుజేయువానినే నిర్మించుచున్నారు గావున నియమములు తప్పవు.

రాజ్యాంగము హక్కుల నిచ్చినమాట నిజమే. ప్రజలకు శక్తికలమాట వాస్తవమే. సంఘమునకు బలమధికమనుట సత్యమే. అటులని, దేవతావస్త్రసాపేక్షముగనో నిరపేక్షముగనో సర్వావయవములను ప్రదర్శింప రాదని నియమ ముంచిన సినిమావారు కోపింతురని, పాలలో నీరు కలిపిన క్షీంతురన పాలవర్తక సంఘము వారభిశంసింతురని, వ్యభిచారము కూడదనిన స్వైరిణులు కోపింతురని, మద్యపానము దూష్యమన త్రాగుబోతులుశపింతురని జడియుట ప్రజాస్వామ్యమా? జడిపించుట రాజ్యాంగవేత్తృత కావచ్చును.

లోకవృత్తమే చలన చిత్రములలో ఇతి వృత్తమగుచున్నదనియు, జనులవేషములనే తార లనుకరించుచున్నారనియు, పలుకుట సత్యమును తారు మారుచేయుటయే. మీరలకు విషయమును చెప్పుటకు తప్పనిసరిగా కరకుమాటల నుపయోగింపవలసి వచ్చినందులకు క్షమింపుడు. సినిమా లింతగ వ్యాప్తిచెందకమునుపు సంసారిణులు దేవతా వస్త్రములు తాల్చి తిరుగుచుండిరా? అంతగా ముచ్చటయైనచో సాయంకాలముల ఇండ్లలో కట్టుకొనువారేమో! అటులనే ఇతి వృత్తములును.

ఇతివృత్తములు పురాణము రానే వచ్చినది కనుక పనిలో పనిగా నిక్కడనే ఇంకొక సంగతి చెప్పుదును: “చలనచిత్రములయవకతవకలకుసంఘమునందలి యవ్యవస్థ కారణము. సంఘస్థితిని చక్కబరపవలసినవి రాజకీయములు. కాని రాజకీయములు సంఘముపలెనే యున్నవి. కనుక ముందు రాజకీయములు బాగుపడినచే సంఘము బాగుపడును కావున మార్పు పైనుండి రావలెను. అట్లు సంఘము బాగుపడిన పిదప చలనచిత్రములు బాగుపడును” అన్నారు.

అసలు సంగతి యేమనగా మనసంఘమునకిప్పుడు సంధిరోజులు—అందును తెలివిసంధి—కనుక మరియును గడ్డు. సంఘము చెడినదనగా నాయభిప్రాయము ఇదివరకు స్వర్గమునందుండెనని మాత్రము కాదు. ఒకకవి చెప్పినట్లు “నాడును కల్లు ద్రావిరి. ధనంబులు ముచ్చిలిరన్యదారలం గూడిరి. కాని, పాప మనుకొందురు పొక్కునో యన్న జంకును” నాటి వారి కుండెడివి. నేడు మహాపాపములు సమూలముగా నశించినవి. ఉన్న భేదమిది. రోగనిదానమిట్లు చేయవలసినది. కాగా, సంఘమిట్లగుటకు రాజకీయములు తక్కువ పాటుపడినది లేదు, కాని, చలన చిత్రములు చేయు అంతకంటె కొంచెము చురుకుగనే పనిచేసినది.

ఎంత వ్యాప్తి! నాయనా! నటావతంసా! మీరు పోనిచోటున్నదా? లేనిచోటున్నదా? పడుకగదులలో మీరు, వీధి గోడలపై మీరు, పత్రికల ముఖములపై మీరు, పడుచుల రవికలపై మీరు, పండ్లపొడి ప్యాకెట్లపై మీరు, రైలుబండ్ల స్టేషనులలో మీరు! మీరు చెప్పని సలహాల మాత్రమున్నవా? రాలిన వెండ్రుకలు మొలచుటకు మానాలు, పట్టిన చెమట కంపు పోవుటకు సబ్బులు—సర్వము కొనవలసినదని మీరు చెప్పనిదున్నదా? మీరు చెప్పినది జనులు కొననిదున్నదా?

ఇంత వ్యాప్తిగల మీరు, పలుకుబడిగల మీరు సంఘము చెప్పినట్లు వినుచున్నారా? మీ రాడినట్లు సంఘ మాడుచున్నదా?

ఏది యేమైనను, సంఘము, సినిమాలు, రాజకీయములు— పాడైనవని మీరే అంగీకరించిరి. ఏరాజకీయనాయకునకును మీకున్న శక్తిలేదు. ఉన్నను దానిపై ప్రజలకు రక్తిలేదు. అంతకు మున్ను ప్రజలకే మద్యమందుమత్తులో నున్నామన్న దృష్టిలేదు. ఉన్నచో మేము వ్యాపార ప్రధానులమని మీ రన్నప్పుడే సత్యము గ్రహించి మంచి సరకుకొరకు తిరుగుదురు. కనుక ముందు సంఘమే బాగుపడవలయును. అప్పుడు కాని అందలి రాజకీయములు బాగుపడవు. సంఘమును బాగుచేయుటకు దానిపై పలుకుబడిగల చలన చిత్రములు ఎంతేని ఉపయోగపడగలవు. కనుక చలనచిత్రనిర్మాతలు మిక్కిలి ఆలోచించి పని చేయవలసినవారు.

నాకు చలనచిత్రములపై ద్వేషము లేదు. ఇందలి విమర్శకు గురియగుచో చలనచిత్రములు అనుచోటులనెల్ల చెడు చలనచిత్రములని యే యర్థము. మంచివానికి గౌరవమెపుడును ఉండనే యున్నది. మంచివి లేవా? లేకేమి? ఉన్నవి. కాని, కొలదిగ నున్నవి. హిందూదేశములో నెహ్రూ ఉన్నాడు. సత్యమే పలికినవాడు హరిశ్చంద్రుడున్నాడు. రాజ్యము వదలి అడవికి పొమ్మన్నను పోయినవాడు రాము డున్నాడు. ఏనుగుకు కన్ను లున్నవి. అంగారకగ్రహములో జీవు లున్నారు. తలచినచో అణ్వాయుధములను ఇండియా నిర్మింపగలదు. సినిమాలలో మంచిచిత్రము లున్నవి.

నెహ్రూను నిల్పుండుటచేత కాదు. ఆలోచించుట కవకాశములేదు. అతడు చేసిన మంచిపని కానరాదు అనుటకు అణుమాత్రమైనను సంకోచపడని వృద్ధవీరశూరుడు శ్రీమాన్ రాజగోపాలాచార్యులవారలే సినిమాలనుగూర్చి అన్నమాట ఉపసంహరించుకొనవలసిరాగా, నేనామాటాడవలసినది యని కొందర నుకొనవచ్చును. కాని, నాకు నచ్చిన వారికి 'వోటు' వేయుడని నటీనట దర్శకాదులు చెప్పరని భయముకాని, చెప్పినచో ప్రజలు విందురని ఆశకాని నాకు లేదుకావున తోచినది తోచినట్లు చెప్పినాను.

మహాజనులారా! ఇంతకును సంఘము మంచి చెడ్డలను నడపువారు చివరకు చిత్రనిర్మాతలని తేలిపోవుచున్నది కాని, ఏశ్రమయు లేకుండ నిర్మించినవారికి ఎక్కువడబ్బు వచ్చుచుండగా, ప్రజలను బాగుపరచు కళాఖండములనే నిర్మింపవలయునా!

[మిగతా 7 వ పేజీలో]



'సాలభంజిక' - (నాగార్జున కొండ శిల్పం నుంచి)
—ఉదయగిరి

శబ్దవేగాన్ని మించిన విమానయానం

పురాణేతి హాసాలతో పరిచయం ఉన్నవాళ్ళు శరవేగం, వాయువేగం, మనోవేగం అనేవియే సందర్భాలలో వాడతారో ఆధునిక విజ్ఞానంతో పరిచయం ఉన్నవాళ్ళు తూటావేగం, శబ్ద వేగం, కాంతివేగం అంటూ సమానార్థకంగా వాడతారు. వేగాన్ని సాధించడంలో మానవుడి కాంక్ష, ప్రయత్నమూ ప్రాచీన వారసత్వం. నడవడం తర్వాత పరుగెత్తడం, ఆ తర్వాత జంతువులను మచ్చికచేసుకొని వాటివల్ల వేగంగా పోవడం ఉదా

రచన: శ్రీ హైమవతీ రాజారావ్

హరణగా గుర్రపు స్వారీ దానురానూ యంత్ర యుగంలో సైకిలూ, రైలూ, కారూ వంటి యంత్రాలతోనూ మానవుడు నేలమీద వేగాన్ని ఎక్కువ చేసుకో కలిగాడు. అంతటితో తృప్తి పడక మానవుడి ఆలోచన గగన గమనం వైపు మరలింది.

నేలవిడిచి సాము

విమానం వచ్చేవరకూ ప్రచారంలోనున్న వాయువాహనాలకూ, విమానాలకూ చాలా తేడా వుంది. పూర్వపువి బెలూన్ల రకానికి చెందినవి. గాలికన్న తేలికైన హైడ్రోజన్, హీలియంవంటి వాయువులతో పెద్ద పెద్ద బెలూన్లను నింపి వాటి సహాయం వల్ల గాలిలో తేలి పోవడం జరిగేది. విమానాలు అలాంటివి కాదు కదా. నీళ్ళలో చెక్క, బెండు వంటివి తేలినట్లుగా ఇనుమును తేల్చాలంటే విశేషపరిజ్ఞానం అవసరం కదా. అలాగే విమానాల పుట్టుకే విజ్ఞానంలో కొత్త దోవలు తీసింది.

క్రమేపీ విమానాలను నడిపే యంత్రాలలో మార్పులు తెచ్చి వాటి శక్తిసామర్థ్యతలను వృద్ధి చేయడం జరిగింది. విమానాలు గంటకు నాలుగువందల మైళ్ళ వేగంను సాధించగలిగినవి. ఐతే ఇంతవరకూ ఇంజన్‌సామర్థ్యతతోపాటు విమాన వేగం పెరుగుతూ వచ్చింది. ఇలాగే మించి శబ్దవేగాన్ని అందుకోడానికి వీలు లేకండా గంభీరమైన అగడ్త అడ్డు నిలిచింది.

గాలిలోనే అగడ్త

నీళ్ళలో నడుస్తున్న పడవ చుట్టూ పిటి అలలు పుట్టినట్లుగా గాలిలో చలిస్తున్న వస్తువులనుండి గాలి అలలు బయలు దేరతవి. మన శ్రవణేంద్రియం వినగలిగిన పరిమితులలో నున్న గాలి అలలనే శబ్దం అంటున్నాం. సముద్రమట్టంలో ఈ శబ్ద తరంగాలవేగం గంటకు ఏడువందల అరవై ఒకటి మైళ్ళుంటుంది. పైకి పోయిన కొద్దీ గాలి పొరలు పల్చగా ఉంటవి కనక ఇంకా తక్కువ వేగంగా అంటే నలభై వేల నుండి లక్ష అడుగుల మధ్య ప్రాంతంలో గంటకు ఆరువందల అరవైమూడు మైళ్ళు మాత్రమే ఉంటుంది. ఎర్నెస్ట్‌మాచ్ అనే ఆస్ట్రియా వైజ్ఞానికుడు ప్రయాణమైన శబ్దవేగం గంటకు ఏడువందల అరవై ఒక మైలుగా తీసుకొని ఇతర వేగాల్ని దానితో పోల్చే పద్ధతి ననుసరించాడు. ఐదు దశాంశముల మాచ్ సంఖ్య గంటకు మూడువందల ఎనభై వేగాన్ని తెలుపుతుంది. అలాగే తొమ్మిది దశాంశముల మాచ్ సంఖ్య గంటకు ఆరువందల ఎనభైనాలుగు మైళ్ళ వేగాన్ని సూచిస్తుంది. ఈ పద్ధతిలో సూచించబడిన వేగాల్ని మూడు తరగతులుగా చూడవచ్చు. ఒకటికన్న తక్కువ మాచ్ సంఖ్య శబ్దంకన్న తక్కువ వేగాన్ని తెలుపుతుంది. ఈ వేగాల్ని సబ్‌సానిక్ వేగాలు అంటారు. దాదాపు ఒకటితో సమానమైన మాచ్ సంఖ్య శబ్ద వేగాన్నీ (ట్రాన్సానిక్) ఒకటికన్న ఎక్కువ మాచ్ సంఖ్య శబ్ద వేగాన్ని మించిన వేగాన్ని (సూపర్ సానిక్) తెలుపుతయి. మనం అనుకొన్న అగడ్త మాచ్ తొమ్మిది దశాంశాల నుండి మాచ్ ఒకటి దశాంశం (పాయింట్) తొమ్మిది మధ్యలో తటస్థిస్తుంది.

ట్రాన్‌సానిక్ వేగాలలో కదులుతున్న విమానంవల్ల కలిగిన అలలు విమానం కన్న ముందుగాపోయి గాలిని అటూ ఇటూ తప్పించి మార్గం తేలికగా లభించే ట్లుగా సర్దడం జరుగుతుంది. ట్రాన్సానిక్ వేగాలలో అలలూ, విమానంకూడా ఒకే వేగాన్ని కలిగి యుండడంవల్ల ఇట్టి సర్దుబాటుకు సావకాశం తక్కువ అవుతుంది. ఒక పద్ధతితో తప్పుకోని గాలి మార్గంలో ఎగుడు దిగుడు తేర్పస్తుంది. గాలి అలల వత్తిడికి యంత్రాలు సులువుగా తిరగలేవు. పైగా ఈ యంత్రాలను పని చేయించి విమానాన్ని తన అదుపులో నుంచుకోడానికి పెనుగులాడవలసి యుంటుంది. ఈ ప్రయత్నాలలోనే బ్రిటిష్ జాతీయుడైన పైలట్ జాన్‌డెర్రీ ఇంకా ఇతరు లెందరో మరణించారు.

అగడ్త ఎంతలోతు?

పారికేళ్ళ క్రితం వరకూ కూడా శబ్ద వేగపు అగడ్తను దాటడం అసాధ్యంగా భావించారు. మానవుణ్ణి మోసే ఏ వాహనమూ అందుకోలేనంత వేగంగా ఎగురుతున్న తుపాకీ తూటాల్ని ఫిరంగి గుండ్లనూ వేగంకల కెమేరాలతో ఫోటోలు తీసి ఆ పరిస్థితులలో పుట్టుతున్న గాలి అలల ధాటి (షాక్‌వేవ్‌)ని పరీక్షించారు. ప్రయోగాలు జరిపే వాయు పొరంగాలలో (విండ్‌టనెల్స్) రకరకాలైన రెక్కలు ఏ ఏ వేగాలకు సరిపడతవో గమనించారు. విపరీతమైన వేగాల వద్ద గాలి రాపిడికే ఎంతో వేడి పుట్టి విమానం భాగాలు కరిగి పొయ్యే వీలుండడాన్ని గ్రహించారు. వేగంతో పాటుగా మానవ ప్రాణి తన బరువు పెరగడాన్ని సహించలేక పోవచ్చునని అనుకొన్నారు. వీటన్నింటివల్ల శబ్దవేగాన్నిమించడం అసాధ్యమని భావించారు.

అగడ్తను దాటాము

ఐతే శాస్త్రం, జ్ఞానం, బలం, సాహసం అన్నీ కలిసి రంగంలోకి వచ్చి మానవుడికి మరొక విజయాన్ని సాధించినవి. ఈ నాడు మన దేశంలో కూడా ఇంజనీర్లు కర్ట్‌టాంక్ అనే జర్మన్ ఇంజనీర్ నాయకత్వాన హిందూస్థాన్ విమాన కర్మాగారంలో స్వంత పరిశోధనలు జరిపి సూపర్ సానిక్ విమానాన్ని విజయవంతంగా రూపొందించారు. క్రిందటి నెలలోనే ఈ విమాన విన్యాసాన్ని మన ప్రధాని, రక్షణమంత్రుల ముందు ప్రదర్శించడం జరిగింది. మొదట్లో విమానాలు సూటిగా గాలిలోకి ఎగిరి పల్టీ కొట్టి భూమి వైపుగా విపరీతమైన వేగంతో ప్రయాణించడంవల్ల ఇంజన్ వేగానికి భూమి ఆకర్షణ శక్తి కూడా తోడై శబ్ద వేగాన్ని దాటడం జరిగేది. తర్వాత శక్తిమంతమైన ఇంజన్లతోనూ, తగినట్లుగా రూపొందించబడిన రెక్కలతోనూ తయారైన విమానాలు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి పోతూ కూడా శబ్ద వేగాన్ని అధిగమించడం ఆరంభించినవి. పల్చబరచే పద్ధతులలో వచ్చిన (రిఫైనమెంట్స్) అభివృద్ధి, వేడిని బాగా తట్టుకొనగలిగే టిటానియం వంటి లోహాలనూ, ప్లాస్టిక్లనూ రసాయన శాస్త్రజ్ఞులు తయారు చెయ్యడం కూడా ఇటువంటి విజయానికి ఎంతో దోహదం చేసినవి.

ఒక్క సారిగా శబ్ద వేగాన్ని అధిగమించిన తర్వాత ఇక గాలి అలల బాధ విమానానికుండదు. విమానం కన్న వెనుక బడిన గాలి అలలు ఇక విమానాన్ని కుదిలించ లేవు. ఐతే ప్రయాణం పూర్తి చేసే ముందుగా వేగాన్ని తగ్గించే టప్పుడు మళ్ళీ శబ్ద వేగపు అగడ్తను ఎదుర్కోవాలి.

శబ్ద వేగ స్థాయిని విమానం మించేటప్పుడూ అంతకన్న ఎక్కువ వేగంనుంచి తగ్గించే టప్పుడు విమానం గాలిని తట్టుకోవడం చాలాబలంగా జరుగుతుంది. ముందుగుండు పేలినంతబలమైన అలల సంచలనం జరుగుతుంది. ఇట్టి అలలు నేలను తాకినప్పుడు వాటి బలాన్ని బట్టి ఒక్కొక్కసారి ఇళ్ళు, పాతిక్కు ఇతర నిర్మాణాలు నష్టపరచగలవు. ఈ విశేషం విమాన యంత్రాలకు సంబంధించినది కాదు. బలంగా గాలిలోకి దూసుకొని పోవడం మాత్రమే ఇట్టి ప్రమాదాలకు కారణం. కనుక విమాన నిర్మాణాన్ని మార్చడం వంటి వాటి వల్ల నివారింప వీలు కాదు. కనుక ఈ విషయంలో విజ్ఞానం ఇంతవరకూ ఏమీ చెయ్యజాలకపోయింది. ఐతే ఈ అలల ధాటి (షాక్‌వేవ్) తగినంత బలంగానేను చేర దానికి వీలు కానంత ఎత్తుగా మాత్రమే ఇప్పుడు శబ్దపు అగడ్త ఎదుర్కొ బడుచున్నది. ఇంత కన్న సంతృప్తికరంగా ఈ ప్రమాదాలు నివారింపబడే వరకూ బహుశా సూపర్‌సానిక్ ప్రయాణాలు బహుళంగా ఆచరణలోకి రావేమో.

వళ్లబరువు ఎంతవరకు

పెరుగుతున్న వేగంతో పాటు ప్రయాణం చేసే వస్తువు బరువు ఎక్కువవుతుంది. మానవ ప్రాణి తన బరువు ఎంత రెట్లు ఎక్కువ కావడాన్ని తట్టుకో గలదు? ఈ విషయంలో శాస్త్రజ్ఞుల అంచనా గత పాతికేళ్ళలో చాలా పెరిగిపోయింది. శరీరం ఏయే స్థితులల్లో (పొజిషన్‌లో) ఉంచితే ఎంత ఎంత వరకు తట్టుకొంటుందో ప్రయోగాలవల్ల పరిశీలించారు. ఇట్టి ప్రయోగాలలో మానవులు చూపిన ధైర్యసాహసాలవల్లనే “శబ్ద వేగాన్ని మించడం” అన్న ఒక నాటి కల ఈ నాటికే పరమ వాస్తవంగా రూపొందింది. శాస్త్రం, ప్రయోగాలు ఒక స్థితిని చేసుకొన్న తర్వాత టుం, సాహసం కూడా రంగంలోకి వస్తేనే గాని మానవుడు పూర్తి విజయాన్ని సాధించడం సాధ్యం కాదు.

ఐతే రోదసి ప్రయాణాలకు అవసరమైన వేగాలనుబట్టి శబ్దవేగం ఒక లెక్కలోనిది కాదు. సూపర్ సానిక్ వేగాలు గంటకు వెయ్యిమైళ్ళ లెక్కలో నుంటే రోదసీ వేగాలు గంటకు ఇరవైవేల మైళ్ళ ప్రాంతంలో నుంటాయి. అందుకే రాకెట్లే రోదసీ విజయాలలో ముఖ్యపాత్రను వహిస్తున్నవి.

(రిపీకాల్డర్‌కు కృతజ్ఞతతో)

మూడవ పంచవర్ష ప్రణాళికలో విదేశీ ద్రవ్యమారక సమస్య

రెండవ పంచవర్ష ప్రణాళిక ఆరంభమైనది మొదలు విదేశీయ ద్రవ్యమారక సమస్య ఏదో ఒక పరిణామంలో ప్రణాళికా ప్రగతికి ఆటంకాన్ని కలిగిస్తూనే ఉంది. నేటికే మన స్టెర్లింగు నిలువలు కేవలం నామ మాత్రావశిష్టము లయాయి. కాబట్టి మూడవ ప్రణాళికయందు ఈ సమస్య అతి విషమస్థితికి దారి తీయగల ప్రమాదం కలదు. ఈ సందర్భంలో కొన్ని పరిష్కార మార్గాలను పరిశీలిద్దాం.

పారిశ్రామికంగావెనుకబడిన భారతదేశంవంటి దేశాలలో ఆర్థిక పురోగమనానికి జరిగే కృషి ప్రారంభదశలో పారిశ్రామిక ప్రగతికి విదేశాల సాంకేతిక సహాయంపైన, యాంత్రిక పరికరాల దిగుమతులపైన ఆధార పడవలసిన స్థితి ఏర్పడుతుంది. దీనితోనే విషమమైన విదేశీ ద్రవ్యమారక సమస్య ఉత్పన్నము కాగలదు. ఎగుమతులను పెంపొందించడం ద్వారాను, విదేశీయుల వలన వసూలు కావలసిన ద్రవ్యాన్ని వాడుకొనడం వలన, విదేశాల నుండి, అంతర్జాతీయ సంస్థల నుండి ఋణ, ధన, సహాయం వలన కొంతవరకు పరిస్థితిని అదుపులో పెట్టుకొన వచ్చును. రెండవ ప్రణాళిక యందు ఎక్కువగా రెండవ విధానాన్ని అవలంబించడం వలన మన స్టర్లింగు నిలువలు నేటికి కేవలం నామ మాత్రావశిష్టములయాయి. దీనివలన సమస్య వచ్చే అయిదు సంవత్సరాల్లోను మరింత విషమంగా కనబడుతోంది. 1960 వ సంవత్సరం మార్చి నెల నాటికి విదేశమారకద్రవ్యంలో మనం ఇతరదేశాల కొనగ వలసిన ఋణాల మొత్తం సుమారు రు. 782 కోట్లు. ఇదేవిధంగా పరిస్థితి కొనసాగేట్లు అయితే, మూడవ ప్రణాళిక యందుదిగుమతులకు అవసరమయ్యేరు. 2100 కోట్లనే గాక, రెండవ ప్రణాళిక యందు అపరిష్కృతంగా మిగిలిపోయిన రు. 500 కోట్ల ఋణాన్ని కూడా వచ్చే అయిదేళ్ళలో తీర్చివేయవలసి యుంటుంది. ఈ విధంగా మనం నేటి అవసరాలను తీర్చుకొనేందుకు మాత్రమేగాక, పూర్వ ఋణాలను పరిష్కరించు కొనడానికి కూడా క్రొత్తగా విదేశాలనుండి అధిక ద్రవ్యాన్ని ఋణ రూపకంగా సేకరించు కొనవలసి వస్తోంది. అయితే ఈ ఋణసేకరణ విధానాన్ని అపరిమితంగా కొన సాగించ లేం. మనం చేసే ప్రతి ఋణాన్ని వడ్డీతో సహా ముమ్ముందు తీర్చివేయాలి. కాబట్టి ఈ విషయంలో కేవలం ఆర్థిక రంగమందలి భారాన్ని తాత్కాలికంగా తగ్గించుకొనడానికే విదేశాల నుండి ఋణ సేకరణ చేయరాదు.

మొదటి పంచవర్ష ప్రణాళిక యందు మనం ఆశించిన దానికంటె కూడా, విదేశీ మారకద్రవ్య స్థితి సుకరంగా ఉండి కొంత విస్మయాన్ని కలుగజేసింది. మొదట వేసిన అంచనాల ప్రకారం మొదటి ప్రణాళిక యందు సుమారు 180—200 కోట్ల రూపాయల వరకు విదేశీయ మారక ద్రవ్యంలో లోటు ఏర్పడ గలదని భావించారు. అయితే యథార్థంగా మనకు ఏర్పడిన లోటు అయిదు సంవత్సరాలకు కలిపి రు. 126 కోట్లు మాత్రమే. స్టెర్లింగు నిలువలలో సుమారు రు.290 కోట్లు వాడుకొనవలసి వస్తుందని అంచనా వేస్తే రు. 138 కోట్లు మాత్రం ఖర్చైంది. అయితే రెండవ పంచవర్ష ప్రణాళిక యందు భారీ పారిశ్రామిక విస్తరణ పథకాల మూలంగా పరిస్థితి అంతా తారుమారైంది. ప్రణాళిక యందు అయిదేళ్లకు కలిపి రు. 1,100 కోట్లు లోటు వస్తుందని భావించారు. అయితే ఆచరణలో మొదటి మూడు సంవత్సరాలకు కలిపి రు. 1,165.7 కోట్లు లోటు ఏర్పడింది. దీనివలన అంతర్జాతీయ మారక రంగంలో భారతదేశం పడిన ఇక్కట్లు, దేశీయంగా వీటివలన సామాన్య ప్రజానీకానికి కలిగిన అనేక బాధలు పాఠకులకు విదితమే. అయితే ఈ అనుభవంవలన గ్రహించవలసిన అనేక విషయాలను మననం చేసుకోవడం అవసరం.

వీటి యందు ప్రముఖమైనదేమంటే విదేశీయ ద్రవ్య విషయంలో ఎగుమతుల వలన, దిగుమతుల వలన కలిగే ఆదాయ వ్యయాలు, లోటుపాట్లు ముందుగు వాటిని సునిశితంగా వివరించి, ముందుగానే సమగ్రమైన, వాస్తవికమైన పట్టికను తయారు చేసుకోవాలి. అంచనాలకు యథార్థ విషయాలకు తీవ్రమైన వ్యత్యాసం కనబడడం వలన ఆచరణయందు మన మెంతటి విషమమైన పరిస్థితుల నెదుర్కొన వలసి వస్తుందో అనుభవరీత్యా గ్రహించ కలిగాము. ఈ పాఠాన్ని మూడవ పంచవర్ష ప్రణాళికలో తప్పక గుర్తించుకోవాలి. అయితే ఈ వివిధాంశాలను ముందుగా వాస్తవికంగా వూహించి, అంచనా వేయడం అంత సులభమైన పని కాదు. అయినప్పటికి కూడ ఏయే అంశాలందు మన అంచనాలు రెండవ ప్రణాళిక ఆచరణలో ఎంతవరకు లోపభూయిష్టంగా పరిణమించినవో విచారించి తదనుగుణంగా అంచనాలు వేయడం వలన ఈ లోపాలు చాల వరకు సమసిపోగలవు. ముఖ్యంగా ఎగుమతుల అంచనాల విషయంలో కంటె, దిగుమతుల అంచనాలందు ఎక్కువ జాగ్రత్తను కనబరచాలి. అంతర్జాతీయంగా మన వర్తక వ్యాపారాలకు ఏర్పడగల స్పర్ధ, విదేశీయుల గిరాకీ వైఖరులు, ధరల హెచ్చుతగ్గులు మున్నగు విషయాలందు కూడ ఎక్కువ జాగ్రత్తను వహించాలి. మరొక ముఖ్య విషయం. అనేక విషయాలకు మనం వెచ్చించే ద్రవ్యం, తిరిగి తీర్చవలసి వచ్చేటప్పుడు ఒకే సంవత్సరంలో యావద్భారాన్ని వహించ వలసి వచ్చేటట్లు గాకుండా వివిధసంవత్సరాలకు సమంగా వికేంద్రీకృతమయే విధంగా తగిన ఏర్పాట్లను చేయడం చాలా అవసరం.

వీటన్నింటి కంటె ప్రముఖమైన మరొక అంశాన్ని కూడ మనం నిశితంగా పరిశీలించుకోవాలి. అంచనాలందలి తప్పొప్పుల మాటటుంచి అసలు మన పరిస్థితుల దృష్ట్యా ఇంత భారీగా విదేశీ మారకద్రవ్యాన్ని వ్యయపరచ గల సమర్థత మనకు కలదా, లేక, మనం ప్రణాళికను ఎలాగో లాగ సఫలం చేయడానికి మన శక్తికి మించిన వ్యయాన్ని చేస్తున్నామా అన్న ప్రశ్నను తీవ్రంగా ఆలోచించాలి. పై విధంగా పరిశీలన జరిపినట్లైతే మనకు ఎదుట కేవలం రెండు మార్గాలు మాత్రం గోచరిస్తాయి. ఒకటేమంటే మన ఆశయాలను ఏవిధంగాను కుంచించ కుండా,

రచన: శ్రీ బులుసు వేంకట సుబ్బారావు

ప్రణాళికను ఎన్ని అంతరాయాలు వచ్చినా భరించి ఎంతటి భారాన్నైనా సహించిముందుకు పోవడం ఒక మార్గం. అలా కాకుండా మన లక్ష్యాలను కొంత వరకు తగ్గించుకొని ప్రణాళికను లఘుతరంగా చేసికొని, విదేశీ మారకద్రవ్య విషయంలో విపరీతమైన చిక్కులు రాకుండా జాగ్రత్తపడడం రెండవ మార్గము. అనేక కష్టనష్టాలను సహింపవలసి వచ్చినా, వీని యందు మొదటి మార్గాన్నే అనుగమించడం శ్రేయస్కరమని ప్రణాళికా రచయితలయొక్క అంతర్జాతీయంగా ప్రఖ్యాతులైన అనేకమంది ఆర్థిక శాస్త్రవేత్తల యొక్క అభిప్రాయం. అయితే ఈ విషయంలో అనేక అభిప్రాయ భేదాలు ఏర్పడడానికి చాలా ఆస్కారం ఉంది. దిగుమతుల దిగ్బంధం వలన నిత్యజీవితంలో అనేక కష్టనష్టాల పాలయే ప్రజాబాహుళ్యానికి ఈ వాదం అసమంజసంగా కనబడుతుంది. కేవలం ఆర్థిక సిద్ధాంతాల దృష్ట్యాను దీర్ఘకాలిక పరిణామాల దృష్ట్యాను వారి వాదం అత్యంత శ్రేయోదాయకంగా గోచరించినప్పటికి అల్ప కాలికంగాను, వ్యక్తిగతంగాను, వాస్తవికాంశాల దృష్ట్యాను ఆలోచిస్తే దుర్భరంగా కనబడుతుంది. కొన్ని ముఖ్యమైన దిగుమతులను నిర్బంధించడంలో దైనిక జీవనంలో సామాన్య ప్రజలు పడే ఇక్కట్లు ప్రణాళికా రచయితలకు వూహాతీతం కావచ్చును. అవసరమైన మందులు పిల్లల ఆహార వస్తువులు, జేబు, మొదలైన [illegible] తీసినప్పటికి, అది పూర్తిగా గుణరహితమైనదని చెప్పడానికి వీలులేదు. కొన్ని అనవసర వస్తువులను మినహాయిస్తే అనేక భోగ, విలాస పదార్థాలను నిర్బంధించడం వలన, విలువైన విదేశీయ మారక ద్రవ్యాన్ని అత్యంత ఫలదాయకములైన పారిశ్రామిక విస్తరణకు దోహదం కారులైన యాంత్రిక పరికరాలను దిగుమతి చేసుకొన కలుగుతున్నాం. దీనివలన వ్యర్థమైన వ్యయం చాల వరకు తగ్గిపోయి ఉపయోగకరమైన పెట్టుబడి పెరుగుతోందనడంలో సందేహం లేదు. అంతేగాక ప్రజలకు ఒక విధమైన ఆర్థిక చైతన్యం, ప్రణాళికా కార్యక్రమాలందు ఆసక్తి కలుగుతోంది. దిగుమతి నిర్బంధాలు ముఖ్యంగా విదేశీయ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయడానికే ఉద్దేశింపబడినప్పటికీ, అవి మరొక ముఖ్య ప్రయోజనాన్ని కూడా నిస్సందేహంగా కలిగిస్తున్నాయి. కొన్ని అత్యవసర వస్తువుల దిగుమతి నిర్బంధం మూలకంగా మనకు అవి కొంత కాలంపాటు అత్యధిక ధరలకు కాని లభించక తీరని లోటు ఏర్పడుతున్నా, క్రమంగా ఆ వస్తుజాలానికి దేశీయంగా గల అమితమైన గిరాకీని గుర్తించి అనేకమంది పెట్టుబడిదారులు ముందుకు వచ్చి ఆ వస్తువుల ఉత్పత్తి పరిశ్రమలను నెలకొల్పి, అతివేగంగా వాటిని అభివృద్ధి చేస్తున్నారు. అనేక వస్తువుల విషయంలో మనం ఈ అభివృద్ధిని ప్రత్యక్షంగా చూస్తున్నాం. దిగుమతి నిర్బంధం లేకపోయినట్లైతే, విదేశీయుల పోటీ తీవ్రంగా ఉండడం వలన, వీరు భయపడి తగిన ప్రోత్సాహం లేక ముందుకు రాలేరు. అంతేకాక దిగుమతుల నిర్బంధం వలన విదేశాల పారిశ్రామిక సంస్థల వారు కూడా, తమ సంస్థలకు అనుబంధంగా మనదేశంలో పారిశ్రామికాగారాలను స్థాపించి విశేషమైన పెట్టుబడిని పెడుతున్నారు. ఈవిధంగా దిగుమతుల నిర్బంధం వలన దేశీయ పారిశ్రామిక ప్రగతికి విశేషమైన ప్రోత్సాహం లభించింది. ఈ రెండు విధములైన దృక్పథాలను, అనగా అధికమైన ప్రణాళికా వ్యయం వలన, దిగుమతి నిర్బంధాల మూలంగాను కలిగే లాభ నష్టాలను రెంటిని సమగ్రంగా పరిశీలించిన పిమ్మట, ఒక సముచితమైన మధ్యేమార్గాన్నవలంబించడం సమంజసం.

విదేశాలనుండి అంతర్జాతీయ సంస్థల నుండి ఋణాలను గ్రహించడం ద్వారా ఏర్పడే సాధక బాధకాలను గురించి పైన సంగ్రహంగా గ్రహించాం. అయితే ఋణాలను అనునిత్యం మన అవసరాలకే గాక పూర్వఋణాలను తీర్చడం కొరకు కూడా అపరిమితంగా గ్రహించడం సాధ్యముకాదు, శ్రేయస్కరమూ కాదు. కాబట్టి ప్రణాళికా ప్రగతితోబాటు, విదేశీయ మారక ద్రవ్యం కొరకు నిరంతరం ఇతరులపైన ఆధారపడడం తగ్గించి, వలసిన ద్రవ్యాన్ని స్వయంగా సంపాదించే శక్తిని మన ఆర్థిక వ్యవస్థకు కలిగించడానికి తగిన పథకాలు రూపొందింపబడి, అమలు జరగాలి. ఈ విధమైన పథకాలు, అసలు ప్రణాళికలలో అంతర్గతంగా ఏర్పడాలి. అనగా, ప్రణా [illegible]

(మిగతా 6 వ పేజీలో)



సీరియల్ నవల

ప్రతిధ్వని

హిందీ మూలం : శ్రీ ఆరిగపూడి రమేశ్ చౌదరి

తెనుగు : శ్రీ ఏ. పిచ్చేశ్వరరావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

ముదలియారుకి మద్రాసులో వున్నది కాక బెంగుళూరులో రెండు మూడిళ్లున్నై. కుటుంబం యెప్పుడూ మద్రాసులోనే వుంటుంది. ముదలియారు మాత్రం కాస్త జల్సాగా వుందా అనిపించినప్పుడల్లా, బయల్దేరి బెంగుళూరు వచ్చేస్తాడు. వారం పదిరోజులుండి మళ్లీ మద్రాసెళ్లిపోతాడు. అక్కడి కెళ్లింతర్వాత రెండు మూడు వారాల్లో బెంగుళూరు సుఖం గుర్తుకొస్తుంది, మళ్లీ బయల్దేరతాడు. ఇదీ వరస.

ఈ వరస ప్రారంభమై ఎన్నోరోజులు కాలేదు. అంతకు పూర్వం అతను ప్రపంచాన్ని పట్టించుకునేవాడు కాదు, వ్యాపారాన్ని గురించీ పట్టించుకునేవాడు కాదు. తనేమో తన కుటుంబమేమో అన్నట్టుండేవాడు. ప్రొద్దంతా, సామాన్యంగా భార్యాబిడ్డలతోనే గడుపుతూండేవాడు. వ్యాపారం తాతలనాటిది; కీ యిచ్చి వదిలిన గడియారంలా దానంతటదే నడుస్తూండేది. ఈయన మధ్య మధ్య పూజా పునస్కారాలు మాత్రం చేస్తూండేవాడు.

ఈ పితపబుద్ధి యీ మధ్యనే పుట్టింది. పుర్రె తొలిచినప్పుడల్లా, బెంగుళూరులో యీ యింటి కొస్తాడు. పగలల్లా ఎక్కడెక్కడ తిరుగుతాడో ఎవ్వరికీ తెలియదు. సాయంకాలమయ్యేసరికి అప్పటిదాకా పాడుపడినట్టున్న యిల్లు ఒక్కసారి కళకళలాడుతుంది. దీపాలన్నీ దేదీప్యమానంగా వెలుగుతాయి. డాన్సులూ, పాటలూ, ఆటలూ, తాగటాలూ, తైతక్కలాడటాలూ, నవ్వులూ, కేరింతలూ ... ఒకటే గోల.

ముదలియారు పుణ్యమా అని ఎంతమంది ఆడపిల్లలు బాగుపడ్డారో; యింకెంతమంది చెడిపోయారో చెప్పడం కష్టం. ఇన్నీ చేసినా, ఎందుకనోగాని, ముదలియారు రమాదేవికి కాస్త దూరం దూరంగానే వుంటూ వచ్చాడు. ఆవిడ పీడ చూస్తేచాలు; ఈయనకు గుండె దడ.

మూడయ్యింది. ముదలియారూ, రమాదేవీ భోజనాలు ముగించుకుని, తాంబూలం వేసుకుని పడక కుర్చీల్లో విశ్రాంతి తీసుకుంటూన్నారు. రేడియోలోంచి మెల్లగా తీయని సంగీతం వినిపిస్తోంది. గదంతా ముచ్చటగా అలంకరించి వుంది....

రమాదేవి చక్కగా ముస్తాబై కూర్చుంది. ఆవిడ ముహంలో ఏదో కొత్త కాంతి తొణికిసలాడుతోంది; శరీరకం కాదు; మానసికం. పొంచి కూర్చున్న వేటగాడికి, కోరుకున్న మృగం కళ్లబడినప్పుడు కలిగే ఆనందం ... ...

"ఇప్పుడైనా చెబుతావా కమల్ని నువ్వెప్పట్నుంచీ ఎరుగుదువో?" అనడిగాడు ముదలియారు, సిగరెట్ మసి ఏష్ట్రేలోకి విదిలిస్తూ.

"ఇలా రాత్రింబగళ్లు కమలని గురించేవేవిటీ ఆలోచించటం?"

"చెట్టియార్‌ను గూడా బాగా యెరుగుదువా?"

"ఆహా."

"కమలనీనా?"

"దివ్యంగా!"

"మీరిద్దరూ కలిసి చదువుకున్నారా?"

"లేదే..."— అంటూ సిగరెట్ తీసి, వెలిగించింది రమ;

"అయితే చెప్పక తప్పదన్నమాట?"

"తప్పదు, చెప్పవలసిందే."

"ఐతే వినండి: కమలని నేను చాలా రోజుల్నుంచి యెరుగుదును. కమలదీ యీ బెంగుళూరే."

"బెంగుళూరా? నాతో ఎప్పుడూ చెప్పనే లేదే."

"కమల్ని మీరు ఎరగనే ఎరగరుగా? అద్దెకుండే అమ్మాయే నాయె! ..." అంటూ పొగ వదిలి, పక్కున నవ్వింది రమ.

"ఏడిపించక చెబుదూ ..."

చెబుతున్నాగా ... అసలు బెంగుళూరనికాదు. బెంగుళూరు దగ్గరే ఒక చిన్న కుగ్రామం. బీద పిల్ల. పాపం, నానాయాతనపడి స్కూల్ ఫైనల్ పాసయ్యేప్పటికి తడిసి ముప్పందుం అయ్యింది."

"స్కూల్ ఫైనల్ చదివిందా? చూడ్డానికి చదువుకున్నట్టే కన్పించదే!"

"కన్పించదు. ఇంటిదగ్గ రేదో గొడవయ్యింది, మద్రాసొచ్చేసింది. కొంతకాలం నాతోపాటు సోషల్‌వర్క్ చేసింది. ఉన్నట్టుండి ఓకనాడు మాయమై పోయింది. తర్వాత చాలాకాలానికి కొకవాడు ఏవొంటురోడ్డులో బట్టల దుకాణంలో కనిపించింది. ఎక్కడుంటున్నావూ, యేమిటీ కథ అంటే తమరి నీడకింద వుంటూన్నట్టు తెలిసింది. ఇక మీరు చెప్పాలి ఎప్పుడు ఎలా వలవేసి పట్టుకుందీనీ! ..."

"ఇందులో వల వెయ్యడం ఏముంది? తానే సహాయం కావాలని వచ్చింది. నేనంతకు పూర్వం మా పిల్లల కొక లేడీ ట్యూటర్ కావాలని మా స్నేహితుడితో చెప్పాను..."

"రావుగారికా?"

ఆ ఆయనే పంపారు కమలని. మా పిల్లల్తోపాటు మా యింట్లోనే వుండిపొమ్మన్నాను. కాదు నేను బీదదాన్ని, బీదలమధ్యే వుంటూ నా కోపిన సాయం చేద్దామనుంది' అంది. ఐతే నుంగంబాకంలో మాదొక చిన్న యిల్లుంది, దగ్గర్లో బీదల గుడిసెలు బోలెడున్నై; కావాలంటే అక్కడుండొచ్చునన్నాను. ఒప్పుకుంది. మంచిదేగదా బీదల కింత మేలు జరుగుతుందనుకున్నాను. మా పిల్లలక్కడే మూణ్ణాలుగు గంటలు చదువుకునొచ్చేవారు. మిగతా టైంలో ఆ గుడిసెల్లో ఆడపిల్లలకి చదువు చెప్పేది. తర్వాత మా పిల్లల్ని ఫూటీ కాన్వెంట్‌కి పంపించేశాను. కమల మాత్రం అక్కడే వుండిపోయింది."

"ఓహో, అదన్నమాట సంగతి! ..." అంటూ గుచ్చిగుచ్చి చూచింది రమ.

"తర్వాత నేను బెంగుళూరొచ్చేశాను. అక్కడొక చిన్న స్కూలు ఏర్పాటు చేసుకోవాలనుంది' అంది. సరే, నా కోపినమట్టుకు కొద్దిగా స్థలం కొనిపెడతానులే ఆ స్కూలుకని చెప్పాను."

"ఐతే గొప్ప దానకర్ణులన్నమాట మీరు!.."

అని నవ్వేసింది రమ.

"నువ్వేమైనా అనుకో; జరిగింది మాత్రం యింతే ..."

"ఐతే, చెట్టియార్ దగ్గర కెందు కెళ్లారనీ అన్ని సార్లడిగారెందుకూ?"

"చెట్టియారు మంచి మనిషి కాదు ... ఆ యింతకూ అతనిదగ్గర కెందు కెళ్లినట్టో మీరు?"

"కమలని నేనే తీసుకెళ్లాను. బెస్తవాళ్ల వలలకి నూలు కావలసొచ్చింది. చెట్టియారు కా నూలు వ్యాపారం వుంది. మీకు తెలియదూ?"

"వ్యాపారాని కేమొచ్చెలే. బొమికల వ్యాపారమూ చేస్తాడు వాడు."

"సరేలే, ఆ నూలు వ్యాపారం మీ పడ్డీ వ్యాపారం కంటె మెరుగేగదా! ..."

"పోనిద్దూ. సరేగాని, ఐతే నువ్వు వెంటబెట్టు కెళ్లావన్నమాట కమలని?"

"కమలని గురించి మీకు తెలిసిందంతా చెప్పలేదు కదూ మీరు?"

"చెప్పండి?"

"ఆఁ? ... అదికాదు ..."

"ఎందుకంత కంగారు? పోనీ, నేను చెప్పేదా? కమల కడుపుతోంది. మీరీ ఆస్తి కొని ఆవిడపేర బెట్టి ఎలాగోలా వదిలించుకోవాలని చూస్తున్నారు. ఈ స్కూలనేది వుత్త వంక!... కమల బీదదైతే కావచ్చుగాని, ఆషామాషీ మనిషిమాత్రం కాదు. పెద్ద పెద్దవాళ్లు నెరిగిన మనిషి. మద్రాసులో మీ సంగతి నలుగురికీ తెలిస్తే, తలెత్తుకు తిరిగే పౌరం వుండదు మీకు. తెలిసిందా? ... నాకంతా తెలుసు."

"ఇదంతా కమల చెప్పిందా నీకు?"

"ఎవరు చెప్పితే నేం?"

ముదలియారిక మాట్లాడలేదు. రమాదేవి సిగరెట్టు పొగవదుల్తూ, రేడియో వంక చూస్తూ కూర్చుంది. ముదలియారుకి చెమటలు పట్టి పోతున్నై.

ఇంతలో ఒక ఆంగ్లోయిండియన్ యువతి వచ్చి, "మీకు ఫోనొచ్చిందండి" అని చెప్పింది ముదలియారుకి. బ్రతుకు జీవుడా అని బయట బడ్డాడు ముదలియారు.

ఆయువతిని చూస్తే, చూచిన ముహమే అనిపించింది రమాదేవికి. అదీగాక, ఫోన్ కబురు తీసుకొచ్చే మనిషి కింత అలంకారమూ, అంతవిలువైన దుస్తులూ, నస్తువులూ, యెలా వచ్చాయా అని విస్తుపోయి, తేరిపార జూచింది రమ.

"మీరూ మద్రాసెళ్తున్నారా?" అనడిగిందా యువతి, రమాదేవిని.

"లేదు. ముదలియారెళ్తున్నారా?"

"ఔను భోజనాలకి పూర్వమే రిజర్వేషన్ చేయించుకొచ్చారు."

"ఔన్లే, ఔనౌను...."అంది రమ. ఇంతంత కంటే యెక్కువేమనాలో, ఏం చెయ్యాలో అర్థం గాక సతమతమౌతూ. ముదలియారు మద్రాసెందుకు పరుగెత్తుతున్నాడో అర్థమైంది. తాను రాక పోతే యింకో నాలుగైదు రోజులైనా బెంగుళూరులోనే వుండేవాడు., సందేహం లేదు.

యువతి వెళ్లిపోయింది.

కాస్సేపటికి అడుగులో అడుగేసుకుంటూ పిల్లిలా, మెల్లగా వచ్చాడు ముదలియారు లోపలికి.

అతనింకా కుర్చీలో సరిగ్గా కూర్చోనైనా లేదు; రమ "ఈయమ్మాయెవరేవిటీ?"అనడిగేసింది.

"ఈ యిల్లు చూస్తూ వుంటుంది....."

"సెక్రటరీయా?"

"అంతే ననుకో."

"ఇదివరకీ బెంగుళూరులోనే యేదో స్టోరింగ్ షాప్‌లో చూచినట్టుగుర్తు లే. అందుకని.."

"ఆఁ, ఔను. 'కట్టర్' గాపనిచేస్తూండేది."

"ఇప్పుడు సెక్రటరీ ఐపోయిందన్నమాట ! ఎందుక్కాదులే, అందమైందికాదూ! నాకంతా తెలుసులే. ఈ నాటకాలన్నీ మీ యింట్లోవాళ్లకీ తెలుసా?"

"నీకే తెలియాలి."

మాటైతే అన్నాడుగాని, మళ్లీరమ నొక్కి అడిగితే ఎలా తప్పుకోవాలో అర్థంకాలేదు ముదలియారుకి. సిగరెట్‌మీద సిగరెట్ కాల్చేస్తూ కూర్చున్నాడు కాస్సేపు.

ఈ గొడవలన్నీ యింట్లోవాళ్లకు తెలియడం అతనికిష్టంలేదు. ఏదో చాటునా మాటునాజరిగినంత కాలం పర్వాలేదుగాని, యీ విషయాలన్నీ బయటికి పొక్కితే ప్రమాదం. పుకారులంటే అతనికి తగని భయం. అందుకనే, పలుగురికీ తెలిసిన రమాదేవిలాంటి వాళ్లనెల నంతదూరంగా వుంచాలని మథన పడేది.

"మీరు మద్రాసెళ్తున్నారా?" అనడిగింది రమ, ఈసారి.

"ఆఁ అర్జెంటు పనొచ్చింది. సాయంకాలం వెళ్లాలి. ఫోన్ గూడా చేశారు."

"ఫోన్‌దేం వుందిలే. రిజర్వేషన్లన్నీ అంతకు ముందే పూర్తయ్యాయిగా!........"

ముదలియారు ముహం పాలిపోయింది. "అబ్బే అదికాదు...ఏదో అర్జెంటు పనొస్తేనూ..."

"నేనొచ్చాననుకదూ? అందుకనేగదూ!...."

"కాదు కాదు. నువ్విక్కడేవుండు. నిన్నెవరొద్దన్నారు? నేనాయేర్పాట్లన్నీ చేశాన్లే. కారుగూడా యిక్కడే వుంటుంది. అవసరమైతే,నాకు ఫోన్ చెయ్యి.... మరి, నేను వెళ్లిరానా?" అంటూ దగ్గరకెళ్లి ఖుషామత్తు చేశాడు ముదలియారు.

"వెళ్లక తప్పదుగదా.. వెళ్లిరండి. అన్నట్టు కమలకేవీనా చెప్పకండి.,కొంపలంటుకుపోతై అనవసరంగా."

ముదలియారుకు ధైర్యం వచ్చింది. "ఫోన్ చేస్తాగదూ అవసరమైతే?"

"ఏఁ? లొక్కం వుంటుందా ఫోన్‌చేస్తే?"

"వెళ్లిపోతున్నప్పుడూ ఎకసక్కాలేనా?గుర్రం దిగుదూకాస్త!"అంటూ వెళ్లి పోయాడు ముదలియారు.

రాత్రి తొమ్మిదయ్యింది. ముందుసీసాపెట్టుకుని, రేడియో వింటూ కూర్చునుంది రమహోంటరిగా.ఇంతలో నౌకరు'షేప్'లో ఒక కవరుపెట్టుకు తీసుకొచ్చిచ్చి వెళ్లి పోయాడు.

రమ కవరు తీసి చూచింది. కవర్లో ఐదువేలు పెట్టి పంపించాడు ముదలియారు.

రెప్పపాటుకాలం రమ అగ్గిమీద గుగ్గిలం ఐపోయింది.

మళ్లీఅంతలోనే చల్లారిపోయి, ముందున్న సీసాలో మిగిలింది ఖాళీచేసి, సిగరెట్టు ముట్టించుకుని, చక్రాలు చక్రాలుగా సాగి పోయే పొగవంక చూస్తూ కూర్చుంది.

బెంగుళూరు వచ్చిందన్న మాటేగాని, రమకు యిక్కడా యేమీతోచడం లేదు. ముదలియారు మద్రాసు వెళ్లిపోయాడు. పుట్టిన వూరని పేరేగాని పలకరించే వాళ్లెవ్వళ్ళూ లేరు.

ముదలియారు యింటినుంచి, తండ్రి యింటికిమారింది రమ, కాస్సేపూసుపోతుందేమోనని. అక్కడా యింతే.

పుట్టిల్లు యిదివరకటి యిల్లుకాదు. ఇదివరకంటే యెండా వానా రెండూ యింట్లోనో వుండేవి. పెద్ద పాటి కారుగూడా పట్టనంత కొద్ది జాగా. విరిగిపోయిన ఫర్నిచరు. ఇంటినిండా కోళ్ళు. నానా కంగాళీగానూ వుండేది.

ఆ రోజులుపోయినై.ఇప్పుడిదొకపెద్ద బంగళా. బెంగుళూరులో గొప్ప గొప్ప వాళ్ళుండే వ్హైట్ ఫీల్డ్స్‌ప్రాంతం.పెద్ద ఖాళీస్థలం. ఇంటిచుట్టూ, మంచి మంచి పూలచెట్లు. నాలుగు వైపులా ఎత్తైన కొండలు. ఆ కొండలమీద పచ్చగా, ఒత్తుగా పెరిగిన చెట్లు. ఆ చెట్లపైన చక్కని నీలాకాశం.

ఆబంగళా ముందు తోటలో, గతం గుర్తుకు తెచ్చుకుంటూ కూర్చుంది రమ.

చౌదరిగారూ, తానూ — యిద్దరూ— వివాహం కాగానే, విదేశం కెళ్లొచ్చారు. వచ్చింతర్వాత చౌదరిగారికి వ్యాపారం చెయ్యాలనిపించింది. విదేశాల్లోనే యిద్దరు ముగ్గురు ఆఫ్రికాబాదు వ్యాపారస్థుల్తో పరిచయం యేర్పడింది. బట్టల దుకాణం పెడితే మంచిదేమోననిపించింది.

మొత్తంమీద మద్రాసులోనే, రమ ప్రోత్సాహంతో ఒక బట్టలషాపు పెట్టారు. షాపు పెట్టింతర్వాతకాని, యిదంతా నిర్వహించడం ఎలాగా అన్న ప్రశ్న పుట్టలేదు. చౌదరి గారికీ, రమకూ దమ్మిడీ పనిలేదన్నమాట నిజమేకాని, క్షణం తీరికా వుండేదికాదు. వాళ్ళు 'సొసైటీ' అలాంటిది.

రమకొక ఆలోచన తట్టింది.ఈ నిర్వహణ భారం అంతా తనతండ్రికి అప్పగించితే?! ఆయన కిదివరకు మిలిటరీ స్టోర్సులో అనుభవం కూడా వుంది. అమాటే భర్తకు చెప్పింది రమ. చౌదరి గారు వెంటనే అంగీకరించారు.

బెంగుళూరు నుంచి తండ్రిని పిలిపించింది రమ. వ్యాపారం అంతా అతనికి అప్పగించింది. అప్పటివరకూ కటిక దరిద్రం అనుభవించాడేమో డబ్బుకున్న విలువ బాగా గుర్తించాడు పాల్. వ్యాపారంలో మంచిగా వుంటే మంచినీళ్ళు గూడా పుట్టవనీ,ఈరోజుల్లో మనిషి విలువనుడబ్బుతోనే తూచి చూస్తారనీ, అప్పటికే స్వానుభవంతో అర్థంచేసుకున్నాడు కనుకనే, అల్లుడి షాపులో మాను వుద్యోగం చేయడం ఏమంత బావుంటుదన్న ఆలోచనగూడా తన దరిదాపుల్లోకి రాకుండా జాగ్రత్తపడ్డాడు.

వ్యాపారం బాగానే సాగింది. పెట్టుబడిమీద వడ్డీ గిట్టుబాటు కావడం మొదలెట్టింది. మధ్య మధ్య వీలున్నపుడల్లా రమాదేవి షాపుకెళ్ళివస్తూండేది. షాపుకి పేరు ప్రతిష్ఠలొచ్చినై. అమ్మకాలు జోరుగా సాగుతూన్నై.

అదేయేడు, వేసవిలో చౌదరిగారూ, రమా వూటీ వెళ్ళారు. సెలయేటిలాంటి జీవితం. డబ్బెటునుంచి వస్తుందో, యెటు పోతోందో ఆలోచించడమే నామర్దా. పట్టుకెళ్ళిన డబ్బు ఖర్చైపోయింది. రెండువేలు పంపమని పాల్‌కు వ్రాశారు. అతను ఎనిమిది వందలు మాత్రం పంపి వ్యాపారం మందకొడిగావుందనీ, అమ్మకాలతోపాటు ఖాతాలో అప్పులూ పెరిగిపోయాయనీ, అప్పులు సరిగ్గా వసూలు కావడం లేదనీ వ్రాశాడు.

అప్పటికే నీలగిరిలో కొన్ని అప్పులు తీసుకున్నారు. అవి తీర్చకుండా మద్రాసు రావడం బావుండదు. పాల్ పంపే డబ్బుకోసమని యింకో నెల అక్కడే ఆగారు. ఆ నెలకింకో ఐదువేలు అప్పు అయ్యింది. తీరా చూస్తే నెలాఖరుకు పాల్ పంపింది వెయ్యే. డబ్బుకోసం మామగారితో తగాదా పెట్టుకోవడం ఎందుకు లెమ్మని చౌదరిగారు వూటీలో యింకో రెండు నెల్లు గడిపారు.

ఈలోపుగా, పాల్ బెంగుళూరులో వ్హైట్ ఫీల్డ్సులో యీ బంగళా కొనేశాడు. ఎవరో ఇంగ్లీషుఆఫీసరుఇంగ్లండెళ్ళిపోతూ చౌకగా అమ్మేశాడు. పాల్ అదృష్టం బావుంది. మోసం పుణ్యమా అంటూ పేదరికం పీడంగూడా మిగల కుండా చేసుకున్నాడు.

చివరికి, చౌదరిగారు ఆంధ్రదేశం వెళ్ళక తప్పలేదు. వెళ్ళి అక్కడొక యిల్లు అమ్మి, ఆ డబ్బుతో నీలగిరిలో చేసిన అప్పులు తీర్చారు. తర్వాత మద్రాసు చేరుకున్నారు. ఇక అప్పట్నుంచీ ఆయన అదృష్టం మారింది. బంగారం పట్టుకున్నా మన్నుగా మారడం మొదలెట్టింది.

చుట్టుప్రక్కల బట్టల షాపులవాళ్ళంతా లాభాలు మీద లాభాలు తీస్తుంటే చౌదరిగారి షాపుకు నానాటికీ నష్టం యెక్కువైపోయింది. రమకు యిదంతా తెలిసినా, తెలియనట్టూరుకుంది. తండ్రిబుద్ధి మార్చడం తన శక్యంగాదు. అదీకాక, యేదో యీ రూపేణా తన తండ్రి యిల్లు కాస్త నిలబడితే అదీ మంచిదేగదా అని అనిపించేవుండవచ్చును ఆవిడకి. ఏమైతేనేం అన్నీచూస్తూనే కిమ్మనకుండా కూర్చుంది.

పెట్టుబడికి గిట్టుబడి మాటట్లావుంచి, షాపునడిపేందుకు అప్పుతీసుకోవలసినఅవసరంవచ్చిపడింది. ఇంకొక్కెల్లైతే షాపు మూసుక్కూర్చునేవారే. కాని చౌదరిగారు అందరిలాంటివారు కాదు. షాపు మూస్తే తన ప్రతిష్టెక్కడ పోతుందోనని భయపడ్డారు. క్లబ్బులో, సంఘంలో తల వంపులవుతుందని తటపటాయించారు. వారి వగ్గ స్వభావం అలాంటిది. దర్జాగా దివాళా తీసినా పర్వాలేదు కాని ....పరువుమాత్రం పోగూడదు.

ఈలోపుగా పాల్ యింట్లో లక్ష్మీకళకళలాడడం మొదలెట్టింది. కోడిగుడ్ల వ్యాపారం; పాలో, వెన్నా అమ్మకం.....డబ్బురావడం మొదలెట్టాలేకాని, గోడలు పడదోసుకుని మరీ వస్తుంది యింట్లోకి నాలుగు వైపుల్నుంచీనీ.

చివరికి, బట్టల దుకాణంమీద పాతికవేలకు పైగా అప్పు తేలింది. పాతికవేలంటే చౌదరిగారికి తక్కువ మొత్తం కాదు. గత్యంతరం లేక షాపు అమ్మకానికి పెట్టారు. పాల్ స్నేహితుడే ఒకతను కొన్నాడు. చౌదరిగారు దుకాణంలోనించి తప్పుకున్నారు. పాల్ మాత్రం స్నేహితుడితో వాటా కలిశాడు. ఇప్పటికీ ఆ దుకాణం బాపతు లాభాలు పాల్‌కు గిట్టుతూనే వున్నై.

ఇంతజరిగినా, రమకు చౌదరిగారంటే సానుభూతి కలగలేదు. పైగా, దుకాణం అమ్మేశినందుకాయన మీద కోపం వచ్చింది. ఇద్దరూ పోట్లాడుకున్నారు. పెళ్లైంతర్వాత, యిలాంటి పోట్లాటలు ఇదివరకు చాలా జరిగినై. ఐనా, యీపోట్లాటతో, చౌదరిగారిమీద కోపంకొద్దీ కొన్నిరోజులు తండ్రితోపాటు బెంగుళూరులోనే వుండిపోయింది రమ.

ఇదే వచ్చిన చిక్కు, ఏకాంతంగా కూర్చుంటే యెప్పుడూ ఇంతే. జరిగినవన్నీ జ్ఞప్తికివస్తై. అంచేతనే, వంటరిగావుండాలంటే రమకంత అయిష్టం. తానేం జేస్తుంది?... తోడబుట్టినవాళ్ళుగూడా తనతో స్వతంత్రగా మాట్లాడేందుకు వెనుకంజ వేస్తారు. వాళ్ళకు ఆవిడంటే అదొక రకమైన భయం.....గొప్పది అని!

రమలేచి, వరండావైపుకు వెళ్ళింది. అక్కడ రమ చెల్లెలు స్టెల్లా, కోళ్ళకు దానా గింజలు చల్లుతోంది. అక్కనుచూసి, తప్పుకోవాలని చూచింది స్టెల్లా.

— "స్టెల్లా! .. ..మాట!!" అంది రమ నవ్వుతూ.

స్టెల్లా ఆగింది..... పది పదకొండేళ్ళ పిల్ల. ఆ వయసులో రమ యెలావుండేదో, అచ్చు అలాగే వుంది......

"ఎన్నికోళ్ళున్నై ?" అనడిగింది రమ.

"యాభయ్యవైనా వుంటైగాని, అన్నీగుడ్లు పెట్టంలేదు....."

"నీకు కోళ్ళంటే బాగా యిష్టంవాఁ?"

"వూఁ....."

"రోజూ నువ్వే పెడతావా వీటికి మేత?"

"అమ్మ యిస్తేగా....."

"యేఁ? యెందుకివ్వదు?"

"నేను కోళ్ళదగ్గరకెళ్ళడం అమ్మకిష్టంవుండదు. నాన్నగా రాడుకోమంటారు. అమ్మ చూస్తే కోప్పడుతుంది.. కోపంవస్తే, కొడుతుంది."

చెల్లెలిమాటలు వింటే రమకు నవ్వువచ్చింది. బిగ్గరగా నవ్వేసింది. స్టెల్లా లోపలికి పరుగెత్తుకుపోయింది.

ఏమీ తోచక రమ యింకాస్సేపలాగే తోటలో ఆటూ యిటూ తిరిగింది. తర్వాత వరండాలో కెళ్ళి మళ్ళీ కుర్చీలో కూర్చుంది. మళ్ళీ చిన్ననాటి సంగతులు గుర్తుకొచ్చినై......

చిన్నప్పుడు..........

షుమారు స్టెల్లా అంతవున్నప్పుడు ఒకసారి తోటివాళ్ళతో కలిసి, చేపలు పట్టేందుకు వెళ్ళిందిది. తిరిగి యింటికి వచ్చేఅప్పటికి గుడ్డలన్నీ బురద కొట్టుకొని మురికి మురికైపోయినై. తల్లిచూచి, చావబాదింది. అమ్మ యెప్పుడూ అంతే. మహాతన్నేది. నాన్న అలాకాదు. ఎప్పుడూ హుషారుగా వుండేవాడు. అమ్మకు చేపలన్నా, మాంసం అన్నా యిష్టం వుండేది కాదు., తప్పక నాన్నకోసమని,ముక్కుమూసుకుని వండిపెట్టేది. అమ్మకు అదేనన్నమాటేమిటి, తనని కాన్వెంట్‌కి పంపడంగూడా యిష్టంలేదు. నాన్నే పట్టుబట్టి పంపించాడు. అంతా అమ్మయిష్టప్రకారమే జరిగితే, తానీపాటికి యేవూరిగుడిసెలోనో జూడిదపూదుతూ కూర్చునేదే!....తర్వాత, చాలాకాలానికి గానీ తనతల్లి బెంగాలీ అని తెలియలేదు తనకి. తన తండ్రి బెంగాల్లో వుద్యోగం చేసేప్పుడు వాళ్ళిద్దరికీ కలిసింది. అమ్మ భర్తపోయిన బ్రాహ్మణ యువతి; నాన్న.....సరేసరి. వయసులోవున్నారేమో, పెళ్ళి చేసేసుకున్నారు. నాన్న యెప్పుడూ హుషారైన మనిషే.

అందుకే రమ కాయనంటే మొదటినుంచీ అంతయిష్టం........

వెంటనే లేచి, తండ్రి గదిలోకి వెళ్ళింది రమ.

(సశేషం)

తీరిక వేళల్లో...

ఎ. మాణిక్యాంబ

వదినా! వూరికే తినికూర్చుంటేఏంతోస్తుందో చెప్పు. తోచటం లేదుగదా అని ఏదైనా పని చేద్దామని అనుకుంటే ఏపని చెయ్యాలో అర్థంకాదు. పోనీ అర్థమయ్యే దేమిటి? మన నిత్యకృత్యానికి కావలసిన వస్తువులు మనమే స్వయంగా చేసుకుంటున్నామా అంతతో వూరుకోకుండా నాలుగు డబ్బులొచ్చే పని ఏదైనా చేద్దామని అనుకొని ఉపక్రమిద్దామని అనుకొంటే ఏవస్తువు తయారుచేస్తే లాభమో, తేలికగా అమ్ముడు పోతుందో తెలిస్తే గదా దానిని ఎన్ను కొని తయారు చేసేటందుకు. వీటన్నింటినీ బేరీజు వేసుకుని చూసుకుంటే ఏమీ తెంలేదు. అంటే "వదినగారూ ఇన్నాళ్ళనుంచి వివరంగా అరటిపండు ఒలిచి చేతులో పెట్టినట్లుగా చెప్పి బుర్రలోకి పంపుతూ వున్నా ఈ చెవిలోనుంచి లోపలకు ప్రవేశించి ఆ చెవిలోనుంచి తిరిగి బైటకి వచ్చేస్తున్నాయేగాని ఏ వస్తువును ఉపయోగించి ఏవస్తువు తయారు చేయవచ్చు ఏ వస్తువు చేస్తే తేలికగా నాల్గు డబ్బులు వస్తాయి" అనే ఆలోచన మాత్రం కల్గటంలేదు ఏం చెయ్యమంటావు?

ఆ విధంగా ఆలోచించటానికి కొంత అనుభవం కావాలి కమలా! వస్తువులు తయారు చేసే పద్ధతులు నేర్చుకుంటున్నావు. బాగానేవుంది. తయారు చేయవలసిన వస్తువును ఎన్నుకొనటం ముందు, ఎన్నుకొన్న వస్తువు ఎట్లా చెయ్యాలో ఆలోచించి తయారు చేయటం తరవాతను. నిన్న పేపర్లో చదివాను. ఎరువుకు తప్ప ఇంకెందుకూ ఉపయోగం లేదని మనం అనుకునే పేడ నుంచి "మెధేన్‌గ్యాసు" అనే దానిని తేలికగా తయారుచేసివంట చెరకుగానూ, దీపాలు వెల్గించుటకు వాడుతున్నారట. "ఈ వస్తువుతో ఈ పదార్థం తయారు చేయటానికి అవకాశంవుంది" అని ముందు నిర్ణయిస్తే ఆ పదార్థం తయారు చేసేపద్ధతి తర్వాత ఆలోచించవచ్చు. ఆ విధంగా నిర్ణయించుకునే శక్తికలగాలంటే ఎంతోవిజ్ఞానం కావాలి.ఎంతోకాలం కష్టపడి చదువుకున్నా ఇంకా చదువుకొని నేర్చుకోవలసినది మిగిలే వుంటుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే మనకు ప్రొద్దు గూకుతుంది. అసలు ఈపూట ఇంత ఇదిగా ప్రారంభించావు కారణం ఏమిటి?

ఏమీ లేదు వదినా! "కమలా! బిస్కట్లు ఈ విధంగా చెయ్యాలి" అని వివరంగా నువ్వు చెపుతూ వుంటే, లేక దగ్గర కూర్చుని చెప్పి చేయిస్తూ వుంటే తయారు చేస్తున్నాను. కాని ఏవస్తువుతో ఏ యే వస్తువులు తయారు చేయటానికి వీలవుతుందో ఆలోచించి నిర్ణయించుకునే నేర్పు ఎట్లా కలుగుతుందాఅని అనుకుంటూమొదలుపెట్టాను. అంతవరకూ ఎందుకు? నారింజకాయ వుంది. వలుచుకొని తినటానికి పనికి వస్తుందని మాత్రమే నాకు తెలుసు. కాని సీసో దానితో మారమలేదు చేయవచ్చు. దాని రసం నిల్వచేయవచ్చు. దాని పెచ్చులోనుండి ఎస్సెన్సు తీయవచ్చు. దానిలో గింజలు మినహా పారవేయ తగిన వస్తువేదీ లేదని అంటావు. ఆ విధంగా "వూహించ గలగటం ఎప్పటికో" అని నాకు పట్టింది.

అనుభవం మీద అదే కలుగుతుంది. కొంత మంది తొందరగా వూహించుకోగల్గుతారు. మరికొందరికి కొంచెం ఆలస్యం అవుతుంది. అంతే తేడా.నేనుమాత్రం పుట్టుకతోనే నేర్చుకున్నానా? పెద్దగా చదువుకున్నానా? ఉన్న అనుభవానికి తోడు కొంచెం ఆలోచన కూడా జత చేస్తే చాలు. క్రమంగా అదే అలవాటు అయి వూహించుకునే శక్తి కలుగుతుంది. కొబ్బరి నూనె వుంది. అది అన్ని చోట్ల దొరుకుతుంది. దానికి కొంచెం ఎస్సెన్స్ చేర్చి పెట్టి, నాల్గు డబ్బులు సంపాదిస్తుంది. ఆ పని చాలామంది చేస్తారు. కాని కొంచెం బుద్ధి నుపయోగించి ఇంకోవిధంగా తయారుచెయి. కొత్త రకంగా వుంటుంది. "ఏ విధంగాచేస్తే దానికి నూతనత్వం కలుగుతుంది?" అని ఆలోచిస్తే చాలు. అదిఎంతో చక్కగా తయారుచేసే మార్గం తెలుస్తుంది. తయారు చేయగల్గుతావు. ఈవిధంగా చిన్న చిన్న వస్తువులతో ప్రారంభించు. క్రమంగా నేర్పు కలిగి ఏ పదార్థాన్నుపయోగించి ఏవస్తువు తయారుచేయవచ్చునో గ్రహించగల్గుతావు. ఉదాహరణకు: కొబ్బరినూనెను తీసుకో. కొబ్బరి నూనెను మామూలుగా తలకు రాసుకొనే టందుకు వాడుతున్నాం. దానిలోనే సువాసనకు ఎస్సెన్స్ చేర్చి కూడా వాడు కుంటారు. దానితోనే సబ్బులు చేస్తున్నారు. పోమేడ్సు, షాంపు వగైరాలు చేస్తున్నారు. చివరకు వంట పనులకు కూడా వాడుతున్నారు. ఈ విధంగా ప్రారంభించు: "మామూలుగాకొబ్బరినూనెవెంట్రుకలకురాచుకుంటున్నాం. కాదానిలోనే కొంచెం ఎస్సెన్స్ చేర్చితే ఉత్తమంగానూ వుంటుంది. ప్రతివారూ ముక్కున చూపిస్తారు. కనుక దీనిలో ఎస్సెన్స్ చేర్చుదాం" అనే నిర్ణయం తేలికగాచేసుకుంటావు. ఆతర్వాత దానిని ఏవిధంగా తయారు చేయాలో ఆలోచించు. మామూలుగానువ్వు ఏంచేస్తావోచెప్పనా? కొబ్బరి నూనెను సీసాలోపోసి దానిలో ఎస్సెన్స్ చేర్చుతావు. కాని వాసన చూస్తే ఎస్సెన్సు వాసనతో బాటు కొబ్బరినూనె వాసన గూడ వేస్తూనే వుంటుంది. ఆ వాసన వెయ్యకుండా ఏమి చెయ్యాలో ఆలోచించు. అంతవరకూ నీ అంతట నీవు ఆలోచించ గలిగితే చాలు నువ్వు ఆశించిన శక్తి కలిగినదన్నమాటే.

వదినా! రోజూ చేసే ఉపదేశంకన్న ఈనాడు చెప్పిన పద్ధతి ఎంతో గొప్పగావుంది. ఈపద్ధతి ననుసరిస్తే స్వతంత్రంగా ఆలోచించుకునే శక్తి దానంతటదే కల్గుతుంది. కొబ్బరినూనెను బాగు చేసే పద్ధతి ఏమిటో చెప్పు.

ఈపూట దానినే చేద్దాం. కొబ్బరినూనెలో సువాసనకు ఏ ఎస్సెన్స్ కలిపితే నూనె ఆ వాసన వేస్తుంది. ఈ సూత్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థికి కూడ తెలుసు. అంటే అది సామాన్యంగా అందరూ అనుకునే మాట. అనుకోవటమేమిటి, చాలమంది ఆ పనే చేస్తున్నారు. కాని ఆ పద్ధతి తప్పంటాను నేను.

నువ్వు అంటావు. నాకు తెలుసు లోకాని కంతా ఒప్పు, నీకు మాత్రం అది తప్పు. నువ్వు ఏవిధంగా అన్నా "నిజమే" అని అనేటందుకు కమల వుందిగా.

ఆ ధీమాతో నేను తప్పని అనను. "అది తప్పు పద్ధతని" రుజువు చేయ గలిగితేనే అంటాను.

ఆ తప్పేమిటో చెప్పరాదూ?

అట్లా అడుగు చెపుతాను. కొబ్బరినూనెకు కూడా ఒక విధమైన వాసన వుంది, తెలుసునుగా. ఆ వాసన ఆ నూనెను తయారు చేసేటందుకు వాడిన కొబ్బరిని బట్టి కలుగుతుంది. కొబ్బరి. కుళ్ళువాసనవేసిందనుకో, నూనెకూడా అదే వాసన వేస్తుంది. కొబ్బరి మంచిదైతే నూనె కమ్మని వాసన వేస్తుంది. మంచిది గాని, చెడ్డది గాని ఏదో ఒక రకమైన వాసన వుంది నూనెకు. ఆ నూనెలో మనము ఎంత ఎస్సెన్సు వేసినా నూనె యొక్క వాసన ఒక పక్కన వుండనే ఉంటుంది. అందుచేత నూనెకు వాసనగాని,రంగుగాని లేకుండా రిఫైన్ చేయాలి.

వదినా! కొబ్బరి నూనెకు రంగు వుంటుందా? ఉండదు. కాని నేను ఈమాట ప్రత్యేకంగా కొబ్బరి నూనెను గురించి చెప్పలేదు. తలనూనె

(మిగతా 7 వ పేజీలో)

మతములు: మతాచార్యులు

: x :

శ్రీ జగద్గురు కంచికామకోటి చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



ఒకమతముయొక్క బలము, ఆ మతములోని గురువులయొక్కయు, ఆ మతమును అవలంబించెడుజనులయొక్కయు నిజాయితీ,శీలము, ఆధ్యాత్మిక ఔన్నత్యము — వీనిపై ఆధారపడి యుండును. మన దేశమున, ఇన్ని ఆపదలనుఎదుర్కొని నేటికిని వేదమతము నిలచి యున్నదనిన, ఒక్కొక్క కాలమునను మనమతమందుద్భవించిన ఆచార్యపురుషులే అందుకుకారణము.

దాదాపు 2500 సంవత్సరములకు క్రితము కపిలవస్తు నగరమున, బుద్ధుడుదయించెను. ఆయన జీవితమందుచేసిన మహోన్నతత్యాగము, యౌవనదశలో అవలంబించిన సన్యాసము—ఎల్లరి మనసులను ఆకర్షించెను. బుద్ధచరితమునమను చదువునపుడుగానీ, ఆయన విగ్రహములనుచూచినపుడుగానీ మనమనసులలో నొక అనిర్వచనీయమైన శాంతి కరుణ,ఆనందములు పుట్టుచున్నవి. సాధారణముగా బౌద్ధ మతము నాస్తికమతమనియు అందుచే బౌద్ధమతము, మన దేశమునుండి వెళ్ళగొట్టబడిన దనియు మనలో చాలమంది అనుకొందురు. కాని,సంస్కృత పాళీభాషలలోని బౌద్ధగ్రంథములును, అశోకుని శిలా శాసనములును బుద్ధుని గొప్పదనమును మనకు వెల్లడిచేసి, ఇట్టి మహానుభావుడు మన దేశమున పుట్టినందులకు మనము గర్వించదగును. ఆంగ్లమున — ఎడ్విన్ ఆర్నాల్డ్ అనెడు కవి లైట్ ఆఫ్ ఏషియాయనెడు పద్యగ్రంథమును వ్రాసెను. అందాతడు బుద్ధచరితను గ్రంథస్థము చేసెను. బౌద్ధమతము తమిళ దేశమందును వ్యాపించెను. అందుచేతనే తమిళ గ్రంథములలో బౌద్ధప్రస్తావనకలదు. అట్టి బౌద్ధమతమువలన మనకు ప్రేమ, గౌరవములు కలుగుచున్నవి. అయినచో ఈ మతమెందులకు మనదేశముండి బహిష్కరింపబడినది?

తమిళదేశమున బౌద్ధమునకంటె జైనము నందు అభిమానమెక్కువగానుండెడిది. జైన మతగ్రంథములును తమిళమున ఎక్కువ. గుజరాత్‌నందును, ఉత్తర హిందూస్థానమున మరి కొన్ని ప్రదేశములందును జైనమతము వ్యాప్తిలోనుండినది. జైన బౌద్ధముల రెండింటికిని 'అహింసాపరమోధర్మః'అనునదిముఖ్యతత్త్వము. కానీ బౌద్ధులుజైనులంతఅహింసాతత్పరులుకారు. తాము జంతువులను చంపరుగాని, ఇతరులచేచంపబడిన జంతువుల మాంసము తినకూడదను నిర్బంధము వారికిలేదు. జైనమతమునకు చెందిన అనేక విగ్రహములు, శిల్పములు మనదేశమందెన్నో కలవు. పురాతన మతములలో సాంఖ్యము గొప్ప మతము. బౌద్ధజైనములకంటె సాంఖ్యమున జ్ఞానులు, తపస్వులు వున్నప్పటికిని, వారి విగ్రహములుకాని కథలు, పాటలు, వాఙ్మయము గానీ ఏదియును మనకు కనపడదు. అయినా, వేదాంతగ్రంథములలో జైనబౌద్ధముల కంటె సాంఖ్యమతప్రస్తావనయే యెక్కువ.

శైవవైష్ణవసిద్ధాంతములను రెండు తెగలు వైదికమతమునకు చేరినవి. దక్షిణాదిలో ఈనాటికిని ఇవివాడుకలో మున్నవి. వైష్ణవ సిద్ధాంతమునకు ఆచార్యులు శ్రీ రామానుజాచార్యులు. ప్రతి వైష్ణవ దేవాలయమందును, రామానుజులు, నమ్మాళ్వారు,మనవాళమాముని,వేదాంతదేశికులు, ఇతర ఆళ్వార్ల విగ్రహములు ప్రతిష్ఠించియుందురు. శివాలయములలో అప్పర్, సుందరస్వామి సంబంధులు, మాణిక్యవాచకస్వామి—మొదలగు వారి విగ్రహములుండును. వీరేకాక ముఖ్యముగు శివాలయములలో 63 నాయన్మార్ల విగ్రహములుండును. వైష్ణవ ప్రబంధములు, శైవ తిరుముఱై—ను అనుసరించి ఆలయమునపూజాదికములు జరుగుటకు భూదానములలోనర్పబడినట్లు ఆలయమునందలి శిలాశాసనములు తెల్పును. కానీ ఈశ్వర వైష్ణవభక్తులకు విగ్రహములున్నట్లు అద్వైతమునకు చెందిన ఆదిశంకరులకు వేయిలో నొక్క భాగమైనను యుండదు. వారి సాంప్రదాయమునవచ్చిన విద్యారణ్యులు, సురేశ్వరాచార్యులు, అప్పయ్య దీక్షితులు—వీరికీ—విగ్రహములులేవు. ఒకపుడు ఆర్కేలాజికల్ శాఖకు చెందిన యొక ఉన్నత ఉద్యోగి యిట్లు అనెను. "శిలాశాసనములు, విగ్రహములు, ఇతరప్రాచీన సాక్ష్యములనుండిమనముచరిత్రను తిరుగవ్రాయవలసి వచ్చినచో, అట్టి చరిత్రలో— ఆదిశంకరులనుగూర్చిగానీ, వారి అద్వైతమునుగూర్చిగానీ, ఒక్కమాట ఉండదు.'—

ప్రతిమతప్రవక్తయు, తన కాలమున నున్న మతమును ఖండించి తనమతమునుస్థాపించును. బౌద్ధము వేదమతమును ఖండించెను. జైనము బౌద్ధమును ఖండించెను. వైష్ణవ శైవ సిద్ధాంతములందును యొక ప్రత్యేకతగలదు. ఇవి రెండును విగ్రహారాధనను అంగీకరించును. కానీ మూర్తి ఉపాసన యందు వైష్ణవము మూర్తి ఉపాసనే నిర్దేశించును. శైవమునందు విగ్రహము, చిహ్నసూచక మగులింగము. ఇస్లాం, క్రైస్తవమతస్థులు,ఆర్య సమాజిస్టులు విగ్రహారాధనను దూషింతురు. హైందవము వేదములపై ఆధారపడినది.జైన బౌద్ధములు వేదమునునిరాకరించినవి. ఈ ఆచార్యులలో ప్రతియొక్కరు తమతమ కాలములలో ఎంతోమందిని అనుకూలురను ప్రోగుచేసిరి.

ప్రపంచమున నేటి మతస్థితిని పరిశీలించిన దాదాపు సగము జనాభా క్రైస్తవమును, సగము బౌద్ధమును అనుసరించుచున్నట్లు తోచును.ఎన్నియో మతములు పుట్టి క్షీణించినవి. వాని ఉత్పత్తిక్షీణములకు కారణమేది? ప్రతిమతమును,పుట్టినపుడు సత్యమునకు తానేహక్కుదారు అని అనును. నిజ మతమునకు తానే నిదానమనియునను. సత్యమొక్కటియే, రెండుసత్యములుండవు. కానీప్రతి మత ప్రవక్తయు ఎందరో జనులను—అవలంబకులను సంపాదించుకొనెను. ఒకమతపు గొప్పదనముగానీ, అందరి సత్యమునుగానీ ఎట్లు నిర్ణయించుట.? అనిర్ణయము మతానుయాయుల సంఖ్యపై ఆధారపడియుండునా? అయినచో సత్యమునకు నిధులమని చెప్పుకొనే మతములు ప్రజారంజకముగా ఎందులకు వుండడములేదు?

ఒకమతము ప్రజారంజకముగానున్నదనిన అది అందరి సత్యమునేతెనా? మరియు సత్యమైన ప్రజలు దానిని అవలంబింతురా? సత్యము అంతరించిన మతమును అంతరించునా?

బౌద్ధమతక్షీణమునకు కారణము ఆ మతావలంబకులలోని లోపములే; ముఖ్యముగా నితరులకు మార్గదర్శకులుగా నుండవలసిన భిక్షువు తమతమ 'మతధర్మములను శ్రద్ధగా పాటించకపోవడమే. అదేవిధముగా ఒకమతము ప్రబలముగుచున్నదనిన అందరిమతాచార్యులు వారివారిశుద్ధ జీవనముచేతనే ఇతరులకు మార్గదర్శకు లగుచు ఆధ్యాత్మికౌన్నత్యముతో విశాల హృదయులై యుండుటచేతనే. ఒక మతమునకు ప్రోద్బలము ఆది ఆచార్యుడు ఇచ్చినను, దాని తర్వాతి వృద్ధి క్షయములు,తరువాత వచ్చెడు ఆచార్యులశీలముభక్తి స్వచ్ఛవర్తనలపై ఆధారపడియుండును. మతప్రవక్త మహాత్ముడగుచో, సాధారణజనులు అతనిని అనుసరింతురు. అతని మతమునందు సత్య మున్నదా లేదా అన్న విచారణ చాల అరుదు. సత్య వస్తు విచారణ సాధారణముగా తార్కికము. అది ఏ మేధాశాలురో చేయవలసిన పని. అందుచే కొన్ని మతములు వ్యాప్తిలో నుండి ప్రజాదరణ నశించి విస్మృతమునొందిన వనిన అందలి ఆచార్యుల శీలమునందలి లోపమే.

అందుచే మతము శక్తివంతమగుటకు మతమును చక్కగా శ్రద్ధగా అనుష్ఠించవలెను.

మనమనమతధర్మములను పాటించవలెను.మతము యొక్క జీవము అందరి సంఖ్యపైగానీ' ఆడంబరముమీదగానీ ఆధారపడదు. సాంఖ్యము అద్వైతము అన్నిమతములకంటెను నిరాడంబరము. నేటికిని వైదికమతము, వైదికమతావలంబకులున్నారనిన, మనమతమున ఒక్కొక్కకాలమునను పుట్టిన మహాపురుషులు—దివ్యగుణ సంపన్నులు స్వచ్ఛశీలురు —స్వార్థత్యాగులు—భక్తి శ్రద్ధలతో మతాచారములను పాటించినదానివలననే.అందుచే మనమతము ఆదర్శప్రాయముగా నుండవలెనన్న మన మందరము పౌరుష్యతగల్గి, శాంతులమై, భక్తి యుక్తులమై, శ్రద్ధోపేతులమై మనమత ధర్మములను చక్కగా వాచికముగాగాని, క్రియామాణముగాగాని, అనుష్ఠించవలెను. మనలో ఒక్కమునీయుడున్న చాలును. లోకకళ్యాణము నిస్సందేహము.

(విశాఖచే ఆంధ్రీకృతి.)

మూడవ ప్రణాళిక

(5 వ పేజీ తరువాయి)

మనకు కావలసిన దిగుమతి వస్తువులను పూర్తిగా పైదేశాలనుండే తెప్పించు కొనకుండా, సాధ్యమైనంత వరకు దేశీయంగానే ఉత్పత్తి చేసుకొనేందుకు తీవ్రమైన కృషిని జరపడం. ఈ రెండు విధాలా కూడా, చాలా ప్రయోజనాన్ని సాధించగలం. ఈ విధంగా మన విదేశీయ మారకద్రవ్య సమస్యను మూడవ పంచవర్ష ప్రణాళిక యందు పరస్పర సమన్వయాత్మకమైన ఈ పద్ధతులను ప్రయోగించడం ద్వారా కొంతవరకు ఉపశమింప చేసికొనవచ్చును. ఈ సందర్భంలో మరొక ముఖ్య విషయాన్ని కూడా మనం విస్మరించరాదు. పై రెండు పద్ధతులందు ఏదో ఒకదానినే నమ్ముకొని, పూర్తిగా దానిపైననే ఆధారపడడం అంత శ్రేయస్కరం కాదు. మన ఎగుమతులను పెంపొందింప చేయడం చాలా కష్టసాధ్యమని అందువలన,సమస్య నరికట్టడానికి, దిగుమతులను తగ్గించి, దిగుమతి చేసుకొనే వస్తుసముదాయాన్ని దేశీయంగా ఉత్పత్తి చేసుకొనేందుకు తీవ్ర కృషి చేయాలని పలువురి అభిప్రాయం. అంటే వారు పూర్తిగా ఒక పద్ధతిపైనే ఆధారపడడం శ్రేయస్కరమని భావిస్తున్నారన్నమాట. దూరదృష్టితో గమనిస్తే ఈ వాదం సమంజసమైనది కాదని తెలుస్తుంది. దేశీయంగా అవసర వస్తువులను తయారు చేయడానికి కృషిచేస్తూ దిగుమతులను తగ్గించుకోడం అభిలషణీయమైనదే కాని, కేవలం దీనిపైనే ఆధారపడి, ఎగుమతుల పెంపుదలకు పాటుపడక వాటిని నిర్లక్ష్యం చేయడం శ్రేయస్కరం కాదు.

ఈ విషయాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళికలో విస్మరింపరాదు. విదేశీ మారకద్రవ్య సమస్యను పరిష్కరించడానికి, దిగుమతులను తగ్గించుకొని, ఆ వస్తువులను దేశీయంగానే ఉత్పత్తి చేసేందుకు ఒక వంక కృషి చేస్తూనే, మరొక వంక ఎగుమతులను వేగంగా పెంపొందింప చేయ డానికి తీవ్రమైన ప్రయత్నాలను చేయాలి. ఈ విధంగా ఎగుమతుల పెంపకం పైన కూడా ఎక్కువ శ్రద్ధను వహించాలి.

ఎగుమతుల పెంపకాన్ని రెండు విధాలుగా సాధింప వచ్చును. అనేక సంవత్సరాలుగా మనకు అత్యధికమైన విదేశీయ మారకద్రవ్యాన్ని సంపాదిస్తున్న టీ, ప్రత్తి, జనపనార, మున్నగు వస్తువుల ఎగుమతులను అధికం చేయడం ద్వారా ఈ పెరుగుదలను సాధించవచ్చును. అంతేగాకుండా నూతనంగా అనేక వస్తువులను ఎగుమతి చేయడానికి తగిన అవకాశాలను కల్పించడం ద్వారా కూడా మన లక్ష్యాన్ని సాధింపవచ్చు. అయితే యీరెండు పద్ధతులను సమన్వయ పరచి ఏకకాలమందు ఆచరించి, రెండు విధాలా కూడా ప్రయోజనాలను పొందడం అత్యంతాభిలషణీయము. జనపనార, టీ, ప్రత్తి మున్నగు ఎగుమతులవ్యాపారంలో క్రమక్రమంగా ఇతర దేశాలనుండి పోటీ అధికమవుతోంది.ఈస్పర్ధను మనం వాస్తవికంగా అవగాహన చేసుకొని తగిన విధంగా ప్రతిక్రియను సల్పాలి. ఈ విధమైన తీవ్రస్పర్ధను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించడంలో జపాన్ మున్నగు దేశాలు ప్రదర్శించిన దీక్షను అలవరచుకోవాలి. విదేశాలందు ఈ వస్తువులకుగల గిరాకీ పరిస్థితులను సమగ్రంగా విచారించి ఏవిధంగా మన ఉత్పత్తిని, సరఫరాను పెంపొందింపచేస్తే అంతర్జాతీయ వాణిజ్య రంగంలో మన పరిస్థితి బలపడుతుందో తెలుసుకొని, మన లోపాలను సరియైన విధంగా పరిష్కరించుకొని తదనుగుణంగా ఎగుమతులు వృద్ధి పొందేట్లు కృషిచేయాలి. దాదాపు జనపనార ఎగుమతి వర్తకంలో ప్రపంచాధిపత్యాన్ని అనుభవించిన భారతదేశం నేడు పాకిస్తాన్ నుండి తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసివస్తోంది.అదే విధంగా టీ విషయంలో సింహళం మనకు ప్రత్యర్థిగా బ్రిటన్, తూర్పు ఆఫ్రికా దేశాలలో పోటీ చేయకలుగుతుంది. ఈ దేశాలు మనదేశంతో పోటీ ప్రారంభించి, ఏయే కారణాల మూలంగా విజయాన్ని పొందాయో విమర్శించుకొని, తదనుగుణంగా మన వ్యవస్థలో మార్పులను రూపొందించుకోవాలి. ఈ సందర్భంలో మన ఎగుమతి వస్తువుల గుణ ప్రమాణాన్ని కూడా శీఘ్రంగా అభివృద్ధి పరచుకోవాలి.

ఇటీవల మన ఎగుమతి వర్తకంలో సంభవిస్తున్న అంతరాయాలు మాంద్యస్థితి,దేశంలోని ధరల పెరుగుదలవలన ద్రవ్యోల్బణ ప్రభావం వలన జనిస్తున్నాయని అనేకమంది ఆర్థిక తత్త్వవేత్తలు భావిస్తున్నారు. అయితే మనకు అనేక సంవత్సరాలుగా ప్రపంచ వర్తక రంగంలో ప్రముఖ స్థానాన్ని లభింప చేసిన టీ, ప్రత్తి, జనుము మున్నగు ఎగుమతులకు గిరాకీ పడిపోవానికి కేవలం దేశీయమైన ద్రవ్యోల్బణం ఆధారభూతమనడం, వాస్తవిక పరిస్థితులను గమనించిన మీదట సత్య దూరంగా గోచరిస్తుంది.పై కారణం వలన ఈ వస్తువుల ఉత్పత్తియందు చెప్పుకొన దగినంతగా ధరలు మార్పుచెందలేదు. ఈ వస్తువుల ఉత్పత్తి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించినట్లైతేఈవిషయంస్పష్టమవుతుంది. నిజానికి, మన ఎగుమతుల వ్యాపారం పడిపోడానికి ముఖ్యకారణం ఆ యా రంగాలలో మనకు తగిన వ్యాపార దక్షత లోపించడం వలననేమోనని ఇటీవల అనేకమంది వాణిజ్యవేత్తలు సూచించారు. మన ఎగుమతి వ్యాపారంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి, విదేశాలనుండి పోటీని ఎదుర్కొనడానికి తగిన విధంగా మార్పులను చేసుకోవాలి. ఈ పై వస్తువుల ఉత్పత్తిదారులు, పూర్వమెన్నడూ అంతర్జాతీయ వాణిజ్యరంగంలో తమ ఎగుమతులకు విదేశాలనుండి ఎంత మాత్రం పోటీకి అలవాటుపడక పోవడంవలన అనేక విధాలుగా నూతన పరిస్థితులు వారికి చికాకును కలిగిస్తున్న మాట నిజంకావచ్చును. అయితే ఈ విషయంలో విసుగుదలను, వైరాశ్యాన్ని ప్రదర్శించక నూతన పరిస్థితులను,తగిన విధంగాఎదుర్కొనడానికికృషి ప్రారంభించాలి.

అయితే, పైన ప్రస్తావించిన రీతిగా, ఈ విధమైనకృషి జరిగిస్తూనే పూర్తిగా ఈ ముఖ్యమైన ఎగుమతుల పైననే ఆధారపడక నూతనంగా అనేక దేశీయ వస్తువులకు ఎగుమతి వ్యాపారంలో స్థానం కల్పించడానికి కూడా విశేషమైన కృషి చేయాలి. ఈ సందర్భంలో రెండు విధాలుగా ప్రయత్నాలుజరుగవచ్చును. ఇది వరకే కొన్ని పరిమిత దేశాలకుఎగుమతి అవుతున్న వస్తువులకు నూతన ప్రదేశాలందు గిరాకీ కలిగేట్లు కృషిచేయడం వలన,అసలు ఇప్పటి వరకు ఎగుమతి వర్తకంలో స్థానం లేని వస్తువులను క్రొత్తగా ఎగుమతి వర్తకంలో చేర్చి, తగిన ప్రోత్సాహాన్నొసగడం వలన కూడా, మన వ్యాపారాన్ని విదేశాలలో పెంపొందించుకొనవచ్చును. వాహనాలు, యాంత్రిక పరికరాలు, విద్యుత్పరికరాలు, రేడియోలు, ఇతర దైనికావసర వస్తువులు మన దేశంకంటె వెనుకబడిన ఆఫ్రికా,ఆసియాదేశాలలో, కొద్ది ప్రయత్నంతో విస్తృతములైన అంగళ్లను పొందగలుగుతాయి. కేవలం మొత్తంమీదనే కాక, ప్రతి వస్తువు ఎగుమతి విషయంలోను సమగ్ర పరిశీలనలను జరిపించి, ఎగుమతులను ప్రోత్సహించాలి. ఈకృషి కొంతవరకు రెండవ ప్రణాళికయందు విజయవంతంగా కొనసాగింది. కొన్ని వస్తువుల ఎగుమతులను పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఎగుమతి ప్రవర్ధక సంస్థలను ప్రభుత్వ సహకారంతో స్థాపించడం జరిగింది. అయితే మన దేశంలో ఉత్పత్తి అయ్యే అనేక వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి. అదే విధంగా, మన ఎగుమతి వర్తకాన్ని నిరవధికంగా విస్తృతం చేయడానికి అనేక నూతన దేశాలు ఆస్కారాన్నిస్తాయి.

యూనివర్సల్ స్క్రూస్

గ్రామసీమలలో విజ్ఞాన కేంద్రాలు

ఎంత బలంతో ఎంతపైదాకి ఒకరాయిముక్క ని విసిరి నప్పటికీ ఆదికొంత పైదాకి పోయి క్రింద పడుతుంది. విసిరిన బలం ఎక్కువైన కొద్దీ అది వెళ్ళేఎత్తు ఎక్కువవుతుంది. అంతేకాని తుదకి ఆరాయి క్రిందకి పడక తప్పదు. దీపావళి నాటి రాత్రి తారాజువ్వలు వదులుతారు. వాటి గతీ అంతే. దానికి కారణ మేమన్నారంటే భూమి యొక్క ఆకర్షణబలం అని. ప్రతి వస్తువునీ భూమి తనవేపు లాక్కొంటుంది. ఎంత పైదికి పోతున్న వస్తువైనా తిరిగి క్రిందికీ లాగుతుంది. అందుచేత, మన భూలోకాన్ని విడిచి పెట్టి పైకి పోవడానికి వీలులేదను కొనేవారు. కాని, ఇప్పుడు భూమిచుట్టూ తిరుగుతూన్న స్పుత్నిక్‌ల గురించి, సూర్యునిచుట్టూ గ్రహంలాగ తిరుగుతూంది అనుకొంటున్న లూనిక్ గురించీ మీరు వింటున్నారు. ఎంతో బలంతో ప్రతివస్తువునీ భూమి తన వైపు లాక్కొంటుంటే ఆ బలానికి మించిన బలంతో స్పుత్నిక్‌ని ప్రయోగించారు. మహా వేగంగా బయలుదేరిన స్పుత్నిక్ కొంతదూరం పోయిన తరువాత, క్రిందికి పడకుండా భూమి చుట్టూ ప్రదక్షిణాలు చేయడం మొదలు పెట్టింది.

ఇప్పటికి ఏ ఐదువేల ప్రదక్షిణాలైనా చేసి ఉండాలి. అదేవిధంగా, భూమినీ చంద్రుడునీ కూడా దాటిపోయిన లూనిక్ సూర్యునిచుట్టూ తిరగడానికి ప్రయాణం చేస్తూంది అనుకొంటున్నారు. ఒక గంటా నలభై నిమిషాలలో స్పుత్నిక్ భూమికి ఒక ప్రదక్షిణం చేస్తే రమారమి 14 నెలల్లో లూనిక్ సూర్యునికి ఒక ప్రదక్షిణం చేసేటట్లుంది.

వీటితరువాత, చంద్రునిలో ప్రవేశించడానికీ, ఇంకా దూరంగా పోయి ఏ కుజలోకాన్నో, శుక్రలోకాన్నో చేరుకోడానికి మనిషి మహాప్రయత్నం ...

... ప్రాంతంలో ఉల్లిపొరపంటి బట్టలు నేస్తారు. ఏకులు చేసి, రాట్నంతో ధారంతీసి నేసిన పొందూరు బట్ట ఎంత నలువగా నుంటుందో అంతమన్నిగ్గా ఉంటుందికూడా. ఏభై ఏళ్ళ మన్నిన పొందూరు చీరలున్నాయని వాటిని వాడినవారు చెప్పగా విన్నాము. కొండపల్లి బొమ్మలు ప్రసిద్ధి. అటువంటివే శృంగవరపుకోట కంచుచెంబులు మొదలైనవి. వీటిని వృద్ధి చెయ్యడానికి ఎవరూ ప్రయత్నించడం లేదు. పారంపర్యంగా కుటుంబాలలో ఆ ప్రావీణ్యం సంక్రమిస్తుంది. విజ్ఞాన కేంద్రంలో నున్న నిపుణులు ఈ కళలను

రచన:

శ్రీ వసంతరావు వెంకటరావు

ప్రోత్సహించి, ఉత్పత్తి పెంచి వస్తువులను లాభ సాటిగా దేశ దేశాలలో అమ్మడానికేర్పాట్లు చేయవచ్చును. విశాఖపట్టణంలో దంతపు సామానులు అద్భుతంగా తయారుచేస్తారు. ఈ మధ్య అది చాలా కుంటు పడుతూంది. చాలా సున్నితంగా శ్రమించ వలసిన పని వారికి దినదినగండంగా ఉంటే కళ వృద్ధి కాలేదు కదా?

రమారమి ఇరవై గ్రామాల కొక విజ్ఞానకేంద్రం ఏర్పరచి, ఆ ప్రాంతాలలోనున్న వృత్తి విద్యలను పెంపొందించడానికి నిపుణులను వినియోగించాలి. అప్పుడు ఆ ప్రాంతంలోనున్న పనివాళ్లకు చేతి నిండా పని కల్పించగల అవకాశం కలుగుతుంది. పనివాళ్లు సుఖంగా జీవిస్తారు. గ్రామంయొక్క ఆదాయం పెరుగుతుంది. ఈ విధంగా గ్రామాలు అభివృద్ధి చెందిన నాడు మన దేశం ముందుకి సాగిపోతుందంటే ఆశ్చర్యమేముంది? జాతి గౌరవం కూడా పెరుగుతుంది.

...

★చదరంగం★

...

తారాబలం-చంద్రబలం

24—9—1961 మొదలు 30—9—1961 వరకు

గ్రహస్థితి

సింహంలో శుక్ర, రాహువులు. కన్యలో సూర్యుడు. తులలో కుజ, బుధులు. ధనుస్సులో శని. మకరంలో గురుడు. కుంభంలో కేతువు. మీన, మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:— బంగారము: స్వల్ప తేజి వెండి: నిలుకడ ప్రత్తి, నూలు, వస్త్రములు: మందము నూనె, విత్తనములు: మందము పసుపు: తేజి

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

వ్యతిరేక వాతావరణమే ఎక్కువగా కనిపిస్తుంది. ఎదురు చూడని చిక్కులనుఎదుర్కొనవలసి వస్తుంది. భయపడకండి. ఎన్ని అంతరాయములు సంభవిస్తున్నా, దైవికంగా హానిచేయకుండా తొలగి పోతాయి. శత్రుప్రాబల్యం ఎక్కువ. ఏదోవిధంగా మిమ్ములను రెచ్చగొట్టి, రచ్చ కీడ్వ చూస్తుంటాయి. ఓర్పుతో మీ కార్యాలను చక్క బెట్టుకోవాలి. ఇతర ప్రమేయాలు ఏవీ పెట్టుకోవద్దు. నూతన కార్యక్రమాలలో భారాన్ని పెంచుకోవద్దు. ఉద్యోగ వ్యాపారములలో జాగ్రత్త చూపవలసిన సమయం. సమయం కొరకు శత్రువులు కాచి వుంటారనేది మరువ కూడదు. యిట్టిచిక్కులలో కూడా మీ ఉద్యోగ వ్యాపారాలు జయప్రదంగా ముందుకు నడుస్తూ, తృప్తిని కలిగిస్తాయి. వ్యవహారిక విషయాలలో మీదేపై చేయిగా ఉంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులు. శ్రమ పడి సమర్థించుకో గలుగుతారు. కుటుంబములోని వారి ఆరోగ్యం బావుండదు. ప్రయాణాలు పనికి రావు. జాగ్రత్త అవసరం.

...

తనాన్నిబట్టి ప్రతి ఒక్కరూ ఏదో రూపంలో మీ సహాయాన్ని వాడు కొనుటకు చూస్తారు.

మొహమాటములకు దూరంగా వుండి సాధ్యమైనంతవరకు భారాన్ని తగ్గించుకొనుటమంచిది. మీరు ఎంత శ్రమపడ్డా, మీ ఉద్యోగ వ్యాపారాలలో ఆశించినంతగా ఫలితం లభించదు. కష్టనష్టాలు కల్గకుండా గౌరవ ప్రదంగా కాలం గడిచిపోతుంది. డబ్బును గూర్చి బంధుమిత్రులతో భేదాభిప్రాయాలు వస్తుంటాయి. స్థలమార్పును గూర్చి చేయు యోచనలంతమంచివి కావు. కుటుంబములో శుభములగూర్చి ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు సాధ్యమైనంతవరకు తగ్గించాలి.

కన్య

(ఉ ఫ 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

వృత్తి ఉద్యమాలలో వ్యతిరేక వాతావరణమే ఎక్కువ. శత్రువృద్ధి ఎక్కువ. ప్రత్యక్షంగా గాక పోయిననూ, పరోక్షంగా మీ కార్యక్రమాలకు అనేక ఆటంకములు కల్పిస్తుంటాయి. ఏ విషయంలోను తొందరపడి మీ కర్తవ్యాన్నినిర్ణయించుకో కూడదు. మార్పును బట్టి మీ విధానాలను కూడా మలపుకొనుచు ముందుకు నడవాలి. మీ బుద్ధిబలంతో అన్ని రంగాలలోను విజయం సాధిస్తారు. మీ సమర్థత వివిధ రూపాలలో స్ఫుటపడుతుంది. సంఘములో మీ స్థానానికి గౌరవం హెచ్చుతుంది గొప్పవారి ఆదరాభిమానాలు లభిస్తాయి.ఉద్యోగ వ్యాపారాలలో అనేక ప్రతిబంధకములున్నా నిరాటంకంగా ముందుకు సాగుతాయి. వ్యవహారిక రాజకీయ రంగాలలో మీదే పైచేయిగాఉంటుంది. ఆర్థిక కుటుంబ విషయాలలో మాత్రం అసంతృప్తి తప్పదు. ...

...

వృషభం

మిథునం

కర్కాటకం

సింహం

—ఏ. ఆర్. కృత్తి

తుల

వృశ్చికం

ధనుస్సు

మకరం

కుంభం

మీనం

...

కళ: వ్యాపారం

(5 వ పేజీ తరువాయి)

బాధపడు తెలివితక్కువవారా వారు? కారు. కావున వారి నందులకు కడంగునట్లు చేయవలయును. ఎవరా పని చేయగలవారు? పిల్లిమెడలో గంట గట్టగలవారెవరు? ఎవరు? ఇం కెవరు? మీరే. మీ రీమత్తునుండి లేవవలయును. దుర్మార్గములను ఖండింపవలయును. వివేకులు దుశ్చిత్తములను విమర్శింపవలయును. అప్పుడుకాని వారికి వేడి పుట్టదు.

నాయనా! నీతి విచిత్రమయినది. దానిరీతి అగాధమయినది. నీతినిగూర్చి చెప్పుట తేలిక, వినుట వెగటు, చెప్పుట సుఖము, కని, ఆచరించుట కష్టము! నేడు క్రొత్తగా నీతు లెవరును బోధింపనక్కరలేదు. అబ్బో! ఎంత వాఙ్మయము! శతక వాఙ్మయము, శాఖోపశాఖలుగా విస్తరిల్లి పోయినది. కాని, ముఖ్యమైన దేది? అదే ఆచరణము.

ఒక బుద్ధిమంతు డనినట్లు ఏది నీతియనుటకు తలప ట్లనవసరము. మనకు, మన చెల్లెండ్రకు, అక్కలకు, ఏమి కావలెనని మనము కోరుచున్నామో, మనము మనవారు ఎట్లుండవలెనని యెంచుచున్నామో, జారిపడుచున్నను, లేచి, ఆదర్శముగా ఏభావమును భావించి పయనించుచున్నామోఅదే నీతి. అదే ఎల్లరు నుండవలసిన రీతి.

"ఒరులేయవి యొనరించిన
నరవర! యప్రియము తనమనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్."

...

తీరిక వేళల్లో...

(6 వ పేజీ తరువాయి)

లను కొబ్బరి నూనె, నువ్వులనూనె, ఆముదము మొదలైన నూనెలతో తయారు చేస్తారు. కొబ్బరినూనె మిగతా నూనెలకు వాసనతోపాటు రంగుకూడా వుంటుంది. అందు వల్ల రంగు వాసనకూడ లేకుండా నూనెను బాగు చేయాలి. కొబ్బరినూనెను రిఫైన్ చేస్తే వాసన పోవటమే గాక నూనెలో వున్న చిక్కదనము గూడ తగ్గి పల్చగా వుంటుంది.

వాసన పోయిన తర్వాత నూనె ఏవిధంగా వుంటుంది?

ఏ వాసనా వుండదు. పరిశుభ్రమైన నీళ్ళు వాసన, రంగు లేకుండా ఎట్లావుంటాయో అదేవిధంగావుంటుంది.నీటివలె పల్చగాకూడవుంటుంది. బాగుచేసిన ఈ నూనెలో కొంచెం ఎస్సెన్సు కలిపిన నూనె బాగా పరిమళిస్తుంది. బాగుచేయని కొబ్బరి నూనెలో ఎస్సెన్సు బాగా ఎక్కువగా వెయ్యాలి. అట్లా ఎక్కువగా వేసినా కొబ్బరి నూనె వాసన వుండనే వుంటుంది.

నూనెకు ఎస్సెన్సు చేర్చాలంటే ముందుగా దానిని రిఫైన్‌చేసి తీరాల్సిందేనన్నమాట. రిఫైన్ చేయటం ఎట్లాగు? అందుకు ఏం కావాలి?

పెద్దగా ఏమీ అక్కరలేదు. కొద్దిగా కాస్టిక్ సోడా కొంచెం ఉప్పును.

కాస్టిక్ సోడా అంటే సబ్బులు చేయటానికి వాడేదేనా?

అవును. ఒకతులం కాస్టిక్ సోడాను పది తులాల మంచి నీటిలో వేసి పూర్తిగా కరిగిపోయే వరకు కలపాలి.

...

పల్చగా నిర్మలంగా వుంటుంది. ఆ నూనెను చూస్తే ఏ నూనో కూడా చెప్పలేము.

ఇప్పటికి నూనెను బాగు చేయటం అయినదన్నమాట. తర్వాత ఏం చెయ్యాలి?

నూనెను ఒక సీసాలో పోసి మనకు నచ్చిన ఎస్సెన్సును తెచ్చి దానిలో చేర్చాలి.

సాధారణంగా ఏ ఎస్సెన్సు వేస్తే బాగుంటుందంటావు.

మామూలుగా కొబ్బరి నూనెలో "మల్లె" ఎస్సెన్స్ వేస్తారు. అచ్చంగా మల్లె ఎస్సెన్స్ వేసే కన్న నూనెలో కొద్దిగా "చందన్" అంటే మంచి గంధపు నూనె వేసి తర్వాత మల్లె ఎస్సెన్సు వేసి సీసాకు గట్టి మూతపెట్టి బాగా కలిసేటట్లుగా కదలించి, ఒక వారం రోజులు ఆగినతర్వాత వాడుకోవాలి. ఆ నూనె బజారులో కొన్న దానికన్న ఎన్నోరెట్లు మెరుగ్గా వుంటుంది.

మంచి గంధపు నూనె చేర్చటంవల్ల ఉపయోగం ఏమిటి?

ఎస్సెన్‌సు ఒంటరిగా వేసిన దానికన్న చందన్ గూడ కలిపితే వాసన ఎక్కువగా వుంటుంది. చందన్‌వేసినందువల్లనూనెగంధపువాసనవెయ్యదు. ఎసెన్స్ వాసనలోకలిసిపోయి దానిని ద్విగుణీకృతం చేస్తుంది.ఒక్కొక్కప్పుడునూనెలో4, 5 రకాల ఎస్సెన్సులుకూడ ఒకదానితర్వాతఒకటి విడివిడిగా చేర్చుతారు. వాటన్నింటికి ముందు నూనెలో మంచి మైసూరు చందన్ వెయ్యాలి. ఆ నూనె ఎంతో సువాసనగా వుంటుంది. పూర్తిగా తెలిసింది కదూ?

గ్రంథ స్వీకారం:

శ్రీ సిద్ధివినాయక వ్రతకల్పము: వెల 50 న. పై. ప్రచురణ: గుండిమెడాస్, పవరుపేట, ఏలూరు.

1962 ఫిబ్రవరి అష్టగ్రహ కూట పరిణామము: రచయిత: చతుర్వేదుల వెంకటశివయ్య. వెల 30. న. పై. ప్రచురణ: (శ్రీ లక్ష్మీ నర...

...

ఆర్. ఎల్. గౌదర్ అండ్ కంపెనీ
59 బందరువీధి, మద్రాసు.
ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు:
సత్యనారాయణ ఫార్మసీ,
కుమ్మరివీధి, విజయవాడ—1.
అండ్ విజయనగరం.

నా వ్యాపారాన్ని నిర్వహించటం అంటే శ్రమతో కూడినది.నేను చాలా అలసి,సొలసిపోయివట్లుండుట మొదలెట్టాను.వ్యాపారం మందగించింది, ఒక్కుమ్మడిగా లాభాలు తగ్గ మొదలెట్టాయి. మరల నాపూర్వపు స్థాయికి వస్తానన్న ఆశ నశించింది. అప్పుడు ఒక స్నేహితుని సలహాపై సింకారా తీసుకోవటం మొదలెట్టాను. మరి యిప్పుడు—

నా వ్యాపారం ఉచ్ఛ స్థితిలో నుంది



నా వ్యాపారంతో వర్తుడ వల్ల, ప్రక్క పట్టణంలో మరొక బ్రాంచి తెరువగలిగాము. నేను ఎప్పుడూ సింకారాను సేవించడం మానలేదు. నిజం చెప్పాలంటే నేను, నా వ్యాపారం దాని ధర్మమా అని పెంపొందగలిగాము.

సింకారాలో కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, సత్వర ఆరోగ్యము నిచ్చునని భారతీయ వైద్యు లందరికి తెలిసిన, విటమినులు మరియు ఓషధులు కలవు.

సింకారా
హమ్‌దర్ద్
ఢిల్లీ • కాన్పూర్ • పాట్నా

mas. HDC. 480 TEL

రూపవాణి

'జెబుదొంగ' చిత్రంలో బి. సరోజాదేవి, ఎం. జి. రామచంద్రన్

కంట తడి పెట్టించగల చిత్రాలు

జెబుదొంగ, కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం

''జెబుదొంగ'' 'కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం' (డబ్బింగు) చిత్రాలురెండూ కొంచెం హెచ్చు తగ్గుగా ఒకే స్థాయిలో వున్నాయి. ఈ రెండు చిత్రాలూ కూడా ప్రేక్షక హృదయాలను కలచి వేయగల విధంగా, ప్రేక్షకులలో తీవ్రమైన పశ్చాత్తాపాన్ని రేకెత్తించగల విధంగా రూపొందించ బడ్డాయి. ఏ కారణాలవల్లనైతే నేమి ఈ చిత్రాలను చూస్తున్నంత సేపూ అన్ని వర్గాల ప్రేక్షకులు నవ్వు కొంటూ, దుఃఖిస్తూ, పశ్చాత్తాపపడుతూ, నిట్టూరుస్తూ వుంటారు.

ఇవి ప్రత్యేకంగా నీతి ప్రబోధక చిత్రాలు కాకపోయినా వీటిని చూసిన తర్వాత ప్రేక్షకులు గొప్ప గుణపాఠాలు నేర్చు కుంటారు. వీటిలో 'జెబుదొంగ' సాంఘిక (స్టంటు—కం—నీతి ప్రబోధక)చిత్రం. ఈ చిత్రం చూసిన తర్వాత ప్రేక్షకునికిస్ఫురించే నీతి ఇది: ''నువ్వు ఇప్పుడు చేసిన తప్పుకు పశ్చాత్తాపపడు. ఈ తప్పును తిరిగి ఎప్పుడూ చేయనని ప్రతిజ్ఞచెయ్యి''. క. ప. మహాత్మ్యం చిత్రం ''దురాశ దుఃఖము చేటు'' అనే నీతిని ప్రబోధిస్తుంది. ఇది దైవ బలం మీద ఆధారపడిన చిత్రం. 'జెబుదొంగ' చిత్రానికి ఒక వర్గంవారి ఆదరాభిమానాలు, రెండో వర్గంవారి సానుభూతి లభించుతాయి. 'క. ప. మహాత్మ్యం' చిత్రానికి అన్ని వర్గాల సానుభూతి, లభిస్తుంది. ఈ రెండు చిత్రాలలోకూడా కళావిలువలకోసం వెతుక్కునే పనిలేదు. ఈ రెండు చిత్రాలలోనూ అగ్రశ్రేణి తమిళ నటీనటులుసమాన ఉజ్జీలో వున్నారు. వీరంతా కూడా మన మెజారిటీ ప్రేక్షకుల ఆదరాభిమానాలకు గురి అయిన వారే.

ఇక ఇప్పుడు రెండు చిత్రాలనూ విడివిడిగా పరిశీలిద్దాం—

కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం

చలన చిత్రాలలో ముఖ్యంగా ఇటువంటి (పౌరాణిక—కం—జానపద)చిత్రాలలో కళావిలువలకు ప్రాధాన్యం లేదనీ, ఛాయాగ్రహణం నేత్రపర్వంగా,శబ్దగ్రహణం నిర్దుష్టంగా లేకపోయినా వచ్చిన ప్రమాద మేమీ లేదనీ, భక్తి, మహిమ, పాతివ్రత్యం మొదలయినవి వుంటే చాలుననీ భావించే వారికి ఈ చిత్రం నచ్చి తీరుతుంది. తెలుగు డబ్బింగుచిత్రాలపట్ల ప్రత్యేక అభిమానం గలవారు, శివాజీగణేశన్ అభిమానులు కూడా ఈ చిత్రాన్ని చూడటం విధాయకం.

ఇది కన్యకాపరమేశ్వరి కథకాదు. ఆవిడ మహిమ కథ. ఆవిడభక్తురాలి కథ. ఆ భక్తురాలు ప్రేమించిన వానిని వివాహమాడి, పతివ్రతయై, అనేక కష్టాలకు గురియై, అనేక అగ్ని పరీక్షలకు లోనై చివరకు పాతివ్రత్యమహిమ వల్ల, క. ప. మహాత్మ్యంవల్ల కష్టాలను దాటుతుంది. సారాంశం ఇది.

ఈ చిత్రం చూస్తుంటే పాతికేళ్ళనాడు సురభి కమలాబాయి, సి. ఎస్. ఆర్ నాయికా, నాయకులుగా నటించిన వెంకటేశ్వర మహాత్మ్యం చిత్రం, ఇంకా ఆనాటి కొన్ని ఇతర పౌరాణిక చిత్రాలు జ్ఞాపకానికొస్తుంటాయి. సాంకేతికంగా ఈ చిత్రం ఆనాటి చిత్రాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో వుంది.

అయితే ఈ చిత్రం తాజాదని చెప్పడానికి వీలు లేదు. ఎస్. ఎస్. కృష్ణన్ బ్రతికివున్న రోజుల్లో తీసిన చిత్రం ఇది. అందుకే ఆయన ధరించినపాత్ర 'అనివార్య' కారణాలవల్ల మధ్యలో నిష్క్రమిస్తుంది. ఇందులో ఎవరు బాగా నటించారని అడిగితే చెప్పడం కష్టమే. అందరూ సమానంగానే నటించారు. గణేశన్ శక్తినంతా ధారపోసి నటించాడు. ఇందులో అతనికి కత్తి యుద్ధాలు లేకపోవు.

దర్శకత్వం:	ఎ. ఎస్. ఎ. స్వామి.
మాటలు, పాటలు:	అనిసెట్టి.
సంగీతం:	ఆర్. సుదర్శన్.
తారాగణం:	శివాజీగణేశన్, పద్మిని, నంబియార్, టి. ఆర్. రాజకుమారి, ఎం. ఎన్. రాజం, ఎన్. ఎస్. కృష్ణన్, రాజగోపాల్ వగైరా.....

జెబుదొంగ

భానూ ఫిలింస్‌వారు సమర్పించిన ఎ. ఎల్. ఎస్ ప్రొడక్షన్సువారి 'జెబుదొంగ' డబ్బింగు చిత్రం సాధారణంగా అందరూ ఆశించే విధంగానే వుంది.

'కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం' చిత్రంలో పద్మిని, ఎం. ఎన్. రాజం

ఇది ప్రధానంగా స్టంటుచిత్రం. తర్వాత నీతి ప్రబోధక చిత్రం. కాబట్టి సగటు ప్రమాణపు వినోదానికి ఏమీ కొదవుండదు.

అల్లారుముద్దుగా పెంచిన కన్నతల్లిని పోషించడానికి కూడాసంపాదనలేక ఒక అబ్బాయి జేబులు కొట్టడం ప్రారంభిస్తాడు. తల్లికి తెలియకుండ దొంగతనాలు సాగిస్తాడు. చిత్రం సగం గడిచేసరికి తప్పు తెలుసుకుంటాడు. పశ్చాత్తాపపడుతాడు. ఈలోగా ఒక యువతిని ప్రేమిస్తాడు. చివరికి అతను చెయ్యని నేరం అతనిపై పడుతుంది. నేరంచేసింది విలన్. నిజాన్ని బైట పెట్టడానికి సాహసాలు చేస్తాడు. చివరికి ధర్మం జయిస్తుంది.

ఈ చిత్రంలో 8 పాటలు వున్నాయి. వీటిలో ఒకటి రెండు పాటలు బాగానేవున్నాయి.''ఛాయాగ్రహణం నేత్రపర్వం గావుంది. శబ్దగ్రహణం నిర్దుష్టంగా వుంది.''

సరోజాదేవి,ఆమె నటన ఆకర్షణీయంగావుంది. రామచంద్రన్, నంబియార్ల నటన స్టంటు చిత్రాభిమానులకు అద్భుతంగా వుంటుంది.

దర్శకుడు:	పి. నీలకంఠం
మాటలు:	మహారథి
పాటలు:	అనిసెట్టి
సంగీతం:	టి. ఎం. ఇబ్రహీం
నేపథ్యగానం:	ఘంటసాల, రాజా, శ్రీనివాస్, పిఠాపురం నాగేశ్వరరావు,జిక్కి, జానకి, వైదేహి, సరస్వతి.
తారాగణం:	ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, తంగవేలు, నంబియార్, నాగయ్య, ఎం.ఎన్. రాజం, ఎం. సరోజ, రీటా వగైరా......

తెలుగు సినిమా మార్కెట్టు లో ప్రస్తుతం నెలకొని వున్న ఈ వాతావరణం దృష్ట్యా 'జేబు దొంగలు'చిత్రం బాగా డబ్బు చేసుకోగలదన డంలో సందేహంలేదు.

—శేషగిరి

జగదేక సుందరి

రూపక్‌మూవీస్‌వారి ''జగదేకసుందరి''చిత్రం ఈనెల 29వతేదీన విడుదలకాబోతున్నది. దీని హిందీనుంచి డబ్ చేశారు. ఇందులో కొత్త నేపథ్య గాయకులను ప్రవేశపెట్టారు.

బాలల చిత్రాలు :

గురుభక్తి, ఏకత

బాలల చలన చిత్రసంఘం నిర్మించిన 'గురుభక్తి', 'ఏకత' చిత్రాలను విజయవాడ విజయా టాకీసువారు బుధవారంనాడు ఉదయం పత్రికా విలేఖరులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ చిత్రాలను ఈ రోజు ఉదయం 9 గంటలకు పిల్లలకు ప్రదర్శిస్తున్నారు.

వీటిలో 'ఏకత'చిత్రం నిడివి 2,875 అడుగులు. ప్రదర్శనకాలం 30 నిమిషాలు వుంటుంది. ఐకమత్యాన్నిగురించి ప్రబోధించే చిత్రం ఇది. భారతదేశంలో పూర్వం రాజులు తమలో తాము కక్షలుపెంచుకోవడంవల్ల విదేశశత్రువులు మన దేశంమీదికి దండెత్తి సర్వనాశనంచేశారనీ, అందరూ ఐకమత్యంతోమెలగితే ఏ శక్తీ మనను ఎదిరించలేదనీ ఒక పాఠశాలలో ఉపాధ్యాయిని పిల్లలకు చెబుతున్నట్లుగా దీనిని చిత్రీకరించారు. దేశద్రోహి అంభి వల్ల పురుషోత్తముడు అలెగ్జాండర్‌చేతుల్లో ఎలా ఓడిపోయాడో ఆమె ఉదాహరణగా చెబుతుంది.

పూర్వం సొహ్రాబ్‌మోడీ నిర్మించిన 'సికిందర్'చిత్రంలోని కొన్నిభాగాలను, మరొక పాత హిందీ చిత్రంలోనిభాగాలనూ కత్తిరించి ఇందులో పొందు పరచారు. స్కూలులో ఉపాధ్యాయిని పిల్లలకు బోధిస్తున్న కాస్త భాగాన్ని మాత్రం కొత్తగా చిత్రీకరించారు. 13—17సంవత్సరాల మధ్య వయస్కులైన బాలలకోసం ఉద్దేశించి ఈ చిత్రాన్నినిర్మించారు. దర్శకుడు కేదారశర్మ.

రెండవ చిత్రం 'గురుభక్తి' నిడివి 4,939 అడుగులు. దీని ప్రదర్శనకాలం 60 నిమిషాలు. ఇది ఏకలవ్యుని కథ. ఏకలవ్యుడు ద్రోణాచార్యునికి గురుదక్షిణగా బొటనవ్రేలును కోసిఇచ్చినట్లు ఈ చిత్రంలో చూపలేదు. దీనికి రాజేంద్ర కుమార్ దర్శకత్వం వహించారు. స్క్రీన్‌ప్లే కేదార్‌శర్మ వ్రాశారు. సంగీతం స్నేహాల్ భట్కార్ సమకూర్చారు. ఛాయాగ్రహణం ప్రకాశ్ మల్హోత్రా.

హిందీ, ఇంగ్లీషు, తెలుగు, తమిళం, బెంగాలీ, మళయాళం, కన్నడం, అస్సామీ, ఒరియా, కాశ్మీరీ, మరాటీ భాషలలో ఈ చిత్రాల ప్రతులను తయారు చేశారు.

వార్తా చిత్రాలనూ, డాక్యుమెంటరీచిత్రాలనూ నిర్మించడంలో ఘనవిజయాన్ని సాధించిన భారతప్రభుత్వం పిల్లల చిత్రాలను నిర్మించడంలో అపజయం పొందిందని చెప్పక తప్పదు. ఈ చిత్రాలన్నీ డాక్యుమెంటరీపద్ధతిలో నిర్మించబడినాయి. శైలి సరళంగా లేదు. గమనం మందకొడిగావుంది. వినోదం, ఉల్లాసం కలిగించే సన్నివేశాలు మచ్చుకు కూడా లేవు. ఈ చిత్రాలు విద్యావంతులకోసం, మేధావులకోసం నిర్మించారేమో నన్న అనుమానం కూడా తోస్తుంది. కాని ఇవి వారికీ నచ్చవు. పిల్లలకు ఇటువంటిచిత్రాలు బొత్తిగా పనికిరావు. పిల్లలకు నీతిని బోధించవలసిందేగానీ ఈపద్ధతిలోమాత్రంకాదు.వినోదం, ఉల్లాసం కలిగించాలి. చూసిన తర్వాత పిల్లలకు తృప్తికలగాలి. అర్థంకాకుండా ఎక్కడా వుండకూడదు.

'గురుభక్తి' చిత్రంలో చాలా చోట్ల విసుగనిపిస్తుంది—పిన్నలకు, పెద్దలకు కూడా.

ఇది 7—12 సంవత్సరాలమధ్య వయస్కులయిన పిల్లలకోసం ఉద్దేశించబడినదట.

పిల్లలకు ఎటువంటి చిత్రాలు కావాలి అన్న విషయమై బాలల చిత్రసంఘం ఒక గోష్ఠిని [illegible]

'డార్క్‌స్ట్రీట్' లో అశోక్‌కుమార్, నిషీ

డార్క్ స్ట్రీట్

శంకర్‌మూవీస్‌వారి 'డార్క్‌స్ట్రీట్' హిందీ డిటెక్టివ్ చిత్రం ఈనెల 16వతేదీన విజయవాడ శేష్‌మహల్‌లో విడుదల అయింది. తెలుగులో ఈనాడు లారీఉకోర్టీ ఉత్పత్తి అవుతూ, తెలుగు పాఠకుల ఆదరాభిమానాలకు గురిఅవుతున్న డిటెక్టివ్ నవలలకు నకలుగావుంది ఈ చిత్రం. ఈ 'అపరాధపరిశోధన' తెలుగులో చలనచిత్రాలకు వ్యాపించకుండా, కేవలం సాహిత్యానికే పరిమితమై వుండడం మన అదృష్టం. పాపం హిందీ,తమిళ రంగాలలో ఈ అపరాధ పరిశోధన చలనచిత్రాలకూ, సాహిత్యానికీ కూడా పట్టింది.

'స్కేప్‌గోట్' అనే ఉత్తమ హాలీవుడ్‌చిత్రాన్ని మనస్సులో వుంచుకుని ఈచిత్రాన్ని నిర్మించారట. (దర్శక, నిర్మాతల ఆదర్శం ఉన్నతమైనదే)అశోక్ కుమార్‌నటన ఈ చిత్రానికి ఏకైక ఆకర్షణ . నిగతా హంగులలో దత్తారాం సంగీతం కొంత చెప్పుకోతగ్గ విధంగా వుంది.

నిర్మాత : రాజ్‌కోహ్లీ, దర్శకుడు: నరేష్ సైగల్, సంగీతం: దత్తారాం, రచన: ఉమేష్ మధూర్. తారాగణం: అశోక్‌కుమార్, నిషీ, కె. ఎన్. సింగు, అనూప్‌కుమార్ వగైరా......

హమ్ దోనో

నవకేతనసంస్థ పేరిట దేవానంద్ స్వయంగా నిర్మించిన ''హమ్‌దోనో''చిత్రం ఈనెల 29వ తేదీన యావద్భారతంలో 70 కేంద్రాలలో విడుదల అవుతున్నది. ఈ చిత్రంలో ఒకే పోలికలుగల ఇద్దరువ్యక్తుల పాత్రలను దేవానంద్ ధరించాడు. ఒక ప్రేయసిగా నందా, రెండవప్రేయసిగా సాధనా నటించారు. ఇంకా ఈ చిత్రం లీలాచిట్నీస్, లలితా పావర్, జాగీర్దార్ మున్నగువారు నటించారు. దర్శకుడు అమర్‌జీత్. సంగీతం జయదేవ్.

శ్రీ దుర్గా ఫిలిండిస్ట్రిబ్యూటర్సు ఈచిత్రాన్ని ఈనెల 29వతేదీన ఆంధ్రదేశంలోని రెండు కేంద్రాలలో విడుదల చేస్తున్నారు.

'హమ్‌దోనో' చిత్రంలో దేవానంద్, సాధన

కలం స్నేహితులు

కొత్తసభ్యుల పేర్లు

461. చైతన్య. కేరాఫ్, ఆర్. ఆర్. సి. రావు. ప్లాట్ నెంబర్ 224. గోకుల్‌పేట. నాగపూర్. వయస్సు 19 సం. ఎం. ఏ. ఎల్. ఎల్. బి. (ప్రీవియస్) చదువుతున్నాను. ప్రత్యేకంగా అభిమానమైన హాబీ లేదు. వ్యక్తిగతంగా వ్రాస్తాను.

462. కుమారి భావరాజు భానుమతి. కేరాఫ్ భావరాజు రామచంద్రరావుగారు. ఎం. బి. బి. ఎస్. 'శ్యామల' దానవాయిపేట, రాజమండ్రి — బి. ఏ. ఫస్ట్ ఇయర్ చదువుతున్నాను. తమ్ముళ్లతోను,చెల్లెళ్లతోను కూడా ఫ్రెండ్‌షిప్ చెయ్యాలని వుంది. నా హాబీస్ ఎవరైనా లెటర్స్ వ్రాస్తే కాస్త వెంటవెంటనే రిప్లయిస్ యివ్వ బుద్ధి పుట్టదు. హిందీ పాటలు అంటే చాల ఇష్టం. క్లాసికల్ మ్యూజిక్, లైట్‌కూడా పాడగలను. వీణ వాయించగలను. బుల్‌బుల్ వాయించ గలను. ఏదో కొద్దిగా కథలుకూడా వ్రాస్తూ టాను. ఇంతవరకు ప్రచురణకు పంపలేదు.

463. వి. సుధీర్‌బాబు. సెకండ్ బి. ఇ. ఇంజనీరింగు కాలేజీహాస్టల్. టి. 194. రూమ్ నెం. 5. కాకినాడ, తూర్పు గోదావరిజిల్లా. — ఆటలంటే ఇష్టం. తెలుగు ఇంగ్లీష్ నవలలు చదువుతాను. ఇంగ్లీష్‌లో పద్యాలు, తెలుగులో కథానికలు వ్రాయుట యిష్టం. నాటకాలలో కూడ నటించాలనే ఆసక్తి కలదు. తమ్ముళ్ల తోను, చెల్లెళ్లతోను స్నేహం కోరుతాను.

464. సంకిస సరోజిని. కేరాఫ్ శ్రీ యస్. ప్రభాకర రావుగారు.9—76—20—3. కొత్తపేట. విజయవాడ—1. వయస్సు 17 సం. బి. ఏ. చదువుతున్నాను. సంగీతము, నవలలు, పత్రికలు అంటే చాలా యిష్టము. అభ్యుదయ భావాలుకల సోదర సోదరీమణుల స్నేహం కోరుతాను. బెనారస్, ఢిల్లీలలో స్నేహితులు లభిస్తే సంతోషిస్తాను.

465. కె. అప్పారావు. టి. 194. రూమ్ నెంబర్—2. ఇంజనీరింగు కాలేజీ హాస్టల్, కాకినాడ. తూర్పు గోదావరిజిల్లా. నేను గవర్నమెంటు ఇంజనీరింగు కాలేజీలో బి. ఇ. థర్డ్ ఇయర్ చదువుతున్నాను. ఆటలు, నవలలు, వారపత్రికలు అంటే ఇష్టం. సినిమాలు చూస్తాను. కళ అంటే యిష్టం. సంస్కృతి, మంచిఆదర్శాలు కల సోదరీ సోదరుల స్నేహం చేస్తాను.

466. ఏ. వసంత. కేరాఫ్ శ్రీ ఏ. శ్యామల రావుగారు. వి. వి. శేషగిరిరావుగారి ఇల్లు. తాడంకివారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ 3. నా వయస్సు 17 సం. నేను ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీలో పి. యు. సి. చదువుతున్నాను. నేను 12—6—1945 న పుట్టాను. ''అయితే నా అదృష్ట సంఖ్య మూడా. నా బర్త్ సైన్ జెమిని. సండే స్టాండర్డ్‌లో ప్రతి ఆదివారం — వాట్ ది స్టార్స్ ఫోర్‌టెల్ వ్యాసంలో ఈ సైన్ క్రింద ఫలితాలు చూ కొంటూ వుండు.

467. పి. కోటేశ్వరరావు. కేరాఫ్ శ్రీ ఆలపాటి రామచంద్రరావుగారు, పవర్‌పేట.ఏలూరు. పశ్చిమగోదావరి. — అభిరుచులు. హిందీ రికార్డులు వినుట, పత్రికలు చదువుట — ''బాలప్రభకు కథా పంపిస్తే బాగుంటే వేస్తాను. బెజవాడ వస్తే నన్ను తప్పకచూడవచ్చు.''

468.ఎస్. శకుంతలా కుమారి. కేరాఫ్ శ్రీ ఎస్. హనుమంతరావుగారు— రామిరెడ్డిపల్లి, వయా పెనుగంచిప్రోలు, కృష్ణాజిల్లా — నా వయస్సు 16 సం. హిందీ చదువుతున్నాను. గేయ, కథ సాహిత్యమంటే అభిలాష. చిన్నచిన్న కథలు రాయగలను. శ్రీ చలం, గోపీచంద్, జాషువాగార్ల రచనలంటే మక్కువ. సాహిత్య రాజకీయ చర్చలు జరపడానికి అంగీకరిస్తాను. ఎవరితోనైనా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి అభ్యంతరం లేదు. కాని సభ్యతను పాటించి తిరాలి. ''కుమారి పైండా ప్రేమజ్యోతి. కేరాఫ్ శ్రీ పైండా వెంకట చలపతిగారు. గంజాంవారివీధి. కాకినాడ''కు కూడా వ్రాయి. కొత్తపేట అమ్మాయి జవాబిస్తే నాకు తెలియజేస్తావా?

469. కె. సుబ్బారావు. 18. వి. యస్. వి. హాస్టల్, మస్తాన్ దరభావద్ద. గుంటూరు 1. నేను ఫైనల్ బి. ఏ. చదువుతున్నాను. నా సబ్జక్టు ఫిలాసఫీ. ఉత్కృష్టమైన నవలలు చదువుట, ఫిలాసఫీ విషయాలు చర్చించుట నా సరదాలు.

470. ఎం. సుశీల. కేరాఫ్ శ్రీ ఎం. వి. కుమార్. హాపీలాడ్జి. ఈమనివారి వీధి. తణుకు. పశ్చిమ గోదావరిజిల్లా. — నేను ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నాను. నా వయస్సు 16 సం. సినిమాలు చూచుట, శనివారం గుడికి వెళ్లుట చదరంగం, క్యారమ్స్ ఆడుట నాకు ఇష్టం బాలికలతోను, బాలురతోను స్నేహము చెయ్య దలచితిని.

471. వై విజయకుమార్ బాబు. బి. ఎస్. సి. ఎం. టెక్నికల్. సెకండ్ ఇయర్. ఎప్లయిడ్ జియోలజీ డిపార్ట్‌మెంటు. పథేరియా హిల్. సాగర్. (మధ్యప్రదేశ్) అభిరుచులు: చిత్రకళ, కలంస్నేహం, తపాలబిళ్లల సేకరణ, సంగీతం, సారస్వతం. తమ్ముడికి ఉత్తరాలు రాస్తే ఆంధ్రన్ ఇంగ్లీషులో వ్రాయండి.

సర్దుబాట్లు - దిద్దుబాట్లు

459. శ్రీవాణి కేరాఫ్ శ్రీ పి. సూర్యనారాయణగారు, ఎం. ఎ. బి. ఇడి. సినిమాసెంటర్ పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా ఆడ పిల్లలతో మాత్రమే స్నేహం చేస్తుంది. (క్రిందటి వారంలో పొరపాటున అడ్రసు యివ్వబడలేదు)

442. భావరాజు సూర్యకుమారి కేరాఫ్ శ్రీ బి. బాపన్నశాస్త్రి, గారు బి. ఎ. అర్. టి.ఓ. రీజినల్ ఫైర్ ఆఫీసర్ దానవాయిపేట రాజమండ్రి, (చెల్లి కొత్త చిరునామా)

443. సి. కృష్ణమూర్తి, రూం నెం.1 న్యూ బ్లాక్స్ ఇంజనీరింగు కాలేజి కాకినాడ, (కొత్త చిరునామా) సోదర సోదరీలతో స్నేహం చేస్తాను సభ్యుల పేర్లు చూడు. నన్ను విజయవాడ వస్తే ఆఫీసులోనన్నా ఇంటిలోనన్నా కలుసుకోవచ్చు.

కె. ఇందిర, కేరాఫ్ శ్రీ కె. యం. ముకుంద రావుగారు, బి.ఎ., బి.ఎల్., ఇంటి నెం.6/52. సూర్యారావు పేట, కాకినాడ.

''చెల్లాయి ఆడపిల్లలతో మాత్రమే స్నేహం చేస్తుంది.''

చిక్కు ప్రశ్నకు జవాబు: 39 మంది.

బాలవిహారం

★ ఏడు పెట్టెలు ★

అది 1600 సంవత్సరం. అంటే ఆంగ్లేయులు వ్యాపారరీత్యా మనదేశానికి వచ్చిన రోజులు. ప్రపంచంలో ఎక్కడో ఒక మహా భయంకరమైన పర్వతం వుందని, దాంట్లోంచి పొగలు, అప్పుడప్పుడు మంటలు వస్తుంటాయని, ఆ పర్వతందగ్గర కెళ్ళిన మనిషి క్షేమంగా రాడని అందులో ఏడు భయంకరమైన పెట్టెలు వుండటంవల్ల అలాంటిది సంభవిస్తోందని ప్రజలు రకరకాలుగా చెప్పుకునేవారు. ఇలా కొన్ని రోజులు గడిచాక అవి భయంకరమైనవి గావని, పైగా చాలామహిమ గలవని, అవి సంపాదించిన వాళ్ళ దేశంలో ఏకొరతా రాదని క్రొత్తగా చెప్పుకోవడం ప్రారంభించారు. మొత్తానికి ఆకొండని దూరంనుంచి చాలామందిచూశారుగాని దగ్గిరకు వెళ్లేందుకు భయపడ్తున్నారు.

ఇలా వుండగా ''దీని అంతు తేల్చుకోవాలి'' అని తలా వో దేశంనుంచి తలా వకరు బయలుదేరారు. మన హిందూదేశంనుంచి గూడా వో వీరుడు బయలుదేరాడు. అయితే యితడు వంటరిగా పోకుండా తనతోపాటు దయదలిచి ఒక ఆంగ్లేయుణ్ణి వెంట పెట్టుకు పోయాడు. రష్యా, జపాన్, ఆఫ్రికా, ఫ్రాన్స్, చైనాలనుంచి అయిదుగురు వచ్చారు. అనుకోకుండా మధ్య దారిలో ఈ ఏడుగురు వీరులూ కలిశారు. వకరి నొకరు అర్థం చేసుకున్నారు,ఎందుకు బయలుదేరారో. అయితే మిగతా ఆరుగురు మన భారతీయుణ్ణి హేళన చేయసాగారు. ''నువ్వేం తేగలవు?''అని. తను దయదల్చి నమ్మి తెచ్చిన ఆంగ్లేయుడు కూడా అలా అనేసరికి భారతీయుడు చాలా బాధపడ్డాడు. పాపం! ఇలా కష్టాలు పడుతూ నడక సాగించారు. దారిలో ఎదురయ్యే జంతువులను తప్పించుకుంటూ నడవడం ఫ్రాన్స్‌దేశీయుడికి గగనమై అతడు అక్కడే ఒక పులికి ఆహుతి అయ్యాడు.

ఇక మిగిలిందిఆరుగురు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయలుదేరారు. ఆపర్వతం దరిదాపులకి వచ్చారు. పెద్ద పెద్ద పొగలు, అప్పుడప్పుడు మంటలు వస్తున్నాయి. ఆపర్వతాన్ని చూసేసరికి మన ఆంగ్లేయుడికి పైప్రాణాలు పైనే పోయాయి. ఆ మంటల్ని తప్పించుకుని ఎలా వెళ్ళాలో వాళ్ళకి తెలీలేదు. పర్వతంలో గుహ లేమైనా వున్నాయా అంటే అవేం లేవు. మరి ఆ ఏడుపెట్టెలు ఎక్కడవున్నట్టు?అలా అయితే కొండని పగలగొట్టాలి. దగ్గిరకి వెళ్లేందుకే భయపడుతుంటే దాన్ని త్రవ్వగలరా? ఇలా రకరకాలుగా వూహించుకుంటూ కొండదగ్గరకి వెళ్ళిపోయారు. ఆకొండని చేరుకునేసరికి అసలే బిక్కుబిక్కుమంటున్న అయిదుగురు మహావీరులకు భారతీయుడు తప్ప కాళ్ళుచేతులు చల్లబడిపోయి అక్కడే కూలబడ్డారు. కానీ వీరు వూహించినట్టు గుహలేకపోలేదు. గుహ వుంది. కాని లోపలికి ఎలా వెళ్ళాలో బోధపడలేదు.

అయితే భారతీయులకి తెగువ, ధైర్యం సమయస్ఫూర్తి మెండు. అతడు ధైర్యంగా గుహలోకి చొరబడ్డాడు. అది చూసి వీళ్ళు అయిదుగురుకూడా వెళ్ళకపోతే బావుండదని అతని వెనకనే ప్రవేశించారు. కాని ప్రాణంమీద తీపికొద్దీ అడుగు ముందుకి పడక అక్కడే ఆగిపోయారు. భారతీయుడు అలాఅలా వెళ్ళి వెళ్ళి ఎక్కడికో వెళ్ళిపోయాడు. ఆ గుహకి చిట్టచివరన తళతళ మెరుస్తూ ఏవో కొన్ని కనిపించాయి. అవే ఆ పెట్టెలని నిశ్చయించుకున్నాడు భారతీయుడు. ఆనందంపట్టలేక ఆఏడు పెట్టెలనీ తీసుకుని నాట్యం చేయసాగాడు. హఠాత్తుగా తన స్నేహితులు గుర్తుకి వచ్చారు, అతనికి. పరుగుపరుగున మళ్ళీ బయటపడ్డాడు. అతని చేతిలోని పెట్టెలు చూసేసరికి అంతా ఆనందం పట్టలేకపోయారు. కాని భారతీయుడు ఏడవ పెట్టె తేనందుకు చైనావీరుడు చాలాబాధపడ్డాడు. ఆగ్రహవేగడా ఆరుపంచుకుందామనిభారతీయుడుఅనుకున్నాడు. కానీ వాళ్ళు ఏడవపెట్టె తేనందుకు కోపంతో వుండేసరికి మళ్ళీ వెళ్ళి తెచ్చాడు.

నిజానికి అవన్నీ రావలసినది భారతీయుడికే. కాని భారతీయుల్లో చక్కని త్యాగగుణం, మిత్రప్రేమ వున్నాయి. అందుకనే పరోపకారబుద్ధితో దురాశకి పోకుండా సమానంగా వ్యాయం చేకూర్చాడు. కాని ఏడవపెట్టె ఎలా? కాసిచైనావీరుడు చక్కగా తానుతీసుకున్నాడు. సరే ఇలా తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతుండగా ఒక మంట వచ్చి అనుకోకుండా రష్యావీరుని ప్రాణాలు తీసుకుంది. ఇప్పుడు ఆయిదుగురే. సరే, ఇలా ప్రయాణం చేస్తుండగా దారిలో జపాన్, ఆఫ్రికాలవారు గూడా మరణించారు. ఇక మిగిలింది ముగ్గురు. ఏడుపెట్టెలు. మొదట్నుంచీ పెట్టెల్ని చూస్తుంటే ఆంగ్లేయుడికి మతి పోతోంది. ఎలాగైనా భారతీయుణ్ణి మోసం చేసి ఆదిగూడా కాజేద్దామనుకున్నాడు. అనుకోవడం ఏమిటి చేశాడుగూడా.

పాపం! భారతీయుడు ఆది అన్యాయమని తెలిసి, ఆపెట్టెలు మహిమకలవని తెలిసిగూడా త్యాగంచేసి, తిరిగి వట్టిచేతులతో వెళ్ళితే అవమానం భరించడం అశక్యమనిగ్రహించి ప్రాణం తీసుకున్నాడు. చైనీయుడు వాళ్ళ, బ్రిటిష్ వీరుడు మూడు తీసుకుని క్షేమంగా ఇల్లు చేరారు. 'ఇంత మహిమగల పెట్టె లేకాజేయ గల్గామే వీళ్ళ రాజ్యంమాత్రం ఎందుకు కాజేయలేము?' అని మన రాజ్యంగూడా తీకుకున్నారు. అయితే చైనీయుడి పెట్టెలు దురాశవల్లతెచ్చిన నాల్గింటిలో ఒక్కటేమాత్రమే దక్కిందనీ, కాని ప్రస్తుతం ఇప్పుడు ఎవరిదగ్గరా అవి ఆంగ్లేయుడితోసహా లేవని మాత్రం గ్రహించాలి మనం. ఆ అగ్ని పర్వతంలో గంధకం వుందని శాస్త్రజ్ఞులు అంటారు.

ఇప్పు డంతపెటు మంటలు ఆపీ రావు. ఈ కథ కల నవల చదివినంతసేపూ చాలా భయంగా వుంటుంది. ఇది చాలా పెద్దది. కాని నేను క్లుప్తంగా వ్రాశాను.

ఏడుపెట్టెలు కథవలన''అతిమంచికి పోయినా, అనర్థాలే''నని చక్కని నీతి బోధపడటం లేదా!

—ఏ. శారదారాణి

ఆకాంక్ష!

బాలవిహార సంపమున బాలలు పెక్కురు నేటి కారయన్
బాల మొకింత సేయకయ సభ్యులునై చెలువార నెమ్మదిన్
చాలగ కోర్కెచెందుటయు సంతసమున్ బొనరించె; బాల భా
వాలకు నాలవాలమయి భాసిలుగావుత! సంఘమెప్పుడున్.

చిన్నచిన్న కథల వెన్నెన్నొ వచియించి
సంఘసభ్యవాణి జరిగియంత
తేటతేనెలూర్చు పాటలన్ వెలయించి
అంతరంగములను హాయినింపె.

తీయతీయని చవులూర తెలిపియుండె
''అమ్మ''యనుకథనొక్క ''భాషాధిపతియు''
''కాళిదాసు-కాంచనమాల'' మేలుకథయు
''భారతీ'' మృదువాక్కుల పరిఢవిల్లె.

''బుద్ధిబలము'' పేర పొల్పారు కథయును,
''తెలివిహీను'' దనగ వెలయు కథయు
వివిధ విషయములును. వింతప్రశ్నంబులు
చదువరులకుగూర్చు సంతసమ్ము.

మలయాచలంబున మరుమారు ప్రసరించు
పిల్లగాలులు గూర్చు వేడ్కదనర
నీలాంబరంబున నిండువెన్నెల నించు
పూర్ణచంద్రునిజెందు పొల్పుమీర.

మధుర వసంతాగమన వేళలందున
పూదోటలనుగూర్చు ముద్దులలర
గగన గంగానదీ కమనీయవీచికా
నృత్యసరళిజెందు నీటెసంగ.

ఒక్క వత్సరంబు చక్కగా సాగెను
ఇది తలంచిచూడ ముదముగాదె;
బాలబాలికాళి ''బాలవిహారంబు''
స్నేహసౌధమంచు చెప్పరాదె;

తీయనైన నుడులు పాయని వాత్సల్య
భావ మద్దినింప పలికెడీవు
అమితమైనప్రేమ ''అన్నయ్య'' మాదగు
వందనమ్ములెల్ల నందుకొనుము.

ప్రథమ వార్షికోత్సవానందభరితులై
జరుగువారు నేడు సభ్యులెల్ల
ఇట్టి యుత్సవంబు లెన్నేని యలరార
బాలసంఘ రమయు వాసిగాంచు.

వేడుకతోడ నీ మధుర వేళవచింతు నొక్కమాటయున్
పాడుచు మంజుగీతముల, పల్కుచు జ్ఞానమొసంగు సత్కథల్
పీడక ప్రేమభావమది విస్తృతకీర్తి గడింప నెంచుచున్,
పాడియుదప్ప కెల్లపుడు వర్తిల సోదర సోదరీమణుల్.

—కుమారి పైండా ప్రేమజ్యోతి, కాకినాడ.

మనలో మనమాట!

తమ్ముళ్ళకు, చెల్లాయిలకు!

''బాలవిహారం'' శీర్షిక ప్రారంభించి ఇప్పటికి ఏడాది అయింది. నేను కలలో కూడా వూహించనంతటి మహోన్నతమైన విజయం సాధించింది ఈ శీర్షిక. దేశంలోని నలుమూలలలోనూ వున్న తమ్ముళ్ళ దృష్టినీ, చెల్లాయిల దృష్టినీ విపరీతంగా ఆకర్షించింది.

ఎందరో కథలు, గేయాలు, సమస్యలు పంపించారు. ఇంకా పంపిస్తున్నారు. ముఖ్యంగా కలం స్నేహితుల శీర్షిక అందరినీ ఆకర్షించింది. ముక్కూ మొగము ఎరుగని తమ్ముళ్ళమధ్య,చెల్లాయిలమధ్య అపూర్వమైన సౌభ్రాతృత్వభావాన్ని పెంపొందించింది. మన కలం స్నేహితుల క్లబ్బు.

బాల బాలికలలో రచనపట్ల ఆసక్తి పెంపొందడానికి, స్నేహాలత చిగురులు పలవలు వేసి విస్తరించడానికి ఈ బాలవిహారం బహువిధాల తోడ్పడ్డదని అనేకమంది నాకు వ్రాశారు.

ఎందరో తమ్ముళ్ళు, చెల్లాయిలు నిజంగా తమ్ముళ్ళు, చెల్లెళ్ళు లేని లోటుతీర్చారు. వ్యక్తిగతంగా ఉత్తరాలు వ్రాసి తమ కష్టసుఖాలు చెప్పారు. నా సలహాలు అడిగారు.

నేను ఈమధ్య సెలవు పెట్టినప్పుడు గుంటూరు, రాజమండ్రి, కాకినాడలలోని తమ్ముళ్ళనూ, చెల్లాయిలనూ కొంతమందిని మాత్రమే కలుసుకోగలిగాను. అలా కలుసుకొన్నప్పుడు వారు చేసిన ఆదరణ ఇంతంత కాదు. కాకినాడలో జయలక్ష్మిని, అనంతలక్ష్మిని కలుసుకోడానికి వీలులేక పోయింది రాత్రి వాన పెద్దది పోయినవల్ల. ఒక్క ప్రేమజ్యోతినిమాత్రమే చూడగలిగాను.

రాజమండ్రిలో నేనున్న కాస్సేపుకోను పెద్ద వాన వచ్చింది.ఆవానలోతడిసివచ్చారు—తమ్ముళ్ళు వామరాజు సుబ్రహ్మణ్యం, కామేశ్వర శాస్త్రిని భావరాజు అనంతపద్మనాభ రావును కలుసుకోడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. చెల్లి మాన్ని మణిని చూశాను. గుంటూరులో చెల్లాయిలు కె. రమాదేవిని, విజయలక్ష్మిని కలుసుకోగలిగాను.

కేవలం తమ్ముళ్ళనూ చెల్లెళ్ళనూ పనిపెట్టుకుని వెళ్ళి కలుసుకోవడం కష్టం. ఏదైనా నా స్వంతపనిమీద వెళ్ళినప్పుడు కొందరిని ముఖ్యంగా నన్ను చూడగోరుతున్నవారిని కలుసుకొనడానికి ప్రయత్నిస్తూ వుంటాను.

హైదరాబాదులోని తమ్ముళ్ళు, చెల్లాయిలు ఎందరో రమ్మని వ్రాస్తున్నారు. అక్టోబరులో తప్పక వారిని చూస్తాను.

అందరినీ చిన్న కథలు, గేయాలూ, వ్యాసాలూ పంపవలసిందని కోరుతున్నాను.

వ్యక్తిగతంగా ఉత్తరాలు వ్రాయడానికి నాకు తీరిక ఉండదు. ఉన్న కాస్త వ్యవధిలోను వ్రాస్తూనే వుంటాను. జవాబు ఆలస్యమైతే తమ్ముళ్ళు, చెల్లాయిలు కోపగించరాదు.

ఆరాగే కలంస్నేహితులక్లబ్బులో తమకువెంటనే సభ్యత్వం యివ్వలేదని నన్ను నిష్ఠురపెడుతూ తాము బాధపడుతూ కొందరు వ్రాస్తున్నారు. సభ్యత్వం దరఖాస్తులసంఖ్య 3,000 కు పెరిగిందంటే ఎంతగా ఈశీర్షిక అందరిని ఆకర్షించిందో ఊహించవచ్చు.

చెల్లెళ్ళు ఆడపిల్లలతో మాత్రమే స్నేహం చేస్తామంటే ఎందుకు మాతో చెయ్యకూడదు అని కొందరు తమ్ముళ్ళు వాదిస్తున్నారు. అది తప్పు. కొన్ని కుటుంబాలు ఇష్టపడవు. కొన్ని కుటుంబాల్లో ఇప్పటికీ [illegible]. కొందరు భయపడ్డారు. ఎవరి యిష్టం వారిది. మనం మన చెల్లెళ్ళ ఇష్టాలను మన్నించడం ధర్మం.

ఒకరిద్దరు అమ్మాయిలపేరుతో కూడా వ్రాశారని, ఒకరిద్దరు అసభ్యంగాకూడా వ్రాశారని ఫిర్యాదులు వచ్చాయి. అలా వ్రాసినవారు కలం సభ్యులై వుండరు. ఇంతవరకు చేరినవారు, చేరడానికి ఉత్తరాలు వ్రాసినవారు ఎంతో సద్భావంతో ప్రవర్తించారు.

ఈసద్భావం, సభ్యత కలకాలం వుండాలి. అప్పుడే కలం స్నేహితులమధ్య వాత్సల్యభావం వ్యాపిస్తుంది. కలంస్నేహితులు అందరూ ఒకసారి సమావేశపడాలని చాలామంది చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూ వ్రాశారు. ఈవిషయంలో ఒక నిర్ణయం చేసి త్వరలోనే ప్రకటిస్తాను.

'బాలవిహారం'లో ఇంతవరకు నేను వ్రాసిన కథలన్నీ ఒకపుస్తకంగా అచ్చువేసి మీకు అందించా లనుకొంటున్నాను.

మీరంతా తోడ్పడితేనే ఈశీర్షిక యింకా ఎక్కువగా వృద్ధి పొందుతుంది. ఆంగ్ల, తెలుగు కవుల జీవిత చరిత్రలు, నవల పరిచయాలు, ప్రశ్నలు, జవాబులు వచ్చేసంచికనుంచి ప్రవేశపెడతాను.

'బాలవిహారం' ఇంకా చక్కగా రూపొందించ డానికి ఏంచెయ్యాలో మీరు అభిప్రాయపడతారో తెలియ జేయండి.

మళ్ళీ మరోవారం మాట్లాడుకొందాం! జై హింద్!

—మీ అన్నయ్య.

చిక్కు ప్రశ్న

గత సంవత్సరము మా క్లాసు టీచరుగారు మా క్లాసు విద్యార్థులను నాగార్జున సాగర్ విహారయాత్రకు తీసుకెళ్ళారు. మేము మా క్లాసు టీచరుగారికి ఎంత చెల్లించినవనగా మే మెందరమో అన్ని అణాలు ఒక్కొక్కడు చెల్లించాడు. మొత్తముమీద 95—1—0 వసూలయినది. మే మెందరమో చెప్పుకొండి?

జవాబుకు 5 వ కాలం చూడండి.

చీమకుర్తి భాస్కరరావు.
నిడుబ్రోలు.



కుమారి పైండా ప్రేమజ్యోతి

శమ స్కంధము
(ఆదివారం సంచిక తరువాయి)

...లను, అహితులనూ సమంగా చూసే ...భా—యథాశక్తిగా ఇతరులకు ఉపకారం ...ఏ, కోర్కెలను చంపుకున్నవాడు, ...యుడు, కోమల చిత్తుడు, సదాచారుడు, ...హిత, లౌకికా లౌకికఫలాలు కోరనివాడు, ...కీ, శాంతుడు, నాపై అచంచలమైన ...రీవాడు, నన్నే శరణు పొందినవాడు, నా ...ను చర్చించుకుంటూ ఆనందించేవాడు, ...త్తుడు, నిర్వికారుడు, ఆపదలలో కలత ...డు, ఆకలి దప్పులను, శోకమోహాలను, ...త్యువులను జయించినవాడు, ఇతరులవల్ల సత్కారాన్ని వాంఛించనివాడు, ఇతరులను ...చే స్వభావం కలవాడు, ఇతరులకు బోధించే ...ం కలవాడు, మోసం లేనివాడు, ...పరుడు, తత్వజ్ఞుడు, సత్వశుద్ధి మొద గుణాలనూ, చిత్తవికారాలన్నను మొదలైన దోషాలను తెలుసుకుని వాటిని పరిత్యజించినవాడు ఉత్తమభక్తుడు.

భక్తికి విరుద్ధములైన ఉపవాసాదులను విడిచిపెట్టి నన్ను సుస్థిర భక్తితో ఆరాధించేవాడు నాభక్తుడు. పైన చెప్పిన లక్షణాలు కల వారై అనన్యభావంతో నన్ను భజించే వారు నా శ్రేష్ఠమైన భక్తులవుతున్నారు.

ఇక భక్తి లక్షణం చెప్తున్నానువిను.

నా ఆకారాన్ని ప్రతిమలుగా నిర్మించుకొని వాటిని పూజించడం, నాభక్తులను దర్శించడం, వారిస్పర్శ, వారిని పూజించడం, సేవ, స్తుతి, నమస్కారం, తనకిష్టమయిన దానిని నాకు సర్వాత్మనా సమర్పించడం, సేవారూపంగా తన శరీరాన్ని నాకు అంకితం చేయడం, నా అవతారాలను కర్మలను పదేపదే చెప్పుకుంటూ ఉండడం, నాజన్మదివసాలలో గీతం, నృత్యం, వాద్యం, గోష్ఠితో ఉత్సవం చెయ్యడం, నాప్రతిమలుగల పుణ్య స్థలాలకు వెళ్ళడం, ప్రతి సంవత్సరమందూ వచ్చే నాజన్మ దివసాలలో పూజలు, సమారాధనలు సంతర్పణలు చెయ్యడం నన్ను పరదైవతంగా సంభావించి వైదిక తాంత్రిక దీక్ష స్వీకరించడం, ఏకాదశినాడు ఉపవసించడం నన్ను అర్చించడంలో నాప్రతిమలను ప్రతిష్ఠించడంలో మిక్కిలి శ్రద్ధ కలిగి ఉండడం, పువ్వుల తోటలను, పండ్ల తోటలను, క్రీడామందిరములను, ప్రాకారనిర్మాణమును నాకొరకై చెయ్యడం, నాఆలయాలను కింకరుడులాగ చెత్త చెదారం తుడిచి వేసి, నీళ్ళుచల్లి శుద్ధి చెయ్యడం, గోమయంతోఅలికి ముగ్గులు పెట్టడం, అలంకరించడం, దీపారాధన చెయ్యడం నాకిష్టమైన పనులు. ఇదే నా యందు సేవయయి భక్తిగా రూపొందుతుంది.

అభిమానాన్ని చంపుకొని, ప్రాగల్భ్యం పరిహరించుకొని, చేసిన ధర్మాన్నిచెప్పుకోకుండా ఉండాలి. అలా చెప్పుకుంటే దానివల్ల వచ్చే పుణ్యం క్షీణిస్తుంది.

నాకోసం చేసిన దీపారాధనను చూడకూడదు. (కనుకనే దేవుని యెదుట పెట్టే దీపం ప్రమిదలో రెండువత్తులు వేయాలంటారు, పెద్దలు) అలాగే నాకు నివేదించిన పదార్థం తాను ఉపయోగించకూడదు. అంటే ఆడంబరంకోసం ఎవరి చేతనో చేయించి నాకు నివేదన చేసినదన్నమాట. భక్తి శ్రద్ధలతో నాకు తాను నివేదించినది తీసుకోవచ్చు. అలా తీసుకున్న విష్ణు నిర్మాల్యం సౌఖ్యప్రదం—

ఇతరులకు పెట్టిన దీపం, నివేదించిన వస్తువు నాకై ఉపయోగించకూడదు.

అందరికీ మిక్కిలి ఇష్టమైన దానిని, శాస్త్రంలో గొప్పదిగా చెప్పబడిన పదార్థాన్నీ నాకు నివేదించాలి. అది అక్షయ సుఖాలను ఇస్తుంది.

సూర్యుడు, అగ్ని, బ్రాహ్మణుడు, ఆవులు, విష్ణుభక్తులు, ఆకాశము, వాయువు, జలము, భూమి, ఆత్మ, భూతకోటి నా పూజా స్థానములు.

సూర్యునియందు వేదత్రయము చేతను, అగ్నియందు హవిస్సుచేతను నన్ను యజించాలి. ఆతిథ్యముతో బ్రాహ్మణులయందు, తృణాదులచే ఆవులయందు నన్ను ఆరాధించాలి. బాంధవ సత్కారంతో వైష్ణవులయందు, హృదయాకాశమందు ధ్యాననిష్ఠతో, నన్ను సేవించాలి. వాయువునందు ప్రాణ బుద్ధితో, జలమందు గంధ పుష్పాక్షతాదులతో, పవిత్రమైననేలయందు మంత్రజపముతో నన్ను సేవించాలి. ఆత్మయందు ఈ దేహం భగవంతుని ముఖ్య స్థానము అనే బుద్ధి కలిగి, శాస్త్ర విరుద్ధములు కాని విషయములతో పూజించాలి. సమస్త ప్రాణులయందును సమ దృష్టితో నన్ను ఆరాధించాలి.

పైన చెప్పిన స్థానాలలో ఏకాగ్ర చిత్తుడై శంఖచక్ర గదాపద్మములు కలిగి చతుర్భుజుడనై శాంతమూర్తినైయున్న నన్ను ఆవాహన చేసి ధ్యాననిష్ఠతో సేవించాలి.

వైదికములైన యజ్ఞాది కర్మలతో, స్మార్తములైన అన్నదానాది కర్మలతో సావధానుడై పైన చెప్పిన ప్రకారం నన్ను అర్చించే వాడికి నాయందు సుస్థిరమైన భక్తి కలుగుతుంది. ఈ విధంగా ప్రవర్తించే వాడికి సాధు స్నేహం లభించి నాపై అచంచలమైన స్మృతి కుదురుతుంది.

ఉద్ధవా!

సత్సంగము, దానివల్ల నాపై సద్భక్తి అనే ఈ సాధనాలే నన్నుచేరుకొనేందుకు చేయూతలు. ఇవి లేనివాడికి నేను దుర్లభుడను. అదే చెప్తున్నాను. విను. జ్ఞానమార్గం కన్న భక్తిమార్గం మిన్న. తెలిసిందా ఉద్ధవా! దీనినే పరమ గోప్యమైనా నువ్వు నాకు ఇష్టుడవు, స్నేహితుడవు కనుక వివరించి చెప్తున్నాను విను. అని శ్రీకృష్ణుడు సత్సంగ మహిమ ఇలా చెప్పాడు.

ఉద్ధవా!

సర్వసంగములనూ పోగొట్టే సత్సంగము నన్ను వశం చేసుకున్నట్లుగా అనన ప్రాణాయామాది రూపమైన యోగము, తత్వ వివేకమైన సాంఖ్యము, ధర్మము (పరోపకారము మొదలైనది) వేదపాఠము. తపస్సు. సన్యాసము. వైదిక. స్మార్త కర్మలు. దానము, ఏకాదశీ ఉపవాసాది వ్రతాలు, యజ్ఞయాగాలు. మంత్ర జపాలు, తీర్థయాత్రలు, నియమం, అహింసారూపమైన యమం, ఇవి నన్ను వశపరచుకోజాలవు.

సత్సంగంవల్ల రాజస, తామస ప్రకృతులైన దైత్యులు, యాతుధానులు (రాక్షసులు) ఆ యా యుగాలలో శుద్ధులై నన్ను ప్రాపించారుసుమా!

మృగాలు, పక్షులు, గంధర్వులు, అప్సరసలు, నాగులు, సిద్ధులు, చారణులు, గుహ్యకులు, విద్యాధరులు, సత్సంగ మహిమవల్ల నన్ను చేరుకున్నవా రున్నారు.

మనుష్యులలో వైశ్యులు, శూద్రులు, స్త్రీలు, కడజాతివారు సత్సంగం వల్ల పరిశుద్ధులై, ఆ...

శ్రీమదాంధ్ర మహాభాగవతం
రచన
శ్రీ యామిజాల పద్మనాభస్వామి...

...కాటుకవల్ల కన్నులు వస్తువును స్పష్టంగా చూచేవిధంగా ఆత్మ నాపుణ్యగాథలను వినటం, నన్ను భక్తితో కీర్తించటం చేసి మనోమాలిన్యాన్ని తుడిచివేసి, చూడవలసే దివ్యపదార్థాన్ని (నన్ను) చూడగలుగుతుంది.

మనస్సు అధికారబలం చూపి ఇంద్రియాలను రెచ్చకొడుతుంది. భక్తిలేనివాని మనస్సు ప్రకోపిస్తే ఇంద్రియాలు చుట్టూ గూడు కట్టి ఎటూ కదల నివ్వవు.

నన్ను మాత్రమే స్మరించే అభ్యాసం వృద్ధిచేసుకునే భక్తునిమనస్సు క్రమక్రమంగా నాలో చేరుకుంటుంది. కనుక, మనస్సును అటునుండి ఇటు త్రిప్పి భక్తిపాశానికి బంధించి, నాపైపు తిప్పుకుని రావడానికి దివ్యమయిన సాధనం భక్తి యొక్క పేకనుక, దేహ—ఇంద్రియ—విషయములపై అభిమానం, వాంఛ తెగ్రతెంపులుచేసుకుని, ఇదంతా స్వప్నభోగంవంటిది అనే సద్బుద్ధి కలిగి, నేనే సర్వమున్నా కనుక, నన్ను సేవించే ఉత్తమభావనతో మనస్సును నావశం చేసుకో!

ప్రథమంగా చెయ్యవలసింది మనోనిగ్రహం. తరువాత బుద్ధి మాంద్యాన్ని అణచుకోడం, ఆపైన స్త్రీసంబంధం తెంచుకోవాలి. తరువాత సురక్షితము, శుచి అయిన ఏకాంతస్థలమందు కూర్చోవాలి. నన్ను మనసా ధ్యానించాలి. తెలిసిందా!

(సశేషం)

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా వున్నవారికి అందం చేకూర్చదు

ఆయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, చుండూ, మొటిమలు మొదలైన చర్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు అన్నిటిలోనూ దొరకును.

తయారు చేసేవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ — కేరళ స్టేట్

క్షేమము సుఖమూయగు
మోటారు ప్రయాణానికి
జై స్ప్రింగులను వాడండి



Sualin
దగ్గులకు, జలుబులకు
రొమ్ము పడిశములకు



శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును

గౌరి కాఫీ బిళ్ళలు
మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ, ట్యుటికోరిన్.



కాఫీ డీలర్లు!
సన్ బ్రాండ్
100% శుద్ధమైన
చికోరి
(ఇండియా ప్రొడక్టు)
మాత్రమే కొని వాడండి.

సన్ బ్రాండ్ చికోరిని మాత్రమే ఎందుకు ఏరి కోరి కొనాలో ఆరు ముఖ్యమైన కారణాలు.

1. అది ఇండియన్ చికోరి ప్రముఖ మాన్యుఫాక్చరర్ల ప్రొడక్టు 1000 మంది పైగా డీలర్లు దానిని వాడుతున్నారు.
2. సమృద్ధమైన దాని తిక్కరుకు, మంచి వాసనకు, రుచికి, అది ప్రజల ఆదరాభిమానములకు పాత్రమయినది.
3. సన్ బ్రాండ్ చికోరి విదేశపుచికోరికంటె శ్రేష్ఠతరమయినదని అనలిటికల్ రిపోర్టు తెలుపుతున్నది.
4. ఇది 28 అండ్ 56 Lbs. లలో ఎయిర్ టైట్ డబ్బాలలోను, జనపనారతో కప్పిన పాలిథిన్ బస్తాలలోను, ఇండియా అంతటా పంపకం చేయబడుతున్నది.
5. నిత్య గిరాకీలను ఎదుర్కొనటానికి — ఎప్పుడైనా — సీజను కాకపోయినా—సరసమయిన రేట్లకు స్టాకులు లభించును.
6. ఇండియాలో అత్యుత్తమమయిన రకం చికోరి అని పేరొందిన రీసర్చి లేబరేటరీలచే సప్లై చేయబడింది.

తయారు చేసేవారు:
రత్నం ఫుడ్ స్టఫ్ సప్లయి కంపెని
(రిజిస్టర్డు)
పో. బా. నం. 103, ట్యుటికోరిన్.
Phone: 481.　Grams: SUNCHICORY.
మా బ్రాంచిలో అడగండి.
ఉప్పలూరివారి సందు, విజయవాడ-1.
ఇతర డిపోలు:
బెంగుళూరు – ట్రిచీ – శేలం.

అప్పు లు

రూ. 9600 ల వరకు స్వంత బాధ్యతలపై అప్పులు పొందండి. నెలసరి వాయిదాలమీద సులభంగా చెల్లించవచ్చును. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

ALORA & CO.
Machhliwalan, (A.P.), Delhi-6.

ఏజంట్లు కావలెను

జ్యోతి అర్ట్ క్యాలెండర్సు, సికింద్రాబాద్

1962 ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ఆకర్షణీయమైన వివిధ డిజైనులలో సరసమైన ధరలకు - మంచి కమిషను మీద ప్రముఖులైన ఏజంట్లు కావలెను.

విద్యుదల అమ్మకం
కాశ్మీర్ శాలువలు

అందమైన రంగులలో ఒక్కొక్కటి రు. 6/— రెండు శాలువలు కొంటే ఒక ఎక్ట్రిక్ హీటరు ఉచితము. పోస్టేజి రు. 1—50 పైసలు మితముగా ఉన్నది. వెంటనే ఆర్డరివ్వండి.

ANGORA FABRICS (DAPV)
Kirti Nagar, N. Delhi-15.

సరాలు బలహీనమైతే అంతా నశించినట్లే

* దురదృష్టం
* విచారం
* యొక్కువ పని
* దీర్ఘకాలపు అజీర్ణం

ఇవి నరముల బలహీనతకు సాధారణ కారణములు

* మలమూత్రపు
* భయోత్పాతం
* భ్రమ
* ఆత్మహత్యా ఆలోచనలు
* విభ్రాంతి

దాని భయంకర ఫలితాలు.

మీరు బలహీనతతో బాధపడుతుంటే వీటిని సంప్రదించండి

కవిరాజ్ పండిత్
దుర్గాదత్త శర్మ.
వైద్యవాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY
Jullundur City (India).
66

ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ"

చేనేత చీరలు 6 గ. ల రు. 8/—కు లభించును. అసలు ధర రు. 12/—; రెండు చీరలు రు. 15/—, మూడు చీరలు రు. 21/— (పోస్టేజి సహా) కొత్త సంవత్సరం పాకెట్ డయరీ, సిల్కెన్ బ్లౌజ్ గుడ్డ 3 చీరలు కొంటే ఉచితము

SATISH & Co. (A.P.V.),
JAMA MASJID — DELHI-6.



చల్లగాను, హాయిగాను
వహజమైన చల్లదనానికి ప్రత్యామ్నాయం
ట్రాపికల్ ఫాన్
(డబుల్ బాల్ బేరింగులతో)

ట్రాపికల్
డీలక్సు

ఏజంట్లు :
ఓరియన్‌టల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్.
కలకత్తా—బొంబాయి—కాన్పూరు—ఢిల్లీ మద్రాసు.

జాతీయం చేసిన పాఠ్యగ్రంథాల పంపిణీ

ఈ సంవత్సరం స్థానికసంస్థల ద్వారా జరుగుతుందని ప్రకటన

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21:— జాతీయం చేయబడిన పాఠ్య పుస్తకాల అమ్మకం, ప్రభుత్వ కొశాల ప్రమరణల అమ్మకం సక్రమంగా త్వరలో జరిగే నిమిత్తం ఈ సంవత్సరం స్థానిక సంస్థలకు అప్పగించబడినదని విద్యా శాఖ డైరెక్టరు నేడు ప్రకటించారు.

పంచాయతీ పదములు అని లేనిచోట్ల పరిషత్తులు మున్సిపల్ ప్రాంతాలలో మున్సిపాలిటీలు, జంటనగరాలలో హైదరాబాద్ కార్పొరేషన్ యూనిట్ ప్రాంతం విద్యాశాఖ డైరెక్టర్ ప్రతినిధి, ఆంధ్రప్రాంతంలోని ఏజన్సీ ప్రాంతాలలో కాకినాడలోని ఏజన్సీ విద్యాధికారి తెలంగాణాలోని ఏజన్సీ ప్రాంతాలలో ఆయా జిల్లా విద్యా శాఖాధికారులు ఈ పుస్తకాల అమ్మకం పంపిణీ జరుపుతారని డైరెక్టరు ప్రకటించారు.

ప్రజలు, విద్యా సంస్థలు ఈ స్థానిక సంస్థలతో సహకరించి ఈ పథకాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయుర్వేద కళాశాల విద్యార్థుల సమ్మె

5 వ నాటికూడా కొనసాగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 22:— ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు ప్రారంభించిన నిరవధికమైన సమ్మె నేడు నవమ రోజుకూడా కొనసాగింది.

ఈ నెల 18 వ తేదీనుంచి పరీక్షలకు హాజరు కావలసివున్న విద్యార్థులందరు నేడు కూడా సైరు హాజరయ్యారు.

ఆరోగ్యమంత్రి గత సంవత్సరం శాసన సభలో ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరుతూ వీరు సమ్మె చేస్తున్నారు.

రిజిస్ట్రారు ఉత్తర్వులపై పిటీషన్

తోసివేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 22: — హైదరాబాద్ సహకార వాణిజ్య సంస్థను రద్దుచేస్తూ, ఒక లిక్విడేటరును నియమిస్తూ సహకార సంస్థల రిజిస్ట్రారు జారీచేసిన ఉత్తర్వు లను సవాలుచేస్తూ శ్రీ సయ్యద్ మొహియుద్దీన్ గారదర్ పెట్టుకున్న పిటీషన్‌ను ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి చంద్ర శేఖర శాస్త్రి గార్లతో కూడిన డివిజన్ బెంచి నిన్న త్రోసివుచ్చింది.

శ్రీ ఎం. వి. రమణారెడ్డి, శ్రీ వి. బాబులు రెడ్డి గార్లు పిటీషనర్ తరపునా, అడ్వకేట్ జనరల్ శ్రీ డి. సరనరాజు ప్రతివాది తరపునా వాదించారు.

ఉద్యోగులకు తెలుగు అధ్యయన పాఠశాలలు

జంట నగరాలలో 71 తరగతులు త్వరలోనే ప్రారంభం

(మన విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 22:— నగరంలోగల సెక్రటేరియట్, డైరెక్టరేట్ లలోగల తెలుగురాని ఉద్యోగులకు తెలుగు నేర్పడం కోసం జంట నగరాలలో ప్రభుత్వం త్వరలోనే 71 తరగతులు ప్రారంభించబోతున్నది.

ప్రభుత్వ కార్యాలయాలలో క్రమంగా తెలుగుభాషను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ విధానాన్ని అమలుపరించి ఈ చర్య తీసుకోబోతున్నారు.

ఈ తరగతులలో ఒక్కొక్క దానిలో సంఖ్య 40 కి పరిమితమై ఉంటుంది. ఈ తరగతులు వారానికి మూడుగంటలు పనిచేస్తాయి. వారంలో మూడురోజులు (రోజు విడిచి రోజు) సాయంకాలం 4—30 గం. నుంచి 5—30 గంటలవరకు పనిచేస్తాయి. ఈ పాఠశాలు నగరంలో వివిధ ప్రాంతాలలో నడుపుతారు. వీటిలో శిక్షణ కాలం ఒక సంవత్సరం.

వీటికి 36 గురు ట్యూటర్లను నియమిస్తారు. వీరు రోజుకు ఒక తరగతి చొప్పున ఒక్కొక్కరు రెండు తరగతులు చూస్తారు. స్థానిక పాఠశాలలో తెలుగు బోధిస్తూ తెలుగు ఉరుదులు వచ్చిన ఉపాధ్యాయులను నెలకు రు. 30 వేతనం మీద వీరికి నియమిస్తారు.

శిక్షణ కోర్సు పూర్తి అయిన తర్వాత విద్యా శాఖ డైరెక్టర్ ఒక పరీక్ష ఏర్పరచి దానిలో ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికెట్లు ఇస్తారు.

మొదటిసారిలోనే కృతార్థులయ్యే మొదటి 10 మందికి రు. 100 నగదు బహుమతి ఇస్తారు. ఆ తరువాతి 20 మందికి రు. 50 చొప్పున బహుమతి ఇస్తారు.

రాష్ట్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 22— ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సెప్టెంబరు 23 న తెంగుళూరు విమానంలో వెడతారు. అక్కడ దక్షిణ ప్రాంతీయమండలి సమావేశానికిహాజరవుతారు. సెప్టెంబరు 25 వ వీరు తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి సెప్టెంబర్ 23 న కర్నూలుకు బయలుదేరుతారు. ఆదోని పండర్శిస్తారు. తిరిగి సెప్టెంబరు 23 న హైదరాబాద్ చేరుకుంటారు.

ఆహారవ్యవసాయమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి సెప్టెంబరు 28 న మహబూబాబాద్‌కు బయలుదేరుతారు. డోర్నకల్ కూడా సందర్శిస్తారు. సెప్టెంబరు 30 కి వీరు తిరిగి హైదరాబాద్ వస్తారు.

హైదరాబాద్, సెప్టెంబరు22:— అఖిలభారత రిపబ్లికన్‌పార్టీ కార్యదర్శి శ్రీదాదా బాబుకాంబ్లేగడె నేడు హైదరాబాద్ వచ్చున్నారు. ఫిస్టీరు.

మట్టి త్రవ్వకానికి భారీ యంత్రాల ఉత్పత్తి

: x :

ప్రభుత్వరంగంలో నెలకొల్పేందుకు కేంద్రం సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:— నదీలోయ ప్రాజెక్టులకు అవసరమయ్యే పెద్ద పెద్ద మట్టి త్రవ్వకపు యంత్రాల కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలో స్థాపించేందుకుగల అవకాశాలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

భారత దేశంలో ఇటువంటి యంత్రాలను తయారు చేసేందుకు రెండు అమెరికా సంస్థలు నిరాకరించినమీదట ఈ ఆలోచన జరుగుతున్నది. ఈరెండు సంస్థలూ ఇటువంటి యంత్రాలను తయారు చేస్తామని ఇంతకుముందు ఎలాట ఇచ్చి వున్నాయి. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో భారత దేశానికి సాలీనా 8 కోట్ల రూపాయిల విలువగల ఇటువంటి యంత్రాలు అవసరమై వున్నాయి.

ఇండియాతో ట్రాక్టర్ల ఉత్పత్తికి కాటర్ పిల్లర్సు అనే అమెరికన్ సంస్థ తాను హిందూస్తాన్ మోటార్సు సంస్థతో సహకరించడానికి సమ్మతంగా వున్నదని ఇంతకు పూర్వం ప్రకటించినట్టుగా తెలుస్తున్నది. అయితే ట్రాక్టర్ల ఉత్పత్తి విషయంలోనూ, పెద్ద పెద్ద మట్టి త్రవ్వకపు యంత్రాల ఉత్పత్తి విషయంలో తమకుగల సాంకేతిక సరిజ్ఞానాన్ని ఇతరులకు తెలియజేయడానికి ఆ సంస్థ మూడు సంవత్సరాల క్రితమట నిరాకరించినట్లు కూడా తెలుస్తున్నది. ఈ పరిస్థితులలో రక్షణశాఖ శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకుంటూ ప్రభుత్వ రంగంలో వీటిని ఉత్పత్తి చేయడం మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. కొన్ని రకాల ట్రాక్టర్లను రక్షణశాఖ ఇప్పటికే ఉత్పత్తి చేస్తున్నది. ఈ విషయంలో తుది నిర్ణయం త్వరలోనే జరగగలదని భావిస్తున్నారు.

భారత్ స్కౌట్ల భవన నిధి

విరాళాలకై శ్రీ ఎమ్. పి. పాయ్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 21:— భారత్ స్కౌట్లు, గైడ్ల జాతీయ హెడ్ క్వార్టర్సు భవన నిధికి, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికి విరాళాలు విరివిగా ఇవ్వాలని భారత్ స్కౌట్లు, గైడ్ల ఆంధ్రప్రదేశ్ శాఖ చీఫ్ కమిషనర్ శ్రీ ఎమ్. పి. పాయ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ సందర్భంగా మొత్తం రు 60 వేలు వసూలు చేసి, భవన నిధికి రు 50 వేలు, ప్రధాని జాతీయ సహాయ నిధికి మిగిలిన రూపాయలు ఇవ్వాలని కొంటున్నామనీ, ఈ నిధులకు విరాళాలు పంపేవారు "శ్రీ ఎస్. నారాయణన్, గౌరవ కోశాధికారి, భారత్ స్కౌట్లు, గైడ్ల ఆంధ్రప్రదేశ్ శాఖ, దోమలగూడ, హైదరాబాద్—ఒకటి" పేర నవంబర్ 30 లోగా పంపాలని పేర్కొన్నారు.

కృష్ణాజిల్లాలో పాలను శీతలపరిచే కేంద్రాలు

మంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 21:— నమ్రత్వమైన సహకారం ప్రాతిపదికపై భాగంగా కృష్ణాజిల్లాలో పామర్రు, పెదమాన్‌జంక్షన్, పిరంకిలకు, గుడ్లవల్లేరు గ్రామాలలో పాలను చలువ చేసే కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించిందని పశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరసింగరావు పత్రికలవారికి తెలియజేశారు.

షాద్‌నగర్, భోనగిరిలలో కూడా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లుగా ఆయన తెలిపారు. విజయవాడ పరిసరాలలో ఏర్పాటుచేస్తున్న పై కేంద్రాలు పూర్తికాగానే వాటి నిర్మాణం ప్రారంభిస్తారు.

పద్మనాభన్ కేసు విచారణ ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబరు21:— 'ప్లాష్‌పల్లి కేసు'ను సంపాదకుడు శ్రీ ఇ. వి. పద్మనాభన్‌పై హైదరాబాదు సిటీ సివిల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీ భాస్కరరాజు సి.ఆర్. పి.సి. 500, 501, 502 సెక్షన్లక్రింద చార్జీలు మోపారు.

విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజినీరు శ్రీ బి. ఆర్. సోమయాజులుపై కించపరిచేవిధంగా వ్రాసి నందుకు గాను శ్రీ పద్మనాభన్‌పై పరువునష్టం కేసు దాఖలుచేసి ప్రాసిక్యూట్‌చేశారు. అంతకు ముందు కోర్టువారు పద్మనాభాన్ని పరీక్షించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్, ముద్దాయిల స్లీడర్లు వాద ప్రతివాదనలుకూడా విన్నారు.

మహబూబ్ నగర్‌లో మంచినీటి పథకం

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 21:— మహబూబ్‌నగర్‌లో ప్రభుత్వం పుష్కల మంచినీటి సరఫరా పథకం పట్టణ అవసరాలకు పరిపోనందున రాష్ట్రప్రభుత్వం 5,27,700 రూపాయలతో ప్రస్తుత పథకాన్ని విస్తరింప చేస్తూ ఒక పథకాన్ని మంజూరు చేసింది.

ఉరుదూ తరగతుల నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబరు21:— తెలుగులో విద్యనభ్యసించిన హరి ఉపయోగాన్ని ర్థం ఉరుదులో మాహురాలు వ్యవహారజ్ఞానం లభింప జేసేందుకుగాను హిమాయత్‌సాగర్, ఉరుదూ హాలులో అంజుమాన్ దారకీఉరుదుసంస్థ వారు ఉరుదూ తరగతులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ తరగతులు 15మంది అభ్యర్థులు లభించగానే సాయంత్రం 7గంటల నుంచి 8గంటల వరకూ నడపడానికి ప్రారం ఫిస్తారు.

పంజాబీసుబా సమస్యపై శ్రీ హరిదిత్‌సింగ్ రాయబారం

ఆయన ప్రయత్నాలు ఫలించవచ్చునని అకాలీల ఆశాభావం

అమృత్‌సర్, సెప్టెంబరు 23:— పంజాబీసుబా సమస్యపై న్యూఢిల్లీలో, శ్రీ హరిదిత్‌సింగ్‌మాలిక్ రాయబారాలు నెరపడం ప్రారంభించేవరికి, ఇక్కడ అకాలీదళ్ వర్గాలలో ఏదో ఒక పరిష్కారమార్గం కనుపించబోదనే ఆశాభావం చిగురెత్తింది.

శ్రీ మాలిక్, అకాలీల మనస్తత్వాన్ని పెరిగివున్న రాయబారాలు సవనగల సమర్థుడనీ, ఆయన దౌత్య ఫలితంగా ఏదో ఒక పరిష్కారమార్గం కనిపించ వచ్చుననీ, అకాలీదళ ప్రతినిధి ఒకరు నిన్న యించ్చట పత్రికా విలేఖరులతో వ్యాఖ్యానిస్తూ తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పాటియాలా మహారాజా, ఇంతవరకు నడపిన కు దౌత్య సంభాషణలు ఫలించక పోవడంతో విసిగెత్తి అంతటితో తమ ప్రయత్నాలు నిన్ననే విరమించుకొన్నారు. అయితే ఇప్పుడు కొత్తగా రాయబారం నెరపుతున్న శ్రీ హరిదిత్‌సింగ్ మాలిక్ దృక్పథానికి, శ్రీ పాటియాలా మహారాజా దృక్పథానికీ భేదం వున్నది. పాటియాలా మహారాజా, పంజాబీసమస్య పరిష్కారం కోసమే దౌత్యం నడపగా, శ్రీ మాలిక్, శ్రీ తారాసింగ్ ప్రాణాలను రక్షించడం ఎలాగ అనే సమస్యపై దౌత్యం నడుపుతున్నారు. కనుక ఆయన ప్రయత్నాలు ఫలించవచ్చునని అకాలీదళ్ వర్గీయులు ఆశిస్తున్నారు.

ఆగస్టు 28 వ తేదిన ప్రధాని నెహ్రూ పార్లమెంటులో కావించిన ఉపన్యాసాన్ని ప్రాతిపదికగా స్వీకరించి తాను దౌత్యం నెరపబూనుతున్నట్లు శ్రీ హరిదిత్‌సింగ్ మాలిక్, అకాలీ నభ్యులకు తెలియచేసినారట కూడా.

శ్రీ మాలిక్, ప్రధాని నెహ్రూను ఈరోజునే సందర్శిస్తారు. పంజాబీసుబా నిర్మాణానికి వ్యతిరేకించడం పిక్కుంలపట్ల విచక్షత చూపడమేనన్న అకాలీదళ్ వర్గీయుల ఫిర్యాదును వివరణ చేయడానికి ఉన్నతాధికార సంఘానికి అవకాశం పుండాలని, ప్రభుత్వం పద్ధనుంచి శ్రీ మాలిక్ ఒక వాగ్దానాన్ని పొంద ప్రయత్నిస్తారని, పంజాబీసుబా సమస్యను కమిషన్ పరిశీలించడానికి అంగీకరించినట్లయితేనే, రాజీ అనేది సాధనమవుతుందని భావిస్తున్నారు. అకాలీలు చేస్తున్న ప్రతిపాదనకు దీనికి వేదం కలదనీ, అయినానాసే, శ్రీ మాలిక్ సూత్ర ప్రతిపాదనను, అకాలీలు ఆమోదించ గలరనీ అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ముంబయి ఏర్పాటు కానున్న కమిషన్‌లో శ్రీ అయ్యంగార్ సభ్యునిగా చేయించడానికి శ్రీ మాలిక్ ప్రయత్నిస్తున్నారనీ, దీనికి ప్రభుత్వం అంగీకరించినట్లయితే, మిగిలిన ఇద్దరి సభ్యులను ప్రభుత్వం నియమించడానికి అకాలీలు అంగీకరించు తారనీ, తెలియవస్తున్నది.

విన్న శ్రీ మాలిక్, కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో సంభాషించి, వెంటనే తమ సంభాషణల సారాంశాన్ని అప్పుతనర్ లోని అకాలీనాయకులకు ఫోనుద్వారా తెలియ చేశారు.

తమపార్టీ శ్రీ మాలిక్‌కు ఏమీ ఆదేశం ఇవ్వలేదనీ, ఈ రాయబార బాధ్యతను పొరునిగా తనకు తానే శ్రీ మాలిక్ స్వీకరించివారని, ఆయన విమిచేసినా, గౌరవప్రదంగా పుటుంబనే విశ్వాసం తమకు కలిగిందని నిన్న యిచ్చట అకాలీ ప్రతినిధి ఒకరు విలేఖరులకు తెలియచేశారు.

పంజాబ్‌లోని గురుద్వారాలలో పోలీసులు ప్రవేశించడంవల్ల కలిగిన పరిస్థితులను సమీక్షించడానికి, గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఈనెల 27 వ తేదీన యిచ్చట సమావేశం కానున్నది. ఇది చాలా తీవ్రమైన విషయమనీ, సిక్కులు దీని పట్ల ఉద్వేగపడవచ్చుననీ, గురుద్వారా నాయకులు దేశంలోని సిక్కు సంఘాలకు ఉత్తరాలు వ్రాశారు.

తారాసింగ్, సూర్యదేవ్‌లకు పోటీగా నిరశనదీక్ష

ఢిల్లీ, సెప్టెంబరు 22:— పవిత్రమైన దేవాలయ ప్రాంగణాలలో నిరశనవ్రతం కొనసాగిస్తున్న మాస్టర్ తారాసింగ్, శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్‌లకు వ్యతిరేకంగా గత బుధవారంనాడు ఇక్కడ నిరశన వ్రతం ప్రారంభించిన సవల్‌కిశోర్ యాదవ్ అనే రైతును పోలీసులు అరెస్టు చేశారు.

గురుద్వారాలపై పోలీసుల అక్రమదాడులు

చర్చించేందుకు సిక్కుల మహాసభ ఏర్పాట్లు

అమృతసర్, సెప్టెంబరు 22:— ఇటీవల గురుద్వారాలపై పోలీసులు జరిపిన అక్రమ దాడులను గురించి ఈ నెల 27 న జరిగే అఖిలపక్ష సిక్కుపార్టీల మహాసభవారు చర్చిస్తారు. తనసభలో పాల్గొనవలసిందిగా కోరుతూ వెయ్యి ఆహ్వానాలు పంపారు. ప్రముఖ విద్వాంసులు, న్యాయవాదులు, వైద్యులు పాల్గొంటారు.

అమృత్‌సర్‌జిల్లాలో అరెస్టులు

అమృత్‌సర్, సెప్టెంబర్ 22:— శాంతికి భంగం కలిగించారనే నేరానికి గాను శతద్దరు అకాలీ కార్యకర్తలు, ఒక కమ్యూనిస్టు కమ్యూనిస్టుతో 121 కి చెరిగినదుం.

తోటల కార్మికులకు గృహవసతి సౌకర్యాలు

విచారణకమిటీ నియామకానికై సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:— తోటలలో పనిచేసే కార్మికుల గృహనిర్మాణానికై అవసరమైన వసతుల సౌకర్యము గురించి దర్యాప్తు చేయు నిమిత్తం ఒక పరిశ్రమ కమిటీ నియమించవలెనని, నిన్న లుచ్చల పార్లమెంటరీ వ్రైవేట్ కమిటీ సూచించింది.

ఈ పరిశీలక బృందాన్ని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తుంది.

ఈ పరిశీలక బృందం, "ఉద్యోగ" అవగా ఏమిటో నిరూపించి విశ్వసనీయం చేస్తుంది.

తోటలలో కాంట్రాక్టు పద్ధతిని రద్దుచేసే ముఖ్యమైన మెంగుళూరులో జరుగుతుందని కార్మిక మంత్రి శ్రీ నందా తెలియజేశారు.

తోటలలోని ప్లాంటేషను ప్లాంట్ల చట్టం క్రింద పరిగణింపబడుతూ, కార్మికులకు ఈ చట్టం ప్రకారం చేకూరవలసిన సౌకర్యాలు ఇంకా చేకూర్చాలని, కమిటీ అంగీకరించింది.

పెట్రోలు మున్నగు నూనెల ఉత్పత్తి

పంచవర్ష కార్యక్రమం

డెహ్రాడూన్, సెప్టెంబరు 23:— గనులమండి నూనెల ఉత్పత్తికి సంబంధించిన 5 సంవత్సరాల కార్యక్రమాన్ని పెట్రోలు సహజవాయువుల కమిషన్ రూపొందించినట్లు తెలియవస్తున్నది.

ఈ కార్యక్రమం తృతీయ ప్రణాళికాకాలంలో అమలులోకి వస్తుంది. విన్న అత్యధికంగా జరిగిన వనరాశేషంలో ఈ నిర్ణయం గైకొనబడింది. నవరాశేషానికి కేంద్ర మంత్రి శ్రీ మాలవియా అధ్యక్షత వహించారు. నవరాశేషంలో సోవియట్ నిపుణులు పాల్గొన్నారు.

ఆహారపదార్థాల ధరల పెరుగుదల

కారణాల అన్వేషణకై వచ్చిన బెంగాల్‌లో విచారణకమిటీ

కలకత్తా, సెప్టెంబరు 23:— ఆహారపదార్థాల ధరలు పెరుగడానికిగా హేతువులను వాటిని ఆరికట్టే మార్గాల సూచనకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించవలసిన అవసరం తీర్మానాన్ని నిన్న వర్షిమ బెంగాల్ శాసనసభ ఆమోదించింది.

సోషలిస్టు యూనిటీ సెంటర్ సభ్యుడు సుభోద్ బెనర్జీ ప్రతిపాదించిన తీర్మానానికి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బిజయ్‌సింగ్‌నహర్ తెచ్చిన సవరణకు ఫలితంగా ఇది రూపొందింది. కోడిగుడ్లు, చేపలు, బంగాళాదుంపలు మున్నగువాటిని టోకున వ్యాపారస్థులు ఆమ్మారనీ, వాటిని ప్రభుత్వమే ఆమ్మాలనీ, శ్రీ సుభోద్ బెనర్జీ ప్రతిపాదించారు.

మద్రాసులో ఎయిర్‌కండిషన్ బస్సుల నిర్మాణం

శాసనపథలో మంత్రి ప్రకటన

మద్రాసు, సెప్టెంబర్ 22:— మద్రాసు ప్రభుత్వం 120 మెట్రిళుకు ఎక్కువ దూరంగల అంతరాష్ట్ర రూట్లలో ఉపయోగించేందుకు గాను ఎయిర్ కండిషన్ బస్సులను తయారు చేయడానికి ఆలోచిస్తున్నట్లుగా రాష్ట్ర రవాణా శాఖమంత్రి శ్రీ వి. రామయ్య నేడు శాసన సభలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఒక్కొక్క ఎయిర్ కండిషన్ బస్సువిదు 1,40,000 రూపాయిలు అవుతుంది; ఎయిర్ కండిషన్ పరికరాలు లభ్యంకాగానే బస్సుల నిర్మాణం ప్రారంభిస్తారు.

పట్టణాలలో మురికివాడల నిర్మూలన

పరిస్థితినిపరిశీలించేందుకు నవంబరులో సమావేశం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 22:— ఒక లక్ష, అంతకు మించిన జనాభా కలిగిన పట్టణాల మున్సిపల్ సంఘాల అధ్యక్షులు, ఆయా కార్యాల సమావేశం ఒకటి నవంబరులో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లుగా మున్సిపల్ పరిపాలనా వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. నరసింగరావు నేడు తెలియజేశారు.

గోవా పోర్చుగీసుప్రాంతంగా పరిగణన

పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 23:— "గోవా, భారతదేశంలోని పోర్చుగీసు రాష్ట్రమని" ఇతరదేశాలకు ఎగుమతి చేసే వస్తువుల సైనసే, భారత దేశంలోని గోవాతో తమ వర్తక వాణిజ్యాలు కొనసాగబవనీ, నిన్న పాకిస్తాన్ వాణిజ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటన కావించింది.

గౌహతి కళాశాల విద్యార్థుల సమ్మె నిలుపుదల

గౌహతి, సెప్టెంబర్, 23:— ప్రభుత్వం నిర్వహిస్తున్న గౌహతి కాటన్ కాలేజి విద్యార్థులు గత ఏడు రోజులుగా జరుపుతున్న సమ్మెను నిన్నటినుంచి మానివేశారు.

అమృత్‌సర్ జిల్లాలోని గ్రామాల ప్రాంతాలలో నిన్న అరెస్టు అయినారు. దీనితో ఈ జిల్లాలో అరెస్టు అయిన వారి సంఖ్యలు ఆకాలీలు 333, కమ్యూనిస్టులు 121 కి చెరిగినదుం.

విపణివీధి

బొంబాయి గం 2—30 రెట్లు

బొంబాయి, సెప్టెంబరు 23:—

రాతా స్టీల్ ఆర్డినరీ —	రు. 144.25
ఇండియన్ జింక్	రు. 34.52
టెండ్ షూర్	రు. 207.00
అముదాలు (మూర్చి)	రూ 161.00
వేరుశనగ (జనవరి)	రు. 207.75

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 23:—

వేరుశనగపప్పు బస్తా (ఫుడీరియర్)	80.00
వేరు పీనట్సు	77.00—77.50
వేరుశనగనూనె (క్రిచ్‌టాళకు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	193.10
తిరువత్తూరు అముదాలు	355.00
క్రీమ్ కొబ్బరిమూకి	42.00
రాజా ఆరోవ్	41.00
వేరుశనగ కేకు	30.25

మద్రాసు బులియన్ మార్కెట్

సావరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	98.00
మూసా బంగారం రెడి 10 గ్రాములు	128.00
పాట్నాబంగారం రెడి 10 గ్రాములు	126.00
బార్‌సిల్వర్ రెడి కి. గ్రా.	208.50
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 23:—

బంగారం మూసా ఒక తులం	145.75
" సిదరిక్	98.50
వెండి 100 తులాలు	236.00
వెండి తులం	2.37

కేరళలో భారీ ఇంజనీరింగ్ కర్మాగారం

కోటరూపాయల ఖర్చుతో స్థాపించనున్నట్లు శ్రీదామోదర మీనన్ ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 22:— ఇది, విద్యుత్కేంద్రాలకు అవసరమైన భారీ ఇంజనీరింగ్ పరికరాలను తయారుచేసే ఒక ప్రొక్టరీ కోటిరూపాయల ఖర్చుతో, త్వరలో కేరళలో నెలకొల్పి మున్నట్లు, కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరమీనన్ నేడు, ఇక్కడ, పత్రికా విలేకరులకు తెలియ జేశారు.

శ్రీ దామోదరమీనన్ శ్రీ నగర్‌లో జరిగిన పరిశ్రమల సమావేశానికి హాజరై కేరళ తిరిగి వెళుతూ, మదరాసులో ఆగారు.

కేరళలో స్థాపించనున్న భారీ ఇంజనీరింగ్ పరికరాల ప్రొక్టరీ బ్రిటిష్ సహాయంతో స్థాపించబడగలదట.

వివాదగ్రస్త రాజకీయాలతో ప్రమేయం వలదు

విద్యార్థులకు మద్రాసు మంత్రి హితవు

మద్రాసు, సెప్టెంబరు 22:— విద్యార్థులు వివాదాలతో కూడిన రాజకీయాలలో తల దూర్చరాదని మద్రాసు రాష్ట్ర విద్యా శాఖమంత్రి శ్రీ సి. మబ్బయ్యాంగ్ ఇక్కడ ఆరిగిన ఒక విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ విద్యార్థులకు సలహా యిచ్చారు. ఆయితేవారు రాజకీయాలను గురించి తెలుసుకుంటూండాలని అవి దేశాభివృద్ధికి సంబంధించినవరకు పరిమితమై వుండాలనీ ఆయన అన్నారు.

శ్రీ మబ్బయ్యాంగ్ అమెరికా, రష్యా దేశాల ప్రవక్తి తీసుకువచ్చి ప్రారంభమునుంచీకూడా ఆ దేశాలలో ఇక్కడకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తా రని చెప్పారు.

మద్రాసు, సెప్టెంబరు 23:— తిరుచురాపల్లిచుట్టూ కావేరి డెల్టా ప్రాంతంలో పెట్రోలు గనుల పరిశోధన కొనసాగుతున్నదని, మంత్రి శ్రీ రామయ్ నేడు శాసనసభలో తెలియజేశారు.

ఆశోక్ కాండల్ తూక్కం పొడుం
ఆది సహినప్రైసది

సౌకర్యవంతం సతతంగా పై పూతకు (శ్రీచందనముతో—మలిన చర్మతలను మేళ పించి తయారు చేయబడిన పొడులు— మజ్జుకూలా కమనీ బల్మతు పొక్కులను— పోగొటారాను కాపు తరిమెమును చల్లనా చుంచడము.

ఏజయా కెమికల్స్, మద్రాసు-7.

ఈ నెల 29వ తేదీనుం
విజయవాడ, రాజమండ్రి పట్టణాలలో
నా జీవితంలో
ప్రథమ్రధముగా నటించిన
రెండు పాత్రలు
(ద్విపాత్రాభినయం) చిత్రం

నవశేతన్స్
హమ్‌దోనో
విడుదలౌత

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 263
8 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
25-9-1961

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గాంధీతత్వ ఆచార్య పీఠము

ఏలూరు, సెప్టెంబరు 24— ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గాంధీ తత్వ ఆచార్య పదవిని నెలకొల్పడానికై పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తు సాలుకు రూ. 4800 మంజూరుచేసింది. జిల్లాబోర్డువారు 1941 లోనే ఈ తీర్మానం చేశారు కానీ, పరిషత్తు ఏర్పడిన తర్వాత తడబ్బు చెల్లించడానికి మొన్నటి ఈ తీర్మానంతో మొదలుచేశారు. (ప. వి.)

"ప్రస్తుత కరువుభత్యాన్ని పూర్తిగా వేతనంలో కలిపివేయాలి"

కొత్తగా కరువుభత్యం ఇవ్వాలని సూచన

రాష్ట్రప్రభుత్వోద్యోగుల సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేకరి) హైదరాబాదు, సెప్టెంబరు 24—

ముద్రాసు పద్ధతిలో కరువు భత్యాన్ని వేతనంతో కలిపివేయడాన్ని ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ సిబ్బంది సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు వ్యతిరేకించారు.

ప్రస్తుతం ఇస్తున్న కరువుభత్యాన్ని పూర్తిగా వేతనంతో కలిపివేసి, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా పొరుగు రాష్ట్రప్రభుత్వ సిబ్బందితో సమానంగా కొత్త కరువు భత్యం ఇవ్వడం ఒక్కటే సముచిత ఆచరణ యోగ్యమైన విరుపటి పరిష్కార మార్గమని మరొకసారి స్పష్టం చేస్తున్నారు.

ప్రసాద్ గిర్డ్ కోలో జరిగిన హైదరాబాద్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా వ్యాఖ్యానించారు.

ముద్రాసు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 2 శాతం మంది ఉద్యోగులు ఈ సదుపాయం లేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆనుసరిస్తోందేమో మద్రాసు ప్రభుత్వం తనిసరి కాదు. మద్రాసు ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చే దానికన్నా వారి ఎక్కువ. వీటి మధ్య రు. 15 తేడా వున్నది. మద్రాసులో లోయర్ డివిజన్ క్లర్కు మాస్టారుకు మొత్తం రు. 48 భత్యంగా లభిస్తున్నది. అదే హైదరాబాద్‌లోని లోయర్ డివిజన్ గుమాస్తాకు అన్ని భత్యాలు కలిసి రు.38 భత్యాలు మాత్రం లభిస్తున్నది.

రాష్ట్రంలోని అన్ని సిబ్బంది సంఘాలు కోరిన ప్రకారం కరువుభత్యాన్ని పూర్తిగా జీతంతో కలిపివేయడం, కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఇరుగు పొరుగు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా కొత్త కరువుభత్యం ఇవ్వడం ఒక్కటే ఆచరణ యోగ్యమైన నిర్దుష్ట ప్రతిపాదన.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి ఇదివరకే వివరించాము. ఈ వాదం లోని న్యాయానికి వారిద్దరు మంత్రులు ఇప్పుకుంటున్నట్లు భావిస్తున్నాము. కరువుభత్యం పూర్తిగా వేతనంతో కలిపివేయడంతోబాటు, 1958 నాటినుండి వేటి వరకు పెరిగిన ధరల దృష్ట్యా రు. 150 వరకు జీతం తీసుకునే సిబ్బందికి ఆదనంగా రు. 10 కరువుభత్యం, రు. 300 వరకు జీతం తీసుకునే సిబ్బందికి ఆదనంగా రు. 20 కరువుభత్యం ఇవ్వాలని కోరాము. ఇందు వల్ల ప్రభుత్వానికి రు. 132 లక్షలకన్నా ఎక్కువ భర్చు కాదు.

ప్రభుత్వ ప్రతినిధులు, సిబ్బంది ప్రతినిధులు ఉప్పు సంయుక్త సిబ్బంది మండలి కూడా సైమాదమం ఆమోదించింది. అందువల్ల ప్రభుత్వం సిబ్బంది మండలి ఏకగ్రీవ సిఫారసు తప్పక ఇవ్వవలసి. ఆ విధంగా ఇటీవల నెలకొల్పిన మండలి కృషి శుభప్రదంగా ఉండాలి కావమ్మ.

ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ సంయుక్త సిబ్బంది మండలి ఏర్పాటుద్వారా సిబ్బంది సమస్యల నివారణకు ఉద్యోగుల విజ్ఞప్తిని ప్రభుత్వం తప్పక ఆలోచించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. ఏ. ఆర్. కె. అవధాని సమావేశానికి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ గోవిందరావు వందన సమర్పణ చేశారు.

అంగోలా సరిహద్దు రక్షణ కేంద్రాలు

లువాండా, సెప్టెంబరు 24—కాంగో సరిహద్దును ఆసుకొని ఉన్న అంగోలా సరిహద్దు స్థావరాల వద్దిటనీ పోర్చుగీస్ సైనికులు పటిష్టీకరణ చేసుకున్నారని వే దిక్కుడ ప్రకటించారు.

చివరకు అంగోలా జాతీయ వాదులకు మిగిలిఉండిన కువాంగో స్థావరాన్ని కూడా ఇటీవల పునఃస్వాధీనం చేసుకున్నారని ప్రకటించారు.

తంతి తపాలాశాఖ సిబ్బంది సమ్మె

గుర్తింపు పునరుద్ధరణ

ఢిల్లీ, సెప్టెంబరు 24—తంతితపాలా సిబ్బంది జాతీయ సమ్మెకు, దానికి అనుబంధమైన 9 సంఘాలకు తంతితపాలాశాఖ డైరెక్టరు నిన్న మళ్ళీ గుర్తింపు ఇచ్చారు.

ప్రతిటి ఏడాది జూలైలో ఎమ్మెల్ ఫలితాగా 85 కేంద్ర ప్రభుత్వసిబ్బంది సంఘాలు సమాఖ్యలు గుర్తింపు కోల్పోయినని. నిన్నటిదంధంగా వాటి గుర్తింపును పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయాన్ని ప్రకటించింది.

ప్రస్తుతం తంతితపాలా శాఖ డైరెక్టరు నిన్న మళ్ళీ గుర్తింపు ఇచ్చారు.

ఈ వెల ఆరు వారంలో వంతోష ప్రదర్శనలు సంబంధాల దినోత్సవం జరుపవలసిందిగా జాతీయ సమాఖ్య క్రింది శాఖలను ఆదేశించింది.

హామర్‌షెల్డ్‌తో మరణించిన మృతి వ్యక్తి దేహంలో గుండ్లు

విమానంలో ప్రేలుళ్లే కారణమట

మాస్కో, సెప్టెంబరు 24—

సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ మృతికి కారణమైన విమాన ప్రమాదంలో పజీవంగా బయట పడిన ఒకే ఒక వ్యక్తి సమితి భద్రతాదళ సైనికుడు శ్రీ హారీ జూలియన్ గత శనివారం ఉదయం ఎండోలా ఆసుపత్రిలో మరణించడం ఏదో "మాయగా" కనిపిస్తున్నదని నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

శ్రీ జూలియన్ పద్ధతి బాగుపడుతున్నదని శుక్రవారంనాడు సెప్టెంబరు 22 వ ప్రకటించడం, ఆతర్వాతే మరునటి దినం శ్రీ జూలియన్ మరణించాడని ప్రకటించడం చాలా వింతగా ఉన్నదని కూడా మాస్కో రేడియో తెలిపింది.

ఎండాలా విమాన ప్రమాదంలో మరణించిన వారి దేహాలలో తుపాకి గుండ్లు ఉండినాయని మధ్య ఆఫ్రికా సమాఖ్య విమానయానాల సంస్థ డైరెక్టర్ కల్నల్ ఎం. సి. హెడ్. బార్బర్ చేసిన ప్రకటనను కూడా మాస్కో రేడియో పునఃప్రసారం చేశారు. అంతే ఈ తుపాకి గుండ్లు దేనితోనో కాల్పడంవల్ల ఈ ప్రమాదంలో మరణించిన వారి దేహాలలో ప్రవేశించలేదని కర్నల్ బార్బర్ ఇచ్చిన హామీని మాస్కో రేడియో ప్రసారం చేయలేదు.

ఎండాలా విమాన ప్రమాదంలో మరణించిన ఒక వ్యక్తి శరీరంలో తుపాకి గుండు లభించాయనీ, అంతే ఈ గుండ్లను ఏ ఆయుధంనుండి గురిపెట్టి పని కాదని ఖండితంగా చెప్పగలము." అని కూడా రోడీషియా, న్యాసాలాండ్ సమాఖ్య హై కమిషనర్ తెలియజేశారు.

హామర్‌షెల్డ్ అంత్యక్రియలకు శ్రీమతి విజయలక్ష్మి హాజరు

స్టాక్‌హోంలో జరిగే కీ. శే. హామర్‌షెల్డ్ అంత్యక్రియలకు భారత ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీమతి విజయలక్ష్మి హాజరవుతారు. వీరు ప్రస్తుతం కైరోలో ఉన్నారు. వీరు 1953—54 లో సమితి సర్వసభ్య అధ్యక్షురాలుగాఉండి, కార్యదర్శి కీ. శే. హామర్‌షెల్డ్‌తో కలసి సమితి కార్యక్రమాలను నిర్వహించారు.

మహబూబాబాదు, సెప్టెంబర్ 24— మహబూబాబాదు ప్రాంతంలో ఆకాల వర్షాల మూలంగా పరిసరాలకూ, జొన్న చేరుశనగ పంటలకూ గూడా నష్టం కలుగుతున్నది.

ప్రాథమిక పాఠ్యపుస్తకాలు జాతీయం చేయాలి

దాక్షిణాత్య విద్యామంత్రుల ఏకగ్రీవాభిప్రాయం

బెంగుళూరు, సెప్టెంబరు 24—

ప్రాథమిక పాఠశాలలలో పాఠ్య పుస్తకాలను జాతీయం చేయటం, విద్యాభివృద్ధిలో ఉత్తమ పరిణామ సాధన దృష్ట్యా ఆత్యవసరమని, నిన్న యిక్కడ మద్రాసు ప్రభుత్వం ఏర్పరిచిన ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు-నాల్గు దక్షిణ రాష్ట్రాల విద్యా మంత్రుల సమావేశంలో ఏకగ్రీవాభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఈ విషయంలో వాళ్ళు రాష్ట్రాల మధ్య సమన్వయ విధానం ఉండటం ఆవసరమని కూడా కొంత చర్చ అనంతరం అంగీకరించుకొన్నారు. ఈ ఆ సమన్వయం సాధించే విధానాన్ని వాళ్ళు రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులు, విద్యాశాఖ డైరెక్టర్లు, ముందు ఎప్పుడో చర్చించి, మంత్రుల పరిశీలనార్థం ఒక పథకం తయారుచేసి సమర్పించగలరని.

మొదటి వచ్చిన వార్తల ప్రకారం ఈ ప్రమాదం మూలంగా 10 మంది ప్రయాణీకులు మాత్రం జీవించి ఉన్నారని తెలిసింది. ఆయితే ప్రస్తుతం వచ్చే వార్తల ప్రకారం ఇంకా ప్రమాదం జరిగిన ప్రాంతం ఎక్కడుందో కూడా తెలియడం లేదని తెలుస్తోంది.

రెండు ఇంజన్లుగల ఈ 'ఫోకర్' ఎర్త్ జెట్ విమానంలో ఆరుగురు అమెరికా పౌరులతో సహా మొత్తం 29 మంది ప్రయాణీకులు, నలుగురు సిబ్బంది ఉండినారని తెలుస్తోంది.

ఈ విమాన ప్రమాదం జరిగిన ప్రాంతంగా భావింపబడుతున్న అంకారా విమానాశ్రయ పరిసరాలను నేడు పోలీసులూ, సైనికులూ కలసి అంబులెన్సు కార్లనూ, అగ్నిమాపక యంత్రాలనూ పహారాంగా పెట్టుకొని వెదకడం ప్రారంభించారు.

నిన్న రాత్రి ఈ విమానాశ్రయంలో దిగిన ఒక విదేశీ విమానం క్వెస్టన్ ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిన్న తాము ఈ విమానాశ్రయంలో దిగటోతున్న సమయంలో ఒక విమానం అగ్నిజ్వాలలతో పరిపూర్ణమై పడిపోతూ ఉండటం తమకు కనిపించిందనీ అన్నారు.

సమావేశం ఏర్పరచటంలో ముద్రాసు సూచనలు

సమావేశం ఏర్పరిచే ముందు ఈ రాష్ట్రం మంత్రులకు అందరకు ముద్రాసు ప్రభుత్వం ఒక సూచనల పత్రికను పంపింది. అందులో కొన్ని సూచనలు సూక్ష్మంగా ఇలా ఉన్నవి.

"తృతీయ ప్రణాళికలో ఇయ్యబోయే ధనంలో విద్యా లక్ష్యాలు పరిగ్గా కొనసాగాలంటే, పదవ తరగతి వరకూ విద్య సర్వవ్యాప్తి చేయాలన్న ఉద్దేశంలో సంస్కరణలతో పథకం ఉద్దేశించాలంగాని, ఏ పాఠశాలలోనూ 11 వ తరగతి ప్రారంభించి ఆవసరం వ్యయాలకు పాల్పడరాదు. ఆసలు ఇవ్వాళ్ళ పద్ధతి మార్చాలా, ఏయే మార్పులు కావాలి అప్పుడు మంత్రులకు ఇటీవల్నివ్వ ప్రశ్నగా తయారయింది. కొన్ని రాష్ట్రాలలో సెకండరీ తరగతులలో 11వ తరగతి ఎక్కే సంవత్సరం నుండే ప్రారంభించవలసి వుండడం వల్ల సమస్యా పరిష్కారానికి తొందర ఆవసర మౌతున్నదట.

ప్రాంతీయ భాషలు కాక ఇతర భాషలలో కూడా ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వటంవిషయం కూడా సమావేశంలో చర్చించారు. అల్పసంఖ్యాక భాషా వర్గాలకై వివిధ భాషల ఉపాధ్యాయుల రాష్ట్రాలలో దొరకటం కష్టంగా ఉందని, ఈ విషయంలో తగినంతమంది ఉపాధ్యాయులను సరఫరా చేయటానికిగాను, ఉపాధ్యాయులకు ఆవసరమైతే ఆ భాషలో శిక్షణ యిప్పించటానికి గాని ఒక రాష్ట్రానికి ఒక రాష్ట్రం తోడుపడాలని గూడా మంత్రులందరూ అంగీకరించారు.

ఆంధ్ర, మద్రాసు, మైసూరు విద్యా మంత్రులు, కేరళ ముఖ్య మంత్రి (విద్యాశాఖకు గూడా మంత్రి) విద్యా శాఖల కార్యదర్శులు, డైరెక్టరులు, సమావేశంలో పాల్గొన్నారు.

అంకారా సమీపంలో విమాన ప్రమాదం

33 మంది ప్రయాణీకులు ఏమైనదీ తెలియడంలేదు

అంకారా, సెప్టెంబరు 24—టర్కీ విమానయానాల సంస్థకు చెందిన ఒక "ఫోకర్" టర్బోజెట్ విమానం నిన్నరాత్రి అంకారా విమానాశ్రయానికి సమీపంలో కూలిపోయిందని తెలుస్తోంది. అందులో ఉండిన 33 మంది ప్రయాణీకులలో ఎంత మంది జీవించి ఉన్నారో తెలియడం లేదు.

అనుబు ఈ విమాన ప్రమాదం ఎక్కడ జరిగినదీ ఇంకా బయటకు పడలేదు. అంకారా ప్రాంతంలో చాలా ఎట్టంగా వర్షం పడుతూఉంది. 100 అడుగుల దూరానికి ఆవతల ఉండే వస్తువులు కనిపించడం లేదు.

మొదటి వచ్చిన వార్తల ప్రకారం ఈ ప్రమాదం మూలంగా 10 మంది ప్రయాణీకులు మాత్రం జీవించి ఉన్నారని తెలిసింది. ఆయితే ప్రస్తుతం వచ్చే వార్తల ప్రకారం ఇంకా ప్రమాదం జరిగిన ప్రాంతం ఎక్కడుందో కూడా తెలియడం లేదని తెలుస్తోంది.

రెండు ఇంజన్లుగల ఈ 'ఫోకర్' టర్బో జెట్ విమానంలో ఆరుగురు అమెరికా పౌరులతో సహా మొత్తం 29 మంది ప్రయాణీకులు, నలుగురు సిబ్బంది ఉండినారని తెలుస్తోంది.

ఈ విమాన ప్రమాదం జరిగిన ప్రాంతంగా భావింపబడుతున్న అంకారా విమానాశ్రయ పరిసరాలను నేడు పోలీసులూ, సైనికులూ కలసి అంబులెన్సు కార్లనూ, అగ్నిమాపక యంత్రాలనూ పహారాంగా పెట్టుకొని వెదకడం ప్రారంభించారు.

నిన్న రాత్రి ఈ విమానాశ్రయంలో దిగిన ఒక విదేశీ విమానం క్వెస్టన్ ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిన్న తాము ఈ విమానాశ్రయంలో దిగటోతున్న సమయంలో ఒక విమానం అగ్నిజ్వాలలతో పరిపూర్ణమై పడిపోతూ ఉండటం తమకు కనిపించిందనీ అన్నారు.

విశాఖపట్నంలో నౌకా ఇంజినీరింగ్ శిక్షణ

గుంటూరు, సెప్టెంబరు 24—విశాఖపట్నంలో హెచ్చుగా వానికా పనులు, నౌకల నిర్మాణ కర్మాగారాలు ఉన్నందున, నౌకా ఇంజనీరింగ్ శిక్షణ పనులు ఏర్పాట్లు చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఆలీ ప్రాయుడుతున్నట్లు ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. ఎల్. నారాయణ అన్నారు.

ఈ శిక్షణ ఏర్పాట్లు జరిపేందుకు స్థానిక కళాశాల యాజమానులు ప్రత్యేక సిబ్బందిని నియమించేందుకు సమ్మతిస్తే సాయంకాలపు తరగులు జరిపేందుకు విశ్వ విద్యాలయం అనుమతిస్తుందని డాక్టర్ నారాయణ అన్నారు.

కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిపోతున్నందున పెచ్చు కళాశాలు అవసరం మేర్పడిందనీ మన రాష్ట్రంలో మరొక విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలనీ, ఇందుకు గుంటూ పట్టణం అన్నివిధాల అనుకూలంగా ఉన్నదనీ డాక్టర్ నారాయణ అన్నారు.

పంచాయతీరాజ్‌లో స్త్రీలు లేరా-నెహ్రూ ప్రశ్న

లక్నో, సెప్టెంబర్ 24—ఉత్తరప్రదేశ్ పంచాయతీ సమితుల జిల్లా పరిషత్తుల అధ్యక్షుల సమావేశంలో ప్రసంగం ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ "ఈ సభలో ఒక్క స్త్రీ నూడా లేదే!" అని అడిగారు. "ఉత్తర ప్రదేశ్‌లో చాలామంది స్త్రీలు న్నారు. వారు పంచాయతీ రాజ్‌లో ఆసక్తి చూపడంలేదా లేమిటి? స్త్రీలు నూడా ముందుకు వచ్చి పని చేయడం ఆవసరం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

అసంతపురం విశాఖ శ్రేకాకుళంజిల్లాల్లో క్షామం

హైదరాబాదు, సెప్టెంబరు 24—అవంత పురంజిల్లాలోని అక్కడక్కడ కొన్ని ప్రాంతాలు మినహా, జిల్లా మొత్తంమైన పంటల పరిస్థితి చాల హీనంగా ఉన్నదని రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాధరెడ్డి అన్నారు. రాయలసీమలోని క్షామ పరిస్థితులను పరిశీలించేందుకు శ్రీ విశ్వనాధరెడ్డి ఇది వరలో పర్యటించారు. గుత్తి, తాడిపత్రి తాలూకాలు మినహా మిగిత ప్రాంతమంతా క్షామపరిస్థితులు ఏర్పడినవనీ, ఈ వారం రోజులలోను ఎర్రాలు పడకపోతే పంటలన్నీ ఎండిపోతవనీ శ్రీ విశ్వనాథ రెడ్డి అన్నారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో క్షామపరిస్థితులను గురించి, వినేదికలు పంపవలసిందిగా జిల్లా ఉద్యోగులను కోరామనీ, సమావారం అందినతోడనే ప్రాంతాలలో పర్యటించే విషయం యోచిస్తామనీ శ్రీ రెడ్డి అన్నారు.

విశాఖపట్నం జిల్లాలో క్షామపరిస్థితులు చాల విషమరూపం దాల్చాయని శాసనసభ్యుడు శ్రీ బాల్బం శ్రీరామమూర్తి తెలియ జేశారు. ఈ జిల్లాలో ఏరియంట నాట్లువేయడం చాల వరకూ నిలిచిపోయిందనీ, నాట్లువేసిన పంట పూర్తిగా ఎండిపోతున్నదనీ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని శ్రీరామమూర్తి కోరారు.

విశాఖపట్నం జిల్లాలోని క్షామపరిస్థితులను గురించి జిల్లాకలెక్టరు, ఇతర ఉద్యోగులు సమస్త భోగట్టాలను వేకరిస్తున్నట్లున్నా తెలుస్తూ ఉంది.

పరిష్కారానికి 100 కి 50 పాళ్ళు అవకాశం

శ్రీ శాస్త్రి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 24—పంజాబ్ సమస్యను గూర్చి నిన్న ఢిల్లీలో పార్టీ అధ్యక్షులకు ప్రధానికి తనకు మధ్య జరిగిన కొత్త సంభాషణల తర్వాత, ఇక ఆకాశవాణి వద్దనుండి సూచన రాబసి ఉన్నదని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చెప్పారు.

పంజాబ్ సమస్యా పరిష్కారానికి మాటికి 50 పాళ్ళు అవకాశం ఉందని అన్నారు.

బెంగుళూరుపోతూ దోవలో బేగంపేట విమానాశ్రయంలో కొంత సేపు ఆగిన శ్రీ శాస్త్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ప్రస్తుతం ఢిల్లీలో లేకపోవడం వల్ల సోమవారం ఆయన ఢిల్లీకి చేరుకున్న తర్వాతనే మళ్ళీ సంభాషణలకు అవకాశం ఉంటుందని చెప్పారు. శ్రీ శాస్త్రి కూడా సోమవారం ఢిల్లీకి తిరిగి పోతారు.

ఆరోగ్య పరిస్థితి

అమృతసర్, సెప్టెంబరు 24—40 రోజులుగా ఉపవాసం చేస్తున్న మాస్టర్ తారాసింగ్ శుక్రవారం రాత్రి బొత్తిగా నిద్రపోలేదని కాళ్ళావాపు మాత్రంలో తెల్లటి జీర ఇతర ఆనవక్షణాలు ఆలాగే ఉన్నవని నిన్న వైద్యులు ప్రకటించారు.

యోగిరాజ్ సూర్యదేవ్‌కు గరిష్ట రక్తపు పోటు 8 డిగ్రీలు తగ్గిపోవడం వల్ల ఆయన పరిస్థితి అత్యంత ఆందోళన కలిగిస్తున్నట్లు నిన్నటి వైద్య ప్రకటనలో విదితంచారు. మూత్రం చాల తగ్గిపోయినట్లుగా కూడా చేర్కొన్నారు.

జైళ్ళశాఖ ఉపమంత్రి మహాశయ బనార్సీ దాస్ నిన్న సూర్యదేవ్‌ను కలుసుకొని ఉపవాసం విరమించమని కోరారు. సూర్యదేవ్ ఆ కోర్కెను నిరాకరించారు.

సమితి కార్యదర్శి ఘనా నూతన సూచన

'త్రిమూర్తి' పథకం వంటిదని రష్యా అంగీకరించవచ్చునట

సమితి, సెప్టెంబరు 23—

మిత్రరాజ్య సమితి తాత్కాలిక కార్యదర్శిగా హామర్‌షెల్డ్ స్థానం ఏకైక వ్యక్తి పుండడానికి సోవియట్ యూనియన్ ఒక్కటి షరతుతో సోవియట్ పాశ్చాత్య తటస్థ వర్గాల ఉన్నతాధికారులు ముగ్గురు అతనికి తోడ్పడాలన్న షరతుతో అంగీకరించవచ్చునని ఇక్కడ తెలుస్తున్నది.

తాత్కాలిక కార్యదర్శి పదవికి నియామకం విషయమై చొరవగా ప్రయత్నిస్తున్న చిన్న దేశాల వర్గాలనుంచి ఈ వార్త వెలువడింది. రష్యానారు ఈ పథకానికి అంగీకరించ ఎమ్మునని వారు ఎమ్ముతున్నారు.

ఈ ముగ్గురు సహాయకులు ఒంటిగానవి, కలసికట్టుగా గాని, తాత్కాలిక కార్యదర్శి చేసిన నిర్ణయాలను "వీటో" చేయడానికి ఆవకాశం లేదు.

అయితే కొంత సవరణతో ఘనా నూచించిన ఈ 'త్రిమూర్తి' పద్ధతి పాశ్చాత్యదేశాలకు ఆమోదయోగ్యమా కాదా అప్పుడే ప్రశ్న.

ఈ పథకాన్ని రష్యన్లు పరిశీలిస్తున్నారనీ, కాని, దీనినానేనేకు కొనలాగా ఉన్న ఈ పథకాన్ని పాశ్చాత్యదేశాలు ఆమోదించక పోవచ్చునని కొందరు పరిశీలకులు తెలుపుతున్నారు. కొన్ని చిన్నదేశాలు కూడా ఈ విషయమై సందేహం వ్యక్తంలో ఉన్నాయి.

పాశ్చాత్యరాజ్యాలు కనీసం తాత్కాలికంగా నైనా ఈ సమస్యా పరిష్కారం త్వరలో కావాలని ఆతురత పడుతున్నాయి గనుక కార్యనిర్వాహకాధికారాలను ఒక్కడికి పించి చెలాయించడం నివారించే దృష్టితోను ఈ పథకం సూచించారు.

ఏమిత కార్యదర్శిగా ముఖ్యాధ్వ ప్రపంచ నాయకుణ్ణి నియమించాలని అమెరికా రక్షణ శాఖామంత్రి శ్రీ మీన్‌బర్గ్ నిన్న జనరల్ అసెంబ్లీని కోరడం పాఠకులకు విదితమే. కాని అమెరికా ఈ విషయంలో చొరవగా తన పథకమేమీ తెలుపడం లేదు.

తారాసింగ్ కుమార్తెకు ప్రధాని లేఖ

ఢిల్లీ, సెప్టెంబరు 24—

నేడు ప్రధాని నెహ్రూ లక్నోకు, దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి బెంగుళూరుకు బయలుదేరే ముందు నిన్న పంజాబ్ సమస్య పై ఉన్నత స్థాయిలో ప్రభుత్వ చర్చలు, మధ్యవర్తులచే తీవ్ర కృషి జరిగింది.

శ్రీ శాస్త్రి కొందరు మధ్యవర్తులను కలుసుకొన్న తర్వాత ప్రధాని నెహ్రూతో దాదాపు 90 నిముషాలసేపు చర్చించారు.

అంతకు ముందు శ్రీ హెచ్. ఎస్. మాలిక్, పాటియాలా మహారాజు, పంజాబ్ శాసన సభ్యుడు చాందూర్ కర్తార్ సింగ్‌లు వేర్వేరుగా ప్రధానితో మాట్లాడారు.

శ్రీ మాలిక్ ప్రధానితో మాట్లాడిన వారాలు ఆకాశవాణి సలహాదారుడు శ్రీ గుర్బాంసింగ్‌తో మంతనాలు జరిపారు.

నిన్న అర్ధరాత్రి వరకు శ్రీ శాస్త్రి పాటియాలా మహారాజు, శ్రీ కైరాపురి పండ్రాతర్కు, శ్రీ సర్దూంసింగ్‌లతో సుదీర్ఘమైన సంభాషణలు జరిపారు.

ప్రధాని నెహ్రూ పార్లమెంట్‌లో ప్రకటించిన ప్రకారం పిక్కుల ఎట్ల విచక్షణకు సంబంధించిన ఆరోపణంపై విచారణకు ఉప్పతాధికార సంఘం నియామకం, ఆ సంఘానికి నివేదించే అంశాల స్థూల స్వరూపాలను గూర్చి శ్రీ శాస్త్రి మధ్యవర్తులతో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

తారాసింగ్ కుమార్తెకు శ్రీ నెహ్రూ లేఖ

అమృతసర్, సెప్టెంబరు 24— మాస్టర్ తారాసింగ్ కుమార్తె శ్రీమతి రాజేంద్రకౌర్‌కు ప్రధాని నెహ్రూ వ్రాసిన లేఖలో, తారాసింగ్ ఉపవాసం విరమించగలరని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

తారాసింగ్ ఉపవాసాన్ని గూర్చి తాము పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలను అపార్థం చేసుకొన్నందుకు విచారం వెలిబుచ్చుతూ శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖ విన్న చేరింది. అట్లా జరిగినందుకు కూడా నెహ్రూ విచారం ప్రకటించారు. ఏమైనప్పటికీ తారాసింగ్ ఉపవాసాన్ని గూర్చితాను పండేపించే ప్రశ్న లేదని తెలియచేశారు.

కొన్ని రోజుల క్రిందట శ్రీమతి కౌర్ ప్రధానికి ఒక లేఖ వ్రాయగా, పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన చెప్పిన మాటలు తారాసింగ్ కుటుంబీకులకు బాధకల్గించినట్లు తన వివారాన్ని తారాసింగ్‌కు తెలియచేయమని సర్దార్ మాలిక్‌తో చెప్పిన విషయం కూడా శ్రీ నెహ్రూ తన లేఖలో ప్రస్తావించారు. పత్రికా విలేకరుల సమావేశంలో ఒక విలేకరి ఉపవాసం విషయమై ఆడిగిన ప్రశ్నకు తను తక్షణం జవాబు చెప్పనట్లు వివరిస్తూ, మాస్టర్ తారాసింగ్ ఇంతకాలంగా పాగించిన దీక్షను ఇక విరమిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాని లేఖ తారాసింగ్ కుటుంబీకులకు సంతృప్తి కలిగించినట్లు ఒక సభ్యుడు చెప్పారు. లోగడ శ్రీ నెహ్రూ ఉపవాసం విషయమై వెలిబుచ్చిన మాటలను తారాసింగ్‌కు తెలియచేయలేదని, అందువల్ల ఇప్పుడు శ్రీ నెహ్రూ జాబును కూడా ఆయనకు అందచేయడం ఆలస్యమని వివరించారు.

తారాసింగ్ ఫతేసింగ్‌లకు తాకీదులు

నిరాహార దీక్ష సాగిస్తున్న మాస్టర్ తారాసింగ్, ఆకాలీదళ్ తాత్కాలిక అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ నేల రోజులలోగా పోలీసుల ముందు హాజరుకాని ఎడల వారి స్థిరచరాస్తులను జప్తు చేస్తానని హెచ్చరిస్తూ సిగర న్యాయాధికారి గత శుక్రవారం తాకీదులు జారీచేశారు.

గంగానగర్‌లోని తారాసింగ్, ఫతేసింగ్ ఇండ్లకు యీ తాకీదులను అంటించారు. ప్రస్తుతం వారు ఇచ్చరా స్వర్ణదేవాలయంలో ఉన్నందువల్ల దేవాలయ ముఖద్వారం తలుపులపై కూడా తాకీదుల ప్రతులు అంటించారు.

మంజీ సాహెబ్ గుర్వారాలో ఉపన్యాసాలు చేసినందుకు తారాసింగ్, ఫతేసింగ్‌లపై నేర విచారణ నిబంధనావళిలోని 188—వ సెక్షన్ క్రింద నేరాలు నమోదు చేశారు. ప్రభుత్వ నిషేధాజ్ఞను ఉల్లంఘించి నందుకు, సంజాబీ సుబాకు అనుకూలంగా ఉపన్యాసాలు చేసినందుకు పోలీసులు ఇంత వరకు ఫతేసింగ్‌పై 12 నేరాలు తారాసింగ్‌పై 3 నేరాలు నమోదు చేసిఉన్నారు.

పంజాబీసుబా కోర్కెపై ఉన్నతస్థాయి చర్చలు

తారాసింగ్ కుమార్తెకు ప్రధాని లేఖ

ఢిల్లీ, సెప్టెంబరు 24—

నేడు ప్రధాని నెహ్రూ లక్నోకు, దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి బెంగుళూరుకు బయలుదేరే ముందు నిన్న పంజాబ్ సమస్య పై ఉన్నత స్థాయిలో ప్రభుత్వ చర్చలు, మధ్యవర్తులచే తీవ్ర కృషి జరిగింది.

శ్రీ శాస్త్రి కొందరు మధ్యవర్తులను కలుసుకొన్న తర్వాత ప్రధాని నెహ్రూతో దాదాపు 90 నిముషాలసేపు చర్చించారు.

అంతకు ముందు శ్రీ హెచ్. ఎస్. మాలిక్, పాటియాలా మహారాజు, పంజాబ్ శాసన సభ్యుడు చాందూర్ కర్తార్ సింగ్‌లు వేర్వేరుగా ప్రధానితో మాట్లాడారు.

శ్రీ మాలిక్ ప్రధానితో మాట్లాడిన వారాలు ఆకాశవాణి సలహాదారుడు శ్రీ గుర్బాంసింగ్‌తో మంతనాలు జరిపారు.

నిన్న అర్ధరాత్రి వరకు శ్రీ శాస్త్రి పాటియాలా మహారాజు, శ్రీ కైరాపురి పండ్రాతర్కు, శ్రీ సర్దూంసింగ్‌లతో సుదీర్ఘమైన సంభాషణలు జరిపారు.

ప్రధాని నెహ్రూ పార్లమెంట్‌లో ప్రకటించిన ప్రకారం పిక్కుల ఎట్ల విచక్షణకు సంబంధించిన ఆరోపణంపై విచారణకు ఉప్పతాధికార సంఘం నియామకం, ఆ సంఘానికి నివేదించే అంశాల స్థూల స్వరూపాలను గూర్చి శ్రీ శాస్త్రి మధ్యవర్తులతో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

తారాసింగ్ కుమార్తెకు శ్రీ నెహ

కనపడుటలేదు

జంపరంగి సన్నిబాబు.

పై. 4½ అ. లు. వయస్సు 16 సం. చామనిఛాయ. ఏజన్సీ కావురున్నాడు. 28—3—61 నుంచి కనపడటంలేదు. వీనిజాడ తెలిసి వప్పగించిన వారికి రు. 116/— బహుమతి యిచ్చెదను.

జంపరంగి కొండయ్య.

కిండంగి గ్రామం, అగసుపల్లి (బాంచి ఆఫీసు) పాడేరుపొస్టు, విశాఖపట్టణం.

హెడంజా

మూల వ్యాధులకు.

ప్రతి వోట దొరుకును

కావలెను

మా వాచిలు, కొబ్బరిపీసులు వగైరాలకు ఆర్డర్లు సంపాదించి తీసిక వేళలలో నెలకు రు.200/—నుంచి రు.300/—వరకు కమీషన్ సంపాదించు కొనండి. మా ఫ్రీ కేటలాగుకు, షరతులకు వ్రాయండి.

SPUTNIK CORPORATION (INDIA),
108/C Fanaswadi, BOMBAY-2.

విడుదల అమ్మకం

కాశ్మీర్ శాలవలు

అంచుమీద రంగులలో ఒక్కొక్కటి రూ. 6/— రెండు శాలవలు కొంటే ఒక ఎలెక్ట్రిక్ హీటరు ఉచితము. పోస్టేజి రు. 1—50 పైకు మితముగా ఉన్నది. నేజే ఆర్డరివ్వండి.

ANGORA FABRICS (DAPV)
Kirti Nagar, N. Delhi-15.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

యస్. కె. ఎ. వి. యస్. హైస్కూల్—పూపాడు (పి. ఒ.) (బొట్లదాలూకా) లో పనిచేయుటకు పూర్తి అర్హతలుగల సైన్సు ఉపాధ్యాయుడు, హిందీ ఉపాధ్యాయుడు కావలెను. దరఖాస్తులు కరెస్పాండెంటుగారికి 30—9—61 తేదీలోపల పంపుచూ, కాలీలను బాబట్ల, విద్యాశాఖాధికారికి పంపవలెను.

కరెస్పాండెంటు.

పెండరు నోటీసు

నరసరావుపేట మునిసిపాలిటీ

నరసరావుపేట మునిసిపాలిటీలోని ఫిఫీయర్ మరియు మినియల్ నౌకరులకు 1961—62 వం. పకు యీ క్రిందిని సక్లలుచేయుటకు సీలువేయబడిన పెండర్లు ది. 30—9—61 శనివారము పొయంత్రము 4 గంటల వరకు మునిసిపల్ కమిషనరుగారిచే స్వీకరించబడును. పెండరు డిపాజిట్టు శాంబ్రియాలపాటు, రు. 150—(అక్షరరా నూట ఏబది రూపాయలు మాత్రం) దాఖలు చెయవలయును. పెండరు నిబంధనలు, యితర విషయములు ఆఫీసు పని చేయు వేళలో తెలుసుకొనవలయును. పెండరు షెడ్యూలు రు. 1—00 ఒక రూపాయి చెల్లించి పొందవలయును.

ఎ. (1) చీరలు పట్టుబడి, నేతవి 40 వెంబరు, 7⅓ గజములు × 45'' వివిధరంగులు రంగు గ్యారంటీతో.

(2) జాకెట్టు గుడ్డలు, చీరెలరంగులో సాదా పూలతానులు, రంగు గ్యారంటీ.

బి. (1) రోవతులు నేతవి 40వెంబరు పట్టుబడి 7 గజములు × 50''.

(2) పురుషులకు రెడిమేడ్ హాఫ్‌షర్టులు

ఓన్ని రకాల మ్యాటి గుడ్డతో, కాకిదారముతో కుట్టి, కాకిరంగు గుండీలు కూడా వేయువలెను. హోల్డరు ఫ్లాన్లు జేబులు రెండు ఉండునలెను.

రెడిమేడ్ ఫుల్ బుషర్టులు

కాకి మ్యాటి గుడ్డతోను, కాకిదారములోను, గుండీలోను, వాలుగుజేబులు, షోల్డరు ఫ్లాన్లు, కలరుతో కుట్టినవి.

పి. చెప్పులు(చర్మములవి) అన్ని సైజులలో చేయును.

(ఇం) కె. సుబ్బారావుగారు, కమిషనరు.

సత్యవీడులో అష్టావధానం

శ్రీ సుబ్బన్నకవికి సన్మానం

సత్యవీడు, సెప్టెంబరు 20—ఉన్నత పాఠశాల ఆంధ్ర వాగ్వర్ధని సంఘంలో శతావధాని శ్రీ సి. వి. సుబ్బన్న అష్టావధానం చేశారు. అవధానంలో దత్తవది శ్రీ పిడవాది లింగయ్య, విషేధాక్షరి శ్రీ గారిపెద్ది రామసుబ్బశర్మ, అప్రస్తుత ప్రసంగం శ్రీ సుందర రామానుజులునాయుడు, సమస్యలు శ్రీ జయచంద్రారెడ్డి, ఆశువు శ్రీ రుద్రరాజ సుబ్బరాజు, వ్యస్తాక్షరి శ్రీ దువ్వూరి సుబ్బరాయులురెడ్డి, వర్ణనం శ్రీ రాధాకృష్ణయ్య, కావ్యపఠనం శ్రీ ఎస్. బాలమునిస్వామి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొండూరి వేంకటసుబ్రహ్మణ్యం అందరికీ స్వాగతం చెప్పారు.

దత్తపది: కారు, బారు, వీరు, నారు:—

కారు కృతజ్ఞులత్తము లఖండ పరాక్రమధాటి
సైన్యమున్
బారులుతీర్చి పొండవులు భండనరంగము
నందు నిశ్చితవ్
వీరు సుయోధనాధులలొక వ్రేటున గూలరె
నంది సేయు ను
న్నారు మురారిబంపి వినివన్ బలుకంగలరయ్య
బెంపునన్.

సమస్య:— ప్రేయసి గర్భమై నదని విన్న ప్రియుండును బాధ జెందడే:—

ఆయెడ పెండ్లియాడి పతి యల్గి ప్రయాణము చేయబోయెన

త్యాయతకాలమాయె నిజధామము జేరగవచ్చి చూడగన్
పోయెను పుట్టినింటికిపొల్పున, తల్లి పచించె సంతయిన్
ప్రేయసిగర్భమై నదని విన్న ప్రియుండును బాధజెందడే.

వ్యస్తాక్షరి: మొదటిపాదమున మొదటి యక్షరము 'స' రెండవ పాదమున రెండవ యక్షరము 'దు' మూడవ పాదమున ఏడవ యక్షరము 'ధీ' చివరి పాదమున ఐదవ యక్షరము 'త్తి' — తారుమారు కలిసితే — సత్తివీడు. ఇది వ్యస్తాక్షరి. కవిగారి పూరణ:—

సత్యవీడుపురమునందు సాధుపతుల
వేడుకలు మీర కూర్చుండి వినుచుండు
పూర్ణయమామవందవిధి తిరిగెడి నారా
జనులబత్తి సరస్వతి వనితవట్ట.

విషిద్ధాక్షరి: ఆటవెలదిలో భాగవతపారం:—

శ్రీపుణ్యై వానిచేతను బర్ర భా
వమ్ము గుల్మ తాళుపద విధంబు
గగ మెలాసెయన్న భూత్రప్రమాధీసు
భాగవతము ముక్తిపథమ్ము నవ్వె.

వర్ణనం: క్రొత్త పెండ్లి కూతురు — తొలినాటి కలయిక:—

ప్యాదాకారుడు భర్త పెండ్లికొడుకై ప్రేమన్ విలోకింప త
త్పద్యఃప్రస్ఫుటలోచనఃప్రణయభాషా వైఖరుల్ జూచి రా
జోద్యోగ్గభుమ బొంది కాంతయు ప్రియుద్యోత్సంగ మొత్తాహ సం
పద్ముక్తివ్ జెలువారె శోభనదిన ప్రారంభ రాత్రిందగన్.

విద్యార్థులు అవధానికి రూ. 116 బహూకరించారు. అధ్యక్షత వహించిన శ్రీ గడియారం శేషశాస్త్రిని శాలువ, అర్థమాట పదపొర్లు చదివించారు.

శ్రీ శిబిరి పంచనలు చెప్పారు.

భారత ముస్లిం లీగు మహాసభలు

నవంబరున హైదరాబాదులో జరుపుతారట

హైదరాబాదు, సెప్టెంబరు 22—రాబోవు నవంబరు మాసంలో భారత ముస్లిం లీగు మహాసభలు హైదరాబాదులో జరుపనున్నట్లు ఒక ముస్లింలీగు ప్రతినిధి అన్నారు. ఈ సమావేశాలలో నిర్ణయించనున్న విధానాలు అనుగుణంగా రాబోవు జాతియ ఎన్నికలలో రాష్ట్ర ముస్లిం లీగు వారు అనుసరిస్తారట. ఎన్నికలలో ముస్లింలీగు పార్టీకి, మజ్లిస్—ఇత్తిహాద్—ఉల్ — ముస్లిమీన్ పార్టీకి ఏతాటి పొత్తు లేదని తెలుస్తున్నది. మజ్లిస్ పార్టీవారు స్వతంత్రంగానే అభ్యర్థులను పోటీ పెడుతారని అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్ వాయిస్ తెలియజేశారు.

రాష్ట్ర పురపాలక సంఘాల అధ్యక్షుల సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 22—రాష్ట్రంలోని 1 లక్షకు పైగా జనాభాగల పురపాలక సంఘాల అధ్యక్షులు, ఇతర అనధికార సభ్యుల సమావేశం నవంబరు మాసంలో హైదరాబాదులో జరుగనున్నట్లు తెలుస్తూ ఉంది. రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలన్నింటిలోనూ మురికివాడల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చలు జరుగుతాయి. ఈ కార్యక్రమ అసరాలనుగురించి తెలుసుకునే ఉద్దేశంతో సై నమావేశాలను జరుపుతున్నామని పట్టణ పాలకశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావు పత్రికా విలేకరులతో అన్నారు.

చిత్తూరులో సుందరరాజ అయ్యంగార్ సంగీత కచేరీ

చిత్తూరు, సెప్టెంబర్ 21—దివ్యజ్ఞాన సమాజ అధ్యర్యాన శ్రీ బి. వి. బి. సుందరరాజఅయ్యంగారు భారతదేశంలోని ముఖ్య దేవాలయాలు చారిత్రాత్మకమైన స్థలాలను దర్శించి, సంగీత కచేరి చేశారు. దేశంలో వివిధ ప్రాంతాలలో హిందూ, క్రైన, బుద్ధ మొదలయిన దేవాలయాలలో సాంప్రదాయిక భజన కీర్తనలను అభినయాన్ని మేళవించి వివిధ భావంలో గానం చేశారు. కొన్ని చిత్రాలు, ఫోటోలను కూడా ప్రదర్శించారు.

శ్రీ సి. వెంకటరమణయ్యర్ అధ్యక్షత వహించారు.

నగరి పిచ్చాటూరు సమితుల అభివృద్ధి

కలెక్టరు పరిశీలన

నగరి, సెప్టెంబరు 21—చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు నగరి పంచాయితీ సమితిలోని గ్రామాలకు వెళ్ళి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. పర మేశ్వరమంగళం గ్రామంలో సీనియర్ బేసిక్ పాఠశాలను పరిశీలించారు. గ్రామంలో జరిగిన కృషిని చూశారు.

ఆ తర్వాత అదర్శగ్రామం వేపగుంట చేరుకున్నారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీమన్. వెంకటస్వామినాయుడు స్వాగతం చెప్పారు. సీనియర్ బేసిక్ పాఠశాల విస్తరణ భవనాలకు శ్రీ రావు శంకుస్థాపన జరిపారు. ఈ గ్రామంలోవున్న పింఛీ ఆటోతు, ఒంగోలు ఆబోతులను పుష్టిగా మేపినని సంఘం యిచ్చారు. అమరం కంట్రిగ వద్ద రెండు కొండలకు మధ్య కట్టిన ఆనకట్టమంచి తూర్పు గ్రామాలలోని చెరువులకు పీరు రాగలదని, తక్కువ మొత్తం ఎక్కువ లాభం పొందే ఈ ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవలసిందని రైతులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రావు ఆనకట్ట నిర్మాణంలో తగు పరిశీలనను జరుపడానికి ప్రభుత్వించ గలమన్నారు. తర్వాత మహిళామండలి నిర్వహించే కుట్టుపని కేంద్రాన్ని దర్శించారు.

రాజులకండ్రిగ గ్రామంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఉ. నారాయణరాజు స్వాగతం చెప్పారు. గ్రామంలోని ఉపాధ్యాయులను వసతి మేశ్వరమంగళం గ్రామంలో సీనియర్ బేసిక్ పాఠశాల భవన ప్రారంభోత్సవం జరిపారు. పాఠశాల ప్రారంభోత్సవం జరుపుతూ ఈ చిన్న గ్రామంలోని ప్రజల ఆసక్తిని కొనియాడారు. ఈ గ్రామం చాలా చిన్నదిగానూ శుభ్రంగానూ ఉన్నదనీ ముగిసిపిటి కాలువలు నిర్మించుకో వలసినదనీ సలహా యిచ్చారు.

తిరుమలకుప్పం గ్రామం, శ్రీ భూమ్మరాజు పురం హరిజనవాడలను దర్శించి కొత్త కాలిబాట గ్రామం చేరుకొని వీర నిద్యార్థుల ఉచిత భోజన కేంద్రదానికి ప్రారంభోత్సవం జరిపారు. గుండ్రాజు కుప్పం గ్రామం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేంకట వరసింహులు రెడ్డి స్వాగతం చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు సుబ్బరంగయ్య శెట్టి, నైద్యశాల భవన నిర్మాణానికి విరాళమిచ్చిన శ్రీ సూరా గోవింద రాజులు నాయుడు, కలెక్టరును స్వాగతం చెప్పారు.

నగరి పంచాయతీ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తరణ అధికారుల సభలో కలెక్టరు పాల్గొన్నారు. నగరి వశుపైద్యశాలలోని విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిపారు. వశు నైద్యుడు శ్రీ వరసింహులునాయుడు స్వాగతం చెప్పారు. ఆతరువాత కమ్మర, వడ్రంని కేంద్రాన్ని పరిశీలించారు. పరిశ్రమల అధికారి శ్రీ నారాయణ స్వామి పరిశ్రమల కేంద్రంలో జరుగుతున్న కృషిని వివరించారు.

బుగ్గ ఆనకట్టనిర్మాణ ప్రాంతం పరిశీలించి ఆరణియార్ ప్రాజెక్టు ప్రాంతం చేరుకొన్నారు. ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ శ్రీ రాములుశెట్టి, సబ్‌కలెక్టరు శ్రీ పి. చెన్నకేశవులు నాయుడు, పిచ్చాటూరు బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ పి. జె. రఘునాథరావు స్వాగతం ఇచ్చారు.

ప్రస్తుతం ఆరణియార్ ప్రాజెక్టు లో 11.2 అడుగులు వీరు వున్నదని, ఈ వీదు ప్రాజెక్టులో 20 అడుగులు వీరు నిల్వచేయ బోతున్నామని ఇంజనీరు వివరించారు.

శ్రీ చెన్నకేశవులునాయుడు ఆరణియార్ ప్రాజెక్టు ముఖ గ్రామాలకు జరిగిన సభ యాన్ని వివరించారు. శ్రీ రఘునాథరావు సమితిలో అభివృద్ధిని వివరించారు.

నగరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకట్రాజు, బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి ఈ పర్యటనలో పాల్గొన్నారు.

గాజుల మండ్యంలో పరిశుభ్ర కార్యక్రమం

తిరుపతి, సెప్టెంబర్ 17—చంద్రగిరి పంచాయతీ సమితి అభివృద్ధి ఉద్యోగి కార్యాలయ సిబ్బంది, సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. కట్టాభిరామరెడ్డి గాజుల మండ్యం గ్రామంలో "పరిశుభ్రం" కార్యక్రమాన్ని జరిపారు. గ్రామంలోని మూడు వీధులనూ మరమతు చేసి, మురుగు కాలువలు త్రవ్వారు. 2,500 మొక్కలు నాటారు. యువక మండలి సమావేశం శ్రీ ఎన్. ఎం. విలియంస్ అధ్యక్షతన జరిగింది. బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ పి. హెచ్. కె. రాయన్, కీలక కేంద్రాల ఇన్స్పెక్టర్ శ్రీ నారాయణరెడ్డి మొదలగువారు ఉపన్యసించారు.

మహిళా మండలిలోని బాలికలు నృత్యం చేశారు. (మ. వి.)

ఆళ్లగడ్డ హిందీ ప్రేమి మండలి

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 21—హిందీ ప్రేమీ మండలిని కర్నూల్ రిజిస్ట్రార్‌వద్ద గ్రంథాలయ, విద్యాలయ నిర్వహణ సంస్థగా నమోదు చేశారు. కార్యవర్గం అధ్యక్షుడు: శ్రీ వెంకట్రాదిరావు, ఉపాధ్యక్షుడు: శ్రీయుతులు బి. వెంకటశెట్టి, బి. శేషగిరిరావు, కోశాధిపతి: శ్రీ ఎన్. ఈశ్వరయ్య, కార్యదర్శి: శ్రీ కె. చిన్న వెంకటసుబ్బయ్య, సహాయ కార్యదర్శి: చిన్న నాగన్న, సభ్యులు: శ్రీమతి యం. ఉమాదేవి, శ్రీ అమరావతి ఉమాకాంతయ్య, శ్రీయుతులు శ్రీరాములు, జి. నాగిశెట్టి, ఎన్. ఓబులరెడ్డి.

వడమాలపేట ఉన్నతపాఠశాల

వగరి, సెప్టెంబర్ 21—వడమాలపేట ఉన్నత పాఠశాల పారస్థిత సంఘం ప్రారంభోత్సవం జరుపుతూ, "నేడు పాఠశాలలు అభివృద్ధిఅవు తున్నవి. విద్యార్థుల సంఖ్య పెరిగినది. కాపీ రైవభక్తి శీలం, క్రమశిక్షణమాత్రం లోపించి వున్నది" అని పండిత టి. శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సుబ్బారాయుడు ఈ సభకు అధ్యక్షత వహించారు. (మ. వి.)

ఆళ్లగడ్డ హిందీ ప్రేమి మండలి

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 21—హిందీ ప్రేమీ మండలిని కర్నూల్ రిజిస్ట్రార్‌వద్ద గ్రంథాలయ, విద్యాలయ నిర్వహణ సంస్థగా నమోదు చేశారు. కార్యవర్గం అధ్యక్షుడు: శ్రీ వెంకట్రాదిరావు, ఉపాధ్యక్షుడు: శ్రీయుతులు బి. వెంకటశెట్టి, బి. శేషగిరిరావు, కోశాధిపతి: శ్రీ ఎన్. ఈశ్వరయ్య, కార్యదర్శి: శ్రీ కె. చిన్న వెంకటసుబ్బయ్య, సహాయ కార్యదర్శి: చిన్న నాగన్న, సభ్యులు: శ్రీమతి యం. ఉమాదేవి, శ్రీ అమరావతి ఉమాకాంతయ్య, శ్రీయుతులు శ్రీరాములు, జి. నాగిశెట్టి, ఎన్. ఓబులరెడ్డి.

చిన్నయసూరి, గురజాడ శత జయంతులు

రాష్ట్ర సాహిత్య అకాడమీ తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబరు 22—తెలుగు సాహిత్య ప్రపంచంలో ప్రముఖులుగా పేరుగన్న చిన్నయసూరి, గురజాడ అప్పారావు పంతులు శతవార్షికోత్సవాలను జరిపించాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు తీర్మానించుకొన్నారు.

వై ఇద్దరు పాహితి ప్రముఖుల శత వార్షికోత్సవాల తేదీలను గురించి కొంత తర్జనభర్జనలు జరిగినమీదట, ఈ విషయమై పరిశీలించి ఉచితమైన తేదీలను నిర్ణయించవలసిందిగా మద్రాసు విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి శ్రీ యస్. వెంకట్రావును రాష్ట్ర అకాడమీ కోరింది. దీని ఫలితంగా చిన్నయసూరి వార్షికోత్సవాలు 1962 మే 1వ, గురజాడ అప్పారావు పంతులు వార్షికోత్సవాలు 1962 జనవరి 10 న జరిపించటం ఉచితమని శ్రీ వెంకట్రావు తెలియజేశారు.

ఈ ఉత్సవాల కార్యక్రమాలను రూపొందించేందుకై కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన అకాడమీ కార్యనిర్వాహక మండలి సమావేశం జరిగింది. వై రెండు ఉత్సవాలలోనూ ఆయా రచయితల సాహిత్య కృషిపై సదస్సులు నిర్వాటు చేయాలనీ, కనీసం ముగ్గురు ప్రముఖులను ఉపన్యాసకులుగాల ఆహ్వానించాలనీ తీర్మానించారు. ఈ సందర్భంలో శ్రీ యస్. వెంకట్రావు రచించిన చిన్నయసూరి జీవిత చరిత్రను కూడా ఆవిష్కరించటం జరుగుతుంది. వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన ఒక "వృత్త పత్రికా", చేనేత వృత్తికి సంబంధించిన ఒక నిపుంటునును ప్రచురించాలని కూడా తీర్మానించుకొన్నారు. "వృత్తి పత్రికోశం" ప్రస్తుతం అప్పుడుతున్నది.

ఈ ప్రముఖుల జీవనికి సంబంధించిన ఆంధ్రవచన సాంఘిక, సాహిత్య రంగాలపై మొకంజీ, సి. పి. బ్రౌన్ రచనలను కూడా అకాడమీ భద్రపరిచింది. తమిళ, మరాఠీ, కన్నడ, మళయాళ భాషల చరిత్రకు సంబంధించిన "దక్షిణ భారత సాహిత్య చరిత్ర" (తెలుగు గ్రంథం) ప్రచురణ పూర్తి అయినది. ఈ గ్రంథాన్ని సమకూర్చేందుకై ఆయా భాషలకు సంబంధించిన ప్రముఖ రచయితలను నియమించారు.

భారత భాషలకు సంబంధించిన మహిళా రచయితల జీవిత గ్రంథాన్ని ఒకదానిని ప్రచురిస్తున్నారు.

ఇదివరలో గద్వాల్ సంస్థానంవారు అకాడమీకి సమర్పించిన 3 తాళపత్ర గ్రంథాలను కూడా అకాడమీవారు ప్రచురించనున్నారు. శ్రీ వి. సత్యనారాయణరాజు సంపాదకత్వాన సమకూర్చిన "ధాతు సుధాకరం" గ్రంథాన్ని "వన్నయ సర్వస్వం" అవిష్కరణ సందర్భంలో ఉపన్యాసాలు, "తెలుగు సుడికార కోశం," "వన్నయ భాష" (శ్రీ దువ్వూరి వెంకట్రమణ శాస్త్రి) "వన్నయ కవిత్వం" (శ్రీ భూపతి లక్ష్మీనారాయణరావు) "తెలుగు సుడికారం" (డాక్టరు గిడుగు సీతాపతి, శ్రీ తాపీ ధర్మారావు) గ్రంథాలను కూడా ప్రచురిస్తారు. ఈ ప్రచురణ కార్యక్రమం అంతా చాలా చురుకుగా సాగుతూవుంది. ఈ కార్యక్రమాల ఖర్చులక్రింద అకడమీవారు రూ. 90 వేలు మంజూరు చేశారు.

కడివేడులో పశువైద్య ప్రథమ చికిత్సా కేంద్రం

గూడూరు, సెప్టెంబరు 21—గూడూరుకు 7 మైళ్ల దూరంలోగల కడివేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువైద్య ప్రథమ చికిత్సా కేంద్రానికి జిల్లా కలెక్టరు శ్రీ మహమ్మద్ మజ్‌హరుల్‌హక్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవ సభకు నెల్లూరు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు బారిరెడ్డిపాలెం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. కడివేడు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వై. వెంకురెడ్డి స్వాగతం చెప్పారు.

జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ ఉత్తరయ్య నాయుడు పశువుల వ్యాధి నివారణకై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి, ఉత్పాదకతి పశువుల పెంపకాన్ని గూర్చి ప్రసంగిస్తూ పశువులకు బాగా దాలా పెట్టాలని పశుసంపదాభివృద్ధికై ప్రతివారూ ఉత్సాహంగా కృషి చేయాలని హితవు చెప్పారు.

బాలిరెడ్డిపాలెం పంచాయితీ సమితి సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల పోటాపోటీ ఉత్సాహంతో కృషి చేయాల్సిన అవసరాన్ని చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సమితి ఏర్పడిన ఈ 6 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యాలను సమీక్షిస్తూ మాట్లాడారు. భవనదాతలు శ్రీయుతులు దేశిరెడ్డి వెంకురెడ్డి, దేశిరెడ్డి దశరథరామిరెడ్డి గార్ల వదాన్యతను, కడివేడు పంచాయితీ అధ్యక్షుని కృషిని గ్రామస్థుల సహకారాన్ని ప్రశంసించారు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎం. వీరాటయ్య వందనసమర్పణ చేశారు. (పు. వి.)

పట్టణపాలకశాఖ డైరెక్టర్‌గా శ్రీ నారాయణశెట్టి నియామకం

హైదరాబాదు, సెప్టెంబరు 21—రాష్ట్ర పట్టణ పాలకశాఖ డైరక్టర్‌గా కర్నూలుజిల్లా కలెక్టర్ శ్రీ నారాయణశెట్టిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది. పంచాయతీ రాజ్ శాఖకు ఒక ప్రత్యేక కమిషనరును ఏర్పాటు చేసి ఫలితంగా ఒక క్రొత్త శాఖను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడినది.

కడప పరిశ్రమలవాడ నిర్మాణం

డిసెంబరులో పని ప్రారంభం

కడప, సెప్టెంబరు 24—కడప పరిశ్రమల వాడ మొదలు 1961 ఆఖరుకు పని ప్రారంభమవుతుంది. నిర్వాదాలు పూర్తి అయినాయి. నిర్వహణకై ప్రతిపాదనలు పంపబడినవి. వీటిపరిశీలన ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిశ్రమల పరిమాణం గల ఏటవారు కర్మాగార భవనాలు, కార్యాలయ భవనం, ఫలహారశాల, గోదాములు, కావలివారి ఇండ్లు కట్టడం అయినది. రైలుస్టేషను ప్రక్కన 23 ఎకరాలలో రూ 10 లక్షలలో ఈ ఏర్పాట్లు అవుతున్నాయి.

పరిశ్రమల వాడల డైరక్టరు శ్రీ జయంతి రామమూర్తి ఇటీవల ఇక్కడికి వచ్చి, జరుగుతున్న పనిని పరీక్షించారు. ఇక్కడ ఈ క్రింది పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు:— బేరియం కార్బొనేట్, చేనేత పట్టులు, ఆల్యూమినియం కండక్టర్లు, చేతులు, ఉక్కుతీగ, ఆల్యూమినియం పరికరాలు, వ్యవసాయ ఉపకరణాలు, కాగితపు సంచులు, తగరపు రేకు డబ్బాలు, దళసరి మూపు పరికరాలు, బంబులు (హింజెస్) టువర్‌బోలులు, చేస్టీ పిన్నులు, ఎక్స్‌పాండెడ్ మెటల్, తోలింగు షట్టర్లు, ఏగ్లెరాలు. పది కర్మాగారాలు కాడలేని యుంత్రాలు వచ్చినాయి.

త్వరలో పని ప్రారంభమయ్యేటట్లు చూడవలసినదిగా శ్రీ శ్రీరామమూర్తిని, పరిశ్రమికులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీరామమూర్తి, బద్వేలు సబ్‌డివిజను అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఎస్. వి. వాసుదేవరావు, ఆ తర్వాత బాబాఘడ్డిస్టిక్ట్ (స్టీట్ మెటల్ ఉత్పత్తిదారులు) చూశారు. ఈ సంస్థ తరపున శ్రీ సుదేవాన్, జాతీయ లఘుపరిశ్రమల సంస్థ (ఢిల్లీ) సంస్థ యుంత్రాలు రావడం ఆలస్యమవుతున్నదనీ, దిగుమతి చిప్పుల మార్కెటింగు చిక్కులు సంగుతున్నాయనీ వివరించారు. (సు. వి.)

అక్టోబరు 6 న చేతివృత్తుల పరీక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 22—అక్టోబరు 5 నుండి రాష్ట్ర సాంకేతిక శాఖవారు చేతి వృత్తులలో సర్టిఫికేట్ పరీక్షలు నిర్వహిస్తారు. హోల్ టికెట్లకు తోడుగా పరీక్షల కార్యక్రమం కూడా పంపుతారు. పరీక్షలకు హాజరు కాగోరు అభ్యర్థులకు ఆయా సాంకేతిక సంస్థల ప్రధాన అధ్యాపకుల వద్ద హోల్ టికెట్లు అభ్యమవుతవని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటిక ప్రకటన చేసింది.

సహకారశాఖ డైరెక్టరుపై రిట్ దరఖాస్తు

హైకోర్టులో త్రోసివేత

హైదరాబాదు, సెప్టెంబర్ 22—హైదరాబాదు మహాకాళి వాణిజ్య బ్యాంకుకు రద్దుచేస్తూ, సంఘ వ్యవహారాలు లావాదేవీలు పరిష్కారానికై ప్రత్యేక ఓద్యోగిని నియమిస్తూ లక్ష్మ్ నివాకరశాఖ డైరెక్టరు ఒక ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా సమ్మతం తెలుపుతూ బ్యాంకు డైరక్టర్ మొహిద్దీన్ ఖాదిరీ హైకోర్టులో ఒక రిట్ దరఖాస్తు దాఖల్ చేశారు. కాని, ఈ దరఖాస్తును ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి, శ్రీ చంద్రశేఖరశాస్త్రి త్రోసివేస్తూ ఉత్తర్వులిచ్చారు.

పాత హైదరాబాదు రాష్ట్రంలో అధిక ధాన్యాల పంపిణీ విధానాలను నిర్వహించేందుకు సై సంఘాన్ని జాయింట్ స్టాకు కంపెనీగా ప్రతిపాదించి రిజిస్టరు చేశారు. ఆహార ధాన్యాల క్రయ విక్రయాలలో ఈ సంఘం ఒక ప్రభుత్వ ఆసుబంధ సంస్థగా వ్యవహరిస్తూ వస్తూవుంది. 1946 లో ఈ సంఘాన్ని ఒక సహకార సంఘంగా మార్చాలని నిశ్చయించారు. 1952 లో ఈ సంఘం యాజమాన్యం హైదరాబాదు ప్రభుత్వ పరంఅయినది. ఉల్లిపాయలు ఈ సంఘం రాష్ట్ర సీడ్ ఫార్మర్స్‌తో ఆసుబంధంగా పని చేస్తూవుంది.

ఈ సంఘం లక్షీదారుగుకి కొంత ధనం పర్చుపడి వున్నదుట. వ్యాపారస్థిని లీర్చు తమకు రావలసిన బాకీని సంఘం వసూలు చేయలేదని ఆరోపిస్తూ ఈ సంఘం ఆస్తులన్నింటిపై జప్తు విధించాలని కోరుతూ హైకోర్టులో ఒక రిట్ దరఖాస్తు దాఖల్ చేశారు. కాని, ఈ దరఖాస్తును ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి, శ్రీ చంద్రశేఖరశాస్త్రి త్రోసివేస్తూ ఉత్తర్వులిచ్చారు.

పాత హైదరాబాదు రాష్ట్రంలో అధిక ధాన్యాల పంపిణీ విధానాలను నిర్వహించేందుకు సై సంఘాన్ని జాయింట్ స్టాకు కంపెనీగా ప్రతిపాదించి రిజిస్టరు చేశారు. ఆహార ధాన్యాల క్రయ విక్రయాలలో ఈ సంఘం ఒక ప్రభుత్వ ఆసుబంధ సంస్థగా వ్యవహరిస్తూ వస్తూవుంది. 1946 లో ఈ సంఘాన్ని ఒక సహకార సంఘంగా మార్చాలని నిశ్చయించారు. 1952 లో ఈ సంఘం యాజమాన్యం హైదరాబాదు ప్రభుత్వ పరంఅయినది. ఉల్లిపాయలు ఈ సంఘం రాష్ట్ర సీడ్ ఫార్మర్స్‌తో ఆసుబంధంగా పని చేస్తూవుంది.

ఈ సంఘం లక్షీదారుగుకి కొంత ధనం పర్చుపడి వున్నదుట. వ్యాపారస్థిని లీర్చు తమకు రావలసిన బాకీని సంఘం వసూలు చేయలేదని ఆరోపిస్తూ ఈ సంఘం ఆస్తులన్నింటిపై జప్తు విధించాలని కోరుతూ హైకోర్టులో ఒక రిట్ దరఖాస్తు దాఖల్ చేశారు. కాని, ఈ దరఖాస్తును ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి, శ్రీ చంద్రశేఖరశాస్త్రి త్రోసివేస్తూ ఉత్తర్వులిచ్చారు.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, సెప్టెంబరు 22—గుంటూరుజిల్లా తెనాలి తాలూకాలోని కుచ్చెళ్ల పాడు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తాడికొండ శ్రీరాములను సెప్టెంబరు 30 నుంచీ పదవి నుంచి తొలగిస్తున్నట్లుగా స్థానిక సరపాలనా శాఖ డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

బెంగుళూరు న్యాయ కళాశాల సంఘం

అధ్యక్షుడుగా శ్రీ కె. బి. మునివెంకటరెడ్డి

బెంగుళూరు, సెప్టెంబరు 23—న్యాయశాస్త్ర కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుని ఎన్నికలో మొదటి సెంవర్సరం విద్యార్థి శ్రీ కె. బి. మునివె

పోర్చుగల్ వలసల దుర్భర స్థితి

సమితికి నివేదించాలని సూచనపై ఘర్షణ

సమితి, సెప్టెంబర్ 22—పోర్చుగల్ తన వలసలు గోవా, డయ్యూ, డామన్, అంగోలా, మొజాంబిక్‌లోని ప్రజల పరిస్థితుల వివరాలను మిత్రరాజ్య సమితికి అందజేయాలనే విషయం చర్చలో చేర్చాలని కాంగో ప్రతినిధి శ్రీ జెర్వాయిస్ బజిజీ ప్రతిపాదించిన సూచనపై చర్చ జరిగినప్పుడు భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా పోర్చుగల్ ప్రతినిధిపై తీవ్రంగా ఘర్షణ పడవలసి వచ్చింది.

వీళ్ళిద్దరూ, తర్వాత ఈ అంశం కూడా సమితి జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో చేర్చారు.

ఈ సూచనను పోర్చుగల్ ప్రతినిధి డాక్టర్ వాస్కో వియురాగైన్ ఈ విషయమై తన దేశంపై దుష్ప్రచారం జరిగిందన్నాడు. తన వశంలోని దేశాలకు స్వయం పరిపాలనాధికారం ఇవ్వలేని దేశం పోర్చుగల్‌పై అభాండాలు వేయడం అవహాస్యజనక మన్నారు.

భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా అబాబు చెప్పుతూ, అంగోలా హత్యాకాండపై పంకింవ్వె చేతులవడి ఆరని పోర్చుగల్ ప్రతినిధి చేసే ఆరోపణలకు సమాధానం చెప్పవన్నాడు.

సమితి నియమావళి 73 (ఇ) నియమం ప్రకారం పోర్చుగల్ తన వలసల వివరాలివ్వక తప్పదని అన్నాడు. పోర్చుగల్ ఈ వివరాలను ఇవ్వడానికి నిరాకరించడం, సమితి జనరల్ అసెంబ్లీ వీటిని చేయలేకపోవడం అంగోలాలో హత్యాకాండకు పరోక్షంగా బాధ్యమని అన్నాడు.

అంగోలా పరిస్థితిని గూడ చర్చనీయాంశాలలో చేర్చాలనే ప్రతిపాదన ఎవరి ఆక్షేపణ లేకుండా చేర్చివేశారు.

చర్చనీయాంశాలలో క్యూబాపై అమెరికా దౌర్జన్యం

క్యూబా రివల్టిక్‌లో అమెరికా "దండయాత్రల బాంబుల మోత ఎన్నటికీ శాంతిని భంగపరుస్తున్నదనే విషయాన్ని సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం చర్చనీయాంశాలలో పాశ్చాత్య వంగం చేర్చింది.

క్యూబా ప్రతినిధి శ్రీ మేరియో గార్సిల్ ఇంబార్టెగా ఈ క్షణంలో క్యూబాపై కూలికి పొడవారితో దండయాత్రకోసం వత్తకాలు వేస్తున్నదని అన్నాడు. అమెరికా ప్రాణాధ్యవాద ప్రభుత్వంనుంచి తమకు తీవ్ర మైన భయం వీర్పడిందని అన్నాడు.

అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లయ్ స్టీవెన్‌సన్ సమాధానం చెబుతూ ఈ విషయాన్ని చర్చించడానికి తన ప్రభుత్వాని కేమీ ఆక్షేపణ లేదని, కాని, దీనిని చర్చించగండి అమెరికా రాజ్యాల సంస్థే అని అన్నాడు. క్యూబాకు అమెరికాపంచి ప్రమాద మేమీ లేదని, క్యూబాలోని సభ్యతా విరుద్ధమైన చర్యలు వల్లనేనని అన్నాడు.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్, 'జెకోస్లావాకియా ప్రతినిధి శ్రీ జోసినోసెక్ క్యూబా ప్రతిపాదనను సమర్థించారు.

ఘనా ప్రతినిధి శ్రీ అలెక్స్ కుయిసన్ పాక్ సవరణతో క్యూబా మూడు, వోటు తేకనే ఆమోదం పొందింది.

చైనా సమస్యపై అమెరికా 'ఎత్తులు'

చౌఎన్-లై నిశిత విమర్శ

పెకింగ్, సెప్టెంబరు 22—చైనా ప్రధాని చౌ ఎన్—లై నేడు ఫీల్డ్‌మార్షల్ మోంట్ గోమరీ పిడ్కోలు పందులో ప్రసంగిస్తూ, మిత్రరాజ్యసమితిలో చైనాకు న్యాయమైన హక్కులను నిరాకరించడానికి అమెరికా ఏవేవో ఎత్తులు వేస్తున్నదని, ఎన్నుతో చైనా ప్రజలు లొసిరాజ్ని చాంగ్‌కై—షేక్ ముఠాను సమితిలో లట్టిపెట్టుకొనడానికి తలవిధాల . ప్రయత్నిస్తున్నదని తీవ్రంగా విమర్శించాడు.

"అయితే యిప్పుడు, తన చర్యలవల్ల తనే వెలి అయానని, చైనా కాదేది అమెరికా కనుగొన్నది. కనుకనే ఈ జనరల్ అసెంబ్లీలో తన నిర్ణయాలకి మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలని సాకులో కొత్త పద్ధతికి పూనుకుంది" అని అడుగు లక్ష్యపెంచాడు.

చైనాకు న్యాయమైన హక్కులు మరల కల్పించడం విషయమై చర్చించాలని సమితిని అభ్యర్థించడంలో న్యాయమైన చైనాని అనుసరించినందుకు అయిన సోవియట్ యూనియన్‌ను ప్రశంసించాడు.

తైవాన్ విషయమై సోవియట్ యూనియన్ వాదాన్ని తన ప్రభుత్వం బేషరతుగా సమర్థిస్తున్నదని అయిన పరోక్షంగా వొక్కి చెప్పారు.

హామర్‌షెల్డ్ స్మారక చిహ్నం

నార్వేలో స్థాపన

ఓస్లో, సెప్టెంబరు 22—నార్వేలోని మిత్రరాజ్య సమితి సంఘం శాంతి దౌత్యంలో దుర్మరణం చెందిన మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్ స్మారకనంస్థ నెడికుడ "డాగ్ హామర్‌షెల్డ్ ఫౌండేషన్" అనే సంస్థను స్థాపించింది. శ్రీ హామర్‌షెల్డ్ స్వీడన్ దేశీయుడు.

ఈ సంస్థ అంతర్జాతీయ సహకారాన్ని కృషి చేస్తుందని ప్రారంభోత్సవ సమయంలో యీ సంఘం చేసిన అభ్యర్థనవల్ల తెలుస్తున్నది.

మృతులను కనుగొనడంలో చిక్కు

పారిస్, సెప్టెంబరు 22—హామర్‌షెల్డ్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన వారిని కనుగొనడం ఆగిపోయిందని, వెలుపలి ప్రాంతాలతో ఈ ప్రాంతానికి రాకపోకల సౌకర్యాలలోగల చిక్కే దీనికి కారణమని కటాంగాలో మిత్ర రాజ్యసమితి గూఢచారి శాఖాధ్యక్షుడు లెఫ్టినెంట్ కర్నల్ ఎగ్ నేడు తెలిపాడు.

ఈయన ప్రమాదం జరిగిన స్థలానికి సమీపంలోని స్టీలాసుంచి నేడు పారిస్‌కి (ఉత్తరదోడియా) వచ్చాడు. స్టీలాలో ఆక్సిలరీ ఎయిర్‌ఫీల్డ్ వద్ద ఉండగా వైద్యబజట్టు విమాన ప్రమాదంలో మరణించిన వారి కళేబరాలను పరిశీలిస్తున్నారు. హామర్‌షెల్డ్ దేహం తప్ప తక్కిన వారందరివీ పూర్తిగా పరిగిపోయినప్పటికీ ఈ పరిశీలనవల్ల ప్రమాద కారణాలు తెలియ వచ్చునని వీరు ఆశిస్తున్నారు.

శ్రీ ఎడ్వర్డ్ హీత్ నిరసన

లండన్, సెప్టెంబరు 22—బ్రిటిష్ రాజముద్ర అధికారమంత్రి శ్రీ ఎడ్వర్డు హీత్ నిన్నరాత్రి బెక్‌ఫోర్డ్ హాల్‌లో ప్రసంగిస్తూ హామర్‌షెల్డ్ దుర్మరణానికి బ్రిటన్ బాధ్యమని ఆరోపించడం నిందపూర్వకమైనది, తలవరానిది అని ఆక్షేపించాడు.

కాంగో విషయమై బ్రిటిష్ ప్రభుత్వ విధానాన్ని ఆయన వివరించి బ్రిటన్‌కు ఏ విధంగానూ హామర్‌షెల్డ్ మరణంతో సంబంధం లేదన్నాడు.

విమానంపై కాల్పుల గుర్తులు కానరాలేదట

స్టాక్‌హోం, సెప్టెంబరు 22—ఇంత పరకూ జరిగిన పరిశీలను బట్టి హామర్‌షెల్డ్ విమానాన్ని కాల్చి కూల్చివేసినట్లు నూచన లేమీ కనిపించడం లేదని, స్టోలాంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయని స్వీడన్ రేడియో నేటి రాత్రి తెలిపింది.

విమానంపై కాల్పులు జరిగాయవడానికి విమానంపైభాగాలపై తూటాల రంధ్రాలు గాని ఇతర గుర్తులుగాని లేవని, విమానంలో పేలుడు సంభవించినట్లు నూచన లేమీ కనిపించడం లేదని, స్టోలాంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయని స్వీడన్ రేడియో నేటి రాత్రి తెలిపింది.

విమానంపై కాల్పులు జరిగాయవడానికి విమానంపైభాగాలపై తూటాల రంధ్రాలు గాని ఇతర గుర్తులుగాని లేవని, విమానంలో పేలుడు సంభవించినట్లు నూచన లేమీ కనిపించడం లేదని, స్టోలాంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయని స్వీడన్ రేడియో నేటి రాత్రి తెలిపింది.

పశువులకు కొత్తరకం 'దొమ్మ' వ్యాధి

బొంబాయి, సెప్టెంబరు 24—బొంబాయి ప్రభుత్వ 'ఆరేపాల' పంస్థలో కొన్ని పశువులకు ఇటీవల 'దొమ్మ' మాదిరి కొత్తవ్యాధికి, సర్వసాధారణంగా ఈ వ్యాధికి కొత్త టీకా మందు ప్రయోగానికి పూనా బేబరేటరీలో కృషిచేస్తున్నారని మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. కె. సావంత్ నిన్న తెలిపారు. ఔరంగాబాద్, నాసిక్, జలగాన్ జిల్లాలలో పశువులకు ఇటీవల ఈ వ్యాధి వ్యాపించినదట. ఇజ్జత్‌నగర్ పశువ్యాధి పరిశోధన కేంద్రంలో "అంటి—మ్యుకోసిల్" టీకామందులు తయారు చేశారట. దానిని పూనాలో పరీక్షిస్తున్నారు.

పోలాండ్ అధ్యక్షుని పర్యటన

వార్సా, సెప్టెంబర్ 24—అక్టోబరునెల ప్రారంభంలో పోలాండ్ అధ్యక్షుడు శ్రీ అలెగ్జాండర్ జవాడ్కి ఇండోనేషియాలో పర్యటించనున్నారని పోలాండ్ వార్తాసంస్థ విన్న రాత్రి ప్రకటించింది.

సమితి ప్రధాన కార్యదర్శి పదవి

ప్రముఖ ప్రపంచ నాయకుడు కావాలని రస్క్ వాదం

సమితి, సెప్టెంబరు 22— ప్రముఖ ప్రపంచ నాయకుణ్ణే, మిత్రరాజ్య సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పదవికి వెంటనే సూచించాలని లవిూరికా విదేశాంగశాఖామంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడు విదేశ ప్రతినిధి ప్రతినిధులకు చేసిన ఏరుగోలో తెలిపారు. తర్వాత సమితి నియమావళి ప్రకారం శాశ్వత ప్రధాన కార్యదర్శి ఎన్నికకు ప్రయత్నించి వచ్చునని అన్నాడు.

ఈ పదవికి వీటో అధికారం గల అగ్రరాజ్యాల సభ్యత్వం ఉన్న భద్రతామండలి ఏకీభవ్యాన్నై ఉండాలని భద్రతామండలి సభ్యులు యీ నిబంధనలను విమర్శించారు.

వ్యూహనిర్వాహక మండలి ప్రధాన సభ్యుడు శ్రీ శిబు అహో మాట్లాడుతూ గత 6 నెలల అనుభవాన్నిబట్టి యీ నిబంధనలు ఆచరణయోగ్యమైనవి కావని బుుజువు అయినట్లు చెప్పారు. కాబట్టి వాటితో తీవ్రమైన మార్పులు చేయాలని చెప్పారు. నాగా రాష్ట్రీయ సభ తాత్కాలిక ప్రభుత్వంగా పనిచేయవలసి ఉండగా పై నిబంధనలు సహా అధికారాలు మాత్రం ఇమ్మన్నవని చెప్పారు.

నాగా రాష్ట్ర వ్యవహారాల గవర్నర్‌కు సలహాదారుడైన శ్రీ యస్. కె. రుస్తుంజీ నిన్న ఉదయం సమావేశానికి హాజరు అయినారు.

గవర్నర్ ప్రసంగంపై శ్రీ అవో చర్చ ప్రారంభిస్తూ నాగా రాష్ట్రానికి బాధ్యతయుత ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తాత్కాలిక సభ గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు.

తాత్కాలిక సభ కేంద్రంలో అస్సాం గవర్నర్ ఒనరల్ శ్రీయుగ్ నిన్న స్వర్గీయ డాక్టర్ ఇంకోవ్ గ్విజా అవో చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ శిబు అవో నాగా రాష్ట్రానికి స్వర్గీయ అవో నేవలను ప్రశంసించారు.

బర్మాప్రధానికి కృశ్చేవ్ లేఖ

రంగూన్, సెప్టెంబరు 22—నేడు సోవియట్ ప్రధానినుంచి బర్మాప్రధాని ఊనుకు వచ్చినలేఖ సమితి కార్యదర్శి పదవికి సంబంధించిందేనని అనుకుంటున్నారు. ఈ లేఖను ఇక్కడి సోవియట్‌ను రాయబారి వాసిల్ రోష్చిన్‌కోచ్‌నెవ్ బర్మాప్రధానికి అందజేశారు. ఈ లేఖను బర్మా విదేశాంగశాఖ పరిశీలిస్తున్నది. కాని దానిలోని వివరాలు తెలుపడం లేదు.

అందరూ వీక్షగీవంగా ఆమోదిస్తే సమితిలో బర్మా ప్రతినిధి యుథాంట్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కావడానికి బర్మా ప్రభుత్వానికి అభ్యంతరమేమీ లేదు.

సలీం ప్రసంగంలో జాతివిద్వేష ప్రస్తావం

దక్షిణాఫ్రికా ప్రతినిధి ఆక్షేపణ

సమితి, సెప్టెంబరు 21—జాతి విద్వేష విధానాలను విమర్శిస్తున్న మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మాతన అధ్యక్షుని నిన్ని క్లిష్టికంగా వ్యవహరిస్తారనే విశ్వాసం తనకు లేదని దక్షిణాఫ్రికా ప్రతినిధి శ్రీ ఎరిక్‌లో నిన్ని విమర్శిస్తూ ప్రకటించాడు.

జాతి విద్వేష విధానం కొనసాగుతున్నంత వరకూ, శాంతికి భంగం కలుగకమానదని దక్షిణాఫ్రికా ప్రజలు తమ దేశంలో గౌరవంతో తమ హక్కులను పూర్తిగా పొందాలని శ్రీ సలీం అధ్యక్షునవని స్వీకరించిన మీదట ప్రసంగించడం పాఠకులకు విదితమే.

అసెంబ్లీ ప్రారంభమైన తర్వాత ఇదే శ్రీ తో ఆక్షేపించడం మొదటి సంఘటన.

జోర్డెల్‌బ్యాంకు

రాకెట్‌లను పనికట్టే సూక్ష్మ యంత్రాల స్థాపన

లండన్, సెప్టెంబర్ 24—రాకెట్ ప్రేలుళ్ళను అల్పాస్త్ర ప్రయోగాలను వెంటనే పసికట్టగల యంత్రాలను లోపసి పరిశోధక శాల "జోర్డెల్ బ్యాంకు" లో ప్రతిష్ఠించనున్నట్లు, బ్రిటిష్ ప్రభుత్వ రక్షణశాఖ వెల్లడించింది.

ప్రపంచంలో కెల్లా పెద్ద రేడియో—టెలిస్కోప్ "జోర్డెల్ బ్యాంకు" పరిశోధనశాలలో ఉన్నది. ఈ మాతన యంత్రాలవల్ల రోదసిలోకి వదిలిన ఉపగ్రహాల, రాకెట్ల పూర్తి స్వభావాలను వెంటనే పసికట్టేందుకు "బ్యాంకు" శాస్త్రజ్ఞులకు, డైరెక్టరు బెర్నార్డ్ లోవెల్‌కు అధిక అవకాశాలు ఉంటవట.

నాగారాష్ట్రి తాత్కాలిక నియమ నిబంధనలు

సవరణలకు నిర్ణయం

కొహిమా, సెప్టెంబర్ 23—నాగా రాష్ట్రి తాత్కాలిక సభ రెండో సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు సమర్పిస్తూ సభవారు నిన్న ఒక తీర్మానం ఆమోదించారు.

నాగారాష్ట్ర తాత్కాలిక నియమ నిబంధనలకు సవరణలు సిఫారసు చేసేందుకు 8 మంది సభ్యులతో ఒక సంఘం నియమించాలనే తీర్మానాన్ని కూడా ఆమోదించారు. ప్రస్తుత నాగా రాష్ట్ర పరిపాలన పై విబంధం ప్రకారం జరుగుతున్నది.

పలువురు సభ్యులు యీ నిబంధనలను విమర్శించారు.

వ్యూహనిర్వాహక మండలి ప్రధాన సభ్యుడు శ్రీ శిబు అహో మాట్లాడుతూ గత 6 నెలల అనుభవాన్నిబట్టి యీ నిబంధనలు ఆచరణయోగ్యమైనవి కావని బుుజువు అయినట్లు చెప్పారు. కాబట్టి వాటితో తీవ్రమైన మార్పులు చేయాలని చెప్పారు. నాగా రాష్ట్రిక సభ తాత్కాలిక ప్రభుత్వంగా పనిచేయవలసి ఉండగా పై నిబంధనలు సహా అధికారాలు మాత్రం ఇమ్మన్నవని చెప్పారు.

నాగా రాష్ట్ర వ్యవహారాల గవర్నర్‌కు సలహాదారుడైన శ్రీ యస్. కె. రుస్తుంజీ నిన్న ఉదయం సమావేశానికి హాజరు అయినారు.

గవర్నర్ ప్రసంగంపై శ్రీ అవో చర్చ ప్రారంభిస్తూ నాగా రాష్ట్రానికి బాధ్యతయుత ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తాత్కాలిక సభ గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు.

తాత్కాలిక సభ కేంద్రంలో అస్సాం గవర్నర్ ఒనరల్ శ్రీయుగ్ నిన్న స్వర్గీయ డాక్టర్ ఇంకోవ్ గ్విజా అవో చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ శిబు అవో నాగా రాష్ట్రానికి స్వర్గీయ అవో నేవలను ప్రశంసించారు.

ప్రపంచ దేశాల రుణాల సర్దుబాటు

ధనికదేశాల తోడ్పాటుపై 'డిల్లాన్' సూచన

వియన్నా, సెప్టెంబరు 21—"ప్రపంచ దేశాల రుణ భారాల పరిస్థితి తూకంగా సడిపించాలంటే ధనిక దేశాలు, ఉదార వాణిజ్య విధానాలు అవలంబించి, బడుగుదేశాలకు దీర్ఘకాల సహాయాలు పుష్కలంగా చేసి, వర్ధమాన భూములు అందులో ఇరకక్ష్య సమతాతలో నందుకోవాలే, వీలుపుతుంది"దని అమెరికా కోశాగార కార్యదర్శి డగ్లస్ డిల్లాన్, నిన్న అంతర్జాతీయ ఆర్థిక విధానంపై వార్షికోత్సవంలో సూచించారు.

డాలరునాణెం బలమణి బలీయంగా వివిధ రంగాలకు, అమెరికా ఇచ్చిపుచ్చుకునే రుణ భారాల స్థితిని సక్రమంగా సమతాతంగా పడవవలసి ఉంటుందని అమెరికా ప్రభుత్వం గుర్తించినట్లు డిల్లాన్ తెలిపారు.

ఈ లక్ష్యం సాధిస్తే ఇతర దేశాలు, బలిగా రమూ, డాలర్లు కూడబెట్టవలసిన అత్యవసరాలు తగ్గి పోగలవని ఆయన అన్నారు.

అమెరికాలో సోవియట్ వైద్య ప్రదర్శన రద్దు

వాషింగ్టన్, సెప్టెంబర్ 24—నిన్న జరగవలసిన ఒక్లహోమా నగరంలో జరుగవలసి ఉన్న సోవియట్ వైద్యశాస్త్ర ప్రదర్శనను రద్దు ప్రభుత్వం రద్దు చేసుకొన్నది.

ఇదే సమయంలో మాస్కోలో జరుగవలసిన అమెరికా రవాణా ప్రదర్శనను కూడా సోవియట్ ప్రభుత్వం రద్దు చేసింది.

1959 సోవియట్—అమెరికన్ సాంస్కృతిక ఒడంబడిక విషయంలో పరస్పర సాహార్ద ప్రకటనం అంతకంతకు కుంచితం అవుతున్నందున ఇవి ఆపు చేస్తున్నట్లు రష్యా ప్రభుత్వం తెలిపింది.

లక్ష 25 వేలు బేళ్ళ బెంగాలు పత్తి ఎగుమతి

బొంబాయి, సెప్టెంబర్ 24—అచ్చా ఇరవై వదు వేల బేళ్ళ బెంగాల్ చేత పత్తిని విదేశాలకు ఎగుమతి చేయుటానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. మొదలు విడత అక్టోబరు చివర లేదా నవంబరులో పంపబడుతుంది.

ఎగుమతికి ఎవరి నుదుట ముందు తమ నుంచి వారికే ముందు అపకాశ మిస్తామని, "పత్తి ఉత్పత్తి, యూకార సంఘాలకు మూత్రం" 6250 బేళ్ళు ఎగుమతి చేయటానికి అయుమతిని ప్రత్యేకించామని ప్రభుత్వం తెలిపింది.

కటాంగాలో విదేశీ జోక్యాల సరళి

మెత్తదనాన్ని అనుగా తీసుకుని భూతుకాలు

ఢిల్లీ, సెప్టెంబరు 23—

కటాంగాలో విదేశీ సైనికోద్యోగులు వివిధంగా సమస్యలు కలు దుష్పరిణామాలు భారత విదేశాంగ శాఖ కార్యాలయానికి చేరిన పత్రాలు వివరం చేస్తున్నాయి. ఈ పత్రాలను కాంగోలో సమితి ప్రతినిధిగా వున్న డా. స్వూండ్ బిర్గర్ సమితికి పంపించారు. వాటి పత్రాలు భారత విదేశీ వ్యవహారాల శాఖకు కూడా వచ్చాయి.

ఆ నివేదిక ప్రకారం కటాంగాలోని విదేశీ సైనికోద్యోగులు యుద్ధపీతిని కొంచెం కూడా పాటించలేదని తెలుస్తోంది. వారు ఆంబ్యులెన్స్ కార్లకు కూడా బాబూకులను ఉన్న కార్లపై పురుతుపాకులను పెలకొల్పారని డా. బిర్గర్ తన నివేదికలో తెలిపారు.

"గత అగస్టు 28 కటాంగా సైన్యంలోని 240 మంది విజాతియోద్యోగులను కటాంగా నుండి వెలువరికి పంపే బాధ్యతను ఎలిజబెత్‌విల్‌లోని బెల్జియం రాయబార కార్యాలయం స్వీకరించింది. విమాన రవాణా సదుపాయాల్ని కల్పించేవరకూ 70 మంది బెల్జియం ఉద్యోగులను ఎలిజబెత్‌విల్‌లోని బెల్జియం రాయబార కార్యాలయంలో ఉండివ్వడానికి సమితి అంగీకరించింది."

"సమితి తీర్మానం విదేశీ సైనికోద్యోగుల బహిష్కార చర్యలలో కొంత మెత్తదనం చూపగానే, ఈ మెత్తదనాన్ని ఆసరాగా తీసుకొని బెల్జియం సైనికోద్యోగులు కటాంగాలోని కొన్ని ప్రాంతాలలోపికి దొంగతనంగా వెళ్ళి చేరుకున్నారు. అక్కడున్న రాజకీయ, ఆటవిక ముఠాలకు సెప్టెంబరు 13 న ఆయుధాలను సరఫరా చేశారు."

"కటాంగాలో విదేశీ సైనికోద్యోగుల పలవా, పిరా సైనికోద్యోగులవలనా వీలాటి ప్రమాదం రాకుండా ఎదుర్కొనే నిమిత్తం సమితి సైనికులు కటాంగాలోని కీలక కేంద్రాలను వశం చేసుకోతోయేసరికి, బెల్జియం రాయబార కార్యాలయంలో నుండి సమితి సైనికులపై కాల్పులు జరిగాయి" అని శ్రీ స్వూవర్ లిగ్టర్ తన నివేదికలో పేర్కొన్నారు.

కాంగోలో భారత సైనికులు చాలా క్రూరంగా ప్రవర్తించారనే ఆరోపణలు నిజం కాదని లిమోపాల్డ్‌విల్‌లోని విదేశీ రాయబార కార్యాలయోద్యోగులు పలువురు తెలియజేశారని కూడా భారత విదేశాంగ శాఖ కార్యాలయోద్యోగి తెలియజేశారు. కాంగోనుండి వచ్చిన తాజా వార్తల ప్రకారం కటాంగా యుద్ధంలో మొత్తం 12 మంది సమితి ఉద్యోగులు మాత్రమే మరణించారని, అందులో ఆరుగురు భారతీయులున్నారని తెలుస్తోందవ్వారు.

ఓమన్‌లో బ్రిటిష్ దురాక్రమణ

సమితిలో చర్చ

ఓమన్‌లో బ్రిటిష్ దురాక్రమణ విషయం సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం చర్చలో చేర్చాలని 10 అరబ్ దేశాలు చేసిన ప్రతిపాదనకు బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ ప్రతిఘటించినా, పాశ్చాత్య సంఘం ఆమోదం తెలిపింది. ఇరాక్, కోర్వాన్, లెబనాన్, లిబియా, మొరాకో, సౌదీ అరేబియా, సూడాన్, ట్యునీసియా, అరబ్ రిపబ్లిక్, యమన్ ఈ ప్రతిపాదన చేశాయి. బ్రిటన్ ఓమన్ స్వాతంత్ర్యానికి భంగకరంగా, సార్వభౌత్వానికి భంగకరంగా సాయుధ దండయాత్ర జరిపిందని ఈ దేశాలు ఆక్షేపించాయి. ఈ ఆక్షేపణలన్నీ నిరాధారమయినవని బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

పోప్ ప్రసంగానికి కృశ్చేవ్ హర్షం

మాస్కో, సెప్టెంబర్ 20—ప్రపంచోద్రిక్త పరిస్థితిపై రాజనీతిజ్ఞులు సంధ్రవింపులు జరుపాలని 23 వ పోప్ జాన్ 10 వ తేదీన రేడియోలో పెసగించిన ప్రసంగానికి సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ సంతోషం ప్రకటించాడు. "ఇది శుభ సూచన" అని కూడా వర్ణించాడు.

కాని, "కాథలిక్ సంస్థని నమర్థించే శ్రీ కెన్నెడ్డి, డ్యూక్ రోవర్డ్ ఆడినోవర్, తదితరులు పోపేగారి పోప్రసంగాకు ఏంటారా?" అని ఆయన ప్రశ్నించాడు.

"ప్రావ్డా", "ఇజ్వెస్తియా" పత్రికలు పోప్ రేడియో ప్రసంగంపై వేసిన ప్రశ్నలకు కృశ్చేవ్ పై పేర్కొన్న విధంగా సమాధానమిచ్చాడు.

"పోప్‌గారి ప్రసంగం ఏంలో ప్రశ్నలో వదివాను. ప్రభుత్వాలకు మధ్య వివాదాల పరిస్థితులను గురించి హెచ్చరించడంలో ఆయన ఎంతో ఇంగితజ్ఞానం ప్రకటించారు" అని ఆయన అన్నాడు.

శ్రీ దేశాయ్‌కు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ శ్రీముఖం

జోహాన్, సెప్టెంబరు 21—దక్షిణాఫ్రికా జన్మ ప్రముఖ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీదార్ దేశాయ్‌ను, ముస్సెలోజలుగా ఆ నవినే మళ్ళీ అలాంటి పనులను రాజీనామాచేసి పనిచేయాలంటూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం కమ్యూనిస్ నిరోధక చట్టం క్రింద ఉత్తర్వు చేసింది.

ఒహరంగ సమావేశాలలో జరు సంవత్సరాల పరకూ శ్రీ దేశాయ్ పాల్గొన రాదన్న ఆంక్షను ప్రభుత్వం మునుపే ప్రకటించింది.

ఇలాగే 'ట్యాబ్' అనే కోకోలా వాయుత్రిక సంపాదకురాలు శ్రీమతి లూయిస్ మెస్సెన్ హిమర్‌నైనా, ఎరి ముగ్గురు ఉపాధ్యాయిని నైన కూడా 5 సంవత్సరాల పరకూ బహిరంగ సమావేశాలలో పాల్గొన రాదని ఆంక్ష విధించారు.

రేడియో ధార్మికశక్తి ప్రభావ పరీక్ష

అణ్వస్త్ర పరీక్షవ్యవస్థా అత్యవసరమని నివేదిక

న్యూయార్క్, సెప్టెంబరు 22—మిత్రరాజ్య సమితి శాస్త్రీయ రేడియో ధార్మికశక్తి ప్రభావ పరిశీలన సంఘం నెమ్మ సమావేశాల తర్వాత నేడు ప్రపంచానికి నివేదికలో అణ్వస్త్ర పాలన పరీక్షలు మీద ప్రాంతం రాజకీయాలపై పరిణామాలపై ప్రభావం పరిశోధించడానికి సంఘం ఏర్పాటు శాస్త్రీయ పరిశోధనలు త్వరితం చేయవలసిన అవసరం ఏర్పడిందని తెలిపింది.

పెరియట్ ప్రతినిధితో పాటు 15 మంది శాస్త్రజ్ఞులు సభ్యులుగా వున్న ఈ సంఘం ఇటీవల పలికిన సమావేశాలకు డాక్టర్ ఫ్రెడ్ నాండ్ హెర్విక్ అధ్యక్షుడు, డాక్టర్ లెవిస్ట్రాస్‌తో ఉపాధ్యక్షుడు.

ఈ సంఘం సమితి ప్రధాన కార్యాలయంలో ఆగస్టు 28 నుంచి ఈ నెల 15 వరకు సమావేశాలు జరిపింది.

నేడు ప్రకటించిన నివేదిక మృత్యుభూమి ప్రభావం ఎరిపిమీద మొట్టుగా పడుతుంది. జీవకణాలపై దాని ప్రభావం, వ్యక్తులపై ప్రభావం, ఆనువంశిక ప్రభావం మొదలయిన విషయాలకు సంబంధించిన వాటి వివరాలివేదిక అని అంటున్నారు.

మూడు సంవత్సరాల క్రితం ఈ సంఘం ప్రకటించిన నివేదిక, మానవజాతిపై రేడియో ధార్మిక శక్తి ప్రభావం—అణ్వస్త్రాల నిషేధంలో సహా—తగ్గించడం ఆరోగ్యవంతమవుతుందని తెలిపింది.

సోవియట్‌లో 15 వ అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, సెప్టెంబరు 22—సోవియట్ యూనియన్ నేడు వాతావరణంలో మరొక అణ్వస్త్ర పరీక్ష జరిపిందని నేడు మధ్యాహ్నం పరమాణుశక్తి పరిశోధక సంఘం ప్రకటించింది.

ఈ పరీక్ష కూడా మునుపటిలాగే ఉత్తర ధ్రువ సమీపంలోని సోవియాజెమ్‌ల్యా ప్రాంతంలో జరిగింది. సోవియట్ యూనియన్ సెప్టెంబర్ 7 న అణ్వస్త్ర పరీక్ష ప్రారంభించిన తర్వాత ఇది 15 వ పరీక్ష.

రాజీ చక్రంలో స్వతంత్రపార్టీ సభ

రాయుదుర్గం, సెప్టెంబర్ 21—రాజీ చక్రంలో శ్రీ మరూరు పరసింహులు అధ్యక్షతన స్వతంత్రపార్టీ సభ జరిగింది. శ్రీ విజయరాజకుమార్ కాంగ్రెసు ప్రభుత్వపు పోకడలను విమర్శించి స్వతంత్రపార్టీ ఆదర్శాలను విశదీకరించారు.

శ్రీ నిప్పాణి వందనాలు సమర్పించారు.

నెర్వి టాల్

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 oz Rs. 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.

మీ మోటారులకు డ్యూలక్స్ రక్షణ



మీ మోటారుకిని చాలాకాలము నిలిచిబలు "డ్యూలక్స్" రంగు ముఖ్య లక్షణము. "డ్యూలక్స్" మీ మోటారులను అనుమానించినను అనుమానించవచ్చు అయినను కూడా ఈ రకమ నిర్వహణలు. ఎంత వానల పలసినను, యమ్ము రూపవంతనుడు మోటారులు దున్నాడు ఇదిపుకుండా "డ్యూలక్స్" కాపాడుతుంది. కొన్నులకు యింత కలిగించు ఈ అందమైన "డ్యూలక్స్" రంగు ఎప్పటి దాంబడ్డిన వానినుండి మీ మోటారుకు వాని కొయగనుకుంటుంది. ఒక్కసారి "డ్యూలక్స్"రంగు అనుమానించినా అది చాలాకాలము వరకు మన్నుని మీకే తెలియదు. ఆంబుజే ఖర్చు తగునని కూడా మీరు పలుకరు.

DULUX

తయారీదారులు: ది అల్కాలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

బోల్ ఇన్లింగ్-పేయింట్స్: ఇండియాలో కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ

శీఘ్రంగా బయలుదేరతీయనచ్చు సమ్మకమైన శక్తి





AMCO

AMCO

సిల్వర్ కోబాల్ట్ బ్యాటరీలతో

ఓవర్ చార్జికీ, అండర్ చార్జికీ 300% నిరోధ శక్తి.

★ దృఢంగా హెచ్చుకాలం మన్నిక.

ఆంకో బ్యాటరీస్ లిమిటెడ్, బెంగుళూరు

ఆంధ్రరాష్ట్రంలో (రాయలసీమ మినహా) డిస్ట్రిబ్యూటర్లు: బి. శేషగిరిరావు అండ్ సన్స్, విజయవాడ.

హెచ్చు వెలుతురుతో పఠన సౌలభ్యం

PHILIPS

చదువుకొనే గదిలో బాగా వెలుతురు ఉండి, ఆహ్లాదకరంగా ఉంటే, పిల్లలు ఏమాత్రం బాధలే

మూడో ప్రణాళికలో సాంకేతిక శిక్షణ

శ్రీ నందా ఆశాభావం

కలకత్తా, సెప్టెంబర్ 24—మూడో ప్రణాళిక అమలు జరుగడంతో దేశంలో సాంకేతిక పనివారం లోటు లేకపోగలదని భావిస్తున్నట్లు కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు. మూడో ప్రణాళికముంద లక్షమంది సాంకేతిక పనివారం శిక్షణకు ఏర్పాట్లు చేశారు.

నిన్న హూగ్లా ప్రాంతంలో దాస్ నగరవద్ద శిక్షణకుంకు తర్వీదు యిచ్చేందుకు నెలకొల్పిన కేంద్ర సంస్థను శ్రీ నందా లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. రు. 150 లక్షలు ఖర్చుతో నెలకొల్పిన యీ సంస్థలో ఏటా 400 మంది శిక్షకులకు తర్వీదు ఇస్తారు.

శ్రీ నందా తన ఉపన్యాసంలో ఇట్లా చెప్పారు: రెండో ప్రణాళిక ప్రారంభ దశలో కేవలం 59 శిక్షణ సంస్థలు, సాంకేతిక శిక్షణ కేంద్రాలు ఉండినవి. ఆ ప్రణాళిక ముగిసే నాటికి వీటి సంఖ్య 167 కు పెరిగింది.

మూడో ప్రణాళికముంద అదనంగా 151 సంస్థలు నెలకొల్పాలని సంకల్పించారు. వీటిలో అదనంగా లక్షమందికి శిక్షణ లుచ్చేందుకు వీలు కలుగుతుంది. ఇంజనీరింగ్ శాస్త్ర పట్టభద్రులు, డిప్లమోలు పొందినవారి కోసం సాంకేతిక విద్య వసతులు కూడా విస్తృతం చేస్తారు.

మూడో ప్రణాళికవల్ల దేశం సమున్నత సాంకేతిక స్థాయి చేరుకోగలదు. చిక్కిలంతో కూడిన భారీ సాంకేతిక పనులను నిర్వహించేందుకు మన ఇంజనీర్లు సాంకేతిక పనివారలు తగినంత శక్తిసామర్థ్యాలు పొందుతారు.

దారిద్ర్య నిర్మూలనకు, సంతృప్తికరమైన ఉద్యోగ వసతులు కలిగించేందుకు సత్వర పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే మార్గం. కాని ఈ సందర్భంలో ఒక్క ప్రమాదం ఉన్నది. మనం ఆధునిక సాంకేతిక పద్ధతులు అనుసరిస్తూ ఆధునిక యంత్రాలు ప్రవేశపెట్టిన వప్పుడు సాంకేతిక నైపుణ్యం స్థాయి ప్రామాణ్యాన్ని అక్కడ్కం చేయవచ్చు. సామాన్య ప్రజల జీవన స్థాయి అభివృద్ధికి, సంపూర్ణమైన ఉద్యోగ అవకాశాలు లభించేందుకు అంతటి నైపుణ్యంపట్ల శ్రద్ధ చూపడం అవసరం.

గుజరాత్ ప్రభుత్వ సిబ్బంది

కరువు భత్యం హెచ్చింపుపై ముఖ్యమంత్రి వెలడి

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 24—నెలకు రు. 300 వరకు వేతనం తీసుకునే రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది కరువు భత్యం హెచ్చించడానికి నిర్ణయించినట్లు గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నిన్న వెల్లడించారు.

నెలకు రు. 50 వరకు వేతనం తీసుకునే సిబ్బంది కరువుభత్యం రు. 5 హెచ్చిస్తారు. రు. 51 నుండి రు. 300 వరకు వేతనం తీసుకునేవారికి రు. 10 హెచ్చిస్తారు.

అక్టోబర్‌నుండి యీ హెచ్చింపు లమలోకి వస్తుంది.

కూబాలో 5 గురికి ఉరి : 64 మందికి ఖైదు

కాస్ట్రో ప్రభుత్వంపై కుట్ర చేశారనే ఆరోపణ

హ్వానా, సెప్టెంబర్ 23—క్యూబాలో కాస్ట్రో ప్రభుత్వంపై కుట్ర, దౌర్జన్యం జరిపారనే ఆరోపణపై నేడు ఐదుగురికి ఉరిశిక్ష, 64 మందికి, 30 సంవత్సరాలవరకు కఠినకాల కైదు శిక్ష విధించారని హవానా రేడియో నేడు ప్రమటించింది.

వీరందరూ కూడా గిడచిన ఏప్రిల్‌లో కాస్ట్రోప్రతికూల వర్గాలు జరిపిన విఫలమైన దాడికి చేయూత యిచ్చారని ఆరోపణచేశారు.

భారతీయ విద్యార్థులకు జపాన్ ఉపకార వేతనాలు

ఢిల్లీ, సెప్టెంబర్ 24— 1961-62 విద్యాసంవత్సరానికి జపాన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ విద్య పరిశోధన నిమిత్తం జపాన్ ప్రభుత్వం నూచించిన ఉపకార వేతనాలను శ్రీ విద్యాచల ప్రసాద్ సిన్హా, శ్రీ సుధాకాంత్ బిశ్వాస్‌లకు ఇచ్చారు.

శ్రీ సిన్హా అణుశాస్త్రం, శ్రీ బిశ్వాస్ వ్యవసాయం ఎన్నుకున్నారు.

విశాఖపట్టణంలో

బహిరంగ వేలం

వడవలు, ఎలెక్ట్రిక్ మోటార్లు, వెట్ అండ్ డ్రై బ్యాటరీలు, లెడ్/రబ్బరు కవర్లు, ఎలెక్ట్రిక్ కేబిల్సు, స్టీల్‌కైర్ రోపులు వగైరా ఇత్తడి, రాగి, అల్యూమినియం, లెడ్, కొయ్య మొదలైన స్క్రాపులో సహా బహిరంగ వేలంలో విశాఖపట్టణం నావల్ స్టోరు డిపోవద్ద 12—10—61 తేదీ ఉ. 10 గం. సా. 5 గం.ల మధ్య అమ్మబడును.

సామగ్రిని వదరు స్థలంవద్ద ఆఫీసు వేరలలో 1961 అక్టోబరు 9, 10, 11 తేదీలలో తనిఖీ చూసుకొనవచ్చును.

అఫర్ అంగీకరింపబడిన పాటదారు అచటనే అమ్మకం మొత్తంలో 25 శాతం డిపాజిట్టు చేసి, మిగతాసొమ్ము ఆరు పనిరోజులలోపల స్టేట్‌బ్యాంక్/ట్రెజరీలో చెల్లించవలెను. వివరములు డివ్యూటీ నేవల్ స్టోర్ ఆఫీసర్, విశాఖపట్టణం—6 నుంచి పొందవచ్చును.

DA-207(2)/61.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 200 హెచ్. టి. (డయువర్ల భారీలకు పనిచేస్తున్న హెచ్.టి. డ్రయింగ్ కైసెన్స్, తగిన అనుభవముగల అభ్యర్థులు దిగువచోట్ల లయా తేదీలలో ఇంటర్వ్యూ నిమిత్తం రావలసిందిగా కోరబడుతున్నారు.

గ్రేడు	జీతము స్కేలు	ఇంటర్వ్యూ స్థలం	తేదీ, వేళ
హెచ్. టి. డ్రయివర్లు	75—5—90 ఎంప్లాయీమెంటు ఎక్స్‌చేంజ్ ఆఫీసు, గుంటూరు.		23—9—61 24—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.
ఓటో.	ఓటో.	రివర్ డాలా ట్రూవర్సి బంగాళా, రాజమండ్రి.	26—9—61 27—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.
ఓటో.	ఓటో.	సబ్‌రిజనల్ ఎంప్లాయీమెంటు ఎక్స్‌చేంజ్, విశాఖపట్టణం.	29—9—61 30—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.

జీతంలోమ ప్రాథమ్య రూల్సు ప్రకారం డియర్‌నెస్ అలవెన్సు, ఉచితంగా క్వార్టర్సు, ఉచితంగా వైద్య సన్నలు ఇవ్వబడును.

కె. వి. ఆర్. చౌదరి,
ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎక్ఛే ఆఫీసరియా వర్సుల్ ఆఫీసర్, నాగార్జునసాగర్ డాం.

పాముకు పాలుపోసినా....

లక్నో, సెప్టెంబరు 24—జంతు ప్రదర్శనశాలలోని సర్పాల విభాగం ఉద్యోగి శ్రీ హబూఖాన్ పాము కాటువల్ల ఇవేళ మరణించాడు. శ్రీ హబూఖాన్ పాములను పట్టుకోవడంలో పేరుపొందిన నేర్పరి. చేతులకు తొడుగులు వేసుకొన కుండానే ఎంతటి పామైనా ఒకటయం కరమైన సర్పానికి అహారం పెట్టి తూండగా అది కాటువేసింది. వెంటనే చేతికి గుడ్డపీలికను బిగించి, ఆసుపత్రిలో చేర్చి, సూదిమందులు ఇచ్చారు.కాని పాము కాటువేసిన రెండున్నర గంటలలో శ్రీ హబూఖాన్ మరణించారు.

"బెర్లిన్ సమస్యపై చర్చకు సిద్ధం"

అయితే బాధ్యతలు వదలుకోమని కెన్నెడీ పునరుద్ఘాటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 21—అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, తను బెర్లిన్ సమస్యపై సంప్రతింపులకు సిద్ధంగా వున్నానని, కాని, బెర్లిన్ ప్రజల స్వాతంత్ర్య రక్షణ విషయంలో తమ బాధ్యతలను మాత్రం వదలుకోవని అమెరికాలో కొత్త భారత రాయబారి శ్రీ బ్రిజ్ కుమార్ నెహ్రూ తన అధికార పత్రాలు సమర్పించివున్నపుడు అన్నాడని తెలుస్తున్నది.

"శాంతి" విషయంలో పాట్ పడ్డామన్నారు. అలాగే చేశాము. సంప్రతింపులు జరుపాలన్నారు. జరుపడానికి సిద్ధంగా వున్నాము. మీ పూజ్య తాతగారు శ్రీ గాంధీజీ అన్న మాటలను ఇక్కడ ప్రస్తావించడానికి అవకాశమివ్వండి. "సంప్రతింపులకు ఉద్దేశమూ, అవసరమూ ఉన్నాయి. కాని, అని కొన్ని షరతులకు లోబడే. ఆ షరతులు లేక సంప్రతింపులు నిరర్థకమవుతాయి—అని గాంధీజీ అన్నారు."

అధికార పత్రాల సమర్పణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 22—అమెరికాలో భారత రాయబారిగా నియమితుడైన శ్రీ బి. కె. నెహ్రూనిన్న తన అధికార పత్రాలను అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీకి, అధ్యక్ష భవనంలో అందజేశాడు.

తర్వాత ఆయన సతీకా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, శ్రీ కెన్నెడీతో తన సమావేశం చాల ఉల్లాసకరంగను, స్నేహంతోను జరిగిందని అన్నాడు.

శ్రీ బ్రిజ్‌కుమార్ నెహ్రూ ఇదివరకు వాషింగ్టన్‌లో భారత ఆర్థిక వ్యవహారాల కమిషనర్‌గా వున్నాడు. నిన్న అరగంటకుపైగా శ్రీ కెన్నెడీతో సంభాషించాడు. అధికార పత్రాలను అందజేసే సమయంలో ఇంతకుపూవు ఏ రాయబారి ఇదివరకూ సంభాషించలేదు.

"నేను ఆయనను చూచినందుకు సంతోషం పడుతున్నాను. ఆయన గూడా నన్ను చూచి సంతోషపడ్డాడనే అనుకుంటున్నాను. ఇదే మొదటిసారి కలుసుకోడం గనుక, చెక్కు విషయాలు మాట్లాడ్డాను. ఏ విషయాన్ని గురించి నిర్దిష్టంగా మాట్లాడలేదు" అన్నాడు.

తనకు శ్రీ కెన్నెడీ ఇదివరకే తెలుసుగనుక, ఆయన చాల దయగా మాట్లాడడని అన్నాడు.

సద్భావ సందేశంతప్ప మరే సందేశమూ, భారత ప్రధానినుంచి శ్రీ కెన్నెడీకి అంద జేయలేదని, నవంబర్ 7 వ తేదీన భారత ప్రధాని అమెరికా రాక విషయమై ఏర్పాట్లింకా ముగియలేదని ఆయన అన్నాడు.

బెల్‌గ్రేడ్ విజ్ఞప్తి: కృశ్చేవ్ సమాధానం

నాసర్‌కు సమర్పణ

కైరో, సెప్టెంబర్ 20—శాంతి స్థాపన విషయమై బెల్‌గ్రేడ్ నమావేశ వర్తులవారు నమర్పించిన విజ్ఞప్తికి రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు నమాధాన మిచ్చారు.

ఈ నమాధానాన్ని కైరోలోని రష్యా రాయబారి శ్రీ పి. కె. పుస్తనకేంకో నేడు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు నమర్పించారు. అయితే ఇంకా ఇందులోని వివరాలు వెల్లడించలేదు.

సమితి సభ్యత్వానికి దరఖాస్తు

నమితి, సెప్టెంబరు 24— మంగళవారం ఇమాసేమయ్యే భద్రతామండలి హాకెలానియా, బెలిజ్‌మంగోలియా, స్వీడియోజ్ రాజ్యాలు మిత్రరాజ్య నమితి సభ్యత్వం కోరం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలిస్తున్నది.

తృతీయ ప్రణాళికకు పశ్చిమ జర్మనీ 17 కోట్ల మార్కులు అప్పుగా ఇచ్చింది. ఈ ఒప్పందంపై సంతకం చేస్తున్న- పశ్చిమ జర్మనీలో భారత రాయబారి శ్రీ పి. అచ్యుతమీనన్, పశ్చిమజర్మనీ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ లార్-.

పాకిస్తాన్ నవ రాజ్యాంగం

వచ్చే ఏడు ఆరంభంలో అమలు

కరాచి, సెప్టెంబరు 22—పాకిస్తాన్‌లో నూతన రాజ్యాంగం వచ్చే సంవత్సరం ప్రారంభంలో అమలుపుతుందని ఇక్కడ అధికార రీత్యా తెలుపడం జరిగింది.

నవ రాజ్యాంగం స్వరూప స్వభావాలను నిర్ణయించే అత్యున్నతాధికారి అయిన అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ తన నిర్ణయాన్ని వచ్చే నవంబర్‌లో ప్రకటిస్తాడు.

రాజ్యాంగ నిర్మాణం విషయమై అధికార వర్గాలు ఈ కార్యక్రమం తెలుపుతున్నారు:

(1) రాజ్యాంగ నిర్మాణంకోసం నియమిత మైన మంత్రివర్గోప సంఘం ఈ నెలాఖరుకు వివేదిక సిద్ధపరుస్తుంది. ఈ సంఘం పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మంజూరు కాదిర్ అధ్యక్షతన దాదాపు రోజూ సమావేశమవుతూ రాజ్యాంగ నిర్మాణకోసం నియమించిన కమిషన్ వివేదికను పరిశీలించి, తన సిఫార్సులను అధ్యక్షునికి అందజేస్తుంది.

(2) ఈ వివేదిన అందిన తర్వాత అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రాజ్యాంగ ప్రతిపాదనలోని పరిపాలనాంశాలను గురించి దేశంలోని అయిదవ జ్యూలయిన పరిపాలకులతో సంప్రతిస్తాడు. వారి అభిప్రాయాలు అక్టోబర్ మొదటి వారంలో చేరుతాయి. తర్వాత అక్టోబర్ 23వ తేదీన జరిగే గవర్నర్ల మహాసభలో రాజ్యాంగ ప్రతిపాదనలపై చర్చలు జరుగుతాయి.

(3) నవంబరు నెలలో రాజ్యాంగ రచన ప్రారంభమవుతుంది. వచ్చే సంవత్సరం ప్రారంభంలో అధ్యక్షుడు నవరాజ్యాంగం అమలువరుస్తాడు.

గోవా "భారతంలోని పోర్చుగీస్ రాజ్యం"

పాకిస్తాన్ వాణిజ్య శాఖ గోవా విషయమై చేసిన ప్రకటనలో, గోవా "భారతదేశంలో పోర్చుగీస్ రాజ్య"మని పేర్కొన్నది.

"భారతదేశంలోని పోర్చుగీస్ రాజ్యానికి జరిగే ఎగుమతులు గూడ ఇతర దేశాలకు జరిగే ఎగుమతులుగానే పరిగణితమవుతాయి. బోనస్ వధకం కింద పొందదగిన బోనసు పొందుతాయి" అని వాణిజ్యశాఖ ప్రకటనలో వుంది.

ఒరిస్సాలో సంపూర్ణ ఆహార పథకాలు

పరిశీలనకై ఆంధ్ర ప్రతినిధుల ప్రయాణం

విజయవాడ, సెప్టెంబర్ 24—ప్రపంచ ఆరోగ్యమండలి నహాయంతో ఒరిస్సాలో అమలు జరుపుతున్న సంపూర్ణాహార పథకాలను పరిశీలించేందుకై రాష్ట్ర నివుణుల బృందం భువనేశ్వర్‌కు వెళ్లింది.

మన రాష్ట్రంలో కూడా ఈ కార్యక్రమమా లను అమలు జరుపాలని నిరుటి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రూ. 36 లక్షలు కేటాయించింది. ఇందుకు తోడుగా 12 లక్షలనకూ ప్రపంచ ఆరోగ్యమండలి వారు సాంకేతిక నహాయం చేయనున్నారు.

ఈ నివుణుల బృందంలో వ్రణాధికారాశాఖ సహాయ కార్యదర్శి శ్రీ రమేశ్ గ్రోవర్, రాష్ట్ర సంపూర్ణ ఆహారశాఖ ఉద్యోగి డాక్టర్ సి. రామచంద్రరావు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టర్ వి. రామారావు, పౌర సంబంధాల శాఖ ఉద్యోగి శ్రీ ఎస్. వి. నారాయణరావు కోళ్ల పెంపక నివుణుడు శ్రీ ఎ. ఎల్.రావు స్థానిని ఉన్నారు.

విదర్భ వరదల్లో రూ. 3 కోట్ల పంట నష్టం

బొంబాయి, సెప్టెంబర్ 24—విదర్భలో ఈ నెల ప్రారంభంలో 10 రోజులు వరుసగా పడించిన వరదల వల్ల మూడు కోట్ల రూపాయలకు పైచిలుకు పంటలు నష్టమైనవనీ, 75 లక్షల రూపాయల మేరకు ఇళ్లు మొదలైనవి కూలి ధ్వంసమై ఎక్కువలు కలిగినట్లు వీ. మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ యస్. కే. పాటిల్ వీలేఖరులకు నిన్న తెలిపారు. 108 పశువులు చనిపోయినవి. ఏమిగురు మనుష్యుల్ల ప్రాణాలు గోల్పోయారు.

పర్వతారోహణకు ప్రోత్సాహం

డార్జిలింగ్‌లో పర్వతారోహణ సంస్థ అభివృద్ధిచేయాలి

ఢిల్లీ, సెప్టెంబరు 23—పర్వతారోహణ అభిరుచిని దేశంలో ఎక్కువ చేయడానికి డార్జిలింగులోని హిమగిరి పర్వతారోహణ సంస్థద్వారా అధిపత్యాన్ని పెంచి పలపించగా భారత రక్షణ, ఆర్థిక, సైన్యానిక, సాంస్కృతిక మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఈ అంశంపై ఆలోచించారు.

దేశంలో పర్వతారోహణ చర్యలను సమన్వయంజేసి వృద్ధి పరచేందుకు ఒక కేంద్ర స్థాయి సంఘం కూడా ఏర్పాటుచేయాలని లలిత భారత క్రీడామండలి జనరల్ కే. యస్. తిమ్మయ్య అధ్యక్షతను నియమించిన ఉప సంఘం సిఫార్సు చేసింది. ప్రజల గుణగణాల అభివృద్ధి విషయంలో పర్వతారోహణకు ప్రభావం ఎక్కువగా ఉండేదాన్ని బట్టి క్రీడగా దానిని వృద్ధి చేయడంలో ప్రాధాన్యం ఇవ్వాలని సహా యీ సంఘం కోరింది.

విద్యార్థులకు పర్వతారోహణయందు ఆసక్తిని పెంపొందించేందుకు పంజాబ్ విశ్వవిద్యాలయం పర్వతారోహణ పరికరాల నిమిత్తం కోరిన రూ. 5500 గ్రాంటు విషయం యీ సంఘం ఆలోచించనున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో 15 విశ్వవిద్యాలయాలలోని పర్వతారోహణ క్లబ్బులు నెలకొల్పి వృద్ధి పరచాలని సభకం వేసి ఉన్నారు.

అసత్యపు ఫిర్యాదు

జెబు దొంగతనం జరిగినట్లు

మద్రాసు, సెప్టెంబరు 22—నగరంలోని వ్యాపార కొట్లులో ఒక గుమాస్తా జేబు దొంగతనం జరిగినట్లు నిన్న సాయంత్రం చేసిన అసత్యపు ఫిర్యాదును సూర్చి ఎగ్మూరు రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బందరువీధిలో ఒక దిగుమతి వ్యాపారపు అంగడిలో ఉద్యోగంలో ఉండే యం. డి. రాజగోపాల్ (27) అనే గుమాస్తా తను కంజీవరం ప్యాసింజరులో ప్రయాణం చేస్తూ ఉన్నపుడు కోడంబాక్కం—మాంబళం స్టేషనుల మధ్య ఎవరో తన జేబులోనుండి రు.900 కవరు కొట్టేశారని నిన్న రాత్రి 7 గంటలకు త్యాగరాయనగరు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆ పోలీసులు ఫిర్యాదును ఎగ్మూరు రైల్వే పోలీసులకు మారుగా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు సీక్ ఫరీద్ వెంటనే బందరువీధిలో వ్యాపార స్థలానికి వెళ్లి, ఆ గుమాస్తా మేజారు సొదా చేయగా రు. 900 గల నోట్ల కవరు అందులో దర్శనించింది. ఆనాపై ఆ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు గుమాస్తా అసత్యపు ఫిర్యాదు చేసిన వేరానికి కర్య తీసికొనవలసిందని మూడవ రాజధాని మేజిస్ట్రేటువద్ద దరఖాస్తు దాఖలు చేశారు.

కృశ్చేవ్‌తో చర్చించి బెల్జియం ప్రధాని తిరిగి రాక

బ్రస్సెల్స్, సెప్టెంబరు 20—బెల్జియం విదేశాంగశాఖమంత్రి శ్రీ పెర్ హ్యాస్పిస్ క్రుశ్చేవ్‌తో సంభాషించి మాస్కోనుండి తిరిగి వచ్చిన తరువాత బెల్జియం ప్రధానిగా ముట్టబోనున్న, తను ప్రయాణం చాల ప్రయోజన కరమైందని చెప్పి అమూల్య మైన నూచనలతో వచ్చాడని అన్నాడు.

కాయను పూర్వ ఉత్తర అంబ్యాసిడర్ రాజ్య కూటమి ప్రధాన కార్యదర్శిగా ఉన్నాడు. క్రుశ్చేవ్ ఆహ్వానంపై మాస్కోను వెళ్లాడు. తాను సెనియర్ ప్రధానితో చర్చించిన విషయాలను ఓత్తర అంబ్యాసిడర్ రాజకూటమి సభ్యులకు తెలియజేయడానికి బెల్జియన్ వెళ్లతానన్నాడు.

నూనెబావుల తవ్వకంలో భారత సింహళ సహకారం

బొంబాయి, సెప్టెంబర్ 22— భారత, సింహళ దేశాలలో ప్రభుత్వ రంగాల్రోజెక్టు నూనె బావుల పరిశోధన తవ్వకం నిమిత్తం సహకార ఒప్పందం ఎరుపుకోవలసిందిగా సింహళ ప్రతినిధివర్గం ఇప్పటి ప్రభుత్వ నూనె సంస్థల ఉద్యోగులతో చిన్న ఏకు చర్చలు ప్రారంభించినది.

సింహళ ప్రతినిధి సుంద సెప్టెంబరు 12 భారత దేశానికి వచ్చింది. ఫీల్డ్ మార్షల్ మానెకాశా ప్రతినిధులు, మంత్రుల కె. డి. మాళవీయలతో కూడా చర్చలు జరిపారు.

రైలుకు లారీ ఢీ: ఇద్దరి మృతి

కలకత్తా, సెప్టెంబర్ 23—ఆగ్నేయ రైల్వే హౌరా—ఖరగ్‌పూర్ మార్గంలో మువరు—కోలాఘాట్ స్టేషన్లమధ్య ప్రయాణీకుల రైలును ఒక లారీ గుద్దుకొని కారులోని ఇద్దరు మరణించారు. మరి ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలాయని రైల్వే సమాచారా ధికారి ప్రకటించారు.

రైల్వేశాఖ శ్రేష్ఠ చికిత్స నిపుణుడొకాయన్ని ఘటనా స్థలానికి ప్రత్యేక చికిత్సకై అనుపుతోంది. ప్రమాదానికి కారణాన్ని పర్యాల్చి చేస్తున్నారు.

న్యూయార్క్‌లో భారత పెట్టుబడుల సంస్థ

అధిపతిగా గోపాల మీనన్ నియామకం

ఢిల్లీ, సెప్టెంబరు 24—న్యూయార్క్‌లో ఏర్పాటు చేసిన భారత పెట్టుబడుల సంస్థ అధిపతిగా శ్రీ యం. గోపాలమీనన్‌ను నియమించారు.

శ్రీ మీనన్ ఇంతవరకూ వియత్నాంలోని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం అధ్యక్షుడుగా పనిచేశారు. ప్రస్తుతం విదేశాంగ కార్యదర్శిగా న్యూయార్క్‌లో స్థాపిస్తున్న భారత పెట్టుబడుల సంస్థ లక్ష్యాలను అమెరికా పెట్టుబడి దారులను భారత వాణిజ్య పారిశ్రామిక రంగాలలో విరివిగా పెట్టుబడి పెట్టేటట్లు ప్రోత్సహించడమే.

ఈ సంస్థ ఉన్నతాధికారులు గల అవధికార సంస్థగా ఉంటుంది. దీనికి అక్టోబరు మొదటి వారంలో భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రారంభోత్సవం చేస్తారు.

నెహ్రూకు ప్రత్యేక సందేశం

న్యూయార్క్‌లో తన నూతన పదవిని స్వీకరించే నిమిత్తం శ్రీ గోపాలమీనన్ ఈరోజు దక్షిణవియత్నాంనుండి బొంబాయికి వస్తారు. వీరు దక్షిణ వియత్నాం ప్రధాని శ్రీ ఫామ్‌వాన్‌డాంగ్ దగ్గరనుండి భారత ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక ప్రత్యేక సందేశాన్ని తీసుకొని వస్తున్నారని కూడా తెలుస్తోంది.

ప్రస్తుతానికి వియత్నాంలోని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం నాయకత్వాన్ని శ్రీ గోపాలమీనన్‌కు మారుగా మేజర్ జనరల్ ఎ. ఎస్. నరవానే స్వీకరిస్తారు.

ముద్రాస్ 'ఇండియన్ పీపుల్స్ థియేటర్'

ముద్రాసు, సెప్టెంబర్ 21—ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్—ముద్రాసు శాఖ ప్రథమ వార్షికోత్సవం నిన్న లుక్కుడ టి. నగర్—శ్రీ కృష్ణగాన సభ హాలులో జరిగింది. ముద్రాసు సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటేశ్వరన్ అధ్యక్షత వహించారు.

వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ, పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ ఆలిండియా ప్రెసిడెంట్ శ్రీ కె. నుబ్రహ్మణ్యం భారతదేశంలోని వివిధ భాషా ప్రాంతీయతలను, భావాలను సమైక్యపర్చేది సంస్కృతి కార్యక్రమా లొక్కటేనని అన్నారు.

దక్షిణాశా కార్యదర్శి డా. జి. రాజారావ్ ముద్రాసుశాఖ అధ్యక్షులు శ్రీ ఆర్. నాగేంద్ర రావు స్వాగతం చెప్పారు. ముద్రాసుశాఖ కార్యదర్శి శ్రీ జి. సోము వార్షిక వివేదిక నమర్పించారు. వివిధ పోటీలలో గెలుపొందినవారికి ముద్రాసు ఆమెచ్యూర్ థియేటర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. నత్యనాథన్ బహుమతులు పంచారు. బహుమతులు పొందినవారు శ్రీయుతులు కోదేశ్వరశాస్త్రి, ణ. సీతారామరాజు, దాసులూరి ప్రసాద్, కేవిగిరిరావు, వై. రావు ప్రసాద్, పి. రాజబాబు, టి. ఆర్. జయ చెవీ, శ్రీమతి బి. రేణుక, పి. రామానందం, ణ. పృథ్వీరాజ్, కృష్ణ, బి. సీతారామరాజు, పి. రాజబాబు.

గిరీశం, ఆసు పటన, సంగీతం హోటలకు శ్రీయుతులు ఎల్. వి. ప్రసాద్, ఆర్. నాగేంద్రరావు, ఆచార్య ఆత్రేయ, ఉదయ కుమార్, శ్రీమతి వింజమూరి సీత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

సంభ ప్రారంభంలో వార్షికోత్సవం జరుపుటం కాపాని కాంక్షిస్తూ శుభాకాంక్షలు పంపిన శ్రేయోభిలాషులకు సభ్యులకు, ప్రేక్షకులకు ప్రత్యేకించి ఎ. ఎ. సు, సంగీతము, సుబ్బరాయ్ దాసం, లాండ్రీయు పీపుల్స్ థియేటర్స్ అభినందనలు పంపినవారి పేర్లను శ్రీ బుచ్చిబాబు చదివారు. శ్రీమతి శాంతా బయోకర్ తదుపరి కార్యనిర్వాహక సభ్యురాలు శ్రీమతి ఏసురత్నాలు అభినందనలు తెలియ జేశారు.

తరువాత అసోసియేషన్ తరపున ఆచార్య ఆత్రేయ రచిన "బామాపాదు" స్త్రీల నాటిక, డా. కె. గంగాధరరావు రచన "సంక్రాంతి", బుచ్చిబాబు ప్రతిభ రచన తమిళ కాపీ "నెత్యమూ వాళిక్కా" ప్రదర్శించారు. ఒక ప్రదర్శనలో పాల్గొన్న శ్రీమతి నిర్మల, ఎవీ. లక్ష్మీకుమారి, బి. యస్. బాబు, కాకాలి సత్యనారాయణ, కోదేశ్వరశాస్త్రి, దర్శకత్వం ఏమించిన డా. జి. రాజారావ్ స్క్రిప్టుకులు బహుమతులు పొందారు. కార్యదర్శి శ్రీ కె. వి. రమణారావు పందన సమర్పణ చేశారు.

లారీ లోయలో పడి ఇద్దరి మృతి

ఆర్మోరా, సెప్టెంబరు 21—పిటోరాఘర్ ఆర్మోరా మార్గంలో నాగాయగానగర్ కాలాకు నైనామువద్ద మలుపులో వెళ్లు ఒక లారీ లోయలోకి దూసుకొని పోయింది. ఇద్దరు నుంగోచాలనీ, నమీపి మందికి గాయాలు తగిలినవనీ తెలున్నున్నది.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద బహుళ పాడ్యమి
1961 సెప్టెంబర్ 25, సోమవారం
ఉదయం పాడ్యమిః సా. 2—41 గం. వరకు
ఉత్తరాధ్రాఃఉ. 8—54 గం. వరకు
వర్జ్యంః 37—9 ఘడియలకు పైగా

రేడియో

(మంగళవారం, సెప్టెంబర్ 26

తెలుగులో వార్తలుఃఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలుఃఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఏ)

405.4 మీటర్లలో ఉదయంః 6—30 ప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 విజయవాడ నుండి రిలే, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 నూర్జహాన్ బేగం: తుమ్రి, ఖైరవి, మధ్యాహ్నంః 11—40 ఉన్నత పాఠశాలకు, 12—10 ఉన్నత పాఠలంకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 భ్వామ్ ఆహ్వాన్: భుజల్, 1—15 నూర్జహాన్ బేగం: తుమ్రీ, 1—30 వాద్యగోష్ఠి నిలయవిద్వాంసుడు, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, పాయంకాలంః 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య సందిని, (విజయవాడనుండి రిలే), 6—30 నగరపాలిక స్వీయకవిత: కరుణ శ్రీ ఎలిజ్ సంగీత్, 7—00 తె. వా., 7—30 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష బి. వి. రమణరావు, 7—45 'రేడియో వార్తావాహిని' 7—55 విరామ సంగీతం, 8—00 ప్రసంగము, (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—25 విరామసంగీతం, 8—30 ఉపద్రష్ట కృష్ణమూర్తి, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 నూర్జహాన్ బేగం: భుజల్, 9—45 నిఖిల్ బెనర్జీ: సితార్, 10—15 నూర్జహాన్ బేగం: తుమ్రి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 2—00 వాగీశ్వరినారాయన్, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 లయచిత్రం: నిలయవిద్వాంసులు, 9—15 వాగీశ్వరినారాయన్, 9—30 హరికథ (విజయవాడనుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: హిందీ భజన్ ఓటేటి వెంకటేశ్వరుల్, 6—55 ప్రసార విశేషాలు,



సర్వదా మీకు హాయిగొలుపును ...వాడుకుంటూనే డబ్బు చెల్లించవచ్చు

ఓరియంట్

ఏ. పి. ఆర్‌వర్సస్ ప్యార్ మొదట రు. 18/- లు అన్ని వస్తువులు, స్టాంపుడ్యూటీ కలిపి చెల్లిస్తే మిగతాది నెలకు రు. 5.50 చొప్పున 12 నెలలవాయిదాలలో చెల్లించవచ్చు

డిస్ట్రిబ్యూటర్లు : ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 26, ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1.
టెలిఫోన్ : 4744—5415. టెలిగ్రాం : ORDIST

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, మీ నరియొన్న చర్యను గురించిన్నీ పీవు తెలుసుకొన గోరెవట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పువ్వుము పేరున్నూ, మీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ నరియొన్న చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగువో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వాని గురించి స్పష్టంగా మీ సూచారిగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. ఛార్జీలు ప్రత్యేకం. దుష్టు గ్రహము లేవయినా పుట్టయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల సైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City.

SOUTHERN RAILWAY

Employment Notice No. SR. 2/61

APPLICATIONS are invited only from candidates belonging to SCHEDULED CASTES AND SCHEDULED TRIBES for the following posts :

Applications from other communities will not be considered.

CATEGORY I : **Dental Surgeon :**
Scale : Rs. 335-650 (AS).
1 Post for Scheduled Caste.
Age : Not more than 40 years on 1-10-61.
Qualification : Should possess either B.D.S. or L.D.Sc. qualifications and should have registered in Class 'A' as per Dentist Act of 1948.

CATEGORY II : **Assistant Surgeon :**
Scale : Rs. 335-650 (AS).
3 Posts for Scheduled Castes and 6 Posts for Scheduled Tribes.
Age : Not more than 40 years on 1-10-61.
Qualification : M.B.B.S. Degree of a recognised Indian University and one year's House Surgeoncy in a recognised Hospital and must be registered. Experience in Rural areas will be considered as an additional qualification.
In the case of candidates with higher qualifications for the above categories, a suitable number of advance increments on initial appointment will be considered.

CATEGORY III : **Nurses (Women only) :**
Scale : Rs. 150-280 (AS).
7 Posts (6 for Scheduled Castes and 1 for Scheduled Tribe).
Age : Between 20 and 35 years on 1-10-61.
Qualification : Must have passed Sick Nursing Examination under Part I, Section A of the Register of Nurses maintained under the provisions of Madras Nurses and Midwives Act, 1926 or its equivalent and the Midwifery Examination and registered. Candidates with previous experience will be preferred. Experience in Operation Theatre and in rural areas will be considered as an additional qualification.

CATEGORY IV : **X-Ray Technician (Radiographer) :**
Scale : Rs. 60-150 (PS)/Rs. 110-200 (AS).
1 Post for Scheduled Caste.
Age : Between 20 and 35 years on 1-10-61.
Qualifications :
(1) Passed S.S.L.C. or equivalent with Physics as Optional subject;
(2) Must be trained in X-Ray at Barnard Institute of Radiology or recognised Institute of Radiology and should possess a Diploma.
Note :—Candidates who have passed Intermediate with Science will be eligible for consideration in scale Rs. 80-220 (PS) / Rs. 150-300 (AS).

CATEGORY V : **Head Draftsman (Mechanical) :**
Scale : Rs. 335-425 (Rs. 335/- during training).
2 Posts (1 for Scheduled Caste and 1 for Scheduled Tribe).
Age : Between 18 and 30 years on 1-10-61.
Qualification : A Degree in Mechanical or Electrical Engineering of a recognised University.

CATEGORY VI : **Assistant Instructor (Engineering Course) :**
Scale : Rs. 100-250 (PS).
1 Post for Scheduled Caste.
Age : Between 20 and 40 years on 1-10-61.
Qualification : L.M.E. or L.E.E. with a minimum of one year's practical experience in an Engineering Workshop or as an Instructor in a recognised Technical School.

CATEGORY VII : **App. Asst. Bridge Inspectors :**
Scale : Rs. 205-280 (AS).
1 Post for Scheduled Caste.

	Age Limit.	Period of Training.	Stipend.
i) Diploma Holders in Civil Engineering.	18—29 Years	2 Years	Rs. 150/-
ii) Matriculates.	16—24 Years	5 „	Rs. 130/- for 3 Years Rs. 150/- for 2 Years

2. In addition to basic pay, other allowances will be paid as per rules in force from time to time.

3. In the case of Categories III to V, the upper age limit is relaxable upto 40 years for reservists bonafide displaced persons and upto the extent of War Service rendered for War Service candidates if accompanied by certificate issued by Gazetted Officers or Magistrates. For Category VII, the relaxation in age limit is upto 30 years only.

4. Applications should be submitted in the prescribed Southern Railway form available at important railway stations on payment of 25 nP. for each form. Applications should be filled by the applicants in their own handwriting and should reach the Personnel Officer (Reservations), General Manager's Office, Southern Railway, Madras-3 on or before 15-10-61 together with attested copies of certificates in support of age, community, educational qualifications, etc.

5. Applicants who attach self-addressed and stamped envelope, i.e., 15 nP. postal cover with their applications will be individually informed of the results within a reasonable period after the closing date. Beyond this, no correspondence will be entertained with any individual or organisation in respect of any matter connected with the selection or non-selection of any candidate(s). A candidate who tries to get his/her name recommended will be disqualified.

FOR GENERAL MANAGER.

Madras,
19-9-1961.

స్టాక్‌హోమ్‌లో 35 రష్యా విమానాలు

చైనా హోలెండ్ జెక్ సిబ్బంది ఉన్నట్లు కటాంగా ఆరోపణ

బ్రాజావిల్, సెప్టెంబరు 24—జెకోస్లొవేకియా, పోలాండ్, చైనా మొదలగు సామ్యవాద దేశాలకు చెందిన సిబ్బందితో 35 రష్యా ఫ్యాయింగ్ విమానాలు ప్రస్తుతం స్టాక్‌హోమ్ విమానాశ్రయంలో ఉన్నాయని "కటాంగా ప్రభుత్వ రేడియో" నేడు ఆరోపించింది.

ఎలిసబెత్‌విల్‌లోని యుద్ధ విరమణ సంఘమిత సరిగా గౌరవించడం లేదని కూడా ఆక్షేపించింది.

ఎలిసబెత్‌విల్‌కి సమీపమున దిగిన 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోల్వేజి పట్టణం నుండి ఈ "కటాంగా ప్రభుత్వ రేడియో" వార్తలను ప్రసారం చేశారు.

యుద్ధ విరమణను సమితి తన స్వార్థానికి ఉపయోగించుకొంటున్నదనీ, అదనపు బలాలనూ, మందు గుండు సామగ్రిని స్వతంత్రించి రవాణా చేసుకొంటున్నదనీ ఆరోపించారు.

యుద్ధవిరమణను అమలు జరుపడానికై సమితి కటాంగా ప్రతినిధులతో ఏర్పాటు చేయవలసి ఉన్న సలుగురు సభ్యుల సంయుక్త సంఘాన్ని ఇంకా స్థాపించలేదనీ, అందువల్ల నిర్దిష్టమైన యుద్ధ విరమణ ఒడంబడికను కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు ప్రారంభించడానికి వీలుకాకుండా ఉన్నదనీ ప్రకటించారు. నిర్దిష్టమైన యుద్ధవిరమణ ఒడంబడికను కుదుర్చుకోడానికిగాను మోయిషే త్షోంబే పెట్టిన షరతులకు కూడా సమితి ఇంకా సమాధానమివ్వలేదని తెలిపారు.

యుద్ధవిరమణ సంధికి కాంగో నిరసన

మోయిషే త్షోంబేతో సమితి కుదుర్చుకున్న యుద్ధ విరమణ సంధికి తన నిరసనను తెలియజేస్తూ, కాంగో పార్లమెంటు చేసిన తీర్మానాన్ని కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని శ్రీ సిరిల్ అడౌలా ఒక లేఖ ద్వారా నేడు కాంగోలోని సమితి కార్యక్రమాల ముఖ్యోద్యోగి శ్రీ స్టార్‌లిన్‌కర్‌కు తెలియజేశారు.

అయితే కటాంగా విషయంలో కాంగో ప్రభుత్వం ఏమి చేయదలచుకున్నదీ తెలియడం లేదు. తన స్వంతస్థానిక దళాలతో కాంగో ప్రభుత్వం కటాంగాను పునఃస్వాధీనం చేసుకోజాలదనే విషయం స్పష్టమయినప్పుడే ద్యోతక మవుతూ ఉంది.

కాంగో ప్రభుత్వానికి సంపూర్ణాధికారాలు

కటాంగాను పునఃస్వాధీనం చేసుకునే నిమిత్తం ఏ దేశంనుండి అయినా, ఎటువంటి సహాయాన్ని అయినా పొందడానికి కాంగో సర్వ మంత్రి చిన్న కాంగో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణాధికారాలు ఇచ్చిందని అభిజ్ఞవర్గం వారు తెలియ జేశారు.

కటాంగాలో ఇప్పటికీ అడపాదడపా కాల్పులు

కటాంగాలో యుద్ధ విరమణ వల్ల ప్రశాంతత ఏర్పడినప్పటికీ, అడపాదడపా సమితి సైనిక కేంద్రాలపై కటాంగా సాయుధ దళాలు కాల్పులు జరుపుతూనే ఉన్నాయని ఒక సమితి ఉద్యోగి చెప్పారు.

యుద్ధ విరమణను అమలు జరుపడానికై ఏర్పాటుచేసే సమితి కటాంగా సంయుక్త సంఘానికి సమితి ముఖ్య ప్రతినిధిగా శ్రీ మహమ్మద్ ఖియారీని నియమించారు.

కాంగోలో సమితి తరపున పనిచేయడానికై యుద్ధ విమానాలను సహాయం చేయవలసిందిగా సమితి అధికారులు ఎథియోపియా, స్వీడన్ దేశాలనే గాక భారతదేశంతో సహా మరికొన్ని దేశాలను కూడా కోరారని తెలుస్తోంది.

కాంగోలో సమితి కార్యక్రమాల నిర్వహణకు తమ విమానాలను సరఫరా చేస్తామని అమెరికా, బ్రిటన్, డెన్మార్కులు ప్రకటించాయి.

కటాంగాలో ప్రజావాక్య సేకరణ

కటాంగాను కాంగో కేంద్ర ప్రభుత్వం బలవంతం చేయాలా లేదా అనే విషయమై కటాంగాలో ప్రజావాక్యసేకరణను అమలు జరుపడానికి కాంగో కేంద్ర ప్రభుత్వం సిద్ధమే నని కాంగో కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి శ్రీ జోసెఫ్ ఇలియో వెల్లడించారు. విదేశాల మద్దతు మీదనే త్షోంబేకు బలము జడి లే దన్నారు.

బ్రిటన్ ప్రభుత్వం తన సానుభూతిని మోయిషే త్షోంబే పైపున ఉంచిందనీ, ఇది క్షమించరాని దోషమనీ అన్నారు.

బ్రిటన్ మాటలకూ చేతలకూ తేడా

బ్రిటన్ కాంగో ఏకీకరణకు బలపరుస్తున్నదిగా అని ఒక బ్రిటన్ ప్రతికా విలేఖరి లడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ ఇలియో, కాంగో ఏకీకరణ విషయంలో బ్రిటన్ విధానం మాటలతో అనుకూలంగానూ, చేతలతో వ్యతిరేకంగానూ ఉన్నదని అన్నారు.

భారతదేశాన్నుంచి కాంగోకు సైనిక బృందం

కాంగోలో సమితి సైన్యాలకు సైనిక సలహా ఇవ్వడానికి భారత సైనిక బృందం ఒకటి కాంగోకు వెళ్ళింది.

యుద్ధ విమానాల సహాయం కోసం సమితి చేసిన విజ్ఞప్తికి సమాధానంగా భారత ప్రభుత్వం ఈ పరిశీలక బృందాన్ని పంపించింది.

ఈ బృందం కాంగోలోని సమితికి కావలసిన విమానాల ఆవశ్యకతల్నీ, ఈ విమానాల రకాలనూ, సంఖ్యనూ, ఇవి వినియోగడానికి గల వసతులనూ పరిశీలించి భారత ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పిస్తుంది. దానిపై భారత ప్రభుత్వం ఒక నిశ్చయానికి వస్తుంది.

14 యుద్ధ విమానాలు

ఎథియోపియా, స్వీడన్ భారత్ దేశాల నుండి మొత్తం 14 యుద్ధ విమానాలు త్వరలో సమితి తరపున కాంగోకు రానున్నాయనీ, కాంగోలోని సమితి సైన్యాధిపతి జనరల్ సీన్‌మాక్వీన్ తెలియ జేశాడు.

ఇందులో స్వీడన్ నుండి నాలుగు లాన్సెన్ (కరవాలం) యుద్ధ విమానాలూ, ఎథియోపియా నుండి నాలుగు శాబ్‌జెట్ యుద్ధ విమానాలువచ్చే నారం లియోపోల్డ్‌విల్‌కి వస్తాయని అన్నారు.

అమెరికా సమితికి బదులు ఇస్తున్న నాలుగు రవాణా విమానాల మూలంగా సమితి రవాణాలు సురక్షితంగా సాగుతాయని అన్నారు.

కటాంగాలో యుద్ధం ప్రారంభం కాకమునుపు యుద్ధ విమానాల కోసం తాను సమితికి విజ్ఞప్తి చేశానని, అయితే సమితి అధికారులు తన విజ్ఞప్తిని అంగీకరించలేదని జనరల్ సీన్‌మాక్వీన్ వెల్లడించారు.

యుద్ధ విరమణ అమలుకై ఏర్పాటు చేసే సంయుక్త సంఘంలో సమితి తరపున రెండవ సభ్యుడుగా కర్నల్ ఆండ్రెస్ జెల్‌గ్రెన్ ఉంటారని నేడు సమితి అధికారులు ప్రకటించారు.

క్రితంలో కాంగో కేంద్ర ప్రభుత్వం సంబంధాలు కలిగిఉండి, తరువాత ఆసంబంధాలు విచ్ఛిన్నమైన రష్యా తదితర దేశాలు తిరిగి కాంగోసంబంధాలు నెరిపేల్చుకోడానికై కాంగో ఆధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కసవూబు అనుమతి పొందవలసి ఉంటుందని నేడు కాంగో ప్రభుత్వం తెలియజేసింది.

ఈ విషయాన్ని కాంగో ప్రభుత్వం రష్యా, జెకోస్లొవేకియా, పోలెండ్, అరబ్ రిపబ్లిక్, మాలిదేశాలకు తెలియజేసింది.

వందలాది బెల్జియం జాతీయులు కటాంగా నుండి ఉత్తర రొడీషియాలోనికి దాటుకొంటున్నారనీ, అక్కడి నుండి వీరిని విమానాలలో బెల్జియానికి చేరవేస్తారని లొడీషియా ప్రభుత్వోద్యోగి ఒకరు తెలిపారు.

ప్రస్తుతం కటాంగాలో నక్కిఉన్న 200 మంది విదేశీ సైనికోద్యోగులను కటాంగానుండి బహిష్కరించే విషయంలో సమితి ప్రయత్నాలు ఏమాత్రం నడిలించబోదని నిన్న రాత్రి ఒక సమితి ఉద్యోగి వెల్లడించారు.

త్షోంబేతో సమితి కుదుర్చుకొన్న యుద్ధ విరమణ ఒడంబడిక ప్రాంతియమైన ఒక సైనిక ఒడంబడిక మాత్రమే నని భద్రతా మండలి తీర్మానానికి లోబడిఉండే ఈ ఒడంబడికను కుదుర్చుకొన్నారనికూడా చెప్పారు.

కటాంగా ప్రభుత్వం సమితితో సామరస్యం కలిగి ప్రవర్తించాలంటే, క్రితం జరిపిన సమితి దురాక్రమణ చర్యలకు కారకులైన వారిని శిక్షించి తీరాలని మోయిషే త్షోంబే చెప్పారు.

భారత సైన్యంపై చేసే ఆరోపణల ఖండన

కటాంగాలో సమితి భారత సైన్యాలు నాటా క్రూరకర్మలకు ఒడిగట్టాయంటూ చేసే ఆరోపణలు విరాధారాలనీ, అభూతకల్పనలనీ కాంగోలోని సమితి సర్వ సైన్యాధిపతి జనరల్ సీన్ మాక్వీన్ వెల్లడించారు.

కటాంగా సాయుధదళాల దాడులకు ప్రతిగా సమితి భారత సైనికులు చర్యలు తీసుకోవడం జరిగిందనీ, ఫలితంగా కొందరు మరణించారనీ, దీన్ని క్రూరకర్మగా ఆరోపించడం సరికాదనీ అన్నారు.

కటాంగా సాయుధదళాలు నిరంతరాయంగా కాల్పులు జరుపుతూ ఉండినప్పటికీ సమితి సైనికులు ఎంతో సహనం వహించి మెలిగారనీ, ఈ విషయంలో భారత గూర్ఖా సైనికులు చూపిన ధీరత్వ నిజంగా ప్రశంసనీయమైనదనీ, వీరు రక్తపాత రహిత యుద్ధాన్ని విరాకరించి ఎంతో ఓర్పు చూపించారనీ అన్నారు.

ఈ విధంగా యుద్ధం మూలంగా ఎంతో మంది కాంగో జాతీయులు మరణించడం వలన వచ్చినందుకు తాము చాలా విచారిస్తున్నామని అన్నారు.

కటాంగా ప్రజలు ఎంత తుపాకులను కాల్చినా, ఎన్ని దాడులు జరిపినా, సమితి సైనికులు తమ ఆయుధాలోని కేంద్రాలనుండి కొంచెం కూడా వెనుకంజవేయురోజని, కటాంగా యుద్ధ విమానం కొనసాగించిన బాంబుల దాడుల మూలంగానే పిరికి కొంత సంకటం కలిగిందనీ అన్నారు.

కటాంగా పాయుధదళాలు సమితి సైన్యాలను ఎదిరించడానికి ముఖ్య కారణం అంతకు ముందు సమితిని లోగి ఉండిన 104 గురు ఎథియోపియా సైనికోద్యోగులనీని కూడా సమితి సేన పరిశోధకశాఖ ముఖ్యోద్యోగి కర్నల్ బ్రోచ్ ఎగ్గే చెప్పారు.

కటాంగా రేడియో కేంద్రంపట్ల చని పోయిన కటాంగా సాయుధ సైనికులను సమితి సైనికులు ఖాట్టారనే వాదం నిజం కాదనీ, కటాంగా సాయుధదళాల కాల్పుల వల్లనే వారు మరణించారనీ అన్నారు.

ఎలిసబెత్‌విల్ హాస్పిటల్‌వద్ద సమితి సైనికులు ఒక రెడ్‌క్రాస్ అంబ్యులెన్స్ కారుపై కాల్పులు జరిపారనే విషయం తమకు తెలియదనీ, శ్వేత జాతీయులు కొందరు కూర్చొని బాజాకులు కాలుస్తూ వచ్చిన ఒక ఆంబ్యులెన్స్ కారును మాత్రం సమితి సైనికులు ధ్వంసం చేశారనీ సమితి సైన్యాధిపతి జనరల్ సీన్ మాక్వీన్ చెప్పారు.

ఆసుపత్రులపై సమితి సైనికులు మరతుపాకులను వెలక్కాల్పారనే ఆరోపణకు జవాబిస్తూ అవి ఆసుపత్రులని తెలియక సమితి సైనికులు అలా చేసిఉండవచ్చుననీ, అవి ఆసుపత్రులని తెలిసిన వెంటనే మరతుపాకులను అక్కడినుండి తీసివేసి ఉంటారని చెప్పారు.

ఎలిసబెత్‌విల్‌నుండి లియోపోల్డ్‌విల్‌కి పంపిన సైనికేతర ఖైదీల చేతులను వెనుకకు విరిచి కట్టి పంపారనే ఆరోపణకు సమాధానమిస్తూ, ఈ ఖైదీలను లియోపోల్డ్‌విల్‌కి పంపించే బాధ్యతను భారత సైనికులకు అప్పజెప్పడం జరిగిందనీ, ఖైదీల చేతులను వెనుకకు విరిచికట్టడం వారి మామూలు పద్ధతి అయి ఉండవచ్చుననీ అన్నారు.

సమితి భారత సైనికులను గురించి పాశ్చాత్య వార్తాసంస్థలు చేస్తున్న ప్రచారం చేస్తున్న నీలాపనిందలను జనరల్ మాక్వీన్ నిశితంగా నిమర్శించారు.

కటాంగా యుద్ధంలో సమితి భారత సైన్యాలు ఎంతో క్రమశిక్షణ కలిగి, చాలా సంయమ పద్ధతితో ప్రవర్తించాయని అన్నారు. ఎలిసబెత్‌విల్‌లోని పోస్టాఫీసువద్ద, రేడియో కేంద్రాలను స్వాధీనం చేసుకోవడం చిన్న విషయాలు కావు, ఎంతో ఉద్వేగభరిత మైన కార్యాలయాల్లో, దాడులయినా, సమితి భారత సైనికులు సంయమనం చేసుకోగలిగారనీ, ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తించారని అన్నారు. భారత గూర్ఖా సైనికులు ఒక రెడ్‌క్రాస్ సంస్థ వ్యక్తిపై కాల్పులు జరిపారనే ఆరోపణ నిజం కాదని అన్నారు. ఈ రెడ్‌క్రాస్ చిహ్నాలుగల కారులో వెళ్ళుతూ సైనికోద్యోగులు ఉండినారనీ వీరి సమితి బద్దాందు సైనిక శకటంపై కాల్పులు జరిపి, అందులోని సమితి సిబ్బందిని చంపారనీ అన్నారు.

కటాంగాలోని బెల్జియం జాతీయులైన ఇద్దరు డాక్టర్లూ, ఒక ఫాదరీ ఆయుధాలు ధరించి సమితి ఆయుధాలతో ప్రవేశించి పట్టుబడినారని తెలుస్తోంది. ఈ ఫాదరీ ఏ జాతీయుడో వెల్లడించలేదు.

కాంగోలోని పాకిస్తానీ సైనికులందరూ సురక్షితంగా ఉన్నారని కరాచీలో నేడు ప్రకటించారు.

శ్రీ రస్క్‌తో శ్రీ మానన్ చర్చ

ఏమితి, సెప్టెంబరు 24—భారత రక్షణ శాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్‌తో 40 నిమిషాలు సేపు చర్చించారు.

ఈరువురూ వారి చర్చలు సంతృప్తికరంగా, ఫలించినట్లు సూచించినా, చర్చించిన విషయాలను మాత్రం వెల్లడించడానికి వ్యాఖ్య చేయడం లేదు.

పాఠ్యపుస్తకాలు జాతీయం చేయాలి

(1 వ పేజీ తరువాయి)

సెకండరీ విద్యకు చేరటానికి వచ్చే విద్యార్థుల సంఖ్య అనితరంగా పెరిగిపోవటం వల్ల, సంఖ్య పెరిగిపోవటంవల్ల విద్యా ప్రమాణాలు పడిపోయే అవకాశాన్ని అతికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

ఎన్నో సంవత్సరం పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు యస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు ముందుపు అరవఫారం పూర్తిచేసిన వారికి చేస్తున్న ప్రాతిపదికపైనే జరపాలి. కళాశాల ప్రవేశానికి విశ్వవిద్యాలయాలు నియమించిన అర్హతలకు ప్రమాణాలకు నిలువ గలిగిన విద్యార్థులకు, 'జనరల్ సెకండరీ ఎడ్యుకేషన్ సర్టిఫికేటు' లాంటి డిటో ఇచ్చి, ఆ ప్రమాణానికి రానివారందరకూ మామూలు యస్. యస్. ఎల్. సి. సర్టిఫికేట్లు ఇయ్యాలి. ఇలా యియ్యటంలో, పైకి ఈర్కే పేరుమార్చినట్లు కనబడ్డా, విద్యా ప్రమాణాల పుర్తికి ప్రాతిపదిక ఒకటి ఏర్పడుతుంది.

1962—'63 విద్యా సంవత్సర అనంతరం, ఒక కొత్త ప్రాథమిక విద్యా పరీక్షను" ప్రవేశ పెట్టాలి. ఈ పరీక్ష ఏడవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులందరకూ, అన్ని విద్యా మండలాలలోనూ (జిల్లాల్లోనూ) ప్రతి సెకండరీ పాఠశాలల్లోను జరపాలి. (రాష్ట్ర వ్యాప్తమై పరీక్షకు దీనికితోడ ఉంటుంది.) ఈ పరీక్ష ఫలితాలమబట్టి జిల్లాలోని సెకండరీ పాఠశాలన్నింటిలో పై తరగతిలో చేర్చుకోవడానికి జిల్లాలో నియమించుకొన్న కనీస అర్హత పుచ్చుకొనివారికందరికీ "ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సర్టిఫికేటు" అనూ, ఆ అర్హత లేని వారికి ఎలిమెంటరీ స్కూలు లీవింగ్ సర్టిఫికేట్లనూ ఇయ్యాలి. ఆ తర్వాత పథకం ప్రకారం పరిగ్గా అంచనా వేసుకుని ఒక సెకండరీ పాఠశాలలో, లోట్లున్నచోటుల ఇప్పటికైనా మెరుగైన ఉపాధ్యాయులనూ, మెరుగైన బోధనా పరికరాలనూ సమకూర్చు కునేందుకు చూడాలి.

తృతీయ ప్రణాళిక అయిదు సంవత్సరాలలో ఈ పథకం పరిగ్గా నిర్వహించుకొని పూర్తిచేయగల్గితేనే విద్యా ప్రమాణాలు ఏమాత్రమైనా పెరుగగల అవకాశం అంటూ ఉంటుంది. ఎనిమిదవ తరగతితో చేర్చుకునేందుకు "ఎలిమెంటరీ ఎడుకేషన్ సర్టిఫికెట్టు" విధిగా ఉండేట్లు చూడాలి.

"సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికెట్టు", "ఎలిమెంటరీ స్కూలు లీవింగ్ సర్టిఫికెట్టు" క్రింది తరగతి ఆయా ఉద్యోగ శ్రేణులకు కనీస అర్హతలుగా పరిగణించటం అత్యవసరం. అందుకు అవకాశం కల్పించాలి.

మూడవ ప్రణాళికా కాలంలో, ఎక్కువ వృత్తి విద్యల శిక్షణ యిచ్చే పాఠశాలను ఎక్కువగా ప్రారంభించి ఎలిమెంటరీ, సెకండరీస్కూలు లీవింగ్ సర్టిఫికేట్లు కల వారికి వాటిలో ప్రవేశావకాశం కల్పించాలి.

ఇదే శిక్కలను ప్రాథమిక విద్య పరీక్ష కూడా స్థానిక ప్రాథమిక పాఠశాలలో పిల్లు స్థాండర్డు పూర్తిచేసిన బాలలకు ఏర్పరిచి, స్కూలు సర్టిఫికెట్లు, అవసరంచేసి ప్రాథమిక పరీక్షల్లో నెగ్గిన వారినే ఆరవ తరగతిలో చేర్చుకోవాలి.

ప్రీ యూనివర్శిటీ తరగతులు కళాశాలల్లో ఇంకా కొన్నాళ్లు పడపటం వల్ల ఈ కోర్సు పుంటలనూ మానటమూ నిర్ణయించుకునేందుకు కొంత వ్యవధిఅంటూ ఉంటుంది. ఇని ప్రస్తుతానికి ఇలాగే ఉండాలి."

బుడాపెస్ట్‌లో శ్రీ మొరార్జిదేశాయ్

బుడాపెస్ట్, సెప్టెంబరు 24—ప్రస్తుతం హంగరీలో ఉన్న భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న హంగరీ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ కాపోష్ ఫ్యర్కాష్‌ను కలుసుకున్నారు.

హంగరీ ఆర్థికశాఖ మొదటి ఉపమంత్రి, బుడాపెస్ట్‌లోని భారత రాయబారి శ్రీ సుబిమల్ దత్, నిలువాదారుడు శ్రీ బి. కె. నుసాంద్ కూడా ఆ సమయంలో హాజరైనారు.

తర్వాత శ్రీ మొరార్జీ దేశాయ్ బాలలవ్ నరస్సు ఒడ్డుపగల ఆరోగ్య మందిరం నిర్మించారు. లోగడ ఒకసారి రవీంద్రనాథ్ టాగూర్ ఆ మందిరంలో నివసించారు. ఆయన నాటిన చెట్టును కూడా ఆర్థికమంత్రి చూచారు.

హంగరీ ప్రధానితో భేటీ

బుడాపెస్ట్, సెప్టెంబరు 23—భారత ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఉదయం హంగరీ ప్రధాని జానోస్ కాదర్‌ను కలుసుకున్నారు. శ్రీ దేశాయ్ వెంబడి భారత రాయబారి శ్రీ సుబిమల్‌దత్, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కె. నుసాంద్ కూడా వెళ్ళారు.

ఆర్థిక మంత్రి తర్వాత "క్లెమెంట్ గాట్‌వాల్డ్" విద్యుత్ పరికరాల కర్మాగారం సందర్శించారు. కాశ్మీర్‌లో నెలకొల్పదలచిన విద్యుత్ కేంద్రానికి ఈ కర్మాగారంలో యంత్రాలు తయారు చేస్తున్నారు.

హంగరీ ప్రభుత్వ ఆహ్వానంపై శ్రీ మొరార్జీ దేశాయ్ గురువారం ఢక్కడికి వచ్చారు.

నైరోబీలో పరిస్థితుల తీవ్రత

నైరోబీ, సెప్టెంబరు 24—కెన్యా ఆఫ్రికా జాతీయపక్షం ఉపాధ్యక్షుడు శ్రీ ఒడింగాపై విన్న హత్యాప్రయత్నం జరిగినప్పటి నుండి ఢక్కడి పరిస్థితులు తీవ్రత సహించాయని తెలుస్తోంది.

శ్రీ ఒడింగాను నేడు ఆసుపత్రినుండి విడుదలచేసిన కొద్ది సేపటికే కానూ—కాదూ పక్షాల మద్దతుదారులు కానూ కార్యాలయం ముందర ఘర్షణ పడ్డారు. అయితే పోలీసులను చూసిన వెంటనే పారిపోయారు.

పరదబాధితులకు శక్తివంచన లేకుండా సహాయం చేయండి

ప్రధాని జాతీయ సహాయక నిధికి

విరివిగా విరాళా లివ్వండి

మీ విరాళాలను : కార్యదర్శి, ప్రధాని జాతీయ సహాయకనిధి, ప్రధాన మంత్రి సెక్రటేరియట్, సౌత్ బ్లాక్, న్యూఢిల్లీ, అనే చిరునామాకు పంపించండి. మీరు పంపే చెక్కు-ల మీద "ప్రధాని జాతీయ సహాయక నిధికి చెల్లించవలెను." అని వ్రాయండి.

దక్షిణ రైల్వే

1961 అక్టోబరు 1 నుండి రైలు సర్వీసులోని పునర్విమర్శలు

1961 అక్టోబరు 1 నుండి రైలుబండ్ల వేళల పునర్విమర్శను ప్రత్యేకముగా ప్రకటించినదానితోపాటు చాల ముఖ్యమయిన **మార్పులుగల** ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర పాసింజరు రైళ్ళు వివరములు యీ క్రింది తెలుపబడియున్నది.

I. ప్రవేశపెట్టబడిన రైలుబండ్లు

బ్రాడ్‌గేజి

రైలు నెం. & వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
		గం. ని.		గం. ని.
75 విజయవాడ—వాల్తేరు పాసింజరు	విజయవాడ	17—45	వాల్తేరు	08—15
76 వాల్తేరు—విజయవాడ పాసింజరు	వాల్తేరు	18—00	విజయవాడ	08—45

II. పొడిగింపబడిన రైలుబండ్లు

బ్రాడ్‌గేజి

రైలు నెం. & వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
		గం. ని.		గం. ని.
423 విడదవోలు—రాజమండ్రి పాసింజరు	విడదవోలు	05—45	కాకినాడ పోర్టు	10—25

III. రద్దుచేయబడిన రైలుబండ్లు

బ్రాడ్‌గేజి

రైలు నెం. & వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
		గం. ని.		గం. ని.
77 మద్రాసు—వాల్తేరు పార్శిల్ పాసింజరు	విజయవాడ	17—45	వాల్తేరు	11—45
78 వాల్తేరు—మద్రాసు పార్శిల్ పాసింజరు	వాల్తేరు	23—45	విజయవాడ	14—05
419 విజయవాడ—కాకినాడ పాసింజరు	రాజమండ్రి	07—20	కాకినాడ పోర్టు	10—25

IV. క్రొత్తగా రైలు ఆగు స్టేషనులు

బ్రాడ్‌గేజి

రైలు నెం. & వివరము	స్టేషన్
47 హైదరాబాద్—పూరి పాస్ట్ పాసింజరు	సీతాంపేట రోడ్డు
71 మద్రాసు—వాల్తేరు పాసింజరు 72 వాల్తేరు—మద్రాసు పాసింజరు	కొండకోట
78 విజయవాడ—మద్రాసు పార్శిల్ పాసింజరు	అల్లూరు రోడ్

V. మార్పు చేయబడిన వేళలు

రైలు నం. & పేరు	స్టేషన్	పోక	స్టేషన్	రాక
		గం. ని.		గం. ని.
బ్రాడ్‌గేజి				
74 కాకినాడ—పిఠాపురం పాసింజరు	కాకినాడ పోర్టు	04—30	పిఠాపురం	23—15
79 తేనిగుంట—విజయవాడ పాసింజరు	తెనిగుంట	12—05	విజయవాడ	02—45
419 విజయవాడ—రాజమండ్రి పాసింజరు	విజయవాడ	03—00	రాజమండ్రి	09—05
423 విడదవోలు—కాకినాడ పాసింజరు	విడదవోలు	05—45	కాకినాడ

బొమ్మనముద్రం సమితి మేళా ఉత్సవాలలో "కాలచక్రము" నాటికలో ప్రథమ బహుమతి పొందిన నటుడు శ్రీ పి. సి. కృష్ణారెడ్డి

ఆటో-రిక్షా టాక్సీ రేట్లు నిర్ణయం

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 23—రాష్ట్ర మంతటా ఏమోదు పొందిన ఆటో-రిక్షాల టాక్సీల రేట్లను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఒక ప్రకటన చేసినది.

ఈ క్రింది ధరలను నిశ్చయించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రవాణా ఉద్యోగులకు ఉత్తరువులు జారీచేసినది.

ఆటో రిక్షాలు:—మైలుకు లేక 1.6 కిలో మీటర్లకు 25 వయాస్తైసలు. కనిష్ఠ మయిన రేటు 37 వయాస్తైసలు. వేచి ఉండటానికి ప్రతి ఐదు నిమిషాలకూ 6 వయాస్తైసలు.

ఫయట్, స్టాండర్డ్, హిల్మాన్, హిందూస్తాన్, లాండ్‌మాస్టర్, హిందూస్తాన్ ఎంబాసడర్ వంటి చిన్న (బేబీ) టాక్సీలు: ఒక మైలుకు లేక 1.61 కిలో మీటర్లకు 50 వయాస్తైసలు. కనిష్ఠమయిన రేటు 63 వయాస్తైసలు. వేచి ఉండటానికి ప్రతి 5 నిమిషాలకూ 13 వయాస్తైసలు.

ఫోర్డ్, స్కీమాత్ మొదలయిన పెద్ద టాక్సీలు స్టేషన్ వాగన్‌లు:—(1) నగరాలు, పట్టణాలలో పురపాలక ప్రాంతాలలో—(ఎ) పెద్ద టాక్సీలు: మైలుకు లేక 1.61 కిలోమీటర్లకు 63 వయాస్తైసలు. కనిష్ఠమయిన రేటు రు. 1. వేచి ఉండటానికి ప్రతి ఐదు నిమిషాలకూ 13 వయాస్తైసలు వంతున (బి) స్టేషన్ వాగన్లు— మైలుకు లేక 1.61 కిలోమీటర్లకు 75 వయాస్తైసలు. కనిష్ఠమయిన రేటు రు. 1. వేచి ఉండటానికి ప్రతి ఐదునిమిషాలకు 13 వయాస్తైసలు వంతున. (2) పురపాలక, పట్టణాలు-మినహాయించిన ప్రాంతాలలో (ఎ) పెద్ద టాక్సీలు: మైలుకు లేక 1.61 కిలోమీటర్లకు 75 వయాస్తైసలు. కనిష్ఠమయిన రేటు రు. 1—50. వేచి ఉండటానికి లోబడకు రు. 12—50 మించకుండా గంటకు రు. 1—50 వంతున. (బి) స్టేషన్ వేగన్లు మైలుకు లేక 1.61 కిలోమీటర్లకు రు. 1—25. కనిష్ఠమయిన రేటు రు. 1—50 వేచి ఉండటానికి లోబడకు రు. 12—50 మించకుండా గంటకు రు. 1—50 వంతున.

వేచి ఉండవలసిన కాలం గంటకంటే తక్కువ అయిన పక్షంలో ప్రతి ఐదు నిమిషాలకూ 13 వయాస్తైసల వంతున.

మూడు రకాల టాక్సీలలోనూ సామాన్లకు రేటు—బండికి 13 వయాస్తైసల వంతున.

ఆళ్లగడ్డ తాలూకా పంటలకు నష్టం

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 21—ఆళ్లగడ్డ తాలూకాలో వర్షాలులేక పైర్లు దెబ్బ తింటున్నాయి. వేరుశనగపైరుకు అగ్ని మండలపు తెగులు తగిలి పంటబలం తగ్గు తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఇక వారంలోజులో రాకపోతే పైర్లు ఎండిపోవటమే మన్నదంటున్నారు. కర్నూలు కడప కాలువ క్రింద నీరు తగినంత సరఫరా కావడంలేదు. ఈ పరిస్థితి వారం రోజుల్లోకితం జరిగింది. తిరిగి ఈఁతాటి పరిస్థితి ఏర్పడితే బాధ పెరుగుతుంది.

కడివేడు బంజర్ల పంపిణీ

గూడూరు, సెప్టెంబరు 21—నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ముహమ్మద్ ముజ్‌తాబుల్ హక్, వాలికెడ్డిపాలెం పంచాయతీ సమితికి చెందిన కడివేడు గ్రామంలో 44 ఎకరాల 15 సెంట్ల ప్రభుత్వ బంజరు భూములకు, భూములులేని హరిజనులు, వెనుకబడిన జాతులకు చెందిన 15 మందికి పట్టాలను యిచ్చారు.

గూడూరు తహసీలుదారు శ్రీ ఎన్. వాగ్ భూషణరావు మాట్లాడుతూ పట్టాలు పొందిన వారు 3 సంవత్సరాలవరకూ భూమి చెల్లించ నక్కరలేదు. అయితే విద్య పన్ను మాత్రం చెల్లించవలసి ఉంటుందని అన్నారు. గూడూరు తాలూకాలో 1200 ఎకరాలకు పైబడిన బంజరు భూములను 600 మందికి త్వరలో ఇవ్వనున్నామని చెప్పారు. (మ. వి)

నగరిలో దోమలు, కోతులు

నగరి, సెప్టెంబర్ 23—నగరిలో దోమల బాధ పైరిగింది. ప్రతి రోజూ వర్షాలు పడ డంవల్ల వీధుల్లో మురికినీరు పోవడానికి వీలు లేక్కుండా గుంతలు ఆళ్ళంగా వున్నాయి.

ప్రాంతం మలేరియాకు పుట్టి యతిలో మలేరియా నిర్మూలన

సంఖ్య పెరిగింది. పగటివూట కొద్ది, రాత్రివూట దోమలబాధ. గత మాసాలంచి పంచాయతీ సమా ఏర్పాటు కాలేదు. (మ. వి.)

రాష్ట్ర ఔషధ కర్మాగార నూతన కార్యక్రమం

రాష్ట్రప్రభుత్వ అంగీకారం

హైదరాబాదు, సెప్టెంబరు 22—నవత్ నగర్‌లో నిర్మించనున్న ఔషధాల కర్మాగారంపై రాష్ట్ర నివుణుల సలహాలకు మాతవ కార్య క్రమాన్ని అమలుజరుపడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పురుషోత్తందాస్ తెలియ జేశారు. ఔషధ కర్మాగారంలో విడివడే విషద్రవాన్ని అంబర్‌పేట వద్ద నిల్వ వుంచాలని భదివరలో రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్య క్రమాన్ని తయారుచేసింది. ఈ విధంగా కాకుండా పై విషద్రవార్థాలను ప్రత్యేకంగా నిల్వ వుంచి, కాల్చివేయాలని రష్యా నివుణులు సూచించారు. పై సూచనల ప్రకారం ఒక మాతవ కార్యక్రమం అమలుజరుప వలసి వచ్చింది. అంబర్‌పేట వద్ద భూ గర్భంలో పాతిపెట్టే విధానం చాలా వ్యయం గానూ, అపాయకరమైనదని రష్యా నివుణులు తెలియజేసిన విషయం పాఠకులకు విదితమే.

కందిగోవుల హత్యానేరం

తాడిపత్రి, సెప్టెంబరు 22—జుడిషియల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఇ. రంగారెడ్డి కందిగోవుల హత్యానేరం విచారించి 6 గురిని సెషన్సు విచారణకు పంపారు. ముద్దాయిలు పెద్ద నాగిరెడ్డి, చెంచు రామిరెడ్డి, చింతా వెంకటనరసింహారెడ్డి, చింతా భీవరామిరెడ్డి, చింతా కొండారెడ్డి, దేవగుడి రామిరెడ్డి, జమ్మల మడుగు తాలూకా పాట్నపాడు గ్రామానికి చెందినవారు.

నేరారోపకుల కథనం:—ఒకటవ ముద్దాయి అయిన పెద్ద నాగిరెడ్డికి చనిపోయిన వ్యక్తి (కందిగోపుల (గ్రామం) శ్రీ ఎం. చిన్ననారాయణ రెడ్డికి మధ్య భూముల విషయం తకరారు ఉన్నది. ఫిబ్రవరి 5వ కందిగోపుల గ్రామంలో పై ఆరుగురూ తుపాకులతో కాల్చినారు. ఆ కాల్పుల వల్ల శ్రీ చిన్ననారాయణరెడ్డి శ్రీ లక్ష్మీరెడ్డి చనిపోయినారు. పోలీసు ఇన్‌స్పెక్షన్ తరువున ఆసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గోపీనాథ్, వారికి సహాయంగా శ్రీ జి. సామిరెడ్డి, ముద్దాయిల తరువున బళ్లారి శ్రీ తిరుమలరావు, వారికి సహాయంగా శ్రీ డి. లక్ష్మన్న పక్షాన, శ్రీ వేదవ్యాసాచార్లు వాదించారు.

అనంతపురంలో వానలకై ప్రార్థన

అనంతపురం, సెప్టెంబరు 22—అనంత పురం జిల్లాకు సత్వరమే వర్షాభి ప్రసాదిం చమని భగవానుని జిల్లాలో అనేకచోట్ల ప్రార్థించారు.

చతుర్మాస్యవ్రతానికి ఛళ్ళకి శ్రీ కుడలి శంకరాచార్య శ్రీ సచ్చిదానంద శంకరభారతీ స్వామి మొన్న శ్రీ కాటివీశ్వరాలయంలో చండీహోమం, సత్యనారాయణవ్రతం, చండీ పూజా చేశారు. వేదపారాయణం జరిగింది.

హిందూపురంలో 24 మంది వేద పండితులు నగరేశ్వరస్వామి ఆలయంలో సహస్రఘటాభిషేకం, వేదపారాయణ, రామ జపం చేశారు.

అనేక గ్రామాలలో వరుణపూజ చేశారు.

కొత్తచెరువు సమితి అభివృద్ధి

కొత్తచెరువు, సెప్టెంబర్ 23—కొత్త చెరువు పంచాయతీ సమితిలో గత మాసం ఈ క్రింది కార్యక్రమాలు పడిపినట్లు ప్రక టిస్తున్నారు: ఇంటింటికీ వెళ్ళి ప్రాథమిక పాఠశాలలో చేర్చడానికి బాలలను తీసుకువచ్చి, తల్లితండ్రుల సహకారాన్ని సంపాదించారు. పెదపల్లిలో ప్రాథమిక పాఠశాలను నిర్మించారు. లోచెర్ల, కొత్తచెరువులలో పాఠశాల భవనాలు కట్టిస్తున్నారు. కొన్ని గ్రామాలలో ఈ భవనాల నిర్మాణానికి సగం ఖర్చు భరించుకోలేక మూడు వంతుల విరాళం సమాజ వికాస విధులలో పంచి తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఇక వారంలోజులో రాకపోతే పైర్లు ఎండిపోవటమే మన్నదంటున్నారు. కర్నూలు కడప కాలువ క్రింద నీరు తగినంత సరఫరా కావడంలేదు. ఈ పరిస్థితి వారం రోజుల్లోకితం జరిగింది. తిరిగి ఈఁతాటి పరిస్థితి ఏర్పడితే బాధ పెరుగుతుంది.



ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇటీవల పుత్తూరు పంచాయతీ సమితిలోని రామచంద్రా పురం గ్రామంలో మాతా శిశు సంరక్షణ కేంద్రానికి శంకుస్థాపన జరిపినప్పుడు -



తిరుపతి శ్రీ వేంకటేశ్వర నాట్యకళా పరిషత్‌వారు ఇటీవల జరిపిన నాటక పోటీలలో తిరుపతి నవ్యకళా సమితివారు. "సామ్రాట్ చంద్రగుప్త" నాటకం ప్రదర్శించి ద్వితీయ బహుమతి పొందారు. కూర్చున్నవారు: ఎడమనుంచి వి. యస్. నాగరాజ్, ఎం. సత్యనారాయణ, కె. భాస్కర్‌రెడ్డి, జకరీయాస్, ఎ. కృష్ణమూర్తి, ఆర్. వి. సుబ్బయ్య. నిలుచుకొన్నవారు: ఎం. రామమూర్తి, టి. త్యాగరాజయ్య, ఎం. ఆనందం, ఎల్. చెంగయ్య

1961 ఆగస్టు కంపెనీల నివేదిక

హైదరాబాదు, సెప్టెంబరు 23—రాష్ట్రంలో 1961 ఆగస్టు నెలలో రూ. 450 వేలు పెట్టుబడితో రెండు వర్తక సంస్థలు (పబ్లిక్ కంపెనీలు) ఏమోదు అయినాయి. ఇదే నెలలో తెనాలి శ్రీ వేంక టేశ్వర బియ్యపు మిల్లు, హిందూపూర్ శాక మానేలు, నూనె ఉద్ది అనే రెండు ప్రభుత్వ సంస్థలు (పబ్లిక్ కంపెనీలు) మరిరెండు వర్తక సంస్థలను అమ్మివేశారు. "పెంపకందార్ల ఏగుమతులు వర్తక సమాఖ్య" అనే ఒక ప్రభుత్వ సంస్థ, మూడు వర్తక సంస్థల పేర్లను రిజిస్టరునుంచి తొలగించారు. "ఆహార కొవ్వుపదార్థాలు ఎరువులు"—అనే వర్తకసంస్థను మద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశారు.

ఆరు సంస్థలు వాటి డైరక్టర్లు అమ్మకం దార్లపై వ్యాయస్థానాలకు 11 ఫిర్యాదులు వచ్చాయి. లెక్కలు సరిగా భద్రపరచనందుకు ఒక కంపెనీ అమ్మకందారుకు రూ. 50 జరిమానా విధించారు.

ఆయుర్వేద విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

హైదరాబాదు, సెప్టెంబరు 24—ఇప్పుడు ఈ హైదరాబాదులో సమ్మెచేస్తున్న ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నిన్న కళాశాలనుండి బేగంపేటలోని ముఖ్యమంత్రి నివాసగృహం వరకూ నినాదాలుచేస్తూ ఊరేగింపులు చేశారు. ఈ ఊరేగింపును ఒక పెద్ద పోలీసు దళం అడ్డగించి, విద్యార్థి ప్రతినిధులను మాత్రం ముఖ్యమంత్రిని కలుసుకోవటానికి అనుమతి ఇచ్చారు. విద్యార్థుల కోర్కెలను గురించి ఒక విజ్ఞప్తి పత్రాన్ని ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. గుప్తాకు సమర్పించవలసిందిగా ముఖ్యమంత్రి హితవు చెప్పారు. ఈ విషయం కళాశాలకు సంబంధించిన450 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాకుండా సమ్మె చేస్తున్నారు.

ఆళ్లగడ్డలో మహిళా శిబిరం

ఆళ్ళగడ్డ, సెప్టెంబర్ 22—శ్రీ మల్లా రెడ్డి వేదనగరం పంచాయతీ సమితి ఆధ్వ ర్యాన ఆళ్ళగడ్డలో స్త్రీల గ్రామ సహాయకుల శిక్షణ శిబిరానికి శాసన సభ్యుడు శ్రీ పి. పి. తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బెల్లం స్త్రీ సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీమతి లక్ష్మీబాయమ్మ స్త్రీల విద్య అవసరాన్ని గురించి కుటీర పరిశ్రమలలో స్త్రీల కృషిని గురించి, స్త్రీ పురుషులకు భారత రాజ్యాంగంలోగల సమాన హక్కులను గురించి, శిశు పోషణ, సంతాన నిరోధక చర్యలను గురించి ప్రసం గించారు. సమితి స్త్రీ సాంఘిక సంక్షేమ శాఖాధికారి కుమారి ఈశ్వరమ్మ, పురోహి కుటుంబని కేంద్ర ఉపాధ్యాయిని శ్రీమతి శకుంతలమ్మ శిబిరాన్ని నిర్వహించారు. 50 మంది స్త్రీలు శిక్షణ పొందారు. సమితి అభివృద్ధి అధికారి శ్రీ పి. ప్రహ్లాద్, శ్రీమతి పి. వజ్రావతమ్మ, శ్రీమతి కె. లక్ష్మీదేవమ్మ శ్రీమతి యం. ఉమాదేవమ్మ తోడ్పడ్డారు.

విజయవాడ బియ్యపు వ్యాపారుల వర్గీకరణ

రైల్వేశాఖ విధానాలు సరికాదని హైకోర్టు ఆదేశం

హైదరాబాదు, సెప్టెంబరు 21—విజయ వాడ బియ్యపు వ్యాపారులలో మిల్లులున్న వ్యాపారులు, మిల్లులులేని వ్యాపారులని రెండు వర్గాలుగా విభజించి రైల్వేశాఖవారు వ్యాగన్ల పరపరా చేయడం సరికాదనీ, అందరు వ్యాపారులను సమానంగా చూడాలనీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు ఒక ఆదేశాన్ని విజయవాడలోని రైల్వే మూవ రించొండెంటుకు పంపారు.

రైలు వ్యాగన్లపై వ్యాపారులు చేస్తున్న పరభాస్తుంగు, మిల్లులున్నవారు లేనివారు అని రెండు విధాలుగా పరభాస్తులు వర్గీకరించి మిల్లులున్న వ్యాపారులకు మాత్రం 90శాతం వ్యాగన్లు కేటాయించడం జరుగుతున్నదనీ, వాస్తవానికి మిల్లులులేని వ్యాపారులే 90 శాతం బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారనీ, ఆటోమేటు వ్యాపారులకు శాతంమాత్రం వ్యాగన్లు కేటాయించడం జరుగుతున్నదనీ, ఆంధ్రమేమా విజయవాడ బియ్యపు వ్యాపారులు రిట్ పరభాస్తులు దాఖలు చేశారు.

భవిష్యత్తులో ఇటువంటి వర్గీకరణ పాక్షిక దృష్టితో లేకుండా లోగడ వలె అందరు వ్యాపారులను సమాన దృష్టితో చూడాలని న్యాయమూర్తి ఒక ఆదేశాన్ని రైల్వే అధికారికి పంపారు.

మంజీరా త్రాగునీటి పథకం

రూ. 16 లక్షలు విదేశీ మారకద్రవ్యం మంజూరు

హైదరాబాదు, సెప్టెంబరు 22—హైద రాబాదు నగరంవద్ద నిర్మిస్తున్న మంజీరా త్రాగు నీటి పథకానికి రూ. 16 లక్షల విలువగల విదేశీ మారక పనిముట్లు ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం సమ్మతించింది. ఈ పథకం 1963 అంతానికి ముగియుచున్నదని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. హైదరా బాదు నగరానికి పుష్కలంగా త్రాగునీరు సరఫరా చేయడమే ఈ పథక ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రప్రభుత్వం తృతీయ ప్రణాళికలో రూ. 2కోట్లు కేటా యించింది. మరి రెండు కోట్లు ధనం హైదరా బాదు నగర పాలక సంఘం లుప్తవలసి వుంది.

పిచ్చాటూరు సమితి ఉపాధ్యాయుల జీతాలు

పిచ్చాటూరు, సెప్టెంబర్ 23—పిచ్చా టూరు సమితి జూలై 1 వ ఏర్పడింది. ఇంత వరకూ ఉపాధ్యాయులకు జీతాలు రాకపోవ నసితి ఉపాధ్యాయ సంఘంవారు తెలుప్తు తున్నారు.

పులివెందులలో శతావధానం

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 21—కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్ సమావేశంలో పులివెందులలో శ్రీ సి. వి. సుబ్బన్న "శతావధానం చేశారు. శ్రీ గడియారం వేంకట శేషశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మ ప్రసం గిస్తూ చిన్న వయస్సునునే గొప్ప అవధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, కవితాశక్తిని ప్రదర్శిస్తూ యశస్సు నార్జించిన శతావధాని శ్రీ సుబ్బన్నను ఆశీర్వదించారు.

శ్రీ శాస్త్రి, శతావధాని పరిచయంచేస్తూ శతావధానమంటే కేవలం పాండిత్యం కాదనీ, కవిత్వం కాదనీ, పై శక్తులపై ఖుడి ఉన్నవుడే అది సాధ్యం కాగలదని అన్నారు. అష్టావధానం శతావధానం ప్రకృతులు తెలుగు వారిసొమ్ము అనీ, అన్యభాషలో ఈకుమంటి నిర్వ అనీ, కేవలం ఉద్యోగాభిలాషతో కాక, ఆంధ్ర జాతీయతలోని సాహిత్య సంపదను నిలబెట్ట డానికి తగిన ప్రోత్సాహం ప్రజలనుండి రావా లనీ, కవులు, పండితులు, ప్రజాహృదయాలలో స్థానం సంపాదించు కొవడం అవసరమనీ అన్నారు.

శ్రీ ఎల్. చెన్నారెడ్డి, శ్రీ చంద్రశేఖరశర్మ శతావధానిని గురించి ప్రశంసావాక్యాలు చెప్పారు. (మ. వి.)

తిరుపతి బ్రహ్మోత్సవాలకు 34,929 మంది యాత్రీకులు

హైదరాబాదు, సెప్టెంబరు 24—ఇటీవల జరిగిన తిరుపతి బ్రహ్మోత్సవాలకు 34,929 మంది యాత్రీకులు కాలినడకన తిరుమల కొండ ఎక్కారని రాష్ట్ర పోలీసుశాఖ సంబంధాల శాఖవారు చేసిరించిన సమాచారాన్ని బట్టి రెయిస్తూ ఉంది. ఈ బ్రహ్మోత్సవాల సంద ర్భంలో కాలినడకపై తిరుమలకు వెళ్లే యాత్రికులను లెక్కచేయడానికి ఆలిపిరి వద్ద పోలీసుశాఖవారు ఒక యాంత్రిక పరికరాన్ని అమర్చారు.

తాడిపత్రి ఉన్నతపాఠశాల

తాడిపత్రి, సెప్టెంబర్ 22—ఫురపాలక సంఘం ఉన్నత పాఠశాల, ఆంధ్ర హిందీ సాహిత్య సంగమం ప్రారంభోత్సవం శ్రీ హెచ్. కే. శ్రీనివాసరావు అధ్యక్షతను జరిగింది. హిందీ పండితుడు శ్రీ వి. చెన్నకేశవరెడ్డి స్వాగతం చెప్పారు.

అనంతపురం ప్రభుత్వ కళాశాల హిందీ అధ్యాపకుడు శ్రీ వసంతరావు జోషీ హిందీలో మాతాడుతు, తులసీదాసు, శ్రీమతి మహాదేవి వర్మ కవితా విశేషాలను గూర్చి హిందూమతాన్ని శ్రీ పూరదాసు, శ్రీ తులసీదాసు, పురుషుత్తరించిన తీరులను గూర్చి వివరించారు.

లభ్యక్షుడు హిందీరాజభాష లపి, విద్యా ర్థులు తప్పకహిందీని అభ్యసించవలెనపి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలలో భుమీదట హిందీ-భాషా జ్ఞానం కలవారికే పోటీ ప్రాతిపత్యం లభిస్తుం దపి అన్నారు. విద్యార్థి కార్యదర్శి శ్రీ సి. రంగ సామి వందనసల్పించారు. (మ. వి.)

సంపాదకునకు లేఖలు:

నయాపైసల వల్ల నష్టకష్టాలు

ఆర్యా,

నయాపైసలు వాలాచుజీలోనికి వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్న దైనందిన జీవితంలో ఈ పైసవల్ల కలుగు తున్న ఇబ్బందులు ఇంకా పూర్తిగా తొలగి పోలేదు. రైల్వే బుక్కింగు ఆఫీసు మొదలు కొని కూరగాయల మార్కెట్‌వరకు ఏర్పడు అవసరాలపై జరుపు జేరసారాల్లో ఈ పైస లతో కొన్ని కొన్ని చిక్కులు ఏర్పడి ప్రజలు పెక్కు కష్టనష్టాలకు గురియవటం జరుగు తోంది.

మార్కెట్‌లో శీరు వచ్చి మిరపదాయలు కొని పావలా ఇస్తే పండ్రెండు నయాపైస లను వెనక్కు ఇస్తారు. అంటే వారు పదమూడు నయాపైసలు తీసుకుంటారు. కాపీ శీరు ధర రెండణా లంటారు. సినిమా హాలువద్ద కుర్చీ టికెట్టు 0—14—0 ఆ లేదా 0—87 పైసె లంటారు. రూపాయి నోటు ఇస్తే టికెట్టుతోబాటు రెండణాలు వెనక్కు ఇస్తారు కాని తాము పేర్కొన్నట్టు 0—87 లు పట్టుకొని పదమూడు నయాపైసలు వెనక్కు ఇవ్వరు. అదే విధంగా బెంచి టికెట్టు 0—9—0 లేదా 0—56 పైసలంటారు. రూపాయి నోటు ఇస్తే టికెట్టుతోబాటు ఒక పావలా వాణ్ణం, బేడ కాసు, ఆరు నయా పైస ఇస్తారు. అంతే వా రిచ్చేది ఏడణా లవుతుంది కాని నయాపైసం రూపకంలో 0—43 పైసలు మాత్రమే వెనక్కు వస్తుంది. ఇల్లు టికెట్టు కొక నయాపైసా చొప్పున పెంచిపోతోంది. ఏమయ్యా అంటే లేని పోని ఘర్షణలు చెలరేగుతాయి. ఇక రైల్వే స్టేషన్‌లో కూడా ఇదేవిధంగా జరగటమే గాక రెండు పైసలు వెనక్కు రావలసి ఉంటే కాపీ ఇవ్వటం పరిపాటి బహిరంగమైపోయింది. ఒక్కోమారు బొత్తిగా నయా పైసలే లేవంటారు. అక్కడ వారివద్ద పైసలు లున్నదీ లేనిదీ తెలియరాదు కాపీ రేటులు పాతుండేమోనని ఆదుర్దాకొద్దీ "సరే లెండి" అని బాధపడుతూ వెళ్ళిపోవటం జరుగుతోంది. ప్రతి వ్యక్తీ రోజుకు అర పైసా మొదలు రెండు పైసలవరకు నష్ట పోవటం జరుగుతోంది. ఇంకా పాత వాణిజ్యముల విలువకు ఈ పైసలు ఎన్ని ఛ్వాలో, ఎన్ని మొక్కువస్తాయో నన్న వివరాలు తెలి యక నిత్య జీవితంలో అంతో ఇంతో నష్ట పోయేవారు కూడా నేటికీ లేకపోలేదు. దీనికి "అవిద్య" అన్నది కొంతవరకు కారణమైనా, నయాపైసలతోబాటు పాత నాణెములు కూడా ఇంకా చాలామటుకు ఉండటమే ఈ అనర్థాలకు ముఖ్య కారణమవుతోంది. దేశంలో వయా పైసలను ప్రవేశపెట్టింది ప్రజల వేలు కోసమే నన్న విషయాన్ని దృష్టిపథంలో ఉంచుకొని ప్రజాహితానికి ఈ నయాపైసలవల్ల నేటికి కలుగుతున్న కొన్ని కొన్ని నష్ట కష్టాలను తొలగించటానికి ప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో పాత నాణెములను చలామణిలో లేకుండా చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని కోరు తున్నాను.

ఇట్లు,
వరిశేపల్లి లక్ష్మీనారాయణ,
గుంటల్లు.

గుత్తితాలూకాలో క్షామం

ఆర్యా,

గుత్తి తాలూకా అంతా క్షామం వీకాచికి రగస్థంముగా మాలుతున్నది. అదెట్లనగా గడచిన రెండేండ్లకన్నా ఈ ఏటి పరిస్థితులు మరీ విషమించినవి. గత సంవత్సరం తిండి గిలజలు మూడు మాసాల భత్యమైనా పండి ఉండినాయి. ఈ సంవత్సరం ఆమాత్రానికైనా వోచుకోలేని దుర్భరస్థితి దాపరిస్తున్నది. పల్లెలలో నిరుపేదలు కూలినాలిదొరకక అట నుటిస్తున్నారు. భద్రుడు వర్షము వచ్చిన వారు మంత్రులతో సహా విచ్చేసి వాటిని పరి శీలించి పడిపోయిన గృహములకు కొంత డబ్బు ఉచితముగా యిచ్చి, పై గ్రామాలను వేరే చోట నిర్మించుటకు తగిన చర్య తీసుకొందు మనియు, వ్యవసాయం పై రెండు గ్రామాల నుండి వెళ్ళాల్లారు—బొంబాయి రోడ్డువరకు రోడ్డును వేయించి, వీధప్రజలకు పొషణ కల్పించెదమని చెప్పి, రోడ్డుపనిని తల్పించి కొంతవరకు అనగా మట్టిరోడ్డును తయారు చేయించి, కంకర మొరును ప్రారంభించినారు. అప్పుడు దీనికి అధికారులు తిల్లాబోర్డువారు. ఆటుతర్వాత జిల్లాబోర్డు అనుమతిను తొల గించి జిల్లాపరిషత్ అమలులోనికి వచ్చినది. కావి, జిల్లాపరిషత్‌వారు పై పనిని చేయించక నంజాము బ్లాక్ సమితివారికి బదిలీచేసినారు. కావి నేటివరకు నంజాము సమితివారు అందుకు తగిన చర్యగాని, లేక పనిని ప్రారం భించుటగాని చేయలేదు. పంచాయతీవారును ప్రజలను ఎన్నిపర్యాయములు వారికి విన్న వించినను వినుట లేదు. ప్రస్తుతం వర్షాకాలం. అందును మట్టిరోడ్డు. వర్షములో ప్రజలు పశువులు నడుమటుకు చాల కష్టతరముగా ఉన్నది. ప్రజల, పశువుల కాళ్లు అడుగులోతు వరకు బురదలో చిక్కుకొని నడుమటుకు శ్రమపడుచుందురు.

గ్రామ పునర్నిర్మాణముకై పై గ్రామ ముకు ఎగువఉన్న ప్రదేశములో జిల్లా టవున్ ప్లానింగ్‌వారు సర్వేచేసి గృహములు కట్టుకొను జాగాలు విభజించి, ప్లాన్ కాగిత ములు సహా పంపినారు. ఆరుమాసములక్రితం నంజాము బ్లాకువారు రైతులకు గృహ నిర్మాణములకై కొంతడబ్బును కంతులవారిగా చెల్లించుటాగున అప్పులు ఇచ్చినారు. కావి నేటివరకు గ్రామములకు గ్రామనెత్తం ప్రభుత్వంవారు నిరూపించ లేదు. జాగాలు కూడా రైతులకు చూపించలేదు. కావి నంజా మల సమితివారినుంచి రైతులకు "మీరింత వరకు గృహాములు కట్టలేదు కాన మీమంచి అనులకు రెట్టింపువుచేసిన వడ్డీతో సహా వసూలు చేయుదుము" అని తాఖీదులు వచ్చు చున్నవి. కావ, ఏయుచేసి ప్రభుత్వమువారు గ్రామనెత్తమును నిరూపించి, పట్టాదారుల నుండి విడదీసి, గ్రామనెత్తమును మార్చి, పల్లజాగాలు విభజించి, రైతులకు చూపించి గ్రామ పునర్నిర్మాణమునకై, రోడ్ల నిర్మాణ మునకై తగు ప్రయత్నము చేయుదురని ప్రార్థన.

ఇట్లు,
వి. సుబ్బరాయుడు.

తిమ్మానాయునిపేట డ్రోణాచలం బస్సులు

ఆర్యా,

తిమ్మానాయునిపేటనుండి కోవెలకుంట్ల మీదుగా ఎక్కడికైనను ప్రయాణము చేయుట చాలా కష్టతరముగా వున్నది. తిమ్మానాయుని పేటనుండి కోవెలకుంట్ల మీదుగా ద్రోణా చలం వెళ్ళు బస్సులు రెండువ కలవు. కావి ఆ బస్సులు తిమ్మానాయునిపేటకు రాక మధ్యలో కోవెలకుంట్లలో గావి, పేరుపొముల గ్రామంలో గావి నిలుపడి వేగాని వేళలో వచ్చి పోవు చుండుము. ప్రయాణీకులు బస్సుల కొరకు మూడు మూడు వేసారి కొల్మిగుండ్ల మీదుగా ప్రయాణము చేయుచుందురు. తిమ్మానాయుని పేట ద్రోణాచలం వెళ్ళు బస్సులను తనిఖీ చేసి పరియగు వేళకు పరియెత్తే స్థలములో వుండు ఏర్పాట్లు కల్పించలేదు. ముఖ్యంగా విన్నవించిన యెడల తిమ్మానాయునిపేట నుండి కోవెలకుంట్లమీదుగా నంద్యాల కర్నూలు మొద లగు గ్రామములకు వెళ్ళి అచ్చటి ప్రభుత్వ కార్యాలయములలో పనులు తదితరములు మాయుకొని వచ్చుట ప్రజలకు ముఖ్యవిధిగా యున్నది. కావ ప్రభుత్వంవారు తాడిపత్రి నుండి నంజాము మీదుగా నంద్యాలకు వెళ్ళే బస్సులను తాడిపత్రి తిమ్మానాయునిపేట నంజాములమీదుగా నంద్యాలకు వెళ్ళునట్లును, ద్రోణాచలం తిమ్మానాయునిపేట బస్సులను పరియగు వేళకు పరియగు స్థలములకు వచ్చి పోవునట్లును ఈ క్రొత్త ఏర్పాట్లను యిచ్చి ప్రయాణీకులకు సౌకర్యం కలుగజేయుడురని ప్రార్థన.

ఇట్లు,
బి. రామచంద్ర శర్మ.

చాగలమర్రి బస్‌స్టాండు

చాగలమర్రి, సెప్టెంబరు 20—ఆళ్ళ గడ్డ తాలూకా చాగలమర్రి గ్రామంలో ప్రస్తుతంవున్న బస్‌స్టాండులో బస్సులకు కావలసినంత స్థలంలేక యిరుకుగా వున్నదని ప్రాంతీయ ఇన్‌స్పెక్టరు రవాణాశాఖాధ్యక్షు వానిని నివేదికలను చర్చించడానికి సంఘం (శ్రీ డి. మహబూసాబ్‌పాబు అధ్యక్షత క్రింద సమావేశమై బస్‌స్టాండుకై గాంధి ఘరుకు సమీపంలోని ఒక ఎకరాభూమిని కొని బస్‌స్టాండును ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతపురం పారిశ్రామికుల పర్యటన

అనంతపురం, సెప్టెంబరు 21—జిల్లా తరపున పారిశ్రామికులు శ్రీయుతులు మేడ సుబ్బయ్యశెట్టి, బి. రామయ్యశెట్టి, నరిశిమల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వర రావులు ఆగ్రా, అమృతసర్, జలంధర్ మొదలయిన నగరాలలో రెండు వారాలపాటు పర్యటించి అక్కడ పారిశ్రామికాభివృద్ధిపై ముఖ్యంగా లఘుపరిశ్రమలపై పరిశీలించి తిరిగి వచ్చారు. (మ. వి).

పూరీ జగన్నాథ దేవాలయం

నిర్వహణ తనిఖీకి ఒరిస్సా ప్రభుత్వ యోచన

భువనేశ్వర్, సెప్టెంబర్ 23—పూరీ జగన్నాథ దేవాలయ ప్రాచీన వైభవ పున రుద్ధరణ ఉద్దేశంతో దేవాలయ పాలకవర్గ కార్యకలాపాలను తనిఖీ చేసే విషయమై ఒరిస్సా ప్రభుత్వం తీవ్ర యోచన జరుపు తున్నట్లు, ముఖ్యమంత్రి

మలయా ఎరువుల కర్మాగారం

పనివారికి భారతదేశంలో శిక్షణ

ఢిల్లీ, సెప్టెంబర్ 24—సింగపూర్ వ్యవహారాల సహకార సంఘాలు కౌలాలంపూర్ 36 వేల టన్నుల ఎరువులను ఉత్పత్తి చేయగల కర్మాగారాన్ని నెలకొల్పి వున్నారు. కర్మాగారంలో పనివారికి శిక్షణ ఇవ్వడానికి, అందుకు ఎన్నిక చేయబడిన వారిని భారతదేశం లంగికరించినది. మలయా వ్యవసాయ మంత్రి శ్రీ వాయు తాన్ ఎన్నిన ప్రతినిధి వర్గానికి భారత ప్రభుత్వం, ప్రభుత్వ ఎరువుల కర్మాగార ప్రతినిధులకూ ఇక్కడ సంప్రదింపులు జరిగాయి. మలయా ప్రతినిధులు కేంద్ర మంత్రులు శ్రీ ఎన్. కె. పాటిల్, డా. పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్, భారత ఎరువుల కర్మాగార మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. పి. ముఖర్జీ ఇతర ఉద్యోగులతో కూడా మాట్లాడారు. మలయా మంత్రి శ్రీదేశానికి వెళ్ళిపోయారు. మలయా ప్రతినిధి వర్గంలో ఇద్దరు నగల్ ఎరువుల కర్మాగారాన్ని సందర్శించారు.

నంగల్ ఎరువుల కర్మాగారం ప్రత్యేకత భారతీయ నిపుణులు సంపాదించిన అనుభవాన్ని పురస్కరించుకొని తాము వారి సహాయాన్ని పొందాలని విశ్వసించినట్లు మలయా మంత్రి తెలిపారు.

తోట కార్మికుల వేతనాలు

తక్షణ దశలో తగాదాలు రాదని శ్రీ నంద సృష్టీకరణ

సెప్టెంబరు 22—తోట కార్మికుల విషయమై వేతన సంఘాలు తమ ప్రారంభించడం వల్ల వేతనాలపై సృష్టించరాదని కేంద్ర కార్మికశాఖ శ్రీ గుల్జారీలాల్‌నంద చెప్పారని వున్నది.

తెయాకు, కబ్బరు మొదలగు వాటి సంబంధించి త్రైపాక్షిక సంఘం శంలో నిన్న శ్రీ నంద మాట్లాడుతూ, తేయక మద్రాసు మైసూరులలోని తోట కార్మిక సంఘాలు పమ్మిచేయగల విజ్ఞప్తిని సంగతి ప్రస్తావించి వారు చెప్పారు. వేతన సంఘాలు పని ప్రారంభించుకు లేదా పూర్తి అయిన తర్వాత వాటిలు కార్మికులు తమంతట తాము ప్రారంభించడం వాంఛనీయమని, కాని వేతన పణ లేదని, వేతనాల్ని ఈ తరహా రాష్ట్రాలు మధ్యవర్తిత్వానికి అవకాశం లేదని శ్రీ నంద స్పష్టీకరించారు.

ఏలక్కాయ తోటలలాంటి టలకు కూడా వేతన సంఘాలు నియ

ప్రశ్నను రాష్ట్రప్రభుత్వాలకు ట్వాలని సమావేశంలో నిర్ణయించారు. ల్లో పనిచేసే కుటుంబ పెద్దను కి తొలగించడంలో ఆతని కుటుంబ ను కూడా తొలగించే పద్ధతి విర ద్ధ మరొక నిర్ణయం చేశారు. ల్లో పనిచేసేవారు పనులకు గైర్ అయ్యే ప్రశ్నను భారత ప్రభుత్వ సంస్థ పరిశీలించాలని నిర్ణయించారు.

యంత్రాలలో పనిచేసేవారికి ఇళ్లు

సెప్టెంబరు 23—యంత్రాగార పనిచేసేవారికి సత్వర గృహ సదుపాయా తగినంత డబ్బును పమకూర్చే విష పరిశీలించడానికి ఒక కార్యవర్గాన్ని

రుమించాలని యంత్రాల త్రైపక్ష పరి మిక సంఘం విజ్ఞప్తి చేసినది. ఈ కార్య న్ని వర్క్స్ గృహవసతి, పరిశ్రమల ప్రభుత్వాల కార్మిక శాఖ నియమిస్తుంది. యంత్రాగార కార్మిక వర్గాన్ని అమలు ఉద్దరడంలో కష్ట పష్టాలను పరిశీలించిమీదట ప్రయోజనమని' వీటినికి నిర్ణయించాలని సిఫార్సుచేయడానికి ఈ కార్యవర్గం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యవర్గం ఆరు నెలలలోగా తన నివేదికను సమర్పించవలసి వుంటుంది.

యంత్రాగారాలలో ఉద్యోగులకు ఉన్న ఖాళీలన్నింటిని కర్మిస్తూనే ఉండాలని సంఘం తెలిపినది.

ప్రావిడెంట్‌ఫండ్ డబ్బును త్వరలో చెల్లించే ఏర్పాటు చేస్తామని సంఘానికి ప్రభుత్వం హామీ ఇచ్చింది.

మధ్య వీట్నాంలో కమ్యూనిస్టు విజయం

సైగాన్, సెప్టెంబరు 23—మధ్య వీట్నాం ప్రీతభూమిలో సైగాన్‌కు 200 మైళ్ళు ఉత్తరాన బలమైన కమ్యూనిస్టు దళాలు వీట్నాం ప్రభుత్వ మిలిటరీ మిశ్రమ దళాలను రెండేటిన పూర్తిగా ఓడించిమిట్లు సైనిక ఏర్పాట ద్వారా అధికారిత్యా తెలుస్తున్నది.

రెండు వెటారియర్ కమ్యూనిస్టు గెరిల్లా సైనికులు బాడ్‌మెథాట్ పట్టణానికి 30 మైళ్ళు దక్షిణంగా సైనిక స్థావరాన్ని వశపరచుకొన్నారట.

ప్రభుత్వ పార్టిటూప్ సైనికులు ఖక్కడ దిగి వీరితో ఘోరంగా యుద్ధం హోనిస్తున్నారట. ఇరు సైనాలు ఇంకా వెరవలు లేదు.

మట్టి త్రవ్వే భారీ యంత్రాలు

ప్రభుత్వ రంగంక్రింద ఉత్పత్తికి ఆలోచన

ఢిల్లీ, సెప్టెంబరు 23—నదీలోయ పథకాల నిర్మాణానికి అవసరమైన మట్టి త్రవ్వడం భారీ యంత్రాలను ప్రభుత్వ రంగంలో తయారుచేసే అవకాశాలను భారత ప్రభుత్వం అన్వేషిస్తున్నట్లు తెలుస్తున్నది.

లోగడ సెప్టెంబరుకు విరుద్ధంగా రెండు అమెరికా సంస్థలు అలాంటి యంత్రాలను భారతదేశంలో తయారు చేసేందుకు విరోధించడంవల్ల దేశంలో స్వయంగా తయారు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఎగాడ ప్రాథమిక క్రింద ప్రతి పీటా భారతదేశానికి రు. 8 కోట్లు విలువగల అంతటి యంత్రాలు అమలం.

ట్రాక్టర్లు, అయారు చేయడంలో భారత దేశంలోని హిందూస్తాన్ మోటార్స ఎంస్థతో సహకరించేందుకు మరొక అమెరికా సంస్థ తమ అభిప్రాయాన్ని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

ముడిఇనుము క్రిందట లభిస్తే సంస్థ ట్రాక్టర్లు, మట్టి త్రవ్వకం యంత్రాలు తయారీకి సంబంధించిన సాంకేతిక పద్ధతులు చెప్పేందుకు నిరాకరించినట్లు తెలుస్తున్నది. రక్షణశాఖ కర్మాగారాలలో కొన్ని రకాల ట్రాక్టర్లు తయారు చేస్తున్నారు. త్వరలో ప్రభుత్వం యీ విషయమై తుదినిర్ణయం చేస్తుందని భావిస్తున్నారు.

నందకుమార్‌కు చెందిన పత్రికలు

కలకత్తా, సెప్టెంబరు 23—మహారాజా నందకుమార్‌కు రాజీ భవనీ ఇచ్చిన దానాలకు సంబంధించిన పత్రాలు 200 ఏళ్లనాటివి, పశ్చిమబెంగాల్ పురాతత్వ శాఖ వారికి లభించినట్లు. ఈ దానంలో 251 బంగారు వాజెములు, 1255 బిగాల భూమి, 5 గ్రామాలు (బీర్భూం జిల్లాలో లోహాపూర్ వద్ద) ఉన్నవి. విక్రమ శకం 1173 లో (క్రీ.శ.1766) చైత్ర ఏకాదశినాడు ఈదానం జరిగింది. దాన పత్రంపైన రాజీ భవనీ, మరి ఇద్దరు సాక్షుల సంతకాలున్నాయి. నందకుమార్ నంకీయుడైన శ్రీ గౌరీ శంకర్‌రాయ్ మంచి ఈ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మహారాజా నందకుమార్‌ను అప్పటి కంపెనీ గవర్నరు వారన్ హేస్టింగ్స్ తప్పుడు ఆరోపణలపై ఎలిజా ఇంపే చేత విచారింపజేసి ఉరితీయించాడు. ప్లాసీయుద్ధం తర్వాత రాజీ భవనికీ, మహారాజా నందకుమార్‌కూ గల పరిపాలనా సంబంధాలను గురించి ఈ పత్రాలు కొంత వివరిస్తాయను కుంటున్నారు.

జిల్లా సాంద్ర వ్యవసాయ కార్యక్రమ ఫలితాలు

ప్రోత్సాహకరంగా వున్నవని మంత్రి శ్రీ పాటిల్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 21—దేశంలోని వివిధ జిల్లాలలో అమలు జరిపిన సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా వున్నవనీ, కొంది కైశ్యాలలో పెచ్చు పంట పండించేందుకు వీలున్నవనీ, ఈ విధానాలను దేశం మొత్తంపైన అమలు జరిపేవల్ల భవిష్యత్తులో వ్యవసాయ ఉత్పత్తి పెరుగగలదని ఏతాటి సందేహం లేదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అన్నారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల సిబ్బంది సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ పాటిల్ ఇట్లా అన్నారు:—ప్రస్తుతం శ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా 7 రాష్ట్రా లలోని 7 జిల్లాలలోమాత్రం అమలు జరిపారు. ఇంకా 8 జిల్లాలలో అమలు జరపబోనికి రుగు ప్రాథమిక పన్నాహాలు జరుగుతున్నవి. కొంత వైశ్యాంలోనే పెచ్చు పంటలను పండించేందుకు ఈ విధానాలు చాలా ఉపక రిస్తున్నవి.

మూడేండ్ల క్రిందట లుదే సంస్థ ట్రాక్టర్లు, మట్టి త్రవ్వకం యంత్రాల తయారీకి సంబంధించిన సాంకేతిక పద్ధతులు చెప్పేందుకు నిరాకరించినట్లు తెలుస్తున్నది. రక్షణశాఖ కర్మాగారాలలోని ఏతులను ఉపయోగించుకొని సై యంత్రాలను తయారు చేసుకోవడం మంచిదని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. రక్షణశాఖ కర్మాగారాలలో కొన్ని రకాల ట్రాక్టర్లు తయారు చేస్తున్నారు. త్వరలో ప్రభుత్వం యీ విషయమై తుదినిర్ణయం చేస్తుందని భావిస్తున్నారు.

వ్యక్తుల చర్యలపై సంకుచిత విమర్శలు

హానికరమని శ్రీ శాస్త్రి హితవు

ఢిల్లీ, సెప్టెంబరు 22—ప్రజాస్వామ్య దేశాలలో ఏ తికరంలో నిర్ణయం విమర్శనకు లను నిర్మాణమున్నపుడే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏ విధంగా కూడా అధికారులు ప్రజలనుంచి పూర్తిగా అనమ్మకానికి పాత్రులు కాకుండా జాగ్రత్తపడాలని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి హెచ్చరించారు. ఎక్కువ వ్యవహారాలు గూర్చి సంకుచిత పరిధిలో ఏ తికలో - సుచ్ఛంగా చర్చించడం వల్ల మంచికి బదులు కీడు కలుగుతుందని హెచ్చరించారు.

ఏతికసంఘంవారు తన గౌరవాన్ని ఏర్పాటు చేసిన సన్మానంలో శ్రీ శాస్త్రి వార్తా ఏతికల ప్రతినిధులను గూర్చి ఇట్లా అన్నారు. విస్తృతవిధుల నిర్వహణలో ఏతికలో సుచ్ఛంగా చర్చించడం వల్ల మంచికి బదులు కీడు కలుగుతుందని హెచ్చరించారు.

ఏతికసంఘంవారు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మానంలో శ్రీ శాస్త్రి వార్తా ఏతికల ప్రతినిధులను గూర్చి ఇట్లా అన్నారు. విస్తృతవిధుల నిర్వహణలో ఏతికలో సుచ్ఛంగా చర్చించడం వల్ల మంచికి బదులు కీడు కలుగుతుందని హెచ్చరించారు.

ఎగాడ ప్రాథమిక క్రింద ప్రతి పీటా భారతదేశానికి రు. 8 కోట్లు విలువగలో అంతటి యంత్రాలు అమలం.

ట్రాక్టర్లు, అయారు చేయడంలో భారత దేశంలోని హిందూస్తాన్ మోటార్స ఎంస్థతో సహకరించేందుకు మరొక అమెరికా సంస్థ తమ అభిప్రాయాన్ని ప్రకటించినట్లు తెలుస్తున్నది. రక్షణశాఖ కర్మాగారాలలో కొన్ని రకాల ట్రాక్టర్లు తయారు చేస్తున్నారు. త్వరలో ప్రభుత్వం యీ విషయమై తుదినిర్ణయం చేస్తుందని భావిస్తున్నారు.

నందకుమార్‌కు చెందిన పత్రికలు

కలకత్తా, సెప్టెంబరు 23—మహారాజా నందకుమార్‌కు రాజీ భవనీ ఇచ్చిన దానాలకు సంబంధించిన పత్రాలు 200 ఏళ్లనాటివి, పశ్చిమబెంగాల్ పురాతత్వ శాఖ వారికి లభించినట్లు. ఈ దానంలో 251 బంగారు వాజెములు, 1255 బిగాల భూమి, 5 గ్రామాలు (బీర్భూం జిల్లాలో లోహాపూర్ వద్ద) ఉన్నవి. విక్రమ శకం 1173 లో (క్రీ.శ.1766) చైత్ర ఏకాదశినాడు ఈదానం జరిగింది. దాన పత్రంపైన రాజీ భవనీ, మరి ఇద్దరు సాక్షుల సంతకాలున్నాయి. నందకుమార్ నంకీయుడైన శ్రీ గౌరీ శంకర్‌రాయ్ మంచి ఈ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మహారాజా నందకుమార్‌ను అప్పటి కంపెనీ గవర్నరు వారన్ హేస్టింగ్స్ తప్పుడు ఆరోపణలపై ఎలిజా ఇంపే చేత విచారింపజేసి ఉరితీయించాడు. ప్లాసీయుద్ధం తర్వాత రాజీ భవనికీ, మహారాజా నందకుమార్‌కూ గల పరిపాలనా సంబంధాలను గురించి ఈ పత్రాలు కొంత వివరిస్తాయను కుంటున్నారు.

జిల్లా సాంద్ర వ్యవసాయ కార్యక్రమ ఫలితాలు

ప్రోత్సాహకరంగా వున్నవని మంత్రి శ్రీ పాటిల్ వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 21—దేశంలోని వివిధ జిల్లాలలో అమలు జరిపిన సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా వున్నవనీ, కొంది కైశ్యాలలో పెచ్చు పంట పండించేందుకు వీలున్నవనీ, ఈ విధానాలను దేశం మొత్తంపైన అమలు జరిపేవల్ల భవిష్యత్తులో వ్యవసాయ ఉత్పత్తి పెరుగగలదని ఏతాటి సందేహం లేదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అన్నారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల సిబ్బంది సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ పాటిల్ ఇట్లా అన్నారు:—ప్రస్తుతం శ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా 7 రాష్ట్రా లలోని 7 జిల్లాలలోమాత్రం అమలు జరిపారు. ఇంకా 8 జిల్లాలలో అమలు జరపబోనికి రుగు ప్రాథమిక పన్నాహాలు జరుగుతున్నవి. కొంత వైశ్యాంలోనే పెచ్చు పంటలను పండించేందుకు ఈ విధానాలు చాలా ఉపక రిస్తున్నవి.

మూడేండ్ల క్రిందట లుదే సంస్థ ట్రాక్టర్లు, మట్టి త్రవ్వకం యంత్రాల తయారీకి సంబంధించిన సాంకేతిక పద్ధతులు చెప్పేందుకు నిరాకరించినట్లు తెలుస్తున్నది. రక్షణశాఖ కర్మాగారాలలోని ఏతులను ఉపయోగించుకొని సై యంత్రాలను తయారు చేసుకోవడం మంచిదని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. రక్షణశాఖ కర్మాగారాలలో కొన్ని రకాల ట్రాక్టర్లు తయారు చేస్తున్నారు. త్వరలో ప్రభుత్వం యీ విషయమై తుదినిర్ణయం చేస్తుందని భావిస్తున్నారు.

నందకుమార్‌కు చెందిన పత్రికలు

కలకత్తా, సెప్టెంబరు 23—మహారాజా నందకుమార్‌కు రాజీ భవనీ ఇచ్చిన దానాలకు సంబంధించిన పత్రాలు 200 ఏళ్లనాటివి, పశ్చిమబెంగాల్ పురాతత్వ శాఖ వారికి లభించినట్లు. ఈ దానంలో 251 బంగారు వాజెములు, 1255 బిగాల భూమి, 5 గ్రామాలు (బీర్భూం జిల్లాలో లోహాపూర్ వద్ద) ఉన్నవి. విక్రమ శకం 1173 లో (క్రీ.శ.1766) చైత్ర ఏకాదశినాడు ఈదానం జరిగింది. దాన పత్రంపైన రాజీ భవనీ, మరి ఇద్దరు సాక్షుల సంతకాలున్నాయి. నందకుమార్ నంకీయుడైన శ్రీ గౌరీ శంకర్‌రాయ్ మంచి ఈ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మహారాజా నందకుమార్‌ను అప్పటి కంపెనీ గవర్నరు వారన్ హేస్టింగ్స్ తప్పుడు ఆరోపణలపై ఎలిజా ఇంపే చేత విచారింపజేసి ఉరితీయించాడు. ప్లాసీయుద్ధం తర్వాత రాజీ భవనికీ, మహారాజా నందకుమార్‌కూ గల పరిపాలనా సంబంధాలను గురించి ఈ పత్రాలు కొంత వివరిస్తాయను కుంటున్నారు.

రెవెల్యూషనరీ సోషలిస్టుల ఎన్నికల ప్రణాళిక

కలకత్తా, సెప్టెంబరు 23—రెవెల్యూష నరీ సోషలిస్టు పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో, విదేశీయులకు చెందిన పరిశ్రమలతో పటు అన్ని ప్రాథమిక కీలక పరిశ్రమలను జాతీయం చేయగలమని వాగ్దానం చేశారు.

పరిశ్రమల్లో వ్యాపారంలో విదేశీ భాగ స్వామ్య నిరాకరణ, విదేశీ పెట్టుబడులపై ఆధారపడే పద్ధతి తొలగింపు, దేశాభివృద్ధికి సహాయం కూడా వాగ్దానం చేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ త్రిదిబ్ చౌధరీ అధ్యక్షత క్రింద 4 రోజులపాటు జరిగిన పార్టీ కేంద్ర సంఘ సమావేశంలో ఎన్నికల ప్రణాళికను ఆమోదించారు.

అసవరాన్నిబట్టి వేతనం, అందరు కార్మికు లకు ఉద్యోగులకు నిరుద్యోగసుండి రక్షణ, పరిశ్రామిక కార్మికులకు తక్కువ రాబడి కలిగిన తరగతులవారికి చౌకధరలకు ఆహార పదార్థాలు, జీవితావసర వస్తువుల సరఫరా కూడా ప్రణాళికలో వాగ్దానం చేశారు.

ప్రతి వ్యవసాయదారుడి కుటుంబానికి లాభదాయకమైన భూవనతి, కుటుంబం ఆధారంగా భూమిక గరిష్ఠ పరిమితి నిర్ణయిస్తారని, మాజీ భూస్వాములలో భూసంరక్షణ ఏమాత్రం పట్టపరిహారం చెల్లించరని, సహకార పద్ధతికి ప్రోత్సాహం యిస్తారని పేర్కొన్నారు.

బ్లాక్‌మార్కెట్ చేసేవారిని, లాభాలు సంజేవారిని వివరణ చేసి దుష్టపట్టబట్టుల్లో వారు సంపాదించిన సంపదను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు.

మరి కొంత విదేశీ ఋణ సహాయం

అంతర్జాతీయ అభివృద్ధి సంఘంతో త్వరలో చర్చలు

ఢిల్లీ, సెప్టెంబరు 22—ప్రపంచబ్యాంకుకు అనుబంధమైన అంతర్జాతీయ అభివృద్ధి సంఘం నుండి మూడు పథకాల కోసం భారత దేశానికి త్వరలో సహాయం లభించగలదని తెలుస్తున్నది. సై 3 పథకాలు ఇవి:—కొన్ని ప్రాంతాలలో ఆ వీటిని తీవిచేసేం దుకు తగిన ఏర్పాటు, గుజరాత్, ఒరిస్సాలలో కొన్ని వీటిపారుదల పనులు, కొన్ని రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

వీటి కోసం అభివృద్ధి సంఘాల నుండి 340 లక్షల డాలర్లు సహాయం పొందే విషయమై త్వరలో సంభాషణలు ప్రారంభించి 2 నెలల్లో పూర్తి చేస్తారని భావిస్తున్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి సంఘం భారతదేశానికి 1000 లక్షల డాలర్లు (రు. 475 లక్షలు) సహాయం చేస్తుందని ఆశిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో గొట్టపు బావుల కోసం ఇదివరకే 660 లక్షలు డాలర్లు ఋణం ప్రకటించి ఉన్నారు.

ఈ రోజు భారత పారిశ్రామిక ద్రవ్య సంస్థకు అమెరికా అభివృద్ధి ఋణనిధి నుండి త్వరలో 200 లక్షల డాలర్లు ఋణంగా లభించగలదని తెలుస్తున్నది. భారత సంస్థ యీ డబ్బులో అధికార రంగంలోని పరిశ్రమలకు సహాయం చేస్తుంది. ఇంతవరకు లభించిన పరిశ్రమలకు రు. 100 కోట్లు సహాయం చేసింది.

మిశ్రలోశాల బృందం భారతదేశ మూడు ప్రదాశాల మొదటి రెండు ఏండ్లకు 22,250 టన్నుల లాల్లు సహాయం వాగ్దానం చేసి ఉన్నది. వచ్చే నెలలో యీ బృందం వాషింగ్టన్‌లో సమావేశమై సవరుకు మరికొన్ని బరోపా దేశాలు కూడా పాల్గొని భారత దేశానికి ఆపు సహాయం చెల్లించగోతున్నది.

కమ్యూనిజం ప్రతిఘటనకు చర్య

అమెరికా పెరూ అధ్యక్షుల సంయుక్త ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 24—అంత రాతీయ కమ్యూనిజం ఉద్యమం పశ్చిమార్ధ గోళంలో శాంతికి భంగకరంగా జరిపే కుట్రలను ధృఢసంకల్పంతో ప్రతిఘటించాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, పెరూ అధ్యక్షుడు శ్రీ మాన్యుయల్ ప్రాడో గురువారంనాడు సంయుక్త ప్రకటన చేశారు.

ఇద్దరు అధ్యక్షులు ఆనాడు అమెరికా అధ్యక్ష భవనంలో సమావేశమై, పాశ్చాత్య వానికేతర రక్షణగు అమెరికా రాజ్యాల సంస్థను, ఉత్తర అంట్లాంటిక్ రాజ్యాల కూటాన్ని అవ పవత్తంగా పెట్టవలసిన అవసరం వాళ్ళు చెప్పారు.

బొగ్గు రవాణా

శ్రీ రాజ్ బహదూర్ విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 22—కేంద్ర రవాణాశాఖ సహాయ మంత్రి శ్రీ రాజేంద్ర మూర్ భూత రవాదారులు ఏడాది ఆది వృద్ధి సంఘ 33 ఏ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ గముకవద్దనుండి బొకాగ బొగ్గు రవాణా తేసేందుకు ఏవా ఒకమార్గం రూపొందించాలని కోరారు.

వివిధ ప్రాంతాలకు బొగ్గు చేరవేయడంలో రైల్వేలు శక్తివంచన లేకుండా తొడ్పడు తున్నవి. ఇటీవల వొకా సంస్థంవారు 20 లక్షల టన్నుల బొగ్గు తమ వొకాల ద్వారా రవాణా చేయడానికి అంగీకరించారు. కాని యీ రెండు రవాణా పద్ధతులకు కొన్ని పరిమితులు ఉన్నవి. కాబట్టి, రవాదారి రవాణా యొక్క మాసులు పెంచినలు ప్రయత్నాలు చేయాలని శ్రీ రాజ్ బహదూర్ విజ్ఞప్తి చేశారు.

సభ—ఇంతియాజ్ ఘర్ కరన్ సింగ్ వొక్కని ప్రారంభిస్తూ, జాతీయ సమైక్యతా గూర్చి మాట్లాడుతూ, జాతీయ సమైక్యతా లేని వేర్పాటువాదులను, జాతిని చీల్చే ప్రయత్నాలను ఉక్కుపాదంతో అణగదొక్కాలని అన్నారు.

ఇక్కడ ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని శ్రీ నెహ్రూ ఇంగ్లాండ్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌తో జరిపిన చర్చలలో ఈ విషయాన్ని ప్రస్తావించారని, ఇరువురు ప్రధానులు ఈ విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చారని వార్తలు వచ్చాయి.

భారతదేశ దిగుమతుల విధానం

ఢిల్లీ, సెప్టెంబరు 24— లక్ష్మీబరు—మార్చి మధ్య దిగుమతుల విధానాన్ని కొద్ది మార్పులతో భసుసరిస్తారు. కాని ఏయే మతులపై మాత్రం నియంత్రణ శ్రద్ధ పహిస్తారు. లక్ష్మీబరు— మార్చి మధ్య దిగుమతుల విధానాన్ని సెప్టెంబరు 30 న ప్రకటిస్తారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుని మృతి

శాసనసభలో శ్రద్ధాంజలి

కలకత్తా, సెప్టెంబరు 22—పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జాదవేంద్రనాథ్ ఏంజా చిన్న ఉదయం తన స్వగ్రామంలో పరలోకానికి పోయిన సంగతి తెలిసినది. ఎవరి గౌరవార్థం శాసనసభ ఒక గంటసేపు వాయిదా వేశారు.

సభాపతి శ్రీ బంకింబాబు మాట్లాడుతూ "శ్రీ పంజా 1921 లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్ననాటినుంచి ఖుషి జీవితం గడుపుతున్నారని, మర్యాదలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. కీ. శే. పంజా ఆత్మశాంతికై సభ్యులు నుండుని రెండు నిమిషాలు మౌనాన్ని పాటించారు.

సెంట్ జోసఫ్స్ కళాశాల ఆంధ్ర సంఘం

శ్రీ హాలాహర్షి సీతారామిరెడ్డి హితవు

బెంగుళూరు, సెప్టెంబర్ 23—సెయింట్ జోసెఫ్స్ కళాశాల ఆంధ్ర సారస్వత సంఘ వార్షికోత్సవంలో భారత ఖఫీర్డ్ అధ్య క్షుడు శ్రీ హాలాహర్షి సీతారామిరెడ్డి ప్రారంభోపన్యాసం మిచ్చినారు. కళాశాల ఆంధ్ర విద్యార్థులు వట్టి భాషాభిమానం కలిగి వుంటే చాలదు. అదీగాక న్యభాషాభిమానం మితిమీరితే దురభిమానంగా పరిణమిస్తుంది. అది చాలా అనర్థాలకు దారితీస్తుంది. అందు చేత భాషాభిమానం సాహిత్య పరిచయానికీ సాహిత్య ప్రేమకూ కారణమయ్యేటట్లు చూడవలసివున్న మీరు తక్కిన భాషా సాహిత్యాలను గూడా చదివి వాటిలోని గుణ త్కర్షను గ్రహించే బొదార్యం సంపాదించు కోవాలి. అనాడే నిజమైన భానైక్యత సమకూడి భారతీయ సమైక్యతా భావం రూపొందుతుంది. తెలుగు కన్నడ తమిళ భాషలను అభ్యసించి వాటి సాహిత్యాల తారతమ్యాన్ని పాల్చి చూడవశెనంచే నిరంతరం గ్రంథ పఠనంచేసే అలవాటు కలుగజేసుకోవాలి. అది నిజంగా విద్యార్థి దశలోనే సాధ్యం. స్వయంగా చదివి పండితులూ, కవులూ, భాషావేత్తలూ అగు ఉపాధ్యాయుల సహాయంతో విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలి. వివిధ భాషలు నేర్చుకొనడానికి సాహిత్య పరిచయం సంపాదించుకోవడానికి బెంగుళూరు నిజంగా ఆదర్శ సంస్థ అవనన్నది. అందులో మీ కళాశాలలో ఆట్టి లవకాశాలు మెండుగా ఉండడం ముదావహం.

తర్వాత సంయుక్త కార్యదర్శి డి. ఆటి సంజన్న నివేదిక చదవగా ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బి. లక్ష్మీరెడ్డి కృతజ్ఞతాభివందన సమర్పించారు.

దొంగ రవాణాదార్లకూ, పోలీసులకూ కాల్పులు

ఒకరి మరణం

అమృతసర్, సెప్టెంబరు 22—భారతీయులు పాకిస్తాన్ వారు కూడా కలసి ఉన్న దొంగ రవాణాదార్ల మిఠాకూ, భారతీయ సరిహద్దు పోలీసులకూ మధ్య నిన్న ఉదయం ఆరింగంటసేపు కాల్పులు జరిగాయి. ఒక భారతీయ దొంగరవాణాదారు మరణించాడు. మరి ఇద్దరు భారతీయు దొంగరవాణాదార్లు పాకిస్తాన్ భూభాగంలోకి పారిపోయారు. ఈ విషయాన్ని భారతీయ సరిహద్దు పోలీసులు పాకిస్తాన్ పోలీసులకు తెలిపారు.

పోలీసులు మరణించిన దొంగరవాణాదారు నుంచి రూ. 980 పాకిస్తాన్ కరెన్సీని స్వాధీనం చేసుకొన్నారు.

ప. బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ వార్షికోత్సవం

పురూలియా, సెప్టెంబర్ 22—పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు వార్షికోత్సవానికి అక్టోబరు 28 న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. పీహారు ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద ఝా అధ్యక్షత వహిస్తారు. ఐస్సా ఉపముఖ్య మంత్రి శ్రీ పీకేస్ మిశ్రకు ప్రధాన అతిథులుగా ఆగమనంలాలం ఇస్తారు. సమా వేశం ఏహాను రోజులలో ఎన్నికలు, జాతీయ సమైక్యత మున్నగు విషయాలు చర్చిస్తారు.

పమైక్య లావోస్ ప్రధాని నిర్ణయం

అమెరికాకు ఎట్టి సంబంధం ఉండదని హారిమన్‌వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 23—అమెరికా అధ్య క్షుడు కెన్నెడీ తరపు సంచార రాయబారి శ్రీ ఆవెరిల్ హారిమన్ నిన్న రాత్రి జెవీవకు బయలుదేరేముందు ఎత్తిక విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ, సమైక్య లావోస్ ప్రధానమంత్రిని నిర్మలించడంలో అమెరికా ప్రభుత్వానికి ఏలాంటి సంబంధం ఉండదని తెలియజేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూ తర్వాత సమాధానం యిస్తూ తీర్మానంలో పేర్కొన్న ఆలోపణలు అన్నీ నిరాధారమైనవని చెప్పారు. అసలు యీ తీర్మానం కేవలం "ఎన్నికల హంగామా" అని పేర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానంలోని అంశాలన్నీ "పాత కథల పునరుక్తి" అని ముఖ్యమంత్రి చెప్పగా కాంగ్రెస్ సభ్యులు ఆమోద సూచకంగా బల్లలు గ్రుద్ది రణగణ ధ్వని చేశారు. కాని ప్రతిపక్ష సభ్యులు పదే పదే అడ్డు తగిలారు.

అయినప్పటికీ, తన మంత్రివర్గంపట్ల సభవారికి ఎంత విశ్వాసం ఉందేది యీ సందర్భంలో బుజువు అయినందువల్ల అని శ్వాసం తీర్మానం తెచ్చిన ప్రతిపక్షానికి తను ధన్యవాదాలు సమర్పిస్తున్నట్లు డాక్టర్ కట్జూ తెలియజేశారు.

తను మధ్యప్రదేశ్ వాస్తవ్యుడు కాదని ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాలను ఖండిస్తూ 140 ఏండ్లుగా తాత ముత్తా తల హయానుండి తన కుటుంబం మధ్యప్రదేశ్‌లో నివసిస్తున్నదని వివరించారు. ఆంతేగాక 5 ఏండ్లపాటు రాష్ట్రంలో ఒక జిల్లా తరపున లోక్‌సభలో ప్రతినిధిగా సేవ చేసినట్లు పేర్కొన్నారు.

తీర్మాన ప్రతిపాదన

మధ్యప్రదేశ్ ఏర్పడిన మొదట మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం ఇది రెండోసారి.

ప్రజాసోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ వి. వై. తమాస్కర్ మొన్న చర్చను ప్రారంభిస్తూ మంత్రివర్గంపై 51 ఆరోపణల జాబితాలను చదువుతుండగా ప్రేక్షకుల స్థానాలు ప్రజలతో కిటకిటలాడినవి. పరిపాలనలో మంత్రివర్గంలో వివరీతమైన అనితి అవ మర్యాత ఆశ్రిత పక్షపాతం ఉన్నదని తీర్మా నంలో పేర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానంలోని అంశాలన్ని "పాత కథల పునరుక్తి" అని ముఖ్యమంత్రి చెప్పగా కాంగ్రెస్ సభ్యులు ఆమోద సూచకంగా బల్లలు గ్

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యము మీకే అనేక కామ సూత్రాలు:- ..... రూ. 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుటుంబాల విషయాలు..... రూ 3-50.
సంతానము- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు..... రూ. 3-50.
అద్భుత లైంగిక రహస్యాలు: వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్త వ్యాపారములు. రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పాండే మార్గాలు. రూ 5-00
ఈ తప్తి ప్రాణ రహస్యము:- పెరకానంతరం ఆత్మను- గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50.
పోస్టు ఖర్చు అదనం. క్రింది ఎడ్రసుకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీ ఇంటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

తామర? తెంప కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దెహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

కుర్ద్ తిరుగుబాటులో బ్రిటిష్ ప్రభుత్వం చేయి

అమెరికాకూడా మద్దతు చేసిందని కాశిం ఆరోపణ

బాగ్దాద్, సెప్టెంబరు 23— ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశిం నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో బ్రిటన్ ఇరాక్ శాంతి భద్రతలకు ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నదని, అలాటి ప్రతికూల ప్రవర్తనను ఆపకపోతే ఇరాక్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయం మూసివేయవలసి వస్తుందని హెచ్చరించారు.

నేటి రాత్రి జనరల్ కాశిం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పయిగింటినేమీ మిస్టిటుంచాను.

"బ్రిటన్ అమెరికాతోపాటు ఉత్తర ఇరాక్‌లో కుర్ద్‌లాతో తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నది. గడచిన జూన్‌లో ప్రారంభమైన ఈ తిరుగుబాటు దేశంలోని మూడోవంతుకు వ్యాపించింది. ప్రభుత్వం ఏడు రోజులలో ఆశ్చర్యం గొలిపే వాచాల్యతలో ఆ ప్రాంతాన్ని ఆణచివేసింది. దేశం ప్రస్తుతం ప్రశాంతంగా వుంది. ఇది నేను 1958 జులై 14 వ తేదీన సాధించిన ఘన విజయం పంచది. ప్రభుత్వ విధ్వంసకుల నుంచున్నా - శక్తిమంతంగా వుంది" అని అన్నాడు.

జనరల్ కాశిం ఇంకా ఇలా అన్నాడు: "సోవియట్ యూనియన్‌కు ఈ ఉత్తర ఇరాక్ తిరుగుబాటులో ఎలాటి సంబంధమూ లేదని స్పష్టంగా రుజువయింది. నేను ఏడు నెలలలో ఈ తిరుగుబాటును అణచివేశాను. ఇక ఒకటీ ఆరు పంది తిరుగుబాటుదార్లు మాత్రమే మిగిలారు. వారిని చెన్నాడు తున్నాము.

"ఇలాటి ప్రతికూల చర్యలలో పాల్గొనని బ్రిటన్‌పంచి ఇరాక్ మోదాలు కోరుతుంది.

"కుర్ద్ తిరుగుబాటు నాయకుడు ముల్లా ముస్తఫా బిపరాలు తెలియవు. అతడు మరణించి అయినా వుండాలి. ఇరాక్ విడిచి పారిపోయి అయినావుండాలి. ఇరాక్‌లో మాత్రం వాళ్ళు లేరు.

60 లక్షల ఖర్చు

"బ్రిటిష్ ప్రభుత్వం కుర్ద్ తిరుగుబాటు వ్యాపించడానికి నాలుగు లక్షల పౌనులు (60 లక్షల రూపాయలు) ఖర్చు పెట్టింది."

కుర్ద్ ప్రజలు కొండజాతివారు. వారికి ప్రత్యేకమైన భాష వుంది. ఇరాక్, టర్కీ, ఇరాన్, సోవియట్ యూనియన్‌లలో చెల్లా చెదరుగావున్న కుర్ద్ ప్రాంతాలన్నిటిని కలిపి స్వతంత్ర కుర్దిస్తాన్ కావాలని ఆందోళన జరుపుతున్నారు. వీరు ఇరాక్‌లో ఉత్తర ప్రాంతాన నివసిస్తున్నారు.

ఇక్కడ జరిగిన తిరుగుబాటును కాశిం అణచివేసినందుకు గడచిన వారం బాగ్దాద్ రేడియో ప్రశంసించింది. ఈ ఉద్యమం సామ్రాజ్యవాదులు ఇరాక్ భ్రష్టతకు భంగకరంగా జరిపినదని ఈ రేడియో తెలిపింది.

కొందరు గూఢచారులు విదేశాలనుంచి వచ్చారని, గూఢచారుల సమాచారం చాలా కట్టు దిట్టంగా ఈ ప్రాంతంలో వీర్పడిందని అధికారులు తెలిపారని కాశిం అంటూ ఇంకాఇలా అన్నాడు:

"ఈ ఒక్క గూఢచారి ముఠావారంతా సెప్టెంబర్ 20 వ తారీఖున బయటపడ్డారు. మరొక ముఠాకు కువాయత్‌తో సంబంధం వుంది. ముఠా వాయుమార్గం వాలపరకు అన్వేషణ చేశాము. జాస్‌పెలలో వారిని బంధించి తీసుకున్నాము. దేశంలో మూడోవంతు ప్రాంతంలో ఈ తిరుగుబాటు వ్యాపించింది. పోడిగాంధ్రు ఒకేమారు పెక్కు ప్రాంతాలలో దౌర్జన్యాలు సాగించారు. వీరికి బ్రిటన్ ఆయుధాలు సరఫరా చేసింది. ఈ దుండగులు కనీసం 50 గ్రామాలను కాల్చివేశారు. స్త్రీలనైనా, శిశువులనైనా దౌర్జన్యం చేశారు. పాఠశాలు స్థానికులై దాడి చేశారు. రవాణాకి సౌకర్యాలను విచ్ఛిన్నం చేశారు. రోడ్డును పాడు చేయడానికి బుల్‌డోజర్లను వుపయోగించారు.

"ఒక్క గ్రామంలో ఏ మాత్రమే 13 మందిని చంపారు. పోలీసు కాలాలపై దౌర్జన్యాలు వాడారు. మోసిల్‌కు ఉత్తరంగా 70 మైళ్ళలో ఒక్క సరిహద్దులోని శాఖా పట్టణంలో వారు ఇరాక్ పతాకను లాగివేసి, తమ పతాక స్థాపించారు. కాని, ఈ పట్టణం ప్రస్తుతం ఇరాక్ ప్రభుత్వం పశంలోనే వుంది. ఎనిమిది రోజులక్రితం ప్రభుత్వం సైన్యాలు ఆరంభించింది. కిర్యా పట్టణం సమీపంలో జరిగిన పోరాటంలో 23 మంది ఇరాక్ సైనికులు మరణించారు.

టిబెట్ పరిస్థితి

చర్చకు సమితి సారథ్య సంఘం ఆమోదం

ఏమిటి, సెప్టెంబరు 24—

జనరల్ అసెంబ్లీ టిబెట్ సమస్యను ప్రధానంగా చర్చించాలని మలయా, థాయ్‌లాండ్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సాంధ్య సంఘం ఆమోదించింది. టిబెట్ సమస్యను చేర్చడం వల్ల అసెంబ్లీ దృష్టిని ఇతర విషయాల మీదికి మళ్ళించడమే కాగలదనే సోవియట్ ఆక్షేపణను లోపనేసింది.

ఈ సాయంత్రం నాటికి 15 మంది, ప్రతికూలంగా ముగ్గురు ఓటు వేశారు. ఇద్దరు గైర్ హాజరయ్యారు.

మలయా ప్రతినిధి తాలోనిక్ అహ్మద్ కమార్ ఈ సూచన ప్రతిపాదించాడు. పోల్సా ప్రతినిధి డాక్టర్ లంగ్ పియాంగ్ దీనిని సమర్థిస్తూ, కమ్యూనిస్టు చైనా టిబెట్‌ను ఆక్రమించుకొనడంలో ఘోరమైన దురంతాలు జరిపిందని, ఈ విషయం ఇది వరకు రెండుసార్లు చర్చకు వచ్చిందని అన్నాడు.

సోవియట్ ప్రతినిధి కోరిన్ ప్రసంగిస్తూ, జనరల్ అసెంబ్లీ ఈ విషయాలతో తమ కున్నప్పటి ప్రధాన విషయాలుంచి పక్కదారి పట్టిస్తుందని ఆక్షేపించాడు. ఈ విషయాలలో ఏమిటి చేయ్యాలో తమకు తెలుసునని, వీటిని అధికారం పుందని ఆయన ప్రకటించాడు. ఈ విషయాన్ని సెక్యూరిటీ కౌన్సిల్‌లో చేర్చాలనే వారు ప్రస్తుత్తి ముట్ట శుద్ధనాలను ఎగసు లోపేవారని ఆయన ఆక్షేపించాడు.

చెకోస్లొవేకియా ప్రతినిధి కూడా సోవియట్ ప్రతినిధితో ఏకీభవించాడు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

రెండు జర్మనీల సిద్ధాంతం

అమెరికా మొగ్గిందని బెర్లిన్‌లో వదంతులు

బెర్లిన్, సెప్టెంబర్ 23—బెర్లిన్‌లో అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ ప్రత్యేక ప్రతినిధి జనరల్ లూసియస్ డి. క్లే వచ్చి వారాంతి ఎమ్మెల్యేలను కొందరు ఎత్తుకు పోతేకరు అనుతాను కార్యాలయానికి పిలిపించి, బెర్లిన్ విషయాన్ని అమెరికా విధానంలో ఏమీ మార్పు లేదన్నాడు.

రెండు జర్మనీలు ఏర్పడడం తప్పనిసరి అన్న వార్తి ప్రకటన చేసినవాడు తీయనని ఈ ప్రకటన యథార్థమైతే, పాశ్చాత్య రాజ్యాల ఎక్కువ చాలవరకు రాజీ పడజేసినని ఇక్కడి రాజకీయ వర్గాలు అనుకుంటున్నాయి కొన్ని గంటల తర్వాత ఆయన సైన పేర్కొన్న విధంగా ప్రకటన చేశాడు.

ఆయన సౌకర్యార్థం జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో పత్రికా ప్రతినిధులతో జరిపిన సంభాషణ మొదట "విశ్వసనీయ వర్గాలనుంచి" అని ప్రకటించాడు.

ఏమైనా అమెరికా విదేశాంగశాఖ వాతావరణం ఈ జనరల్ ప్రకటనపై మౌనం వహించింది. కాని, అధికారులు విడిగా, "జర్మనీ, బెర్లిన్‌ల విషయమై ప్రస్తుతం మిత్రరాజ్యాల వివిధ పక్షాలు ఆలోచిస్తున్నాయి. కనుక ఈ జనరల్ ప్రకటనపై వ్యాఖ్యానించలేము" అని అన్నారు. అమెరికా విధానంలో పెద్ద మార్పు వచ్చినదనే వార్తపై బిన్ని రాత్రి చేసిన ఖండనతో మార్పు ఏదీ కాదని, ఏదీ కొంగిశాఖా రన్నారు.

కాని, దౌత్య వర్గాలారు ఎత్తారం జనరల్ క్లే అమెరికా ప్రభుత్వం ఆమోదించక పోయినా ఆలోచించిన ఒక విధానాన్నే సూచించి వుంటాడని అభిప్రాయపడుతున్నారు.

అమెరికా విదేశాంగశాఖ విస్పష్టత చేసిన నిరాకరణను వివరంగా తెలుపడానికి శ్వేతభవన్ పత్రికా ప్రతినిధులన్ని సమావేశపరిచాడు.

జనరల్ క్లే ప్రకటన ముఖ్యంగా ఎత్తిపొడిచి జర్మనీకి పట్టిపెలక్కాయ అవుతుందని కొందరు బెర్లిన్‌లోని పరిశీలకు అన్నారు. అంటే, తూర్పు జర్మనీ వాస్తవమని ఒప్పుకోడం, బెర్లిన్‌లో ప్రవేశించే సైన్యాలపై తూర్పు జర్మనీ తనిఖీలకు అనుమతించడం అవ్వనాలు. కాని, పాశ్చాత్య రాజ్యాలు విమాన మార్గాలపై తనిఖీకి ఒప్పుకుంటాయని జనరల్ అనడం మాత్రం సరికాదని నే డిక్కడ అన్నారు. ఈ ప్రకటన సోవియట్ యూనియన్‌కు సమావేశంలో తమ వాంఛలను అడగిడడానికి ప్రోత్సాహకరం కాగలదని కొందరు పాశ్చాత్య రాయబారులు భయపడుతున్నారు. కాని, ఇలా కొన్ని సౌకర్యాలు కలిగించడం దిగిరావడం కాదని, పాశ్చాత్యుల హక్కులను మేరకు కొత్త ప్రాతిపదికపై బలపరుచుకోవచ్చునని మరికొంద రన్నారు.

ఆటగాడ్రకు అనుమతినిరాకరణ

లండన్‌లో జరిగే అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘం సమావేశంలో పాల్గొనడానికి తూర్పు జర్మనీ ఫుట్‌బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులకు బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి యివ్వలేదు.

రాష్ట్రంలో తమలపాకుల పంట అభివృద్ధి సూచనలు

ఎగుమతుల ప్రోత్సాహానికి పరిశీలన: భారత వ్యవసాయమండలి తీర్మానం

హైదరాబాదు, సెప్టెంబరు 24— ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తమలపాకులపంట బాగా అభివృద్ధి చెందివున్నందున, ఈ పంట ఉత్పత్తిని ప్రోత్సహించి, ఎగుమతులను పృద్ధిచేయాలని, ఇందుకు ప్రత్యేకంగా పరిశీలన జరిపించాలని భారత వ్యవసాయ మండలి ఉపసంఘం తీర్మానించింది.

ఈ ఉపసంఘం భారతదేశం మొత్తం మీద తమలపాకుల పంట ఒక అభివృద్ధికి అవుస్తాదు పరిశీలన కార్యక్రమాన్ని ఆసలు జరుపుతూంది. ఈ ఉపసంఘం డాక్టర్ కే. ఎస్. పటేల్ అధ్యక్షతన హైదరాబాదులో సమావేశమైంది. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తమలపాకుల పంటకు అనువైన భూమిగాని వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో పుష్కలంగా ఉన్నదున భారతదేశానికి పంటదించే అన్నిరకాల తమలపాకుల పరిశీలను ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగాలని ఉపసంఘం తీర్మానించింది. ఉన్నతస్థాయిలో తమలపాకులను పండించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని రూపొందించాలని కూడా తీర్మానించుకొన్నారు.

కడప, గోదావరి, గుంటూరు జిల్లాలలో 8 వేల ఎకరాలలో తమలపాకుల తోటలు ఉన్నవనీ, తమలపాకుల పరిశీలనకై కడప లోని పరిశోధన కేంద్రం చాలా కృషి చేస్తున్నదని ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. మన రాష్ట్రంలో పండే తమలపాకులు ప్రస్తుతం బొంబాయి, ఢిల్లీ, నాగపూర్, మద్రాసు ప్రాంతాలకు ఎగుమతిఅవుతున్నవి.

ఉద్యానవనాల సంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 24—రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవనాల సంఘం చాలా మరుకుగా పనిచేస్తున్నందుకు భారత ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం చేయబూనున్నట్లు తెలుస్తూ ఉంది. ఈ సంఘంలో ప్రస్తుతం 130 మందికి సభ్యత్వం ఉంది. త్వరలోనే పెద్ద ఎత్తున సభ్యత్వ ఉద్యమం ప్రారంభించనున్నారు. ఈ సంఘం జంటనగరాల ప్రాంతంలో గృహాల పెరడు భూమిలో కూరగాయలు, పూలమొక్కలను పెంచడానికి ఒక కార్యక్రమాన్ని అమలు జరుపనున్నారు. ఈ శాస్త్రాన్ని గురించి సైనం వారు కొన్ని కరపత్రాలను కూడా సంచిపెలా లని తీర్మానించారు.

కారు బస్సు ఢీ: 7 గురికి గాయాలు

మధుర, సెప్టెంబర్ 22—శుక్రవారం 11 మైళ్ళ దూరంలో తిరుమంగళంవద్ద ఒక కారు బస్సును ఇడ్డుకొని కారులోని మిస్సెస్ బీజ, ఒక శిశువులోసహా మొత్తం ఏడు గురికి గాయాలు తగిలాయి. వీరిని ఇక్కడి ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో నలుగురి పరిస్థితి మిమిమంగా ఉన్నది. గాయపడినవారిలో డ్రైవరు కూడా ఉన్నారు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్ను
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దెహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

HIT YOUR TARGET OF PRODUCTION BY INSTALLING A



స్వాస్తాన్ మోటార్

బి. ఎస్. ఎ. 2613 కు నిర్మించినది. వివిధ్, హెచ్చు కనికి నిలకడలో, స్వాస్తాన్ మోటార్లను కుట్లిన్నంగా పరీక్షిస్తారు. ప్రమాణాకారంచినవి. పాడుపుకై విడిభాగాలను అనేక విధాలుగా వాడడానికి అనువుగా తయారు చేశారు.

BATLIBOI participants in planned progress

సంప్రదించండి:—
బాట్లిబాయ్ అండ్ కంపెనీ
ఆయుదానులు: భోగీలాల్ దొరాచంద్ ప్రైవేట్ లిమిటెడ్.
87 రాజ్‌భవన్ రోడ్డు, పికింగ్‌దాబాద్, 12/20 కాన్వెంటు పీథి, విజయవాడ.

BBY-26A

నేను ఆత్రంగా ఎదురుచూస్తున్నాను

...నా మారు గ్లాక్సో పానం కోసం. శిశువులందరూ గ్లాక్సోను ప్రీతిగా త్రాగుదురు. దానివల్ల వారెంతో బాగుగా పెరుగుచున్నారు. ఎండు చేపనసగా బలంగాను ఆరోగ్యవంతంగాను పెరిగే నిమిత్తం శిశువును కావలసినట్టి తల్లిపాలంతగల సుగుణమంతయు గ్లాక్సోలో వున్నది. గ్లాక్సో వేటి పుస్తకం ఉచిత ప్రతి కోసం 50 న. పై. తపాలా బిళ్లలను (తపాలా ఖర్చుల నిమిత్తం) గ్లాక్సో, పుర్ల్ రోడ్, మద్రాస్-2 ఈ చిరునామాకు పంపండి.

Glaxo
గ్లాక్సో-పసిపిల్లలకు సంపూర్ణ పాల ఆహారము

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాస్ . న్యూఢిల్లీ

'ఒక కొత్త వస్తువును వాడి చూసినప్పుడే ఆది ఎంతవుందో మీకు తెలియును - కొత్త సంగతి ఏదైనా సరే కొత్తి అట్లుంటిదే! మొదటిసారి వాడే. సర్ఫ్ తీసుకుందాం: దీని దీవి బాగా పరీక్షించాను. అబ్బురు దీని పద్ధతిలు, చిట్కాలు, ప్రతి అట్టమీద సర్ఫ్‌లోవే పుస్తకంలోనూ చదివాను!' ఇద్దరు బిడ్డల తల్లి శ్రీమతి. రాయ్ తిరిక లేకో పోయినా ఆసక్తి ఎవిధమనులో పాల్గొంటున్నది. ఆమె ఇలా ఆర్భాటం. 'సర్ఫ్‌వల్లనాకు కాలవ్యయపడి తగ్గుచున్నది. సర్ఫ్‌లో తయారు ఎంత మంచిం! దాని సబ్బు నా బట్టలు చాలా తెల్లగా పుటున్నవని.'

సర్ఫ్ మీ బట్టలను అతిశయ తెల్లగా వుతుకును

హిందుస్తాన్ లివర్ ఉత్పత్తి

AU. 21-X94 TEL)

Regd. No. A-4

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికారయుక్తులలను ఎకెంబ్యుగిల ద్వారా చెల్లింపులో		తొస్పుద్వారా
	రూ. మ.	రూ. మ.
ఒక వెంకు	2—40	2—65
3 వెంలకు	7—00	7—90
6 వెంలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

ANDHRA PRABHA, VIJAYAWADA.

అమెరికాను కనుగొన్నది చైనావారట

హాంకాంగ్, సెప్టెంబరు 24:— కొలంబస్ కంటే ముందుగానే చైనావారు అమెరికాను కనుగొన్నారని స్థానిక కమ్యూనిస్టు పత్రిక వీసీపీవో ప్రకటించింది. కొలంబస్‌కు వేయి సంవత్సరాలు ముందుగనే చైనా తొడ్డమతస్తులు అమెరికా ఖండంలో అడుగుపెట్టగలిగారని ఈ పత్రిక వెల్లడి చేసింది. క్రీస్తుపూర్వం అయిదవ శతాబ్దంనాటికే చైనావారు అమెరికాను చేరుకున్నారట. కొలంబస్ 1492 లో అమెరికాను కనుగొన్న విషయం తెలిసిందే.

సంపుటి: 26 సంచిక: 263 ★ విజయవాడ 25-9-1961 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

సమైక్య సాధనద్వారా జాతీయ జీవనంలో నూతన అధ్యాయం

ప్రారంభించడానికి ప్రజలు నడుం కట్టాలని దక్షిణ ప్రాంతీయ మండలిసభలో శ్రీ శాస్త్రి ఉద్ఘాటన

నదీజలాల వివాదం అన్ని పక్షాలకు ఆమోదయోగ్యంగా పరిష్కారం కాగలదని ఆశాభావం

—:x:—

సింగరేణి గనుల విస్తరణను గురించి ప్రభుత్వం యోచిస్తున్నదని ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబరు 24 :— దృఢ వ్రజలు, సున్నితమైన, దృఢతరమైన అనుబంధంతో జాతీయ సమస్యలను పరిష్కరించుకొని సమైక్యసాధనకు కృషిచేసి జాతీయజీవనంలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించాలని హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు, ఇక్కడ, దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఉద్ఘాటించారు. ప్రత్యక్ష చర్యలను అందోళనలను రెచ్చగొట్టే పద్ధతులను ఆయన నిరసించారు.

ఆయన, దక్షిణదేశంలోని పారిశ్రామికాభివృద్ధిని గురించి ప్రస్తావించి, సింగరేణిగనుల విస్తరణకు సంబంధించిన ప్రతిపాదన ను ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని చెప్పారు.

హోంమంత్రి గోదావరి, కృష్ణా, నదీ జలాల వివాదాన్ని ప్రస్తావించి, వారు (గుల్జారీ కమిషనీ సభ్యులు) ఈ సమస్యపై ఒక నూతన దృక్పథాన్ని సూచించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చేయగలరని అనడంలో తనకు విశ్వాసం వెలిబుచ్చడం తప్ప మరేమీ చేయలేదని అన్నారు. మొత్తం దేశానికి లాభకరంగా ఈనదీజలాల వినియోగానికి ఒక ఆచరణాత్మకమైన, ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గం కనుగొనడం అవసరమని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు తమ సరిహద్దు వివాదాలను విశాలబుద్ధితో పరస్పర సహకారంతో పరిష్కరించుకోవలెనని శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలు తమ వివాదాలను సంతృప్తికరంగా పరిష్కరించుకున్నందుకు ఆయన అభినందించారు.

విశాఖపట్టణంలోని ఒక నౌకా స్థావరాన్ని నౌకల మరమ్మత్తు కేంద్రాన్ని నిర్మించే ప్రతిపాదన ఉన్నదని ఆయన అన్నారు.

దక్షిణాదిలో ఒక భారీ విద్యుత్పరికరాల కర్మాగారాన్ని మన్నిత పరికరాల ఫ్యాక్టరీని ఒక టాయిలర్ కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదన ఉన్నదని శ్రీ శాస్త్రి చెప్పారు.

దక్షిణాదిలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిపట్ల ఎంతో గర్వించదగినదని ఆయన అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో యిటీవలి వరదలను గురించి ప్రస్తావించి హోం మంత్రి యిలా అన్నారు : "రాష్ట్రాల ప్రభుత్వాలు వరద పరిస్థితులను ఎంతో సమర్థంగా ఎదుర్కొన్నవి. కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ ఎప్పటికప్పుడు రాష్ట్రాలు ప్రభుత్వాలతో సంబంధాలు కలిగివుండి అవసరమైన సలహాను సహాయాన్ని అందజేస్తూ వచ్చింది"

అభివృద్ధి పథకాల విషయంలో కూడా దక్షిణాది రాష్ట్రాలు ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించినవని హోం మంత్రి అన్నారు.

దక్షిణ మండలానికంతకీ ఒక రిజర్వు పోలీసు పథాన్ని ఏర్పాటు చేయాలనే పథకం ఒక వ్యవహారానికి రావడం హర్షించదగిన విషయమని హోం మంత్రి అన్నారు.

దేశంలోని యితర మండలాలు కూడా యీ విధమైన ప్రతిపాదనను ఆలోచిస్తే బాగుంటుందని శ్రీ శాస్త్రి సలహా యిచ్చారు. ఒక్క అత్యవసర సమయాలలో మాత్రమేకాక, మామూలు సమయాలలో కూడా యీ పోలీసు దళం ఉపయోగం చాలా వుండగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇటీవల కొన్ని నెలలలో భాషా సమస్య చాలా ఆందోళనకు దారి తీసిందని, కేంద్ర ప్రభుత్వం యీ సమస్యకు సంబంధించిన వివిధ విషయాలను పరిశీలించినదని ఆయన చెప్పారు. భాషా అల్పసంఖ్యాక వర్గాల సమస్యను ముఖ్యమంత్రుల సమావేశం కడు జాగ్రత్తతో పరిశీలించిన దనికూడా హోం మంత్రి అన్నారు.

ముఖ్యమంత్రుల నిర్ణయాలను త్వరగా అమలు చేయడం చాలా ముఖ్యమని ఆయన చెప్పారు.

ఈ విషయంలో భాషా అల్పసంఖ్యాక వర్గాల కమిషనర్ రాష్ట్రాల ప్రభుత్వాలకు చాలా సహాయ భూతుడు కాగలడని ఆయన అన్నారు. భాషా అల్పసంఖ్యాక వర్గాల విషయంలో ఆస్టేంటు కమిషనర్లను నియమించడానికి కూడా భారత ప్రభుత్వం సంకల్పించినదని ఆయన అన్నారు.

అన్నిటి కంటె అత్యంత ప్రధానమైనది దేశ సమైక్యతా సాధనమని హోం మంత్రి ఉద్ఘాటించారు. ఢిల్లీలో ఏర్పాటు చేయబడిన సమైక్య సాధన సమావేశాన్ని గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి యిలా అన్నారు : "ఇది ఒక నూతన యత్నం. ప్రధాని నెహ్రూ యీ విషయంలో సాహసంతో ముందడుగు వేశారు. యీ సమావేశానికి హాజరు కానున్న నాయకులు దేశ సమైక్య సాధనకు సంబంధించిన సమస్యలను నిస్సాక్షి



అమెరికన్ సంచార రాయబారి శ్రీ ఆవెరెల్ హారిమన్ 22 వ తేదీని ఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొన్నప్పటి చిత్రం

పంచాయతీ రాజ్యం జయప్రదంకావలంటే...

—:x:—

ముఖ్యమంత్రులకు స్వస్తిజరగాలని లక్నోసభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

లక్నో, సెప్టెంబరు 24:—

గ్రామాలలో పంచాయతీ రాజ్య వ్యవస్థను సుప్రతిష్ఠితం చెయ్యవలెనంటే బ్లాక్ కమిటిలు, జిల్లా కౌన్సిళ్ల అధ్యక్షులు ముఖ్యమంత్రులకు స్వస్తిచెప్పి అట్టి సంకుచిత ధోరణులకు ఆతీతంగా మెలగాలని ప్రధాని నెహ్రూ నేడు ఉద్బోధించారు.

ఉత్తరప్రదేశ్‌లోని తాత్కాలికజిల్లా కౌన్సిళ్ళు, బ్లాక్‌కమిటీల అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ, "జిల్లా కౌన్సిళ్లు, బ్లాకు కమిటీల ఎన్నికలలో గెలుపు సొందడంవల్ల ఒకరి ప్రతిష్ఠ పెరిగేదీ ఏమీ లేదనీ, కష్టపడి పని చెయ్యవలసి ఉంటుంది కనుక, నిజానికి అది ఒక శిక్ష వంటిదనీ" శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"భారత దేశానికి గ్రామ సీమలే ఆయువు పట్టు. వినూత్న మైన విప్లవ నాకారణంలో భారత దేశం ఇప్పుడు మేల్కొంటున్నది. హింసాత్మకమైన రక్తపాతంతోకూడిఉండే విప్లవంకాదు. శాంతియుత మార్గాల ద్వారాసాధించదలుచుకున్న విప్లవంఇది. ఈ పరిస్థితులలో దేశాభివృద్ధి అనేది క్రమబద్ధమైన రీతిలో జరగాలి. పట్టణాలు మాత్రమే అభివృద్ధి అయి, గ్రామాలు వెనుకబడిపోయినట్లయితే భారతదేశం అభ్యుదయపథంతో ముందడుగు వేయజాలదు.

"అభ్యుదయం అనే మాటకు నిజమైనఅర్థం దేశంలోని ప్రజలు యావన్మందీ యుపకులు, వయోవృద్ధులు, స్త్రీలు, ఆఖరికి బాలురుకూడా దేశ ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొని కష్టపడి పని చెయ్యాలి. స్వాతంత్ర్యం అన్నమాటలోని అర్థంకూడాఅదే. జాతీయఆర్థిక సంపత్తిని పెంపొందించుకొనడానికి ప్రజలుయావన్మందీ కష్టించి పనిచెయ్యాలని దాని అర్థం.

"అభ్యుదయంఅనేదాన్ని నిర్దిష్టమైన లక్ష్యంవైపునుల్లించగల వ్యక్తులమ మనం సృష్టించుకోవాలి. ప్రస్తుతం మనముందుగల ప్రధానకర్తవ్యం అదే. విద్యావంతులైనవారిని అంచే జాతీయసంపత్తిని పెంపొందించడంఅనే కళలో నిష్ణాతులైనవారిని మనం సృష్టించుకోవాలి.

"భారతదేశంలో నేడు అన్నిరాష్ట్రాలలోకి పంజాబ్ అత్యంతఆర్థిక పురోభివృద్ధిని సాధించింది. అక్కడిపాలురారి సంపత్తి అభివృద్ధిఅన్ని రాష్ట్రాలలోకి ఉన్నత ప్రమాణాన్ని అందుకున్నది. పంజాబ్ ప్రజలు కష్టించిపనిచేయగలరు. తమ దేహబలాన్ని వివిధంగా వినియోగించాలో వారికితెలుసు.

"భారతదేశంలోని మిగతా ప్రజలుకూడావారినుంచిగుణపాఠంనేర్చుకొని దేశపురోభివృద్ధికై కృషి చెయవలెయ్యాలి.

భారత దేశం నేడు పారిశ్రామికంగా శీఘ్రగతిని ముందడుగు వేస్తున్నది. దేశంలో పెద్ద పెద్ద పరిశ్రమలు అనేకంనెలకొల్పబడుతున్నవి. దీనికి అనుగుణ్యంగా భారత దేశం వ్యవసాయరంగంలో కూడా మంచి అభివృద్ధిని సాధించాలి"

"అధికార వికేంద్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా జిల్లా మేజిస్ట్రీట్లు కలెక్టర్ల అధికారాలు పరిమితం చేయబడ్డాయి. బ్రిటిష్ ప్రభుత్వపు కాలంలో జిల్లా మేజిస్ట్రీట్లకు విశేషమైన అధికారాలు ఘనంవే. వారి పాలనలో వారు యించు మించు మూల స్తంభాలుగా వ్యవహరించేవారు. అయితే స్వాతంత్ర్యం తర్వాత ఆ పరిస్థితులు మారిపోయి పంచాయతీలకు ఇప్పుడు అధికార ప్రదానం జరుగుతున్నది"

సహకార వ్యవసాయ విధానాన్ని గూర్చి మాట్లాడుతూ యింటిలో కైతులను బలవంతపెట్టడం అనేది ఏమాత్రంలేదని పరస్పర సహకారం ద్వారా వ్యవసాయ రంగంలో పురోభివృద్ధిని సాధించడమే దీని లక్ష్యమని శ్రీ నెహ్రూ వివరించారు.

భావిభారత నిర్మాణం

యువకులకు నెహ్రూ ఉద్బోధ

లక్నో, సెప్టెంబరు 24:—

నమ్మజ్వలభావి భారత నిర్మాణ బాధ్యతలను స్వీకరించడానికి యువకులంతా సంసిద్ధులై ఉండాలని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ లక్నో యూనివర్సిటీ విద్యార్థి యూనియన్‌కు ప్రదానం చేసిన ఆత్మగౌరవ పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా ఉద్బోధించారు.

"ఇప్పుడు మీరు ఈ బాధ్యతను స్వీకరించిన వారంతో పెద్ద వారయ్యారు. వారు ఆశ్చర్యకాలం ఉండరు. భావి భారత దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత యువకులు, విద్యార్థులదే" అని అన్నారు శ్రీ నెహ్రూ.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"నేడు మేము చేస్తున్నదంతా భావిభారత దేశపు భాగ్యతలు మీరు స్వీకరించడానికి వీలుగా దేశాభివృద్ధి సాధించడమే. రంగనుంచి వేసుకు నిష్క్రమించిన తర్వాత దేశ నిర్మాణ బాధ్యతలు మీమీదా పడతాయి. యువకులు ఈ విషయాన్ని గుర్తెరిగి నేటి భారతదేశ పరిస్థితులను క్షుణ్ణంగా అవగాహన చేసుకోడానికి ప్రయత్నించాలి. నేటి భారత దేన్ని మీరు అర్థం చేసుకోగలిగితేకాని భారత దేశాన్ని ముందుకు నడిపించడంలో కృతకృత్యులు కావడం దుస్తర మవుతుంది."

యూనివర్సిటీ నుంచి మీరు శైటికెక్కిన తర్వాత ఆ స్థానం మీకుమ్మరించగల అనేక జీవిత పరీక్షలను మీరు ఎదుర్కోవలసివుంటుంది. ఏకోద్దేశ పథకాలు చేసి జీవితంలో స్థిరస్థాయిని పొందడం అంత తొందరగా సాధ్యపడేపనికాదు"

అంకారాపద్ద ఘోర విమాన ప్రమాదం

—:x:—

28 మంది దుర్మరణం

అంకారా సెప్టెంబరు 23:—

33 మంది ప్రయాణీకులు కల ఒక టర్కిష్ విమానం నేడు అంకారా విమానాశ్రయంవద్ద కూలిపోయింది.

ఈ ప్రమాదంలో 11 మంది విదేశీయులతో సహా మొత్తం 28 మంది చనిపోయారు. 5గురికొండుమంది విదేశీయులలోనుంచి మిగిలిన మంది జర్మన్లు. మిగతా ఇద్దరిలో ఒకరు నెదర్లాండ్స్, రెండవ వ్యక్తి బ్రిటిష్ జాతీయుడు.

సికోసీయా, అదానా, అంకారా, ఇస్తాంబుల్‌ల మధ్య పయనించే ఈ రెండు ఇంజన్ల విమానంలో 29 మంది ప్రయాణీకులు, నలుగురు సైబానికులు వున్నారు. ప్రయాణీకులలో ఆరుగురు అమెరికనులు.

పోలీసులు, సైనికులు ప్రమాదం సంభవించిన ప్రాంతంలో గాలిస్తున్నారు. స్నైడర్ ఇంజన్ల అంబులెన్సు శకటాలుకూడా గొనిపోబడినవి.

అంకారా విమానాశ్రయంలో దిగిన ఒక విదేశీ విమానం కెప్టెన్, కాసు విమానాశ్రయానికి వస్తూవుండగా మండిపోతూ క్రిందకూలిపోతున్న విమానాన్ని చూశానని వెల్లడించాడు.

హరిజనులకు, వెనుకబడిన వర్గాలకు నూటికి 50 టికెట్లు

—:x:—

అభ్యర్థుల నిర్ణయ విధానాన్ని విశదీకరిస్తూ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 24:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు నేటిరాత్రి ఒక పత్రికావిలేఖరులసమావేశంలో, దరఖాస్తుదారులకు కాంగ్రెస్ టికెట్లను ఇచ్చే విధానాన్ని వివరించారు. పరిశీలకుల నివేదికలలో మెజారిటీ లేక పోయినప్పటికీ ఉపఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చేవిషయంలో ప్రాధాన్యమిస్తామనీ, హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి కనీసం నూటికి 50 టికెట్లయినా ఇస్తామని శ్రీ పళ్ళంరాజు అన్నారు.

దరఖాస్తుదారులకు టిక్కెట్లు ఇచ్చేవిషయంలో ఎన్నికలలో గెలుపుగల సామర్థ్యాన్ని ప్రధానంగా పరిగణిస్తామని కూడా ఆయన అన్నారు.

అభ్యర్థినుల విషయంలో కూడా ఈ సూత్రమే పాటించబడుతుందని ఆయన చెప్పారు.

పరిశీలకుల నివేదికలో మెజారిటీ అభిప్రాయాన్ని పొందిన వ్రస్తుతపు శాసనసభ్యులకు కూడా ఎట్టి కారణ భర్జనలు లేకుండా కాంగ్రెస్ టిక్కెట్లను భవ్యడం జరుగుతుందని శ్రీ పళ్ళంరాజు అన్నారు.

నియమంగా ఖాదీ ధరించనివారికి టిక్కెట్లు ఇవ్వడం ఎరగదని కూడా ఆయన అన్నారు.

తాను, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కామ్రబ్రహ్మానందరెడ్డి సభ్యులుగావున్న వడపోత సంఘం ఆంధ్రలోని 11 జిల్లాల దరఖాస్తులకు సంబంధించిన వడపోత కార్యక్రమాన్ని శుక్రవారకు పూర్తిచేసిందని ఆయన అన్నారు.

పది నియోజక వర్గాలకు అభ్యర్థులను నియమించే విషయంలో ఇంకా కొన్ని సందేహాలు ఉన్నవని, తుదినిర్ణయాన్ని ప్రదేశ్ ఎన్నికలసంఘం పరిశీలనకు నమర్పించగలమని శ్రీ పళ్ళంరాజు అన్నారు.

ముఖ్య మంత్రి నగరంలో లేని సమయంలో తెలంగాణా అభ్యర్థుల జాబితా విషయంలో నిర్ణయం కైకొనబోమని కేవు సాయంత్రం ముఖ్యమంత్రి నగరానికి తిరిగి వచ్చిన తర్వాత ఎన్నికల సంఘం సమావేశం జరుగవచ్చునని ఆయన తెలియజేశారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘం నేడు శ్రీ పళ్లం రాజుగారి గృహంలో సమావేశమైంది. తెలంగాణ జిల్లాల అభ్యర్థుల అంచనాలు పిద్దంగా లేనందు వల్ల సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

కాంగ్రెస్ టిక్కెట్లకు దరఖాస్తులు పెట్టుకున్న 64 మంది స్త్రీలలోను నూటికి 15 మంది అభ్యర్థులుగా ఎన్నుకునే అవకాశం ఉన్నదని శ్రీ పళ్లంరాజు చెప్పారు.

ఐ. ఎన్. టి. యు. సి. 9 మంది అభ్యర్థులను సిఫార్సు చేసిందనీ, వీరు ఎన్నికలలో గెలుపొందగలరని భావిస్తే ప్రదేశ్ ఎన్నికల వలసం వారికి టికెట్లు యివ్వగలదని శ్రీ పళ్లంరాజుగారు చెప్పారు.

టిటాన్ రాకెట్ ప్రయోగం

వాండెన్‌బర్గ్ ఏ బేస్, సెప్టెంబరు 24 :— అమెరికా విమానదళం విన్న తొలిసారిగా యుద్ధ ప్రయోగానికి వీలుగా రూపొందించిన టిటాన్ రాకెట్‌ను ప్రయోగించింది. అంతవరకు టిటాన్ రాకెట్లను మామూలుగా పరిశీలనకు మాత్రమే ప్రయోగించటం జరిగింది.

విన్న ప్రయోగించిన టిటాన్ రాకెట్ 4500 మైళ్ళ దూరం ప్రయాణం చేసింది. అమెరికా వద్దనున్న ఖండాంతర రాకెట్లు అన్నింటిలోనూ టిటాన్ రాకెట్టు శక్తివంత మయినది. ఈ సంవత్సరాంతానికి పెద్దఎత్తున టిటాన్ రాకెట్లు ఉత్పత్తి ప్రారంభించి, సైన్యములో ప్రవేశ పెడతారు.

కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం

లండన్, సెప్టెంబర్ 24:—

ఎలిజబెత్‌రాణి సోమవారంనాడు ప్రారంభించనున్న కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశానికి 12 మంది ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం

అత్యంత ఆందోళనకరంగా ఉందట

అమృత్‌సర్, సెప్టెంబరు 24:— మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం ఇంకా క్షీణించినదని నేటి ఉదయం పైద్యులు ప్రకటించారు. వీరు విరళదీక్ష ప్రారంభించి నేటికి నలుబది ఒకటవరోజు.

"అత్యంత ఆందోళన పరిస్థితి అలాగే ఉన్నది. మూత్రంలో అల్బ్యుమెన్ ఉంది. కుడి వూపిరితిత్తిలో శ్లేష్మం అలాగే ఉంది. చేతులు, వ్రేళ్ళ తిమ్మిర్లు, కాళ్ళు, పాదాల చల్లదనం అట్లాగే ఉన్నాయి" అని పైద్యులు ప్రకటించారు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం

మరీ క్షీణించినదని పైద్యుల ప్రకటన

అమృత్‌సర్, సెప్టెంబరు 24:— యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం నేడు మరీ క్షీణించిందని పైద్యులు చెప్పారు. వీరు నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి నలుబది ఒకటవ రోజు.

మూత్రవిసర్జన బాగా తగ్గడం ఆత్యంత ఆందోళనకరంగా ఉందని నేటి ఉదయం పైద్యులు ప్రకటించారు.

ఉస్మానియా గ్రాంట్సు కమిషన్ అధికారి

డాకర్ సక్సేనా నియామకం

హైదరాబాద్, సెప్టెంబరు 24:— ప్రస్తుతం వృక్ష శాస్త్రంలో రీడర్‌గా వున్న డాక్టర్ మహేంద్రపాల్సేనా ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాంట్స్ కమిషన్ సమన్వయాధికారిగా నియమించబడ్డారు. వారం రోజుల క్రిందటనే ఆయన తన నూతన పదవిని స్వీకరించారు.

శ్రీ సక్సేనా నియామకం ముందు సైన్సు కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. వి. సుబ్బారావు గ్రాంట్స్ కమిషన్ వ్యవహారాలను చూసేవారు.

ఇరాక్‌లో తిరుగుబాటుకు బ్రిటన్ ప్రోత్సాహం

—:x:—

ప్రధాని కాశిం ఆరోపణ; విద్రోహచర్యలు విరమించనిచో రాయబారికార్యాలయాన్ని ఎత్తివేయవలసివస్తుందని హెచ్చరిక

బాగ్దాద్, సెప్టెంబరు, 24:—

ఇరాక్ భద్రతకు ప్రమాదకరంగా బ్రిటన్ తన విద్రోహ చర్యలను విరమించనిపక్షంలో బాగ్దాద్‌లోని బ్రిటిష్‌రాయబార కార్యాలయాన్ని మూసివేయవలసి వస్తుందని ఇరాక్ ప్రధాని మేజర్‌జనరల్ అబ్దుల్ కాశిం గతరాత్రి హెచ్చరిక చేశారు.

అమెరికా సహాయంతో ఇరాక్ ఉత్తర ప్రాంతములో కుర్దిష్ తెగల తిరుగుబాటును బ్రిటను ప్రోత్సహించినదని కాశిం ఆరోపించారు.

ఇరాక్ భూభాగంలో మూడవవంతు మేరకు వ్యాపించిన ఈ తిరుగుబాటును వెంటనే తన ప్రభుత్వం అణచివేయ నిశ్చింగా దన్నారు.

పత్రికా విలేకరుల సమావేశములో అయిదు గంటల పాటు మాట్లాడుతూ, కుర్దిష్‌తెగలపై సాధించిన విజయం 1958 లో రాజకీయ ప్రభుత్వంపై జరిగిన విప్లవంలో సమానమయినదని జనరల్ కాశిం పేర్కొన్నారు.

సోవియెట్ యూనియన్‌కు, ఈ తిరుగుబాటుకు ఏమాత్రం సంబంధం లేదని స్పష్టంగా రుజువయినదని ఆయన అన్నారు. వారంరోజులలో ఈ తిరుగుబాటును పూర్తిగా తామ అణచివేయగలిగామని ఇక కొద్దిమంది మాత్రమే తిరుగుబాటు దారులు చెదరుమాటుగా ఉన్నారని కాశిం వెల్లడి చేశారు.

ఇరిమాడట ఇరాక్‌లో విద్రోహ చర్యలకు పూనుకొనేమని హామీ యివ్వాలని బ్రిటన్‌ను కోరగలమని కూడా ఈ సందర్భంలో కాశిం స్పష్టం చేశారు.

కుర్దిష్ తెగల తిరుగుబాటుకు నాయకత్వం ఏహించిన మోలా ముస్తఫ్ బార్జానీ వజీవుడై వున్నాడీ, లేదీ, తెలియదనీ, కానీ, బతికివుంటే మాత్రం ఇరాక్‌లో లేడనిమాత్రం చెప్పగలనని అన్నారు.

కుర్దిష్ తెగల తిరుగుబాటును ప్రోత్సహించడానికై బాగ్దాద్‌లోనిబ్రిటిష్‌రాయబార కార్యాలయాన్ని మూసివేయవలసి వస్తుందని ఇరాక్ ప్రధాని మేజర్‌జనరల్ అబ్దుల్ కాశిం గతరాత్రి హెచ్చరిక చేశారు.

బాబూజీ....



"ప్రభుత్వం చొక గతయారు చేయించడానికి సంకల్పించిన కామకు మూల్యాన్ని వాయిదాలపై చెల్లించే సదుపాయం పుండేమాట నిజమే. అయితే, దాని నిర్మాణం విషయమై ప్రభుత్వం తుది నిర్ణయం చేసేదాకా మీరు వేచివుండ వలసి వుంటుంది."

పంజాబీ సుబా పరిష్కారం సమస్య

ఆశలు సన్నగిల్లినట్టు అకాలిదళం అధికారప్రతినిధి ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 24 — పంజాబ్‌సమస్యపై పరిష్కారం కుదరగలన్న ఆశలు సన్నగిల్లుతున్నవని అకాలీదళం అధికార ప్రతినిధి ఒకరు నేటిమధ్యాహ్నం ఇక్కడ తెలియజేశారు.

శ్రీ గుర్నాంసింగ్ నేటి పాయంత్రం ఢిల్లీనుంచి తిరిగిరానున్న సందర్భంగా, ఢిల్లీ చర్చలకును పరిశీలించడం కోసం నేటిరాత్రి అకాలీ వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం చేయబడుతున్నది. వర్కింగు కమిటి సభ్యులకొక్కరికి శ్రీ గుర్నాంసింగ్ తనతోతెస్తున్న ఫలితాల అంశాలు వీమిటో పూర్తిగా ఇంకా తెలియపొయినప్పటికీ సరిష్కారం విషయంలో ఆశలు సన్నగిల్లినట్లు మాత్రం ఆయన ఆకాలీ నాండ్‌కు సూచించారు.

బొంబాయి, సెప్టెంబరు 24:— ఆంధ్ర ప్రభుత్వం 12500 బేళ్ళ జెంగాలు విదేశాలకు ఎగుమతి చేయడానికి నిర్ణయించుకున్నది. 6250 బేళ్ళ ప్రత్తి సహకార సంఘాలకు కేటాయిస్తుంది. విదేశాలకు అక్టోబరు 3 వ తేదీన ఎగుమతులు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

సంగ్రహ ప్రకటనలు

సినిమా కావలెను

"ఏ" "బి" క్లాసు సెంటర్లలో పర్మినెంటు పాలుగాని, (రేకులు) మంచి మిషనరీతో, రేకు షెడ్డుగల టూరింగు సెట్టుగాని, అద్దెకు, లేక కొనుటకు కావలెను. నాట్సు సం. 1108. కెరాన్ ఆంధ్రప్రభ, విజయవాడ—3

కావలెను

ఆర్ఫనేజ్ క్వాలెండర్లకు అచ్చమ్ము చుక్ చేయడానికి ఏజంట్లు కావలెను. ఎనోహరమయిన డిజైనులు, ఆకర్షణీయమయిన కమీషను,25 సం.స్థలలో (వాయండి. సూర్యా యింప్రెస్టిల్ వర్క్స్ లేక్స్, పో. బా. సం. 36., తిరుచిరాపల్లి —8

విజయవాడలో అనేక వాసులున్ని బకసంస్థకు అనుభవంగల యిద్దరు ఆటోమొబైల్ మెకానిక్కులు కావలెను. విపరీతులకు బాక్సు నం. 1107 కేరాన్ ఆంధ్రప్రభ, విజయవాడ—3

పెండరు నోటీసు

గూడూరు మునిసిపాలిటీ

ఈ దిగువనదుటాకింపబడినవానికిగాను సీలువేసిన పెండర్లు దే.27—9—61 సాయంత్రం 4—00 గం. లోగా చేరునట్లు కోరబడినవి. పదరు పెండర్లు అదేరోజున సాయంత్రం 4—30 గం. కు పెండరుదార్ల ఎదుట దిగువ సంతకముదారుచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని, తెరువబడును. నిగతా వివరములు మున్సిపల్ ఆఫీసునందు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొన వచ్చును.

గూడూరు మునిసిపాలిటీలోని రోడ్లకు 61-62 సంవత్సరములలో మెయిం టెనెన్స్

ఎస్టిమేటు మొత్తం : రూ. 1125
ధరావతు : రూ. 56

(సం). యస్. జెగ్గిరెడ్డి, కమీషనర్.

నోటీసు

ఒంగోలు సబ్ జడ్జివారి కోర్టులో

S.C. 34/1961

కొన్నెలగడ్డ వెంకట కృష్ణయ్య — వాది
తోపూరి గంగయ్య — ప్రతివాది

ఈ నెంబరున ప్రతివాదిపై ప్రామిసరీనోటును బట్టి రు 1189—10—11 ల్కు వాది దావాతెచ్చినందున ప్రతివాద్ని నోటీసు జారీకావడం దున ప్రతివాద్ని నోటీసు పబ్లికేషను ద్వారా జారీచేయుటాగున వుత్తర్వు చేసినందుకు పబ్లికేషన్ నిమిత్తం 29—9—61 ది. వాయిదా చేసినందున్న వాయిదాలోజు ఉదయం 11 గంటలకు కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలసి సడిగా తెలువడ మయినది.

నమిడిపాటి జగన్నాధరావు, బి. ఎ., బి. ఎల్., వాది తరపు అడ్వకేటు

కంపెనీ మీటింగు

బ్యాంక్ ఆఫ్ చిత్తూరు లిమిటెడ్

(మెంబర్స్, భాధ్యత పరిమితము)
రిజిస్టర్డు ఆఫీసు
138/8 బజారు వీధి, చిత్తూరు.

నవరింపబడిన 1956 కంపెనీస్ ఆక్టు 257 (15) సెక్షను ప్రకార నోటీసు

పైకంపెనీ షేరుహోల్డరులకు యిందుమూలముగా తెలియపరచున దేమనగా, ఇన్దరు డైరెక్టర్లు రిక్తి రగుతున్న కారణంగా ఏర్పడిన భాళీకు, డైరెక్టర్ల పదవులకు తమ అభ్యర్థిత్వమును తెలియచరుస్తూ, నోటిసీనమలు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసుతో 30—9—61 మ. 1 గం. కు జరుగు 14 వ వార్షిక సర్వసభ్య సమావేశము నకు పదవబడినవి.

1. శ్రీ కె. ధర్మయ్య చెట్టి, తిరుపతి, చిత్తూరు జిల్లా.
2. శ్రీ ఎస్. వంగరెడ్డి, వంటపల్లె, పాకాల, చిత్తూరు జిల్లా.
3. జనాబ్ మహమ్మద్ పట్షాపాబాద్, కుప్పం చిత్తూరు జిల్లా.
4. శ్రీ జయ రామారావు ఆర్. వవర్, కాంచాస్ చిత్తూరు జిల్లా.
5. శ్రీ వి. వెంకటరత్నం బి. ఎస్. సి. బి. ఎల్., అడ్వకేటు, తిరుత్తని, చెంగల్పట్టు జిల్లా.
6. శ్రీ కె. వెంకటనరసింహరాజు, బి. ఏ., బి. ఎల్., అడ్వకేటు, చిత్తూరు, చిత్తూరు జిల్లా.
7. శ్రీ పి. వెంకట్రకృష్ణయ్య నాయుడు., చిత్తూరు, చిత్తూరు జిల్లా.

షరా: అడిషనల్ డైరెక్టరుగా 19—11—60 తేదీన కోఆప్ట చేసుకోబడిన శ్రీ కె. ధర్మయ్య చెట్టి డైరెక్టరుపదవి గడువు 1956 కంపెనీస్ ఆక్టు 260 సెక్షనుప్రకార 30—9—61 తేదీన జరుగు వార్షిక సర్వ సభ్య సమావేశము నాటికి తిరిపోవును.

బోర్డు ఆనుమతిని
వి. ఆర్. దొరైస్వామి., అయ్యర్., సెక్రటరీ.

చేతన

ఆంధ్రుల సర్వతోముఖాభి వృద్ధికై కృషి చేయుగల నూతన సైద్ధాన్తిక, రాజకీయ మాస పత్రిక విశయదశమినాడు విజయవాడ నుండి వెలువడుతుంది.

ఆంధ్రదేశమంతటా ఏజంట్లు కావాలి.

వివరములకు:
మేనేజరు, "చేతన"
విజయవాడ—3.

ప్రకటన

మా వద్ద బంగారు కవరింగు నగలు తయారు ఆగుచున్నవి. అందమునకు, మన్నికకు "గజేష్" నగలనే కొనండి. క్యాట్లాగుకు నేడే వ్రాయండి.

గజేష్ గోల్డు కవరింగు వర్క్స్,
ఎస్. ఒ. పాలవరం, కృష్ణా.

తోటలలో సింహళ దేశీయులకే ఉద్యోగాలు

ప్రభుత్వం బిల్లు ఇప్పటికి వర్తించరాదని అభ్యర్థన

మద్రాసు, సెప్టెంబరు 24:—

లోంబలో సింహళ తాతీయులకు మాత్రమే ఉద్యోగాలను కేటాయించి ఎకెసని సింహళ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు, ఎస్టులం తోటలలో పనిచేస్తున్న దానికి పని కలిగించ కూడదని, మున్ముందు ఉద్యోగాలలో చేరేవారికి మాత్రమే ఈ సూత్రం వర్తించేటట్లు మాడ వలసినదని, తాను సింహళ ప్రభుత్వానికి నచ్చచెప్పినట్లు సింహళంలోని భారత హైకమీషనర్ శ్రీ బి. కె. కపూర్ తెలియచేశారు.

మద్రాస్ ప్రభుత్వం అమలు జరుపుతున్న కతిన నిబంధనలవల్ల, సింహళం లోనికి ఆక్రమంగా భారతీయులు ప్రవేశించడం బాగా తగ్గిపోయిందని, సింహళంలోని పౌరసత్వంచేని భారతీయుల సమస్యలను పర్యించడానికి ఉభయ దేశాల ప్రభుత్వాలు సమావేశం కావాలని, ఇండియా లభిబషిస్తున్నట్లవని, సింహళ ప్రభుత్వం సంప్రదించినలో తన నంపిద్ధతను వ్యక్తపరిచిన నదని, ఆయన అన్నారు.

ఐ. ఎ. ఎస్. పరీక్షలలో హిందీ

ఆప్షనల్ సబ్జెక్టుగా పరిగణన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:—

ఐ. ఎ. ఎస్. పరీక్షలలో ఈ ఏడాదినుంచి హిందీని అప్షనల్ సబ్జెక్టుగా చేర్చుతూ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన నిదుదలచేసింది.

కొంతకాలం సోయాగా పరీక్షలలో హిందీని ప్రత్యామ్నాయ భాషగా ఉపయోగించుకొనువ్వు నవి, పార్లమెంటు కమిటీ చాపించిన సిపారసును ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కమిటీ సిపారసు ప్రకారం అభ్యర్థులు, తమ అప్షన్లను హిందీలోనో, లేదా ఇంగ్లీషులోనో వ్రాయవచ్చును.

కాలినడకన ఏడుకొండలవాని దర్శనం

యాత్రికుల సంఖ్యను రికార్డుచేసిన యంత్రం

హైదరాబాద్, సెప్టెంబర్ 23:—

ఇటీవల తిరుపతిలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాన్ని సందర్శించే నిమిత్తం 34929 మంది యాత్రీకులు కాలినడకను కొండను ఎక్కినెళ్ళారు. రాష్ట్ర ప్రభు సంబంధాల శాఖ ఇటీవల కొండ దిగువన వెంకోల్సిన ఎంక్వైనిక్ కౌంటర్ తమ యాత్రీకుల సంఖ్యను రికార్డు చేసింది.

గూడూరు కేసు

ముద్దాయిలకు ఖైదు శిక్ష

నెల్లూరు, సెప్టెంబరు 24:—

గూడూరులో తల్లిని, కుమారుని హింసించారనే కేసు నెల్లూరు అసిస్టెంటు సెషన్సు జడ్జి (శ్రీ పి. రమణాధశాస్త్రి విచారించి మొదటి ముద్దాయి షేక్ ఆలిసాహెబ్‌కు ఆరుసెల్ల శిక్ష, రెండు సంవత్సరాల కతిన ఖయిదు శిక్ష విధించారు.

కొంతకాలం సోయాగా పరీక్షలలో హిందీని ప్రత్యామ్నాయ భాషగా ఉపయోగించుకొనువ్వు నవి, పార్లమెంటు కమిటీ చాపించిన సిపారసును ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కమిటీ సిపారసు ప్రకారం అభ్యర్థులు, తమ అప్షన్లను హిందీలోనో, లేదా ఇంగ్లీషులోనో వ్రాయవచ్చును.

కాలినడకన ఏడుకొండలవాని దర్శనం

యాత్రికుల సంఖ్యను రికార్డుచేసిన యంత్రం

హైదరాబాద్, సెప్టెంబర్ 23:—

ఇటీవల తిరుపతిలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాన్ని సందర్శించే నిమిత్తం 34929 మంది యాత్రీకులు కాలినడకను కొండను ఎక్కినెళ్ళారు. రాష్ట్ర ప్రభు సంబంధాల శాఖ ఇటీవల కొండ దిగువన వెంకోల్సిన ఎంక్వైనిక్ కౌంటర్ తమ యాత్రీకుల సంఖ్యను రికార్డు చేసింది.

పాశ్చాత్య సామ్రాజ్య వికాసం

ప్రాచ్య భారత చరిత్రలో మహోన్నత స్థానాన్ని ఆంకొన్న మౌర్య సామ్రాజ్యం, ఆనాటి ప్రభుత్వ వ్యవస్థ, దాని పుట పూర్వోత్తరాలగురించి పరిశోధన జరిపిన బొన్దార్ - లెవిన్ అనే సోవియెట్ యువ పండితునికి, మాస్కో విశ్వవిద్యాలయానికిచెందిన ప్రాచ్య భాషానంస్థ పైజ్ఞానిక ఉపసంఘం, చరిత్రలో ఆయనకు ఉన్నతస్థాన్ని యిచ్చి, ఆయనకృషిని ప్రోత్సహించి,ప్రశంసించింది.



విజయవాడలో ప్రజాకాంగ్రెస్ (పజెరీడు) పాంతీయ అసిస్టెంటు డైరెక్టరు డాక్టర్ ఎన్. ఆర్. కాసీ. వీరు అమెరికాలో పర్యటనకు (స్టేటూర్) వెళుతున్నారు. ఎన్. ఎం. ఇ. కార్యాలయ సిబ్బంది వీరి గౌరవార్థం ఎందు చేశారు.

మౌర్య సామ్రాజ్యం విస్తరణ: ధర్మ పాలన

అశోకుడు ఒక 'స్వాప్నికుడు'. కళ్ళారా కళింగ యుద్ధ భీభత్సాన్నినూచి, యుద్ధాన్ని విసర్జించి మారిన 'చొద్దు'డంటూ, తను పూర్వీకులబాగే ఆయన ఒక అభ్యుదయ సీలక విధానాన్ని కొన సాగించి, భారత దేశాన్ని ఏకస్మ్యాం చేసిన మహా పురుషుడనే అంశాన్నిపలుపురు విమ్మరిస్తుండడాన్ని లెవిన్ విమర్శించారు. కళింగ యుద్ధానంతరం అశోకుడు కొత్తగా ఏ విధానాన్ని ప్రవేశ పెట్టలేదు. నూతన పరిస్థితులకు తగ్గట్టు ప్రభుత్వ విధానానునరణను ఆయన కొంతవరకు మార్పు చేశారు. ధర్మ వ్యాప్తికి కృషియేమ్మా ఆయన ఇతర దేశాలను ఎంతో ప్రభావితంచేశారు. ఇతర దేశాలతో దౌత్య సంబంధాలను నెలకొల్పు కున్నారు. ధర్మ ప్రచారాన్ని కొనసాగించి ఆయన విభిన్న తెగలను తమ ప్రభుత్వాధికారం కిందకు తెచ్చారు. ఇతర దేశాలకు తమ రాయబారు లను పంపించారు.

ధర్మవర్ధనకు ప్రాముఖ్యమిచ్చి ఆయన తమ పరిపాలనను పటుతరం చేశారు. మహాత్తర మౌర్య సామ్రాజ్యంలోని వివిధ (పజలు ఒచ్చి కంగా ధర్మ వర్తనను అనుసరించటంతో (పజల మధ్యఒకసూతనబాంధుత్వం ఆంకురించి,అది (పజలను మరింతదగ్గరకుతెచ్చి, జాతిని సమవిష్టిత్వం చేసి ఒక పరిపుష్టతను చేకూర్చింది.

ఉస్మానియా యూనివర్శిటీ :

విద్యార్థులలో క్రమశిక్షణ అభివృద్ధికి చర్యలు

అక్టోబరు 3 నుండి అమలు; కేంద్ర ఇంగ్లీషు భాషాబోధకసంస్థ అభివృద్ధి

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

ఉస్మానియా యూనివర్శిటీలో త్వరలోనేకొన్ని మార్పులు రాబోతున్నాయి. కాని ఈ మార్పులన్ని యూనివర్శిటీ పరిపాలన వ్యవస్థకు సంబంధించినవి కావు. విద్యార్థుల విషయంలోని ఈ మార్పులు అమలుజరుగుతాయి.

ఉస్మానియా విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం పెచ్చుపెరిగిపోయిందనే ఆపవాదు ఎక్కువయింది. నగరంలో ఆక్కడక్కడ విద్యార్థుల బస్‌కేడర్టర్లతోను, రైళ్ళే కార్మికులతోను పోట్లాటకు దిగడంలో ఈ ప్రవారం ఎక్కువయింది.

యూనివర్శిటీ అధికారులు విద్యార్థులను అదుపులో పెట్టడానికి నిర్దిష్టమైన కొన్ని చర్యలు తీసికొన్నారు. ఈ సందర్భంలో పోలీసుల సహకారాన్ని కూడా యూనివర్శిటీ అధికారులు కోరవలసి వచ్చింది.

అక్టోబరు మూడుమండి సెలవుల తరువాత కాలేజీలు తెరుస్తారు. ఆరోజునుండి యూనివర్శిటీ బ్యాడ్జి ధరించిన కొందరు విద్యార్థులను యూనివర్శిటీ (పాంగణంలోను, నగరంలోను మాడవద్దు. వీరందరు తమతోటి విద్యార్థులు ఆల్లర చిల్లరగా వ్యవహరిస్తే యూనివర్శిటీ అధికారులకు తెలియజేస్తారు. పోలీసులు కూడా ఈ విషయంలో తోక్కం కలిగించుకొని యూనివర్శిటీ అధికారులకు తెలియజేయవచ్చు.

పోయిన ఆగస్టులో విద్యార్థుల సమ్మె జరిగిన తరువాత క్రమంగా క్రమశిక్షణారాహిత్యం పెరుగింది. నగరంలో ఆక్కడక్కడ పోట్లాటలు జరగడంతో అధికారులు ఆందోళన చెందారు.

విద్యార్థులు ఆల్లర చిల్లరగా (పవర్తిస్తే తోటి విద్యార్థులు సైవారికి తెలియజేసే పద్ధతి ఉస్మానియా యూనివర్శిటీలో ఇదివరకే అమలులో వుండేది. కాని క్రమంగా ఈ పద్ధతి, మరుగుపడిపోయింది.

విద్యార్థులపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి తగిన సూచనలు చేయడానికై ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఇంజనీరింగు కాలేజి (పిన్సిపాల్ (ప్రొఫెసర్ అన్నారి, యూనివర్శిటీ ఆర్ట్సుకాలేజి (పిన్సిపాల్ (ప్రొఫెసర్ అబ్దుల్ ఖ్వాదిర్, సైన్సు కాలేజి (పిన్సిపాల్ డాక్టర్ యస్. వి. సుబ్బారావు సభ్యులు. వీరుకాక విద్యార్థుల క్రమశిక్షణ వ్యవహారాల (పధానాధికారి కాకి రెజిస్ట్రెంట్ యస్. యఫ్. ఖాన్‌ని కూడా ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని తగ్గించడానికి ఈ కమిటీ అనేక సూచనలు చేసింది. యూనివర్శిటీ అధికారులు క్రమంగా వీనిని అమలు జరుపుతారు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం పెచ్చు పెరగడానికి కారణాలు మూడున్నాయి. అవి : (1) యూనివర్శిటీలో విద్యార్థుల సాయుత్వం సన్నెచడం. (2) చదువుతోపాటు ఇతర విజ్ఞాన, వినోద కార్యక్రమాలు నిర్వహణకు తగిన ఏర్పాట్లు లేకపోవడం. (3) యూనివర్శిటీలో (పత్యేకంగా సాంఘికసేవా కార్యక్రమాలు లేకుండా పుండడం.

కేంద్ర ఇంగ్లీషు భాషా బోధక సంస్థ

ఉస్మానియా యూనివర్శిటీ (పాంగణంలోనే మారుమూల ఇంగ్లీషుభాషా బోధక సంస్థ ఒకటి వుందనే విషయం చాలమందికి తెలియదు. కాని (క్రమంగా ఈ సంస్థ అభివృద్ధి పొందుతూ పుంది. ఈ నవంబరునాటికి దీనిని స్థాపించి మూడు సంవత్సరాలయింది. ఈ మూడు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి సామాన్యమైనది కాదు.

ఇంగ్లీషుభాషా బోధనలో ఉన్న లక్ష్యాలను సాధించడానికై ఈ సంస్థను కేంద్ర (పభుత్వం నెలకొల్పింది. బ్రిటిష్ కౌన్సిల్, ఫోర్డు సంస్థవారు దీనికి ఉదారంగా విరాళాలు యిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీవారు (పత్యేకంగా మూడు భవనాలను ఈ సంస్థకు కేటాయించారు.

ఇది కాక శాశ్వత భవనాన్ని నిర్మించడానికై యూనివర్శిటీవారు 14 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కేంద్ర (పభుత్వం భవన నిర్మాణానికై 14 లక్షల రూపాయలను కేటాయించింది కూడా. వచ్చేనెలలో భవన నిర్మాణ కార్యక్రమం (పారంభమవుతుంది.

(పస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్ (ప్రొఫెసర్ వి. కె. గోకక్. కేంద్ర (పభుత్వ సూచనప్రై యూనివర్సిటీ కాలేజీలలోని ఇంగ్లీషు శెక్చరర్లకు తొమ్మిదినెలలపాటు శిక్షణతరగతులను ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు (ప్రొఫెసర్ గోకక్ వెల్లడించేశారు.

వచ్చే సంవత్సరంనుండి ఈ కొత్తకోర్సు (పారంభమవుతుంది. రాష్ట్ర (పభుత్వాలు సిపార్సు చేసిన అభ్యసకులను మాత్రమే ఇందులో చేర్చుకుంటారు. శిక్షణకాలం పూర్తి అయిన తరువాత ఇక్కడనుండి వెళ్లినోయే ఉపాధ్యాయులు ఆ యా రాష్ట్రాలలో స్వయంగా శిక్షణ తరగతులను నిర్వహిస్తారు.

ఒక్క ఇంగ్లీషుభాషా బోధనతోనే ఈ సంస్థ నిర్వహణ పుష్కిర అహోర కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ (పభుత్వానికి చెందిన అధికార బృందం కటీ నిన్న ఇక్కడనుండి బయలుదేరి భువనేశ్వర్‌కు వెళ్లింది. ఆంధ్రప్రదేశ్ (పభుత్వం గత సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు నిర్ణయించి 36 లక్షల రూపాయలను కేటాయించింది దీనికి అదనంగా (పపంచ శిశుసంక్షేమ సమితి వరికరాల రూపంలో 12 లక్షల రూపాయలు సహాయం చేస్తుంది.

ఈ అధికార బృందంలో రాష్ట్ర (పభుత్వ శాఖలశాఖలో అండర్ సెక్రటరీ శ్రీ రమేశ్ గ్రోవర్ రాష్ట్రనుంచిమ్ము ఆఫీసరు డాక్టర్ సి. రామచంద్ర, వ్య సాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి రామారావు, పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ ఎస్. వి. నారాయణరావు, పశు సంక్షేమశాఖలో పార్టీ అధికారి శ్రీ ఎ. ఎస్. రామస్వామి గారలు వున్నారు.

సౌర్జెంట్ జూయన్ మృతి

శాలిస్బరీ, సెప్టెంబరు 23:—

సమితిసెక్రటరీ జనరల్ శ్రీ హామర్ షెర్డ్ విమానం సామవారంనాడు కూలిపోయినప్పుడు బతికి బయటవడినన్నటినుండి అన్యస్థతగాఉన్న సార్జెంట్ హరిజయాన్ నేటి ఉదయం మరణించారని ఉత్తర రొడీషియన్ సమాచారశాఖ ప్రకటించింది.

బెల్గాం జిల్లాలో మద్యపాన నిషేధం

నష్టం పగం కేంద్రం భరిస్తుందని కేంద్ర ఉపమంత్రి ప్రకటన

బెల్గాం, సెప్టెంబరు 24 :—

మద్యపాన నిషేధచట్టాన్ని అమలు జరుపడం వల్ల కలుగనున్న నష్టంలో సగం భారాన్ని కేంద్రం భరించగలదని వే దిప్పట ఈ హామంత్రిత్వ దాతార్ బెల్గాం జిల్లా మద్యపాన నిషేధచట్టం విద్యపాహోద్యోగుల సమావేశంలో (పసంగిస్తూ వాగ్దానం చేశారు.

మద్యపాన నిషేధ నుభ్యాన్ని పుర్తయిన, గుజరాత్, మహారాష్ట్రలు చక్కగా అమలుజరుపుతున్నందుకు అయన (పశంసించారు.

తృతీయ (పణాళికా కాలంలో మద్యపాన నిషేధం పూర్తిగా అమలు జరుగాలని (పణాళికా సంఘం సిపారసు చేసిందని కూడా ఆయన తెలియచేశారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలు

ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞాపన

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొనాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ కె. వాసుదేవరావు నిన్న విజ్ఞాపన చేశారు.

జిల్లా సమన్వయ సంఘానికి శ్రీ వాసుదేవ రావు అధ్యక్షత వహించారు. చిన్న మొత్తాల పాదుపు ఉద్యమంలో హైదరాబాద్ జిల్లాలో రు. 29,64,200 లు పెట్టుబడి పెట్టడం జరిగిం దన్నారు.

అమెరికా జపాన్ భూబాగాలపై రేడియో ధార్మిక ధూళిపాతం

ఆణ్వస్త్ర పరీక్షల అనంతరం పెరిగిందట

వాషింగ్టన్, సెప్టెంబరు 24 :—

సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలు (పారంభించిన తరువాత జపానునుండి అమెరికా వరకు ఉత్తర్ధగోళంలో రేడియో ధార్మిక ధూళిపాతం పెరిగింది. కాన్నీ ఏ (పాంతములో కూడా వాతావరణంలో రేడియో ధార్మికధూళి పాతం (పమాదకర స్థాయికి అందుకోలేదు. కొన్ని (పాంతాలలో రేడియోధార్మిక(పభావం తగ్గుతూ వస్తున్నదికూడా.

సింగపూరు, ఆస్ట్రేలియా (పాంతాలలో రేడియో ధార్మికధూళి (పభావం లేదని చెప్పాలి. ఇప్పు డిప్పుడే ఈ (పాంతాలలో రేడియో ధార్మిక (పభావం పెరిగే సూచన భేయ కూడా.

దేశావసరాలకు అనుగుణమైన విశ్వవిద్యాలయం

ఆవసరమని ఆచార్య వినోబా సూచన

సీడ్‌సగర్, సెప్టెంబరు 24 :—

భారతదేశ అవసరాలకు అనుగుణమయిన శాస్త్రాలను, నూతన విద్యా విధానాన్ని రూపొందించవలసిందిగా నర్మోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే నిన్న యిచ్చట రాష్ట్ర విద్యాధికుల సమావేశంలో (పసంగిస్తూ, ఆభ్యర్థించారు.

(పస్తుత విద్యా విధానంకొన్ని దశాబ్దములనుంది కాడనీ, ఆది భారతదేశ అవసరాలకు అనుగుణంగా లేదనీ, (పస్తుత శాస్త్ర విజ్ఞానంతో విసిల్లు తున్న (పపంచాన్ని ఆర్థంచేసుకోవడానికి (పజలు సర్వ భాషలవట్ల సమాన ఆదరణ కలిగి వుండాలనీ, ఆయన ఉద్బోధించారు.

(పజలు హార్దికానుబంధాలను అనురాగాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఇంతసమంది బిజ్ఞాన లేనిదే ఇది పాసగదనీ, ఆయన అన్నారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా సమావే శానికి హాజరయ్యారు.

ఒరిస్సాకు ఆంధ్రఆదికార్ల పయనం

నిజయవాడ, సెప్టెంబరు 24:—

ఒరిస్సా రాష్ట్రంలో పర్యటించి అక్కడ శిక్ష సంస్థలను నమితి అధ్యయన నిర్వహించడుతున్న విన్నత్ర వుష్కిర ఆహోర కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ (పభుత్వానికి చెందిన అధికార బృందం కటీ నిన్న ఇక్కడనుంచి బయలుదేరి భువనేశ్వర్‌కు వెళ్లిం) ఆంధ్రప్రదేశ్ (పభుత్వం గత సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు నిర్ణయించి 36 లక్షల రూపాయలను కేటాయించింది దీనికి అదనంగా (పపంచ శిశుసంక్షేమ సమితి వరికరాల రూపంలో 12 లక్షల రూపాయలు సహాయం చేస్తుంది.

ఈ అధికార బృందంలో రాష్ట్ర (పభుత్వ శాఖలశాఖలో అండర్ సెక్రటరీ శ్రీ రమేశ్ గ్రోవర్ రాష్ట్రనుంచిమ్ము ఆఫీసరు డాక్టర్ సి. రామచంద్ర, వ్య సాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి రామారావు, పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ ఎస్. వి. నారాయణరావు, పశు సంక్షేమశాఖలో పార్టీ అధికారి శ్రీ ఎ. ఎస్. రామస్వామి గారలు వున్నారు.

సౌర్జెంట్ జూయన్ మృతి

శాలిస్బరీ, సెప్టెంబరు 23:—

సమితిసెక్రటరీ జనరల్ శ్రీ హామర్ షెర్డ్ విమానం సామవారంనాడు కూలిపోయినప్పుడు బతికి బయటవడినన్నటినుండి అన్యస్థతగాఉన్న సార్జెంట్ హరిజయాన్ నేటి ఉదయం మరణించారని ఉత్తర రొడీషియన్ సమాచారశాఖ ప్రకటించింది.

బెర్లిన్, జర్మనీలపై అమెరికా వైఖరి

పెద్దమార్పు వచ్చినమాట నిజంకాదని కెన్నెడీ ప్రతినిధి జనరల్ క్లే ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 24:—

ఉభయ జర్మనీల ఉనికిని గుర్తించాలని తాను చెప్పినట్లు వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ, అమెరికా పైఖరిలో ఎట్టిమార్పు వుండదని పశ్చిమబెర్లిన్‌లోని (పెసిడెంట్ కెన్నెడీ (పతినిధి జనరల్ లూసియస్‌క్లే (పకటించారు.

జనరల్ క్లే ఆకస్మికంగా చేసిన ఈ (పకటన పశ్చిమ జర్మనీ పర్యటకు బింగుడు పడజంగేదే. శుక్రవారనాడు వెలువడినప్రకటనను అంగికరిస్తే తూర్పుజర్మనీ ఉనికిని గుర్తించనట్లు పుంటుంది.

అంతేకాదు. బెర్లిన్ నగరానికి పాశ్చాత్య రాజ్యాల సైనిక పరపరాన్ని తూర్పుజర్మనీ అజమాయిషీని కూడా ఈ (పకటన పట్టి గుర్తించి వలసి వుంటుంది.

వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగశాఖ అధికారులు ఎవ్వరూ ఈ (పకటనను ఖండించక పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నదని అమెరికన్ (పతికలు కూడా వ్యాఖ్యానిస్తున్నాయి. జర్మన్, బెర్లిన్ సమస్యలపై పాశ్చాత్యరాజ్యాల మధ్య చిన్న చిన్న అభిప్రాయభేదాలు చాలా వున్నందున, జనరల్ క్లే (పకటనపై వ్యాఖ్యానించడం తగదని తాము బావిస్తున్నట్లు విదేశాంగశాఖ అధికారులు జనాంతికంగా చెప్పుతున్నారు.

జర్మన్, బెర్లిన్ సమస్యలపై అమెరికా పైఖరిలో పెద్ద మార్పు ఏదిగా వుండదని మొత్తమ్మీద విదేశాంగశాఖ (పకటించింది. ఇంతకుమించి మరెట్టి వ్యాఖ్యానం వెలువడలేదు.

బహుశా అమెరికా (పభుత్వ పరిశీలనలోవున్న నూతన విధానం గురించి జనరల్ క్లే స్వరం త్రించి (పకటన చేసి వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఏమయినా పశ్చిమ బెర్లిన్‌కు విమానాల ద్వారా రాకపోకలపై తూర్పుజర్మనీ నిర్బంధాలు ఏధించడానికి పాశ్చాత్యరాజ్యాలు అంగీకరించగలవనే మాట నిజంకాదని వెలుస్తున్నది.

జనరల్ క్లే (పకటన సోవియట్ రష్యకు (పోత్సాహకరంగా పుండగలదని, బెర్లిన్‌పై జరిగే సమావేశంలో తన (పతిపాదనలపై రష్యా పట్టుపట్టడానికి దోహదం చేయగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

కాని తూర్పుజర్మనీ అజమాయిషి విషయంలో కొంతపట్టుదలను సడలించడానికి అంగీకరించడంవల్ల పాశ్చాత్యరాజ్యాల హక్కులు మరింత బలపడగలవని కొందరు భాష్యాన్నిస్తున్నారు.

విదర్భ ప్రాంతంలో రు.3 కోట్లుపంటనష్టం

ఇటీవల సంభవించిన వరదల కారణంగా

బొంబాయి, సెప్టెంబర్ 23:—

సెప్టెంబర్ మూడోవారంలో పడిలోజుల కాలంలో సంభవించిన వరదవల్ల విదర్భ (పాంతంలో చేలమీద పున్న పంటలు ధ్వంసమ్మైనట్లు వీటి నష్టం మూడు కోట్ల రూపాయల వరకు వుండగలదని ఆంచనా వేశారని బొంబాయి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. వాంకేడే నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఆస్తి నష్టం ముఖ్యంగా గృహాలు కూలినందున కలిగిన నష్టం సుమారు 75 లక్షల రూపాయలుంటుందని ఆయన చెప్పారు.

జాతీయ పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ యూనియన్

(పభుత్వంచే గుర్తింపు పునరుద్ధరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:—

కేంద్ర (పభుత్వం, పోస్టు అండ్ టెలిగ్రాఫ్) జాతీయ ఫెడరేషన్, దాని అనుబంధ సంస్థలు తొమ్మిదింటి గుర్తింపును పునరుద్ధరించేందుకు అంగీకరించింది. గత జూలైలో సమ్మెచేసిన కారణంవల్ల 85 యూనియన్లకు (పభుత్వ గుర్తింపు రద్దు అయింది.

మాజీ సైనికుల భూముల సమస్య

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

(పథమ (పపంచ యుద్ధములో పాల్గొన్న మాజీ సైనికులు వారి కుటుంబీకులు, వారసులు, తమకు యిదివరకు (పభుత్వం యిచ్చిన భూములను తిరిగి యివ్వవలసినదిగా కేంద్ర, రాష్ట్ర (పభుత్వాలను కోరారు.

1948 వరకు ఈభూములు సైనికగ్రాంటన్ల నన్నదుల (పకారం వారి స్వాధీనంలోనే ఉన్నాయి కాని, తరువాత ఆవి రైతులకు హక్కుభుక్తమై పోయినాయి.

విజెన్నీ ప్రాంతంలో కమ్యూనిస్టుల పలుకుబడి

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

విజన్నీ (పాంతంలో కమ్యూనిస్టుల పలుకుబడి తగ్గి పోతున్నదని (శీమతి వాణీరమణారావు తెలియజేస్తున్నారు.

విజన్నీ (పాంతంలో (పజలు (పత్యేకించి గిరిజనులు, కమ్యూనిస్టుల పాగ్దానాలు నమ్ముడం లేదన్నారు.

కూసవరం (గామ సహకార పరపతి సంఘం ఎన్నికలు యిటీవల జరిగాయనీ, ఆ ఎన్నికలలో ఒక్క కమ్యూనిస్టుని ఎన్నుకోలేదనీ, ఆమె ఉద్వాహారణ పూర్వకంగా వివరించారు

పురాతన చారిత్రక దాన పత్రం

కలకత్తా, సెప్టెంబర్ 23:—

1757 లో ప్లాసీయుద్ధానంతర కాలానికి చెందిన ఒక పురాతన చారిత్రక పత్రం చరిత్ర పరిశోధన శాఖవారికి దొరకినదని నేడు పశ్చిమ బెంగాల్ (పభుత్వ ఆర

జిల్లా, మండలస్థాయిలలో కాంగ్రెస్ వాదుల మధ్య సామరస్యం

—: x :—

అవసరమని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభలో ప్రధాని శ్రీ నెహ్రూ హితబోధ

లక్నో, సెప్టెంబరు 24:—

జిల్లా మండల స్థాయిలలో కూడా కాంగ్రెస్‌వాదులు తమ అంతరంగిక విభేదాలను విస్మరించి సమైక్యతను నెలకొల్పుకోవాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కాంగ్రెస్ వాదులకు నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు, శాసన సభ్యులు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, ఈవిధంగా అన్నారు:

"కాంగ్రెసులో ఒక విధమయిన వ్యాధి ప్రవేశించింది. పాక్షిక, వర్గ విభేదాలు వ్యాపించినవి. నాకు ఈ విషయములో పెక్కు ఫిర్యాదులు అందినవి కూడా. ఇప్పుడు ఆ పరిస్థితి చక్కబడిందని వర్గవిభేదాలు లోగడ వ్యాపించి వున్నంత తీవ్రంగా లేవని నేను నమ్ముతున్నాను.

"అంతరం కవిభేదాలతోను, వర్గవిభేదాలతోను నిండిన వాతావరణాన్ని మార్చుకోవలసిన బాధ్యత మనపైన ఉన్నది. మనదేశం ఆర్థిక పటిష్ఠతను సాధించడానికి ఇంకా ఎంతో కృషిచేయవలసి వున్నా మనే సంగతిని మనం విస్మరించరాదు.

"ఇండియా యిప్పుడే మేల్కొంటున్నది. కాలంతోపాటు మార్పు రాందగోరని వారు వెనుకనే పడియుండగలరు. కాంగ్రెసును దుర్బలం చేయగల దానిని మనం ఏమీ చెయ్యనారదు.

"ఏవేవో అంతర్గత విభేదాల మధ్యనే మనం చిక్కుకొనినతమతమపుతూంటే కాంగ్రెసు దుర్బలమై పోయి దేశాన్ని పురోభివృద్ధి మార్గములో చేర్చవలసిన బాధ్యత నిర్వర్తింప జాలదు".

కాన్పూరులో రాక

కాన్పూరు, సెప్టెంబరు 24 :—

ప్రధాని శ్రీ నెహ్రూ నేటి మధ్యాహ్నం విమానంలో లక్నుకడకు వచ్చారు.

ఇండియాలో ఆరోగ్య పథకాల నిర్వహణ

ఆగ్నేయ ఆసియా ప్రాంత సంఘంచే 10 లక్షల డాలర్ల కేటాయింపు

ఉదకమండలం, సెప్టెంబరు 24:—

ప్రపంచ ఆరోగ్యసంస్థకు చెందిన ఆగ్నేయాసియా ప్రాంతీయ కమిటీ, భారతదేశంలో రెండు ఆరోగ్య పథకాలకై 10 లక్షల డాలర్ల ప్రత్యేకనిధిని కేటాయించడానికి అంగీకరించింది.

ప్రస్తుతం యిక్కడ సమావేశమవుతున్న ఆగ్నేయ ఆసియా ప్రాంతీయకమిటీ పై విధంగా నిర్ణయించింది. ఇంతకు ముందెన్నడూ ఇట్టి విధంగా ఈ అధికార నిర్వహణ సంస్థ ప్రత్యేక నిధులను కేటాయించలేదు.

కలకత్తాలో పీటి నస్లంయికి మురుగు నిర్మాణానకు ఒక పథకం రూపొందింప బడింది. దీనికే నాగపూర్‌లో ఉన్న పబ్లిక్ హెల్త్ యింజనీరింగ్ సంస్థకు ఈ నిధి వినియోగపడుతుంది.

కొన్ని ప్రత్యేక ఆరోగ్యప్రదాకల నిర్వహణకై అంతర్జాతీయ సంస్థనుంచి ద్రవ్యం లభించగలదని ప్రాంతీయ కమిటీ తన సభ్యత్వ దేశాలకు తెలియజేసింది.

దేశంలో లక్ష మందికి సాంకేతిక శిక్షణ

—: x :—

నిపుణుల కొరతను మనదేశం భర్తీ చేసుకొనగలదని కేంద్ర కార్మిక మంత్రి ఆశాభావం

కలకత్తా, సెప్టెంబరు 24:—

తృతీయప్రణాళికాకాలంలో లక్ష మందికి శిక్షణగరపి సాంకేతిక నిపుణుల కొరతను మనం తీర్చుకొనగలమని నిన్న హౌరాలోని దామోదర్‌నగర్ కేంద్రసాంకేతిక శిక్షణ సంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర కార్మికమంత్రి శ్రీ జి. యల్. నందా తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

ద్వితీయప్రణాళికా కాలంలో శిక్షణాలయాలూ కంపెనీలు 167 వరకు పెరిగినవనీ, ప్రథమంలో ఇవి 69 మాత్రమే వుండేవనీ, 1955—56 లో 10500 మందికి శిక్షణగరుపగా పిది సంఖ్య 1960—61 లో 42 వేలకు పెరిగినదనీ, ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఆదనంగా 151 సంస్థలు ఏర్పడగలవనీ, వీటిలో లక్ష మందికి సాంకేతిక శిక్షణ యివ్వబడగలదనీ ఆయన తెలియజేశారు.

ఈ యుగంలో ఎన్నడు చూచినా యంత్రాల నియోగం కనుపిస్తున్నదనీ, సాంఘిక ఆర్థికంగా అభివృద్ధికై ఇవి ఎంతవరకు దోహదగలవో మనం పరిశీలించి, వాటి ప్రయోజనమును అంచనా వేసుకోవాలని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో మనం నిజంగా సాంకేతికంగా ముందుకు సాగిపోగలుగుతామనీ, అయితే, మనం దీనిలో నైపుణ్యాన్ని సాధించి ఉత్పత్తినిపెంపొందించుకుని ఎగుమతులనుపెంచుకోవాలనీ, దేశం యిప్పుడు నిరుద్యోగ సమస్యతో పతమత మవుతున్నదనీ, ఆయన ఉద్ఘాటించారు.

హౌరాలోని దశ్ నగర్‌లో ఏర్పడిన సాంకేతిక శిక్షణాలయానికి కోట్లేశ్వర రూపాయలు ఖర్చు అయింది. దీనిని మిత్రరాజ్య సమితి ప్రత్యేక నిధినుంచి యంత్ర పరికరాలు సమకూర్చగా 43 లక్షలు లభించాయి. అంతేకాక, మిత్రరాజ్య సమితి ప్రత్యేక ప్రతిపత్తి సంస్థ శిక్షణాలయానికి 24 గురు నిపుణులు సలహా యిచ్చేటందుకై పంపించింది.

మన దేశ ప్రజల జీవన ప్రమాణం ఇతర దేశాల ప్రజలకంటే తక్కువ అనీ, మన దేశములో జనాభా పెరిగిపోతున్నదనీ, కాగా, నిరుద్యోగం దారిద్ర్యం ప్రజలను పీడిస్తున్నదనీ, వీటిని కట్టడి చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ శిక్షణాలయాలు కలిగించడానికి అవసరమయిన చర్యలు గైకొనాలని మన దేశములో అవతరించనున్న నూతన సామాజిక వ్యవస్థలో సాంకేతిక నిపుణుల ప్రతిపత్తి పెంపొందవలసి వుంటుందనీ, ఆయన వక్కాణించారు.

ఆధునిక యంత్రాలు వినియోగంలోకి రావడంతో తక్కువవసరితో ఉత్పత్తిని కొనసాగించగల అవకాశాలు లభించినవనీ, యంత్రాలు అభివృద్ధి చెందుతున్నకొద్దీ కార్మికుల అవసరం క్రమక్రమంగా కొంత కొంత తగ్గిపోవడం సహజమనీ, కానీ, పారిశ్రామిక విధానాలవల్ల కార్మికులు, తమ ఉద్యోగాలు పోగలవని భయపడనక్కరలేదనీ, వారికి ఉద్యోగ సౌకర్యాల పరిమాణం కలిగించి తీరాలనీ, ఆయన అన్నారు.

ఘనా సైన్యంలో బ్రిటిష్ అధికారుల తొలగింపు

ఆక్రా, సెప్టెంబరు 24 :—

ఘనా సైన్యములోని ఉన్నత పదవులనుండి బ్రిటిష్ అధికారులను క్రమంగా తొలగించివేస్తున్నారు. నౌకా, విమానదళ సేనానులు నిన్న ఘనా పౌరులను యిద్దరిని ప్రెసిడెంట్ ఎన్‌క్రూమా నియమించారు.

ఇంతకు ముందు ఘనాలో త్రివిధ బలాధిపతులు బ్రిటన్ సేనానులే వుండేవారు.

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సెప్టెంబరు 27 న ఢిల్లీకి విస్తారంగా వెడతారు. అక్కడ జరిగే జాతీయ సమైక్యత సమావేశంలో పాల్గొని అక్టోబరు ఒకటవతేదీని తిరిగి హైదరాబాద్ వస్తారు.

జీతంతో బాటుకరువుభత్యం విలీనీకరణ

ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుని మాచనలు

హైదరాబాద్, సెప్టెంబరు 24 :—

మద్రాసులో మాదిరిగా జీతంతోపాటు కరువు భత్యాన్ని విలీనీకరణ చేసే పద్ధతిని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు వ్యతిరేకించారు. ప్రభుత్వానికి కోరిలో జరిగిన నగర ఎన్. జి. ఓ. ల సంఘ వార్షిక సభా సమావేశములో మాట్లాడుతూ, శ్రీ శ్రీరాములు ఆంధ్రప్రదేశ్‌లో అనుసరణీయం కాదన్నారు.

మద్రాసు రాష్ట్రంలో కరువుభత్యం ఆంధ్రప్రదేశ్‌లోకన్నా చాలాఎక్కువగా ఉన్నదనీ, అక్కడ లోయరు డివిజను సుమారు 48 రూపాయలు ఆలవెన్సుల రూపంలో సంపాదిస్తూ ఉండగా, హైదరాబాదులో 38 రూపాయలు మాత్రం సంపాదిస్తున్నాడనీ, ఆయన వివరించారు.

ఇప్పుడు యిస్తున్న కరువుభత్యాన్ని మూలవేతనంలో కలిపివేసి, కొత్తగా కరువుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వం స్థాయిలో తిరిగి నిర్ణయించటమే ఉత్తమమయిన మార్గమనీ, ఉద్యోగుల సంఘాలు యిదివరలో తీసుకున్న నిర్ణయాలు ఆయన పునరుద్ఘాటించారు.

ఈ విధానాలను ముఖ్యమంత్రి నే ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ప్రతినిధులు ఉద్యోగుల ప్రతినిధులలో కూడిన సంయుక్త సమితి వారు కూడా ఆమోదించారనీ, ప్రభుత్వం ఇట్టి ఏకీకృత ప్రతిపాదనలను ఆమోదించటం ద్వారా కొత్తగా ఏర్పాటైన సంయుక్త సమితి పీఠార్పణ అని సౌలభించినది కాగలదనీ, శ్రీ శ్రీరాములు అన్నారు.

కార్యదర్శి శ్రీ సత్యనారాయణ ప్రసంగించారు.

ఈ సమావేశానికి 2000మంది ప్రతినిధులు హాజరైనారు. నగర సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. ని. ఆర్. కె అవధాని అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ గోవిందరాపు అభినందనలు తెలిపారు.

పశ్చిమ బెర్లిన్‌లోకి తూర్పుజర్మన్ల పలాయనం

బెర్లిన్, సెప్టెంబరు 24:—

ప్రెంచి సరిహద్దు ప్రాంతంలోని బెర్‌నార్ స్టాట్‌లో ఇళ్ళను తూర్పుజర్మనీ పోలీసులు ఇనుప కంచెతో చేయించడం ప్రారంభించారు. ఇక్కడ కిటికీల గుండా తూర్పుజర్మనీ వారు పశ్చిమ జర్మనీ సరిహద్దులోకి ఉరికి తప్పించుకు పోతున్నారు.

నేటి ఉదయం చాలా తొలిపు పోలీసులు పశ్చిమ జర్మనీ పోలీసులు చెప్పుతున్నారు.

"ఏమీ చేయలేక" అనే శీర్షికతో ఈ చిత్రాన్ని ప్రచురించిన ఫ్రెంచి పత్రిక ఫ్రాన్స్ సోయర్ ఈ చిత్రం ఫ్రెంచి ప్రభుత్వ అసమర్థతను ఎత్తిచూపుతున్నదని వ్యాఖ్యానించింది. ఈ చిత్రంలో ఫ్రెంచి సైనికులు ఒక అల్జీరియన్ ముస్లిం మహిళను ఆమె పిల్లలను ఒక ట్రక్కులోకి ఎక్కిస్తున్నారు. ఈ ట్రక్కు వారిని ఎక్కడికి తీసుకుపోతుందో తెలియదు.



కాసనమండలి సభ్యుడు శ్రీ వెంపటి పురుషోత్తంగారి షష్టిపూర్తి ఉత్సవం ఆదివారంనాడు విజయవాడలో జరిగిన సందర్భంలో ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య ఆయనను దీవించినప్పటి చిత్రం. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ ఎన్. గోవిందరాజులునాయుడుగారు చుట్టూ కూర్చున్నారు.



స్వామి చిన్మయానందవారి ద్వితీయ గీత యజ్ఞానికి విజయవాడలో ఆదివారంనాడు శ్రీ వత్తిపాటి సత్యనారాయణగారు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

పాశ్చాత్య రాజ్యాలతో పశ్చిమ బెర్లిన్ రాకపోకలు

యథాతథంగా ఉండగలవని కృశ్చెవ్ వాగ్దానం

పారిస్, సెప్టెంబర్ 23:—

పశ్చిమ బెర్లిన్‌కు పాశ్చాత్య రాజ్యాలకు మధ్య రాకపోకలు సంబంధాలు యథాతథంగానే వుండగలవని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వాగ్దానం చేశారు. రష్యా జర్మనీతో చేసుకునే ఏ శాంతి సంధినైనా అది విషయం పొందుపరచబడగలదని సమితిలోని దీనిని సవాలు చేయగలదని కూడా ఆయన అన్నారు.

ఇటీవల ప్రెంచిమాజీ ప్రధాని పాల్ రీనాడ్‌తో మాట్లాడుతూ కృశ్చేవ్ స్పైనింగా వాగ్దానం చేసినట్టు 'ఫిగారో' వార్తా పత్రిక నేటి సంచికలో ప్రకటించింది.

నైరోబీలో ఉద్రిక్త పరిస్థితి

రెండు ఆఫ్రికన్ పక్షాల అనుచరుల పుష్ప సంఘర్షణలు

నైరోబీ, సెప్టెంబరు 24:—

కన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఓడింగాసైన కొందరు దుండగులు నిన్న చేయజేసుకొన్నందున నైరోబీ నగరంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ దుండగులు ఆఫ్రికన్ డెమాక్రటిక్ యూనియన్‌కు చెందిన వారని తెలున్నున్నది.

ఓడింగాకు ఆస్పత్రిలో నిన్నటి చికిత్సచేశారు. చికిత్స అనంతరం ఆస్పత్రినుండి ఆయన తెలు పరికి రాగానే రెండు ఆఫ్రికన్ పార్టీల అనుచరుల మధ్య తీవ్ర సంఘర్షణ జరిగింది.

పోలీసులు వచ్చి తోక్యం కల్పించుకున్న తరువాతనే ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. ఆఫ్రికన్ ప్రజలు ప్రశాంతంగా వుండాలని చివరకు నాయకడన ఓడింగా కూడా విజ్ఞప్తి చేయవలసి వచింది.

"భారతీయ సైనికులు అత్యాచారాలు చేయలేదు'

కాంగోలో సమితిసేనానిచే ఆరోపణల ఖండన

లియోపోల్డ్‌విల్ సెప్టెంబరు 23:—

కొందరు ఆరోపించిన విధంగా కాంగోలోని భారత సైనికులు అత్యాచారాలు జరిపినమాట వాస్తవం కాదని సమితి కమాండర్ జనరల్ సేన్ మెక్‌వ్ నేడు యిక్కడ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు.

భారత సైనికులు ప్రవిచర్య సైకొంటున్నప్పుడు కొందరు మరణించిఉంచే దాన్ని అత్యాచారమని అవడానికి వీలుకాదని ఆయన అన్నారు. ముఖ్యంగా భారతీయగార్కా సైనికుల మానశక్తిని ఆయన చాలా ప్రశంసించారు. కాలంగా పారులో హొన్నుకుండి కాంగోలియులు ప్రాణాలు కోల్పోయినవరుకు ఆయన వివరం వెలిబుచ్చారు.

పారిస్, సెప్టెంబర్ 24:—

గత ఏప్రిల్ తిరుగుబాటులో పాల్గొన్న జనరల్ జాక్వీస్ ఫాకెు పారిస్‌లో ఒక సైనిక న్యాయస్థానం నిన్న 10 సంవత్సరాల కైదుశిక్ష విధించింది.

గరీబ్

"కారు వేగంలో రికార్డు!"



"దీనిని ఒక్క మైలుదూరం వదిలించడానికి నా కు రెండు గంటలు పట్టింది!"

"రోడ్డుపైన జనం. బడ్డీ రద్దీ అంత ఎక్కువగా వుందా?"

"అదేమాట —"

"ఆ రెండు మైళ్ళదూరం దీనిని నేను తోసుకుంటూ రావలసి వచ్చింది!"

విశాఖపట్నంలో నౌకా, రేవు, లోహపరిశ్రమలలో శిక్షణ

—: x :—

దక్షిణాదిన తొలిసారిగా కోర్సులు ప్రారంభం కానున్నట్లు డాక్టరు నారాయణ ప్రకటన

(మన విలేఖరి) గుంటూరు, సెప్టెంబరు 23:—

నౌకా, రేవు, లోహపరిశ్రమలకు సంబంధించిన కోర్సులను దక్షిణ భారతంలో మొట్టమొదటిసారిగా ఇక రెండుసంవత్సరాలలో విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అధీనంలో ప్రారంభించటం జరుగుతుందని వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ నేటి సాయంకాలం ఇక్కడ విలేఖరులతో చెప్పారు.

ఈ పథకం విషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయంకేంద్రప్రభుత్వంతోడుత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నదని, దీనికి రు. 40 లక్షలు ఖర్చు కాగలదని భావిస్తున్నారని, ఆయన వివరించాలు.

దీనికై తగినస్థలం, పరిశీలించడానికి ఒక కమిషను త్వరలోనే విశాఖపట్నం రాగలదని భావిస్తున్నట్లు కూడా అయన తెలియజేశారు.

విశాఖపట్నంలో పెద్ద నౌకా నిర్మాణకేంద్రం పెద్ద ఓడరేవు వుండటంచేత ఈ కోర్సులను ప్రారంభించబోతున్నట్లు వైస్ ఛాన్సలరు చెప్పారు.

కొత్తగూడెం, విశాఖపట్నంలో ఎరువుల ఫ్యాక్టరీలు, హైదరాబాద్ వద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ వెలకొనకుండటంచేత, వీటి మూలంగా ఇంజనీరింగు సిబ్బంది కొరత ఏర్పడకుండా ఈసంవత్సరం నుండి కెమికల్ ఇంజనీరింగ్ సీట్లు రెట్టింపుచేయడానికి యూనివర్సిటీ నిర్ణయించినదని ఆయన వెల్లడిచేశారు, ఈ నిర్ణయం ప్రకారం అదనంగా 30 మందిని చేర్చుకొనటం జరిగినదని వచ్చే సంవత్సరంనుండి మెకానికల్ సివిల్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగు సీట్లు కూడా రెట్టింపు చేయడానికి నిర్ణయం జరిగినదని డాక్టర్ నారాయణ చెప్పారు. ఫ్యాక్టరీలు స్థాపించిన తరువాత ఇంజనీర్ల కోసం వెతుక్కోవటం కంటె ముందుగానే ఇంజనీర్లను తయారు చేసుకోవటం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. చేసుకున్న తరువాత పెళ్ళికొడుకు కోసం వెతుకులాడుతున్నట్లుగా ఉంటుందని ఆయన ఈ సందర్భంలో వ్యాఖ్యానించారు.

విశాఖపట్నంలోని ఎ. వి. ఎన్. కళాశాలలోను విజయవాడ, గుంటూరులలో మరి వచ్చే సంవత్సరం నుంచి రాత్రి కళాశాలలు ప్రారంభించడానికి యూనివర్సిటీ నిర్ణయించినదని కూడా ఆయన చెప్పారు. ఆఫీసులలో ఫ్యాక్టరీలలో పనిచేసుకునే వారికి యిది ఉపయోగిస్తాయని, రాత్రి కళాశాలలో 150 మంది విద్యార్థులు ఉండితీరాలని ఆయన వివరించారు.

కాంగ్రెస్ ప్రచారక సంఘం

శ్రీ దేబర్ అధ్యక్షతను ఏర్పాటు

బొంబాయి, సెప్టెంబరు 23:—

వచ్చే జనరల్ ఎన్నికల సందర్భంలో దేశమంతటా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నడపడానికి ఆరుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఎ. ఐ. సి. సి. నియమించింది. ఈ కమిటీకి శ్రీ యు. యన్. దేబర్ అధ్యక్షుడు. శ్రీమతి ఇందిరా గాంధి, డాక్టర్ రాంసుభాగ్‌సింగ్, సాదిక్ ఆలీ, జి. రాజగోపాలన్ సభ్యులు. శ్రీ కె. షా కార్యదర్శి.

పోలీసు ఐ. జి. చె సూరంపల్లి సందర్శన

(మన విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 23 :—

పోలీస్ యిన్‌స్పెక్టరు జనరల్ (శ్రీ ఎ. కె. కె. నంబియార్ నేటి ఉదయం మూరంపల్లి వెళ్ళి మూచి వచ్చారు. ఒక చెరువుకు కట్టవేసే విషయములో వచ్చిన తగవులో ఆ గ్రామంలో ఇటీవల ముగ్గురు వ్యక్తులు తుపాకీ కాల్పులకు మరణించిన విషయం మా పాఠకులకు తెలిపిందే.

శ్రీ నంబియార్ వెంట శ్రీ (నల్లి దొస్‌సింగ్, (డి. ఐ. జి.) పోలీస్‌మూరిం చెందెంటు శ్రీ ఎం.ఇ రెడ్డి కూడా ఉన్నారు.

గుడివాడ-బీమవరం బ్రాడ్‌గేజ్‌కి కేంద్రమంత్రి ప్రారంభోత్సవం

అక్టోబర్ 8వ తేదీన

విజయవాడ, సెప్టెంబర్ 23:—

అక్టోబర్ 8 వ తేదీన, గుడివాడనుండి గుడివాడ—బీమవరం బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రారంభోత్సవం చేస్తారు.

గిరిజనుల కొట్లాటలో ఐదుగురి మృతి

ఉజ్జయినిజిల్లాలో దుస్సంఘటన

ఇండోర్, సెప్టెంబరు 23:—

ఇండోరుకు సుమారు 115 మైళ్ళ దూరంలో ఉజ్జయిని జిల్లాలో గల భిలోసుధా గ్రామంలో గత బుధవారంనాడు రెండు గిరిజనవర్గాల మధ్య కొట్లాట జరిగిన సందర్భంలో ఐదుగురు మరణించారనీ, 8 మంది గాయపడ్డారనీ, నేడు యిక్కడకు చేరిన వార్తలను తెలుస్తోంది.

చేనేత పనివారల సహకారసంఘం

సర్వసభ్యసమావేశం జరుపరాదని తాత్కాలిక ఉత్తర్వు

సెల్కాగు, సెప్టెంబరు 24 :—

కోవూరు లాలూకాలోని పూతలకూరు చేనేత పనివారల సహకార పల్పరి అమ్మకపు సంఘ సర్వసభ్య సమావేశాన్ని సెప్టెంబరు 24 న గాని, తరువాత గాని, ఏర్పాటు చేయరాదని సెల్కాగు జిల్లా రిజిస్ట్రార్ సహకార శాఖ శ్రీ ఆర్. వి. కె వెంకటాధరావు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసారు. సెల్కాగు సహకార సెంట్రలు బ్యాంకు రాజకీయాలకు కైదుశిక్ష శ్రీ వి. రంగా రెడ్డిని ఆదేశించారు.

మిత్రరాజ్య సమితి, న్యాయాలక్ష్యం

సెప్టెంబరు 23:—

హంగరీలో కమ్యూనిస్టుల నిర్బంధ ఎదురుగురించి జనరల్ అసెంబ్లీలో చర్చించాలని సార్వభౌమం నిర్ణయించింది.

ఇండియా సహాయ దేశాల సంఘం

ఆస్ట్రియా సభ్యత్వం స్వీకరించే సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:—

ఆస్ట్రియా, ఇండియా సహాయక దేశాల సంఘంలో సభ్యత్వం స్వీకరించ మున్నట్లు తెలుస్తున్నది. మొదట ఈ సంఘంలో సభ్యులుగా ఉన్న అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, జపాన్, కెనడాలు కాక, ఫ్రాన్సు కూడా ఈ సంఘంలో చేరింది. గత మేనెలలో ఈ సంఘం సమావేశం జరిగినప్పుడు, ఫ్రాన్సు ఇండియా తృతీయ ప్రణాళికకు 30 మిలియన్ల డాలర్లు ఇవ్వడానికి ముందుకు వచ్చింది కూడా.

ఆస్ట్రియా ప్రభుత్వం కూడా ఇండియాకు 14 మిలియన్ల డాలర్ల ఆర్థిక సహాయం చేసే సూచనలున్నవి.

ఇండియా సహాయక దేశాల సంఘం వచ్చే సమావేశం వాషింగ్‌టన్‌లో జరుగనున్నది.

వ్యాగన్ల రిజిస్ట్రేషన్

హైకోర్టు 'స్టే' ఫలితంగా పాతపద్ధతి పునరుద్ధరణ

(మన విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 23 :—

వాగనులనున్నయీ ఇండెంట్లు రిజిస్టరు చేసుకొనడానికి ప్రవేశపెట్టిన కొత్త పద్ధతిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలికంగా స్టే ఉత్తరువు జారీచేయటం చేత నిన్నటినుండి తిరిగి పాత పద్ధతిని ప్రవేశపెట్టారు. కొత్త పద్ధతిని కొన్నిఅంశాలలో పెట్టకుండా పరిపిఉంచవలసిందిగా అన్ని స్టేషనులకు ఆదేశాలు పంపించారు.

రిజిస్ట్రేషన్ పీజును పెంచుతూ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకునే కాలపరిమితిని పెంచుతూ ఈ మధ్య జారీ అయిన ఉత్తరువులు మాత్రం అమలులో ఉంటాయి.



దక్షిణభారత విద్యా మంత్రుల సమావేశం

సెకండరీ, కళాశాల విద్యా విధానాల చర్చలు

బెంగుళూరు, సెప్టెంబరు 23:—

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగింది. ప్రీ యూనివర్సిటీ తరగతిని రద్దుచేసే విషయం దృష్ట్యా, తదితర విషయాల దృష్ట్యా, ముందు ముందు సెకండరీ, కళాశాలల విద్యావిధానాలు వివిధంగా ఉండాలన్న విషయమ్మై సమావేశంలో చర్చ జరిగింది.

ఈవిషయమ్మై యింకా ఆలోచించవలసియున్న కారణాలవల్ల విద్యామంత్రులు తుది నిర్ణయం గైకొనలేదు. వీరు త్వరలోనే తిరిగిసమావేశ మవుతారు. ఈసారి జరిగే సమావేశంలో ఖచ్చిత రాష్ట్రాల ప్రతిపాదనలు చర్చించ బడుతాయి.

మద్రాసులో అమోదం పొందిన విద్యావిధానం ప్రకారం కళాశాలలలో ప్రీ యూనివర్సిటీ తరగతిని తీసివేయటం, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును మూడేళ్లతమే ఉంచటం, హైస్కూళ్ళను, హయ్యర్లు సెకండరీ స్కూళ్ళుగామార్చడం జరుగవలసి వుంది.

ప్రస్తుత పరిస్థితిని అనుసరించడంలో వివిధ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న కష్ట నష్టాలను కూడా సమావేశం చర్చించింది.

ఈ విధానాన్ని అనుసరించమన్నా, లేక ఏవైనా మార్పు అవసరమా అన్న విషయం సమావేశంలో ముఖ్యంగా చర్చించ బడింది.

కొన్ని రాష్ట్రాలలోని హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో వచ్చే సంవత్సరం నుంచే ఏడవసరం ప్రారంభం కావలసియున్నది కనుక, వచ్చే విద్యా సంవత్సరంలో ఈ విషయమ్మై తుది నిర్ణయం గైకొనవలసిన అవసరం వుందని విద్యా మంత్రులు భావించారు.

తవాలాబిళ్లలు జారిచేయాలని ప్రతిపాదన

ఉదకమండలం, సెప్టెంబరు 23:—

ప్రకేరియావ్యాధి నిర్మూలనోద్యమం పంచర్శంగా తపాలాబిళ్ళలు జారిచేయాలనే ప్రతిపాదనను ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ సంఘం నిన్న చర్చించింది.

ప్రపంచంలో మశేరియావ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతంచేసే తపాలాబిళ్ళలు ప్రపంచ నలు సభ్యదేశాలలో ఒకేసమయంలో ప్రజలలో ఈవ్యాధి నిర్మూలనకు శ్రద్ధాసక్తులు కలుగునటాయని సంఘం అభిప్రాయ పడింది.

ఇలాచేస్తే మశేరియా కార్యక్రమాలకు అవసరపు నిధులు వస్తాయని ప్రతినిధులు భావించారు.

క్లైపాయిడ్ వ్యాధిని నిరోధించడానికి పరిశోధనలు జరిపి తగినమందు అన్వేషించడం అవసర మని కూడా ప్రతినిధులు భావించారు.

క్లైపాయిడ్ వ్యాధి నిరోధక వాక్సిన్

ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచన

ఉదకమండలం, సెప్టెంబర్ 23—

క్లైపాయిడ్ వ్యాధి నిరోధక వాక్సిన్‌ను తయారుచేసి దానిని ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఉపయోగించి స్థిరీకరించవలసిన ఆవశ్యకత తను గురించి ఇక్కడ జరుగుతున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ కమిటీ అభిప్రాయ పడింది.

ఈసంస్థ సమావేశాలలో ప్రాంతీయంగాపున్న ఆహారపు విలువలపై ఒక వ్యాసం చదివారు.

జాతి జీవితంలో సహకారం పాత్ర

శ్రీ శ్రీమన్నారాయణ్ వివరణ

ముస్సోరీ, సెప్టెంబరు 23 :—

దేశ జీవితములో సహకారం వహించవలసిన ముఖ్యమైన పాత్రము గురించి ప్లానింగ్ కమిషను సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ నేడు యిక్కడ నొక్కి వక్కాణించారు. రానున్న 5 లేక 10 సంవత్సరాలలో సహకార రంగం ఆర్థిక రంగంలోని వివిధ అంశాలలో విస్తృతంగా పెంపొందేలా ప్లానింగ్ కమిషను అభిప్రాయ పడుతున్నదని ఆయన చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులలో సహకారోద్యమంలో కనిపిస్తున్న లోపాలను వెంటనే తొలగించి, అది అందరకూ ఉపయోగించేట్లు చూడవలసిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు.

తృతీయ ప్రణాళికాంతానికి దేశంలోని గ్రామాలన్నీ ప్రాథమిక సహకార సంఘాల క్రిందికి వస్తాయనీ, వీటిలో 3.7 కోట్ల పంది సభ్యులుగా ఉంటారనీ ఆయన చెప్పారు.

రానున్న 5 సంవత్సరాలలో వ్యవసాయ పనుల కోసమై సహకారసంఘాలుదీర్ఘకాలికస్వల్పకాలిక రుణాలు తగినంతగా అందించడానికి రిజర్వు బ్యాంకు ప్లానింగ్ కమిషను చర్యలు తీసుకుంటున్న వనికూడా ఆయన తెలియజేశారు. తృతీయ ప్రణాళికాంతానికి సహకారోద్యమానికి అభించే దీర్ఘకాలిక,మధ్యరకం అప్పులు మొత్తం రు. 53 కోట్లు ఉండగలవని భావిస్తున్నట్లు కూడా శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు.

కొత్త సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయటం కూడా అవసరమని ఆయన వక్కాణించారు.

విజయవాడ, సెప్టెంబరు 22:—

మహాకవి భారతి దినోత్సవాలు స్థానిక దక్షిణ భారత కల్చరల్ సంఘంలో శ్రీ వి. చిదంబరం అధ్యక్షతన 17 న జరిగాయి. శ్రీ కృష్ణస్, శ్రీమతి శివకామసుందరి ప్రభృతులు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ లో పోక తోటల అభివృద్ధి

ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయడానికి కేంద్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

ఆంధ్రప్రదేశ్‌లో పోకతోటలను పెంచి అభివృద్ధి చేయడానికై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకగ్రాంటులను మంజూరుచేస్తున్నదని నేడిచ్చట అధికారికీత్యా తెలియవచ్చింది.

ప్రస్తుతం అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలలో ఇంచుమించు 600 ఎకరాలలో పోకతోటలు పెంచబడుతున్నాయి. అనుకూల పరిస్థితులున్న ప్రదేశాలలో పోకలోటలను వేయించి, ఎక్కువ సంఖ్యలను యిలోధికం చేయడానికి ప్రభుత్వాలు కొనసాగుతున్నాయి.

కేంద్రప్రభుత్వం, పోక మొక్కలను సరసమైన ధరలకు అమ్మడానికై తగిన ఏర్పాట్లు కూడా చేస్తున్నది.

శ్రీకాకుళం జిల్లాలోని బారువా ప్రాంతంలో పోకనెట్లను పెంచడానికి తగిన శీతోష్ణ పరిస్థితులు కలవు.

'ఎక్కౌంట్' పరీక్షలు

అక్టోబరు 27,28న జరుగుతాయని ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 22:—

స్థానిక సంస్థలలో ఉద్యోగులకు "ఎక్కౌంట్" పరీక్షలు అక్టోబరు 27, 28న విజయవాడ, కర్నూలు, గుంటూరు, చిత్తూరు పట్టణాలలో జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది.

హైదరాబాద్‌లోని ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలు

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి సమర్పణ

హైదరాబాద్, సెప్టెంబరు 23:—

హైదరాబాదు నగరంలో పనిచేసే ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ కష్టాలు, నమస్యలు, కోరికలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తిని నిన్న ముఖ్యమంత్రికి సమర్పించారు. అంజుమాన్ తపుష్ ఉరుదు పంద్దవారి తరపున ఈ విజ్ఞప్తిని శ్రీ చందర్‌ముఖ్యమంత్రికి సమర్పించారు. అందులో హైదరాబాద్‌లో వివిధ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులను నివృత్తి పాతగా వివరించి వలసిందిగా కోరారు.

ఉద్యోగ నియామకాలు, బదిలీలు చేయడంలో ఉరుదూ తెలిసినవారిని తెలుగు ప్రాంతాలకూ, తెలుగు తెలిసినవారిని ఉరుదూ ప్రాంతాలకు పంపుతున్నారని కూడా అందులో తెలిపారు.

చాలామంది ఉపాధ్యాయులు గత 7 సంవత్సరాలుగా ప్రధాన ఉపాధ్యాయపదవిని నిర్వహిస్తున్నా వారికి ప్రధానోపాధ్యాయునికిచ్చే అలవెన్సులు మాత్రం ఇవ్వడంలేదన్నారు.

ఎస్టాప్లిబ్లికేషన్స్ ఎడిటర్‌పై కేసు

సూపరింటెండింగ్ ఇంజినీర్ సాక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

"ఫ్లాష్ పబ్లికేషన్స్" ఎడిటర్ శ్రీ పద్మనాభన్‌పై వేసిన పరువునష్టం దావాలో సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ లక్ష్మీపతిని నిన్న క్రాస్ పరీక్ష చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో తనకు, కీర్తి శేషులు శ్రీ సోమయాజులుకు ఉన్న కొన్ని భూములను విద్యుచ్ఛక్తి శాఖ స్వాధీన పరుచుకోవడం అయిదు లేక ఐదు సంవత్సరాల తరువాత జరిగిందని శ్రీ లక్ష్మీపతి చెప్పారు.

కేసు విచారణ సెప్టెంబరు 28 కి వాయిదా పడింది.

నిన్నటి విచారణ

హైదరాబాద్, సెప్టెంబరు 23:—

ఫ్లాష్‌పబ్లికేషన్స్ ఎడిటర్ శ్రీ ఇ. వి. పద్మనాభన్ పై దాఖలు చేసిన పరువునష్టం కేసులో నిన్న సిటీమేజిస్ట్రేటు శ్రీ భాస్కరరాజు ప్రాసిక్యూషన్ తరపున ఖరువురు సాక్ష్యాలను విచారించారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీ ప్రసాదరావు సాక్ష్యం ఖరూ కొన్ని వస్తువులు కొనుగోలు నిమిత్త

వెకో విరోచన చార్ట్‌లెట్

కడుపులో మెలిపెట్టడం, ఉబ్బరంగా వుండడం, అప్పిరి కొట్టడం వంటి బాధలకు. ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2.

ఎల్‌సన్ బేబీ ఎక్స్‌పెల్లర్

24 గంటలలో 130 డబ్బాలసూనె

గ్యారంటీ ఉత్పత్తి

చేంబర్ సైజు 27"

డయామీటరు 5"

అన్ని రకాల ఎక్కువ స్థిరత్వంలు పిండి భాగ్యములు తేలికి స్టాకులో లభించును.

WILSON ENGINEERING WORKS

17, Raveline St., Jiji House, BOMBAY-1.

Ph. 264330. Grams: HEIGHT.

నెర్వి టాల్

నరములు బలహీనతకున్నూ, రక్త హీనతకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔన్సు సిసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్,

విజయవాడ-2.

HIT YOUR TARGET OF PRODUCTION

BY INSTALLING A



స్పార్టన్ మోటార్

బి. ఎస్. ఎస్. 2613 కు అనుగుణ్యంగా నిర్మించిన స్పార్టన్ మోటార్లు **నిజ**మనికి, పెచ్చుకాలం తిరుగడానికి సంబంధించిన ఎన్నో **కఠిన** పరీక్షలకు **లు** తట్టుకున్నాయి. యంత్ర భాగాలను బదలాయించడానికి వీలుగా మన ప్రమాణాలలో తయారుచేయటం మూలముగా, డబ్బు కలిసివస్తూంది.

BATA ISO participants in planned progress

వివరాలకు: **బాటాలిబాయ్ అండ్ కంపెనీ**

పో: ఖోగిలాల్ లెహెర్‌చంద్ ప్రయివేట్ లి.,

87, రామ్మూర్తి రోడ్డు, సికింద్రాబాద్.

12/20, కాన్వెంటు వీధి, విజయవాడ.

వెంటనే స్టార్టింగుకు

నమ్మకమైన పవరుకు



AMCO

ఆంకో

సిల్వర్ కోబాల్టు

బ్యాటరీలు వాడండి

ఓవర్ చార్జికి 300% ఎక్కువ నిరోధకశక్తి,

అండర్ చార్జికి 300% ఎక్కువ

నిరోధకశక్తి కలిగియుండును.

* చిరకాలము అమోఘంగా పనిచేయును.

ఆంకో బ్యాటరీస్ లిమిటెడ్, బెంగుళూరు.

ఆంధ్రప్రదేశ్‌కు-(సీడెడ్ జిల్లాలు మినహా) డిస్ట్రిబ్యూటర్స్:

బి. శేషగిరిరావు అండ్ సన్స్, విజయవాడ.

పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, మీ పరిస్థితిని చర్యను గురించిన్నీ నీవు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టుకార్డున్నా పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయుటకేని, నీవు పరిస్థితిని చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

ఇ వ్యవహారములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కాక్షించిన తేదీ అగాయితు 12 మాసములలోపు నీ యొక్క ఆదృష్టము, ఆరోగ్యము, ఆకస్మికము, వివాహము, వ్యాపారములు నీకు ఇయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, వరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విద్య నిశ్చేనములు, బాంకరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువాని గురించి స్పష్టంగా మానవాతీగా వ్రాసి రు 1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట్రగహము శీఘ్రంయిన వున్నయెడల శాంతియేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూర్తి పైన కంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా ముందని తోడని పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ ఆడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద్ద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

BETEX DHOBI

స్థానములు: మాంగిలాల్ హస్తిమల్, విజయవాడ

రేడియో

CHOTA NAGPUR BROADCASTING CORPORATION

మంగళవారం, సెప్టెంబర్ 26

శక 1883 ఆశ్వయుజ 4

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 సూర్యనమస్కార్ బోధన: తుల్సీ, శ్రీరవి, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 భూమర్‌జహాన్: ఫుజల్, 1—15 సూర్యనమస్కార బోధనం: తుల్సీ, 1—30 వాద్యగోష్ఠి, నిలయ విద్వాంసుడు, 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—30 నగరవాణి స్థానుకనితిలు కరుణశ్రీ లలిత్ సంగీత్, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు, మిశ్రమ సంగీత్, 7—30 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష, శ్రీ వి. రవణరావు, 7—45 'కేడియో నార్తావాహి', 7—55 వివిధ సంగీతం, 8—00 ప్రసంగము (ఉర్దూ), 8—10 వివిధ సంగీతం, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—25 వివిధ సంగీతం, 8—30 ఉపన్యాస కృష్ణమూర్తి, 9—00 ఆం. వా., 9—15 ఉ.వా., 9—30 సూర్యనమస్కార్ బోధనం: ఫుజల్, 9—45 నిఖిల్ బెనర్జీ: సితార్, 10—15 సూర్యనమస్కార బోధనం: తుల్సీ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ పత్రిక, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 2—00 వాగీశ్వరీనారాయణ్, 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—30 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 లయవిభ్రమం: నిలయ విద్వాంసులు, 9—15 వాగీశ్వరీనారాయణ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 లలితేతర పాటలు: రామకృష్ణ, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—50 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 12—10 వేణువు: నిలయవిద్వాంసుడు, 1—00 కేరంటం, 1—30 లలిత సంగీతం: వి. సత్యారావు, ఎమ్. సామ్రాజ్యం, ఎమ్. సత్యం, 1—50 తె. వా., 2—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య సంధిని, సారస్వత కార్యక్రమము, చరిత్ర సంప్రదాయ గాథలు, ప్రవచనము, చిలుకూరి లక్ష్మీనరసింహశాస్త్రి, 6—30 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 బళిజేపల్లి రామకృష్ణ, 8—30 ఉభయ కుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్‌సంగీతం, 9—00 ఆం. వా., 9—15 సంగీత శిక్షణ నుండి పాటలు, 9—30 హరికథ బెజవాడ నాగరాజకుమారి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—30 రాధా నారాయణన్: వయొలిన్, 8—00 మధుర గీతం, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 విజయమంగళం, వి. వి. మల్లభ్భాల్యం, 7—30 చిత్రగానం, 9—00 సంగీతమాల, 9—15 హిందీ పాఠము ఎ. సి. కామాక్షిరావు, 10—00 నటీవ్యాజ టాగూర్ నాటికకు సంస్కృతము, రచన: విద్వాన్: డా. వి. రామన్, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 7—15 సంగీత మంజరి, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—40 గానమంజరి, 2—00 మధురగీతం, 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—20 కె. ఎ. వేదనాయకి, 7—15 గోటువాద్యం: నిలయ విద్వాంసులు, 9—30 పెళ్ళిసందడి, రేడియో సంక్షిప్త శబ్దచిత్రం 10—30 ప్రసార సమాప్తి.

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు.- మీ దాంపత్యసుఖానికి అనేక కామసూత్రాలు:- రూ. 3-50

యువతీ:- స్త్రీలను గురించి అనేక రహస్యాల విషయాలు..... రూ. 3-50

సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు..... రూ. 3-50

ఉమ్మడి రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులుసుమా. 6-00

ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పాండే మార్గాలు రూ5-00

ఈప్సిత జ్ఞానము:- కరణానంతరం ఆత్మను-గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50.

పోస్టు ఇన్సురుచేసిన. క్రింది ఎడ్రసుకు వ్రాస్తే వి.పి. పోస్టుద్వారా మొయింటికీ పంపబడును.

దేశేన ప్రమరణలు, ఏలూరు. ఆంధ్ర

పరిషత్ ఇంజనీరుపై దర్యాప్తుకు యత్నం

శ్రీకాకుళం, సెప్టెంబరు 24:— శ్రీకాకుళం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 7 వ తేదీని పరిషత్ ఆఫీసులో జరిగినది. జెండి కూర్మన్నగారు అధ్యక్షత వహించిరి. ఇంజనీర్ సెక్రటరీ శ్రీ యస్. జగన్నాథరావు నివేదికను కమిటీ స్థానాలకు ఈ క్రింది వారు ఎన్నుకోబడ్డారు. స్టాండింగు కమిటీ 1. శ్రీ ఎ. గంగయ్య, బొబ్బిలి మ్యునిసిపల్ చైర్మన్, స్టాండింగు కమిటీ 2. శ్రీ డి. కామేశం చౌదరి కాశీబుగ్గ నాన్ పమిత ప్రతినిధి.

శ్రీయుతులు కూన సత్యనారాయణ, సి. వరతు రామ నాయుడుగార్లు జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు యొక్క నైపుణిని విమర్శించారు. శ్రీ వరతురాం నాయుడు వెంటనే ఒక కమిటీని వేసి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుమీద ఎంక్వైరీ పెట్టవలసినదిగా ఇంజనీరు ఆఫీసులో జరుగు అలస్యము నకు కారణములు దర్యాప్తు చేయవలసినదనియు నిర్ణయించారు.

నిర్బంధోపాధ్యాయ ప్రణాళిక క్రింద 74 క్రొత్త ప్రాథమిక బడులు ఈ సంవత్సరం తెరవబడుటకు నిశ్చయించిరి.

వెల్లారు వాస్తవ్యులు శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, శ్రీ కె. రామకృష్ణయ్య గార్లు ఉపన్యాసంలో పాల్గొని ఉపన్యసించారు.

ఆకివీడు

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా, చెరుకుమిల్లి గ్రామకాపురుష్ములు శ్రీ పంతుల నూర్యనారాయణ రాజా కుమార్తె సీతాద్రిరాజా ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో ఉన్నత విద్య నభ్యసించుటకై అమెరికా వెళ్ళారు.

ఆంధ్ర ఆకివీడు పంచాయతి సమితి లభ్యర్థిగా కోళ్ళపర్రు గ్రామానికి చినకావరం డైయిను వంతెరు శ్రీ భూపతిరాజు సుబ్బాతరాజు శంఖు స్థాపన చేసిరి. శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఎమ్. ఎల్. సి. జాతీయ వెంకాసు ఎగురవేసిరి. శ్రీ గోకరాజు రంగరాజు అధ్యక్షతను జరిగినసభలో వి. డి. ఓ. శ్రీ నాటు వెంకట్రాయుడు మొదలైన వారు పాల్గొనిరి.

కామారెడ్డి

ప్రాథమిక శిక్షణాధ్యాయ, అధ్యాపకబృందం వారు శ్రమదానములో నిర్మించిన రంగస్థలము నకు స్థానిక వి.డి.ఓ. శ్రీ రంగదాసు గారు ఈ సభ్య ప్రారంభోత్సవము గావించిరి. శ్రీ జి.యల్. శాంసన్ గారి అధ్యక్షతను సమావేశ మైన సభలో శ్రీమతి సువర్ణ శాంసన్ అంధ పొటీలో నెగ్గిపెందినవారికి బహుమతిప్రదానము గావించారు. ఏకాంకిక నాటికలు "భారత కీర్తి భ్యాలు" అనే గేయ నాటిక, "ఆకలి చావులు", "వాహన్" ప్రదర్శింప బడెను. శ్రీ పి. కృపాదానం వందన సమర్పణ చేశారు.

చీపురుపల్లి

భక్తుడికి చేరువగానున్న రామలింగాపురంలో హరి సర్వోత్తమరాయ గ్రంథాలయానికి జూని యరు ఇంజనీరు శ్రీ వి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. జిల్లాగ్రంథాలయసంఘాధ్యక్షుడు డా. మండపాక కామేశ్వరరావు సభాకర్తృత్వం వహించారు. శ్రీ వి. రామచంద్రప్రతో ఉపన్యసించారు. తదనంతరవారితో పాలకుర్ల వేంకటరత్నం (శ్రీతాలుగు కృష్ణమనాయుడు (అధ్యక్షులు), శ్రీ బెల్లాన అప్పలనూరి నాయుడు (కార్యదర్శి).

కొర్లాం

శ్రీకాకుళం జిల్లా పోసేటి పంచాయతి సమితిలోనున్న కొర్లాం గ్రామములో "శ్రీ శారదా గ్రంథాలయం" స్థాపించబడినది. తత్ఫల వల్లభరావుగారు, పి. కృష్ణమూర్తిగారు, శ్రీ కనికుమార్ గారు, శ్రీ వెంకట్వేశ్వర దశంవారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖమ్మం

ఖమ్మం గాంధీ హోండ్‌పాండింగ్ కైన్ ఇండస్ట్రియల్ కో. ఆ. పొన్షెట్ నూతన కార్యవర్గం ఎన్నికలు గత ఆదివారం పొన్షెట్ అధ్యక్షులు శ్రీ గెంటాల ఉపేంద్రరావుగారి అధ్యక్షతన జరుపబడినవి. దిగువకార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు: శ్రీ చోడవరపు పాపారావు, ఉపాధ్యక్షులు: శ్రీ కోనా వట్టాభిరామయ్య, కోశాధికారి శ్రీ మేళుచెర్వు రంగారావు, కార్యదర్శి, శ్రీ బమ్మ పింహాద్రినాథలు.

సత్తెనపల్లి

రాజుపాలెం పంచాయతి సమితికి చెందిన గుండ్లపల్లి గ్రామంలో ఆయుర్వేద వైద్యశాలకు విస్తృతిరోజు ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ వాసిలా గోపాలకృష్ణయ్యగారు వైద్యశాలకు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ కె. మాణిక్యం గారు అధ్యక్షత వహించారు. శ్రీ అమంచి నరసింహారావు, శ్రీ కె. శేషగిరిరావు ప్రవసంగించారు. ఈనైద్యశాలకు గుడిపూడి నరసింహారావుగారిని డాక్టరుగా నియమించారు. కె. మాణిక్యంగారు తమ పత్నాన్ని వైద్యశాలను పెట్టుకోటానికి యిచ్చారు.

వికారాబాద్

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అసోసియేషన్ 1961—62 ఎన్నికలు జరుపబడినవి. ఎన్నికలలో ఈ క్రింది కార్యకర్తలు ఎన్నుకొనబడిరి. అధ్యక్షుడు: పి. భాస్కరరావు, ఉపాధ్యక్షుడు: డి. రామచంద్రయ్య, కార్యదర్శి: ఎన్. బస్వితార్, సహాయకార్యదర్శులు: పి. రామచందర్, డి. భగవాన్‌దాస్, టి. యాదగిరి, ఫీస్ సీవ్ రావు గారలు.

బ్రాహ్మణకుర్ల

భక్తుడి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ మంగిపూడి కృష్ణమూర్తి అధ్యక్షతన రవీంద్ర శత వర్ధంత్యుత్సవములు జరిగినవి. శ్రీయుతులు డి. అప్పారావు, పి. కె.వి అప్పల చార్యులు ప్రభృతులు ఉపన్యసించిరి. 'చూడని' 'పోస్టాఫీస్' నాటికలు ప్రదర్శింప బడినవి.

యెనకతల

స్థానిక జిల్లాపరిషత్ మాధ్యమిక పాఠశాల విద్యార్థులును, ఉపాధ్యాయులును, కొండాపురము విద్యా విహారయాత్ర కరిగి అప్పటి ప్రదర్శన శాలలో శాతవాహన యుగమువాటిపురావస్తువులు చూచిరి. వస్తువులు లభించిన చారిత్రక ప్రదేశములు కూడ అక్కడ చూచిరి.

రాజాం

రాజాందరి, మొగిలివలస, అంతకాపల్లె గ్రామాలలో యువజన సంఘాలకు ప్రారంభోత్సవాలు జరిగినవాయి. శ్రీ కె. వి. రావులు ప్రారంభించారు. శ్రీమతి మురళీ మోహన్‌రావు, పత్రికా రచయిత్రి హుస్టర్ రవి, శ్రీ కాకినాడ సూర్యనారాయణ, శ్రీ ఉమామహేశ్వరరావు, శ్రీ సి. రామమునులు యువజన సంఘాల ప్రాముఖ్యంగురించి ప్రసంగించి వివరించారు. మొగిలివలస యువజన సంఘానికి ప్రెసిడెంటు, కార్యదర్శులుగా శ్రీ ఎ. రామూర్తి, శ్రీ యల్. సూర్యనారాయణ గారలు; అంతకాపల్లి యువజన సంఘానికి శ్రీ యం. అప్పలనాయుడు, ఎ. అప్పలనాయుడు గారలు ఎన్నికైనారు. సభకు శ్రీ సిత్తా వీరభద్ర స్వామిగున్నగారుకూడా విచ్చేశారు.

లింగవర్తి

పెద్దాపురం తాలూకా లింగవర్తి గ్రామ రజక మహాసభ సెప్టెంబరు 17 వ తేదీని శ్రీ వరపుల అప్పలరాజు అధ్యక్షతను జరిగినది. శ్రీ కింది కార్యవర్గమును ఎన్నుకొనడమైనది. శ్రీయుతులు ఉప్పాడ జనకయ్య—ప్రెసిడెంటు, శ్రీ కెటరి—రుంగపాటి వనంతయ్య.

సోంపేట

శ్రీ దుర్గాప్రసాద్ ఫిజికల్ వ్యాయామశాల వారి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవ శ్రీ వీరాంజనేయ అభయ ఆవరణలో శ్రీ భజాన వెంకట రాయ పంతులుగారి ఆధ్వర్యాన జరిగినది.

హనుమాన్ జంక్షన్

వీరవల్లి పంచాయితీసమితి గోన్నవరంసెంటరు గ్రామంలో నిర్మించబడిన పాఠశాల భవనమును శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. ఈసంద ర్భములో జరిగిన సభకు శ్రీ ఈడుగుంటి బాల వీర రాఘవయ్య అధ్యక్షత వహించారు.

అలపర్రు

బాపట్ల తాలూకా అల్లపల్లి బిళ్ళి పరిషత్ హైస్కూలులో శ్రీ పి. ఏ. రామకృష్ణ రాయర్ (బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి)గారి అధ్యక్షతను హైస్కూల్ కమిటీని ఎన్నుకొనిరి. శ్రీ పి.హెచ్.రామచంద్రయ్య ప్రెసిడెంట్: శ్రీమతి యం.రత్నపూర్ణమ్మ సెక్రటరీ: శ్రీ మొహమ్మద్‌హయాత్, జాయింట్ సెక్రటరీ: శ్రీ యం. జోసఫ్, కోశాధికారి: శ్రీ కె. వి. సుబ్బారావు, యీ సమావేశములకు శ్రీ జి. పుల్లిభార్జునుడు గారు అధ్యక్షత వహించిరి.

కాపలి

మద్రాసు వాస్తవ్యుడును సంగీత సాహిత్య ఉస్తాద్ బడేగులాం ఆలిఖాన్ గారి ప్రియ శిష్యుడును అయిన పృథ్వి వెంకటేశ్వరరావు ఇటీపల శ్రీ బి. వి. రమణాచార్యగారి జంక్ష సమీక్షణమతో శాస్త్రీయ హిందుస్థానీ, కర్ణాటక సంగీత కచేరీ చేశారు.

అమలాపురం

ఇచ్చటకు సమీప గ్రామమైన క్రీనుపల్లిలో క్రొత్తగా కట్టిన తటుపర్తి వీరశంకరం జిల్లా పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనానికి తోట రామస్వామిగారు యీమధ్య ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రుద్రరాజ రామలింగరాజు ఎమ్. ఎల్. సి. జాతీయ జెండాను ఎగురవేసిరి. శ్రీ గోకరాజు రంగరాజు అధ్యక్షతను జరిగినసభలో వి. డి. ఓ. శ్రీ నాటు వెంకట్రాయుడు మొదలైన వారు పాల్గొనిరి.

తెనాలి

తెనాలి మున్సిపల్ ఎలిమెంటరీ టీచర్స్ యూనియన్‌కు ఈ క్రింది కార్యకర్తలను ఎన్నుకొనిరి. ప్రెసిడెంట్: శ్రీ పి.హెచ్.రామచంద్రయ్య సెక్రటరీ: శ్రీమతి యం.రత్నపూర్ణమ్మ, సెక్రటరీ: శ్రీ మొహమ్మద్‌హయాత్, జాయింట్ సెక్రటరీ: శ్రీ యం. జోసఫ్, కోశాధికారి: శ్రీ కె. వి. సుబ్బారావు, యీ సమావేశములకు శ్రీ జి. పుల్లిభార్జునుడు గారు అధ్యక్షత వహించిరి.

కాపలి

మద్రాసు వాస్తవ్యుడును సంగీత సాహిత్య ఉస్తాద్ బడేగులాం ఆలిఖాన్ గారి ప్రియ శిష్యుడును అయిన పృథ్వి వెంకటేశ్వరరావు ఇటీపల శ్రీ బి. వి. రమణాచార్యగారి జంక్ష సమీక్షణమతో శాస్త్రీయ హిందుస్థానీ, కర్ణాటక సంగీత కచేరీ చేశారు.

అమలాపురం

ఇచ్చటకు సమీప గ్రామమైన క్రీనుపల్లిలో క్రొత్తగా కట్టిన తటుపర్తి వీరశంకరం జిల్లా పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనానికి తోట రామస్వామిగారు యీమధ్య ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రుద్రరాజ రామలింగరాజు ఎమ్. ఎల్. సి. జాతీయ జెండాను ఎగురవేసిరి. శ్రీ రుద్రరాజ రామలింగరాజు అధ్యక్షతను జరిగినసభలో వి. డి. ఓ. శ్రీ నాటు వెంకట్రాయుడు మొదలైన వారు పాల్గొనిరి.

కాకినాడ

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని నర్సుల శిక్షణ కేంద్రంలో కాకినాడ అంతర్జాతీయ నంఘ ఆధ్వర్యాన సభ జరిగింది. సభకు డాక్టర్ పి. ఎస్. రావు అధ్యక్షత వహించారు. 'సర్వధర్మ సమానత్వము' అనే విషయంపై శ్రీ వి. వెంకటరావు, డాక్టరు ఎం. వి. కృష్ణారావు, శ్రీ తారకం, శ్రీ జకరయ్య సభలో పాల్గొన్నారు.

* * *

భారతీయ సాంఘిక సభ తాలూకు తూర్పు గోదావరి జిల్లా శాఖ స్థానిక పురమందిరంలో సమావేశమై అక్టోబరు నెలలో న్యూఢిల్లీలో జరుగనున్న సమావేశమునకు యీ దిగువవారిని ప్రతినిధులుగా యెన్నుకొనడమైనది. శ్రీయుతులు దంటు భాస్కరరావు, మేడిద సత్యరాజు, శ్రీమతి వి. జె. క్రైస్, శ్రీయుతులు వారణాసి వెంకటరావు, దామరాజు కృష్ణారావు, వచ్చిపాల రామస్వామిగార్లు.

మహబూబాబాద్

వర్ధోదయ మండలి సూచించిన మేరకు స్థానిక ఓటర్ల కౌన్సిలు శ్రీ కె. రంగా వార్యులు అధ్యక్షతను సమావేశమైనది. కుల మత రాజకీయ రహితంగా ఉత్తమ అభ్యర్థి శేతమ వోట్లు రానున్న ఎన్ని ఎన్నికలలో, యిచ్చుటకు సభ నిర్ణయించింది.

తొండేరు

రాజమండ్రి తాలూకా తొండేరు గ్రామంలో డాక్టర్ వర్వేవర్ల రాధాకృష్ణ జన్మదినోత్సవం శ్రేష్ఠంగా జరిగింది. శ్రీయుతులు చిట్టూరి వెంకటరావు, గద్దే వెంకటరత్నం, మల్లిన రామారావు, మద్దుకూరి రామమోహనరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోంపేట

పట్టుకారి పంపు వార్షికోత్సవం శ్రీ ఆర్. వెంకటేశం అధ్యక్షతన ఇటీవల జరిగింది. శ్రీయుతులు ఆర్. బాలకృష్ణమూర్తి, ఎమ్. జగన్నాధం ఎ. మొఖలింగం, ఎ. అప్పన్న, పి. శ్రీరాములు మాట్లాడారు. శ్రీ ఆర్. పాపారావును క్యాషియర్ గానూ, మరి కొందరిని కార్యవర్గ సభ్యులుగానూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాపట్ల

బాపట్ల టౌన్‌హాలునందు టపుస్‌హాలుక్లబ్బు సభ్యులు శ్రీ పి. హరినాథ్ బాబు, అసిస్టెంట్ కమ్మర్షియల్ టాక్సుఆఫీసరుగారు బదిలీ నిమిత్తమున వీడ్కోలువిందు ఇచ్చారు. శ్రీ యడవల్లి సూర్యనారాయణ, మునిసిపల్ వైస్ చైర్మన్ వందన సమర్పణతో సభ ముగిసింది.

* * *

బాపట్ల స్త్రీ హిత్తైషిణీ మండలి వార్షిక ఎన్నికలు జరిగినవి. 1961—62 వంవత్సరమునకు ఈదిగువ కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొనిరి. అధ్యక్షురాలు: శ్రీమతి కనుపర్తి వర లక్ష్మమ్మ, ఉపాధ్యక్షురాలు: శ్రీమతి శనగవరపు అరిచేలమ్మ, కార్యదర్శిని: శ్రీమతి పుల్లాడి వెంకటసుబ్బమ్మ, సహాయకార్యదర్శిణులు: శ్రీమతి కామరాజు వెంకట లక్ష్మమ్మ, శ్రీమతి కోన విజయలక్ష్మి.

పెదగొన్నూరు

క్లైకలూరు తాలూకా పెదగొన్నూరులో ఇటీవల గురజాల తాలూకా పిలట్ల కొమరెడ్డి శ్రీ గోలి లక్ష్మయ్యగారిచే అరువది గంటలకాలము నిర్విరామముగా సైకిలు త్రొక్కబడెను. గ్రామస్థులు సన్మానము చేసిరి.

తణుకు

తణుకు డివిజను హోలలు ఏసిహారల సమావేశము తణుకు క్లబ్‌లో శ్రీమతి దామోదరన్ గారిధ్యక్షతను జరిగినది. పంగుల సత్యనారాయణ, చింతకాయల వం! దరావుగారలు ప్రవంగించిరి.

ఆంధ్ర వాఙ్మయ చరిత్ర

నాటికలు, రూపకాలుగా

ప్రసారంచేసే ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 22:— మొదటినుంచి నేటిదాకా జీవదిచరి ఆవిర్భవించి వృద్ధిగా సాగివస్తున్న వాఙ్మయం వివిధ దశలుగా అభివృద్ధి చెందింది. ఈదశలను మనం స్థూలంగా కొన్ని యుగాలుగా విభజించుకోవచ్చు. ఈదృష్టితోనే ఆంధ్ర వాఙ్మయాన్ని పది యుగాలుగా విభజించి, ఆ యా యుగాలలో జరిగిన వికాసాన్ని చిత్రీకరిస్తూ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నాటకలు గానూ, రూపకాలుగానూ రచించారు. వాటిని ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాలు ప్రసారం చేస్తాయి.

రాత్రి 9—45 నుండి నన్నయ యుగము 24—9—61, తిక్కన యుగము 1—10—61, పాల్కురికి సోమనాథ యుగము 15—10—61, శ్రీనాథ యుగము 22—10—61, పోతన యుగము 29—10—61. సాయంత్రం 3 నుండి రాయలయుగము 5—11—61, దక్షిణాంధ్ర యుగము 12—11—61. రాత్రి 9—45 నుండి వీరేశలింగం యుగం 19—11—61, భావకవితాయుగం 26—11—61, హేతువాద యుగము 3—12—61.

వాగనుశాసనుడైన వన్నయ ఆంధ్ర సారస్వతానికి విశిష్టమైన ఒక రూపం ఇచ్చాడు. అయన పెట్టిన ఒరవడిని తిక్కన మహోత్కృష్టంగా సాహిత్యసేవ చేశాడు. ఆంధ్ర సారస్వతంలో విస్తృతం తెచ్చిపెట్టి దేశీయ ఛందస్సును పలుకు బళను ఉద్ధరించి ఉద్దేగంతో కూడుకున్న రచనా విధానానికి మార్గదర్శకుడు పాల్కురికి సోమనాథుడు. పోతన, (శ్రీనాథుడు సమకాలీనులే అయినా వారి ప్రవృత్తులే వేరు. ఒకరిది సాత్విక ప్రవృత్తి, రెండవవారిది రాజస ప్రవృత్తి. ఇక రాయల యుగంలో ఆంధ్ర సారస్వతంలో ప్రబంధనువే ఒక విలక్షణ సాహిత్య ప్రక్రియ వరకాష్ఠ నందుకున్నది. తరువాత దక్షిణ నాయక రాజుల కాలంలో ఆంధ్ర వాఙ్మయం ఎనలేని రాశిక్యాన్ని ఒలకబోసింది. తరువాత దాపురించిన చీకటిని చీల్చే వెలుగు, సురల వీరేశలింగంగారితో ప్రారంభమైంది, ఇతర వాఙ్మయాలే ప్రభావితులైన కవులు గొంతెత్తి క్రొత్త పాటలు వినిపించారు. వీరు భావకవులు. వీరి అనంతరం, హేతువాద ధోరణిలో నవ్య కవులు భావాలలోను ఛందస్సులోనూ క్రొత్త ప్రక్రియలను అవలంబిస్తున్నారు. ఈవిధంగా మారుతూ వచ్చిన ఆంధ్ర వాఙ్మయ స్వరూపాన్ని ప్రదర్శించటమే ఈ కార్యక్రమ ఆదర్శం.

సంఘమునకు అరిగెల శ్రీరామమూర్తి అధ్యక్షులు గాను, నరుబూరి రామారావు ఉపాధ్యక్షులుగాను శ్రీపతి దామోదరన్ కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

గూడూరు

కృష్ణాజిల్లా గూడూరు పంచాయితీ సమితి ఆధ్వర్యాన నుల్లాసగరం గొల్లపాలెం శివారు సీతారామపురంలో గ్రామపోరులకుల శిక్షణ శిబిరం నిర్వహించారు.

భీమవరం

స్థానిక కో ఆపరేటివు మార్కెటింగుసొసైటి పంఘం అధ్యక్షులు శ్రీ వి. వి. పోరురాజు అధ్యక్షతను సమావేశమై, ఈ పంఘానకు యిది వరలో పహాయ కార్యదర్శిగా పనిచేసిన శ్రీవల్లం పోమునుండరంగారి ఆకస్మాత్మరణకు తమ నాఢ పంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

బోనుపోలు కమిటీవారుకూడా తమ న

మాంగనీస్ ఎగుమతికై ప్రత్యేక సదుపాయాలు

—: x :—

ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:—

మాంగనీస్ ఖనిజ ఎగుమతులకు సంబంధించిన కొన్ని సదుపాయాలను కేంద్రం త్వరలోనే ఏర్పాటుచేయగలదనీ, వాటిని త్వరలోనే ప్రభుత్వం ప్రకటింపనున్నదనీ నేడిచ్చట తెలియవచ్చింది.

గనులనుండి, రెవు లకు ఖనిజాలను సేరవేసే టపుడు కైవే చార్జీలనురాయల్టీలను, రేవుం దర్ల మూలుచేసే రుసుములను ప్రభుత్వం తగ్గించి, మాంగనీసు ఎగుమతులు ఎక్కువగా జరగడానికి అవకాశాలు కలిగించగలదని తెలియవస్తున్నది.

నిన్న ఢిల్లీలో మాంగనీస్ గనుల యజమానులు, ఎగుమతిదారులు, ప్రభుత్వ అధికారులు సమావేశమై పరిస్థితులను చర్చించారు. అంతర్జాతీయ మార్కెట్లు ధరలుకు, కాబట్టి మాంగనీస్‌ధరలకు ఉన్ను ఒక్కింటికి 4 డాలర్లు లేదా వున్నదని, మన ఎగుమతులు అభివృద్ధి కావాలంటే ఈ 4 డాలర్లు మనం తగ్గించుకోవాలి, ప్రభుత్వం కైవే రేవాలు, రేవు సుంకాలలో మినహా యింపులు చూసి, దీనిని ఈ ధరకు జిట్టుబాటు అయేటట్లు చూడాలని, యజమానులు, ఎగుమతిదారులు కోరారు.

విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించడంకోసం ప్రభుత్వం మాంగనీస్ ఎగుమతులకై సకల సౌకర్యాలను కల్పిస్తున్నది.

ఒరిస్సా రాష్ట్రంలో ఒబ్బిడి ఆదాయం

కొన్ని జిల్లాలలో మద్యనిషేధం ఉన్నా హెచ్చిందని ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబరు 23:—

ఒరిస్సాలో కోరాపుట్, గంజాం, పూరి, కటక్, బాలసోర్ జిల్లాలలో మాత్రం పూర్తిగా మద్యనిషేధచట్టం 1958నుంచి అమలు కరుస్తున్నప్పటికీ రాష్ట్రంలో మిగిలినజిల్లాలలో ఆబ్కారీఆదాయం క్రమేపీ పెరుగుతున్నదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ నిన్న ఒరిస్సా శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ పద్మశ్రీ త్రిపాఠి తెలియజేశారు. ఆబ్కారీ ఆదాయం, ఈ. 10,77,303నె నుంచిలు 12,83,265 లకు పెరిగిందని చెప్పారు.

కొట్మండూ ప్రదర్శనశాల ఆహుతిపై దర్యాప్తు

రాజు మహేంద్రదేవ్ విచారణ కమిటీ నియామకం

కాట్మండూ, సెప్టెంబరు 23:—

సెప్టెంబరు 12వ తేదీన క్రోధోద్రిక్తులైన ప్రజలు జనోపేక్షదర్శనశాలకు నిప్పు ముట్టించడం ఎందుకు జరిగినదీ పరిశీలించవలసిందిగా రాజు మహేంద్ర నేడొక ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తూ ఉత్తర్వు చేశారు.

ఆయన ఈ థియేటరును జాతీయంచేస్తూ రాజు నవీవాలయానికి చెందిన ఒకసీనియర్ ఉద్యోగిని కాట్మండూ లోయ కమిషనర్, మరి 7గురిని ఉద్యోగాలనుంచి భర్తరఫ్‌చేస్తూ కూడా ఉత్తర్వులు జారీచేశారు.

రాజు మహేంద్ర కార్యదర్శి ఈ థియేటర్‌ను 99 ఏళ్ళకు ఆద్దెకు పుచ్చుకున్న ఆయనకు ఈ సంఘటనతో ప్రత్యక్షసంబంధం కలదన్న ఆరోపణతో ఆయనను రాజు మహేంద్ర ఉద్యోగంనుంచి తొలగించారు. కాట్మండూ లోయ కమిషనర్ అగ్నిమాపకదళానికి చెందిన 7 గురు ఉద్యోగుల పరిస్థితిని అదుపులోనికి తెచ్చుకోవడంలో తమ విధ్యుక్తధర్మనిర్వహణలో విఫలులయినందుకు రాజు వారిని భర్తరఫ్ చేశారు.

ఈ సంఘటనను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పుష్పతి కొయిరాలా, నాయకత్వాన ముగ్గురితో కూడిన ఒక విచారణ కమిటీ దర్యాప్తు చేస్తున్నది.

జెకోస్లోవేకియాలో అమెరికన్‌యాత్రికుల అరెస్టు

గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్న నేరానికి

ప్రాగ్, సెప్టెంబరు 24 :—

జెకోస్లోవేకియాలో గూఢచారికార్యకలాపాలలో పాల్గొన్న నేరానికి ఒక అమెరికన్ యాత్రికుడు, అతని భార్యను అరెస్టు చేసినట్లు జెకోస్లోవేకియా దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రకటించింది.

వీరిద్దరు వియన్నానుంచి జెకోస్లోవేకియాకు వచ్చారు. జెకోస్లోవేకియాలోని రక్షణ స్థావరాలను గురించి సమాచారాన్ని చేరవేయడానికి వీరు ప్రయత్నించారట.

భారతీయ శాస్త్రవేత్తలకు వాట్‌ముల్ అవార్డులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:

హైదరాబాదులో హనీవెల్‌లోవున్న వాట్‌ముల్ సంస్థ ఆవార్డులు ఇద్దరు భారతీయ శాస్త్రవేత్తలకు లభించినవనీ, ఇవి బంగారు పతక రూపంలోనే కాక 5 వేల రూపాయలు నగదుగా కూడా ఇవ్వబడగలదనీ, నేడిచ్చట తెలియవచ్చింది.

ఈ ఆవార్డులు కలకత్తా వైద్యకళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ శచినాథ్ ముఖర్జీ, లక్నో విశ్వవిద్యాలయంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణకు కూర్తివారీకు లభించాయి.

బాబా సింగ్ హత్య కేసు తీర్పు

సెషన్సుకోర్టుచే 5 గురికి యావజ్జీవ కారాగారశిక్ష

బాక్, సెప్టెంబరు 22:—

బాబా నంద్‌సింగ్ హత్యకేసు సంబంధంలో బాబా అయాసింగ్ మరి నలుగురు వ్యక్తులకు స్థానిక సెషన్స్‌కోర్టు, యావజ్జీవ కారాగారశిక్ష విధించింది.

బాబా హర్నాంసింగ్ అనే ఆయన, తన తమ్ముడు ఆయానింగును మహమ్మద్ గురు ద్వారాలో మేనేజర్‌గా నియమించినాడనీ, కాని ఆయన విశ్వాసాన్ని అతడు చూరగొనజాలక పోవు టవలనా, హర్నాంసింగ్ అతని తొలగించి, బాబానంద్‌సింగ్‌ను మేనేజరుగా నియమించినా డనీ, కాని ఆయాసింగ్ నంద్‌సింగ్‌ల మధ్య కలహాలు పొడచూపినవనీ, తత్ఫలితంగా బాబా నంద్‌సింగ్‌ను ఆయాసింగ్, వలగురు వ్యక్తుల సహాయంతో హత్యచేసేవాడనీ ప్రాసిక్యూషన్ నేరారోపణ కావించింది.

ఈ కేసులో ఒక నిందితుని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది.

ఆహార ధాన్యాలధరలు

రైతులశ్రేయం దృష్ట్యా ఒకేస్థాయిలో ఉంచాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:—

వ్యవసాయోత్పత్తులు అధికం అవుతున్న సమయంలో ఆహారధాన్యాల ధరలు రైతుల రక్షణ దృష్ట్యా అసాధ్యమైన స్థాయిలో ఒక పద్ధతిలో పడిపోకుండా పుండేటట్లు చేయడం అవసరమని కేంద్రప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ బి. బి. ఘోష్ నిన్న ఇక్కడ ప్రారంభమైన ప్రాంతీయ ఆహారశాఖ డైరెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. ఈసమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

శ్రీ ఘోష్ తన ప్రసంగంలో భాత్తాగా నమర్థనీయంకాని స్థాయికి ధరలు పడిపోయి నప్పుడు ప్రొక్యూర్‌మెంట్ ప్రారంభించడం అవసరమని కూడా అన్నారు. దేశం తృణధాన్యాలను ఉత్పత్తి చేయడంలో స్వయం సమృద్ధిని సాధించుతూ ఇతర పుష్టికరమైన విలువలుగల ఆహారవస్తువుల ఉత్పత్తిచేయడానికి ప్రయత్నించాలనీ ఇందుకోసం కేంద్ర ఆహారశాఖ సాంకేతిక విభాగం అభివృద్ధి చేస్తున్నామనీ ఆహార వ్యవసాయ సంస్థకు చెందిన డాక్టర్ ఇ. ఎస్. వాసెవ్ సేవలను ఈ శాఖశ్చుడు సంపాదించిందనీ ఆయన అన్నారు. ఆయన ఈ శాఖకు ఆహార పదార్థాలలో పుష్టికరమైన విలువలను సాధించడానికి తీసుకోవలసినచర్యలను గురించిన సలహాలు ఇస్తారు.

ఇండియాలో తయారైన మొటపటి ఎలక్ట్రిక్ రైలు ఇంజన్

ఆక్టోబరు 14వ తేదీన ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23—

ఇండియాలో తయారయిన మొట్టమొటపటి ఎలక్ట్రిక్ రైలు యింజనును ఆక్టోబరు 24 వ తేదీన చిత్తరంజనులో ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు. 1962 సం. మార్చిలోగా చిత్తరంజను ఫ్యాక్టరీలోతయారు కావలసిన పది ఎలక్ట్రిక్ రైలు యింజనులలో ఇది మొదటిది.

ఈ ఇంజనులో యంత్రభాగములన్నీ చిత్తరంజను కర్మాగారములో నే తయారవుతాయి. ఎలక్ట్రిక్‌పరికరాలుమాత్రం భోపాలులోని భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించేవరకు విదేశాలనుండి దిగుమతి చేయబడతాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధికి ఆర్థిక వనరులు

ఎక్కువచేయడానికి వియన్నాసభలో అంగీకారం

వియన్నా, సెప్టెంబరు 23:—

అంతర్జాతీయ ద్రవ్యనిధి ఆర్థిక వనరులను పెంచడానికి ఇక్కడ జరిగిన 70 దేశాల ప్రతినిధులు అంగీకరించారు. సుమారు అయిదువందల నుండి ఆరువందల కోట్ల డాలర్లవరకు అంతర్జాతీయ ద్రవ్య నిధికి అదనంగా మూలధనాన్ని చేకూర్చడానికి బ్రిటన్‌తో పాటు శాశ్వతంగా అభివృద్ధి చెందిన 11 దేశాలు అంగీకరించాయి.

అయిదు రోజులుగా జరుగుతున్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంయుక్త సమావేశంలో ద్రవ్యనిధి మానేజింగు డైరెక్టర్ జాకోబ్సన్ ప్రసంగిస్తూ ఆర్థికవనరులను పెంచడానికి స్థూలంగా ఒడంబడిక కుదిరిందన్నారు.

అమెరికా అవసరమంటే వాడుకోడానికి తగిన యూరపు దేశాల కరెన్సీల కొరత ఫలితంగానే సన్నద్ధతం ఈపథకం అవసరమయినదని జాకోబ్సన్ ప్రకటించారు.

"అణ్వాస్త్ర పరీక్షలను విరమించాలి"

ప్రపంచదేశాల పార్లమెంటు ప్రతినిధుల సమావేశం విజ్ఞప్తి

బ్రసెల్స్, సెప్టెంబరు 23:

అణ్వాస్త్ర పాటవ పరీక్షలను వెంటనే విరమించాలని ఇక్కడ జరుగుతున్న ప్రపంచ దేశాల పార్లమెంటరీ ప్రతినిధుల సమావేశం విజ్ఞప్తి చేసింది. అణ్వాస్త్ర పరీక్షలను వెంటనే విరమించాలని జపాన్ అధ్యక్షతన దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని 379 మంది ప్రతినిధులు బలపరిచారు. 87 మంది వ్యతిరేకించారు.

సెప్టెంబరు 14న ఈ సమావేశం ప్రారంభమయింది.

ఆత్యవసరం కలిగించే విషయమేమంటే అణ్వాస్త్ర పరీక్షలను విరమించాలన్న ఈ తీర్మానాన్ని కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులతోపాటు అమెరికా ప్రతినిధులు కూడా వ్యతిరేకించారు.

ఆంతర్జాతీయ అణుమాయిష్ కింద అణ్వాస్త్ర పరీక్షలను విరమిస్తూ వెంటనే ఒప్పందం కుదుర్చుకోవాలని ఈ తీర్మానం కోరుతున్నది.

రష్యా అమెరికాల అణ్వాస్త్ర పరీక్షలు

భావిని నిరాశావహం చేస్తున్నట్లు లోస్తున్నదని శ్రీ ఓపెన్ హైమర్ ప్రకటన

శిమ్లాఉపిలో, సెప్టెంబర్ 22:—

పెనియెట్ యూనియన్, అమెరికాలు అణ్వాస్త్ర పాటవ పరీక్షలను పునఃప్రారంభించడం మూలంగా భవిష్యత్తు తనకు నిరాశాజనకంగా కనిపిస్తున్నదని అమెరికా అణుశాస్త్రజ్ఞునికుడు శ్రీ రాబర్ట్ ఓపెన్ హైమర్ అన్నారు.

మొదటి అటంబాంబు నిర్మాణాన్ని జరిపించిన శ్రీ ఓపెన్ హైమర్ బ్రాజీలియన్ శాస్త్రజ్ఞులకు సుద్దేశించి కొన్ని ప్రసంగాలు చెయ్యడం కోసమే యిక్కడకు వచ్చారు.

కొత్త పాటవ పరీక్షలమూలంగా వ్యాపించే రేడియో ధార్మికతకన్న భావితరాలవారి ఆరోగ్యానికి ఎన్నవ్యాయకం కాగలదని ఆయనఅన్నారు.

రష్యాలో రహస్యంగా అణ్వాస్త్ర పరీక్షలు

ఇంతకుముందే జరిగిపుండవచ్చునని అమెరికన్ సెనేటర్ ఆరోపణ

వాషింగ్టన్, సెప్టెంబరు 23:—

అణ్వాస్త్ర పాటవ పరీక్షలను జరపడానికి నిశ్చయించినట్లు ప్రకటించక ముందే సోవియట్ యూనియన్ రహస్యంగా అణ్వాస్త్ర పరీక్షలను జరిపియుండే అవకాశం కలదని అమెరికా సెనేటర్ ఏమింగ్‌టన్ ఆరోపించారు.

సెనేట్ సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ ప్రస్తుతం అమెరికా మిలటరీ రంగాలన్నింటిలోను ద్వితీయ స్థానంలో వున్నదని మిమ్మింగ్‌టన్ వారు. అంతకుమించి సెనేటర్ ఏమింగ్‌టన్ తన ఆరోపణను వివరించలేదు.

ప్రపంచ బాటలలలో అమెరికాకు ప్రపంచ కరంగా పుండేవిధ-గా మార్పులు జరుగుతూ పుండే అవకాశం కలదని, దీనిని గుర్తించడం లేదని సెనేటరీ ఏమింగ్‌టన్ అన్నారు.

ప్రపంచ శాంతికి పోప్ విజ్ఞాపన

కృష్ణెవ్ హర్షం

మాస్కో, సెప్టెంబరు 22:—

ప్రపంచంలో నెలకొనియున్న ఉద్రిక్తతను గురించి రాయబారులు జరుపుకోవడంద్వారానో, వాటిని తగ్గించడానికి యత్నించి అంటూ పోప్ జాన్ యిచ్‌వేల చేసిన విజ్ఞాపనవట్ల సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ హర్షం వెలిబుచ్చారు. ఈ విజ్ఞాపనను శుభసూచకంగా చేర్కొనవచ్చునని ఆయన అన్నారు.

అయితే కేథలిక్ మతాన్ని నమర్థించే పోపు డెంట్ కెన్నెడీ, శ్రీ అడెనోవర్ వంటివారు పోప్ హెచ్చరికను గమనించగలరా అని ఆయన ప్రశ్నించారు.

సోవియెట్ పత్రికలు 'ఇజ్వెస్తియా, ప్రావ్డా' లు సెప్టెంబరు 10 వ తేదీన పోప్ రేడియోలో చేసిన ప్రసంగాన్ని గురించి అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చిన సందర్భంలోనే పైవిధంగా అన్నారు.

పోప్ విజ్ఞాపన తాను అమిత మయిన ఆసక్తితో చదివానసీ, ప్రపంచానికి రానున్న ఆపద్ధాన్ని గురించి హెచ్చరించటంలో పోప్ ఇంగితజ్ఞానాన్ని గురించి తగువిధంగా హెచ్చరికచేశారని కూడా సోవియెట్ ప్రధాని అన్నారు.

ప్రపంచశాంతికి సంప్రతింపులు

అగ్రరాజ్యాలకు పార్లమెంటు ప్రతినిధుల విజ్ఞప్తి

బ్రసెల్స్, సెప్టెంబరు 22 :—

ప్రపంచశాంతి పరిరక్షణార్థం వెనువెంటనే సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా 500 మంది పార్లమెంటు ప్రముఖులునేడు అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేశారు. వీరిలో, కమ్యూనిస్ట్ దేశాలకు, కమ్యూనిస్టేతరదేశాలకు కూడా చెందిన పార్లమెంటు ప్రముఖులున్నారు.

కోయంబత్తూర్ జిల్లాలో కిసాన్ సత్యాగ్రహుల అరెస్టులు

కోయంబత్తూరు, సెప్టెంబరు 22:—

కలక్టర్ కార్యాలయంవద్దనూ, తాలూకా కార్యాలయాలవద్దనూ పికెటింగ్‌జరిపినందుకు 62 మంది కిసాన్ సత్యాగ్రహులను నేడు అరెస్టు చేశారు. ఇంతవరకూ మొత్తం అరెస్టు అయినవారి సంఖ్య దీనితో 392కు పెరిగింది.

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

కాటంగాలో స్టాన్లీవిల్ సైనికుల ప్రవేశం

—: x :—

యుద్ధవిరమణ సంధిని సమితి ఉల్లంఘించిందని షోంబీ ఆరోపణ

లియోపోల్డ్‌విల్, సెప్టెంబరు 24:—

శ్రీ షోంబీతో పోరాటానికై స్టాన్లీవిల్‌లోని కాంగోలీస్ సైనికులు నిన్న ఉత్తర కాటంగాలో ప్రవేశించారు.

ఇదే సమయంలో ఎన్‌డోలావద్ద సంతకంచేసిన యుద్ధవిరమణ సంధిని సమితి ఉల్లంఘించిందని ప్రెసిడెంట్ షోంబీ ఆరోపించారు.

కాటంగాను స్వాధీనం చేసుకోవడానికి కాంగో కేంద్రప్రభుత్వం సంకల్పించుకుంది. ఒకవేళ ఈ విషయములో సమితి తగు చర్యలు తీసుకోనక పోయినట్లయితే, ఇతర దేశాలతో ఒడంబడిక చేసుకోవడం ద్వారా సహాయం పొందాలనే ధోరణిని శ్రీ ఆడౌలా ప్రభుత్వం వెలిబుచ్చుతూ వుంది.

కాటంగా ప్రెసిడెంట్ శ్రీ సోంబీ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, సమితి నగరంలోనే వేర్వేరు స్థానాలలో ఉన్న సమితి సైనికులను యింతవరకు సమితి యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలోని యిద్దరు సభ్యుల నియామకం జరుగనేదనీ ఆరోపించారు.

కాటంగాలో దుర్మార్గములకు బాధ్యులయిన వారు శిక్షించబడాలన్నారు.

కాటంగా బలాలదేతప్పు

కాంగోలోని సమితి బలాలపై దాడి జరిపిన బాధ్యత కాటంగాలోని యూరోపీయులదేనని సమితి గూర్కా సైనికులు హింసకు పూనుకున్నా రన్న మాట వట్టిదని కాటంగా ప్రభుత్వానకు యింతవరకు లొంగిపోని 104 మంది యూరోపీయులపై భాద్యులని సమితి రహస్య పోలీసు శాఖాధికారి కర్నల్ టజోర్బెవ్‌స్కీ లియోపోల్డ్‌విల్‌లో పేర్కొన్నారు.

ఇండియా, స్వీడను, ఇథియోపియాలు సమకూర్చిన 14 జెట్ విమానాలు త్వరలో కాటంగాకు రాగలవనీ, వీటివలన కాటంగాలో తిరిగి పౌరటం జరిగితే విమానాలద్వారా సేనలను నిరంతరాయంగా పంపించవచ్చుననీ, సైన్యాలను పంపడానికి అమెరికా రెండు గ్లోబ్‌మాస్టర్ విమానాలను రెండు కౌర్‌క్యూబెన్ విమానాలను సమితికి అరువిచ్చినవికూడా కాంగోలోని సమితి సర్వసేనాని జనరల్ మెకోవెన్ అన్నారు.

ఇండియానుండి త్వరలో అరుకావీరెర సైటర్ విమానాలువస్తున్నవని జనరల్ మెకోవెన్‌అన్నారు.

ఈ సందర్భంలో ఆ విమానాలకు చెందిన సిబ్బంది రేపు వస్తున్నదని, ఇథియోపియా, స్వీడనులనుండి మరో ఎనిమిది జెట్ విమానాలు వచ్చే వారంలో రాగలవనీ ఆయన అన్నారు.

రష్యన్ విమానాలపు గురించి శ్రీ షోంబీ చేసిన ఆరోపణ నిజం కాదని సమితి ప్రతినిధి అన్నారు.

35 ఇల్యూషిన్ విమానాలు

బ్రిడ్జీవిల్, సెప్టెంబరు 23:—

స్టాన్లీవిల్ విమానాశ్రయం వద్ద 35 సోవియట్ ఇల్యూషిన్ విమానాలు పోలిష్, చెకోస్లోవేకియా విమానీకులతో కేంద్రీకరించబడి యున్నవని కాటంగా రేడియో అని చెప్పుకుంటున్న ఒక రేడియోకేంద్రం నేడు ప్రకటించింది.

ఎలిజబెత్‌విల్‌కు పశ్చిమంగా 250 కిలోమీటర్ల దూరంలోవి కోల్వెజీ పట్టణంలో ఉన్న ఈ రేడియో కేంద్రం నేడు చేసిన ప్రకటనలో సమితి యుద్ధ విరమణసంధి అవకాశాన్ని పురస్కరించుకుని, అదనపు సైన్యాలను మందుగుండు సామాగ్రిని రప్పించుకొంటున్నదని నిర్దిష్ట యుద్ధవిరమణపై శ్రీ షోంబీ సూచించిన కుతంత్రులకు సమితి యింకా సమాధాన మివ్వలేదని అన్నది.

పర్యవేక్షక సంఘంసభ్యుని నియామకం

కాటంగాలో సమితి యుద్ధ విరమణ పర్యవేక్షకసంఘం సభ్యుడుగా శ్రీ మహ్మద్ ఖియారీ నియమించబడినట్లు నేడు లియోపోల్డ్‌విల్‌లో ప్రకటన జరిగింది.

ఈయన స్థానే శ్రీ జార్జెన్ డ్యూమాంచెట్ వ్యవహరిస్తారు. రెండవ సభ్యుని నియామకం యింకా జరుగలేదు.

సింహళ ప్రభుత్వంపై కుట్ర

శ్రీమతి సిరిమావో భండారనాయకే హెచ్చరిక

కొలంబో, సెప్టెంబరు 23:—

కొంతమంది ప్రతిపక్ష నాయకులు కొనిన్ని ఉపన్యాసాలను గమనించినట్లయితే వారు ప్రజలను, ప్రభుత్వంపై తిరుగబడ వలసినదిగా ఉసికొల్పుతున్నట్లు కనుపిస్తున్నదని నిన్న సింహళ పార్లమెంటులో ప్రసంగిస్తూ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో భండారనాయకే హెచ్చరించారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చను సమాప్తిచేస్తూ ఆమె యింకా ఇలా అన్నారు: "1958 లో కొందరు ప్రతిపక్షాల నాయకులు ఏ పద్ధతిని ప్రజలను రెచ్చగొట్టాలని ప్రయత్నించారో, అదే పద్ధతిని ఇప్పుడు కూడా ఉపన్యాసాలు కొనసాగిస్తున్నారు. అప్పుడు మాజీ ప్రధాని యున్నె హెడ్ నేషనలిస్టుపార్టీ నాయకుడు డడ్లీ, సేనానాయకే ఇలాగే ఉపన్యాసాలిచ్చారు. ప్రభుత్వం ఎప్పుడో ఒకప్పుడు పడిపోతుందని కొందరు జోస్యం చెపుతూ ఉపన్యాసాలిస్తున్నారు. ఆనాడు ప్రధాని భండార్‌నాయకే హత్య జరిగినప్పుడు ఎలాగ కుట్ర జరిగినదో అదేవిధంగా కుట్ర జరుగుతున్నదా అనిపిస్తున్నది. కాని మనం ప్రజాస్వామిక విధానాన్ని స్వీకరించాము. ప్రజాస్వామిక విధానాన్ని ఎదిరైనానరే బహిరంగంగా ప్రజాస్వామిక పద్ధతులలో వ్యతిరేకించినట్లయితే నాకు ఆక్షేపణలేదు."

కాలిఫోర్నియాలోని సిక్కులు

అమృత్‌సర్, సెప్టెంబర 23:—

కాలిఫోర్నియాలో నివసిస్తున్న సిక్కులలోని సిక్కు సంఘ ప్రతినిధులు పంజాబీ సుబా కావలెనన్న శ్రీ తారాసింగ్ కోరికను బలపరుస్తూ నిన్న అమృతసర్‌లోని అకాలీ నాయకులకు టెలిఫోన్ చేశారు.

కాలిఫోర్నియాలో నివసిస్తున్న సిక్కులలోని ఎక్కువమందివిద్యార్థులు రైతులువారు,వ్యాపారు తారాసింగ్ ఆరోగ్యం ఎలా ఉన్నదీ అడిగి తెలుసు కొన్నారు.

పంజాబీసుబా నిర్మాణాన్ని అంగీకరించవలసి నదిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ కాలిఫోర్నియాలోని సిక్కుల సంఘం ఒక టెలిగ్రాం పంపింది.

శ్రీ చారు సర్కార్ అస్తమయం

యు.పి.ఐ.మాజీప్రధానసంపాదకుడు

ఢిల్లీ, సెప్టెంబరు 22:—

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా మాజీ ప్రధాన సంపాదకుడు శ్రీచారు సర్కారు నేటి ఉదయం వారి స్వగృహంలో హృద్రోగంవల్లమరణించారు.

వీరి వయస్సు 64 సంవత్సరాలు. వీరికి తల్లి, భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మధ్య వియత్‌నామ్‌లో తీవ్ర పోరాటం

కమ్యూనిస్టు గెరిల్లాల విజయం

సైగాన్, సెప్టెంబరు 23:—

సైగాన్‌కు ఉత్తరంగా సుమారు 200మైళ్ళ దూరంలోని ఒక పీఠభూమిని బలిష్ఠమైన ఒక కమ్యూనిస్టుదళం నిన్న అక్కడ వున్న రెండు సైనిక నివాసాలను నిర్మించి వశపరుచుకొన్నదని యిక్కడి అధికారవర్గంవారు నేడు అన్నారు.

ప్రభుత్వ హెలికాప్టర్ సైనికులు అక్కడ దిగారని, వారికి గెరిల్లాలకు మధ్య పోరాటం సాగుతున్నదని వారు అన్నారు.

బిలాయ్‌లో సలహాల పెట్టెలు

నాగపూర్, సెప్టెంబరు 23:—

ఉద్యోగులు తమకుయుక్తమని తోచిన సలహాలను సూచించడానికై బిలాయ్ ఉక్కు కర్మాగార ప్రాంతంలో అధికారులు ఒక పెట్టెను ఉంచారు. ఉద్యోగులు తమకు తోచిన సూచనలను వ్రాసి ఇందులో పడవేయనచ్చును.

ప్రాజెక్టు నిర్మాణానికయే ఖర్చులు తగ్గడానికి, దుబారా రద్దుచేయడానికి, ఉత్పత్తి నాణ్యతను సంఖ్యను అభివృద్ధి చేయడానికి సరియైన సలహా లిచ్చిన వారికి 10 వేల రూపాయలు బహుమానం కూడా యివ్వగలమని అధికారులు ప్రకటించారు.



నేను ఆత్రంగా ఎదురుచూస్తున్నాను

...నా మాట స్లాక్స్ పొసం కొనడం, శిశువులందరూ స్లాక్స్‌ను ప్రేమించడం గురించి. దానివల్ల వారెంతో బాగుగా పెరుగుతున్నారు. ఎండ చేతనగా బలంగాను ఆరోగ్యవంతంగాను పెరిగే విమిత్తం శిశువుకు కావలసినట్టి శక్తిపాంథంగల సుగుణములతోడు స్లాక్స్‌లో వున్నది. స్లాక్స్ బేబీ వుత్పత్తం ఉచిత ప్రతి కోసం 50 ప. పై. పోస్టుల్ చిక్కలము (పోస్టు ఇమిత్తం) గ్లాక్సో, వుర్సు రోడ్, మద్రాస్-2 ఈ చిరునామాకు వ్రాయండి.



Glaxo
గ్లాక్సో-పసిబిడ్డలకు సంపూర్ణ పాల ఆహారము

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాస్ . న్యూఢిల్లీ



లిటిల్స్ ఓరియంటల్ బామ్



తెల్సిలి అయిదు సంవత్సరాలకు పైగా. నమ్మకమైన జలుబు లను, పోటులను, నొప్పులను నివారిం చటలో నమ్మకమైన మందు.

లిటిల్స్ ఓరియంటల్ బాం ఆంధ్ర ఫార్మాక్యూటికల్స్ లిమిటెడ్, ఎక్స్‌పెస్ ఎస్టేట్స్, మద్రాస్-31

File Copy
Dept. of Information and Public Relation, Hyd. A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 264
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : మంగళవారం
26-9-1961

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

802294

యూరప్ దేవునికి ఆఫ్రికా దేవుని సిఫారసు

నైరోబి, సెప్టెంబరు 25— "ఓ ఆఫ్రికావాసుల దేవుడా! ఈ దేశంలోని ఆఫ్రికా జాతీయులు తమ భూమిని తాము తిరిగి పొందాలని కోరుకొంటున్నారని యూరప్ వాసుల దేవునికి సిఫారసు చేయవలసిందిగా మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము." అని కెన్యా జాతీయ నాయకుడు శ్రీ జామో కెన్యాటా నేడొక సభలో ప్రార్థించారు.

పరిపాలన దిగువ స్థాయిలలో సంపూర్ణ అరాచకం నెలకొన్నది

సహకార సమస్యాయాలు లేవని శ్రీ డే విమర్శ

కొత్త పద్ధతుల పట్ల వైముఖ్యం చూపుతున్నారని వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, సెప్టెంబరు 25—

పరిపాలనలో ఉన్నత స్థాయిలో ప్రజాశీకాసుసారంగానూ, క్రమబద్ధంగానూ వైఖరులు రూపొందుతున్నప్పటికీ, దిగువ స్థాయిలో పూర్తి అరాచకం నెలకొన్నదని కేంద్ర సమాజ అభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కె. డే గృహనిర్మాణ సహకార గోష్ఠిలో మాట్లాడుతూ విమర్శించారు.

శ్రీ డే ఇట్లా వివరించారు:—అనేక ప్రజాహిత కార్యక్రమాలు ఘనము, ఉక్కు లభించక లగ్గిపోతున్నాయి. కానీ బ్లాక్‌మార్కెట్‌లో ఎంత ఘనము ఉక్కు అయినా లభిస్తున్నది. లోడ్లు భవనాలు నిర్మించడంలో పరిశోధన సంస్థలు సూచించిన కొత్త పద్ధతులను అమలు చెయడానికి ప్రభుత్వ శాఖలు విముఖంగాడున్నారు. గ్రామీణ రహ్తాల నిర్మాణానికి పాదపు పద్ధతిని ఒకదానిని రహ్తాల నిర్మాణ పరిశోధక సంస్థ సూచించింది. ఈ పద్ధతిని అమలుపరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది. కానీ కేంద్రంలోగాని రాష్ట్రాలలోగాని పబ్లిక్ వర్క్స్ శాఖ వారు ఈ పద్ధతిని ఆలోచనాత్మకంగా కూడా పరిగణించలేదు. కొత్తరకం ఇటుకల తయారీని కనిపెట్టి, అందరూ ఈ ఇటుకలను తయారుచేసి వాడుతున్నారు. కానీ వాడేవారు లేరు. ప్రభుత్వ భవనాలలో వాడడం లేదు.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో ప్రతి కొత్త విధానమూ, పత్తన్నీ వాడి చూస్తారు. సంతృప్తికలుగుతేనే, వాటిని అందరూ పాడాలని పిలుపును చేస్తారు. కానీ, రహ్తాల భవనాల నిర్మాణ పరిశోధన సంస్థలనుంచి వచ్చిపోవు శాఖలు దూరమవుతున్నాయి. గృహ నిర్మాణ కార్యక్రమం పుంజుకోవాలంటే, ఇందుకు సంబంధించిన వారందరూ సహకరించాలి. జీవిత బీమా సంస్థ తగు ఆర్థిక సహాయం చేయగలదనుకుంటాము. ప్రభుత్వ సహాయం ఏదో విధంగా రావాలి పని సాగదు.

పశ్చిమ గోదావరి అభ్యర్థులు

కాంగ్రెసు ఎన్నికల సంఘ సిఫారసు

వెస్టరాబాదు, సెప్టెంబరు 25—రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం వశిష్ట గోదావరి జిల్లానుంచి ఈ క్రిందివారిని అభ్యర్థులుగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది:—కొవ్వూరు శ్రీ ఆల్లూరి బాపిరాజు. గోపాలపురం శ్రీ తానేటి వీరరాఘవులు. పాలవరం శ్రీ పాతవ అప్పారావు (ప్రస్తుత సభ్యుడు శ్రీ పుసులూరి కోదండ రామయ్య దరఖాస్తు పెట్టలేదు). ఏలూరు శ్రీ శీర్ల బ్రహ్మయ్య. దెందులూరు శ్రీ గారపాటి చిన కపకయ్య ((ప్రస్తుత సభ్యుడు డాక్టరు మూల్పూరి రంగయ్య). తాడేపల్లిగూడెం శ్రీ ఆల్లూరి కృష్ణారావు ((ప్రస్తుత సభ్యుడు శ్రీ ఎన్. కే. వి. కృష్ణపరాదం). వింతలపూడి శ్రీ తాపుంగుడ వీరుపాదం ((ప్రస్తుత సభ్యుడు శ్రీ వంబూరు (శ్రీనివాసరావు). కొంటపాడు శ్రీ వింతలపాటి శ్రీ వరప్రసాదమూర్తిరాజు. తణుకు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్. అత్తిలి శ్రీ పాట్ల వరసింహారాజు. పెనుగొండ శ్రీ జవ్వాది లక్ష్మణ్యయ్యాయుడు. పరసపురం శ్రీ పరకాల శేషవతారం ((ప్రస్తుత సభ్యుడు మాజీమంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి వాయుడు) పాకల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి. ఆచంట శ్రీ దాసరి పెరుమాళ్లు. భీమవరం శ్రీ నాదు వెంకటరామయ్య. ఉండి శ్రీ గోకరాజు రంగరాజు ((ప్రస్తుత సభ్యుడు శ్రీ గాది రాజు జగన్నాధరాజు)

లోక్‌సభకు ఏలూరు నియోజకవర్గంనుంచి శ్రీమతి మోతే వేదకుమారి, పర్వతపురంనుంచి లోగడనే శ్రీ చాల్ల బలరామరాజును నిర్ణయించారు. పర్వతపురం కాంగ్రెసేతర నియోజకవర్గం. వి.)

బొంబాయి, సెప్టెంబరు 25—"నేమ్ లోక్" సభకు పోటీ చేయడం అంటూ జరుగుతే ఉత్తర బొంబాయి నియోజకవర్గం మంచిదని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తాము" అని ఇక్కడకు వచ్చిన శ్రీ జె. బి. కృపలానీ అన్నారు.

3 వ ప్రణాళికలో 25 లక్షల ఇళ్లు

మంత్రి గోపాలరెడ్డి వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 25—తృతీయ ప్రణాళికాలంలో పట్టణ ప్రాంతాలలో 25 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతుందని ఆంచనా వేసినట్లు కేంద్ర గృహవసతుల మంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి తెలిపారు.

జాతీయ భవనాల సంస్థ ఆధ్వర్యాన పనిచేస్తున్న గృహ నిర్మాణ సహకార సంస్థలు ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వ రంగంక్రింద 13 లక్షల ఇళ్లను నిర్మిస్తారని డా. రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ల మరీ శోచనీయంగా ఉన్నాయనీ, దాదాపు 5 కోట్ల ఇళ్ల మనుషులకు నివాసయోగ్యంగా లేవనీ మంత్రి తెలిపారు.

నెహ్రూకు దీపపు పురుగుల బెడద

కాన్పూరు, సెప్టెంబర్ 25—ప్రధాని శ్రీ నెహ్రూ వాలుగు లక్షల మంది ప్రజలు హాజరయిన బహిరంగ సభలో మాట్లాడుతుండగా దీపాలకోసం వచ్చిన పురుగులు ఉపన్యాసానికి చెక్కు పార్లు భంగం కలిగించాయి.

శ్రీ నెహ్రూ వేదికమీదకు రాగానే దీపాలమట్టూ మూగివపురుగులు వారినీ చుట్టుముట్టాయి. వేదికపై దీపాలు ఆర్పివేయవలసిందిగా శ్రీ నెహ్రూ కోరారు. కానీ వేదికపక్కనున్న ప్రజలకు శ్రీ నెహ్రూ ముఖం కనుపించనీ కారణంగా తిరిగి దీపాలు వెలిగించారు. పురుగులు కూడా శ్రీ నెహ్రూకు తిరిగి ఇబ్బంది కలిగించాయి. ఒక పురుగు వారి కోటులోకి దూరగా "తోబా, తోబా యమయాతవగా ఉంది బాబా" అని శ్రీ నెహ్రూ గొణిగారు. తిరిగి దీపాలను ఆర్పివేశారు. ఇట్లా వెలిగించనూ ఆర్పివేయనూ....చాలాసార్లు జరిగింది.

ప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయ సరళి వివరణ

త్రిసభ్య పరిశీలనలు సమాప్తం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 25—ఎన్నికలకు ప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడంలో పరిశీలకుల అభిప్రాయాలకంటే నియోజకవర్గాలకు సంబంధించిన కాంగ్రెసువారు ఇచ్చిన అభిప్రాయాల బలాన్నే హెచ్చుగా పరిగణిస్తారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున్ ఎద్దుంరాజు చెప్పారు. పార్లమెంటరీ గిరిజన మహిళా అభ్యర్థుల నిర్ణయంలో, వారికి ఎన్నికలో గెలిచే తారతమ్యం ముఖ్యంగా చూస్తారని గూడా చెప్పారు.

శ్రీ ఎద్దుంరాజు అభ్యర్థుల నిర్ణయం పరిధిని ఇంకా ఇట్లా వివరించారు: ఆర్థిక సంఖ్యాకుల అభిమానాన్ని పొందిన ప్రస్తుత సభ్యులు తిరిగి అభ్యర్థులుగా నిర్ణయిస్తాము. అయితే అభ్యర్థులుగా నిర్ణయించడం ఎన్నికలలో గెలవడానికి హామీ ఇవ్వడం కాదు. ఇతర పక్షాలనుంచి వచ్చినవారికి అభ్యర్థిత్వం ఇవ్వడంలో కాంగ్రెసువారి అభ్యర్థిత్వాన్ని పరిశీలించినట్లే పరిశీలించి ఇస్తాము."

పరిశీలనలు: పరిశీలకులు

"కాన్వెంట్లు కాంగ్రెసువారి అభిప్రాయం ప్రకటనకు కొందరు అవరోధం కల్పించినట్లు సమాచారం అందింది. అలువంటి చోట్లకు కొత్తగా పరిశీలకులను పంపినాము. ఇదిగాక శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ బ్రహ్మానంద రెడ్డి కూడా ఆ చోట్లకు వెళ్ళి ఆసలు పరిస్థితిని తెలుసుకొని రావలసిందిగా కోరాము. కోస్తా రాయలసీమ ప్రాంతాల అభ్యర్థుల పరిశీలన మధురై కాంగ్రెసు మహాసభలోగా పూర్తి చేస్తాము. తెలంగాణా అభ్యర్థుల జాబితా తయారీ మరికొంతకాలం పడ్తుంది. అఖిల భారత కాంగ్రెసు పరిశీలకుడు శ్రీ ఎం. వి. కృష్ణప్ప సెప్టెంబరు 26 వాడు ఇక్కడికి వస్తున్నారు. మరొక పరిశీలకుడు శ్రీ ఎ. ఎం. థామస్ రావలంలేదు. వారి బదులు సరియైన వస్తారేమో ఇంకా నిర్ణయించాల్సి ఉంది. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం నూచించిన అభ్యర్థుల జాబితాపై ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడూ కూడా ఈ జాబితాలపైన తమ అభిప్రాయాలను ప్రత్యేకంగా తెలియజేసుకోవచ్చును. అందువలన ఎన్నికల సంఘం నిర్ణయాలన్నీ ముఖ్యమంత్రి గూడా పోలరుగా ఉన్నప్పుడే తీసుకోవడం జరుగుతుంది."

తెలంగాణా కాంగ్రెసు ఆరోపణలు అసత్యం

"పరిశీలకుల నివేదికలను తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘానికి వేను ఇవ్వనున్నా వస్తు ఆరోపణ సరిఅయినది కాదు. పట్టికలు తయారు కాగానే, ప్రాంతీయ కాంగ్రెసుకు వాటిని అందజేస్తాము. ప్రాంతీయ సంఘం పత్రరంగా తన ఎవని చేయడంకోసం సమాయంగా ఇద్దరు గుమాస్తాల పేర్లు, ఇతర సౌకర్యాలు కలగజేశాము. సెప్టెంబరు 27 లోగా ప్రాంతీయ సంఘం వారు తమ పరిశీలనలను ముగించగలరని ఆశిస్తున్నాము."

అనంతపురంజిల్లాకు బియ్యంరవాణా జాప్యం

గుంతకల్లులో రైలువ్యాగన్లు కొరత అయినందువలన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబర్ 25—

గుంతకల్లు గోదాముంచి 500 టన్నుల బియ్యాన్ని అనంతపురం జిల్లాలోని వివిధ తాలూకాలకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది. కానీ రైలు వ్యాగన్లు లేనందువలన రవాణా జరగడంలేదు. కాలూకాలలో చాక దుకాణాలు రెండు వారాలకు పైగా నరుకు లేక మూతపడి ఉన్నాయి.

మన్మాడులో ఉన్న కేంద్ర ఆహార గోదాములో బియ్యం మంచిదవునో కాదో, అక్కడినుంచి మరికొంత బియ్యాన్ని తెప్పించవచ్చునో లేదో తెలుసుకొనడానికి జిల్లా కేంద్ర మార్కెటింగ్ మండలి తమ ప్రతినిధులను పంపి తెలుసుకొనవలసినదిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ప్రభుత్వ సహాయ కార్యక్రమాల అమలుకై సిబ్బంది ఆయత్తత

అనంతపురం కలెక్టరు హెచ్చరిక

అనంతపురం, సెప్టెంబరు 25—

జిల్లాలో ఇమ్ము వినారణతుగాను. ప్రభుత్వం చేయబోయే సహాయ కార్యక్రమాలను గురించి ప్రభుత్వం నుంచి సమాచారం అందిన మరుక్షణంనుంచీ పని ప్రారంభించడానికి ఉద్యోగులందరూ ఆయత్తులుగా ఉండాలని, కలెక్టరు శ్రీ కె. వి. రామవరావు హెచ్చరించారు.

శ్రీ రామవరావు రెండు రోజులపాటు ధర్మవరం, కళ్యాణదుర్గం తాలూకాలలో పర్యటించి వచ్చి, క్షామ పరిస్థితులు దారుణంగా ఉన్నవనీ, ప్రజలు చాలా ధైర్యంతో ఈ కష్టం నివారణ మవుతుందనే ఆశతో కాలక్షేపం చేస్తున్నారనీ చెప్పారు. శ్రీ రామవరావు ఇంకా ఇట్లా చెప్పారు:—"మనకైన ఆధార పంటలు ఎండిపోయినాయి. పశువులు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. గడ్డి, ధాన్యం నిలువలు అయిపోయినవి. బావులు ఎండిపోయినాయి. కానీ గ్రామీణులు వానకోసం ఎదురుచూస్తూ, కష్టాలన్నీ భరిస్తూ ధైర్యంతో ఉన్నారు."

శ్రీ రామవరావు పర్యటనసంచి రావడంలోనే రెవిన్యూ ఉద్యోగులను ఇతర ఉద్యోగులనూ, సమావేశపరచి సహాయ చర్యలకు అందరూ సంసిద్ధులుగా ఉండాలన్నారు.

ప్రభుత్వంనుంచి సహాయ కార్యక్రమాలేవీ ఇంకా రాలేదు.

ప్రభుత్వానికి కలెక్టరు ఈ క్రింది కార్యక్రమాలను సూచించినట్లు తెలుస్తున్నది:—రోడ్లకు, చిన్నపిల్లలకు, బావులకు, చెరువులకు మరమ్మత్తులు చేయాలి. రోడ్లు, బావులు, నిర్మించాలి. బావులను (డిల్లులతో లోతు చేయాలి. శాశ్వత కరువు నివారణ పద్ధతులలో భాగంగా విద్యుచ్ఛక్తిని విస్తరింప జేయాలి. కోటి రూపాయలు విద్యుచ్ఛక్తి మండలికి క్షామనివారణ నిధినుంచి అప్పు ఇయ్యాలి. ఇవిగాక రైతులకు అప్పులు, వృద్ధులకు అంగవిహీనులకు సహాయం.

అడవులనుంచి గడ్డి తెచ్చుకోవచ్చు

రిజర్వు అడవులనుంచి గడ్డి మోపులను ఆకులను గొడ్లకోసం తెచ్చుకోవచ్చునవీ, అడవులలో పశువులను మేపుకోవచ్చునవీ జిల్లా కలెక్టరుకు అడవుల కన్‌సర్వేటర్ పర్యవేక్షణం ఏపించారు. అయితే మేకలను మాత్రం అడవులలోకి రానియరు. ఆసలు అడవులు మోడై పోయినాయి. గడ్డిగాని ఆకులు గాని లభ్యమయ్యే పద్ధతి కానరావడం లేదు.

శాసనసభ్యులు శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి, శ్రీ కె. వి. వేమారెడ్డి, క్షామ పరిస్థితులను సరిచేసి మంత్రులకు తెలియ జెప్పడానికి ఇక్కడ నుంచి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు.

సమ్నర్ వెల్స్ కాలధర్మం

వెష్టర్స్‌విల్, సెప్టెంబరు 24—అమెరికా విదేశాంగశాఖ మాజీ ఉపమంత్రి శ్రీ సమ్నర్ వెల్స్ నేడు మరణించాడు.

ఈయన వయస్సు 68. కొన్ని రోజులుగా ఈయన చాలా జబ్బుపడ్డాడు. ఈయన యుద్ధ సమయంలో అప్పటి అధ్యక్షుడు రూజవెల్ట్‌కు సలహాదారుగా వున్నాడు.

కొన్ని సంవత్సరాల క్రితం ఈయనకు గుండె పోటు వచ్చింది. కాని ఇటీవల జబ్బు తీవ్రమైనదని అన్నా, ఏమిటో తెలుపలేదు.

ఆయన తన ఆత్మవారింట్లో మరణించాడు. మొయిలోని తన ఇంటినుంచి నెల్లకితం ఇక్కడికి వచ్చాడు.

ఈయన 1943 లో రూజవెల్ట్ ప్రభుత్వం నుంచి రాజీనామా యిచ్చిన తర్వాత వాషింగ్టన్‌లోని ఒక యింట్లోను, మొయిలోని వేసవి విడిదిలోను విశ్రాంత జీవనం గడిపాడు.

'క్వాడ్రోస్ను కూలదోశారు'

రాజీనామా కాదని మాజీమంత్రి ప్రకటన

రియోడిజనీరో, సెప్టెంబరు 24—బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు శ్రీ జానోస్ క్వాడ్రోస్ రాజీనామా ఇవ్వలేదు. పార్లమెంట సభనుంచి తొలగించారు" అని క్వాడ్రోస్ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రి శ్రీ క్రిస్టో నేల్స్ పిన్టో "మండే ఇన్ క్లైడ్" అనే పత్రిక ప్రతినిధితో అన్నాడు.

ఆయన లోనికి, వెలువలి ఒత్తిడివల్ల మాత్రమేకాక ప్రభుత్వ ఆర్థిక, వైదేశిక విధానాల పట్ల అసంతృప్తి పొందిన పార్లమెంటు సభ్యులు ఆయనకు ప్రతికూలంగా వున్న సైన్యంతో చేతులు కలుపడంవల్ల క్వాడ్రోస్ వైదొలగినలసి వచ్చిందని అన్నాడు.

మధురలో కాంగ్రెస్ కబుగం కొట్లాట

8 మందికి గాయాలు

మధుర, సెప్టెంబరు 25—ఇక్కడ పబ్లిసైజ్ విధిలో కాంగ్రెసు జెండా ఆవిష్కరణ సందర్భంగా కాంగ్రెసు, ద్రావిడ మున్నేట్రకజగం పార్టీ మధ్యలమధ్య కొట్లాట జరిగింది. ఏవిపిది పందికి గాయాలు తగిలాయి. గాయాలు తగిలినవారు కాంగ్రెసువారని తెలుస్తున్నది. పోలీసులు పిజగం పార్టీవారు ఒకరినిని అరెస్టు చేసి వారిపై టొమ్మా దేడ్యాలు ఆరోపించారు. దర్యాప్తు జరుగుతున్నది.

విమాన చక్రం పడి లండన్ భారతీయుని మృతి

లండన్, సెప్టెంబర్ 25—ఇక్కడి విమానాశ్రయంలో ఒక విమానం ముందు భాగంలోని చక్రం ఊడి మీదపడి శ్రీ హెచ్. జడ్. మీర్జా అనే భారతీయుడు మరణించాడు. మరొక వ్యక్తికి గాయాలు తగిలాయి. శ్రీ మీర్జాను సమీపాస్పత్రికి ఉద్యోగులు "క్లీపర్"గా 15 రోజులపాటు విధులు వినియోగించినట్లు తెలుస్తున్నది. ప్రమాద కారణాన్ని తెలుసుకొనడానికి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఆకాలీ సమస్య

పరిష్కార అవకాశాలు మృగ్యం

అమృతసర్, సెప్టెంబరు 25—ఆకాలీ సమస్య పరిష్కారమయ్యే సూచనలు గోచరించడంలేదని శిరోమణి ఆకాలీదల్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కేబినెట్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో తన చర్చలు సంతృప్తికరంగాలేవని శ్రీ గుర్నాంసింగ్ ఆకాలీదల్ కేంద్ర కార్యాలయానికి సమాచారంపంపారు. వారుచర్చించినవిధాన్నాన్ని గురించి ప్రస్తావిస్తూ, అది ఏమాత్రం కూడా అనుకూలంగా లేదని అప్పుల్ ప్రతినిధి తెలిపారు. ఆకాలీ అందులో ఉన్నతాధికార సమూహం స్పష్టంకాలేదని అన్నారు.

ఆకాలీదల్ ప్రతినిధి పాటియాలా మహారాజు గురించి ప్రస్తావిస్తూ సర్దార్ హుకం సింగ్ ఒక్కరూ చర్చలను కొనసాగించే పరిస్థితులు కొనసాగించే పరిస్థితులు కల్పిస్తే మంచిదని సూచించారు. మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం ఎంతగా దిగజారిపోతున్నప్పటికీ ప్రభుత్వం శిక్షాత్మక చర్యలకు దిగడం అవలు విషయాన్ని దాటవేస్తున్నదని ప్రతినిధి ఆరోపించారు.

ఆకాలీదల్ కార్యవర్గం నిష్ట సమావేశమై ప్రస్తుత పరిస్థితులను చర్చించి ఏ నిర్ణయాలూ చేయకుండానే వాయిదా వేశారు.

ముఖ్య విషయాలన్నీ అతి సౌహార్దంతో చర్చించుకొన్నాం

దక్షిణమండల సమావేశంగూర్చి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బెంగుళూరు, సెప్టెంబరు 25—

"దక్షిణమండల సమావేశంలో, చాల ముఖ్యాంశాలను అతి సౌహార్దంతో, ఒకరి కొకరు సహాయపడాలనే ధోరణిలో నిన్న చర్చించుకోగలిగాము" అని కేంద్ర ఆంతరంగిక మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఢిల్లీకి విమానంలో బయలుదేరే ముందు విలేఖరులకు తెలిపారు.

"ఈ చర్చలు సమస్యా పరిష్కారాలకు వరస్పరం చాలా సహాయకారులౌతాయి ప్రజలకు ఒకవిధమైన విశ్వాసాన్ని పెద్దిచరచే అవకాశం గల్గి ఉన్నది" అని శ్రీ శాస్త్రి అన్నారు.

రైల్వే సౌకర్యాలు

విస్తృత చర్చలలో ఎక్కువగా రైల్వే సౌకర్యాలు సమకూర్చటం విషయం చర్చించామనీ, విజయవాడ, బెంగుళూరు, రుుశ్వంతపురాలలో రైల్వే గుడ్సుబళ్ల విల్ల ఆవరణలను పెంచి, రవాణా ఇంకా సుగమం చేయడలచారని ఈ విషయంలో బాధ్యత రైల్వేలదనీ వివరించారు. రైల్వేశాఖ సమర్పించిన పథకాలు రాష్ట్ర ప్రభుత్వాలకు సంతృప్తికరంగానే ఉన్నవని అన్నారు.

తృతీయ ప్రణాళికాలంలో రైల్వే మార్గాలలో తలపెట్టిన జంటమార్గాల నిర్మాణాలు, మార్షలింగ్ ఆవరణల నిర్మాణాలు పూర్తి కాగలవని తెలిపారు.

కృష్ణానదిపై రెండవ వంతెన నిర్మాణం కూడా మూడు సంవత్సరాలలోపూర్తి కాగలదనీ, అంతలో రవాణాలో ఎన్నో చిక్కులు తొలగిపోయి, తప్పనిసరిగా దిగ్బంధానికి గురవడం ముఖ్యంగా బొగ్గు పరిధిగా పోగా సాధారణమేనని వివరించారు.

మూడు రాష్ట్రాలకు ఒకే విద్యుజ్జాలము

మూడు రాష్ట్రాలకు కలిపి ఒక విద్యుజ్జాలం నిర్మించాలంటే వెంటనే పని ప్రారంభించేందుకు మైసూరుకు అదనంగా ధనం వెంటనే ఇవ్వవలసి ఉంటుందనీ, పని పూర్తి అయితే మైసూరు మద్రాసుల రాష్ట్రాలకు రెండేకే మేలేనేనీ మైసూరు మంత్రి తెలిపినట్లు శాస్త్రి వెల్లడించారు.

"అదనపు నిధుల విషయం రాష్ట్రాల ప్రభుత్వం, విద్యుచ్ఛక్తి సంఘం, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఈ విషయం ((పస్తుత వచ్చి నపుడు తేల్చుకోవలసి ఉన్నది" అని శాస్త్రి అన్నారు.

రాష్ట్రాలలోని భాషాల్సుసంఖ్యాక వర్గాల సౌకర్యాల విషయాలలో ముఖ్యమంత్రులు, తదితర మంత్రులూ కూడా ప్రత్యేక శ్రద్ధ వహించటం, జిల్లా స్థాయిలో జిల్లా మేజర్ స్టేటుకో, మరొక ఉద్యోగికో ఈ సౌకర్యాల బాధ్యతలూ, నిర్వర్తించేందుకు తగ్గ అధికారాలు అప్పగించటం ప్రయోజనకరమని సమావేశంలో భావించినట్లు శాస్త్రి తెలిపారు.

విమానంలో బయలుదేరేముందు శ్రీ శాస్త్రి ముఖ్యమంత్రి జట్టీతో అల్పాహారం సేవించారు.

కాంగ్రెసుపై నమ్మకం లేనిదే నిధులు వద్దు

శ్రీ నెహ్రూ ప్రకటన

కాన్పూరు, సెప్టెంబరు 25—

కాంగ్రెసుపార్టీ ఆదర్శాలు, లక్ష్యాలపై విశ్వాసంలేనిదే కాంగ్రెసు ఎన్నికల విధికి సహాయంచేయవద్దని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ధనవంతుల నుద్దేశించి కాన్పూరు సభలో చెప్పారు.

తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

అమృతసర్, సెప్టెంబర్ 25—42 వ నిరాహారదీక్ష దినంనాడు తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి నిమ్నంగా ఉంటున్నదని నేటి ఉదయం వైద్యులు ప్రకటించారు.

శ్వాసకోశంలోంది బిస్సి ఆట్లాగే ఉంది. కాళ్ళవాపు కూడ తగ్గలేదు. మూత్రంలో "ఆల్బుమెన్" పోతున్నది. రాత్రి రెండు గంటలు మాత్రం నిద్రపట్టింది. రెండు చేతుల మణికట్టువరకు తిమ్మిర్లు వ్యాపించాయి.

కాళ్ళు, చేతుల చల్లదనం, అలసట ఆట్లాగే ఉంది. రక్తపుపోటు 156/18 ఉష్ణోగ్రత 97 డిగ్రీలు, నాడి 52.

యోగిరాజ్ ఆరోగ్యస్థితి

ఆకాలీ కోరికను వ్యతిరేకిస్తూ యోగిరాజ్ ఫ్రాస్యాక్షన్ చేస్తున్న నిరాహారదీక్ష 4వ దినంనాడు ఆయన పరిస్థితి ఆందోళనకలిగిస్తున్నట్లు వైద్యులు చెప్పారు.

శ్వాసకోశాలు మామూలుగానే ఉన్నవట. గుండె సరిగా పని చేస్తున్నదిగాని, కొన్ని బలహీనంగా ఉన్నట్లు తెలిపారు.

రక్తపుపోటు 124/90 ఉష్ణోగ్రత 98.2 డిగ్రీలు, నాడి 88.

శ్రీ నెహ్రూ ఢిల్లీకి తిరిగి రాక

ఢిల్లీ, సెప్టెంబరు 25—కాన్పూరు, లక్నోలలో పర్యటించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

కాన్పూరు కప్ప వంపు రజతోత్సవాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తూ, ఇంకా ఇట్లా అన్నారు:

"ఇట్లా నిధులను సేకరించడం నాకిష్టంలేదు. మీరు నాకు అందజేస్తున్న ధనాన్ని తపాలా ఖంర్చోతపరి నేను కాంగ్రెసుకు వేలపేస్తాను. కాని నా కిది ఇష్టంలేదు. ఈ ధనాన్ని ప్రధాన మంత్రిగా నేను తీసుకోవడం ఎంతవరకూ సమంజసమో నాకు తెలియదు. వరద నివారణకు, స్త్రీ, శిశు సంక్షేమ నిధులకు నేను విరాళాలను స్వీకరిస్తున్నాను. కాని ఇది వేరే విషయం. ఎన్నికల సమయంలో చాలామంది ధనవంతులు వివిధ రాజకీయ పక్షాలకు విరాళాలను ఇస్తారు. కాని ఇట్లా ఎందుకిస్తారో అర్థం కాదు. దీని ఉద్దేశం ఏమిటి? ఈ విషయమై వారు ఆలోచించకపోవడమో, మంత్రికిని ప్రాముఖ్యం లభించగలదేమో అన్న భయమో, లేకపోతే నైజంనుంచి వత్తిడిలదప్పి భీతో కారణములు వుంటుంది"

"ఈ సమస్యలన్నిటినుంచి కాంగ్రెసుకు, నాకు రెండు మూడు రాజకీయ పక్షాలకు ధనాన్ని ఇచ్చేటట్లయితే అతనికి కాంగ్రెసులో విశ్వాసం లేనట్టే రుజువవుతుంది. వారు కాంగ్రెసు చేసే ప్రతి పనిలో నూటికి మేము కొంత విశ్వాసం ఉంచాలని నా ఉద్దేశం కాదు. అయితే కాంగ్రెసు ప్రాథమిక సూత్రాలపైన అయినా విశ్వాసం ఉంచడం అవసరం."

ముస్లిం కళాశాలలో ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు ఎన్నికలకు గాను ప్రధానికి 25 వేల రూపాయలను ఇచ్చినప్పుడు కూడా శ్రీ నెహ్రూ ఆనే భావాలను వ్యక్తం చేశారు.

బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు: "ఈ ధనవంతులు అన్ని పార్టీలను అభిమానించి లమకొంటారు. వారిట్లా చేయగలిగితే ఎవరూ కోపం తెచ్చుకోవలసిన పని లేదు. కాని కాంగ్రెసు విధానంపై ధనాన్ని అంగీకరించడం మంచిది కాదు. తమ ధనాన్ని ఇచ్చి ఎలుకబడిని కొనుక్కోవాలని వీరి తాత్పర్యం. ఈ ధనవంతులకు నేనే సలహాను ఇవ్వగలనా? వారికి ఇష్టమయే పార్టీని ఎన్నుకోవాలని మాత్రం నా సలహా. కాంగ్రెసు విధానాలు మీకు బాగుండకపోతే ఈ సంస్థను వదలి వెళ్ళిపోండి. అందరికీ వారి దాత్పర్యాన్ని ప్రదర్శించడం ద్వారా రాజకీయ పరిస్థితి చెడిపోవడం మాకు ఇష్టంలేదు. పారమార్థ ప్రజలు ఇచ్చే విరాళాలు మాకు చాలును. మేము సామాన్యులమే" అని శ్రీ నెహ్రూ అన్నారు.

మురికి కూపాలను నిర్మూలించండి

నెహ్రూ సూచన

కాన్పూరు, సెప్టెంబరు 25—నగరంలోని మురికి కూపాలను అతి త్వరలో విర్మూలించాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నగర పౌరులకు హితవు చెప్పారు.

పురపాలక సంఘం నిర్వాటు చేసిన స్వాగత సమావేశంలో ((పసంగిస్తూ ఈ మురికి కూపాలు నా మనస్సునేకాక, నాయాబత్తు శక్తిని బాధిస్తున్నాయి" అని అన్నారు.

"ఈ మురికి కూపాలు తొలగిస్తే మీరు మానవాభివృద్ధి కరమైన పని చేయడంలేదు. ఒక పౌర బాధ్యతను నిర్వహిస్తున్నట్టు లెక్క" అని అన్నారు.

కాన్పూరులో శ్రీ నెహ్రూ స్వయంగా ప్రతి ద్వారబంధాలకు తిరిగి రెండువేల అక్షల రూపాయలను ఎమాలు చేశారు.

బూ బూ జీ....



దాహమా! ఈ దాపుల నీరు తాగబడ్డు. అణ్వస్త్ర భూతిపది ఉంటుంది.

డాడ్జిలారీ – బస్‌ఛాసీలు
కొత్త పెర్కిన్స్ పి6 ఇంజన్లు, మోపార్, మెడోస్
విడిభాగాలు, ఆక్సిసరీలు సిద్ధంగా లభ్యమవుతాయి.
సంప్రదించండి:
బెజవాడ మోటార్ స్టోరు
పి. బి. 84 విజయవాడ–1.
ఆథరైజుడు డాడ్జి డీలర్లు
ఫోన్: 240 టెలిగ్రాములు: BEZMOTORS.

ఉ చి త ము

"కాశ్మీర్ బ్యూటీ"

టేనేత చీరలు 6 గ. ఉ రు. 8/—కు లభించును. ఆనలు ధర రు. 12/—; రెండు చీరలు రు. 15/— మూడు చీరలు రు.21/— (పోస్టేజి ఏపా) కొత్త సం.రం పాకెట్ డయరీ, సిల్కెన్ట్లాస్ గుడ్డ 3 చీరలు కొంటే ఉచితము.

SATISH & CO. (A.P.V.),
JAMA MASJID — DELHI-6.

35 సం.పై బడిన స్త్రీ పురుషులకుపర ప్రసాదము

35 సం. పై బడిన స్త్రీ పురుషుల మూత్రాశయపు స్థాయిలలో విద్యుత్తులో దౌర్బల్యముకోసంబడు. చెమ్మపోటు, కీళ్ళనొప్పులు, ఖాదుకొండికి మూత్రసంబంధ, రాత్రి వేళ తరచుగా మూత్రము విరడుట. కాళ్ళ నొప్పులు. నిద్రరేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. చల్లి, జ్వరము రొండా తరచుగా అపానిశవచ్చును. 20 సం. మంది యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొంది స్పెషల్స్ (cystex)ను వాడుచున్నారు. వేడి స్పెషల్స్ (cystex)ను మీ రెమిస్తు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమునిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. మార్కెట్ వ్యాప్తిక వేకాంతరిలో పైడ్యని సంప్రతింపుడి.

సంగ్రహ ప్రకటనలు

వేలం నోటీసు

కర్నూలు మునిసిపాలిటీ

31—3—1962 వరకూ కర్నూలు కింగ్స్ మార్కెట్‌లోని మునిసిపల్ మాంసం దుకాణాలో రుసుం వసూలుచేసే హక్కును 31-3-1962 వరకూ లభ్యంచేయడానికి 10-10-1961 ఉదయం 10—30 నుంచి, అవసరమైతే ఆ తర్వాత రోజులో, ఈ క్రింది నంతకం దారు వేలం పాడ్తారని ఇందు మూలంగా తెలియ జేయడ మవుతున్నది. పని రోజులలో, మునిసిపల్ ఆఫీసు నుంచి, అమ్మకం నిబంధనలు వగ్గైరా పొంద వచ్చును.

వేలం పాడేవారు మునిసిపల్ ట్రెజరీలో రు.300 ఎర్నెస్టు ధనంగా చెల్లించి, సాక్సెస్ఫి నర్టిఫికెట్‌ను దాఖలుచేసి, 1961—'62 నాటి అమ్మకం నోటిఫికేషన్‌లోని నరకులు ప్రకారం వేలంలో పాల్గొనారి.

మునిసిపల్ ఆఫీసు, (సం.) డి. రామచంద్రారెడ్డి, కర్నూలు, 21—9—'61. కమీషనరు.

ప్రకటన

పుట్లూరువంచాయతీపరిమితియందు కంట్రాక్టర్లుగా తమ పేర్లు నమోదు చేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నవరు దరఖాస్తులు పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి 5—10—'61 తేదీ లోపుగా చేరవలయును. అట్లు నమోదు చేయుటకుగాను "Putlur Panchayat Samithi funds" అను పద్దుక్రింద రూ. 25/—లు రిజిస్ట్రేషన్ రుసుము తెల్లించవలెను. తెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. దరఖాస్తు చేయు వారు దరఖాస్తులతో, తమ పూర్వపు అనుభవమును స్థిరాస్తులు తెలుపు వృత్తాంతముతో పంపవలెను.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్,
పంచాయతీ సమితి, పుట్లూరు.

అమ్మకము

అపూర్వమైన అవకాశం!

రెండు మంచి విలువైన ఇండ్ల స్థలాలు (650 చ.గ. మరియు 350 చ.గ.) చెంతటి పెడ్డతో—విజయవాడ గవర్నరుపేట కమ్మి పోస్టులువద్ద వెంటనే అమ్మకాని కున్నవి. వెంటనే ఖాళీగా స్వాధీన వరుపబడును. ఆపర్లు పంపండి. పోస్టుబ్యాగ్ నెం. 1, విజయవాడ—1.

ఏజెంట్లు కావలెను

మా ఆకర్షణీయమైన బొమ్మల అప్‌సెట్ మరియు ట్రైకలర్ కేలండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co, Tiruchirapalli-8.

పుస్తకములు

పారిశ్రామికవేత్తలు—300 జపాన్ గృహ పరిశ్రమలు పుస్తకం చదవండి. రు. 10/—

K. Manubhai Co.
Anand (KD)

వంతెన కూలి 5 గురి మృతి

లోం, సెప్టెంబరు 25 విన్న ఖ్యడికి నమీపంలో ప్లాట్‌ఫెస్‌నుండి ఖ్యడికి వచ్చే రోడ్డుపై నిర్మిస్తున్న వంతెన కూలిపడి దానిక్రింద పని చేస్తుండిన 11 మంది కూలీలలో ఆయిదు గురి మృతికి కారణమయిందని తెలుస్తోంది.

ఈ వంతెన రూపంలో నిర్మించిన ఇనుప కవచంపై సిమెంటును ద్రవరూపంలో పోసి ఉండినారనీ, అయితే సిమెంటు బరువు ఎక్కువ అయి ఇనుపకవచంతో సహా కూలిపోయిందనీ, ఫలితంగా వంతెన క్రింది భాగంలో ఇనుప కవచం వద్ద పనిచేస్తూ ఉండిన 11 మంది కూలీలలో 10 మంది సిమెంటులో కూరుకుని పోయారనీ, అందులో అయిదుగురు మర్ణించారని తెలుస్తోంది.

ప్లవనామ పంవత్సరం
భాద్రపద బహుళ విదియ
1961 సెప్టెంబర్ 26, మంగళవారం
బహుళ విదియ: సా. 2—31 గం. వరకు
రేవతి: ఉ. 7—28 గం. వరకు
వర్జ్యం: 53—36 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 24, మంగళవారం

"విశాల దృష్టి"

బెంగుళూరులో దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ భారతదేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వివిధ రాష్ట్రాల మధ్య తలయెత్తే తగాదాలను సమరస భావంతో పరిష్కరించుకోవలసిన ఆవశ్యకతను గురించి హెచ్చరిక చేశారు.

ఏ రాష్ట్రానికి చెందినవారైనా అంతా భారత మాత బిడ్డలే, భారతదేశ పౌరులే. ఈ మహా సీయానుబంధం యేమరకుండా పరస్పరం ప్రేమించుకోడం నేర్చుకున్నప్పుడు, వివాదాలు సామరస్యంతో చక్కదిద్దుకోడం యేమంత కష్టమైన వనిగాదు. దురదృష్టవశాత్తూ యీ విశాల దృష్టి లోపించినప్పుడే, తగవులు విషమసమస్యలుగా పరిణమించి ఎల్లరినీ చికాకు పరుస్తూ ఉంటాయి.

రాష్ట్ర విభాగం భాషాప్రాతిపదికపై యేర్పడినపుడు ప్రతి భాషా రాష్ట్రంలోనూ యితర భాషలు మాట్లాడేవారు కూడా కొందరుండక తప్పదు. ఈ అల్ప సంఖ్యాకుల మాతృభాషాభిమానాన్ని గౌరవించి వారికికూడా సముచిత సౌకర్యాలు కల్పించ నేర్చినదే ఆదర్శప్రాయమైన భాషా రాష్ట్ర మనిపించుకుంటుంది. అధిక సంఖ్యాకులు తమకు లభించిన ఆధిక్యావేశంలో మైమరచి అల్పసంఖ్యాకుల గోడే పట్టించుకోక పోవడం భాషాదేవత పట్ల మహాపచారం చెయ్యడమే.

అన్ని భాషల సమగ్రవికాసం కోసమే భాష ప్రయుక్త రాష్ట్రాల నేర్పరచుకున్నాము. అధిక సంఖ్యాకుల భాషకు యెంతటి ఆదరణ లభిస్తుందో, అల్ప సంఖ్యాకుల భాషలకు కూడా సమధికమైన ఆదరాభిమానాలు తప్పక సమకూడాలి.

ఇంచుక స్థిమిత చిత్తంతో పరిశీలించవలెనే గాని, ఇందలి వైపరీత్యం గుర్తించడం అత్యంత సులభమే. మన దక్షిణ ప్రాంతీయ మండలి యీ వైషమ్యాన్ని సవరించగోరి, లోగడనే విశాల దృష్టితో కొన్ని నిర్ణయాలు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులే నిర్ణయాలను మెచ్చుకొని కొలది మార్పులతో తాముకూడా వానిపై ఆమోదముద్ర వేశారు. సర్వత్రా యివి చక్కగా అమలు జరిగేటట్లు చూడడమే యిక తదుపరి జరగవలసిన పని.

భాషా అల్ప సంఖ్యాకుల కమిషనర్ అనే ఉద్యోగి నియామకం అందుకోసం జరిగినదే కాని, వివిధ రాష్ట్రాలలో యీతని కార్య నిర్వహణకు తగిన సౌకర్యాలు కనుగొన గూడినట్లు కనిపించదు. ఇతనికి సహాయభూతంగా కొంతమంది అసిస్టెంట్ కమిషనర్లను నైతం నియమించబోతున్నట్లు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సదుద్దేశానికి త్రికరణశుద్ధిగా చేయూత నిచ్చినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం.

పైన చెప్పిన విశాలదృష్టి ఉంటే, వివిధ రాష్ట్రాల మధ్య నమన్వయంగా పరిష్కారం కాని సమస్య అంటూ ఉండనే ఉండదు. ఆంధ్రప్రభుత్వం మద్రాసు రాష్ట్రంతో సరిహద్దు సమస్యను అలా సమరసంగానే పరిష్కరించుకోగలిగింది. తగాదాలను పెంచడాని కంటే చంపడానికే మనం యెంతగా ముందంజ వేస్తామో సూచించడానికి ఈ ఉదహరణ చాలు. కాని, మైసూరు మహారాష్ట్రాలు యిటీవల రేకెత్తించిన నదీజలాల తగాదా మాత్రం మన సహనానికి మించిన పని అయిపోయిందని అనక తప్పదు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతనే, పది సంవత్సరాల క్రిందట, కేంద్ర ప్రభుత్వం మద్రాసు రాష్ట్రంతో సరిహద్దు సమస్యను అలా సమరసంగానే పరిష్కరించుకో గ

కటాంగ సమీపానికి కంగో సైన్యాల కదలిక

లియోపాల్డ్‌విలీకి స్టాన్లీవిలీ సైనికోద్యోగుల రాక

లియోపాల్డ్‌విలీ, సెప్టెంబరు 25—కటాంగా రాష్ట్రానికి సమీపంలో ఉన్న లులువాబర్గ్ సైనిక కేంద్రానికి గత వారాంతంలో జనరల్ మొబుటూ తన సైనికులను 150 మందిని విమానాలద్వారా పంపించాడనీ, మిగిలిన సైనికులు, సాయుధ శకటాలూ లియోపాల్డ్‌విలీ, కోకిల్ హట్ విలీలనుండి కొకలలో కాంగో నదిమీదుగా బయలుదేరాయనీ తెల్లస్తోంది.

స్టాన్లీవిలీనుండి జనరల్ విక్టర్‌లుండులా సైన్యానికిచెందిన ఉన్నతోద్యోగులు లియోపాల్డ్ విలీకి రావడం కాంగో కేంద్ర ప్రభుత్వ సైన్యాలను కటాంగాకు 150 మైళ్ళ దూరంలో ఉన్న లులువాబర్గ్‌కు రవాణాగా చేరవేయడం చూస్తే, లియోపాల్డ్‌విలీ, స్టాన్లీవిలీల సైన్యాలు కలసికట్టుగా కటాంగాపై దాడిచేయనున్నట్లు పాడగట్టుతున్నదని ఖక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

కటాంగాపై దాడి జరుపడానికి తన సైన్యాలను వినియోగించుకోవలసివదిగా జనరల్ లుండులా కాంగో ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి జనరల్ జోసెఫ్ మొబుటూ క్రితంలో నిరాకరించారు. కాంగోలో భద్రతను కాపాడడానికి తన సైన్యాలకు పల్లా ఉన్నదని కూడా ప్రకటించారు.

అయితే గత వారాంతంలో కాంగో కేంద్ర ప్రభుత్వ సైన్యాలను లులువాబర్గ్‌కు పంపడానికి కారణం, కటాంగాపై వెంటనే దాడిచేయాలని స్టాన్లీవిలీ వర్గాలవారు తన వాయకుడైన శ్రీ అంటోయినే గిజెంగాపై తీసుకువచ్చిన వత్తిడేనని తెల్లస్తోంది.

అయినా యీ ప్రయత్నంలో విజయం పొందడానికి తగిన బలాలను త్వరలో సమకూర్చుకోగలవనే భ్రమ వీరీ జనరల్ మొబుటూకు ఉన్నట్లుగా కనిపించదు.

చదీమార్గాల ద్వారాగాని, రైలు ద్వారాగాని లులువాబర్గ్‌కు సైన్యాలు పంపించడానికి కనీసం కొన్ని వారాల కాలం పడుతుంది. అక్కడినుండి కటాంగాకు వెళ్లడం సుగమం కాదు. కాపాయ్‌లోని బక్వాంగా మీదుగా రైలుమార్గాన వెళ్తే కొంత మలభంగా ఉంటుంది. అయితే గతంలో ఈ ప్రాంతం కటాంగా పట్ల పానుభూతి కలిగి ఉండింది.

ఈ సైనిక కదలికల వార్తలు, గత శుక్రవారం వాటు కాంగో కేంద్ర ప్రభుత్వం కటాంగా విషయంలో వైఖరి మార్చుకోవడానికి తావిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతున్నట్లు ప్రకటించిన అనంతరం బయటబడ్డాయి.

గత వారాంతంలో కాంగో కేంద్ర ప్రభుత్వ మంత్రి మండలి రెండు పార్లు సమావేశమయింది. అయితే ఈ సమావేశాలలోని చర్చల వివరాలేవీ బహిర్గతం కాలేదు.

కటాంగాలోని తమ సైన్యాలను నడిపించాలని కాంగో కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తించుకొన్నట్లు విదేశాలలోని వార్తాప్రతికలు ప్రకటించిన విషయమై ప్రస్తించగా, కాంగో సైనిక ప్రభుత్వం కటాంగా విషయమై ఇంకా ఎలాటి నిర్ణయానికి రాలేదని విశ్వసనీయుడైన దౌత్యవర్గాలవారు చెప్పారు.

అయితే కటాంగాపై తాను సైనిక చర్యలకు ప్రారంభించినట్లు జనరల్ మొబుటూ హెచ్చరించినట్లు తెల్లస్తోంది.

మొబుటూ వైపుగా 4 గురు కటాంగా ఉద్యోగుల రాక

కటాంగా సైనికోద్యోగులు నలుగురు నేడు కటాంగా పక్షాన్నుండి విరమించుకొని, కాంగో కేంద్ర ప్రభుత్వ పక్షాన్ని సమర్థించారని తెలుస్తోంది.

యూరోపీ దేశాలలో శిక్షణ పొంది వచ్చిన ఈ నలుగురు కటాంగా సైనికోద్యోగులూ ఎన్న ఎలిసబెత్‌విలీలోని సమితి కేంద్ర కార్యాలయం ఆవరణలో విలేకరులను కలుసుకొని, కటాంగా సైన్యంలోకి విదేశీ శ్వేతజాతి ఉద్యోగులు పునరాగమించడం తమకు చాలా అసంతృప్తిని కలిగించిందనీ, కాంగోలో ఆయ్యాయిలు కూడా చాలా జరుగుతున్నాయనీ, అలీగాక కాంగో ఏకైక దేశంగా ఉండాలనీ తాము అభిలషిస్తున్నామనీ తెప్పారు.

కాంగో కేంద్రమంత్రివర్గంలో త్షోంబేకు ఇప్పటికీ స్థానం

కాంగో కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గంలో వాయకుడు మోయిసే త్షోంబే వర్గం వారి కొరకు యిప్పటికీ కొన్ని స్థానాలు కేటాయించి వుంచారనీ, యిప్పటికైనా వారు వచ్చి లూ స్థానాలను గ్రహించవచ్చుననీ కాంగో కేంద్ర ప్రభుత్వంలోని ఉప ప్రధాని శ్రీ జాసన్‌సెండ్వే ప్రకటించారు.

విన్న కాంగో జాతీయ రేడియో కేంద్రం నుండి కటాంగాలోని బాలుబా ప్రజలను ఓర్పు ఏహింపవలసిందిగా కోరుతూ ఉత్తర కటాంగా రోసు బాలుబా కల్ పార్టీ వాయకుడైన శ్రీ జాసన్ సెండ్వే ఇంకా యిలా అన్నారు: "త్షోంబే మనుషులు బాధకలిగించినా మీరు సహనం వహించాలని కోరుతున్నాను. ప్రతీకార హింసాకాండలకు ఎప్పుడూ పూనుకోకూడదు. మీ ప్రాంతానికి మొదటి స్వాతంత్ర్యం యిప్పటంతిగా త్షోంబేను ఒళ్లకివేయండి."

ఎలిసబెత్‌విలీనుండి అందిన తరువాత వార్తల ప్రకారం కటాంగాలోని బెల్జియం భవ్యత్పత్తుల సంస్థ కూడా తమ సిబ్బంది కుటుంబాలను కటాంగా నుండి వేరే దేశాలకు పంపించడానికి తయారవుతున్నదని కొన్ని దృడంకాని వార్తలు వినవస్తున్నాయి.

ఎలిసబెత్‌విలీనుండి లాప్రియాలోని కియుప్ప ప్రాంతానికి తరలిపోతున్న కార్ల సన్నంటివీ కటాంగా పోలీసులు సోదాచేసి పంపిస్తున్నారు.

ఎలిసబెత్‌విలీలో నేడు ప్రశాంతత ప్రీర్తిడింది. 11 రోజులక్రితం యుద్ధం ప్రారంభమై నప్పుడు మూసివేసిన కాఫీహౌటళ్లనూ, సారా దుకాణాలనూ నేడు మళ్లీ తెరిచారు. చీకటిపడుతూనే కర్ఫ్యూ విధించికపోయినప్పటికీ ఒక పురుగు కూడా రోడ్లమీద కనుపించడం లేదు.

కాంగోలోని సమితి కార్యక్రమాల ముఖ్యోద్యోగి శ్రీ మ్యూర్‌లిన్నర్‌కు ప్రత్యేకమోయకుడుగా ఉంటున్న శ్రీ ఎం. జీన్‌పాడ్‌లాట్‌ను కలుసుకొని సంప్రతింపులు జరిపిన అనంతరం మోయిసే త్షోంబే కటాంగాలోని బాలుబా శరణార్థులను సమన్వయం సమితి—కటాంగా సంయుక్త సంఘానికి అప్పజెప్పాలని కోరారు.

గత వారం కొన్ని వందల మంది బాలుబా శరణార్థులు సమితి శిబిరాలనుండి ఎలిసబెత్‌విలీలోని ఆహార పదార్థాల దుకాణాలపై దాడులు జరిపారు. దాదాపు 30 వేల మంది శరణార్థులున్న సమితి శిబిరాలలోని ఆహారపదార్థాలు మొక్క చెదరకుండా ఉన్నాయి. ఈ ఆహార పదార్థాలలో విషం కలిపి వుంచారని బాలుబా జాతీయులు సంశయిస్తున్నారు.

కటాంగా సమితి దళాల పట్ల పూర్వాభండిన దానికంటే ప్రస్తుత కటాంగా సమన్వయ పరిష్కారం మరింత దూరానికి వెళ్లిందని చాలా మంది పరిశీలకులు భావిస్తున్నారు.

ఏ విషయాన్ని గురించి కూడా తాను కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి శ్రీ కోథర్ ఓల్రియెన్‌తో మాట్లాడ తలంకోలేదని, శ్రీ ఓల్రియెన్ వమ్మడగిన వ్యక్తికాదని మోయిసే త్షోంబే ప్రకటించారు. అయితే తమ మధ్య ఒక మధ్యవర్తిని పుంచుకోవడానికి అంగీకరించారు.

హంగరీలో శ్రీ దేశాయ్ సంప్రదింపులు

భారత్‌తో వాణిజ్యాభివృద్ధి అవకాశాలకు సంతృప్తి

బుడాపెస్ట్, సెప్టెంబర్ 25—భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ మూడు రోజుల పాటు హంగరీలో వాయకులిందరితో సంప్రదింపులు జరిపి, విన్న విమానంలో లండన్ బయలుదేరి వెళ్లినట్లు బుడాపెస్టు రేడియో తెలిపింది.

రేడియోలో గోష్ఠిలో శ్రీ దేశాయ్ తన హంగరీ రాక వాయకులతో సంభాషణలు తనకు చాల ఫలవంతము కాగలవన్న సంతృప్తిని వెలిబుచ్చినవనీ, భారత—హంగరీల మధ్య వాణిజ్య సంబంధాలలో ఏర్పడిన పురోగమనం చాలా తృప్తికరంగా ఉన్నదనీ, ఉభయ దేశాల మధ్య ఇంకా వాణిజ్యాభివృద్ధి కలగగలదని ఆశిస్తున్నానని శ్రీ దేశాయ్ అన్నారు.

మద్యపాన నిషేధం

శ్రీ దాతార్ వివరణ

బెల్గాం, సెప్టెంబరు 24— మద్యపాన నిషేధం మూలంగా రాష్ట్రాలకు కలిగే నష్టంలో కేంద్ర ప్రభుత్వం సగం భరించగలదని సూచించినట్లు దేశీయాంగ ఉపమంత్రి శ్రీ పి. ఎస్. దాతార్ చెప్పారు.

బెల్గాం జిల్లాలో మద్యపాన నిషేధ కార్యక్రమ ఉద్యోగుల సమావేశంలో విన్న దాతార్ మాట్లాడుతూ మూడో ప్రణాళిక క్రింద పూర్తిగా మద్యపాననిషేధం ప్రవేశపెట్టాలని ప్రణాళికా సంఘం సూచించినట్లు చెప్పారు.

సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరపడంలో గొప్ప అభివృద్ధి సాధించినందుకు మహారాష్ట్ర గుజరాత్ ముద్రాసు రాష్ట్రాలను, త్వరలో అలాంటి కార్యక్రమం అమలు జరపాలని నిశ్చయించి సంధుకు మైసూరు రాష్ట్రాన్ని అభినందించారు.

మద్యపాన నిషేధ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వోద్యోగులు మద్యంతో వినిత్తం లేకుండా చేసుకొని, నిషేధ చట్టాన్ని ఉల్లంఘించే వారికి ప్రోత్సాహం ఇవ్వరాదని సంపో ఇచ్చారు.

మొజాంబిక్ స్వాతంత్ర్యోద్యమం

లండన్, సెప్టెంబరు 22—మొజాంబిక్‌లో పోర్చుగల్ ప్రభుత్వంచే నిషేధింపబడిన జాతీయ ప్రజాస్వామిక యూనియన్ "రక్తపాతం కల్పించకుండా, అనవసరపు బలాలకు అవకాశం ఇయ్యకుండా మొజాంబిక్ వలసు సమస్యను శాంతంగా పరిష్కరించాలి" అని పోర్చుగీసు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు యూనియన్ ప్రతినిధి జోసోకాబల్ విన్న ఇక్కడ తెలిపారు.

"మొజాంబిక్ ప్రజల స్వయంనిర్ణయాధికారాన్ని గుర్తించి, ప్రజల ఎన్నికపై శాసన సభ ఏర్పాటుకు అభ్యంతరం కల్పించవద్దు" అని కూడా విన్నపంలో తెలిపారు.

వేయిమంది కొండజాతి ప్రజలకు ఆయుధాలు

ఎలిసబెత్‌విలీ చుట్టూ కటాంగా ప్రభుత్వ చర్య

ఎండోలా, సెప్టెంబరు 25—ప్రస్తుతం ఎలిసబెత్‌విలీ పట్టణాన్ని చుట్టు ముట్టిఉన్నట్లుండి, బాయెకే కొండజాతుల ప్రజలకు వేయిమందికి కటాంగా ప్రభుత్వం ఆటోమాటిక్ ఆయుధాలను పంచిపెట్టిందని నిన్న రాత్రి ఎండోలాకు వచ్చిన ఒక బెల్జియం ఖాతీయుడైన పారిశ్రామికవేత్త తెలియజేశారు.

సమితి సైన్యాలకూ, కటాంగా దళాలకూ మళ్ళీ యుద్ధం వస్తే, ఈ వేయిమంది కొండజాతులవారూ అందులో పోక్యం కలిగించుకొంటారని కూడా చెప్పారు.

ప్రస్తుతం గ్రామాలలో స్త్రీలూ శిశువులూ మాత్రమే మిగిలారనీ, పురుషులందరూ సైన్యంలో చేరారనీ చెప్పారు. అందువల్లనే బెల్జియం భవ్యత్పత్తుల సంస్థ పనులు కూడా ఆగిపోయా యన్నారు.

ఎలిసబెత్‌విలీనుండి సమితి తరపున కాంగోకు వస్తున్న వాలుగు యుద్ధ విమానాలు నేడు ఉగాండలోని ఏంటెబ్బే విమానాశ్రయానికి చేరుకున్నాయి. రేపు ఇచ్చక్కడినుండి కాంగోలోని స్టాన్లీవిలికి బయలుదేరుతాయని తెలుస్తోంది.

కాంగోలోని సమితి కార్యక్రమాల శేషీముందుగా బయటపడకుండా చూసే నిమిత్తం కతిప చర్యలు తీసుకోవలసిందిగా కాంగోలోని సమితి వర్స సైన్యాధిపతి జనరల్ సీన్ మాక్కీన్ ఆదేశించారు.

కటాంగాలో సమితి తీసుకొనవలసిన చర్యలు ముందుగానే బయటపడి, తద్వారా సమితి కార్యక్రమాల సైవల్యానికి దారితీసే వందున జనరల్ మాక్కీన్ ఈ ఉత్తరువు లను జారీచేశారు. కటాంగాలో సమితి తీసుకొనవలసిన చర్యలు వివిధంగా బయటికి వెల్లవది కముగానే నిమిత్తం పరిశోధన జరిపించాలని కూడా ఆదేశించారు.

కటాంగాలోని భారత సైనిక దళాల స్థితి గతులను పరిశీలించే నిమిత్తం కాంగోలోని భారత రాయబారి శ్రీ అతావుర్ రహమాన్ నిన్న లియోపాల్డ్‌విలీనుండి ఎలిసబెత్‌విలీకి బయలుదేరారు. వీరు ఎలిసబెత్‌విలీలో గాక కటాంగాలోని ఇతర ప్రాంతాలలో ఉన్న భారత సైనికులను కూడా చూసివస్తారు.

కటాంగాలోని సమితి సైన్యాలు యుద్ధ విరమణ నంధిని గౌరవిస్తున్నాయని కాంగోలోని సమితి కార్యక్రమాల ముఖ్యోద్యోగి శ్రీ మ్యూర్ లిన్నర్ విన్న మోయిసే త్షోంబేకు వ్రాసిన ఒక లేఖలో వెల్లడించారు. కటాంగా సమితి సంయుక్త సంఘంలోని సమితి ప్రతినిధులు త్వరలోనే మోయిసే త్షోంబేను కలుసుకుంటారని కూడా తెలిపారు.

బ్రిటన్ కంపె సమితి గొప్పదనడం సరికాదు

"బ్రిటన్‌కంపే సమితి గొప్పది కాదని చెప్పడం సమంజసంగా ఉంటుంది" అని బ్రిటన్‌లోని కామన్వెల్త్ సంబంధాలశాఖ అండర్ సెక్రెటరీ డ్యూక్ ఆఫ్ డావన్‌షైర్ విన్న ఇక్కడ ప్రకటించారు.

నైజీరియా పశ్చిమ భాగంలోని ఇబాదన్‌లో కటాంగా విషయమై బ్రిటన్ అనుసరిస్తున్న విధానాలను గురించి ప్రసంగిస్తూ, కటాంగా యుద్ధ విషయంలో, ముఖ్యంగా అక్కడ రక్తపాతం జరిగినందుకు బ్రిటన్ మిక్కిలి చింతిస్తున్నదనీ, కటాంగా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి బ్రిటన్ దృఢంగా కోరుతున్నదనీ అన్నారు.

సమితి కార్యక్రమాల నిర్వహణ విషయంలో చాలినంత అనుభ మున్నవాడైతే, ఏ ఆఫ్రికా జాతీయుడైనా సమితి కార్యదర్శి పదవికి బలపరచడానికి బ్రిటన్ సిద్ధంగా ఉన్నదని అన్నారు.

నైజీరియా వ్యవహారాలలో బ్రిటన్ జోక్యం కలిగించుకొంటున్నదన్న ఆరోపణలు నిజం కాదని అన్నారు. "మా వ్యవహారాల నిర్వహణలో మా కే విధంగా పోక్కు లున్నాయో నైజీరియాకు కూడా తన వ్యవహారాల విషయంలో అట్టి హక్కులే ఉన్నాయి" అని తెలిపారు.

చైమానికుడు లేని విమాన ప్రయాణం

మాస్కో, సెప్టెంబరు 24— చైమానికుడు లేకుండా ఖాళీ మోడల్ సోవియట్ విమానం ఒకదానిని విన్న భూమీద నుండే రేడియో సంకేతాల వల్ల 52 కిలోమీటర్ల దూరంలో (ఇంతవరకూ ప్రపంచంలో ఈ యూహంలో గరిష్ఠ ప్రమాణం) ఒక పెద్ద మట్టు తప్పి నడిపించినట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది.

ఇంతకుపూర్వం 1960 లో ఒక అమెరికన్ మోడల్ విమానం ఇల్లా 23 కిలోమీటర్లు మట్టు తప్పి తీసుకో రాగలిగారు. గత జూన్‌లో ఒక సోవియట్ మోడల్ విమానంతో, ఆ రికార్డు దాటించి 35 కిలోమీటర్ల మట్టాన్ని దూరం నడిపించారు.

80 సంవత్సరాల వాతావరణ పటాలు

జెనీవా, సెప్టెంబరు 25—గత 80 సంవత్సరాలుగా ప్రపంచ ఉత్తర్ధార్ధగోళంలో వాతావరణంలో మార్పుల సన్నిటివీ పటాల రూపంలో క్రోడీకరించడం జెనీవాగ్రాడ్ భూమిక వాతావరణ కేంద్రం పూర్తి చేసినదట. 1300 వాతావరణ కేంద్రాలు సేకరించిన లక్షలాది వివరాల ఆధారంగా ఈ వాతావరణ పటాలను తయారు చేశారట. ఈ సంవత్సరంలో వీటిని ప్రచురించనున్నారు.

నిరాయుధీకరణకు "త్రిమూర్తి" పద్ధతి

సంయుక్త చర్చలపై సమితికి మాస్కో నివేదికలో ప్రధానాంశం

మాస్కో, సెప్టెంబరు 26—అంతర్జాతీయ నిరాయుధీకరణ నియంత్రణసంస్థ తాలూకు నియంత్రణ మండలి ప్రాచ్య, పాశ్చాత్య తటస్థ వర్గాల ప్రతినిధులుగల "త్రిమూర్తి" పద్ధతితో వ్యవహరించాలని, ఈ సంస్థలో నిరాయుధీకరణ సంధి చేసుకొనే అన్ని రాజ్యాలకూ ప్రాతినిధ్యం ఉండాలని సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీయిగ్రోమికో, ఇటీవల ఆమె

ఫ్రెంచి టెలివిజన్ ప్రసారాలలో ప్రతిధ్వని

అల్జీరియాలో రెండవరాత్రి కూడా సాగింపు

పారిస్, సెప్టెంబరు 23—అల్జీరియాలోని ఒక రివ్యూ టెలివిజన్ కేంద్రంనుండి ఫ్రెంచి కుడి వక్ష విప్లవకారులు, ప్రభుత్వ టెలివిజన్ ప్రసారాలకు అవరోధం కల్పించి రెండవసారి విన్న రాత్రికూడా గట్టెంతచేసింది.

విన్నరాత్రి టెలివిజన్ ప్రసారం ఉండదని ఫ్రెంచి రేడియో ప్రకటించిన తర్వాతకూడా రాత్రి 7—40 గంటలకు (అల్జీరియా స్థానిక కాలమానం) టెలివిజన్ రిసీవర్ ట్యూన్ చేయగానే రహస్య విప్లవ సంఘ ప్రచారంలో విప్లవ నాయకుడు సాలన్ ఫ్రెంచివారిని ఎక్కడికక్కడే విప్లవ ప్రదర్శనలు ప్రారంభించవలసిందిగా ఆదేశించడం వినిపించవడట. ఆ తర్వాత ముష్టింలకు కూడా ప్రసారం సాగించారట. ఫ్రెంచి విప్లవ కారుడు జనరల్ రావుల్‌సాలన్ ఆధ్వర్యంలో ఖక్కడ విప్లవ చర్యలు రహస్యంగా సాగుతున్నవన్న అనుమానంతో ఫ్రెంచి అల్జీర్సు పౌరులు, సాలన్ కోసం అంతటా గాలించి వేస్తున్నారు.

టెలివిజన్ ప్రసారం ప్రారంభంకాగానే రహస్య ఉద్యమంతో యూరోపీయనులందరూ రేడియో గీతానికి వంతపాట ప్రారంభించారు.

లావోస్‌కు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు ప్రశ్న

సంభాషణల కేంద్రంపై విభేదాలు

ఖనామోన్ (లావోస్), సెప్టెంబరు 23—లావోస్‌లోని మూడు ప్రధాన పక్షాలకు నాయకత్వం వహిస్తున్న ముగ్గురు రాకుమారులు వియంచైన్‌కు 45 మైళ్ల దూరంలో హిన్‌హిప్ వద్ద కలుసుకోవాలి తటస్థపక్షం వారు చేసిన సూచనను కుడిపక్ష ప్రభుత్వం విన్న నిరాకరించింది.

సంభాషణలకు హిన్‌హిప్‌ను ఎన్నుకోవడంలో లావోస్ విభజనకు అంగీకరించినట్లు అవ్య తుందని అట్టి భావాన్ని కుడిపక్షం అంగీకరించ దని చెప్పారు. ఈ సంభాషణలు రాజ నగరమైన లువాంగ్ ప్రభాంగ్‌లో జరగాలని కుడి పక్షం సూచించింది.

తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం విషయమై సంభాషణల ఏర్పాటు కోసం కుడి పక్ష ప్రభుత్వ ప్రధాని బూస్‌ఓం రాకుమారుడు, తటస్థ నాయకుడైన సౌవన్నా ఫోమా రాకుమారుడు, కమ్యూనిస్టు లభిమాని అయిన సెఫాసోంగ్ రాజకుమారుడు శుక్రవారం సమావేశ మవుతున్నారు.

తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని పదవికి నేటి ప్రధాని బూస్‌ఓం, రక్షణమంత్రి జనరల్ పిబీసోనవన్, సౌవన్నాఫోమా పేర్లను రాజకు సమర్పించాలని కుడిపక్ష ప్రతినిధులు చేసిన సూచనను తటస్థ పక్షంవారు నిన్నటి సమావేశంలో తిరస్కరించారు. బక్క సౌవన్నా ఫోమా పేరు మాత్రం సూచించాలని కోరారు.

యుగోస్లావియాలో జపాన్ ఉద్యోగి మృతి

బెల్గ్రేడ్, సెప్టెంబరు 23—యుగోస్లావియాలో జపాన్ దౌత్యాలయ వాణిజ్య సంబంధి, శ్రీ షిమీకీకో విన్న ద్రోయేషియా వద్ద కారు ప్రమాదంలో చనిపోయారు. ఆయన వెంటనున్న మరి యిద్దరు జపాన్ వారికి, ఇద్దరు యుగోస్లావ్‌లకు గాయాలు తగిలాయి.

"కృశ్చేవ్ ఇప్పట్లో యుద్ధానికి దిగరు"

ఫ్రాన్సు మాజీ ప్రధాని విశ్వాసం

పారిస్, సెప్టెంబర్ 23—గడచిన వారం సోవియట్ యూనియన్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌తో సుదీర్ఘ సంభాషణ సంపాదించిన ఫ్రెంచి మాజీ ప్రధాని మాయర్ పాప్ రేయ్‌మాండ్ "సృష్టిప్ ప్రస్తుతం యుద్ధం వైపు మొగ్గుతూలేదని మేం ఎదురుచూస్తున్నాం. ఏమాత్రం మొగ్గలేదే నా విశ్వాసం" అని అన్నట్లు "లాఫిగారో" అనే పత్రిక వేసిన ఉదయం ప్రకటించింది.

"ప్రస్తుతము ఒకవైపు, తూర్పు జర్మనీయుక్త రహణాను లయిస్తో పెచ్చే లభిజాల తూర్పు జర్మనీకి ప్రయాణాలను శ్రీ కృశ్చేవ్ నాలో ప్రత్యేకంగా ఏదో ఆలోచిస్తూ లభిస్తూ ప్రధాన రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో—ఐసెన్‌హోవర్ చర్చలు జరుగుచుండగా ఏదో తల ఆయిల్ అని పాప్ రెమండ్ లబ్ధాన్ని నటి ద్వారా "లాఫిగారో" పత్రిక తెలిపింది.

సారా లారీ ప్రమాదంలో ఒకరి మృతి

సికాకాబాద్, సెప్టెంబర్ 24—పారి బాటిలు చేసుకుని వెళ్తున్న ఒక లారీ ఆర్యాన్ వద్ద మొన్న తలక్రిందులై ఒక వ్యక్తి మరి ణించాడు. నలుగురికి గాయాలై క్లీనరు పారిపోయాడు.

బర్మాలో విషోరగాల బాధ

రెడ్‌క్రాస్ సంస్థ నుండి విరుగుడు మందు సరఫరా

జెనీవా, సెప్టెంబర్ 24—బర్మాలో ఇటీవల పరధలు ఏర్పి లేసిన కొన్ని ప్రాంతాలలో విష సర్పాలబారి నుండుటుండుటం వలన రెడ్‌క్రాస్ సంస్థ నుండి బర్మాకు దాదాపు రెండువేల మందికి సరిపడే విరుగుడు మందును రవాణాచేశారని ఈ రోజున్న ప్రకటించారు.

బాగుపాడు మొదలైన దేశాలలోవున్న విషోరగాలు వరదలలోనుండి గట్టెక్కిన్నట్లు, వరద బాధితులుచేసిన ప్రాంతాలలోకి విష సర్పాలబారి నుండుటుండుటం వలన రెడ్‌క్రాస్ సంస్థకు వచ్చినవార్తలు తెలుపుతున్నాయనీ, బర్మా సరదబాధితులకు ఇంతవరకూ మొత్తం 26 రెడ్‌క్రాస్ సంఘాలనుండి మొత్తం 215 వేల స్విట్జర్లాండ్ ప్రాంకుల విలువగల సహాయం చేశారని తెలుస్తోంది.

ఈ వరదల మూలంగా మొత్తం 210 గ్రామాలకు చెందిన 90 వేల కుటుంబాలు కడుపుసంకైనాయనీ, మూడు లక్షల ఎకరాల సరిపంట నీటిలో మునిగిపోయిందని తెలిసింది.

తూర్పు, పశ్చిమజర్మనీ రహదారిలో అమెరికాగ సీజీపులు

బెర్లిన్, సెప్టెంబరు 24—పశ్చిమ బెర్లిన్‌ను, పశ్చిమ జర్మనీని కలిపే తూర్పు జర్మనీలోని రహదారి 110 మైళ్ళ పొడుగునా, అమెరికా గస్తీ సైనికుల జీపుల రాకపోకలు మొదలున్నాయి, తరచుగా జరుగుతున్నాయని అమెరికా ప్రతినిధి వేడు రాత్రి తెలిపారు. ఈ గస్తీ వర్యలు ఈ రహదారిలో ప్రయాణాంచేసే అమెరికా ప్రయాణికుల సౌభాగ్యంకోసం ఏర్పాటు చేశారు.

రెండు రోజులక్రితం తూర్పు జర్మనీ పోలీసులు పోస్ట్‌డంలో ఇద్దరు అమెరికా సైనికులను ఆరు గంటలసేపు ఆపివేశారు సంతో పరం ఈ గస్తీ చర్యలు మొదలు చేశారు.

అందరి మన్ననలను పొందినవి



స్టాకిస్టులు:

రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

నెం. 61, శంబుదాస్ వీధి, మద్రాసు-1

తంతి: 'CELYARN' ఫోన్ 5 నెంబరు 21641

బ్రాంచిలు:

ఫోన్: 253 తంతి: 'CELYARN' 68/416, పెయినీరోడ్, కొయంబత్తూరు.

ఫోన్: 598 తంతి: 'CELYARN' 114/A, సౌత్ మాసీ వీధి, మధురై.

ఫోన్: 3441 తంతి: 'RAYONS' యునైటెడ్ ఇండియా బిల్డింగ్, అవనాసి రోడ్, కోయంబత్తూరు



నూతన శోభ కలడి

జనతా JANTA 303

అల్యూమినియమ్‌తో

అల్యూమినియమ్‌తో క్రొత్త జనతా 303 టీప్ టార్చిలైట్ త్రేలో సరికొత్తగా ప్రవేశ పెట్టబడినది.

ఆంశములు:

- శుభ్రమైన అల్యూమినియమ్ గొట్టము, ప్రకాశవంతమైన గ్లాసుతో అమర్చబడినది, ఎక్కువ పాళ్ళ దర్శకమగు ఆర్ట్రైర్ హూక్‌తో కూడా బిగించి.
- టార్చి దెబ్బ మార్చుటకు ఆయుగం మూతను సులభముగా తియవచ్చును.
- ఖచ్చితముగా కాం ప్రమాణములో పనుచేయు స్విచ్చి అమర్చబడినది.
- వస్తువుగా ఎంతో దూరము పోకను చేయుటకు వెంటపూర ఫూర్తిపుష్టిన్ ప్రిప్లెక్షడ అమర్చబడినది.

మీ గృహముండుయంతటకు ఒక క్రొత్త జనతా 303 ని కొనండి.

ఎట్టి అత్యవసర సమయము లండు నమ్మికగా పనిచేయునట్లు గ్రేట్ యాస్టర్న్ ఎలక్ట్రోప్లేటర్స్, 28, సౌత్ రోడ్డు, తల్లడా

Phone: Gr. 148 Tele.

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ — 25

నవరత్న 8 గ్రాములు	98—00
నాల్గా బంగారు 10 గ్రాములు	128—25
మూసా బంగారం 10 గ్రాములు	126—25
వెండి కడ్డీలు కిలో	209—50
1 కిలోగ్రాము చిల్లర ధర 10 గ్రాములు	2—15

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)
కొకనాడ మేలురకం వరకు రు. 80—00
మధ్యరకం రూ. 76—50
వేరుసెనగ మానె, 100 కిలో గ్రాముల మద్రాసు ఎక్క (మంకంలోపలే) కిలో రు. 192—70
1962 ఆపరి రూ. 167—50
ఆముదం (226—80 కిలోగ్రాములు) తిరుపతుర్తాకు వరకు మద్రాసు వట్ట రు. 355
కొబ్బరి మానె (16—5 కిలో గ్రాముల డబ్బా పమ్మలో పాటు) స్టీమర్ రూ. 42/00
రాజా ఆయిల్ రు. 41/00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెలర్ రకం రు. 30/25

బొంబాయి

బొంబాయ్ సెప్టెంబరు 25—

పిండి కిలో	206—05
వాయిదా	206—75
బంగారం కిలో	125—60
వాయిదా	125—60
వెండి	96—75

మూనె గింజలు

ఆముదాలు సెప్టెంబరు — మార్చి 160—75
ఆవిసె గింజలు (సెప్టెంబరు) — మార్చి 36—37
వేరుసెనగ జనవరి 205—75
పత్తి గింజలు జనవరి 93—75
పల్లెసెనగ కిలో 44—50
తోటకూరలు డెజి 38—50
ఆవిసె మానె రెజి 17—70
ఆముదం మానె 33—00
వేరుసెనగ మానె రెజి 19—60
తగరం సెప్టెంబరు 173—50
మొగళాయిజిరిలు పత్తి మార్చి 623—50

గుంటూరు భూగర్భ మురుగు పారుదల

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 24—భూగర్భ మురుగు పారుదల పథకం మొదటిదశను తృతీయ ప్రణాళికాకాలంలోనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకానికి పురపాలక సంఘం రు. 20 లక్షలు కట్టి పంచవర్షానికి రు. 3.5 లక్షలు చొప్పున నాలుగు సంవత్సరాల డబ్బు చెల్లిస్తుంది. రు. 25 లక్షలు అప్పు సేకరిస్తుంది.

ఈ ధనంతో ఈ పథకాన్ని వెంటనే అమలు చేయటానికి చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం ఆరోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించింది.

గుడిపెకు లారీఢీకొని వ్యక్తి మృతి

మద్రాసు, సెప్టెంబరు 22—బరువు తుంత్రాలను తీసుకొని వెళ్తున్న ఒక లారీ విన్న పాయంత్రం క్రోంపేట వద్ద త్రోవప్రక్కకు తొడ్డి ప్రక్కనున్న గుడిసెమీదికి పోవటంలో గుడిసెలోనూ, ప్రక్కనా ఉన్నవారిలోని వ్యక్తి చనిపోయారు. అక్కడికి ఈ ప్రమాదంతో గాయాలు తగిలాయి. అందులో ఒకరిని జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

లారీడ్రైవరు తనను తమ పోలీసులకు అప్పజెప్పుకున్నాడు. పోలీసులు ఘటనకిక్కడ్రైవరు విచారణ్ణ చేసి డ్రైవరు విరక్ష్యంగా దురుసుగా లారీనడపడం వల్ల ప్రమాదంలో వ్యక్తి చనిపోయి నట్లు తీర్పు చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 200 హెచ్. టి. డ్రయింగ్ వర్షకు తగిన ఉపయోగపడే అల్యుమినియం పిగ్గులు సరైన హెచ్.టి. డ్రయింగ్ ఫైనెస్స్, తగిన ఆసుభవముగల అభ్యర్థులు దిగువచోట్ల ఆయా తేదీలలో కింటర్వ్యూ నిమిత్తం రావలసిందిగా కోరబడుతున్నారు.

గ్రేడు	జీతము స్కేలు	ఇంటర్వ్యూ స్థలం	తేదీ, వేళ
హెచ్. టి. డ్రయింగ్	75—5—90	ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజ్ ఆఫీసు, గుంటూరు.	23—9—61 24—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.
డిట్టో.	డిట్టో.	టివర్ డూటా ట్రావలర్సు బంగళా. రాజమండ్రి.	26—9—61 27—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.
డిట్టో.	డిట్టో.	ఫిల్టరీజర్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజ్, విశాఖపట్టణం.	29—9—61 30—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.

వేరంలోపు ప్రాజెక్టు రూల్సు ప్రకారం డియర్‌నెస్ అలవెన్సు, ఉచితంగా క్వార్టర్సు, ఉచితంగా పిల్లల చదువు కల్పించబడును.

కే. వి. ఆర్. చౌదరి,
ఎంప్లాయిమెంట్ అండ్ ఎక్స్ ఆఫిషియో ఎక్సుటివ్ ఆఫీసర్, నాగార్జునసాగర్ డాం.

ప్రభుత్వంలో జాప్యాలు ధనాభావం వల్లనే

శ్రీ పట్టాభిరామారావు వివరణ

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 24—నేటి రాయలు, రాజా రాజ నరేంద్రుల వంటి విద్యా పోషకులు లేక పోయినప్పటికీ, మన ప్రభుత్వం విద్యా పోషణకై చేయదగినంతా చేస్తున్నదనీ, కొన్ని ఉన్నతం చేసే అది కేవలం ఆర్థిక భారమే వల్లనేనని, ప్రతిభ ఉన్నవారికి భవిష్యత్తులో రావలసిన అవకాశాలు లభించగలవనీ కవి మన్నూ సభకు అధ్యక్షత వహించిన విద్యా శాఖ మంత్రి శ్రీ ఎమ్. వి. పి. పట్టాభిరామారావు చెప్పారు.

పుటివెందులలో బల్లగరివిల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రత్యేకంగా నిర్మించబడిన "ఉపాధ్యాయభవన్"లో కవి సమ్మేళన సభ జరిగింది.

శ్రీయుతులు పి. బసిరెడ్డి (అధ్యక్షుడు, జిల్లాపరిషత్), పార్లమెంటు సభ్యుడు వి. రామిరెడ్డి, శాసన మండలి సభ్యుడు వి. వారాయణరెడ్డి, శాసన సభ్యులు పాలా వెంకట సుబ్బయ్య, మద్రపిడ్డ పండితుడు జమ్మల మడుక మాధవరాయశర్మ, జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి ఎ. వి. నాయుడు, జిల్లాపిద్యా శాఖాధికారి డి. కృష్ణస్వామి నాయుడు తదితర అధికార అనధికార ప్రముఖులు, కవులు, పండితులు, సన్మాన సభకు హాజరయ్యారు.

శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిని, శతావధాని శ్రీ పి. వి. సుబ్బన్నను, శ్రీ ఎ. బాల కొరెడ్డిని, శ్రీ యస్. చెన్నారెడ్డిని శాలువలతో సత్కరించారు.

తాలూకా ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య పరిషత్ పక్షాన కవులకు పన్నాసవత్రాలు సమర్పించారు.

శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రి పరిషత్ విద్యాపాకులకు తమ ధన్యవాదాలను తెలియజేస్తూ, విద్యాభివృద్ధికను గురించి పలుపురు పెద్దలు ప్రసంగించారనీ, విద్య పద్ధినియోగం చేసుకొని దాని అనుభూతి పొందడం ఒక విశిష్టత అనీ, జాన్యానంతర ఎంత ఉండినా, విజ్ఞాన సంపద లేదే ఆత్మానందం భ్రమకాదనీ, స్వార్థాన్ని తొలగించి ప్రజాక్షేమాన్ని కాంక్షించే విద్యయే ఉత్తమమైన విద్యయనీ, ఉపాధ్యాయులు ప్రజలకట్టి విద్యయందతిరుచి కల్గించడం బాధ్యతయనీ అన్నారు.

శ్రీ ఎ. బాలకొరెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రుల వాజ్మయం, కొన్నత్వం ఉత్తర హింటూస్థానంలో తెలియజేయవలసిన అవసర మున్నదనీ, దీనిని లట్టి తమకు హిందీభాషలో శ్రద్ధాత్తులు కలిగినవనీ అన్నారు.

శ్రీ మబ్బన్న పరిషత్ వారికి తమ కృతజ్ఞతను తమ పద్యరూపంలో తెలియ జేశారు.

పనిత, కవిత, లత ఆదరణ లేదే రాజేంద్ర బాలదనీ, ప్రభుత్వాదరణలోటును ప్రజా ఆదరణకూడా ఆపరణమనీ శ్రీ చెన్నారెడ్డి సెప్పారు.

శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మ ఉపన్యసిస్తూ, ప్రజాజీవితంలో ఉపాధ్యాయుని విశిష్ట స్థానాన్ని వివరించారు. వేటి పరిపాలన వ్యవస్థలో పంచాయతీలలోను, పురపాలక సంస్థలలోనూ ఉపాధ్యాయుల నియామకం పంచవలసిందిగా చెప్పారు. గ్రామ గ్రామాన సాహిత్య సంగాలు నెలకొల్పి ప్రజలను విజ్ఞాన మైత్య వంతులుగా చేయడం అవసరమని సలహా ఇచ్చారు. మంత్రివులగారు ఉపాధ్యాయుల అవసరం చనిపోడానికి తగిన నదుపాయం కల్పించాలి అభ్యర్థించారు.

తదుపరి మంత్రి ప్రసంగిస్తూ ఉపాధ్యాయ పరిషత్ సమావేశం జరిపి సహజంగా తమ కష్టనిష్టూరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడమే ఈ ప్రభుత్వ సభయము అర్థించడమో మామూలపి, ఇటువంటి కవిసమ్మేళనం జరుపడం ప్రశంసనీయమనీ అన్నారు. ఇది పరిషత్తుకే గొరవమనీ, పరిషత్తువారు ఈ విధంగా కవులను సన్మానించి తద్వారా సరస్వతీదేవిని ఆరాధించడం భారతదేశాన్ని, విద్యాశాఖను గొరవించడమేనపి అన్నారు.

శ్రీ ఎం. పి. వెంకటరెడ్డి వందనములు తెలియజేశారు. (మ. వి.)

శ్రీ ద్వారంకు సన్మానం

విజయవగరం, సెప్టెంబరు 24—కళా ప్రపూర్ణ శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుకు శ్రీ విజయనంద లలిత కళా పరిషత్తువారు ఇటీవల ఘనంగా సన్మానం చేశారు. మహారాజ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వసంతరావు వెంకట రావు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ పి. ఎస్. ఎస్. రాజా, శ్రీ. బి. వి. పంజుకరావు ప్రసంగిస్తూ పిడేలు వాద్యంలో శ్రీ ద్వారం ప్రతిభ విజయనగరానికి విఖ్యాతి తెచ్చిపడన్నారు.

రేడియో

(బుధవారం, సెప్టెంబర్ 27)

తెలుగులో వార్తలు:

ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:

ఉదయం 8: మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—55 భక్తిరంజని, రాష్ట్రీయ సంగీత శ్రీ త్యాగరాజ కీర్తనం, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 ఎన్. పద్మ, ఎమ్. రాజకుమారి, 7—45 సంగీత ఖ్యణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత ఖ్యణ, లాగ్‌డుర్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం కార్యక్రమం, 1—30 దోండూశాస్త్రి, కుష్టస్వామీకర్: ఖయాల్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూ లో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 తెలుగులో సాహిత్యమే సంస్కృతి ప్రసంగము (హిందీ), రాయమూర్తి 'కేబు', 7—30 శ్రోతలు కోరినపాటలు, 8—00 సిస్టర్సు వాటిక (మద్రాసునుండి రిలే), 8—30 వాద్యవ్వరం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—50 గ్యాని, బృందం, భజన్, 10—00 దోధూశాస్త్రి కుష్టస్వామీకర్: ఖయాల్ కామోద్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వాద్య కదంబం, 2—00 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 సంగీత రూపక గీతాలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, 6—35 భక్తిరంజని, (హైదరాబాదునుండి రిలే), 6—55 ప్రసార విశేషాలు 7—00 తె. వా., 7—15 హైదరాబాదు వారి, 7—45 సంగీత ఖ్యణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11-30 లలితసంగీతం, 11—40 ఉన్నత పాఠశాలకు (హైదరాబాదునుండి రిలే), 12-10 మంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే), 1—30 కవిరాయిల జోగారావు పీన, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, పాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 బొమ్మరిల్లుపాటలు, 7—40 విరామ సంగీతం, 7—45 లలిత సంగీతం: ఎమ్. వి. గోవిందాచార్యులు 8—00 సిస్టర్సు వాటిక (మద్రాసునుండి రిలే), 8—30 ఎ. వి. ఆర్. వాద్యబృందము, 8—45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: ఎస్. వి. గోవిందాచార్యులు, 9—50 కవిరాయిల తోగారావు పీన, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 సిజాద్యయం, 7—30 పాత్యూర్. ఎ. జి. సుబ్రహ్మణ్యం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గాన మంజరి, 1—40 హిం. వా., 1—50 గీత మంజరి, 2—10 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 శారదా గజేశన్: పీన, 8—00 రాజలక్ష్మి నారాయణన్, 8—30 ఎమ్. రంగనాయకి: పీన, 9—00 టి. కె. రామస్వామి, 9—30 అపూర్వకీర్తనై ఎమ్. శ్రీనివాస రావు, 9—45 వయ్యూర్ ఎమ్. వీరాంజనేయశ్లోక్: వాద్యకరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె. వా., 7—15 వాద్యసంగీత, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 కదంబం, 7—00 తె. వా., 7—15 బ్రుందగానం, 7—45 పుస్తక పరిచయము: ఆర్. రంగస్వామి శర్మ, 8—00 సిస్టర్సు వాద్య సాటిక, తమిళమాత్యకు: టి. కానకి రామన్, తెలుగు: సి. ఆర్. శర్మ, నిర్వహణ: ఉమ, పాల్గొనువారు: వడ్డమాని విశ్వనాథం, కె. పార్వతి, పీవెచ్. స్వరాజ్యలక్ష్మి, కె. నరసింహని, కె. బుజ్జమ్మాబ్యా చౌదరి, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—45: పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

పాలకొల్లులో 60 రోజులుగా ఆర్పన

పాలకొల్లు, సెప్టెంబరు 24—కీ రా శామలింగేశ్వరాలయంలో 60 రోజులుగా 32 మంది పండితులు నిత్య విశ్వార్చన కుంచుప అర్చన జరుపుతున్నారు. అష్టగ్రహ కూటమి దుష్టగ్రహాల నివారణకై శాంతి కొనం ఇట్లా చేస్తున్నారు. (మ. వి.)



గత సోమవారంనాడు శ్రీ హామర్‌షెల్డ్ దుర్మరణం సమాచారాన్ని గురించి తెలుసుకొనినానికి భద్రతా మండలి అత్యవసర సమావేశం జరిగింది—చిత్రంలో మొదటి కుర్చీలో అధ్యక్షుడు శ్రీ నాథన్ బార్నెస్ (లైబీరియా) ప్రక్కన, కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ కూర్చొని ఉండపలసినది.

అనంతపురంజిల్లాలో ఐదవ్వక్షామ సంపత్సరం

ప్రభుత్వ సత్వర సహాయంకోసం పరిషత్తు అధ్యక్షుని విజ్ఞాపన

అనంతపురం, సెప్టెంబర్ 25—అనంతపురం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబర రెడ్డి ఇట్లా ప్రకటిస్తున్నారు. అనంతపురం జిల్లాలో నాలుగు సంవత్సరములుండి కరువు పీడిత, రవ సంవత్సరము కూడ పర్జము లేకపోయినది. ఇప్పుడు వర్షము వచ్చినా, యెండిపోకైరు వండే ఆశలేదు. చాలామట్ల యెండిన పైరు పీ పశువులకు మేతగా ఉపయోగ పెట్టుకున్నారు. ఇంక తిండి గింజలుగాని, వేరుశనగగాని, వత్తిగాని వండు ఆశలేదు. ఏడ్డెనా ఒక రైతు బావుల ఆసరావల్ల కొద్దిగా ధాన్యము వండించియుండిన ఆది గ్రామ ప్రజలకు పంచి పెట్టడానికి సరిపోవు కున్నది. ఇప్పుడు తిండిగింజలు పుట్ట పెట్టడ రైతుగాని, చిన్న రైతుగాని లేదు. ఎక్కడిచ్చగర నైన పుట్ట వారు చట్టబద్ధములు చేరుకుంటూ ఉన్నారు.

ఇట్టి దారుణ పరిస్థితి ఈ శతాబ్దములోనే మూడవదని పెద్దలు చెప్పుచున్నారు. ఆకలిబాధను భరించలేక కొంకిరి గడ్డలు, యీతగడ్డలు, దేవదారు ఆకు యిప్పటికి దాదాపు ఒకవెనుంచి తింటున్నారు. కొన్ని గ్రామాలలో ఇంక యీతచెట్లు లేవు. కొండలలో దేవదారు ఆకు పీడువట్టినది. ఈ పరిస్థితి తిట్టుండగా అప్పుడే చిన్న చిన్న దొంగతనములు ప్రారంభమైనవి. ధాన్యము పుట్ట రైతుల యిండ్లు దోచుకుంటున్నారు. ధాన్యమున్న రైతులు గ్రామాలలో పుండుటకు భయపడుతున్నారు.

ఉన్న పరిస్థితులు ప్రభుత్వమునకు తెలుపు కొంటిమి. రివిన్యూబోర్డు సభ్యుడు వచ్చి జిల్లాలో పర్యటించిరి. వారికి వేలకు మంది తమ బాధలు తెలుపుకొనిరి. వారు నివేదికను ప్రభుత్వమునకు పంపినారని వార్తావత్రికల మూలంగా తెలియు చున్నది. కొండంత ఆశలో ఎవో వములు త్వరలో మొదలు పెట్టెదరని ఆశించుకొనియున్న ప్రజలకు, విరాశ విస్పృహలో కుంగిపోవుచున్నారు. ఎప్పటికైనా వసల పోవుదమన్న ఎటుటికి పోవలయునో వారికి తెలియదు. చాలా మంది రైతులు గడ్డి కోక తమ పశువులను పోషించుకోలేక కర్నూలు జిల్లా స్యాకరి కొండలకు తోలి పంపుతూఉన్నారు.

ప్రజా ప్రతినిధులు గ్రామాలకు వెళ్ళటకు వీలులేదు. మేము వాసివ వ్రాతలు నిజమని నమ్మశక్యము కాకపోతే, మంత్రులు వచ్చి నిజ పరిస్థితులు చూడవచ్చు.

ఇంతటి విషాదగాధగా జిల్లా పరిస్థితులు పరిణమించినా, ప్రభుత్వము ఏమి చర్య తీసుకోక పోవడము శోచనీయము.

ఇప్పటికైనా వెంటనే ఈ క్రింది కార్యక్రమాన్ని ప్రభుత్వము తలపెట్టిన కొంత వరకు జిల్లాలోని పరిస్థితులు అదుపులోనికితెచ్చుకోవచ్చు నని భావిస్తున్నాము.

(1) వెంటనే కరువునివారణ పనులు ప్రారంభించుము.

(2) చౌక ధాన్యపు కొట్లులు ప్రతి గ్రామమునకు ఒకటి చొప్పున ప్రారంభించుము.

(3) ప్రభుత్వముచారు రైతులు చెల్లించవలసిన అప్పు వసూలు మాఫీచేయడము.

(4) తక్కావి అప్పులు సై సంవత్సరములో చెల్లించుటకాగను ఉత్తరువు చేయుము.

(5) గడి తెప్పించి డిపోలు ఫిర్కా కేంద్రాలలో పెట్టడము.

శాశ్వత కరువునివారణ పనులు

(1) పీకైనన్ని బిబ్బిడి బావులు యివ్వడము. తక్కావి అప్పులు యివ్వడము.

(2) విద్యుచ్ఛక్తి జిల్లా అంతటా సంపత్తి రము లోపల సరఫరా చేయడము.

(3) జిల్లాలో పున్న చిన్న నీటిపారుదల (మైనర్ ఇరిగేషన్) పూర్తిగా యీ సంవత్సరం మరమ్మత్తు చేయడము.

(4) బాళ్ళలోపల్లి లఘిపర్చిడి, బూపాల అభివృద్ధికి, 5 సంవత్సరములలోపల జిల్లా అంతటా గట్టుపేయించడం(కాంటూర్‌బండింగ్) ప్రతిమారు వ్యామము వచ్చినప్పుడు, కొన్ని లక్షలు అప్పు పెరుతున్నది ప్రభుత్వము.తాను ఖ్యము నివారణ జరుగలేదు.

పై ఆదేశాలించిన కార్యక్రమాన్ని పీలు కార్యక్రమంగా పరిగణించి, వెంటనే ప్రారంభించిన వెంట పరకు తాత్కాలికంగాను, శాశ్వతంగాను కరువు నివారణ జరుగగలదని నా నమ్మకము. ఇప్పటికే పరిస్థితులు జిల్లా అంతటా వివమించినవి. ఇంకనూ వేమించక పూర్వమే ప్రభుత్వము జాగ్రత్త పడించవలయునని కోరుతున్నాను.

శ్రీ రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెంబరు 21—శాసనసభ్యుడు శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి ప్రభుత్వులకు ఇట్లా సమాచారం పంపించారు: ఏని దొరకక రిండిశేక ఆనేకులు తమ గ్రామాలనుంచి తరలి పోతున్నారు. పనివా రరేకులు మధ్య పెన్న ప్రాజెక్టువద్దకు చేరుకుంటున్నారు. తరలిపోయే వారితో మాటికి 25 మంది ఈ ప్రాజెక్టు వద్దకే వెళ్తున్నారు. ఇట్లారు పనివర గ్రామాలనుంచి ఆనేకులు ఈ వారంలో ఇట్లా వెళ్ళారు. కర్నూలు జిల్లాలో నల్లమల అడవు లలో మేపుకొనడానికి 300 పశువులను తోలుకొని కొందరు వెళ్ళారు.

ఊరవకొండ తాలూకాలో ఆకలి

అనంతపురం, సెప్టెంబర్ 24—ఊరవ కొండ తాలూకాలో విరుద్యోగులైన పనివారు తిండికి లేక బాధపడ్డున్నారని, తక్షణ సహాయం విర్పాటు చేయాలని, ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకూ ఊరవకొండ నివాసి అధ్యక్షుడు శ్రీ బి. పి. వెంకన్న విజ్ఞాపన పంపారు.

ఈ వార్తను చెప్తూ శ్రీ వెంకన్న ఇట్లా వివరించారు: "ప్రభుత్వం తరపున పరిశీలనలు జరపడం అయింది. ఇంకా సహాయం ఏదీ రాలేదు. పని దొరక్క అనేకులు చిల్లర దొల్లి తనాలకు పూనుకుంటున్నారు. చేకుసానిదుగు రామాపురం, పి. సి. పాపిలి, కొత్తకోట వెంక, కైవ ప్రాంతాలలో గొల్లలను ఎత్తుకు పోతున్నారు. మొన్న కొనకొండ్ల పంచాయతీ అధ్యక్షుడ్ని ఇంట్లో బొరబడి 15 బస్తాల చోళ్ళను ఎత్తుకెళ్ళి, పనివారు పంచుకుని తిన్నారు. పంపు నిద్రోహక్కులు ఇటువంటి చర్యలకు ప్రోద్బలం చేస్తున్నాయి."

మాజీ సైనికులకు భూమిహక్కుల రక్షణ

రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 4—హైదరాబాదు ప్రాంతానికి సంబంధించిన మాజీ సైనికులందరికీ 1948 వరకూ తమ ఆధీనంలో ఉండిన భూములపై తిరిగి హక్కులు ఏర్పడి స్థిరపరచాలని ప్రభుత్వ ప్రసంగ సంగ్రహ మానికి సంబంధించిన మాజీ సైనికుల సంఘం ఒక తీర్మానం చేసింది.

ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ ఒక మాజీసైనికుడు ఇట్లా అన్నాడు:—1950నుండి హైదరాబాదు ప్రాంతంలో ప్రవేశపెట్టిన భూ సంస్కరణల ఫలితంగా మాజీ సైనికులకు సంబంధించిన భూముల పట్టాలు, సైనిక సన్మానాలు చాలవరకూ రద్దు అయినవి. ప్రథమ ప్రపంచ సంగ్రామంలో పాల్గొన్న మాజీ సైనికులందరికీ పాత హైదరాబాదు సంస్థానంలో 10 వేల ఎకరాల భూమిని పంచిపెట్టారు. ఈ భూములను 1948 పోలీసు చర్యలు జరిపినతరువాత సైనికులే అనుభవించు కొంటూ ఉండిరి. 1950లో హైదరాబాదు వ్యవసాయ కౌలుదారీ రక్షణ చట్టం ఫలితంగా ఈ భూములపై సైనికులకు హక్కులు రద్దు అయినవి. ఈ శాసన చట్ట బద్ధం కాదని రాష్ట్ర హైకోర్టు ఇది వరలో తీర్మానించింది. ఈ తీర్పు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టాన్ని (1961) ప్రవేశ పెట్టింది.

కావున మాజీసైనికులు ఇదివరలో తాము అనుభవించు కొంటుండిన భూములను తమకే తిరిగి పట్టాలు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

కొత్తవెంకటాపురం పద్ద 2 మైళ్ళ రోడ్డు

గంగాధర నెల్లూరు సమితి శ్రమదానం

చిత్తూరు, సెప్టెంబరు 24—గంగాధర నెల్లూరు సమితిలోని కొత్త వెంకటాపురగ్రామం వద్ద రెండు మైళ్ళ రోడ్డును ప్రజాదానంతో నిర్మించవలసి మొట్ట శ్రీ ఎస్. పి. బంగారయ్య గారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నాయుడు గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాలు సంగించి వివరించారు. ఇదే సమయంలో ఒక గ్రామం బహిరంగ కిట్టణ శిబిరాన్ని కూడా ప్రారంభోత్సవం చేశారు.

సమితిలో జరుగనున్న కార్యక్రమాలను వివరిస్తూ, సమితి అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. నల్లారెడ్డి, గ్రామీణులు చూపుతున్న సహకారానికి కృతజ్ఞత తెలియజేస్తూ, ఒక రెండు నెల్లిగ రోడ్డులు నూడా త్వరగా నిర్మించగలిగినట్లయితే ఆశలు వెల్లడించారు.

గంగాధర నెల్లూరు సమితిలో ప్రతి నారం సమితి సిబ్బంది అందరూ, అధ్యక్షులతో సహా వచ్చి, శ్రమదానం చేస్తున్నారు. సమితి అధ్యక్షురాలు శ్రీమతి పి. సుగుణమ్మ, పంచాయితీ విద్యా పరిపాలనాధికారి శ్రీ పి. రఘునాథరెడ్డి, అభివృద్ధి కార్యక్రమాధికారులు శ్రీయుతులు టి. ఎన్. మకారం స్వామి, ఆనందాచారి, గోపాలరెడ్డి ప్రభృతులు శ్రమదానంలో పాల్గొన్నారు.

శ్రీ పి. రంగనాయకులు (శ్రీ ఎస్. బొగ్గస్వామిరెడ్డి (ప్రజాబంధులోగి), శ్రీ పి. శేషారెడ్డి కళ్ళెంలో ప్రారంభించారు.

బెంగుళూరు న్యాయశాస్త్ర కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కె. బి. మునివెంకటరెడ్డి

గాడూరు స్త్రీ సైన దౌర్జన్య సంఘటన

ముద్దాయిలకు కఠిన శిక్ష

నెల్లూరు, సెప్టెంబరు 24—చిత్తూరు జిల్లా పీటికుర్తి వాస్తవ్యురాలు భూపాటిదిన ఆమె కుమారుడు పాలిటెక్నిక్ విద్యార్థి ఆదివారం సాయంత్రం 5 గంటలవరకూ కతిన శిక్షణ విధించారు. సై శిక్షలపై ఏక కాలంలో అమలుచేయవలసి ఉంటుంది. 1వ ముద్దాయి పొదురుడైన రెండవ ముద్దాయి షేక్‌ఉస్మాన్ ఆలికి ఐ. పి. సి. 365వ సెక్షన్ క్రింద 2 సంవత్సరాలు కతిన శిక్ష విధించడంజరిగింది.

ప్రాసిక్యూషన్ కథనం—ముద్దాయి లిరు వురు గూడూరు పట్టణంలో చిల్లరగా వియ్యం వ్యాపారం చేయువారు. దుకాణంలో ముందుకు వచ్చి కృష్ణ చేయడం ముదవపాం. భారతదేశంలో వాలకాలంగా విదేశీ భాషల ప్రాతిపద్యంవల్ల సంస్కృతం మరుగుపడిపోయి పది. వరభాష ప్రియులైన భారతీయులు సంస్కృతం మృతభాష అవడం శోచనీయం. సంస్కృత భాషాభివృద్ధికై ప్రభుత్వం కొంత దోహదం కల్పించడం ప్రశంసనీయం. వర మాత్మున కనుగొని శాంతి అనుభవించడం ప్రధానం. విశ్వ వ్యాప్తమైన భావంతుని విన్న రించిన మానవుడు దిగజారిపోతాడు. పరి విద్యను ఆశ్రయించి పరత్వరుని పొక్ష్యాకారం పొందాలి. నత్యం—అహింస—ధర్మా లకు బద్దులైన ప్రతి మానవునికీ—భారతీయునికీ—ఉపకారం చేయడం, తాము ప్రతికి యితరులను ప్రతికింప చేయడం వరమ లక్ష్యం. ఆదే మానత్వానికి లక్షణం. తండ్రి గారి ఆభీష్టానుసారం ధర్మం పరిపాలించిన శ్రీ రామచంద్రయ్య గుప్త అభినందనీయుడు. దానం అన్నల పొడ్డమ్మ పొందే విమిత్తంతో చేయడంకంటే, భగవంతుని ప్రీతిగా, గుప్తంగా చేయడం ఉత్తమం."

తదుపరి శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రి ప్రసంగిస్తూ గతంలో సంస్కృత భాషకు పట్టిన దుర్గతిని తొలగించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరిస్తూ, శ్రీ గుప్త అశయం ఫలవీభూతం కావాలని ఆశీర్వదించారు.

శ్రీ ఆర్. సీతారామయ్య ఉపన్యసిస్తూ, సంస్కృత భాష రాజభాషగా వున్నప్పుడు మానవ సమాజంలో నీతి, న్యాయం పుండిన దనీ, అన్య భాషలపట్ల ప్రజా జీవితంలో మార్పులు గణనీయమనీ, స్వాతంత్ర్యానంతరం సంస్కృత భాషకు ప్రాధాన్యం ఇవ్వడం పార్ల మెంటు నిర్ణయం వల్లనే ఈ భాషకు ప్రాచుర్యం లభించిందనీ అన్నారు. మిగిన వక్తలు ప్రసంగించిన తరువాత ప్రభుత్వ న్యాయవాది శ్రీ జి. పాపయ్య పాత్రి, పి. రామారావు వాదాలతో వాదించారు.

సిమెంటు ధర అంతగా పెంచరాదు

ఢిల్లీ, సెప్టెంబర్ 24—భాగ్య ధరలు, రవాణా ఖ

నదీజలాలపై దక్షిణ పశ్చిమ మండలాలుచర్చించాలి

ఆంధ్ర మైసూరు సరిహద్దు ప్రాంతాల బదిలీపై తీర్మానాలు

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి) బెంగుళూరు, సెప్టెంబరు 23—

కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ తగాదాను అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా పరిష్కరించేందుకు, పశ్చిమ, దక్షిణ ప్రాంతీయ మండలుల సమష్టి సమావేశాలు జరగటానికి వీలులేక పోలేదని, గుంతి సంఘ నివేదికల అనంతరం ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో తీర్మానించారు.

ఆనంతపురం జిల్లా అంతర్భాగంగా వుంటూ కోలారుజిల్లా అబకవారి పల్లెకు చేరిన 7½ ఎకరాల విస్తీర్ణంగల సరిహద్దును ఆంధ్రకు బదిలీ చేయటానికి మైసూరు ప్రభుత్వం సమ్మతించింది.

బెంగుళూరులో జరుగుతున్న దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాలలో ఈ ప్రాంతీయ విషయాల తీర్మానాలు జరిగాయి; కృష్ణా, గోదావరి నదీ జలాల తగాదా పరిష్కారానికి, దక్షిణ, పశ్చిమ ప్రాంతీయ మండలాల సమష్టి సమావేశాలు ఆవశ్యకమని భావించారు. ఈ పరిజలాల పరిశీలన సంఘమైన గుంతి సంఘం తమ వివిధికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత పై సమష్టి చర్చలను జరిపేందుకు ప్రయత్నించాలని కూడా తీర్మానించుకోవడం జరిగింది.

దక్షిణ రాష్ట్రాలకు చెందిన సమష్టి పోలీసు దళాలను ఏర్పాటుచేసుకునే విషయమై అవిరకాల ప్రాథమిక ఏర్పాట్లు జరిగాయి. ఈ సిబ్బంది వేతనాలు, కార్యక్రమం ఖర్చులు ఇతర వ్యవహారాలను గురించి లెక్కవేయడం జరుగుతూ ఉంది.

అనంతపురం జిల్లాలో అంతర్భాగంగా ఉంటూ వస్తున్న కోలారుజిల్లా అబకవారి పల్లె గ్రామానికి సంబంధించిన 7½ ఎకరాల విస్తీర్ణం గల సరిహద్దు ప్రాంతాన్ని ఆంధ్ర ప్రాంతానికి వదలుకోవడానికి మైసూరు రాష్ట్ర ప్రభుత్వం తమసమ్మతిని తెలియజేసింది. ఇందుకు ప్రతిఫలంగా ఆంధ్రప్రాంతానికి సంబంధించిన 7½ ఎకరాల విస్తీర్ణాన్ని మైసూరు రాష్ట్రానికి బదిలీ చేస్తారు. ఈ స్థల నిర్ణయం భవిష్యత్తులో జరుగగలదు. సై సరిహద్దు మారకాలను గురించి పార్లమెంటులో కూడా ఒక కానూన్ని త్వరలోనే ప్రవేశపెంచవచ్చునని తెలుస్తున్నది. ఉభయ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలోని అల్పసంఖ్యాక వర్గాల రక్షణకై యీ మారకాలు జరిగాయి.

అల్పసంఖ్యాకుల రక్షణభారమంతా, జిల్లా కలెక్టర్లకు అప్పజెప్పాలని ప్రతిపాదనకు అన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన భాషలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ వ్యవహారాలలో వాడవచ్చని ప్రతిపాదనకు మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

రాష్ట్రప్రభుత్వ పోటీ పరీక్షలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాలకై దరఖాస్తులుచేసే అభ్యర్థులు తెలుగు మాతృభాష కానివట్ల, ప్రత్యేక తెలుగు ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది. ఈ ప్రాథమిక పరీక్షలు మద్రాసు రాష్ట్రంలో వరి 5వ తరగతి స్థాయిలో జరుగుతవని.

దక్షిణాదిప్రాంతంలో 3 రైలు మార్గాలు

దక్షిణ ప్రాంతాలకు సంబంధించి 3 కొత్త రైలు మార్గాలను గురించి ఈ సంఘ సమావేశంలో అధికార ప్రకటన జరిగింది. బ్యాంగ్‌లూరు (125 మైళ్ళు), తెనుకొండ-సేలం(142 మైళ్ళు) మానామధురై-విరుధునగర్ (41మైళ్ళు). సై మూడు రైలుమార్గాలను వీక్షణీయంగా అంగీకరించారు. ఈ కార్యక్రమాన్ని గురించి త్వరలోనే సర్వే జరుపుతారు.

తృతీయ ప్రణాళికాంతానికి మద్రాసు, కలకత్తా మొత్తంలో సుమారు 522 మైళ్ల పరకూ జంట రైలుమార్గాలను ఏర్పాటు చేస్తారని తెలుస్తూ ఉంది. దక్షిణ ప్రాంతాలకు సంబంధించిన రవాణా పనులలో వాల్తేరు, విజయవాడ జంక్షన్లలో రద్దీ వెసులుబాటు కలిగించడం, ఈ ప్రాంతాలకు దిగుమతి అయ్యే 400 వాగన్లకు బదులు 600 వాగన్లను సరఫరా చేయడం జరుగుతుంది. దక్షిణ ప్రాంతాలకు సరకులు, చొగ్గు త్వరగా రవాణా జరిగేందుకు కేంద్రం తీసుకొన్న చర్యలను గురించి రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి వివరించారు. బెంగాలు-బీహారు బొగ్గుగనుల నుండి నెమ్మదిగా దక్షిణ రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేసేందుకు 55 టన్నుల శక్తిగల పెద్ద వ్యాగన్లను వెనుకగా సరఫరా చేయనున్నట్లు మంత్రి తెలియజేశారు.

ఈ ప్రణాళిక సమావేశానికి కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, శ్రీ భక్తవత్సలం, శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం, కేరళ రాష్ట్రం తరపున ముఖ్యమంత్రి శ్రీ తాను పిళ్లై మరి ఇద్దరు మంత్రులు హాజరైనారు.

కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రులు శ్రీ ఎస్. వి. రామస్వామి (రైల్వేశాఖ), శ్రీమతి వైలెట్ అల్వా (దేశీయాంగశాఖ), శ్రీ యుం. వి. కృష్ణప్ప (వ్యవసాయం), శ్రీ జైశుక్లాల్‌భాయ్ (నీటిపారుదలశాఖ) వచ్చారు.

వీరు కాకుండా కేంద్ర ప్రణాళికాశాఖ జలవిద్యుత్‌మండలి, రైల్వే, దేశీయాంగశాఖల ప్రత్యేక ప్రతినిధులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు. రాబోవు జాతీయ మండలి సమావేశాలు మే మాసంలో ఉదకమండలంలో జరుగుతవని తెలుస్తున్నది.

యువజన వసతి గృహాలు

చిత్తూరు, సెప్టెంబరు 24—ఆంధ్ర ప్రదేశ్ యువజన వసతి గృహాల మండలి కార్యదర్శి శ్రీ డి. ఎస్. రాజారావు విట్ల ఈ వసతి గృహాల కార్యక్రమాన్ని గురించి వివరించారు. ఎన్ని ప్రజాహిత సంస్థలూ ఈ మండలిలో సభ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయిలో సంఘం ఆసిస్టెంటు కమిషనరు శ్రీ ఎ. కె. రాజగోపాలఅయ్యంగారు అధ్యక్షులు వహించారు. బోయరి కృష్ణ అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాసరావు, ఏకార్యాలు స్కౌట్ సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. కే. పీర్ ఖాదిర్, కస్తూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పార్థసారథి, స్కౌట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మేరీ హోజరైనారు.

నేపాల్-భారతదేశ సంబంధాలు

చిన్న-పెద్ద దేశాల మైత్రికి ఆదర్శం కావాలని డా. గిరి వ్యాఖ్య

భువనేశ్వర్, సెప్టెంబరు 25—"ఒక పెద్ద దేశానికి ఒక చిన్న దేశానికి నుధ్య సంబంధ బాంధవ్యాలు ఎలా ఉండాలో చూడటానికి భారత—నేపాల్ దేశాల మధ్య బాంధవ్యం ఉదాహరణగా నిలవాలని నేను ఆశిస్తున్నాను" అని నేపాల్ ఏతేశాంగ మంత్రి డా. తులసిగిరి అన్న పిడియా గోష్ఠిలో వ్యాఖ్యానించారు.

నేపాల్ రాజు పాక్ పర్యటన చాలా ఫలవంతమైనదని, నేపాల్ 'తటస్థ' రాజ్యమైనా, పాకిస్తాన్, కూటములలో రాజ్యమైనా రెండుదేశాల మతాలు తదితరాలు కూడా వేరే అయినా పాకిస్తాన్‌కు నేపాల్ ఎల్ల అపార మైన ప్రేమ స్నేహాలు కలవని, చాలా సన్నిహిత మైన సంబంధమే నుస్తుతం ఇర్వురి మధ్య నిలదని చెప్పారు.

ఇరుగుపొరుగు రాజ్యాల సన్నిహితీని సందర్శించాలన్న కుతూహలంతో నేపాల్ మహారాజు ఆహ్వానం రాగానే చైనాకుకూడా సందర్శిస్తున్నారని, తటస్థ రాజ్యమైన నేపాల్‌కు ఇది చాల ఆర్హమైన పని అనే నమర్థించారు. యుగోస్లావియా సహాయం కూడా నేపాల్ పంచేందుకు చర్చలలో ప్రతిపాదికలు సిద్ధయని తెలిపారు.

భారతదేశం తయారీలో మొదటి ఎలక్ట్రిక్ రైలు

ఢిల్లీ, సెప్టెంబరు 24—భారతదేశంలో తయారుచేస్తున్న మొట్టమొదటి "ఎలక్ట్రిక్ రైలు"ను చిత్తరంజన్ కర్మాగారంలో పట్టాలమీద నడిపించటానికి ప్రధాని నెహ్రూ అక్టోబరు 14 వ ప్రారంభోత్సవం చేస్తారు. మార్చి 1962 లోగా ఇట్టి 10 ఎలక్ట్రిక్ రైళ్లను ఇక్కడ తయారుచేయ నున్నారు. ఎలక్ట్రికల్ విభాగాలు మొదలో విదేశాల నుండి తెప్పిస్తారు. తక్కిన భాగాలన్నీ చిత్తరంజన్ కర్మాగారంలోనే తయారు చేస్తారు. భోపాల్ హెవీ ఎలక్ట్రికల్ కర్మాగారం పని ప్రారంభించగానే అన్ని స్వదేశీ విభాగాలతోనే ఆవురుస్తారు.

మందుబుడ్డిలో చచ్చిన ఈగ

పింప్రి కర్మాగార నిర్వాహకుల ప్రకటన

పూనా, సెప్టెంబర్ 24—పింప్రీలోని క్రిమి సంహారక ఔషధ ప్రభుత్వ కర్మాగార అధికారులు నిన్న ఒక ప్రకటనచేస్తూ, కర్మాగారంలో తయారు అయ్యే ఔషధాలను కొద్దిగా పరీక్షకోసం, ముంబాయి ప్రభుత్వ ఔషధ శాఖ డైరెక్టరు స్వయంగా తీసికొని పోయారని పరీక్షా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నట్లు వివరించారు.

ఒక పందు బుడ్డిలో చచ్చిన ఈగ కనిపించడంతో కొన్ని వర్గాలు ఎంత దుష్ప్రచారం సాగించినప్పటికీ తమ కర్మాగారంలో తయారయ్యే ఔషధాల ప్రమాణానికి లోటు ఉండదని నేర్కొన్నారు.

ఆ బుడ్డితోబాటు విడుదలచేసిన మందు బుడ్డలలో నూటికి 99 పాళ్లు ఉపయోగించారనీ, కాని ఏమాత్రం దుష్ప్రభావం కలుగలేదని వివరించారు.

కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత క్రిమి సంహారక ఔషధాన్ని దాదాపు 1000 లక్షల బుడ్డలలో నింపారని చెబుతూ, నేడు నెలకు 30 లక్షల బుడ్డల విండుగా మందు తయారు చేస్తున్నారని చెప్పారు.

ఒక మందు బుడ్డిలో ఈగ కనుపించడంతో వెనక్కుతాగివేసిన 11 వేల బుడ్డలోని మందును మళ్లీ పరీక్ష చేయగా ప్రమాణ బద్ధంగా ఉన్నట్లు బయటపడిందని తెలియజేశారు.

పశ్చిమ బెర్లిన్‌లోకి ఒక్క దుముకు

బెర్లిన్, సెప్టెంబరు 23—తూర్పు బెర్లిన్ సరిహద్దుప నివసిస్తున్న ఒక కుటుంబంలో ముగ్గురూ, నిన్న మూడవ అంతస్తునుమించినుంచి పశ్చిమ బెర్లిన్ ప్రాంతంలోకి ఉరుకుతూంచే అటుపంపు ఒకపెద్ద తెర వాహగుడ్డను పరిచినట్లు పట్టుకొని, వంలో పట్టినట్లు వారికి దెబ్బ తగులకుండా నట్టుకొన్నారు. 60 సంవత్సరాల తండ్రి, 49 సంవత్సరాల తల్లి, నాలుగు సంవత్సరాల బాలుడూ ముగ్గురూ అల్లా ఉరికి తప్పించుకొన్నారు. వారు ఉరికిన కిటికీనద్దకు తూర్పు బెర్లిన్ పోలీసులు తుపాకులు దట్టించి పోతుంచే ఇటునుంచి బాష్పవాయు గోళాలను పశ్చిమబెర్లిన్ పౌరులు విసరటంతో వారు వెనుకకు పోయారు.

కృష్ణ గోదావరి నదీజలాల తగాదా నిర్ణయాలు

నదీతీర ప్రాంతాల అభివృద్ధి ముఖ్యమని శ్రీ శాస్త్రి హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బెంగళూరు, సెప్టెంబరు 25—

కృష్ణ, గోదావరి నదీ జలాల పంపిణీ తగాదా పరిష్కార మార్గంలో ఆ యా నదుల తీర ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని ప్రయత్నించేపట్ల దేశానికంతటికీ లాభదాయకం గానూ, అందరికీ ఆమోదయోగ్య మైన రాజీ కుదరగలదని కేంద్ర దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాలలో ఉపన్యసిస్తూ, శ్రీ శాస్త్రి ఇట్లా అన్నారు:—అంధ్రప్రదేశ్‌జలాల పంపిణీ తగాదా రాజ్యవ్యవస్థాలలో సుగతి సంఘ నివేదిక ఒక నూతన మార్గాన్ని సూచించగలదని ఆశిస్తున్నాను. కావేరి నదీజలాల పంపిణీకి సంబంధించిన 1924 ఒప్పందాన్ని అమలు జరుపడంలో ప్రస్తుతం ఏదుర్కొంటున్న చిక్కులు దృష్టి తిరిపోగలవని ఆశిస్తున్నాము. ఈ సమస్య సై ఇదే విధంగా మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు తగాదాలు కూడా పర్యవసానంగా పరిష్కరించుకో గలరని ఆశిస్తున్నాను. ఈ సమస్యపై ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల ఏకాల దృష్టితో పరికించేపట్ల, పరిస్థుల సహకార సంబంధాలు వృద్ధి కావడానికి వీలున్నది. కనుక, ఈ సమస్యకు సంబంధించినంతవరకూ ఉభయ రాష్ట్రాలు తమ ఇక్కట్లను ఇతర సమస్యలను తెలియజేస్తే శాంతియుత పరిష్కారానికి మార్గాలు లేకపోలేదు.

ప్రతిఒక్కరు వ్యక్తిగతంగా తమ ఇక్కట్లకు సంబంధించినంతవరకే పాచ్చు అనక్తి చూపడం సహజం. కాని అన్ని సమస్యలనూ జాతీయ దృష్ట్యా పరిశీలిస్తూ, మనమంతా భారతజాతి పౌరులన్న భావంతో ఇతరుల ఇక్కట్లనుకూడా శ్రద్ధగా పరిశీలించవలసి ఉంటుందన్న విషయం మరువరాదు.

ఆకస్మాత్తుగా ఏలాటి సమస్యలు ఉద్భవించినా ప్రత్యక్ష నర్యాలకు పూనుకోకుండా శాంతియుత పరిష్కారమార్గాలను అన్వేషించడం ప్రతి భారతీయుని ప్రధాన విధి.

ఇదేవిధంగా అల్పసంఖ్యాక వర్గాల సమస్యలకు సంబంధించినంతవరకూ, జాతీయమండలి దక్షిణ ప్రాంతీయమండలి సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేసిన తీర్మానాలను త్వరలో అమలు జరిపితే అల్ప సంఖ్యక వర్గాలలోని లపతృప్తిస్థాని చాలవరకూ నివారించేయను వీలుంటుంది.

జాతీయ ధ్వజము గురించి ఢిల్లీలో సెప్టెంబరు 28 నుండి సమావేశాలు జరుగుతున్నవి. బాతయ ధ్వజానికు తొట్టతొలిసారి వర్ణ లను గురించి పై సమావేశంలో చర్చలు జరుగుతున్నవి. దినిపలితంగా దేశీయ వర్ణచిహ్నాలలో ఒక మార్పు అభ్యాయం ప్రారంభమైనదని చెప్పారి. ఢిల్లీ, ఆంధ్రప్రభుత్వాలమధ్య ఇంతవరకూ లపరిష్కృతంగా ఉండే సమస్యలన్నీ త్వరగానే పరిష్కరించుకోవాలని కోరుతున్నాను.

స్వతంత్ర పార్టీని మ్యూజియంలో ఉంచాలి

వారికి కాలమాన పరిస్థితులు తెలియవని నెహ్రూ విమర్శ

కాన్పూరు, సెప్టెంబరు 25—

ప్రస్తుతం మానవులను ఎదుర్కొంటున్న ప్రపంచ సంగ్రామ విపత్తును తొలగించడమే ప్రధాన కర్తవ్యమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నాలుగులక్షల మంది హాజరయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ నెహ్రూ యింకా యిట్లూ అన్నారు: "జెట్ గ్రేడ్‌లో తటస్థదేశాలు సమావేశమయిన మానవాళి ఎదురుగా ప్రత్యక్షమంగా కన్పించే విపత్తు ప్రపంచ సంగ్రామమేనన్న నిశ్చయానికి వచ్చాయి."

"ఈ విపత్తు ఎప్పుడు సంభవిస్తుందో చెప్పలేము. సంభవిస్తే ఎదుర్కొనక తప్పదు. భారతదేశం ప్రపంచ యుద్ధంలో ఇరుక్కొంటుందని చెప్పలేము. కాని ప్రపంచ యుద్ధమే వస్తే దాని విపరీత ప్రభావంనుంచి మనం తప్పించుకోలేము."

"ఈ ప్రమాదకర పరిస్థితిలో భారతదేశం లక్ష్యికంగా, పారిశ్రామికంగా, ఇతరత్రా పురోగమించడానికి కృషి చేస్తున్నది. కాని ప్రపంచ పరిస్థితి దృష్ట్యా ఈ అభివృద్ధి జరుపడానికి వ్యవధి తక్కువగా ఉన్నది. ఇక ముందు వ్యవధి ఉంటుందో లేదో తెలియదు. అందువల్ల మనం ఉన్నత లక్ష్యాలను వదలుకుని, చిన్న చిన్న విషయాలలో తగాదాలు పడడం అతి ప్రమాదకరం."

"తటస్థ రాజ్యాల సమావేశంలో కూడా నలుప విధానం, సామ్రాజ్య వాద విధానాలవల్ల ప్రపంచానికి ముప్పు వాటిల్లుతున్నదన్న అభిప్రాయానికి వచ్చారు. ఈ విధానాల వల్ల ఆసియా, ఆఫ్రికాదేశాలు కొన్ని ఇంకా ఇక్కట్లు పడుతూనే ఉన్నాయి. సామ్రాజ్యవాదం ఇంకా పూర్తిగా నమసిపోలేదు. అందువల్ల ఈ సమావేశంలో దాని నిర్మూలనకై నినాదాలు రేగాయి. అయితే ప్రపంచ యుద్ధ సమస్యే పీలున్నించకున్నా ముఖ్యమయినదని సమావేశం నిర్ణయానికి వచ్చింది."

దేశీయ స్థితి

"ఇక దేశీయ పరిస్థితిని గమనిస్తే స్వతంత్ర పార్టీ మత విభేదాలు, కమ్యూనిజం ప్రబలి పోతున్నవి. స్వతంత్ర పార్టీకి ఆధునిక ప్రపంచ వ్యవహారాలు తెలియవు. భారతదేశ పరిస్థితి అర్థంకాదు. ఈ పార్టీని మొదట చీరువాలకు ఎక్కించి, తరువాత మ్యూజియంలో ఉంచితే బాగుంటుంది."

"బ్రిటన్, అమెరికా లాంటి పెట్టుబడి దారి విధానం అమలులో ఉన్నదేశాలలో ఏం జరుగుతున్నదో కూడా ఈ పార్టీకి తెలియదు."

"ఇక మత ప్రాతిపదిక గల రాష్ట్రాలన్ని హిందూరాష్ట్రాన్ని ఏర్పరచాలంటాయి. వాటికి సంకుచిత దృష్టికి అది చిహ్నం. వాటికి అధికారం ఇస్తే భారతదేశ విచ్ఛిత్తి తప్పదు."

"ఇక కమ్యూనిస్టులు మాసనికై సహాయులో బండిలై, విదేశీయులు ఎంచేస్తున్నారో ఆని కళ్లన్నగించి చూస్తున్నారు. నివాదాలు చేయడమే వారికి తెలుసు."

"ప్రజా పురోగమన లక్ష్యాన్ని ఒక కాంగ్రెసు మాత్రమే సాధించగలదు."

"స్వాతంత్ర్య సమర కాలంలో పలెన్ చరిత్ర ఈ బాధ్యతను మా భుజస్కంధాలపైనే ఉంచింది. మేము స్వాతంత్ర్యసాధన లక్ష్యాన్ని నెరవేర్చగలిగాము. ఆదేవిధంగా ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యాలను కూడా సాధించ గలగాలి. కాంగ్రెసులో పంచతప్పులు ఉండవచ్చు. పొరబాట్లు జరగవచ్చు. ఏమయినా దారిద్ర్యం, యుద్ధం మొదలైన సమస్యను ఈ పార్టీ ఒక్కటే ఎదుర్కోగలదు."

రాజకీయాల కాలం అయిపోయింది:

"రాజకీయాలు, మతం ప్రాముఖ్యం వహించే కాలం అయిపోయింది. శాస్త్రం, ఆధ్యాత్మిక చింతన ప్రాముఖ్యం వహించే కాలం ఆసన్నమయింపచ్చు ఆకాశభాషి నూత్నాన్ని శ్రీ నెహ్రూ ప్రకటించారు. "ఏభాజీ చెప్పిన ఈ వాక్యమంశే చాల ఇష్టం నాకు. భారత దేశాన్ని పూర్తిగా మింపజేయాలంటే విజ్ఞానవంత భావాన్ని ప్రజలలో కలిగించాలి. మత విశేషాలు, జాతి విశేషాలు, సంప్రదాయాలు, ఆచారాలు—ఏవి ఎన్నివుంటే వడలు కోవాలి. వీటివల్లనే భారతము సంఘటిత వ్యవస్థకు ఇంకుటితమై తరతరాలుగా అజ్ఞాతంగా ఉండిపోయింది."

"కాంగ్రెసు పోషిస్తున్న సంమిశ్ర వ్యవస్థను ఏర్పరచడం లక్ష్యంగా మొట్టకొన్నది. భాంతి యుతంగా ప్రజాస్వామిక నిధానంలో ఈ లక్ష్యాన్ని సాధించడానికి పూనుకొంటున్నాం. వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పక్కిల్ల జేయడానికి సరిమైన పద్ధతిలో కృషిని చేస్తున్నాము."

"ఈ స్వతంత్ర పార్టీ ఎట్లా ప్రవారంలోకి వచ్చిందో నాకు తెలియదు. బాగా వెనుకబడినతనానికి ఈ పార్టీ చిహ్నం—ప్రస్తుత పరిస్థితులలో ఈ పార్టీ నిర్వహణ సాధ్యం కాదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

కువాయత్ సరిహద్దులో అరబ్‌లీగ్ సైన్యాలు

కైరో, సెప్టెంబరు 23—అరబ్ లీగ్ సైన్యాలు కువాయత్—ఇరాక్ సరిహద్దులో స్థానాలలో మకాం చేశాయని కైరో రేడియో నేడు తెలిపింది.

బ్రిటిష్ సైన్యములనుంచి రక్షణ కార్యక్రమం స్వీకరించిన అరబ్‌లీగ్ సైన్యాలు తమ స్థానాలు పెటిష్టపరుచుకొని సుమంత్ర ప్రాంతాన్నంతా పరిశీలించారని రేడియో తెలిపింది.

రెండు బ్రిటన్ నౌకల ఢీకొలు

కెప్టెన్‌కు పాదచ్యుతి: వారి కుమార్తె మృతి

లండన్, సెప్టెంబరు 24—నేడు దట్టంగా మంచు పడుతున్న సమయంలో బ్రిటన్‌కు చెందిన ఎనిమిదివేల టన్నుల బరువుగల "క్రిస్టిల్లీజ్‌వెల్" అనే రవాణా నౌక, 23వేల టన్నుల బరువుగల టాంకర్ నౌకతో ఢీకొన్న ఫలితంగా "క్రిస్టిల్లీజ్‌వెల్" నౌక కెప్టెన్ రెండు కాళ్ళూ విరిగిపోయాయని, వారి కుమార్తె మరణించిందని తెలుస్తోంది.

ఈ ప్రమాదం సంభవించిన తరుణంలో "క్రిస్టిల్లీజ్‌వెల్" నౌక కెప్టెన్, వారి కుమార్తె సహా నౌక పంథెనిమాద ఉండివారని అందువల్ల ఈ రెండు నౌకలఢీకొలు మధ్యన పీరు ఇరుక్కొనివదని వచ్చిందని రేడియోలో ప్రసారం చేసిన వార్తలు తెలుపుతున్నాయి.

సమితికి దలైలామా జ్యేష్ఠ భ్రాతపయనం

టిబెట్ చర్చలకు హాజరు కావడానికి

ఢిల్లీ, సెప్టెంబరు 23—మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో టిబెట్‌సమస్య చర్చను వచ్చినప్పుడు హాజరు కావడానికి వస్తూ ఇక్కడ దర్శించారూ శ్రేష్ఠ సోదరుడు శ్రీ గ్యాలోవ్‌దుప్, ప్రముఖ న్యాయశాస్త్రవేత్త శ్రీ పురుషోత్తం త్రికందాస్ వచ్చినెల ప్రారంభంలో న్యూయార్కుకు వెళ్లతున్నారు.

టిబెట్ సమస్య జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో సౌరభ్య సంఘం చేర్చడం పాఠకులకు విదితమే.

శ్రీ థాన్‌దుప్ అక్టోబర్ 4వ తేదిన శ్రీ త్రికందాస్ అక్టోబర్ 10వ ఇక్కడ ఇటీవల సమావేశమైన ఆఫ్రికా ఆసియా సంఘంనిర్ణయం మేరకు న్యాయాన్యాయాలు వెల్లతున్నారు. ఆఫ్రికా ఆసియా దేశాల ప్రయోజనాలను గురించి వాదించడానికి శ్రీ త్రికందాస్‌ను ఈ సంఘం పంపుతున్నది. భారత ప్రభుత్వం విదేశమారక ద్రవ్యం ఏర్పాటు చేయడంమూలంగా వారికి తోడ్పడింది.

సమితి కార్యదర్శిగా జయప్రకాశ్

కెన్యా నాయకుని సూచన

నైరోబీ, సెప్టెంబరు 24—సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా నియమించాలని కెన్యా శాసనమండలి సభ్యుడు శ్రీ కె. ని. షి నేడు తెలిపాడు.

శ్రీ షి కెన్యా ఫ్రీడంపార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా. "శ్రీ జయ ప్రకాశ్ పాశ్చాత్యులకూ వ్యతిరేకి కాడు. ప్రాచ్యులకూ వ్యతిరేకి కాడు. ప్రపంచ పరిస్థితులను చక్కగా గ్రహించి సమితి కార్యదర్శి పదవిని పూర్తిగా నిర్వహించ గలడు." అని ఆయన అన్నాడు.

ఈ సూచనను మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయానికి ఆయన నిన్న పంపించాడట కూడా.

హామర్‌షెల్డ్ మృతి: నాసర్ సందేహం

కైరో, సెప్టెంబరు 25—సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ మృతి చాలా ఎంతో యాస్పదమైన వాతావరణంలో సంభవించిందనీ, ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించ జరిపించాలనీ ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ జమాల్ నాసర్ నిన్న సమితి సర్వసభ అధ్యక్షుడు శ్రీ మోంగి స్లీంకు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ నాసర్ తన లేఖలో శ్రీ హామర్‌షెల్డ్ మృతిని, 1948 లో బెరూసలెంలో జరిగిన సమితి ప్రతినిధి కౌంట్ బెర్నాడొట్టే హత్యలో పోల్చారు.

సామ్రాజ్యవాదుల బెదిరింపులు కొనసాగుతున్న సందర్భంలో శ్రీ హామర్‌షెల్డ్ మరణించడంపట్ల, శ్రీ హామర్‌షెల్డ్ మృతికి వెనుక ఏవో కొన్ని కుట్రదారుల చేతులు ఉన్నట్లు సంశయం ఒడముతున్నదనీ, ఈ విషయమై జాగ్రత్తగా పరిశోధన జరిపించాలనీ కోరారు.

శ్రీ హామర్‌షెల్డ్ ఘాతక కాయాన్ని, అదే విమాన ప్రమాదంలో మరణించిన ఇతర స్వీడన్ పౌరుల ఘాతక కాయాలనూ గురువారం మధ్యాహ్నానికి విమానంలో స్టాక్‌హోంకు తీసుకొని వస్తారని నేడు స్వీడన్ ప్రభుత్వం ప్రకటించింది. ఒకవిమానాన్ని వీరికి అందుబాటులో ఉంచుతాము.

క్రీడా లోకం

ఆంధ్రపై బొంబాయి జట్టు విజయం

అంతర్విశ్వవిద్యాలయ ఫుట్ బాల్

అడ్డాములైనగర్, సెప్టెంబర్ 24—ఇక్కడ అంతర్విశ్వ విద్యాలయ ఫుట్‌బాల్ పందాలలో బొంబాయి జట్టు ఆంధ్ర జట్టును 6—0 గోలులతో ఓడించింది. మయూరనాథన్ బొంబాయి సెంటర్ ఫార్వర్డు మొదటి మూడు గోలులు వరునగా నాపించి హాట్‌ట్రిక్ సాధించారు.

రెండవ అరగంటలో బొంబాయి పూర్తిగా సైచేయిగా ఉంటూ మరి మూడు గోలులు వేసింది. ఆఖరు గోలు రైట్ ఇన్, తతిమ్మా రెండు గోలులు రైట్ అవుట్ వేశారు. ఆంధ్ర జట్టు ఆడపా తడపా వ్యత్యాసాన్ని తగ్గించటానికి యత్నించారు గాని బొంబాయి రక్షణ ఆటగాళ్ళు పందివ్వలేదు.

సికింద్రాబాదుపై మధ్యప్రదేశ్ విజయం

బెంగళూరు, సెప్టెంబర్ 24—దక్షిణ ప్రాంత సైనిక ఫుట్‌బాల్ పందాలో యీ సాయంత్రం రాజేంద్రసింగ్‌జీ స్టేడియంలో మధ్యప్రదేశ్ ఎలెవన్ ఏరియా జట్టు సికింద్రాబాదు స్టేషన్ జట్టును 1—0 గోలుతో ఓడించింది.

మధ్యప్రదేశ్ యీ ఏకైక గోలును ఆట ప్రారంభమైన 8 వ నిమిషాన గాంచింది. రైట్ ఇన్ కుల్వంత్ బంతిని సమర్థంగా సైకి ఎత్తగా కొట్టి గోలు గాంచారు.

యం. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, సెప్టెంబర్ 24—సై పందాలలో నేడు వ్యాగరాయనగరు క్లబ్ జట్టు టి. వి. యస్. క్లబ్‌ను 3—1 గోలులతో గెలిచింది. విజేత తరపున ఆలిముత్తు (2), పెరుమాళ్ (1) గోలులు వేశారు. విజితుల తరపున పెదాస్టీయస్ ఒక గోలు వేశాడు.

స్పోర్టింగ్ యంగ్‌స్టర్సు జట్టు బి అండ్ సి మిల్సు జట్టును 3—0 గోలులతో ఓడించింది. లయంగబేళకు స్పోర్టింగ్ యంగ్ యంగ్‌స్టర్సు 2—0 గోలులతో సైచేయిగా ఉండినారు.

నేషనల్ జట్టుకు రాజపాళెం కప్

మద్రాసు బాస్కెట్‌బాల్ పందాలు

మద్రాసు, సెప్టెంబర్ 24—మద్రాసు బాస్కెట్‌బాల్ పురుషుల సైనలులో నిరుటి విజేతలు నేషనల్ జట్టు నిరుటి రన్నర్సుఆఫ్ దక్షిణ రైల్వేను నే డిక్కడ 30 పాయింట్ల వ్యత్యాసంతో ఓడించి రాజపాళెం కప్‌ను గెలుచుకుంది. (85—55). అరగంటవేళకు నేషనల్ జట్టు 43—26 తో సైచేయిగా ఉండింది. బాలుర విభాగంలో కొత్తి కెనాల్ పాఠశాల జట్టు ఎత్తైన అమెరికన్ బాలురు దిండిక్‌ల్ సెంట్‌మేరీస్ సైన్యాలు జట్టును 4 పాయింట్ల స్వల్ప వ్యత్యాసంతో గెలుచుకున్నారు. (50—46). వారు టి. ఏ. సుబ్రహ్మణ్యం స్మారక కప్‌ను బడశారు. కొత్తి కెనాల్ సైన్యాల బాలురు ఎత్తుగా ఉండడం వారికి అనుకూలమైంది.

బాడ్మింటన్ ఫైనలుకు మైసూరు జట్టు

మద్రాసు ఓటమి

బెంగుళూరు, సెప్టెంబర్ 24—దక్షిణ మండల జాతీయ బాడ్మింటన్ (షటిల్) పందాలలో మైసూరు మద్రాసును 4—3 గేములలో ఓడించి ఫైనలు చేరుకుంది. కడపటి పోటీలో మైసూరు ఆంధ్రను ఎదుర్కోవలసి ఉంది.



నువ్వు దీనిని వాయించలేవు!

0322 మోడల్ 6 వాల్వ్–ఆల్‌వేవ్ 3 బాండ్, ఎసి లేక ఎసి/డిసి (రెండు మోడల్స్)

murphy radio

మర్ఫీ రేడియో

ఇంట్లిల్లపాదికి ఆనందం కలిగిస్తుంది!

MR.6.137.

కుష్ఠు వ్యాధి డాక్టర్ గారి రాక!!!



మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామ గుప్తగారు ఈ క్రింద వివరింపబడిన ప్రకారం పర్యటించెదరు.

27-9-61 బుధవారం
మైసూర్ మాడరన్ కేఫ్ బిల్డింపై 2 వ సెంబరుగది. సరస్వతి టాకీస్‌కు ఎదురుగ, కడప

28-9-61 గురువారం మరియు
29-9-61 శుక్రవారం
రూమ్ నెం. 6 మోహన్ లాడ్జి, 224/14 హైరోడ్, చిత్తూరు.

30-9-61 శనివారం
రూం. నెం. 19, హోటల్ గోకుల బృందావన్, నెల్లూరు.

2-10-61 సోమవారం, 3-10-61 మంగళవారం
శ్రీ గుర్రం వెంకటస్వామిగారిఇంట్లో, వూలబావివీధి - విజయవాడ

5-10-61 గురువారం, 6-10-61 శుక్రవారం
రూము నెం. 1, శ్రీ రాధాకృష్ణ లాడ్జింగ్ హోమ్, జి. యన్. టి. రోడ్-పవరు పేట-ఏలూరు

9-10-61 సోమవారం, 10-10-61 మంగళవారం
శ్రీ వుసిరికల మల్లిఖార్జునుడుగారి సత్రం కొత్త అగ్రహారం-విజయనగరం

12-10-61 గురువారం, 13-10-61 శుక్రవారం
జి. వి. వి. చెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ సమీపంలో బరంపురం (గంజాం జిల్లా) ఒరిస్సా

16-10-61 సోమవారం, 17-10-61 మంగళవారం
రూము నెం. 76, ది డాయల్ హోటల్ నాంపల్లి రైల్వే స్టేషన్‌కు ఎదురుగ - హైదరాబాద్

కుష్ఠు, బొల్లి, మేహపుపూలు, పేపుపాడలు, మేహ గ్రంధులు, బోడ కాళ్ళు, పిస్స, మొర్రి, హెప్పిరియా, ఉబ్బుపు, సుఖ వ్యాధులు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, మొదిపుములు యివ్వబడును.
కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రతింపుటకు రుసుం రు. 5—0—0
పాత రోగులకు సలహా ఉచితం.

మార్కాపురం, కర్నూలు జిల్లా } ఇట్లు, మేనేజరు, "అమరజ్యోతి ప్రొడక్ట్స్"

భారీ నౌకాశ్రయాల నిర్వహణ చట్టం

రాబోవు పార్లమెంటు సభలలో ప్రతిపాదన

ఎన్నాయిరం, సెప్టెంబరు 22—

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోవున్న భారీ నౌకాశ్రయాలైన కొచ్చిన్, కండ్లా, విశాఖపట్నం సంస్థల నిర్వహణకై రాబోవు పార్లమెంటు సమావేశాలలో ఒక నూతన శాసనాన్ని ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర రవాణాశాఖ మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ తెలియజేశారు.

జాతీయ నౌకాశ్రయపుండలి 12 వ సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ సుబ్బరాయన్ ఇట్లా అన్నారు :— మంగుళూరు, తూతుకోరిన్ రేవులను భారీ నౌకాశ్రయాలుగా అభివృద్ధిచేసే కార్యక్రమం ఏలాటి ఆలస్యం జరుగకుండా త్వరగా అమలు జరుపవలసి వుంది. ఈ కార్యక్రమానికి పంజరం ధించిన సమస్త ఖర్చులూ ప్రభుత్వానికి అందినతోడనే ఏ ప్రారంభించి, తృతీయ ప్రణాళికాకాలంలో పూర్తిచేయటం జరుగగలదు.

విశాఖపట్నం, కొచ్చిన్ రేవులు దినసరి వ్యాపారంలో మొదటి ప్రాధాన్యం ఏమాత్రం వుండవు, ఈ రేవుల పరిపాలన వ్యవహారాలను ఎక్కువగా మూడుకోనేందుకు ప్రత్యేకంగా నిర్వహణ సంస్థలలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడినది. కావున రాబోవు పార్లమెంటు సమావేశాలలో ఒక శాసనాన్ని ప్రవేశపెట్టదించనున్నాము. తూతికోరిన్, మంగుళూరు రేవుల అభివృద్ధికై తృతీయ ప్రణాళికలో రు. 10 కోట్లు కేటాయించటం జరిగింది.

మరొక ఉపగ్రహ వాహక రాకెట్

సోవియట్‌చే ప్రయోగం

మాస్కో, సెప్టెంబరు 23—సోవియట్ యూనియన్ ఈ నెల 13వ తేదీన ప్రారంభించిన రాకెట్లు పరీక్షాత్మకం మేరకు 21వ తేదీన పసిఫిక్ సముద్రం పైపు మరొక ఉపగ్రహ రాకెట్‌ను పదలింది.

ఈ రాకెట్ మూడవది. మొదటిది సెప్టెంబరు 13 న, రెండవది 17న పదలారు.

ఈ మూడవ రాకెట్లును పదలడంలో ఉద్దేశం దీనిపై ఆధారపడవచ్చునా, దీని సమనిక విధానం కచ్చితంగా ఉందా, ఉపగ్రహ పరిభ్రమణకు అమర్చే శబ్దాది ప్రసారకయంత్రం ఎక్కువగా పనిచేస్తుందా లేదా, మొదలయిన విషయాలు పరీక్షించడం కోసం ఈ రాకెట్లును పదలారు.

అమెరికాచే భారీ రాకెట్ ప్రయోగం

కాలిఫోర్నియా, సెప్టెంబరు 23—ఇదివరకన్నిటికన్నా బ్రహ్మాండమైన 97 అడుగుల రాకెట్లును ఉద్దంత(త్వరణ)పథంలో వెంతదూరం వెళ్లగలదోనే పరీక్షనిమిత్తం నేడు ప్రయోగించారు.

యుద్ధరంగం ఎంటి ప్రయోగాస్థానంనించి యుద్ధరంగంలో ప్రయోగించదగినట్టి భారీ రాకెట్లును ఈ పద్ధంగా ప్రయోగించడం ఇది మొదటిసారి. ఈ రాకెట్లు ఈ సంవత్సరం ముందు ముందు పూర్తిగా ప్రయోగార్థినని ప్రకటించివున్నారట.

నేడు ప్రయుక్తమైన రాకెట్లు పసిఫిక్ సముద్రంలో 4,500 మైళ్ల దూరంలోని లేక దీవుల సమూహంలోని ఒక ప్రాంతంపై బాంబులు ఎడనేయడానికి తగినంత ఖచ్చితం వెళ్లిందట.



అమెరికా సంచార రాయబారి శ్రీ ఆవెరెల్ హారిమన్ మొన్న ఢిల్లీలో శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. వెనుక ఉన్నవారు ఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్.

అమెరికా వైమానికులకు ప్రమాదం

ముగ్గురి మృతి: మిగిలినవారికి గాయాలు

విల్మింగ్టన్, సెప్టెంబరు 25—

నేడు వైమానిక విన్యాసాలను ప్రదర్శించే నిమిత్తం ఆకాశంలో నుంచి దూకడంలో శిక్షణపొందిన 12 మందితో సైకి ఎగిరిన ఒక పెద్దరవాణా విమానం, తటాలున భూమికి 100 అడుగుల మేరవరకూ క్రిందికి దొర్లుకొంటూ వచ్చి ప్రేలి రెండుగా చీలిపోవడంవల్లకనీసం ముగ్గురు మరణించారనీ, మిగిలిన వారందరూ గాయపడ్డారనీ తెలుస్తోంది.

ఈ వైమానిక విన్యాసాన్ని ప్రదర్శనార్థం ఏర్పాటుచేసి, టెలివిజన్‌ద్వారా ప్రజలకు చూపించే ఏర్పాట్లు చేసి ఉన్నందున, ఈ ప్రమాదాన్ని కనీసం లక్షమంది పౌరులు టెలివిజన్‌లో చూచివుంటారని తెలుస్తోంది.

కొందరు ఆకాశయానంలో నిపుణులైన వారిని విమానంలో సైకితీసుకొని వెళ్లడం ఆచ్చుతవారు పారాచూట్లను ఉపయోగించకుండా క్రిందికిదూకి భూమికి చాల దగ్గరకు వచ్చేదాకా అలాగే వచ్చి, ఆటుపిమ్మటమాత్రమే పారాచూట్లను ఉపయోగించుకొని నెమ్మదిగా భూమికి దిగే విధానాన్ని ప్రజలకు చూపించడమే ఈ ప్రదర్శన లక్ష్యం.

అయితే ఈ విమానానికి ప్రమాదం సంభవించింది. ప్రదర్శనలు రద్దు చేశారు. గాయపడినవారిని ఆదరిస్తూ అనుపత్రిలో చేర్చారు.

ఈ విమానం భూమివైపుగా గిరగిర తిరుగుతూ రావడం చూసిన వెంటనే ఈ ప్రదర్శనను శ్రోతలకు వ్యాఖ్యానించడానికై ఉండిన ఉద్యోగి "ఓరి భగవాన్! ఓ భగవాన్!" అని గిట్టిగా అరవడం.

అమెరికాలోని కోలీన్ ఫార్మ్‌లలో ఉన్న విల్మింగ్టన్ విమానాశ్రయం వద్ద ఈ విమానం సంభవించింది.

ఫ్రెంచి సైన్యాలకు అణ్వస్త్ర శిక్షణ

వాషింగ్టన్, సెప్టెంబరు 21—జర్మనీలోని ఫ్రెంచి సైన్యాలకు అమెరికా అణ్వస్త్రాల ప్రయోగంలో శిక్షణ యిస్తామని అమెరికా ప్రభుత్వంతో చేసుకొన్న ఒప్పందాన్ని నిన్న అమెరికన్ సెనేటు ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రతినిధుల సభ క్రితం రోజునే అంగీకరించింది.

అల్జీరియా ప్రజల లక్ష్య నిర్ణయం

త్వరలో అపసరపుని డిగాల్ ప్రకటన

పారిస్, సెప్టెంబరు 24—

అల్జీరియా ప్రజలందరూ తమ లక్ష్యాన్ని త్వరలో నిర్ణయించుకొనవలసి ఉంటుందని ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డిగాల్ నేడు ఢిక్కడ తెలియజేశారు.

ప్రభుత్వం ప్రాబ్ద దక్షిణ ఫ్రాన్సులలో పర్యటిస్తున్న శ్రీ డిగాల్ నేడిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ, ప్రాబ్దతో వేరే సహకారులు కలిగి వుండాలనే ఇరులుతోపాటు అల్జీరియా ప్రజలకు ప్రాబ్ద ఈ అవకాశాన్ని కల్పిస్తున్నదని అన్నారు.

"క్షేమం ప్రస్తుతంగానే ఉంది. దాన్ని చేరుకోడమనై మనం పురోగమిస్తున్నాం. ప్రస్తుతి మన్ను పరిస్థితి ఇక ఎంతోకాలం మనుగడదు. అల్జీరియా రాజ్యంలో నిర్వహించవలసిన కర్తవ్యమేమంటే నేడు ప్రాబ్దరు ప్రస్తుతంగా కనిపిస్తూనే వుంది." అని కూడా శ్రీ డిగాల్ అన్నారు.

స్థానికాతీ, సాంఘికాతీ లక్ష్యాల్ కేడియో కేంద్ర పరిసరాల మీదుగ్గా, ఫ్రెంచి లీడ్రి నాయుల ప్రసంగాన్ని సైనిక సంస్థ సభ్యులు తమ వొంగ రేడియో కేంద్రం నుండి ప్రజలను ప్రదర్శించు జరుపవలసిందిగా తెచ్చగొడుతూ ప్రసంగించారనే వార్తలను గురించి వ్యాఖ్యానిస్తూ శ్రీ డిగాల్ ఇలా అన్నారు. "ఇతరులను అందోళన పెట్టడానికీ, ప్రజలలో వీతికలు తొలుకుని రాబడానికీ ప్రయత్నించేవారు ప్రాబ్ద ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని బుద్ధి తెచ్చుకొని, తాము చేస్తున్నామని భాత ప్రతిష్ఠకు కీడు తెచ్చేదిగా ఉన్నదనే విషయాన్ని గుర్తించవలసి వుంది."

"మనం చేయవలసిన ఇతర పనులుచాలా ఉన్నాయి. ఇందులో జాతి సామరస్య సాధనకూడా మన ప్రభుత్వ లక్ష్యాలతో ఒకటనే విషయాన్నే నిన్నుడు, పునరుద్ఘాటించి దలచుకున్నాను" అని కూడా శ్రీ డిగాల్ చెప్పారు.

జోధ్‌పూర్, సెప్టెంబర్ 24—జీయుటీం సింగ్ జవే 20 ఏళ్ళ "యశ్వంత్ కళాశాల" లో సమస్యా, దొంగతనం చేశాడన్న నేరంపై దర్యాప్తుకై గత గురువారం రాత్రి పోలీసులు తీసికొని వెళ్ళండగా త్రోవలో చనిపోయాడు. సెప్టెంబరు 16 నుండి పోలీసులు ఇతన్ని బందీగా ఉంచి పరీక్షలు సాగిస్తూ ఉన్నారు.

కార్యదర్శి ఎన్నికలో విలంబన సంభవం

నార్వే ఐర్లెండు ప్రతినిధులచే సమితికి నూతన సూచన

న్యూయార్క్, సెప్టెంబర్ 25—నేడు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నడీ మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించనుండడం వల్ల మిత్రరాజ్య సమితికి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి నిర్ణయంలో విలంబన జరుగవచ్చునని నిష్ణ శ్రీకుడి సమితి వర్గాల వారు తెలిపారు.

కెన్నడీ నేడు ప్రసంగించిన తర్వాత సోవియట్ నిదేశంగ మంత్రి శ్రీ గ్రోమికో మంగళవారం సమాధానం చెబుతాడట. సమితి కార్యదర్శి నియామకం విషయంలో ఒడంబడిక జరగాలని కోరుతున్న చిన్న దేశాలు ఈవిషయమై పాశ్చాత్య రాజ్యాల అభిప్రాయాలు వినడానికి ఆతురత పడుతున్నాయి.

మేరు ప్రాభ్యతులున్న ప్రపంచ నాయకున్ని, ప్రధాన కార్యదర్శిగా నియమించాలని ఖచ్చితంగా అమెరికా తెలిపింది. తాత్కాలిక కార్యదర్శి నియామకం విషయంలోనూ "త్రిమూర్తి" ఏర్పాటు అనుసరించాలని సోవియట్ నిదేశంగ మంత్రి శ్రీ గ్రోమికో అంటున్నాడు. అయితే, సమితిలో ఎలుపురు ప్రసంగించి తమ తమ అభిప్రాయాలు తెలిపినపిమట సోవియట్ యూనియన్ ఈ సమితంలో వెనక్కు తగ్గక తప్పదని పరిశీలకులు అంటున్నారు. మొన్న శుక్రవారం నాడు బహిరంగ ఎర్పాట్లలో ఈ "త్రిమూర్తి" ఏర్పాటును నెమరూ సమర్థించలేదు.

నార్వే ప్రతినిధి, ఎర్లెండ్ ప్రతినిధి, ఈ మూడు ముఖ్యాంశాలలో ఒక సహితం నిష్ట సరిచేరలు. అది ఇదిః—(1) తాత్కాలికంగా నియమించే కార్యదర్శికి ప్రధాన కార్యదర్శి అనేనాసి, ప్రధాన కార్యనిర్వాహకుని అవిగాని పదవి పట్టమేమీ అక్కర లేదు. (2) భద్రతా మండలి సిఫార్సు లేకనే జనరల్ అసెంబ్లీయే తాత్కాలిక కార్యదర్శిని నియమించవచ్చు. తర్వాత శాశ్వత కార్యదర్శిని భద్రతా మండలి నియమించవచ్చు. (3) కార్యదర్శి ఒక్కడే అయివుండాలి.

ముగ్గురు సలహాదారులు గల ఒక్క తాత్కాలిక కార్యదర్శి నియామకానికి తాము అంగీకరిస్తున్నట్టు సోవియట్ ప్రతినిధులు సూచన చేశారు. కాపీ, ఫలాటి ఎద్దతికి ఆమోదం కలుగడం చాల అనుమానాస్పదమనే అంటున్నారు. కార్యదర్శి నియామకంలో సమితి కార్యదర్శి కార్యాలయం వారు ఏ ప్రభుత్వం మండిగాని, ఈ సంస్థకు వెలుపలవున్న ఏ అధికారినించిగాని ఉత్తరువులు పొందరాదని సమితి నియమావళిలో వుంది.

అమెరికా డెమోక్రాటిక్ నాయకుని సలహా

వాషింగ్టన్, సెప్టెంబర్ 24—భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను సమితి కార్యదర్శిగా నియమించాలని అమెరికా సెనేట్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ మైక్ మన్స్‌ఫీల్డ్ సూచించాడు. ఈ సూచనను ఈయన అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ "బ్రాహ్మత్రాల" కార్యక్రమంలో చేశాడు.

శ్రీ నెహ్రూ నియామకం సోవియట్ "త్రిమూర్తి" ప్రతిపాదనను ప్రతిఘటించటం దానికి తగినదిని అన్నాడు. ప్రధాని నెహ్రూ నంటే ఏమో నాయకుని సోవియట్ కాదనదని ఆయన అన్నారు. ఆయన ప్రసంగంలోని మిగతా వ్యక్తులతో ఒక్కడను, ఆయన ఈ పదవికి తగినవాడని ఆయన అన్నాడు.

రాష్ట్రంలో యాంత్రిక వ్యవసాయ క్షేత్రం

కదం తుంగభద్ర ప్రాంతాల పరిశీలన

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 25—

సోవియట్ రష్యాలో వలె ఆంధ్రప్రదేశ్‌లో ఒక యాంత్రిక వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించేందుకు రాష్ట్రప్రభుత్వం తీర్మానించిందనీ, ఇందుకు ఆవసరమైన 10 వేల ఎకరాల భూమిని కదం, లేక తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాలలో కేటాయించేందుకు పరిశీలన జరుగుతున్నదనీ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అన్నారు.

"భారత సంస్కృతిపై సోవియట్ ప్రజలు అమిత్తి" అన్న ఒక ప్రదర్శనను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రామచంద్రారెడ్డి ఇట్లా అన్నారు. భారీ యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటు చేసేందుకు కనీసం 10 వేల ఎకరాల భూమి అవసరం. ఈ భూమి లభ్యమయ్యే వీల్లను బట్టి తుంగభద్ర, కదం ప్రాజెక్టు ప్రాంతాలలో సరిపోలుచునేవిందిగా రాష్ట్ర ప్రధాన ఇంజనీరు, వ్యవసాయ శాఖ డైరెక్టరులను కోరాము. ఈ వ్యవసాయ క్షేత్రానికి అవసరమైన యంత్రాలను సోవియట్ రష్యా సరఫరా చేస్తుంది.

ప్రథమంలో సహకార్‌ఘర్ వ్యవసాయ్ క్షేత్రం పరిశీలన యాంత్రిక వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పేందుకు 30 వేల ఎకరాల స్థలాన్ని సూచించమని కేంద్రప్రభుత్వం కోరింది. ఈ ప్రాంతంలో హెచ్చుగా వీటి పారుదల సౌకర్యాలు ఏర్పడితే ఆహార ధాన్యాల ఉత్పత్తి పుష్కలమవుతుంది. ఈ ప్రాజెక్టుకు రష్యా సాంకేతిక సహాయం చేయటానికి సమ్మతించింది.

రాష్ట్రంలోని ప్రధాన లవణ ప్రాంతాల్లో ఉప్పు ఉత్పత్తి చేయటానికి ఇంత పెద్ద వైజ్ఞానిక పరిశోధనా సంస్థ ఏర్పాటుచేయటానికి నిలకడలేని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలియజేసింది. ఈ కారణంగా కనీసం 10 వేల ఎకరాల విస్తారమైన బంజరుభూమి కేంద్రం ఆరిగే ఒక పర్యవేక్షణ పరిధిలో ఉండాలని, ఆ వేదంలో ఆవిష్కృతి కృషికి ఎంతో దోహదం చేయగలదని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొన్న శుక్రవారం నాడు బహిరంగ ఎర్పాట్లలో ఈ "త్రిమూర్తి" ఏర్పాటును నెమరూ సమర్థించలేదు.

నార్వే ప్రతినిధి, ఎర్లెండ్ ప్రతినిధి, ఈ మూడు ముఖ్యాంశాలలో ఒక సహితం నిష్ట సరిచేరలు. అది ఇదిః—(1) తాత్కాలికంగా నియమించే కార్యదర్శికి ప్రధాన కార్యదర్శి అనేనాసి, ప్రధాన కార్యనిర్వాహకుని అవిగాని పదవి పట్టమేమీ అక్కర లేదు. (2) భద్రతా మండలి సిఫార్సు లేకనే జనరల్ అసెంబ్లీయే తాత్కాలిక కార్యదర్శిని నియమించవచ్చు. తర్వాత శాశ్వత కార్యదర్శిని భద్రతా మండలి నియమించవచ్చు. (3) కార్యదర్శి ఒక్కడే అయివుండాలి.

ముగ్గురు సలహాదారులు గల ఒక్క తాత్కాలిక కార్యదర్శి నియామకానికి తాము అంగీకరిస్తున్నట్టు సోవియట్ ప్రతినిధులు సూచన చేశారు. కాపీ, ఫలాటి ఎద్దతికి ఆమోదం కలుగడం చాల అనుమానాస్పదమనే అంటున్నారు. కార్యదర్శి నియామకంలో సమితి కార్యదర్శి కార్యాలయం వారు ఏ ప్రభుత్వం మండిగాని, ఈ సంస్థకు వెలుపలవున్న ఏ అధికారినించిగాని ఉత్తరువులు పొందరాదని సమితి నియమావళిలో వుంది.

టెలిసానిక్ రేడియో

ఒకటి కొనండి
నాణ్యతకు, పనిచేయడంలోను, నమ్మికకు పేరుగాంచినవి

RADIO OF Quality

మోడరన్ ఎలక్ట్రానిక్స్
బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఆంధ్ర ప్రదేశ్ అంతటా డీలర్లు ఉన్నారు.

ఈ నెల 29 వ తేదీ నుండి
ఎలియవాడ, రాజమండ్రి పట్టణాలలో
నా జీవితంలో
ప్రప్రథమముగా నటించిన
రెండు పాత్రలు
(ద్విపాత్రాభినయం) చిత్రం

నవకేతన్స్
హమ్‌దోనో

విడుదలౌతూంది

తప్పక చూస్తారుకదూ! —దేవానంద్

—శ్రీ దుర్గా ఆర్ట్స్

N.V.K.R'S.

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్, విజయవాడ.

వేలము నోటీసు

ఈ దిగువ కనబరచిన బాకీదార్లు సైన ఉదహరించిన బ్యాంకునందు నగలను తాకట్టు పుంచి బాకీ తీసుకుని వడ్డీ మరియు అసలు చెల్లించకుండా బాకీపడియున్నందున వారికై రిజిస్టరు నోటీసులు జారీచేయగా కొన్ని వాపసు వచ్చినందువలనను ఈ దిగువ ఉదహరించిన బాకీదార్లు బ్యాంకునకు చెల్లించవలసిన మొత్తం వడ్డీ, ఖర్చులు కలిసి రు 5—10—1961 వ తేదీన గానీ అందుకుముందు గానీ పామ్ము చెల్లించి వారి వారి నగలు తీసుకొనని పక్షమున నగలు 21—10—61 తేదీన బ్యాంకు ఆవరణమునందు మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలము జరిపి నష్టా బాకీని మేము రాబట్టుకొనగలవారము.

వేలమునందు పాట నిలుపు హక్కు, వేలము తేదీ వాయిదావేయు హక్కు బ్యాంకు వారికే ఉండును.

అప్పు నెం.	తేది	అప్పుపరిమాణమున్న మొత్తం	అప్పు తీసుకున్నవారి పేరు, అడ్రసు
కె.ఎల్. 102/58	12—8—58	300/—	శ్రీ ఎల్. భాగయ్య, బీఏ ఎల్‌టీ, సైకియ్య స్కూలు హెడ్‌మాస్టరు, ఉయ్యూరు.
366/58	14—9—58	130/—	శ్రీ వి. ఎల్. వెంకటరావు బిఏ ఎల్‌టీ నాగభూషణం, వ్యవసాయము చేయు మూరు, తెనాలి తా.
398/58	24—9—58	175/—	శ్రీ వి. పిండిబాబు, బిఏ, ఎల్‌టీ, వి. వి. మహిళామండలాధ్యక్షురాలు, కళ్యాణమిల్ ఆపరేటరు పీడి, సత్యనారాయణపురం, విజయవాడ.
406/58	29—7—58	260/—	శ్రీ ముదిలి కరకిమోరావు బిఏ ఆఫీ అక్కయ్య, కిరాణా వ్యాపారి, రామాల తుంపర్రు, కొత్తపేట, విజయవాడ.
433/58	6—8—58	90/—	శ్రీ కె. ఎం. రామారావు బిఏ ఆఫీ కోటయ్య, ఛార్జిమెన్, పి. డబ్ల్యూ. డి. వర్క్‌షాపు, సీతావగరం, తాడేపల్లి పోస్టు.
472/58	26—8—58	100/—	శ్రీ ఎం. సత్యనారాయణ, బిఏ ఆఫీ అక్కయ్య, వ్యాపారి, రామాలయంవద్ద కొత్తపేట, విజయవాడ.
429/58	5—8—58	200/—	శ్రీ చిరివిరాల రామారావు బిఏ ఆఫీ సుబ్బయ్య, గువాపాస్త్రి, వెంకటరత్నం పీడి, సీతారామపురం, విజయవాడ.
635/58	19—11—58	120/—	శ్రీ ఎన్. వెంకట్రకిష్ణయ్య బిఏ ఆఫీ వీరయ్య, డాక్టర్, గొల్లపూడి కృష్ణా జిల్లా.
684/58	6—12—58	200/—	శ్రీ పి. సత్యనారాయణ బిఏ ఆఫీ నూర్ నారాయణ, శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం, కొత్తపేట చౌకు, విజయవాడ.
177/59	5—5—59	130/—	శ్రీమతి వాసిరెడ్డి రాధాబాయమ్మ బిఏ ఆఫీ చిట్టయ్య, చిలువూరు, తెనాలి తా.
178/59	5—5—59	140/—	—డిటో—
179/59	5—5—59	300/—	—డిటో—
331/59	24—9—59	80/—	శ్రీ బాయన వెంకట్రాపయ్య బిఏ ఆఫీ సెన పిచ్చయ్య, వ్యాపారం, కొలిసెట్టి హనుమయ్యమేడ, దుర్గా అగ్రహారం విజయవాడ.

విజయవాడ,
19—9—61,

బి. కె. ఆర్. పాయ్,
మేనేజర్.



ఇండియా సూపర్
ఆల్ పర్‌పస్ టైర్

ఏ విధమైన రోడ్లకు, బరువు మోతకు తగినది

తేయాన్ తేసింగు–అధిక దృఢశక్తికి
బలమైన భుజాలు, కచ్చా రోడ్లమీద హెచ్చుగా లాగును
మధ్యభాగమున్న ట్రెడింగు బిల్ట్ వల్ల: రాచదారులలో ఎక్కువ కాలం మన్నును

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కం. (ఇండియా) లిమిటెడ్

Printed and Published by S. V Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచిక: 264 ★ విజయవాడ 26-9-1961 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయా పైసలు

"ఆంధ్రప్రభ"
చందా ఛార్జీలు

అధికారియుక్తులలు ఏజెంట్ల ద్వారా		పోస్టు ద్వారా
	రూ. ణ.	రూ. ణ.
ఒక నెలకు	2—40	2—6
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
ఏడాదికి	28—00	31—00

"ఇంటికంటె జైలు పదిలం"

లక్నో, సెప్టెంబరు 24:— ఉత్తర ప్రదేశ్ జైళ్ళలోని ఖైదీలు బయటవున్న వారికంటె ఎక్కువ సంపాదించుకొంటున్నట్లు యిటీవల సేకరించిన వివరాలు తెలుపుతున్నాయి. 1959 లో ఒక్కొక ఖైదీ సంపాదన రు.259.02 నయాపైసలు. ఆరోగ్యసౌకర్యాలుకూడా అనుకూలంగా వున్నందున వారిపరిస్థితి ఇంటికంటె జైలే పదిలం అన్నట్లుగా వుందిట.

సమితికార్యదర్శిత్రయంవుండాలనేసూచనకు కెన్నెడీ తిరస్కృతి

అణ్వాస్త్ర పరీక్షలను మాని ఆయుధవిసర్జనపై చర్చలకు ముందుకురావాలని రష్యాకు సవాల్

బెర్లిన్ సమస్య పరిష్కారం శాంతియుత సంప్రతింపులద్వారా సాధ్యమనినమ్ముతున్నట్టు సమితి జనరల్ అసెంబ్లీలో పునరుద్ఘాటన

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యపరిస్థితి

అమృతసర్, సెప్టెంబర్ 25:— మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి నేడు మరింత క్షీణించినదని నేటి పాలంత్రం వెలువడిన ఒక డాక్టర్ల ప్రకటన తెలుపుతున్నది. మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష ప్రారంభించి ఇది 42 వ రోజు. నేడుఆయన రక్తపు పోటు 160 —82, హెమగ్లోబిన్ 97.4.

యోగిరాజ్ ఆరోగ్య పరిస్థితి

అమృతసర్, సెప్టెంబర్ 25:— యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని నేటి ఉదయం వెలువడిన డాక్టర్ల ప్రకటన తెలుపుతున్నది. యోగిరాజ్ నిరాహార దీక్ష ప్రారంభించి యిది 42 వ రోజు.

'మాస్టర్ తారాసింగ్ దీక్షవిరమించాలి'

సిక్కు శాసనసభ్యుల విజ్ఞప్తి

చండీగఢ్, సెప్టెంబర్ 25:— పంజాబ్‌లోని 52 మంది సిక్కు శాసనసభ్యులు నిరాహార దీక్ష నిరవధిక వాయిదాకోరుతూ నేడు మాస్టర్ తారాసింగ్‌కు విజ్ఞప్తి చేశారు. పంజాబీ సుబా కోర్కె కేవలం అసమంజసమైందని వారు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు. పంజాబీ సుబాపై ప్రధాని నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటనను తాము పూర్తిగా బలపరుస్తున్నామనికూడా సిక్కు శాసనసభ్యులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పిత్రరాజ్యసమితి, సెప్టెంబరు 25:— పిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శిపదవిస్థానే ముగ్గురు సభ్యులతో కార్యదర్శిత్రయాన్ని (ట్రొయికా) ఏర్పాటు చెయ్యాలన్న సోవియెట్ ప్రతిపాదనను ప్రెసిడెంట్ కెన్నెడీ నేడు పూర్తిగా త్రోసిపుచ్చాడు.

సమితి జనరల్‌అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ సోవియెట్ యూనియన్ అణ్వాస్త్ర పరీక్షలకు స్వస్తిచెప్పి నిరాయుధీకరణ చర్చలకు ముందుకు రావాలని ప్రెసిడెంట్ కెన్నెడీ సవాల్ చేశారు.

సంప్రతింపులద్వారా బెర్లిన్ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని సాధించవచ్చునని కూడా శ్రీ కెన్నెడీ ఉద్ఘాటించారు.

న్యూయార్క్ హార్లెమ్ స్థానంలో ప్రమాదవశాత్తు మృత్యుముఖాన పడిన ఒక వ్యక్తిని కార్యదర్శిగా నియమించడం ద్వారా సమితి యంత్రాంగాన్ని కట్టుదిట్టం చెయ్యాలని శ్రీ కెన్నెడీ అన్నారు.

ప్రెసిడెంట్ తన ప్రసంగంలో అయుధ విసర్జన ప్రణాళికను ఒకదాన్ని ప్రతిపాదించారు. దీనిలో మొట్టమొదటి అంశం అణ్వాస్త్రాల నిషేధం. సంపూర్ణ నిరాయుధీకరణ సాధించబడే వరకు అంతర్జాతీయ అనుమానిషి క్రింద అణ్వాస్త్రాలు, సాంప్రదాయక ఆయుధాల నిర్మాణాన్ని క్రమేణా తగ్గించడానికి సంబంధించిన కూడా ఆ ప్రణాళికలో కొన్ని ఏర్పాట్లు సూచించబడ్డాయి.

వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను వెంటనే నిలిపివేస్తూ ఒక అంతర్జాతీయ ఒప్పందానికి రావడానికి (అంతర్జాతీయ కంట్రోలు పద్ధతిని ప్రమేయపెట్ట నవసరం లేకుండానే) అమెరికా సంసిద్ధంగా వున్నదని కూడా శ్రీ కెన్నెడీ ప్రకటించారు.

"సాహసోపేతమైన సోవియెట్ అంతరిక్ష యాత్రికులకు" బోహోర్లు సమర్పిస్తూ అంతరిక్ష రహస్యాలను అన్వేషించడానికి, విధ్వంసక ఆయుధాలను అంతరిక్షగోళాలనుంచి ప్రయోగించడాన్ని నిషేధిస్తూ హామీనిచ్చే విధంగా సమితి నియమావళిలో అవకాశాలు కల్పించాలని శ్రీ కెన్నెడీ ప్రతిపాదించారు.

సోవియెట్ యూనియన్ సూచించిన కార్యదర్శి త్రయ ప్రతిపాదనను ప్రస్తావించి జనరల్ అసెంబ్లీలో అది ఆరాటమేకానికి, ప్రపంచంభవకు రాతియుడమే కాక, సమితి పట్ల విశ్వాసాన్ని కూడా నశింపచేస్తుందని శ్రీ కెన్నెడీ అన్నారు.

జర్మనీ సమస్యను గూర్చి మాట్లాడుతూ హేతుబద్ధంగాను, చట్టబద్ధంలోను వ్యవహరించినట్లయితే బెర్లిన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం క్రాగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ కెన్నెడీ అన్నారు. అమెరికా యీ విషయంలో ఎట్టి మార్పులకుగాని లొంగని మొండి విధానాన్ని అనుసరించడం లేదని ఆయన అన్నారు.

పంజాబీ సమస్య పరిష్కారప్రతిపాదన

విశదీకరణ కోరడానికి ఢిల్లీకి శ్రీ గుర్నాంసింగ్ పయనం

అమృతసర్, సెప్టెంబర్ 25:— పంజాబ్ సమస్య పరిష్కార ప్రతిపాదనతో నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చిన, అకాలీ నలహాదారు శ్రీ గుర్నాంసింగ్, ఈ ప్రతిపాదనకు సంబంధించిన కొన్ని వివరాలను మళ్ళీ విశదంగా తెలుసుకొనడం కొరకు నేటి మధ్యాహ్నమే తిరిగి ఢిల్లీకి వెళ్ళారు.

అకాలీదళ్ కార్యవర్గం నేటి ఉదయం ఈ ప్రతిపాదనను రెండుగంటలకు పైగా చర్చించింది.

గత శనివారంనాడు కొందరు మధ్యవర్తులు, హోంమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకున్న సందర్భంలో ఈ ప్రతిపాదన ముసాయిదా తయారు చేయబడింది.

భారత ప్రభుత్వం ఏర్పాటు చేయగలన్న ఉన్నతాధికారసంఘం సభ్యులను గురించి, పరిశీలనను గురించి శ్రీ గుర్నాంసింగ్ విశదీకరణ కోరగలరని తెలుస్తున్నది.

అల్జీర్స్‌లో దౌర్జన్య ప్రజ్వలన

ఐదుగురి మృతి

అల్జీర్స్, సెప్టెంబరు 25:— అల్జీర్స్, బోన్, ఓరన్‌లలో నిన్న దౌర్జన్య వాదులు జరిపిన ముష్టాదుల ఫలితంగా కనీసం ఐదుగురు మరణించి, ఇద్దరు గాయపడి వుంటారు.

నిహతులైనవారిలో ఇద్దరు యూరోపియనులు. వీరిలో ఒకరు కమాండర్ రెనిప్రెరెట్.

ఓరన్‌లో నిన్న ప్రాతఃకాలం ప్రొంచి బలాత్ జరిగిన సంఘర్షణలో అల్జీరియన్ జాతీయ విమోచనోద్యమం నాయకులు యిద్దరు నిహతులైనారు. ఇద్దరు ప్రొంచి సైనికులు గాయపడ్డారు.

అల్జీరియా ఫ్రాన్సుదే అని నినాదాలు చేస్తూ యూరోపియనులు ప్రదర్శనలు జరిపి నందుకు కినుక వహించిన అల్జీరియనులు బాబ్—ఎల్—ఒస్ట్ ప్రాంతములో అల్జీరియన్ జాతీయ నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

వర్మదానదికి మళ్ళీ పొంగు

ఇండోర్, సెప్టెంబర్ 25:— గత 24 గంటలలో కుంభవృష్టి ఫలితంగా నర్మదానది తిరిగి పొంగుతూ వున్నది. ఇండోర్‌లో నుండి ప్రవహించే సరస్వతి నది కూడా పొంగాలు. బొంబాయి—ఆగ్రా రహదారిలోని కాల్‌ఘట్ వంతెనకు ఒక ఆడుగు క్రిందగా మాత్రమే నర్మద ప్రవహిస్తున్నట్టు వార్తలు తెలుపుతున్నవి.



ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరుల బోర్డు తొలి సమావేశంలో హైదరాబాద్‌లో 22 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడినప్పటి చిత్రం

'కాంగ్రెస్ విధానంలో విశ్వాసం లేనిదే విరాళాలు ఇవ్వకండి'

ఎన్నికల నిధి సేకరణ విషయంలో ధనికులకు శ్రీజవాహర్‌లాల్ నెహ్రూ సలహా

కాంగ్రెసు ఆదర్శాలలో, లక్ష్యాలలో విశ్వాసంలేని పక్షంలో కాంగ్రెస్ ఎన్నికల నిధికి విరాళాలు ఇవ్వవద్దని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ పెద్ద పెద్ద ధనవంతులకు సలహా ఇచ్చారు.

కాన్పూరు, సెప్టెంబరు 25:— నేడిక్కడ తాను ప్రసంగించిన అనేక సభలలో తనకు బహూకరించిన విరాళాల విషయం ప్రస్తావించి ఆయన విరాళాలు వసూలు చేయటం తప్పు కాదని, ఇలా వసూలు చేయటంలో తాను కొంత సిగ్గుపడుతున్నట్లు నిర్మొహమాటంగా చెప్పుతున్నానని అన్నారు.

కాన్పూర్ 'ఉప్రా' సంఘం రజతోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ తనకు బహూకరించిన రు 51 వేల వర్సు విషయం ప్రస్తావించి ఇలా అన్నారు:

"ఈ విరాళాలు సేకరించటం నాకు ఇష్టం లేదు. మీరు నాకు ఈ ధనం ఇస్తే నేను దానిని తపాలా కార్యాలయంవలె స్వీకరించి తిరిగి కాంగ్రెస్‌కు అందిస్తుంటాను. కాని నాకు ఇది ఇష్టం లేదు. ప్రధానమంత్రిగా ఈధనం స్వీకరించటం ఎంతవరకు సమంజసమో నాకు తెలియదు. రాజకీయ కార్యకలాపాలతో కనిమిత్తం లేకుండా వరద సహాయనిధి, స్త్రీల బాలబాలికల సముద్ధరణ నిధి నాకు ఉన్నవి. అది వేరే విషయం."

ఎన్నికల సమయంలో కొంతమంది ధనవంతులు వివిధ రాజకీయ పక్షాలకు విరాళాలు ఇచ్చారని చెపుతూ ఆయన ఇలా పేర్కొన్నారు: 'కొంత మంది ధనవంతులు కాంగ్రెసుకు, ఇతర రాజకీయ పార్టీలకు కూడ విరాళాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు విన్నాను. నారు ఆవని ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావటంలేదు. దీని అర్థం ఏమిటి? ఈవిషయంలో వారికి ఎంతో ఆలోచనలు లేవనిగాని లేక ఎవరు ముందుకు వచ్చినా తమ ప్రయోజనాలను సురక్షితంచేసుకొన గోరుతున్నారని గాని లేక భయంచేతనో ఏదో వత్తిడి మూలంగానో వారు ఈధనం ఇస్తున్నారనిగాని దీనిని అర్థం చేసికోవాలి.

"ధనవంతుడైన ఏవ్యక్తి అయినా కాంగ్రెసుకు, మరొక రెండు మూడు పార్టీలకు కూడ విరాళాలు ఇస్తే అతనికి కాంగ్రెసుతో గానీ, దాని ఆశయాలలోగానీ, సూత్రాలలోగాని, కార్యక్రమంలోగానీ విశ్వాసం లేదని ఈచర్య స్పష్టం చేస్తున్నదని నేను బాహాటంగా చెప్తున్నాను. కాంగ్రెసు చేసే ప్రతినిధిలోను ఇలాంటివారికి నూటికి నూరు పాళ్లు విశ్వాసం ఉండాలని నేనుకోరటంలేదు. కాని కనీసం కాంగ్రెసు విశ్వసించే మూల విషయాలలో నైనా వారికి విశ్వాసం ఉండాలి."

హరీం ముస్లిం కళాశాలలో విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ కూడ శ్రీ నెహ్రూ ఇదే విధమైన ప్రసంగం చేశారు. ఆ సమావేశంలో తోళ్ల వర్తకులు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల నిధికిగాను ప్రధానికి రు 25 వేలు సమర్పించారు.

శ్రీ నెహ్రూ ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ కొందరు ధనవంతులు అన్ని పార్టీలను పోషించగోరుతున్నారనీ, వారు ఆలా చేస్తే ఎవరు అభ్యంతరం పొంద నవసరంలేదని, అయితే ఇలాంటివారి నుంచి విరాళాలు స్వీకరించటం కాంగ్రెసుకు సమంజసం కాదని అన్నారు.

"కాంగ్రెసు విధానాన్ని, లక్ష్యాలను విశ్వసించని వారివద్దనుంచి ధనం తీసికొనటం కాంగ్రెసుకు సమంజసం కాదు. తమ ధనం తీసికొనటంద్వారా కాంగ్రెసు తమకు మొహమోటపడి ఉండాలని మాత్రమే వారి కోరిక.

"ఇలాంటి ధనవంతులకు నేను ఇష్టగరిగిన సలహా ఏమిటి? ఇలాంటివారు తమకు నచ్చిన పార్టీనే కొరుకోవాలని, మామీద వారికి ఇష్టంలేకపోతే మమ్ములను వదిలివేయాలని మాత్రమే వారికి నేను చెప్పగలను.

"వారు తమ విరాళాలను ప్రతివారికి పంచిపెట్టటంద్వారా రాజకీయ రంగాన్ని గందరగోళం చేయటం మాకు ఇష్టంలేదు. చిన్నచిన్నవారు ఇచ్చే విరాళాలు మాకువలు, సేముచిన్నవాళ్లం.,,

విరాళాలు సంపాదించటంకోసం పెద్దపెద్ద నారివద్దకు వెళ్లటానికి తాను బిడియపడుతున్నానని శ్రీ నెహ్రూ మరొకసభలో అన్నారు.

(ప్రజల హర్షధ్వానాల మధ్య ఆయన ఎలా చెప్పారు: 'పెద్ద విషయాలకు గాని చిన్నవిషయాలకుగాని నేను విరాళాలకోసం పెద్దపెద్దవారి వద్దకు వెళ్లను.'

ఇలా అందరకు విరాళాలు ఇవ్వటం అనేక ఆపోహలు కలిగించవచ్చు అని కూడ ప్రధాని అన్నారు.

(కాంగ్రెసు పార్టీకి, స్వతంత్రపార్టీకి కూడా ఎన్నికల నిధికి విరాళం ఇవ్వాలని 'తాతా' సంస్థ డైరెక్టర్ల బోర్డు ఇటీవల నిర్ణయించిన విషయం మా పాఠకులకు తెలిసినదే.)

శ్రీ కొత్తరఘురామయ్యకు, శ్రీ కాళేశ్వరరావుకు కాంగ్రెస్ టిక్కెట్లు

పెదకూరపాడు, విజయవాడలనుంచి పోటీ చేయడానికి

హైదరాబాద్, సెప్టెంబరు 25:— గుంటూరు జిల్లాలోని పెద్దకూరపాటునియోజకవర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి పోటీ చేయడానికి రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు కాంగ్రెస్ టిక్కెట్టు కేటాయించినట్టు తెలుస్తున్నది. అసెంబ్లీ, లోక సభలలో పోటీకి శ్రీ రఘురామయ్య దరఖాస్తు పెట్టుకున్న విషయం మా పాఠకులకు విదితమే. విజయవాడ (దక్షిణ) నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు గారిని నిర్ణయించినట్టు కూడా తెలుస్తున్నది.

పంజాబీసుబాపై రాజీ ప్రతిపాదనలు

శ్రీ తారాసింగ్ నిరశన దీక్ష విరమించడానికి వీలున్నదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబర్ 25:— శనివారంనాడు తాను అకాలీదళం రాయబారులతో జరిపిన చర్చలలో వచ్చిన ప్రతిపాదనలు అకాలీదళం దృక్పథంతోచూచినాదాలా సమంజసమైనవే అని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేటి ఉదయం ఇక్కడ చెప్పారు.

ఆ ప్రతిపాదనలు ప్రాథమికమైనవి మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష విరమించటం సాధ్యం కావచ్చునని తాను భావిస్తున్నట్లు శ్రీ శాస్త్రి ఇక్కడినుంచి విమానంలో ఢిల్లీ బయలుదేరే ముందు విలేకరులకు తెలియజేశారు.

తుది నిర్ణయం జరిగేవరకు ఈ ప్రతిపాదనలు రహస్యమైనవిగా ఉండాలని, అందుచేత తాను వాటిని వెల్లడించబోవలదని ఆయన చెప్పారు.

ఔషధకర్మాగార నిర్మాణానికి నిపుణులు

త్వరలో నేరష్యా నుంచి హైదరాబాద్‌కు రానున్నట్టు ప్రాజెక్టు నిర్వహణాధికారి ప్రకటన

127 మంది భారతీయులకు రష్యాలో సాంకేతిక శిక్షణకు ఏర్పాట్లు

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 25:— సింథటిక్ ఔషధ కర్మాగారం, దానికి సంబంధించిన ఇతరయంత్రాంగాన్ని నెలకొల్పడానికిగాను వందమంది సాంకేతిక ప్రవీణులతో కూడిన రష్యన్ బృందం త్వరలోనే హైదరాబాద్ రానున్నది.

హైదరాబాద్‌కు ఆరుమెళ్ళ దూరంలో వున్న సనత్ నగర్‌లో యీ కర్మాగారాన్ని నెలకొల్పుతారు. సోవియెట్ ప్రభుత్వ సహాయంతో భారత ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుంది.

కర్మాగారస్థాపనకు అవసరమయ్యే మొత్తం పెట్టుబడి 8 కోట్ల 50 లక్షల రూపాయలలోను సోవియెట్ ప్రభుత్వం 25 మిలియన్ల రూబుల్సును యంత్రాలు, పరికరాలతరహా రూపంలో అప్పుగా యిస్తుంది. పోగా, భారత ప్రభుత్వం ఫ్యాక్టరీనిర్మాణానికి కర్మాగారస్థాపనకు 3 కోట్ల 8 లక్షల రూపాయలు ఫ్యాక్టరీకి అవసరమైన యంత్రాలు, తదితర పరికరాలక్రింద మరొక 120 లక్షల రూపాయలు ఖర్చుపెడుతుంది.

1964 మధ్య కాలంనాటికి ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభిస్తుంది. అన్ని రకాల పల్స్ మందులు క్షయవ్యాధి విరోధకఔషధాలు విటమిన్లు, వీటికి అవసరమైన అనుబంధ ద్రవ్యాలు ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతాయి.

ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ కె. వి. శ్రీనివాసన్ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సోవియెట్ నిపుణుల బృందాలు ఆరేసి నెలల చొప్పున ఇక్కడ ఉండి ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి అయేవరకు పనిచేస్తాయని అన్నారు.

ఇదే సమయంలో కెమికల్ ఇంజనీరింగ్‌లో భారత సాంకేతికులకు రష్యాలో తర్ఫీదు ఇవ్వడానికి కూడా ఏర్పాట్లుచెయ్యబడతాయని ఆయన వివరించారు. ప్రారంభంలో 127 మంది భారతీయ సాంకేతికులను రష్యా పంపడం జరుగుతుంది. వీరిపు ఒక సంవత్సరంపాటు అక్కడ ఉండి శిక్షణ పొందుతారు. ఫ్యాక్టరీ స్థలాన్ని పరిశీలించడానికిగాను చీఫ్ కెమికల్ ఇంజనీర్ శ్రీ వాలాచెన్ నాయకత్వం క్రింద, సోవియెట్ నిపుణులు కొందరు అక్టోబర్ 10 వ తేదీన హైదరాబాద్ రానున్నారని, ప్రాజెక్టు వివరాలకు సంబంధించిన రిపోర్టుపై భారత అధికారులతో వారు చర్చలు జరుపుతారని కూడా శ్రీ శ్రీనివాసన్ ఈ సందర్భంలో వెల్లడించారు.

ఇరవైమూడు సంవత్సరాలతో కూడిన ప్రాజెక్టు తొలినివేదిక భారతప్రభుత్వానికి ఇటీవలనే అందజేయబడింది. సోవియెట్ నిపుణులు ఇక్కడికి వచ్చిన తర్వాత వారితో చర్చలు జరిపి దాన్ని స్థిరీకరించడం జరుగుతుంది.

ప్రాజెక్టు నివేదికను పరిశీలించిన అనంతరం కర్మాగార నిర్మాణానికి సంబంధించిన డిజైనులు, తదితర వివరాలు రూపొందించబడతాయి. ఆతర్వాత కర్మాగారం నిర్మాణం, స్థాపనకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించబడుతుంది.

గతవారం తమ ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ ప్రాజెక్టు విషయంపై సోవియెట్ నిపుణులతో ప్రాథమిక చర్చలు జరిపిని, వచ్చేనెలలో, సోవియెట్ నిపుణులు హైదరాబాద్ వచ్చిన తర్వాత ఈ చర్చలు తిరిగి కొనసాగుతాయని శ్రీ శ్రీనివాసన్ అన్నారు.

కొత్త నియోజకవర్గాల ఓటర్ల జాబితా

హైదరాబాద్, సెప్టెంబరు 25:— అసెంబ్లీ ద్వినభ్య నియోజకవర్గాల విభజన ఫలితంగా ఏర్పడిన ఈ దిగువ 20 నియోజక వర్గాల ఓటర్ల జాబితాలుసోమవారం 1961 సెప్టెంబర్ 20 వ తేదీన ప్రకటించబడింది.

1. ఎల్లవరం 2. రాజోలు, 3. నాగరళ్ల, 4. కొవ్వూరు, 5. గొపాలపురం, 6. ముదివే, 7. గుడివాడ, 8. గుడూరు, 9. మాచెర్ల, 10. కావ్వూరు, 11. బుంచెర్లకృపాలెం, 12. నూజెళ్ల, 13. సూర్యారావుపేట, 14. కదిరి, 15. నల్లమాడ, 16. హైదరాబాద్ (తూర్పు), 17. జూబిలీహిల్స్, 18. భద్రాచలం, 19. పెద్దవూరు, 20. దేవరకొండ.

ఈ జాబితా విషయంలో నోటర్లకు అభ్యంతరాలేవైనా ఉంటే 1961 అక్టోబర్ 20 వ తేదీలోపుగా తెలుపుకోవాలి.

వార్తాపత్రికల ధర, పుటల నిర్ణయ ఉత్తర్వు రద్దు

చట్టవిరుద్ధమనీ, చెల్లనేరదనీ సుప్రీంకోర్టు తీర్పు

ఢిల్లీ, సెప్టెంబరు 25:— దినపత్రికల పుటలను బట్టి ధరను నిర్ణయించే 1960 షెడ్యూలు ఉత్తర్వు చట్టవిరుద్ధమనీ, చెల్లనేరదనీ సుప్రీంకోర్టు ఇవాళ ప్రకటించింది.

ప్రభుత్వ ఉత్తర్వు చెల్లనేరదని పూనాలోని నకల్ పత్రికలు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు అంగీకరించింది.

వార్తాపత్రికల పుటల సంఖ్యనుబట్టి ధరను నిర్ణయించడానికి ఈ ఉత్తర్వును ప్రభుత్వం జారీచేసింది.

వార్తాపత్రికల ధరను పుటలను బట్టి నిర్ణయించే 1960 షెడ్యూలు ఉత్తర్వు వార్తాపత్రికల (ధర, పుటల) చట్టం చట్టవిరుద్ధమనీ చెల్లనేరదనీ, సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి ఇవాళ ప్రకటించింది.

కోర్టు ఏకగ్రీవంగా ఈ నిర్ణయం చేసింది. న్యాయమూర్తి (శ్రీ జె. ఆర్. ముధోల్‌కర్ కోర్టు నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రజాస్వామ్య రాజ్యాంగం ప్రకారం వాక్‌స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం కాపాడటం అతి ముఖ్యమనీ, ప్రెస్ కమీషను సిఫారసులపై ఈ చట్టం రూపొందిన బడినా, ఈ చట్టంవల్ల వార్తాపత్రికలవర్క్యులేషనుకు ప్రత్యక్షంగా దెబ్బ తగులుతుందనీ, తద్వారా ప్రజాభిప్రాయాన్ని రూపొందించడానికి పత్రికలకు ఉన్న పొక్కుకు భంగం కలుగుతుందనీ, ఈ చట్టం ప్రజాస్వామ్యానికే ప్రమాదం తెచ్చిపెట్టగలదనీ, సుప్రీంకోర్టు ప్రకటించింది.

పూనాలోని నకల్ పత్రికలు, తదితర పత్రికలు పెట్టుకున్న రిట్ పిటిషనును కోర్టు అంగీకరించింది.

పత్రికా స్వాతంత్ర్యానికి ఈ చట్టం భంగం కలిగించినదని, అందుచేత రాజ్యంగంలోని 19(1)

(మిగతా 2 వ పేజీలో)

బాటూజీ....



"దాహం వేస్తోందా మూతలు వుండని ఈ నూతులోని నీళ్ళు త్రాగకూడదు—ఆ నీళ్ళలో రేడియో ధార్మికశక్తి చేరివుండవచ్చు!"

Ad.no.AP-35-TEL

ఎప్పుడూ

ఏపకొలైట్
ప్లాస్టిక్
ఎమల్షన్ పెయింట్

- సొగసైన ముగింపు
- ఒక గంటలో ఆరిపోవును
- కడుగ దగినది
- పెయింటుచేసిన తరువాత వాసనవుండదు.
- ఎన్నుకొనుటకు 39 గాఢమైన మరియు కాంతియైన లేతరంగులలో గలదు.

కావలసిందంతా... ఏ ఉపరితలానైనా పెయింట్ చేయుటకు కావలసిన ఏపియన్ పెయింట్స్



పంపిణీదారు: ఇండియన్ పెయింట్ ఎసోసియేషన్

సంగ్రహ ప్రకటనలు

కారు అమ్మకము

మోడల్ 1952 కెపాసిటీ ఫైవ్ సీటర్ మంచి కండిషనులో ఉన్నది. వివరములకు
ఎ. సుబ్బరాయ శాస్త్రి,
అడ్వకేటు, పెద్దాపురం.

కావలెను

విజయవాడలో అనేక దానములను ఒకసంస్థకు అనుబంధంగల ట్రస్టును ఆటోమొబైల్ మేకు నిమ్మని కావలెను. వివరములకు చాక్సు నం. 1107 కేర్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3

ఏజంట్లు కావలెను

మరా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫర్‌సెట్ మరియు ట్రైసైకిల్ కేటలాగ్‌లను ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
NATHAN & Co., Tiruchirapalli-8

మరా వద్ద తయారుచేయబడు నాణ్యమైన సిఫ్ స్కా ద్రాండు చికోరీ పొడిని ఆర్డర్లను బుక్ చేయుటకు జిల్లాలవారిగ ఆంధ్రదేశ మంతటా ఏజంట్లు కావలెను. వివరములకు :
ది సౌత్ ఇండియా ఫుడ్‌స్టఫ్ సప్లయింగ్ కంపెనీ,
474, జగన్నాధం వీధి, విజయవాడ 1.
(హెచ్. ఓ. సాతాళ్).

పుస్తకములు

వారిశ్రామిక వేత్తలు—300 జపనీస్ గృహ పరిశ్రమలు పుస్తకం చదువండి. రు. 10/—
K. MANUBHAI CO.
ANAND (KD)

గ్రంథములు

వాస్తు కళాప్రపూర్ణ, దైవజ్ఞ పోతుకూచి వెంకటేశ్వర శాస్త్రిగారి గ్రంథములు:
1. 'వాస్తువిద్యా మహోదధి'
(సంపూర్ణ వివరణ వాస్తుశాస్త్ర సూత్రములు)
డెమ్మీ సైజు—ఫుల్ క్లాత్ బైండు
వెల: రు. 10—00.
2. 'జాతక చంద్రిక'
(సమగ్రాంధ్ర వ్యాఖ్యానము) డెమ్మీ సైజు—ఫుల్ క్లాత్ బైండు వెల: రు. 10—00.
సుముఖులు: మూర్తి బ్రదర్సు, గాంధిచౌక్, తెనాలి.

పెండరు నోటీసు

ముట్లూరు పంచాయతీ

ఈ దిగువ వివరించిన పని చేయుటకు ది. 5—10—61 మధ్యాహ్నము 12 గం. వరకు సీలుచేసిన పెండర్లు ఈ దిగువ పంతకము చెసినవారిచే తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 2 గం. లకు పెండర్లు తెరువబడును. పేరములు పంచాయతీ ఆఫీసులో పనిచేయుకాలమున తెలుసుకొనవచ్చును.
పెయిన్‌బజారు రిపేరు చేయుట.
ఎస్టిమేట్ రు. 1800 డిపాజిట్ రు. 90
ఎ. అనంతకృష్ణశర్మ, బి. కాం.,
ముట్లూరు పంచాయితీ.

ప్రకటన

మదనపల్లి ప్రవిన్షియల్ డిస్ట్రిక్టు మునసిఫ్ వారి కోర్టులో I. P. 3/1961
పిటిషనర్—చెక్ పాలమండ శెట్టిగుంట వద్దిరెడ్డి వెంకటరెడ్డి పుత్రుడు—వైదిరెడ్డి మల్లికార్జునరెడ్డి వద్దిర.
పబ్లిక్ నోటీసు.
పై నెంబరులోని పిటిషనర్లు Provincial Insolvency act V of 1920 ప్రకారం Insolvents Declare చేయవలసిని పై వెం. దావాలు చేసిఉన్నారు. ఇందుగురించి ఎవరికి ఏమాట ఆక్షేపణలు ఉండినప్పటికీ, 23.10.61 తేదిన పై కోర్టులో 11 గంటలకు హాజరై కోర్టువారికి తెలియచరుపకోవలెను.
మదనపల్లి, ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి,
16—9—61. పిటిషనరు వకీలు.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

లండన్, సెప్టెంబరు 25:—
మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం అందోళన కరంగానే ఉన్నదని, పరిస్థితి పరి క్షీణిస్తున్నదని వేడు ఉదయం వైద్యులు ప్రకటించారు. నిరశన దీక్ష ప్రారంభించి నేటికి 42 రోజులైంది.

ప్రధానికి కాన్పూరు ప్రజల విరాళం

2.50 లక్షల రూపాయల పర్సు బహూకరణ

కాన్పూరు, సెప్టెంబరు 25:—
ప్రధాని నెహ్రూకు 2.50 లక్షల రూపాయల పర్సులను కాన్పూరు ప్రజలు బహూకరించారు. విరాళాలు ఇచ్చినవారి పేర్లు:

కాన్పూరు మిల్లు యజమానులు:	1,00,000—
పిటి కాంగ్రెసు కమిటీ:	65,000—
కాన్పూరు కప్రా కమిటీ:	51,000—
చర్మములు, తోళ్ళు వ్యాపారులు:	29,000—
ఉల్లకాంగ్రెసు కమిటీలు:	15,700—
ధ్యా వ్యాపారులు:	7,000—

ఇందులో ఎక్కువభాగం విరాళాలు ఇంటింటికీ దర్జనమూలుచేసినవి.

తీక్షణనామ సంవత్సర

భాద్రపద కృష్ణ విదియ
1961 సెప్టెంబరు 26, మంగళవారం
కృష్ణ నిమి ల. 11—11 వరకు
ఆర్ద్ర తె. 3—23
వర్జ్యం రా. 11—36 నుండి 1—05 వరకు

ఆంధ్రపత్రిక
1961 సెప్టెంబర్ 26, మంగళవారం

విశాలదృష్టి

బెంగుళూరులో దక్షిణప్రాంతీయ మండలి సమావేశానికి అధ్యక్షతి వహిస్తూ భారత దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూరు శాస్త్రి వివిధ రాష్ట్రాల మధ్య తలయెత్తే తగాదాలను సమరస భావంతో పరిష్కరించుకో చలసిన ఆవశ్యకతను గురించి హెచ్చరిక చేశారు.

ఏ రాష్ట్రానికి చెందినవారైనా అంతా భారతమాత బిడ్డలే, భారత దేశ పౌరులే. ఈ మహనీయాను బంధం ఏమరికుండా పరస్పరం ప్రేమించుకోడం నేర్చుకున్నప్పుడు, వివాదాలు సామరస్యంతో చక్కదిద్దుకోడం ఏమంత కష్టమైన పనిగాదు. దురదృష్టవశాత్తూ ఈ విశాలదృష్టి లోపించినప్పుడే, తగవులు విషమ సమస్యలుగా పరిణమించి ఎల్లరినీ చీకాకుపరుస్తూ వుంటాయి.

రాష్ట్ర విభగం భాషా ప్రాతిపదికపై ఏర్పడినప్పుడు, ప్రతి భాషారాష్ట్రంలోనూ ఇతర భాషలు, మాట్లాడేవారు కూడా కొందరుండక తప్పదు. ఈ అల్ప సంఖ్యాకుల మాతృ భాషాభిమానాన్ని గౌరవించి వారికి కూడా సముచిత సౌకర్యాలు కల్పించ నేర్చినదే అదర్శ ప్రాయమైన భాషారాష్ట్ర మని పించుకుంటుంది. అధిక సంఖ్యాకులు తమకు లభించిన ఆధిక్యావేశంలో మైమరచి అల్ప సంఖ్యాకుల గొడ్డే పట్టించుకోక పోవడం భాషాదేవతపట్ల మహాపచారం చెయ్యడమే.

అన్నిభాషల సమగ్ర వికాసం కోసమే భాషా ప్రయుక్తరాష్ట్రాల నేర్పరచుకున్నాము. ఆధిక సంఖ్యాకుల భాషకు ఎంతటి ఆదరణ లభిస్తుందో, అల్ప సంఖ్యాకుల భాషలకుకూడా సమరిక మైన ఆదరాభిమానాలు తప్పక సమకూడాలి. ఇందుకు విరుద్ధమైన విధానాలు సంకుచిత దృష్టిని నిరూపిస్తాయి.

ఇంచుక స్థిమితచిత్తంతో పరిశీలించవలెనేగాని, ఇందలి వైపరీత్యం గుర్తించడం అత్యంత సులభమే. మన దక్షిణ ప్రాంతీయమండలి ఈ వైషమ్యాన్ని సవరించగోరి, లోగడనే విశాలదృష్టితో కొన్ని నిర్ణయాలుచేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులీ నిర్ణయాలను మెచ్చుకొని కొలది మార్పులతో తాముకూడా వానిపై ఆమోదముద్ర వేశారు. సర్వత్రా ఇవి చక్కగా అమలు జరిగేటట్లు చూడడమే ఇక తరువాత జరగవలసిన పని.

భాషా అల్ప సంఖ్యాకుల కమిషనర్ అనే ఉద్యోగి నియామకం అందుకోసం జరిగినదే. కాని, వివిధ రాష్ట్రాలలో ఈతని కార్య నిర్వహణకు తగిన సౌకర్యాలింకనూ ఒనగూడినట్లు కనిపించదు. ఇతనికి సహాయభూతంగా కొంతమంది అసిస్టెంటు కమిషనర్లను నైతిం నియమించబోతున్నట్లు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు. రాష్ట్రప్రభుత్వాలు ఈ నదుద్యమానికి త్వరితగతిన శ్రద్ధగా చేయూతనిచ్చినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం.

సెప్టెంబర్ 26 తేదీ నుంచి గుంటూరు జిల్లా బస్సు సర్వీసు జాతీయకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 25:—
గుంటూరు జిల్లాలో బస్సుల జాతీయకరణ పథకంలో మొదటి మూడు దశలు సెప్టెంబరు 26 నుంచి అమలులోకి వస్తాయి.
(సెప్టెంబరు 22 వ తేదీ "ఆంధ్రప్రభ" సంచికలో సెప్టెంబరు 26 కు బదులు పొరపాటున 21 అని ప్రచురింపబడింది. ఈ సవరణను పాఠకులు గమనించ గోరుతున్నాము.)

ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ అసోసియేషన్‌వారు ఒక సంవత్సర కాలంపాటు 1961 నవంబరునుండి స్వల్పకాల హోమియోపతి అధ్యయన తరగతులు నిర్వహించడానికి నిశ్చయించారు. ఇతర వివరాలు హైదరాబాద్, ట్రూప్ బజారులో గల సంఘ కార్యాలయంనుంచి పొందవచ్చును.

ఆయుధ విసర్జన:

కంట్రోలు సంఘానికి ముగ్గురు ప్రతినిధులు

ప్రాక్‌పశ్చిమ, తటస్థ రాజ్యాలవారు సారథ్యం వహించాలని రష్యా సూచన

మాస్కో, సెప్టెంబరు, 26:—
అంతర్జాతీయ ఆయుధ విసర్జన కంట్రోలు సంస్థ కంట్రోలు సంఘానికి ప్రాక్, పశ్చిమ, తటస్థదేశాల ప్రతినిధులు ముగ్గురు అధ్యర్యం వహించాలని రష్యా నిన్నరాత్రి ప్రకటించింది.

కంట్రోలు సంస్థలో ఆయుధ విసర్జన ఒప్పుందంపైన సంతకాలు చేసే అన్ని రాజ్యాలు సభ్యత్వం కలిగివుండాలనికూడా రష్యా సూచించింది.

రష్యా—అమెరికా ఆయుధ విసర్జన సంభాషణలపైన-తయారుచేయబడిన ఒక నివేదికలో రష్యా చైఖరి వివరించ బడినట్లు సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. ఈ నివేదికను సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడైన శ్రీ మోంగీ స్లీమ్ (టునీసియా) కు అందజేశారు.

జనరల్ అసెంబ్లీలో ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రసంగించవలసిన సమయాన రష్యా ఈ ప్రతిపాదన చేసింది. సంపూర్ణ, సమగ్ర ఆయుధ విసర్జనకు అమెరికా నూతన పథకాన్ని ఒకదానిని ప్రెసిడెంట్ కెన్నెడీ సూచించ గలరని భావిస్తున్నారు.

ప్రపంచంలోని అన్నిరాజ్యాల ఆయుధ సంపదనైన తన సొత్తానాన్ని ధ్వంసాలు చేసుకోవాలని పశ్చిమరాజ్యాలు వాదిస్తున్నాయనీ, వీనిని సోవియట్ యూనియన్ గట్టిగా ప్రతిఘటిస్తున్నదని సోవియట్ యూనియన్ నివేదికలో తెలియజేయబడింది.

రష్యా, అమెరికాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులకు రష్యా విశేష ప్రాధాన్యాన్నిస్తున్నదనీ వాలుగు దదు సంవత్సరాలలో సంపూర్ణనమగ్ర ఆయుధ విసర్జనను సాధించాలని రష్యా సూచించిందనీ ఆ నివేదికలో ఉన్నది.

ఆయుధ విసర్జన అమలుకైనేనా, ఆయుధ విసర్జన అమలు జరుగుతున్న ఏ ఘట్టంలోనైనా వివిధ రాజ్యాల ఆయుధ సంపదనైన కూడా కంట్రోలు ఏర్పాటు జరగాలనే ప్రతిపాదనను, ఆయుధ విసర్జనకు మార్గదర్శి కంకుతగ్గ సూత్రాలనువిరిస్తూ చేయబడినదస్యా—అమెరికా సంయుక్త ప్రకటనలుంచి తొలగించడానికి అమెరికా సమ్మతించిందని కూడా ఇందులో ఉన్నది.

ఆయుధ విసర్జనపైన ఖచ్చితమయిన అంతర్జాతీయ కంట్రోలుఅమలుకు రష్యా సుముఖంగా ఉన్నదనీ, గట్టి కంట్రోలుతో అమలు జరుగని ఆయుధ విసర్జన చర్యలకు రష్యా ఏనాడూ సమ్మతించబోదని ఈనివేదికలో స్పష్టం చేయబడింది.

ఆయుధ విసర్జనపైన గట్టి కంట్రోలు పుండాలని, సోవియట్ యూనియన్ వాదిస్తున్న స్పటికే ఆయుధాలపైన సరంట్రోలునుఅది గట్టిగా వ్యతిరేకిస్తున్నదని ఈ నివేదిక వివరిస్తున్నది.

మొత్తంమీద ఆయుధ విసర్జన అంతాను, ఆయుధ విసర్జన చర్యలు ఒక్కొక్కటి గాను, మొదటినుండి చివరి వరకు గట్టి కంట్రోలుకు లోబడి అమలు జరుగాలని సోవియట్ యూనియన్ కోరుతున్నట్లు, ఈ నివేదిక తెలియజేస్తున్నది.

పత్రికల ధరలు

(1 వ పేజీ తరువాయి)

అచ్చికల్ కలుగజేసిన వాక్ స్వాతంత్ర్యం పత్రికా స్వాతంత్ర్యం ఈ పట్టాలపట్ల పెనుతలంపులు కోర్చి ప్రకటించింది.

నకిలీ పత్రికా పేజీలు ఇరుపురు దాఖలు చేసిన రిట్‌పిటిషన్లుకూడా ఉన్నాయి. ఈ చట్టం చెల్లదని పేరు అర్జీలలో పేర్కొన్నారు.

భారత్‌ప్రభుత్వ చర్యను సమర్థించే కొన్ని పార్టీలు కూడా ఉన్నాయి. చట్టం ఉత్తర్వు చెల్లుతుందని ఈ పార్టీలు ఈ దావాలో కలుగజేసుకున్నాయి.

ధరను బట్టి స్థలం నిర్ణయం, అనుబంధ సంచికల సంఖ్య, చట్టంలోని మూడవ షెడ్యూలు ప్రకారం పత్రికల ప్రచురణ, అమ్మకం, నిషేధిస్తూ, ఉత్తర్వు జారీ చేయటంలో, ఆర్డర్ షెడ్యూలు స్థలం నిర్ణయం, మొదలగు అధికారములు ఈ చట్టరవల్ల ప్రభుత్వానికి కలుగుతాయి. ఈ చటాన్ని గాని, ఉత్తర్వు గాని, ఉల్లంఘిస్తే, జరిమానా విధించడానికికూడా అవకాశం ఉంది.

ఈ చట్టం ఉత్తర్వు పత్రికా స్వాతంత్ర్యానికి భంగం కలుగజేస్తాయనీ, అందుచేత ఇది రాజ్యాంగానికి విరుద్ధమనీ, పిటిషనర పత్రికల సర్క్యులేషన్ దెబ్బతింటుందనీ, పిటిషన్‌లో ఆర్డీదారులు వివరించారు.

ఆస్లో, సెప్టెంబరు 24:—
నార్వేలోని మిత్రరాజ్య సమితి సంఘం యిటీవల విమాన ప్రమాదంలో మరణించిన శ్రీ హామర్‌షెల్డ్ సంస్మృతి చిహ్నంగా అంతర్జాతీయ సహకారానికి కృషిచేసే సంస్థను ఏర్పాటు చేసింది.

ఇండియా - నేపాల్ స్నేహసంబంధాలు

డాక్టర్ తులసిగిరి రేడియో ఇంటర్వ్యూ వివరాలు

ఖాట్మండూ, సెప్టెంబరు 25:—
ఇండియా-నేపాల్‌ల స్నేహసంబంధాలు ఒక అగ్రరాజ్యం, మరో చిన్నరాజ్యం మధ్యగల స్నేహసంబంధాలవలెనే కొనసాగాలని రాజమహేంద్ర ఎల్లప్పుడూ అభిలషిస్తున్నట్లు నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టరు తులసిగిరి ఇక్కడ ఒక రేడియో ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఇండియా నేపాల్ దేశాలమధ్య ఎల్లప్పుడూ స్నేహసంబాంధవ్యాలు అతిసన్నిహితంగా వున్నవని కూడా ఆయన అన్నారు.

ఇటీవల పాకిస్తాన్‌కు నేపాల్‌రాజు వెళ్లడం గురించిన ఒక ప్రశ్నకు జవాబుగా డాక్టర్ గిరి ఇలా అన్నారు: "నేపాల్ తటస్థరాజ్యం అయినా మాట నిజమే. పాకిస్తాన్ ఒక కూటమికి చెందిన రాజ్యం. నేపాల్ రాజ్యంలోని మతానికి పాకిస్తాన్‌లోని మతానికీ ఏమీ సంబంధంలేదు. అయినప్పటికీ నేపాల్ యులపట్ల పాకిస్తానీయులకు ఎంతో సద్భావం కలదు."

నేపాల్‌రాజు చైనా పర్యటనపై డాక్టర్ గిరి మాట్లాడుతూ "రాజ మహేంద్ర ఇంతవరకూ నేపాల్ దగ్గరగల అన్నిదేశాలూ పర్యటించారు. ఆయన చైనాకు వెళ్లలేదంటే ఖర్చుదు అవకాశం కలిగింది గనుక చైనా పర్యటనకు ఒప్పుకున్నారు" అన్నారు.

ఎగుమతుల ద్వారా రు. 3700 కోట్ల విదేశీ మారకద్రవ్య సంపాదన

తృతీయప్రణాళిక లక్ష్యసాధనకు విశేషకృషి అవసరమని కేంద్రమంత్రి కె. సి. రెడ్డి వివరణ

విశాఖపట్నం, సెప్టెంబరు 25:—
సముద్రంద్వారా లభించే వస్తువుల ఎగుమతికి ఉద్దేశించిన ఎగుమతుల అభివృద్ధిమండలికి కేంద్ర వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

భారతదేశపు వస్తువులను ఎగుమతి చేయటం కోసం కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇరాంటి మండలులలో ఇది 13 వది. చేపలు, చేపలజాతి, ఇతరమైన సముద్రపు వస్తువుల ఎగుమతికి ఈ మండలి కృషి చేస్తుంది. ఎగుమతులను అభివృద్ధి చేయటంకోసం తిసికొనవలసిన నిర్దిష్టమైన చర్యలను ఈ మండలి సముద్రపు ఉత్పత్తుల పరిశ్రమకు సిఫారసు చేస్తుంటుంది. చేపలువేట్టే పడవలకు యంత్రాలు అమర్చటం, చేపలపట్టే వద్దతులను అభివృద్ధిపరచటం, రేవు సౌకర్యాలు కలిపించటం, చేపల ప్రాసెసింగ్, రవాణా, మార్కెటింగ్ మొదలైనవాటిపై ఈ మండలి కృషిచేస్తుంది. ఈ పనులను కూడా ఈ మండలి చేస్తుంది.

ఈ మండలి ఇతరదేశాలలోని మార్కెట్లను పరిశీలించి, వ్యాపార బృందాలను విదేశాలకు పంపి, ప్రచారం కూడ చేస్తుంది. వస్తువుల నాణ్యాభివృద్ధికి కూడ ఇది చర్యలు గైకొంటుంది. దేశంలో అదనంగా ప్రాసెసింగ్ యూనిట్లు, చేపలపట్టే యూనిట్లు విదేశాల సహకారంతో నెలకొల్పే ప్రతిపాదనలను కూడ ఇది ప్రోత్సహిస్తుంది.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ప్రసంగిస్తూ మన ప్లానింగ్‌ను విజయవంతం చేసేనిమిత్తం ఎగుమతులను పెద్ద ఎత్తున అధికం చేయటం అవసరమని ఉద్బోధించారు. కాని వాస్తవంగా జరుగుతున్నది చూస్తే చాల విరుత్సాహం కలుగుతున్నదని,, మొత్తం ఎగుమతి వ్యాపారం రెట్టింపుకాగా దానిలో భారత దేశపు వాటా 1950 లో 2.1 శాతం ఉండగా 1960 లో 1.1 శాతానికి పడిపోయినదని ఆయన చెప్పారు. అందువేత ఈ లక్ష్యాన్ని సాధించే నిమిత్తం దేశవ్యాప్తంగా, ఉత్తత్తులవారిగా ఎగుమతుల పెంపుదలకు కృషి అవసరమని మంత్రి ఉద్బోధించారు.

ఈ సముద్రపు ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి మండలి ఎన్నికుంటుంది. సభ్యులు ఇందులో ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, ఈ రంగాలలో పనిచేస్తున్నవారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలనుండి ఉన్నతోద్యోగులు ఉంటారు. ఈ మండలి ఏర్పాటుతో చేపల పరిశ్రమ శ్రీఘ్రగతిని అభివృద్ధి చెందగలదని, చేపల ధరలు ఇదివరకటివలె అనియంత్రితంగా నిమిష నిమిషానికి మారిపోకుండా ధరలు స్థిరీకరణ చెందగలవని తాను ఆశిస్తున్నట్లు శ్రీ గిరి చెప్పారు.

బెస్ట్‌వారి స్థిలకోసం సహకార ప్రాతిపదికపై నైలాన్ వలలఅల్లకం యూనిట్‌ను స్థాపించాలని ఆయన సూచించారు.

ఎగుమతుల అభివృద్ధి డైరెక్టర్ శ్రీ ఎం. పి. మధుర్ అంతకుముందు మండలికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డిని కోరుతూ పారిశ్రామికీకరణ పెరగటంచేత ముడిసరుకులు మొదలైన దిగుమతులు పెరిగినవని, రెండవ ప్రణాళికలో తీసికొన్న అప్పులు చెల్లించవలసిన బాధ్యత కూడ కలదని, వీటి నిమిత్తమై ఎగుమతుల అభివృద్ధి కృషికి మంచి ప్రోత్సాహం లభించినదని అన్నారు.

శ్రీ కె. సి. రెడ్డి మండలికి ప్రారంభోత్సవం చేస్తూ పెద్దఎత్తున ఎగుమతులను తప్పక అధికంచేసి తీరవలసిన అవశ్యకతను గురించి హెచ్చరించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఎగుమతుల ద్వారా రు 3700 కోట్లు విదేశీ మారకద్రవ్యం సంపాదించాలని లక్ష్యం విధించినట్లు ఆయన చెప్పారు. అందువేత ఈ లక్ష్యాన్ని సాధించే నిమిత్తం దేశవ్యాప్తంగా, ఉత్పత్తులవారిగా ఎగుమతుల పెంపుదలకు కృషి అవసరమని మంత్రి ఉద్బోధించారు.

ఈ సముద్రపు ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి మండలి ఎన్నికుంటుంది. సభ్యులు ఇందులో ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, ఈ రంగాలలో పనిచేస్తున్నవారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలనుండి ఉన్నతోద్యోగులు ఉంటారు. ఈ మండలి ఏర్పాటుతో చేపల పరిశ్రమ శ్రీఘ్రగతిని అభివృద్ధి చెందగలదని, చేపల ధరలు ఇదివరకటివలె అనియంత్రితంగా నిమిష నిమిషానికి మారిపోకుండా ధరలు స్థిరీకరణ చెందగలవని తాను ఆశిస్తున్నట్లు శ్రీ గిరి చెప్పారు.

బెస్ట్‌వారి స్థిలకోసం సహకార ప్రాతిపదికపై నైలాన్ వలలఅల్లకం యూనిట్‌ను స్థాపించాలని ఆయన సూచించారు.

ఎగుమతుల అభివృద్ధి డైరెక్టర్ శ్రీ ఎం. పి. మధుర్ అంతకుముందు మండలికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డిని కోరుతూ పారిశ్రామికీకరణ పెరగటంచేత ముడిసరుకులు మొదలైన దిగుమతులు పెరిగినవని, రెండవ ప్రణాళికలో తీసికొన్న అప్పులు చెల్లించవలసిన బాధ్యత కూడ కలదని, వీటి నిమిత్తమై ఎగుమతుల అభివృద్ధి కృషికి మంచి ప్రోత్సాహం లభించినదని అన్నారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ప్రసంగిస్తూ మన ప్లానింగ్‌ను విజయవంతం చేసేనిమిత్తం ఎగుమతులను పెద్ద ఎత్తున అధికం చేయటం అవసరమని ఉద్బోధించారు. కాని వాస్తవంగా జరుగుతున్నది చూస్తే చాల విరుత్సాహం కలుగుతున్నదని,, మొత్తం ఎగుమతి వ్యాపారం రెట్టింపుకాగా దానిలో భారత దేశపు వాటా 1950 లో 2.1 శాతం ఉండగా 1960 లో 1.1 శాతానికి పడిపోయినదని ఆయన చెప్పారు. అందువేత ఈ లక్ష్యాన్ని సాధించే నిమిత్తం దేశవ్యాప్తంగా, ఉత్పత్తులవారిగా ఎగుమతుల పెంపుదలకు కృషి అవసరమని మంత్రి ఉద్బోధించారు.

ఈ సముద్రపు ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి మండలి ఎన్నికుంటుంది. సభ్యులు ఇందులో ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, ఈ రంగాలలో పనిచేస్తున్నవారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలనుండి ఉన్నతోద్యోగులు ఉంటారు. ఈ మండలి ఏర్పాటుతో చేపల పరిశ్రమ శ్రీఘ్రగతిని అభివృద్ధి చెందగలదని, చేపల ధరలు ఇదివరకటివలె అనియంత్రితంగా నిమిష నిమిషానికి మారిపోకుండా ధరలు స్థిరీకరణ చెందగలవని తాను ఆశిస్తున్నట్లు శ్రీ గిరి చెప్పారు.

చేపలువేట్టే పడవలకు యంత్రాలు అమర్చటం, చేపలపట్టే వద్దతులను అభివృద్ధిపరచటం, రేవు సౌకర్యాలు కలిపించటం, చేపల ప్రాసెసింగ్, రవాణా, మార్కెటింగ్ మొదలైనవాటిపై ఈ మండలి కృషి చేస్తుంది. ఈ పనులను కూడ ఈ మండలి చేస్తుంది.

ఈ మండలి ఇతరదేశాలలోని మార్కెట్లను పరిశీలించి, వ్యాపార బృందాలను విదేశాలకు పంపి, ప్రచారం కూడ చేస్తుంది. వస్తువుల నాణ్యాభివృద్ధికి కూడ ఇది చర్యలు గైకొంటుంది. దేశంలో అదనంగా ప్రాసెసింగ్ యూనిట్లు, చేపలపట్టే యూనిట్లు విదేశాల సహకారంతో నెలకొల్పే ప్రతిపాదనలను కూడ ఇది ప్రోత్సహిస్తుంది

పట్టణ ప్రాంతాలలో 25 లక్షల గృహాలు

నిర్మించాలనుకుంటున్నారని కేంద్రమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 25 :—

తృతీయ ప్రణాళికా కాలంలో పట్టణ ప్రాంతాలలో దాదాపు ఇరవై అయిదు లక్షల గృహాలు నిర్మించాలనుకుంటున్నారని కేంద్ర పర్యాస్థ, గృహనిర్మాణ సరఫరాశాఖమంత్రి డాక్టర్ వి. గోపాల రెడ్డి ఇవాళ ఇక్కడ తెలియజేశారు.

భగవద్గీత పరమావశ్యకత

స్వామీ చిన్మయానంద ప్రబోధం

విజయవాడ, సెప్టెంబర్ 24:—

ప్రపంచ రాజ్యాలమధ్య ఈనాడు నిర్వహిస్తున్న సంఘర్షణలన్నీ, ఏక్షణంలోనైనా అణుయుద్ధం ప్రజ్వరిల్లగల ప్రమాదంవున్నదని, ఒక సామాన్య పౌరునిలోపలికి, అంతర్మథనం సాగుతుంటే కూడా జీవితాన్ని సరిదిద్దిన భగవద్గీత ప్రభుత్వ రంగంలో ఈ మొత్తం పదమూడు లక్షలతో గృహాలు నిర్మించి లమకుంటున్నారని డాక్టర్ రెడ్డి చెప్పారు.

అధికారులు, ఇంజనీర్లు, కిట్టులు, పారిశ్రామిక కార్మికనేతలు, ఆర్థిక శాస్త్రనేతలు, సహకార వాదులు, సంఘసేవకులు దేశం నలుమూలల నుంచి వచ్చి ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

ఎర్లై ప్రాంతాలలో గృహనిర్మాణ సమస్య మరీ ఆధ్వాన్నంగా ఉందనీ, దాదాపు అయిదుకోట్ల మంది నివాసయోగ్యంగా లేని, సదుపాయాలు లేని ఇళ్లలో ఉంటూ విషయాలు చర్చించడానికి ఈ వివరాలన్నీ ఇస్తున్నామని డాక్టర్ గోపాలరెడ్డి చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలలో గృహనిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడిందన్నారు. వీటి ప్రాధాన్యతను బట్టి ప్రణాళికలలో ఈ కార్యక్రమాలకు ఎక్కువ మొత్తం కేటాయించడం జరుగుతున్నదన్నారు.

మొదటి ప్రణాళికా కాలంలో సదుపాయాలు లక్షలు, రెండవ ప్రణాళికా కాలంలో పదిహేడు లక్షల గృహాలు నిర్మించి ఇచ్చామన్నారు. వ్యక్తులు స్వతంత్రంగా గృహనిర్మాణానికి పూనుకోవడం సమిష్టిపద్ధ్య గృహనిర్మాణానికి కావలసిన సాధన సంపత్తిని సేకరించడం ఈ కార్యక్రమాలలో రెండు ముఖ్యమని చెప్పారు.

జాతీయ గృహనిర్మాణ సంస్థ ఏర్పాటుచేసిన పదహారు ఇళ్ళకు గోపాలరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. గృహనిర్మాణ సహకార సంస్థలన్నిటి ఈ సదస్సు ఏర్పాటు చేయబడింది. సదస్సు మూడురోజులపాటు జరుగుతుంది. ప్రభుత్వ రంగంలో ఈ మొత్తం పదమూడు లక్షలతో గృహాలు నిర్మించి లమకుంటున్నారని డాక్టర్ రెడ్డి చెప్పారు.

ఆసియా, ఆఫ్రికా దేశాలలో ఉత్పత్తి

జాతీయఉద్యమంగాకొనసాగాలని మహాభాయ్ షా వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 25:—

ఆసియా, ఆఫ్రికా దేశాలన్నిటిలో ఉత్పత్తికై జాతీయోద్యమాలు ప్రారంభించటం అవసరమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మహాభాయ్ షా నిన్న ఇక్కడ అభిప్రాయపడ్డారు.

ఆసియా ఉత్పత్తి సంఘం ఏర్పాటు చేసిన 6 రోజుల సదస్సు ఒకదానిని ప్రారంభిస్తూ ఆయన, ఆఫ్రికాలోని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు బలమైన సాంఘిక, ఆర్థిక పునాదిపై వ్యాపారమే నిలబడి అభివృద్ధి చెందగలవని ఆయన ఈ సదస్సులో పాల్గొంటున్న పలు ఆసియా దేశాల ప్రతినిధులకు గుర్తు చేశారు. అందుచేత ఆసియా, ఆఫ్రికాల దేశాలన్నీ ఉత్పత్తిని అధికం చేయటాన్ని జాతీయోద్యమంగా కొనసాగించటం అవసరమని శ్రీ షా వివరించారు.

ఆసియా, ఆఫ్రికా దేశాలను ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్య దారిద్ర్యం అని, దీనిని సమర్థంగా తొలగించివేయటంలో మనకు మోక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

కాస్ట్రోపై హత్యాయత్నం?

క్యూబాలో 12 మంది అరెస్టు

కీవెస్ట్, (ఫ్లోరిడా) సెప్టెంబరు 25:—

ప్రధాని డాక్టర్ ఫైడెల్ కాస్ట్రోను హత్య చేయడానికి కుట్ర పన్నిన పన్నెండు మంది అరెస్టు చేయబడినట్లు హవానా రేడియో ఇవాళ ప్రకటించింది.

అమెరికానుంచి అక్రమంగా క్యూబాలో ప్రవేశించినట్లు వారిపైన ఆరోపణ జరిగింది. అమెరికా కేంద్ర రహస్య పోలీసు శాఖతో వారికి సంబంధ మున్నట్లుకూడా ఈరేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

ఐదుగురి ఉరి

కాస్ట్రో ప్రభుత్వానికి వ్యతిరేకంగా విధ్వంసక చర్యలు జరిపినందుకుగాను క్యూబాలో మొన్న ఐదుగురిని ఉరితీశారు. 64 మందికి 30 సంవత్సరాల దాకా కైదుశిక్ష విధించారు.

కాంగోలో వైపుగా మొబుటూ సైన్యాలు

ప్రభుత్వ నిర్బంధానికి పిదప పయనం

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 24:—

కాంగోలోని సేనాని జనరల్ జోసెఫ్ మొబుటూ కాటంగాకు 150 మైళ్ళ దూరంలోని లులువాబర్గ్‌కు 150 మంది సైనికులను విమానాలద్వారా పంపినట్లు నేడు యిక్కడ తెలియవస్తున్నది.

కాంగోలో కాటంగా విలీనీకరణపై తమ స్వీయసాధన సంపత్తిని వినియోగించుకోగలమంటూ కాంగో ప్రభుత్వం పక్షవారం వెదిరించిన తర్వాతనే ఈ సేనల కదలికలు జరుగుతున్నాయి.

మరి కొన్ని సైనిక దళాలు సాయుధ కమిన శకటాలు, లియోపాల్డ్‌విల్లినుండి కాట్సిలేహాట్ విల్లేనుంచి ఆ ప్రాంతానికే స్టేనురుద్వారా వెడుతున్నట్లు, వ్యక్త మవుతూవుంది.

ఈ వారాంతములో కాంగోలేసు మంత్రివర్గం రెండు సార్లు సమావేశ మయింది. కానీ, ఈ సమావేశాల వివరాలు వెల్లడి కాలేదు.

ప్రభుత్వం కాటంగాకు తన సేనలను పంపడానికి నిశ్చయించినట్లు విదేశాలలో వ్యాపించిన వార్తల సంగతిని గురించి ప్రస్తావించగా, ప్రభుత్వమటుపంటి నిర్ణయాన్నియింకా చెయ్యలేదన్నారు.

అయితే, సైనికపరిస్థితులదృష్ట్యా కాటంగా సైదండయాత్ర జరపరాదనే జనరల్ మొబుటూ సలహా యిచ్చాడని సూచిస్తూ ఒక వార్త వెలువరించింది.

లుండా తెగవారికి ఆయుధాలు

ఎన్‌డోలా, సెప్టెంబరు 24:—

ఎలిజబెత్‌విల్‌ను చుట్టుముట్టిన వెయ్యిమంది లుండా, బుయెకె తెగలవారికి కాటంగా ప్రభుత్వం ఆయుధాలను సరఫరా చేసిందని నేటి వార్త తెలియవచ్చింది.

ఒక దేశ సమితి సైన్యాలకు, కాటంగా బలాలకు మధ్య తిరిగి పోరుజరిగితే పాయుధులైన ఈ వెయ్యిమంది జోక్యం పెట్టుకోగలరట.

యూనియన్ మైనియెరె ఫ్యాక్టరీ తమ ఉద్యోగుల కుటుంబాలను ఎలిజబెత్‌విల్ నుంచి సంపివేయడానికి నిశ్చయించింది.

కాటంగానుంచి యూరోపియన్ శరణార్థులు నేడు కార్లలో ఉత్తర రొడీషియాకు పోతున్నారు. ఎలిజబెత్‌విల్ నేడు ప్రశాంతంగా వుంది. 11 రోజుల క్రితం యిక్కడ కాల్పులు జరిగిన తర్వాత నిన్నరాత్రి తిరిగి హోరాటాల్లు తెరువబడ్డాయి.

కాటంగీస్ సైనికులు సమితి సైనికులు యుద్ధవిరమణ సంధిని అక్షరాలా పాటిస్తున్నారు. కరొన్యా ఎయిలు జరపబడుతున్నప్పటికీ పొక్కు వీధులు చీటికి పడేసుకిని నిర్ణయంగా వుంటున్నారు.

యుద్ధవిరమణ కొన్ని రోజులు సాగినప్పటికీ సమితి బలాలకు, తిరిగి యుద్ధం జరగకుండా కాటంగా ఏమాత్ర పరిష్కారం కాకపోవచ్చునని పరిశీలకులు తలపోస్తున్నారు.

నలుగురు కాటంగీస్ సైనికోద్యోగులు తాము కాంగో ఏకీకరణను కొనుకున్నామనీ, కాంగోసీస్ ప్రభుత్వ సైన్యంలో చేరబోతున్నామనీ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

సమితికి కెనడా విమానాలు

న్యూయార్క్, సెప్టెంబరు 25:—

రెండు సి—119 రవాణా విమానాలను కాంగోలో సమితి ఉద్యోగానికై సమకూర్చడానికి కెనడా అంగీకరించినట్లు విన్న రాత్రి యిక్కడి ప్రకటించబడింది. ఇవి కాంగోకు మంగళవారం నాడు చేరుతవి.

ఆంధ్రలో యాంత్రిక వ్యవసాయక్షేత్రాల పరిశీలనకు కేంద్రం సహాయం

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 24:—

10,000ఎకరాల భూఖండంలో యాంత్రిక వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లున్నది, సోవియట్ వ్యవసాయ పరికరాలను సరఫరాచేయ గలదని భారత ప్రభుత్వం తెలిపింది. వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు, ఢిల్లీకి, భారతసంస్కృతితో సోవియట్ లభిస్తి చూపే ఒక ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రకటించారు, కడం, తుంగభద్ర ప్రాజెక్టుల ప్రాంతంలో ఆంధ్రప్రభుత్వం వ్యవసాయ క్షేత్రానికి తగిన స్థలాన్ని ఆప్పేసినప్పన్నదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:—

ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాట్రిక్ గోడే — బూత్ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని కాటంగా పరిస్థితిని గురించి, కాటంగా సమితి పాత్రను గురించి ముఖ్యంగాచర్చించారు. వీరి సమావేశం ఒక గంటసేపు జరిగింది.

ఏడున్నర ఎకరాల భూఖండం

ఆంధ్ర, మైసూరుల మధ్య పరస్పరం బదిలీ

బెంగుళూరు, సెప్టెంబర్24:—

కోలార్ జిల్లాలోని యువక కాంగ్రెస్ గ్రామములో ఏడున్నర ఎకరాల భూఖండాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో అనంతపురం జిల్లాకు బదిలీచేయడానికి మైసూరుప్రభుత్వంనేడు దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో అంగీకరించింది.

ఇందుకు బదులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతేమేరగల భూఖండాన్ని మైసూరు బదిలీ చేస్తుంది. శుభూఖండాన్ని గురించిన వివరాలు తరువాత నిర్ణయింపబడుతాయి.

పారిశ్రామికయుగంలో అసర్థాలు

భారతదేశంలో రాసుండా చూడవచ్చునని శ్రీ డేబర్ వివరణ

ముస్సోరీ, సెప్టెంబరు 25:—

యుద్ధాన్నైనా మైబ్బానికి దృష్టిని ఒలబరుచుకుంటే పారిశ్రామికీకరణంలో భారతదేశంలో నూటికి నిలువలకు దెబ్బతగుల కుండా చూడవచ్చునని "పారిశ్రామికన్యాయం" పై జరిగిన సదస్సులో మొన్న మాట్లాడుతూ శ్రీ రుు. యస్. డేబర్ వ్యాఖ్యానించారు.

"కనిష్ఠ కృషి, గరిష్ఠ భోగాలు" ఈ రెండూ పారిశ్రామిక యుగంలో కనిపిస్తారు. యస్, బోగలాలన్యాయం, నిశ్శాంతి ఈ రెండూ మాయమవుతున్న నిశ్శబ్దంగా కనిపించే శత్రువులని, భారతదేశంలో ఈ ఆరిస్థాలను తొలగించుకుంటూ సమాజం అయిదువేల సంవత్సరాలయినా మానవ యాత్రలను సాగిస్తున్నదని శ్రీ డేబర్ వివరించారు.

ఆధ్యాత్మిక దృష్టితో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని ఎట్టి ఒడుదుడుకులు రగుగకుండా భారతదేశంలో వినియోగించుకో వచ్చు నన్నారు. ఆదశకు ఇంకా మనం చేరలేదుగనుక ఆ గమ్యం చేరడానికి అవిరళకృషి చేయా లన్నారు.

విదేశీయులతో వివాహాలు

లా కమిషన్ పరిశీలన

ఢిల్లీ, సెప్టెంబరు 25 :—

భారతీయులు బయటి దేశీయులతో చేసుకునే వివాహాలకు కొత్తగా ఒక శాసనం తయారుచేసే విషయం గురించి ఈ కమిషను ఇప్పుడు పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

త్రిసభ్య సంఘం సిఫారసులు

5 జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థుల విషయమై సమర్పించినట్లు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 25 :—

కాంగ్రెస్ దరఖాస్తుదారులు పడపోత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న త్రిసభ్య సంఘం, నమూనేశమైంది. సమావేశ కార్యక్రమాన్ని సాగించడం కోసం, ముఖ్యమంత్రి కాకాని నివాసంలో ఈ సిఫార్సులను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి సమర్పించిందని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు పేటిరాత్రి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ 5 జిల్లాలు ఇవి : శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా.

ప్రదేశ్ ఎన్నికల సంఘం నేటి సాయంత్రం 4 గంటలకు శ్రీ పళ్ళంరాజుగారినివాసంలో సమావేశమైంది. సమావేశ కార్యక్రమాన్ని సాగించడం కోసం, ముఖ్యమంత్రి కాకాని నివాసంలో ఈ సిఫార్సులను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి సమర్పించిందని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు పేటిరాత్రి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ 5 జిల్లాలు ఇవి : శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా.

(మిగతా 5 వ కాలంలో)

పశ్చిమ గోదావరిలో కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సిఫారసు

(మన విలేఖరి)

హైదరాబాదు, సెప్టెంబరు 25:—

పశ్చిమగోదావరి జిల్లాలోని నియోజక వర్గాలకు ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఈ క్రిందివారిని సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది.

అసెంబ్లీ స్థానాలు:

కొవ్వూరు: శ్రీ అల్లూరి బాపిరాజు, ఎం.ఎల్.ఎ.

గోపాలపురం: శ్రీ తానేటి వీరరాఘవులు, ఎం. ఎల్. ఎ.

పోలవరం: పోతన అప్పారావు (ప్రస్తుత సభ్యుడు శ్రీ పి. కోదండరామయ్య దరఖాస్తు పెట్టలేదు.)

ఏలూరు: శ్రీ కొగ్గ (బ్రహ్మయ్య ఎం.ఎల్. ఎ.

తెందులూరు: శ్రీ గారపాటి చిన కవకయ్య (ప్రస్తుత సభ్యుడు డాక్టర్ ఎం. రంగయ్య)

తాడేపల్లిగూడెం: శ్రీ అల్లూరి కృష్ణారావు (ప్రస్తుత సభ్యుడు శ్రీ ఎస్. కె. వి. కృష్ణారావు తొలగారు.)

చింతలపూడి: శ్రీ రావులగడ్డ ఏసుపాదం (ప్రస్తుత సభ్యుడు శ్రీనంబూరి (శ్రీవాసరావు)

పెంటపాడు: శ్రీ పి. హెచ్. ఎస్. వి. మూర్తి రాజు, ఎం. ఎల్. ఎ.

భీమవరం: శ్రీ ఎం. హనీంద్ర ప్రసాద్ ఎం. ఎల్. ఎ.

ఆత్మకూరు: శ్రీ దాసరి వెంకుమాళ్లు ఎం.ఎల్.ఎ.

భీమవరం: శ్రీ వాసు వెంకటరామయ్య ఎం. ఎల్. ఎ.

ఉండి: శ్రీనీకోరాజు రంగరాజు (ప్రస్తుత సభ్యుడు శ్రీ గాదిరాజు జగన్నాధరాజు)

లోకసభ స్థానాలు:

ఏలూరు: కుమారి మోతే వేదకుమారి ఎం. పి.

నర్సాపూర్ లోకసభ స్థానానికి ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఇదివరకే శ్రీ దాట్ల బలరామరాజును సిఫారసు చేసింది.

గణేష్ శంకర్ విద్యార్థి విగ్రహం

కాన్పూర్‌లో నెహ్రూచే ఆవిష్కరణ

కాన్పూర్, సెప్టెంబరు 25 :—

1931 లో కాన్పూర్‌లో హిందూ, ముస్లిం సమైక్యత కోసం ప్రాణాలను ఉర్పించిన సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడు స్వర్గీయ గణేష్ శంకర్ విద్యార్థి విగ్రహాన్ని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ ఆవిష్కరించారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఒకలోజు ముక్కడ గడిపిన తరువాత నేటి ఉదయం విమానంలో న్యూ ఢిల్లీ వెళ్ళారు.

కుష్ఠువుల డాక్టర్ గారి రాక!!!

మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామ గుప్తగారు ఈ క్రింద వివరింపబడిన ప్రకారం పర్యటించెదరు.

27-9-61 బుధవారం
మైసూర్ మాడరన్‌కేఫ్ మిద్దెపై 2 వ నెంబరుగది, సరస్వతీ టాకీసుకు ఎదురుగ, కడప.

28-9-61 గురువారం మరియు 29-9-61 శుక్రవారం
రూమ్ నెం. 6 మోహన్ లాడ్జి, 224/14 హైరోడ్, చిత్తూరు.

30-9-61 శనివారం
రూం. నెం. 19, హోటల్ గోకుల బృందావన్, నెల్లూరు.

2-10-61 సోమవారం, 3-10-61 మంగళవారం
శ్రీ గురం వెంకటస్వామిగారిఇంట్లో, పూలబావివీధి - విజయవాడ

5-10-61 గురువారం, 6-10-61 శుక్రవారం
రూము నెం. 1, శ్రీ రామకృష్ణ లాడ్జింగ్ హోమ్, జి. యన్. టి. రోడ్-పవరుపేట-ఏలూరు

9-10-61 సోమవారం, 10-10-61 మంగళవారం
శ్రీ పుసిరికల మల్లికార్జునుడుగారి సత్రం కొత్త అగ్రహారం-విజయనగరం

12-10-61 గురువారం, 13-10-61 శుక్రవారం
జి. వి. వి. చెర్లగారి సత్రం, రైల్వే స్టేషన్ ఎదురుగా బరంపురం (గంజాం జిల్లా) ఒరిస్సా

16-10-61 సోమవారం, 17-10-61 మంగళవారం
మూము నెం. 76, డి. కామరాజ్ రోడ్ నాంపల్లి రైల్వే స్టేషన్‌కు ఎదురుగా - హైదరాబాద్

కుష్ఠు, బొల్లి, మేహపుష్పులు, మేహపొక్కులు, మేహ గుంధులు, బోద కాళ్ళు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, తిమ్మిరులు, సుఖ వ్యాధులు, ఎమర్జెన్సీ మొండి వ్యాధులకు నమ్మకమైన, శీఘ్రగుణములు ముఖ్యములు.

కేటలాగులు కోరికపై ఉచితముగా పంపబడును.

డాక్టరుగారితో సంప్రతింపులకు సమయం ఉ. 9 — 1
పాత రోగులకు సంబంధం లేదు.

మాచ్చాపురం, కర్నూలు జిల్లా

ఇట్లు, మేనేజరు, "అమరజ్యోతి ఫార్మసీ"

యోగిరాజ్ సూర్యదేవ్ దీక్ష

అమృతసర్, సెప్టెంబరు 25 :—

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష విరమిస్తేనే తానూ విరమిస్తానని యోగిరాజ్ సూర్యదేవ్ నిన్న మరొకపారి ప్రకటించారు.

ఢిల్లీలోని అధ్యక్షమాత్ నాయకులు కొంత మంది యోగిరాజ్ సూర్యదేవ్‌ను నిన్నకలుసుకుని పంజాబీసుబా ఏర్పడడం కనుక దీక్ష విరమించమని కోరగా, తన అంతరాత్మ ప్రబోధించినట్టూ వడుముకుంటూనని ఆయన వారికి చెప్పారు.

రువాండా ఊరుండీలో రిఫరెండం నేడే

ఉసుంబురా, (రువాండా ఉరుండీ)

సెప్టెంబరు 25:—

బెల్జియన్ పరిపాలన ప్రిందగం మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ ప్రాంతమైన ఈ తూర్పు ఆఫ్రికన్ రిపబ్లిక్‌లోని ఓటర్లు ఎన్నికలలో పాల్గొంటున్నారు. రాచరిక వ్యవస్థ విషయంలో రిఫరెండం లో వారు పాల్గొంటున్నారు. అంతే కాక తమ పార్లమెంటును కూడా వారు ఎన్నుకుంటున్నారు.

విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేసిన ప్రతిభాశాలి

శ్రీ వెంపటి పురుషోత్తం షష్టిపూర్తి ఉత్సవ సభలో శ్రీ గోవిందరాజులు నాయుడు ప్రశంస

విజయవాడ, సెప్టెంబరు 24:—

విద్యార్థులు జీవితంలో తమ బాధ్యతలను సరిగా నిర్వహించడానికి, సంఘంలో సత్ప్రవర్తనను అలవరచుకోవడానికి విద్యసహాయకారికావాలనీ, వాని ఖర్చులో పాఠశాలలు, కళాశాలు, విశ్వవిద్యాలయాలూ ఈ విద్యాప్రయోజనాన్ని సాధించలేక పోతున్నవనీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎన్. గోవిందరాజులు నాయుడు నేటి సాయంత్రం ఇక్కడ ఏ.సీ.ఎస్. మహిళా కాలేజీలో శాసనమండలిసభ్యుడు శ్రీ వెంపటి పురుషోత్తంగారి షష్టిపూర్తి ఉత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో వ్యక్తంచేశారు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్నిగురించి మాట్లాడుతూ ఈనమ్యకరిక్రమం విద్యార్థులకైనా, ఇతరులకైనా, అధికారులకైనా కూడా పుట్టదని అయన అన్నారు.

విద్యార్థుల ప్రవర్తనను, శీలనిర్మితిని దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదనీ, వందేమాతరం, మంచి—చెడు విచక్షణ విద్యార్థులకు అబ్బినపుడే విద్యాప్రయోజనం చేకూరి గుడదనీ అయన వ్యాఖ్యానించారు.

నమ్మకం కారకులు విద్యార్థులుగానీ, ఉపాధ్యాయులుగానీ కాదనీ, విద్యార్థుల తలిదండ్రులేనని అన్నారు. అర్హత లేకపోయినా తమ పిల్లలు త్వరగా పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలనీ, వై తరగతులలో ప్రవేశించాలనీకోరుకుంటూ, అందుకోసం ప్రయత్నిస్తూ తల్లిదండ్రులు ప్రయోజనాయుతమైన విద్యావ్యాప్తికి విఘాతం కల్పిస్తున్నారనీ అయనలన్నారు.

వాస్తవమైన విద్యాప్రయోజనాన్ని ప్రభుత్వ అధికారులుకూడా విస్మరించడంవల్ల, విద్యాసంస్థలన్నీ దిగజారిపోయాయనీ, రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, మంత్రులు ఉద్యోగాలకు పనికిరాదేవారని తయారుచేయడానికై రాష్ట్రప్రభుత్వం 12 కోట్లరూపాయలను విద్యకై కేటాయిస్తున్నదనీ, కాగా వలితాలను పరిశీలిస్తే ఈ వ్యయం అంతాకేవలం వృధాఅనీ శ్రీ గోవిందరాజులు నాయుడు అన్నారు. విద్యాప్రయోజనం బరువు గల అరిటిగెల"దని చదువుకోవలెను.

ఉద్బోధించిన ప్రయోజనాన్ని సాధించలేక పోయినట్లయితే ఈ విద్యాసంస్థలను రద్దు చేయడమేమంచిదినిని అయన పేర్కొన్నారు.

శ్రీ వెంపటి పురుషోత్తంగారు శంకరాచార్యతో కాలం ప్రజాసేవలోనిమగ్నులు కాగలనీ, కావలసి తాను ఆశిస్తున్నట్లు శ్రీ గోవిందరాజులు నాయుడు అన్నారు.

శ్రీ వెంపటి పురుషోత్తంగారి ప్రజాసేవను కొనియాడుతూతాపత్రప్రతి డాక్టర్ రాధాకృష్ణన్ సందేశం పంపారు.

కౌన్సిలర్ డాక్టర్ రాస్.కె. వేపా ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తూ, శ్రీ వెంపటి పురుషోత్తంగారు 30 సంవత్సరాలకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో వుండి చేసిన కృషిని ప్రస్తుతించారు. విద్యార్థులకు బహుమతులను ఇవ్వడానికై జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. రాజా సూర్యనారాయణ ఉత్సవసంఘం ఇచ్చిన 500 రూపాయల విరాళాన్ని ఆయన స్వీకరించారు.

షష్టిపూర్తి ఉత్సవసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎన్. రాజా స్వాగతవ్రాతాన్ని సమర్పించారు. కార్యదర్శి శ్రీ సుంకర చంద్రశేఖరరావు వివేదికను సమర్పించారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, సహకారశాఖామంత్రి శ్రీ కె. వంద్రమౌళి, స్పీకర్ శ్రీ కాశీకృష్ణాచార్య ప్రభృతులు సందేశాలు పంపారు.

(శ్రీ వెంపటి పురుషోత్తంగారిని ఆశీర్వదిస్తూ, ఉస్మానకవి (శ్రీ కాశీకృష్ణాచార్య సంస్కృతవిద్యా రత్నాలను చదివారు.

అనంతరం శ్రీయుతులు బుద్ధిరాజు రామచంద్రరావు, విశ్వనాథ సత్యనారాయణ, యస్. రామారావు, జి. రాజారావు, తడికమళ్లు ప్రసంగించారు. పెక్కు సంస్థలు, సంఘాలు సన్మానపత్రాలనుసమర్పించాయి.

సెప్టెంబర్ 23 వ తేదీ ఆంధ్రప్రభ

గరీబ్ విరాళాల వసూలు

"దయచేసి, మా పరదాబాధితుల నిధికి విరాళ మివ్వండి"

"ఇంసండి!"

"ఒక్కక్షణం - ఇలా చూడండి"

"ఇవిగో, నా పర్స కొన్ని టి. వి. సీట్లు కొనండి, దయచేసి!"

విషయసూచిక

బొంబాయి గం ఒబిలి రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 25:—

లాంప్ట్రీల్ ఆర్డినరీ —	రు. 144.00
ఫాడియస్ బార్	రు. 24.48
పెండి మార్క్	రు. 206.50
ఆముదాలు (బార్బి)	రు. 161.00
వేరుశనగ (జనవరి)	రు. 205.50

ముద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 25:—

వేరుశనగపప్పు బస్తా (సుపీరియర్)	80.00
వేవని పీచు	—76.50
వేరుశనగనూనె (క్రైన్‌టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా కె	192.70
తంజుర్జారు ఆముదాలు	355.00
క్రేవ్ కొబ్బరినూనె	42.00
రాకా ఆరోవో	41.00
వేరుశనగ కేకు	30.25

ముద్రాసు ఖులియన్ మార్కెట్

సాబుదీ (చిల్లర ధర) 8 గ్రాములు	98.00
మూసా బంగారం కె 10 గ్రాములు	128.25
పొట్లాబంగారం కె 10 గ్రాములు	126.25
బాంకేబ్బాన్ కె కె. జి.	209.50
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 25:—

బంగారం మూసా ఒక తులం	146.25
,, పాపరీస్	98.75
పండి 100 తులాలు	233.00
వెండి రూపాయి	2.37

మహబూబాబాద్‌కు మంత్రి రాక

మహబూబాబాద్, సెప్టెంబర్ 22:—

మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈనెల 29 వ తేదీకు రాగలరని తెలుస్తున్నది.



డాక్టర్ పి. ఎం. శామ్యూల్ డి.డి.

విదేశయాత్ర

తెలుగు, తమిళ, కన్నడ ప్రాంతాలలో ఇండియన్ పెంటెకోస్టల్ చర్చి స్థాపకులు మరియు రెండు అనాథ శరణాలయముల స్థాపకులు, సిమోన్ బైబిల్ కాలేజి ప్రిన్సిపాల్, మూడు మాస పత్రికల ఎడిటర్, విజయవాడ (మాచవరం)సిమోన్ భవనానికిచెందిన డాక్టర్ పి. ఎం. శామ్యూల్ డి. డి. ఎనిమిదవ పర్యాయము మరొక పర్యటన నిమిత్తం ఈనెల 25 వ తేదీన విజయవాడనుండి బయలుదేరి హైదరాబాదువెళ్లనుదురు. అక్కడనుండి 26 వ తేదీ సాయంకాలం విమానంలో బొంబాయి వెళ్ళి, అదేరాత్రి 10—00 గంటలకు విమానంలో బ్రస్సెల్సుకి వెడతారు. డాక్టర్ శామ్యూల్ జర్మనీ, హాలెండ్, డెన్మార్క్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రియా, రష్యావేశాలలో పర్యటిస్తారు.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

దిగువ పనులకు సీల్డ్ టెండరు రేట్లు వెండర్లు సి. పి. డబ్ల్యు డి. అన్‌రైజ్డ్ ఆఫ్రూవుడు కంట్రాక్టర్లనుండి, పి. డబ్ల్యు డి. ఎం. ఇ ఎన్. శ్రేణులు అప్రోప్రియేట్ జాబితాలోని కంట్రాక్టర్లనుండి 16—10—61 సా. 3 గం. వరకు, ఇండియా ప్రెసిడెంటు తరపున మద్రాసు—2, మౌంట్‌రోడ్డు, పోస్టుమాస్టర్, జనరల్ ఆఫీసులోని, సి. పి. డబ్ల్యు డి., పి అండ్ టి డివిజన్, ఎగ్జిక్యూటివు ఇంజనీరు గారిచే కోరబడుతున్నవి.

1. హైదరాబాద్ చికడ్‌పల్లిలో పి అండ్ టి కాలనీ నిర్మాణం —2 వ స్కేలు (5) క్వార్టర్సు (రెండు అంతస్తులవి) 9 నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు రు. 6,73,458— ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 13,469—
2. హైదరాబాద్, (ఏ.పి.) లిక్‌డల్లిలో పి అండ్ టి కాలనీ నిర్మాణం—ఎస్. హెచ్., స్కేలు 1 రెండు అంతస్తుల 96 క్వార్టర్సు — ఎస్టిమేటు ఖరీదు రు. 3,80,694— ధరావతు సొమ్ము రు. 9,517—

పెంటర్లు అదేరోజు మ. 3—30 గం. కు తెరవబడును. ధరావతు సొమ్ము చెల్లెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లింపి నిదరు చలాను ద్వారాలో జతపరిచి పంపవలెను. షరతులు, పెండరులో జతపరిచి పంపవలెను. షరతులు, పెండరు ఫారములు, ఈ ఆఫీసునుంచి, ఆఫీసు రోజులలో రు. 15— ల పంతుల (వాపసు చేయబడదు) 13—10—61 సా. 5 గం. లోపు పొందవచ్చును. సైన తెలిపిన ధరావతు సొమ్ము డిపాజిటు చేయకుండా పంపి పెండర్లు పెండరే విరాకరింపబడును.

DA-927(42)/61

35 సం. పైబడిన స్త్రీ పురుషులకుపర ప్రసాదము

35 సం. పైబడిన స్త్రీ పురుషుల మూత్రాశయపు ద్వారంలో విస్ఫోటక్కై దొర్లుమకోనుండును. నెప్పులోట్టు, కీళ్ళనొప్పులు, కాళరోగకరమైన మూత్రవిసర్జన, రాత్రి వేళ తరచు తరచుగా మూత్రము విసర్జించు, కాళ్ళ నొప్పులు, విద్రధులకు మూలం, బంధనవల మొదలగు అంటువ్యాధులకు మూత్రాశయపు వ్యాధులే కారణమగావచ్చును. చలి, జ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. మంచి యీ మూత్రాశయపు వ్యాధులను సేంకొంది లోనుబ సిస్టైక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. వేరే సిస్టైక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమొసిద్ధము. తప్పక తృప్తినివ్వగలదు. పొరిగా వినక చేతురనిలో వైద్యుని సంప్రదించండి.

యుద్ధప్రమాదమే నేటి ప్రప్రథమ సమస్య

కాన్పూర్‌లో 4 లక్షలమంది హాజరైన బహిరంగసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

కాన్పూరు, సెప్టెంబరు 25:—

ప్రపంచం ముందున్న ప్రప్రథమ సమస్య మానవజాతిని భయభ్రాంతం చేస్తున్న ప్రపంచయుద్ధ ప్రమాదాన్ని నివారించటమేనని, బెల్‌గ్రేడ్ సమావేశం ఈ విషయాన్ని చర్చించి ప్రపంచాన్ని ఆపరిస్తున్న యుద్ధ మేఘాలను తొలగించటమే నేటి సమస్య అని అంగీకరించినదని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ నాలుగులక్షలమంది ప్రజలు హాజరైన ప్రహ్లాండమైన బహిరంగ సభలో వక్కాణించారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇలా చెప్పారు.

"ఈ ఉద్రవం(మంత్రి ప్రపంచం)ఎప్పుడు మన మీదికిపుప్పుండో మనకు తెలియదు. ఆది ఎలా రావటమే జరిగితే దాన్ని మనం ఎదుర్కొనక తప్పదు. భారతదేశం ఏ ప్రపంచ యుద్ధంలోనూ ఉంటుందని నేను చెప్పటం లేదు. కాబి ప్రపంచంలో యుద్ధం సంభవిస్తే దాని ఫలితాలనుంచి మనం తప్పుకోలేము, దాని జ్వాలల నుండి మనం తప్పుకోలేము."

ప్రపంచ భరితమయిన ఈరోజులలో భారత దేశాన్ని ఆర్థికంగా, పారిశ్రామికంగా ఇంకా యితర విషయాలలో పటిష్టం చేయడానికి ప్రజలు తమ శాయశక్తులాశ్రమించేయడం అత్యావశ్యకాని ప్రధాని ఉద్బోధించారు. "ప్రపంచాన్ని భయపెడుతున్న ఈ ప్రమాదం భవిష్యత్ ఈ పని చేయడానికి మనకున్న వ్యవధి చాలా స్వల్పం. ఈ కృషిలో మనం ముందుకు పోవడానికింకా ఎక్కువ వ్యవధి ఉంటుందా, లేదా, అనే విషయం ఇప్పటి పరిస్థితులలో మనం చెప్పలేము. అందువేత మనం బృహత్తర కార్యాలను వదిలిపేసి చిన్న చిన్న విషయాలలో భరుక్కుని పోవటం చాలా ప్రమాదకరం" అని ఆయన వక్కాణించారు.

జెకోస్లోవేకియా నమూనేశం విషయం ప్రస్తావించి ప్రధాని యిలా చెప్పారు.

"వలస తత్వం, సామ్రాజ్యవాదం ప్రపంచానికి తీవ్రమయినప్రమాదాలుగాఉన్నవని ఆక్కడిపాల్గొన్నవారిలో చాలామంది అభిప్రాయ పడ్డారు. సామ్రాజ్యవాదం ఆసియా,ఆఫ్రికాలనుంచి ఇంకా పూర్తిగా అంతరించలేదు. కనుక, ఈ అభిప్రాయం సార్వకాలికమయినదే . సామ్రాజ్యవాదాన్ని తీవ్రమయినప్రమాదాలుగాఉన్నవని ఆక్కడిపాల్గొన్నవారిలో చాలామంది అభిప్రాయ పడ్డారు. సామ్రాజ్యవాదం ఆసియా,ఆఫ్రికాలనుంచి ఇంకా పూర్తిగా అంతరించలేదు. కనుక, ఈ అభిప్రాయం సార్వకాలికమయినదే . సామ్రాజ్యవాదాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు ఈ నమావేశం గొంతెత్తి చాటటం చాలా సమంజసం. అయితే ఈ నాడు మానవ జాతిని భయభ్రాంతం చేస్తున్న (ప్రపంచ సమస్య అంతటా అలుముకుంటున్న యుద్ధ మేఘాలే అని ఈ నమావేశం చివరకు అంగీకరించింది."

దేశ విషయాలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ స్వతంత్ర పార్టీమీత, కుల, మత, నిర్ణయిమాదక కమ్యూనిస్టులమీద నిశిత విమర్శలు కురిపించారు.

స్వతంత్ర పార్టీకి ఆధునిక ప్రపంచం గురించి ప్రస్తుత భారతదేశం గురించి ఏమీ తెలియదని, ఆదొక అపురూపమయిన పార్టీ అని అంటూ, ఇలా చెప్పారు.

"ఈ స్వతంత్రపార్టీ ముందు ఒక బీరువా లోను, ఆ తరువాత ఒక మ్యూజియంలోను పెట్టేస్తుందనిపిస్తున్నది ఉన్నదని చెపితే వారు నన్ను క్షమిస్తారనే అనుకుంటాను. కమ్యూనిస్టుల దేశాల విషయం అలా వదిలిపేసినా ఈ పార్టీకి కనీసం అమెరికా, బ్రిటనులవంటి పెట్టుబడిదారీ దేశాలలో ఏమిజరుగుతున్నదో తెలియదు."

కుల, మత పార్టీల విషయం ప్రస్తావించి, ఇవి హిందూ రాష్ట్రాన్నిస్థాపించటంగురించి తరుచు మాట్లాడుతూ ఉంటాయని, ఇది వాటి సంకుచిత దృష్టికి నిదర్శనమని, ఈ పార్టీలు గెలుపొందితే భారతదేశాన్నే విచ్ఛిన్నం చేసేస్తాయని, శ్రీ నెహ్రూ అన్నారు.

కమ్యూనిస్టుల మానసికమునుగా బోసులో ఉన్నారని, నిన్నాదాలే వారి పని అని, దేశం వెలుపలనున్న ఎవరిపంకకో మాడటంవారివని అని, ప్రధాని విమర్శించారు.

ప్రజలను ముందుకు తీసుకుని పోగల చిత్రా త్మక కృషినిపూర్తి చేయగల పార్టీ ఈనాడు దేశంలో ఒక్క కాంగ్రెసు మాత్రమే అని ఆయన ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో ఆయన యింకా యిలా అన్నారు.

"స్వాతంత్ర్య పొరాటం రోజులలో ఏకైక భవ్యుడుకూడా చరిత్ర ఈ భాద్యతను మనమీద ఉంచింది. స్వాతంత్ర్యం సంపాదించే బాధ్యతను మనం నిర్వర్తించాము. అదేవిధంగా ఈనాడు మనం ప్రజలను ఆర్థికంగా పారిశ్రామికంగా, ముందుకు తీసుకుని పోవలసిన బాధ్యతను కూడా నిర్వర్తించాలి.

"కాంగ్రెసులో సందర్భాలు వుండివచ్చు. అది అనేకమయిన తప్పులు చేయవచ్చు. ఆయిన వ్యవటికే, దారిద్ర్యంపై పోరాటం నిలిపి, ప్రజలను ఈ దారిద్ర్య బంధాలనుంచి బయటకు తీసుకోని పోవలసిన గవాల్‌ను ఎదుర్కొన్నగల పార్టీ దేశంలో ఒక్క కాంగ్రెసు మాత్రమేనని చరిత్ర నాకు చెపుతున్నది."

కాన్పూరులో తాను కాంగ్రెసు ఎన్నికల ప్రచారం ప్రారంభించినికి పద్ధానిని కొందరు అనుకున్నారనీ, అది సరికాదు, శ్రీ నెహ్రూ చెప్పారు.

ఆ తరువాత అయన ఇంగ్లాండులో మాట్లాడుతూ, ఇలా అన్నారు.

"భారతదేశంలో నేను ఎక్కడకు వెళ్ళినా ఒక ఉద్వమం కోసమే వెదుతూనాను. నా ప్రజలను కలుసుకోవాలని, వారితో వారి సమస్యలను గురించి, మన సమస్యలను గురించి మాట్లాడాలని కోరుకుంటూ ఉంటాను. నాకు మిగిలివున్న కొద్ది సంవత్సరాలను భారత ప్రజల శ్రేయస్సు కోసం, నవభారత నిర్మాణం కోసం వెచ్చించాలని నా ఆకాంక్ష."

1931 లో కాన్పూరులో కుల, మత ద్వేషాగ్నులను ఆర్పడానికి కృషిచేసి ప్రాణాలను అర్పించిన గణేశ్‌శంకర్ విద్యార్థికి జోహారులు అర్పిస్తూ శ్రీ నెహ్రూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

రాజకీయాంశాలు, మతం లోజులు అంతరించిపోయాయని, విజ్ఞాన శాస్త్ర యుగం, అధ్యాత్మిక యుగం వచ్చినదని శ్రీ వినోబాభావే వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ప్రధాని ప్రస్తావించి ఈ(వకటనను తాను ఎంతో మెచ్చుకుంటున్నానని వినోబాజీవంటి మత వ్యక్తి ఈ ప్రకటన చేయటం తనకు అశ్చర్యం కలిగించిందని అన్నారు.

భారతదేశాన్ని ముందుకు తీసుకుని పోవాలంటే నిజమయిన జాతీయవాదాన్ని నిర్మించుకోవాలని, మత తత్వాన్ని కుల వ్యవస్థను విడనాడాలని, భారత సంఘాన్ని చైతన్య రహితం చేసి కట్టిపడేసిన ఆచారాలు సంప్రదాయాలు మొదలైన బంధాలను తెంచుకుని, బయట పడాలని, శ్రీ నెహ్రూ వక్కాణించారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను ప్రస్తావించి కూడ్రంగా అది కాంగ్రెసుఆశయాలను, ఈనాడు కాంగ్రెసు చేయదలచినవనులను ప్రతిబింబిస్తున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

సోషలిస్టు సమాజ స్థాపనే తన లక్ష్యమని కాంగ్రెసు (వకటించినదని, మనం సోషలిజం శైలుకు ప్రయాణం చేస్తున్నామని ఆయన అన్నారు. అయితే శాంతియుతంగా (ప్రజాస్వామిక పద్ధతులద్వారా సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించటం మన ఆశయమనీ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడటమే మన వాంఛితమని, దౌర్జన్య పద్ధతులు మనకు గిట్టవనీ, ఆయన స్పష్టం చేశారు.

సమ్నర్ వెల్స్ మృతి

అమెరికా మాజీ ఉప విదేశాంగ మంత్రి

సెప్టెంబరు 25:—

అమెరికా మాజీ ఉపవిదేశాంగమంత్రి శ్రీ సమ్నర్ వెల్స్ (68) నిన్న యిక్కడ మరణించారు.

గత రాత్రి రాత్రి రోజులుగా ఆయనమిస్త్రీగాఉన్నారు. యుద్ధకాలంలో (ప్రసిడెంట్ రూజ్‌వెల్ట్‌కు ఆయన మంత్రాలోచనకారుగా పనిచేశారు.

కొన్ని సంవత్సరాల క్రిందట ఆయన స్వీ ద్రోగంతో భార్య విడ్డారు. అంతే, ఇప్పుడు ఆయన మిస్త్రీ ఏమిటో తెలియదు. ఆయన పరిస్థితి (వమాదకరంగా ఉన్నట్లు మాత్రం గత వారంలో వర్ణించటం జరిగింది.

ఆయన తన అత్తవారింట పరణించారు. మెయిన్‌లోని స్వగృహంనుంచి ఆయన అక్కడకు వెళ్ళి ఒక వెలకు పైబడింది.

రాజకీయ నాయకులలో అత్యుత్తమమయిన వ్యక్తులు భరించేవారిలో ఆయన ఒకరు ఒక్కపుడు పరిగణించేవారు. కీర్తిశేషులైన అంబర్జార్తి మినహాగా ఇంత మేలురకం వ్యక్తులు భరించేవారు మరెవ్వరూ లేరనివారు.

ఆయన బట్టలతీరు కాకణంగారు, హార్వర్డ్ ఉచ్చారణ కారణంగాను ఆయనను అమెరికాలోను ప్రపంచంలోని యితర ప్రాంతాలలోను బ్రిటిష్ కీరు డనుకునేవారు.

అయితే, ఇది ఆయన చేష్టభాషలకు సంబంధించిన విషయం మాత్రమే. వ్యక్తిగతంగా ఆయన చాలా కలుపుగోలుతనంగా ఉండేవారు. కుక్కల పెంపకం అంటే ఆయనకు పరదా. ఒకప్పుడు ఆయనవద్ద 13 కుక్కలు ఉండేవి.

'విశ్వశాంతి' నౌక ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, సెప్టెంబరు 25:—

12,300 టన్నుల ఎమ్. ఎ. విశ్వశాంతి నౌకను శ్రీమతి సింధూజా పిందూస్థాన్ షిప్‌యార్డు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఏ. కేశవం ప్రారంభోత్సవం జరిపారు.

ఉపయోగకరమైన సూచనలు చేసినందుకుగాను శ్రీ ఎమ్. కె. నాయుడుకు పందరూపాయల పర్సును బహూకరించారు.

బెర్లిన్ రక్షణకు అమెరికా అణ్వస్త్రాలు

తప్పక ఉపయోగించబడవచ్చునని అమెరికా అటార్నీ జనరల్, రక్షణమంత్రుల ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 25:—

అటార్నీజనరల్ రాబర్ట్ కెన్నెడీ నిన్నరాత్రి టెలివిజన్ ఇంటర్వ్యూలో పాల్గొంటూ, బెర్లిన్ స్వాతంత్ర్య రక్షణకుగాను తన సోదరుడైన ప్రెసిడెంట్ కెన్నెడీ అవసరమైతే అణ్వస్త్రాలను ఉపయోగిస్తాడనడంలో సందేహం ఎంతమాత్రంలేదని ప్రకటించారు.

బెర్లిను విషయంలో మనం నిబద్ధకపోలేక ఇక నిలబడే దెబ్బదిని ప్రెసిడెంట్ కెన్నెడీ పదే పదే అన్నారని శ్రీ రాబర్ట్ కెన్నెడీ తెలియచేశారు.

బెర్లిను సమస్యపైన ప్రెసిడెంట్ కెన్నెడీని సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ పత్తిడి పెడుతూనే వుంటారని ఆయన అన్నారు. ప్రెసిడెంట్ కెన్నెడికి మార్గాంతరం లేకుండా పోయే టంతగా ఆయనను కృశ్చేవ్ పత్తిడి పెడతారని కూడా రాబర్ట్ కెన్నెడీ అన్నారు.

కృశ్చేవ్ తప్పుడు అంచనాలు వేసుకుపేక్షలంలో (వపంచం వ్యనాశనం కాగలదని, కూడా ఆయన హెచ్చరించారు. అంటే, అణ్వాస్త్రాలను ప్రెసిడెంట్ కెన్నెడి ఉపయోగిస్తారని గత కొద్దిరోజులుగా "నిగూఢ"గా కనిపిస్తున్నదని మాస్కో రేడియో నేటి ఉదయం (వకటించింది.

మధ్య ఆఫ్రికన్ ఫెడరేషన్ పొర్ విమానశ్రయ శైలెక్టర్ శ్రీ ఎన్. పి. హెక్. బార్నర్ మరణించినవాడి ధోపంలో కవిపించిన తుపాకిగుళ్ళు ఏ ఆయుధంచేత (వయోగించబడలేదన్న నంగతిని తన (వకటనలో పేర్కొనలేదని. కూడా మాస్కో రేడియో అన్నది.

సార్జెంట్ జూలియన్ "నిగూఢ" మరణం

మాస్కో రేడియా విమర్శ

మాస్కో, సెప్టెంబరు 24:—

ఉత్తర రోడీషియాలోని ఎన్‌డోలావద్ద శ్రీ హామర్‌షెల్డ్ మరణానికి కారణమైన విమాన (వమాదంలో (ప్రాణాలతో మిగిలివున్న సార్జెంట్ హారీ జూలియన్ పరిస్థితి చక్కబడిందని సెప్టెంబర్ 22 న (వకటించి, 23 న మరణించినవడం "నిగూఢ"గా కనిపిస్తున్నదని మాస్కో రేడియో నేటి ఉదయం (వకటించింది.

మధ్య ఆఫ్రికన్ ఫెడరేషన్ పొర్ విమానశ్రయ శైలెక్టర్ శ్రీ ఎన్. పి. హెక్. బార్నర్ మరణించినవాడి ధోపంలో కవిపించిన తుపాకిగుళ్ళు ఏ ఆయుధంచేత (వయోగించబడలేదన్న నంగతిని తన (వకటనలో పేర్కొనలేదని. కూడా మాస్కో రేడియో అన్నది.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి మాంక్‌గోమరి సూచనలు

చైనా ప్రధాని ఆమోదించినట్లువార్త

పెకింగ్, సెప్టెంబర్ 23:—

అంతర్జాతీయ ఉద్రిక్తస్థితి ఉనమానానికి కార్న్ మాంక్‌గోమరీ ఇచ్చిన సూచించిన సూత్రత్రయాన్ని చైనాప్రధాని చౌ ఎన్—లై ఆమోదించి బలపరచడానికి అంగీకరించినట్లు వపచైనా వార్తానంస్థ తెలుపుతున్నది.

ఒక పక్షం రోజుల క్రితం పెకింగ్‌లో లార్డ్ మాంక్‌గోమరీ ఈ సూత్రత్రయాన్ని సూచించారు. ఆయన సూచించిన మూడు సూత్రాలివి:

1. అన్ని (వపంచ దేశాంచే పరిగణింపబడే ఒకే ఒక చైనా ఏర్పాటు.
2. ఉభయ జర్మనీలను అందరూ గుర్తించడము.
3. (వపంచంలోని వివిధ దేశాలలో ఉన్న విదేశ సేనలన్నీ తమ తమ దేశాలకు తిరిగి వెళ్ళడం.

కాంగోలో రష్యా తదితర రాయబార వర్గాలు

లియోపాల్డ్‌విల్, సెప్టెంబరు 23—

ఇంతకు పూర్వం స్టాన్లీవిల్‌లోని గిజెంగా (ప్రభుత్వం పరిగణన పొందిన సోవియట్ యూనియన్ తదితర దేశాల రాయబారులు తమ రాయబార వర్గాలను లియోపాల్డ్‌విల్‌లో స్థాపించడానికి ముందు (ప్రెసిడెంటు కసావుబూ ఆమోదంపొంద వలసి వుంటుందనీ, కాంగో (ప్రభుత్వం నేడు ఆ యా రాయబార వర్గాలకు తెలిపింది.

దీనిపట్ల సోవియట్ యూనియన్ చకోస్లొవేకియా, పోలండు, యుగొస్లావ్ రిపబ్లిక్, మాలీ రాయబారులు (ప్రెసిడెంట్ కసావుబూ ఆమోదాన్ని పొందవలసి వుంటుంది. గిజెంగా కాంగో ఉప(వధానపదవినిస్వీకరించిన తరువాత ఈ రాయబారులంతా స్టాన్లీనిల్‌నుండి లియోపాల్డ్‌విల్‌కి వచ్చారు.

బాస్టన్‌వద్ద విమాన ప్రమాదం

బాస్టన్, సెప్టెంబరు24:—

అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన కెట్ విమానం ఒకటి నేడిక్కడ నేల కూలివట్టు తెలుప్తున్నది.

ఈ విమానం లోగడ అంతర్జాతీయవిమాన్ కయం నమ్మకంగా నీటిలో పడిపోయినట్లు తొలివార్తలు తెల్పుతున్నవి.

పడిపోయిన విమానంలో ఎంతమంది (పయాణీకులున్నారో ఇంకా నమాచారం అందలేదు.

భారత పోలీసు శతవర్ష ఉత్సవాలు

పరంగల్, సెప్టెంబర్ 25:—

పరంగల్‌లో జిల్లా పోలీసువారు అక్టోబర్ 21 న భారత పోలీసు శతవర్ష ఉత్సవాలు జరుపుతారని అధికారికంగా తెలియజేయబడింది.

దక్షిణాదిలో మూడు కొత్త రైలు మార్గాలు

దక్షిణప్రాంతీయమండలి ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబరు 24:—

దక్షిణాదిలో మూడు కొత్త రైలుమార్గాల ఏర్పాటుకు విర్ణయం జరిగింది. ఈనియయాన్ని నేడు జక్షిణ ప్రాంతీయమండలి సమావేశంలో అధికార పూర్వకంగా (ప్రకటించారు.

ఈకొత్త రైలుమార్గాలు ఏవి: హాసన్—మెంగుళూరు (125 మైళ్ళు), బెంగుళూరు—లెన్ (142 మైళ్ళు), మన్నార్గుడి—విరుదునగర్ (41 మైళ్ళు).

ఈ రైలుమార్గాల నిర్మాణానికి నంబంధించిన పనులే కార్యక్రమాన్ని త్వరలోనే (ప్రారంభిస్తారు.

మదరాసు కలకత్తాలమధ్య సగందూరం తృతీయ(పణాళికాంతానికింటంటె రైలుమార్గాన్ని నిర్మించడం జరుగు తుందని కూడా దక్షిణ ప్రాంతీయ మండలి తెలిపింది.

జంటరైలుమార్గాల నిర్మాణంవల్ల, విజయవాడ వాల్తేరు జంక్షనులలో వాగన్ల రవాణా పెచ్చు తుంది.

VENUS SEWING MACHINES

ఏజెంట్లు కావలెను

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ రాష్ట్రాలలోని ముఖ్య పట్టణాలలోను పల్లెలలోను మా వెనిస్ మిషన్లను విక్రయించు మంచి పలుకుబడి సామర్థ్యం గల యువకులు కావలెను.

T.K.M. ట్రేడర్స్,
228, గోవిందప్ప నాయుకన్‌పేట్, మద్రాసు—1.
వీపన్ కుట్టు మిషన్లను దక్షిణాఫ్రికాలో విడుదలచేయబడ్డాయి.

టెలిసానిక్ రేడియో
ఒకటి కొనండి
నాణ్యతకు, పనిచేయడంలోను, సమ్మకమునకు పేరుగాంచినవి
RADIO OF Quality
మోడరన్ ఎలక్ట్రానిక్స్
బ్యాంక్ స్ట్రీట్ సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఆంధ్ర ప్రదేశ్ అంతటా డీలర్లు ఉన్నారు.

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ శుభ్రపరుచునట్లుగా శక్తివంతముగా తయారైనది!

4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమారివి ★ మెత్తనివి
అంతేకాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!
ఖాళీకానున్న ఆక్టివిటీ వలన ఇది బాగా మన్నుతుంది!

అందరి మన్ననలను పొందినవి
TRAYONS
"ట్రియాన్స్" రేయాన్ నూలుతో చేయబడిన వస్త్రములు అందరు యిష్టపడెదరు. "ట్రియాన్స్" రెయాన్ నూళ్లు, శాస్త్రీయ పద్ధతిన ఇండియాలో యీ విధముగా తీయు వానిలోకెల్ల మొదటివిందర సరసము. ఎక్కువ మన్నిక-ఆకర్షణీయమైన దుస్తులకు తగినవి.
ట్రియాన్స్ రేయాన్ నూళ్లు 100, 120, 150, 300 నెంబర్లలో తయారగుచున్నవి.


స్టాకిస్టులు:
రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్
నెం. 61, శంబుదాస్ వీధి, మద్రాసు-1
కోడ్ నెంబరు: 21641 తంతి: 'CELYARN'
బ్రాంచీలు:
ఫోన్: 253 తంతి: 'CELYARN' 68/416, మెయిన్‌రోడ్, సిద్ధాపేట, సేలం.
ఫోన్: 598 తంతి: 'CELYARN' 114/A, కాట్ మాసీ వీధి, మదురై.
ఫోన్: 3441 తంతి: 'RAYONS' యునైటెడ్ ఇండియా బిల్డింగ్, ఆవినాసి రోడ్, కోయంబత్తూరు.







రేపల్లె, కూచివూడి గురజాలబ్లాక్‌ల స్థాయి

పెంచాలని జిల్లాపరిషత్తు సిఫార్సు

గుంటూరు, సెప్టెంబరు 25:—

రేపల్లె, కూచివూడి, గురజాల ప్రి-ఎక్స్‌టెన్షన్ బ్లాకులను మొదటి దశ స్థాయికి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి గుంటూరు జిల్లా పరిషత్తు సిఫార్సుచేస్తూ తీర్మానించింది. ఈ నెల 23 న శ్రీ ఎమ్. వి. కేశవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

శ్రీ సంజీవయ్య

27 న ఢిల్లీ ప్రయాణం

(మన ఏజెన్సీ)

హైదరాబాద్, సెప్టెంబరు 25:—

సెప్టెంబరు 28—30 తేదీల మధ్య జరిగే జాతీయ సమైక్యతా సమావేశంలో పాల్గొనే నిమిత్తం సమాచారమంత్రి శ్రీ సంజీవయ్య ఈనెల 27 వ తేదీని ఢిల్లీ వెళతారు.

ఆదివారంనాడు ఆయన తిరిగి హైదరాబాద్ వస్తారు. అంతకు ఆయన తిరిగి బయలుదేరుతారు. సిమ్లా, కులూ, మనాలిలోని పర్యాటక కేంద్రాలు చూస్తారు. అక్టోబరు 8 వ తేదీన ఆయన హైదరాబాద్ చేరతారు.

కాకినాడ మున్సిపాలిటీ పరిపాలనలో లోపాలు

శ్రీ లక్కరాజు సుబ్బారావు ప్రభృతుల విమర్శ

(మన ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 25:—

కాకినాడ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ (సబ్ కలక్టర్) సమావేశమందిరంలో 20 వ శ్రీ సైన్స్ సొసైటీ వారోత్సవాలు ఆదివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలను ఉద్దేశించి డాక్టర్ లక్కరాజు సుబ్బారావు ప్రసంగిస్తూ మున్సిపాలిటీ పరిపాలనలోని లోపాలు ఎత్తిచూపారు. ప్రజా సౌకర్యాల విషయంలో మున్సిపాలిటీలు ఏవే వ్రాసిన తెలుపుకు తమకు మున్సిపాలిటీనుంచి సహకారమైనా కూడా రాలేదన్నారు. డాక్టర్ జోగారావు పిలాట్టాడుతూ ప్రజలు ఎత్తిచూపి తప్పు, మున్సిపాలిటీ వ్యవహారాలు చక్కదిద్దేటట్టు కనిపించడం లేదన్నారు. శ్రీ పి. జగన్నాధరావు తమ ప్రసంగంలో శాసనసభా నిర్వహణపై పట్టణం అనారోగ్య కరంగా తయారౌతోందన్నారు. శ్రీ వి. వి. రమణ మున్సిపల్ పరిపాలనను విమర్శించారు. మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ కె. సత్యనారాయణరాజు, శ్రీ వి. శ్రీరామమూర్తి మున్సిపాలిటీ పరిపాలన పట్ల తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. మున్సిపల్ కమిషనర్ ఎంతో బదిలీ చెయ్యాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మున్సిపల్ వ్యవహారాలను మంత్రి ఎవ్.వి. నరసింగరావు గారికి నివేదించడానికి ఒక రాయబార వర్గం పంపడానికి నిర్ణయించారు.

రాయలసీమ, శ్రీకాకుళంజిల్లాలలో క్షామ పరిస్థితులు

సహాయకార్యక్రమం వెంటనే అమలు పరచాలని ప్రజాపార్టీ కార్యదర్శి

హైదరాబాద్, సెప్టెంబరు 25:—

రాయలసీమ జిల్లాలనూ, శ్రీకాకుళం జిల్లానూ, కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఇ. భవానీ ప్రసాద్ నిన్న ఒక ప్రకటనలో కోరారు. శ్రీ ప్రసాద్ తన ప్రకటనలో అనంతపూర్, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలనుంచీ శ్రీకాకుళం జిల్లాలో చాలా ప్రాంతాలనుంచీ కరువు పరిస్థితులు వివరించే నివేదికలు తనకు అందినవనీ ప్రభుత్వం వెంటనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలనీ, కోరారు.

పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నందున ప్రభుత్వం అధికార నివేదికకు ఎదురు చూడకుండా వెంటనే టెలిగ్రాఫ్ ఉత్తర్వులు పంపి, సహాయ కార్యక్రమం అందించాలని ప్రసాద్ కోరారు.

జాతీయ కార్మిక వారోత్సవాలు

అక్టోబరు 2 నుండి 7 వరకునిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబరు 25:—

జాతీయ కార్మిక వారోత్సవాలు అక్టోబరు 2 నుండి 7 వరకూ నిర్వహించ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాధరావు ఒక ప్రకటన చేశారు. ఈ ఉత్సవాలు ఏటూరులో అక్టోబరు 2 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుంది. అక్టోబరు 5 వ విజయవాడలో జిరిగే కార్యక్రమంలోనూ, అక్టోబరు 7 న గుంటూరులో జరిగే ముదిరోజు కార్యక్రమంలోనూ డాక్టర్ జి. ఎస్. మేహ్రోత్రా పాల్గొంటారు.

దొంగతనం నేరానికి కఠిన శిక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 24:—

దొంగతనం నేరానికి డబుల్‌సీంగ్ లభవ సిటీ మేజిస్ట్రేట్ శ్రీమతి డి. మంగళాంబ వాలుగు నెలలు కఠిన కైదుశిక్ష విధించారు.

నగరంలో జూన్ 11 న ఒక బైసికిల్, జూన్ 19 న మరొక బైసికిల్ ముద్దాయి దొంగిలించాడని పోలీసులు కేసు దాఖలు చేశారు.

ముద్దాయిని ఆగస్టు 14 న అరెస్టు చేశారు. ఇతని ఎద్దసండి రెండు సైకిళ్ళను పోలీసు ఆ స్వాధీనపరచుకున్నారు. ముద్దాయి నేరం చేశానని అంగీకరించాడు.

హత్యకేసులో ముద్దాయిల విడుదల

విజయవాడ, సెప్టెంబర్ 25:—

హత్యకేసు సందర్భంగా ధర్మోరా గ్రామానికి చెందిన చిన్నపోచిగ, నరసింహా అనువారలను నిజామాబాద్ సెషన్సుజడ్జి శ్రీ బి. రావ్. లాల్‌కిషన్ విడుదలచేస్తూ తీర్పుచెప్పారు.

శ్రీ గంగారెడ్డి ప్రాసిక్యూషన్ తరపునా, శ్రీ కె. వి. శ్రీనివాసరావు, శ్రీ మహమ్మద్ అబ్దుల్లా ముద్దాయిల తరపునా వాదించారు.

నిజామాబాద్‌లో శ్రీమతి ఇందిరా గాంధి కార్యక్రమం వాయిదా

నిజామాబాద్, సెప్టెంబర్ 25:—

జిల్లాలో కురా ఉండటంవల్ల శ్రీమతి ఇందిరాగాంధి కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలని కోరామని నిజామాబాద్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి. నాగమంతరెడ్డి తెలియజేస్తున్నారు.

పి. అండ్ టి. ఉద్యోగుల సంయుక్త కార్యవర్గ తీర్మానాలు

హైదరాబాద్, సెప్టెంబరు 25:—

నగరంలోని తంతి తపాలాశాఖ యూనియన్ల సంయుక్త సమావేశం నిన్న ఖుళ్కడ జరిగింది. సెప్టెంబరు 25 నుండి 30 వరకు తంతి తపాలా శాఖ ఉద్యోగుల మధ్య స్నేహా సౌహార్దాలు పెంపొందే వారంగా పరిగణించడానికి వీరు విజ్ఞప్తి యించారు.

ప్రభుత్వం తమ సంఘానికిగుర్తింపు ఉపిచ్చి నందుకు ఈ సమావేశంకృతజ్ఞత తెలిపు తోంది. ఇంకా పెన్షన్లసులో ఉన్న పదుగురు ఉద్యోగులను తిరిగి పనిలో చేర్చుకోవలసిందిగా కోరారు.

శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

హైదరాబాద్, సెప్టెంబరు 25:—

ఉస్మానియా విశ్వవిద్యాలయం పుజ్జార్ సంఘం కార్యవర్గానికి 22 మంది సభ్యులను నియమిస్తూ శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్ పేర్లు ప్రకటించారు. శ్రీ ఎం. గోవిందాచారి కార్యదర్శిగా ఉంటారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అభ్యర్థులు

డాక్టర్ రాయ్ రెండుపోట్లనుంచి పోటీ చేసేందుకు అనుమతి

కలకత్తా, సెప్టెంబరు 25:—

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ఈనెల జరిగే అసెంబ్లీ ఎన్నికలలో రెండింటి (కలకత్తా) సిల్‌బోర్ (బంబుర) నియోజక వర్గాల నుండి పోటీచేసేందుకు ప్రదేశ్ ఎన్నికల సంఘం అనుమతి పొందింది. ఇలా అనుమతి పొందినది ఒక్క డాక్టర్ రాయ్ మాత్రమే.

డాక్టర్ బి. సి. రాయ్, బిజయ్‌సింగ్ నహర్ గార్లు తమ తమ నియోజకవర్గాలను మార్చుకోనున్నారు. ఈసారి శ్రీ నహర్ భవిష్యత్తులో ఎక్కడినుంచి పోటీచేస్తారు.

ముర్షిదాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి మాత్రం ప్రదేశ్ ఎన్నికల సంఘంవారు ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించలేదు. కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమయూన్ కబీర్‌ను కాంగ్రెసు హైకమాండు ఈ సీటుకు సిఫార్సు చేసింది.

ప్రాంతీయ భాషలలో నాటక ప్రదర్శనలు

దేశంలోని మార్పులను చూపేట్లు ఏర్పాటుచేయటానికి ప్రభుత్వాపథకం

ఊటీ, సెప్టెంబరు 25:—

దేశంలో జరుగుతున్న అనేకమంచిని మార్పులను ప్రతిబింబించే విధంగా ప్రాంతీయ భాషలలో నాటక ప్రదర్శనల ఏర్పాటుకు ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నదని కేంద్ర సంస్కృతీ వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న యిక్కడ చెప్పారు.

రాష్ట్రీయ కళాకేంద్రం ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ, రచయితల ఆలోచనా స్వాతంత్ర్యంలో జోక్యం కలిగించుకోవటం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించటంలో గతంలో నాటకం చాలా ముఖ్యపాత్ర వహించినదనీ, ఈవాడు మార్పులను చిత్రించటం ద్వారా అది పురోగతి సేవచేయ వీలున్నదనీ ఆయన అన్నారు.

ఇబ్రహీం పట్నం మున్సులూరు వరద నిర్వాసిత సంఘ సమావేశం అక్టోబర్ ఒకటి మధ్యాహ్నం రెండు గంటలకు మూలాపాడు సెంటర్‌లో జరుగుతుంది.

దక్షిణ రైల్వే

1961 అక్టోబరు 1 నుంచి రైలుబండ్ల సర్వీసులలో మార్పులు

1961 అక్టోబరు 1 నుంచి రైలుబండ్ల సర్వీసులలో సర్వసాధారణంగా జరుగు మార్పుల గురించి విడిగా ప్రచురింపబడిన నోటిఫికేషనుకు తోడుగా, ఆంధ్రస్టేట్‌లో ఇతర, ప్యాసింజరు బండ్లకు సంబంధించి చేయబడిన ముఖ్యమైన మార్పులు దిగువ తెలుపబడినవి.

1. కొత్తగా ప్రవేశపెట్టబడిన బండ్లు

బ్రాడ్ గేజి

బండినంబరు	వివరణ	స్టేషన్	పోక గం. ని.	స్టేషన్	రాక గం. ని.
75	విజయవాడ—వాల్తేరు ప్యాసింజరు	విజయవాడ	17—45	వాల్తేరు	08—15
76	వాల్తేరు—విజయవాడ ప్యాసింజరు	వాల్తేరు	18—00	విజయవాడ	08—45

2. విస్తరింపబడిన బండ్లు

బ్రాడ్ గేజి

బండినంబరు	వివరణ	స్టేషన్	పోక గం. ని.	స్టేషన్	రాక గం. ని.
423	నిడదవోలు రాజమండ్రి ప్యాసింజరు	నిడదవోలు	05—45	కాకినాడపోర్టు	10—25

3. రద్దుచేయబడిన బండ్లు

బ్రాడ్ గేజి

బండినంబరు	వివరణ	స్టేషన్	పోక గం. ని.	స్టేషన్	రాక గం. ని.
77	మద్రాసు—వాల్తేరు పార్శిల్ ప్యాసింజరు	విజయవాడ	17—45	వాల్తేరు	11—45
78	వాల్తేరు—మద్రాసు పార్శిల్ ప్యాసింజరు	వాల్తేరు	23—45	విజయవాడ	14—05
419	విజయవాడ—కాకినాడ ప్యాసింజరు	రాజమండ్రి	07—20	కాకినాడపోర్టు	10—25

4. దిగువచోట్ల కొత్తగా బండ్లు ఆగును.

బ్రాడ్ గేజి

బండినంబరు	వివరణ	స్టేషన్
47	హైదరాబాద్, పూరి ఫస్ట్ ప్యాసింజరు	సీతాఫల్‌మండి
71	మద్రాసు వాల్తేరుప్యాసింజరు	కాజీపేట
72	వాల్తేరు మద్రాసు ప్యాసింజరు	
78	విజయవాడ—మద్రాసుపార్శిల్ప్యాసింజరు	ఆల్వార్‌పేట్

5. వేళలో మార్పులు

బ్రాడ్ గేజి

బండినంబరు	వివరణ	స్టేషన్	పోక గం. ని.	స్టేషన్	రాక గం. ని.
74	కాకినాడ—చిత్రగుంట ప్యాసింజరు	కాకినాడపోర్టు	04—30	చిత్రగుంట	23—15
79	రేణిగుంట—విజయవాడ ప్యాసింజరు	రేణిగుంట	12—05	విజయవాడ	02—45
419	విజయవాడ—రాజమండ్రి ప్యాసింజరు	విజయవాడ	03—00	రాజమండ్రి	09—05
423	నిడదవోలు కాకినాడ ప్యాసింజరు	నిడదవోలు	05—45	కాకినాడపోర్టు	10—25
ఆర్ సి 12	నిడదవోలు నరసాపూర్ ప్యాసింజరు	నిడదవోలు	05—05	నరసాపూరు	07—40
ఆర్ సి 13	నరసాపూరు నిడదవోలు ప్యాసింజరు	నరసాపూరు	08—10	నిడదవోలు	10—50
ఆర్ సి 1	పామర్రుకోట కాకినాడ ప్యాసింజరు	పామర్రుకోట	02—30	కాకినాడపోర్టు	03—10
ఆర్ సి 2	కాకినాడ పామర్రుకోట ప్యాసింజరు	కాకినాడపోర్టు	01—00	పామర్రుకోట	01—40

మీటర్ గేజి

బండినంబరు	వివరణ	స్టేషన్	పోక గం. ని.	స్టేషన్	రాక గం. ని.
1033	మచిలీపట్టణం నరసరావుపేట ప్యాసింజరు	మచిలీపట్టణం	07—00	నరసరావుపేట	16—25
261	మచిలీపట్టణం దొనకొండ ప్యాసింజరు	మచిలీపట్టణం	11—45	దొనకొండ	23—30
1047	గుంటూరు దొనకొండ ప్యాసింజరు	గుంటూరు	08—30	దొనకొండ	12—15
1195	తీమవరం గుడివాడ ప్యాసింజరు	తీమవరం	09—25	గుడివాడ	13—05
1197	తీమవరం గుడివాడ ప్యాసింజరు	తీమవరం	15—20	గుడివాడ	19—15

6. కొత్త పైమింగుల ప్రారంభం

బండ్ల కొత్త షెడ్యూలు ప్రకారం 1961 నం. 30 సెప్టెంబరు — 1వ అక్టోబరు అర్ధరాత్రినుంచీ గాని, తరువాత సౌకర్యమైనంత త్వరలోగాని ప్రారంభమగును.

7. ఇతర వివరములు, మధ్య స్టేషన్లవద్ద పైమింగులు

ఇతర వివరములకు ఇతర మెయిలు, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరు బండ్ల షెడ్యూలింగులకు మధ్య స్టేషన్లవద్ద షెడ్యూలింగులకు, స్టేషన్లవద్ద అమ్మబడు షెడ్యూబుల్స్‌లోగానీ స్టేషన్లలో ప్రదర్శించబడు షీట్ షెడ్యూల్స్‌లోగాని చూడండి.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

దక్షిణ రైల్వే

1961 అక్టోబరు 1 నుంచి మొత్తం బండ్ల సర్వీసులలో మార్పులు

1961 అక్టోబరు 1 నుంచి బండ్ల సర్వీసులలో చేయబడిన దిగువ ముఖ్యమైన మార్పులు నవీకరు తెలీనుంచి అమలులోనికి వచ్చును.

1. దిగువచోట్ల బండ్లు కొత్తగా ఆగును

బండినంబరు	వివరణ	స్టేషన్.

బ్రాడ్ గేజి

3.	హోడా—మద్రాసు మెయిలు	ఈ బండ్లు ముందుగా తెలిపినవో
4.	మద్రాసు —హోడా మెయిలు	ఎయిర్‌కండీషన్డ్, ఒకటవతరగతి స్పెషల్ బండ్లు చీరాలవద్ద ఆగును.

2. దిగువచోట్ల ఆగవు

బండి నంబరు	వివరణ	స్టేషన్

బ్రాడ్ గేజి

1	మద్రాసు మెంగుళూరు మెయిలు	వాలాజా రోడ్డు
8	బెంగుళూరు—మద్రాసుమెయిలు	కైట్‌పేట్
20	కొచ్చిన్ హార్బర్—మద్రాసు ఎక్స్‌ప్రెస్	వాలాజా రోడ్డు

3. షెడ్యూలులలో మార్పులు

బండినంబరు	వివరణ	స్టేషన్	పోక గం. ని.	స్టేషన్	రాక గం. ని.

బ్రాడ్ గేజి

6	మెట్టుపాళెం—మద్రాసు వీనగిరి ఎక్స్‌ప్రెస్	మెట్టుపాళెం	17—15	మద్రాసు సెంట్రల్	మార్పులేదు
9	బోంబాయి—మద్రాసు మెయిలు	బోంబాయి వి. టి.	22—15	మద్రాసు సెంట్రల్	మార్పులేదు.
12	మద్రాసు బొంబాయి ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	09—00	బోంబాయి వి. టి.	12—00
15	మద్రాసు న్యూఢిల్లీ జి.టి. ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	12—20	న్యూఢిల్లీ	08—30
16	న్యూఢిల్లీ—మద్రాసు జి. టి. ఎక్స్‌ప్రెస్	న్యూఢిల్లీ	18—40	మద్రాసు సెంట్రల్	12—40
17	మద్రాసు—సెంట్రల్ ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	19—30	ఢిల్లీ	21—25
18	ఢిల్లీ-మద్రాసు సెంట్రల్ జనతా ఎక్స్‌ప్రెస్	ఢిల్లీ	11—00	మద్రాసు సెంట్రల్	14—00
25	జొలార్‌పేట—బెంగుళూరు సిటీ ఎక్స్ ప్రెస్	జొలార్‌పేట	04—15	బెంగుళూరు సిటీ	08—05
27	జొలార్‌పేట—ధోరనూరు లింక్ ఎక్స్‌ప్రెస్	జొలార్‌పేట	17—45	ధోరనూరు	02—30
28	ధోరనూరు—జొలార్‌పేట లింక్ ఎక్స్‌ప్రెస్	ధోరనూరు	03—55	జొలార్‌పేట	13—15
74	మద్రాసు—వాల్తేరు ప్యాసింజరు	మద్రాసు సెంట్రల్	18—35	వాల్తేరు	మార్పులేదు
72	వాల్తేరు—మద్రాసు ప్యాసింజరు	వాల్తేరు	03—30	మద్రాసు సెంట్రల్	11—45

మీటర్ గేజి

35	ఉదకమండ్—మెట్టుపాళెం వీనగిరి ఎక్స్‌ప్రెస్సు	ఉదకమండ్	13—30	మెట్టుపాళెం	16—55
202	పూనా—బెంగుళూరుసిటీ మేయిలు	పూనా	22—50	బెంగుళూరు సిటీ	మార్పులేదు
203	బెంగుళూరు సిటీ—పూనా ఎక్స్‌ప్రెస్	బెంగుళూరు సిటీ	09—50	పూనా	12—55
204	పూనా—బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	పూనా	13—45	బెంగుళూరు సిటీ	17—00
212	బెంగుళూరుసిటీ—మైసూరు కామండ్ ఎక్స్‌ప్రెస్ సిటీ	బెంగుళూరు	16—00	మైసూరు	19—35

4. త్రూ కారేజి సర్వీసులు

1 దిగువ త్రూ — సెక్షనల్ క్యారేజీలు ప్రవేశ పెట్టబడును.

(ఎ) ఒక బోగీ. ఒకటవ రెండవ మూడవతరగతి—మద్రాసుఎగ్మూరు నాగోరు మధ్య నం. 101/135/856 మరియు 843/126/102 బండ్లకు తగిలించబడును.

(బి) ఒకబోగీ—ఒకటవ మూడవ తరగతి—ఖుల్టుదుమద్రాసు సెంట్రల్—పూనామధ్యము. 11మరియు 12 ఎక్స్‌ప్రెస్ బండ్లకు తగిలించబడినవి.మద్రాసు సెంట్రల్ మరియు బొంబాయివరకు విస్తరింపబడును. ఈ కోచి బొంబారు కొచ్చిన్ బోగీఒకటవ మూడవ తరగతి నం 11 మరియు 12 బండ్లలో నడుపు రోజులలో తగిలించబడదు. దిగువ 3 (1) అలుటం చూడండి.

2 త్రూ—సెక్షనల్ క్యారేజిలలో దిగువ మార్పులు జరుగును.

(ఎ) ఒక బోగీ—మూడవతరగతి లగేజి, బేకుతో మద్రాసు ఎగ్మూరు, నాగోరుమధ్య నం. 101/135/856 మరియు 843/126/102 బండ్లలో ఒక మూడవ తరగతి గది బోగీ బదులు ఏర్పాటు చేయబడును.

(బి) ఒక బోగీ—ఒకటవ మూడవ తరగతి—విజయవాడ—హైదరాబాద్ మధ్య నం 46 మరియు 45 ఎక్స్‌ప్రెస్సులలో నడచును.

(సి) హైదరాబాద్—రేణిగుంట బోగీ మూడవ తరగతి ఖుల్టు నం. 471/18/444 మరియు 441/17/338 బండ్లలో నడుస్తున్నది. నం 471/18/440 మరియు 441/17/338 లో నడచును.

(డి) ఒక బోగీ—ఒకటవ ,రెండవతరగతి ఖుల్టు హైదరాబాద్, వాల్తేరుమధ్య నం 46, 45 బండ్లలో నడుస్తున్నదానికి బదులు ఒకటవ తరగతి బోగీ నడచును.

5. కొత్త పైమింగుల ప్రారంభం

బండ్ల కొత్త షెడ్యూలు ప్రకారం 1961నం. 30సెప్టెంబరు—1వ అక్టోబరుఅర్ధ రాత్రినుంచిగాని, తరువాత సౌకర్యమైనంత త్వరలోగాని ప్రారంభమగును.

6. ఇతర వివరములు, మధ్య స్టేషన్లవద్ద పైమింగులు

ఇతర వివరములకు ఇతర మెయిలు, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరు బండ్ల షెడ్యూలింగులకు మధ్య స్టేషన్లవద్ద షెడ్యూలింగులకు, స్టేషన్లవద్ద అమ్మబడు షెడ్యూబుల్స్‌లోగానిస్టేషన్లలో ప్రదర్శించబడు షీట్ షెడ్యూల్స్‌లోగాని చూడండి.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

రేడియో

బుధవారం, సెప్టెంబర్ 27
శక 1883 ఆశ్వయుజ 5

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ దుర్గ, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 1—00 మహిళా సమాజం, 1—30 దోంధూశాస్త్రి కుప్తా పూర్‌కర్: ఖయాల్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో కదంబ కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 తెలుగు సాహిత్యమే సంస్కృతి (ప్రసంగము (హిందీ) రామమూర్తి 'కేలు', 7—30 లోకలు కోరినపాటలు, 8—00 సిఫార్సు నాటిక (ముద్రాసునుండి రిలే), 8—30 నాదస్వరం, 9—00 అం. వా., 9—15 ఉర్దూలో వార్తలు, 9—50 గ్యాసీ, బృందబరి: భజన్, 10—00 ధోధూశాస్త్రి కుప్తా శాస్త్రీయ కరికరి: ఖయాల్ కాపోడ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ — బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ప్రసారి 8—45 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం: 12—10 వాద్య కదంబం, 2—00 ఎస్. పద్మ ఎస్. రాజకుమారి, 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—15 సంగీత రూపక గీతాలు సాగర మధురం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 257.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—55 ప్రసార విశేషాలు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 12—10 పుంజరి, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 కవిరాయని జోగారావు: వీణ, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 బొమ్మరిల్లు పాటలు, 7—40 7—45 లలితసంగీతం: ఎన్. వి. గోవిందాచార్యులు, 8—30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము, 8—45 పన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: ఎన్. వి. గోవిందాచార్యులు, 9—50 కవిరాయనిజోగారావు: వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వీణాధ్యయం, 7—30 సాత్తూర్. ఎ. బి. సుబ్రహ్మణ్యం, 8—00 మధురగీతం, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—30 గాన మంజరి, 1—50 గీతమంజరి, 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 శారదా గణేశన్: వీణ, 8—00 రాజలక్ష్మి నారాయణ్, 8—30 ఎస్. రంగనాయకి: వీణ, 9—00 టి. కె. రామస్వామి, 9—30 అపూర్వకర్తృత్వ: ఎస్. శ్రీనివాసరావు, 9—45 వయొల్యూర్ ఎస్. వీకాంబరవిశ్వేష: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం: 7—15 వాద్య గోష్ఠి, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—30 ప్రసార సమాప్తి, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా. 6—20 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 రాగవిశ్లేషణం: వరాళి, 7—45 పుస్తక పరిచయము ఆర్. దొరస్వామి శర్మ, 8—00 సిఫార్సు వాద్య నాటిక తమిళ మాతృక. టి. జానకిరామన్ తెనుగు: ఏ. ఆర్. శర్మ నిర్వహణ: ఉమ, 9—25 వాద్య సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

కాఫీ బోర్డు, బెంగుళూరు

పూల్ కాఫీ అమ్మకములు, బహిరంగ కాఫీ వేలములు, స్థానిక కాఫీ అమ్మకములు – అక్టోబరు 1961.

1961 అక్టోబరులో పూల్ కాఫీ అమ్మకములు, బహిరంగ్ కాఫీవేలములు, స్థానిక కాఫీ అమ్మకములు దిగువ స్థలములలో ఆ యా తేదీలలో జరుగును.

పూల్ కాఫీ అమ్మకములు:

1. మైసూరు	11—10—61	1. మైసూరు	12—10—61
2. విజయవాడ	24—10—61	2. విజయవాడ	24—10—61
3. కోయంబత్తూరు	30—10—61	3. కోయంబత్తూరు	31—10—61

బహిరంగ పూల్ కాఫీ వేలములు:

స్థానిక కాఫీ అమ్మకములు:

1. మద్రాసు	16—10—61	5. విజయవాడ	23—10—61
2. బెంగుళూరు	20—10—61	6. తంజావూరు	
3. గుంటూరు		7. మధురై	
4. ట్రిచి		8. పాలంకోట	25—10—61
		9. ఒట్టాకి	
		10. కొట్టాయం	27—10—61

ఫలితములు వ్రాతలను తేదిగురించిన వివరములు అమ్మకం కేంద్రములవద్ద నోచేసు బోర్డులో నోడ ప్రకటింపబడును.

జి. ఎస్. శ్రీనివాసన్.
చీఫ్ కాఫీ మార్కెటింగు ఆఫీసరు.

DA-61/384.





★ వర్జీనియా పొగాకు ★

వర్జీనియా పొగాకు - సాగుబడి బాగోగులు

:x:

శ్రీ. విశ్వనాధరెడ్డి
(డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ)

ఆంధ్రదేశము నాణ్యమయిన వర్జీనియాపొగాకు కు నెలవుకావడంచి. మనదేశములోనివర్జీనియా పొగాకు పంటలో సుమారు 95 శాతం ఆంధ్ర దేశములోనే సాగుబడి అగుచున్నది. ఈ పంట ఆంధ్రదేశమునకు వచ్చి సుమారు 40 సంవత్సరములు అయినది. ఇంతవరకు ఏటేటా పొగాకు విస్తీర్ణము హెచ్చుచునే యున్నది. వేలాది రైతులు లక్షలకు పైగా పనివాండ్రు ఈ పంటమీదనే ఆధారపడి యున్నారు.

వర్జీనియా పొగాకు మన దేశములో సిగరెట్ తయారుచేయుటకేగాక, అనేక విదేశములకుకూడ ఎక్కువగా ఎగుమతి అగుచున్నది. నూటికి 25 వంతులు మన దేశములోనే సిగరెట్ తయారు చేయుటకు ఉపయోగించుచున్నారు. మిగతా 75 శాతము విదేశములకు ఎగుమతి అయి దాదాపు 12 కోట్లు విదేశీ మారకపుసొమ్ము రాబట్టుటకు చాలా ఉపయోగకరమయినది.

ఆదిలో మనము పండించిన పంటకు ఏ విధ మైన కష్ట, నష్టములు లేకుండా ఎగుమతి చేసుకొనగలిగినాము. కానీ రాను రాను విదేశములలో పొగాకు కొనుగోలునకు పోటీ ఎక్కువయి వారు కొన్ని షరతులు పెట్టుచున్నారు. ఈ షరతులను మనము అవలంబించక తప్పదు. ఎందుచేతనగా, విదేశీమారకమునకు పొగాకు ఎగుమతులు చాలా అవసరము. విదేశీ కొనుగోలుదారుల షరతులలో ముఖ్యమయినది మనము ఎగుమతిచేయు పొగాకు వాణ్యమయిన సిగరెట్లు తయారు చేయుటకు అనుకూలముగా ఉండవలెను. వాణ్యమయినపొగాకు పండింపవలెయిదల విదేశ మార్కెట్టులకు మన పొగాకు ఎగుమతి కాదు. దీనివలన మన దేశపు పొగాకు రైతులకు పొగాకు మీద ఆధారపడి యుండు పనివాండ్రకు, పొగాకు పరిశ్రమకుకూడ తీరని నష్టము వాటిల్లును.

మనము పండించు పొగాకు నాణ్యత కలిగి యుండవలెనన్న కలితీరేని మంచి విత్తనములు, పేరెన్నికగల రకములు, ఆసువయిన భూములు, నరి అయిన ఎరువులు, సకాలములో తెగుళ్ళ చివారణోపాయములు, సక్రమమయిన పద్ధతులలో ఆకును కోయుట, బ్యారనులలోనికి ఎక్కించి మచిన క్యూరింగుపద్ధతులు అవలంబించుట చాలా అవసరము. ముఖ్యముగా నరిఅయిన పై ఎన్నికగల విత్తనములు రాజమండ్రి పరిశోధన స్థానములోను, గుంటూరు పరిశోధన స్థానములోను తయారుచున్నవి. వీటిని ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు విస్తరణశాఖవారు పొగాకు పండించు ముఖ్య కేంద్రములలో సరఫరా చేయుచున్నారు. ఎ. ఎల్. టి. డి. కంపెనీవారు కూడా వారి ముఖ్య కేంద్రములద్వారా, విత్తనములు పండించి, సరఫరా చేయుచున్నారు. ఈ విత్తనములలో ఫ్లు-కెష్ అను రకము ఎక్కువ వ్యాప్తి చెందినది. హారిసన్ స్పెషల్, ధాదం, వర్జీనియాగోల్డ్ వగైరా విత్తనములు పేరెన్నికయినవి. యున్నవి. కాకర్బు అను వ్యాధికి విత్తనము ఇంకను కొన్ని చోట్ల సాగుబడి అగుచున్నది. దీనినుండి తయారయిన పొగాకు రంగు నిలువ యుండదని, పంచి సిగరెట్టు తయారు చేయుటకు పనికిరాదని, పొగాకు కొనుగోలుదారులు నిషేధించుచున్నారు. అందునే ఈ 'కాకర్బు' రకమును రైతులు సాగు చేయకూడదు. పొగాకు పండించు రైతులు సదరు భూములలో మట్టిని పొగాకు విస్తరణ శాఖవారిచే తనిఖీ చేయించి, తమ పొలములకు అను

మైన ఎరువులను వేసుకొనుట చాలా ముఖ్యము. సాగుబడిచేయుపద్ధతులలోను, విరుపు,క్యూరింగు, మార్కెటింగు పద్ధతులలోనూ, నవీనపద్ధతులను పొగాకు విస్తరణ శాఖవారి సలహాలను పొంది రైతులు నాణ్యతగల పొగాకును పండించుట శ్రేయస్కరము.

ఇంతేకాక, పొగాకు పంటకు నిషేధింపబడిన భూములనివనగా, చవుడు, పల్లపు ప్రదేశములు, వరి మాగాణి భూములు, చెరువు గర్భములు.

ఇట్టి భూములలో వర్జీనియా పొగాకు సాగుబడి చేసిన పొగాకు రంగు నిలువక పోవుటగాని, మంద ముగా యుండకపోవుటగాని, తేలికగా యుండుట గాని, కాల్పు తక్కువగాయుండుటకాని, బరుగును. ఈ రకపు పొగాకును కొనుగోలు వర్తకులు కొన కూడదని నిశ్చయించినారు.

కనుక, పొగాకురైతులు పేరెన్నికగల డెక్ క్రెస్ట్, హారిసన్ స్పెషల్, ధాదం, వర్జీనియా గోల్డ్, వగైరా విత్తనములను సాగుచేసి, సాగు చేయుటలో నవీన పద్ధతులు అవలంబించుట శ్రేయస్కరము. మరియు పొగాకు పండించు రైతులు వర్జీనియా, పొగాకును చవిటి భూము లలోను, పల్లపు ప్రదేశములలోను, వరి మాగాణి పొలములలోను, చెరువు గర్భములలోను తడితర పొగాకుపంటకు అనుకూలముకాని ఇతర భూములలోను సాగుచేయక, నాణ్యమయిన పొగ కునే పండించెదరని హెచ్చరించటమయినది.

మేలురకంవర్జీనియాపొగాకునే పండించండి

వాణిజ్య పంటలలో వర్జీనియా పొగాకు చాలా ముఖ్యమయినది. వర్జీనియా పుగాకు వుత్పత్తి చేయుటలోనూ, దానిని తగు విధముగా తయారు చేసి అమ్ముటకు సిద్ధము చేయుటలోనూ, వేనకు వేల రైతులు, క్యూరర్లు; అధిక సంఖ్య లలో నైపుణ్యంకల పనివాండ్రు, గ్రేడింగు పని వారలు; పందలాది వ్యాపారస్తులు, ఎగుమతి దారులు పనిచేయుచున్నారు. వర్జీనియా పంటకు ప్రధానమయిన గుంటూరు, గోదావరి ప్రాంత సౌభాగ్యానికి ఆర్థిక వ్యవస్థకు పొగాకు ఎంత ప్రాముఖ్యమో దీనివల్ల తేటతెల్ల మగుచున్నది.

మన దేశపు వర్జీనియా పుగాకు సిగరెట్లు తయారు చేయుటకు పుపయోగపడుచున్నది. ఉత్పత్తిలో దాదాపు 75 శాతము విదేశములకు ఎగుమతి చేయబడుచున్నది. కాబట్టి మనదేశము లోనూ, విదేశములలోను ఉన్న పొగాకు పరిశ్రమ కులకు అనుగుణ్యమయిన వర్జీనియా పొగాకును సరఫరా చేయుట ఆవశ్యము.

మన దేశపు వర్జీనియా పంటలో కొంతకాలము నుండి వ్యాయతేని పొగాకు రకములు కానగను చున్నవి. ఇందుకు ముఖ్యమయిన కారణములు తెలియుచున్నది. ఒకటి సరిగాని విత్తన మూలవల్ల వాడుట వలన, రెండు గ్రేడ్ చేయుటకు పనికిరాదని అందరకూ తెలిసిన విషయమే. అదే విధంగా చవిటిభూములలోనూ, చెరువు గర్భములలోనూ, మాగాణి(ఊడ్పు) పొలములలోనూ, పల్లపు (దాడువ) పొలములలోనూ, సాగుబడి చేయబడిన పొగాకుకూడా సిగరెట్లు తయారీకి పనికొనదగినది కాదని సూచించబడుచున్నది. ఒకవైపు సరిగాని రకముల వుత్పత్తి యటుబుండ, మరియొకవైపు అయ్యే పంటకూడా ఏటేటా పెరుగుతున్నది. 1961 పంట సాలుకు చేయబడిన అంచనాల ప్రకారం దాదాపు 145 మిలియనులు (14½ కోట్లు) పౌనుల వర్జీనియా పొగాకు, ఆంధ్ర ప్రదేశ్‌లో పండింపబడినది.

మన దేశపు వర్జీనియా పుగాకు చాలాదగ్గరకు యితర దేశాలకు ఎగుమతి అగుచున్నది. మన దేశానికి విదేశీ కూరకద్రవ్య సంపాదనలో వర్జీనియా పొగాకు ఒకటి. 1960 సం. లో మనకే ల్రెవార్షిక సగటు ప్రకారం మన దేశపు బ్యారన్ ముడిపొగాకు ఎగుమతుల్వారా వ్రతిసంవత్సరము రు. 12 కోట్లు విదేశీ మారకద్రవ్యం దేశానికి లభించినది.

వాణిజ్యానికై వర్జీనియా పొగాకు తయారీ

:x:

శ్రీ యన్. పి. చటర్జీ, ఐ. ఎ. యస్.
(భారత ప్రభుత్వపు వ్యవసాయ వాణిజ్య సలహాదారు)

మన దేశములో వర్జీనియా పుగాకు దాదాపు నాలుగు దశాబ్దములుగా సాగుబడి యగుచున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, గోదావరి, ప్రాంతము వర్జీనియా పొగాకు వుత్పత్తిలోనూ, వాణిజ్యంలోనూ ప్రసిద్ధి కెక్కినది. వాస్తవంలో మనదేశములో పండే వర్జీనియా పొగాకు పంటలో 95 శాతము ఆంధ్రప్రదేశ్‌లోనే పండుచున్నది. సాగుబడి అయ్యే ప్రాంత విస్తీర్ణత, వుత్పత్తి అయ్యే పంటకూడా ఏటేటా పెరుగుతున్నవి. 1961 పంట సాలుకు చేయబడిన అంచనాల ప్రకారం దాదాపు 145 మిలియనులు (14½ కోట్లు) పౌనుల వర్జీనియా పొగాకు, ఆంధ్ర ప్రదేశ్‌లో పండింపబడినది.

వర్జీనియా పొగాకు సాగుబడిలోనూ, పిదప, దానిని వాణిజ్యానికై తయారు చేయుటలోనూ, గమనించవలసిన కొన్ని ముఖ్యవిషయాలను మనం పాటించవలసిన కొన్ని ముఖ్యవిషయాలను మనం పాటించినచో వుత్పత్తి లోనూ, వాణిజ్యంలోనూ ప్రసిద్ధి కెక్కినది. వాస్తవంలో మనదేశములో పండే వర్జీనియా పొగాకు పంటలో 95 శాతము ఆంధ్రప్రదేశ్‌లోనే పండుచున్నది. సాగుబడి అయ్యే ప్రాంత విస్తీర్ణత, వుత్పత్తి అయ్యే పంటకూడా ఏటేటా పెరుగుతున్నవి. 1961 పంట సాలుకు చేయబడిన అంచనాల ప్రకారం దాదాపు 145 మిలియనులు (14½ కోట్లు) పౌనుల వర్జీనియా పొగాకు, ఆంధ్ర ప్రదేశ్‌లో పండింపబడినది.

మన దేశపు వర్జీనియా పుగాకు చాలాదగ్గరకు యితర దేశాలకు ఎగుమతి అగుచున్నది. మన దేశానికి విదేశీ కూరకద్రవ్య సంపాదనలో వర్జీనియా పొగాకు ఒకటి. 1960 సం. లో మనకే ల్రెవార్షిక సగటు ప్రకారం మన దేశపు బ్యారన్ ముడిపొగాకు ఎగుమతుల్వారా వ్రతిసంవత్సరము రు. 12 కోట్లు విదేశీ మారకద్రవ్యం దేశానికి లభించినది.

ఆటులనే చవిటి నేలలోనూ, చెరువు గర్భములోనూ, మాగాణి భూములలోనూ, పల్లపు (దాడువ) పొలములలోనూ పండింపబడే వర్జీనియా పొగాకు నాణ్యమయిన సిగరెట్లు తయారీకి పనికిరాదని తెలియువచ్చినది. ఈ కారణములవల్ల, కొన్ని కొన్ని నాణ్యతలేని రకాల పొగాకు వాణిజ్యములో కానరాకున్నది.

కాకర్బు విత్తనములలో ఉత్పత్తి అయ్యే వర్జీనియా పొగాకు సిగరెట్లు తయారు చేయడానికి ఎంతమాత్రము తగినదని సూచింపబడుచున్నది. ఆటులనే చవిటి నేలలోనూ, చెరువు గర్భములోనూ, మాగాణి భూములలోనూ, పల్లపు (దాడువ) పొలములలోనూ పండింపబడే వర్జీనియా పొగాకు నాణ్యమయిన సిగరెట్లు తయారీకి పనికిరాదని తెలియువచ్చినది. ఈ రకాల పొగాకులో వుండే లోటు పాటు లేవనగా

1. బేళ్ళు కట్టిన తరువాతకాని, గిడ్డంగు లలో కొంతకాలము నిలువయున్న మీదటకాని, ముదుటవుండే రంగుమారి ఒక విధమయిన పాలి పోయివుండే, బూడిద రంగుగా మారుట;
2. అసు మందనుసేక, కాగితమువలే నలు పగానూ, తేలికగానూ ఉండుట.
3. కాల్చుకూడా చాలా అసంతృప్తిగాఉండును.
4. అంతేకాక, సహజముగా వర్జీనియా పొగాకులో వుండవలసిన వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడును.

ఇండియన్ టుబాకో ఆసోసియేషన్.
గుంటూరు.

పొగాకు శాఖ,
ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు,
గుంటూరు.

నాణ్యమైన వర్జీనియా పంటకు నియమాలు

ఆంధ్రదేశానికి పొగాకు పంట ఆణిముత్యము. ఇది మనకు దైవ మిచ్చిన వరము. దీనిపై ఆధారపడే రైతులు చేనకు వేలు. వ్యవసాయిక, పారిశ్రామికులు, లక్షలకు లక్షలు. కాన ఎంతో శ్రద్ధా భక్తులతో ఈ పంటను అభివృద్ధి పరచుటకై పాటుపడుచున్నాము. అయినప్పటికీ, ఈ రోజులలో అతి వేగముగా జరిగే సాంకేతిక, నైపుణ్యానిక అభివృద్ధికరమయిన మార్పులతో మనం చేసే కృషి నాలక పోవుచున్నది. అందుచేతనూ, మరే కారణముచే చేతనేమి, మన దారన్ పొగాకు పండించుటలోనూ, దానిని ఆమ్మకమునకు తయారు చేయించుటలోనూ, తెలిసియో, తెలియకనో కొన్ని లోటుపాట్లు సంభవిస్తూన్నాయి. తెలియని విషయములు తెలిసికొని, తెలిసియున్న విషయములు వెంటనే ఆచరణలో పెట్టి, రుథారీతిన ముందుకు పోవుట మన కర్తవ్యము.

వర్జీనియాపొగాకు సిగరెట్లకు ఉపయోగపడే దని అందరకునూ తెలిసిన విషయమే: మరియూ మన పుగాకునంటు, వాణిజ్యముగా కూడా ఎక్కువగా ఈ పొగాకు ఎగుమతులపై ఆధారపడి యున్నది. అందుచేత మన పంట మన పరిశ్రమ అభివృద్ధి చెందాలి అంటే, తదనుగుణముగా ఎగుమతులు కూడా ఎక్కువవుతూ వుండాలి. అందుకుగాను ముఖ్యంగా విదేశాల లోని సిగరెట్టు పరిశ్రమలకు

సరిపడు నాణ్యమయిన బేరను పొగాకును మనం పండించాలి. దాన్ని ప్రకృతిని నరఫరాచేయాలి.

నాణ్యమయిన వర్జీనియా పొగాకు పండించి, తయారు చేయుటకు నాలుగు ముఖ్యమయిన నియమములు వున్నవి.

1. కల్తీలేని మేలురకపు విత్తనములు ఉయోగించుట.
2. పొరుబడికి సరియైన, శ్రేష్ఠమయిన భూములు.
3. ఆకు విరవటలోనూ, క్యూరు చేయుట లోనూ, ఆధునిక పద్ధతులను పాటించుట.
4. పండిన పంటలో ఏ కారణముచేతనో, మిశ్రమమై యున్న పనికిరాని పొగాకును పేపిపేసి ఏగ్రేమార్కు గ్రేడుల ప్రకారము అమ్మకమునకై తయారుచేయుట.

శ్రేతులే తమ తమ సహకార సంఘములద్వారా ప్రకమబద్ధతని అవలంబిన వచ్చును.

మేలురకపు వర్జీనియా విత్తనములలో ముఖ్యమైనవి, అందరకూ తెలిసినవి డెక్ క్రెస్ట్, హారిసన్ స్పెషల్, ధాదం, వర్జీనియా గోల్డ్, అను నవే నల్లరేడి నేలలు, తత్సంబంధమయిన రేగడి నేలలు బేరన్ పుగాకు సంబుకు శ్రేష్ఠమయిన భూములని తెలియుచున్నది.

"కాకర్బు" విత్తనములు చవిటి భూములు, సహజపు భూములు, ఊడ్పు (పల్లపు) భూములు చెరువు గర్భములు, నాణ్యమయిన వర్జీనియా పొగాకు పంటకు ఎంతమాత్రమూ పనికిరాని కావని తెలియుచున్నది. అంతేకాక, ఈ వని కాని విత్తనములవల్ల పండిన పుగాకు ఈ శ్రేష్ఠతగాని భూములలోపండిన పొగాకు రంగు నిలువక పాలిపోయిన బూడిద రంగుగా గాని, మందములేని తేలిక అయి నదిగాగాని, కాల్పు తక్కువ అయినదిగాగాని, తగినంత భూట్టు, సువాసన, లేని రకములుగాగాని, మారుచున్నవి. మరియు ఈ పనికిరాని భూములలో పండిన బేరను పుగాకు నిలువయున్న మీదట మొట్టమొదటిలో యున్న రంగు నిలుచుట లేదు.

ఇటువంటి నాణ్యతలేని పొగాకు మన దేశము లోనూ, విదేశములలోనూ, వున్న సిగరెట్టు పరిశ్రమలవారికి అనుపుగా పుండుటలేదని తెలియు చున్నది. అంతేకాక, ఆ యా పరిశ్రమలలో యిప్పటిలో వాడే మార్పులచే ఖాతరుమందు పేర్కొనిన నాణ్యతలేని బేరనుపొగాకును కొనకూడ దని వారెల్లరూ విశ్వసించుకొనినట్లు కూడ తెలియుచున్నది.

అందునే ముఖ్యముగా పెంచరించిన దేవనుకల్తీలేని మేలురకపు విత్తనములు సునుయెంగించి, పైన చెప్పిన చవిటి భూములు, సాగాణి భూములు, బాడు (పల్లపు) భూములు, చెరువు గర్భములు, నాణ్యమయిన వర్జీనియా పొగాకు పంటకు ఎంతమాత్రమూ పనికిరాని భూములు, బాడు (పల్లపు) భూములు, చెరువు గర్భములు, నాణ్యమయిన వర్జీనియా పొగాకు పంటకు ఆవశ్యమయిన భూములలోనే తగు పొగాకును పండించుట ఉత్తమము. అప్పుడే మనవర్జీనియా పొగాకు పంట అభివృద్ధి చెందును. దానివలన మనకు, మన దేశమునకు, సావాశీకంగానూ ఆర్థికంగానూ, అభివృద్ధి చేకూరును.

భవ్ని,
కార్యావరణ సమితి.
(నాణ్యమయిన పుగాకు పండించుటకు ప్రచార సమితి)

హెచ్చరిక

చెరువు గర్భములలోను, మాగాణి (ఊడ్పు) భూములలోను, పల్లపు భూములలోను, చవిటి భూములలోను అనగా పొగాకు పంపించుటకు పనికిరాని భూములలో పండించు బారను పొగాకు తేలికగా ఉండును. గిడ్డంగులలో నిల్వయుంచిన కాలములో త్వరితముగా రంగుపోవును. కాల్చుగూడా సరిలేదు. ఈ కారణములవల్ల మన దేశములోను, ఇతర దేశములలోను సిగరెట్లను తయారు చేయుటకు పనికిరాదు. అందువల్ల పైన ఉపహరించిన భూములలో బారను పొగాకు పండించుటవల్ల ఏనిధమైన ఉపయోగము ఉండదని మేము తెలియజేయుచున్నాము. సదరు భూములలో బారన్ పొగాకు పండించి, అమ్ముడుపోక నష్టపడరని నమ్ముచున్నాము.

పొగాకు కంపెనీలు

1 ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లి.,
2 నేషనల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
3 బ్రిటిష్ ఇండియా టుబాకో కార్పొరేషన్ లి., గుంటూరు
4 గోల్డెన్ టుబాకో కంపెనీ (ప్రైవేట్) లి., గుంటూరు
5 ఈస్టు ఇండియా టుబాకో కంపెనీ(ప్రైవేట్)లి., గుంటూరు
6 కె. రామయ్య, కె. రామకృష్ణమూర్తి కంపెనీ, గుంటూరు
7 పోలిశెట్టి సోమసుందరం, గుంటూరు
8 బి. వెంకటకృష్ణయ్య అండు కంపెనీ, గుంటూరు
9 ఎం. వెంకటేశ్వరరావు అండు కంపెనీ, గుంటూరు
10 ఏ. గట్టుపల్లి అండు కంపెనీ, గుంటూరు
11 పాదర్తి రత్నం అండ్ కంపెనీ, గుంటూరు
12 మద్ది వెంకటరత్నం, చిలకలూరిపేట
13 కొల్లా వెంకటనారాయణ, పరుచూరు
14 చేగు కృష్ణమూర్తి, గుంటూరు
15 మద్దాలి రాములు శ్రేష్టి, ఏడుగుళ్ళపాడు
16 మాజేటి అండ్ ఏకా, గుంటూరు
17 కే. రాఘవయ్య, కే. రామమూర్తి కంపెనీ, చిలకలూరిపేట
18 చేబ్రోలు బ్రదర్స్, గుంటూరు
19 కే. తిరుపతిరాయుడు అండు చాగంటి కోనయ్య, పరుచూరు
20 ఘంటా గోపాలకృష్ణయ్య చౌదరి అండు కంపెనీ, పరుచూరు
21 కక్కెర దానయ్య అండు కంపెనీ, చిలకలూరిపేట
22 శ్రీ జయలక్ష్మి టుబాకో కంపెనీ, తాడికొండ
23 బెస్టు ఇండియా టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ, తాడికొండ
24 యునైటెడ్ టుబాకో ప్యాకర్సు (ప్రైవేట్)లి., గుంటూరు
25 వై. వి. ఎల్. నరసింహారావు, గుంటూరు
26 తల్లం వేరయ్య అండు కంపెనీ, గుంటూరు
27 హజిశిలేమాన్ ఖాన్ అండు మహబూబ్ ఖాన్, గుంటూరు
28 పెంటేల కోటయ్య, గుంటూరు
29 ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గుంటూరు
30 ది గుంటూరు టుబాకోస్ లి., గుంటూరు
31 కే. ఎస్. సుబ్బయ్య పిళ్లై అండు కంపెనీ, ప్రైవేట్ లి., గుంటూరు
32 ది ఇండియన్ కంట్రీ అండు వర్జీనియా టుబాకో కంపెనీ, గుంటూరు
33 బొమ్మిడాల పూర్ణయ్య, గుంటూరు
34 ఏ. ఎస్. కృష్ణా అండు కంపెనీ ప్రైవేట్ లి., గుంటూరు
35 మర్కంటైల్ టుబాకో కార్పొరేషన్, గుంటూరు
36 కోమటినేని విశ్వనాధం అండు కంపెనీ, గుంటూరు
37 గుత్తికొండ అంజిరెడ్డి అండు కంపెనీ, గుంటూరు
38 ఆంధ్ర ప్రదేశ్ టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ, గుంటూరు
39 డి. ఎన్. మూర్తి అండు సన్స్, గుంటూరు
40 జి. కోటిలింగం అండు కంపెనీ, చిలకలూరిపేట
41 శ్రీ కాశీ విశ్వేశ టుబాకో కంపెనీ, గుంటూరు
42 ఫేమస్ లీఫ్ టుబాకో కంపెనీ, గుంటూరు
43 మాడిశెట్టి బ్రహ్మయ్య అండు కంపెనీ, గుంటూరు
44 ఇండియన్ టుబాకో కార్పొరేషన్, తాడికొండ
45 రావి సుబ్బయ్య, పెద్దివారిపాలెం
46 ది ఇండియన్ టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ, గుంటూరు
47 తల్లం వెంకటరత్నం, బండ్లమూడి సుబ్బయ్య కంపెనీ, మోతడక
48 కే. ఎస్. మాధవరావు అండు కం., గుంటూరు
49 బొబ్బాల వెంకటేశ్వర్లు, అన్నంభొట్లవారిపాలెం
50 నాళం నరసింహారావు, గుంటూరు
51 కొమ్మనేని వెంకటేశ్వరరావు అండు కంపెనీ, గుంటూరు
52 డీలక్సు ఏజన్సీస్, గుంటూరు
53 గౌరిశంకర్ టుబాకో కార్పొరేషన్, గుంటూరు
54 గోలి వరదయ్య అండు కంపెనీ, గుంటూరు
55 ప్రీమియర్ టుబాకో కార్పొరేషన్, గుంటూరు
56 శ్రీ సాయిబాబా టుబాకో కంపెనీ, గుంటూరు
57 పోలూరు పురుషోత్తం, గుంటూరు
58 కల్లూరి నరసింహారావు అండు కంపెనీ, గుంటూరు
59 రంగారావు అండు కంపెనీ, గుంటూరు
60 యునైటెడ్ టుబాకో కంపెనీ, చిలకలూరిపేట
61 పప్పు ఈశ్వరరావు అండు కంపెనీ, గుంటూరు

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMBAJU VENKATASESHAIAH.

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
పంపుటి : 24 — సంచిక : 265
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : బుధవారం
27-9-1961

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

వద్దనుకొన్నా తప్పనివి!

హార్వుకోటం, సెప్టెంబరు 26—

"నేనెప్పుడు వైద్యులు, ఆసుపత్రులకు దూరంగా ఉండాలనే ప్రయత్నిస్తూంటాను. కాని వారి అవసరం తప్పదు, కాన్సర్వరం వస్తే భయంతో వాళ్ల దగ్గరికి పోకతప్పదు. అయితే మంచిమాట, సానుభూతి, సాపర్యం వైద్యులలో ఉండే రోగాలు త్వరగా పోతాయి" అని కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి ఇక్కడ మిషన్ ఆసుపత్రి వార్షిక ఉత్సవాలలో అన్నారు.

"ఈ బీభత్సం ఇంతటితో ఆపి శాంతి సాధనలో పోటీ పడదాం"

సమితి తొలి ప్రసంగంలో రష్యాకు కెన్నెడీ హెచ్చరిక

నిరాయుధీకరణకు మూడు దశలలో పథకం సమర్పణ

"శాంతితో పరస్పరం పెదిరించుకొంటూ భయోత్పాతం కల్పించే ఈ బీభత్సాన్ని ఆపి, సర్వత్రా సంపూర్ణ నిరాయుధీకరణ లక్ష్యంతో శాంతిసాధనలో పోటీకి రండి" అని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిన్న తొలిసారిగా సమితిలో ప్రసంగిస్తూ రష్యాను హెచ్చరించారు.

సమితి, సెప్టెంబరు 26—

విశ్వ సమితి సభలో కెన్నెడీ ప్రసంగం ముగిసిరుగానే అమెరికా తన నిరాయుధీకరణ పథకాన్ని సమితికి సమర్పిస్తూ శాంతిపరిషత్ సూచించిన పథకాలన్నిటిలోకి అతి సాహసోపేతమూ, సర్వ సమగ్రమూ ఇదొక్కటే అని వ్యాఖ్యానించింది.

అమెరికా సమర్పించిన నిరాయుధీకరణ పథకమే సమితిలో నిరాయుధీకరణ ప్రాతిపదిక కాగలదనుకొంటున్నారు.

(ఈ పథకం తయారీలో బ్రిటన్‌కు కూడా ప్రమేయం ఉన్నదని తెలుస్తోంది.)

కెన్నెడీ తన ప్రసంగంలో మూడు దేశాలలో సంపూర్ణ నిరాయుధీకరణ లక్ష్య సాధనకు సూచించారు. ఏదశ కాదశలో, సమర్పించిన్నెన ఆజ్ఞాయిషీలూ, ఆదుపులూ ఉండాలనీ వివరించారు.

"ఎప్పటి పదినెలలలో మరో పదిపేల సంవత్సరాలలో ఏ దశ పూర్తి కావాలో ఖచ్చితంగా చెప్పలేను. కాని ఈ ప్రపంచం ఆయుధాలతో నిండిపోయి ఉన్నంతకాలం ఏ దేశమూ సురక్షితంగా ఉండలేదు. ఆయుధాలు ఎక్కువ పోగుపడే కొద్దీ వాటిని ఉపయోగించే ప్రమాదం కూడా పెరుగుతుంది. ఆయుధాలు ఉపయోగించడం మొదలైతే ఇక ఆ తరువాత ఏమీ మిగలదు



డాక్టర్ పి. ఎం. శామ్యూల్ డి.డి. విదేశయాత్ర

తెలుగు, తమిళ, కన్నడ ప్రాంతాలలో ఇండియన్ పెంటెకోస్టల్ చర్చి స్థాపకులు మరియు రెండు అనాథ శరణాలయముల స్థాపకులు, పియోస్ కైబిల్ కాలేజి ప్రిన్సిపాల్, మూడు మాస వ్యాపకుల ఎడిటర్, విజయవాడ (మాచవరం) పియోస్ భవనానికిచెందిన డాక్టర్ పి. ఎం. శామ్యూల్ డి. డి. ఎవిమిదవ పర్యాయము సువార్త వ్యాపకుల నిమిత్తం శనివారం 25 వ తేదీన విజయవాడనుండి జయలుదేరి హైదరాబాదువెళ్లనురు. అక్కడనుండి 26 వ తేదీ సాయంత్రం విమానంలో బొంబాయి వెళ్ళి, అదేరాత్రి 10—00 గంటలకు విమానంలో జర్మనీకి బెదతారు. డాక్టర్ శామ్యూల్ జర్మనీ, హాలెండ్, డెన్మార్క్, స్వీడ్జర్లెండ్, ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రియా, రష్యాదేశాలలో పర్యటిస్తారు.

కావలెను

మా వాచిలు, క్లాంపీసులు వగైరాలకు ఆర్డర్లు సంపాదించి తీరిక వేళలలో వెలకు రు.200/—మంచి రు.300/—వరకు కమీషన్ సంపాదించు కొనండి. మా ప్రీ కేటలాగుకు, షరతులకు వ్రాయండి.

SPUTNIK CORPORATION (INDIA),
108/C Fanaswadi, BOMBAY-2.

విల్సన్ బేబీ ఎక్స్ పెల్లర్

24 గంటలలో 130 డబ్బాల సూనె

గ్యారంటీ ఉత్పత్తి

చేంబర్ సైజు 27"

డయామీటరు 5"

ఆవిరికాల ఎక్కుపెల్లరులకు పిడి భాగములు రెడీ స్టాకులో లభించును.

WILSON ENGINEERING WORKS
Havelne St., Jiji House, BOMBAY-1.
264330. Grams: HEIGHT.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)
గోపాలపురం తూ.గో.జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ—
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.
ఉర్దూ ప్లానం
బాంచిలు, వాల్తేరు ఆర్. ఎస్.
సికింద్రాబాద్—3560 కింగ్స్‌వే

ఉచితము

బహుమతికి తగినది

దగ్గర ఉంచుకుంచే హాయి. మెత్తగాను, అందంగాఉండి మన్నిక గల, గట్టి చాయ శాల 100" × 50" సైజు తగ్గింపు ధర రు10 లు. 18/—(పోస్టేజితో) రెండు శాలువలు కొంటే కొత్త సంవత్సరం ప్రీ డయరీ ఉచితము.

SATISH & CO., (D.M.)
Jama Masjid, Delhi.

ఉబ్బసము రొమ్ముపడిశము జలుబు అరికట్టు విధము

ఈపరి విగడియుట, దగ్గు, శ్లేష్మము, గొంతు వాప్పు, తిన్నగము, రొమ్ము పడిశము, ఆయాస మరియు తాపజ్వరము మొదలగు వ్యాధులతో బాధ పడు వేలకొలది రోగులు ఇంక వీటికి లభపడనవసరమేదేదు. ఆమెరికా దేశపు ఆధునిక ఔషధ మూలా శాస్త్రోక్తముగా తయారైన ఈమందు, గుండె, ముక్కు మొదలగు భాగములకు రక్తమును ద్వారా వ్యాపించి శ్లేష్మమును హరింపును. మీకు వెంటనే ఈపరి బాగుగానవలసిన. దగ్గు శ్లేష్మము తగ్గి వవిశ్రిద్ధవరి నిద్రించగలరు. పూర్తిగా తృప్తి చెప్పుటకు గ్యారంటీ యివ్వబడిన. వెంటకో (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.

వెంకటగిరిలో టెలిఫోన్ ఎక్స్‌చేంజి

తిరుపతి, సెప్టెంబరు 26—వెంకటగిరిలో 21 అంతి మార్గాలుగల టెలిఫోన్ ఎక్స్‌చేంజికి గత ఆదివారం కాపనసభ్యుడు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. త్వరలోనే ఇటువంటి ఎక్స్‌చేంజిలు రాయచోటి, పుత్తూరు, గుత్తి ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారని పబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ యం. జయరామారావు అన్నారు.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద బహుళ తదియ
1961 సెప్టెంబర్ 27, బుధవారం
బహుళ తదియ: ఉ. 11—44 గం. వరకు
ఆశ్వని: ఉ. 6—46 గం. వరకు
వర్జ్యం: 25—49 ఘడియలకు స్వాతి

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 27, బుధవారం

కెన్నెడీ సవాలు

విధిలో రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ పై ఒక సవాలు విసిరాడు — ఆ యుధోత్పత్తి పోటీ విరమించి శాంతి సాధన పోటీకి రావలసిందని.

కృశ్చేవ్ సవాళ్ళ ధోరణి కూడా సరిగ్గా ఇలాంటిదే. ఎదుటివారిలో లంకె పెట్టుకోకుండా, తమకు తామే ఈ పరీక్షలు పదలుకోగల తెగువ వీరిలో ఎవ్వరికీ లేదు.

ఇలాంటి పరిస్థితిలో రాజీ కుదరడానికి వీలైనంతవరకూ ముందు కుదర్చుకుంటూ, ఆ పైన విషయాలపై రాజీకి చిత్తశుద్ధితో కృషి చేయడం అవసరం. అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధమైనా, సంపూర్ణ ఆయుధ విసర్జనమైనా ఉభయ సమ్మతమైన కంట్రోలు విధానాన్ని రూపొందించుకోటంపై ఆధారపడి ఉంటుంది. చిత్తశుద్ధి ఉంటే, దీనిని రూపొందించుకోడం మాత్రం ఎందుకు సాధ్యంకాదు.

భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల తక్షణ నిషేధాన్ని శ్రీ కెన్నెడీ ప్రస్తావించలేదు. తగిన కంట్రోలు రూపొందించనిదే ఈ నిషేధం సక్రమంగా అమలు జరుగుతుందనే నమ్మకం లేకపోవడమే దీనికి కారణం. ఎదుటివారిలో లంకె పెట్టుకోకుండా, తమకు తామే ఈ పరీక్షలు పదలుకోగల తెగువ వీరిలో ఎవ్వరికీ లేదు.

ఇలాంటి పరిస్థితిలో రాజీ కుదరడానికి వీలైనంతవరకూ ముందు కుదర్చుకుంటూ, ఆ పైన విషయాలపై రాజీకి చిత్తశుద్ధితో కృషి చేయడం అవసరం. అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధమైనా, సంపూర్ణ ఆయుధ విసర్జనమైనా ఉభయ సమ్మతమైన కంట్రోలు విధానాన్ని రూపొందించుకోటంపై ఆధారపడి ఉంటుంది. చిత్తశుద్ధి ఉంటే, దీనిని రూపొందించుకోడం మాత్రం ఎందుకు సాధ్యంకాదు.

ఒకరిపై నొకరికి ప్రబలమైన అవిశ్వాసం ఈ విపరీతపరిస్థితికి అంతకమూలం. ఎవరి అవిశ్వాసం ముందు, ఎవరిది తరువాత అని ఆరాతీయడానికి వీల్లేదు.

అంతా ఒక విషచక్రం. దీనిలోపడి సుడి తిరుగుతూ ఉంటే, సుడిగుండం అంతకంతకు పెద్దదై ప్రపంచాన్ని మ్రింగివేసేటంత భయంకరంగా పరిణమిస్తూ ఉన్నది.

ఇరువురకూ ఇది ప్రత్యక్షంగా కనిపిస్తున్న విషయమే గనుక, ధర్మ వినాశహేతువైన ఈ విషచక్రంలోంచి బయటపడే ఉపాయమే ఇర్వురూ చిత్తశుద్ధితో అన్వేషించవలసి ఉంటుంది.

ఆయుధాల పోటీ విరమించి శాంతి పోటీకి దిగడం అవసరమనేది ఉభయులూ గుర్తించిందే కనుక అపనమ్మకాన్ని ఎవరినో ఒకరిపై బేదించి రాజీకి సిద్ధపడడం అత్యంతావశ్యకం. ప్రపంచ శాంతి సాధనకు ఆయుధ విసర్జనం అత్యంత ముఖ్యమనే సంగతి ఎల్లరకూ తెలిసినదే. దీనిని గురించి ఇదమిత్థంగా ఒక ఒడంబడికకు ఇంతవరకూ రాలేకపోయినా, ఒడంబడికకు మూలం కాదగిన కొన్ని సూత్రాలను రష్యా అమెరికాలు ఈ మధ్య ఆమోదించి సమితికి నివేదించడం శుభ సూచకం. ఎలాగైనా రాజీ మార్గం కనుగొని తీరాలి అన్న పట్టుదలతో కృషిచేస్తే ఒడంబడిక సూత్రం ఎందుకు సాధ్యం కాదు?

ఏవేవో కారణాలను పురస్కరించుకొని రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించడం పరిస్థితులను మరింతగా క్లిష్టపరిచినట్లు అయింది. దీని పర్యవసానంగా ఇక సర్వతా ఈ పరీక్షలు యథేచ్ఛగా సాగిపోయేటట్లుంటే, అది శాంతి మార్గమని ఎలా అనగలం; కనుక ఏది ఎలా ఉన్నప్పటికీ ఈ అణ్వస్త్ర పరీక్షలనేవి ఆగి తీరాలి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంతో ప్రారంభించి అంతరాతీయ సంక్షోభాలను సద్భావం ఉంటే అట్టిది అసాధ్యం కాదు.

బాబూజీ....



1964 లోగా సచివాలయ నిబ్బంది అందరూ హిందీ నేర్చి అని దేశీయాంగశాఖ ఉత్తరువు చేయడంవలన, పరిస్థితులు తెల్ల మవుతున్నాయి.

కెన్నెడీ సూచన

(1 వ పేజీ తరువాయి)

రాలవరుగా మారువని ఖచ్చితంగా మీమిత్తుందో తెలిపేయ పరిస్థితి ఏర్పడింది" అని కెన్నెడీ జన్నారు.

బెర్లిన్ విషయంలో అమెరికా ఏ నిర్ణయానికి రాదిన్చ విధానానికీ కట్టుబడి ఉండలేదని స్పష్టపరిచిన పరిష్కారం ఏదీ శాంతపరుకు తమక, అందలేదనీ, ప్రస్తుతం ఈ విషయంలో సర్వులు జరుగుతున్నందువలన అప్పుడే ఏమీ తొందరపడి చెప్పలేమనీ ఏలు లేదని అన్నారు.

సోవియట్ కార్యదర్శి స్థానంలో 'త్రిమూర్తుల' ప్రతిష్ఠాపన జరగాలన్న కృశ్చేవ్ సూచనను తిరిగి బాహాటంగా తిరస్కరిస్తూ, శాంతికి నిలయం కావలసిన సమితి కేంద్రంలో ఇది ప్రవిష్ట యుద్ధానికి లోప తీయగలదని విమర్శించారు.

కెన్నెడీ చెసిన నిరాయుధీకరణ సూచనలో ప్రథమదశల్లో అణ్వస్త్రాలకు కావలసిన ముడి ఖనిజాల ఉత్పత్తి, అని తయారుచేసే బాంబులకు వాటి రవాణా అపివేయాలని సూచించడం కొత్త విషయం అని అమెరికా నిరాయుధీకరణ నిపుణులు వర్ణిస్తున్నారు.

ఆభ్యక్షుని ప్రసంగానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి హోం ప్రభువు హర్షిస్తూ సంప్రదింపుల ద్వారా పాపుల్యం సాధించటానికి మహా ప్రక్కని ఉపన్యాసం అంటూ అభినందించారు. బ్రిటిష్ ప్రభుత్వం కెన్నెడీని ఈ ప్రతిపాదం విషయంలో పూర్తిగా బలపరుస్తున్నట్లు తెలిపారు.

తుర్కుసాపసంతర రష్యన్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో, కెన్నెడీని కలుసుకొని కరచాలనంచేస్తూ, "మాంచిమాపులో మనాల్సాడారు" అంటూ అభినందించారు.

ప్రసంగ వివరాలు

కెన్నెడీ ప్రసంగ సమయంలో సభ క్రిక్కిరిసి ఉండి అతి ఆత్రంతో ప్రసంగం డిక్టేగా వినసాగింది.

కెన్నెడీ ప్రసంగం ఆరంభంలో నిరాయుధీకరణలో శాంతి సాధనలో పోటీకి రండని రష్యాను హెచ్చరిస్తూ, బెర్లిన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం చేసుకొనేందుకు అవకాశంలేకపోలేదని భావిస్తున్నా చన్నారు.

"కావి, రెండో పక్షంగా, పశ్చిమ రాజ్యాలు బెర్లిన్ విషయంలో తమపై ఎంత వత్తిడితెస్తే అంతటి తీవ్రతలోనూ ఎదుర్కొని రక్షించటానికి దృఢనిశ్చయంతో ఉన్నాయి" అని హెచ్చరించారు.

సమితి కార్యదర్శిగా ఉన్నత శ్రేణిలో ఒక వ్యక్తిని నియమించాలి, సమితి కార్య వర్గాన్ని బలియ మొన్నర్చాలి, అన్నారు.

సోవియట్ రోదసి విజయాలను, విజయం సాధించిన వీరులను ప్రసంసిస్తూ సమితి విజ్ఞానావళిలో, రోదసి నౌకల నుండి మానవజాతి మారణాస్త్రాలను నిషేధించే కట్టు దిట్టాలను కూడా జేర్చా లన్నారు.

సమితి కార్యదర్శి ఏర్పాటు విషయంలో "త్రిమూర్తి" సూచనను ఖండిస్తూ ఇటా అన్నారు:— "ఇది ఒక సమితి కార్యదర్శి పుత్యుపులకు, అందువల్ల ఏర్పడ్డ ఖాళీకి మాత్ర సంబంధించిన సమస్యకాదు. ప్రపంచ్యు సమితి జీవన్మరణ సమస్య. సమితి అభ్యుదయం శాంతి యుద్ధాలలో దీనిని కోరుకుంటున్నామన్న విషయంపై ఆధారపడింది. యుద్ధం సహేతుకంగా చూస్తే కోరుగోతగ్గది కాదని స్పష్టంగా కనబడుతూనే ఉంది" అని కెన్నెడీ అన్నారు.

"సమితి కార్యదర్శిగా హామర్‌షెల్డ్ ఉజ్జ్వల కృషి, అయన పుత్యువులో ఆత్మ బలిదానం వృధా కాకుండాలంటే సమితి నూతన విశ్వాసంతో తేజరిల్లి మాతన కృషి కలాపాలను కూడా కొత్త కొత్తగా ప్రారంభించవలసి ఉంది.

ఏ అణ్వాయుధీ అదుపులేని విరాయుధీకరణలు, కేవలం చాయా మాత్రంతనే కాగలవు. చట్టాలూ, ధర్మాలూ లేని ఏ మానవ సంఘమైనా ఉత్తడొల్ల మాత్రమే.

విజ్ఞుడైన వానిని, ప్రపంచములో సమితి ధర్మస్థాపనాపాప్తి శక్తి వంతంగా ప్రతిష్ఠించగల వానిని ప్రఖ్యాత ప్రజాసేవకుని, సమితి కార్యదర్శి వ్యవహారాలు, భాధ్యత వహించేందుకు నియమించు కోవాలి. ఆ రీతిగా సమితిని ముందు బలపరచటం అవసరం.

"సమితి అవసరసమయాలలో వర్యకు ఉపక్రమించాలన్న విషయాన్ని పూర్వ కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ ప్రస్తుటం చేశారు. అంశాలన్నీ మునుపు సమితి విజయధానావళిలో ఉన్నవే. ఇప్పుడు కూడా ఉన్నవి. కాని వాటిని బహిర్గతంచేసి రూపమిచ్చారు తప్ప హామర్‌షెల్డ్ స్వంతంగా సృష్టించు కొని వర్యలు తీసుకోలేదు. అయన స్థానం నింపటం ఎంతో కష్టం కావచ్చు. కాని ఆ స్థానంలో ముగ్గురిని వేయటం కన్న ఒక్కరిని నియమించటంవల్లనే ఆశయం నెరవేరకలదు. త్రిమూర్తులు కూడా మాడు గుర్రాలెక్కి మూడు దిశలలో దౌడులు తియ్యటం కుదరదా కాదా ఇక ఇలాటి పై అధికారవర్గం ఏదిపెట్టినా అరాచక్యం తప్పదు. ఎన్ని తన దివస్యాంలో ఇలా ముగించారు.

రాబోయేయే పదినెలల సంఘటనలు, ఇక పదిపేం సంవత్సరాలవరకూ మానవజాతి భవిష్యని నిర్ణయించేవిగా ఉంటావి. ముందు తరాలవారు ప్రపంచాన్ని మహా శ్మశానంగా చేసి పదిలానుని మనని ఆడిపోసుకోవలసి వస్తుందో లేక యుద్ధాల నుండి ప్రపంచాన్ని తప్పించ ప్రమాణం సైకొన్న వారమని ప్రసంశించు కొంటారో, అతి విధాయకంగా ఈ సమయంలో జరగనున్న సంఘటనలు విరూపిస్తాయి.

మామటుకు మేము యుద్ధం తప్పించేందుకు మా జాతి శాయశక్తులా ప్రయత్నిస్తామని ప్రమాణం చేస్తున్నాను. ఏ దురాక్రమణ చేయమని, చేసేందుకు ఇతరులను రెచ్చగొట్టమని ప్రమాణం చేస్తున్నాను. శక్తి చూపించి ఎవరినీ బెదరించటంగాని, శక్తిని మాచి భయపడి పారిపోవటంగాని చేయమని ప్రమాణం చేస్తున్నాను. భయపడి సంప్రదింపులకు దిగంగాని సంప్రదింపులకు ఎప్పుడూ సిద్ధమేనని ప్రమాణం చేస్తున్నాను." అని కెన్నెడీ అన్నారు.

కెన్నెడీ ప్రసంగం పూర్తి కాగానే ఆ పూట సమావేశం ముగిసింది.

సమితి, సెప్టెంబరు 23—మధ్య ఆసియా రక్షణ రాజ్యాల కూటం ప్రధాన ప్రతినిధులు నేడు రెండు గంటలసేపు జరిపిన ఇష్టాగోష్ఠిలో బెర్లిన్ కల్లోలం మొదలు మిత్ర రాజ్య సమితి భవిష్యత్తు వరకు పెక్కు విషయాలు వచ్చాయి.

అనంతపురంజిల్లా కేంద్ర బ్యాంకు సిబ్బంది సూతన వేతనాల మంజూరు

నిరాయుధీకరణ పథకం

(1 వ పేజీ తరువాయి)

దేశభద్రతకు భంగకరమైన విధంలో నిరాయుధీకరణలు జరుగరాదు.

మొదటి దశ

మొదటిదశలో ఈ అంశాలు పాటించాలి. ప్రపంచ రాజ్యాలన్నీ అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిషేధాన్ని అంగీకరించి అమలుపరచాలి.

అణ్వాస్త్ర నిర్మాణంలో వాడుటానికై ఉన్న ముడి పరుకుల నిల్వలపై, అణ్వాస్త్ర సృష్టికి వినియోగించటం లపినే, శాంతనుయుత అణుశక్తి నిర్మాణాల వ్రయోజనార్థమై వాడి వినియోగించాలి.

అణ్వాస్త్ర బల పమితాలకై రాజ్యాలు, ఈ అస్త్రాలపై తమ అధిపత్య, అణ్వాస్త్రాలు లేని ఇతరులకు బదిలి చేయబంగాని అణ్వాస్త్ర సమాచారము అందచేయబంగాని కూడదు.

ఈ ప్రతిపాదనలు అమలు పరిచిన నిల్వలు ఖరుచు కావాలి.

అణ్వాస్త్ర వాహక అస్త్రాలను తొలగించి, వీటితో భవిష్యుందు ప్రయోగాలు ఎరగకుండా చూడాలి.

రష్యా, అమెరికాల సైనిక సంఖ్యలను 2,1000,000 మంది సైనికుల మాత్రానికి పరిమితం చేయాలి. ఇదేవిధంగా ఇతర రాజ్యాలకు కూడా తగిన గరిష్ఠ ప్రమాణాలు ఏర్పరచాలి. ఆయుధ నిర్మాణాలు కూడా ఈ ప్రమాణాలకు తగిన శాతాలలోనే ఉంచాలి.

రోదసీలోకి పంపిన గ్రహాలు గాని స్థిరాలు గాని బహుప్రజా మారణాస్త్ర సహాయాలు కాకుండా నిషేధించాలి.

రెండవదశ

రెండవదశలో తిరిగి కొత్తగా సైన్యాలను ఆయుధాలను, ఆయుధాగారాలను, అణ్వస్త్ర కర్మాగారాలు, అణ్వాస్త్రాలు, అణ్వస్త్ర విచ్ఛేదక వ్యాస్త్రాలతో సహా ఎక్కువగా తగ్గించివేయాలి.

మూడవదశ

ఈ మూడవ దశలో సర్వదేశంలో శాంతి భద్రతలు, శాసన పరిపాలనార్థం కావలసిన మాత్రము అపసర సైన్యాలను మాత్రమే ప్రతి రాజ్యంలోనూ మిగిల్చి, అందరూ అంగీకరించుకొన్న ప్రమాణంలో సమితికి శాంతి సైన్యానికి సైన్యాలను సమితికి సమకూర్చాలి.

శాంతి సైన్యం సంపూర్ణంగా సన్నద్ధమయి తన పని ప్రారంభించాలి.

శాంతి సైన్యానికి వ్యవసంపూర్ణతంగా తప్ప మిగిలిన ఆయుధాల తయారీ అంటూ ఎక్కడా ఉండకుండా నాశనం చేయటమో, లేక శాంతికృషి ప్రయోజనాలకు పరివర్తింప చేసుకోటమో జరగాలి.

ఆ నిరాయుధీకృత ప్రపంచంలో శాంతి భద్రతల నిర్వహణకు సమితికి తగిన సన్నాహాలన్నీ సమకూర్చాలి. విభేదాల పరిష్కారంకంతా సమితి ద్వారానే న్యాయంగా జరిగేట్టు చూడాలి.

తానాదాన్నింటినీ సమితి ద్వారానే శాంతియుతంగా పరిష్కరించుకోగల విధానాలు ఏర్పరుచుకోవాలి.

సమితి శాంతి సైన్యా బ్యూకదానిని ఏర్పరచాలి.

క్రిమియుద్ధ, రసాయనిక యుద్ధ, అణుశక్తి ప్రసార యుద్ధ, ఆయుధాల తయారీని ఆపివేసి, ఉన్న అణ్వాస్త్రాల సంఖ్యలను తగ్గించివేసుకోవాలి.

సైనిక స్థావరాలను మాఫీచేసి, శాంతికాల నిర్మాణ కార్యక్రమాలకు వాటిని వినియోగించాలి.

మూడవదశ

ఈ మూడవ దశలో సర్వదేశంలో శాంతి భద్రతలు, శాసన పరిపాలనార్థం కావలసిన మాత్రమూ అపసర సైన్యాలను మాత్రమే ప్రతి రాజ్యంలోనూ మిగిల్చి, అందరూ అంగీకరించుకొన్న ప్రమాణంలో సమితికి శాంతి సైన్యానికి సైన్యాలను సమితికి సమకూర్చాలి.

శాంతి సైన్యం సంపూర్ణంగా సన్నద్ధమయి తన పని ప్రారంభించ

రంగు వెయ్యండి !

రంగు వేయండి !!

కర్రసామానుకు

రంగు వేయండి !!!

షాలిమార్ వుడ్‌కోట్

వాడండి

1905 నుంచి నేటి వరకూ అమ్ముడౌతున్న రంగు

ఇంచి పెకిపోరదివే తళుకుదనాన్ని రంగు. గత 50 ఏండ్లకు పైగా దాతిరే పాటి. ఏవవ —

- పెట్టగా కాటుకలా నూరబడి, ప్రత్యేకమైన వార్నిష్ చేర్చ బడ్డందువ సులభంగా అంటుకొని చీర్ట కాలముండుము.
- మన్నికా వట్టివుండి, మంచి విగారింపు ఇవ్వము.
- తోళ్ళాం బయట కొండ వేయవచ్చుము.
- చివరకివ 26 రంగులలో లభించము.

పూర్తి వివరాలకు మా బ్రాంచీ నం. డి.యు 1-3360 పోరండి లేదా మా రిజిస్టర్డ్ ఆఫీసు నెం. 68, కలకత్తా-1కు వ్రాయండి.

SHALIMAR PAINT

షాలిమార్ సూపర్‌లాక్ సింథెటిక్ ఎనామెల్ తయారుచేయువారు

SHALIMAR PAINT

JWTSPW 615 TEL

అతిధిక శక్తిమంతం

కలకత్తా

ఎగ్జహాస్ట్ మరియు ట్యూబ్‌లర్ ప్లానక్‌కూలర్



పోర్టబుల్ ఫ్యాక్టరీ

మాన్ కూలర్

విశేషమైన ఉత్పాదంతో గాలి వేసెవి గాక శీతలీకరణ కావలసినట్లు ఆమర్చుకోవచ్చు.

15" నుంచి 24" వరకు రెక్కలు

టేబుల్ మోడల్

ఎగ్జహాస్ట్

గాలి ఒకచోటినుంచి స్థలంలో పోయినవుడు వాతావరణానికి

9" నుంచి 60" వరకు రెక్కలు

కీడ్ మోడల్

ఇంపెల్లర్ ఎగ్జహాస్ట్

రాత్రంగా గాలి రావడానికి మోస్తరుగాను గాలి పూర్తిగా విరటినివ్వడం వాతావరణానికి

7½" నుంచి 24" వరకు రెక్కలు

కలకత్తా ఫ్యాన్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్

పారిశ్రామిక సంస్థలకు, గృహాలకు అవసరమయ్యే ఫ్యాన్లు తయారీదారులు

184, చౌరంగీ రోడ్, కలకత్తా-13

ఆంధ్రదేశపు డిస్ట్రిబ్యూటర్లు: ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ (హైదరాబాద్) లిమిటెడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 200 హెచ్. టి. డ్రయివర్ల భాపీకు నర్వేస హెచ్.టి. డ్రయివింగ్ లైసెన్స్, తగిన అనుభవముగల అభ్యర్థులు దిగువచోట్ల ఆయా తేదీలలో ఇంటర్‌వ్యూ నిమిత్తం రావలసిందిగా కోరబడుతున్నారు.

గ్రేడు	జీతము స్కేలు	ఇంటర్‌వ్యూ స్థలం	తేదీ, వేళ
హెచ్. టి. డ్రయివర్లు	75—5—90	రిసర్ డాలా ట్రావలర్సు బంగళా, రాజమండ్రి.	27—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.
డిటో.	డిటో.	సబ్‌రీజనల్ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజ్, విశాఖపట్టణం.	29—9—61 30—9—61 ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు.

జీతంతోపాటు ప్రాజెక్టు రూల్సు ప్రకారం డియర్‌నెస్ అలవెన్సు, ఉచితంగా క్వార్టర్సు, ఉచితంగా వీళ్ల సప్లయి ఇవ్వబడును.

కే. వి. ఆర్. చౌదరి,

ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎక్స్ అఫీషియో పర్సనల్ ఆఫీసర్, నాగార్జునసాగర్ డాం.

భారత పారిశ్రామిక పరపతి పెట్టుబడి సంస్థకు అప్పు

ప్రపంచ బ్యాంకునుంచి పొందడానికి శ్రీ జి. ఎల్. మెహతా కృషి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వాషింగ్టన్, సెప్టెంబర్ 26—భారత పారిశ్రామిక పరపతి-పెట్టుబడి సంస్థకు ప్రపంచ బ్యాంకునుంచి అప్పు సంపాదించడానికి సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. ఎల్. మెహతా ఇక్కడ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు ఉద్యోగులు అప్పు-ఇవ్వడానికి అనుకూలంగానే ఉన్నట్లు తెలుస్తున్నది.

న్యూయార్క్‌లో భారత పెట్టుబడి కేంద్ర స్థాపన ప్రయత్నాలకై శ్రీ మెహతా ఇక్కడికి వచ్చారు. ప్రపంచ బ్యాంకు ఉద్యోగులను కలుసుకొని ఈ విషయమై సంప్రదింపులు జరిపారు. సంస్థ కార్యకలాపాలను కుంటుపడకుండా కొనసాగించాంటే బ్యాంకుమంచి త్వరలో కొంత అప్పుమ పొందడం అత్యవసరమని శ్రీ మెహతా తెలిపారు.

అనుకూల వైఖరి

'అప్పు యివ్వడానికి ప్రపంచ బ్యాంకు ఉద్యోగులు అనుకూలంగానే ఉన్నారని, సంస్థకు కనీసం 2 కోట్ల డాలర్లు ఆయినా అప్పు లభిస్తుందని తెలుస్తున్నది. సంస్థ యింకా ఎక్కువ అప్పును కోరే అవకాశాలు కూడా ఉన్నాయి.

ఈ సంస్థ పట్ల ప్రపంచ బ్యాంకుకు మంచి అభిప్రాయం ఉన్నది. 1955 లో దీని స్థాపనకు ప్రపంచ బ్యాంకు చాలా సహాయంచేసినది. మంచి నిర్వహణక్రింద ఉన్న అభివృద్ధి బ్యాంకులలో ఇది ఒక్కటిగా ఇక్కడివారు భావిస్తున్నారు. సంస్థ ప్రపంచ బ్యాంకు ఇంతవరకూ మూడుపార్లు రుణాలు యిచ్చినది—1955, 1959లలో 1 కోటి డాలర్లవంతున,గత సంవత్సరం అక్టోబరులో 2 కోట్ల డాలర్లు. గత సంవత్సరంలో యిచ్చిన అప్పు సంస్థకు 1962 వరకూ. వీటికి మారక ద్రవ్య లోపం లేకుండా చేస్తుందని తెలుస్తున్నది.

అభివృద్ధికోసం కృషిచేస్తున్న దేశాలకు ఆసాధారణ పద్ధతులలో అప్పులు యివ్వాలని క్రియాజీన్ బ్లాక్ ప్రపంచ బ్యాంకు వియన్నా సమావేశంలో విజ్ఞప్తి చేసినప్పుడు భారతదేశం వంటి దేశాలే ఆయన మనసులో ఉన్నాయి. మూలధన పద్ధతి ప్రకారం అప్పులు తీయడం వల్ల భారత దేశం పళ్ళీలు చెల్లించడానికి చాలా ఇబ్బంది పడుతుంది. తృతీయప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల పరకూ ప్రపంచ బ్యాంకు బయిపు అప్పుపై వడ్డీలు భారతదేశాన్ని చాలా క్లిష్ట పరిస్థితులలోకి దిగజారుస్తాయని శ్రీ బ్లాక్ నిశితంగా విమర్శించారు.

ప్రోత్సాహకరమయిన ఈ పరిస్థితులలోనే భారత పారిశ్రామిక పరపతి—పెట్టుబడి సంస్థ కొత్త అప్పుకోసం వరతులను మాట్లాడుతున్నది.

కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖ

ఉల్లంఘిస్తామని ఖుర్షిద్ బెదిరింపు

కరాచీ, సెప్టెంబరు 25—కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ ఒడంబడికతో తమకు ఏలాటి సంబంధం లేదని, అందువల్ల కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘిస్తామని ఆజాద్‌కాశ్మీర్ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. ఖుర్షిద్ మళీ బెదరింపులు ప్రారంభించారు.

కాశ్మీర్‌లోని ఈ రేఖను దాటుకుంటా ఆజాద్‌కాశ్మీర్ పౌరులను ఎవరు అడ్డగించలేరని, భారతదేశమే ఈ —యుద్ధ విరమణను పలుమారులు ఉల్లంఘించినదనీ, అందువల్ల అసలు ఆ ఒడంబడిక రద్దయిపోయిందనీ అని ఆన్నారు. అయితే భారతదేశం ఈ ఒడంబడికను ఏ విధంగా ఉల్లంఘించినదీ వివరించ లేదు.

పాకిస్తాన్ కూడా ఈ ఒడంబడికను అనుసరించి తీరాలన్న కట్టుబాటేదీ లేదని తాను భావిస్తున్నానని కూడా శ్రీ ఖుర్షిద్ చెప్పారు.

ఆజాద్‌కాశ్మీర్ అధ్యక్షునిని ఎన్నికలలో మళ్ళీ పోటీచేస్తున్న శ్రీ ఖుర్షిద్, తనను మళ్ళీ అధ్యక్షుడుగా ఎన్నుకునే పక్షంలో, ఆజాద్ కాశ్మీర్‌ను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాలని కోరుతూ తమ పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకొని వస్తానని కూడా చెప్పారు. ఇతర దేశాలతో దౌత్యసంబంధాలను నెలకొల్పుకోవడానికీ, ఆర్థిక, ఆయుధ సహాయాలకు సంబంధించిన ఒడంబడికలు కుదుర్చుకోవడానికీ తాను కొన్ని పథకాలను తయారు చేస్తున్నానని కూడా చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై ఈ సారి సమితి భద్రతామండలిలో పరిష్కారం కుదరని పక్షంలో, కాశ్మీర్ విముక్తికై తాము ఇతర విధానాలను అవలంబించ వలసి ఉంటుందనీ అయితే ఈ ఇతర విధానాలలో ఎటువంటి విధానాలను అవలంబించాలి అన్నదే తమకు ఎదురవుతున్న మిక్కిలి గడ్డు సమస్య అనీ ఆన్నారు.

అంతకు ముందు శ్రీ ఖుర్షిద్, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మిగిలిఉన్న మార్గం "ఒక సైనిక చర్య" మాత్రమేనని అన్నారు.

విదేశీయులతో భారతీయుల వివాహాలు

న్యాయ సంఘంచే యుక్తాయుక్తాల పరిశీలన

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ఢిల్లీ, సెప్టెంబరు 25—భారత దేశీయులు విదేశీయులతో ఏర్పరచుకొనే వివాహాల విషయంలో ప్రత్యేక చట్టం చేయటం వాంఛనీయమా కాదా అన్న విషయాన్ని 'లా కమిషన్' ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

ముఖ్యంగా దేశాంతరాలలో జరిగే ఇట్టి వివాహం విషయంలో ప్రత్యేక న్యాయసూత్రాలను క్రోడీకరించవలసిందిగా భారత ప్రభుత్వం ఇటీవల ఈ సంఘాన్ని కోరింది.

సముద్ర నౌకల, ప్రమాదాల భీమాల విషయంలో ప్రత్యేక చట్ట అవసరాన్ని గురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వం వీటిని మరికొన్ని ముఖ్య విషయాలతోపాటు కోరింది.

సామాన్య భీమా విధానాలకు లోగని కొన్ని ప్రత్యేకాంశాలు 'మెర్కైన్ ఇన్సూరెన్సు' (సముద్ర ప్రమాద, యానాదికాలలో భీమా) వల్ల ఉత్పన్నం అవుతవని, అందుచేత ప్రత్యేక చట్టం అవసరం కావచ్చునని సంఘం అభిప్రాయపడుతున్నారు.

పార్లమెంటులో ఇటీవల శ్రీ యం. పి. భార్గవ ఈ విషయం ప్రస్తావించినపుడు, ఇంగ్లండులోవలె మెర్కైన్ ఇన్సూరెన్సు ప్రత్యేక చట్టంవంటి దాని నొకదానిని చేయాలన్న విషయం న్యాయసంఘం పరిశీలించవున్నదని చెప్పి, ఆయనను అప్పటికి సంతృప్తి పరిచారు.

శాసనం న్యాయసంఘం సూచించిన చట్టంలో ఇంగ్లండు విధానంలోని చెక్కు అంశాలను పొందించారట.

న్యాయసంఘాన్ని పరిశీలించమని కోరిన ఇతర విషయాలలో సివిల్, క్రిమినల్ ప్రాసీజరుకోడ్‌ల సవరణవంటి సమగ్ర విషయాల నుండి చిన్న చిన్న విషయాల పరకూ చాల ఉన్నవి.

1955—56 లో ఈ న్యాయ పరిశీలన సంఘం ఏర్పరిచినప్పటినుండి వివిధ న్యాయ శాస్త్రాంశాలపై దాదాపు ఇరవై నివేదికలు సమర్పించి ఉన్నారు.

మొదట మూడు సంవత్సరాలవరకే ఈ సంఘాన్ని ఉంచదలిచారు. కాని మరికొన్ని సంవత్సరాల వరకూ ప్రభుత్వం పొడిగించవచ్చు నని విశ్వసనీయంగా తెలుస్తోంది.

ప్రత్యేకం దీని అధ్యక్ష వ్యవహారాలు చూచేందుకు శ్రీ టి. యల్. వెంకట్రావు అయ్యరును దీనికి ఆధ్యక్షులుగానూ, శ్రీ డి. బాబును కార్యదర్శిగాను, శ్రీ యస్. యల్. పురీ, శ్రీ జి. ఆర్. రాజగోపాల్‌లతో సల్సురా పరిశీలన సంఘంగానూ ప్రభుత్వం ఏర్పరిచింది.

ఊత్పత్తి పెంపుకు జాతీయోద్యమాలు

మనూభాయ్ షావివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 25—ఉత్పత్తి పెంపుకు ఆసియా ఆఫ్రికా దేశాలన్నింటిలోనూ జాతీయోద్యమాలను ప్రారంభించవలసిన ఆవశ్యకతను కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా వివరించారు.

ఆసియా ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సహజ సంపదలను సద్వినియోగపరచుకొనడానికి తీవ్ర మైన కృషి, వైజ్ఞానిక, సాంకేతిక విధానాల అభివృద్ధి వల్లనే ఉత్పత్తి పెంపు సాధ్యమని శ్రీ షా అన్నారు. ఉత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకతను ముందు కార్మికులు గుర్తించడం అవసరమని పది దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు తెలిపారు.

సంస్థ కార్యదర్శి, డైరెక్టర్ ప్రభుతులుకూడా మాట్లాడారు. ఈ గోష్ఠి ఆరు రోజులు జరుగుతుంది.

చేనేత పరిశ్రమకు ఎగుమతుల మండలి

శ్రీ మాచాని సోమప్పహర్షం

హైదరాబాదు, సెప్టెంబరు 26—చేనేత పరిశ్రమాభివృద్ధికి ఒక ఎగుమతుల మండలిని ఏర్పాటు చేయాలని కేంద్రం చేసిన నిర్ణయం పట్ల భారత చేనేత సంఘ అధ్యక్షుడు శ్రీ మాచాని సోమప్ప తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

భారతదేశ వ్రధాన వాణిజ్య సరుకులన్నింటికీ ఎగుమతుల అభివృద్ధి సంఘాలు చాలాకాలం నుండి పనిచేస్తున్నాపవీ, చేనేత వస్త్ర పరిశ్రమ విషయంలో ఈనాటికి కేంద్ర ప్రభుత్వం ఒక అభిప్రాయానికి రావటం ఆనందదాయకమనీ శ్రీ సోమప్ప అన్నారు. ఈ సంస్థ నిర్మాణం పట్ల వాలాకాలంగా పెట్టుబడిదార్లు ప్రతిఘటనలు చేస్తూ వచ్చారనీ, కుటీర పరిశ్రమల అభివృద్ధిని గురించి కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు తలపెట్టినా, ఈ పెట్టుబడిదారీవర్గం తీవ్రంగా విమర్శిస్తున్నదనీ వారన్నారు.

ఢిల్లీ, సెప్టెంబరు 26—భారత 'పాంకింగ్ సేవ' మహాసభ 12వ సమావేశం అక్టోబర్ 6 న ఇక్కడ జరుగుతుంది.

ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. కేంద్ర గృహనిర్మాణమంత్రి సుహ్రావర్ది అధ్యక్షుడు డాక్టర్ బి. గోపాలరెడ్డి ఏభకు అధ్యక్షత వహిస్తారు.

వాషింగ్టన్‌కు శ్రీ మొరార్జీ రాక

12 రోజులు అమెరికాలో పర్యటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 26—అధ్యక్షుడు కెన్నెడీని, అమెరికా ప్రభుత్వ ఉన్నతోద్యోగులను కలుసుకొని అమెరికా, భారత దేశాల ఆర్థిక ద్రవ్య పరిస్థితులను గూర్చి పరస్పర వివరణకోసం భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడికి వచ్చారు.

శ్రీ మొరార్జీ నివాసాలయంలో ప్రతికా విలేకరులతో మాట్లాడుతూ, భారతదేశం మూడో ప్రణాళికను అమలుజరిపి, ఆపేక్షిత ఉన్నతిని మరి కొంత వెనుకగా సాధించవచ్చునని తమ ఆశిస్తున్నట్లు చెప్పారు. భారత జాతీయ సంపద సంపదలు అభివృద్ధి చెందినట్లు వేర్కొంటూ, మరుగుటి ప్రణాళిక లక్ష్యాలను తగ్గించబోరని వివరించారు.

1962 సంవత్సరానికి అమెరికా విదేశాలకు ఇచ్చే సహాయానికి సంబంధించిన బిల్లుపై కెన్నెడీని కలుసుకోవాలనుకున్నట్లు చెప్పారు.

ఒక ప్రశ్నకు శ్రీ మొరార్జీ సమకాలీన ప్రపంచ పరిస్థితులను గూర్చి చెప్పేందుకు తను విదేశాంగ మంత్రి కాదని అన్నారు. కాని కొన్ని ఏండ్లుగా ప్రపంచ పరిస్థితి ప్రశాంతంగా లేదని వేర్కొన్నారు.

అమెరికా కోశాధికారి శ్రీ డగ్లస్ డిల్లాన్ ఆహ్వానంపై 12 రోజులపాటు అమెరికాలో పర్యటించేందుకు శ్రీ మొరార్జీ వచ్చారు. ఈ సందర్భంలో అనేక విశ్వవిద్యాలయాలను కూడా సందర్శిస్తారు.

అంతకుముందు న్యూయార్క్ విమానాశ్రయంలో శ్రీ మొరార్జీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రత్యేకంగా ఏదో ఒకదాని సాధించేందుకు తను అమెరికాకు రావడంలేదని, కేవలం అమెరికా, భారతదేశాల మైత్రిని దృఢతరం చేసేందుకు మాత్రమే వచ్చినట్లు వేర్కొన్నారు.

అక్టోబరు 5 వ తేదీ న్యూయార్క్‌లో భారత దేశానికి కొత్త పెట్టుబడుల సంస్థను ప్రారంభించే సమయంలో బ్యాంకు వ్యాపారులతో ఇతర వ్యాపారులతో మాట్లాడుతామని చెప్పారు.

అక్టోబరు 2 తేదీ ప్రిన్స్‌టన్‌లో గాంధీజీ జన్మదినోత్సవ సందర్భంగా గాంధీజీని గూర్చి ఉపన్యసిస్తారు.

వియన్నాలో జరిగిన ప్రపంచ బ్యాంకు, ఇతర సంస్థల సమావేశం విషయమై ప్రశ్నించగా, వెనుకబడిన దేశాలకు వై పంస్థలు మరింత అనుకూలమైన షరతుల క్రింద ఋణాలను ఇవ్వేందుకు చక్కటిఅవకాశం ఉన్నదని చెప్పారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధి

లండన్, సెప్టెంబర్ 26—బుడాపెస్ట్ నుండి న్యూయార్క్‌కు వెళ్లుతూ ఆదివారం రాత్రి లండన్ విమానాశ్రయంలో ఆగిన శ్రీ మొరార్జీ దేశాయ్‌ని పత్రికా విలేకరులు కలుసుకోగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ దివురిస్తవర్ధమానంగా అభివృద్ధి చెందుతున్నదని, ఈ ఏడాది ఆర్థికాభివృద్ధి క్రిందటి ఏడాదికన్నా మెరుగ్గా ఉండేందుకు వీలున్నదని చెప్పారు. కాని డిసెంబరు వరకు వ్యవసాయోత్పత్తులను గూర్చి అనిశ్చిత పరిస్థితి తప్పదు కాబట్టి భవిష్యత్తును గూర్చి ఊహాగానాలు చేయడం తపకు ఇష్టంలేదని వేర్కొన్నారు.

చిన్నకారు నిర్మాణంపై నిర్ణయం

శ్రీ మొరార్జీ వచ్చినతర్వాత జరుగుతుందట

ఢిల్లీ, సెప్టెంబర్ 26—చిన్న కార్లను ప్రభుత్వ రంగంలో నిర్వహించాలా, వాణిజ్య రంగంలో నిర్వహించాలా అనే విషయమై నిర్ణయం ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ విదేశాలనుంచి తిరిగి వచ్చాక జరుగుతుందని తెలుస్తోంది.

ఈ చిన్నకార్ల నిర్మాణానికి వినియోగమయే విదేశీ మారక ద్రవ్యంవల్ల ప్రాంచి ప్రభుత్వం నుంచి లభించే సహాయానికేమీ భంగం ఉండదని ప్రాంచి మోటారు కంపెనీ 'లేనార్డ్స్' హామీ ఇచ్చినా చిన్న కార్ల కయే విదేశీ మారకద్రవ్యం ఖర్చు, తృతీయ ప్రణాళికకు మిత్ర రాజ్యదేశాలు ఇచ్చే రు. 2600 కోట్ల లోనూ చేరదన్న హామీ కావాలని ప్రణాళిక సంఘం కోరుతున్నది. ఇటువంటి హామీ మిత్రదేశాల మహా సభ మాత్రమే ఇవ్వగలదు.

ఆగ్రాకు వెళ్లే ముందు ఆర్థిక మంత్రి చిన్న కార్ల పథకానికి అంగీకారాన్ని తెలిపినా వాషింగ్టన్‌లో ఆయన అమెరికా పాలక వర్గం, ప్రపంచ బ్యాంకుతో జరిపే చర్చలను పురస్కరించుకొని, ఈ ఖర్చు రు. 2600 కోట్లలో చేరుతుందో చేరదో ఆయనే చెప్పవలసి ఉంది. రు. 2600 కోట్లలోనే ఈ ఖర్చు చేరితే చిన్నకార్ల పథకం ఆమలు జరుగక పోవచ్చు.

తృతీయ ప్రణాళికలో కార్ల పరిశ్రమాభివృద్ధికి కేటాయింపబడిన రు. 43 కోట్లు విదేశీ మారక ద్రవ్యంలో ఈ చిన్న కారు నిర్మాణ అవసరాలను కూడా వాణిజ్య, పరిశ్రమల శాఖ పరిగెట్టుకొనగలిగితే పథకం ఆమలుకు ప్రణాళిక సంఘం అభ్యంతరం తెలుపదు.

రేడియో రుసుం ఇవ్వని పంచాయతీలు

నగరి, సెప్టెంబర్ 26—"చిత్తూరు జిల్లాలో దాదాపు మూడు ఏండల పంచాయతీల నుండి రేడియో రుసుము మొత్తం రు. 45 వేలు రావలసి ఉన్నదని చిత్తూరు జిల్లా రేడియో అసిస్టెంటు ఇంజనీరు శ్రీ జి. వి. శర్మ తెలియజేశారు.

రేడియో రుసుములు బకాయిలు పున్న పంచాయతీ అధ్యక్షులకు హెచ్చరికలు పంపినాడాలాభం పొందలేక పోతున్నదవీ, చిత్తూరు తాలూకాలోని నగరి పంచాయతీ సమితి పంచాయతీల నుండి ఎక్కువ రుసుం వసూలు కావలసి వున్నదవీ శ్రీ శర్మ అన్నారు. (పు. వి.)

అస్సాం అధికార భాషా చట్టం

మంత్రిమండలిచే సవరణ బిల్లు ఆమోదం

షిల్లాంగ్, సెప్టెంబర్ 25—అస్సాం అధికార భాషా చట్టాన్ని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిర్ణయం ప్రకారం సవరించాలనీ ముసాయిదా బిల్లును అస్సాం మంత్రి మండలి ఆమోదించింది.

చట్టంలోని ఏమార్పులూ నిబంధనను తొలగించడానికి ఈ బిల్లు తోడ్పడుతుంది. జిల్లా అస్సాం భాషకు మారడానికి వెసులుబాటు కల్పిస్తుంది. ఈ బిల్లును ముఖ్యమంత్రి శాసనసభలో ప్రవేశపెట్టుతారు.

వేలము

ఈ దిగువ నుదహరించిన సామానులు రాజమండ్రిలో గల ఆంధ్ర పేపరు మిల్లులందు 28—9—'61 తారీఖు ఉదయం 8 గం.లకు వేలము చేయబడును.

1. పాత పెట్టెలు
2. ఉపయోగించబట్ట పాత కాస్టిక్ డబ్బాలు
3. ఉపయోగించబట్ట పాత గోనెసంచులు
4. ఇనుప రద్దు
5. రాగి రద్దు
6. ఏసీ—బెస్టాస్ ప్రెషర్ పైప్ ముక్కలు
7. పాత హోస్ పైపు
8. ఉపయోగములో లేని "నికలసి బాయిలర్" యొక్క భాగములు
9. వర్టింగటన్ హారిజాంటల్ డ్యూప్లెక్స్‌స్టీం పంపు సైజు 9"×8½"×10"
10. హేవార్డ్ టైలర్ అండ్ కం. హారిజాంటల్ డ్యూప్లెక్స్ స్టీం పంపు
11. బి.ఎం.సి. 1949 మోడల్ 30.5 హెచ్. పి. పెట్రోలు ఇంజను.
12. ఫోర్డ్ వి. 8 పైపు 30 హెచ్.పి. ఇంజను బ్లాక్
13. డ్రైయర్ సిలిండరుయొక్క విరిగిన చివరి స్టీటు
14. రబ్బరుతో కూడిన ప్రెషర్‌లు
15. ఉక్కు రద్దు
16. పాత వెదురు జల్లెడ
17. కాస్టిక్ సోడా పీడ్ పైపులు
18. వాయుగ్రాహకటాంకు 15"వ్యా×5'ఎ
19. ట్రాలీపుడు బండి
20. గ్రెడు లోలు
21. రబ్బరులో కూడిన లంబ్బు
22. కంచుడ్రమ్ము ప్రేమ
23. 30 హెచ్.పి. బ్లాక్‌స్టార్ట్‌కోల్డ్‌స్టార్టింగ్ హారిజాంటల్ సెమీ డీసెల్ ఇంజను
24. ఇతర ఇనుప మొదలగు సామానులు.

ఫర్ డివ్యూటీ మేనేజర్
అండ్ మేనేజరు ఇన్‌చార్జి
ఆంధ్ర పేపరు మిల్లు.



పాత్యానికి నాటంది

ధారాళమైన

మినియన్లు

అందరు మెచే అందరు

(బుధవారం)



ఇంతకు ముందెన్నడూ అమ్మనన్ని థార్లు లను

1960లో అమ్మాము

రోడ్డు రవాణా నిర్వాహకులు వ్యాపారంలో ఆరితేరినవారై వుంటారు. వారంతా ఎప్పుడూ ఫార్లోకే కొంటారు. పెద్దవి పెట్టుబడికి, దాని మీద వచ్చినట్లుగా ఇంకేమిటండీమీదా లాభాలు రావు: ఈమాట వారందరికీ తెలుసు. అందువల్ల 1960 లో ఇంతకు ముందెన్నడూ అమ్మనన్ని ఫార్లోలు అమ్మగలిగామంటే అందులోపెద్ద విద్దూరమేమీ లేదు.

ప్రతి ఫార్లో జవసత్వాలతో సరవడానికి టివిఎస్ సర్వీసింగ్ అన్నివిధాలా దోహదంచేస్తుంది

రవాణా విద్యాపాహులు తమ బళ్లను దూరాల కాకుండా, ఇబ్బందులు పడకుండా నడవడానికి వీలుగా దక్షిణ భారతంలోని ఆనేక నగరాలలో టివిఎస్ వారు అధునికమైన సర్వీసింగ్ పనులు ఏర్పాటు చేశాడు

ఫార్లోలు ఢోకాలేకుండా ఎమ్మకంగా పనిచేయడానికి ఐదు కారణాలు:

రోడ్ల కుదుపుకు, ఐరువు రాకకు తట్టుకునిలిచే రాక్‌వెల్ స్టాండర్డ్ టిమ్‌కెన్ ఫ్రంట్ ఆక్సిల్ అమర్చి వుంటుంది. మరింత పరుపు వేసినా ఐరువుకు తట్టుకునిలిచే రాక్‌వెల్ స్టాండర్డ్ టిమ్‌కెన్ రియర్ ఆక్సిల్.

బ్రేకులు ఖచితంగా పడేందుకుటాండెమ్ హైడ్రో వాక్ బూస్టర్ రోడ్లతీరు సారక కారకాంసుబట్టి దేనికి తగిన వేగం, వట్టు దానికే వ్రయోగించేందుకు వీలుగా సైవ్‌స్పీడ్ ట్రాన్స్‌మిషన్ (ఐదు గియర్‌లు) ఉంది.

వత్తిడికి మెలితిరిగిపోకుండా తట్టుకునేందుకు ప్రత్యేకం యాపొందించిన క్లచ్-డిస్క్‌లో ఖార్ట్‌రెక్ 12" క్లచ్ ఆసెంబ్లీ అమర్చి ఉంటుంది.

TVS

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్

మదురై – తిరుచి – తిరువల్వేలి – పుదుక్కోట్టై – సేలం – కోయంబత్తూరు

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు – బెంగుళూరు – సికందరాబాద్



ప్రోటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాయిలెట్ పౌడర్

PTF. G. 4 TEL.



ప్రపంచ సచిత్ర వారపత్రిక

పాఠకులకు ఒక కొత్త శీర్షిక

'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, కొన్ని త్యాన్ని పంచే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రవర్తించే నదీనదాలు ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కూడాచి. శాస్త్రీయ పుణ్యనిలయ. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు పుట్టిల్లు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకోవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు

ఎం. పీ. ఈ కల్పం సఫలం కావడం తెలుగువారి అందరి ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగువారందరిదీని. జేబు పోయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగల విశ్వాసమ్మరం మాకున్నది.

మధ్యమన తెలుగు తల్లి చరిత్ర, సంస్కృతి, విశాలాల గురించిన ఫొటోలు, వాటికి సంబంధించిన పాఠ్యాలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్ర పత్రిక వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఎడిటర్ ప్రచురణకు అంగీకరించే వాటిన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వబడుతుంది.

—ఎడిటర్

రేడియో

(గురువారం, సెప్టెంబర్ 28)

తెలుగులో వార్తలు:

ఉదయం 7: మధ్యాహ్నం 1-50

సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:

ఉదయం 8: మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం

హైదరాబాద్ (ఏ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా; 7—15 విజయవాడ పలే, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 సంగీత పరిచయ కార్యక్రమం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్ట్రీ సంసార్ (ఉర్దూ), 1—30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1—50 తె.వా., 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—15 సంగీత, 7—45 రూపకం, 8—40 వాద్య సంగీతం, 9—00 ఆంగ్లవార్తలు, 9—30 నృత్యం, 10—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతం, 6—35 భక్తిరంజని: త్యాగరాజ [illegible], 6—55 ప్రసంగం, 7—00 తె. వా., 7—15 కుంకుల గుంట సైరుల్ పాపెల్: నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలకు, 12—10 హిం: నిలయవిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 1—00 కుంకులగుంట సైరుల్‌పాపెల్: నాదస్వరం, 1—30 విశ్వవిద్యాలయాలకు ఏారు తున్న ప్రపంచంలో మారలేని ఏగు విద్యా విధానం పర్య నిర్మాణ: సావనేవం జానకి రామశర్మ, పాల్గొనువారు: సెంటిశెరేసా, కాలేజి విద్యార్థినులు, ఏలూరు, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగం (హైదరాబాదు నుండి రిలే), 7—45 ప్రకటించబడును, 8—40 సంగీత మాధురి రికార్డులలో కూర్చిన రూపకం సుబర్ణిక: సంపూర్ణ వితరీ, 9—00 ఆం. వా., 9—15 ఫిల్మ్‌సంగీతం, 10—00 అఖిలభారత సారస్వత కార్యక్రమం, సుబోలీల సాహిత్యం (హైదరాబాదునుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళహారతి, 6—50 వాద్యగోష్ఠి, 7—30 తె. హైదేహి: తె. వత్సల, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: మహిళామండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—10 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 ఎస్. నారాయణ స్వామి పిళ్లై: నాదస్వరం, 8—10 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 8—45 సంగీత పాఠ, 9—00 విసంతారాళువెందర్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కర్ణాటక కార్యక్రమం, (తిరుచ్చినుండి రిలే), 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—00 ఆం. వా., 6—20 మిస్ట్రీ రామకృష్ణన్: గాత్రం, 7—00 తె. వా., 7—15 వీణ, క్లారినెట్: నిరయవిద్వాంసులు, 7—45 రాగం, తానం, పల్లవి ఎమ్. ఎ. కల్యాణకృష్ణ భాగవతర్: వీణ, పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం, 8—30 శ్రోతలు కోరినపాటలు, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 అఖిల భారత సారస్వత కార్యక్రమం, సుబంతీల సాహిత్యం (హైదరాబాదునుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమెరికా అణ్వస్త్ర పరీక్షలు: జపాన్ నిరసన

టోకియో, సెప్టెంబరు 26—అమెరికా తిరిగి భూగర్భంలో అణ్వాయుధ పరీక్షలను ప్రారంభించినందుకు జపాన్ అధికార పూర్వకంగా అమెరికా రాయబార కార్యాలయం ద్వారా తమ నిరసనను తెలిపింది.

అల్జీరియాలో తీవ్రవాదుల దాడులు

అయిదుగురి మృతి: పలువురికి గాయాలు

అల్జీర్స్, సెప్టెంబర్ 26—అల్జీరియాలోని అల్జీర్స్, ఓరన్, బోనే పట్టణాలలో పన్నెండు తీవ్రవాదులు జరిపిన దాడుల మూలంగా కనీసం అయిదు మంది మరణించారని, పలువురు గాయపడ్డారని తెలుస్తోంది.

మృతులలో ఇద్దరు శ్వేత జాతీయులు కూడా ఉన్నారు. వీరిలో కమాండర్ రెనీ పారెట్ కూడా ఒకరు. వీరు నిన్న ఛత్రుడ జరిగిన ప్లాస్టిక్ బాంబు ప్రేలుడులో గాయపడి నేటి ఉదయం మరణించారు.

ప్రాణ్సు అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డీగాల్ అమలరిస్తున్న అల్జీరియా విధానాన్ని వ్యతిరేకించే ప్రాంచి తీవ్రవాదులే ప్లాస్టిక్ బాంబులను ఉపయోగిస్తున్నారనిరు.

చనిపోయిన వారిలో ముగ్గురు ముస్లిములలో ఇద్దరు ఓరన్‌లో తుపాకి కాల్పుల వల్ల మరణించారు. ఒక శ్వేత జాతీయుడు కూడా ఇదే విధంగా ఓరన్‌లోనే మరణించాడు. ఓరన్‌లో తుపాకి కాల్పులవల్ల ఒక శ్వేత జాతీయుడు గాయపడ్డాడు.

ఒక తీవ్రవాది జరిపిన కాల్పుల మూలంగా అల్జీర్స్‌లో నివసించే ఒక బ్రిటిష్ జాతీయుడు కూడా గాయపడ్డాడు. అయితే పరిస్థితి ఏమంత ప్రమాదకరంగా లేదని తెలుస్తోంది.

నిన్నటివిసం ఉదయం గం. 4—00 నుండి అల్జర్ రాత్రి వరకూ అల్జీర్స్ ప్రాంతంలో మొత్తం 20 ప్లాస్టిక్ బాంబులూ, తదితర రకాల బాంబులూ ప్రేలాయనీ, మొత్తం ఎనిమిది మంది గాయపడ్డారనీ, ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నదనీ పోలీసులు చెప్పారు. తెల్లవారే వరికి కనీసం మళ్లీ ఏడుబాంబులు ప్రేలినాయని కూడా చెప్పారు.

ఓరన్‌లో నాలుగు ప్లాస్టిక్ బాంబులూ, బోనేలో రెండు ప్లాస్టిక్ బాంబులూ ప్రేలి వస్తువుల రూపంలోని ఆప్తిక చాలా నష్టం కలిగించాయనీ, వీటి పూర్ణ కారకులలో ఒకరి ఆచూకీ కూడా లభించలేదని తెలుస్తోంది.

అల్జీర్స్‌లో నేడు మధ్యాహ్నం ఒక బస్సులో నుండి, ఒక సైనిక శకుంసైకి వచ్చివడి ప్రేలిన బాంబు మూలంగా, ఒక ముస్లింతో సహా మొత్తం ఎనిమిది మంది సైనికులు గాయపడ్డారని, ఇందులో ఒకసైనికుడు మరణించాడనీ, ఇంకొకరి పరిస్థితి విషమంగా ఉన్నదని తెలుస్తోంది.

ఇద్దరు అల్జీరియా వాసుకుల మృతి

నిన్న ఓరన్ పట్టణంలో అల్జీరియా జాతీయ విముక్తి ఉద్యమంవారికీ, ప్రాంచి భద్రతా దళానికీ జరిగిన ఘర్షణలో అల్జీరియా జాతీయవిముక్తి ఉద్యమానికి చెందిన ఇద్దరు నాయకులు మరణించారనీ, ప్రాంచి భద్రతా పోలీసులతో కూడిన ఇద్దరు గాయపడ్డారనీ తెలిసింది.

ఈ జాతీయోద్యమం వారు ఉన్న ఇంటిని ప్రాంచి భద్రతా దళం వారు కనిపెట్టి, రాత్రికి రాత్రి దాన్ని చుట్టుముట్టి ఉదయం వరకూ వేచిఉండినారనీ, ఉదయం కాల్పులు ప్రారంభమైనాయనీ, కాల్పులను లెక్కచేయకుండా తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించి ఇద్దరు జాతీయ వాదులు మృతిచెందారనీ తెలుస్తోంది.

ఈ ఇంటిలో ప్రాంచి భద్రతా దళం వారికి ఆరు రేడియో ట్రాన్స్‌మిటర్లూ, ఆయుధాలూ లభించాయనీ, అధికారులంతాగూడా కూడిన ఆరు పెట్టెలా లభించాయనీ.

గాయపడిన ప్రాంచి వారిలో ఒక పోలీసు, ఒక కెప్టెన్ ఉన్నారనీ, మరణించిన జాతీయ వాదులలో ఒక మండలం నాయకుడూ, ఓరన్ జాతీయ వాదుల కార్యాలయం వాయకుడూ ఉన్నారనీ తెలిసింది.

ప్రాంచ్ దక్షిణ రాష్ట్రాలలో నాలుగురోజుల పర్యటనను ముగించుకొని అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డీగాల్ నిన్న రాత్రి పారిస్‌కు తిరిగి వచ్చారు.

అమెరికా విధానంపై బ్రిటిష్ పత్రికల ఘోష

తూర్పు జర్మనీని పరిగణిస్తుందని ఊహాగానం

లండన్, సెప్టెంబరు 25—అక్షల కొలదీ సుబ్బులకుల గల రెండు పెద్ద బ్రిటిష్ పత్రికలు నేడు అమెరికా తూర్పు జర్మనీని పరిగణిస్తాయనే ఊహాగానాన్ని పతాక శీర్షికలతో ప్రచురించాయి. అమెరికా అఖండ విధానంలో రాజతంత్ర రీత్యా మార్పు ధ్వనిస్తున్నదని వీరి సంపాదకీయ వ్యాఖ్య.

న్యూయార్క్, వాషింగ్టన్‌ల వార్తలుగా ప్రకటితమైన ఈ వార్తలలో అధ్యక్షుడు కెన్నెడీ ప్రత్యేక ప్రతినిధి అయిన జనరల్ లూషియస్ క్లే బెర్లిన్‌లో గడచినవారం బుద్ధిపూర్వకంగా ప్రకటించిన అవివేకానికి అమెరికాలో పెద్ద తుపాను బయలుదేరిందని "డెయిలీ మెయిల్" పత్రిక అన్నది.

తూర్పు జర్మనీ అనేది వాస్తవమైన విషయమని జనరల్ క్లే చేసిన ప్రకటనపై బ్రిటిష్ పత్రికలు నేడు కూడా అభిప్రాయాలు ప్రకటించాయి. సమితిలో కెన్నెడీ చెప్పబోయేదాపై ఊహాగానం చాల ప్రకటించాయి.

"కెన్నెడీ బెర్లిన్ విషయమై రష్యాతో జరిపిన సంభాషణలలో తూర్పు జర్మనీని పరిగణించడానికి సిద్ధంగా వున్నట్టు తెలుస్తున్నది. తూర్పు జర్మనీ ఏరిపోద్దునా ఆర్డర్—పేసీ శ్రేణిని అంగీకరించడానికి కూడా ఆయన సిద్ధంగా వున్నాడట. ఎత్తిను బెర్లిన్ మార్గాలలో తూర్పు జర్మనీ తనిఖీచేసే అధికారానికి అంగీకరించడానికి సిద్ధమేనట. బహుశా మధ్యయూరోపులో అణ్వాస్త్రాల పరిమితికి కూడా అంగీకరించవచ్చు. కాని, అప్పుడే ఆందోళన బయలుదేరింది. కెన్నెడీ కృశ్చేవ్‌కు లొంగిపోయాడని, మరొక మ్యూనిచ్ నంది తయారు చేస్తున్నాడని "చికాగో ట్రిబ్యూన్" నిరసించింది. అని 'డెయిలీ మెయిల్' వ్రాసింది.

ఖుర్దూల కోరికలను సమితిలో చర్చించాలి

కృశ్చేవ్‌కూ, ఆసియా ఆఫ్రికా నాయకులకూ విజ్ఞప్తి

లండన్, సెప్టెంబర్ 26—ఇరాక్‌లోని ఖుర్దూ జాతీయుల కోరికలను సమితిలో చర్చకు తీసుకొని రావలసినదిగా ఖుర్దూ తిరుగుబాటు దారులు రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌కూ, ఆసియా ఆఫ్రికా దేశాల నాయకులకూ విజ్ఞప్తి చేశారని లండన్‌లోని ఖుర్దూ వర్గాలవారివల్ల తెలుస్తోంది.

ఇరాక్‌కు రష్యా ఇచ్చే ఆయుధాలను ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశిం ఖుర్దూస్థాన్‌లోని ప్రజలను నాశనం చేయడానికి ఉపయోగిస్తున్నాడనీ, అందువల్ల జనరల్ కాశిం ప్రభుత్వానికి ఆయుధాలు సరఫరా చేయడం ఆసియేయాలని ఖుర్దూ తిరుగుబాటుదారులు రష్యా ప్రధానికి విన్నవించిన తమ విజ్ఞప్తి పత్రంలో కోరారని తెలుస్తోంది.

ఇరాక్‌లోని మొసూల్ మండి టర్కీ ఏరి పొడ్డ ప్రాంతానికి వెళ్లేదారిలో అమాదియా, దాహూక్ పట్టణాలను ఇరాక్ విమానాలు రాకెట్లను ప్రయోగించి ధ్వంసం చేశాయనీ, ఈ రెండు పట్టణాలు ఖుర్దూ తిరుగుబాటు దారుల వశంలో ఉండినాయనీ నేడు లండన్‌కు వేసిన ఖుర్దూ తిరుగు బాటుదారుల ప్రకటన వల్ల తెలుస్తోంది.

ఇరాక్ పదాతి దళాలకు చెందిన రెండవ విభాగం సైనికులూ, 60 వేల మంది ఖుర్దూ తిరుగుబాటుదారులకూ జరిగిన యుద్ధంలో వందలాది పౌరులు మరణించారనీ, ఖుర్దూ తిరుగుబాటుదారులకు "జనరల్" ముల్లా ముస్తఫా బార్జాని నాయకత్వం వహిస్తున్నాడనీ, ఇరాక్ ఉత్తర సరిహద్దులోని మోబల్, ఎర్బిల్, రవండోజ్ ప్రాంతాలలో మొత్తం 400 కిలోమీటర్ల ప్రాంతం ఖుర్దూ తిరుగుబాటు దారుల వశంలో ఉన్నదనీ, ఇరాక్ సైన్యం నుండి వీరు 600 ఆధునిక (రష్యా ఆయుధాలను స్వాధీనం చేసుకోగలిగారనీ, ఇరాక్‌లో సంపూర్ణ స్వయం పరిపాలనాధికారాలతో ఖుర్దూ స్టాన్‌ను సెంకొల్పేవరకు వీరు పోరాటాన్ని కొనసాగిస్తారనీ లండన్‌లోని ఖుర్దూ వర్గాలవారు చెప్పారు.

ఘనాకు అమెరికా ఆర్థిక సహాయం

రష్యాపై మొగ్గదని తెలిసినమీదే జరుగుతుందట

వాషింగ్టన్, సెప్టెంబర్ 24—ఘనా ప్రభుత్వం వోల్టానదీ ప్రణాళికకు ఆర్థిక సహాయం చేయడానికి నిర్ణయించే ముందు అమెరికా ప్రభుత్వం ఘనా అధ్యక్షుడు శ్రీ్మ ఎన్‌క్రుమాతో రాజకీయ చర్చలు జరుపగలదని వేడు అమెరికా అధికారులు తెలిపారు.

అమెరికా ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాల ఉప మంత్రి శ్రీ జి. మెన్నెన్ విల్లియమ్స్ త్వరలో ఘనా రాజధాని అయిన అక్రాకు వెళ్లి ఎన్‌క్రుమాతో కొన్నిరాత్రాలు జరిపిన పిదప తిరగడోడిపి విషయాన్ని తెలియజేస్తాడట.

ఈ నదీ ప్రణాళికకు చేయదలచిన 13 కోట్ల 30 లక్షల డాలర్ల సహాయాన్ని ఆపివేయడానికి కెన్నెడీ ప్రభుత్వం నిశ్చయించిందని వార్తలు వెలువడినా, ఈ ఆపివేయాలనే ఉత్తరువు ఈ ప్రణాళికలో అమెరికా వాటాకేనని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

ఈ రెండు దేశాలూ ఈ ప్రణాళిక విషయమై వచ్చే నెల ప్రారంభంలో ఒడంబడిక చేసుకుంటున్నాయని తెలిపింది. కాని, ఈ ఒడంబడిక శ్రీ విల్లియమ్స్ ఘనా అధ్యక్షునితో జరిపే చర్చలకోసం ఆగవలసునని అమెరికా అధికారులు అంటున్నారు.

ఆసియా, ఆఫ్రికాలోని కొందరు తటస్థ నాయకులు తమ మౌనంతోను, "ఔదిరింపు యుద్ధం"పై ప్రకటనలు చేయడంతోను సోవియట్ వర్గం వైపు మొగ్గడం వల్ల వైతేనేమి, బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థ రాజ్యాల మహానభ ఆఖ్వాస్త్ర పాటు పరీక్ష ప్రారంభించినందుకు రష్యాను అండించకపోయినందుకేమి అధ్యక్షుడు కెన్నెడీ కోపంగాను, చికాకుగాను ఫుల్లిందుకు అమెరికా ప్రభుత్వ వైఖరి కూడా ఇవా విషయంలో మారి పుంటుందని అంటున్నారు.

శ్రీ విల్లియమ్స్ పర్యటించే వెల ఆఫ్రికా పర్యటనలో ఆఫ్రికా కూడా వెళ్లి, ఘనా నిజంగా సోవియట్ పర్యాస్థ సహకరిస్తున్నదా అన్న విషయం పట్ల యింకుంటాడట.

'వ్యాపారులు లాభాలు ఎక్కువ తీస్తున్నారు'

శ్రీ దేబర్ విమర్శ

మాంఛీర్, సెప్టెంబర్ 25—కొందరు వ్యాపారులలోనూ, పారిశ్రామికులలోనూ చాలా ఎక్కువగా లాభాలు తీయాలన్న బుద్ధి ఎక్కువై పోతున్నదనీ, ఇందువల్లనే లభనవంతులు మరీ ధనవంతులుగానూ, బీదవారు పరీ బీదవారుగానూ అయిపోతున్నారని నిన్న యిక్కడ ఒక బహిరంగ సభలో శ్రీ యు. ఎస్. దేబర్ తన వివారం వెలిబుచ్చారు.

ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వానికి ఇంతవరకు పీలు చిక్కటంలేదని అన్నారు. పంచవ పంచవర్ష ప్రణాళికాంతానికి కేళంలో తిండిలేని వాడంటూ ఉండలోడనీ, దేశం స్వయంసమృద్ధం కాగలదనీ జోస్యం చెప్పారు. అనవసర కలహాలతో అభివృద్ధికి ఏనలో మనమే ఆటంకాలు కల్పించుకొంటున్నామన్నారు. మాస్టర్ తారాసింగ్ ఈ నాడు పాగించాలని ఎవరూ కోరుకోకపోయినా భాషా మత సమస్యలక్కి పంజాబ్ ఐక్యతను భంగపరచటం అసాధ్యమని అన్నారు.

శ్రీ దేబర్ సభానేతానంతరం శ్రీ కృష్ణమేనన్‌తో బీహార్ పూర్వపు ముఖ్యమంత్రి డా. కృష్ణసిన్హా చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

న్యూయార్క్‌కు కెన్నెడీ ఆగమనం

న్యూయార్క్, సెప్టెంబరు 25—అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ కోడ్ ఆగం నుంచి ఇక్కడికి నిన్న వచ్చిన వెంటనే విదేశాంగ శాఖ మంత్రి డీన్ రస్క్‌తోను, నిరాయుదీకరణ విషయాలలో సలహాదారు శ్రీ జాన్ మెక్‌లాయ్‌తోను, జెనీవా నిరాయుదీకరణ చర్చలలో అమెరికా ప్రధాన ప్రతినిధి ఆర్థర్ డీన్‌లతో చర్చలు జరిపాడు. ఈ చర్చ 55 నిమిషాల పాటు జరిగింది. మంత్రాజ్యసమితిలో అమెరికా రాయబారి శ్రీ అడ్లయి స్టీవెన్‌సన్ ఆర్జంటీనా అధ్యక్షుడు శ్రీ ఆర్టలో ప్రాంజోకి విందు చేయడంవల్ల ఈ చర్చలలో పాల్గొనలేదు.

కెన్నెడీకి పోలీసు బందోబస్తు

కెన్నెడీని బెదిరిస్తూ నిన్న రాత్రి టెలిఫోన్ కాగానే పోలీసు బందోబస్తు హెచ్చుచేశారు. కెన్నెడీ తాగార్తియా విమానాశ్రయంలో విమానం దిగుతుండగా ఈ టెలిఫోన్ వచ్చింది. ఆ విమానాశ్రయంనుంచి కార్లైల్ హోటల్ వరకు దారంతా పోలీసు బందోబస్తు చేశారు. ఆయన రక్షణకు 1,000 మంది సున్నులతో పుష్ప పోలీసులు, అసంఖ్యాతులయిన ఏజెంట్లు సిద్ధంగా వున్నారు.

రువాండాలో ఎన్నికలు

రాజరిక ప్రభుత్వంపై ప్రజావాక్య సేకరణ

ఉసుంబురా, సెప్టెంబరు 25—సమితి ధర్మ కర్తృత్వ ప్రాంతంగా బెల్జియం అధికారం క్రింద ఉన్న రువాండ ప్రాంతంలో వేడు ఎన్నికలు ప్రారంభమయ్యాయి.

ఈ ఎన్నికలలో ప్రజలు రువాండ పార్లమెంటులోని 44 స్థానాలకు తమ ప్రతినిధులను ఎన్నుకోవలసి ఉంటుంది.

అంతేకాకుండా ఈ ఎన్నికలతోపాటు ప్రజలు "రువాండా ఉరుండీలో రాజరిక ప్రభుత్వం ఉండాలా? ఉండరాదు? ప్రతిలో అధికారం యుండి దించివేసిన రాజానే మళ్లీ అధికారంలోకి తీసుకొని రావాలా? లేక ఇతరులను తీసుకొని రావాలా?" అనే ప్రశ్నలకు కూడా ప్రజలు తమ సమాధానాలను ఓట్ల రూపంలో ఇవ్వవలసి ఉంది.

క్యూబా ప్రధాని హత్యా ప్రయత్నం

మాజీ సంపాదకునితో సహా 12 మంది అరెస్టు

హవానా, సెప్టెంబరు 24—క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడల్ కాస్ట్రోను బహాకాలు, దేవి భాంబులు ప్రేల్చి సంహరించటానికి కుట్రచేసినట్లు దేను క్యూబా పోలీసులు తెలిపారు.

ఈ పన్నెండుగురు అమెరికా ప్రభుత్వం మాతదారితనం ఆడేంపై ఏర్పాటుచేసినట్లు కూడా వివరాలు తెలిశాయి.

ఈ కుట్రదారులు రెండు జీపులలో వచ్చి డాక్టర్ కాస్ట్రో కారును హవానా క్రీడా భవనం వద్ద ఆపి, దేశీ బాంబులతోను, బజూకాలతోను ధ్వంసం చేయటానికి ఎత్తుచేశారని, ప్రజల అమోఘ సంకల్పంతో వారి కుట్ర ఫలించలేదని దేశీయశాఖ తెలిపింది.

ఏ రందరిపైన అమెరికాపుంచి చట్ట విరుద్ధంగా క్యూబాలో ప్రవేశించినట్లు ఆరోపణ జరిగింది.

ఈ సందర్భంలో మూడు రాష్ట్రాలు గాలించి 12 మందిని అరెస్టు చేశారు. వీరిలో "ఎల్ క్రిస్టల్" అనే పత్రిక మాజీ చైర్మెక్టర్ ఆల్ ప్రెడో ఇజగుయిర్ రివస్ కూడా వున్నాడు.

గాజా సమీపంలోని భద్రతా దళాల చర్య

స్వకమైనదేనని ఇజ్రేల్ ప్రభుత్వ ప్రకటన

తెరానవేం, సెప్టెంబరు 25—గాజా ప్రాంతంలో ప్రవేశించి నుంచిన అయిదు గురు అరబ్ జాతీయులను, ఇజ్రేల్‌లో నివసిస్తున్న వారిని అక్కడి భద్రతా దళాలవారు కాల్చి చంపడం సమంజసమేనని నేడు ఇజ్రేల్ ప్రభుత్వం ప్రకటించింది. భద్రతా దళాల చర్య న్యాయసమ్మతమైనదేనని, అందువల్ల ఈ విషయమై పరిశీలనలూ, విచారణలూ అవసరంలేదని తెలిపింది.

కచార్ జిల్లా

కల్లోల ప్రాంతంగా ప్రకటన

షిల్లాంగ్, సెప్టెంబరు 25—అస్సాం గవర్నరు కమర్ జిల్లాలోని సిల్చార్, కరీంగంజ్ ప్రాంతాలు సెప్టెంబరు 22 నుంచీ ఒక సంవత్సరంపాటు కల్లోల ప్రాంతాలుగా ప్రకటించారు.

సిల్చార్, కరీంగంజ్ ప్రాంతాలలో పాయుధ విద్రోహుల నుంచాలు సంచారం చేస్తూ ఆస్తినష్టం కలుగ చేస్తున్నారనీ, శాంతి భద్రతలకు భంగంవరిగిస్తున్నారనీ, ప్రజలకు అభద్రతాభావాన్ని కల

సంగ్రహ ప్రకటనలు

ప్ర క ట న

మదనపల్లి పంచాయితి సమితి
మదనపల్లి చిత్తూరు జిల్లా

విద్యుచ్ఛక్తితో బయలుబయలు (గ్రామీణ కమ్యూనిటీ) కర్మాగారానికి కావలసిన యీ క్రింది యంత్ర సామగ్రియును, పనిముట్లను సరఫరా చేయడానికి ఏలు వేసిన టెండర్లను 16—10—61 తేదీ ఉదయం 11 గంటల లోగా అందజేయాలని దిగువ ఉద్యోగినే కోర బయలోంది. విస్తీర్ణగదువుపు తరువాత అంగీకరించిన టెండర్లను గురించి ఆలోచన జరుగుతుంది. ఒకవేళ అందిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆ సమయంలో హాజరు కావడానికి ఇష్టపడే టెండరుదారులు గాని లేదా వారి ఏజెంట్ల సమక్షంలోగాని తెరచి విస్తరించడం జరుగుతుంది.

టెండర్లలో తక్కువ మొత్తం టెండరును అంగీకరించుకుండడానికి టెండర్లను విభాగించి, అందుకు కారణాలు లేఖమూలంగా కస్టంపెప్పివేసేందుకు టెండర్లపైన అర్హతలు ఉంచడానికి అధికారాన్ని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసు వరిగి ఉన్నారు.

మదనపల్లి పంచాయితి సమితి విభిన్నలేని గ్రామీణ చేతివృత్తుల పరిశ్రమల వద్దనుండి చెల్లించగల రూ.200లకు డిమాండ్ డ్రాఫ్టును ప్రతి టెండరులో పంచకరము పైకంగా పంపుకోవాలి. అలా పంపని టెండర్ల తక్షణం పరిశీలించబడుతుంది.

యంత్రసామగ్రి ఇతర పరికరాలు ఆర్డరు అందిన తేదీకి ఒక నెలలోగా పాలాల—దర్మావరం హైటరుగేజి మార్గంలో మదనపల్లె రోడ్డుకు 8 మైళ్ళ దూరాన మదనపల్లెలో పంచాయితి సమితి ఆఫీసుకు అందజేయాలి.

యంత్రం పేరు

సీరియల్ నెం.

1. సర్ఫేస్ప్లేవర్ 12'' (5/8'' వరకు దిపెట్టింగ్‌తో).
2. వలయాకారపు 12'' రంపము.
3. బాండ్ పా 20''
4. బెంచి మార్టిజర్
5. బెంచి గ్రైండర్
6. శాతెర్ 4½'
7. బరమా యంత్రం స్తంభనమూసా ½'' వరిమాణం.
8. పవర్‌హాక్ రంపం.
9. పోర్టబుల్ విద్యుచ్ఛక్తి బరమా.
10. గ్యాస్ వెల్డింగ్ కట్టింగ్ సామగ్రి
11. వర్కు బెంచిలు, 3 వైస్‌లైసెన్స్‌తో.
12. రాతికట్టడము కొలుములకు మోటారు కొలిమి తిత్తులు గొట్వాలతోను మరియు 2 రాతికట్టడాల కొలుములు. లెగ్‌నైస్ 1 నెం.మాత్రం. అన్విల్ (ఉక్కుచ) 2నెం. స్వేజ్ బ్లాక్ 1 నెం. కూలింగ్ ట్రౌన్ (చలవబాలు) 2 నెం. లివర్‌షియర్సు 1 నెం. టూల్ అండ్ డ్రైసెట్ 1 నెం.
13. వడ్రంగి చేతి పరికరాలు
14. కమ్మర తగరం-పనిముట్లు ((పతివస్తువు పేరు పూర్తి వివరణలతో తెలపాలి).

షరా:—నరియైన వమూనాల వివరాలు తయారుచేసిన కంపెనీల పేరు అప్పు సందర్భాలలో తెలియజేయాలి.

(సం) యం. హనుమంతరావు,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు,
మదనపల్లి.

నో టీ సు

ఒంగోలు సబ్ జడ్జివారి కోర్టులో

S. C. 34/1961

జొప్పలగడ్డ వెంకట కృష్ణయ్య—వాది.
పోలూరి గంగయ్య —(పతివాది.

ఈ నెంబరున (పతివాదిపై పైనోటును బట్టి రు. 1189—10—11లకు వారి దావా తెచ్చివస్తి. నోటీసు జారీ కావలసిన (పతివాది. నోటీసు పట్టికేసుద్వారా జారీచేయులాగున ఉత్తర్వు చేసినందుకు పట్టికే ఈ దినత్రం 29—9—'61కి వాయిదా వేసినందున వాయిదాలోపు ఉదయం 11 గంటలకు కోర్టును హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలసిన పదిగా తెలుపడ మయింది.

నమిడిపాటి జగన్నాధరావు, బి.ఏ.బి.ఎల్.,
వాది తరపు అడ్వకేటు.

చేతన

ఆంధ్రుల సర్వతో ముఖాభివృద్ధికై కృషి చేయుచు మాతృ భాషాభిమాన పూర్వక నిజాయితీ సంపూర్ణ సాధు విజయవాడ నుండి వెలువడుచున్నది.

ఆంధ్రులకుసంతతా వీజంట్లు కావాలి.
వివరములకు:
మేనేజరు, "చేతన"
విజయవాడ—3.

అ ప్పు లు

ఆద్యాన్ని రు. 300/— రు.600/—లేదా రు. 1200/—తీసుకోండి. రెండు సంవత్సరాలు నెలకు 50 న. పై. రు. 1— రు. 2— ఏంతవ తీర్చవచ్చును.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

సి. పి. డబ్లియు. డి. ముద్రాసు

విశాఖపట్నము నుండి పోర్టు హెల్తు అర్హుడై చెక్కుకు ఆఫీసు, వీవాగ గృహము నిర్మించే నిమిత్తం 29—9—'61 సా. 3 గం. వరకు ముద్రాసు 10, సిల్వర్‌పుర్‌లోడ్డు, సి.పి.డబ్ల్యు.డి. ముద్రాసు సెంట్రలు డివిజను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే సీల్డు అయిటం రేటు టెండర్లు తిరిగి కోరబడుతున్నవి. ఎస్టిమేటు ఖరీదు, రు. 89,124. టెండరు ఫారము ఖరీదు ఒక్కొక్కటి రు. 5. విగతావివరములు 23-9-'61 తేదీగల ఇండియన్ (పెస్ అర్హుల్ చూచుకోవచ్చును.

డి.ఏ: 92సి (28) 61.

మా రెక్కాబ్ ధరలు

వెండి బంగారం

ముద్రాసు

ముద్రాసు, సెప్టెంబర్ —26

నవరత్న 8 గ్రాములు	98—00
పట్నా బంగారు 10 గ్రాములు	127—50
నూసా బంగారం 10 గ్రాములు	125—50
వెండి కడ్డీలు-కేజీ 1 కిలోగ్రాము	209—00
వెల్లిర ధర 10 గ్రాములు	2—10

నూనె ధర

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)
కొరమాండల్ మేలురకం నగరు రు. 80—00
పద్దగరం — రూ. 76—50
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల ముద్రాసు వద్ద (ముంతోసుట)
రెడి రు. 189—60
1962 జనవరి రూ. 165—50
ఆముదం (226—80 కిలోగ్రాములు)
తిరువత్తూరు నగరు ముద్రాసు వద్ద రు. 355
కొబ్బరి నూనె (16—5 కిలో గ్రాముల డబ్బా వన్నుతో నవు) క్వీన్ రు. 42/00
రాజా అంబు రు. 40/75
పెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) చెక్‌పెల్ రకం రు. 30/25

బొంబాయి

బొంబాయి పెప్టెంబరు 26—

వెండి రెడి	205—75
వాయిదా	206—55
బంగారం రెడి	125—70
వాయిదా	125—70
పవరము	97—00

నూనె గింజలు

ఆముదాలు పెప్టెంబరు	—
మార్చి	158—25
ఆవిపె గింజలు (పెప్టెంబరు)	—
మార్చి	—
వేరుపెనగ జనవరి	203—62
(పతి గింజలు జనవరి	94—00
వేరుపెనగ రెడి	43—25
ఆవిపెగింజలు రెడి	37—75
ఆవిపె మానె రెడి	17—35
ఆముదం మానె	32—50
వేరుపెనగ మానె రెడి	19—25
తగరం పెప్టెంబరు	175—50
మొగలాయిబరిలా (పతి మార్చి	620—75

న్యూయార్కు (పత్తి ధర

(డిశంబరు)

న్యూయార్కు, సెప్టెంబర్ 25—

వేటి (పారంభ ధర	35—02
వేటి ముగింపు ధర	35—02

పరిశ్రమల్లో (క్రమశిక్షణా నిబంధనావళి

ఢిల్లీ గోష్ఠి సిఫారసులు

ఢిల్లీ, సెప్టెంబర్ 24—పారిశ్రామిక రంగానికి సంబంధించిన (క్రమశిక్షణా నిబంధనావళి అమలు జరుగుతున్న తీరుపై 2 రోజులుగా జరిగిన గోష్ఠి సిబ్బంది సంఘాల గుర్తింపు, నిబంధనావళి అమలుకు వీర్పాట్లను గూర్చి కొన్ని సిఫారసులు చేశాయి.

భారతీయ యజమానుల సమాఖ్య, అఖిల భారత పారిశ్రామిక యజమానుల సంస్థ సంయుక్తంగా యీ గోష్ఠి వీర్పాటు చేశాయి. సమాఖ్య అధ్యక్షుడు (శీ నానల్ హెచ్. తాతా గోష్ఠికి అధ్యక్షత వహించారు. గోష్ఠి విన్న టితో ముగిసింది.

1958 లో భారత కార్మిక మహాసభ కార్మిక స్థాయా సంఘ చర్చలద్వారా రూపొందించిన (క్రమశిక్షణా నిబంధనావళి ఉద్దేశాలనుగూర్చి కొన్ని పర్యాలవారు పెత్తబాటు పడినట్లు వెల్లడి అయిందని, అంతమేరకు నిబంధనావళి పటిష్టత లోపించిందని గోష్ఠిలో పేర్కొన్నారు.

తగాదాలకు అవకాశం యిచ్చే అంశాల విషయంలో నిబంధనావళిని న్యాయశాస్త్ర బద్ధమైన పద్ధతిగా పరిశీలించరాదని కేంద్ర (పభుత్వం (పకటించాలని కోరారు.

నిబంధనావళిని మ్యుచ్ఛంగా పూర్తిగా అల్లంఘించిన సంఘాలపై విచారణ జరిపే లోగా వాటి గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఉండాలని పేర్కొన్నారు.

ఏ పరిశ్రమకు ఆ పరిశ్రమలో నిర్వాహకులు సిబ్బంది సంఘాల మధ్య సామరస్య పూరితమైన సంబంధాల పెంపుదల ద్వారా సంఘాల గుర్తింపు లక్ష్యాన్ని పెరుగైన పద్ధతిలో సాధించవచ్చునని అన్నారు.

ఉద్యోగాలను గూర్చి స్థాలంగా యిచ్చే మామూలు గుర్తింపు పొందిన సంఘాలు చుదురుబుద్ధు ఒప్పందాలకు గుర్తింపులేని సంఘాలు భగ్నం చేయురాదనే సంప్రదాయం పెరకొల్పాలని సిఫారసు చేశారు.

నిబంధనావళి అమలుకు చేసిన వీర్పాటు అనేక రాష్ట్రాలలో సంతృప్తికరంగా ఎని చేయడం లేదని, అందువల్ల అన్ని విషయాలు తెలిసినవారిని తగినంత సంఖ్యలో నియమించాలని కోరారు.

ఒక వక్తంవారు మద్యవర్తి తీర్పు కోరి వచ్చిన రెండో పక్షం అందుకు అంగీకరించక పోవడం నిబంధనావళిని ఉల్లంఘించినట్లు పరిగణించాలని కూడా కోరారు.

(పేమి అసెంబ్లీ జాతీయ రక్షణ సంఘాధ్యక్షుడు మిస్టర్ (పోస్టర్ వెలెంటిన్ ఉత్తర (పాంతాల అల్లర్లు, హూల్ లాకేస్ పట్టణాలమధ్య సెప్టెంబర్ 24 రాత్రి కారు (పమాదంలో మరణించాడు. ఈయన వయస్సు 52.

భారతీయ మత్స్య పరిశ్రమ

ఎగుమతి అభివృద్ధి సంఘం ఎర్నాకుళంలో (ప్రారంభం

ఎర్నాకులం, సెప్టెంబర్ 25—మిడి రంగంలో అతి శీఘ్రంగా దేశీయ సరుకుల ఎగుమతులలో చాలా అభివృద్ధి చేయు ఎంసిన ఉపనిర్వాహక కేంద్ర వాణిజ్య మంత్రి (శీ కె. సి. రెడ్డి నేడిచ్చట మత్స్య పరిశ్రమలో, ఎగుమతుల అభివృద్ధి సంఘానికి (ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

తృతీయ (పణాళికాకాలంలో మత్స్య పరిశ్రమలో ఎగుమతుల వల్ల 3700 కోట్ల రూపాయలను ఆర్జించటం భారతదేశం లక్ష్యంగా పెట్టుకొన్నట్లు (శీ రెడ్డి వివరించారు. అందుచేత, ఎంత ఎక్కువగా చిన్నిన్ని దేశాలు మనం ఎగుమతులను పంపి వీలున్నదో అంతటి కృషి చేయాలన్నారు.

మత్స్య పరిశ్రమ మిగుమతి అభివృద్ధి సంఘం ఎగుమతి దిగుమతుల డిప్యూటీ వీఫ్ కంట్రోలర్ (శీ కె. థామస్ అధ్యక్షతను, ఎర్నాకులం కేంద్రంగా పెట్టుకొని వ్యవహరిస్తుంది.

(శీ కె. సి. రెడ్డి (పసంగంలో, మన కోస్తాలలో పది లక్షల మంది చేపలవారు, ఏటా పది లక్షల టన్నులకు మించి చేపలను పట్టున్నారని, అదాయం మన్నస్తదని తెలిపారు.

(పపంచంలో చేపల ఎక్కువగా పట్టే ఎగుమతి చేసే దేశాలలో భారతదేశం ముఖ్యస్థానం ఆక్రమించి ఉన్నట్లు తెలిపారు.

చేపలనుండి తయారుచేసే పదార్థాలు, ఎండు చేపలు, అప్పటి కప్పుడు పట్టే చేపలు, మంచ గడ్డలలో భద్రపరచి ఎగుమతి చేసేవరకులు, ఇత్యాదుల విషయాలన్నింటిలోనూ పీర్పడే సమస్యలను, ఆధునిక విజ్ఞాన విధానాలు ఆలోచించి పరిష్కరించుకోవాలని హితవు చెప్పారు.

చేపల వ్యాపారం అంతా సరిగా కేంద్రీకరించి, వీక నిముఖంగా అందరూ కలిసి కృషిచేసి ఎగుమతులను పెంచుకొంటూ, కొత్త మార్కెట్లను సృష్టించుకొంటూ, ఎగుమతుల వల్ల రాబడి వృద్ధి చేసుకోవాలని మంత్రి పలహా యిచ్చారు.

శ్రీ బహదూర్‌సింగ్

సిక్కింలో రాజకీయోద్యోగిగా నియామకం

ఢిల్లీ, సెప్టెంబరు 24—(పస్తుతం బ్రిటిష్ తూరు ఆఫ్రికాలో భారత కమిషనరుగా ఉంటున్న (శీ ఇంద్రజిత్ బహదూర్ సింగ్‌ను సిక్కింలో (శీ ఎస్. బి. పంతు బదులు రాజకీయోద్యోగిగా నియమించారు.

నిన్న విదేశాంగశాఖ జారీచేసిన పత్రికా (పకటన (పకారం (శీ బహదూర్‌సింగ్ భూటాన్‌తో భారతదేశ సంబంధాలు కూడా నిర్వహిస్తారు.

1946లో (శీ బహదూర్ సింగ్‌ను షాంగ్‌హైలోని భారత దౌత్యకార్యాలయంలో ఉద్యోగిగా నియమించారు. అదే సమయంలో ఆయన నాన్‌కింగ్‌లోని భారత రాయబారి కార్యాలయానికి పత్రికా సమాచార ఉద్యోగిగా కూడా పనిచేశారు. 1947లో (శీ బహదూర్‌సింగ్‌ను భారత రాయబారి కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా నియమించారు. ఆ ఏడాది సెప్టెంబరులో ఆయనను బపాన్‌లో భారత అనుసంధానోద్యోగ వర్గానికి (పధాన కార్యదర్శిగా నియమించారు. తర్వాత 1948 లో కొరియాకు వెళ్లిన సమితి (పతినిధి వర్గంలో భారత (పతినిధిగా పనిచేశారు.

1950 లో వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయంలో మొదటి కార్యదర్శిగా నియమించారు. తర్వాత న్యూయార్కులో తాత్కాలిక భారత (పతినిధిగా పనిచేశారు. 1953 సెప్టెంబరులో కొరియా యుద్ధ కైదీల మార్పిడి కోసం ఏర్పడిన తటస్థరాజ్యాల సంఘానికి సంయోదకుడుగా వ్యవహరించారు.

1958 లో భారత కమిషనర్ పదవి చేపట్టారు.

భూముల విషయంలో కెన్యాకు సలహా

నైరోబి, సెప్టెంబర్ 25—ఆఫ్రికా జాతీయుల మండి తిరుకొని, సక్రమంగా ఉపయోగించుకోకుండా పడిరిమేన భూమిని తిరిగి ఆఫ్రికానారికి అప్పజెప్పాలని కెన్యా జాతీయ నాయకుడు (శీ జామో కెన్యాటా నేడు పొడుపుపర్యటనకు వచ్చిన నిజాన్ని వెల్లడి చేశారు.

ఈ భూములను అలిగి పోవడానికి భారతీయుల ప్రభుత్వం (పయత్నించాలి, అలా కాకుండా కొందరు ఆఫ్రికా వాసులు తమ సొంత కడుకు వెళ్లి, అవి తమ పిలాచేసి వాడం పెట్టుకొన్నట్టు తనకు తెలిసిందనీ, ఇలా తగుమాత్రం ఆఫ్రికా సరకారీ (శీ కెన్యాటా ఆఫ్రికా (పజలకు ఒదార్పునిచ్చారు.

క్రీడా లోకం:

ఉస్మానియా, బరోడా, పూనా జట్లకు విజయం

షటిల్ బాడ్మింటన్ పందాల (ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 25—అఖిల భారత అంతర్విశ్వ విద్యాలయ షటిల్ బాడ్మింటన్ పందాలు నేడిక్కడ (ప్రారంభం కాగా ఉస్మానియా బరోడా, పూనా జట్లు సులభ విజయాలు సాధించాయి.

ఉస్మానియా ఉత్కల్ విశ్వవిద్యాలయాని ఓడించగా బరోడా కర్నాటక విశ్వవిద్యాలయాన్ని, పూనా మైసూరు విశ్వవిద్యాలయాన్ని గెలిచాయి. ఉస్మానియా జట్టు మరో క్వార్టర్ ఫైనల్‌లో ఆడతాయి. అన్ని ఆటలూ సాయంత్రం స్థాయిలో జరిగాయి. బరోడా, కర్నాటక జట్ల మధ్య సాగిన ఆటమాత్రం కొంత ఆకర్షణీయంగా ఉండింది. యస్. బావాల్కి (కర్నాటక్) బరోడా దేవదాస్ ఆక్షేపకు బాగా పోటీ యిచ్చాడు. చబుల్సులో సహాయ ఉభయ వక్కాలు బాగా పోరాడాయి.

ఫలితాలివి: పూనా విశ్వవిద్యాలయం మైసూరును ఓడించింది. (3—0), సి. ఎస్. గోఖలె నంజప్పను 15—10, 15—15 తోమ, ఎం. ఎస్. ఓగలె ఇ. డీసాయర్‌ను 15-3, 15—9తో నోడించారు. గోఖలె పీర్కర్ జట్టు నంజప్ప లాయర్ జట్టును 15—10, 15—3 తో ఓడించింది.

ఉస్మానియా జట్టు ఉత్కల్ విశ్వవిద్యాలయం జట్టును ఓడించింది. (3—0) జహూరుల్ హసన్. పి. కె. బానును 15—1, 15—4తో మహమ్మద్ సందాని బి. ఆర్. శాస్‌ను 15—2 15—3తో, షెఫూరు మహమ్మద్ సందాని జట్టుఅసిన్వాల్ బానాయుక్తా జట్టును 15-2 15—6 తో ఓడించారు.

బరోడా కర్నాటక్‌ను ఓడించింది (3-0) యస్. బి. దండేకర్, యస్. యస్. నైద్యను 15—7, 15—1తో, దేవదాస్ ఆర్. షా, ఎస్. బానాల్కి 15—4, 4—15, 15—2తో ఓడించారు. షా, దండేకర్ జట్టు యస్. ఎస్. నైద్య, బానాల్కి జట్టును 15—3, 15—12 తో ఒడించింది.)

అణ్ణామలై జట్టు

అణ్ణామలైనగర్, సెప్టెంబర్ 24—హైదరాబాదులో జరిగే అంతర్విశ్వవిద్యాలయ షటిల్‌కాక్ బాడ్మింటన్ (స్త్రీల పోటీలలో పాల్గొనడానికి ఈ క్రింది వారుగల అణ్ణామలై విశ్వవిద్యాలయం జట్టు ఎన్నుకోడం జరిగింది. ఈ జట్టు సెప్టెంబర్ 28 వ తేదీన ఉస్మానియా జట్టుతో ఆడుతుంది. ఇ. కుమారస్వామి, జి. కమలస్వామి (కెప్టెన్) డి. కమల, (కీమతి సి. కళ్యాణ సుందరమ్మ వ్యాయామ విద్యా శిక్షకురు మేనేజరుగా యీ జట్టు వెంట వెడుతుంది.

శ్రీరాములు జట్టు విజయం

తుపతిలో క్రికెట్టు

తిరుపతి, సెప్టెంబర్ 25—నిన్నటినుం (శీ వేంకటేశ్వర ఆర్ట్సు కళాశాల ఆట స్థలంలో జరిగిన క్రికెట్ పోటీలో (శీరాములు జట్టు ఆర్ట్సు కళాశాల జట్టును ఓడగొట్టినది. (శీరాములు జట్టు 7 వికెట్లకు 65 పరుగులు; చేయగా, కళాశాల జట్టు అందరు ఆడి 35 పరుగులు చేయుగలిగి.

(శీరాములు జట్టుకు (శీనివాస్ 31 పరుగులు చేశారు. కేశిద్రి 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశారు.

(శీరాములు జట్టుకి వరదాచారి 8 పరుగులిచ్చి, 4 వికెట్లు, మణి 3 పరుగులిచ్చి 2 వికెట్లు, వేలు 9 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు.

అఖిల భారత క్రీడా మండలి సమావేశం

(ప్రపంచ చదరంగంలో పాల్గొన్న టానికి ఆరాస్కు సహాయం

ఢిల్లీ, సెప్టెంబరు 25—అఖిల భారత క్రీడామండలి ఈ సంవత్సరారంభంలో పునర్నిర్మాణమైన మొదటి మొదలు సర్వసభ్యంగా ఇవ్వాళ నేడు సమావేశమై దీంతో ఆయా క్రీడా సంస్థ విదేశాల క్రీడలలో పాల్గొనటానికి అర్హత్వంచిన గ్రాంటులన్నిటిని రెండవ పరిశీలనలో మినహా నిరాకరించింది.

(ప్రపంచ చదరంగం పోటీలో పాల్గొన దానికి మాస్కోలో ఆరాస్కు ఏంపేందుకు చదరంగం సమాఖ్య కోరిన ధనసహాయాన్ని ఇవ్వడానికి ఢిల్లీలో ఈ సంవత్సరం ఏర్పాటు చేయు దలచిన జాతీయ మాటింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహణకు రూ. 5000 గ్రాంటు జాతీయ కైవుల్ అసోషియేషన్‌కు ఇచ్చేందుకు మాత్రం ఒప్పుకున్నారు.

రాబోవు జనవరిలో ఆసియా చెప్పిన్ పందాలు భారతదేశంలో జరిపేందుకు రూ. 36,000 కోరుతూ అఖిల-భారత లాన్ టెన్నిస్ యునిక్ క్రికెట్ జట్టును 2½ నెలల పాటు ఇంగ్లండులో అనుభవార్జనం బర్మాటనకు పంపడానికై క్రికెట్‌బోర్డు కోరిన మొత్తంను క్రీడా మండలి ఇతర మరికొన్ని సంఘాల కోర్కెలతోపాటు నిరాకరించింది.

బరోడాపై మైసూరు గెలుపు

అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్

అణ్ణామలైనగర్, సెప్టెంబర్ 25—అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పందాలలో మైసూరుజట్టు బరోడా జట్టును 3—0 గోలులతో సులభంగా ఓడించింది.

సికాంతకర్, వేణుగోపాలరెడ్డి, కృష్ణప్ప చెరి ఒక గోలు వేశారు.

వర్షం ఆగకుండా కురిసినందున అణ్ణామలై మరొక్కవాడ పోటీ మంగళవారానికి వాయిదా పడింది.

(ప్రాక్పతీచీ వామపక్ష సభ

రోమ్‌లో (ప్రారంభం

రోమ్, సెప్టెంబర్ 25—అతి ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను చర్చించడంకోసం ఇటలీ వామపక్ష సోషలిస్టు పార్టీ ఏర్పాటుచేసిన (ప్రాచ్య పాశ్చాత్య దేశాల అధికార మహాసభకు (శీ కృష్ణమీనన్ అల్లుడు, 'ఇజ్వెస్తియా' పత్రిక సంపాదకుడు (శీ అశెగ్యేయి, తదితర సోవియట్ (పతినిధులు యిక్కడికి వచ్చారు.

(బిటిష్ పార్లమెంటు సభ్యుడయిన లేబర్ పార్టీ వాయకుడు, నోబెల్ బహుమతి గ్రహీత అయిన (శీ ఫిలిప్ నోయల్‌బేకర్ ఇదివరకే రోమ్‌కు వచ్చాడు.

ఈ సభ నేడు (ప్రారంభమైంది. బుధవారం సమాప్తమవుతుంది. తర్వాత (పకటిస్తారు.

ఈ మహాసభను ఏర్పాటుచేసిన ఆచార్య సోలో పిట్టోరెల్లి (ఇటలీ వామపక్ష సోషలిస్టు పార్టీ నాయకుడు) పత్రికా (పతినిధులతో ముచ్చటిస్తూ, (పచారం అవసరం లేదనే దృష్టితో చర్చలు రహస్యంగా జరుగుతున్నాయన్నాడు.

బెల్జియం, ఇటలీ, యుగోస్లావియా, స్వీడన్, ఫ్రాన్సు, నార్వే, (పతినిధులు అమెరికా డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు (శీ హ్యూబెర్ట్‌హంఫ్రే మొదలయినవారు వచ్చారు.

బెర్లిన్ నిరాయుధీకరణ మొదలయిన అన్ని అంతర్జాతీయ వ్యవహారాలూ చర్చిస్తామని (శీ వాయల్‌బేకర్ తెలిపాడు.

బొంబాయి టాక్సీల సమ్మె విరమణ

బొంబాయి, సెప్టెంబర్ 24—24 గంటల సమ్మెమూడలు నేటి ఉదయం బొంబాయిలో టాక్సీలు మళ్ళీ తిరుగుతున్నవి.

గత బుధవారం ఉత్తర బొంబాయిలో మహీంవద్ద ఒక టాక్సీ పడిపే వ్యక్తిపై పోలీసు కానిస్టేబులు దౌర్జన్యం చేశాడనే సాకుతో గిడువులేని సమ్మె చేయాలని బొంబాయి టాక్సీ డ్రైవర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ సంఘం సోషలిస్టుల నాయకత్వంక్రింద ఉన్నది.

బీహారులో కలరావల్ల 4927 మంది మృతి

పాట్నా, సెప్టెంబర్ 24—బీహారులో గల మూడుజిల్లర మాసాలలో కలరా వల్ల 4927 మంది చనిపోయినట్లు నిన్నటి అధికార వార్తల వల్ల తెలుస్తోంది. ఎక్కడిచ్చా కూడా ఎక్కువగా గయా జిల్లాలో 1590 మంది కలరా వల్ల చనిపోయారు. ఇవి సెప్టెంబరు 16 వరకూ తీసిన లెక్కలు.

పుష్టికరమైన ఆహార లోపం

ఆగ్నేయ ఆసియా (ప్రాంతాల ముఖ్య సమస్య

ఉదకమండలం, సెప్టెంబరు 25—బల వర్ధకమైన ఆహార లోపం, ముఖ్యంగా విటమిన్ లవణాలు తొలించడంవల్ల కలిగే జబ్బులు ఆగ్నేయ ఆసియా (ప్రాంతంలో (పధాన ఆరోగ్య సమస్య అని భావిస్తున్నట్లు (పపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా (ప్రాంతీయ సంఘం (పకటించింది.

వారం రోజులుగా జరిగిన (ప్రాంతీయ సంఘ సమావేశం పొమవారంతో ముగిసింది.

ఆగ్నేయ ఆసియా (ప్రాంతంలోని అందరు (పజల ఆవశ్యకతలు తీర్చేందుకు బలవర్ధకమైన ఆహార పదార్థాలను ఎక్కువగా ఉత్పత్తి చేయాలని, ఈ ఆహార పదార్థాల ధరలు అత్యల్ప మైన కనిన రాబడి కలిగిన వర్గాలకు అందుబాటులో ఉండాలని (ప్రాంతీయ సంఘం చెప్పింది.

పైన పేర్కొన్న బలవర్ధక ఆహార లోపానికి, లవణాల లోపంవల్ల కలిగే జబ్బులకు అనుచిత ఆహార పద్ధతులు, మానవుల ఆరోగ్యానికి పుష్టికరమైన అన్ని రకాల ఆహారం అవసర మనే విజ్ఞానం లోపించడం కూడా (పధాన కారణాలని (ప్రాంతీయ సంఘం అభిప్రాయ పడింది.

పారిశుద్ధ్య లోపంవల్ల సంభవించే అతి సారవ్యాధులు, పారిశ్రామికీకరణ పట్టణ వాతావరణం మూలంగా పై ఆరోగ్య సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తున్నదని పేర్కొన్నారు. శుద్ధిచేసిన వాణిజ్యమైన ఆహారం ఎక్కువగా భుజించే దోరణి పెరగడం కూడ మరొక కారణం అని చెప్పారు.

కాబట్టి ఆగ్నేయ ఆసియాలో పుష్టికర మైన ఆహార సమస్య చాలవరకు పాంథిక ఆర్థిక స్వభావంతో కూడివుందని అభిప్రాయ పడుతూ, యీ (ప్రాంతంలోని అన్ని (పభుత్వ సంస్థలు పై సమస్యను సమష్టిగా పరిష్కరించేందుకు పూనుకోవాలని వివరించారు.

(ప్రజారోగ్య శాఖలు (ప్రత్యేకంగా పుష్టికరమైన ఆహార సమస్యలకు సంబంధించిన విభాగాలు నెలకొల్పాలని, అంటువ్యాధుల శాస్త్ర పరిశోధనకు పూనుకోవాలని పేర్కొన్నారు. ఈ విభాగాల నిర్వాహకులు వ్యాధినివారణ పద్ధతులు, ఆరోగ్యకరమైన పరిస్థితుల అభివృద్ధి, ఆహార పదార్థాలపై అదుపు మొదలగు విషయాలలో ఆచరణ యుక్తమైన చర్యలు సూచించాలని పేర్కొన్నారు.

దేహపుష్టి విషయమై పాంకేతిక అభిప్రాయాలకు సంబంధించిన సమున్నత సలహా సంఘం నెలకొల్పాలని, దీనిలో ఆహార వ్యవసాయశాఖ, ఆర్థిక విద్యాశాఖలు, ఆరోగ్యశాఖ యీ సమస్యకు సంబంధించిన ఇతర శాఖల (పతినిధులు దేహపుష్టి విషయమై (పసిద్ధులైన నిపుణులు సభ్యులుగా ఉండాలని సూచించారు. ఈ సంఘం బాతీయ ఆహార విధానానికి మార్గదర్శకమైన సూత్రాలను పేర్కొనాలని చెప్పారు.

ఆహార విధానం, దేహపుష్టి పాధన విధానం సమన్వయానికి (పతిదేశంలో జాతీయ సంఘం ఒకటి నియమించాలని సిఫారసు చేశారు.

మిగిన దేహపుష్టి పాధనకు ఒక కార్యక్రమాన్ని దేశానికంతా వ్యాపింప చేయాలని మరొక సిఫారసు చేశారు.

సైగాన్‌లో కొలంబో నిపుణుని అపహరణ

సైగాన్, సెప్టెంబరు 25—మూడురోజుల క్రితం అపహరించుకుపోయిన కొలంబో పథకానికి నిపుణుడు (శీ విల్‌ఫ్రెడ్ స్టాన్లి ఆర్డర్‌సు (ఆస్ట్రేలియా) కమ్యూనిస్టులు నేడు విడిచిపెట్టారని ఇక్కడి ఆస్ట్రేలియా రాయబారి కార్యాలయం తెలిపింది.

ఈయను ఇవ్వడు ఇక్కడికి 20 మైళ్ల లోని బిన్హ్‌డుంగ్ రాష్ట్రాధివతి ఇంట్లో వున్నాడని ఆస్ట్రేలియా రాయబారి కార్యాలయ (పతినిధి తెలిపాడు.

పాడి నిపుణుడు, లోగడ ఆస్ట్రేలియా విమానదళంలో గ్రూప్ కెప్టెన్‌గా పున్న (శీ ఆర్థర్ సైగాన్‌కు ఉత్తరంగా 40 మైళ్ల లోని జెక్‌కాట్ పాడి కేంద్రంనుంచి కారులో ఎన్నుండగా, కమ్యూనిస్టులు అపహరించారు.

టర్కీనాయిత్వాం (పభుత్వం అభ్యర్థనపై ఆస్ట్రేలియా (పభుత్వం నెలకొల్పిన ఈ పాడి కేంద్రంలో ఆస్ట్రేలియా పశువులు, పాలుతీసే యంత్రాలు, తక్కిన యంత్రాలు వున్నవి.

ఈ కేంద్రంనుంచి కమ్యూనిస్టులు ఏమేమి అపహరించారో తెలిదుగాని, కమ్యూనిస్టులు ఒక ట్రైవరైటర్‌ను, మందులను, మరి కొన్ని ముట్టువును అడిగారట.

బళ్లారినగరం మునిసిపల్ కమిషనరు అండ్ రిటర్నింగ్ ఆఫీసరు (పకటన 19-9-1961

మైసూరు నగర మునిసిపాలిటీల ఎన్నికల నిబంధనలు 1952 నవరించిన నిబంధన 15 అనుసరించి 1961 నవంబరు 1 వ తేదీనుండి 4 యేండ్లకాలం వరకు పునర్నిర్మాణం చేయు దలచిన బళ్లారి నగర మునిసిపాలిటీకి ఎన్నికలు జరిపేందుకు నిర్ణయమైన ఎన్నికల కార్యక్రమానికి సంబంధించిన యీ క్రింది (పకటన (పజలకు యిందుమూలంగా తెలుపబడుతోంది.

(ఏ) ఎన్నుకోవలసిన వ్యక్తుల సంఖ్య.	మున్సులు రెండు (32)	
(బి) అభ్యర్థులను ఏవి డివిజనులకు ఎన్నుకోవలసింది.	డివిజను నెం.	(పత్యేకించిన స్థానాల సంఖ్య
	1	4 (నాలుగు)
	2	4 (నాలుగు)
	3	4 (నాలుగు)
	4	4 (నాలుగు)
	5	4 (నాలుగు)
	6	4 (నాలుగు)
	7	5 (అయిదు)
	8	3 (మూడు)
(సి) ఎవరైనా రిజర్వుడు స్థానం ఉన్నట్టయితే అది ఏ డివిజనుకు స్థానంలో ఉన్నదో ఆ రిజర్వుడుస్థానాలకు అభ్యర్థుల అర్హతలు యీ రీతిగా ఉన్నాయి.	3 వ డివిజను — 1 (ఒకటి) స్థానం 5 వ డివిజను — 1 (ఒకటి) స్థానం 8 వ డివిజను — 1 (ఒక

కడప పట్టణవీధుల్లో దీపాలు వెలగటంలేదు

విద్యుచ్ఛక్తి శాఖోద్యోగులపై పురపాలకసంఘ నిరసన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 26—

కడప పట్టణ వీధులలో దీపాలు సరిగా వెలగటంలేదని, ఈ విషయమై ఎన్నిపర్యాయములు ఫిర్యాదు చేసినా విద్యుచ్ఛక్తి శాఖోద్యోగులు నిర్లక్ష్యం చేస్తున్నారని పురపాలక సంఘ సమావేశంలో నిరసన తీర్మానం చేశారు.

కడప పురపాలక సంఘ సమావేశం సెప్టెంబరు 20న జరిగింది. కౌన్సిలర్లు శ్రీ మహమ్మద్ రహమతుల్లా అధ్యక్షతన సమావేశం జరిగింది. పట్టణ వీధులలో చాలా దీపాలు వెలుగుచూ ఉన్నందున విద్యుచ్ఛక్తి శాఖోద్యోగులకు ఎన్నిపర్యాయములు ఫిర్యాదు చేసినా, లాభం లేకపోవడమున కడపకు అనంతపురంలోని విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండెంటును ఇంజనీరు పృథ్వికి తీసుకురావాలని తీర్మానించుకొన్నారు.

పట్టణంలో కొత్తగా విద్యుద్దీపాలు వేయడం, పురికొన్ని దీపాలను మార్చడం, వెలుగకుండా ఉన్నవాటిని కొత్త బల్బులు అమర్చటం లాంటి కార్యక్రమాలలో స్థానిక విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది అలక్ష్యం చేయకుండా పనిచేసే విధంగా ఆనంతపురం ఇండీరు ఒక శ్రీమంతాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ తీర్మానించారు.

3వ వార్డునుండి కొత్తగా ఎన్నికైన పురపాలక సంఘ సభ్యుడు శ్రీ యం. కే. షెర్వాణీ ప్రమాణంచేసి తనస్థానాన్ని అలంకరించారు. పట్టణ ప్రాంతంలో టీకాలు వేస్తున్న భవానాసు, యుసాఫ్ అనుచరులని మతితెలుసు గదుసును బాబుగకు ఇవ్వాలని, టీకాలు వేసే కేంద్రాన్ని ఒక బాడుగ ఇంటికి జరిపేయాలని మరొక తీర్మానం చేశారు.

అంటు రోగులకు సంబంధించిన ప్రత్యేక భద్రతకొరకు, ప్రభుత్వ ఆసుపత్రిలోని కలరా వ్యాధి చికిత్స విభాగానికి, అంచుగా మార్చాలని జిల్లా కలెక్టరు చేసిన సూచన పట్ల పురపాలక సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది.

దేశాభివృద్ధికి 'పత్తురుషులు' కావాలి

న్యూఢిల్లీ విద్యార్థుల సభలో శ్రీ నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26— ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కొనే ప్రతిరంగంలోనూ 'నత్పురుషుల' అవశ్యకత ఉన్నది. వారి వల్లనే దేశం బాగుపడగలదని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

శాల విద్యార్థుల సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ ఇట్లా అన్నారు: "మీరు ఏ రంగంలోనా, సత్పురుషులుగా పుష్కలంగా మీరు రూపొందేటట్లు చేసుకోవాలి. ప్రజల సంఖ్యనుబట్టి సత్పురుషుల సంఖ్యనుబట్టి ఆ దేశపు గొప్పతనం తెలిసి వస్తుంది."

నేను ఇటీవల మాస్కో వెళ్లాను. అక్కడ ఒక హాలులో శ్రీ కెనెడీ విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పిన చిత్రాలను ఆసక్తిగా చూశారు. "మేము ఏం చేయాలి?" అన్న విద్యార్థుల ప్రశ్నకు సమాధానం కెనెడీ ఇట్లా చెప్పాడు: 'మీరు చేసే మొదటి పని—విద్యాభ్యాసం. రెండవ పని—విద్యాభ్యాసం. మూడవపని—విద్యాభ్యాసం'

"ఇక్కడ విద్యాభ్యాసం అంటే అర్థం తను రంగానికి సంబంధించిన విద్యలో పరిపూర్ణుడు కావడమన్న మాట" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ బహేరీ వద్ద భారత నైవానిక కేంద్ర ఆయారుచేసిన మొదటి ఆర్—748 విమానాన్ని పరిశీలించారు. ఈ విమానంపై ప్రయోగాత్మకమైన పరిశీలనలు జరుగుతున్నాయి. యానంలోని యంత్రాలను ఎయిర్ మార్షల్ సుబ్రతో ముఖర్జీ వివరించి చెప్పారు. నిర్మాణంలో వున్న మరి ఆర్—వి విమానాల భాగాలను కూడా శ్రీ నెహ్రూ పరిశీలించారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అభ్యర్థులు

కలకత్తా, సెప్టెంబర్ 25—పశ్చిమ బెంగాలులో రెండు నియోజకవర్గ స్థానాల నుండి కలకత్తాలో కాంగ్రెసు, బంకురాలలో సోత్తోరానుండి ఎన్నికలకు నిలబడగల అవకాశం కలకత్తా ముఖ్యమంత్రి డా. బి. సి. రాయ్ కొక్కరికే పశ్చిమ బెంగాలు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సమకూర్చింది.

శ్రీ హుమయూన్ కబీర్‌ను ప్రదేశ్ ఎన్నికల సంఘానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం మూడించినట్లు తెలుస్తోంది. మూర్షిదాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి అభ్యర్థిని ఇంకా నూచించలేదు. లోకసభకు మూడించిన 22 మంది అభ్యర్థులలో ముగ్గురు కొత్తవాళ్ళు, ఇద్దరు స్త్రీలూ ఉన్నారు. శాసనసభకు చెందిన 154 మంది అభ్యర్థులలో కొత్త పేర్లు ఎక్కువగా మిడ్నాపూర్ నియోజక వర్గంనుండి (ఏడుగురి పేర్లు) మూడించారట. ఇక ఈ పేర్లను కేంద్ర సంఘం ఖరారు చేయవలసి ఉంది.

Printed And Published by S. V. Swamy B.A. on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkateshaiah."

దక్షిణ రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలు

ఖనిజ తైలాల నిల్వలకై ప్రత్యేక వసతుల ఏర్పాటు

హైదరాబాదు, సెప్టెంబరు 25— ఆంధ్ర, మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాల వారికి సునాయాసంగా ఖనిజ తైలాలను సరఫరా చేసేందుకు వీలుగా అక్కడక్కడ 10 శాఖ తైలాల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ భూజసవనాన్యంలోని భారత సానై సంస్థ నిర్ణయించింది. ఈ కార్యక్రమం అంతా రాబోపు ఆరు సంవత్సరాలలో పూర్తి చేయనున్నారు. ప్రాంతీయంగా గిడ్డంగులను ఏర్పాటుచేయటం వల్ల రాకాశాఖ తైలాలు సరఫరా చేసేయుకు వీలుపుడుతుంది.

ఈ గ్రామీణ సూనై గిడ్డంగిలను ఆంధ్రలలో 4, మైసూరు, మద్రాసులో 2, కేరళలలో 1 నిర్మిస్తారు. భారత రష్యా సూనై ఒడంబడిక ప్రకారం పెట్టు శాఖతైలాలను దిగుమతి చేసుకొనవలసి వస్తుంది. ఈ సరఫరాసంస్థ ప్రధానంగా ఈ తైలాలను ఉపయోగించే ప్రాంతాలలోనే ఉండాలి. ఈ సమాచారాన్ని ప్రతినిధి అన్నారు.

"గత 15 సంవత్సరాలలో మనం చాలా చాలా అభివృద్ధిని సాధించాము. అయినప్పటికీ 'ఖాతీయు సమైక్యత' సాధించడం ప్రధాన సమస్యగానే ఇదివరకు ఎప్పుడూ లేనంత ఆవశ్యకం కాదు." మనను ఇంతకన్నా బలహీనులుగా చేసిన శక్తులను ఎదుర్కొనడం చేయాలి. అదే ఈ ఉద్యమ లక్ష్యం."

"యువకులు ఆన్నిరంగాలలో సమైక్యంగా ముందుకు సాగాలి. భారతదేశంలో ఈ యాత్ర యుగంలో దారిద్ర్యంతో పోరాటం సాగించనలసి ఉన్నది. యిూరవేదో పారిశ్రామిక విప్లవంలో దారిద్ర్యం తుడిచి పెట్టబడిపోయింది."

"పారిశ్రామిక విప్లవ ప్రాముఖ్యత్వ మీరు గుర్తించాలి. పెట్టుబడిదారీవిధానం, సోషలిజం, కమ్యూనిజం వీటన్నిట పారిశ్రామిక విప్లవం తలఎత్తింది. అంతకుముందు 'విప్లవం' ఎరికికీ తెలియదు. పారిశ్రామిక విప్లవం తర్వాత పెట్టుబడిదారీ విధానం సజ్జంభించింది. వాటిపిదలో కమ్యూనిస్టు, సోషలిస్టు భావాలు పెరిగాయి. మీమిప్పుడు అణుశక్తి యుగంలో ఉన్నాం."

"అందువల్లనే భారీతయేతంలో పారిశ్రామిక్ కరణ అనివార్యమయింది. మనం త్వరిగా ప్రపంచంలో మించి ఇతరదేశాల పరుగునుపు అందుకోవాలి."

"పరిమాణం దృష్ట్యా మన పంచవర్ష పెద్దలను గమనిస్తే అీ లక్ష్యం సాధ్యమేనిపిు. ఉత్పత్తులలోను పురుషులు కావాలి. మంచి శాస్త్రజ్ఞులి ఎలను, ఇతర సాంకేతిక పురుషుల ఎలను భారతదేశానికి విదేశాలలో నేరు ప్రభ్యాతులు ఏలవాయు. అయితే ఇంకా శిక్షితులైన సేవలు భారతదేశానికి చాలాపుంది. కావాలి."

"మనం భీతావహమైన ప్రపంచంలో ఉన్నాం. ఏక్షణాన్నయినా యుద్ధం సంభవించవచ్చు. అణుయుద్ధమే జరిగినప్పటికీ ఈ కాలంలో భారతదేశాన్ని బలపరుచుకునే కృషి జరగాలి. యువకులు శారీరికంగా, మానసికంగా అభివృద్ధి చెందాలి. చిన్న చిన్న విషయాలపై వినాదాలు సాగిస్తూ కాలాన్ని వృధా చేయకూడదు. ప్రతి రంగంలో సిద్ధ హస్తులు కావడానికి కృషిచేయాలి."

"డబ్బును సంపాదించడం గొప్ప విషయం కాదు. డబ్బును మాత్రమే సంపాదించే పెట్టుబడిదారులకు ప్రపంచపు పోకడ అర్థం కాదు. ఎవరికీ తెలియని మెలకువలో వారికి డబ్బు చేయడం తెలుసు.కాని వారికి ప్రపంచ సంగతి ఏమిటో తెలియదు. మీరు అట్లా కాకుండా జాతియ భావాలను పెంపొందించుకోవాలి" అని అన్నారు.

హై. కే. రెయిన్ ఫ్యాక్టరీని ప్రధాని సందర్శించారు. హై. కే. సంస్థ చైర్మెక్టర్ శ్రీ పదంపట్ సింఘానియా స్వాగతం చెప్పారు.

కాలాను గుణంగా మార్పు చెందాలి

యువకులకు శ్రీ నెహ్రూ సలహా

కాన్పూరు, సెప్టెంబరు 26—"మనం చాలా వింత ప్రపంచంలో బ్రతుకుతున్నాం. అనుక్షణం మారుతూ ఉండే ఈ ప్రపంచంతోపాటు మనమూ మారడం అలవాటు చేసుకోవాలి" అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ యువకులకు సలహా యిచ్చారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:—"భారత సంబంధిత సమాజ నిర్మాణాలు యువకులు సరిగా అర్థం చేసుకొని, ఇతర మతాలు, ఆచార్యాలు, ఆదర్శాలపై సమానభావాన్ని ప్రదర్శించడం నేర్చుకోవాలి. ఈ సమానభావంవల్లనే జాతీయ సమైక్యత సాధ్యపడగలదు."

"గత 15 సంవత్సరాలలో మనం చాలా చాలా అభివృద్ధిని సాధించాము. అయినప్పటికీ 'ఖాతీయు సమైక్యత' సాధించడం ప్రధాన సమస్యగానే ఇదివరకు ఎప్పుడూ లేనంత ఆవశ్యకం కాదు." మనను ఇంతకన్నా బలహీనులుగా చేసిన శక్తులను ఎదుర్కొనడం చేయాలి. అదే ఈ ఉద్యమ లక్ష్యం."

"యువకులు ఆన్నిరంగాలలో సమైక్యంగా ముందుకు సాగాలి. భారతదేశంలో ఈ యాత్ర యుగంలో దారిద్ర్యంతో పోరాటం సాగించనలసి ఉన్నది. యిూరవేదో పారిశ్రామిక విప్లవంలో దారిద్ర్యం తుడిచి పెట్టబడిపోయింది."

"పారిశ్రామిక విప్లవ ప్రాముఖ్యత్వ మీరు గుర్తించాలి. పెట్టుబడిదారీవిధానం, సోషలిజం, కమ్యూనిజం వీటన్నిట పారిశ్రామిక విప్లవం తలఎత్తింది. అంతకుముందు 'విప్లవం' ఎరికికీ తెలియదు. పారిశ్రామిక విప్లవం తర్వాత పెట్టుబడిదారీ విధానం సజ్జంభించింది. వాటిపిదలో కమ్యూనిస్టు, సోషలిస్టు భావాలు పెరిగాయి. మీమిప్పుడు అణుశక్తి యుగంలో ఉన్నాం."

"ఆందువల్లనే భారీతయేతంలో పారిశ్రామిక్ కరణ అనివార్యమయింది. మనం త్వరిగా ప్రపంచంలో మించి ఇతరదేశాల పరుగునుపు అందుకోవాలి."

"పరిమాణం దృష్ట్యా మన పంచవర్ష పెద్దలను గమనిస్తే అీ లక్ష్యం సాధ్యమేనిపిు. ఉత్పత్తులలోను పురుషులు కావాలి. మంచి శాస్త్రజ్ఞులి ఎలను, ఇతర సాంకేతిక పురుషుల ఎలను భారతదేశానికి విదేశాలలో నేరు ప్రభ్యాతులు ఏలవాయు. అయితే ఇంకా శిక్షితులైన సేవలు భారతదేశానికి చాలాపుంది. కావాలి."

"మనం భీతావహమైన ప్రపంచంలో ఉన్నాం. ఏక్షణాన్నయినా యుద్ధం సంభవించవచ్చు. అణుయుద్ధమే జరిగినప్పటికీ ఈ కాలంలో భారతదేశాన్ని బలపరుచుకునే కృషి జరగాలి. యువకులు శారీరికంగా, మానసికంగా అభివృద్ధి చెందాలి. చిన్న చిన్న విషయాలపై వినాదాలు సాగిస్తూ కాలాన్ని వృధా చేయకూడదు. ప్రతి రంగంలో సిద్ధ హస్తులు కావడానికి కృషిచేయాలి."

"డబ్బును సంపాదించడం గొప్ప విషయం కాదు. డబ్బును మాత్రమే సంపాదించే పెట్టుబడిదారులకు ప్రపంచపు పోకడ అర్థం కాదు. ఎవరికీ తెలియని మెలకువలో వారికి డబ్బు చేయడం తెలుసు.కాని వారికి ప్రపంచ సంగతి ఏమిటో తెలియదు. మీరు అట్లా కాకుండా జాతియ భావాలను పెంపొందించుకోవాలి" అని అన్నారు.

హై. కే. రెయిన్ ఫ్యాక్టరీని ప్రధాని సందర్శించారు. హై. కే. సంస్థ చైర్మెక్టర్ శ్రీ పదంపట్ సింఘానియా స్వాగతం చెప్పారు.

5 జిల్లాల అభ్యర్థులపై త్రిసభ్యసంఘ సిఫార్సులు

శ్రీ రఘురామయ్యకు పెద్దకూర్నాడు: శ్రీ కాళేశ్వరరావుకు దక్షిణ విజయవాడ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 26—

శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణాజిల్లాల కాంగ్రెసు అభ్యర్థులను గురించి 'త్రిసభ్య' సంఘం తమ సిఫార్సులను రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి సమర్పించినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజు తెలియజేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నిన్న సాయంకాలం 4 గంటలకు శ్రీ పళ్లంరాజు సమక్షంలో సమావేశమైంది. సుఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య రాకకై 2 గంటల పాటు వేచివుండిన తర్వాత సభ్యులకు విందు ఇచ్చి సమావేశాన్ని ఈదినం ఉదయం 10 గంటలకు వాయిదా వేసుకున్నారు.

బెంగళూరునుండి సుఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యలోపాటు, భారత కాంగ్రెస్ పరిశీలకులు, కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి యిన శ్రీ ఎం. వి. కృష్ణప్ప హైదరాబాదుకు వచ్చారు. రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి సంబంధించిన అన్ని జిల్లాల జాబితాలూకా చాలామంది అభ్యర్థులు శ్రీ కృష్ణప్పను కలుసుకొని తమ తమ ఇబ్బందులను ఫిర్యాదు చేసుకొన్నారు.

ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన అభ్యర్థులను సిఫారసు చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఈ దినంనుండి ఏదుగురు సమావేశం కానున్నది.

తెలంగాణా ప్రాంతానికి సంబంధించి సంబంధించిన ప్రాంతీయ కార్యవర్గం సోమవారం ఉదయం 10 గంటలకు సమావేశమై, 27 న సమావేశమై, 28 కల్లా తమ సిఫార్సులను 'త్రిసభ్య' సంఘానికి సమర్పిస్తుంది. ఈ సిఫార్సులను సెప్టెంబరు 28, 29 న 'త్రిసభ్య' సంఘం పరిశీలిస్తుంది. ఆ తర్వాత బ్రైవాన్నికి సంఘం సిఫార్సులను పరిశీలించడము రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశం జరుగుతుంది.

అభ్యర్థులను గురించి రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు సంప్రతిస్తున్న సిఫార్సులే కాకుండా వారి వ్యక్తిగత పరిచయం కూడా అధిష్ఠాన పెద్దలనికి పంపుతున్నారు. ఈ అభ్యర్థులపై ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రత్యక సిఫార్సులు చేసే పధంగా, తగకు సిఫార్సులు ఫిర్యాదులను ప్రాతమిసా శ్రీ వం. వి. కృష్ణప్ప కూడా ప్రత్యేక సిఫార్సులను అధిష్ఠాన పెద్దలనికి పంపుతారు.

సై 5 జిల్లాలకు సంబంధించినంతవరకూ, 6 అభ్యర్థులు సుమారు ఆస్థిర సిఫార్సులు ఏకగ్రీవంగానే జరిగాయని శ్రీ పళ్లంరాజు అన్నారు. సై 5, 6 స్థానాలు మినహా అన్నిస్థానాలకు సంబంధించిన ఏకగ్రీవ జాబితాలను రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి పంపుదించినట్లు వీ రన్నారు.

గుంటూరుజిల్లా పెర్తకూర్నాడు శాసనసభ నియోజక వర్గాన్ని కేంద్రమంత్రి శ్రీ ఉపేంద్ర సంఘం సిఫార్సు చేసినట్లుగా తెలియ వచ్చింది. ఇదేవిధంగా ఏజయవాడ దక్షిణ నియోజక వర్గానికి సంబంధించి గుంటూరుకా ప్రాంతీయ కార్యవర్గం సెప్టెంబరు 27 న సమావేశమై, 28 కల్లా తమ సిఫార్సులను 'త్రిసభ్య' సంఘానికి సమర్పిస్తుంది. ఈ సిఫార్సులను సెప్టెంబరు 28, 29 న 'త్రిసభ్య' సంఘం పరిశీలిస్తుంది. ఆ తర్వాత బ్రైవాన్నికి సంఘం సిఫార్సులను పరిశీలించడము రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశం జరుగుతుంది.

కార్మిక నాయకులపై నేరాల ఉపసంహరణ

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24—రాష్ట్ర కాంగ్రెసు నాయకులపై న్యాయస్థాన సమాధానంలో ఫున్న కొన్ని నేరాలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా రాష్ట్ర కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సంజీవరెడ్డి సహా 27 మంది కాంగ్రెసు నాయకులపై నేరాలను ఉపసంహరించుకోవటం జరుగుతుంది.

1959 డిసెంబరు నాటంలో నిరసనలు, సమ్మెలు, హర్తాళ్లు జరిగిన సందర్భంగా కొన్ని నేరాలు నమోదు అయినట్లు ప్రభుత్వం న్యాయస్థాన విచారణలో ఉన్నాయి.

ఇదివరకూ శ్రీ సంజీవరెడ్డి, సహా 6గురిపై ఉన్న నేరాలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవటం పాఠకులకు విదితమే.

రాష్ట్ర కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సంజీవరెడ్డి, ఆర్టిస్ట్ కర్మాగార సిబ్బంది శ్రీ జి. సంజీవరెడ్డి, ఆర్టిస్ట్ కర్మాగార సిబ్బంది సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. యం. దాదుస్వామి, సహా పరిపూరు, పెద్దపల్లి నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేయడానికి టిక్కెట్లు కై దరఖాస్తులు చేసుకున్నారు. రాజకీయ పత్రిడి, ఏబుసుబడి ఫలితంగా పై యిద్దరు వాయుకులు ఎన్నికలలో పోటీచేసే పీలు కర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నేరాలను ఉపసంహరించుకొంటున్నట్లుదని అంటున్నారు.

గతసంవత్సరంలో ప్రాణా ఏనిమిట్ల కర్మాగార సిబ్బంది సై నేరాలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించినటుం పాఠకులకు విదితమే. ప్రాణా ఏనిమిట్ల కర్మాగార యజమానులు కూడా ఇందుకు ఏమ్మతించినా, రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించలేదు. ఈ సిబ్బంది సంఘం కమ్యూనిస్టుల ఏలుబడిలో ఫుండటమే ఇందుకు ప్రధాని కారణం అంటున్నారు.

గిరిజన ప్రాంతాలలో కమ్యూనిస్టుల బలం

శ్రీమతి వాణీ రమణారావు వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 25—రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలన్నింటిలోనూ కమ్యూనిస్టుల బలం సన్నగిల్లుతున్నదని శాసన సభ్యురాలు శ్రీమతి వాణీరమణారావు అన్నారు. కమ్యూనిస్టులు చేస్తున్న తప్పుడు హామీలను గిరిజన ప్రాంతాల ప్రజలు నమ్మటంలేదని, కమ్యూనిస్టులలో ప్రజలకు విశ్వాసం లేదని వీరన్నారు.

సెప్టెంబరు 19న కూనవరం గ్రామ సహకార సంఘ ఎన్నికలలో కూడా కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ మహమ్మద్ తహసీల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఒక సభ్యుడు మాత్రమే ఎన్నికయ్యాడనీ, భద్రాచలం తాలూకా మొత్తం మైన కూనవరం కమ్యూనిస్టులకు కొంచెం బలంకుబడి గల ప్రాంతమనీ శ్రీమతి వాణీరమణారావు అన్నారు.

బర్మామత సామరస్యం బిల్లు

బర్మా, సెప్టెంబరు 25—బర్మా పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం నేడు మత సామరస్యానికి సంబంధించిన నాలుగింట రాజ్యాంగం సవరణ బిల్లును ఆమోదించింది. పార్లమెంటులో బిల్లుపై వాదోపవాదాలు జరుగుతూంటే సాయుధదళాలు పార్లమెంటు భవనాన్ని నగరంలో కీలక ప్రదేశాలను జాగ్రత్తగా గస్తీలు ఫూర్తా కాపలాలు కాస్తూ నిలబడ్డాయి.

నాగార్జునసాగర్ వద్ద ప్రత్తిపంట పరిశీలన

కేంద్ర సంఘ ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాదు, సెప్టెంబరు 26—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో ప్రత్తి పంటను గురించి పరిశీలనలు జరిపేందుకు కేంద్ర ప్రత్తి అభివృద్ధి సంఘం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తుందని తెలియవచ్చింది.

కేంద్ర ప్రత్తి అభివృద్ధి సంఘ సమావేశాలు అక్టోబరు 3 నుండి 4 రోజులపాటు బొంబాయిలో జరుగుతాయి. కొత్త ఏడీలోయి ప్రాజెక్టులుగా ఉన్న ఎంబల్ (మధ్యప్రదేశ్) నాగార్జునసాగర్ ప్రాజెక్టుల ప్రాంతంలో ప్రత్తిపంట అభివృద్ధి పరిశీలనలు జరిపించడానికి కేంద్రమండలి సంఘం ఒక చిత్తు కార్యక్రమాన్ని రూపొందించింది.

బొంబాయి సమావేశాలకు కేంద్ర వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. శంకర్ అధ్యక్షత వహిస్తారు. అక్టోబరు 7వ సభ్య సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో 154 చర్చనీయాంశాలపై తీర్మానాలు జరుగుతుంది. ఇందులో వ్యవసాయ పరిశోధనకు సంబంధించినంతవరకూ 96 అంశాలపై ప్రత్యేక ఉపసంఘం అక్టోబరు 3 నుండి రెండు రోజులపాటు చర్చలు జరుపనున్నది.

నర్మదానది నీటిమట్టం పెరుగుదల

ఇండోర్, సెప్టెంబర్ 26—గత 24 గంటలలో నర్మదానది నీటిమట్టం తీవ్ర వర్షపాతం మూలంగా పెరుగుతోంది.

ఇండోర్‌నుంచి పోయే భాన్, సుబావత నదులలో కూడా నీటిదలు పుట్టుస్తాయి. నగరంలోని పల్లపు ప్రాంతాలలో వర్షం మూలంగా నీరు నిండిపోయింది.

++++++++++++++++++

ఇండియన్ ఎయిర్‌లైన్స్

ప్రకటన

శీతాకాలపు కొత్తవేళలు

1961 అక్టోబరు 1వ తేదీనుంచి

వివరాలకు దయచేసి మీ ట్రావెల్ ఏజెంట్‌నుగాని లేదా మీ సమీపంలోగల ఐఎసి బుకింగ్ ఆఫీసులోగాని కనుక్కోండి

INDIAN AIRLINES

++++++++++++++++++

గమ్యస్థానం: యు ఎస్ ఎ



కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్ 'పరిశోధకుల' దేశానికి పోవుచున్నది!



మన దేశ రైతుకు కావలసినవన్నీ అందులో ఉన్నాయి. కిర్లోస్కర్ కంపెనీ (ప్రైవేటు) మరో తీపికబురు చెప్పింది — అదేమిటంటే కొత్తగా రూపొందించిన కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్ పెట్రోలుమీద కూడా నడుస్తుంది. మాంత్రిక వసతులన్నీ ఏకూర్చి ఈ ఇంజన్‌ను తయారుచేశారు. ఇంధనం ఆదా అవుతుంది. ఖర్చు తగ్గుతుంది. ఇంకా ఎన్నో ప్రత్యేకతలు ఈ ఇంజన్‌కు ఉన్నాయి. ఇంతకీ ఈ ఇంజన్ ధర ఎంతో తెలుసా? కేవలం రూ. 1,250/- మాత్రమే!

15 హార్సుపవర్ సామర్థ్యంగల ఈ ఇంజన్ పొలంలో ఆయిల్ ఇంజన్‌గా ఉపయోగపడుతుంది. అవసరమైనప్పుడు ఎడ్లబండిని కూడా ఈ ఇంజన్ లాగుతుంది. ఇంకా ఎన్నో విధాలుగా ఈ ఇంజన్ రైతుకు ఉపయోగపడుతుంది. ఇంతటి బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఈ ఇంజన్ ధర కేవలం రూ. 1,250/- మాత్రమే! ఇంకా వివరాలకు కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్, కిర్కీ, పూనా-3 (భారత) అనే చిరునామాకు రాయండి.

కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లి., కిర్కీ, పూనా-3 (భారత)





Regd. No. A-4

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

డాక్టర్ పి. మజుందార్స్
ఆంటీబాక్టీరిన్
Anti Bacterin
కార్బన్ కే లే క్యూరే(రబ్బరు ఏ) కేదా లక్సిడ్నెన్ కేవలం టీమి రాదినంతనే వయసుమగును. రాయుండ్సు, ఎ ల్బాలు, సెప్టిక్స్, సై సో గరుపులు, వగై ర ఆపరేషన్‌లని, (డ్రెసింగుగా వనరం లేకుండా వయసుగును.
LYTTON & CO.,
Calcutta-13.

ఆంధ్రపత్రిక

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 26 సంచి : 265 ★ విజయవాడ 27-9-1961 బుధవారం ★ 6 పేజీలు వెల : 7 నయాపైసలు

అత్తరుతో సంతాననిరోధం

లండన్, సెప్టెంబర్ 25:—
"సంతోషం నియంత్రణాన్ని అభిలషించేవారు అందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన అత్తరును ఒంటిమీద చల్లుకుంటేసరి" అని బ్రిటిష్ సేఫ్టీ మెడికల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ అధికారి డాక్టర్ ఏ. ఎస్. హార్కెన్స్ 'నేచర్' అనే వైజ్ఞానిక పత్రికలో వ్రాశారు. కొన్ని మూషికాలపై జరిగిన ఈ ప్రయోగం ఫలించిందని, సంతాననిరోధకమైన అత్తరు తయారు చెయ్యడం యిప్పుడు సుసాధ్యమనీ ఈయన పేర్కొన్నారు.

వ్యవసాయోత్పత్తికి, మార్కెటింగ్‌కు రు. 27 కోట్లు బుణసౌకర్యం

వర్తమాన ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వివరిస్తూ శ్రీ రంగారెడ్డి ప్రకటన

: x :

సర్కార్, రాయలసీమ జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థులు

ప్రదేశ్ ఎన్నికల సంఘానికి త్రిసభ్య సంఘం సిఫార్సులు

: x :

హైదరాబాద్, సెప్టెంబరు 26:—

పదకొండు ఆంధ్రజిల్లాలకు కాంగ్రెస్ అభ్యర్థులను త్రిసభ్య సంఘం నేడు ప్రదేశ్ ఎన్నికల సంఘానికి సిఫారసు చేసింది. త్రిసభ్య సంఘం సూచించిన అభ్యర్థుల జాబితాను ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

ప్రదేశ్ ఎన్నికల సంఘం అక్టోబర్ 10 వ తేదీన సమావేశమై ఈ సిఫార్సులను పరిశీలిస్తుంది.

శ్రీకాకుళం జిల్లా

అసెంబ్లీ

1. రంగబాబు (ఇచ్ఛాపురం), 2. ఎ. తవిటయ్య (శ్రీకాకుళం), 3. టి. సిపాయిరావు (నాగావళికటకం), 4. యం. సత్యనారాయణ (పీరుకుపల్లి), 5. కె. పున్నయ్య (పాండూరు), 6. వి. వెంకటేశ్వరులదేవ్ (పార్వతీపురం), 7. అడ్డాకుల లక్ష్మణ్‌నాయుడు (వాగాపురం), 8. యల్. లక్ష్మణదాస్ (పాతపట్నం), 9. పి. గున్నయ్య (కొత్తూరు), 10. ఆ. యల్. యన్. దొర (తక్కాడి), 11. పి. సంగనాయుడు (ఉంకూరు) 12. పి. యన్. అప్పారావు (పాలకొండ), 13. డి. నూరిదొర (పాచిపెంటల), 14. ఎ. ఎరుకనాయుడు (సాలూరు), 15. వి. కృష్ణమూర్తి పాత్రుడు (బాలాజీపేట), 16. తెంటు లక్ష్మణనాయుడు (బొబ్బిలి).

పార్లమెంటు

రంగారావు (బొబ్బిలి మహారాజు)—(పీరుకుపల్లి.)

[మిగతా 3 వ పేజీలో]

రిజర్వు బ్యాంకు అప్పులు, సొంత సాధన సంపదల ద్వారా కేంద్ర సహకార బ్యాంకులు ఈ మొత్తాన్ని పొందగలవని మంత్రి వివరణ

(మన ప్రతినిధి) దరాబాదు, సెప్టెంబరు 26:—

వ్యవసాయ ఉత్పత్తికి, మార్కెటింగ్ అవసరాలకు కలిపి స్వల్పకాలిక ఋణాలు ఇవ్వటానికి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రు. 27 కోట్ల పరిమితి విధించబడినదని ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడిక్కడ వెల్లడి చేశారు.

రిజర్వుబ్యాంకు ఇచ్చే అప్పులద్వారా, తమ సొంత సాధన సంపదల ద్వారా, సహకారసంఘాల ద్వారా ఈ మొత్తాన్ని కేంద్ర సహకారబ్యాంకులు సంపాదిస్తాయని ఆయన చెప్పారు.

హైదరాబాద్ సహకార అపెక్స్ బ్యాంకు సహకార సంఘాల సభ్యులు వ్యవసాయపు పనులకు పంటల మార్కెటింగ్‌కు పెట్టుబడిపెట్టే నిమిత్తం అభ్యాంకు రిజర్వుబ్యాంకునుంచి వర్తమాన సంవత్సరంలో రు 5 కోట్లువరకు అప్పుతీసికొనటానికి రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసినదని ఆయన తెలియచేశారు.

ఆంధ్రపాంతంలో సహకార కేంద్ర బ్యాంకులు తమంతతామే రు 10. 84 కోట్ల మేరకు అప్పులు సంపాదించుకొన్నవని, ఈవిధంగా కూడ వ్యవసాయపనులకు, మార్కెటింగ్‌కు పెట్టుబడి నిమిత్తం అప్పుగా ఇవ్వటం జరుగుతుందని మంత్రి వివరించారు. రు 1. 17 కోట్లమేరకు సహకారబ్యాంకుల అప్పు దరఖాస్తులు రిజర్వు బ్యాంకువద్ద ఇంక ఎటూ తేలకుండా ఉన్నవని ఆయన చెప్పారు.

ఆంధ్రాస్టేట్ సహకారబ్యాంకు ఏరు వుల ద్వారం చేసి సహకార ఘాలకు పెట్టుబడి పెట్టటానికి దానికి ప్రస్తుతం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఒక కోటి రూపాయలకు పరపతి సౌకర్యాలు ఉన్నవనీ,దీనికి మరొకరు. 50 లక్షలమేరకు నగదు అప్పు ఇవ్వటానికి కావలసిన హామీలను రాష్ట్రప్రభుత్వం ఇచ్చినదనికూడా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఆంధ్రాస్టేట్ సహకారబ్యాంకు మరొక రు 50 లక్షలకోసం పెట్టిన ఇంకొక దరఖాస్తు ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన తెలియజేశారు.

హైదరాబాద్ సహకార అపెక్స్ బ్యాంకు రిజిస్ట్రేషన్ కునుంచి రు. 55 లక్షలు మధ్యకాలిక ఋణం తిసికొనటానికి రాష్ట్రప్రభుత్వం హామీలు ఇచ్చినదని, ఇది ఇంక మంజూరుకావలసి

(మిగతా 3 వ పేజీలో)

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం

నేడు అతి ఆందోళనకరం

అమృత్‌సర్, సెప్టెంబరు 26:—

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి అతి అందోళనకరంగా వున్నదని నేటి ఉదయం విడుదల అయిన వైద్య ప్రకటనలో పేర్కొన్నారు. మధుమేహ వ్యాధితో బాధపడుతున్న ఆయన ప్రతిరోజు ప్రతినిధుల గోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ పనికిగాను ఇండియా ప్రభుత్వానికి రు.200 లక్షలు ఖర్చుకాగలవన్నారు. గతవారంలో బెంగుళూరులో జరిగిన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేసదుపాయాలు పెంచవలసిన అగత్యాన్ని గురించిచెప్పిన మాట్లాడిన ముఖ్యమంత్రి చెప్పారు. రాజమండ్రి, కొవ్వూరులలోని మార్వాడీ లింగయ్యార్లందరు అభివృద్ధి చేయడానికి రైల్వే డివ్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ఆ సమావేశంలో అంగీకరించారని శ్రీ సంజీవయ్య చెప్పారు. తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే మార్గాలు కేటాయించబడనందుకు బోర్డు అంగీకరించడానికి వీలుపడలేదని శ్రీ సంజీవయ్య అన్నారు. గోదావరిమీద రెండవ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రు. 600 లక్షలుకావలసి ఉంటుందనీ, తృతీయ ప్రణాళికలో ఇది సాధ్యపడదని రైల్వే బోర్డు తెలియ జేసిందని అన్నారు.

కృష్ణా నదిమీద రెండవ రైల్వుబ్రిడ్జి నిర్మాణం, రాకపోకల విషయంలో, ప్రధానంగా పరిశ్రమలకు కావలసిన బొగ్గు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు కావలసిన సిమెంటు రవాణాలో జరిగే జాప్యాన్ని తొలగించ వలసిందనే విశ్వాసాన్ని వెల్లడించారు.

విశాఖపట్టణం, నిజయవాడలలోని మార్వాడీ లింగయ్యార్ల అభివృద్ధికి కూడా కేంద్ర డివ్యూటీ మంత్రి అంగీకరించారని శ్రీ సంజీవయ్య చెప్పారు. తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే మార్గాలు కేటాయించబడనందుకు

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడవద్ద కృష్ణానదిమీద రెండవ రైలుబ్రిడ్జి నిర్మాణం

1964 అంతానికి పూర్తిచేయడానికి రైల్వేబోర్డు సమ్మతించినదని ముఖ్యమంత్రి ప్రకటన

: x :

హైదరాబాద్, సెప్టెంబర్ 26:—

విజయవాడ సమీపంలో కృష్ణానదిమీద రెండవ రైల్వే బ్రిడ్జిని నిర్మించాలన్న ఆంధ్రప్రదేశ్ కోరికకు రైల్వేబోర్డు సమ్మతించింది.

బ్రిడ్జి నిర్మాణంవనిని త్వరలో ప్రారంభిస్తారని 1964నాటికి బ్రిడ్జిసిద్ధమవుతుందనీముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా ఇండియా ప్రభుత్వానికి రు.200 లక్షలు ఖర్చుకాగలవన్నారు. గతవారంలో బెంగుళూరులో జరిగిన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేసదుపాయాలు పెంచవలసిన అగత్యాన్ని గురించిచెప్పిన మాట్లాడిన ముఖ్యమంత్రి చెప్పారు. రాజమండ్రి, కొవ్వూరులలోని మార్వాడీ లింగయ్యార్లందరు అభివృద్ధి చేయడానికి రైల్వే డివ్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ఆ సమావేశంలో అంగీకరించారని శ్రీ సంజీవయ్య చెప్పారు. తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే మార్గాలు కేటాయించబడనందుకు బోర్డు అంగీకరించడానికి వీలుపడలేదని శ్రీ సంజీవయ్య అన్నారు. గోదావరిమీద రెండవ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రు. 600 లక్షలుకావలసి ఉంటుందనీ, తృతీయ ప్రణాళికలో ఇది సాధ్యపడదని రైల్వే బోర్డు తెలియ జేసిందని అన్నారు.

కృష్ణా నదిమీద రెండవ రైల్వుబ్రిడ్జి నిర్మాణం, రాకపోకల విషయంలో, ప్రధానంగా పరిశ్రమలకు కావలసిన బొగ్గు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు కావలసిన సిమెంటు రవాణాలో జరిగే జాప్యాన్ని తొలగించ వలసిందనే విశ్వాసాన్ని వెల్లడించారు.

విశాఖపట్టణం, నిజయవాడలలోని మార్వాడీ లింగయ్యార్ల అభివృద్ధికి కూడా కేంద్ర డివ్యూటీ మంత్రి అంగీకరించారని శ్రీ సంజీవయ్య చెప్పారు. తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే మార్గాలు కేటాయించబడనందుకు

(మిగతా 3 వ పేజీలో)

సమితి సెక్రటరి జనరల్ పదవి

స్వీకరించడం తనకు ఇష్టంలేదని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:—

కొత్తశేషుడు హామర్‌షెల్డ్‌స్థానంలో మిత్ర రాజ్యసమితి సెక్రటరీ—జనరల్ పదవిని స్వీకరించడం తనకు ఎంతమాత్రం ఇష్టంలేదని ప్రధాని నెహ్రూ వేడుక్కడ ఒక పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అమెరికన్ సెనేట్ సభ్యుడు మాన్ ఫీల్డ్, న్యూజిలాండ్ మాజీ ప్రధాని శ్రీ వాల్టర్ నాష్ సమితి సెక్రటరి జనరల్ పదవికి శ్రీ నెహ్రూ తగినవ్యక్తి అని సూచించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న సమితి జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానించడానికి శ్రీ నెహ్రూ తిరస్కరించారు. తన అభిప్రాయాలను తెలియజేసేముందు ఆ ప్రసంగాన్ని ఇంకొంచెంగత్తగా పరిశీలించాలని ఆయన అన్నారు.

ఆసియా ఆర్థిక ప్రణాళికాకర్తల మహాసభ ప్రతినిధులకు ప్రైవేట్ ప్రెసిడెంట్ ఇచ్చిన ఎందు విందుసభలో శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

అసంతృప్తిని వల్ల నిధి వస్తున్నట్లు శ్రీ తాయి జూర్యవారాయణ కుమారుని, ట్రోడ చలం పంచాయతీ నమిలి అధ్యక్షుని శ్రీ కొట్టెకె వెంకటసెట్టి జాతీయ అయిన డాక్టర్ టి. ఎస్. నేనుగోపాల్ ఎస్.ఎ.ని.ఐ.ఎస్. ఉన్నత విద్య (ఎస్. ఆర్. ఏ. ఎస్.) అధ్యయనంకై నిమిత్తం 22—9—1961 న తేదీని బొంబాయి నుంచి విమానంలో ఇంగ్లండుకు బయలుదేరి వెళ్ళారు.

కావలెను

అందమైన డిజైన్లలో మూసాటో అప్‌సెట్ టోమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయడానికి అనుభవం, సమర్థతగల నిజంబ్ల కావలెను. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

CHIDAMBARAM LITHO PRESS.
P. B. No. 43 Sivakasi.

కావలెను

మా వాటిలు, కైండీసులు వస్త్రాలకు ఆర్డర్లు సంపాదించి టీకిక నేరంలో నెలకు రు 200/- నుంచి రు 300/- వరకు కమీషన్ సంపాదించు కొనండి. మా ఫ్రీ కేటలాగుకు, షరతులకు వ్రాయండి.

SPUTNIK CORPORATION
(INDIA),
108|C Fanaswadi, BOMBAY-2.

ఉబ్బసము రొమ్ముపడిశము జలుబు అరికట్టు విధము

తీపుకి విగదీయుము, దగ్గు, శ్లేష్మము, గొంత వాస్తి, తిల్పనము, రొమ్ము వదిశము, జలుబు మరియు భావజ్వరము మొదలగు వ్యాధులలో బాధ కతు సేంకొంది రోగము ఇక టీకి శమవరవరవు వశమలేదు. అమెరికా దేశపు ఆధునిక వైద్య మతో శాస్త్రోక్తముగా తయారైన శమందు. గుంశ, మక్కు మొదలగు భాగములకు రక్తమ ద్వారా వ్యాపింది శ్లేష్మమును హరింపను. మీకు వెంటనే టపిరి బాగుగానవుపును. దగ్గు శ్లేష్మము తగ్గి వసిభిధవరి నిర్ణింపగలదు. పూర్తిగా తృప్తి విమ్మకు గ్యారంటీ ఇవ్వబడిన మెండకో (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)
టెండరు నోటీసు

ప్రం. 8 టివన్/ని సి 2/21—9—61

దిగున పనులకు పీట్లు వెండర్లు ఆంధ్రప్రదేశ్, మల్లగొండజిల్లా, మిరియాలగూడ తాలూకా, విజయపురినార్, నాగార్జునసాగర్ డాం. డాం డివిజన్ నం. 3 ఎక్జిక్యూటివ్ ఇంజనీరుచే 28—10—'61 సా. 4గం.వరకు ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏకతర స్టేట్ కంట్రాక్టర్ల నుండి తీసుకొనబడి, ఎడిటోబ సా. 4—15 గం. లకు తెరవబడును.

వెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో 9—10—61 నుండి 27—10—61వరకు పెట్టు : 1 కిరు. 10—20 న.పై. చెల్లించి పొందవచ్చును.

బండ్ల కర్యాలంప్ వద్ద 256—ఇ—1 శ్వేపు క్వార్టర్సు నిర్మాణం

ధరావతుసొమ్ము డిపాజిట్టు రు 3,840—

పూర్తిచేయవలసిన కాలము 5 వెలలు

కంట్రాక్టు సభావము—అంస్సు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం

అమృతసర్, సెప్టెంబరు 26:—

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య వసిస్థితి మరి అందోళన కలిగిస్తున్నది. ఆయన నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి 43 రోజులైనది. ఆయన ఇప్పటికి 34 పౌండ్ల బరువును కోల్పోయారు. ఆయన పూవీరితిత్తులు శుభ్రంగా వున్నాయి. ఉష్ణోగ్రత, నిశ్వాసాలు ఎక్కువగా వున్నాయి. గుండె బలహీనంగా వుంది.

శ్రీ లక్ష్మీపతిశాస్త్రి గౌరవార్థం అల్పాహారవిందు

విజయవాడ, సెప్టెంబరు 26:—

జేజవాడ రిజిస్టర్డ్ క్లర్క్ మర్చంట్సు అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ విష్ణు లక్ష్మీపతిశాస్త్రి, నూతన కార్యవర్గం వభ్యుల గౌరవార్థం నిన్న సాయంత్రం మోడరన్ కేఫ్‌లో శ్రీయుతులు దామర్ల కోటయ్య, చిట్టా కోటిస్వామి అండ్ సన్సు, గోలి సాంబయ్య అండ్ కో, కేశవం లక్ష్మీనారాయణ, శ్రీ రావెల వెంక శేశ్వర్లు గార్లు అల్పాహారవిందు చేశారు.

శ్రీ చింతా సర్వారావు అధ్యక్షత వహించా వర్తకులు ప్రభుత్వంతో సమరస భావం వెల కొల్పుకుంటూ ప్రజాదరణ పొందాలన్నారు.

శ్రీ లక్ష్మీపతి కృతజ్ఞత తెలుపుతూ కార్యవర్గ వభ్యుల సహకారంతో తాను సంఘ ఆశయ సాధనకు కృషిచేయగలనన్నారు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్సు యూనియన్ కార్యవర్గ సమావేశం అక్టోబరు 14, 15 లలో విజయవాడలో జరుగుతుంది.

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 27, బుధవారం

శ్రీ విశ్లపనామ సంవత్సర
భాద్రపద కృష్ణ తదియ
1961 సెప్టెంబరు 27, బుధవారం
కృష్ణ తదియ ఉ. 8—42 వరకు
ధనిష్ఠ ర. 2—19
వర్జ్యం ప. 12—35 నుండి 2—01 వరకు

కెన్నెడీ సవాలు

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ సోవియట్ ప్రధాని క్రుశ్చెవ్‌పై ఒక సవాలు విసిరారు—ఆయుధోత్పత్తి పోటీ విరమించి శాంతిసాధన పోటీకి రావలసిందని.

క్రుశ్చెవ్ సవాళ్ళ ధోరణికూడా సరిగా ఇలాంటిదే. ఎదుటివారే ఆయుధనిర్మాణపు పోటీని రెచ్చ గొడుతున్నారనీ, శాంతికోసం ఆరాటపడేది తా మొక్క రేనని. ఎవరికి వారు ధావిస్తూ గంభీర ప్రసంగాలు చెయ్యడం ఈ ఉభయ వర్గాదినేతలకూ పరిపాటి అయి పోయింది.

ఇందులో కౌటిల్యం ఏమీ లేకపోవచ్చు. యథార్థంగా తాము విశ్వసించినదే ఇలా బయటికి వారు నాటుతూ వుండ వచ్చు. కాని, ఉభయుల విశ్వాసాలూ పరస్పర విరుద్ధాలుగా మాత్రం తయారౌతున్నాయి. అనలునిజం ఈ గణిబిజిలో స్పష్టం కావడం లేదు.

ఒకరిపై నొకరికి ప్రబలమైన అవిశ్వాసం ఈ విపరీత పరిస్థితికి అంతకూ మూలం. ఎవరి అవిశ్వాసం ముందు, ఎవరిది తరువాత, అని ఆరా తీయడానికి వీలులేదు. అంతా ఒక విషచక్రం. దీనిలో పడి నుడి తిరుగుతూ వుంటే, నుడిగుండం అంతకంతకు పెద్దదై, ప్రపంచాన్నే మింగివేసేంత భయంకరంగా పరిణమిస్తూ వున్నది.

ఇరువురూ ఇది ప్రత్యక్షంగా కనిపిస్తున్న విషయమే గనుక, సర్వ వినాశహేతువైన ఈ విషచక్రంలోంచి బయటపడే ఉపాయమే ఇరువురూ చిత్తశుద్ధితో అన్వేషించవలసి వుంటుంది. ఆయుధాల పోటీ విరమించి శాంతి పోటీకి దిగడం అవసరమనేది ఉభయులూ గుర్తించిందే కనుక, అపనమ్మకాన్ని ఎటనో ఒకచోట భేదించి రాజీకి సిద్ధపడడం అత్యంతావశ్యకం.

ప్రపంచ శాంతి సాధనకు ఆయుధ విసర్జనం అత్యంత ముఖ్యమనే సంగతి ఎల్లరికీ తెలిసిందే. దీనిని గురించి ఇది మిత్తంగా ఒక ఒడంబడిక కింద పరకూ రాకేకపోయినా, ఒకం బడికకు మూలం కావగ కొన్ని ముఖ్య సూత్రాలను రష్యా అమెరికా లీ మధ్య ఆమోదించి నమికి నివేదించడం శుభసూచకం. ఎలాగైనా రాజీమార్గం కనుగొని తీరాలన్న పట్టుదలతో కృషిచేస్తే ఒడంబడికమాత్రం ఎందుకు సాధ్యం కాదు?

ఏవేవో కారణాలనుపరస్కరించుకొని, రహస్య అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించడం పరిస్థితులను మరింతగా ఉద్రిక్త పరచినట్లయింది. దీని పర్యవసానంగా ఇక సర్వత్రా ఈ పరీక్షలు యథేచ్ఛగా సాగిపోయేటట్లుంటే, అది శాంతి మార్గమని ఎలా అనగలం? కనుక, ఏది ఎలా ఉన్నప్పటికీ ముందీ అణ్వస్త్రపరీక్షలనేవి ఆగి తీరాలి.

అణ్వస్త్రపరీక్షల నిషేధంతో ప్రారంభించి, అంతర్జాతీయ కంట్రోలు విధానంక్రింద అన్ని రకాల ఆయుధాలనూ క్రమేణా తగ్గించుకుంటూ వచ్చే ప్రణాళిక ఒకటి అమెరికా తయారుచేసి ప్రతిపాదిస్తూ వున్నది. కంట్రోలు పద్ధతితో నిమిత్తం లేకుండానే ముందు ప్రపంచమంతటా వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేసే ఏర్పాటు నామోదించడానికి సిద్ధంగా ఉన్నానని ప్రెసిడెంటు కెన్నెడీ ఉద్ఘాటిస్తున్నాడు. ఇలాంటిదానికి వెంటనే అందరూ ఆమోదించి కొంతమేరకైనా ఈ పరీక్షల పలన కలిగే ఉద్రిక్తతను శమింప జెయ్యడం అవసరం.

భూగర్భంలో అణ్వస్త్ర పాటవపరీక్షల తక్షణ నిషేధాన్ని శ్రీ కెన్నెడీ ప్రస్తావించలేదు. తగిన కంట్రోలు రూపొందించనిదే ఈ నిషేధం సక్రమంగా అమలుజరుగుతుందనే నమ్మకం లేకపోవడమే దీనికి కారణం. ఎదుటివారితో లంకె పెట్టుకోకుండా తమకుతామే ఈ పరీక్షలు పదులుకోగల తెగువ వీరిలో ఎవ్వరికీ లేదు.

ఇలాంటి పరిస్థితిలో, రాజీ కుదర వీలైనంత మేరకు ముందు కుదుర్చుకుంటూ, ఆ పైవిషయాలపై రాజీకి చిత్తశుద్ధితో కృషి చెయ్యడం అవసరం. అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధమైనా, సంపూర్ణ ఆయుధ విసర్జనమైనా, ఉభయ సమ్మతమైన కంట్రోలు పధానాన్ని రూపొందించుకోడంపై ఆధారపడివుంది. చిత్తశుద్ధిపుంటే దీనిని రూపొందించుకోడంమాత్రం ఎందుకు సాధ్యం కాదు?

కెన్నెడీకి గ్రోమికో జవాబు నేడే

జనరల్ అసెంబ్లీలో

మిత్రరాజ్యసమితి, (న్యూయార్క్),
సెప్టెంబరు 26:—

శాంతి విషయంలో సోవి వడదాము రమ్మంటూ మిత్రరాజ్యసమితిజనరల్‌అసెంబ్లీలో అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ చేసిన సవాల్‌కు సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో ఇవాళ సమాధానం మిస్తారని తెలుస్తున్నది.

ఈ ఉదయం భద్రతాసంఘ సమావేశం వున్నందువల్ల శ్రీ గ్రోమికో జనరల్ అసెంబ్లీలో తన ప్రసంగాన్ని ఇవాళ సాయంత్రానికి వాయిదా వేసుకున్నారు

"సెక్రటేరియట్ పిబ్బంది యీ వత్సరం కూడా 1964. వాటికి హిందీ భాష రాకపోతే పుడాంటూ భుంబు హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది గనుక మనంపెట్టినపని యీ కాల హిందీ పాఠశాలలో విద్యార్థులు పెరిగా వేరుతారని ఆశిస్తున్నాను!".

బక్సార్‌లో గుడ్లుబంట్ల ప్రమాదం

పాట్నా, సెప్టెంబరు 26:—

పాట్నాకు 129 కిలోమీటర్ల దూరంలోగల బక్సార్‌వద్ద రెండు గుడ్సుబండ్లు విప్పుతరయం పీకొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో నగు వైర్‌మెన్ ఇద్దరూ మరణించారు. పురికి గాయాలు తగిలినవు. పెట్టెలు ఎట్టాలు తప్పినాయి

హైద్రాబాద్‌లో గాజు ఫ్యాక్టరీ

విదేశీ నిపుణుల సలహాకై ప్రభుత్వ విజ్ఞప్తి

గూడూరు, సెప్టెంబరు 26:—

హైద్రాబాదులో నుంగ్రాన్ గాజు ఫ్యాక్టరిని నెలకొల్పేవిషయాన్ని పరిశీలించి, తగు సలహా ఇవ్వాలని హంగేరీనిపుణులను రాష్ట్రప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

హంగేరీప్రభుత్వ గృహనిర్మాణ మంత్రిత్వ శాఖకు చెందిన సాంకేతిక నిపుణులు శ్రీ దెర్, శ్రీబుడ్‌టాల్ విస్త ఇక్కడవున్న ప్రభుత్వ పింగాణీఫ్యాక్టరీని గాజు ఫ్యాక్టరీని సందర్శించారు. రాష్ట్రప్రభుత్వ గాజుటెక్నాలజిస్టు శ్రీ కళ్యాణయ్యతో కలిసికలకత్తా, బరోడాప్రాంతాలలోని గాజు ఫ్యాక్టరీలనుపీరిద్దరూ సందర్శించి వచ్చారు.

గాజు పరిశ్రమకు కావలసిన ముడిసరుకులు ఇండియాలో విరివిగా ఉన్నందున, తవపరిశ్రమకు ఈదేశంలో చాలా అవకాశం ఉన్నదని హంగేరీ నిపుణులు స్థానిక పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. భక్కడనుండి కారులో వారు హైద్రాబాద్‌కు వెళ్ళారు. (మ. వి.)

వైద్య పట్టభద్రులు 2 ఏళ్లు గ్రామాల్లో పనిచేయాలి

—: x :—

నిర్బంధం చేస్తూ శాసనం చేయగల అవకాశంపై ప్రధాన మంత్రి సూచన

కాశ్మీరు, సెప్టెంబరు 26:—

వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులందరు తమకోర్సు పూర్తి అయిన తర్వాత ఒకటిరెండు సంవత్సరాలు గ్రామాలలోగాని, కొండ ప్రాంతాలలోగాని పనిచేసిన అనంతరమే వారికి డిగ్రీలు ఇవ్వాలని నిర్బంధం విధిస్తూ ఒక శాసనం చేయగల అవకాశం కలదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ సూచించారు.

యువకులు డాక్టర్లుగా డిగ్రీలు పొంది అర్హత సంపాదించిన తర్వాత గ్రామాలకు, కొండ ప్రాంతాలకు వెళ్లడలచక పోవటం, నగరాలలోనే ఉండగోరటం చాల విచిత్రమైన విషయమని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఆయన ఈ సందర్భంలో ఇంక ఇలా అన్నారు: "కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో చదువు కొంటున్నవారందరు, ఇతరులు చాలామందికిపైగా ఈ అవకాశాన్ని సంఘం తమకు ఇచ్చినదని గుర్తించాలి. అందుచేత వారు దీనికి ప్రతిఫలంగా సంఘానికి తిరిగి ఏదో కొంత అందించాలి. ప్రజలకు సేవచేయటం ద్వారా వారు ఆపని చేయగలరు."

వైద్య పట్టభద్రులు గ్రామాలలోను, కొండ ప్రాంతాలలోను పనిచేయని పక్షంలో వారిచేత పని చెయించటానికి నియమ నిబంధనలు రూపొందించవలసి రావచ్చునని ప్రధాని సూచించారు. ఆ పని పూర్తిచేసిన తర్వాతనే వారికి డిగ్రీలు ఇవ్వటం జరుగుతుందని కూడ శ్రీ నెహ్రూ చెప్పారు.

కెన్నెడీకి గ్రోమికో జవాబు నేడే

జనరల్ అసెంబ్లీలో

మిత్రరాజ్యసమితి, (న్యూయార్క్),
సెప్టెంబరు 26:—

శాంతి విషయంలో పోటీ పడదాము రమ్మంటూ మిత్రరాజ్యసమితిజనరల్‌అసెంబ్లీలో అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ చేసిన సవాల్‌కు సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో ఇవాళ సమాధానం మిస్తారని తెలుస్తున్నది.

ఈ ఉదయం భద్రతాసంఘ సమావేశం వున్నందువల్ల శ్రీ గ్రోమికో జనరల్ అసెంబ్లీలో తన ప్రసంగాన్ని ఇవాళ సాయంత్రానికి వాయిదా వేసుకున్నారు

శ్రీమతి ఇందిరా గాంధీ కరీంనగర్ కార్యక్రమం

హైద్రాబాద్, సెప్టెంబరు 26:—

కరీంనగర్ జిల్లాకు అక్టోబర్ రెండవవారం ప్రారంభంలో శ్రీమతి ఇందిరాగాంధి వస్తుంది. భూపరిశ్రమల మంత్రి శ్రీ కొండ లక్ష్మణ్‌బాపూజీ ఇటీవల అక్కడకు వెళ్ళినప్పుడు ఏర్పాట్లను గురించి స్థానిక అధికారులతో, జిల్లా పరిషత్ చైర్మన్‌తో చర్చించారు.

హైద్రాబాద్, సెప్టెంబరు 25:—

ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నేడుకూడా కళాశాల తరగతులకు హాజరు కాలేదు. వారు సమ్మె ప్రారంభించి నేటికి 8 రోజులు.

(శివ కాలం తరువాయి)

శాంతిపోషణ జరిగేవిధంగాను, విభేదాలకు సముచిత పరిష్కారం భాయంగా లభించే విధంగాను మిత్రరాజ్యసమితిని తయారు చేయాలి.

సంపూర్ణ సమగ్ర ఆయుధ విసర్జన విషయంలో మిత్రరాజ్య సమితి తయారుచేసిన ఒక ప్రకటనలో ఈ అంశాలన్నీ వున్నాయి. ఈ ప్రకటన పాఠాన్ని మిత్రరాజ్య సమితికి అమెరికా నిన్న అందజేసింది. జనరల్ అసెంబ్లీలో ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రసంగం అనంతరం ఇలా అందజేయడం జరిగింది.

అమెరికా ఆయుధవిసర్జన పథకానికి బ్రిటన్ మద్దతు

లండన్, సెప్టెంబరు 25:—

అమెరికా ప్రతిపాదించిన ఆయుధ విసర్జన పథకాన్ని బ్రిటన్ "పూర్తిగా, సంతోషపూర్వకంగా బలపరుస్తున్న" దని బ్రిటిష్ ప్రభుత్వం నిన్న రాత్రి ప్రకటించింది.

ఈ పథకాన్ని తయారుచేసే అన్ని ఘట్టాలలోను అమెరికా తన మిత్ర రాజ్యాలతో పూర్తిగా సంప్రతించిందని విదేశాంగశాఖ ప్రతినిధి ఒక రన్నారు.

బాబూజీ....

"సెక్రటేరియట్ పిబ్బంది యీ వత్సరం కూడా 1964. వాటికి హిందీ భాష రాకపోతే పుడాంటూ భుంబు హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది గనుక మనంపెట్టినపని యీ కాల హిందీ పాఠశాలలో విద్యార్థులు పరిగా వేరుతారని ఆశిస్తున్నాను!".

బక్సార్‌లో గుడ్లుబంట్ల ప్రమాదం

పాట్నా, సెప్టెంబరు 26:—

పాట్నాకు 129 కిలోమీటర్ల దూరంలోగల బక్సార్‌వద్ద రెండు గుడ్సుబండ్లు విప్పుతరయం పీకొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో నగు వైర్‌మెన్ ఇద్దరూ మరణించారు. పురికి గాయాలు తగిలినవు. పెట్టెలు ఎట్టాలు తప్పినాయి

వైద్య విద్య విస్తరణతో పాటు ఆరోగ్య విద్యా కార్యక్రమం

—: x :—

దేశ అవసరాలను తీర్చే నిమిత్తం రెండూ అవసరమని విద్యామంత్రి శ్రీ మాలి ప్రసంగం

ఢిల్లీ, సెప్టెంబరు 26:—

దేశంలో డాక్టర్ల అవసరాన్ని తీర్చటంకోసం వైద్య విద్యను విస్తృతం చేయటంతోపాటు ప్రస్తుతం ఉన్న డాక్టర్లమీద, ఆస్పత్రులమీదగల ఒత్తిడిని తగ్గించటానికి ఆరోగ్య విద్యాకార్యక్రమం కూడ ఒకటి అత్యావశ్యకమని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి నిన్న ఇక్కడ చెప్పారు.

చిన్నచిన్న బాధలు, వ్యాధులు మొదలైన వాటిని ప్రజలు తమంత తామే నయం చేసుకొనటానికి ఈ ఆరోగ్యవిద్య ఉపయోగించ గలదని ఆయన చెప్పారు.

ఆధిక భారత వైద్యశాస్త్రాల సంస్థ 5 వ వార్షికోత్సవానికి ఆధ్యక్షుల హోదాలో ఆయన ఈ ప్రసంగం చేశారు. వైద్య పరిశోధనలకు, శిక్షణకు దేశంలో ప్రధానమైన సంస్థగా ఇది అభివృద్ధి చేయబడుతున్నది.

సాధారణ విద్యకు, వైద్యానికి మధ్య ఎక్కువ సమన్వయం ఏర్పడాలని ఆయన భావాన్ని ఎద్యామంత్రి వ్యక్తం చేశారు

ప్రత్యేక విభాగాలలో పనిచేస్తున్న ఇంజనీర్లు, డాక్టర్లు సంఘాన్ని ఎదుర్కొంటున్న సమస్యకు దూరంగా, వెలిగాఉండకూడదని ఆయనచెప్పారు.

వైద్యవిద్యగురించి, సాధారణ విద్యను గురించి వ్యత్యాసం చేయడంవల్ల విద్యాప్రమాణాలకు దెబ్బతగులకుండా చూడాలని ఆయన కోరారు.

వైద్య పరిశోధనలలో మనదేశం ఇప్పటికి చాల విషయాలలో ముందంజలో ఉన్నదనీ, అదేవిధంగా ఇతర దేశాలు కూడా ముందంజలో ఉన్నాయనీ ఆయన అన్నారు.

వైద్యశాస్త్రాల సంస్థ ఈ విషయంలో మంచి కృషిని ప్రారంభించటం హర్షదాయకమని ఆయన ప్రశంసించారు.

ఆయుధ విసర్జనకు అమెరికా పథకం

—: x :—

సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదన

మిత్రరాజ్యసమితి, (న్యూయార్క్), సెప్టెంబరు 26:—

ప్రపంచ దేశాలు ఆయుధవిసర్జన జరుపుకూపుంపే, అందుకు తగినట్లు మిత్రరాజ్యసమితిని ఇతోధికంగా పటిష్టం చేయాలి. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి అంతర్జాతీయ శాంతిభద్రతలు భాయంగా లభించేటందుకు గాను ఇలా జరగడం అవసరం.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి, సోవియెట్ ప్రతినిధి వర్గానికి అమెరికా అందజేసిన ఆయుధవిసర్జన పథకంలోని ముఖ్యవిషయాలలో ఇది ఒకటి.

ఈ పథకంలోని ఇతర ముఖ్యవిషయాలు:

1. ఒడుదొడుకులకు తావులేని టీపు ఘట్టాలవారీగా ఆయుధ విసర్జన తుదివరకు అమలు జరగాలి. ఈ జరగడం తగురక్షణలలో కూడినదిగా కూడా వుండాలి.

2. ప్రతిఘట్టం ఒక నిర్దిష్ట కాలంలో నుండుగానే అమలు జరగాలి. ఒక ఘట్టంలో ప్రవేశపెట్టినంగాని, ధ్వనిసిగ్నల్ విధి పూర్తిచేయడంగాని నిషేధించాలి.

3. అనుమతింపబడిన పరిమాణాన్నుమించి నైన్యాలుగాని, అయుధాలుగాని ఏదేశమూ ఎంతమాత్రం పుంచుకొనకుండా ప్రతి ఘట్టంలోనూ తుపి, కంట్రోలు అమలు జరగాలి.

4. వివిధ దేశాల భద్రతకు భంగం కలిగించని విధంగా ఆయుధ విసర్జన అమలు జరగాలి.

మొదటిఘట్టం

దుర్రాక్రమణ పూరిత యుద్ధాలను చాలావరకు తగ్గించే చర్యలు మొదటి ఘట్టంలో తీసుకోవాలని ఈ పథకం సూచిస్తున్నది. ఈ చర్యలు ఈవిధంగా వున్నాయి:

1. అణ్వస్త్ర పరీక్షల నిషేధ నంధిని అన్ని దేశాలు ధృవపరచాలి.

2. ఆయుధాల ఉత్పత్తికి గాను అణుబిమ్మే దక పదార్థాల ఉత్పత్తిని ఆపివేయాలి. ఇప్పుడున్న నిల్వలను శాంతియుత కార్యాలకు వినియోగించాలి.

3. అణ్వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్న దేశాలు ఇతరదేశాలకు ఈ ఆయుధాలకైన కంట్రోలు నునగిన, వాటిని గురించిన సమాచారాన్ని గాని, వాటి ఉత్పత్తికి ఉపయోగించే పదార్థాలను గాని అందజేయకుండా వుండాలి.

4. అణ్వస్త్రదేశాలు అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం, వాటిని పొందాలని ప్రయత్నించడం మానాలి.

5. ఈ చర్యల అమలును కంట్రోలు చేయడానికై నిపుణుల సంఘాన్ని ఒకదానిని ఏర్పాటు చేయాలి.

6. అణ్వస్త్రాలను చేరవేసే సాధనాల ఉత్పత్తిని ఆతోధికంగా తగ్గించి వేయాలి. ఈ సాధనాలను పూర్తిగా ఆపివేయడానికి వీలుగా అణ్వస్త్ర నిల్వలను కూడా ఇతోధికంగా తగ్గించి వేయాలి. ఇటువంటి పరీక్షలు ఇకమీదట జరగకుండా నిషేధించాలి.

7. అమెరికా, సోవియట్ యూనియన్ సాయుధబలాల సంఖ్య 21 లక్షలకు పరిమితమై వుండాలి. ఈ సంఖ్యకు మించకుండా ఇతర దేశాల సాయుధబలాలకు కూడా పరిమితులు నిర్ణయించాలి. ఈ సాయుధబలాలకు తగ్గట్టు ఆయుధాలను, ఆయుధోత్పత్తిని తగ్గించాలి.

8. మూకుమ్మడిగా మానవ సంహారం జరుగగల ఆయుధాలను గ్రహించారాన్ని ప్రవేశపెట్టడంగాని, ధ్వనిసిగ్నల్ విధి పూర్తిచేయడంగాని నిషేధించాలి.

9. మధ్యవర్తిత్వాన్ని నెరపడానికి, అంతర్జాతీయ వివాదాన్ని రూపొందించడానికి, రెండవ ఘట్టంలో శాశ్వత శాంతిసేనను ఏర్పాటు చేయడానికి మిత్రరాజ్యసమితిని పూనుకొనవలసిందిగా వివిధ దేశాలు ఈ చర్యలు తీసుకుని, ఆ విధంగా మిత్రరాజ్యసమితిని పటిష్టం చేయాలి.

10. ముఖ్యంగా, వివిధ ఘట్టాలలో అమలు జరిగే చర్యలను కంట్రోలుచేసే ఉద్దేశంతోను ఒక ఘట్టాన్నుంచి మరొక ఘట్టం పరిణామం సుగుమమయేటట్లుచేసే ఉద్దేశంతోను అంతర్జాతీయ ఆయుధ విసర్జన సంస్థాన్ని ఒకదానిని ఏర్పాటు చేయాలి.

11. మిత్రరాజ్యసమితి చార్టరుకు విరుద్ధంగా బెదిరింపులకు, ఆయుధ ప్రయోగానికి దిగబోమని వివిధదేశాలు పూచీపడాలి. అవసరమైతే ఎవరైనా జరపడానికి గాను సమితి పరిశీలక సంఘం ఒకటి అందుబాటులో వుండాలి.

రెండవఘట్టం

రెండవ ఘట్టంలో అమలు జరగవలసిన చర్యలు ఈ పథకంలో ఇలా వున్నాయి:

1. అణ్వస్త్రాలను, రాకెట్ విధ్వంసక అస్త్రాలను చేరవేసే రాకెట్లలోనూ ఆయుధాల పరిమాణాన్ని, సైనిక స్థావరాల సంఖ్యను, సైన్యాల సంఖ్యను బాగా తగ్గించడానికి కొత్తగా చర్యలు తీసుకోవాలి.

2. మిత్రరాజ్యసమితి శాశ్వత శాంతిసైన్యాన్ని ఏర్పాటుచేయాలి.

3. రసాయన, క్రిమి, రేడియో ధార్మిక అస్త్రాల ఉత్పత్తిని ఆపివేయాలి. అణ్వస్త్ర నిల్వలను తగ్గించివేయాలి.

4. సైనిక స్థావరాలను రద్దుచేసి, కొన్నిటిని శాంతియుత ప్రయోజనాల సాధనకు అనుగుణంగా మార్చాలి.

మూడవఘట్టం

మూడవ ఘట్టంలో ఈ అంశాలున్నాయి:

1. దేశంలో శాంతిభద్రతలను నిలబెట్టడానికి, మిత్రరాజ్యసమితి శాంతిసేన ఏపాటి వుండాలో అందరికీ ఆమోదయోగ్యమయే సంఖ్యా వివరాలను కనుగొనడానికి అత్యవసరమైనంతగా సైన్యాన్ని, సాధారణ ఆయుధాలను, సైనిక స్థావరాలను వివిధ దేశాలు ఇంకా కలిగివుండాలి.

2. మిత్రరాజ్య సమితి శాంతిసేన కావలసిన రీతిని సన్నద్ధమై పని ప్రారంభించాలి.

3. మిత్రరాజ్యసమితి శాంతి సైనికులకు కావలసిన ఆయుధ సామగ్రిని తప్ప మిగతావాటి ఉత్పత్తిని ఆపివేయాలి. ఇతరమైన వాటన్నిటినీ ధ్వంసం చేసివేయాలి. లేకపోతే, శాంతియుత కార్యాలకు అనుగుణంగా మార్చాలి.

4. ఆయుధ విసర్జన జరిపిన ప్రకటంలో

(మిగతా శివ కాలంలో)

తోచింది ధర్మం.... నేర్పింది విద్య....

ఇది కలియుగం.....

దీని మహిమను గూర్చి చాలాచాలా వ్రాశారు. అందరికంటె ఎక్కువగా [illegible] గారు వ్రాశారు—రాబోయేది, కాబోయేది!.....

అత్త నెత్తిన కోళ్ళు గుడ్డెసి ఎత్తి, మామ నెత్తిన మంచ మెత్తి—కొడుకూ, కోడలు నెనక వుండి—వాళ్ళను తోలుకుపోయే కాలం వస్తుందని వ్రాశారు...పాదు ఎండే సమయంలో కుక్క మూతిపిందల్లాగా, కలికాలంలో నృత్యుల మనుష్యులు చాలా కుదింపుకొనిపోతాయనీ, క్రూరత్వానికి దిగుతాయనీ వ్రాశారు.

అన్నిటినీ పేర్కొనడంకంటె—ఒక్కమాట చెపితే సరిపోతుంది—అదివరలో వున్న ధర్మాలన్నీ తల క్రిందు లవుతాయి.....పామని గ్రంథాల్లో వ్రాసిందంతా "పుణ్యం" క్రింద మారిపోతుంది. పుస్తకాల్లో ఎలావున్నా మనుష్యుల్లో మాత్రం—క్రొత్త సూత్రాలు, క్రొత్త ధర్మాలు చిత్రించుకోంటారు.

తోచింది ధర్మం.....నేర్పింది విద్య.... పరికించి నత్యం.....ఈ లక్షణాలు తలఎత్తడం వల్ల మొనుకటి ధర్మాలు తల్రిందులవుతున్నాయి.....ఒక్కొక్కప్పుడు పళ్ళిలు కొట్టి ఏ ప్రక్కకో దొర్లిపోతున్నాయి.

కలియుగం-ధర్మాలకు బలియుగం

తూర్పు పాకిస్థాన్‌నుంచి వచ్చిన ఒక వార్త విని—ఇది కలియుగంగా మరి?—అని ఆశ్చర్యపోతున్నా రందరూ.....అక్కడ ఒక ప్రబుద్ధుడున్నాడు.....పెళ్ళి చేసుకొని కాపురంచేస్తున్నాడు.....కాని, అతని మనస్సంతా అత్తగారిమీదే వుండేదిట.

అందువల్ల భార్యను చూచి చిదరింపు కోవడం.....చిట్టి మొట్టికాయలు వెయ్యడం ప్రారంభించాడుట. చివరికి తెలిసింది ఈయన చిత్తం అత్తగారిమీద పాత్తుకుపోయిందని.

అది విని ఆ అమ్మాయి ఎంతో ఆశ్చర్యపడిందిట.....ఆక్రోశించిందిట. అల్లుని విపరీత బుద్ధి అత్తగారికి వినోదంగా నూరించిందిట. అది విన్న బంధువులంతా వచ్చి అటు ఆల్లుణ్ణీ, ఇటు అత్తనూ అంతులేనివిధాల్లు పెట్టారట.

"నేను అత్తనే ఉద్ధరా మూడతాను" అని ఆ అల్లుడయ్య దెయ్యమల్లే ఆరిచాడట. ఎందరు చెప్పినా వెడవెవిని పెట్టి—చివరి కొక శుభ ముహూర్తాన భార్యకు విడాకు లిచ్చి అత్తగారిని వివాహమాడాడట ఆ ప్రబుద్ధుడు.....కలియుగం ఒక విధంగా ధర్మాలకు బలియుగం గదా మరి.

శునకరాజాకు వాక్స్వాతంత్ర్యం

కలియుగంగనక దొంగతనాలూ, అంచు గొండ

సమితిలో చైనా ప్రాతినిధ్యం

—: x :—

న్యూజీలెండ్, రష్యాల ప్రతిపాదనలు రెంటిని చర్చించడానికి అసెంబ్లీ నిర్ణయం

న్యూయార్క్, సెప్టెంబర్ 26.—

సమితిలో చైనా సభ్యత్వం సమస్యపై సుమ్మగ చర్చ జరిపించడానికి జనరల్ అసెంబ్లీ నేటి రాత్రి నిర్ణయించింది. ఈ విషయమై ఎజెండాలో రెండు అంశాలు చేర్చబడ్డాయి.

99 రాజ్యాల సార్వభౌమ సంఘం 'చైనా ప్రాతినిధ్యం 'ఆనే అంశాన్ని 'చైనీస్ రిపబ్లిక్ ప్రజలకు న్యాయతః రావలసిన హక్కులు సమకూరాలి' అనే అంశాన్ని చర్చనుసిఫారసు చేశాయి. మొదటి అంశాన్ని న్యూజీలెండ్ ప్రతిపాదించగా రెండవ అంశాన్ని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది.

చైనీస్ నేషనలిస్టు ప్రతినిధి డాక్టర్ ట్సీయుంగ్ ప్రసంగిస్తూ "కెంగ్ ప్రభుత్వం కాదనీ, చైనీస్ ప్రజలకు ప్రాతినిధ్యం ఏహించదనీ అన్నారు.

రెండు అంశాలు — ముఖ్యంగా రష్యా ప్రతిపాదించిన అంశం తమకు ఆశ్చర్యజనీయమని ఆయన అన్నారు.

రెండు అంశాలను చర్చించడానికి జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది.

60 కోట్లమంది చైనీస్ ప్రజలకు ప్రాతినిధ్యం లేకపోవడం విరుద్ధమని సోవియట్ ప్రతినిధి శ్రీ వెలెరియన్ జోరిన్ అన్నారు.

99 రాజ్యాల జనరల్ అసెంబ్లీ 91 అంశాల ఎజెండాను ఆమోదించింది.

కామన్వెల్త్ దేశాల సహనం, సంభూతం

పెంపొందాలని కామన్వెల్త్ పార్లమెంటరీ సభను ప్రారంభిస్తూ బ్రిటిష్ రాణి విజ్ఞప్తి

లండన్, సెప్టెంబర్ 25:—

కామన్వెల్త్ దేశాలమధ్య సహనం, పరస్పర అవగాహన అన్నవి నెలకొనాలని కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఏడవ సమావేశ ప్రారంభోత్సవ సందర్భంలో బ్రిటిష్ రాణి ఎలిజబెత్, ప్రధాని మాక్మిలన్ నేడు విజ్ఞప్తి చేశారు.

చరిత్ర ప్రసిద్ధమైన వెస్ట్ మినిస్టర్ హాల్‌లో ఈ సమావేశం ప్రారంభమయింది. భర్త ఎడింబరో ప్రభువు వెంటరాగా ఎలిజబెత్ రాణి లాంఛనంగా సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభోత్సవం వివిధ లాంఛనాలతో, కన్నుల విందుగా, బ్రిటిష్ పార్లమెంటు సమావేశ సందర్భాలతో మామూలుగా పాటించబడే సంప్రదాయాలను అనుసరించి మేళతాళాలతో, అంగరక్షక దళాల పూర్తిగింపులతో అత్యంతవైభవోపేతంగా జరిగింది. వివిధ కామన్వెల్త్ దేశాలకు చెందిన కొననసభలనుంచి 120 మందికి పైగా ప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానితులు సమావేశానికి విజయిస్తారు.

కామన్వెల్త్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలిజబెత్‌రాణి తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"కామన్వెల్త్ దేశాలవారు ఒకరి అభిప్రాయాలను, గుణగణాలను ఒకరు గౌరవించి సహనం, పరస్పర అవగాహనాన్ని అలవర్చుకోవాలని నేను కోనుతున్నాను."

ఎమిగ్రేషన్ కూడా తమ ప్రసంగంలో ఛే భావాలను వెల్లడిస్తూ ఇలా అన్నారు:

"ఆఁ, విరాళ మధ్య పెనుపాటుతున్న వింత ప్రపంచంలో ప్రస్తుతం మనం నివసిస్తున్నాము. ప్రపంచం సుస్థిరంగా మనాలంటే ప్రభుత్వాలు, ప్రజలు ఒకరితో ఒకరు కలిసిమెలిసి సహజీవనాన్ని అలవర్చుకోవాలి."

అక్టోబర్ 10 వ తేదీన సిఫార్సుల పరిశీలన

హైదరాబాద్, సెప్టెంబరు 26:—

ప్రదేశ్ ఎన్నికలసంఘం నేటి ఉదయం, రాయంత్రం సమావేశమైంది. త్రిసభ్య సంఘం సిఫార్సులను ఆలోచించడానికి అక్టోబరు 10 వ తేదికి సమావేశం వాయిదా వేయబడింది.

నేటి సమావేశానికి శ్రీ భృంగరాజు అధ్యక్షత వహించారు. ఎన్నికల సంఘంసభ్యులు, ఎ. ఐ. సి. సి.నరిశీలకుడు శ్రీ యం. వి. కృష్ణప్ప సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెసు దరఖాస్తుదారుల వయస్సు, విద్య, శాసన సభానుభవం, ప్రజాజీవితం, తదితర విషయాల వివరాలు హైకమాండ్‌కు పంపబడగలవని పి. సి. సి. కార్యదర్శి శ్రీ పి. వెంకటరావు పత్రికావిలేఖరులకు తెలిపారు. మొత్తం ఆంధ్ర, తెలంగాణాల అభ్యర్థుల సిఫార్సులు అందిన పిమ్మట, ఎన్నికల సంఘం వీటిని పరిశీలిస్తుందవి ఆయన అన్నారు.

తెలంగాణా దరఖాస్తులను పరిశీలించడానికి త్రిసభ్య సంఘం నేడు మళ్ళీ సమావేశమైంది.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కార్యవర్గం కూడా ఇందుకోసం రేపు సమావేశము తుచ్చది.

ఎన్నికలసంఘం తిరిగి అక్టోబరు 10 వ తేదీన సమావేశం కాగలదని శ్రీ పి. వెంకటరావు తెలియజేశారు.

(సమ మిలిటరీ విలేఖరినుంచి)

జ్యూడిల్స్, సెప్టెంబరు 26:—

భారతీయ సైనిక, నావిక, వైమానిక దళాలలో పనిచేసే సీనియర్ ఆఫీసర్ల హోదాలు ఉద్యోగులకు జీతాలు, ఆలవెన్సులు పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదనను ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ పెంపింపులు కెప్టెనెంటు కర్నల్ దానికి సైజడిన హోదాగల ఉద్యోగులకు ఇతర రెండు శాఖలలోని దానికి సమానమైన హోదాలుగల వారికీ లభిస్తుంది.

న్యూఢిల్లీ విజ్ఞానభవన్‌లో ఇటీవలజరిగిన సాంద్రవ్యవసాయ జిల్లాకార్యక్రమ కార్యకర్తల సమావేశంలో అమెరికన్ రాయబారి శ్రీ జాన్ కెన్నెత్ గాల్‌బ్రెయిత్ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్‌లను కూడా చిత్రంలో చూడవచ్చు

సర్కార్, రాయలసీమ అభ్యర్థులు

(1 వ పేజీ తరువాయి)

బి. రాజగోపాలరావు (శ్రీకాకుళం).
బి. సత్యనారాయణ (పార్వతీపురం)

విశాఖపట్టణం జిల్లా

అసెంబ్లీ

1. ఎ. వి. వానోజీరావు (పలాస), 2. కె. మహవాలయ్యనాయుడు (కణితి), 3. డి. శ్రీరామమూర్తి (మాడుగుల), 4. యం. రామచంద్రరావు (కొండకర్ల), 5. కొల్లా అప్పలనాయుడు (బొడ్డం), 6. యం. పోతరాజు (నర్సీపట్నం), 7. జి. ధర్మారావుడు (కృంగవరపు పేటు), 8. ఇ. సన్యాసినాయుడు (ఎలమంచిలి), 9. బి. శ్రీరామమూర్తి (విజయనగరం), 10. పి. వి. జి. రాజు (భీమునిపట్నం), 11. కె. అప్పారావుదొర (తోనాపురం), 12. జి. సూర్యనారాయణ (రామతీర్థం), 13. సుంకర సత్యనారాయణ (రేవిడి), 14. తాడి సన్యాసినాయుడు (గజపతినగరం), 15. ఇ. సత్యనారాయణ (బోడ్డవరం), 16. రాజా సాగి సత్యనారాయణరాజా (నర్సీపట్నం), 17. డి. కొండంరాజు (గూడెం).

లోకసభ

డాక్టర్ వ్యాసానంద గజపతిరావు (విశాఖపట్టణం).
యిర్. మోచిరాజు (నర్సీపట్నం).
యం. సూర్యనారాయణమూర్తి (అనకాపల్లి).

తూర్పుగోదావరిజిల్లా

అసెంబ్లీ

1. కోడి. మల్లిఖార్జునుడు (ఎల్లవరం), 2. ఖతిన సుబ్బారావు (బూర్గంపూడి), 3. వడ్డి ముత్యాలరావు (జగ్గంపేట), 4. పర్వత గుర్రాజు (పత్తిపాడు), 5. ఎస్. ఆర్. వి.వి. కృష్ణంరాజు బాదంకొ (తుని), 6. డి. భాస్కరరావు (కా

కృష్ణానదిపై రెండవ రైలు వంతెన

(1 వ పేజీ తరువాయి)

విచారాన్ని వ్యక్తపరిచారు. తృతీయ ప్రణాళికలో కొత్త మార్గాల కేటాయింపు విషయంలో దక్షిణ రాష్ట్రాల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ఒకప్పుడు ప్రధాన మంత్రి హోమీ ఇచ్చారన్నారు. దక్షిణ రాష్ట్రాలలో పెద్దదైన ఆంధ్రప్రదేశ్‌కు నిర్లక్ష్యంచేసి, ఇతర రాష్ట్రాలకు కొత్త మార్గాలను కేటాయించడం జరిగిందన్నారు. ఈవిషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తాము తెలియజేస్తున్నామన్నారు.

పంజాబ్ సమస్యపై చర్చలవైఫల్యం

—: x :—

సమస్యను ప్రెసిడెంటుకుగాని, రాజాజీకిగాని సమర్పించాలని అకాలీదళం ప్రతిపాదన

అమృతసర్, సెప్టెంబర్ 26:—

పంజాబ్ సమస్య పరిష్కారానికి భారతప్రభుత్వం సూచించిన షరతులను అకాలీదళ్ కార్యవర్గం నేడు తోసిపుచ్చింది.

తమ సమస్యను పరిశీలించి తీర్పు నివ్వడానికి ప్రెసిడెంట్ ప్రసాద్‌కు, శ్రీ సి. రాజగోపాలాచారికి సమర్పించాలని కార్యవర్గం సూచించింది.

నేటి ఉదయం ఢిల్లీనుంచి భక్తచిడి వచ్చిన అకాలీ న్యాయ సంప్రదాయులు శ్రీ గురునాడ్‌సింగ్, ప్రభుత్వంతో తన సంప్రతింపులు విఫలమైనవని పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇక, ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించడంవల్ల ప్రయోజన మేమీ లేదని, శ్రీగురునాడ్ సింగ్ పత్రికా విలేఖరులతో అన్నారు. పంజాబ్ సమస్యను విరమించమనడంతో పాటు ఢిల్లీలో మహారాజులకు పోటులో చెప్పినని కూడా ఆయన అన్నారు.

పంజాబ్ సమస్య పరిష్కారం రాగలదనే ఆశాభావం నిన్నటిదినం రేకెత్తి, ఇంతలో పర్యులు విఫలమై ఆశలు మటుమాయం కావడం జరిగింది.

నేటి సాయంత్రం అకాలీదళ్ కార్యవర్గం సమితపూర్వకమైన ఒక ప్రకటన చేస్తూ ఈ క్రింది విధంగా పేర్కొన్నది: "పంజాబ్ సమస్యను ప్రసాద్, రాజగోపాలాచారిగార్లకు సమర్పించాలని కార్యవర్గం సూచించింది.

(మిగతా 6 వ కాలంలో)

సర్కార్, రాయలసీమ అభ్యర్థులు

(1 వ పేజీ తరువాయి)

12. కొత్త వెంకటేశ్వర్లు (గుర్రజాల), 13. శ్రీమతి జయప్రదాదేవి (వినుకొండ), 14. శ్రీ సూర్యనారాయణరెడ్డి (నరసరావుపేట), 15. శ్రీమతి నాగేశ్వమ్మ (సంతనూతలపాడు), 16. కె. చంద్ర మౌళి (వేమూరు), 17. కె. ఎ. మాణిక్యరెడ్డి (పిరంగిపురం).

గుంటూరు, ఒంగోలు—లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం ఇంకా జరగలేదు.

నెల్లూరు జిల్లా

అసెంబ్లీ

కట్టూరి నారాయణస్వామి (దర్శి), ఎ. సంజీవరెడ్డి (ఆత్మకూరు), ఉల్లం కృష్ణమ్మ (వెంకటగిరి), యం. నానాదాస్ (బుచ్చిరెడ్డిపాళెం), ఎ. పి. సుబ్బారెడ్డి (దూరూరు), ఎన్. దశరథరామిరెడ్డి (కావ్యూరు), వై. కంచలయ్య (కావలి), కె. రామయ్యచౌదరి (ఎండపాడు), ఎస్. కె. రోశయ్య నాయుడు (కొండపి), పి. వెంకటరెడ్డి (ఉదయగిరి), డి. బాసయ్య (నెల్లూరు), కోదండరామిరెడ్డి (సర్వేపల్లి), సిద్ధయ్యనాయుడ (సూళూరుపేట), వర్తి అదిశేషయ్య (గూడూరు).

లోకసభ

బి. గోపాలరెడ్డి (కావలి)
బి. అంజన్న (నెల్లూరు.)

చిత్తూరు జిల్లా

అసెంబ్లీ

ఎ. బలరామిరెడ్డి (కాళహస్తి), పత్రి సీతయ్య (రేపల్లె), పి. నారాయణరెడ్డి (పడవలపేటు), పి. గోపాలరెడ్డి (నాగిరి), టి. బాల కృష్ణయ్య (సత్యవేడు), యన్. పి. చెంగల్రాయ నాయుడు (వేపనపల్లె), పి. చిన్నమరెడ్డి (చిత్తూరు), కె. యం. రామస్వామినాయుడు (కుప్పం), బి. మునిరెడ్డి (పుంగనూరు), కె. నాబన్న (పాకాల), టి. యన్. వెంకటసుబ్బారెడ్డి (తంబళపల్లె), కె. తిమ్మారెడ్డి (వాయల్‌పాడు), ఆర్. నాథమునిరెడ్డి (తిరుపతి).

లోకసభ

చిత్తూరు : యన్. అనంతశయనం అయ్యంగార్.
శ్రీ గుప్(తిరుపతి).

కడపజిల్లా

అసెంబ్లీ

వై. ఆదినారాయణరెడ్డి (రాయచోటి), ఎన్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి).
కాజీ మహమ్మద్ రహీంతుల్లా (కడప).
బై్యలు: (అభ్యర్థి నిర్ణయం జరుగలేదు); ఆర్. చంద్ర ఓబులరెడ్డి (ప్రొద్దుటూరు); టి. నరసింహారెడ్డి (జమ్మలమడుగు); వి. వెంకటరెడ్డి (కమలాపురం); పి. బాసిరెడ్డి (పులివెందల); పి. పెద్దసారథి (రాజంపేట); పాల వెంకట సుబ్బయ్య (కోడూరు)

లోకసభ

టి. ఎన్. విశ్వనాధరెడ్డి (రాజంపేట); వి. రామిరెడ్డి (కడప).

అనంతపురం జిల్లా

అసెంబ్లీ

కె. వి. వేమారెడ్డి (నల్లమాడ) ఇ. గంగన్న (కదిరి), ఆర్. సుల్తాన్ (గుత్తి), ఎ. చిదంబర రెడ్డి (పెనుగొండ), కల్లూరినుబ్బారావు (హిందూపూర్), బి.రుక్మిణీదేవి (మడకసిర), వెల్లాసుబ్బారాయుడు (పుట్టూరు), వి. వి. జయప్పరెడ్డి (గోరంట్ల), ఆంథోనిరెడ్డి (అనంతపురం), టి. రామచంద్రారెడ్డి (తాడిపత్రి), గండా నారాయణప్ప (రాయకోట), సి. వి. వాదరి (ధర్మవరం), వి. హనుమంతప్ప (కల్యాణదుర్గ), చిన్నన్నరెడ్డి (రాయదుర్గ)

లోకసభ

కె. వి. రామకృష్ణారెడ్డి (హిందూపూరు).

కర్నూలు జిల్లా

అసెంబ్లీ

పి. ఒ. సత్యనారాయణరాజు (కొసిగి); విజయభాస్కరరెడ్డి (ఎమ్మిగనూరు), సంజీవయ్య (కోడుమూరు), కె. వెంకటసెట్టి (డోన్), చల్లా రామభూపాలరెడ్డి, (నందికోట్కూరు), నాదం వెంకటరెడ్డి (నుతూరు), ఎం. ఎఫ్. పాతకొండారెడ్డి (ఆలూరు), కె. సి. శివమ్మారెడ్డి (ఆదోని), (నంద్యాల అభ్యర్థి నిర్ణయంకాలేదు), ని. సుబ్బారెడ్డి (కోయిలకుంట), (ఆర్కుపూరు అభ్యర్థి నిర్ణయం జరగలేదు), అంకా రామిరెడ్డి (ఎర్రకొండపాళెం), రంగారెడ్డి (గిద్దలూరు), సీతారి నారాయణ (ఆలుగడ్డ), (కర్నూలు అభ్యర్థి నిర్ణయం కాలేదు).

లోకసభ

రాయచూరు: పి. వెంకటసుబ్బయ్య, ఆదోని: అయ్యపురెడ్డి.

ప్రదేశ్ ఎన్నికలసంఘం సిఫార్సులు

అక్టోబర్ మధ్యకు సిద్ధమయ్యేసూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 26:—

రాబోయే జనరల్ ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సిఫార్సులు అక్టోబర్ మధ్య ప్రాంతంలోకూ సిద్ధం కాకపోవచ్చు.

ఈవిషయాన్ని నేడు ఇక్కడ మీడియన్ ప్రాయంగా పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ అల్లాణి సత్యనారాయణరాజు పత్రికా విలేఖరులకు తెలిపు జేశారు.

"పదహారు సంఘం" అరవై గంటలకుపైగా కూర్చొని, ప్రతి దరఖాస్తును పరిశీలించిందనీ, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘానికి తన పాలితా అందజేయడానికి ఇంకా కొంత పనిని పూర్తిచేయవలసి ఉన్నదని అన్నారు. ఇంత వరకూ ఎన్నికల సంఘం ఎవరి పేర్లను ఖారారు చేయలేదన్నారు. పదహారు సంఘం సూచించిన వివిధ పేర్లను మాత్రం ఎన్నికల సంఘం పరిశీలిస్తున్నదన్నారు.

ఈ వ్యవహారంలో వివరాలను ప్రకటించడానికిగాని, పర్యించడానికి గాని తమకు అధికారం లేదన్నారు.

వ్యవసాయ ఉత్పత్తికి బుణ సహాయం

(1 వ పేజీ తరువాయి)

ఉన్నదని మంత్రి వెల్లడించారు. ఈ బ్యాంకుకు రిజర్వుబ్యాంకు రాష్ట్ర ప్రభుత్వ హామీపై ఇదివరకే రు. 30 కోట్లు మంజూరు చేసినదని, ఈ మొత్తాన్ని బ్యాంకు ఇంక తీసుకొనలేదనికూడా ఆయన చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో మధ్యకాలికమైన అప్పులు మంజూరుచేసే నిమిత్తం రిజర్వుబ్యాంకు రాష్ట్ర ప్రభుత్వ హామీపై 1961—62 సంవత్సరానికి కోటిరూపాయలు మంజూరు చేసినదని, దీనిని ఇంక తీసుకొనలసి ఉన్నదని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మధ్యకాలిక అప్పులు ఇచ్చే నిమిత్తం రిజర్వుబ్యాంకు నుంచి మొత్తం రు. 185 లక్షలు అప్పు తీసుకొనబడిన దని, ఈ సంవత్సరానికి పెట్టుకొన్న పరిమితి రు. 300 లక్షలని ఆయన వివరించారు.

విన్న రైతులకు, భూములులేని కౌలుదారులకు ప్రోత్సాహం ఇచ్చేటట్లు అప్పులు మంజూరు చేసేనిమిత్తం ప్రధమిక సహకార సంఘాలకు, సహకార కేంద్ర బ్యాంకులకు అప్పులు ఇవ్వాలని అప్పుల సంఘం సిఫారసుచేసినదని మంత్రి తెలియ చేశారు. ఈ సమాయం రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాలకు, బ్యాంకులకు 1962—63 సంవత్సరంనుంచి అందించబడుతుందని ఆయన అన్నారు.

అంటే సాంద్ర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం అమలులో ఉన్న ప్రాంతానికి మాత్రం ప్రాధమిక సహకార సంఘాలకు, కేంద్రబ్యాంకులకు నేరుగా గ్రాంట్లే ఇవ్వబోనికేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని మంత్రి చెప్పారు. ఈ సంఘాలు, బ్యాంకు సంవత్సరంలో ఇచ్చిన అప్పులకు మించి ఆ ఇచ్చే అప్పుల మొత్తాన్ని 4 శాతం, 2 శాతం వడ్డీ లోకేంద్రంఉన్నుందని ఆయన వివరించారు.

అనంతపురం జిల్లాలో క్షామ నివారణకు కృషి

—: x :—

రాష్ట్ర ప్రభుత్వం రు. 10 లక్షల గ్రాంటు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటన

—: x :—

3 లక్షలమంది ప్రజలు కష్టనష్టాలకు గురైనట్లు వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 26 :—

అనంతపురం జిల్లాలో వెంటనే క్షామనివారణ కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 లక్షల రూపాయలు గ్రాంటును మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

తక్షణ అవసరాలకోసం ఈ మొత్తాన్ని వినియోగించవలసిందిగా ప్రభుత్వం జిల్లాకలెక్టరుకు ఆదేశించిందని కూడా ఆయన తెలియజేశారు.

క్షామ పీడిత ప్రాంతాలలో 15 లక్షల రూపాయల ఖర్చుతో రోడ్లను నిర్మించడం, చిప్పనీటి వనరులను కల్పించడం, బావులను తవ్వుకొనేందుకు సబ్సిడీలు ఇవ్వడం, తక్కువ్ వేతనాలు మంజూరు చేయడం మొదలయిన కార్యక్రమాలను నిర్వహించాలని ఇటీవల అనంతపురం జిల్లాలో పర్యటించి వచ్చిన రివిన్యూబోర్డు సభ్యుడు శ్రీఎం. టి. రాజు సిఫార్సు చేసినట్లు ఆయన చెప్పారు.

10 లక్షల రూపాయలు ఖర్చుపు మంజూరు చేయగా, మిగిలిన 5 లక్షల రూపాయల గ్రాంటును ఇచ్చే విషయాన్ని రాష్ట్రమంత్రివర్గం అక్టోబరు 14వ తేదీన పరిశీలిస్తుందని, ఈలోగానే కలెక్టరు నుంచి పూర్తి సమాచారం చేరుతుందని ఆయన చెప్పారు.

(1 వ కాలం తరువాయి)

ఇది సమర్పించమని మేము మళ్ళీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము. మాస్టర్ తారాసింగ్ ప్రాణాలు రక్షించానే కోరికే కనక విజంగా ప్రభుత్వానికి ఉంటే ప్రభుత్వం ఈవిధంగా చేయాలి."

గుర్నాంసింగ్‌కు ఢిల్లీ నాయకులకు మధ్య జరిగిన తాజాచర్చలనుగురించి ప్రస్తావించి అకాలీ కార్యవర్గం తన ప్రకటనలో ఇలా అన్నది: పంజాబీ భాషాప్రాన్త సమస్యను పరిశీలన సంఘానికి సమర్పించాలనే సూచనను కూడా ప్రభుత్వం అంగీకరించవచ్చని విషయం ఈ చర్చలలో విస్పష్టంగా తేలిపోయింది.

ఢిల్లీ చర్చలు జరిగినప్పుడు ఒక దశలో, దేశంలో అత్యంత గౌరవనీయులు వృద్ధరాజ సీతిజ్ఞులు అయిన ప్రసాద్, రాజగోపాలాచారి గార్లనుఒకకమిటీగా ఏర్పరచివారిచే ఈసమస్యపై తీర్పుచెప్పించమని మేము కోరాము. ప్రభుత్వానికి ఈ సమ్మతం కానిపక్షంలో, వై నారు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ కమిషన్ పంజాబ్ భాషా రాష్ట్ర సమస్యను పరిశీలించగలదని మేము సూచించాము. కాని ప్రభుత్వం ఈ సూచనను కూడా ఆలోచించినట్లు లేదు."

ప్రస్తుతం ఆకాలీదళం ఈ సూచననే పునరుద్ఘాటించింది.

డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీ ఎస్. రాజగోపాలాచారిగార్లు, రాజకీయాలలో పెద్దలూ, విజ్ఞులూ కావడంవల్ల పంజాబ్ సమస్య పరిశీలక సంఘంలో వారిని వెబ్బులుగా చియమించాలని తాను సూచించగా, హోంమంత్రి తన సూచనను త్రోసిపుచ్చారని, శ్రీ గుర్నాంసింగ్ పత్రికా విలేఖరులకు చెల్లడించారు.

రష్యాకు బ్రిటిష్ అణు శాస్త్రజ్ఞులు

(మన విలేఖరి)

లండన్, సెప్టెంబరు 26:—

రియాక్టర్ ఫిజిక్స్, పరిశోధనాత్మకమైన ఫాస్ట్ రియాక్టర్ల విషయమై సోవియట్ అణు శాస్త్రజ్ఞులతో చర్చలు జరపడానికిగాను ఎనిమిది మంది ప్రముఖ బ్రిటిష్ శాస్త్రజ్ఞులు ఇవాళ బ్రిటన్‌నుంచి రష్యా వెళుతున్నారు. వారు సమితి పాత్రను గురించి ముఖ్యంగాచర్చించారు. రష్యాలో 14 రోజులపాటు వుంటారు.

గమ్యస్థానం: యు ఎస్ ఎ

కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్
పరిగోధకుల దేశానికి పోవచున్నది!



మన పక్క పెన్నుకెడుగుస్వభావంలో ఆధునికమైన కిర్లోస్కర్ యంత్ర ప్రేరకతో తయారై ఎగుమతిచేయడం — అమెరికాలో కొనుగోలుదారులకు నచ్చినట్లయింది. మెరుగైన ఇంధన వినియోగం, సులభమైన నిర్వహణ, పొందికగా కనబడే రూపు యునైటెడ్ స్టేట్సు ఆయిలర్లకు పెట్టింది పేరు. అట్టివారిని కూడా కిర్లోస్కర్ ఇంజన్లు ఎలుగెత్తి పొగడుతున్నవి. తయారు అయి వచ్చిన తర్వాత ఇంజన్లు సాధారణ పరీక్షలు, ఆర్డరుపై ఇంజన్లు ఎగుమతి చేయడానికి ముందు ఇంజన్ల పనితీరు, ఇంధన వినియోగం మొదలైన వాటిని పరీక్షించడం జరుగుతుంది. అన్నిటిలోనూ ఉత్తమ ప్రమాణాలు పాటించడం వల్లనే అమెరికాలో కిర్లోస్కర్ ఇంజన్లకు అంత గిరాకీ ఏర్పడింది.

కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లి., కిర్కీ, పూనా-3 (భారత)



ఈ చిత్రము

బహుమతిరీ తగినది.

ఎర్ర ఆంచుగుంచు పిలలు. మెత్తగాను, అందంగాఉండే మస్లిన్‌లు, గజ్జీ చాయ శాలు 100" X 30" సైజు. తగ్గింపుధర రు. 10 లు. రెండు కొలవలు రు. 18/— (పోస్టేజీతో) రెండు కొలవలుకొంటే కొత్త సంవత్సరం సూటింగ్ ఉచితము.

SATISH & CO. (D.M.),
Jamma Masjid, Delhi.

డ్రాయిలు: 3560, కింగ్సువే, సికింద్రాబాదు. వాల్తేరు, ఆర్. యస్.



REGISTERED USER OF THE TRADE MARK 'SANFORIZED'

కాయిర్ బోర్డు షోరూం

కాయిర్, కాయిర్ పొడక్టులకో బోర్డు అక్రెడిటెడ్ డీలర్స్ అయిన

హైదరాబాద్ కో-ఆపరేటివ్
సెంట్రల్ వీవింగ్ సొసైటీ లిమిటెడ్.,

5—8—655, స్టేషన్‌రోడ్డు, హైదరాబాద్.

ఆవరణలో 27-9-61 సా. 5 గం. కు

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్‌పోర్ట్ శాఖ మంత్రి

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

గారిచే ప్రారంభోత్సవము జరుపబడును.

ప్రేమాణికమైన నాణ్యతతో మీకు కావలసిన

కాయిర్ మ్యాట్‌లు, కాయిర్ యూరన్, కాయిర్ చాపలు,

మాటింగ్స్, రగ్గులు, కార్పెట్లు వగైరాలకు

మ్రొ షో రూమును, దానికి చేర్చిన సేల్స్ డిపోను సందర్శించండి.

మీరు బాగా

అలసి పోయారా?

అలసట పోగొట్టుటకు

వి నో-మా ల్ట్

అమోఘమైన టానిక

సూత్న ఉత్సాహానికి పుష్టికి



బెంగాల్ ఇమ్యూనిటీ

B JBI/VM/ 59

హైదరాబాద్ జిల్లా జనసంఘం పార్టీ

అంతనగరాలనుంచి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలన్నింటికి పోటీ చేయడానికి నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 24:— వచ్చే జూలైలో ఎన్నికలలో అసెంబ్లీ హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల నుంచి లోక్‌సభ్యత్వానికి, హైదరాబాద్ జిల్లా పరిషత్ ఎన్నికలలో పోటీచేయాలని నిర్ణయించింది.

డాక్టర్ గ. ల. భార్గవ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా జనసంఘం పరిషత్ ఎన్నికల కమిటీ చేసిన ఈ నిర్ణయాన్ని హైకోర్టుకు సమర్పించింది.

1,50,000 రూపాయల వరకు ఎన్నికల నిధిని సేకరించడానికి ఒక ఉపసంఘం రూపొందించబడింది.

శ్రీ జి. సంజీవరెడ్డిపై కేసుల ఉపసంహరణ

రాష్ట్రపతి నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 24:— ఎ. ఐ. సి. సి. పూర్వ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఆయనపై నమోదు చేయబడిన ఈ కేసులు శుక్రవారం ఆదిలాబాద్ సెషన్స్ జడ్జి వద్ద విచారణలో వున్నాయి.

సత్యాగ్రహం, దోపిడీ, గృహదహనం, అతిక్రమణ, దొమ్మీ వంటి నేరాలు ఆయనపై ఆరోపించబడినాయి.

ఇంతకుముందు ఈరుసంవత్సరాలలో ప్రభుత్వం శ్రీ సంజీవరెడ్డిపై ఉన్న కేసులను రద్దు చేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ జి. సంజీవరెడ్డిపిర్యాదు మేరకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. వి. రామస్వామి పెద్దన్న నిర్మాణకర్తగా ఉంచి కాంగ్రెసు అభ్యర్థుల కోసం ఖద్దరు బట్టలు కుట్టించి పంపిణీ చేసినట్లు ఆరోపించబడింది.

ప్రాసిక్యూషన్ సహాయార్థం ఏర్పడిన సంఘానికి చందాలు కొందరికై కేసులను రద్దు చేయడానికి ఒక ఉపసంఘం రూపొంద

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సహకార పౌరసంబంధముల శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార పౌర సంబంధములశాఖలో యీ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకై 1961 అక్టోబరు 10 వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఈ ఉద్యోగాల తాత్కాలిక స్కేలు రూ. 90—4—110—5—150—7½—180. మామూలు భత్యాలు అదనం.

1. ట్రాన్స్‌లేటర్—కం—హిందీ ఆఫీసరు :—(ఒక ఖాళీ)

అర్హతలు :

1. ఏదైనా పరిగణింపబడిన విశ్వవిద్యాలయం నుండి హిందీ ప్రత్యేక విషయంగా తీసుకుని బి. ఏ. డిగ్రీ పొందియుండాలి. లేదా దానితో సమానమైన మరేదైనా విద్యార్హతను కలిగి ఉండాలి.
2. ఇంగ్లీషునుండి హిందీలోనికి, హిందీ నుండి ఇంగ్లీషులోనికి అనువాదం చేయడంలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
3. అభ్యర్థుల వయస్సు 1—7—1961 నాటికి 25 సంవత్సరాలలోపు ఉండాలి.

2. స్టెనో గ్రాఫర్ (ఇంగ్లీషు)—(ఒక ఖాళీ)

అర్హతలు :

1. యు.సి. యు.ల్. పి. లేక దానిలో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.
2. షార్ట్‌హ్యాండ్, టైప్‌రైటింగ్, షార్ట్‌హాండ్ (ఇంగ్లీషు) రెంటిలోను హయ్యర్ గ్రేడులో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.
3. వయస్సు 1—7—1961 నాటికి 25 సంవత్సరాలకు లోపు ఉండాలి.

3. ఫిల్మ్ ఇన్‌స్పెక్టరేట్ : (రెండు ఖాళీలు)

అర్హతలు :

1. హెచ్. యస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానితో సమానమైన పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.
2. ఆడియో—విజువల్ పనిలో రెండేండ్లు అనుభవం పొంది ఉండాలి.
3. వయస్సు 1—7—1961 నాటికి 30 సంవత్సరాలకు లోపు ఉండాలి.

2. ప్రభుత్వోద్యోగులు, ఉన్నతమైన అర్హతలు గల వ్యక్తుల విషయంలో వయఃపరిమితి నిబంధనలు సడలింపబడుతాయి. నిమ్నజాతులు, నిమ్నతెగలు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల విషయంలో గరిష్ట వయఃపరిమితి మరో 5 సంవత్సరాల వరకు సడలింపబడుతుంది.

3. ఈ ఉద్యోగాలు శాయిత్వానికి అయినప్పటికీ నియామకాలు మాత్రం మొదట్లో తాత్కాలిక ప్రాతిపదికపై జరుగుతాయి.

4. ట్రాన్స్‌లేటరు—కం—హిందీ రీడరు, స్టెనో గ్రాఫర్ (ఇంగ్లీషు) ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వెనుకబడిన తరగతి వారికై ప్రత్యేకించబడ్డాయి. ఫిల్మ్ ఇన్‌స్పెక్షన్ ఉద్యోగాలు, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వెనుకబడిన తరగతుల వారికొరకు ప్రత్యేకించబడినవి. వెనుకబడిన తరగతులకు చెందని అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును. అయితే వెనుకబడిన తరగతులనుండి తగిన అభ్యర్థులు, లభించిన పక్షంలోనే తాత్కాలిక ప్రాతిపదికపై నియమించడానికై వారి దరఖాస్తులు పరిశీలించబడతాయి.

5. అభ్యర్థులు తమ దరఖాస్తులలో యీ క్రింది విషయాలను స్పష్టపరచాలి :—

(ఎ) అభ్యర్థి పూర్తి పేరు (విడి అక్షరాలలో)
(బి) ప్రస్తుత చిరునామా, శాశ్వత చిరునామా
(సి) వయస్సు, పుట్టిన తేదీ.
(డి) యోగ్యతల వివరాలు.
(ఇ) అనుభవం.
(ఈ) వయస్సు, యోగ్యతలు, అనుభవాలను ధృవపరిచే పత్రాలను జతపరచి యీ క్రింద సంతకం చేసిన వారికి పంపాలి. ఉద్యోగం చేస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ కార్యాలయాల ద్వారా పంపాలి.

6. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతోనే ఇంటర్వ్యూకు హాజరుకావలసి ఉంటుంది. ఎన్నిక అయిన అభ్యర్థులు తమ స్వంతఖర్చుతోనే ఉద్యోగంలో చేరాలి.

నరేంద్ర బూధర్, ఐ.ఏ.యస్.
డైరెక్టర్,
సహకార పౌరసంబంధములశాఖ, హైదరాబాద్

రేడియో

గురువారం, సెప్టెంబర్ 28
శక 1883 ఆశ్వయుజ 6

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—45 సంగీత శిక్షణ, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 సంగీత పరిచయ కార్యక్రమము, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 విద్యార్థుల పాఠశాలలకు (మ్యూజ్), 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీ సంపాక్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 పురాతన శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 కలస్—షేర్, 7—30 కార్మికులకు వేదిక: పశ్చిమ గోదావరి జిల్లాలోని సాంఘిక వ్యవహారాల పరిశీలన రూపకము, 8—40 వీణా సంగీతం, 8—45 షేక్ దావూద్: లిప్సా, 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిల భారత సాహిత్య కార్యక్రమము సమకాలీన సాహిత్యము, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 49.02 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఏ ఎకై, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 వీణ: విలయవిద్వాంసుడు, 1—00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 2—00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 అం. వా., 9—15 లలిత్ సంగీత్: ఆకాశవాణి రికార్డులు, 10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ కేంద్రం - బి 211.3 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 కుంకులగుంట సైదుల్‌సాహెబ్: నాదస్వరం, 7—45 సంగీత శిక్షణ, 8—00 అం వా., 8—15 హిం. వా. 8—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలకు, 12—10 వీణ: నిలయ విద్వాంసుడు, 1—00 కుంకులగుంట సైదుల్ సాహెబ్: నాదస్వరం, 1—30 విశ్వవిద్యాలయాలకు, 1—50 తె. వా., 2—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 ప్రకటింపబడును, 8—40 సంగీత మాధురి, 9—00 ఆం. వా., 9—15 ఫిల్మ్ సంగీతం, 10—00 ఆకాశభారతి సారస్వత కార్యక్రమము ప్రముఖుల సాహిత్యము: (హైదరాబాద్‌నుండి రిలే) 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యసంగీత్, 7—30 కె. సైదేపా, కె. వత్సల కార్యక్రమము, 8—00 మధురగీతం, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి, 1—30 గ్రామసంజని, 1—50 గీత సాయంత్రం: 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం 5—30 ఎస్. నారాయణస్వామి పిళ్ళై నాదస్వరం, 6—15 గ్రామస్థులకు (తమిళము), 7—30 చెన్నై కచ్చేరీ, 8—10 గీతసంజని, 8—40 వాద్య సంగీతం, 8—45 సంగీతమాల, 9—00 వసంతా రాఘవేంద్ర్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మదురై - బి 211.3 మీ

ఉదయం: 7—15 సంగీత సంజని, 8—15 ప్రసారసమాప్తి. మధ్యాహ్నం 1—00 కదంబం, 1—40 గీతసంజని, 2—00 మధుర గీతం, 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—20 మీనాక్షి రామకృష్ణన్, 7—15 వీణ, క్లారినెట్: నిలయవిద్వాంసులు, 7—45 రాగం, తానం, పల్లవి ఎమ్. ఎ. కల్యాణకృష్ణ భాగవతర్: వీణ పాల్వాట్ కె. కుంజుమణి: మృదంగం రాగం: సింహేంద్రమధ్యమం, 8—30 శ్రోతలు కోరినపాటలు, 9—25 వాద్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

తాడేపల్లిగూడెంలో ఫారాలుకొరత

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 23:— నువ్వారు రెండు మాసాలనుంచి పెట్రోల్‌గా ఫారాలు, రిజిస్టర్లు తిరుగురశీదు పారములు స్థానిక పోస్టాఫీసులో దొరకటంలేదు. ప్రభుత్వ, ప్రభుత్వేతర పారములు నువ్వారు ఒక సంవత్సరంనుంచి స్థానిక సబ్ పోస్టాఫీసులో దొరకడంలేదు (మ. వి)

కాంగ్రెసు అభ్యర్థులను బలపర్చేదేలేదు

శ్రీ రంగా స్పష్టీకరణ

మద్రాసు, సెప్టెంబరు 23:— మద్రాసు విధానసభకు జరుగనున్న ఉప ఎన్నికలలో తమ పార్టీ ఏ అభ్యర్థిని బలపర్చదలచలేదని శ్రీ రంగా స్పష్టీకరించారు. కొన్ని రాష్ట్రాలలోనైతే రాజకీయ పార్టీలలో కాంగ్రెసుయేతర శక్తులు ఐక్యమవుతున్నాయని, ఇలాంటి ఐక్యత ఇక్కడ కూడా ఏర్పడుతుందని ఆశించినట్లు శ్రీ రంగా చెప్పారు.

స్వర్గీయ కళా వెంకట్రావు భవనం

రాజోలు, సెప్టెంబర్ 23:— 'శ్రీ కళావేంకట్రావు భవనం' పేరుతో కాకినాడలో ఫిల్మ్ కాంగ్రెస్ కార్యాలయానికి నిర్మించే భవనపు పని యిప్పటికి ఒక రూపం పొందింది. రెండంతస్తులతో కట్టబడుతున్న యీ భవనం క్రింది భాగం యిప్పటికే పూర్తి అయింది. రెండవ అంతస్తు పని ప్రారంభం కావలసి ఉంది.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఆయా ప్రాంతపు సహచరుల సహకారంతో వితరణాలు సేకరించేకార్యక్రమంలో నిమగ్నులై వున్నారు. ఆన్ని ప్రాంతాలలోనూ వుత్సాహ పూరితంగా పెక్కుమంది తోడ్పడుతున్నారు. ఈ సంవత్సరాంతానికల్లా దీనికి సంబంధించిన పనులు పూర్తికావలెనన్న పట్టుదలతో శ్రీ రామలింగరాజు నిర్విరామంగా పర్యటిస్తున్నారు. దానికి తగిన ప్రోత్సాహం లభిస్తున్నట్లు కారుణ్యంత అనుకొన్న వ్యవధిలోనే పని పూర్తి కాగలదన్న దృఢవిశ్వాసం యీర్పడిపోవుచ్చిది. (నవంబర్ 1వ తేదీన జరిపించాలని శ్రీ రామలింగరాజు తల పోస్తున్నారు.

భవన నిర్మాణం త్వరితగతిని పూర్తి అయేందుకు తోడ్పడాలని శ్రీ రుద్రరాజు రామలింగరాజు విజ్ఞప్తి చేసున్నారు.

మల్కిపురం పంచాయితీ ఎన్నికలు

కమ్యూనిస్టుల పరాజయం

రాజోలు, సెప్టెంబరు 22:— రాజోలు తాలూకా మల్కిపురం గ్రామ పంచాయితీ అధ్యక్షురాలుగా శ్రీ గుబ్బల సత్యనారాయణమూర్తి యీ క్రింది విధంగా యెన్నికయ్యారు.

'రక్తదాత' శ్రీ యస్. వి. నరసింహారావు 41 పర్యాయం నెల్లూరు బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు ప్రెస్‌క్లబ్ వారు 21 వ 'రక్తదాత'ను సన్మానించారు. 'గోకుల బృందావనం' పాటలలో జరిగిన నాటి సన్మానోత్సవానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కుండి విశ్వనాథం అధ్యక్షత వహించారు. రక్తదాన ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన శ్రీ నరసింహారావు త్యాగం మహోన్నతమైనదనీ, ఆలాంటి త్యాగమూర్తులు లోకంలో ఎంతమంది మాత్రమేమని సభాధ్యక్షులు అన్నారు. ''మండాకిని'' ఏ ప్రక సంపాదకులు మరుపూరు కోదండరామిరెడ్డిగారు, ఇట్టి మహోపకారమును 'రక్తదాత' నెల్లూరు మండలీయులు గావడం మన అదృష్టమన్నారు. దానమే పరమావధి, మానవసేవయే మాధవసేవ లక్ష్యంగా పెట్టుకున్న శ్రీ నరసింహారావు ఉదార్శాన్ని యువకులుఅనుసరించాలని విజ్ఞప్తిచేశారు.

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బరెడ్డి వాల్ న్యూస్ మేగజైన్ 'వసంతోత్సవ' సంపాదకులు శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం శ్రీ నరసింహారావు సేవాత్యాగాలను ప్రశంసించారు.

'రక్తదాత' శ్రీ నరసింహారావుగారు సన్మానానికి కృతజ్ఞతా తెలియజేశారు.

నెల్లూరు ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ యస్. గోపాలకృష్ణయ్య ఎందరో కవులుగా బేకారు. శ్రీ నరసింహారావు గొప్పదాతగా నెల్లూరు ప్రెస్ క్లబ్‌కు ఎల్లాగోరవించు జేశారు.

జనసంఘ్ కార్యవర్గి ఆంధ్ర పర్యటన కార్యక్రమం

విజయవాడ, సెప్టెంబరు 26:— అఖిలభారత జనసంఘ్ ప్రధానకార్యదర్శి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆంధ్ర ప్రాంతానికి అక్టోబర్ 5 నుండి 12 వరకూ పర్యటించనున్నారు. విశాఖ పట్నం, అనకాపల్లి 6, కాకినాడ 7 ఉదయం, రాజమండ్రి 7 సాయంత్రం, విజయవాడ 8, కావలి 9, గుంటూరు 10, హైదరాబాద్ 11, వరంగల్ 12,—వరంగల్ నుండి ఢిల్లీకి వెడతారు.

ఆంధ్రజనసంఘపార్టీ ఎన్నికలనుకి ముందే కార్యకర్తలను సంఘటితపర్చడానికి నిర్ణయించిందనీ, అక్టోబర్, నవంబర్ లలో బిల్లలతో శిక్షణశిబిరాలు నిర్వహిస్తారనీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి వ్రాస్తున్నారు. అవసరాల రామారావు, జూపూడియజ్ఞనారాయణ, డి. సూర్యప్రకాశ్‌రెడ్డి, గోపాలరావుథకూర్ ఎన్నికల నిధి మనులకు అక్టోబర్ సంబంధంలో రాష్ట్రంలో పర్యటిస్తారు.

దివిసీమలో బంజర్ల పంపిణీకై విజ్ఞప్తి

అవనిగడ్డ, సెప్టెంబర్ 25:— దివిసీమలో బంజరు భూములకు ఎసిమిదేండ్ల ఎకరం వరకూ పట్టాలు ఇచ్చారు. ఇంకా వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వవలసి ఉన్నదని దివి తాలూకా కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ పత్తి హనుమంతరావు వ్రాస్తున్నారు. ఇటీవల బంజర్ల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను పునరాలోచించడం అవసరం. కృష్ణా బ్యారేజీ క్రింద బంజర్లను వేలం చేయాలన్న ఉత్తర్వులను రద్దుచేయాలి. 6—5—61 తరిమిలో ఇచ్చిన పట్టాలు చెల్లనివే ఉత్తర్వులను కూడా రద్దుచేయాలని వెంటనే బంజర్లను పంచే ఏర్పాట్లుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

తెనాలి శ్రీ వానవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నత్తం కమిటీ వ్యవహారం

తెనాలి, సెప్టెంబర్ 25:— తెనాలి శ్రీ వానవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నత్తం కమిటీ పనిచేయడాన్ని విలుపుచేస్తూ ఇటీవల హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి ఉత్తర్వులిచ్చారు.

తెనాలి సబార్డినేట్ జడ్జి కోర్టు ఉత్తర్వులపై శ్రీ ఎమ్. రామసుబ్బయ్య హైకోర్టులో రివిజన్ పిటీషన్ దాఖలుచేశారు. దానిపూర్వ హైకోర్టు న్యాయమూర్తి సై ఉత్తర్వులిచ్చారు. (మ. వి)

సభలు - సమావేశాలు

శ్రీ నెలినంద్ల వాసుమంతరాయ గ్రంథాలయ రజతోత్సవ సభలు ఏ రోజు వాడలో డిసెంబర్ తెదిన ప్రారంభమై ఆంధ్రప్రదేశ్‌లోని నాటక సమాజములు నాటు, నాటిగా ప్రదర్శన పోటీలో పాల్గొని నాటక కళాభివృద్ధికి తోడ్పడు చేయగలవని అభిప్రాయ యిచ్చారనీ, ధరఖాస్తు ఫారములు 30—9—61తేదీ లోపుగా కార్యదర్శి పేర పంపవలెనని వివరములకు, వాచ్యదర్శి, ఎజయవాడ—3కు వ్రాయాలని వ్రాస్తున్నారు.

యేనుగులకోసు మురుగు నివారణకు విజ్ఞప్తి

కంకిపాడు, సెప్టెంబర్ 25:— కంకిపాడులో శ్రీ చెన్నుపాటి రామకోటయ్య అధ్యక్షతన యేనుగులకోసు మురుగు నివారణ కై తు మహాజనసభ 22 వ జరిగింది. శ్రీ గుత్తా రాజారావు సభను ప్రారంభించారు. యేనుగుల కోసు మురుగు నివారణకు అధ్యక్షుల చర్యను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతూ తీర్మానం చేశారు. శ్రీ గొంది రాజబాబ్జీ అధ్యక్షులుగా, శ్రీ పి. వెంకటేశ్వరరావు కార్యదర్శిగా ఈ సమస్య విషయంలో ఉద్యమించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

తుపిలిచెరువుకు నీరు సరఫరా యివ్వాలి

విజ్ఞప్తి

గూడూరు, సెప్టెంబరు 21 :— తుపిలిచెరువు సరఫరా కాలువను నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. ఎఫ్.హాక్ సందర్శించారు. తుపిలి చెరువుకు నీరు సరఫరా చేయాలని జిల్లాపరిషత్తు వైస్‌చైర్మన్ శ్రీ ఎస్.చంద్రశేఖరరెడ్డి కోరారు.

ప్రస్తుత సప్లయి కాలువ సమీపాన హెడ్ స్లూయిస్ నిర్మాణానికి ఉద్దేశించిన రు35000 భర్తయే ఏకకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అధికారులవల్ల తెలుస్తున్నది.

యాదవ హాస్టల్ ప్రారంభోత్సవం

గుంటూరు, సెప్టెంబరు 13:— కమ్యూనల్ జి. ఓ.ను, అమలు జరపాలి, లేదా రద్దుచేయాలి. ఆపివేయుటకు అన్నమాట నిరంకుశ ధోరణిని వెల్లడిస్తుంది. అక్టోబరు 2 వ తేదీనుండి 9 వరకు దీని విషయమై నిరసన వారం జరుపవలెను అని వ్యవస్థాపక్ పార్టీ నాయకుడు రాష్ట్ర వెనుకబడ్డ జాతుల సంఘ అధ్యక్షులు అయిన శ్రీ గొంతులన్నన మొన్న యిచ్చట యాదవ హాస్టలుకు ప్రారంభోత్సవంచేస్తూ సభలో విమర్శించారు. సభకు శ్రీ గద్దంవల్లయ్య అధ్యక్షత వహించారు. శ్రీ బాదినేని సత్యనారాయణ తమ గ్రుహాన్ని స్టూడెంట్లుగా వాడుకొనుటకు యిచ్చారు. (శ్రీయుతులు బాదినేని బ్రహ్మయ్య, నాన్నారు జె. బి. యస్. రావు, సైనం శ్రీరాములు ఏవీ. వెంకట సుబ్బారావు, పి. రాబర్ట్స్, బి. కోండయ్య, సంపతి కోటయ్య సభలో పాల్గొన్నారు. శ్రీ పాశం వెంకటేశ్వర్లుకు "సర్దార్" అనే నవలను వీరమాంకు, వాచ్యదర్శి, ఎజయవాడ—3కు వ్రాయాలని వ్రాస్తున్నారు.

విజయవాడలో రామానుజ ఉపన్యాసాలు ఇచ్చిన హరి హానుమన్నాతి గారికి 22 పవలేని సన్మానం జరిగింది.

"రక్త దాతకు" నెల్లూరులో సన్మానం

నెల్లూరు, సెప్టెంబరు 25:— 'రక్తదాత' శ్రీ యస్. వి. నరసింహారావు 41 పర్యాయం నెల్లూరు బ్లడ్ బ్యాంకులో రక్తదానం జేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు ప్రెస్‌క్లబ్ వారు 21 వ 'రక్తదాత'ను సన్మానించారు. 'గోకుల బృందావనం' పాటలలో జరిగిన నాటి సన్మానోత్సవానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కుండి విశ్వనాథం అధ్యక్షత వహించారు. రక్తదాన ఉద్యమానికి జీవితాన్ని అంకితం జేసిన శ్రీ నరసింహారావు త్యాగం మహోన్నతమైనదనీ, ఆలాంటి త్యాగమూర్తులు లోకంలో ఎంతమంది మాత్రమేమని సభాధ్యక్షులు అన్నారు. ''మండాకిని'' ఏ ప్రక సంపాదకులు మరుపూరు కోదండరామిరెడ్డిగారు, ఇట్టి మహోపకారమును 'రక్తదాత' నెల్లూరు మండలీయులు గావడం మన అదృష్టమన్నారు. దానమే పరమావధి, మానవసేవయే మాధవసేవ లక్ష్యంగా పెట్టుకున్న శ్రీ నరసింహారావు ఉదార్శాన్ని యువకులుఅనుసరించాలని విజ్ఞప్తిచేశారు.

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బరెడ్డి వాల్ న్యూస్ మేగజైన్ 'వసంతోత్సవ' సంపాదకులు శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం శ్రీ నరసింహారావు సేవాత్యాగాలను ప్రశంసించారు.

'రక్తదాత' శ్రీ నరసింహారావుగారు సన్మానానికి కృతజ్ఞతా తెలియజేశారు.

నెల్లూరు ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ యస్. గోపాలకృష్ణయ్య ఎందరో కవులుగా బేకారు. శ్రీ నరసింహారావు గొప్పదాతగా నెల్లూరు ప్రెస్ క్లబ్‌కు ఎల్లాగోరవించు జేశారు.

రైతులకు సౌకర్యాలు

విశాఖ కలెక్టర్ వివరణ

యలమంచిలి, సెప్టెంబరు 21:— ఇకలంలో రైతుల అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం మొన్న యిక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు. అధికారుల్ని, రైతులు హాజరైనారు. సభను జిల్లా పరిషత్తు చేర్మన్ శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు ప్రారంభించారు.

బాపులు సంబంధాటికి 1961 డిసెంబరు నెల్లూరు వరకు విశాఖజిల్లాకు కోటి రూపాయలనూ, 1962 సంవత్సరానికి ముందాలు యివ్వడానికి ఒక కోటి రూపాయలనూ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీ పి. వి. రత్నం చెప్పారు. ఆ రుణాలు భూమి తనఖా బ్యాంకుల ద్వారా త్వరితంగా అందజేసే ఏర్పాటు జరుగుతుందన్నారు.

భూమి తనఖా బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. నరసింహమూర్తి అప్పులు యిచ్చే విధానాన్ని వివరించారు.

ఏజెన్సీలో 'పటేల్'కు జీతం సాలుకు 12 న. పై

భద్రాచలం, సెప్టెంబరు 21:— ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగ ఏకీకరణ సంఘాధ్యక్షులు కె. ఎం. ఉన్నికృష్ణన్‌గారి భద్రాచలం తాలూకా గ్రామోద్యోగ సంఘ అధ్యక్షులు శ్రీ గంగుల నర్సయ్య విజ్ఞప్తిసమర్పించుకొన్నారు.

గ్రామోద్యోగుల జీతములు ఆభివృద్ధి పరచవలసిందిగా 1958 వ సంవత్సరంలో ప్రభుత్వం ఒజ్జాపించినా, యింతవరకు ఆని మార్చబడలేదనీ జీతనుబహుమార్చవలసిందనీ కోరడమైనది.

గ్రామోద్యోగులషరిస్థితులలోవేజన్స్ ప్రాంతములకు వ్యత్యాసమున్నదనియు ఏజన్సీ ప్రాంతములోవున్న 300మంది 'పటేలు'లలో 62 మంది మాత్రం 12 వ తరగతి వరకు చదువుకున్నవారనియు, మిగతా 238 మంది 7 వ తరగతి వరకు చదువుకున్నవారనియు, వీరికి 38—50లు వరకు సాలు జీతమని కూడా యీ విజ్ఞప్తిలో చెప్పబడినది.

రొంపేరు భూముల ముంపు

చీరాల, సెప్టెంబరు 21:— గత 10 రోజులుగా వరదతోముంచిగి ఉన్న రొంపేరు భూములలోని నాలుగు వేల యకరాల లోని వాల్కన్నీ పూర్తిగా క్రుళ్ళిపోయినవి. ఇప్పుడు ఆభూములపై నాటుకు సిద్ధంచేయబడిన భూములన్నీ ఉన్నవి. పేదరైతులు అనేకమంది నిరీతంగా నష్టపడుట జరిగిందని రొంపేరు ఖరీదేషన్ డెవలప్‌మెంటు కమిటీ కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకట్యార్గులుగారు వ్రాస్తున్నారు.

శ్రీకాకుళంజిల్లాలో కరువు పరిస్థితిపై విజ్ఞప్తి

శ్రీకాకుళం, సెప్టెంబరు 21:— శ్రీయుతులు గౌతులచ్చన్న, కె. హరికృష్ణ చౌదరి, టి. సత్యనారాయణ, సి. హెచ్. సత్యనారాయణగార్లు, జిల్లా స్వతంత్రపార్టీ సభ్యులతో కలిసుకొని, చిల్లాలోని కరువు పరిస్థితిని గురించి చర్చించారు. అల్పాదాయంవారికి గృహనిర్మాణ సౌకర్యములు, మైనరు ఇరిగేషన్ విషయములు కూడ చర్చించారు. పెక్కుచోట్ల అగ్నిబాధితుల సహాయ విషయంకూడ శ్రీ అచ్చన్న చర్చించారు.

తుపాకు వేయనలసిన సహాయము వేయగల పనియు, ఎటాహిత కార్యార్థం వేయబడుచున్న ప్రదర్శన విషయములతో తమకు తోడ్పడమని కలెక్టర్‌గారు వారిని కోరారు.

శ్రీకాకుళం జిల్లా స్వతంత్రపార్టీ సమావేశం సెప్టెంబరు 14వ జరిగినది. ఉద్దానసింగ్ నగరే నిర్వహించమును గర్హించారు. ఎన్నికల అభ్యర్థులనిర్ణయం కాలం తమ జిల్లాకు నెలాఖరువరకు పొడిగించవలసినదని కోరారు. శ్రీ టి. సత్యనారాయణగారిని కార్యదర్శిగా నియమించిన విషయం ఆమోదించబడింది.

పట్టణ కమిటీల ఎన్నికలవాయిదాపై విమర్శ

మహబూబాబాద్, సెప్టెంబర్ 25:— తెలంగాణాలో పట్టణ కమిటీల ఎన్నికలను వాయిదా వేయడాన్ని శ్రీ రావి నారాయణరెడ్డి విమర్శించారు.

ఈనెల 22 వ ఇక్కడకువచ్చినప్పుడు పరంగత్ జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకూ, రెండు పార్లమెంటరీ సీట్లకు కమ్యూనిస్టులు పోటీ చేయాలని ప్రస్తుతం భావిస్తున్నారని శ్రీ నారాయణరెడ్డి చెప్పారు.

గుంటూరుకు కేరళ దంత వైద్యురాలు రాక

గుంటూరు, సెప్టెంబర్ 25— తరుచు పళ్లను పరీక్ష చేయించి, కనీస ఏడాదికి ఒకసారైనా బాగుపరిచే ఏర్పాటు అవసర మని కేరళ దంతవైద్యురాలు కుమారి రోశమ్మ జార్జి అన్నారు.

గుంటూరులో ఉండగా ఆంధ్ర క్రైస్తవ కాలేజి, హిందూ కాలేజి స్టూడెంట్లు తాలూకు 200 విద్యార్థులకు చికిత్స చేశారు. అవసర మైనట్లు చేయడానికి ప్రజలు ముందుకువచ్చే పక్షంలోగుంటూరులో దంతవైద్యచికిత్సాశిబిరం నిర్వహించ తలిచామని రోశమ్మజార్జి చెప్పారు.

పశ్చిమ గోదావరి హెడ్‌మాస్టర్ల సంఘం

విడదవోలు, సెప్టెంబరు 25 :— పశ్చిమ గోదావరిజిల్లా హెడ్‌మాస్టర్ల సంఘ వార్షికసభ నిడదవోలు శ్రీ యు. ఫణీ భానోజీ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ పి. కనకభూషణం నివేదికను చదివారు. అందుకు హెడ్‌మాస్టర్లను గెజిటెడ్ ఆఫీసర్లుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ కె. పుల్లయ్య అధ్యక్షులుగా, శ్రీ కె. రంగా వారి ఉపాధ్యక్షులుగా, శ్రీ పి. కనకభూషణం కార్యదర్శిగా ఎన్నికైనారు.

యునెసెకో ప్రాజెక్టు 'రీసింగ్ మెటీరియల్స్ ప్రొడక్షన్' 1961—62

గ్రామీణ ప్రాథమికవిద్యారంగంలో—పబ్లిషర్సు అసోసియేషనోవారి పాత్ర, పిల్లలతో సంబంధబాంధవ్యములు—ప్రయోగములు (కాపీ కైట్, బిజిల్, వర్క్‌షాప్) పిల్లలసంబంధమైన అంశము—జనరల్ పబ్లిషింగ్, స్పెషలైజ్డ్ పబ్లిషింగ్—పబ్లిషింగు రాష్ట్రఅకౌంటెన్సీ—పబ్లిసిటీ పద్ధతులు—సంపాదన వివరములు—మొదలైన విషయాలనుగురించి విదేశాలలో చేర్చుకొనే నిమిత్తం బ్రిటిష్ కౌన్సిల్ సంస్థవారిచే ఏర్పాటుచేయబడిన ట్రైనింగ్ కోర్సుకు పంపవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి సిఫారసు చేసింది.

కనీస అర్హతలు : అభ్యర్థులు కనీసం బాచులర్స్ డిగ్రీకలిగి వుండి, బాధ్యతగల పదవిలో అయిదేండ్లు ఆనుభవం పొందివుండవలెను. లేదా సెకండ్ ఎయిడ్‌వెసెన్ వల్లి కేషన్సు ఇన్‌చార్జిలోవుండే పుండవలెను. పబ్లిషింగ్ సంబంధించిన దిగువవిభాగములలో దేనిలోనైనా అభ్యర్థులు ప్రత్యేకత సాధించివుండవలెను. ఎడిటోరియల్ సెక్షన్—(ప్రొడక్షన్ సెక్షన్)—బుక్ అకౌంటింగు—బుక్ డిస్ట్రిబ్యూషన్, ప్రమోషన్ — పుస్తకములలో చిత్రీకరణ—సేవనల్ బుక్ సెంటర్సు సెక్షనల్ ఆర్గనైజేషను—లేదా వాటికిసమానమైనవి—మరియు ప్రొఫెషనల్ అసోసియేషనులు—పేపర్‌బాక్, బుక్సు తయారీ, ఉత

లోకల్ లైబ్రరీ అథారిటీకి విజయనగరం ప్రతినిధులు

విజయనగరం, సెప్టెంబర్ 25:— జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. కృష్ణారావు అధ్యక్షతన ఇక్కడ ఒకసమావేశం జరిగింది. లోకల్ లైబ్రరీ అథారిటీకి విజయనగరం ఎజ్యుకేషనల్ ఆఫీసరు శ్రీ పి. ఎస్. ఎస్. ధర్మారావు, శ్రీ విజ్జాభవం ఆఫీసరు గుర్రంలంగా ఎన్నికైనారు.

బొంబాయి గం 2-30 రేట్లు

బొంబాయి, సెప్టెంబరు 26:—

తాతా స్టీల్ ఆర్డినరీ —	రు. 143.75
ఇండియన్ బ్రదర్	రు. 24.40
వెండి బార్లు	రు. 206.60
ఆముదాలు (మార్చి)	రు. 158.25
వేరుశనగ (జనవరి)	రు. 204.50

సంగ్రహ ప్రకటనలు

నవరణ

మదనపల్లి మునిసిపాలిటీ

ఆంధ్రసభ 22—8—1961 తో ప్రకటించిన ప్రకటనలో 'నమూల మిరములు' శిక్షక క్రింద, వ్యవసాయమునకు మాత్రమే ఉపయోగింపబడు భూములు అనే ఉపశీర్షికలోని సాధారణ పనులకు పన్ను ఆర్డినెన్సవత్సరమునకు 50 న.పై. అని అచ్చు అయినది. ఇది 15 ప. పై. అని గమనింప ప్రార్థన.

ఆప్పులు

ఆధ్వాన్పు రు 300/— రు 600/— లేదా రు 1200/— తీసుకోండి. రెండు పంచవత్సరాలలోపుకు 50 న. పై. రు. 1— రు 2— వంతున తీర్చుకోవండి.

SUJATA (P) LTD., QUTAB ROAD, DELHI.

పుస్తకములు

మూర్తీస్ స్టాండర్డు గైడ్సు

1. మజీమాల

ఎస్. ఎస్. ఎల్. సి. తెలుగు మోడల్ పెన్స్ పేపర్లు ఆంధ్ర అండ్ వెంకటేశ్వర ప్రాంతములకు వేరు : రు. 0—80 న. పై.

ఆంధ్ర, వెంకటేశ్వర ప్రాంతములకు విడిగా

2. మూర్తీస్ స్టాండర్డు అడ్మిషన్ గైడు

1వ పారములో వేరుటకు రు. 1—50

3. మూర్తీస్ స్టాండర్డు గైడు

4 వ తరగతి వేరు : రు. 1—00

పోస్టుచోటు మూర్తి బ్రదర్సు, పుస్తకముల షాపు, తెనాలి. అని పుస్తకముల షాపులు.

చిట్ పెండరు నోటీసు

దక్షిణ జి. బి. కాలేజి, భీమవరం

ప్రిన్సిపాల్ క్వార్టరీల నిర్మాణము నిమిత్తం (1) కట్టడపు పనులకు (2) లేకు తలుపులు—కిటికీలు వగైరా సన్నపులకు సీల్డ్ పెండర్లు భీమవరం డజ్టిక్టు జి. బి. కాలేజి ప్రిన్సిపాలుచే 19—10—61 సా. 4 గం. వరకు కోరబడుతున్నది.

పని సుమారు విలువ 1వ అయిటం క్రింద సిమెంటు,ఉక్కు, కిరీదుమిసాలు(ఇనుకాలేజిచేపన్సలు చేయబడును) రు 25,000— 2వ అయిటం క్రింద రు 6000—

షరతుల వివరములు, పని అయిటముల పెడ్యూల్సు కాలేజి ఆఫీసు నుంచి ఆఫీసురోజులలో ఉ. 10 గం. నుంచి సా. 4గం. వరకు రు1— రెండు అయిటములలో ఒక్కొక్కదానికి చెల్లించి పొందవచ్చును.

ఇ. లక్ష్మీనాధరావు, ప్రిన్సిపాల్.

వేలం ప్రకటన

తెనుకు తాలూకా రేపంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మొంటలాంబ అమ్మవారి తాలూకు ఈ దిగువ భూమికోసి సన్యము మాత్రము ది. 30—9—61 శనివారం మధ్యాహ్నం గం1లకు రేపంగిగ్రామంలోని శ్రీ పోతురాజు దేవాలయము వద్ద పశ్చిమగోదావరిజిల్లా హిందూదేవాదాయశాఖ అసిస్టెంటు కమిషనరువారి సమక్షమున శ్రీ మొంటలాంబ అమ్మవారి దేవస్థాన ట్రస్టీవారిచే వేలం చేయబడును. షరతుల వివరములకు దేవస్థానం ట్రస్టీవారిని ఆఫీసుకాలములో కలుసుకొనవచ్చును.

ఆర్. యుఎ. నెం. 288/4 యు 1:65 ట్లు లోయ 1—15 వరి యు 0—50 —చెరకు. ఆర్.యుఎ.నెం.291/1 యు0:32ట్లు వరి., ఆర్.యుఎ. నెం291/2ఎ యు6:39ట్లులోయ 3.10 వరి, యు 1—70 చెరకు, యు 1.59 కుంది., ఆర్. యుఎ. నెం 293 యు 4—45వరి ఆర్. యుఎ. నం 291—3 యు 0.83 వరి.

డి. సుబ్బారావు (ట్రస్టీ)

పెండరు నోటీసు

ఏలేరు పంచాయతీ (తూ. గో. జిల్లా)

ఈ దిగువ సుదపరించిన పనికి ది 4-10-61 మధ్యాహ్నము 4 గం.ల వరకు పంచాయితీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని పేర్లు పెండర్లు తీసికొనబడి అదేరోజున 4½ గం.లకు హాజరైన పెండరుదారుల ఎదుట తెరువబడును. డిపాజిటులేని పెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములుఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

"పంచాయితీ తాలూకు సత్రపు బిల్డింగుకు స్పెషల్ రిపేర్సు చేయుట"

ఎస్టిమేటు. రూ. 3,500/—
డిపాజిటు. రూ. 175/—

కాటూరి నాగమల్లేశ్వరరావు, బి. ఏ., ఎక్జిక్యూటివు ఆఫీసరు.

నోటీసు

నెల్లూరు సబు కోర్టులో

ఓ. ఎస్. నం. 29/61.

బి. కేశవరాం లాలా — అప్పిలెంటు.

1. ఎన్. లాలాజి లాలా వగైరాలు : దెప్పెండెంట్సు (3) ఎన్. నకత్‌లాల్. (5) ఎన్. సోనాబాయి (6) చింతల్‌లాల్లు చెంగయ్య గార్లకు.

ఎ.కె. డి. ఎం. పి. ఫైల్ ఓ. ఎస్. 162/58. నెంబరున 21—7—60 తేదిన కోర్టువారు పాస్‌చేసిన జడ్జిమెంటు, డిక్రీని రద్దు చేయమని అప్పిలెంటు తరపున, అపీలు చేసినందుకు అపీలు నోటీసులకుగాను 13—10—61 వాయిదా వేసివున్నారు. గనుక యీ విషయం పబ్లికేషన్‌ద్వారా 3, 5,అండ్ 6 దెప్పెండెంట్లుకు తెలుపడమైనది.

ఇ. కోదండరామయ్య, అప్పిలెంటు అడ్వొకేటు.

గొప్ప వేలం అమ్మకం

బొంబాయి, సెంట్రల్ రైల్వే, స్టోర్సు కంట్రోలరు ఫర్నిచర్సును క్రింద, దిగువ సంతకముదారుచే, బహిరంగ వేలములో, దిగువ స్టోరులు, జనరల్ స్టోర్సుడిపో, మెట్టుగూడ, (సికిందరాబాద్) నందు 10—10—61 ఉ.10—30 గం.కు అమ్మబడును. అలువర్ డ్రమ్ములు,ఆయిల్ అండ్ గ్రీసు,ఖాళీ—40/45 గ్యాలనుల కెపాసిటి — పౌండ్ 2 వ క్వాసు 7000 టిన్నులు, కే. ఆయిల్ 18,000, డ్రై బ్యాటరీలు, ఖాళీసీసాలు, అగ్నిమాపకములు, రుబ్బులు, కత్తులు మొదలైనవి, కెరకు, టార్పిలైట్లు, బాల్ బేరింగులు, బ్రషులు, సేపు బుట్టలు, రబ్బరు స్క్రాప్, చిత్తుకాగితాలు, కట్టింగులు, ఆసిడ్ జాడీలు.

శంకర్ రామచంద్ర అండ్ బ్రదర్సు, 128 ఎం. జి. రోడ్డు, పూనా—1

Phone: 2508 Grams: 'Furnishers'

ప్రకటనలు

అయిలవరం పంచాయతీ

అయిలవరం పంచాయతీ కార్యాలయములో ది. 10—10—1961 తేది మధ్యాహ్నము 3 గంటలకు యీ దిగువ సామానులు సన్నయి చేయుటకుగాను సీలు వేసిన కవర్లలో పెండర్లు యీ దిగువ సంతకము చేసినవారిచేకాని వారిచే అనుమతించబడిన వారిచేకాని తీసుకొనబడును. కావున పెండరు దాఖలు చేయగోరువారు ముందుగా షెడ్యూలు ఫారము ఒక్కొక్కటి రు. 0—50 నయాపైసలు చెల్లించి పొందవలయును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును.

1. 1961—62 సం.నకు స్టేషనరీ సామానులు సన్నయి చేయుట.
చెల్లించవలసిన ధరావత్తు రు. 10—
2. 1961—62 సం.నకు ఫర్నిచర్ సామానులు సన్నయి చేయుట.
చెల్లించవలసిన ధరావత్తు రు. 15—
3. 1961—62 సం.నకు సిమెంటు తూములు సన్నయి చేయుట.
చెల్లించవలసిన ధరావత్తు రు. 15—

(సం.) మాచర్ల సీతారామయ్య, ప్రెసిడెంటు, అయిలవరం పంచాయతీ.

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బాంకింగ్ సిండికేట్ లిమిటెడ్

జమ్మలమడుగు.

ఈ దిగువ పేర్కొన్న సగలను, ఈ దిగువ పేర్కొన్నవారు కొదువపెట్టి మూడు సంవత్సరాలు నిండబోతున్నది. కొందరు వాటిమీద చెల్లించవలసిన వడ్డీకూడాబకాయిపెట్టిఉన్నారు. అందుచేత ఈ దిగువ పేర్కొన్న సగలను బాంకు ఆవరణంలో, అసలు, వడ్డీ చెల్లించని పక్షంలో 1961 అక్టోబరు 4 వ తేదీని వేలం వేయడం జరుగుతుంది. వేలంచేసే హక్కు బాంకుకు ఉన్నది. నోటీసు ఖర్చుకుండా వేలం రద్దు చేయువచ్చును కూడా.

జె. ఎల్. నం 261/58—23—10—56 రు. 60 లకు కొదువపెట్టినది
శేటు ఉలవల పెద్ద కొండారెడ్డి, రామిరెడ్డి కుమారులు, వ్యవసాయదారులు, చిడిపిరాళ్లదిన్నె, పాలూర్ పోస్టు. 1—1—60 వ తేదీనుంచి వడ్డీ బకాయి.

జె. ఎల్. నం. 319/58 రు. 100 లకు కొదువ పెట్టినది.
పి. వెంకటరామిరెడ్డి,చెంచిరెడ్డి కుమారుడు, భూస్వామి, చిడిపిరాళ్లదిన్నె, ఎస్. కొత్వాల్ వల్లి. 1—1—60 వ తేదీ నుంచి వడ్డీ బకాయి.

జె. ఎల్. నం. 5/59 రు. 100 లకు కొదువ పెట్టినది.
పి. పి. చెన్నారెడ్డి, ఫస్ట్ బి. ఏ. ఎన్‌సి., మైసూరు వెటెరినరీ కాలేజి, హెబ్బుర్, బెంగళూరు—6. 1—1—61 వ తేదీ నుంచి వడ్డీ బకాయి.

ఎన్. ఆర్. ఎన్. మునియన్, మానేజరు.

"ఉపనిషత్ సముచ్చయ" గ్రంథాన్ని ఆంధ్రీకరించిన శ్రీ పంపల లక్ష్మీనారాయణశాస్త్రికి ఇటీవల అనకాపల్లిలో విద్వత్కవి బిరుదును ఇచ్చారు.

లోపూడి సంపుటిన

మాజీపీడు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి వివరణ

మాజీపీడు, సెప్టెంబరు 19:— మాజీపీడు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అక్కినేని అచ్యుతరామయ్య లోపూడి సంఘటన సందర్భంగా చేసిన ప్రకటనలో ఇలాప్రస్తావించారు: "లోపూడి గ్రామానికి ఈనెల 15 వ వెళ్ళాను. 14 వ జరిగిన పంఘటనకు, బంజరు సాగుదారులకు ఎట్టి సంబంధంలేదు. ఈ తగాదా బంజరుభూమానులను పురస్కరించుకొని వచ్చినది కాదు. ఆగ్రామములో బంజరున్ను బీదలకుంపిస్తుండడానికి స్థానిక కాంగ్రెసువెద్దలు శాసన సభ్యునితో సంప్రదించి ఆరుమాసాలకిందనే ఏర్పాటు చేశారు. ఈవిషయంలో బంజరుదార్లకూ, కాంగ్రెసువెద్దలకూ ఎట్టితగాదాలు లేవు.

లోపూడి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి బలాన్ని చేకూర్చుకోవాలనే భావంతోనే ఇట్టి హింసాకాండకు పూనుకున్నట్లు విశదమగుచున్నది.

రానున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా సామాన్య ప్రజానీకాన్ని రెచ్చగొట్టి, తమ పార్టీ ప్రయోజనాన్ని సాధించడానికి కమ్యూనిస్టు పార్టీవారు చూస్తున్నారని భావించవలసివస్తున్నది. ప్రజలు, ప్రభుత్వం కమ్యూనిస్టుల విపరీత ధోరణిని గుర్తించి, శాంతి భద్రతల రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను."

జిల్లాపరిషత్‌లలో పనిచేసే తహసీల్దార్లు

గజెటెడ్ హోదా ఇస్తూ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఛాన్సెంబరు 26:— జిల్లాపరిషత్‌లలో డిప్యూటీ కార్యదర్శులుగా పనిచేస్తున్న తహసిల్దార్లకు గెజెటెడ్ హోదాను ఇస్తూ ప్రభుత్వం నిన్నరాత్రి ఒక ప్రకటన ప్రకటన చేసింది.

ప్రభుత్వం ఇటీవలనే తహసిల్దార్ ఉద్యోగాలను గెజెటెడ్ హోదాకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసిన విషయం అందరికీ విదితమే.

మంత్రుల పర్యటన. కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబరు 26 :— ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సెప్టెంబరు 27న కేతిరెడ్డిపల్లి వెళ్లి 28న రాజధానికి తిరిగివస్తారు. ఆయనతిరిగి అక్టోబరు 1న నల్గొండ వెళ్తారు.

సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీమతి మహమూదాబేగం ఈనెల 29న ఢిల్లీనుంచిహైదరాబాదు వస్తారు. 30వ తేదీన విజయవాడ వెళ్లారు. అక్టోబరు 1న తిరిగిరాజధానికి వస్తారు.

విద్యామంత్రి శ్రీ ఎన్.టి.ఎ.సుబ్బారావు అక్టోబరు 1న బయలుదేరి తెనాలి గ్రామాలు చూసుకుని మధురై వెళ్లి అక్టోబరు 12న హైదరాబాదు వస్తారు.

పారిశ్రామిక సహకార సంస్థల సమాఖ్య సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 26:— పారిశ్రామిక సహకార సంస్థల సమాఖ్య గోష్ఠి సెప్టెంబరు 29 న లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతన ఇక్కడ జరుగుతుంది. ఉత్పత్తి, అమ్మకాలు, ఆర్థిక సమస్యలు ఈ గోష్ఠిలో చర్చిస్తారు.

ఏజయవాడ సిద్ధార్థ కళాసమితి సభ్యసభ్య సమావేశం శ్రీ ఎన్. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. అక్టోబరు 1 వతేదీన శ్రీ ఎం. జి.సోమయాజి రచించిన 'నన్నుపెంచిన నాలుగు చేతులు' అనే నాటకం ప్రదర్శించాలని తీర్మానించారు.

చొకగా చిన్నకారులు తయారుచేసే పథకం

ఆర్థికమంత్రి తిరిగివచ్చిన తర్వాతనే నిర్ణయం

ఢిల్లీ, సెప్టెంబరు 26:— చొకగా చిన్నకారులు తయారు చేయటం ప్రభుత్వరంగంలో జరగాలా లేక ప్రైవేటు రంగానికి ఇవ్వాలా అనే విషయం ప్రస్తుతం విదేశాలలో ఉన్న ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాతనే నిర్ణయించబడుతుందని తెలుస్తున్నది.

ఈ చిన్నకారుల తయారీకి తాము ఇచ్చే విదేశీ మారక ద్రవ్యం మూడవ ప్రణాళికలోని ప్రాజెక్టులకు పెంచి ప్రభుత్వం ఇచ్చే సహాయంలో చేరదనీ, ఇది విడిగానే ఇవ్వబడుతుందని ఫ్రాన్సుకు చెందిన రేనాల్ట్ సంస్థ వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వ శాఖకు స్పష్టంగా చెప్పింది. ఆయిపవ్రటికీ తృతీయ ప్రణాళికకు నిర్ణయించే సహాయంలో ఇది చేరబోదని గట్టి హామీ తీసికోవాలని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది.

ఒకవేళ ఈ చిన్నకారుల ప్రాజెక్టుకు ఇచ్చే విదేశీ మారక ద్రవ్యం ప్రణాళికా సహకాలకు ఇచ్చే సహాయంలో చేర్చితే దీనిమూలంగా ప్రణాళికలోని మరొక ప్రాజెక్టుకు దేనికైనా ఇబ్బంది కలుగుతుందని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది.

ఈ చిన్నకారుల ప్రాజెక్టుకు ఇస్తామన్న విదేశీమారక ద్రవ్యం ప్రణాళికా సహకాలకు ఇచ్చే మొత్తంలో కలిసే పక్షంలో ఈ కారుల ప్రాజెక్టు అమలులోకి రాకపోవచ్చు.

లేక తృతీయ ప్రణాళికలో మొత్తం ఆటో మొబైల్ పరిశ్రమ అభివృద్ధికి కేటాయించిన రు 43 కోట్ల విదేశీమారక ద్రవ్యంతోనే వాణిజ్య పరిశ్రమలశాఖ ఈ చిన్నకారుల ప్రాజెక్టును కూడ అమలు చేసికోగలిగితే ఈ ప్రాజెక్టును ప్రారంభించటానికి ప్లానింగ్ కమిషన్‌కు ఎంతో అభ్యంతరం ఉండదు.

శ్రీశైలం ఎడమ కాలువ పునరుద్ధరణకు లక్ష్మన్న విరాళం

రాజమండ్రి, సెప్టెంబర్ 26:— పశ్చిమ గోదావరిజిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ గోపాలకృష్ణ, తూర్పు గోదావరి దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ భాస్కరరావు వరుసగా రు. 1,00,000, రు. 50,000 చెక్కులను తమ జిల్లాల విరాళంగా శ్రీ శ్రీశైలం దేవాలయ పునరుద్ధరణ కమిటీ కోశాధికారి శ్రీ పి. లక్ష్మయ్యకు సమర్పించారు. శ్రీ రామకృష్ణ సేవాసమితితో జరిగిన సభలో శ్రీయుతులు స్వామి నిర్వికల్పానంద, ఆర్. ఎస్. ప్రకాశశాస్త్రి, వి. యస్. శాస్త్రి, సి. గోపాలకృష్ణశాస్త్రి శ్రీశైలం ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు.

విశాఖ ఓడరేవులో కార్మికుల సమ్మె పరిసితి

హైదరాబాద్, సెప్టెంబరు 26:— గత శనివారంనుంచీ విశాఖపట్నం ఓడరేవులో వించిమెన్, స్టిగ్మన్, టిండాలు కొనసాగిస్తున్న సమ్మెమూలంగా ఐదుఓడలవరి స్తంభించిపోయినట్లు ఇక్కడికు సమాచారం వచ్చింది.

కొల్లూరులో శ్రీకృష్ణ ఆయుర్వేద వస్త్రాహ్వయజ్ఞం నవంబర్ 14 నుండి జరుపుటానికి శ్రీ చెరువు శంకరశాస్త్రి సన్నాహాలు చేస్తున్నారు.

విద్యార్థుల ప్రథము కర్తవ్యం చదువు

ప్రధాని నెహ్రూ సలహా

కాన్పూర్, సెప్టెంబరు 26:— ఈనాటి సమాజాన్ను ఎదుర్కొనటంకోసం భారతదేశానికి ప్రతి రంగంలోను శీలం, శక్తి యుక్తులుగలవారు కావాలని ప్రధాని నెహ్రూ విద్య ఇక్కడ విద్యార్థులసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

విద్యార్థులు శీలం, శక్తిసామర్థ్యాలు గలవారుగా తయారుకావాలని, అందుకోసం స్వయంశిక్షణ పొందాలని, ఒకదేశం సేరుప్రతిష్ఠలు ఆదేశ జన సంఖ్యనుబట్టి కాక ఆదేశంలోగల సుశిక్షితులైన, శక్తిసామర్థ్యాలుగల వారిమీద ఆధారపడి ఉంటాయని ప్రధాని చెప్పారు.

అక్టోబరు విస్తరణ పూర్తికానే కొనవిద్యార్థులకు ఇచ్చిన సలహాను ప్రధాని నెహ్రూ ఈ సందర్భంలో విద్యార్థులకు గుర్తుచేశారు.

మేము ఏమిచేయాలి? అని విద్యార్థులు కొనగా ప్రధానమంత్రి మీరు చేయవలసిన మొట్టమొదటి పని చదువుకోవటం, రెండవ పని చదువుకోవటం, మూడవ పని చదువుకోవటం అని ఆయన సలహా ఇచ్చారని తానుకూడ అదే సలహాను పునరుద్ఘాటిస్తున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు.

చదువుకోవటం అంటే ఒక వ్యక్తి తాను పని చేస్తున్న రంగంలో అన్ని వేర్పులు తెలుసుకొని అన్ని పనులకు సిద్ధంగా ఉండటమే అని ఆయన వ్యాఖ్యానించారు.

విద్యార్థి సంఘం అధ్యక్షుడు "పండిట్‌జీ, మేము ఏమిచేయాలో చెప్పండి" అని అంతకు ముందు ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఈ విషయం చెప్పారు.

ఇతరుల మతంపట్ల, భావాలపట్ల సహనం చూపటమే భారతీయ సంస్కృతికి మూలమని, యువకులు దానిని గుర్తించి అలవరచుకొంటే జాతీయ సమైక్యత సాధ్యమవుతుందని ప్రధాని ఉద్బోధించారు.

ఈశ్వర బొంబాయి నుంచి శ్రీ కృపలానీ సోకై

అక్టోబరు మొదటివారంలో ప్రకటన చేయనున్నట్లు వివరణ

బొంబాయి, సెప్టెంబరు 25: "లోకసభ స్థానానికి నేను పోటీ చేయటం జరిగిందే వాదోవాదాలకు గురిఅయి ఉన్న ఉత్తర బొంబాయి నియోజక వర్గంనుంచే పోటీ చేస్తాను" అని ఆచార్య కృపలానీ నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ కృపలానీ మూడురోజుల పర్యటన మీదనిన్న ఇక్కడికి వచ్చారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని ఆయన చెప్పారు.

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రస్తుతం ఈ నియోజకవర్గ సభ్యుడుగా ఉన్నారు. ఈసారి ఎన్నికలకు కూడ ఆయన దరఖాస్తునే ప్రదేశ్ కాంగ్రెసు సిఫారసు చేసింది.

అక్టోబరు మొదటి వారంలో తాను తిరిగి బొంబాయి వస్తానని, అప్పుడు తన పోటీ విషయమై తుది నిర్ణయం చేసికొని ఒక ప్రకటన చేస్తానని శ్రీ కృపలానీ చెప్పారు.

కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న సైదేశిక, దేశీయ విధానాలతో మీరు అంగీకరించ లేనప్పుడు ప్రధాని నెహ్రూ మీరనే పోటీ చేయుక శ్రీ కృష్ణమీనన్‌మీద ఎందుకు పోటీ చేయుగూరుతున్నారు? అని బహిరంగ సభలో ఒకరు అడిగిన ప్రశ్నకు శ్రీ కృపలానీ సమాధానం చెప్పకుండా దాటవేశారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, సెప్టెంబరు 26:— సర్వోదయమండలికి చెందిన శ్రీ ప్రభాకర్‌జీ శ్రీ పి. వి. చారిగార్లు నిన్నసాయంత్రం గవర్నరు నారిని చూశారు.

ఒరిస్సా గవర్నరు దంపతులు భువనేశ్వర్‌కు బయలుదేరి వెళ్లారు.

విపణివీధి

ముద్దాము మార్కెట్ ధరలు

ముద్దాము, సెప్టెంబర్ 26:—

వేరుశనగపప్పు బోల్డ్ (సుపీరియర్)	80.00
వేరు పీకలు	—76.50
వేరుశనగనూనె (క్రిడ్‌బాల్సు)	
బ్యాదాము గిడ్డంగివద్ద విల్లరగా కెజి	189.60
పత్తిగుత్తాలు ఆముదాలు	355.00
క్రీమ్ కొబ్బరినూనె	42.00
వాటా ఆయిల్	40.75
వేరుశనగ కేకు	30.25

ముద్దాము బులియన్ మార్కెట్

సావరిన్ (బిల్లర ధర) 8 గ్రాములు	98.00
మూసా బంగారం కెజి 10 గ్రాములు	127.50
సాల్మబంగారం కెజి 10 గ్రాములు	125.50
బాంబేసిల్వర్ కెజి కె. జి.	209.00
బిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 26:—

బంగారం మూసా ఒక తులం	146.25
„ సావరిన్	98.75
వెండి 100 తులాలు	236.00
వెండి తులం	2.37

కర్నూలు జిల్లాలో నీటిపనర్ల పనులు

కర్నూలు, సెప్టెంబరు 26 :— కర్నూలు జిల్లాపరిషత్తు చిన్ననీటిపనర్ల పనులకుగాను రు. 1, 26,000లు మంజూరుచేసింది.

కృష్ణాజిల్లా ప్రథమ మున్సిపల్ ఉపాధ్యాయుల మహాసభలు అక్టోబరు రెండవ వారంలో జరుగనున్నాయి.







Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH

Regd. No. A-342
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 24 — సంచిక : 266
8 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
28-9-1961

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

గవర్నరు సలహాకు రూ. 50 ఖర్చు

హైదరాబాదు, సెప్టెంబరు 27—

బాలురు ఎప్పుడు నిజంచెప్పటం, క్రమశిక్షణతో మెలగటం అలవరుచుకోవాలనీ, తన సలహాను పాటించేవారికి 1 రూ. చొప్పున డబ్బు ఇస్తాననీ గవర్నరు శ్రీ భీమసేనవచార్ దేవర కాద్రాలో బాలురను ఉద్దేశిస్తూ అన్నారు. తక్షణం 50 మంది బాలురు ముందుకురాగా తన మాట నిలబెట్టుకొంటూ గవర్నరు రూ. 50 బాలురకు యిచ్చారు.

అనంతపురంజిల్లాలో 500 బావులు తవ్వడానికి ప్రభుత్వం ఉత్తరువు

కలెక్టరుకు 475 వేలు
ఈ పనికై మంజూరు

రోడ్లకూ చిన్న నీటివనర్లకూ
తక్కావీ అప్పులకూ రూ. 4 లక్షలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 27—

అనంతపురం జిల్లాలో క్షామనివారణ చర్యగా తక్షణం 500 సబ్సిడీ బావులను తవ్వించవలసినదిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది. దీనికిగాను కలెక్టరుకు రూ. 475 వేలు మంజూరు చేశారు. ఇదిగాక రోడ్లు చిన్ననీటి వనర్ల మరామతుకు రూ. 2 లక్షలు, తక్కావీ అప్పులకుగాను రూ. 2 లక్షలు మంజూరు చేశారు. ఇదిగాక పేదలకు రూ. 10 లక్షలు సహాయ కార్యక్రమాలక్కై ఇచ్చారు.

ఎప్పటికప్పుడు పరిస్థితిని ప్రభుత్వానికి సవివరంగా తెలియజేయవలసినదిగా కూడా కలెక్టరును ఆదేశించారు. ఖర్చులు ఎట్లా సాగుతున్నవో గూడా కలెక్టరు తెలియజేయాలి. దీనిని బట్టి, ఇకముందు ఇవ్వవలసిన ధనాన్నిగురించీ సహాయాలను గురించీ ఆలోచిస్తారు.

ఇరాక్‌లో కుర్ద్
విప్లవ నాయకుని అరెస్టు

బాగ్దాద్, సెప్టెంబరు 27—ఇరాక్‌లో కుర్దూ తిరుగు బాటు నాయకుడు ముల్లా ముస్తఫాబారాజానీని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. బారాజానీ 'బ్రిటన్‌కొత్త' అనీ, తిరుగుబాటును పూర్తిగా అణచివేశారనీ ఇరాక్ ప్రధాని శ్రీ కసింకాశిం అన్నారు.

కైరో, సెప్టెంబరు 27— కుర్ద్ తిరుగుబాటు నాయకుని ఇరాక్‌లో అరెస్టుచేసినట్లు బాగ్దాద్‌నుంచి వచ్చిన వార్తలు నిజం కావని ఇక్కడి భద్రతా సైనికోద్యోగులు ప్రకటించారు.

ముంజవరం వద్ద
పడవ బోల్తా

ఆర్గురు స్త్రీల మృత

హైదరాబాద్, సెప్టెంబర్ 27—

తూర్పు గోదావరి జిల్లా అంబాజీపేట సమీపంలో ముంజవరంవద్ద మురుగు కాల్వలో నాటుపడవ మునిగి ఆర్గురు స్త్రీలు చనిపోయినట్లు హైదరాబాద్ పోలీసు కేంద్రానికి వార్త తెలుస్తోంది. వివరాలు తెలియలేదు.

బాబూజీ....

ధరలు తగ్గిస్తానన్న పక్షంలో తప్ప నాకు ఏపక్షంవారి ఎన్నికల ప్రణాళికలోనూ ఆసక్తిలేదు—

కెన్నెడీ ప్రయనించిన విమానం
దారిలో ఒక చోట
టైరు పగిలిందట

న్యూపోర్ట్, సెప్టెంబరు 26—అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్ కెన్నెడీ, ఆ యన సతీమణి శ్రీమతి జాక్విలైన్ న్యూయార్క్‌నుంచి ప్రయాణం చేసిన సైనిక విమానం లోడ్ ద్వీపంలోని కోన్‌సెట్ పాయింట్ నావికా విమానాశ్రయంలో దిగినప్పుడు, ఆ విమానం టైరు పగిలిపోయింది. ప్రమాదమేమీ జరుగలేదు.

కెన్నెడీ దంపతులు నవ్యులూ విమానంనుంచి వెలుపలికి వచ్చే వరకూ బాదలం బ్యాండువాద్యం, శకటాలు సైనికుల పంజరా స్వీకరించారు.

ఎంతో ఎండగావున్నా విమానాశ్రయంలో కెన్నెడీ దంపతులను చూడడానికి దాదాపు వేలు మంది రెండు గంటలకుపైగా కాచుకొని వున్నారు. అయుధ మిత్రరాజ్య సమితిలో చేసిన ప్రసంగానికి అభినందించారు.

తర్వాత కెన్నెడీ దంపతులు హెలీకాప్టర్ ఎక్కి న్యూపోర్ట్‌కు బయలుదేరారు. అక్కడ కెన్నెడీ నారంపాలు తన తల్లితోను, మారు తండ్రితోను గడుపుతాడు.

హామర్షెల్డ్ విమానం
కూల్చటానికి కుట్ర
నెహ్రూ అభిప్రాయం

ఢిల్లీ, సెప్టెంబర్ 27—హామర్షెల్డ్ విమానం కూలిపోవటానికి కుట్ర ఏదైనా జరిగిఉంటే అందులో బ్రిటన్‌కు భాగం ఉందని అనుకోవానికి ఎంతమాత్రమూ వీలు లేదని ప్రధాని నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ వ్రాసిన ఒక ఉత్తరానికి జవాబు ఇచ్చారట.

భారతీయ పత్రికలలో బ్రిటన్‌పై తీవ్రమైన ఆరోపణలు పడటం విషయంలో ఆందోళన వెలిబుచ్చుతూ మాక్మిలన్ వ్రాసిన ఉత్తరానికి నెహ్రూ జవాబు వ్రాస్తూ, "కాంగోలో పనిత విధానం విషయంలో భారత, బ్రిటన్‌లకు అభిప్రాయభేదాలు ఉంటే ఉండవచ్చును తప్ప బ్రిటన్‌కు ఆట్టి కుట్ర ఒకదానిలో సంబంధం ఉంటుం దనుకోటం అర్థంలేని వైరితనం" అని తెలిపారు. ఐక్య స్వతంత్ర కాంగో కావాలని, నిమ్మళంగా తరలిపోవాలని బ్రిటన్ తన విధాన పునఃపరిశీలనందుకు హార్షం వెలిబుచ్చారు.

విమానంపై కాల్పులు
తప్పక జరిగిఉండాలి

స్టాక్‌హోం, సెప్టెంబర్ 27—ప్రేబుధ సదస్యాల విషయంలో ప్రవేణులైన ఇద్దరు స్వీడన్ నివాసులు హామర్‌షెల్డ్ విమాన ప్రమాదంలో, ఛవిపోయిన ఒకరి దేహంలో ఉన్న తూపాకి గుండు, విమానంలో ఎందుగుండు పెళ్ళెలు పేలినందువలన దేహంలో చొచ్చుకొని ఉండటానికి ఎంతమాత్రం అవకాశంలేదనీ, తుపాకిలో దట్టించి పేల్చితే తప్ప ఈ గుళ్లు మానవదేహంలో ప్రవేశించే అవకాశం లేదనీ తమ విరూఢ అభిప్రాయం వెల్లడించినట్లు స్టాక్‌హోం నుంచి డైలీమెయిల్ వార్తాపత్రిక వెల్లడించింది.

"ఎందుగుండు కోతి అంటుకొని పేలి నప్పుడు చెల్లాచెదరై ప గుళ్లు మానవదేహంలో ప్రవేశించలేవు పరికిడా, దుస్తులను కూడా సరిగ్గా దూసుకని పోలేవు. హతుల దేహంలో ఉన్న గుళ్లు రట్టించి గురిచూచి పేల్చినఆయుధం నుండి రావలసిందే తప్ప ఇతర ఆవకాశం లేదు" అని మేజర్ వెన్‌స్టెల్ (20 సంగారాలు ఆయుధ గారంలో ఎక్స్‌ప్లోజివ్ ఇన్‌స్పెక్టరుగా పనిచేసిన నిపుణుడు), స్టాక్‌హోం పోలీసుశాఖ ముఖ్యుడు ఆల్వీన్‌స్వెన్సన్‌లు చెప్పారట.

తిరుమల కల్యాణకట్ట మిరాశీదారు ఏడుకొండలవాని రథంపై అలంకరించడానికి బంగారుపూత గొడుగును ఇటీవల సమర్పించారు. మిరాశీ ధర్మకర్త శ్రీ పి. శివరామయ్య గొడుగును పట్టుకొని ఉన్నారు. దీని వెల రూ. 9 వేలు.

త్రిసభ్యసంఘం
నిర్ణయించిన అభ్యర్థులు
తెలంగాణా సిఫార్సులపై చర్చల వాయిదా

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 27—

ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన 11 జిల్లాలకు కాంగ్రెసు అభ్యర్థులపై త్రిసభ్య సంఘం తమ సిఫార్సులను రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి తెలియజేసింది. తెలంగాణా ప్రాంత సిఫార్సులు కూడా అందిన తర్వాత సమగ్రచర్చలు జరుపవచ్చునే ఉద్దేశంతో రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ సమావేశం ఆక్టోబరు 10 పరకూ వాయిదా వేసుకున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ సమావేశం నిన్న శ్రీ పట్టాభి నివాస గృహంలో జరిగింది. ఈ సమావేశంలో అందరు సభ్యులు పాల్గొన్నారు. భారత కాంగ్రెసు పరిశీలకుడు శ్రీ యం. పి. కృష్ణప్ప కూడా వచ్చారు. సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రదేశ కాంగ్రెసు సదస్య కార్యదర్శి శ్రీ పి. వెంకట్రాప్ప ఇంకా అన్నారు : కాంగ్రెసు టికెట్లకై 1200 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రతి అభ్యర్థి ఏడుగు, నిద్యార్హతలు, శాసన సభల అనుభవం, ప్రజాసేవ కార్యక్రమాలలో ఆసక్తి మొదలగు అన్ని అంశాలను అధిష్ఠానవర్గానికి పంపటం జరుగుతుంది.

త్రిసభ్య సంఘం సభ్యులలో కొస్తా ప్రాంతానికి సంబంధించిన 5 జిల్లాల సిఫార్సులు మాత్రం పంపింది. ఆ తర్వాత ఈదినమంతా అభ్యర్థుల సిఫార్సులను రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి పంపటానికి కేంద్ర హిందీ డైరెక్టరు కార్యాలయం వారు మాతను కార్యక్రమాలు రూపొందించారని ఆసిస్టెంటు డైరెక్టరు శ్రీ హెచ్. ఎన్. సింగ తెలియజేశారు. అఖిల భారత హిందీ ఉపాధ్యాయుల సంఘ సదస్యులలో ఉన్నవ్యక్తిగా పేరిట్లా అన్నారు:—"కేంద్ర హిందీ డైరెక్టరు కార్యాలయం వారు హిందీ మాతృభాష కాని ప్రాంతాలకు ప్రత్యేక పాట్యపుస్తకాలు, ప్రచారానికి ప్రత్యేక కార్యక్రమం, దేవనాగరిలిపి సంస్కరణ, టైపిస్టరులు, సెక్రటరీలు, షార్ట్ హ్యాండు, హిందీ భాషలో సాంకేతిక పదాల అభివృద్ధి, ఆధునిక పరిజ్ఞానానికి సంబంధించిన హిందీ గ్రంథాలకు బహుమతులు మొదలగువాటిక్కూడా కేంద్ర ప్రత్యేక పథకాలను రూపొందిస్తున్నారు."

యోగిరాజ్ సూర్యదేవ్
ఉపవాస విరమణపై గురువు సలహా కోసం నిరీక్షణ

అమృతసర్, సెప్టెంబరు 27 పంజాబ్ పునర్విభజనపై వ్యతిరేకిస్తూ ప్రధాని నెహ్రూ గృహ ప్రవేశం చేయడం వల్ల ఉపవాసదీక్ష విరమణపై తన గురువు స్వామినిరాకారానంద సలహా కోసం యోగిరాజ్ సూర్యదేవ్ నిన్న తన సహాయకుడు ఒకరిని కర్నాల్ జిల్లా ఓం పూరకు పంపారు.

నేటి సైన్య ప్రవేశం ప్రచారం నిన్న రాత్రి సూర్యదేవ్ నిద్రపోలేదు. నేతులు కాస్తూ ఉష్ణోగ్రత పట్టడం మొదలగు లక్షణాలు అట్లాగే ఉన్నవి.

తారాసింగ్ పరిస్థితి అతి ప్రమాదకరం

44 రోజులుగా ఉపవాసం సాగిస్తున్న మాస్టర్ తారాసింగ్ పరిస్థితి అతి ప్రమాదకరంగా ఉన్నట్లు నేటి వైద్య ప్రకటనలో తెలిసింది.

నెహ్రూ అస్సాం పర్యటన

షిల్లాంగ్, సెప్టెంబరు 27—ప్రధాని శ్రీ నెహ్రూ అస్సాం, నాగాలాండ్‌లలో లక్ష్యంపై మధ్యభాగంలోగాని, సెప్టెంబరులోగాని పర్యటించే అవకాశం ఉన్నది. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమల ప్రసాద్ చాలిహా సంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ నెహ్రూ అస్సాంలో పర్యటించడానికి నిశ్చయించారు.

పంచదారపై
ఆంక్షల రద్దు

ఢిల్లీ, సెప్టెంబరు 27—

దేశంలో సంతృప్తికరమైన చక్కెర నిల్వలు ఉన్నందువల్ల చక్కెర పంపకం ధరలపై గల నిర్బంధాలను తొలగించినట్లు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు వెల్లడించారు.

'దేవనాగరి లిపి'
సంస్కరణ
హిందీ మండలిచే

తిరుపతి, సెప్టెంబర్ 27—దేశం మొత్తంపైన హిందీ భాషను సామాన్యంగా ప్రవేశంలోకి తీసుకురావటానికి కేంద్ర హిందీ డైరెక్టరు కార్యాలయం వారు మాతను కార్యక్రమాలు రూపొందించారని ఆసిస్టెంటు డైరెక్టరు శ్రీ హెచ్. ఎన్. సింగ తెలియజేశారు. అఖిల భారత హిందీ ఉపాధ్యాయుల సంఘ సదస్యులలో ఉనవ్యసనమూ పేరిట్లా అన్నారు:—"కేంద్ర హిందీ డైరెక్టరు కార్యాలయం వారు హిందీ మాతృభాష కాని ప్రాంతాలకు ప్రత్యేక పాట్యపుస్తకాలు, ప్రచారానికి ప్రత్యేక కార్యక్రమం, దేవనాగరిలిపి సంస్కరణ, టైపిస్టరులు, సెక్రటరీలు, షార్ట్ హ్యాండు, హిందీ భాషలో సాంకేతిక పదాల అభివృద్ధి, ఆధునిక పరిజ్ఞానానికి సంబంధించిన హిందీ గ్రంథాలకు బహుమతులు మొదలగువాటిక్కూడా కేంద్ర ప్రత్యేక పథకాలను రూపొందిస్తున్నారు."

టర్కీలో కల్లోల స్థితి

అంకారా, సెప్టెంబర్ 27 దక్షిణ సరిహద్దువద్ద కల్లోల పరిస్థితి ఏర్పడినదని సైనికుల తిరుగుబాటును అణచివేసి టర్కీ అంతటా అత్యవసర పరిస్థితి ప్రకటించారన్న వార్తలు నిజం కావని అంకారా, ఇస్తాంబుల్ ప్రాంతాలలో మూతం 1960 ఏప్రిల్ నుండి సైనిక చట్టం అమలులో ఉన్నదనీ, సైన్యపరిపాలనా ఏర్పాటులు ఏమీ లేవనీ తెలుస్తున్నది.

పెట్రోలు నౌక ప్రేలుడు
18 మంది పత్తాలేదు

ఉత్తర కెరోలినా, సెప్టెంబరు 27—60,000 టన్నుల విమానాల పెట్రోలు తీసుకొని వెళ్తున్న ఒక అమెరికన్ నౌకాశ్రయ గతరాత్రి మోరీహెడ్ నగరం రేవులో విస్ఫు ఆంటుకొని పేలిపోసాగింది. నాపై ఉన్న 18 మంది ఏమ్మెనీ ఇంకా తెలియ లేదు. కొందరు సముద్రంలో ఉరికారను కొంటున్నారు.

ప్రేలుళ్ళకు మోర్‌హెడ్ నగరం వరునగా అదరిపోసాగిందట. రేవులో మండుతున్న పెట్రోలు సముద్రపు వీటినిగాద వ్యాపించి, రేవంతా అగ్నిమయమై పోయినట్లయిందట. రేవు వెనుక ఎట్టాల్పై నిలచి ఉన్న పెట్రోలు నాగగ్లకు కూడా ప్రమాదం రాగలదని భయ పడ్డారు.

కామన్ వెల్త్?
సమష్టి విపణియా?
బ్రిటిష్ మంత్రి డంకన్ వివరణ

లండన్, సెప్టెంబరు 26—బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధ శాఖ మంత్రి శ్రీ డంకన్ సాండిస్ నే డిక్కడ కామన్‌వెల్త్ పార్లమెంటరీ సంఘం ప్రథమ మహాసభలో ప్రసంగిస్తూ, బ్రిటన్ యూరోపో సమష్టి విపణిలో చేరడం కామన్‌వెల్త్ సంబంధాలకు భంగకరంగా పరిణమించదని అన్నాడు.

సమిష్టి విపణియా, కామన్‌వెల్త్ అనే ప్రశ్న ఎప్పిసప్పుడు కామన్‌వెల్త్‌నే బ్రిటన్ ఎన్నుకుంటుందనడం నిరాక్షేపనిని అన్నాడు.

పంజాబీసుబా సమస్యపై
ఇద్దరు పెద్దల తీర్పు!
అకాలీదళ్ కార్యవర్గ ప్రకటన

అమృతసర్, సెప్టెంబరు 27—

పంజాబ్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ సూచనలను తిరస్కరిస్తూ, తమ వాదాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మాజీగవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి తీర్పుకు నివేదించాలని అకాలీదళ్ కార్యవర్గం నిన్న ప్రతిపాదించింది.

కార్యవర్గం నిన్న ఒక ప్రకటనలోనూ, ప్రభుత్వం ఇతర మార్గాలను నిరాకరించడంపల్ల, మాస్టర్ తారాసింగ్ ప్రాణాలను కాపాడానే గిట్టి ఉద్దేశం ఉన్న పక్షంలో పంజాబీ సుబా సమస్యను వారవరి పై ఇద్దరు వృద్ధ రాజనీతికోవిదులకు నివేదించాలని మళ్ళీ ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నట్లు వివరించారు.

ఢిల్లీలో గుర్నాంసింగ్ జరిపిన కొన్ని సంభాషణలను గూర్చి ప్రకటనలో ప్రస్తావిస్తూ, స్వతంత్రమైన ఒక సంఘం సంఘాన్ని మాస్టర్ తారాసింగ్ ప్రాణాలను కాపాడాలన్న భావాన్ని కూడా ఆమోదించవలసిందిగా సభ్యుల సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కులు స్పష్టంగా చెప్పటం జరిగిందని అకాలీదళ్ సూచించినట్లు వెల్లడించారు.

అట్లాగాని పక్షంలో వారు ఇద్దరు కలిసి ముగ్గురు సభ్యులతో ఒక సంఘం నియమించవచ్చునని కూడా సూచించగా, ప్రభుత్వం యీ సూచనను కూడా తీవ్రంగా ఆలోచించలేదని వేర్కొన్నారు.

ఈ సూచనకు అకాలీదళ్ ఇప్పటికీ కట్టుబడి ఉన్నదని చెప్పారు.

గుర్నాంసింగ్ వివరణ

ఢిల్లీ సంభాషణలు భగ్నమైనట్లు నిన్న శ్రీ గుర్నాంసింగ్ పత్రికా విలేకరులకు వెల్లడిస్తూ, గత శనివారం పాటియాలా మహారాజ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నప్పుడు తయారు చేసిన మెమొరాండంలో మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్షకు కారణభూతమైన ఇబ్బందిని గూర్చి ఏవారణకు వీలు యిచ్చినట్లు చెప్పారు. కాని ఆ వీలు క్రింద చేర్చిన

(మిగత 7వ పేజీలో)

సమితి సైన్యాలు
ముందు బైటికి నడవాలి
కటాంగా నిర్యుద్ధసంఘ చర్చలలో కింబా షరతులు

ఎలిజబెత్‌విల్లీ, సెప్టెంబరు 27—

కటాంగాలో సమితి చేసుకొన్న నిర్యుద్ధ ఒడంబడికను అమలుపరచేందుకు ఏర్పడిన సంఘం గత రాత్రి తొలిసారి సమావేశమైనప్పుడు, సమితి సైన్యాలు కటాంగానుండి ముందు వెడలిపోతేగాని, చర్చల వల్ల ఏమీ లాభంలేదని కటాంగా విదేశాంగ మంత్రి ఎవరిస్టీ కింబా షరతులు పెట్టారు.

కింబా సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తను విన్నవించినట్లు సమితి ఎద్దసుంచి తమ కోరికకు ప్రత్యుత్తరం అందేదాకా సంధానంపులు చర్చలు వల్ల ఏమీ లాభం లేదనీ అన్నారు.

కాని సర్చులలో పాల్గొన్న సమితి ఉన్నతోద్యోగి ఎమాముద్ ఖియారీ కేవలం లాంఛనప్రాయంగా భావప్రకటనలు మాత్రమే జరిగినట్లు, అంతకుమించి సమావేశంలో ఏమీ జరిగినట్లు విలేకరులకు తెలపలేదు.

ఎలిజబెత్‌విల్లీలో ఇటీవల సమితి ముఖ్య ప్రతినిధి డా. కానార్ ఓబ్రీన్ కాంగో కేంద్ర ప్రభుత్వంలో సంధానంపులకు తను ప్రతినిధి వర్గాన్ని లియోపాల్డ్‌విల్లీకి అప్యాక్షుడు త్షోంబే పంప నిస్తామన్నట్లు తెలిపారు.

త్షోంబే తాత్కాలికంగా ఆదోలా నిర్ణయించి ఇప్పటికి, అప్పుడే ఒకరిని ఒకరిని నిన్న జాటోవిల్లీలో త్షోంబే ప్రభుత్వ ప్రచారవాల లాయిటర్ విలేకరికి తెలిపారట.



తెలుగుభాషను క్రమంగా
తొలగిస్తున్న మైసూరు
కేంద్ర మంత్రికి ఆంధ్రుల విజ్ఞాపన

బెంగుళూరు, సెప్టెంబర్ 27— దక్షిణ ప్రాంతమండలి సమావేశానికి బెంగుళూరుకు వచ్చిన దేశీయాంగ సుంతి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి, భాషాల్పసంఖ్యాకుల కమిషనర్ శ్రీ బి. మాటికేకూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదర సంజీవయ్యకూ, మైసూరు ఆంధ్రుల తరపునా, ఉత్తర మేలం మండల ఆంధ్రుల తరపునా, మైసూరు ప్రజాను రాష్ట్రాలలో తెలుగు వారు అధిక సంఖ్యాకులుగా ఉన్న ప్రాంతం చాలా ఉన్నది కాబట్టి, తెలుగువారికి తగిన సౌకర్యాలు ఉండాలని ఒక విజ్ఞాపన అందజేయడం మైనది.

విజ్ఞాపన సమర్పించిన వారిలో క్రిందివారున్నారు:—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. పి. వెంగళరాయనాయుడు; బెంగుళూరులోని ఆంధ్ర పారస్వత విజ్ఞాన సంఘం అధ్యక్షుడు శ్రీ వి. యస్. కుప్పుస్వామి చెట్టి, కార్యదర్శి శ్రీ బి. ఆర్. వి. ఏత; బెంగుళూరు ఆంధ్ర కళాకేంద్ర ప్రతినిధులు శ్రీయుతులు వి. వి. సుబ్రహ్మణ్యం, కె. జోగినాయకం; బెంగుళూరులోని రాజా వెంకటరామారెడ్డి తెలుగు పాఠశాల నిర్వాహకుడు, సనిగ పాలక సంఘసభ్యుడు శ్రీ ఎం. ఎస్. వీరభద్రగుప్త; బెంగుళూరు గీతా మండలి ప్రతినిధి శ్రీ రేగి వేణుగోపాలగుప్త; బెంగుళూరులో తెలుగు ఎండితుడు శ్రీ వెంకప్ప సుబ్బప్ప, బళ్ళారి పబ్లిల చెల్లింపుదార్ల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. రామస్వామి, కార్యదర్శి శ్రీ టి. బి. శేషరావు; బళ్ళారి కృష్ణరాయ కళా సమితి ప్రతినిధి శ్రీ పి. భీమప్ప చెట్టి; బళ్ళారి ఆంధ్ర కళాసమితి ప్రతినిధి శ్రీ ముక్కంగి గురుబసప్ప చౌదరి; బెంగుళూరులో క్రొనిధి నుండి ధాలయ యుజమాని శ్రీ ఇ. భాస్కాచార్, కోలంజిల్లా ఆంధ్ర పరిషద్దు సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ బి. యస్. గౌడు, కార్యదర్శి కె. ఎస్. కోదండరామయ్య, సభ్యుడు శ్రీ బసవారెడ్డి.

(మిగతా 7వ పుటలో)

టిబెట్‌లో ఖంపాలు,
చైనావారి పర్షణ
ఆరుగురి మృత

భాట్మండూ, సెప్టెంబరు 27—టిబెట్‌లో తూర్పు నేపాల్ సరిహద్దు సమీపంలో ఖంపా తిరుగుబాటుదార్లకూ, చైనా సైనికులకూ తరిగి జరిగిన ఘర్షణలో ఆరుగురు మరణించినట్లు తెలుస్తున్నది. ఖంపా తిరుగు బాటుదార్లకూ చైనా కమ్యూనిస్టులకూ గత సంవత్సరంలో జరిగిన యుద్ధం కూడా టిబెట్‌లోని ఈ ప్రాంతంలోనే.

ఐకమత్యంకోసం
దేవనాగరిలిపి వాడాలి
ప్రాంతీయలిపులకు ప్రోత్సాహం తగ్గదు

ఢిల్లీ, సెప్టెంబరు 27—దేవనాగరి లిపిని జాతీయ లిపిగా వాడాలని కాంగ్రెసు నియమించిన జాతీయ ఐకమత్య సాధన సంఘం ఒక ప్రతిపాదనను ఆమోదించింది. ఈ సంఘం ప్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన మూడురోజుల సుదీర్ఘ సమావేశ్వ, జాతీయ సమైక్యత పెంపొందడానికి సిఫారసు అమలుపరచే విధానాన్ని నిర్ణయించారు. అయితే దేవనాగరి లిపి ప్రాంతీయ లిపులకు పెద్దవి ఉండరాదు. ప్రాంతీయ లిపులలో పాటు, దేవనాగరిని కూడా నేర్చుకోవాలి. దీని లక్ష్యసాధనకు సలహా (వలిడి శ్రీ సాదిక్ ఆలీ చెప్పారు.

(మిగతా 2వ పేజీలో)

కనబడుటలేదు

ఈ ఫోటో చిన్నతనంలో తీసినది

19—9—61ఉ. 11 గం. ల నుండి కనబడుట లేదు. పేరు శివం నాగలింగం (బాబు) వయస్సు 8 సం. ముఖంకోలగా, పల్లగా నవ్వుముగా బ్యూనిక్కురు, తెల్లబుష్‌కోటు,అమాయకుడు,సూటలు బాగారావు. దొరికినవారు ఆచూకీతెలిపిన తగు బహుమతి లుస్తాము.

శివం గవరయ్య,
పవ్వులవీధి, రాజమండ్రి.

వేకో విరోధిలేని చాక్లెట్
కడప్పలో
మెలిపెల్ల:
లి.యుగా వుండుము, అన్నికొట్లలో దొరకును
ఇండియన్ (డచ్) కంపెని, విజయవాడ—2.

ధర్మ సుబ్రతుకు

నిక్సోడెర్మ్ (NIXODERM)ను రాసినచోటి మలు మాయమగును. నేటి రాత్రి నిక్సోడెర్మ్ (NIXODERM) వాడి చూచినచో చర్మము మృదువుగాను, నాజూకుగాను శుభ్రపడునని గమనించగలరు. మొటిమలు, కురుపులు, ఎర్రని మచ్చలు, దురద, తామర మొదలగువాటికి కారణ భూతమగు క్రిమి నాశమును శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM) సంహరించును. చర్మవైరంధ్రములనుండి దాగియుండు వేడివేడు క్రిమి నాశమును తొలగించని ఎడల మీ చర్మ వ్యాధులు నివారించవు. మీ మొటిమలను విశ్వసించి మగా పోగొట్టి చర్మమును మృదువుగాను, నాజూకుగాను శుభ్రము చేయు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ తెమిస్టు వద్ద కొనండి.

ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ"

చేనేత చీరలు 6 గ. లు రు. 8/—కు లభించును. అసలు ధర రు. 12/—; రెండు చీరలు రు. 15/— మూడు చీరలు రు.21/— (పోస్టేజి వేరు) కొత్త సం.రం పాకెట్ డయరీ, సిల్కెన్‌బ్లౌన్ గుడ్డ 3 చీరలు కొంటే ఉచితము.

SATISH & CO. (A.P.V.),
JAMA MASJID — DELHI-6.

సి. పి. డబ్లియు. డి. మద్రాసు.

దిగువ పనులకు సీల్డు అయిటం రేటు కొండర్సు సి. పి. డబ్లియు. డి. అర్హులైన అనుభవుడు కంట్రాక్టర్లనుండి,పి.డబ్లియు.డి., ఎం. ఇ. ఎస్. ఇంజీనీర్లు అప్రెంటియేట్ జాబితాలోని కంట్రాక్టర్లనుండి16—10—61 సా. 3 గం. వరకు, ఇండియా ట్రెసిడెంటు తరపున మద్రాసు—2, మౌంట్‌రోడ్, పోస్టుమాస్టర్ జనరల్ ఆఫీసులోని సి. పి. డబ్లియు. డి., పిలండ్ టి డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే కోరబడుచున్నవి.

1. హైదరాబాద్ చికడ్‌పల్లిలో పి.ఆండ్ టి కాలనీ నిర్మాణం—2 వ పెచ్చు (ఏ) క్వార్టర్లు (రెండు అంతస్తులవి) 9 నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు రు. 6,73,408—
ధరావర్తు సొమ్ము డిపాజిట్టు రు.13,469—

2. హైదరాబాద్,(ఎ.సి) చికడ్‌పల్లిలో పి.ఆండ్ టి కాలనీ నిర్మాణం— ఎస్. హెచ్. పెచ్చు 1 రెండు అంతస్తుల 96 క్వార్టర్లు— ఎస్టిమేటు ఖరీదు రు. 3,80,694— ధరావర్తు సొమ్ము రు. 9,517—

కొండర్సు ఆదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును. ధరావర్తు సొమ్ము స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి సదరు చలాను కొండర్సుతో జతపరచి పంపవలెను. షరతులు, కొండర్సుఫారములు, ఈ ఆఫీసునుంచి, ఆఫీసు రోజులలో రు. 15— ల పంతున (వాపసు చేయబడదు) 13—10—61 సా. 5 గం. వరకు పొందవచ్చును. సైదు తెలిపిన ప్రకారం ధరావర్తు సొమ్ము డిపాజిటు చేయకుండా పంపే కొండర్సు వెంటనే నిరాకరింపబడును.

DA-927 (42)/61

గణేశ్ శంకర్ విద్యార్థి ప్రతిమ శిల్పం

లోపాలపట్ల నెహ్రూ అసంతృప్తి

కాన్పూరు, సెప్టెంబరు 26—శ్రీ నెహ్రూ నిన్న గణేష్ శంకర్ విద్యార్థి పాంరాతి శిల్పాన్ని ఆవిష్కరించారు.

అయితే విగ్రహం లోని కళాకౌశల్యపు ఔన్నత్యాంశాలలోని వైరుధ్యాల్ని శ్రీ నెహ్రూ కొంత అసంతృప్తిని ప్రకటించారు.

"ఇది చెల్లగానే ఉంది. మెరుస్తోంది. కాని గణేశ్‌శంకర్ ఉండేంత పటిమగా కనిపించడం లేదు. అయితే దాన్నారు శిల్పానికి చేరుబడిన స్థలం రాయి కద్దా!" అని ప్రధాని అన్నారు.

ప్లవనామ సంవత్సరం
భాద్రపద బహుళ చవితి
1961 సెప్టెంబర్ 28, గురువారం
బహుళ చవితి: ఉ. 10—38 గం. వరకు
కృత్తిక: ఉ. 6 రెపు 2 గం. వరకు
వర్జ్యం: 29—43 ఘడియలకు సైగా

ఆంధ్రప్రభ

1961 సెప్టెంబర్ 28, గురువారం

చిన్నచూపు

ఆంధ్ర ప్రాంతాన్ని చిన్నచూపు చూడడం కేంద్ర ప్రభుత్వాధికారులకు అలవాటయింది. దానిని తప్పించుకోలేక కాబోలు, తృతీయ ప్రణాళికలో క్రొత్త రైలు మార్గం ఒక్కటైనా ఆంధ్రకు వారు కేటాయించలేక పొయ్యారు.

దక్షిణ మండలంలోని తక్కిన మూడు రాష్ట్రాలకూ మూడు క్రొత్త రైలు మార్గాలను మంజూరు చేశారు. ఎటొచ్చీ ఆ మండలంలో యీ ఒక్క రాష్ట్రమే వారి అనుగ్రహానికి నోచుకోలేదు. కేంద్రాధికారుల చిన్నచూపు కొట్టవచ్చినట్టు కని పిస్తూ ఉన్న సందర్భ మిది.

ఇంచుమించు మూడు వందల మైళ్ళ మేరకు మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో క్రొత్త రైలుమార్గాలు నిర్మించడానికి యేర్పాటులు జరుగుతున్నాయి. మంచిదేకాని, ఒట్టు పెట్టినట్టు, ఆంధ్ర రాష్ట్రపు కోర్కెలనూ, అవసరాలనూ బొత్తుగా మన్నించక పోవడం యేమి న్యాయం?

విశాఖపట్నం, క్రొత్తగూడెం, హైదరాబాదు వంటి రైల్వే వైస్సులకు ఎన్నాళ్ళనుంచో మనం కలలు గంటున్నాం. అవి నిజమయే రోజులు యిప్పట్లో సంప్రాప్తించేట్టు కనుపించడం లేదు. ఆంధ్రకి జరుగుతున్న అన్యాయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి తను గట్టిగా విజ్ఞాపన చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు చెప్పారు. కాని ప్రయోజనం యేమైనా ఉంటేనా?

అదివరకే ఉన్న కోస్తా రైలుమార్గాన్ని క్రమేణా జంట మార్గంగా మార్చుకుంటూ పోవడమే మనకేదో త్రవ్వి తల కెత్తడంగా కేంద్రాధికారులు భావిస్తున్నారు! ఈ మార్పు ఒక ప్రక్క కొనసాగుతూ ఉండగా క్రొత్త రైలుమార్గాల మాట తలపెట్టరాదని వారి అభిప్రాయమేమో! మా ఊహ నిజమైతే యింతకంటే అన్యాయం మరి ఉండదు.

కోస్తా రైల్వేస్‌ను జంట మార్గం చెయ్యడంలో ముఖ్యోద్దేశం ఉత్తర దక్షిణాలమధ్య రవాణా రద్దీ తగ్గించడమే. దీని ప్రయోజనం ఆంధ్ర రాష్ట్రమే కాదు, ఇతర రాష్ట్రాలు కూడా పొందుతాయి. అఖిల భారత ప్రాధాన్యం కలిగిన రస్తా యీ కోస్తా రైలుమార్గం. దీని అభివృద్ధి సాకుతో ఆంధ్రరాష్ట్రంలో జరగవలసిన యితర ప్రాంతాల అభివృద్ధిని వెనుకకు నెట్టివేయడం భావ్యం కాదు.

కోస్తా మార్గాభివృద్ధి పథకంలో భాగంగా విజయవాడవద్ద కృష్ణపై రెండవ రైల్వే వంతెన నిర్మించ తలపెట్టినందుకు సంతోషమే. ఈ నిర్మాణంవల్ల సిమెంటు, నేలటొగ్గు మొదలైన వాటి రవాణాలకు ఇప్పుడు పడే యిబ్బంది చాలవరకు తగ్గేమాట నిశ్చయం.

ఇదేవిధంగా రాజమహేంద్రవరం వద్ద గోదావరిపైన గూడా మరొక రైలు వంతెనను నిర్మించడం చాల ఆవసరం. కానిడబ్బు కొరత కారణంగా అది యిప్పుడు సాధ్యపడదనీ, రద్దీని కొంతైనా తగ్గించ గలిగేటందుకు నదికి ఇరువైపుల్లా కొన్ని విశేష సదుపాయాలు కల్పించడం మాత్రం జరుగుతుందనీ ఇటీవల దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో కేంద్ర ఉపమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ, కోస్తా మార్గాన్ని జంటమార్గంగా మారుస్తున్నదాని పూర్ణ ప్రయోజనం పొందాలంటే, కృష్ణపై వలె గోదావరిపై కూడా త్వరలో మరొక రైలు బ్రిడ్జిని నిర్మించి తీరాలి. లేనియెడల, రాక పోక లకూ, రవాణాలకూ ఇరకాటాలు తప్పవు.

కోస్తా మార్గం అవశ్యంగా అభివృద్ధి చెంది తీరవలసిందే. కాని, దానిని ఆంధ్రరాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అభివృద్ధికి అవరోధం కానివ్వరాదు. ఇతర ప్రాంతాల అభివృద్ధిని ప్రత్యేక దృష్టితో చూచి అందుకు తగిన యేర్పాటులు చెయ్యక తప్పదు. లేనిచో వెనుకబడ్డ ప్రాంతాలు యేనాటికీ ముందుకురావడం జరగదు. వాటిని అలా వెనుక పడవేసి అట్టే పెట్టడం మన ఆశయానికి విరుద్ధం.

ఎప్పుడో సావకాశంగా రానున్న పంచవర్ష ప్రణాళికలలో దేంట్లోనో వీటి సంగతి ఆలోచిస్తామంటే కాదు, ఇప్పటి నుంచే వీటిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం అవసరం.

లావోస్ సమస్యా పరిష్కారం

జెనీవా సమావేశంలో తీర్మానాలకు ఆమోదం

జెనీవా, సెప్టెంబర్ 27 నిన్న జెనీవాలో లావోస్ సమస్యా పరిష్కారానికై బ్రిటిష్, సోవియట్ ప్రతినిధులు పరస్పరం సంప్రదింపులపలపనమూ, ఇతర ప్రతినిధి వర్గాలతో సంప్రదింపుల ఫలితంగానూ చేసుకొన్న ప్రతిపాదనలను పెక్కింటిని వివిధ రాజ్యాల సభ్యుల సమావేశంలో ఆమోదించే నిమిత్తం గంట మ్మొస్పాపుసేపు చర్చలు జరిపారు. సమావేశ కార్యక్రమంలో తాటస్థ్యం విషయంలో సోవియట్ ప్రతినిధులు ముందు చేసిన ప్రతిపాదనల ఉపసంహరణలూ, ప్రాచ్య ప్రతినిధుల ప్రతిపాదనల ఉపసంహరణలూ రికార్డు చేశారు.

విస్త సోవియట్ ప్రతినిధి పుష్కిన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశం ఈ క్రింది తీర్మాన పాటం ఆమోదించింది.

"లావోస్ యుద్ధంలో పట్టుబడ్డ లేక జైలులోబడ్డ, సైనిక, పౌరశాఖల విదేశీయుల నందరిని లావోస్ రాజకీయ వర్గాలమధ్య ఒడంబడిక అమలులోకి వచ్చిన 30 రోజులలోగా లావోస్ ప్రభుత్వం విడుదలచేసి, అయా ప్రభుత్వాల ప్రతినిధులకు వారిని అప్పజెప్పాలి. విడుదల పొందటంలో వైదీలు తాము చెందిన ప్రభుత్వాన్ని గాని తామ కోరుకొన్న ప్రభుత్వానికి గాని చెంది విడుదల పొందవచ్చును" అని ప్రతిపాదన చేశారు.

లావోస్ ప్రభుత్వ తాటస్థ్యం, రాజ్యాంగబద్ధ్యా లావోస్‌లోని ఉభయ శాసనసభా అధికారం ద్వారా రాజ్యాంగబద్ధ్యా ప్రకటించి, లావోస్‌లో దానికి శాసన గౌరవం ఇయ్యాలని కూడా సభవారు కోరాలి ఉభయ అధ్యక్షులూ విన్నవం చేశారు.

సమితిలో టిబెట్టు సమస్యపై చర్చ

ప్రతినిధి నాయకుని ప్రకటన

ఢార్జిలింగ్, సెప్టెంబర్ 27 సమితిలో టిబెట్టు సమస్యపై చర్చ జరిగే సందర్భంలో పాల్గొనడానికి వెళ్తున్న ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ గైలో తాండవ్ నిన్న పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ టిబెట్టులో ఆ దేశస్థులు చాలా ఇక్కట్లు పడుతూండడం వల్ల చైనా దురాక్రమణను విరమించుకొనేటట్టు చేయమని దలైలామా పలుమార్లు కోరుతున్నట్టు చెప్పారు.

భారతదేశం, భూటాన్, సిక్కిం, నేపాల్ లలో చైనా దురాక్రమణ జరిపినప్పటినుంచి 70 వేలమంది టిబెట్టు దేశస్థులు ఆశ్రయం పొందుతున్నట్టు ఈయన చెప్పారు.

చైనా దుశ్చర్యలవల్ల కొన్నిచోట్ల ప్రతిఘటించే దళాలు చురుకుగా పని చేస్తున్నట్టు టిబెట్టు వాయకుడు పేర్కొన్నారు.

1959—60 లో చాలా చోట్లనుంచి పంటలు పండినా చాలామంది ఆకలితో అలమటించిపోయారని శ్రీ తాండవ్ చెప్పారు.

భారతదేశంలో ఉంటున్న కాందిశీకులకు ఆశ్రయం ఇచ్చినందుకు భారతదేశానికి అయన కృతజ్ఞతను తెలిపారు.

త్రిసభ్య సంఘచర్చలు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ పి. యం. రామస్వామినాయుడు (కుప్పం) శ్రీ కె. వంజప్ప (వలమనేరు) శ్రీ రాటకొండ నరసింహారెడ్డి (మదనపల్లె) శ్రీ పి. తిమ్మారెడ్డి (వాయల్‌పాడు) శ్రీ ఆర్. వాడమునిరెడ్డి (తిరుపతి)

లోక్‌సభ:— శ్రీ యం. అసంతశయనం అయ్యంగారు (చిత్తూరు) శ్రీ దాస్ (తిరుపతి)

కర్నూలుజిల్లా

శాసనసభ నియోజకవర్గాలు:—శ్రీ పి. ఓ. పత్యనారాయణరాజు (కోసిగి) శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి (యమ్మిగనూరు) శ్రీ డి. సంజీవయ్య (కోడుమూరు) శ్రీ కె. వెంకటశెట్టి (ద్రోణాచలం) శ్రీ చల్లా రామభూపాల్‌రెడ్డి (నందికొట్కూరు) శ్రీ గుండం వెంకటరెడ్డి (మతు) శ్రీ యం. లక్ష్మీకాంతరెడ్డి (ఆలూరు) శ్రీ కె. పి. తిమ్మారెడ్డి (ఆదోని) సంధ్యాల నియోజకవర్గంపై ఇంకా నిర్ణయాలు జరుగలేదు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి (కోవెలకుంట్ల) మార్కాపురం, కర్నూలు ఇంకా నిర్ణయాలు జరుగలేదు శ్రీ జానకిరామరెడ్డి(ఎర్రగొండపాలెం) శ్రీ పి. రంగారెడ్డి (గిద్దలూరు) శ్రీ పీతాంబర జయరాజ్ (ఆళ్ళగడ్డ)

లోక్‌సభ :— శ్రీ పి. వెంకటసుబ్బయ్య (మార్కాపురం) శ్రీ అయ్యప్పరెడ్డి (ఆదోని)

కడపజిల్లా

శాసనసభ నియోజకవర్గాలు:—శ్రీ వై. ఆదినారాయణరెడ్డి (రాయచోటి) శ్రీ ఎన్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) శ్రీ హాజీ మహమ్మద్ రహ్మత్తుల్లా (కడప) బద్వేలు నియోజకవర్గంపై ఇంకా నిర్ణయాలు జరుగలేదు. శ్రీ ఆర్. చంద్ర ఓబులరెడ్డి (పొద్దుటూరు) శ్రీ టి. వరసింహారెడ్డి (జమ్మలమడుగు) శ్రీ వి. వెంకటరెడ్డి (కమలాపురం) శ్రీ పి. బసిరెడ్డి (పులివెందుల) శ్రీ పి. పార్థసారథి (రాజంపేట) శ్రీ పాల వెంకటసుబ్బయ్య (కోడూరు)

లోక్‌సభ:— శ్రీ టి. యస్. విశ్వనాథరెడ్డి (రాజంపేట) శ్రీ వి. రామిరెడ్డి (కడప)

అనంతపురం జిల్లా

శాసనసభ నియోజకవర్గాలు :— శ్రీ కె. వి. వేమారెడ్డి (కల్యాణదుర్గం) శ్రీ ఇ. గంగప్ప (కదిరి) శ్రీ ఆర్. ఎల్లప్ప (గుత్తి) శ్రీ ఎ. చంద్రశేఖర్‌రెడ్డి (పెనుగొండ) శ్రీ కల్యాణరు సుబ్బారావు (హిందూపురం) శ్రీమతి బి. రుక్మిణీదేవి (మడకసిర) శ్రీ చల్లా సుబ్బరాయుడు (పుట్లూరు) శ్రీ బి. వి. బయ్యపరెడ్డి (గోరంట్ల) శ్రీ టి. ఆంథోనిరెడ్డి (అనంతపురం) శ్రీ టి. రామచంద్రారెడ్డి (తాడిపత్రి) శ్రీ నంద నారాయణప్ప (ఉరవకొండ) శ్రీ పి. వి. చౌదరి (ధర్మవరం) శ్రీ వి. హనుమప్ప (కళ్యాణదుర్గం) శ్రీ యల్. చిన్నప్పరెడ్డి (రాయదుర్గం).

లోక్‌సభ:—శ్రీ కె. వి. రామకృష్ణారెడ్డి (హిందూపురం).

శ్రీకాకుళం జిల్లా

శాసనసభ నియోజకవర్గాలు :—శ్రీ కంగి బాబు (ఇచ్ఛాపురం), శ్రీ ఎ. తవిటయ్య, (శ్రీకాకుళం), శ్రీ టి. పాపారావు (పగిరికటకం), శ్రీ యం. సత్యనారాయణరాజు (చీపురుపల్లం) శ్రీ కె. పున్నయ్య (పాండూరు), శ్రీ వి. చంద్ర చూడామణిదేవు (పార్వతిపురం), శ్రీ అడ్డాకుల లక్ష్మణ నాయుడు (నాగూర్), శ్రీ యల్. లక్ష్మణదాస్ (పాతపట్నం), శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు), శ్రీ ఆర్. యల్. యస్. దొర (కొత్తూరు), శ్రీ వి. సంగనాయుడు (ఉంకూరు), శ్రీ పి. యస్. అప్పారావు (పాలకొండ), శ్రీ డి. నూరిదొర (పాచిపెంట), శ్రీ ఏ. ఎరుకునాయుడు) (పాలూరు), శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు (బలిజిపేట), శ్రీ సెంకు లక్ష్మినాయుడు (బొబ్బిలి).

లోక్‌సభ:—శ్రీ రంగారావు (బొబ్బిలికుమార రాజా), (చీపురుపల్లి). శ్రీ బి. రాజగోపాలరావు (శ్రీకాకుళం), శ్రీ బి. సత్యనారాయణ (పార్వతీపురం).

విశాఖపట్నం జిల్లా

శాసనసభ నియోజకవర్గాలు:—శ్రీ వి. వి. భాస్కరరావు (విశాఖపట్నం), శ్రీ టి. మనవళయ్యనాయుడు (కణితి),శ్రీ డి. శ్రీరామమూర్తి (మాడుగుల) శ్రీ యం. రామచంద్రరాజు(కొండకర్ల), శ్రీ కొల్లా అప్పలనాయుడు (బొడ్డాం), శ్రీ యం. పోతరాజు (పాయకరావుపేట) శ్రీ జి. ధర్మానాయుడు (శృంగవరపుకోట), శ్రీ ఇ. నవ్యాసినాయుడు (యలమంచిలి) శ్రీ వి. శ్రీరామమూర్తి (విజయనగరం) శ్రీ పి. వి.ఇ. రాజు (భీమునిపట్నం) శ్రీ కొమ్మూరి అప్పుడుదొర (భోగాపురం) శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం) శ్రీ నుంకర సత్యనారాయణ (రేవిడి) శ్రీ తాడి సన్యాసినాయుడు (గజపతినగరం) శ్రీ ఇ. సత్యనారాయణ (చోడవరం) శ్రీ రాజాపాగి సూర్యనారాయణరాజు (నరసింపట్నం) శ్రీ డి. కొండలరావు (గూడెం).

లోక్‌సభ:—డాక్టర్ విజయాగంజ్ గజపతిరావు (విశాఖపట్నం) శ్రీ యం. మావరాజు (నరసీపట్నం) శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి (అనకాపల్లి).

కృష్ణాజిల్లా

శాసనసభ నియోజకవర్గాలు :—శ్రీ వరుపుల్ల చిట్టి (విజయవాడ ఉత్తరం) శ్రీ పేట బాపయ్య (తిరువూరు) శ్రీ బి. హనుమంతరావు (ముదినేపల్లి) శ్రీ కె. అప్పారావు (కైకలూరు) శ్రీ యం. ఆర్. అప్పారావు (మూడివీడు) శ్రీ వేములకూర్మయ్య (గుడివాడ) శ్రీ కాకాని వెంకటరత్నం (ఉయ్యూరు) శ్రీ పి. పవిడేశ్వరరావు (మల్లేశ్వరం) శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) శ్రీ ఎ. కాశేశ్వరరావు(విజయవాడ దక్షిణం)డాక్టర్ ఆమ్యతరామయ్య(బందరు) శ్రీ ఎ. సోమేశ్వరరావు (నిడుమోలు) శ్రీ ఒ. శివరామ ప్రసాద్ (అవనిగడ్డ).

లోక్‌సభ:— శ్రీ యం. వి. కృష్ణారావు (బందరు). విజయవాడ, గుడివాడ నియోజకవర్గాలకు ఇంకా నిర్ణయాలు జరుగలేదు.

తూర్పుగోదావరి జిల్లా

శాసనసభ నియోజకవర్గాలు:—శ్రీ బోడి మల్లికార్జునుడు (ఎల్లవరం) శ్రీ బొచిస సుబ్బారావు (బూరుగుపూడి) శ్రీ వడ్డి ముత్యాలరావు (జగ్గంపేట) శ్రీ పర్వత గుర్రాజు (ప్రత్తిపాడు) శ్రీ యస్. ఆర్. వి. కృష్ణమరాజు బహదూర్ (తుని) శ్రీ డి. భాస్కరరావు (కాకినాడ) శ్రీ ఆర్. తిరుపతిరావు (కరప) శ్రీ గంటి కామయ్య (తాళ్ళరేవు) శ్రీ యస్. వెంకట్రావు (రామచంద్రపురం) శ్రీ యస్. బి. సత్యాభిరామారావు (పిఠాపురం) శ్రీ టి. యస్. యస్. రెడ్డి (అనపర్తి) శ్రీ బిక్కిలి లింగిశెట్టి (అల్లవరం) శ్రీ పదుమనాల గిజేశ్వరరావు(రాజమండ్రి) శ్రీమతి గద్దం మహాలక్ష్మి (రాజోలు) శ్రీ యం. ఏ. యస్. సుబ్బరాజు (కొత్తపేట).

లోక్‌సభ:—శ్రీ బి. ఎస్. మూర్తి (అమలాపురం) శ్రీ యం. తిరుమలరావు (రాజోడ) రాజమండ్రి నియోజకవర్గం ఇంకా నిర్ణయం కాలేదు.

పత్రిమ గోదావరిజిల్లా సిఫార్సులు ఇవివరలో ప్రకటించటం జరిగింది. నెల్లూరు, గుంటూరు జిల్లాల సిఫార్సులు ఇంకా ప్రకటించలేదు.

ద. కేమరూన్స్‌కు బ్రిటన్ కానుక

స్వతంత్రదిన చిహ్నంగా సైనిక స్థావరాలన్నీ

లండన్, సెప్టెంబరు 25—వస్తుతం బ్రిటన్ అధికారం క్రింద ఉన్న దక్షిణ కేమరూన్స్ రేపు అక్టోబరు 1 వ స్వాతంత్ర్యం పొందుతుంది.

స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా బ్రిటన్ దక్షిణ కేమరూన్స్‌కు, ఆ దేశంలో తనకుగల సైనిక స్థావరాల వన్నిటినీ సమర్పిస్తుందని నేడు బ్రిటన్ కోశాగారశాఖ ప్రకటించింది.

బ్రిటన్ యుద్ధ వ్యవహారాలశాఖ, వలస ప్రాంతాల శాఖ ఖర్చులో నిర్మించిన ఈ సైనిక స్థావరాలు మొత్తం నాలుగు అక్షం పొన్క వెలువ గలిగినవనీ, వీటిని దక్షిణ కేమరూన్స్ సహాయ్య సైనికులు అక్టోబరు 1 వ తమ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలోనే స్వాధీనం చేసుకుంటారనీ ప్రకటించారు.

వివాదాస్పదమైన న్యూగినీ పరిపాలన

సమితి పర్యవేక్షణ అవసరమ నిడచ్ సూచన

సమితి, సెప్టెంబర్ 27– ఇండొనేసియాకు దచ్చివారికి మధ్య వివాదాస్పదంగావున్న న్యూగినీ రక్షణాభివృద్ధుల మైత్రరాజ్య సమితి పర్యవేక్షణ కింపికి తేవాలని నిన్న రాత్రి మిత్ర రాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో నెదర్‌లెండ్స్ (డచ్) ప్రతినిధి డాక్టర్ జె. ఎం. ఎ. హెచ్. ఎస్ ప్రతిపాదించాడు.

సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయానికి తన ప్రభుత్వం కట్టుబడి వుండదని, అది న్యూగినీ ప్రజలు స్వయంనిర్ణయాధికారం విషయంలో మార్గదర్శనం కాగలదని తన ప్రభుత్వం విశ్వసిస్తున్నదని, తన ప్రభుత్వం న్యూగినీ ప్రజలకు స్వాధ్యాహాధికార లిప్త దానికి సిద్ధంగా వున్నదని అన్నాడు.

ఇండొనేసియా ప్రతిపాదన

తనవారికి డాక్టర్ సుకర్నో సూచన

జకార్తా, సెప్టెంబరు 27—ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో నేడిక్కడ, తను బెల్జ్రేడ్ నుంచినుంచి తిరిగి వచ్చినందుకు ఉత్సవంలో ప్రసంగిస్తూ, ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుతున్నాయని, కమ్యునిస్టు యుద్ధం వస్తుందని తను అనుకోవని అన్నాడు.

ఇండొనేసియా పశ్చిమ ఇరియన్ అని చెబుతూ తనలో చేరాలని అంటున్న న్యూగినీకి డచ్ వారు స్వయంనిర్ణయాధికారంకోసం ప్రయత్నించి ఇండొనేసియాను ముక్కలు చేయ వలచారని విమర్శించాడు.

"పశ్చిమ ఇరియన్ ఇండొనేసియాలో మరల చేరేటట్టు మనం ప్రయత్నించాలి. డచ్‌వారు దాని పరిపాలనను ఇండొనేసియాకు త్వరలో అప్పగించడం మంచిది" అని ఆయన అన్నాడు.

హామర్‌షెల్డ్ మృతిలో బ్రిటన్ ఆసక్తి

ఆరోపణలు అభూత కల్పనలని విమర్శ

టోక్యో, సెప్టెంబరు 27—శ్రీ హామర్‌షెల్డ్ మృతికి బ్రిటన్‌కు సంబంధం ఉన్నదని జరిగిన ఆరోపణలు అభూత కల్పనలు, అసంబద్ధాలని విదేశాంగ శాఖ ప్రతినిధి విస్త అన్నారు.

ఇటీవల బ్రిటన్ ప్రధాని శ్రీ హారొల్డ్ మాక్మిలన్, శ్రీ నెహ్రూల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినట్టు శ్రీ ప్రతినిధి చెప్పారు.

కాంగోను సమర్థిస్తూ పిశ్చరుచుకొన్న బ్రిటన్ విధానాలు భారత ప్రభుత్వం లంగీకరిస్తున్నదనీ, అక్కడినుంచి విదేశీ సైనిక దళాలు, పార్ధమెంటు ఉద్యోగులను పంపివేయాలని కోరుతున్నదనీ, ఈ విషయాలే ఇటీవం భారత, బ్రిటన్ ప్రధానుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో పేర్కొనడం జరిగిందనీ ఈ ప్రతినిధి చెప్పారు.

మొన్న బ్రిటన్ హైకమీషనర్ సర్ పాల్ గోరే బూత్ విదేశాంగ కార్యాలయానికి వెళ్ళి, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎమ్. జె. దేశాయితో కాంగో విషయమై 40 నిమిషాలు చర్చ జరిపారు.

ఇప్పటివరకు కాంగోలో జరిగిన సంఘటనలలో 8 మంది భారతీయులు మరణించారు. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. 29 మందికి స్వల్పగాయాలు తగిలాయి. ఎథిజెత్‌విల్‌లో గార్నూ టభాలేమీ ఘర్షణలు కలుగజేసుకోనులేదట. దోగ్రాదళాలే ఉన్నదట.

న్యూగినీకోసం సర్వ ప్రయత్నం

తనవారికి డాక్టర్ సుకర్నో సూచన

జకార్తా, సెప్టెంబరు 27—ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో నేడిక్కడ, తను బెల్జ్రేడ్ నుంచినుంచి తిరిగి వచ్చినందుకు ఉత్తర ఉత్సవంలో ప్రసంగిస్తూ, ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుతున్నాయని, కమ్యునిస్టు యుద్ధం వస్తుందని తను అనుకోవని అన్నాడు.

ఇండొనేసియా పశ్చిమ ఇరియన్ అని చెబుతూ తనలో చేరాలని అంటున్న న్యూగినీకి డచ్ వారు స్వయంనిర్ణయాధికారంకోసం ప్రయత్నించి ఇండొనేసియాను ముక్కలు చేయ వలచారని విమర్శించాడు.

"పశ్చిమ ఇరియన్ ఇండొనేసియాలో మరల చేరేటట్టు మనం ప్రయత్నించాలి. డచ్‌వారు దాని పరిపాలనను ఇండొనేసియాకు త్వరలో అప్పగించడం మంచిది" అని ఆయన అన్నాడు.

ఫ్రెంచి తీవ్రవాదుల విజ్ఞప్తి వైఫల్యం

అల్జీర్స్‌లో నల్లజెండాల ప్రదర్శన జరగలేదట

అల్జీర్స్, సెప్టెంబరు 25—ఫ్రెంచి తీవ్రవాద ప్రవర్తి సైనిక సంస్థ అల్జీర్స్‌లోని ప్రజలకు చేసిన విజ్ఞప్తి నిమిత్తమయినదేమో, నేడు అల్జీర్సు పట్టణంలో ఆ చట్ట విరుద్ధ సంస్థ కోరిన విధంగా నల్ల జెండాలు ప్రదర్శన జరుగలేదనీ నే డిక్కడి ప్రెంచి ఉద్యోగులు తెలియ జేశారు.

ఈ నల్లజెండాలకు మారుగా పట్టణంలో ఎక్కడ చూచినా ఎరుపు—తెలుపు, ఎరుపు—నీలం రంగులలో ఉండే బల్బులు గాలిబుడగలు ఎగిరాయని చెప్పారు.

ఏదో కొద్దిమంది మాత్రం ప్రెంచి తీవ్రవాద ప్రవర్తిస్తు సైనిక సంస్థ విజ్ఞప్తి ప్రకారం తమ మేడలపై భాగంలోనూ, టిటికేలవద్ద నల్లటి జెండాలపైన తెల్లటి అక్షరాలువాసి ప్రదర్శించారు.

విస్త సైనికులూ, భద్రతాదళం పోలీసులూ చాలా కట్టుదిట్టంగా కావలి కాస్తుండడం వల్ల ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదమూ జరుగలేదని అధికారులు అన్నారు.

ఒక సంఘంపై మొట్టికాయ పడ్డంతో భద్రతాధికారులు తమ పనిపట్ల మరింత అప్రమత్తులుగా ఉన్నారు. నేరానికి ఒక స్త్రీలో సహా ఎనిమిదిమంది శ్వేతజాతీయులను అరెస్టు చేశారు.

అల్జీర్స్ పట్టణ పశ్చిమభాగంలోని ఒక పబ్లిక్ భవనంపై ఉన్న నల్లజెండాను తీసివేయడానికి భద్రతాదళంవారు ప్రయత్నించబోయి నప్పుడాయినికి, అల్జీరియా సైన్యాధ్యక్షుడు జెండాల ప్రదర్శన జరుగలేదనీ నే డిక్కడి ప్రెంచి ఉద్యోగులు తెలియ జేశారు.

ఈ నల్లజెండాలకు మారుగా పట్టణంలో ఎక్కడ చూచినా ఎరుపు—తెలుపు, ఎరుపు—నీలం రంగులలో ఉండే బల్బులు గాలిబుడగలు ఎగిరాయని చెప్పారు.

ఏదో కొద్దిమంది మాత్రం ప్రెంచి తీవ్రవాద ప్రవర్తిస్తు సైనిక సంస్థ విజ్ఞప్తి ప్రకారం తమ మేడలపై భాగంలోనూ, టిటికేలవద్ద నల్లటి జెండాలపైన తెల్లటి అక్షరాలువాసి ప్రదర్శించారు.

విస్త సైనికులూ, భద్రతాదళం పోలీసులూ చాలా కట్టుదిట్టంగా కావలి కాస్తుండడం వల్ల ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదమూ జరుగలేదని అధికారులు అన్నారు.

ఒక సంఘంపై మొట్టికాయ పడ్డంతో భద్రతాధికారులు తమ పనిపట్ల మ

ఎండోలా విమాన ప్రమాదం పరిశోధన

కొన్ని వారాలు పడ్తుందట

ఎండోలా, సెప్టెంబరు 25— **సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ మృతికి కారణమైన ఎండోలా విమాన ప్రమాదాన్ని గురించి జరిపే పరిశోధన కొన్ని వారాలకాలం కొనసాగుతుందనీ, త్వరపడి పూర్తిచేయడానికి వీలు లేదనీ నేడిక్కడ ప్రకటించారు.**

ఈ ప్రమాదం విషయమై పరిశోధన జరుపుతున్న బృందం నాయకుడు కల్నల్ ఎం. ఏ. హెచ్. బార్బర్ ప్రసంగిస్తూ ఈ ప్రమాదం విషయమై లియోపాల్డ్‌విల్‌తో ఏహో వలు ప్రాంతాలలో తాము సాక్ష్యాలను సేకరించవలసి ఉంటుందని అన్నారు. అవసరమైతే ప్రపంచంలోని ఏ దేశంనుండి అయినా ఇందులో నిపుణుల్నైన వారిని తాము తమకు సహాయంగా ఆహ్వానిస్తామని కూడా అన్నారు.

ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రాముఖ్యత దృష్ట్యా ఈ పరిశోధన బృందాన్ని మామూలుకంటే పెద్దదిగా నియమించడం జరిగిందని అన్నారు. ఈ బృందంలో ప్రస్తుతం 16 మంది సభ్యు లున్నారు.

ఈ విమాన ప్రమాదం ఇతరుల విధ్వంసక చర్యమూలంగా జరిగిందనే ఆరోపణల విషయమై త్వరలో తమ బృందం ఒక నిర్దిష్టమైన ప్రకటనను చేస్తుందని అన్నారు. ఇంకా చాలా విషయాలు పరిశోధనలో ఉన్నాయనీ, వీటన్నిటినీ న్యాయస్థాన విచారణలో ఉన్నటు గా భావించవలసి ఉంటుందనీ అన్నారు.

ఈ పరిశోధన బృందంలో ఆసియా-ఫ్రికా దేశాల సభ్యులు లేనందున, ఈ బృందం నిష్పక్షపాతంగా వ్యవహరించదనే ఆరోపణల విషయమై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా కల్నల్ బార్బర్, అంతర్జాతీయ విమాన ప్రమాదాల నిబంధనల ప్రకారం, ప్రమాదాల పరిశోధనకు వియమించే సంఘంలో ప్రమాదం జరిగిన దేశంలోని సభ్యులూ, ఆ విమానం బయలుదేరిన దేశంలోని సభ్యులూ ఉంటారని అన్నారు.

శ్రీ హామర్‌షెల్డ్ ప్రభావవశాత్తు మరణించారని కాంగో ప్రజలు నమ్మజాలరనీ, శ్రీ హామర్‌షెల్డ్ మృతికి దారితీసిన పరిస్థితులు చాలా క్రూరమైనవనీనూ, సంశయాస్పదమైనవనీనూ ఉండినాయనీ, అందువల్ల శ్రీ హామర్‌షెల్డ్ ధనశిశాచాలవల్ల హతుడైనట్లుగా కాంగో ప్రజలు భావిస్తున్నారనీ కాంగో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఓ'హెవ్ కౌంబూ తెలియజేశారు.

కటాంగా లంచ్‌పెంచిన విధంగా, సమితి కటాంగాలోనికి అదనపు దళాలను తీసుకొని రావడం లేదనీ, సమితి కటాంగాలోనికి రవాణా చేస్తున్నది ఆహారధాన్యాలూ, పెట్రోలు తదితర సరఫరాలు మాత్రమేనని, ఇందులో సైన్యాలుగానీ, మందుగుండు సామగ్రిగానీ లేదనీ కటాంగాలోని సమితి ముఖ్యోద్యోగి డా: కోనార్‌క్రూయిజ్ ఓబ్రియెన్ చెప్పారు.

ప్రస్తుతం కటాంగాలోని తొమ్మిదివేల మంది సమితి యుద్ధ సైనికులలో 3500 మంది భారత సైనికులూ, వేయిమంది ఎథియోపియా సైనికులూ, 800 మంది స్వీడన్ సైనికులూ, 800 మంది ఐర్లాండ్ సైనికులూ, కొన్నివందల మంది ఘనాయా సైనికులూ ఉన్నారని చెప్పారు.

ఎథియోపియా నుండి వస్తున్న నాలుగు యుద్ధ విమానాలు నేడు లియోపాల్డ్‌విలికి చేరుకుంటాయని ఒక సమితి ఉద్యోగి చెప్పారు.

అమెరికానుండి కాంగోకు కనీసం రెండు స్క్వాడ్రన్ మాస్టర్ రవాణా విమానాలు వచ్చి చేరుకొని ఉంటాయని, ఇవి సమితి తరపున పని చేస్తాయని తెలుస్తోంది. మిగిలిన విమానాలు కూడా కొన్ని బయలుదేరినట్లు తెలుస్తోంది.

సమితికి భారతదేశం సహాయం చేస్తున్న ఆరు కాన్‌బెర్రా యుద్ధ విమానాలకు కాంగోలో పనిచేసే వీర్పాటు కల్పించే నిమిత్తం భారత సైనానిక దళానికి చెందిన స్క్వైన్‌మార్షల్ ఎర్లిక్‌పింటో తన ఉద్యోగులను కొందరిని వెంటబెట్టుకొని నేడు లియోపాల్డ్‌విలికి చేరుకున్నారు. భారత యుద్ధ విమానాలు వచ్చే వారం ఇక్కడికి వస్తాయి.

ఇది ఇలా ఉండగా పశ్చిమ (మాజీ ఫ్రెంచి) కాంగోలో నేడు కాంగోనదీ తీరాన రెండు మైళ్ల దూరం పారాచూట్ దళాలను దింపే విన్యాసాలను జరిపించారు. ఈ విన్యాసాలు ఉద్దేశం లియోపాల్డ్‌విలి ప్రభుత్వాన్ని బెదరించడమే అయిఉంటుందని కాంగో కేంద్ర ప్రభుత్వోద్యోగి ఒకరు తెలియ జేశారు.

కాంగోలో సమితి కార్యక్రమాలకు సహాయపడే నిమిత్తం తాము తమ సైనానికశాఖకు చెందిన ఇంకొక ఎనిమిది మంది ఉద్యోగులను కాంగోకు పంపించామని కెనడా రక్షణమంత్రి శ్రీ డగ్లస్‌హార్క్‌నెస్ నేడు ఒట్టావాలో ప్రకటించారు. వీరితో కలిపి కాంగోలోని కెనడా సిబ్బందిలో మొత్తం 359 మంది ఉన్నారు. కాంగోకు 500 మంది దాకా పంపవచ్చునని కెనడా పార్లమెంటు ప్రభుత్వానికి అనుమతి నిచ్చింది.

కటాంగాలోని గత అనుభవం దృష్ట్యా సమితి కాంగోలోని తన సైనానిక బలాన్ని వృద్ధి చేసుకొంటున్నప్పటికీ కాంగో సైన్యాలను కటాంగాకు తరలించడానికి మాత్రం ఈ సమావాలను ఉపయోగించ నివ్వదని తెలుస్తోంది.

కాసాయ్ రాష్ట్రంలోని లులువాబర్గ్ స్థావరానికి జనరల్ మొబుటూ సైనిక దళాలు చేరుకుంటున్నాయని అయితే ఈ సైన్యాలు లులువాబర్గ్‌కు చేరవేయడంలో చాలా కష్టాలను ఎదుర్కొనవలసి వస్తుందని తెలుసు ంది.

కాంగో కేంద్ర ప్రభుత్వం వద్ద సమితికి అపితమైన వలుకుబడి ఉన్నప్పటికీ, కటాంగాను స్వాధీనం చేసుకునే విషయమై కాంగో చేసుకునే ఎట్టి నిర్ణయం విషయంలోనూ సమితి జోక్యం కలిగించుకోదని సమితి కేంద్ర కార్యాలయంలోని కాంగో వ్యవహారాల వ్యాయ సలహాదారుడు శ్రీ నెవిల్లీ కనకరత్నే తెలిపారు.

స్పీడన్‌కు చేరిన వార్తల ప్రకారం ప్రస్తుతం ఎలిసబెత్‌విలిలోని పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నాయని తెలుస్తోంది.

ప్రస్తుతం సమితి సైనికుల వద్ద బండీలుగా ఉన్న కటాంగా సైనికులను చూడడానికై నేడు విశేషులు ఎలిసబెత్‌విలి విమానాశయంలోకి వెళ్లారు. సైనిక ఖైదీలందరూ బాగా ఆరోగ్యంగా ఉన్నారు. తమకు ఏరాటి ఇబ్బందులు కలుగ లేదనీ చెప్పారు.

సమితి చురుకుదనం ఎదుర్కొనడంలో కటాంగా పూర్తిగా తన స్వశక్తితోనే కృషి చేసిందనీ, ఇందులో ఏదో విదేశీ యూరోపియన్న హస్యం ఉన్నట్లు చేసే ఆరోపణలు నిజం కావనీ కటాంగా నాయకుడు మోయిషీ త్వోంబే నేడు బ్రస్సెల్స్ ప్రాంతంలోని "కటాంగా ప్రభుత్వ రేడియో"లో ప్రసంగిస్తూ తెలియ జేశారు.

కటాంగా పాయుధ దళాల పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే నిమిత్తం 17 మంది బెల్జియం ఉద్యోగులను కటాంగాలో ఉండనివ్వడానికి సమితి అంగీకరించి ఉండింది, ప్రస్తుతం తన ఓటమిని సమర్థించుకోడానికై ఈ బెల్జియం ఉద్యోగులే తనికీకంతటికీ కారకులైనట్లుగా వీళాసనిందలను వేస్తున్నదనీ, వారివిషయమై కుదుర్చుకున్న ఖడంబడికను రద్దుచేసుకొని వారిని కటాంగానుండి పంపివేయడానికి సమకట్టిందనీ త్వోంబే విమర్శించారు.

ఘనా, నైజీరియా మొదలైన మాజీ వలస దేశాలని ంటిలోనూ యూరోపియన్లయిన సాంకేతికశాస్త్రజ్ఞులు ఇప్పటికీ ఉన్నారనీ, అదేవిధంగా కటాంగాలో విదేశీ పాంకేతిక్ ద్యోగులను నియమించుకోవడం జరిగిందనీ అయితే దీన్ని విదేశాలతో పొత్తు కలుపు కొన్నట్లుగా ఆరోపించడం సబబు కాదనీ అన్నారు.

సమితి మళ్లీ అసత్యాల దాడులను ప్రారంభించిందనీ, అయినా ఖకముందు జరుగుతూ వాస్తవికతలను దృష్టిలో పెట్టుకొని సంచరిస్తుందనీ తాము ఆశిస్తున్నా నవి, ధర్మం జయిస్తుందనీ అన్నారు.

నిన్న సమితికి లొంగిపోయిన బలుగురు కటాంగా సైనికోద్యోగులను మోయిషే త్వోంబే "దేశద్రోహులు" గా వర్ణించారు.

సెప్టెంబరు 13న కటాంగా సాయుధ దళాలు సమితికి లొంగిపోవాలని అనుకున్నా యనీ అయితే విదేశీ సైనికోద్యోగుల మూలంగా యుద్ధం చేయవలసివచ్చిందనీ ఈ సైనికోద్యోగులు చెప్పినమాటలు నిజం కాదని కూడా త్వోంబే అన్నారు.

గత కటాంగా యుద్ధంలో కటాంగా ప్రభుత్వానికి చెందిన పూగామాజిస్టర్ యుద్ధ విమానాన్ని రోడీషియా సమాజ్య సైనామని కుడు నడిపించాడనే వార్తలు నిజం కావని రోడీషియా సమాజ్య ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

సమితి తాత్కాలిక కార్యదర్శి

మోంగీ సలీమే కాగల అవకాశం

సమితి, సెప్టెంబర్ 27—మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి నిర్వాహకం విషయంలో తాత్కాలికంగా పరిష్కారం కావాలని సోవియట్ విదేశాంగమంత్రి చేసిన సూచనను సోవియట్, యూరోప్ వర్గాలవారు అత్యంత ప్రాధాన్య మిస్తున్నారు.

భద్రతా మండలి ఈ సమస్యను మొట్ట మొదట పరిష్కరించవలసి ఉంటుందని సోవియట్ సూచనను తిరస్కరించిన రాజ్యాలు సమర్థిస్తున్నాయని సమితి వర్గాలవారు అంటున్నారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్, యుగోస్లేవ్ ఆరవ్ రిపబ్లిక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఫాతో గ్రోమికోలతో సమష్టిగా చర్చించారు. తర్వాత శ్రీ మీనన్ విడిగా ఫాతోతో చర్చించాడు.

ప్రధాన కార్యదర్శి అనే పదవి లేకుండా ఆయన అధికారాలతో తాత్కాలికంగా ఎన్నుకోదలిచిన ఈ పదవికి పెక్కుపేర్లు వినబడుతున్నాయి. వాటిలో అన్నిటికన్నా ముందువుద్ది శ్రీ మోంగీ సలీం పేరు. తర్వాత వినబడుతున్నది మాజీ అధ్యక్షుడు శ్రీ బోలెండ్ పేరు. తర్వాత వినవచ్చే అమెరికాలో భారత రాయబారి శ్రీ ఏ. కె. నెహ్రూ, సమితిలో భారత ప్రతినిధి శ్రీ సి. ఎన్. ఝా పేర్లు, ఫిన్‌లెండ్ దక్షిణ అమెరికా ప్రతినిధుల పేర్లు, బర్మా ప్రతినిధి యు థాంట్ పేరూ కూడా వినవస్తున్నాయి.

అగ్రరాజ్య చతుష్టయానికి ఒక అంగీకారం కుదిరితే, ఈ పేర్లు కేవీ ప్రాముఖ్యం పుండకపోవచ్చు.

అగ్రరాజ్య చతుష్ట ప్రతినిధులు నిన్న రాత్రి ఈ విషయమై ఇష్టాగోష్ఠి జరిపారు. ఈ సమావేశాన్ని భద్రతా మండలి అధ్యక్షుడ్డు శ్రీ నాథన్ బార్లెన్ (కైబీరియా) నూచించాడు.

ఈ చర్చలు గంటసేపు నిన్నరాత్రి జరిగాయి. తర్వాత రష్యా ప్రతినిధి శ్రీ జోరిన్ తనలో ముచ్చటిస్తూ ఏ నిర్ణయమూ జరుగ లేదని అన్నట్టు డాక్టర్ బార్లెన్ తెలిపాడు. ముగ్గురు సహాయాధికారులతో ప్రధాన కార్యదర్శి నియామకం పుండాలని జోరిన్ సూచించాడని, అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ సహాయాధికారులు అవసరం లేదని పట్టుబట్టాడని, ఫ్రాన్సు, బ్రిటన్‌లు అమెరికా ప్రతిపాదనను సమర్థించాయని అన్నాడు.

ఈ సమావేశంలో ఏదైనా అభివృద్ధి కనిపిస్తున్నదా?—అని పత్రికా ప్రతినిధులు అడుగగా, "వారు కలుసుకోడమే అభివృద్ధి" అని డాక్టర్ బార్లెన్ అన్నాడు. ఈ విషయమై చర్చకు మరొక సమావేశం కూడా ఏర్పాటు చేశామన్నాడు.

ఫ్రాన్సులో అల్జీరియన్ ఖైదీల సమ్మె

పారిస్, సెప్టెంబరు 27—తమ పరిస్థితి మరీ శోచనీయంగా ఉన్నదని ఫ్రాన్సు అంతటా మొత్తం 1000 మంది అల్జీరియన్ రాజకీయ ఖైదీలు నిరాహారదీక్ష ప్రారంభించినట్లు వారి న్యాయవాదులు తెలిపారు. ఈ విషయాన్ని వారు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘానికి విన్నవించుకొన్నారనీ, తమ రాజకీయ హోదాను తగువిధంగా గౌరవించడం లేదని నిరసన తెలుపుతున్నారనీ వారి ప్రతినిధి తెలిపారు.

టర్కీపై రష్యా ఆరోపణ

మాస్కో, సెప్టెంబరు 25—త్వరలో ఉత్తర అట్లాంటిక్ కూటమి సైనిక విన్యాసాలను తన భూభాగంపై జరపడానికి అనుమతించడం ద్వారా టర్కీ, విద్వేషకరమైన ప్రదర్శనలకు దారి చూపి, ఇతరులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నదని రష్యా నేడు ఆరోపించింది.

రష్యా ప్రభుత్వం చేసిన ఈ ఆరోపణను నేడు మాస్కోలోని టర్కీ రాయబారికి అందజేశారు.

నేడు లోడీషియా ప్రభుత్వం ఖండించింది.

కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదౌలా రియోపాల్డ్‌విలిలోని బ్రిటన్ రాయబారి శ్రీ హెక్ రిచెన్‌ను పిలిపించుకొని, కటాంగావట్ల బ్రిటన్ పాసుభూతి చూపుతున్నందుకు తన నిరసనను ప్రకటించారనీ, దానికి శ్రీ రిచెన్ తగు సమాధానమిచ్చారనీ నేడు లండన్‌లోని బ్రిటన్ విదేశాంగశాఖ కార్యాలయాల ద్యోగి ఒకరు తెలిపారు.

ఎలిసబెత్‌విలినుండి నేటిరాత్రి మొత్తం 200 మంది శ్వేతజాతీయులు ఉత్తర రోడీషియాకు బయలుదేరినట్లు రోడీషియా సమాజ్య ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

చైనా ప్రమాదంపట్ల ప్రభుత్వ గుడ్డితనం

భారత విదేశాంగనీతి వైఫల్యంపై ఆచార్య కృపలానీ వివరణ

బొంబాయి, సెప్టెంబరు 27— **భారత విదేశాంగ విధానంలో కొన్ని ఉదాత్తమైన సూత్రాలు ఇమిడి ఉన్నప్పటికీ యథార్థ దృక్పథం లోపించడం మూలాన ఆ విధానం ఘోరంగా విఫలమైనదన్ని ఆచార్య కృపలానీ వెల్లడించారు.**

భారత విదేశాంగ విధానానికి ఆధారమైన సూత్రాలు ప్రాథమికంగా న్యాయమైనవి అయినప్పటికీ, యుద్ధం వల్ల వ్యతిరేకత లేదా అంతర్జాతీయ సమస్యల శాంతియుత పరిష్కారానికి సంప్రతింపులు జరిపించాలనే సంకల్పం కేవలం ఒక్క భారత దేశానికి మాత్రం కలదని చెప్పడానికి వీల్లేదు. హిట్లరు కూడా శాంతిని గూర్చి మాట్లాడేవాడు. అతడు యుద్ధం ప్రారంభించలేదు. 1939 లో జర్మనీపై యుద్ధం ప్రకటించింది బ్రిటన్ అని ఆచార్య కృపలానీ పేర్కొన్నారు.

నిన్న బొంబాయి రోటరీక్లబ్‌లో 'మన అంతర్జాతీయ సంబంధాలపై కొన్ని భావాలు' అనే విషయంపై ఆచార్య కృపలాని ప్రసంగిస్తూ, తంత్రం యుక్తిలేకపోవడం వల్ల భారతదేశానికి పాశ్చాత్య ప్రపంచంలోనేగాక ఆసియాలో కూడా మిత్రులు లేకపోయినట్లు వివరించారు.

లంకేగాక, చరిత్రను పరిశీలించే యెడల ప్రతిదేశ విదేశాంగ విధానం దాని తక్షణ శ్రేష్ఠ లాభాలకు అనుగుణంగా రూపొందించినట్లు కూడా తెలుస్తుంది. బ్రిటన్ వంటి దేశం ఈ నాడు కూడా తన అంతర్జాతీయ బాధ్యతలను దేశీయ శ్రేష్ఠ లాభాలకు లోబడినవిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నది. కాంగో వ్యవహారంలో బ్రిటన్ పాత్ర లేదా పోర్చుగల్ బ్రిటన్ మద్దతుతో విషయాన్ని నిరూపిస్తున్నది.

గత పదేళ్ల భారతదేశ చరిత్రను పరిశీలించినపుడు, మనదేశం ప్రపంచానికి పంచశీలను చాటుతూ తన స్వీయ యోగక్షేమాల రక్షణను విస్మరించి ఘోర తప్పిదం చేసినట్లు తెలుస్తుంది.

పంచశీలలో మొదటి సూత్రం సహజీవనం. ఈ సూత్రంలో విశ్వాసం కలిగిన రెండు దేశాల మధ్య సూత్రమే సహజీవన పాథ్యం. ఒకదేశానికి యీ సూత్రంలో విశ్వాసం లేకపోయినపుడు యితని ఉల్లంఘించినపుడు ఆ సూత్రాలను ప్రపంచానికి చాటడంలో ఏమి అర్థం ఉంటుంది?

చైనా పంచశీల సూత్రాలను ఉల్లంఘించి భారత భూభాగం 12 వేల చదరపు మైళ్ల విస్తీర్ణాన్ని ఆక్రమించడం ద్వారా దురాక్రమణచేసింది. కానీ దాదాపు 6 ఏండ్ల వరకూ యీ దురాక్రమణ విషయం ప్రజలకు తెలియదు. ఇక ప్రధాని నెహ్రూ వంటి నాయకులు పంచశీల సూత్రాలు వల్లిస్తూ కూర్చున్నారు.

ప్రధాని నెహ్రూ జవాబు చెప్పవలసి ఉంటుంది

ప్రతిఘటన క్రింద ఒక కుక్క కూడా మొరగకుండా చైనా అంత విస్తీర్ణాన్ని ఆక్రమించుకోడానికి ఎందుకు అవకాశమిచ్చారనే ప్రశ్నకు శ్రీ నెహ్రూ ప్రపంచానికి చరిత్రకు జవాబు చెప్పవలసి ఉంటుంది. అయినప్పటికీ అనేక యితర విషయాలనుగూర్చి సతమతం అవుతున్న ప్రధానికి యీ దురాక్రమణ విషయం తెలిసిపుండకపోవచ్చు. కాని పవిత్రమైన భారతదేశ భూభాగంపై దురాక్రమణనుగూర్చి తెలుసుకోవడం రక్షణమంత్రి విధ్యుక్త ధర్మం.

1950 లో చైనా టిబెట్‌పై దాడిచేయడం వల్ల విరుద్ధిన ప్రమాదం పట్ల కేవలం గ్రుడ్డిగా వ్యవహరించడమే భారత భూభాగాలను పోగొట్టుకోడానికి ప్రధానకారణం. వాస్తవంలో టిబెట్‌పై దాడి జరిగినపుడు ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ గుత్త పెత్తందార్ల క్రింద ఉన్న టిబెట్‌లాంటి వెనుకబడిన దేశం ప్రపంచంతో సంబంధం లేకుండా ఉండజాలదని టిబెట్ స్వతంత్ర దేశం కాదని చెప్పారు. కాని, గుత్త పెత్తందార్ల క్రింద ఉండిపోయిందని ఆంగీకరించినప్పటికీ టిబెట్‌లాంటి దేశాన్ని ఆనాగరిక దేశంగా చేసే బాధ్యత ఎవరిది? కచ్చితంగా ఆది చైనా బాధ్యత మాత్రం కాదు. క్రిందటి ఏలిజబెత్ రాణి సింహాసనాధిరోహణ సమయంలో ఈ సమావేశం నెహ్రూ మినిస్టర్ భవనంలో ఏర్పరచారు.

"ఈ సమావేశం వివిధ పార్టీల వివిధ మతాల వివిధ సంస్కృతుల ప్రపంచ ప్రజాస్వామిక నైవిధ్యంలోని ఏకత్వాన్ని నిరూపిస్తూ, మన ఈ ప్రపంచ రాజ్యాల సంస్థలో అందరికీ సమాన స్థానముందని, చూపిస్తోంది.

"కామన్వెల్త్ అనే ఈ విస్తృత కుటుంబ సమైక్య బలాధికత, లాంఛనప్రాయంగా వ్యవహరించుకొన్న ఒడంబడికలలోనూ, ఎత్తాలలోనూ లేదు. ఒకే రాజకీయ విధానం అవలంబించటంలో గాని, ఒకే పూర్వీక కుటుంబంలోనించి ఉద్భవించటంలో గాని లేదు. వ్యక్తి స్వాతంత్ర్యాదర్శానికి, ఆ ఆదర్శం అందుకోటానికి తగిన పరిస్థితులను కల్పించుకోటానికి, అందరమూ పరిసమాప్తంగా కృషిచేస్తున్నామన్న విజ్ఞానంలోనే మన ఐక్యత సుసంపుటితమై ఉంది" అని ఎలిజబెత్ రాణి అనారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ ప్రసంగిస్తూ, ప్రపంచ ప్రజలు కలసి మెలసి బ్రతకటం నేర్చుకోవాలనీ, ఇందుకు కామన్వెల్త్ రాజ్యాలు ప్రబల ఉదాహరణం కాగల్గియున్నాయనీ అన్నారు.

ప్రాక్, పశ్చిమ చర్చలు

విస్తృతంగా జరపడానికి కృశ్చేవ్ ఆమోదం

న్యూయార్క్, సెప్టెంబరు 26— కేవలం బెర్లిన్, జర్మనీ సమస్యలను గురించే కాక ఇంకా విస్తృతంగా ప్రాక్—పశ్చిమ సంబంధాంశాలు జరుపడానికి రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ అంగీకరించారని బాబ్ పంచి ప్రచురించే 'న్యూయార్క్ పోస్ట్' పత్రిక ప్రకటించింది.

బెల్జియం విదేశాంగమంత్రి శ్రీ ఎం. పాల్ హెన్రిస్పాక్ మాస్కాచెళ్లి శ్రీ కృశ్చేవ్‌తో చర్చించిన విషయాలను పాకిస్థాన్ అట్లాంటిక్ కూటమి కార్యాలయానికి తెలిపారని 'న్యూయార్క్ పోస్ట్' ప్రతినిధి శ్రీ సిడ్నీ గూసన్ తెలిపారు.

ప్రాక్ పశ్చిమ చర్చలకు కాలం విషయంలో కూడా తాము పరిమితులు ఏమీ పెట్టలేదనీ సంవత్సరాంతంలోనే జరగాలి ఇతరులు పెట్టలేదనీ శ్రీ కృశ్చేవ్ చెప్పినట్లు ప్రతినిధి తెలిపారు.

'సదాచార మర్యాద'

బీహార్ సర్వోదయ మండలి ఉద్యమం

పాట్నా, సెప్టెంబర్ 26—బీహార్‌లో గల వివిధ రాజకీయ పక్షాలు అవలంబించే మార్గాలు, వారి ప్రవర్తనపై ప్రజలకు ఒక అభిప్రాయాన్ని ఏర్పరచడానికి బీహార్ సర్వోదయమండలి 'సదాచార మర్యాద' ఉద్యమాన్ని జరపాలని నిశ్చయించింది.

ప్రతి గ్రామంలోనూ ఓటర్ల మండలులను ఏర్పరచి, వివిధ రాజకీయ పక్షాల విధానాలను, కార్యక్రమాలను గ్రామీణులకు వివరించి చెప్పాలని మండలి నిశ్చయించింది.

హామర్‌షెల్డ్ విమాన ప్రమాదం

సాక్షు లెవరైనా ఉంటే రండని హెచ్చరిక

పారిస్‌బరి, సెప్టెంబరు 27—అందోలా వద్ద సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ విమానం ప్రమాదానికి గురి అయివప్పుడు, చూసినవారు గాని, లేక ఇతర సాక్ష్యాలు ఏవైనా తెలిసినవారు గాని, ఏవైనా విరీత శబ్దాలు అవీ ఆ రాత్రి విన్నవారుగాని వెంటనే పోలీసులను కలుసుకోవలసిందిగా లొడీషియా న్యాయాలాండ్ నై మాసికశాఖ పడరేషన్ అధికారులందరికి రేడియో ద్వారా హెచ్చరిక నిచ్చింది.

ఫ్రాన్సులో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు

మాజీ ప్రధాని సూచన

పారిస్, సెప్టెంబర్ 26—అల్జీరియా సమస్యను పరిష్కరించడానికి, ఫ్రాన్సులో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని ఫ్రాన్సు మాజీ ప్రధాని పియర్ మెండెస్ ఫ్రాన్స్ సూచించారు. అల్జీరియాలో పరిణామాల ఫలితంగా సంభవించే అంతర్యుద్ధ ప్రమాద నివారణకు కృషిచేయాలనీ, దార్ఢ్యాన్ని వ్యతిరేకించాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర యుద్ధ నివారణ

విజ్ఞాన వేత్తలకు విజ్ఞప్తి

జెనీవా, సెప్టెంబరు 26—ప్రపంచ విజ్ఞాన వేత్తల సంఘ కార్యవర్గం సమావేశమై అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించడానికి పర్యవసానాలను ధారాళంగా ప్రపంచ విజ్ఞాన వేత్తలందరకూ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ శాంతి భద్రతల విచ్ఛిత్తికి దారితీసే ఇతర అంతర్జాతీయ సమస్యలనూ, వివాదాలనూ సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని తీర్మానించారు. రష్యా, అమెరికాలు తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించినందుకు ఏవారాన్ని ప్రకటించారు. సంపూర్ణ నిరాయుధీకరణమాత్రమే అణ్వస్త్రయుద్ధాన్ని నివారించగలదని తీర్మానించారు.

కామన్వెల్తు పార్లమెంటరీ సమావేశం

సహనం అలవర్చుకోవాలని బ్రిటిష్‌రాణి హితవు

లండన్, సెప్టెంబరు 26—"సహనం అనే సద్గుణం అలవర్చుకోండి. ఒకరినొకరు అర్థం చేసుకొనేందుకు, ఒకరి భావాలను గుర్తించి గౌరవించటానికి (వయత్నించండి" అని ఎలిజబెత్ రాణి నిన్న యువత జరిగిన కామన్వెల్తు సభ్యుల పార్లమెంటరీ సమావేశంలో వారుకులను ప్రబోధించారు.

64 కామన్వెల్తు దేశాల శాసన సభల నుండి 140 మంది ప్రతినిధులు సమావేశానికి వచ్చారు. కామన్వెల్తు పార్లమెంటరీ సంఘ రజతోత్సవ సమయంలో ఈ సమావేశం వెస్ట్ మినిస్టర్ భవనంలో ఏర్పరచారు.

"ఈ సమావేశం వివిధ పార్టీల వివిధ మతాల వివిధ సంస్కృతుల ప్రపంచ ప్రజాస్వామిక నైవిధ్యంలోని ఏకత్వాన్ని నిరూపిస్తూ, మన ఈ ప్రపంచ రాజ్యాల సంస్థలో అందరికీ సమాన స్థానముందని, చూపిస్తోంది.

"కామన్వెల్తు అనే ఈ విస్తృత కుటుంబ సమైక్య బలాధికత, లాంఛనప్రాయంగా వ్యవహరించుకొన్న ఒడంబడికలలోనూ, ఎత్తాలలోనూ లేదు. ఒకే రాజకీయ విధానం అవలంబించటంలో గాని, ఒకే పూర్వీక కుటుంబంలోనించి ఉద్భవించటంలో గాని లేదు. వ్యక్తి స్వాతంత్ర్యాదర్శానికి, ఆ ఆదర్శం అందుకోటానికి తగిన పరిస్థితులను కల్పించుకోటానికి, అందరమూ పరిసమాప్తంగా కృషిచేస్తున్నామన్న విజ్ఞానంలోనే మన ఐక్యత సుసంపుటితమై ఉంది" అని ఎలిజబెత్ రాణి అనారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ ప్రసంగిస్తూ, ప్రపంచ ప్రజలు కలసి మెలసి బ్రతకటం నేర్చుకోవాలనీ, ఇందుకు కామన్వెల్తు రాజ్యాలు ప్రబల ఉదాహరణం కాగల్గియున్నాయనీ అన్నారు.

ఆంధ్రా బ్యాంకు

38 ఏళ్లకు ముందు, ఈ బ్యాంకును మచిలీపట్నంలో, పెద్ద ఆశయాలతో చిన్నదిగా ప్రారంభించాము. నేటి మేము ప్రధాన బ్యాంకులలో ఒకరమయ్యే భాగ్యం కలిగింది. 74 కార్యాలయాలద్వారా ప్రజలను సేవిస్తున్నాము.

స్థాలంగా బ్యాంకులక్ష్య

నేడు రిజర్వులు, పెయిడ్ అప్ షేట్ఆండ్ రూ. 64,76,340
డిపాజిట్లు రూ. 115,50,00,000 పైగా.

ఈ మహోన్నత సేవారాష్ట్రకార్యాలయాలు—ఎపుడు

రికరింగ్ డిపాజిట్ స్కీము

కొత్తగా మొదలైన పథకం.

ప్రతినెలా రూ. 10 నిలపచేసిన—పొందండి:

రూ. 250	24	నెలల్లో
రూ. 520	48	నెలల్లో
రూ. 820	72	నెలల్లో

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు:— మచిలీపట్నం.
టి. ఆర్. భగవత్—జనరల్ మేనేజరు
ఏన్.ఆర్.నై. శివరాను(పసాద్ బోయర్ ఎం.ఎల్.ఏ.,
(వల్లనేల్లిరాజా) — అధ్యక్షుడు.
విదేశీవ్యవహారంతోనూ అన్ని రకాల వ్యాపారం చేస్తాయి.

THE ANDHRA BANK LTD. MASULIPATAM

C.MARI-AB/245

దగ్గు మరియు తుమ్ములు రోగములను వ్యాపింపచేస్తాయి

30 ఏళ్లకు పైగా పేరుగాంచిన గ్రిమాల్డ్స్-కాక్ సిరప్ ఆ వరుస క్రితి కుటుంబ మునకు ఉంది. పొదుపుచేకూర్చే 6 బొమ్మల కిసాలో లభిస్తున్న గ్రిమాల్డ్స్ కాక్ సిరప్‌మను పేరే కాని బంధుత్వరమ పొదుగునా దర్శనం పోగొట్టుకోండి. పిల్లలు దీని రుచి ఎంతో ఇష్టపడతారు.

గ్రిమాల్డ్స్ సిరప్

SB-1

"పొదుపు గురించి ఎప్పుడైనా ఆలోచించారా?"

"తప్పకుండా...అయితే అది మా ఆనంద దాయకం"

"మీరు కూడా బేంకులో డబ్బు దాచుకోవాలి."

"బేంకులోనా? నా దగ్గర డబ్బు మూడుగంటలు ఉంటున్నారా?"

"మీకు కావలసిందల్లా రూ. 5/- నేషనల్ అండ్ గ్రిండ్ లేస్ బేంకులో పేవింగ్సు కాతా తెరిచే టందుకు, దాని మీద మీకు సాలుకు 3% వడ్డీ దొరుకుతుంది."

"రబ్బుజుకక్షేటందుకు తీసేటందుకు నాకు ఆంత పైసు లేదు"

"పైసా! పది నిమిషాలు చాలు."

"నాకు చెక్కు బుక్కు కూడా యిస్తారా!"

"తప్పకుండా! వారానికి రెండు సార్లు మీ నిల్వ ధనంలో నాలుగో వంతుగానీ లేక రూ.1000/- గానీ ఏదీ అధిక మైతే దానినీ తీసుకోవచ్చును."

"బాగానే వుండే."

"అయితే జాగు చేయకండి. నేషనల్ అండ్ గ్రిండ్ లేస్ బ్యాంకులో పేవింగ్సు కాతా అంటే మీకు భద్రతా, ఉజ్వల భవిష్యత్తు అని గుర్తుంచుకొనండి."

కాతా తెరిచే ఫారంలకోసం మా బ్రాంచీలలో ఏ ఒక్క దానినైనా సందర్శించండి లేదా వ్రాయండి.

గృహనిర్మాణ పథకాలకు ద్రవ్యం

తృతీయ ప్రణాళికలో రు. 182 కోట్లు లభ్యం

ఢిల్లీ, సెప్టెంబర్ 26—తృతీయ ప్రణాళికలో కేటాయించిన రూ. 122 కోట్లు, జీవిత బీమా సంస్థ లుచ్చే రు. 60 కోట్లు—మొత్తం రు. 182 కోట్లు తృతీయ ప్రణాళిక కాలంలో గృహ నిర్మాణ కార్యక్రమాలకు గాను కేంద్ర గృహ నిర్మాణ శాఖకు లభిస్తుంది.

అధికార ప్రకటనద్వారా ఈ విషయం తెలియ వచ్చింది. పరిశ్రమలో తక్కువ ఆదాయం గలవారికి పట్టిడీలు, మురికి కూపాల నిర్మూలన, అభివృద్ధి, తోటల కార్మికులకు వసతులు, గ్రామీణ గృహ నిర్మాణ పథకాలు అమలుటకి ఈ ద్రవ్యం వినియోగ మవుతుంది.

జీవిత బీమా సంస్థనుండి వచ్చే మొత్తంలో దాదాపు మూడవ వంతు మధ్యరకం ఆదాయంకల వారి గృహ నిర్మాణాలకు, అద్దెకు గృహాల నిర్మాణానికి (రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు) వినియోగ మవుతుంది.

శ్రీ గాల్‌బ్రైత్

ఢిల్లీ, సెప్టెంబరు 27— అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రైత్ నిదేశాంగ కార్యదర్శి శ్రీ ఎమ్. జె. దేశాయిని నిన్న కలుసుకొన్నారు. ప్రమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ కెన్నెడీ జరిపిన ప్రసంగాంశాలు, నిరాయుధీకరణపై ఇటీవలి అమెరికా ప్రతిపాదనలను అందజేసినట్టు తెలుస్తోంది.

దక్షిణ రైల్వే నోటీసు

రైళ్ళలో అనవసరంగా అలారం గొలుసులు లాగేవారిని కనిపెట్టిన వారికి బహుమతులు

కొంతమంది అక్రమంగా రైళ్ళలో అలారం గొలుసులు లాగుతూ ఉండటంవల్ల ప్రయాణికుల బండ్లు తరుచుగా ఆగిపోవటమే వస్తున్నది. ఇటువంటి పరిస్థితులు నివారించేందుకు లాట్ పేరుస్తూ ఈ క్రింది ప్రజలకు గాని, రైల్వే నౌకరులకుగాని, రు. 50 నుండి రు. 100 వరకు బహుమతులు ఇవ్వబడును.

అలారం గొలుసులను ఎవరైనా అక్రమంగా లాగుతున్నట్లు కనబడిన వెంటనే తగిన చర్య తీసుకోవడానికి వెంటనే ట్రావలింగ్ పోలీసుమన్‌కు తెలియచరచ వలెను. అట్టి సరైన వేరొకరు పోలీసు వారు మేజిస్ట్రేటు ఎదుట తృప్తికరంగా కేసు పెట్టిన మూడు రోజుల లోగానే నేరం కనిపెట్టిన వ్యక్తులకు బహుమతులు ఇప్పించబడును.

డివిజనల్ సూపరింటెండెంటు,
నిజయవాడ. 20—9—61.

డీలక్స్ జిప్ ఫ్యాసనర్లు
—సౌందర్య చిహ్నము

ఆసాను నుండి దిగుమతి చేయబడి. క్రోమియం ప్లేటింగుతో తళతళ మెరయుచూ. సొగసుగను నుండే చెయిన్ ఫుల్లర్స్ తగిలించబడిన ఈ జిప్ ఫ్యాసనర్లు పంట్లాములు, స్కీల దుస్తులు, మసీ పర్సులు. ప్రీప్ కేసులు. ప్రయాణపు బేగ్‌లు. మొదలైన వాటికుపయోగపడ గలవు. సప్లయిలు మిత ముగానున్నవి. గాన స్వయంగా మాకో గాని లేక మా యేజెంటలో నాని వెంటనే సంప్రదింపుడు.

కీయూన్-ఫ్వాన్ కం. కలకత్తా ప్రైవేట్ లిమిటెడ్
శ్రీ రాబర్ట్ రోడ్, కలకత్తా-28.

దక్షిణ ఇండియాకు ఏజంట్లు :
మెసర్స్ కె. ఆర్. అండ్ కో.
40, చిన్నతంబిస్ట్రీట్, మద్రాసు.

పెకింగ్‌కు నేపాల్ రాజు ప్రయాణం

కలకత్తాలో ఒకరాత్రి విడిది

కలకత్తా, సెప్టెంబరు 25—పెకింగ్‌కు వెళ్ళే మిమిత్తం నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర నేడు ఖాట్మాండుమండి తన స్వంత విమానంలో బయలుదేరి కలకత్తాకు వచ్చారు.

నేపాల్ రాజదంపతుల విమాన విమానాశ్రయంలో దిగగానే 21 తుపాకుల వందన పూర్వకంగా స్వీకరించారు. పశ్చిమ బెంగాల్ ఉన్నతోద్యోగులతో పాటు గృహ నిర్మాణశాఖమంత్రి శ్రీ కె. ఎన్. దాస్‌గుప్త నేపాల్ రాజదంపతులకు స్వాగతం తెపారు.

సరిహద్దు సైన్యంలోని అయిదవ గూర్కా పటాలానికి చెందిని రెండవ దళం నేపాల్ రాజకు సైనిక వందనం సమర్పించింది.

అటుపిమ్మట వీరిని పశ్చిమబెంగాల్ రాజభవన్‌కు పిలుచుకొని వెళ్ళారు. వీరు ఈ రోజు రాత్రి అక్కడ ఉండి, ఉదయమే బయలుదేరి హాంగ్‌కాంగ్‌కు వెళ్తారు. అక్కడి నుండి సెప్టెంబరు 27వ పెకింగ్‌కు చేరుకొని, చైనా మంగోలియాలో పర్యటించి అక్టోబరు 27 వ తిరిగి ఖాట్మాండుకు చేరుకుంటారు.

రాజు శ్రీ మహేంద్ర పరోక్షంలో ఈ నెల రాజుచా వారి విస్తృతార్థ.నైస శ్రీ హిమాలయారాజ ప్రతినిధిగా వ్యవరిస్తారు.

రాజు శ్రీ మహేంద్రదంపతు ఈ పర్యటనలో వారి విదేశాంగమంత్రి శ్రీ తులసిగిరి, తదితర ఉన్నతోద్యోగులు కూడా పాల్గొంటున్నారు.

శాస్త్రీయ పరికరాల ఉత్పత్తి

వాణిజ్య ప్రభుత్వరంగాల మధ్య సహకారం

బొంబాయి, సెప్టెంబర్ 26—శాస్త్రీయ పరికరాల ఉత్పత్తి వాణిజ్యానికి సంబంధించి వంత వరకు ప్రభుత్వ వాణిజ్య రంగాల మధ్య సహకారానికి మంచి అవకాశం ఉన్నదని కేంద్రశాస్త్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ శాస్త్రీయ పరికరాల ఉత్పత్తిదారులతో అన్నారు.

అఖిల భారత పరికరాల ఉత్పత్తి దారులు, విక్రయదారుల అయిదవ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ పరిశ్రమలు, వ్యవసాయ రంగాలలో శాస్త్ర, సాంకేతిక ప్రభావం ఎక్కువవుతున్నదని, అందువల్ల శాస్త్రీయ పరికరాల అవశ్యకత ఎక్కువగా ఉంటుందని అందువల్ల పీటిఉత్పత్తిదారులు పరస్పర సహకారంతో దేశ అభివృద్ధికి తోడ్పడ వచ్చునని అన్నారు.

అన్ని దేశాలలో గల ఇంజనీరింగు కళాశాలలలో పాలిటెక్నిక్ కళాశాలలో గల 14000 మంది విద్యార్థులు, 28 వేల మంది సాంకేతికులకు, పీటి అవసరం ఉండడం వల్ల పరికరాల ఉత్పత్తి కర్మాగారాలకు గిరాకీ పెరుగుతుంది. మన పరిశ్రమికులు ఆసాన్ పరిశ్రమల మార్గాన్ని అనుసరించాలి" అని మంత్రి అన్నారు.



దక్షిణప్రాంత మండలి సమావేశం ఆదివారంనాడు బెంగుళూరులో, కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతన జరిగింది

రాజోలి బండ కాల్వకు గండ్లు

శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 27—సెప్టెంబరు 11 వ రాజోలుబండ ప్రధాన కాల్వకు గండ్లు పడినందున, ఖరీఫ్‌కు నీరు వదలటంలేదని రాష్ట్ర కేబినెట్ ఉపసంఘం చైర్మన్ శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాజెక్టు కేంద్ర కార్యాలయం మైసూరులోని రాయచూరు జిల్లాలో వుంది. ఈ ప్రాజెక్టు క్రింద మహబూబ్‌నగర్ జిల్లాలో 150 వేల ఎకరాలు సాగౌతున్నాయి. జూలై 11 వ కాల్వకు 12 వ మైలురాయి వద్ద 100 అడుగుల గండిపడినందున, గత 20 రోజులుగా పంటలకు నీరు నిలిచిపోయినవి.

ఈ కారణంగా ఖరీఫ్ కాల్వ మరామతు కార్యక్రమాలు త్వరగా జరిగి పంటలకు నీరు వచ్చేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం మైసూరు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపాలని శ్రీ కృష్ణారావు ఒక విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుకు వ్యతిరేక ప్రచారం

జరిపిన కలకత్తా సభ్యుని బర్తరఫ్

కలకత్తా, సెప్టెంబరు 22—అధికారయుతంగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్న ఒక కాంగ్రెసు సభ్యునికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నందుకు అఖిల భారత కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు, బర్ద్వాన్ జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు అయిన శ్రీ బనత కుమార్ బెనర్జీ మూడు సంవత్సరాలు పార్టీనుంచి తొలగించాలని బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది.

బర్ద్వాన్‌లో కేంద్రమాజీమంత్రి పోటీ చేస్తున్న కాంగ్రెసు సభ్యుడు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ అబ్దుల్ సత్తార్.

67 వ జాతీయ కాంగ్రెసు సమావేశం

పాట్నాలో సన్నాహాలు

పాట్నా, సెప్టెంబరు 27—67 వ జాతీయ కాంగ్రెసు సమావేశాన్ని పాట్నాలో జరుపడానికి సన్నాహాలు జరుగుతున్నట్టు ఆహ్వాన సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. క్యూ. అన్సారీ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

అయితే వాతావరణ అనుకూలత, మొదలైన ఇబ్బందులవల్ల సమావేశం వీర్పాటుకు సన్నాహాలు భంగపడ్డాయనీ చెప్పారు. దక్షిణ పాట్నాలో కంకర్‌లాగ్ సభ జరుపాలని ప్రయత్నాలు చేయగా మూడుసార్లు వరదలు ఆ ప్రాంతాన్ని ముంచివేశాయి. గత 13 సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి వరదలు లేవట.

"సమావేశం జరుపడానికి మరి కొంతకాలం పట్టవచ్చు" అని శ్రీ అన్సారీ అన్నారు. శ్రీ సంజీవ రెడ్డి జూలై నెలాఖరులో పాట్నాకు వచ్చినపుడు 1962 జనవరి 4 నుంచి జనవరి 7 వరకు సమావేశాన్ని వీర్పాటు చేయమని సూచించారట.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు, శ్రీ పురుషోత్తం

శాసనమండలి సభ్యుడు శ్రీ వెంపటి పురుషోత్తం షష్టి పూర్తి ఇటీవల బెజవాడలో జరిగినప్పుడు — ఆస్థానకవి మహామహోపాధ్యాయ శ్రీ కాశీ కృష్ణాచార్యులు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు

రేవు సుంకాల చట్టం 178 (ఏ) సెక్షన్

చెల్లుతుందని సుప్రింకోర్టు తీర్పు

ఢిల్లీ, సెప్టెంబరు 25—రేవు సుంకాల చట్టం సెక్షను 178 (ఏ) రాజ్యాంగ చట్టానికి వ్యతిరేకమనీ చెల్లదగదని కాదని మద్రాసు హైకోర్టు యిచ్చిన తీర్పును సుప్రింకోర్టు బూదినం త్రోసిపుచ్చి సెక్షను సక్రమమేనన్నది తీర్పు ఇచ్చింది.

దొంగతనంగా రవాణాచేసిన వస్తువులు అధికారులు పట్టుకున్నప్పుడు ఆ సరుకు దొంగ వరుకుకాదని నిరూపణచేసే బాధ్యత సరుకు స్వాధీనపరచుకొనిన వ్యక్తిపైనే ఉందని యీ సెక్షను విధిస్తున్నది. ఈ సెక్షనులో కరత్తు న్యాయ విరుద్ధమైనదికాదని సుప్రీంకోర్టు అభిప్రాయం తెలిపింది. మద్రాసు కస్టంసు కలెక్టరు అపీలును ఆమోదించి, బులియన్ వగల వర్తకులు నాదెల్ల సంపత్తు శెట్టిపై సెక్షనును అధిక్షేపిస్తూ దాఖలుచేసిన రెండు రిట్ అర్జీలను త్రోసి వేసింది.

1956లో యీ కంపెనీసినివాడు తీసుకవచ్చిన దాదాపు వెయ్యితులాల బంగారమును మద్రాసు సెంట్రల్ స్టేషనులో కస్టంసు ఉద్యోగులు పట్టుకున్నారు. ఆ బంగారము తెచ్చిన స్థలము మొదలైన భోగట్టాలను విచారణచేసి దొంగతనంగా తెచ్చిన వరకుబట్టి ఆయనకు తట్టిన దానిపై ఆ సరుకును ఎందుకు జప్తు చేయకూడదో సంజాయిషీ యివ్వవలసిందిగా వగల వర్తకులకు నోటీసులు యిచ్చారు. బులియన్ వర్తకుడు సంజాయిషీ యిచ్చినప్పటికీ అది దొంగతనంగా రవాణా చేసినది కాదని నిర్ధారణగా నిరూపణచేయలేక పోయాడనే కారణాన రేవు సుంకాల చట్టం సెక్షన్ 178 ఏ. ప్రకారం ఆ బాధ్యత నిర్వహించలేదని తేల్చుకుని బంగారాన్ని జప్తు చేస్తూ ఉత్తర్వు చేశారు. ఆ పైని వర్తకుడు మద్రాసు కోర్టులో దావా వేయగా పైసెక్షనును చెల్లదని మద్రాసు హైకోర్టు తీర్పు యిచ్చింది. ఆ తీర్పునూ సుప్రీంకోర్టు అపీలులో త్రోసి వేసింది.

"ఎంతమాత్రమూ ఇష్టంలేదు"

సమితి కార్యదర్శి పదవిపై నెహ్రూ అభిప్రాయం

ఢిల్లీ, సెప్టెంబరు 26—హామర్‌షెల్డ్ స్థానంలో మిత్రతాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా పదవి స్వీకరించడం మీకు యిష్టమేనా అని నేడు పత్రికా ప్రతినిధులు ప్రధాని శ్రీ నెహ్రూను ప్రశ్నించగా, "నాకెంతమాత్రం ఇష్టంలేదు" అన్నారు.

అమెరికా సెనెటే సభ్యుడు శ్రీ మాన్స్‌ఫీల్డ్, న్యూజీలాండ్ మాజీ ప్రధాని శ్రీ వాల్టర్‌నాష్ సమితికి శ్రీ నెహ్రూను కార్యదర్శిగా నియమించడం ఆదర్శప్రాయంగా ఉండగలదని సూచించడం పాఠకులకు విదితమే.

పత్రికాప్రతినిధులు నేడు భారత ఉప రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ ఆర్థిక ప్రణాళిక రచయిత అకు జరిపిన విందులో ప్రధాని నెహ్రూ విదంగా ప్రకటించారు.

సమితిలో కెన్నెడీ చేసిన ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించినా, ఏమీ చెప్పలేనని శ్రీ నెహ్రూ అన్నారు.

పాట్నాలో గాంధీ స్మారక చిహ్నం

చాంపరన్‌లో నిర్మించాలని నిశ్చయం

పాట్నా, సెప్టెంబర్ 26—చాంపరన్ జిల్లా ముఖ్యపట్టణంలో (మోతి హారిద్ర) గాంధీ స్మారక చిహ్న నిర్మాణానికి బీహార్ ప్రభుత్వం అయిదు లక్షల రూపాయలను మంజూరు చేసింది.

గాంధీ స్మారక నిధి రు. 10 వేల ఖర్చుతో ఈ స్మారక చిహ్నాన్ని నిర్మిస్తుంది.

1916—17 లో మహాత్మా గాంధీ వృష్ణ శ్రీ రాజేంద్రదాస్ కేడియా తోటలో ఈ నిర్మాణం జరుగుతుంది. యూరోపు పీఠమందు పరిశ్రమదారుల లక్ష్యాలకు వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహ ఉద్యమాన్ని ఇక్కడ కూర్చునే మహాత్మా గాంధీ నిర్వహించారు.

శ్రీమతి సుచేతాకృపలానీ అధ్యక్షతన అఖిల భారత గాంధీ స్మారక నిధి వీర్పరచిన అయిదు గురు సభ్యుల సంఘం ఆటువంటి స్మారక చిహ్నం అయిదుచోట్ల నిర్మించాలని నిశ్చయించింది. మధుర వద్ద అప్పుడే ఒక గాంధీ స్మారక చిహ్నం నిర్మితమయింది.

అభివృద్ధి చెందని ఆగ్నేయాసియా దేశాలు

భారత సహాయం: శ్రీ నెహ్రూ హామీ

ఢిల్లీ, సెప్టెంబరు 26—ఆగ్నేయాసియా దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి భారత దేశం పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని శ్రీ నెహ్రూ సమితి ఆగ్నేయాసియా సంఘం ఏర్పాటు చేసిన ఆసియా ప్రణాళికా కర్తల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

"అభివృద్ధి చెందని దేశాలు, తమ దేశాభివృద్ధి కోసం పాశ్చాత్య దేశాలను అనుసరిస్తే, ఫలితాలు బాగుండక పోగా, కొత్త సమస్యలు, కొత్త చిక్కులు ఉత్పన్నమవుతాయి. ఏ దేశానికి సంబంధించిన సమస్యలు ఆ దేశానికి ఉంటాయి. వాటిని అనుసరించి వ్యవహరించాలి. అభివృద్ధి చెందని దేశాలకు అనేక పోలికలున్నాయి. అందువల్ల ఆగ్నేయాసియా దేశాలు పన్నిహిత సంబంధాలు కుదర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి" అని నెహ్రూ అన్నారు.

ఈ గోష్ఠికి ప్రణాళిక విధానాల నిర్ణయాధికారులు ఆగ్నేయాసియా దేశాల నుంచీ, రష్యా, అమెరికా, బ్రిటన్లనుంచి వచ్చారు. ఈ దశాబ్దంలోని ఆర్థికాభివృద్ధి విచారణతో పాటు, ఆసియా ఆర్థికాభివృద్ధి సంస్థనూ—ఒక ప్రాంతీయ సంఘాన్నందినీ స్థాపించే విషయమై కూడా సభవారు నిర్ణయాలు చేస్తారు.

మహాసభ కార్యదర్శి శ్రీ యుసుఫ్ నూల్లా దుతూ, ఆర్థికాభివృద్ధి అంటే కేవలం పెట్టుబడిసమస్యలేకాపోవి, కొత్త పద్ధతులను కనిపెట్టి, పెట్టుబడి సేకరణకూడా దాని వినియోగానికి తగు కార్యాచరణ రూపొందించడం అవసరమని అన్నారు.

మూస్కో, సెప్టెంబరు 26—వార్సా ఒడంబడిక సభ్యదేశాలు, అక్టోబరు, నవంబరు నెలల్లో సైనిక విన్యాసాలు జరుపుతాయని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది. సభ్యదేశాలు: రష్యా, తూర్పు జర్మనీ, పోలెండు, చెకోస్లోవేకియా, అల్బేనియా, బల్గేరియా, హంగేరీ, రుమేనియా.

ఒరిస్సా వరదలలో 19 మంది మృతి

63 వేల ఎకరాల పంటనష్టం

భువనేశ్వర్, సెప్టెంబర్ 26—ఈ వేళ పూర్వభాగంలో ఒడిస్సాలో కురిసిన తీవ్ర వర్షాలు, వరదల మూలంగా, 19 మంది చనిపోయారు. 79 పశువులు పీటిలో కొట్టుకు పోయాయి. 63 వేల ఎకరాల పంట నాశనమయింది.

ఈ విషయాన్ని ఒక ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తూ కటక్, పూరీ, బలాసోర్, ధెంకనల్ జిల్లాలలోని 4500 గ్రామాలలో 14 లక్షలు సైగా ప్రజలు వరదలకు బష్టపోయినట్లు తెలియజేశారు.

ఒరిస్సా శాసన సభలో సభ్యుల ప్రశ్నలకు ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ సమాధానమిస్తూ సంక్షేమ కార్యక్రమాలకు, రోడ్లు, వదీతరాల మరమ్మత్తులకు రు. 8½ కోట్లు ఖర్చు కాగలదని చెప్పారు.

ప్రతీ సంవత్సరం ఇట్లా వరదలు వస్తూ పుండడంవల్ల రాష్ట్ర, జిల్లా స్థాయిలో శాశ్వత నిధి నివారణ కేంద్రాలను వీర్పరచి మున్ముట్టు శ్రీ పట్నాయక్ చెప్పారు.

గోవా దాస్య వార్షికోత్సవం

భారతదేశం సైనిక చర్య తీసుకోవాలని ప్రదర్శనలు

బొంబాయి, సెప్టెంబరు 27—451 వ గోవా దాస్య వార్షికోత్సవ సందర్భంలో పోర్చుగీసు అధీనంలో ఉన్న గోవా, డయ్యూ, డామన్‌లను విముక్తికై భారత ప్రభుత్వం సత్వర సైనిక చర్యలు జరిపాలని కోరుతూ లబ్ధి రాజకీయ పక్షాలూ, సంస్థలూ బుధవారం 25 వ ప్రదర్శన జరిపాలని గోవా జాతీయ ఉద్యమ సంఘం ఒక విజ్ఞప్తిని చేసింది.

రెండురోజులు భక్కడ సమావేశం ఒరిపిన తదుపరి చేసిన తీర్మానంలో ఈ విజ్ఞప్తి ఉంది.

ప్రధాని మంత్రి ఇటీవల పోర్చుగీసు నలను విముక్తికి భారతదేశం ఏమైనా చేయగలదని ప్రకటనలు జరిపిక, పోర్చుగీసు ఏజ్యలు రొంచెం సడలినవని, రాజకీయ ఖైదీలను పానుభూతితో చూడడం ప్రారంభమయిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానంలో ఇంకా ఇట్లా పేర్కొన్నారు: "తన దేశపు ప్రజలే విదేశీపాలనలో పీడితులవుతూ ఉంటే ఆత్మగౌరవంగల ఏ దేశమూ చూస్తూ వూరుకొనలేదు. అంతేకాక ప్రభుత్వం సైనిక చర్యకు పూనుకొంటే అన్ని రాజకీయ పక్షాలూ, సంస్థలూ సహకరించగలవు."

గ్రామాల్లో చౌక ఇల్లు; ఢిల్లీలో గోష్ఠి

ఢిల్లీ, సెప్టెంబర్ 26—గ్రామాలలో తక్కువ ఖర్చులో ఇళ్ళను నిర్మించే విషయమై తొమ్మిది రాష్ట్రాల—జాతీయ గృహ నిర్మాణ సంస్థ నిర్మాణ సంస్థ ఆధ్వర్యాన బుధవారం ఢిల్లీలో సమావేశమయి చర్చలు జరిపారు.

ఈ సంఘంలో ఉక్కు, గనులశాఖ ఉద్యోగి శ్రీ ఎ. బి. గుహా, పరిశ్రమలశాఖ అభివృద్ధి విభాగానికి చెందిన శ్రీ బి. డి. కేల్కర్, ఆర్థిక, శాస్త్రీయశాఖల ప్రతినిధులు ఉంటారు.

ప్రభుత్వం వర్తకులు కలసిచేసే కృషి

మంత్రి శ్రీ కె.సి. రెడ్డి వివరణ

మద్రాసు, సెప్టెంబరు 27—ప్రభుత్వ, వర్తక రంగాలు ఒకే సమగ్ర జాతీయ రంగానికి రెండు రూపాలు. వీటిమధ్య ఘర్షణ కూడదు—అని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కె. సి. రెడ్డి దక్షిణ భారత వాణిజ్య మండలి సువర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

శ్రీ రెడ్డి ఇంకా ఇట్లా అన్నారు: "దేశ సరాలను తీర్చడానికి పంచవర్ష ప్రణాళికలను రూపొందిస్తున్నాము. ప్రణాళిక లక్ష్యాల సత్వర సాధనకు కృషి జరుగుతున్నది.

"పారిశ్రామిక విధానాలను ప్రభుత్వం ప్రస్తుతికప్పుడు తెలియజేస్తూనే ఉన్నది. వర్తక ప్రభుత్వ రంగాల సరూప స్వభావాలను విమరించినది. వర్తక రంగానికి మంచి పదు పాయాలే చేస్తున్నది. విదేశ పారిశ్రామికుల సహకారాన్ని పొందవలసినదిగా భారతీయ పారిశ్రామికులను ప్రోత్సహిస్తున్నది.

కలకత్తా తపాలా ఆఫీసులో శవం

కలకత్తా, సెప్టెంబర్ 27—కలకత్తా మధ్య భాగంలోగల బుర్రా బజార్ తపాలా ఆఫీసు మొదటి అంతస్తులో పోస్టుమాస్టర్ శ్రీ కె. కె. నాయర్ శవం నిన్న కనిపించింది. అక్కడ అతను ఒంటరిగానే చాలా రోజులుగా ఉంటున్నారట.

హాటల్‌నుంచి వచ్చిన భోజనాన్ని తినడానికి శ్రీ నాయర్ మధ్యాహ్నం నేడుమొదకు వెళ్ళాడట. అతను ఎంతకూ తిరిగి రాకపోయే సరికి మిగత ఉద్యోగులు వెళ్ళి చూడగా అతను చచ్చి పడిఉన్నాడు. శవ పరీక్షకి శరీరాన్ని పంపారు.

గ్రామ తగాదాలు

17 మందికి గాయాలు

భోపాల్ సెప్టెంబర్ 26—కైసెస్ జిల్లాలోని చాలర్ గ్రామంలో మంగళవారం నాడు రెండు తాతల మధ్య ఘర్షణ లేగింది. 17 మంది గాయపడ్డారు. నలుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈ విషయాన్ని ప్రధాన్ సభలో అంతరంగికశాఖ ఉప మంత్రి శ్రీ ఎస్. ఆర్. దీక్షిత్ తెలియ జేశారు.

ప్రేమంగా గాయపడినవారిని ఉదయపూర్ ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ఇప్పుడు బాగానే ఉంది. గ్రామంలోని పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నట్లు తెలుస్తోంది. గురువారం నాడు ఈ ఘర్షణ జరిగినదట.

నానావతి కేసు దరిఖాస్తు

ఢిల్లీ, సెప్టెంబరు 27—బొంబాయి సెషన్సు జడ్జి ఎదుట నానావతి కేసు విచారణ జరిపిన జ్యూరీ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని కోరుతూ ఎవ్ నానావతి పెట్టుకొన్న దరిఖాస్తును సుప్రీంకోర్టు అక్టోబరు 9 వ పరిశీలిస్తుంది.

రేడియో

(శుక్రవారం, సెప్టెంబర్ 29)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: శంకర పల్లకి జీవా ప్రబంధ కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 శ్రీ. అనంత రామారావు: వయోలిన్, 7—40 గాంధీకథ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ, రాగ్‌దుర్గ, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే). 1—00 స్త్రీల సంపాదక (హిందీ), 1—30 ఆల్. ఇ. హైదరాబాద్: దిల్లుబా, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో మూగజైన్ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గాంధీకథ (హిందీలో), 7—30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 నాటిక (విజయవాడనుండి రిలే), 9—45 సుగమ సంగీత: సుశీలాదేవి పాడిన, 10—00 సుబద్ధ సంగీత 10—10 ఆల్. ఇ. హైదరాబాద్: దిల్లుబా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ఆర్. స్వామినాథన్, 1—00 ఆర్. స్వామినాథన్, 2—00 కె. అనంత రామారావు, వయోలిన్, 2—30 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 9—00 ఆం. వా., 9—15 అన్నమాచార్య సంకీర్తనలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 ప్రసార విశేషాలు 7—00 తె. వా., 7—15 హైదరాబాదు వలె, 7—40 గాంధీకథ గాంధీజీవిత గాథలు 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలకు 12—10 క్లారినెట్ నిలయవిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 శకుంతలా ఆనందరావు, 1—30 భజన్, 1—50 తె. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 కర్ణాటక సంగీత గకవీరే (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 శాంతి నాటిక, రచన: వేదుల లక్ష్మణమూర్తి, 9—45 శకుంతలా ఆనందరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళనాదం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 నాదస్వరం (తిరుచ్చిమండి రిలే), 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 హిందూస్థానీ సంగీతం, నందలాల్ ఘోష్: వయోలిన్, 1—30 గానము ంజరి, 1—40 ఆం హిం. వా., 1—50 గీతమంజరి, 2—10 వాతావరణ సూచ, సాయంకాలం: 5—30 ముఖచిత్రం: నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—30 గానముక్తావలి ఎ. ఐ. ఆర్. రికార్డులతో కూర్చినది, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—45 సంగీతాన్నుతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గాత్ర సంగీతం, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 వి. ఎస్. కామరాజు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 9—00 ఆం. వా., 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మూగ — చెవిటివారికి తపాలా శాఖలో కొలువు

ఢిల్లీ, సెప్టెంబర్ 25—ఇకనుండి పిల్లి వంత వరకు మూగ—చెవిటి వారికి తపాలా కార్యాలయాలలో ఉద్యోగాలు యివ్వగలమని యిక్కడి అంతర్జాతీయ బధిర వారోత్సవాల అధ్యక్షోన్న న్యాసంలో కేంద్ర తపాలా మంత్రి శ్రీ సుబ్బరాయన్ తెలిపారు. పరిశ్రమలు, ప్రయోజేటు కంపెనీలు కూడా అవకాశమున్నచోట్ల వీరికి పృత్యులు చూపించాలని ప్రబోధించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో మూగ—చెవిటి వారికి విద్యాభ్యాసానికి ఎక్కువగా పాఠశాలలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ ఉత్సవం వీర్పరచిన అఖిల భారత పెడరేషన్ అధ్యక్షురాలు శ్రీమతి సావిత్రి నిగం ఉన్నత నిమయు కూడా మూగ—చెవిటివారికి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మనదేశంలో పరిశీలించిన ఇంగ్లండ్ ఎవ్ వంటి పాశ్చాత్య దేశాలలో అధికం 200 పాఠశాలలు మూగ—చెవిటి వారికి వీర్పరచి, పృత

సంపాదకునకు లేఖలు:

పింఛన్‌దార్ల శ్రేయస్సుకై చట్టం: కేంద్రానికి విజ్ఞప్తి

ఆర్యా!

మద్రాసు రాష్ట్రంలో తక్కువ పింఛన్ పొందేవారు, ముఖ్యంగా 1952 కు ముందు ఉద్యోగ విరమణ పొందినవారి పరిస్థితి మరీ శోచనీయంగా ఉన్నది. వీరికి వచ్చే రూ. 30 లేక రూ. 40 పింఛన్ డబ్బులు ఒక్క ఇంటి అద్దెకే సరిపోవు. నానాటికీ ధరలు పెరుగుతున్నా వీరి పింఛన్ మాత్రం గొరెతోకలా పెరగదు. దాదాపు ముప్పై ఏళ్ళుగా భక్తి శ్రద్ధలతో ప్రభుత్వ సేవ చేసినవారు వృద్ధాప్యంలో ఆగచాట్లు పడటం వివరించనవసిస విషయం. పింఛన్‌దార్ల శ్రేయస్సుకై కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలు చేయడం చాలా అవసరం.

మద్రాసు రాష్ట్రంలో పింఛన్లలో పెంచిన కొద్ది డబ్బునూ పింఛన్‌లో కలిపివేసి తాత్కాలికంగా మరికొంత డబ్బును కూడా మంజూరు చేయాలని తరువాత పింఛన్‌దార్ల శాశ్వత శ్రేయస్సుకై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఎన్. సుబ్రహ్మణ్య శర్మ,
పింఛన్‌దారు, మద్రాసు.

దేశంలో క్షామం

ఆర్యా,

ఆనంతపురం జిల్లాలో అత్యంత విషాదకర మైన దృశ్యాలను స్వయంగా చూసిన నిజేశ్వరి తెలిపిన వృత్తాంతం విస్మరించడం జరుగుతున్నది. కుప్పం, వలమనేరు తాలూకాలలోని పరిస్థితులను కూడా ఆంధ్ర ప్రభలో చక్కగా వివరించారు. అనావృష్టివలన రాయలసీమలో సంభవించిన ఈ పరిస్థితులకు తోడుగా వేరుశనగ, చెరకు వంటలకు పురుగులు, తెగుళ్ళు విపరీతంగా ఉన్నది.

ఈ విషయాల నటుంచి మనదేశంయొక్క వివిధ రాష్ట్రాల పరిస్థితులను గమనిస్తే ఎంతో విభిన్నం కలుగుతున్నది. ఉత్తర ప్రదేశ్‌లో 48 జిల్లాలు, బీహారులో 11 జిల్లాలు తీవ్రస్థాయిలో సగభాగము, మధ్యప్రదేశ్‌లో చాలా భాగము, దక్షిణాదిలో ముప్పాతిక వంతు, మహారాష్ట్రంలో దాదాపు చాలా భాగం, ఇట్లీవల కృష్ణా గోదావరీ పరివాహక ప్రాంతాలలో కొంత భాగమూ, ఇట్లా దేశవ్యాప్తంగా వేలాది గ్రామాలు జలమయమై పోయినవి- పోతున్నవి.

అనావృష్టి, అతివృష్టి, జబ్బులు యిప్పటి ఒక్కసారిగా సంక్రమించినవి. దేశంలో చాలా మంది ప్రజలు ఈ సంక్షోభాల్లో చిక్కుకొని యమయాతనలను అనుభవిస్తున్నారు.

మునుపెప్పుడో బెంగాల్లో పెద్ద క్షామం వచ్చిందనీ, ఆ కరువులో ఆంగ్లేయ దొరలు ప్రజలను విస్మరించి హాయిగా విందు వినోదాలతో వారిని మన నాయకులు సర్వజ్ఞులు రాకమునుపు దిగ్భ్రాంతిచెందారనీ చెప్పుకుంటూ చూపుతున్నారు ? అంతా అయోమయంగా ఉన్నది. రక్షించేవాడు భగవంతుడే. ఈ పార్టీలూ, నాయకులూ, ప్రభుత్వాలు అన్నీ, అందరూ సేవా కార్యక్రమాలను మరచిన స్థితిలోనున్నారేమో!

ఇట్లు,
శ్రీ. సభా, విత్తూరు.

విద్యుచ్ఛక్తి బిల్లుకలెక్టర్ల సమస్యలు

ఆర్యా,

విద్యుచ్ఛక్తి బిల్లుకలెక్టర్లకు 1960 ఆగస్టు 18 నుంచి - మూతన వేతనాలు నిర్ణయించారు కానీ వాటిబాబత ఐకాయిలు ఇంకా యివ్వలేదు. వెంటనే ఇప్పించాలి. బిల్లు కలెక్టర్లకు కరువుభత్యం రూ. 30 అయితే, కొత్తగా నియమించే వారికి రూ.27 మాత్రం ఇస్తున్నారు. మిగతా 3 రూ కూడా మంజూరుచేయాలి. బిల్లు కలెక్టర్లకు న్యాయం చేకూర్చి వారి ఆర్థిక ఇబ్బందులు తీర్చడానికి ప్రభుత్వం తగు పత్తర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

—సి. వి. సిద్ధయ్యమూర్తి.

విద్యార్థులకు కూడలి స్వామి సలహా

అనంతపురం, సెప్టెంబరు 26—శ్రీ సాయిబాబా ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సమాజానికి ప్రారంభోత్సవం చేస్తూ విద్యార్థులు జాతీయ పునర్నిర్మాణ పథకాల అమలుకు అవసరమై విజ్ఞానాన్ని సంపాదించుకొని మాతృభూమికి సేవచేయాలని కూడలిస్వామి శ్రీ శంకరభారతి విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్య సాధనకు రోజూ ప్రార్థనలు చేయడం, తల్లిదండ్రులు, గురువులకు సేవచేసి వారి ఆశీర్వాదాలు పొందడం ద్వారానే సాధ్యమని శ్రీ శంకరభారతి అన్నారు.

తెలుగు పండితుడు శ్రీ వెంకటాచలం స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ లక్ష్మణారావు వందన సమర్పణ చేశారు.

ద్విసభ్య నియోజక వర్గాల ఓటర్ల జాబితాలు

హైదరాబాదు, సెప్టెంబరు 26—ద్విసభ్య నియోజకవర్గాల విభజన ఫలితంగా ఈ క్రొత్త 23 నియోజక వర్గాల ఓటర్ల జాబితాలను ప్రచురించడం జరిగింది. ఈ ప్రాథమిక జాబితాలపై అక్టోబరు 20 లోపల అక్షేపణలు తెలియచేయవలసి ఉంది.

నియోజకవర్గాలు:—యల్లవరం, రాజోలు, నగరం, కొవ్వూరు, గోపాలపురం, ముదివేపల్లి, గుడివాడ, గుర్వాల, మాచెర్ల, కొవూరు, బుచ్చిరెడ్డిపాళెం, గూడూరు, నూళ్ళూరుపేట కదిరి, పల్లమాడ, హైదరాబాదు తూర్పు, జూబిలీ కొండలు, భద్రాచలం, పెదవూర దేవరకొండ.

శ్రీ ఎ. వెంకటరత్నంకు వీడ్కోలు

అనంతపురం, సెప్టెంబరు 26—అనంతపుర తహసీలుదారు శ్రీ ఎ. వెంకటరత్నం కాలపరిమితి ముగిసినందున, స్థానిక ప్రజా సేవానుందిరావారు వీడ్కోలు సన్మానం చేశారు. ఈ సమావేశానికి కలెక్టరు శ్రీ కె. వి. రాఘవరావు అధ్యక్షత వహించారు. ఈ సంఘంలో నూతన సభ్యులుగా పెనుగొండ ఆసిస్టెంటు కలెక్టరు దంపతులు, రాష్ట్ర విద్యాశాఖ ప్రాంతీయ డైరెక్టరు శ్రీ జి. ఎస్. ఎన్. మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ డి. సుబ్బరాయుడు, జిల్లావిద్యాశాఖ ఉద్యోగి శ్రీ జి. కమ్మూరుద్దీన్‌సాహెబ్ చేరారు. శ్రీ వెంకటరత్నం సేవాకృషిని గురించి శ్రీ పి. ఎస్. శర్మ కొనియాడారు. ఈ సేవామండలికి విరాళంగా రూ. 200 ఇవ్వారిని, త్వరలో రూ. 800 ఇవ్వనున్నారని శ్రీ శర్మ అన్నారు.

తిరుపతిలో జలతరంగిణి వాద్య కచేరీ

తిరుపతి, సెప్టెంబరు 25—నవ్యకళా సమితి ఆధ్వర్యాన శ్రీ కె. భాస్కరరెడ్డి అధ్యక్షతన శ్రీ పి. ఎస్. గోపాలకృష్ణరిట్టిహర్ జలతరంగిణి వాద్యకచేరీ ఏర్పాటు అయినది. కార్యదర్శి శ్రీ సత్యనారాయణ స్వాగతంచెప్పారు. సహాయ కార్యదర్శి శ్రీ వి. ఎస్. నాగరాజు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

దేశంలో వస్తున్న మార్పులు

ప్రతిఫలించే నాటకాలపై ప్రభుత్వ పథకం

నూరత్, సెప్టెంబర్ 25—"దేశంలో కల్పుతున్న వివిధ పరిణామాలను మార్పులను ప్రతిబింబించగల నాటకాలను, వివిధ జాతీయ భాషలలో తయారు చేయించేందుకు ప్రభుత్వం ఒక పథకం నిర్వాటు చేస్తున్నది" అని కేంద్ర సాంస్కృతిక మంత్రి ఆచార్య హుమాయూన్ కబీర్, ఇచట రాష్ట్రీయ కళా కేంద్రం ఉత్సవంలో ప్రసంగిస్తూ తెలిపారు.

కేవలం ప్రచార సాహిత్యం తయారు చేయించాలన్న ఉద్దేశంతో రచయితల రచనా స్వాతంత్ర్యాన్ని నాని తీసివేయాలని నాని అటువంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలిపారు.

దేశంలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించటంలో మనుషుల నాటకాలు చాలా పని చేశాయనీ, ఇంతటి విస్తృత దేశంలో నిరక్షరాస్యులలో కూడా సాంస్కృతిక ప్రమాణాలను అభివృద్ధిసరచి జారిపోకుండా ఉంచేందుకు నాటకాలు చాలా సహకరించాయనీ శ్రీ కబీర్ అన్నారు. ఇప్పుడు స్వాతంత్ర్యం లభించాక ఇది ఇంకా ప్రయోజనకరం కాగలదన్నారు. అయితే రచయితలు సినిమాలను ఆసుకరిస్తే తమకు తామే చెడుగు తెచ్చుకుంటారని హెచ్చరించారు.

విశాఖ రేవులో సిబ్బంది సమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 26—విశాఖ పట్టణంరేవులో గత 5 రోజులుగా సిబ్బంది సమ్మె చేస్తున్న కారణంగా 5 ఓడల రవాణా సరకుల ఎగుమతి దిగుమతులప్పి పూర్తిగా స్తంభించిపోయినవి. 62 మంది సిబ్బందిని పనినుండి నిలిపివేసిన కారణంగానూ, వారికి వేతనాలు ముట్టజెప్పని కారణంగానూ, కూలీ కార్మికులు, స్టీవ్‌లర్లు, వగైరా సిబ్బంది సమ్మె చేస్తున్నారు.

సెప్టెంబరు 8న 'పెరల్‌బాబ్' ఓడలో సరకులు దిగుమతికై 20 మంది కూలీలను పంపారు. వారు ఆదనపు పనిచేయడానికి సమ్మతించనందున పనినుండి నిలిపివేయడం జరిగింది. ఈ కార్మికులను /పనినుండి నిలిపివేసిన కారణంగా, ఇతర సిబ్బంది కూడా పని చేయడానికి సమ్మతించలేదు.

ఆమంగంపల్లెలో సాంకేతిక వారోత్సవం

కడప, సెప్టెంబర్ 26—కడప జిల్లాలోని ఆమంగం పల్లెలో సాంకేతిక శిక్షణ వారోత్సవం జరిగింది. బద్వేలు సమితి అధ్యక్షుడు శ్రీ పి. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. గత పదిహేడు వారాల వ్యవధిలో కార్యక్రమాల ఫలితంగా చాలా మంది చేతివృత్తులవారికి శిక్షణ వసతులు విస్తారుచేశారని, ఈ శిక్షణ వసతుల ఫలితంగా నవ్వకారులై తుట్లు, గ్రామీణ చేతి వృత్తుల వారు కేవలం వ్యవసాయంపైనే ఆనీ జీవించకుండా ఇతరత్రా కొంత ధనాన్ని సంపాదించుకో గల్గుతున్నారని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

సాంకేతిక శిక్షణ పొందాలని అభిలషించే ప్రతి వ్యక్తికైన ప్రభుత్వం పెచ్చు ధన్ని ఖర్చు చేస్తూన్నదనీ, దేశంలో పెచ్చు మంది సాంకేతిక పనివారు అభివృద్ధి చెందితే జాతీయ ఆదాయం కూడా పెరిగే వీల్లు ఉంటుననీ కడపలోని పరిశ్రమల శాఖ ఆసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎన్. వి. నాగేశ్వరరావు అన్నారు. ప్రతి పౌరుడూ స్వయం కృషిపై జీవించటానికి వీలుకల్పిట్ల, సంఘంలో వ్యక్తి గౌరవం కూడా పెరుగుతుందనీ, ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రజలు ఉత్సాహంతో చేయూత నివ్వాలని కూడా వీరన్నారు.

బ్యాంకు డెవలప్‌మెంటు ఉద్యోగి శ్రీ నరసింహులు కూడా ఉపన్యసించారు. విస్తరణ శాఖ ట్యోగి శ్రీ వై. వెంక్రట్రామరెడ్డి వందన సమర్పణ చేశారు.

(మ. వి.)

పామిడి హయ్యర్ సెకండరీ పాఠశాల

అనంతపురం, సెప్టెంబర్ 25—పామిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో హయ్యర్ సెకండరీ పాఠశాల పథకానికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వీ. చిట్టిబుర్రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. వచ్చే సంవత్సరం పామిడిలో బాలికల మాధ్యమిక పాఠశాలను ప్రారంభిస్తామని హామీ యిచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ దీపదయాళు నాయుడు అధ్యక్షత పహించారు. పాఠశాల సంఘాధ్యక్షుడు శ్రీ కె. రాధాకృష్ణయ్య శెట్టి స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. శ్రీనివాసరావు ఎందను సమర్పణ చేశారు.

టెంకాయ నార సరకుల ఎగుమతి

క్రమబద్ధంచేసే విషయమై ప్రత్యేక చర్చల ఏర్పాటు

హైదరాబాదు, సెప్టెంబర్ 26—భారత దేశం నుండి టెంకాయనార సరకుల ఎగుమతి వ్యాపారాలు విదేశాలకు సరకు పంపటంలోతీవ్రంగా పోటీ పడుతున్నందున పరిశ్రమకు చాలా కష్ట దాయకమై ఉన్నదనీ, ఈ ఎగుమతులు క్రమబద్ధం చేసేందుకు ఎగుమతుల అభివృద్ధి మండలి చేసిన సిఫారసుపై బుధవారం నుండి హైదరాబాదులో జరుగనున్న- భారత టెంకాయనార వ్యాపారుల సంఘ సమావేశంలో చర్చలు జరుపనున్నారు.

ప్రస్తుత పరిస్థితులు ఎగుమతి వ్యాపారంలో తీవ్రంగా పోటీ పడటానికి సంబంధించిన కారణాలను పరిశీలించేందుకు, ఇదివరకు ఒక ఎగుమతి అభివృద్ధి మండలిని ఏర్పాటుచేసుకున్నారు. ఈ సంఘం తమ సిఫారసులను భారత వ్యాపార సంఘానికి సమర్పించింది.

సరకు నాణ్యతలో ఏలాటిలోపం లేకుండా ఎగుమతి సరకుల సంఖ్యను తగ్గిస్తూ, ఏ కొన్ని రకాల సరకులను మాత్రం ఎగుమతి వ్యాపార దృష్ట్యా ఉత్పత్తులను చేయటానికి ప్రయత్నించాలనీ, ఎగుమతి సరకుల తనిఖీలలో చాలా ఆలస్యం జరుగుతున్నందున, ఈ తనిఖీ ఉద్యోగులను హెచ్చుగా నియమించాలనీ ఎగుమతి అభివృద్ధి మండలి సూచించింది. భవిష్యత్తులో టెంకాయ నార పరిశ్రమ హెచ్చుగా అభివృద్ధి చెందటానికి భారత వ్యాపార సంఘం హెచ్చుగా చర్చలు తీసుకోబోతున్నది.

బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో అర్చనలు

తాడిపత్రి, సెప్టెంబర్ 27—విజయనగర రాజుల కాలంలో నిర్మించిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పునర్నిర్మించిన ప్రాకార మంటప కూపాదుల సంప్రోక్షణ, అష్ట గ్రహ కూటమి అనావృష్టి దోషనివృత్తి కోరకై రుద్ర స్వాహకార హోమాలు, శ్రీ జోశ్యం జనార్ధన శాస్త్రి ఆధ్వర్యాన పవిత్ర ఘటాభిషేకం బిల్వార్చన కుంకుమ అర్చనలు వరుణ పర్జన్య బుుష్యశృంగ జపాలు శ్రీమద్రామాయణంలో బుుష్యశృంగాగమనమను వరకూ పారాయణ శ్రీ అషింతల వెంకట సుబ్రహ్మణ్యంగారిచేతను, విరాట పర్వ పారాయణం శ్రీ జి. రామచంద్రశాస్త్రిగారిచేత జరిపించారు. శ్రీ షా సోకల్‌చంద్‌పార్‌వాల్ సుమారు 5000 మందికి అన్నదానం చేశారు. జనం కాయకూరలతో తండోపతండాలుగా వచ్చారు.

గుత్తిలో అల్ప మొత్తాల పొదుపు ఉద్యమం

అనంతపురం, సెప్టెంబర్ 26—గుత్తి పట్టణంలో రూపాయి విలువకు సంబంధించిన ఒక పొదుపు ఉద్యమానికి బ్లాకు-డెవెలప్‌మెంటు ఉద్యోగి శ్రీ యస్. ఆదినారాయణ గుప్త ప్రారంభోత్సవం చేశారు. పాఠశాల విద్యార్థులందరూ మాపానికొక రూపాయి దాచుకొంటే, తృతీయ ప్రణాళికకు సంబంధించిన చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం సఫలీకృతం కాగలదని శ్రీ గుప్త అన్నారు.

జిల్లా పౌర సంబంధాల శాఖ ఉద్యోగి శ్రీ నరసింగరావు అధ్యక్షత వహించారు. ఇంతవరకూ పాఠశాల బాలబాలికలు రూ. 8 వేలు వరకూ పొదుపు ఉద్యమంలో పెట్టుబడి పెట్టారనీ, ఇది చాలా ప్రశంసనీయమపీన్న విషయమనీ, శ్రీ రావు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మహమ్మద్ గౌసీ వందన సమర్పణ చేశారు.

వెంగళత్తూరు ఉన్నత పాఠశాల

వెంగళత్తూరు, సెప్టెంబరు 26—వెంగళత్తూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభోత్సవం శ్రీ కె. సుందరరామానుజులు నాయుడు జరిపారు. ఆరణి ఉన్నత పాఠశాల ప్రధానాంధ్ర పండితులు విద్వాన్ కె. రాధాకృష్ణయ్య "ఆంధ్ర సారస్వతం—వరిణామం" పు గూర్చి ముచ్చటించారు. విద్వాన్ కె. ఎతిరాజులుగారు పరిచయ వాక్యములు పలికారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. రామదాను వందన సమర్పణ చేశారు.

అనంతపురంలో టాగూరు స్మారక మందిరం

అనంతపురం, సెప్టెంబరు 26—టాగూరు శతవార్షికోత్సవాల జ్ఞాపకార్థంగా రూ. 10 వేలు వెలువచేయగల ఒక భవనాన్ని నిర్మించాలని అనంతపురం జిల్లా కళా, చేతివృత్తుల సంఘం వారు తీర్మానించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ రాఘవరావు అధ్యక్షత వహించారు.

చిత్తూరు కళాశాల విద్యార్థి సంఘం

శ్రీ రాంలాల్ సలహా

చిత్తూరు, సెప్టెంబరు 26—ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘానికి విద్యాశాఖ డైరక్టరు డాక్టర్ ఎస్. రాంలాల్ నిన్న ప్రారంభోత్సవం చేస్తూ, విద్యార్థులు వర్తమాన సమస్యలు అవగాహనచేసుకొని, కళాశాలలో చక్కటి సంప్రదాయాలను నెలకొల్పాలని హితవు చెప్పారు. కార్మికులకూ యజమానులకూ గల సంబంధానికీ, విద్యార్థులకూ అధ్యాపకులకూ గల అనుబంధానికీ భేదం ఉన్నదని అంటూ, ఇది కొత్తగా ఆదరాబాదరా స్థాపించిన కళాశాల కావడం వలన కొన్నికష్టాలుంటాయనీ, విద్యార్థులూ అధ్యాపకులూ సరిపుచ్చుకొని చదువులు సాగించాలనీ డాక్టర్ రాంలాల్ సలహా యిచ్చారు. కళాశాలకు శాశ్వతమైన వసతి అమరేదానికి కొన్ని ఏళ్ళు పడుతుందనీ, పట్టణంలో కొన్ని ప్రాంతాలు తాము, చూచివచ్చామనీ, కళాశాల నిర్మాణానికి తగు చోటు నిర్ణయించే బాధ్యత ప్రభుత్వానిదనీ డైరక్టరు చెప్పారు.

సమావేశానికి ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. సుబ్బరాజు అధ్యక్షత వహించారు. విద్యార్థులు అధ్యాపకులూకాక పూర్వప్రముఖులు శ్రీయుతులు పి. వెంకటకృష్ణయ్యనాయుడు, ఎం. ఎస్. ఎస్. రాఘవన్, కోలా సుబ్బరామయ్య, వి. కె. రాజగోపాలయ్యంగార్, ఎన్. వెంకటరామిరెడ్డి, విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరక్టరు పి. ఎస్. ఎస్. మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. ఎస్. రామవులుచెట్టి, కుమారి ఎస్. డి. శారి ప్రభృతులు కూడా హాజరైనారు.

మడకశిర ప్రాంత పరిస్థితి

మడకశిర, సెప్టెంబరు 25—మడకశిర పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ సై. సీ. తిమ్మారెడ్డి ఇట్లా ప్రకటిస్తున్నారు:—అనంతపురం జిల్లాలో పరిస్థితులు దుర్భరంగా ఉన్నవి. శ్రీ ఎం. టీ. రాజు ఈ జిల్లా పర్యటనలో కల్యాణదుర్గం మరియు ధర్మవరం తాలూకాలు మాత్రమే బాగా దెబ్బతిన్నవని ప్రభుత్వమునకు నివేదిక పంపియుండుట చాలా ఆశ్చర్యకరమను. వారు సెప్టెంబరు 9 న మడకశిర ప్రాంతమునకు వచ్చినప్పుడు ఇక్కడి పరిస్థితులను కళ్ళారాచూచి ఈ తాలూకా గూడ చాలా దుర్భర స్థితిలో ఉన్నదని ప్రజాప్రతినిధులలో అనిరి. తమ వినికిలో ఈ తాలూకాను బాగా దెబ్బతిన్న ప్రాంతంక్రింద పరిగణింపకుండుట శోచనీయం. ఈ తాలూకాలో రేకులకుంట మొదలు కొని హేమావతి వరకు గల గ్రామాలన్నిటిలో [illegible] ప్రజలు మైసూరు ప్రాంతపు చెరువులకు వలసపోవుచున్నారు. కొన్ని గ్రామములలో దారుణ పరిస్థితులకు తార్కాణము. అంబు పలకేవలం కళ్యాణదుర్గం, ధర్మవరం తాలూకాలలోనే కాక ఈ తాలూకాలోని పరిస్థితులను కూడా ప్రభుత్వం గుర్తించి వత్తరమే పర్య తీసుకోనాలి ప్రార్థించుచున్నాను.

కడపజిల్లా కాంగ్రెసు ప్రచార శిబిరం

కడప, సెప్టెంబరు 25—కడపజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. పి. విరారెడ్డి ఇట్లా ప్రకటిస్తున్నారు:—ఎన్నో ఎన్నికల్లో ప్రచారం చేయడానికి కడపజిల్లా కాంగ్రెసు సంఘం అక్టోబరు 11 నుంచి 17 వరకూ ఒక్కొక్క శాసనసభా నియోజక ఎన్నికకి 8 మంది పురుషులనూ, ఇద్దరు స్త్రీలనూ ప్రచారకులుగా తర్బీదు చేయదలచారు. కడప పట్టణంలోనే, శిక్షణ శిబిరం నెలకొల్పుతారు. శిక్షణ కాలంలో ప్రణాళికాశాఖ మంత్రి, కాంగ్రెసు ప్రముఖులు ఉపన్యసిస్తారు. కాపున శనివారం 31 లోపల శిక్షణ తరగతులలో చేరగోరువారు పూర్తి అడ్రసుతో జిల్లా కాంగ్రెసుకు తెలుపుకొనవలయునను. మండల కాంగ్రెసు అధ్యక్షులు, అభ్యర్థిత్వానికి దరఖాస్తుచేసిన పెద్దలుకూడా యీ విషయంలో శ్రద్ధ తీసుకొని శిక్షణ కొరకు తగినవారిని పంపుదురని కోరుతున్నాము. శిక్షణాకాలంలో ఉచిత భోజనం వసతులు ఉంటాయి.

అనంతపురం సేవా సమాజం

అనంతపురం, సెప్టెంబర్ 25— సేవా సమాజ సమావేశం కలెక్టరు శ్రీ కె. వి. రాఘవరావు అధ్యక్షతన జరిగింది. సమాజానికి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి దంపతులు గత నెండెండ్లలో చేసిన సేవను ప్రశంసించారు.

నూతన కార్యవర్గం—అధ్యక్షుడు: శ్రీ రాఘవరావు; ఉపాధ్యక్షురాండ్రు: శ్రీమతులు రుక్మిణీ విశ్వమూర్తి, సావిత్రి దాదాయణరావు; కార్యదర్శి: శ్రీమతి పసుంధరా శ్రీనివాసన్; సహాయ కార్యదర్శి: శ్రీ యస్. ఆర్. బడ్డీ; కోశాధికులు, శ్రీయుతులు పి. యస్. శర్మ, బి. గోపాలకృష్ణ; సభ్యులు: శ్రీమతులు కట్టా మవర్లమ్మ, జి. వెంకటసుబ్బమ్మ, శ్రీ జి. సాంబమూర్తి.

శ్రీ పి. ఎస్. శర్మ వందన సమర్పణ చేశారు.

అనంతపురంలో వకీలుకు వీడ్కోలు

అనంతపురం, సెప్టెంబరు 25—హైదరాబాదు నిజాం చక్కెర ఫ్యాక్టరీకి న్యాయ సలహాదారుగా నియామకమయిన న్యాయవాది శ్రీ పి. ఎరసింహారి గౌరవార్థం నిత్రులు విందు ఏర్పాటు చేశారు. శ్రీయుతులు వి. ఆర్. చంద్ర, కె. ఎస్. జయరాం, డి. హెచ్. వెంకోబరావు ప్రభృతులు పాల్గొన్నారు. (మ. వి.)

క్రీడా లోకం

సైమి ఫైనలుకు బొంబాయి జట్టు

అంతర్విశ్వవిద్యాలయ బాడ్మింటన్

హైదరాబాదు, సెప్టెంబరు 27— బొంబాయి విశ్వవిద్యాలయం జట్టు మరాట్వాడా జట్టును వరుసగా మూడు గేముల్లో వోడించి దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ బాడ్మింటన్ సెమిఫైనలును చేరుకుంది. ఈ జట్టు బరోడావూనా జట్టు మధ్య విజేతలతో సెప్టెంబర్ 29 న ఆడుతుంది.

మరో విభాగంలో గుజరాత్ జట్టు హోజరు కానందున నాగపూర్ జట్టు సెమిఫైనలు చేరుకుంది.

ఫలితాలు: సింగిల్సు: ఏ.ఎల్. గిండే, ఎన్. యస్. ఆప్టేను 15—10, 15—2 తోను యస్. యం. నలేకర్ యస్. యస్. గోవేకర్‌ను 15—6, 15—5 తోను వోడించారు.

డబుల్సు: పాపని, సంజత్ జట్టు ఆప్టేగోవేకర్ జట్టును 14—17, 15—4, 12—5తో వోడించింది.

ఫుట్‌బాల్‌లో ఉస్మానియాపై కేరళ గెలుపు

అణ్ణామలై నగరు, సెప్టెంబర్ 26—అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పంజాలలో కేరళ జట్టు ఉస్మానియా జట్టును 3—0 గోలులతో యిక్కడ యీ సాయంత్రం వోడించింది.

అణ్ణామలై విశ్వవిద్యాలయం పీక్షెకగోలుతో మరాట్వాడాను గెలుచుకుంది.

దక్షిణ మండలం పోలీసు ఆట పోటీలు

మద్రాసు, సెప్టెంబర్ 26—దక్షిణ మండల పోలీసు ఆటల పోటీలు నవంబరు ఆఖరు వారంలో కేరళలో జరుగుతాయి. అందులో మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్ జట్లు పోటీచేస్తవి.

ఫుట్‌బాల్, హాక్, వాలీబాల్ ఆటలలో పాల్గొనటానికి మద్రాసు తరపున యీ క్రింది జట్లను ఎన్నుకొని ఉన్నారు.

ఫుట్‌బాల్: సిరిరాజన్, యస్. శంకర నారాయణన్, స్వామినాథన్, అబ్దుల్లా కుట్టి, రాజారామ్, ముత్తు, సయ్యద్‌అలావి, అబ్దుల్లా, అరుణగిరి, నవమణి, అమలరాజ్, కోచువ్ని, ధర్మన్, చిన్నదొరై.

హోక్: ఆరోగ్యస్వామి, లక్ష్మణన్, మురుగేశన్, కృష్ణన్, నటరాజన్, మంగాలి వడివేలు, పిర్నాంకెట్టై, మునుస్వామి, పాండియన్, పట్టుస్వామినాథన్, శివనాథన్, రామానుజం, రంగదాస్.

వాలీబాల్: సతార్, తంగప్పన్, రహమతుల్లా, వక్కూ, కృష్ణన్‌సేరి, భగవతియప్పన్, పెరుమాళ్, కృష్ణన్, మునుస్వామి.

భారత్ — అమెరికా డేవిస్‌కప్ పోటీలు

అమెరికా రాయబారి సతీచే సెప్టెంబరు 29 న నిర్ణయం

ఢిల్లీ, సెప్టెంబరు 26—అమెరికా—భారత దేశాల మధ్య డేవిస్‌కప్, సెమిఫైనల్ పోటీల నిర్ణయం చేయటానికి అమెరికా రాయబారి సతీ మిసెస్ జే. కే. గాల్‌బ్రైత్ సెప్టెంబరు 29 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జెల్ట్సు ఫోర్డు క్లబ్బులో లాట్లు వేస్తారని అఖిల భారత లాన్ టెన్నిస్ సంఘ కార్యదర్శి శ్రీ షాంకర్‌సింగ్ నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

భారత్—అమెరికాల మధ్య రెండు సింగిల్సు సెమిఫైనల్సు పోటీలు సెప్టెంబరు 30 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలనుండి వేవెల్ స్పోర్ట్సు క్లబ్ కంకర కోర్టులలో జరుగుతవి. ఏ ఒక పోటీనాని అనంపూర్తిగా ఆగిపోతే అది మరునాటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు కొనసాగిస్తారు.

డబుల్సు పోటీ మరునాటి రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆకరు రోజున మిగితా రెండు సింగిల్సు పోటీలు జరుగుతాయి.

పోటీలోని రెపరు వేరు వేరు ప్రకటిస్తారు.

అమెరికా జట్టుకు కేప్టెన్ హోదాలో నవిన డేవిస్ యల్. ఫ్రీడ్ కూడా యీ పత్రికా గోష్ఠికి హాజరైనారు.

సెమి ఫైనలుకురెండు దేశాల జట్లు

కొలంబో రగ్బీ

కొలంబో, సెప్టెంబర్ 26—ఇక్కడ సాగుతున్న అఖిల భారత రగ్బీ ఎందాల సెమి ఫైనల్సులో భారత్ సింహళ జట్టు పోటీచేస్తోంది.

సోమవారం జరిగిన క్వార్టరు ఫైనలులో సింహళం బాల్చీరియున్ను ద్వితీయ[illegible] జట్టు ఆర్మీనియున్ను గెలిచి సెమిఫైనల్సు చేరుకుంది.

బొంబాయి, బెంగాల్ ఫైనల్సు జట్ల మధ్య జరిగిన మరొక క్వార్టరు ఫైనల్సులో 3—3 తో ఉభయులు సమం అయిన కారణాన సోటీ ద్రా అయింది.

భారత టెన్నిస్ జట్టుకు వియత్నాం ఆహ్వానం

ఢిల్లీ, సెప్టెంబరు 25—సైగాన్‌లో అక్టోబరు 26వ జరిగే జాతీయ దినోత్సవాల సందర్భంలో పాల్గొనడానికి ఇద్దరు భారతీయ టెన్నిసు ఆటగాళ్లను వియత్నాం ప్రభుత్వం ఆహ్వానించింది.

ఆ దేశానికి సంబంధాల ఇద్దరు ఆటగాళ్ల పేర్లను సూచించవలసిందిగా అఖిలభారత క్రీడామండలి అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘాన్ని కోరి ఉన్నది.

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, పో. బా. నం. 44, కాలికట్-1.

(కేరళ గవర్నమెంటు సంస్థ)

SISTA'S

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదన్నీ, నీ చరిత్రిన్న చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ పరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కోరు [illegible] తేదీ ఫలితములు 12 [illegible] నీ ఆయుష్షు, ఆరోగ్యమును, జీవిత మార్గము, నీ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డల

★ వర్జీనియా పొగాకు ★



వర్జీనియా పొగాకు - సాగుబడి బాగోగులు

—: x :—

డి. విశ్వనాధరెడ్డి
(డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ)

ఆంధ్రదేశము నాణ్యమయినవర్జీనియాపొగాకు పంటకు పేరుపడింది. ఏనదేశములోనివర్జీనియా పొగాకు వంటలో నువారు 95 శాతం ఆంధ్రదేశములోనే సాగుబడి అగుచున్నది. ఈ పంట ఆంధ్రదేశమునకు వచ్చి సుమారు 40 సంవత్సరములు అయినది. ఇంతవరకు ఏకేటా పొగాకు విస్తీర్ణము పెచ్చుచునే యున్నది. వేలాది రైతులు లక్షలకు పైగా వనివాండ్రు ఈ పంటమీదనే ఆధారపడి యున్నారు.

వర్జీనియా పొగాకు మన దేశములో సిగరెట్ తయారుచేయుటకేగాక, అనేక విదేశములకుకూడ ఎక్కువగా ఎగుమతి అగుచున్నది. నూటికి 25 వంతులు మన దేశములోనే సిగరెట్ తయారు చేయుటకు ఉపయోగించుచున్నారు. మిగతా 75 శాతము విదేశములకు ఎగుమతి అయి దానివల్ల 12 కోట్లు విదేశీ మారకపుసొమ్ము రాబట్టుటకు చాలా ఉపయోగకరమయినది.

ఆదిలో మనము పండించిన వంటకు ఏ విధమైన కష్ట, నష్టములు లేకుండా ఎగుమతి చేసుకొనగలిగినాము. కానీ రాను రాను విదేశములలో పొగాకు కొనుగోలునకు పోటీ ఎక్కువయి వారు కొన్ని షరతులు పెట్టుచున్నారు. ఈ షరతులను మనము అవలంబించక తప్పదు. ఎందుచేతనగా, విదేశీమారకమునకు పొగాకు ఎగుమతులు చాలా అవసరము. విదేశీ కొనుగోలుదారుల షరతులలో ముఖ్యమయినది మనము ఎగుమతిచేయు పొగాకు వాణ్యమయిన సిగరెట్టు తయారు చేయుటకు అనుకూలముగా ఉండవలెను. వాణ్యమయినపొగాకు పండించినయెడల విదేశ మార్కెట్టులకు మన పొగాకు ఎగుమతి కాదు. దీనివలన మన దేశపు పొగాకు రైతులకు పొగాకు మీద ఆధారపడియుండి వనివాండ్రకు, పొగాకు పరిశ్రమకుకూడ తీరని నష్టము వాటిల్లను.

మనము పండించు పొగాకు వాణ్యత కలిగి యుండవలెనన్న కలిలేని మంచి విత్తనములు, వేరెన్నికగల రకములు, అనువయిన భూములు, మరి అయిన ఎరువులు, సకాలములో జరుగు వివార తోపాయములు, సక్రమమయిన పద్ధతులలో ఆకును రెలుచుట, బ్యారనులలోనికి ఎక్కించి వసిన క్యూరింగుపద్ధతులు అవలంబించుట చాలా అవసరము. ముఖ్యముగా సరిలయిన పై ఎమ్మిక

లాలు, గుంటూరు పరిశోధన స్థానములలో తయారగుచున్నవి. వీటిని ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు విస్తరణశాఖవారు పొగాకు పండించు ముఖ్య కేంద్రములలో సరఫర చేయుచున్నారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీవారు కూడా వారి ముఖ్య కేంద్రములద్వారా, విత్తనములు పండించి, సరఫరా చేయుచున్నారు. ఈ విత్తనములలో డెక్ (కెమ్ము అను రకము ఎక్కువ వ్యాప్తి చెందినది. హారిసన్ స్పెషల్, ఫాదం, వర్జీనియాగోల్డ్ వగైరా విత్తనములు పేరెన్నికయై యున్నవి. కాకర్బు అను పుగాకు విత్తనము ఇంకను కొన్ని చోట్ల సాగు యుగుచున్నది. దీనినుండి తయారయిన పుగాకు రంగు నిలువ యుండదని, మంచి సిగరెట్టు తయారు చేయుటకు పనికిరాదని, పొగాకు కొనుగోలుదారులు నిషేధించుచున్నారు. అందునే ఈ 'కాకర్బు' రకమును రైతులు సాగు చేయకూడదు. పొగాకు పండించు రైతులు నదరు భూములలో మిట్టని పొగాకు విస్తరణ శాఖవారిచే తనికీ చేయించి, తను సలములకు అను

చైన ఎరువులను వేసుకొనుట చాలా ముఖ్యము. సాగుబడిచేయువద్ధతులలోను, రిరువు,క్యూరింగు, మార్కెటింగు పద్ధతులలోనూ, నవీనపద్ధతులను పొగాకు విస్తరణ శాఖవారి సలహాలను పొంది రైతులు నాణ్యతగల పొగాకును పండించుట శ్రేయస్కరము.

ఇంతేకాక, పొగాకు వంటకు నిషేధింపబడిన భూములుఏవనగా, చవుడు, వల్లపు ప్రదేశములు, వరి మాగాణి భూములు, రెరువు గర్భములు.

ఇట్టి భూములలో వర్జీనియా పుగాకు సాగుబడి నేసిన పొగాకు రంగు నిలువక పోవుటగానీ, మంద నుగా యుండకపోవుటగానీ, తేలికగా యుండుట గానీ, కాల్పు తక్కువగాయుండుటకానీ, జరుగును. ఈ రకపు పొగాకును కొనుగోలు వర్తకులు కొన కూడదని నిశ్చయించిరారు.

కనుక, పొగాకురైతులు పేరెన్నికగల డెల్ కెన్ట్, హారిసన్ స్పెషల్, ఫాదం, వర్జీనియా గోల్డ్, వగైరా విత్తనములను సాగుచేసి, సాగు పద్ధతులలో నవీన పద్ధతులు అవలంబించుట శ్రేయస్కరము. మరియు పొగాకు పండించు రైతులు వర్జీనియా, పొగాకును చవిటి భూములలోను, పల్లపు ప్రదేశములలోను, వరి మాగాణి కాలములలోను, రెరువు భూగర్భములలోను తదితర పొగాకువంటకు అనుకూలముకాని ఇతర భూములలోను సాగుచేయక, వాణ్యమయిన పొగాకునే పండించెదరని పెచ్చరించటమయినది.

మేలురకంవర్జీనియాపొగాకునే పండించండి

వాణిజ్య వంటలలో వర్జీనియా పొగాకు చాల ముఖ్యమయినది. వర్జీనియా పుగాకు వుత్పత్తి చేయుటలోనూ, దానిని తగు విధముగా తయారు చేసి అమ్ముటకు సిద్ధము చేయుటలోనూ, పొగాకు వేల రైతులు, క్యూరర్లు; అధిక సంఖ్యలో నువసాయిక వనివాండ్రు, (గేడింగు వని వారలు; వందలాది వ్యాపారస్థులు, ఎగుమతి దారులు వనిచేయుచున్నారు. వర్జీనియా వంటకు సాధనమయిన గుంటూరు, గోదావరీ ప్రాంత సౌభాగ్యానికి ఆర్థిక వ్యవస్థకు పొగాకు వంత వప్పుచున్నది. అందువలన మంచిరకపు విత్తనము లచే పండింపబడిన పొగాకును, సరియైన భూములలో సాగుబడి చేయబడిన పొగాకును మాత్రమే పొగాకు పరిశ్రమకులు కొనుటకు నిశ్చయించి యటుల తెలియచ్చినది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖారు "కాకర్బు" విత్తనముల వాడకము మంచిదికాదనీ, (శ్రేష్ఠమయిన, ఆవిూదింపబడిన ఎత్తములలో నాణ్యతలేని అనువగు భూములలో పొగాకు పండించవనీ, సలహా నిచ్చుచున్నారు. వీరేకాక, కేంద్ర వభుత్వపు ఏగ్‌మార్కు శాఖవారు కూడా (గేడ్ చేయబడే మంచిరకపు పొగాకులో సరిగాని పొగాకు రకము మిశ్రమమై యుండకుండుటకుగాను "ఏగ్‌మార్కు" చేసే విధానములో తగిన మార్పులు చేయవలసిన అవసరము యేర్పడినటుల సూచించుచున్నారు.

ఈ కారణాలవలన, కాకర్బు విత్తనములలో వుత్పత్తి అయిన పొగాకును, యితర సరికాని రకముల పొగాకు వుత్పత్తిని, చవిటి వేలలూ, మాగాణి భూములూ, రెరువు గర్భములలూ, పల్లపు (బాడుగ) పొలములలోను పొగాకుసాగు



వాణిజ్యానికై వర్జీనియా పొగాకు తయారీ

—: x :—

శ్రీ యస్. పి. ఛటర్జీ, ఐ. ఎ. యస్.
(భారత ప్రభుత్వపు వ్యవసాయ వాణిజ్య సలహాదారు)

మన దేశములో వర్జీనియా పుగాకు దాదాపు నాలుగు దశాబ్దములుగా సాగుబడి యగుచున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, గోదావరీ, ప్రాంతము వర్జీనియా పొగాకు వుత్పత్తిలోనూ, వాణిజ్యంలోనూ ప్రసిద్ధి కెక్కినది. వాస్తవంలో మనదేశములో పండే వర్జీనియా పొగాకు వంటలో 95 శాతము ఆంధ్రప్రదేశ్‌లోనే పండుచున్నది. సాగుబడి అయ్యే ప్రాంత విస్తీర్ణత, వుత్పత్తి అయ్యే వంటకూడా ఏకేటా పెరుగుతున్నవు. 1961 సంవత్సరపు పంటకు చేయబడిన అంచనాల ప్రకారం దాదాపు 145 మిలియనులు (14½ కోట్లు) పొనులు వర్జీనియా పొగాకు, ఆంధ్రప్రదేశ్‌లో పండింపబడినది.

మన దేశపు వర్జీనియా పుగాకు చాలావరకు యితర దేశాలకు ఎగుమతి అగుచున్నది. మన దేశానికి విదేశీ మారక(దవ్యం సంపాదనలో వర్జీనియా పొగాకు ఒకటి. 1960 సం. లో ముగిసే (శ్రీవార్షిక సగటు ప్రకారం మన దేశపు బ్యారన్ పుడిపొగాకు ఎగుమతుంద్వారా సవిపంచవత్సరములకు. 12 కోట్లు విదేశీ మారక(దవ్యం దేశానికి లభించినది.

ఎర్జినియా పొగాకు సాగుబడిలోనూ, పీదప దానిని వాణిజ్యానికై తయారు చేయుటలోనూ, గమనించవలసిన కొన్ని ముఖ్యవిషయాలను మనం పాటించినటుల తోచుచున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వుత్పత్తి అయ్యే అన్నిరకాల వర్జీనియా పుగాకు ముచి సిగరెట్లు తయారు చేయుటకు పనికిరాదు. ఈ పొగాకు సాగుబడిలయ్యే అన్ని నేలలూ కావలసినంత మంచిరకాల పొగాకునకు తగినంత (శ్రేష్ఠమయినవి కావన్నీ తెలియ చున్నది. అంతేకాక, పొగాకు సాగుబడిలో వరుస క్రమమున పై రు మార్పులు మార్చి, పంటచేసే వద్దతి (పంటల (భమణ వద్ధతి) ని జరుగుట వేదని ఎరువులను పిచ్చక్షణ లేకుండా వాడుట కూడా తరుచు జరుగుచున్నదని, తెలియవచ్చినది. ఈ కారణములవల్ల, కొన్ని కొన్ని నాణ్యతలేని రకాల పొగాకు వాణిజ్యములో కానరాగమున్నది.

కాకర్బు విత్తనములలో ఉత్పత్తి అయ్యే వర్జీనియా పొగాకు ఒకటి. విత్తనము తయారు చేయుచానికి ఎంతమాత్రము తనిసిని సూచించబడుచున్నది. అటులనే చవిటి నేలలలోనూ, చెరువు భూగర్భములలోనూ, మాగాణి భూములలోనూ, పల్లపు (బాడుగ) పొలములలోనూ వండించిన వర్జీనియా పొగాకు నాణ్యమయిన సిగరెట్లు తయారికి పనికిరాదని తెలియచున్నది. ఈ రకాల పొగాకులో వుండే లోటు పాటు లేవనగా

1. బేరు కట్టిన తరువాతకాని, గిడ్డంగులలో కొంతకాలము నిలువయున్న మీదటకాని, ముదటవుండే రంగుమారి ఒక విధమయిన పాలిపోయినట్టై, బాడివ రంగుగా మారుట;
2. ఆకు మందముశేక, కాగితమువలే పలుచనగా, తేలికగానూ ఉండుట.
3. కాల్పుకూడా చాలా అసంతృప్తిగాఉండును.
4. అంతేకాక, నూజుముగా వర్జీనియా పొగాకునకువుండే నమృద్ధికరమయిన ఘాటు, సువాసనల లోపము.

(ప్రపంచములో పుగాకు ఉత్పత్తిచేసే దేశాలు రానురాను ఎక్కువగలుస్తువని అందరకూ తెలిసిన విషయమే. కాబట్టి, మనం శ్రేష్ఠమయిన పొగాకును పంపించాలి. ముందు ముందు ఉంకా ఎక్కువ శ్రేష్ఠమయిన రకాలను పండించాలి. అండే పంటలలో పొచ్చుతగ్గతికాకలే ఎక్కువనా వుండడానికే (ప్రయత్నంచేయాలి. యిదివరలో చెప్పిన నాణ్యతగాని రకాలను మన పంటనుండి పూర్తిగా తొలగించాలి.

శుద్ధమయిన (కల్తీలేని) మేలురకపువర్జీనియా పొగాకే ఎగుమతి చేసే నిమిత్తం తద్వారా (ప్రపంచ వాణిజ్యములో భారతదేశపు వర్జీనియా పొగాకు నకు తగిన (ప్రతిష్ఠ సొంతెబ్బటకుగాను మన వర్జీనియా పొగాకే గాక, యితర రకాల పొగాకు కూడా ఏగ్‌మార్కు (గేడులకు సంబంధించిన పట్టమ్ము యొక్క నియమములు (ఏకరూపగా రకములుగాను, ఏగ్‌మార్కు (గేడుల (ప్రకారము ఎగుమతి అగుచున్నవి. వస్తుతం పొగాకు కొనుగోలుదారుల యిష్టాయిష్టములలో వచ్చిన మార్పులవల్ల యింతకుముందు వివరించిన నాణ్యత (గుంటి తొలగించే నిమిత్తమై ఏగ్‌మార్కుచేయు విధానములో వీల్చగాను చెప్పెలగాను కట్టిన తరువాతను కూడా, తగినమార్పులు చేయవలసిన అవసరము వచ్చినది.

అందుచేత, "ఏగ్‌మార్కు పేకరు"లు, రైతులు కూడా, యీసరిగాని, (శ్రేష్ఠతగాని పొగాకు పండించు కుండుటకు, ఎగుమతి చేయ కుండుటకుగాను చేసెడి కృషికై తగురీతి సహకరించి, తన్మూలముగా భారతదేశపు పొగాకు వ్యవసాయ వాణిజ్యాభి వృద్ధికై తోడ్పడవలెనని మనవి చేయుచున్నాము.

నాణ్యమైన వర్జీనియా పంటకు నియమాలు

ఆంధ్రదేశానికి పొగాకు పంట ఆణిముత్యము. ఇది మనకు డైవ మిచ్చిన వరము. దీనిపై ఆధారపడే రైతులు వేలకు వేలు. వ్యవసాయిక, పారిశ్రామికులు, లక్షలకు లక్షలు. కాన ఎంతో శ్రద్ధా భక్తులతో ఈ పంటను అభివృద్ధి పరచుటకై పాటుపడుచున్నాము. అయినచో, ఈ రోజులలో అతి వేగముగా జరిగే సాంకేతిక, వైజ్ఞానిక అభివృద్ధికరమయిన మార్పులతో మనం చేసే కృషి సాలక పోవుచున్నది. అందుచేతనూ, మరే కారణములు చేతనేమి, మన బారన్ పుగాకు పండించుటలోనూ, దానిని అమ్మకమునకు తయారు చేయించుటలోనూ, తెలిసియో, తెలియకనో కొన్ని లోటుపాట్లు సంభవిస్తూన్నాయి. తెలియని విషయములు తెలిసికొని, తెలిసియున్న విషయములు వెంటనే ఆచరణలో పెట్టి, భుజకీర్తిని ముందుకు సోవుట మన కర్తవ్యము.

వర్జీనియాపొగాకు సిగరెట్లకు ఉపయోగపడే దని అందరకునూ తెలిసిన విషయమే: మరియూ మన పుగాకుపంట, వాణిజ్యమూ కూడా ఎక్కువగా ఈ పొగాకు ఎగుమతులపై ఆధారపడి యున్నది. అందుచేత మన పంట మన పరిశ్రమ అభివృద్ధి చెందాలి అంటే, తదనుగుణ్యముగా ఎగుమతులు కూడా ఎక్కువవుతూ వుండాలి. అందుకుగాను ముఖ్యంగా విదేశాల లోని సిగరెట్టు పరిశ్రమలకు

సరిపడు నాణ్యమయిన బేరను పొగాకును మనం పండించాలి. దాన్ని (శమపద్ధతిని సరఫరాచేయాలి.

నాణ్యమయిన వర్జీనియా పొగాకు పండించి, తయారు చేయుటకు నాలుగు ముఖ్యమయిన నియమములు వున్నవి.

1. కల్తీలేని మేలురకపు విత్తనములు ఉపయోగించుట.
2. సాగుబడికి సరియైన, శ్రేష్ఠమయిన భూములు.
3. ఆకు విరమటలోనూ, క్యూరు చేయుటలోనూ, ఆధునిక పద్ధతులను పాటించుట.
4. పండిన పంటలో ఏ కారణముచేతనైనీ, మిశ్రమమై యున్న వనికిరాని పొగాకును తీసివేసి ఏగ్‌మార్కు (గేడుల (ప్రకారము అమ్మకమునకై తయారుచేయుట.

రైతులే తమ తమ సహకార సంఘములద్వారా యీ (శమపద్ధతిని అవలంబింప వచ్చును.

మేలురకపు వర్జీనియా విత్తనములలో ముఖ్యమైనవి, అందరకూ తెలిసినవి డెల్ (కెమ్ము, హారిసన్ స్పెషల్, ఫాదం, వర్జీనియా గోల్డ్, అటులనే వల్ల రేగడి నేలలు, తత్సంబంధమయిన రేగడి నేలలు బేరన్ పుగాకు పరిటకు (శ్రేష్ఠమయిన భూములని తెలియుచున్నవి.

"కాకర్బు" విత్తనములు వంటి భూములు, మాగాణి భూములు, బాడుగ (పల్లపు) భూములు, చెరువు గర్భములు, నాణ్యమయిన వర్జీనియా పొగాకు పంటకు ఎంతమాత్రమూ సరియైనవి కావని తెలియుచున్నది. అంతేకాక, ఈ సరికాని విత్తనములవల్ల పండిన పుగాకు ఈ (శేష్ఠతగానీ భూములలోపండిన పొగాకుకి రంగు నిలువక పాలిపోయిన బూడిద రంగుగా గానీ, మందములేని తేలిక అయి నడిగాగానీ, కాల్పు తక్కువ అయినదిగాగానీ, తగినంత మాటు, సువాసన, లేని రకములుగాగానీ, మారుచున్నవి. మరియు ఈ సరికాని భూములలో పండిన బేరను పుగాకు నియపయున్న మీదట మొట్టమొదటిలో యున్న రంగు నిలుచుట లేదు.

ఇటువంటి నాణ్యతలేని పొగాకు మన దేశములోనూ, విదేశములలోనూ, వున్న సిగరెట్టు పరిశ్రమలవారికి అనుగుణ్యముగా వుండుటలేదని తెలియుచున్నది. దాన్ని (శమపద్ధతిని సరఫరాచేయాలి.

అందుచే ముఖ్యముగా సౌచరించవలసిన దేమనగా కల్తీలేని మేలురకపు విత్తనములే నువయోగించి, సైన చెప్పిన వరిటిభూములు, మాగాణి భూములు, బాడుగ (పల్లపు) భూములు, చెరువు గర్భములు, నాణ్యమయిన వర్జీనియా పొగాకు పంట అభివృద్ధి చెందును. దానివలన మనకు, మన దేశమునకు, సామాజికంగానూ ఆర్థికంగానూ, అభివృద్ధి చేకూరును.

ఇట్లు
కార్యాచరణ సమితి,
(నాణ్యమయిన పుగాకు పండించుటకు (పచార సమితి)

హెచ్చరిక

చెరువు గర్భములలోను, మాగాణి (ఊడ్పు) భూములలోను, పల్లపు భూములలోను, చవిటి భూములలోను అనగా పొగాకు పంపించుటకు పనికిరాని భూములలో పండించ బారను పొగాకు తేలికగా ఉండును. గిడ్డంగులలో నిల్వయుంచిన కాలములో త్వరితముగా రంగుపోవును. కాల్పుగూడా సరిలేదు. ఈ కారణములవల్ల మన దేశము లోను, ఇతర దేశములలోను సిగరెట్లను తయారు చేయుటకు పనికిరాదు. అందువల్ల పైన ఉపహరించిన భూములలో బారను పొగాకు పంపించుటవల్ల ఏనిధమైన ఉపయోగము ఉండదని మేము తెలియజేయుచున్నాము. సదరు భూములలో బారన పొగాకు పంపించి, అమ్ముడుపోక నష్టపడరని నమ్ముచున్నాము.

పొగాకు కంపెనీలు

1 ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లి.,
2 నేషనల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
3 బ్రిటిష్ ఇండియా టుబాకో కార్పొరేషన్ లి., గుంటూరు
4 గోల్డెన్ టుబాకో కంపెనీ (ప్రైవేట్) లి., గుంటూరు
5 ఈస్ట్ ఇండియా టుబాకో కంపెనీ(ప్రైవేట్)లి., గుంటూరు
6 కె. రామయ్య, కె. రామకృష్ణమూర్తి కంపెనీ, గుంటూరు
7 పోలిశెట్టి సోమసుందరం, గుంటూరు
8 టి. వెంకటకృష్ణయ్య అండు కంపెనీ, గుంటూరు
9 ఎం. వెంకటేశ్వరరావు అండు కంపెనీ, గుంటూరు
10 ఏ. గట్టుపల్లి అండు కంపెనీ, గుంటూరు
11 పాదర్తి రత్నం అండ్ కంపెనీ, గుంటూరు
12 మద్ది వెంకటరత్నం, చిలకలూరిపేట
13 కొల్లా వెంకటనారాయణ, రుచూరు
14 చేగు కృష్ణమూర్తి, గుంటూరు
15 మధాలి రాములు (శెట్టి, ఏటుగుళ్ళపాడు
16 మాజేటి అండ్ ఏకాం గుంటూరు
17 కే. రాఘవయ్య, కే. రామమూర్తి కంపెనీ, చిలకలూరిపేట
18 చేబోలు బ్రదర్స్, గుంటూరు
19 కే. తిరుపతిరాయుడు అండు చాగంటి కోనయ్య, పరుచూరు
20 ఘంటా గోపాలకృష్ణయ్య చౌదరి అండు కంపెనీ, రుచూరు
21 కక్కెర దానయ్య అండు కంపెనీ, చిలకలూరిపేట
22 శ్రీ జయలక్ష్మి టుబాకో కంపెనీ, తాడికొండ
23 బెస్టు ఇండియా టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ, తాడికొండ
24 యునైటెడ్ టుబాకో ప్యాకర్సు (ప్రైవేట్)లి., గుంటూరు
25 వై. వి. ఎల్. నరసింహారావు, గుంటూరు
26 తల్లం వేరయ్య అండు కంపెనీ, గుంటూరు
27 హజిశిలేమాన్‌ఖాన్ అండు మహబూబ్‌ఖాన్, గుంటూరు
28 పెంటేల కోటయ్య, గుంటూరు
29 ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గుంటూరు
30 ది గుంటూరు టుబాకోస్ లి., గుంటూరు
31 కే. ఎన్. సుబ్బయ్య పిళ్లై అండు కంపెనీ, ప్రైవేట్ లి., గుంటూరు
32 ది ఇండియన్ కంట్రీ అండు వర్జీనియా టుబాకో కంపెనీ, గుంటూరు
33 బొమ్మిడాల పూర్ణయ్య, గుంటూరు
34 ఏ. ఎన్. కృష్ణా అండు కంపెనీ ప్రైవేట్ లి., గుంటూరు
35 మర్కంటైల్ టుబాకో కార్పొరేషన్, గుంటూరు
36 కోమటినేని విశ్వనాధం అండు కంపెనీ, గుంటూరు
37 గుత్తికొండ అంజిరెడ్డి అండు కంపెనీ, గుంటూరు
38 ఆంధ్రప్రదేశ్ టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ, గుంటూరు
39 డి. ఎన్. మూర్తి అండు సన్స్, గుంటూరు
40 జి. కోటిలింగం అండు కంపెనీ, చిలకలూరిపేట
41 శ్రీ కాశీ విశ్వేశ టుబాకో కంపెనీ, గుంటూరు
42 ఫేమస్ లీఫ్ టుబాకో కంపెనీ, గుంటూరు
43 మాడిశెటి (బహ్మయ్య అండు కంపెనీ, గుంటూరు
44 ఇండియన్ టుబాకో కార్పొరేషన్, తాడికొండ
45 రావి సుబ్బయ్య, పెద్దివారి సాలెం
46 ది ఇండియన్ టుబాకో ఎక్స్‌పోర్టు కంపెనీ, గుంటూరు
47 తల్లం వెంకటరత్నం, బండ్లమూడి సుబ్బయ్య కంపెనీ, మోతడక
48 కే. ఎన్. మాధవరావు అండు కం., గుంటూరు
49 బొబ్బాల వెంకటేశ్వర్లు, అన్నంభొట్లవారి సాలెం
50 నాళం నరసింహారావు, గుంటూరు
51 కొమ్మినేని వెంకటేశ్వరరావు అండు కంపెనీ, గుంటూరు
52 డీలక్సు ఏజన్సీస్, గుంటూరు
53 గౌరిశంకర్ టుబాకో కార్పొరేషన్, గుంటూరు
54 గోలి వరదయ్య అండు కంపెనీ, గుంటూరు
55 (ప్రీమియర్ టుబాకో కార్పొరేషన్ గుంటూరు
56 శ్రీ సాయిబాబా టుబాకో కంపెనీ, గుంటూరు
57 పోలూరు పురుషోత్తం, గుంటూరు
58 కల్లూరి నరసింహారావు అండు కంపెనీ, గుంటూరు
59 రంగారావు అండు కంపెనీ, గుంటూరు
60 యునైటెడ్ టుబాకో కంపెనీ, చిలకలూరిపేట
61 పప్పు ఈశ్వరరావు అండు కంపెనీ, గుంటూరు

సంగ్రహ ప్రకటనలు

మొండరు నోటీసు

ముట్లూరు పంచాయతీ

ఈ దిగువ వివరించిన పనిచేయుటకు వి. 5—10—61 మధ్యాహ్నము 12 గం. వరకు సీలువేసిన మొండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 2 గం. లకు మొండర్లు తెరువబడును. వివరములు పంచాయతీ ఆఫీసులో పనిచేయు కాలమున తెలుసుకొనవచ్చును.

మొలసు బజారు రిపేరు చేయుట.

ఎస్టిమేటు రు. 1800. డిపాజిట్టు రు. 90.

ఎ. అనంత కృష్ణ శర్మ, వి. కా... ముట్లూరు పంచాయతీ.

సినిమా కావలెను

"ఏ" "బి" క్లాసు సెంటర్లలో పర్మనెంటు హోలుగాని, (లేకున్నట్లు) మంచి మినహరతో, లేకు షెడ్డుగల టూరింగు టెంటుగాని అద్దెకు లేక కొనుటకు కావలెను. బాక్సు నం.1108, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

కావలెను

ఆఫీసు బాయ్ కమ్ టైపిస్టు కావలెను. టైపు తెలిసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వయస్సు 18 నుండి 25 లోపు. ఎస్.ఎస్.ఎల్.సి. పాసు. ఆసక్తి గలవారు స్వహస్తాలతో వ్రాసిన దరఖాస్తులను ఈ క్రింది చిరునామాకు పంపవలెను. ఇంటర్వ్యూ కొరకు ఎవరూ రావలదు. ఇంటర్వ్యూ తేదీ తరువాత తెలియజేయబడును.

ఆఫీసు సూపరింటెండెంట్, ఆంధ్ర ప్రాంతీయ ఆఫీసు, ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా, 1-1-1, ఎం.జి. రోడ్, విజయవాడ—2.

ఏజంట్లు కావలెను

ఫ్యూచర్ ఫ్యాషన్ వస్త్రాలకు ఏజంట్లు కావలెను. ఆసక్తి గలవారు వివరములకు వ్రాయండి. ఫ్యూచర్ ఫ్యాషన్స్, పోస్టు బాక్సు నం. 1, ఎలక్ట్రిసిటీ ఆఫీసు ఎదురుగా, ఏలూరు.

ప్రకటన

చిత్తూరు మొట్టేటు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

ఒ. పి. 222/61

Between

కొండూరు రామచంద్రరాజు నగ్గిరాలు —ముద్దాయిల్లు.

And

గొండ్ల ధనలక్ష్మి యమ్మాళ్ ఎగ్గిరాలు —రెస్పాండెంట్లు.

పైనంబరు మద్దాయిల్లు శ్రీ రాజా కుమార వెంకట రామారాజా రాజా బహద్దూరుగారి చిన్న గ్రామం కాంపెన్సేషన్ కోర్టులో యీ కోర్టులో మోషన్ దాఖలుచేసి 11—10—61 నాయిదా చేయబడి యున్నది. గనా, పని విషయమై ఆక్షేపణ యున్నవారు పని 11—10—61 పుదయమున 10 గంటలకు స్వే కోర్టువారిచిటుట హాజరుఅయి ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

చిత్తూరు, ఆం. శింగరాచార్యులు,
20—9—61. వాదుల వక్కీలు.

జ్యోతిష్యము

సీలుచేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆ కవరును విప్పకనే దేవీ ఉపాసనతో సరియైన జవాబులు పంపబడును. వి. పి. రు. 2. శ్రీ నాయుడు మంత్రాలయం, పి. బి. నం. 808, బెంగుళూరు—2.

ఏజంట్లు కావలెను

మహా ఆకర్షణీయమైన బొమ్మల ఆఫర్‌తో మరియు ప్రైకలర్ కేండర్లకు ఆర్డర్లు సేకరించుటకు అనుభవంగల యేజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నది.

NATHAN & Co. Tiruchirapalli-8.

పుస్తకములు

పాకశాస్త్రవేత్తలు—300 జపనీస్ గృహ పరీక్షలము పుస్తకం చదవండి. రు. 10/—

K. Manubhai & Co.
Anand (KD)

పారిస్ ఖైదునుండి విప్లవకారుల పలాయనం

బాధ్యత కల అధికారులను ఉద్యోగాలనుండి తొలగింపు

పారిస్, సెప్టెంబర్ 27—గత ఏప్రిల్ సైనిక విప్లవంలో పాల్గొన్నందుకు ఖైదులో వున్న ఇద్దరు సైనిక ఖైదీలు బండికానా మండి తప్పించుకొని పారిపోయారు. వీరికోసం రక్షకభాట పారిస్ చుట్టుపక్క లంతా గాలిస్తోంది.

నిష్ణాతి అధ్యక్షుడు మిగల్ అవసర సమావేశం జరిపి, ఫ్రెంచ్ జైలు డైరెక్టరే జీన్ మార్టిని, రెండు సైనిక జైళ్ళ ఆఫ్తుల ముఖ్య వైద్యాధికారులను (ఈ సైనిక అస్పత్రులలోనే విప్లవకారులు పారిపోయారు) పారిస్ మిలిటరీ పోలీసు కమాండర్ జీప్ మాలిలాన్‌ను ఉద్యోగాలనుండి పక్కెండు చేశారు. తప్పించుకొని పారిపోయిన విప్లవకారులు కర్నల్ రోలాండ్ వాతి (49 ఏళ్ళు) కెప్టెన్ ఫిలిప్ డి రెవా (39 ఏళ్ళు) ఇద్దరూ గత గురువారమే సైనిక న్యాయస్థాన విచారణలో చెరి సంవత్సరాలూ నిర్బంధ సంవత్సరాలూ కఠిన శిక్షలు పొందారు.

ఫ్రెంచ్ జైలులనుండి వైద్య పరీక్షకు వీరిని ఆస్పత్రికి తీసుకొని వెళ్ళాంచే వీరిద్దరూ పారిపోయారు.

జీగల్ ఉద్యోగంపై తీసుకొన్న చర్యలు మొదటి ఫలితంగా జైలు కావలివారు పెట్టే కంగా సమ్మె ప్రారంభించారు.

అనంతపురంజిల్లాలో క్షామ నివారణ పనులు

రూ. 10 లక్షలు మంజూరు: ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 27—అనంతపురం జిల్లాలో గత 5 సంపత్సరాలుగా క్షామం సంభవించినందున క్షామ నివారణ కార్యక్రమాల క్రింద రూ. 10 లక్షలు మంజూరు చేశామని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పత్రికా ప్రతినిధులతో అన్నారు.

శ్రీ డి. సంజీవయ్య ఇట్లా అన్నారు:—అనంతపురం జిల్లాకు తక్షణ క్షామ నివారణ పనుల క్రింద 10 లక్షలు మంజూరు చేశాము. ఈ మంజూర్లతో నివిత్తం లేకుండా ఈ జిల్లాలో జరుగుతున్న రోడ్లు, బావులు త్రవ్వుకొనుటం, విస్తు పీట పారుదల పనులు క్రింద యాత్రావిధిగా మంజూర్లు జరుగుతవి.

వ్రస్తుతం క్షామ ప్రాంతాలను గురించి సమీక్షించిన తర్వాత అవసరమైతే ఇంకా అదనంగా ధనాన్ని మంజూరు చేయనున్నాము. ఒక పక్షం రోజులలోనే ఈ నిర్ణయాలు జరుగుతవి. క్షామ బాధిత ప్రాంతాలలో పరిస్థితులను పరిశీలించి, తగు ఏర్పాట్లు చేయటానికి సివిల్ సప్లైస్ శాఖ డైరెక్టరు ఆ ప్రాంతాలలో పర్యటనకు వెళ్ళారు. అవసరమైన చోట్ల పాఠ్యశాల వాక దుకాణాలు ఏర్పాటుచేస్తారు. కళ్యాణదుర్గం తాలూకా, ధర్మవరం, చెన్న కొత్త పల్లి సమితి ప్రాంతాలు, అనంతపురం, కరూరు పిర్కాలు, హిమగొండ, ఉరవకొండ తాలూకాలలో క్షామ పరిస్థితులు తీవ్రంగా ఉన్నవి.

రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కడప జిల్లాలలో క్షామాన్ని శాశ్వతంగా నివారించేందుకై కేంద్రప్రభుత్వం ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించమన్నది. ఈ విషయమై త్వరలోనే చర్చలు జరుగుతవి.

సమితిలో చైనా ప్రాతినిధ్యం

సమగ్రంగా చర్చలు జరపాలని నిశ్చయం

న్యూయార్క్, సెప్టెంబర్ 26—రెండు వారాలపాటు సాగే సాధారణ చర్చలు ప్రారంభమైన సందర్భంగా సమగ్రమైన చర్చలు జరుపాలని సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

పారదర్శ సంఘం సిపారసు చేస్తూ, 'చైనా ప్రాతినిధ్యం' అన్నది ఒక అంశంగాను, 'చైనా రిపబ్లిక్‌పై' (ఫార్మోసా) అనేది మరొక అంశంగాను చర్చనీయాంశాలలో చేర్చాయి. ఇందుకు 99 దేశాల సర్వసభ్య సమావేశం ఆంగీకరించింది.

న్యూజిలాండ్ మొదటి అంశాన్ని ప్రతిపాదించింది. రష్యా రెండవ అంశాన్ని ప్రతిపాదించింది.

డాకర్ ట్యూసియాంగ్ (చైనా) చైనా రిపబ్లిక్ పరిపాలన ప్రజలకు వ్యతిరేకమయినదని, అందువల్ల వారు ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం సమంజసం కాదని, ముఖ్యంగా రష్యాచేసిన ప్రతిపాదన పక్షికంగా ఉండడం వల్ల దానిని ఆంగీకరింపరాదని చెప్పారు.

రెండు అంశాలపై చర్చ జరపటానికి వభ ఆంగీకరించింది.

శ్రీ వలేరిన్ జోరిన్ (రష్యా) ప్రసంగిస్తూ చైనాకు సమితిలో ప్రాతినిధ్యం వ్యాక్ చైనాలోని 60 కోట్లనుండి ప్రజలకు అన్యాయం జరుగుతున్నట్టేనని, చియాంగ్ కైషేక్ కుతంత్రాలవల్ల ఇట్లా జరగడం మంచిది కాదని అన్నారు. చైనా ప్రాతినిధ్యం లేక పోవడంవల్ల నిరాయుధీకరణ, వలస విధానం, బడుగుదేశాల ఆర్థిక అభివృద్ధిలాంటి ప్రధాన సమస్యల పరిష్కారం కష్టమవుతున్నదని అన్నారు.

శ్రీ ఎ. డి. మెకిన్‌తోష్ (న్యూజిలాండ్) ఇట్లా అన్నారు: "చైనా ప్రాతినిధ్యం ప్రపంచ ప్రాముఖ్యంగల సమస్య. దీనివల్ల సమితి వ్యవహారాలకే అంతరాయం కలగవచ్చు. దీనిపై చర్చలు సమగ్రంగా జరగడం అవసరం."

టిబెట్టులో కమ్యూనిస్టు పాలకులు

టిబెట్టులో ఉన్నవారిపై చేస్తున్న పీడిత చర్యలను అరికట్టడానికి సర్వసభ్య సమావేశం తక్షణ చర్యలను తీసుకోవాలని మలయా కోరింది. మలయా ప్రతినిధి దాతోక్ అహ్మద్ కామిల్ మాట్లాడుతూ టిబెట్టులోని వారు సమితిపైనే దృష్టి కేంద్రీకరించి, వారి నహాయానికై ఎదురు చూస్తున్నారని, తమ హక్కులను వర్తింప జేయగలరని వారు ఆశిస్తున్నారని చెప్పారు.

నేపాల ప్రతినిధి 1 వ తేదీన పాకే విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్ ఖాగ్ శ్రీ నెహ్రూ దురాండ్‌కేశ్వరి చేసిన ప్రసంగం చాలా విలువ గలదని అన్నారు.

స్టాటిస్టిసిలండ్ వద్దిన సైనిక అధికారులు కొందరు కటాంగాను లిరిసి ఎగరుచుపోటం ఎల్లాగా లని తిరోపాల్ట్‌ఎటీలో సైన్యాధిపతులతో ఏదతాలు సాగిస్తున్నారు. నెలలు సైన్యాలు ఆటు నమస్తున్నాయన్న వార్తలకు తిరోపాల్ట్‌ఎటీలో ఆధారం దొరకటంలేదు.

కాని కాంగో సైన్యాలు కటాంగా పంపే దుకు రవాణా సౌలభ్యాలు సమకూర్చవలసిందిగా ఆదోలా ప్రభుత్వం బెల్జియంపై వత్తిడి తెస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి.

కటాంగా పతనం

(1 వ పేజీ తరువాయి)

కటాంగా సంపదకు మూల కారణమైన రాగి గనుల కంపెనీని జాతీయం చేసేవక్షంలో కూంగా ప్రభుత్వంలో ఏదో ఒక సమాధానికి రాగలమని ఆదోలా కబురు చేశాడట. "యూనియన్ మైనియర్" కంపెనీలోని బెల్జియన్ల నందరినీ దేశంనుండి పంపివేసి, జెక్ విభాగాలనే మిని పెట్టించాలని ఆదోలా కోరాడట పీటికి లోనంజే ఒప్పుకోలేదట. కాని ఆధికారత్వా ఇదేదీ రూఢం కాలేదు.

రెండు ఇథియోపియా జెట్టు విమానాల రాక

కాంగోలో సమితి చర్యలకై ఇథియోపియా ఆరుపుగా ఇచ్చిన వాళ్ళ యఫ్—86 శాబర్ జెట్ విమానాలలో రెండు విన్న లియోపాల్డ్ విల్ చేరుకొన్నట్లు, ఆదే సమయంలో ఉగాండా నుండి బయలుదేరిన తక్కిన రెండింటిలో ఒకదాని యింజ నొకటి మరమ్మతులో పడి, మొక్కు పొయిందని లియోపాల్డ్‌విల్‌లో సమితి అధికారు లొకరు చెప్పారు. వచ్చిన రెండూ నేడు ఇక్కడికి నమీపంలో యుండ్జీ లికి వెళ్తున్నవట. కాని ఎక్కడ పీటిని నిలిపేది తెలియలేదు.

ఇటీవల కటాంగాలో సమితి సైన్యాలపై ఆకాశంనుండి మరఫిరంగి కాల్పులు సాగించిన కటాంగా మాజిస్టర్ జెట్ విమానంకన్నా ఇవి చాలాపేపు స్థిరంగా యుద్ధంలో పాల్గొన గలవట. కటాంగా విమానం 45 నిముషాలకన్నా ఎక్కువనేపు పారాంలో నిలవలేదట. ఈ ఇథియోపియన్ విమానాలు మామూ నాల్గు గంటలనేపు స్థిరంగా డాకకు ఆగుననుట.

తూంబే వేగులవారిపై కాంగోలో సోదాలు

కాంగో కేంద్ర ప్రభుత్వం, లిటిగాపోల్డ్ విల్‌లో ఉన్న విదేశస్థుల నందరిపై పాదచేసి, మిత్రులతో భ్రతులో రూఢి చేసుకోవాల్సిందని ఆజ్ఞలు ఇచ్చింది. ల్యోబి బలనాళ్ళ లిటో పాల్ట్‌విల్‌లో దొంగతనాలూ ప్రవేశోల్లంగాలూ ప్రవేశోల్లంగాలు ఎక్కువయిన పీటిపై ఈ ఉత్తరువు ప్రకటించారు.

గత వాల్గు రోజులుగా కాంగో రాజధాని లోకి జెర్మియమ్లూ, ఇతర విదేశీయులూ ప్రవాహంగా రావటం ప్రారంభించారు. వీరిలో చాలమంది ల్యోబే పరివారమేనని, ఇక్కడ విద్రోహక చర్యలు సాగించటానికి ఏర్పాటుపీ రక్షణశాఖ అనుమానపడుతోంది.

ప్రభుత్వ ఉత్తర్వులపై రక్షక సైనికులు అప్పుడే ఇల్లిల్లూ సోదాలు ప్రారంభించారు. విదేశీయుల పందరినీ ఒక కంబ కనిపెడుతూ కాపలాలు కాస్తున్నారు.

స్టాటీస్టిసిలండ్ వద్దిన సైనిక అధికారులు కొందరు కటాంగాను లిరిసి ఎగరుచుపోటం ఎల్లాగా లని తిరోపాల్ట్‌ఎటీలో సైన్యాధిపతులతో ఏదతాలు సాగిస్తున్నారు. నెలలు సైన్యాలు ఆటు నమస్తున్నాయన్న వార్తలకు తిరోపాల్ట్‌ఎటీలో ఆధారం దొరకటంలేదు.

లియోపాల్ట్‌విల్‌లో ఆఫ్రికా పాపిస్ట్ పార్టీ (ప్రభుత్వంలో శ్రీ నెహ్రూ ప్రజాయుద్ధ పోలీ ప్రభుత్వం చాలా ప్రమాదంలో నుంది) నేత పత్రికలకు చెప్పగా పాపిస్ట్‌వారి ప్రకటన

(ప్రభుత్వ అధికారులు ఒకరు ప్రయుల్లాడకి తెలియజేయడంలోనే ఆరవ సైనికాధికారి ఉద్యోగానికి ఎసరు పెట్టినట్లు ఈ రెడియో ప్రకటించింది.

మైనాలో వివాదనడుతున్న మొక్ మోహన్‌లేక విషయమై పాపిస్ట్ ఏ అభిప్రాయాన్ని ప్రకటించలేదు. ఇ ప్రకటించలేదు. ఈ రెడియో గుర్తు చేసింది.

పాక్-అఫ్గన్ సరిహద్దు

నెహ్రూ ప్రకటనలకు పాక్ నిరసన

కరాచీ, సెప్టెంబర్ 27—పాక్—అఫ్గాన్ సరిహద్దులోని గిరిజన తెగల దురాండ్ రేఖ విషయంపై ఉన్నట్టు ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపట్ల పాకిస్తాన్ నిరసనను ప్రకటించింది.

ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనర్ ఈ నిరసనాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు.

ఈశాన్యాన్ని కాదిలోని భారత హైకమిషన్ ఉద్యోగి నిన్న పాక్ విదేశాంగ కార్యాలయానికి పిలిపించి గత ఎన్నికల ప్రతినిధుల సమావేశంలో పాక్ ప్రతినిధులతో శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపట్ల పాపిస్తాన్ నిరసనను తెలియజేయడం జరిగింది.

సెప్టెంబరు 1 వ తేదీన పాక్ విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్ ఖాగ్ శ్రీ నెహ్రూ దురాండ్‌రేఖపై చేసిన ప్రకటన చాలా విలువ గలదని అన్నారు.

ఖాబుల్‌లోని పాకిస్తాన్ రాయబార కార్యాలయంపై ఆదివారం ఒక గుంపు దాడిచేసి, అక్కడ ఎగురుతున్న పాకిస్తాన్ జెండాను చించివేసి, దానిని కాల్చివేసింది. ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదు.

ఢిల్లీలో ఆశ్చర్యం

ఢిల్లీ, సెప్టెంబర్ 27—పంజాబీసుబా సమస్యపై అకాలీదళ్ కార్యవర్గం తీసుకున్న కొత్త వైఖరి రాజధానిలో ఆశ్చర్యం కలిగించింది.

పంజాబీసుబా కొర్కె రాజకీయమైన కోర్కెగా భావించడంవల్ల అది ఏ విధంగా సంభానికి నివేదించే విషయం కాదని ప్రధాని, దేశీయాంగ మంత్రి అనందిస్తూనా ప్రకటించి ఉన్నారు. కాబట్టి ఆ కోర్కెను పభ్య పర్తిత్వానికి నివేదించే విషయంగా చేయడం ఎట్లా పెర్యమో ఇక్కడ బోధపడడంలేదు.

ఇటీవల కొన్ని రోజులుగా ఢిల్లీలో ప్రభుత్వం మధ్యవర్తులు అకాలీ ప్రతినిధి మధ్య జరిగిన సంభాషణల్లో, పంజాబీకు భాషా ప్రయుక్త సూత్రం వర్తింప చేయకపోవడం విచక్షణ అవుతుందా కాదా అనే ప్రశ్నను పరిశీలించేందుకు వీలుగా ఉన్నతాధికార సంఘానికి నివేదించే అంశాలను ఎట్లా విస్తరింప చేయడమని ప్రధానంగా చర్చించారు.

శ్రీ నెహ్రూ పేర్కొన్న ప్రకారం, భాషా ప్రయుక్త సూత్రాన్ని పంజాబీకు వర్తింప చేయకపోవడం విచక్షణ అవుతుందా కాదా అనే ప్రశ్నను వివారణ సంఘం నిర్ణయానికి వదలి పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండినది. కాని పంజాబీసుబా సమస్యను పరిశీలించడంకు ప్రభుత్వం ఉన్నతాధికార సంఘానికి అనుమతి ఇవ్వడానే పంచాయం ఎప్పుడూ లేదు.

పంజాబీసుబా సమస్యను వివారణ సంఘానికి నివేదించడంకు ప్రభుత్వం గట్టిగా పరిశీలించిన్నట్లు అకాలీదళ్ కార్యవర్గం నిన్న జారీ చేసిన ప్రకటన ఏమో ఒక రకమైన పరిష్కారానికి దోవ తీస్తుందిగా సంప్రదింపులకు విఘ్నంగా నచ్చింది.

శ్రీ శాస్త్రి బెంగుళూరు ప్రయాణానికి ముందు మనసాయిదా పరిష్కారం అకాలీలకు ఆమోదయోగ్యమైనదని గుర్తాసింగ్ అన్నారు.

ఉన్నతాధికార సంఘం సభ్యులను తమ ఆభిప్రాయాలు తెలుపుకోవాలని అకాలీదళ్ మళ్ళీ కోరడం కూడా ఢిల్లీలో ఆశ్చర్యం కలిగించింది. ఈ సంఘంలో స్వతంత్రుల్లేని ప్రముఖ వ్యక్తులను నియమించాలనీ ప్రభుత్వం మొదటినుండీ అకాలీలకు చెబుతూ వచ్చింది. అకాలీలు మాత్రం పెద్ద మనిషిని దాని వాటిని ప్రభుత్వం తప్పని ఆమోదించడంవల్ల ప్రయోజనం లేదని కూడా స్పష్టపరిచారు.

లాహోర్‌లో రాజ్యాంగ ప్రజాసభతో మరికొన్ని సమస్యలు పరిష్కరించుకొని ప్రభుత్వం దొరుకు తొందరలో మళ్ళీ శ్రీనగర్‌తో సంప్రదింపులు ప్రారంభించే అవకాశం వున్న తర్వాత, ఆకాలీలు వారిగా అని స్వతంత్రులను ఏకాకి చేయుటకై ప్రయత్నిస్తారని భయపడుతున్నారు.

అకాలీలలోని అతివాదులు పరిస్థితులపై ఆధిపత్యం చూస్తూ పంజాబీసుబా సమస్యను ఏదైనప్పటికీ సజీవ సమస్యగా ఉంచాలని కోరుతున్నట్లు ఢిల్లీ వర్గాలు భావిస్తున్నవి.

మైసూరులో తెలుగు

(1 వ పేజీ తరువాయి)

విజ్ఞాపన పత్రంలోని అంశాలు.— మైసూరు రాష్ట్రం ఏక భాషారాష్ట్రం కాదు. ద్విభాషా రాష్ట్రం. ప్రజల భాష కన్నడం, తెలుగు. పశ్చిమ ప్రాంతాలలో కన్నడం ప్రధానం—తూర్పు ప్రాంతాలలో తెలుగు భాష ప్రధానం. ఈ రెండు భాషా ప్రాంతాలూ సైనర్గికంగా ఏర్పడి ఉన్నాయి. మలనాడు (కొండ ప్రాంతం) కన్నడం— మైదానం తెలుగు ప్రాంతం. రాష్ట్రంలో కన్నడ భాషా ప్రజలు మాటికి 62.2 మంది. అగగా మాటికి 70 మందికిలోపు. రాష్ట్రాలు పునర్వ్యవస్థీకరణ సంఘ సూచన ప్రకారం ఇది ఏక భాషా రాష్ట్రం కాదు.

1956 ఏప్రిల్ 4 వాడు శాసనసభలో ముఖ్య మంత్రి శ్రీ కె. హనుమంతయ్య ఇట్లా ప్రకటించారు:— మైసూరు రాష్ట్ర ప్రభుత్వం గానీ, అక్టోబరు 1 తర్వాతగానీ, ద్విభాషా రాష్ట్రం గానే ఉంటుందని ప్రతిపక్ష నాయకునికి చెప్పున్నాను. ఇది ఏక భాషా రాష్ట్రం కాదు."

కన్నడం తర్వాత ముఖ్య భాష తెలుగు. మైసూరు రాష్ట్రానికి తూర్పు దిశన, మద్రాసు రాష్ట్రంలోని తెలుగు తాలూకా హోసూరు నుంచి, మధ్య ప్రదేశ్ నరిహద్దుల వరకూ తెలుగు ప్రాంతం 500 మైళ్ళ పాడుపున వ్యాపించి ఉన్నది. ఈ 500 మైళ్ళ పాడుపు ప్రాంతం, ఆంధ్ర ప్రదేశ్‌కు పశ్చిమ సరిహద్దుగా ఉన్నది. మైసూరు రాష్ట్రంలో చాలా మంది తెలుగు వారు తెలుగు ప్రాంతాలు ఉన్నవని. ముఖ్య మంత్రిగా ఉండగా (పైపుపు మంతయ్య అనేకసా ర్లు ప్రకటించారు. మైసూరు ఈ తెలుగు ప్రాంతం అంతా కలసిఉన్నది.

తెలుగు ప్రాంతాలు

తూర్పు మైసూరులో తెలుగు వారు పెచ్చుగా ఉన్న ప్రాంతాలు.

1. కోలార్ జిల్లా:— దీని నైశ్యాం 3100 చదరపు మైళ్ళు. మాటికి 60 మంది తెలుగు వారు. ఉత్తర ప్రాంతంలో తెలుగు వారు మాటికి 89.9— దక్షిణ ప్రాంతంలో మాటికి 50. మైసూరు జనాభా లెక్కల పట్టికలో, దీనిని సంపూర్ణ తెలుగు ప్రాంతమని పేర్కొన్నారు.

2. బెంగుళూరు తూర్పు తాలూకాలలోని ఉత్తర ప్రాంతం.

3. తుంకూరు జిల్లాలోని ఉత్తర ప్రాంతాలు.

4. చిత్రదుర్గం జిల్లాలోని తూర్పు ప్రాంతం. పాత మైసూరు జనాభా నివేదికలలోగూడా ఈ వాలుగు జిల్లాలూ ద్విభాషి మండలాలని పేర్కొన్నారు.

5. బళ్లారినట్టణం, బళ్లారి జిల్లాలోని తూర్పు ప్రాంతాలు.

6. రాయచూరు జిల్లాలోని తూర్పు నగ భాగం.

7. గుల్బర్గ జిల్లాలో తూర్పున కొంత ప్రాంతం.

8. బీదర్ జిల్లాలోని తూర్పు ప్రాంతాలు.

బీదర్‌జిల్లా తైభాషా ప్రాంతం—తెలుగు, కన్నడం, మరాటీ భాషలున్నాయి. ఈ అంశాన్ని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం కూడా బట్టుకున్నది.

బాందేడ్ జిల్లాలోని కొన్ని పై ప్రాంతాని కలసిన తెలుగు ప్రాంతాలున్నాయి.

తెలుగువారి ఉనికి

మైసూరులోని ఈ ప్రాంతంలో దాదాపు 15 లక్షల మంది తెలుగువా రున్నారు. పూర్వపు మైసూరు రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెసరకా, ప్రభుత్వంతో ప్రజలు ప్రాత కోతలను తెలుగులోనే జరిపే వారు. దీనికి దాఖలాలున్నాయి. నాలుగైదు దశాబ్దాలనాన్నే, కేవలం కన్నడాన్ని వాడుతున్నారు. దీని వలన తెలుగు ప్రాధాన్యం పోనిగినది.

ఈ తతాబ్దారంభంలో కూడా రాష్ట్రంలో అనేక తెలుగు పాఠశాలు ఉండేవి. క్రమేణా ఇవన్నీ కన్నడ పాఠశాలైనాయి. కొత్త మైసూరు రాష్ట్రం ఏర్పడిన తరువాత చెరుప ఊరు కంటోన్మెంటులలోని తెలుగు పాఠశాలలు తెలుగుపాయి ఎన్నడ పాఠశాలైనాయి. అంతా సంపూర్ణంగా ఆంధ్ర మండలమైన కోలారు ప్రాంతంలో ఆర డజను తెలుగు పాఠశాలు కూడా లేవు. బోలెడు ఉర్దూ పాఠశాలున్నాయి. కొన్ని తమిళ పాఠశాలు కూడా ఉన్నాయి. తమిళులు తక్కువ మంది అయినప్పటికీ, కొత్త మైసూరు రాష్ట్రం ఏర్పడిన తర్వాత, బెంగుళూరు నగర పాఠశాలలు ఎన్నడ మాధ్యమిక పాఠశాలలనుంది తెలుగును తీసివేశారు. తెలుగు వారు వేరే ఏర్పాట్లు చేసుకోవడానికి కృషి చేయవలసి వచ్చింది. 1947 లో రాజా సెంకట రామ చెట్టి తెలుగు పాఠశాలు ప్రారంభించారు. పందలాది తెలుగు పిల్లలకు ఈ పాఠశాలలో తెలుగు బోధిస్తున్నారు.

బెంగుళూరు మైసూరులలోని కొన్ని పలు శాలలో తెలుగు బోధిస్తున్నారు కాని, వాటిల్లో చదవడానికి వచ్చే తెలుగు పిల్లలు, మద్రాసు ఆంధ్ర రాష్ట్రాలనుంచి వస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలో తెలుగు లేనిదే, కళాశాలలో తెలుగు విద్యార్థులు ఎట్లా ఉంటారు? కన్నడం తర్వాత ప్రధాన భాష అయిన తెలుగు గతి ఇట్లా ఉన్నది. మైసూరులో మహారాజులు రాజులు తెలుగు సాహిత్య పోషకులుగా ఉన్నారు. వారికి తెలుగు గ్రంథ కర్తలు అనేక గ్రంథాలను లోగడ అంకితం యిచ్చారు. నేటి స్థితిగత్యాల్లో వివరితమైనది.

బళ్లారిలో పరిస్థితి

బళ్లారి జిల్లా మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు అక్కడ అనేక తెలుగు పాఠశాల లుండేవి. కానీ ఆ బిల్లాను మైసూరు రాష్ట్రంలో చేర్చిన తర్వాత, ఆ జిల్లా వాణిజ్య రాజధాని ప్రాధాన్యతలోపాలు, తెలుగువారి స్థితి కూడా దిగజారిపోయింది. తెలుగు పాఠశాలలు అనేకం మూతి పడినాయి. ఉన్న తెలుగు పాఠశాలలకు పిల్లలంది రావడం లేదు. మైసూరు విద్యార్థులకు ఎత్తు గుంతలు కూడా ఛవ్వడం లేదు. అధికారులను చెప్పినా మిమించుకోరు. ఛడికాకి మాధ్యమిక తరగతులంటే తెలుగు పిల్లలను బళ్లారి బేజారు.

తెలుగువారు అల్పసంఖ్యాకులు కాదు

రాష్ట్రంలో తెలుగుకు ద్వితీయ ప్రాధాన్యం ఉన్నదీ. తెలుగు వాడు కేవలం అల్పసంఖ్యాకులు కారు. బాబాయి 15 నుంచి 20 లోపు ఉండే వారు మాత్రమే అల్ప సంఖ్యాకులని భాషాల్ప సంఖ్యాక శాఖ కమిషనర్ నిర్ణయించారు.

కాని మాటికి 30 నుండికి మించి ఒక భాషను మాట్లాడేవారు ఉన్నప్పుడు, అది ద్వితీయ భాషా ప్రాంతం అవుతుంది. అప్పుడు ఆ భాష కూడా ప్రాంతీయులు భాషగా ఆధికారికంగా చదువుకోవాలి.

మైసూరు తూర్పు ప్రాంతంలో తెలుగు వారు మాటికి 30 ఏండికి పైగా ఉన్నారు. కొన్నిచోట్ల బనాళాలో మాటికి 80 నుంచి 90 వరకూ తెలుగువారే. కన్నడం రాష్ట్ర మొత్తం మీద మాటికి 62.2 ఏండి మాట్లాడేవారు. అంటువంటి తెలుగు కేవలం అల్పసంఖ్యాకుల భాష కాదు. దానికి తగు ప్రాతినిధ్యం ఉండాలి. సంఖ్యా బలం కలిగిన తెలుగు వారిని అల్ప సంఖ్యాకులుగా పరిగణించరాదు.

ప్రధానాంశాలు

ఈ క్రింది అంశాలను ప్రధానంగా గమనించాలి:

1. మైసూరు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలు కలిసి ఉన్నవి—ఆంధ్రప్రదేశ్‌కు అనుకుని ఉన్నవి.

2. తెలుగు ప్రాంతం ఖండఖండాలుగా లేక, రాష్ట్రంలో ఒక పైపు అంతా వ్యాపించిఉన్నది.

3. శత శతాబ్దం మొదలు అయ్యే వరకూ తెలుగు కూడా అధికార భాషగానే ఉన్నది.

4. తెలుగు ప్రాంతంనుంచి అనేకులు ప్రముఖ పండితులు, కవులు ఉద్భవించారు.

5. ఈ తెలుగు ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో చేరడానికి అన్ని విధాలా అనువుగా ఉన్నది.

6. తెలుగు వారికి ప్రత్యేక చారిత్రకసంస్కృతి ఉన్నది.

7. తెలుగు ప్రాంతంలో నైపర్శికవైన, మానవ కృషిని ఆధారం చేసుకున్న, పంగులన్నీ ఉన్నాయి.

8. తెలుగు, కన్నడాలు రాష్ట్రానికి రెండు కళ్ల వంటివి.

ఆందువలన తెలుగు భాషను రాష్ట్రంలో ద్వితీయ అధికార భాషగా ప్రకటించాలి. తెలుగు వారికి కన్నడులతోపాటు అభివృద్ధి చెందే అవకాశాలు ఉండాలి. తెలుగు వారికి ఆర్థికంగా, సాంస్కృతికంగా న్యాయం జరగాలి.

తెలుగు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపి వేయాలి. కావి ఈ ప్రాంతపు తెలుగువారికి, చిరకాలంగా కన్నడులతో అనుబంధం పున్నందున తెలుగువారు ఈ రాష్ట్రంలోనే, ప్రభుత్వ విప్పి క్షిక పరిపాలన క్రింద ఉండాలని అంటున్నారు.

హోసూరు వగైరా తాలూకాలు

మద్రాసులోని హోసూరు తాలూకా కేవలం తెలుగు తాలూకా. కోలారు బెంగుళూరు తెలుగు ప్రాంతాలకు ఇది ఆనుకుని ఉన్న తాలూకా. కొద్ది సంవత్సరాల క్రిందటి వరకూ ఈ తాలూకాలో అధికార వ్యవహారాలకు కూడా తెలుగు భాషను వాడేవారు. తెలుగు పాఠశాలున్నాయి. హోసూరు తాలూకా, వేపనపల్లె పిర్కాలు, పరిపాలన సమస్యలలో ప్రాధాన్యం వహించినాయి. ఈ సమస్యపై తీర్పు చెప్పిన శ్రీ వటాచ్కర్, ఇది ప్రధానంగా తెలుగు ప్రాంతాలని ఒప్పుకొంటూ పీటి సమస్యలను వేరే పరిష్కరించుకోవాలని చెప్పారు. 28—7—'58 వాడు ఆంధ్ర కాసన సభ వారు ఈ ప్రాంతాలను గురించి విడిగా పరిష్కారం పొందాలని తీర్మానించారు.

హోసూరు, మైసూరు తూర్పు ప్రాంతం—అంతా కలిసి ఒకే ఖండం. అందువల్ల ఈ ప్రాంత మంతటా తెలుగు ప్రాధాన్యాన్ని ఆధికారికంగా గుర్తించి వ్యవహరించాలి. హోసూరు వారు కూడా మైసూరులోని తమ తెలుగు వారితో కలిసి పుండాలనే అభిలషిస్తున్నారు.

కేంద్ర

నొప్పులను పోగొట్టుకొనుటకు

సారిడన్ వేసుకోండి

ఓకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ల పెం 13 వయా ప్రైసజ

సారిడన్ వాడుకుంటే పెందలే ఉపశమనము కలిగిస్తుంది. తల నొప్పిని పోగొట్టుతుంది, కేదపెదరుస్తుంది, నవోత్సాహము కలిగిస్తుంది. తలనొప్పి, ఒళ్లునొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట, మామూలు అస్వస్థతలు మొదలగు వాటికి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము యిస్తుంది.. ఒక బిళ్ల పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు ½ మొదలు ¼ బిళ్ల చాలును.

'రోష్' తయారు

ఎ రైక్ డిస్ట్రిబ్యూటర్లు : వాల్టాస్ లిమిటెడ్

JWT-VT 2008



సమితి కార్యదర్శిగా భారతీయుడు

ఎన్నికైతే అమెరికా పాక్ సంబంధాలకు దెబ్బ!

కరాచీ, సెప్టెంబరు 26—(శ్రీ హామర్షెల్డ్ ఏకగ్రీవంగా తాజాగా ఐరాస సమితి కార్యదర్శి పదవికి భారతీయుడొకడు ఎన్నికైతే అమెరికా పాకిస్తాన్‌లోని "డాన్" (ఉషస్సు) అనే ఏకైక అమెరికా ప్రభుత్వపు దినపత్రిక సంపాదకీయం వ్రాసింది.

కాశ్మీర్ స్వాతంత్ర్యాన్ని హరించి వేసిన భారతదేశం అభ్యర్థిని సమితి ప్రధాన కార్యదర్శిగా చేసే పనయితే అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్ ఫోస్టర్‌లో కెన్నెడీ సమక్ష లోపుల్లోనే, అమెరికా—పాకిస్తాన్‌ల మధ్యగల సంబంధాలు చాలా అదోగతిపాలై పోతాయని కూడా హెచ్చరించారు.

సమితి తాత్కాలిక కార్యదర్శిగా అమెరికాలోని భారత రాయబారి (శ్రీ వి. కె. కృష్ణామీనన్) నియమించాలనే ప్రతిపాదన విషయమై "భారతీయుడు సమితి కార్యదర్శిగా ఎన్నికైతే" అనే శీర్షిక క్రింద ఈ "డాన్" పత్రిక పై విధంగా అమెరికాను బెదరించింది.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

పశ్చిమ తీర నదుల పొంగు

6 వ సారి ముంపు

ఇండోర్, సెప్టెంబరు 27—మూడవవారం నుంచి 15 రోజులుగా విరామంలేకుండా కురుస్తున్న వర్షాలవల్ల ఏర్పడి, అనతతో పాటు పశ్చిమ తీరం వెంబడి ప్రవహిస్తున్న నదులన్నీ పొంగడం ప్రారంభించాయని వార్తలు వచ్చాయి. నిరంతరంగా, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల ఈ ప్రాంతాలలోనూ మూడు రోజులుగా విరామ మన్నదే లేకుండా కొనసాగుతున్నాయి.

భోపాల్, గ్వాలియర్, ఉజ్జయిని, ధార్ మొదలయిన పట్టణాలకు వెళ్లే బస్సులు కదిలే పరిస్థితి లేదు. మధ్యభారత్‌లోని చాలా ప్రభుత్వ బస్సులు ఎక్కడి ఎక్కడ నిలిచిపోయినట్లు తెలుస్తున్నది.

విమానాశ్రయంలో విమానాలు ఎడతెగని వానలలో నీటిలో మునిగిపోయిన కారణంగా ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి విమానాలు రెండు రోజులుగా ఇక్కడ ఆగలేదు.

బొంబాయి—ఆగ్రా రహదారిలోని ధాల్ మోట్ ఎంతెనను ఎక్కువ పరిమాణంలో నీరు ముంచి వేసింది. ఈ వర్షాకాలంలో ఈ ఎంతెన మునిగిపోవడం ఇది ఆరవసారి. మొన్నటికే ఎంతెనపై 3 అడుగుల నీరు ఉన్నది. ఎంతెన ఎదుటనుండి నీరు ఆగిపోయాయి. ఈ రహదారిపై రాకపోకలు కూడా బంద్ అయినాయి.

నగరంలో 7 అంగుళాల వర్షం కురిసి 12 ఇళ్లు కూలిపోయాయి. కొన్ని ఇళ్లు దెబ్బ తిన్నాయి. కార్మికుల వాడలోని 100 ఇళ్లు నీటిలో ఉన్నాయి.

ఎగువ సీలేరు స్థల నిర్ణయం

గుంటివాడపడ్డ: కేంద్ర మండలి సమ్మతి

హైదరాబాద్, సెప్టెంబర్ 27—

ఎగువ సీలేరు ప్రాంతంలో ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలు సమష్టిగా నిర్మించ తలపెట్టిన జలవిద్యుత్ ప్రాజెక్టును, ఆంధ్ర ప్రాంతంలోని గుంటివాడవద్ద నిర్మించటం లాభదాయకంగా వుంటుందని కేంద్ర జల విద్యుత్ మండలి అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తూ వుంది.

ఈ దిగువ సీలేరు సమిష్టి జల విద్యుత్ ప్రాజెక్టును ఏ విధంగానైనా ఒరిస్సా ప్రాంతంలోని బలిమెలవద్ద నిర్మించాలని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ రాష్ట్ర ప్రభుత్వపుటి ఒక లేఖ ప్రానుల్లు తెలుస్తూ వుంది. బలిమేలవద్ద కన్నా గుంటివాడ ప్రాంతం చాలా లాభదాయకంగా వుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెబుతూ వుంది. ఈ విషయమై ఉభయ రాష్ట్రాల ప్రధాన ఇంజనీర్ల మధ్య జరుగుతున్న చర్చలు ఆక్టోబరు మాసంలో ముగియవున్నవి.

ఈ ఏడాదిలో జర్మనీతో శాంతి ఒడంబడిక

సమితిలో గ్రోమికో ప్రసంగం: పశ్చిమ బెర్లిన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి

సమితి, సెప్టెంబరు 26—

విశ్వరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నేడు మధ్యాహ్నం మరల సమావేశం కాగానే, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రేయి గ్రోమికో ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం ఆఖరులోగా తూర్పు జర్మనీతో శాంతి ఒడంబడిక జరగాలని అన్నాడు.

శ్రీ గ్రోమికో నిన్న అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ ప్రకటన తర్వాత ప్రసంగిస్తూ సైన సేకర్తను విషయం అన్నాడు. తన ప్రసంగం ప్రారంభంలోనే ఆయన జర్మనీ సమస్యకై తెచ్చి ఇలా అన్నాడు:

"పశ్చిమ బెర్లిన్‌లో యుద్ధ ప్రమాదానికి కేంద్రమయిపోయింది. అది లావాను కక్కుసున్న అగ్నిపర్వతంలాగ కుతకుతలాడుతున్నది. పశ్చిమ బెర్లిన్ పౌరుల సంక్షేమం కొరుతున్నారు పాశ్చాత్య రాజ్యాలవారు. దానికి మేము సిద్ధమే. ఈ సంగతి ఇంతకు ముందు ఎన్నోసార్లు చెప్పాము. ఇప్పుడు చెబుతున్నాము. అమెరికా బ్రిటన్, ఫ్రాన్సులు పశ్చిమ బెర్లిన్‌లోని స్థిర మైన జీవిత విధానాన్ని భంగంచేయాలనుకోవడమనే నిజాయం పోయిట్ ఉద్దేశానికి అనుగుణమైనందే. పశ్చిమ బెర్లిన్‌లోని సాంఘిక వ్యవస్థపై ఎవరూ దురాక్రమణ చేయడం లేదు.

స్వతంత్ర పశ్చిమ బెర్లిన్‌కు ఇతర ప్రాంతాలతో ఏబంధ బాంధవ్యాలు వుండాలనేది మా వాంఛితం.

"పశ్చిమ బెర్లిన్ మార్పాలకు ఎంతో ఆవరోధం కలిగిస్తున్నారన్నమాట సోవియట్ అభిప్రాయానికి అమ్యాఖ్యానం. మేము తూర్పు జర్మనీతో జరిపే శాంత ఒడంబడికలో పశ్చిమ బెర్లిన్ మార్పాలను నిర్ణయించడం గాని, కొందరు అంటున్నట్లుగా వెలిగేయడంగాని ఏమీలేదు. "స్వతంత్ర బెర్లిన్ నగర"మనే వెలుపలి ప్రపంచంతో సంబంధాలు పెట్టుకునే హక్కుంది. ఈ విషయంలో సమితి ద్వారానే హామీలు ఇప్పించవచ్చు.

"పాశ్చాత్య దేశాలతో ఏవిధంగానూ ఆంక్షారం కుదరనందునే మేము తూర్పు జర్మనీతో శాంత ఒడంబడిక చేసుకుంటున్నాము. ఈ ఒడంబడిక మూసాయిదాను రెండు సంవత్సరాలకితమే అమెరికా ప్రభుత్వాలకు అందజేశాము. ఈ ఒడంబడికల్లో సంతకం చేయడం యిద్దమా, శాంతా అనే విషయం నిర్ణయించడమే. ఈ విషయంలో తటస్థ పరిస్థితికి అవకాశంలేదు. ఐక్యరాజ్యసమితి తటస్థంగా వుండనూ కూడదు."

శ్రీ గ్రోమికో తన ప్రసంగంలో 2,000 పదాలకు పైగానే జర్మనీ సమస్యకు వినియోగించాడు.

ఆల్జీర్స్‌లో బ్రిటన్ సలహాదారు హత్య

ఆల్జీర్సు, సెప్టెంబరు 27—ఇక్కడి బ్రిటన్ సలహాదారు శ్రీ ఫ్రెడరిక్ ఫాక్స్‌పై ఒక దౌర్జన్యవాది చేత్తు చంపివేశాడు.

శ్రీ ఫాక్స్ తలలోకి ఏడాది గుళ్ళు చేత్తు దౌర్జన్యవాది పారిపోయాడు. శ్రీ ఫాక్స్ నౌకా వాణిజ్య వ్యవహారాలను చూస్తూ ఉండేవారు.

కార్తికులుండే బాబ్—ఎల్—ఓడ్ ప్రాంతంలో శ్రీ ఫ్రాంకోయిస్ రామ్‌బో అనే ఆయనను కూడా ఇక దౌర్జన్యవాది పిస్తోలుతో రెండుసార్లు చేత్తు గాయపరచి పారిపోయాడు

మీ టార్చిలో ఎప్పటికప్పుడు ఎవెలా వేయండి... మరియు రాత్రి సూర్యకాంతిని పొందండి

ఎవెలా

ఫ్లాష్ లైట్ బ్యాటరీలు
టార్చిలు మరియు బల్బులు

మూడు సంసారాలు

నాటక రచయిత శ్రీ ఎం. ఎస్. సోహైల్ మరియు ప్రవాసిన "త్రీ ఫ్యామిలీస్" (మూడు సంసారాలు) అనే కథపై హక్కులను లక్ష్మీ ప్రొడక్షన్స్ (పి) లిమిటెడ్ (మద్రాసు-17) వారు కొనగా, వారినుంచి శ్రీ బి. ధర్మరాజ్ (3/21 పొన్నుసామి నాయకన్ స్ట్రీట్, మద్రాసు-14) వారు కొని, డిస్ట్రిబ్యూషన్, ప్రదర్శన, వాడకం హక్కులనూ, అన్ని స్వామ్యాలనూ స్వీకరించారు. శ్రీ బి. ధర్మరాజ్‌వద్దనుంచి, ఆ కథను ఆధారం చేసుకొని తెలుగు సినిమా తీయడానికి మేము హక్కులను కొనుక్కున్నామనీ, ఆ చిత్రానికి సంబంధించిన సర్వస్వామ్యాలూ మాకు సంక్రమించినవనీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

మద్రాసు, 25—9—61. } భరణీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్

నీరు యిబ్బంది లేదు...



తమ్మవాతావరణం, వర్షం, వేడి
మరియు దుమ్ము యివి సాధారణంగా
కొంప మరియు దగ్గులను ఆహ్వానించును.
కాస్పో దగ్గును ఉపశమనమునిచ్చే
తిక్కయు, కర్పూరం మరియు గొంతు వాపులకు
తాత్కాలిక రక్షణ నిచ్చును.
మీకునాని మీ కుటుంబమునకు గాని
కాస్పో వేసుకోండి. అది తక్షణమే
ఉపశమనము కలిగించును.

కాస్పో

దగ్గును ఉపశమనము నిచ్చే
తియ్యని బిళ్లలు

ఆయుర్వేదాశ్రమ్
ఫార్మసీ లిమిటెడ్
స్టేషన్ రోడ్డు, అహమ్మద్‌నగర్

సిక్రాలియోన్‌కు సమితి సభ్యత్వం: మండలి నిర్ణయం

మారిటేనియా మంగోలియాల దరఖాస్తులు సోమవారానికి వాయిదా

సమితి, సెప్టెంబర్ 27—

విశ్వరాజ్యసమితి భద్రతా మండలి నేడు అమెరికాలోని సిక్రాలియోన్‌కు సమితి సభ్యత్వం ఇవ్వాలని ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. దీనితో సమితి సభ్యత్వం 100 కి పెరిగింది.

మొదటి మంగోలియా, మారిటేనియాల సభ్యత్వపు దరఖాస్తులు విపరీతాభిప్రాయాల వల్ల ఎదురుపడి సోమవారానికి వాయిదా పడింది.

మారిటేనియా, మొదటి మంగోలియాలపై చర్చ నేడు వాడి ప్రాముఖ్యం ఏమీ లేదు.

మారిటేనియాకు సమితిలో సభ్యత్వం ఇవ్వకపోతే, దాని తప్పంతా అమెరికా, దాని మిత్రులపై నెట్టివేయడానికి సోవియట్ యూనియన్ సిద్ధమయింది. కమ్యూనిస్టు చైనా సభ్యత్వాన్ని అడ్డుకోవడంలో అమెరికా ప్రాధాన్యం వహించడం వల్ల ఆఫ్రో-ఆసియా దేశాలలో అమెరికా పట్ల వ్యతిరేకత పెరిగింది. ఈ పరిస్థితిని సోవియట్ యూనియన్ తనకు అనుకూలంగా మలచుకోవడానికి ప్రయత్నిస్తున్నది.

ఫ్రెంచి ప్రతినిధి (ఫ్రెంచి ప్రతినిధి మాట్లాడుతూ, సిక్రాలియోన్ సభ్యత్వానికి అనుకూలంగా ఓటు చేస్తానని, కాని, మొదట మారిటేనియా విషయం చర్చకు రావాలని అన్నాడు. మంగోలియాను మొదట చర్చించడాన్ని అయిన ప్రతిఘటించాడు. అమెరికా ప్రతినిధి కూడా సోవియట్ ప్రతిపాదనను ప్రతిఘటించాడు.

సోవియట్ ప్రతినిధి ఫోరిట్ సమాధానమిస్తూ, మారిటేనియా చర్చను మొదట పెట్టడానికి ప్రతికూలంగా ఓటు చేస్తున్నాడు.

వోట్ ప్రయోగం. భద్రతా మండలి సభ్యులందరికీ ఎక్కడుండు సమాన సోవియట్ యూనియన్ ప్రముఖ్ తేకనే వోటింగ్ జరుగగా, మంగోలియాకు ముందు మారిటేనియాను ఛర్చించాలనే ప్రతిపాదనకు అనుకూలంగా 8, ప్రతికూలంగా రెండు ఓట్లాయి. సిక్రాలియోన్ సభ్యత్వం చర్చలేకనే ఆమోదించింది.

సమితి కార్యదర్శి పదవి సమస్య

తాత్కాలికంగా పరిష్కరించవచ్చునని గ్రోమికో భావం

సమితి, సెప్టెంబరు 26—సమితి కార్యదర్శి పదవి సమస్యను తాత్కాలికంగా పరిష్కారం చేయవచ్చునని సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో అన్నారు.

బ్రిటన్ విదేశాంగ మంత్రి శ్రీ అల్క్ డౌగ్లాస్ హోంతో సంబంధమే చర్చలు జరిపిన తరువాత సాతకా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ హామర్షెల్డ్ మృతివల్ల ఏర్పడిన సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం సాధ్యమని శ్రీ గ్రోమికో అన్నారు. ప్రస్తుతానికి ముఖ్యులు ఉద్యోగులు ఆ పదవిని నిర్వహించడం మాలువని అయన అన్నారు.

అయూబ్‌ఖాన్ నూతన రాజ్యాంగం

నవంబరులో ముఖ్యమైన అంశాలను వెల్లడిస్తారట

కరాచీ, సెప్టెంబరు 25—పాకిస్తాన్ నూతన రాజ్యాంగంలోని ముఖ్యాంశాలను వచ్చే నవంబరు నెలలో ప్రకటించనున్నట్లు తాము భావిస్తున్నట్లుగా పాక్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ వెల్లడించారు.

కొండోల్ల క్రిందటి తమ సైనిక ప్రభుత్వము పాకిస్తాన్‌లో ప్రజలే వెట్టని "ప్రాథమిక ప్రజాస్వామ్య సంస్థలు" ఈ నూతన రాజ్యాంగానికి నాంది పలుకుతాయని కూడా ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ నేడు కరాచీ న్యాయవాదుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

తమ దేశంలోని ప్రాథమిక ప్రజాస్వామ్య సంస్థల విధానం గొప్పగా విజయవంతమైన్నదని, ప్రపంచ దృష్టినే ఆకర్షిస్తున్నదని కూడా చెప్పారు.

తమ రూపొందించబడుతున్న నూతన రాజ్యాంగం ఇస్లాం ధర్మాలను ఆధారంగా చేసుకొని, అవసరమయ్యేగాలా చ్యున్నదనీ, అయితే శుభ్రతో కూడుకొని ఉంటూ, పాకిస్తానీలో ఐక్యతను పెంపొందించడానికీ, భద్రతనూ, స్థిరత్వాన్నీ ఇనుమడింపజేయడానికీ తోడ్పడేదిగా ఉంటుందన్నారు.



నేడే విడుదల!

మధురాతి మధుర సంగీతము
మనోహర కథా సంవిధానము
మరపురాని సన్నివేశాలతో
మగవారిని, భుగువలను
సమముగా మురిపించుగల
మహోజ్జ్వల జానపద చిత్రం.

రూపక్ మూవీస్
వారి
జగదేకసుందరి
తెలుగు

విజయవాడ రాజముందరి చూపిస్, నెల్లూరు నాయకి సినిమా, తెనాలి సౌజన్య థియేటర్, గుంటూరు శేషమహల్, మచిలీపట్నం నవీన్ టాకీస్, ఏలూరు రమా సినిమా, రాజమండ్రి సీతాద్రి పిక్చర్స్, కాకినాడ వినీతా మెట్రో, విజయనగరం స్వామి టాకీస్.

మాటలు
మహారథి
పాటలు
వీటూరి, పరమాత్మ సాదరావు
సంగీతం టి.వి.రాజు

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelam Raju Venkataseshaiah."

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CH[illegible]OR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

అధికారియుక్కులను నియోగుల కచేరీలలో	రూ. అ.	మొఫ్సిల్లో రూ. అ.
ఒక నెలకు	2-40	2-65
3 నెలలకు	7-00	7-90
6 నెలలకు	14-00	15-50
ఏడాదికి	28-00	31-00

మెరుపు వేడిమి

బాస్కా, సెప్టెంబరు 26:— జర్మియర్, మండర్‌స్టామ్ అను ఇరువురు పోటిమెట్ కాస్త్రజ్ఞులు మెరుపు ఉష్ణోగ్రత 20,000 డిగ్రీల సెంటిగ్రేడ్ వుంటుందని నిర్ధరించారు. ఇది సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతకు మూడురెట్లు హెచ్చు. ఉరుము శక్తినికూడా వీరు అంచనా వేశారు. ఉరుము బయలుదేరిన చోటుకుదగ్గరవున్న ఇల్లుగాని, కొట్టిగాని స్తంభంగాని కూలిపోవచ్చునట.

సంపుటి: 26 సంచి: 266 ★ విజయవాడ 28-9-1961 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

దేశమంతటా పంచదార ధరలు, పంపిణీపై కంట్రోల్స్ రద్దు

ప్రస్తుత సరకు నిల్వలపృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినట్లు శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటన

రాష్ట్రాల మధ్య చక్కెర రవాణాపై అమలులో వున్న నిర్బంధాలుకూడా రద్దయినట్లు వివరణ

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 27:—

దేశంలోవున్న వరుకు నిల్వలదృష్ట్యా పంచదార ధరలపైన, పంపిణీపై సగల కంట్రోల్స్‌ను ప్రభుత్వం రద్దుచేసిందని భారత ప్రభుత్వ ఆహారశాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

అయితే చెరకు ఉత్పత్తిదారుల, ప్రజల అవసర ప్రయోజనాల దృష్ట్యా ధరలను అదుపులో వుంచడం కోసం రాష్ట్రాలకు పంచదార సరఫరా విడుదలపై కంట్రోలు మట్టుకు ఆపేటెట్టి బడగలదని శ్రీ పాటిల్ అన్నారు.

కేంద్ర మంత్రివర్గం సమావేశానంతరం శ్రీ పాటిల్ చేసిన ప్రకటనమేరట్టి క్రమక్రమంగా స్థితిలో పంచదార ఉత్పత్తిని పెంచడంకోసం పరిశ్రమదారులకు ప్రభుత్వం యిచ్చిన సహాయ సహకార్యం కొనసాగించవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నట్లు విదితమవుతున్నది.

ప్రతి పంచదార ఫ్యాక్టరీకి 1960—61 సంవత్సరంలో చేసిన ఉత్పత్తికి నూరింట పది వంతులు తక్కువగానే ఉత్పత్తి ప్రమాణం నిర్ణయించబడగలదని దీనిని మించి ఉత్పత్తి చేసిన సందర్భంలో అదనపు ఎక్సయిజు సుంకం చెల్లించవలసి వుంటుందని తెలుస్తున్నది.

ఈ నిర్ణయాలు అమలు జరగడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక అర్డినెన్సును ప్రకటించగడదు.

కంట్రోలు రద్దు తక్షణమే అమలు జరుగుతున్నదని శ్రీ పాటిల్ వక్కాణించారు.

రాష్ట్రాల మధ్య పంచదార రవాణాపై గల నిర్బంధాలు రద్దు చెయ్యబడుతున్నాయి. ప్రత్యేకంగా కొందరు వర్తకులకు మాత్రమే పంచదార సరఫరాలను కేటాయించే పద్ధతి కూడా రద్దు చెయ్యబడింది. ఫ్యాక్టరీలు వర్తకులందరికీ సమానంగా పంచదార సరఫరా చెయ్యవచ్చు.

ఈ చర్యలవలన పంచదార ధరలపై వున్న నిల్వలు త్వరగా విడుదలై మితిమీరిన నిల్వల భారం తొలగగలదని చెప్పవచ్చు.

సూరంపల్లి కాల్పుల సంఘటన

పదిమందిపై చార్జిషీట్ దాఖలు

విజయవాడ, సెప్టెంబర్ 27:—

సూరంపల్లి కాల్పుల సంఘటనకు బాధ్యులని ఆరోపించబడిన పదిమంది వ్యక్తులపై పోలీసులు నేడు గన్నవరం జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట చార్జిషీట్‌ను దాఖలుచేశారు.

ఈ కాల్పుల సంఘటనలో ముగ్గురు కమ్యూనిస్టులు మరణించిన విషయం మా పాఠకులకు విదితమే. ఈ కేసు సందర్భంలో యితరులు ముందే అరెస్టు చేయబడిన 9 మందిని పరిశీలించి కొంతకాలం కస్టడీలో వుంచారు. పదవవ్యక్తి ఎవరూ యింకా తెలియలేదు.

ఫ్రాన్స్, అల్జీరియాలలో బాంబు ప్రేలుడులు

పారిస్, సెప్టెంబర్ 27:—

అల్జీర్స్ నగరంలోను, ఫ్రాన్సులోను గత రాత్రి సుమారు 20 ప్లాస్టిక్ బాంబులను విస్ఫోటకులు ప్రయోగించారు.

గత 24 గంటలలోనే విస్ఫోటకులు కయిమ్ము గురిని కాల్పివేశారు. ఇదే సమయంలో 32 ప్లాస్టిక్ బాంబులను ప్రయోగించడం జరిగింది.

అనంతపురంజిల్లా ప్రజల వలసలు

ఆకలి యాత్రలు సర్వసాధారణమైనవని ముఖ్యమంత్రికి జిల్లాకాంగ్రెసునాయకుల విజ్ఞప్తి

(మన విలేకరి) హైదరాబాద్, సెప్టెంబర్ 27—

అనంతపురం జిల్లాలో వరుసగా గత ఐదుసంవత్సరాల నుంచి వర్షాలు లేకపోవటంచేత ఆ జిల్లా ప్రజలు పనిపాటలకోసం ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ చిదంబర రెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. వి. వేమా రెడ్డి నేడు ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో తెలియచేశారు

ఆకలియాత్రలు జిల్లాలో సర్వ సాధారణమైనవని, దోపిడీలుకూడా జరుగుతున్నవని వీరు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

జిల్లాలోని తీవ్ర పరిస్థితిని గూడా వీరిరువురు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతపురంజిల్లాలో ప్రజల ఇబ్బందులను నివారించటానికి ప్రభుత్వం ఇప్పటికి తీసికొన్న చర్యలను శ్రీ పంజేవయ్య వీరికి వివరించినట్లు తెలుస్తున్నది.

భూమిశిస్తులు, తక్కావీ అప్పుల వసూళ్లను వెంటనే నిలిపివేయాలని, క్షామ ప్రాంతాలలో కొత్త ధాన్యపు డిపోలను ఎక్కువగా స్థాపించాలని వీరు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కొత్త ధాన్యపు డిపోలతోపాటు తక్కువధరలకు పప్పు గ్రాసాన్ని కూడా సరఫరా చేయాలని సూచించారు.

శాశ్వతంగా కరువు నివారించడానికి ఈ క్రింది చర్యలను తీసికోవాలని శ్రీ వేమారెడ్డి, శ్రీ చిదంబరరెడ్డి ముఖ్యమంత్రికి సూచించారు.

(1) గుత్తి, తాడిపత్రి, ఉరవకొండ తాలూకాల ప్రజల ఇబ్బందుల నివారణకు తుంగభద్ర ఎగువ కాల్వను త్వరితగతిని పూర్తిచేయాలి.

(2) ప్రైవేట్ బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం వెంటనే గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరపాలి.

(3) వ్యవసాయానికి వనికివచ్చే బావుల త్రవ్వకానికి పెద్దఎత్తున సబ్సిడీలను యివ్వాలి.

వెంటనే ప్రభుత్వం తగిన చర్యలను తీసికొనని పక్షంలో తీవ్రపరిస్థితి ఏర్పడగలదని వీరు హెచ్చరించారు.

అనంతపురం జిల్లాలో వరుసగా అయిదు సంవత్సరాలనుండి కరువు పరిస్థితులున్నవని ఈ సంవత్సరం పరిస్థితులు మరింత విషమించినవని శ్రీ చిదంబరరెడ్డి, శ్రీ వేమారెడ్డి తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

బావులలోను, చెరువులలోను నీరు లేదని, తగినంత మేత లేనందున పశువులను తెగనమ్ముకోవలసిన పరిస్థితులు ఏర్పడినవని వీరు స్పష్టంచేశారు.

దసరా, దీపావళి, క్రైస్తవ పండుగ

15 రోజులపాటు ప్రయాణం చేసేందుకుగాటి కౌంటర్లు ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:—

దసరా, దీపావళి, క్రిస్మస్ పండుగల సందర్భంగా ఈ ఏడాది రైల్వేలలోని మూడు తరగతులకూ తరగని ప్రయాణపు టిక్కట్లను స్టార్‌లో విన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

ఈ టిక్కట్లు ప్రయాణపు చార్జీలలో నాలిగింట మూడుపంతులకు అభించగలవు.

ఇవి, దసరా శలవులకు అక్టోబరు 6 నుండి, 19 వరకూ, దీపావళికి అక్టోబరు 27 నుండి నవంబరు 9 వరకూ, క్రిస్మస్‌కు డిశంబరు 15 నుండి 1962 జనవరి 5 వరకూ అమ్మకాలు. ఈ టిక్కట్లపై ప్రయాణం చేసే దూరం 124 కిలోమీటర్లు వుండాలి. 15 రోజుల వరకూ ఇవి వాడుకోవచ్చును.

త్రిపక్ష సంఘం సిఫార్సు చేసిన అభ్యర్థుల జాబితా

ఆధికార పూర్వకమైనదికాదని శ్రీ వళ్యంరాజు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 27:—

త్రిపక్ష సంఘం ప్రదేశ్ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసిన అభ్యర్థుల జాబితా అధికార పూర్వకంగా విడుదల చేయబడలేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వళ్యంరాజు నేడు ఇక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆ జాబితాకు ప్రాముఖ్యం ఇవ్వనక్కరలేదని కూడా ఆయన చెప్పారు.

అల్జీరియాలో బ్రిటిష్ ఉద్యోగి హత్య

అల్జీరియా, సెప్టెంబరు 27:—

అల్జీర్స్‌లోని బ్రిటిష్ కాన్సులేట్ ఉద్యోగి శ్రీ ఆల్ఫ్రెడ్‌ఫాక్స్ (44)ను నిన్న సాయంత్రం ఎవరో కాల్చివంపారు. కాల్పులు సాగించిన దుండగీడు పారిపోయాడు.

కింద్రీ వార్వ్ - లిజబెత్‌విల్‌లో తన గృహంముందు విలేఖరులతో ముచ్చటిస్తూ వుండగా, కాటంగా జెట్ విమానం కాటంగాలోని సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ ఓబ్రియన్ భయభ్రాంతుడై పారిపోతున్న దృశ్యం

ఎన్నిమరజ్యాల కత్తి రుళిపింపుల్లో యుద్ధ ప్రమాదం లేకపోలేదు

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో హెచ్చరిక

ప్యాయార్క్, సెప్టెంబరు 27:—

"బెర్లిన్ విషయంలో పాశ్చాత్యరాజ్యాలు కత్తులు దుళిపిస్తూ ఇప్పటివలెనే ఇంకాబెదిరింపులుకొనసాగించే పక్షంలో పరిస్థితి తీవ్రంగా విషమించబోదనే హామీని ఎవ్వరూ యివ్వజాలరు" అని సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో నిన్నసాయంత్రి హెచ్చరించారు.

"బయటి ప్రపంచంతో" పశ్చిమ బెర్లిన్‌కు రాకపోకలు,సంబంధాలు యథాపూర్వంగా కొనసాగ కొనసాగడగదు మార్గాన్ని బహు సుగమం చెయ్యగల విశ్వాసాన్ని తనకు రష్యా సుముఖంగా వున్నదనిశ్రీ గ్రోమికో పునరుద్ఘాటించారు.

అయితే సోవియెట్ విదేశాంగ మంత్రి తన సుదీర్ఘ ప్రసంగంలో శాంతిస్థాపనకు, ఆయుధ విసర్జన సాధనకు ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్నటి జనరల్ అసెంబ్లీ సమావేశంలో సోవియెట్ యూనియన్‌ను పుచ్చేకించి చేసిన సవాల్ ప్రస్తావనే చేయలేదు.

అంటే శ్రీ కెన్నెడీ తన ప్రసంగంలో సమీకించిన వివాదగ్రస్తాంశాలైన కొన్ని అంశాల విషయంలో శ్రీ గ్రోమికో జారాచిద్దారు.

పూర్తి ఆయుధ విసర్జనను గురించి వేర్కొని రష్యా అమెరికాలు తమ అభిప్రాయాలను పరస్పరంగా తెలుపుకొనడం కొంతవరకు సత్ఫలితాన్నిచ్చిందన్నారు.

ఆయుధ విసర్జనపై రాయబారాలు సాగించడానికి గమనించవలసిన సూత్రాలను వివరిస్తూ క్రిందటి వారంలో వెలువడిన సంయుక్త ప్రకటనను పేర్కొని యీ ప్రతం ఆయుధ విసర్జనపై యిటీవైన జరగదగు చర్చలకు మార్గ దర్శకంగా ఉపకరించగలదన్నారు.

అయితే యిది యిటువైన రాయబారాలు అన్యాక్రాంతమైన బెర్లిన్‌ను విడిపించడానికి మితిమీరిన విశ్వాసాన్ని వెలిబుచ్చడమే కాగలదన్నారు.

తన ప్రసంగంలో శ్రీ గ్రోమికో జర్మనీ సమస్యకు ఎక్కువ కాలం వినియోగించారు. ఆయితే, ఈవిషయంలో సోవియెట్ వైఖరి మారిన సూచనేమీ యిందులో కనిపించడంలేదని పరిశీలకులు అన్నారు.

బెర్లిన్ విషయం చర్చిస్తూ సంవత్సరాంతం లోపుగా తూర్పుజర్మనీతో శాంతిసంధిపై సంతకాలు జరగగలవని సూచించారు.

బెర్లిన్ సమస్యను నిజంగా పరిష్కరించ గోరే వారికి సోవియెట్ ప్రతిపాదనలు రాయబారాల ద్వారా పరిష్కరింపకోనే మార్గాన్ని సూచించినవని, ఈవిషయంలో అట్టి రాయబారాలకు ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్నటి తన ప్రసంగంలో సంసిద్ధతను వెలిబుచ్చినట్లని సోవియెట్ విదేశాంగ మంత్రి అన్నారు.

కలోనియలిజాన్ని గురించి, శ్రీ హామర్ షెల్డ్ మరణాన్ని గురించి, అణ్వస్త్ర పరీక్షలను గురించి, 'శాంతియుత సహజీవనాన్ని' గురించి కూడా శ్రీ గ్రోమికో తన ప్రసంగంలో చర్చించారు.

ఈవిషయాలలో కూడా శ్రీ గ్రోమికో కొత్త వైఖరిని సూచించలేదనే తట్టుతున్నదని పరిశీలకులు అన్నారు.

సమితి సెక్రెటరీ జనరల్ పదవికి "ముగ్గురు కార్యవర్గం" నియామకం జరగాలని, భద్రతా సంఘం ఈవిషయంలో తాత్కాలిక పరిష్కార మార్గాన్వేషణకు ముందుగా ప్రయత్నించాలని శ్రీ గ్రోమికో విజ్ఞప్తి చేశారు.

ఆయుధ విసర్జనచర్చలు పునఃప్రారంభం విషయంలో కూడా సోవియెట్ కూటమికి, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య జరగదగు రాయబారాలలో తటస్థ రాజ్యాలు కూడా సమాన ప్రతిపత్తితో పాల్గొనాలని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పరీక్షలను రష్యా పునఃప్రారంభించడంతో "దురాక్రమణ శక్తులు హఠాద్దుగా పుట్టుకొచ్చి ఎక్కడైనా యుద్ధప్రమాదం" తగ్గిందని, ఆయుధ విసర్జన సాధనలో అంతర్భాగంగా పాలు పరీక్షలు నిరవధికంగా కూడా వేర్పాటుచేయవచ్చునని శ్రీ గ్రోమికో వక్కాణించారు.

ఈ రెండు సమస్యలను విడదీయలేనివే పాశ్చాత్య రాజ్యాలు పట్టుబట్టి తున్నాయి.

సామాజికాభి ఆరోగ్యం విషయమై పాశ్చాత్య రాజ్యాలు పేర్కొన్నట్టి 'అంచేళ్ల' వాస్తవిక

(మిగతా 2 వ పేజీలో)

ప్రధాని నెహ్రూకు మాక్మిలన్ ఆహ్వానం

అమెరికా వెళ్లే సమయంలో తనను కలుసుకోవలసిందని

లండన్, సెప్టెంబరు 27:—

ప్రెసిడెంట్ కెన్నెడీ ఆహ్వానంపై నవంబరు ప్రారంభంలో అమెరికాకు బయలుదేరి వెళ్ళేసందర్భంలో తిన్ను కలుసుకోవలసిందని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ప్రధాని నెహ్రూను ఆహ్వానించారు.

అమెరికా వెళ్లే సందర్భంలో లండన్‌లో ఆగినప్పుడు, ఆ కొద్దివ్యవధిలోనే ప్రధాని నెహ్రూచలునుకొని అనేకసమస్యలపై చర్చించాలని తాపు బలిపిస్తున్నట్లు మాక్మిలన్ తన లేఖలో పేర్కొన్నారని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ నవంబరు 7, 8, 9 తేదీలలో అమెరికాను దర్శిస్తారు. ప్రెసిడెంట్ కెన్నెడీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాని నెహ్రూఅమెరికాసుదర్శించడం ఇదేమొదటిసారి.

గత మార్చిలో కామన్వెల్త్ ప్రధానుల సభ జరిగినప్పుడు శ్రీ నెహ్రూ లండన్‌కు వచ్చారు. అతరువాత లండన్‌కు రావడం ఇదే మొదటిసారి.

హామర్ షెల్డ్ మృతదేహం

స్వీడెన్‌కు విమానంలో పంపబడిన పైనం

కాల్బ్యరీ, (దక్షిణ రొడీషియా) సెప్టెంబరు 27:—

గతవారంలో విమాన ప్రమాదానికి గురి అయిన శ్రీ హామర్‌షెల్డ్, మరి పదిహేనుమంది మృత దేహాలను నిన్న ఇక్కడికి విమానంలో తీసుకువచ్చారు. మరణించినవారి సంస్మరణార్థం ప్రత్యేక ప్రార్థనలు జరిగిన మీదట వారి మృతదేహాలు కాంగో, స్వీడ్జర్లాండుల మీదుగా స్వీడన్‌కు తీసుకు వెళ్ళారు.

ప్రత్యేక ప్రార్థనలకు, విమానాశ్రయంలో జరిగిన సైనిక వందన కార్యక్రమానికి హాజరైన వారిలో ఫెడరేషను గవర్నర్—జనరల్ లార్డ్ డల్హౌసీ, ఫెడరల్ ప్రధానమంత్రి శ్రీ సెర్‌రాయ్ వాలెన్‌స్కీ, దక్షిణ రొడీషియా ప్రధాని శ్రీ ఎడ్గార్ వైట్‌హెడ్, దక్షిణ రొడీషియా గవర్నరు సర్ హంఫ్రీలీస్ కూడా వున్నారు.

(శ్రీ హామర్‌షెల్డ్ మృతదేహాన్ని వుంచిన పేటికకైన నీలం, తెల్లరంగుగల మిత్రరాజ్య సమితి పతాకాన్ని కప్పారు.

"సత్యం వద"

విద్యార్థులకు గవర్నరు సలహా

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

కమకిష్టతతో మెలుగుతూ, సత్యం చెప్పటంలో విలువలను తెలుసుకున్నప్పుడే ప్రజలు ఉన్నతమైన స్థితిని పొందగలరని ఆంధ్రప్రదేశ్ గవర్నరు మహాబూబ్ నగర్ జిల్లాలోని దేవరకొండలో జరిగిన బాలల సమావేశములో మాట్లాడుతూ, అన్నారు. యువకులు లోజా రెండు సార్లు ప్రార్థన జరుపుకొని, నిజాయితీగా జీవించాలనీ, ఆయన అన్నారు. ఆయన మహాబూబ్ నగర్‌లోని అధికార్ల సభలో ప్రసంగించారు.

గవర్నరుగారిఉపన్యాసాన్ని పాశ్చాత్య రాజ్యాలు కోరుతున్నాయి. అయితే మేము కూడా

(మిగతా 2 వ పేజీలో)

భారతీయ వస్త్రాలు... ఖాతా పుస్తకం కత్తి, తెర ఓడల ద్వారా...

పదొనిమిదో శతాబ్దపు తొలి సంవత్సరాలు... కలకల లాడే కలకత్తా రేవు... పోటు తగలగానే ఒక "తూర్పు ఇండియా మనిషి" లంగరెత్తాడు. తనతోకూడా ఎన్నో అమూల్యమయిన వరకులు తీసుకెడుతున్నాడు—ఖరీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, అపురూప మయిన చేనేత వస్త్రాలు...

భారతీయ వాణిజ్య చరిత్రలో ఆరొక మహత్తర ఘట్టం. ఖాతా పుస్తకం, కత్తులతో పాటు అన్నది ఆనాటి రీతి. "తూర్పు ఇండియా మనిషి" చెల్లని చోటుండేదికాదు, అతని సాహసానికి అంతు లేదు—తుపానులు, కారీకెన్నో లేని సముద్రం, సముద్రపుదొంగలు, పోటీవరకులతో పోరాటం వేటికీ అతడు జంకేవాడుకాదు. నిర్భయంగా భారతీయ వస్తువుల్ని పాశ్చాత్య దేశాలకు చేర్చేవారు.

భారతీయ వస్త్రాలకు ఈ నాటికికూడా ప్రపంచమంతా గిరాకివుంది. "తూర్పు ఇండియా మనిషి" మరిలేక పోయినా, పాత నేత విధానాలలో అధునాతన యంత్రాలువచ్చినా, మునుపటి సాంప్రదాయం. మునుపటి అనన్య సామాన్య మయిన వనితనం, అవి ఈ నాటికీవున్నాయి. క్రింద ఉదహరించిన మిల్లులో నిత్యం తయారయ్యే 80,000 గజాల బట్టలో ఇరవై ప్రతిశాలిస్తుంది.



కార్మికులకు, రైతులకు సాంఘిక భీమా పథకం

చతుర్థ ప్రణాళిక కాలంలో అమలుజరపాలని జీవితబీమా కార్పొరేషన్ చైర్మన్ సూచన

బొంబాయి, సెప్టెంబర్ 27:—

దేశంలోని కార్మికులకు, రైతు వర్గాలకు సమష్టిగా పరిణమించే సాంఘిక భీమా పథకాన్ని నాలుగవ పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రవేశపెట్టాలని జీవితబీమా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఎ. గోపాలకృష్ణన్ నేడు సూచించారు.

దేశమంతటా యీ పథకాన్ని అమలు జరపడానికి అవసరమైన వివరాలను సేకరించే ఏర్పాట్లు ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పరచాలని ప్లానింగు కమిషన్‌కు తాను సూచించినట్లు ఆయన వెల్లడి చేశారు.

బొంబాయిలోని రోటరీ క్లబ్ సమావేశంలో

(మిగిలిన 2 వ పేజీలో)

టూబూజీ....

"చూడండి, దరలు తగ్గిస్తామని వాగ్దానం చేస్తేతప్ప, ఏ పారీ ఎన్ని కల ప్రణాళికనుకూడా నేను మెచ్చుకోలేను."

ఊచితము

"కాశ్మీరి బ్యూటీ"

చేనేత చీరలు 6 గ. లు రు. 8/—కు లభించును. జరులు ధర రు. 12/—; రెండు చీరలు రు. 15/—, మూడు చీరలు రు. 21/— (పోస్టేజి సహా) కొత్త నం.రం పాకెట్ డయిరీ, పల్కెండ్లాన్ గుడ్డ 3 చీరలు కొంటే ఉచితము

SATISH & Co. (A.P.V.),
JAMA MASJID — DELHI-6.

ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లు

అందమైన డిజైనులలో ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఏజంట్లు, డీలర్లు కావలెను. వివరములకు :

ప్రీమియర్ అడ్వర్టైజింగ్
ఫోన్ కంపెనీ
పి. బి. నం. 112, విజయవాడ.

పోలీసుశాఖ, ఆంధ్ర

వేలం ప్రకటన

మ్యుటిలేకేక్ 1948 మోడల్ ఏ. పి. టి. 2004 వ నెంబరు పోలీసు మోటారు ట్రక్కు, చిత్తూరుజిల్లా పోలీసు కార్యాలయావరణలో 1961 అక్టోబరు 9 వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంద్వారా విక్రయించ బడుతుంది. దీని అమ్మకపు షరతులను చిత్తూరు జిల్లా పోలీసు కార్యాలయంనుంచి తెలుసుకొన వచ్చును.

ఇ. సంపత్‌రావు, ఐ. పి. ఎస్.
పోలీసు సూపరింటెండెంటు, చిత్తూరు.

ఇండియాగవర్న్‌మెంటు: ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ

నం. 2 (4) 61— ఎస్. టి. ఇ. (పి అండ్ డి) ఏ. మద్రాసు సదరన్ రీజియన్, రీజనల్ డైరెక్టరు (ఆహారం), గారికి వేములో సుమారు 75 టన్నుల ఆహార ధాన్యములు, మద్రాసు హార్బరు గోడవునులలోనూ, విగ్యూరు గోడవునులలోనూ ఉన్నవి 12—10—61 ఉ. 11 గం. లకు మద్రాసు, హార్బర్ నం. 2 డిమెంట్లో రోడ్డు, ఆఫీసు స్టెంట్ డైరెక్టరు (డీపో) ఆఫీసువద్ద బహిరంగ వేలము బహిరంగ వేలము జరుగును. స్టాకులు క్యాటలాగు, వేలం షరతులు సెబంధములు, వరభాగ్ము మొదలగు వివరములు తెలుసుకొనుటకు, టోగ్ సంద్, డెంకెట నారాయణస్వాములు రోడ్డు మొద, రీజనల్ డైరెక్టరు (ఆహారం) ముండి పొందవచ్చును.

డి. ఏ. — 540 (21) 61

పర్మనెంట్ ప్రభుత్వ ఉద్యోగులకు

న్యూక్లెర్మ్ (NIKODERM)ను దానినుండి మొదట మాత్ర మాత్రమును. నేటి రాత్రి నిక్కోడెర్మ్ (NIXODERM) వాడి చూసినచో చర్మము మృదువుగాను, కాంతిగాను ఉద్రవపడని గమ్మ మెవగలదు. మొటిమలు, దురుపులు, ఎర్రని మచ్చలు, దురద, కాయర మొదలగువాటికి కారణ భూతమును క్రిమి జంతువును కార్తూక్షణంగా తయా నైక్రిక్సోడెర్మ్ (NIXODERM) సంహరించును. తక్కువ ధరలోనే దాగిమంది వేరపేది క్రిమి జాతమును తొలగించి ఎదుం మీ చర్మ వ్యాధులను నివారించును. మీ మొటిమలను చిర్రుబు ప్రాగా ప్రోగాక్షి చర్మమును మృదువుగాను, కాంతిగాను చర్మము లేయు నిక్సోడెర్మ్ (NIXODERM)ను వేసే మీ కెమిస్ట వద్ద కొనండి.

పాశ్చాత్యరాజ్యాలకు గ్రోమికో హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

అంతకు ముమ్ముంగానే వున్నామని ఆనేకసార్లు చెప్పివున్నాము. అక్కడి సాంఘిక వ్యవస్థను భంగపర్చాలని ఎవరూ కోరడం లేదు. తమకు అనుకూలమైన ఏ వ్యవస్థలో జీవించగోరే పశ్చిమ బెర్లిన్ పౌరుల హక్కులు కాపాడబడాలి కూడా మేము పెక్కుసార్లు ప్రకటించి వున్నాము. ఎవరో పశ్చిమ బెర్లిన్‌కు రాకపోకలు స్వేచ్ఛగా జరగకుండా అడ్డువడుతున్నారనే ఆరోపణలు నిజం కావు. సోవియట్ వైఖరిని తారుమారుచేసి చెప్పడమే కాని అది వేరు కాదు. ఏదేశంతోనైనా పశ్చిమ బెర్లిన్ సంబంధాలు పెట్టుకోవచ్చు" అని శ్రీ గ్రోమికో అన్నారు.

పాశ్చాత్య రాజ్యాలతో ఒడంబడికకు ఎంత ప్రయత్నించినప్పటికీ కుదరని పక్షంలోనే సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీతో శాంతి పవధి చేసుకోగల దన్నారు.

సమితి కార్యదర్శి పదవికి ముగ్గురిని సియమించడంవల్ల దాని నిర్వహణకు ఆవాంతరాలు వంభవించగలవన్న ఆరోపణను ఖండిస్తూ కొన్ని రాజ్యాలు తమ స్వప్రయోజనాల వంసిద్ధికి సమితిని సాధనంగా వినియోగించుకొనే అవకాశం మట్టుకు దీనివల్ల లోపించగలదని శ్రీ గ్రోమికో అన్నారు.

శ్రీ సి. ఎస్. యూ వ్యాఖ్య

మిత ధోరణిలోనే సోవియట్ వైఖరిని శ్రీ గ్రోమికో వివరించారని, అయితే ముఖ్య సమస్యల పరిష్కారంలో సోవియట్ యూనియన్ వైఖరిలో ఎట్టి మార్పును ఆయన ప్రసంగం సూచించలేదని భారత ప్రతినిధి అన్నారు.

పెక్కుమంది విదేశాల దౌత్య మంత్రులు ప్రెసిడెంట్ కెన్నెడీ నవాల్‌ను రష్యా అంగీకరించక పోవడంపట్ల ఆశాభంగాన్ని వెలిబుచ్చారు.

ఈ ప్రసంగాన్ని తాము ఇంకా పరిశీలించ లేదని సింహళ ప్రతినిధి అన్నారు.

వరంగల్, సెప్టెంబరు 22:—

జనగామ్‌లో ఈ ఏడాది సహకార ట్రయినేట్ పారిశ్రామిక నగరం స్థాపిస్తారని నిన్న ఇక్కడ అధికారికంగా తెలియజేయబడింది. రాబోయే డిసెంబర్‌లో ప్రారంభోత్సవం జరుపడానికి జిల్లా పరిశ్రమల శాఖ చురుకుగా ఏర్పాటు చేస్తున్నది.

శ్రీ ప్లవ రామ సంవత్సర
భాద్రపద కృష్ణ నవమి
1961 సెప్టెంబరు 28, గురువారం
కృష్ణ చవితి ఉ. 7—03 వరకు
కృత్తిక రా. 2—00
వర్జ్యం ప. 2—11 నుండి 3—45 వరకు

ఆంధ్రప్రభ
1961 సెప్టెంబర్ 28 గురువారం

చిన్నచూపు

ఆంధ్ర ప్రాంతాన్ని చిన్నచూపు చూడడం కేంద్ర ప్రభుత్వాధికారులకు అలవాటయింది. దానిని తిప్పించుకోలేక కాబోలు తృతీయ ప్రణాళికలో క్రొత్త రైలుమార్గం ఒక్కటైనా ఆంధ్రకు వారు కేటాయించలేక పోయారు.

దక్షిణ మండలంలోని తక్కిన మూడు రాష్ట్రాలకూ మూడు క్రొత్త రైలుమార్గాలను మంజూరు చేశారు. ఎబొవ్ వీ ఆ మండలంలో ఈ ఒక్క రాష్ట్రమే ఎరి అనుగ్రహానికి నోచుకోలేదు. కేంద్రాదికారుల చిన్నచూపు కొట్టవచ్చినట్టు కనిపిస్తూ వున్న సందర్భమిది.

ఇంచుమించు మూడువందల మైళ్ళ మేరకు మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో క్రొత్త రైలుమార్గాలు నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పంచదే. కాని, ఒట్టు పెట్టినట్టు, ఆంధ్రరాష్ట్రపు కోర్కెలను, అవసరాలను బొత్తిగా మన్నించకపోవడం ఏమి న్యాయం?

విశాఖపట్నం-కొత్తగూడెం-హైదరాబాదు వంటి రైల్వే లైన్లకు ఎన్నాళ్ళనుంచో మనం కలలు గంటున్నాం. అవి నిజమయ్యే రోజులు ఇప్పట్లో సంప్రాపించేట్టు కనిపించడం లేదు. ఆంధ్రకు జరుగుపున్న అన్యాయాన్నిగురించి కేంద్ర ప్రభుత్వానికి తాము గట్టిగా విజ్ఞాపన చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు చెప్పారు. కాని, ప్రయోజనం ఏ మైనా ఉండేనా?

అదిఫరకే ఉన్న కోస్తా రైలుమార్గాన్ని క్రమేణా జంట మార్గంగా మార్చుకుంటూ పోవడమే మనకేదో త్రవ్వి తలకెత్తడంగా కేంద్రాధికారులు భావిస్తున్నారు. ఈ మార్పు ఒక ప్రక్క కొనసాగుతూ పుండగా క్రొత్త రైలుమార్గాల మాట తలపెట్టరాదని వారి అభిప్రాయమేమో! మా ఊహ నిజమైతే ఇంతకంటె అన్యాయం మరి వుండదు.

కోస్తారైల్వేను జంటమార్గం చెయ్యడంలో ముఖ్యోద్దేశం ఉత్తర దక్షిణాలమధ్య రవాణా రద్దీ తగ్గించడమే. దీని ప్రయోజనం ఆంధ్రరాష్ట్రమే కాదు. ఇతర రాష్ట్రాలుకూడా పొందుతాయి అఖిలభారత ప్రాధాన్యం కలిగిన రస్తా ఈ కోస్తా రైలు మార్గం. దీని అభివృద్ధి సాకుతో ఆంధ్రరాష్ట్రంలో జరగవలసిన ఇతర ప్రాంతాల అభివృద్ధిని వెనుకకు నెట్టివేయడం భావ్యం కాదు.

కోస్తా మార్గాభివృద్ధి పథకంలో భాగంగా విజయవాడ వద్ద కృష్ణపై రెండవ రైల్వే వంతెన నిర్మించ తలపెట్టి నందుకు సంతోషమే. ఈ నిర్మాణంపల్ల సిమెంటు, నేలబొగ్గు మొదలైనవాటి రవాణాలకు ఇప్పుడు పడే ఇబ్బంది చాల వరకు తగ్గేమాట నిశ్చయం.

ఇదేవిధంగా రాజమండ్రి వద్ద గోదావరిపైనగూడా మరొక రైలువంతెనను నిర్మించడం చాలా అవసరం. కాని డబ్బుకొరత కారణంగా అని ఇప్పుడు సాధ్యపడదనీ. రద్దీని కొంతైనా తగ్గించగలిగేటందుకు సదికి ఇరువైపులా కొన్ని విశేష నదుపాయాలు కల్పించడం మాత్రం జరుగుతుందనీ ఇటీవల దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో కేంద్ర ఉపమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

ఏ మైనప్పటికీ, కోస్తా మార్గాన్ని జంటమార్గంగా మారుస్తున్నదాని పూర్ణ ప్రయోజనం పొందాలంటే, కృష్ణపై వలె గోదావరిపై కూడా త్వరలో మరొక రెయిల్‌బిడ్డిని నిర్మించి తీరాలి. లేనియెడల, రాకపోకలకూ, రవాణాలకూ ఇరకాటాలు తప్పవు.

కొబ్బరిపీచు పరిశ్రమకు సలహా సంఘం

: x :

అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చెస్తుందని లఘు పరిశ్రమల మంత్రి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 27:—

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితినిబట్టి అవసరమైతే కొబ్బరిపీచు పరిశ్రమకు ఒక స్వతంత్ర సలహాసంఘం ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించగలదని లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ఇవాళ ఇక్కడ తెలియజేశారు.

కొబ్బరిపీచు పరిశ్రమదార్కకు సలహా ఇచ్చేందుకు గాను ప్రస్తుతం ఒక స్టాండింగ్ సంఘాన్ని మాత్రమే ఏర్పాటు చేయవలసిందిగా లఘుపరిశ్రమల బోర్డుకు సలహా ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ లక్ష్మణ్ చెప్పారు.

అఖిల భారత కొబ్బరిపీచు పరిశ్రమల బోర్డు ఏర్పాటుకోసం నేటి ఉదయం శ్రీ లక్ష్మణ్ ప్రారంభోత్సవం జరిపారు. సహకార ప్రేమ్యుళతను గూర్చి మంత్రి మాట్లాడుతూ సహకార రంగానికి ఈ పరిశ్రమలో ప్రాధాన్యం ఇవ్వవలసిన్దిగా బోర్డును కోరారు.

తృతీయ ప్రణాళికలో ఈ పరిశ్రమకు రు. 3 లక్షలు మాత్రం భారత ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ కేటాయింపును పెంచించే విషయాన్ని భారత ప్రభుత్వం ఆలోచిస్తుంటానే ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

కొబ్బరిపీచు పరిశ్రమవల్ల విదేశ మారకం వెచ్చుతుందనీ, అందుచేత ఈ పరిశ్రమకు ఎక్కువ ప్రాధాన్యం కలదనీ మంత్రి వివరించారు. ఈ పరిశ్రమలో కేరళ రాష్ట్రం సాధించిన విజయాన్ని మంత్రి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కూడా కొబ్బరి తోటల పెంపకానికి నిధులు కేటాయించి, పీచు పరిశ్రమాభివృద్ధికి తోడ్పడగల వన్నారు.

బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. వి. యస్. శర్మ అతిథులకు స్వాగతం చెప్పారు. కొబ్బరిపీచు విదేగ్ట్ వ్యాపారాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి నన్నారు. ఈ విషయాన్ని గూర్చి కేంద్రప్రభుత్వంతో రాష్ట్రప్రభుత్వం సంప్రదించాలని శ్రీ శర్మ సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో అభ్యుదయ్యే కొబ్బరిపీచులు సుంచిగిరకీఉంటుందని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరిపీచు పరిశ్రమాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను శ్రీ శర్మ ప్రశంసించారు. తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలో దాదాపు 67 వేల ఎకరాలలో కొబ్బరి తోటలున్నాయని చెప్పారు.

బోర్డు ఉపాధ్యక్షుడు అభినందనలు తెలిపారు.

మత్స్య పరిశ్రమ నావల నిర్మాణం

పెంచాలని సలహా సంఘం సిఫార్సు

(మన విలేఖరి)

కాకినాడ, సెప్టెంబర్ 27:—

రాష్ట్ర మత్స్య పరిశ్రమ నావల నిర్మాణ యూనిట్‌లో సాలినా జరిగే నావల నిర్మాణాన్ని 40 నుండి 70 కు పెంచాలనీ, మత్స్య పరిశ్రమ శిక్షణా సంస్థలో శిక్షణ పొందేవారి సంఖ్యను కూడా అందుకు అనుగుణంగా పెంచాలనీ రాష్ట్ర మత్స్య పరిశ్రమ సలహాసంఘం ప్రభుత్వానికి సిపార్సు చేసింది.

ఈ సంఘ సమావేశం ఇక్కడ 23 న మంత్రి శ్రీ ఎస్. నరసింగరావు అధ్యక్షతన జరిగింది. మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టర్ శ్రీ జి. వి. ఎస్. మణి కార్యక్రమాలను వివరించారు.

సైలాన్ నూలు కొనుగోలుకు ఇంకా ఎక్కువ కేటాయింపు జరగాలనీ నిర్ణీత బ్లాకులలో మత్స్య విస్తరణ అధికారులను నియమించాలనీ, మత్స్య పరిశ్రామికులకు గృహనిర్మాణ కార్యక్రమం రూపొందించడానికి ప్రయత్నించాలనీ, రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి అవకాశాలను సర్వే చెయించాలనీ కూడా ప్రభుత్వానికి సిపార్సుచేస్తూ తీర్మానించారు.

డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఇ. రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

ప్రారంభంలో మంత్రి శ్రీ నరసింగరావు మత్స్య పరిశ్రమ శిక్షణాసంస్థను సందర్శించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. నగరాజారావు అక్కడ కార్యక్రమాలను వివరించారు.

"మత్స్య రాణా" అనే చేపబుపచ్చే నావకు 24 న శ్రీ నరసింగరావు ప్రారంభోత్సవం జరిపారు. ఆనావెంట "మత్స్యరాణి" నావ వెళ్లింది.

మత్స్య పరిశ్రమ నావల నిర్మాణ యూనిట్లను మంత్రి సందర్శించాను. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. దేవర్ అక్కడ కార్యక్రమాలను వివరించారు.

షిటి సరఫరా పథకం

మున్సిపల్ ఆఫీసులో 23 న మంత్రి శ్రీ నరసింగరావుకు చైర్మన్ శ్రీ ఎన్. అప్పారావు స్వాగతపత్రం సమర్పించారు. పీటినరఫరా పథకానికి తమ వాటాగా చెల్లించడానికి పీలుగా, తనుకు ఏడులక్షల రూపాయలు అప్పుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని మున్సిపాలిటీ ఈపర్తంగా కోరింది.

ప్రభుత్వం ఇప్పుడు ఏ అప్పు అయినా మంజూరు చేస్తుందనీ, అప్పు చెల్లించే స్తోమతును చూసిస్తూ, అప్పు సంపాదించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవచ్చని మంత్రి సూచించారు. పీధిదీపాల సమస్య విషయం సంబంధించిన అధికారులతో చర్చిస్తా మన్నారు. శ్రీ టి. రామమ్ వందన సమర్పణ చేశారు.

ప్రముఖ కమ్యూనిస్టు రాజీనామా

మహబూబాబాద్, సెప్టెంబర్ 26:—

ప్రముఖ కమ్యూనిస్టు శ్రీ హోన్నాల్ ఎల్లయ్య పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెసు సభ్యత్వానికి దరఖాస్తు చేశారని మహబూబాబాద్ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. జితేందర్‌రెడ్డి మా విలేఖరికి తెలియజేశారు.

పెద్దముస్తారంశివారు రామానుజపూర్ వాస్తవ్యుడైన శ్రీ ఎల్లయ్య తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖపాత్రను నిర్వహించారు.

హైదరాబాద్‌తో కొత్తగా కట్టిన సంబాయితి భవనానికి శ్రీకాకుళం జిల్లా సంబాయితి ఆఫీసర్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సి. గురునాథరాజు అధ్యక్షత వహించారు.

మోసగించారని నేరారోపణ చేసినకేసు

నలుగురి అరెస్టు : బెయిల్ మీద విడుదల

(మన విలేఖరి)

ఒంగోలు, సెప్టెంబర్ 27:—

మీనల్ల గుడిపాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ముత్యాలురెడ్డిని కొందరు ఇటీవల మోసగించి సొమ్ము తీసుకుపోయారని ఆరోపించబడిన కేసు సంబంధంగా విజయవాడలో నలుగురిని అరెస్టు చేశారు.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. జి. నిజడ మన్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. భాస్కర్ గారలు విజయవాడ వెళ్లి జి. ఏ. రమణయ్య, గోరె సాహెబ్, బోగిరెడ్డి వెంకటేశ్వరరావు, జ్ఞానా లోచనరావు గారలను 18 న అరెస్టు చేశారు.

నాలుగువేల రూపాయలను స్వాధీన పరచుకున్నారని చెబుతున్నారు.

ఆరెస్టుచేసిన నలుగురిని ఒంగోలు ఆడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కృ శ్రీ దశరథ రామిరెడ్డి ఎదుట హాజరు పర్చారు. వారిని బెయిల్‌మీద విడుదల చేశారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజోలిబండ కాల్వకు గుండ్లు

: x :

ఊళ్ళు నిలిచిపోయినట్లు వార్త

(మన విలేఖరి) హైదరాబాద్, సెప్టెంబర్ 27:—

రాజోలిబండ సుళ్ళింపు పథకంలోని మొయిన్ కాల్వకు రెండు గుండ్లు పడటంచేత ఆ కాల్వక్రింద ఉన్న ఆయకట్టులో ఊళ్ళు ఆగిపోయినవి.

మైసూరులో ఈ కాల్వ ప్రవహించేప్రాంతంలో వచ్చిన వివరీతమైన వరదవలన శకగండ్లు పడిన వని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. స్థానిక ఇంజనీర్లు మైసూరు ఇంజనీర్లతో దీనిపై నిరంతరం సంప్రతిస్తున్నారు. గండ్లకు మరమ్మతులు వని ప్రారంభించారు.

పీటిలో రెండవగండి సెప్టెంబరు 11 వ తేదీని పడింది. దీనిమూలంగా కాల్వలో పీటి సప్లయ్ చాల తగ్గిపోయింది.

రాజోలిబండ సుళ్ళింపు పథకం హెడ్‌వర్క్సును తమకు బదిలీ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కోరినదని, మైసూరు ప్రభుత్వం పర్యవసుంచి ఇంతవరకు దీనికి సమాధానం రాలేదని ఈ ప్రతినిధి చెప్పారు.

ఈ పథకం హెడ్‌వర్క్సును, ఈ కాల్వ ప్రవహించి వస్తున్న రాయచూర్ తాలూకాలోని 19 గ్రామాలను ఆంధ్రకు బదిలీ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొంతకాలం క్రితం మైసూరు ప్రభుత్వానికి సూచించి ఉన్నది.

దీనికిబదులు మహబూబ్‌నగర్ జిల్లాలోని 12 గ్రామాలను మైసూరుకు బదిలీచేయ వలసిందిగా మైసూరు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను కోరినది.

ఈ ప్రతిపాదనలపై ఇరుప్రభుత్వాలు ఇంకా ఏ నిర్ణయానికీ రాలేదు.

అకాలీదళ్‌లోని అతివాదుల కుతంత్రం

: x :

పంజాబ్ సమస్యను ఆసని చిచ్చుపలె అట్టే పెట్టిచూస్తున్నట్లు ఢిల్లీవర్గాల వ్యాఖ్య

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 27:—

పంజాబ్ సమస్యపై శ్రీ గుర్నామ్‌సింగ్, పాటియాలా మహారాజా ప్రభుత్వులు జరిపిన సంప్రతింపుల ఫలితంగా బయటికి వచ్చిన ఒడంబడిక ప్రాతిపదికను అకాలీదళ్ వర్కింగ్ కమిటి తోసిపుచ్చడంతో ఇక సంప్రతింపులకు అవకాశాలు మృగ్యమైనట్లే అనీ, పంజాబ్ సమస్యను ఆసని చిచ్చువలె అట్టేపెట్టడానికి అకాలీదళ్‌లోని తీవ్రవాదులు అఖిలపక్షస్థుల్లు కనిపిస్తున్నదనీ, ఢిల్లీలోని అభిజ్ఞవర్గాల వారు అభిప్రాయపడుతున్నారు.

అకాలీదళ్ నలుబాదారుడు శ్రీ గుర్చామ్ సింగ్ జరిగిన సంప్రతింపుల ఫలితంగా ఫర్యాలంగా ఒక పరిష్కారం కుదిరిందని ఆశించిన అభిజ్ఞవర్గాలవారికి నిన్న అకాలీదళ్ కావించిన ప్రకటన విస్మయం కలిగించింది. అంతేకాక ఈ ప్రకటన దృష్ట్యా ఇక సంప్రతింపులు జరిగే అవకాశాలు యిందుమించు లేనట్లుగా కనిపిస్తున్నాయి.

హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి బెంగుళూరువెళ్లేముందు ఆయనతో శ్రీగుర్నామ్ సింగ్ జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఫర్యాలంగా ఒక పరిష్కారం కుదిరింది. అది అకాలీలకు ఆంగీకారయోగ్యమని చెప్పబడింది.

ఇది యిలా వుండగా తాను గుర్తించిన వ్యక్తులు, అసు హోంశాఖమే కమిషన్ పభ్యులుగా నియమించిన ఎకైసను అకాలీదళ్ యిప్పుడు తన ప్రకటనలో పునరుద్ఘాటించడం ఢిల్లీ వర్గాలవారికి అమిత ఆశ్చర్యకర మనిపించింది.

కమిషన్ సభ్యులుగా స్వతంత్ర యోగ్యతావారు కాని నమర్థులు కాని వ్యక్తులను ప్రభుత్వం నియమించగలదనీ, కమిషన్ సభ్యులుగా ఆకాలీదళ్ కొందరు వ్యక్తులను సూచించవచ్చుననీ కాన్షే, వారినిపభ్యులుగా తప్పక నియమించవలెనని షరతు నకు ప్రభుత్వం ఆమోదించజాలదనీ, స్పష్టంగా ప్రభుత్వం, అకాలీదళ్ నలహాదారునకు తెలియ చేసింది.

వాస్తవం ఇలా వుండగా అకాలీదళ్ తేపొని బుకాయింపులతో కాసించిన ప్రకటన పరిస్థితు లను విషమింప చేసినదనీ, అకాలీల వాంఛలన్నిటికి నరియైన వివరణలు ప్రభుత్వం ఇదివరకే నిర్ద్వం దంగా అందచేసినదనీ, ఇకముందు ప్రభుత్వం తనకు తానై సంప్రతింపులు ప్రారంభించే అవకాశం మృగ్యమైనట్లేనని, అకాలీల కోరికలకు సంబంధించి ప్రభుత్వం మరెట్టే స్పష్టీకరణలు చేయవలసిన అగత్యం లేదనీ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఇంతకీ అసలు రహస్యం ఇదిః అకాలీదళ్ తరపున సంప్రతింపులు జరపడానికి ఢిల్లీ వచ్చిన ప్రతినిధులెవరికీ, ఆఖరికి చిలర విషయాలలో స్వైతం ఒక అభిప్రాయానికి రావడానికి అధికారం లేదు. చర్చలు జరిగేటప్పుడు, అతి స్వల్పమైన విషయాలు ప్రస్తావనకు రాగా, అకాలీదళ్ ప్రతినిధులు, సంప్రతింపులు వదలిపెట్టి, వివరణ నిమ్మ యాలకోవం అమృత్‌సర్‌లో వున్న అకాలీదళ్ వాయకులకు పోనుచేస్తూ వ్యవహారాన్ని ఇంతకీ దుందుడుకు విధాన మాపరిణామ్మవ్వ తీవ్రవాదులకు అకాలీదళ్‌లో పూర్తి అధికారం ఏర్పడినదనీ, పంజాబ్ సమస్యను "ఆరని చిచ్చు" వలె ఎప్పటికప్పుడు సమిధలువేస్తూ ఆలాగే ఆట్టేపెట్టాలనీ, అకాలీదళ్‌లోని అతివాదులు ప్రయత్నిస్తున్నారనీ, ఢిల్లీవర్గాలలో ఒక అభిప్రాయం ఏర్పడింది.

భారత విదేశాంగ విధానం

ఆచార్య కృపలానీ విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 27:—

భారతదేశ వైదేశిక విధానం పరిపూర్ణ మైన మలుపుతిరిగిందని ఆచార్య కృపలానీ నిన్న ఇక్కడ తెలియజేశారు. విదేశ విధానంలో ఆత్మ సూత్రాలున్నప్పటికీ అది యుక్తియుక్తంగా వ్యూహం లేదన్నారు.

రోటరీ క్లబ్బులో అంతర్జాతీయ సంబంధాలను గూర్చి ఆచార్య కృపలానీ మాట్లాడారు. విదేశ విధానాన్ని రూపొందించిన సూత్రాలు మంచివే నన్నారు. అయితే యుద్ధానికి భారతదేశంఒక్కటే సన్నద్ధరేకమనీ, అంతర్జాతీయ సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించడానికొరకు రాయబారాలు జరపడానికి ప్రయత్నిస్తున్నది ఒక్క భారతదేశమే నని చెప్పడానికి మాత్రం వీలులేదన్నారు. పిల్లలు కూడా శాంతి ప్రస్తావనే చేశాడనీ, ఆయితే 1939 లో జర్మనీపై యుద్ధాన్ని ప్రకటించింది చిలిచే అని చెప్పారు.

భారతదేశ వైదేశిక విధానం యుక్తి యుక్తంగా లేదన్నారు. ప్రపంచంలో పశ్చిమ రాజ్యాలలోనే గాక ఆసియాలో కూడా భారతదేశానికి మిత్రు లంటూ లేరన్నారు.

ఒక దేశ వైదేశిక విధానం ఆదేశ క్షేమాన్ని ఆనుసరించి ఉంటుందని చరిత్రము గమనిస్తే తోచకుండుందన్నారు. నేడు కూడా బ్రిటన్ స్వీయక్షేమాన్ని ముందుగా చూచుకుంటున్నదని చెప్పారు. బ్రిటన్ పోర్చుగల్‌ను బలవరచడంలో లేక కాంగోలో బ్రిటన్ అవలంబిస్తున్న విధానంలో బ్రిటన్ తన క్షేమానికి ఎంతగా ప్రయత్నిస్తున్నదిది బయట పడుతుందన్నారు.

గత పది సంవత్సరాలనుంచీ భారతదేశం స్వీయ క్షేమాన్ని విస్మరిస్తున్నదనీ, పంచశీలను ప్రపంచంలో బోధిస్తున్నదనీ ఆచార్య కృపలానీ చెప్పారు.

కదలని గుడ్డుబండి

తాడ్వాయిగూడెం, సెప్టెంబర 26:—

సువారు 45 మేగన్లలోవున్న గుడ్డుబండి ఈనెల 10 తేదీనుంచి ఈ రైల్వేస్టేషనులోనే ఉన్నది. వివరించగా ఆవేగన్లలోని వరుకు నిజగ వోలు, తణుకు, భీమవరం, యితర స్టేషన్లక వెళ్ళుకునిపుండని తెలిసింది. ఇప్పటనే పుండుపోలు టకు కారణం మాకు తం తెలియదేదు.



"నే నీ తపాలా బండ్రోతు పని చెయ్యటానికి ఒప్పుకోలేదు"

—రావూరు

కాటంగానుంచి సమితి బలాలు వైదొలగాలి

పర్యవేక్షక సంఘ సమావేశంలో విదేశాంగ మంత్రి శ్రీ కింబా సూచన

విజయవాడ, సెప్టెంబరు 26:—

కాటంగా యుద్ధ విరమణ పర్యవేక్షకసంఘం నేడు యిక్కడ తొలి సమావేశం జరిపినపుడు సమితిబలాలు తమ రాష్ట్రంనుంచి పూర్తిగా ఉపసంహరించబడాలని కాటంగా ప్రభుత్వం కోరినట్లు సమావేశానంతరం విదేశాంగమంత్రి శ్రీ ఎవరిట్టే కింబా అన్నారు

అయితే సమావేశంలో ప్రతినిధులు లాంఛనంగా తొలి ప్రసంగాలు మాత్రమే చేశారని ఈ సంఘంలోని సమితి ప్రతినిధి శ్రీ ముహమ్మద్ ఖియారీ అన్నారు.

న్యాయార్కులోని సమితి ప్రధాన కార్యాలయంనుంచి కాటంగాకోసిక విషయమై సమాధానం వచ్చేలోపుగా కొత్త సంభాషణలు జరపడం వల్ల ప్రయోజనం ఏదీ వుండబోదని కూడా కాటంగా విదేశాంగ మంత్రి శ్రీ కింబా అన్నారు.

దీనికిముందు యిక్కడి సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ కోనార్ ఓబ్రియన్ ఒక ప్రకటన చేస్తూ కాంగో కేంద్ర ప్రభుత్వంలో సంభాషణలకై తన ప్రతినిధివర్గాన్ని లియోపోల్డ్‌విల్‌కి పంపడానికి శ్రీ షోంబే యిష్టపడు తున్నారని అన్నారు.

ఉభయపక్షాల మధ్య జరిగిన సంప్రతింపుల వివరాలు తనకేమీ కలెలియవని కూడా డాక్టర్ ఓబ్రియన్ అన్నారు.

అయితే శ్రీ సోంబే, అరాలాల మధ్య బ్రజ్జవిల్ మీదుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని విశ్వసనీయ వర్గాలవారువెలువుపుచ్చుతున్నారు.

యురోపియన్‌ల జోక్యంలేదు

బ్రజ్జవిల్, సెప్టెంబరు 26:—

"కాటంగాలో నమితి 'దురాక్రమణ'ను ప్రతిఘటించడం 'కేవలం కాటంగా వ్యవహారమే'' గాని యూరోపియనుల జోక్యం వీమీ లేదు" అని ప్రెసిడెంట్ మోయిసే షోంబే ఎలిజబెత్‌విల్‌లో నేడు పేర్కొన్నారు.

శ్రీ షోంబే ప్రకటనను కోక్వెట్‌లోని 'కాటంగా రేడియో' ప్రకటించింది.

14 జెట్ విమానాలు : ఆరు రవాణా విమానాలు

ఒకవంక కాంగోలోని సమితి బలాలకు నష్టయంగా 14 జెట్ విమానాలు వస్తున్న సమయంలోని శ్రీ షోంబికి, కేంద్ర ప్రభుత్వ ప్రధాని శ్రీ ఆడౌలాకు మధ్య పరిష్కారం కుదర్చడానికి సమితి ప్రయత్నిస్తూ వుంది.

అయితే స్టాన్లీవిల్‌లోని శ్రీ ఆంటోనియో గింజెంగాను సమర్థించేవారు కాటంగాపై వెంటనే సమితి చర్య తీసుకోవాలని పట్టుపట్టుతున్నారు.

14 జెట్ విమానాలు గాక ఆరు రవాణా విమానాలు కూడా వస్తున్నవి. అయితే యివి కాంగోకోసమే నేమ తరలింపునకు ఉపయోగించబడడంలేదు.

యోగిరాజ్ సూర్యదేవ్ పరిస్థితి

ప్రధాని నెహ్రూ ప్రకటనపై సలహాకోసం స్వామి రామానంద్ వద్దకు దూత ప్రయాణం

అమృతసర్, సెప్టెంబరు 27 :—

గత 43 రోజులుగా నిరాహారదీక్షకొనసాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి నిన్న సాయంత్రం మరీ ఆందోళన కల్గించింది. ఆయన హృదయం బాగా పనిచేస్తున్నప్పటికీ నీరసం ఎక్కువగా ఉంది. వూపిరి తిత్తుల శుభ్రముగా ఉన్నాయి. మొన్నరాత్రి ఒక్క గంటసేపు మాత్రమే ఆయన నిద్రపోయారు. మగత, కాళ్ళు చేతులు కొంకర్లు పోవటం తగ్గలేదు. మామూలు నీరస పరిస్థితి ఎక్కువయింది.

శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్ తన సహకార్యకర్తలలో న్యాయసభకు చెందిన ఒకర్ని, ఆయన గురువు గారైన స్వామి రామానంద్ వద్దకు సలహాకోసం పంపించారు. స్వామి రామానంద్ కర్నాల్ జిల్లాలోని ఒంపురాలో వున్నారు. ప్రధాని మంత్రి పంజాబు విభజన వీమాత్రము వీలుపడదని ఖచ్చితంగా చెప్పినదానినిబట్టి నిరాహారదీక్ష ఆపివేసే విషయములో స్వామి రామానంద్ సలహాను శ్రీ యోగిరాజ్ కోరారు.

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి నేడు మరీక్షీణించినట్లుగా వైద్యులు ఈ ఉదయం ప్రకటించారు. ఆయన నిరాహారదీక్షపూని నేటికి 44 వ రోజు. గతరాత్రి ఆయన నిద్రపోలేదు. ఆయన నాలిక పూచింది. పాడిగావుంది. మోకాళ్ళు, మోచేతులు తిమ్మెర్లు ఎక్కినాయి. చేతులు వణుకు ఇంకావుంది. బ్లడ్‌ప్రెషర్ 124—88 వుంది.

జహీరాబాద్ తాలూకా ప్రజాసోషలిస్టు సభ్యులు

స్వతంత్రపార్టీలోచేరడానికి నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

జహీరాబాద్ తాలూకాలోని ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులందరూ స్వతంత్ర పార్టీలో చేరడానికి నిర్ణయించారని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యాలయం ఇవాళ ఇక్కడ ప్రకటించింది.

జహీరాబాద్‌లోస్వతంత్రపార్టీతాత్కాలిక కమిటీని ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నదని, ఆ తాలూకాలో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పార్టీ అభ్యర్థులను నిలబెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ స్వతంత్రపార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది.

వనపర్తిలో కృష్ణదేవరాయనగర్ నిర్మాణం

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

"కృష్ణదేవరాయ నగర్" అనే పేరుతో మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పాలిటెక్నిక్ చుట్టూ ఒక కొత్త పట్టణం నెలకొల్పబడుతున్నట్లుగా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ రాంరెడ్డి ఈ నెల 23 న యిక్కడ జరిగిన జాతీయ సాంకేతిక శిక్షణ సహకార సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. ఈ కొత్త పట్టణం రెండు సంవత్సరాలలో సిద్ధం కాగలదనీ, అది విద్యార్థులకు నిలయంగా ఉంటుందనీ, ఆయన అన్నారు.

ఒక లక్ష యాభై వేల రూపాయల ఖర్చుతో మూడు నిద్యార్థి వసతి గృహాలను ఈ కొత్త పట్టణంలో నిర్మిస్తారు. ఇందులో రెండు వసతి గృహాలు ఈ ఏడాదిలోనే పూర్తి కావచ్చును. మూడవది వచ్చే ఏడాది పూర్తి అ్కతుంది.

జాతీయ సాంకేతిక సప్తాహం సందర్భంగా విద్యార్థులు ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

మెదక్ జిల్లా, జోగిపేట తాలూకా,సింగూరు గ్రామానికి చెందిన ఈడ్గి బాగయ్య ఈనెల 25 నుంచీ నిరాహారదీక్ష పూనినట్లు ఇక్కడకు నివేదనం అందింది.

'సత్యానికి బహుమతి'

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

'ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ బిప్ సేర్ నవాన్ మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకోటలో విద్యార్థుల వద్దకు వెళ్లినపుడు తమ చెప్పిన సలహాను తిరిగి చెప్తే ఒక రూపాయి బహుమతి ఇస్తానని ప్రకటించారు. పిల్లలు సత్యం చెప్పాలనీ, క్రమశిక్షణతోనూ మెలగాలనీ వంచి పోరులు కావాలనీ ఆయన సలహా చెప్పారు.

వెంటనే 50 మంది పిల్లలు గవర్నరు సలహాను తిరిగిచెప్పారు. ఆయన న్యాయంగా వారికి ఒక్కొక్కరికి రూపాయచొప్పున బహుమతి ఇచ్చారు.

పెట్రోల్యూలు కులాల సంక్షేమం

స్వచ్ఛంద సంస్థల కార్యదర్శులు, అధ్యక్షుల సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్యూలు కులాలు, పెట్రోల్యూలు జాతులు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి పాటుపడుతున్న స్వచ్ఛంద సంస్థల కార్యదర్శులు, అధ్యక్షుల సమావేశం అక్టోబరు 17 న సెక్రటేరియట్ భవనంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ జాతుల వివరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. రాఘవయ్య ఇవాళ ఇక్కడ తెలియజేశారు.

తానంచెర్ల దొమ్మీ కేసు

ముద్దాయిల విడుదల

మంథాబూబాబాద్, సెప్టెంబర్ 27:—

తానంచెర్ల దొమ్మీ, తదితర కేసులను 25 న మున్సిఫ్ — మేజిస్ట్రేట్ శ్రీరామ్‌కిషన్‌రావు కొట్టివేశారు. ముద్దాయిల నందరినీ విడుదల చేశారు. (ను. వి.)

రాష్ట్ర స్కౌట్ల వార్షికోత్సవం

అక్టోబరు 8 న హైదరాబాద్‌లో

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

ఆంధ్రప్రదేశ్ భారత స్కౌట్సు అండ్ గైడ్సు సంస్థ వార్షిక సమావేశం అక్టోబరు 8 వ రాజభవన్‌లో జరుగుతుంది. రాష్ట్ర గవర్నరు శ్రీ భీమ్‌సేన్ ట్రస్టుకు [illegible] ఈ సంస్థకు [illegible] 200 వ వార్షికోత్సవ సమితి ఏర్పాట్లపై చర్చిస్తారు.

అక్టోబరు 7 న రాష్ట్ర కార్యవర్గ సమావేశం బోయిగూడాలోని హెడ్‌క్వార్టర్సు భవనంలో జరుగుతుంది.

విజాం పంచదార ఫ్యాక్టరీ మజ్దూర్ సభ కార్యదర్శి నిరాహారదీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

నిజాం పంచదార ఫ్యాక్టరీకి చెందిన మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఖలీకుద్దీన్ ఈనెల 25 నుంచి వనివారి కోర్కెంపట్ల మేనేజ్‌మెంటు వైఖరికి నిరసన తెలియజేస్తూ నిరాహారవ్రతం చేస్తున్నారు.

టిక్కెట్ లేని ప్రయాణీకుల పట్టివేత

విజయవాడ, సెప్టెంబర్ 27:—

పిఠాపురం, కాకినాడ, సామర్లకోటలలో 25 న టిక్కెట్ లేని రైల్వే ప్రయాణీకులను దాదాపు 350 మందిని జెజవాడ డి. సి. ఎన్. శ్రీ జి. జగన్నాధం పర్యవేక్షణ క్రింద రైల్వే వీధి టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పులి రామమూర్తి పట్టుకున్నారు. దాదాపు రు 850లు రాబట్టారు. కొంతమందిమీద కేసులుపెట్టారు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సెప్టెంబరు 29 న విమానంలో బయలుదేరి విశాఖపట్నం వెళ్తారు. అక్టోబరు 4 న రాజధానికి తిరిగి వస్తారు. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సెప్టెంబరు 30 న బయలుదేరి మద్రాసు వెళ్తారు. అక్కడనుంచి మదురై వెళ్తారు. పెరియార్ సరస్సు, వాగై డామ్‌లు చూసుకుని అక్టోబరు 8 న హైదరాబాద్ వస్తారు.

ఆర్.టి.సి. బస్సులకు త్వరలోనే అడ్వాన్సు బుకింగ్ సౌకర్యం

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రకటన

విజయవాడ, సెప్టెంబర్ 27:—

బస్సు టిక్కెట్లకు అడ్వాన్సు బుకింగ్ సౌకర్యాన్ని కల్పించే పథకం ఒకటి ఆలోచనలో వున్నదనీ, త్వరలోనే అది అమలులోనికిరాగలదనీ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ గురుప్రసాద్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు. బస్సులో సీటు దొరుకుతుందన్న నమ్మకం లేకపోవడం, బస్సు దగ్గిర 'క్యూ'-లో నిలబడడం, చివరకు బస్సు తప్పిపోవడం ఈబాధరబందీ తనపథకంవల్ల తప్పిపోతుందని ఆయన చెప్పారు.

బస్సులు నిర్ణీతమైన వేళలకు నడవకుండా అలస్యంగా నడుస్తున్న విషయం ప్రస్తావించి, బస్సులసంఖ్య తక్కువగా వుండటంవల్ల, స్పేర్ పార్ట్సు తగినన్ని లేకపోవడంవల్ల, ఇతాజరుగుతున్న దని ఆయన చెప్పారు.

ప్రస్తుతం 20 పీరిక్ బస్సులతో సహా మొత్తం 1500 బస్సులు వున్నాయనీ, వీటిలో నూటికి 15 బస్సులు స్పేర్ పార్ట్సుల కొరత కారణంగా నిలుపుచేయబడుతున్నవనీ, దీనివల్ల బస్సులు ఆలస్యంగా నడుస్తున్నవే కాని, వీటిబస్సులూర్చడం లేనూ పర్యేసును పూర్తిగా రద్దుచేయడం జరగలేదనీ ఆయన తెలియ జేశారు.

సుమారు 25 బస్సులతో మూతపడు వర్క్‌షాపును త్వరలో ఒకకొత్త డిపో స్థాపించబడుతున్నదనీ, కొంతకాలంతర్వాత జగ్గయ్యపేటలోకూడా ఒక డిపో స్థాపించబడుతుందనీ, రోడ్లకు ఇరువైపులా ప్రయాణీకులకొరకై షెడ్లు నిర్మించబడుతాయనీ కూడా ఆయన వ్యాఖ్యానించారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం విజయవాడలో బుకింగ్ ఆఫీసులు ఎక్కువ చేయబడుతాయని శ్రీ గురుప్రసాద్ తెలియజేశారు.

సెప్టెంబరు 29 వ తేదీ శుక్రవారంనుంచి విజయవాడ నుంచి జనంపూడికి ప్రతిరోజూ ఉదయం పది గంటలకు, తిరిగి సాయంత్రం 7—45 గంటలకు రెండు బస్సులు నడువ బడుతాయనీ, ప్రయాణకాలం సుమారు రెండు నర్ర గంటలు పుంటుందనీ, జనంపూడి నుంచి ఇక్కడకు వచ్చే బస్సులు ఉదయం 6—45 గంటలకు ఒకటి, మధ్యాహ్నం రెండు గంటలకు ఒకటి బయలుదేరుతాయనీ కార్పొరేషన్ వెలువరించిన ఒక పత్రికాప్రకటన పేర్కొన్నది.

సాంఘిక భీమాపథకం

గవర్నమెంటు తరువాయి)

శ్రీ గోపాలకృష్ణన్ యీ సూచన

బీమిత భీమా కార్పొరేషన్ అభ్యక్షుడు యీ సూచనను వ్యక్తిగత హోదాలో చేసినప్పటికీ స్టానింగ్ కమిషన్‌కు యీ పథకానికి సంబంధించిన వివరాలను అందజేసినట్లు తెలుస్తున్నది.

నిరుద్యోగసమస్యను ఎదుర్కొనడానికి సమర్థవంతమైన మార్గాలను యింతవరకు అమలు జరిగిన ప్రణాళికలలో సూచించలేదని యీ ప్రణాళికలలో వున్న ప్రధాన లోపమేయిరి అని శ్రీ గోపాలకృష్ణన్ విమర్శించారు. సంఘటిత పరిశ్రమలలోని కార్మికులకు, ప్రభుత్వోద్యోగులకు, సహకార సంఘాలలో పనిచేసేవారికి, రైతులకు సాంఘిక భీమా పథకాన్ని వర్తింపచేయడం అవసరమని అన్నారు.

పశ్చిమ జర్మనీ, స్వీడన్ వంటి పాశ్చాత్య దేశాలలో అనేక సంవత్సరములుగా సాంఘిక భీమా పథకం నిర్బంధంగా అమలులో వున్నదని శ్రీ గోపాలకృష్ణన్ చెల్లడి చేశారు. పశ్చిమ జర్మనీలో నేలకు 1,250 మార్కులకు పైబడి జీతాలు కల కార్మికులు అందరూ నిర్బంధంగా యీ భీమాపథకంలో చేరవలసి వుందనీ, వీరి జీతాలలో నూటికి ఏడు వంతులు, మరొక ఏడు వంతులు పరిశ్రమల యజమానులు (ప్రీమియమ్‌గా చెల్లించవలసివుంటుందని శ్రీ గోపాలకృష్ణన్ వివరించారు.

భీమా పథకంలోచేరిన కార్మికులకు ఉద్యోగ విరమణ అనంతరం వారికి పెన్షన్ లభించగలదని అన్నారు. ఇండియాలో కూడా యిలాంటి పథకాన్ని అమలుజరపడం అవసరమని శ్రీ గోపాల కృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

రైతులకు యీ భీమా పథకం చాలా ఉపయోగకరమని తమ వంటలు పూర్తిగా పాడై నప్పుడు వారికి యీ పథకం క్రింద సహాయం లభించగలదని పేర్కొన్నారు.

కార్మికులు, రైతులు కాక సహకార సంఘాలలో పనిచేసేవారికికూడా ఒక విధమైన సాంఘిక భీమా పథకాన్ని వర్తింపచేయాలని సూచించారు.

కలకత్తా, సెప్టెంబరు 27:

నేపాల్ రాజ మహేంద్ర నిన్న మధ్యాహ్నం విమానంలో పాకింగుకు వెళ్లేందుకుగాను హాంకాంగ్‌కు బయలుదేరి వెళ్లారు. నేపాల్ రాజు చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వ ఆహ్వానంమీద చైనాదేశం వెళ్లారు.

'ఈ ఏడాది ఉక్కు కొరత ఉండబోదు'

సర్దార్ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:—

దేశంలో ఈ ఏడాది ఉక్కు ఉత్పత్తి హెచ్చుగా జరగడంవల్ల నేమి, ఉక్కు ఎగుమతులు కూడా హెచ్చుకావడం వల్ల నేమి, ఉక్కు వినియోగ దారులకు ఇబ్బంది ఏమీ ఉండబోదని, కేంద్ర మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడుఇక్కడచెప్పారు. అయితే, ఉక్కు ధరను తగ్గించే అవకాశం ఏమీ లేదని ఆయన అన్నారు.

ఇనుము, ఉక్కు సలహా సంఘం తృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి సైఫిగా అన్నారు.

స్త్రీ విద్యకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేకసంఘం ఏర్పాటు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 26:—

రాష్ట్రంలో బాలికలు, స్త్రీల విద్య కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఒక సంఘాన్ని నియమించిందని ముఖ్యమంత్రి శ్రీ నంజీవయ్య నేడిక్కడ తెలియజేశారు. 16 మంది సభ్యులుగలయీసంఘానికిమొట్టమొదటిభవ్యక్షులుగా శాసనసభ్యురాలు శ్రీమతి అమ్మన్నరాజా నియామకమైనారనీ, ఈసంఘం పదవీకాలం మూడు సంవత్సరాలనీ ఆయన చెప్పారు. రాష్ట్రస్థాయిలో ఇటువంటి సంఘాలు ఏర్పాటు చేయబడింది గా కొంతకాలం క్రితం జాతీయ మహిళా విద్యా మండలి సూచించింది. ఆయన పేర్కొన్నారు.

ఈ సంఘం ఈ క్రింది విధులను నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు:

(1) పాఠశాల స్థాయిలో బాలికల విద్యకు సంబంధించిన సమస్యలపైనా, స్త్రీల విద్యావసరాలపైనా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం. (2) ప్రాథమిక, సెకండరీ, విద్య విద్యాశాఖ స్థాయిలలో బాలికలు, స్త్రీల విద్యాభివృద్ధికి, విస్తరణకు విధానాలను, కార్యక్రమాలను, అభ్యర్థనలను పరిశీలించడం. (3) బాలికలు, స్త్రీల విద్యావసరాలకోసం ప్రత్యేక కృషినిరవ్వాలని ప్రభుత్వానికి తీసుకొనవలసిన చర్యలను సూచించడం. (4) ఎప్పటికప్పుడు సాధించిన అభివృద్ధిని సమీక్షించడం, జరిగిన పురోభివృద్ధిని అంచనా కట్టడానికి కార్యక్రమాల అమలును గమనించడం, తీసుకోవలసిన చర్యలను సూచించడం. (5) బాలికలు, స్త్రీల విద్యకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వానికి ప్రత్యేక సలహాలివ్వడం, సర్వేలను, పరిశోధనలను, గోష్ఠులను నిర్వహించడం. (6) స్త్రీ విద్యకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వానికి సలహాలివ్వడం.

భారతీయ భాషలకు దేవనాగరి లిపి

ప్రతిపాదనకు కాంగ్రెస్ జాతీయ సమైక్యసాధకసంఘం ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబర్ 27:—

భారతదేశంలోని భాషలన్నిటికి 'దేవనాగరి' లిపి ఉండాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ జాతీయ సమైక్యతా సాధక సంఘం నేడు సూత్రంగా ఆమోదించింది.

ఈ సంఘ సమావేశం నేడు శ్రీమతి ఇందిరాగాంధి నివాస గృహంలో మూడుగంటలపాటు జరిగింది. ఈసంఘానికి శ్రీమతి ఇందిరాగాంధియే అధ్యక్షురాలు.

అన్ని భాషలకు ఒక లిపి ఉండటం జాతీయ సమైక్యతను పెంపొందించటానికి ఉపయోగకరంగా వుంటుందని ఈ సంఘం భావించినదని ఒక ప్రతినిధి చెప్పారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధికి ఇది ఆటంకం అవుతుందన్న భయం ఏదైనా ఉంటే అలాంటి దానిని కొంగించ పిలుస్తున్నదని, ప్రతి భాషకు రెండు లిపులను—దాని సొంతలిపిని దేవనాగరి లిపిని—వాడుకొనవచ్చునని శ్రీ సాదిక్ అలీ సూచించారు.

'ఈ ఏడాది ఉక్కు కొరత ఉండబోదు'

సర్దార్ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:—

దేశంలో ఈ ఏడాది ఉక్కు ఉత్పత్తి హెచ్చుగా జరగడంవల్ల నేమి, ఉక్కు ఎగుమతులు కూడా హెచ్చుకావడం వల్ల నేమి, ఉక్కు వినియోగదారులకు ఇబ్బంది ఏమీ ఉండబోదని, కేంద్ర మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడుఇక్కడచెప్పారు. అయితే, ఉక్కు ధరను తగ్గించే అవకాశం ఏమీ లేదని ఆయన అన్నారు.

ఇనుము, ఉక్కు సలహా సంఘం తృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి సైఫిగా అన్నారు.

భారతజాతీయ కాంగ్రెస్ 67 వ సమావేశం

పాట్నా, సెప్టెంబరు 26 :—

భారత జాతీయ కాంగ్రెసు 67వ సమావేశాన్ని ముందు నిర్ణయించినట్లు పాట్నాలోనే జరపడానికి ఆహ్వాన సంఘం కార్యకర్తలు కృషి చేస్తున్నదనీ, కానీ వరదల కారణంగా పనులకు విఘ్నంకలుగుతున్నదనీ, ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. అన్సారీ తెలియ జేశారు.

కాంగో ప్రభుత్వంతో సంప్రతింపులకు షోంబే సంసిద్ధత

ఎలిజబెత్‌విల్, సెప్టెంబర్ 26:—

కాంగో ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం ఒక ప్రతినిధివర్గాన్ని లియోపోల్డ్‌విల్‌కు పంపడానికి షోంబే నిశ్చయంగా ఉన్నాడని కాటంగాలో సమితి ప్రతినిధి ఓబ్రియన్ నేడు తెలియజేశారు.

పాలిబర్రీ,వర్జీనియా, సెప్టెంబర్26:—

వివాహ ప్రమాదంలో మరణించిన హోవర్డ్ హ్యూస్, మరి 15 మంది ధనిక కాయకాలను నేడు భక్షణకి తీసుకుని వచ్చారు. వీళ్లలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నవారు తరువాత వారి ధనిక కాయకాలను కాంగోకు తీసుకొనివెళ్ళారు. వీరి భవిష్యత్ కార్యక్రమాలు కాంగోనుంచి స్విట్జర్లాండ్‌కు, స్విట్జర్లాండ్‌నుంచి స్వీడన్‌కు చేరుతాయి. రాజకీయ పరిపాలనా వ్యవస్థలో ఉన్నత స్థానాలు నిర్వహించిన వారిలో తరతరాలుగా ప్రముఖులుగా ప్రాధాన్యతలకు పాత్రులైన వారు.

వెనుకబడిన ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధి

త్వరితగతిగా కృషిజరగాలని శ్రీ గుల్జారీలాల్ నందా ఉద్బోధన

న్యూఢిల్లీ, సెప్టెంబరు26:—

ఆసియాదేశాల పరస్పరసహకారంద్వారా ఆసియాలోని వెనుకబడిన దేశాలలో ఆర్థికాభివృద్ధిని పెంపొందింప చేయడంకోసం త్వరితగతిని కృషి జరగాలని ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు ఉద్బోటించారు. ఆసియా ఆర్థిక ప్రణాళిక కర్తల మహాసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఎనిమిదిరోజుల పాటు జరిగే ఈమహాసభ నేడు ఇక్కడ ప్రారంభమయింది.

ఈ మహాసభలో 21దేశాల పాల్గొంటున్నాయి. ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థికమండలి ఈ మహాసభను నిర్వహిస్తున్నది.

మహాసభ శ్రీ నందాను అధ్యక్షునిగానూ, పాకిస్తాన్ ఇండోనేసియా ప్రతినిధివర్గనాయకులను ప్రథమ, ద్వితీయ ఉపాధ్యక్షులుగానూ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

కార్మిక విస్తరణకు రు. 2 కోట్లు కేటాయింపు

కేంద్రమంత్రి శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు26:—

కార్మికవిద్యాకార్యక్రమంక్రింద వచ్చే అయిదు సంవత్సరాలలోగా సుమారు 3 లక్షలమందిపారిశ్రామిక కార్మికులకు శిక్షణ ఇప్పుడుతుందనీ, ఇందుకొరకై తృతీయ ప్రణాళికలో 2 కోట్ల రూపాయలు కేటాయించబడినవనీ కేంద్ర కార్మిక, ప్రణాళికా శాఖల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు తెలియజేశారు. కేంద్ర కార్మిక విద్యామండలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ నిన్న ఆయన పై విషయం తెలియజేశారు.

సిర్రాలియోన్‌కు సమితి సభ్యత్వం

భద్రతాసంఘం ఆమోదం

నిస్త్రరాజ్య సమితి, సెప్టెంబర్ 26:—

సిర్రాలియోన్‌కు సమితిలో సభ్యత్వం ఇవ్వాలని భద్రతా సంఘం నేడు సిఫార్సు చేసింది.

ఈ సిఫార్సును భద్రతా సంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా.

దీనిఫలితంగా సిర్రాలియోన్ సమితిలో100వ సభ్యరాజ్యం కాగలదు.

భద్రతా సంఘం నేటి సాయంత్రం 7గంటలు 12 నిమిషాలకు సమావేశమై మూరిటేనియా, మంగోలియా, సిర్రాలియోన్‌లకు సమితిలో ప్రవేశాన్ని గురించిన సమస్యలను చర్చించింది.

మూరిటేనియాకు సమితిలో సభ్యత్వ నివ్వాలనే ప్రతిపాదనను ఫ్రాన్సు, మంగోలియా ప్రతిపాదనను రష్యా, సిర్రాలియోన్ ప్రతిపాదనను బ్రిటన్, ఘనాలియా, సిరియా, సిలాలు ప్రవేశపెట్టాయి.

సిర్రాలియోన్‌కు సభ్యత్వమిచ్చే ప్రతిపాదనను ముందు ఆలోచించాలని సిరియా, బ్రిటిష్ ప్రతినిధులు భద్రతా సంఘాన్ని కోరారు.

ఆయుధ విసర్జన సాధనకు కృషి

అమెరికాలో కొత్తసంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు26:—

ప్రపంచనిరాయుధీకరణ కృషిలో అమెరికా ప్రాధాన్యానికి చిహ్నంగా ఒక నూతన నిరాయుధీకరణ సంస్థను ఎవరో పేర్చి ఉంటారని వారలన్నారు.

గుంటూరు, సెప్టెంబరు 27:—

వినయాశ్రమంలో జరిగే గాంధీ జయంతి ఉత్సవాలలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పాల్గొంటారు.

టర్కీలో సైనిక తిరుగుబాటువైఫల్యం

అధికారులు అణిచివేశారట్టు సిరియా పత్రిక కథనం

డమాస్కస్, సెప్టెంబర్ 26:—

మాజీ టర్కిష్ ప్రధాని మెండెరెస్‌ను విశ్వాసంగల కొందరు సైనికుల తిరుగుబాటును టర్కీ అధికారులు అణిచివేశారని సిరియా పత్రికావార్తల తెలుస్తున్నది. టర్కీలో నిన్నటిదినం అత్యవసర పరిస్థితి ప్రకటించినట్టు కూడా వార్తలు తెలుపుతున్నవి.

హామర్‌షెల్డ్ పరివారసభ్యుని శరీరంలో తుపాకిగుండ్లు

విమాన ప్రమాదంలో ప్రేలినవి కావని స్వీడిష్ నిపుణుల వివరణ

స్టాక్‌హోం, సెప్టెంబరు26:—

హామర్‌షెల్డ్ వికాస ప్రమాదంలో మరణించిన పరివారసభ్యుని శరీరంలో దొరికినతుపాకి గుండ్లు, విమానం ప్రేలుడులోనే ప్రేల్చివనే సిద్ధాంతం సరియైనది కాదని, ఇరువురుస్వీడిష్ నిపుణులు నేడు అన్నారు.

ఈ నిపుణులలో ఒకరైన మేజర్ వెర్ట్‌లోకు మందు గుండు ఫ్యాక్టరీలలో 20 సంవత్సరాల అనుభవం ఉన్నది. [illegible] మందు గుండ్లు వివ్రస్తంలోనుంచి దూసుకు శరీరంలోకి జొరబడలేవని, కాబట్టి ఈ తుపాకి గుండ్లను ఎవరో పేల్చి ఉంటారని వారలన్నారు.

'అనాసిన్'

అందరి నాలుగు మందులతో

నొప్పిని నివారించును | నరములను శమనపరచును | నీరసమును పోగొట్టును | జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని మరకిలేని దొరికే వెచ్చించినంతవరకి వైద్యపరంగా కూర్చబడిన అందరి నాలుగు మందులతో వాటిని ఆరి వేగజాలదు, పూర్తిగాను విశ్వసింపదగును. అనాసిన్ (1) శరీరపు [illegible] జ్వరము, నీరసం పోస్తి, ఒళ్ళ నొప్పులను ఆరి వేగముగా నివారించును.

(2) శరీరమును పోగొట్టును — మీకు పొట్టలోగా విశ్రాంతి నిచ్చును.

(3) నీరసమును పోగొట్టుట (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందరి [illegible] తుంటలో పొప్ప నివారణకు చాలా మేలైనది.

'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి.



ఆరోగ్యకరంగా నీబుచేయబడిన పెల్లోచేన్ ప్యాకెట్‌లో 2 బిళ్లలు 13 వ్యాపారులు మాత్రమే దొరుకుతున్నవి.

'అనాసిన్' చాలా మంచిది

Registered User:—GEOFFREY MANNERS & CO. LIMITED TEL-E 49

"పొదుపు గురించి ఎప్పుడైనా ఆలోచించారా?"

"తప్పకుండా...అంటే అది మా ఆదిత దర్శకత"

"మీరు కూడా బేంకులో డబ్బు దాచుకోవాలి."

"బేంకులా? నా దగ్గర డబ్బు మూలగుతోంది అనుకున్నారా?"

"మీకు కావలసిందల్లా రూ. 5/- నేషనల్ అండ్ గ్రిండ్ లేస్ బేంకులో పేపింగ్సు కాతా తెరిచే టందుకు, దాని మీద మీకు సాలుకు 3% వడ్డీ దొరుకుతుంది."

"రద్దుజనక్‌కేందుకు నీకేందుకు నాకు అంత ప్రేమ లేదు"

"ప్రేమా! పది నిమిషాలు చాలు."

"నాకు

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మా ఆకర్షణీయమ్మైన బొమ్మల అహింటె మరియు క్రెకెంట్ కేలండర్లకు ఏజంట్లను ఏర్పరచుకొనుటకు అనుభవంగల దొకెట్టునుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & Co., Tiruchirapalli-8

పుస్తకములు

పాత్రధారిక చిత్రాలు—300 జపాన్ స్టాంపులు పంపినచో పంపబడును. రు. 10/—

K. MANUBHAI CO.
ANAND (KD)

జ్యోతిష్యము

నీవు వేసిన కవరులో 5 ప్రశ్నలను కంపిన ఆ కవరును చిరునామ దీపకు తపాలతో తగిలించి జవాబులు పంపబడును. ఏ. పి. ఓ. 2. (గా) గుంటూరు మున్సిపాలిటీ, పి. ఓ. నం. 808. బెంగుళూరు—2.

EDUCATIONAL

రష్యన్ భాష

నేర్చుకొనుటకు రష్యన్‌ భాష నేర్చుకొనండి. మాస్కోకు ఇంగ్లీషులో వ్రాయండి.

చిరునామాకు :

Russian Postal Academy,
Oral. (U.P.).

వేలం నోటీసు

కత్తవపాడు పంచాయతి

పట్టణము గోదావరిజిల్లా తణుకు తాలూకా కత్తవపాడు గ్రామ పంచాయితీకి సంబంధించిన యీ దిగువ సామానులు యీ దిగువ నంతకము చొప్పునవారి సమక్షమున డి. 9—10—61 ఉదయం గం. 10—00 లకు గాంధీ విగ్రహ మూలవద్ద బహిరంగముగా వేలం వేయబడును.

1. కండిషనులోవున్న పెట్రోమాక్సులైటు	1
2. కండిషనులోవున్న పిరి లాంతర్లు	16
3. కిర్సనాయిలు డబ్బాలు	2
4. జాకెకెట్	1
5. కొంపాత్రలు	3

జన్మాది పిరన్ను, ప్రెసిడెంటు.

కావలెను

ఆస్బెసిమెంటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్, కృష్ణా సిమెంటు వర్కుల్లకు ఒక సెక్రటరీ (గ్రేడు I) పెండ్లి అయినవాడు కావలెను. అభ్యర్థి మెట్రిక్యులేటుగాని దానికి సమానముగాని అయి వుండి 8 సం.ల అనుభవంతో సెక్రటరీగ్రేడు క్లెరికల్ టేబుల్ నర్టిఫికెట్ కలిగి వుండవలెను. ప్రారంభ వేతనం నెలకు రు 80/— డియర్‌నెస్ అలవెన్సు, డిక్లేరు చేసినమొత్తం లోనుకు, ఇంటి అద్దె అలవెన్సు పొందేరా కూడా యివ్వబడుము. వయస్సు మెదటికైన మీరకుండలతో చదవాల్సులు సంబూరుజిల్లా, కృష్ణా సిమెంటు వర్క్సు పి. ఓ., అసిసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్, చోకికురు 2—10—61 లోగా చేరవలెను.

విజయవాడలో బాలికల బిఎడ్ ఆజరయ్యే ప్రైవేట్ క్లాసులకుపూర్తిగాఅర్హతకలిగిన(లెయింగ్ అడ్ లెయింగ్ పండిట్ కావలెను. వెంటనే కిర్రస్పాండెంటుకు దరఖాస్తు పంపుతూ బకాయి, గుంటూరులోని గుంటూరు సర్కిల్, ఛీఫ్‌ప్రొక్టెర్ ఆఫ్ గరల్స్ స్కూల్స్‌కు పంపండి.

ప్రకటన

కృష్ణానదిలో యీ దిగువ నదరహించిన ప్రదేశములోని యిసుక త్రవ్వి తీసుకొనుపాక్కుము, ఆ యీ ప్రదేశముం కెమరుగా తెలువబడిన లేదిలో వేలం వేయబడును.

(ఏ) కృష్ణానదిలో విజయవాడ మునిసిపల్ సరిహద్దులు.

(బి) యమములకుదురు గ్రామ సరిహద్దులు.

(సి) శీతానగరం గ్రామ సరిహద్దులు.

తేదీ : 7—10—1961 పద్యాహ్నం 2 గంటలకు.

వేలముచేయు స్థలము : బందరులాకుపద్ద.

వేలములో పాడదలచినవారు రూ. 100— ధరావతు చెల్లించియే పాల్గొనవలయును. యితర వివరములు పాటకాలమంకు తెలియ వచ్చునుము.

(సం.) తప్పేరు లక్ష్మణరావు,
అసిస్టెంట్ ఇంజినీర్, ఆర్. పి. పబ్ డివిజన్, విజయవాడ—2.

పబ్లిక్ నోటీసు

కృష్ణాయపాలెం లిమి. ఇరిగేషన్ కంపెనీ లిమిటెడ్

కృష్ణాయపాలెం, మంగళగిరి పోస్టు.

ఇందుమూలముగా కంపెనీ మెంబర్లందరికీ తెలియజేయున దేమనగా, ది. 9—10—58 వ జరిగిన డైరెక్టర్ల మీటింగులో శ్రీ పెద్ది వీరభద్రయ్య గారిని ది కృష్ణాయపాలెం లిమిటెడ్ ఇరిగేషను కంపెనీలిమిటెడ్‌కును మేనేజింగు డైరెక్టరుగానియ్యుకోబడి, పీరు ది 14—7—61 వరకు పదవి వదవిలో వున్నారు. కంపెనీ ఆక్టు సవరణ ప్రకారం ది. 1—4—61 మండి 14—7—61 వరకు యిందువిషయమ్మై గవర్నమెంటువారిఆమోదము పొందవలసి యున్నందున పెండ్రలు గవర్నమెంటువారి పుత్తరం నం. 1 (364)సి1—61—2—8—61 ప్రకారము శూన్యమ్మైనట్లు చేయడమయినది.

పెరుమాం బుచ్చయ్య,
ప్రెసిడెంటు.

అమ్మకము

విస్సిన్ టెక్—కొత్త మోడలు మంచ్‌మితో స్పెషల్ ఫీచరులకు : ఏజంసీలియు కూడ్రాక్టరు, రైలు—2—846 కాచిగూడ సిస్టర్‌రోడ్, హైదరాబాద్—27.

నోటీసు

మహబూబ్‌నగర్ జిల్లా జడ్జి కోర్టు

మున్సర్ ముహమ్మద్ ముర్తుజాఖాన్ బి. ఏ. ఎల్ ఎల్ బి., హెడ్. సి. ఎస్., జిల్లాజడ్జి, ఓ. పి. నం. 24 ఆఫ్ 1961

ఎం. చంద్రశేఖరరెడ్డి

వితిరి:

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సి. సి. డి., తుంగభద్రా ప్రాజెక్టు, రాయచూరు జిల్లా. రు. 1,00,000 — అను వజ్రమున వ్యాజ్యి చెల్లు మంజూరు.

ఇందుకు సంబంధించిన యీమున్సంజిడి తెలియపరుచునదేమనగా, పనిపెక్కరోని లేదు ఏం. వెంకటరెడ్డి రాయచూరుజిల్లా, సి. సి. డి. తుంగభద్రా ప్రాజెక్టు, ఇ. ఇ ఆఫీసులో పిపిజీటు చేసిన ఎఫ్. ఎస్. డి. లక్ష్మరూపాయలకు సర్టిఫికేట్ నర్టిఫికేట్లు మంజూరుచేయవలసిందిగా కోరుతూ పిటీషనరు కోర్టుకు దాఖలుచేసివున్నాడు. వ్యక్తి పిటిషన్ మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల 29—9—61 లోపల కోర్టుకు తెలియపరచవలెను.

వి. రామచంద్రారెడ్డి,
బి. ఏ. ఎల్. ఎల్. బి., అడ్వకేటు.

చెండుపు నోటీసు

పాణ్యం పంచాయితీ, కర్నూలుజిల్లా

ఈ క్రింద తెల్పిన వసికిగాను కర్నూలుజిల్లా పాణ్యం పంచాయితీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు వారినుండి 10—10—1961 వ తేదీ, మంగళవారం సాయంత్రం 3 గంటలవరకు సీలువేయ బడిన టెండర్లు తీసికొనబడును. మరియు ఆదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. తదితర వివరములు పంచాయితీ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

లో యిస్‌కం గ్రూప్ హౌసింగ్ స్కీము క్రింద యిండ్లుకిట్టుట.

ఎస్టిమేటు.	డిపాజిట్టు
రూ. 11,500 —	రూ. 575 —
రూ. 7,000 —	రూ. 350 —

ఎమ్. డి. దస్తగిరి, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటనలు

జిల్లా పరిషత్ ఖమ్మం

ఆంధ్రప్రభలో 23—9—'61 న ప్రకటించబడిన ఉద్యోగుల ఖాళీలలోపాటు గ్రామసేవకుల ఉద్యోగులకు 5—10—61 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నిలుపబడిన మిన్నగుడవి 23—9—'61 న ఆంధ్రప్రభలో ప్రకటించబడినవి. అర్హతగల అభ్యర్థులు 17—10—61 న జిల్లా సెలక్షను కమిటీ ముందు ఉ. 10 గం. లకు ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావలయును. సెలక్షన్ కమిటి అభ్యర్థులు తమనిష్పక్షపాత సాయం కు సిద్ధముగా నుండవలయును.

ఉద్యోగముయొక్కవేరు : గ్రామసేవకులు.
ఇమ్మాళ్లు కులము తెగు : 3.
మినహాయించబడిన బాకులకు : 7.
ఖాళీలకు : 8
గ్రేడు 50 టు 120
అర్హతలు సెలక్షన్ కమిటీకి దానికి సమానమైన పరీక్షలు ఉత్తీర్ణులై యుండుట.

టి. వి. రత్నాకరరావు, బి.ఏ. కార్యదర్శి, జిల్లాపరిషత్, ఖమ్మం.

వుట్టూరుపంచాయతీసమితియందుకంట్రాక్టర్లకు తమపేర్లు నమోదు చేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పదరు దరఖాస్తులు పంచాయతీ సమితి ఫ్లాకు జెనరల్‌మెంటు ఆఫీసునకు గారికి 5—10—'61 తేదీ లోపుగా చేరవలయును. ఆట్టునమోదు చేయుటకుగాను "Putlur Panchayat Samithi funds" అను పద్మశ్రేంద రూ.25/—లు రిజిస్ట్రేషన్ ధనమును చెల్లించవలెను. చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. దరఖాస్తు చేయు వారు దరఖాస్తులతో, తమ పూర్వపు అనుభవమును స్థిరాస్తులమ తెలుపు ధృవపత్రములతో పంపవలెను.

ఫ్లాకు జెనరల్‌మెంటు ఆఫీసర్,
పంచాయతీ సమితి, పుట్టూరు.

వేలము నోటీసు

కర్నూలు మునిసిపాలిటి

కర్నూలు కింగ్స్ మార్కెట్‌లోని మునిసిపల్ మాంసం దుకాణాలలో 31—3—1962వరకూ రుసుం వసూలుచేసే హక్కును 31—3—62 వరకూ లభ్యంచేయడానికి 10—10—1961 ఉదయం 10—30 నుంచి, అవసరమ్మైతే ఆ తర్వాత రోజులలో, ఈ క్రింది నంతకం దారు వేలం వేస్తారని ఇందుమూలంగా తెలియజేయడ మవుతున్నది. మి రోజులలో, మునిసిపల్ ఆఫీసు నుంచి, అమ్మకం నిబంధనలు వగైరా పాంద వచ్చును.

వేలం పాడేవారు మునిసిపల్ ప్రజలలో రు.300 ఎక్నెన్ను ధనంగా చెల్లించి, పాల్పిన్నర్ఫికేట్‌ను దాఖలుచేసి, 1961—'62 సాటి అమ్మకం నోటిఫికేషన్‌లోని నరకుల ప్రకారం వేలంలో పాల్గొనవారి.

మునిసిపల్ ఆఫీసు, (సం) డి. రామచంద్రారెడ్డి, కర్నూలు, 21—9—61. కమీషనరు.

అమలాపురం తాలూకా బండార్లంకలో శ్రీ కాసని శివయ్య చెప్పుచున్నదానిని పినాయి కుని తనను బోలిన కొబ్బరికాయ

రేడియో

CEYLON BROADCASTING CORPORATION

శుక్రవారం, సెప్టెంబర్ 29
శక 1883 ఆశ్వయుజ 7

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 కే. అనంత రామారావు: వయోలిన్, 7—40 గాంధికథ, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగేశ్వరి, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ), 1—00 క్రీ సంపత్ (హిందీ), 1—30 ఆర్. జి. హూనావర్: దిల్లుబా, 1—50 చేస్తే దానివి తన ప్రభుత్వం పాటిస్తుందని తె. వా., 2—10 ఉ. వా., 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఫిల్మ్‌జర్దూలో మాగజీన్ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గాంధి కథ (హిందీ), 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—45 ఆయిన అన్నారు.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 8—00 పుభుగీతం, 8—15 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1—00 హిందూస్థానీ సంగీతం సందాల్ హోష్: హోల్, 1—30 గానమంజరి 1—50 గీత మంజరి, 2—10 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 అం. వా., 9—15 అన్నమాచార్య సంకీర్తనలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 267.1 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—40 గాంధి కథ, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలకు, 12—10 క్లారినెట్: సాయివిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 శుకంతలా ఆనందరావు, 1—30 భజన్, 1—50 తె. వా., 2—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 అం. వా., 9—15 త్యాగరాజకృతి సమారాధన, 9—30 శాంతి వాటిక రచన: వేమల లక్ష్మమ్మార్తి, 9—45 శుంతల ఆనందరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధురై — ఎ 49.02 మీ

ఉదయం: 6—30 సైవరాజన్ ఏ వేళ, 8—45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12—10 ఆర్.స్వామినాథన్, 1—00ఆర్.స్వామినాథన్, 2—30 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 అం. వా., 9—15 అన్నమాచార్య సంకీర్తనలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

తిరుచిరాపల్లి 1431 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—55 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—40 గాంధి కథ, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 12—10 క్లారినెట్: సాయివిద్వాంసుడు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 శుకంతలా ఆనందరావు, 1—30 భజన్, 1—50 తె. వా., 2—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 అం. వా., 9—15 త్యాగరాజకృతి సమారాధన, 9—30 శాంతి వాటిక రచన: వేమల లక్ష్మమ్మార్తి, 9—45 శుంతల ఆనందరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇండోనేసియాలో డచ్ న్యూగినీ అంతర్భాగం

సమితి జనరల్ అసెంబ్లీలో జకార్తా పునరుద్ఘాటన

న్యూయార్క్‌నుండి, సెప్టెంబరు 27:—

ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ ఆల్ కాస్ట్రోమిట్రోజో నిన్న జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ, డచ్ న్యూగినీ పౌరులు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకొనాలంటూ డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ జె. ఎమ్. ఎ. హేచ్. లన్స్ చేసిన వాదనను ఖండించారు. ఇండోనేసియాలో డచ్ న్యూగినీ అంతర్భాగమనికూడా ఆయన ప్రకటించారు.

మొదర్లండ్స్ ప్రకటనను తను ప్రతినిధివర్గం జాగ్రత్తగా పరిశీలిస్తుందని, ఆ ప్రకటనలో చాలా అంశాలకు సమాధానాన్ని యిచ్చే పాళ్ళున్నదని తన ప్రతినిధివర్గం విలిపి ఉంచుకుంటున్నదనీ, డాక్టర్ శాస్త్రిమిట్రోజో అన్నారు.

నెదర్లాండ్స్ ప్రకటన

డచ్ న్యూగినీ పరిపాలనను, దాని అభివృద్ధిపైకి జరిగే కృషిని పిత్రరాజ్య సమితి దురుకుగా పర్యవేక్షించే టట్లు చేయాలని నెదర్లాండ్స్ సూచించింది.

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ జె. ఎం. ఎ. హేచ్. లన్స్ నిన్నను జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ, డచ్ న్యూగినీ ప్రజల స్వయం నిర్ణయ హక్కుకూ, వినిమయమయిన హామీ ఇవ్వడం కూడా ఇదే పద్ధతిని, ప్రత్తి పరిశోధక కేంద్రాలు ఏర్పడతాయి. వీటికి సంబంధించిన పథక రచనను గురించి కేంద్ర ప్రత్తిసంఘం ఇదే సమావేశంలో చర్చిస్తుంది.

సమావేశానికి భారత వ్యవసాయ పరిశోధక సుందరి ఉపాధ్యక్షులు శ్రీ వి. శంకర్ అధ్యక్షత వహిస్తారు.

వంటలకు వ్యాధులు పోకకుండా తగిన వివారక మార్గాలను మారిస్తూ ప్రత్యేక ఉపసంఘం రూపొందించిన నివేదిక, దీనిపైలో పెరిగే ప్రత్తి వంటల అభివృద్ధికి జరిగిన కృషిపై ఈ సంఘం రూపొందించిన నివేదికను కమిటీ చర్చిస్తుంది.

వాషింగ్టన్‌నుండి, సెప్టెంబరు 27:—

ఇండియా ఫ్రీడమ్ ప్రెస్ రాయిటర్ సి దేశాయ్ అమెరికా క్ మాట్లాడుతూ ఇక ఎర్ట్ అసహాగవమాట్లాడుతూ టిల్లాన్‌తో విన్న ఒక "ప్రేవే" పొచేయబోయే

ప్రాజెక్టు ప్రాంతాలలో ప్రత్తిపరిశోధకకేంద్రాలు

పథకరూప రచనపై బొంబాయిలో సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

వాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో ప్రత్తి పరిశోధక కేంద్రం ఏవిధంతులపై సెంకొల్ ఫలితమో, వచ్చేనెల 3 నుంచి 7 వ తేదీవరకు బొంబాయిలో జరగనున్న భారత కేంద్ర ప్రత్తి సంఘ సమావేశం చర్చిస్తుంది.

మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లోని చంబల్ ప్రాజెక్టుకు సంబంధించిన నూతన నదీలోయ వద్ద కూడా ఇదే పద్ధతిని, ప్రత్తి పరిశోధక కేంద్రాలు ఏర్పడతాయి. వీటికి సంబంధించిన పథక రచనను గురించి కేంద్ర ప్రత్తిసంఘం ఇదే సమావేశంలో చర్చిస్తుంది.

సమావేశానికి భారత వ్యవసాయ పరిశోధక సుందరి ఉపాధ్యక్షులు శ్రీ వి. శంకర్ అధ్యక్షత వహిస్తారు.

వంటలకు వ్యాధులు పోకకుండా తగిన వివారక మార్గాలను మారిస్తూ ప్రత్యేక ఉపసంఘం రూపొందించిన నివేదిక, దీనిపైలో పెరిగే ప్రత్తి వంటల అభివృద్ధికి జరిగిన కృషిపై ఈ సంఘం రూపొందించిన నివేదికను కమిటీ చర్చిస్తుంది.

ఈ ప్రాజెక్టులకు సంబంధించిన 1961—62లో ప్రత్తివంట అభివృద్ధికి జరిగిన కృషిపై రూపొందించిన నివేదికను కమిటీ చర్చిస్తుంది.

నెదర్లాండ్ సూచనపై సుకర్నో విమర్శ

జకార్తా, సెప్టెంబరు 27:—

బాల్కన్ ప్రాంతంవలె ఇండోనేసియాను ముక్కలు ముక్కలుగా విడగొట్టాలని హాలెండు యత్నిస్తున్నదని ఇండోనేసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో నిన్న ఆరోపించారు. వెస్టిను గినియాలో విదేశీ వర్యవేక్షణ క్రింద స్వయంపరిపాలనా యాన్ని డచ్‌వారు కోరుతున్నారని కూడా ఆయన అన్నారు.

జెర్ గ్రేడ్‌లో జరిగిన తటస్థ రాజ్యాల సమావేశానికి హాజరై, వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ కెన్నెడీతో సంభాషణలు జరిపి తాను తిరిగి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన ఒక సమావేశంలో మాట్లాడుతూ అయన యిలా అన్నారు:

ప్రపంచంలో ఉద్రిక్తత ముగిల్చిపుతున్నదని, యుద్ధం వస్తుందని తాను భావించటం లేదని, ఆయన అన్నారు.

ఎగుమతి వస్తువుల రవాణా

భార్జీలను తగ్గించడానికి రైల్వేశాఖ నిర్ణయం

జయపూర్, సెప్టెంబర్ 26:—

ఇతర దేశాలకు ఎగుమతిచేసే వస్తువులను ఓడరేవులకు రవాణాచేయడానికి రైల్వే శాఖ సిద్ధంగా వుందని కేంద్రమంత్రి శ్రీ జగజ్జీవన్ రాం నేడు యిక్కడ తెలియజేశారు.

జయపూర్ వాణిజ్య మండలి వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ఆయన ప్రెసిడెంగా తెలియ జేశారు.

అయితే యీ భార్జీల తగ్గింపును వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకునే వక్లంలో ప్రభుత్వం నమ్మకించదనికూడా ఆయన అన్నారు.

రైల్వే పాఠశాలలలో పిల్లలకు యూనిఫారాలు

సప్లయి చేయబడుతున్నవని జగజీవన్‌రామ్ ప్రకటన

మైసూర్, సెప్టెంబరు 26:—

రైల్వే ప్రాథమిక పాఠశాలలలో చదివే పిల్లలకు యూనిఫారంలు ఏప్లయిచేసే వథకాన్ని భారతీయ రైల్వేలు అమలుజరపడం ప్రారంభించినవని కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ భక్కడ రైల్వే ఉద్యోగులు శ్రమదానంతో నిర్మించిన మన్ను మాధ్యమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన జరుపుతూ అన్నారు.

భారతదేశంలో ఒకరు ధరించిన దుస్తులు, మొఖాలు చూసి గొప్ప, బీద తారతమ్యాలను తెలుసుకోవచ్చునని, ఇది చాల దురదృష్టకరమైన విషయమని తగిన నిధులు లేకారణాన్ని అందరు పిల్లలకూ ఒకేవిధమైన ఆహారం, దుస్తులు, విద్య అందించడం ప్రభుత్వం, పంపుల యొక్క బాధ్యతకాదు యున్నదని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు. యూనిఫారం దుస్తులు పిల్లలకు చాలా అవసరమనీ, అందువల్ల అందరూ ఒకటే అనే సిద్ధాంతం పిల్లలలో పాటుకొన గలదని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

ఒరిస్సాలో ఆరు లోకసభ స్థానాలకు పి. ఎస్. పి. పోటీ

భువనేశ్వర్, సెప్టెంబరు 26:—

ఒరిస్సా రాష్ట్రంనుంచి పార్లమెంటుకు ఒరిగే ఎన్నికలలో 20 సీట్లకుగాను 6 స్థానాల నుంచి పోటీ చేయడానికి ఉత్కళ్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నిర్ణయించింది. ఆ స్థానాలు ఘ: భద్రవూరీ, కటక్‌సాదర్, కేంద్రపర, జాజ్‌పూర్, ఢంకనల్, భూలనగర్‌లు.

నర్మదా, తపతీ నదులకు వరదలు

ఇండోర్ ప్రాంతంలో ప్రయాణాలు స్తంభించి పోయిన వైనం

ఇండోర్, సెప్టెంబరు 27:—

నర్మదా, తాపీ నదులకు వచ్చిన వరదలు కారణంగా ఇండోర్‌నుంచి అన్నివైపులకు రోడ్ లింకులు స్తంభించిపోయాయి. పశ్చిమ ప్రాంతాల గత పదిహేనురోజులలోనూ వివరితంగా కురిసిన వర్షాలు కారణంగా నర్మదా,తపతీ నదులలోనూ అన్ని నదులకు తిరిగి వరదలు వచ్చినట్లుగా పిన్న లాతి శిక్కడకు వార్తలు చేరాయి.

గత మూడురోజులుగా ఇండోర్, ధార్ పరిసర ప్రాంతాలలో కుండపోతగా కురిసిన వర్షాలు కారణంగా మొన్నటిదినం మంచి ఇండోర్‌తో సమానాంద్యారామా, రోడ్డుద్వారాకూ ప్రయాణాలు స్తంభించిపోయాయి. భోపాల్, గ్వాలియర్, ఉజ్జయిని ధార్, కర్‌గాన్; రట్లం నైపు బస్సులు ఏవీ వెళ్లలేదు. రోడ్డు మార్గాలపై కరదనీటిలో మునిగివున్నందున మధ్య భారత్ రోడ్‌వేస్‌కు చెందిన అనేక బస్సులు ఈ మార్గాలపై ఎకిచిపోయినట్లు వార్తలు వచ్చాయి.

బొంబాయి — ఆగ్రా మార్గం మీద వున్న కాల్‌ఘాట్ వంతెన వర్మదా నది వరదనీటిలో మునిగివుంది. ఈ జాతీయ రహదారిపై ప్రయాణాలకు ఆటంకాలు కలగడం ఈ సంవత్సరంలో ఇది ఆరవసారి. ఈ వంతెన మూడు అడుగుల నీటిలో మునిగి వున్నట్లుగా బ్రిడ్జికు సమాచారం అందింది. ఇండోర్‌కు ఈ వంతెన 60 మైళ్ల దూరంలో వుంది. గత 30 గంటలలోనూ నర్మదా నది నీటిమట్టం రె అడుగులు పెరిగింది.

ఇంకా పెరుగుతున్నది. ఇటీవల కొండ ప్రాంతాలలో వచ్చిన వరదలలో దెబ్బతిన్న కాల్ ఘాట్ వంతెన మరమ్మతు పనులు ఈ వరదల మూలంగా ఆగిపోయాయి. ఈ జాతీయ రహదారిపై గతవారం రాకపోకలు ఆపివేశారు. ఇప్పుడు ఇండోర్‌వరకూ మరమ్మతు పనులు కొనసాగవచ్చునని అధికారిత్యా తెలిసింది.

ఇది ఖల్గాపుండగా ఇండోరు పట్టణంలో మరో 12 ఇండ్లు కూలిపోయాయి. ఈ ఇండ్ల లోనివారు ముందుగానే ఖాళీచేసినందున ప్రాణనష్టం కలుగలేదు.

గత మూడురోజులుగా ఇక్కడ 7 అంగుళాల వర్షం కురిసింది.

కాన్సాలేషన్ అధికారులు ముందు జాగ్రత్త కోసం మరికొన్ని ఇండ్లలోవారిని ఖాళీచేయిస్తున్నారు.

నగరంలోని అన్ని పల్లపు ప్రాంతాలు మీటు మునిగి వున్నాయి. కార్మిక వాడలలోని నీటిని యంత్రాలద్వారా తోడిస్తున్నారు.

ఇండోర్‌గుండా ప్రవహించే కాళీ, చంద్రభాగా నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఇంకా కురుస్తూనే వున్నాయి.

సమితి నిర్వహణకు నలుగురి నియామకం

రష్యా సూచనకు అగ్రరాజ్యత్రయం తిరస్కృతి

విశ్వరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, సెప్టెంబరు 27:—

భద్రతామండలిలోని "అగ్రరాజ్య చతుష్టయం" నిన్న సమావేశమై ఏపుడు సమితి నిర్వహణకు పీటో అధికారంతో నలుగురిని నియమించాలని రష్యా సూచించింది. పాశ్చాత్యరాజ్యాలు ఈ సూచనను వెంటనే తిరస్కరించాయి.

విశ్వరాజ్యసమితిని నిర్వహించడానికి నలుగురిని నియమించాలనీ, వారికి పీటో అధికారం వుండాలనీ రష్యా విశ్వరాత్రి ప్రతిపాదించిన తర్వాత సమితిలోని నలుగురు అగ్రరాజ్య ప్రతినిధులు కొంచెం సేపు సారిగా సమావేశమ్మన్నపుడు సూచించింది.

సోవియట్ ప్రతినిధిశ్రీ వెలిరియన్ జోరిన్ చేసిన ఈ ప్రతిపాదనను పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు వెంటనే తిరస్కరించారు.

ఒక అధ్యక్షుడు, ముగ్గురు నవాయకులు వుండాలని శ్రీ జోరిన్ సూచించారు. అన్ని విర్ణయాలు ఏకగ్రీవంగా వుండాలన్నారు. నలుగురికీ వీటో అధికారంకూడా వుండాలన్నారు.

సమితిలోని నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధుల మధ్య జరిగిన ఈ యాష్ట్రగోష్ఠి సమావేశంలో సెక్రెటరీ జనరల్‌గా ఒక్కరే వుండాలనీ, డివ్యూటీలు ఆసియా వుండరాదనీ, అమెరికన్ ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ అన్నారు.

శ్రీ స్టీవెన్‌సన్ ప్రకటనను బ్రిటిష్, ఫ్రెంచి ప్రతినిధులు సమర్థించారు.

సమావేశాన్ని ఏర్పాటుచేసినది భద్రతా సంఘం అధ్యక్షుడు డాక్టర్ దాశ్చెవ్.

ఈ సమావేశం వివిధంగాను ఫలించలేదని సోవియట్ ప్రతినిధి శ్రీ వెలిరియన్ జోరిన్ సమావేశానంతరం అన్నారు.

విదేశాలకు అమెరికా ఆర్థిక సహాయం

ఈ సంవత్సరంలో 39,14,60,000 డాలర్లు ఇవ్వాడానికి కాంగ్రెస్ సమ్మతి

వాషింగ్టన్, సెప్టెంబరు 27:—

సెలు తరబడిగా తర్జన భర్జనలు తరువాత అమెరికా కాంగ్రెసు ఈ సంవత్సరంలో 39,14,60,000 డాలర్లు విదేశ సహాయానికి విన్నరాత్రి సమ్మతించింది.

ప్రెసిడెంట్ కెన్నెడీ 47,75,50,000 డాలర్లు సహాయం జరగాలని కోరివున్నారు. 36,57,50,000 డాలర్లు సహాయానికి అమెరికా ప్రతినిధుల సభ సమ్మతించింది. సెనేట్ 41,96,60,000 డాలర్లు సహాయానికి సమ్మతించింది. ఉభయ సభల సంయుక్త సంఘం 39,14,60,000 డాలర్లు సహాయం జరగాలని నిన్న నిర్ణయించింది. దీనిని దరిమిలా ప్రతినిధుల సభ 102 ఓట్ల తేడాతోను, సెనేట్ 81 ఓట్ల తేడాతోను ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ అమ్మకంపన్ను చట్టం

వర్తకుల ఆరోపణలు ఆధార రహితమైనవని రాష్ట్రప్రభుత్వ ఖండన

హైదరాబాద్, సెప్టెంబర్ 26:—

1957 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం సవరణను, 1961 ఆంధ్ర ప్రదేశ్ అమ్మకంపన్ను (రెండవ సవరణ) చట్టాన్ని వర్తక సంఘంతో సంప్రతించకుండా త్వరపడి ప్రవేశ పెట్టడం జరిగిందనే ఆరోపణలను రాష్ట్ర ప్రభుత్వం నేడు ఖండించింది. ఈ సవరణలకు సంబంధించిన విషయాలను తమకు అందినవని కూడా రాష్ట్రప్రభుత్వం నేడు యీ విషయమై చేసిన ఒక సుదీర్ఘ ప్రకటనలో పేర్కొన్నది.

నాగభూమి తాత్కాలిక సాలహామండల్

వాలాఅభివృద్ధిస్థానించినదని శ్రీ శీలాఆవో ప్రకటన

కోహిమా, సెప్టెంబరు 24:—

భూమిగా యువతమ్మయిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే విషయములో నాగాభూమి తాత్కాలిక పాలనా మండలి యిప్పటికే చాలా అభివృద్ధి సాధించినదని నాగాభూమి ప్రదాన కార్యనిర్వహణాధికారి శ్రీ శీలాఆవో నేడు శుక్రవాడ చెప్పారు.

గవర్నరు ప్రవంగముపై ధన్యవాదం ప్రకటించ బిమ్తా ఆయన ప్రెసిడెంగా చెప్పారు.

నాగా భూమికి అవసరమయిన అదువపు ఆర్థిక సాహాయాలు ఆదుకోబడగలవని నాగా యించివం దువ ఆయన గవర్నరును అభినందించారు.

వెంటనే డెలివరీ

మీరును మీ వ్యాపారం దృష్టులో ఉంచుకుని మేము ఇటీవలే కొత్తగా ప్రవేశపెట్టిన ఈ స్టీలులో మీ ముందుకు వచ్చాము. ఇప్పుడే ఆర్డరు ఇచ్చి మీ అవసరానికి వినియోగించుకోండి.



వర్షాలు
వాటిని
చెరుపలేవు?
స్వస్తిక్
స్టీల్ రోలింగ్
షట్టర్లు

ఆల్ స్టీల్ రోలింగు షట్టర్లు, ఫిక్సిడ్ రోలింగు షట్టర్లు, ఎయిర్ కౌంటికేబుల్ రోలింగు గ్రిల్స్, గేర్ అండ్ వార్మ్ ఎలక్ట్రిసిటీతో పనిచేసే రోలింగు షట్టర్లు, బోలా స్టీంట్ గేట్లు, కౌంటర్లు మొదలగు వస్తువులు తయారుచేయువారు:

ఇండియాలో మొట్ట మొదట "ట్రాక్" లేకుండా ప్రయోగ మొనర్చిన మొట్టమొదటి స్వస్తిక్ షట్టర్లు.

SWASTIK ROLLING SHUTTERS
& ENGINEERING WORKS
Opp. C. Rly., Parel Station, Bombay-12.
Phones: 62041, Res.: 61821 Grams: "SWASTIKROL"

ముఖ్యమైన మెట్రోపాలిటన్ స్టేటులలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను:
విజయ ట్రేడింగ్ కంపెనీ, 306 ముజీదార్ భవనం రోడ్డు, బెంగుళూరు—3.
Grams: SUPERSTEEL P. B. No. 800 Phone: 5330 and 72650
బాంబే: 44 సెండమెదపేటి, మద్రాసు—1. Grams: ROLLSHUTTER.

కావలెను

విజయనగరంపట్ట సితానగరంలోని వనపతి ఫ్యాక్టరీ పడగొట్టడానికి దిగువ సిబ్బంది కావలెను.

	వేతనం రు.		రు.
1. మెకానికల్ ఫోర్‌మన్	300	—	400
2. ఎలక్ట్రికల్ ఫోర్‌మన్	200	—	300
3. మెకానికల్ స్టోర్‌కీపరు	200	—	300
4. డీటో అసిస్టెంటు స్టోరుకీపరు	100	—	150
5. ఆఫీసు క్లర్కు—కం—టైపిస్టు	100	—	150
6. క్లెర్క్ గుమస్తా	100	—	150
	రోజూకు		
	రు.		రు.
7. మెకానికల్ ఫిట్టర్లు	4	—	6
8. ఎలక్ట్రీషియన్లు	3	—	6
9. వెల్డర్లు	4	—	8
10. మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్	4	—	10

(ఏ) ఉత్తరదేవానికి (ఆలీకర్) వెళ్ళదలచినచో పర్మనెంట్ సర్వీసుకు సమర్థులైన అభ్యర్థులు తీసుకోబడుదురు.

(బి) అభ్యర్థులు తమ దరఖాస్తులను ఇంగ్లీషులోగాని హిందీలోగాని, తమ లోగడ అనుభవం గురించిన పూర్తి వివరములతోను. యోగ్యతాపత్రముల కాపీలతోను వంపుకొ. యిప్పటి వయస్సు, మాట్లాడగలిగిన భాష, తెలిసిన భాష తెలుపవలెను.

PRAG OIL MILLS DEPOT,
Strand Road, Calcutta-1.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, మీ పరిస్థితిలో తర్వాత ఏమి జరుగునన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపై మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరును, మీరు వ్రాయుటకే, మీ నివసించుచున్న, ఏ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

ఇట్లు మీ కొరకు ఎదురు చూచుచున్న
Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AV-3) Jullundur City



కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, పో. బా. నం. 44, కాలికట్-1.
(కేరళ గవర్నమెంటు సంస్థ)

చైర్మన్ ఎవరో తెలియనిఆఫీసర్!

(మన విశాఖ)

విశాఖ, సెప్టెంబరు 27:—
ఛైర్మన్ ఎవరో తెలియకుండానేవని చేసే ఆఫీసువిలాసం ప్రపంచ సంఘంలోనే ఎన్నారని వ్యాఖ్యానించే సంఘటన ఒకటి బయటపడింది.

మునిసిపల్ కార్పొరేషన్ ఆదికారి స్వీకారమహోత్సవార్థం కోత్సవం మొన్న జరిగింది, ఆ సందర్భంగా జరిగిన అభ్యాసాల సందులో ఛైర్మన్ ఇలా తెలియజేశారు: "ఒక ఆఫీసరును తాము ఏమిచేస్తున్నారని ప్రశ్నించగా, ప్రభుత్వం ఎదకొండపల్లి కౌన్సిలర్‌ఇంటోనేని చూస్తున్నారని మేము జవాబిచ్చాము. 11మందిలో కౌన్సిలర్ ఛైర్మన్ అని వారికి తెలియదు. పాపం!"

పాలకొల్లులో పాలిటెక్నిక్

స్థాపనకు ప్రముఖుల కమిటీ ఏర్పాటు

పాలకొల్లు, సెప్టెంబరు 27:—
పాలకొల్లులో ఎలిమేను లక్షల వ్యయంతో పాలిటెక్నిక్ సంస్థను స్థాపించడానికి వీలుగా, ప్రజలవంతు నాలుగులక్షల రూపాయలు మూలధనం చేయుటకు 24 మ మున్సిపల్ ఆఫీసులో కూడిన సభ్యుడు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన ప్రముఖుల, వర్తకుల సమావేశం జరిగింది.

మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆర్. రామానుజులు నాయుడు, మాజీ ఛైర్మన్ శ్రీ బోళ్ల వెంకటు సుబ్బారావు, శ్రీ ముండూరి వెంకట నారాయణ, శ్రీ బొండాడ వెంకటాజగుప్త, శ్రీ బంగారు చిన నరసింహారావు, డాక్టరు ఆచంట పెదగోపాలం మొదలగు ప్రముఖులు పట్టణంలో విరాళాలు సేకరించి ఈ సంస్థను తప్పక వెలిక్కొల్పాలన్నారు.

ఈశంబరు వెళ్లోగా విరాళాలు సేకరించి 1962 జూన్‌నుండి పాలిటెక్నిక్‌ను స్థాపించుటకు నిశ్చయించారు. లక్షరూపాయల మొత్తంగాని నరిసమానమైన విలువైన భూమినిగాని విరాళంగా యిచ్చిన దాతపేరు పెట్టుటకు తీర్మానించారు.

ఈ క్రిందివారితో కమిటీ ఏర్పాటు చేశారు. పాలకొల్లు మున్సిపల్ ఛైర్మన్ (శ్రీ చోడిశెట్టి సూర్యారావు అధ్యక్షులు, మాజీ ఛైర్మన్ శ్రీ బోళ్ల వెంకట సుబ్బారావు, శ్రీమామిడి సత్యనారాయణ, శానన సభ్యుడు (శ్రీ దొసరి పెరుమాళ్లు ఉపాధ్యక్షులు, వాణిజ్య సంఘపు అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ (శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి, ప్రభుత్వ కాంట్రాక్టర్ (శ్రీ యుతులు బంగారు చిన నరసింహారావు, వెన్నెత్తు సీతారామరాజు, పాలిశెట్టి రాధాకృష్ణమూర్తి, తుంగూరి వెంకట నారాయణ, కళాగతభూ ప్రసాద్ కార్యదర్శులు, దేవీక వెంకయ్య నర్సాపురం ఛైర్మన్, కురిశేటి రామకృష్ణమూర్తి, అడ్డేపల్లి నాగేశ్వరరావు గార్లు—కోశాధికులుగా మరి 21 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

కృష్ణాలో స్వతంత్రపార్టీ నాయకుల పర్యటన

విజయవాడ, సెప్టెంబరు 26:—
ప్రదేశ్ స్వతంత్రపార్టీ ఎన్నికల సంఘ సభ్యులు (శ్రీయుతులు వి. రామచంద్రారెడ్డి, జి. లచ్చన్న, టి. కృష్ణమ్మ, కె. చంద్రదవరాలకృష్ణ, జిల్లాలో అక్టోబర్ రెండునుండి నాలుగు వరకు పర్యటిస్తారు.

జిల్లాపార్టీ జారిచేసిన (ప్రకారం పర్యటన వివరాలు: అక్టోబర్ రెండున గుడివాడ, మరుదినే పల్లి నియోజకవర్గాలు. అక్టోబర్ మూడున నిడుమోలు, అవనిగడ్డ నియోజకవర్గాలు, చల్లపల్లిలో సభ. అక్టోబర్ నాలుగున పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు. రాత్రి విజయవాడ గంటలకు విజయవాడలో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరుగుతుంది.

విషసంబంధమైన ఆహారం ఫలితంగా ఒకరి మరణం

(మన విలేకరి)

నెల్లూరు, సెప్టెంబర్ 26:—
నెల్లూరులో ఒక కుటుంబంలోని వారందరూ 24వ విషసంబంధమైన ఆహారాన్ని తినడంతోనే వడిన సంఘటన ఒకటి తెలిసింది. ఈ సందర్భంగా గునిగలపేటలో ఉన్న ఒక వడ్రంగి కుటుంబంలోని ఆరుగురు నెల్లూరు (ప్రభుత్వాసుపత్రిలో 24వ చేర్చ బడ్డారు. ఆ రాత్రి ఒకరు మరణించారు. మిగతా వారు కోలుకొంటున్నారు.

బయ్యిడిన సాంబార్ తినుటవలితంగా శాపసన్నం ఘటన జరిగిందని భావిస్తున్నారు.

మాడుగుల నియోజకవర్గంలో శ్రీ విశ్వనాథం పర్యటన

చోడవరం, సెప్టెంబర్ 26:—
చోడవరం తాలూకాలోని మాడుగుల నియోజకవర్గంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం పర్యటించి, సభలలో మాట్లాడారు.

వీరనారాయణం, సత్యవరం, ఎస్. కోడూరు, గొటివాడ అగ్రహారం, జాలంపల్లి, సాగరం, ఒంటిమామిడిపాలెం, గాదిరాయి, జమ్మాదేవు పేటలలో పార్టీ శాఖలను ఏర్పాటుచేశారు.

ఉర్లాంలో సాహిత్యసమావేశం

ఉర్లాం, సెప్టెంబర్ 21:—
ఉర్లాం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి సారస్వత సంఘ సమావేశం (ప్రధానాంధ్రోపాధ్యాయులు బంకుపల్లి సూర్యనారాయణ శాస్త్రి గారి అధ్యక్షతను జరుగబడినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. దానారావు గారు (ప్రధానవన్యానికులుగా ఆహ్వానింపబడిన "మధుర కవి" మధ్యశ్రీ పి.లక్ష్మణ శర్మగారిని సభానాయకులకు పరిచయం చేశారు. సారస్వత సంఘంవారు కవిని సత్కరించి, సన్మానించారు.



వేమూరులో ఇటీవల అద్దంకి శ్రీరామమూర్తిగారికి సన్మానం జరిగింది. సన్మానసంఘాధ్యక్షుడు శ్రీ వేమూరి రాయుయ్య దుశ్శాలువలను బహూకరిస్తున్నారు

వేమూరులో శ్రీ అద్దంకి శ్రీరామమూర్తికి సన్మానం

తెనాలి, సెప్టెంబర్ 25:—
(ప్రసిద్ధపట్టులు అద్దంకి (శ్రీరామమూర్తి గారికి ఇటీవల వేమూరులో ఘనంగా సన్మానం జరుపబడింది. ఈ సన్మానసభకు రాత్రి జరిగిన 'పౌరుక' నాటకానికి వేలసంఖ్యలో (ప్రజలు వచ్చారు. శ్రీరామమూర్తిగారి 'నాటక' పాత్ర (ప్రజలను అవిశాంగా ఏంతోష పరిచింది.

ఉదయం 50 ఎద్దులబళ్ళ పూర్ణాన పడయాత్ర గ్రామ వీధులలో పూర్తిచేయడం. పాయంకాలం స్వర్గీయ గగ్గయ్యగారి గృహాంగణంలో వీరసాహమాన్యమైన శ్రీరామమూర్తికి సన్మానం జరుపగలగడం ఆద్యాస్పదమని, (ప్రముఖ నాయకుడైన కొండా వెంకటప్పయ్య, టంగుటూరి ప్రకాశం, రుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కాశీనాధుని నాగేశ్వరరావు గారలు రంగుపూసుకున్న వాడేనని అన్నారు. 1860 నుంచి క్షుణ్ణంగా ఆంధ్ర నాటక చరిత్రను పరామర్శించి, గగ్గయ్య, గురుమూర్తిగారల జన్మస్థలములలో ఈ సన్మానం జరగుటం గర్వకారణమని అన్నారు.

పేరేల్లి న్యాయవాది శ్రీ వేమూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రోజులలో నాటక కళకు కేవలం ఆరాధులు, (ప్రేక్షకులే కాకుండా పోషకులు కూడా కావాలన్నారు. శ్రీ ముక్కామల రామయ్యగారు అద్దంకి వారిని 'ఉభయకవి మిత్రుని' వలె సంధికలుపుతున్న వ్యక్తిగా వర్ణించారు. తెనాలి మ్యునిసిపల్ కౌన్సిలరు డాక్టరు చంద్రమౌళి సత్యనారాయణ, పంచాగం వెంకటాచారి గారలు కూడా మాట్లాడారు. శ్రీరామమూర్తిగారు సముచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీ రోశయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది. ఆతిథుల గౌరవార్థం రామయ్యగారు వారి గృహంలో విందుచేశారు.

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠ స్వర్ణోత్సవాల ఏర్పాటు

కొవ్వూరు, సెప్టెంబరు 25:—
ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో (ప్రస్తుతం జరుగుచున్న శ్రీ గణపతి నవరాత్రోత్సవ సందర్భముతో విద్యాపీఠ పూర్వ విద్యార్థి సంఘం సమావేశం శ్రీ వేదుల సూర్య సత్యనారాయణ అధ్యక్షతను జరిగింది. 1962 లో జరుగబోవు విద్యాపీఠ స్వర్ణోత్సవమునకు పూర్వ విద్యార్థిసంఘం కనీసం వీబదివేల రూపాయల నిధిసేకరించి, సమర్పించాలని తీర్మానించారు. స్వర్ణోత్సవ సందర్భంగా చక్కని సంస్కృత నాటక (ప్రదర్శన నిర్వహించాలని కూడా తీర్మానించారు.

స్వర్ణోత్సవ కమిటీకి ఈక్రిందివారిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ కేశరాజు వెంకట సుబ్బరాంపా అప్పారావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఇంద్ర గంటి హనుమచ్ఛాస్త్రి మరి శ్రీ చర్ల గణపతి శాస్త్రిగార్లు, కార్యదర్శి: శ్రీ ముక్కొమ్ని లక్ష్మణ దాసు, సహాయకార్యదర్శులు: శ్రీ విన్నం రామయ్య మరియు వేదుల వెంకటరావు గార్లు.

హరిజనకాలనీ కౌన్సిల్

మహబూబాబాదు, సెప్టెంబర్ 23:—
మహబూబాబాదు కొత్తపట్టణం నవీనాపాసగల హరిజన కాలనీ "పెద్దల కౌన్సిల్"కు శ్రీ గొర్రె బయ్యను వాయకుడుగా ఎన్నుకున్నారు.

ఈ కాలనీని మున్సిపాలిటీలో చేర్చాలని శ్రీ బయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

తుగ్గిరాలలో వాహనశాల

మంత్రి శ్రీ చంద్రమౌళీశ్వరాలంకారోపన

కూచిపూడి, సెప్టెంబర్ 25:—
తుగ్గిరాలలోని శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో వాహనశాలను దేవాదాయశాఖ మంత్రి శ్రీ కొప్పారి చంద్రమౌళి 22 వ శంకుస్థాపన చేశారు. మంత్రివర్తి పూర్ణకుంభంతో స్వాగతం ఛప్పారు. శ్రీ (పసాంబాక శ్రీరాములు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ వెంగళ్ళ సత్యనారాయణ ఆతిథులను మంత్రికి పరిచయం చేశారు. శ్రీ విమ్మడిపల్లి వెంకట్రావు, శ్రీ జంపాల లక్ష్మీనరసింహారావు స్వాగతపత్రాలు సమర్పించారు.

(పధాన దేవాలయాల పునరుద్ధరణకు పూనుకున్న మంత్రి శ్రీ (పసాంబాక శ్రీరాములు కొనియాడారు.

అస్పృశ్యతానివారణ (పభుత్వంతో పాటుగా అందరి సహకారం ఉన్నప్పుడే మన రాజ్యాంగ ఉద్దేశ్యాలు, మనదేశంలో మత రాజ్యాలను ప్రభుత్వం ఉన్నదనటం జరిగినదని శ్రీ చంద్రవరాలు అన్నారు. దేవాలయాలు, పరిశుభ్రంగా, (ప్రశాంత వాతావరణంతో ఉండే లాగ ధర్మకర్తలు, అర్చకులు (శ్రద్ధ వహించాలన్నారు. ఆధ్యాత్మిక జీవన విధాన ఆవశ్యకతను వివరించారు. అరవిందులు, గాంధీమహాత్ములు వంటివారు ఈకాలంలో భగవంతుని చేరుమార్గాలను ఉపదేశించి అమర జీవుల్నైనారని, వారినిఅనుసరించుటయే మనకర్తవ్యమని అన్నారు.

శ్రీ ఏరుమూరు ఫణిత (పసాద్ వందన సమర్పణ చేశారు.

మంగళగిరిలో వస్త్రకుల వార్తాళి

హైదరాబాద్, సెప్టెంబరు 26:—
గుంటూరుజిల్లాలోని మంగళగిరిలో నిన్న 50 దుకాణాలవారు ఆహారపదార్థాల కల్తీ నేరా నికిగాను శిక్ష విధింపబడిన శ్రీ మాణిక్ నరసింహాంగానికి సానుభూతిగా హర్తాళ్ జరిపారని ఇక్కడ వర్తమానం అందింది.

గుంటూరు మేజిస్ట్రేటు ఆ వర్తకులనికి మూడు నెలలు కఠినశిక్ష విధించారు.

నర్సారావుపేటలో జనసంఘం సభ

నర్సారావుపేట, సెప్టెంబర్ 25:—
నర్సారావుపేట మండల జనసంఘ సర్వసభ్య సభాసమావేశం జరిగింది. 1961—62 సంవత్సరానికి కార్యవర్గమునకు ధర్మవరపు రామనాథం, పాట్టిమూర్తి వెంకటేశ్వర్లుగారు అధ్యక్ష ఉపాధ్యక్షులుగను, బొడ్డంచర్ల రవీంద్రనాథ్, జి. ఎల్. కాంతారావుగారలు కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగను ఎన్నికైనారు. ఆయిదు (పాంతీయ సంఘాలను యేర్పాటు చేశారు. (ప్రదేశ (పతినిధి రవీంద్రనాథ్‌ను ఎన్నుకున్నారు.

రాబోవు సాధారణ ఎన్నికలలో యీ నియోజక వర్గ ఆసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీచేయుటకు తీర్మానించారు.

• • •

అసిస్టెంటు సేనుల్ స్కూల్ సేవింగ్సు ఆఫీసరు శ్రీ భుజంగరావు స్థానిక యస్. యస్. ఎల్. కళాశాలవారిచే యేర్పాటు చేయబడిన స్థానిక్ష్మ పౌరం (పారంభోత్సవం సందర్భములో మాట్లాడారు. కళాశాలప్రిన్సిపాల్ శ్రీ ఎ. రంగనాయకులు అధ్యక్షత వహించారు.

పసుపేడలలో తోళ్లపరిశ్రమ కేంద్రం

కొవ్వూరు, సెప్టెంబర్ 25:—
కొవ్వూరు పంచాయితీ సమితి అధ్యక్షాన పసుపేడల (గామంలో వెలకొల్పబడిన తోళ్ళ పరిశ్రమ పదునుపెట్టు శిక్షణ కేంద్రానికి సమితి అధ్యక్షురాలు శ్రీ అల్లూరి బాపన్న (పారంభోత్సవం చేశారు. శ్రీ బి. వెంకటస్వామి బి.ఓ.ఓ. కేంద్రవిశిష్టతను గురించి వివరించారు.

పరిశ్రమల శాఖ విస్తరణ ఉద్యోగి శ్రీ జి. సీతారామరాజు, సాంఘిక విద్యాశాఖ విస్తరణ ఉద్యోగి శ్రీ శ్రీ ఎస్. వి. ఎస్. నారాయణరాజు ఉపన్యసించారు. శ్రీ కె. శామ్యూల్‌మయీ కేంద్రానికి డిమాన్‌స్ట్రేటరుగా నియమించారు. శ్రీ డి. జాన్ వందన సమర్పణతో సభముగిసినది.

మహానంది, అహోబిల దేవాలయాల అభివృద్ధికై విజ్ఞప్తి

నెల్లూరు, సెప్టెంబర్ 23:—
మహానంది, అహోబిలాలలోని దేవాలయాలనూ, పెనుగొండ, లేపాక్షి దేవాలయాలనూ పునరుద్ధరించడానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖవారు శ్రద్ధవహించాలని శ్రీ వెన్నెలకంటి రామయ్య విజ్ఞప్తి చేస్తున్నారు. నెల్లూరులోని వెంకటేశ్వర దేవాలయాల అభివృద్ధికి తిరువతి దేవస్థానంవారు కొంత శ్రద్ధవహించాలని సూచించారు. ఈ విషయాలలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ సత్యనారాయణరాజు పూనుకోవాలన్నారు.

భద్రాది, శ్రీశైల దేవాలయాల పునరుద్ధరణకు మంత్రులు, ప్రముఖులు పూనుకున్నందుకు ఆయన హర్షాన్ని వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కిసాన్ యాత్రా స్పెషల్

శ్రీ రంగా కిసాన్ యాత్రా స్పెషల్ ఆధ్వర్యములో

తల్పురల్ కిసాన్ యాత్రా స్పెషల్

సంపూర్ణ దక్షిణ దేశ యాత్ర

మనిషి 1 కి రూ. 240-0-0 ల అడ్వాన్సు బుకింగ్ 20-00లు

14-10-1961 న గుంటూరునుండి బయలుదేరును.

అడ్వాన్సు రూ. 20-00లు పంపి సీటు రిజర్వు చేసుకొనవలెను.

వివరములకు: యస్. వీరాచారి, వి. యల్. సుందరరాంపు, యస్. గురు నాధం, వి. రత్నాచారి, కొత్తపేట, రైలుపేట, గుంటూరు.

కోయ రామకోటేశ్వరరావు,
ఆర్గనైజరు.



డీలక్స్ జిప్ ఫ్యాస్‌నర్లు

—సౌందర్య చిహ్నము—

జపాను నుండి దిగుమతి చేయబడి, క్రోమియం ప్లేటింగుతో తళతళ మెరయుచూ, సొగసుగా నుండే వెయిసి పుల్లర్స్ తగిలించబడిన ఈ జిప్ ఫ్యాస్‌నర్లు సంల్లాములు, స్త్రీల దుస్తులు, మని వస్తువులు, బ్రీఫ్ కేసులు, ప్రయాణపు బేగ్‌లు, మొదలైన వాటికుపయోగపడ గలవు. సన్నయిలు మిం మ్మగానున్నవి, గాని, స్వయంగా మూతో గాని లేక మా యేజెంట్లతో గాని వెంటనే సంప్రదింపుడు.

కియాన్ గ్వాన్ కం. కలకత్తా ప్రైవేట్ లిమిటెడ్
4, రాబర్ట్ రోడ్, కలకత్తా-28,
ఏజెంట్లు
దక్షిణ ఇండియాకు ఏజంట్లు: కే. ఆర్. అండ్ కంపెనీ,
40, చిన్నతంబి వీధి, మద్రాసు.

K.K.G.10.TEL

నీరు యిబ్బంది లేదు...

చమ్మనాతావరణం, వర్షం, వేడి మరియు దుమ్ము ఇవి సౌందర్యాన్ని లొంప మరియు ధగ్ధంను ఆపాదింపను. కాస్పో దగ్గను ఉపశమనమునిస్తే విశ్రమ్ము. దగ్గు మరియు గొంతు నొప్పుల రాకుండా రక్షణ నివ్వను.

మీకునాని మీ కుటుంబమునకు నాని కాస్పో వేసుకోండి. ఆది రక్షణనే ఉపశమనము కలిగించును

కాస్పో
దగ్గుకు ఉపశమనమును ఇచ్చే, తియ్యని బిళ్ళలు

ఆయుర్వేదాశ్రమ్
ఫార్మసీ లిమిటెడ్
శైవర్ రోడ్డు, ఆహ్మద్‌నగర్

KASPHO

mas. AYP. 1961



విశ్వవిద్యాలయస్థాయిలో మూడు భాషలు

అభ్యసించాలని పూనా వైస్ ఛాన్సలర్ సూచన

పూనా, సెప్టెంబరు 26:—

జ్ఞాన సముపార్జనకు దేశ సమైక్యతకు విశ్వవిద్యాలయ స్థాయిలో ఆంగ్లం, హిందీ, ప్రాంతీయ భాషలను బోధించాలని పూనా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మహామహోపాధ్యాయ శ్రీ డి. ధొండో కర్వే విన్న యిక్కడ తెలియజేశారు.

విశ్వవిద్యాలయ స్వీకోత్సవంలో మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞాన సాంకేతిక రంగాలలో నూతన విషయాలు గ్రహించడానికి విదేశ భాష అభ్యసించటం తప్పదని, జాతీయ భాష గనుక హిందీని నేర్చుకోవాలని, ఈ రెండు భాషలు నేర్చుకోవడంతో ప్రాంతీయభాష అభివృద్ధి కాగలదని, ఆయన వివరించారు.

రాజోలిబండ మళ్ళింపు పథకం

కాలువకు గండ్లుపడి ఆయకట్టుపని ఆపుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 26:—

రాజోలిబండ మళ్ళింపు ఏథకం క్రింది కాల్వలో రెండు గండ్లుపడి తత్ఫలితంగా ఆయకట్టువని ఆగినట్టు తెలుస్తున్నది. మైసూరు ప్రాంతంలో తీవ్రమైన వరదలవల్ల ఈ గండ్లు ఏర్పడినవని, వీటి మరమ్మత్తుకు సన్నాహాలు జరుగుతున్నట్లని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు తెలిపారు.



విజయవాడ కేంద్రంలో దక్షిణభారత హిందీ ప్రచారసభవారి హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి ఇటీవల సర్టిఫికేట్లు పంచిపెట్టబడెను

బేసిక్ మరియు సాంస్కృతిక సారస్వత పోటీ

ఫలితాలు నవరణ

అక్షరాస్యులైన వయోజనులకు, సమాజ వికాసకార్యక్రమాల కార్యకర్తలకు, బేసిక్ సాంస్కృతిక సారస్వతంలో మూడవపోటీమిత్తం ఒక్కొక్క పుస్తకానికి, లేదా వ్రాతప్రతికి ఒక కాపీయున్నా, ఇంగ్లీషు తర్జుమాలో నాలుగు కాపీలున్నా, పంపవలసినదిగా యిది వరకు గ్రంథకర్తలు కోరబడి యున్నారు.

గ్రంథకర్తలు ఇంగ్లీషు తర్జుమా కాపీలను పంప అవసరం లేదని, ఇప్పుడు నిర్ణయించ బడింది. అందుకు బదులు వారు ఏ దేశభాషలోనైనా యింకను మూడుకాపీల పుస్తకములు గాని, వ్రాతప్రతులుగాని పంపవలెను.

ఎంట్రీలు తీసుకొనుటకు కడపటి తేది 31-10-61 వరకు పొడిగింపబడినది.

DA-61/382.

THREE FAMILIES

ఇందుమూలమున సంతోషపూర్వకముగా తెలియపరచున దేమన "Three Families" కథ ఆధారముగా తెలుగుటాకీ చిత్రము ప్రొడక్షనుకు వైకి కొక్కుమని మేము మద్రాసు 14 నం. 3/21 పాన్నుసామి నాయకన్ వీధి యందలి శ్రీ బి. ధర్మరాజునుంచి సేకరించి యున్నాము. ఈ కథ మొట్టమొదటి నాటక రచయిత శ్రీ ఎం. ఎస్. సోమేమశ్రై చే రచింపబడి, మద్రాసు —17 లక్ష్మీ ప్రొడక్షన్సు (పి) లిమిటెడ్ వారిచే సేకరింపబడింది. వారినుండి శ్రీ బి. ధర్మరాజు దాని హక్కులను కొనియున్నారు. అందువల్ల సదరు తెలుగు టాకీ చిత్రరుకు డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్, ఎక్స్‌ప్లాయిటేషన్, యావత్తు కాపీరైట్లు హక్కులు మాకు సంక్రమించి యున్నవి.

SARAVANABAVA PICTURES PRIVATE LIMITED.

Madras. Dated 25-9-61

ELEGANT

చంద్రికా సబ్బు

(బొటానీకృతము ఆండ్ టాయిలెట్)

ఇది అందరికొరకుగా పున్నవారికి అందం చేకూర్చదు

ఆయితే చర్మాన్ని మృదువుగామంచి చాన రంగులు, ఎన్నిమా, చుండూ, మొటిమలు మొదలైన చెమ్మ వ్యాధులనుండి కాపాడును. క్రమం తప్పకుండా ఈ సబ్బును వాడుతుంచే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చండ్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్ద స్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారు చేసినవారు :—

ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ — కేరళ స్టేట్

★ ఆంధ్రప్రభ ★

సచిత్రవారపత్రిక

64 పేజీలు 4-10-61 25 న. పై.

వ్యాసాలు

తెగబడటం	ఎన్నికల పంచతంత్రం	రావూరు
మన ఢిల్లీ లేఖ	—	డి. సుబ్రహ్మణ్యం
వార ఫలాలు	—	ఉత్తరాలు

సీరియల్స్

పథవిహీన	—	ల త
అనాథ	—	కొలకలూరి
అనగా అనగా ఒక జేప	—	ముళ్ళపూడి వెంకటరమణ

(రాజకీయ భేతాళ పంచవింశతిక)

కథలు

నవజీవనం	—	సింగరాజు రామచంద్రమూర్తి
నాకీ జీవితంవద్దు	—	శ్రీ సుబా
రాంబాబు డైరీ	—	నండూరి పార్థసారధి

ప్రమదావనం

స్త్రీ, సమాజం — గాంధీజీ సూక్తులు — మాలతీ చందూర్

జవాబులు — డిజైనులు

చిత్రప్రభ

ఉన్నే కహోతా—ఘరానా—ప్యార్ కే సాగర్ చిత్రసమీక్షలు

తెలుగు — హిందీ చిత్ర వార్తలు

బొలప్రభ

మహాత్మాగాంధీ అడుగుజాడలు
గాంధీజీ జీవిత విశేషాలు
ను తెలుసా?.... } —జయశ్రీ

ంనుపు (గేయం) —అలపర్తి వెంకటసుబ్బారావు

ళవులో అంబారీ సొగసు — వర్ణ చిత్రం

చూరి — మధ్య పేజీలలో

సర్క్యులేషన్ మేనేజర్

హిందీ విద్యాపీఠం పరీక్షా ఫలితాలు

ఏలూరు, సెప్టెంబరు 27:—

1961 ఆగస్టునెలలో జరుపబడిన హిందీ విద్యాపీఠంవారి ప్రారంభిక పరీక్షలలో ఈ క్రింది వెంబర్ల్గల పరీక్షార్థులు ఉత్తీర్ణులయినట్లుగా ప్రధాన కార్యదర్శి తెలియజేస్తున్నారు.

ప్రారంభిక

ప్రథమ శ్రేణి: 31, 40, 46, 51, 60 నుండి 65, 67, 68, 70 నుండి 80, 82 నుండి 84, 87, 89, 93, 94 నుండి 96, 108, 119, 123, 125 నుండి 129, 131 నుండి 135, 137 నుండి 141.

ద్వితీయ శ్రేణి: 1, 3, 4, 5, 6, 14, 15, 16, 19, 21, 25నుండి28, 42,నుండి 45, 48 నుండి 50, 52 నుండి 59, 81, 85, 86, 90, 91, 97, 104 నుండి 107, 110, 114 నుండి 118, 122, 124, 130.

తృతీయ శ్రేణి: 7, 8, 12, 13, 17, 18, 20, 23, 29, 30, 32, 34, 35, 41, 47, 88, 98 నుండి 100, 109, 111, 115.

ప్రథమ

ప్రథమ శ్రేణి: 2 మాత్రమే.

ద్వితీయ శ్రేణి: 1, 3, 11, 12, 16, 20, 34, 43, 44, 51, 54, 60 నుండి 62.

తృతీయ శ్రేణి: 4 నుండి 9, 13, 14, 17, 19, 24 నుండి 27, 29, 30, 35 42, 45, 48, 57.

ప్రవేశ

ప్రథమ, ద్వితీయ శ్రేణులలో ఎవ్వరునూ లేరు.

తృతీయ శ్రేణి: 2, 3, 4, 6, 11, 16 నుండి 21.

పరిచయ

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయ శ్రేణి: 7, 10, 11.

తృతీయ శ్రేణి: 1, 2, 6, 8, 9.

ఉత్తమ

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయ శ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయ శ్రేణి: 1, 2, 3, 4, 5, 6.

విద్యాధర్, విద్యాశ్కర్ పరీక్షా ఫలితాలు ఆక్షేపలు ఒకటులేదీన ప్రకటింపబడును.

ఆంధ్ర యూనివర్సిటీ పరీక్ష ఫలితాలు

WALTAIR, Sept. 27

The following is the provisional list of register numbers of successful candidates at the examinations held in June last by Andhra University:

M.Sc. Degree

CHEMICAL TECHNOLOGY

First Class: 979 to 82 88 89.

Second Class: 978 83 to 87.

M.B.A. Degree

Second Class: 1259 62 to 67 69 to 74 77 to 80.

Third Class: 1260 61 66 75 76.

కాకినాడకు మహిళాకళాశాల అవసరమని ప్రముఖుల విజ్ఞప్తి

కాకినాడ, సెప్టెంబర్ 27:—

మహిళా విద్యా సమున్నయ సంఘం ఆధ్వర్యమున ప్రముఖ విద్యావేత్తలు, సమావేశమై స్త్రీలకు ప్రత్యేక మొక కళాశాల కాకినాడలో స్థాపించే అవసర మున్నదని తీర్మానించారు.

పట్టణములో ప్రగతి నొందుచున్న స్త్రీ విద్యాభివృద్ధి దృష్ట్యా, నూ, క్రమశిక్షణ అభివృద్ధికిని కూడా స్త్రీలకు ప్రత్యేక కళాశాల కాకినాడకు అవసరమని శ్రీమతి పి. చిరంజీవిని కుమారి వక్కాణించారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిచ్చే యీ రోజులలో స్త్రీలకు ప్రత్యేక కళాశాలలు శిక్షణ ఆవశ్యము. తరిదండ్రులు తమ బాలికలను ఉమ్మడి కళాశాలకు పంప సాహసించలేకపోవుచున్నారు. అగచాట్లకు లోనగు చున్నారు. స్త్రీలకు విద్య లేకుండా పోవుచున్నది. కాన ముసిసిపాలిటీవారు మహిళా కళాశాలను స్థాపించవలెనని ఆమె ప్రతిపాదించగా, తీర్మానాన్ని శ్రీమతి సావిత్రి నరసింహారావు బలపరిచారు.

మహిళా విద్యాసంఘ నిబంధనావళి ఈ సమావేశము ఆమోదించింది. యీ దిగువవారు సంఘ కార్యనిర్వాహక వర్గమునకెన్నుకోబడ్డారు. అధ్యక్షురాలు; శ్రీమతి లక్ష్మీరామమూర్తి, కార్యదర్శిని: కుమారి అమ్మాణియమ్మ, న. కార్యదర్శిని: శ్రీమతి సరోజిని శాస్త్రి, కోశాధికారిణి: కుమారి కె. సీతాదేవి, సభ్యురాండ్రు: శ్రీమతి పి. చిరంజీవినికుమారి, శ్రీమతి డి. నరసతీసోపాస్థాని., శ్రీమతి సావిత్రి నరసింహారావు, శ్రీమతి ఇందిరా సుబ్రహ్మణ్యరెడ్డి, శ్రీమతి సుసీలాబాయి నరశివరావు.

కేంద్ర సంక్షేమసంఘం సహాయముతో వెంటనే ఒక మహిళా కళాశాలారంభం జరిపించుటకు కూడా సమావేశం తీర్మానించింది.

తృతీయప్రణాళికాకాలంలో 3 లక్షల కార్మికులకు శిక్షణ

రు. 2 కోట్లు ప్రత్యేకించినట్లు కేంద్ర కార్మికమంత్రి శ్రీ జి. ఎల్. నందా వివరణ

ఢిల్లీ, సెప్టెంబరు 27:—

కార్మికుల విద్యా కార్యక్రమంక్రింద వచ్చే 5 సంవత్సరాలలో సుమారు 3 లక్షలమంది పారిశ్రామిక కార్మికులకు శిక్షణ ఇస్తారని దీనికోసం తృతీయప్రణాళికలో రు. 2 కోట్లు ప్రత్యేకించ బడినవని కార్మికమంత్రి శ్రీ నందా నిన్న ఇక్కడ చెప్పారు.

కేంద్ర కార్మిక విద్యామండలి వార్షిక సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఈ కార్యక్రమంక్రింద ఇప్పటికే 11,800 మంది కార్మికులు శిక్షణ పొందారని, 7,500 మంది ఇప్పుడు శిక్షణ పొందుతున్నారని, ఇదికాక కేంద్ర మండలి ఏర్పాటు చేసిన 12 ప్రాంతీయ కేంద్రాలలో 1,250 మంది కార్మిక ఉపాధ్యాయులు శిక్షణ పొందారని, మరొక 256 మంది శిక్షణ పొందుతున్నారని ఆయన చెప్పారు.

తృతీయ ప్రణాళిక విజయం పాలపరకు కార్మికులు మారుతున్న సాంఘిక పరిస్థితులకు సర్దుబాటు కాగలగటం మీదనే ఆధారపడి ఉంటుందని, అందుచేత కార్మిక విద్యా కార్యక్రమానికి ఆర్థిక సాంఘిక అభివృద్ధి పథకాలతో సంబంధం ఉండేటట్లు చేయటం అవసరమని శ్రీ నందా వక్కాణించారు.

ఈ కార్మిక విద్యా కార్యక్రమం క్రింద కార్మికులకు మూడు తరగతులుగా శిక్షణఇస్తారు. ఉపాధ్యాయ పరిపాలకులకు శిక్షణ గరపటం, కార్మిక ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం, సాధారణ కార్మికులకు శిక్షణ గరపటం జరుగుతుంది.

కార్మికులు బయటివారిమీద ఆధారపడకుండా తమకు తామే తమ సంఘాలను ఏర్పాటు చేసికొని చదువుకొనగల్గటానికి, ఇతరులతో వ్యవహరించే కార్మిక శక్తిని అభివృద్ధి చేయటమే ఈ పథకం ఆశయం.

కార్మిక విద్యా కార్యక్రమం సంఘానికి, కార్మికులకు కూడా చాల ప్రయోజనకరి అని, దానివల్ల వెచ్చించే ధనానికి తగిన ఫలితాలు తప్పక లభిస్తాయని శ్రీ నందా చెప్పారు.

ఎక్కువమంది కార్మికులను పార్యవైనంత త్వరలో ఈ పథకంక్రిందికి తీసికొనిరావటానికి తగిన పద్ధతులను, మార్గాలను అన్వేషించ వలసిందిగా కార్మికమంత్రి కేంద్ర కార్మిక విద్యా మండలికి సూచించారు. రెండవ ప్రణాళిక లక్ష్యాలలో పూర్తికాకుండా మిగిలి ఉన్న భాగాన్ని, మూడవ ప్రణాళిక లక్ష్యాలను పూర్తిగా సాధించటం ఈ మండలి ప్రత్యేక బాధ్యత అని ఆయన చెప్పారు.

వేటపాలెం సోషలిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం శ్రీ కర్ల యుల్లమందయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. శ్రీవానరావు కార్యదర్శిగా ఎన్నికైనారు.

శ్రీ పి. వి. శర్మ నిరశన వ్రతం

నాగార్జునసాగర్ డాం అధికారుల ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

నాగార్జునసాగర్ డామ్ స్థలంవద్ద సెప్టెంబరు 24 వ తేదినుంచి అమరణాంత నిరశన వ్రతం కొనసాగిస్తున్న మెకానిక్ శ్రీ పి. వి. శర్మ ఆ నిరశనవ్రతాన్ని తన వ్యక్తిగత బాధ్యతపైనే చేపట్టినారని నాగార్జునసాగర్ డాం అధికారులు నిన్న ఇక్కడ వెల్లడించారు.

శ్రీ శర్మ అనేక సమస్యలను ప్రస్తావించారని అందులో కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకొన్నామనీ, మరి కొన్ని విషయం పరిశీలిస్తున్నామనీ వారు చెప్పారు.

జాతీయ ప్రాజెక్టయిన [illegible]రి గౌరవానికి ఈ నిరశనవ్రతంతో ఏమీ సంబంధంలేదని చెప్పారు.

"విద్యార్థులు తమ బాధ్యతలను గుర్తించాలి"

హైదరాబాద్, సెప్టెంబరు 26:—

సర్వసాధారణంగా విద్యార్థులు తమ హక్కులకై ప్రయత్నిస్తూ ఉంటారని, తమ బాధ్యతలను అంతగా గుర్తించినట్లు కనిపించదని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అన్నారు.

ఇవాళవారాడు మహబూబ్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభాస్వామిక రిపబ్లిక్‌లో విద్యార్థులు ప్రముఖపాత్ర వహించవలసి ఉన్నదని శ్రీ సచార్ అన్నారు.

నట్వాడా ఖైదీ ఖూనీ కేసు

వరంగల్, సెప్టెంబర్ 22: —

వండ్రగ హత్యకేసు సందర్భంగా నిన్న క్రిస్టిపాల్ మున్సిఫ్‌మేజిస్ట్రేట్ శ్రీ డి.ఎల్.నరసింహారాజా ఇద్దరు సాక్ష్యులను విచారించారు.

పూర్వం హన్మకొండ రెండవ ఎక్. ఏ. గా ఉన్న శ్రీ రాజకుమార్ తమ సాక్ష్యంచెప్పారు.

తర్వాత మట్వాడా స్టేషన్ జవ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అబ్దుల్ రషీద్ సాక్ష్యం చెప్పారు.

సెప్టెంబరు 28 కి కేసు వాయిదా వేశారు.

కాల్‌టెక్స్ ఆయిల్ రిఫైనరీ ఒప్పందం

విశాఖపట్టణం, సెప్టెంబరు 27:—

కాల్‌టెక్సు ఆయిల్ రిఫైనరీ ఇండియా పాలకవర్గానికి పనివారల సంఘానికి మధ్య జరిగిన ఒప్పందం 1961 డిసెంబర్ 31 తో ముగుస్తుంది.

పనివారల సంఘం తమ కోరికల చార్టర్‌ను ఈనెల 20 వ పాలకవర్గానికి అందజేశారు. సంఘ అధ్యక్షుడు శ్రీ టి. పి. నాయుడు 24 వ తమ కోరికలను పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పింగాణీ కార్మికులకు బోనస్ పంపకం

గూడూరు, సెప్టెంబరు 27:—

పింగాణీ మజ్దూర్ సంఘ సమావేశం శ్రీ డి. ఎన్. రెడ్డి అధ్యక్షతన ఇక్కడ సెప్టెంబరు 24న జరిగింది. 1959—60 సంవత్సరమునకు వచ్చిన రు. 5,245 లు బోనసు ద్రవ్యం 138 గురు కార్మికులకు డాక్టరు ఎన్. రామచంద్రరావు పంచిపెట్టారు. శుష్కప్రియాలు శూన్యహస్తాలు అయిన రాజకీయ శంఖారావాలకు తలలొగ్గి ఫాక్టరీలలో స్వీయ కార్యకలాపాలు నెనసు నెట్టుక కార్మికులు శ్రద్ధాభక్తులతో పనిచేస్తే వ్యాపారాభివృద్ధితోబాటు వారికి సౌకర్యాభివృద్ధి కూడా పెరుగుతుందని శ్రీ బి. హెచ్. వి. కె. రాజు అన్నారు.

ప్రజాపార్టీ ఎన్నికల 'చిహ్నం' రద్దు

ఎన్నికల కమిషన్ చర్యకు పార్టీ కార్యదర్శి విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 27:—

రాష్ట్ర ప్రజాపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ఇ. భవానీప్రసాద్ ఒక ప్రకటన చేస్తూ ప్రజాపార్టీకి గుర్తింపు ఇవ్వలసిందిగా ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రజాపార్టీకి గుర్తింపును ఇటీవలనే ఎన్నికల కమిషన్ రద్దుచేసింది.

ప్రజాపార్టీ కార్యదర్శి తన ప్రకటనలో ఈ ఉత్తర్వు అసంప్రతిపాదనవలె వచ్చి పడిందని చాలా దారుణమైన చర్య అని అన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రజాపార్టీకి నోటీసుకూడా ఇవ్వకుండా హఠాత్తుగా ఇలా గుర్తింపునుతొలగించడానికి కారణం ఏమిటో తెలియడంలేదని పంజాబ్‌లో ఎన్నడూ ఎన్నికలలో పాల్గొనని అకాలీదళంవారికి గుర్తింపు ఇవ్వడంలో కమిషన్ పక్షపాతం చూపించిందని కూడా ఆయన విమర్శించారు.

మహిళల వృత్తి శిక్షణ కేంద్రం

నిజామాబాద్, సెప్టెంబర్ 25:—

మహిళల వృత్తి శిక్షణ కేంద్రానికి శ్రీమతి ఇన్నాకిషన్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి డాక్టర్ విలియమ్స్ అధ్యక్షత వహించారు.

రామారెడ్డి గ్రామంలో ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి గ్రామస్థులు సొమ్ము, భూమి విరాళంగా ఇచ్చారు.

వివిధ వీధి

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 27:—

వేరుశనగపప్పు బస్తా (నుపీరియర్)	77.00
వేనవి పీనట్సు	—74.50
వేరుశనగనూనె (క్రిస్టల్‌టాల్‌కు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా రెడి	185.20
తిరువత్తూరు ఆముదాలు	355.00
క్రిస్టల్ కొబ్బరినూనె	42.00
రాజా ఆయిల్	40.75
వేరుశనగ కేకు	30.25

మద్రాసు బులియన్ మార్కెట్

సవరిన్ (చిల్లర ధర) 8 గ్రాములు	98.00
మూసా బంగారం రెడి 10 గ్రాములు	127.50
పాల్టా బంగారం రెడి 10 గ్రాములు	125.50
బార్‌సిల్వర్ రెడి కె. జి.	209.00
చిల్లర ధర 10 గ్రాములు	2.15

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 27:—

బంగారం మూసా ఒక తులం	146.25
,, సవరిన్	98.75
వండి 100 తులాలు	233.00
వండి తులం	2.37

బొంబాయి గం 2-30 రేటు

బొంబాయి, సెప్టెంబరు 27:—

తాతా స్టీల్ ఆర్డినరీ —	రు. 142.00
ఖండియన్ ఐరన్	రు. 24.28
వెండి మార్కు	రు. 207.45
ఆముదాలు (మార్చి)	రు 157.50
వేరుశనగ (జనవరి)	రు. 205.62
ప్రత్తి జిర్ని	620.00

రాజమండ్రి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

రాజమండ్రి, సెప్టెంబరు 25:—

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ కె. యక్ష్ణ సుబ్రహ్మణ్యుడు పదవీకాలాన్ని 23—9—61 నుండి మరి మూడు సంవత్సరాలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినట్లు తెలుస్తున్నది.



బాగుగా కడిగివేయబడును!

క్వీంక్

బాబుల్ రాయల్ బ్లు

వాషబుల్ రాయల్ బ్లు క్వింక్ అద్ది మీక, బ్లాక్‌బోర్డ చరిత్ర యుదం, వట్టు పిక్క, ఆవచాలు లేకుండా వాపిని కడిగివేయును. ఇది ఒక్కొంకే పాల్ట్ - X ను గురించిన పిత్తా.

రాతకోతలో కలుగు మేలులను, పెన్ పార్ట్స్ కంపెనీ ఫిలిపైన్ గింది, పాయింట్ 32 మిగ్రహక పార్కర్ '51' పెన్ మరియు పార్కర్ పెన్ కంపెనీ అభివృద్ధి

మీ టార్చిలో ఎవెలా వేయండి... మరియు రాత్రి సూర్య కాంతిని పొందండి

ఎవెలా

ఫ్లాష్ లైట్ బ్యాటరీలు టార్చిలు మరియు బల్బులు



నేడే విడుదల!

మధురాతి మధుర సంగీతము మనోహర కథా సంవిధానము మరపురాని సన్నివేశాలతో మగవారిని, మగువలను సమముగా మురిపించగల మహిళాభ్యుదయ జానపద చిత్రం.

రూపక్ మూవీస్ వారి

జగదేకసుందరి

తెలుగు

విజయవాడ రాజకుమారి టాకీస్, నెల్లూరు వినాయక సినిమా, తెనాలి గ్రౌండ్ థియేటర్, గుంటూరు శేషమహల్, మచిలీపట్నం సరస్వతీ టాకీస్, ఏలూరు రమా మహల్, రాజమండ్రి వీరభద్రా పిక్చర్ పేలెస్, కాకినాడ సినిమా మెజిస్టిక్, విజయనగరం న్యూ పూర్ణా.

మాటలు మహారథి

పాటలు వీటూరి, వరప్రసాదరావు

సంగీతం.. టి.వి.రాజు

పూర్ణా థియేటర్..

Printed & Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.